Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి సంచిక
12 127
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
1-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806862

భోపాల్ సంస్థానం రద్దు

భోపాల్, మే 31—
భోపాల్ సంస్థానం రేపు చీఫ్ కమీషనర్ రాష్ట్రంగా మారిపోతుంది. చీఫ్ కమీషనర్‌గా నియమించబడిన యన్. బి. బెనర్జీ రేపు వుదయం అధికారాన్ని స్వీకరిస్తారు. సంస్థాన వైశాల్యం 7 వేల చదరపుమైళ్లు. జనాభా 8 లక్షలు. ఆదాయం 1,36,00,000 రూపాయలు. భోపాలు నవాబ్ గత వారంలోనే ఆపరేషన్ చేయించుకొనే నిమిత్తం పారిస్ వెళ్లారు.

హవానాలో రష్యన్ పౌరుల అరెస్టు

విధ్వంసక చర్యలు జరుపుతున్నారని పోలీసువారి ఆరోపణ

హవానా, మే 30—
ఇక్కడగల యూక్రేనియన్-క్లబ్‌లో రష్యన్ విజ్ఞానసమితి కార్యాలయాన్ని నేడు హవానా పోలీసువారు సోదాచేసి, రష్యనులను, యూక్రేనియన్లను కలిపి 20 మందిని అరెస్టు చేశారు.

ఈ సంఘంవారు విధ్వంసక చర్యలు జరుపుతున్నారనీ, సోవియట్ యూనియన్‌తో సంబంధాలు జరుపుతున్నారనీ ఆరోపణలు చెయ్యబడ్డాయి. వీటినిగురించి దర్యాప్తులు చెయ్యాలని కోర్టువారు ఉత్తరువుచేసి, అరెస్టుచెయ్యబడినవారిని విడుదల చేశారు.

సమితి కార్యాలయంలో సోవియట్ ప్రచారక కరపత్రాలు, పత్రికలు మున్నగునవి పోలీసువారికి పట్టుబడ్డాయి.

గవర్నర్ల నామినేషన్‌కు రాజ్యాంగపరిషత్తు ఆమోదం

మైనారిటీల రక్షణకు సముచిత విధానమని పండిట్ నెహ్రూ ఉద్ఘాటన

ప్రజాస్వామిక విధానానికి ఎంతమాత్రం విరుద్ధం కాదని వివరణ

న్యూఢిల్లీ, మే 31—
ఇండియా రాజ్యాంగ పరిషత్తు నేటి ఉదయం సమావేశంలో రాష్ట్ర గవర్నర్లను నామినేషన్ ద్వారానే నియమించాలని 131 వ సూత్రానికి శ్రీ వ్రజేశ్వర ప్రసాద్ ప్రతిపాదించిన సవరణను పెద్ద మెజారిటీతో ఆమోదించింది.

ఈ సవరణను బలపరుస్తూ నేటి సమావేశంలో ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, రచనాసంఘం సభ్యుడు శ్రీ కె. యం. మున్షీ ప్రభృతులు ప్రసంగిస్తూ ఏ పరిస్థితులలో పూర్వనిర్ణయాన్ని మార్చుకోవలసి వచ్చిందో వివరించారు.

ఈ సందర్భంలో గవర్నర్‌గా ఎన్నుకోబడే వ్యక్తి ఆ రాష్ట్రంవాడే అయివుండడమేకాకుండా అనేక ఇతర మైనారిటీ వర్గాలకు ఆయన ప్రాతినిధ్యం వహించకపోవడంకూడా సంభవమేనని పండిట్ నెహ్రూ తన ప్రసంగ క్రమంలో నొక్కి వక్కాణించారు.

ఇండియా రాజ్యాంగ పరిషత్తు నేటి ఉదయం తిరిగి సమావేశమైనప్పుడు గవర్నర్ల నియామకానికి సంబంధించిన 131 వ క్లాజుపై చర్చ తిరిగి ప్రారంభమైంది.

డాక్టర్ పి. కె. సేన్, శ్రీ వ్రజేశ్వర ప్రసాద్ సవరణను, [illegible] వల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సఫలం కానేరదని అన్నారు.

రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన సర్వాధికారాలు కార్యవర్గానికి వున్నప్పుడు, ప్రజల పరిపూర్ణ ఆమోదంగల మరొక వ్యక్తి గవర్నరుగా వుంటే తన ఇష్టవచ్చినప్పుడు రాష్ట్ర పరిపాలనలో జోక్యంకలిగించుకునే అవకాశంవున్నదంటే ప్రజాస్వామికాన్ని త్రోసి రాజనడం తప్ప అన్యం కాదనికూడా ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర గవర్నర్లను ప్రజలే ఎన్నుకోవాలన్న సూచనకు అనుకూలంగా ఒక సవరణ ప్రతిపాదించడానికి నోటీసు ఇచ్చిన శ్రీ విశ్వనాథదాస్ తాను పార్టీ నిర్ణయానికి కట్టుబడి వుండదలచానని అయినా తన అభిప్రాయాలను ఈ సందర్భంలో తెలియపరచకపోతే తన కర్తవ్యాన్ని తాను నిర్వహించినట్లు కాజాలదని అన్నారు.

నామినేషన్‌ద్వారా గవర్నర్‌ను నియమించడం వల్ల సత్ఫలితాలు చేకూరగలవని తాను విశ్వసించడంలేదని, రాష్ట్రమంత్రివర్గాలు ప్రజాస్వామిక పద్ధతిలో యేర్పడుతూవుండగా గవర్నర్ నియామకం మాత్రం విరుద్ధంగా జరుగుతుందని విమర్శించారు.

పంచాయితీబోర్డుకు సైతం తన అధ్యక్షుని ఎన్నుకొనే అధికారంవుండగా, అట్టి హక్కునే రాష్ట్ర శాసన సభకు లేకుండా చెయ్యడం సముచితంకాదని ఆయన వాదించారు.

తాను ఒరిస్సా ప్రధానిగావుండగా రాష్ట్ర గవర్నరు తన స్థానాన్ని పూర్తిగా భగ్నం చెయ్యడానికి ఎంతో ప్రయత్నించాడని శ్రీ విశ్వనాథదాస్ పేర్కొన్నారు.

ఎల్లకాలం, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ వంటి సమర్థులు అధికారంలో వుంటే తన కెట్టి ఏమీవుండదని కాని మానవ జీవితం పరిమితం కావడంతో భవిష్యత్తును గురించి జాగ్రత్తగా ఆలోచించి మరీ నిర్ణయాలు చేయవలసి వుందని హెచ్చరించారు. ఇదివరలో ఈ సభవారు ఆమోదించిన నిర్ణయాన్ని ఇప్పుడు మార్చడానికి తలపెట్టినందుకు ఆయన తన నిరాశాన్ని వెలిబుచ్చారు.

రాజ్యాంగంలో ఏమీ మార్పులు వుండబోవనే నమ్మకంతో సభకు హాజరుకానివారికి ఈ ప్రతిపాదన అన్యాయంగా వుండగలదని ఆయన అనగా ప్రతిపక్షుడు సభాసమావేశం జరుగుతున్నప్పుడు తప్పక హాజరు కావలసినదేనని అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు.

శ్రీమతి గుమ్మిడిదల దుర్గాబాయమ్మగారు శ్రీ వ్రజేశ్వరప్రసాద్ సవరణను బలపరుస్తూ గవర్నరు ఎన్నుకోబడేటట్టయితే ఆయన పార్టీ రాజకీయాలకు అతీతుడుగా వుండజాలడని ఆమె అన్నది. ఇక పీనల్ పద్ధతిని విశ్వవిద్యాలయాలలో అమలు జరిపి చూచారని అందువల్ల సత్ఫలితాలు చేకూరలేదని ఆమె పేర్కొన్నది.

శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా ప్రసంగిస్తూ నామినేషన్‌ద్వారా నియమించబడ్డ గవర్నర్లకు ఎన్నికైన గవర్నర్లకు ఉన్నంత గౌరవం వుండదని అన్నారు. ఇప్పటికీ రాయబారులు, జడ్జీలు, ఉన్నతోద్యోగుల నియామకానికి సంబంధించినంతవరకు ప్రధాన మంత్రికి విశేషమైన అధికారాలు ఇచ్చినప్పుడు గవర్నర్ల నియామకానికి సంబంధించినంతవరకుకూడా అపారమైన అధికారాలు ఇవ్వడం అంత సమంజసం కాదని విమర్శించారు.

రాజ్యాంగపరిషత్తు రచనా సంఘం సభ్యుడు శ్రీ కె. యం. మున్షీ ప్రసంగిస్తూ పూర్వ నిర్ణయాన్ని ఇప్పుడు ఎందుకు మార్చుకోవలసి వచ్చిందో వివరించారు. మొదట్లో కేంద్రంలో సర్వాధికారాలు కల అధ్యక్షుడు రాష్ట్రాలలో గవర్నర్లతో ప్రభుత్వం సుస్థిరంగా వుండడంకోసం వీరి పదవులకు ఎన్నికలు జరగడం మంచిదని భావించి అలా ఏర్పాటుచేసి పూర్వ నిర్ణయాన్ని ఆమోదించాము. కాని, అధ్యక్షుడు, గవర్నర్లు కేవలం రాజ్యాంగాధిపతులుగా వుండాలనే నిర్ణయించబడినప్పుడు ఇక వారి పదవులకు ఎన్నికలు జరగాలనే ప్రసక్తేలేదు అని ఆయన అన్నారు.

[illegible] ఎన్నుకోబడే గవర్నరు రాష్ట్రంలో రాజకీయ జీవితానికి అధినేతగా వుండాలనుకుంటే ప్రధాని గవర్నరుకు అపారాధికారాలుకల మంత్రిగానో వుండాలనుకుంటాడు. అధికారకు అధికారంలో వున్న పార్టీ ప్రధానికి సర్వసమర్థుడినీ నియమించదలచుకున్నప్పుడు, గవర్నరుగా అంత సామర్థ్యంలేనివారిని నిలబెట్టే అవకాశం వున్నది. ఈలాగ రెండోరకం మనిషిని గవర్నరుగా ఎన్నుకోవడానికేనా ఎన్నికలు జరగవలసినది" అని శ్రీ మున్షీ ప్రశ్నించారు.

విపరీత విపత్కర పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వంచే నియమితుడైన వ్యక్తి తనకు వ్యక్తిగతంగా రాజకీయ స్పర్ధలు ఏమీ లేకుండా తన విధులను మరింత శక్తిశ్రద్ధలతో దీక్షగా నెరవేర్చగలుగుతాడని కూడా శ్రీ కె. యమ్. మున్షీ అన్నారు.

ప్రధాని నెహ్రూ ప్రసంగం

చర్చ ఈ స్థితిలోవుండగా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ చర్చలో జోక్యం కలిగించుకుని శ్రీ వ్రజేశ్వర ప్రసాద్ సవరణను బలపరుస్తూ ఇలాఅన్నారు. "ఇదివరలో ఒకసారి అంగీకరించబడ్డ విషయాన్నితిరిగి చర్చించడానికి సభవారు ఎందుకు సంకోచిస్తారో నాకు అర్థంకాదు. కొన్ని కొన్ని సమయాలలో ఇలాంటి వైఖరిని అవలంబించడం సమంజసమే. 1947 జులైలో ఈ సంగతిని గురించి చర్చిస్తున్నప్పుడు సర్దార్ పటేల్ గవర్నర్ల పదవులకు ఎన్నికలు జరగాలని సూచించారు సభవారు అప్పుడు ఆ సూచనను ఆమోదించారు.

అప్పటికి, ఇప్పటికి మధ్య రెండు సంవత్సరాలు గడిచాయి ఆనాటి నిర్ణయాన్ని గురించి ఇప్పుడు పునరాలోచించడంలో తప్పు ఏమీలేదు రెండు సంవత్సరాలలోను మనం ఎంతో అనుభవాన్ని సంపాదించుకొన్నాము. అందువల్ల దీనిని పునరాలోచించే అధికారం సభవారికి వుండడమే కాకుండా ఇప్పుడు తిరిగి చర్చించడం అత్యంత సమంజసంకూడా.

మొదట్లో ఈ విషయాన్ని చర్చించ బూనుకొన్నప్పుడు యూనియన్ పవర్సు కమిటీ, ప్రొవిన్షియల్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ రెండూ కూడా వుండాలి. అప్పుడు వారు ఈ సంగతిని గురించి పూర్తిగా ఆలోచించారు.

అందువల్లనే ఇదివరకు బ్రిటిష్‌వారు గవర్నర్లను నియమించే పద్ధతికన్న భిన్నమైన పద్ధతి అవలంబించడం అవసరమని వారు భావించారు సర్దార్ పటేల్ సభవారికి ఆ సంగతే చెప్పారు.

నామట్టుకు నాకు ఏ పద్ధతి మంచిదో నా మనస్సులో నిర్ధారణగాలేదు. కాని ప్రస్తుత పరిస్థితులలో అధ్యక్షుడే గవర్నర్లను నియమించడం మంచిదని తోచింది. కేవలం ఆచరణ దృష్ట్యానే కాకుండా ప్రజాస్వామిక శ్రేయస్సు దృష్ట్యా దీనిని అవలంబించడమే మంచిదని నాకు తోస్తున్నది.

ఏమైనా ఒక సంగతి చెప్పవలసివున్నది. ఇలాంటి పద్ధతివల్ల కుల, మత తత్వాలు పెచ్చు పెరిగే అవకాశంలేదు. ఇది కేవలం వివిధ మైనారిటీ వర్గాలకు సంబంధించిన ప్రశ్న మాత్రమే కాకుండా ప్రజల మనస్సులకు, ఆచారాలకు సంబంధించినదికూడా. అయినప్పటికీ కొన్ని ప్రమాణాలను నిర్ణయించవలసివున్నది. అన్ను

(మిగతా 2 వ పేజీలో)

'త్వరలో కార్యకలాపం పూర్తి చేయాలి'

రాజ్యాంగ పరిషత్తుకు రాజేన్‌బాబు వినతి

న్యూఢిల్లీ, మే 31—
రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమం సాధ్యమైనంత త్వరితంగా పూర్తి కావాలని, సభ్యులు పాడిందే పాడుతూ, వృధాగా కాలయాపనం చేయరాదని నేడు పరిషత్తు అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.

హిందూ ధర్మసంస్థల నిర్వహణ బిల్లు

అమలు పరచవద్దని జాయింట్ సెలక్టు కమిటీకి పెక్కుమంది సలహా యిచ్చినారట

మద్రాసు, మే 30—
హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల నిర్వహణ బిల్లుపై జాయింట్ సెలక్టు కమిటీ నివేదిక జూన్ 15 వ తేదీకి సిద్ధంకాదని అంచనా ఆనాడు [illegible] ప్రతిపాదించబడదని మంత్రి శ్రీ పీలం సంజీవ రెడ్డిగారు (జాయింట్ సెలక్టు కమిటీ సభ్యుడు) నేడు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

సెలక్టు కమిటీ జూన్ 10, 11 తేదీలలో చెన్నపురిలో సమావేశమై మరి కొందరి అభిప్రాయాలు సేకరిస్తుందని వెల్లడించారు.

అందరి అభిప్రాయాలను సేకరించినపిమ్మట, బిల్లుని పూర్తిగా పరిశీలించి బిల్లులో తగిన సవరణలు చేస్తుందని అన్నారు.

ఉభయమండలాలలో పెక్కుమంది ప్రముఖులవద్ద సేకరించిన అభిప్రాయాలను గురించి ప్రస్తావిస్తూ బహుశ అందరూ ఒకే విధమైన అభిప్రాయాన్ని వెల్లడించారని బిల్లు అమలుకు న్యాయశాఖలో ప్రవీణులైనవారితో ఒక సంఘాన్ని నియమించాలని వారు సూచించారని వెల్లడించారు. ఇప్పటి వరకు సాక్ష్యమిచ్చినవారిలో అధికసంఖ్యాకులు బిల్లుకుగల ప్రతికూలమైన అభిప్రాయం తెల్పినారని సూచించారు.

ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఈ బిల్లును అమలు పరచరాదని పెక్కుమంది సాక్ష్యమిచ్చినట్లు ఉభయమండలాల నుంచి అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తెల్పుతున్నారు.

చెన్నరాష్ట్రంలో అధిక ఆహారోత్పత్తి

మంత్రులు శ్రీ భక్తవత్సలం, శ్రీ దౌలత్‌రామ్ చర్చించనున్న విషయాలు

మద్రాసు, మే 31—
ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ మంత్రి శ్రీ జయరామదాస్ దౌలత్‌రామ్ త్వరలో మద్రాసు సందర్శించడంవల్ల అధికాహారోత్పత్తి కృషి సందర్భంలో చెరువుల మరమ్మత్తుకు మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం చాలా వరకు పరిశీలించగలదని తెలుస్తున్నది.

చెరువుల మరమ్మతుకు ప్రభుత్వం అనువర్త ప్రణాళికను తలపెట్టింది. ఇందుకు 18 కోట్ల రూపాయల వ్యయం కాగలదని అంచనా వేయబడింది. అధికాహారోత్పత్తికి సంబంధించిన ఇతర కార్యక్రమాలను నిలిపివేసి చెరువుల మరమ్మతుకే వనరులను కేంద్రీకరించినట్లయితే మూడేళ్లలో ఈ ప్రణాళిక పూర్తి కాగలదని శ్రీ జయరామదాస్ విశ్వసిస్తున్నాడట.

ఈ ప్రణాళికవల్ల అధికంగా ఉత్పత్తి చెయ్యబడగల ఆహారధాన్యాల అంచనాలను మంత్రి శ్రీ భక్తవత్సలం ఇప్పుడు సేకరిస్తున్నారు. జూన్ మొదటితేదీని శ్రీ దౌలత్‌రామ్ చెన్నపురి వచ్చినప్పుడు ఈ అంచనాలను ఆధారంగాతీసుకుని ఉభయులూ చర్చలు సాగిస్తారట.

అగ్గిపెట్టెలు, సంచులతోముడునే బ్రష్‌లు, జనపనారను దారుపుచేసే ఫ్యాక్టరీలను స్థాపించగలమని పాకిస్తాన్ ప్రభుత్వానికి బెల్జియమ్, ఇటాలియన్, స్విస్ కంపెనీలు అనేకం దరఖాస్తులు పెట్టుకున్నవి.

రివాల్వర్‌తో కటూరు గ్రామం కాంగ్రెసువాది దారుణహత్య

—కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టుల ఘోర కృత్యం

(మన విలేఖరి)
విజయవాడ, మే 31—
ఇక్కడకు సుమారు 15 మైళ్ళ దూరంలో వున్న కాటూరు గ్రామంలో కార్ల రామలింగయ్య అనే కాంగ్రెసు వాదిని ఒక కమ్యూనిస్టు రివాల్వరుతో కాల్చి చంపినట్లు ఇక్కడకు వార్త వచ్చినది. ఇవ్వాళ వుదయమే జరిగిన ఈ ఘటనను గురించి కాటూరు గ్రామ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ భాస్కర రావుగారు పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘానికి తంతిద్వారా తెలియజేశారు. వార్త చేరగానే పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులయిన శ్రీ కాకాని వెంకటరత్నం, పేట బాపయ్యగార్లు గన్నవరం తాలూకా కాంగ్రెసు సంఘానికి చెందిన శ్రీ కె. సూర్య ప్రకాశరావుగారితో కలిసి కాటూరుకు పయనమై వెళ్ళారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ యం. శ్రీనివాసాచారిగారుకూడా బందరునుంచి కాటూరు వెళ్ళారు.

ఈ గ్రామంలోనే కాంగ్రెసుకు అనుకూలంగా వున్నాడనే కారణంతో ఏడాదినాడు గ్రామ మునసబును కమ్యూనిస్టులు కొట్టారు. క్రిందటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇక్కడ కొందరు కాంగ్రెసు ప్రముఖులను కొట్టడం జరిగింది.

ముస్లిం రాజ్యాల కూటమి స్థాపనకు పాకిస్థాన్ యత్నం

—త్వరలోనే కరాచీలో ఇస్లాం రాజ్యాల మహాసభ

కరాచీ, మే 30—
ఇరాక్, పర్షియా, ఈజిప్ట్, సౌదీ అరేబియా మున్నగు అనేక ముస్లిం రాజ్యాలతో త్వరలోనే పాకిస్థాన్ స్నేహపూర్వక ఒడంబడికలను చేసుకొనబోతున్నదని అతి విశ్వసనీయమైనవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇటీవల కామన్‌వెల్తు రాజ్యాల సమావేశంలో పాల్గొని, తిరిగి వచ్చేటప్పుడు ఇరాక్, పర్షియా, ఈజిప్టులలో పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్, దిగినప్పుడు ఆదేశాలతో స్నేహపూర్వక ఒడంబడికల సంగతి ఆయన చర్చించి వచ్చినట్లుకూడా తెలుస్తున్నది.

అరబ్‌లీగ్ నియమావళికి అనుగుణంగానే ఒడంబడిక

బాగ్దాద్, మే 30—
ఇరాక్, పాకిస్థాన్‌ల మధ్య త్వరలో స్నేహపూర్వక ఒడంబడిక జరుగగలదని ప్రస్తుతం ఈ ఒడంబడిక పాఠాన్ని ఇరాక్ ప్రభుత్వం న్యాయశాఖ పరిశీలిస్తున్నదని అధికారవర్గాలవారు నేడు వివరించారు.

ఈ నెల ప్రారంభంలో మిస్టర్ లియాకత్ అలీఖాన్ యిక్కడికి వచ్చినప్పుడు ఇరాక్ ప్రధానితో ఆయన ఈ విషయమై సంభాషించినాడని అరబ్ లీగ్ నియమావళి ననుసరించియే ఇరాక్, పాకిస్థాన్‌ల మధ్య జరుగనున్న ఒడంబడిక వుండగలదని ఒక ఉన్నతోద్యోగి అన్నాడు.

ఇస్లాం మహాసభకు కరాచీలో సన్నాహాలు

కరాచీలో వచ్చే శీతాకాలంలో జరుగనున్న ఇస్లాం మహాసభకు పాకిస్థాన్ ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని ఇరాక్ ప్రభుత్వం ఆమోదించినట్లు అధికారపూర్వకంగా తెలుస్తున్నది.

అరబ్ లీగ్‌లో సభ్యత్వం కలిగివున్న ముస్లిం రాజ్యాలేగాక, తదితర ముస్లిం రాజ్యాలకు, ఇస్లాం మత సూత్రాలను పరిశోధించిన అమెరికన్, యూరోపియన్ శాస్త్రవేత్తలను పాకిస్థాన్ ఆహ్వానించినట్లు ఇప్పటి అధికారవర్గం వారు అంటున్నారు.

పాకిస్థాన్‌తో సంభవించిన తగాయిదా

శాంతియుత పరిష్కారానికి కృషి చేయగలమని ఆఫ్ఘన్ ప్రధాని వివరణ

కాబూల్, మే 30—
వాయవ్య సరిహద్దు కొండజాతుల భవిష్యత్ విషయమై పాకిస్థాన్‌తో వచ్చిన తగాయిదాను పరిష్కరించుకోడానికి సత్వరమే ఆఫ్ఘన్ ప్రభుత్వం చర్యలు తీసుకోగలదని నేడు ఆఫ్ఘన్ పార్లమెంటులో ప్రధాని షా మహమ్మద్ ఖాన్ అన్నాడు.

పరిస్థితిని జాగ్రత్తగా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, జాతీయలక్ష్యం సాధించబడేవరకు ప్రభుత్వం కృషిని విరమించబోదని కూడా ఈ సందర్భంలో ఆఫ్ఘన్ ప్రధాని అన్నాడు.

పోరాడుతున్నవారికి సహాయం చేయడానికి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని నేడు విద్యార్థులు ప్రదర్శనం చేశారు.

పఠాన్ పర్వతజాతులవారు నివసిస్తున్న సరిహద్దుజిల్లా తన సరిహద్దులలోనిదని, పాకిస్థాన్‌తో సరిహద్దులను తిరిగినిర్ణయించుకోవాలని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని ఆఫ్ఘన్ ప్రభుత్వం కోరుతున్నది.

మలయా భారతీయుల పౌరసత్వం

ఇండియా రాజ్యాంగ పరిషత్తుకు విజ్ఞప్తి

సింగపూర్, మే 31—
ఇండియన్ పౌరసత్వాన్ని గురించి రాజ్యాంగ పరిషత్తు చేయనున్న నిర్ణయాల కోసం, మలయా సింగపూర్ భారతీయులు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఇండియా రాజ్యాంగపరిషత్తు నిర్ణయాన్ని బట్టి మలయా భారతీయులు ఎనిమిది లక్షల మంది మలయా ఫెడరల్ పౌరసత్వాన్ని కలిగివున్నా ఇండియా జాతీయులుగా పరిగణింపబడటానికి అవకాశం వుండాలని వీరు ఆశిస్తున్నారు.

మలయాలో ఫెడరల్ పౌరసత్వం కలిగివున్నవారిపేర్ల పట్టికలు తయారు చేయవలసిన కాలపరిమితి ఇంకా వున్నది. కాని ఇండియా రాజ్యాంగపరిషత్తు అంతిమనిర్ణయం చేసేవరకు తమకు మలయన్ పౌరసత్వం కావాలని వారు ఇదివరలో అర్జీలు పెట్టుకున్నారు.

ఇండియా రాజ్యాంగంలోని పౌరసత్వానికి సంబంధించిన క్లాజును, ఇంకా జాగ్రత్తగా పరిశీలించాలని చర్చ జరపకుండా యిదివరలో ఆపివేయడం జరిగింది.

ఫెడరల్ మలయావారుగా వున్నంతమాత్రం చేత ఇండియా జాతీయతను, మలయా-సింగపూర్ భారతీయులు కోల్పోకుండా వుండేట్టు ఇండియా రాజ్యాంగంలోని పౌరసత్వానికి సంబంధించిన క్లాజును మార్పు చేయాలని కోరుతూ, తయారుచేయబడిన ఒక నివేదికను రాజ్యాంగపరిషత్తు సభ్యులకు అందజేయాలని మలయా-సింగపూర్‌లలోని అనేక వాణిజ్యమండలుల వారు తీర్మానాలు చేశారు.

మలయాలో నివసిస్తున్న మూడుజాతులు, మలే ఇండియన్ చైనీస్, ఫెడరల్ పౌరసత్వం కలిగివుండటానికి కొన్ని నిబంధనలు చేయబడినవి. అయితే ఫెడరల్ పౌరసత్వం కలిగివున్నవారు, వారి జాతీయతను కోల్పోకుండా వుండటానికి తగిన అవకాశాలు కలిగించబడినవి. ఫెడరల్ పౌరసత్వాన్ని కలిగి వుండని వ్యక్తికి రాజకీయమైన హక్కులు ఏమీవుండవు కూడా.

అందువలననే తమ జాతీయతను కోల్పోకుండా ఫెడరల్ పౌరసత్వాన్ని తాము పొందుటకు వీలుగా ఇండియా రాజ్యాంగ పరిషత్తు తీర్మానం చేయాలని మలయా భారతీయులు కోరుతున్నారు.

జర్మనీ భావిని గురించి పాశ్చాత్యరాజ్యాల పథకం: సోవియెట్ రష్యా నిరాకృతి

పారిస్, మే 30—
జర్మనీ అంతటిని ఏకంచేసి, సమైక్యపు ఫెడరల్ రిపబ్లిక్‌ను స్థాపించాలని పశ్చిమ రాజ్యాలు (బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు) చేసిన ప్రతిపాదనను నేడు విదేశాంగ మంత్రుల సభలో రష్యా త్రోసిపుచ్చింది.

జర్మనీ సమైక్యత సందర్భంగా, రష్యాకు, పశ్చిమ రాజ్యాలకు మధ్యగల "పెద్ద విభేదం", రేపు తను చెయ్యగల ప్రకటనబట్టి తేట తెల్లం కాగలదని విషిన్‌స్కీ ప్రకటించడంతో నేటి సమావేశం సమాప్తమైంది.

సోవియట్ విదేశాంగమంత్రి పశ్చిమ రాజ్యాల పథకాన్ని అంగీకారయోగ్యం కానిదిగా విమర్శించి, దానిలో ప్రతిపాదించబడిన సూత్రాలు అన్నిటిని పూర్తిగా ఖండించారు.

పశ్చిమ రాజ్యాలపట్ల రష్యా వైముఖ్యంగా వున్నట్లు విషిన్‌స్కీ ఇదివరకు వ్యక్తపరచిన దానికంటె ఇప్పుడు కొత్తగా ఏమి చెప్పగలడో ఊహించడం కష్టంగా వున్నదని పరిశీలకులు నేటి రాత్రి అన్నారు.

జర్మనీ ప్రజలు శాంతి ఒడంబడికకు, అగ్రరాజ్యాల ఆక్రమణ సమాప్తం కావాలని వాంఛిస్తున్నారని విషిన్‌స్కీ నేటి సమావేశంలో చెప్పి, పశ్చిమ రాజ్యాల ప్రతిపాదనలు వారికోరికకు వ్యతిరేకంగా వున్నవన్నారు.

వారి ప్రతిపాదనలు పోట్సుడాం, యాల్టా ఒడంబడికలకు విరుద్ధంగావున్నవని కూడా విషిన్‌స్కీ వక్కాణించారు.

నేడు జరిగిన విదేశాంగ మంత్రుల సమావేశంలో చర్చలు మూడున్నరగంటలు జరిగాయి.

పశ్చిమ జర్మనీ రాజ్యాంగ చట్టాన్ని అనుసరించి సమైక్య జర్మన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యాలని బెవిన్ ప్రతిపాదించగా, దానినెంత మాత్రం ఆమోదించజాలమని విషిన్‌స్కీ అన్నారు.

"జర్మన్ ప్రభుత్వాన్ని నెలకొల్పాలనే సూత్రాన్ని మీరు ప్రతిఘటిస్తారా" అని బెవిన్ ప్రశ్నించగా, విషిన్‌స్కీ మాటగా సమాధాన మివ్వలేదు.

పారిస్‌కు వెళ్ళవలసిన ప్రతినిధులలో మే రైన్‌మన్ కలడని ప్రకటించబడగా సభ్యులు మిన్నుముట్టేటట్లు కరతాళధ్వనులు చేశారు.

పశ్చిమ రాజ్యాల విదేశాంగ మంత్రులు ఈ ప్రతినిధి వర్గంవారికి దర్శన మివ్వజాలరనే వార్తలు ప్రకటించబడినప్పటికీ, వీరు వెళ్ళక మానరని అధ్యక్షుడు హెర్ విల్‌హెల్మ్ పీక్ ప్రకటించారు.

రష్యాపై యుగోస్లావ్ పత్రిక ఆరోపణ

బెల్‌గ్రేడ్, మే 30—
సోవియట్ యూనియన్‌లో విద్యాభ్యాసం చేస్తున్న యుగోస్లావ్ సైనికోద్యోగుల మాటల [illegible] రష్యా వత్తిడి పెడుతున్నదని కమ్యూనిస్టుపార్టీ పత్రిక "బోర్బా" ప్రథమ సంపాదకీయం ఆరోపణ చేసింది.

అది ఇంకా క్రింది వివరాలను పేర్కొన్నది.

"సోవియట్ సైనికాధికారుల ప్రతిష్ఠను కాపాడడానికై ఈ విషయాన్ని మేము ఇంతవరకు దాచివుంచాము. కాని, యుగోస్లావ్ సైనికోద్యోగులను మాస్కోరేడియో విమర్శిస్తున్నందున, విషయం బహిరంగ పరచడానికై దీనిని మేము ప్రకటించడం అవసరమైంది."

రష్యాలో 19 సైనిక శిక్షణాలయాలలో చదువుతున్న యుగోస్లావ్ సైనికోద్యోగుల ప్రకటనలను ఉదహరిస్తూ ఈ పత్రిక ఆరుకాలముల వ్యాసాన్ని ప్రకటించింది.

యుగోస్లావియా నాయకుని విమర్శిస్తూ వీరు ఒక ప్రకటనపై సంతకాలు చెయ్యాలని రష్యనులు అనేక విధాల వత్తిడి పెడుతున్నారని కూడా "బోర్బా" పత్రిక ఆరోపించింది.

జర్మన్ ప్రజల కాంగ్రెస్ ప్రతినిధులు

పారిస్‌లో విదేశ మంత్రులను కలుసుకోడానికి 20 మంది ఎన్నిక

బెర్లిన్, మే 30—
పారిస్‌లోని అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగ మంత్రులకు ఒక మానిఫెస్టోను సమర్పించడానికై కమ్యూనిస్టుల సంస్థ జర్మన్ ప్రజల కాంగ్రెస్ వారు 20 మంది ప్రతినిధులను నియమించారు. ప్రస్తుతం పశ్చిమ జర్మనీలో బంధించబడివున్న కమ్యూనిస్టు నాయకుడు మే రైన్‌మన్ ఒకడు.

జర్మన్ ప్రజల కాంగ్రెస్ ప్రతినిధులు 1800 మందిలో ముగ్గురు తప్ప మిగిలిన వారందరు ఈ మానిఫెస్టోను ఆమోదించారు. మానిఫెస్టోలో క్రింది కోర్కెలు పేర్కొనబడ్డాయి:

ఒకటి—పరిపాలనా వ్యవహారంలో ఆర్థిక రంగంలో జర్మనీని ఏకం చెయ్యడం.

రెండు—ప్రజాస్వామిక సంస్థల ప్రతినిధులతో తాత్కాలిక కేంద్రప్రభుత్వ స్థాపనను సమ్మతింపడం.

మూడు—తాత్కాలిక జర్మన్ ప్రభుత్వం పాల్గొనగల శాంతి సమావేశాన్ని జరపడం.

కాంగ్రెస్ సమావేశంలో పశ్చిమ జర్మనీని తీవ్రంగా విమర్శిస్తూ ప్రతినిధులు ఉపన్యాసాలు చేశారు.

అంతర్జాతీయ కార్మిక సభకు జపాను ప్రతినిధివర్గం

కలకత్తా, మే 31—
రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ప్రప్రథమంగా అంతర్జాతీయ కార్మికసంస్థ సభలలో పాల్గొనడానికి జపాను ప్రతినిధివర్గ సభ్యులు జినీవాకు వెళుతూ కలకత్తావచ్చారు. ఈసభ జినీవాలో జూన్ 8 వ తేదీన జరుగుతుంది.

ఈ ప్రతినిధులలో ఒకరైన జపాను విదేశ వాణిజ్య శాఖ సలహాదారు మిస్టర్ తారోముబున్డా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ జపాను ఇండియాతో వాణిజ్య సంబంధాలు పెంపొందించుకొన గోరుతున్నదని చెప్పారు.

మిస్టర్ హెన్లర్ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. కార్మికశాఖ ఉపమంత్రి మిస్టర్ మిబోసియోకి, వర్తక వ్యాపారంలో ప్రముఖుడైన మిస్టర్ మసాలోకాబోయుకూడా ప్రతినిధివర్గంలో ఉన్నారు.

THE MOTOR & ALLIED AGENCIES,
1/17H, Mount Road, MADRAS-2.

చిరునామా మార్పు

మా ఖాతాదారుల సౌలభ్యంకొరకు పైన వివరించబడిన చోటికి మా కార్యాలయాన్ని, షో రూమ్‌ను మార్చాము. షెవర్‌లెట్, డాడ్జ్ అండ్ ఫోర్డ్ కారుల టూల్స్. విడి భాగాలు సరసమైన ధరలకు దొరకగలవు. వేళకు అన్ని పనులు చేసిపెట్టగలము.

ఆర్. వి. యస్. సి. వి. యస్.

హైస్కూలు, చిలకలూరిపేట(గుంటూరుజిల్లా)లో ది 24-6-49 తేదీనుండి యీ దిగువ అర్హతగలవారు కావలెను. దరఖాస్తులు జూన్ 5వ తారీఖు లోపుగా, సదరు స్కూల్ కరెస్పాండెంటుగారికి పంపవలెను. లోకల్ బోర్డు స్కేలు ప్రకారం జీతములు యివ్వబడును. గవర్నమెంటు రేటు ప్రకారం కరువు భత్యము యివ్వబడును.

1. మూడుసీట్లు బి. యు. టి. లు యిద్దరు.
2. సైన్సు బి. యు. టి. లు యిద్దరు.
3. చరిత్ర లేక భూగోళ బి. యు. టి. లు యిద్దరు
4. జూనియర్ తెలుగు పండితుడు ఒకరు.
5. జూనియర్ హిందీ పండితుడు ఒకరు.
6. డ్రాయింగ్ మాస్టరు ఒకరు.
7. సైయం వి.పి. ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్ ఒకరు,
8. వీవింగ్ ఇన్‌స్ట్రక్టర్ (Higher Grade) ఒకరు.

రిటైరు అయినవారు - ట్రెయినింగ్ కానివారు కూడా దరఖాస్తులు పెట్టవచ్చును.

ఏజెంట్లు కావలెను

మావద్ద అమ్మఁబడు ఫాన్సీ సిల్కుచీరలు, షర్టింగ్ గుడ్డలు, సూటింగ్ గుడ్డలు అమ్మడానికి ఏజెంట్లు కావలెను. నెలకు దాదాపు రు. 300/-లు ఆదాయం వుంటుంది. ఉదారమైన షరతులు ఇతర వివరములు ఇంగ్లీషులో వ్రాయాలి.

INDIAN TRADERS.
TANDA (FAIZABAD) U

మడతవిసనకర్రలు

ముచ్చటయిన మూడు రంగులతో ముద్రింపబడినవి. మంచిగాలి నిచ్చును. వెల డజను 1 కి రు. 2-8-0. పోస్టేజి వేరు. 0-8-0 పంపిన వారికి ఒక మడత విసనకర్ర పంపబడును.

FOLDING FANS TRADERS.
Rangapuram, Bikkavol P. O, E G. Dt.

ప్రకటన

శేషు. నా తమ్ముడు కామేశ్వరాచార్యులు. శ్రీవాసాచార్యులు వాదను సబుకోర్టు O. S. 88/44 నెంబరు డిక్రీ ప్రకారం భాగస్థుండైయిని. ఆ దావాలో చేరని నా స్వంత ఆస్తిలో నా తమ్ముడు తనకుకూడా హక్కు వున్నట్లుగా అక్రమంగా ఇతరులకు చెప్పుతున్నారని తెలియుచున్నది. అట్టి అక్రమాలు చెల్లవనియు. ఇది నా స్వంతము సంపూర్ణ హక్కుగలిగిన వస్తువు అర్థవతనేరదనియు కొనుగోలుదార్లు తెలిసికోవలసినది.

కిడాంబి వెంకటాచార్యులు బ్రాయు.
25-5-49, బాపట్ల.

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

క్లీన్‌వర్కు కంట్రాక్టు నెం. 267-పెరంబూర్ పంపింగ్ స్టేషన్‌లో మూతం మధ్య 18" పోతఇనుము పంపింగ్ మెయిన్‌కు పోత ఇనుము పైపు ఇంటర్ కనెక్షనులు ఏర్పాటు చేయడానికి—

పైన పేర్కొనబడిన కంట్రాక్టుకు సీలు వేయబడిన టెండర్లు కార్పొరేషన్ కమీషనరు 1949 జూన్ 13వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలవరకు రిప్పన్ బిల్డింగ్స్‌లో టెండర్లు స్వీకరించబడును. టెండర్లను నిర్దిష్టమైన ఫారాలలో దాఖలు చెయ్యాలి. ఈ ఫారాలు మూడు రూపాయలు చెల్లించి స్పెషల్ ఇంజనీరు దగ్గరనుంచి పొందవచ్చును. ప్రతి టెండరుతో, టెండర్ డిపాజిట్టుగా కార్పొరేషన్ ట్రెజరీలో రు. 250/- జమకట్టినట్లు రశీదును జతచేర్చి పంపాలి.

రిప్పన్ బిల్డింగ్స్, 28-5-49. సి. నరసింహం, కమిషనర్.

చీరాలలో ఒకస్త్రీ మరణం

అనుమానంపై భర్త,మామల అరెస్టు

చీరాల, మే 28—

ఈ ఊరి జోడీపాలెంలో గత సోమవారం రాత్రి ఒక యింట 20 సంవత్సరాల ప్రాయంగల పోలాని కృష్ణవేణమ్మ అనే ఆమె చనిపోయినట్లు, ఆమె శవమును మరునాడు దహనం చేయుటకు బదులు సమాధి చేసినట్లు తెలుస్తున్నది.

ఈ మరణమునుగురించి పోలీసువారు అనుమానపడి సమాధివద్దకు వెళ్ళి శవమును విన్న సాయంకాలము బాపట తాలూకా మేజస్ట్రేటు మరి తదితర ముఖ్యవర్తుల యెదుట వెల్లగించి పైకి తీయించారు. ముఖ్యవర్తులు పంచాయితీచేసి ఆమె మరణము ఎట్లు జరిగినదీ నిర్ధారణచేయుటకు అవకాశము లేదన్నదని తీర్మానం చేశారు.

శవమును చీరాల ఆసుపత్రికి డాక్టర్ పరీక్షకై పంపారు. ఆమె హత్యవల్ల చనిపోయినట్లు అనుమానించారు. ఆమె భర్తను, మామను ఇండియన్ పీనల్‌కోడ్ 302, 201వ సెక్షన్ల క్రింద అరెస్టు చేశారు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

ఉదయగిరిలో హరిజన విద్యార్థులకు హాస్టల్

ఉదయగిరి, మే 30—

ఉదయగిరిలో జూన్ 25వ తేదీనుండి హరిజన విద్యార్థుల హాస్టల్ తెరువబడును. సదరు హాస్టల్‌లోని 5, 6వ తరగతి మొదలు 8వ ఫారం విద్యార్థులవరకు ప్రవేశ మివ్వబడును. తాలూకాలోని హరిజన విద్యార్థులు హాస్టల్ ప్రయోజనం పొందవలసిందిగా కార్యదర్శి విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థులను జూన్ 22వ తేదీని కమిటీవారిచే సెలెక్టు చేయబడుదురు. హాస్టల్‌లో చేరదలచిన విద్యార్థులు, తమ దరఖాస్తులను హాస్టల్ కమిటీ కార్యదర్శికి జూన్ 22వ తేదీలోగా పంపుకోవచ్చును. చిరునామా:—కార్యదర్శి, హరిజన హాస్టల్ కమిటీ ఉదయగిరి, నెల్లూరుజిల్లా.

రాష్ట్రీయ జన్మదినోత్సవంనాడు (జూన్ 3వ తేదీ) సెలవుగా బొంబాయి ప్రభుత్వం ప్రకటించింది.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జూన్ 1, బుధవారం

ఆశాభంగం

బెర్లిన్ బ్లాకేడ్‌ను విరమించాలని, తిరిగి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశాన్ని జరపాలని ఒడంబడిక కుదిరినప్పుడు కేవలం బెర్లిన్ వివాదం మాత్రమే కాకుండా జర్మనీ భవితవ్య సమస్య సయితం—అంతే కాక, ప్రాక్పశ్చిమ విభేదాల సమస్య కూడా—పరిష్కారం కావచ్చునని ఆశించినవారు లేక పోలేదు.

"రష్యా ఈసారి చిత్తశుద్ధితో వర్తిస్తున్నది" అని ప్రెసిడెంట్ ట్రూమన్ వెల్లడించిన విశ్వాసం ఈ ఆశకు ప్రాణం పోసింది.

బ్లాకేడ్ విరమణ తర్వాత ఎన్ని రోజులకు విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలన్న ప్రశ్నపై వచ్చిన అభిప్రాయభేదాన్ని తొలగించుకొనడంలో ఉభయ పక్షాలు ప్రదర్శించిన సహనౌదార్యాలు ఈ ఆశకు బలమిచ్చాయి.

కాని, బ్లాకేడ్ విరమణ ప్రారంభమైందో, లేదో, వీరు కలిసి రావడం లేదని వారు—వారు పేచీలకు దిగుతున్నారని వీరు— పరస్పరారోపణలకు ఉద్యమించారు.

ఒకదానివెనుక మరొకటి చొప్పున ఏవేవో వివాదాలు రేకెత్తడం, బ్రిటిష్ వారు తిరిగి విమానాలద్వారా బెర్లిన్‌కు సప్లయిలను ప్రారంభించడం తప్పలేదు కూడా.

ఇక, పారిస్‌లో ఏడురోజులుగా కొనసాగుతున్న విదేశాంగ మంత్రుల సభలో నానాటికి విభేదాలు పెరుగుతున్నవే కాని, తగ్గడంలేదు. చూడగా, ఇదివరకటి సమావేశాలవలె ఇది కూడా నిష్ఫలం కానున్నట్టే తోస్తున్నది.

పరిష్కారేచ్ఛ కొంతవరకు ఉభయ పక్షాల కున్నప్పటికీ, పరస్పరానుమానా లేమి, భయ సంకోచాలేమి ప్రాక్పశ్చిమ రాజ్యాలలో జీరించిపోయాయని, సామరస్యావకాశం మరిలేదని దీన్నిబట్టి తీర్మానించుకోవలసిందేనా?

శ్రీ అన్నే అంజయ్యగారి రాజీనామా

ఆంధ్రకాంగ్రెస్ కార్యవర్గంనుంచి

విజయవాడ, మే 30—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ అన్నే అంజయ్యగారు కాంగ్రెస్ వర్గ రాజకీయాలపట్ల విరసనగా తెలుపుతూ తన సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్టు రూఢిగా తెలుస్తున్నది.

ఆయన రాజీనామాను ఆమోదించడం విషయమై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య రంగాగారు విదేశపర్యటన ముగించుకొని ఇండియాకు తిరిగివచ్చినతర్వాత రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంవారు ఆలోచిస్తారట.

మే 17వ తేదీని గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నికలు జరపడానికి శ్రీ అన్నే అంజయ్యగారు రాష్ట్రకాంగ్రెస్ వారిచే స్పెషల్ ఆఫీసర్‌గా నియమించబడ్డ విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు సువిదితమే.

గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవికి పోటీచేసిన శ్రీ ఇరుకులపాటి గోవిందరావుగారు ఎన్నికలు సక్రమంగా జరపబడలేదని; క్రొత్తగా జరిగిన ఎన్నికలను రద్దుచేయించవలసిందని దరఖాస్తు పెట్టుకోగా కొత్త అధ్యక్షునికి చార్జి అప్పగించకుండా "స్టే ఆర్డర్" జారీచెయ్యవలసిందిగా రాష్ట్రకాంగ్రెస్‌కు జిల్లాకాంగ్రెస్ ట్రిబ్యూనల్‌వారు విజ్ఞప్తిచేశారు. కొత్తఅధ్యక్షుడు మినిట్సు పుస్తకాన్ని ట్రిబ్యూనల్ వారికి సమర్పించవలసిందిగా కూడా ఉత్తరువు జారీచేశారు.

శరణార్థులకు సెకండరీ స్కూల్

మద్రాసు ప్రభుత్వం యోచన

మద్రాసు, మే 31—

అవడివద్ద పాకిస్తాన్ శరణార్థులకు సెకండరీ స్కూల్ నెలకొల్పే నిమిత్తం చెంగల్పట్టుజిల్లా బోర్డు చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

జోగుపల్లి శ్రోత్రియంలో 24 మంది అరెస్టు

నెల్లూరు, మే 30—

గూడూరికి పదిమైళ్ళ దూరంలో వుండే జోగుపల్లి శ్రోత్రియంలో 24వ తేదీన కొట్లాట జరిగినట్లు, ఆ సందర్భంలో 24 గురిని అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది.

సావర్కార్ జన్మదినోత్సవం

నెల్లూరు, మే 30—

ఈనెల 28వ తేదీ సాయంత్రం స్టోన్ హవుస్ పేట వైశ్య వ్యాయామ మండలిలో శ్రీ కె. వి. మాధవరావుగారి అధ్యక్షతను హిందూ మహాసభ దినోత్సవం సావర్కార్ జన్మదినోత్సవం జరిగింది.

శ్రీ మాధవరావుగారు హిందూ మహాసభ నూతన ఆర్థిక ప్రణాళికను గురించి ముచ్చటిస్తూ, ఇది ప్రజాస్వామ్య సిద్ధాంతముల ననుసరించి తయారుచేయబడిందనీ, సర్వేజనా స్సుఖినో భవంతు, అనే న్యాయంకొరకు కృషిచేస్తూ అఖండ హిందూస్థానమును, సుస్థిర పునాదుల మీద నెలకొల్పుటయే హిందూమహాసభ ఆశయమనీ ఉద్ఘాటించారు.

శ్రీ గాజులపల్లి ఆదిశేషశర్మగారు సావర్కార్ జీవిత విశేషాలనుగురించి ఉపన్యసించారు.

బొంబాయిరాష్ట్రంలో చేరిన దక్కన్ సంస్థానాలలోని సోషలిస్టుపార్టీ వర్కర్లు సోమవారంనాడు సమావేశమై, ఈ సంస్థానాలనుంచి బొంబాయి అసెంబ్లీకి సభ్యులను నామినేట్ చేయరాదని, ఎన్నిక జరిపించాలని తీర్మానించారు.

ఆదివాసులతో మలాన్ కుట్ర

ఎన్నికలకు పూర్వమే జరిగిన ఒడంబడిక

(మన ప్రత్యేక విలేఖరి)

జోహాన్స్‌బర్గ్, మే 30—

దక్షిణాఫ్రికా ఆదివాసులు గత సంవత్సరం ఎన్నికలలో నేటాల్ నేషనలిస్టు పార్టీవారికి సహకరించినట్లయితే, నిర్దాక్షిణ్యంగా భారతీయులను తరిమివేసి, వారి ఆస్తిపాస్తులవన్నింటినీ ఆదివాసుల హక్కుభుక్తం చేసుకోడానికి ఒక రహస్యపు ఒడంబడిక జరిగింది. నేషనలిస్టుపార్టీవారు పై నిబంధన, ఆదివాసుల కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ ఏ. బి. జుమాకు వాగ్దానం యిచ్చారు.

ఆదివాసుల వ్యవహారాల శాఖామంత్రి జీతాన్ని తగ్గించాలని నేడు పార్లమెంటులో ప్రతిపాదించబడిన ఒక తీర్మానంపై చర్చ సందర్భంలో పైన పేర్కొన్న ఒడంబడిక బహిరంగపర్చబడింది.

కల్తీ సరుకు అమ్మకం నివారణ

బిల్లు సిద్ధపరచ బడిందట

మద్రాసు, మే 31—

ప్రజలు విస్తారంగా వాడుకునే ఆహారధాన్యాలు ఇతర వస్తువులలో కల్తీచేసి అమ్మడాన్ని నివారించే నిమిత్తం ఒక చట్టాన్ని అమలుపరచడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. "మద్రాసు కల్తీల నివారణ బిల్లు" అనేపేర ఒక బిల్లు సిద్ధం చేయబడి వున్నది, మంత్రివర్గం దీనిని ఆమోదించవలసి వున్నది.

"సత్యమేవ జయతే"

ఇండియా ప్రభుత్వం ముద్రలో చేర్చడానికి తుదినిర్ణయం

న్యూఢిల్లీ, మే 30—

"సత్యమేవ జయతే" (సత్యమే జయిస్తుంది) అనే ప్రవచనాన్ని దేవనాగరి లిపిలో ఇండియా ప్రభుత్వం ముద్రలో శాశ్వతంగా చేర్చవలెనని ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లుగా నేడు ఒక ప్రకటన వెలువడింది.

గాంధీమహాత్ముని సిద్ధాంతాలకు ప్రధాన ప్రాతిపదికమైన ఈ ప్రవచనం అన్ని మతములవారికి ఆమోదకరం కాగలదన్న భావంతోనే ఇండియా ప్రభుత్వం ముద్రలో చేర్చడానికి నిర్ణయించబడింది.

వేళమ్మాళ్ హత్యకేసు

కాశీ విశ్వనాథన్ ఉరిశిక్ష రద్దుచెయ్యడానికి తిరస్కృతి

మద్రాసు, మే 31—

పోలీసు శాఖకు చెందిన ఒక ఉన్నతోద్యోగి భార్య వేళమ్మాళ్ హత్య సందర్భంలో ఉరిశిక్ష విధించబడిన కాశీ విశ్వనాథన్ పట్ల దయచూపవలసిందని ఇండియా గవర్నర్ జనరల్‌కు మరణదండనను రద్దుచెయ్య వలసిందని మద్రాసు ప్రభుత్వానికి పెట్టుకున్న పిటిషన్‌లు నిరాకరించబడినవని తెలుస్తున్నది.

1948 జనవరి 15న ప్రొంకాలలో రాయపేటలో (చెన్నపురి) వేళమ్మాళ్ హత్యచేయబడిన సంగతి పాఠకులకు విదితమే.

బొంబాయిలో జూన్ 15వ తేదీవరకు సభలపై నిషేధాన్ని పొడిగిస్తూ మంగళవారంనాడు పోలీసు కమిషనర్ ఉత్తరువులు జారీచేశారు.

1వ పేజీ తరువాయి

రాజ్యాంగ పరిషత్తు చర్చ

దైనా లేక పరిపాలన సుకరంగా సాగకుండా వుండడానికి కోర్టుదగిల ప్రజల మనస్సులో నుంచి ఈ ప్రత్యేకతా భావాన్ని పెకలించివెయ్యాలేము.

రాష్ట్రంలో గవర్నరును నామినేషన్‌ద్వారా నియమించడమంటే తమ రాష్ట్రం గవర్నరును తామే ఎన్నుకొనడానికి ప్రజలకుగల ప్రజాస్వామిక హక్కును త్రోసిరాజనడంతప్ప అన్యథా కాదు అని ఒక వాదమున్నది. అయితే ప్రజాస్వామికానికి చెప్పబడ్డ నిర్వచన పరిశాబరనె నా అభిప్రాయం, ఇటీవల కొంది సంవత్సరాలలో ప్రజాస్వామిక ప్రభుత్వాలు, సంస్థలు కూలిపోవడము నా కళ్ళారా చూదాను. ప్రజాస్వామిక పద్ధతులకు మరొకపరీక్ష. ఆ సంస్థలు సుస్థిరంగా వుండడమే ప్రజాస్వామిక పద్ధతులకోసం పట్టుబట్టడం ద్వారా మనం ప్రజాస్వామ్య సంస్థ న్యాయాన్ని భగ్నం చెయ్యకూడదు.

మన కళ్ళఎదుటనే అనేక ప్రభుత్వాలు కూలిపోయాయి. ఎంతో కష్టకాలం గడిచింది. ఈ పరిస్థితులలో మనం ఒక్క సంగతిని— దేశమంతటా సమైక్య ప్రభుత్వవిధానం అమలులో వుండాలనే సంగతి—జ్ఞాపకం వుంచుకోవాలి.

ఇది అనుభవంలోకి రావాలంటే రాష్ట్రగవర్నరును నామినేషన్‌ద్వారా నియమించడమే ఉత్తమ పద్ధతి. అందువల్ల రాష్ట్ర గవర్నర్లను అధ్యక్షుడు నామినేషన్ ద్వారా నియమించడంలో ప్రజాస్వామికం కానిదేదీలేదు.

గవర్నర్లను నామినేటు చేసేటప్పుడు ఇతర రాష్ట్రాలవారిని నియమించే సంగతిని గురించి కూడా ఆలోచించాలి. అయితే పరిపాలనా సౌష్ఠవం మాత్రం కుంటుపడకూడదు. అయితే ఈ పద్ధతిలో మైనారిటీలకు ప్రాతినిధ్యం వుండకపోవచ్చునని సభవారు అభ్యంతరం పెట్టవచ్చును, కాని ముందుముందు మైనారిటీ. మెజారిటీ వర్గాలవారిని పరస్పర విభిన్నంగా మాట్లాడడమనేది వుండబోదని నా విశ్వాసం. ప్రస్తుతం నా ఆశల విషయాన్ని స్పష్టంగా వివరించడం కోసమే ఈ పదజాలాన్ని ఉపయోగించవలసివస్తున్నది. ప్రస్తుత సవరణ ఆమోదించబడినట్లయితే రాష్ట్ర గవర్నర్ల నియామకంలో ఎన్నికల పద్ధతి నియామకంకన్న మైనారిటీ వర్గాలవారికి ఎక్కువ అవకాశం లభించగలదనే నానమ్మకం. అందువల్ల ఈ సవరణను సభవారు ఏకగ్రీవంగా ఆమోదించగలరనే ఆశిస్తున్నాను."

పండిట్ నెహ్రూ ప్రసంగానంతరం అస్సాం సభ్యుడు సర్ మహమ్మద్ సాదుల్లా ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ఈ సవరణకు అనుకూలంగా మాట్లాడిన తరువాత తాను దానికి వ్యతిరేకంగా మాట్లాడడం అనవసరమే అయినా తాను కొన్ని సిద్ధాంతాలకు కట్టుబడివున్నవాడిని కనుక దానికి వ్యతిరేకంగా మాట్లాడదలచానని, ఈ సవరణ నవభారత రాజ్యాంగం ఆశయాలకు విరుద్ధంగా వున్నదని అన్నారు.

డాక్టర్ అంబేద్కర్ ప్రసంగిస్తూ రాష్ట్రగవర్నర్ రాష్ట్రానికి నామమాత్రపు అధికారి మాత్రమేనని అలాంటప్పుడు ఆయనను ఎన్నుకోబడ్డ కేంద్రంచే నియమించబడ్డ ఒకటైనని వాదించారు.

అంతట సభవారు రాష్ట్రాల గవర్నర్లను నామినేషన్‌ద్వారా నియమించాలన్న శ్రీ ప్రజేశ్వర ప్రసాద్ సవరణను ఎక్కువ మెజారిటీతో ఆమోదించారు.

132 వ క్లాజుకు డాక్టర్ అంబేద్కర్ సవరణ

అటరువాత సభవారు 132వ క్లాజుకు బదులుగా డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన మరొక క్లాజును చర్చించడం ప్రారంభించారు. ఈ 132 క్లాజులో రాష్ట్ర గవర్నర్ పదవీకాల పరిమితి అయిదు సంవత్సరాలని, అయితే ప్రెసిడెంటు కోరినప్పుడు ఈయనను పదవీ భ్రష్టుని చేయవచ్చునని లేకపోతే తన రాజీనామాను అధ్యక్షునికి అందచేయడానికి అవకాశం కలదని పేర్కొనబడింది.

శ్రీ ప్రజేశ్వర ప్రసాద్ దీనికి ఒక సవరణను ప్రతిపాదించారు. "ప్రెసిడెంటు ఇష్టం వచ్చినంతకాలం రాష్ట్రగవర్నర్ అధికారంలో వుండగలడు." అని శ్రీ ప్రజేశ్వర ప్రసాద్ తన సవరణలో పేర్కొన్నారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ప్రసంగిస్తూ ఈ సవరణను ఆమోదించడమే ఉత్తమం అని అన్నారు.

మధ్యభారత్ ప్రతినిధి శ్రీ వి. యస్. సర్వాటే ప్రసంగిస్తూ రాష్ట్ర గవర్నర్ల సంగతినిగురించి చర్చించేటప్పుడు ఈ గవర్నర్ల హోదాగల సంస్థానాల రాజప్రముఖుల సంగతిగురించికూడా చర్చించడం మంచిదని సూచించారు.

ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా డాక్టర్ అంబేద్కర్ సవరణను ప్రతిఘటిస్తు ప్రసంగించారు. ఈ నియమాన్ని ఆమోదించడంవల్ల రాష్ట్రగవర్నర్ యూనియన్ అధ్యక్షుని చేతిలో కీలుబొమ్మ కాగలడనివిమర్శించారు.

గవర్నర్లందరికి రిటైర్‌మెంటు ఎలవెన్సులు ఇవ్వాలని చర్చలో ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణను ప్రతిపాదించారు. కాని సభవారు దీనిని మెజారిటీ ఓట్లతో నిరాకరించారు.

డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ ప్రసంగిస్తూ, గవర్నర్లకు రిటైరింగ్ అలవెన్సులు ఇచ్చేటట్లయితే రాయబారులకు, తదితరులకూ కూడా ఇవ్వవలసివస్తుందని అన్నారు.

సర్దార్ హుకుంసింగ్ కూడా ప్రొఫెసర్ షా సవరణను ప్రతిఘటించారు.

అంతట సభవారు గవర్నర్ అయిదు సంవత్సరాలపాటు అధికారంలో వుండవచ్చునని, ఈలోగా ప్రెసిడెంటు కోరినట్లయితే పదవీభ్రష్టుని చేయవచ్చుననీ, లేక గవర్నర్ అధ్యక్షునికి తన రాజీనామాను అందచేయవచ్చునని పేర్కొనబడ్డ క్లాజును ఆమోదించారు.

గవర్నర్లకు రిటైరింగ్ ఎలవెన్సులు ఇవ్వాలన్న ప్రొఫెసర్ షా సవరణను నిరాకరించిన తరువాత శ్రీ హెచ్. వి. కామత్ గవర్నర్ పదవీస్వీకరణ సమయంలో చేయవలసిన ప్రమాణాన్ని గురించి ప్రతిపాదించిన సవరణను ఆమోదించారు. గవర్నరు పదవీస్వీకార సమయంలో తనకు ఇష్టమైతే దేవుని పేరిట ప్రమాణంచేయవచ్చు. కాని దేవుని పేరిట ప్రమాణం చేయవలసిన అవసరంలేదని ఈ సవరణలో స్పష్టంగా పేర్కొనబడింది.

అంతట రాజ్యాంగ పరిషత్తు సమావేశం మర్నాటికి వాయిదాపడింది.

వేరుశనగపిండి ఎగుమతులు

ప్రభుత్వం కట్టుదిట్టాలు

మద్రాసు, మే 31—

మద్రాసు ప్రభుత్వం క్రిందిప్రకటన చేసింది:

గడచిన జనవరిలో వేరుశనగపిండిధరలు పెరగడంపై కంట్రోల్ ఎత్తివేసిన కారణంగా అన్ని జిల్లాలనుండి వేరుశనగపిండి ఎక్కువవడానికి వీలుగా ఆ ఎరువు రవాణాను క్రమబద్ధం చెయ్యవలసిన అగత్యం ఏర్పడినది. ఇందు నిమిత్తం రాష్ట్రంలోని జిల్లాలు క్రింద తెల్పబడిన రెండు వర్గాలుగా చేర్చబడినవి.

"ఏ" వర్గం (మిగులు జిల్లాలు) ఉత్తర విశాఖ, దక్షిణ విశాఖ, గుంటూరు, కృష్ణ, బళ్ళారి, అనంతపురం, కడప, కర్నూలు, చెంగల్పట్టు, మద్రాసు, దక్షిణ ఆర్కాట్, సేలం, చిత్తూరు జిల్లాలు.

"బి" వర్గం (తరుగుజిల్లాలు) తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, నెల్లూరు ఉత్తర ఆర్కాడ్, తిరుచిరపల్లి, తంజావూరు, మదుర, రామనాడ్, తిరునల్వేలి, కోయంబత్తూర్, మలబార్, దక్షిణ కనరా, నీలగిరి జిల్లాలు.

"ఏ" వర్గంలోని జిల్లాలనుంచి "బి" వర్గంలోని జిల్లాలకు మాత్రమే వేరుశనగపిండిని రవాణా చెయ్యవచ్చు. "బి" జిల్లాలనుంచి "ఏ" జిల్లాలకు గాని, "ఏ" వర్గంలోని లేదా "బి" వర్గంలోని ఒక జిల్లానుంచి మరొక జిల్లాకుగాని పిండిని ఎగుమతి చెయ్యరాదు."

ఎరువుల రవాణాపై నిషేధం రద్దు

కరాచీ, మే 31—

రేపు అంతర్జాతీయ అత్యవసర ఆహార సంఘం రసాయనపు ఎరువుల రవాణాపై అమలులోగల నిషేధాలను రద్దుచేయగలదని తెలుస్తున్నది.

కాంచన గంగ నుంచి కన్యాకుమారివరకు విమాన సౌకర్యం

తిరుపతి, మే 31—

రామేశ్వరం నుంచి తిరుపతి మీదుగా హరిద్వారానికి విమానయాన సౌకర్యం కల్పించడానికి ఇండియా ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

రెండురోజులలో ఈ మూడు పుణ్యక్షేత్రాలకు చేరడానికి అవకాశం కల్పించాలని ప్రభుత్వం వారి ఉద్దేశము.

తిరుమలకు టెలిగ్రాఫ్ టెలిఫోన్ సౌకర్యాలు

తిరుపతి, మే 31—

పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ డి. శివరావుగారు (మద్రాసు) యిక్కడికి వచ్చిన సందర్భంలో పత్రికా విలేఖరులు ఇంటర్వ్యూ చెయ్యగా తిరుమలలో టెలిగ్రాఫ్, టెలిఫోన్ సౌకర్యాలు ఎక్కువ చెయ్యవలసిందిగా అధికారులకు ఉత్తరువులు యిస్తున్నట్లు తెలియజేశారు.

తిరుమలకు టెలిగ్రాఫ్, టెలిఫోన్ సౌకర్యాలు తగినంతగా లేకపోవడంచేత చాలాయిబ్బంది కలుగుతున్నదని తిరుపతి పౌరులు ఆయనకు తెలియజేశారు.

ఆయుర్వేద వైద్యాలయాల తనిఖీ

ముగ్గురు ఇన్‌స్పెక్టర్ల నియామకానికి నిర్ణయం

మద్రాసు, మే 30—

ఆయుర్వేద వైద్యాలయాలను తనిఖీ చేసే నిమిత్తం ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను నియమించడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది. వీరు 'ఇన్‌స్పెక్టర్స్ ఆఫ్ డిస్పెన్సరీస్'గా వ్యవహరించబడుతారు. చెన్నరాష్ట్రంలో ప్రస్తుతం వున్న 500 వైద్యాలయాలను వీరు తనిఖీ చెయ్యాలి.

ఇప్పటివరకు జిల్లా మెడికల్ ఆఫీసర్లు ఈ కార్యకలాపాన్ని నిర్వహిస్తున్నారు.

ఇండియాకు ప్రయాణం

కలకత్తా, మే 31—

నేపాల్ నేషనల్ కాంగ్రెసు మాజీ-అధ్యక్షుడు శ్రీ బి. పి. కోయిరాలకు స్వస్థతనేకూరగానే సాధ్యమైనంత త్వరలో ఇండియాకు పంపించగలమని నేపాల్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

పెట్రోల్ బంకుల తనిఖీ

నిడుద్రోలు, మే 30—

పెట్రోల్‌లో అక్రమవ్యాపారం జరుగుచున్నదనే అనుమానంపై అన్ని పెట్రోలు బంకులను తనిఖీచేసి స్టాక్ విషయం తెలుసుకోవలసిందిగా ప్రభుత్వంవారు వుత్తర్వులు పంపినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో రావుబహదూర్. రావుల హరి ప్రసాదరావు పంతులుగారి పెట్రోల్ బంకును డిప్యూటీ తహసీల్దార్ శ్రీ అద్దంకి వెంకటావుగారు తనిఖీ చేశారు.

జిల్లా బోర్డులకు కాంగ్రెసు సభ్యుల అర్హతలు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ ప్రకటన

విజయవాడ, మే 28—

మే 27వ తేదీని విజయవాడ ఆంధ్రరత్న భవనమందు జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో మార్పుచేయబడిన స్థానిక సంస్థల కాంగ్రెసుపార్టీల నియమావళిని గురించి దిగువ తీర్మానాలు ఆమోదించబడినవి:

స్థానిక సంస్థలకు కాంగ్రెసు అభ్యర్థిగా నుండదలచినవారు రాష్ట్రకాంగ్రెసు సంఘము నిర్ణయించిన తేదీలోపు తమ దరఖాస్తుతోబాటు 4 (1) లో పేర్కొనబడిన నిర్ణయదరఖాస్తు రుసుముతో జిల్లా కాంగ్రెసు కార్యాలయములో వ్యయముగాగాని లేక మనియార్డరుద్వారా గాని చెల్లించి రసీదు పొందవలెను.

ఒక దరఖాస్తు రాష్ట్రకాంగ్రెసు సంఘమునకు గూడ పంపవలెను.

దరఖాస్తు తేదీకి పూర్వము కనీసము ఒక సంవత్సరమునుండి ప్రాథమిక సభ్యులుగా గాని లేక అమలులోనున్న కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వముకలిగి గాని వుండవలెను. దరఖాస్తు నాటికి ఖాదీకు కాంగ్రెసు నిబంధనావళిలోని అర్హత గూడ కలిగియుండవలెను.

అయితే రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘంవారు తగుహేతువు ప్రత్యేక వ్యక్తుల విషయంలో మినహాయింపు చేయవచ్చును. అట్టివారు దరఖాస్తునాటి నుండి కాంగ్రెస్ నియమనిబంధనలకు బద్ధులై యుండవలెను.

కాంగ్రెస్‌కు సంబంధించని ఇతర రాజకీయ పార్టీలలో సభ్యులుగా నుండరాదు

కాంగ్రెస్ పక్ష అభ్యర్థి ఎల్లప్పుడును విధిగ ఖద్దరు ధరించుచుండవలెను.

అభ్యర్థుల నియామకం

స్థానికసంస్థల ఎన్నికలకు అభ్యర్థులను నిలుపుటలో మునిసిపాలిటీయైనయెడల పట్టణ లేక పట్టణ సంయుక్త కార్యసంఘము సలహాసంఘముగను, జిల్లా అభ్యర్థుల నిర్ణయసంఘము (సెలెక్షన్ కమిటీ) నిర్ణయసంఘముగను, రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘము పరిష్కార సంఘముగను ఉండును.

జిల్లా బోర్డు అయినయెడల సెలెక్షన్ కమిటీ నిర్ణయ సంఘముగను, రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘము పరిష్కార సంఘముగను ఉండును.

స్థానిక సంస్థలకు అభ్యర్థుల నియామకము గావించుటలో ఏ తగాదాలువచ్చినను రాష్ట్ర కార్యసంఘంవారే పరిష్కరింతురు.

సెలెక్షన్ కమిటీ నిర్ణయంపై నిర్ణీత గడువులోపుగా ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘమునకు అప్పీలును పంపుకొనవచ్చును. ఈ అప్పీళ్ళపై రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గంవారు విచారించి, అంతిమనిర్ణయం చేయుదురు.

సెలెక్షన్ కమిటీ

జిల్లా సెలెక్షన్ కమిటీకి ఏడుగురు సభ్యులు వుండవలెను. అందు ఐదుగురు జిల్లా కాంగ్రెసు సంఘముచే క్రింద (బి) లో చెప్పబడిన విధముగ ఎన్నుకోబడినవారు, ఇద్దరు (సి) లో చెప్పబడిన విధంగా నియమింపబడినవారును అయి వుండవలెను.

రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గముచే నిర్ణయించబడు తేదీన జిల్లా కాంగ్రెసుసంఘ సర్వసభ్య సమావేశము జరిపి, సింగిల్ ట్రాన్సఫరబుల్ ఓటు వలన, ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్‌రీత్యా రహస్య బ్యాలెటు పద్ధతిన సెలెక్షన్ కమిటీకి ఐదుగురు సభ్యులను ఎన్నుకొనవలెను.

ఆ జిల్లా వాసులయిన యిద్దరిని రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘము సెలెక్షన్ కమిటీకి నియమించును. అయితే అట్లునియమించబడువారు స్థానికసంస్థల అభ్యర్థిత్వముకు దరఖాస్తు చేయనివారై యుండవలెను.

జిల్లా కాంగ్రెసు సంఘమైన నిర్ణీతవ్యవధిలో సెలెక్షన్ కమిటీకి సభ్యులను ఎన్నుకొననిచో, అట్లు ఎన్నుకోబడవలసిన ఐదుగురు సభ్యులను గూడ రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘమే నియమించును.

సెలెక్షన్ కమిటీ సభ్యులు రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గము నిర్ణయించు తేదీన సమావేశమై తమలో ఒకరిని అధ్యక్షునిగా ఎన్నుకొనవలెను.

జిల్లా కాంగ్రెసు సంఘంవారు తమకు చేరిన దరఖాస్తులన్నింటిని జిల్లా సెలెక్షన్ కమిటీ అధ్యక్షునకు వారి ఎన్నికయిన వెంటనే అందజేయవలెను.

జిల్లా సెలెక్షన్ కమిటీ సమావేశాలలో అధ్యక్షునకు కాసింగు ఓటులేదు ఏ విషయముపైనైనను సమాన ఓటింగు వచ్చునో అట్టి విషయాలను రాష్ట్రకాంగ్రెసు కార్యసంఘ అంత్య నిర్ణయముకు పంపవలెను.

జిల్లాకాంగ్రెసు సెలెక్షన్ కమిటీవారు ఆయా తాలూకాలలో విస్తృత కార్యక్రమ ప్రకారము ప్రజాభిప్రాయ సేకరణకు పర్యటనచేసి, తమ నిర్ణయములను రాష్ట్ర కాంగ్రెస్ కార్యసంఘము నిర్ణయించబడు తేదీలోగా జిల్లా కాంగ్రెసు ఆఫీసు నోటీసుబోర్డుపై ప్రకటించి, కాపీలను రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయమునకు, పత్రికలకు పంపవలెను.

రుసుము

మునిసిపాలిటీ అభ్యర్థిత్వ రుసుము రు 35/-లు జిల్లాబోర్డు అభ్యర్థిత్వ రుసుము రు. 80/-లు అన్ని ప్రత్యేక స్థానములకు రు 10/-లు జిల్లా సెలెక్షన్ నిర్ణయాలపై రాష్ట్ర కాంగ్రెసు సంఘమునకు చేయు అప్పీలు రుసుము రు. 20/-లు. ఏ పరిస్థితులలోను పైన వుదహరించిన రుసుములు వాపసు చేయబడవు.

జిల్లా బోర్డుల విషయములో ఆయా జిల్లాల అభ్యర్థి దరఖాస్తు రుసుములో రాష్ట్ర కాంగ్రెసు సంఘమునకు మూడవవంతు మిగిలినది జిల్లా జిల్లాకాంగ్రెసు సంఘమునకు చెందును.

మునిసిపాలిటీల విషయంలో అభ్యర్థిత్వ దరఖాస్తు రుసుములో రాష్ట్రసంఘమునకు మూడవ వంతు, మిగిలినది జిల్లా సంఘమునకు సంబంధించిన పట్టణం లేక పట్టణ కేంద్ర కాంగ్రెసు సంఘమునకు సరిసమానముగ చెందును.

జిల్లా, పట్టణ, పట్టణ కేంద్ర కాంగ్రెసు సంఘాలకు చెందు దరఖాస్తురుసుము సెలెక్షన్ కమిటీ ఖర్చులకు, ఎన్నికల ప్రచార ఖర్చులకు మాత్రమే వినియోగపడవలెను.

ఈ నియమావళిలోని నియమముల అర్థము నిర్వచనము చేయుటలో గలుగు సందేహములపై తగు వివరీకరణ, అంతిమనిర్ణయముచేయు అధికారము.

ఈ నియమములలో అవసరమగు మార్పులు సవరణలుచేయు అధికారము రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గముకు గలదు.

మరియు అత్యవసర పరిస్థితులు ఏర్పడి, జిల్లా అభ్యర్థుల నియామక సంఘముచే ఎన్నిక సరిపడు సాధ్యముకానపుడు అభ్యర్థుల నిర్ణయ కార్యక్రమము మామూలు పద్ధతిన జరుగుటకు వీలులేనపుడు తగురీతిగా వ్యవహరించుటకు గూడా రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గముకు అధికారము గలదు.

సిమెంటు పంపిణీ

ఇండియా మొత్తంపై సవ్యంగా జరగడానికి కృషి

కంట్రోల్ విధానం పునర్నిర్ణయించబడవచ్చునట

మద్రాసు, మే 31—

ఇనుము, ఉక్కు కంట్రోల్ విషయంలో అనుసరిస్తున్న విధానాన్నే సిమెంటు కంట్రోల్‌కు కూడా వర్తింపజేసే విషయమై ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని. ఈ విషయమై త్వరలో ఒక నిర్ణయం చెయ్యవచ్చునని తెలుస్తున్నది.

సిమెంటు అవసరాలను ప్రాజెక్టులకు, ఇరిగేషన్ పనులకు, ప్రభుత్వం నిర్వహిస్తున్న పరిశ్రమలకు, వ్యక్తులకు—ఈ విధంగా తరగతులుగా చేర్చడానికి కంట్రోల్ ఉత్తరువులను సవరించాలని ప్రభుత్వం తలపోస్తున్నదట, ఉక్కు, ఇనుము అవసరాలు ఈ విధంగానే తరగతి వారీ చేర్పబడుతవి.

సిమెంటును న్యాయమైన పద్ధతిలో పంపిణీ చేసేవిషయమై చర్చించేనిమిత్తం మే 28వ తేదీని న్యూఢిల్లీలో జరిగినసభలో పై సూచన చెయ్యబడింది. వివిధ రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు వారి దర్బారులో పాల్గొన్నారు. ఇండియా పారిశ్రామిక శాఖామంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ సభకు అధ్యక్షత వహించారు.

చెన్నరాష్ట్రంలో రాష్ట్రానికి అవసరమైన సిమెంటుకన్నా ఎక్కువ ఉత్పత్తి చేయబడుతున్నది. అయితే, "తరుగు రాష్ట్రాలు" వున్న కారణంచేత యిక్కడనుంచి కొంత సిమెంటును ఎగుమతి చెయ్యవలసి వుంటుంది. అంతేకాక ఇండియా మొత్తంలో ఉత్పత్తి చేయబడే సిమెంటును మరింత సవ్యమైన పద్ధతిలో పంపకం చెయ్యడం గురించి ఢిల్లీ సభలో చర్చించబడింది.

రాష్ట్రం వారీగా సిమెంటు అవసరాలను నిర్ణయించి, న్యాయమైనకోటాలను వాటికి కేటాయించే నిమిత్తం ఉక్కు, ఇనుము కంట్రోల్‌కు అనుసరిస్తున్న విధానమే సిమెంటుకుకూడా వర్తింపచెయ్యాలని సభవారు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

మద్రాసు ప్రభుత్వ ప్రతినిధిగా ఈ సభకు హాజరైన శ్రీ కె. శివానందం (కంట్రోల్సు కమీషనర్, డైరెక్టర్) ఢిల్లీనుంచి విమానంలో నిన్న సాయంకాలమే చెన్నపురి తిరిగివచ్చారు.

దొంగ కంపెనీలు

ఇనుము, ఉక్కు లైసెన్సులు గలవాటి విషయమై సోదా

అంబాలా, మే 30—

ఇనుము, ఉక్కు లైసెన్సులు పొందివున్న దొంగ కంపెనీలను పట్టుకొనే నిమిత్తమై నేడు తూర్పు పంజాబు రాష్ట్ర మంతటా రహస్య పోలీసుశాఖవారు ఒక్కుమ్మడిగా సోదాలు చేశారు.

ఇనుము, ఉక్కు వ్యాపారం చేస్తున్న కంపెనీల రెకార్డులు పుస్తకాలన్నింటిని ఈ సోదాల్లో వారు పట్టుకొనిపోయారు. ఇంతవరకు ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

ఈ సంవత్సరం ఇనుము, ఉక్కు పర్మిట్లు దాదాపు 8 వేలవరకు జారీ చేయబడినవి. ఇందులో చాలాభాగం దొంగ కంపెనీల పేర్లతోనే కలవని అనుమానంపై ఈ సోదాలు జరిగినవి.

రైతులకు గతనెలలో ఎరువుల సప్లయి

ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, మే 30

మద్రాసు ప్రభుత్వం వ్యవసాయ శాఖవారు మార్చినెలలో రైతులకు సప్లయిచేసిన యినుము, ఉక్కు, ఎరువులు వగైరాలను గురించి నేడొక అధికారప్రకటన వెలువరించింది. నెలప్రారంభంలో 1,313 టన్నులు స్టాకువుండగా రాష్ట్రానికి వచ్చిన 428 టన్నుల స్టాండర్డు ఉక్కుతో సహ 801 టన్నులను వ్యవసాయ శాఖవారు పంపిణీ చేశారు. నాన్-స్టాండర్డు ఉక్కు 65 టన్నుల సప్లయి చేయబడింది. 41,488 టన్నుల అమ్మోనియం సల్ఫేట్, 15000 టన్నుల అమ్మోనియం ఫాస్ఫేట్ సప్లయి చేయబడిందికూడా.

మద్రాసు ప్రభుత్వం చీఫ్ సెక్రటరి

మద్రాసు, మే 30—

కొన్ని రోజులనుంచి సెలవులోవున్న శ్రీ కె. రామున్ని మీనన్ నేడు మద్రాసు ప్రభుత్వం చీఫ్ సెక్రటరీగా బాధ్యత వహించుకొన్నారు. శ్రీ మీనన్ సెలవుకాలంలో పనిని నిర్వహించిన శ్రీ సి. కె. విజయరాఘవన్ ఇప్పుడికి రెవిన్యూ బోర్డులో మొదటి సభ్యుడుగా పనిచేస్తారు. సివిల్ సప్లయిస్ శాఖను ఆయన నిర్వహిస్తారు.

ప్రస్తుతం ఈ శాఖను నిర్వహిస్తున్న శ్రీ వి. ఎన్. హెక్కాడీ జమీందారీ రద్దు కార్యకలాపాలను నిర్వహిస్తారు.

కమ్యూనిస్టు చైనాతో వాణిజ్య ప్రారంభానికి అమెరికా యోచన

—కొత్త ప్రభుత్వాన్ని గుర్తించవచ్చునట కూడా

వాషింగ్టన్, మే 30—

కమ్యూనిస్టు చైనాతో వర్తక, వ్యాపారాలు సాగించడానికి అనుగుణంగా ఒక విధానాన్ని అమెరికా ప్రభుత్వం విదేశాంగశాఖ తయారు చేస్తున్నదని అధికార వర్గాలద్వారా తెలిసింది.

తూర్పు యూరప్‌తో అమెరికా ఆర్థిక సంబంధాలకు ప్రధాన ప్రాతిపదికయైన ఈ క్రింది రెండు సూత్రాలే కమ్యూనిస్టు చైనాతో వర్తక, వ్యాపారాలకు అమెరికా రూపొందించగల విధానానికి ప్రాతిపదికలు కాగలవనికూడా తెలుస్తున్నది:—

(1) అప్పులు, సబ్సిడీలు లేవు; అమెరికానుంచి చైనీస్ కొనుగోలుచేసే వస్తువులకు రొక్కంగాని, లేదా ఆ విలువకు సరిపడే ఇతర వస్తువులుగాని ఇవ్వాలి.

(2) యుద్ధతంత్రరీత్యా అతి ముఖ్యమైన వస్తువులు అమ్మబడవు; ప్రస్తుతం రష్యాకు, తూర్పు యూరప్‌కు అమ్మకుండా వుంచుతున్న వస్తువులు కమ్యూనిస్ట్ చైనాకు కూడా అమ్మబడవు.

చైనా పరిస్థితిని గురించి, దూరప్రాచ్యం పట్ల అమెరికన్ విధానంపట్ల అందుమూలంగా వచ్చే విపరిణామాలను గురించికూడా అమెరికా విదేశాంగశాఖ పరిశీలన జరుపుతున్నది.

నవచైనా ప్రభుత్వం అవతరణ త్వరలోనే

మొత్తం చైనాను త్వరలోనే కమ్యూనిస్టులు వశపరచుకొని, నవచైనా ప్రభుత్వాన్ని వారు ప్రకటించగలరని ఇక్కడి అధికార వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

ఈ విధంగా నవచైనా ప్రభుత్వాన్ని కమ్యూనిస్టులు నెలకొల్పినవాడే దానిని గుర్తించడమా లేదా అన్న సమస్య అమెరికాను ఎదుర్కొంటుంది.

ఇంతవరకు ఈ విషయమై తుది నిర్ణయమంటూ జరగక పోయినప్పటికీ, తుదకు కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అమెరికా గుర్తించగలదని, దానితో రాజకీయ సంబంధాలు నెలకొల్పుకొనగలదని విశ్వసించడానికి తగు సూచనలు కానవస్తున్నవి.

కమ్యూనిస్టు ఆక్రమిత ప్రాంతాలలోని టీన్‌ట్సీన్, పీపింగ్, హాన్‌కింగ్ మున్నగు ప్రధాన నగరాలలోని అమెరికన్ ప్రతినిధులు స్థానికంగా వున్న కమ్యూనిస్టు నాయకులతో ఈ విషయమై సమాలోచనలు జరుపుకున్నారనికూడా తెలుస్తున్నది.

లాప్‌హామ్ పునరాగమనం

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 30—

అమెరికా ఆర్థిక సహాయసంఘం తరఫున చైనాలోని వ్యవహారాలు పర్యవేక్షించే నాయకుడు మిస్టర్ రోజర్ లాప్‌హామ్ నేడు హాంగ్‌కాంగ్‌నుంచి ఇక్కడికి వచ్చారు.

ఈయన వాషింగ్టన్ వెళ్ళి సంఘపరిపాలనాధికారి మిస్టర్ పాల్‌హాఫ్‌మన్‌తో సంభాషిస్తారు.

టీన్‌ట్సీన్ ప్రాంతంలో అమెరికన్, బ్రిటిష్ వర్తకులు మామూలుగా వ్యాపారం చేసుకుంటున్నా. కమ్యూనిస్టుల ఆక్రమణకింద గల ఇతర ప్రాంతాలలో కూడా వారు వర్తకం చేసుకోగలరని విశ్వసిస్తూ, వారు సొంత డబ్బుతోనే వర్తకం చేసుకొంటున్నారు. గాని ప్రభుత్వధనంతోకాదని కూడా మిస్టర్ లాప్‌హామ్ అన్నారు.

కమ్యూనిస్టు ఆక్రమణకింద గల ప్రాంతాలలో అమెరికా ప్రభుత్వం తన ధనాన్ని ఖర్చుపెట్టకుండావుండడమే ఒక విధానంగా అనుసరిస్తున్నదని, ఇకముందు కూడా ఈ విధానాన్ని అది అనుసరించగలదని సూచించారు.

చైనాలోని అమెరికా ఆర్థిక సహాయసంఘం భవిష్యత్తు సంగతి తనకు తెలియదని, ఏప్రిల్ 3 వ తేదీ నాటికి దానివద్ద 5,40,00,000 డాలర్లు కలవని అన్నారు.

ఆక్రమిత ప్రాంతాలలో చైనీస్ కమ్యూనిస్ట్ సైనికులు న్యాయంగా ప్రవర్తిస్తున్నారని వివరిస్తూ ఇంకా యిలా అన్నారు:—

"కాంటన్ నగరాన్ని రక్షించడానికి కోమిన్‌టాంగ్ ప్రభుత్వం తగు సన్నాహాలు చేసుకోలేదు అప్పుడే అక్కడనుంచికూడా వెళ్ళిపోవడానికి చాలామంది అధికారులు సంసిద్ధంగావున్నారు బహుశా వీరంతా ఫార్మోజాదీవికి వెళ్ళవచ్చు. కోమిన్‌టాంగ్ ప్రభుత్వానికి ఈసారి రాజధాని నగరం కాగల దిక్కేదని వదంతులు వ్యాపించినవి.

విమానాలకు రేడియో సౌకర్యాలు కల్పించబడగానే షాంగ్‌హై నగరానికి విమాన సర్వీసును పాన్ అమెరికన్ వైమానిక కంపెనీ ప్రారంభించగలదని ఆ కంపెనీ ఉద్యోగి అన్నారు.

చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రష్యా గుర్తించబోతున్నదా?

యూరప్‌కు సోవియెట్ రాయబారి పయనం

హాంగ్‌కాంగ్, మే 30—

చైనాలో రష్యన్ రాయబారిగా పని చేస్తున్న మేజర్—జనరల్ నికోలై రోషెన్ నేడు కాంటన్ నుంచి యూరప్‌కు బయలుదేరి వెళుతూ దారిలో హాంగ్‌కాంగ్ చేరారు.

చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని త్వరలోనే రష్యా గుర్తించగలదనడానికి జనరల్ రోషెన్ మాస్కో ప్రయాణం సూచ్యార్థ సూచనే కాగలదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

ప్రస్తుతం అధికారంలో వున్న ప్రభుత్వాన్ని కాక ఇతర ప్రభుత్వాన్ని గుర్తించడానికి ముందు రాయబారులను స్వదేశానికి పిలిపించడం సంప్రదాయ సిద్ధమైనదని వీరీ సందర్భంలో పేర్కొంటున్నారు.

హాంగ్‌కాంగ్‌లో కొంతసేపు గడిపినపిమ్మట జనరల్ రోషెన్ ఒక ఫ్రెంచి ఎర్‌ఫ్రాన్సు విమానంపై ఇక్కడనుంచి సైగాన్‌కు బయలుదేరి వెళ్ళారు.

చైనాలో ప్రస్తుత పరిస్థితి గురించి సోవియెట్ విదేశాంగమంత్రి మిస్టర్ విషిన్‌స్కీతో చర్చించే నిమిత్తం ఆయన పారిస్ వెళుతున్నారని సన్నిహితవర్గానికి చెందిన ఒక ప్రముఖుడు తెలియజేశారు.

షాంగ్‌హైలో విదేశ పౌరుల రక్షణ

కమ్యూనిస్టు అధికారుల హామీ

షాంగ్‌హై, మే 30—

షాంగ్‌హైలోని విదేశీయులను వారి ఆస్తిపాస్తులను కాపాడగలమని, షాంగ్‌హై మిలిటరీ ప్రభుత్వంలోని విదేశ వ్యవహారాల శాఖాధ్యక్షుడు చాంగ్‌హాన్—పు హామీ యిచ్చారు.

ఆయన ఇంకా క్రిందివిధంగా ప్రకటించారు:

"చైనా ప్రజాప్రభుత్వం విదేశాలతో ఇంతవరకు సంబంధ బాంధవ్యాలను స్థాపించుకో లేదు. అయినప్పటికీ, మా సెటుంగ్, జనరల్ చు-టేలు ఇటీవల చేసిన ప్రకటనలలో పేర్కొనబడిన విధానాన్ని అనుసరించగలరు. విదేశీయులు తమ వ్యాపారాలను యథాతథంగా సాగించుకోవలసిందని వారు ప్రకటించారు."

షాంగ్‌హై కస్టమ్సు శాఖ లాంఛనంగా మిలిటరీ అధికారులకు అప్పగించబడింది. హార్బరు తిరిగి త్వరలోనే తెరవబడగలదని కొందరు నౌకా వాణిజ్య వర్గాలవారంటున్నారు.

వూసుంగ్ - షాంగ్‌హై ప్రాంతాన్ని ఆక్ర

టెండరు నోటీసు

1949 జూలై ఒకటవ తేదీనుంచి 1950 జూన్ 30 వ తేదీవరకు, మందసా అడవులలో లభించే క్రింది ఆకు, అలం, పండు ఫలాలు మున్నగు వాటిని గుత్త పద్ధతిపై తీసుకొనే నిమిత్తం సీల్డు టెండర్లు కావలెను. టెండరు 1949 జూన్ 10 వ తేదీలోగా క్రింద యివ్వబడిన చిరునామాకు చేరవలెను.

అడవులలో సేకరించదగిన వాటి వివరాలు:

1. ఆకులు
2. మామిడి పండ్లు, ఎండ బెట్టిన మామిడి ముక్కలు (అంబలా), కాంగ్ర, దబ్బ, నిమ్మ, ఖర్జూరం, నారింజ, వెదురు బొంగులు, అట్టలు, బుట్టలు, తమలపాకు, అల్లం.
3. కొండ ప్రొడ్యూస్ —
కొన్న, మంతియ, కంగ, వాను, ఉలవ, తుంగా, గుమ్మడి, దోస, మొక్కజొన్న, తంకోవో, కుంగ్రా, బయిలి.
(4) చేనుబవ్వకే పనులకు ఉపయోగించే తిగదారం.

ప్రతి టెండరుతోపాటు రూ 50 లను (ఏభయి రూపాయలను) పంపాలి. స్వీకరించబడని టెండర్లకు డబ్బు వాపసు చెయ్యబడుతుంది.

1949, జూన్ 28 వ తేదీ ఉదయం 11 గంటలకు శ్రీకాకుళం సబ్‌డివిజనల్ ఆఫీసులో టెండర్లు తెరువబడును. అన్నింటిలోకి ఎక్కువధర పెట్టిన టెండర్ కాగితం ఆమోదించబడుతుంది. ఈ టెండరు పంపిన వ్యక్తి 1949 జూన్ 30 వ తేదీలోగా రిజిస్టర్డ్ లీజ్‌డీడ్ దాఖలు చెయ్యాలి. లీజు షరతులకు క్రింది చిరునామాకు దరఖాస్తు పెట్టుకోవాలి.

మందసా ఫారెస్ట్ ఆఫీస్ ఆర్. వి. వలపతిరావు
17-5-1949 బి.ఏ. బి.ఎల్. ప్లీడర్
అండ్ రిసీవర్ మందసా ఫారెస్ట్ అండ్ ఎస్టేట్స్
(శ్రీకాకుళం (బి. ఎన్. రైల్వే)

పబ్లికు నోటీసు

కర్నూలుజిల్లా, డోన్‌తాలూకా, బేతంచెర్ల గ్రామం. బుగ్గనలేటి పెద్ద రామిరెడ్డిగారి రామిరెడ్డి భార్య పుల్లమ్మ అయిన నేను సర్వజనులకు తెలియజేయు పబ్లికు నోటీసు:—

నా కుమారుడు బి. ఆర్. చిన్న బుగ్గారెడ్డి అనువతడు సుమారు రెండు సంవత్సరములనుండి తగు మనస్థిమితము లేనందువల్లను, సరియైన తెలివితేటలు లేనందువల్లను, నేనే మా సంసారం పనులన్నియు జరుపుకున్నాను. సదరు బి. ఆర్. చిన్న బుగ్గారెడ్డి చెడుసహవాసములవల్ల, నేను చెప్పేది హితవాక్యములను వినక, లేనిపోని వాకీలు తెచ్చి, సంసారమునకు సంబంధించని దుబారా ఖర్చులకు కొల్లబెట్టుచున్నాడు.

సదరు బి. ఆర్. చిన్నబుగ్గారెడ్డి యొక్క ఆస్తిపాస్తులన్నియు పిత్రార్జితమైనందువలను, అతను తీర్చవలసిన బాకీలు సంసారము నిమిత్తం అవసరం లేనందువలను, అతనికి యిద్దరు మైనరు పిల్లలను భార్యయు వున్నందువలను, అతని యావత్తు ఆస్తికి సదరు మైనరుపిల్లలు వారసులు అయినందువలను యిందువల్ల నేను సర్వజనులకు తెలియచేయడం మేమనగా లోకులు యెవరైనను సదరు బి ఆర్. బుగ్గారెడ్డికి బాకీలు యిచ్చినట్లయితే, సదరు బాకీలు న్యాయము మైనవి కానందునను, అతని ఆస్తిని గాని, మైనర్లనుగాని బాధించనేరవు అని లోకులకు ఎండితముగా తెలియచేయడమైనది.

(సం) బుగ్గన పుల్లమ్మ.
బుగ్గన పుల్లమ్మ చేసుసునేత బొటనవ్రేలి గుర్తు

ఇథియోపియాలో విప్లవం జరగనేలేదట

వార్తలు సర్వాబద్ధమని ప్రకటన

అడిస్‌అబాబా, మే 30—

అడిస్‌అబాబాలో విప్లవం చెలరేగినట్లు విన్న ఇటాలియన్ పత్రికలు ప్రకటించిన వార్తలన్నీ సర్వాబద్ధమని నేటిరాత్రి ఇథియోపియన్ ప్రభుత్వ వర్గాలు వారన్నారు.

దేశమంతటా పరిస్థితి యథాతథంగా వున్నదని కూడా వారన్నారు.

ఇంకా క్రింది వివరాలను తెల్పారు:

"ఎత్తుపులను ఎరుకు బోతున్న దొంగలను ఈ మధ్య పోలీసు వారు పట్టుకున్నారు. అయితే, ఎవరికీ ప్రమాదాలు సంభవించలేదు.

"హెయిలీ సెలాసీ చక్రవర్తి బ్యానెర్ నది మీద నిర్మించబడిన ఒక వంతెనకు ప్రారంభోత్సవం జరప డానికి రేపు వెళుతున్నారు"

ఒక ప్రయాణికురాలు కథనం

ఖార్టూమ్, మే 30—

అడిస్ అబాబానుంచి విమానంలో వచ్చిన ఒకామె "ఇథియోపియా ప్రశాంతంగా వున్నది" అని తెల్పింది.

ఇథియోపియా బానిసగురించి మిత్రరాజ్య సమితి ఏమి నిర్ణయించగలదోనని ఇథియోపియా అందోళనగామాత్రం వున్నదని ఈమె అన్నది.

ఇథియోపియాలో విప్లవం చెలరేగినట్లు సైనిక వర్గాలనుంచి ఇక్కడకు ఎట్టి సమాచారం రాలేదు

ఇథియోపియా రాయబారి

పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, మే 30—

ఇండియాలో ఇథియోపియా రాయబారిగా నియమించబడిన అతో ఇమాన్యుయల్ అబ్రహాం నేడు ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారికి తన నియామక పత్రాలను సమర్పించారు.

అటుపిమ్మట ఆయన గౌరవార్థమై గవర్నర్ జనరల్ విందుచేశారు.

యూగోస్లావ్, హంగరీల వివాదం

యుద్ధనష్టపరిహారాల చెల్లింపు విషయమైపేచీ

బెల్‌గ్రేడ్, మే 30—

హంగరీ నుంచి యూగోస్లావ్ ప్రభుత్వం నష్టపరిహారాల సంఘాన్ని నిన్న అర్ధరాత్రిలోగా తీసుకుపోవాలని హంగరియన్ ప్రభుత్వం పంపిన ఒక నోటువల్ల యూగోస్లావ్ ప్రభుత్వం అసమ్మతి తెల్పింది.

"హంగరీ కోరిక శాంతి ఒడంబడికను అతిక్రమించడం" అని యూగోస్లావియా తన సమాధానంలో పేర్కొన్నది.

నిన్న బుడాపెస్ట్‌లో హంగరియన్ విదేశాంగ మంత్రికి అంద జెయ్య బడిన యూగోస్లావియా నోటులో ఇంకా క్రిందివిధంగా పేర్కొనబడింది:

"శాంతి ఒడంబడిక ప్రకారం యూగోస్లావియాకు రావలసిన నష్టపరిహారాలను హంగరియన్ ప్రభుత్వం పూర్తిగా చెల్లించేవరకు మా సంఘాన్ని వెనక్కి రప్పించడజాలము. యూగోస్లావ్ ఆస్తిపాస్తులను తిరిగి తెప్పుకోడానికి కూడా ఈ సంఘం హంగరీలో పనిచేస్తున్నది"

యూగోస్లావియాకు చెల్లించవలసిన నష్టపరిహారాలను హంగరియన్ ప్రభుత్వం నిల్పి వెయ్యగా ఉభయ ప్రభుత్వాలు అసమ్మతితో నోటులు పంపుకొనడం ప్రారంభమైంది.

వేదిక్కడ యూగోస్లావ్ ప్రభుత్వం వెలువరించిన ఒక ప్రకటనలో క్రిందివిధంగా తెల్పబడింది:

"హంగరీ చెల్లించవలసిన నష్టపరిహారాలను నగానికి తగ్గించుకోడానికై సంభాషణలు జరుపుదామని యూగోస్లావియా ఎంత కోరినా అది నిరాకరించింది."

హంగరీకి వ్యతిరేకంగా యూగోస్లావియా ప్రభుత్వం ప్రచారం ప్రారంభించినదని ఆరోపణ జరిగిన పిమ్మట సంభాషణలు తెగిపోయాయని హంగరియన్ ప్రభుత్వం చేసిన తాజా ప్రకటనలో పేర్కొనబడింది.

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం

గుర్తించవలసిందిగా పాకిస్థాన్ ప్రభుత్వానికి వినతి

బొంబాయి, మే 30—

"ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వాన్ని గుర్తించవలసిందని కాశ్మీర్ ముస్లిం మహాసభ పాకిస్థాన్ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించినట్లు రాకారేడియో నేడు ప్రసారం చేసింది.

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో కాశ్మీర్ ముస్లిం మహాసభకు ప్రైకం సభ్యత్వం ఇవ్వవలసిందని ఈ తీర్మానంలో అభ్యర్థించ బడిందికూడా.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తృతీయ సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ జూన్ 2 వ తేదీన కరాచీకి తిరిగి వస్తున్నారు.

మించుకున్న సంతోష సూచకంగా షాంగ్‌హై అధికారులు కొత్త తపాలా బిళ్ళలను త్వరలో వెలువరించగలరని తెలుస్తున్నది.

పారిస్‌లో డాక్టర్ సూంగ్

పారిస్, మే 30—

మాజీచైనా ప్రధానమంత్రి, జనరలిస్సిమోచాంగ్ కైషేక్ బావమరిది డాక్టర్ టి. వి. సూంగ్ అస్వస్థ కారణంగా ప్రొత్రమే పారిస్ వచ్చారని నేడు నారాయుడు ...కార్యాలయ ప్రతినిధి వొక రిన్నారు.

బడికి చేరడానికి రోజుకు 14 మైళ్లు బాలిక నడక

జోర్హాట్, (అస్సాం) మే 30—

అస్సాం గవర్నర్ శ్రీప్రకాశ్ మొన్న ఇక్కడికి వచ్చి జోర్హాట్ బాలికోన్నత పాఠశాలను సందర్శించిన సందర్భంలో ఒక బాలిక తాను బడికి రావడానికిగాను ప్రతిరోజు 14 మైళ్లు నడుస్తున్నానని ఆయనకు చెప్పింది.

అపిల్లది ఇక్కడికి 7 మైళ్ల దూరంలోగల గ్రామం. అందుచేత రాను పోను మొత్తం 14 మైళ్ళు నడవవలసి వుంటుంది.

ఆ బాలిక చెప్పినమాట వినగానే ఆమె వీపు తట్టి ప్రతిరోజూ తప్పకుండా స్కూలుకు వస్తున్నందుకు ఆమెను అభినందించి "త్వరలోనే మీ వూరికి బడి వస్తుందిలే, అమ్మా" అని గవర్నర్ అన్నారు.

టెక్కిలో బర్మా సైనిక దళాల ప్రవేశం

రంగూన్‌కు 48 మైళ్ళలోగల విప్లవకారుల ప్రధానస్థావరం

రంగూన్, మే 30—

రంగూన్‌కు వాయువ్యంగా 48 మైళ్ళలో గల విప్లవకారుల ప్రబల స్థావరమైన టెక్కిలో నేడు బర్మా ప్రభుత్వ సేనలు ప్రవేశించినవని ఇక్కడకు చేరిన ప్రభుత్వపక్ష వర్గాల వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఈ పట్టణం బర్మా సైన్యంనుంచి పారిపోయి వచ్చిన సైనికదళాల ఆక్రమణలో వున్నది. పట్టణంలోను, దాని పరిసరాలలోను సంకులసమరం జరుగుతున్నదని తెలుస్తున్నది.

రంగూన్-ప్రోమ్ రైల్వే మార్గంలో ప్రభుత్వ సైనికదళాలు పురోగమించినవనీ, ప్రభుత్వ పక్షం గెరిల్లాదళాలు టెక్కి, తానావడి నగరాలమధ్య మార్గాన్ని కబ్జా విముక్తం చేసినవనీకూడా తెలుస్తున్నది.

ప్రోమ్ మీద పెద్ద పెటున ముట్టడి జరపడానికి వెళుతున్న ప్రభుత్వ దళాలతో కలవడానికై గెరిల్లా దళాలు టెక్కి వెలుపల సమీకరించబడుతున్నట్లు తెలుస్తున్నది.

మోల్మేన్ జిల్లాలోని విప్లవకారుల స్థావరాలపై బర్మా ప్రభుత్వ విమానాలు బాంబులవర్షం కురిపిస్తున్నాయనీ, థాకలరంగంలో విప్లవకారులదళాలకు ప్రభుత్వ సైన్యాలు విపరీతంగానష్టాలు కలిగిస్తున్నాయనీ నిన్న రాత్రి వెలువడిన సైనిక కార్యాలయ ప్రకటన తెల్పుతున్నది.

బర్మా కొండజాతుల ప్రతినిధుల సమావేశం

రంగూన్, మే 30—

బర్మా కొండజాతులకు చెందిన 25 సంఘాల ప్రజల ప్రతినిధులు జూన్ 11 వ తేదీన ఇక్కడ సమావేశమై ప్రభుత్వంతో సహకరించగలమని వాగ్దానమిచ్చి, బర్మాలో శాంతి స్థాపనకు వలప్రదమైన ప్లానులను తయారు చెయ్యగలరు.

ఈ ప్రతినిధులు షాన్, కచిన్, చిన్ జాతులవారికి చెందినట్టివారు.

కొండజాతుల సంయుక్తసంఘంవారు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కచిన్ వ్యవహారాల శాఖామంత్రి అధ్యక్షత వహించగలరు.

బర్మా రక్షణ సైన్యాలలోకి కొండజాతులవారిని ఎక్కువగా సమీకరించగల మార్గం గురించికూడా వీరు యోచించగలరు.

ఫ్రెంచిస్థావరాలలో రెఫరెండం

నిష్పక్షపాతంగా జరిపిస్తామని కమిషనర్ హామీ

మద్రాసు, మే 31—

ఫ్రెంచిస్థావరాలలో జరగనున్న రెఫరెండం ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిపిస్తామని కొత్తగా నియమించబడిన ఫ్రెంచిస్థావరాల కమిషనర్ మస్యూర్ జోన్ కాంటన్ పత్రికా విలేఖరులతో అన్నారు. ఇందుకోసం చంద్రనగర్‌కు సంబంధించినంతవరకు ఎన్నికల సమయంలో అంతర్జాతీయ న్యాయస్థానం సూచించిన ఒక తటస్థ పరిశీలకుని నియమించడానికి, ఇదివరకే ఆదేశాలు ఇవ్వడానికి అధికారమిస్తూ ఒక బిల్లు కూడా ఫ్రెంచి గెజెట్‌లో ప్రకటితమయినదని ఆయన తెలియజేశారు. మిగతా స్థావరాల ఎన్నికలు సంబంధించికూడా త్వరలోనే బిల్లులు ప్రకటించబడుతాయని పేర్కొన్నారు.

ఈ తటస్థ పరిశీలకులు ఫ్రాన్సు, ఇండియా దేశాలలో దేనికీ చెందివుండరని, ఎన్నికల ప్రచారం ప్రారంభమైనదిమొదలు ఫలితాలు ప్రకటింప బడేవరకు, ఎన్నికలకు, సంబంధించిన సర్వ విషయాలు పరిశీలించగల పూర్తి స్వేచ్ఛ వీరికి వుంటుందని ఆయన వ్యక్తపరిచారు.

ఫ్రాన్సు, ఇండియా దేశాల ప్రభుత్వాలు ఇదివరకే అంగీకరించిన విధంగా ప్రజాభిప్రాయం సేకరించబడుతుందనీ, ఈ రెఫరెండం ద్వారా ప్రజాస్వామిక పద్ధతులపై తమ అభిప్రాయం వెల్లడించగల అవకాశం ఫ్రెంచి ఇండియా ప్రజలకు లభించినదని ఆయన వివరించారు.

ఎన్నికల ఫలితాలు ఎలావున్నా ఫ్రాన్సు, ఇండియా దేశాలమధ్య భవిష్యత్తులో స్నేహ సంబంధాలు కొనసాగుతూనే వుంటాయని ఆయన ఆశించారు.

ఇండియన్ యూనియన్ విధించిన ఆర్థిక నిర్బంధాల ఫలితంగా ఫ్రెంచి ఇండియా పరిస్థితులు అధ్వాన్నమయినాయని తాను భావిస్తున్నానని, ప్రథమంగా తాను విషయాన్ని పరిశీలించి ఫ్రెంచి ప్రభుత్వానికి ఒక నివేదిక అందజేస్తానని ఆయన అన్నారు.

బి. బి. సి. ఐ రైల్వేలో పనిచేస్తున్న కరవార్తి ఉద్యోగులు నివసించేందుకై ప్రత్యేకంగా నిర్మించబడిన సేన్‌పురా కాలనీకి సోమవారంనాడు బొంబాయి ఆరోగ్యశాఖామంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

మలయాలో ట్రేడ్ యూనియన్ ఉద్యమం

కమ్యూనిస్టు వ్యతిరేక సంస్థ నిర్మాణానికి ప్రయత్నం

సింగపూర్, మే 31—

మలయాలో కమ్యూనిస్టుల ప్రచారాన్ని అరికట్టడానికిగాను సౌష్ఠవమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నదని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. చైనాలో కమ్యూనిస్టుల దిగ్విజయాల దృష్ట్యా, ఒక ప్రజానీక ప్రకారం ప్రభుత్వం ఆమోదం పొంది, దానికి తీవ్రంగా కృషి జరుగుతున్నవని, ఈ సందర్భంలోనే మలయాలోని అనేక నగరాలు, తోటలలోను ఇదివరలో నెలకొల్పబడివున్న 100 ట్రేడ్ యూనియన్‌లకు ఒక సర్క్యులర్ జారీ చేయబడిందని ఈ ట్రేడ్ యూనియన్‌లన్నీ మలయన్ ట్రేడ్ యూనియన్ కమిటీగా ఏర్పడాలని దానిలో సూచన జరిగిందని తెలుస్తున్నది.

గత ఏడాది మలయా అంతట విస్తృత ప్రభుత్వాధికారులు అమలు జరపక పూర్వం మలయా ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ కమ్యూనిస్టుల అధ్వర్యం కింద పనిచేస్తూ వుండేది. కాని ఇప్పుడు అది నిషేధింపబడటంవలన పనిచేయడం లేదు. వాటినుంచి మలయాలో ట్రేడ్ యూనియన్ ఉద్యమం అనేదే లేదని చెప్పవచ్చు.

బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ ప్రముఖుడు మిస్టర్ బ్రాజియర్ మలయా ప్రభుత్వం ట్రేడ్ యూనియన్ అధ్యయిజరుగా నియమించబడి ఆయన సలహా సంప్రతింపుల ప్రకారం ట్రేడ్ యూనియన్ ఉద్యమనిర్మాణానికి ప్రభుత్వం తగిన ప్రయత్నాలు చేస్తున్నది.

నూతనంగా ఏర్పడనున్న మలయన్ కమిటీని తోటల యజమానులందరూ గుర్తించి, కార్మికుల వివాదాల పరిష్కారంలో రాజీపద్ధతులను అవలంబించగలరని కూడా మిస్టర్ బ్రాజియర్ మొన్నను కౌలాలంపూర్‌లో మాట్లాడుతూ చెప్పారు.

ఇండియా రైతాంగానికి అమెరికా సహాయం

అఖిలభారత కిసాన్ కాంగ్రెస్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 30—

అఖిలభారత కిసాన్ కాంగ్రెస్‌వారు ఒక మెమోరాండాన్ని నేడు తెనాలిలో (గోలెప్) సమావేశమైన అంతర్జాతీయ ఉత్పత్తిదారుల మహాసభకు అందజేశారు. అభివృద్ధికి వద్ధతి ప్రకారం ఇండియాకు కావలసిన ఆర్థిక సహాయం, టెక్నికల్ సహాయం చేయవలసిందని అమెరికన్ ప్రభుత్వానికి, రాజకీయ నాయకులకు, రైతులకు ఆ నివేదికలో విజ్ఞప్తి చేయబడింది.

ఇండియా రైతాంగం పురోభివృద్ధి అమెరికా మొదలగు ఇతర దేశాలు వెంటనే సహాయంచేసి, ప్రపంచ ప్రజానీకం అంతా ఒక్కటే అన్న విషయాన్ని ఋజువుచేయాలని కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రజాస్వామిక రాజ్యాలన్నీ తమ వద్ద అదనంగావున్న సంపదలను వరస్పరాభి వృద్ధికి వినియోగించు కోవాలని సూచింపబడింది కూడా.

ఆచార్య ఎన్. జి. రంగా అధ్యక్షతకింద, తెనాలి బయలుదేరి వెళ్ళిన కిసాన్ కాంగ్రెస్ రాయబార వర్గంవారు అక్కడ నేడు అందజేసిన మెమోరాండం వివరాలు నేడు యిక్కడ ప్రకటింపబడినవి.

ఇండియాలో ఆర్థిక మాంద్యం ఏర్పడ నున్నదని గ్రామీణ ప్రాంతాలలో రైతులకు అప్పులు పుట్టడంలేదని, ఆహారం కంట్రోల్స్ ఇండియాలోని వ్యవసాయపు పంటల ధరలను కుంచింప చేస్తున్నవని, కూడా ఆ మెమోరాండంలో వివరణ జరిగింది.

ఇంక రెండు సంవత్సరాలలో ఇండియా ఆహారం విషయంలో స్వయంపోషకం కావాలంటే ఆహారధాన్యాలకు గిట్టింపు అయినధరలు చెల్లించవలసివుంటుందని, ఇరిగేషన్ సౌకర్యాలను హెచ్చుచేయాలని, ఆహారం కంట్రోలు అమలు జరపడంలో రైతుల సహకారం పొందవలసి వుంటుందనికూడా పేర్కొనడం జరిగింది.

24 శతాబ్దాలక్రితం చైనాలో ఫుట్‌బాల్ క్రీడ

లండన్, (రేవిస్ దావా)—

ఫుట్‌బాల్ క్రీడను కనుగొన్న దేశం చైనా యని ప్రఖ్యాత స్పోర్ట్స్ వ్యాఖ్యాత మిస్టర్ గోర్డన్ క్రూయిక్‌షాంక్ ఇటీవల లండన్ రేడియోలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

స్కాట్లండ్‌లో ఈ క్రీడకనుగొన బడిందనడం నిరాధారమని నొక్కి వక్కాణిస్తూ 24 శతాబ్దాల క్రితం చైనాలో ఫుట్‌బాల్ ఆడేవారని యింకా ఇతరా చెప్పారు. అయితే సైనిక శిక్షణలో భాగంగా ఈ క్రీడ అభ్యసించ బడేదని వివరించారు.

ఇజ్రాయలీ సైనిక సమీకరణ పథకం

ప్రధాని బెన్‌గూరియన్ ప్రకటన

టెల్‌ఎవీవ్, మే 30—

సైన్యాలను, వ్యవసాయపు పనులకు యువకులను సమీకరించడానికై ఇజ్రాయల్ రెండు సంవత్సరాల అనుబంధ రంగగల పథకాన్ని తయారుచేస్తున్నది.

సమీకరింపబడిన వారికి మూడునెలల సైనిక శిక్షణయిస్తారు. మిగిలినకాలం వారిచేత వ్యవసాయపు పనులు చేయించాలనే ఒక బిల్లును పార్లమెంటువారు త్వరలో యోచించగలరు.

నౌకా, వైమానిక దళాలలోకి సమీకరించబడేవారు ఇంకా ఎక్కువకాలం పనిచెయ్యాలని నిర్ణయించబడగలదు.

ప్రధానమంత్రి బెన్‌గూరియన్ నిన్నరాత్రి ప్రథమ ఇజ్రాయలీ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌తో ఉపన్యసిస్తూ పైవిధంగా ప్రకటించారు.

ఆదివాసుల అభివృద్ధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శ్రద్ధ

బొంబాయి, మే 23—

ఇండియాలోని రెండు కోట్ల 60 లక్షల మంది ఆదివాసులు, ఆర్థిక సాంఘిక వైజ్ఞానికరంగాలలో అభివృద్ధి చెందడానికి సన్నద్ధమౌతున్నారు.

ఈ ఆదివాసులు, కొండలోయలలోనూ, దొరకటానికి వీలులేని అరణ్య ప్రాంతాలలోను నివసిస్తూ, అనాయకంగా అజ్ఞానంలో నాగరికత అనేది ఎరుగనిస్థితిలో వుంటున్నారు.

ఈకొండ ప్రాంతాల ప్రజలవిషయంలో ఇండియా ప్రభుత్వం పూర్తి శ్రద్ధవహించి, ఇండియా పౌరులుగా వారిహక్కులను విధులను గుర్తింపచేయడానికి తగిన ఏర్పాట్లు చేయనున్నది. ఆదివాసులతో గత 25 సంవత్సరాలుగా సాగిన సాంఘిక సేవా కార్యక్రమంలో ఈ ఏర్పాటు ఆధారమెట్టు కాగలదు.

అస్సాంలోని నాగజాతి మొదలు, నీలగిరిలోని తోడజాతిగావున్న ఈ కొండజాతులను అనేక శతాబ్దాలనుంచి అంధకారంలో వుంచడం జరిగిందని సాంఘికసేవా పరాయణుల అభిప్రాయం. వీరు కూపస్థులు, కష్టపడి పనిచేస్తారు, వినోదంపరులు, అడవిజీవనానికి అలవాటుపడి, క్రూరంగా వ్యవహరిస్తారు. వీరిని ఒక విధంగా అడవిజాతులని చెప్పవచ్చు. అంబులతో తమకు కావలసిన ఆహారాన్ని సంపాదించి శాంతంగా జీవించడం వీరికి అలవాటు. కాని, నేడు అనేక ప్రాంతాలలో వారి బానిసవృత్తిలో వున్నారు. తమ యజమానులకోసం భూమిదున్నడం చెట్లుకొట్టడంలో వారి జీవితం గడుస్తున్నది. దోపిడీదారుల బారినుంచి తమ స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనడానికి అదివాసులు అనేక కష్టాలకు గురయ్యారు. కాని, క్రిమినల్ తెగలు అన్న పేరుతో వీరిని నిర్బంధాలకు లోను చేయడం జరిగింది. ఈనాడు అనేకకొండజాతుల (ప్రమాదకరమైనవారు మినహా) ను క్రిమినల్ జాతుల పట్టికనుంచి తొలగించడం జరిగింది.

ఇండియా నూతనరాజ్యాంగంప్రకారం, వయోజనుడైన ప్రతి ఆదివాసి, ఇండియన్ యూనియన్ పౌరుడు కాగలడు. వోటింగ్‌హక్కు వుంటుంది. కేంద్ర, రాష్ట్ర శాసన సభలకు తమప్రతినిధులను పంపించుకొనడానికి హక్కు కలిగివుంటారు. అదిజాతుల పురోభివృద్ధికోసం నెలకొల్పే సలహా సంఘాల ఆదివాసులకే అత్యధిక ప్రాతినిధ్యం వుండగలదు.

సంస్థానాలలోను, రాష్ట్రాలలోను కల ఆదిజాతి ప్రాంతాల నిర్వహణకోసం ఈ సంఘాలు నెలకొల్పబడుతవి. ఆదివాసులను విద్యావంతులను చేసి, స్వతంత్రభారత పౌరుల మనోభావం వారిలో కలిగించడం అత్యవసరమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నవి. వీరి అర్థికాభివృద్ధికి కూడా ప్రభుత్వాలు పథకాలు వేస్తున్నవి. అస్సాములో అప్పటి బొంబాయి గవర్నర్ మిస్టర్ అక్బర్ హైదరీ నాగజాతి వారిని ఇతర ఆదివాసులను దగ్గరకు చేరదీసి వారి భయాందోళనను తొలగించడానికి ఉత్తమోత్తమ చర్యలు తీసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలు, కొత్త రహదారులు, ఆస్పత్రులు నెలకొల్పి నిర్మాణ కార్యక్రమం కొనసాగించారు. నాగజాతివారిని సేనలో భర్తీచేయించడానికి పూనుకున్నారు. వారిప్పుడు భారతదేశం తూర్పు సరిహద్దులను రక్షించడంలో చాలా కృషి చేస్తున్నారు. ఒకప్పుడు నరహంతకులుగా వున్న నాగులు నేడు భారతీయులమనే భావంతో దేశంపై దురాక్రమణ జరిపే దుండగులను అణచివేయడానికి పూనుకునేటంతటి నాగరికులయ్యారు.

తక్కిన రాష్ట్రాల ఆదివాసులకన్న ఎంతో నాగరికులైన మద్రాసు, ఒరిస్సా, బీహారు రాష్ట్రాలలోని ఆదివాసుల హక్కుల రక్షణకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చాలా కృషి చేస్తున్నది.

బొంబాయి రాష్ట్రంలో ఆదివాసుల పునరుద్ధరణ ప్రణాళికను బొంబాయిప్రధాని శ్రీ బి. జి. ఖేర్ నూతన ప్రణాళికను అమలుపరిచారు. ఈయన ధానాజిల్లాలోని ఆదివాసుల మధ్య 10 ఏండ్లపాటు వుండి ఆదివాసీ సేవాదళ్ స్థాపించారు.

ఆదివాసుల పిల్లల విద్యాభివృద్ధికోసం బొంబాయి ప్రభుత్వం నిర్బంధ ప్రాథమిక విద్యా ప్రణాళికను అమలు పరచింది. ఈ ప్రణాళిక వల్ల 6-11 సంవత్సరాల వయస్సుగల ఆదివాసి బాలురకు లాభదాయకం. ఈ విద్యా ప్రణాళిక గాంధీజీ వర్ధా విద్యావిధానం ప్రకారం నిర్ణయించబడింది. బాలురకు వ్యవసాయం, పశుపోషణ, కోళ్ళపెంపకం అటవీ రక్షణ మున్నగునవి నేర్పబడుతవి వయోజన విద్యాప్రణాళిక కూడా త్వరలో ప్రారంభించబడగలదు.

స్థానికాధికారుల సహాయంతో తమవులను నిర్వహించే సామర్థ్యం ఆదివాసులకు కలిగించడమే బొంబాయి ప్రభుత్వ అర్థికాభివృద్ధి ప్రణాళిక ఉద్దేశం. ఈ ప్రణాళికను అనుసరించి బొంబాయి ప్రభుత్వం ఆదివాసి సహకారసంఘాలకు అడవులను గుత్తకు ఇస్తుంది. ఈలాంటి సహకార సంఘాలు పదిమిదిజిల్లాలోను 30 కలవు. ఈ సంఘాలకు ఇంతవరకు 60 అటవీ భాగాలు గుత్తకు ఇవ్వబడినవి.

అసలు వెల; సర్వసురక్షితం నెం. 7010. సెంటర్ సెకండ్, 17 జ్యూయెల్స్ రేడియం డయల్, వెనకభాగం క్రోంతోచేసిన తుప్పుపట్టని, గీతలుపడని ఉక్కు చట్రం రు. 91/-. నెం. 7011, సెల్ఫ్‌వైండింగ్, స్మాల్ సెకండ్, 17జ్యూయెల్స్, రేడియం డయల్, వెనకభాగం క్రోంతోచేసినతుప్పుపట్టని, గీతలుపడని ఉక్కు చట్రం రు 110/-. ఉచితంగా కేటలాగు కోసం అడగండి.
SHREE BOMBAY WATCH Co
160, HORNBY ROAD, BOMBAY
S.B.W.-1

కావలెను

మంచి అనుభవముగల వాచి (గడియారం) రిపేరర్ ఒకరు కావలయును. వివరములకు:
దిలక్ష్మీ వాచ్ హౌస్,
గవర్నరుపేట, బెజవాడ.

కావలెను

		వేతనము	అలవెన్సు
బి. ఏ. బి. ఇ. డి.	రూ	180	+ 35
ఇంటర్ (ట్రయిన్డు)	రూ	150	+ 35
సెకండరీ (ట్రయిన్డు)	రూ	85	+ 25
మిడిల్ (ట్రయిన్డు)	రూ	60	+ 25

నోటు: సంగీతము, హిందీ, డ్రాయింగ్, మున్నగు వానిలో నెంతైనను ప్రతిభ కలవారికి ప్రాధాన్య మొసంగబడును.

మిడిల్, సెకండరీ ట్రయిన్డు విషయములో స్త్రీలకు ప్రాధాన్య మీయబడును.

దరఖాస్తులు, తమ పూర్వానుభవము యోగ్యతా పత్రములతో సహా గౌరవ కార్యదర్శి పెద్దినారాయణగారికి జూన్ 7 వ తేదీలోగా చేరవలయును. ఇట్లు.
ఉత్తర్వు వెంకటరామశాస్త్రి.
సంయుక్త కార్యదర్శి.
ఆంధ్రకళాశాల ఉన్నతపాఠశాల, జనగామ
N.S.Ry.

ప్రకటన

"నా వద్దనుంచి" గ్రామకరణము, మునసబ్, సర్వేసరిహద్దు పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే అర్జీలు పంపవలెను. నా పేర గుంటూరుకు వ్రాయబడదు. బాలేసుద్రి నాగభూషణరావు, (S/o. Late Lakshminarasimham) నాదెండ్ల రేమద్రు పోస్టు, గుంటూరు జిల్లా.

నోటీసు

చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా, కల్లూరులో నుండు షేక్ అబ్దుల్ రహీం సాయబు, రెండవ కుమారుడు అబ్దుల్ అమీర్ సాయబు సుమారు రెండు మాసములప్పుడు గతించినాడు. అతని మొక్క వరస్థిరాస్తి, జంగం సొత్తులు, రొక్కంనగానా సహా ఆస్తి ప్రస్తుతం మతింపు సుమారు పదివేల రూపాయలుండును. అతని ముఖ్యవారసులు, అనగా అన్నదమ్ముల వగైరాలున్నూ, మొదటి భార్యకు మైనరులైన యిద్దరు కుమార్తెలున్నూ, రెండవ భార్యయున్నూ, సదరు రెండవ భార్యకు ఒక మైనరు కుమారుడున్నూ ఉంటున్నారు. సదరు ఆస్తి మొత్తమును గతించిన అబ్దుల్ అమీర్ సాయబు రెండవ భార్యయైన "జనారాబీ" అను నామె తన స్వాధీనమునందుంచుకొని, సదరు పై యాస్తిని పరాధీనముచేసి గ్రామము విడిచి వెళ్ళిపోవుటకు ప్రయత్నము చేయుచున్నది. అట్లు ఎవరు ఆ ఆస్తిని తీసినవారలకు ఏమియు హక్కులు కలుగవని ఇందుమూలముగ హెచ్చరిక జేయుబడినది.

ఇందుకు కనబరచిన మైనరుల పెద్ద తండ్రియైన
షేక్ అబ్దుల్ గఫూరు సాయబు,
వ్యాపారం మర్చంటు,
కల్లూరు పోస్టు, చిత్తూరు జిల్లా.

మండపేట పంచాయితీబోర్డు
(తూ. గో. జిల్లా)

టెండరు నోటీసు

ఈ క్రింద వహెదు చేసినవాటికి సీలువేసిన టెండర్లు ది 15-6-49 సాయంకాలము 5 గంటల వరకు ఈ క్రింద సంతకము చేసినవారిచే తీసికొనబడును. వివరములకు వ్రాసి తెలిసికొనవచ్చును.

1. క్రిస్టియన్‌పేట రోడ్డు గ్రావెల్ చేయుట. కల్వర్టు కట్టుట.	ఎస్టిమేటు	రు. 2,600
2. నూరు గాలనులు పట్టు ఒంటి ఎద్దుచే లాగబడు కుండీబొక్కి బండి ఒకటి.		
3. 1949-50 కు స్టేషనరీ సామాను.		
4. 1949-50 కు ప్రైటింగు సామాను.		

మండపేట, చిల్లాపూరి నాగభూషణాచార్యులు.
25-5-49. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

"కేరళ యూనియన్‌లో మలబార్ ప్రవేశానికి ఎట్టి అవరోధం లేదు"

కొచ్చిన్ శాసనసభ్యులకు శ్రీ మీనన్ హామీ యిచ్చాడట

(మన విలేఖరి)

ఎర్నాకులం, మే 31—

రాజ్యాంగదృష్ట్యా రాజప్రముఖ్ నిర్వహించ వలసిన కార్యకలాపాలు, స్థానిక, కేంద్ర ప్రభుత్వాలతో ఆయనకు వుండగల సంబంధ బాంధవ్యాలుకూడా సరిగా రాష్ట్ర గవర్నర్ నిర్వహించవలసిన వాటిని పోలివుంటాయని, రాజప్రముఖ్ ప్రతిపత్తికి రాష్ట్ర గవర్నర్ ప్రతిపత్తికి భేదమేమీ లేదని ఇండియా సంస్థానాలశాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నిన్న ఇక్కడ కొచ్చిన్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ శాసన సభ్యులు కలిసి జరిపిన సంయుక్త సమావేశంలో వివరించాడని తెలుస్తున్నది.

కేరళ యూనియన్‌కు తిరువాన్కూరు మహారాజును యావజ్జీవ రాజప్రముఖ్‌గా నియమించడం వల్ల మలబార్‌ను కూడా కొచ్చిన్-తిరువాన్కూరు సంస్థానాల యూనియన్‌లో విలీనం గావించడానికి రాజ్యాంగదృష్ట్యాగాని, ఇతరత్రాగాని ఎట్టి అవరోధం కలగబోదనికూడా ఆయన స్పష్టంచేశారు.

కొచ్చిన్ తిరువాన్కూర్‌లలోని దేవస్వం నిర్వహణకు ఒక బోర్డు నియమింపబడుతుంది; దీనిలో ముగ్గురు సభ్యులు వుంటారు ఒకరిని మహారాజా హిందూ శాసనసభ్యులంతా కలిసి మరొకరిని, మంత్రివర్గంలోని హిందూ సభ్యులంతా కలిసి ఒకరిని, ఈ బోర్డులో సభ్యులుగా నామినేట్ చేస్తారు. కొచ్చిన్‌కు, తిరువాన్కూరుకు వేర్వేరుగా బోర్డులు వుంటవి.

తిరువాన్కూర్ దేవస్వం వ్యయం 51 లక్షల రూపాయలు, పాలిస్తున్న సంస్థానం ఖజానానుంచి యిస్తారు. దానిలో ఆరులక్షల రూపాయలు తిరువెంద్రంలోని శ్రీ అనంతపద్మనాభస్వామి దేవాలయానికి ప్రత్యేకించడం జరుగుతుంది. ఈ దేవాలయం మహారాజా ప్రత్యేక అజమాయిషీకింద వుంటుంది. కల్నల్ మన్రో తిరువాన్కూర్ దివానుగా వున్నప్పుడు, దేవస్వం భూములన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, దేవస్వం ఖర్చు కింద కొద్దిమొత్తాలను మంజూరుచేసేపద్ధతిని ఏర్పాటుచేశారు.

పూరీకి ఆగమనం

పూరీ, మే 30—

ఇండియా ప్రభుత్వ సంస్థానాల శాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నేడు భువనేశ్వర్ నుంచి కారులో పూరీచేరారు.

శ్రీ ఎమ్. సి. సెతల్వాడ్

బొంబాయి ఆగమనం

బొంబాయి, మే 30—

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఇండియా ప్రతినిధివర్గ నాయకుడుగా పాల్గొన్న శ్రీ ఎమ్. సి. సెతల్వాడ్ జినీవా నుంచి నేడు విమానం మీద యిక్కడకు వచ్చారు. ఇండియా ప్రతినిధివర్గ సభ్యుడు శ్రీ బి. శివరావు కూడా ఈ విమానంలోనేవచ్చారు. శ్రీ సెతల్వాడ్ ఈ వారంలోనే న్యూఢిల్లీ వెళుతారని తెలుస్తున్నది.

శ్రీ సెతల్వాడ్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ దక్షిణాఫ్రికా భారతీయసమస్య మీద మిత్రరాజ్యసమితి చేసిన తీర్మానం ఇండియాకు చాలా అనుకూలంగా వున్నదని అన్నారు.

ఇటాలియన్ వలసరాజ్యాలభవిష్యత్సమస్యలో ఇండియా అవలంబించిన విధానం మిత్రరాజ్య సమితిలోని, అభ్యుదయ వర్గాలన్నీ హర్షించినవని తెలియజేశారు.

తెలంగాణా సరిహద్దుల సమస్య — కాంగ్రెస్ పరిశీలకసంఘ నియమితి

హైదరాబాద్, మే 30—

తెలంగాణా సరిహద్దుల సమస్యనుగురించి ఒక నివేదికను తయారుచేయడానికిగాను హైదరాబాదు ఆంధ్ర కాంగ్రెసు సాయీసంఘంవారు పరిశీలక సంఘాన్ని నియమించారు.

ఈ కమిటీకి శ్రీ సి. హనుమంతరావుగారు అధ్యక్షులుగాను, శ్రీ చెన్నారెడ్డి, శ్రీ జి. రామకృష్ణశర్మ, శ్రీ కేశవులు, శ్రీ రంగారెడ్డి, శ్రీ వి. బి. రాజు, శ్రీ మాడపాటి రామచంద్రరావుగారు సభ్యులుగాను వుంటారు.

ఆదిలాబాద్, బీదర్, గుల్బర్గా, రాయచూర్ జిల్లాల విషయంలో వివాదాస్పదమైన సరిహద్దుల నిర్ణయాన్నిగురించి ఈ కమిటీవారు పరిశీలనలు చేస్తారు. వరంగల్లు, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాదుజిల్లాలలో ఆంధ్రులు అధిక సంఖ్యాకులుగా వున్నారు. ఇంకొక ప్రాంతంలో చేర్చి హైదరాబాదుజిల్లాగా చేయబడిన అత్రాఫ్‌బల్దాజిల్లాలోకూడా ఆంధ్రులే అధిక సంఖ్యాకులు కనుక తెలంగాణా ప్రాంతంలోని ఎనిమిదిజిల్లాలతోపాటు మరి నాలుగు జిల్లాలలోని కొంత భాగాన్నికూడా వినికి చేర్చవలసివుంటుంది

ఈ విషయంలో ఆదిలాబాదు జిల్లాలో వివాదం బయలుదేరింది. ఆ జిల్లాలోని కొందరు కాంగ్రెసువాదులు ఆంధ్రుల నాయకత్వంకింద, ఆ జిల్లా అంతా ఆంధ్రులదే అని వాదించడం జరుగుతున్నది. పి. ఏ. బేరార్ వాస్తవ్యులు మాత్రం యీది మరాట్వాడాకు చెందినదని ప్రచారం చేస్తున్నారు.

1941 జనాభా లెక్కల ప్రకారం ఆ జిల్లాలో ఈ కింది భాషలు మాట్లాడేవారు వున్నారు. తెలుగు 490 వేల మంది, మరాఠీ 140 వేలు, గోండి 70 వేలు, లంబాడి 40 వేలు ఉర్దూ 59 వేలు. కనక మిగతా భాషలు మాట్లాడేవారంతా కలిసి 320 మంది (వీరిలో కన్నడులు కూడా వున్నారు.) వున్నారు. తెలుగుభాషలు మాట్లాడేవారు 490 వేల మంది వున్నారు.

హైదరాబాదు రాజ్యాంగం

నిజాం స్టేట్‌కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఇండియా రాజ్యాంగం, సంస్థానాలన్నింటికీ యథాతథంగా వర్తిస్తుంది గనక, హైదరాబాదుకు ప్రత్యేకంగా రాజ్యాంగం అంటూ ఏమీలేదని అన్నారు.

ఇండియా రాజ్యాంగ పరిషత్తులో హైదరాబాదుకు ప్రాతినిధ్యాన్నిగురించి ప్రస్తావిస్తూ నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరేవరకు అసలు ఈ సమస్యే ఉత్పన్నంకాదని అన్నారు. ఈ విషయంలో కాశ్మీరుకు, హైదరాబాదుకు ఏ విధమైన పోలికాలేదని, కాశ్మీరు ఇండియాలో చేరిపోవడం జరిగిందని కూడా తెలియజేశారు.

బీదర్ జిల్లాలో ఆహారపరిస్థితి

శ్రీ కృష్ణారావుగారి పర్యటన

(మన విలేఖరి)

సికిందరాబాదు, మే 30—

హైదరాబాదు ప్రభుత్వం సప్లయిల మెంబరు శ్రీ సి. హెచ్. కృష్ణారావుగారు బీదర్, గుల్బర్గా జిల్లాలలో ఆహారం కొరతగావున్న ప్రాంతాలను సందర్శించారు. ఆహార సమస్య క్లిష్టంగావున్న బీదర్‌లో ఆయన మాట్లాడుతూ నల్లగొండనుంచి ధాన్యాదులను పంపించగలనని వాగ్దానం చేశారు. వరంగల్లునుంచి జొన్నలు గింజలునుకూడా చేకరిస్తారట.

మార్కెట్‌లోని ధాన్యం మార్కెట్‌వద్దకు హఠాత్తుగా వెళ్ళి, తమ స్టాక్‌విషయం చెప్పని వర్తకుల మీద తగుచర్యలను తీసుకున్నారు. గ్రామాలలోని ధాన్యం బ్యాంకులను పరిశీలించి, వీటి లాభాన్ని గురించి గ్రామస్థులకు నచ్చచెప్పారు. గుల్బర్గా జిల్లాలోని అలందానుంచి హిరాహ్బాదకు గల చిన్నగ్రామాలను కూడా సందర్శించి, ఈ గ్రామాలకు ఎక్కువ తక్కువ ఋణాలు, ధాన్యం కోటా యివ్వగలనని వాగ్దానంచేశారు.

నిజాం పోలీసుచర్యలు తీసుకున్న తరువాత అంతకుపూర్వం జరిగినదౌర్జన్యాలవలన నష్టపడిన 2,000 మంది బీదర్ వాస్తవ్యులకు ఉదయగిరి, జనవాద, నిలంగ ప్రాంతాలలో ప్రత్యేకంగా ప్రభుత్వం చేయుస్తున్న పనులలో ఉద్యోగాలు యివ్వడం జరిగింది. జిల్లా పరిపాలకుడు మిస్టర్ రిబెల్లో గతవారం ఈ ప్రాంతాలను సందర్శించి వచ్చారు.

కరీంనగర్‌లో హరిజన దేవాలయ ప్రవేశం

కరీంనగర్ జిల్లాలోని హరిజనులకు దేవాలయ ప్రవేశార్హత, బావులలో ఎడేప్పగా నీళ్ళు తోడుకోవడానికి అర్హత కలిగించబడిందని, స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ కె. వి. నరసింగరావుగారు తెలియజేశారు. ఆ జిల్లాలోని హరిజనులను స్టేట్ కాంగ్రెస్ సభ్యులుగా చేర్పించడానికి యిద్దరు స్పెషల్ ఆఫీసర్లనునియమించారటకూడా.

హైదరాబాదు పురపాలకసంఘంతో ఒక సమాధానానికి వచ్చిన పిమ్మట సికిందరాబాదు పురపాలకసంఘంవారు టోలుగేటు పన్నులను రద్దు చేశారు, పైరెండు పురపాలక సంఘాల సమష్టి ప్రాంతాలలో ఇండ్లపన్నును వసూలుచేసి, చెరిసగం పంచుకోవడం జరుగుతుందట.

హైదరాబాదు రేషనింగ్ డిపార్టుమెంటు ఉద్యోగులు ఒక యూనియన్‌ను ఏర్పాటు చేసుకొని శ్రీ వి. మల్లికార్జునను అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు.

కేసుల విచారణ పూర్తికాకముందే పోలీసు బందోబస్తునుంచి తప్పించుకొని పారిపోయిన ఎనిమిదిమంది ఖైదీలకు సికిందరాబాదు మేజిస్ట్రేటు నేడు ఒక్కొక్కరికి మూడేసినెలలచొప్పునకఠిన శిక్ష విధించారు

గతసెప్టెంబరులో ఇండియా సైన్యాలు, హైదరాబాదులో ప్రవేశించినప్పుడు 93 మంది ఖైదీలు సికిందరాబాదు జైలునుండి పారిపోయారు. వీరిలో యింతవరకు ఎనిమిదిమంది మాత్రమే అరెస్టుచేయబడ్డారు. ఈ సందర్భంలో జైలు అధికారులనుకూడా శిక్షించడం జరగవచ్చునని తెలుస్తున్నది.

లాయక్ అలీ మంత్రివర్గం సభ్యుల కేసుల దర్యాప్తు మిలిటరీ-గవర్నరు న్యాయశాఖ సలహాదారు ఎల్ ఖార్ట్ స్మిత్ ఆధిపత్యంకింద జరుగుతున్నవని ప్రకటించబడిన వార్త అసత్యమని నిజాంప్రభుత్వం వేరొకపత్రికా ప్రకటన చేసింది.

"వీలైనంతమందిని వధించండి"

హైదరాబాద్ కమ్యూనిస్టుపార్టీ రహస్యపు ఉత్తరువు

హైదరాబాద్, మే 30—

హైదరాబాద్ ప్రభుత్వం నేడు ఈ క్రింద విధంగా ఒక ప్రకటన చేసింది.

"హైదరాబాద్ కేంద్ర కమ్యూనిస్టు సంఘం సంస్థానంలో తన ప్రాంతీయ సంఘాల సభ్యులకు జారీచేసిన ఒక రహస్యపు ఉత్తరువు ప్రభుత్వానికి పట్టుబడింది. దానిలో ఇలా వున్నది:— శత్రువును వెనుక ముందు చూడకుండా ఎదిరించి నిర్మూలించడానికి ప్రజలు సంసిద్ధులై వుండాలి. ఈ విషయంలో వారు నీతి, మంచి, చెడ్డ, పాపం, పుణ్యం మున్నగు ధర్మసందేహాలను పెట్టుకొని నీళ్ళు నములుతూ కూర్చోకూడదు. శత్రువులు చెన్నంటి తరుముకున్నప్పుడు వారిలో చేతనైనంతమందిని వధించడానికి ఎంతమాత్రం సంకోచించకూడదు"—

"దీనిపై వేరే వ్యాఖ్యానించవలసిన పనిలేదు."

కమ్యూనిస్టుల దౌర్జన్యాలు

నల్లగొండజిల్లాలోని రెంటపల్లి గ్రామంలోని ఒక గోత్రంకాపరి, ఆ ప్రాంతంలో శాంతిసద్రక్షణలు నెలకొల్పడానికి పోలీసులకు సహాయచేస్తున్నాడని, 30 మంది కమ్యూనిస్టులు కసి తీసుకోవాలని కావలకాని పట్టుకొన్నారు. ఇకవిని కమ్యూనిస్టులు ఎత్తుకొని పోతుండగా, ఆ గ్రామస్థులందరు కలిసి, కేకలువేయగా, సమీపగ్రామాలవారు అక్కడకు పరుగెత్తివచ్చారు. వారంతాకలిసి, కమ్యూనిస్టు దుండగులను ఎదుర్కొని తొమ్మిది మందిని పట్టుకున్నారు.

నల్లగొండజిల్లాలోని వివిధ ప్రాంతాలలోని కమ్యూనిస్టుల కేంద్రాలమీద పోలీసులు అనేక దఫాలు దాడిచేసి, చాలా మందిని పట్టుకున్నారు పాలా మందుగుండు, అనేక ఆయుధాలుకూడా పట్టుకున్నారు.

బొంబాయి, మే 30—

ఎక్స్ఛేంజి బ్యాంకి ఆఫ్ ఇండియా అండ్ ఆఫ్రికా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ జె. ఎస్. ఖలానీ శనివారంనాడు అరెస్టు చేయబడినారు. 5,50,000 రూపాయల విలువచేసే గవర్నమెంట్ సెక్యూరిటీలను ఎక్స్ఛేంజి బ్యాంకి వారు తగు అధికారం లేనిదే రిజర్వు బ్యాంకికి అమ్మివేసిన సందర్భంలో ఈ అరెస్టు జరిగింది.

స్టర్లింగు నిల్వలు

70 లక్షల పౌనులు తీసుకోడానికి బ్రిటన్‌తో ఇజ్రాయల్ ఒడంబడిక

లండన్, మే 30—

స్తంభింపజేయబడిన స్టర్లింగ్ నిల్వలనుంచి దాదాపు 70 లక్షల పౌనులు ఇజ్రాయల్ తీసుకోడానికి వీలుగా బ్రిటన్‌తో ఒక ఒడంబడిక జరిగిందని నేడు లండనులోని ఇజ్రాయల్ రాయబార కార్యాలయం ప్రకటించింది.

ఇజ్రాయల్ ఏటా 600 లక్షల పౌనుల సరకులు దిగుమతి చేసుకొంటున్నదని, 120 లక్షల పౌనుల సరకుమాత్రం ఎగుమతి చేస్తున్నదని ఇజ్రాయల్ ప్రతినిధివర్గ నాయకుడు యు. వి. ఐ విలేఖరికి తెలియజేశారు.

స్టర్లింగ్ నిల్వల విషయంలో ఇండియా పరిస్థితి

న్యూఢిల్లీ, మే 30—

ఇండియా ప్రభుత్వం ఆర్థిక స్థాయీసంఘం స్టర్లింగు నిల్వలను గురించి బ్రిటనుతో జరగబోయే సంభాషణలలో పుత్పన్నమయ్యే సమస్యలను గురించి చర్చించింది. ఈ సందర్భంలో ఆర్థిక స్థాయి సంఘంలోని ఒక ప్రముఖ సభ్యుడు యిలా అన్నాడు.

"స్టర్లింగు నిల్వల విడుదలను గురించి 1948 లో ఇండియా బ్రిటనుతో చేసుకున్న ఏర్పాట్లు ఒక ఒడంబడికవంటిది కాదు. బ్రిటను కష్టకాలంలో వున్నది. కాబట్టి, తాత్కాలికంగా మాత్రం అప్పుడు కొన్ని ఏర్పాట్లు చేసుకొన్నాము. అందుచేత స్టర్లింగు నిల్వల విడుదలనుగురించి అప్పటి ఏర్పాట్లే కొనసాగాలనడం సరికాదు.

"అసలు స్తంభింపచేయబడిన స్టర్లింగు నుబ్రిటను మనకు యివ్వవలసిన అప్పుగా మేము భావించడంలేదు. మనకు అవసరమైనపుడల్లా ఖర్చుపెట్టుకోడానికి వీలుగా బ్యాంకులోదాచుకున్న నిల్వవంటిదని మా వుద్దేశం."

ఈ విషయాన్నిగురించి లండనులో జరిగే సంభాషణలలో 1949-50, 50-51 సంవత్సరాలలో ఏటా 400 లక్షల పౌనుల స్టర్లింగును బ్రిటను విడుదల చెయ్యాలని మన ప్రతినిధివర్గం పట్టుపడుతుందని యిద్దుటి ఆర్థిక వేత్తలు ఊహిస్తున్నారు ఇంతేకాక 1950—51 లో మరొక 600 లక్షల పౌనుల స్టర్లింగుమారక సౌలభ్యం లేనిదేశాలలోకి మార్చుకోవడానికి అవకాశం వుండాలని కూడా ఇండియా ప్రతినిధులు పట్టుపడతారని భావిస్తున్నారు.

అయా దేశాలకు యివ్వవలసి వచ్చే సొమ్ము చెల్లించడానికి ఈ చర్య చాలా అవసరం.

రోగడ ఏర్పాట్ల ప్రకారం వాడుకోవలసిన 420 లక్షల స్టర్లింగుకుమించి ఇండియా యిప్పటికే వాడుకోడానికి వీలు కలిగినందున మరికొంత స్టర్లింగు అదనంగా విడుదల చేయగలశక్తి బ్రిటనుకు వున్నదని రుజువు అయినదని యిప్పుడు అంటున్నారు.

పాకిస్థాన్ నిల్వలు

కరాచీ, మే 30—

ప్రస్తుతం లండనులో సాగుతున్న ఆంగ్లో-పాకిస్థాన్ ఆర్థిక సంభాషణల సందర్భంలో 100 లక్షల స్టర్లింగు తమకు కావాలని పాకిస్థాను కోరుతుందని పత్రికలలో వార్తలు ప్రకటించబడినాయి. నిజానికి యింతకంటె ఎక్కువ మొత్తమే పాకిస్థాన్ కోరుతుందని యిప్పుడు తెలుస్తున్నది. ఇంతేకాక చాలా పెద్ద మొత్తం మారకసౌలభ్యం లేని నాణాలుకూడా కావాలని కోరుతుంది.

తూర్పు బెంగాలులో ఈ మధ్య వరదలకు చాలా నష్టం కలిగినందున పాకిస్థాన్‌కూడా ఆహారం దిగుమతి చేసుకోవలసిన అవసరం వచ్చిందని, అందుచేత కరువురాకుండా వుండాలంటే ఈ మొత్తాలు చాలా అవసరమని, పరిశ్రమల అభివృద్ధికోసం కూడా విదేశాలనుంచి అవసరమైన పరికరాలు తెప్పించుకోవాలని అంటున్నారు.

పాకిస్థాన్, బ్రిటనులమధ్య ప్రస్తుతం అమలులోవున్న ఆర్థిక ఒడంబడిక జూన్ 30 తో అంతం కానున్నందున మరొక ఒడంబడిక చేసుకోడానికి రెండు ప్రభుత్వాల ప్రతినిధులు లండనులో సంభాషణలు సాగిస్తున్నారు. పాకిస్థాన్‌కు ఎంత స్టర్లింగు లభించేది ఈ సంభాషణలలో నిర్ణయిస్తారు.

పాకిస్థాన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించడానికి ఆర్థిక మంత్రి మిస్టర్ గులాం మహమ్మద్ నేడు లండన్ చేరారు. ఆయన బ్రిటిష్ ఆర్థిక మంత్రి సర్ స్టాఫోర్డ్ క్రిప్సును కలుసుకున్నారు కూడా పాకిస్థాన్ స్టేట్ బ్యాంక్ గవర్నరు మిస్టర్ జహీద్‌హుసేన్ కూడా రేపు లండను చేరుతారు. ఒక పక్షంరోజులలో రెండు దేశాలమధ్య స్టర్లింగు నిల్వలకు సంబంధించిన ఒడంబడిక పూర్తి అవుతుంది

ప్రపంచం బ్యాంకికి ఇండియా దరఖాస్తు

వాషింగ్టన్, మే 30—

పునర్నిర్మాణం, అభివృద్ధికి సంబంధించిన అంతర్జాతీయ బ్యాంకివారు తాము ఇండియాకు పెద్ద ప్రాజెక్టు నిర్మాణంకోసం అప్పు పెడితే ఇన్‌ఫ్లేషన్ పెరిగిపోకుండా ఎలా అరికట్టగలుగుతారో తెలియజేయాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది. ఎంత మొత్తం యివ్వాలని చర్చించడానికి ఎందుకు దీనిని గురించి తెలుసుకోవడం చాలా అవసరమని అంటున్నారు.

ఈ బ్యాంకి ఇండియాకు 1,000 లక్షల డాలర్లు అప్పు యివ్వడానికి యిదివరకే నిశ్చయించిందనే వార్తలో ఎంతమాత్రం నిజంలేదని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

చెన్నపురి వోటర్ల జాబితాలు

మద్రాసు, మే 30—

చెన్నపురి వోటర్ల జాబితాలు జూన్ ఒకటవ తేదీ నుంచి ముద్రించబడగలవని తెలుస్తున్నది త్వరలోనే ముద్రణ పూర్తి కావచ్చునని కూడా తెలుస్తున్నది.

వోటర్ల పేర్ల ప్రాతప్రతులన్నీ జూన్ 15 వ తేదీకి సిద్ధపరచబడగలవు.

బొలీవియాలో తగరపుగనుల కేంద్రంలో తీవ్ర కల్లోలాలు

14 గురు ఇంజనీర్లతో సహా 150 మంది హత్య

బ్యూనాస్ ఐర్స్, మే 30—

బొలివియాలోని కెటావీలో చెలరేగిన సంఘర్షణలలో తగరపు గనుల కార్మికులు మొత్తం 150 మందిని హత్య గావించినట్లు లా పాజ్‌నుంచి వచ్చిన అనధికార వార్తలు తెల్పుతున్నవి. ఈ విధంగా దుర్మరణానికి గురి అయిన వారిలో 14 మంది ఇంజనీర్‌లు. వీరిలో ఏడుగురు అమెరికా పౌరులు కూడా వున్నారట. కెటావీ ప్రపంచంలోని తగరపు గనుల కేంద్రాలన్నింటిలోను ఇది పెద్దది,

తరువాత కల్లోలిత ప్రాంతానికి పంపబడిన సైనికదళాలు అక్కడ అరాజకంగా ప్రవర్తిస్తున్న కార్మికులను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోనికి తీసుకు వచ్చాయి.

ఇంతకు ముందు వచ్చిన వార్తలలో మొత్తం 16 మంది ఇంజనీర్లు హత్య చేయబడినట్లు వున్నది. కాని, వారిలో ఒక అర్జెంటీనా ఇంజనీరు సజీవుడై వున్నట్లు తరవాత కనుగొనబడింది.

పరిస్థితి ఇప్పుడు అదుపులోనికి వచ్చినట్లు ప్రకటించబడినప్పటికీ, యాటినో కంపెనీమాత్రం తన గనులను మూసివేయడానికి నిశ్చయించుకొన్నట్లు ప్రకటించింది.

గనుల ప్రాంతంలో ప్రజ్వరిల్లిన ఈ కల్లోలాల ఫలితంగా బొలీవియాలో తగరం ఉత్పత్తి సగానికి సగంవరకు పడిపోగలదని అంచనా వేయబడింది.

గత శుక్రవారంనాడు బొలీవియన్ ప్రభుత్వం కొందరు రాజకీయ నాయకులను, సైనికాధికారులను, గనుల పనివారి ఫెడరేషన్ కార్యదర్శితో సహా, కార్మిక నాయకులను అరెస్టుచేసి, వారిని చిలీకి పంపించి వేయడంతో గనుల కార్మికులు ప్రతిక్రియగా ఈ ఇంజనీరులను పట్టుకొని తమవద్ద నిర్బంధంలో వుంచుకొన్నారు.

బొలివియాలో అంతర్యుద్ధాన్ని ప్రజ్వరింపచేయడానికి నాందిగా దేశమంతటా అల్లివర్గాలవారిచేత సమ్మె చేయించడానికి కుట్రపన్నారని దేశాంతరవాసానికి పంపించివేయబడిన రాజకీయ నాయకులపై ఆరోపణ చేయబడింది.

తక్కిన ఇంజనీరులను వారి కుటుంబాలను గనుల ప్రాంతంనుంచి ఖాళీచేయించి సురక్షిత స్థానాలకు చేర్పించే నిమిత్తం బొలివియన్ ప్రభుత్వం నిన్నరాత్రి కెటావీకి ఒక మిలిటరీ విమానాన్ని పంపిస్తూ, గనుల రక్షణకు సైనిక దళాలను తరలించింది.

కెటావీలో కల్లోలాన్ని బొలీవియన్ సైనికదళాలు పరిస్థితిని అదుపులోనికి తెచ్చినట్లు లాపాజ్‌లోని తమ ప్రతినిధి పంపిన వార్తవల్ల తెలిసిందని అమెరికా ప్రభుత్వం విదేశాంగశాఖ నేటిరాత్రి ప్రకటించింది.

సాంబశివం అదృష్టానికి ఇంకా అగ్ని పరీక్ష

అప్పీలుపై నిర్ణయం తెల్పకుండానే యూరప్‌కు జెహోర్ సుల్తాన్ యాత్ర

సింగపూర్, మే 30—

మరణశిక్ష విధించబడిన భారతీయ ట్రేడ్ యూనియన్ యువక నాయకుడు, తన శిక్షను రద్దుగావించవలసిందని చేసుకొన్న అప్పీలుపై ఎట్టి నిర్ణయం చేసినదీ బహిర్గతం చేయకుండానే జెహోర్ సుల్తాన్ నిన్నరాత్రి యూరప్‌కు ప్రయాణమై వెళ్ళిపోయాడు.

చట్టవిరుద్ధంగా ఆయుధాలను ధరించి తిరుగుతున్నాడనే నేరంక్రింద 27 ఏళ్ళ వయస్సుగల సాంబశివంకు లోగడ మరణదండన విధించబడిన సంగతి పాఠకులకు విదితమే.

సాంబశివాన్ని ఉరితీస్తారో, లేక ఉరిశిక్ష రద్దుగావించబడుతుందో, ఇంకా ఎవరికీ తెలియడంలేదు ఈ విషయమై చేయబడిన నిర్ణయాన్ని జెహోర్ ప్రభుత్వాధికారులు, ఇంకా అత్యంత రహస్యంగా వుంచుతున్నారు.

తన శిక్షను రద్దు గావించవలసిందిగా కోరుతూ సాంబశివం చేసుకొన్న అప్పీలును, గురించి జెహోర్ సుల్తాన్, గతవారం తన మంత్రులతో సమాలోచనలు జరిపాడనిమాత్రం తెలుస్తున్నది.

సాంబశివం మలయా అత్యవసర పరిస్థితుల చట్టంక్రింద గత సెప్టెంబరులో అరెస్టు చేయబడ్డాడు. మొన్న మార్చిలో జరిగిన అతని కేసు విచారణ సందర్భంలో అసెసర్లు అతనిని విడుదల చేయవలసిందని శిఫార్సుచేశారు. కాని, జడ్జి కేసు పునర్విచారణకు ఉత్తరువుచేయగా అవిచారణ ఫలితంగా సాంబశివంకు మరణశిక్ష విధించబడింది. ఇతడు ప్రభుత్వానికి చేసుకొన్న అప్పీలు గత ఏప్రిల్‌లో నిరాకరించబడింది.

ఐర్లెండ్‌లో ఇండియాకు రాయబారి

న్యూఢిల్లీ, మే 30—

ఐర్లెండ్‌లో ఇండియా ప్రభుత్వ ప్రతినిధి ప్రతిపత్తిని రాయబారి హోదాకు హెచ్చించడానికి, అచ్చటి ఇండియా ప్రతినిధి కార్యాలయాన్ని ఇండియా రాయబారి కార్యాలయమని పిలవడానికి ఇండియా ప్రభుత్వానికి, ఐరిష్ రిపబ్లిక్ ప్రభుత్వానికి మధ్య అంగీకారం కుదిరిందని నేడిక్కడ ప్రకటించబడింది.

ప్రస్తుతం ఐర్లెండ్‌లో ఇండియా ప్రతినిధిగా పని చేస్తున్న శ్రీ వి. కె. కృష్ణమీనన్, లండన్‌లో ఇండియా హైకమిషనర్ పదవితోపాటు ఐర్లెండులో ఇండియా రాయబారి పదవిని కూడా నిర్వహిస్తారని తెలుస్తున్నది.

మధ్యభారత్ నూతన మంత్రుల ప్రమాణస్వీకరణ

గ్వాలియర్, మే 30—

మధ్యభారత్ మంత్రివర్గ సభ్యులుగా నియమితులైన అయిదుగురు కొత్త మంత్రులు-శ్రీయుతులు జగ్‌మోహన్‌లాల్ శ్రీ వాస్తవ, రామకృష్ణ దీక్షిత్ కారమ్ వినేరేకర్, మిశ్రీలాల్ గంగ్వాల్, రఘునందన్ శరణ్‌శర్మ - నేటి ఉదయం ప్రమాణ స్వీకరణ చేశారు.

ఈ నూతన మంత్రులు నిర్వహించగల ప్రభుత్వశాఖల వివరాలు రేపు ఇండోర్‌లో ప్రకటించబడగలవని తెలుస్తున్నది.

ఇండియాలోని ఫ్రెంచి భూభాగాల కొత్త కమిషనర్

చెన్నపురికి ఆగమనం

మద్రాసు, మే 30—

ఇండియాలోని ఫ్రెంచి భూభాగాలకు కొత్తగా కమిషనర్‌గా నియమించబడిన ముష్యూర్ జీన్ బాంటాన్. నేటిమధ్యాహ్నం విమానంలో బొంబాయినుంచి పుదుచ్చేరికి బయలుదేరి వెళుతూ దారిలో మద్రాసులో ఆగారు.

అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూచేయగా దక్షిణ ఇండియాలోని ఫ్రెంచి భూభాగాలలో డిసెంబర్ 11 వ తేదీని జరపడానికి నిర్ణయించబడిన రెఫరెండం వాయిదా వేయబడినట్లు బయలుదేరిన వదంతుల సంగతి తనకేమీ తెలియదని, పారిస్‌లోని ఫ్రెంచి ప్రభుత్వంకూడా ఈవిషయం తనతో ఏమీ ప్రస్తావించి వుండలేదని వివరించారు.

ఇండియా ప్రభుత్వంపట్ల సద్భావం

ఇక దింకా యిలా అన్నారు:

"ఇండియా ప్రభుత్వంపట్ల అత్యంత సుహృద్భావం కలిగి వర్తించడమే నా ఆశయం. మా ప్రభుత్వం ఆశయంకూడా, ఈ సుహృద్భావాన్ని పెంపొందింప జేసుకొనడానికే ఇక్కడ నేను శక్తివంచన లేకుండా పాటుపడదల్చుకున్నాను."

త్వరలోనే మిత్రరాజ్యసమితి పరిశీలకులు పుదుచ్చేరికి రాబోతున్నారని కూడా ముష్యూర్ బాంటాన్ తెలియజేశారు.

ముష్యూర్ బాంటాన్ రేపు పుదుచ్చేరిలో తన నూతన పదవిని స్వీకరిస్తారు.

అవినీతి, దాని ఫలితం

ఐదుగురు ప్రభుత్వోద్యోగుల బర్తరఫ్

మద్రాసు, మే 30—

అవినీతికి పాల్పడిన 12 మంది ప్రభుత్వోద్యోగులు గడచిన డిసెంబరులో తగు విధంగా శిక్షించబడినట్లు ప్రభుత్వం నేడు ప్రకటించింది. 12 మందిపై పెట్టబడిన అభియోగాలు నేరం ఋజువుకానందున వారు నిర్దోషులుగా పరిగణించబడినారని, డిసెంబర్ మాసాంతానికి 200 మందిపై విచారణ జరుగుతున్నదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

అభియోగాలు నేరం ఋజువు చెయ్యబడిన వై 12 మందిలోనూ కొందరికి జీతాలు ఉగ్గించబడినవి. కొందరికి ఇంక్రిమెంట్లు ఆపు చేయబడినవి. మరికొందరు ఉద్యోగాలనుంచి తొలగించబడినారు. ఐదుగురు బర్తరఫ్ చేయబడినారు.

జర్మనీలో బ్రిటన్, అమెరికన్ ప్రాంతాలకు పంపబడే సాంకేతిక టెలిగ్రాములపై నిషేధాలు తొలగించబడినవని బొంబాయిలో సోమవారంనాడు టెలిగ్రాఫ్‌శాఖ ప్రకటించింది.

నీలగిరి జిల్లాలో మద్యనిషేధం అమలు

సారాయి పర్మిట్ల వినియోగంపై మంత్రి సందేహం

మద్రాసు, మే 30—

నీలగిరి జిల్లాలో, ఇతర రాష్ట్రాలనుంచి విశ్రాంతికోసం వచ్చినవారి సౌకర్యార్థం మద్యనిషేధ నిబంధనలు కొంతవరకు సడలించబడినవని పత్రికలు ప్రచురించిన వార్తలు గురించి ప్రశ్నించగా తనకావిషయం తెలియదని మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధశాఖామంత్రి నీలం సంజీవరెడ్డిగారు నేను ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

మద్యనిషేధ నిబంధనలను సడలిస్తూ తానెట్టి ఉత్తరువులు జారీ చెయ్యలేదని, బహుశా సారాయి పర్మిట్లు ఉదారంగా మంజూరు చెయ్యబడి వుండవచ్చునని పేర్కొన్నారు. ఏమయినా పర్మిట్లు సవ్యంగా వినియోగించబడుతున్నవనే సంతృప్తి తనకులేదని చెప్తూ, ఈ విషయమై సమగ్ర పరిశీలన జరపడానికి వివరాలు సేకరిస్తున్నానని తెలియపరిచారు.

డాంగ్‌సొరెన్ట్ ప్రాంతంలో గుజరాతీకి బదులు మరాఠీ ప్రాంతీయ భాషను బొంబాయి ప్రభుత్వం ప్రకటించినందుకు నిరసన తెలుపుతూ సోమవారంనాడు అహమ్మదాబాద్‌లో గుజరాతీ సాహిత్య సభ ఒక తీర్మానం చేసింది.



నిజమైన చేతిగడియారం ఉచితం

ప్రసిద్ధిచెందిన గ్రాఫ్ యిూరిజె నెం. 555 రు.

బిలుకు వాడడంవల్ల నెరసిన కురులు శాశ్వతంగా నల్లబడతాయి. జుట్టురాలిపోవడం ఆపడమే కాకుండా అందమైన నిగుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది. జుట్టుకలను నివారించును. మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది. సువాసనకలది. ఒక సీసా వెల రు 2-12-0 లు. పూర్తి కోర్సు మూడు సీసాలు రు 6-8-0 లు. ఈ నూనెను గురించి ప్రజలలో ప్రచారం చెయ్యడంకోసం ప్రతి సీసాతోపాటు ఒక స్వాప్పీ రిస్ట్‌వాచ్ (10 సంవత్సరాలు గారంటీ చెయ్యబడింది.) ఒక లండన్ న్యూగోల్డ్ ఉంగరం ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించాము. షరా: సరకు నచ్చకపోతే ధర పూర్తిగా వాపసు చేస్తాము. మూడు సీసాలు ఒక్కసారి కొనేవారికి పోస్టేజీ ఉచితం. పైగా వారు 4 గడియారాలుకూడా ఉచితంగా వస్తాయి. వెంటనే త్వరపడండి; ఈ అవకాశం మించితే మళ్లీరాదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రం జరపండి.

NAVJIWAN PHARMACY, HALKA, (A P), AMRITSAR

నెరసిన కురులులేకుండా చేసికొనండి

రంగులను వాడకండి: ఆయుర్వేదరీత్యా శాస్త్రీయంగా తయారుచేసిన మా సువాసన నూనెను ఉపయోగించండి. మీ నెరసిన కురులను అరవై ఏళ్ళ పర్యంతం నల్లగా నిగనిగలాడుతూ వుండేటట్లు చేసుకొనండి. మీ దృష్టి దక్కబడుతుంది. మీ తలనొప్పి తగ్గుతుంది. కొంచెంగా మాత్రమే నెరిస్తే రు 2-8-0లు విలువచేసే సీసాను కొనండి. అంతకంటె ఎక్కువ నెరిస్తే రు. 3-8-0 సీసా కొనండి. తల చాలాభాగం నరిస్తే అయిదు రూపాయల సీసా కొనండి మందు పనిచెయ్యకపోతే రెట్టింపు ఖరీదు వాపసు.

SHRI INDRA PHARMACY
(109) P O. Begusarai (Monghyr.)

సినిమా సామగ్రి



ప్రొవోస్ట్
మాగ్నస్
ఇంపెరో
ఆల్పా
స్టూడియో లైట్స్
మోవియోలా
ప్రింటర్
కన్వర్టర్స్

మీ థియేటర్‌కు కావలసిన సమస్త సామగ్రి
ఉత్తర ప్రత్యుత్తరాలు పూర్తిగా ఇంగ్లీషులోనే

XACA (INDIA) LTD.,
Lohar Chawl, Gopal Nivas,
Bombay-2.

టెలిగ్రాములు: "XACA" బొంబాయి

ఆంధ్ర జిల్లాలకు సబ్ ఏజెంట్లు:
వైర్‌లెస్ సేల్స్ అండ్ సర్వీస్, గుంటూరు

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహరోగములు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. శ. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి

స్టీం బాయిలర్ యింజన్ అమ్మకం

14 NHP గల ట్యూబులర్ బాయిలర్ 12 NHP గల స్టీం యింజన్ మంచి కండిషన్‌లో కరెంటు సప్లయి చెయ్యడానికి వర్కింగ్ ఆర్డరులో అమ్మకమునకు సిద్ధముగా నున్నది. డైనమో ప్లాంట్ సేవ యిప్పుటికి కూడా వేయం జరుగుచున్నది.

వివరములకు—

శిగినంశెట్టి నరసింహారావు, అనిశెట్టి కోటిలింగం, నర్సరావుపేట

శాశ్వతము లాభకరము

అభివృద్ధికరమైన సంస్థలో మీకు శాశ్వతమైన ప్రవేశం కావలెనంటే,- మీరు విజయవంతంగా పనిచేయటానికి పూనుకుంటే,- హిందుస్థాన్ ఐడియల్‌కు వ్రాయండి.

స్నేహవాత్సల్యముల బాంధవ్యములో నమ్మకము కలిగియుసన మేము మా ప్రతినిధులకు శాశ్వత రెన్యూయల్ కమీషను యిస్తాము. శాశ్వతమైనదీ, లాభకరమైనదీ కావాలంటే - నేడే వ్రాయండి.

హిందుస్థాన్ ఐడియల్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(హిందూదేశములో 1935 లో రిజిష్టర్ చేయబడినది.)

మచిలీపట్టణము

చెరుకూరి రామనాథబాబు, మేనేజింగ్ డైరెక్టరు.

యస్. రామాచార్, జనరల్ మేనేజరు.

పూర్వవిూ అదృష్టము చెప్పగలదు



వి భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ వర్తమాన దశ్యగురించిన్నీ మీవు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీవు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ, మీ వర్తమైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుడు.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీవు కొద్దివ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగును, ఏ ఉద్యోగము విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ. అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మానవాళిగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఖర్చులు ప్రత్యేకం). దుష్టగ్రహము లేవైన వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపుదు చేయుదుము. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన బోగట్టా మీకు తృప్తిగా నుండని యెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.

Shree Swami Satyanarain Jyotish Ashram (A P.M.), Hoshiarpur.

నెల్లూరు

జిల్లా బోర్డు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల పోటీ

అర్యా!

మే 28 వ తేదీని జరిగిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో రాబోవు జిల్లా బోర్డు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను నిలుపరాదనే తీర్మానమును నేను ప్రతిపాదించిన సందర్భంలో తెలియజేసిన కారణాలివి:

ప్రస్తుతం ఎన్నికలు పరిమితమైన ఓటింగ్ తోనే జరుగుతవి. త్వరలో వయోజన ఓటింగ్ పద్ధతిపైన ఎన్నికలు జరుగుతవి. అప్పుడు ఎన్నికలలో పాల్గొనవచ్చును.

ఇప్పుడు నెలకొల్పబోవు జిల్లాబోర్డులకు పెద్ద అధికారములుండవు కాన ప్రజలకు చెప్పదగినంతగా సహాయము చేయలేము. ఎన్నికలలో శ్రమ తప్ప ప్రజలకు లాభించే పనులు చెయ్యలేము. సేవచేయక, పదవులు ఆక్రమించియున్న వ్యక్తులు అపఖ్యాతికి పాలగుదుము.

మంత్రుల రాజీనామా సమస్యల పరిష్కారమైతే వివాదములు పడి రచ్చకెక్కి, కాంగ్రెస్ ప్రతిష్ఠ మంటకలిసినపుడు, రాబోవు ఎన్నికలలో సభ్యులు కాగోరినవారు. అయినవారిమధ్య క్రొత్తగా తగవులవడి, కాంగ్రెస్‌లో యింకా కలతలు ఏర్పడి, యిప్పటికన్నా యింకా అవమానమునకు సంస్థ పాల్పడగలదని నాతలంపు.

కాంగ్రెస్‌వారిలో తగవులు, వివాదములు తీర్పరినపుడు కృష్ణాజిల్లాలోవలె అన్నిజిల్లాలలో కమ్యూనిస్టులు, సోషలిస్టులు మొదలుగాగల కాంగ్రెస్ వ్యతిరేక సంస్థలు బలపడుటకు పూర్తిగ అవకాశముండును.

మనము (కాంగ్రెసు) మనలోని కలహాలను యావత్తు తొలగించి, త్వరలో రాబోవు శాసనసభ ఎన్నికలలో యావత్తు శక్తిని కేంద్రీకరించి విజయము పొందుటకు ఇప్పుడు ప్రయత్నించవలయును.

జిల్లాబోర్డులు శాసనసభలు నిర్ణయించిన విధానమునే అమలుపరచునుగాన కాంగ్రెస్ వారు అందులో ప్రవేశించకపోయినా విపత్తులేదు.

నెల్లూరు, 29-5-49 } దివి కొండయ్య చౌదరి బి. ఏ. బి.ఎల్.
సంయుక్త కార్యదర్శి
నెల్లూరుజిల్లా కాంగ్రెస్ సంఘము

కోడూరులో 56 బస్తాల ధాన్యం జప్తు

ఒకని అరెస్టు

నిడుబ్రోలు, మే 29—

మే 27 వ తేదీ అర్ధరాత్రి కోడూరు కాపురస్థుడు షేక్‌జాన్ అహమ్మదు వద్దను బోరి సాహెబ్ 56 బస్తాల ధాన్యమును అక్రమ రవాణా సిద్ధపరుస్తున్నాడని సబ్‌మేజిస్ట్రేటు శ్రీ బి. వి. సుబ్బారావుగారు, ధాన్య సేకరణ తహసీల్దార్ శ్రీ జి. వి. చలపతిరావుగారు గ్రెయిన్ పర్చేజింగ్ తహసీల్దార్ శ్రీ యం. వి. యస్. సుబ్రహ్మణ్యం గారు జప్తుచేసి స్వాధీన పరుచుకొని, సాహేబ్‌ను అరెస్టు చేశారు.

జూపూడి కేసులో జెయిలు శిక్షలు

సబ్ మేజిస్ట్రేట్ తీర్పు

(మన విలేఖరి)

నిడుబ్రోలు, మే 29—

గత సంవత్సరం జూపూడి గ్రామంలో అక్రమ సంఘంగా ఏర్పడి పాలేరు వెంకటప్పయ్య, యద్ద కోటయ్యగార్ల పట్ల పై దౌర్జన్యంగా ప్రవర్తించినారన్న కేసులో జూపూడి వాస్తవ్యుడు కంకేటి కోటేశ్వరరావుకు ఐ. పి. సి. 147 వ సెక్షన్ క్రింద ఒక నెల, 325 వ సెక్షన్ క్రింద 6 నెలలు కారాగార శిక్ష, రు. 100 జరిమానా విధింపబడినవి. జరిమానా చెల్లించనిచో మరొకమాసం కఠినశిక్ష అనుభవించాలట.

మెట్ల సీతారామయ్య, మామిళ్ల సీతారామయ్య, నక్కా వెంకటరత్నం, మెట్ల నాగేశ్వరరావు, కరణం వెంకటేశ్వర్లు అనేవారికి ఒక్కొక్కరికి 147 వ సెక్షన్ క్రింద ఒక మాసం, 323 వ సెక్షన్ క్రింద 2 మాసములు, 325 వ సెక్షను సరియగు 149 వ క్రింద 6 నెలలు శిక్ష మూడు రూపాయల జరిమానా విధించబడినవి. జరిమానా చెల్లించనిపక్షంలో మరొకనెల కఠినశిక్ష అనుభవించాలట. ఈవిధంగా సబ్-మేజిస్ట్రేటు శ్రీ బి. వి. సుబ్బారావుగారు నిన్న తీర్పుచెప్పారు. శిక్షలు ఒకే కాలమందు అనుభవించవచ్చునని తీర్పులో వివరించబడింది.

జరిమానా వసూలయినపక్షమందు పాలేరు వెంకటప్పయ్యకు రు 50 లు పరిహార మివ్వవలసిందిగా మేజిస్ట్రేటు తీర్పులో తెలియజేశారు.

ముద్దాయిలు ఏడుగురు అక్రమసంఘంగా జూపూడిలో చేరి పాలేరు వెంకటప్పయ్యను క్రిందపడవేసి తీవ్రంగా, యద్ద కోటయ్యను స్వల్పముగా గాయపరిచారని ప్రాసిక్యూషన్ వారి వాదం.

ముద్దాయిలతరపున బాపట్ల శ్రీ వి. రామారావుగారు, ప్రాసిక్యూషన్ తరపున శ్రీ వాదపల్లి నరసింహారావుగారు వాదించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు

సత్తెనపల్లి, మే 26—

గత సంవత్సరం జూన్‌నెల 3 వ తేదీ ఈ తాలూకా దిడుమూరపాడు గ్రామంలో అరెస్టు చెయ్యబడి డిటెన్యూగా బళ్ళారి జైలుకు తీసుకుపోబడ్డ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు జైలునుండి ఈ నెల 14 వ తేదీని విడుదల చెయ్యబడ్డారు. వారుగుంటూరులో క్రితం ఆయన స్వగ్రామమైన సత్తెనపల్లికి వచ్చారు.

అనారోగ్య కారణంగా కొన్నాళ్ళవరకు ఆయన సత్తెనపల్లిలోనే ఉంటారని ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపగోరువారు సత్తెనపల్లి చిరునామాకే వ్రాయవచ్చునని ఆయన తెలియజేస్తున్నారు.

దక్షిణభారత దేవాంగవిద్యార్థి మహాసభ జూన్ 5, 6 తేదీలలో శ్రీ ఎం. శ్రీరాములు (ఎమ్. ఏ., ఎల్. టి) గారి అధ్యక్షతను చెన్నపురి చాకలిపేటలోని నర త్యాగరాయశెట్టి హైస్కూలులో జరుగుతుంది.

తెలుగునాడు

ఉరవకొండ

28 వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉరవకొండ పట్టణ సోషలిస్టుపార్టీ పాతపేట బ్రాంచి ఆఫీసుపై సాయంత్రం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుర్రం చిన్నయంకన్నగారు జండా ప్రతిష్ఠాపన చేశారు. నేపాల్ కాంగ్రెస్ నాయకులను విడుదల చేయుమని కోరుటకుగాను ఢిల్లీలో జరిగిన పూరేగింపును చెదరగొట్టి సోషలిస్టు నాయకులను అరెస్టుచేసినందుకు నిరసన తెలుపుటకై ఇస్సు స్థానంవద్ద సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభ జరిగింది. సభకు పట్టణ కార్యదర్శి అధ్యక్షత వహించారు. పలువురు నిరసన తెలుపుతూ మాట్లాడారు. తరువాత నగర సంకీర్తన జరిగింది. నేపాల్ కాంగ్రెస్ నాయకులను విడుదల చేయుమని, సోషలిస్టు నాయకులు కామ్రేడ్ లోహియాను తదితరులను వెంటనే విడుదల చేయుమని కోరుతూ, నేపాల్, రాణా, మహారాజుల నిరంకుశత్వములను గర్హిస్తూ సభలో తీర్మానములు చేయబడినవి. అధ్యక్షుని వందనములతో సభ ముగిసింది.

తణుకు

క్షయరోగ నివారణ దినోత్సవం ఇక్కడి తాలూకా ఆఫీసులో 28 వ తేదీ జరిగింది. ఉదయం జిల్లా కలెక్టర్ జనాబ్ షేక్ అహమ్మద్ సాహెబు ప్రారంభోత్సవం జరిపారు. స్థానిక ఉన్నత పాఠశాలనుండి బ్యాండుమేళములతో పెద్ద ఊరేగింపు ముఖ్యవీధులనుండి తీసికొని వెళ్ళిరి. సాయంత్రం తాలూకా ఆఫీసులో డాక్టర్ యల్లంరాజు సూర్యనారాయణ రావు అధ్యక్షతను సభ జరిగింది. డాక్టర్ గాదేపల్లి సూర్యనారాయణగారు, డాక్టర్ మల్లపాక రామమూర్తిగారు క్షయరోగమునకు కారణములు, దాని నివారణ, ఆహార నియమములనుగూర్చి మాట్లాడారు. తహశీల్దారు శ్రీ యమ్. రంగారావుగారి అభివందనములతో సభ ముగిసింది.

మండపం

గుంటూరు తాలూకా ప్రథమ రజకజనమహాసభ మండపంలో 25 వ తేదీన జరిగింది సభలో శ్రీ కంతర్ల రామకోటిగారు, శ్రీ రాయ్యూరు వెంకయ్యగారు, శ్రీ వాగూరు పావయ్యగార్లు రజక సంఘీయుల సమస్యలను గురించి, మాట్లాడారు. సాయంత్రం 4 గంటలకు గాంధీ విగ్రహంతో ఊరేగింపు జరిగింది. 6 గంటలకు విగ్రహప్రతిష్ఠాపన శ్రీ నగరాం లక్ష్మయ్యగారు చేశారు. అనంతరం గ్రామపంచాయతీబోర్డు ప్రెసిడెంటు శ్రీ సూతక్కి దశరథరామయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభలో రానున్న జిల్లాబోర్డుల ఎన్నికల సందర్భంలో ప్రతి జిల్లాలో ఇద్దరికి తక్కువకాకుండా రజకసంఘ ప్రతినిధులను నామినేట్ చేయాలని, రజకులను ప్రతిగ్రామంలోను ఒక చెర్వును రజక సంఘాలకు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

మీ సామానుల గురించి





పి. ఎల్. ఎం.

శ్రద్ధతీసికొనండి

"ప్యాక్ - లేబిల్ - మార్కు" - దీనిని, మీ సామానులను రైలుద్వారా పంపేటప్పుడు, ముఖ్యసూత్రంగా పెట్టుకొనండి.

పూర్వకాలపు రోజులలో సామానులు కొద్ది మైళ్లుమాత్రం కంచరగాడిదమీదనో ఎడ్లబండిలోనో రవాణా అయేటప్పుడు మార్కింగు లేబిలింగు అనేదే ఎరుగరు. ప్యాకింగు అంత ముఖ్యమయేది కాదు. నేడో, మీ సామానులు రైళ్ళలో వందలకొలది మైళ్లు రవాణా కావలసియున్నప్పుడు, సామానులు పంపేచోట, అవి చేరవలసినచోట మాత్రమే కాక, మధ్యమధ్య బండ్లు మారేచోట్లలోగూడా వాటిని అటుయిటు చేరవేయవలసి వుంటుంది. అందువల్ల, ప్రతి ప్యాకేజీ బందోబస్తుగా ప్యాకింగుచేసి, స్పష్టంగా లేబిల్ వేసి, సరిగా మార్కుచేయటం అవసరం. ఈ విధంగా చేస్తే, రవాణాలో మీ సామానులు దెబ్బతినకుండ గాని, తప్పిపోకుండ గాని, కాపుదలగా వుంటుంది.

వాటిని మీరు 'పి. ఎల్. ఎం.' పద్ధతిని పంపితే ఖర్చు, కాలహరణం, నష్టం తగ్గుతుంది.



భారతప్రభుత్వపు రైల్వేలచే ప్రకటింపబడినది.

పర్లాకిమిడి

బెంగాల్ నాగపూర్ రైల్వే లేబర్ యూనియన్ ఆధ్వర్యాన పర్లాకిమిడిలో ఈ నెల 28 వ తేదీని జరిగిన రైల్వే కార్మికుల సభలో పర్లాకిమిడి లైటు రైల్వే కార్మికుల సంఘం నెలకొల్పబడింది. ఇది బి. యన్. రైల్వే లేబర్ యూనియన్ అధీన సంస్థ. బి. యన్. రైల్వే కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ నందిత ఉన్నప రామలింగం గారు సభకు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు వందిత రామలింగంగారు అధ్యక్షుడుగా, శ్రీ బి. కోదండరావుగారు కార్యదర్శిగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

మదనపల్లి

చెన్నరాష్ట్ర మోటారు కార్మికుల ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం యిక్కడ శ్రీ పీతాంబర నాయుడుగారి అధ్యక్షతను జరిగింది, ఇండియా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌తో తమసంస్థను అనుబంధం చెయ్యకూడదని తీర్మానించారు. "హింద్ మజ్దూర్" అనే సోషలిస్టు సంస్థతో అనుబంధం చెయ్యడం విషయమై సర్వసభ్య సమావేశంలో చర్చించడానికి నిర్ణయించారు. సమావేశానికి దాదాపు 25 మంది సభ్యులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చారు.

నిడుబ్రోలు

కాయుడు అప్పయ్యగారింట్లో ఇటీవల జరిగిన చోరీ నేరంలో పేరుపడ్డ గజదొంగ పొన్నపల్లి నాగభూషణం, మామిళ్ళపల్లి కాపురస్తుడు తిరువీధుల మంగయ్య అనే యిద్దరిని సబ్‌ఇన్‌స్పెక్టర్ మిస్టర్ జార్జి ఈనెల 18 వ తేదీని అరెస్టుచేశారు. మంగయ్యవద్ద ఒక చేతిగడియారము దొరికినది. ఇద్దరు సబ్ జైలులో ఉన్నారు.

మద్యనిషేధ చట్టం ఉల్లంఘన

తణుకు తాలూకాలో శిక్షలు

తణుకు, మే 26—

తణుకు ప్రొహిబిషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. వి. యస్. దేవరగారు సిబ్బందితో, తణుకులో గూడాల వర్ష్యయ్యను దొంగతనంగా కల్లును గీయుచున్న నేరానికి అరెస్టు చేశారు. తణుకు స్టేషనరీ సబ్‌మేజిస్ట్రేటు యమ్. హనుమంతరావుగారు అతనికి 3 నెలలు కఠినశిక్ష విధించారు.

మేజిస్ట్రేటు వనలపూడి గ్రామస్థులు మద్యనిషేధ చట్టం ఉల్లంఘించినందుకు చింతపల్లి మంగమ్మకు రు. 150 లు, చెల్లంకి సుబ్బమ్మకు రు. 75 లు జరిమానా విధించారు.

నర్సాపురం డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీ కె. సుందరరాజ అయ్యంగారు సిబ్బందితో తణుకు తాలూకా కాకరపర్రుగ్రామంపై దాడిజరిపి దొంగతనంగా సారాను తయారుచేస్తున్న ఆరుగురిని అరెస్టుచేశారు. వారికి తణుకు మేజిస్ట్రేటు నాలుగు నెలలు శిక్ష విధించారు.

మోర్త గ్రామస్థులు కరుటూరి కృష్ణమ్మ, పెరుదూరి గంగరాజులవద్ద లైసెన్సులేకుండా నల్లమందు దగ్గరవున్న నేరానికి మేజిస్ట్రేటు వారికి చెరి రు. 30/లు జరిమానా విధించారు.

ఇట్టి నేరానికే వర్ధూరిలో సూరా చిన శ్రీరాములుకు రు. 30/లు జంగవిల్లిలో వేగొండి పాంబయ్యకు రు. 35/లు జరిమానాను విధించబడినవి.

"ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్"వారికి రోజుకు 600 టన్నుల చెరుకుగడ పంచదారలు తయారుచెయ్యగల యంత్రాలు ఉపయోగించుకోడానికి ప్రభుత్వం అనుమతి యిచ్చినట్లు తెలుస్తున్నది.

కడప జిల్లా బోర్డుకు కాంగ్రెస్ అభ్యర్థులు

కడప, మే 30—

కడపజిల్లాబోర్డుకు కాంగ్రెస్ తరపున నిలువగోరు కాంగ్రెస్ అభ్యర్థులు తమ దరఖాస్తులను 60 రూపాయల రుసుముతో జిల్లా కాంగ్రెస్ సంఘానికి జూన్ 16వ తేదీలోగా పంపుకోవాలని, దరఖాస్తుల నకళ్ళను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికికూడ పంపాలని కడపజిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డిగారు తెలియజేస్తున్నారు.

సభలు: సమావేశాలు

శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య నాయుడు వరు వైద్యశాల 20 వ వార్షికోత్సవం జూన్ 2 వ తేదీ సాయంత్రం 4 గంటలకు తెనాలి స్వరాజ్య టాకీస్ హాలులో మద్రాస్ ప్రభుత్వ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ పెదమార్ల స్వామిరెడ్డిగారి అధ్యక్షతను జరుగుతుంది. శ్రీ గోగినేని లక్ష్మినారాయణగారు సభను ప్రారంభిస్తారు. 5 గంటలకు "గోసేవ" ప్రారంభోత్సవం జరుగుతుంది. శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య నాయుడుగారు సభను ప్రారంభిస్తారు. 6 గంటలకు కవుల సన్మానం జరుగుతుంది. సభకు శ్రీ వెలువోలు సీతారామయ్యగారు అధ్యక్షత వహిస్తారు. 7 గంటలకు భరతనాట్య ప్రదర్శనం జరుగుతుంది.

• •

6 వ ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీ యూనియన్ మహాసభ ఏలూరు వంగాయగూడెంలో జూన్ నెల 5, 6 తేదీలలో దేవేంద్రనగరులో జరుగుతుంది. సభా ప్రారంభకులు:—మంత్రి శ్రీ వరమేశ్వరన్. అధ్యక్షులు:—శ్రీ వేముల కూర్మయ్యగారు. జండా ప్రతిష్ఠాపకులు:—శ్రీ మాగంటి బాపినీడుగారు, (ఎం. ఎల్. ఏ.) జరిగే టప్పు 4 వ తేదీ రాత్రికి పెద్దవంతెనవద్దనున్న హరిజన గ్రంథాలయముకు రావలసిందిగా కోరబడుతున్నారు. డెలిగేట్లు ఫీజు 0-8-0. ప్రేక్షకుల 2 పూట్ల భోజనముకు కగా ప్రదర్శనముకు 0-4-0 పెద్ద వంతెన వద్దనున్న హరిజన గ్రంథాలయములో వున్న ఆహ్వాన సంఘ ఆఫీసు 1 వ తేదీ నుండి టిక్కెట్లు అమ్మబడును.

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభ

జూన్ 11, 12 తేదీలలో

విజయవాడ, మే 28—

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభ జూన్ 11, 12 తేదీలలో విజయవాడ శ్రీ లక్ష్మీ టాకీస్ హాలులో జరుగుతుంది. "ఇండియన్ రిపబ్లిక్" పత్రికా సంపాదకులు శ్రీ దావరి వెంకట హనుమంతరావుగారు (మద్రాసు) సభకు అధ్యక్షత వహిస్తారు.

"కామర్స్ అండ్ ఇండస్ట్రీ" పత్రికా సంపాదకులు డాక్టర్ లంకా సుందరంగారు (న్యూఢిల్లీ) సభకు ప్రారంభోత్సవం చేస్తారు.

మద్రాసుప్రభుత్వం పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంగారు తెలుగు పత్రికల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సందర్భంలో జరిగే సభకు "గోల్కొండ" పత్రికా సంపాదకులు శ్రీ ఎన్. నరోత్తమ రెడ్డిగారు (హైదరాబాద్, దక్కన్) అధ్యక్షతవహిస్తారు.

ప్రతినిధులకు భోజనవసతి సౌకర్యాలు అరండేల్ సత్రం (గవర్నర్‌పేట) లో ఏర్పాటుచెయ్యబడినవి. గవర్నర్‌పేటలోని శ్రీ లక్ష్మీ టాకీస్ హాలులో ఆహ్వాన సంఘంవారివద్ద టిక్కెట్లు దొరకగలవు.

మద్రాసు జిల్లా మునిసిపాలిటీల చట్టం

సవరణకు విజయవాడ మునిసిపాలిటీ సూచనలు

విజయవాడ, మే 28—

విజయవాడ చైర్మన్ డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుగారి అధ్యక్షతను నిన్న జరిగిన పట్టణ మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో మద్రాసు జిల్లా మునిసిపాలిటీల చట్టం 306 వ సెక్షన్ 27, 28, 29 నిబంధనలను (బైలాస్)- క్రిందివిధంగా రూపొందించడానికి తీర్మానించారు.

ఈ నిబంధనలప్రకారం మద్రాసు ప్రజారోగ్యం చట్టంలో అసహ్యకరమని నిర్వచింపబడ్డ రీతిగా, శబ్దంచేసే పరికరాల సహాయంతోగాని, బాణసంచా పేలుస్తూగాని, యితర ప్రమాదకరమైన పదార్థాలను వినియోగిస్తూగాని, నాటకాలు, సినిమాలు, వస్తువులు, ఔషధాలు, ఆహార పదార్థాలు మున్నగువాటికై ప్రకటనలు (అడ్వర్టయిజ్) చెయ్యకూడదు.

మత సంబంధమైన ఉత్సవాలు, వివాహాలు వగైరా సందర్భాలలో బాణసంచాను ఉపయోగించుకోడానికి కార్య నిర్వాహకాధికారులు అనుమతివ్వవచ్చు.

ఈ నిబంధనలకు సంబంధించిన ఉత్తరువులను ధిక్కరించేవారికి 300 రూపాయలవరకు జరిమానా విధించవచ్చు. జరిమానా చెల్లించని పక్షంలో రోజుకు 50 రూపాయల చొప్పున జరిమానా విధించబడగలదు.

కొత్తగా వెయ్యి యిండ్లకు కుళాయి సౌకర్యం కలుగజేయ్యడానికి, వీధులలో 500 కొళాయిలు ఏర్పాటుచెయ్యడానికి కౌన్సిల్‌వారు ఆమోదిస్తూ యిందుకు అనుమతించవలసిందిగా శానిటరీ ఇంజనీర్‌ను కోరుతూ తీర్మానం చేశారు.

రెండు హైస్కూళ్ళలోను దృశ్యవిద్యా ప్రబోధం చెయ్యడానికి ఒక సంవత్సరంపాటు ప్రొజెక్టర్ మున్నగు పరికరాలను అద్దెకు తీసుకోడానికి తీర్మానించారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారితో సంప్రదించి మురికినీటిని పట్టణం వెలుపలికి పంపి ప్రజారోగ్యానికి భంగంకాకుండా చెయ్యడానికి ఒక ప్రణాళికను తయారుచెయ్యవలసిందిగా కమిషనరును కోరుతూ తీర్మానంచేశారు.

టౌన్ ప్లానింగ్ సెక్షన్‌కు ప్రత్యేక సిబ్బంది నియమించబడింది.

కౌన్సిల్ స్థాయీ సంఘానికి శ్రీ ఎం. వి. శివశర్మగారు నియమింపబడ్డారు.

చీరాల మునిసిపల్ ఎన్నికలు

7 వ వార్డుకు తిరిగి ఎన్నికలు జరపాలని ఒక అభ్యర్థి దరఖాస్తు

చీరాల, మే 29—

చీరాల మునిసిపల్ ఎన్నికలలో 7 వ వార్డుకు పోటీచేసిన మిస్టర్ జి. ఎల్. డేనియల్ బాలెట్ పెట్టెలపైగల సీళ్ల ఊడదీయడానికి ప్రయత్నాలు జరిగినవని తెలియజేస్తూ 7 వ వార్డు ఎన్నికలను రద్దుపరచి తిరిగి ఎన్నికలు జరిపించవలసిందిగా కోరుతూ మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖవారికి 27 వ తేదీన టెలిగ్రామ్ పంపినట్లు రూఢిగా తెలుస్తున్నది.

తన వార్డులో ఎన్నికలను జరిపిన ఉద్యోగు లందరు పక్షపాతంగా వ్యవహరించారనీ, పోలింగ్ ఆఫీసర్, ఆయనగుమాస్తా మధ్యమధ్య ఓట్లపెట్టె వద్దకు వెళ్లుతుండేవారనీ, తానువద్దని అభ్యంతరపెట్టినా వారు లక్ష్యపెట్టలేదనీ ఆయన తెలియజేశారు.

వోట్ల పెట్టెలను తెరచే సమయానికి వాటిపై వేసిన సీళ్లు తొలగించబడివున్నవనీ, ఇద్దరు అభ్యర్థుల వోట్లపెట్టెల తాళాలు పరస్పరం మారివున్నవని కూడా మిస్టర్ జి. ఎస్. డేనియల్ వివరించారు.

ఆయన పోలీసువారికి ఈ విషయమై రిపోర్టు చేసి తన అభ్యంతరాన్ని తెలియజేస్తూ ఎలెక్షన్ ఆఫీసరకు పిటీషన్ పెట్టుకున్నారు. మద్రాసు హైకోర్టుకుకూడా పిటీషన్ పెట్టుకొని ఎన్నికల కార్యక్రమాన్ని తక్షణం నిలుపుదల చెయ్యవలసిందిగా ఎలెక్షన్ అధికార్లకు ఇంజంక్షన్ యివ్వాలని అనుకుంటున్నారు.

ఆయన గుంటూరు కలెక్టర్‌కు స్థానిక పరిపాలనశాఖ మంత్రికి, మునిసిపల్ కౌన్సిళ్ళ ఇన్స్‌పెక్టర్‌కు పిటీషన్ కాపీలను పంపారు.

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగీయులసంఘం 14 వ వార్షిక మహాసభ ఏలూరుతాలూకా గుండుగొలను గ్రామంలో జూన్ 11 వ తేదీని జరుగుతుంది.

మార్కెట్ వీధి

సవరను రేటు

మద్రాసు, మే 31—

అమ్మకం వస్తు		రు. అ. పై.
సవరం చిల్లరధర		76- 0-0
పాస్లా బంగారం		119- 0-0
మూసా బంగారం		117- 8-0
వెండి వందతులాలు		188- 0-0
వెండి తులం		1-14-6

వేరుశెనగ గింజలు

(531 వీసెలు) మెసిన్ సరకు బజారు ధర	171-8-0	172 0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	356-0-0	357- 0-0

ఆముదం

(500 వీసెలు) జాతివ	310-0-0	315- 0-0

కొబ్బరినూనె

(37 వీసెలు) గల డబ్బు 1 కి		31- 6-9

పంచదార

ఉయ్యూరు (2 అందరు)		32- 0-0
భోలేస్పేట (2 అందరు)	స్టాకులేదు	
చిల్లర ధర) వీసె 1-3		1- 5-0
బోరా (25 వీసెలు)		10- 0-0
సుగర్ (క్యాండీకి ..		18- 4-0
ఫ్లవర్ సుగర్ (క్యాండీ)..		13-12-0
కాన్పూర్ ..	31-0-0	32- 8-0
శివానగర్ (అందరు)		31- 4-9
బోరా (25 వీసెలు)		10- 0-0

1949 విరోధినామ సంవత్సర

జ్యేష్ఠ శుద్ధ పంచమి

బుధవారం జూన్ 1-వ తేదీ

పంచమి రాత్రి 12.34 గంటలవరకు

పుష్యమి నక్షత్రం రాత్రి 10.48 గంటలవరకు

వర్జ్యం: ఉ॥ 6-58 నుంచి 8.32 గంటలవరకు

రేడియో

(గురువారం, జూన్ 2)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 క్లారినెట్; వేణువు: నిలయ విద్వాంసులు; 7-30 పాట: మానికొండ కమలాదేవి; 8.0 ఆంగ్లమున వార్తలు; 8-15 పాట: శిష్టా సుబ్రహ్మణ్యం;

సాయంత్రం 5.30 పాట: మానికొండ కమలాదేవి; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; వాతావరణము; 6-20 పాట: శిష్టా సుబ్రహ్మణ్యం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు; 7-45 అందరికీ ఉద్యోగం: ప్రసంగం; 8-0 "నెకరన్": రూపకము: 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 8.30 కల్పలత: శ్రోతలు కోరిన రికార్డులు; 9.0 ఆంగ్లమున వార్తలు; 9.15 సారంగి: నిలయ విద్వాంసుడు; 9.30 రికార్డులు; 10.0 ముగింపు.

మద్రాసు

211.8, 31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7-30 పాట: కె. వి. బాలసుబ్రహ్మణ్యం; 8.0 ఆంగ్లమున వార్తలు; 8-15 సినిమా రికార్డులు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12-30 పాట: రాము, శారద; 1-30 ఆంగ్లమున వార్తలు; 1.40 రికార్డులు; 5-30 నాగస్వరము: ఎన్. కె. ఏకుమల్లై; 6.0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6.15 వాతావరణము, వాణిజ్య వార్తలు; 6-20 పాట: గంగాబాయి సుబ్రహ్మణ్యం; 7.30 రికార్డులు; 8.0 సరికొత్తవి రికార్డులు; 8.15 రాగం, తానం, పల్లవి: మనక్కాల్ ఎస్. రంగరాజన్; 9.0 ఆంగ్లమున వార్తలు.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు; 8.30 వయొలిన్: సుకోచన రామానుజమ్.

31.28 మీటర్లలో 1.0 మహిళామండలి; 1.50 తెలుగులో వార్తలు; 2.0 దిల్‌రూబా: నిలయ విద్వాంసుడు; 2-15 ప్రసంగం: ఎన్. హనుమంతరావు; 2.45 రికార్డులు; 4 గంటలకు పాట: టి. ఎన్. వాసుదేవన్.

60.98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.45 ప్రపంచ సమీక్ష; మామిడిపూడి వెంకటరంగయ్య; 8.30 పాట: ఎ మాణిక్య ఒడయర్; 10.0 సినిమా రికార్డులు; 10.30 ముగింపు.

సైకిల్ క్రిందపడి స్త్రీ మరణం

ఇద్దరి అరెస్టు

(మన విలేఖరి)

గూడూరు, మే 27—

నిన్న సాయంకాలం బండి పుల్లయ్య, పాలెపు లక్ష్మయ్య అనే వారిద్దరు సైకిల్‌మీద మనుబోలు పోతూ గూడూరు మనుబోలు ట్రంక్‌రోడ్, మాయాబజార్—రాపూరు రోడ్ జంక్షన్ వద్ద అంతోటి సుబ్బమ్మ అనే ఆమెకు ఢ్యాష్ ఇవ్వగా ఆమె స్పృహతప్పి క్రిందపడినట్లు తెలుస్తున్నది. చికిత్సకై ఆస్పత్రికి తీసికొనివచ్చిన ఒక గంటకు ఆమె మృతిచెందింది. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు. శవమును పరీక్షకు పంపించారు. బండి పుల్లయ్య, పాలెపు లక్ష్మయ్యలను సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వరదరామయ్యగారు అరెస్టుచేసి గూడూరు సబ్‌జైలులో వుంచారు.

ఉచితము



మా 555 నెం. బ్లాక్ హెయిర్‌ఆయిల్ ఉపయోగించిన ఏలాటి జుట్టైనా నల్లగా మారిపోతుంది. ఈ తైలం రాలుడు మున్నగు రోగాలను పారద్రోలి జుట్టును దీర్ఘంగాను, సుందరంగాను, కుదిలంగాను చేస్తుంది. ఒక సీసా ధర రు. 2-4-0. 3 సీసాలు (పూర్తి కోర్సు) రు. 5-15-0.

ఈ తైలాన్ని ప్రచారం నిమిత్తం మేము అందమైన ఒక ఫ్యాన్సీ మూగ రిస్టువాచీని, ఒక (న్యూ గోల్డ్) వుంగరాన్ని ఒక సీసా తైలం కొనే వారికి, మూడు సీసాలు కొనేవారికి నాలుగు మూగ రిస్టువాచీలు, నాలుగు న్యూ గోల్డు ఉంగరాలు ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించుకున్నాము. ఈ తైలం మీకు పసందుకాకపోతే ధర వాపసు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

AMERICAN TRADING AGENCY
P.B. 75 (A.P.) AMRITSAR

మీరుకూడా సినీమాతార కావచ్చు

మీరు సినీమా నటుడు లేక నటీమణిగా నెలకు రు. 100/- మొదలు రు 1,500/- వరకు ఆర్జించ దలచినచో నేడే మాకు వ్రాయండి. మీరు పెద్ద చదువు చదువక పోయినా చిక్కు లేదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

DIRECTOR:
National Film Corporation, Halka No. 18, (A. M.) Jullundur City.

అద్భుత నిదర్శన జ్యోతిషం

మీ జన్మతేదీ టైము పంపిన, భృగుగ్రంథ నిదర్శన ప్రమాణముతో మీ సంపూర్ణ జాతకం వ్రాసిపంపెదము. ధార్జీ రు. 5-0-0. వి.పి. ధార్జీవేరు.

భృగు. జ్యో. నిలయం, కోట పోస్టు,
కోటపల్లి, తూ. గో. జిల్లా.

సహజ సౌందర్యం

వేల కొలది స్త్రీల ప్రతిదినం కామినియా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పెంపొందించ కేసుకుంటున్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చలవనిస్తుంది. బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్

రిజిస్టర్డ్

ఉచిత సాంపిల్‌సీసాకు ఒక అణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్

రిజిస్టర్డ్

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్‌సీసాకు 4 అణాలస్టాంపు పంపండి.
అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను,
కెమిస్టులవద్దను అమ్మబడుచుండును.

సోల్ ఏజెంట్లు:

ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

7 నిమిషాలలో చిడుము క్రిముల సంహారం

మీచర్మములో దాదాపు 6 కోట్ల అతిసూక్ష్మమైన రంధ్రాలున్నాయి. వాటిలో సూక్ష్మక్రిములుదాగివుండి వికారమైన తీట, పీటలు, చర్మం వాపు, మంటలు, పొరలు పూడిపోడం, గోకుడుపుండ్లు, తామర, సోరెయిసిస్, నల్లకురుపులు, మొటిమలు, పాదాలపై కురుపులు మున్నగునవి బయలుదేరుటకు కారణమౌతాయి. సామాన్య చికిత్సమూలంగా తాత్కాలికోపశమనం మాత్రమే కలుగుతుంది. ఎందుకంటే, అవి ఈ బాధలకు మూలకారణమైన క్రిములను చంపవు. ప్రస్తుతం క్రొత్తగా కనిపెట్టబడిన నిక్సోడర్మ్ (NIXODERM) ఏడు నిమిషాలలో అట్టి క్రిములను సంహరిస్తుంది. వారంరోజులలో చర్మం యథాతథంగా మృదువుగా, పరిశుభ్రంగా ఆకర్షణీయంగా తయారవడానికి పూచీ. అట్లా కాకపోతే, ఖాళీ ప్యాకేజిని పంపితే సొమ్ము వాపసుచేయబడుతుంది. నేడేనిక్సోడర్మ్‌ను (NIXODERM) మీ కెమిస్టునుండి నేడే మీరు కొని, చర్మవ్యాధులకు మూలకారణాన్ని తొలగించుకొండి.

Nixoderm చర్మవ్యాధులకు

నిక్సోడెర్మ్

మైసూర్ సంస్థానంలో దివాన్ పదవి రద్దు—సర్ రామస్వామి ప్రకటన

బెంగుళూరు, మే 30—

మైసూరు సంస్థానంలో దివాను పదవికి స్వస్తి చెప్పబడిందని మైసూరు అసెంబ్లీలో దివాను సర్ ఎ. రామస్వామి మొదలియార్ నేడు ప్రకటించారు.

నేటి ఉదయం అసెంబ్లీలో మైసూరు బడ్జెట్ పై చర్చ ప్రారంభమైంది. అసెంబ్లీ సమావేశానికి దివాను అధ్యక్షత వహించడానికి ఇదే తుది సారి.

రేపటినుంచి సభ్యులచే ఎన్నుకోబడిన అధ్యక్షుడు అసెంబ్లీ అధ్యక్షపదవిని అలంకరిస్తారు. ఆగస్టు 7 వ తేదీతో తన పదవీకాలం పూర్తి కావడంతోనే పదవినుంచి విరమించడానికి అనుజ్ఞ ఇయ్యవలసిందిగా తాను మహారాజాను కోరానని, అందుకు ఆమోదిస్తూ ఆగస్టు 7 వ తేదీ అనంతరం నుంచిదివాను పదవిని రద్దుగావించడానికి నిశ్చయించుకొన్నట్లు మహారాజా విశదం చేశారనికూడా సర్ రామస్వామి మొదలియార్ వివరించారు.

అసెంబ్లీ అధ్యక్షుడుగా శ్రీ వి. వెంకటప్ప ఎన్నిక

మైసూరు రాజ్యాంగ చరిత్రలో నేడు ప్రథమంగా మైసూరు అసెంబ్లీ తన అధ్యక్షుడుగా ఒక అనధికార సభ్యుని ఎన్నుకొన్నది. ఇంతవరకు మైసూరు అసెంబ్లీ సమావేశాలకు సంస్థాన దివానే అధ్యక్షత వహించవలసి వున్నది.

నేడు ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశములో అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో అనధికార సభ్యుడు శ్రీ వి. వెంకటప్ప (కాంగ్రెసు) ఎన్నుకోబడ్డారు. శ్రీ వెంకటప్పకు 202 వోట్లు, ఆయనతో పోటీ చేసిన శ్రీ ఎస్. సి. మల్లయ్యకు 80 వోట్లు వచ్చాయి.

నేడు అసెంబ్లీ సమావేశంలో మంత్రులు ఇదివరకువలె ప్రెసిడెంటు ప్రక్కన వేదికపైన కూర్చోలేదు. హాలులో కుడివైపున అధికారస్థానాలలో ఆసీనులైనారు. వారి వెనుక కాంగ్రెసు పార్టీ సభ్యులు కూర్చున్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎడమవైపునగల స్థానాలలో కూర్చున్నారు. అసెంబ్లీ సభ్యుల సంఖ్య మొత్తం 310. వీరిలో 154 గురు కాంగ్రెసు సభ్యులున్నారు.

అసెంబ్లీలో సభ్యులు కాని మంత్రులు నామినేటెడ్ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు.

మైసూరు బడ్జెటు
1949-50లో 10 లక్షల లోటు
పెట్రోలుపై కొత్తపన్ను వేయడానికి నిర్ణయం

(మన విలేఖరి)

బెంగుళూరు, మే 31—

1949-50 సంవత్సరానికి అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన మైసూరు బడ్జెటులో 9,91,000 రూపాయల లోటు వుంది. మొత్తం ఆదాయం 12,81,40,000 రూపాయలు. ఖర్చు 14,17,90,000 రూపాయలు. రిజర్వునిధి నుంచి మరొక 1,76,58,000 రూపాయలు ఆదాయానికి చేర్చబడినది.

ఈ లోటు భర్తీచేయడానికి పెట్రోలు, యితర మోటారు స్పిరిట్లమీద కొత్త పన్ను వేయాలని అందువల్ల 10 లక్షల ఆదాయం వస్తుందని బడ్జెటులో సూచించబడినది.

రోడ్ల నిధికి వచ్చే రు. 6.68 లక్షల లోటును మోటారుకార్లపై పన్నును నూటికి 50 పంతులు పెంచడంద్వారా భర్తీచేయాలని పేర్కొనబడినది.

ఆహారం, కంట్రోల్సుకు సంబంధించి రు. 1,11,77,900లు, విద్యకోసం రు 2,89,40,000 లు ఖర్చు పెడతారు. విద్యకోసం మొత్తం ఆదాయంలో నూటికి 22 పంతులు ఖర్చుఅవుతుంది. ఇండియా అంతటిలోను విద్యకోసం ఖర్చుపెట్టే మొత్తాలలో యిదే పెద్ద మొత్తమని అంటున్నారు.

ఆహారంకోసం ప్రస్తుత సంవత్సరంలో 160 కోట్లు రూపాయలు ప్రభుత్వ విరాళాలక్రింద ఖర్చు పెట్టారు. ఈ మొత్తం 1949-50 బడ్జెటులో 90 కోట్లకు తగ్గించబడినది.

పెట్టుబడులకోసం 10 కోట్లు ఖర్చుఅవుతుందని ఈ మొత్తం గవర్నమెంటు సెక్యూరిటీలను అమ్మడంద్వారాను, కేంద్ర ప్రభుత్వంనుంచి విరాళాలను కోరడంద్వారాను సేకరించాలని నిశ్చయించారు

ఆబ్కారీ ఆదాయం పెరుగుదల

సంస్థానంలో క్రమక్రమంగా మద్యనిషేధం అమలు జరుపుతున్నా ఆబ్కారీ ఆదాయం చాలా పెరిగింది. 1947-48 లో మద్రాసు రాష్ట్రం సరిహద్దు ప్రాంతాలలో 5 మైళ్ళ వరకు మద్య నిషేధం అమలు జరిపారు. ఆ సంవత్సరం రు. 174.56 లక్షలు ఆబ్కారీ ఆదాయం వచ్చింది. అంతకుముందు సంవత్సరం కంటె ఈ మొత్తం 13 లక్షలు తక్కువ. మరు సంవత్సరం మూడు జిల్లాలలో పూర్తిగా మద్య నిషేధం అమలు జరిపారు. కాని ఆదాయం మాత్రం రు. 194.09 లక్షలు వచ్చింది. 1949-50 లో మొత్తం తొమ్మిది జిల్లాలకు అయిదు జిల్లాలలో మద్యనిషేధం అమలు చేస్తారు. అయినా ఆబ్కారీ ఆదాయం రు 204.76 లక్షలు వస్తుందని అంచనా వేయబడినది.

ఈ పెరుగుదలకు కారణం నిషేధం అమలులో లేని ప్రాంతాలలో త్రాగుబోతులు కరువో, కాలమో అంటూ అమితంగా మద్యం త్రాగడమేనని, అందువల్ల పాటమొత్తాలు అత్యధికంగా పెరిగిపోతున్నాయని బడ్జెటులో నివేదించబడినది.

దివాన్ ఉపన్యాసం

వచ్చే రెండు మూడు సంవత్సరాలలో ఆహారం విషయంలో సంస్థానం స్వయం సమృద్ధం కావాలని, లేనిచో అవసరమైన ప్రాజెక్టుల నిర్మాణానికి డబ్బు లభించడం సాధ్యంకాదని బడ్జెట్ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ మైసూరు దివాన్ సర్ ఆర్కాట్ రామస్వామి మొదలియార్ హెచ్చరించారు.

విదేశాలనుంచి ఆహారం దిగుమతి చేసుకోవడానికి సంస్థాన ప్రభుత్వం యిచ్చే విరాళం మొత్తం 20 నుంచి 165 లక్షలకు పెరిగిపోయిందని వివరించారు. కొత్త కాల్వలు నిర్మించి, పాత వాటిని అభివృద్ధి చేయడం ద్వారాను, విద్యుచ్ఛక్తి సాయంతో పొలాలకు నీరు సారించడం ద్వారాను ఎక్కువ ఆహారం వుత్పత్తిచేసిన సంస్థానం స్వయం సమృద్ధం కావచ్చునని ఆయన అన్నారు.

ఇండియన్ డొమినియన్లో మైసూరు సంస్థానం ఒక భాగంగా వుండే అవకాశం లభించిందని, సంస్థానంలోని రవాణా, తంతి, తపాలా మున్నగు వానిపై ఆధిపత్యం, వాటి ఆదాయం కేంద్ర ప్రభుత్వానికి పోయినందువల్ల సంస్థానానికి వచ్చే పెద్ద నష్టం ఏమీ వుండదని ఆయన వివరించారు. ఇందుకు అవసరమైన హామీలు లభించాయని పేర్కొన్నారు.

1881 సంవత్సరంలో మొదటిసారిగా అసెంబ్లీని స్థాపించిన మైసూరుదివాన్ శ్రీ శేషాద్రి అయ్యర్ను ఆయన ప్రస్తుతించారు. అప్పటినుంచి సంస్థానం క్రమంగా అభివృద్ధిచెందుతూ యిప్పటికి అసెంబ్లీ బాధ్యత యావత్తు సభ్యులు ఎన్నుకొన్న అధ్యక్షుని చేతిలో పెట్టే అవకాశం తనకు లభించిందని చెప్పారు.

మైసూరు సివిల్ సర్వీస్ వుద్యోగులు కాలానుగుణంగా నడుచుకోవాలని కోరి, గడచిన మూడు సంవత్సరాలనుంచి మైసూరు అసెంబ్లీతో తనకుగల సంబంధం ఎన్నటికీ విస్మరించనని ఆయన పేర్కొన్నారు.

"కాశ్మీర్లో మీ పని పూర్తి కాలేదు, తస్మాత్ జాగ్రత"
—ఇండియా సైనికులకు నెహ్రూ హెచ్చరిక

శ్రీనగర్, మే 30—

"కాశ్మీర్లో ఇండియా సైన్యం నిర్వహించవలసిన గురుతర కార్యభారం ఇంకా పూర్తికాలేదు. సంస్థాన ప్రజల రక్షణ విషయంలో అణుమాత్రం కూడా అప్రమత్తతను తాలీయకూడ"దని నిన్నరాత్రి ఇక్కడ అమర్ సింగ్ క్లబ్బులో ఇండియన్ సైనికాధికారుల సమావేశంలో ఉపన్యసిస్తూ ప్రధాని పండిట్ నెహ్రూ వారిని ఉద్బోధించారు.

ఇంతవరకు వారు సాధించిన ఘన విజయాలకు ఇండియన్ సైనికాధికారులను ప్రశంసించి, సంస్థాన ప్రజలకు అవసరమైన యావత్తు సహాయాన్ని అందజేస్తూ ఇండియన్ సైనికులు వారి ఆదరాభిమానాలను చూరగొనగలిగినందుకు ఇండియా ప్రధాని తన సంతోషాన్ని ప్రకటించారు.

ఇండియన్ సైనికదళాల అసమాన శౌర్య ప్రతాపాలను కొనియాడి, వారు సాధించిన అమోఘ విజయాలు శాశ్వత చరిత్ర ప్రసిద్ధం కాగలవనడానికి ఏమీ సందేహం లేదని స్పష్టం చేస్తూ పండిట్ నెహ్రూ కాశ్మీర్కు సంబంధించి యింతవరకు ఇండియన్ సైనికాధికారులవిధులను, బాధ్యతలను విశదీకరించి, ప్రస్తుతం ఇండియా ఎదుర్కొనవలసివున్న క్లిష్ట సమస్యలను గురించి వారికి వివరించి చెప్పారు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

చివరకు కాశ్మీర్ ప్రజలే తమ భవిష్యత్తును నిర్ణయించుకోవలసి వున్నది. నిష్పాక్షికమైన,స్వతంత్రమైన ప్లెబిసైటును ఏర్పాటు చేయడానికి ఇండియా వాగ్దానం చేసింది. ఈ సంస్థానం ఇండియాలో చేరడానన్నప్పుడు చేయబడ్డ ఈ నిర్ణయం నేటికి కూడా యథాతథంగా నిలిచివున్నది. కాశ్మీర్లో నిష్పాక్షికమైన ప్లెబిసైట్ జరగాలంటే అంతకు ముందుగా కొన్ని షరతులు అమలు జరుగవలసి వున్నది. కాశ్మీర్ సంస్థానంలోకల్లా పెద్దదైన జాతీయ మహాసభ, షేక్ అబ్దుల్లా నాయకత్వాన, ముసిగినా లేకినా ఇండియాలో కలిసి వుండవలసినదే నిశ్చయించుకున్నది. ఇండియా సైతం వారిని వదిలిపెట్టబోదనే నా విశ్వాసం. కాంగ్రెసూ, జాతీయ మహాసభకూడా జాతిద్వయ సిద్ధాంతాన్ని ఎదిరించి అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నవి. కాశ్మీర్ ప్రజలందరూ ఈ సిద్ధాంతాన్ని ఎదిరించడానికే కృతనిశ్చయులై వున్నారు.

ప్రపంచం అంతా నేడు అనేకవిధాలుగా, అనేక ఆదర్శాలతో కకావికలై చీలిపోయింది. అయితే దీనివల్ల ప్రజలకు శ్రేయస్సు చేకూరుతుందో, లేదో తరువాత తేలుతుంది. ప్రస్తుతంలో కలవారు, లేనివారుగా ప్రపంచం ద్విధావిభాగితమై పోయింది. ఈ రెండు వర్గాలమధ్య గల అంతరం నశించిపోవాలి. ఇప్పటిలో పాశ్చాత్య రాజ్యాలన్నీ సంపన్నరాజ్యాలు, ఇతరప్రాచ్యరాజ్యాలు పేదదేశాలు. సంపన్నములైన పాశ్చాత్య రాజ్యాలన్నీ ప్రకృతంలో అధికార వ్యామోహంతో అటమటించి పోతున్నాయి.

ఇక ఆసియా రాజ్యాలకు తిండి, బట్ట, వసతి, ఇతర జీవిత సౌకర్యాలు విశేషంగా కావాలి. యుద్ధాలవల్ల మానవాళి కష్టాలేమీ గట్టెక్కవు.

ఇండియా ఆర్థిక వ్యవస్థను సుదృఢంచేసి, చక్కదిద్దడంలో ఇండియా సైన్యానికి విశేషమైన బాధ్యతలుకలవు. ఇండియా శ్రేయస్సు నభిలషించే ఇతరులతోపాటు వారుకూడా నడుం బిగించాలి. ఇండియాలో ఇప్పుడు ఎగుమతులు తక్కువ, దిగుమతులు ఎక్కువ కావడంతో వ్యాపారంలో మన నిలవలు అంత అనుకూలంగా లేవు. ఇండియా విదేశాలనుంచి ఆహార పదార్థాలను అపారంగా దిగుమతి చేసుకోవలసివస్తున్నది. ఇందువల్ల మన స్టర్లింగ్ నిలవలన్నీ క్రమంగా అంతరించిపోతున్నాయి.

తిండిలేకుండా మనం చేయగలిగింది ఏమీలేదు అందువల్ల మనం ఇతోధికంగా పండించి ఆహార విషయికంగా ఇండియా స్వయంసమృద్ధంగా వుండేటట్లు చూడాలి. ఆహార సమస్యను పరిష్కరించడానికి సర్వవిధాలా కృషి జరుగుతున్నది. బహుశా వచ్చే రెండున్నర సంవత్సరాలలో ఇండియా ఆహార విషయాలలో స్వయం సమృద్ధిని సాధించగలదనే నా విశ్వాసం అప్పుడుమనం మనకున్నలోటును పూడ్చుకో గలగడమే కాకుండా దినదినాభివృద్ధి చెందుతున్న దేశావసరాలను తీర్చడానికి సైతం చాలినంత పండించుకోగలమనే నానమ్మకం వచ్చేనాలుగైదు సంవత్సరాలలో మన పరిశ్రమలలో ఎక్కువ ఉత్పత్తి జరగాలి. అప్పుడు విదేశ వ్యాపారానికి సంబంధించినంతవరకు ఆర్థికంగా మన దేశ పరిస్థితి అభివృద్ధి చెందగలదు ఇంగ్లీష్ కామ్య వలసాయం, ముఖ్య పరిశ్రమల అభివృద్ధి, యంత్ర పరికరాల ఉత్పత్తి వీటన్నింటిపైన మాత్రమే మన దేశం అభివృద్ధి విశేషంగా ఆధారపడి వున్నది. ఈ పరిశ్రమలన్నింటికి మనదేశంలో పునాది వేయబడింది. వీటన్నింటివల్ల సత్ఫలితాలు చేకూరగల సుదినం త్వరలోనే వున్నది. ఇప్పుడున్న ఇబ్బందులన్నీ తాత్కాలికములే.

కమ్యూనిజాన్ని గురించి ప్రస్తావించి పండిట్ నెహ్రూ ఇలా అన్నారు: "కమ్యూనిజం ప్రతిపాదించే ఆర్థిక సిద్ధాంతాలన్నీ కొంచెం తెలివితేటలున్న ప్రతివారికి నచ్చుతాయి. కాని నేను రష్యన్ జాతీయవాదమనబడే కమ్యూనిజం మాత్రం ఇంక మాకు నచ్చదగదు.

ఇండియాకు అనుసరించవలసిన సిద్ధాంతాలన్నింటిని సమూలంగా పరిశీలించవలసివున్నది. ఈ సందర్భంలో ప్రజా శ్రేయస్సే మనకు ప్రధాన లక్ష్యంగా వుండాలి. కేవలం ఉద్దేశపూరితులై దౌర్జన్యానికి పూనుకోవడంవల్ల కలిగే ప్రయోజనం ఏమీలేదు. ఏ ప్రభుత్వమూ కూడా దౌర్జన్యాన్ని ఎన్నడూ సహించబోదు.

అంతర్జాతీయంగా ఇండియా అంతస్థు పెరిగింది. సైనికంగా ఇండియా ఎంతటి ప్రముఖ స్థానాన్ని అవలంబించిందో ప్రపంచం చాలవరకు గుర్తించింది. అందువల్ల ప్రపంచంలో ఇండియా పలుకుబడి చాలా పెరిగింది. ప్రస్తుతంలో మనం ఎదుర్కొంటున్న కష్టాలన్నీ త్వరలోనే గడచిపోతాయి. కాగా మనదేశ భవిష్యత్తు మహోజ్జ్వలంగా వుండగలదు.

అందువల్ల విచ్ఛేదక శక్తులను ఎదుర్కొని పోరాడి ఇండియా ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేయవలసివుంది. సామాన్య ప్రజానీకం జీవిత ప్రమాణాన్ని అభివృద్ధి చెయ్యడమే మన ప్రధాన కర్తవ్యం. అధికోత్పత్తిని కొనసాగించడమే మన సంపదను పెంపొందించుకోదగిన మార్గం. దేశం సంపన్నం కావాలంటే ఎక్కువగా ఉండవలసింది వెండి బంగారాలు కాదు. ఇతోధికంగా వస్తుసామగ్రి. ప్రభుత్వం ఎదుర్కొనవలసివచ్చిన ఈ సమస్యలన్నింటిని పరిష్కరించడంలో ఇండియాలో 35 కోట్లమంది ప్రజలు సహకరిస్తే ఇండియా సౌభాగ్యవంతం కాగలదు.

కాశ్మీర్లో భారతీయ సేనాని మేజర్ జనరల్ తిమ్మయ్య పండిట్ నెహ్రూకు స్వాగతం ఇస్తూ కాశ్మీర్లో ఇండియా సేనల కృషిని వివరించారు.

కాశ్మీర్ యుద్ధ విరమణ సమస్య
కమిషన్కు పాకిస్థాన్ సమాధానం

కరాచీ, మే 30—

యుద్ధ విరమణకు సంబంధించి కాశ్మీర్ కమిషన్ చేసిన ప్రతిపాదనలకు పాకిస్థాన్ తన సమాధానాన్ని నేటిరాత్రి ప్రొద్దుపోయాక ఒక సీలు వేసిన కవరులో కమిషన్ ప్రస్తుత అధ్యక్షుడు మిస్టర్ రాబర్ట్ మెకాటీకి అందజేసింది.

ఇంతకుముందు పాకిస్థాన్ మంత్రివర్గం గవర్నర్-జనరల్ భవనంలో సమావేశమై మూడు గంటలసేపు చర్చలు జరిపి ఈ సమాధానం కడపటి స్వరూపాన్ని తయారుచేసింది.

కమిషన్ సభ్యులు మిస్టర్ మెకాటీ, మిస్టర్ కోల్బన్ లు రేపు తెల్లవారుజామున ఇక్కడనుంచి శ్రీనగర్కు బయలుదేరి వెళుతున్నారు.

కాశ్మీర్ కమిషన్ సర్వసభ్య సమావేశం బుధవారంనాడు శ్రీనగర్లో జరుగుతుంది. ఆ సమావేశంలో సీలువేసిన కవర్లలో సమర్పించబడిన ఇండియా, పాకిస్థాన్ల సమాధానాలు ఏకకాలమందే తెరచి వాటిపై చర్చ సాగిస్తారని తెలుస్తున్నది.

కాశ్మీర్ సంస్థానంలో స్థానిక సంస్థల ప్రతినిధుల సమావేశం

శ్రీనగర్, మే 30—

జమ్మూ కాశ్మీర్ సంస్థానంలో స్థానిక సంస్థల ప్రతినిధుల సమావేశం నేడు ప్రారంభమైంది. రెండు రోజులపాటు జరుగగల ఈ సమావేశాన్ని స్థానికసంస్థల అధికారాలను గురించి చర్చించడంకోసం కాశ్మీర్ ప్రభుత్వంలో స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి పండిట్ షామ్లాల్ షరాఫ్ ఏర్పాటు చేశారు.

ఈ సమావేశాన్ని కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ప్రారంభిస్తూ సంస్థాన పరిపాలనలో స్థానికసంస్థల బాధ్యతలనుగురించి నొక్కి వక్కాణించారు.

శ్రీ కోయిరాల విడుదల
నేపాల్ కాంగ్రెస్తో మహరాజా సంప్రతింపులు

పాట్నా, మే 29—

నేపాల్ నేషనల్ కాంగ్రెస్ మాజీ-అధ్యక్షుడు మిస్టర్. బి. పి. కోయిరాల నేడు జైలునుంచి విడుదల చేయబడ్డారు.

నేపాల్ ప్రభుత్వం ఉత్తరువు ప్రకారం ఈయనను నిర్బంధంలో వుంచిన జైలులో అదనపు సౌకర్యాలు కావాలని శ్రీ కోయిరాల మే ఒకటవ తేదీనుంచి నిరశనవ్రతం పూని గత వారంలో విడుదల చేయబడ్డారు.

శ్రీ కోయిరాలను ఆలస్యంగా విడుదలచేసినందుకు ఇండియా సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేపాల్ మహారాజాకు ఒక అభినందన సందేశాన్ని పంపిస్తూ, ఇంకనేపాల్లో లిబరల్ ప్రభుత్వ స్థాపన జరగగలదని, ప్రజాస్వామిక వ్యవస్థ నెలకొనడానికి యిది నాంది కాగలదని తాను విశ్వసిస్తున్నానని అన్నారు.

శ్రీ కోయిరాల ప్రస్తుతం ఖాట్మండ్లో వున్నారు. నేపాల్ మహారాజా శ్రీ కోయిరాలను జైలులో కలుసుకున్నారని, నేపాల్ ప్రభుత్వానికి, నేపాల్ నేషనల్ కాంగ్రెసుకు మధ్య విభేదాల పరిష్కారంపై చర్చించి ఒక సమాధానానికి వచ్చారని కూడా తెలుస్తున్నది.

మద్రాసు, మే 30—

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా మైలవరం హైస్కూలులో 1949 జూన్ నుంచి స్కూల్ ఫైనల్ తరగతిని ఏర్పాటు చెయ్యడానికి విద్యాశాఖ డైరెక్టర్ అనుమతించారని హైస్కూలు కమిటీ కార్యదర్శి శ్రీ మనేపల్లి వెంకటలక్ష్మయ్యగారు తెలియజేస్తున్నారు. స్కూలు జూన్ 25 వ తేదీని తెరవబడుతుందనీ, ఈ స్కూలులో ఎస్. ఎస్. ఎల్. సి. తరగతి చదవగోరు విద్యార్థులు తమ దరఖాస్తులు పంపుకోవచ్చునని ఆయన హెచ్చరిస్తున్నారు.

గాంధీజీ హత్య కేసు
ప్రాసిక్యూషన్ వాదనకు నథూరాం గోడ్సే జవాబు

సిమ్లా, మే 30—

గాంధీజీ హత్యాభియోగం అప్పీలు విచారణలో ప్రాసిక్యూటర్ దఫ్తరీ చెప్పిన ఆర్గుమెంట్సుకు, నథూరాంగోడ్సే నేడు తూర్పు పంజాబు హైకోర్టులో సమాధానం చెప్పారు.

అప్రూవర్ బాడ్గే సాక్ష్యంలో అనేకరకాలు వున్నవని,పరస్పరవిరుద్ధమైన విషయాలను కూడా చెప్పారని, కనక బాడ్గే అబద్ధాలకోరు అని ఋజువౌతున్నదని విమర్శించారు.

అంతకుముందు తూర్పు పంజాబు అడ్వకేట్ జనరల్ శ్రీ కర్తార్సింగ్ మాట్లాడుతూ ఈ కేసులో స్పెషల్ జడ్జి విధించినశిక్షను హైకోర్టువారు ధృవపరచాలి అనే విషయాన్ని గురించి వాదిస్తూ, స్పెషల్ జడ్జికి సర్వాధికారాలు యివ్వబడినవిగనక శిక్షలను హైకోర్టువారు ధృవపరచవలసిన అవసరం లేదని అన్నారు.

ప్రాసిక్యూటర్ దఫ్తరీ కోర్టుకు గైర్హాజరు కావడంవలన, శ్రీ కర్తార్సింగ్, డిఫెన్సు వాదను అంత్యహైకోర్టుకు అప్పీలు చేసుకొనడానికి, పునః పరిశీలన చేయించడానికి మాత్రమే అధికారాలు వున్నవని అన్నారు.

ప్రాసిక్యూటర్ దఫ్తరీ డిప్యూటీగా మిస్టర్ ఎన్. కె. పేటీగ్రాకూడా నేడు డిఫెన్సువాదనను విమర్శిస్తూ సమాధానం చెప్పారు.

అటు పిమ్మట గోడ్సే ప్రాసిక్యూటర్ వాదాన్ని విమర్శిస్తూ యథార్థ విషయాలమీద ఆధారపడి, తాను వాదనచేస్తున్నానని అన్నారు. బాడ్గే చెప్పిన విషయాలకు, ఇతర సాక్షులు చెప్పిన విషయాలకు ఏవిధంగాను సంబంధం లేకుండా వున్నదని అన్నారు.

జనవరి 20 వ తేదీన మదన్లాల్ గనక కాల్చరే పేరును చెప్పవున్న పక్షంలో, మిగతా వారి పేర్లుకూడా, తెలిసివుంటే, తప్పక పోలీసులకు తెలియజేసేవాడుకాదా? అన్నారు.

జనవరి 13 కు పూర్వం కుట్రవున్నదని ప్రాసిక్యూటర్ చేసినవాదనకు సమాధానం చెబుతూ, ఆ తేదీకి పూర్వం గాంధీజీ హత్యకు ప్లాను వేసినట్లు నిరూపించతగిన ఆధారం ఏదీ లేదని, ఆదీగాక అప్పుడు తాను నిజాం ప్రజాసభలో నిమగ్నులైవున్నట్లు సాక్ష్యంలో వున్నదని చెప్పారు.

జనవరి 10 వ తేదీకే తాను కుట్రలో వుండటం జరిగితే ఆనాడే తన ఇన్సూరెన్సు పాలసీని మరొకరికి ట్రాన్సఫర్ చేసేవాడినని, అలాగాక జనవరి 13 వ తేదీన చేయడం జరిగిందని అన్నారు.

గోడ్సే వాదన పూర్తికాకముందే కోర్టు సమావేశం రేపటికి వాయిదా వేయబడింది.

యు. పి. కి లక్ష్యంగా నిర్ణయించబడిన 4,75,000 టన్నుల ధాన్యాములలోను మే 30 వ తేదీనాటికి 1,25,000 టన్నులు మాత్రమే సేకరించబడినవని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

పశ్చిమ పంజాబ్ గవర్నర్ పదవి
ఖలీక్వుజ్జమాన్తో రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుని చర్చ

కరాచీ, మే 30—

పశ్చిమ పంజాబ్ గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ మూడీని పదవినుంచి తొలగించాలని రాష్ట్ర ముస్లింలీగ్ కార్యవర్గంచేసిన తీర్మానాన్ని గురించి పాకిస్థాన్ లీగ్అధ్యక్షుడైన చౌదరి ఖలీక్వుజ్జమాన్తో రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షుడు అబ్దుల్ బారీ నేడు మూడు గంటలసేపు చర్చించారు.

ఈ విషయమై త్వరలోనే కేంద్ర ముస్లింలీగ్ కార్యవర్గంకూడా చర్చలు సాగించవచ్చునని తెలుస్తున్నది.

ఖలీక్వుజ్జమాన్తో జరిగిన చర్చలు సంతృప్తికరంగా వున్నాయని మిస్టర్ బారీ విలేఖరులకు తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ తీర్మానాన్ని ధృవపరిచే నిమిత్తం జూన్ 7 వ తేదీన రాష్ట్ర లీగ్ కౌన్సిల్ సమావేశ మవుతుందనికూడా ఆయన తెలియజేశారు.

కేంద్ర ముస్లింలీగ్ కార్యవర్గంలోని పశ్చిమ పంజాబ్ సభ్యులంతా తమ తీర్మానాన్ని ఏకగ్రీవంగా బలపరుస్తున్నారని ఆయన స్పష్టపరిచారు. ఆయన ఇంకా యిలా అన్నారు:

"వచ్చే ఎన్నికలలోగా ముస్లింలీగ్ ప్రతిష్ఠను నాశనం చేయడానికి గవర్నర్ మూడీ ప్రయత్నిస్తున్నారు. ప్రజల అభీష్టంప్రకారం అతరు పదవినుంచి తొలగి, ఆస్థానంలో పాకిస్తాన్కు చెందినవారిలో ఒకరు నియమించబడాలి."

బొంబాయి ప్రజల ఆరోగ్యం
అభివృద్ధికి వెంటనే పూనుకోవాలని శ్రీ నాథ్లాల్ పరేఖ్ ప్రకటన

లండన్, మే 30—

బొంబాయిలో ప్రజారోగ్యశాఖను వెంటనే అభివృద్ధి చేయవలసి వున్నదని నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో బొంబాయి మున్సిపల్ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ నాథ్లాల్ పరేఖ్ తెలియజేశారు. ఈయన బ్రిటన్లో ఈ మధ్యనే జరిగినకామన్వెల్తు హెల్తుకాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్నారు. తాము నిర్వహించవలసిన కార్యం ఎంత బ్రహ్మాండమైనదో ఈ సమావేశంలో పాల్గొనడంవల్ల తెలిసిందని ఆయన పేర్కొన్నారు.

తాను బొంబాయి చేరగానే అనధికార ఆరోగ్య పరిశీలకులను నియమించే విషయమై పట్టుపడతానని శ్రీ పరేఖ్ చెప్పారు. ఆరోగ్యశాఖ సక్రమంగా నడిపించడానికి యిది చాలా అవసరమన్నారు అనుచిత సౌకర్యాలు తగినన్ని కలుగజేసేవరకు శిక్షణ పొందిన సంఘసేవకుల అవసరం చాలా వుందన్నారు. ఇండియాప్రజల ఆరోగ్యానికిసంబంధించిన సమస్యలను మొత్తంమీద చర్చించడానికి అన్ని మునిసిపాలిటీల ప్రతినిధులుకలిసి ఒక సమావేశం జరపడం సాధ్యంకావచ్చునని ఆయన పేర్కొన్నారు.

బ్రిటను కాంగ్రెసుకు 28 దేశాల నుంచి 1,900 మంది ప్రతినిధులు వచ్చారు. ఇండియా తరఫున 7 గురు ప్రతినిధులు పాల్గొన్నారు.

దొంగతనం నేరం ఆరోపించబడిన ముస్లిం వనితలు 9 నెలలవరకు సత్ప్రవర్తనకు పూచీ యివ్వాలని, తలకొక పెయ్యిరూపాయలు ధరావతు చెల్లించాలని అంబాలా కంటోన్మెంట్ మేజిస్ట్రేటు సోమవారం తీర్పు యిచ్చారు. వీరు ముగ్గురు కలిసివుండగా, దారినపోతున్న ఒక పురుషుని వారిలో ఒక స్త్రీ సమీపించి, నవ్వుతూ మాటాడుతూవుండగా మిగతా యిద్దరు అతని జేబు కొట్టివేశారు.

టెలిగ్రామ్: "CHEAPHOUSE" టెలిఫోన్: 2860

నేషనల్ కన్ఫెక్షనరీ వర్క్స్,

ప్రొప్రయిటర్: టి. అంగుస్వామి నాయుడు

ఫ్యాక్టరీ: అంబత్తూర్ — సెయింట్ థామస్ మౌంట్.

41, ఆండర్సన్ స్ట్రీట్ - - - - - - మద్రాస్.

1-6-49 నుండి మాచే తయారుచేయబడు పిప్పరమెంట్ల ధరలు ఈ దిగువ తెలుపబడుచున్నవి.

ఆరంజి, లెమన్ నైయిసన్, చిన్న సైజు, పెద్ద సైజు బనానా డ్రాప్స్, రాస్ప్బెర్రీ, మెలన్ డ్రాప్స్, చైనా బాల్స్, మిక్స్డ్ బాల్స్, రైఫిల్ బాల్స్ 60, 16, 32×7, మిక్స్డ్ బటర్ నట్స్, కోకోరోల్స్, లిటిల్ పిల్లన్స్, మిక్స్డ్ లీఫ్స్ వగైరా 7 పౌనుల టిన్నులలో అమర్చబడినవి. 16 టిన్నుల కేసు—రు. 75. (యఫ్. ఓ. ఆర్. మద్రాసు) 4డి స్ట్రాంగ్, 2డి రోక్, మిక్స్డ్ కాటిసెన్, ఎక్స్ట్రా స్ట్రాంగ్ ఏదేని పౌనుల డబ్బాలలో అమర్చబడిన 16 డబ్బాలుగల పెట్టె 12 రు. 8 అ. (ఎఫ్. ఓ. ఆర్. మద్రాసు)

స్వంత కార్లకు హిందీ నంబరు ప్లేట్లు
తగిలించినందుకు పార్లమెంటు సభ్యులపై ప్రాసిక్యూషన్!

న్యూఢిల్లీ, మే 31—

నేటి ఉదయం రాజ్యాంగ పరిషత్తు ప్రారంభమైనప్పుడు ఇద్దరు సభ్యులు లేచి, తమ కార్లకు హిందీ అంకెలున్న నంబరు ప్లేట్లు ఉపయోగించినందుకు పోలీసులు తీసుకొన్న చర్యను విరోధించవలసిందని అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్కు విజ్ఞప్తి చేశారు.

చర్చ ప్రారంభం కాకపూర్వం సేఠ్ గోవిందదాస్ లేచి హిందీ అంకెలుగల నంబర్ ప్లేట్లను వాడినందుకు ఒకసభ్యుని పోలీసులునిలిపివేశారని, ఇంకా ఇలాంటి ఏర్పాటులు కొన్ని వున్నాయని అన్నారు.

హిందీనెంబర్లు వాడుతున్నందుకు స్వతంత్ర భారతదేశంలో పార్లమెంటు సభ్యులు శిక్షింపబడడం సిగ్గుచేటని వివరించారు.

శ్రీ మోహన్లాల్ గౌతమ్ ప్రసంగిస్తూ తన కారుకు హిందీ నెంబరు ప్లేటు వున్నందుకు తాను కోర్టులో హాజరుకావలసివచ్చిందని అన్నారు.

సభాధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ జవాబు చెబుతూ, ఈ సంగతిని విచారించి తగు చర్య తీసుకోవలసిందిగా ఆ హోం శాఖాధికారిని కోరగలనని హామీ ఇచ్చారు.

చేనేత వస్త్రాలు
ఎట్టి విధినిషేధాలు లేకుండా ఎగుమతి చెయ్యడానికి గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, మే 30—

పాకిస్థాన్తో సహా కొన్ని ప్రాంతాలకు స్వేచ్ఛగా చేనేత వస్త్రం ఎగుమతి చేసుకోడానికై లోగడ నిర్ణయించబడిన గడువు 1949 డిసెంబర్ మాసాంతంవరకు పొడిగించబడుతుందని నేడు యిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది

మరమగ్గాలతో నేయబడిన వస్త్రం, రెడీమేడ్ కాటన్ దుస్తులు స్వేచ్ఛగా ఎగుమతిచెయ్యబడవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

కాటన్ చేనేత దుప్పట్లు, సంచులు, తాళ్ళు, గుడారాలు, లేసులు మున్నగువాటిని స్వేచ్ఛగా ఎగుమతిచెయ్యడానికి అవకాశం కల్పిస్తూ వాటిపై కంట్రోలను ప్రభుత్వం తొలగించిందనికూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఒక్క సెకండునుకూడా చూడవచ్చు

నెం. 7 చిన్న సెకండుతో 22/-

నెం. 25 సెంటర్ సెకండుతో 30/-

నెం. 31 (మేలిరకం) సెంటర్ సెకండ్తో 38/8



స్విస్ తయారీ 5 జ్యూవెల్స్ మంచిమిషన్ సెల్ క్రోమ్ కేసు సెంటర్ సెకండుతో అందమైన మీడియం సైజు. రెండు సంవత్సరాల గ్యారంటీ.

INDIAN WATCH FEDERATION.
Post Box No. 6708, Calcutta.

"ఇందుమూలముగా తెలియజేయునది"

తణుకుతాలూకా మల్లేశ్వరం గ్రామంలో స. నెం. 309/5 రు యం.30 ట్లో దక్షిణం యె 0.40 భూమి నా భార్య వెంకటసుబ్బమ్మ పేర జాయింటు హక్కుమాత్రము యున్నది. కాని అమెకు ఎట్టి హక్కు లేదు. నాకు తెలియనిదే ఆమెవల్ల వచ్చు ఆస్తి ఏవిధమైన తనఖాలుగాని, క్రయములుగాని పొందకూడదు. అట్లు పొందిన, వారే నష్టములకు బాధ్యులగుదురు.

ఇట్లు
బండి రామన్నచౌదరి
తా. 27-5-1949

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:—విజయవాడ

బ్రాంచీలు.—గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.

సీజన్ డిపాజిట్లు

మూడు మాసములనుంచి ఆరు మాసములవరకు సీజన్ డిపాజిట్లు వందరూపాయలకుపైన అంగీకరించబడును.

నం॥ నూటికి రు. 4-0-0 చొప్పున వడ్డీ యివ్వబడును.

సదరు డిపాజిట్లు 31-10-1949 తారీఖు దాటకుండా యుండవలెను.

రు. 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేటులు యివ్వబడును.

యం. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టరు

ఇద్దరు దుకాణదారులు

వారిలో ఒకడు రెండవవానికి తోడ్పడిన విధం



1. గులామ్ మహమద్ ముఖం ఎప్పుడూ కళకళలాడుతుంది. అతని మిత్రుడు అబ్దుల్ హఫీజ్ ముఖంలో కళలేదు. అతనికన్న గులామ్ వ్యాపారమే చాలామెరుగు.



2. "నాకు రాబడి చాలాతక్కువ వారానికి మూడుసార్లు మాత్రం క్షౌరం చేసుకుంటూ. నీవు రోజూ ఎలా క్షౌరం చేసుకోగలుగుతున్నావు" అని అబ్దుల్ ప్రశ్నించాడు.



3 గులాం ఇలా అన్నాడు: నేను ఆరు అణాలకు "సెవెన్ఓ'క్లాక్" బ్లేడ్ల ప్యాకెట్ కొంటాను. దానితో రోజూ అనేక వారాలు స్వయంగా క్షౌరం చేసుకుంటా. నీవుకూడా ఒక ప్యాకెట్ కొనకూడదా.



4. అబ్దుల్ కూడా నిత్యం క్షౌరం చేసుకోగా అతని ముఖవర్చస్సు పలువురిని ఆకర్షించింది ఆదినుంచి "సెవెన్ఓ'క్లాక్" బ్లేడ్లు వున్నాడు. గులామ్ మహమద్తో సమానంగా వ్యాపారం చేయగలుగుతున్నాడు.

★ సెవెన్ ఓ'క్లాక్ బ్లేడ్లు అతిశ్రేష్ఠమైనవి—శ్రేష్ఠమైన ఉక్కుతో మూడుసార్లు సానబెట్టినవి. నేడే ఒక ప్యాకెట్ సంపాదించండి. సెవెన్లో ఖర్చుకన్న తక్కువ ఖర్చుతో సెవెన్ ఓ' క్లాక్ బ్లేడ్లతో నిత్యం క్షౌరం చేసుకోవచ్చు.



నిత్యం క్షౌరం చేసుకోడానికి

7o'clock
SLOTTED BLADES

సెవెన్ ఓ' క్లాక్ బ్లేడులు



ఈ బ్లేడ్లు ఖరీదు తక్కువ, ఎక్కువసార్లు క్షౌరం చేసుకోవచ్చు.

5 బ్లేడ్ల ప్యాకెట్ 6 అణాలు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Ind Express" Press, Old Madras Club Com pound "CLUB HOUSE", Mount R Madras.

Andhra Prabha Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 128
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
2-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806863

భారత మహిళాభ్యుదయం

లేక్‌సక్సెస్, జూన్ 1—

పారిస్‌లో జనరల్ అసెంబ్లీ సమావేశానికి ఇండియన్ ప్రతినిధిగా హాజరైన లక్ష్మీమీనన్, మిత్రరాజ్యసమితి కార్యాలయంలో స్త్రీ సమస్యల ప్రత్యేకశాఖాధ్యక్షురాలుగా పదవిని స్వీకరించింది.

కుటీర పరిశ్రమలకు జపాన్ యంత్రసామగ్రి

ఇండియా ప్రభుత్వం ఏర్పాట్లు

అహమ్మదాబాద్, మే 31—

ఇండియా ప్రభుత్వం అర్థరశాఖా వుప మంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనా నిన్న ఒక చోట ప్రసంగిస్తూ కుటీర పరిశ్రమల అభివృద్ధికో సం జపాన్ నుంచి యంత్ర సామగ్రిని తెప్పించడానికి ఇండియా ప్రభుత్వం కొందరు ఉద్యోగులను జపాన్‌కు పంపిందని అన్నారు. దీనివల్ల నిర్వాసితులకు బ్రతుకు తెరువు ఏర్పడగలదని అన్నారు.

నిర్వాసితులకు ఉచితంగా భోజన వసతి కల్పించే పద్ధతిని ఈ అక్టోబర్ 31 నాటికి రద్దుచేసి వారికి వివిధ ప్రాంతాలలో స్థిరవాసం కల్పించడానికి కొత్త ప్రణాళికలు సిద్ధపరచబడుతున్నవని ఆయన అన్నాడు.

శ్రీ సక్సేనా నేడు వాడజ్‌లోవున్న కాందిశీక కుటీరాలను చూచినమీదట బరోడాకు ప్రయాణమయ్యారు. 40,000 మంది నిర్వాసితులకు బరోడాలో పునరావాస కల్పననిమిత్తం అక్కడి బొంబాయి ప్రభుత్వం ప్రతినిధులతో చర్చిస్తారు. మరి 60,000 మందికి పునరావాసం కల్పించడాన్ని గురించి చర్చించడానికి సక్సేనా సౌరాష్ట్రకు వెళ్తారు.

ఇండియన్ రిపబ్లిక్‌లో రాష్ట్రీయ మంత్రివర్గాల నిర్మాణం

గవర్నర్లకు విచక్షణాధికార లిప్యాదానికి రాజ్యాంగ పరిషత్తు నిర్ణయం

మద్రాసుకు కొత్త మంత్రి

మిస్టర్ రోషే విక్టోరియా ప్రమాణ స్వీకారం

మద్రాసు, జూన్ 1—

మిస్టర్ రోషే విక్టోరియా నేడు ఉదకమండలంలోని గవర్నమెంట్ హౌస్‌లో కొత్త మంత్రిగా ప్రమాణం స్వీకరించారు.

ఆయనకు ఆహార, ఫిషరీస్ శాఖలు యివ్వబడినవి.

మిస్టర్ విక్టోరియాతో మద్రాసు మంత్రుల సంఖ్య పన్నెండు అయింది.

ఇంతవరకు ఆహారశాఖను నిర్వహిస్తున్న డాక్టర్ రాజన్ ఇకనుంచి ప్రజారోగ్య హిందూ దేవాదాయ, ధర్మాదాయ శాఖలను నిర్వహిస్తారు.

ఇంతవరకు ప్రజారోగ్య, విద్యా శాఖలను శ్రీ ఎ. బి. షెట్టి నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ ఇంతవరకు వ్యవసాయశాఖను నిర్వహిస్తున్న శ్రీ కె. మాధవమీనన్‌కు మార్చబడింది. ఇక వ్యవసాయశాఖను, పెరమ్నరీశాఖను శ్రీ ఎ. బి. షెట్టి నిర్వహిస్తారు.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి ఇప్పుడున్న శాఖలు గాక అటవీశాఖకూడా యివ్వబడింది. మిగిలినశాఖలలో ఎలాంటి మార్పులేదు.

రేపటినుంచి పైన నిదర్శింపబడినవిధంగా పోర్టు ఫోలియోల మార్పు అమలులోకి రాగలదు.

కొత్తమంత్రి మిస్టర్ రోషే విక్టోరియా రేపు చెన్నపట్నంవచ్చి తన పదవిని స్వీకరిస్తారు.

ఇండియన్ క్రిస్టియన్ వర్గానికి చెందిన ఈ నూతన మంత్రి ట్యూటికోరిన్ నివాసి. ఈయనకు దక్షిణ ఇండియాలో మంచిపలుకుబడివున్నది. వయోజన విద్య, గ్రామ పునర్నిర్మాణం, రోటరీ, స్కౌటింగ్ మున్నగు విషయాల్పై అభిమానం మెండు. కోఆపరేటివ్ ఉద్యమంతోను, నౌకా వ్యాపారంతోను సన్నిహిత సంబంధం కలదు. ఈయన పాండ్యరాజవంశానికి చెందినవాడని తెలుస్తున్నది. వీరి వంశీయులందరు వాణిజ్య వ్యాపారంలో మంచి అనుభవజ్ఞులు.

మిస్టర్ రోషే విక్టోరియా 1894 లో జన్మించారు. మంగుళూరు కళాశాలలో ఉన్నత విద్యను పొంది, నౌకా వ్యాపార సంస్థ పెరీరా అండ్ సన్స్‌లో మేనేజింగ్ పార్టనర్‌గా వుంటున్నారు.

1928 నుండి 1946 వరకు, 20 సంవత్సరాలపాటు ట్యూటికోరిన్ పురపాలక సంఘాధ్యక్ష పదవిని నిర్వహించారు.

భారత వాణిజ్యమండలి వ్యవస్థాపకులలో ఈయన ఒకరు. వెనుక మద్రాసు అసెంబ్లీలో సభ్యుడుగా వున్నారు. 1946 లో కాంగ్రెస్ టిక్కెట్టుపై లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు.

ఈయన ఇండియా రాజ్యాంగపరిషత్తులో సభ్యుడుకూడా. 1945 లో యూరప్ ఖండమంతా పర్యటనచేసి వచ్చారు.

ఆదివాసులకు, నిమ్నజాతులవారికి కొన్నిరాష్ట్రాల మంత్రివర్గాలలో స్థానాలు ప్రత్యేకించడానికి తీర్మానం

న్యూఢిల్లీ, జూన్ 1—

రాష్ట్రీ మంత్రివర్గం అధికారాలకు సంబంధించిన 143 వ క్లాజుపై నేడు ఇండియా రాజ్యాంగ పరిషత్తులో చర్చ జరిగినప్పుడు గవర్నర్లకు విచక్షణాధికారాలుండరాదని శ్రీ హెచ్. వి. కామత్ ప్రతిపాదించిన సవరణ త్రోసివేయబడింది.

రాష్ట్ర ప్రధాని మాత్రమే గవర్నరుకు సలహా చెప్పడానికి అధికారం కలిగి వుండాలని ప్రొఫెసర్ కె. టి. షా ప్రతిపాదించిన సవరణకూడా వీగిపోయింది. చివరకు 143 వ క్లాజు యథాతథంగా ఆమోదించబడింది.

గవర్నర్ల విధులు

ఇండియా రాజ్యాంగ పరిషత్తు నేడు సమావేశమైనప్పుడు పదిహేను నిమిషాలలో గవర్నరు విధులు అధికారాలకు సంబంధించిన ఆరు నిబంధనలను ఆమోదించింది. రాష్ట్రప్రభుత్వం చేసిన చట్టాల ప్రకారం విధించబడిన శిక్షలను తగ్గించడానికి, రద్దుచేయడానికి, రిమిషను యివ్వడానికి, విధింపులను రక్షించడానికి, తొలగించడానికి గవర్నరుకు అధికారంవుండటానికి సభ్యులు ఆమోదించారు. రాష్ట్రశాసన సభకు వున్న శాసనాధికారాల పరిమితికి, ప్రతిరాష్ట్రంలోని గవర్నరుకు కార్యనిర్వహణాధికారం వుండాలని శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రతిపాదించిన అదనపుక్లాజునుకూడా సభ్యులు ఆమోదించారు. అత్యవసర పరిస్థితులలో గవర్నరు తగు విధంగా వ్యవహరించ చేయుటానికి ప్రెసిడెంటుకు అధికారం యిస్తూ శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ ప్రతిపాదించిన మరొక సవరణను కూడా సభవారు ఆమోదించారు.

గవర్నర్లను నామినేట్ చేయడానికి ఇదివరకే సభవారు అంగీకరించారు. గనక గవర్నర్లపై రాజద్రోహ నేరారోపణ విచారణ విధానానికి సంబంధించిన ఆర్టికల్ రాజ్యాంగంలో వుండకూడదని నిర్ణయించారు.

రాష్ట్ర మంత్రివర్గం

పిమ్మట మంత్రివర్గాలకు సంబంధించిన క్లాజుపై చర్చ ప్రారంభమైంది.

రాజ్యాంగం ముసాయిదాలోని 143 వ క్లాజు ప్రకారం "గవర్నరు విధుల నిర్వహణలో సలహా చెప్పి, సహాయం చేయడానికిగాను, ప్రధాని (చీఫ్ మినిస్టర్) ఆధిపత్యంకింద ఒక మంత్రివర్గం వుంటుంది. అయితే, ఈ రాజ్యాంగం ప్రకారం తన ప్రత్యేకవిధుల నిర్వహణలో, లేదా ప్రత్యేక పరిస్థితులలో విచక్షణాధికారాలు ఉపయోగించి వ్యవహరించడంలో దీనికి మినహాయింపువుంది."

దీనికి శ్రీ హెచ్. వి. కామత్ ఒక సవరణ ప్రతిపాదిస్తూ ప్రత్యేకవిధుల నిర్వహణకు సంబంధించిన మినహాయింపు భాగాన్ని తీసివేయాలని కోరారు. గవర్నర్లకు విచక్షణాధికారాలు వుండరాదని అన్నారు.

ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణ ప్రతిపాదిస్తూ గవర్నర్లకు సలహా చెప్పే అధికారం రాష్ట్రప్రధానికే వుండాలని మంత్రివర్గానికి వుండకూడదని అన్నారు. మంత్రులను నియమించడంలోనూ, తొలగించడంలోనూ ప్రధానిదే పూర్తిబాధ్యతగనక, గవర్నర్లకు సలహాచెప్పే బాధ్యతకూడా రాజ్యాంగంరీత్యా ప్రధానికి కలిగించాలని తెలియజేశారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి, శ్రీ కామత్ సవరణను వ్యతిరేకిస్తూ గవర్నర్లకు విచక్షణాధికారాలు వుండడంలో ప్రమాదంవున్నట్లు తనకు తోచడంలేదని అన్నారు.

డాక్టర్ పంజాబురావ్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ, మంత్రివర్గ సమావేశాలకు గవర్నర్లు అధ్యక్షత వహించడానికికూడా అవకాశం కల్పించాలని సూచించారు.

శ్రీ బ్రజేశ్వరప్రసాద్ మాట్లాడుతూ గవర్నర్లకు ప్రత్యేక బాధ్యతలను అప్పగించిపెట్టవలసిన అవసరం వున్నదని అన్నారు.

పండిట్ హృదయనాథ్ కుంజ్రూ మాట్లాడుతూ శ్రీ కామత్ సవరణను అంగీకరించాలని కోరారు. గవర్నర్ల విచక్షణాధికారాలు అనేవి బ్రిటిష్ పాలనకు చెందిన చిహ్నాలని, వాటిని తొలగించవలసిందేనని చెప్పారు.

గవర్నర్ల విచక్షణాధికారాలు

ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా మాట్లాడుతూ, "అవమానకరమైన పూర్వపునరిపాలనకు సంబంధించిన గవర్నర్ల విచక్షణాధికారాలు తొలగించవలసిందేనని ఉద్ఘాటించారు.

శ్రీ మహావీర్‌త్యాగి మాట్లాడుతూ, గవర్నర్లను కేంద్రం నామినేట్ చేస్తున్నప్పుడు, కేంద్ర విధానాలు అమలు జరిగేట్టు చూడటానికి గవర్నర్లకు విచక్షణాధికారాలు వుండాలని తెలియజేశారు.

శ్రీ బాలచంద్ర మహేశ్వర గుప్త మాట్లాడిన తరవాత శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ మాట్లాడుతూ, క్లాజులో పేర్కొనబడినట్లు రాష్ట్రంలో కార్య నిర్వహణాధికారం విషయంలో గవర్నరుకు మంత్రుల సలహాపై వ్యవహరించాలన్న మంత్రివర్గ బాధ్యతను గురించి ఎవరికీ అభిప్రాయభేదం లేదని, కాగా రాజ్యాంగంలో నిర్వచించినట్లు విచక్షణాధికారాలను ఉపయోగించే సందర్భంలో మంత్రివర్గ నిర్ణయాలను కాదనడాన్ని గురించికూడా క్లాజులో స్పష్టపరచబడిన విషయాలు సక్రమంగా వున్నవని అన్నారు. అయితే, విచక్షణాధికారాల ప్రసక్తిని రాజ్యాంగంలో లేకుండా చేయాలంటే సభవారు తదుపరి తగు సవరణలు చేయవచ్చునని చెప్పారు.

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవా శ్రీ కామత్ సవరణను వ్యతిరేకిస్తూ, గవర్నరు "డమ్మీగా లేక "ఆటబొమ్మగా వుండరాదని అన్నారు. గవర్నరు నిర్వహించవలసిన బాధ్యతలు హెచ్చుగా వున్నందువల్ల విచక్షణాధికారాలు కూడా వుండవలసిందేనని తెలియజేశారు.

శ్రీ హరివినాయక పటస్కర్ శ్రీ కామత్ సవరణను బలపరుస్తూ, మంత్రి వర్గానికి సంబంధించిన ఈ క్లాజులో గవర్నరు విచక్షణాధికారాలను పేర్కొనడం కేవలం ప్రధానికి ఒక హెచ్చరిక చేయడం కాగలదని అన్నారు.

శ్రీ కృష్ణచంద్రశర్మ మాట్లాడుతూ సుపరిపాలన నెలకొల్పడానికి గవర్నర్లకు విచక్షణాధికారాలు వుండవలసిందేనని తెలియజేశారు.

శ్రీ రోహిణీకుమార చౌధురి, మాట్లాడుతూ, గవర్నర్లు విచక్షణాధికారాలు ఎలా ఉపయోగించబడతవో సందేహం, అస్సాం రాష్ట్రవాసులకు ఎక్కువ అనుభవం వున్నదని, ఇంకా గవర్నర్లకు విచక్షణాధికారాలు కల్పించడం తగదని చెప్పారు.

డాక్టర్ అంబేడ్కర్ సమాధానం

పిమ్మట డాక్టర్ అంబేడ్కర్ చర్చకు సమాధానం చెబుతూ, గవర్నర్లకు విచక్షణాధికారాలు వుండాలా? లేదా? అనేది ముఖ్యమైన సమస్య అని అంటూ రాష్ట్రాలలో బాధ్యతాయుత ప్రభుత్వాలను నెలకొల్పుతూ, విచక్షణాధికారాలను గవర్నర్లకు యివ్వడం ప్రధాన సూత్రానికే విరుద్ధమని విమర్శించడం జరిగిందని అంటూ, ఇలాంటి అధికారాలు గవర్నర్లకు వుండటం బాధ్యతాయుత ప్రభుత్వ సిద్ధాంతానికి విరుద్ధం కాదని తనఅభిప్రాయమని చెప్పారు. ఈ విషయంలో కెనడా, ఆస్ట్రేలియా రాజ్యాంగాలను సభ్యులు పరిశీలించాలని కోరారు.

కెనడా రాజ్యాంగం సందొమ్మిదవ శతాబ్దంలో తయారు చేయబడిందని పండిట్ కుంజ్రూ చెప్పగా, నాటినుంచి నేటివరకు ఆ సూత్రాలను వారి రాజ్యాంగంనుంచి తొలగించకపోవడానికి కారణం వానిలో మంచి వుండటంవల్లనే కదా? అన్నారు. కనుక విచక్షణాధికారాలు అనేవి ఏ పరిమితిలో ఉండాలో సభవారు నిర్ణయిస్తే, వాని ప్రకారం, ఈ క్లాజులోనిమాటలను సవరించగలనని తెలియజేశారు.

గవర్నర్లకు విచక్షణాధికారాలు వున్నప్పుడు, యూనియన్ ప్రెసిడెంట్‌కు అధికారాలు ఎందువలన వుండకూడదు? అని శ్రీ కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానంచెబుతూ డాక్టర్ అంబేడ్కర్ యిలా అన్నారు.

ప్రెసిడెంటుకు ఏనిర్దిష్టమైన విచక్షణాధికారాలు వుండరాదని మనం నిర్ణయించాం గవర్నర్లకు అ

(మిగతా 2 వ పేజీలో)

బొలీవియాలో అతితీవ్ర విప్లవం

బ్యూనోస్ ఎయిర్స్, మే 30—

బొలీవియా అధ్యాయానికి ఆయువుపట్టయిన నగరపుగనులలో తిరిగి దౌర్జన్యం చెలరేగినందున దేశమంతటా ముట్టడి పరిస్థితి ఏర్పడినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

19 - 50 సంవత్సరాలలోపు వయస్సుగల వారంతా సైన్యంలో చేరాలనికూడా మరొక డిక్రీ ప్రకటింపబడినది.

దేశమంతటా అరెస్టులు విరివిగా సాగుతున్నవి. దేశాన్ని అంతర్యుద్ధంలోనికి ఈడ్చడానికి ప్రయత్నిస్తున్నదనే కారణంతో "జాతీయ విప్లవోద్యమసంస్థ"ను నిషేధించారు. ప్రస్తుతం బ్యూనోస్ ఎయిర్స్‌లో ప్రవాసంలోవున్న మిస్టర్ పాజ్ ఎస్టెన్సోరో ఈ వుద్యమానికి నాయకుడని అంటున్నారు.

"వర్కర్స్ రివల్యూషనరీ పార్టీ"ని, కమ్యూనిస్టులను కూడా నిషేధించారు. మరికొందరిని చిలీ దేశానికి ప్రవాసం పంపించే ప్రయత్నాలు జరుగుతున్నవి.

గనుల ప్రాంతంనుంచి విమానాలమీద కాశీ చేయబడిన అధికారులు, ఇంజినీర్ల కుటుంబాలతో రాజధాని నగరం కిటకిటలాడుతున్నది.

మాజీ చైనా ప్రధాని బెదిరింపు

రాజీనామా అంగీకరించకపోతే ఆత్మహత్య చేసుకోడానికి సిద్ధం

కాంటన్, మే 31—

చైనా మాజీ ప్రధాని హోయింగ్-చిన్ రాజీనామా అంగీకరించబడక పూర్వం నాలుగుసార్లు సముద్రంలో దుమికి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడట. యాక్టింగ్ ప్రెసిడెంట్ లీసున్-జెన్ అతడు రాజీనామా యివ్వడాన్ని అంగీకరించననగా పై విధంగా బెదిరించాడనీ, చివరకు దానిని అంగీకరించడం జరిగినదనీ విశ్వసనీయ వర్గాలవారు నేడు బహిరంగ పరిచారు. జనరల్ హో రాజీనామాను అంగీకరించారని ప్రెసిడెంట్ లీ నిన్న పార్లమెంటులో ప్రకటిస్తూ ఈ విషయాన్ని తెల్పాడట.

న్యూజిలాండ్ ఎన్నికలలో లిబరల్ పార్టీ విజయం

సెయింట్‌జాన్స్, మే 31—

కెనడా పదవరాష్ట్రంగా ఏర్పడిన పిమ్మట న్యూ ఫౌండ్‌ల్యాండ్‌లో జరిగిన ప్రథమ ఎన్నికలలో లిబరల్ పార్టీవారు ఏక్కువ మెజారిటీతో విజయం పొందారు. 28 స్థానాలలో 19 స్థానాలు వీరికి లభించాయి.

నాలుగు నియోజక వర్గాలలో ప్రోగ్రెసివ్ కన్సర్వేటివ్ పార్టీవారు గెలుపొందారు. ఒక స్వతంత్రపక్షసభ్యుడు గెలిచారు.

"అమెరికా కలిసిరానందునే పసిఫిక్ సంధి జరగలేదు"

—ఆస్ట్రేలియా ప్రధాని ప్రకటన

కాన్‌బెర్రా, మే 31—

పసిఫిక్ రాజ్యాల ఒడంబడికలో చేరడానికి అమెరికా సంసిద్ధంగా లేనందునే అది సాధ్యపడలేదని ఆస్ట్రేలియన్ ప్రధాని జోసెఫ్ ఛీప్లీ నేడు పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పేర్కొన్నారు.

పార్లమెంటులో ఛీప్లీ ఇంకా క్రింది విధంగా అన్నారు:

"యూరప్ రాజ్యాల సమష్టిలో అమెరికా కన్నుల్పినవుంది. తన విధి నిర్వహణ యూరప్‌లోనే అత్యంత ముఖ్యమైన దని అమెరికా తలపోస్తున్నది.

"అమెరికాకూడా చేరగల పసిఫిక్ రాజ్యాల ఒడంబడిక, పసిఫిక్‌లోని బ్రిటిష్ డొమినియన్‌ల మధ్య ఒడంబడికకంటె వాంఛనీయమైనదని కాదు."

చైనాలో పురోగమనం జరుపుతున్న కమ్యూనిస్టులు పసిఫిక్ సముద్ర ప్రాంతాన్ని కబళించకుండా, డొమినియన్ రాజ్యాలు పరస్పర సైనిక సహాయం చేసుకోగల ఒడంబడికను చేసుకోవడం మంచిదనే సూచనపై ఛీప్లీ పైన పేర్కొన్న విధంగా సమాధాన మిచ్చారు.

ఛీప్లీ ఇంకా క్రిందివిధంగా అన్నారు:

"పసిఫిక్ రాజ్యాల రక్షణకై పథకాన్ని తయారు చెయ్యడానికి ఈ మధ్య జరిగిన కామన్వెల్తు రాజ్యాల సమావేశంలో బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రధాన మంత్రులు యోచించారు. రక్షణ సందర్భంగా శ్రద్ధగల ఇతర పసిఫిక్ రాజ్యాలనుకూడా తమ కూటమిలోకి తీసుకు రావడానికి వీరు యత్నించగలరు.

"పసిఫిక్ ఒడంబడికకై ఏర్పాటులకు ఆస్ట్రేలియన్, బ్రిటిష్, న్యూజీలాండ్ ప్రభుత్వాలు పరామోదించగలవు. పసిఫిక్ రక్షణ సందర్భంగా శ్రద్ధగల హాలెండ్, పోర్చుగల్ మున్నగు దేశాలతో పసిఫిక్ ఒడంబడికను చేసుకోడానికై ఆస్ట్రేలియా సర్వ ప్రయత్నాలు చేసింది."

ఉత్తర సుమత్రాకు డాక్టర్ హటా ప్రయాణం

ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రధాని

న్యూఢిల్లీ, జూన్ 1—

ఇండొనేసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హటా ఈ నెల నాలుగవతేదీన మిత్రరాజ్య సమితి మధ్యవర్తిసంఘంవారి విమానంలో జంకా దీవినుంచి ఉత్తర సుమత్రాలోని కోటారాజుకు వెడతాడని ఇక్కడి ఇండొనేసియన్ ప్రతినిధులద్వారా తెలుస్తున్నది.

డాక్టర్ సోయెక్మన్‌కూడా ఈయనతో వెడతారు.

గత డిసెంబర్ 29 వ తేదీని డచ్‌వారు రిపబ్లికన్ నాయకులందరినీ నిర్బంధించిన పిమ్మట స్వతంత్ర రిపబ్లిక్ ప్రాంతానికి రిపబ్లికన్ వాయకులు వెళ్లడానికి ఇదే మొదలు.

(తొలివార్తలు 4 వ పేజీలో)

సింగపూర్, జూన్ 1—

సింగపూర్ వలంటీర్ దళాన్ని పునరుద్ధరించడానికి వీలుగా సింగపూర్ ప్రభుత్వం ఒక పంచవర్ష ప్రణాళికను సూత్రప్రాయంగా ఆమోదించిందని "స్ట్రెయిట్స్ టైమ్స్" పత్రిక నేడు వ్రాసింది.

ఈ దళంలో 850 మంది సభ్యులు వుంటారు.

ఈ దళ నిర్మాణానికి 25 లక్షల స్ట్రెయిట్ డాలర్లు ఖర్చవుతాయి.

ముస్లిం రాజ్యాలతో పాకిస్తాన్ ఒడంబడికలు

టర్కీ, సిరియాలతోకూడా త్వరలో రాయబారాలు

కరాచీ, మే 31—

మధ్యప్రాచ్యంలోని ముస్లిం రాజ్యాలన్నింటితోను పాకిస్తాన్ స్నేహపూర్వక ఒడంబడికలను చేసుకోగలదని నేటిరాత్రి అధికారపూర్వకంగా తెలిసింది.

యెమెన్‌తో పాకిస్తాన్ ఒడంబడికపై సంతకాలు త్వరలోనే జరుగనున్నవి.

టర్కీ, సిరియా, లెబనాన్‌లలో కొత్తగా నియమించబడిన పాకిస్తాన్ రాయబారులు అధికారాన్ని స్వీకరించిన వెంటనే ఆదేశాలతో ఒడంబడికలకు రాయబారాలు ప్రారంభం కావచ్చు.

ఇటీవల లండన్‌నుంచి తిరిగివస్తూ ఈజిప్ట్, ఇరాక్, ఇరాన్‌లలో ఈ ఒడంబడికలను గురించి పాకిస్తాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ సంభాషణలు జరిపారు. సౌదీ అరేబియాతో కూడా ఈ విషయమై రాయబారాలు ప్రారంభించబడగలవు.

బ్రిటిష్ హొండురాస్

తమకు హక్కుకలదని మెక్సికో వాదం

హవానా, మే 31—

బ్రిటిష్ హొండురాస్‌పై తనకుకూడా హక్కు కలదని నేడు మెక్సికో ప్రకటించింది.

బ్రిటిష్ హొండురాస్‌పై పూర్తిగా తనకు హక్కు కలదని చాలా రోజులనుంచి గ్వాటిమాలా ఆందోళన చేస్తున్నది.

వలసల ప్రాంతాల సమస్యను పరిశీలించడానికై దక్షిణ అమెరికన్ రాజ్యాలతరఫున నియమించబడిన విదారణ సంఘసమావేశంలో మెక్సికో ప్రతినిధి నేడు మాట్లాడుతూ లోగడ యుగటాన్‌లో కొంతకాలంవున్న బ్రిటిష్ హొండురాస్‌లోని భాగాలు పూర్తిగా మెక్సికోలో కలువవలెనని అన్నారు.

గాంధీజీ సమాధికి నాగుబాము ప్రదక్షిణం

న్యూఢిల్లీ, మే 31—

ఇటీవల రాజఘాట్‌లోని గాంధి మహాత్ముని సమాధివద్దకు నల్లటి త్రాచు ఒకటివచ్చి, సమాధిచుట్టూ ప్రదక్షిణంచేసి, కాస్సేపు మెట్లవద్ద నిలబడి వెళ్ళిపోయింది.

సమాధివద్ద ప్రతిరోజూ ప్రార్థనలు చేస్తున్న శ్రీ మనోహరలాల్ తెల్లవారకపూర్వమే అక్కడికి వచ్చేసరికి ఆ పామునుచూచి, అలాగే ఆగిపోయినాడు. సమాధిచుట్టూ ప్రదక్షిణంచేసి, మెట్లవద్ద కాస్సేపు నిలబడ్డం కూడా ఆయన చూశాడు. ఇంతలోనె తెల్లవారే సరికి మరికొందరు సమాధివద్దకురాగా, వారి సవ్వడికి అది తన దారిని వెళ్ళిపోయింది. (యు. పి. ఐ.)

చైనా నూతన ప్రధానమంత్రి నియామకంపై ప్రతిష్టంభన

ప్రెసిడెంట్ లీ సూచనకు పార్లమెంటు నిరాకరణ

కాంటన్, మే 31—

చైనా ఆపద్ధర్మ రాజధానినగరం దిశగా కమ్యూనిస్టు సైన్యాలు నిర్విరామ పురోగమనం జరుపుతూవుండగా నేడు చైనా పార్లమెంటులో నూతన ప్రధాని నియామకంపై హోరాహోరిగా చర్చలు జరిగాయి.

జనరల్ చు చెంగ్‌ను నూతన ప్రధానిగా ప్రెసిడెంట్ లీసుంగ్‌జెన్ నామినేటు చెయ్యగా పార్లమెంటువారు అతడి ప్రతిపాదనను వీటోచేసి, మరొకని పేరును మూడు రోజులలో సూచించవలసినదని కోరారు.

జనరల్ చు చెంగ్ పట్ల అనమ్మతికి ముఖ్యకారణం కోమింటాంగ్‌లోని కుడిపక్షం వారనీ, అతడంటే వారికి ఇష్టంలేదనీ, యాక్టింగ్ ప్రెసిడెంట్ లీ నిచకాకు పరధాని వారి తలంపనీ స్వతంత్రపక్షానికి చెందిన పరిశీలకులు అన్నారు.

మూడు పట్టణాలు కమ్యూనిస్టుల వశం

శాన్ ఫ్రాన్సిస్కో, మే 31—

కాంటన్‌దిశగా హాంకో నుంచి రైలుమార్గం ద్వారా పురోగమిస్తున్న కమ్యూనిస్టుదళాలు హూనాన్‌రాష్ట్రం సరిహద్దులో గల మూడు పట్టణాలను వశపరచుకున్నవని కమ్యూనిస్టు పీపింగ్ రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది.

చైనాప్రభుత్వ ప్రకటనపై బ్రిటిష్ ప్రభుత్వ విమర్శ

లండన్, మే 31—

కమ్యూనిస్టులు తను స్వల్పయి కేంద్రంగా హాంగ్‌కాంగ్‌ను వినియోగించుకోడానికి బ్రిటిష్‌వారు అనుమతిస్తున్నారని నిన్న చైనా ఉపవిదేశాంగమంత్రి కో ఛార్జ్ యే చేసిన ప్రకటనను నేడు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి విమర్శించాడు.

అతడు క్రిందివివరాలు తెలియజేశాడు.

"ఏవిధమైన యుద్ధపరికరాలు హాంగ్‌కాంగ్ ద్వారా వెళ్ళడంలేదు. హాంగ్‌కాంగ్ స్వేచ్ఛా వ్యాపార స్థావరంగానే వుంది. బ్రిటిష్ సామ్రాజ్య దేశాలకు, కమ్యూనిస్టు చైనాకుమధ్య దానిద్వారా వ్యాపారం సాగుతున్నది. కమ్యూనిస్టు చైనాపై బ్లాకేడ్ లేదు."

షాంగ్‌హైతో వాణిజ్యం

షాంగ్‌హై, మే 31—

గతవారం కమ్యూనిస్టులు వశపరచుకున్న ప్రపంచంలో మూడవ పెద్దరేవు షాంగ్‌హైతో తిరిగి వాణిజ్యానికి ఇక్కడి పరిస్థితులు త్వరలోనే సానుకూలపడగలవని ముఖ్యమైన బ్రిటిష్ నౌకా వాణిజ్య సంస్థలు భావిస్తున్నాయి.

డచ్ నౌక మోలెన్ కర్క్ (7651 టన్నులు) హార్బరులో ప్రవేశించడానికి నేడు అనుమతి యివ్వబడింది. కాని, ఇది కొరియానుంచి బయలుదేరి హాంగ్‌కాంగ్ దిశగా చాలా దూరం వెళ్ళిపోయింది కనుక, తిరిగి వెనక్కిరాజాలదు.

పీపింగ్ ఫ్యాక్టరీలు తిరిగి పనిచేస్తున్నవని ప్రకటన

హాంగ్‌కాంగ్, జూన్ 1—

పీపింగ్‌లో గల 3000 ప్రయివేటు ఫ్యాక్టరీలలో అధికభాగం తిరిగి పనిచేస్తున్నవని నేడు కమ్యూనిస్టు రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది. ప్రభుత్వం బ్యాంకీలు, వాణిజ్య సంస్థలు ఇందుకు ఎక్కువగా తోడ్పడినవట.

కరాచీలోని ఆస్ట్రేలియన్ కమీషనర్ సోమవారంనాడు ఆస్ట్రేలియా తరపున మిస్ ఫతీమా జిన్నాకు పుష్పగుచ్ఛం సమర్పించాడు. ఆ సందర్భంలోనే జిన్నా సమాధిపై ఆయన పూలమాల వేశాడు.

హిందీలో టెలిగ్రాములు

చారిత్రాత్మక ఘటన

అలహాబాదు జూన్ 1—

అలహాబాదునుంచి కాశీ, ఆగ్రా, కాన్పూర్ నగరాలకు హిందీభాషలో తంతి వార్తలు పంపడానికి ఏర్పాట్లు చేయబడినవి. నేడు ఇచ్చటినుంచి ప్రప్రథమంగా హిందీ భాషలో వ్రాయబడిన తంతి వార్తలు కాశీ, కాన్పూర్, ఆగ్రా నగరాలకు దేవనాగరిలిపిలో పంపించారు.

అఖిలభారత హిందీ సాహిత్య సమ్మేళనం వారిచే కాశీ, ఆగ్రా నగరాలలోని నాగరిప్రచార సభవారికి హిందీభాషలో పంపిన అభినందన సందేశాలను నేటిపుదయం 9½ గంటలకు అలహాబాదులోని టెలిగ్రాఫ్ ఆఫీసువారు నాగరిలిపిలో పంపించారు

నేటినుండి (1—6—49) ఆరంభము
మద్రాసులో మరొక వసతి గృహము
నియో గోకుల్ మహల్
750, ట్రిప్లికేన్ హైరోడ్
నగరంమధ్య - ఇటు మౌంట్‌రోడ్ గవర్నమెంట్ హౌస్‌కు - అటు చేపాక్ బీచికి అతి చేరువ - అతి విశాలమయిన గదులు.
ప్రొప్రయిటరు: వి. పూర్ణచంద్రరావు.

సరాసరి ఇంగ్లండు నుంచి
ఇప్పుడే వచ్చినవి!
ఉత్తమోత్తమమైన రకం
ఇంగ్లీసు ప్రింటెడ్ ఆర్గండి 51"
ప్రింటెడ్‌లాన్ 36+44"
వోవెన్ చారల పాప్లిన్
సాదా పాప్లిన్
పెట్టీకోలార్ మ్యాటీ
సాదా ఆర్గండీ
(తెలుపు, రంగులలో కూడా) 45"
ఆర్ట్ సిల్కు, క్రేపు, సటిన్, బ్రొకేడ్ వగైరా
సరసమైన ధరలకు
ఒకమారు సందర్శించండి:
రెడ్డి బ్రదర్స్,
హనుమంత్రి మేన్షన్స్.
5/228, గోవిందప్ప నాయక్ స్ట్రీట్,
జార్జిటౌన్, మద్రాసు.

తగ్గింపు ధర

రు. 2-0-0 మాత్రమే

"హిందూదేశము పేదెందు కుందుకు" అను పుస్తకపు ధర తగ్గింపబడినది. రు. 2-8-0 పంపినచో పుస్తకమును Regd-Post ద్వారా పంపెదము. V. P. పద్ధతిలేదు. కొలది ప్రతులు మాత్రమే గలవు.

పొన్నూరు పోస్టు, గుంటూరు జిల్లా. మేనేజర్, సాహిత్య సదనము

గవర్నమెంట్ కాలేజి — కడప
సైన్సు సబ్జక్ట్సు ప్రారంభం

1949 జూన్‌లో కాలేజీ తెరువబడినప్పటినుంచి ఇంటర్మీడియట్ కోర్సు మూడవపార్టులో మాథమాటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీలతో ఫస్ట్‌గ్రూపు కూడా ప్రారంభింపబడగలదని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కడప, 15-5-49. ఘం. యం. గణి, ప్రిన్సిపాల్.

ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్టుమెంట్
మద్రాసు

నోటీసు

మద్రాసు రాష్ట్రంలోని చేమగ్గాలమీద, పవర్ మగ్గాలమీద సిల్కు నేసే సంస్థలవారు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, పోస్టుబాక్సు నెం. 436, మద్రాసు చిరునామాకు 1949 జూన్ 10వ తేదీలోగా క్రింది వివరాలు తెలియజేయాలి:

(1) చేమగ్గాలు, పవర్ మగ్గాల సంఖ్య.
(2) పనివారి సంఖ్య.
(3) నెలవారీ కావలసిన ముడి సిల్కు.
(4) ఉపయోగించుచున్న యంత్ర పరికరాల వివరాలు.

పి. గోవిందమీనన్,
డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్.

మద్రాసు కార్పొరేషన్
నోటీసు

కంట్రాక్టు ఎస్. అండ్ ఎమ్. నెం. 159-4" వ్యాసం గల స్టోన్‌వేర్ పైపులు 20,000 నెం. సప్లయికోసం.

పై కంట్రాక్టుకు, సీలువేసిన టెండర్లను 1949 జూన్ 11 వ తేదీ శనివారం మధ్యాహ్నం మూడు గంటలవరకు కమీషనర్‌గారు రిప్పన్ భవనంలో తీసుకుంటారు. టెండరు ఫారాలను స్పెషల్ ఇంజనీరువద్ద రూపాయి చొప్పున కొనుక్కొని, షరతులవద్దలో పూర్తిచేసి, టెండరు డిపాజిట్ రు. 500/ లను కార్పొరేషన్ ట్రెజరీలో కట్టి ఆ రసీదును జతపరచి, పంపించవలసివుంటుంది.

మద్రాసు, 2 మే 1949 — పి. నరసింహం, కమీషనర్.

కావలెను

కన్‌ఫెక్షనరీ - పిప్పరమెంట్లు - చాక్‌లెట్లు వగైరాలు తయారుచేయు పనివారలు, శివలింగు శేన్‌వాసర్లు కావలెను. అనుభవము కావలయును. జీతము తెలుపుచు దరఖాస్తులు పంపగోరుచున్నాము. HAELLY & Co. Kakinada

హిందీ మధ్యమ గైడ్సు

1 దాస్ ఏకాంకిగైడ్ 0-10-0 2. హిందూస్తానీ శిక్షసీకితాబ్ గైడ్ 0-10-0. పోస్టేజి 0-6-0 అదనం. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో. బుక్ సెల్లర్సుకు మంచి కమిషన్. విద్వాన్ ఎమ్. జి. శీలకర్ణి, (టీచర్), పి. డి. జె హైస్కూలు బిజాపూర్ (ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే)

మిత్రరాజ్య సమితి ఉపసంఘాలు

సభ్యులపేర్ల అక్షరక్రమానుసారంగా నూతనాధ్యక్షుల ఎన్నిక

లేక్ సక్సెస్, జూన్ 1—

మిత్రరాజ్య సమితి సభ్యుల పేర్ల అక్షర క్రమానుసారంగా ఉపసంఘాలకు అధ్యక్షులను ఎన్నుకొనవలసిందని లోగడ జరిగిన నిర్ణయం ప్రకారం నేటినుంచి కొత్త అధ్యక్షులు తమ పదవులను నిర్వహిస్తారు.

నార్వే రాయబారి, ఫ్రాన్సు రాయబారి జీన్ చావెల్ స్థానంలో భద్రతాసంఘాధ్యక్షుడు కాగలడు.

రష్యా సైనికోద్యోగి లెఫ్టినెంట్ జనరల్ ఏ. పి. వాసిలీవ్ స్థానంలో బ్రిటిష్ సైనికోద్యోగి లెఫ్టినెంట్ జనరల్ సర్ రిచర్డ్ ఎచ్ మెక్‌గెరీ మిలిటరీ స్టాఫ్ కమిటీ అధ్యక్షుడవుతాడు.

అర్జెంటీనా ప్రతినిధి డాక్టర్ జోస్ ఆర్స్ స్థానంలో కెనడా ప్రతినిధి జనరల్ ఎ. జి. ఎల్. మెక్‌నాటన్ పరమాణుశక్తి నిర్వహణ సంఘాధ్యక్షుడయాడు.

పత్రికా స్వాతంత్ర్య పరిశీలనకోసం నియమించబడ్డ ఉపసమితికి మిస్టర్ సాల్వడార్ పి లోపెజ్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు.

ఉపసమితి సభ్యులు 12 మంది భారతదేశం పక్షాన దేవదాస్‌గాంధీ ఎన్నుకోబడ్డాడు.

శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం

రాయలసీమ పర్యటన

మద్రాసు జూన్ 1—

ఇండియా ఆహారశాఖ మంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం జూన్ 3 వ తేదీన మద్రాసు వచ్చినప్పుడు రాయలసీమలోకూడా పర్యటన చేస్తారనికూడా తెలుస్తున్నది

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జూన్ 2, గురువారం

"యాత్రికుల పరిశ్రమ"

వ్యయప్రయాసలేమో బహు తక్కువ. ఫలితంమాత్రం చెప్పనలవికానంత. అట్టి ఒక పరిశ్రమ కలదు.

ఈ పరిశ్రమకు లిమిటెడ్ కంపెనీని పెట్ట నవసరంలేదు; షేర్లను జారీ చేయనక్కరలేదు; అండర్ రైటర్స్‌కు బ్రోకరేజి చెల్లించవలసిన పనిలేదు; డైరెక్టర్ల బోర్డు ఎన్నిక, మేనేజింగ్ ఏజెన్సీ నియామకం మొదలైనవాటి బెడదకూడా లేదు.

విదేశాలనుంచి మెషినరీ దిగుమతి ప్రశ్న లేదు. సాఫ్ట్ కరెన్సీ, హార్డ్ కరెన్సీ గొడవలు లేవు. మెకానిక్సు, ఇంజనీయర్సు మొదలైనవారితో నిమిత్తమే లేదు.

ఏ ఒక్కచోటనే కాక, ప్రాంత ప్రాంతంలో దీన్ని నెలకొల్పవచ్చు. ఏ కొందరో కాక, మొత్తం దేశమే దీనినుంచి ప్రయోజనం పొందవచ్చు.

తక్కిన పరిశ్రమ లన్నింటినుంచి ఇంతగా భిన్నమైన దీని పేరు.—"యాత్రికుల పరిశ్రమ."

"యాత్రికుల పరిశ్రమ" అన్నప్పుడు యాత్రికులు ఉత్పత్తి చేయదగు వస్తువులని మా తాత్పర్యం కాదు.

పరిశ్రమను పెక్కు విధాలుగా నిర్వచించవచ్చు. అయితే, పరిశ్రమ ప్రధాన లక్షణం,— సంపత్తిని ఉత్పత్తి చెయ్యడం.

ఏ దేశమైనాసరే తన సరిహద్దులలోకి విశేషంగా విజాతీయ యాత్రికులను ఆకర్షించుకోగలిగితే, దాని సంపత్తి నిస్సందేహంగా పెరుగుతుంది; అయినప్పుడు "యాత్రికుల పరిశ్రమ" అనడం తప్పు కాబోదుగదా?

నిజానికి కొన్ని కొన్ని దేశాలకు యాత్రికుల పరిశ్రమే ఒక ముఖ్య జీవనాధార మనడంలో అత్యుక్తి లేదు. ఉదాహరణకు స్విట్జర్లెండ్, ఇటలీ, గ్రీసు దేశాల జాతీయాదాయంలో మూడవవంతో, నాల్గవవంతో సగం విదేశీయ యాత్రికుల ద్వారా లభిస్తున్నట్టిదే.

ఇక, మధ్య ప్రాచ్య రాజ్యాలు— ముఖ్యంగా సిరియా, లెబనాన్, పాలస్తీనా, ట్రాన్సు జోర్డాన్, సాదీ అరేబియాలు—మక్కా, మదీనా, జెరూసలెం మొదలైన పుణ్యక్షేత్రాలకు ముస్లిం, క్రైస్తవ యాత్రికుల ప్రయాణాలు నిలిచిపోతే గిజగిజ లాడవలసినట్టివే.

యాత్రికులపరిశ్రమ విశేష లాభకరమైనది కాబట్టే, దాదాపు ప్రతి దేశం—చివరికి మెక్సికో, క్యూబా, పనామా మొదలైన చిన్న చిన్న దేశాలుకూడా—దాన్ని ప్రోత్సహించడం విషయమై బహు శ్రద్ధాసక్తులను చూపుతున్నాయి.

ఇక పెద్దపెద్ద రాజ్యాలు ఈ విషయమై చూపించే పట్టుదల ఇంతంత కాదు. తమ దేశాన్ని చూచి పోవలసిందిగా విదేశాలలో ప్రచారం చేయడానికి కెనడియన్ పసిఫిక్ రైల్వే కంపెనీవారు కెనడియన్ ట్రావెల్ బ్యూరో వారితోసరి సాలుకు దాదాపు ఆరకోటి రూపాయలను ఖర్చు పెడుతున్నారు. యునైటెడ్ స్టేట్సు ఈ ప్రచారం నిమిత్తం ఇందుకు పదింతలు ఖర్చు పెడుతున్నదేమో!

మొన్నటి యుద్ధంలో పూర్తిగా చితికిపోయిన తర్వాత యాత్రికుల పరిశ్రమనుమించి తమకు కాగల పెద్ద పరిశ్రమ లేదని బ్రిటన్, ఫ్రాన్సులు తీర్మానించుకున్నట్టే కానవస్తున్నది కూడా. నార్మండీలో (పశ్చిమ దిశనుంచి నాజీ యూరప్‌పై దండయాత్ర ప్రారంభమైన ప్రాంతంలో), ఎందరో అమెరికన్ సైనికుల సమాధులున్నాయి. అందువల్ల నార్మండీని ఒక యాత్రికుల కేంద్రంగా చేసి, అమెరికనులను అక్కడికి ఆకర్షించాలని ఫ్రెంచివారు ఆలోచిస్తున్నారు.

"ఇది షాసరే పుట్టిన చోటు; అది షేక్స్పియర్ మెట్టిన నేల; అటు ఆ వైపున అవి షెల్లీ, కీట్సుల స్మారక చిహ్నాలు" అని చెప్పడం ద్వారా ప్రధానంగా అమెరికనులను, తక్కిన విదేశీయులను ఆకర్షించగలిగితే, తనకు హీనపక్షం సాలుకు నూటయాభై కోట్లరూపాయల ఆదాయం రాగలదని బ్రిటన్ అంచనా వేసుకొంటున్నది. ఈ కొత్త సంపాదన కోసం బ్రిటిష్ ప్రభుత్వం గ్రాంటు లిచ్చి, "టూరిస్ట్ అండ్ హాలిడే బ్యూరో" అనే సంస్థను సంస్థాపింపచేసింది. యాత్రికులను ఆకర్షించే అన్యసంస్థలకు సర్వవిధాల సహాయం చేస్తున్నది కూడా.

యాత్రికుల పరిశ్రమ ద్వారా ఎక్కువ లాభం,— రైల్వేలు, ఓడలు, బస్సులు, టాక్సీలు వగైరాల కంపెనీలకు, ఆ తర్వాత లాభం పొందేవారు హోటల్సువారు. అటు పిమ్మట ప్రయోజనం పొందేవారు చూడవలసినవాటి నన్నింటిని చూపించే గైడ్సు. వీరు ప్రత్యక్షంగా లాభం పొందేవారైతే పరోక్షంగా దాన్ని పొందగలవారిసంఖ్య అశేషం. యాత్రికుల పరిశ్రమ ముద్రణాలయాలకు పని కల్పిస్తుంది; వర్తక వ్యాపారాభివృద్ధికి దోహదమిస్తుంది; పనిలేనివారి కెందరికో పరిపరివిధాల పని కల్పిస్తుంది. ఒక్కమాటలో, జాతీయసంపత్తిని పెంపొందిస్తుంది. ఈ పరిశ్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి, దీని విషయమై ఇండియా ప్రభుత్వంవారేమీ, రైల్వేల మంత్రివర్గంవారేమి కొంత శ్రద్ధవహించడం ముదావహం.

మలయాలో ప్రభుత్వపు భూములు

చైనీయులనుంచి తిరిగి స్వాధీనం చేసుకొనడానికి యత్నం

సింగపూర్, జూన్ 1—

ప్రభుత్వానికిగాని, ఇతరులకుగాని చెందిన భూములను వశపరచుకొని అక్కడనుంచి కదలని వారిని బయటికి నెట్టివేసే అధికారాన్ని ప్రభుత్వానికి ఇచ్చే ఒక కొత్త ఆర్డినెన్సుకు మలయా ప్రభుత్వం నేడు అమలు జరిపిందని సింగపూర్‌లోని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాసున్నాడు.

జపాన్ ఆక్రమణ కాలంలోను, ఆ తర్వాత మలయాకు వలసవచ్చిన చైనీయులు సుమారు 3,00,000 మంది ఈ భూములను ఆక్రమించుకొని, వ్యవసాయం చేసుకొంటున్నారు. వీరినుంచి ఈ భూములను తిరిగి వశపరచుకొని, వీరికోసం ప్రత్యేకంగా కేటాయించిన భూములను ప్రభుత్వం ఇస్తుంది.

బావోడైపట్ల మోయిసే తెగ ప్రజల విశ్వాసం

సైగాన్, మే 31—

దక్షిణ ఇండో చైనా పర్వత ప్రాంతంలోని మోయిసే తెగకు చెందిన సుమారు 10 లక్షల మంది ప్రజల ప్రతినిధులు మాజీ అన్నాం చక్రవర్తి బావోడైపట్ల విశ్వాసం ప్రకటిస్తూ ప్రమాణ స్వీకారం చేశారని తెలుస్తున్నది.

ఈ ప్రమాణ స్వీకరణ కార్యకలాపం సైగాన్‌కు వాయువ్యంగా 180 మైళ్ళ దూరంలోని మోయిస్ తెగవారి ప్రధాన కార్యాలయంలో జరిగింది.

వీరు వియత్‌నమీస్ జాతీయులు కానప్పటికీ శతాబ్దాల తరబడిని అన్నాం చక్రవర్తులయెడల రాజభక్తివిశ్వాసాలు కలిగి వుంటున్నారు. ఇండో-చైనాలో యుద్ధం ప్రజ్వలించినపుడు వీరు ఫ్రెంచి వారి పాలనలోకి వచ్చారు.

బెంగుళూరు, జూన్ 1—

మైసూర ప్రజాసంఘలిపార్టి అధ్యక్షుడు శ్రీ ఎస్. లింగప్ప నేడు మైసూరు అసెంబ్లీలో ప్రతిపాదించిన ఒక సవరణను అధ్యక్షుడు శ్రీ వెంకటప్ప త్రోసివేసినందుకు నిరసనగా ఆపార్టీ సభ్యులు 25 మంది అసెంబ్లీనుంచి ఐదు నిమిషాలసేపు గైరహాజరు అయ్యారు.

మైసూర్ అసెంబ్లీ సభ్యుల సంఖ్య 310.

1వ పేజి తరువాయి

రాజ్యాంగపరిషత్తు చర్చలు

అధికారాలు వుండాలని అభిప్రాయపడుతున్నాం. రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వానికిలోబడి వ్యవహరించాలి. దీనికిగాను గవర్నర్లకు కొన్ని అధికారాలు రిజర్వులో వుంచాలి. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రప్రభుత్వాలు కేంద్రానికి లోబడి వ్యవహరిస్తున్నవా లేదా అనేసమస్యపై వాటి అవసరం ఏర్పడుతున్నది."

పిమ్మట జరిగిన వోటింగ్‌లో శ్రీ కామత్ ప్రొఫెసర్ షా సవరణలు త్రోసివేయబడినవి. 143 వ క్లాజు యథాతథంగా ఆమోదింపబడింది.

మంత్రుల నియామకం

తరువాత రాష్ట్రాల మంత్రుల నియామకానికి సంబంధించిన 144 వ క్లాజును డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదిస్తూ, కొన్ని సవరణలను ప్రతిపాదించాడు. ఆ సవరణల ప్రకారం ఈ క్లాజు స్వరూపం యిలా వుంటుంది:—

"ప్రధాన మంత్రిని గవర్నరు నియమిస్తాడు. ప్రధాని సలహాప్రకారం, మిగతా మంత్రులను గవర్నరే నియమిస్తాడు. గవర్నర్ యిష్టం వున్నంతకాలం మంత్రులు అధికారంలో వుంటారు."

"బీహార్, సి. పి. బేరార్, ఒరిస్సా రాష్ట్రాలలో కొండజాతుల సముద్ధరణకు ప్రత్యేకంగా ఒకమంత్రి వుంటాడు. ఈయనే షెడ్యూల్డు తరగతులు, వెనకబడ్డ జాతుల సముద్ధరణ సమస్యలనుకూడా నిర్వహిస్తాడు.

మంత్రివర్గం యావత్తూ సమిష్టిగా రాష్ట్ర అసెంబ్లీకి బాధ్యతవహించి వ్యవహరించింది. మంత్రిగా నియమింపబడినవ్యక్తి ఆరునెలలు గడిచేలోగా రాష్ట్రశాసనసభ సభ్యుడు గానిపక్షంలో ఆకాల పరిమితి అనంతరం, మంత్రిగా వుండటానికి వీలు లేదు.

"తన మంత్రుల నియామకంలోనూ రాజ్యాంగం రీత్యా నిర్వహించవలసిన ఇంతర బాధ్యతల విషయంలోనూ, రాజ్యాంగం 8వ నాల్గవ షెడ్యూలులో వివరింపబడిన సూచనల ప్రకారం గవర్నరు వ్యవహరిస్తాడు: అయితే గవర్నరు చేసినపని, రాజ్యాంగంలోని సూచనలకు విరుద్ధంగా వున్నదని ప్రశ్నించడానికి వీలు లేదు."

"మంత్రుల వేతనాలు, అలవెన్సులు రాష్ట్ర శాసనసభ సమయానుకూలంగా నిర్ణయిస్తుంది."

ఈ క్లాజుకు మిస్టర్ మహ్మద్ తహీర్ (బీహారు) ఒక సవరణ ప్రతిపాదిస్తూ రాష్ట్ర అసెంబ్లీ అభిమానాన్ని కోల్పోనంతవరకు మంత్రులు వుంటారు అని సవరించాలని అన్నారు. రాష్ట్రశాసన సభ అభిమానాన్ని కోల్పోయినా గవర్నరు అభిమానాన్ని కోల్పోనంతవరకు మంత్రులు అధికారంలో వుండటం వలన కొన్ని చిక్కులు రాగలవని అన్నారు.

మిస్టర్ మహ్మద్‌యిస్మాయిల్ మరొక సవరణ ప్రతిపాదిస్తూ ఇదేసవరణను ప్రతిపాదించాడు. ఆ సెంబ్లీ అభిమానం కోల్పోనంతవరకు అని స్పష్టంగా వుండాలని చెప్పారు.

ఒక వ్యక్తి మంత్రిగా నియమింపబడటానికి ముందు రాష్ట్ర శాసన సభాసభ్యుడు అయివుండాలనికూడా మిస్టర్ తహీర్ మరొక సవరణ ప్రతిపాదించాడు.

"మంత్రిగా నియమింపబడిన వ్యక్తి ఆరు నెలలలో అసెంబ్లీ సభ్యుడు కావాలి" అన్న వాక్యంలో "రాష్ట్ర శాసన సభా సభ్యుడు" కావాలి అన్న సవరణ ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా ప్రతిపాదించాడు. అసెంబ్లీ సభ్యుడు కాలేనివ్యక్తి కౌన్సిల్ సభ్యుడుగా నామినేట్ కాబడగల ప్రమాదం వున్నదనికూడా హెచ్చరిక చేశారు.

మంత్రిగా నియమింపబడిన ప్రతివ్యక్తి ప్రధాన మంత్రితోసహా అధికార స్వీకారానికి ముందు తన వర్తక వ్యాపారాలు, ఆస్తిపాస్తులు, కంపెనీలలో షేరు వగైరాలను గురించి పూర్తి ప్రకటన చేయాలని అదనపు క్లాజుద్వారా పేర్కొనాలని శ్రీ కామత్ ఒక సవరణ ప్రతిపాదించాడు.

శ్రీ కామత్ సవరణ మరింత విపులంగా వుండటానికిగాను ప్రొఫెసర్ కె. టి. షా మరొక సవరణ ప్రతిపాదిస్తూ, మంత్రిగా వున్నంతకాలం ఆ మంత్రికి సంబంధించిన యావదాస్తులు రిజర్వు బ్యాంకిలో భద్రపరచాలని సూచించాడు.

కొండజాతులు, ఆదివాసులకు ప్రత్యేకంగా మంత్రులు నియమింపబడే రాష్ట్రాలలో బొంబాయిని కూడా చేర్చాలని శ్రీ జయపాల్‌సింగ్ ఒక సవరణ ప్రతిపాదించాడు.

పిమ్మట దీనిపై జరిగిన చర్చలో పండిత్ కుంజ్రూ మాట్లాడుతూ శ్రీ కామత్, ప్రొఫెసర్ షాల సవరణలను అదనపు క్లాజుగా రాజ్యాంగంలో సమోదుచేయాలని సూచించాడు. బొంబాయి రాష్ట్రంలో కొండజాతులకు ప్రత్యేకంగా మంత్రి వుండాలని చెప్పారు.

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ మాట్లాడుతూ, గవర్నరు యిష్టం వున్నంతకాలం మంత్రులు అధికారంలో వుండాలనడానికి తన అత్యంత అంగీకారం తెలియజేశారు. అసెంబ్లీలోని మెజారిటీ పార్టీ నాయకుడు అధికారంలో వుండటానికి అవకాశం కలగజేయాలని అన్నారు. వెనకబడ్డ జాతులవారికి ప్రత్యేకమంత్రి వుండాలనడానికి కూడా తన వ్యతిరేకాన్ని సూచించాడు.

శ్రీ ఎ. వి. ఠక్కర్ మాట్లాడుతూ, బొంబాయి రాష్ట్రంలో వెనకబడ్డ జాతుల అభివృద్ధికి చక్కని అవకాశాలు కలగజేయబడినవి. తనక వారికి ప్రత్యేకంగా బొంబాయిలో మంత్రి వుండాలన్న శ్రీ జయపాల్‌సింగ్ సవరణను వ్యతిరేకించాడు.

గవర్నర్ల అభిమానం కోల్పోనంతవరకు మంత్రులు అధికారంలో వుంటారనే వాక్యాన్ని మినహాయించాలని మిస్టర్ పటకాసకర్ చెప్పారు. శ్రీకృష్ణచంద్రశర్మ మాట్లాడుతూ కొన్ని రాష్ట్రాలలో కొండజాతుల వారికి ప్రత్యేక మంత్రి వుండాలనే వాక్యం చేర్చవలసిన అవసరంలేదని అన్నాడు.

మిస్టర్ ఆర్. కె. సిద్వా మాట్లాడుతూ అసెంబ్లీ సభ్యుడుకాని వ్యక్తిని మంత్రిగా నియమించి, ఆరునెలలో అవ్యక్తి శాసనసభ్యుడు కావాలని

ఫ్రెంచి-ఇండియా ప్లెబిసైట్ నిర్వహణ

పరిశీలకులను పంపడానికి అంతర్జాతీయ న్యాయస్థానం సమ్మతి

లేక్‌సక్సెస్, మే 31—

ఫ్రెంచి ఇండియాలో జరుగనున్న ప్లెబిసైట్‌ను పరిశీలించే నిమిత్తం ఆరుగురు పరిశీలకులను, ఆరుగురు సలహాదారులను పంపడానికి అంతర్జాతీయ న్యాయస్థానం అంగీకరించింది.

ప్లెబిసైట్ నిష్పక్షపాతంగా జరపడానికి తన పరిశీలకులను పంపవలసిందని ఫ్రెంచి విదేశాంగ శాఖ అంతర్జాతీయ న్యాయస్థానాన్ని అభ్యర్థించిందని దాని ఉపాధ్యక్షుడు మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీకి ఒక ఉత్తరంద్వారా తెలియజేశాడు.

అంతర్జాతీయ న్యాయస్థానం ఫ్రెంచి ప్రభుత్వం అభ్యర్థనను అంగీకరించిందని, ప్లెబిసైట్ నిర్వహణానుభవం కలవారిని ఎన్నుకుంటుందని ఆ లేఖలో కలదు.

అంతర్జాతీయ న్యాయస్థానాన్ని పైవిధంగా అభ్యర్థించనున్నట్టు ఫ్రెంచి ప్రభుత్వం ఢిల్లీలో వున్న తన రాయబారి ద్వారా ఇండియా ప్రభుత్వానికి తెలియజేసిందట.

ఇండియా ప్రభుత్వం ఫ్రెంచి ఇండియా ప్రభుత్వంతో చేసుకున్న సుంకాల ఒడంబడికను రద్దు చేసుకున్నదని, దీనిని ఫ్రెంచిండియా ప్రజలలో ఆర్థిక దిగ్బంధంగా భావిస్తున్నారని ఈ ఉత్తరంవల్ల నిష్పక్షపాతంగా ప్లెబిసైట్ జరిగే అవకాశం పోగలదని ఆ లేఖ తెలుపుతున్నది

ఫ్రెంచిండియా రెండురోజుల్లో పరిశీలకుల పేర్లు రేపు ప్రకటించబడగలవని హేగ్ వార్తలు తెలుపుతున్నవి. పరిశీలకులలో కొందరు అప్పుడె ఇండియాకు బయలుదేరారని కూడా ఆ వార్తలు తెలుపుతున్నవి.

ఇండియాతో స్నేహమే తన లక్ష్యమట

ఫ్రెంచిండియా గవర్నర్ ప్రసంగం

పుదుచ్చేరి, జూన్ 1—

ఫ్రెంచిండియా గవర్నర్ జీన్ ఛార్లి బాంబెన్ నిన్న సాయంకాలం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇండియా - ఫ్రెంచిఇండియాల స్నేహ సద్భావాలు చెక్కుచెదరలేదని, వాటిని మరింత దృఢతరం చేయడమే తన ఆశయమని అన్నాడు.

తను త్వరలో చంద్రనగర్ వెళ్ళనున్నానని, అక్కడినుంచి ఢిల్లీకి వెళ్ళి ఫ్రెంచి రాయబారి ముష్యూర్ డేనియల్ లెవీతో సంభాషిస్తానని, ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూతోను, తక్కిన మంత్రులు, అధికారులతోను సంప్రదిస్తానని అన్నాడు. ముష్యూర్ బాంబెన్ ఇంకా క్రింది విధంగా అన్నాడు:—

"ఇండియా ప్రభుత్వంతో సముద్రపు సుంకాలను విధించే విషయమై సంప్రదింపులు జరుగుతున్నవి. గత ఏప్రిల్ 30 నుంచి సుంకాల ఒడంబడిక రద్దు చేయబడింది.

"ఇక ప్లెబిసైట్ విషయమై నిష్పక్షపాత విధానం అమలు జరపడానికి ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. దీని ఫలితంగా కొందరు పరిశీలకులను పంపవలసిందని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. ఈ ప్రతిపాదనకు ఇండియా ప్రభుత్వం అంగీకరిస్తుందో లేదో చెప్పలేను."

పరిస్థితి పరిణామాన్ని ఎప్పటికప్పటికి పత్రికలవారికి తెలియజేస్తుంటానని ఆయన హామీ యిచ్చాడు.

తూర్పు పంజాబులో సోషలిస్టుల అరెస్టు

అంబాలా, జూన్ 1—

హిస్సార్ జిల్లా ఢింగ్ సారా గ్రామంలో తూర్పు పంజాబు శాంతిరక్షణచట్టం 14 వ సెక్షన్ క్రింద అమలుజరిపిన నిషేధాజ్ఞను వుల్లంఘించినందుకుగాను సోషలిస్టుపార్టీకి చెందిన 5 గురు కిసాన్ సత్యాగ్రహులు అరెస్టు అయ్యారని సోషలిస్టుపార్టీ తూర్పుపంజాబుశాఖ తెలియజేసింది వీరు కాక జిల్లా కిసాన్ పంచాయత్ అధ్యక్ష కార్యదర్శులతో కలిసి మరినలుగురు సోషలిస్టులను కూడా జిల్లా పోలీసు సూపరింటెండెంటు అరెస్టు చేశారు.

కాసించాలనడాన్ని తీవ్రంగా విమర్శించాడు.

శ్రీ రోహిణీకుమార చౌధురి మాట్లాడుతూ కొండజాతుల, నిమ్నజాతుల సముద్ధరణకు ప్రత్యేక మంత్రి వుండాలనడంవలన, తనుకే ఆ మంత్రిపదవి కావాలని వారు కోరడం జరుగవచ్చునని హెచ్చరిక చేశారు.

పిమ్మట డాక్టర్ అంబేడ్కర్ చర్చకు సమాధానం చెబుతూ పార్లమెంటరీ ప్రభుత్వం నెలకొల్పబడిన ప్రతి దేశంయొక్క రాజ్యాంగంలోనూ, మంత్రివర్గం గవర్నరు యిష్టం వున్నంతకాలం అధికారంలో వుంటుందని పేర్కొనబడి వున్నదని, అంటే మెజారిటీపార్టీవారే అధికారంలో వుంటారని దానిఅర్థంఅని, అసలు క్లాజులు దానిని స్పష్టపరచక పోవడానికి కారణం అదేనని అన్నాడు.

శ్రీ సక్సేనా సవరణను వ్యతిరేకిస్తూ ప్రధాన మంత్రి అసెంబ్లీనుంచి మాత్రమేగాకుండా కౌన్సిలునుంచికూడా మంత్రులను నియమించడానికి అధికారాన్ని కలిగివుంటాడని చెప్పారు.

కొండజాతుల సముద్ధరణకు, కొన్నిరాష్ట్రాలలో మాత్రమే ప్రత్యేకంగా మంత్రులు నియమింపబడాలని పేర్కొనడానికి కారణం మైనారిటీల ఉపసంఘంవారి నివేదిక అని అన్నాడు. బొంబాయి రాష్ట్రంలో కూడా దీనికి ఒక మంత్రి నియామకం జరగాలని శ్రీ జయపాల్‌సింగ్ ప్రతిపాదించిన సవరణను కూడా నిరాకరించాడు.

తరువాత జరిగిన వోటింగ్‌లో సవరణలన్నీ వీగిపోయినవి. డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణల ప్రకారం 144 వ క్లాజు ఆమోదింపబడింది.

ఇండియాలో ఎగుమతి వ్యాపారాభివృద్ధి

సేల్సుటాక్సు రద్దుచేసి, కార్మికుల వేతనాలు తగ్గించాలట

న్యూఢిల్లీ, మే 31—

ఇండియా ఎగుమతి వ్యాపారం అభివృద్ధి కావడానికి గాను భారతీయ వాణిజ్య మండలుల ఫెడరేషన్ నియమించిన కమిటీ అయిదు సూచనలు చేసింది. ఈ సూచనలను రేపు ఎగుమతుల సలహాసంఘం పరిశీలిస్తుంది.

కార్మికుల వేతనాలు, బోనసులు మున్నగు విషయాలలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం వల్ల సరుకుల ధరలు హెచ్చుతున్నందున వెంటనే కార్మికుల వేతనాలు తగ్గిస్తూ ప్రభుత్వం తన విధానం మార్చుకోవాలని వాణిజ్యమండలి సమర్పించిన నివేదికలో పేర్కొనబడినది.

ఉత్పత్తి పెంచడానికిగాను ప్రతి కార్మికుడు చేయవలసినపని నిర్ణయించే విధానం (రేషనలైజేషన్) అమలు పర్చాలని సూచించారు.

ఎగుమతులకోసం తయారుచేసే సరుకుల నిమిత్తం మనం దిగుమతి చేసుకుంటున్న ముడి సరుకులపై రాష్ట్రప్రభుత్వాలు విధిస్తున్న సేల్సు టాక్సు, సెస్సులు, ఆక్ట్రాయి పన్నులవల్ల కూడా ధరలు హెచ్చుతున్నందున ఇట్టి దిగుమతులు తగ్గించడానికి ప్రయత్నించాలని, ఎగుమతి కాబడే అన్ని సరుకులపైనా సేల్సుటాక్సు రద్దుచేయాలని కోరారు.

ముడిసరుకులను ఎగుమతిచేసి, తయారు సరుకులు దిగుమతి చేసుకొనడానికివీలుగా మన రైల్వే రేట్లు నిర్ణయింపబడి వున్నందున ఈ విధానం వెంటనే మార్చి, మనమే తయారు సరకులను ఎగుమతిచేసి, ముడిసరుకులు దిగుమతి చేసుకొనడానికి వీలుగా రేట్లను సవరించాలని నివేదికలో పేర్కొన్నారు.

వాణిజ్యమండలి నివేదికలో యింకా క్రింది విషయాలు వున్నాయి.

దిగుమతులపై కంట్రోలు సడలించిన, ఫలితంగాను, ఎగుమతులు పెంచలేక పోయినందువల్లను 1948 జూలై మొదలు — 49 ఏప్రిల్ వరకుగల కాలంలో 153 కోట్ల రూపాయలు విదేశాలకు చెల్లించవలసివచ్చింది. ఇదేకాలంలో రిజర్వుబ్యాంకులోని విదేశ నిల్వలు 636.48 కోట్లు తగ్గిపోయినవి విదేశాల పోటీ ఎక్కువగా వున్నందున ప్రస్తుతం ఎగుమతులమీద కంట్రోలు పెట్టకూడదు. ఇండియా పాకిస్థాన్‌ల మధ్య గల ఎగుమతి కంట్రోలు విధించడాలను సులభతరం చెయ్యాలి.

పంచదార ఎగుమతులు అభివృద్ధి చేయడానికిగాను యు. పి., బీహారు ప్రభుత్వాలు వసూలు చేస్తున్న పన్నులు కనీసం కొంతకాలం వరకు సడలించి వుంచాలి. పూర్తిగా పరిశుద్ధంచేయబడి పంచదారను తక్కువధరకు బ్రిటన్‌కు ఎగుమతి చేసే విషయంకూడా ఆలోచించాలి.

కొత్తరకపు పెట్రోలు

ఒక ఆస్ట్రేలియన్ చే కనిపెట్టబడిన విధం

విక్టోరియా, జూన్ 1—

విక్టోరియాలో కృత్రిమదంతాలు తయారుచేసే ఒక ఆస్ట్రేలియన్ అనుకోకుండా మోటారు కారు నడపడానికి పెట్రోలుకు బదులుగా పనికివచ్చే కొత్తరకపు ద్రావకపదార్థం కనిపెట్టాడు.

చిగుళ్ళకు ఏమాత్రం హానికలిగించని మృదువుగా వుండే కృత్రిమదంతాలను తయారు చేసే తలంపుతో అతడు కొన్ని కషాయనిక వస్తువులను సమ్మిశ్రంచేస్తుండగా ఒక బొట్టు దింది దగ్గరవున్న గిన్నెలో పడింది. అది స్పిరిట్ వాసనవేసే సరికి అతడు దానిని ఎక్కువగా తీసి మోటారుకారు నడపడానికి వాడి చూచాడు. చక్కగా పనిచేసింది.

ఈ కొత్త ఆవిష్కారంపట్ల అమెరికాలో వర్తకులు చాలా ఆసక్తి చూపుతున్నారు. ఒక అమెరికన్ సిండికేటుకు ఈ కొత్తరకపు పెట్రోలును తయారుచేసే హక్కులు అమ్మడానికి ఆ స్ట్రేలియన్ రాయబారాలు కొనసాగిస్తున్నాడు.

జపాను ఎగుమతి వ్యాపారం

పాత కొతాదార్లతో తిరిగి సంబంధాలు

కలకత్తా, మే 31—

ఆసియాలో, ముఖ్యంగా ఆగ్నేయాసియా దేశాలని తమ పాత కొతాదార్లతో సంబంధాలు పునరుద్ధరించి ఎగుమతి వ్యాపారం అభివృద్ధి చేసుకోడానికి జపాను ప్రయత్నిస్తున్నదని అంతర్జాతీయ కార్మికసంస్థ సభలకు జపాను ప్రతినిధిగా వెళుతున్న మిస్టర్ టారోమట్సూసా నేడు కలకత్తాలో పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఇండియాలో పాతవ్యాపార సంబంధాలను తిరిగి ఏర్పరచుకోవాలనికూడా జపాను ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. గడచిన ఆరుమాసాలలోను ఇండియా, జపానులమధ్య ఎక్కువ వ్యాపారం జరిగిందని పేర్కొన్నారు.

ఈ సంవత్సరం 500 మిలియన డాలర్ల సరుకులు ఎగుమతి చేయడానికి జపాను పూనుకున్నదని, ఇందులో నూటికి 60 వంతులు వస్త్రాలకు సంబంధించి వుంటుందని ఆయన వివరించారు. ఎగుమతులు ఎక్కువ చేయడానికి గాను జపాను తన అవసరాలను చాలావరకు తగ్గించుకుంటున్నదని అన్నారు.

మద్రాసు, జూన్ 1—

కురుంబరనాడ్ తాలూకాకు (ఉత్తర మలబార్) చెందిన 47 మందిని జామీనుపై విడుదల చెయ్యవలసిందిగా కోరుతూ మద్రాసు హైకోర్టుకు పెట్టుకొన్న పిటీషన్‌ను మిస్టర్ జస్టిస్ పి. గోవింద మీనన్ నేడు కొట్టివేశాడు. చట్టవిరుద్ధంగా సమావేశమై దొమ్మీ సాగించిన నేరానికి ఉత్తర మలబార్ సెషన్సుజడ్జి కోర్టులో వీరిపై విచారణ జరుగవలసి వున్నదట

వీరందరు కమ్యూనిస్టులని తెలుస్తున్నది.

ఒరిస్సా సంస్థానాధీశుల స్వంత ఆస్తిసమస్య

పూరీలో శ్రీ వి. పి. మీనన్ చర్చలు

పూరీ, మే 31—

ఒరిస్సా సంస్థానాధీశుల స్వంత ఆస్తిపాస్తుల పరిష్కారం కోసం ఇక్కడికి వచ్చిన సంస్థానాల శాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నేడు కూడా తన చర్చలు కొనసాగించారు రేపు కూడా ఈ చర్చలు జరగగలవని తెలుస్తున్నది.

ఒరిస్సా సంస్థానాల సలహాదారు శ్రీ డి. ఎ. రేగే, సంస్థానశాఖ సంయుక్త కార్యదర్శి మిస్టర్ ఎన్. ఎం. బుచ్ నేటి చర్చలలో పాల్గొన్నారు.

నేటిపుదయం "సర్క్యూట్ హౌస్"లో ఒరిస్సా సంస్థానాధీశులను సమావేశపరచి, వారితో సమిష్టిగా చర్చలు జరిపారు. పిదప వారితో వ్యష్టిగా సంభాషించారు. ఒరిస్సా ప్రధాని శ్రీహరికృష్ణ మెహతాబ్‌తో సంప్రతించినట్టుకూడా తెలుస్తున్నది.

చర్చలు సక్రమంగా సాగుతున్నవని రేపు సాయంకాలానికి పూర్తికాగలవని శ్రీ మీనన్ అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూలో అన్నారు.

శ్రీ మీనన్ రేపు ఉదయం కోణార్క దేవాలయాన్ని దర్శిస్తాడు. జూన్ 2 వ తేదీన ఢిల్లీకి బయలుదేరుతాడు.

గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలు

త్వరలో జరపాలని ప్రభుత్వం ఉత్తరువు

మద్రాసు జూన్ 1—

గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలను త్వరలో జరపాలని మద్రాసుప్రభుత్వం ఉత్తరువు చేసింది.

భీమవరం మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలు

మద్రాసు, జూన్

పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం క్రింది తేదీలను నిర్ణయించింది.

నామినేషనులను స్వీకరించడానికి గడువు జూన్ 13. అప్పీళ్ళకుతేది పత్రంలో నామినేషన్ల పట్టిక ప్రచురణ తేదీ జూన్ 12 (అప్పీళ్ళపత్రంలో). దాని ప్రచురణ తేదీ జూన్ 17; పోలింగ్ జూలై 7; వోట్ల లెక్కింపు జూలై 8.

కాటూరు హత్య వివరాలు

(సొంత విలేఖరి)

మచిలీపట్నం, జూన్

గన్నవరం తాలూకా కాటూరులో నిన్న జరిగిన కమ్యూనిస్టుల హత్యకు సంబంధించిన క్రింది వివరాలు తెలిసినవి. కాటూరు బందరుకు 18 మైళ్ళ, వుయ్యూరుకు నాలుగు మైళ్ళ దూరాన వున్నది. నిన్న వుదయమే కాటూరు నుంచి చుట్టుపక్కల గ్రామాలనుంచి 50 మంది కమ్యూనిస్టులు వచ్చి బండ్లగా కాటూరు గ్రామంలోని పలు ప్రదేశాలలో నిలిచారు. గ్రామంలో ప్రముఖుల యిండ్లవద్ద కాపలా వేశారు. వీరిలో ఇద్దరు బరిసెలతోను, ఒకరు రివాల్వరుతోను. కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పోలీసులకు సహాయాలు అందచేస్తూ హోంగార్డుగా పనిచేస్తున్న నార్ల రామలింగయ్య తన ఇంటివెనక దొడ్డిమంచంమీద నిద్రపోతుండగా అతనిపై చేశారు. రామలింగయ్య పిరమీద ఒక బరిసె పోటు కడుపులో ఒక రివాల్వరు గుండుదెబ్బ తగిలాయి. ఈదురంతం తర్వాత పారిపోతున్న దుండగులలో ఒకరిని గ్రామస్థులు తరిమిపట్టుకున్నారు. పట్టుబడిన వానిని వేరే గ్రామమని తెలుస్తున్నది. రామలింగయ్యను వుయ్యూరు ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా దారిలో తిరిగి స్పృహ రాకుండానే మరణించాడు.

జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంటు హోంగార్డ్సు కమాండర్ ఆర్. అలగప్పన్ పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నంగారు నిన్ననే కాటూరు వెళ్ళి హత్యాప్రదేశాన్ని చూచారు.

ఈ దాడిలో పాల్గొన్న సుమారు 50 మంది దుండగులను గ్రామస్థులు తమయిండ్లనుంచి గుర్తుపట్టారని తెలుస్తున్నది. కాటూరుగ్రామానికి చెందిన పరారీలోవున్న ఒక ప్రముఖ కమ్యూనిస్టును కూడా పోలీసులు అరెస్టుచేశారు. చాలా పోలీసు దళాలు దుండగులకోసం చుట్టుప్రక్కల ప్రాంతాలను గాలిస్తున్నాయి.

పేదసాదలకు వసతి గృహాలు

మునిసిపల్ కౌన్సిల్సుకు ప్రభుత్వం సూచన

మద్రాసు, మే 31—

టౌన్‌ప్లానింగ్ ప్రణాళికలను అమలుపెట్టినప్పుడు పేదసాదలకు వసతి గృహాలు నిర్మించేనిమిత్తం కొన్ని ప్రాంతాలను విడిగా ప్రత్యేకించాలని రాష్ట్ర గృహనిర్మాణ సలహాసంఘం చేసిన సూచనను మద్రాసు కార్పొరేషన్‌కు అన్ని మునిసిపల్ కౌన్సిల్సుకు ప్రభుత్వం సిఫారసు చేసింది

మనుబోలు, జూన్ 1—

ఇదివరలో రాష్ట్రసోషలిస్టుపార్టీ అధ్యక్షుడుగా వున్న వల్లెపాడులో జరుగగలదని ప్రకటించబడ్డ వేంగి రాజకీయ పాఠశాల మనుబోలు రైల్వే స్టేషన్ ప్రక్కనున్న సత్రంలో నేడు ప్రారంభించబడింది.

చిత్తూరు జిల్లాబోర్డు

ఈ బోర్డు యాజమాన్యానగల సెకండరీ ఎలిమెంటరీ స్కూల్సులో క్రింది పేర్కొనబడిన పదవులకు క్రింద వివరించబడిన దరఖాస్తు ఫారం మూపంలో వలయువారు 15-6-1949 తేదీలోగా అప్లికేషనులు పంపుకోవచ్చు.—

1. సెకండరీ స్కూల్సు:

	జీతం స్కేలు
ఎ. ఎల్. టి., బి. యి. డి., లేక బి. టి.	రు. 75-5-145
బి. పి టి లు (హైయ్యర్ గ్రేడ్)	రు. 50-2-70-2 1/2-85
సి. సెకండరీగ్రేడ్ (తమిళంలో ట్రెయిన్డ్)	రు. 45-2-85
డి. పండితులు (తమిళం అండ్ తెలుగు) సీనియర్	రు. 75-5-145
జూనియర్	రు. 45-2-85

ii. ఎలిమెంటరీ స్కూల్సు:

ఎ. సెకండరీగ్రేడ్ ట్రెయిన్డ్ (తమిళం, తెలుగు అండ్ ఉర్దూ.	రు. 40-1 1/2-55-2-75
బి. హైయ్యర్‌గ్రేడ్ ట్రెయిన్డ్ (తెలుగు, తమిళం అండ్ ఉర్దూ)	రు. 30-1-45
సి. వొకేషనల్ ఇన్‌స్ట్రక్టర్సు:	30-1-45

(i) కార్పెంటరీ (ii) బాస్కెటరీ అండ్ టాయ్‌మేకింగ్ (iii) రాటన్ అండ్ బాంబూ	ఇండస్ట్రియల్ స్కూల్ సర్టిఫికేట్ వుండాలి.
(iv) టైలరింగ్ (v) స్పిన్నింగ్ అండ్ వీవింగ్ (vi) తేప్ వీవింగ్	గవర్నమెంట్ టెక్నికల్ టీచర్స్ లోయర్‌గ్రేడ్ సర్టిఫికేట్ వుండాలి.

నోట్: జీతం కాక మామూలుగా వుండే కరువు భత్యం కూడా యివ్వబడుతుంది.

దరఖాస్తు ఫారమ్

1. దరఖాస్తుదారుపేరు (పెద్ద అక్షరాలతో).
2. చిరునామా.
3. పుట్టిన తేదీ.
4. యోగ్యతలు (ఎడ్యుకేషనల్, ప్రొఫెషనల్).
5. బోధన అనుభవం వుంటే అది.
6. మాతృభాష. ఇంకా తెలిసివున్న ఇతర భాషలు.

నోట్:—యల్‌టీలు, బి. యి డీలు, బి. టీలు పంపే అప్లికేషన్లతోపాటు రెండు రూపాయల మనియార్డరు రసీదు. ఇతరులు పంపే దరఖాస్తుతో రూపాయి మనియార్డర్ రసీదు వుండాలి. చిత్తూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ పేర మనియార్డర్ పంపాలి. ఈ సొమ్ము వాపసు యివ్వబడదు.

జిల్లాబోర్డు ఆఫీసు, చిత్తూరు 27-5-49 (సం) కె. రంగారెడ్డి, పర్ స్పెషల్ ఆఫీసర్.

యూరోపియన్ శాంతి సంధులను అమలు జరిపితీరడానికి బ్రిటన్, అమెరికాల నిర్ణయం

—రుమేనియా, బల్గేరియా, హంగరీలకు నోటీసు

లండన్, మే 31—

రుమేనియన్, హంగరియన్, బల్గరియన్ శాంతి ఒడంబడికలు అమలు జరగడానికై తాము ఏర్పాట్లు కావించడానికి సంకల్పించినట్లు బ్రిటన్, అమెరికాలు నేడు ఈ మూడుప్రభుత్వాలకు తెలియపరిచాయి.

సోఫియా, బుఖారెస్ట్, బుడాపెస్ట్‌లలోని రష్యన్ రాయబారులకు కూడా బ్రిటన్, అమెరికాలు పై విధంగా నోటులను అందచేస్తూ, తమ చర్యలలో రష్యాకూడా పాల్గొనాలని కోరాయి.

బ్రిటిష్, అమెరికన్ నోటులలో పేర్కొనబడిన పౌరసత్వాలకు భంగం కలిగించబడ్డ ఉదాహరణలలో హంగరీ మతగురువు మిండ్జ్ సెంటి విచారణ చెయ్యడం, 15 మంది బల్గేరియన్ మతగురువుల విచారణ చెయ్యడం, 1947లో బల్గేరియన్ ప్రతిపక్షనాయకుడు నికోలై పెట్కోవ్‌ను ఉరితియ్యడం, రుమేనియన్ ప్రతిపక్షనాయకుడు డాక్టర్ జూలియస్ మనియుకు యావజ్జీవశిక్ష విధించడం మున్నగునవి తెల్పబడ్డాయి.

శాంతి ఒడంబడికలలో పేర్కొనబడిన రాజకీయ స్వాతంత్ర్యాల్ని అవి ఆచరణలో పెట్టడం లేదని బ్రిటన్, అమెరికాలు అసమ్మతి నోటులు పంపడం, వాటిపై మూడుదేశాలు నిరాకరించడం జరిగిన పిమ్మట నేటి నోటులు అందచెయ్యబడ్డాయి.

జనరల్ క్లే పదవీ విరమణ

జర్మనీలో మాజీ అమెరికన్ మిలిటరీ గవర్నర్

వాషింగ్టన్, మే 31—

జర్మనీలో మాజీ అమెరికన్ మిలిటరీ గవర్నర్ - జనరల్ లూసియస్ డి. క్లే నేడు సైన్యం నుండి రిటైర్ అయారు.

జనరల్ క్లే వయస్సు 52 సంవత్సరాలు. సైన్యంలో 31 సంవత్సరాలు పని చేశారు.

యూరప్ కౌన్సిల్

చర్చిల్ తాత్కాలికంగా అధ్యక్షుడు కావచ్చు

లండన్, మే 31—

వచ్చే ఆగస్టు మాసంలో స్ట్రాస్‌బర్గ్‌లో జరగనున్న యూరోపియన్ కౌన్సిల్ సమావేశానికివెళ్ళే బ్రిటిష్ ప్రతినిధివర్గానికి బ్రిటిష్ ఉపప్రధాని మిస్టర్ హెర్బర్ట్ మారిసన్ నాయకత్వం వహిస్తాడని తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రభుత్వం ఈ ప్రతినిధివర్గం పేర్లను ఈ వారంలోనే ప్రకటిస్తుందని వీరిలో 11 గురు కార్మికపక్ష సభ్యులు, అయిదుగురు కన్సర్వేటివులు, ఒక లిబరల్ పార్టీ సభ్యుడు వుంటారనీ, మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ ఈ కౌన్సిల్‌కు తాత్కాలికంగా అధ్యక్షుడుగా వుంటాడనీ అనుకొంటున్నారు.

జర్మనీ విషయమై మరొక పేచీ: తూర్పు జర్మనీ పీపుల్స్ కాంగ్రెస్‌వాదం వినడానికి పశ్చిమరాజ్యాల నిరాకరణ

పారిస్, జూన్ 1—

జర్మనీలోని రష్యన్ ఆక్రమిత మండలానికి చెందిన పీపుల్స్ కాంగ్రెస్ ప్రతినిధుల వాదాన్ని వినవలసిందిగా కోరుతూ సోవియెట్ విదేశాంగమంత్రి మిష్యూర్ ఆండ్రీ విషిన్‌స్కీ చేసిన ప్రతిపాదనను పశ్చిమ యూరపియన్ రాజ్యాలు నిన్న తిరస్కరించాయి. ఈ కాంగ్రెస్ కమ్యూనిస్టు ప్రాబల్యం గల సంస్థ.

రోజ్ పేలెస్‌లో నేడు జరిగిన విదేశాంగ మంత్రుల ఎనిమిదవ సమావేశంలో రెండున్నర గంటలపాటు దీర్ఘోపన్యాసం ఇచ్చిన సందర్భంలోనే మిష్యూర్ విషిన్‌స్కీ ఈ ప్రతిపాదన చేశారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్, అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్, ఫ్రెంచి విదేశాంగమంత్రి మిష్యూర్ రాబర్ట్ షూమన్‌లు వెన్వెంటనే ఈ ప్రతిపాదనను తిరస్కరించినట్లు సమావేశానికి సంబంధించిన అధికారవర్గాలవారు అన్నారు.

విదేశాంగ మంత్రుల వద్ద తన దర్శనలు తూర్పు, పశ్చిమ జర్మనీల మధ్య వాణిజ్య ఒడంబడిక సాధించడానికిగల అవకాశాలను పరిశీలించడానికే పరిమితం చెయ్యవచ్చునని, లేదా పూర్తిగా విఫలమై పోవచ్చుననీ ఇక్కడ పెక్కుమంది అభిప్రాయపడుతున్నారు.

నిర్దిష్టంగా ఏదో ఒక ఫలితం తేలగల సూచనలు కనిపించే పక్షంలో తప్ప జర్మన్ సుదీర్ఘ సమాలోచనలను సాగించడం బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి విదేశాంగమంత్రులకు ముగ్గురికీ కూడా యిష్టంలేదని పశ్చిమ యూరపియన్ రాజ్యాల పరిశీలకులు భావిస్తున్నారు.

కమ్యూనిస్టు ఆధిపత్యంగల తూర్పు జర్మనీ పీపుల్స్ కాంగ్రెస్ మొత్తంమీద జర్మనీకి ప్రాతినిధ్యం వహింపజాలదనే ముగ్గురు పశ్చిమ యూరపియన్ రాజ్యాల విదేశాంగమంత్రులు అన్నారు.

ఆస్ట్రియా శాంతి సంధి

ఆస్ట్రియా శాంతిసంధి విషయమై తమ నివేదికను పూర్తిచెయ్యడానికి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రుల డిప్యూటీలకు మరి 24 గంటల గడువీయబడింది.

ఈ సందర్భంలో తాము సాగించిన 160 సమావేశాలలోను ఏకీభవించిన సమస్యలను, ఏకీభవించలేక పోయిన సమస్యలను వీరు తమ నివేదికలో వివరిస్తారు.

జర్మనీ సమైక్యతపై చర్చల వైఫల్యం?

తిరిగి బెర్లిన్ పరిస్థితిపై సంప్రతింపు

పారిస్, జూన్ 1—

జర్మనీ సమైక్యతను సాధించే సందర్భంలో పాశ్చాత్యులుగా జరిపిన సమాలోచనల ఫలితంగా ఎట్టి పరిష్కారమూ ప్రాప్తించదనందున అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు నేడు బెర్లిన్ సమస్యలపై చర్చకు పూనుకోవచ్చునని తెలుస్తున్నది.

జర్మనీ సమైక్యతకు పశ్చిమ యూరపియన్ రాజ్యాలు ప్రతిపాదించిన పథకానికి రష్యన్ విదేశాంగమంత్రి మిష్యూర్ విషిన్‌స్కీ తన అభిప్రాయాలను నిన్న పునఃసమర్పించడంతో ఇక ఈ సమస్యపై చర్చ ముగిసినట్లుగానే పశ్చిమయూరపియన్ విదేశాంగ మంత్రులు భావించినట్లు పశ్చిమ యూరపియన్ రాజ్యాలకు సంబంధించిన కొన్ని వర్గాలవారు అన్నారు.

మిష్యూర్ విషిన్‌స్కీ ఈ సమస్యపైనే ఇంకా చర్చ జరుపుదామని కోరితేతప్ప ఎజెండాలోని రెండవ సమస్యపై చర్చకే వీరు సిద్ధపడుతున్నారు కూడా.

జర్మనీ సమైక్య ప్రయత్నాలు ఫలించకపోయినప్పటికి, సమావేశం విఫలంకాబోదనే ఫ్రెంచి విదేశాంగ కార్యాలయం ప్రకటిస్తున్నది.

ప్రవాసంలో టర్కీ రాకుమారుని మృతి

న్యూయార్క్, మే 30—

అమెరికాలో గత 10 సంవత్సరాలనుంచీ ప్రవాసానున్న టర్కీ యువరాజు మహమ్మద్ బర్హనుద్దీన్ ఇక్కడ నిన్న మరణించారు.

ఆయన వయస్సు 64 ఏళ్లు.

గ్రీస్ శరణార్థులకు పునరావాసం

మిత్రరాజ్యసమితి సహాయాన్ని కోరడానికి మంత్రివర్గం నిర్ణయం

ఏథెన్సు, మే 31—

గ్రీస్ అంతర్యుద్ధం ఫలితంగా నిలవనీడలేని 7,00,000 మంది గ్రీక్ పౌరులకు సహాయం చెయ్యవలసిందని మిత్రరాజ్యసమితిని కోరడానికి నేటిరాత్రి మంత్రివర్గం నిశ్చయించింది.

జులై 9 వ తేదీన జినీవాలో జరగగల ఆర్థిక, సాంఘిక సంఘంవారికి ఈ కోరిక పంపబడగలదు.

గ్రీక్ శరణార్థులకు పునరావాసం కల్పించడానికి ఇదేవరకు పాతిక 1,40,00,000 పౌనులు అవసరమని మంత్రివర్గంవారు అంచనా వేశారు.

ఇంత సొమ్మును గ్రీక్ ప్రభుత్వం భరించలేదనీ, అమెరికన్ ఆర్థిక సహాయంనుంచి కూడా ఇది లభ్యం కాజాలదని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ఎం. ఎస్. ఎం. రైల్వే

ఈ క్రింద తెల్పబడిన రైల్వే స్టేషనులకు వచ్చే సరుకులమీదను, వాటినుంచి వెళ్ళే సరుకుల మీదను 1949 జూన్ 1 వ తేదీనుంచి క్రింద పేర్కొనబడిన విధంగా వార్ఫేజ్ చార్జీలు సవరించబడినవి:

పార్క్ టౌన్, రాయపురం, బెంగుళూరు కా. టో, బెంగుళూరు సిటీ బి. జి., తెనాలి, బెజవాడ, రాజమండ్రి, గుంటూరు, గదగ్, హుబ్లీ, మిరాజ్	(i) సాధారణంగా అనుమతింపబడే ఉచిత కాలపరిమితి పిమ్మట మొదటి 24 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకైనా.	మణుగు ఒకటికి, లేదా దానిలో ఏ కొంత భాగానికైనా ఒక అణా చొప్పున
	(ii) పిమ్మట 48 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకైనా	మణుగు ఒకటికి, లేదా దానిలో ఏ కొంత భాగానికైనా ప్రతి 24 గంటలకు ఒకటిన్నర అణా చొప్పున
	(iii) ఆ తరువాత ప్రతి 24 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకైనా	మణుగు ఒకటికి, లేదా దానిలో ఏ కొంత భాగానికైనా రెండణాల చొప్పున

ఇదే తేదీనుంచి ఈ క్రింది స్టేషనులలో పార్శిల్సుమీద విధింపబడగల వార్ఫేజ్ చార్జీలు క్రింది విధంగా వుండగలవు.

మద్రాస్ సెంట్రల్, బెంగుళూరు సిటీ, బెంగుళూరు కాంట్, కడప, గుంటూరు, నంద్యాల, నరసరావుపేట, బళ్ళారి, తెనాలి, విశాఖపట్నం పోర్ట్, కొల్హాపూర్, బగల్‌కోట్	(i) సరుకులు దిగినవారు ఆ రాత్రినుంచి ఉచిత కాలంగా అనుమతించబడే 48 గంటల పిమ్మట ప్రతి 24 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకైనా	మణుగు ఒకటికి లేదా దానిలో ఏ కొంత భాగానికి 2 అణాల చొప్పున
	(ii) పిమ్మట ప్రతి 48 గంటలకు లేదా వాటిలో ఏకొన్ని గంటలకైనా	ప్రతి 24 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకు మణుగు ఒకటికిగని, దానిలో ఏ కొంత భాగానికిగాని 3 అణాల చొప్పున
	(iii) ఆ పిమ్మట ప్రతి 24 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకైనా	మణుగు ఒకటికి లేదా దానిలో ఏ కొంత భాగానికి 4 అణాల చొప్పున

తమ వ్యాపారం విశేషంగా అభివృద్ధి చెందినందున

ఈసన్

ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్

తమ ఆఫీసును మరింత విశాలంగా వుండే 5-7 సెకండ్‌లైన్ బీచ్ మద్రాసు—1

భవంతికి 1-6-49 నుంచి మారుతున్నారు

టెలిగ్రాఫ్ చిరునామా: "ఈసన్" — టెలిఫోన్ నెం 3347 (మూడు లైనులు) — పోస్టుబాక్సు నెం 95

ఈ సందర్భంలో మా టెలిగ్రాఫ్ చిరునామా, టెలిఫోన్ నంబరు, పోస్టుబాక్సు నంబరు ఏమీ మారకుండా పూర్వంవలె యథాతథంగా వున్న సంగతిని గమనించుదురుగాక.

పశ్చిమ బెర్లిన్ రైల్వే కార్మికుల సమైక్యం

రష్యన్ రాజీ సూచనల తిరస్కృతి

బెర్లిన్, జూన్ 1—

నేటి ఉదయం అయిదుగంటలలోపుగా తిరిగి పనిలో చేరవలెనన్న తూర్పు బెర్లిన్ రైల్వే అధికారుల ఉత్తరువును పశ్చిమ బెర్లిన్ రైల్వేకార్మికులు 14,000 మంది నేడు పూర్తిగా తిరస్కరించారు.

తూర్పు బెర్లిన్ పోలీసులు పశ్చిమ బెర్లిన్‌లోని రైలు స్టేషనులను తాము వశపరుచుకొంటామని నిన్న ప్రకటించిన ప్రకారం చెయ్యకుండా వారించడానికి పశ్చిమ బెర్లిన్ పోలీసు అధికారులు సిద్ధంగావున్నారు.

తమ కార్మికుల కోరికలన్నీ నెరవేర్చబడే వరకు సమ్మె కొనసాగుతుందని కార్మికుల యూనియన్ ప్రతినిధి నేడు అన్నారు.

రష్యనుల రాజీప్రతిపాదన

పశ్చిమ బెర్లిన్‌లో సమ్మె సాగిస్తున్న 14,000 మంది కార్మికులలోను కొందరు రష్యన్ ఆక్రమిత మండలంలోని రైల్వే అధికారుల రాజీ ప్రతిపాదనలకు ఇష్టపడి పని ప్రారంభించడానికి ఉద్యుక్తులు కావడంతో వారి సమైక్యానికి అగ్నిపరీక్ష ఏర్పడింది.

11 రోజులుగా సాగుతున్న ఈ సమ్మెను పరిసమాప్తి నొందించే ఉద్దేశంతో ఈ తూర్పు బెర్లిన్‌లోని రైల్వే అధికారి హెర్ క్రీక్‌మేయర్ జూన్ మొదటి తేదీనుంచి స్వతంత్ర జర్మన్ ట్రేడ్ యూనియనుల సహాయంతో రైళ్ళను యధాప్రకారం నడిపించడానికి అవసరమైన చర్యలను గైకొంటున్నామని ప్రకటించారు.

తూర్పు బెర్లిన్ పోలీసులు, రైల్వే పోలీసులు, రైలు కార్మికులు ఈ రవాణాను పునరుద్ధరించడానికి సిద్ధంగా వున్నారు.

పశ్చిమ బెర్లిన్‌లోని రైల్వేస్టేషనుల దగ్గర అల్లరులు జరగకుండా వారించడానికి పశ్చిమ బెర్లిన్‌కు చెందిన పోలీసుదళాలు కావలివున్నవి.

పశ్చిమ బెర్లిన్ కార్మికులకు వారి వేతనంలో నూరింట 60 వంతులు పశ్చిమ జర్మనీ కరెన్సీలోనే చెల్లిస్తామనీ, ఇది ఉపయోగకరమైనదని తోస్తే ఈ నిష్పత్తి ఇంకా హెచ్చిస్తామనీ హెర్ క్రీక్‌మేయర్ అన్నాడు.

నేటినుంచి పశ్చిమ బెర్లిన్‌లోని రైల్వేల టిక్కెట్లకు ఛార్జీ తూర్పు బెర్లిన్ కరెన్సీలోగాక పశ్చిమ బెర్లిన్ కరెన్సీలోనే చెల్లించాలట.

బెర్లిన్‌కు విమాన సరఫరాలు

రష్యనులకు హెచ్చరిక

బెర్లిన్, మే 31—

బ్యాకెన్‌బర్గ్ ప్రాంతంలో విన్యాసాల ద్వారా తమ విమానాల రాకపోకలకు ఏ విధంగా నైనా అంతరాయం కలిగిస్తే దానికి రష్యాయే బాధ్యత వహించవలసి వుంటుందని పశ్చిమయూరపియన్ రాజ్యాల ప్రతినిధులు బెర్లిన్ విమాన కేంద్రంలోని సోవియెట్ ప్రతినిధిని హెచ్చరించారు.

మద్రాసు, మే 31—

మద్రాసు ప్రధాని శ్రీ కుమారస్వామి రాజాగారు జూను 6 వ తేదీన రాజపాళెం వెళ్లుతారు. 8 వ తేదీన తిరునెల్వేలిజిల్లా శంకరనారాయణన్ కోవిల్ తాలూకా తిరువేంగడంలో వ్యవసాయ మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతారు. అనాటి సాయంకాలమే తూత్తుకుడిలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తారు. 10 వ తేదీన తిరునెల్వేలికి వెళ్ళి, 11 వ తేదీన ఎన్నాళ్ళనాన్న ప ంచుముగించు చెన్నపురికి తిరిగి వస్తారు.

పాకిస్తాన్ వాణి

జూన్ రెండవ తేదీని సమ్మె చేస్తామని పాకిస్తాన్ తపాలా శాఖలోని చిన్న వుద్యోగులు, ఇంజనీర్లు నోటీసు యిచ్చారు. యూనియన్ అధికారులు, మంత్రివర్గ అధికారుల మధ్య జరిగిన సంప్రతింపుల ఫలితంగా ఈ సమ్మె విరమించబడినట్లు తెలుస్తున్నది.

ఇండియాలో మానవశాస్త్ర పరిశోధనశాఖ ప్రధానాధికారి డాక్టర్ బి. యస్. గుహ మేనెల 31 వ తేదీన పారిస్ చేరుకున్నారు. ఫ్రెంచి శాస్త్రవేత్తలతో కలిసి కొన్ని నెలలపాటు ఆయనపారిస్‌లో పరిశోధనలు కొనసాగిస్తారు.

రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు శ్రీ టి. ఎ. రామలింగంచెట్టియారు అధ్యక్షతను కొట్టాయంలో జూన్ 6, 7 తేదీలలో కొచ్చిన్, తిరువాన్కూరు సంస్థానాలకు సంబంధించిన ఆర్థిక మహాసభ జరుగుతుంది.

జూన్ 4 వ తేదీన స్విట్జర్లెండ్‌లో ప్రారంభం కానున్న ప్రపంచ నైతిక మహాసభకు వెడుతున్న జపాన్ ప్రతినిధులు నలుగురు మంగళవారంనాడు కలకత్తా వచ్చారు.

పాకిస్తాన్ పోస్టల్ పనివారల సమ్మె సన్నాహించేస్తూ వుండడంచేత తపాల బట్వాడాకు ప్రభుత్వం తగు ఏర్పాటు చేస్తున్నది.

ఆస్ట్రేలియా పాకిస్తానులకు జూన్ 2 వ తేదీన విమాన ప్రయాణాలగురించి కరాచీలో ఒడంబడికపై సంతకాలు జరగగలవని మే 31 వ తేదీ రాత్రి ప్రకటించబడింది.

కరాచీ నుండి నేరుగా లండన్‌కు, అచ్చటి నుంచి మిగతా ప్రపంచంతోను టెలిఫోను సర్వీసు ప్రారంభించడానికి పాకిస్తాన్ అధికారులుఏర్పాట్లు పూర్తిచేశారు.

వాణిజ్య రాయబారాలకై లంకకు రష్యన్ ఉద్యోగి ప్రయాణం

కొలంబో, మే 31—

సింహళ ద్వీపంలోని వాణిజ్యప్రముఖులతో వాణిజ్యం విషయమై సమాలోచనలకోసం కలకత్తాలోని రష్యన్ కాన్సిలేట్‌కు చెందిన ఒక ఉద్యోగి త్వరలో నిక్కడకురావచ్చునని సింహళ ప్రభుత్వ వాణిజ్యశాఖామంత్రి నేడు అన్నారు.

ఎగుమతుల విషయమై అమలునగల కంట్రోల్ నిబంధనలకు లంక వర్తకులు లోబడే పక్షంలో వారిలో ఎవరితోనైనా నిరభ్యంతరంగా వాణిజ్య విషయకమైన ఒడంబడికలు చేసుకోవచ్చునని సింహళ ప్రభుత్వం ఈ సోవియెట్ ఉద్యోగి మిష్యూర్ వి. ఏ. వాసిలియూకు తెలియచేసింది.

తమకు నచ్చిన ధర లభించేపక్షంలో సింహళం వర్తకులు ఏదేశానికి రబ్బరు విక్రయించినప్పటికీ తమకు అభ్యంతరం లేదని వాణిజ్యశాఖా మంత్రివర్గానికి చెందిన ఒక ఉద్యోగి అన్నారు.

బెల్జియం కార్మికుల ఫెడరేషన్

వరల్డ్ ఫెడరేషన్‌నుంచి ఉపసంహరణ

బ్రస్సెల్స్, మే 29—

బెల్జియంలోని లేబర్ ఫెడరేషన్ వరల్డ్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్‌లో తన సభ్యత్వాన్ని ఉపసంహరించుకొనడానికి నిర్ణయించుకుంది.

బెల్జియం కార్మికులు మూడింట రెండువంతుల మంది ఈ ఫెడరేషన్‌లోనే వున్నారట.

టోకియో కార్మికులతో పోలీసుల సంఘర్షణ

43 మంది ప్రదర్శకుల అరెస్టు

టోకియో మే 31—

నిన్నరాత్రి కార్మికులకు పోలీసులకు జరిగిన సంఘర్షణలో ఒక కార్మికుడు మరణించడం పట్ల అసమ్మతి తెల్పుతూ నేటి రాత్రి ప్రదర్శన జరగగా, వారిలో 43 మందిని సాయుధులైన 800 మంది పోలీసులు అరెస్టు చేశారు.

నేడు అసమ్మతి ప్రదర్శన జరిపినవారు కమ్యూనిస్టుపక్షానికి చెందిన 4000 మంది కార్మికులు. పోలీసువారి ఉత్తరువు ననుసరించి కార్మికులు చెదిరిపోడానికి నిరాకరించగా పైన పేర్కొన్నవారు అరెస్టు చెయ్యబడ్డారు.

రాజకీయ సమావేశాలుగాని, కార్మిక సభలుగాని జరపడానికి అనుమతిని ఇదివరలో వలె 48 గంటల పూర్వంకాక, 72 గంటల పూర్వం పొందాలని ఉత్తరువు చెయ్యబడింది. ఇందుపై కార్మికులు నిన్నరాత్రి అసమ్మతి ప్రదర్శన జరిపారు.

ప్రాగ్‌కు ఎస్లర్ ఆగమనం

ప్రాగ్, మే 31—

క్రిందటివారం బ్రిటిష్ కోర్టు అధికారులు వదిలివేసిన అమెరికన్ కమ్యూనిస్టు గెర్‌హార్ట్ ఎస్లర్, విమానంలో లండన్‌నుంచి నేడు ఇక్కడకు వచ్చారు.

ఇక్కడి విదేశ కమ్యూనిస్టు ప్రముఖులు నేడు ఒక రహస్య సమావేశం జరుపుతున్నారని అమెరికా యునైటెడ్ ప్రెస్ తెలుపుతున్నది.

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ పనిముట్ల ఉత్పత్తిదారుల సంఘ కార్యవర్గ సమావేశం జూన్ 4 వ తేదీ శనివారం ప్రాతఃకాలం 8 గంటలకు ప్రగడవరంలో (పశ్చిమ గోదావరి జిల్లా) జరుగుతుంది.

బర్మా అంతర్యుద్ధం:

బర్మీస్ ప్రభుత్వ సైన్యాలచే తైక్యీ ఆక్రమణ

రంగూన్‌కు ఉత్తరంగా 60 మైళ్లలోగల విప్లవకారుల కేంద్రం

రంగూన్, మే 31—

బర్మీస్ ప్రభుత్వ సైన్యాలు రంగూన్‌కు ఉత్తరంగా 48 మైళ్ళదూరంలోని తైక్యీను ఆక్రమించుకొన్నవని బర్మా ఆర్మీ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

తైక్యీ ఇదివరలో విప్లవకారులకు కేంద్రంగా వుండేది.

తైక్యీ సమీపంలోనే గ్యోబ్యూ రిజర్వాయర్ ప్రాంతాన్ని, రెండుగ్రామాలనుకూడా ప్రభుత్వ సేనలు వశపరుచుకున్నవట.

ఈ గ్యోబ్యూ రిజర్వాయర్‌నుంచే రంగూన్‌కు నీటి సరఫరా జరుగుతుంది.

మాండలేకు ఉత్తరదిశనున్న ష్వేబోలోని విప్లవకారుల ప్రధాన కార్యాలయాన్ని ప్రభుత్వ సైన్యాలు విధ్వంసంచేసిన సందర్భంలో 80 మంది విప్లవకారులు నిహతులైనారు.

ఈ కార్యాలయంలోని 600 మంది విప్లవకారులు మందుగుండు సామగ్రిని, ఆయుధాలను వదిలివేసి పలాయనం చిత్తగించారనీ, ప్రభుత్వ సైనికులలో ఒకడు మరణించి, అయిదుగురు గాయపడ్డారనీ కూడా బర్మా ఆర్మీ రేడియో పేర్కొన్నది.

రంగూనుకు పశ్చిమదిశను గల బాస్సీన్ జిల్లాలో ప్రభుత్వసైనికులు తమ స్థావరాలపై కరెన్ విప్లవకారులు జరిపినముట్టడులను చెదరగొట్టారు.

పెగూ రంగంలో ప్రభుత్వసైనికులు రైలుకట్టను తొలగించడానికై విప్లవకారులు చేసిన ప్రయత్నాన్ని విఫలంచేశారు.

బర్మానుంచి బియ్యం ఎగుమతులు

రంగూన్, జూన్ 1—

విప్లవకారుల ఆధీనంలోగల ప్రాంతాలనుంచి తిరిగి వశపరుచుకోదగు బియ్యం నిలవల దృష్ట్యా బర్మా ప్రభుత్వం తన బియ్యం ఎగుమతుల పరిస్థితిని పునఃపరిశీలించగలదని తెలుస్తున్నది.

ఈ నిల్వల ఎగుమతికూడా జరిగితే అక్టోబర్‌లో కనిపిస్తున్న 20 కోట్ల రూపాయల లోటు తక్కువ కావచ్చునట.

పర్షియన్ సైనికదళాల అభివృద్ధి

టెహరాన్, మే 31—

పర్షియాలోని జాతీయ ప్రజాశాంతి రక్షకదళంలు 25,000 మంది కూడా సైన్యాలలో చేర్చబడగలరు.

యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ అలీ రజ్మారా దేశంలోని జాతీయ రక్షకదళం అందరు సైన్యాలలో చేరాలని ఉత్తరువు చేశారు.

'ప్యాలుడ్రిన్' (ట్రేడ్ మార్కు.)

మలేరియా నుండి రక్షణకు

ప్రవేశ పెట్టుచున్నాము

స్వల్పపు వెల కలిగిన ప్యాకింగులో

'ప్యాలుడ్రిన్' యొక్క పెద్ద సైజు 0.3 గ్రాముల మాత్రలు ఇప్పుడు దొరుకు గలవు. ఈ క్రొత్త మాత్ర మలేరియా నుండి వారము రోజుల పాటు మిమ్ములను రక్షించగలదు. మలేరియా జ్వరముతో బాధ పడునప్పుడు, జ్వరము తగ్గు నంతవరకు రోజున కొక మాత్ర తీసి కొనుడు.

శీతోష్ణములకు చెడిపోకుండునట్లు క్రొత్తరకముగా ప్యాకింగు చేయబడిన 8 మాత్రల ప్యాకెట్టులు ఇప్పుడు దొరుకగలవు.

మోతాదు

ఒక ప్యాకెటు 8 అణాలు లేక ఒక మాత్ర ఒక అణా

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

ICI

"మిత్రరాజ్యసమితి ఆదేశాన్ని దక్షిణాఫ్రికా పాలించడం కల్ల"

ఢిల్లీలో డాక్టర్ దాదా వివరణ

న్యూఢిల్లీ, మే 31—

"దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న మూడులక్షల మంది భారతీయులపైన దుర్భరమైన ఆంక్షలను విధిస్తూ, వారిని స్వదేశానికి తరలించి వేయాలనే ప్రాతిపదికపైతప్ప, ఇండియా, పాకిస్థాన్, దక్షిణాఫ్రికాల ప్రతినిధుల మధ్య భారతీయ సమస్యా పరిష్కారార్థం రౌండ్ టేబుల్ సమావేశం జరిపించాలని మిత్రరాజ్యసమితి చేసిన ఆదేశాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం పాలించబూనడం సందేహాస్పదమే"నని దక్షిణాఫ్రికా భారతీయనాయకుడు డాక్టర్ వై. యం. దాదా నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో వివరించారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం మిత్రరాజ్యసమితి ప్రణాళికకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నదనీ, కొన్ని వర్గాలవారికి ప్రాథమిక మానవస్వత్వాలను కూడా నిరాకరిస్తున్నదనీ అంగీకరిస్తూ మిత్రరాజ్యసమితి చేసిన నిశ్చయం ఏట కొంతవరకు సంతృప్తిని ప్రకటిస్తూ, తన నిశ్చయాన్ని అమలుపరిపే చర్యలకు తీసుకోగల చర్యలను సూచించకుండా జనరల్ అసెంబ్లీ ఇట్టి తీర్మానాన్ని ఆమోదించడం ద్వారా దక్షిణాఫ్రికా భారతీయ సమస్యా పరిష్కారానికి వదలించిన తన బాధ్యతను నెరవేర్చలేదని డాక్టర్ దాదా పేర్కొన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"నాయకేంద్ర క్రిందట మిత్రరాజ్యసమితి ఆమోదించిన తీర్మానాన్ని జనరల్ స్మట్స్ నిర్లక్ష్యం చేశారు. దక్షిణాఫ్రికా ప్రస్తుత ప్రభుత్వం తానువిధించగల ఆంక్షలపైతప్ప రౌండ్ టేబుల్ సమావేశానికి అంగీకరించగల దనడానికి ఎక్కువ ఆస్కారం వుంటుంది. మూడులక్షల మంది దక్షిణాఫ్రికా భారతీయులను పూర్తిగా వెలివేసి, హింసించి, వారిని స్వదేశానికి తరలించివేయడమే ప్రస్తుత దక్షిణాఫ్రికా ప్రభుత్వం పెట్టిన ముఖ్యమైన షరతు.

"దక్షిణాఫ్రికా ప్రభుత్వ పక్షాన వేసినలిస్టు పార్టీ బాధ్యతాయుత్వాన్ని అవలంబిస్తున్నది. మలాన్ ప్రభుత్వం దక్షిణాఫ్రికాను పాసిస్టు రాజ్యంగా రూపొందించడానికి శంకించకుండా కొన్నది. కొన్ని వర్గాలవారు భావిస్తున్నట్లు ఇవి కేవలం బెదిరింపులు కావు.

"ఏమైతే శ్వేత జాతిదురహంకారానికి అవకాశ కల్పించినట్లైంది.

"దక్షిణాఫ్రికాలో ప్రతిపౌరుడు జాతివర్గ వర్ణ విచక్షణలతో నిమిత్తం లేకుండా సమాన ప్రతిపత్తితో, శాంతియుతంగా, యథేచ్ఛగా జీవించగల ఆ సమయం త్వరలోనే రాగలదనడానికి కెట్టి సందేహంలేదు."

పండిట్ నెహ్రూతో సమావేశం

ప్రస్తుతం ఢిల్లీలో వున్న దక్షిణాఫ్రికా భారతీయ నాయకుడు డాక్టర్ దాదా తాము అవలంబించదలచిన భావి కార్యక్రమాన్ని గురించి చర్చించే నిమిత్తం ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకుంటున్నారు.

ఇటీవల మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలలో పాల్గొన్న మిస్టర్ యం. ఏ. పెతల్వాడ్ మున్నగు ఇండియా ప్రతినిధివర్గ సభ్యులు ఇక్కడకు తిరిగి రాగానే వారినికూడ కలుసుకుంటారు.

ఈ వారాంతంలో ఇండియా రాజ్యాంగపరిషత్తు కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో డాక్టర్ దాదా ఉపన్యసిస్తారు.

"సాయుధ సంఘర్షణలకు అవకాశం రానివ్వకండి"

ఇండొనీసియాలో యుద్ధవిరమణకు నాందిగా తమ సేనలకు డచ్, రిపబ్లికన్ అధికారుల ఉత్తరువు

బటేవియా, మే 31—

జోగ్జకార్తా రెసిడెన్సీలోని డచ్, రిపబ్లికన్ అధికారులు "సాయుధ సంఘర్షణలకు" అవకాశం ఏర్పడనీయవలదని, ఇండొనీసియాలో యుద్ధ విరమణకు నాందిగా తమ తమ సాయుధబలాలకు ఉత్తరువులు జారీ చేశారని ఒక మిత్రరాజ్యసమితి మధ్యవర్తి సంఘ ప్రతినిధి నేడిక్కడ వివరించేశారు.

సమస్త విరమణ ద్రోహ చర్యలు, ఆస్తి విధ్వంసం, రహదార్లకు అవరోధాలు కల్పించడం, గనుల విధ్వంసం మున్నగు అనర్థకర కృత్యాల నిరోధానికి సంబంధించిన సమస్యలను గురించి చర్చించి డచ్, రిపబ్లికన్ సంయుక్త కాంతి స్థాపక సంఘం యుద్ధ విరమణ ఉత్తరువులోని ద్వితీయ భాగాన్ని యింకా రూపొందించవలసియున్నది.

ఈలోగా, రిపబ్లికన్ ప్రభుత్వ పునస్థాపన జరిగే వరకు జోగ్జకార్తాను ఖాళీచేసి వెళ్ళిపోదల్చుకున్నవారు రోజుకు వేయిమంది చొప్పున నగరాన్ని విడిచి వెళ్ళిపోతున్నారు.

జోగ్జకార్తాను ఖాళీ చేయనవల్సి వున్న వారు 45000 మంది తమ పేర్లను రిజిస్టరు చేయించుకొన్నారు. వచ్చేశనివారంతో వెళ్ళిపోదల్చుకున్న వారి పేర్లు నమోదు విధిపివేయబడుతుందని, ఆపిమ్మట తాము జవాబుదారీగా వుండబోమని డచ్ అధికార్లచే నగరంలో కరపత్రాలు పంచిపెట్టబడ్డాయి.

మిత్రరాజ్యసమితికి జోగ్జకార్తా సుల్తాన్ ఆక్షేపణ

జోగ్జకార్తాలోని రిపబ్లికన్ కార్యాలయాలలో ప్రవేశించి డచ్ సైనికులు సోదాలను చేస్తున్నందుకు జోగ్జకార్తా సుల్తాన్ రిపబ్లికన్ ప్రతినిధి వర్గం ద్వారా మిత్రరాజ్య సమితిచే నియమించబడిన కమిషన్‌కు తన ఆక్షేపణను తెలియచేశారు.

డచ్ సైనికులు కొన్ని ముఖ్య పత్రాలను పట్టికలను పట్టుకు పోయారని, కొంత మందిని తీరేను కూడా చేశారని ఆయన ఆరోపించారు.

డచ్-రిపబ్లికన్ సంభాషణలలో మధ్యవర్తి సంఘం అనుసరిస్తున్న ఫెడరలిస్టులకూడా పాల్గొనడానికి రిపబ్లికన్ ప్రతినిధివర్గం సమ్మతించిందని మిత్రరాజ్యసమితి మధ్యవర్తి సంఘం ఫెడరలిస్టు నాయకుల సంఘానికి తెలియజేసింది. అయితే, సంభాషణలలో పాల్గొనే నిమిత్తం వారికి యింకా ఎట్టి ఆహ్వానాలు పంపబడలేదు.

సుమత్రాకు ప్రత్యేకంగా ఫెడరేషన్

వాన్‌రోమెన్-రోయెమ్ ఒడంబడికలలోని కొన్ని అంశాల పట్ల అభిప్రాయభేదం ప్రకటిస్తున్న సుమత్రా ఫెడరలిస్టులు ఇటీవల మెడాన్‌లో సమావేశమై సుమత్రా ప్రత్యేకంగా ఒక ఫెడరేషన్‌గా స్థాపించబడాలని తీర్మానించారు.

డేన్‌హాగ్, ఇండొనీసియన్ రిపబ్లికన్‌లకు మధ్య యుద్ధం చెలరేగి వచ్చినట్లుంటే ఫెడరల్ పరిపాలన క్రింద వుండవున్న కొన్ని ప్రాంతాలను ఫెడరల్ ప్రాంతాలుగా గుర్తించడానికి కూడా ఈ సమావేశంలో నిశ్చయించారు.

బరోడానగరంవద్ద కాందిశీకుల కొరకు ప్రత్యేక పట్టణ నిర్మాణం

వేయి మందికి గృహవసతి

బరోడా, మే 31—

బరోడానగరం శివారులలో దాదాపు 2000 గృహాలతో వచ్చే ఎనిమిది మాసాలలో కాందిశీకులకు ఒక పట్టణం కట్టబడుతున్నది.

ఈ కాందిశీక పురంలో, బరోడా సంస్థానములో ఆహార సౌకర్యాలు కల్పించవలసి వున్న మొత్తం 40,000 మంది కాందిశీకులలో 1000 మందికి గృహ వసతి ఏర్పాటు చేయబడుతుంది.

నేటి ఉదయం ఇక్కడ ఇండియా ప్రభుత్వ కాందిశీకుల పునరుద్ధరణ శాఖ స్టేట్ మంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనా, డాక్టర్ జీవరాజ్ మెహతా, బరోడా స్పెషల్ కమిషనర్ మిస్టర్ వి. టి. దేహేజియా సమావేశమై జరిపిన చర్చల ఫలితంగా పైవిధంగా నిశ్చయించబడింది.

ఈ కొత్త కాందిశీక పురనిర్మాణానికిగాను బరోడా ప్రభుత్వం దాదాపు పదిలక్షలరూపాయల పెట్టి 250 ఎకరాల భూమిని కొనిపెట్టి, గృహాల నిర్మాణానికై కాందిశీకులకు 29 లక్షలరూపాయలను అప్పుగా యిస్తుంది.

పట్టణానికి రోడ్ల నిర్మాణం, నీటివసతి ఏర్పాట్లు మున్నగు వాటికై మరొక 6 లక్షలరూపాయలనుకూడా బరోడా ప్రభుత్వం ఖర్చుపెడుతుంది

శ్రీనగర్‌కు కాశ్మీర్ కమిషన్ సభ్యుల పయనం

కరాచీ మే 31—

కాశ్మీర్ యుద్ధ విరమణకు సంబంధించి తాము చేసిన ప్రతిపాదనలకు పాకిస్థాన్ అందజేసిన సమాధానాన్ని తీసుకొని కాశ్మీర్ కమిషన్ సభ్యులు నేడిక్కడనుంచి శ్రీనగర్‌కు బయలుదేరి వెళ్ళారు.

రేపు శ్రీనగర్‌లో కాశ్మీర్ కమీషన్ సమావేశమౌతుంది. ఈ సమావేశంలో సభ్యులు తమ యుద్ధవిరమణ ప్రతిపాదనలకు ఇండియా పాకిస్థాన్‌లు యిచ్చిన సమాధానాలపై సమగ్రంగా చర్చలు జరిపి తాము ఇకముందు అవలంబించవలసిన కార్యక్రమాన్ని గురించి నిర్ణయించుకుంటారు. (యు. పి. ఐ.)

హంగరి నూతన రాజ్యాంగం

సోవియెట్ విధానాన్ని పోలివుండగలదట

బుడాపెస్ట్, మే 31—

సోవియెట్ రష్యాలోను, తూర్పు యూరోపియన్ దేశాలలో ప్రస్తుతం అధికారాన్ని నిర్వహిస్తున్న ప్రెసిడియమ్ (కార్యవర్గం) వలె హంగరీ కూడా కార్యవర్గంద్వారానే పరిపాలించబడగలదని ఉపప్రధాని మథ్యూస్ రాకోసీ నేడు హంగరియన్ కార్మిక సంఘాల కేంద్రసంఘ సమావేశంలో వెల్లడించారు.

నూతనరాజ్యాంగం కొన్నివారాలలో నే తయారు కాగలదనికూడా ఆయన అన్నారు.

సిర్‌పూర్ పేపర్ మిల్స్

తన అధీనం చేసుకోడానికి హైదరాబాద్ ప్రభుత్వం నిశ్చయం

హైదరాబాద్, మే 31—

సిర్‌పూర్ పేపర్ మిల్స్ యాజమాన్యాన్ని తన పరం గావించుకోడానికి హైదరాబాద్ ప్రభుత్వము నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ఈ మిల్లులో సాలీనా 5000 టన్నుల కాగితం ఉత్పత్తి అవుతుంది. వీటికి సాలీనా 30,000 టన్నుల కాగితాన్ని ఉత్పత్తి చేయడానికి తగు సాధన సంపత్తి, యంత్రాంగం వున్నవి.

దాదాపు రెండుకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వం ఈ మిల్లులను అభివృద్ధి పరుస్తుందని కూడా తెలుస్తున్నది.

సర్ సిల్క్ ఫ్యాక్టరీనికూడా హైదరాబాద్ ప్రభుత్వం తన ఆధ్వర్యంక్రిందకు తీసుకొన్నది.

హైదరాబాద్‌నుంచి పత్తి గింజల ఎగుమతిపై నిషేధం

హైదరాబాద్, మే 31—

హైదరాబాద్ సంస్థానంనుంచి పైప్రాంతాలకు సర్ ఖార్త చెల్లించబడె పత్తిగింజల ఎగుమతి నిషేధించబడినట్లు నేడు హైదరాబాద్ ప్రభుత్వం వర్తకులకు చేసిన ఒక ప్రకటన తెలుపుతున్నది

హైదరాబాద్ సంస్థానంనుంచి పైప్రాంతాలకు పాలుగుమతిపై విధించబడిన నిషేధాజ్ఞను హైదరాబాద్ ప్రభుత్వం రద్దుగావించినట్లు మరొక అధికార ప్రకటన వివరం చేస్తున్నది.

కమ్యూనిస్టులచే అక్కన్నపేట జమీందారు హత్య

హైదరాబాద్, మే 31—

అక్కన్నపేటలో వి. నారాయణరావు అనే జమీందార్‌ను మే 25 తేదీని కమ్యూనిస్టులు హత్య చేసినట్లు నేడిక్కడ చేరిన ఒకవార్త తెలుపుతున్నది.

కరీంనగర్ జిల్లాలోని కోయాడలో కృష్ణారెడ్డి అనే ఆయనను కూడా కమ్యూనిస్టులు హత్య గావించినట్లు తెలుస్తున్నది

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తృతీయ సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జాఫ్రుల్లాఖాన్ జూన్ 2 వ తేదీన కరాచీకి తిరిగి వస్తున్నారు.

ఇండియాపై పాకిస్థాన్ ఆరోపణ ఉపసంహరణ

అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను అమలుజరిపే సందర్భంలో

అన్సీ (ఫ్రాన్సు), మే 31—

ఎగుమతులపై ఢిల్లీ ప్రభుత్వం ఎక్సైజు పన్నులు విధిస్తున్నది గనక తగుచర్య తీసుకోవాలని చాలాకాలం కిందట అంతర్జాతీయ వాణిజ్య సంస్థలో కరాచీ ప్రతినిధి చేసిన ఆరోపణ నేడు ఉపసంహరించుకోవడం జరిగింది.

పాకిస్థాన్ ప్రతినిధి మిస్టర్ ఎస్. ఎ. హస్నీ, 1947 జెనీవా వాణిజ్య ఒడంబడికమీద సంతకాలు పెట్టిన 23 రాజ్యాల సమావేశంలో నేడు మాట్లాడుతూ, ఇదివరలో తానుచేసిన ఆరోపణనుగురించి పాకిస్థాన్ ఇండియాతో సంప్రతింపులద్వారా పరిష్కరించుకొన్నదని, కనుక అంతర్జాతీయ సంస్థ తగుచర్య తీసుకోనవలసిన అవసరంలేదని పేర్కొన్నారు.

ఎక్సైజు విధించిన సరుకులకు పాకిస్థాన్‌కు "రిబేట్" చెల్లించడానికి ఇండియా అంగీకరించడమే గాకుండా, ఒక ఏడాదివరకు ఇతర దేశాలకు "రిబేట్లు" చెల్లించాలా లేదా అనే ప్రసక్తిలేకుండా అన్ని విషయాలలోనూ పాకిస్థాన్‌కు రిబేటీ చెల్లించడానికి అంగీకరించిందని, ఇది జూన్ ఒకటవ తేదీనుంచి అమలులోకి రాగలదని కూడా ప్రకటించారు.

ఇండియా, పాకిస్థాన్‌ల ఆర్థిక సంబంధాలు

కరాచీ, మే 31—

జూన్ నెల మధ్యలో కరాచీలో ఇండియా, పాకిస్థాన్‌ల ఆర్థిక సంబంధాలనుగురించి చర్చించడానికి రెండు దేశాల ఉన్నతాధికారులు సమావేశమవుతారు. ఈ సమావేశంలో రెండు దేశాలమధ్య డబ్బు చెల్లింపు ఒడంబడికకు సంబంధించి ఏర్పడి వున్న ప్రతిష్టంభనను తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతాయని తెలుస్తున్నది. మారకం రేటులో యను గురించికూడా చర్చిస్తారు ముఖ్యంగా అవసరమైన వస్తువులను మార్చుకునే సందర్భంలో 1948 లో జరిగిన కరాచీ ఒడంబడిక స్థానే మరొక ఒడంబడిక చేసుకోడానికి ప్రయత్నాలు జరుగుతాయి.

"మలయాకు స్వపరిపాలన ప్రసాదించాలి"

సింగపూర్ పత్రిక విజ్ఞప్తి

సింగపూర్, మే 31—

బ్రిటిష్‌వారి యాజమాన్యంకిందవున్న "సింగపూర్ ఫ్రీప్రెస్" పత్రిక నేడు సంపాదకీయంలో, మలయా ప్రభుత్వానికి స్వపరిపాలనను గురించి నిర్దిష్టమైన ప్రతిపాదనలను బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించాలని హెచ్చరిక చేసింది.

మలయాలో కమిషనర్ జనరల్ మిస్టర్ మెక్డొనాల్డును, బ్రిటిష్ ప్రభుత్వానికి ప్రస్తుతం లండన్‌లో సాగుతున్న సంభాషణలను గురించి ఆ పత్రిక ఈ కింది ప్రకటన చేసింది:—

"సింగపూర్, మలయాలు స్వపరిపాలన నెప్పుడు కొల్పుకొనగల తేదీలను నిర్ణయించడం సాధ్యం కాకపోయినా, ఈసుద్యను మిస్టర్ ఆటీ సర్వసామాన్యంగా చేసిన ప్రకటనకంటె మరింత నిర్దిష్టమైన సూచనలు, కమ్యూనిజం నిరోధానికి మలయా ప్రజాహితం సంసిద్ధం కాగలగడానికి వెంటనే ప్రకటించడం అత్యవసరం.

మలయన్ ఫెడరేషన్ హైకమిషనర్ సర్ హెన్రీ, గార్నే, సింగపూర్ పరిపాలకుడు మిస్టర్ మెకాన్ నేడు సమష్టిగా ఒక ప్రకటనచేస్తూ మలయాకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చేస్తున్న ప్రచారానికి అనుకూలంగా ఏ విధమైన వ్యాఖ్యానాలుచేసినా, చట్టరీత్యా తగు చర్యలు తీసుకొనబడగలవని హెచ్చరిక చేశారు.

చైనా కమ్యూనిస్టుల పీపింగ్ రేడియో ప్రచారం దృష్ట్యా, మలయా బ్రిటిషు భద్రతకోసం ఈ హెచ్చరిక చేయబడిందట.

నూలు బట్టలపై ఎగుమతి సుంకం రద్దు

ఎగుమతి వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి ఇండియా ప్రభుత్వ చర్య

న్యూఢిల్లీ, జూన్ 1—

ఎగుమతి వ్యాపారాన్ని ప్రోత్సహించేఉద్దేశంతో ఇండియా ప్రభుత్వం జూన్ 1 వ తేదీనుంచి నూలుబట్టలపై ఎగుమతి సుంకాన్ని రద్దుగావించింది.

రద్దుకావించినట్లు ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖ నిన్నరాత్రిచేసిన ప్రకటన వివరాలివి:—

"నూలు బట్టల ఎగుమతిపై వస్త్రపు కిమ్మత్తును బట్టి నూటికి 25 వంతుల మేరకు వున్న సుంకాన్ని నూటికి 10 వంతులకు తగ్గించినట్లు 1948 నవంబర్ 9 వ తేదీన ఇండియా ప్రభుత్వం ప్రకటించింది. నూటికి 10 వంతుల పన్నుకూడా ఎగుమతి వ్యాపారానికి నష్టదాయకమని ప్రభుత్వానికి తెలుపుకుంటూ మంది తెలియజేశారు వారి అభ్యర్థనను ఇండియా ప్రభుత్వం పర్యాలోచించి ఎగుమతి సుంకాన్ని పూర్తిగా రద్దుచేయడానికి నిశ్చయించింది"

మద్రాసు, మే 30—

చెన్నపురిలో నెలకొల్పనలచుకొన్న దేశీయ వైద్యపరిశోధక సంస్థ రెండు నెలలలో పనిని ప్రారంభించగలదని తెలుస్తున్నది.

యు పి కి లక్ష్యంగా నిర్ణయించబడిన 75,000 టన్నుల ధాన్యాదులలోను మే 30 వ తేదీనాటికి 1,25,000 టన్నులు ప్రాప్తించనట్లు నిర్ధారింపబడినవని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

అరెస్టు కాకుండా తప్పుకు తిరుగుతున్న కమ్యూనిస్టులు

నెలరోజులలోగా జిల్లా మేజిస్ట్రేట్ల ఎదుట హాజరుకావాలని ఉత్తరువు

మద్రాసు, మే 31—

ప్రజా శాంతి రక్షణ చట్టం సెక్షన్ 2 (1) (ఎ) క్రింద డిటెన్షన్ వారంట్లు వుండి అరెస్టుకాకుండా తప్పించుకు తిరుగుతున్న 102 మంది మద్రాసు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కమ్యూనిస్టులు 1949 మే 31 వ తేదీనుంచి నెలరోజుల లోగా ఆయా జిల్లా మేజిస్ట్రేటుల ఎదుట స్వయంగా హాజరుకావాలని నేడు ఫోర్ట్ సెంట్ జార్జిగెజిట్‌లో మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది

గడువులోగా హాజరుకాలేనివారు అందుకు గల ప్రత్యేకకారణాలను ఉదాహరిస్తూ, తాము ఎక్కడ వున్నదీ పూర్తి వివరాలను జిల్లా మెజిస్ట్రేటుకు గడువులోగా తెలియజేసేతప్ప ప్రజాశాంతిరక్షణ చట్టం సెక్షన్ 2 (6) (బి) క్రింద ఒక సంవత్సరంవరకు శిక్ష, జరిమానాకూడా విధింపవచ్చు.

హాజరుకావలసినవారి పేర్లు

విశాఖపట్టణం—బొర్నాలగెడ్డ రామలింగయ్య పైడా లచ్చన్న.

తూర్పు గోదావరి—కంచికట్ల నాగభూషణం, ఆడవిపాలెం. కొంపాటి పట్టాభిరామయ్య, కపిలేశ్వరపురం, ఇనుగంటి నారాయణరావు, కొండంగి. చిత్తజల్లు వెంకటకృష్ణారావు. (సి వి కె రావు.) కాకినాడ—జి యస్. బాలాజీదాస్, చింతం సత్యనారాయణదాసు, చిత్తూరి ప్రభాకర చౌదరి.

పశ్చిమగోదావరిజిల్లా—దాట్ల సూర్యనారాయణ రాజు, అన్నే వెంకటేశ్వరరావు, ఉద్దరాజు రామం (రామరాజు) కట్ల్సేని కాళీ, నాయుడు గూడెం. శ్రీపేరు మృత్యుంజయుడు.

కృష్ణాజిల్లా—చల్లపల్లి నారాయణరావు, చల్లపల్లి టి. వెంకటేశ్వర్లు, కొలమంచలి. వెంకటేశ్వరరావు, పెదవోలు. డి. హరిశ్చంద్రరాజు, మాలెంపాటి సీతారామయ్య, నిమ్మగడ్డ. చిలకం తిరుమలరావు బాలబాస్కరరావు, నిమ్మగడ్డ కాశీబోయిన ముత్తయ్య, రావి దుర్గా ప్రసాదరావు, రావివారి పాలెం. చంద్ర రాజేశ్వరరావు, మంగళాపురం, కడియాల గోపాలరావు, వెలసాని వాసుదేవరావు, పుప్పలపల్లి సుందరరామిరెడ్డి, ముక్కామల నాగభూషణం, నానా అంజనేయులు, వీరమాచనేని సూర్యవెంకటరాజ రత్నాకర ప్రసాదరావు (బొంబాయి ప్రసాద్) నూతక్కి రంగారావు

గుంటూరుజిల్లా:— సి. వి. శివయ్య, నర్సారావుపేట. మాచినేని బసవపున్నయ్య, రేపల్లె. పర్వతనేని వెంకటసుబ్బారావు, ఇంటూరు రావి వినతమ్మయ్య, తెనాలి. గూడా సీతారామయ్య, ఒంగోలు, మద్దెలకేశవులు, ఒంగోలు.

నెల్లూరుజిల్లా.—బి. శంకరరెడ్డి, జి. సి. కొండయ్య, వాసిలి. కె. శేషాద్రి అయ్యంగార్.

కర్నూలుజిల్లా:—సి. పుల్లారెడ్డి, వెలగోడు. జి. వెంకటరెడ్డి.

బళ్లారిజిల్లా.—కోటకొండ అంజనేయులు.

అనంతపురంజిల్లా: టి. నాగిరెడ్డి, యస్. రాజశేఖరరెడ్డి, బి. పద్మాకరం, యం. గోవిందులు.

మద్రాసు—యస్. సి. కృష్ణన్, బి. శ్రీనివాసరావు, ఆర్. హెచ్. నాథన్, టి. ఆర్. సుబ్రహ్మణ్యం, యస్. కె. కృష్ణన్, పి. రామమూర్తి, పి. జీవానందం, మోహన్ కుమారమంగళం, యస్. సుబ్రహ్మణ్యశర్మ, వి. పరమేశ్వరన్, కె. యం. కళ్యాణం, యస్. రామకృష్ణన్, మద్రాసువారు పోలీసు కమిషనర్ ఎదుట హాజరు కావాలి.

గోదావరి, గుంటూరు జిల్లాలలో కూడా కొత్త పోలీసు స్టేషన్‌లు

కమ్యూనిస్టు ప్రమాద నివారణచర్య

విజయవాడ, మే 31—

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాలలో కొత్తగా 32 పోలీస్ స్టేషన్‌లను ఐదు సర్కిల్స్‌కింద ఏర్పాటు చెయ్యబోతున్నారని తెలుస్తున్నది.

కృష్ణాజిల్లాకు 16 పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చెయ్యబడుతవి. (వీటి వివరాలు "ఆంధ్రపత్రిక" లోగడ ప్రకటించింది.) మునగాల, అవనిగడ్డ, అన్నవరంగ్రామాలలో మూడు సర్కిల్స్ ఏర్పాటు చెయ్యబడుతవి. కొత్త స్టేషన్‌లు మొదట కొంతకాలం ఔట్‌పోస్టులుగా పనిచేస్తవి. క్రమంగా అవి అన్ని ఏర్పాట్లతో బలమైన స్టేషన్‌లుగా వృద్ధి చెయ్యబడతవి.

ఈ కొత్త ప్రణాళిక క్రింద గుంటూరులో నాలుగుస్టేషన్‌లు ఏర్పాటు చెయ్యబడతవి పశ్చిమ గోదావరిజిల్లాలో నాలుగు, తూర్పు గోదావరి జిల్లాలో ఎనిమిది స్టేషన్‌లు ఏర్పాటు చెయ్యబడుతవి. కొత్తస్టేషన్‌లకు ఆయిదు పోలీసుదళాలు నియమింపబడుతవి. కమ్యూనిస్టు ప్రమాదాన్ని పూర్తిగా అరికట్టడం కోసం ప్రభుత్వం అవలంబింపదలచుకున్న విధానాన్ని అనుసరించి పోలీసు స్టేషన్‌లు ఏర్పాటు చెయ్యబడుతున్నట్లు తెలుస్తున్నది.

చెన్నరాష్ట్రం మోటార్ల రవాణా సలహా సంఘం

మద్రాసు, మే 31—

చెన్నరాష్ట్రం మోటారు రవాణా సలహా సంఘంలో సభ్యులుగావున్న మిస్టర్ ఇ. ఎ. వాల్ఫర్ (ఎం. ఎల్. ఎ) శ్రీ బి. పరమేశ్వరన్ (మంత్రి) శ్రీ యస్. దొరైస్వామి రాజీనామా చేయడంవలన వారి స్థానంలో సభ్యులుగా శ్రీ టి రామబ్రహ్మం, ఆంధ్ర మోటారు ట్రాన్స్‌పోర్ట్ ఎసోసియేషన్ (విజయవాడ) కార్యదర్శి, శ్రీ సి కాదన్ (ఎమ్. ఎల్. ఎ) మధుర, శ్రీ టి ఎస్. కృష్ణన్ను (సుందరం మోటార్స్. కంపెనీ డైరెక్టరు) మద్రాసు ప్రభుత్వం నియమించింది

చెన్నరాష్ట్ర ప్రాసెస్ సర్వర్ల మహాసభ

నెల్లూరు జిల్లా జడ్జి అధ్యక్షతను

నెల్లూరు, మే 30—

"ప్రాసెస్ సర్వర్లు ఉజ్జాయర పనులకై తమవిధులను నిర్వహించాలి పాట్లు కల్పించే ఆశలకు లోనుగారాదు. మీరు ప్రజారంజకులై ప్రజల విశ్వాసమును చూరగొనవలెను అప్పుడుగాని మీ కష్టములు గట్టెక్కజాలవు." అని ఈ దినం ఉదయం వి. ఆర్. కాలేజీ భవనంలో జరిగిన 22 వ చెన్నరాష్ట్రీయ సివిల్‌కోర్టు ప్రాసెస్ సర్వర్ల మహాసభకు అధ్యక్షత వహించిన నెల్లూరు జిల్లా జడ్జి శ్రీ వై. సుబ్బారావుగారు ఉద్బోధించారు.

అధ్యక్షుని ప్రారంభోత్సవము జరిపిన మిస్టర్ యం. ఎ అన్సారీ (ఎ. ఎల్ ఎ) వి సభాస్థలికి మేళతాళములతో ఊరేగింపుతో తీసుకొని వచ్చినారు. సభకు ప్రతినిధులు అన్ని జిల్లాలనుండి 200 మందికి పైగా హాజరైనారు సభాభవనం ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయింది ప్రతినిధులకు భోజనవసతి యేర్పాట్లు చేసినారు.

జిల్లాకోర్టు సెంట్రల్ నాజర్ శ్రీ యస్. కృష్ణయ్యగారు ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, ప్రాసెస్ సర్వర్లు సంఘం 22 సంవత్సరము నుండి క్రమ మార్గముల కృషి చేస్తున్నా యింత వరకు తమ కష్టములు తీరే సూచనలు కనుపించలేదని, ప్రాసెస్ సర్వర్లకిచ్చే జీతంగాని, అలవెన్సుగాని కాలపరిస్థితులను బట్టి కూటికి, గుడ్డకు చాలకున్నవని, ప్రాసెస్‌సర్వర్లకుకూడా దేశభక్తి, ప్రజాసేవయందు ప్రీతికలవని, గలితిని నీళ్ల త్రాగి తమ విధులను నిర్వహించవలసిన వారుగా నున్నారని. పూటలో తిరిగి నాలుగుజాములు బట్వాడా చేసే ఫోస్టుమన్‌కు నెల ఒకటికి 60 రూపాయలు జీతం దున్నలు, గొడుగు, చెప్పులు యిస్తుండగా యెండనక, వాననక పల్లెపల్లెతిరిగే ప్రాసెస్‌సర్వరుకు నెల ఒకటికి 25 రూపాయలకు మించిన జీతం లేదని ఈ అన్యాయమును వెంటనే తొలగించవలెనని విన్నవించారు.

అధ్యక్షుడు తన ఉపన్యాసంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి రెండు సంవత్సరాలుకూడా పూర్తి కాలేదని, ఎన్నోక్లిష్ట సమస్యలు పరిష్కరింపబడవలసి వున్నవని, ఈ దశస్థితులలో ప్రాసెస్ సర్వర్లు, మిరిమీరి కోరగూడదని, కాని ప్రభుత్వం ఈ చిన్న ఉద్యోగుల కష్టముల తొలగించుటకు ప్రయత్నించుట న్యాయమని చెప్పినారు.

వారు సత్యం అహింసలను మరచిపోకూడదని, ఈ ఉపదేశాలను ప్రతివారు విలయించినంతవరకు తమ జీవితంలో కార్యరూపేనా అనుష్ఠించవలసిందని హెచ్చరించారు.

మహాసభను ప్రారంభించిన మిస్టర్ యం ఏ. అన్సారీ (ఎం. ఎల్. ఎ) ప్రభుత్వంమీద వొత్తిడి లేనిదే కార్యం సాధించబడజాలదని అవొత్తిడి కూడా న్యాయ సమ్మతంగాను, శాస్త్రీయ పద్ధతుల మీద వుండవలెనని అన్నారు.

వారి కష్టములు న్యాయమైనవని, వారి సంఘాన్ని మరింత సంఘటితం చేయవలెనని సలహా యిచ్చారు.

కమ్యూనిస్టులకు బెయిలు

మద్రాసు, మే 31—

కమ్యూనిస్టుపార్టీ సభ్యులని చెప్పబడిన శ్రీ బి నాగేశ్వరరావును, మరి పదిమందిని వారికి విధించబడిన శిక్షలపై చేసుకున్న అప్పీలు పరిష్కరించబడేవరకు జామీనుమీద వదలవలసినదిగా నేడు మిస్టర్ జస్టిస్ పి. గోవిందమీనన్ ఉత్తరువుచేశారు

వీరందరికి ప్రజాశాంతిరక్షణచట్టం 8 వ సెక్షను క్రింద గన్నవరం తర్డ్‌క్లాస్ మేజిస్ట్రేటు నాలుగేసి మాసాల కఠినశిక్ష విధించారు. 1948 ఆగస్టు 24 వ తేదీన ముద్దాయిలు నన్నగ్రామంలో ఒక సభ జరిగిన సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ జెండాను ఎగురవేశారు. పోలీసులు ఆ జెండాను తీసివేయమని ఆజ్ఞాపించారు. జెండా అప్పుడు తీసివేసినా తిరిగి ఎగురవేశారు. దానిపై పోలీసులు కేసుపెట్టగా మేజిస్ట్రేట్ పైవిధంగా శిక్షలు విధించారు.

దీనిపై ముద్దాయిలు చేసిన అప్పీలునుపరిష్కారం నిమిత్తం కృష్ణాజిల్లా కోర్టుకు పంపిస్తూ ఈలోగా ముద్దాయిలను జామీనుమీద వదలవలసినదిగా హైకోర్టు ఉత్తరువు చేసింది.

ఉచితము



మా 555 నెం. క్లాక్ హెయిర్ ఆయిల్ ఉపయోగించిన ఏలాటి కురులైనా నల్లగా మారిపోతుంది. ఈ తైలం రాలుడు మున్నగు రోగాలను పారద్రోలి కురులను దీర్ఘంగాను, సుందరంగాను, కుటిలంగాను చేస్తవి. ఒక సీసా ధర రు. 2-4-0 3 సీసాల (పూర్తి కోర్సు) రు 5-15-0.

ఈ తైలాన్ని ప్రచారం నిమిత్తం మేము అందమైన ఒక ఫ్యాన్సీ మూగ రిస్టువాచీని. ఒక (న్యూ గోల్డ్) వుంగరాన్ని ఒక సీసా తైలం కొనే వారికి, మూడు సీసాలు కొనేవారికి నాలుగు మూగ రిస్టువాచీలు, నాలుగు న్యూ గోల్డు ఉంగరాలు ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించుకున్నాము. ఈ తైలం మీకు నచ్చకపోతే ధర వాపసు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

AMERICAN TRADING AGENCY
PB 75 (AP.) AMRITSAR

WANTED influential and capable Chief Agents and Special Agents all over the Province to represent the Largest Motor Insurance Company of S India THE PREMIER LIFE & GENERAL INSURANCE Co. Ltd. Madras 1., offering various attractive rebates, charging Low Premiums to Policy-holders and liberal terms to Representatives and insuring about 15,000 Vehicles with an Annual Premium income of Rs 10,00,000. Season fast approaching, apply sharp

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు విచ్చును గుణం కావలెను. ధర్మ వాపసు చేయబడును. తెలుపు కొంచెమై యుండిన రు. 3-0-0. మధ్యరకమై యుండిన రు 5-8-0 పూర్తిగా యుండిన రు. 8.

గమనింపు:— ఇది మెదడుకు కంటికి మంచి పోషణ విచ్చు ఔషధము

GUPTHA LABORATORIES (F)
4 Commercial Bldgs
Netaji Subhas Road, Calcutta.

కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1-8-0. పోస్టుఖర్చు అ. 6. రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. జై హింద్ బుక్ డిపో, అరుణాచల మొదలివీధి, 28 నెం. మద్రాసు.

చేనేత చీరలు

అందమైనవి. అన్ని రంగులవాను 3", 4" నిడివి. జరీబార్డరులు గలవి. తయారుచేసి లోకుగా తక్కువ ధరలకు సప్లయి చేస్తున్నాము.

UNITED HANDLOOM TEXTILES
11/34, Teppakulam Street, COIMBATORE.

ఫం: "MAHAL"

అసలైన రంగూన్ వజ్రాలు

బెల్జియం స్టార్ వజ్రాలు

నం. 2971

రెండుమార్లు పాలిష్ చేయబడినవి. చక్కగా కోయబడినవి. అందరికీ ఉపయోగపడేట్లు ముచ్చటగా తీర్చబడినవి ధరల వివరాలకు క్రింది చిరునామాకు వ్రాయండి

తాజ్‌మహల్ డైమండ్స్

బిగ్‌బజార్, తిరుచిరపల్లి

స్టాకిస్టులు

(1) వెంకటరత్నంగారు డైమెండ్ హాల్ తెనాలి
(2) మెసర్స్ విక్టరీ డైమెండ్ హాల్ మెయిన్‌రోడ్డు గుంటూరు.
(3) మున్న సుబ్బారావు నగల వ్యాపారి పాలకొల్లు
(4) నల్ల తాతయ్య నాయుడు అండ్ సన్స్ అనకాపల్లి.
(5) తోట రంగనాయకులు అండ్ సన్స్ పాలకొల్లు
(6) నెర్వటి బాలయ్యసెట్టి నంద్యాల.

పంపు సెట్లు

"పెట్టరు" ఇంజన్లు
"కిర్లోస్కరు" పంపులు

టాలీలమీకగాని, ఇనుపధ్రాలముగాని ఏగించిన కూడా ఇవ్వగలము

వినపాముల సీతారామయ్య అండ్ కంపెని

వ్యాపారోడ్డు - విజయవాడ

బైజుపేట - గుంటూరు

ఎస్. వి. ఎల్. అగ్రికల్చరల్ అండ్ ఆటోమొబైల్ స్టోర్సు. ఏలూరు

లేఖలు

హిందూస్థానీతో పాటు మాతృభాష ప్రోత్సాహం

అయ్యా!

ప్రస్తుతం దక్షిణభారత హిందూస్థానీ ప్రచార సభవారు నడుపుతున్న హిందీ ప్రాథమిక పరీక్షలకు తెలుగులో ప్రశ్నపత్రాలివ్వటంపోవుటచే మాతృభాషలో నాల్గవ తరగతి చదువువిద్యార్థులు సైతం హిందీపరీక్షలకు కూర్చొని వ్యాప్తి ఉన్నత పరీక్షలకు హాజరగుచున్నారు. ఇటువంటి ఆంధ్ర విద్యార్థులు హిందూస్థానీ భాషా ప్రావీణ్యము సంపాదించినా మాతృభాషాజ్ఞానం బొత్తిగా లేకపోవటం మూలంగా ఉన్నతపరీక్షలలో ఉత్తీర్ణులు కాలేకపోతున్నట్లు తెలియవచ్చుచున్నది.

ఉన్నత పరీక్షలవలెనే ప్రాథమిక పరీక్షలకు కూడా ఆంధ్ర భాషలోని కొన్ని పాఠ్య గ్రంథాలు నిర్ణయించి వాటిలో పరీక్షలు జరిపిన జాతీయ భాషతోపాటు మాతృభాషాజ్ఞానాన్ని ఆంధ్ర హిందీ విద్యార్థులు పొందగలుగుతారు.

ఇకనుంచి ప్రాథమిక పరీక్షలను నడుపు ఆంధ్రరాష్ట్ర హిందూస్థానీ ప్రచార సంఘం వారు ఈ విషయమై తగు శ్రద్ధ తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

కోసూరు, 24-5-49 } రెంటచింతల లక్ష్మీనారాయణరావు, కార్యదర్శి
ఆంధ్రకేసరి హిందూస్థానీ ప్రేమీమండలి.

రావులచెర్వు మరమ్మత్తు

అయ్యా!

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా తూర్పు మైలవరం ఎస్టేటువారికి చెందిన నాగులూరు గ్రామములో రావులచెర్వు అనుగొప్ప చెరువు కలదు. చెర్వుక్రింద పల్లం పొలము 350 యకరాలకు పైగా వున్నది. చెరువు అభివృద్ధి చేసినచో రెట్టింపుభూమి సాగుకాగలదు. నవరు చెరువు 1947 సంవత్సరం ఆగస్టు నెలలో వచ్చిన గాలివానకు పాడయిపోయి కలంగా (చెరువుగట్టు) గొప్పగండి పడినది. ఆగండి మరింత పెద్దదయి 1358 ఫసలీకి పంటకు ఉపయోగపడకుండా పోయినది. అందువలన 1358 వ ఫసలీకి చెర్వు వరిపొలానకు ఉపయోగపడనందున 4000 బస్తాలపైగా వరిపంట నష్టం జరిగినది.

అటుపిమ్మట గత ఫిబ్రవరి 11 వ తేదీన నాగులూరు, తోటకోడు, వెలవడం, కీర్తిరాయన గూడెం గ్రామాల రైతులకు రెవిన్యూమంత్రి జిల్లా కలెక్టర్ వగైరాల అందరకు పిటీషనులు పంపుకొంటిమి. పి. డబ్ల్యు. డి. ఇంజనీర్ ఎస్టిమేటు తయారుచేసి జిల్లా కలెక్టర్‌కు పంపుట జరిగినది. అంతటితో వ్యవహారము ముగించినది. వర్షాకాలము సమీపించినది. చెర్వులక్రింద నారులు పోయు తరుణమువచ్చినది.

ఇక అలస్యం జరిగిన గత సంవత్సరము వచ్చిన దుస్థితియే 1359 ఫసలీకి తప్పదు. మా కష్టనష్టములేగాక ఈ ఫసలీకి పంటపండని యెడల ఈ ప్రాంతమునకు కరవు తప్పదు. కనుక … పెద్దలు ఈ విషయము ప్రభుత్వము … ప్రభుత్వ దృష్టికి మా దుస్థితిని తెచ్చి రావులచెర్వును 1358 ఫసలీకి అత్యవసర మరమ్మత్తుచేయించి, పల్లం సాగుకు వుపయోగపడునట్లు చేయించి, మా కష్టములు తీర్చుదురని ఆశించుచున్నాము.

తోటకోడు 29-5-49 } ఇట్లు, కాండ్ర పుల్లయ్య

మాచర్లవారిపాలెం వైశ్యుని హత్య

ఏడుగురిపై చార్జి షీటు

నెల్లూరు, మే 30—

గత జనవరి 30 వ తేదీని నెల్లూరు తాలూకా మాచర్లవారిపాలెం వాస్తవ్యుడు దోర్ల రమణయ్య అనే వైశ్యుని హత్య జరిగిన సందర్భంలో గ్రామవాస్తవ్యులు షేక్ మదార్ సాహేబ్, నాయుడు కామచంద్రారెడ్డి, నాయుడు సుబ్బరామిరెడ్డి, నాయుడు సుందర రామిరెడ్డి, సిద్దవరపు పిచ్చిరెడ్డి, పొలవర్తి ఆదిశేషారెడ్డి, ఇసనాక శేషురెడ్డి (గ్రామ మునసబు) అనువారి మీద నెల్లూరు స్టేషనరీ సబ్‌మేజిస్ట్రేటు కోర్టులో ఇండియన్ పీనల్ కోడ్ 302,379,201,202 సెక్షన్ల క్రింద ఛార్జిషీట్ దాఖలు చేయబడింది.

ముద్దాయి లందరు మాచర్లవారిపాలెం కాపురస్థులు. మూడవ ముద్దాయి 2 వ ముద్దాయి తండ్రి. నాల్గవ ముద్దాయి 5 వ ముద్దాయి బావమరది. 2, 3 ముద్దాయిలకు బంధువు 6, 7 ముద్దాయిలు. 3, 5 ముద్దాయిల అనుచరులు.

మొదటి ముగ్గురు ముద్దాయిలు రిమాండులో వున్నారు. 7 వ ముద్దాయి జామీన్‌మీద విడుదల చెయ్యబడ్డారు. 4, 5, 6 ముద్దాయిలు పరారయినారు.

ప్రాసిక్యూషన్ కథనమిది:—గత జనవరి 30 వ తేదీని రమణయ్య, మదారు సాహేబ్‌ను వెంటబెట్టుకొని యేదో స్వంతపనిమీద నెల్లూరికి బయలుదేరినాడట. ఆ సమయంలో అతనివద్ద రు. 2,000 నగదు, లెక్కలపుస్తకము వున్నవట. ఆయన 3, 4 ముద్దాయిల ఎరువుల గొట్టము సమీపించినప్పుడు, 2, 3 ముద్దాయిలు రమణయ్యను చేదుపునందొడి గడ్డివాముల చాటునకు తీసుకొనిపోయి హత్య చేసినారట. తదనంతరం ఆయన శవాన్ని ఒక బావిలో పడవేసినారట.

ప్రాసిక్యూషన్ తరపున 19 మంది సాక్ష్యం చెబుతారని తెలుస్తున్నది.

సంగుపాలెంలో ధాన్యం జప్తు

(మన విలేఖరి)

నిడుబ్రోలు, మే 30—

సంగుపాలెం వాస్తవ్యులు ఇద్దరి 'యి' ఫారం ప్రకారం 20 బస్తాల ధాన్యం దాచివేసినందుకు స్పెషల్ డ్యూటీ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ సి. హెచ్. యల్. కాంతారావుగారు 28 వ తేదీన జప్తుచేశారు.

వీరేశలింగంగారి సాహిత్యసేవ

శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారి జోహార్లు

రాజమండ్రి, జూన్ 1—

శ్రీ వీరేశలింగం పంతులుగారి 31 వ వర్ధంత్యుత్సవం మే 27 వ తేదీని హితకారిణీ సమాజం యాజమాన్యాన రాజమండ్రి పురమందిరంలో ఘనంగా జరిగింది. శ్రీ అవంత్స రామారావుగారు సభకు అధ్యక్షతవహించారు. ఎందరో పుర ప్రముఖులు, విద్యాధికులు, శ్రీ పునర్వివాహాలు చేసుకుని గౌరవంగా, సుఖంగా జీవిస్తున్న పెక్కుమంది దంపతులు ఉత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ పంతులుగారిని గూర్చి పరిశోధన సలిపిన విద్యాధికుడైన ఒక వక్తను ఆహ్వానించి ఆయన చేత ప్రతి వర్ధంత్యుత్సవంనాడు ఉపన్యాసం యిప్పించడానికి, ఆయనను హితకారిణీ సమాజం యాజమాన్యాన తగురీతిని సత్కరించుటకు ఏర్పాటు చేయబడినదని శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు తెలియజేశారు. అవిధంగా నాల్గేడు సంవత్సరములు జరిగిన తర్వాత ఆ వుపన్యాసాలను కలిపి అచ్చొత్తించిన, పంతులుగారి జీవిత విశేషాలు తెలుసుకొనుటకు వీలుకలుగుతుందనికూడా ఆయన అన్నారు. ఈ విధానం ఈ ఉత్సవంతోనే ప్రారంభమై శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు ఆనాటి సభకు వక్తగా ఆహ్వానింపబడ్డారు.

సాయంకాలం మంగళ వాద్యాలతో, మల్లంపల్లి సోమశేఖర శర్మగారిని ఊరేగిస్తూ, పురమందిరానికి కొనివచ్చారు. సభా ప్రారంభానికిపూర్వం శర్మగారు వేదికమీదకు రాగానే పలువురు పుర ప్రముఖులు ఆయనను పుష్పమాలాలంకృతునిగా జేశారు.

ప్రార్థనానంతరం హితకారిణీ సమాజ కార్యదర్శి శ్రీ దంగేటి నారాయణస్వామిగారు వార్షిక నివేదికను సమర్పించారు. 1947 వ సంవత్సరంలో కోర్టు వ్యవహారముల పరిష్కరింపబడిన వెనుక సమాజము మంచి స్థితిలోనికి వచ్చి ప్రతికార్యము సంఘంలో యేకాభిప్రాయంతోనే జరుగుచున్నదని తెలియపరచారు. పంతులుగారు యిచ్చిపోయిన ఆస్తులను మరమ్మత్తు చేయించుట వలన ప్రస్తుతం నెలకు సుమారు వెయ్యి రూపాయల ఆదాయము వచ్చుచున్నదని తెలియజేశారు. పంతులుగారి గ్రంథముల ముద్రించుటలో ఎక్కువ శ్రద్ధ వహించుచున్నామని కూడా ఆయన తెలియపరిచారు.

అటుపమ్మట సదస్యులు రామన్నగారు నూతన పదహార్లతోను, నూతన వస్త్రాలతోను శ్రీ సోమశేఖర శర్మగారిని సత్కరించారు.

శ్రీ శర్మగారు తమ ఉపన్యాసంలో క్రిందివిధంగా తెలియజేశారు:

"ఆంధ్రులకు మొట్టమొదట అభ్యుదయ మార్గం చూపింది శ్రీ వీరేశలింగం పంతులుగారు. సంఘంలోని కల్మషంతొలగించి జాతికి బలంచేకూర్చాలని తెలుసుకొన్న మహాపురుషుడాయన. దేశంలోని ప్రజలు విద్యాధికులైనప్పుడే, దేశం పురోగమించగలదనే దృఢవిశ్వాసంగల ప్రజ్ఞాధురీణు డతడు. విద్యావంతులైనవారు తమ ధర్మాన్ని, కార్యతను గుర్తెరిగి మిగతవారికిగూడా విద్యాధికులనుగా చేయువలయునని, కంఠశోషం చేశారు. సాహిత్యంతోనే ఆయన ఆశయాలను ఫలింపజేసుకొన్నారు. ఏ సాహిత్యాన్ని యెంతవరకు మలిచి, తీర్చి దిద్దాలో అంతవరకు పరిశోధనగావించి మనకు అందజేసిన మహోపకారి. మనజాతి అభివృద్ధికొరకు పిన్నలను, పెద్దలను, స్త్రీలను ఆయన మేల్కొలిపి, మన కొనరించిన సేవను తెలుసుకొనలేక పోయ్యామంటే అంతకంటె విచారింపవలసిన విషయ మేమున్నది? మద్రాసు అంతా వెతికి గాలించిన నాకు కవుల చరిత్ర రెండు సంపుటాలు దొరకనే లేదంటే యెంత సిగ్గు పడవలసిన విషయం! ఆయన లక్ష్యాలు, ఆశయాలు కొంతవరకైనా నెరవేర్చ గలిగిన దీక్షగలవారు ఈ సమాజంలోనికి వచ్చారని ఆ నివేదికవలన విని చాలా సంతోషించుచున్నాను."

పంతులుగారి రచించిన గ్రంథాల ప్రాశస్త్యాన్ని గూర్చి మాట్లాడుతూ, కవులచరిత్ర చాలా ఉత్కృష్టమైన గ్రంథమనీ, నేనాటికిని దానివిలువ తగ్గదనీ శర్మగారు తెలియపరచారు. శ్రీ శర్మగారు తాను పంతులుగారిమీద రచించిన వ్యాసాన్ని చదివారు.

శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

కడపలో నిమ్నజాతుల బాలికలకు హాస్టల్

కడప, మే 31—

కడపజిల్లా హరిజన సేవక సంఘ కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాస మొదలియార్ క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"జిల్లా హరిజన సేవాసంఘంవారి యాజమాన్యమున "మాత కస్తూరిబాయి హాస్టల్" పేర హరిజన, యానాది, ఎరుకల, కోయ (వాల్మీకి) బాలికలకు ఉచిత వసతిగృహము జూలై 1 వ తేదీనుంచి ప్రారంభింపబడుతుంది. ఇందు చేరదలచిన బాలికలు తమ దరఖాస్తులను జూన్ 15 వ తేదీ లోపుగా నాకు పంపవచ్చు. ఈ సంవత్సరం 12 మంది బాలికలకు మాత్రమే ప్రవేశముండును.

నక్కలకాలవపై షేక్ అహ్మద్ బ్రిడ్జి నిర్మాణం

ఏలూరు, మే 28—

పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టర్ జనాబ్ షేక్ అహ్మద్‌సాహెబ్ బహదూర్ 25 వ తేదీన పాలకొల్లు ఆచంట రోడ్డుమీదవున్న నక్కలకాలువపై ఒకవంతెనకు శంకుస్థాపనచేశారు. జాతీయ జీవనంలో రోడ్లకుగల ప్రాముఖ్యాన్ని గురించి ఆయన చెప్పారు. వంతెన పూర్తి అవ్వడానికి అటుమిమ్ముగా బస్సు సౌకర్యంకలిగించబడుతుందని ఆయన తెలియజేశారు.

కొత్త వంతెనకు జిల్లా కలెక్టర్ పేరు పెట్టబడింది, వంతెన పేరు షేక్ అహ్మద్ బ్రిడ్జి.

తెలుగునాడు

గుంటూరు

ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల మహాజన సభ ఆహ్వాన సంఘసమావేశం మే 29 వ తేదీ సాయంత్రం 3 గంటలనుండి 6 గంటలవరకు గుంటూరు నగరంలోని సంఘకార్యాలయ భవనమునందు జరిగింది. ఆంధ్రరాష్ట్రములోని పలు ప్రాంతములనుండి నానావిధములగు వెనుకబడిన జాతుల సంఘనాయకులు 50 మందికిపైగా సభకు హాజరైనారు. సంఘ ప్రచారం, సంఘనిధి వసూళ్ళను గూర్చిన కార్యక్రమము నిర్ణయించబడింది. ఆహ్వానసంఘానికి మరియేడుగురిని సభ్యులుగా కో-ఆప్టుచేసుకోవడమైనది. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించుటకు సభలతో ఒక ఉపసంఘం నియమింపబడింది. జూన్ 10 వ తేదీ ఉదయం 8 గంటలకు విజయవాడ ఆంధ్రరాష్ట్ర రజకజన సేవాసంఘ హాస్టల్ భవనము (దుర్గాకళా మందిరమువద్ద) ఉపసంఘ సమావేశం జరుపుటానికి తీర్మానించడమైనది.

* * *

పాత గుంటూరులో మే 25వ తేదీన ప్రస్తుతము గుంటూరు పట్టణమందు నడుపబడుచున్న ప్రభుత్వ వయోజన విద్యాశిక్షణ కేంద్రము తరపున మూడవ వయోజన విద్యాకేంద్రమునకు శ్రీ పి. వెంకటప్పయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. వయోజనశిక్షణ కేంద్ర ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. వి. సుబ్బారావుగారి నాయకత్వాన హిందూ కాలేజి హైస్కూలు నుండి పాత గుంటూరువరకు ఊరేగింపు జరిగింది. శ్రీ వెంకటప్పయ్యగారు శ్రీ యస్. వి. సుబ్బారావుగారు వయోజన విద్యావశ్యకతను గూర్చి ముచ్చటించారు. శిక్షణ కేంద్ర సహాయోపాధ్యాయులు శ్రీ బి. వి. యస్. ప్రకాశరావుగారు వయోజన విద్యకు సంబంధించిన చిత్రపటములను సభికులకు ప్రదర్శించారు. సభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు కూడా మాట్లాడారు. శిక్షణ కేంద్ర విద్యార్థులు వయోజన విద్యావిషయక నాటికను ప్రదర్శించారు. కేంద్ర విద్యార్థులు శ్రీ కృష్ణమూర్తిగారు బుర్రకథను చెప్పారు.

హిందూపురం

హిందూపురం ఇ. సి. యం. హైస్కూలు పూర్వ విద్యార్థులసంఘ ప్రథమ వార్షికోత్సవం 29 వ తేదీన హైస్కూలునందు శ్రీ పి. కృష్ణమాచారి (అనంతపురం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్) గారి అధ్యక్షతనుజరిగింది. సంఘాధ్యక్షులు శ్రీ కటా వెంకటశేషయ్యగారు శ్రీ పి. కృష్ణమాచారిగారికి స్వాగతపత్రం సమర్పించారు శ్రీ బి. వేణురావుగారు వార్షిక నివేదికను సమర్పించారు. కోశాధికారి శ్రీ జి యం. ఆనంద కృష్ణమూర్తిగారు ఆదాయవ్యయ పట్టికను సమర్పించారు స్థానిక మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ, హైస్కూలునందు ఖాళీపడిన స్థానములను భర్తీ చేయుటకుపాధ్యాయులు దొరకలేదన్నారు అధ్యక్షులవారు తమ తుదిపలుకులయందు పూర్వ విద్యార్థి సంఘాల కర్తవ్యాన్ని గూర్చి హెచ్చరించారు. వార్షికోత్సవం సందర్భంలో శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారిచే రచింపబడిన "పెండ్లి తరిపీదు", లలితకవి శ్రీ గురుమూర్తిగారి "వీధి నాటకము", మరికొన్ని నాటికలు ప్రదర్శింపబడినవి.

కంచిసముద్రం

హిందూపురం ఫిర్కా డెవలప్‌మెంటు కమిటీ సమావేశం 29 వ తేదీన కంచి సముద్రం గ్రామంలో అనంతపురం జిల్లా కలెక్టర్ శ్రీ వివేకానందమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. ఫిర్కాడెవలప్‌మెంటుఆఫీసర్‌కోరికప్రకారం డిపార్టుమెంటు వారి వలన కావింపబడిన పనుల పట్టికను ముద్రించుటకు కమిటీ వారు సమ్మతించిరి. కొన్ని గ్రామములయందు నూతన కాలువలు, మురికిదొడ్లు, ప్రజలు స్నానము చేయుటకు అనుకూల వడుపీటి నిలయములు కట్టుటకు కమిటీ వారు అంగీకరించిరి. వానిని ఏర్పరుచుటకు సుమారు రూ. 10,000/-ఖర్చు అగునని అంచనా వెయ్యబడింది, అందుకుగాను ఎల్లెప్పజలు మూడవ వంతు మాత్రము ధనరూపమునగాని, కూలీల వలనగాని తీర్చ వచ్చును. నూతనముగ 10 రాత్రి బడులు నడుపుటకు, యికముందు ఆటలు వ్యాసరచనముల్లగు పోటీలయందు గెలుపొందిన వారికి బహుమతులు, గ్రామసేవ సంఘములకు "రోలింగ్ షీల్డు" యిచ్చుటకు గ్రామవైద్యశాలకు గ్రాంటులు నిచ్చుటకు తీర్మానించారు.

విజయవాడ

25 వ తేదీ సాయంత్రం ఆంధ్రాసిమెంటు ఫ్యాక్టరీ ఎంప్లాయీస్ యూనియన్ షష్ఠమవార్షిక సర్వసభ్య సమావేశం శ్రీ భీమన సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది. 1948-49 సంవత్సరపు కార్యదర్శి నివేదిక, జమాఖర్చులు ఆమోదించబడినవి. దిగువసభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షులు: శ్రీ వి. యస్. ఆర్. ఎ. వి. పి. శేషగిరిరావు ఉపాధ్యక్షులు: మిస్టర్ అబ్దుల్ నబీ. ప్రధాన కార్యదర్శి: శ్రీ సామంతపూడి వెంకటసుబ్బరాజుగారు. సహాయ కార్యదర్శి: శ్రీ పామర్తి ఎరకునాయుడుగారు కోశాధికారి: శ్రీ పరిమి సూర్యప్రకాశరావుగారు. మరి 12 మంది కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

రాజమండ్రి

వాఙ్మయగ్రంథమండలి ప్రారంభోత్సవం శ్రీరామ కాల భక్తపూర్ణ భాండాగారంలో శ్రీకామయూరి సర్వేశలింగం గారి అధ్యక్షతను 29 వ తేదీని జరిగింది. శ్రీ వెల్లా వెంకటరత్నంగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పురిపి సూర్యనారాయణగారు (విజయవాడ) మాట్లాడుతూ గ్రంథమండలికి అన్ని విధాల ప్రజలు సహకరించవలసిందిగా అర్థించారు. శ్రీ కవికొండల వెంకటరావు పి. రామమూర్తిగారు, అతిథులు ప్రసంగించారు.

మదనపల్లి

సంగీతభూషణ శ్రీ టి లక్ష్మీనారాయణశాస్త్రిగారు మే 28 వ తేదీన దివ్యజ్ఞాన సమాజ మందిరంలో జరిగిన బహిరంగసభలో వీణ వాయించారు. శ్రీ యం. కె. రామచంద్రశర్మగారు (అడ్వొకేటు) గాయకుని పరిచయంచేస్తూ శ్రీ శాస్త్రిగారు మదనపల్లిలో ఒక సంగీత పాఠశాలను నెలకొల్పదలచుకున్నారని తెలియజేశారు.

వేంపాడు

భీమవరం తాలూకా వేంపాడు గ్రామంలో శ్రీ వేగేశన చినలక్ష్మీనరసింగరాజుగారిచే నూతనంగా నిర్మింపబడిన లక్ష్మీపతిరాజు గ్రంథాలయ వార్షికసభ పండిత సత్యనారాయణరాజుగారి అధ్యక్షతను 29 న తేదీని జరిగింది. శ్రీ వేగేశన సూరపరాజుగారిచే జెండా ప్రతిష్ఠాపన జరుపబడింది. శ్రీ తల్లావఝల ప్రకాశరాయడుగారు గాంధీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరాజుగారు కవికి—కావ్యమునకు గ్రంథాలయమునకు గల అవినాభావసంబంధమును గూర్చి విపులంగా ప్రసంగించారు శ్రీ నార్ల వారి నాటికలను గూర్చి ముచ్చటిస్తూ ఎల్లెటూరి జీవనమును నార్లవలె చిత్రించిన కవి ఇంతవరకు పుట్టలేదన్నారు. "కొత్తగడ్డ"లోని కొన్ని ఘట్టాలు వినిపించి, ఒక "కొత్తగడ్డ"ను ముళ్ళపూడి తిమ్మరాజుగారి తరపున గ్రంథాలయానికిచ్చారు. తన గ్రంథాలను కూడా ఆయన ఇచ్చారు. పిమ్మట భీమవరం కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పెద్దాడ రామస్వామిగారు, అధ్యాపకులు శ్రీ సోమయాజులుగారు, కాంగ్రెస్ నాయకులు శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజుగారు భీమవరం రేంజి డిప్యూటీ ఇన్స్పెక్టర్ వివిధ విషయాలను గూర్చి ప్రసంగించారు.

కొరిడేపాడు

మే 23 వ తేదీని ఈ గ్రామంలో వయోజన కేంద్రానికి ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ తె. రాఘకోటయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. సభ జరగడానికి ముందు వయోజనోపాధ్యాయులు పెద్ద ఊరేగింపు జరిపారు. అధ్యక్షులు వయోజన విద్యావశ్యకతను గూర్చి ప్రసంగించారు. తరువాత ఉపాధ్యాయ శిష్యులు కొందరు మాట్లాడారు. సభలో మధ్యమధ్య వయోజన గేయాలు పాడబడినవి. గ్రామ పెద్దలు కొందరు మాట్లాడుతూ తమ అనుభవాలను తెలియజేశారు.

లేపాక్షి

అనంతపురం జిల్లా కలెక్టర్ శ్రీ వి. వివేకానందమూర్తిగారు 29 వ తేదీన లేపాక్షి గ్రామమున వివేకానంద ఉన్నత పాఠశాల భవనమునకు శంకుస్థాపన చేశారు. పాఠశాల సమితివారు కలెక్టరుకు సన్మానపత్రం సమర్పించారు. పాఠశాలకు క్రీడాస్థలం హాస్టల్ ఏర్పాటుచెయ్యడానికి ప్రభుత్వంచే సహాయం చేయించవలసిందిగా కోరారు. శ్రీ డి. సూర్యనారాయణరావు, ఫిర్కా డెవలప్‌మెంటు ఆఫీసరు మాట్లాడుతూ, గ్రామాలలో ఉన్నత పాఠశాలను నెలకొల్పడం యిదే మొదలు అని చెప్పారు. శ్రీ లేపాక్షి వెంకట నారాయణప్పగారి వందనములతో సభ ముగిసింది.

భీమునిపట్నం

ఇటీవల భీమునిపట్నంలో గంట స్తంభంవద్ద పట్టణ మునిసిపల్ చైర్మన్ శ్రీ కలికొట్ల సూర్యనారాయణ నాయుడుగారి అధ్యక్షతను నూలు, బట్టల వర్తకులు, దర్జీల సభ జరిగింది. నేత పారిశ్రామికులు, వలల పారిశ్రామికులు ఆదిగాగల మొత్తం 400 మందికి పైగా సభలో పాల్గొన్నారు. అఖిలభారత తంతుక గృహపరిశ్రమల కాంగ్రెస్ మహాసభాహ్వాన సంఘాధ్యక్షులు శ్రీకాలేపు సూర్యనారాయణరావుగారు పారిశ్రామికుల కష్టాలను వివరిస్తూ ప్రసంగించారు. అందరు కాంగ్రెస్‌ను బలపరచవలసిందిగా ఆయన హెచ్చరించారు. తరువాత గ్రామ వైస్ చైర్మన్ శ్రీ పూసర వెంకట్రావుగారు ఉపన్యసించారు.

నెల్లూరు

29 వ తేదీ సాయంత్రం నెల్లూరు జిల్లా ఆయుర్వేద మండలి, మూలాపేట సంస్కృత కళాశాలలో శ్రీ పులిగండ్ల నృసింహశాస్త్రిగారి అధ్యక్షతన సభ యేర్పాటుచేయబడింది. ఆయుర్వేద వైద్య ప్రాముఖ్యమును గురించి శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య, యేటూరు శ్రీనివాసాచార్యులు, లోకా వెంకట్రామయ్యగార్లు ఉపన్యసించారు. మండలి దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకొనబడింది: అధ్యక్షుడు:—శ్రీ పులిగండ్ల నరసింహశాస్త్రిగారు. ఉపాధ్యక్షుడు: శ్రీ యేటూరు శ్రీనివాసాచారిగారు; కార్యదర్శిగా కురిగంటి తిరుపతిరెడ్డిగారు కోశాధిపతి, కేసరి గురుమూర్తిశాస్త్రిగారు.

చిత్తూరుజిల్లాలో రోడ్ల మరమ్మత్తు

ప్రభుత్వ సహాయానికి స్థానిక సంస్థల అభ్యర్థన

తిరుపతి, మే 24—

చిత్తూరు జిల్లాబోర్డువారు, ఈ జిల్లాని మునిసిపాలిటీలవారు కలిసి ఈ జిల్లాలో దుమ్ములేవడానికి వీలులేని విధంగా రోడ్లను నిర్మించడంకోసం 1949-50 బడ్జెట్టులో కొన్ని ప్రణాళికలను ప్రభుత్వానికి సూచించారు.

ప్రభుత్వంవారు వానిని హైవేస్ చీఫ్ ఇంజినీర్‌కు పంపుతూ ఏమేరోడ్లు అత్యవసరంగా మరమ్మత్తు చేయించాలో తెలియజెయ్యవలసిందిగా కోరారు. ఇప్పట్లో జిల్లాబోర్డులకు ప్రభుత్వం గ్రాంటు నివ్వడం సాధ్యంకాదనికూడా వారు తెలియజేశారు.

చిత్తూరు, కడలూరు, తిరుపతి, వేలూరు చెంగల్పట్టు మునిసిపాలిటీలవారు సమర్పించిన స్కీములు చీఫ్ ఇంజినీర్ ఆమోదించారు. తక్కిన మునిసిపాలిటీలవారు పంపిన స్కీములను కూడా త్వరలో పరిశీలించి తమకు పంపవలసిందిగా ప్రభుత్వంవారు చీఫ్ ఇంజినీర్‌కు వ్రాశారు.

ఒక సంవత్సరంలో రెండురోడ్లను మరమ్మత్తు చెయ్యాలనీ, 1950-51 సంవత్సరంలో ప్రభుత్వం యిచ్చే సగం గ్రాంటుకోసం ఆ నెలలో దరఖాస్తులు పెట్టుకోవచ్చుననీ ప్రభుత్వం వారు తెలియజేశారు. చిత్తూరు మునిసిపాలిటీవారు మూడు రోడ్లను మరమ్మత్తు చెయ్యడానికి ప్లానును తయారుచేశారు. తిరుపతి మునిసిపాలిటీవారు గాంధీ రోడ్డు మరమ్మత్తుకు 34,000 రూపాయలు, బజారు చిన్నంగడి వీధుల మరమ్మత్తుకు 24,000 రూపాయలు ఖర్చుచెయ్యడానికి అంచనా వేశారు.

విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 1—

అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర	76 2-0
పొస్టా బంగారం	119 8-0
మూపా బంగారం	117 12-0
వెండి వందతులాలు	188 0-0
వెండి తులం	1-14 6

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు		
బజారు ధర	172-0-0	173 0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	305-0-0	306- 0-0

ఆముదం

(500 పౌన్లు) బారువ	315-0-0	330- 0-0

కొబ్బరి యానె

(37 పౌన్లు) గంటుబ్బు 1 కి	31- 6-9

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	92 0-0
హోస్పేట (2 అందరు)	స్టాకులేదు
చిల్లర ధర) వీసె 1-3	1- 5-0
సోడా (25 పౌనులు)	10- 0 0
సుగర్ (క్యాండీకి ..	18- 4-0
ప్లవర్ సుగర్ (క్యాండీ) ..	13-12-0
కామ్ఫర్ ..	92-12 9

న్యూయార్క్ ప్రత్తి [జులై]

న్యూయార్క్, మే 31—

నేటి ఓపెనింగు	32.35
నేటి క్లోజింగు	32 21

1949 విరోధినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ షష్ఠి
గురువారం జూన్ 2-వ తేదీ
షష్ఠి రాత్రి 11.29 గంటలవరకు
ఆశ్లేష నక్షత్రం రాత్రి 9.5 గంటలవరకు
వర్జ్యం: ప. 11-5 నుంచి 12.38 గంటలవరకు

రేడియో

(శుక్రవారం, జూన్ 3)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గీతావళి. బందా కనకలింగేశ్వరరావు; 7-30 వీణ: మేడూరి నరసింహారావు; 8-15 పాట: వట్టిపల్లి సరోజిని.

సాయంత్రం 5-30 పేరంటము: మహిళా మండలి; 6-10 స్థానిక ప్రకటనలు-వాతావరణము; 6-20 గీతావళి: బందా కనకలింగేశ్వరరావు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 సినిమా రికార్డులు; 7-45 శరీరమార్గం బలధర్మ సాధనం: ప్రసంగం: మా. జానకి రామయ్య; 8-0 వీణ: మేడూరి నరసింహారావు; 8-30 పాట: వట్టిపల్లి సరోజిని; 9-15 "ఉత్తర కుమార" హరికథా కాలక్షేపం: పట్టి శేషాద్రి శాస్త్రి; 10-0 ముగింపు.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7-30 పాట: కె. రత్నాంబాళ్; 8-15 రికార్డులు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి: 1-40 రికార్డులు; 5-30 పాట: టి. కె. యశోదాదేవి; 6-10 స్థానిక వార్తలు; 6-15 వాతావరణము, వాణిజ్య వార్తలు; 6-20 పాట: పడకంచేరి ఎస్. ఎస్. మణిభాగవతర్; 7.30 రికార్డులు; 8-45 వీణ: ఎ. ముత్తయ్య.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 పాట: సాహూర్ ఎ జి సుబ్రహ్మణ్యం; 8.30 వేణు. పి. విశ్వనాథరావు.

31.28 మీటర్లలో 12-30 పాట: ఎమ్ రాజీవి భాయి; 1.50 తెలుగులో వార్తలు; 2.0 వేణు నిలయవిద్వాంసుడు; 2-15 సారంగి: ఎ. ఆర్. అలీ రజా; 2-45 రికార్డులు; 4 గంటలకు పాట. తిరువెంగడం కె. గణేష్.

60 98 మీటర్లలో సాయంత్రం 6-20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 9.30 రికార్డులు; 10-0 వెంకటాద్రి కీర్తనలు: ప్రయాగ నరసింహశాస్త్రి. 10-30 ముగింపు.

ఆహారధాన్యాల అక్రమరవాణా

నివారించడానికి ప్రభుత్వం కృషి

నిడుబ్రోలు, మే 30—

ఆహారధాన్యాల అక్రమరవాణాను అరికట్టుటకు ప్రభుత్వంవారు తీవ్రచర్యలు తీసుకుంటున్నారు. చేబ్రోలు—చిలకలూరిపేట - బంగుటూరు - రేపల్లె మధ్య ప్రాంతాలకు స్పెషల్‌డ్యూటీ సబ్‌ఇన్స్పెక్టర్‌గా శ్రీ సి. హెచ్. యల్. కాంతారావుగారిని నియమించారు.

శ్రీ అర్వపల్లి గోవిందుగారి మృతి

(మన విలేఖరి)

చీరాల, మే 26—

చీరాల వాస్తవ్యులు శ్రీ అర్వపల్లి గోవిందుగారు నిన్న 70 వ ఏట స్వగృహమున స్వర్గస్థులైనారు. ఈయన 1921 సంవత్సరంలో ఆంధ్రరత్న శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి మునిసిపాలిటీ నిరాకరణ ఉద్యమంలో పనిచేశారు. ఈయన కుమారులు శ్రీయుతులు అర్వపల్లి చిన వెంకటేశ్వర్లు, పెద వెంకటేశ్వర్లు గార్లను మిత్రులు పరామర్శలను తెలిపారు.

పండు విూ జీవితం ఆఖరివరకు ఫలితం చెప్పును



పితురార్జితం, స్వార్జితం, యితర ప్రావర్తీ సంప్రాప్తయోగం, కాయిలా గండములు, యెన్ని వివాహాల వివరం, సంతాన సంప్రాప్తం, బంధుమిత్ర శత్రు కారణములు, భూములు, గృహయోగ లక్షణములు, విద్య వుద్యోగ వివరం, బిజినెస్ లేక యితర వృత్తులు. దశాంతర్దశలు జాతకము, శక్తి స్థానకయోగ, దేశాంతరప్రఖ్యాతి, స్థానం మార్పు వివరములతో తీరుమానం అంత్యం తెలుసువరకు భూత భవిష్యత్ వర్తమానంలో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీకు యిష్టమగు ఒకపండు పేరున్ను, మీ యింటిపేరు, తండ్రిపేరు, మీ పేరు పుట్టిన వయస్సువేసి, కార్డువ్రాసే టైంవ్రాస్తూ మీ సరియగు అడ్రసుతో పంపితే 3 రోజులలో మీ జాతకము వ్రాసి పంపుతాము. యిందుకు ఛార్జీ వి. పి. తో సహా రు. 1-8-0 లు. మేము పంపిన జోగట్టా సరిలేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించి చూడుడు.

మరియు నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం

కొందరికి దుష్టనవగ్రహములవల్ల దశమధ్యంకలిగి పడేపనులు యిష్టప్రకారం జరగక, విద్య భిన్నం, ఉద్యోగ చిక్కులు, బిజినెస్ నష్టములు, జాయింట్ అపకారం, లావాదేవీ దుబారాలు, సర్కార్ వ్యవహార చిక్కులు, ఆటంకములు, వృత్తులు చెడిపోవడం, బంధువులలో యితరులతో చేసే పనులలో శత్రువులు, స్త్రీ సమంధ కుదితఘాతక వ్యతిరేకములు, అనవసర ఖర్చులు, త్రిప్పట, తనకున్ను యింట్లోవారికి శరీరదోషములు, ముఖంపోషణ తగ్గి, విచారములు, యితరులతో అనవసర ఆలోచనలు, గృహవృద్ధిలిగ్గి అన్ని పీడింపులు కలిగిఫుంటాను. యిలాంటి ఖర్మదోషములు గలవారికి యీ మహాయోగశమంతం అమరియాతవల్ల 41 రోజుల సాధనతో తయారుచేయబడిన బీజాక్షరములుగల నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం పై దోషములన్నిగాను 3 సంవత్సరములు గ్యారంటీగా శాంతిపర్చి మంత్రశక్తులు చేతబడి ప్రయోగం సాగక పై దోషములకు పనిచేయును. యిందుకు ఛార్జి తాయిత్తు వి. పి. తో సహా రు. 7-10-0 లు. ఆడవారికి గ్రహ రక్షకాచేరి దోషంకు పుట్టు మొగపిల్లవారికి, ఆడపిల్లలకు మోహిని దోషంకు, సంటిబిడ్డలకు, బాలగ్రహకు గ్యారంటీ తావీజులు వున్నవి. కోరేవారికి వివరములు తెల్పుతాము.

20 సం॥ నుండి గుంటూరులో ప్రఖ్యాతిగాంచిన— ఇట్లు,

M IBRAHIM KHAN
Astrologer, Pothurivari Thota, Guntur (M & S. M Ry)



భవిష్యద్వాణి

నీ విషయమై 1949 సం॥లో ఏమి జరుగబోవును?

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదియున్ను, నీ సరియైన దశ గురించియున్ని నీవు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైన నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేది లగాయితు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును, నీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, ప్రయాణము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి వ్యక్తముగా మాసంవారిగా వ్రాసెదము. 1-4-0 లు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. రాగానే (ప్రత్యేకము) ముఖ్యగ్రహము లేనెడల ఉన్న మొదలు శాంతిచేసి నివారణ కూడా తెలుపుదుము. వివరములు మా ప్రాస్పెక్టసు పంపబడును. మేము పంపిన జోగట్టా నీకు తృప్తిగా నుండని యెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవదత్తశాస్త్రి, రాజజ్యోతిషి. (ఎ. పి. ఎం.) కర్తర్‌పూర్ (ఇ. పి.)

Pt DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI. (A.P.M.) KARTARPUR. (E.P)

నిజమైన చేతిగడియారం ఉచితం

ప్రసిద్ధిచెందిన బ్లాక్ ఆయిల్ నెం 555 ద.



దీనిక్కు వాడడంవల్ల నెరసిన జుట్టు శాశ్వతంగా నల్లబడతాయి. జుట్టు రాలిపోవడం ఆపడమే కాకుండా అందమైన నిడుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది. బట్టతలను నివారించును. మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది. సువాసనకలది. ఒక సీసా వెల రు 2-12-0 లు. పూర్తి కోర్సు మూడు సీసాలు రు 6-8-0 లు. ఈ నూనెను గురించి ప్రజలలో ప్రచారం చెయ్యడంకోసం ప్రతి సీసాతోపాటు ఒక ప్యాప్సీ రిస్ట్‌వాచ్ (10 సంవత్సరాలు గారంటీ చెయ్యబడింది.) ఒక లండన్ న్యూగోల్డ్ ఉంగరం ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించాము

షరా: నూనె నచ్చకపోతే ధర పూర్తిగా వాపసు చేస్తాము మూడు సీసాలు ఒక్కసారి కొనేవారికి పోస్టేజీ ఉచితం. పైగా వాటితో ఉంగరాలు, 4 గడియారాలుకూడా ఉచితంగా వస్తాయి వెంటనే వ్రాయండి ఈ అవకాశం మించితే ఎన్నటికీ ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు మాత్రం జరపండి.

NAVJIWAN PHARMACY HALKA, 22 (A P), AMRITSAR

అజీర్ణమా?

....అయితే ఈ క్రింది సంగతులు తెలుసుకోవాలి



జీర్ణకోశంలో ఆమ్లం అధికంగా చేరడంవల్లనే గుండెమంట, కడుపునొప్పి మొదలగు వ్యాధులు వస్తాయి. అప్పుడు మీకు కావలసింది బిస్మాగ్. అది ఆమ్లాన్ని పోగొట్టి, జీర్ణకోశాన్ని సక్రమస్థితిలో వుంచుతుంది. దీనినే నేను సిపారసు చేస్తా. నేడే వాడి చూడండి. 3 నిమిషాలలో మీకు గుణం కనిపిస్తుంది.

మీకు కావలసింది బిస్మాగ్

పొడిగాను, టేబ్లెట్లుగాను అంతట దొరుకుతుంది

BISMAG

అందరు కెమిస్టులవద్ద, స్టోర్లలోను పొడర్, టేబ్లెట్లుగా లభిస్తుంది.

సోల్ ఏజెంట్లు:

జియోఫ్రే మానర్స్ అండ్ కో; లిమిటెడ్

బొంబాయి - కలకత్తా - మద్రాసు - లాహోరు.

ప్రకటన

ఈ జిల్లాబోర్డులో క్రిందపేర్కొనబడిన ఉద్యోగాలకు 20-6-49 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడును.

బోర్డు సెకండరీ పాఠశాలలకు.

(1) యల్ టీలు. లేక, బి టిలు. లేక బి ఇడిలు; యల్. టి. గ్రేడ్ అసిస్టెంట్లు. రు. 75-5-145 (డియర్‌నెస్ అలవెన్సు వేరుగా ఇవ్వబడును) స్కేలుమీద పని చేయడానికి కావలెను. గణితము. సైన్సు యల్. టి లకు ప్రాధాన్యం ఇవ్వబడును

(2) డ్రాయింగు మేష్టర్లు (హైయర్‌గ్రేడ్) స్కేలు 40—1 1/2—70+ డియర్‌నెస్ అలవెన్సు.

(3) వై యం. సి ఎ. ట్రెయిండు ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్సు. హైయర్‌గ్రేడ్ స్కేలు 50—2—70—2 1/2— 95 డియర్‌నెస్ + అలవెన్సు.

(4) మ్యూజిక్‌వరి ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు (వదంగం) టీచర్సు కాలేజీ సైదాపేట మామ్యూయల్ ట్రెయినింగ్ సర్టిఫికేట్ ఉండాలి. యస్. యస్. యల్. సి పూర్తి చెయ్యాలి. స్కేలు 50-2 90+ డియర్‌నెస్ అలవెన్సు.

(5) తెలుగు పండితులు, ఓరియంటల్ టైటిల్సు కలవారు. పండిట్సు ట్రెయిండు లేదా సెకండరీగ్రేడ్ ట్రెయినింగ్ సర్టిఫికేట్ కలవారు. స్కేలు 75-5-145+ డియర్‌నెస్ అలవెన్సు. హైస్కూళ్ళ కొరకు. మిడిల్ స్కూళ్ళలో రు 45-2-85+ డియర్‌నెస్ అలవెన్సు ఇవ్వబడుతుంది.

(6) సంగీతోపాధ్యాయిని: సంగీతం హయ్యర్ గ్రేడ్. రు. 40-1½-70+ డియర్‌నెస్ అలవెన్సు స్కూలు.

రూరల్ డిస్పెన్సరీలకు.

అర్హతలైన యల్. యం. పీ.లు, యల్. ఐ యం లు. జిల్లాబోర్డు రూరల్ డిస్పెన్సరీలలో కూలంటి మెడికల్ ప్రాక్టీషనర్లుగా నియమించబడడానికి కావలెను. ఏడాదికి 500 రూపాయిలు సబ్సిడీ ఇవ్వబడును.

వం. సి. అప్పిరెడ్డి,
వర్. స్పెషల్ ఆఫీసర్,
కడప జిల్లాబోర్డు ఆఫీసు,
24-5-49.

చెన్నపురి

ఆర్మేనియన్ స్ట్రీట్‌లో ఒక యింటిలో మరమ్మతు చేస్తుండగా నిచ్చెనమీంచి పడినకారణంగా తీవ్రంగా గాయపడిన నారాయణన్ అనే ఎలెక్ట్రిషియన్ మంగళవారం సాయంకాలం జనరల్ హాస్పిటల్‌లో చేర్చబడినాడు.

• • •

గుమ్మడిపూండి రైల్వేస్టేషన్‌వద్ద తన కాలిమీదుగా రైలు వెళ్ళినకారణంచేత బలమైన గాయాలకు గురైన వెంకటరామన్ అనే భిక్షుకుడు మంగళవారం సాయంకాలం జనరల్ హాస్పిటల్‌లో చేర్చబడినాడు.

• • •

మద్రాసు ట్రామ్‌వే పనివారల సంఘ సర్వసభ్య సమావేశం సోమవారంనాడు శ్రీ వి. ఎస్ సుబ్రహ్మణ్ అధ్యక్షతను జరిగింది. క్రిందటి ఏడాది బోనస్ యిప్పటివరకు యివ్వనందుకు అసంతృప్తి. వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చెయ్యబడింది.

• • •

మద్రాసు ట్రామ్‌వే పనివారల సంఘం తరపున ఒక రాయబారవర్గంవారు ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజాను మంగళవారం మధ్యాహ్నం సెక్రెటేరియట్‌లో కలుసుకొని బోనస్, ఎలవు నౌకర్యాలు మున్నగు విషయాలలో తమ వాంఛలను తెలియజేశారు. ఇంకొన్నాళ్ళలో ప్రధాని జోక్యం కలుగజేసుకోవాలని అర్థించారు ఈ విషయమై దర్యాప్తు జరిపి న్యాయం చేస్తానని శ్రీ కుమారస్వామిరాజా వారికి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రరత్న జయంతి

మద్రాసు, మే 31—

మహాతెలంగాణా విద్యార్థి సంఘంవారి ఆధ్వర్యాన "ఆంధ్రరత్న శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి జయంతి" శ్రీ నాళ్ల వెంకటేశ్వరావు గారి అధ్యక్షతక్రింద నేటిసాయంకాలం త్యాగరాయనగరులోని కో-ఆపరేటివ్ సొసైటీ హాలులో జరిగింది. కార్యదర్శి శ్రీ టి. కృష్ణమోహన్ సంఘనివేదికను చదువుతూ త్యాగరాయనగర్‌లో తెలుగు పాఠశాల స్థాపనకు తాము చేస్తున్న కృషిని వివరించారు. ఆంధ్రరత్న జీవిత విశేషాలను గురించి మహారాజశ్రీ, గారు ప్రసంగించారు అధ్యక్షుని తుది వచనములతో సభ ముగిసింది.

మరికొన్ని ఆరోగ్యకేంద్రాలస్థాపనకు ప్రభుత్వం యోచన

మద్రాసు, మే 31—

మద్రాసు ప్రభుత్వం మరి 55 ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పదలచింది. వీటిలో 25 కేంద్రాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్నుకోబడిన ఫిర్కాలలో నెలకొల్పబడుతవి. ఇట్టి కేంద్రాలు ప్రస్తుతం 50 వున్న సంగతి పాఠకులకు విదితమే.

ఆనరరీ సర్జన్లు

మద్రాసు, మే 31—

జిల్లాలలో ప్రభుత్వ నిర్వహణక్రిందవున్న పెద్ద ఆసుపత్రులలో కొత్తగా ఆనరరీ సర్జన్లను, ఫిజీషియన్లను నియమించే విషయమై మద్రాసు ప్రభుత్వం యోచిస్తున్నది. ఉన్నత యోగ్యతలు వున్నవారిని నియమించినట్లయితే వారు జిల్లాలలోనే స్థిరపడిపోయి తమ సామర్థ్యంతో వైద్య సహాయం గరపడడానికి తోడ్పడగలరని ప్రభుత్వం ఆశిస్తున్నదట.

కలరావ్యాధి నివారణ

ప్రపంచ ఆరోగ్యసంస్థకు చెందిన నిపుణులు చెన్నపురిలో సమావేశం కానున్నారట

మద్రాసు, మే 31—

కలరా వ్యాధి నివారణకు సంబంధించిన సమస్యలను పరిశీలించే నిమిత్తం ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన నిపుణుల సంఘం ఈ సంవత్సరాంతంలో బహుశా చెన్నపురిలోనే, సమావేశం కావచ్చునని ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వితీయ సమావేశానికి హాజరయ్యే భారత రాయబారవర్గం ఉపనాయకుడు డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ నేడు ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు

జూన్ 13 వ తేదీన రోమ్‌లో జరిగే సమావేశం చర్చనీయాంశాలు గురించి ప్రస్తావిస్తూ, 1950 వ సంవత్సరం బడ్జెటుపై పరిశీలన జరుగలదని నుడివారు ఆ సంవత్సరంలో 1,70 00 000 డాలర్లు వ్యయానికి బడ్జెటులో మొత్తం ప్రత్యేకించబడిందని వెల్లడించారు. అంటువ్యాధుల నిర్మూలనకు సంబంధించిన ప్రణాళికలు, మలేరియా నివారణకు తీసుకొనదగు చర్యలుగురించి కూడా చర్చించబడగలదని తెలియపరిచారు.

ఆ సమావేశం మూడువారాలపాటు కొనసాగుతుందట.

ఏలేటిపాడులో 25 మంది అరెస్టు

తణుకు, మే 31—

తణుకు తాలూకా ఏలేటిపాడు గ్రామ వాస్తవ్యుడు శ్రీ సత్తి వెంకటరెడ్డిగారిపై స్థానిక కమ్యూనిస్టులు, మరికొంతమంది కలిసి (మొత్తం 30 మంది) దౌర్జన్యం జరిపారు. ఈ సందర్భంలో పెనుగొండ పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ మున్షర్ ఎం. హిసముద్దీన్ సుమారు 25 మందిని అరెస్టు చేశారు.

గుంటూరుజిల్లా రాజకీయ బాధితుల కార్యవర్గ సమావేశం జూన్ 5 వ తేదీ మధ్యాహ్నం 2½ గంటలకు శ్రీ నల్లూరి రాజయ్యగారి అధ్యక్షతన తెనాలిలోని తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుంది.

కొందరు మద్రాసు మంత్రులపై జరిగిన ఆరోపణల విచారణ

జూన్ 13వ తేదీని శ్రీ శంకరరావ్‌దేవ్ చెన్నపురికి పయనం

న్యూఢిల్లీ, మే 31—

కొందరు మద్రాసు మంత్రులపై చెయ్యబడిన ఆరోపణలనుగురించి విచారించే నిమిత్తం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరరావ్ దేవ్ జూన్ 13 వ తేదీని చెన్నపురికి పయనం కానున్నారు. జూన్ 18 వ తేదీవరకు ఆయన మద్రాసులోనే ముకాం చేస్తారు. అనంతరం బొంబాయి, పూనా సందర్శించి జూన్ చివరివారంలో ఢిల్లీకి తిరిగి వస్తారు.

మద్రాసు మంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశాలు

ప్రతివారం జరిపే పద్ధతికి స్వస్తి

మద్రాస్, మే 31—

మద్రాస్ మంత్రులు ప్రతివారము జరుపుకున్న ఇష్టాగోష్ఠి సమావేశాలు ప్రస్తుతానికి ఆపివేయబడినవని తెలుస్తున్నది మంత్రివర్గ సమావేశాలలోను, మంత్రివర్గానికి చెందిన ఆర్థిక స్థాయి ఉపసంఘ సమావేశాలలోను తగునిర్ణయాలు చెయ్యబడుతూ వుండడంవల్ల వారంవారం ఇష్టాగోష్ఠి సమావేశాలు జరుపవలసిన అవసరం లేదని భావించబడిందట.

ఆదివాసుల విద్యార్థులకు ఉచిత విద్యాబోధ

ప్రభుత్వం ఉత్తరువు

మద్రాసు, మే 31—

సెకండరీ స్కూల్స్‌లోను, (ఒకటవ తరగతి మొదలు ఐదవ తరగతి వరకు కూడా) కాలేజీలలోను చదువుకొంటున్న కొండజాతి, ఆదివాసుల విద్యార్థులకు 1949-50 సంవత్సరంనుంచి ఫీజు పూర్తిగా మినహాయించాలని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ఈ విద్యార్థులు ఒకటవ ఫారంనుంచి మూడవ ఫారంలోగా, ఒక పర్యాయం, నాలుగవఫారంనుంచి ఎస్. ఎస్. ఎల్. సి. లోగా ఒక పర్యాయం తప్పినా ఫీజు మినహాయింపు సౌకర్యం వుంటుందని ఉత్తరువులో పేర్కొనబడింది. ఎరుకల, సుగలి జాతులకు చెందిన విద్యార్థులకుకూడా ఈ ఉత్తరవు వర్తిస్తుందని ప్రభుత్వం విదితంచేసింది.

గ్రామీణ వైద్యులకు శిక్షణ

ఏలూరులో ఒక కేంద్రం నెలకొల్పబడుతుందట

మద్రాసు, మే 31—

గ్రామ వైద్య ప్రణాళికక్రింద శిక్షణ యిచ్చే నిమిత్తం అభ్యర్థులను ఎన్నుకొనడానికి మద్రాస్ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

ఏలూరు, తంజావూరు, మాంగళూరు, మద్రాస్‌లలో గ్రామీణ వైద్యశిక్షణ కేంద్రాలు నెలకొల్పబడుతవి. ఈకేంద్రాలలో శిక్షణయిచ్చే నిమిత్తం ఈ దేశీయ వైద్యంలో అనుభవమున్న విద్యావంతులు కొందరిని ఒక కమిటీ ఎన్నుకొంటుంది. దేశీయ వైద్యశాఖ పునరుద్ధరణకు నియమించబడిన స్పెషల్ ఆఫీసర్ ఈ కమిటీకి అధ్యక్షుడుగాను, ఎల్. ఐ. ఎమ్ కాలేజీ ప్రిన్సిపాల్, ముగ్గురు సీనియర్ ప్రొఫెసర్లు (ఆయుర్వేదం, సిద్ధ, యునాని ప్రొఫెసర్లు) సభ్యులుగాను వ్యవహరిస్తారు.

ఈ కమిటీ ఎన్నుకొనే అభ్యర్థులకు వైద్య, ప్రజారోగ్య కార్యక్రమాలలో ఆరునెలల శిక్షణ యివ్వబడుతుంది ఛోప్రాకమిటీ నివేదికలో ఎనిమిదవ అధ్యాయంలో పేర్కొనబడిన వాక్య ప్రణాళిక ప్రకారం శిక్షణ గరపబడుతుంది. శిక్షణ పొందే అభ్యర్థులు మొత్తం 30 రూపాయలు రుసుంగా చెల్లించాలి.

శిక్షణానంతరం క్రింది సబ్జక్టులలో పరీక్ష పెట్టబడుతుంది

(1) సర్జరీ, జనరల్ సబ్జక్టులు (2) ప్రజారోగ్యానికి సంబంధించిన సబ్జక్టులు (3) దేశీయ వైద్యం.

ప్రతి అభ్యర్థి పరీక్ష రుసుంక్రింద ఐదు రూపాయలు చెల్లించాలి.

మద్రాసు అమ్మకం పన్ను చట్టానికి సవరణలు

ఢిల్లీ ప్రతిపాదనలు

మద్రాసు, జూన్ 1—

దేశం మొత్తంపై అమ్మకంపన్ను ఒకేరీతిని అమలుపరచేనిమిత్తం మద్రాసు అమ్మకంపన్ను చట్టాన్ని సవరించడం గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు యిప్పటికీ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవని మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు "ఆంధ్ర ప్రభ" విలేఖరికి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

ఈ విషయంలో కేంద్రప్రభుత్వం నాలుగు సూచనలు చేసిందని, వాటిపై మద్రాసు ప్రభుత్వం తమ అభిప్రాయాలను తెలియజేసిందని పేర్కొన్నారు. అయితే కేంద్రప్రభుత్వం ఎట్టిరకమైన సూచనలు చేసిందీ ఆయన వెల్లడించలేదు.

న్యూఢిల్లీ, మే 31—

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇంతవరకు బొంబాయిలోనూ, ఇండోర్‌లోనూ వుండేది. ఈ కార్యాలయం ఇంకమీంది న్యూఢిల్లీలో వుంటుందని నేడు ప్రకటించబడింది.

పౌరులకు, సైనికులకు మధ్య ఇతోధిక సామరస్యాన్ని నెలకొల్పేందుకుగాను ఇటీవల గురుగోన్‌లో ఏర్పాటుచేయబడిన ఫౌజీమేలాలో రణరంగాన మరణించిన వీరసైనికుల భార్యలకు (65 మందికి) తలకొక 101 రూపాయలు బహూకరిస్తున్న దేశరక్షణశాఖ మంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్

"ఆర్. ఎస్. ఎస్. తన విధానాన్ని మార్చుకోవాలి"

శ్రీ ఆర్. ఎస్. రూయికర్ విజ్ఞప్తి

నాగపూర్, మే 30—

రాష్ట్రీయ స్వయంసేవకసంఘం సభ్యులు ప్రస్తుతపు కార్యక్రమాన్ని, ఆశయాలను పూర్తిగా మార్చు చేసుకొని అందరి మానిసంఘాల్లోకోసం యువకులు తమ శక్తి, యుక్తులను వృథా వినియోగం చేయకుండా చూడాలని విజ్ఞప్తిచేస్తూ అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. రూయికర్ నేడొక ప్రకటనచేశారు.

ముస్లిం మతతత్వ ధోరణిని ఎదుర్కొనడానికే ముఖ్యంగా ఇదివరలో ఆర్. ఎస్. ఎస్. నిర్మాణం జరిగినా, ఆపరిస్థితులు ప్రస్తుతం ఇండియా రాజకీయ వాతావరణంలో లేవు, గనక ఆర్. ఎస్. ఎస్. తన విధానాలను ఆర్థిక స్వాతంత్ర్యం, ప్రజాస్వామిక సూత్రాలు ప్రాతిపదికగా పూర్తిగా మార్పుచేసు కొనవలసి వుంటుందని కూడా శ్రీ రూయికర్ తెలియజేశారు.

"1949 లో ఆర్. ఎస్. ఎస్. నిర్వహించవలసిన పాత్రఏమిటి? అది చేయవలసినపనుదేశం ఏమిటి? అసలు దానికి భవితవ్యం వున్నదా? అది నిర్వర్తించవలసిన విధి ఎట్టిది? ఈ ప్రశ్నలకు తృప్తికరంగానూ, సంపూర్తిగాను ఆర్. ఎస్. ఎస్. సమాధానం చెప్పలేనిచో, ఇకముందు ఇండియా రాజకీయాలలో అనివిధంగాను ప్రయోజనకరమైన పాత్రను నిర్వహించలేదని నా అభిప్రాయం" అని కూడా అన్నాడు.

ఆయన తన ప్రకటనలో యింకా యిలా అన్నాడు:—

"ఆర్. ఎస్. ఎస్. అనుయాయులలో అధిక సంఖ్యాకులు మధ్యతరగతికి చెందినవారే ఇండియన్ రాజకీయాలలో ఈ మధ్యను జరిగిన మార్పులు, ఇన్‌ఫ్లేషన్. లంచాలు పగైరాలవలన మధ్యతరగతి తీవ్రంగా దెబ్బదిన్నది. హిందూమత సిద్ధాంతాలనే ఆర్. ఎస్. ఎస్. అనుసరించదలచినా, ఎలాంటి పరిస్థితులలోను అది పూర్వదలితం. కేపిక్,లిజాలను బలపరచలేదు. హిందూ మత ప్రవచనాలకే యివి విజాతీయమైనవి. ఆకలి మంటలతో అధిక సంఖ్యాకులైన హిందువులు అష్ట కష్టాలు పడుతుండగా హిందూ సంస్కృతి, నాగరికత, మత రక్షణను గురించి ఎన్నిమాటలు చెప్పినా నిష్ప్రయోజనమే"

"వనస్పతి"కి స్వస్తి

న్యూఢిల్లీ, మే 31—

దుంపనూనె ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలవారు ఆగస్టు ఒకటవ తేదీనుంచి "వనస్పతి" "వెజిటబిల్ ప్రాడక్ట్సు" లేబిల్సుగల డబ్బాలను అమ్మరాదని ఇండియా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ఆగస్టు ఒకటవ తేదీనుంచి విక్రయించే దుంపనూనె డబ్బాలపై ఉత్పత్తిదారుని పేరు విధిగా వుండాలికూడా ఉత్తరువు ఎసింది. దుంపనూనె ఏ తరగతికి చెందినదీ వెల్లడిస్తూ "పరిశుద్ధమైన వేరుశనగనూనె" లేక "పరిశుద్ధమైన వేరుశనగ, పత్తిగింజలనూనె" లేక, "పరిశుద్ధమైన వేరుశనగ, కొబ్బరినూనె" అని ఇంగ్లీషులోను, ఒకటి లేక అంతకన్నా ఎక్కువ భారతీయ భాషలలోను వ్రాయబడివున్న లేబిల్సుకూడా డబ్బాలపై విధిగా వుండాలని ఆదేశించింది.

వనస్పతిలో చేరిన పదార్థాలు గురించి పొడసూపిన సందేహాలను నివారించే నిమిత్తం ఈ చర్య తీసుకొనబడింది.

అంతర్జాతీయ విజ్ఞాన సమితి

న్యూఢిల్లీ, మే 31—

గ్రామీణ, వయోజన విద్యా సమస్యలమీద అంతర్జాతీయ విజ్ఞానసమితివారి ఆధ్వర్యంక్రింద అక్టోబరు నవంబరు నెలలో ఇండియాలో చర్చలు జరుగుతవి. ఈ చర్చలలో, ఆసియా, తదితర దేశాల ప్రతినిధులు 45 మంది పాల్గొన్నారు. అయితే యివి ఎక్కడ జరిగేది ఇంకా నిర్ణయం కాలేదు. ఈ చర్చలనుబట్టి విరివిగా ప్రణాళిక తయారు చేసా

మధ్యభారత్ మంత్రుల ప్రతిపత్తి

యూనియన్ రాష్ట్రాల మంత్రులతో సమానం

ఇండోర్, మే 31—

మధ్యభారత యూనియన్ మంత్రుల ప్రతిపత్తి ఇండియన్ యూనియన్ రాష్ట్రాలలోని మంత్రుల ప్రతిపత్తితో సమానం కావించబడగలదని నేడు యిక్కడ పత్రికా విలేఖరులగోష్ఠిలో ముచ్చటిస్తూ, మధ్యభారత డిప్యూటీ ప్రధాని రామేశ్వరదయాల్ తొట్లా అన్నాడు. ఈ విషయాన్ని పరిగణించిన పిమ్మట సంస్థాన ప్రజల చిరకాల వాంఛితాన్ని నెరవేర్చి, యూనియన్ రాష్ట్రాల మంత్రివర్గాలతో సమాన ప్రాయాన్ని మధ్యభారత్ యూనియన్‌కు చేకూర్చవలసిందని ఇండియా ప్రభుత్వం స్టేట్ శాఖను మధ్యభారత్ మంత్రివర్గం కోరినట్లుకూడా ఈ సందర్భంలో ఆయన వెల్లడించాడు.

భోపాల్ ప్రజలకు నవాబు సందేశం

భోపాల్, జూన్ 1—

సెంట్రల్ ఇండియాలోని భోపాల్ సంస్థానం నేటిమంచి కేంద్రప్రభుత్వం అజమాయిషీక్రింద చీఫ్ కమిషనర్ రాష్ట్రంగా పరిపాలించబడే సందర్భంలో ప్రస్తుతం పారిస్‌లో చికిత్సపొందుతున్న భోపాల్ నవాబు ఈ క్రింది సందేశాన్ని శ్రీ ఎన్. బి. బెనర్జీకి పంపించాడు:—

"మీకు నూతనంగా అప్పగింత పెట్టబడిన బాధ్యతలను దిగ్విజయంగా నిర్వహించగలరని ఆశిస్తున్నాను భోపాల్ ప్రజలను పరాత్పరుడు రక్షించుగాక. వారిపురోభివృద్ధికిగాను వేను నా నతిమణి సర్వదా ఆ పరాత్పరుని ప్రార్థిస్తూవుంటాం."

జూన్ నెల అంతా ఆయన అసువసతిలోవుంటాడు. ఆ పిమ్మట లిచీలో విశ్రాంతి తీసుకుంటాడు.

భోపాల్ సంస్థానం 18 వ శతాబ్దంలో నవాబ్ దోస్తుమహ్మద్‌ఖాన్‌చే ఏర్పరచబడింది. విస్తీర్ణం 7,000 చదరపుమైళ్ళు. జనాభా 8,00,000 సాలీనా ఆదాయం రు. 136,00,000.

ప్రస్తుతపు నవాబు నవాబ్ మహ్మద్ హమీదుల్లాఖాన్ 1926 లో అధికారంలోకి వచ్చాడు. అంతకుముందు తయనతల్లి బేగంసుల్తాన్ జహాన్ అధికారంలోవుంది.

కలకత్తా రేవుకు విదేశ ఆహారధాన్యాల దిగుమతి

కలకత్తా, మే 31—

విదేశాలనుంచి ఆహారధాన్యాలు కొని వస్తున్న తొమ్మిది నౌకలు గత మూడురోజులలోనూ కలకత్తా చేరినవి. 1944 నుంచి ఒక్కనెలలోను జరిగిన ఎక్కువ ఆహారధాన్యాలు, విదేశాలనుంచి మేనెలలో యిక్కడకు దిగుమతి చేయబడినవి. (1,650,00 టన్నులు.)

ఈ తొమ్మిది నౌకలలోనూ బర్మా, ఆస్ట్రేలియా కెనడా, సయాం దేశాలనుంచి రెండేసి చొప్పున అమెరికా రష్యాలనుంచి ఒక్కొక్కటి చొప్పున వచ్చినవి.

ఇండియా ప్రభుత్వం యిదివరకు కేటాయించిన ప్రకారం వాటిని బీహారు, యు. పి, ఢిల్లీ, కాశ్మీరులకు పంపించడం జరుగుతుంది పశ్చిమ బెంగాలుకు తెలియవలసిన కోటాకూడా దీనినుంచే ముట్ట చెబుతారట.

తంజావూరు జిల్లాలో ధాన్యసేకరణ

తంజావూరు, మే 31—

ధాన్యసేకరణ అధికారుల అంచనా ప్రకారం, మే నెలలో తంజావూరు జిల్లానుంచి 30,753 టన్నుల ఆహారధాన్యాలు రవాణా జరిగినవని తెలుస్తున్నది. రైల్వే అధికారులు రోజూ 150 వాగన్‌ల బియ్యాన్ని రవాణాచేస్తున్నారని, ఈ విధంగా 1942 నుంచి ఏ నెలలోనూ ఎన్నడూ జరగనంతటి హెచ్చుగా ధాన్యం రవాణా జరుగుతున్నదని తెలుస్తున్నది.

అనంతపురం విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థ

స్వాధీన పరచుకొనడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయం

మద్రాసు, మే 31—

అనంతపురంలోవున్న మునిసిపల్ ఎలెక్ట్రిక్ సంస్థను స్వాధీనం చేసుకొని, పరిసర ప్రాంతాలకు అతోధికంగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేసే నిమిత్తం యంత్ర సామగ్రిని నెలకొల్పడానికి మద్రాసు ప్రభుత్వం ఒక పంచవర్ష ప్రణాళికను మంజూరు చేసింది. ఈ ప్రణాళికకు 4 లక్షల 48 వేల రూపాయలు ప్రారంభంలోను ఐదేండ్లలో 9 లక్షల 56 వేల రూపాయలు వ్యయమౌతుందని అంచనా వేయబడింది.

రాయలసీమ జిల్లాలకు సరఫరాచేయడం నిమిత్తం మైసూరు ప్రభుత్వంనుంచి కొన్న విద్యుచ్ఛక్తిని బళ్లారి సబ్-స్టేషనునుంచి రాయదుర్గం పట్టణానికి, దాని పరిసర గ్రామాలకు సరఫరా చేయడానికి 6,80,500 రూపాయల వ్యయంతో మరొక ప్రణాళికనుకూడా మద్రాసుప్రభుత్వం మంజూరుచేసింది.

కడప, సిద్ధవటం, రాజంపేట, కోడూరు, కామలాపురం, ప్రొద్దుటూరు మున్నగు ప్రదేశాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం నిమిత్తం రు. 1 42 80,000 వ్యయంతో కడపలో ఒక థర్మల్ స్టేషను నెలకొల్పడానికికూడా వేరొక ప్రణాళిక మంజూరు చేయబడింది.

అనంతపురంనుంచి మన విలేఖరి క్రింది విధంగా వ్రాస్తున్నారు:—

ఇక్కడ మునిసిపల్ ఎలెక్ట్రిక్ సంస్థను మద్రాసు ప్రభుత్వం స్వాధీనపరచుకొంటుందనే ఉత్తరువు మునిసిపాలిటీకి పంపబడింది. మునిసిపాలిటీకి లోగడ ఇచ్చిన ఎలెక్ట్రిక్ లైసెన్సును ప్రభుత్వానికి వాపసుచేస్తూ తీర్మానించి ఆతీర్మానం ప్రతిని పంపవలసిందనికూడా ఆ ఉత్తరువులో కలదు.

పప్లిమెంటరీ గ్రాంటు కోసం వెంటనే అసెంబ్లీలో ప్రతిపాదన చేయవలసిందని ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీరుకు ఉత్తర్వు పంపబడింది

మునిసిపల్ అధ్యక్షులు శ్రీ సప్పూరు రామాచార్యులుగారు నేడు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, ప్రస్తుతం అనంతపురం పవర్ హౌస్‌లో వున్న మూడు ఎలెక్ట్రిక్ యంత్రాలలోను రెండు చెడిపోయానని, దీనివల్ల సిండిమరలకు తక్కిన పరిశ్రమలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం తాత్కాలికంగా ఆపివేయబడిందని అన్నారు. విద్యుచ్ఛక్తి లేనిదానివల్ల వీధిలోని వీటి కొళాయిలకు నీటిసరఫరాకూడా తగ్గించవలసివచ్చిందని, విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థను అభివృద్ధిపరచడం నిమిత్తం ప్రభుత్వం దానిని వెంటనే స్వాధీనపరచుకొనవలసిన ఆవశ్యకతను వివరించడానికి మునిసిపల్ కౌన్సిల్ త్వరలో సమావేశం కానున్నదని ఆయన అన్నారు.

తూర్పుకృష్ణా కాంగ్రెస్ ఎన్నికలు

విచారణ సంఘం తీర్పు

విజయవాడ, మే 31—

1948 వ సంవత్సరం ఆగస్టు 19 వ తేదీని కొరిమెర్లలో జరిగిన తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెస్ ఎన్నికలను భాయపరుస్తూ ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ ఎన్నికల వివాదాల విచారణ సంఘంవారు నిన్న తీర్పుచెప్పారు.

రహస్య వోటింగ్ పద్ధతిని ఎన్నికలు జరపబడలేవనీ. అందుచేత 28 మంది సభ్యులు బయటికి వెళ్ళిపోయినారనీ, కాంగ్రెస్ ప్రమాణపత్రాలపై సంతకాలు చెయ్యలేదన్న కారణాన ముగ్గురు సభ్యులు వోటుచెయ్యడానికి అర్హులు కాదని నిర్ణయింపబడ్డదనీ కొందరు లోగడ ఆర్జీ పెట్టుకున్నారు.

విచారణ సంఘంవారు పూర్తివివరాలను పరిశీలించినమీదట ఆర్జీలో తెలియజేయ్యబడ్డ ఆరోపణలు రుజావు కాలేదని తీర్పుచెప్పారు.

ఆంధ్రరాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్‌సంఘాల అధ్యక్ష, కార్యదర్శులసభ

జూన్ 12 వ తేదీని

తెనాలి, మే 31—

స్థానిక సంస్థల ఎన్నికల విషయమై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ వారు మే 28 వ తేదీని జారీచేసిన సర్క్యులర్‌ను గురించి స్థానిక సంస్థల నియమ నిబంధనావళి విషయమై కాంగ్రెస్‌వార్టీవారు అనుసరించదగు విధానాన్ని గురించి చర్చించడం నిమిత్తం ఆంధ్రరాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం జూన్ 12 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు మద్రాసు గవర్నమెంటుహౌస్‌లో జరుగుతుందని గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు తెలియజేస్తున్నారు జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులందరు తప్పక హాజరుకావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ మాజీ సభ్యునిపై దౌర్జన్యం

తిరుపతి, మే 30—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ మాజీ సభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ మాజీ సభ్యులు శ్రీ ఎం. రామకృష్ణా రెడ్డిగారు తన స్వగ్రామమైన తొండవాడ సమీపంలో నదీతీరంనుంచి యింటికి వెళుతున్న సమయంలో కొందరు ఆయనపై దౌర్జన్యం జరిపారు. గ్రామస్థులు కొందరు ఆయనను తలపై కర్రతో కొట్టి గాయపరచారు

శ్రీ రామకృష్ణారెడ్డిగారు గతరాత్రి తిరుపతి గవర్నమెంటు ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

ఉచితం



ఈ కెమేరా పక్కని ఆకారంతో, చౌకవుగా, అతి నాణ్యంగా 120 కట్ ఫిలిం పైజు 2¼" × 3¼" అనే ఫైన్ ఫొటోలు తియ్యడానికి తయారు చెయ్యబడ్డది. బాక్సు కెమెరా ధర రు 7-15/- ఫోల్డింగ్ నెం. 1000 ధర రు. 15/- చౌకవుగా ఫొటోలు తియ్యడానికి సలహాలు ఉచితం పోస్టేజి రు. 1/8 అదనం ఆమోదం కాకపోతే ధర వాపసు కాగలదు. ఒకేసారి రెండు కెమేరాలు కొనేవారికి పోస్టేజి ఉచితం.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపండి.

IMPERIAL CAMERA STORES
P B 61, (AP) AMRITSAR.



ఉబ్బసపు కఫం

మొదటిరోజే కరిగిపోతుంది

దగ్గు, గురక, ఊపిరిఆడకపోవడంతో కూడుకున్నట్టి ఉబ్బసం, శ్వాసకాశ మీ శరీరానికి విషప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి. ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 8 నిమిషాలలో రక్తంద్వారా అంతటా వ్యాపించి, త్వరలో దాదను అణచివేస్తుంది. ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాళాన్ని అణచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును. రాత్రుళ్ళు హాయిగా నిద్రపట్టుతుంది. పొదుముంచు కాళ్ళు పొగపీల్చడంగాని, ఇంజక్షనులుగాని అవసరంలేదు. రుచించునప్పుడు రుచిరహితమైనట్టి, మనోహరమైనట్టి మెండాకో (MENDACO) టేబ్లెట్లు సేవిస్తే, ఇదివరలో ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, మీకు శ్వాసకాశతో బాధపడుతున్నప్పటికీ, క్షణంలో ఆ బాధ నివారణ కాగలదు. మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలు పడేలాగ చేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని హామీ. గుణం పొందనిచో, ఖాళీప్యాకేజినిపంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీకెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు హామీ నిస్తుంది. ఉబ్బసాన్ని, శ్వాసకాశను, శ్వాసాన్ని నివారిస్తుంది.

Mendaco

మెండాకో

కాలిస్సెన్ క్రూడ్ ఆయిల్ ఇంజన్లు

మితవ్యయంలో అతి సులభంగా నడపడానికి, మన్నికకు, బలానికి పేరెన్నికగన్నవి. ఇంజనులలో ఇంతకుమించిన ప్రశస్తమైన ఇంజన్ లేదని ప్రభుత్వం, ప్రయివేటు వర్గాలు ఇచ్చిన యోగ్యతాపత్రాలే నిరూపిస్తున్నవి. ఇంజన్లుగాని, ప్రశస్తమయిన పంపింగ్ సెట్లుగాని స్టాక్‌నుంచి మిక్కిలి సరసమైన ధరలకు సప్లయి చెయ్యబడుతవి.

దక్షిణ ఇండియాకు, సంస్థానాలకు సోల్ ఏజంట్లు:

ట్రాన్స్ - ఓషనిక్ లిమిటెడ్
1/163, మౌంట్‌రోడ్, మద్రాసు
నీలగిరి ప్రాంతానికి డిస్ట్రిబ్యూటర్లు
వాకర్ అండ్ గ్రిగ్ (కూనూర్) లిమిటెడ్
కూనూర్

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 129
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం 3-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 80684

కమ్యూనిస్టు చైనా ప్రెసిడెంట్

మదాం సన్‌యెట్ సేన్ ఎన్నిక సంభవమట

లండన్, జూన్ 1—

కమ్యూనిస్టు చైనా కేంద్రప్రభుత్వానికి మదాం సన్ యెట్ సేన్ తొలి అధ్యక్షురాలుగా ఎన్నుకొనబడవచ్చునని ఇక్కడకు చేరిన వర్తమానాలు తెలుపుతున్నాయి. (యు. పి. ఐ.)

ఆస్ట్రియా శాంతి సంధి చర్చల వైఫల్యం

పారిస్, జూన్ 1—

అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగ మంత్రుల ప్రతినిధులు 1947 జనవరినుండి 160 సమావేశాలు జరిపి ఆస్ట్రియా శాంతి ఒడంబడికపై అంగీకారం కుదుర్చుకోలేకపోవడమే కాక, తమ విభేదాలను గురించిన నివేదిక గురించి కూడా సమాధాన పడలేకపోయారు.

బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి ప్రతినిధులు సంయుక్తంగా ఒక నివేదికను, రష్యన్ ప్రతినిధి వేరుగా మరొక నివేదికను పంపగలరు.

రాష్ట్రీయ ప్రభుత్వాలపై గవర్నర్ల అధికారాలు

మంత్రివర్గ నిర్ణయాలను పునరాలోచించవలసిందిగా కోరడానికి హక్కు

పరిపాలనా నిర్వహణకు సంబంధించిన నిర్ణయాలకు ప్రధాని తెలియజేయాలని నియమం

న్యూఢిల్లీ, జూన్ 2—

ఇండియా రాజ్యాంగపరిషత్తు నేటి ఉదయం సమావేశమైనప్పుడు గవర్నర్ల విధులు బాధ్యతలు పేర్కొనబడిన 147 వ సూత్రంపై చర్చ జరిగింది.

దీనిప్రకారం రాష్ట్రప్రధాని, రాష్ట్రపరిపాలనకు సంబంధించి నంతవరకు తన మంత్రివర్గం నిర్ణయాలను ఎప్పటికప్పుడు గవర్నర్‌కు తెలియబరచుతూ వుండడమేకాకుండా గవర్నర్ కోరినప్పుడు ప్రతి శాసనానికి సంబంధించిన యావత్తు సమాచారాన్ని ఆయనకు అందజేయవలసివున్నది. మొత్తం మంత్రివర్గం ప్రమేయంలేకుండా ఏ మంత్రి అయినా వ్యక్తిగతంగా చేసిన నిర్ణయాన్ని మంత్రివర్గ పునః పరిశీలనకు పంపడానికికూడా దీనివల్ల గవర్నరుకు అధికారం లభిస్తున్నది.

గవర్నర్‌కు ఈ విధంగా అపారాధికారాలు సంక్రమించడంతో రాష్ట్రపరిపాలనలో సంఘర్షణ తరచుగా సంభవం కావచ్చునని శ్రీ హెచ్. వి. కామత్ ప్రభృతులు పెక్కుమంది సభ్యులు ప్రతిఘటించినా, డాక్టర్ అంబేద్కర్ విపులమైన వివరణ ఇచ్చిన తరువాత రాజ్యాంగ పరిషత్తు దీనిని ఆమోదించింది.

రాష్ట్రప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన చర్యలన్నీ రాష్ట్రగవర్నర్ పేరటనే సాగుతూ వుండాలనీ, గవర్నర్ పేరుతో జారీ చేయ్యబడే ఆదేశాలను గురించీ, వుత్తరువులను గురించీ— ఆయన స్వయంగా జారీచెయ్యలేదనే కారణాన— ఎవ్వరూ ప్రశ్నించకూడదనీ నిర్దేశించే నిమిత్తం రాజ్యాంగ విధాన పాఠంలో పొందుపరచబడిన 148 వ సూత్రాన్నికూడా రాజ్యాంగ పరిషత్తు నేడు ఆమోదించింది.

ఈ క్లాజులోని "గవర్నర్" అనే పదానికి బదులు, "ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు" అనే పదాలను ప్రయోగించాలని ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణ ప్రతిపాదించారు. ఏదో కొన్ని సంవత్సరాలపాటు ఆపదవి నిర్వహించేవారికి వ్యక్తిగతంగా అంత ప్రాముఖ్యాన్ని కట్టబెట్టడం దేనికని ప్రొఫెసర్ షా ప్రశ్నించారు.

కాని, రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వహణాధికారాలన్నీ రాష్ట్ర గవర్నర్లకే వుంటాయని 239 వ సూత్రం నిర్దేశిస్తున్నది కనుక, తత్పర్యవసానంగా ఈ సూత్రం అనివార్య మయిందని న్యాయశాఖ మంత్రి డాక్టర్ అంబేద్కర్ వివరించారు.

అనంతరం 147 వ సూత్రంపై పరిశీలన ప్రారంభమయింది. ప్రభుత్వపాలనకు సంబంధించిన విషయాలలో మంత్రివర్గం చెయ్యగల నిర్ణయాలను ప్రధాన మంత్రి గవర్నర్‌కు తెలియజెయ్యాలనీ, ఈ శాసన నిర్మాణం విషయంలో గవర్నరు కోరగల భోగట్టానుకూడా ప్రధాని అందజేస్తూవుండాలనీ ఈ సూత్రం నిర్దేశిస్తున్నది. ఒక మంత్రి చేసిన నిర్ణయాన్ని పునః పరిశీలించవలసిందని సిఫారసు చెయ్యడానికి గవర్నరుకు ఈ సూత్రంకింద అధికారముంటుంది.

(మిగతా 2 వ పేజీలో)

కొత్తగా చేర్చబడిన ప్రవచనంతో కలిసి ఇండియా ప్రభుత్వం ముద్రస్వరూపం "సత్యమేవ జయతే" అన్న ప్రవచనాన్ని ముద్రలో చేర్చడానికి నిర్ణయం జరిగిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ప్రపంచ శాంతి భగ్నంచేసే దోషుల శిక్షాస్మృతి

లేక్‌సక్సెస్, జూన్ 1—

ప్రపంచ శాంతిభద్రతలను భగ్నపరచగల నేరాల చట్టం పాఠాన్ని మిత్రరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ న్యాయశాస్త్ర సంఘంవారు పూర్తి కావించారని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి డి ఏ వాగ్లే తెల్పుతున్నారు.

జాతి నిర్మూలన నేరాలకు పూనుకొనే దోషులను శిక్షించడానికై ఒక అంతర్జాతీయ న్యాయసంఘాన్ని స్థాపించాలనే సమస్య గురించికూడా యోచించారు.

పై రెండు అంశాలపై నివేదికలను తయారుచేసే న్యాయశాస్త్ర సంఘంవారికి పంపడానికి ఉపసంఘాలు నియమించబడగలవు.

అప్పటికి న్యాయశాస్త్ర సంఘంవారు ప్రపంచ ప్రణాళికలోనేమి, న్యూరెంబర్గ్ విచారణల తీర్పులోనేమి ఆమోదించబడిన సూత్రాలను పునస్కరించుకొని అంతర్జాతీయ న్యాయసూత్రాలను తయారుచెయ్యగలరు.

హాంగ్‌కాంగ్ రక్షణల పరిశీలన—అలెగ్జాండర్ ప్రయాణం

లండన్, జూన్ 1—

హాంగ్‌కాంగ్ రక్షణలను పర్యవేక్షించడంకోసం బ్రిటిష్ రక్షణమంత్రి ఏ. వి. అలెగ్జాండర్ నేటిరాత్రి విమానంపై బయలుదేరివెళుతున్నాడని తెలుస్తున్నది.

అయితే, ఈ వర్తమానం నేటిరాత్రి అధికారపూర్వకంగా ధ్రువపడలేదు.

హాంగ్‌కాంగ్ రక్షణకోసం అక్కడవున్న దళానికి సహాయంగా 1,500 మంది బ్రిటిష్ సైనికులు ఇటీవలనే సౌదాంప్టన్‌నుంచి ప్రయాణమై వెళ్ళారు.

హైనాన్ దీవిలో రెండురేవులు కమ్యూనిస్టు గెరిల్లాల కైవసం

చాంగ్‌కై-షేక్ జన్మస్థానం ఫెంగ్వాకూడా వారి వశం

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 1—

హైనాన్‌దీవి నైరుతీతీర ప్రాంతంలో యుద్ధచర్యలు జరుపుతున్న కమ్యూనిస్టు గెరిల్లాలు, రెండు చిన్న రేవు పట్టణాలనుసహా, కొన్ని కోమింటాంగ్ సైనికస్థావరాలను వశపరుచుకొన్నారని పీపింగ్ రేడియో నేడు ప్రకటించింది. హైనాన్ దీవి దక్షిణపైనా అగ్రభాగంలోని టోన్‌కింగ్ సింధుశాఖలో కలదు.

షాంగ్‌హై నగరానికి దక్షిణదిశగా విజృంభిస్తున్న కమ్యూనిస్టు దళాలు చెకియాంగ్ రాష్ట్రంలోని చాంగ్ కై-షేక్ జన్మస్థానం ఫెంగ్వాను వశపరుచుకొన్నవనికూడా పీపింగ్ రేడియో పేర్కొన్నది

గత జనవరి మాసంలో ప్రెసిడెంట్ పదవి నుంచి విరమించుకొన్న పిదప చాంగ్ కై-షేక్ ఫెంగ్వాకే వెళ్లిపోయాడు.

తూర్పు చెకియాంగ్‌లోని ఫెంగ్వా పరిసర హింగ్‌పూపట్టణానికి దక్షిణంగావున్న హీ-కౌను కమ్యూనిస్టులు ఆక్రమించుకొన్నారని కూడా పీపింగ్ రేడియో అన్నది

యువజన కాంగ్రెసు

న్యూఢిల్లీ, జూన్, 1—

యువజనకాంగ్రెస్ నిర్మాణానికి తగుప్రణాళిక తయారు చేయడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కింతటి సమావేశంలో ఏర్పాటు చేసిన ఉపసంఘం వారు జూన్ మూడవతేదీన న్యూఢిల్లీలో సమావేశమౌతారు. జూన్ రెండవ వారం నాటికి వారి నివేదిక తయారుచేయబడుతుంది. ఆ పిమ్మట ఇండియాలోని వివిధ ప్రాంతాలలోని యువజన కాంగ్రెసు ప్రచారకుల సభ న్యూఢిల్లీలో ఏర్పాటు చేయబడుతుంది.

సైరినైకా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోగా, బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదం

బెంఘాజీ జూన్ 1—

సైరినైకా ప్రభుత్వనాయకుడుగా గ్రాండ్ సెనుస్సీని (అమీర్ ఎల్ సెనుస్సీని) నేడు బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించి, సైరినైకా జాతీయ ప్రభుత్వస్థాపనను ఆమోదించింది

సైరినైకా నూతన ప్రభుత్వ స్థాపన గురించి చర్చలు జరపడానికై బ్రిటిష్ ప్రభుత్వం గ్రాండ్ సెనుస్సీని లండన్‌కు ఆహ్వానిస్తున్నదని, నేడు సైరినైకా జాతీయ కాంగ్రెసు అసెంబ్లీ, సైరినైకాలోని బ్రిటిష్ ప్రతినిధి డీ కాండోల్ ప్రకటించారు.

ఇంతకు ముందే గ్రాండ్ సెనుస్సీ ఒక ప్రకటనలో సైరినైకా స్వాతంత్ర్యం పొందినట్లు పేర్కొని, తాను ప్రభుత్వాధికారాన్ని వహించడాన్ని బ్రిటన్ గుర్తించాలని కోరాడు.

ఈజిప్టు సరిహద్దుగల లిబియా తూర్పు భాగం సైరినైకాలో సెనుస్సీ తెగవారు 2,50 000 మంది ప్రజలు కలరు.

ఒక శతాబ్దంక్రిందట ఇప్పటి ఇద్రిస్ ఎల్ సెనుస్సీ తాత సెనుస్సీతెగవారి నందరినీ శక్తివంతమైన వర్గంగా తయారుచేశాడు. ఇస్లాం మత రక్షణలో సాటిలేనివారని ఈ తెగకు ప్రతీతి.

సెనుస్సీ తెగవారు 1923 నుంచి ఇటాలియన్ ఫాసిస్టు పరిపాలనకింద వున్నారు. వీరి నాయకుడు ఈజిప్టులో ప్రవాసంలో వున్నాడు.

మాజీ బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ 1942 లో కామన్సులో క్రింది విధంగా ప్రకటించాడు:

"యుద్ధానంతరం సైరినైకాలోని సెనుస్సీ తెగవారు ఎట్టి పరిస్థితులలో కూడా ఇటాలియన్ ప్రాబల్యంకింద వుండజాలరు."

యుద్ధం ముగిసినప్పటినుంచి దీనిలో గ్రాండ్ సెనుస్సీ సహకారంతో బ్రిటిష్ మిలిటరీ పరిపాలన సాగుతున్నది.

సైరినైకా జాతీయ కాంగ్రెస్‌లో నగర, గ్రామ ప్రజల ప్రతినిధులు, కొండజాతుల ప్రతినిధులు వున్నారు. వలసాలు తీసికోడానికై గ్రాండ్ సెనుస్సీ ఈ కాంగ్రెస్‌ను స్థాపించాడు.

గ్రాండ్ సెనుస్సీకూడా హాజరైన నేటికాంగ్రెస్ సమావేశంలో ఇంకా క్రిందివిధంగా అన్నాడు:

"సైరినైకా ప్రభుత్వాధిపతిగా సెనుస్సీ ప్రజలు స్వేచ్ఛతో ఎన్నుకొనిన నాయకుడని గ్రాండ్ సెనుస్సీని బ్రిటిష్‌ప్రభుత్వం గుర్తించినది

"సెనుస్సీ ప్రజల స్వపరిపాలనా వాంఛను బ్రిటిష్ ప్రభుత్వం లాంఛనంగా ఆమోదించింది సైరినైకా అభివృద్ధికై బ్రిటన్ తనమీద అంతర్జాతీయంగాగల బాధ్యతలననుసరించి తగునమస్త చర్యలను తీసుకోగలదు.

"అంతరంగిక వ్యవహారాల సందర్భంగా బాధ్యతలు నిర్వహించడానికై సైరినైకన్ ప్రభుత్వ స్థాపనకు బ్రిటన్ అంగీకరిస్తున్నది. ఈ సమస్యపై చర్చలు జరపగలందుకు లండన్‌కు రావలసిందని అమీర్‌ను బ్రిటిష్ ప్రభుత్వం ఆహ్వానిస్తున్నది.

"అయితే, లిబియా భావిపై తుదకు జరగగల నిర్ణయానికి ఎట్టి భంగం కలగకుండా ఈచర్యలను తీసుకోగలమని బ్రిటన్ వక్కాణిస్తున్నది."

సైరినైకా స్వాతంత్ర్యాన్ని అమీర్ ఇద్రిస్ స్వయంగా ప్రకటించగలడని మే 12 వ తేదీన కైరోనుంచి వార్త వెలువడింది. అతడు స్వాతంత్ర్యాన్ని ప్రకటించి, మిత్రరాజ్యసమితి నిర్ణయాన్ని ఎదుర్కోగలడని భావించబడింది.

ఇటీవల ఇంటర్వ్యూలో అమీర్ క్రింది విధంగా అన్నాడట:

"ట్రాన్స్‌జోర్డాన్ వలె సైరినైకా కూడా పరిపాలనక్రిందనే స్వతంత్రరాజ్యం కావాలి బ్రిటన్‌తో దానికి సన్నిహితసంబంధంవుండాలి

మహమ్మద్ ప్రవక్త వంశీయుడు సయ్యద్ మహమ్మద్ ఇద్రిస్ ఎల్ మహ్దీ ఎల్ సెనుస్సీ, 1947 లో తన మామ స్థానే గ్రాండ్ సెనుస్సీ అయాడు.

ప్రథమ ప్రపంచయుద్ధంలో బ్రిటిష్ సైన్యాలపై ముట్టడి జరపవద్దని మామ సలహాయిచ్చినప్పటికీ, అతడు వినలేదు. యుద్ధంలో పరాజితుడయాడు. తుదకుఅతడుబ్రిటన్, ఇటలీలతోఒడంబడికలుచేసుకొని, కొంది సంవత్సరాలుమాత్రం శాంతంగా కాలం గడిపాడు. 1923 లో ముస్సోలినీ అధికారం చలాయించడానికి యత్నించినప్పుడు అతడిని ఎదిరి ప్రవృత్తిచేశాడు.

లండన్ వర్గాల ఊహ

గ్రాండ్ సెనుస్సీ తనకు తానే స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొనడం, బ్రిటిష్‌వారి ప్రకటనకంటె ముఖ్యమైనదిగా లండన్ వర్గాలవారు భావిస్తున్నారు.

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి క్రింది విధంగా అన్నాడు:

"సైరినైకాకు బ్రిటన్ పరిమిత స్వాతంత్ర్యం యివ్వడం మిత్రరాజ్యసమితివారు గుర్తించడంపై ఆధారపడగలదు. ఇతర ఇటాలియన్ కాలనీల వలెనే లిబియా భవిష్యత్తును కూడా మిత్రరాజ్య సమితి నిర్ణయించవలసివుంది"

సైరినైకా స్వపరిపాలనాధికారం పొందడానికి రాజకీయంగా అర్హమైవున్నదనీ, అందువల్ల దాని స్వాతంత్ర్యం గుర్తించబడిందని నేడు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సంఘంవారు గాని, మిత్రరాజ్య సమితివారి పూర్వపు ఇటాలియన్ కాలనీల భవిష్యత్తు నిర్ణయించగలరనే నమ్మకంపై ఇంతవరకు సైరినైకా అధ్యక్షయానికి తోడ్పడే ప్రణాళికలు ఆపివుంచ బడ్డాయి.

ఇటాలియన్ కాలనీల భవిష్యత్తును జనరల్ అసెంబ్లీవారు నిర్ణయించలేక పోవడం చేతనే బ్రిటన్ ప్రస్తుత నిర్ణయానికి వచ్చినదని రాజకీయ వర్గాలవారు తలపోస్తున్నారు.

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఇంకా క్రింది విధంగా అన్నాడు:

"సైరినైకా బ్రిటిష్ మిలిటరీ పరిపాలనక్రిందకు వచ్చి ఆరు సంవత్సరాలైంది. ఈ ప్రాంతం రాజకీయాభివృద్ధిని అనిర్ణయంగా అరికట్టి వుంచజాలము.

"బ్రిటన్‌తో సైరినైకా ఒడంబడికలు చేసుకోగలదనే ప్రశ్నలేదు. ఎందుకంటే, ఒడంబడికలు చేసుకోవడం వలన సైరినైకా ప్రస్తుత అంతర్జాతీయ ప్రతిపత్తికి విరిగా మార్పు రాగలదు."

ట్రిపోలిటానియా సమస్య

సైరినైకా విషయంలోవలె, ట్రిపోలిటానియా విషయంలో బ్రిటన్ ప్రస్తుతం ఎట్టి చర్య తీసుకొనబోవడంలేదని ఈ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ట్రిపోలిటానియాలోని మైనారిటీ వర్గాలు— ముఖ్యంగా ఇటాలియన్‌లు, యూదీయులు—వుండడమే ఇందుకు కారణమని తెలుస్తున్నది.

అమెరికన్ వర్గాల ఊహ

వాషింగ్టన్, జూన్ 1—

సైరినైకాకు బ్రిటన్ పరిమిత స్వాతంత్ర్యాన్ని గుర్తించడం, ఇటాలియన్ కాలనీల పట్ల అది అనుసరిస్తున్న విధానానికి అనుగుణంగానే వున్నదని అమెరికన్ ప్రభుత్వ వర్గాల వారన్నారు.

ఇటాలియన్ కాలనీల భవితవ్యంపై మిత్రరాజ్య సమితి తుది నిర్ణయాన్ని చెయ్యడానికి ఇది ఎంతమాత్రం ఆటంకపరచజాలదని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి వాకకన్నారు.

ట్రిపోలిటానియా భవితవ్యం

ప్రజా ప్రభుత్వ స్థాపనకు ఇటలీ వాగ్దానం

రోమ్, మే 31—

ఇటలీ పూర్వపు వలసలను గురించి చర్చించడానికి ప్రధాని గాస్పెరీ నేటిరాత్రి జరిపిన సమావేశంలో మిశ్రమ మంత్రివర్గంలోని నాలుగు ప్రధాన రాజకీయపక్షాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారని నేడు తెలుస్తున్నది.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి వెళ్ళి రోమ్ మీదుగా తిరిగి వెళ్ళిపోతున్న ఎరిట్రియా, ట్రిపోలిటానియాల ప్రతినిధులతో నేటి ఉదయం ప్రధాని గాస్పెరీ చర్చలు జరిపారు.

ట్రిపోలిటానియా ప్రజల స్వపరిపాలనాధికారాన్ని ఇటలీ ప్రభుత్వం గుర్తించిందని, ఈ సందర్భంలో జరగదగు అంతర్జాతీయ చర్చలలో తగు సహాయం చెయ్యగలదని ప్రధాని కార్యాలయంనుంచి నేడు వెలువడిన ప్రకటన తెలుపుతున్నది

దీనికి ట్రిపోలిటానియా ప్రజా ప్రాతినిధ్యం వహించదగు ఒక అసెంబ్లీని ఏర్పాటు చెయ్యాలని, ఈ అసెంబ్లీ సభ్యులు దేశంలోని వేర్వేరు వర్గాల ప్రతినిధులు నిర్బంధంగా ఎన్నుకోబడ గలరని కూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

రైలు ఇంజన్లు

అమెరికానుంచి దిగుమతి

బొంబాయి, జూన్ 1—

ఇండియా ప్రభుత్వం 100 బ్రాడ్‌గేజి స్టీమ్ ఎక్స్‌ప్రెస్ పాసింజర్ ఇంజనులకోసం ఇదివరలో అమెరికాకు ఆర్డరు చేసింది. అందులో మొదటి కొత్తగా 36 ఇంజనులు నేడు ఫిలడల్ఫియానుంచి బొంబాయిరేవుకు చేరినవి.

వీటిలో ప్రతి ఇంజను బరువు 136 టన్నులు దేశంలో వివిధ రైల్వేలకు వాటిని పంపిచెప్పే ముందు వాటిన్నింటిని బొంబాయిలో బిగిస్తారని తెలుస్తున్నది. ఇవన్నీ ఫిలడల్ఫియాలోని బాల్డ్విన్ లోకోమోటివ్ వర్క్సులో తయారుచేయబడినవి.

ఇదే కంపెనీవారు ఇండియా ప్రభుత్వం ఆర్డరు మీద 120 మీటర్‌గేజ్ గూడ్సు ఇంజనులు, 20 పాసింజర్ ఇంజనులు తయారు చేస్తున్నారని తెలుస్తున్నది.

కొత్త రాజ్యాంగం—అమలు జరగడం

అక్టోబర్ 2వ తేదీని, లేదా జనవరి 26వ తేదీని

న్యూఢిల్లీ, జూన్ 1—

ఇండియా నూతన రాజ్యాంగాన్ని అమలు జరపడం, లాబీవర్గాల సంభాషణల ధోరణినిబట్టి చూడగా ఈ ఏడాది ఆగస్టు 15 వ తేదీన కాక, బహుశా అక్టోబరు రెండవతేదీన (మహాత్మాగాంధీ జన్మదినంనాడు) లేదా 1950 జనవరి 26 వ తేదీన (స్వాతంత్ర్య వీరులసంస్మరణ దినోత్సవం నాడు) జరగవచ్చునని తెలుస్తున్నది.

రాజ్యాంగం ముసాయిదా క్లాజువారీచర్చ అనుకున్న ప్రకారం జూలై నాటికి పూర్తికాగలదని కాగా రాజ్యాంగం అంతిమ స్వరూపం తయారు చేయడానికి కనీసం మూడునెలలు పడుతుందని తలంచ బడుతున్నది.

ఈ లోగా రాష్ట్రాలలో లెజిస్లేటివ్ కౌన్సిల్ నిర్మాణానికి సంబంధించిన విషయంలో ముఖ్యమైన మార్పులను గురించి రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీవారు తీవ్రంగా ఆలోచనలు చేస్తున్నారని తెలుస్తున్నది.

ఇంతవరకు జరిగిన సంప్రదింపులను బట్టి చూడగా లెజిస్లేటివ్ కౌన్సిల్సులో మూడింట ఒకవంతు స్థానిక సంస్థలకు ఆరింట ఒక వంతు యూనివర్శిటీలు పట్టభద్రులకు, మూడింట ఒక వంతు అసెంబ్లీద్వారాను మిగిలినవన్నీ నామినేషన్‌లతోను పూర్తిచేయాలనిఆలోచనలో వున్నట్లు తెలుస్తున్నది

రాజ్యాంగ పరిషత్తు సమావేశాలు

ఇప్పుడు వాయిదా వేయమని రాజేంద్రబాబు ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 2—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేటి సమావేశ ప్రారంభంలో మాట్లాడుతూ ఢిల్లీలో వేడి ఎక్కువగా వున్నది. గనుక పరిషత్తు సమావేశాలు వాయిదా వేయాలని సభ్యులు యింత కోరింది తాను అనుకున్నానని అన్నారు.

గత రెండు-మూడు రోజులుగా ఢిల్లీ వాతావరణంలో చాలా మార్పువచ్చింది. ఎండ వేడిమి చాలా తక్కువగావున్నది. గనుకనే పరిషత్తు సమావేశాలు వాయిదా వెయాలనే సూచన ఇంక జరగదనితాను అనుకుంటున్నానని డాక్టర్ ప్రసాద్ అన్నారు.

మిస్టర్ నజీరుద్దీన్ మహమ్మద్ మాట్లాడుతూ రాజ్యాంగం ముసాయిదాకు రోజు ప్రతిపాదింపబడుతూవున్న సవరణలు గుట్టలుగా సభ్యులకు అందజేయబడుతున్నవని, వాటిని జాగ్రత్తగా పరిశీలించి, అదనంగా సవరణలు ప్రతిపాదించడానికి సభ్యులకు అవకాశం కలగజేయడానికి పరిషత్తు సమావేశాలు ఒక నెలరోజులు వాయిదా వేయాలని సూచించాడు. ఐన్నా, నేడు ఎండ వేడిమి తగ్గినా మరింత తీవ్రంగా గాడ్పులు రాగల అవకాశంవున్నదని కూడా చెప్పాడు.

పరిషత్తు సమావేశాలు వాయిదావేయడానికి పొవరర్, సిబ్బన్‌లాల్ సక్సేనా, శ్రీ ఆర్. కె. సిద్వా తమ వ్యతిరేకాన్ని తెలియజేశారు. సభ్యులు ప్రతిపాదించే సవరణల ప్రతులు తమకు ఆలస్యంగా అందుతున్నావని, ఈ విషయంలో అధ్యక్షులు తగుఏర్పాట్లు చేయాలని పండిట్ కుంజ్రూ, శ్రీ సిద్వా అన్నారు.

దీనిపై డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సాయంకాలం ఆయిదుగంటలతరువాత కూడా సభ్యులు తమ సవరణలను ఆఫీసులో అందజేస్తున్నారని, అందువల్ల వాటిప్రతులు ఆలస్యంగా సభ్యులకు అందజేయక తప్పదని అన్నాడు ఇంతవరకు నాలుగువేల సవరణలు ప్రతిపాదింపబడవలసివున్నవని, ఇంకా వీటికి సవరణలు ప్రతిపాదించాలంటే దానికి అంతూ పంతూ అనేది వుండదని కూడా చెప్పాడు.

కావలెను

మచిలీపట్నంలోని గవర్నమెంట్ హైస్కూల్‌లో ఈ క్రింద వివరించబడిన ఉద్యోగాలలో 1949 జూన్ నుంచి చేరడానికి దరఖాస్తుదారులు కావాలి. కులము, వయస్సు, యోగ్యతలు, జనరల్, టెక్నికల్ అర్హతలు, లోగడవున్న అనుభవం మున్నగు వివరాలతో దరఖాస్తులు 10-6-49 తేదీ లోగా అనరరీ కరెస్పాండెంట్‌కు చేరాలి. యోగ్యతగల కులమువారి విషయమై ప్రత్యేక శ్రద్ధ గైకొనబడును. ముందు, తాత్కాలికంగా ఎన్నుకొనబడిన దరఖాస్తుదారులు సొంతఖర్చులపై వచ్చి ఇంటర్వ్యూకు హాజరుకావాలి.

1. డ్రాయింగ్ ఇన్‌స్ట్రక్టర్:— 35-2-55 స్కేలుపై డ్రాయింగ్ హైయ్యర్ గ్రేడ్ టెక్నికల్ సర్టిఫికేట్ వుండాలి.
2. ఇద్దరు ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్స్ గ్రేడు i మరియు గ్రేడు ii — గ్రేడ్ i కి 70-5-100. గ్రేడు ii కు 50-3-65-3-95 స్కేల్. ఫిజికల్ ట్రెయినింగ్ పై యం. పి. ఎ. కాలేజీ హైయర్ గ్రేడ్ సర్టిఫికేట్, సెకండరీగ్రేడ్ ట్రెయినింగ్ సర్టిఫికేట్ కూడా వుండాలి.
3. ఇద్దరు బి యిడి. అసిస్టెంట్స్:- 85-5-125-10-175 స్కేలు. రిప్లైడ్ సిలబస్‌లో జనరల్ సైన్స్ బోధించగలవారు ఒకరు. జాగ్రఫీ, సోషల్ స్టడీస్ బోధించగలవారు మరొకరు కావాలి. ఇటీవలే బి.యిడి. ట్రెయినింగ్ పొందినవారికి ఎక్కువ అవకాశం వుంటుంది.
4. ఇంజనీరింగ్ ఇన్‌స్ట్రక్టర్:- రు. 85-5-125-10-175 జీతంపై యల్. యమ్. ఇ. గాని, లేదా యల్. ఇ. ఇ. క్వాలిఫికేషన్‌తో ఒక ఏడాది ఇంజనీరింగ్ వర్క్‌షాపులో అనుభవం. ఒకటి సంవత్సరం రికగ్నైజ్డు టెక్నికల్ స్కూలులో ఇన్‌స్ట్రక్టరుగా పనిచేసిన అనుభవం వుండాలి.
5. మెకానిక్:- 40-2-50-1-55 మీద మెటల్ టర్నర్‌గా గాని, కార్పెంటర్‌గా గాని మంచి అనుభవం వున్నవారు కావాలి.
6. అటెండర్:—30-1-40 జీతంమీద కమ్మరి పనితనంలో అనుభవంగాని లేదా పమ్మెట పేయడంలో అనుభవంగాని వుండాలి.
7. తెలుగు పండిట్:—45-3-60-2-90 జీతంమీద సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్ సర్టిఫికేట్, ఓరియంటల్ హైస్కూల్లో యూనివర్సిటీ డిప్లొమా వున్నవారు కావాలి. మంచి కవులకు ప్రథమ అవకాశం.
8. సంస్కృత పండితుడు:— గ్రేడ్ 1. రు 70-5-150 జీతంమీద సంస్కృతంలో ఓరియంటల్ డిప్లొమా శిరోమణిగాని, లేదా సెకండరీ గ్రేడ్ ట్రెయిండ్ సర్టిఫికేట్‌తో విద్వాన్‌గాని లేదా పండిట్ ట్రెయినింగ్ సర్టిఫికేట్‌గాని వుండాలి.

నంద్యాల మునిసిపాలిటి

నంద్యాల మునిసిపల్ కన్సర్వెన్సీ ఎండ్లకు 1949-50 సం॥ రముకకు బాడుగ పద్ధతిపైని యెద్దులు సప్లయిచేయుటకు అంగీకరించువారు వెల 18, ఎద్దు 18 టెండరురేటును యీదిగువ తేదీలకు 15-6-49 తేది సాయంత్రం 5 ఘంటల లోపుగా దాఖలు చేయవలసినదిగా కోరడమైనది. టెండరు డిపాజిటు రు. 25/- టెండరు షరతులను మునిసిపల్ ఆఫీసులో తెలిసికొనవచ్చును.

జి. సుబ్బారావు, కమిషనరు.

ప్రకటన

శ్రీ కూర్మయ్య, శ్యామలాదేవి హరిజన బాలబాలికల వసతి గృహము

రాజోలు తాలూకా సఖినేటిపల్లి హైస్కూలులో చదువు విద్యార్థులకు ఉచిత భోజన వసతి సదుపాయములు యేర్పాటు చేయబడును గాన, దరఖాస్తులు జూన్ 15 వ తేదీలోపుగా మేనేజరుకు పంపుకొనవలెను.

బళ్ల రాజారావు, మేనేజర్.

ప్రకటన

"నా వద్దనుంచి" గ్రామకరణము, మునసబ్, సర్వేపరీక్ష పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను. నా పేర గుంటూరు వ్రాయుచుండు, బాలేమర్తి నాగభూషణరావు. (S/o. Late Lakshminarasimham) నాలెమ్ర బోస్ట గుంటూరు జిల్లా

సి. పి. లో సినిమాహాలుల బంద్

వినోదపు పన్ను హెచ్చింపుపట్ల నిరసనగా హర్తాళ్

నాగపూర్, జూన్ 1—

సి. పి. బేరాలలోని సినిమా హాలులన్నీ వినోదపు పన్నును ఇటీవల అనేక రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చించినందుకు నిరసనగా నేటినుంచి మూసివేయబడినవి. మొత్తం దేశమంతటా హర్తాళ్ జరపాలని మే 1 వ తేదీన జరిగిన నిర్ణయం ప్రకారమే ఈ హర్తాళ్ ప్రారంభమైంది.

డాక్టర్ స్టాన్లిజోన్స్

నైనిటాల్, మే 31—

ప్రఖ్యాత అమెరికన్ రచయిత, మిషనరీ డాక్టర్ స్టాన్లీ జోన్స్ నేడు ఇక్కడ మాట్లాడుతూ, కమ్యూనిజం వాతపడకుండా భారతయువకులను రక్షించడానికి కాంగ్రెసు సంస్థకుమాత్రమే శక్తి వున్నదని అన్నాడు.

కమ్యూనిజం ప్రమాదంనుంచి తప్పించుకొనగలిగాలంటే చైనా కోమిన్‌టాంగ్ పద్ధతులను ఇండియాప్రజలు ప్రోత్సహించరాదని, నేటి చైనా లోపభూయిష్టతకు కోమిన్‌టాంగ్ కారణమని అన్నాడు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జూన్ 3, శుక్రవారం

బంగారు గని

"యాత్రికుల పరిశ్రమ" ఎన్ని విధాల ఎంతగా లాభకారి కాగలిగినట్టిదో నిన్నటి సంపాదకీయంలో వివరించాము. తక్కిన దేశాలు దీని విషయమై ఎంత శ్రద్ధ వహిస్తున్నవో కూడా నిన్ననే సూచించాము.

ఈ పరిశ్రమకు సంబంధించినంత వరకు తక్కిన అన్ని దేశాలు ఒక యెత్తు; మన ఒక్క దేశం ఒక యెత్తు. దీన్ని పెంపొందించుకోడానికి మన పన్న మహావకాశాలు అసంఖ్యాకమైనవనే చెప్పవచ్చు.

ప్రపంచం మొత్తంపై మహోత్తుంగ పర్వతశిఖరా లేవి? మన హిమాలయాలే.

మూడు మహాసముద్రాల సంగమస్థాన మేది? మన కన్యాకుమారి అగ్రమే.

పృథ్వీతలం మొత్తంపై అత్యధిక వర్షాపాతం— మహాయుద్ధ నౌకను సయితం ఓలలాడించగలపాటి వర్షాపాతం—ఏప్రాంతంలో? మన చిరపుంజిలోనే.

భూలోక స్వర్గమనదగు నందనవనం ఎక్కడున్నది? మన కాశ్మీర్‌లో.

ప్రకృతి సౌందర్యానికి మన దేశం అన్నింటినీ మించిపోగల దనడం, పోనీ, స్వదేశ పక్షపాతం కావచ్చు. కాని, మన దేశానికి ఈ విషయంలో ఈడు రాగలిగినవి బహు స్వల్పమని అత్యుక్తిదోషం లేకుండా అనవచ్చు గదా?

ప్రపంచ మతాలలో ఈనాటికీ బౌద్ధమే పెద్దది. బర్మా, సింహళం, టిబెట్, సయాం, చైనా, జపాన్, మంచూరియా, మంగోలియా మొదలైన అనేక ప్రాచ్యదేశాలలో నేటికీ బౌద్ధం ప్రవర్తిల్లుతున్నది. ప్రపంచ ప్రజలు ఇంచుమించు రెండువందల కోట్లమంది కాగా, వీరిలో దాదాపు 80 కోట్లమంది బౌద్ధమతస్థులే.

ఇంత బాహుళ్యంగాగల ఈ బౌద్ధమతస్థు లందరికీ మన దేశం పుణ్యభూమి. బుద్ధ భగవానుడు జన్మించిన కపిలవస్తు, ఆయన బుద్ధత్వాన్ని పొందిన బుద్ధ గయ, ఆయన ప్రథమోపదేశాన్ని చేసిన సారనాథ్, ఆయన నిర్యాణం చెందిన కుశీనగర్ మాత్రమే కాక, ఆయన మెట్టిన ప్రతి అంగుళం మేరకూడా బౌద్ధమతస్థులకు పవిత్ర స్థలమే.

ఈ పవిత్ర స్థలాల సందర్శనోత్సుకతే పాహియాన్, హ్యూన్ త్సాంగ్‌లను ఇండియాకు యాత్రికులను చేసింది.

చైనానుంచి పురాతనకాలంలో వచ్చిన యాత్రికులలో వీరిద్దరే సుప్రసిద్ధులుగాని, ఆకాలంలో అసలు ఈ యాత్ర చేసినవారు వీరిద్దరు మాత్రమేకాదు. క్రీస్తుశకం మూడవ, ఎనిమిదవ శతాబ్దాల మధ్య కనీసం 187 మంది చైనానుంచి ఇండియాకు యాత్ర చేసినట్టు చారిత్రకాధారాలు కానవస్తున్నవట. వీరిలో 42 మంది యాత్రను పూర్తి చేసుకొని స్వదేశానికి తిరిగి పోయారట. 16 గురు పశ్చిమ సింకియాంగ్ వరకు సుఖంగా వెళ్ళినట్టు తెలుస్తున్నదట కాని, ఆ తర్వాత ఇండియాకు చేరిందీ, లేనిదీ తెలియదట. 31 మంది మార్గమధ్యంలో గతించారట. ఆరుగురు ఇండియాలో మరణించారట. అయిదుగురు స్వదేశానికి తిరిగిపోతూ కాలధర్మం చెందారట. ఆరుగురు రెండవ పర్యాయం యాత్రకు రాగా, ఒకరు మాతృదేశానికి తిరిగి వెడుతూ దారిలో కన్ను మూశారట. మరి ఏడుగురు ఇండియాలోనే ఆగిపోయారట.

ఈ వివరాలన్నింటిని మే మిక్కడ పేర్కొనడం, మన దేశంలోనే "కాశికి వెళ్ళడం కాటికి వెళ్ళడం" అనే లోకోక్తి సత్యమౌతున్న సమయంలో, కాశీ ప్రయాణంకంటె శత సహస్రంగా కష్టభరితమైనప్పటికీ, చైనానుంచికూడా మన దేశం యాత్రికులను ఆకర్షించగలిగినదన్న సంగతిని నచ్చజెప్పడానికే.

ఎడారులను దాటి (హ్యూన్‌త్సాంగ్ మధ్య ఆసియా ఎడారిలో ఘోర పిపాసా బాధితుడై దాదాపు మరణావస్థలో పడ్డాడు); కొండలనుదాటి, సముద్రాలను అధిగమించి (ఫాహియాన్ ఓడ రెండుసార్లు తుపానులలో చిక్కి, మునగడానికి సిద్ధమైంది), ప్రాణభయాన్నే ధిక్కరించి, ఏనాడో ఇందరు బౌద్ధయాత్రికులు రాగా, విమానం, ఓడ, రైలు, బస్సు మొదలైన అనేక సుఖ ప్రయాణ సాధనాలున్న ఈ కాలంలో మన దేశానికి ఏటేట కొన్నిలక్షల మందిని ఆకర్షించడానికి వీలులేదా?

బౌద్ధులకు పుణ్యభూమి కావడమే కాకుండా ప్రతి కళాపిపాసువుకు మన దేశం ఒక మహా జలాశయం కూడా.

హరప్ప, మొహంజోదారో, తక్షశిల, నలందా, పాటలీపుత్ర, అజంతా, ఎల్లోరా, ఎలిఫెంటా, సాన్‌చి, సారనాథ్, కాక్లి, అమరావతి, నాగార్జునకొండ, ఢిల్లీ, ఆగ్రా, మధుర, ఫతేహ్‌పూర్ సిక్రీ, లక్నో, అబూ, మహాబలిపురం, కంచి, చిదంబరం, తంజావూరు, మధుర, రామేశ్వరం, తిరుపతి, సింహాచలం, లేపాక్షి, హంపి, పూరీ, కోణార్క, భువనేశ్వర్—ఒక్కటేమిటి?—ఈ విధంగా కొన్ని వందల ప్రదేశాలు క్రీస్తుకు పూర్వం దాదాపు మూడువేల సంవత్సరాల నుంచి, ఈనాటివరకు భారతీయ చిత్రకారు లేమి, శిల్పాచార్యు లేమి సాధించిన మహా విజయాలకు తావలాలు కావా?

ఇంతకంటె పురాతనమైన శిల్పసంపద ఈజిప్ట్‌కు లేకపోలేదు. దాదాపు ఇంతటి పురాతనపు శిల్పసంపద గ్రీస్, ఇటలీలకు లేకపోలేదు. కాని, ఇన్ని వేల సంవత్సరాలపై అవిచ్ఛిన్నంగా విస్తరించిన శిల్పసంపద— ఒక్క చైనాకు తప్ప—మరి ఏ దేశానికీ లేదు గదా?

ఏవిధంగా చూచినా, మన దేశం యాత్రికులను ప్రపంచం అంచుల నుంచి కూడా ఆకర్షించగలిగినట్టిదే.

మనం సద్వినియోగం చేసుకోగలగాలే కాని, యాత్రికుల పరిశ్రమ మనకు అంతులేని బంగారం గని.

నిర్నిబంధంగా వార్తా సేకరణ

మిత్రరాజ్యసమితి ఉపసంఘసభలో శ్రీ దేవదాస్ గాంధీ సూచన

లేక్‌సక్సెస్, జూన్ 1—

వార్తల స్వేచ్ఛా సేకరణ, ప్రచురణలలోగల అవాంతరాలను తొలగించడం విషయమై అవసరమైన చర్యల పరిశీలనను వెంటనే ప్రారంభించవలసిందిగా ఇండియా ప్రతినిధి శ్రీ దేవదాస్‌గాంధీ మిత్రరాజ్యసమితి సమాచార పత్రికా స్వాతంత్ర్య ఉపసంఘాన్ని నేడు కోరారు.

పత్రికా రచనలో నిర్దిష్ట ప్రమాణాల నిర్ణయానికి ప్రాముఖ్యమివ్వాలని ఆయన అన్నారు.

మూడు సంవత్సరాలపాటు వ్యవహరించవలసి వున్న ఈ ఉపసంఘం ఎప్పుడు లేక్‌సక్సెస్‌లోనేగాక ప్రపంచంలోని వేర్వేరు ప్రాంతాలలో సమావేశమౌతూ వుండవలెనని కూడా శ్రీ దేవదాస్ గాంధీ సూచించారు.

లెబనాన్ ప్రతినిధి శ్రీ దేవదాస్ గాంధీవాదాని సమర్థిస్తూ అంతర్జాతీయ వార్తాప్రసారంపైన, వార్తల దిద్దుబాటుపైన మిత్రరాజ్యసమితి ఇటీవల వాదించిన ఒడంబడికను ఉపసంఘం పరిశీలించాలన్నారు.

ఈ సమావేశంలోనే ఆ ఒడంబడిక పరిశీలనకు పూనుకొనడం హాస్యాస్పదమని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ కెరోల్ బ్రిండర్ అన్నాడు.

"బాబూ! ఈసాద విన లేకుండా వున్నాం"

రాజ్యాంగ పరిషత్తులో ఒకసభ్యుని మొర

న్యూఢిల్లీ, జూన్ 2—

రాజ్యాంగ పరిషత్తులో కొంతమంది సభ్యుల వాగ్దాటికి తాను ఆగలేక పోయానని, అందుచేత రాజ్యాంగ పరిషత్తులో విడదీసేవ డానికి అనుమతించవలసిందని యు. పి. సభ్యుడు శ్రీ గోపాల్‌నారాయణ్ సక్సేనా నేడు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను అభ్యర్థించాడు.

"ప్రతిరోజు సభ ప్రారంభమైనది లగాయతు సమాప్తి చెందేవరకు సభలో కూర్చుంటూనే వున్నాను. కాని, నా ఓపిక కాస్త అయిపోయింది. ఈ సభలో కొంతమంది సభ్యులే చర్చల నన్నింటిని గుత్తకు పుచ్చుకొన్నట్టు కనపడుతున్నది ప్రతిఅంశంపైన, ప్రతి సవరణపైన వారే మాట్లాడుతూ వుంటారు. ఈ సందర్భంలో వారిని రెండు మూడు నిముషాలకన్న ఎక్కువసేపు మీరు మాటాడకుండా నన్నా చూడాలి. లేదా సభకొచ్చినా, లే. మరెట్లైనా చేయనుమతించాలి" అని శ్రీ గోపాల్ నారాయణ్ సక్సేనా అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్: "ఈ సందర్భంలో నేను నిస్సహాయుణ్ణి. ఆ సంగతి సభ్యుల సద్భావానికే వదలి పెట్టబడింది."

ఏమైనా శ్రీ సక్సేనా పిర్యాదు కొంత పనిచేసినట్టు కనపడింది. ఆ తరువాత అప్పుడు చర్చిస్తున్న క్లాజుపై మరి ఎవ్వరు మాటాడలేదు.

1వ పేజీ తరువాయి

రాజ్యాంగపరిషత్తు చర్చలు

శ్రీ హెచ్. వి. కామత్ (సి. పి.) ఈ సూత్రాన్ని ప్రతిఘటిస్తూ, దీనిని పూర్తిగా మార్చివెయ్యడమో లేక, దీనిని ఎత్తివెయ్యడమో జరగాలిఅన్నారు. నామినేషన్‌ద్వారా నియమించబడే గవర్నర్లకు దైవదత్తమైన పరిపాలనలో జోక్యం మెండుకుని ఆయన ప్రశ్నించారు.

డాక్టర్ పంజాబ్ రావ్ దేశముఖ్ శ్రీ కామత్ వాదాన్ని ప్రతిఘటిస్తూ, మంత్రివర్గ నిర్ణయాలను త్రోసి రాజనే అధికారం గవర్నర్లకు ఎక్కడా సంక్రమించడం లేదని పేర్కొన్నారు.

ఈ సూత్రాన్ని పునఃపరిశీలించడం అవసరమేనని శ్రీ బి. దాస్ (ఒరిస్సా) అన్నారు.

రాజ్యాంగరీత్యా మాత్రమే రాష్ట్రాధినేతలుగా నియమించబడే గవర్నర్లకు విశేషాధికారాల నివ్వడంలో నామకత్వం కల్పించడంలేదని శ్రీ బి. ఎమ్. గుప్త అన్నారు.

ఈ సూత్రంవల్ల గవర్నర్లకు, మంత్రులకు సంఘర్షణ కలిగే ప్రమాదమేమీ లేదని తను విశ్వసిస్తున్నట్టు ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా అన్నారు.

గవర్నర్ కనుక కోరేపక్షంలో, ఏ ఒక మంత్రి చేసిన నిర్ణయంగురించి అయినా ప్రధాన మంత్రి మంత్రివర్గ సభ్యులందరికీ తెలియ జెయ్యాలని నిర్దేశిస్తే బాగుంటుందని శ్రీ అర్. కె. సిద్వా అన్నారు. మంత్రివర్గం ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని నిర్దేశిస్తున్నది, అవలు నిబంధన.

ఒరిస్సా సభ్యుడు శ్రీ విశ్వనాథదాస్ ప్రసంగిస్తూ గవర్నర్‌కు ఎటువంటి విధులు, బాధ్యతలు సంక్రమింప చేయదలచుకున్నదని ప్రశ్నించాడు. ఈ సూత్రాన్ని ఏ యే పరిస్థితులలో పొందుపరుపవలసి వచ్చిందో తెలుసుకోవడానికి సభవారికి హక్కుగలదని అన్నాడు. మొదట్లో గవర్నర్లు రాష్ట్రంలో వయోజనులంచే ఎన్నుకోబడాలని వ్యవస్థించబడింది. ఇప్పుడు కామినేషన్‌ద్వారా నియమించబడాలనే వారు పరిస్థితులను పూర్తిగా సభవారికి వివరించవలసిన బాధ్యత కలదు" అని ఆయన అన్నాడు.

గవర్నరుకు, మంత్రులకు మధ్య సంఘర్షణ రాకుండా వారి వారి విధులను రాజ్యాంగ పరిషత్తు నిర్వచించవలసివుందనికూడా ఆయన అన్నాడు.

శ్రీ కె. యం. మున్షీ ప్రసంగిస్తూ నూతన రాజ్యాంగం ప్రకారం గవర్నర్, కొంతమంది సభ్యులు సూచించినట్టు కేవలం నామమాత్రుడూ కాడు. సర్వాధికారీ కాదని, రాజ్యాంగపు అధినేతగా ఆయన నిర్వర్తించవలసిన రాజకీయ బాధ్యతలు కొన్ని కలవని అన్నాడు. శాసనసభ ఇవ్వవలసిన అవసరం లేకుండా ప్రధాని చెప్పిన దానిని ఆమోదించటం తప్ప గవర్నరుకు వేరే విధులు ఏమీ లేవనుకోవడం పొరపాటు.

ఈ సూత్రంలో 3 వ సబ్‌క్లాజుపై వచ్చిన విమర్శలకు జవాబు చెబుతూ మంత్రు లందరూ తమ చర్యలకు సంయుక్తంగా బాధ్యులవుతారని శ్రీ కె. యం. మున్షీ వివరించారు.

ఒరిస్సా మాజీప్రధాని శ్రీ విశ్వనాథదాస్ విమర్శలనుగురించి ప్రస్తావించి, కొత్త రాజ్యాంగాన్ని గురించి చర్చించే అప్పుడు పాతవాసనలను పట్టుకు ప్రాకులాడరాదని అన్నారు.

కేంద్రప్రభుత్వంచే నియమితుడైన గవర్నరు రాష్ట్రంలో జరుగుతున్న వాటి నన్నింటిని పరిశీలిస్తూ వుంటాడు. అంతేకాకుండా ప్రభుత్వపు గౌరవాన్ని, సుస్థిరత్వాన్ని, సంయుక్త బాధ్యతను ఆయన కాపాడుతూ వుంటాడు. "అని ఆయన వివరించాడు.

నవభారతరాజ్యాంగ రచనలో తాము ఇంగ్లీషు రాజ్యాంగాన్ని అనుసరించామని అందులో రాష్ట్ర గవర్నరుహోదా "కాన్‌స్టిట్యూషనల్ హెడ్" హోదాతో తుల్యంగా వుంటుందని. ఈ హోదాగా గవర్నరు పట్టి పిండిబొమ్మకాదని సలహాదారుగా ప్రభుత్వానికి, రాష్ట్రానికి విశేషమైన సేవ చేయగలడని శ్రీ మున్షీ వివరించాడు.

బ్రిటన్‌లో ఇంతవరకు సఫలమైన ప్రజాస్వామ్యం పద్ధతిలోనే ఇండియాలోకూడా ప్రజాస్వామిక రాజ్యస్థాపనకు తాము కృషి చేస్తున్నామని

మని ఆయన పేర్కొన్నాడు.

అస్సాం సభ్యుడు శ్రీ రోహిణీ కుమార్ చౌదరి ప్రసంగిస్తూ ఈ సూత్రం నవభారత రాజ్యాంగానికంతకీ మచ్చతెచ్చేటట్టుగా వున్నదని, ఇందువల్ల రాష్ట్ర పరిపాలనా వ్యవహారాలలో ప్రజల ఆధిపత్యం కావచ్చునని హెచ్చరించాడు.

డాక్టర్ అంబేద్కర్ జవాబు

డాక్టర్ అంబేద్కర్ చర్చకు జవాబుచెబుతూ యూనియన్ అధ్యక్షునికివుండే అధికారాలే రాష్ట్ర గవర్నరుకు వుంటగలవని ప్రతిపాదించబడిన 147 సూత్రంపై ఇంత పెద్ద చర్చ జరిగినందుకు తన ఆశ్చర్యాన్ని ప్రకటించాడు.

ఈ సూత్రంవల్ల అనేకమంది రాష్ట్రాలలో మంత్రివర్గంపని ఇరుకున పడుతుందని అంటున్నారు. అయితే నవభారత రాజ్యాంగాన్ని అనుసరించి గవర్నర్‌కు తాను స్వయంగా నిర్వర్తించవలసిన విధులు ఏమీ లేకుండా కొన్ని బాధ్యతలు మాత్రం కలవు. మంత్రివర్గం నిర్ణయాలను త్రోసిరాజనడానికి గవర్నరుకు ఈ సూత్రంవల్ల అపారాధికారాలు ఏమీ సిద్ధించడంలేదు పైగామంత్రుల సలహాలను వినితీరాలని ఇందులో ప్రస్తావించబడింది. అందువల్ల దీనిపై విమర్శ నిర్హేతుకమని ఆయన అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"గవర్నర్ వ్యక్తిగతంగా నిర్వర్తించే విధులు, రాజ్యాంగపు అధినేతగా నిర్వహించవలసి వచ్చే బాధ్యతలకు మధ్యగల భేదాన్ని సభ్యులు గమనించవలసి వున్నది.

ఈ సందర్భంలో ఆయన ముఖ్యవిధులను రెండువిధాలని పేర్కొన వచ్చును.

ఒకటి. గవర్నర్ కోరినంతకాలం మంత్రివర్గం అమలులోవుండాలి కనుక ఆయన మంత్రివర్గం ఎల్లప్పుడూ పరిపాలన సాగిస్తూ వుండేటట్టు చూడాలి. ఇక గవర్నర్‌గా ఆయన రెండవవిధి మంత్రివర్గానికి ఎల్లప్పుడూ సలహాచెబుతూ ఏ విషయాన్ని అయినా పునరాలోచించ వలసిందని కోరడం.

ఈ రెండువిధులు గవర్నర్‌కు ఎందుకుండాలని ఎవ్వరూ ప్రశ్నించరని ఆశిస్తున్నాను. ఇవి లేకపోతే గవర్నర్ పదవే అనవసరం.

"ఆయన ఏ ఒక్క రాజకీయ పక్షానికి ప్రతినిధికాక, యావత్తు రాష్ట్ర ప్రజలకీ ప్రాతినిధ్యం వహిస్తాడు ఎందుకంటే ప్రజలపేరుతో రాష్ట్ర పరిపాలనను సామర్థ్యంతో కొనసాగిస్తూ వుండటమే."

ప్రస్తుతంలో మంత్రివర్గపు కాగితాలన్నీ గవర్నర్-జనరల్‌కు పంపబడుతున్నాయి. అలాగే ప్రతి మంత్రి తానుచేసిన నిర్ణయాలను మొత్తం మంత్రివర్గానికి, గవర్నర్-జనరల్‌కు వారంవారం పంపుతారు. వారం వారం వచ్చే ఈ పత్రాలను గవర్నర్-జనరల్ పరిశీలించి, మొత్తం మంత్రివర్గం ప్రమేయం లేకుండా ఏ మంత్రిఅయినా ఒక నిర్ణయం చేసినప్పుడు అదిసరికాదని తానుభావించినప్పుడు దానిని యావత్తు మంత్రి వర్గం పునరాలోచించవలసిందని కోరడానికి ఆయనకు అధికారం వుండడం సమంజసమే కదా? ఈ మాదిరి కార్యక్రమాన్ని మంత్రివర్గపరిపాలనలో జోక్యంకలిగించు కోవడమంటే దానిని నేను ఆమోదించజాలను. అందువల్ల ఈ సూత్రంపై వచ్చిన విమర్శలన్నీ నిర్హేతుకాలు ఇతరులను తప్పుత్రోవలు పట్టించే మాత్రమే. అంతట సభవారు ఈ సూత్రాన్ని ఆమోదించారు

ఆతరువాత సభవారు డాక్టర్ అంబేద్కర్ సవరణతో 151 సూత్రాన్ని ఆమోదించారు.

శాసనసభలు, ముందుగా రద్దుచేయబడితేతప్ప అయిదు సంవత్సరాలపాటు అమలులో వుండాలని స్టేట్ లెజిస్లేటివ్ కౌన్సిల్ రద్దుచేయబడ కూడదని ప్రతి రెండవ సంవత్సరంలోను మొత్తం సభ్యులలో మూడవవంతు మంది రిటైరు కావలెనని ఇందులో పేర్కొనబడింది.

విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడ్డప్పుడు అసెంబ్లీఅయుఃపరిమితిని,పార్లమెంటుతీర్మానం ఏడాది మించకుండా, అత్యవసర పరిస్థితి రద్దయిపోయిన తరువాత ఏ సందర్భంలోనూ ఆరు మాసాలకు మించకుండా పొడిగించవచ్చునని శ్రీ బి. యం. గుప్త ప్రతిపాదించిన సవరణను కూడా సభవారు ఆమోదించారు.

150 సూత్రం లెజిస్లేటివ్ నిర్మాణానికి సంబంధించింది తరువాతకు విలిపివేయబడింది. 148, 149 గత సమావేశంలో ఆమోదింప బడినవి.

ఈ సవరణ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వున్నదని ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా విమర్శించారు. యుద్ధకారణం చేతనే అమెరికాలో ఎన్నికలు జరపడానికి వీలైతే ఇండియాలో మాత్రం ఎందుకు జరగరాదని ఆయన ప్రశ్నించారు.

శాసన సభ్యుల వయః ప్రమాణ నిర్ణయం

లెజిస్లేటివ్ అసెంబ్లి సభ్యులకు కనీసం 25 సంవత్సరాలు, లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులకు కనీసం 30 సంవత్సరాలు వయస్సు వుండాలని నిర్దేశిస్తున్న 152 వ సూత్రాన్ని పరిషత్తు ఆమోదించింది.

కౌన్సిల్ సభ్యులకు కనీసం 35 సంవత్సరాల వయస్సు వుండాలని మొదట్లో నిర్దేశించబడింది కాని. శ్రీమతి పూర్ణిమా బెనర్జీ ప్రతిపాదించిన సవరణవల్ల ఈ వయః ప్రమాణం 30 సంవత్సరాలకు తగ్గించబడింది.

శాసనసభ్యుల తక్కిన అర్హతలను రాష్ట్ర శాసనసభ నిర్ణయించవచ్చునని కూడా అనటం సూత్రంలో వున్నది. కాని, ఈ అవకాశాన్ని శాసనసభలు దుర్వినియోగం చేసుకొనవచ్చునని శ్రీమతి పూర్ణిమా బెనర్జీ, ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనాలు అన్నారు. దాగా ఆస్తిపాస్తులున్నవారే కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోబడాలని శాసనసభలు నిర్దేశించే ప్రమాదం ఇందులో వున్నదని వీరు వాదించారు.

అసెంబ్లీ సభ్యుల వయఃప్రమాణాన్ని 21 సంవత్సరాలకు తగ్గించాలనికూడా ప్రొఫెసర్ సక్సేనా సూచించారు.

ఆస్తిపాస్తులకు సంబంధించిన యోగ్యతలేవీ నిర్ణయించబడబోవని డాక్టర్ అంబేద్కర్ హామీయిచ్చారు; శాసన సభ్యులకు వుండవలసిన యోగ్యతలనుగురించి, పార్లమెంట్ శాసన నిర్మాణంద్వారా నిర్ణయించాలని భావించబడేటట్టయితే, ఈ సబ్-క్లాజును పునఃపరిశీలించే హక్కు రాజ్యాంగ రచనా సంఘానికి వుండాలని నా అభిప్రాయం.

అక్షరాస్యతకలిగిన అభ్యర్థులే శాసన సభలకు ఎన్నుకోబడాలని నిర్దేశిస్తూ, ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణ ప్రతిపాదించారు. నిరక్షరాస్యులు శాసన సభలకు ఎన్నుకోబడకుండా ఇట్టి నిబంధన అవసరమని ఆయన వాదించారు

ఈ విషయమై అవసరమైతే పార్లమెంట్ శాసన నిర్మాణం చెయ్యవచ్చునని డాక్టర్ అంబేద్కర్ బదులు చెప్పారు.

ఈ సవరణ త్రోసివెయ్యబడింది.

రాష్ట్ర శాసనసభలు సంవత్సరానికి కనీసం రెండుసంవత్సరాలైనా సమావేశమౌతూ వుండాలని, రెండు సమావేశాలకు మధ్య ఆరునెలలకంటె మించిన వ్యవధి వుండకూడదని నిర్దేశించే 153 వ సూత్రాన్ని పరిషత్తు ఆమోదించింది. అవసరమని తోచిన సందర్భాలలో అవసరమని తోచిన చోట రాష్ట్ర శాసనసభలను గవర్నర్లు సమావేశ పరుస్తూవుంటారు.

పరిపాలన తగ్గుమైనప్పుడు మంత్రివర్గానికి స్థిరత లేకపోయినప్పుడు మాత్రమే శాసనసభలను రద్దుచేసే అధికారం గవర్నర్లకు వుండాలని మిస్టర్ మహమ్మద్ తాహిర్ ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది. మంత్రివర్గం సలహాల ప్రకారమే గవర్నర్లు వ్యవహరించాలనే నిబంధన రాజ్యాంగవిధానంలో నిర్దిష్టంగా ఎక్కడైనా పొందుపరచబడిందా అని శ్రీ కామత్ ప్రశ్నించారు.

154—159 సూత్రాలను పరిషత్తు విశేషమైన చర్చ లేకుండానే ఆమోదించింది. గవర్నర్ల కొన్ని హక్కులకు సంబంధించిన సూత్రాలివి.

ఈ సూత్రాలకు, ప్రొఫెసర్ షా, మహమ్మద్ తాహిర్‌లు ప్రతిపాదించిన సవరణలు త్రోసివెయ్యబడినవి.

అనంతరం శాసనసభ్యుల అనర్హతలను నిర్దేశించే సూత్రాలపై పరిశీలన ప్రారంభమయింది.

అడ్వర్‌టైజ్‌మెంట్లపై నూటికి పదిరూపాయలు పన్ను వసూలుకు మద్రాసు ప్రభుత్వంవారి నిర్ణయం

మద్రాసు, జూన్ 2—

అడ్వర్‌టైజ్‌మెంటమీద మద్రాసు ప్రభుత్వం విధించదలచిన పన్నుల ప్రతిపాదనలతో ఒకబిల్లు త్వరలోనే గెజెట్ ప్రకటన జరుగుతుందని తెలుస్తున్నది.

ఈ విషయాన్నిగురించి మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నూటికి పది రూపాయల చొప్పున అడ్వర్‌టైజ్‌మెంటులమీద పన్ను వసూలుచేయాలని నిర్ణయం జరిగిందని, దీనితో ఏవిధమైన మార్పులు అవసరమైనా శాసనసభ నిర్ణయించవలసిందేనని, వారినిర్ణయాలకు తాను బద్ధుడు కాగలనని అన్నాడు.

పత్రికలలోని అడ్వర్‌టైజ్‌మెంట్లపై పన్ను వసూలు అవకాశాలు వున్నవా? అన్న ప్రశ్నకు శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానంచెబుతూ, పత్రికా సంపాదకులతో తాను జరిపిన సంభాషణలనుబట్టి, ముందు ఈ పన్నుకు సంబంధించిన ప్రతిపాదనలుచేసి, ఆ పిమ్మట పత్రికలమీద విధించే అమ్మకం పన్నునుగురించి పరిశీలనలు జరిపించాలని తీర్మానించుకున్నానని అన్నారు.

పత్రికలమీద అమ్మకం పన్నులు విధించడం వలన ఎంత మొత్తం వసూలు అవుతున్నదీ, దానిని రద్దుచేయడానికిలేదా విలిపి వుంచడానికిగల అవకాశాలను గురించి వివరాలు అందజేయవలసిందిగా రెవిన్యూబోర్డుకు తాను తెలియజేశానని అన్నారు. అడ్వర్‌టైజ్‌మెంటు పన్నును కొనుగోలుదారులనుండి వసూలుచేసినా, అమ్మకంపన్ను విషయంలో పత్రికలవారు అలాచేయడానికి వీలులేదన్న విషయాన్ని తాను పరిగణిస్తున్నానని అన్నారు.

బ్రిటిష్ కార్మికశాఖా మంత్రితో శ్రీ సీతారామ రెడ్డిగారి చర్చలు

లండన్, జూన్ 1—

మద్రాసు ప్రభుత్వం కార్మిక శాఖామంత్రి శ్రీ పోలాహర్షి సీతారామ రెడ్డిగారు నేడు లండన్‌లో బ్రిటిష్ ప్రభుత్వం కార్మిక శాఖామంత్రి మిస్టర్ ఐజాక్స్‌ను కలుసుకొని కార్మిక సమస్యలు గురించి, పారిశ్రామిక వివాదాల పరిష్కారం గురించి ఆయనతో చర్చలు సాగించారు. శుక్రవారంనాడు రవాణాశాఖ కార్యాలయాన్ని సందర్శిస్తారు

బ్రస్సెల్స్‌లో యిటీవల జరిగిన ప్రపంచ కార్మికసంస రహదారుల పరిశీలక సంఘసమావేశానికి ఇండియా తరపున శ్రీ సీతారామరెడ్డిగారు హాజరైన సంగతి పాఠకులకు విదితమే. మొత్తం ఆసియానుంది హాజరైన ప్రతినిధి కూడా వీరొక్కరేనట.

శ్రీ సీతారామరెడ్డిగారు నేటి రాత్రి ప్రతికా విలేఖరులతో ప్రసంగిస్తూ బ్రస్సెల్స్ సభ విషయాలలో చాలాభాగం ఇండియాలో అప్పుడే అమలులో వున్నవని, లేదా చట్టరీత్యా అమలు పరచబడనున్నవని చెప్పి డించారు.

జూన్ ఆరవ తేదీని జూరిచ్, జినీవామీదుగా ఇండియాకు ఆయన పయనమౌతున్నారు. జూరిచ్, జినీవాలలో రెండు, మూడు రోజులపాటువుంటారు. ఇండియా చేరిన పిమ్మట బ్రస్సెల్స్ సభలో జరిగిన చర్చలు గురించి కేంద్ర ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పిస్తారు.

శ్రీ అమియకుమార్‌దాస్

జినీవాకు పయనం

గౌహతి, జూన్ 1—

ప్రపంచ కార్మిక మహాసభకు భారత రాయబారవర్గం నాయకుడు శ్రీ అమియకుమార్‌దాస్ (అస్సాం కార్మికశాఖామంత్రి) నేడు గౌహతి నుంచి విమానంలో బొంబాయిమీదుగా జినీవాకు పయనమై వెళ్ళారు.

శ్రీ దాస్ ఇక్కడనుంచి బయలుదేరే ముందు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ జూలై నాలుగవ తేదీవరకు మహాసభ చర్చలు సాగిముండని అన్నారు.

కార్మికుల స్థితిగతులను పరిశీలించే నిమిత్తం యూరప్‌లో తాను పర్యటించవచ్చునని సూచించారు.

హరిజనోద్ధరణ కృషి

శీఘ్రగతిని సాగించడానికి కృత నిశ్చయం

మద్రాసు, జూన్ 1—

పదేండ్లలోగా హరిజనులు, సవర్ణహిందువుల సమాన ప్రతిపత్తితో బోదరులవలె వండరించడానికి వీలుగా హరిజనోద్ధరణ కార్యక్రమాన్ని శీఘ్రగతిని సాగించాలని గత మాసం 28, 29 తేదీలలో ఢిల్లీలో జరిగిన అఖిలభారత హరిజనసేవాసంఘ సమావేశంలో తీర్మానించబడింది.

ఈ సమావేశానికి హాజరై నేడు చెన్నపురి తిరిగివచ్చిన శ్రీ వి. భాష్యం అయ్యంగార్ (మద్రాసు హరిజన సంక్షేమశాఖ అనరరీ డైరెక్టర్) "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ పదేండ్ల పిమ్మట హరిజనులకు కొన్ని స్థానాలను ప్రత్యేకించే పద్ధతికి స్వస్తిచెప్పాలని రాజ్యాంగ పరిషత్తు తీర్మానించడంవల్ల ఈ నిర్ణయం చేయబడిందని వెల్లడించారు.

ప్రస్తుత పరిణామాలనుబట్టి హరిజనోద్ధరణ కృషిలో చెయ్యవలసిన మార్పులు గురించికూడా ఢిల్లీ సభలో చర్చించబడిందని పేర్కొన్నారు.

శ్రీ జి. డి. బిర్లా అమెరికాలోవున్న కారణంచేత ఆ సభకు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ అధ్యక్షత వహించింది.

పబ్లిక్ సర్వీసెస్ కమిషన్

సభ్యుల జీతాలు తగ్గింపు

మద్రాసు, జూన్ 1—

మద్రాసు పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ అధ్యక్షుని జీతం మూడువేల రూపాయలనుంచి రెండు వేలకు సభ్యుల జీతాలు రెండువేలనుంచి 1,500 రూపాయలకు తగ్గించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 1948, జూలై 18 వ తేదీ పిమ్మట నియమించబడినవారికి తక్కువ జీతాలు వర్తించ బడుతవి. కాబట్టి ప్రస్తుతం వున్న సభ్యుల, అధ్యక్షుని జీతాలలో ఎట్టిమార్పు వుండబోదు.

మద్రాసు, మే 30—

వర్షకాలం మూలంగా రాత్రిపూట విమాన ప్రయాణాలు, అపాయ కరమయ్యేదం విలిపివెయ్యబడుతవని ఇండియా ప్రభుత్వం రహదారుల శాఖామంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ ఇటీవల చేసిన సూచనగురించి విచారించగా కొంత కాలంవరకు చెన్నపురికి ఈ విధమైన యిబ్బంది వుండదని తెలియవచ్చింది. బొంబాయిలో జూలై నెలలోనే వర్షఋతువు ప్రవేశించనున్నది. కాబట్టి ఆ ప్రాంతాలలో రాత్రిపూట సర్వీసులు రద్దు చెయ్యబడవచ్చునట. అక్టోబర్‌లోగాని చెన్నపురిలో వర్షాకాలం ప్రవేశించదు కాబట్టి అప్పటివరకు రాత్రి సర్వీసులను రద్దుచేసే ప్రశక్తి వుండదని తెలియవచ్చింది.

ఆగస్టు 14 వ తేదీన పశ్చిమ జర్మనీ ఎన్నికలు

16 సంవత్సరాల పిమ్మట ప్రథమం

ఫ్రాంక్‌ఫర్ట్, జూన్ 1—

పశ్చిమ జర్మనీ ఎన్నికల చట్టాన్ని అమలు జరపడానికి రాష్ట్రాల గవర్నర్లకు నేడు పాశ్చాత్య రాజ్యత్రయం మిలిటరీగవర్నరు అనుమతి యిచ్చారు.

రాష్ట్రాల ప్రధానమంత్రులు—బారే ప్రెసిడెంటులు కూడా—ఆగస్టు 14 వ తేదీన ఎన్నికలు జరపగలరని భావింప బడుతున్నది. గత 16 సంవత్సరాలలో జర్మనీలో ఎన్నికలు జరగడానికి ఇదే ప్రథమం.

అనతికాలంలో రేషనింగ్‌కు స్వస్తి

మిస్టర్ రొషె విక్టోరియా ఆశాభావం

మదరాసు, జూన్ 2—

"ఇప్పుడే పెక్కు ఇబ్బందులు కానవస్తున్నవి బిర్లంకూడా పడింది. మీరాశించినట్టు అనతికాలంలో రేషనింగ్‌కు స్వస్తి చెప్పే పరిస్థితి రాగలదని ఆశిస్తున్నాను" అని మద్రాసు కొత్తమంత్రి మిస్టర్ జె. ఎల్. పి. రోషె విక్టోరియా నేడు సెక్రెటేరియట్‌లో "ఆంధ్రప్రభ" విలేఖరి తనను కలుసుకొని అభినందించగా అన్నారు.

ఉద్యోగులు

మద్రాసు, జూన్ 1—

మద్రాసు ప్రభుత్వం అభివృద్ధిశాఖ ఆక్టింగ్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ వి. పి. గోపాలన్ నాయర్‌కు నేటినుంచి ఆరు వారాలపాటు సెలవు మంజూరు చెయ్యబడింది సెలవనంతరం వారు తిరిగి ఆ పదవినే నిర్వహిస్తారు.

కోజికోడ్ ఏరియా రేషనింగ్ ఆఫీసర్ శ్రీ జె. జయరామారావు, శ్రీ ఎ. వి. లోకనాథ మొదలియార్ స్థానే సెంట్రల్ రోడ్ ట్రాఫిక్‌బోర్డు అసిస్టెంట్ సెక్రటరీగా తాత్కాలికంగా నియమించబడినారు.

బెర్లిన్ సంయుక్త పరిపాలక సంఘం — వీటో రద్దుకారాదని రష్యా పట్టుదల

జర్మనీని ఏకం చేయడం విషయమై రాయబారాలు విఫలమైపోయినట్లే

పారిస్, జూన్ 1—

కొనప్రాణంతో వున్న బెర్లిన్ సైన్యాధ్యక్షుల సంఘాన్ని పునరుద్ధరించవాలనే ఎట్టి పథకంలోనైనా సరే వీటో అధికారాన్ని వుంచాలని నేడు రష్యా వక్కాణించింది.

ఇండొనీసియాలో డచ్ హైకమీషనర్

డాక్టర్ లోవెనెక్ డాక్టర్ బీల్ చే అధికారం అప్పగింత

బటేవియా జూన్, 1—

ఇండొనీసియాలో డచ్ హైకమీషనర్‌గా వుంటూ తన పదవికి ఇటీవల రాజీనామా ఇచ్చిన డాక్టర్ బాయిబీల్ నేడు ఇక్కడ జరిగిన తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వ సమావేశంలో తన ఉద్యోగ బాధ్యతలను క్రొత్త హైకమీషనర్ డాక్టర్ ఆంటోనియస్ లోవెనిక్‌కు అప్పగించివేశారు.

నేను చెయ్యగలనని అనుకున్న దానిని, చెయ్యగోరినదానిని నెరవేర్చలేక పోయానని డాక్టర్ బీల్ అన్నారు.

డాక్టర్ బీల్ ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నారు.

ఇండొనీసియన్ ఫెడరలిస్టులతో హేగ్‌లో సమావేశం జరిపినపిదప, సుస్పష్టంగా కనిపించిన మార్గాన్ని అనుసరించడానికి ఎన్నోచిక్కులు ఏర్పడ్డవి.

"రిపబ్లికన్ నాయకులతో సాగిన సంభాషణ ప్రయత్నం, ఫెడరలిస్టుల ప్రాంతంలో దౌర్జన్య చర్యలు— రెండవసారిగా పోలీసుచర్య జరప తలపెట్టడం, రాజకీయంగా అస్పష్ట పరిస్థితి, నెదర్లండ్స్ ప్రభుత్వ విధానంపట్ల విదేశాల అభిప్రాయ ఎన్నో సంభవించి తీరని ఆటంకాలు కలిగాయి.

"నెదర్లండ్స్ ప్రభుత్వం ఆమోదించినరోయేం. రోయెన్ ఒడంబడిక పరిణామాలు నాకు సమ్మతమైనవికావు. మిస్టర్ లోవెనిక్ ఈ సందర్భంలో ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనగలరనే నేను ఆశిస్తున్నాను."

డాక్టర్ లోవెనిక్ ప్రమాణస్వీకార కార్యక్రమము ముగిసి, క్రొత్తవ్యవస్థ ఏర్పడినదని అన్నారు.

డాక్టర్ బీల్ వేరే విమానంపై హాలెండుకు వెళ్ళిపోతున్నారు.

తూర్పు జర్మనీలో ఏకప్రభుత్వాన్ని స్థాపించడం గురించి వారంరోజులుగా జరిగిన ప్రయత్నాలు విఫలమైనవని అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగ మంత్రులు అంగీకరించారు. నేడు బెర్లిన్ సమస్యను గురించి చర్చించినప్పుడు రష్యన్ విదేశాంగ మంత్రి విషిన్‌స్కీ పైన పేర్కొన్న ప్రతిపాదనను గురించి పట్టుపట్టారు.

మూడు గంటలపాటు జరిగిన చర్చల పిమ్మట విదేశ వ్యవహారాలలో అమెరికన్ రిపబ్లికన్ సలహాదారుడు జాన్ ఫోస్టర్ డల్లెస్, "బెర్లిన్ గురించిన చర్చలలో మాకు ఎక్కువగా సమాధానం కుదిరిన దేమీలేదు" అని అన్నారు.

ఏకగ్రీవంగా ఆమోదించ బడవలసిన "వీటో" అంశంమీద ఎట్టి అంగీకారం కుదరలేదని ఫ్రెంచి ప్రతినిధి అన్నారు.

బెర్లిన్ సైన్యాధ్యక్షుల సంఘాన్ని, బెర్లిన్ మాజిస్ట్రేట్‌ను (పరిపాలక సంఘం) తిరిగి నెలకొల్పాలని, వాటిని స్థాపింపగలమనే ప్రాతిపదిక మీదనే చర్చలు జరపాలని గతవారం విషిన్‌స్కీ చేసిన ప్రతిపాదనను యోచించగలమని నేటి చర్చలు ప్రారంభమైనపుడు అమెరికన్ విదేశాంగమంత్రి అచిసన్ అన్నారు. అటుపిమ్మట ఉపసభ్యాలన్నీ వీటో అధికారం గురించి మాత్రమే జరిగాయి.

గత సంవత్సరం బెర్లిన్ సైన్యాధ్యక్ష సంఘం నుంచి రష్యన్ ప్రతినిధి వైదొలగి నప్పటినుంచి అది పనిచెయ్యలేదు. ఆ తరువాత, బెర్లిన్ పరిపాలక సంఘం కూడా, పశ్చిమ వర్గాలుగా విభజన అయిపోయింది.

యాంగ్సీ, వాంగ్పూ నదులపై తిరిగి వాణిజ్యం

కమ్యూనిస్ట్ కంట్రోల్ సంఘం ప్రకటన

షాంగ్‌హై, జూన్ 1—

షాంగ్‌హైలోని కమ్యూనిస్టు కంట్రోల్ సంఘం నేటినుంచి యాంగ్సీ, వాంగ్పూనదులలోని విదేశీయ వాణిజ్యవ్యాపారం, రాకపోకలు యథాపూర్వ ప్రకారం కొనసాగడానికి అనుజ్ఞ ఇచ్చింది. విదేశీయ యుద్ధనౌకలను "దూరంగా తొలగిపోవలసిందిగా" తీవ్రంగా ఉత్తరువు చేసిందికూడా.

ఈ నదులలో యథేచ్ఛగా రవాణా, రాకపోకలను కొనసాగించడానికి ఈ ఉత్తరువులు విదేశీయ వాణిజ్య నౌకలకు, బ్రిటిష్ వాణిజ్య నౌకలకు కూడా సమానంగానే వర్తించగలవని విశ్వసించబడుతున్నది.

ఇకముందునుంచి ఎర్పాట్లు కొరకు తమ "దర ఖాస్తులను ఇంగ్లీషులోను, చైనీస్ భాషలోనుకూడా పంపాలనే విషయం ఒక్కటి తప్ప షాంగ్‌హై రేవులో ప్రవేశించడానికి తమ నౌకల ఏర్పాట్ల దరఖాస్తులకు వేరేటి నిర్బంధాలు విధించబడబోవని విదేశీయ నౌకా వాణిజ్య సంస్థలకు హామీ ఇవ్వబడిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

షాంగ్‌హై—ఓ అమెరికన్ రేడియో ప్రసారం

షాంగ్‌హై, జూన్ 1—

[illegible] ప్రసంగాలను పునఃప్రారంభం చేసే ఉద్దేశంతో కమ్యూనిస్టు కంట్రోలర్ వివి రేడియో బ్రాడ్ కాస్టింగ్ అధికారులు కొందరు ప్రసారాలను ఎన్నుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించారని తెలుస్తున్నది.

మూడు వారాలక్రితం యుద్ధం షాంగ్‌హై నగరం వాయవ్య శివార్లను సమీపించడం [illegible] ఇతర ప్రాంతాలకు అంగీకార్య ప్రసారాలు నిలిచిపోయినవి.

నగరంలో వాణిజ్య పరిస్థితి

షాంగ్‌హై నగరాన సాధ్యమైనంత త్వరలో సహజపూర్వపు వాణిజ్య ఏర్పాటులు నెలకొల్పేపిషై కమ్యూనిస్టు అధికారులు చేస్తున్న కృషికి నగరంలోని వ్యాపారస్థులు సంతృప్తి చెందారు.

ఈ సందర్భంలో కమ్యూనిస్టులు చేస్తున్న మినహాయింపు మేము ఆశించినదానికంటే పదిరెట్లు మించిపోయినవని ఒక విదేశవర్తకుడు అన్నారు.

ఏప్రిల్ ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ మహాసభ అస్సాంలో జరపాలని దేరాడూన్‌లో జరిగిన అఖిలభారత కాంగ్రెసు కమిటీకి ఇచ్చిన ఆహ్వానం ప్రతినిధులు ఆమోదించారు.

బెర్లిన్ రైల్వే సమ్మె సాగుదల

సోవియెట్ ఉత్తరువుపట్ల కార్మికుల అలక్ష్యం

బెర్లిన్, జూన్ 1—

బెర్లిన్ పశ్చిమ మండలంలో సమ్మె జరుపుతున్న 14,000 మంది రైల్వే కార్మికులు, నేడు ఉదయం 6 గంటలలోగా పనులకు రావలసిందని రష్యన్ రైల్వే అధికారులు చేసిన ఉత్తరువును కొంచెంకూడా లక్ష్యం చెయ్యలేదు.

ఉదయం 6 గంటల అయేసరికి రైల్వే స్టేషనుల వద్ద కావలివాళ్ళు, కార్మికులు పికెటింగ్ జరుపుతున్నవారు మాత్రమే.

నేటి పుదయంనుంచి రైళ్ళు యథాప్రకారం నడవాలని రష్యన్ అధికారులు ప్రకటించారు. కనుక, తూర్పు బెర్లిన్ రైల్వే కార్మికులు స్టేషన్లను స్వాధీనపరచుకోవడానికి ఎట్టిప్రయత్నమైనా జరిపితే తగు చర్యలు తీసుకోడానికి పశ్చిమ బెర్లిన్ పోలీసు అధికారులు సంసిద్ధులయారు.

ఇంతవరకు ఎట్టి సంఘర్షణలు జరగలేదని పోలీసువారన్నారు.

తమ కోరికలన్నీ నెరవేర్చబడేవరకు సమ్మెసాగగలదని కార్మికుల యూనియన్ (కమ్యూనిస్టుల ప్రాబల్యంలో లేనిది) ప్రతినిధి అన్నారు.

ఇంకా క్రిందివిధంగా వివరించారు.

"సోవియెట్ రైల్వే అధికారులు చేసిన సూచనను కార్మికుల యూనియన్ సమావేశంలో వోటుకు పెట్టాలను. దానిప్రకారం నిర్ణయించుకుంటాము.

"సోవియెట్ సూచనను నిరాకరించాలని నిర్ణయించబడినట్లయితే, మేము తెల్పిన యూనియన్ కోరికలను తీర్చేవరకు సమ్మె సాగించగలము."

కార్మికుల కోరికలు ఇవి:

ఒకటి—తమ వేతనాలను నూటికి నూరు పాళ్లు పశ్చిమ జర్మన్ మార్క్ నాణెములలో యివ్వడం.

రెండు—పశ్చిమ బెర్లిన్ రైల్వే కార్మికుల యూనియన్‌ను గుర్తించడం.

మూడు—కార్మికులను పనులనుంచి తొలగించకపోవడం.

కాశ్మీర్ శరణార్థులకు తగు సహాయం

మిత్రరాజ్యసమితికి పాకిస్థాన్ అభ్యర్థన

కరాచీ, జూన్ 2—

కాశ్మీర్ శరణార్థులు దాదాపు 5,00,000 మందికి పునరావాస సౌకర్యాలు కల్పించే నిమిత్తమై మిత్రరాజ్యసమితిచేత ఆర్థికసహాయం జరిపించడానికి తగు ప్రయత్నాలు చేయవలసిందిగా కాశ్మీర్ కమిషన్‌ను పాకిస్థాన్ ప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది. ఈ శరణార్థులకు తిండికోసం గాను నెలకు 40 లక్షల రూపాయలను పాకిస్థాన్ ఖర్చు పెట్టుతున్నట్లు పాలారోజులనుంచి ప్రచారం గావించబడుతున్నది.

కరాచీ, మే 31—

పాకిస్థాన్‌లో పోస్ట్‌మెన్, లోయర్‌గ్రేడ్ ఉద్యోగుల సంయుక్త సర్వసభ్యసమావేశం నేడు జరిగింది. వారం పదిహేనురోజులక్రితం ప్రభుత్వానికి అందచేసిన సమ్మె నోటీసును ఉపసంహరించుకోవడానికి ఈ సమావేశంలో అధికసంఖ్యాకుల ఆమోదంతో తీర్మానించారు.

"మేము కోరుతున్నది స్వతంత్ర పఠానిస్థాన్ నిర్మాణం కాని, మా సరిహద్దు ప్రాంతాలను గుటకాయ స్వాహా చేసివేయడం కాదు"

—పాకిస్థాన్ దుష్ప్రచారానికి ఆఫ్ఘన్ రాయబారి సమాధానం

న్యూ ఢిల్లీ, జూన్ 1—

"పఠాన్ జాతివారు నివసిస్తున్న సరిహద్దు కొండప్రాంతాన్ని ఆఫ్ఘన్ ప్రభుత్వం తన సరిహద్దులలో కలిపివేసుకోవాలని చూస్తున్న"దని కరాచీ వర్గాలవారు చేస్తున్న నిందారోపణలు పూర్తిగా ఆధారరహితమైనవని న్యూ ఢిల్లీలో ఆఫ్ఘన్ రాయబారి సర్దార్ నజీబుల్లా నేడు ఒక ఇంటర్వ్యూలో తీవ్రంగా ఖండించారు.

"సరిహద్దు రాష్ట్రానికి, కాశ్మీర్‌కు సంబంధించి కాబూల్, ఢిల్లీల మధ్య ఏవో కుట్రలు జరుగుతున్న"వని ప్రకటించబడుతున్న వార్తలుకూడా పూర్తిగా సత్య విదూరాలని ఆయన స్పష్టం చేశారు.

ఆయన ఇంకా యిలా అన్నారు.

"ఈసరిహద్దు కొండలోని పుస్తుభాష మాట్లాడే ప్రాంతాలవారిని ఆఫ్ఘనిస్థానులో కలిపి వేసుకోవాలని మేము ఎన్నడూ వాంఛించలేదు. ఆ ప్రాంతంలో నివసించే పఠాన్ జాతివారి స్వాతంత్ర్యానికి ఎట్టి భంగం కలుగనివ్వబోమని హామీ నివ్వవలసిందిగా మేము ఆదినుంచి కూడా బ్రిటిష్, పాకిస్థాన్ ప్రభుత్వాలను కోరుతూనే వున్నాము.

"పఠానుల స్వాతంత్ర్యానికి భంగం కలగకుండా జాగ్రత్త వహిస్తున్నందుకు ఓర్వలేక పాకిస్థాన్ ఇట్టి దుష్ప్రచారాన్ని సాగిస్తున్నది. ఈ విషయమై మాపై ఏ విధమైన విదేశీయుల ఒత్తిడికూడా లేదు."

"పఠాన్ జాతిక స్వాతంత్ర్యం చేకూర్చడంలో న్యాయ సమ్మతంగాను, సక్రమంగాను ఆఫ్ఘన్ ప్రభుత్వం చేస్తున్న ఆందోళనను అపఖ్యాతిపాలు చేయడానికే విషప్రచారంతోకూడా యిలాంటి పుకార్లు బయలుదేరుతున్నవి. ఆఫ్ఘనిస్థాన్‌లో ఏ విదేశం వేలుపెట్టలేదు. ఈ విషయంలో ఇండియాతోగాని లేదా మరేయితర దేశంతోగాని ఏ విధమైన సంబంధంకూడా లేదు."

ఇలాంటి ప్రచారంవల్ల "పఠాన్ సమస్య" అగమ్యగోచరమై చివరకు పాకిస్థాన్ ప్రజలలో అభిప్రాయ భేదాలను కలగజేయగలదని, ఇది పఠానుల భవితవ్యానికేగాకుండా, ఈ ప్రాంతాలలో ప్రస్తుతం నెలకొనివున్న శాంతి సుహృద్భావాలకు కూడా ప్రమాదం తెచ్చిపెట్టగలదని హెచ్చరిక చేశారు.

ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం ఏర్పడిన అభిప్రాయభేదాలకుకారణంగా మూర్ఛనెలలో పాకిస్థాన్ గవర్నర్ జనరల్ "స్వతంత్ర కొండజాతుల ప్రాంతాలన్నీ" పాకిస్థాన్‌భాగం కాగలవని అంటూ చేసిన ప్రకటనే నని అన్నారు.

కొండ జాతుల ప్రాంతాలు సర్వస్వతంత్రంగా వుండగలవని ఇదివరలో కాయిదే ఆజాం చేసిన ప్రకటనలకు, పాకిస్థాన్ విదేశాంగ మంత్రి వ్రాతమూలకంగా ఆఫ్ఘన్ ప్రభుత్వానికి యిచ్చిన హామీకి, ఈ ప్రకటన విరుద్ధంగా వున్నదని" కూడా సర్దార్ నజీబ్ ఉల్లా చెప్పారు.

రెండవ కారణం ఈ మధ్యను వజీర్ జాతివారిమీద విమానాలతో బాంబులు వేయడంతో కొండజాతుల వారిలో తీవ్రమైన ఆవేశం. ఆందోళన బయలుదేరిందని, అందువల్లనే ఆఫ్ఘన్ ప్రజలు కూడా ఉద్రేకులు కావడం జరిగిందని అంటూ ఆయన ఇలా అన్నారు.

సాయుధ సంఘర్షణ తప్పిన వైనం

"పఠానుజాతికి ప్రత్యేక ప్రతిపత్తి, స్వాతంత్ర్యం సిద్ధింపజేయడానికి స్నేహపూర్వక సంప్రదింపులద్వారాను తగు ప్రయత్నాలు చేస్తున్నామని ఆఫ్ఘన్ ప్రభుత్వం ఇంతవరకు తన ప్రజలకు పఠాన్ జాతివారికి చెబుతూ వచ్చింది. ఈవిధంగా కొండజాతుల ప్రజల సాయుధ సంఘర్షణకు దిగకుండా నివారించేయగలిగింది. మా ప్రభుత్వమే తగు జోక్యం కలిగించుకోనవి పరిస్థితులలో సరిహద్దు ప్రాంతాలలో పరిస్థితులు మరొకవిధంగా వుండేవి."

"ఉనాటి కూడా, తమ సహాయంచేయమని వస్తున్న కొండజాతుల జాగీర్దారులు, ప్రతినిధి వర్గాలవారికి, ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆయుధ సంఘర్షణకు తలపెట్టవద్దని సమాధానం చెప్పి పంపివేస్తున్నది. ఇలాంటి పరిస్థితులన్నింటిని గురించకుండా కొండజాతులవారిని పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఆఫ్ఘన్ ప్రభుత్వం రెచ్చగొడుతున్నదని కరాచీనుంచి పుకార్లు బయలుదేరుతున్నవి."

"కొండజాతుల ప్రాంతాలకు స్వతంత్రాన్ని సిద్ధింపచేసి, మిత్రరాజ్యసమితి ప్రణాళిక ప్రకారం పఠాన్ జాతికి సర్వస్వాతంత్ర్యాన్ని యివ్వడానికి శాంతసమ్మతంగాను, సక్రమ మార్గంలోను కృషిచేసి, వైఖరియ వద్దికి పూనిక వహించాలని ఆఫ్ఘన్ ప్రభుత్వం కృతనిశ్చయమైనది."

"పాకిస్థాన్ మీదగాని, మరే ఇతర దేశంమీదగాని ఏవిధమైన శత్రుభావంలేదు. పైగా ఆఫ్ఘనిస్థాన్, ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య సుహృద్భావం నెలకొనాలని మేము ఆశిస్తున్నాం."

ఈ విషయాన్ని మిత్రరాజ్యసమితి పరిశీలనకు పంపుతారా, లేక బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేస్తారా అన్న ప్రశ్నకు సర్దార్ నజీబ్‌ఉల్లా సమాధానం చెబుతూ భారతదేశ విభజన జరగక పూర్వంనుంచి పఠానుల భవితవ్యాన్నిగురించి బ్రిటిష్-ఆఫ్ఘన్ ప్రభుత్వాల మధ్య చాలా కాలంగా సంప్రతింపులు జరుగుతున్నవని, దేశ విభజనానంతరం పాకిస్థాన్‌తోకూడా సంప్రతింపులు కొనసాగుతున్నవని అన్నారు.

పరస్పర సుహృద్భావం మీద ఆధారపడి, ఇండియా-ఆఫ్ఘనిస్థానల మధ్య పరస్పరం సంబంధ బాంధవ్యాలు నెలకొన్నవని అంటూ, ఇండియాలోని నాయకులందరూ ఆసియా జాతుల మధ్య సుహృద్భావం నెలకొనాలని విశ్వసిస్తూ కృషిచేస్తున్నారనికూడా ప్రకటించారు.

మధ్యభారత్ ప్రధాని అభ్యర్థన

ఇండోర్, జూన్ 1—

కాంగ్రెసును బలపరచి, ప్రభుత్వంలో సహకరించవలసిందని మధ్యభారత్ ప్రధాని శ్రీ గోపీకృష్ణ విజయవర్గీయ ఇక్కడికి 18 మైళ్ళ దూరంలోవున్న పర్వెన్ గ్రామంలో జరిగిన కిసాన్ మహాసభను ప్రారంభిస్తూ అభ్యర్థించారు.

క్రొత్తగా సంపాదించిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడమే ఇప్పటి ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

సేద్యానికి అనువైన ప్రతి అంగుళం భూమినీ సేద్యంచేసి మధ్యభారత్ యూనియన్‌ను స్వయం పోషకంగా చేయవలసిందని ఆయన కోరారు.

బర్మా: తారావాడి శివార్లవరకు ప్రభుత్వ సైనిక దళాల పురోగమనం

రంగూన్, జూన్ 1—

బర్మీస్ ప్రభుత్వ సైన్యాలు ప్రోమ్ వైపుగా పురోగమనం సాగిస్తూ, రంగూన్‌కు ఉత్తరంగా 73 మైళ్ళ దూరంలోని తారావాడీ శివార్లను చేరుకొన్నవని ఇక్కడి ప్రభుత్వవర్గాలవారు నేడు అన్నారు.

ప్రోమ్ పట్టణం చుట్టూగల ప్రభుత్వసతువు గెరిల్లాలతో ఈ దళాలు ఏ కుణంలోనైనా మిలాఖత్ కావచ్చునని కూడా ఈ వర్గాలవారు అన్నారు.

ప్రోమ్‌లోని విప్లవకారులు ఆహార సరఫరాలను దగ్గరనేవున్న అడవిలోనికి చేరుస్తున్నారని, ఇటీవల వర్షాకాలంలో అక్కడ ప్రతిఘటన సాగించడానికే నిశ్చయించుకొన్నట్లు కనిపిస్తున్నదని బర్మీస్ ప్రభుత్వపు రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

తాస్పీన్ డెల్టా జిల్లాలో టాబాంగ్ దగ్గర కరెన్లకు, కమ్యూనిస్టులకు మధ్య "భీషణ సమరం" రేగుతున్నదని కూడా ఈ రేడియో ప్రకటన తెలుపుతున్నది.

కమ్యూనిస్టుప్రముఖులనే అనుమానంపై ప్రభుత్వపు పోలీసులు రంగూన్‌లో నేడు నలుగురు పురుషులను, ముగ్గురు స్త్రీలను అరెస్టుచేశారు.

కమ్యూనిస్టుల రహస్య స్థావరంపై పోలీసులు పెద్దదాడిజరిపిన సందర్భంలోనే ఈ అరెస్టులు జరిగాయి. ఈ స్థావరంపై దాడి జరిగిన సందర్భాన పోలీసులకు కొన్ని బాంబులు కూడా దొరికాయి.

ఇండియన్ విమానంపై కాల్పులు

ఇండియన్ నేషనల్ ఎయిర్వేస్‌కు చెందిన విమానం ఒకటి నేడు మింగల్డన్ విమానాశ్రయానికి వాయవ్యంగా 20 మైళ్ళ దూరంలోని తెక్కె ప్రాంతంపై ఎగురుతూ వెళ్ళినపుడు క్రిందనుంచి ఎవరో కాల్పులు జరిపినట్లు, ఒక గుండు తగిలి కొంచెం దెబ్బతిన్నదని, ప్రయాణీకులు ఎవరు నష్టపడకుండా సురక్షితంగా విమానాశ్రయంలో దిగిందని తెలుస్తున్నది.

అస్సాం ప్రభుత్వం ముందుజాగ్రత

జోర్హాట్ (అస్సాం), మే 31—

బర్మాలోని పరిస్థితిని అస్సాం ప్రభుత్వం జాగ్రతగా పరిశీలిస్తున్నదనీ, పరిస్థితులు ఎటువచ్చినప్పటికీ కాచుకొనడానికి తగు బందోబస్తుచర్యలు పూర్తిచేసిందనీ అస్సాం గవర్నర్ శ్రీ ప్రకాశ్ నేడు ఇక్కడి పత్రికా ప్రతినిధులతో అన్నారు.

మిత్రరాజ్యసమితి అధికారదర్పం

దక్షిణాఫ్రికా ఆర్థికమంత్రి నిందారోపణ

కేప్‌టౌన్, జూన్ 1—

తనకు ఇష్టమైన సందర్భాలలో పక్షపాతంతో ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనదగు సర్వాధికారాలు గల సంస్థగా మిత్రరాజ్యసమితి పరిణమిస్తున్నదని దక్షిణాఫ్రికా ఆర్థికమంత్రి మిస్టర్ హవెంగా నేడు నిందారోపణ చేశారు.

దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గ నాయకుడుగా లేక్‌సక్సెస్‌కు వెళ్ళి తిరిగివచ్చిన తరవాత యూనియన్ ప్రజలను ఉద్దేశించి రేడియోలో ఒక ప్రసంగాన్ని బ్రాడ్‌కాస్ట్‌చేస్తూ ఇంకా ఇలా అన్నారు:

శాన్ ఫ్రాన్సిస్కోలో ఈసంస్థను నెలకొల్పిన ప్రముఖులు ఏ ప్రధాన సూత్రాలనైతే సంస్థకు ప్రాతిపదికగా నిర్ణయించారో, వాటికి భిన్నంగా వర్తించే లక్షణాలు నేడు సమితి వ్యవహారాల సరళిలో పొడసూపుతున్నవని మిస్టర్ హవెంగా అన్నారు.

సమితి సభ్యత్వంగల రాజ్యాల వ్యవహారాలలో అంతకంతకు ఎక్కువ జోక్యం కలిగించుకొనే సూచనలు తోస్తున్నవనీ, భారతీయుల విషయమై ఇండియా చేసిన ఫిర్యాదును విచారణచేసిన సందర్భంలో మిత్రరాజ్యసమితి అనుసరించిన వైఖరి ఫలితంగా భారతీయులకు సంబంధించినంతవరకే గాక ఇతరత్రకూడా విపరీత పరిణామాలు ఏర్పడగలవనీ మిస్టర్‌లో అన్నారు.

క్రొత్తరకం తపాలా బిళ్ళలు

న్యూ ఢిల్లీ, జూన్ 1—

ఇండియన్ యూనియన్ ద్వితీయ స్వతంత్ర దినోత్సవం (1949 ఆగస్టు 15) సందర్భంలో క్రొత్తరకం తపాలాబిళ్ళలు—వాటిని "ఆర్కియాలాజికల్ సీరీస్" అని పిలుస్తారు—విడుదల చేస్తారు. ప్రస్తుతం ఆమలులోవున్న జార్జిరాజు బొమ్మవున్న తపాలా బిళ్ళలతో పాటు ఇవికూడా వాడుకలో వుంటవి. నిల్వలోవున్న జార్జిరాజు బొమ్మవున్న తపాలా బిళ్ళలు అయిపోయే వరకు రెండు రకాల బిళ్ళలవాడుకలో వుంటవి.

మలయాలో భారతీయ కార్మికుల క్షేమనిధి

ఇతరజాతుల కార్మికులకై వినియోగించడానికి అధికారుల యత్నం

సింగపూర్, జూన్ 1—

మలయాకు వలసవచ్చే భారతీయ కార్మికుల సహాయ సౌకర్యాలకై కేటాయించబడిన 60 లక్షల స్ట్రెయిట్స్ డాలర్లను (ఒక కోటి రూపాయలకు పైగా) భారతీయులు మినహా ఇతర జాతుల కార్మికుల అభివృద్ధి అవసరాలకోసం ఖర్చు పెట్టడానికి మలయా ఫెడరేషన్ అధికారులు, దర్బారులతోటలయజమానులు ప్రతిపాదించడం ఇక్కడిభారతీయులకు అమితమైన ఆందోళన కలిగిస్తున్నదని సింగపూర్ నుంచి ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి తెలుపుతున్నారు.

మలయాలో శాశ్వతంగా వుండిపోవడానికి నిశ్చయించుకొన్న భారతీయకార్మికులకు భూవసతికిచ్చి, వ్యవసాయ వసతులు కలిగించడం కోసం ఈ ధనం వినియోగపడేటట్లు చూడవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ సింగపూర్, కౌలాలంపూర్‌లలోని భారతీయుల ప్రతినిధులు విజ్ఞాపనచేశారు.

ఈ ద్రవ్యనిధిని ఆదిలో అనుకొన్న లక్ష్యానికిగాక, ఇతరలక్ష్యాలకు వినియోగించడానికై ప్రభుత్వాధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఇటీవల మలయాకు వచ్చిన సందర్భంలో ఇండియా విదేశాంగ ఉపమంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్‌కు వివరించబడ్డాయి.

1911 లో ముఖ్యంగా దక్షిణ ఇండియానుంచి మలయాకు రప్పించబడే కార్మికుల ప్రయాణం వసతి సౌకర్యాలకోసం ఈ నిధి రబ్బరుతోటల యజమానులచే ప్రారంభించబడింది.

ఇండియానుంచి మలయాకు భారతీయులు వలసరావడంనిలిచిపోయినందునను,కొత్తగాకార్మికులు వలసపోవడానికి అనుమతించక పోవడంవల్లను ఈనిధిని కేవలంభారతీయకార్మికులకోసమే వినియోగించవలసిన ఆగత్యం కనిపించదని అధికారి అన్నారు.

నిర్వాసులపై లాఠీచార్జి

విచారణకు రాజస్థాన్ ప్రధాని ఉత్తరువు

బొంబాయి మే 31—

జైపూర్ సంస్థానంలోని దుర్గాపూర్ శిబిరంలో వున్న కాందిశీకులపై పోలీసులు లాఠీలు ప్రయోగించినందువల్ల 14 ఏండ్ల బాలునితో సహా 11 మందికి గాయాలు తగిలాయి.

ఇటీవల అగ్నిప్రమాదం జరిగిన కారణంగా నిరాశ్రయులైన కాందిశీకులు "మాకు నివసించ ఇవ్వండి" అని నినాదాలు చేస్తూ ఊరేగింపులు జరిపారట. పోలీసులు ఈ ఊరేగింపును ఆపడానికి ప్రయత్నించారని, వారు రెచ్చిపోగా లాఠీచార్జి జరిపారని తెలుస్తున్నది.

ఈ సంఘటనను గురించి విచారణ జరపడానికి ప్రధాని హీరాలాల్‌శాస్త్రి ఉత్తరువుచేశారు.

కలకత్తాలో ఆయుధాల జప్తు

కలకత్తా, జూన్, 1—

నేటిఉదయం కలకత్తాలో అనేక ప్రాంతాలలో పోలీసులు సోదాలుచేయగా అనేక రైఫిల్, రివాల్వర్ గుండ్లు హాండ్‌గ్రెనేడ్లు బెల్గాచియా ప్రాంతంలోని ఒక యింటిలో పట్టుబడినవి. ఈ సందర్భంలో యిరువురు అరెస్టు చేయబడ్డారు.

దక్షిణకలకత్తాలోని భవానీపూర్‌లోని ఒక యింటిమీద బెలూన్‌బాంబు పట్టుబడింది. ఈ సందర్భంలో ఎవరిని అరెస్టుచేయడం జరగలేదు.

మద్రాసు జూన్, 1—

"[illegible] సాగించిన జవాన్ ప్రతిభావంతమైనవరం అంతాకు" అనే గ్రంథాన్ని మద్రాసు ప్రభుత్వం నిషేధించింది. ఈ గ్రంథం బొంబాయిలోని [illegible] ప్రెస్‌లో ముద్రించబడింది. [illegible] బాట్ దీనిని ప్రచురించారు.

బొలీవియా కల్లోలం

బ్యూనస్ ఎయిర్స్, జూన్ 1—

గత వారాంతాన బొలీవియాలో రేగిన విప్లవం సందర్భాన కాటావీసా దగ్గర తగరపు గనుల కార్మికులలో హామీ ఖైదీలుగా పట్టుకొన్నవారు విడుదల చెయ్యబడ్డారని ఆ ప్రాంతంనుంచి నేటి రాత్రి వచ్చిన వర్తమానాలు తెలుపుతున్నవి.

ఈ విప్లవం ఫలితంగానే 150 మంది ప్రజలు మరణించడం, ఇంకా అనేకులు గాయపడడం జరిగింది.

గనుల కార్మికులు కాటావీసా ప్రాంతంలో 15 గురిని హామీ ఖైదీలుగా పట్టుకొన్నారట. వీరిలో గనుల నిర్వాహకోద్యోగాలు చేస్తున్న ఏడుగురు అమెరికన్ పౌరులుకూడా కలరని అనుకొంటున్నారు.

దౌర్జన్యాలు అణగిపోయినప్పటికీ సమ్మెమాత్రం ఇతర ప్రాంతాలకు వ్యాపించిందనీ, లాపాజ్ దగ్గర అనేక వేలమంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారనీ తెలుస్తున్నది.

దేశం అంతట రైళ్ళప్రయాణాలు నిలిచిపోయినవట.

ఇటలీలో పెక్కుచోట్ల సమ్మెల తీవ్రత

ఇంకా మరికొన్ని సంభవించే ప్రమాదం

రోమ్, జూన్ 1—

ఇటలీలో నేడు అయిదు కార్మికవర్గాలు సమ్మె చేయడంవల్లను, మూడు వారాలక్రితం ప్రారంభమైన 16,00,000 మంది వ్యవసాయ కూలీల సమ్మె విరమించబడే సూచనలేవీ కానరాకపోవడంవల్లను ఆశాంత పరిస్థితి ఏర్పడ్డట్లు కనిపిస్తున్నది.

ప్రైవేటు గుమాస్తాలు వేతనాల హెచ్చింపు విషయమై తాము చేసిన ప్రతిపాదనలను అలవరచడంకోసం నేడు 24 గంటల సమ్మెను ప్రారంభించారు.

వేతనాల హెచ్చింపు విషయంలో సంప్రదింపులు జరపడానికి యజమానులునిరాకరించడం ఫలితంగా గృహనిర్మాణపు పనులలో పాల్గొనే 50,000 మంది కార్మికులు రెండుగంటలపాటు పని విరమించారు.

మూడవసమ్మె పోలోగ్నాలోను, నాలుగవది మోడెనాలోను న్యాయికసంఘటనలపట్ల ఆవేశం సూచనగా జరిగినవి.

ఈ సమ్మెల సందర్భంలో సంఘర్షణలు ఏమీ జరగలేదు.

ఈ అయిదుసమ్మెలు గాక ఇంకా మరికొన్ని సమ్మెలు సంభవించేప్రమాదంకూడావుంది.

ఇటలీ రిపబ్లిక్ తృతీయ వార్షికోత్సవం

రోమ్, జూన్ 1—

ఇటలీ రిపబ్లిక్ తృతీయ వార్షికోత్సవం సందర్భంలో ఇటాలియన్ వాయుదళాలకు చెందిన వారు 16,000 మంది నేడు విన్యాసాలు జరిపారు. ప్రెసిడెంట్ ఐనాడీ వీరినుంచి సైనిక వందనం స్వీకరించారు.

పండిట్ నెహ్రూకు సరిహద్దురాష్ట్ర మంత్రి సమాధానం

ప్రజా నిర్ణయానికి పాకిస్థాన్ తలఒగ్గగలదని సూచన

పెషావరు, మే 21—

సరిహద్దు రాష్ట్రంలో విద్యాశాఖా మంత్రి మియాన్ జాఫర్‌షా నేటిరాత్రి ఒక సభలో ప్రసంగిస్తూ కాశ్మీరును గురించి శ్రీనగర్‌లో పండిట్ నెహ్రూ ఉపన్యాసాలు యిచ్చినతరువాత ఉభయపక్షాలమధ్య నెలకొనవలసిన సద్భావానికి విరుద్ధంగా వున్నవని విమర్శించారు.

"కాశ్మీర్‌లో ముస్లిములు అధిక సంఖ్యాకులుగా వున్నందుననే పాకిస్థాన్ కాశ్మీర్‌ను కోరుతున్నదనడం సత్యదూరం. పాకిస్థాన్ కాశ్మీర్‌ను కోరుతున్న అనేక కారణాలలో అదికూడా ఒకటి కావచ్చు. అయితే అంతకంటె బలిష్ఠమైన భౌగోళిక, ఆర్థిక కారణాలు అనేకం కలవు. ఇవన్నీ అసహజ మార్గాలలో నిర్మించిన "గురుదాసపూర్" రోడ్డువంటి వాటి వల్ల మారిపోవాలవు.

కాశ్మీర్‌లో ఇతరవిధాల నిర్ణయం చేయవలసివచ్చేటట్లుగా పరిస్థితులను విషమింప చేయవద్దని ఇండియాను హెచ్చరిస్తూ మియాన్ జాఫర్‌షా ఇంకా ఇలా అన్నారు: "పాకిస్థాన్ సర్వదా ప్రజల నిర్ణయానికి తల ఒగ్గుతుంది. నిష్పాక్షికమైన ప్లెబిసైట్ జరపడంద్వారా తాము పాకిస్థాన్‌లో చేరదలచారో, లేక ఇండియాలో చేరదలచారో స్పష్టంగా తెలియ చేయడానికి కాశ్మీర్ ప్రజలకు ఒక అవకాశాన్ని కల్పించాలి."

అభివృద్ధికాని దేశాలకు టెక్నికల్ సహాయం

మిత్రరాజ్యసమితి ప్రణాళిక వివరాలు

లేక్‌సక్సెస్, జూన్ 2—

ప్రపంచంలో అభివృద్ధికాని దేశాల ఆహార, ఆరోగ్య, పారిశ్రామికాభివృద్ధికై టెక్నికల్ సహాయాన్ని చెయ్యడం సందర్భంగా మిత్రరాజ్య సమితివారు నేడు ప్రథమ ప్రణాళికను తయారు చేశారు.

మిత్రరాజ్య సమితి కార్యాలయంవారు, ప్రత్యేక నిపుణులు కలిసి తయారుచేసిన ఈ ప్రణాళికలో, మొదటి సంవత్సరానికి టెక్నికల్ సహాయం సందర్భంగా 3,60,00,000 డాలర్లు, రెండవ సంవత్సరానికి 5,00,00,000 డాలర్లు వ్యయం కాగలదని అంచనా వెయ్యబడింది.

నివేదికలో ఇంకా క్రింది వివరాలు పేర్కొనబడ్డాయి.

"వెనుకబడ్డ దేశాల ఆర్థికాభివృద్ధిని పదేసి సంవత్సరాల కొకసారి పరిశీలించాలిగాని, కొలది సంవత్సరాల కొకసారికాదు. ఈ ప్రణాళికలో పేర్కొనబడ్డ టెక్నికల్ సహాయం ప్రాతిపదికలో తీసుకోవలసిన దీర్ఘకాల వ్యవహారాన్ని మాత్రమే సూచిస్తుంది.

"వెనుకబడ్డ దేశాలు అకస్మాత్తుగా అభివృద్ధి కాగలవని ఈ ప్రణాళిక వక్కాణించడంలేదు.

"పాలన సంపదలనేమి, పరిశ్రమలనేమి అభివృద్ధిచేసుకోడానికి స్వప్రయత్నం చెయ్యగల దేశాలకే టెక్నికల్ సహాయం చెయ్యబడగలదు.

ఈ ప్రణాళిక ప్రకారం క్రింద పేర్కొన్న అంశాలలో సహాయం చెయ్యబడగలదు.

టెక్నికల్ విషయాలలో సలహాలు యివ్వడం: టెక్నికల్ సలహాలను యిచ్చేసంఘాలను పంపడం: స్వదేశాలలోను, విదేశాలలోను ఆయా దేశాల నిపుణులకు శిక్షణ యివ్వడానికి తగు సౌకర్యాలు చెయ్యడం: ఆధునికమైన పద్ధతులను ప్రదర్శించడం మున్నగునవి.

ఈ ప్రణాళికలో మిత్రరాజ్యసమితితోపాటు అంతర్జాతీయ కార్మికసంస్థ, ప్రపంచ ఆహార సంస్థ, ప్రపంచ విజ్ఞానసమితి, ప్రపంచ విమానయాన సహకార సంఘం మున్నగునవి సహకరించగలవు.

ప్రపంచంలో ప్రత్యేకంగా ఏ ప్రాంతాలగురించి కూడా దానిలో ఇదమిత్థమైన స్కీములు పేర్కొనబడలేదు. ఆయా ప్రభుత్వాలు టెక్నికల్ సహాయాన్ని కోరడం జరిగినప్పుడు అవి యోచించబడగలవు.

ఈ ప్రణాళిక ఇప్పుడు ఆర్థిక, సాంఘిక వ్యవహారాల సంఘానికి పంపబడుతుంది. పిమ్మట, జనరల్ అసెంబ్లీలో చర్చించబడగలదు.

పుదుక్కోట మున్సిపాలిటీ పరిసరాలలోగల తిరుచిరపల్లి, తంజావూరు, మదురలోని విర్వహణ విధుల "హైవెన్" [illegible] మెంటుకు అప్పగించడానికి మున్సిపాలిటీ అంగీకరించింది. రేడియో సెట్ల నిర్వహణ భారంకూడా రాష్ట్రరేడియో శాఖకు అప్పగించారు.

ఉచితము

దాంపత్యమున, లేక వృద్ధాప్యమున వచ్చు వ్యాధులకు మీరు లోనైన పూర్తి వివరాలు మాకు వ్రాయండి. ఉచితంగా మీకు కొంత మాత్రలు పంపెదము. అది అద్భుతముగా పని చేసి మీకు తృప్తిని కలిగించును. మీ జాబులు రహస్యముగా వుంచబడును. ఇంగ్లీషునందు వ్రాయు ఉత్తరములు గమనించబడును.

IMPERIAL CHAMBER OF SCIENCE,
P.B. 61 (A.P.) Amritsar.

తిరుమల తిరుపతి దేవస్థానం

బంగారు-వెండి వగైరా వేలం నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానం హుండీలో రాబడిన బంగారు, వెండి వగైరా వస్తువులు 1949 సంవత్సరం జూన్‌నెల 13 వ తేదీ సోమవారం పగలు రెండుగంటలు మొదలున్ను, అటుపిమ్మట ప్రతిరోజు 1 గంట మొదలు ప్రారంభించి, తిరుపతి దేవస్థానం హుజూరు ప్రైవేటు ఆఫీసులో వేలం వేయబడును. గవర్నమెంటు, దేవస్థానం సెలవు దినములలో వేలం వుండదు. వేలములో పాటలు పాడుటకు కోరువారు ముందుగా రు. 200/- లు డిపాజిటు కట్టవలయును. వేలమయిన 2 రోజులలోపల పాటల మొత్తమును చెల్లించి లాట్లు పుచ్చుకొనవలయును. అట్లు వాయిదాలోపల తీసుకొనని యెడల ఎవరి లాట్లను మరుయేలం వేయించి అందువలన దేవస్థానమునకు కలిగే నష్టమును క్రమప్రకారము అతడు సరావరు చేయవలెను. మిగతా విషయములు తెలియకోరువారు తిరుమల తిరుపతి దేవస్థానం ఆఫీసులో వివరముగా తెలియకొనవచ్చును.

(సం.) వి. వీరాసామి నాయుడు,
కమీషనర్.

K. BALRAJIAH

FRESH STOCKS OF ALL VARIETIES OF CLOTHING FOR MARRIAGE SEASON TWEEDS, ENGLISH SILK AND COTTON SUITINGS AND SHIRTINGS—BENARES SAREES AND VARIOUS OTHER LATEST DRESS MATERIALS AT MOST COMPETITIVE RATES

Visit

K. BALRAJIAH

Bombay Fancy Cloth Merchant,
1596, James Street,
(Near Brass Statue),
SECUNDERABAD—(Dn).

K. BALRAJIAH

K. BALRAJIAH

K. BALRAJIAH

హైదరాబాద్ సైనికోద్యోగికి శిక్ష

రోవెన్ హత్యకేసులో తీర్పు

హైదరాబాదు, జూన్ 1—

హైదరాబాదుకు ఆయుధాలను దొంగతనంగా చేరవేసిన సిడ్నీకాటన్ విమానసంస్థకు చెందిన గ్రౌండ్ ఇంజనీర్ మిస్టర్ ఎచ్. రోవెన్‌ను హత్య చేశారనే నేరంపై హైదరాబాద్ సేనకు చెందిన బ్రిగేడియర్ సైయద్ హబీబ్ అహమ్మదుకు 7 ఏండ్ల కారావాస శిక్ష విధింపబడింది.

మిస్టర్ రోవెన్ హత్యకేసుకు సంబంధించిన వివరాలు "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

ఈ శిక్షను మిలిటరీ గవర్నర్ ఖాయం చేశారు. ఈ విషయమై త్వరలో మిలిటరీ ఉత్తరువు జారీ చేయబడగలదు.

స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

అయిదు గంటలసేపు చర్చలు

హైదరాబాద్, జూన్ 1—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం నేటి మధ్యాహ్నం స్వామీ రామానందతీర్థ అధ్యక్షత క్రింద సమావేశమై దాదాపు అయిదుగంటలసేపు చర్చలు జరిపింది. సమావేశం రేపు మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేయబడింది.

నేటి సమావేశంలో స్టేట్ కాంగ్రెసును ఇండియన్ నేషనల్ కాంగ్రెసుకు అనుబంధ సంస్థగా చేయు విషయమై చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

ఆదిలాబాద్ జిల్లాకు మిలిటరీగవర్నర్ రాక

హైదరాబాద్, మే 31—

మిలిటరీగవర్నర్ ఈదినం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వేళారు. ఆసిఫాబాద్ జైలును వారాయన పరిశీలించి, స్థానిక అధికారులు, అనధికార ప్రముఖులతో సంభాషణలు జరిపారు. బెల్లంపల్లిలో కెమికల్స్ ఫర్టిలైజర్ ఫాక్టరీని సందర్శించారు. మతకల్లోలాలలో పునరావాస నిధికి 1,000 రూపాయలు విరాళం ఇవ్వబడింది. ఇక్కడి కొంతమందికి మిలిటరీగవర్నర్ ఇంటర్వ్యూ ఇచ్చారు.

ముస్లిం వర్గాల ఆర్థికాభివృద్ధి కృషి

హైదరాబాద్, జూన్ 1—

హైదరాబాద్‌లోని వివిధ ముస్లింవర్గాల ప్రతినిధులు నిన్నసాయంత్రం ఇక్కడ సమావేశమై ముస్లిముల ఆర్థికాభివృద్ధికై కృషిచేసే నిమిత్తం ఒక ప్రణాళికను రూపొందించడానికి ఒక ప్రత్యేక సంఘాన్ని స్థాపించారు.

ముస్లిములకు చెందిన మతసంబంధమైన సంస్థలు, ధార్మిక ధర్మకర్తృత్వ సంస్థలు, వక్ఫ్‌లు, ధర్మాదాయ సంస్థలు మున్నగు పబ్లిక్ ఆస్తుల పట్టికను తయారు చేయాలని, వీటి నన్నింటిని ప్రభుత్వం గుర్తింపుగల ఒకేసంస్థ ఆధ్వర్యం క్రిందకు తీసుకురావడానికి కూడా తీర్మానించబడింది.

కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం

ఇబ్రాహింపట్టణం, మే 29—

మిలిటరీ ప్రభుత్వం విశేషంగా కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారాన్ని చేయ తలపెట్టింది. లోగడ శ్రీ దాజారోండే రావ్ ఇందుకుగాను పర్యటన సమావేశాన్ని కూడా ఏర్పాటుచేశారు.

ఇప్పుడు నిన్నరాత్రి ప్రభుత్వం కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచార సంబంధమైన "మార్పు" అనే నాటకం ప్రదర్శింపజేసింది. ప్రభుత్వోద్యోగులతో బాటుగా చాలామంది వచ్చారు.

బహిష్కరణాజ్ఞ రద్దు

హైదరాబాద్, జూన్ 1—

హైదరాబాద్ సంస్థానంలో ప్రవేశించ కూడదని పెజింట్ పబ్లీగవోంకార్ మహారాజ్‌పై విధించబడిన విశేషాజ్ఞను మిలిటరీ ప్రభుత్వం రద్దు గావించిందని తెలుస్తున్నది. ఈ బహిష్కరణాజ్ఞ దాదాపు 15 సంవత్సరాల క్రిందట విధింపబడింది.

పోలీసు శిబిరంపై కమ్యూనిస్టుల దాడి

రెండుగంటల సంఘర్షణ తర్వాత పరారీ

హైదరాబాద్, జూన్ 1—

ఉదీకరిగిరి తాలూకా ఇందిర్యాల గ్రామ సమీపంలో ఉన్న మైసూర్ స్పెషల్ పోలీసు శిబిరంపై 60 మంది కమ్యూనిస్టులు నిన్న ఉదయం దాడి చేశారని వార్తలు వస్తున్నవి.

రెండుగంటలవరకు ఇరు వర్గాలవారికి తీవ్ర సంఘర్షణ జరిగిందని, తుదకు కమ్యూనిస్టులు తీవ్రగాయాలైన తమ ఆరుగురు సహచరులను మోసుకొని కాలికి బుద్ధిచెప్పారని తెలుస్తున్నది.

రెండు స్టెన్ తుపాకులు, 200 తూటాలు పోలీసులకు పట్టుబడినవి.

కమ్యూనిస్టులచే ఇద్దరు కాంగ్రెస్‌వాదుల హత్య

హైదరాబాద్, జూన్ 1—

వరంగల్ జిల్లాలోని పొట్టంపల్లి గ్రామానికి చెందిన గోపాలరెడ్డి, వీరారెడ్డి అనే ఇద్దరు కాంగ్రెస్ వాదులను గత సోమవారంనాటి రాత్రి సాయుధులైన కమ్యూనిస్టులు అతిదారుణంగా హత్యగావించినట్లు హైదరాబాద్ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. (యు. పి. ఐ)

ఫుకుకోఉలో ఉన్న రాజా కాలేజీ [illegible] విద్యార్థులు [illegible]

హైదరాబాద్ కిసాన్ కాంగ్రెస్

స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యాన నూతన సంస్థ స్థాపన

(మన విలేఖరి)

సికిందరాబాద్, మే 31—

హైదరాబాద్ సంస్థానంలోని వివిధ ప్రాంతాల కిసాన్ ప్రతినిధులు 200 మంది పాల్గొన్న సమావేశంలో స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యాన కిసాన్ కాంగ్రెస్ స్థాపింపబడింది.

శ్రీ బద్దం రామకృష్ణారావు, డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ వి. శంకరరావు మున్నగు ప్రముఖులు ఈ సమావేశంలో ప్రసంగించారు.

హైదరాబాద్ పోలీస్ ఉద్యోగుల సమావేశం

హైదరాబాద్, మే 31—

హైదరాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అధ్యక్షతను సీనియర్ పోలీసు ఉద్యోగుల సమావేశం గత 30 వ తేదీన జరిగింది.

కమ్యూనిస్టుల, తక్కిన సంఘవ్యతిరేక శక్తుల చర్యల కారణంగా ఏర్పడిన అరాజక పరిస్థితిని అణచడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించారని తెలుస్తున్నది.

బీదర్, గుల్బర్గాలలో ఆహారధాన్యాల సప్లయి శాఖా సభ్యుని పర్యటన

హైదరాబాద్, మే 28—

బీదర్, గుల్బర్గా జిల్లాలలో పర్యటన పూర్తి చేసుకుని సప్లయి శాఖా సభ్యుడు శ్రీ వి. హెచ్. కృష్ణారావుగారు తిరిగివచ్చారు. గత సంవత్సరం జరిగిన కల్లోలాలనుంచి బహుమంది నేటికి సరిగా కుదురుకోకపోవటంవల్లా బీదర్‌లో ఆహారపరిస్థితి కొంత ఆందోళనకరంగా ఉన్నది. ఇక్కడి స్థానికోద్యోగులతోనూ, జిల్లా ఆహార సంఘ సభ్యులు, తదితర స్థానిక నాయకులతోనూ ఆయన సంప్రదించారు. బీదర్‌లోనికి ధాన్యాలు మిగులు జిల్లాలనుండి ఆహార పదార్థాలు రావడానికి సౌకర్యపడేట్లు ఆహారధాన్యాల రవాణాపై గల ప్రతిబంధకాలను బీదర్‌లో రద్దు చేయవలెనని సూచింపబడింది. రేషను, మూడుదినాలకుండి నాల్గింటికి పెంచవలెనందనీ జిల్లా కోటాను మునుపటి మూటికి 50 టనులు పెంచాల్సిందనీ కూడా సూచించారు.

ఆదనం ప్రారంభ సివిల్ అడ్మినిస్ట్రేటర్లతో సమాలోచించిన మీదట జిల్లాల మధ్య ధాన్యాల రవాణాకు అనుమతించే విషయం పరిశీలించబడగలదని ఆయన హామీ యిచ్చారు. నల్లగొండ జిల్లానుంచి బీదర్‌కు ధాన్యం రవాణా చేయడానికి వచ్చే దరఖాస్తులు పరిశీలించబడగలవని కూడా ఆయన అన్నారు.

ఉద్గీర్, జవహర్, నీలాంగ ప్రాంతాలలో అనాథ ప్రజలకు సహాయకంగా వుండేటందుకు ప్రారంభింపబడిన కర్మాగారాలలో 2000 మందికి పని యివ్వబడింది. [illegible] వారికి రేషన్లు యిచ్చేటందుకు సివిల్ అడ్మినిస్ట్రేటర్ ఒక స్కీమును పరిశీలిస్తున్నారు.

గుల్బర్గాలో సప్లయిశాఖాసభ్యుడు అటెండ్‌మెంటి హిప్పర్గావరకూగల పరిసర గ్రామాలను సందర్శించారు.

కమలాపూర్, ఘటికోటి గ్రామాల్లో "శనిదినం" ఉత్సవాల్లో పాల్గొన్నారు. అక్కడ 28 వ తేదీన సుమారు 1,000 మణుగుల ధాన్యాలు వసూలయ్యాయి.

శాందూర్, కల్యాణి, యాద్గిర్, సురపుర ప్రాంతాల పరిస్థితులను వివరించేటందుకు వచ్చిన ప్రతినిధి వర్గాలను కలుసుకొని, సప్లయి శాఖా సభ్యుడు, జిల్లా ఆహార సలహా సంఘం సభ్యులతో సంప్రదింపులు జరిపారు. గుల్బర్గా పట్టణంలో గల హెచ్. సి. పి. సి గోదాములను సందర్శించి, నిలువలను తనిఖీచేశారు కూడా.

డాక్టర్ లతీఫ్ ముస్లిం సంస్థ రద్దు

ప్రధాన కార్యదర్శి ప్రకటన

(మన విలేఖరి)

హైదరాబాద్, జూన్ 1—

డాక్టర్ సైయద్ అబ్దుల్ లతీఫ్ అధ్యక్షతన వున్న హైదరాబాద్ ముస్లిం సంస్థను రద్దు చేసినట్లు దాని ప్రధానకార్యదర్శి మౌలానా మూహల్లా హానిఫ్ ఇఫ్తికార్ నేడొక ప్రకటన చేశారు.

గత మే 14 వ తేదీన డాక్టర్ లతీఫ్ అధ్యక్షతను జరిగిన సమావేశంలో ఈ సంస్థను రద్దు చేయుటకై కార్యవర్గానికి అధికారం ఇవ్వబడిందని, ముస్లిములకు అధికంగా విశ్వాసం కలిగించే చర్యలు జరిగినవెంటనే ఈ సంస్థ రద్దుచేయవలెనని లోగడ జరిపిన నిశ్చయంప్రకారం ఈ చర్య తీసుకోబడిందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ముస్లిములు ప్రస్తుత పరిస్థితిలో రాజకీయాలలో పాల్గొనరాదని డాక్టర్ లతీఫ్ పార్టీనాయకత్వాన లోగడ తీర్మానించడం "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

కొచ్చిన్ అసెంబ్లీ బైఎలెక్షనులో సోషలిస్టు విజయం

ఎర్నాకులం, జూన్ 1—

కొచ్చిన్ అసెంబ్లీ బైఎలెక్షనులో తిరువనూరు నియోజకవర్గంనుండి సోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ కె. కె. కన్నన్ ఎన్నుకోబడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వి. కృష్ణన్ 60 వోట్లు తక్కువగా ఓడిపోయారు.

తిరువేంద్రం, జూన్ 1—

తిరువాన్కూర్ మహారాజా ప్రత్యేక విమానంలో నేడు ఢిల్లీకి బయలుదేరారు. అక్కడినుంచి డేహ్రాడూన్ వెళ్ళి కొచ్చిన్-తిరువాన్కూర్ యూనియన్ ప్రారంభోత్సవం జరపవలసిందిగా సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ఆహ్వానిస్తారు.

ప్రతి వ్యక్తికీ పర్యటన స్వేచ్ఛ ప్రదానం — మానవస్వత్వాల సంఘ నిర్ణయం

లేక్‌సక్సెస్, జూన్ 1—

ఐక్యరాజ్యసమితి మానవస్వత్వాల సంఘం తాను రూపొందించిన ప్రణాళికలో పర్యటన స్వాతంత్ర్యానికి సంబంధించిన రెండు ముఖ్య సూత్రాలను నేడు ఆమోదించింది. ఈ సూత్రాల ప్రకారం, స్వదేశంతో సహా ఏ దేశాన్నైనా సరే విడిచి యథేచ్ఛగా మరొక దేశానికి వెళ్లడానికి, స్వదేశానికి మరలి రావడానికి, విదేశాల బహిష్కార ఉత్తర్వులనుంచి రక్షణ పొందడానికి ప్రతి వ్యక్తికీ స్వాతంత్ర్యం సిద్ధిస్తుంది.

ప్రస్తుతం ఆమోదించబడిన సూత్రాలు మానవస్వత్వాల రక్షణవిషయంలో కంటె సభ్యరాజ్యాలపై ఒత్తిడి తీసుకు రావడానికి ప్రత్యేక సాధనాలుగానే విశేషంగా వినియోగపడగలవని సోవియట్ ప్రతినిధి ముష్యూర్ ఎ. పి. పావ్లోవ్ విమర్శించారు.

మిత్రరాజ్యసమితి మానవస్వత్వాల ప్రణాళికను అమలుజరపడానికి తీసుకోవలసిగల చర్యలన్నీ కూడా "సభ్యరాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోడానికి సాధనాలుగా" పరిణమించగలవని వాదిస్తూ, జనరల్ అసెంబ్లీలో చర్చించబడిన విదేశీయులను వివాహం చేసుకొన్న సోవియట్ పడతుల సమస్యను అతడు ఉదాహరణగా పేర్కొన్నారు.

ఇండియా సమాధానం

సోవియట్ ప్రతినిధి వాదానికి సమాధానమిస్తూ ఇండియా ప్రతినిధివర్గ సభ్యురాలు శ్రీమతి హంసా మెహతా ఇలా అన్నది.

"మానవ స్వత్వాల రక్షణే ప్రణాళిక పరమోద్దేశం. కనుక, సభ్యరాజ్యాల సార్వభౌమత్వానికి దానివల్ల ఒక విధంగా కొంతవరకు భంగం కలుగక తప్పదు.

"మానవస్వత్వాల ప్రణాళికపై సంతకాలు పెట్టే సమయంలో జాతీయ స్వాతంత్ర్య సమస్యను లేవనెత్తవచ్చు. అంతేకాని, దానిపై చర్చకు ఇది సమయం కాదు"

గ్వాటిమాలా ప్రతినిధి మిస్టర్ కార్లోస్ గార్సియా బాయర్ తమ ఇండియా వాదంతో ఏకీభవిస్తున్నానని తెలియజేశారు.

అనిమ్మట మిత్రరాజ్యసమితి మానవ స్వత్వాల ప్రణాళికను అమలు జరిపించడానికి నియమించబడే సంఘాలలో ప్రత్యేకంగా ఉత్తమ నీతిపరులైన ప్రముఖులను సభ్యులుగా నియమించి మానవస్వత్వాల ఉల్లంఘనకై తగ్గింపు గావించబడినట్లు వివిధ దేశాలనుండి రాగల ఫిర్యాదులపై విచారణ జరిపించాలని ప్రతిపాదిస్తున్న బ్రిటిష్-అమెరికన్ సంయుక్త తీర్మానాన్ని మిసెస్ ఎలియనార్ రూజ్‌వెల్ట్ (అమెరికా) ప్రవేశపెట్టింది.

కాశ్మీర్ రంగంలో యుద్ధ విరమణ సమస్య

ఇండియా, పాకిస్తాన్ సమాధానాల పరిశీలన

శ్రీనగర్, జూన్ 1—

నేటి మధ్యాహ్నం ఇక్కడ జరిగిన కాశ్మీర్ కమిషన్ పర్యాలోచన సమావేశంలో కమిషన్ చేసిన సంధి ప్రతిపాదనలకు ఇండియా, పాకిస్తాన్‌లు నిన్న చేసిన కదనలో అందజేసిన సమాధానాలు ఏకకాలమందు తెరువబడ్డాయి.

నేటి సమావేశం 45 నిమిషాలసేపు జరిగింది. ఉభయదేశాల సమాధానాలు బహిర్గతం కాలేదని తెలుస్తున్నది.

కమిషన్ సభ్యులు ఈ సమాధానాలను రేపు సవిస్తరంగా పరిశీలిస్తారని, వీటిని గురించి సమగ్రంగా చర్చించే నిమిత్తం తిరిగి శుక్రవారంనాడు సమావేశం కాగలరని కూడా తెలుస్తున్నది.

పాకిస్తాన్ సమాధానాన్ని కమిషన్ అధ్యక్షుడు మిస్టర్ రాబర్ట్ మేకాటీ, మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ ప్రత్యేక ప్రతినిధిగా పంపబడిన మిస్టర్ ఎరిక్ కోల్బన్ కలిసి కరాచీనుండి తమతో కూడా వెంటతీసుకువచ్చారు.

ఇండియా సమాధానం కాశ్మీర్ కమిషన్‌కు ఇదివరకే అందజేయబడింది.

తమ ప్రతిపాదనలకు ఇండియా పాకిస్తాన్‌లు అందజేసిన సమాధానాలను పూర్తిగా పరిశీలించే వరకు కమిషన్ సభ్యులు ఏ విధమైన వ్యాఖ్యలు చేయడానికి నిరాకరిస్తున్నారు.

"కాశ్మీర్ ముస్లింలపట్ల సందేహం కూడదు"

కాశ్మీర్ విద్యార్థి నాయకుని ప్రకటన

అంబాలా, మే 31—

కాశ్మీర్ విద్యార్థుల సౌహార్ద ప్రతినిధివర్గం ఒకటి నిన్న యిక్కడికి వచ్చింది. ఈ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఆర్. పి. రైనా ఒకసభలో ప్రసంగిస్తూ కాశ్మీర్ ముస్లింల సద్భావాలను శంకించేవారు కాశ్మీర్‌కేగాక ఇండియాకు కూడా శత్రువులేనని పేర్కొన్నారు. డి. ఎ. వి. కాలేజీ ఆవరణలో జరిగిన ఈ సభకు ప్రిన్సిపాల్ [illegible] అధ్యక్షత వహించారు.

నవకాశ్మీర్ నిర్మాణానికి తమ సంపూర్ణ సహాయం లభిస్తుందని తూర్పు పంజాబు విద్యార్థి కాంగ్రెసు తరఫున ఈ ప్రతినిధి వర్గానికి నేటి సాయంత్రం ఒక సందేశం అందజేయబడినది. కాశ్మీర్ ప్రతినిధివర్గం ఆహ్వానంపై తూర్పు పంజాబు విద్యార్థి కాంగ్రెసు ప్రతినిధులు కొందరు జూలై నెలలో కాశ్మీర్ వెళతారని తెలుస్తున్నది.

అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ యూనియన్ ఉపాధ్యక్షుడు మిస్టర్ ఏసీహుద్దీన్ అహమ్మద్ ప్రత్యేక నియోజకవర్గాలు రద్దుచేయబడినందుకు సంతసం వెలిబుచ్చుతూ ఒక ప్రకటన చేశారు. ముస్లింలంతా మత ప్రమేయంలేని అభివృద్ధికరమైన రాజకీయ పక్షాలలో చేరాలని [illegible] చేశారు.

ఆర్. యస్. యస్. నిర్బంధితులు

అందరినీ విడుదల చేయడానికి తూర్పు పంజాబ్ ప్రభుత్వ నిర్ణయం

సిమ్లా, జూన్ 1—

ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ జైళ్లలో నిర్బంధించబడివున్న రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులను విడుదల చేయడానికి తూర్పు పంజాబు ప్రభుత్వం నిర్ణయించినట్లుగా తెలుస్తున్నది.

దాదాపు 900 మంది ఆర్. యస్. యస్. వాదులు ప్రస్తుతం నిర్బంధంలో వున్నట్లుకూడా తెలుస్తున్నది.

"జపానుకు దుర్దినాలు ముగిసి పోనున్నవి" — ప్రధాని యోషిదా ఆశాభావం

టోకియో, జూన్ 1—

జపాన్‌వల్ల అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలెండ్ల ప్రతికూల వైఖరి క్రమంగా మారి, దానివల్ల జపానునాటికి వాటికి గౌరవాదరాలు పెంపొందుతున్నందున అనతికాలంలోనే జపాన్ శాంతిసంధి సమావేశం జరగగల అవకాశాలు వృద్ధిచెందుతున్నవని నేడొక పత్రికా విలేఖరుల గోష్టిలో జపాన్ ప్రధాని షిగేరు యోషిదా తన ఆశాభావాన్ని ప్రకటించారు.

జపాన్ కమ్యూనిస్టు చైనాతో వాణిజ్య సంబంధబాంధవ్యాలను స్థాపించుకోవలసివున్నది, అందుకు తగు కృషి జరగగలదనికూడా ఆయన స్పష్టంచేశారు.

జపాన్ ప్రధాని ఇంకా యిలా అన్నారు:

"కమ్యూనిస్టు చైనాతో కొన్ని జపాన్ వాణిజ్య సంస్థలు చట్ట విరుద్ధంగా అప్పుడే వాణిజ్య వ్యాపారాలను ప్రారంభించినవని తెలుస్తున్నది. అయితే, చైనాలో పరిస్థితి పూర్తిగా కుదుటబడేవరకు దానితో అధికార రీత్యా వాణిజ్య సంబంధబాంధవ్యాలను ఏర్పరచుకోడానికి సాధ్యంకాదు."

కమ్యూనిస్టుల అరెస్టు

టోకియోలో ప్రజాశాంతికి భంగం కలిగించిన నేరానికి నిన్నరాత్రి అరెస్టు చేయబడిన కమ్యూనిస్టులు, వామపక్ష ప్రదర్శకులు మొత్తం 65 మంది విచారణ నిమిత్తం అమెరికన్ సైనిక న్యాయస్థానాలకు అప్పగించబడుతున్నారని నేడు జపాన్ పోలీసు అధికారులు ప్రకటించారు. అరెస్టు చేయబడిన వారిలో ప్రభుత్వోద్యోగుల యూనియన్ అధ్యక్షుడు యసుసుమూసా వడ (కమ్యూనిస్టు) కూడా వున్నారు.

మే 30 వ తేదీని పోలీసులతో జరిగిన సంఘర్షణ ఫలితంగా తమ యూనియన్ సభ్యులొకరు మరణించినందుకు సంతాపసూచికంగా ఈ ప్రదర్శకులు నిరసన ఊరేగింపులు జరిపినందుకు అరెస్టు చేయబడ్డారు.

అడ్వకేట్-జనరల్ నియామకం

ఇండియా రాజ్యాంగపరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 1—

ఇండియన్ రిపబ్లికన్ రాష్ట్రాలలో అడ్వకేట్-జనరల్ నియామకానికి సంబంధించిన 145 వ క్లాజును నేడు ఇండియా రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

రాష్ట్ర ప్రభుత్వంలో అడ్వకేట్-జనరల్‌ను గవర్నరు నియమిస్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి శాసనరీత్యా న్యాయశాస్త్ర రీత్యా కావలసిన సలహాలను అడ్వకేట్ జనరల్, గవర్నరు సూచనలపై చెబుతూ వుంటారు.

తనవిధి నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ రాష్ట్రంలోని కోర్టులలోను, సుప్రీం కోర్టుతోసహా ఇండియాలోని ఇతర కోర్టులలోను ప్రభుత్వం తరపున హాజరు కావడానికి అధికారం కలిగి ఉంటారని, గవర్నర్ యిష్టం వున్నంతకాలం అడ్వకేట్ జనరల్ అధికారంలో వుంటారని జీతాలు వగైరాలను కూడా గవర్నరు నిర్ణయిస్తారని మిస్టర్ నజీరుద్దీన్ అహ్మద్ ఒక సవరణ ప్రతిపాదించారు.

డాక్టర్ పి. కె. సెన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయశాఖ అడ్వకేట్ జనరల్ అజమాయిషీ కింద వుండాలని సూచించారు.

పిమ్మట డాక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ మిస్టర్ నజీరుద్దీన్ తెచ్చిన రెండవ సవరణను తాను ఆమోదిస్తున్నానని అన్నారు.

పిమ్మట జరిగిన వోటింగులో నజీరుద్దీన్ మొదటి సవరణ వీగిపోయింది. రెండవసవరణ ప్రకారం 145 వ క్లాజు ఆమోదించబడింది.

పిమ్మట పార్లమెంటు సమావేశం గురువారం నాటికి వాయిదా వేయబడింది.

జర్నలిజం లక్ష్యం

మంత్రి శ్రీ భక్తవత్సలం ఉద్బోధ

మద్రాసు, జూన్ 1—

"మన సంస్కృతిని, కళా సంపదను వృద్ధి చెయ్యడమే జర్నలిజం లక్ష్యంకావాలి. విదేశీయ అభిరుచులుగల కొందరిని సంతృప్తిపరచడం దాని ఆశయం కాకూడదు" అని మద్రాసు ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం నేటి ఉదయం [illegible] (చెన్నపురి) "తమిళ కలై ఇల్లం" పత్రిక ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో ఉద్బోధించారు.

కొంకణతీరంవెంట, బొంబాయి ప్రాంతంలోను చెదురుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. జూన్ 1 వ తేదిన బొంబాయిలో పెద్ద వర్షం కురిసింది.

భోపాల్ సంస్థానం భారత్ ఆధీనం

భోపాల్, జూన్ 1—

భోపాల్ సంస్థానాన్ని ఇండియా ప్రభుత్వం నేడు చీఫ్ కమిషనర్ రాష్ట్రంగా స్వాధీన పరచుకున్నది.

సెక్రటేరియట్‌లో సూక్ష్మంగా జరిగిన ఉత్సవ సందర్భంలో ఈ విషయాన్ని మొదట చీఫ్ కమిషనర్ శ్రీ ఎన్. బి. బెనర్జీ ప్రకటించారు. మద్రాస్ సైనికదళం విన్యాసాలు జరిపింది. ఉద్యోగులు పుర ప్రముఖులు విశేషంగా పాల్గొన్నారు.

సైనికదళనాయకుడు లెఫ్టినెంట్ కర్నల్ పి. గోపాలయ్య, భోపాల్ సంస్థాన ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేంద్రకుమార్ శ్రీ బెనర్జీకి స్వాగతమిచ్చారు. శ్రీ బెనర్జీ సైనికవందనాన్ని అందుకున్నమీదట "జనగణమన" గీతం పాడుతుండగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

మధ్యాహ్నం దర్బారు భవనంలో అధికారులచే ప్రమాణం చేయించారు.

ఫ్రెంచి ఇండియా రెఫరెండం పరిశీలకులు

ఆరుగురిలో అప్పుడే ఇద్దరి ప్రయాణం

దిహేగ్, జూన్ 1—

ఫ్రెంచి ఇండియా రెఫరెండం పరిశీలకుల పేర్లను అంతర్జాతీయ న్యాయస్థాన ఉపాధ్యక్షుడు డాక్టర్ జె. పి. గుర్వేరో నేడు ప్రకటించారు:

(1) యుష్యూర్ పాల్ దిదిష్యర్ (బ్రస్సెల్స్) (2) ప్రొఫెసర్ నికోలస్ మాటిస్కో (రుమేనియా), (3) మిస్టర్ రిపోర్ట్ బైప్సీర్ (రెడ్‌క్రాస్ అంతర్జాతీయ సంఘసభ్యుడు) (4) మిస్టర్ ఎస్. డిష్లా (ఓస్లో) (5) సీజార్ గోడోజ్వా కోస్టో (మాడ్రిడ్) (6) మిస్టర్ జోర్గెన్ అండర్సన్ (డెన్మార్క్).

క్రిందపేర్కొన్న ఆరుగురూ డిప్యూటీలుగా నియమింపబడ్డారు. (1) మిస్టర్ అండర్సన్ (కోపెన్‌హాగన్) (2) ప్రొఫెసర్ ఎం. బార్క్విన్ (బ్రస్సెల్స్) పూర్వమున్న లీగాఫ్ నేషన్స్ ఉపాధ్యక్షుడు (3) డాక్టర్ ఎస్ లౌట్ (ఆస్ట్రేలియా రాజ్యాంగ నిపుణుడు). (4) మిస్టర్ ఎస్ పెర్సియర్ (జెనీవా) (5) మిస్టర్ ఎరిక్ స్ట్రోర్ట్ (స్టాక్‌హోం) యుద్ధసమయంలో లండన్‌లోవున్న డచ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసినవారు (6) ప్యాట్రిక్ వాడర్ వాన (మాజీ సయాం విదేశాంగ మంత్రి బాంకాక్.)

పరిశీలకులు, వారి డిప్యూటీలు నిపుణులైన న్యాయవాదులు; పరిపాలనాదక్షులు.

వీరి ఖర్చంతా ఫ్రెంచిప్రభుత్వమే భరిస్తుంది.

ఈవిధంగా పరిశీలకులనో, మధ్యవర్తులనో పంపడం అంతర్జాతీయ న్యాయస్థానానికి పరిపాటేనని అంటున్నారు. అంతర్జాతీయ న్యాయస్థానం ప్రస్తుతాధ్యక్షుడు ఫ్రెంచివారు గనుక ఫ్రెంచి ప్రభుత్వం ఉపాధ్యక్షుడు మిస్టర్ గుర్వేరోకు దరఖాస్తు పెట్టుకుంది.

పై పరిశీలకులు ఆరుగురిలో మిస్టర్ పోల్సన్ ఎండర్సన్, బారన్ రొడాల్ఫ్ డి కాస్ట్రో పారిస్ నుంచి ఫ్రెంచి ఇండియాకు బయలుదేరారు. గ్రీస్, టర్కీ దేశాలమధ్య సరిహద్దు తగాదా జరిగిన సందర్భంలో నెలకొల్పిన పరిశీలక సంఘానికి ఎండర్సన్ అధ్యక్షుడు.

రెఫరెండం వాయిదా వేయాలని అభ్యర్థన

పుదుచ్చేరి, జూన్ 1—

ఫ్రెంచి ఇండియా రెఫరెండాన్ని ముందు నిర్ణయించినట్లు డిసెంబరుకు వాయిదా వేయాలని పుదుచ్చేరి, కారైకాల్‌లో వున్న 14 కమ్యూనులు (వార్డులు) ఫ్రెంచి ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించాయి.

ఇండియా ప్రభుత్వం అమలు పరిచిన ఆర్థిక దిగ్బంధంవల్ల ఏర్పడిన పరిస్థితులలో రెఫరెండాన్ని వాయిదా వేయడం ఉచితమని ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

అంతర్జాతీయ న్యాయస్థానం నిర్ణయం

లేక్‌సక్సెస్, జూన్ 1—

ఇండియాలోని ఫ్రెంచి వలసలలోని పరిస్థితులను పరిశీలించడంకోసం తటస్థ రాజ్యాల పరిశీలకులను పంపడానికి అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షుడు నిర్ణయించడం ఇండియా ప్రతినిధివర్గాలకు నేడు అత్యధిక విస్మయం కలిగించింది.

ఈ చర్యను ఉపాధ్యక్షుడు తనకు తానై ఇండియా ప్రభుత్వంతో సంప్రతించకుండానే తీసుకొన్నాడనికూడా ఈ వర్గాలవారు అన్నారు.

మైసూరు మంత్రివర్గ పునర్నిర్మాణ సమస్య

లెజిస్లేచర్ పార్టీనాయకునికి అప్పగింత

(మన విలేఖరి)

బెంగుళూరు, జూన్ 2—

1947 అక్టోబర్‌లో నెలకొన్న మైసూరు మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేయడానికి కొత్తగా ఎన్నుకున్న కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ కె.సి. రెడ్డిగారికి అధికారమిస్తూ నిన్న జరిగిన లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ అత్యవసర సమావేశంలో తీర్మానించబడింది.

మంత్రివర్గం పునర్నిర్మాణావశ్యకతను గురించి పలువురు సభ్యులు నొక్కి చెప్పారు. కాని, ఈ మార్పును ఆగస్టు 6 వ తేదీదాకా జరిపే అధికారాల నాయకునికి ఇవ్వాలని అంగీకరించబడింది.

ఆగస్టు 7 వ తేదీనాటి దివాన్ పదవి రద్దు చేయబడుతుంది.

కాంగ్రెసు పార్టీకి చెందని ఇద్దరును మంత్రివర్గంలో చేర్చుకొనడాన్ని గురించి, పార్లమెంటరీ కార్యదర్శుల నియామకాన్ని గురించి కూడా చర్చలు జరిగాయి.

మైసూరు కార్మిక శాఖామంత్రి శ్రీ [illegible] భాష్యం నేడు విమానంలో జెనీవాకు బయలుదేరారు.

అమెరికన్ ఫౌంటెన్ పెన్ ఉచితం



స్విట్జర్లెండ్‌లో తయారైన విశ్వాసంగా పనిచేయగల గడియారాలు ఖచ్చితమైన యంత్రాలు. దీర్ఘకాలం మన్నగలవు అందమైనవి. ప్రతి గడియారానికి యేడు సంవత్సరాల గ్యారంటీ. మూడు జ్యూయెల్స్‌తో ప్లాట్ కేస్ క్రోమియం కేసుతో రు 13-8-0. మంచి రకం రు 16-8-0 నాలుగు జ్యూయెల్స్‌తో రోల్డుగోల్డు కేసుతో రు. 20. ఆయిదు జ్యూయెల్స్‌తో క్రోం కేసుతో రు 22. షాక్‌ప్రూఫ్ జ్యూయెల్స్‌తో ప్లాటు కేస్ రు. 28. రెక్టాంగ్యులర్, కర్వ్‌డ్ టోన్యూ కేస్ రు 31 ఆయిదు జ్యూయెల్స్‌తో రోల్డుగోల్డు కేసుతో 12 సంవత్సరాల గ్యారంటీతో రు. 35 7 జ్యూయెల్స్‌తో రు 38 క్రోం కేసుతో 41. 15 జ్యూయెల్స్ రోల్డుగోల్డు కేసుతో రు. 58 మేలురకం రు. 64 డబ్బీస్ 14-8. మేలురకం రు 18. పోస్టేజి ప్రత్యేకం. ఒకేసారి రెండింటిని కొనేవారికి పోస్టేజి. అమెరికన్ ఫౌంటెన్ పెన్ కూడా ఉచితం. ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలి.

ORIENTAL FANCY STORE (SCEP 20)
15|1 Joymitra Street, Calcutta-5

ఆయిల్ ఇంజనులు

రస్టన్ హారిజాంటల్ 13/14 హెచ్. పి. 2 × హెచ్ ఆర్ టైప్ ఆయిల్ ఇంజనులు, 6 హెచ్. పి. లిస్టర్ పెట్రోల్ ఇంజనులు సరి కొత్తవి—హోల్ ప్యాకింగ్ - రెడీగా [illegible] వున్నవి. చిరునామా: ఏషియాటిక్ ఏజెన్సీస్, 98, గోవిందప్ప నాయక్ స్ట్రీట్, మద్రాస్. ఫోన్: 55002.



కట్టులరోగాని, పెండ్లి దావరిలోగాని, ఆఫీసు గదిలోగాని, నౌకలలోని గదులలోగాని, నేలమీద పరచుటకు, దర్వాజాలకు, ద్వారములకు, కిటికీలకు అలంకరించుటకు స్వల్పమైన వెలతో [illegible] ఏనుగమార్కు జనపనార తివాసీలే ఆదర్శమైనవి.

బిర్లా జ్యూట్ మాన్యుఫాక్చరింగ్ కో లిమిటెడ్

మ్యానేజింగ్ ఏజంట్లు: బిర్లా బ్రదర్సు లిమిటెడ్, 8, రాయల్ ఎక్స్చేంజి ప్లేస్, కలకత్తా

మదరాసు: వి. ఎం. రత్నం, 88, నైనియప్పనాయకన్ వీధి.

హైదరాబాద్‌స్టేటు: పెనిన్సులార్ ప్రొడ్యూస్ కంపెనీ ఆంధ్రా ఇన్స్యూరెన్సు బిల్డింగ్స్, కింగ్స్‌వే, సికిందరాబాదు.

గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు: మాదరన్ ట్రేడ్ ప్రొమోటర్స్, గాంధీనగరం విజయవాడ.

విశాఖపట్నం, గోదావరి, కృష్ణా జిల్లాలకు: శ్రీపాద రామయ్య, కాకినాడ.

ఎం. ఎస్. ఎం. రైల్వే

ఈ క్రింద తెల్పబడిన రైల్వే స్టేషనులకు వచ్చే సరుకులమీదను, వాటినుండి వెళ్ళే సరుకులమీదను 1949 జూన్ 1 వ తేదీనుండి క్రింద పేర్కొనబడిన విధంగా వార్ఫేజ్ చార్జీలు సవరించబడినవి:

సౌత్ కొటార్స్ రాయపురం బెంగుళూరు కాంట్ బెంగుళూరు సిటీ బి. జి. తెనాలి బెజవాడ రాజమండ్రి గుంటూరు గదగ్ హుబ్లి మిరాజ్	(i) సాధారణంగా అనుమతించబడే ఉచిత కాలంతరువాత పిమ్మట మొదటి 24 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకైనా.	మణుగు ఒకటికి, లేదా దానిలో ఏ కొంత భాగానికైనా ఒక అణా చొప్పున
	(ii) పిమ్మట 48 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకైనా	మణుగు ఒకటికి, లేదా దానిలో ఏ కొంత భాగానికైనా ప్రతి 24 గంటలకు ఒకటిన్నర అణా చొప్పున
	(iii) ఆ తరువాత ప్రతి 24 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకైనా	మణుగు ఒకటికి, లేదా దానిలో ఏ కొంత భాగానికైనా రెండణాల చొప్పున

ఇదే తేదీనుండి ఈ క్రింది స్టేషనులలో పార్సిల్సుమీద విధింపబడగల వార్ఫేజ్ చార్జీలు క్రింది విధంగా వుండగలవు:

మద్రాస్ సెంట్రల్ బెంగుళూరు సిటీ బెంగుళూరు కాంట్ కడప గుంటూరు నంద్యాల నరసరావుపేట బళ్ళారి తెనాలి విశాఖపట్నం టౌన్ కొల్హాపూర్ బగల్‌కోట్	(i) సరుకులు దిగినదాదు అప్పటినుంచి ఉచిత కాలంగా అనుమతించబడే 48 గంటల పిమ్మట ప్రతి 24 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకైనా	మణుగు ఒకటికి లేదా దానిలో ఏ కొంత భాగానికి 2 అణాల చొప్పున
	(ii) పిమ్మట ప్రతి 48 గంటలకు, లేదా వాటిలో ఏకొన్ని గంటలకైనా	ప్రతి 24 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకు మణుగు ఒకటికిగాని, దానిలో ఏ కొంత భాగానికిగాని 3 అణాల చొప్పున
	(iii) ఆ తరువాత ప్రతి 24 గంటలకు, లేదా వాటిలో ఏ కొన్ని గంటలకైనా	మణుగు ఒకటికి, లేదా దానిలో ఏ కొంత భాగానికి 4 అణాల చొప్పున

శరీరాన్ని పరిశోధించగా తేలిన పరమార్థమే పరమాత్మ

"ప్రజ్ఞా ప్రాభాకరం" గ్రంథ ప్రారంభోత్సవ సందర్భంలో శ్రీ ప్రభాకరశాస్త్రిగారి నిర్వచనం

(మన విలేఖరి)

తిరుపతి, మే 31—

శరీరమనే బ్రహ్మాండాన్ని పరిశోధించగా తేలిన పరమార్థమే ఈశ్వరుడు. ప్రపంచంలోని ఆనందాల పరమానందమే ఈశ్వరుడు. శరీర విశ్వాన్ని సంగ్రహించుకొని, శింపించుకొనిపోగా మిగిలే ("పాయింటే") పరమాణువే ఈశ్వరుడు" అని శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు తమ కుమార్తె వివాహ సందర్భంగా 29వ తేదీ సాయంకాలం ఇక్కడ జరిగిన పురప్రముఖుల సమావేశంలో తాము రచిస్తున్న "ప్రజ్ఞా ప్రాభాకరం" అనే గ్రంథానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఉద్ఘాటించారు.

తాము, తమ సన్నిహితులూ గడచిన 30 ఏండ్లుగా పొందిన యోగానుభవాలు ఈ గ్రంథంలో వివరింపబడుతవని, ఈ గ్రంథ రచనకు శ్రీ పరవస్తు మాడభూషి వేంకటాచార్యులుగారి తర్వాతే ప్రధాన కారణమని శ్రీ శాస్త్రిగారు పేర్కొని తమ యోగ మార్గాన్ని గురించి సంగ్రహంగా ఇలాఅన్నారు:

"నా 25-వ ఏట భయంకర వ్యాధిగ్రస్తుడనైనాను. ఏ మందులకు, మాకులకు ఆవ్యాధి కుదరలేదు. తుదకు అప్పటి ప్రెసిడెన్సీ కాలేజీ ప్రొఫెసర్ శ్రీ పోతరాజు నరసింహంగారిద్వారా కుంభకోణంలోవున్న శ్రీ సి. వి. వెంకాసామి రావుగారనే మహా మహావి "సైకిక్ ట్రీట్మెంట్" ద్వారా ఆరోగ్యాన్ని పొందాను. అప్పటినుంచి ఆ మార్గమే ఉత్తమమైనదని విశ్వాసం కలిగింది. శరీరమనే పుస్తకాన్ని చదివే తీరును వారినుంచే నేను ఉపదేశం పొందాను. అంతర్ముఖులమై ఈ శరీర పుస్తకాన్ని అధ్యయనం చేస్తే మన ప్రజ్ఞ ఒక చోటును మోదుకుంటుంది. అదే కుండలిని. ఇడకోలాటపుదారాలన్నీ ఒకే కేంద్రంనుంచి పాయలుపాయలుగా క్రిందికి వెళ్లుతున్నట్టు దేహంలో విశాఖోపశాఖలకు కేంద్రం కుండలిని. అదే ఈశ్వరుడు. ఈశ్వరుడు మూత్ర పురీష కోశాలమధ్య మూలాధారంలో స్వస్తిక రూపంగా వున్నాడంటే ఆశ్చర్యంకలుగుతుంది. ఉదయం వేళల దూరంగా వున్న చెట్టునీడ మధ్యాహ్నం 12 గంటలకు చెట్టులో లీనమైనట్టు ప్రపంచం లీనమైనప్పుడే తాదాత్మ్యం పొందాలి. ఇలాటి దివ్యప్రజ్ఞ ప్రపంచానికి అందేకాలానికి జాతి.మత. వర్ణ విభేదాలు రూపుమాసిపోతుంది."

వివాహం

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి కుమార్తె సౌభాగ్యవతి సుజాతకు, ఆలిండియా రేడియో తెలుగు సబ్ ఎడిటర్ శ్రీ వారణాశి సుబ్రహ్మణ్యంగారికి 29వ తేదీ ఉదయం వివాహం జరిగింది.

ఆవివాహానికి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ సూనపల్లి రామకృష్ణ కవి, శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి (మద్రాసు రేడియో) ముఖ్యాలకుమార రాజా, శ్రీ పిష్ణా అప్పారావు, వెంకటేశ్వర ఓరియంటల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ రామస్వామి, దేవస్థానం కమిషనర్ శ్రీ సీతాస్వామినాయుడు, పేష్కారు, శ్రీ సి. అన్నారావు, మునిసిపల్ కమిషనర్ శ్రీ సీతాస్వామి నాయుడు, శ్రీ ఎం. ఎం. వెంకటాచారి, శ్రీ మునికృష్ణయ్య, శ్రీ శ్రీనివాసులుచెట్టి మున్నగు ప్రముఖులు వివాహంలో పాల్గొన్నారు.

వివాహం రోజున జాతి మత విచక్షణ లేకుండా విందు జరిగింది.

శ్రీ చల్లపల్లి సూర్యనారాయణ రావుగారి మృతి

విజయవాడ, మే 30—

శ్రీ చల్లపల్లి సూర్యనారాయణ రావుగారు (వకీలు) మే 28వ తేదీ సాయంత్రం తన గృహంలో స్వర్గస్థులైనారు. ఈయన పెక్కు ప్రజాసంస్థలలో పాల్గొని సేవచేశారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు.

స్వాధీనంలో గల లంక భూములపై జిరాయితీ హక్కు

రైతులకు కిసాన్‌కాంగ్రెస్ అధ్యక్షుని హెచ్చరిక

విజయవాడ, మే 30—

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

"జమీలరద్దు చట్టం 11వ సెక్షన్ ప్రకారం 1939 జూలై నెల 1వ తేదీ లగాయతు ప్రకటనల తేదీ వరకు వరుసగా రైతు ఆధీనంలోవున్న లంక భూములకు రైతుకే పట్టా యివ్వవలెనని వున్నది. ఇట్టి లంకలలో జమీందారులుగాని, ఈనాందారులుగాని (1908 సంవత్సరం ఎస్టేటుల్యాండ్ చట్టములో నిర్వచించబడిన ఈనాములు) ఏ రైతు నయినను 1945 జులై తరువాత ప్రవేశపెట్టిన యెడల ప్రభుత్వమువారు వేరువిధముగ అభిప్రాయపడిన అంశములలో మినహా అట్టి రైతు పట్టా పొందుటకు వీలులేదు.

'ఈ సెక్షన్ ప్రకారము లంక భూములను కౌలుకు తీసుకున్న, లేక శిస్తు వసూలు చేసుకునే హక్కును కలిగివున్న లేక ఇజారా పొందిన రైతుకు పట్టా పీయరాదు.

"గత అనుభవమునుబట్టి జమీల రద్దువట్టము వస్తుందని జమీ ఈనాందార్లు లంకలు స్వాధీనములోవున్న రైతులకు సక్రమముగ రసీదులివ్వనందున ఆధారములేకుండ వున్నట్లు తెలియుచున్నది.

"1945 జూలైనెల 1వ తేదీ నుంచి, అంతకు మూదునుంచివున్న అనేకమంది లంకరైతులను 1945 నుంచి జమీ, ఈనాందారు ఆయా లంకల నుంచి తొలగించివున్నారు. అట్టి రైతులందరు ఎట్టిచర్య తీసుకొనకుండా వుండుటకంటె తామ భూములలో జిరాయితీ హక్కుల కొరకు తమకున్న ఆధారములతో కోర్టుఫీజు అక్టుసెడ్యూలు 26వ నిబంధన ప్రకారం ఎన్నియకరములయినను ఎనిమిదణాల కోర్టుఫీజుతోనె డిక్లరేషన్ నిమిత్తం దావాలు దాఖలుచేయుట మంచిది. ఇటిదావాలు ప్రభుత్వము ఏర్పాటుచేసే ట్రిబ్యునల్సు యెదుట విచారణకువచ్చును.

"మద్రాసు ఎస్టేటుల్యాండ్ అక్టుప్రకారము రైతు ఆధీనమైన లంకభూములకు జిరాయితీ హక్కు డిక్లరేషన్ నిమిత్తం సివిల్‌కోర్టులో గాని, ఏటాల కొంకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వద్దగాని దావాలు దాఖలుచేయవలసినదిగా అన్ని ప్రాంతాల లంకరైతులను కోరడమయినది."

వివాహ మహోత్సవం

(మన విలేఖరి)

నంద్యాల, మే 30—

స్థానిక వర్తక ప్రముఖుడు అఖిల భారత ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు శ్రీ రాజా పెద్ది సుబ్బరాయుడు శ్రేష్ఠిగారి జ్యేష్ఠ పుత్రుడు శ్రీ రాజా చెంచయ్య శ్రేష్ఠిగారికిని, ఓర్వకల్లు లింగం వెంకట్రామయ్యగారి కూతురు చిరంజీవి సౌభాగ్యవతి శకుంతలాదేవికి ఓర్వకల్లు గ్రామంలో ఆదివారంనాడు వివాహం జరిగింది. గవర్నర్ జనరల్ శ్రీమాన్ రాజగోపాలాచారిగారు, మున్నగు ప్రముఖులు వధూవరుల నాశీర్వదిస్తూ శుభ సందేశాలను పంపారు. శ్రీ సుబ్బరాయశ్రేష్ఠి, వెంకట్రామయ్యగార్లు నంద్యాలం హరిజన హాస్టల్‌కు, పత్రికలకు, ప్రజా సంస్థలకు ఘనంగా విరాళాలిచ్చారు.

తెల్లా గురుమూర్తి దంపతుల మృతి

గురజాల, జూన్ 1—

గుంటూరు జిల్లా, గురజాల గ్రామకాపురస్తులు, వైశ్య ప్రముఖులు శ్రీ తెల్లా గురుమూర్తిగారు, ఆయన పత్నీమణి శ్రీమతి సుబ్బమ్మగారు గత ఏప్రిల్ మొదటివారంలో కాశీకి యాత్రికులుగా వెళ్ళారు. మణికర్ణికా ఘట్టంలో ఏప్రిల్ 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు శ్రీమతి సుబ్బమ్మగారు. మరునాటి ఉదయం 11 గంటలకు శ్రీ గురుమూర్తిగారు జ్వరబాధితులై మరణించారు. వారు యింటివద్ద బయలుదేరునప్పుడు ఆరోగ్యంగా ఉన్నారు వారికి పదుగురు కుమారులను, ఒక కుమార్తె మనుమలు, మునిమనుమలు కలరు.

తెలుగునాడు

తిరుపతి

మద్రాసు గవర్నమెంటు ఆనువంశిక సర్జన్ జనరలు శ్రీ ఎల్. యస్. మన్నడి నాయర్ గత శనివారం తిరుపతికివచ్చి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీచేశారు. తిరుపతిలో పురజనుల తరపున శ్రీ ఆర్. పార్థసారథి నాయుడుగారు, మరి కొందరు ఆయనకు ఒక మెమోరాండం సమర్పించారు. తిరుపతి ఆసుపత్రిలో "ఎక్స్-రే" యంత్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా వారు కోరారు. మరి యిద్దరు నర్సులను నియమించడం కూడా అవసరమని వారు సూచించారు. సర్జన్ జనరల్ ఈ విషయమై ఆలోచిస్తామన్నారు ఆయన తిరుమలకు వెళ్ళి శ్రీ వెంకటేశ్వరుని దర్శనం చేసుకున్నారు. నాటి సాయంత్రమే కాళహస్తి మీదుగా మద్రాసుకు వెళ్ళిరి.

మద్రాసు పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ డి. వీరరావు గారు కొద్దిరోజులు తిరుపతిలో మకాంచేసి మే 30వ తేదీని కడప వెళ్ళారు. ఆయన ఇక్కడి స్థానిక పోస్టు ఆఫీసును తనిఖీ చేశారు. తిరుమలకు. తిరుపతినారికి కూడా శ్రీ భీమరావు గారు వెళ్ళారు. తిరుపతి దేవస్థాన పాఠశాలలోనే ఆయన చిన్నతనంలో విద్యాభ్యాసం చేశారట. తిరుమల ప్రజలకు తంతి టెలిఫోన్ వసతి యిచ్చుటకు గూర్చి ఆలోచిస్తామని చెప్పినట్లు తెలుస్తున్నది.

నరసన్నపేట

నరసన్నపేట తాలూకాలోని రిజిస్టర్డు కాని దేశీయ వైద్యులసభ స్థానికకల్లుపులో మే 29వ తేదీ మధ్యాహ్నము 3 గంటలకు వైద్యవిద్వాన్ అల్లెన దామోదరరావుగారి అధ్యక్షతను జరిగింది. అధ్యక్షులు రిజిస్టర్డుకాని దేశీయ వైద్యుల బాధ్యతలు వివరించి రిజిస్టర్డు అగుటకు తగు సూచనలు చేశారు. శ్రీయుతులు వైద్యవిద్వాన్, వైద్యభూషణ వెంకటరావు, గొర్తి కృష్ణమూర్తి సిద్ధాంతి దాన్లపూడి రామబ్రహ్మశర్మ, వెంకట రమణమూర్తిగారు మున్నగువారు ఆయుర్వేదశాస్త్ర విశదములను ఉపన్యసించారు. పిమ్మట చోప్రాకమిటీ సూచనలు ఆయుర్వేదాభివృద్ధికి ప్రోత్సాహకరములుగా మున్నవనీ, వాటిని అమలు చేయవలెననీ, రిజిస్టర్ కాని దేశీయ వైద్యులను త్వరలో రిజిస్టర్ చేయుటకు అవకాశము నిప్పించవలెననీ, ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ దాని పరీక్షలను రికగ్నైజు చేయవలెననీ, ఆసవారిష్టములపై నిషేధము తొలగింపవలెననీ తీర్మానములను చేశారు. కార్యదర్శి శ్రీ దాన్లపూడి భీమారావుశర్మగారి అభివందనములతో సభ ముగిసింది.

విజయవాడ

ఇక్కడ శ్రీ జ్యోతిక్లబ్ వార్షికోత్సవము మే 28వ తేదీన రాయన్ భవనమున జరిగినది. తరువాత అల్పాహారవిందు జరిగినది. శ్రీ వాడ లక్ష్మీ నరసింహముగారు సభలో జ్యోతిక్లబ్‌ను గురించి మాట్లాడారు. శ్రీ చైనం వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగినది. సభలో క్లబ్ జమా ఖర్చులను పరిశీలించారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ రాయన్‌గారు గాంధీజీ మహాత్ర ప్రబోధనలను గురించి ప్రసంగించారు. సభకు రమారమి 85 గురు విద్యార్థులు హాజరైనారు. పిమ్మట "జ్యోతిక్లబ్" చరిత్ర (బుఱ్ఱకథ) చెప్పబడినది. ఈ క్లబ్ కేప్టెన్ శ్రీ కాపూరి రామకృష్ణగారికి రాయన్‌గారు సన్మాన పత్రము సమర్పించారు.

నెల్లూరు

నెల్లూరుజిల్లా రజక సేవాసంఘ సమావేశం నెల్లూరు వి. ఆర్. కాలేజీ హాలులో మే 27వ తేదీ సాయంత్రము 6 గంటలకు శ్రీ కె. యల్. నారాయణరావుగారి అధ్యక్షతను జరిగింది. సభకు సుమారు 500 వందలమంది రజకులు జిల్లాలోని అన్ని తాలూకాలనుంచి హాజరైనారు సభను శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లుగారు ప్రారంభించారు సభలో శ్రీ పత్తిపాటి వెంకటసుబ్బయ్యగారు, శ్రీ సోమయాజుల వెంకటశేషయ్యగారు శ్రీ కొజ్జవరపు రంగారావుగారు, శ్రీ బోడె కృష్ణయ్యగారు వివిధ విషయములను గూర్చి మాట్లాడినారు. శ్రీ పత్తిపాటి వెంకటసుబ్బయ్యగారి వందనములతో సభ ముగిసింది.

ఉరవకొండ

ఇటీవల ఉరవకొండ పాతపేటలో భారత సోషలిస్టు పార్టీ యూనియన్ అనే పేరుతో ఒక సంఘం స్థాపించబడింది. 26వ తేదీ సాయంత్రము 5 గంటలకు సంఘసభ్యులు. పార్టీ ప్రముఖులతోగూడి ఊరేగింపు జరిపారు. తదుపరి పతాక ప్రతిష్ఠాపన కార్యక్రమంలో జిల్లా సోషలిస్టు ఆర్గనైజర్ శ్రీ బుక్కిట్ల బసప్పగారు, జిల్లా సోషలిస్టు కార్యదర్శి శ్రీ గుర్రం వెంకన్నగారు పట్టణ సోషలిస్టు కార్యదర్శి శ్రీ బంకా చిన్న రామన్నగారు తదితర యువకులు పాల్గొన్నారు. పతాక ప్రతిష్ఠాపన శ్రీ బుక్కిట్ల బసప్పగారిచే జరుపబడెను. సభకు శ్రీ బుక్కిట్ల బసప్పగారు అధ్యక్షత వహించారు తరువాత శ్రీ గుర్రం వెంకన్నగారు సోషలిస్టు జెండానుగురించి మాటాడారు. రైతులలో తమ హక్కులను న్యాయసమ్మతగాం కోరదగిన విధానాన్ని గురించి మాట్లాడారు.

నంద్యాల

నంద్యాల పట్టణకాంగ్రెసు కార్యవర్గ సమావేశం అధ్యక్షులు శ్రీ జి. వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఎ) గారి అధ్యక్షతను గురువారంనాడు జరిగింది. స్థానిక తోటి. వీధులూ, శుభ్ర పనివారల యూనియన్ తరఫున సమర్పించబడిన వ్రాతమూలకమైన విజ్ఞాపనను పరిశీలించి, వారికోరికలు సక్రమమైనవనీ, న్యాయమైనవనీ అభిప్రాయమిచ్చారు. గత రెండు సంవత్సరాలుగా పనివారలు సత్ప్రవర్తన కలిగి తమకోటాను చట్టరీత్యా కోరుచున్నా, పురపాలకసంఘంవారు చూపుతున్న వైమనస్యానికి విరుద్ధాన్ని తెలియజేశారు. పనివారల కోరికలను ఆరోగ్య, స్థానిక స్వపరిపాలనాశాఖామాత్యులకు తెలియచేయుటకు దిగువ పేర్కొన్న సభ్యులతో రాయబారవర్గము ఎన్నుకొన్నారు: శ్రీయుతులు వివర్తి వెంకటసుబ్బయ్య (ఎం. ఎల్.ఎ)గుండం, వెంకటరెడ్డి, (పట్టణకాంగ్రెసు అధ్యక్షులు) గడ్డం, సుబ్రహ్మణ్యంగుప్త (పట్టణకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) కె. నరసింగరావుగార్లు

పెదవడ్లపూడి

మే 29వ తేదీ రాత్రి 9 గంటలకు ఈ గ్రామమునకు శ్రీ ఎం. నాగయ్యగారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ ఒల్లూరి శ్రీ కృష్ణయ్యగారి ఆహ్వానముపైన వచ్చిన చారిత్రిక శిరోమణి శ్రీ కొండా లక్ష్మీ నారాయణగారు, ప్రాచీన ప్రజాస్వామ్యన్ని గూర్చి ఉపన్యసించారు.

వీరేశలింగంగారి కార్యదీక్ష

ఆంధ్రులు అలవరచుకోవాలని శ్రీ గోపరాజు రామచంద్రరావుగారి ఉద్బోధ

విజయవాడ, జూన్ 1—

మే 27వ తేదీని విజయవాడ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం ఆంధ్ర ఆర్టిస్టు సెంటర్ యాజమాన్యాన శ్రీ ఆత్రేయగారి అధ్యక్షతను శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి వర్ధంత్యుత్సవసభ జరిగింది.

సభలో శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు ప్రసంగిస్తూ క్రింది విధంగా తెలియ జేశారు:

"పంతులుగారి కార్యదీక్షను మనం ఆదర్శంగా తీసుకోవాలి. మహాత్ములు సజీవులై వుండగా వారిని అనుసరించక వారు మరణించినతర్వాతనే సానుభూతిని చూపే అలవాటు మానుకోవాలి. మన నాగరికతలోని దోషాన్ని బట్టి మనకు వెనుకచూపు ఎక్కువ. మన మిప్పుడు మునపటికంటె ఎంతో ముందుకు పోతున్నాం మన గత చరిత్రలో చెడుగు ఎక్కువగా కనిపిస్తున్నది. నూతన దృక్పథంతో మనం నూతన సమస్యలను ఎదుర్కోవాలి."

తరువాత శ్రీ వింజమూరి శివరామారావుగారు, శ్రీ ఉప్పల లక్ష్మీనారాయణగారు, శ్రీ వార్ల చిరంజీవిగారు, శ్రీమతి గుడిపూడి ఇందుమతీదేవిగారు, శ్రీ మాటూరి వెంకటాచారిగారు పంతులుగారి ఆశయాలను గురించి, ఆయన చేసిన దేశసేవను గురించి మాట్లాడారు.

తరువాత శ్రీ పంతులుగారి జీవితగాథ బుర్రకథ చెప్పబడింది

రేవేంద్రపాడులో హరిజన వసతిగృహం

దరఖాస్తులకు గడువు

దుగ్గిరాల, జూన్ 1—

గుంటూరు జిల్లా రేవేంద్రపాడు (తిమ్మాపూడి పోస్టు, వయా, దుగ్గిరాల) హరిజన హాస్టల్ కార్యదర్శి శ్రీ రామానుజయ్యగారు క్రిందివిధంగా తెలియచేస్తున్నారు:

"ఇక్కడి హరిజన వసతిగృహం 1948 జూలై 1వ తేదీని 20 మంది విద్యార్థులతో స్థాపింపబడి నేటి వరకును జయప్రదంగా నడపబడుతున్నది నెలవుల అనంతరం జూన్ 20వ తేదీన మరల వసతి గృహము తెరువబడుతుంది. ఈ సంవత్సరము మరి పదిమంది విద్యార్థులను అదనముగా చేర్చుకోదలచుకున్నాము. ఇందు చేరవలచిన బీద హరిజన విద్యార్థులు వెంటనే అభ్యుదరఖాస్తు ఫారముల కొరకు వ్రాసుకోవచ్చు. 1వ ఫారం నుంచి 6వ ఫారమువరకు చదువు విద్యార్థులకు ఇందు ప్రవేశం వుంటుంది. పూర్తిచేయబడిన అభ్యుదరఖాస్తు ఫారములు మాకు జూన్ 15వ తేదీకి చేరాలి. ప్రైవేటుగా చదివినవారు పరీక్షకు కూర్చోవాలి."

అయిదుబస్తాల ధాన్యం జప్తు

నంద్యాల, మే 30—

స్థానిక రేషనింగ్ శ్రీ జి వి. కృష్ణమూర్తిగారు అనుమానంపై గుడిపాటిగుప్త వీరిని తమ సిబ్బందితో వెళ్ళి, క్రమవిరుద్ధంగా రవాణాకు సిద్ధంగా వుంచబడిన 3 సంచుల బియ్యం, 2 సంచుల వడ్లను పట్టుకున్నారు.

పంచాయితీ రాజ్య స్వరూప, స్వభావాల నిర్ణయం

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సూచనలు

విజయవాడ, జూన్ 1—

ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెసు కార్యవర్గ సమావేశం విజయవాడ ఆంధ్రరత్న భవనంలో మే 28వ తేదీని శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగినది.

కమ్యూనిస్టుల దౌర్జన్యాలకు గురి అయిన దివితాలూకా పెదపోలు గ్రామకాపురస్థులు, ప్రజాసేవకులు దేవభక్తుని భీమయ్య, కానేరు రాఘవయ్యగార్లు, విశాఖజిల్లా గెంట్యాడలో ఎస్టేటుదార్ల నిరంకుశత్వ దౌర్జన్యవిప్లవానికి ఆహుతి అయిన రైతాంగానికి, పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సహాయకార్యదర్శి పోలిశెట్టి శేషావతారంగారి అకాలమృతికి సంతాప తీర్మానాలు చేశారు. వారి కుటుంబములకు సానుభూతి తెలియజేశారు.

పంచాయతీలకు సూచనలు

పంచాయతీలకు గ్రామజీవనం, గ్రామ ఆర్థిక సంపదకు సంబంధించినంతవరకు స్వతంత్ర అధికారములు యిచ్చి సాధ్యమైనంత వరకు గ్రామాల స్వయం సంపూర్ణ వ్యవస్థలుగా ఏర్పాటు చేయువలసిందిగా విజ్ఞప్తి చేశారు పంచాయతీలు సక్రమంగా నిర్వహింపబడడానికి క్రింది సూచనలు చేశారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణ అవసరము. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను (3 సంవత్సరాలకు మించినకాలము) బదిలీ చేయుటకు అవకాశముండవలెను. హరిజనులకు, వెనుకబడిన జాతులకు, స్త్రీలకు ప్రత్యేక ప్రాతినిధ్య ముండవలెను. పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక ప్రజలనుంచి ప్రత్యక్ష ఎన్నిక పనికిరాదు. పంచాయతీ సభ్యులనుంచే ఎన్నిక జరుగవలెను. అధ్యక్షుని తొలగించుటకు ద్రవ్య దుర్వినియోగం, అపహరణము చేసినవే తప్ప. ప్రభుత్వమునకు అధికారముండరాదు. పంచాయతీ కోర్టు అధికారములు యింకా విస్తృతము చెయ్యవచ్చునని, పంచాయతీ బోర్డులకు సివిల్, క్రిమినల్ అధికారము లివ్వరాదు. అన్ని పంచాయతీలకు భూమి శిస్తులో (నీటి సెస్సుతోసహా) నూటికి 12½ కు తక్కువగాకుండా కేటాయించవలెను. ప్రతి పంచాయతీ ఆదాయములోను నాల్గవవంతు తప్పకుండా హరిజన, తదితర వెనుకబడిన, బీదవారల అభివృద్ధికొరకు వినియోగించవలెను.

ధాన్యసేకరణ

ధాన్యసేకరణ ఏజెంట్ల ప్రభుత్వోద్యోగుల క్రమవిరుద్ధ చర్యలను గర్హించారు. ఇక ముందు అట్టివేమి జరుగకుండ తగిన చర్య తీసుకోవలసినదిగాను, ఇప్పుడు ధాన్యము విడుదల చేసిన వారికి ప్రభుత్వం నిర్ణయించిన రేటు యిప్పించవలసినదిగాను, రైతాంగమునకు తిండికి, వ్యవసాయమునకు ఉండవలసిన ధాన్యము నిల్వ వుంచి మిగులు ధాన్యమును సేకరించవలసిందిగాను, నష్టపడినవారికి మువాజా యిప్పించవలసినదిగాను. అసలే తరుగుజిల్లా అయిన విశాఖజిల్లాలో ప్రతిగ్రామమునకు సరిపోవు ధాన్యమును అందించవలసిన బాధ్యత ప్రభుత్వము గుర్తించుకోవలసినదిగాను, వెంటనే పై విషయమై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి ఉత్తర్వుల అతిక్రమించి వ్యవహరించిన, వ్యవహరింప ప్రోత్సహించిన వారిని శిక్షించవలసినదిగాను విశాఖజిల్లా కలెక్టర్‌ను మద్రాసు ప్రభుత్వమును అర్థించారు.

మొత్తం మిగులు ధాన్యమును విడుదలచేయనిచో బస్తా ఒకటికి 12 అణాలు తగ్గించబడునని కొందరు జిల్లా కలెక్టర్లు ప్రకటనలు మార్చినుంచి మే నెలాఖరువరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారిచేసి యుండిరి. తగినంత మార్కెట్ సౌకర్యములు, ఫ్యాక్టరీలవారికి కొనుగోలు శక్తిలేనందున ఆగస్టు నెలాఖరువరకు ఉత్తర్వులు పొడిగించవలసినదిగా జిల్లా కలెక్టర్లను కోరారు.

ఇరిగేషన్ పంచాయతీలు

ప్రతి జిల్లాలోను ఇరిగేషన్ పంచాయతీలు, ప్రతి సెక్షన్‌కు ఐదుగురు సభ్యులకు తక్కువగాకుండా ఏర్పాటు చేయవలసిందిగా అన్ని జిల్లా రైతు కాంగ్రెస్ సంఘాలవారినికోరుతూ క్రింది సూచనలు చేశారు;

పంట, మురుగునీటి సౌకర్యములు కలిగించాలి. లంచగొండితనం నిర్మూలనకు కృషి చెయ్యాలి నీటిపారుదల మరమ్మతులను పరిశీలించాలి. తూము లిప్పించుట, కొత్త సాగులు చేయించి, అధికాహారోత్పత్తికి తోడ్పడాలి గండ్లు వగైరా కొట్టకుండా సక్రమ నీటిపంపిణీ చేయించాలి. తదితర అవసరమైన పి. డబ్ల్యు. డి కార్యక్రమం చేయించాలి తూర్పు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెసు సంఘమువారు. అమలుజరుపుతున్న ఇరిగేషన్ పంచాయతీ విధానాన్ని.రానున్న కృషిని అభినందిస్తూ తీర్మానించారు.

కమ్యూనిస్టులు రైతుకూలీలమధ్య తమ స్వప్రయోజనార్థము అశాంతి వాతావరణమును కల్పిస్తూ చేయు కల్లలను రైతుకూలీలు గుర్తించి వారి కార్యక్రమమును, మోసములను యెప్పటికప్పుడు ప్రభుత్వమునకు తెలియబరచవలసిందిగా కోరారు

కొన్ని జిల్లాసంఘముల వారి కోరిక ననుసరించి రైతు కాంగ్రెసు సభ్యుల చేర్పించు గడువు మే నెలాఖరునుంచి జూన్ 15వ తేదీవరకు పొడిగించారు. సభ్యులను విరివిగా చేర్పించవలసినదిగా అన్నిజిల్లా రైతు కాంగ్రెసు సంఘముల వారిని కోరారు. గ్రామములనుంచి జూన్ 25వ తేదీకి తాలూకా సంఘములను, జూన్ నెలాఖరుకు తాలూకా సంఘములనుంచి జిల్లా సంఘములకును చేర్పించిన, చేర్పించని సభ్యత్వఫారములు పంపవలసినదిగాను; జిల్లా సంఘమువారు సభ్యుంత సంఖ్య, రాష్ట్రరైతు కాంగ్రెసు సంఘము విజయవాడకు పూర్తి రుసుము (అప్పచార్జీలు సహా) జులై 5వ తేదీకి తెలియబరచవలసినదిగా కోరారు.

తూర్పుగోదావరిజిల్లా వ్యవసాయ కూలి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జూన్ 6వ తేదీని కాకినాడలో జిల్లా కాంగ్రెస్ ఆఫీసులో జరుగుతుందని ప్రధానకార్యదర్శి శ్రీ సాసూర్య చంద్రరాజుగారు తెలియజేస్తున్నారు.

నేషనల్ రహట్

60 అడుగుల లోతుగల నూతులనుండి నీరు తోడును



★ బలిష్టమైన పనిముట్లు ★ హెచ్చు మన్నిక ★

★ తక్కువ నడితనము ★ ఖర్చులేని నడక ★ సరసమైన ధర ★

నారింజ, బత్తాయి, పొగాకు తోటలకు యెంత లోతైన నూతులనుండియైన నీరు తోడవచ్చును. రెండెడ్లతో మూడు మోట్ల నీరు సులభముగా తోడవచ్చును. సామానులు యావత్తు బలిష్ఠమయిన, క్యాస్టైరనుతోను, స్టీలు యాంగ్లెర్సుతోను, షాఫ్టింగులతోను తయారైనవి.

ది నేషనల్ యింజనీరింగు వర్క్సు, మెయిన్ రోడ్డు, కాకినాడ

ది ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్ - మద్రాసు

ఆమోదించబడిన మూలధనం	రు.	1,00,00,000
జారీచేయబడిన మూలధనం	రు.	72,00,000
జారీచేయబడి, వసూలైన మూలధనం	రు.	53,00,000
రిజర్వు నిధి	రు.	62,00,000

సీజన్ డిపాజిట్లు

చెన్నరాష్ట్రంలోని బ్రాంచీలు, హెడ్ ఆఫీసు ఇకనుంచి రు 10,000 లు, అంతకు మించి సీజన్ డిపాజిట్లు మూడు నెలలవరకు. ఏడాదికి నూటికి రు. 2-4-0 లు వడ్డీ చొప్పున ఆమోదించగలవు.

యన్. గోపాలఅయ్యర్
సెక్రెటరీ.

ఆరోగ్యమే సౌభాగ్యము!

వేసవి యెండలు, వడగాల్పులు, వీటను కూర్చున్నవారికికూడా కహ కహ లాడించి నిరుత్సాహపరులను చేయును. ......కాని మీ అభిమానపాత్రమైన "స్వాన్ బ్రాండ్" ప్రూటాల్‌ను త్రాగిన, వేసవి బడలిక వదలుటయేగాక అనారోగ్యములోయి ఆరోగ్యవంతు లగుదురు.

ప్రసిద్ధిచెందిన "స్వాన్ బ్రాండ్" ప్రూటాల్, స్క్వాషులు, షరబత్‌లు, జామ్‌లు, మామిడి గుజ్జు వాడండి

తాజా వెన్నకాచి తయారుచేసిన "స్వాన్ బ్రాండ్" నెయ్యి అన్ని సైజుల టిన్నులలో దొరుకును.

ది ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
బెజవాడ

Publicity Arts.

నాట్లకు, గాయాలకు, చర్మవ్యాధులకు కూటికురా CUTICURA అవసరం

రక్షణకోసం ప్రతి చర్మపు గాయానికి కూటికురా ఆయింట్‌మెంట్ CUTICURA OINTMENT నే వాడండి. దానిలోని గాయాలను మాన్పే గుణం చర్మాన్ని తిరిగి ఆరోగ్యవంతం చేసి బాధ తగ్గిస్తుంది.



కూటికురా ఆయింట్‌మెంట్
CUTICURA OINTMENT

భారత ప్రభుత్వం

వెడ్యూల్డు తరగతులకు
వెనకబడివున్న ఇతరజాతులకు చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు
1949 - 50

1949-50 సంవత్సరానికి ఇండియా ప్రభుత్వం స్కాలర్‌షిప్పులకోసం షెడ్యూల్డ్ తరగతులకు, అబొరిజినల్, కొండజాతులకు, వెనకబడివున్న ఇతర జాతులకు చెందిన విద్యార్థులనుంచి నిర్ణీతమైన ఫారాలపై దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. ఈ స్కాలర్ షిప్పులు—మెట్రిక్యులేషన్‌కు పిమ్మట ప్రాముఖ్యం వారీగా ఈ క్రింద పేర్కొన్న సబ్జక్టులలో విద్యాబోధన సాగించే ఏ రికగ్నైజ్డ్ విద్యాసంస్థలోనైనా ఉపయోగపడుతవి.

1. మెడిసిన్—దానికి సంబంధించిన సబ్జక్టులు—నర్సింగ్ సహా
2. ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్.
3. వ్యవసాయం—అటవీ, పశువైద్య శాస్త్రాలు సహా.
4. టెక్నాలజీ.
5. సైన్సు.
6. విద్యా, సాంఘిక సేవ.
7. వాణిజ్యం.
8. లా.
9 కళ, సాంఘిక శాస్త్రం, లలిత కళలు, లైబ్రరీ, సైన్సు.

1948-49 లకు స్కాలర్‌షిప్పులు పొంది, 1949-50 లలోకూడా పొందగోరే విద్యార్థులు. "రెన్యూయల్సు" కోసం నిర్ణయించబడిన ఫారాలపై దరఖాస్తులు పంపాలి. క్రిందటి సంవత్సరం దరఖాస్తుపంపి, ఎన్నుకోబడనివారు ఈ సంవత్సరంలో తమ విషయం యోచించబడగోరేటట్లయితే క్రొత్త దరఖాస్తులు పంపాలి.

స్కాలర్‌షిప్పులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు, నిబంధనలు ఉచితంగా సెక్రెటరీ, షెడ్యూల్డ్ కాస్ట్స్ అండ్ అదర్ బాక్‌వార్డు క్లాసెస్, స్కాలర్‌షిప్స్ బోర్డు, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, న్యూ ఢిల్లీ-3 నుంచి పొందవచ్చు.

దరఖాస్తుల స్వీకరణకు కడపటి తేదీ 31-7-1949. సాధ్యమైనంత త్వరలోనే స్కాలర్‌షిప్పులకోసం దరఖాస్తులు పంపవలసినదిగా, విద్యార్థులను వారి మంచిని కోరే సలహా యిస్తున్నాము. ఏమైనప్పటికి 31—7—49 కుపోవుగా పంపాలి.

A. C. 32.

ప్రజా సహకారం అత్యవసరంగా కావాలి
ఇండియా రైల్వేలు జాతీయ సంపద - వాటి అభివృద్ధి ఈ సహకారంపైనే ఆధారపడివుంది

మన రైల్వేలు: పదేళ్ళనాటి ఇంజనులతో, పెట్టెలతో ప్రయాణీకుల రవాణాను ద్విగుణీకృతంగా సాగిస్తున్నవి. జనం రద్దీకి ఇది కొంతవరకు కారణం కావచ్చు. కాని, పూర్తిగామట్టుకు కాదు.

టిక్కెట్లులేని ప్రయాణీకులు: ఈ రద్దీకి మరింత దోహదమిస్తారు. ఇతరులకు చెందవలసిన స్థలాన్ని వీరు ఆక్రమించుకొంటారు. జాతికే వీరు ద్రోహం చేస్తున్నారు మన రైళ్ళు ప్రజలకోసమే డబ్బు సంపాదిస్తాయి. టిక్కెట్లులేకుండా ప్రయాణాలు చేసేవారిని నీతి నియమాలు లేకుండా చట్టాన్ని ధిక్కరించి, వంచనకు పాల్పడే బుద్ధికి తార్కాణంగా పేర్కొనవచ్చు.

మితిమీరిన లగేజి: మహాచెడ్డ తలనొప్పి కలిగిస్తుంది. పెట్టెలో ప్రయాణీకులకు ఉపయోగించే స్థలాన్ని ఇది ఆవరించుకొని అందరికీ ఇబ్బంది కలిగిస్తుంది. అవసరం అయినంత సామానునే పెట్టెలలోనికి గొనివస్తే......?

అనవసరపు సామానులు: గార్డ్సువాన్‌లోనికే బుక్ చేయించాలి. పురోభివృద్ధిపొందివున్న దేశాలలో అధికారులు దీనిని అక్షరాలా అమలు జరిపిస్తారు. మన రైల్వే అధికారులుకూడా దీనికి పాల్పడవలెనా? ప్రజలు తమకుతామై సహకరించకూడదా?

క్యూ పద్ధతి: ఇది అత్యవసరం. టిక్కెట్టు తీసుకొనడంలోని కష్టాన్ని ఇది బాగా తగ్గిస్తుంది. బస్సు స్టాప్పుదగ్గర, సినిమా థియేటర్లదగ్గర ఎంతగానో ఉపకరించిన ఈ క్యూ పద్ధతి రైల్వే బుకింగ్ విండోల దగ్గర మాత్రం ఎందుకు సాధ్యపడదు?

ప్రచురించినవారు: పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్, యం. యస్. యం. అండ్ యస్. ఐ. రైల్వేస్, మదరాసు-2.

చెన్నపురి

మురికిపేటిని వినియోగించి చెన్నపురి శివార్లలో దాదాపు 10 వేల ఎకరాలను సేద్యం చెయ్యడానికై తలపెట్టబడిన ప్రణాళికగురించి ఇండియా ప్రభుత్వం వ్యవసాయశాఖకు చెందిన డాక్టరు ఆర్. ఏ. శంటి మద్రాసు కార్పొరేషను కమిషనర్, స్పెషల్‌వర్క్సు ఇంజినీర్ హెల్త్ ఆఫీసరులతో బుధవారంనాడు చర్చలు సాగించారు. ఈ కార్యక్రమం ఫలితంగా 5000 టన్నుల ఆహారధాన్యాలు అధికంగా ఉత్పత్తికాగలవని అంచనా వెయ్యబడింది.

• • •

రెడ్‌హిల్సు రిజర్వాయర్‌నుంచి కిల్పాక్ పంపింగ్ స్టేషన్‌వరకు (మధ్యదూరం ఏడు మైళ్ళు) రెండవ పెద్దపంపు వెయ్యబడింది త్వరలో ఈ పంపుగుండా చెన్నపురి వాసులకు నీరు సరఫరా చెయ్యబడుతుంది.

• • •

ఇండియాలో స్వీడన్ రాయబారి మిస్టర్ గున్నార్ జారింగ్ న్యూఢిల్లీనుంచి విమానంలో వెడుతూ బుధవారం సాయంకాలం చెన్నపురి వచ్చారు. పత్రికా ప్రతినిధులు ఆయనను ఇంటర్వ్యూ చెయ్యగా సౌకావిన్యాసంలో ఇండియాకు సహాయం చెయ్యడానికి స్వీడన్ సంసిద్ధంగా వున్నదని పేర్కొన్నారు.

• • •

పూనమల్లి హైరోడ్డులో మంగ కాకిఓయిల్ వద్ద బుధవారం రాత్రి ఒక గుర్రము, అది లాగుతున్న బండి ప్రమాదవశాత్తు ఒక మూతిలో పడిపోయి ఎగ్నూర్ అగ్నిమాపక దళం వారు అక్కడికి వెళ్ళి ఎంతో శ్రమపడి ఆ గుర్రాన్ని బైటకు లాగివేశారు. బ్రతికి బైటపడ్డ ఆ గుర్రం పరిస్థితి దుఃఖదాయకంగా వున్నది.

• • •

గడచిన సోమవారం మధ్యాహ్నం ప్లవర్ బజార్ పోస్టాఫీసులో 3,000 రూపాయలు, 2,000 రూపాయలు విలువచేసే రెండు ఇన్స్యూర్డ్ కవర్లను ఒకని చేతిలోనుంచి లాగివేసి పారిపోతుండగా బాబులాల్ అనే షోలాపూర్ నివాసిని కొందరు పట్టుకొని అతనిని పోలీసులకు అప్పగించారు. ఇతని సహచరుడనే అనుమానంపై ఎ. అర్. హౌస్లేన్ అనే మరొక యువకుని ఇంపీరియల్ బ్యాంకులో (వార్‌బీచ్‌రోడ్డుపద్ద) బుధవారంనాడు పోలీసులు అరెస్టు చేశారు. ఇతడు కూడా షోలాపూర్‌కు చెందినవాడట.

• • •

కొంటర్లవద్ద దొంగతనాలు జరుగుతున్న కారణంగా చెన్నపురిలోని బ్యాంకుల, పోస్టాఫీసుల కొంటర్లవద్ద పోలీసులను కావలా వుంచవలసిందిగా బుధవారంనాడు ఉత్తరువు చెయ్యబడింది.

కొత్త కోర్సులు ప్రవేశపెట్టిన సెంకడరీ స్కూల్సు

గ్రాంటులు మంజూరు చెయ్యడానికి ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, జూన్ 1—

సెకండరీ తరగతులలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టిన స్కూల్సుకు గ్రాంటులు మంజూరు చెయ్యడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభుత్వం అనుమతిపై ఈ కోర్సులు ప్రవేశపెట్టబడిన స్కూల్సుకు మాత్రమే గ్రాంటులు మంజూరు చెయ్యబడుతవి ఒక్కొక్క కోర్సును నిర్వహించడానికి ఏడాది మొత్తంపై అయిన వ్యయంలో నాలుగింట మూడు వంతులు-ఏ సందర్భంలోను 1,450 రూపాయలు మించకుండా గ్రాంటుగా యివ్వబడుతుంది. ఒక ఏడాది వెనుక జరిగిన వ్యయాలకు మరుసటి ఏడాది గ్రాంటు మంజూరు చెయ్యబడుతుంది.

కొత్త కోర్సులకు అవసరమైన సాధన సామగ్రికి అయిన వ్యయంలో నాలుగింట మూడు వంతులు గ్రాంటుగా యివ్వడానికి కూడా నిర్ణయించింది. అయితే ఏ సందర్భంలోను 5,700 రూపాయలకు మించిన మొత్తం మంజూరు చెయ్యబడదు. పరికరాలు మున్నగు సామగ్రిని కొన్న ఏడాదిలోనే ఈ గ్రాంటు యివ్వబడుతుంది

ఆంగ్లో ఇండియన్ స్కూల్ భవనాల మరమ్మతుకు, కొత్తవాటి నిర్మాణానికి గ్రాంటులు మంజూరుచేసే విషయం ఆంగ్లో ఇండియన్ స్కూల్సు పర్యవేక్షణ విభాగపు సలహాను ప్రభుత్వం పరిశీలించి ... ఆంగ్లో ఇండియన్ స్కూల్సుకు 4000 రూపాయల ... స్కూల్సుకు 35,000 రూపాయలు ... మంజూరు చెయ్యడానికి ... వున్నది.

"భారతీయ వ్యాపారస్థుల అవినీతివల్ల మన విదేశ వాణిజ్యం దెబ్బతింటున్నది"

—శ్రీ కె. సి. నియోగి హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 1—

ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖామంత్రి శ్రీ కె. సి. నియోగి నేడిక్కడ ఎగుమతుల సలహా సంఘసమావేశంలో ప్రసంగిస్తూ, విదేశ వాణిజ్యం కొనసాగిస్తున్నవారు అత్యాశకుపోయి—అవినీతికి పాల్పడి—నిర్లక్ష్యవైఖరిని అవలంబిస్తూ, దేశ శ్రేయస్సుకు భంగకరంగా వ్యవహరిస్తున్నారనీ, ఈ దురాచారాలను నిర్మూలించడానికి సలహాసంఘం తమకు తగు సూచనలను చేయాలనీ వక్కాణించారు.

ఇండియానుంచి ఎగుమతి చెయ్యబడే సరకుల నాణ్యంగురించి భారతీయ వ్యాపారస్థులు అవినీతికి పాల్పడుతున్నారని విదేశాలనుంచి ఆక్షేపణలు వస్తున్నట్లు శ్రీ నియోగి తెలియజేశారు వ్యాపారస్థులు పాల్పడుతున్న ఈ దురాచారాలవల్ల భారత జాతికి కళంకం కలిగిందని, ఇండియా విదేశ వాణిజ్యాన్ని కొనసాగించేవారు జాతిశ్రేయస్సుకు లోబడడం దేశానికి హానికరమనీ కూడ ఆయన అన్నారు.

సరకులు నాణ్యమైనవి కాకపోవడంవల్లనే కాక, దేశంలో అవసరాలు విశేషంగా కావలసి రావడంవల్లనేమి, ధరలు చాలా హెచ్చుగానున్నందువల్లనేమి ఎగుమతులను ఎక్కువ చెయ్యడం సాధ్యంకావడంలేదని ఆయన అన్నారు

తాత్కాలికంగానైనా దేశంలోని అవసరాలను కొంతవరకు తగ్గించుకొని, ఇక్కడి వినియోగమౌతున్న సరకులు విదేశాలకు ఎగుమతి చెయ్యబడేటట్టు తగు చర్యలు తీసుకోవలసిన సమయం ఆసన్నమయిందని వాణిజ్యశాఖ మంత్రి హెచ్చరించారుకూడా.

ఇటలీపై ఎగుమతి సుంకాన్ని రద్దు చెయ్యడానికి ప్రభుత్వం నిశ్చయించిందని శ్రీ నియోగి ప్రకటిస్తూ, ఇందువల్ల ధరలు విపరీతంగా పెరిగిపోకుండా అదుపులో వుంచడం అవశ్యకమయిందనీ, ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదనీ అన్నారు.

ఎగుమతుల సలహా సంఘం ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నియోగి ఇంకా ఇలా అన్నారు:

ఎగుమతులను కంట్రోల్ చెయ్యాలనిమాత్రమే కాక, ఎగుమతులను పెంపొందించాలనికూడా ప్రభుత్వం కాంక్షిస్తున్నది. అందువల్ల సాధ్యమైన సందర్భాలలో ఎగుమతి కంట్రోల్‌ను తొలగించడానికి, లైసెన్సు పద్ధతి మరికొంతకాలం అవసరమైన సందర్భాలలో సడలింపులు లేని విధానాన్ని అనుసరించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

"మన విదేశ వాణిజ్యానికి ఆర్థికంగా బలమైన పునాదులు వెయ్యాలంటే మనం చాలా కృషి చెయ్యవలసివుంటుంది. ఎన్నో త్యాగాలు చెయ్యాలికూడా, రానున్న కొలది సంవత్సరాలలోను ఎగుమతులను హెచ్చించవలసిన అవసరం చాలా వున్నది.

"మారకపు సౌలభ్యమున్న ప్రాంతాలనుంచి ఎగుమతులను మారకపు సౌలభ్యంలేని ప్రాంతాలకు మళ్ళించబడుతున్నవని ఆక్షేపణలు వినవస్తున్నవి కాని, ఇలా అంటున్నవారు ప్రభుత్వ విధానాన్ని సరిగా అవగాహన చేసికోలేదన్న మాట, ముడి జనుము, ముడిపత్తి,కొల్లి మున్నగు వాటిని మాత్రమే మారకపు సౌలభ్యంలేనిప్రాంతాలకు పంపిస్తున్నాము.

విదేశాలకు మనం చెల్లించవలసివున్న మొత్తాలను, మనకు విదేశాలు చెల్లించవలసివున్న మొత్తాలను కొద్ది నెలలలో ప్రజలు శ్రద్ధగా పరిశీలిస్తున్నారు. ఈ సమస్య తీవ్రత ఎట్టిదో గుర్తించబడుతున్నది. కాని, దీనికి గల కారణాలను మాత్రం ఎవ్వరు పరిగ్గా అర్థం చేసుకొనడంలేదు ఎగుమతుల, దిగుమతుల విధానాన్ని అవలంబించడంలో ప్రభుత్వం పొరబాట్లు చేసినందువల్లనే ఈ సమస్య వుత్పన్నమయిందని కొందరి అభిప్రాయం ఇండియాను నేడు యెదుర్కొంటున్న సమస్యలకు చాలావరకు దేశవిభజనమె కారణమనే విషయాన్ని మనం విస్మరించకూడదు.

పాకిస్థాన్‌తో చేసుకొన్న యథాతథ ఒడంబడిక రద్దు అయిన పిమ్మట, 1948-49 లో కాని విదేశ వాణిజ్యంలో దేశ విభజన పర్యవసానాలు మనకు కానరాలేదు దేశవిభజనమూలంగా, ముడిజనుము ముడిపత్తి, తప్పు మున్నగు వాటిని ఎగుమతి చెయ్యడానికి ఇండియాకు వీలులేకపోవడమే కాక, వీటిని ఇండియాయే దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి యేర్పడింది. ఇందువల్ల ఇండియాకు చాలానష్టం కలిగింది సంఖ్యా వివరాలను పరిశీలించి చూస్తే, మన ఎగుమతులలో మొత్తం కాని వచ్చే తిగుమలకు ఆదాయంకి చెంద నట్టుగా లేదనే అనిపిస్తుంది అయితే, 1938 వ సంవత్సరంలో జరిగిన ఎగుమతులలో నూటికి 65 వంతులు మాత్రమే యుద్ధానంతరం జరుగుతున్నవి. ఇది కొంతవరకు ఆశాభంగమె కలిగిస్తున్నది ఈతగ్గుదలకు కారణం ఏమిటి దీనిని మనం ఎలా నివారించాలి అన్న విషయాన్ని ఆలోచించుకోవాలి

మన అవసరాలు

మనదేశంలో స్వల్పాదాయములు వస్తున్నవారి కొనుగోలుశక్తి కొంతవరకు హెచ్చినందువల్ల, మన అవసరాలు హెచ్చడం,అందువల్ల ఎగుమతులను పెంపొందించడానికి వీలులేకపోవడంజరుగుతున్నది. టీ, కాఫీ నూనె విత్తులు మున్నగువాని విషయంలో ఇలాగే జరిగింది ఇంతే.

"స్వల్పాదాయాలు వచ్చేవారి జీవనప్రమాణం వృద్ధిపొందడం అభిలషణీయమే. కాని, అది సవ్యమైన రీతిని జరగవలసివున్నది. మన ఎగుమతులకు భంగకరంగా పరిణమించేటట్లయితే మాత్రం దినదిన పోనుపోను వారి జీవనప్రమాణం హెచ్చడానికి బదులు తగ్గిపోడం జరుగుతుంది. అందువల్ల తాత్కాలికంగానైనా దేశంలోని అవసరాలను కొంతవరకు కట్టిపెట్టుకొని, విదేశాలకు ఎగుమతులను హెచ్చించడానికి ప్రయత్నించాలి.

"ఇక, మనం గుర్తించవలసిన మరొక ముఖ్య విషయం కూడా వున్నది. ఇండియా నుంచి ఎగుమతి చెయ్యబడుతున్న సరకులు నాణ్యంగా వుండడంలేదని అమెరికానుంచి ఆక్షేపణలు వస్తున్నవి. ముందు పంపించిన నమూనాలప్రకారం సరకులను పంపించకపోవడం, కల్తీ సరకులను పంపించడం మున్నగు దురాచారాలకు మన వర్తకులు పాల్పడుతున్నారు. ఈ విషయమై విదేశాలనుంచి మన ట్రేడ్ కమిషనర్‌లు, పెక్కుమంది వ్యాపారస్థులు ఆక్షేపణలు తెలియజేస్తున్నారు.

"మన వ్యాపారస్థులు ఇటి అవినీతికి పాల్పడిన గాథను గురించి ఇరాన్‌నుంచి ఇప్పుడే వర్తమానం చేరింది. ఈ కారణాన ఇరాన్‌లో ఇండియా సాగిస్తున్న మా బట్టల వ్యాపారం మంతా పోయిందనే చెప్పవలసి వుంటుంది. ఇరాన్‌లో ఇండియన్ వాణిజ్య ప్రతినిధి తెల్పిన విషయాలనుబట్టి భారతీయ వ్యాపారస్థులు ఎలా అత్యాశకు పోయిఅవినీతికి, పాల్పడి, నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ దేశశ్రేయస్సుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారో తెల్లమవుతుంది.

"ఒక్క ఇరాన్‌నుంచి మాత్రమేకాదు ఇలా ఆక్షేపణలు వచ్చింది. కొన్ని కొన్ని దేశాలలో మన వ్యాపారస్థులు సాగిస్తున్న ఈ దురాచారాలవల్ల భారత ప్రతిష్ఠకు కళంకంకూడా కలిగింది ఇండియా విదేశ వాణిజ్యాన్ని కొనసాగిస్తున్న వారిని జాదరివృత్తి అవహించడం దేశానికి హానికరం.

"ఈ దురాచారాలకు స్వస్తిచెప్పిటాలి ఇది ఎలా సాధ్యమౌతుందో తెలియజెయ్య వలసిందని మీ సలహా కోరుతున్నాను. ప్రభుత్వం వాణిజ్యంలో జోక్యం చేసుకోకూడదనీ, కంట్రోల్సు రద్దుకోవాలనీ వ్యాపారస్థులు వాదిస్తూ వుంటారు. కాని, ఇప్పుడు దీనిమాట ఏమిటి: త్వరగా లాభాలు పొందాలని చూసేవారు దేశం పేదవడకపోకుండా జాగ్రత వహించాలి

ఇండియా ఎగుమతి వ్యాపారం తగ్గిపోవడానికి కొంత కారణం ఇండియాలో ధరలు మండిపోతూ వుండడమే. ఇండియాకు విదేశమారక సౌలభ్యంగల దేశాలలో నూటికి 12వంతులు సమకూర్చిపెట్టిన గోనెసరకు ఎగుమతి నానాటికి మరింత వ్యయదాయకమౌతున్నట్లు కనపడుతున్నది గోనెసంచులు చౌకగా ఉంటాయనే వుద్దేశంతో వాటిని ఎక్కువగా వాడుతూవుండేవారు కాని ఇండియాలో విటి ధరలు విపరీతంగా మండిపోవడంతో అమెరికాలో వీటికి బదులుగా కాగితం గుడ్డ సంచుల వాడకం ఉత్పత్తి ఎక్కువవుతున్నది. యుద్ధానికి పూర్వం 291000 టన్నుల గోనె సంచులను అమెరికా ఖరీదు చేస్తే 1948 లో 2,2?,000 టన్నులు మాత్రమే కొన్నది. ప్రపంచపు మార్కెట్లలో ముఖ్యంగా అమెరికాలో ధరలు తగ్గాయంటే ప్రస్తుత హెచ్చు ధరలో కొనుగోలు దారులు ఈ కొత్త సరుకును కూడా కొనడానికి ఇష్టపడరన్నమాట.

అసలా వీటిధరలు ఇలా హెచ్చడానికి కారణం ముడినార ధర పెరగడమే కావచ్చు అందువల్ల ఆర్థికంగా తమ శ్రేయస్సును ఆశించి అయినా ఇండియా, పాకిస్థాన్‌లు పరస్పర సహకారంతో వర్తించినవాడే ఈ సమస్య పరిష్కరింప బడగలదు.

ఇండియానుంచి ఎక్కువగా ఎగుమతి అయ్యే వాటిలో తేయాకు ఒకటి. ఇదికూడా నానాటికి వ్యయదాయక మవుతున్నది నాణ్యం తగ్గిపోవడంతో మారకసౌలభ్యం లేని దేశాలలో దీనికి గిరాకి తగ్గిపోతున్నది.

ఇటీవల ఇండియా పార్లమెంటు ఆమోదించిన ఇండియన్ టీబోర్డును స్థాపించి, ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చెయ్యవలసిన పూచీ దీనికి అప్పగించబడుతుంది. ఈ సందర్భంలో ఈ పరిశ్రమకు కావలసిన సర్వసహాయము చేయబడుతుంది.

ఇదివరలో నూటికి 99 వంతులు పుండే నూలు, బట్టల ఎగుమతి వ్యాపారం ఇప్పుడు అంతగా ఏమీ సంతృప్తికరంగా లేదు. ఇండియాలో కొరతంత సరుకు ఏలవవడిపోతోందని బట్టల యజమానులు ఒకవంక ఫిర్యాదు చేస్తున్నా, కొద్దిమంది మాత్రమే వ్యల్పలానికి ఎగుమతి చేయడానికి అంగీకరించారు. అసలా మిగత వారందరూ నాణ్యంగా లేదు రెండు సంవత్సరాలక్రిందట తమకు ఎంత లాభం వచ్చిందో ఇప్పుడూ అంతే వస్తుందని ఆశపడుతూ వుండవచ్చు.

బట్టలమీద ఎగుమతిపన్నును రద్దుచెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ధరవరలని, లాభాలను అదుపుచెయ్యడానికై ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది. ఈ పన్నువల్లనె ఎగుమతులు తగ్గాయని వర్తకులు చేసేవాదం సత్యదూరమైంది. అలాగే నూనెలు, నూనెవిత్తనాల సంగతికూడా.

ఇండియా ఎగుమతి వ్యాపారం ఇతోధికంగా అభివృద్ధి చెందాలంటే పర్తకుల దృక్పథంలో సమూలమైన మార్పు రావాలి. ప్రభుత్వానికి సంబంధించినంతవరకు కేవలం ఎగుమతులను కంట్రోలు చెయ్యడమేకాక ఎగుమతులను అభివృద్ధిచెయ్యడంకూడా ప్రభుత్వవిధానాలలోముఖ్యాంశమే. అనేక వస్తువులను స్వేచ్ఛగా ఎగుమతిచెయ్యడానికి అంగీకరించడమే కాదు, వాణిజ్యాన్ని స్వేచ్ఛగా ఎగుమతి చెయ్యడానికికూడా ప్రభుత్వం అవకాశాలు కల్పించింది. ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం ఇంతకన్న చెయగలిగింది ఏమీ లేదు

కొన్ని వస్తువులను స్వేచ్ఛగా ఎగుమతి చేయనివ్వడంవల్ల ప్రభావంవాలకు కొంత ఏర్పడే పరిస్థితి ప్రభుత్వం రాసివ్వదు. అలాగే దేశావాలకు జరపడానికి వీలుగావున్న గోగునార, గోనెసరకు, మెంతిసీసు, జనుము వగైరా వస్తువుల ఎగుమతి దిగుమతులపైగల కంట్రోల్సును రద్దు చేయజాలదు. అలాగే మారక సౌలభ్యంలేని దేశాలకు ఎగుమతిచేసే వస్తువుల సంగతికూడా.

ఎగుమతి వ్యాపారాన్ని అభివృద్ధి చెయ్యడంకోసం అవకాశం వున్నచోటల్లా కంట్రోలు రద్దు చెయడం, కంట్రోల్సు వున్నచోట ఉదారంగా వుండడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించుకొన్నది.

రాష్ట్రాల పారిశ్రామిక డైరెక్టరులు సూచించే ఎంపోరియము వస్తువులలో ఇతర దేశాలకు దిగుమతి చేయదగినవాటిని నిర్ణయించడం కోసం ప్రభుత్వం ఆర్థిక, వాణిజ్యశాఖల మంత్రులతో, వాణిజ్య ప్రతినిధులతో ఒక ఉపసంఘాన్ని నియమించ దలచుకున్నది. వీటినిగురించి విదేశాలలో ప్రచారం చెయ్యడానికి న్యూయార్కు, జూరిచ్, సిడ్నీలలో షోరూమ్‌లు ఏర్పాటు చేయబడగలవు.

ఎగుమతి దారులకు తోడ్పడడంకోసం విదేశాలలో వాణిజ్యసంస్థలకు ప్రాధాన్యం ఇవ్వబడింది. ఇందుకోసమె బెర్లిన్ రోమ్ ప్రాన్, బెర్ని, రియోడి జనీరో, కరాచీ, రంగూన్, బాంగ్‌కాక్,కాన్‌ప్రాన్సిస్కోలో వాణిజ్యకార్యాలయాలు స్థాపింపబడినవి. ఇండియాలో ఏమేమి దొరకుతాయో వివరిస్తూ కరపత్రాలు ప్రచురించబడినవి. ఈ సంస్థలు, ఎగుమతి దారులకు సర్వసహాయాలు చేయగలవు.

మారక సౌలభ్యంలేని దేశాలకు ఎగుమతులకు సంబంధించినంతవరకు, ఎగుమతి సలహా సంఘం గత సమావేశంలో వాటి ఎగుమతులను ఎక్కువ చెయ్యవలసిన అవసరాన్ని గురించి నొక్కి వక్కాణించబడింది. ఇందుకోసం ఈ సమావేశంలో ఒక ఉపసంఘం నియమించబడిందికూడా. ఈ ఉపసంఘం తన నివేదికలో సిఫారసు చేయబడ్డ అనేక అంశాలు అప్పుడే చాలవరకు అమలు జరుపబడుతున్నాయి.

ఏదేశాని కాదేశం మారక సౌలభ్యంకల దేశాలలో సరకులను ఖరీదు చేసుకొని మారక సౌలభ్యం లేనిచోట అమ్మ బూనుకోవడంకంటె పరస్పర శ్రేయస్సుకోసం ఒడంబడికలు కుదుర్చుకోవడమే మంచిదని మా అభిప్రాయం. అందువల్లనే ఇండియా ప్రభుత్వం ఆయాదేశాలతో వాణిజ్య ఒడంబడికలు కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నది.

యుగోస్లావియా, చెకోస్లావకియా, స్విట్జర్లాండ్, హంగరీ, ఫిన్లండ్, ఈజిప్టు, పోలెండులతో ఒడంబడికలు కుదుర్చుకోగలిగింది. ఇక ఇండియాకు సాధ్యమైనంతవరకు లాభదాయకంగానే, వున్నాయని చెప్పవచ్చు.

ఇంక ఇండియా ప్రభుత్వం ఎగుమతి విధానానికి, ఇండియా నౌకాసంస్థలకు ఎక్కువగా అవినాభావ సంబంధంకలదు. ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో ఎగుమతిదారులు, దిగుమతిదారులుకూడా సాధ్యమైనంతవరకు భారతీయ నౌకలను ఉపయోగించడమే శ్రేయస్కరం అంతె ఇతర దేశం నౌకలపట్ల విధకణ చూపాలనడం మా అభిమతం కాదు.

ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య వాణిజ్యానికి సంబంధించినంతవరకు ఉభయ ఎవరూ కూడా దేశవిభజనను విస్మరించడమే మంచిదని నా అభిప్రాయం. పాకిస్థాన్‌కు సంబంధించినంతవరకు ఇండియా ఎగుమతి విధానం విశేష ఉదారంగా సడలించబడింది ఇతరత్రా లైసెన్సు, కంట్రోలు, ఎగుమతి పన్ను తప్పకుండా వుండేఅన్నివస్తువులు పాకిస్థాన్‌కు స్వేచ్ఛగా ఎగుమతి చెయ్యడానికి అవకాశం కల్పించబడింది. ఉభయ దేశాలలో పరిస్థితులు చక్కబడడంతో కంట్రోలు నియమావళి పూర్తిగా రద్దుకాగలదనే నేను ఆశిస్తున్నాను.

ప్రస్తుతంలో ఎగుమతి కంట్రోలు సిబ్బంది తగు సామర్థ్యంతోనే పనిచేస్తున్నది. అందువల్ల ఆశాభంగం పొందినవారు చెప్పే ఫిర్యాదులను పాటించి నేను మోనపోదలచుకోలేదు.

స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతాలు

ఎగుమతి వ్యాపార సలహాసంఘం చర్చ

న్యూఢిల్లీ, జూన్ 1—

ఇండియాలోని కొన్ని రేవు ప్రాంతాలలో స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతాలు నెలకొల్పే విషయాన్ని నేడు ఎగుమతి సలహాసంఘం చర్చించింది

ఈ సమస్యను సమగ్రంగా, సావధానంగా పరిశీలించడానికిగాను వివిధ వాణిజ్య సంఘాలకు పంపడానికి నిర్ణయించబడింది.

నాణ్యమైన సరుకు మాత్రమే ఇండియా నుంచి ఎగుమతి అయ్యేవిధంగా కంట్రోలు పెట్టడానికి తగు మార్గాలను గురించి ఈసమావేశంలో చర్చజరిగింది.

ఎగుమతి వస్తువుల ధరల విషయం కూడా చర్చించబడింది.

ఈ సమావేశంలో చర్చకువచ్చిన విషయాలను కొన్ని వస్తువులపై ఎగుమతి విశేషాలనుసడలించే సమస్యనుకూడా సావధానంగా పరిశీలించగలనని ప్రభుత్వం హామీనిచ్చినట్లు తెలుస్తున్నది.

నూలు వస్త్రాలపై ఎగుమతి సుంకాల తొలగించబడినది కనుక, నూలు వస్త్రాల ఎగుమతి చాలా వృద్ధిపొందగల అవకాశాన్ని గురించికూడా చర్చ జరిగింది. వివిధదేశాలతోను ఇండియా చేసుకున్న ఎగుమతి, దిగుమతి ఒడంబడికల పాతాలుకూడా సమీక్ష చేయబడినవి.

ఇండియా విదేశ వాణిజ్యసమస్యలను గురించి ఇండియా చెల్లించవలసిన డబ్బును గురించి చర్చించడానికై జూన్ 3 వ తేదీన ఎగుమతి, దిగుమతి వ్యాపారాల సలహా సంఘం సమావేశమౌతుంది.

గాంధీజీ హత్యకు జరిగిన కుట్ర

మంత్రి శ్రీ మొరార్జీకి ఏమీ తెలియదని గోడ్సే వాదం

సిమ్లా, జూన్ 1—

గాంధీజీహత్యాభియోగం అప్పీలులో నథూరాం వినాయక్ గోడ్సే నేడు తూర్పు పంజాబు హైకోర్టులో ప్రాసిక్యూటర్ వాదానికి సమాధానం చెబుతూ,డాక్టర్ జైన్.బొంబాయిమంత్రి శ్రీ మొరార్జీ చెప్పిన సాక్ష్యమ్నిబట్టి చూడగా, గాంధీజీహత్య జరగకపూర్వం వారికి అసలు ఏ విధమైన సమాచారం తెలియదని అర్థం అవుతున్నదని అన్నాడు.

జనవరి 21 వ తేదీనే కుట్రను గురించి శ్రీ దేశాయికి, డాక్టర్ జైన్‌ద్వారా తెలిసివుంటే, దాన్నిబట్టి మదన్‌లాల్‌ను తగు ప్రశ్నలు అడిగివుండే. వాడివికాగా ఫిబ్రవరి నాల్గవ తేదీవరకు పోలీసులు అసలు మదన్‌లాల్‌ను ప్రశ్నలు అడగలేదని రికార్డులో వున్నదని చెప్పారు. కుట్ర విషయంతెలిసి వస్తుడు, కనీసం ఇద్దరు ముగ్గురు నిబంధులను పూనా, అహ్మదనగర్, ఢిల్లీలలో నియమించడమైనా జరిగేవని అంటూ, జనవరి 21 వ తేదీకి కుట్రనుగురించి శ్రీ మొరార్జీకి ఏ విషయం తెలియదని బుజువు చేయడానికే ఈ విషయాన్ని తాను చెబుతున్నానని అన్నాడు.

గోపాల్ గోడ్సే కస్టడీలో వున్నాడని మిసర్ అమ్బేకర్ చెప్పిన సాక్ష్యాన్ని నమ్మడానికి వీలులేదని, కంకర్‌కు బదులు గోపాలను టాక్సీ డ్రైవరు గుర్తుపట్టడం జరిగిందని, అతని సాక్ష్యంకూడా నమ్మడానికి వీలులేదని అన్నాడు.

కుట్రలో కొంతకాలం భాగస్వామిగా వున్న వ్యక్తి సాక్ష్యాన్ని కొర్టువారు అంగీకరించకూడదని, కనుక దాదా మహరాజ్ సాక్ష్యం నమ్మతగినది కాదని చెప్పాడు. దీక్షిత్ మహరాజ్ చెప్పిన సాక్ష్యాన్ని ధృవపరచడానికి ఆయన నౌకరు అంగ్రిని కోర్టుకు పిలిపించక పోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించాడు.

హిందూమహాసభ సభ్యులందరినీ అరెస్టు చేసిన సందర్భంగా దీక్షిత్ మహరాజ్ సాక్ష్యం రికార్డుచేశారని అయితే తమ అభిప్రాయాలను అంగీకరించే దీక్షిత్ మహరాజ్‌ను పోలీసులు ఏమీ చేయకుండా వుండటం ఆశ్చర్యంగా వున్నదని అన్నాడు. కనకదీక్షిత్ మహరాజ్, దాదా మహరాజ్ సాక్ష్యం సరిగా నిర్ణయించడానికి వీలులేదని తెలియ జేశాడు.

గోడ్సేవాదన పూర్తికాకముందే కోర్టు సమావేశం మరు నాటికి వాయిదా పడింది.

"రాష్ట్రకాంగ్రెస్ కమిటీ శాసనసభ కాదు"

విశ్వాస రాహిత్య తీర్మానంపై శ్రీ హీరాలాల్ శాస్త్రి ప్రకటన

జైపూర్, జూన్ 1—

తనపట్ల, రాజస్థాన్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ గోకుల్ భాయీ భట్ వల్ల రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు అవిశ్వాసం ప్రకటిస్తూ, చేసిన ప్రతిపాదనలవల్ల కాంగ్రెస్‌కూ, ప్రభుత్వానికి మధ్య అఘాతం ఏర్పడడంతప్ప మరేమీ జరగదని రాజస్థాన్ ప్రధాని పండిట్ హీరాలాల్ శాస్త్రి నేడొక ప్రకటనచేశారు.

రాష్ట్రకాంగ్రెస్ తనపై చేసిన విశ్వాసరాహిత్య ప్రతిపాదన న్యాయాన్యాయాలను గురించి శ్రీ శాస్త్రి క్రిందివిధంగా అన్నారు.

"కాంగ్రెస్ ఆధ్వర్యంక్రిందనెలకొన్న మంత్రివర్గాలు ఆ సంస్థ నియమాలకూ, విధానాలకూ కట్టుబడి ప్రవర్తించవలసి వుంటుంది గనుక మంత్రులందరు కాంగ్రెస్ క్రమశిక్షణకు తలఒగ్గవలసిందే. కాని, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ శాసనసభ కాదు. గనుక మంత్రులు తమ పరిమితులేమిటో గ్రహించుకోవచ్చు"

మంత్రులను ఎన్నుకొనడంలో కలిగిన అభిప్రాయభేదాలవల్లనే శాస్త్రిపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదింపబడిందని తెలుస్తున్నది.

ఈనెల 11 వ తేదీన రాజస్థాన్ కాంగ్రెస్ కమిటీ అసాధారణ సమావేశం జరగగలదు. ఆ విశ్వాస రాహిత్య తీర్మానంపై అధ్యక్షుడు శ్రీ శ్రీ గోకుల్ భాయీభట్ ప్రకటన చేశారట. కొంతకాలంక్రితం శ్రీ భట్ ఇచ్చిన రాజీనామాపై కూడా చర్చలు జరగగలవు.

బరోడా విలీనీకరణ కార్యకలాపంలో శీఘ్రగతి

బరోడా, మే 31—

బరోడా విలీనీకరణ కార్యకలాపం మహావేగంగా జరిగిపోతున్నదని, ఆగస్టు 1 వ తేదీ నాటికి విలీనీకరణ పూర్తికాగలదని బరోడా స్పెషల్ కమిషనర్ శ్రీ ఏ. టి. దిహేజియా అన్నాడు.

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 2—

	అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర		76 8.0
హిల్లా బంగారం		120 0.0
మూపా బంగారం		118 8.0
వెండి వందతులాలు		189 0.0
వెండి తులం		1-15 0

వేరుశెనగ గింజలు

(681 వీసెలు) మెసిన్ సరకు		
బజారు ధర	172-0.0	172 0.0
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటి)	356.0.0	357. 0.0

ఆముదం

500 పౌన్లు) బాదుల	330.0.0	330. 0.0

కొబ్బరి యానె

37 పౌన్లు) గల డబ్బి 1 కి		31. 0.0

పంచదార

తయ్యారు (2 అందరు)		94. 0.0

న్యూయార్కు ప్రత్తి [జులై]

న్యూయార్కు, జూన్ 1—

నేటి ఓపెనింగు	32 16
నేటి ముగింపు	32 34

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ సప్తమి శుక్రవారం జూన్ 3-వ తేదీ

సప్తమి రాత్రి 9.52 గంటలవరకు
మఖ నక్షత్రం రాత్రి 8.54 గంటలవరకు
వర్జ్యం: పగలు 9-24 నుంచి 1.56 గంటలవరకు
తెల్లవారు 4.33

రేడియో

(శనివారం, జూన్ 4)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గీతావళి: శ్రీ రామరత్నం, శ్రీ మనోరమ; 7-30 పిల్లల: పుల్లెల పేరిసోమయాజులు; 8-15 ఏదేలు: పుల్లెల పేరిసోమయాజులు;

సాయంత్రం 5.30 బొమ్మరిల్లు; 6.10 స్థానిక ప్రకటనలు-వాతావరణము; 6-20 గీతావళి: శ్రీ. రామరత్నం, శ్రీ. మనోరమ; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 ఉభయకుశలోపరి; 9.30 రికార్డులు; 10.0 ముగింపు.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7-30 పాట: ఎన్. శకుంతలాదేవి; 8-15 సినిమా రికార్డులు.

211.3, 41-32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 సినిమా రికార్డులు; 6.10 స్థానిక వార్తలు; 6.15 వాతావరణము, వాణిజ్య వార్తలు; 6.20 పాట: కమల, విమల; 7 గంటలకు పాట: ఎమ్. ఎ మురుగదాసన్; 7.30 గీతావళి; 7.45 పాట: పి. ఎన్. వేదావలం.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 తురియూర్ రాజగోపాలశర్మ రికార్డులు; 8.30 "బాలానందం"

31.28 మీటర్లలో మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి; 1.50 తెలుగులో వార్తలు; 2.0 ఏదేలు: నిలయవిద్వాంసులు.

60.98 మీటర్లలో సాయంత్రం 5.30 పీటి: వెల్లూరు ఎస్. డి. విశ్వనాథన్; 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 9.30 రికార్డులు; 9.40 పాట: కమలా చంద్రబాబు; 10.0 రికార్డులు; 10.30 ముగింపు

శ్రీ గుడిసేవ సుబ్బయ్య అస్తమయం

బందరు, మే 31—

బందరు పుర ప్రముఖులు, బ్రహ్మసమాజ ఆరాధకులు అయిన శ్రీ గుడిసేవ సుబ్బయ్యగారు పదిరోజులనుంచి టైఫాయిడ్ జ్వరంతో బాధపడి నిన్నరాత్రి స్వర్గస్థులైనారు. బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నం నాయుడుగారికి చిన్నతనంనుంచి అనుయాయులై, వేశ్యా నిర్మూలనోద్యమాది సంఘ సంస్కరణ కార్యకలాపాలలో పాల్గొంటూ, పతితజనోద్ధరణలోనే జీవితం సాగించిన సేవాపరుడు శ్రీ సుబ్బయ్యగారు నేటి పుదయామే అంత్యక్రియలు జరిగాయి మిత్రులు, ప్రముఖులు రుద్రభూమివరకు అనుగమించి ఆయన ఆత్మశాంతికై ప్రార్థనలు సల్పారు

రాకడ · పోకడ

మద్రాసు, జూన్ 1—

మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్ బెంగుళూరునుంచి నేటి ఉదయం చెన్నపురి తిరిగి వచ్చారు.

పాకిస్థాన్‌లో ఇండియన్ హైకమిషనర్ మిస్టర్ ఎల్. ఆర్. ఎస్. సింగ్ కరాచీ నుంచి విమానంలో నేటి ఉదయం మద్రాసు వచ్చారు.

మద్రాసు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఏ లక్ష్మణస్వామి మొదలియార్ నేడు బొంబాయికి బయలుదేరి వెళ్ళారు.

వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ వి. ఎమ్. లక్ష్మిపతి కోయంబత్తూరుకు ఎయనపై వెళ్ళారు.

ఉచితము



మా 555 నెం. లాక్ హెయిర్ ఆయిల్ ఉపయోగించిన ఏలాటి కురులైనా నల్లగా మారిపోతుంది. ఈ తైలం రాలుడు మున్నగు రోగాలను పారద్రోలి కురులను దీర్ఘంగాను, సుందరంగాను, కుటిలంగాను చేస్తవి. ఒక సీసా ధర రు. 2-4-0. 3 సీసాలు (పూర్తి కోర్సు) రు 5-15-0.

ఈ తైలాన్ని ప్రచారం నిమిత్తం మేము అందమైన ఒక ఫ్యాన్సీ మూగ రిస్టువాచి, ఒక న్యూ గోల్డ్ వుంగరాన్ని ఒక సీసా తైలం కొనేవారికి, మూడు సీసాలు కొనేవారికి నాలుగు మూగ రిస్టువాచీలు, నాలుగు న్యూ గోల్డు ఉంగరాలు ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించుకున్నాము. ఈ తైలం మీకు పసందు కాకపోతే ధర వాపసు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

AMERICAN TRADING AGENCY
P.B. 75 (A.P) AMRITSAR

గవర్నమెంట్ కాలేజి – కడప
సైన్సు సబ్జక్ట్సు ప్రారంభం

1949 జూన్‌లో కాలేజి తెరవబడినప్పటినుంచి ఇంటర్మీడియట్ కోర్సు మూడవగ్రూపులో మాథమాటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీలతో పస్‌గ్రూపు కూడా ప్రారంభించబడగలదని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కడప, 15-5-49 — యం. యం. గని, ప్రిన్సిపాల్.

ఏజెంట్లు కావలెను

మావద్ద లభ్యమగు ఫ్యాన్సీ సిల్కుచీరలు, షర్టింగ్ గుడ్డలు, సూటింగ్ గుడ్డలు అమ్మడానికి ఏజెంట్లు కావలెను. నెలకు దాదాపు రు 300/-లు ఆదాయం వుంటుంది. ఉదారమైన షరతులు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి.

INDIAN TRADERS,
TANDA (FAIZABAD) U P.

నాయకుల ఫోటోలు

మహాత్మాగాంధి, నెహ్రూ, సుభాష్, పటేల్, రాజాజీ, పట్టాభి, ప్రకాశం, రంగా, బుద్ధుడు, కస్తూరిబామాత, సరోజినీదేవి, రామకృష్ణ పరమహంస, వివేకానంద, టాగూరు, భారతి, లక్ష్మి, సరస్వతి, శివ, ఏసుక్రీస్తు మొదలైన లైవు సైజు ఇస్తులు 20"×14" సైజు అస్తపేపరుపైని గోల్డుచేక్ గ్రాంథంతో, ఏదైనా 3 కాపీలు రు. 5/- 25 కాపీలు రు 13/- మా ఫోటోలన్నియు ఒకేమాదిరి, ఒకేరకము, ఒకే సైజులో ఉండును కాబట్టి ఇండ్లయందు, షాపులయందు, ఆఫీసులలోను అలంకరించిన చాలా అందముగా కనబడును. ఇండియాలో నాయకులపైవు సైజు ఇస్తులు ప్రచురణకు యిదే ప్రథమం. గోల్డెన్ పిక్చర్ కంపెనీ, 127, సింగన్నచెట్టి వీధి, చింతాద్రిపేట, మద్రాసు.

కావలెను

(1) బరాంగ్ (ఒరిస్సా) లో ఫ్యాక్టరీ భవనాలను, కార్మికుల వసతి గృహాలను నిర్మించడానికి అనుభవశాలియైన ఓవర్‌సీయర్ కావలెను. రిటైర్ అయినవారికి లేక పది సంవత్సరాల అనుభవంకలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును. అర్హతలనుబట్టి జీతం ఇవ్వబడుతుంది.

(2) పెద్ద మెకానికల్ కర్మాగారంలో కనీసం 10 సంవత్సరాల అనుభవం వున్న ఒక మెకానికల్ ఫోర్మన్ కావలెను.

(3) టర్నింగ్ వర్క్సులో 10 సంవత్సరాలు అనుభవం కల ఇద్దరు టర్నరులు, 10 సంవత్సరాలు కాని అంతకు మించిన అనుభవం కల ఇద్దరు ఫిట్టర్లు కావలెను. వీరందరూ బరాంగ్ (ఒరిస్సా) లో కల మా ఫ్యాక్టరీలో పని చేయవలసి వున్నది.

మీ అర్హతలు, వయస్సు, కావలసిన నెలసరి జీతము ఇతర యోగ్యతా పత్రములతో "శ్రీ దుర్గా ట్రేడింగ్ కంపెనీ, 114 మింట్ స్ట్రీట్, మద్రాసు. అనే చిరునామాకు వెంటనే దరఖాస్తు పెట్టండి.



గొంతు నొప్పి
జలుబు
ఇన్‌ఫ్లుయెంజా
నివారణకు
మీకు కావలసింది
బాధోపశమనం
కలిగించే క్రిమివిధ్వంసకసాధనం పెప్సు

రుచ్యమైన ఒక పెప్సు బిళ్ళను చప్పరించి, అది ఎంత త్వరలో దాని సారం బాధోపశమనం కలిగిస్తుందో పరిశీలించండి పెప్సు మిక్కిలి శక్తివంతమైనవి. క్రిమి సంహారకమయిన దీని ఆవిరి శ్వాసతోపాటు గొంతుకరొమ్ము, శ్వాసకోశంలో ప్రవేశించి, క్రిములను సంహరించి, బాధోపశమనం కలిగిస్తుంది. గొంతువాపు, మంట, వుబ్బసం మున్నగువాటిని నివారించి సులభంగా శ్వాస రానిస్తుంది



PEPS
పెప్సు అంటె పెక్టోరల్ అండ్ చెస్ట్ టేబ్లెట్సు

ఈ సంగీతమయ అద్భుతమైన సమస్య ప్రతిపాద్యమైన చిత్రం
ఆలిండియా పిక్చర్స్‌వారి సాంఘిక చిత్రం

"పగ్గి"
నటీనటులు:
కామినీ కౌశల్ - వస్తీ - శశికళ - దీక్షిత్ అండ్ గోప్
3-6-1949 నుంచి 4 వ వారం
ప్రభాత్—బెంగుళూరు
11-6-1949 నుంచి ప్రారంభం
ప్రభాత్—మద్రాస్
తదితర ముఖ్య కేంద్రాలలో త్వరలోనే విడుదల
డిస్ట్రిబ్యూటర్స్:—ఫేమస్ పిక్చర్స్, కెంపేగౌడారోడ్, బెంగుళూరు(సిటీ)
Grams: "Famous Film"

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 130
6 పేజీలు :: వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
4-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

81068105

బ్రిటన్ ముందు జాగ్రత్త

లండన్, జూన్ 2—

యాటంబాంబు మున్నగు ఆధునిక మారణ యుద్ధసాధనాలవల్ల దుష్ఫలితాలు సంభవించినప్పుడు సహాయపడడానికై బ్రిటిష్ ప్రభుత్వం జాతీయ పౌరరక్షణదళాన్ని నిర్మించనున్నది. ఈ దళంలోనివారికి శిక్షణ యివ్వడం మున్నగు వివరాలతో పార్లమెంటుకు ఒక నియమావళి సమర్పించబడింది.

చైనా అంతర్యుద్ధం:

టిసింగ్ టావో పతనం

ఉత్తరచైనాలో ప్రభుత్వ సైన్యాల తుదిస్థావరం

షాంగ్‌హై, జూన్ 3—

ఉత్తరచైనాలోని షాంటుంగ్ రాష్ట్రపు ముఖ్య రేవుపట్టణం టిసింగ్ టావోను కమ్యూనిస్టులు వశపరుచుకొన్నారని ఇక్కడి విశ్వసనీయ వర్గాలవారు తెలుపుతున్నారు.

ఉత్తరచైనాలో చైనీస్ ప్రభుత్వ సైన్యాలకు మిగిలిన తుదిస్థావరం ఇది. ఇటీవల కొంతకాలం వరకు అమెరికన్ పశ్చిమ పసిఫిక్ నౌకాదళ స్థావరంగాకూడా వున్న రేవు పట్టణం.

షాంగ్‌హై రేవుకు విదేశ నౌకలు

షాంగ్‌హై, జూన్ 3—

కమ్యూనిస్టులు షాంగ్‌హైను ఆక్రమించుకొన్నపిదప తొలిసారిగా డచ్ నౌక టిజిబిదక్ రేపు హాంగ్‌కాంగ్‌నుంచి షాంగ్‌హై రేవుకు రాగలదని వచ్చేవారంలో నాలుగు బ్రిటిష్ నౌకలు రాగలవని తెలుస్తున్నది.

(తొలివార్తలు 3 వ పేజీలో)

కాల్వెల్‌కు ఓటమి

హైకోర్టుచే ముగ్గురు చైనీయులపై చేసిన ఉత్తరువు రద్దు

మెల్‌బోర్న్, జూన్ 2—

ముగ్గురు చైనీయులను ఆస్ట్రేలియానుంచి చైనాకు తిరిగి పంపించి వెయ్యాలని ఆస్ట్రేలియన్ ప్రభుత్వపు ఇమ్మిగ్రేషన్ శాఖామంత్రి మిస్టర్ ఆర్థర్ కాల్వెల్ చేసిన ఉత్తరువును కొట్టివేస్తూ ఈ చైనీయులపై ఇమ్మిగ్రేషన్ చట్టంక్రింద చర్య తీసుకొనడానికి మిస్టర్ కాల్వెల్‌కు అధికారం లేదని హైకోర్టు జస్టిస్ సర్ జార్జి రెష్ నేడు తీర్పు చెప్పారు.

ఫ్రాన్సుపట్ల ప్రపంచ న్యాయస్థానం ప్రదర్శించిన పక్షపాతం

"కాకిద్వారా కబురు" రాగానే ఫ్రెంచిఇండియాకు పరిశీలకులను పంపడం విడ్డూరం

బెర్లిన్ సమస్యపై అగ్రరాజ్య చతుష్టయం రహస్య సభ

అమెరికన్ ప్రతిపాదనలపై చర్చకు సోవియెట్ ప్రతినిధి అంగీకారం

పారిస్, జూన్ 2—

బెర్లిన్‌పై అగ్రరాజ్య చతుష్టయం కాన్ఫరెన్సు సందర్భంగా, బ్రిటన్ ఫ్రాన్సుల సహకారంతో అమెరికా చేసిన ప్రతిపాదనను రేపు విదేశాంగ మంత్రుల రహస్య సమావేశంలో చర్చించడానికి రష్యా సమ్మతించింది.

బెర్లిన్‌లో అగ్రరాజ్య చతుష్టయం నూతన సైన్యాధ్యక్షుల సంఘాన్ని నెలకొల్పడం, వోటింగ్ పద్ధతిని అనుసరించడం. కరెన్సీని క్రమబద్ధం చెయ్యడం, తూర్పు, పశ్చిమ మండలాల మధ్య రాకపోకలకు ఏర్పాటు చెయ్యడం. పశ్చిమ రాజ్యాలవారు బెర్లిన్‌కు రావడానికి సౌలభ్యం చెయ్యడం మున్నగునవి అమెరికన్ ప్రతిపాదనలలో కలవని విశ్వసనీయ వర్గాలవారన్నారు.

అమెరికన్ ప్రతిపాదనలు ఉన్నవి వున్నట్లుగా మాస్కోకు అంగీకార యోగ్యం కాక పోవచ్చుననీ, అయినప్పటికీ అవి చర్చలకు ప్రాతిపదికగా ఉపకరించ గలవని పరిశీలకులు నమ్ముతున్నారు.

నూతన సైన్యాధ్యక్షుల సంఘంలో వోటింగు పద్ధతి రెండు తరగతులుగా విభజించ బడగలదనీ, కొన్ని అంశాలను మెజారిటీ నిర్ణయాన్నిబట్టి, మిగిలిన వాటిని ఏకగ్రీవ మోదంబట్టి అమలు జరపాలని ప్రతిపాదనలలో పేర్కొనబడిందని,

నేటి సమావేశం గంభీరమైన చర్చలు ఎమ్మట వాయిదా వెయ్యబడింది. ఇంతవరకు ఇంత తక్కువ కాలం ఏసమావేశంలోను చర్చలు జరిగి వుండలేదు. పశ్చిమ రాజ్యాల తరఫున అమెరికన్ విదేశాంగమంత్రి అచిసన్ తన ప్రతిపాదనలను తెల్పిన పిమ్మట సమావేశం వాయిదా వెయ్యబడింది.

అమెరికన్ ప్రతిపాదనలను విషిన్స్కీ పరిశీలించగలగడానికై సమావేశాన్ని వాయిదా వెయ్యాలని నేటి సమావేశానికి అధ్యక్షత వహించిన బెవిన్ అన్నారు.

రేపటి సమావేశాన్ని మధ్యాహ్నం 2 గంటలకు జరపాలని నిర్ణయించారు.

మే 23 వ తేదీన విదేశాంగ మంత్రుల సమావేశం ప్రారంభమైన పిదప చర్చలు నేడు జరిగినంత కులాసాగా ఇంతకుముందు జరిగివుండలేదు. విదేశాంగ మంత్రులు ఒకరితో నొకరు చలోక్తులతో చర్చలు జరిపారు.

జర్మనీ సమైక్యత సమస్యపై తమ చర్చలు ఫలించలేదని నిన్న విదేశాంగ మంత్రులు గుర్తించిన పిదప జర్మనీ భావిగురించి చర్చలు ప్రారంభించడం జరిగింది.

తమ ప్రధాన సలహాదారులతో సహా మాత్రం విదేశాంగ మంత్రులు నేడు చర్చలు జరిపారని నిన్న అచిసన్ సూచించారు. ఈ విధంగా సమావేశం జరిపి, జర్మనీ సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించ డానికి ప్రయత్నించాలని అనుకున్నారు.

నేటి సమావేశం బెవిన్ అధ్యక్షత క్రింద ప్రారంభమైనప్పుడు, బెర్లిన్‌కు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించ డానికై అచిసన్ అనేక సూచనలు చేశాడని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

అమెరికా ఆర్థిక సహకార సంఘ నిధినుంచి సహాయం

—ఇండియాపకాన కొందరు సెనెటర్ల కృషి

వాషింగ్టన్, జూన్ 2—

అమెరికా ఆర్థిక సహకార సంఘంవారి ద్రవ్యనిధినుంచి ఇండియాకు కొంత మొత్తం కేటాయింపుకోసం కొందరు అమెరికన్ సెనేటర్లు కృషి చేస్తున్నారని తెలుస్తున్నది.

అమెరికా ఆర్థిక సహకార సంఘం ద్రవ్యనిధికి సంబంధించిన కార్యక్రమం సెనేట్ కేటాయింపుల సంఘం ఆమోదానికి పంపబడగానే డెమోక్రాట్ పార్టీ సభ్యుడు సెనేటర్ హ్యూబర్ట్ హంఫ్రే ఇండియాను కూడా ఆర్థిక సహకార సంఘంవారి కేటాయింపులలో చేర్చాలని ఒకసవరణను ప్రతిపాదిస్తానని అనుకొంటున్నారు.

తన ప్రతిపాదనను మరి ఆరుగురు సెనేటర్లు బలపరుస్తున్నారనీ, ఇండియా పునర్నిర్మాణం, పునఃపతిష్ఠాపనల కోసం కేటాయించవలసిన మొత్తం విదేశాంగ శాఖకోను, ఇండియా రాయబారి కార్యాలయ అధికారులతోను సంప్రతించిన మీదట నిర్ణయించబడగలదని సెనేటర్ హంఫ్రే అన్నారు.

అంతర్జాతీయ వాణిజ్యంచేసిన సందర్భంలో క్రిందటి సంవత్సరం ఇండియా అమెరికాకు ఇవ్వవలసిన బాకీ 15 కోట్ల డాలర్ల మొత్తాన్ని కనీసపు ప్రాతిపదికగా గ్రహించే ఈ మొత్తాన్ని నిర్ణయిస్తారనికూడా సెనేటర్ హంఫ్రే అన్నారు.

కేటాయింపుల సంఘం ఈ ప్రతిపాదనను ఆమోదించని పక్షంలో తను సెనేట్‌లో ప్రవేశపెడతానని, తన ఆర్థిక వ్యవస్థను పకడ్బందీగా నిర్వహించుకోడగు శక్తిసామర్థ్యాలను ప్రదర్శించిన ఇండియాకు ఆర్థికసహాయం చెయ్యడం అమెరికా యోగక్షేమాలకు ప్రపంచశాంతిస్థాపనకుకూడా అవసరమని సెనేటర్ హంఫ్రే అన్నారు.

ఇండియాకు 25 కోట్ల డాలర్లను కేటాయించవలసినదిగా తాను కోర నున్నట్లు వ్యాపించిన వార్తలు నిజంకావని కూడా ఆయన అన్నారు.

జూహూ విమానాశ్రయంలో మెకానికల్ శాఖలో 50 మంది పనివారిని తొలగించినందుకు 200 మంది పనివారు మే 31 వ తేదీ మధ్యాహ్నంనుంచి బైఠాయింపు సమ్మె ప్రారంభించారు. బొంబాయిలేబర్ కమిషనర్ జోక్యం పరిణామంగా ఆదేరాత్రి 10 గంటలకు సమ్మె విరమింప బడినది.

"హాషిమైట్ సామ్రాజ్యం"

ట్రాన్స్‌జోర్డాన్ పేరులో మార్పు

అమ్మాన్, జూన్ 2—

అబ్దుల్లారాజు పరిపాలనక్రిందగల ట్రాన్స్‌జోర్డాన్ పేరు "హాషిమైట్ సామ్రాజ్యం" అని మార్చబడినట్లు నేడు గెజెట్‌లో ప్రకటించబడింది. అమ్మాన్‌లోని విదేశాల ప్రతినిధులకు, విదేశాలలోని ట్రాన్స్‌జోర్డాన్ ప్రతినిధులకు ఈమార్పు తెల్పబడింది. ఇకమీద ఉత్తర ప్రత్యుత్తరాలు మున్నగువాటిలో "హాషిమైట్ సామ్రాజ్యం" అని వ్యవహరించవలసినదిగా విదేశాంగమంత్రి మిత్రరాజ్య సమితికి తెలియజేశాడు.

బ్రెజిల్‌లో వరదలు

కనీసం 100 గురు మరణించి వుంటారట

రియోడిజనీరో, జూన్ 2—

బ్రెజిల్ ఈశాన్యభాగంలోని సావో ఫ్రాన్సిస్కో ప్రాంతంలో సంభవించిన వరదలమూలంగా 100 గురు పౌరులు మరణించివుంటారని, పెక్కు పట్టణాలలోను, గ్రామాలలోను వార్తా, రవాణా సౌకర్యాలు తెగిపోయినందున, వరద బాధితులకు సహాయంచేసే నిమిత్తం గుడ్డలు, మందులు, ఆహారపదార్థాలు తీసుకొని కాంపోస్ అనే ఓడ రియోనుంచి బయలుదేరి వెళ్లిందని తెలుస్తున్నది.

మిత్రరాజ్య సమితి న్యాయశాఖతో ఇండియా ప్రతినిధి సమాలోచన

లేక్‌సక్సెస్, జూన్ 2—

ఫ్రెంచి ఇండియా రెఫరెండం పరిశీలన నిమిత్తం ఇద్దరు పరిశీలకులను పుదుచ్చేరికి పంపించడానికి నిర్ణయించడంలో అంతర్జాతీయ న్యాయస్థానోపాధ్యక్షుడు డాక్టర్ గ్యుర్యేరో స్వంతహోదాతో ప్రవర్తించాడా, అంతర్జాతీయ న్యాయ స్థానోద్యోగిగా వ్యవహరించాడా, అనే విషయాన్ని గురించి మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రధాన ప్రతినిధి సర్ బి. ఎన్. రావు నిన్న రాత్రి మిత్రరాజ్యసమితి న్యాయశాఖ ఉప కార్యదర్శి డాక్టర్ ఇవాన్ కెర్నోతో ముచ్చటించాడని ఇక్కడవున్న ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధి శ్రీ డి. పి. వాగ్లే తెలుపుతున్నారు.

ఫ్రెంచి విదేశాంగశాఖాకార్యాలయం నుంచి ఒక్క ఉత్తరం ముక్క రాగానే ఇద్దరు పరిశీలకులను "కొద్ది రోజులలోనే" పంపడానికి డాక్టర్ గ్యుర్రేరో చేసిన నిర్ణయం—అంతర్జాతీయ న్యాయస్థానం పక్షననే జరిగివున్నట్టయితే—ఇలాంటి సంఘటన దాని చరిత్రలో అభూతపూర్వమని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

ఈ ఇష్టాగోష్ఠి సందర్భంలో మిత్రరాజ్యసమితి కౌన్సెల్లర్ మిస్టర్ ఫెల్లర్ కూడా హాజరయాడు.

సుంకాల ఒడంబడిక రద్దయిన్నప్పటినుంచి ఇండియా ప్రభుత్వం ఫ్రెంచి ఇండియా భూభాగంపై ఆర్థిక దిగ్బంధాన్ని అమలు జరపిందనే ఫిర్యాదు, డాక్టర్ గ్యుర్రేరో ప్రకటన ద్వారా సమర్థించబడినట్టు కాగలదని అభిజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఫ్రాన్సు—ఇండియాల మధ్య వివాదగ్రస్తంగా వున్న బ్రిగా, టెండాల ప్రాంతాలకు డాక్టర్ గ్యుర్రేరో పరిశీలకులను పంపడానికి, ఫ్రెంచి-ఇండియా సమస్యకూ ఏ మాత్రమూ పోలికలేదని, బ్రిగా టెండాల విషయంలో మధ్యవర్తిత్వాన్ని గురించి ఇటలీతో ఫ్రాన్సు చేసుకున్న శాంతి ఒడంబడికలో ప్రస్తావన కలదని, గ్యుర్రేరో చర్యనుగురించి మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వీలీ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వివరించగలడని అనుకుంటున్నారు. ఇంతకూ గ్యుర్రేరో తొందరపడ్డాడని ఇక్కడి భారతీయులు వ్యాఖ్య చేస్తున్నారు.

"బ్లాకేడ్ మాట పచ్చిఅబద్ధం"

ఫ్రెంచి ప్రభుత్వ విపరీతచర్యకు ఢిల్లీవర్గాల విస్మయం

న్యూ ఢిల్లీ, జూన్ 2—

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలపై ఇండియా ప్రభుత్వం ఆర్థిక దిగ్బంధం విధించిందని ఫ్రెంచి ప్రభుత్వం చేసిన ఆరోపణలను పరిశీలించడానికి అంతర్జాతీయ న్యాయస్థానం ఇద్దరు పరిశీలకులను నియమించే విధంగా ఫ్రెంచి ప్రభుత్వం "తనంతటతానై" తీసుకున్న చర్యకు న్యూ ఢిల్లీ అధికారవర్గాలలో అతి విస్మయం కలిగింది.

ఆర్థిక దిగ్బంధాన్ని గురించి ఫ్రెంచి ప్రభుత్వం చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పునరుద్ఘాటన చేయడం అలావుండగా, తనతో సంప్రతించకనే నియమించిన ఈ పరిశీలకులను ఇండియా ప్రభుత్వం గుర్తించడంలేదు కూడా.

ఫ్రెంచి - ఇండియా సమస్యను గురించి ఇండియా, ఫ్రెంచి ప్రభుత్వాలమధ్య ఇంకా సంప్రతింపులు జరుగుతూవుండగా, అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షుడు తన స్వంతహోదాలో ఇద్దరు పరిశీలకులను నియమించాడు.

పరిశీలకుల నియామకం "స్వంత వ్యవహారం", జరిగిందని, కాగా, పరిశీలకుల కార్యకలాపాన్ని "ప్రామాణికమని" పరిగణించడానికి సాధ్యంకాదని అధికార వర్గాలలో అనుకుంటున్నారు.

పరిశీలకుల నియామకానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుపవలసిందని పారిస్‌లో వున్న తన రాయబార కార్యాలయాన్ని ఇండియా ప్రభుత్వం కోరిందని, ఈ విషయమై కూడా ఇండియా, ఫ్రాన్సు ప్రభుత్వాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవని తెలుస్తున్నది.

ఫ్రెంచిఇండియాలో రెఫరెండం జరిగే వరకు 1941 నాటి సుంకాల ఒడంబడిక కొనసాగింపు పొందాలని ఇండియా ప్రభుత్వం కోరినప్పటికీ ఫ్రెంచి ప్రభుత్వం నిరాకరించిందని, ఈ కారణంగా ఫ్రెంచి ఇండియా ప్రజల ఆర్థిక దుర వస్థకు ఫ్రెంచి ప్రభుత్వానిదే బాధ్యత అని అంటున్నారు.

రెఫరెండం జరపడానికి మాత్రమేకాక దానిని ఏపద్ధతిని జరపాలనే వివరాలను గురించికూడా ఇండియా, ఫ్రాన్సు ప్రభుత్వాలు ఒడంబడిక చేసుకున్నట్లు తెలుస్తున్నది

ఉభయప్రభుత్వాలకూ సమ్మతమైన పరిశీలకులను నియమించాలని ఇండియా ప్రభుత్వం పెక్కుపర్లు నొక్కిచెప్పిందని, పరిశీలకుల కార్యకలాపం ఇదమిత్థమని నిర్ధరించాలని, ఉభయ ప్రభుత్వాల అంగీకారం పొందగల నిష్పక్షపాతులైన పరిశీలకుల నియామకానికి అంతర్జాతీయ న్యాయస్థానాన్ని భవిష్యత్తులో కోరాలనికూడా ఇండియా సృష్టపరిచిందని తెలుస్తున్నది. ఈలాటి పద్ధతి తమకూ అంగీకారమేనని ఫ్రెంచి ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి నమ్మకంగా తెలిపిందట.

ఫ్రెంచి ఇండియాలోని ఇప్పటి ఆర్థిక దుర వస్థకు సుంకాల ఒడంబడిక రద్దే కారణమని, ఈ రద్దు తర్వాత ఫ్రెంచి ఇండియా ప్రాంతాలను అన్యప్రాంతాలుగా భావించి ఎగుమతి దిగుమతి నిబంధనలను అమలు పరచడంవల్ల అక్కడి ప్రజలకు కొంత ఇబ్బంది కలగడం అనివార్యమని భావించబడుతున్నది ఈ నిబంధనలను అమలు ఎరచడంలో ఫ్రెంచి ఇండియా ప్రజలకు సాధ్యమైనంతవరకు ఇబ్బంది కలుగకుండా చూడవలసిందని ఇండియా ప్రభుత్వం కస్టమ్ శాఖకు తెలిపిందట.

ఇండియా కొత్త ప్రతిపాదన

ఫ్రెంచి ప్రభుత్వం ముభావం

ఫ్రెంచి ప్రభుత్వం అభ్యర్థనపై ఇండియా ప్రభుత్వం 1941 లో సుంకాల ఒప్పందం రద్దు చేసింది. ఈ ఒడంబడికకు ఇండియా ప్రభుత్వం 1948 మే లో ఒక సంవత్సరం గడువు ఇచ్చింది. ఇక రెండు నెలలలో ఈ గడువు ముగిస్తుందనగా, రెఫరెండం జరిగేవరకు ఈ ఒడంబడిక కొనసాగవిద్దామని ఇండియా ప్రభుత్వం కోరింది ఫ్రెంచి ప్రభుత్వం జవాబివ్వలేదు. కాని ఇక 15 రోజులుండగా వేరొక సూచన చేసింది. దీనితో కొత్త సమస్యలు బయలుదేరగలవనే కారణంగా ఇండియా ప్రభుత్వం నిరాకరించింది.

గత ఏప్రిల్ 1 వ తేదీనుంచి ఫ్రెంచిఇండియా భాగాలు అన్యప్రాంతంగా పరిగణించబడుతున్నవి. సుంకాల ఒడంబడిక రద్దుకావడంవల్ల తమకు నానా యిబ్బందులూ కలుగుతున్నవని ఫ్రెంచి ఇండియా ప్రజలు ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్నారు. ఈ విజ్ఞప్తి కారణంగా మునుపటి సుంకాల ఒడంబడికను కొనసాగించడానికి ఇండియా సిద్ధపడినా ఫ్రెంచి ప్రభుత్వం దీనికింకా జవాబు ఇవ్వలేదట.

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి క్రిందివిధంగా వ్రాస్తున్నారు:—

ఫ్రెంచి ఇండియా పరిస్థితి ఈ విధంగానే కొనసాగితే, రెఫరెండం విషయమై చేసుకున్న ఒడంబడికలను కూడా ఇండియా ప్రభుత్వం ఉల్లంఘించవలసి వస్తుందని ఉన్నతాధికారవర్గాలకు అభిప్రాయాలు అనుకుంటున్నారు ఫ్రెంచి ఇండియా భవిష్యత్తును గురించి 1948 జూన్ 8 వ తేదీన జరిగిన ఒడంబడిక షరతులను పూర్తిగా ఫ్రెంచి ఇండియా భవిష్యత్తును నిర్ణయించడానికి జరిగే రెఫరెండం షరతులు పూర్తిగా అమలు జరపాలని. రెఫరెండం విధానాన్ని ఖరారు తనతో సంప్రతించే విస్మయించాలని ఇండియా ప్రభుత్వం ఎదురుచూస్తున్నది.

అఖిల భారతసంస్థగా కాంగ్రెస్ ఇక వ్యవహరించ రాదు

—"న్యూ స్టేట్స్‌మన్" పత్రిక సూచన

లండన్, జూన్ 2—

ఇండియా శ్రేయస్సు నిమిత్తమేమి, దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికేమి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఇంక అఖిలభారత సంస్థగా వ్యవహరించకుండా వుండటం అవసరమని, అతివాద వారపత్రిక "న్యూస్టేట్స్‌మన్" నేడు సంపాదకీయం వ్రాసింది.

పూర్తి పేజీలో వ్రాయబడిన ఆ ప్రధాన వ్యాసంలో యిలా వివరణ జరిగిందికూడా:—

"స్వాతంత్ర్యం సిద్ధించడంతో, ఆ సంస్థ ఆశయం నెరవేరింది"

"ఇండియా రాజకీయ చరిత్రలో ఈ మధ్య జరిగిన అతి ప్రధానమైన సంఘటన ఏమంటే సోషలిస్టులు, కాంగ్రెస్‌నుంచి విడిపోవడం"

"తక్కువ ఆర్థిక బలంతో వీరు రెండు రంగాలలో ఒకటి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా, వ్యవహరిస్తూ, రెండు కమ్యూనిస్టులను ఎదుర్కొనడానికి కృషిచేయవలసి వుంది: సిద్ధాంత రీత్యా సోషలిస్టులు గాంధీ వాదాన్ని అంగీకరించక పోయినా, ఆయననుండి వారు నేర్చుకొన్న నిరాడంబర జీవనం, వ్యక్తిగత సౌశీల్యం, భవిష్యత్తులో వారి విజయానికి సూచన అని చెప్పవచ్చు."

"ఇండియా సోషలిస్టుపార్టీకి, ఆయంతర్గత దనానికి ప్రధానకారణం వారు చిత్తశుద్ధితో వ్యవహరించడం"

నెహ్రూ-సోషలిస్టులతో చేరితే

"సోషలిజం లక్ష్యమనే విశ్వసిస్తున్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, వారితో చేరివున్నట్టయితే ఇండియా భవితవ్య మరింత మహోజ్వలంగా వుండేది: వ్యక్తిగతంగా ఆయనకు వున్న పలుకుబడి, ఆకర్షణవలన, ప్రపంచ రాజకీయాలలో పండిట్ నెహ్రూ ఉన్నత స్థానాన్ని పొందారు. కాని తనమాట వినని కాంగ్రెస్ సంస్థమీద ఆధారపడినప్పుడు, ఆయన లక్ష్యాలు సిద్ధించుకొనడానికి ఏ విధమైన అవకాశాలు లేవు"

"ఇండియాలో సాంఘిక విప్లవం తీసుకొని రావడంలో, అత్యంతరంగావున్న ప్రతివిషయాన్ని త్రోసిరాజనగలిగినవారు, దేశనాయకత్వం వహించినప్పుడే ఇండియా తనకు సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకొన గలుగుతుంది.

"కాంగ్రెసుకు సంభవించనున్న పెద్దప్రమాదం ఏమంటే, కొలంగడచిన కొద్ది కొమింటాంగ్ వలె అదికూడా నియంతృత్వ విధానాలను అవలంభించే పార్టీ గారు పొందడమే ఇదేగనక జరిగే పక్షంలో ఇప్పుడుగాని మరొకప్పుడుగాని, కమ్యూనిస్టులు ఎంతో పీడకనంలో వుండి, నిరాశగావున్న ప్రజానీకపు మన్ననలను పొందడం తథ్యం.

బొలీవియాలో అంతర్యుద్ధ ప్రమాదం

తాత్కాలికంగా తొలగిపోయినట్లే

బ్యూనోస్‌ఎయిర్స్, జూన్ 3—

ఆండీస్ పర్వత ప్రాంతంలో సమ్మె చేస్తున్న తగరపు గనుల కార్మికులకు ప్రభుత్వ సైనికులకు మధ్య ఈ వారాంతంలో జరిగిన సంకుల సమరాల ఫలితంగా అంతర్యుద్ధం సంభవించే ప్రమాదం నుంచి బొలీవియన్ ప్రభుత్వం తాత్కాలికంగానైనా గట్టెక్కినట్లు నేడు కనిపిస్తున్నది.

అయితే లాపాజ్‌లో మాటుకు పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానేవుందని పెక్కుతలంలో నైనా దౌర్జన్యాలు ప్రజ్వరిలవచ్చుననే అక్కడి ప్రజలు భయపడుతున్నారని ఇక్కడకు వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

రైలు కార్మికులు ఇంకా సమ్మె సాగిస్తున్నందున ప్రభుత్వ సైనికుల సహాయంతో ఏవో కొన్ని రైళ్ళు మాత్రమే దేశంలో నడుస్తున్నవి.

గత శుక్రవారంనాడు బొలీవియాలోని తగరపు గనుల ప్రాంతంలో బయలుదేరిన విప్లవం పూర్తిగా "విఫలమైపోయిం"దని బొలీవియన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

గనులలో మామూలుగా పనిచేయించే అధికారాన్ని సైన్యానికిచ్చే ఒక ఉత్తరువును ప్రకటిస్తు కార్మికులలో అశాంతిని రేపడానికి ఇటుపైన జరిగేప్రయత్నాన్ని దేశద్రోహం భంగపుచ్చడానికి చేసిన యత్నంగా పరిగణించి శిక్షిస్తామనికూడా ప్రభుత్వం అన్నది.

రాష్ట్ర శాసనసభ్యుల హక్కులు

రాజ్యాంగ విధాన పరిషత్తులోని సూత్రవళికి పరిషత్తు సమ్మతి

సుప్రీం కోర్టు జూరిస్ డిక్షన్‌పై సుదీర్ఘ చర్చ

న్యూఢిల్లీ, జూన్ 3—

రాష్ట్రశాసన సభ్యుల అనర్హతలకు సంబంధించిన సూత్రాలపై భారత రాజ్యాంగ పరిషత్తు నేడు తిరిగి చర్చ ప్రారంభించి, 188 వ సూత్రాన్ని ఆమోదించింది. ప్రమాణ స్వీకరణ చెయ్యక పూర్వం ఎవరైనా శాసనసభకు హాజరైనా, వోటు చేసినా, 100 రూపాయల జరిమానా విధించబడాలని ఈ సూత్రం నిర్దేశిస్తున్నది.

అట్టి వ్యక్తులు క్రిమినల్ చట్టంకింద ఎలాగూ శిక్షించబడుతారు, కనుక, రాజ్యాంగ విధానంలోనే ఇట్టి నిబంధన అవసరం లేదని శ్రీ లక్ష్మీనారాయణ్ సాహూ అన్నారు.

అనంతరం శాసన సభ్యులకు వర్తించగల మినహాయింపులను గురించీ, వారికి వుండగల సౌకర్యాలను గురించీ వివరించే సూత్రంపై చర్చ ప్రారంభమయింది. పార్లమెంట్ సభ్యులకు వుండేసౌకర్యాలే వీరికికూడా కల్పించబడినాయి. అయితే, రాజ్యాంగ విధానంలో కామన్స్‌సభ ప్రసక్తిని తీసుకొని వచ్చినందుకు కొందరు సభ్యులు అభ్యంతరం తెలిపారు.

ఈ విషయం గురించి ఇండియాలోని చాలా పత్రికలు విమర్శించినవనీ, నిజానికి కామన్స్ సభా సభ్యులకు ఎట్టి సౌకర్యాలు హక్కులు కలవో ఎవరికీ తెలియదనీ వాటిని గురించి భారత రాజ్యాంగ విధాన వాకంలో పునహరించడం అనవసరమనీ శ్రీ కామత్ అన్నారు.

సభ్యుల సౌకర్యాలను వివరించే షెడ్యూల్ నొకదానిని రాజ్యాంగవిధానంలో పొందుపరచాలని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ (పశ్చిమ బెంగాల్) సూచించారు.

డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ శ్రీ కామత్‌ను సమర్థిస్తూ ప్రసంగించారు.

శాసనసభ్యుల సౌకర్యాలేవో రాజ్యాంగ పరిషత్తు నిర్వచించాలనీ, అతిముఖ్యమైన విషయాలను ఇలా వాయిదావెయ్యడం కోపనీయమని పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ అన్నారు.

చర్చకు జవాబుచెబుతూ డాక్టర్ అంబేడ్కర్ ఇలా అన్నారు:

"శాసనసభ్యుల సౌకర్యాలను రెండు తరగతులకింద విభజించవచ్చు.

వాక్స్వాతంత్ర్యం, విధి నిర్వహణను యంలో ఆటంకం చెయ్యబడకుండా వుండడానికి స్వాతంత్ర్యం—ఇది వ్యక్తిగతంగా వుండే సౌకర్యాలు, ఇక పార్లమెంట్ సభ్యులకు వుండే సౌకర్యాలు రెండవతరగతికిందకు వస్తవి.

"కామన్స్‌సభ నిబంధనాల ప్రకారం, పార్లమెంట్‌ను దూషించిన నేరానికి ఏ పౌరునైనా శిక్షించడానికి పార్లమెంట్‌కు అధికారముంటుంది. పార్లమెంట్ ఆ అధికారాన్ని వినియోగించనప్పుడు కోర్టులకుగల జూరిస్ డిక్షన్ రద్దయిపోతుందన్నమాట. ఇక, పార్లమెంట్‌కు అవిశ్వాసం తెచ్చిన నేరానికి పార్లమెంట్ సభ్యులపై చర్య తీసుకోడానికి కూడా పార్లమెంట్‌కు అధికారముంటుంది. అయితే, పార్లమెంట్‌ను దూషించడమంటే ఏమిటో, ఇదమిత్థంగా నిర్వచించడం సాధ్యంకాదు. ఈ విషయమై కొంత చర్చ జరగవలసివున్నది. అందువల్లనే శాసన సభ్యుల సౌకర్యాలన్నిటినీ రాజ్యాంగ రచనా సంఘం ఉదాహరించలేదు.

"ఇక లేకపోతే, పార్లమెంట్ నూతన శాసన నిర్మాణానికి పూనుకొనేవరకు ఇప్పటి నిబంధనలే అమలులో వుంటవని పేర్కొనాలి. కాని, శాసన సభ్యులకు ప్రస్తుతం అట్టి హక్కులేమీ కావనే చెప్పవలసివుంటుంది. అందువల్ల అది కూడ సరైన పద్ధతికాదు.

"కామన్స్‌సభ ప్రసక్తి తీసికొనిరావడం మెందుకన్న అభ్యంతరం తప్పితే, సభ్యులవాదంలో పసలేదు."

పరిషత్తు సూత్రాన్ని ఆమోదించింది:

పరరాష్ట్ర పౌరులపట్ల వివక్షణ

రాష్ట్ర శాసనసభ్యుల జీత భత్యాలకు సంబంధించిన 170 వ సూత్రం ఆమోదించబడిన పిమ్మట, 170-ఎ సూత్రాన్ని కొత్తగా పొందుపరచాలని కోరుతూ ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణ ప్రతిపాదించారు. తమరాష్ట్రంలో వ్యాపారం సాగిస్తూనో ఇతరవృత్తులలో పనిచేస్తూనో వుండే పరరాష్ట్ర పౌరులపట్ల ఏరాష్ట్ర ప్రభుత్వమూ వివక్షత ప్రదర్శించకుండా జోక్యం కల్పించుకోవలసిందని సుప్రీంకోర్టును కోరడానికి ఈ సూత్రంవల్ల రాష్ట్రశాసనసభలకు అధికారం కలుగుతుందన్నమాట.

నేడు దేశంలో భిన్నరాష్ట్రాలమధ్య పెరిగిపోతున్న అపోహలను, ద్వేషాలను చూస్తుంటే, ఇట్టి నిబంధన ఎంత అవసరమో బోధపడగలదని ప్రొఫెసర్ షా పేర్కొన్నారు.

ఈ సవరణను ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా ప్రతిఘటిస్తూ భిన్న రాష్ట్రపౌరుల మధ్య వివక్షణ ప్రదర్శించబడకుండా, ప్రాథమిక స్వత్వాల అధ్యాయంలో తగు సూత్రాలు పొందుపరచబడినవని వక్కాణించారు.

శ్రీ హెచ్. వి. కామత్, శ్రీ సక్సేనా వాదాన్ని బలపరుస్తూ, అట్టి నిబంధనవల్ల ఈ స్పర్థలు, అపోహలు మరింత పెరిగిపోయే ప్రమాద మున్నదని అన్నారు:

ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే దోపిడీదారుల విషయంలో ప్రతి రాష్ట్రప్రభుత్వం చర్య తీసుకో

(మిగతా 2 వ పేజీలో)

ఎరువుల సప్లయి

విజయవాడ (తారాపేట), మంగళగిరి, తాడికొండ, గుంటూరు (రైలుపేట), ఒంగోలు డిపోలలో

ప్రశస్తమైన మైసూరు మిశ్రపు ఎరువులు దరలకు

పేరుశనగ, మెట్టవరి, జొన్న, సజ్జ, మిరప, వర్జీనియా పొగాకు మొదలగు అన్ని పైరులకు సప్లయి చేయబడును

కారుమంచి వెంకటసుబ్బయ్య చౌదరి

బొగ్గు, ఎరువులు, సున్నము వగైరా వ్యాపారము

హెడ్డాఫీసు: మంగళగిరి — బ్రాంచీలు: గుంటూరు, విజయవాడ.

గొప్ప సాంఘిక నాటకం:
పినిశెట్టి వారి
కులంలేని పిల్ల
ఈ రోజునే—తెనాలి వెంకటేశ్వర్లంలో. మీ అభిమానమైన ఆదర్శనాట్యమండలి నిర్మాణాన్ని, పరికించగల అవకాశం ఇదే.

గవర్నమెంట్ కాలేజి — కడప
సైన్సు సబ్జక్ట్సు ప్రారంభం

1949 జూన్‌లో కాలేజి తెరువబడినప్పటినుంచి ఇంటర్మీడియట్ కోర్సు మూడవపార్టులో మాథమాటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలతో సన్‌గ్రూపు కూడా ప్రారంభింపబడగలదని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కడప. 16-5-49. — యం. యం. గని, ప్రిన్సిపాల్.

కనబడుటలేదు

పై ఫోటోలో కనుపరచిన ఈ క్రింది గుర్తులుగల నా కుమారుడు చి॥ మానుకూరు మల్లికార్జున 16-5-49 న యిల్లు వదలి వెళ్ళి యింతవరకు ఆచూకీ జాడ తెలియక మేమందరము పరితాప పడుచున్నాము. వయస్సు 13 సం॥ 16-5-49 నవే అబ్బాయి యెడమ ముంజేతియందు పచ్చ బొట్టు అమ్మవారు పోసిన గుర్తులు గలవు సుమారు 5 అడుగుల యెత్తు. ఎడమ పాపటి క్రాపు. ఆచూకీజాడ మాకు తెలియజేసిన మా శోకమును బాపినవారికి రు. 25/- బహుమానమున్ను, మా కృతజ్ఞతయున్ను చూపగలవారము.

మానుకూరు రంగయ్య, బంగారుపేట, వెంకటగిరి టవున్, నెల్లూరుజిల్లా.

హిందూ కాలేజి, మచిలీపట్నం
1949 జూన్ 28 వ తేదీన తిరిగి ప్రారంభం
బి. ఏ.
గ్రూపు I — మాథమాటిక్సు (మెయిన్) ఫిజిక్సు (సబ్సిడరీ)
గ్రూపు ii A — ఫిజిక్సు (మెయిన్) మాథమాటిక్సు లేక కెమిస్ట్రీ (సబ్సిడరీ)
గ్రూపు V ఎకనామిక్సు (మెయిన్) హిస్టరీ (సబ్సిడరీ)
బి. యస్. సి.
జువాలజీ (మెయిన్) లా అండ్ కెమిస్ట్రీ (సబ్సిడరీస్)
ఇంటర్మీడియెట్
పార్ట్ iii లో ఈ క్రింది కాంబినేషన్స్ కలవు.
బి. యస్. సి.
1. మాథమాటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ.
2. ఫిజిక్సు, కెమిస్ట్రీ, బయోలాజీ
3. ఫిజిక్సు కెమిస్ట్రీ, బాటనీ
బి. ఏ.
1. ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, బ్యాంకింగ్
2. అకౌంటెన్సీ, బ్యాంకింగ్, ఎకనామిక్సు జాగ్రఫీ
3. అకౌంటెన్సీ, బ్యాంకింగ్, మాథమేటిక్సు

అనుభవజ్ఞులైన అధ్యాపకులు — మా ట్యూటోరియల్ విధానంవల్ల ప్రతి విద్యార్థిని ప్రత్యేక శ్రద్ధ తీసుకొనబడుతుంది. ఆటలకు చాలా అవకాశాలు-ఏటేటా పురోభివృద్ధి. ప్రతి సంవత్సరం కాలేజి విద్యార్థులలో చాలామందికి వస్తు క్లాసులు, బహుమతులు వస్తున్నవి.

క్లాసెస్ I, iii (ఇంటర్మీడియెట్, బి. ఏ తరగతులలో తొలి సంవత్సరాలకు) జూన్ 22 వ తేదీ ఉదయం 8 గంటల నుంచి విద్యార్థులు చేర్చుకొనబడగలరు.

కాలేజి ఆఫీసులో అప్లికేషన్ ఫారములు దొరకగలవు. ఆ ఫారములపైనే దరఖాస్తులు పంపుకోవాలి. అందులో పేర్కొనబడిన వివరము లన్నీ వ్రాస్తంగా తెలియజేయాలి.

మదరాసు కార్పొరేషన్
నోటీసు

15-6-49 వ తేదీనుంచి కన్నెమెర్సీ డిపార్టుమెంటులో ఎద్దులు మేపడంకోసం మూడుమాసాల వరకు కావలసిన పరిశుభ్రమైన ఉలవలు సరఫరా చేయడానికి సీలువేసిన టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమీషనర్, రిపన్ బిల్డింగ్సులోని తన కార్యాలయంలో 10-6-49 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

ప్రతి టెండరుతోను ఎర్నెస్టుమనీ క్రింద రు. 1,500/- లను కార్పొరేషన్ ట్రెజరీలో జమకట్టినట్టు రశీదు జతచేసి పంపాలి. టెండర్ ఫారాలను ప్రతి 1 ఒకటి రు. 2/- లు చెల్లించి కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ దగ్గర నుంచి పొందవచ్చును.

మూడుమాసాలకు దాదాపుగా 3,00,000 పౌనులు ఉలవలు కావాలని అంచనా వేయబడింది.

ఆమోదింపబడిన టెండరుదారు మొత్తం కాంట్రాక్టు విలువలో పదోవంతు మొత్తం నగదు సెక్యూరిటీగా కార్పొరేషన్‌లో డిపాజిట్ చెయ్యడంతోపాటు కాంట్రాక్టు ప్రకరణంగా అమలుజరుపగలనని ఒక ఒడంబడికను వ్రాసి ఇవ్వాలి.

ఇతర వివరాలు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ దగ్గర నుంచి తెలుసుకోవాలి.

రిపన్ బిల్డింగ్సు, మదరాసు 1-6-49 — వి. నరసింహం, కమీషనర్

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జూన్ 4, శనివారం

తక్షణ కర్తవ్యం

యాత్రికుల పరిశ్రమ ఎంత ముఖ్యమైనదో, ఆ పరిశ్రమాభివృద్ధికి మన దేశానికి ఎంతటి మహదవకాశాలు కలవో గత రెండు సంపాదకీయాలలోను వివరించాము. కాగా, చర్చించవలసిన విషయ మొక్కటే. అది,—నేల నాలుగు చెరగులనుంచి మన దేశానికి ఏ విధంగా యాత్రికులను ఆకర్షించగలం?

ఇందుకు ప్రథమ సాధనం ప్రచారమే.

మన దేశంలో చూచి ఆనందించదగు ప్రతి ప్రదేశం ఫోటోలను ఫోటోగ్రఫీలో బాగా చెయ్యితిరిగినవారిచేత తీయించాలి. ఆయా ప్రదేశాల ప్రాశస్త్యాన్ని వర్ణించడానికి రచనలో సిద్ధహస్తులైనవారిని నియోగించాలి. వ్యయ ప్రయాసలను పాటించక ముద్దులు మూటగట్టేవిధంగా కరపత్రాలను అచ్చొత్తించాలి. వాటిని ప్రచారం చేయించడానికి విదేశాలలో గల మన రాయబారుల కార్యాలయాలలో ప్రత్యేక శాఖలను నెలకొల్పాలి.

ఇంతేకాదు ప్రకృతి సౌందర్యం వెల్లివిరుస్తున్న ప్రతి ప్రదేశాన్ని గురించి, మఠ, క్షేత్రాలను గురించి చిన్న చిన్న ఫిల్ములను తీయించాలి. వాటిని విదేశాలలో ప్రదర్శించడానికి తగు ఏర్పాటులు చెయ్యాలి.

ఏదైనా ప్రదేశాన్ని చూడ్డానికి వచ్చినవారు దాని ప్రాముఖ్యాన్ని, దాని ప్రాశస్త్యాన్ని తెలుసుకొనడానికి వీలుగా "గైడ్ బుక్సు"ను ప్రచురించాలి. వాటిని చక్కని కాగితంపై, అందంగా అచ్చువెయ్యాలి.

ఆగ్రా కోటను గురించి ఇండియా గవర్నమెంట్ అచ్చువేసిన ఒక "గైడ్ బుక్కు" మా వద్ద కలదు. బడిపిల్లల ఎక్కాల పుస్తకంకంటె కూడా అసహ్యంగా అది అచ్చువేయబడింది. దాని రచనకూడా చాలా చప్పగా వున్నది. ఆగ్రాను సందర్శించాలనే అభిలాషను చంపడానికి అది అమోఘంగా తోడ్పడగలదనడం కఠిన విమర్శ కాబోదు.

వేస్తే ఈ విధమైన గైడ్ బుక్సు"ను వేయడం, లేకపోతే, అసలే లేకపోవడం—ఇంతే ప్రస్తుతం జరుగుతున్నది. తక్కిన వాటిమాట దేనికి? అజంతా ఎల్లోరాలకే ఈనాడు "గైడ్ బుక్సు" లేవు. ఏనాడో వీటిని ప్రచురించాలి. ఇప్పు డివి అచ్చులో లేవు.

జి. ఐ. పి. రైల్వేవారు ఒకప్పుడు సెయింట్ నిహాల్ సింగ్ చేత ప్రత్యేకంగా ఒక "గైడ్ బుక్కు" రచియింపజేసి ప్రచురించారు. అది కూడా ఈనాడు అలభ్యమే.

ఈ లోపాలన్నింటిని తక్షణం సవరించుకోవాలి. వ్యయ ప్రయాసలను పాటించకుండా విదేశాలవారు ప్రపంచ యాత్రికులను ఆకర్షించడానికి చేస్తున్న ప్రచారాన్ని పోలినదాన్ని మన రాష్ట్రీయ, మన సంస్థాన, మన కేంద్ర ప్రభుత్వాలు విశేషంగా కొనసాగించాలి.

యాత్రికులను ఆకర్షించడం చాలదు; వారిని అలరించడంకూడా కావాలి.

యాత్రకు వచ్చినవారు స్వదేశాలకు తిరిగివెళ్ళి, తమకు జరిగిన సౌకర్యమేమీలేదని, తాము అనుభవించ గలిగిందేమీలేదని చెప్పనారంభిస్తే, మన ప్రచారం యావత్తు బూడిదలో పోసిన పన్నీరే కాగలదు.

అందువల్ల విదేశ యాత్రికులకు మన ఓడలలో, విమానాలలో రైళ్లలో, బస్సులలో ప్రత్యేక సౌకర్యాలను కలిగించాలి. బసకు, భోజనానికి వారికి తగు సౌకర్యాలను చెయ్యాలి. ఈ సౌకర్యాలు కేవలం శ్రీమంతులకే కాకుండా, సామాన్య స్థితిపరులకు సయితం అందుబాటులో వుండాలి.

ప్రస్తుతం అనేక పుణ్యక్షేత్రాలకు కళా కేంద్రాలకు సుకరమార్గాలైనా లేవు.

ఉదాహరణకు, నాగార్జునకొండనే చూడండి. బౌద్ధంలో మహాయాన విభాగానికి మూలపురుషుడైన నాగార్జునునికి అది ఒకనాడు ప్రధాన కార్యాలయం. సింహళం, బర్మా, టిబెట్టులు మహాయానమతాన్ని అనుసరిస్తున్నట్టివే. అందువల్ల నాగార్జునకొండ ఈ దేశాల వారందరికీ యాత్రాస్థలం కాదగినట్టిది. అయితేనేమి? అక్కడికి వెళ్ళడానికి మాచెర్లనుంచి సరైన బాటైనా లేదు.

ఒరిస్సాలోని కోణార్కుకూడా ప్రయాణసౌకర్యాలు తక్కువనే వినికిడి. ఈ లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలి.

తగు ఆకర్షణలను కల్పించి, సముచిత సౌకర్యాలనుచేసి, విదేశ యాత్రికులను మనం విశేషంగా ఆకర్షించగలిగితే—ఒకసారి వచ్చినవారిలో తిరిగి యాత్రచేసుకోవాలన్న కుతూహలాన్ని రేకెత్తించ గలిగితే—సాలుకు కనీసం నూరుకోట్ల రూపాయలైనా కొత్త జాతీయాదాయంగా మనకు లభించగలవని నిరాఘాటంగా చెప్పవచ్చు.

అగ్నేయ ఆసియాకు ఆశాకిరణం ఇండియా

"లైఫ్" పత్రికలో మిస్టర్ "వేస్" వ్యాసం

న్యూయార్కు, జూన్ 2—"ఆగ్నేయ ఆసియాలో మిగతా అన్ని దేశాలు ఒక ఎత్తు ఇండియా ఒక్కటే ఒక ఎత్తు అక్కడ ప్రబలివున్న విరాళాంధకారంలో విశ్వయంగా ఇండియా ఒక్కటి మాత్రమే ఆశాకిరణం" అంటూ, "లైఫ్" పత్రికలో ఆ పత్రిక విదేశవార్తా ఎడిటర్ "మేక్సువేస్", ఇండియా, చీనా, ఆగ్నేయ ఆసియాలలో తన పర్యటన ముగించుకొని అమెరికాకు తిరిగి వచ్చినవెంటనే ఒక వ్యాసం వ్రాశాడు.

ఇండియా ప్రస్తుత పరిస్థితులలో విజయాన్ని సాధించగలగడానికి కారణం సామ్రాజ్యాధికారం బర్మాలోవలె కాలం పరిపక్వం కాకుండా, ఇండోనీసియాలోవలె సమయం మించిపోయిన తరువాత కాకుండా సకాలంలో వైదొలగడమేనని లండన్‌లో అందరూ అంటున్నారని మిస్టర్ వేస్ వ్రాశారు.

1947 లో బ్రిటన్ అదేశంనుంచి వైదొలగడంతో స్వతంత్ర భారతదేశం అమలులోకి వచ్చింది, భారతీయులకు స్వపరిపాలనలో విశేష అనుభవం కలదు, ఖాకీ పరిశ్రమలను స్వయంగా నిర్వహించగల ఐసీ ఎస్సులు అనేకమంది ఆదేశంలో వున్నారు. అనుభవ సంపన్నమైన సైన్యం వున్నది. స్థానికంగా తలఎత్తిన ఎలాంటి కల్లోలాన్నైనా వారు ఇట్టే అణచివేయగలరు" అనికూడా ఆయన ఆ వ్యాసంలో పేర్కొన్నారు.

పాకిస్థాన్‌లో అఫ్ఘనిస్థాన్ ఆరోపణలు

సత్యదూరాలని పాకిస్థాన్ రాయబారి కార్యాలయం ప్రకటన

వాషింగ్‌టన్, జూన్ 2—వాషింగ్‌టన్‌లో పాకిస్థాన్ రాయబార కార్యాలయంవారు నేడు ఒక ప్రకటన చేస్తూ, పాకిస్థాన్ ప్రభుత్వంపట్ల అఫ్ఘనిస్థాన్ అనుసరిస్తున్న వైఖరి నానాటికి తెచ్చగొట్టేట్టుగా, విరోధపూరితంగా కానవస్తున్నదని పేర్కొన్నారు.

పాకిస్థాన్‌లోని వాయవ్య సరిహద్దు ప్రాంతంలో నివసిస్తున్న పఠాన్ జాతులకు స్వాతంత్ర్య ప్రదానం చెయ్యాలని అఫ్ఘన్ రాయబారి కార్యాలయంవారు ఇటీవల చేసిన ప్రకటనలకు జవాబుగా పాకిస్థాన్ రాయబారి కార్యాలయం ఈ ప్రకటన చేసింది.

కబీర్ స్థాన్‌లో వున్న కొండజాతివారిపై పాకిస్థాన్ వైమానికదళం బాంబులు వేసిందని అఫ్ఘన్ రాయబారి కార్యాలయం చేసిన ఆరోపణలు సత్యదూరాలని ఆ ప్రకటనలో పాకిస్థాన్ రాయబారి కార్యాలయం స్పష్టంచేసింది.

జీనీవాలో జూన్ 8 వ తేదీన ప్రారంభం కానున్న అంతర్జాతీయ కార్మిక మహాసభకు ఇండియా ప్రతినిధివర్గం సలహాదారు శ్రీ కె టి చాక్యం జూన్ 2 వ తేదీన బెంగుళూరునుంచి బొంబాయి వెళ్లారు. అక్కడినుంచి జీనీవా వెడతారు.

1 వ పేజి తరువాయి

రాజ్యాంగపరిషత్తు చర్చలు

వలసివుంటుందనీ, ప్రొఫెసర్ షా సవరణవల్ల ఆట్టివారికి రక్షణమా తమే కలుగుతుందనీ డాక్టర్ పంజాబ్ రావ్ దేశ్‌ముఖ్ అన్నారు.

ప్రొఫెసర్ షా తన సవరణను ఉపసంహరించుకొన్నారు.

అనంతరం శ్రీ టి. టి. కృష్ణమాచారి సూచనపై సుప్రీంకోర్టు జూరిస్ డిక్షన్‌కు సంబంధించిన విబంధనావళిపై చర్చ ప్రారంభమయింది.

(లోగడ ఈ పరిశీలన వాయిదా వెయ్యబడిన విషయం పాఠకులకు విదితమే.)

ఇండియాలోని భిన్న రాష్ట్రాలమధ్య వివాదాలు యేర్పడినప్పుడు వాటి విషయమై తీర్పునివ్వడానికి సుప్రీంకోర్టుకు స్వతః జూరిస్ డిక్షన్ వుంటుందని 109 వ సూత్రం నిర్దేశిస్తున్నది.

ఇండియన్ సంస్థానాలు తగుల్కొన్న వివాదాలలో సుప్రీంకోర్టు జూరిస్ డిక్షన్‌ను పరిమితం చేసే సూత్రాన్ని ఎత్తివెయ్యాలని శ్రీ టి. టి. కృష్ణమాచారి ఒక సవరణ ప్రతిపాదించారు.

విన్నటి చర్చా వివరాలు

అంతట సభవారు పత్ర్యుల అనర్హతలకు సంబంధించిన క్లాజులను గురించి చర్చించడం ప్రారంభించారు. ఈ సందర్భంలో శాసనసభ సభ్యులు తీసుకోవలసిన ప్రమాణం పొందుపరచబడివున్న 165 వ సూత్రం చర్చ లేకుండా ఆమోదింపబడింది. అలాగే, స్థానాల ఖాళీకి సంబంధించినదికూడా చర్చ లేకుండానే ఆమోదింపబడింది.

ఉభయ శాసనసభలలోను ఏ వ్యక్తికూడా ఏకకాలంలో సభ్యుడుగా వుండరాదని డాక్టర్ అంబేద్కర్ ఒక సవరణను ప్రతిపాదించారు. ఈ సవరణ ఆమోదింపబడింది.

సభ్యుల అనర్హతలకు సంబంధించిన క్లాజులో క్రింది అంశాలు పేర్కొనబడినవి.

"ఇండియా ప్రభుత్వంలో కాని, రాష్ట్ర ప్రభుత్వంలో కాని ఉద్యోగం చేసేవారు ఉభయ శాసనసభలలో దేనికీ సభ్యులుగా వుండకూడదు. మతిస్థిరం లేకపోయినా, లేదని కోర్టువారిచే ప్రకటింపబడినా, ఇన్‌సాల్వెంటుగా వున్నా, విదేశ పౌరుడుగావున్నా, విదేశ రాజ్యంపట్ల భక్తివిశ్వాసంగలరా ప్రత్యేకహక్కులు సౌకర్యాలు అనుభవిస్తూవున్నా, లేక రాష్ట్రీ శాసనసభద్వారా అనర్హుడని ప్రకటించబడినా ఆ వ్యక్తి ఉభయ శాసనసభలలో దేనికీ సభ్యుడుగా వుండకూడదు.

ప్రొఫెసర్ కె. టి. షా దీనికి ఒక సవరణను ప్రతిపాదిస్తు ప్రభుత్వంతో కాంట్రాక్టులు జరిపే జాయింట్ స్టాక్ కంపెనీ వాటాదార్లుకూడా శాసనసభ సభ్యులు కారాదని విశేషించవలసిందని సూచించారు.

స్థానిక ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తున్న ఏ వ్యక్తికూడా శాసనసభ సభ్యుడు కారాదని మిస్టర్ మహమ్మద్ తాహిర్ అన్నారు.

ఇందులో క్లాజు "డి" కి విదేశ రాజ్యంపట్ల భక్తి విశ్వాసాలు కలిగివున్నాడనే అంశానికి బదులుగా డాక్టర్ అంబేద్కర్ ఒక సవరణను ప్రతిపాదించారు. దీనిపై శ్రీ మహవీర్‌త్యాగి ప్రసంగిస్తూ విదేశరాజ్యంపట్ల భక్తి విశ్వాసాలు చూపడమంటే ఏమిటో వివర్ణించవలసిందని ప్రశ్నించాడు. ఈ సందర్భంలో బ్రిటిష్ కామన్‌వెల్త్ మనకు విదేశరాజ్యం కాగలదా? అని కూడా ఆయన ప్రశ్నించాడు. అయినపక్షంలో బ్రిటిష్ రాణిగారిని గురించిన మన ప్రధాని, అనేకమంది పార్లమెంటు సభ్యులు, తమ పదవులకు అనర్హులా? అని కూడా ప్రశ్నించాడు.

డాక్టర్ అంబేద్కర్ జవాబుచెబుతూ కామన్‌వెల్త్‌ను గురించి కామనుచర్చలో దిగకపోయినా ఏపేవి విదేశరాజ్యాలో స్పష్టంగా నిర్వచిస్తూ 303 సూత్రానికి త్వరలోనే తాను ఒక సవరణ ప్రతిపాదించగలనన్నాడు.

కామన్‌వెల్తు ఒడంబడిక ననుసరించి ప్రత్యేక పౌరసత్వాలు, ప్రత్యేక సౌకర్యాలుకలుగుతున్నా, మన దేశస్థులకుండే ప్రత్యేక సౌకర్యాలన్నీ ఇతర డొమినియన్ పౌరులకు వుండజాలవని డాక్టర్ అంబేద్కర్ వివరించాడు.

అంతట సమావేశం మర్నాటికి వాయిదా వేయబడేముందు సభవారు డాక్టర్ అంబేద్కర్ సవరణను ఆమోదించారు.

'స్కాండల్'

అసభ్య ప్రయోగమని పరిషత్తు అధ్యక్షుని అనుశాసనం

"స్కాండల్" అనే పదాన్ని పార్లమెంటులో ఎవ్వరూ వాడకూడదని అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు రాజ్యాంగపరిషత్తు సమావేశంలో' ఒక రూలింగ్ ఇచ్చారు.

ప్రజా న్యాయ్యదేశంలో శాసనసభ సభ్యత్వానికి ప్రధానమైన అర్హతగా తాను భావించానని పేర్కొంటూ బీహారు సభ్యుడు శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ నేటి సమావేశంలో ఈ మాటను ఉపయోగించారు.

శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ పార్లమెంటులో ప్రవంగిస్తూ సభ్యుల విద్యార్హతలను నియమించడానికి శ్రీ మోహనలాల్ గౌతమ్ తన సవరణను ప్రతిపాదించనందుకు ఎంతో చింతించారు. ఎవరయినా దాక్టరుగా, ఇంజనీరుగా ప్రాక్టీసు చేయడానికి ప్రత్యేకమైన అర్హతలు కావాలనేవారు, అంతకంటె ముఖ్యమైన పదవులు, బాధ్యతలను నిర్వహించేపార్లమెంటుసభ్యుల ప్రత్యేకార్హతలను నిర్వచించకపోవడం శోచనీయమని ఆయన అన్నాడు.

ఎవరైనా శాసనసభ్యుడు తెరవెనుక సూత్రధారిగా వున్నా, ప్రజా ద్రోహిగావున్నా, రాజకీయంగా రంగులు పిగాయించేవాడైనా, లేక "స్కాండల్" అయినా అంతటే పరిపోతుందని భావించినట్లు కనపడుతున్నదని ఆయన విమర్శించారు.

అంతట మదరాసు సభ్యుడు శ్రీ తిరుమల రావుగారు లేచి "స్కాండల్ పదప్రయోగం పార్లమెంటరీ సంప్రదాయమేనా? అని ప్రశ్నించారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్: "ఒక వేళ గౌరవ సభ్యుడు దానిని ఉపయోగించి వున్నట్టయితే, అయినా దానిని వాడరాదు."

భారత కళావేత్తకు ఫ్రాన్సులో గౌరవం

పారిస్, జూన్ 2—పారిస్‌లో 1947 నుంచి చిత్రకారుడుగావున్న దిలీప్ కుమార్‌దాస్ గుప్తను ఫ్రెంచి చిత్రకారులసంఘం వారు ఆమోదించి, ఈ సంవత్సరం జరిగే చిత్రకళా ప్రదర్శనలో ఆయన చిత్రాలను పెట్టడానికి సమ్మతించారు. భారత చిత్రకారునికి ఈగౌరవం జరగడం ఇదే ప్రథమం.

రెఫరెండం విధ్వంసానికి ఫ్రెంచి ప్రభుత్వం కృషి

చంద్రనగర్ ఆరోపణ

చంద్రనగర్, జూన్ 2—చంద్రనగర్ భావి నిర్ణయించడానికి జరుగనున్న రెఫరెండాన్ని విధ్వంసం చెయ్యడానికి ఫ్రెంచి ప్రభుత్వం దారుణచర్యలు జరుపుతున్నదని చంద్రనగర్ పరిపాలకవర్గ సభ్యుడు, సమాచార, విదేశాంగ వ్యవహారశాఖాధికారి శ్రీ అరుణ్ చంద్రదత్త నేడొక ప్రకటన చేశారు. ఆయన ప్రకటనలో ఇంకా క్రిందివిధంగా విమర్శించారు:—

"ఇండియా-ఫ్రెంచి ప్రభుత్వాల మధ్య జరిగిన సుంకాల ఒడంబడిక గడువు ముగిసినందువల సహజంగా ఏర్పడిన ఆర్థిక దుస్థితిని ఫ్రెంచి ప్రభుత్వం 'ఇండియా ప్రభుత్వం విధించిన ఆర్థిక దిగ్బంధమని" దుష్ప్రచారం చేయడం రాజకీయపు ఎత్తు.

"నిన్న చంద్రనగర్‌కు చేరిన రెఫరెండం నిబంధనల ప్రకారం ఇండియా ఫ్రెంచి పౌరుడు కాని వాడొకడు పరిశీలకుడుగా వుండడానికి అవకాశంవున్నది.

"రెఫరెండం సమయంలో ఇండియా పరిశీలకులు అవసరమని, వారికి ఇతర తటస్థ పరిశీలకుల తోడ్పడాలని చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీ లోగడ తీర్మానించింది. మాలకోలమ ఫ్రెంచి ప్రభుత్వం త్రోసివేసి తన స్వంతఖర్చుతో అంతర్జాతీయ న్యాయస్థానంనుంచి ఒక నిష్పక్ష పరిశీలకుని నియమించింది.

ఈ పరిస్థితిలో ఫ్రెంచి ప్రభుత్వం చిత్తశుద్ధిని ఫ్రెంచి ఇండియా ప్రజలు శంకించడం సహజమే. రెఫరెండం సందర్భంగా ఫ్రెంచి ప్రభుత్వం ప్రజలపై ఒత్తిడి చేస్తున్నట్లు చంద్రనగర్ రుజువు చేయగలదు."

ఈ వారంలో చంద్రనగర్‌కు పరిశీలకుని రాక

చంద్రనగర్‌కు రెఫరెండం పరిశీలకుడు ఈ వారంలో వస్తాడని స్థానికపరిపాలకుడు ముష్యూర్ టీలర్‌కు వార్త వచ్చింది.

చంద్రనగర్ ప్రజల వాంఛలను పూరించడమే ఫ్రెంచి ప్రభుత్వం ఉద్దేశమని, ఇండియన్ యూనియన్‌లో చేరాలని రెఫరెండంలో నిర్ణయించబడే బట్టయితే ఫ్రెంచి ప్రభుత్వం ఇండియా ప్రభుత్వంతో ఆ మేరకు ఒడంబడిక చేసుకొని ఫ్రెంచి ఇండియాను అప్పగించి వేస్తుందని, రెఫరెండం సమయంలో సింహళ సైనికులను తీసుకొని వస్తారనే వార్త నిరాధారమని, రెఫరెండం వాయిదా పడదని ఆయన అన్నాడు.

ఫ్రెంచి ఇండియాకు ఆహార పదార్థాలు

ఎగుమతి నిబంధనల సడలింపు

మద్రాసు, జూన్ 2—ఫ్రెంచి ఇండియా ప్రాంతాలకు ఉల్లిపాయలు, మిరపకాయలు, వెల్లుల్లి, బంగాళాదుంపలు తప్ప తక్కిన అన్ని రకాల కూరగాయలు, అన్ని రకాలయిన చేపలు— 1948 నాటి ఎగుమతి పద్ధతిని అనుసరించి పరిమితంగా సరఫరా చేయబడుతున్నవని మద్రాసు ప్రభుత్వ ఎగుమతి వ్యాపారపు కంట్రోలర్ నేడు ప్రకటించారు.

బంగాళాదుంపలు, ధాన్యాలు, పప్పుదినుసులు, వెన్న, నెయ్యి, పాలు, పాలతోచేసిన సరకులు, వనస్పతిని దేశాలకు ఎగుమతిచేయరాదనే నియమం ఫ్రెంచి ఇండియాకు కూడా వర్తిస్తుంది.

ముష్యూర్ చాంబన్‌తో ఇండియా ప్రతినిధి చర్చ

పుదుచ్చేరి, జూన్ 2—ఫ్రెంచి ఇండియాలో ఇండియా కాన్సల్ జనరల్ మీర్జా రషీదాలీబేగ్ ఫ్రెంచి ఇండియా కొత్తకమిషనర్ ముష్యూర్ చాంబన్‌ను లాంఛనంగా చూచి సంభాషించారు. తర్వాత చాంబన్ ఇండియా ప్రతినిధి కార్యాలయానికి లాంఛనంగా వెళ్ళారు.

పుదుచ్చేరికి ఫ్రాన్సు సరకు

ఫ్రెంచి నావ "బ్రియాన్ కోన్" నేడు ఫ్రాన్సు నుంచి ఇక్కడికి వచ్చింది.

విద్యుద్యంత్రాలు, డబ్బాలలో భద్రపరచిన ఆహార సామగ్రి, సారాయాలు, విలాస వస్తువులు మున్నగువని తీసుకొనివచ్చింది.

శ్రీ పి. ఎ. మీనన్

ఫ్రెంచి ఇండియా పరిస్థితి పరిశీలనకు పుదుచ్చేరికి పయనం

న్యూఢిల్లీ, జూన్ 2—ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ఎ. మీనన్ రేపు పుదుచ్చేరి బయలుదేరుతున్నారు. ఆయన అక్కడ ఇండియా కన్సల్ కార్యాలయాల కార్యకలాపాన్ని పరిశీలించవచ్చునని తెలుస్తున్నది. ఫ్రెంచి ఇండియా ప్రజల ఇబ్బందులను తొలగించడానికి వీలుగా వాటి కార్యకలాపంలో మార్పుచేయడానికి గల అవకాశాలనుకూడా ఆయన పరిశీలించి ఇండియా ప్రభుత్వానికి తెలియజేస్తారు.

అనకాపల్లి బాలిక హత్యాభియోగంలో మరణశిక్షరద్దు

మద్రాసు హైకోర్టు తీర్పు

మద్రాసు, జూన్ 2—బాలికను హత్యచేసిన నేరానికి సూతరాజు అనేఅతనికి మరణశిక్ష విధిస్తూ విశాఖపట్టణం సెషన్సు జడ్జి యిచ్చిన తీర్పుపై అప్పీలు చేసుకోగా మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు శ్రీయుతులు గోవింద మీనన్ రాజగోపాలన్ విచారించి మరణశిక్షను రద్దుచేశారు. అతను హత్యకు సంబంధించిన బోగట్టాను దాచివేశాడని వారు అభిప్రాయపడి అందుకుగాను అతనికి ఏడు సంవత్సరాలు కఠినశిక్ష విధించారు.

గత సంవత్సరం అక్టోబర్ 24 వ తేదీని అనకాపల్లిలో జి. సుబ్బులక్ష్మి అనే ఆరేండ్ల వయస్సుగల బాలిక ధరించిన నగలను అపహరించి బాలికను చంపి బావిలో పడవేసిన విషయం "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

ఈ సందర్భంలో సూతరాజుపైన, మరొకరిపైన విశాఖపట్టణం సెషన్సు కోర్టులో కేసు దాఖలు చెయ్యబడింది. మొదటి ముద్దాయి నేరస్థుడని భావించి జడ్జి అతనికిమరణశిక్ష విధించాడు రెండవ ముద్దాయి విడుదల చెయ్యబడ్డాడు.

విశాఖపట్టణం సెషన్సు జడ్జి యిచ్చిన తీర్పుపై అప్పీలు చేసుకోగా మద్రాసు హైకోర్టులో పైన తెలియజేసిన విధంగా శిక్ష మార్పు చెయ్యబడింది.

శ్రీమతి జె. సీతామహాలక్ష్మిగారు ముద్దాయి తరఫున, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రభుత్వం తరఫున వాదించారు.

భర్తను హత్యచేసిన నేరారోపణ

హైకోర్టులో ఉరిశిక్షల రద్దు

మద్రాస్, జూన్ 3—పార్వతమ్మ అనే స్త్రీ ప్రోత్సాహంతో ఆమె భర్త సాంబయ్యను హత్యచేశారనే కారణంతో ఆర్. వెంకటేశ్వర్లు, యస్. వీరయ్యలకు గుంటూరుజిల్లా సెషన్సు కోర్టులో ఉరిశిక్ష విధించబడినది. పార్వతమ్మకు యావజ్జీవ శిక్ష విధించబడినది.

ఈ శిక్షలపై హైకోర్టుకు అప్పీలుచేయగా నేడు న్యాయమూర్తులు పి. గోవిందమీనన్, పి. రాజగోపాలన్‌గార్లు మొదటి ముద్దాయి పార్వతమ్మకు విధింపబడిన యావజ్జీవ శిక్షను, రెండవ ముద్దాయి వెంకటేశ్వర్లుకు విధింపబడిన ఉరిశిక్షను తగినంత సాక్ష్యాధారం లేదనే కారణంతో పూర్తిగా రద్దుచేసి వారిద్దరిని విడుదల చేయాలని ఉత్తరువు చేశారు. మూడవ ముద్దాయి యస్. వీరయ్యకు విధింపబడిన ఉరిశిక్షను యావజ్జీవ శిక్షగామార్చారు.

శ్రీ పి. చంద్రారెడ్డి, పి. రామిరెడ్డి, జి. గోపీనాథ్, వి. యస్. శ్రీనివాసరావుగార్లు ముద్దాయిల తరఫున, శ్రీ వి. యల్. ఎతిరాజ ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు.

మద్రాస్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ

ఈ నెల 19 వ తేదీన రాజాజీహాలులో సమావేశం

మద్రాసు, జూన్ 3—మద్రాసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఈనెల 19 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు రాజాజీహాలులో జరుగుతుంది. జూన్ 12 వ తేదీ సాయంకాలం ఆరుగంటలకు గవర్నమెంట్‌హౌస్‌లోని పార్టీ కార్యాలయంలో లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ కార్యనిర్వాహక సభ జరుగుతుంది.

1950-52 ఆహార ప్రణాళిక

కేంద్ర అహార శాఖవారి ఆలోచనలు

న్యూఢిల్లీ మే 31—వచ్చేమూడు సంవత్సరాలలోనూ (1950-52) కేంద్రప్రభుత్వం, ఇండియాలోనితరుగు ప్రాంతాలకు సప్లయి చేయగల ఆహార ధాన్యాల పరిమితిని గురించి ఢిల్లీ ఆహార శాఖవారు ఒక ప్రణాళికను తయారు చేస్తున్నారని నేడొక ప్రకటన జరిగింది.

త్వరలో ఆహార శాఖామంత్రుల సమావేశం జరగగలదు, ఆ సమావేశంలో ఈ ప్రణాళికను గురించి చర్చ జరుగుకుండును.

స్థానికంగా ఆహార ధాన్యాల అధికోత్పత్తికి కృషిచేయడమే గాకుండా, అధికంగా ఉత్పత్తి జరిగిన ధాన్యాదులను సక్రమంగా ఉపయోగించుకొని, బయట సహాయం కోసం చూడకుండా వుండవలసిందని కేంద్రప్రభుత్వం వివిధ రాష్ట్ర సంస్థానాల ప్రభుత్వాలకు తెలియ జేసింది. కేంద్రానికి సప్లయి చేయవలసినధాన్యాదుల కోటాలను గురించి మిగులు ప్రాంతాలవారికి తెలియజేస్తారట కూడా.

బెర్లిన్ సైన్యాధ్యక్షుల సంఘం సమావేశం

బెర్లిన్, జూన్ 3—బెర్లిన్‌లోని అగ్రరాజ్య చతుష్టయం సైన్యాధ్యక్షులు నేడు సమావేశం జరప నున్నారని నేటి ఉదయం ఒక బ్రిటిష్ ప్రతినిధి అన్నాడు.

సైన్యాధ్యక్షుల సంఘం గురించి క్రిందటి సంవత్సరం ప్రతిష్టంభన ఏర్పడ్డ తరువాత తిరిగి సమావేశం జరగడానికి ఇదే ప్రథమం.

సైన్యాధికారులు దేనిని గురించి చర్చించగలరో బ్రిటిష్ ప్రతినిధి చెప్పలేదు.

అయితే, దీనిని బట్టి సైన్యాధ్యక్షుల సంఘం పునరుద్ధరించబడ్డదని అర్థంకాదని అతడు స్పష్టం చేశాడు. ఇంతకుముందు వీరి తుది సమావేశం 1948 జూలై 1 వ తేదీన జరిగింది.

చెన్నపురి

గురువారం సాయంత్రం 7 గంటలనుంచి రాత్రి 2 గంటలవరకు కుంభపోతగా వర్షం కురిసింది. మొత్తంమీద నాలుగుఅంగుళాల వర్షం కురిసి వుంటుంది, ఆదిలో ఒక గంటసేపు మాత్రం విపరీతంగా వర్షం కురిసింది. ఆ గంటసేపు నగరంలో అనేక ప్రాంతాలలో మోకాలు బంటి నీరు రోడ్లపై పారినవి.

గాంధీనగర్‌లో వీధులలో విద్యుత్‌దీపాలు పెట్టడానికిగాను 69 వేల రూపాయల ప్రణాళికను కార్పొరేషన్ ఆమోదించింది.

తండియార్ పేటలోని తేని అమ్మన్ కోయిల్ స్ట్రీటులో కార్పొరేషన్ ఉద్యోగులకు అవాసంకల్పించడానికి 14 మధ్య తరగతి గృహాల నిర్మాణానికి కార్పొరేషన్ వర్క్స్ కమిటీ ఆమోదించింది, ఇందుకు 90 వేల రూపాయలు ఖర్చుకాగలవు.

క్రోంపేటలోని టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌ను 1949 జూలైనుంచి నడపడానికివీలుగా తగు ఏర్పాట్లు చేయడానికి మద్రాసుప్రభుత్వం, పబ్లిక్ వర్క్సుశాఖ ఆఫీసరు శ్రీ టి ఎన్. శేషాద్రిని ప్రత్యేకంగా నియమించింది.

చెన్నపురిలోని స్కూల్ ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సులో గాజుసామానును తయారు చేయడానికి కొందరికి తగిన తర్ఫీదు యివ్వడానికి ఏర్పాట్లు జరగాలని ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. పదిమంది విద్యార్థులు ఒక ఏడాదిపాటు యిక్కడ తర్ఫీదు పొందుతారు. ఒక్కొక్క విద్యార్థికి నెలకు పాతికరూపాయల సైప్యురెండు యివ్వబడుతుంది.

జూన్ మొదటివారంనాటికి విద్యార్థులకు పరీక్ష మార్కులు అందజేయబడతాయి గనక అప్పటినుంచి కాలేజీలలో విద్యార్థులను చేర్చుకొనవలసిందిగా మద్రాసు యూనివర్సిటీవారు కాలేజీ ప్రిన్సిపాల్సుకు తెలియజేశారు.

ఆహార ధాన్యాల దిగుమతుల పరిశీలకసంఘంవారు దక్షిణ భారతదేశంలో ఈ క్రింది తేదీలలో ఆయా ప్రాంతాలలో పర్యటన చేస్తారు:

జూన్ 5, 6 తేదీలు బెంగుళూరులో అరుమంది ఎనిమిదవ తేదీవరకు కొచ్చిన్, ఎనిమిదినుంచి పన్నెండవ తేదీవరకు మద్రాసు, పన్నెండునుంచి 14 వరకు విశాఖపట్టణం.

మద్రాసు ప్యాకరీల చట్టం వర్తింపబడే ప్రతి ఒక్కొక్కరికి అర్థం కావడానికిగాను మద్రాసు ప్రభుత్వం సంగ్రహంగా కొన్ని రూల్సు ముసాయిదాను తయారుచేసింది. ఆగస్టు ఒకటవతేదీ తరువాత యివి అమలులోకి తీసుకొనబడుతవి. ఈలోగా వీటికి అభ్యంతరాలు, సూచనలు తెలియజేయవచ్చు కూడా.

చెన్నరాష్ట్రంలోని యాత్రాస్థలాలు

తగు ప్రచారానికి కేంద్రం ఏర్పాట్లు

మద్రాసు, జూన్ 2—చెన్నరాష్ట్రంలో యాత్రికులకు అభిరుచి కలిగించే అన్ని ప్రాంతాలను కొడైకెనాల్ ఉదకమండలంతో సహా, ఇండియా ప్రభుత్వం విరివిగా ప్రచారంచేయడానికి తగు చర్యలు తీసుకుంటున్నది.

ఇండియా ప్రభుత్వం డిప్యూటీ మంత్రి శ్రీ సంతానంగారి ద్వారా మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారికి ఈ విషయం తెలిసిందని నేడు తెలియవచ్చింది.

ఉదకమండలాన్ని యాత్రికుల కేంద్రంగా అభివృద్ధిచేసే సందర్భంలో కొడైకెనాల్ అభివృద్ధికికూడా తగు ఏర్పాట్లు చేయాలని మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు, మంత్రి శ్రీ సంతానంగారికి తెలియజేయగా, పై సమాధానం వచ్చింది.

చెన్నరాష్ట్రంలో పురాతన దేవాలయాలు, ఆ ప్రాంతాలు మొదలగు వాటికి సంబంధించిన చిత్రాలు, కరపత్రాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసిందనికూడా శ్రీ సంతానంగారు కోరియున్నారు.

దక్షిణాది మిలిటరీ డ్రైవర్ల కేసు విచారణ

న్యూఢిల్లీ, జూన్ 1—హత్యానేరం మోపబడ్డ నలుగురు దక్షిణాది మిలిటరీ డ్రైవర్ల అభియోగం విచారణ నేడు సెషన్సు జడ్జి కోర్టులో ప్రారంభమైంది.

ఐర్లెండ్ బిల్లు జార్జిరాజు ధ్రువీకరణ

లండన్, జూన్ 3—కామన్సుసభ, ప్రభువులసభ ఆమోదించిన ఐర్లెండ్ బిల్లును జార్జిరాజు నేడు ధ్రువపరిచారు.

సరుకు పరిమితంగానే వున్నది

ప్రసిద్ధమైన జర్మన్ "హెచ్. యం. జి" 10/12 హెచ్. పి. క్రూడ్‌ఆయిల్ ఇంజన్లు. పరిమితమైన స్టాకు. "యస్. యస్. ఇండియన్ వయసీం అండ్ మహాకోండా" ఓడలో త్వరలో ఇక్కడకు చేరగలవు. డిస్ట్రిబ్యూటర్ హక్కుల కోసం సరియైన సంస్థలవారు ఇప్పుడే దరఖాస్తు చేసుకోవచ్చు.

దక్షిణ ఇండియాకు - సంస్థానాలకు, సోల్ ఏజెంట్లు: ది బ్రిటిష్ అండ్ ఈస్టరన్ ఇంజనీరింగ్ కంపెనీ, ఖలీలీమాన్షన్సు, మౌంట్‌రోడ్, మదరాసు, టెలిగ్రామ్సు: "బ్రిటీస్టన్" టెలిఫోన్: 84229"

ప్రకటన

వంద్యాల (నంద్యాల?) మా దిన పత్రికకు అమ్మకానికి ఒక ఏజెంటు కావాలి
మేనేజర్ "ఆంధ్రప్రభ"

చైనా ప్రధాని పదవి

స్వీకరించడానికి మార్షల్ యెన్ ఆమోదం

కాంటన్, జూన్ 2—
ఉత్తర చైనాలో ప్రస్తుతం డిప్యూటీ కమాండర్‌గా పనిచేస్తున్న షాన్సీ రాష్ట్ర మాజీ గవర్నర్ మార్షల్ యెన్ సి-షాన్ చైనా జాతీయ ప్రభుత్వ ప్రధాని పదవిని స్వీకరించడానికి నేడు ఆమోదించారు.

గత సోమవారంనాడు హో యింగ్-చిన్ మంత్రివర్గం రాజీనామా చేసినప్పటినుంచి ప్రధాని పదవి ఖాళీగానే వుండిపోయింది.

ప్రధానిగా మార్షల్ యెన్ నామినేషన్‌ను కోమింగ్‌టాంగ్ ప్రభుత్వ ఏకవిధానాలన్నింటిని రూపొందించే కేంద్రరాజకీయ సంఘం ఆమోదించింది. ఈ నామినేషన్‌ను ఆమోదించే నిమిత్తం చైనా జాతీయ పార్లమెంటు రేపు సమావేశమౌతున్నది.

మార్షల్ యెన్ ప్రధాని పదవిని స్వీకరించడానికి ఇదివరలో నిరాకరించినప్పటికీ తిరిగి ఇప్పుడు దానిని అంగీకరించడం నూతన మంత్రివర్గాన్ని కంట్రోల్ చేయగల కోమింగ్‌టాంగ్ మితవాద వర్గానికి ఒక ఘన విజయమే కాగలదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

కమ్యూనిస్టులకు చైనీస్ వర్తకుల వినతి

చైనీస్ వాణిజ్య సంఘంవారు కమ్యూనిస్టు నాయకులకు నేడు ఒక తంతివార్తను పంపిస్తూ ఉత్తర, దక్షిణ చైనాలమధ్య వాణిజ్యం త్వరలోనే పునఃప్రారంభం కాగలదనే ఆశను వెలిబుచ్చారు.

చైనీస్ కమ్యూనిస్ట్ నాయకుడు జనరల్ మావో-చుంగ్‌కు అందజేసిన ఈ సందేశంలో వీరు- వ్యవసాయ ప్రాంతాలను పారిశ్రామికంగా పురోభివృద్ధికి గావించడానికి షాంగ్‌హై నగరం చక్కని కూడలిస్థానం కాగలదని అన్నారు.

షాంగ్‌హై నగరంలోని బ్యాంకుల క్లియరింగ్ హౌస్ పునఃస్థాపనకు సమ్మతి నేడు తిరిగి చెక్కుల స్వీకరణ ప్రారంభించినవి.

పారిస్‌కు రష్యన్ రాయబారి రాక

పారిస్, జూన్ 2—
సోవియట్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆండ్రీ విషిన్‌స్కీతో సంప్రదించడంకోసం చైనాలోని రష్యన్ రాయబారి మిస్టర్ ఎన్. ఎస్. రోషిన్ నేడు విమానంలో కాంటన్‌నుంచి పారిస్‌కు వచ్చారు.

చైనీస్ కమ్యూనిస్టులతో తాని కాలానవేర్పాటు చేసుకోదగు సంబంధవిషయమై పాశ్చాత్య రాజ్యత్రయ విదేశాంగమంత్రులు రష్యన్ విదేశాంగమంత్రి మిస్టర్ విషిన్‌స్కీతో చర్చించక పోవచ్చునని తెలుస్తున్నది.

త్వరలోనే మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు కమ్యూనిస్టుల యత్నం

షాంగ్‌హై, జూన్ 2—
కమ్యూనిస్టులు చైనాలో స్థాపించదలచిన కేంద్ర ప్రభుత్వంలో సహకరించడానికి మితవాదులు, కోమిన్‌టాంగ్ వామపక్షీయులు సిద్ధంగా వున్నారని తెలుస్తున్నది.

మదామ్ సన్‌యెట్‌సేన్ అధ్యక్షురాలుగా ఏర్పడదగు మిశ్రమ ప్రభుత్వంలో కేంద్ర మంత్రివర్గం మను తమ క్రింద అట్టే పెట్టుకొన్నప్పటికీ సగం పదవులను కమ్యూనిస్టులు కానివారికి కేటాయించగలరని తెలుస్తున్నది.

కాంటన్ పతనమవరకు నిరీక్షించకుండా తమ బలాలు కాంటన్ ప్రాంతం చేరగానే కేంద్ర ప్రభుత్వ స్థాపన విషయమై కమ్యూనిస్టులు ఒక ప్రకటన చేస్తారని కూడా తెలుస్తున్నది.

జనరల్ జువాన్ మంత్రివర్గం రాజీనామా

అదను వచ్చినప్పుడు జరగగలదట

ఢిల్లీ, జూన్ 1—
కేంద్ర వియత్‌నామ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధానమంత్రి జనరల్ జువాన్, తన మంత్రివర్గంతోసహా తగు సమయం వచ్చినప్పుడు రాజీనామా యివ్వడానికి నేడు నిశ్చయించారు.

మాజీచక్రవర్తి బావోడై ప్రభుత్వంలో జనరల్ జువాన్ ప్రధానమంత్రి కాగలదని అభిజ్ఞ వర్గాలవారు తలపోస్తున్నారు.

విప్లవకారుల నాయకులతో సహా జనరల్ జువాన్ కొత్త మంత్రులను నియమించగలదనీ, జూన్ 13వ తేదీలోగా నూతనమంత్రివర్గనిర్మాణం జరగగలదని బావోడై ఆశిస్తున్నాడని కూడా అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

యాటంబాంబుల యుద్ధం సంభవిస్తే....

మధ్యవర్తిత్వానికి 30 రాజ్యాల ఉపసంఘం

జెనీవా, జూన్ 1—
ఒకవేళ యాటంబాంబుల యుద్ధమే సంభవించినా రాజ్యంకూడా తటస్థంగా వుండడానికి అవకాశం లేకపోయినపక్షంలో మధ్యవర్తిత్వం నెరపడానికి 30 మంది సభ్యులుగల ఒక ఉపసంఘాన్ని నియమించాలని నేడు ఇక్కడ జరిగిన 80 రాజ్యాల సమావేశంలో ఫ్రాన్సు ప్రతిపాదించింది.

రెడ్‌క్రాస్ ఒడంబడికలలో పాత బడిపోయిన యుద్ధ సంబంధనలను గురించి చర్చించడంకోసమే ఈ సమావేశం ఏర్పడింది.

సాంబశివం ఉరిశిక్షపై ప్రివీకౌన్సిల్‌కు అప్పీలు

—మలయాలోని ఇండియా ప్రతినిధి చర్య

సింగపూరు, జూను 2—
మలయా ప్రభుత్వంచే ఉరిశిక్ష విధించబడిన ఇండియన్ ట్రేడ్ యూనియనిస్టు యువకుడు సాంబశివంతరఫున ఇండియా ప్రభుత్వ ప్రతినిధి ఇ. ఎ. తివీ నేడు లండన్ ప్రివీ కౌన్సిలుకు అప్పీలుచేశారు. తివీ తుదిక్షణంలో జొహోర్‌కు విమానంలో వెళ్ళి, జెయిలులోని సాంబశివంచేత అప్పీలుపై సంతకం పెట్టించారు. ఉరిశిక్షను రద్దుచెయ్యవలసిందని సాంబశివం పంపిన విజ్ఞాపనను జొహోర్ సుల్తాన్ నిరాకరించినట్లు తెలుస్తున్నది.

ఆయుధాలను కలిగివున్నాడనే కారణంచేత మలయన్ అత్యవసర చట్టాన్ని అనుసరించి సాంబశివానికి ఉరిశిక్ష విధింపబడింది.

సాంబశివంచేత సంతకం పెట్టించిన తరువాత అప్పీలును మలయన్ ప్రభుత్వం లీగల్ అడ్వయిజర్‌కు, జొహోర్ సంస్థానం ప్రధాన మంత్రికి తివీ అందచేశారు.

నేడు అప్పీలు చెయ్యకపోతే జూన్ 4వ తేదీన సాంబశివం ఉరితీయబడివుండేవాడని తివీ అన్నారు.

నేడు ప్రివీ కౌన్సిలుకు అప్పీలు చెయ్యడాన్ని బట్టి, సాంబశివం కనికరించవలసిందని పెట్టిన విజ్ఞాపనను, గత ఆదివారం యూరప్‌కు వెళ్ళిన జొహోర్ సుల్తాన్ నిరాకరించాడని అర్థమవుతున్నది.

సాంబశివం తరఫున న్యాయవాదులను తివీ ఏర్పాటు చేస్తున్నారని, అప్పీలుకు అవసరమైన దస్తావేజులు పంపిస్తున్నారనీ తెలుస్తున్నది.

మలయాలో ఇండియా ప్రతినిధిగా నియామకం కాకపూర్వం సింగపూర్‌లో బారిస్టర్‌గా పనిచేస్తూ వుండిన తివీ, ప్రివీకౌన్సిలుకు మలయానుంచి అప్పీలు చెయ్యబడిన మొదటి క్రిమినల్ కేసు ఇదే నన్నారు.

సాంబశివం అప్పీల్‌ను జొహోర్ సుల్తాన్ నిరాకరించినట్లు తివీకి రెండు రోజుల క్రిందట తెలిసింది. అది తెలిసినప్పటినుంచి ప్రివీకౌన్సిలుకు అప్పీలు చెయ్యడానికి ఆధారాలు ఏమున్నావో లేదో పరిశీలిస్తున్నారు.

మలయా చట్టం ప్రకారం ప్రివీకౌన్సిలుకు అప్పీలు చెయ్యడానికి వీలున్నది. అందుచేత, ఇండియా ప్రభుత్వం అభిప్రాయాన్ని కూడా అనుసరించి ప్రివీకౌన్సిలుకు అప్పీలు చెయ్యడానికి తివీ నిశ్చయించారు.

ఈ విషయమై తన పూర్వపు బారిస్టర్ మిత్రులతో, మలయన్ ప్రభుత్వోద్యోగులతో సలహా చెయ్యడానికి సింగపూర్ వచ్చారు.

తివీ అవ్యస్థగా వున్నారు. అయినప్పటికీ అప్పీలు కాగితాలను మలయన్ ఫెడరల్ కోర్టు రిజిస్ట్రారుకు దాఖలు చెయ్యడానికి రేపు కౌలాలంపూర్ వెళ్ళగలరు.

అప్పీలు చెయ్యడానికి సాంబశివానికి అధికారం వున్నదో లేదో ప్రివీకౌన్సిలువారు మొదట యోచించగలరని, సాంబశివానికి అట్టి అధికారం వుంటే కేసును వినగలరనీ తివీవివరించారు.

వైట్‌హౌస్‌లోకూడా జాతివిభేదం?

అమెరికన్ విదేశాంగశాఖలో ఉద్యోగానికి బంచ్ తిరస్కార మర్మం

న్యూయార్క్, జూన్ 2—
వాషింగ్టన్‌లో జాతివిభేదం విశేషంగా పాటించబడుతున్నదన్న కారణంచేతనే గత వారంలో ప్రెసిడెంట్ ట్రూమన్ వాగ్దానం చేసిన విదేశాంగశాఖ ఉద్యోగాన్ని మీరు నిరాకరించినట్లు వ్యాపించిన వార్తలు నిజమేనా అని ప్రశ్నించగా డాక్టర్ బంచ్ "నేను నీగ్రోను" అని అన్నారు.

మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ కౌన్సిలు డైరెక్టర్‌గా నియమించబడిన డాక్టర్ బంచ్ ఈ సందర్భంలో ఇలా అన్నారు:

"వాషింగ్టన్‌లో జాతివిభేదం అనంతంగా పాటించబడుతుం దన్నసంగతి జగద్విదితం. ఈ విధమైన నీగ్రోలు సహించజాలరన్నదికూడా అందరకు తెలిసినదే. నేను నీగ్రోను."

ఇంతకుమించి వివరించడానికి ఆయన నిరాకరించారు.

క్రిందటివారంలో ప్రెసిడెంట్ ట్రూమన్ ఉద్యోగం ప్రతిపాదించినప్పుడే దానిని నిరాకరిస్తూ రెండు కారణాలను పేర్కొన్నారు.

మిత్రరాజ్య సమితిలో తాను నిర్వహిస్తున్న ఉద్యోగ బాధ్యతలు - విదేశాంగశాఖ ఉద్యోగం కంటె ఎక్కువ ముఖ్యమైనట్లుగా తాను భావించడం ఒక కారణమనీ, మిత్రరాజ్య సమితి ఉద్యోగం కంటె విదేశాంగ శాఖ ఉద్యోగం మూలంగా ముట్టేజీతం తక్కువకావడం ఒక కారణమనీ వారిని వివరించారు.

ప్రభుత్వోద్యోగాన్ని డాక్టర్ బంచ్ నిరాకరించడానికి ముఖ్యంగా అక్కడ జాతివిభేదం అత్యధికంగా పాటించబడడమే కారణమని న్యూయార్క్ 'హెరాల్డ్ ట్రిబ్యూన్' వ్రాసింది.

ఈ సమస్యను గురించే డాక్టర్ బంచ్, అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ఆచిసన్‌తోను, పూర్వవిదేశాంగ మంత్రి మిస్టర్ జేమ్స్ బైర్న్స్‌తోను చర్చించాడనికూడా ఈ పత్రిక ప్రకటించింది.

విదేశ రాయబారుల భోగట్టా

వాషింగ్టన్, జూన్ 1—
రాయబారులకు, కొన్ని యూరోపియన్ రాజ్యాల విదేశాంగమంత్రులు సహా విదేశ ప్రభుత్వాలకు సంబంధించిన 161 గురు ఉద్యోగులకు సంబంధించిన రహస్యపు "ఫైల్స్"ను అమెరికన్ సెనెట్ న్యాయసమస్యల సంఘానికి ఇవ్వడానికి అమెరికా అటార్నీ జనరల్ టామ్ క్లార్క్ నేడు నిరాకరించారు.

కెనడా, అమెరికాల యుద్ధ ప్రణాళికలు

సంయుక్తంగా అమలు జరపడానికి సన్నాహాలు

వాషింగ్టన్, జూన్ 2—
అమెరికా, కెనడా ప్రభుత్వాలు రెండూ తమ యుద్ధ పారిశ్రామిక ప్రణాళికలను సంయుక్తంగా అమలు జరపడానికి తగు చర్యలు తీసుకుంటున్నాయి.

కార్మిక బలగం, ఉత్పత్తి ఇతర సాధన సామగ్రి, మరొక యుద్ధమే సంభవించేటట్లయితే ఉభయరాజ్యాలు ఎదుర్కొనవలసివచ్చే సమస్యలన్నింటిని సంయుక్తంగా పరిష్కరించడానికి వీలుగా నిన్న, ఒక సంయుక్త పారిశ్రామిక కేంద్రీకరణ ఉపసంఘం నిర్ణయింపబడింది.

బెర్లిన్ రైల్వేల విషయమై రభస - సమ్మెకు కార్మికుల పునర్నిర్ణయం

రష్యా కోర్కెప్రకారం స్టేషన్‌లనుంచి తన పోలీసు దళాలను తొలగించడానికి అమెరికా నిరాకృతి

బెర్లిన్, జూన్ 3—
సమ్మెను సాగించాలని నేడు పశ్చిమ బెర్లిన్ రైల్వే కార్మికులలో నూటికి 98 మంది వోటు చెయ్యడంచేత, పశ్చిమ బెర్లిన్ స్టేషనులనుంచి సమ్మెదారులను తొలగించడానికై రష్యన్ రైల్వే అధికారులు నూతన యత్నాలు చెయ్యగలరని బెర్లిన్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

పశ్చిమ బెర్లిన్ రైల్వే స్టేషన్‌లనుంచి పశ్చిమ రాజ్యాల పోలీసులను తొలగించాలనే రష్యన్ కోరికను విన్న అమెరికన్ అధికారులు నిరాకరించారు.

సమ్మె జరుపుతున్న పశ్చిమ బెర్లిన్ రైల్వే కార్మికులతో, సోవియట్ పోలీసులు, కమ్యూనిస్టులు సంఘర్షించకుండా చెయ్యడానికై పశ్చిమ బెర్లిన్ పోలీసులు రైల్వేస్టేషన్‌లను ఇదివరలో వశపరచుకున్నారు.

డిప్యూటీ రష్యన్ మిలిటరీ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ మిహైల్ క్వాట్యిన్ అమెరికన్ అధికారులకు వ్రాసిన ఒక లేఖలో క్రిందివిధంగా పేర్కొనబడింది:—

"అగ్రరాజ్య చతుష్టయం ఒడంబడికలను పాశ్చాత్యరాజ్యాల అధికారులు ఉల్లంఘించారు. బెర్లిన్ రైల్వేసమ్మె అల్లరులలో అమెరికన్ సైనికులుకూడా పాల్గొంటున్నారు."

(బెర్లిన్ కంట్రోలు కౌన్సిలువారు రైల్వేను రష్యన్ కంట్రోలులో వుంచడానికి ఇదివరలో నిర్ణయించడం జరిగింది)

రష్యన్ కోరికను నిరాకరిస్తూ అమెరికన్ డిప్యూటీ మిలిటరీ గవర్నర్ జనరల్ జి. పి. హేస్ క్రిందివిధంగా సమాధాన మిచ్చారు:

"నిష్పక్షపాతులైన అనేకమంది సాక్షులకూడా చెబుతున్నదానినిబట్టి రష్యనులే పేచీకి దిగారనేది నిజం. రైల్వేకార్మికుల సమ్మెను విఫలంచెయ్యాలనే తలంపుతో రష్యన్ రైల్వేపోలీసులు, వందలకొలది రౌడీలను అమెరికన్ మండలానికి తెచ్చి, రైల్వేకార్మికులను హడలగొట్టడానికేమి, దౌర్జన్యాలు జరపడానికేమి యత్నించారు.

"సమ్మె కార్మికులతో సమాధాన పడవలసిందని రైల్వే అధికారులకు సలహా యివ్వబడింది."

తమ వేతనాలను మాటికి నూరువంతులు పశ్చిమ బెర్లిన్ మార్కు నాణాలతో చెల్లించాలని రైల్వేకార్మికులు కోరుతున్నారు. అయితే, మాటికి 60 వంతులు మాటివి యివ్వగలమని రష్యన్ రైల్వే అధికారు లన్నారు.

కార్మికులకు రావలసిన జూన్ జీతాలలో ప్రతివానికి 100 మార్కులను పెంచనే యివ్వగలమని, సమ్మెలో చేరినానికి 100కి వదివంతులను యివ్వగలమనీ రష్యన్ రైల్వే అధికారులు ప్రకటించారు.

కార్మికుల పట్టుదల

గత కొలది రోజులుగా తూర్పు బెర్లిన్‌లోని రైల్వే కార్మికుల సమ్మెను విధ్వంసం చెయ్యాలనే కమ్యూనిస్టులు, తూర్పు బెర్లిన్‌లో సాయుధులైవున్నారనీ, పశ్చిమ బెర్లిన్‌కు రావడానికి సిద్ధపడుతున్నారనీ తెలుస్తున్నది.

నిన్న రాత్రి పశ్చిమ బెర్లిన్ కార్మికుల వోటింగులో, రష్యన్ అధికారుల ప్రతిపాదనకు అంగీకరించాలని 13,875 మంది కార్మికులలో 388 మంది మాత్రం వోటు చేశారు.

తమ యూనియన్‌ను గుర్తించాలని కూడా కోరుతున్న కార్మికుల ప్రతినిధి యిలా అన్నారు "మా కోరికలన్నీ నెరవేరేవరకు సమ్మెసాగుతుంది."

మత్తు పదార్థాల కంట్రోల్

మిత్రరాజ్యసమితికి అమెరికా సూచన

లేక్‌సక్సెస్, జూన్ 1—
నల్లమందు ఏ ప్రాంతంనుంచి ఏ విధంగా ఓడలకు చేరుకొని రవాణా అవుతున్నదీ పరిశీలించదగు సాధన సంపత్తిని సేకరించడానికి అమెరికా చేసిన వాగ్దానాన్ని మిత్రరాజ్యసమితి మత్తుపదార్థాల కంట్రోల్ సంఘం నేడు ఆమోదించిందని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి తెలుపుతున్నారు.

కంట్రోల్ చెయ్యడానికి అవసరమైన చర్యలు నిర్ణయించడానికి ముందు ఎక్కడినుంచి రవాణా అవుతున్నదీ కనుక్కొనవలెనని ఇండియా ప్రతిపాదించిన తీర్మానాన్ని పురస్కరించుకొనే అమెరికా పై ప్రతిపాదనను చేసింది.

ప్రముఖ సోషలిస్టు నాయకుడు అశోక్ మెహతా భద్రావతిలో బుధవారంనాడు జరిగిన మైసూరు సంస్థానం సోషలిస్టు పార్టీ, దాని అనుబంధ కార్మిక సంఘం ప్రతినిధుల సమావేశానికి హాజరైనారు.

టిటోకు మాస్కో జవాబు

రష్యానుంచి సుహృద్భావాన్ని అపేక్షించడానికి యుగోస్లావియాకు అర్హతలేదని స్పష్టీకరణ

మాస్కో, జూన్ 2—
తనకు వ్యతిరేకంగా రష్యా "విచక్షణా విధానాన్ని అమలుపరుస్తూ, శత్రు చర్యలను సాగిస్తున్న"దని యుగోస్లావియా చేసిన నిందారోపణలను ఖండిస్తూ, రష్యానుంచి స్నేహసద్భావాలను అపేక్షించడానికి యుగోస్లావియాకు అణుమాత్రం కూడా అర్హతలేదని నేడు సోవియెట్ ప్రభుత్వం సమాధానమిచ్చింది.

యుగోస్లావియా కమ్యూనిస్టు-ప్రజాస్వామిక వ్యతిరేక రాజ్యాన్ని స్థాపించిందనీ, రష్యా పట్ల విరోధ వైఖరిని అవలంబించడంద్వారా అది సోవియెట్ యూనియన్‌కు శత్రుకూటంలో చేరిందనీ, యుగోస్లావ్ పత్రికలు రష్యాకు వ్యతిరేకంగా నీచ నిందాపూరితమైన దుష్ప్రచారాన్ని సాగించే సాధనాలుగా పనిచేస్తున్నవనీ సోవియెట్ ప్రభుత్వం యుగోస్లావియాకు అందజేసిన సమాధానంలో పేర్కొనబడిందని సోవియెట్ అధికార వార్తాసంస్థ "టాస్" ప్రకటించింది.

సైరినైకాలో బ్రిటిష్‌వారి కపట నాటకం - అజ్జాం పాషా తీవ్ర ఖండన

అక్కడి కొత్తప్రభుత్వాన్ని అరబ్ రాజ్యాలు గుర్తించబోవట

కెయిరో, జూన్ 2—
సైరినైకా స్వాతంత్ర్య ప్రకటనపై అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి అజ్జాం పాషా వ్యాఖ్యానం చేస్తూ, "బ్రిటన్ స్వప్రయోజనాన్ని మాత్రమే ఆకాంక్షిస్తుందిగాని, అరబ్ రాజ్యాల ప్రయోజనాల్ని పట్టించుకోదనడానికి ఇది మరొక నిదర్శనం" అని విమర్శించారు.

లిబియా విముక్తికై 1914 లో ఇటాలియన్లతో పోరాడిన అజ్జాంపాషా ఇంకా క్రిందివిధంగా అన్నారు:

అరబ్ రాజ్యాల వైఖరి గతంలో వలెనే వుండగలదు. అంటే, అరబ్‌లీగ్ కౌన్సిల్ వారి తీర్మానంలో పేర్కొనబడినట్లు లిబియా సమైక్యంగా వుండి స్వాతంత్ర్యాన్ని పొందాలి.

"ఇంపీరియలిస్టుల స్వప్రయోజనానికై సైరినైకాకు ప్రసాదించిన నూతన ప్రతిపత్తిని అరబ్ రాజ్యాలు గుర్తించజాలవు.

"బ్రిటిష్ వారు సైరినైకాకు యిచ్చిన స్వాతంత్ర్యంలో ఏమాత్రం విలువలేదు.

"అంతర్జాతీయంగా తన బాధ్యతలననుసరించి సైరినైకా స్వపరిపాలన వాంఛను గురించి యోచించగలమని మాత్రమే బ్రిటిష్ ప్రభుత్వం వాగ్దానం చేసింది.

"బ్రిటన్‌కు అంతర్జాతీయంగా గల ఈ బాధ్యతలేమిటో, స్వపరిపాలనవల్ల సైరినైకాకు లభించగల దేమిటో స్పష్టంగా తెల్పబడలేదు.

"బెవిన్—స్ఫోర్జా ఒడంబడికను అమలు జరపడానికిమాత్రమే బ్రిటన్ యత్నిస్తున్నదనీ, సైరినైకా విషయంలో బ్రిటన్‌చర్య, ట్రిపోలీ విషయంలో ఇటలీ, ఫెజ్జాన్ విషయంలో ఫ్రాన్సుచర్యలు తీసుకోడానికి నాందిగా వుండగలదని సూచనలు కానవస్తున్నవి.

"సైరినైకాను తిరిగి తనవశంలోకి తెచ్చుకొని, దానిపై కంట్రోలు పొందాలని బ్రిటన్ తిరిగి సంకల్పించుకొన్నది."

సైరినైకాలో హర్షం

బెంఘాజీ, జూన్ 2—
సైరినైకా జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించడానికేమి, అమీర్‌ను గుర్తించడానికేమి బ్రిటన్ అంగీకరిస్తూ నిన్న చెయ్యబడిన ప్రకటన ఇక్కడ మిక్కిలి సంతృప్తి కలిగించింది.

అమీర్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించడంవల్ల, ప్రభుత్వ బాధ్యతను స్వీకరించడానికి సంకల్పించడంపట్ల ప్రజలు సంతోషపడ్డారు.

లిబియా సమైక్యంగా వుండాలని కోరుతున్న కొందరు అల్పసంఖ్యాకవర్గంవారుమాత్రం అసమ్మతి వెలిబుచ్చారు

హాంగ్‌కాంగ్ రేవు రక్షణకు బ్రిటన్ దృఢసంకల్పం

సమీప, మధ్య ప్రాచ్యాలలో అలెగ్జాండర్ పర్యటన

లండన్, జూన్ 2—
బ్రిటిష్ ప్రభుత్వ రక్షణమంత్రి మిస్టర్ ఎ. వి. అలెగ్జాండర్ హాంగ్‌కాంగ్‌కు నేడు విమానంలో బయలుదేరి వెడుతూ ముందుగా ఈజిప్టులో ఆగుతారని తెలుస్తున్నది.

హాంగ్‌కాంగ్‌కు చేరగానే మిస్టర్ అలెగ్జాండర్ ఆరేవు నగరం రక్షణలను పరిశీలిస్తారని తెలుస్తున్నది.

"సమీప, దూరప్రాచ్యాలలోని పెక్కు చోట్లను దర్శించదలచున్నాను" అని మిస్టర్ అలెగ్జాండర్ తన ప్రయాణానికి ముందు అన్నారు.

హాంగ్‌కాంగ్, దూరప్రాచ్యాలకు మిస్టర్ అలెగ్జాండర్ పయనమై వెడుతున్న కారణాలను వివరించడం విషయమై లండన్‌లోని అధికార వర్గాలవారు మౌనం వహించారు.

హాంగ్‌కాంగ్ రక్షణలను తనిఖీ చెయ్యడానికి మిస్టర్ అలెగ్జాండర్ వెళ్ళడాన్నిబట్టి, కమ్యూనిస్టుల ముట్టడినుంచిగాని, ముట్టడిప్రమాదంనుంచిగాని కాపాడడానికి బ్రిటన్ దృఢంగా సంకల్పించుకొన్నట్లు నిరూపితమౌతున్నది.

మిస్టర్ అలెగ్జాండర్ ప్రయాణంసంగతి కొన్ని మాసాలనుంచి అనుకుంటున్నదే అయినప్పటికీ ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ కమిషనర్ జనరల్ మిస్టర్ మాల్కం మెక్డొనాల్డ్ నుంచి స్వయంగా హాంగ్‌కాంగ్, మలయాలలోని పరిస్థితిని గురించి తెలుసుకున్నంతవరకు ఈ ప్రయాణం నిలుపు చెయ్య బడింది.

బర్మాపై దండయాత్ర నిమిత్తం చైనా కమ్యూనిస్టుల సన్నాహ వార్త నిరాధారమైనదట

రంగూన్, జూన్ 2—
బర్మాపై దండయాత్రకై చైనా-బర్మా సరిహద్దువద్ద చైనీస్ కమ్యూనిస్టు సేనలు విశేషంగా చేర్చబడుతున్నవని వెలువడుతున్న వార్తలు కేవలం నిరాధరమైనవని లాషియోలోని చైనీస్ కాన్సల్ మిస్టర్ ఎస్. డబ్ల్యు. లియాంగ్ నేడిక్కడ ప్రకటించారు.

కమ్యూనిస్టులు శరవేగంతో మొత్తం చైనా నంతను ఆక్రమించుకోగలిగినప్పటికి వారు ఇప్పటిలో బర్మాపై దండెత్తబూనడం అసంభవమని ఆయన వివరం చేశారు కూడా.

లాషియో షాన్ సంస్థానాలకు, చైనాకు మధ్యగల సరిహద్దులో బర్మా రోడ్డుకు దక్షిణపు కడను గల పట్టణం.

మిస్టర్ లియాంగ్ ఇంకా ఇలా అన్నారు:

"ప్రస్తుతం బర్మా సరిహద్దులోవున్న చైనీస్ సైనికులు జపాన్‌తో యుద్ధకాలాన బర్మాలోపని చేసిన చైనీస్ సైన్యానికి చెందినవారే. వారు సైన్యాన్ని విడిచి పారిపోయి, 1942 లో బర్మానుంచి చైనీస్ బలాల విష్క్రమణ ప్రారంభమైనప్పటినుంచి కొన్ని సంవత్సరాలుగా అక్కడే వుంటున్నారు. వీరు కమ్యూనిస్టులు కారు. వీరి సంఖ్య 1,000 మించదు.

"వీరిలో కొందరు స్థానికంగావున్న వనితలను వివాహం చేసుకొని అక్కడ స్థిరపడిపోయారు. తక్కిన వారు పరిస్థితుల ప్రాబల్యంవల్ల బందిపోటు దొంగలుగా తయారైనారు.

"చైనీస్ కమ్యూనిస్టులు ముందు చైనాలో తాము సాధించిన విజయాలను సుస్థిరంగావించుకోవలసివున్నది. చైనా చాలా పెద్దదేశంకావడంవల్ల ఈ పని పూర్తికావడానికి కనీసం పది సంవత్సరాలైనా పట్టగలదు. అందుకనే, ఇప్పటిలో చైనీస్ కమ్యూనిస్టులు బర్మాపై దండయాత్ర జరిపే అవకాశంలేదని నేను స్పష్టం చేస్తున్నాను."

చైనీస్ నావలో ఆయుధ సామగ్రి

రంగూన్‌నదిలో నిన్న రాత్రి ఒక చైనీయుల మోటారు లాంచినుంచి పోలీసులు 2000 రైఫిల్‌లు, మెషీన్‌గన్ తోటాలను వశపరచుకొని ముగ్గురిని అరెస్టు చేశారు. వీరు కమ్యూనిస్టులని తెలుస్తున్నది.

లాంచి నడుపుతున్న ఒక చైనీయునికూడా పోలీసులు అరెస్టు చేశారు.

ఐరావతి డెల్టా ప్రాంతానికి ఈ నావలో ఆయుధ సామగ్రిని గొనిపోయి విప్లవకారులకు అమ్ముతున్నారనే నేరం వీరిపై ఆరోపించబడింది.

బావోడైకి మద్దతుగా ఫ్రెంచిసైనికుల తరలింపు

అల్జియర్స్, జూన్ 2—
ఫ్రెంచి విదేశీయ సైన్యానికి చెందిన 3,000 మంది సాయుధ సైనికులు నేడిక్కడ నుంచి "పాంచె" అనే నౌకపై ఇండో - చైనాకు తరలించబడ్డారు.

యమునాతీర గ్రామానికి ప్రమాదం

న్యూఢిల్లీ, జూన్ 2—
యమునానది గమనంలో సంభవించినమార్పు ఫలితంగా ఢిల్లీకి సమీపంలో వున్న జగత్‌పూరా గ్రామాన్ని విధ్వంసం కాకుండా రక్షించేందుకై శరవేగంతో అడ్డకట్ట నిర్మాణాన్ని పబ్లిక్ వర్క్స్ శాఖ ప్రారంభించింది.

గత సంవత్సరంవరకు ఈ గ్రామానికి మైలు దూరంలో వున్న యమునానది కొంచెంకొంచెంగా జరుగుతూ ఇప్పుడు 22,000 అడుగుల దూరంలోనికి వచ్చింది.

బర్మా అంతర్యుద్ధం:

మ్యిక్టిలాపై ముట్టడికి విప్లవకారుల సన్నాహం

బర్మా రేడియో ప్రకటన

రంగూన్, జూన్ 2—
మాండలేకు పశ్చిమంగా 40 మైళ్ళ దూరంలోని సాగెయింగ్ ప్రాంతంలో 3,000 మంది వైట్‌బాండ్ వాలంటీర్లు, కమ్యూనిస్టులు సమావేశంఅయి స్థానిక ప్రభుత్వసైనిక స్థావరాలపై ముట్టడులకు యోచన చేస్తున్నారని బర్మా అధికృత రేడియో నేటరాత్రి ప్రకటించింది.

ఉత్తర బర్మాలో మ్యిక్టిలా దగ్గరవున్న ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయంపై ముట్టడి జరపడానికికూడా వైట్‌బాండ్ వలంటీర్లు, ఇతర విప్లవకారులుయోచిస్తున్నారనికూడ బర్మా రేడియో పేర్కొన్నది.

టెనాస్సెరిమ్ కోస్తాలో 1,000 మంది కరెన్ మోన్ జాతులవారు టావోయ్ దగ్గర సమాయత్తమౌతున్నారని, డెల్టా ప్రాంతంలో ప్రభుత్వ శతఘ్నినౌకలు విప్లవకారుల స్థావరాలను మగ్గునాశం చేస్తున్నవనికూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

రంగూన్ కార్పొరేషన్‌కు విషమస్థితి

37 లక్షలకుపైగా పన్నుల బకాయి

రంగూన్, జూన్ 2—
కార్పొరేషన్ కార్యకలాపాలు స్తంభించిపోవడానికి ముందుగానే తమ పన్నులను చెల్లించవలసినదిగా రంగూన్ కార్పొరేషన్ నగరంలోని పౌరులకు ఒక విజ్ఞాపనచేసింది.

కార్పొరేషన్ ఆర్థికంగా మహావిపరీతమైన క్లిష్టస్థితి నెదుర్కొంటున్నదనీ, 1946 నుంచి కార్పొరేషన్‌కు ప్రజలు చెల్లించవలసిన పన్నులు మొత్తం 37,00,000 బకాయి పడి వున్నవనీ కార్పొరేషన్ ఆర్థిక ఉపసంఘాధ్యక్షుడు నేడు పేర్కొన్నారు.

నీరు పరిశుభ్రంచేసే క్లోరిన్ అయిపోయిందని కార్పొరేషన్ క్రిందటివారం ప్రకటించింది.

అధికంగా వరి ఉత్పత్తికి ప్రభుత్వ ప్రయత్నం

రంగూన్‌కు నైరుతిదిశను ప్రభుత్వం అధీనంలోగల డెల్టా ప్రాంతాలలో వరి అధికోత్పత్తికి తగు ఏర్పాట్లు చేశామని, రైతులకు ఋణసహాయం చేసినామని బర్మీస్ ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది.

షాంగ్‌హై, జూన్ 3—
చైనీస్ కరెన్సీ మినహా మిగిలిన కరెన్సీ నోట్లను పీపుల్స్ బ్యాంకు నోట్లుగాగాని, బ్యాంక్ ఆఫ్ చైనా డిపోజిట్ సర్టిఫికేట్లుగాగాని మార్చుకోవలసిందని కమ్యూనిస్టులు విదేశీయులందరికి ఉత్తరువు చేశారు.

A GIFT DISTINGUISHED ....
FOR BEAUTY—FOR ACCURACY
GIRARD PERREGAUX
Fine Watches since 1791
అత్యాధునిక ఫాషన్‌ల అనుగుణంగా వున్న అందమయిన మన్నిక గల గడియారం. స్వంతానికి, ఇతరులకు బహూకరించడానికి అద్భుతప్రాయమైన గడియారం.

పేరువడ్డ గడియారం. పరకు అందరిదగ్గర దొరుకుతుంది.
Distributors:
HARSKA (Madras) Ltd.,
Hakim Mansion,
Loane Square,
Broadway, Madras.
AUTHORISED DEALERS
MANGALAGIRI SEETHARAMIAH, VIZAGAPATAM.
(For Vizagapatam Dist.).
CHOUDARY & CO., 10/71, PARK ROAD, VIJAYAWADA.
(For Krishna & E. Godavari Dists.).

మీరు భద్రత సంపాదించే మార్గం?
ఇన్సూరెన్స్: అదే దీనికి సమాధానం. మితవ్యయానికి ఇన్సూరెన్సే మూలసూత్రం. మితవ్యయమే భద్రతకు మహోత్కృష్ట సాధనం. మీరు ఎన్నివిధాల యోచించినప్పటికీ వీటిని త్రోసిపుచ్చడం అసంభవం. భావినిగురించి యోచించవలసివచ్చినప్పుడు ఇన్సూరెన్స్ ఒక ముఖ్య సాధనం.
భావికోసం ఇప్పుడే జాగ్రత వహించండి మీరు బీమా చెయ్యవలసిన సంస్థ
స్టర్లింగ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెని., లిమిటెడ్
హెడ్ ఆఫీసు: న్యూ ఢిల్లీ
బ్రాంచీలు, ఏజన్సీలు ఇండియా అంతట కలవు.
అగ్ని, ఓడ, విమానం, మోటారుప్రమాదం, వర్క్‌మెన్స్ కంపెన్‌సేషన్ మున్నగు బీమాలనుకూడా నిర్వహిస్తుంది.
కంట్రోలింగ్ ఆఫీస్: 10 లింగిచెట్టివీధి, జి. టి. మదరాస్
దక్షిణ ఇండియాలో బ్రాంచీలు:
బెంగళూర్, కొచ్చిన్, కోయంబత్తూర్, కొలంబో, కుంభకోణం, మధుర, మదరాసు, మంగుళూర్, మరియు విజయవాడ.

నిజాం స్టేట్ కాంగ్రెస్ విలీనీకరణ సమస్య

కొన్ని చిక్కులు కలవని స్వామీజీ ప్రకటన

హైదరాబాద్, జూన్ 2—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ నేడుచేసిన ప్రకటనలో స్టేట్ కాంగ్రెస్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థగా వుండాలనే విషయాన్ని ప్రస్తావించి క్రిందివిధంగా అన్నారు:—

నేను ఇటీవల ఢిల్లీకి వెళ్ళినప్పుడు ఈ విషయాన్ని గురించి ఇండియా నాయకులతో సంప్రదించాను. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కూడా ఈ సంగతిని గురించి చర్చించింది. ఈ కార్యం జరగాలని ప్రజలు కూడా వాంఛిస్తున్నారు. కాని, విలీనానికి సంబంధించిన కొన్ని చిక్కులున్నవి. ఆకారణంగా, భాషా ప్రయుక్తంగా సంస్థానం పరివర రాష్ట్రాలలో విభజింపబడేవరకు అంతర్వాతనే సంస్థాన కాంగ్రెస్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు అనుబంధంగాండ జరుగగలదు."

ఐదుమంది మోసాస్త్రుల అరెస్టు

ఆహారధాన్యాలతో టాక్సీలో పరారీ కానుండగా

హైదరాబాద్, జూన్ 2—

ఆహార ధాన్యాలను అపహరించుకొనిపోతున్న ఐదుమంది మోసగాళ్ళను సికిందరాబాదు రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. వీరు సికిందరాబాదు రైల్వేస్టేషనులో దిగి ఒక టాక్సీలో పరారీ కావటానికి ప్రయత్నించారట.

ఇలాటి మోసాలు జరగకుండా ముఖ్యమైన రైలుస్టేషనులలో పోలీసుదళం కాపలా పెట్టబడింది.

పోలీసు కమిషనర్ అరెస్టు

హైదరాబాద్, జూన్ 2—

హైదరాబాద్ జిల్లా పోలీసు కమిషనర్ మిస్టర్ ముక్తార్ అలీఖాన్‌ను, ఇందిరోబు, ఖాజీ నేరాలలో పాల్గొన్నాడనే ఆరోపణతో నిన్న హైదరాబాద్ పోలీసు అధరాధ పరిశోధక శాఖవారు అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది. (యు. పి. ఐ.)

సింగరేణిలో కాంగ్రెస్ వాదుల అరెస్టులు

హైదరాబాద్, జూన్ 2—

సింగరేణి బొగ్గుగనులలో కొందరు కాంగ్రెస్ వాదుల అరెస్టు చేయబడినట్టు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌కు అందిన వార్తలు తెల్పుతున్నవి. ఈ అరెస్టులు దేశరక్షణ చట్టంక్రింద చేయబడినవని తెలుస్తున్నది. ఇంక వేరేటి వివరాలు తెలియరాలేదు. (యు. పి. ఐ.)

రాజీనామా యిచ్చిన వాజీ నిజాం మంత్రులకు నెలబత్తెం

హైదరాబాద్, జూన్ 3—

లాయిక్‌అలీ ప్రభుత్వంలో మంత్రులుగావుండి తర్వాత రాజీనామాచేసి ప్రస్తుతం తమ ఇండ్లలోనే నిర్బంధింపబడ్డ శ్రీ రాయ్‌రాజ్ మోహన్‌లాల్, నవాబ్ పుజల్ నవాజ్‌జంగ్, అబ్దుల్ హమీద్‌ఖానుల కొక్కొక్కరికి నెలకు 750 రూపాయల బత్తెం మిలిటరీ ప్రభుత్వం మంజూరు చేసింది. వారు ముగ్గురూ తమ పదవులకు రాజీనామా ఇచ్చిన 1948 సెప్టెంబర్ 18 వ తేదీ నుంచి ఈ బత్తెం చెల్లించబడుతుంది.

నిజాం రాజకీయ బాధితులకు సౌకర్యాలు

హైదరాబాద్, జూన్ 2—

ఇండియన్ యూనియన్ ప్రభుత్వం రాజకీయ బాధితులకు కలిగించిన సౌకర్యాలు హైదరాబాద్ సంస్థానానికి కూడా వర్తింపచేయాలని మిలిటరీ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

రాజకీయ బాధితులకు, ప్రభుత్వోద్యోగంలో చేరడానికి వయోనిర్బంధం వుండదని, ప్రజా సమరంలో పాల్గొనడం అదనపు యోగ్యతగా పరిగణించబడుతుందని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ కూడా వారికి ప్రత్యేక సౌకర్యాలు కలిగించవలసి ఉంటుందని ఆ ప్రకటనలో ఉంది.

ఉద్యోగ నియామకంలో ముఖ్యంగా ప్రమాణాలు, సాంకేతిక విద్యకు సంబంధించిన ఉద్యోగాలలో మాత్రం ఎ-క్లాస యోగ్యతలు గల గైర్ ముల్కీలను తాత్కాలికంగా నియమించడం సంభవమని పేర్కొనబడింది.

రాబడి పన్ను విచారణ సంఘం

దర్యాప్తుకు అవకాశం

హైదరాబాద్, జూన్ 2—

ఇండియా ఆదాయపుపన్ను విచారణ సంఘం కొలు సంస్థానంలోని వ్యక్తులనుగాని, బ్యాంకులనుగాని, కంపెనీలనుగాని దర్యాప్తుచేసి సమాచారాలను లెక్కల వివరాలను తెలుసుకొనడానికి అధికారం కలిగిస్తూ మిలిటరీ గవర్నర్ నేడొక ఉత్తరువును జారీచేశారు.

ఈ సంఘానికి అవసరమైన వివరాలను తెలపనివారు జరిమానాకు, 6 నెలల జైలు,—రెండింటికీ కూడా పాత్రులు కాగలరు.

మూడవతరగతి పెట్టెలలో ఫ్యానులు

హైదరాబాద్, జూన్ 2—

నిజాం స్టేట్ రైల్వే కొత్తగావచ్చిన మూడవ తరగతి పెట్టెలలో ఫ్యానులు, పీట కుశాయిలు మున్నగు సౌకర్యాలు కలిగించబడ్డవని తెలుస్తున్నవి.

కరాచీ, జూన్ 1—

పాకిస్థాన్ అంతర్జాతీయ ప్రపంచిలో సభ్యత్వం సంపాదించగానే 16 కోట్ల 60 లక్షల డాలర్ల ఋణం తీసుకుంటుందని "డాన్" పత్రిక ప్రకటించింది.

త్వరలో పాకిస్థాన్‌లో మూడు అవసరాల ఋణం ప్రారంభించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం [illegible]ంది.

జీత బత్తెములపై కాంగ్రెస్ ప్రచారకుల నియామకం

తిరువేంద్రం, జూన్ 2—

తిరువాన్‌కూర్ సంస్థానంలోని 30 తాలూకాలలోను జీతం బత్తెముల మీద కాంగ్రెస్ ప్రచారకులు త్వరలో నియమించబడుతారు. ఈ విధంగా నియమించడానికి సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షునికి కార్యవర్గం అధికారమిచ్చాయి. ఈ ప్రచారకులు తిలా కాంగ్రెస్ అధ్యక్షుని వుత్తరువు మేరకు తాలూకాలలో పర్యటనచేసి ప్రజల కష్టనిష్టూరాలను తెలుసుకొని, ఆయనకు తెలుపుతారు.

70 ఏళ్ళనాటి ప్రణాళిక

అమలుపరచడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయం

సేలం, జూన్ 1—

సేలం జిల్లాలోని 7500 ఎకరాల బంజరు భూమిని సాగుచెయ్యడానికై 70 ఏళ్ళక్రితమే తలపెట్టబడిన ప్రణాళికను ప్రభుత్వం యిప్పుడు అమలుజరుప బోతున్నది. సేలంకు దాదాపు 75 మైళ్ళదూరంలో పెన్నానదికి ఆనకట్ట నిర్మించి ఆభూములకు నీటిసరఫరా చెయ్యబడుతుందట.

ఆనకట్ట నిర్మాణంవల్ల 11 గ్రామాలకు, 700 యిండ్లకు నష్టం కలుగుతుంది ఇందుకు పరిహారంగా ప్రభుత్వం దాదాపు 25 లక్షల రూపాయలు చెల్లించవలసి వుంటుందట.

నౌకసంస్థల యజమానుల లండన్ సమావేశంలో ఇండియాకు మొండిచెయ్యి

బొంబాయి, జూన్ 1—

మే నెలలో లండన్‌లో జరిగిన ఇండియా, బ్రిటన్, యూరోప్ నౌకా సంస్థల సమావేశం ఫలితాలు భారతీయ నౌకా సంస్థల యజమానులకు ఎంతో ఆశాభంగాన్ని కలిగిస్తున్నవని ఇండియా నౌకల యజమానుల సంఘం అధికార పత్రిక "ఇండియన్ షిప్పింగ్" "రేపు తగ్గింపు పోటీల గుణపాఠం" అన్నశీర్షిక క్రింద ఏప్రిల్-మే సంచికలో ఒక సంపాదకీయ వ్యాసాన్ని ప్రచురించింది.

బ్రిటన్, యూరోపులతో జరుగుతున్న వ్యాపారంలో ఇండియాకు కాని, ఇండియానుంచి కాని చేరవేసే సరకులలో భారతీయ నౌకలకు సైతం న్యాయంగా వాటా ఇవ్వవలెనన్న ఇండియా కోరిక ఈ సభలో చర్చకు రాకుండా వాయిదా వడిందని నేడు వెలువడిన పత్రిక సంపాదకీయంలో పేర్కొనబడింది.

ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది: "ఈ సభలో చర్చలు రహస్యంగా జరగడంచేత వీరు ఏమేమి నిర్ణయాలు చేశారో, ఏమేమి చర్చించారో స్పష్టంగా తెలియదుకాని, ఇప్పటివరకు చేరిన సమాచారాన్నిబట్టిమాత్రం, ఇండియా—యూరోపు ఖండాలమధ్య జరిగే సరకులో నూటికి 60 వంతులు కావాలని పట్టుపడుతున్న దళ్‌వారు, నూటికి 45 వంతుల వ్యాపారాన్ని తమకు ప్రత్యేకించ వేసుకో గలిగారని తెలుస్తున్నది. ఇది ఇలా వుండగా, తమకు సైతం ఈ వ్యాపారంలో వాటావుండాలని కోరుతున్న ఇండియా నౌకాలుగా ఇతర నౌకా సంస్థల కోరికలన్నీ త్రోసివుచ్చబడినవి. ఎవరైతే దురాక్రమణకు పూనుకుంటారో వారికోరికలే మన్నింపబడగలవనే గుణపాఠం ఈ "రేపు తగ్గింపు పోటీ" వల్ల నేర్చుకోవలసివస్తే అది అత్యంత శోచనీయం కాగలదు.

నేపాల్‌లో సత్యాగ్రహోద్యమ ప్రారంభం: పలువురు కాంగ్రెస్‌వాదుల అరెస్టు

రక్సాల్, జూన్ 2—

నేపాల్ ప్రజలకు పౌరస్వత్వ హక్కులు సాధించడానికిగాను నేపాల్ జాతీయ కాంగ్రెసు దౌర్జన్యరహిత్య సత్యాగ్రహం ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

నేపాల్ కాంగ్రెస్ కార్యకర్త శ్రీ గోపాలప్రసాద్ ఉపాధ్యాయను, మరికొందరిని ఒక గ్రామంలో ఊరేగింపు ఏర్పాటుచేస్తుండగా అరెస్టు చేసి గౌర్ జైలులో నిర్బంధించారు రక్సాల్‌కు సమీపంలోవున్న వీర్‌గంజ్ పట్టణంలో నేపాలీ ప్రభుత్వం కర్ఫ్యూ అమలుపరిచింది. పట్టణమంతటా సైనికులు మోటారు ట్రక్కులలో గస్తీ తిరుగుతున్నట్లు తెలుస్తున్నది.

నేపాల్ కాంగ్రెసుపట్ల సానుభూతి తెలుపుతూ వర్తకులు, ఊరేగింపులు జరపరాదని నిషేధిస్తూ 15 రోజులపాటు రక్సాల్‌లో బీహార్ ప్రభుత్వం 144 వ సెక్షన్ అమలు పరిచింది. నేపాల్ భూభాగంలోకి ఎళ్ళే ప్రతివారిని సరిహద్దుల అధికారులు అతిజాగ్రత్తగా సోదా చేస్తున్నారు.

ఢిల్లీ ఆంధ్రమండలి

న్యూఢిల్లీ, జూన్ 2—

ఢిల్లీ ఆంధ్రమండలి భవన నిర్మాణ నిధిసేకరణ సంఘం కార్యదర్శి క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"ఢిల్లీ ఆంధ్రమండలి వారు మందిరి కార్యకలాపాలకు, ఆఫీసుకు ఒక భవనాన్ని నిర్మించడానికి నిశ్చయించుకున్నారు. భవననిర్మాణ నిధిసేకరణ సంఘానికి ఇండియా ఆడిటర్ జనరల్ శ్రీ వి. నరసింహారావు గారు, ఇండియా పార్లమెంటు డిప్యూటీ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ ట్రస్టీలు. భవననిర్మాణానికి విరివిగా విరాళమివ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

నూతనకార్యవర్గం ఎన్నిక

మే 22 వ తేదీన జరిగిన ఢిల్లీ ఆంధ్రమండలి సర్వసభ్య సమావేశంలో 1949 వ సంవత్సరానికి దిగువవారితో కార్యవర్గం ఎన్నుకోబడింది:

అధ్యక్షుడు:—శ్రీ ఎస్. వీరకంఠంగారు.

ఉపాధ్యక్షుడు:—శ్రీ యు. వి. సీతారామయ్యగారు.

ప్రధానకార్యదర్శి:—శ్రీ వి ఎస్ మూర్తిగారు.

సంయుక్త కార్యదర్శి:—శ్రీ ఏ. రాజేశ్వరరావుగారు.

కోశాధికారి:—శ్రీ ఎ ఆర్. కె. మూర్తిగారు

గాంధీజీ హత్యాభియోగ

డాక్టర్ పర్చూరే వాఙ్మూలం స్వచ్ఛందమైనదికాదని జడ్జీల ఏకగ్రీవాభిప్రాయం

సిమ్లా, జూన్ 2—

డాక్టర్ పర్చూరే గ్వాలియర్ కోటలో డిటెన్షన్‌లో వున్నప్పుడు తన నేరాన్ని అంగీకరిస్తూ స్వచ్ఛందంగా వాఙ్మూలమివ్వలేదని తాము అభిప్రాయపడుతున్నామని, అందువల్ల ఆ వాఙ్మూలాన్ని ఆధారంగా తీసుకొనదలచలేదని గాంధీజీ హత్యాభియోగం అప్పీలును విచారణ చేస్తున్న తూర్పు పంజాబు హైకోర్టు జడ్జీలు ముగ్గురు నేడు తెలియజేశారు.

డాక్టర్ పర్చూరే లాయరు మిస్టర్ ఈనాందార్ నేడు ప్రాసిక్యూటర్ వాదానికి సమాధానం చెబుతూ, డాక్టర్ పర్చూరే స్వచ్ఛందంగా నేరాన్ని అంగీకరిస్తూ గ్వాలియర్‌కోటలో వాఙ్మూలంయివ్వలేదని, ఆయననుండి "అది రాబట్టబడిందని" అంటూ, అసలు ఆ వాఙ్మూలాన్ని కోర్టువారు నిరాకరించాలని చెబుతున్న సందర్భంలో జడ్జీలుపై అభిప్రాయాన్ని తెలియజేశారు.

ఈ సందర్భంలో జస్టిస్ కోసలా మాట్లాడుతూ యిలా అన్నారు:—

"చీఫ్ ప్రాసిక్యూటర్ మిస్టర్ దఫ్తరీ ఆర్గ్యుమెంటు విన్నతరువాతకూడా, డాక్టర్ పర్చూరే వాఙ్మూలం స్వచ్ఛందమైనది కాదని నా వ్యక్తిగతాభిప్రాయం. ఆ వాఙ్మూలంమీద నేను ఏవిధంగాను ఆధారపడ దలచలేదు."

మిగతా జడ్జీల అభిప్రాయంకూడా అదేనని జస్టిస్ అచ్ఛూరాం చెప్పారు.

అంతకుముందు నాథూరాంగోడ్సే మాట్లాడుతూ డాక్టర్ పర్చూరే గోపాల్ గోడ్సేలమీద తగినంత సాక్ష్యం లేనందున వారిని విడుదల చేయాలని, ఇంక అప్పే విషయంలో, చిన్నవాడుగనుక "ఇతర విషయాలనుబట్టి" మరణశిక్షను యావజ్జీవ కారాగారవాస శిక్షగా మార్పు చేయాలని విజ్ఞప్తి చేశాడు.

ప్రాసిక్యూషన్ వాదం ప్రకారం మదన్‌లాల్ కార్కరేలను ఈ కుట్రను "దూర్చడానికి" తాను (గోడ్సే) కారణం గనక వారికి విధింపబడిన శిక్షలనుకూడా తగ్గించాలని జడ్జీలకు విజ్ఞప్తి చేశాడు. డాక్టర్ పర్చూరే వాఙ్మూలాన్ని నిరాకరించడమే గాక "విషమ పరిస్థితులలో ఇలాంటి వాఙ్మూలాలు తీసుకొనకుండా" వుండాలని అధికారులను కోర్టువారు హెచ్చరించాలని కూడా సూచించాడు.

భగవద్గీతలోని ఒక శ్లోకాన్ని చదివి నాథూరాం గోడ్సే తన ఆర్గ్యుమెంటును ముగింపు చేశాడు ప్రాసిక్యూటర్ వానికి గోడ్సే వేటితో మూడు రోజులు సమాధానం చెప్పాడు.

నేరాన్ని అంగీకరిస్తూ వాఙ్మూలం యివ్వమని డాక్టర్ పర్చూరేను బాధపెట్టడంగాని, భేషజాలు లేకుండా వాఙ్మూలం యిచ్చేట్టుగా చేయడంగాని చేయలేదని ప్రాసిక్యూటర్ చెప్పిన ఆర్గ్యుమెంటుకు గోడ్సే యిలా సమాధానం చెప్పాడు:—

"పర్చూరేను అరెస్టు చేసిన తరువాత 13 రోజులవరకు గ్వాలియర్ కోటలో ఏ ఒక్క పోలీసు ఆఫీసరు ఆయనను చూడలేదని ప్రాసిక్యూటర్ వాదించారు. కాని, గ్వాలియర్ పోలీసు ఆఫీసరు చెప్పిన సాక్ష్యాన్నిబట్టి చూస్తే జనవరి మూడవ తేదీన అంటే పర్చూరే అరెస్టు చేయబడిన మరునాడు, ఆయన యింటిని పోలీసులు సోదా చేశారు. అరవ తేదీన గ్వాలియర్ టాంగావాలాలు జమ్నా, గరీబాల వాఙ్మూలం పోలీసులు రికార్డు చేశారు. తనక ఫిబ్రవరి 16 లోగా పోలీసులు డాకర్ పర్చూరేను ప్రశ్నలు అడగలేదనడం నమ్మతగిన సంగతి కాదు."

"పర్చూరే పెద్ద తమ్ముడు అరెస్టు చేయబడి జూన్ 13 వరకు జైలులో వున్నాడు. పర్చూరే కుమారుడుకూడా కొన్ని రోజులు డిటెన్యూగా వున్నాడు. గ్వాలియర్ కోటలో ఒక చిన్న గదిలో వున్న డాక్టర్ పర్చూరేకు ఏ విషయమైన కబురు తెలియదు. తన కుటుంబంవారి సంగతిని అరెస్టు చేసిన సంగతిని పోలీసులు చెప్పినప్పుడు ఆయన నమ్మవచ్చు. అప్పుడు పోలీసుల యిష్టం వచ్చినట్టుగా నేరాన్ని అంగీకరిస్తూ వాఙ్మూలం చెప్పి వుండవచ్చు."

"డాక్టర్ పర్చూరే వాఙ్మూలం కోర్టులో రికార్డు చేయకపోవడానికి కారణం, అక్కడ ప్రదర్శనాలు జరగవచ్చుననే సాకు చెప్పబడింది. కాని, గాంధీజీ హత్యతరువాత, పర్చూరే భావాలతో ఏకీభవించే వారందరూ అరెస్టు చేయబడ్డారు."

"అదీగాక ఒక కోర్టులో చెప్పే వాఙ్మూలానికి, జైలుగదిలో నేరాన్ని అంగీకరిస్తూ యిచ్చే వాఙ్మూలానికి ఎలాంటి భేదం వుంటుందో కోర్టువారు గుర్తించి, ఆ వాఙ్మూలాన్ని త్రోసివేయాలి."

తరువాత సాక్షులు చెప్పిన సాక్ష్యం అంతా కృత్రిమమైనదేనని అన్నాడు.

గోపాల్ గోడ్సే, కార్కరే వగైరాల శిక్షలను తగ్గించాలని విజ్ఞప్తి చేశాడు.

తనకు కొంతకాలం జైలు శిక్ష విధించి, ఆ తరువాత ఉరితీ పెట్టుగా చేయవలసిందనికూడా కోరాడు.

డాక్టర్-పర్చూరే లాయరు మిస్టర్ ఈనాందార్ తరువాత ఆర్గ్యుమెంటు చెబుతూ, నేరాన్ని అంగీకరిస్తూ పర్చూరే యిచ్చాడనే వాఙ్మూలం నమ్మతగినది కాదని, ఆయనను విడుదల చేయాలని కోరాడు.

పిమ్మట గోపాల్ గోడ్సే కేసునుగురించికూడా వాదించాడు.

కార్కరే ప్లీడరు మిస్టర్ డాంగేకూడా కొంత సేపు ఆర్గ్యుమెంటు చెప్పినతరువాత కేసువిచారణ మరునాటికి వాయిదావేయబడింది.

రాజ్యాంగ పరిషత్తుకు కాశ్మీర్ సభ్యులు

జాతీయమహాసభా కార్యవర్గ నిర్ణయం

శ్రీనగర్, జూన్ 2—

కాశ్మీర్ ప్రధాని షేక్‌అబ్దుల్లా, రెవిన్యూమంత్రి మీర్జా అఫ్జల్‌బేగ్, జాతీయ మహాసభా కార్యదర్శి మౌలానా సయ్యద్, ఉధంపూర్ జిల్లా జాతీయమహాసభ అధ్యక్షుడు పండిట్ మోతీరాం బగ్డాను భారత రాజ్యాంగ పరిషత్తుకు సభ్యులుగా నియమించాలని కాశ్మీర్ జాతీయమహాసభా కార్యవర్గ సమావేశంలో నేడు నిర్ణయించారు.

యుద్ధవిరమణ జరిగినదాది పరిస్థితులను పరిశీలించి యుద్ధ విరమణషరతులను మాటిమాటికి వుల్లంఘిస్తున్న పాకిస్థాన్ ధోరణిని విరసిస్తూ కార్యవర్గం తీర్మానించింది. ఈ మధ్య ఢిల్లీలో కాశ్మీర్ ప్రధాని, అతని సహచరులు ఇండియా ప్రభుత్వంతో జరిపిన సంభాషణలపట్ల సంతృప్తి తెలియజేస్తూ మరొక తీర్మానం చేశారు.

ఆగస్టు 26, 27, 28 తేదీలలో జాతీయ మహాసభ వార్షిక సమావేశం శ్రీనగర్‌లో జరపడానికి కార్యవర్గం నిశ్చయించింది.

కాశ్మీర్ కమిషన్ చర్చలు

తగు నిర్ణయాలను చేయడానికి మూడు, నాలుగురోజులు పట్టవచ్చు

శ్రీనగర్, జూన్ 2—

కాశ్మీర్ రంగంలో యుద్ధవిరమణకు సంబంధించి తాను చేసిన ప్రతిపాదనలకు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు అందజేసిన సమాధానాలలోని సాధక బాధకాలను గురించి కాశ్మీర్ కమిషన్ నిన్నటినుంచి చర్చలు సాగిస్తున్నది.

ఈ సమాధానాలపై తగు నిర్ణయాలను చేయడానికి ఇంకా మూడు, నాలుగు రోజులైనా పట్టగలదని, ఆ పిమ్మట ఉభయ ప్రభుత్వాలు అందజేసిన సమాధానాల పూర్తిపాఠాలు ఢిల్లీ, కరాచీలనుంచి ఏకకాల మందే ప్రకటింపబడగలవని తెలుస్తున్నది.

"పాస్చిమ్ బంగా పత్రిక" అనే బెంగాలీ దినపత్రిక యజమానులను 6000 రూపాయల ధరావత్తు కట్టవలసిందిగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆదేశించినట్లు కలకత్తా వార్త.

పఠానులకు మానవస్వత్వాలు లేవా?

పాకిస్థాన్ ప్రధానికి ఆఫ్ఘన్ సర్దారుల సూటిప్రశ్న

పూనా, జూన్ 1—

సరిహద్దురాష్ట్ర ప్రజలపట్ల పాకిస్థాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఇండియా వలుగురు ఆఫ్ఘన్ సర్దారులు—సర్దార్ హఫీజుల్లాఖాన్, సర్దార్ ఇనాయతుల్లాఖాన్, సర్దార్ హబీబుల్లాఖాన్, సయ్యద్ యాకూబ్ మహమ్మద్ ఖాన్‌లు నేడొక ప్రకటన చేశారు. ఈ ప్రకటనలో వారిలా అన్నారు.

"స్వేచ్ఛా పూర్వకంగా నిష్పాక్షికమైన ప్లెబిసైట్ ద్వారా తప్ప, కాశ్మీర్ భవిష్యత్తునుగురించి తుదితరవిధం జరిగిన నిర్ణయాన్ని తాను అమోదించబోనని మిస్టర్ లియాకత్ అలీఖాన్ పేర్కొంటున్నారు. అయితే, సరిహద్దు రాష్ట్రంలోను, బెలూచిస్థాన్‌లోను, కొండప్రాంతాలలోను నివసిస్తున్న ప్రజలమాట ఏమిటి? కాశ్మీర్ ప్రజలవలె, వీరికి మానవస్వత్వాలు, సౌకర్యాలు లేవనా, పాకిస్థాన్ ప్రధాని అభిప్రాయం?

"పాకిస్థాన్ ప్రమాదంలో చిక్కుకొన్నదని మిస్టర్ లియాకత్ అలీఖాన్ అంటూవుంటాడు పొరుగున వున్నవారిని దాస్యంలోకి తెవ్వాలని ప్రయత్నించే ఏదేశమైనా తనకు చేటుతెచ్చుకోక మానదు. విదేశీయుల ఆధిపత్యానికి బలూచీలు, ఆఫ్ఘన్‌లు, పఠానులు కూడా [illegible] లోబడగలరని హెచ్చరిస్తున్నాము."

వ్యవసాయ కూలీలకు కనీస వేతనం

ఇండియా ప్రభుత్వం విచారణ

న్యూఢిల్లీ, జూన్ 2—

1948 సం॥ కనీస వేతనాలచట్టంక్రింద కేంద్ర ప్రభుత్వం వ్యవసాయకూలీల స్థితిగతులనుగురించి పశ్చిమ బెంగాల్, బీహార్, మధ్య పరగణాలలో విచారణ ప్రారంభించింది. 1951 మార్చి 15 తేదీలోగా వ్యవసాయకూలీల కనీస వేతనాలు నిర్ణయించబడాలని పై చట్టంలో పేర్కొనబడినది.

ఈ విచారణ కొనసాగించడానికి ప్రతిరాష్ట్రంలో 4 నుంచి 6 గ్రామాలను ప్రత్యేకించాలని ఇండియా ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఇలా చేస్తే రాష్ట్రాలలో 1200, సంస్థానాలలో 800, మొత్తం రెండువేల గ్రామాలలో విచారణ కొనసాగించవలసివుంటుంది. ఇందుకు మూడు సంవత్సరాలుపడుతుంది. పదిలక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.

ముందు ముందు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంబంధించిన చట్టాలు చేయడానికి, వారి స్థితిగతులను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు నిర్ణయించడానికి ఈ విచారణ ఉపయోగిస్తుంది. మిగతా రాష్ట్రాలు కూడా ఈ నెలలోనే ఇందుకు సంబంధించిన పని ప్రారంభిస్తాయని తెలుస్తున్నది.

బంట్రోతుల జీతాలు

హెచ్చించే విషయమై మద్రాసు ప్రభుత్వం యోచన

మద్రాసు, జూన్ 1—

బంట్రోతుల జీతాలను హెచ్చుచేసే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. వారి కనీస జీతం రెండు రూపాయలు పెంచాలని ప్రభుత్వానికి సూచింపబడింది.

ప్రస్తుతం బంట్రోతుల వేతన ప్రమాణం 16-25 రూపాయలని తెలుస్తున్నది.

సి. పి. లో ఉక్కు కర్మాగారం స్థాపన సంభవమేనట

నాగపూర్, జూన్ 2—

ఇండియా ప్రభుత్వం త్వరలో నిర్మించదలచిన కొన్ని రెండు ఉక్కు కర్మాగారాలలో ఒకదానిని సి. పి. లో స్థాపించడం తథ్యమేనని ఇండియా యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నారు.

జూన్ 13 వ తేదీన ఇక్కడకు రానున్న ఇండియా పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ఈ ఉక్కు కర్మాగారం నిర్మించడానికి అనువైన స్థలమని నిపుణుల సిఫారసుచేసిన జిల్లా ప్రాంతాన్నికూడా సందర్శించగలరని, ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వంతో సైతం సమాలోచనలు జరపగలరని తెలుస్తున్నది. ఉక్కు కర్మాగారం స్థాపనకు ఈ చోటు అనువైనదనీ, కాదనీ త్వరలోనే ప్రకటింపబడగలదని తెలుస్తున్నది.

హోలీపండుగ సందర్భంలో రంగు పిల్లి పోయడం అనేది ఏవిధంగాను నేరంగా పరిగణించకూడదని కలకత్తా హైకోర్టు జడ్జి శ్రీ పి. మిత్తర్ కింద కోర్టులలో 12 మందికి విధింపబడిన శిక్షను త్రోసివేశారు.

ఆహార సమస్యా పరిష్కారంపట్ల ఆశాభావం

మద్రాసు కొత్త మంత్రి వివరణ

మదరాసు, జూన్ 2—

ఆహారశాఖను నిర్వహించ వలసిందిగా తనను కోరినప్పుడు మత్స్యశాఖనుకూడా తన కివ్వవలసిందని తానే అభ్యర్థించినానని వెల్లడిస్తూ వివిధ ఆహార పదార్థాలను ప్రజలకు తగు రీతిని సరఫరా చేసే సంకల్పంతోనే తన విధంగా కోరినానని నేడు "ఆంధ్రప్రభ" విలేఖరి ఇంటర్వ్యూ చేసినసందర్భంలో కొత్తమంత్రి మిస్టర్ రోచ్ విక్టోరియా అన్నారు. మత్స్యశాఖ వేరేదే ఆహారశాఖ పూర్తిగా ఒకశాఖ కాదనే భావాన్ని వెలిబుచ్చారు. భూతలంపైన లేక జలంలో కూడా లభించే ఆహారాన్ని సేకరించాలని నుడివారు.

ఈ ఇంటర్వ్యూలో కొంతభాగాన్ని నిన్ననే 'ఆంధ్రప్రభ' ప్రకటించింది.

గతంలో ఆహారశాఖ నిర్వహణ గురించే వచ్చిన విమర్శలు చెయ్యబడినవని "ఆంధ్రప్రభ" విలేఖరి సూచించగా మొదట తానుకూడా ఆహారశాఖ నిర్వహణ కార్యభారం అత్యధికమైనదని భావించి నిరుత్సాహపడినానని, అయితే సహకార సంస్థలతో తనకున్న సంబంధం మూలంగా ధాన్య సేకరణ కార్యకలాపాలలో కొంత అనుభవం సంపాదించడంవేత తన, కొంత ఉత్సాహం కలిగి ఆ శాఖను నిర్వహించగలననె ధైర్యం చిక్కిందని వెల్లడించారు.

తాను మంత్రిపదవిని స్వీకరించిన రెండు మూడు రోజులకే ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ మంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్ చెన్నపురి సందర్శించడం విశేషమని పేర్కొంటూ ఆహార సమస్యకు సంబంధించిన అన్ని విషయాలను ఆయనతో చర్చించగలనని నుడివారు. తోటిమంత్రుల సూచనలతో, పత్రికల సహకారంతో ప్రజల ఇబ్బందులను తీర్చగలననే ఆశయాన్ని వెల్లడించారు.

మిస్టర్ విక్టోరియా నిన్న ఉదకమండలంలో మంత్రిపదవిని స్వీకరించి నేటి వుదయమే చెన్నపురి వచ్చారు. సెంట్రల్ స్టేషన్‌లో ఆయనకు క్రైస్తవ ప్రముఖులు, తదితరులు పెక్కుమంది ఘనస్వాగతం యిచ్చారు.

మిస్టర్ విక్టోరియా నేటి మధ్యాహ్నం సెక్రటేరియట్‌కు హాజరై ఇదివరకలో శ్రీ వేముల కూర్మయ్యగారికి యివ్వబడిన గదిలో వారు వుంటారు. పెక్కుమంది శాసనసభ్యులు, మిత్రులు ఆయనను కలుసుకొని అభినందించారు.

బొంబాయి రేవులో పెద్ద అగ్ని ప్రమాదం

మూడు అంతస్థుల మేడ ధ్వంసం

బొంబాయి, జూన్ 2—

బొంబాయి రేవు ప్రాంతంలోని ఒక పురాతన భవనంలో నేటి ఉదయం పెద్ద అగ్ని ప్రమాదం సంభవించింది. బొంబాయి అగ్నిమాపక దళంవారు పది ఫైర్ ఇంజనులను, ఆరు ట్రైలర్ పంపులను మూడు గంటలసేపు ఉపయోగించి, మంటలను పూర్తిగా ఆర్పివేశారు.

అగ్ని ప్రమాదంవలన పూర్తిగా నాశనమైపోయిన ఈ మూడు అంతస్థుల మేడ రాయల్ ఇండియన్ నౌకాదళం డాక్‌యార్డ్‌కు చెందిన గిడ్డంగి. దీనిలో అనేక సామానులు, వైర్‌లెస్ పరికరాలు, అనేక కాగితాలు వున్నవి.

ప్రాణనష్టం ఎవరికీ కలుగలేదు.

ఈ అగ్నిప్రమాదం వలన దాదాపు కొన్ని లక్షల రూపాయల నష్టం సంభవించివుంటుందని తలంచబడుతున్నది. అగ్ని ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదు.

దేశాయ్‌గారి వనితాజీవక్
స్త్రీగర్భాశయరోగముల నివారిణి
దేశాయ్ బ్రదర్సు మద్రాసు-3

1 పౌ. బుడ్డి రు. 1-12-0. ఎచ్చటను దొరుకును
ఏజంట
దామోదర్ అండ్ కో.,
నైనియప్పనాయకన్ వీధి, మదరాసు-3.

కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము
రెడ్డి అండ్ కో (రిజిస్టర్)
గోపాలపురం, తూ. గో. జిల్లా వయా రజులు

24 గంటలలో శక్త్యుత్సాహాలొసగే దివ్యౌషధ సృష్టి

శక్తిహీనత, నరదౌర్బల్యం, శరీర దౌర్బల్యం, అజీర్ణం, బుద్ధి మాంద్యంమూలంగా బాధపడుతూ కృశించినవారు ఒక అమెరికన్ వైద్యుడు కనిపెట్టిన నూతన గ్రంధి సంబంధమైన ఔషధం గురించిన వార్తను విని మిక్కిలి ఆనందిస్తారు.

ఈ నూతన సృష్టిమూలంగా మీ శరీరానికి, అంటని గ్రంథులకు అతి సులభంగా నూతనశక్తి చేకూర్చడానికి, శుద్ధమైన రక్తం పట్టడానికి, మెదడుకు బలం కలగడానికి, జ్ఞాపకశక్తి హెచ్చడానికి వీలుపడుతుంది. 8 రోజులలోనే మీ శరీర తత్వం పూర్తిగా మారిపోవును. మీరు నూతన జీవితానందాన్ని అనుభవించగలుగుతారు. ప్రతి ఇంట్లో వుండతగిన ఈ నూతనౌషధం దుర్లభమైన సులభంగా సేవించదగిన టేబ్లెట్లు రూపంలో వున్నది. ఇక గ్రంథుల ఆపరేషన్ అవసరం లేకుండానే, ఇది 24 గంటలలోపున నూతన శక్త్యుత్సాహాలను ప్రభవింపచేస్తుంది. ఇది నిరపాయమై ప్రకృతి సిద్ధపద్ధతులలో పనిచేస్తుంది.

ఈ వై-టాబ్స్ (VI—TABS) అనే నూతనౌషధం అమెరికాలో అత్యంత జయప్రదంగా అద్భుతఫలితాలను కనపరిచివున్నది గనుక అది ప్రస్తుతం ఈ దేశంలో సంపూర్ణంగా సంతృప్తి కలుగనివ్వకంలో మూల్యం వాపస్ చేయుటేవద్దతిని అందరు తెలుసుకుంటే అమ్ముబడుతున్నది మరొక విధంగా చెప్పాలంటే ఈ వై-టాబ్స్ (VI—TABS) మూలంగా మీకు తప్పక సంపూర్ణంగా నూతన శక్త్యుత్సాహాలు చేకూరాలి అసలు వయసుకన్న ఎన్నో సంవత్సరాలు తక్కువ వయసులో వున్నామనే భావం మీకు కలగాలి. లేనిచో మీరు ఖాళీ ప్యాకేజిని తిప్పి పంపండి. అప్పుడు దానికి మీరు చెల్లించిన మూల్యం వాపస్ చేయబడుతుంది. మీకు ద్విగుణీకృత బలంకలిగించే స్పెషల్ సీసా 48 వై-టాబ్స్ (VI—TABS) గలదానివెల కొంచెంఅధికంగా వుంటుంది. ఈ గ్యారంటీ మీకు సంరక్షణ నొసగ

Vi-Tabs
వై-టాబ్స్
గలదు. నూతన శక్త్యుత్సాహ కలిగించు



HVM. 106-193 TL

లేఖలు

ప్రభుత్వ భూముల మంజూరు

అర్యా,

ప్రభుత్వం "అధిక ఆహారోత్పత్తికి తోడ్పడండి" అని ఎడతెరిపి లేకుండా ఒకవైపున చెబుతున్నదే గాని, అందుకు మాత్రం అందుకు అనుగుణమైన విధానాలు అమలుపరచడంలేదు. ప్రస్తుతము అమలులో నున్న భూముల మంజూరు విధానమే ఇందుకు తార్కాణం.

ప్రభుత్వ భూములను, పీడు కార్మిక సహకార సంఘాలద్వారా పెద్ద్యూలు తరగతులకు చెందిన రైతాంగానికి పర్మనెంటుగా మంజూరుచేసే విధానాన్ని కొన్ని సంవత్సరాలుగా విడుపుదలచేసి ఏకుసాలు మంజూరు విధానాన్ని అమలు జరుపుతోంది. ఈ ఏకుసాలు మంజూరు వలన రైతు తగినంత శ్రద్ధవహించి తాను శారీరక శ్రమతోను భూములు పరమ్మతుచేసి ఎక్కువ పంట పండించే అవకాశము లేకుండాపోతున్నది. ఈ ఏకుసాలు మంజూరు ఉత్తరువులైనా, సకాలంలో జారీ చేయబడ్డంలేదు. 1359 ఫసలీ ప్రభుత్వ భూముల మంజూరును గూర్చిన ఉత్తరువులు ఇంతవరకు జారీ చేయబడలేదని తెలియుచున్నది. ఇది బీద రైతాంగము అసంతృప్తికి కారణమగుచున్నది. సకాలములో జారీచేయని ఏకుసాలు మంజూరు వలన ప్రభుత్వం ఆశించే ఆహారోత్పత్తి కుంటుపడదా. ప్రభుత్వము 1359 ఫసలీకి భూముల మంజూరును గూర్చిన ఉత్తరువులు వెంటనే జారీ చెయ్యాలని, పర్మనెంటు మంజూరు విధానము అమలు జరపాలని కోరుతున్నాను.

ఇంటుమిల్లి } ఇట్లు,
1-6-1949 } మంటపాల సత్యనారాయణరావు.

జిల్లాబోర్డు ఎన్నికల సందర్భంలో సంఘర్షణ

5 గురి మరణం, 70 మందికిగాయాలు

మధుబని (బీహారు), జూన్ 2—

బీహారులోని మొహియుద్దీన్ నగర్ అనే గ్రామంలో జిల్లాబోర్డు ఎన్నికల సందర్భంలో రెండు వ్యతిరేక వర్గాలవారు కొట్టుకున్నారు. ఈ కొట్లాటలో 5 గురు చనిపోవడం, 70 మందిగాయపడటం జరిగింది. గాయపడినవారిలో 7 గురు అతి ప్రమాద పరిస్థితిలో ఆసుపత్రిలో వున్నారు. బోరింగ్ బాక్ దగ్గరే కొట్లాట జరిగినదని తెలుస్తున్నది.

మొహియుద్దీన్ నగర్ దర్భంగా జిల్లా సమస్తిపూర్ సబ్ డివిజన్‌లో వున్నది.

గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

జూన్ 6 వ తేదీని

గుంటూరు, జూన్ 2—

శ్రీ గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం గురజాలలో జూన్ 6 వ తేదీని తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుందని అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు తెలియజేస్తున్నారు. సభ్యులందరు తప్పక హాజరు కావలసిందిగా ఆయన విజ్ఞప్తిచేస్తున్నారు.

జొన్నవాడలో కలరా

12 మంది మరణం

నెల్లూరు జూన్ 1—

నెల్లూరుకు 6 మైళ్ళలో వుండే జొన్నవాడలో కలరా ప్రారంభమైంది. ఇంతవరకు 14 మందికి ఈ వ్యాధి సోకింది. 12 మంది. మరణించారట. వ్యాధి ఉధృతం యింకా తగ్గనట్లు తెలుస్తున్నది.

తునిలో హరిజన విద్యార్థులకు వసతి సౌకర్యాలు

తుని, మే 31—

"తునిలోని బాపూజీ స్మారక హరిజనవసతి గృహములో చేరదలచిన బాల, బాలికలు జూన్ 10 వ తేదీలోగా తమ తమ దరఖాస్తులను పంపించాలి. హైస్కూలు, హయ్యర్ ఎలిమెంటరీ స్కూళ్ళలో చదువదలచిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తులు పంపాలి. ఇందు జిల్లాలేబర్ ఆఫీసర్ వద్దనుంచిగాని, తాలూకా డిప్యూటీ తహసీల్దారు వద్దనుంచిగాని, గెజెటెడ్ ఆఫీసర్ వద్దనుంచిగాని సిఫార్సు పత్రాలతో పంపిన దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వబడుతుంది. ఈ దరఖాస్తులు దిగువ చిరునామాకు పంపాలి." అని బాపూజీ స్మారక హరిజనహాస్టల్ మేనేజర్ శ్రీ మేడిది నారాయణమూర్తిగారు తెలియజేస్తున్నారు.

జాతీయ ట్రేడు యూనియన్ కాంగ్రెస్ కార్యాలయం మార్పు

శ్రీకాకుళం, జూన్ 2—

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ కార్యాలయం అధ్యక్షులు సర్దార్ లచ్చన్న (ఎం. ఎల్. ఏ) గారి ఆదేశానుసారం విజయవాడనుంచి శ్రీకాకుళమునకు మార్చబడినది. ఈ మార్పు గమనించి అనుబంధ కార్మిక సంస్థలవారు, ఇదివరకు యిచటనుంచి "భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ, శ్రీకాకుళం, ఉత్తరవిశాఖజిల్లా" అనే చిరునామాకు ఉత్తర ప్రత్యుత్తరాలు వ్రాయవలసిందనీ కార్యాలయం కార్యదర్శి శ్రీ కె. గాంధీరావుగారు తెలియజేస్తున్నారు.

జిల్లాబోర్డు ఎన్నికల సెలక్షన కమిటీ ఏర్పాటు చేయుటకై ఆంధ్ర బళ్లారిజిల్లా కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశం ఆదవాని జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో జూన్ 12 వ తేదీ సాయంత్రం 3 గంటలకు జరుగుతుంది ఆదే రోజు వుదయం 9 30 గంటలకు కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

కమ్యూనిస్టుల నుంచి కాంగ్రెస్ సేవకులకు ప్రభుత్వ రక్షణ

తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెస్ ప్రముఖుల విజ్ఞప్తి

గుడివాడ, జూన్ 1—

తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ మాగంటి అంకినీడుగారు, శ్రీ యన్. వి. యస్. ప్రసాదరావుగారు క్రింది సంయుక్త ప్రకటన చేస్తున్నారు:—

"కాటూరుగ్రామంలో శ్రీ నార్ల రామలింగయ్యగారు హత్యచెయ్యబడ్డ వార్తవినగానే మేము వరా ఎరి కాటూరు వెళ్ళాము. గ్రామం నిర్మానుష్యంగా వున్నది. ఎనిమిదేండ్ల ఈడుగల రామలింగంగారి పుత్రిక, భార్య పెద్ద దుఃఖంలో మునిగి వున్నారు.

"కాటూరు గ్రామంలో ఈ అత్యాచారం ఈ జిల్లాలోని కమ్యూనిస్టులకు కొత్తకాదు. పెదము తేవిలో క్రింలతో మాత్రమే చితుకగొట్టడం జరిగింది. వెలుగోటులో ఒక పద్ధతిగా పెద్ద ఎత్తున దొమ్మీలు జరిపారు. ఈ రోజున కాటూరువారి వాల్వరుతోనే రామలింగయ్య ప్రాణాన్ని బలిగొన్నారు. ఈ సంఘటనలన్నీ ఒకదానికి ఒకటి సంబంధించి, నిర్దిష్టమై ప్రణాళికననుసరించి జరుగుచున్నవి. కమ్యూనిస్టులు ప్రభుత్వాన్ని సవాల్ చేస్తున్నారనడానికి ఈ సంఘటనే నిదర్శనం. ఈ సంఘటనల ఫలితంగా నేడు ప్రతి కాంగ్రెసువాది భయవిహ్వలుడౌతున్నాడు. ప్రభుత్వం మాత్రం కమ్యూనిస్టుల బారినుండి తమ్ము రక్షింపగలదా? అని ప్రజలు నైరాశ్యాన్ని వెల్లడిస్తున్నారు. ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్ని కలిగించి రక్షించవలదా?"

"నిన్నకాక మొన్న మన ప్రధాని వెలుగోలు గ్రామం సందర్శించినపుడు ఆయనకు ఈవిషయం సవిస్తరముగా విన్నవించాము. జిల్లాలోని పరిస్థితులు జమీందారీ రైతు సమస్యలనీ, గ్రామకక్షలనీ, వ్యక్తిగతమైన ద్వేషాలనీ భావించడం ఆత్మహత్యా సదృశంమాత్రమే అవుతుంది. కమ్యూనిస్టులు తమ సంఘటిత శక్తితో హింసాత్మక దర్యలకు పూనుకొని, కాంగ్రెసువాదులను హత్య చేస్తున్నపుడు పైగా కాంగ్రెసు వాదులు సంఘీభావంతో కాంగ్రెసు ప్రతిష్ఠను కాపాడుటకు ముందంజ వేయకపోతే, మాతృసంస్థకు తీరని అపచారం చేయడంమాత్రమే అవుతుంది.

"జిల్లాలోని ప్రజానీకం ఆత్మ విశ్వాసంతో, చలించని దీక్షవృత్తితో ఆత్మరక్షణకు అవసరమని తోచినపద్ధతిని వ్యవహరించవలసినదేనా? ప్రభుత్వం వెంటనే తగిన చర్యతీసికొని శాంతి భద్రతలు నెలకొల్పనున్నదా?"

పంచాయతీ బిల్లు

శ్రీ గుడిపాటి సూర్యనారాయణగారి సూచనలు

కొత్తకొల్లు, మే 30—

మద్రాసు రాష్ట్రీయ పంచాయితీల యూనియన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీ గుడిపాటి సూర్యనారాయణగారు పంచాయితీ బిల్లు గురించి దిగువ సూచనలను స్థానిక సంస్థల శాఖ ప్రభుత్వ కార్యదర్శికి పంపించారు.

"గ్రామాధికార్లు ఏవిధంగాను పంచాయితీలలో సభ్యులుగా వుండగూడదు. గ్రామాలలోని ద్వంద్వ పరిపాలనా పద్ధతిని వ్యక్తిచేస్తడానికి అనువుగా మున్ముందు, గ్రామాధికార్లనుకూడా పంచాయితీల క్రిందకు తేవలసివుంది. వారికి సభ్యత్వంవుండడము సబబుకాదు.

"పంచాయితీల అధ్యక్షులు సభ్యుల చేతనే ఎన్నుకోబడాలి కాని, ఓటర్లంతా ఎన్నుకోరాదు. ఓటర్లందరిచేత ఎన్నుకోబడే పక్షంలో, అలా ఎన్నుకోబడిన అధ్యక్షులు ఇతర సభ్యులకు మధ్య భేదాభిప్రాయాలు హెచ్చుగా ఏర్పడి. పరిపాలనా క్రమం పూర్తిగా కుంటుపడకపోవచ్చు కాని, దుర్లభంకావడం జరగవచ్చు. అందువలన సభ్యులే అధ్యక్షులను ఎన్నుకోవడం అన్నివిధాలా ప్రస్తుతానికి మంచిది.

"సివిల్ క్రిమినల్, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్ మున్నగు జవాబుదారీగల పదులను. సమర్థత అర్హతగల పంచాయితీలకే అప్పగించబడడం మంచిదికాని, మూకఉమ్మడిని అన్నిటికి ఇవ్వడం జరగరాదు.

"పంచాయితీలపై ఆజమాయిషీ గవర్నమెంటు "రిజిస్ట్రార్ ఆఫ్ పంచాయితీస్" హోదాగల రాష్ట్రీ అధికారి ద్వారా జరపాలి. పంచాయితీల పరిపాలన సక్రమంగా జరగగలందులకుగాను, ఈ ఆజమాయిషీ లోకల్ బోర్డుల మునిసిపాలిటీల ఇన్‌స్పెక్టర్ నుండి తొలగించడం అత్యవసరం."

వేగేశ్వరపురం హైస్కూలులో స్కూల్ ఫైనల్ తరగతి

వేగేశ్వరపురం, జూన్ 1—

వేగేశ్వరపురం బోర్డు హైస్కూలులో 1949-50 సంవత్సరములో యస్. యస్. యల్. సి. తరగతిని ఏర్పాటు చెయ్యడానికి విద్యాశాఖ డైరెక్టర్ అనుమతి యిచ్చారు. జూన్ 20 వ తేదీని స్కూలుఫైనల్ తరగతి ప్రారంభించబడుతుంది. ఇందు చేరగోరు విద్యార్థులందరు వెంటనే దరఖాస్తులు పంపవలసిందనీ, బీద విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలు కలుగజేయబడుతున్నవని హైస్కూలు కమిటీ అధ్యక్షులు శ్రీ కైదాల సూర్యచంద్రరావుగారు తెలియజేస్తున్నారు.

విస్సాకోడేరులో "ఆంధ్రరత్న" జన్మదినోత్సవం

విస్సాకోడేరు, జూన్ 1—

విస్సరాతి రైతు కాంగ్రెస్ కార్యాలయములో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారి ఆదేశానుసారం, శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి 61 వ జన్మదినోత్సవం శ్రీ దంతులూరి వెంకట్రాజు (గ్రామ రైతు కాంగ్రెస్ సంఘ కార్యదర్శి) గారి అధ్యక్షతను జరుపబడినది. ఆంధ్రరత్న ఆంధ్ర ప్రజలకు చేసిన సేవను గురించి అధ్యక్షులు ప్రసంగించారు తరువాత శ్రీ పెన్మెంరాజు రామరాజుగారి వందనముతో సమావేశం ముగిసింది.

తెలుగునాడు

వణుదుర్రు

తెకదూరు తాలూకా వణుదుర్రు గ్రామంలో మే 29 వ తేదీని రూరల్ వెల్ఫేర్ కమిటీవారి యాజమాన్యాన మద్యవిషేధ ప్రచారక కార్యక్రమానికి సంబంధించిన బహిరంగసభ జరిగింది. తాలూకా మద్యవిషేధ ప్రచారక సంఘ సభ్యులు శ్రీ వాడపల్లి లక్ష్మణరావు పంతులుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీమతి కోమరగిరి రామలింగంగారు మద్యవిషేధ ప్రచారానికి సంబంధించిన గీతాలు పాడారు. స్థానిక బోర్డు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అగస్త్యరాజు అప్పారావు పంతులుగారు మద్య విషేధం వల్ల ఆర్థికంగాను, ఆరోగ్యానికి కలిగే నష్టాన్ని వివరించారు. ఇంటుమిల్లి ఫిర్కా సహకారసంఘాల తనిఖీ ఉద్యోగియైన శ్రీ ఘంటశాల సత్యనారాయణ రావుగారు కల్లుగీత కులవృత్తి గలవారి నిరుద్యోగ సమస్య తీపికల్లు సహకార సంఘాల ద్వారా పరిష్కారం కాగలదని. అట్టి సంఘస్థాపనకు పూనుకోవలెనని ఉపన్యసించారు.

రాజోలు

రాజోలుతాలూకా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం మే 31 వ తేదీ మధ్యాహ్నం లోకల్ ఫండ్ సత్రంలో శ్రీ ముప్పర్తి మహాలక్ష్మీ ప్రసాద్‌గారి అధ్యక్షతను జరిగింది. సంఘపరిశెలి ప్రారంభం నుంచీ నేటివరకు జరిపిన కార్యక్రమాన్ని సమీక్షచేస్తూ కార్యదర్శి శ్రీ గోపరాజు సుందరరావుగారు మాట్లాడారు. అగ్రవాయ క్షత్రియ వివేకను ఆమోదించి సత్వర ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి కంకణం కట్టవలసిందని తెలుగుజాతిని వేడుకున్నారు. మద్య విషేధాన్ని అమలుజరుపుటలో తగిన సిబ్బంది ద్వారా ప్రచారం చేయించవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించవలసిందని. "ఆంధ్ర రత్న" వర్ధంతి సందర్భంలో గోపాలకృష్ణయ్యగారి దేశసేవను శ్లాఘిస్తూ వారి శ్వాశక చిహ్నం ఆంధ్రరాష్ట్రంలో నెలగొందేటట్లు కృషిసల్పవలసిందని రాష్ట్ర కాంగ్రెస్‌ను కోరడమైంది.

నండూరు

మే 28 తేదీని శ్రీ మల్లాది యజ్ఞనారాయణ (అధ్యక్షులు, టావట్ల) గారి అధ్యక్షతను శ్రీ ఆంధ్రకేసరి గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవము జరుపబడింది. శ్రీ అన్నమరాజు సత్యనారాయణ రావుగారు వివేదికను సమర్పించుచు గ్రంథాలయమున రేడియో ఏర్పాటు చెయ్యవలసిన అవసరమును వివరపరచిరి. శ్రీయుతులు కాదేపల్లి లక్ష్మీనారాయణ, అన్నంరాజు ఆదినారాయణ, అన్నంరాజు సూర్యనారాయణ గర్లు గ్రంథాలయాభివృద్ధిని రేడియో ఏర్పాటులను గురించి మాట్లాడారు. అధ్యక్షులు నండూరి గ్రామ చారిత్రక విషయాలను గూర్చి ఉపన్యసించారు. 29 వ తేది శ్రీ వి. నాందారయ్య స్కూల్ (జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ కర్నూలు) గారి అధ్యక్షతను సర్వసభ్య సమావేశం జరిగింది. నూతన సంవత్సరమునకు పాలకవర్గం ఎన్నికలు జరిగినవి. అందు శ్రీ కాదేపల్లి లక్ష్మీనరసింహమూర్తి గారు అధ్యక్షులుగా, శ్రీ అన్నమరాజు సత్యనారాయణ రావుగారు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

గూడూరు

గూడూరు తహసీల్దార్ శ్రీ వి. మల్లికార్జునం నాయుడుగారు నెల్లూరు హుజూరు శిరస్తాదారుగా బదిలీ చెయ్యబడిన సందర్భంలో ఆయన గౌరవార్థం గూడూరు పౌరులు మే 31 వ తేదీ సాయంకాలం తాలూకా ఆఫీసు ఆవరణములో తేనీటి విందు చేశారు. సభకు గూడూరు సబ్ కలెక్టర్ గారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మనుబోలు రంగారెడ్డి, అమరా లక్ష్మీశివయ్య, పైకామేశ్వరరావు, పసుపులేటి శేషయ్యనాయుడు, పత్తే ఆదిశేషయ్యగార్లు, మిస్టర్ టి. పి. లూథర్, శ్రీ మల్లికార్జునంగారిని ప్రశంసిస్తూ మాట్లాడారు, శ్రీ పసుపులేటి శేషయ్యనాయుడుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

విజయవాడ

ఆంధ్రదేశ ఇండియన్ ఇన్సూరెన్సు ఏజెంట్ల సంఘ సర్వసభ్య సమావేశం మే 30 వ తేదీ యిక్కడి దివ్యజ్ఞాన సమాజ మందిరంలో జరిగింది. నూతన సంవత్సరానికి దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షుడు:—శ్రీ ఎస్. కనకరాజు పంతులుగారు, ఉపాధ్యక్షుడు:— శ్రీ గారపాటి వెంకటేశ్వర రావుగారు, కార్యదర్శులు:— శ్రీయుతులు వై. రామబ్రహ్మం, బి. సత్యనారాయణగార్లు, కోశాధికారి:— శ్రీ మల్లెల శ్రీ రామమూర్తిగారు.

మంగపేట

హైదరాబాద్ సంస్థానం వాల్వంచ తాలూకా మంగపేట (ఇచ్చటికి సుమారు 68 మైళ్ళదూరమున లో పర్వతశిఖరముపై వేంచేసిన మలయాలు లక్ష్మీనరసింహస్వామివారి కళ్యాణము విరోధినామ సంవత్సర వైశాఖ బహుళ పాడ్యమి శుక్రవారం నుండి బహుళ అష్టమి శుక్రవారం పర్యంతం జయప్రదముగా శ్రీ మంగపేట కాంగ్రెసు అధ్యక్షులు గోళ్ళమూడి లక్ష్మీకాంతరావుగారి ఆధిపత్యమున జరిగింది. శ్రీ చల్లా కోటీశ్వరశర్మగారు, శ్రీ గుడిపాటి శ్రీరామమూర్తి (బెజవాడ) భాగవతార్ బృందం వచ్చారు. సుమారు 12 000 మందికి అన్న ప్రదానము జరిగెను. వేలాది ప్రజలు నలుమూలలనుండి వచ్చారు. సప్తాహము తృతీయ దివసమునందు శ్రీ నరసింహస్వామి ఆలయమున హరిజన ప్రవేశం శ్రీ గోళ్ళమూడి లక్ష్మీకాంతరావుగారి అధ్వర్యమున జరుపబడింది.

పేటేరు

పేటేరులో మద్య విషేధ ప్రచారమునకు రూరల్ వెల్‌ఫేర్ ఆఫీసర్లు పి. నరసింహారావు గారు, మిస్టర్ యం. డి. రాహింతుల్లా బేగ్, శ్రీ టి వెంకటరత్నంగారు (డిప్యూటీ రిజిష్ట్రారు ఇన్‌చార్జి స్పెషల్‌డివిజనల్ ఆఫీసర్) కెప్టెన్ కె. సాంబశివరావుగారు (స్పెషల్ డిప్యూటీ కలెక్టరు) శ్రీ కె రామారావుగారు (అసిస్టెంటు డివిజనల్ ఆఫీసర్) శ్రీ బి. కె శ్రీనివాసు (కోఆపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టర్) వచ్చి చేరుగుడు, భజనలు జరిపించి క్రమశిక్షణ గూర్చి ప్రసంగాలు చేశారు సభలోని వారికందరకు అంట్లు పంచిపెట్టినారు.

రేపల్లె

రేపల్లెలోని కస్తూరి మహిళాభ్యుదయ మండలి యాజమాన్యమున మే 29 వ తేదీ సాయంత్రం శ్రీ జగజ్జీవన్‌రాం బాలుర వసతి గృహానికి అనాధ బాలికా వసతిగృహానికి ప్రారంభోత్సవం శ్రీమతి దావలి దుర్గాంబగారిచే జరుపబడినది. ఈ సందర్భంలో జరిగినసభకు శ్రీ యార్లగడ్డ శేషయ్యగారు అధ్యక్షత వహించినారు. వసతిగృహం అవశ్యకతను గూర్చి శ్రీమతి కె. సునందమ్మ, శ్రీ దోనెపూడి సుదర్శనం, శ్రీ సోము, శ్రీరాములు, శ్రీ యన్. వెంకటరామయ్య, శ్రీ పుట్టగుంట బుచ్చయ్యచౌదరిగార్లు మాట్లాడిన మీదట యస్. వెంకటరామయ్యగారి వందనాలతో కార్యక్రమము పూర్తిగావించ బడినది. అహ్వానింపబడిన పెద్దలకు శ్రీ పుట్టగుంట బుచ్చయ్యచౌదరిగారు తమ వసతిగృహంలో అతిథ్యమిచ్చినారు.

• • •

రేపల్లె హైస్కూలు మైదానంలో యువజన పోషకులు శ్రీ కె. నాగేశ్వరరావుగారి అధ్యక్షతను సమావేశం జరిపిన సందర్భంలో రాష్ట్ర కమిటీ సంఘం కార్యవర్గ సభ్యుడు పొన్నాడ శ్రీరామమూర్తిగారు లీగ్ ప్రధాన ఆశయాలను వివరించిన మీదట రేపల్లెలీగ్‌కు కన్వీనర్‌గా పేకా చంద్రమౌళి గారిని ఎన్నుకొన్నారు.

గుంటూరు

గుంటూరులోని రాజాగారి కోటలో ప్రభుత్వ వయోజన శిక్షణ కేంద్రమువారి యాజమాన్యమున 4 వ వయోజన విద్యా కేంద్రానికి ప్రారంభోత్సవము జరుపబడింది. సభకు గుంటూరు హిందూ కళాశాల అధ్యాపకులు శ్రీ ఉపేంద్రశర్మగారు అధ్యక్షతవహించారు, స్థానిక లేబర్ కాంగ్రెస్‌కు చెందిన శ్రీ యస్. కోటయ్యగారు ప్రారంభోత్సవంచేశారు. శ్రీ ఆర్. హెచ్. డి. ప్రసాదరావుగారు మరికొందరు కూడా మాట్లాడారు. ప్రభుత్వ వయోజన విద్యా శిక్షణ కేంద్ర ప్రధానోపాధ్యాయులు శ్రీ యన్. వి సుబ్బారావుగారు చిత్రపటముల ద్వారా వయోజన విద్యావశ్యకతను గురించి చెప్పారు. శ్రీ బి. కన్నయ్యనాయుడుగారు అడపా సాంబశివరావుగారు మున్నగువారిచే భజన కాలక్షేపము జరుపబడెను. నాటక ప్రదర్శనాలు కూడా జరిగినవి. శ్రీ బి. వి. యస్. ప్రకాశరావు గారి వందన సమర్పణతో సభముగిసింది.

కవుతరం

కవుతరం విద్యార్థుల ఒక సంఘంగా ఏర్పడి, మే 29, 30 తేదీలలో ఆటలపోటీలు జరిపారు. పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టబడినవి. "ఆంధ్రప్రభ" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారిచే రచింపబడిన "కొత్తగడ్డ" లోని "ద్రోహం" అనే నాటిక 30 వ తేదీన విద్యార్థులచే ప్రదర్శింపబడింది. "ద్రోహం" నాటిక ప్రాముఖ్యాన్నిగూర్చి, విద్యార్థుల కర్తవ్యాన్నిగూర్చి పలువురు ఉపన్యసించారు.

పుగాకుపై పన్ను

కేంద్రానికి విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 2—

చెన్నరాష్ట్రంలో పుగాకుమీద పన్నువసూలు చేయడాన్ని 1944-45 లోనే రాష్ట్రప్రభుత్వం మానుకున్నది. గనక సెంట్రల్ ఎక్స్‌సైజ్ సుంకాల మొత్తంలో అదనంగా తమకు వష్టపరిహారం చెల్లించాలని మద్రాసు ప్రభుత్వంఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

ఈ విషయాన్ని గురించి కేంద్ర ఆర్థికశాఖతో చర్చించడానికి ఒక ఆఫీసరును పంపవని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి సమాధానం పంపారు. అందువల్ల మద్రాసు ప్రభుత్వం త్వరలోనే శ్రీ టి. ఎన్. ఎస్. రాఘవన్ (ఐ. సి. ఎస్) ను ఢిల్లీ పంపిస్తున్నది.

మడి పుగాకుమీద పన్ను రూపంలో చెన్నరాష్ట్రంనుంచి కేంద్ర ప్రభుత్వానికి 1948-49 లో 429 లక్షల 38 వేల రూపాయలు, నరుకు చేసిన పుగాకుమీద 25 లక్షల 61 వెల రూపాయలు వచ్చింది. దానికిగాను రాష్ట్ర ప్రభుత్వానికి 25 లక్షల రూపాయలు మాత్రమే కేంద్రం చెల్లించింది.

మద్రాసు ప్రభుత్వం తనకు కనీసం 150 లక్షలు, లేదా కోటిరూపాయలైనా రావాలని అర్ధిస్తున్నదట.

రేషనింగ్ నిబంధనలు ఉల్లంఘించినందుకు శిక్షలు

తిరుపతి, జూన్ 1—

గత సోమవారమునాడు చంద్రగిరి సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ కె. సాంబశివరావుగారు, శివరామిరెడ్డి, మునిరెడ్డి, కల్లా శేషయ్య, సి. వెంకటసుబ్బయ్య, పెద్దిగిరి నారాయణసామిగార్లకు రేషనింగ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఒక్కొక్కరికి 2 వారాల శిక్ష విధించారు మొత్తం 920 పళ్ళ బియ్యం తిరుపతికి తీసుకొని పదారట.

బర్మా చిక్కుళ్ళ అమ్మకం నిషేధం

మద్రాసు, జూన్ 2—

ఒక రకం బర్మా చిక్కుళ్ళలో విషం వున్నట్లుగా కనుగొనబడిన కారణంచేత రాష్ట్రమంతటా వాటి అమ్మకాన్ని మద్రాసు ప్రభుత్వం నిషేధించింది.

మద్రాసు, జూన్ 1—

తిండిపెట్టి పనిచేయించుకొనే శ్రామికులకు నెలకు 10 రూపాయలకు లోపు, తిండిపెట్టని వారికి 20 రూపాయలకులోపు జీతం యివ్వరాదని 1940 మద్రాసు ఏజెన్సీ ఋణవిమోచనచట్టం (1940 మద్రాసు మూడవ రెగ్యులేషన్) మూడవ సెక్షన్‌లో వివరించబడింది.

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం కొండిపర్రు గ్రామంలోని విద్యావనంలో జరుగుతుంది.

జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల నియామకం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం కార్యదర్శి ప్రకటన

విజయవాడ, జూన్ 1—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం (విజయవాడ) కార్యదర్శి శ్రీ కె.ఎల్. సిన్హా క్రిందివిధంగా తెలియజేస్తున్నారు;

"జిల్లా బోర్డు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిలబెట్టడానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో తీర్మానంచేశారు.

"ఈ విషయమై అనుసరించవలసిన విధానం ప్రకారంఎన్నికలలో కాంగ్రెస్ తరఫునపోటీచెయ్యదలచిన అభ్యర్థులు 60 రూపాయల రుసుము చెల్లిస్తూ జూన్ 15 వ తేదీలోగా ఆయా జిల్లా కాంగ్రెస్ సంఘాలకు దరఖాస్తులు పెట్టుకోవాలి వారు తమ దరఖాస్తు నకళ్ళను రాష్ట్రకాంగ్రెస్ కార్యాలయానికికూడా పంపాలి. దరఖాస్తుఫారాలు ప్రమాణ పత్రాలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయాలలోగాని రాష్ట్రకాంగ్రెస్ కార్యాలయంలో గాని లభించగలవు.

"జూన్ 15 వ తేదీలోగా జరిగే జిల్లాకాంగ్రెస్ సంఘాల సర్వసభ్య సమావేశంలో సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ప్రిఫరెన్షల్ వోటింగ్ పద్ధతిని జిల్లా సెలక్షన్ కమిటీకి ఐదుగురు సభ్యులను ఎన్నుకోవాలి సెలక్షన్ కమిటీకి అభ్యర్థులుగా నిలబడదలచుకున్నవారు జూన్ 10 వ తేదీలోగా జిల్లా కాంగ్రెస్ సంఘాలకు దరఖాస్తు పెట్టుకోవాలి, వారు తమ దరఖాస్తుల నకళ్ళను రాష్ట్ర కాంగ్రెస్ వారికికూడా పంపాలి. జిల్లా కాంగ్రెస్ సెలక్షన్ కమిటీ సభ్యులు జిల్లా బోర్డు ఎన్నికలకు పోటీ చెయ్యకూడదనే నిషేధంలేదు. సెలక్షన్ కమిటీకి రాష్ట్ర కాంగ్రెస్‌వారు నామినేటు చేసే ఇద్దరు సభ్యులు మాత్రమే కాంగ్రెస్ తరఫున పోటీచెయ్యడానికి దరఖాస్తులు పెట్టుకోరాదు.

"సెలక్షన్ కమిటీ ప్రథమ సమావేశాలు జూన్ 19 వ తేదీని జిల్లా కాంగ్రెస్ కార్యాలయాలలో జరుగుతవి, అప్పుడు చైర్మన్ ఎన్నుకోబడతాడు. మరునాటినుంచి ఒక వారంరోజులపాటు సెలక్షన్ కమిటీలు జిల్లా అంతటా పర్యటన చేస్తవి. జూన్ 10 వ తేదీలోగానే ఈ పర్యటన కార్యక్రమాలు జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు నిర్ణయించి ప్రకటిస్తారు.

"సెలక్షన్ కమిటీలు పర్యటన ముగించుకొని కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించి, జాబితాలను నోటీసు బోర్డులలో ప్రకటన చేస్తవి. జాబితాల నకళ్లు రాష్ట్రకాంగ్రెస్ కార్యాలయానికి జూన్ 30 వ తేదీలోగా పంపబడుతవి.

"అభ్యర్థుల నియామకంపై ఆక్షేపణలను జులై 5 వ తేదీలోగా రాష్ట్రకాంగ్రెసు కార్యాలయానికి పంపుకోవచ్చు. ఇందుకు 20 రూపాయల రుసుము చెల్లించాలి. ఆక్షేపణలన్నిటిని రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంవారు విచారించి జులై 15 వ తేదీలోగా వివిధ జిల్లాబోర్డులకు అభ్యర్థుల జాబితాలను ప్రకటిస్తారు."

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

బందరు, జూన్ 2—

తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యేలేశ్వరపు కృష్ణమూర్తిగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు తరఫున అభ్యర్థులను నిర్ణయించుటకు ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ నిర్ణయముచేసింది. ఆ నిర్ణయము ప్రకారము తూర్పు కృష్ణాలో కాంగ్రెసు తరఫున అభ్యర్థులుగా నిలువగోరువారు తమ దరఖాస్తులను రుసుము రు. 60/- లతో సహా ఈ నెల 15 వ తేదీ సాయంత్రము 5 గంటలలోపుగా జిల్లా కాంగ్రెసు కార్యాలయమునకు పంపవలెను. దరఖాస్తునకలు ఒకటి ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు కార్యాలయమునకుగూడ పంపవలెను. దరఖాస్తు ఫారములు కావలసినవారు మచిలీపట్టణములోని జిల్లా కాంగ్రెసు సంఘకార్యాలయమునుంచి తీసుకొనవలెను.

"జిల్లా కాంగ్రెసు సెలెక్షన్ కమిటీకి ఐదుగురు సభ్యులను ఎన్నుకొనుటకుగాను తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశము జూన్ 15 వ తేదీన జరుగును.

"ఈ సెలెక్షన్ కమిటీకి అభ్యర్థులుగ నిలువగోరువారు తమ దరఖాస్తులను—జూన్ 10 వ తేదీ సాయంత్రము 5 గంటలలోపుగ మచిలీపట్టణములోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయములో అందచేయవలెయును. ఒక నకలును రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయమునకుగూడ పంపవలెను."

టపా తీసుకుపోతున్న కానిస్టేబిల్‌పై సాయుధ కమ్యూనిస్టుల దాడి

(మన విలేఖరి)

విజయవాడ, జూన్ 2—

మే 31 వ తేదీన ముసునుమిల్లి పోలీసు స్టేషనుకు చెందిన ఐ వెంకటేశ్వర్లు అనే కానిస్టేబుల్ మైలవరం స్టేషనుకు టపా తీసుకుపోతుండగా దారిలో కాకీదుస్తులు ధరించిన యిరువురు కమ్యూనిస్టులు అడ్డగించారు. వీరిచేతులలో తుపాకులు వున్నాయి. వారు కానిస్టేబుల్‌ను తమ దళనాయకునివద్దకు తీసుకుపోయి అతనివద్దనున్న వుత్తరాలు విప్పిచూచారు. స్టేషన్‌లో ఎందరు పోలీసులు వున్నది, ఎన్నితుపాకులు, తూటాలు వున్నది మున్నగు వివరాలు నిర్బంధించి తెలుసుకుని తర్వాత తన్ని వదలిపెట్టారు.

భట్టిప్రోలులో అగ్ని ప్రమాదం

భట్టిప్రోలు, జూన్ 2—

గుంటూరుజిల్లా భట్టిప్రోలు గ్రామంలో 200 పూరిండ్లు, ఒక పెంకుటిల్లు (ధర్మసత్రం), 70 గడ్డివాములు పరశురామప్రీతి అయినవి. సుమారు 30,000 రూపాయల ఆస్తి నష్టమైనట్లు అంచనా వెయ్యబడింది.

6 వ వారం
నడుచుచున్న—
"ఆర్. పద్మనాభంగారి.,
"రక్షరేఖ"

జై హింద్ — బెజవాడ
పూర్ణా — విజయనగరం
పూర్ణా — విశాఖపట్నం
వినాయక్ — నెల్లూరు
మెజస్టిక్ — కాకినాడ
మినర్వా — రాజమండ్రి
పేరేకమ్ — భీమవరం
చౌదరి — వారంగల్
గోపాలకృష్ణా — ఏలూరు
న్యూ సిటీ — గుంటూరు
స్వరాజ్ — తెనాలి

5 వ వారం
నేషనల్ — నంద్యాల
సీతారామ్ — ప్రొద్దుటూరు

4 వ వారం
ప్రేమలా — చిత్తూరు

3 వ వారం
మినర్వా — సికందరాబాద్

2 వ వారం
రాయల్ — తెనుకు
బృందావన్ — మచిలీపట్నం

2-6 49 నుండి
ప్రభాత్ — బళ్లారి

త్వరలో
మద్రాసునందు విడుదల

తమిళనాడుకు ఈ క్రిందివారికి వ్రాయండి: ఆర్. పద్మనాభం — 9, స్ట్రింగర్ స్ట్రీట్, జి. టి. మదరాసు.

మీ మోటారు బండ్లను భీమా చేయండి

వాన్‌గార్డ్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్డాఫీసు : మదరాసు 1.

ఆంధ్ర బ్రాంచి: ప్రకాశం రోడ్డు.
గవర్నరుపేట — బెజవాడ

★ రు 25 లక్షలు చందావేసిన మూలధనముతోను, రు. 15 లక్షలు చెల్లించిన మూలధనముతోను, దక్షిణ యిండియాలో పనిచేయుచున్న గొప్ప మోటార్ భీమా కంపెనీ.

★ తెలివిగా శీఘ్రముగాను, ఉదారముగాను పరిష్కరించుటకు భీమా ప్రపంచమున సాటిలేని విఖ్యాతిగన్న కంపెనీ.

మంచి ఆకర్షణీయమైన షరతులమీద
ఏజంట్లు, స్పెషల్ ఏజంట్లు కావలెను.

హెచ్. డి. రాజా,
జనరల్ మేనేజర్

శారీరశాస్త్రము



ఇది ఆంధ్ర హోమియోపతి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి. యల్. నారాయణ రావుగారిచే వ్రాయబడినది. ఆంధ్ర హోమియోపతి వైద్య విద్యార్థుల పాఠ్యగ్రంథము. తెలుగు తెలిసిన ప్రతి వైద్యులును చదువవలసిన ముఖ్యగ్రంథము. శారీర శాస్త్రము తెలుసుకొని వైద్యముచేయండి. వెల రు. 3-0-0 లు.

అనేక చిత్రపటములతో కూడియున్నది.

వలయువారు:
హోమియోపతి మెడికల్ హాల్
కింతాడ కోటపాడు పోస్టు
చోడవరం, S.O. — — విశాఖపట్నం జిల్లా

భీమవరం పౌరులకొక నూతన కానుక

స్వామీజీ టాకీస్ ప్రారంభోత్సవము

(సూపర్ సింప్లెక్సు డబుల్ మిషన్లతో ఆర్టికలాన్ సింగుహోందు సిస్టం అమర్చబడినది)

5-6-49 సాయంకాలం 6 గంటలకు

పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ జనాబ్ షేక్ అహమ్మదు సాహెబ్ బహదూర్ బి.ఏ. గారు

జరుపుదురు జెమినీవారి "చంద్రధారి" ఫిల్ము ప్రదర్శనముతో

ANACIN
TRADEMARK REGISTERED

"ఎనాసిన్" "సహకార గుణము"తో పనిచేయు బిళ్ల

"ఎనాసిన్" యొక్క "సహకార గుణము" అతి ముఖ్యమైనది. మమ్మల్ని దాని ప్రాముఖ్యమును వివరీకరించ నివ్వండి.

ఇది ప్రత్యేకముగ సేకరింపబడి, నిర్ధారణ కాబడిన నాలుగు మందులను జాగ్రత్తగా చాలా కాలము పరిశోధన తర్వాత, సమ్మేళితము చేయబడిన సూత్రము ఈ నాలుగు మందులు కలసి ఒకేసారి పనిచేయుటవలన పుట్టు సహకార గుణ శక్తియే మీ నరములకు హాయి నిచ్చి, తక్షణమే ఉపశమన మిచ్చును.

ఈ "సహకార గుణము" యొక్క శక్తి ఇట్లు సమ్మేళనము చేయుటవలన వచ్చును. ఒక మందు ఎక్కువగాగాని, మరియొకటి తక్కువగాగాని కలిపి తయారుచేసినయెడల వాటి ప్రధాన గుణము నశించును. "ఎనాసిన్"లో శాస్త్రీయముగా సమమగు పరిమాణములలో ఫెనాసిటిన్, కెఫిన్, క్వినైన్, అసిటిల్‌సాలిసిలిక్ ఆసిడ్ కలసి తయారగుటచేత విచిత్రముగ ఒకేసారి నాల్గు విధములుగా ఉపశమన మిచ్చును. ఇది మిక్కిలి ప్రధానము. ప్రపంచమందలి అనుసృతులను.

కాలములయందును. దంత వైద్యుల చేతను. "ఎనాసిన్" బాధ నివారణ శక్తులకు విఖ్యాతి చెందినది.

ఇది తీక్షణమే, నిరపాయముగా, తప్పక గుణమిచ్చును

తలనొప్పులు, రొంప, జ్వరములు, పంటినొప్పి, ముఖముందలి నరముల నొప్పి, కండరముల నొప్పి — వీటిని నివారించుటకు "ఎనాచిన్" ఎంతయో అవసరము. ఇది లేకుండా ఉండవద్దు మీ దుకాణదారుని చూడండి. "ఎనాసిన్" నేడే మరియు యీరోజే కొనండి. అవసరమైతే.



ఇండియాలో తయారుచేయువారు;
జియోఫ్రే మేనర్స్ అండ్ కంపెనీ లిమిటెడ్
బొంబాయి — కలకత్తా — మద్రాసు — ఢిల్లీ.

"మతసంస్థ లిప్పుడు త్రికరణశుద్ధిగా వర్తించాలి"

సావర్కార్ అభినందనలకు సర్దార్ పటేల్ సమాధానం

బొంబాయి, జూన్ 2—

ప్రత్యేక నియోజకవర్గాలతోపాటు మైనారిటీలకు శాసనసభలలో కొన్ని స్థానాలను ప్రత్యేకించే విధానానికి కూడా స్వస్తి చెప్పినందుకు సర్దార్ వల్లభభాయి పటేల్ను, ఇండియా రాజ్యాంగ పరిషత్తును అభినందిస్తూ శ్రీ వినాయక దామోదర సావర్కార్ సర్దార్కు ఒక తంతి వార్తను పంపించాడు.

సర్దార్ వల్లభాయి పటేల్ ఈ అభినందన సందేశాన్ని పంపించినందుకు తన కృతజ్ఞతను తెలియపరుస్తూ, ఇక మత సంస్థలు సైతం ఇప్పుడు ఈ ఆశయాన్ని ఆమోదించి, తదనుగుణంగా వ్యవహరించగలవనే ఆశాభావాన్ని ప్రకటించాడు.

శ్రీ సావర్కార్కు సర్దార్ పటేల్ పంపించిన సమాధాన పాఠమిది:—మీ అభినందన సందేశానికి కృతజ్ఞుడను. ఈ పద్ధతిని అనుసరించడానికి ప్రభుత్వం ఇదివరకే తన శక్తివంచన లేకుండా పాటుపడుతున్నది. ఇక ముందుకూడా ఈ విధానాన్నే అనుసరించాలి. మీరు చిరకాలంగా సంబంధ బాంధవ్యాలు పెట్టుకున్న మత సంస్థలను కూడా ఇప్పుడు ఈ దృక్పథాన్ని అలవరచుకొని, తదనుగుణంగా త్రికరణశుద్ధిగా వ్యవహరించవలసి వున్నది.

శ్రీ సావర్కార్ మే 30 వ తేదీని ఒక తంతివార్తను పంపుతూ ప్రత్యేక నియోజకవర్గాలకు, జాతి, మత, వర్గ బేధాల ప్రాతిపదికగా శాసనసభలలో, ఉద్యోగులలో కొన్ని స్థానాలను ప్రత్యేకించడం, ఇంగ్లీషు ప్రాధాన్యంఇవ్వడం రద్దుచేసే తీర్మానాలను ఆమోదింపచేయడంలో నాయకత్వం వహించినందుకు సర్దార్ పటేల్ను ఆమోదించినందుకు రాజ్యాంగ పరిషత్తును అభినందించాడు. ఈ తీర్మానాలద్వారా భారతీయ ప్రభుత్వ రాజ్యం పరిపూర్ణ జాతీయరాజ్యం కాగలదని ఋజువైందని ఈ సందర్భంలో ఈ తీర్మానాలను అక్షరాలా అమలు జరపడానికి ప్రభుత్వం ధైర్యంగా పాటుపడగలదని తాను ఆశిస్తున్నానని శ్రీ సావర్కార్ వ్యక్తంచేశాడు.

కరాచీనుంచి లండన్కు సరాసరి టెలిఫోన్ ఏర్పాట్లు

కరాచీ, జూన్ 1—

కరాచీ నుంచి లండనుకు, లండన్నుంచి తక్కిన ప్రపంచ ముఖ్యప్రదేశాలకు సరాసరి టెలిఫోన్ సర్వీసును నెలకొల్పడానికి ఏర్పాట్లను పాకిస్థాన్ ప్రభుత్వం పూర్తి చేసింది.

ఇకమీద లండన్కు బొంబాయి మీదుగా టెలిఫోన్ చేయవలసిన అవసరంలేదు. ఈ క్రొత్త పద్ధతి నేటినుంచే ప్రారంభం కాగలదు.

తూర్పు, పశ్చిమ పాకిస్థాన్లమధ్య కూడా సరాసరి టెలిఫోన్ సర్వీసుకు నెలకొల్పడానికి పాకిస్థాన్ ఏర్పాట్లు జరుపుతున్నది.

మైసూరు ఆర్థిక సమస్యలు

బడ్జెట్ ప్రతిపాదన సందర్భంలో మంత్రి శ్రీ దాసప్ప వివరణ

(మన విలేఖరి)

బెంగళూరు, జూన్ 2—

మైసూరు ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి శ్రీ హెచ్. సి. దాసప్ప 1949-50 మైసూరు బడ్జెట్ ప్రతిపాదనలను నేడు అసెంబ్లీలో ప్రతిపాదిస్తూ, ఆర్థికశాఖ సంస్థానాలను ఇండియా ప్రభుత్వంలో విలీనంచెయ్యడాన్నిగురించి జరిగిన సంప్రతింపులను పేర్కొంటూ, సంస్థాన ఆర్థిక వ్యవస్థ విచ్ఛిత్తికాకుండా, సంస్థానప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలకు భంగం కలగకుండా తగు మార్పులు కలగగలవని తెలియజేశాడు.

ఆర్థిక విషయాలలో సంస్థానాలకు, రాష్ట్రాలకు మధ్య సమాన ప్రతిపత్తి ఏర్పడడానికి కనీసం పదిహేను సంవత్సరాల కాలవ్యవధి అయినా కావాలని తెలియజేశాడు.

సంస్థానాల బడ్జెట్ ప్రతిపాదనల నుంచి ఫెడరల్ వ్యవహారాలకు సంబంధించిన ఆదాయాలను 1950 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి మినహాయింపు చేయవచ్చునని కూడా అన్నాడు. తదుపరి పదిహేను సంవత్సరాలకు రాష్ట్రాలకు వలెనే సంస్థానాలకు కూడా కేంద్రం తన రెవిన్యూ నుంచి గ్రాంటులు వగైరాలు ఇవ్వగలదని చెప్పాడు.

ఈ ఏడాది రెవిన్యూ రిజర్వునుంచి రు 177.40 లక్షలు వాడుకోవడం జరిగిందనికూడా చెప్పాడు. ఈ ఏడాది బడ్జెట్లో 83.77 లక్షలు తరుగు వచ్చిందనికూడా తెలియజేశాడు.

మైసూరు ప్రభుత్వం ఆర్థిక సంవత్సరం ఇదివరలో వలె జూలై నుంచి జూన్ గాక ఏప్రిల్ నుంచి మార్చివరకు పరిగణింపబడుతుందని తెలియజేశాడు.

ఆహార వస్తువుల విషయంలో చాలా ఆందోళన చెందవలసి వస్తున్నదని, అయినప్పటికీ ఈ పరిస్థితికూడా త్వరలో తొలగిపోగలదని కూడా చెప్పాడు.

మైసూరు ప్రభుత్వం బడ్జెట్ను ప్రతి ఏటా, అసెంబ్లీ అధ్యక్షుడుగావున్న దివాను ప్రతిపాదించేవాడు. కాని దివాను గిరికి స్వస్తి జరిగి, అధ్యక్షుని ఎన్నుకొన్న తరువాత, నేడే ప్రథమంగా, అధికారపూర్వకంగా ఆర్థికమంత్రి బడ్జెట్ను ప్రతిపాదించాడు.

పిమ్మట మంత్రి శ్రీ కె. టి. భాష్యం, మంత్రి హెచ్. సి. దాసప్ప ప్రతిపాదించిన కొన్ని బిల్లులపై చర్చ జరిగి ఆమోదింపబడినవి.

కామన్వెల్తులో రిపబ్లిక్ ఇండియా సభ్యత్వం కలిగివుండటానికి లండన్లో జరిగిన నిర్ణయాన్ని ఆమోదించాలని శ్రీ శివలింగప్ప ప్రతిపాదించిన తీర్మానం ఒక్క సభ్యుని వ్యతిరేకంతో (రైతుల పార్టీ నాయకుడు) ఆమోదింపబడింది.

మధురలో బుధవారంనాడు రాత్రి అగ్ని ప్రమాదం సంభవించిన కారణంగా 81 గుడిసెలు తగులబడిపోయినవి.

"దిగుమతులకు తగినట్టుగా మన ఎగుమతులను అధికం చెయ్యాలి": ప్రభుత్వపు ప్రస్తుత విధానం మేలని శ్రీ నియోగి వాదం

న్యూఢిల్లీ, జూన్ 2—

గత సంవత్సరం దిగుమతుల విషయంలో ఇండియా ప్రభుత్వం నాతి కఠిన విధానాన్ని అనుసరించిందనీ, అప్పటి పరిస్థితులకు ఆ విధానమే సరిపోయిందనీ, కాని ఎగుమతి, దిగుమతుల మధ్య పెరిగిపోతున్న వ్యత్యాసాన్ని తగ్గించే నిమిత్తం ఈనాడు తిరిగి కఠినమైన విధానాన్ని అనుసరించక తప్పదని ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖామంత్రి శ్రీ కె. సి. నియోగి నేడిక్కడ దిగుమతి వ్యాపార సలహా సంఘ సమావేశంలో వక్కాణించాడు.

ఇండియా విదేశాలకు ఎంత మొత్తాన్ని ఇవ్వ తేలిందో, విదేశాలనుంచి మనకు ఎంత మొత్తం రావలసివున్నదో ఎప్పటికప్పుడు గుణించుకొంటూ, ఆ దృష్ట్యా మాత్రమే మన విధానాన్ని రూపొందించుకొంటూ వుండాలనీ, కిందటి సంవత్సరం మనం దిగుమతి చేసికొన్న విలాస వస్తు సామగ్రి చాలా తక్కువ యనీ, ఆహారపదార్థాల దిగుమతుల నిమిత్తమే ఇండియా విదేశ మారకపు సౌకర్యాలు చాలావరకు వినియోగిస్తున్నవనీ, అయితే యంత్రసామగ్రి దిగుమతులు కూడా కొంతవరకు హెచ్చటం హర్షనీయమనీ శ్రీ నియోగి ప్రకటించాడు.

ఆయన ఇంకా కిందివిధంగా అన్నాడు:

"ఆహారపదార్థాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించే కార్యక్రమం తర్వాత, పాకిస్థాన్తో వాణిజ్యం పెంపొందించుకొనే క్రియాకలాపానికే నేడు విశేష ప్రాముఖ్య మివ్వవలసి వున్నది. పాకిస్థాన్ నుంచి ముడిజనుమును, ముడిపత్తిని, ఆహారధాన్యాలను దిగుమతి చేసికొనడంవల్ల, మనమివ్వవలసిన మొత్తం అధికమైపోతున్నది. మన మిలా ఇవ్వతేలిన మొత్తాన్ని తగ్గించుకోడం నిమిత్తమే పాకిస్థాన్తో వాణిజ్యం పెంపొందించుకొనడం అత్యావశ్యకమయింది.

"పారిశ్రామిక యజమానులు తమకు కావలసిన సాధన సామగ్రిని స్టర్లింగ్ ప్రాంతాలనుంచి, మారకపు సౌలభ్యమున్న ప్రాంతాలనుంచి సాధ్యమైనంతవరకు తెప్పించుకొంటూ వుండాలని నా సలహా.

"మేనెల ప్రారంభంలో ప్రవేశ పెట్టబడిన నూతన విధానంవల్ల, విదేశమారకపు సౌకర్యాలను పరిమితమైన మేరకుమాత్రమే వినియోగించుకొనడం ఇండియాకు సాధ్యమౌతుంది.

"ఎగుమతులకంటె దిగుమతులే అధికమైపోయి, ఇండియాయే విదేశాలకు ఎక్కువ మొత్తాన్ని ఇవ్వవలసిరావడానికి కారణం—ఆహార ధాన్యాలు, యంత్ర సామగ్రి, ఖనిజములైన నూనెలు, ముడిపత్తి, ముడి జనుము మున్నగువానిని విశేషంగా దిగుమతిచేసుకొనవలసిరావడమే.

"మన దిగుమతి విధానం కఠినంగా వుండడమో, లేక నాతి కఠిన విధానాన్ని అనుసరించడమో జరిగేటట్లున్నదని వాదించవచ్చు. 1946 లో మనం నాతికఠిన విధానాన్నే అనుసరించాము 1947 లో దానిని కఠినతరం చేశాము. అందువల్ల స్టర్లింగ్ నిల్వలను వినియోగించుకొనడానికికూడా వీలులేకపోయింది. 1948 లో తిరిగి పూర్వ విధానాన్ని అనుసరించడం మొదలు పెట్టాము. కాని, ఇప్పుడు తిరిగి కఠినమైన విధానాన్ని అనుసరించాలని తలపోస్తున్నాము. దాని పర్యవసానం ఎలా వుంటుందో తెలియదు.

"విదేశాలకు మనం ఎంత మొత్తాన్ని ఇవ్వ తేలివున్నామో, విదేశాలు మనకు ఎంత మొత్తాన్ని ఇవ్వ తేలివున్నవో ఎప్పటికప్పుడు గుణించుకొంటూ, ఆ దృష్టితో మాత్రమే మన విధానాన్ని రూపొందించుకోవలసి వుంటుంది. పరిస్థితులు శీఘ్రగతిని మారుతూ వుంటవి కనుక, ఇకముందు మన విధానంలో ఎట్టిమార్పు కలుగబోదని నేనేమీ హామీ నివ్వలేను."

విలాసవస్తు సామగ్రిని దిగుమతి చేసికొనడం వల్ల కాక, జీవితావసర వస్తువులను విశేషంగా దిగుమతి చేసికొన్నందువల్లనే ఇండియా ఇతర దేశాలకు ఇవ్వతేలిన మొత్తం అధికమైపోయిందన్న అంశాన్ని సంఖ్యా వివరాలతో నిరూపిస్తూ ఇంకా కిందివిధంగా అన్నాడు.

"1948-49 సంవత్సరంలో యంత్రసామగ్రి దిగుమతులు అధికం కావడం హర్షించదగ్గ విషయమే. అయితే దీనితోపాటు ఆహారపదార్థాల దిగుమతులుకూడా అధికమయ్యాయి.

"దేశంలోని ఆర్థిక విధానం దెబ్బతినకుండా మన ఎగుమతి దిగుమతి వ్యాపారాలు సమరసస్థితిలో సాగేటట్టు చెయ్యడానికి, సాధ్యమైనంత త్వరలో ఆహారపదార్థాల విషయంలో స్వయంసమృద్ధిని సాధించాలని నిర్ణయం జరిగింది."

పాకిస్థాన్తో వ్యాపారం

దేశ విభజనవల్ల ఆర్థికంగా కలిగిన పర్యవసానాలను గురించి వివరిస్తూ, శ్రీ నియోగి ఇలా అన్నాడు:

1948-49 వ సంవత్సరంలో జరిగిన వాణిజ్యాన్ని పరిశీలిస్తే, పాకిస్థాన్ నుంచి ఇండియా విశేషంగా ఎగుమతులు చేసికోవాలనే విషయం మొట్టమొదటిసారిగా హృద్గతమయింది. దీనికి తగినట్టుగా, పాకిస్థాన్ మననుంచి అపేక్షిస్తున్న సరకులను ఎగుమతిచేసి, ఆ లోటును పూడ్చుకోవలసి వుంటుంది. అందువల అధికాహారోత్పత్తి ప్రణాళిక తర్వాత, పాకిస్థాన్తో వాణిజ్యం పెంపొందించుకొనే క్రియాకలాపానికే మన మిక విశేష ప్రాముఖ్య మివ్వవలసి వున్నది.

"1948 సంవత్సరంలో, చివరి ఆరునెలలోను ధరలు విపరీతంగా పెరిగిపోయినందువల్ల, ఇన్ఫ్లేషన్ను తగ్గించే నిమిత్తం స్టర్లింగ్ నిల్వలను వినియోగించుకొనవలసివచ్చింది ఈసమయంలోనే యంత్ర సామగ్రి దిగుమతులు, ఆహారపదార్థాల దిగుమతులు అధికమైనాయి. 1948 లో ఇండియా బ్రిటన్లు చేసుకొన్న ఒడంబడిక ప్రకారం మనకు రాగల స్టర్లింగ్ నిల్వలు ఇందుకు సరిపోవు. స్టర్లింగ్ నిల్వల విషయమై చర్చలు జరిగినప్పుడేమో, ఆహారపదార్థాల దిగుమతులకై మనకింత ద్రవ్యం కావలసివుంటుందని ఇండియా ప్రతినిధులు ఊహించలేదు.

"ఏమైనా ఎగుమతులకు దిగుమతులకు మధ్య పెరిగిపోతున్న వ్యత్యాసాన్ని తగ్గించడానికి ప్రత్యేకమైన కృషి చెయ్యవలసి వున్నది మనం చేసుకొనే దిగుమతులవల్ల కాగల ఖర్చును యావత్తు, మన ఎగుమతులవల్ల పూడ్చుకోవాలి. మన దిగుమతులను తగ్గించుకొనడం సాధ్యం కాకపోతే, మన ఎగుమతులను అధికం చేసికోవాలి. అయితే, ఎగుమతులను ఎక్కువ చెయ్యడం సాధ్యం కానంతవరకు దిగుమతులనైనా తగ్గించుకోక తప్పదు. అందువల్లనే మన దిగుమతి విధానాన్ని కఠినతరం చెయ్యవలసి వున్నది. ఇతరదేశాల దిగుమతి కంట్రోల్ విధానాలను పరిశీలిస్తే, ఇలా తరచూ విధానాలను మార్చుకొంటూ వుండేది ఒక్క ఇండియా మాత్రమేకాదని తెలియగలదు."

మారక సౌలభ్యం లేనిప్రాంతాలనుంచీ, డాలర్ ప్రాంతాలనుంచీ చేసుకొనే దిగుమతులపై గడచిన 18 నెలలలోను ఇండియా ప్రభుత్వం విధిస్తూ వచ్చిన నిర్బంధాలవల్ల కొంతవరకు ఫలితం చేకూరిందనికూడా శ్రీనియోగి అన్నాడు. పారిశ్రామిక యజమానులు తమకు కావలసిన సాధన సామగ్రిని స్టర్లింగ్ ప్రాంతాలనుంచి, మారకపుసౌలభ్యమున్న ప్రాంతాలనుంచి సాధ్యమైనంతవరకు తెప్పించుకోవాలని వాణిజ్యమంత్రి హెచ్చరించాడు.

ప్రభుత్వానుమతి లేకుండా దిగుమతులు చేసుకొంటున్నవారిని తీవ్రంగా హెచ్చరిస్తూ, అట్టి సంఘ ప్రతికూలచర్యలను అణచివెయ్యడానికి తీవ్రమైన చర్యలు తీసికోబడగలవని కూడా ఆయన అన్నాడు.

కేరళ విశ్వవిద్యాలయం

ఎర్నాకులం, జూన్ 1—

తిరువాన్కూర్, కొచ్చిన్ సంస్థానాల సమ్మేళనం కాగలవునకుక తిరువాన్కూర్ విశ్వవిద్యాలయం ప్రాతిపదికగా కేరళ యూనివర్సిటీ నిర్మాణానికి కృషిచేయాలని ఇక్కడి విద్యావేత్తలు కొందరు ఏకాభిప్రాయమై తీర్మానించారు. కొచ్చిన్ కాలేజీలన్నీ క్రొత్త విశ్వవిద్యాలయానికి అనుబంధించి వుండవచ్చునని వారి అభిప్రాయం.

డాక్టర్ లోహియా బెయిల్ రద్దు

న్యూఢిల్లీ, జూన్ 2—

ఇండియా సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ మనోహర లోహియా, మరి 46 మంది సోషలిస్టులకు ఇదివరలో ఇచ్చిన బెయిలును న్యూఢిల్లీ మెజిస్ట్రేటు రద్దుచేసి, వారినందరిని నేడు జైలులో పెట్టించాడు.

న్యూఢిల్లీ మేజిస్ట్రేటు ఉత్తరువులను ధిక్కరించి నెపాల్ రాయబారి కార్యాలయంముందు వ్యతిరేక ప్రదర్శనాలు జరిపినందుకు డాక్టర్ లోహియా ప్రభృతులు మే 25 వ తేదీన అరెస్టు చేయడం జరిగింది. వెంటనే తిరిగి కోర్టు హాజరు కావాలనే షరతులమీద వారందరిదగ్గర రెండు వందల రూపాయల చొప్పున పూచీకత్తులు తీసుకొని అప్పట్లో విడుదలచేశారు.

నేడు న్యూఢిల్లీ మెజిస్ట్రేట్ కోర్టులో డాక్టర్ లోహియా ప్రభృతులు హాజరైనప్పుడు, మేజిస్ట్రేట్ మాట్లాడుతూ, ఇదివరలో వారికి ఇచ్చిన పూచీ కత్తులను రద్దుచేయవలసిందని, ప్రాసిక్యూషన్ వారు తమకు అర్జీ దాఖలు చేశారని తెలియజేశాడు.

"ప్రభుత్వ శాసనాలను ధిక్కరించవలసిందని ముద్దాయిలందరూ కరపత్రాలు పంచి పెట్టడం జరుగుతున్నదని, అధికారుల పర్మిషన్ లేకుండా వీరంతా నేడు (గురువారం) బహిరంగ సమావేశం ఏర్పాటు చేయదలచినట్టు ప్రభుత్వానికి విశ్వసనీయంగా తెలియడంవలన, మీ పూచీ కత్తులను రద్దుచేయవలసిందని కోరుతున్నా"నని కూడా మేజిస్ట్రేటు చెప్పాడు.

ఇండియా పార్లమెంటు ముందు వ్యతిరేక ప్రదర్శనాలు జరపవలసిందని ప్రజలను ప్రోత్సహిస్తూ కరపత్రాలు పంచిపెట్టడంద్వారా సోషలిస్టు పార్టీవారు ఢిల్లీ మేజిస్ట్రేటు నిషేధపు ఉత్తరువులను ఉల్లంఘించాలనే అభిప్రాయాన్ని స్పష్టం చేశారనికూడా వివరించాడు.

"విడుదల కావాలని ఆశించలేదు"

పార్లమెంటు భవనంముందు ప్రదర్శనాలు జరపమని సోషలిస్టుపార్టీ ప్రజలను ప్రోత్సహిస్తున్నదన్న ఆరోపణను డాక్టర్ లోహియా నిరాకరించాడు.

పూచీ కతులను రద్దుచేయడాన్నిగురించి సమాధానం చెబుతూ "విడుదల కావాలని మేము ఆశించడంలేదు, పూచీ కత్తు ఇచ్చి విడుదల కావడానికి అంగీకరించమని మమ్మల్ని అడిగారు. తిరిగి జైలుకు చాలా సంతోషంగా వెడతాము"

"ప్రజా శాంతికి భంగం కలిగేటు మీరు తీసుకుంటున్న చర్యల ఫలితంగా జైలుకు ఎందుకు పంపించకూడదో కారణం చెప్పమని" మేజిస్ట్రేట్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా "అసలు మమ్ములను గవర్నమెంటు ఎందుకు విడుదలచేసిందో బోధపడకుండా వుంది. మేము ఇచ్చిన పూచీ కత్తులో ఒక్క షరతుమాత్రమే వుంది. అదేమంటే, అధికారులు కోరినప్పుడు కోర్టుకు హాజరు కావడం మాత్రమే."

"బహిరంగ సభలమీద, ఊరేగింపులమీద నిషేధాజ్ఞలు జారీచేయడం మా ప్రాథమిక హక్కులనే పరిమితంచేయడం అన్నమాట. ప్రాథమిక స్వత్వాలకు భంగంకలిగించే ఏ విధమైన ఆజ్ఞయందు నిరోధకమైనచర్యలకు మేము తలొగ్గము."

తదుపరి ప్రాసిక్యూషన్ అర్జీని అంగీకరిస్తూ, డాక్టర్ లోహియా ప్రభృతుల బెయిలును ఢిల్లీ మేజిస్ట్రేటు రద్దుచేస్తూ, వారిని జైలులో వుంచడానికి ఉత్తరువులు జారీచేశాడు.

డాక్టర్ లోహియా ప్రభృతులపై పెట్టబడిన కేసు విచారణ జూన్ ఆరవతేదీన జరుగుతుంది.

చింతాడలో అగ్ని ప్రమాదం

100 ఇళ్ళు దగ్ధం: 15 వేల రూపాయల నష్టం

విశాఖపట్టణం జూన్ 2—

ఇక్కడికి ఏడు మైళ్ళదూరంలోవున్న చింతాడ గ్రామంలో గత రాత్రి అగ్ని ప్రమాదం సంభవించిన సందర్భంలో నూరు ఇండ్లు పూర్తిగా కాలిపోయినవి.

స్థానిక అగ్నిమాపక దళంవారు అక్కడికి వెళ్ళి 6 గంటలసేపు తీవ్రమైన కృషి చేయ్యగా మంటలు చల్లారినవి.

ప్రాణనష్టం కలగలేదుగాని 15 వేల రూపాయల ఆస్తి నష్టమైనట్టు తెలుస్తున్నది.

అగ్ని ప్రమాదానికి కారణం తెలియలేదు.

విద్యార్థులకు ఉచితంగా విటమిన్ బిళ్లలు

తరుగు జిల్లాలలో

మద్రాసు, జూన్ 3—

విశాఖపట్టణం, బళ్లారి, అనంతపురం మొదలగు తరుగు జిల్లాలలో హైయ్యర్ ఎలిమెంటరీ స్కూల్సులో ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు ప్రస్తుతం సప్లయిచేస్తున్న పాలతోపాటు ఉచితంగా మల్టీ విటమిన్ బిళ్ళలను కూడా యివ్వవలసిందిగా మద్రాసు ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

ఉరవకొండ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుని దుర్మరణం

ఉరవకొండ, జూన్ 2—

స్థానిక పంచాయితీబోర్డు పెట్రోమాక్సు దీపం వెలిగించడం విషయమై బలిజకులస్థులలో రెండుపార్టీలవారికి వచ్చినవివాదాలు పరిణమించి జరిగినకొట్లాటల సందర్భంలో పట్టణకాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ బుసనగారి నారాయణప్పగారికి పెద్ద దెబ్బలు తగిలినవి. ఆయన స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స పొందినతర్వాత ప్రమాదావస్థలో అనంతపురం జనరల్ ఆసుపత్రికి మార్చబడ్డారు. కొన్ని గంటలతర్వాత ఆయన మరణించినట్టు తెలుస్తున్నది.

పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారట.

విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 3—

అమ్మకం సవర్ను	రు అ. పై.
సవరం చిల్లరధర	98 8.0
హాల్ట్ బంగారం	119 4.0
మూపా బంగారం	118. 8.0
వెండి వందతులాలు	188 8.0
వెండి తులం	1-14 6

వేరుశెనగ గింజలు

(681 హౌనులు) మెషిన్ సరకు బజారు ధర	171-8.0	172 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)		341- 0.0

ఆముదం

"తిరుపత్తూరు" 500 హౌన్లు) వారుక	330-0.0	335- 0.0
ఓగోలు"	310-0.0	315- 0.9

కొబ్బరి నూనె

(37 హౌన్లు) గంఠి లబ్బ 1	31-8.0	31-12.9

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	..- 0.0
హాస్పేట (2 అందరు)	94- 0.0
చిల్లర ధర) వీసె 1-3	1- 5-0
బోరా (25 హౌనులు)	10- 0.0
సుగర్ (క్యాండీకి ..	18- 0.0
ప్లవర్ సుగరు (క్యాండీ) ..	13.12.0
కాన్పూర్ ..	94- 0 0

న్యూయార్క్ ప్రత్తి [జులై]

న్యూయార్క్, జూన్ 2—

నేటి ఓపెనింగు	32 31
నేటి క్లోజింగు	32 32

1949 విరోధినామ సంవత్సర

జ్యేష్ఠ శుద్ధ అష్టమి

శనివారం జూన్ 4-వ తేదీ

అష్టమి రాత్రి 7.46 గంటలవరకు

పుష్య నక్షత్రం రాత్రి 7.49 గంటలవరకు

శేష వర్జ్యం: ఉ॥ 6-5 నుంచి 1-41 గంటలవరకు

మళ్లీ వర్జ్యం: రా॥ 2-35 నుంచి 4-5 గంటలవరకు

రేడియో

(ఆదివారం, జూన్ 5)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 7-30 వినుకిడి; 8.15 రికార్డులు; సాయంత్రం 5.30 పి. అన్నపూర్ణ (వీణ); 6-10 స్థానిక ప్రకటనలు: వాతావరణము; 6-20 గీత మంజరి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 పి. అన్నపూర్ణ (వీణ); 7.45 చిత్రవాణి (రికార్డులు): 8.0 పారుపల్లి రామకృష్ణయ్యపంతులు: అన్నవరపు రామస్వామి (వయొలిన్): ఏర్ర సోమన్న (మృదంగం). 9.30 చిత్రవాణి రికార్డులు; 10.0 ముగింపు.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7.30 సినిమా రికార్డులు. 8-30 పిల్లల కార్యక్రమం.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 కదంబము రికార్డులు; సాయంత్రం 6-10 స్థానిక వార్తలు: వాతావరణము, 7.30 గీతావళి

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు;7-15 ఎన్. సి. వసంతకోకిలం రికార్డులు; 8.15 సినిమా సంగీతము; 9-0 వాద్య సంగీతము.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 1.50 తెలుగులో వార్తలు; 2.0 వీణ (విలయవిద్వాంసుడు); 2.15 ఆట విడుపు; 4.0 శ్రోతలు కోరిన రికార్డులు.

60.98 మీటర్లలో సాయంత్రం 6.15 గానమంజరి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9.40 సినిమా సంగీతము; 10.30 ముగింపు.

ఎల్. ఆర్. ఎస్. సింగ్కు దక్షిణభారత వాణిజ్యమండలి సన్మానం

మద్రాసు, జూన్ 2—

పాకిస్థాన్లో ఇండియా ట్రేడ్ కమిషనర్ మిస్టర్ ఎల్. ఆర్. ఎస్. సింగ్ నేటి పుదయం దక్షిణభారత వాణిజ్య మండలి వారు సన్మాన పత్రం సమర్పించిన సందర్భంలో ప్రసంగిస్తూ, ఈనెల మూడవవారంలో ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం జరుగగలదని ఉభయదేశాలకూ ఏ వస్తువులు అవసరమో ఏప్రభుత్వం ఏ వస్తువులను సరఫరా చేయగలదో నిర్ణయించబడగలదని అన్నాడు.

వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. కల్యాణసుందరముదలియారు మిస్టర్ సింగ్కు స్వాగతమిచ్చారు.

మద్రాసు, జూన్ 1—

1939 ఏప్రిల్ ఒకటవ తేదీని సొంధూరు సంస్థానంలో అమలులో వున్న అన్నిచట్టాలు శాసనబద్ధంగా రద్దు అయి నట్టుగా, ఎల్లకాలమూ అమలులో వున్నట్లే భావించ బడుతుందని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఏప్రిల్ ఒకటవతేదీని సొంధూరు ఇండియాలో విలీనమైంది.

మీరుకూడా సినిమాతార కావచ్చు

మీరు సినిమా నటులుగానేకాక నటీమణిగా నెలకు రు. 100/- మొదలు రు 1,500/- వరకు ఆర్జించదలచినచో వెంటనే మాకు వ్రాయండి. మీరు పెద్ద చదువు చదవక పోయినా చిక్కు లేదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే

DIRECTOR
National Film Corporation, Halka No. 13, (A M) Jullundur City.

రు. 500/- బహుమానం

అద్భుతమైన సృష్టి

మాజిక్ ఉంగరం

ఇంద్రజాలం, మెస్మరిజం శక్తుల ప్రభావంతో ఉంగరం తయారైనది. ఇది దుర్గ్రహ బాధలనుంచి మిమ్ము రక్షిస్తుంది. దీనిని ధరించినవారికి అత్యద్భుతశక్తి చేకూరుతుంది. ప్రేమ, లాటరీలు, ఆరోగ్యం, ఐశ్వర్యాభివృద్ధుల విషయంలో విజయం చేకూరుతుంది. ఒక్క రాత్రి దీనిని ధరించి చూచినచో ఈ ఉంగరానికి గల అద్భుత మహిమను గురించి మీకే నమ్మకం కలుగుతుంది.

ఉంగరం ఒకటికి ధర రు. 2 0.0
మూడు ఉంగరాల ధర రు. 5.0.0
ప్రతి విషయంలోను ప్యాకింగ్ పోస్టేజి అదనం.

MAHAKALI ASHRAM,
No. 247, KANPUR.

కాలిన్సన్ క్రూడ్ ఆయిల్ ఇంజన్లు

మితవ్యయంలో అతి సులభంగా నడపడానికి, మన్నికకు, బలానికి పేరెన్నికగన్నవి. ఇంజను లలో ఇంతకుమించిన ప్రశస్తమైన ఇంజన్ లేదని ప్రభుత్వం, ప్రయివేటు వర్గాలు ఇచ్చిన యోగ్యతా పత్రాలే నిరూపిస్తున్నవి. ఇంజనుగాని, ప్రశస్తమయిన పంపింగ్ సెట్లుగాని స్టాక్ నుంచి మిక్కిలి సరసమైన ధరలకు సప్లయి చెయ్యబడుతవి. దక్షిణ ఇండియాకు, సంస్థానాలకు సోల్ ఏజంట్లు

ట్రాన్స్ - ఓషనిక్ లిమిటెడ్,
1/163, మౌంట్రోడ్, మదరాసు.
నీలగిరి ప్రాంతానికి డిస్ట్రిబ్యూటర్లు:
వాకర్ అండ్ గ్రిగ్ (కూనూర్) లిమిటెడ్, కూనూర్

చేనేత చీరలు

అందమైనవి. అన్ని రంగులలోను 3", 4". సిల్కు, జరీబార్డరులు గలవి. తయారుచేసి హోల్సేలుగా తక్కువ ధరలకు సప్లయి చేస్తున్నాము.

UNITED HANDLOOM TEXTILES
11/34, Teppakulam Street, COIMBATORE.

చిత్తూరు జిల్లాబోర్డు

ఈ బోర్డు యాజమాన్యానగల సెకండరీ, ఎలిమెంటరీ స్కూల్సులో కింది పేర్కొనబడిన పదవులకు కింద వివరించబడిన దరఖాస్తు ఫారంలో దరఖాస్తులు 15-6-1949 తేదీలోపల అప్లికేషనులు పంపుకోవచ్చు:—

1\. సెకండరీ స్కూల్సు: జీతం స్కేలు.

ఎ. యల్. టి., బి. యి. డి., లేక బి. టి.	రు. 75-5-145
బి.ఎ టి ఐ (హైయ్యర్ గ్రేడ్)	రు 50-2-70-2 1/2,95
సి. సెకండరీగ్రేడ్ (తమిళంలో ట్రెయిన్డ్)	రు. 45-2-85
డి. పండితులు (తమిళం అండ్ తెలుగు) సీనియర్	రు. 75-5-145
జూనియర్	రు. 45-2-85

ఎలిమెంటరీ స్కూల్సు:

ఎ. సెకండరీగ్రేడ్ ట్రెయిన్డ్ (తమిళం. తెలుగు అండ్ ఉర్దూ.	రు. 40-1 1/2-55-2-75
బి. హైయ్యర్గ్రేడ్ ట్రెయిన్డ్ (తెలుగు, తమిళం అండ్ ఉర్దూ)	రు. 30-1-45
సి. ప్రొఫెషనల్ ఇన్స్ట్రక్టర్సు:	30-1-45

(i) కార్పెంటరీ (ii) టర్నరీ అండ్ టాయ్ మేకింగ్ (iii) రాటన్ అండ్ బాంబూ	ఇండస్ట్రియల్ స్కూల్ సర్టిఫికేట్ వుండాలి.
(iv) టైలరింగ్ (v) స్పిన్నింగ్ అండ్ వీవింగ్ (vi) టేప్ వీవింగ్	గవర్నమెంట్ టెక్నికల్ టీచర్స్ లోయర్గ్రేడ్ సర్టిఫికేట్ వుండాలి.

నోట్. జీతం కాక మామూలుగా వుండే కరువు భత్యం కూడా యివ్వబడుతుంది.

దరఖాస్తు ఫారమ్

1\. దరఖాస్తుదారుపేరు (పెద్ద అక్షరాలతో).
2\. చిరునామా.
3\. పుట్టిన తేదీ.
4\. యోగ్యతలు (ఎడ్యుకేషనల్, ప్రొఫెషనల్).
5\. లోగడ అనుభవం వుంటే అది.
6\. మాతృభాష, ఇంకా తెలిసివున్న ఇతర భాషలు.

నోట్:—యల్ టీలు, బి యి డీలు, బి టీలు పంపే అప్లికేషన్లతోపాటు రెండు రూపాయల మనియార్డరు రసీదు, ఇతరులు పంపే దరఖాస్తులతో రూపాయ మనియార్డర్ రసీదు వుండాలి. చిత్తూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ పేర మనియార్డర్ పంపాలి. ఈ రుసుము వాపసు యివ్వబడదు.

జిల్లాబోర్డు ఆఫీసు } (సం) జి. రంగారెడ్డి.
చిత్తూరు 7-5-49 } పరి స్పెషల్ ఆఫీసర్.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.



పార్సిల్ మృత మందిరం

అవసానసమయం ఆసన్నమైన వినుగులు ఎక్కడికి పోతెనో మేం చెప్పలేంగాని, గట్టిగా ప్యాక్ చెయ్యకపోయినా, సరిగా లేబిల్ వెయ్యకపోయినా, తప్పుగా మార్కు చేసినా, మీ పార్సిలు ఎక్కడికిపోయేదీ మేము నమ్మకంగా చెప్పగలం. అచోటే పార్సిలు మృతమందిరం, అంటే రైల్వేవారి నష్టద్రవ్యపు (లాస్టు ప్రాపర్టీ) ఆఫీసు. ఇందులో ఇలాంటి దిక్కు మొక్కు తెలియని ప్యాకేజీలు వేలకొద్దీ పడివుంటవి.

మీ సామాన్లు రైలుమీద పంపేముందు వాటిని ప్యాక్ చెయ్యటంలోనూ, లేబిల్ వెయ్యటంలోనూ, మార్కు చెయ్యటంలోనూ, కొంచెం శ్రద్ధతీసుకుంటే వాటికి "పార్సెల్ మృత మందిరం" చేరుకునే దుర్గతి పట్టదు. మీకున్నూ వృథా వ్యయప్రయాసలు తప్పుతై.

మీ సామాన్లకు ప్యాక్ లేబిల్ మార్కు శ్రద్ధయివ్వండి

భారత ప్రభుత్వపు రైల్వేలచే ప్రకటింపబడినది.

87 ASP

ఆదివారం

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 11 సంచిక 22
12 పేజీలు వెల :: :: రెండణాలు
మద్రాసు ఆదివారం
5-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806806

అరవిందయోగికి నోబెల్ బహుమాన మివ్వాలని సూచన

కలకత్తా, జూన్ 4—

శ్రీ అరవిందయోగికి సాహిత్యంలో నోబెల్ బహుమతి నివ్వాలని దక్షిణ అమెరికాలోని చిలీ వాస్తవ్యురాలు మదాం గాబ్రిలీ మిస్ట్రల్ ప్రతిపాదించగలదని నేడిక్కడ తెలియవచ్చింది. సాహిత్యంలోనే ఈమెకుకూడా లోగడ నోబెల్ బహుమతి యిచ్చారు. భారతీయ, విదేశీయ ప్రముఖు లనేక మంది ఈ ప్రతిపాదనను బలపరచగలరట.

మాకావో రక్షణకు పోర్చుగీస్ సైన్యాలు

లిస్బన్, జూన్ 4—

హాంగ్‌కాంగ్ దగ్గరవున్న తమకాలనీ మాకావోకు అదనపు సైన్యాలను పంపి, అక్కడి రక్షణను బలపరచడానికి పోర్చుగీస్ ప్రభుత్వం యోచన చేస్తున్నదని నేడు ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

పోర్చుగల్ ప్రభుత్వవర్గ, సైనికశాఖలకు చెందిన ఉన్నతోద్యోగుల సమావేశానికి పిమ్మట ఈ ప్రకటన జరిగింది.

ఫ్రాన్సు విపరీత చర్యపట్ల ఇండియా కినుక

ఫ్రెంచి ఇండియా భవిష్యత్తు నిర్ణయానికి లోగడ జరిగిన ఒడంబడికను ఇండియా రద్దుచేసుకొనడం కూడా తథ్యమట

మద్రాసు, జూన్ 4—

ఇండియాలోని ఫ్రెంచి భూభాగాలకు పరిశీలకులను పంపవలసిందని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని కోరడంలో ఫ్రెంచి ప్రభుత్వం "తనంతట తానై" తీసుకున్న చర్యకు ఇండియా ప్రభుత్వం తంతిద్వారా (పారిస్‌కు) నిరసన తెలియపరచిందని ఇప్పుడు చేరిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

ఫ్రెంచి ఇండియా భవిష్యత్తును నిర్ణయించడం విషయమై లోగడ ఇండియా ప్రభుత్వంతో చేసుకున్న ఒడంబడికకు విరుద్ధంగా ఫ్రెంచి ప్రభుత్వం ఈలాటి చర్యలను తీసుకొనడంలో పట్టుదల చూపే పక్షంలో, రెఫరెండంకోసం ఫ్రెంచి ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లలో ఇండియా ప్రభుత్వం సహకరించడం మానివేసి, ఆ ఒడంబడికను రద్దు చేసుకొనడంకూడా ముమ్మాటికీ నిశ్చయమని భావించబడుతున్నది.

అంతర్జాతీయ న్యాయస్థానంనుంచి పరిశీలకులు రప్పించడమనేది దాని తాత్పర్యం. తను రెఫరెండం ప్రతిపాదనను త్రోసిరాజనడమేనా అని ఇండియా ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తన సమ్మతిలేనిదే పంపబడిన అలాటి పరిశీలకుల కార్యకలాపాన్ని తను గుర్తించబోదని కూడా ఇండియాప్రభుత్వం ఫ్రెంచి అధికారులకు స్పష్టపరచింది.

ఈ విషయంలో ఒకటి, రెండు రోజులలో ఫ్రెంచి ప్రభుత్వం జవాబివ్వగలదని ఇండియా ప్రభుత్వం అధికారవర్గాలలో అనుకుంటున్నారు. ఆ జవాబుమీదట తర్వాత కార్యాచరణ నిర్ణయించబడుతుంది.

ఇండియాపై ఇండియా ప్రభుత్వం విధించదలుచుకున్న ఆర్థిక దిగ్బంధం విషయంలో అంతర్జాతీయ న్యాయస్థానాధ్యక్షుడు పంపించే పరిశీలకులను ఇండియా ప్రభుత్వం గుర్తించడం గాని ఫ్రెంచి ఇండియా ఇండియన్ యూనియన్‌లో లీనం కావాలనే ప్రాతిపదికపై జరుగనున్న రెఫరెండంలో ఆ పరిశీలకుల పర్యవేక్షణను అంగీకరించడంగాని జరగదని రూఢిగా తెలుస్తున్నది.

ఫ్రెంచి ప్రభుత్వం ప్రతిపాదనను ఇండియా మన్నించకపోవడం, అంతర్జాతీయ న్యాయస్థానాధ్యక్షుడు పంపనున్న పరిశీలకుల నిష్పక్షపాత వైఖరిని శంకించడంవల్లకాదని, పరిశీలకుల నియామకం ఉభయ ప్రభుత్వాల సమ్మతితోనేగాని, ఇప్పుడు ఫ్రెంచి ప్రభుత్వం నియమించినట్లు ఏకపక్షంగీకారంతో నియమించ బడరాదని ఇండియావాదం. (1) ఉభయ ప్రభుత్వాలు అంగీకరించిన పేర్లనుంచి పరిశీలకులను ఎన్నుకోవాలి. (2) వారి కార్యక్రమాన్ని గురించి ఉభయ ప్రభుత్వాలకూ తృప్తికరంగా ఒడంబడిక కుదిరేవరకూ పరిశీలకులు భారతదేశానికి రాకూడదు—అని ఇండియా ప్రభుత్వం రెండు షరతులు పెడుతున్నది.

ఇది భద్రతాసంఘం పని

ఫ్రెంచి-ఇండియా సమస్య రాజకీయానికి సంబంధించిందేగాని న్యాయశాస్త్రానికి సంబంధించిందికాదు గనుక, దీనిని భద్రతాసంఘం పరిష్కరించవలసిందేగాని, అంతర్జాతీయ న్యాయస్థానం జోక్యానికి అవకాశంలేదని ఇండియా ప్రభుత్వం అభిప్రాయం. ఈ అభిప్రాయం ఫ్రెంచి ప్రభుత్వానికి తెలుపబడిందికూడా.

అయినా, పైన పేర్కొన్న రెండు షరతులను ఫ్రెంచి ప్రభుత్వం కట్టుబడేపక్షంలో భద్రతాసంఘమే పరిశీలించాలనేవాదంపైకూడా ఇండియా ప్రభుత్వం పట్టుదల చూపబోదట.

"యథా లాభంగా" చేసిన సూచన

అంతర్జాతీయ న్యాయస్థాన పరిశీలకులను రప్పించే నిర్ణయాన్ని ఫ్రెంచి ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి అధికారరీత్యా తెలుపకపోయినా ఢిల్లీలోని ఫ్రెంచి రాయబారి వచ్చిపోస్తూ యథాలాభంగా చెప్పగా, ఈ పనిని మిత్రరాజ్యసమితే స్వయంగా జరపడం వుచితమని పరిశీలకుల నియామకం ఉభయ ప్రభుత్వాల అంగీకారంతోనే జరగాలని ఇండియా ప్రభుత్వం ఆ సందర్భాలలో "మర్యాదగాను, దృఢంగాను" సూచించిందని తెలుస్తున్నది.

గ్రీస్ అంతర్యుద్ధం

సమాప్తికై రష్యన్ ప్రతిపాదనపై పశ్చిమరాజ్యాల చర్చ

పారిస్, జూన్ 3—

గ్రీస్ అంతర్యుద్ధ సమాప్తికై సోవియట్ రష్యా చేసిన ఒక ప్రతిపాదనపై పాశ్చాత్యరాజ్యత్రయం విదేశాంగ మంత్రులు ప్రయివేటుగా చర్చలు ప్రారంభించారని తెలుస్తున్నది.

ఊరేగింపులపై విషేధపు ఉత్తరువులను ఉల్లంఘించిన నేరానికి పదిమంది జర్నలిస్టులను అరెస్టు చేయబడ్డారని రాజకోట వార్త. ఇప్పటికి అక్కడ 90 మంది అరెస్టు చెయ్యబడ్డారు.

త్వరలోనే చైనా అంతర్యుద్ధ సమాప్తి: బహుముఖాలుగా దక్షిణ చైనాలో కమ్యూనిస్టుల నిర్నిరోధ పురోగతి

ఎంత ప్రయత్నించినా కాంటన్‌లోని కోమిన్‌టాంగ్ ప్రభుత్వాన్ని నిలబెట్టడం దుర్ఘటమేనట

హాంగ్‌కాంగ్, జూన్ 3—

చైనా అంతర్యుద్ధం త్వరితగతిని ముగియబోతున్నది. జగన్నాధుని మహారథం వలె మో సే-టుంగ్ కమ్యూనిస్టు సైన్యాలు మహోద్ధతితో దక్షిణ చైనాలోనికి పలుదిక్కులనుంచి చొచ్చుక పోవడంతో కోమిన్‌టాంగ్ బలాలు ప్రతిఘటించకుండానే అంతకంతకు వెనుదగ్గుతున్నవి.

కమ్యూనిస్టు గెరిల్లాలు విస్తృతంగా చర్యలు సాగించి ప్రభుత్వబలాలను చికాకుపరుస్తున్నవి. కమ్యూనిస్టులచే చైనా పూర్తి ఆక్రమణ ఇక కొన్ని మాసాల మాట అట.

కోమిన్‌టాంగ్ ప్రభుత్వం క్రింద ఇప్పటికి వదిలిన సైన్యం వున్నప్పటికీ బహుముఖాలుగా దక్షిణ చైనా నడిగడ్డపై విజృంభించి పురోగమిస్తున్న కమ్యూనిస్టుల ధాటికి తట్టుకోలేక ప్రతిరంగంలోను వెనుకంజ వేస్తున్నవి.

కాంటన్‌లో కోమిన్‌టాంగ్ ప్రభుత్వం వివాదాలు ప్రభుత్వ సైన్యాల రహోత్సాహాన్ని క్రుంగదీస్తున్నవి.

అనుక్షణం కూలిపోతున్న ప్రెసిడెంట్ లీ ప్రభుత్వాన్ని ఇక నిలబెట్టడం దుర్ఘటమని కాంటన్, హాంగ్‌కాంగ్‌లలోని రాజకీయ సైనిక పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

చైనానుపూర్తిగా కమ్యూనిస్టులు కంట్రోల్ చెయ్యడం—ఆక్రమణ సంపూర్తికి పట్టే వ్యవధిపైనే ఆధారపడివుందని ఈ పరిశీలకులు అంటున్నారు.

కమ్యూనిస్టుల యుద్ధం ప్రభుత్వ సైనికులను చుట్టివేసే త్వరలో పట్టదనీ, ప్రభుత్వ సేనలు ఇటుపైన తీవ్రంగా ప్రతిఘటించకపోవచ్చునని కూడా వీరు సూచిస్తున్నారు.

ప్రభుత్వ సైన్యం ఇంకా సుమారు 16 లక్షల వరకు వుంటుందనీ, ఇందులో వదిలినవి చైనా నడిగడ్డపైన, మిగిలినది తైవాన్ (ఫార్మోజా)లో ఉందనీ తెలుస్తున్నది.

ఇప్పుడు ఉన్నదున్నట్లుగా కమ్యూనిస్టులకు 14,00,000 మంది సైనికులున్నారు. ప్రతిరోజూ లోను స్థానిక సైన్యాలను ఉపయోగించుకొని, ఆరాష్ట్రాలలో యుద్ధంపూర్తికాగానే సైనికులను వ్యవసాయాది కార్యకలాపాలకు కమ్యూనిస్టులు పంపివేస్తూ వచ్చారు.

కమ్యూనిస్టు సైన్యంలో ప్రధానభాగం ఇప్పుడు యాంగ్సీనదికి దక్షిణంగావుంది. కొన్ని బలాలు తకో-కాంటన్ రైలుమార్గంమీదుగా దిగువకు పురోగమించి హ్యూనాన్ ఉత్తర పరిహద్దు చేరుకున్నాయి.

కొన్ని చికియాంగ్ కియాంగ్సీ రాష్ట్రాల మీదుగా చొరబడుతూ పోంగ్ శ్రేణి ప్రాంతంలో గల సేనలతో మిలాఖత్ కావడానికి దూసుకపోతున్నాయి. ఈ దళాలే వింగ్‌పో, వెంచో దగ్గర సముద్రతీరం చేరుకొన్నాయి.

కోమిన్‌టాంగ్ ప్రభుత్వాధీనంలోని క్వాంగ్సీ, హ్యూనాన్ ఫుకీన్ రాష్ట్రాలలో కమ్యూనిస్టు గెరిల్లాలు విస్తృతంగా చర్యలు సాగిస్తున్నారు.

ఇండో చైనా సరిహద్దుప్రాంతంలో ప్రశాంతి

ఇండో చైనా సరిహద్దులో పరిస్థితి ప్రస్తుతానికి ప్రశాంతంగానే వున్నప్పటికీ, కమ్యూనిస్టులు సరిహద్దు చేరుకొంటే ఏమి సంభవిస్తుందో చెప్పలేమని ఫ్రెంచి వర్గాలవారు అంటున్నారు.

ఉత్తర బర్మాలో కల్లోలం

చైనీస్ ప్రభుత్వసైన్యంనుంచి పారిపోయిన వారేనని ఉత్తర బర్మాలోనికి చొరబడుతున్నది కమ్యూనిస్టులు కారని ఇక్కడి పరిశీలకులు అన్నారు.

నాన్‌కింగ్ నగర పునఃప్రతిష్ఠాపన

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 3—

కమ్యూనిస్టు పీపుల్సు బ్యాంకు నాన్‌కింగ్‌లో ప్రయివేటు యాజమాన్యాన గల సంస్థలకు 4,20,00,000 డాలర్లు ఋణ సహాయంచేసి పెద్ద ఫ్యాక్టరీలు వెన్వెంటనే ఉత్పత్తిపునఃప్రారంభానికి సాయపడ్డదని పీకింగ్ రేడియో ప్రకటించింది.

(మరికొన్ని వార్తలు 12 వ పేజీలో)

ఎగువ బర్మాలో వైట్ బాండ్ దళాల కొత్త కార్యస్థానం

ప్యాగ్యీ దగ్గర ప్రభుత్వ సైనికులకు కరెన్‌లతో తీవ్ర సంఘర్షణ

రంగూన్, జూన్ 3—

బర్మీస్ ప్రభుత్వ సైన్యాలు రంగూన్‌కు దక్షిణదిశనున్న ప్యాగ్యీదగ్గర కరెన్, కమ్యూనిస్టు విప్లవకారులతో ఒక గంటపాటు సాగిన సంఘర్షణలో అత్యధికనష్టం సంభవించినదని నేటి రాత్రి వెలువడిన బర్మీస్ ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

ఎగువ బర్మాలో మాండలేకు దక్షిణంగా గల సాగెయింగ్ ప్రాంతాన చుట్టివేత చర్యలు సాగిస్తూ ప్రభుత్వ సైన్యాలు విప్లవకారుల ఆధీనంలో గల పెక్కు గ్రామాలపై ముట్టడులు జరిపినవని ఈ ప్రకటన తెలుపుతున్నది.

ఇక్కడకు ఇంకా దక్షిణంగా తహావ్ దగ్గర వైట్‌బాండ్ వలంటీరు ఒక ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొన్నారనీ, ఈ ప్రాంతంలోనే సంభవించిన ఒక సంఘర్షణలో ఏడుగురు విప్లవకారులు ఖైదీలుగా పట్టుబడ్డారనీ కూడా ఈ ప్రకటన తెలుపుతుంది.

దక్షిణ షాన్ రాష్ట్రాల రాజధానీ నగరం టాంగ్యీ దగ్గరి విప్లవకారులు చురుకుగా చర్యలు జరుపుతున్న ఇనాంచ్యిన్ గ్రామాన్నికూడా ప్రభుత్వ సేనలు ఆక్రమించుకొన్నవట.

విదేశాల పెట్టుబడికి బర్మా అంగీకారం

పార్లమెంటులో కొత్తబిల్లు ఆమోదానికి యత్నం

రంగూన్, జూన్ 3—

జూన్ పిదప తేది ప్రారంభించనున్న కొత్త బర్మీస్ పార్లమెంటు సమావేశంలో బర్మా సహజ సంపదల అభివృద్ధికి విదేశవాణిజ్య సంస్థలు విశేషంగా పెట్టుబడిపెట్టి వ్యాపారం చెయ్యడానికి అవకాశమిచ్చే ఒక బిల్లు ప్రవేశపెట్టగలదని నేడు అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

వృద్ధాప్య మెరుగని శతవృద్ధు

నాగపూర్, జూన్ 4—

109 సంవత్సరాల వయస్సు వైనిది కూడా, ఒక వృద్ధుడు హింగన్‌ఘాట్‌లోని ఒక మిల్లులో ఇంకా పనిచేస్తూ, ఉల్లాసంగా కాలం గడుపుతున్నాడని తెలియవచ్చింది.

పారిశ్రామిక వివాద విచారణ సంఘానికి చెందిన ఆపెనర్ల సంఘం సభ్యుడు శ్రీ ఆర్. ఎస్. రూయికర్ ఇటీవల ఆ ప్రాంతానికి వెళ్ళినప్పుడు దరియాప్తు చెయ్యగా, ఆతని వయస్సు 109 సంవత్సరాలేనని ధృవపడింది.

జీవితంపట్ల గల ఆశాభావంవల్లనేమి కాకాహారం భుజిస్తూ అప్పుడప్పుడు మద్యం సేవిస్తున్నందువల్లనేమి ఇంత దీర్ఘకాలం ఈ వృద్ధుడు జీవించగలిగాడని తాను భావిస్తున్నట్టు శ్రీ రూయికర్ పేర్కొన్నారు.

సంయుక్త మలయా జాతీయ సంస్థ

దేశంలోని విదేశీయులుకూడా సభ్యులు కావడానికి నియమావళి మార్పు

సింగపూరు, జూన్ 3—

పెనాంగ్ సమీపంగా అరయులో గత ఆదివారం సంయుక్త మలయా జాతీయ సంస్థవారు సర్వసభ్యసమావేశం జరిపి మలయన్ దేశీయులు కాని వారికి కూడా సభ్యత్వం యివ్వడానికి నిశ్చయించారని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి ఎస్. రాజామణి తెలియజేస్తున్నారు.

మలయాలో అన్నిటికంటె పెద్దా రాజకీయ సంస్థ తమదేనని వారంటున్నారు. దాంటో ఓన్ బిన్ జాఫర్ అధ్యక్షత కింద సమావేశం జరిగింది. ఇతడు జొహోర్ స్టేట్ ప్రధానమంత్రి. ఈ సమావేశంలో నూతన నియమావళి ఆమోదించబడింది.

"స్వస్వతంత్ర మలయా యస్థాపనకు కృషి చెయ్యగలము" అని సభలో ప్రమాణ స్వీకరణ జరిగింది.

దాంటో ఓన్ అధ్యక్షత క్రింద ఈ సంయుక్త మలయా జాతీయ సంస్థ 1926 లో స్థాపించబడింది.

మలయన్ ప్రజల జాతీయ చైతన్యానికి ఈ సంస్థయే తార్కాణమని అనికొందర్గాలవారు భావిస్తూ వచ్చారు.

కొన్ని ఇతర సంఘాలు కూడా దీని ఉపసంఘాలుగా వుండడానికి వీలుగాకుండా నియమావళి సవరించ బడింది.

దక్షిణాఫ్రికాలో పెద్ద బంగారపు గని

జోహాన్‌నెస్‌బర్గ్, జూన్ 3—

ఆరెంజి ఫ్రీస్టేట్‌లో ఓడాన్‌దర్‌రస్‌లోని ఎస్టేట్‌లో వ్యవసాయ కేంద్రంపంచి, దక్షిణాఫ్రికాలో ఇంత వరకు కనిపెట్టబడిన బంగారపు గనులకంటె రెండింతలు బంగారం వుండే గని కనిపెట్టబడిందని, నేడు ఒక ప్రకటన జరిగింది.

ఈ గనిలో అయిదు అంగుళాల మెట్టున్న పొరలోని ఒకటన్ను మట్టిలోనుంచి 529 ఔన్సుల బంగారం తీయవచ్చునని అధికారులు అంచనావేశారు.

జోహాన్‌స్‌బర్గ్ స్టాక్ ఎక్స్ఛేంజిలో ఈ వార్త [illegible] ప్రకటించబడింది.

ఈ వార్త వింటుండగానే స్టాక్ ఎక్స్ఛేంజిలో ఎనిమిది, మార్కెట్లలో ఎనలేని సందడి [illegible] వింతగా ఈ గనిని గురించి చర్చించుకోవడం ప్రారంభించారు.

కాశ్మీర్ కమిషన్ వైఫల్యం

ఇండో-పాకిస్థాన్ ప్రతిష్టంభన పరిష్కారం అసంభవమని నివేదిక

అడ్మిరల్ నిమిట్జ్‌కు దౌత్యాధికారాన్ని సయితం భద్రతాసంఘం యివ్వగల సూచన

లేక్‌సక్సెస్, జూన్ 3—

కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య తాను జరుపుతున్న రాయబారాలలో ప్రతిష్టంభన ఇంకా అలాగే వున్నదని మిత్రరాజ్య సమితికి కాశ్మీర్ కమిషన్ నివేదించగలదని తెలుస్తున్నది.

ప్రస్తుత పరిస్థితిని సమీక్షచేయడానికిగాను భద్రతా సంఘాన్ని త్వరలోనే సమావేశపరచవలసివుంటుందని మిత్రరాజ్యసమితి ఉన్నతోద్యోగులు అంటున్నారు.

తాను అందజేసిన "తుది సూచనలకు" ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల సమాధానాలు చేరగానే, మిత్రరాజ్యసమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వేలీకి కాశ్మీర్ కమిషన్ నివేదిక పంపించవచ్చు.

పరిస్థితిని సమీక్ష చేసేందుకుగాను భద్రతా సంఘాన్ని సమావేశ పరచడానికే నిర్ణయం జరిగితే, కాశ్మీర్ కమిషన్‌కు పరిశీలనక్తై పంపబడిన షరతులు, కమిషన్‌కుగల అవకాశాలు పూర్తిగా చర్చించబడిన పిమ్మటనేగాని ఈ విషయమై తుది నిర్ణయం జరుగబోదని మిత్రరాజ్య సమితి ఉన్నతోద్యోగులు అంటున్నారు.

మూడు మార్గాలు

భద్రతా సంఘ సమావేశమే జరిగినపుడు ఈ కింది మార్గాలు మూడింటిలోను ఏదో ఒకటి మాత్రమే అనుసరించడం సంభవించగలదని కూడా వీరు సూచిస్తున్నారు:—

(1) కాశ్మీర్ కమిషన్‌ను రద్దుచేయడం;

(2) కమిషన్‌కు ఇకొంచి అధికారాలు ఇచ్చి, ఇంకా అవకాశ మివ్వడం;

(3) ప్లెబిసైట్ నిర్వహణాధికారిగా నియమించబడిన అడ్మిరల్ చెస్టర్ నిమిట్జ్ విధులను, కమిషన్ విధులను సమ్మేళనపరచడానికి ఏలాగ కొత్త ప్రణాళికను రూపొందించడం.

పాలస్తీనా మధ్యవర్తిగా వ్యవహరించిన కౌంట్ బెర్నాడోట్ వలె కృషి చెయడానికి వీలుగా, అడ్మిరల్ నిమిట్జ్ ప్రతిపత్తిని మార్చడానికి భద్రతాసంఘం ఆలోచించవచ్చునని ఇక్కడి వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వహణాధికారి పదవిని స్వీకరించేందుకుగాను రెండుమాసాలనుంచి లేక్‌సక్సెస్‌లో అడ్మిరల్ నిమిట్జ్ వేచివుండడంవల్ల ఈ విధంగా మిత్రరాజ్యసమితి ఉద్యోగులు భావిస్తున్నారు.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ సంధి జరిగినట్లుగా కమిషన్ నివేదించువరకు ఆయన విధులుచేరడానికి వీలులేదు.

అందుచేత, కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వహణాధికారికి విశేషాధికారాలు యివ్వ. ఆయన విధులను పెంచడానికే భద్రతాసంఘం నిర్ణయించవచ్చు.

కమిషన్‌చే ఇండియా, పాకిస్థాన్‌ల సమాధానాల సమగ్ర పరిశీలన

శ్రీనగరు, జూన్ 3—

నేడిక్కడ జరిగిన కాశ్మీర్ కమిషన్ సర్వసభ్య సమావేశంలో ఇటీవల కమిషన్ చేసిన తుది ప్రతిపాదనలకు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు అందజేసిన సమాధానాలపై సవివరంగా చర్చ జరిగింది. సమావేశం రెండున్నర గంటలసేపు కొనసాగింది.

ఇండియా, పాకిస్థాన్‌ల సమాధానాలలో పేర్కొనబడిన విషయాలు అత్యంత రహస్యంగా వుంచబడుతున్నవి కమిషన్ సభ్యులు ఇప్పుడు సమాధానాలలోని అంశాలను విడదీసి పిమ్మట వుంటి తీసుకొని, వాని సాధక బాధకాలనుగురించి సమగ్రంగా సమాలోచిస్తున్నారు.

ఉభయప్రభుత్వాల సమాధానాలపై సమగ్రమైన చర్చలను జరిపి, తదనుగుణంగా తాను ఇకముందు తీసుకోవలసిన చర్యలనుగురించి నిర్ణయించుకొనేవరకు సమాధానాల పాఠాలను, వాటికి సంబంధించిన యితర పత్రాలను కాశ్మీర్ కమిషన్ అధికారరీత్యా ప్రకటనార్థం విడుదల చేయబోదని తెలుస్తున్నది.

కమిషన్ తిరిగి రేపు సమావేశమౌతున్నది.

ఇండొనీసియాలో శాంతి చర్చలు

సామరస్యపూర్వకంగా కొనసాగుతున్నవట

బటేవియా, జూన్ 3—

డచ్, ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రతినిధి వర్గాలమధ్య ఇష్టాగోష్ఠి చర్చలు సాఫీగా కొనసాగుతున్నవని మిత్రరాజ్యసమితి నియమించిన మధ్యవర్తి సంఘంవారు తెలుపుతున్నారు.

గెరిల్లా యుద్ధాన్ని పూర్తిచేసి, శాంతిభద్రతల సంస్థాపనకు నియుక్తమైన ఉపసంఘం కార్యభారాన్ని పూర్తిచేయుంచవలసినదిగా తాము ఉభయపక్షాలకు ఉద్బోధిస్తున్నామని కూడా వీరు అన్నారు.

జోగ్జకార్తాకు గెరిల్లాల ప్రవేశం

డచ్, ఇండొనీసియన్ ఎకాలమధ్య తాత్కాలిక యుద్ధ విరమణ ఒడంబడికజరిగి నెలరోజులు గడచినప్పటికీ, ఇండొనీసియన్ గెరిల్లాలకు, డచ్ బలాలకు మధ్య పోట్లాటలు, జరుగుతూ ప్రాంతాలలో తీవ్ర సంఘర్షణలు చెలరేగినవని డచ్ సైన్యాధికారులు నేడు ప్రకటించారు.

లండన్, జూన్ 3—

బ్రిటిష్ తూర్పు ఆఫ్రికన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌లో రాజకీయనాయకులు స్వలాభాపేక్షతో రాజకీయంగా కుట్రలు చేస్తున్నారని కాన్సర్వేటివ్ సభ్యుడు లియొనార్డ్ గమ్మన్స్ నేడు కామన్సు సభలో ఆరోపించాడు.

ఫ్రెంచి ఇండియా ప్లెబిసైట్‌లో పరిశీలకుల నియామకం

డాక్టర్ గ్వెరీరో స్వంతపూచీపైనే జరిగిందని మిస్టర్ ట్రిగ్వేలీ ప్రకటన

లేక్‌సక్సెస్, జూన్ 3—

ఫ్రెంచి ఇండియాపై కలదన్న ఆర్థిక దిగ్బంధనాన్ని పరిశీలించడానికి అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షుడు డాక్టర్ జోస్ గ్వెరీరో నియమించిన రాటష్య పరిశీలకుడు మిత్రరాజ్య సమితికిగాని, అంతర్జాతీయ న్యాయస్థానానికి గాని ప్రాతినిధ్యం వహించరని మిత్రరాజ్య సమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వేలీ నేడు ప్రకటించాడు.

ఈ సందర్భంలో డాక్టర్ గ్వెరీరో స్వంత బాధ్యతపైనే పరిశీలకులను నియమించడం జరిగిందని ఆయన నేడు పత్రికా విలేఖరుల సభలో స్పష్టపరిచాడు. ఈ విషయంలో గ్వెరీరోవద్దనుంచి తనకొక జాబు వచ్చిందని, యింతకు మించి తాను చెప్పగలిగిన దేమీ లేదని మిస్టర్ ట్రిగ్వేలీ పేర్కొన్నాడు.

ఇండియా ఫ్రెంచి స్థావరాలపై ఆర్థికంగా ఒత్తిడి తెస్తున్నందున ఎన్నికలు వాయిదా వేయడం వుచితమేమో తెలియజేయాలని ఫ్రెంచి ప్రభుత్వం డాక్టర్ గ్వెరీరోకు జాబువ్రాసిందట. అందుచేత ప్రస్తుతం ప్లెబిసైట్ జరపడంసాధ్యమో కాదో చూడడానికి యిద్దరు పరిశీలకులను తాను పంపుతున్నానని డాక్టర్ గ్వెరీరో మిత్రరాజ్యసమితి కార్యదర్శికి జాబుద్వారా తెలియజేశాడు.

తటస్థ పరిశీలకులను ఏక పక్షంగా నియమించవలసినదిగా కోరుతూ అంతర్జాతీయ న్యాయస్థానం అధ్యక్షునిగాని, ఉపాధ్యక్షునిగాని కోరడం మామూలుగా జరిగేదేమో వుంటుందని హేగ్‌నగరంలో బుధవారం నాడు వివరించబడినది. ప్రపంచ న్యాయస్థానం సమావేశాలు ఎల్లప్పుడూ జరగవు కాబట్టి, పరిశీలకులను నియమించవలసి వచ్చినప్పుడు న్యాయస్థానాన్ని కోరడం సాధారణంగా జరగదు. ఈ మూడిరి దరఖాస్తులు అధికారంలో అధ్యక్షునికే పంపుతారు. కావి, అధ్యక్షుడు ఫ్రెంచివాడైనందువలన ఈ సందర్భంలో ఉపాధ్యక్షుడైన డాక్టర్ గ్వెరీరో వ్యక్తిగతంగా దీనిపై విచారించబడింది.

ఇప్పటి ప్రాథమిక దశలోనే ఈ విషయాన్ని గురించి మిత్రరాజ్యసమితి జోక్యం కలిగించుకొనేది లేదని మిస్టర్ ట్రిగ్వేలీ అన్నాడు. ఫ్రెంచి ప్రభుత్వం కోరికపై తటస్థ పరిశీలకులను నియమించడానికి డాక్టర్ గ్వెరీరోకు హక్కువున్నదని మిత్రరాజ్య సమితికి చెందిన వున్నత న్యాయశాస్త్రాధికారి ఒకరు పేర్కొన్నారు.

ఫ్రెంచి స్థావరాల ప్రజలు ఇండియాలో చేరడానికి సుముఖంగా వున్నదీ, లేనిదీ నిర్ణయించడానికి యిది తగినసమయమో, కాదో స్థానికంగా పరిస్థితులను విచారించి తెలుసుకోవడమే ఈ పరిశీలకుల పని. వీరిపనితో మిత్రరాజ్య సమితికి గాని, అంతర్జాతీయ న్యాయస్థానానికిగాని ఎట్టి సంబంధం లేదు.

అంతర్జాతీయ న్యాయశాస్త్ర నిపుణుని హోదాలో డాక్టర్ గ్వెరీరో స్వయంగా వీరిని నియమించాడు

ఈ సందర్భంలో ఇండియాప్రతినిధులతోగాని, ఫ్రెంచి ప్రతినిధులతోగాని మిత్రరాజ్య సమితి అధికారులకు అధికార పూర్వక సంబంధాలు ఏమీ లేవు. ఈ విషయం చర్చించడానికి మిత్రరాజ్య సమితి న్యాయశాఖకు ప్రధానోద్యోగి ఆయన డాక్టర్ వాన్ కెర్నోను సర్ బి. యన్. రావు నిన్న ఇచ్చేశ కూడా సందర్శించాడు.

డాక్టర్ గ్వెరీరో ప్రకటన

ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంవారి జాబుద్వారా లభించిన అధికారాన్ని పురస్కరించుకుని సంద్రనగర్ ప్లెబిసైట్ సందర్భంలో హాల్యాండ్, డెన్మార్క్ దేశాలకు చెందిన యిద్దరు పరిశీలకులను నియమించానని డాక్టర్ గ్వెరీరో నేటిరాత్రి ప్రకటించాడు. మొత్తం ఐదుగురు పరిశీలకులను నియమించాలని ఫ్రెంచి ప్రభుత్వం కోరిందని, మిగతా ఫ్రెంచి స్థావరాలలో డిసెంబరులో ఎన్నికలు జరిగేటప్పుడు మిక్కిన ముగ్గురిని నియమించబడతారని ఆయన చెప్పారు.

ఫ్రెంచివారి ఈ ఏర్పాటును ఇండియా ఒప్పుకొనే వున్నదనే విషయం ఫ్రెంచి ప్రభుత్వం తనకు వ్రాసినజాబులో పేర్కొనలేదని ఆయన స్పష్టపరిచాడు. ఆ యిద్దరు పరిశీలకులను ఎన్నుకుని, వారు అంగీకరిస్తే ఇండియాకు పంపవలసినదిగా మూడుం ఫ్రెంచి ప్రభుత్వం ప్రాసినట్లు తెలియజేశాడు.

ఓటింగు సమయంలో రెండు ప్రభుత్వాల ప్రజలను ఒత్తిడిచేసే అవకాశం వున్నదని, ఈ విషయమై పరిశీలకులు నిర్ణయించవలసివుంటుందని డాక్టర్ గ్వెరీరో పేర్కొన్నాడు.

యాటం కంట్రోల్‌కు రష్యా పథకం

ప్రస్తుతం వాయిదావెయ్యమని చైనా ప్రతిపాదన

లేక్‌సక్సెస్, జూన్ 3—

యాటంబాంబులను నిషేధించడానికి, పరమాణుశక్తి వినియోగం సందర్భంలో ఒక అంతర్జాతీయ కంట్రోల్ సంస్థాపనకు రెండు ఒడంబడికలు ఒకే సమయంలో చేసుకోవాలంటూ రష్యా ప్రతిపాదించిన పథకాన్ని ప్రస్తుతానికి అలా నిలిపి వుంచాలని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి చెందిన పరమాణుశక్తి వినియోగ కార్యసంఘ సమావేశంలో చైనా నేడు ప్రతిపాదించింది.

మిత్రరాజ్యసమితికి చెందిన వేర్వేరు సంఘాలు తిరస్కరించిన ఈ పథకంపై కొత్తగా చర్చ జరిపి లాభంలేదనికూడా చైనా తన తీర్మానంలో పేర్కొన్నది.



డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి

రైతురాజ్యమే రామరాజ్యం!
ఈ సత్యాన్ని బోధించే
గొప్ప సాంఘిక నాటకం
శ్రీ ముబ్బారి కృష్ణరాయ నాట్యమండలి
మచిలీపట్నం వారి చే

ఏరువాక (పంటరైతు)

7-6-49 బందరు శారదావిలాస్ హాల్లో
9-6-49 గుడివాడం నేతాజీ కళామందిరంలో
10-6-49 మాజేరు హాలులో
రచన:
రావూరు వెంకటసత్యనారాయణరావుగారు
తారాగణం:
జే. సీతారామశాస్త్రి - జె. విశ్వనాథం - కృత్తివెంటి
గోపి - జె. రామలింగం - లక్ష్మీరాజ్యం
సంగీత దర్శకుడు: రాము శాస్త్రి
కంట్రాక్టు వివరములకు:
టి. సాంబశివరావు
డ్రామా ఆర్గనైజర్
గుడివాడ :: కృష్ణాజిల్లా

కెమెరాలు

అగ్ఫా కెమెరాలు, బ్రౌనీరా పేపర్లు ఫిల్ము కెమెరాలకు యఫ్. 4.5 లెన్సులు యిప్పుడే జర్మనీ నుండి వచ్చినవి. ఏజంట్లు: మూర్తి అండ్ కో విసెంట్ రోడ్, విజయవాడ.

ములుకోల

8 వ జన్మదిన సంచిక, మూడు రంగుల ముఖచిత్రంతో 100 పేజీలు వెల రు. 0-12-0 లు. నూటికి ఏజంట్లు 1/4 కమీషన్ మినహాయించు కుని డబ్బు పంపినవారికి పంపబడును. విడికాపీ రిజిష్టరుతో వహా రు. 1-0-0.
మేనేజర్: ములుకోల, విజయవాడ.

కుష్టు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. టి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

కడప జిల్లాబోర్డు

కడప జిల్లాబోర్డు ఎలిమెంటరీ స్కూళ్ళలో పనులు చేయుటకు క్రయిందు టీచర్లు 15-6-49 తేదీలోగా ఈ ఆఫీసుకు దరఖాస్తులు పెట్టవలయును.

(1) సెకండరీ గ్రేడు టీచర్లు — పురుషులు, స్త్రీలు.
(2) హయ్యర్ గ్రేడు టీచర్లు — పురుషులు, స్త్రీలు, తెలుగు, ఉర్దు.
(3) 60 సంగలోగాయున్న రిటైర్డు టీచర్లు.
(4) అంట్రయిండు ఉర్దు టీచర్లు.

స్పెషల్ ఆఫీసర్ తరవున

కాటూరు హత్య

తప్పించుకుపోవడానికి కమ్యూనిస్టు ఖైదీ విఫల ప్రయత్నం

విజయవాడ, జూన్ 4—

కాటూరులో జరిగిన హోంగార్డ్సు హత్య సందర్భంలో ప్రముఖ పాత్ర వహించినట్లు ఆరోపించబడిన కె. జగన్మోహనరావు అనే కమ్యూనిస్టును స్పెషల్ బాంచి పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. వెంకటేశ్వరరావు అరెస్టుచేశారు. అతనిని పోలీసు స్టేషనుకు తీసుకుపోతుండగా దారిలో తప్పించుకు పారిపోవాలనే కోరికతో రపీస్ రాళ్ళలో దూకాడు. వెంటవున్న పోలీసులు నాయంకోసం కేకలు పెట్టారు. ఇంతలో ప్రజలు తోడురాగా ఆ కమ్యూనిస్టును కాల్వ ఈదుకుంటూ వెడేసరికి తిరిగి అరెస్టు చేశారు.

తాడిపత్రిలో ధర్మల్ స్టేషన్ నిర్మాణం

మద్రాసు, జూన్ 4—

మొదట్లో 6 లక్షల 75 వేల రూపాయలు ఖర్చుపెట్టి తాడిపత్రిలో డీసెల్ జెనరేటింగ్ ధర్మల్ స్టేషన్‌ను నెలకొల్పడానికి ఒక ప్రణాళికను ప్రభుత్వం ఆమోదించింది. ఈ ప్రణాళికను అనుసరించి అయిదు సంవత్సరాలలో దీని నిర్మాణ వ్యయం 11-06 లక్షల వరకు పెంచడానికి ప్రభుత్వం అంగీకరించింది మొదట్లో ఈ ధర్మల్ స్టేషన్ మునిసిపల్ ప్రాంతంలో మాత్రమే విద్యుచ్ఛక్తిని సరఫరాచేసినా క్రమంగా ఇరుగుపొరుగు గ్రామాలకు కూడా సరఫరా చేయడానికి అవకాశం కలిగిన ఆలోచనగుతున్నదని ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టర్ నేడు ఒక ప్రకటన చేశారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జూన్ 5, ఆదివారం

సిగ్గులేదు

మనది సభ్య దేశమని చెప్పుకుంటాము. పైగా, ఆ సభ్యతకు నైతిక ప్రాతిపదిక కలదని చాటుకుంటాము. ఆధ్యాత్మిక శిఖరాలను మన దేశాన్ని మించి మరేదీ ఆరోహించలేదని చాటింపు వేసుకుంటాము.

ఈ పలుకులు సత్యదూరమైనవి కాకపోవచ్చు. అయితే, ఒకప్పటి మాట ఏమో చెప్పలేముగాని, ఈనాడు మాత్రం మన సభ్యతా విశిష్టత, దాని నైతిక ప్రాతిపదిక మొదలైనవన్నీ పుస్తకాలలోనే తప్ప బ్రతుకులో కానరావు.

మన ఉపనిషత్తులు నిర్దేశించినట్టు ప్రతివ్యక్తి "అహంబ్రహ్మాస్మి" అని గుర్తించగల జిజ్ఞాసువువలె ప్రవర్తించాలని కోరడం అసంగతం కావచ్చు; మన భగవద్గీత ఉద్బోధించినట్టు ప్రజలందరు స్థితప్రజ్ఞత ప్రదర్శించాలని కోరడం అసమంజసం కావచ్చు; మన గాంధీజీ నిన్న, మొన్నటివరకు మన మధ్య జీవించి, ప్రాపంచిక వ్యవహారాలలో సయితం ఏ నైతిక అసిధారా వ్రతాన్ని ఆచరణ పూర్వకంగా చూపివెళ్లాడో, దాన్ని దేశస్థులందరు అనుష్ఠించాలని కోరడంకూడా అసాధ్య విషయాన్ని అభిలషించడమే కావచ్చు.

కాని, కాస్త నిజం, ఒకపాటి నీతి, కొంచెం కుడి యెడం, రవ్వంత పాపభీతి, ఇంతో అంతో లోకభయం—ఇలాంటివైనా అంతకంతకు అరుదైపోవడం ఎంత సిగ్గుచేటు!

ఒక మాట అంటే, దాని ప్రకారం నిలబడతారని నమ్మడానికి వీలులేదు; ఒక ఏర్పాటు జరిగితే, అది కొనవరకు నిలుస్తుందని ఆశ పెట్టుకోడానికి వీలులేదు. ఏదైనా బేరం చేస్తే, ధరలోనో, నాణెంలోనో మోసం జరగదన్న హామీ లేదు. మనసిచ్చి మాట్లాడితే, ఎక్కడ ఏమి కీడు మూడగలదోనని భయపడవలసిన అగత్యం సయితం తప్పడం లేదు.

పోనీ, ఈ లజ్జాకర పరిస్థితులు మన దేశస్థుల పరస్పర వ్యవహారాలలో మాత్రమే కానవస్తున్నాయా అంటే, అదీ లేదు. విదేశస్థులతో వ్యవహరిస్తున్నప్పుడు సయితమింతే.

నిజం తప్పేవానికేమి, నీతిలేనివానికేమి స్వదేశస్థులెంతో, పరదేశస్థులంతే. అసలు పరదేశస్థులనే అతడు ఎక్కువగా మోసగిస్తాడు కూడా. స్వదేశస్థుడైతే తన సంగతి, అంతా కాకపోతే, కొంతైనా తెలిసి వుంటుందన్న సంకోచం తప్పదు. పరదేశస్థులవద్ద అట్టి సంకోచం—కనీసం తన సంగతి ఆకళింపు కాగలపరకైనా—అనవసరం.

కొంతకాలంగా విదేశాలకు ఎగుమతుల సందర్భంలో మన వణిక్ప్రముఖులలో పెక్కుమంది సరిగా ఈ నిస్సంకోచ విధానాన్నే అనుసరిస్తున్నారు.

రూపాయికి పరొక రూపాయి లాభంకోసం వారు చేయని తప్పుడు పని లేదు. చూపించే నమూనా ఒకటైతే, పంపించే వస్తువు మరొకటి; చెప్పిన కొలత, లేదా తూకం ఒకటైతే నిజంగా రవాణాచేసింది మరొకటి— ఈ విధంగా అన్నీ దగాలే. "ఇవి తిను బండారాలే" అన్న సంకోచమైనా లేకుండా, నాటిలో మట్టి, దుమ్ము, రాళ్లు, రప్పలు, పురుగులు— ఒక్కటేమిటి?— సమస్తం కలిపి వెయ్యడమే!

ఇందుమూలంగా ఇండియా సరుకు అంటేనే దగా సరుకన్న చెడ్డపేరు మన దేశానికి వస్తున్నదట.

ఎవరైనా ఒకసారి దగాపడతారు; రెండుసార్లు దగా పడతారు; అంతేకాని, ఎల్లకాలం దగా పడతారా? ఒక్కొక్క దేశం వారు "మరి మీకు, మీవరుకులకు ఒక నమస్కారం" అని చెప్పివేస్తున్నారటకూడా.

ఇది బాహ్యేతరహితులైనవారెవ్వరో చేస్తున్న నిందకాదు. ఇండియా వాణిజ్యమంత్రి శ్రీ కె. సి. నియోగి మొన్నను ఈ సిగ్గుచేటు విషయాలన్నింటినీ ఎగుమతుల సలహాసంఘ సభలో బయట పెట్టాడు.

ఎంతో కొంత దగాలేనిదే వ్యాపారమే లేదన్న నమ్మకం మనవారిలో పాదుకు పోయినట్టున్నది. ఇట్టి పరిస్థితిలో ధర్మోపదేశాలు చేయడం నిష్ప్రయోజనం; ఎగుమతిపైలైసెన్సులను రద్దుచేయగలమనడం కూడా శుష్కప్రాయమే కాగలదు. మా దృష్టిలో మన ప్రభుత్వం అనుసరించదగు విధాన మొక్కటే. అది,—ఒకప్పుడు ముసోలినీ అనురించినట్టిది.

ఇటలీ సందర్శనానికి వెళ్లిన ఒక బ్రిటిష్ పౌరుడు రోం నగరంలో దాదాపు వెయ్యి రూపాయలకు ఒక గడియారాన్ని కొనుక్కోవడం తటస్థించింది. దాన్ని అతడు స్వదేశానికి తీసుకువెళ్లి, తన ఇన్‌స్యూరెన్స్ కంపెనీవారిని భీమాచెయ్యమన్నాడు. వారు దాన్ని పరిశీలించి పాతికరూపాయలైనా కిమ్మతు చెయ్యదన్నారు. అంతట అతడు ఆ గడియారాన్ని, దానిబిల్లును ముసోలినీకి పంపిస్తూ, "మాది గొప్పదేశమని బీరాలు పలుకుతావు. నీవు పరిపాలిస్తున్నది ఈ దొంగలదేశాన్నేనా?" అని లేఖవ్రాశాడు. ఆ లేఖ చేరినంతనే ముసోలినీ ఆ వర్తకుని షాపును జప్తుచేయించి, అతనిని పిలిపించి, రెండు తవ్వల ఆముదాన్ని పట్టించి, జెయిల్‌లో పారవేయించాడు. ఆ పిమ్మట "ఎవరో కొందరిని చూచి, ఒక దేశాన్ని గురించి దురభిప్రాయ పడగూడదు" అని బ్రిటిష్ పౌరునికి జవాబు వ్రాసి, అతనిపైకం అతనికి వాపసు చేశాడు.

బ్రిటిష్ లేబర్‌పార్టీలో విభేధాలు

కార్మిక శాఖామంత్రి హెచ్చరిక

లండన్, జూన్ 3—

బ్రిటిష్ ప్రభుత్వం కార్మిక శాఖ మంత్రి జార్జి ఐజాక్ నేడు బ్రిటిష్ ట్రేడ్ యూనియనిస్టులకు—20,000 మంది ప్రస్తుతం సమ్మెచేస్తున్నారు—ఒక హెచ్చరికచేస్తూ, లేబర్ ప్రభుత్వానికి యిప్పుడు చిక్కులు కలగజేస్తే, దానిని విచ్ఛిత్తి చేసినవారు కాగలరని అన్నాడు.

నిన్నటి రేపు కార్మికుల విభేదాలు కారణంగా పశ్చిమ కోస్తారేవులలో ప్రారంభమైన సమ్మె సందర్భం నేడు "ఈరా" రేవులకు కూడ వ్యాపించింది, లివర్‌పూల్ నుంచి వచ్చిన ఒక నౌకనుంచి సరుకులు దింపడానికి డబ్లిన్ రేవు కార్మికులు నిరాకరించారు.

ఉద్యోగాలలో కులతత్వాల రద్దు

విచారణ సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 3—

ప్రభుత్వోద్యోగుల నియామకం ఇతర ప్రజాహిత కార్యకలాపాల సందర్భంలో కులతత్వాలను, ప్రత్యేక వర్గతత్వాలను, రద్దుచేయాలనే ఉద్దేశంతో ఇండియా ప్రభుత్వం నియమించిన దివాకర్ కమిటీ రేపు సమావేశమై తమ ప్రశ్నావళికి వచ్చిన సమాధానాలను పరిశీలిస్తుంది. అన్ని రాష్ట్రప్రభుత్వాలు సంస్థానాలలో అధికాంశం తమ సమాధానాలను అందజేశాయి.

ప్రభుత్వం కుల, వర్గ తత్వాలను గుర్తించడం కాని, ప్రోత్సహించడంగాని కూడదని ఏకగ్రీవంగా ఈ సమాధానాలలో విపరింపబడినది, మూడు, నాలుగు రాష్ట్రాలలో తప్ప మరెక్కడా ఉద్యోగులు నియామకంలో కులాలవారీ ప్రాతినిధ్యాన్ని యించుమించు పాటించడమె లేదని చెప్పవచ్చు. ఆ మూడు, నాలుగు రాష్ట్రాలైనా కులాలవారీ ప్రాతినిధ్యవిధానాన్ని క్రమంగా రద్దుచేయాలనే కోరుతున్నాయి.

ఇప్పుడు రాజ్యాంగ పరిషత్తుకూడా ప్రత్యేక ప్రాతినిధ్యవిధానాన్ని రద్దుచేయాలని తీర్మానించింది కనుక తమ పని మరింత సుకరము వుతుందని కమిటీ అభిప్రాయ పడుతున్నది మరి రెండు సమావేశాల పిదప ఇండియా ప్రభుత్వం హోంశాఖకు కమిటీ తన నివేదికను సమర్పిస్తుందని తెలుస్తున్నది.

క్రిమినల్ కేసులలో సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకోడానికి హక్కు

జూరిస్ డిక్షన్‌కు సంబంధించిన సూత్రంపై రాజ్యాంగపరిషత్తు చర్చ

న్యూఢిల్లీ, జూన్ 3—

సివిల్ దావాల విషయంలో సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనే హక్కు పౌరులకు వున్నట్టుగానే, మరణశిక్ష విధించబడినవారు సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనే హక్కు వుండాలని నేడు భారత రాజ్యాంగపరిషత్తులో పెక్కుమంది సభ్యులు తీవ్రంగా వాదించారు. శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, శ్రీ కె. ఎమ్. మున్షీ, పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ, డాక్టర్ అంబేడ్కర్, డాక్టర్ పి. కె. సేన్, డాక్టర్ బక్షీటేక్ చంద్ ప్రభృతులు ఈ చర్చలో పాల్గొన్నారు.

సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనే హక్కును అందరికీ ప్రసాదించేటట్టయితే, అనేకమంది జడ్జీలను నియమించవలసి వస్తుందనీ, ఆచరణ సాధ్యమని తోచేటట్టయితే అనంతరమే పార్లమెంట్ తను రీతిని శాసన నిర్మాణం చెయ్యవచ్చునని రాజ్యాంగ రచనాసంఘం సభ్యులు వాదించారు.

డాక్టర్ అంబేడ్కర్ ప్రసంగిస్తూ, రాజ్యాంగ పరిషత్తు చర్చిస్తున్న సూత్రానికి ఈ చర్చ అసంగతమనీ, సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోడానికి ప్రతివారికి అధికార మివ్వడంకంటె మరణశిక్షను రద్దుచెయ్యడమే మేలనీ అన్నాడు.

("సుప్రీంకోర్టు జూరిస్‌డిక్షన్‌పై జరిగిన చర్చ వివరాలను "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. తక్కిన విశేషాలను నేడిక్కడ ప్రకటిస్తున్నాము — ఎడిటర్.)

110 వ సూత్రం తనకు ఎంతమాత్రం సమ్మతంకాదనీ, దేశానికి ఒక సుప్రీంకోర్టు వుండాలనే అభిప్రాయం తనకు గిట్టదనీ, ఇండియా ప్రభుత్వమే ఇట్టి వివాదాలను పరిష్కరిస్తూ వుండాలనీ శ్రీ బ్రజేశ్వరప్రసాద్ పేర్కొన్నాడు.

శ్రీ పట్టం థాణుపిళ్లై కూడా సవరణను బలపరిచాడు.

రాష్ట్రీ, సంస్థానాలలోని హైకోర్టులు యిచ్చిన తీర్పులపై చెయ్యబడే అప్పీళ్ళకు సంబంధించిన 110 వ సూత్రంపై అనంతరం పరిశీలన ప్రారంభమయింది.

"సేట్" (రాష్ట్రంకానీ, సంస్థానంకానీ) అన్న పదానికి బదులు "ప్రాంతం" అన్న పదాన్ని ప్రయోగించాలని శ్రీ రాజ్ బహదూర్ (మత్స్యయూనియన్) ఒక సవరణను ప్రతిపాదించాడు.

రాజ్యాంగవిధాన సూత్రాలకు అన్వయం చెప్పే విషయంలో సుప్రీంకోర్టు జూరిస్‌డిక్షన్ను పరిమితం చేసే సూత్రాలను ఎత్తివెయ్యాలని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ రెండు సవరణలను ప్రతిపాదించాడు, ఇప్పటి ఫెడరల్‌కోర్టు, ప్రీవీ కౌన్సిలు నిర్వర్తిస్తున్న విధులను రెండింటినీకూడా సుప్రీంకోర్టు నిర్వర్తిస్తూ వుండాలని ఆయన అన్నాడు.

అనంతరం, సుప్రీంకోర్టు జూరిస్‌డిక్షన్‌పై సుదీర్ఘంగా చర్చసాగింది.

సవరణలో సూచించబడినవిధంగా సుప్రీంకోర్టు జూరిస్ డిక్షన్ ఎంతమాత్రం పరిమితం కాలేదని, ప్రపంచంలోని తక్కిన సుప్రీం కోర్టులన్నింటికంటెకూడా మన సుప్రీం కోర్టుకు ఎక్కువ అధికారాలున్నవనీ శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ అన్నాడు.

క్రిమినల్ కేసులో మరణశిక్ష విధించబడిన ముద్దాయి సుప్రీంకోర్టుకు అప్పీలుచేసుకొనే హక్కువుండుందేమో తెలియజెయ్య వలసిందని శ్రీ రోహిణీకుమార్ చౌదురి ప్రశ్నించాడు.

సివిల్ కేసులలో, 20,000 రూపాయలకుపైబడ్డ విలువగల ఆస్తిపాసులకు సంబంధించిన దావాల విషయంలోనే సుప్రీంకోర్టుకు అప్పీలుచేసుకొనే హక్కువుంటుందనీ, కాని ఇందువల్ల పేద సాదలకుమాత్రం న్యాయంజరగదనీ పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ అన్నాడు.

శ్రీ కృష్ణ చంద్రశర్మ మాట్లాడుతూ, అప్పీలు చేసుకొనే హక్కును కొందరికిమాత్రమే పరిమితం చెయ్యకపోతే అన్నిటినీ విచారించడం సుప్రీంకోర్టుకు సాధ్యమేకాదని వక్కాణించాడు.

ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా ప్రసంగిస్తూ తన అనుభవాన్నిబట్టి అనేకమంది సామాన్య పౌరులకు సరిగ్గా న్యాయం జరగడంలేదని చెప్పగలననీ, మరణశిక్ష విధించబడిన ప్రతి పౌరునికీ, సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకోడానికి హక్కు వుండాలనీ, మరణశిక్ష విధించబడినవారికి అప్పీలు చేసుకొనే హక్కు ప్రతి పౌరునికి లేకపోవడం న్యాయభిక్షను నిరాకరించడమేనని అన్నాడు.

పాట్నా హైకోర్టు మాజీ జడ్జి ప్రసంగిస్తూ, పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ, మిస్టర్ ఫ్రాంక్ ఆంథోనీలు తెల్పిన అభిప్రాయాలను తాను అర్థం చేసుకోగలననీ, శిక్షల విషయంలోను, క్రిమినల్ చట్టాల విషయంలోను బ్రిటన్ చాలా వెనుకపడి వున్న దేశమనీ, మానవుని ప్రాణానికిగల మూల్యాన్ని, పవిత్రతను భారత రాజ్యాంగ పరిషత్తు గుర్తించాలనీ అన్నాడు.

అనంతరం, డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ మాట్లాడుతూ మన దేశంలో ఈనాడే ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు చాలావరకు కుంచింపబడినవనీ, బ్రిటిష పరిపాలనలోకంటె ఈనాడే ఎక్కువ మంది జెయిళ్ళలో మ్రగ్గుతున్నారనీ, మానవ స్వత్వాల కిందకురాని స్వాతంత్ర్యాలు కొన్ని వుంటవనీ అందువల్ల సివిల్ కేసులలో వలెనే, క్రిమినల్ కేసులలోకూడా సుప్రీం కోర్టుకు అప్పీలు చేయునే అధికారం వుండాలనీ వక్కాణించాడు.

పండిట్ లక్ష్మీకాంతమైత్రకూడా ఈ వాదాన్నే సమర్థించాడు.

శ్రీ కె. ఎమ్. మున్షీ మాట్లాడుతూ ఆచరణ దృష్ట్యా సాధ్యాసాధ్యములను పరిశీలించవలసి వుంటుందనీ ఏ పరిస్థితులలో అప్పీలు చేసుకోడానికి హక్కును ప్రసాదించవచ్చునో శాసననిర్మాణం ద్వారా పార్లమెంట్ నిర్ణయించడం సముచితంగా వుంటుందని అన్నాడు.

అలహాబాద్ హైకోర్టు మాజీజడ్జి ఐక్ బక్షీటేక్ చంద్ మాట్లాడుతూ మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ ప్రతిపాదించిన సవరణలకు సభ్యులుచేసిన ప్రసంగాలకు సంబంధంలేదని అన్నాడు.

డాక్టర్ అంబేడ్కర్ జవాబిస్తూ ఈ అంగాన్నే నొక్కి వక్కాణించాడు. ఆయన ఇలాఅన్నాడు.

"రాజ్యాంగ విధానంలోని న్యాయసూత్రాలకు సంబంధించిన క్రిమినల్ కేసులలో సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనే హక్కు 110 వ సూత్రంకింద పౌరులందరికీ కలుగుతుంది మరణశిక్ష విధించబడిన క్రిమినల్ కేసుల విషయంలో కూడా సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనే హక్కు వుండాలని కొందరు లాయరు అభిప్రాయపడుతున్నారు. కాని, వీరివాదంలో బలంలేదు. ఈ విషయాన్ని పార్లమెంట్ నిర్ణయించడమే శ్రేయస్కరం.

"అసలు ఈ హక్కును యివ్వడం కంటె మరణశిక్షను రద్దుచెయ్యడమే ఉత్తమం. (హర్షధ్వనులు) అప్పుడు ఈ వాదోపవాదాలు అంతమైపోతవి మన దేశంలో చాలామంది అహింసా ధర్మాన్ని విశ్వసిస్తారు. అదిమన ప్రాచీన సంప్రదాయం దానిని పూర్తిగా ఆచరించకపోయినా, అందరు ఆ సూత్రానికి కట్టబడి వుంటారు. అందువల పేరే తర్జన భర్జనలు లేకుండా మరణశిక్షను రద్దు చెయ్యడమే మన దేశానికి ఉత్తమం. (హర్షధ్వనులు)

మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ సవరణను పరిషత్తు త్రోసిపుచ్చి అసలు సూత్రాన్ని ఆమోదించింది.

రాష్ట్రాలలోని హైకోర్టులనుంచి (సంస్థానాల నుంచి కాదు) వెళ్ళే అప్పీలును విచారించడానికి సుప్రీం కోర్టుకుగల జూరిస్ డిక్షన్ గురించి వివరించే 111 వ సూత్రంపై పరిషత్తు పరిశీలన ప్రారంభించింది. శ్రీ రాజ్ బహదూర్, డాక్టర్ బక్షీటేక్‌చంద్, డాక్టర్ అంబేడ్కర్, మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్‌లు ఈ సూత్రానికి కొన్ని సవరణలు ప్రతిపాదించారు.

అంతట సమావేశం సోమవారంనాటికి వాయిదా వెయ్యబడింది.

'చంద్రనగర్' భవితవ్యంపై ఫ్రెంచి ప్రభుత్వంలో విభేదాలు

ఇండియాలో ఒక పద్ధతికి అంగీకరిస్తే వియట్నాంలోను అదే తప్పదని వలసరాజ్య శాఖ ఆందోళన

చంద్రనగర్, జూన్ 3—

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలలో ప్లెబిసైట్ జరపడానికి నిర్ణయించబడిన జూన్ 19 వ తేదీని కాక ఆ తేదీని డిసెంబర్ 11 వ తేదీకి మార్చవలసిందని కోరుతూ ఫ్రెంచి నేషనల్ అసెంబ్లి అధ్యక్షుడు చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీకి ఒక సందేశాన్ని పంపించాడు.

ఈ సందేశం మే 26 వ తేదీని ఫ్రెంచి అసెంబ్లీ ఆమోదించిన తీర్మానంలో వున్నది ఇది ముష్యూర్ గొదార్డ్‌ద్వారా నిన్న ఇక్కడికి పంపబడింది. రేపు జరుగనున్న మునిసిపల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ఇది చర్చకు రాగలదని తెలుస్తున్నది.

మునిసిపల్ అసెంబ్లీ అధ్యక్షుడు పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ ఫ్రెంచి అసెంబ్లీ సందేశం వల్ల, జూన్ 19 వ తేదీని ఈ రెఫరెండం జరపడానికి చేసిన నిర్ణయం మార్చ నవసరంలేదని అన్నాడు.

ఈ సందర్భంలో రెఫరెండం తేదీని నిర్ణయించవలసిన యావత్తు అధికారం ఫ్రెంచి అసెంబ్లీదే అనికూడా ఆయన పేర్కొన్నాడు.

"ఇది ఇలా వుండగా చంద్రనగర్ పరిపాలక సంఘంలో విదేశ వ్యవహారాల సభ్యుడు శ్రీ అరుణచంద్రదత్తా, రిఫరెండం సమయంలో ఒక తటస్థ పరిశీలకుణ్ణి పంపడానికి వీలుగా కల్పించబడ్డ సంగతిని గురించి మీ అభిప్రాయాన్ని తెలుపవలసిందని అభ్యర్థిస్తూ ఇండియా ప్రభుత్వం విదేశాంగ శాఖవారికి, ఒక తంతివార్తను పంపించాడు.

నిన్న ఇక్కడచేరిన రెఫరెండం ఉత్తరువులో ఈ అసెంబ్లీ కోరినట్లుగా భారతీయ పరిశీలకుని పంపడానికి అవకాశంలేదు, ఉభయ ప్రభుత్వాలకు ఆమోద యోగ్యమైనవాడే తటస్థ పరిశీలకుడుగా రావడం మా అభిమతం. ప్రస్తుతంలో ఒక తటస్థ పరిశీలకుని పంపడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించిందా అని ఆయన తంతి వార్తలో ఇండియా ప్రభుత్వాన్ని కోరాడు.

అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షుడు డాక్టర్ జె. సి. గ్వెరీరో పేర్కొన్న ప్రధాన పరిశీలకుడు సీనార్ రొడాల్ఫో కాస్టర్, ఆయన డిప్యూటి మిస్టర్ అండర్సన్ నేడు కలకత్తాకు వచ్చారు.

రెఫరెండానికి సంబంధించిన ఉత్తరువులో ఇది ఏ పద్ధతులలో జరుగవలసి వున్నదో సవివరంగా పేర్కొనబడింది.

ఈ సందర్భంలో ఓటర్లందరికి "చంద్రనగర్ ఫ్రెంచి యూనియన్‌లో వుండడం మీకు ఇష్టమేనా? అని ఒకే ఒక ప్రశ్న వెయ్యగలరని తెలుస్తున్నది. ఈ సందర్భంలో, "ఇష్టమే" అని వ్రాయబడి వున్న పత్రం ఒకటి, లేదు అని వ్రాయబడి వున్నది మరొకటి మొత్తం రెండు బాలట్ పత్రాలు ఇవ్వగలరని, "లేదు" అన్నదానికి అర్థం ఇండియాలో విలీనం చేసివెయ్యడానికి తమకు ఇష్టమే అని ఓటర్లు తమ అభిప్రాయం తెలిపినట్టే కాగలదని ఇందులో పేర్కొనబడింది. వీటి వివరాలన్నింటిని పుదుచ్చేరి రిపబ్లిక్ కమిషనర్ నిర్ణయించగలడట.

చంద్రనగర్‌లో ప్రస్తుతం 50 వేలమంది నివసిస్తున్నారు. వీరిలో 13,300 మంది ఓటర్లు వున్నారు. వీరిలో 3000 మంది స్త్రీలు.

ఫ్రెంచి ప్రభుత్వంలో అభిప్రాయ భేదాలు

న్యూఢిల్లీ, జూన్ 4—

ఇండియాలో ఫ్రెంచి స్థావరాల భవితవ్యానికి సంబంధించినంతవరకు ఫ్రెంచి విదేశాంగశాఖ వారికి అభిప్రాయభేదాలు ఏర్పడినట్టుతెలుస్తున్నది.

మొదట్లో ఫ్రెంచి విదేశాంగశాఖ పలుకుబడి ఎక్కువగా వున్నప్పుడు ఫ్రెంచి ప్రభుత్వం ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొనడం కోసం ఎంతో ఆతురతను ప్రదర్శించింది. కాని ఆతరువాత వలసరాజ్యశాఖ వారిది పైచేయి కావడంతో జూన్ నెలలో ఇండియా ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒడంబడికను నిర్మొహమాటంగా అమలుజరప కుండా వలసరాజ్య శాఖ ఎక్కువ అంతరాయాలను కల్పించింది. ఇండియాలో ఫ్రెంచి స్థావరాలపై హక్కువదలుకునే సిద్ధాంతాన్ని అంగీకరించి అమలు జరిపిననాడు వియత్నాంలోను తదితర ప్రాంతంలోను కూడా ఇదే పద్ధతిని అవలంబించవలసి వస్తుందని వీరు వాదిస్తున్నారు.

ఈ సమయంలో ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ షూమన్ ఫ్రెంచి స్థావరాలపై ఇండియా ఆర్థిక దిగ్బంధాన్ని పరిశీలించడం కోసం ఇద్దరు పరిశీలకులను పంపడంలో ఫ్రెంచి ప్రభుత్వం అభిమతం ఏమిటో వివరిస్తూ వీరు భయులా చంద్రనగర్‌లో రెఫరెండం జరిగేపద్ధతిని సైతం పరిశీలించగలరని పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

త్వరలోనే ఈ రెఫరెండం జరుగనున్నందున ఉభయప్రభుత్వాలకు అంగీకార యోగ్యులైనవారిని పరిశీలకులుగా నియమించడానికి,వ్యవధి చాలదని ఈనాడు పారిస్‌లోని ఇండియా ప్రతినిధులకు వివరించినట్టు తెలుస్తున్నది. అయితే కారైక్కాల్, పుదుచ్చేరి, యానాం, మాహేలలో జరిగే రిఫరెండములను పరిశీలించడానికిమాత్రం ఉభయ ప్రభుత్వాలకు ఆమోదయోగ్యులైనవారే నియమింపబడేటట్లు తగు జాగ్రత్త తీసుకోగలనని ఆయన హామీ ఇచ్చాడని తెలుస్తున్నది.

ఈ సమస్యా పరిష్కారంలో పైచేయి వలసరాజ్య కార్యాలయంవారిదే కనుక ఇండియా ప్రభుత్వవర్గాంవారు దీనికి అంత ప్రాధాన్యం ఇవ్వడంలేదు.

ఫ్రెంచి ఇండియాలో ప్లెబిసైట్

కేవలం ఫ్రాన్సు అంతరంగిక సమస్య అని ఫ్రెంచివారి వాదం

లేక్‌సక్సెస్, జూన్ 3—

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలలో ప్లెబిసైట్ జరపడం ఫ్రెంచి ప్రభుత్వాధికారానికి సంబంధించినది మాత్రమే అని ఫ్రెంచి విదేశాంగ శాఖ కార్యాలయోద్యోగి ప్రకటించాడు.

ఫ్రెంచి ఇండియాలో జరుగనున్న ప్లెబిసైట్ సన్నాహాలను పరిశీలించడం కోసం మిత్రరాజ్యసమితి తటస్థ పరిశీలకులను నియమించడం పట్ల ఇండియా ప్రతినిధివర్గం ప్రకటించిన "ఆశ్చర్యానికి" జవాబుచెబుతూ ఆయన ఇంకా ఇలా అన్నాడు:

ఈ పరిశీలకులను పంపమని కోరడంతో, ముందు ముందు ఇది ఏ పరిస్థితులలో జరిగాయని ఎవ్వరు ప్రశ్నించడానికి వీలులేకుండా చెయ్యడమే ఫ్రెంచి ప్రభుత్వం అభిమతం. ఈ ప్లెబిసైట్ అంతా సవ్యంగా జరిగాలని ఫ్రెంచి ప్రభుత్వం కోరుతున్నది.

ఫ్రెంచి ఇండియా ప్రజలకు ఇబ్బందులను కలిగించడానికి చాలవరకు ఫ్రెంచి అధికారులే బాధ్యులని న్యూఢిల్లీలోని ప్రభుత్వ వర్గాలు చేసిన ఆరోపణలపట్ల ఆయన ఎంతో ఆశ్చర్యాన్ని ప్రకటించాడు.

చంద్రనగర్‌కు తటస్థ పరిశీలకుని ప్రయాణం

కలకత్తా, జూన్ 4—

ఫ్రెంచి ఇండియాలో ప్లెబిసైట్ సందర్భంలో పరిశీలకుడుగా వచ్చిన సీనార్ రొడాల్ఫో కేస్టర్, చంద్రనగర్‌లో పరిస్థితులు ప్లెబిసైట్‌కు అనుగుణంగా కలవో లేవో పరిశీలించడానికి తాను స్వయంగా అక్కడకు వెళుతున్నానని ఒక ఇంటర్వ్యూలో అన్నాడు.

చంద్రనగర్‌లో ప్లెబిసైట్ తటస్థ పరిశీలకుని హోదాలో నిష్పక్షపాతంగా ఎవ్వరి ఒత్తిడిలేకుండా జరిగేటట్లు చూడవలసిందని తనకు ఉత్తరువులు ఇవ్వబడ్డాయనికూడా ఆయన అన్నాడు. ఈ ఉత్తరువులను తాను తూ. చా పాటించగలనని, ఎవ్వరికీ అన్యాయం జరుగకుండా చూడగలనని ఆయన ప్రకటించాడు.

ఇండియా ప్రభుత్వంతో సంప్రతించకుండా ఈ పరిశీలకులను నియమించడం జరిగిందన్న వార్తపై వ్యాఖ్యానించడానికి తనకు అధికారం లేదని సీనార్‌కేస్టర్ ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు. ఈ విషయాన్ని ఫ్రెంచి నాయకాని, ఇండియాప్రభుత్వాని చర్చించవలసి వున్నదని కూడా ఆయన అన్నాడు:

"నా ఉద్యోగ నియామకాన్ని గురించి నేనే ఎలాగ వ్యాఖ్యానించగలను?" అని సీనార్ కేస్టర్ ఎదురు ప్రశ్నించారు.

అయినా కొందరు పరిశీలకులను నియమించవలసిందని ఫ్రెంచి ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయస్థానాన్ని అభ్యర్థించలేదు. అలాగే అన్యాయస్థానం అధ్యక్షుడు కూడా.

కాని వాయువ్యాప్తం తన స్వంత హోదాలో ఇండియాలో ఫ్రెంచి స్థావరాలలో రిఫరెండం పరిశీలించడానికి కొందరు పరిశీలకులను నియమించవలసిందని వారుకోరారు" అని ఆయన వివరించారు.

సీనార్ కేస్టర్ నేడు చంద్రనగర్‌కు బయలుదేరి వెళ్లారు.

రెండవ పరిశీలకుడయిన ముష్యూర్ అండర్సన్ నేడు పుదుచ్చేరికి బయలుదేరి వెళ్లారు. అయితే తాను రిఫరెండంను పరిశీలించడానికి వీలుగా చంద్రనగర్‌కు సకాలంలో తిరిగి రాగలనని ఆయన అన్నాడు.

ఏవిధమైన ఒత్తిడి లేకుండా దక్షిణాదినవున్న ఫ్రెంచి స్థావరాలలో నిష్పక్షపాతంగా ప్లెబిసైట్ జరపడానికి వీలవుతుందా అన్న సంగతిని పరిశీలించడానికే తాను చంద్రనగర్‌కు వెళుతున్నానని ముష్యూర్ అండర్సన్ అన్నాడు.

శాపా, సీనార్ కేస్టర్ ఇద్దరూ ఇటు ఫ్రాన్సు, అటు ఇండియా ప్రమేయంలేని తటస్థ పరిశీలకులు అన్నాడు.

ముష్యూర్ అండర్సన్ డేనిష్ పార్లమెంటు మాజీ సభ్యుడు. గ్రీసు, టర్కీల మధ్య జరిగా మార్పిడీ అంతర్జాతీయ సంఘానికి అధ్యక్షుడుగా వున్నవాడు.

పుదుచ్చేరికి శ్రీ పి. ఎ. మీనన్ పయనం

మద్రాసు, జూన్ 4—

"ఇండియా ప్రభుత్వం ఫ్రెంచి-ఇండియాపై ఆర్థిక దిగ్బంధం విధించిందని, దానివల్ల ప్రజలకు తీరని ఇబ్బందులు కలుగుతున్నవని ఫిర్యాదుపై ఫిర్యాదు చేయడమే పనిగా పెట్టుకుంది ఫ్రెంచి ప్రభుత్వం. ఈ ఆరోపణ నిజమో, కాదో తెలుసుకొనడానికి ఇండియాప్రభుత్వ పక్షన నేను పుదుచ్చేరికి వెళ్లుతున్నాను" అని పుదుచ్చేరికి వెళ్లుతూ నిన్న సాయంకాలం ఇక్కడికి వచ్చిన ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ఎ. మీనన్ "ఆంధ్రప్రభ" విలేఖరి ఇంటర్వ్యూలో అన్నారు.

ఇండియా-ఫ్రెంచి ఇండియా ప్రభుత్వాల మధ్య లోగడవున్న సుంకాల ఒడంబడిక రద్దుకావడంతో ఫ్రెంచి ఇండియా సరిహద్దులలోవున్న ఇండియా కస్టమ్సు కార్యాలయాల విధానంలో మార్పులు వచ్చాయి కాని, ఇండియా ప్రభుత్వానికి తెలిసినంతవరకు ఫ్రెంచి ఇండియాకు ఆహారపదార్థాలు మొదలు ఎగుమతి చేయడంలో నిర్బంధాలేమీలేవని ఇక తక్కిన వస్తువుల ఎగుమతి విషయంలో ఇతరవిదేశాలకు వర్తించే నిబంధనలే అక్కడా వర్తిస్తాయని ఆయన అన్నారు."

సుంకాల విధానంలో మార్పెందుకు వచ్చిందన్న సంగతిని తాను పరిశీలించబోనని, ఈ విధానంలో ఇబ్బందివున్నదా, దానిని తొలగించడానికి అవకాశం వున్నదా అనే విషయాలను మాత్రమే తను పరిశీలిస్తానని ఆయనఅన్నాడు. ఇండియా ప్రభుత్వం చేసిన సూచనకు ఫ్రెంచి ప్రభుత్వం ఇంకా జవాబు పంపలేదనిఆయన అన్నాడు.

శ్రీ మీనన్ నేటిపయనం కారులో పుదుచ్చేరికి వెళ్ళి అక్కడి ఇండియా ప్రతినిధి మిస్టర్ రషీదాలీ యింట బసచేస్తారు. ఫ్రెంచి కమిషనర్ మిస్టర్ బారాన్‌నుకూడా ఆయన కలుసుకుంటారు.

శాంతియుత సమ్మేళనమే ఇండియా విధానం

న్యూఢిల్లీ, జూన్ 3—

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలు, తదితర విదేశ స్థావరాలకు సంబంధించినంతవరకు, వాటిన్నింటిని పరస్పర సహకారంతో, శాంతియుతమైన పద్ధతులలో ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసుకోవడంతోబాటు ఏకకాలంలో ఆయా ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలను కూడా కలగా వుండడం ఇండియా ప్రభుత్వ విధానమని తెలుస్తున్నది. కాని ఈ ప్రాంతాలలో చిరకాలంగా నరిపాలన, సంస్కృతి, విద్యా, న్యాయ విధానాలు ఇండియాలో అమలు వున్నవాటికంటె విభిన్నం, సంపొందినవి కనుక ఈ ప్రాంతాలలోని స్వపరిపాలన హక్కులకు భంగంరాకుండా పరిస్థితుల మార్పులు వచ్చిన క్రమంగా అమలుజరిగే చూడడమే ఇండియా అభిమతమని తెలుస్తున్నది.

"ఇండియా ఆహారపరిస్థితి విషమంగా వుంది"

ఆర్థిక సహాయం కావాలని ఆచార్య రంగా విజ్ఞప్తి

అంతర్జాతీయ ఉత్పత్తిదారుల సభ వివరాలు

గ్వెల్ఫ్ (అంటారియో), జూన్ 1—

నేడిక్కడ అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదారుల సభ జరిగింది. 30 దేశాలనుంచి ప్రతినిధులు వచ్చారు. ఈయేడు పంటలు బాగుండలేదని సభలో విశదీకరింపబడింది.

గడచిన నాలుగేండ్లనుంచి జర్మనీలో వ్యవసాయదారుల ఉత్పత్తి పడిపోతూవచ్చిందని. జర్మనీతో తమ వర్తకం దెబ్బతిన్నదని డెన్మార్క్ ప్రతినిధులు చెప్పారు. వార్వేలో వ్యవసాయపు పనులకు తగినంతమంది మనుషులు దొరకడంలేదని. ఫిన్లెండులో నూటికి 10 వంతుల సాగు భూమి నష్టమయిందని, పైరులు విపరీతంగా దెబ్బతిన్నందున ఇండియాలో ఆహారపరిస్థితి క్లిష్టంగా పరిణమించిందని ఆయా దేశాల ప్రతినిధులు చెప్పారు.

ప్రపంచ వ్యవసాయ సమస్యల పరిష్కారానికి తగు అవకాశాలు వున్నవని ప్రతి దేశపు ప్రతినిధి తన ఆశను తెలియజేశారు.

నేటి సభలో ఆచార్య యన్. జి. రంగా ఇండియా తరపున యిలా చెప్పారు:

"ప్రపంచ బ్యాంకి, అమెరికా మున్నగు భాగ్యవంతమైన దేశాలు యిప్పుడు ఇండియాను ఆదుకొని ఆర్థికంగాను, సాంకేతికంగాను తోడ్పడాలి. ఇండియాలోని 40 కోట్ల ప్రజలు కరువు, పేదరికాలనుంచి రక్షింపబడాలంటే, ఇరిగేషన్ ప్రాజెక్టులు, వరదకట్టలు,నిర్మించడానికి 15,000 లక్షల డాలర్ల సహాయం కావాలి. ఈ సొమ్ముతోపాటు, ఇతర యంత్రాలు, మరికొన్ని సరుకులు కూడా కావాలి.

"ఇంత సహాయం కావలసి వున్నా ఇండియా రెండేళ్ళలో ఆహారం విషయంలో స్వయం సమృద్ధం కావాలని ప్రయత్నిస్తున్నది. దాన్కోసం కట్టుబాట్లు చేసే ధరలు పెట్టిన, వీటి వసతులు ఎక్కువచేస్తే యిది సాధ్యమవుతుంది. ఆహారధాన్యాల కంట్రోలుపై రైతులకు కూడా ప్రజాస్వామిక పద్ధతులపై ఆరోగ్యం చేసుకోగల అవకాశం వుండాలి."

జనాభా ఎక్కువ పెరిగి, ఆహారం చాలక, దుర్భిక్షం బాధపడుతున్నదని, అయినా వ్యవసాయాన్ని అభివృద్ధిచేసే ప్రణాళికలకు తోడ్పడటానికి తాము సిద్ధంగా వున్నామని జపాన్ ప్రతినిధి మిస్టర్ కెయొకి జవాబు చెప్పారు.

ఆంధ్ర ప్రభ వివిధ వ్యాసానుబంధం

వయాంగ్ - మన తోలుబొమ్మలాటకు ఇండొనీసియా పెట్టుకున్న పేరు

రామాయణ, మహాభారత గాథలే అక్కడి నాటక, నృత్య ప్రదర్శనాలకు నేటికీ కథావస్తువులు

"ఇండొనీసియాలోని నాటక కళారీతులలో వయాంగ్ (తోలుబొమ్మలాట) అతి ముఖ్యమైనది భారతదేశంతో పురాణసంబంధంకల ఈదేశంలో రామాయణ మహాభారతాలలోని కథా వృత్తాలే ఈ బొమ్మలాటల రూపంలో ప్రదర్శింపబడుతూ వుండేవి. నూటికి 90 వంతుల మంది నిరక్షరాస్యులైన ప్రజలకు వీటి ద్వారానే ధర్మబోధ జరిగేది.

ప్రాచీనమైన ఈ కళనే అధునాతన పద్ధతులకు అనుగుణంగా వికసింపజేసికొని, వర్తమానకాలంలోని వాస్తవిక సంఘటనలనే ఇతి వృత్తాలుగా వరిస్తూ, స్వతంత్రతా సిద్ధికై విప్లవాభిముఖంగా సాగిపోతున్న ప్రజానీకంలో నవోత్సాహాన్ని పూరిస్తున్నారు—ఇండొనీసియా రిపబ్లిక్ సమాచారశాఖవారు.

జావానీస్ నృత్య నాటక దృశ్యం


గజేంద్రునితో వాయుదేవుని సంగ్రామం

ఇండొనీసియా ప్రజల నాటక కళావిధానంలో అతిముఖ్యమైనది "వయాంగ్" (తోలుబొమ్మలాట). తోలుబొమ్మలను ఆడిస్తూ కథచెప్పే వారిని "దలాంగ్" అంటారు.

ఈ దలాంగ్ కథలోని తోలుబొమ్మలకు మారుగా సంభాషణ జరుపుతాడు కథలోని ప్రధాన వ్యక్తులనుగురించి వివరిస్తూ పాటలు పాడుతాడు. "గమేలన్" (జంత్రవాద్య సమ్మేళనాన్ని) నిర్వహిస్తాడు. దలాంగ్ నాటక రంగాధ్యక్షుడుగాను, నాటక నిర్వాహకుడుగాను, గాయకుడుగాను, సూత్రధారుడుగాను, ప్రశంసకుడుగాను, వైతాళికుడుగాను వ్యవహరిస్తాడు.

రచన
పోలా రోక్

ఎదుట తెరవెనుక ఒక నూనెదీపం ప్రకాశిస్తూ వుంటుంది. తెరపైన తోలుబొమ్మల ఛాయ కదలికంగా నడుస్తూ వుంటుంది. తెరవెనుక ప్రేక్షకులు గుమిగూడి వుంటారు. తోలుబొమ్మలు ప్రదర్శించే నాటకాలలో మహాభారత, రామాయణ గాధలు, అరేబియా, పర్షియా కథలు, చారిత్రకాంశాలు కూడా వుంటవి.

మొదట పేర్కొన్న విభాగాన్ని అనుసరించి నాల్గు తరహాల వయాంగ్‌లు వున్నవి:— (1) వయాంగ్ పూర్వ (2) వయాంగ్ క్లోయిటిక్ జీర్, (3) వయాంగ్ బెబోర్ (4) వయాంగ్ గోలెక్. వీటిలో మొదటిది చాలా వ్యాప్తిలో వుండేది.

వయాంగ్ పూర్వ 10వ శతాబ్దం కంటే ముందు నుంచి కూడా ఇవి వ్యాప్తిలో వున్నాయి కానీ జావా ... పొందుతున్నది. వయాంగ్ పాయెర్వా రకానికి సంబంధించిన బొమ్మలను ... లోంటార్ తాటాకులపై చిత్రించేవారు. ... వాటిని పెద్దపట్టలపైన చిత్రించేవారు. ఈ పట్టలు పూర్వం కాగితాలుగా ఉపయోగించబడేవి. ఒక శతాబ్దం తర్వాత—1283 లో కథా భాగాలు పట్టలతో చేసిన పాత కాగితాలపై గీసేవారు. ఈ పద్ధతిని వయాంగ్ బేబర్ అంటారు. (బేబర్ అంటే వ్యాపింపజేయడం)

మానవుని చిత్రపటాలను తయారుచేసే పద్ధతిని నిషేధించే ఇస్లాం ఇండొనీసియాలో వ్యాప్తి చెందడంతో వయాంగ్ శైలిలో గొప్ప మార్పు కలిగింది. మునుపున్న బొమ్మలకు, వాస్తవమైన చిత్రాలకు రూపకల్పన ఏమాత్రం దేరింది ఈ చిత్రాలు ఒక ప్రత్యేకవ్యక్తి చిత్రాలుగాక, మానవ మాత్రుల చిత్రాలుగా లిఖించబడడం కొనసాగింది డెమక్ సుల్తాన్ సం॥ అక్బర్ రాజ్య పరివారం ... వయాంగ్ పాయెర్వా బొమ్మలు గీసే దె... తోలుతోచేసి ఒకవైపు రంగులువేసి ఛిద్ర పరచడం ప్రారంభమైంది. 1480లో మరొక మార్పు జరిగి వయాంగ్ ... పొందింది. ప్రస్తుతం అది శాస్త్రోక్తమైనదిగా పరిగణించబడుతున్నది.

వయాంగ్‌లో మరి రెండు భేదాలుకూడా కలవు. ఈ పద్ధతి బొమ్మలను కర్రతో చేస్తారు. వాటిని మునుపటి వాటివలె సన్నకర్ర వలతితో చేస్తారు. మనుష్య ప్రమాణంతో నిండు బొమ్మలలాగా వన్ను చేస్తారు. ఈ నిండు బొమ్మల ఆటలో తెర అవసరంలేదు ఈ కర్రబొమ్మలకు పాత్ర చిత్రాన్ని ... వస్త్రధారణం చేయిస్తారు.

ఇవి యూరప్‌లో తరచుగా వున్న బొమ్మల ప్రదర్శనాన్ని పోలివుంటుంది. దీనిని వయాంగ్ గోలెక్ అని వ్యవహరించిరి. ... క్రీడకాదు దీనిని తెర, దీపంలేకుండానే పగలే ప్రదర్శిస్తారు. (వయాంగ్ అంటే నీడ) వయాంగ్ యొక్క కాలలో నూతన విధానం "వయాంగ్‌వాంగ్". మనుష్యుల వయాంగ్ అన్న మాట. దీనిలో బొమ్మలకు మారు మనుష్యులే అభినయిస్తారు. వయాంగ్ ఇండొనీసియా జానపద కళకు కొత్తదనమూ అయింది. వయాంగ్ శబ్దం కూడా దాని అర్థాన్ని (ఛాయ అనే అర్థాన్ని) విశదపరిచే నాడి రూపకం అనే అర్థంలో రూఢమైంది. ఉదాహరణకు వయాంగ్ వాంగ్‌లో దీపము, ఛాయ వుండవు. ప్రేక్షకులు రంగస్థలం ఎదుట నాటక ప్రదర్శనశాలలో కూర్చునేటట్లు కూర్చుంటారు.

ఏతావతా, ఇండొనీసియా యొక్క కళ తోలుబొమ్మలాటనుంచి ప్రారంభమై నేను శాస్త్రోక్తమైన ప్రదర్శనదశకు అభివృద్ధిపొందింది.

తోలుబొమ్మలాటలలో పాట, సంగీతము సమ్మిళితమై వుంటాయి కథా కాల వర్ణనల మధ్య వేదాంతాత్మయుతమైన సంభాషణలు, యుద్ధ దృశ్యాలు, హాస్యపూరిత చర్యలు. ఇవన్నీ పాటలలో సంగీతంతో ప్రదర్శింపబడుతవి. కొన్ని వ్యక్తిపూజవాటిలో — దృశ్యాలలో, సన్నివేశాలలో సంభాషణలలో—ఇండియా, ఇండొనీసియాల సమైక్యం ప్రస్ఫుటమౌతున్నది.

తోలుబొమ్మలాటలకు నిజానికి ఇండొనీసియాయే జన్మస్థలం కావచ్చు. ఇండియా చైనా ఇండో—చైనా దేశాలలో కూడా తోలుబొమ్మలాటలు ప్రచారంలో వున్నవి. కాని, వాటికి ఇండొనీసియా ప్రదర్శనలకు పోలిక చాలా తక్కువ దీని పరిభాష మాత్రమేకాక, జంత్రవాద్య సమ్మేళనం, వర్ణనాత్మక గీతాలు మున్నగునవన్ని ఇండొనీసియా సంప్రదాయాన్ని చాటు ఒంటరిమే దీనికినిదర్శనం.

ఆత్మవాదము, పితృపూజా ఈ వయాంగ్‌కు మూలమైవుంటవి. తోలుబొమ్మల నీడలు, దేశం శతాబ్దాలనుంచి వయాంగ్ అతి పవిత్రంగా ఆనాదరణ పొందుతున్నందుకు కారణాలు.

ప్రజలను విద్యావంతులను చేయడానికి, వారికి వివిధ విషయాలను సవ్యంగా తెలుపడానికి బహిష్ కాంగ్రెస్ పెమునా రిపబ్లిక్ ఇండొనీసియావారు (ఇండొనీసియా రిపబ్లిక్ యువజన కాంగ్రెస్‌వారు) జావానీస్ వయాంగ్‌ను ఆర్థిక పద్ధతికి, ఇతివృత్తానికి, అనుగుణంగా సంస్కరించుకున్నారు.

అధునాతనమైన 'వయాంగ్' ఆటను "వయాం సులు" అంటారు ఇండొనీసియా రిపబ్లిక్ ప్రచారశాఖవారు ఈ నాటక విధానాన్ని చాలా అభివృద్ధి పరచారు జావాలో సంప్రదాయసిద్ధమై వెలిసిన తోలుబొమ్మలాటలకంటె ఇది భిన్నమైంది.

వర్తమానకాలపు సంఘటనలకు సంబంధించిన ఇతివృత్తాలే 'వయాంగ్ సులు'లో చిత్రించబడుతవి. అందువల్ల, ఈ ఆటలలో ప్రదర్శితములయ్యే బొమ్మలన్నీ ఈ కాలపు వ్యక్తులవే. ప్రభుత్వోద్యోగులు, నాయకులు, కార్మికులు, రైతులు ఇండొనీసియన్ జాతీయ సైనికులు మున్నగువారి బొమ్మలు ఈ ఆటలో ప్రదర్శింపబడుతూ వుంటవి ఇవి, కధను మరింత వాస్తవికం చేసే నిమిత్తం విమానాలు, శతఘ్నులు విమాన విధ్వంసక యంత్రాలు, బాంబులు మున్నగునవి కూడా ప్రదర్శింపబడుతూ వుంటవి

"ఈ బొమ్మలన్నీ తోలుతో చెయ్యబడినవే. ఈ బొమ్మల ఎత్తరగులు 10 నుంచి 16 అంగుళాలవరకు వుంటుంది. తెర కొంచెందూరంగా వున్నప్పటికీ, బొమ్మలను చూడడానికి వీలవుతుంది కనుక, ఈ పరిమాణం తగినదేనని భావింపబడింది తక్కిన వస్తువుల పరిమాణం మాత్రం ఈ బొమ్మల పరిమాణానికి నిష్పాత్తికంగా వుండదు రంగస్థలంపై ఎక్కువ చోటును ఆక్రమించుకోకుండా వుండడానికి వాటిని చాలా తక్కువ పరిమాణంలో నిర్మిస్తారు

ఈ తోలుబొమ్మలాటలను చూసే ప్రేక్షకులకు ఊహాశక్తి వుండడం అత్యవసరం మాటవరసకు ఒక బొమ్మ ప్రయాణం చేస్తున్నట్లు చూపించాలనుకోండి ఒక మోటారు కారును దానిచెంతకు తీసుకొనివస్తారు వెంటనే ఆ బొమ్మ అంతర్ధానమై పోతుంది కాని అది కారులో కూర్చున్నట్లుగానే కారు కదిలిపోతుంది ఇదంతా ప్రేక్షకులు ఊహించుకోవలసి వుంటుందన్న మాట

మామూలుగా తోలుబొమ్మలాటలలో వినబడే సంగీతమే ఇప్పుడు కూడా ... వినబడుతుంది. కాని ఇది చాలా ప్రజారంజకమైన సంగీతమని చెప్పక తప్పదు. దీనినే "గమేలన్" సంగీతమంటారు. "వయాంగ్ బొమ్మలు" చేసేటప్పుడు ఈ సంగీతమూరలిని, శ్రావ్యమైన ఆర్కెస్ట్రాగా వినబడుతుంది.

"వయాంగ్ సులు" అధునాతనమైన ఆటకనుక, కొత్తరకం "సౌండ్ ఎఫెక్ట్స్" కూడా ప్రవేశ పెట్టబడినవి విమానంమోత, శతఘ్నుల మోత, మున్నగువాటిని వినిపించడానికి రకరకముల ధ్వనులను చేస్తారు.

ఆటలో ఎన్ని బొమ్మలుండాలనే విషయం ఇతివృత్తంపై ఆధారపడి వుంటుంది సాధారణంగా 10 నుంచి 70 బొమ్మలవరకు వుంటవి కథావృత్తాంతకనుక జటిలమైనట్లయితే, ఎక్కువ బొమ్మలు కావలసివుంటవి కొన్ని కొన్ని విచిత్ర దృశ్యాలను ప్రదర్శించవలసి వచ్చినప్పుడు కూడా వీటిసంఖ్య పెరుగుతూ వుంటుంది.

మామూలు తోలుబొమ్మలాటలలో వలెనే "వయాంగ్‌సులు"లో కూడా, తెల్లటి తెర ఒకటి వుంటుంది. దానివెనుక, నూనెదీపమొకటి వుంటుంది. ఆయా బొమ్మలపై—అవి తెరకు ఎంత దూరంలోవున్నవో, ఆ దూరాన్నిబట్టి-అనేక విధాలుగా వెలుగులు, నీడలు పడుతూవుంటవి.

బొమ్మల తరఫున మాట్లాడుతూ, కథాక్రమాన్ని నడిపించే కథకుని "దలాంగ్" అంటారు కథావృత్తాన్ని తెలియజేస్తూ, కథలోని నాయకులను గురించి పాటలుపాడుతూ, "గమేలన్" ఆర్కెస్ట్రాను నిర్వహిస్తూ, ఇతడు ప్రేక్షకులను రంజింపజేస్తాడు

'వయాంగ్ సులు'లో చిత్రించబడే కథలన్నీ వర్తమానకాలపు సంఘటనలకు సంబంధించినవే అందువల్ల ఇక్కడి పరిస్థితులకు అవి ఎంతయు తగివున్నవి. శాంతి సమయంలోనేమి, యుద్ధసమయంలోనేమి జనసామాన్యంలో ప్రచారం చెయ్యడానికి, వారికి విజ్ఞానం కలిగించడానికి "వయాంగ్ సులు" అద్భుత సాధకంగా వుపకరించగలదని కింది వుదాహరణలనుబట్టి గ్రహించవచ్చు.

నూతనంగా ఆవిర్భవించిన రిపబ్లిక్‌లో, ప్రజలలో తొణికిసలాడుతున్న విప్లవ చైతన్యమే ప్రధాన సూత్రంగాకలది, మొదటి ఇతివృత్తం. జాపనీస్ సైన్యం ఇండొనీసియా ప్రజలకు లొంగిపోయిన రోజులనాటి సంఘటనలు పూర్వగాథగా ఈ కథానడక సాగింది ఇండొనీసియా యువజనులలో, ఉప్పొంగి ప్రవహిస్తున్న విప్లవ చైతన్యవాహినియే అట్టి మహాద్భుత కార్యాన్ని సాధించగలిగిందన్న అంశాన్ని అనేక సంఘటనలద్వారా ప్రేక్షకులకు హృద్గతం చెయ్యబడింది ఈ కథలో నాయకులు, యువజనులు—నాయుధులైన జాపనీస్ సైనికులుకూడా వస్తారు

భారతదేశానికి బియ్యాన్ని సప్లయి చేసే సమస్యకు సంబంధించింది. రెండవ ఇతివృత్తం. ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రజల మానవ కారుణ్యం ఈ కథలో ప్రదర్శితమౌతుంది. పంట మాగాణలలో రైతులు చేసే పని పాటలు. దాగా పంట పండించడానికి వారు చేసే కృషి విపులంగా చిత్రించబడుతుంది నాయక ప్రముఖులు ఎప్పటికప్పుడు గ్రామసీమలలో పర్యటనం చేస్తూ, ఇండియాకు సహాయం చెయ్యడం ఎంత అవసరమో ప్రజలకు తెలియజెప్పే దృశ్యాన్ని తిలకించినపుడు, ఇండొనీసియన్ రిపబ్లిక్ ఇండియాకు చేసినవాగ్దానం ప్రేక్షకుల హృదయాలకు హత్తుకోక తప్పదు. దివ్యత్వం, మానవత్వం-జాతీయత, ప్రజాస్వామ్యం సాంఘికన్యాయం ఈ పంచసూత్రాలు ప్రేక్షకులకు సులభగ్రాహ్యము లగునట్లుగా ప్రదర్శనం జరుగుతుంది.

ముఖ్యమైన విషయాలనుగురించి ప్రజలకు విజ్ఞానం కలిగించే ప్రయత్నం, ప్రజలలో జాతీయతను పెంపొందించే ప్రయత్నం రెండు సందర్భాలలో మాత్రమే జరుగుతవి. అయితే, ప్రజాస్వామిక విధానాల ప్రకారం ప్రజల ప్రవర్తన ఎలా వుండాలో, బోధించే సందర్భాలలో కూడా వున్నవి.

"వయాంగ్ వాంగ్" అనేదానిని కూడా మెరుగులు దిద్దిన తోలుబొమ్మలాట అనే చెప్పవచ్చు. ఇక మామూలుగా ప్రదర్శించబడుతుండే వయాంగ్ కొలిట్, 'ను నాటకమని (యూరోపియన్ దృష్టిలో) వ్యవహరించవచ్చు. అయితే దేనికి, ఇండొనీసియన్ నాటక ప్రదర్శనానికే ప్రాథమికమైన భేదమొకటివున్నది, యూరోపియన్ నాటకాలు నటన ప్రధానమైనవి. ఇండొనీసియన్ నాటకాలు నృత్యప్రధానములైనవి. సాహిత్యప్రపంచంలో ఈ నాటకరీతి మరేచోటను కానరాదు. అయితే 'వయాంగ్' యొక్క ఈ నాటకాలలో కూడా ఇతివృత్తాలు రామాయణ మహాభారతాలలోనివే జావా సుమిత్రాలలోని వివిధ ప్రాంతాలను పాలించిన రాజవంశీకులకు సంబంధించిన గాథలు కూడా ప్రదర్శించబడేవి.

సంప్రదాయ సిద్ధములైన నాటకాలలో కల్పిత కథలు మాత్రం వుండవు. అందువల్ల, కథావృత్తము, పాత్రలుకూడా సంప్రదాయ బద్ధము

(మిగతా 10 వ పేజీలో)


కాలనేమ (కాలనేతు) దానవుడు — దేవీ సుప్రభ

ప్రాచీనమైన వయాంగ్ ప్రదర్శనాలకు రాత్రంతా పడుతుంది.

అలాటి సందర్భాలలో ప్రేక్షకులు— స్త్రీలు, పురుషులు; వృద్ధులు, బాలురు—ఈ ప్రదర్శనాన్ని చూసి ఆనందించడానికి ... తమ అభిమాన వ్యక్తులైన వీరాధివీరులు ... దానవులను రాక్షసులను జయించి దేవతలు ... బహుమానాలు పొందుతుండడం చూసి ఆనందపరవశులౌతారు.

వయాంగ్ (తోలుబొమ్మలాట) జన్మభూమి భారతదేశమని ప్రతీతి భారతదేశం తమ మాతృభూమిగాను, ప్రసిద్ధ భారతీయ ఇతిహాసాలైన రామాయణ భారతాలలోని వీరులు, పరిణాయలు, మహాపురుషులు తమ పూర్వులని ప్రాచీన ఇండొనీసియా ప్రజలు భావించేవారు ఇండియా, ఇండొనీసియాల మధ్య రాకపోకలు, సాంస్కృతిక సంబంధబాంధవ్యాలూ శతాబ్దాలనాడే తెగిపోయినందున అవిచ్ఛిన్నమైన ఇండియా సంస్కృతి-ఆధ్యాత్మవాదం, దేవాలయ వాస్తువు నాట్యం, సాహిత్యం మున్నగువి — ఇండొనీసియా సంస్కృతితో ఐక్యమైపోయింది.

వయాంగ్ ఇతివృత్తం మహాభారతం, రామాయణాల గాథలనే ప్రాతిపదికగా చేసుకున్నప్పటికీ, ... ఇండొనీసియా పాత్రలను, ఇండొనీసియా విధానాన్ని ...

వయాంగ్ ఇది ... కారణం, నడుమ ... ఇండొనీసియాలోనే ... ఇండొనీసియా ప్రజల మనస్తత్వానికి ... ఇండొనీసియా ప్రజల ... సంస్కృతిని ...

పట, రాజుపట్ల తమ భక్తి ప్రపత్తులు ప్రదర్శించి ... వీరులు, వారి ఎంతో శ్రద్ధాభక్తులతో ఆ హావాలను తిలకిస్తారు. వయాంగ్ "జరిగిన చరిత్రే"—కాని కేవలం చరిత్రకాదు పాత్రల ... ఆధ్యాత్మిక బుద్ధికి ... తోచిన రాక్షసుల చరిత్ర మితమూ మనోజ్ఞంగా మిళితమైన కళే వయాంగ్, ఇప్పటి ఇండొనీసియా ప్రజల మతంతో సంబంధంలేని ప్రాచీన సంస్కృతితో పెనవేసిన కళే వయాంగ్. గత చరిత్ర పట్ల ప్రజలకు గల సద్భావులు, ప్రాచీన వీరులను పూజించే ఘన సత్వం, ప్రాచీన సంప్రదాయాల పట్ల గౌరవ ప్రతిపత్తులు, గత 10

నాట్యం చేసేటప్పుడు హార్మోనియుండి. కేవలం వాద్య సంగీత సహాయంతో భంగిమలు అభినయించే రెటియారీ నాట్యం కోపముగాలు మెరయా


బార్య వంటకు కూడ శక్తిలేనట్లు మిక్కిలి అలసినదై యుండెను

ఆమెకు క్రూషెన్ మళ్లీ ఆరోగ్యమును శక్తియును కలుగజేయును

నీరశ అలసటచెంది శ్రద్ధలేనిదై యుండెను. తమ రాత్రి భోజనము తయారుచేయుటకు కూడ ఆశక్తురాలాయెను తన భర్త ఆఫీసునుండి యింటికి మరలివచ్చినప్పుడు ఆమె సోమరితనమునకు తిట్టెను ఆనాడే స్నేహితురాలొకతెకు తన కష్టములను తెలియపరచి ప్రతి ఉదయము క్రూషెన్ వాడిచూడుమని సలహా యివ్వబడెను ఆరంభించిన మూడు వారాలలో నీరశ మార్పుచెందెను. మునుపటి మౌనము, వ్యసనములు, ... దినముగా మారిన ఇట్టి గుణములన్నిటిని సులభముగా చేయగలుగు దినమంతు నాయంకాలపు భోజన సమయము ...

... ఉల్లాసముగా ... చురుకుగా పనిచేయు క్రూషెన్. లోపలి శుద్ధి తను చేయుటయేగాక, రక్తప్రవాహముపై టానిక్ రీతిన ఫలించి దేహములంతటను బలవర్ధనమునుచేయును. క్రూషెన్ దేహమునందు, ప్రేగులను పోగొట్టి జీర్ణమును రుచించునట్లు చేయు ఆరోగ్య సౌఖ్యములను యిచ్చునని లక్షలకొలది జనులు తెలియును.

ఈనాడే క్రూషెన్ తెచ్చుకొండి మందుల వ్యాపారు లందరివద్దయు ... అమ్మబడు ... వెల రు. 1-10-0.

మీరు కూడ ఆ క్రూషెన్ సేవనానుభవము పొందుడు

Ad No. KSID-5.

రవి టాయిలెట్టువారు

రవి గ్లిసరిన్ సోపు

అందమును, స్వచ్ఛమును రవి గ్లిసరిన్ సబ్బు అన్ని కాలములలోను వాడదగినది



బ్రహ్మోల్ (బ్రహ్మలతా హెయిర్ ఆయిల్)

చక్కని సువాసన గలది శిరోజములను పెంపొందించి మెదడును చల్లగా నుంచును అనేక వనమూలికలు మొదలైనవాటితో తయారుచేయబడినవి. వ్యాపార వివరాలకై వ్రాయవచ్చును.

డిస్ట్రిబ్యూటర్లు:— THE NEW STAR & CO., (No. 6, Bus Terminus), Tondiarpet MADRAS-21.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:—విజయవాడ

బ్రాంచిలు.—గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.

సేవింగ్స్ డిపాజిట్లు

మా బ్రాంచీలు అన్నిటియందు సేవింగ్స్ డిపాజిట్లు ఎందుమాపాయలపైన అంగీకరించబడును

సం॥ నూటికి రు 4-0-0 చొప్పున వడ్డీ యివ్వబడును

సదరు డిపాజిట్లు 31-10-1949 తారీఖు దాటునంతా యుండవలెను.

రు 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేటులు యివ్వబడును.

యం. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టరు.

సాహిత్యగోష్ఠి

లిపి పుట్టుక, దాని పరిణామం

భావవ్యక్తీకరణకై ఆదిమానవుడు సాగించిన అనవరతకృషి వివరణ

మిస్టర్
జి. బి. మీర్జా
ఎం. ఏ., ఎల్. ఎల్. బి.

నిరంతరం కదకద మారుతూవున్న సృష్టిలో కొన్ని సంజ్ఞల విశ్లేషించుకోగల మానవుని నైపుణ్యంపై విజ్ఞానము ఆధారపడి వుంటుంది. ఉష్ణము, శీతలము డిగ్రీలలో విభజింపబడినవి. చేతి కందనికాలముకూడా ఘడియ, విఘడియలలో అతి చాకచక్యముతో విభజించబడింది. మస్తకములో బాహ్యప్రకృతి ప్రభావమునకు జనుగు ఆలోచనా క్రమము మొదట మాటలోను, తరువాత వ్రాతలోను పుట్టుకపడింది.

"వ్రాత" పుట్టుపూర్వోత్తరాల గురించి తెలుసుకొనుట మీకు అత్యంత హృదయంగమమైనది. వ్రాత ప్రస్తుతరూపము దాల్చుటకు అనేకవేల సంవత్సరాలు పట్టింది. కాని, ఈ పరిణామములో తొల్సినవారు తిరిగిగల ఉచ్చ శ్రేణికి చెందిన శుద్ధపురుషులు కారు. అప్పుడు విద్యాధికులు పేరుపొందిన వారు కారు. కాని, వారు సామాన్య శ్రామిక వర్గాలకు చెంది సంఘ అవసరాలను తీర్చుటయందు నిమగ్నులైన సామాన్యులు.

అక్షరములు లేక పూర్వము కూడా వ్రాత వుండేది. కాని, అది కొందరికే మాత్రమే అందుబాటులో వుండేది. వ్రాత చేతనైనవారు దానిని గోప్యపరచి, ప్రజల మూఢవిశ్వాసాలను పురిక్కొలుపుకొని వారిని దోచుకొనుచుండిరి. ఇది అన్ని దేశములయందు జరిగినదే కాని. ఈజిప్టుయందు అక్కడి పూజారులు నైలునదిలోని వీరుపొంగు, ఋతువుల మార్పు మొదలైన విషయాలను గురించిన జ్ఞానము వారికి అక్కడి మందిరములలో ఉంచబడిన రహస్య పుస్తకముల ద్వారా కలిగింది. వారి కీర్తి, గౌరవము, ఈ జ్ఞానముపై ఆధారపడి వుండుటవల్ల దానిని వారు అతిజాగరూకతతో కాపాడుచుండిరని మనకు ప్రాచీన ఈజిప్టుచరిత్ర గ్రంథములవల్ల తెలుస్తున్నది. కొద్దిమంది విజ్ఞాన సంపన్నులుగా, అనేకులు విజ్ఞాన శూన్యులుగా వున్న దేశమున, చదువుకొన్న అల్పసంఖ్యాకులు నిరంకుశ పరిపాలక వర్గానికి అండయై ఎంతో అధికసంఖ్యాకుల దోపిడికి తోడ్పడుతారనే విషయము చరిత్ర చాటుచున్నది. ఇదేవిధంగా ఈజిప్టులో టాలెమీ (క్రీస్తుకు పూర్వం కొన్నిశతాబ్దములు పాలించిన చక్రవర్తులు) కాలములో జరిగింది.

కాని, ఏవిధంగా ఓటుహక్కు రాజ్యపరిపాలనలో ప్రజాయుగాన్ని ప్రారంభించినదో అదేవిధంగా అక్షరములు కనుగొనిన తరువాత విద్యావిషయములలో ప్రజాయుగం ప్రారంభమైనది.

గుహా చిత్రాలు:

వ్రాత పుట్టుకపూర్వము అనేకవేల సంవత్సరముల మాటలు మాటలలోనే ఉండేవి. ఇంతకు పూర్వమే పురాతన శిలాయుగములో గుహాలలో చిత్రాలు లిఖించబడియుండెను. కాని, కొన్ని జంతువులపై అప్పటి మానవునికి గల అత్యంత వ్యామోహస్వరూపమే ఆ చిత్రాలు. ఇవి సృష్టిలోని వస్తువుల ఆకృతులతో సంబంధము కలిగి వున్నా వీటికి అక్షరములతో సంబంధము లేకపోయెను. ఈ విధంగా చిత్రపదములు వచ్చాయి. కన్ను అనుభవము కన్నును గురించిన చిత్రము సూచించేది. భావచిహ్నపదము ' కన్నుచిత్రము దృష్టి సూచించేది. అక్షరము ప్రక్క బొట్టు బిందువు చేర్చినచో అదిమంతాన్ని సూచించేది.

వ్రాత ఆవశ్యకత

తీవ్ర ఆలోచనాక్రమము, ఆత్మ పరిజ్ఞాన సహజ పరిణామమే ఈ సంజ్ఞాక్షరములకు దారి తీసింది. అదియునుగాక, సాంఘికాభివృద్ధి వలన కృతి సంఘటనలను వ్రాసి పెట్టవలసిన, అవసరం తమ ఆస్తులైన మచ్చిక జంతువుల లెక్కించుట మొదలైనవాటి అవసరముకూడా యిటువంటి వ్రాతకు దోహదమిచ్చినది. ఈ అవసరము ప్రపంచమందంతటా వుండుటవల్ల, ప్రాచీన మానవజాతుల కేంద్రాలన్నిటిలోను, ఒకదాని ప్రభావము ఇంకొకదానిపై లేకుండానే ఈ వ్రాత పుట్టినది. మధ్య అమెరికా, ఈ క్రీట్ ద్వీపం, ఈజిప్టు మున్నగు ప్రాచీన విజ్ఞాన కేంద్రాలలో ఈ లిపి మొదలైనది. ఈ వ్రాత మొదటలో ఏర్పడిన దానికి బాహ్యచిహ్నములుమాత్రము యుండుట వల్ల భాషతో సంబంధము వుండెడు. కాని, విజ్ఞాన శైశవావస్థపు సామాన్య విచారాలను తెలుపుటకు తగినదై యుండెను.

మెసొపొటేమియా మధ్య అమెరికా సంస్కృతులవలె ఈజిప్టు సంస్కృతి బాల్యదశలో అనేక శతాబ్దములు సూక్ష్మ విచారణపర మానసములకు, ఋతువులకు సంబంధించిన విజ్ఞానాన్ని అక్కడి పూజారివర్గం పొందగలిగింది, సాంఘిక సంఘటనలను వ్రాతమూలకంగా స్థిరయావ మియ్యవలెననే మానవుని సహజ జిజ్ఞాస, ఆకాలపు ఈజిప్టు దేశంలో ప్రచారములోవున్న విచిత్ర మతాచారములతో సమ్మిళితమైయుండెను. వారి హోదా, ప్రత్యేక గౌరవము జ్ఞానముపై ఆధారపడియుండడమువల్ల, దానిని ఈ వర్గం రహస్యముగా వుంచింది. దానివల్ల చిత్రాక్షరములు, మరీ క్లిష్టమైన భావస్ఫురితాక్షరములుగా పరిణామము చెందెను.

పదనిర్మాణం, శబ్దాక్షరములు:

పైని వివరించిన చిత్రాక్షరములు, భావస్ఫురితాక్షరములకు తోడు. మరొక తరగతికి చెందిన సంజ్ఞలు, శబ్దాక్షరములు ప్రచారములోనికి వచ్చెను. ఈ అక్షరముల పుట్టుక చాలా చిత్రంగా జరిగెను. చిత్రసంజ్ఞల సహాయముతో కొందరు ఏకాక్షరములతో కూడిన పదములను నిర్మించసాగిరి. ఉదాహరణకు "ఆకు", "వాయి" అనే రెండు చిత్రసంజ్ఞలు చేర్చి "ఆకువాయి" అనే పదము సృష్టించిరి. ఈ పదములు వేర్వేరుగా ఉన్నప్పుడు మూడవ పదముతో భావము సూచించబడినా సూచించబడదు కాని, వానిని చేర్చుటవల్ల ఒక కొత్త మాట స్ఫురిస్తుంది. ఈజిప్టు దేశస్థులలో కొందరు ఇటువంటి క్రీడలు సలుపుచుండిరి.

పదభాగవ్రాత అభివృద్ధియం దీక్రీడ ఒక ముఖ్యమైన మెట్టు. అక్షరాభివృద్ధిలో అతిముఖ్యమైన ఈ అడుగు, పండితుల వద్దద్వేష్యులు తెనిసట్లు భావించుటకు ఆధారములు లేవు. అనేక నూతన విషయాలు కనిపెట్టుటలో సామాన్యులే తోడ్పడినట్లు, దీనికూడా కొద్దిగా చదువుకొన్న వారే తమ సాంఘిక అవసరాలను అనుసరించి ఈ నూతన పంథా త్రొక్కియుండవచ్చును. వీరు బహుశా పూజారివర్గానికి చెందియుండరు. ఎందుకనగా వీరు వ్రాతను ఈ విధంగా సులువుచేయుట వారి వర్గ లాభములకు వ్యతిరేకంగా యుండెను.

ఈ పదభాగ లిపులను సిరియాట్లు, పారశీకులు ఉపయోగించిరి. ఈ లిపులను వీరు తమ పొరుగు దేశాలైన మెసొపొటేమియా, ఈజిప్టునుంచి గైకొనిరి.

పదములను పదభాగములలో విభజించుట అంత కష్టమైన పనికాదు. కాని, పదభాగములను అచ్చులలోకి, హల్లులలోకి విభజించుట తేలికైన విషయముగాదు. ప్రపంచములోని అన్ని అక్షరముల ప్రాచీన స్వరూపాలను సూక్ష్మముగా పరిశీలించినయెడల వీనిలోగల పోలిక బోధపడగలదు. ఈ పోలికబట్టి పదభాగములను అచ్చులలోకి, హల్లులలోకి విభజించుట ప్రపంచములో ఒక్కసారే జరగిందని మనము ఊహించవచ్చును.

3,000 సంవత్సరాలకు పూర్వం

ఈ మార్పు క్రీ. పూ 1730—1580 లో ఇప్పటికి సుమారు 3000 సంవత్సరముల క్రితము జరిగినది, ఈ లిపి ఉపయోగించినవారు మొదట చిన్నశాసనముల కోసమువాడిరి. అక్షరముల విడదీయకుండా గోడను వ్రాత వ్రాయుటవల్ల తొందరగా చదువుటకు అనుకూలంగా లేకుండెను అందువల్ల చాలాకాలమువరకు వ్యావహారిక భాషకు, దీనికి సంబంధములేకుండెను. అదియునుగాక, ఈ అక్షరములను మొదట్ల ఒక్క విధముగా వాడలేదు. వానిని ఒకప్పుడు ఎడిగాను, మరియొకప్పుడు తలక్రిందుగాను, వేరొకప్పుడు ప్రక్కకు వంచి వ్రాయుచుండెను.

అక్షరములు సరిగాను, వేర్వేరుగాను క్రీస్తు శకం 10 వ శతాబ్దములో వ్రాయుటవల్ల, అచ్చువేయుటకు వీలగాయుంది. సామాన్య ప్రజల అందుబాటులోనికి వచ్చెను.

దాదాపు 20 ఈజిప్టు చిత్రాక్షరములను సెమిటిక్ జాతివారు (అరేబియా దేశానికి చెందినవారు) తమ అక్షరములుగా నిర్మించుకొనిరని, ప్రాచీన చరిత్రకారులు సినాయి ద్వీపకల్పములోని గనుల నుంచి హస్తగతమైన శిలా ప్రకటనలను ఆధారములుగా గైకొని స్థిరపరచినారు.

ప్రాచీన సెమిటిక్ అక్షరములలో అచ్చులు మాత్రముండును. వారి భాష ప్రత్యేకత ఏమిటంటే, ప్రతి అచ్చు తరువాత ఒక నిర్దిష్టమైన హల్లు ఉచ్చును కాబట్టి వారికి హల్లుల అవసరము లేకుండెను. ఈ ప్రత్యేకతనుబట్టి పూర్వ యూదు పండితులు అచ్చులను పదముల దేహములోను, హల్లులను ఆత్మలోను ఉపమానముగా వాడిరి.

ఈజిప్టుదేశములో ఈ చిత్రాక్షరములు ప్రకృతిని కొన్ని వస్తువులకు చిహ్నముగా వాడబడుచుండెను, కాని వీనిని సెమిటిక్ ప్రజలు తీసుకొని ఒక్కొక్క అక్షరము ఒక ప్రత్యేక శబ్దమునకు చిహ్నముగా ఉపయోగించిరి.

హల్లులు గ్రీకుల భిక్ష

గ్రీకు దేశస్థుల భాష అచ్చుల సంయుక్త పదములతో నిండియుండెను. కాబట్టి హల్లుల అవసరము ఎక్కువగాయుండెను. కాబట్టి వారికి సిరియాటుల పదభాగలిపి, లేక ఫినీషియన్ల అచ్చులతో కూడిన వ్రాత కుదరకపోయెను. కాని, గ్రీకులు ఫినీషియన్ల అచ్చులను తీసుకొని ఏడు హల్లులను చేర్చి అక్షరములుగా వాడుకొనిరి. బహుశా గ్రీకులు ఈ హల్లులను యితరులనుంచి నేర్చియుండవచ్చు.

ఇటలీ దేశస్థులు గ్రీకు అక్షరముల సంస్కరించి అదనపు హల్లులతో కూడిన అక్షరములను నిర్మించుకొనిరి. ఇటలీ భాషనుంచే యూరపులోని వివిధ దేశాలు తమ లిపులను పొందినవి.

మొదట అక్షరములద్వారా వ్రాయ ప్రారంభించిన లేఖకులు వ్రాయుటలో ఒక నియమాన్ని పాటించక పోవడమువల్ల, అక్షర స్వరూపములలో లిపుల దశాదాక్ష్యములకు లోనై అనేక మార్పులు చెందినవి. అన్ని దేశాల అక్షరములు ఒకే మూలమునుంచి ఉద్భవించినా, ఏరెంటిలోనూ యిప్పుడు ఏ మాత్రము పోలిక అగుపడదు. ఉదాహరణకు ప్రాచీనహిబ్రూ, గ్రీకు అక్షరములు సెమిటిక్ సంతతికి చెందినా, వానితో పోలిక వున్నట్లు తెలుసుకొనుట కష్టము.

ప్రాచ్య దేశాలకు చెందిన అనేక లిపులు ఇండో—ఆర్యభాషా సంతతికి, లేక చైనా భాషా సంతతికి చెందినవి ఇవికాక కొరియా, టర్కీ, జావాద లిపులు ఏ రెండు రకపు గతులకూ చెందవు. ప్రాచీన కాలములో సెమిటిక్ వ్యాపారస్థులకు ఈ దేశములతో గల సంబంధములవలనే ఈ వివిధ లిపులు ఆయా దేశాలలో ఉద్భవించి ఆయా దేశపు అవసరాలకు, ప్రత్యేక పరిస్థితుల ప్రాయు పరికరములనుబట్టి పరిణామము చెందుచూ ప్రస్తుత రూపము దాల్చినవని భాషా శాస్త్రజ్ఞులలో అనేకుల మతము.



"సంగతిసూత్రం" తాళపత్ర గ్రంథంలోని ఒకపుట

పైన పేర్కొన్నపుట "సంగత సూత్రం" — అనే తాళపత్ర గ్రంథం లోనిది. దీనిని సర్ ఆరెల్ స్టీన్ 1925 లో కనుగొన్నారు: ఈ తాళపత్ర గ్రంథమూ, తక్కిన లిఖిత పుస్తకాలూ, ఒక స్తూపాన్ని త్రవ్వగా దొరికాయి. వీటన్నిటినీ "గిల్గిట్ తాళపత్ర గ్రంథాలు" అని వ్యవహరిస్తారు. సంగతసూత్రం బౌద్ధమత గ్రంథం, శారదాలిపిలో వ్రాయబడివున్నది.

కాశ్మీర్ సాహిత్యం రెండు ప్రాచీన సంప్రదాయాలను జీర్ణించుకున్నట్టిది. హిందూరాజుల పరిపాలన కాలంలో అభివృద్ధి పొందిన కాశ్మీర్ సంస్కృత రచనలు చాలావరకు బౌద్ధమతానికి సంబంధించినవే. ఈ రచనలలో మిక్కిలి పేరెన్నికగన్న చారిత్రక రచనకల్హణుని రాజతరంగిణి, దీనిలో ప్రాచీన కాశ్మీరరాజుల వంశావళి వర్ణించబడింది.

మహమ్మదీయ యుగంలో కాశ్మీర్ విద్వాంసులు పార్సీభాషను నేర్వసాగారు. అయినా, లాల్ పూరి వంటి మహాకవుల రచనలలో సంస్కృత, పారసీక సంస్కృతులు రెండూ మధురాతి మధురంగా మేళవించాయి.

కాశ్మీరిభాష పైశాచీప్రాకృతభేదం. ముస్లిం పరిపాలనకాలంలో పార్సీ వచనాలం, నేడు ఉరుదూ శబ్దాలూ కాశ్మీరీభాషా భాండారాన్ని మరింతగా వృద్ధిపరిచాయి. ఈ కాశ్మీరీ భాషలోనే నేటి గద్య, పద్యరచన కొనసాగుతున్నది.

న్యూఢిల్లీలోని గవర్నమెంట్ హౌస్ పరిరక్షణ బాధ్యతను డోగ్రా సైనికదళం ఇటీవల స్వీకరించగా గవర్నర్—జనరల్ సైనిక వందనం గైకొన్నప్పటి చిత్రం

ఎరువులు - వేటివేటిని ఏయే పద్ధతిని వాడాలి?

శ్రీ
బిళ్లా వీర్రాజు

ఎరువులను పొలాలకు వాడటంలో రైతులకు ఎన్నో సందేహాలున్నవి. అమోనియాపిండి వాడుకగా రెండు సంవత్సరాలు వాడితే భూమి చవుడుపట్టి ఎందుకూ పనికిరాకుండా పోయిందనగా? దొరకగా వేరుసెనగపిండి దొరుకుతూవుండగా యితర రకపు ఎరువులు పొలాలకు వుపయోగించినందువల్ల కలిగే లాభం ఏమిటి? అని ప్రశ్నిస్తూ వుంటారు.

మానవుడు పరిపూర్ణ ఆరోగ్యం కలిగివుండాలంటే దేహపోషణకు ఆహారపానీయాలు, పరిశుభ్రమైనగాలి, సూర్యకాంతి, నిద్ర, విశ్రాంతి వుండాలి. అలాగే పొలంకూడా బలంకలిగి సారవంతంగా వుండాలంటే, కొద్ది నేలమీద ఎక్కువపంట పండించాలన్నా, ఆ పంట ఎంతో బరువుగానూ, బలంగానూ వుండాలన్నా, గింజ ఎంతో పెద్దదిగా వుండాలన్నా రైతు ఎక్కువగా ఎరువు వాడాలి.

ఎరువులను వాడినంతమాత్రాన భూమి సారం పెరుగుతుందా, పంట ఎక్కువౌతుందా అన్న సందేహం రైతుకుండవలసిన పనిలేదు. ఏ క్రొత్త పద్ధతుల అవలంబిస్తే మనం అభివృద్ధిపొందుతామో అన్ని ఆచరించవలసిందే. పాత పద్ధతులకు అలవాటుపడి వాటిని విడిచిపుచ్చలేక క్రొత్త పద్ధతులు తెలియక, తెలిసినా ఆచరించుటకు మనసొప్పనందున నేడు రైతు స్థితి ఆకుకు అందకుండా, పోకకు పొందకుండా వుంది.

అమోనియా పిండి వుపయోగించాము. భూమి చవుడుపట్టి పోయిందంటే— రైతు ఎక్కువపంటకొరకు అమోనియా పిండిని వాడుతాడు. ఎక్కువ పంట పొందగలుగుతాడు. దాని ప్రయోజనం మొక్కకు సమృద్ధిగా ఆహారం సరఫరా చేయుటమాత్రమే అదే దాని పని. కాని భూమిని సారవంతముచేయు స్వభావం దానికి లేదు.

వేరుసెనగ పిండి వాడకంవల్ల మొక్కకు ఆహారం యివ్వబడేగాక భూమికి బలంకూడా కలుగజేస్తుంది. దీనిని వుపయోగించుటవల్ల రైతుకు లాభమేకాని నష్టంలేదు. అయినా, రైతు పొందవలసిన లాభం దీనివల్ల పొందుటలేదు.

ఎముకలపొడిని వుపయోగిస్తే నెమ్మదిగా పని చేస్తుంది. రైతులకు దీని వుపయోగంవల్ల పంట సమృద్ధిగా పండుటేగాక, భూమి మంచిబలం కలిగివుంటుంది. వేరుసెనగ పిండికంటె ఎన్నోరెట్లు మంచిఫలితాన్ని ఎముకలపొడిని వుపయోగించుటద్వారా పొందవచ్చు.

అమోనియాపిండి, వేరుసెనగపిండి, ఎముకలపొడి, వాస్ పేడ్చు మొదలగునవి కలిసి తయారుచేసినదే "మిక్చర్లు". దీనిలో మొక్కకు కావలసిన ఆహారం, గింజ పెద్దదగుటకు కావలసిన పదార్థం, భూమి మంచి సారము కలిగివుండుటకు శక్తి, పంట సమృద్ధిగా పండుటకు కావలసిన పదార్థాలు వున్నందున రైతు కిది రెండవ ప్రాణము అని అనవచ్చు, దీని విలువ యింతని నిర్ణయించలేము. రైతు యీ మిక్చరును వాడి దానియొక్క విలువను స్వానుభవంతో తెలుసుకోవాలి. ఒక దఫా యీ "మిక్చరు"ను వాడిన రైతు అమోనియాపిండి, వేరుసెనగపిండి, ఎముకలపొడి వైపుకు పోనేపోడు.

వీటికంటె "కంపోస్టు"నే ఎరువు చాల అమోఘమైనది. దీని విషయంలో కేంద్ర ప్రభుత్వం చాల శ్రద్ధకలిగి పరిశోధనలను జరిపిస్తున్నది. సి. పి. లో దీని విషయం కొంత ప్రచారము జరిగినమీదట అచ్చటి రైతులు, పేడ, మలమూత్రములు, పూరిచెత్తను పొలాలకు ఎరువుగా వాడుతున్నారు.

వీటన్నిటిని కలిపి శాస్త్రీయ పద్ధతిలో "కంపోస్టు" ఎరువును తయారుచేయడానికి భారతదేశంలో యిప్పటివరకు ఎవ్వరును పూనుకొనలేదు. జపాన్‌లో ఎకరానికి 3000 పౌనుల ధాన్యము పండుతూవుంటే మన దేశంలో ఎకరానికి 900 పౌనుల ధాన్యమే పండుటకు కారణము ఆదేశపు రైతు "కంపోస్టు" ఎరువును వాడుటయే.

జపాన్ రైతు ఒక అంగుళంమేర భూమిని కూడా వృధాపోనివ్వడు. చివరకు పర్వతపు ఏటవాలులోకూడా సాగుచేస్తాడు. భూమికి ఎరువులు వాడటంలో యీ దేశపురైతు తీసుకొనే శ్రద్ధ ఆసియాదేశపు మరి ఏ యితర రైతుకూడ తీసుకొనుటలేదని చెప్పడంలో అతిశయోక్తిలేదు. మన దేశంలో విద్యార్థులు పాఠశాలలకు పోయి ఎవ్వరు ఏలా నేర్చుకొంటారో, అలాగే ఏ ఏ కాలాల్లో ఏ ఏ పంటలు పండించాలో ఏ ఏ పంటలకు ఏ ఏ విధమైన ఎరువులు ఎంతవరకు ఎప్పుడు వాడాలో మొదలగు విషయాలన్ని రైతుకు అందుబాటులో పెట్టి జపాన్ ప్రభుత్వం వ్యవసాయశాఖవారు తమ రైతాంగానికి ఎంతగనో తోడ్పడుతున్నారు.

అధికాహారోత్పత్తికి విదేశాలలో కృషి

మానవునికి కావలసిన రీతిగా మొక్కను మృగాన్ని తన యిష్టం వచ్చినట్లు మార్పు చేయగలశక్తిని మానవుడు సాధించాడు. (రష్యాలో) మార్పు తీసుకొనిరావడానికి సోవియెట్ శాస్త్రవేత్తలు ఒక నిర్దిష్టపథకాన్ని కూడా తయారు చేసినట్లు బెర్లిన్ రిపోర్ట్ వ్రాశారు. సైన్సులో ఎంతో ముందుకుపోయిన పాశ్చాత్య దేశాలలో ఎవరి పద్ధతులు వారివి. రష్యా శాస్త్రవేత్త లీసెంకో కొన్ని పద్ధతులను కనిపెట్టాడు. వాటితో పరుసుర యూరపియన్ శాస్త్రవేత్తలు ఏకీభవించుటలేదు. అయినప్పటికి లీసెంకో పద్ధతులే ఆదరణ పొందుతవనే పక్షంలో రష్యాలో వ్యవసాయం ఇతర యూరపియన్ దేశాల వ్యవసాయంకంటె ముందడుగు వేస్తున్నదని అంగీకరించాలి.

ఇంగ్లాండు పారిశ్రామిక దేశమేకాని వ్యవసాయిక దేశంకాదు. ఇనుము, బొగ్గు మినహా తక్కిన ముడిపదార్థాలకు యితర దేశములమీద ఆధారపడవలసిందే. ఇక ఆహారధాన్యాలు, ద్రుప్పలు, మాంసం, వండ్లు, కాయగూర దినుసులను కూడా యితర ప్రాంతాలనుండి సరఫరా చేసుకొనవలసిందే. ఈ పరిస్థితుల్లో ఆదేశం గత యుద్ధకాలంలో యిరుకులో పడ్డది. విదేశాలనుంచి సరఫరా అగు ఆహార పదార్థాలు కుంటుపడ్డాయి. అప్పుడు ఇంగ్లాండు నుండి, వెనుకవున్న కాళీ ప్రదేశాలలో తమకు కావలసిన ఆహారపదార్థాలు ప్రభుత్వ సహకారం తోడ్పాటుతో ప్రజలంతా పండించుకొని తమ ఇబ్బందిని కొంతవరకు నివారించుకోగలిగారు వారి ఇండ్లచుట్టూ వుండే ఇనుపకటకటాలు తలుపులు యినుపసామానులు సమకూర్చితే, ఖాళీ ప్రదేశాలు ఆహారపదార్థములు పండించడానికి ఉపయోగిస్తారు. "అవసరమున్నది మానవుని ఏమి చేయించలేదు."

యూరపులో డెన్మార్క్—దేశం ప్రపంచంలో చిన్న దేశం అయినప్పటికీ, పాలపోషణలో ప్రపంచమందలి అన్ని దేశాలను తలదన్నింది ఆ దేశాభివృద్ధికి ఆ దేశపు రైతు అవలంబించిన అద్భుతమైన పద్ధతులే కారణం. సహకారసంఘాలు రైతుయొక్క అభివృద్ధికి చాలా తోడ్పడ్డాయి ఆ దేశంలో తయారుకాబడు గొడ్లకాపు మార్కా పాలపొడిని ప్రపంచం అంతా వాడుతున్నారంటే దానికి ఈ సహకారసంఘాల కృషి ప్రధాన కారణం.

శాస్త్రవేత్తలు కృత్రిమపు వర్షం కురిపించాలని ప్రయత్నించేస్తున్నారు ఆస్ట్రేలియాదేశములో ఇది చాలవరకు సాధించబడ్డది దక్షిణాఫ్రికాలో కూడా కృత్రిమపు వర్షాన్నిగురించి పరిశోధనలు సాగుతూ వున్నవి ఇండియా ప్రభుత్వంకూడా కృత్రిమపు వర్షాల పరిశోధన విషయమై ఆస్ట్రేలియన్ శాస్త్రవేత్తల సహాయం కోరినట్లు వార్తలు వచ్చున్నవి. మేడ పైభాగాలలో రసాయనిక పదార్థముల ద్వారా ఆహార పదార్థాలను పండిస్తున్నారు. ఆర్కిటిక్ ప్రాంతం మంచుతో కప్పబడివున్నా, శాస్త్రవేత్తల సహాయంతో గోధుమ పంట పండించబడుతున్నది. సాలీనా కొన్ని లక్షల టన్నుల తేయాకును దిగుమతిచేసుకొనే ఆస్ట్రేలియా దేశం తన దేశముయొక్క శీతోష్ణస్థితి తేయాకు పంటకు వీలుగా లేకున్నా, శాస్త్రవేత్తల సలహాతో తేయాకు పంటను తమ దేశములో పండించుటకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నది.

తృతీయ ప్రపంచ సంగ్రామం నివారణ

అసంభవంకాదని చర్చిల్ విశ్వాసం

లండన్, జూన్ 1— తృతీయప్రపంచయుద్ధం సంభవించకపోవచ్చు, ననే తన ఆశ అంతకంతకు ఎక్కువవుతున్నదని విన్‌స్టన్ చర్చిల్ నేడన్నాడు.

"కెన్సింగ్టన్ స్వతంత్ర పౌరుడు" అని తనకు సన్మానం యిచ్చిన సందర్భంలో చర్చిల్ ఉపన్యసిస్తూ, ఇంకా క్రిందివిధంగా అన్నాడు.

"విశ్వప్రపంచానికి గల శక్తివల్లనేమి, ప్రాచ్యపాశ్చాత్య స్వాతంత్ర్యాన్ని రక్షించడానికి మనం సంసిద్ధంగా వుండడంవల్లనేమి అత్యంత ఘోర వ్యూహాంతం దాల్చగల తృతీయ ప్రపంచ యుద్ధం సంభవించకుండా చెయ్యగలమనే నా విశ్వాసం అధికమవుతున్నది."

ఉపాహార పదార్థాలు

అధికోత్పత్తికి ఢిల్లీచే 10 లక్షల రూపాయల మంజూరు

న్యూఢిల్లీ, మే 31— దేశంలో పెద్ద ఎత్తున ఉపాహార పదార్థాలను పండించడంవల్ల విదేశాలనుంచి గోధుమ దిగుమతి తగ్గిపోగలదని ఇండియా ప్రభుత్వం అభిప్రాయపడుతూ గతవారం సమావేశంలో నిశ్చయించి నిటికోసం 10 లక్షల రూపాయలను ఉపాహారసంఘానికి మంజూరుచేసింది.

పెండలం, ఆలుగడ్డ, చిలగడదుంపలు, వేరుసెనగ మున్నగునవాటిని పండించడానికి ప్రాముఖ్యం ఇవ్వబడింది.

ఉపాహార సంఘంలో శ్రీ జగ్జీవన్‌రామ్, సర్ శ్రీరాం, ఎస్. వి. రామమూర్తి, ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ సంయుక్త కార్యదర్శి సభ్యులుగా వుంటారు. ఈ కమిటీ కార్యనిర్వాహకోద్యోగిగా కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

15 సంవత్సరములకు పైబడి
I.T.L
ఐ. టీ. ఎల్. తయారీలు
వైద్యులచే వరుస తప్పక సలహా యివ్వబడుతున్నవి. నమ్మకానికి, గరిష్ఠ గుణాలకు ఖ్యాతిగడించినవి.
1. మాల్ట్ ఎక్స్‌ట్రాక్ట్— కాడ్ లివర్ ఆయిల్ చేరినది
2. గ్రైప్ సిరప్
3. ఇటెరియాల్
4. జెకోరాల్
5. రెటికులిన్
6. సెడటిన్
7. విటాపెప్రిన్
8. గ్లూకొనేట్ డి
9. విటామాల్ట్
10. హైపర్-డి కాడ్ లివర్ ఆయిల్
తయారించువారు: ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగుళూరు.
విక్రయ ప్రతినిధులు: బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్. పోస్ట్ బాక్స్ నెం. 63, మదరాసు.
BZ 24-76

సరసమైన ధరలో నాణ్యమైన సరకు
ఉక్కు బీరువాలు
ఇనుప పెట్టెలు — క్యాష్ బాక్సులు
లభించే స్థలము
లఖీరాం అండ్ కో
స్థాపితం 1928
విజయవాడ

SWAN CHAPPALS REGD
ALWAYS WEAR Swan Chappals
KANPUR
నార్త్ ఇండియాకు చీఫ్ ఏజంట్లు నాగేశ్వర్ స్టోర్సు గాంధీనగర్ విజయవాడ.



అమృతాంజనం

ఆనందజీవనము గడుపుటకు శ్రీ బ్లడ్-టోన్
దివ్యరసాయనము
రక్తవృద్ధికి, నరముల పటుత్వమునకు కండరపుష్టికి స్త్రీ పురుషు లెల్లరు సేవించు టానిక్.
అన్ని మందుల షాపులలోను దొరుకును.
మోడర్న్ ఫార్మశి బెజవాడ



లెప్పర్ క్యూర్
రిజిష్టర్డు
వాడండి !! సర్వ చర్మ వ్యాధులు, బొల్లి, శ్రీరోగాలు పొంతంగా పోతాయ్
లక్ష్మీ అండ్ కో
పెద్దాఫీసు:- వాల్తేరు. ఆర్.యస్ పోష్టు

NEW CONSIGNMENT
All watches of high class swiss craftmanship, and fitted with plastic band EACH GUARANTED—3 Years.
No 1 Size 7⅞" ape
5 Jewels Chrome 32/- Rolled gold 40/-
7 Sup 35/- Rolled gold 45/-
15 52/- Rolled gold 62/-
No. 2 Size 6⅞"
5 Jewels Chrome 36/- Rolled gold 47
7 Sup. 38/- Rolled gold 48/-
15 55/- Rolled gold 65/-
No 3 Size 10½"
5 Jewels Chrome 24/- Superior 28/-
7 Jewels Sup 33/- Rolled Gold 45/-
15 Jewels Chrome Sup 48/- Rolled Gold 60/-
No 4 Size 11½"
Chrome case 16/- with Second 18/-
Centre Second 30/- Superior 22/-
15 Jewels Chrome 30/ Superior 35/-
ALARM TIME PIECE 16/-
Superior 20/-, Best 25/- Postage extra.
12½% discount on order for any 3 watches at a time.
PioneerWatchCo
POST BOX NO 11428 CALCUTTA

బెంగాల్-నాగపూర్ రైల్వే
ప్రయాణాలు చేసేవారికి సౌకర్యాలు
రైళ్లలో ప్రయాణంచేసేవారికి మంచినీరు దొరకని యిబ్బందిని తొలగించడానికిగాను, ప్రతి రైలు పెట్టెలోని ప్రయాణీకునికి మంచినీరు యివ్వడానికిగాను, ఈ వేసవికాలంలో ఈ కింది రైలు స్టేషన్లలో సరిపడినంత మంచినీరు పోసే వారిని (పగలు అయినాసరే; రాత్రి అయినా) ఏర్పాటు చేయడం జరిగిందని యిందుమూలంగా తెలియజేస్తున్నాము.
వాల్తేరు.
కుర్దారోడ్.
ఈ స్టేషన్లలో మంచినీరు యివ్వడంలో ఏ విధమైన లోట్లువున్నా, తగిన చర్యలు తీసుకోవడానికి డివిజనల్ కమర్షియల్ ఆఫీసరుకు, కుర్దారోడ్, గారికి వెంటనే తెలియజేయాలి
కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.
బి. ఎన్. రైల్వే.

మంచి కండిషనులో వున్న 1939 మోడల్ 14 హార్స్ పవర్ కారు (కొత్త టైర్లు, నెంబరు ప్లేట్, వేయబడినది) అమ్మకమునకు సిద్ధముగా వున్నది.
ది నేషనల్ యింజనీరింగు వర్క్సు
కాకినాడ

★ ★ చేపలు - అవసరాన్నిబట్టి రంగు ఫిరాయింపు

తిండికోసం, ప్రాణం కాపాడుకోడంకోసం తిరుగులేనికిటుకు

శ్రీ వి. పాల్ ప్రసాదరావు, యం. యస్ సి.
శ్రీమతి వి. హేమలత జాన్, యం. యస్ సి. (ఆనర్స్)



హవాయి: సోమావాల దగ్గర దొరికేవి. దేహపరిమితి శత్రువుకు తెలియకుండా రంగులు మార్చుకో గలవు

శీతోష్ణపరిస్థితులలోని భేదాలనుబట్టి సాధారణంగా ఒంటి రంగులో మార్పులు వస్తూ వుండడం సహజం, వేడి ప్రదేశాలలో ప్రాణికోటికి వున్న రంగు సర్వసాధారణంగా చలిదేశాలలో కానరాదు. మన దేశంలో పిట్టల రకాలు లెక్కలేనన్ని. వాటి రంగులుకూడా లెక్కలేనన్ని. ఇక మన దేశపు పుష్పజాతులునానా విధవర్ణ సుశోభితములు. ఈ వింతనేలమీదేకాదు. సముద్ర గర్భంలోకూడా కానవస్తూవుంటుంది. రంగుమీనులు, వాలుగలు, ఇల్లవయ్యపుచేపలు, సీతాకోకచిలుక చేపలు ముద్దు మను రంగులలో ముద్దులొలుకుతూ వుంటాయి. పగడాలలో ఈదులాడుతూ వుండే చేపలు, తెల్లలు, మీనులు, కొన్నిరకాల వాలుగలు ఇసుక దొండు, క్రౌరమీను చేపలరకాలు రంగుమచ్చల తోటి, లేక రంగుల రంగుల పట్టీలతో అందంగా చూడ ముచ్చటగా వుంటాయి వాటికి రంగెందుకు, అసలు ఉష్ణదేశాలలో ప్రాణికోటికి, శీతల ప్రాంతాలలో నివసించే వాటికి ఈ వర్ణభేద మెందుకు? అనే ప్రశ్నలు జిజ్ఞాసువులకు రావడం అతి సహజం. అసలు పుట్టుక నాటినుంచి ప్రకృతి పరిశీలన, అమితజిజ్ఞాసమానవ జన సహజాలు. ప్రకృతి రహస్యాలను తెలుసుకోవాలనే జిజ్ఞాసువుల నిరంతరాన్వేషణ ఫలితంగానే ఆధునిక విజ్ఞానం వర్ధిల్లింది.

కోలీసుజాతికి చెందినది : నక్కి తప్పించుకోడానికి వీలైన శరీర నిర్మాణం



వంజరం: తూర్పుదేశాలలో దొరికే పికెరెల్

మామూలు కంటికి నీరుకొద్దిలోతులో వున్నప్పుడు ఏమంచి చూస్తే కొంచెం నీలనీలంగా కనపడుతుంది, మరి కొంచెం లోతు ఎక్కువైతే మరి కాశ ఎందురునీలంగా కనబడుతుంది. నీరు స్వచ్ఛమైనా కొద్ది- ఆగాతలంగా, వృష్టంగా ముద్ద నీలంగా వుంటుంది.

జీవులు జలచరాలన్నారు. ఈ జలచరాలోకం ఎలా వుంటుందో చూడాలంటే మనం కూడా నీళ్ళలో మునిగి కన్ను తెరిచి పైకిచూడాలి. దిఙ్మండలం దగ్గరకు వచ్చినట్టు కనపడుతుంది. రంగు మారినట్టు కనపిస్తుంది. మామూలుగా పైచి చూస్తే నీలంగా కనపించే నీరు, లోపల మునిగి చూడడంతో వలపుడిలు కలిసిన నీలం లాగో, లేక ముదిరిన వంగపండు రంగుకొనో కనపడుతుంది. శరీర వర్ణానికి, ప్రాణికోటి అలవాట్లకూ ఏదో ఒక సంబంధం వున్నట్లు కనపడుతుంది. ఈ సంగతిని ఋజువు చెయ్యడానికి క్రింది ఉదంతంబాగా పనికి వస్తుంది.

ఒకచోట నాలుగు రకాల ఇసుక దొండులున్నాయి. అవన్నీ ఇసుకలో దూరి అప్రయత్నంగా ఆహారం తింటూ వుండేవి. ఇలా వుండగా కొందరు వాటన్నింటిని ఒకచోటవుంచి కదలించి చూచారు. మూడు రకాలు మళ్ళీ ఇసుకలో దూరి అప్రయత్నంగా ఆహారం తింటూ వుండడాన్ని, మరొకరకం కొన్నిఅడుగులు పైకివచ్చి మేతమెయ్యడం గమనించారు. ఇలా జరగడానికి వస్తుతః కారణమేమిటని వారు పరిశీలించగా, క్రింద మేస్తున్న మూడుచేపలూ ఇసుకవర్ణంకలవని, పైకివచ్చినదాని రంగు కొంచెం నీలం కలిగినదని తెలిసింది. దీనినిబట్టి ఒకే వంశపు చేపలైనా వాటి కుటుంబ వృత్తులను బట్టి ఒంటి రంగుమారే అవకాశంకలదని తెలుస్తున్నది.

సాధారణంగా నీటిపైననే తిరుగాడుతూవుండే చేపలు మెరుగుపెట్టిన వెండిపలె మిలమిలా మెరుస్తూ వుండవచ్చును. ఎల్లప్పుడూ ఈ పరిసరాలమీదనే కాలంగడిపే చేపలకు రక్షణవర్ణమే స్వనామాన్నం. వాటిలో అయినా ఒక్కచోటనే అంటిపెట్టుకునే, ఒంటరంగుని నూ ఆకార విశేషాలలోను పరిసరాల ప్రధానం కానరాకపోదు. అలాకాకపోతే గుర్తుపట్టలాని విధంగా అనేక రంగులైనా ఏర్పడతాయి. మామూలుగా రెల్లు మధ్య నివసించే చేపలు పచ్చగా వుండడమో, లేక ఒంటిమీద చారలు వుండడంతో శత్రువుకంట బడకుండా ఆత్మరక్షణ చేసుకోవడానికి అవకాశం కలుగుతున్నది. చందువాయిరకాలు, శారగిరకపు చేపలు, గిల్పాచేపలు ఇందుకు మంచి నిదర్శనాలు. ఇక మిగతారకం చేపలు వాటి అలవాటులనుబట్టి, ఆప ఆయా సమయాలలో, పర్యటన చేస్తున్న సమయాలలో ఆయా ప్రాంతాల సహజ వర్ణానికి అనుగుణంగా ఒంటి రంగు మార్చుకుంటాయి. లేకపోతే పరిసరాలలో కలిసిపోయేటట్లు ఒంటిసంటా చుక్కలు, గీతలు వగైరా ఏర్పాటు చేసుకొని ఆత్మరక్షణకు పూనుకుంటాయి. అసలు ఆత్మరక్షణకే పరిసరాలకు అనుగుణంగా ఈ రంగు మార్పు జరుగుతూ వుంటుంది. మామూలుగా ఈ రంగు క్రమాన్ని పరిశీలిస్తే దేహ మధ్యంలో రంగు ఎక్కువగా వుంటుంది. చివరలకు వాను రాను అది పలచబడిపోతుంది. లేకపోతే చివరను రంగు దట్టంగావుంది. మర్మకువచ్చేసరికి ఎలద బడడం పోవా కిలటు. ఇది ఇలా వుండడానికి కారణం ఏమిటంటే ఈ జీవ అసలు స్వభావం కానరాకుండా నిర్జీవమైన గాజుబొమ్మవలె కనబడుతూ శత్రువు కంట దుమ్ముకొట్టడానికి ప్రకృతి ప్రసాదించిన ఏర్పాటు. అంటే ఈ రంగూ దాని శరీరంమీద అమరిన తీరూ ఈ రెండూ, చేపలు



"మస్కలంగ్": అమెరికా చేప

సులభంగా దాగుకోవడానికి ఎంతో తోడ్పడుతున్నాయి, కన్ను కదలికవల్ల అవి శత్రువుల బారికి చిక్కుతుంటా, చాల రకాల చేపలకు కన్ను గీతలు, కన్నులచుట్టూ రకారకాల రంగులూ చేపకు సహజ కవచాలుగా ఏర్పడ్డాయి. ఈ కన్ను కట్టు పొడుగు గీతలవల్ల ఏర్పడవచ్చు, లేక పొట్టి గీతలవల్లఏర్పడివుండవచ్చు. కాకకన్నులోనే ఇవి కప్పిందవచ్చు. కన్నుపైనా వుండవచ్చు. ఇవి నిలువు మచ్చలూ కావచ్చు. అడ్డమచ్చలూ కావచ్చు, ఈ గీతలు, మచ్చలు, బొట్లు, రంగులు. అటు ఆహార సంపాదనకూ తోడ్పడతాయి; ఇటు ఆత్మరక్షణకూ తోడ్పడతాయి మరొక దానిని దాటుగా దెబ్బతియ్యాలన్నా ఇవి ఉపకరిస్తాయి. ఇంతవరకు మనం చర్చించిన సంగతి పుట్టింది మొదలు గిట్టేవరకు శాశ్వత బ్రహ్మకల్పంగా వుండే రంగులనుగురించే.

మరికొన్ని చేపలు ఊసరవెల్లి వలె రంగును అనుమానం పరిసరాలనుబట్టి మారుస్తూవుంటాయి. ఆ మార్పడం ఆత్మరక్షణకు అనువుగావుంటుంది. ఈ గుణం మనకు నదులలోను, చెరువులలోను, మెరక సముద్రాలలోను అడుగుభాగాన నివసించే చేపలలో ఎక్కువగా కనబడుతుంది. ఈ రకం చేపలు తిండి, విరవగైరా జలగర్భంలో నే గడుపుతాయి. ఉకె చేప వంశానికి చెందిన ఇల్ల పరుపు చేపలలో ఈ గుణం ఎక్కువ, కావాలంటే ఇలాంటి చేపలను కొన్నింటిని పట్టుకొని ఒక చోట చేర్చి మేతచూపిస్తూ వివిధరంగులలో వుండే వివిధ పరిసరాలలో వదిలించి ఈ వింతచూడవచ్చు. ఒక్కొక్క ప్రదేశంలోని ప్రత్యేక వర్ణానికో, లేక బొమ్మ ఆకారానికో అనుగుణంగా వచ్చే చేపరంగు మారుతూ వుంటుంది. ఈ విధంగా ఒక్కొక్క రకం చేపలు మూడు నాలుగు రకాల రంగు మార్పులు చూడవచ్చు. వైజ్ఞానికులు పరిశోధించి దీనికి అసలు కారణమేమిటో కనుగొన్నారు.

ఈ చేప ఏదైనా ఒక పరిసరంలోకి వచ్చేటప్పటికి ఆ ప్రాంతాలరంగు, ఆచేప కంటిలో ఒక బొమ్మగా పడడంతో అత్యంత సున్నితములైన నరాలద్వారా శరీరం మీద వున్న రంగు పిడతలకు కబురు అందుతుంది. దానితో వాటిలో నిలవవున్న ఆమాదిరిరంగు దేహమంతటా ప్రవహిస్తుంది. ఈ మార్పుఅంతా అప్పటికప్పుడు అతి విచిత్రంగా జరిగిపోతుంది.



తోక, తలలవద్ద గీతలు వుండి శరీరం పరిమాణాన్నిబట్టి గీతలు తగ్గుతూ వుండడంవల్ల పరిసర ప్రాంతాలలో మెలకువతో తిరుగాడ గలుగుతుంది.

పరిసరాలనుబట్టి ఈ రంగుమార్పు, క్షణక్షణానికి మారిపోతూ వుంటుంది. కొన్నిరకాల జెల్లలో, రంగు పొలసులలో, గండమీను వంశాలలో మలుగుమీనులలో వివిధరకాలైన రంగు, చుక్కలు, శాశ్వతంగా వుండవచ్చు ఒకవేళ అవి ఆహారంకోసం వేరు వేరు ప్రాంతాలకుపోతే కొన్నికాలం మచ్చలు ఆ చుట్టుపక్కల సహజవర్ణంతో కలిసిపోయి దాని ఆత్మరక్షణకు తోడ్పడుతూ వుంటాయి. ఇందువల్ల చాలు మాటున దాగి వేటాడడానికి వీలవుతుంది. మరొక విశేషం ఏమంటే అది సర్వ సాధారణంగా మేసుకు తిరిగే ప్రాంతపు రంగులూ వగైరా అన్నీ ఆ చేపదేహం మీదే వుండవచ్చు. లేకపోతే ఆ మాదిరి చారలు, మచ్చలు వాటన్నింటివల్ల దాగివుండి ఆత్మరక్షణ చేసుకోవడానికి వీలవుతున్నది.

మరికొన్ని రకాల చేపలలో కేవలం ఆత్మరక్షణకే కాకుండా, పునరుత్పత్తి సమయంలో ఉపసర్పణ కాలంలో ప్రేయసిని ఆకర్షించడానికి ఎంతో ఉపకరిస్తాయి. ఇతర జంతుజాలంలో మాదిరిగా చేపలలో ఒంటిరంగు సిగ్గులవలె పనిచేయును. రూపాన్ని గుర్తించడానికి తోడ్పడును. ఎగతాళికీనూ వుండును.

నీటిపైన వుండేచేపలు తెల్లగా దగదగ మెరుస్తూ వుంటాయన్న సంగతిని మనం చూచాము. కొద్దిలోతు నీళ్ళలో వుండేవి కొద్దిగా నీలంగాను, పచ్చగానూ ఉండవచ్చు. అగాధ జలాలలో నివసించేవి. పచ్చ, మామిడి పసుపు, పాలవర్ణము, కనకాంబరం రంగు కలిగి వుంటాయి వెలుసు పరిగా వుండని ఆ ప్రాంతాలలో నివసించే వాటన్నింటికి అసలంగెందుకు? వనకు కనపడదు కనుక తాను మామకొలేదు. ఇరుగు పొరుగులేని ప్రాంతాలలో వున్నదికనుక వాటు చూచి సంతోషించలేదు. దానికి ఆత్మరక్షణ సిద్ధాంతం ఎలా అన్వయిస్తుంది అన్నది మరొక ప్రశ్న? అందువల్ల ఈరంగు సమస్య కొంతవరకే పరిష్కారమైంది పూర్తిపరిష్కారం ఇంతవరకూ లభ్యంకాలేదు ఇకముందుకూడాలభ్యమవుతుందనే ఆశ కనపడదు.

అసలు చేప తన రంగును ఎంతవరకు గుర్తించగలదు? అన్న ప్రశ్నను గురించి ఇటీవల కొంత పరిశోధన జరిగింది. ఈ పరిశోధన ఫలితంగా చేపకు జ్ఞాపకశక్తికూడా కొంతవరకు కలదని స్పష్టమవుతున్నది.

అక్సనర్ అనే జంతు శాస్త్రజ్ఞుడు సముద్రపు గండుమీనులను పట్టుకొని మత్స్య ప్రదర్శనశాల



సోమావో : రెల్లులో ఉంటుంది. చారలవల్ల తన ఉనికి బయట పడకుండా తప్పించుకుంటుంది

నీటిలో కొన్ని ప్రయోగాలు చేశాడు. అందుకు ఆయన రెండుపాత్రలు తీసుకున్నాడు. ఒక దానికి ఎర్రరంగూ, మరొకదానికి పచ్చరంగూ పూశాడు. ఎర్రపాత్రకు ఎర్రదారం, పచ్చపాత్రకు పచ్చదారం కట్టాడు. ఎర్రపాత్రలో చేపమేతనిఏర్పాటు చేశాడు. అంతట ఆ రెండింటినీ చేపలున్న నీటితొట్టెలో వదిలాడు. ప్రక్కనుంచి అంతా ఎలా మారుతుందో కనిపెట్టి చూచాడు. మూడురోజుల వరకూ ఈ గండుమీనులు ఈ పాత్రం వంగకే పట్టించుకోలేదు. ఆ తరువాత అటు తిరిగి, ఇటు తిరిగి వాసన చూచింది. ఎర్రపాత్రలోకి దూరి అందులోవున్నది తినివేసింది. మరునటిరోజున యథాప్రకారం అన్ని పాత్రలూ పెట్టారు. వాసనను పసిగట్టి

పసుపు గండుమీను : రక్తకార్డి రంగు, పసుపు పచ్చరంగు కావడంచేత తప్పించుకొని తిరుగుతుంది

అవి అయిదు నిముసాలలో ఆ మేతను కాస్తా గుటకాయస్వాహా చేసాయి. అయిదోరోజు అయ్యేసరికి అంత ఆహారాన్ని అవి అర నిముసంలో కబళించి వేసింది. ఆరోరోజునుంచి ఏడో రోజువరకు గిన్నెలు నీటిలోనికి దించి దించడంతో అది దగ్గరకు పరిగెత్తుకు వచ్చేదట. ఆ ఎర్ర రంగుకీ, తిండి ఎరకి ఏదో దగ్గర సంబంధం ఏర్పరచుకుంది. ఇదెల్లా తెలిసిందంటే పదకొండో రోజుని ఎర్రపాత్రను పట్టిదాన్నే నీళ్ళలోకి దించడంతోనే అది అంతట గబగబా దానిదగ్గరకు పరుగెత్తుకు వచ్చింది. మూడు నిముసాలవరకు తిండికోసం కాచుకు కూర్చుంది. ఆ తరువాత నిరాశ చేసుకొని పాత్రనువదలి పారిపోయింది. ఆ తరువాత కూడా అయిదు రోజులవరకు ఖాళీ ఎరపాత్రను దించడం, ఆ చేప రావడం జరుగుతూనేవుంది. తిరిగి ఎర్రపాత్రలో మేత వేసినా కొద్దిగానే అనేది. పరిశోధన ప్రారంభంనుంచి 18, 19, 20 రోజులు గడిచేసరికి ఆ పాత్రలో అసలు తిండే తినడం మానివేసింది. కాని ఎర్రపాత్ర మాత్రం కనుపించేసరికి పరుగెత్తుకు వచ్చేది.

వాటికి ఏరంగు ఎక్కువ ఇష్టమో కనుక్కుందామని ఆ చేపలకు వేరువేరు రంగుల గిన్నెలు— రెండింటిని దించి పరిశోధనలు జరిపారు. దాని ఫలితంగా చేపలకు ఏరంగు అయినా ఒకటేనని, ఎందులో తిండివుంటే దానివేపటకుని ప్రాకులాడుతాయని తేలింది. ఈ స్వభావంవల్లనే ఇవి తమాగర్వ శత్రువుల రాకను గమనించి పారిపోతూవుండడానికి అవకాశం కలిగింది. మామూలుగా చేపలు అన్నిరంగులను మనవలె యదార్థంగా చూడలేవని హెస్ అనే ఆయన అన్నాడు. రేచీకటితో బాధపడే మనిషికి, రంగు-గుడ్డివున్నవారికి అన్ని రంగులూ, బూడిదరంగులో, లేతగానో, ముదురుగానో కనుపించినట్టు ఆ చేపలకి రంగులుబూడిద రంగు తారతమ్యంగా కనుపిస్తాయని ఆయన అభిప్రాయము. అలాగని అన్నిరకాల చేపలకు ఈ రంగు జ్ఞానం లేదని చెప్పలేము నీటిని గురించి పూర్తిపరిశోధన ఇంకా జరగలేదు. మనకు ఇంతవరకు తెలిసినదల్లా కొన్నిరకాల చేపలలో రేచీకటివున్నదనే. గండుమీను చేపను గురించి ఒక జెస్తవాడు ఇలా అన్నాడు: నీను ఒకేసారి గాలమువేస్తే చేప లాగిందట. అదేమిటో చూద్దామని గాలాన్ని పైకి లాగితే చేపకన్ను దానితో బయటకు వచ్చింది. తిరిగి గాలాన్ని వేస్తే ఆ చేప ఆగాలాన్ని మింగింది. ఈసారి ఏమివస్తుందో అని పైకిలాగి చూచేసరికి చేప పడింది అప్పుడు ఆ చేపను పట్టుకొని పరిశీలిస్తే కన్ను కనపడలేదు. పైగా కొత్తగా పెరికి పారవేసినట్టు కనపడింది. ఇదేమిటి తన కన్నును ఈ చేప తానే తిన్నది అని ఎవరైనా హాస్యం చేయవచ్చు. అసలు సంగతి ఏమంటే మెరిసే వస్తువును చూచేటప్పుడు నోటితో పట్టుకునే ప్రక్రియ చేపలో పనిచేస్తుంది. మామూలు జీవితంలో ఈ విధంగా పట్టుకున్న తిండి నూటికి 99 పాళ్ళ దానికి లాభించింది అన్నమాట. అందువల్ల ఆ అలవాటు చొప్పున మెరిసేకన్నును నోటవేసుకుంది. తన కన్నునే తాను తింటున్నట్టు దానికిమాత్రం ఏమి తెలుసు?

చేపల చూపులోకూడా కొంత తేడాలేకపోలేదు. బురదమట్టకూ, పొలసకూ చూపు సూక్ష్మత ఒకటేగా ఎలా వుంటుంది? పొలసలు వెలుతురు నీడ. తేడాలను సూక్ష్మంగా గుర్తిస్తాయి. కొన్ని చేపలు గాలానికి ఎరను కట్టకుండా వేరేవిధంగా తయారుచేసిన ఏ రంగు ఆహారాన్ని తగిలించినా బాగా తేడా తెలియకపోవడం చేత పట్టుకుంటాయి.

చేపలకు మన కళ్ళలాంటి కళ్ళేవున్నా నీటిలో మాత్రమే ఎల్లప్పుడూ చూడడానికి పనికి వచ్చే కండ్లవి. దేనియావునైనా ఇవి స్థూలంగా మాత్రమే చూడగలవు. చేపలు సూదికంటితో చూడలేవు, మనకిమల్లే వాటికి రకరకాల ఆలోచనలూలేవు. తలలో చిన్నగుంటలు రెండు కనుపిస్తాయి. ఇవే చేపకి చెవులు. వీటికి మనవలె పైచెవిలేదు. లోపలి చెవిభాగమూ లేదు. మధ్యచెవి మటుకు వున్నది. ఇందులో కొన్ని రకాల చేపలకు కర్ణశిలలని రాళ్ళు ఉంటాయి. ఈ రాళ్ళమీది గీతలను చూచి చేపల వయస్సు చెప్పవచ్చు. సాధారణంగా చక్రానికొక సంవత్సరమని ప్రతీతి. ఏవోకొన్ని చేపలు మాత్రం పచ్చగా శబ్దాలు చేస్తూవుంటాయి. వేర్వేరు అవయవ రూపాలకలయికవల్ల అవి ఆ వినాదాలు చేయగలుగుతున్నాయని వైజ్ఞానికుల విశ్వాసం. చేపలన్నింటిలోను వినికిడిశక్తి చాలా వరకు వుండవచ్చు. కాని, ఒక్కొక్కసారి ఎంత పెద్దశబ్దంచేసినా ఇవి కదలిపోవు. ఇందువల్ల అవి చెవిటివని గ్రహించడానికి వీలులేదు. అవి అసలు ఆ శబ్దాలను పట్టించుకోవనే ఊహించుకోవాలి. ఏదో కొంచెం వినికిడి ఉన్నా అది అంతలెక్కలోనిది కాదు దాని ఈ హా ప్రపంచం అంతా పార్శ్వ రేఖ మండలంమీదే ఆధారపడి ఉంది. మంచి ముంగ్లు కట్టిన చేపను పరిశీలిస్తే తలనుంచి తోకవరకు ప్రక్కలలో రెండు రేఖలు కనుపిస్తాయి. సొర, ఏలాము, ఉకే చేపలలో ఈ గీతలు అద్దంగా కనుపిస్తాయి. వీటిల్లోనే చేపకు ఉపయోగపడే సున్నితమైన జ్ఞానేంద్రియాలకూర్పు ఉంటుంది. బురదనీటిలోను, అర్ధరాత్రివేళ అన్ని వంగతులూ గ్రహించడానికి ఇవి తోడ్పడుతూవుంటాయి. శత్రువు దాపునవుంటే వాటి తోడ్పాటుతోనే ఇది గ్రహించగలుగుతాయి. అంతే ఇది కంటిపనీ, చెవిపనికూడా చేస్తూందన్నమాట. చేప ఈదేటప్పుడు దేహంతోనో, రెక్కలతోనోఅలలు కల్పిస్తుంది. ఈ అలలు గట్టుకో, లేక రాతికో, లేక మరొక చేపకో తగిలి చిన్న తరంగాలవలె ప్రతిబింబిస్తాయి. వీటిని ఈ రెండు ప్రక్కల వున్న రేఖలవంటి జ్ఞానేంద్రియాలతో పరిశీలించి అర్థాన్ని గుర్తిస్తుంది. వీటితోడ్పాటుతోనే నీటి వత్తిడినీ, ప్రవాహాలాన్నీ, దిక్కునీ కూడా గ్రహిస్తుంది. చేపల దేహతత్వం దీనికి అనుగుణంగా వుంటుంది. దేహానికి ఇరుప్రక్కలా ఒకే ఒత్తిడితో నీళ్ళలో ఈదడం, పైజ్ఞానం ఈ దేహతత్వం వీటన్నింటినీ సమన్వయ పరిచి కొన్ని చేపలు, పొలస, సాలమన్, మలుగు మీనులు, ఈల్స్ కొన్ని వందల మైళ్ళు వలస పోయి గుడ్లు పెట్టగలుగుతున్నవి. చేపలకు ముక్కు రంధ్రాలున్నాయి. కొన్నిటిని యివివిశ్వాసకు పనికిరావు, అన్నింటిలోనూ ఒకటే విధంగా వాసన చూడలేవు. సొర చేప

నలుపు, తెలుపు, తోకవద్ద ఎరుపు రంగులు. ఎలాంటి పరిసరాలకు తగినట్లు అలా రంగులు మార్చుకోగలదు

ప్రయోగంలో ఊపిరి ఒక కార్డం ముక్కని నీటికిపైగా కొంచెందూరంలో వ్రేలాడ దీసిందట. దానిని చేపలు చూడడానికి వీలుగా వాసనమాత్రం తగులకుండా అమర్చింది. ఈ చేపలు దానిని చూచి, చూచి నీళ్ళలోనుంచి ఎగిరి ఎగిరి అందుకుని తినేవి. ఈ విధంగా కొంతకాలం అలవాటుచేసిన తరువాత, ఆ కార్డపు ముక్క సురుగుచక్రంలో నుంచి కనపడేటట్లు అమర్చింది. ఈ చేపలు ఆ రంగుకూ, దాని వెనుకనున్న చక్రానికి అనతికాలంలోనే మనస్సులో ఒక సంబంధాన్ని ఏర్పరచుకొన్నవని ధృవపడిన తరువాత, కార్డం మినహాయించి రంగు చక్రం ఒక్కటే పెట్టింది. అప్పుడు కూడా ఆ చేపలు మామూలుగానే ఎగరడం మొదలెట్టాయి. ఒక రకం బురదమట్టలు నీలవర్ణపు చక్రాన్ని చూస్తే తిండి దొరుకుతుందని, ఎర్రదానిని చూస్తే దొరకదని నేర్చుకున్నాయట. అంతే కాకుండా అవి మేతమేసే మనుష్యుల జాడలను గుర్తించగలిగాయి, కాని వాటికి పరిచయంలేని పక్కలనువేస్తే తినలేదట. చేపలన్నీ ఈ విధంగా కొద్దిపాటి తిండిచూపుకలయికలు, చిన్న అనుబంధాలు నేర్చుకొంటే ఆ అలవాట్లను త్వరలో వదల్చుకోలేవని తెలుస్తున్నది. చేపలన్నింటిలోను ఈ అలవాటులు కొద్దో గొప్పో కనపడుతూనే వుంటాయి. మరొకరకం చేపలలో కొంచెం తెలివితేటల ప్రదర్శన కూడా లేకపోలేదు. దానిని పరిశోధించడంకోసం ఒక శాస్త్రవేత్త గాలాన్ని కప్పిపుచ్చి ఒక చేపకు వేశాడు. అది మింగింది. దానిని లాగలాగి నీళ్ళలోవేసి మరల గాలం వేశాడు. మళ్ళీ పట్టుకుంది. ఎన్నిసార్లువేసినా అన్నిసార్లు ఈ విధంగా పట్టుకోవడంతో ఈ చేపలు ఆకలితో బాధపడుతున్నవని అనుకున్నారు. మరొకదానిమీదవేసి చూచి ఇదే ఫలితం కలిగేసరికి ఈ జాతి చేపలన్నీ అనుమానం లేనివని ధృవపరచుకున్నారు. అప్పుడు ఆ చూపు గాలానికి రెండు అంగుళాలపైన విద్రకాగితం కట్టి నీళ్ళలోకి వదిలితే ఒక వారం రోజులవరకూ ఒక్కచేప అయినా దానిదగ్గరకు చేరితే ఒట్టు. 8, 9, 10, 11 దినాలు గడిచే సరికి మాత్రంఇది ఈ గాలాన్ని మింగడం మొదలుపెట్టింది, మరల 12 వ రోజున ఎర్ర కాగితం తీసేవరకు అది ఎర్రను మింగనే లేదట. 13 14. 15 రోజున ఎర్రను మింగకుండా ఎర్రకాగితాన్ని పరీక్షించిందట. 16 వ రోజునుంచి 22 వ రోజు దాకా ఎంతో జాగ్రత్తగా కొద్దికొద్దిగా కొరకడం ప్రారంభించిందట. మొదట్లో స్వభావసిద్ధంగా గుటుక్కున మింగినా, కొన్నిరోజులు పోయేసరికి తెలివి తేటలతో ఉపాయించడం నేర్చిందట. ఇంతకుమించినతెలివితేటలు చేపలలో కనపడడం లేదు. దీనికికారణం స్తన్య జీవులలోవలె దీనికి మెదడు అంతగావృద్ధిచెందక పోవడమే కావచ్చు.



కదిలేకన్ను ఇతరుల కంటబడకుండా తప్పించుకొనగల సామర్థ్యం గలిగి ఎర్రసముద్రంనుంచి చైనా వరకు దీని స్థావరం

బుట్టలోపెట్టిన మాంసాన్ని వాసన చూడగలదని జనవాక్యం. బెడిసలు నీటిలో కొట్టుకువస్తున్న వస్తువులను పట్టుకొని వాసనచూచి ఎంతో అత్యాశగా తోసివేస్తాయట చేపలకునోరుంది. దవడలున్నాయి కాని నాలుకలేదు.

దేహంలో వివిధ భాగాలలో వివిధ రుచులను కనుగొనే ఏర్పాటులుంటాయి. కొన్ని చేపల తోక రెక్కప్రాంతంతో రుచిచూస్తే మరికొన్ని తోక ప్రాంతాన్నే జిహ్వగావాడతాయి. ఈ విధంగా రుచిచూచే సౌకర్యాలు కొన్నిరకపు చేపలలోనేవుంటే నీటిలో రసాయనిక పదార్థాలను గ్రహించేగుణం అన్ని చేపలకూ వుంటుంది. కాని చేపలలో స్పర్శజ్ఞానం అంతగావున్నట్లు కనపడదు. అయితే అక్కడక్కడ కొన్నిచేపలలో స్పర్శకు తోడ్పడే బుడిపెలు వుండవచ్చు. పెదవులే ఈ పని చేయవచ్చు. మీసాలు, గడ్డంక్రింది చిరుకు దాడీ కూడా ఈ స్పర్శజ్ఞానానికి పనికివస్తుందని కొందరు అంటారు. వీటన్నింటిని తడిమిచూచే మానవ ప్రాంతాలకు సరిపోల్చవచ్చు.

గెర్నార్డ్ అనే ఆయన బురదప్రదేశాలలో వుండే మట్టగిడస, క్రౌరమీను రకం చేపలమీద చక్కని పరిశోధనలు జరిపింది. ముందు వీపు గమీనులు వున్న నీటిలోనికి ఒక దానిలో మాంసమూ, మరొక దానిలో దూదిపెట్టి రెండుముక్కలూ నీళ్ళలోకి దింపింది. అప్పుడు చేప మాంసపుముక్కను పట్టుకొని పీకుతూవుండగా క్రౌరమీను దీనిసంగతే పట్టించుకోవడం మానివేసింది. ఏదైనా కదిలితే మాత్రం దానిని తీవ్రంగా పరిశీలించి చూచేది, మరొక

పరీక్షా ఫలితాలు ప్రకటించరాదని దావా

బొంబాయి యస్. యస్. యల్. సి. బోర్డుపై విద్యార్థుల చర్య

పూనా, జూన్ 2 — బొంబాయి రాష్ట్రంలో స్కూల్ ఫైనల్ పరీక్షల ప్రశ్నపత్రాలు వెల్లడైనందున మొత్తం స్కూల్ ఫైనల్ పరీక్షలు చెల్లవని కోరుతూ పూనా జాయింటు సివిల్ జడ్జి కోర్టులో నలుగురు విద్యార్థులు దావా వేశారు. దావా తేలేవరకు పరీక్ష ఫలితాలు ప్రకటించకుండా ఉత్తరువు చేయాలని ఒక ఇంజంక్షన్ పిటిషన్ కూడా పెట్టారు.

నేడు ఈ పిటిషన్ పైన రెండు పక్షాల వాదన జడ్జీ విని జూన్ 4 వ తేదీకి తీర్పు వాయిదా వేశారు. కోర్టులో దావా చేయడానికి వాదులకు హక్కు లేదని బోర్డుతరపున వాదించారు. సక్రమంగా పరీక్షలు నిర్వహించలేనందుకు బోర్డు వారు నష్టపరిహారంకూడా యివ్వాలని దావాలో కోరబడినది.

ఈమధ్యనే కొత్తగా సృష్టించబడిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ పదవికి ఇండియా ప్రభుత్వంచే నియమింపబడిన శ్రీ ఎ. యస్. లాల్ ఇంగ్లండునుండి జూన్ 3 వ తేదీన బొంబాయి వచ్చారు. ఈయన యిదివరకు బ్రిటనులో ఇండియా ట్రేడ్ కమిషనర్గా వుండేవారు.

• • •

జూన్ 28 వ తేదీన కోయంబత్తూరులోని ఫారెస్టుకాలేజి కాన్వొకేషన్కు ఇండియా ఆహార శాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్రాం అధ్యక్షతవహించారు. ఫారెస్టు పరిశోధన కేంద్రం అధ్యక్షుడు ఉపన్యసిస్తారు.

• • •

శరణార్థుల ఆస్తిపాస్తుల రక్షణాధికారిలో కలిసి పనిచెయ్యడంకోసం ఇండియా ప్రభుత్వం కరాచీలో ఒకరిని, లాహోరులో మరి ఒకరిని మొత్తం ఇద్దరు లయిజాన్ ఉద్యోగులను నియమించింది.

శక్త్యుత్సాహాలు బాగా కలుగుతవి
ఇది అంతశ్శుద్ధి ఫలితం

మీ పాపాయి ఆరోగ్యంగా, ఉల్లాసంగా దేహపుష్టి కలిగి వుండాలని మీరు ఆశాపడుతూ వుంటారు కదూ! ఆండ్రూస్ లివర్ సాల్ట్ మీపాపాయికి కడుపుశుద్ధి చేస్తుంది. ... మీ పిల్లలకు, పెద్దలకు కూడా ఆండ్రూస్ ద్వారా అంతశ్శుద్ధి ఎందుకు కలుగుతుందంటే, ముందు ఆండ్రూస్ నోటిని శుభ్రపరచి, ఆకలిని పోగొట్టుతుంది. తర్వాత.... కడుపు శుద్ధి చేస్తుంది. ఆ పిమ్మట.... లివరును సక్రమ స్థితిలో వుంచుతుంది. తుదకు.... మూడింటి విరోచన మవుతుంది. ఎప్పుడయినాసరే పిల్లలకు హాయిని, దన్నిదనాన్ని ఒనగూర్చే పానీయంగా ఉపకరించడానికి ఆండ్రూస్ సరియైనది.

అత్యుత్తమమైన విరేచనకారి ఆండ్రూస్
ANDREWS LIVER SALT
K.142

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు : మచిలీపట్టణము — స్థాపితము : 1923

రజతోత్సవ సర్టిఫికేట్లు విడుదల

బ్యాంకుయొక్క రజతోత్సవ సందర్భమున బ్యాంకువారు మూడు సంవత్సరముల సర్టిఫికేట్లను యీ క్రింది రెండు తరగతులవారిగా 20-11-48 తేదీనుండి 30-6-49 వరకు జారీ చేయుటకు నిశ్చయించారు.

ప్రస్తుతము చెల్లించవలసిన మొత్తము	మూడు సంవత్సరముల అనంతరం తీసుకొను మొత్తము
రు. 450/— లు.	రు. 600/— లు.
రు. 900/— లు.	రు. 1000/— లు.

ఇతర వివరములకు ఆఫీసునందైనను తెలుసుకొనవచ్చును.

త్యాగరాయనగర్ ఆఫీసు :	మద్రాసు బ్రాంచి :	మైలాపూరు ఆఫీసు :
81-82, పాండీ బజార్	378, ఎస్ప్లనేడ్	49, కచేరీ రోడ్డు

ఉత్తర సర్కారులందంతటను, ఒరిస్సా రాష్ట్రములోను మా ఆఫీసులు కలవు.

వారణాశి కృష్ణమూర్తి,
యం. ఏ., బి. కాం., యల్. యల్. బి., సి. ఎ. ఐ. ఐ. బి., జనరల్ మేనేజర్.

వసంత కుసుమాకరం.
అతిమూత్రము, మధుమేహము (DIABETES) మొదలగు వ్యాధులను పోగొట్టి బలము నిచ్చును
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయం.
చింతలూరు. ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా

గవర్నమెంట్ రిజిస్టర్డ్ నెం. 2097

ప్రయిజు రు. 6,000

పూర్తిగా గ్యారంటీ చెయ్యబడినది

నమ్మకమైన వ్యవహారము. — పోటీ నెం. 1.

మొదటి ప్రయిజు : రు. 4,000 ఆల్ కరెక్టు.
రెండవ ప్రయిజు : రు. 2,000 ఎక్కువ చతురములు పంపేవారికి.

చతురములు పోస్టుచేయుటకు కడపటి తేదీ : **18-6-1949**
ఫలితములు : **30-6-1949**

ప్రవేశరుసుము : 1 చతురముకు 8 అణాలు. 12 చతురములకు రు. 5.



గెలుపు విధానం: ఇక్కడ అయిదు ఖాళీ గళ్ల కలవు. ఈ గళ్ళలో పై నుంచి క్రిందకు - ఎడమనుంచి కుడివైపునకు 1 మొదలు 5 వరకు గల అంకెలను కూడితే మొత్తం 9 వచ్చునట్లుగా వెయ్యాలి. కరెక్టు సొల్యూషన్ "పీర్డన్ జహార్మల్" బ్యాంకి లిమిటెడ్, మదరాసులో డిపాజిట్ చెయ్యబడినది.

మీ పేరు, విలాసము పెద్ద అక్షరాలతో వ్రాస్తూ, తెల్లకాగితంపై ఎన్ని ఎంట్రీలయినా పంపవచ్చు. ఎంట్రీలతోపాటు మనియార్డరు రసీదుకూడా పంపాలి. అన్ని విషయాలలోను మేనేజర్ నిర్ణయమే న్యాయమైనది, న్యాయబద్ధమైనది. కరెక్టు సొల్యూషన్, ప్రయిజు లిస్టుకోసం రెండు అణాల ప్రవేశ రుసుముతో చేర్చిపంపండి.
మీ ఎంట్రీలు, ఏజా ఈ చిరునామాకు పంపండి:

COMPETITION NO. I
SPORTS POOLS: (A) 11, Mclean Street, Madras-1.



అరుణ జనని
హెయిర్ ఆయిల్
నిపుణ వైద్య సమ్మతముగా ప్రసిద్ధ వనమూలికలు పరిశుద్ధ కొబ్బరినూనెలతో తయారైన పరిమళతైలము
అరుణకాంతి జగములకు వృద్ధి. అరుణజనని కురులకువృద్ధి కురులసౌందర్యమును పెంచును. అరుణజనని కురులను పెంచును
అరుణ ప్రాడక్ట్సు (తెనాలి) చీరాల.

బాలాభ్యుదయమే దేశాభ్యుదయం

బ్రిటన్‌లో బాలసంఘాల స్థాపనకు ప్రశంసాపాత్ర కృషి

పెద్దవారికి పెద్ద సమస్యలు వున్నట్లే, బాలబాలికలకు కూడా కొన్ని సమస్యలు వుంటాయని రెవరెండ్ జార్జిలాంగ్ గ్రహించి, వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు.

వెస్టలండన్ పేటలో మతగురువైన జార్జిలాంగ్ గత మహాయుద్ధంలో పనిచేశారు. సాహసోపేతుడు.

బర్మారంగంలో జపాన్ వారు విజయ పరంపరలు పొందుతూ ఇండియా సరిహద్దులను సమీపించినప్పుడు, బ్రిటిష్ సైనిక వీరుడు విన్‌గేట్ దళంలో జార్జిలాంగ్ సైనికులకు మతగురువుగా వున్నారు.

అప్పట్లో జపాన్ సైనిక శ్రేణులను చొచ్చుకొనిపోయి, వెనుక [illegible] విన్‌గేట్ వ్యూహం పన్నారు. ఇది [illegible] తలకాయ పెట్టడంతో తుల్యం, అయినప్పటికీ విన్‌గేట్ ఇందుకు సాహసించి తన దళంలోకి [illegible] బ్రిటిష్, ఇండియన్, గూర్ఖా సైనికులను చేర్చుకొని వెళ్ళారు.

ఈ సాహసకృత్యంలో పాల్గొన్న విన్‌గేట్ సైనికులలో చాలామంది మరణించారు. కొందరు జపాను వారికి ఖైదీలుగా పట్టుబడ్డారు. మిగిలిన వారు ఎట్టకేలకు తిరిగి జపానీస్ శ్రేణులను తప్పించుకొని తిరిగి వచ్చారు.

విన్‌గేట్ సైన్యంలో పనిచేసిన రెవరెండ్ జార్జి లాంగ్ ప్రస్తుతం బాలబాలికల అభ్యుదయానికై కృషిచేస్తున్నారు.

యుద్ధంలో విధ్వంసమైన వెస్ట్‌లండన్ పేటలో ఒక రోజున రెవరెండ్‌లాంగ్ వెళుతుండగా, బాలురు ఆటలాడడం చూశారు, ఇళ్ళు కూలిపోయి, అడుగుతీసి అడుగు వెయ్యడానికి వీలుకాని ప్రదేశాన్ని బాలురు బాగుచేసి ఆటలాడుకుంటున్నారు.

ఇదిచూచి, బాల సంఘాన్ని స్థాపించాలని రెవరెండ్ లాంగ్ నిశ్చయించారు. ప్రపంచంలో పలుచోట్ల ప్రజాహితులు బాలాభ్యుదయానికై ఇదే విధంగా పని చేస్తున్నారు.

రెవరెండ్‌లాంగ్ బాల సంఘాన్ని స్థాపించి రెండు సంవత్సరాలైంది. కాని, ఆయన కోరిక ఇంకా సఫలం కాలేదు, వెస్ట్‌లండన్ బాల సంఘానికి ప్రత్యేకంగా ఒక క్లబ్బు భవనం, క్రీడాస్థలాలు కావాలి. కాని, చాలావరకు ఈయన తన ప్రయత్నంలో కృతకృత్యులయారు.

రెవరెండ్‌జార్జి బాలసంఘాన్ని స్థాపించిన వెస్ట్‌లండన్‌లో ఒక దృశ్యం
బాంబు దెబ్బలకు పాడుపడ్డ ప్రదేశాన్ని బాలుర క్రీడాస్థలంగా తయారుచేస్తున్నారు

బ్రిటన్‌లో 20 సంవత్సరాలకు లోపుగల బాలబాలికలందరకు క్రీడావినోదాది సౌకర్యాలు సమకూర్చాలని బ్రిటిష్ జాతీయ యువజన మండలివారు కృషి చేస్తున్నారు.

యుద్ధ పీడితులైన అనేక కుటుంబాల వారికి సరిగా నిలవ నీడ కూడాలేదు. అటువంటప్పుడు బాలబాలికలకు క్రీడావినోదాల్ని సమగ్రంగా సమకూర్చడం బహుకష్టం. అయినప్పటికీ బ్రిటిష్ జాతీయ యువజన సంఘం వారు విధివిహితంలేకుండా బాలాభ్యుదయాపేక్షతో కృషిచేస్తున్నారు.

ధనిక జాతీయాభివృద్ధికి బాలబాలికలే ప్రధానం వారిలో నూతనోత్తేజ ప్రయత్నాలు వెల్లివిరియాలి.

పౌరస్వత్వ బాధ్యతలను వారు గుర్తించేట్లు శిక్షణ యివ్వడం అవసరం. సంపూర్ణ విద్యాసౌకర్యాలు కలిగించాలి. ఆటల ద్వారా, వినోదాల ద్వారా వారి బుద్ధిని వికసింప చెయ్యాలి.

ఇవన్నీ ఇప్పటితరం వారు సమగ్రంగా సమకూర్చిననాడే భావిసంతతి సుఖికింగా, ఆనందదాయకంగా, సుశిక్షితంగా వర్ధిల్లగలదు.

బ్రిటిష్ జాతీయ యువజన మండలి లక్ష్యం ఇదే. ఈ మండలి చేస్తున్న కృషితో బ్రిటిష్ ప్రభుత్వం సహకరిస్తున్నది.

యువజన మండలిలో ఇంతవరకు 14 నుంచి 18 సంవత్సరాలమధ్య వయస్సుగలవారు అప్పుడే 2,00,000 మంది వున్నారు. ఇందరు సభ్యులుగా వుండడంబట్టే యువజన మండలివారి కృషి ఎంతవరకు ఫలప్రదమైనదో విదిత మవుతున్నది.

ఈ ఉద్యమాన్ని ప్రత్యేకంగా 1925 లోనే నాటబడింది. దేశంలో అక్కడక్కడ గల బాల సంఘాల నన్నిటినీ కలిపి ఒక మండలిని స్థాపించాలని ఆ సంవత్సరంలో జరిగిన కృషి ఫలితంగా బాల సంఘాల మండలి (నేషనల్ అసోసియేషన్ ఆఫ్ బోయిస్ క్లబ్స్) ఏర్పడింది.

బాల సంఘాల మండలి వారి లక్ష్యం 7,000 బాల సంఘాలను స్థాపించడం. కాని, యుద్ధం మూలంగా వీరి కృషికి అంతరాయం కలిగింది. మళ్ళీ వీరు పునః ప్రారంభించిరి. ఇంతవరకు 25,00 సంఘాలను నెలకొల్ప గలిగారు.

గ్రామీణ సంఘాలలో సగటున 30 మంది, నగరాలలోని సంఘాలలో సగటున 400 మంది సభ్యులు వున్నారు.

బాలాభ్యుదయానికై బ్రిటన్‌లో కృషి జరుగుతున్నట్లే, ప్రపంచంలో పలుదేశాలలో కూడా కృషి జరుగుతున్నది.

యుద్ధపీడిత దేశాలలో బాల సంఘాల ప్రచారం త్వరితగతిని సాగకుండా వున్నప్పటికీ, అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా, కెనడా మున్నగు దేశాలలో ఇదివరకే అనేక సంఘాలు ఏర్పడివున్నాయి.

కాని, బాల సంఘాల సమ్మేళనకు ఇంతవరకు అంతర్జాతీయ సంస్థ ఏర్పడలేదు. అందుచేత, బ్రిటిష్ బాల సంఘాల మండలివారు అంతర్జాతీయ సంస్థను నెలకొల్పాలని యోచిస్తున్నారు.

బ్రిటిష్ బాల సంఘాల మండలి ప్రస్తుత నియమావళి ప్రకారం విదేశాల సంఘాల్ని ఈ మండలిలో చేర్చు కొనరాదు. అందుచేత, ఈ నియమావళిని సవరించి అంతర్జాతీయ బాల సంఘాల సమితిని స్థాపించాలని ఆలోచన జరుగుతున్నది.

ఈ నియమావళిని సవరించు కొనడంద్వారా బ్రిటిష్ బాల సంఘాల మండలి వారు విదేశాలలోని బాలసంఘాలకు ఇతోధికంగా సహాయం పడగలరు.

బాల సంఘాలను ప్రోత్సహించడంలో, సంఘాల పట్ల బాలబాలికలకు అమితాసక్తి కలిగించడంలో రెవరెండ్ జార్జిలాంగ్ అందెవేసిన చెయ్యి.

ఆయన బాల బాలికల మనః ప్రవృత్తిని ఇట్టే గ్రహించ గల సూక్ష్మజ్ఞానం గలవారు. ఒక ఇంగ్లీ ముండో, వీధి ప్రక్కనో, సారు పక్కకొండలోనో బాల బాలికలు ఆడుకోవడం చూడాడంటే రెవరెండ్ జార్జి వారివద్ద చేరుతారు. బాలురలో బాలుడై పోతారు.

గోళీకాయలను ఆడుకుంటున్న పిల్లవాళ్ళతో చేరి తనుకూడా గోళీకాయలాడుతాడు. ఆయన వారి ఆటలో మునగగనపించుకుంటాడు.

ప్రస్తుతం బ్రిటన్‌లోని బాలసంఘాలలో అధిక సంఖ్యాకులు "ముష్టియుద్ధం" (బాక్సింగ్) అంటే చెవికోసుకుంటారు.

"ముష్టియుద్ధం" శిక్షణ పొందుతున్న బాలసంఘం

బాలుర అభీష్టాన్ని గ్రహించి రెవరెండ్ జార్జి తన పేటలోని బాల సంఘ సభ్యులకు తగు సలహాలు యివ్వడానికై బాక్సింగ్‌లో ప్రతిభ చెందిన పాక్‌డేవిస్ కోరారు.

రెవరెండ్ జార్జి యాదృచ్ఛికంగా ఆరు సంవత్సరాలు విదేశాలలో వున్నారు. తిరిగి స్వదేశానికి వచ్చినప్పుడు బాంబు దెబ్బలకు విధ్వంసమైన కొంపలు కానవచ్చాయి

ఆరు సంవత్సరాల క్రిందట తను చూచిన పసికందులు పాడుపడ్డ ప్రదేశాలలో [illegible] ఆడుకొనడం చూశారు.

ఈయన స్థాపించిన బాల సంఘంలో చాలామంది రోమన్ కాథలిక్ మతస్థులైనప్పటికీ, జాతి, మత వివక్షత లేకుండా ప్రతివారు చేరవచ్చు

బాలురతో రెవరెండ్ జార్జి గోళీకాయలాట

బాలానందం

★ ఫణీంద్రుడు

శ్రీ హరి లక్ష్మీనరసింహం

సంక్రాంతిపండుగ వచ్చింది క్షేత్రలక్ష్మి పంటపాలలకు నిసుగెత్తి [illegible] ప్రతి ఇంట్లోను ప్రవేశించి ఆడుకొంటున్నది. కాగా, ప్రతియింట్లో క్రొత్తకోతలతో కళకళలాడుతోంది. కూటికై కోటి విద్యాప్రదర్శనాలు ప్రతి చోట జరుగుతున్నాయి ఊళ్ళో పిల్లలందరూ సంతోషంతో కిలకిలనవ్వుతూ ఆనందంతో ఆడుకుంటున్నారు. పిల్లలు అందరూ క్రొత్తగుడ్డలు కట్టుకుని వీధులలో ఆట పాటలు చూడుకుంటూ మామూలు వేళకు కథలు వినడానికి తాతయ్య దగ్గరికి వచ్చారు.

వాకిలిముందు పూలమొక్కల మధ్యవేసిన మంచాలమీద కూర్చుని [illegible] మొదలు పెట్టారో లేదో లోపలనుంచి తాతయ్య కూడావచ్చి కూర్చున్నారు. లోకాభిరామాయణము మొదట్లో మెల్లగానే ప్రారంభమైనా క్రమంగా తెలియకుండానే పోతుంది.

ఇంతలో ఒక పాములవాడు తాతయ్యకు దణ్ణంపెట్టి బుట్టలోనుంచి పామునుతీసి ఆడించడం ప్రారంభించాడు. పిల్లల దృక్కులన్నీ తిరిగివచ్చి పాముమీద వ్రాలినవి. మనస్సులలో సందేహాలు వేలకొలది బయలుదేరినాయి. తాతయ్యమీద ప్రశ్నలవర్షం కురిపించింది. "అసలు పాము లెట్లా పుట్టుతాయి? వాటి బేధా లెలా తెలుసుకోవాలి? అవి మగ తేడాలుంటయ్యా? "వాటికి సంగీతమంటే అంత యిష్టం ఎందువల్ల?" అంటూ, ఎవరికి తోచిన సందేహం వారు తాతయ్యనడిగారు.

అందరి సందేహాలు తీరుస్తానంటూ తాతయ్య చెప్పటం సాగించారు.

పాములు సాధారణంగా జ్యేష్ఠ ఆషాఢ మాసాలలో బాగుగ మదించి వుంటాయి. అప్పుడే స్త్రీ పురుష సర్పములకు కామోద్రేకమెక్కువై దాంపత్య ధర్మాన్ని నెరవేర్చుకొంటాయి. వర్షాకాలానికి పాముగర్భాన్ని ధరిస్తుంది.

స్త్రీలు ఎనిమిదిమాసాలు గర్భాన్నిధరిస్తే, పాము నాలుగుమాసాలే ధరిస్తుంది. కార్తీక మాసానికి గ్రుడ్లుపెట్టుతుంది. గ్రుడ్లసంఖ్య సుమారు 220 దాకా ఉంటుందట. ఇతర ప్రాణులకన్న దీనిలో ఒక విశేషమున్నది. తానుపెట్టిన గ్రుడ్లను తానే తింటుంది. అట్లు దాదాపు మూడువంతులు తిని వేసిన తరువాత మిగిలినవాటిని వాలితో వదలి వేస్తుంది.

ఇలా మిగిలిన గ్రుడ్లలో బంగారు చాయ గలిగినవి పురుష సర్పాలు. మొగలి రేకులవలె నుండేవి ఆడిపాములు, దిరిసెన పువ్వురంగుగల వి నపుంసకములు అవుతాయి.

ఈ విధంగా ఆరు మాసములకు ఆ గ్రుడ్లన్నీ పగులుతాయి. మొదట తల్లికడుపునుండి గ్రుడ్లుగా పుట్టి, మరల వాటినుంచి పుట్టుతవి గనుక పక్షులవలె "ద్విజ" (రెండు పర్యాయాలు పుట్టునవి) అని వీటిని పిలవ వచ్చు. గ్రుడ్లనుంచి బయటపడిన ఆ శిశువులలో పరస్పర స్నేహమేర్పడి వృద్ధి పొందుతుంది.

పాములకు ఆయుర్దాయం నూటయిరవై (120) సంవత్సరాలని మన గ్రంథాలు చెబుతున్నాయి. కాని అవి అనేక జాతులకు ప్రబల శత్రువులగుటచే ఏ ప్రమాదము లేక జీవించడం చాల కష్టం.

ముఖ్యంగా పాములకు మానవులుకాక నెమలి, చకోరము, గరుత్మంతుడు మున్నగు పక్షిజాతులు పిల్లి, ముంగిస, వరాహము, వృశ్చికము మున్నగు పశువులు. శత్రువులు ఇన్నింటిని తప్పించుకొనుచు జీవించుటకుగాను అడివోల్ల పుట్ట చెట్లలోనో పుట్టలోనో దాగివుంటుంది. నాల్గి ప్రమాదంలేక జీవించిన మానవుని కంటే ఇరవై సంవత్సరాలు ఎక్కువే జీవించగలదు.

అయితే, ఎకాలంలో పుట్టినవే [illegible] వుంటవి [illegible] అల్పాయుర్దాయముగలిగి [illegible] పోతవి, అయితే అట్టివన్నియు 75 సంవత్సరాలకన్న ఎక్కువ జీవించవు. వీటికి విషంకూడా అంత ఎక్కువ వుండదు.

గ్రుడ్డునుంచి బయటపడిన పాము పిల్లకు ఏడు రాత్రులు గడచిన పిమ్మట కోరలేర్పడుట ప్రారంభంకాగలదు. విషపు కోరలు [illegible] 21 వ రోజునే ఏర్పడుతుంది. కాని, అప్పుడే అది ప్రమాదకారికాదు. [illegible] రోజులు గడచిన తరువాత దాని విషము ప్రమాదకారి కాగలదు.

పుట్టిన [illegible] 6 మాసాలకు [illegible] పాము కూసము విడవడం ప్రారంభిస్తుంది. కొత్త చర్మము వచ్చిన తరువాత పాతదానిని వదలి వేయడమే కూసము విడవడం, అంతకంటేముందు [illegible] అక్కడక్కడ తెల్లగా వ్రేలాడుతూ వుంటుంది.

పాముకు పాదములు లేవని ప్రతివారూ అనుకుంటారుగాని, గోరోమములవంటి పాదములు గూఢంగా వుంటవని సంస్కృతభాష చెబుతోంది. అందుకనే దానికి "గూఢపాదని" పేరువచ్చింది. ఆ పాదాలుకూడ 240 వుంటవట. అయితే,వాటితో నడచుటకు వీలులేదు అందుకనే దానికి "పన్నగము" (పాదములతో నడవనిది) అని "ఉరగము" (ఎదురు రొమ్ముతో నడిచేది) అని. అంటారు.

పామునకు ముఖం వక్కటే వున్నా, నాలుకలు రెండు వుంటాయి 32 కోరలుంటాయి. అందులో నాలుగు విషపూరితములు, అంటే విషం కోరలలో వుంటుందనిగాదు. పాముకు విషం ఎప్పుడూ కుడికంటిలో వుంటుంది. కోపంవచ్చినప్పుడు అది తలకెక్కి నాడులద్వారా క్రిందికిదిగి విషపు తిత్తికి ప్రవేశిస్తుంది. పాముపైనా లుగు కోరలతో (యిష్టము వచ్చినదానితో) కాటువేసి తిత్తిని తాకించుతుంది. మానవునకొక్క కోరపోవ్పన నాలుగు మాసములకొ నాలుగు కోరలేర్పడుతాయి. నాలుగింటిలో చివరిది మరీ ప్రమాదమైనది. మన పూర్వులీ నాలుగుకోరలకు నాలుగుపేరులు పెట్టియున్నారు. "మకరీ"—"కరాళి"—"కాలరాత్రి"—"యమదూతి" అనివాటిని అంటారు. ఈపేర్లనుబట్టే ఒకదానికన్న మరియొకటి భయంకరంగ వున్నట్లు అర్థమౌతుంది పాముకాటుజాతి, దానిఆకారవిశేషాలను పరికించి నాగేంద్రమే కోరతో గరచినది. ఎందులకు గరచినదీ తెలుసుకొనవచ్చు. అట్లు తెలిసికొని వైద్యులు సమయోచితముగ పరిచర్య చేయవలసి వుంటుంది.

పాముకరచుటకు ముఖ్యంగా ఏడు కారణములున్నవి, ఇతరులచే త్రొక్కి బాధపెట్టబడినపుడు, పగబట్టివున్నపుడు, భయపడినపుడు, సంతానాన్ని రక్షించుకొనవలసివచ్చినపుడు, మదించినపుడు, ఆకలివేసినపుడు, విషధార మెక్కువైనపుడు అది కరుస్తుంది. ఏకారణము లేకపోతే కాలకర్మను తప్పించుకొనుట కూడ అప్పుడప్పుడు సంభవమే. పాము ఏకారణము కాటువేసినదో గాయమునుబట్టి తెలిసికొనడానికి కొన్ని సూచనలు కూడా మన పెద్దలుచెప్పారు. కరచిన వెంటనే భయముకారణంగా పాము తిరిగితే త్రొక్కబడి కరచినదనడానికి గుర్తు. పగబట్టి వుండిన భయంకరముగ వ్రణమేర్పడునట్లు కరచి కసితీర్చు కొంటుంది. భయపడిన పాము హడావుడిగా ఒకకాటు వేస్తుంది. కొద్దిగా [illegible] కలుగును. మదించియున్నపుడు దేహాన్ని చీల్చి వేస్తుంది. విషధార మెక్కువై కరచినపుడు రెండు కోరల నాటుకొనునట్లు కరుస్తుంది. రక్తం ప్రవహిస్తుంది ఆకలికొనున్నప్పుడు, పిక్కలుతినినట్లు కాటువేస్తుంది. కాక [illegible] సంతానసంరక్షణముకై కరచినదని తెలుసుకోవచ్చు.

[illegible] కరచినపుడు కాటుపడిన ప్రదేశం [illegible] విరూపమును పొందుతుంది. [illegible] శరవేగముగా [illegible] కాటుపడిన వాడు నరకయాతనలనుభవిస్తాడు.

ఒక్కొక్కపాము కరచినప్పుడు దద్దుపలు మాత్రమెక్కును. కాని మరణభయముమాత్రం వుండదు. అష్టమి, నవమి తిథులందు కృష్ణపక్షం [illegible] నాగపంచమి మొదలగు దినములలో పాముకరచిన [illegible] చెబుతున్నవి. కాని, [illegible] విషతీవ్రత మాత్రం ఎక్కువగానే వుండును.

[illegible]

[illegible] అనేకచోట్ల [illegible] గలవో! అయితే, అంతమాత్రంచేతనే హాస్యాస్పదమగు కథలుగావు. వాటికి గూఢార్థములు కలవు. వేరొక సమయంలో చెప్పుకుందాము.

ఉత్తమ సర్పము శిరస్సుపై మణులుంటవని చెబుతారు గాని, ఇంతవరకెవరును చూచితేదు చూచినట్లు కథలు కూడాలేవు. చక్రవర్తి గారోవు వారికి ఫణీంద్రుడువచ్చి పడగతో గొడుగుపట్టెనని కథలున్ననూ ఎవ్వరూ చూడలేదు కాని, మృగేంద్రమునకున్న దర్పము, శీలి, రోషము, గాంభీర్యం ఫణీంద్రునిలో కనబడతాయి. పగబట్టిన ఫణీంద్రుడు శత్రువును చంపకాలకపోతే శాంతినొందడు.

ఉత్తమ సర్పములు నిజమైన జీవయాత్రను గడుపుతూ ఉంటాయి. జితేంద్రియులగు మహా యోగులవలే, ఋష్యులు, గిరి మాత్ర మాహారము గలిగి, దేవాలయములు, [illegible] మొదలగు పవిత్ర స్థలములలో నివసించుచూవుంటాయి. [illegible] చున్నట్లుంటవి. ఒకవేళ ఎవరినైన కరవవలసి వచ్చిన ఎదుగా ధైర్యముతో పొడుచుతోవచ్చి పురోభాగముననే కరచిపోగలవు.

రెండవరకము [illegible]. కప్పలను, ఎలుకలను కూడాతింటవి అధమరకము యిదియదియని విచక్షణ లేకుండా సర్వము భక్షిస్తాయి.

ఉత్తమజాతి సర్పములు సంచరించునపుడు మనోహరమగు కుసుమ సౌరభము వెదజల్లుడు చున్నట్లు, మంచిగంధ మంటప పూయుచున్నట్లు అవ్యక్తమగు పరిమళము నలుదిక్కుల వ్యాపిస్తుంది.

నీచ సర్పములు తిరుగాడునపుడు ముడుగు వాసన కొట్టుతుంది. అవి నివసించు ప్రదేశములు కూడా మలినములై వుంటవి.

ఇక, మహారణ్యాలలో వుండు అజగరాలు (మేకలను గూడా అమాంతము మ్రింగుతాయి) చూచిన మీలోని పిల్లలు భయపడి జ్వరముతో వారమురోజులు కూడా లేవరు. సముద్రంలో పెద్ద పెద్ద [illegible] వున్నట్లు పెద్దపెద్ద పాములుగూడా వుంటవన్నమాట.

పాముచర్మము చాల విలువైనది. చాల బాగా వుంటుంది. దానితో అనేక వస్తువులు తయారుచేస్తారు. పాములవాళ్ళు పాములను బట్టుకుని, దాని విషాన్ని పంపివైద్యుల కమ్ముకొని, కోరలు పీకిన పాములను యింటింటికి త్రిప్పుకుంటూ జీవించుతారు, పాములవారు బూర ఊదేటప్పటి కల్లా ఎంత ఓపిక లేకపోయినా ఫణీంద్రునికి మితిలేని ఉత్సాహం వస్తుంది.

వార్తావాహిని

కేవలం పోలీసులకు సహాయం చేయడమే హోంగార్డుల కర్తవ్యంకాదని, సకల విధాల సౌకర్యాలందువైన పౌరులను తయారుచేయడమే వారి విధియని బొంబాయిలో జరిగిన హోంగార్డ్సు ప్రదర్శనంలో బొంబాయి హోంశాఖామంత్రి ఉద్ఘాటించారు.

• • •

తూర్పు పంజాబు, పాటియాలా సంస్థానాల యూనియన్లలో జూన్ 16 వ తేదీన [illegible] దినోత్సవం జరపవలసిందిగా తూర్పు పంజాబు [illegible] ప్రకటించింది. [illegible]

• • •

గత ఫిబ్రవరి మాసంలో ఉద్యోగాలకోసం దరఖాస్తులు పెట్టుకొన్న మాజీసైనికులలో 9879 మందికి ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజీవారు ఉద్యోగాలు యిప్పించినారని డైరెక్టర్ జనరల్ ప్రకటించారు.

• • •

టిబెట్టు పంపుతున్న [illegible], రోలెక్స్, [illegible] గల 608 పెట్టెల వస్త్రాలను టిబెట్‌కు ఇండియా ఎగుమతి చేస్తున్నది.

• • •

తూర్పుపంజాబు హైకోర్టు అడిషనల్ జడ్జిగా పనిచేస్తున్న జస్టిస్ [illegible] ఇండియా ప్రభుత్వం హోంశాఖ [illegible] ఒక ప్రకటన చేసింది

• • •

[illegible]

• • •

[illegible]



నెల తప్పిందా? ఆందోళన వలదు!
బహిష్టు [illegible] గ్యారంటీ చికిత్స రు. 4/- వి. పి. 14 అణాలు. శక్తివంతమైనది రు. 15/- వి. పి. రు. 1/6/-
Kaviraj, S. K. CHAKRAVARTY (A. M),
126/2, Hazra Road, CALCUTTA-26.
Stockist:—MILTON & MILLER,
157, Broadway......MADRAS.



ఏజెంట్లు కావలెను
[illegible] కమీషను నెలకు దాదాపు రు 300/-లు ఆదాయం వుంటుంది. [illegible]
INDIAN TRADERS,
TANDA (FAIZABAD) U. P.

మహాలక్ష్మి మెటల్ వర్క్స్
విజయవాడ
"లక్ష్మీ బ్రాండ్"
అల్యూమినియం పాత్ర సామానులు అన్ని రకములు దొరకేచోటు.
వివరాలకు వ్రాయుడు:

ఆంధ్రరత్న మెడికల్ ఫార్మసీ వారి ఆంధ్ర రత్న
బ్రైనో-నాల్; 'జాస్మిన్' హెయిరాయిల్
[illegible]
అన్ని షాపులలో దొరుకును

సంజీవి బారు సబ్బు
SANJEEVI WASHING SOAP
SANJEEVI SOAP CO.
(SANJEEVI HOUSE)
Telegrams "IMMORTAL" Post Box No. 37
KAKINADA (East Godavari District)

అమెరికన్ ప్రభుత్వ కార్యాలయంలో వర్ణవిభేదం పాటించబడుతున్నది కనుక ఉపవిదేశాంగ మంత్రి పదవిని నిరాకరించిన రాల్ఫ్‌బంచ్ (కుడివైపు) తాత్కాలిక ఉపవిదేశాంగ మంత్రి జేమ్స్‌వెబ్‌తో సంభాషించినప్పటి చిత్రం

పంచాయతీల పునర్నిర్మాణం

తక్కిన రాష్ట్రాలవాటితో పోల్చినప్పుడు మన బిల్లులో కనిపిస్తున్న లోపాలు

పంచాయతీబిల్లు గ్రామ ప్రజల ఆశయాలను కొంతవరకే ఫలింపజేస్తుంది. మిగిలిన రాష్ట్రాల బిల్లులు, ముఖ్యంగా అస్సాంబిల్లు చూస్తే మనం చాల వెనుకనున్నామని చెప్పక తప్పదు. వివిధరాష్ట్రాలు తలపెట్టినబిల్లుల దృష్ట్యా మనబిల్లు మంచి చెడ్డలను పరిశీలిద్దాం.

అధ్యక్షుని ఎన్నిక

గ్రామ వ్యవహారాలు నేడు గ్రూప్ రాజకీయాల కోసం, పార్టీ పెత్తందారుల జులుముకులోబడి నడుస్తున్నవి. అధ్యక్షుని ఎన్నికకొరకు తలపెట్టిన నూతనవిధానం ఈ గ్రూప్ పద్ధతుల తప్పక వశం ద్వారా ఉపయోగపడుననుటలో ఏమాత్రం సంశయంలేదు. వేటివరకు అధ్యక్షుని ముందుగా నిర్ణయించబడటం, ఆయన పార్టీ అనుచరులనువిరిపి, వారే గెలుపొందుటకు ప్రయత్నించటం జరుగుతూంది. సమర్థులు పంచాయితీ సభ్యులగుటకే అవకాశమున్నది గాని అధ్యక్షుడుగా గ్రూపులంలేనిదే ఎన్నిక అగుటకు అస్కారంలేదు. ఎన్నికల పూర్వమే పార్టీలుగా చీలి అధ్యక్షుని హోదాకొరకు పోరు సల్పుట అలవాటయినది. ఈ బిల్లులో అధ్యక్షుని విషయమై ప్రజలకు అధికారంఇచ్చినందున గ్రూప్ లు పోవుటకు అవకాశంవున్నది. అయితే దీనితోపాటు ఒకసవరణ జరగాలి. పంచాయితీదారుకు అధ్యక్షునకు ఒక్కరే పోటీచేయరాదనే నియమం ఏర్పరచాలి. ఇలాచేస్తే కొంతకుట్ర తగ్గుతుంది. బాలట్ ద్వారా ఎన్నిక ఏర్పరచి ప్రజల శ్రేయస్సుకు కోరారు. గ్రామపెత్తందార్లు, తమ అధికార, ధనబలంచే ప్రజలను గ్రామసావిడిలోకి తీసుకొనివచ్చి తమకే ఓటుచేయవలెనని, "లేని ఎడల మీతివ్వలు మీవే"అని బెదరించుటచేత, చేతు లెత్తుటద్వారానె ఓట్లుఇవ్వవలసి ఉండుటచేత గత్యంతరంలేక తమ అభిమతం వేరేఉన్నా పెత్తందార్లకే ఓటుఇవ్వవలసినగతితప్పిందికాదు ఈ బాలట్ విధానం ఉత్తమమైనదైనందున గ్రూప్ పెత్తందార్ల మాయోపాయాలకు అస్కారం లేకుండా పోతుంది.

అధ్యక్షుని ఎన్నుకొనుట ప్రజల వరం చేసినప్పుడు ఆయనను తీసివేసేఅధికారంకూడా ప్రజలకు స్వగతం చేయకుండుట శోచనీయం. అధ్యక్షుని అభిమతంగాని తీర్మానం ఆమోదింపబడితే ఆ విషయం ప్రభుత్వానికి తెలియచేసి ప్రభుత్వం అభిమతమే ఉభయులు పాటించాలని ఉంటుందని బిల్లులో వుంది. ఇందువిషయమై బీహార్‌రాష్ట్రంలో అమలులో ఉన్న విధానం ప్రకారం పాలీనా రెండుమార్ల ఓటర్లను కోరకాలంలోనూ, పంట కాలంలోను అర్ధ సంవత్సరాల లెఖ్ఖకొరకు సమావేశపరచి చెప్పవలసిన జాప్యత అధ్యక్షుని మీద ఉంచబడింది. ఆ సమావేశాల కోరం. సగం ఓటర్లు అని నిర్ణయించబడింది. పరిపాలనా విధానం వక్రమంగాలేదని తలిస్తే ఆ సమావేశాల్లో అధ్యక్షునిమీద విశ్వాసరాహిత్య తీర్మానం పెట్టి తొలగించవచ్చు. అలా విశ్వాస రాహిత్య తీర్మానం పెట్టవలసిన అవసరం లేకపోతే మూడు సంవత్సరాలు పదవిలో ఉంటారు. అలాగే మన రాష్ట్రంలో ఏర్పరచవచ్చు. పాలీనా పంట కాలంలో ఒకమారే సంవత్సరం లెఖ్ఖలు చెప్పుటకై ఓటర్లను అధ్యక్షుడు సమావేశపరచాలి. విశ్వాసం లేదనుకొంటే అనాడు ఓటర్లే ఆయనను తొలగించి మరొకరిని ఎన్నుకొనవచ్చునని నియమం ఏర్పాటుచేస్తే సరిపోతుంది. అవసరంవుంది మెజారిటీవిశ్వాసం గోల్పోతేనే ఆయన

శ్రీ
ముక్తేవి రంగాచార్యులు

పండు మీ జీవితం ఆఖరివరకు ఫలితం చెప్పాను

పితురార్జితం, స్వార్జితం, ఇతర ప్రావర్తీ సంప్రాప్తయోగం, కాయిలా గండములు, చెన్ని వివాహాల వివరం, సంతాన సంప్రాప్తం, బంధుమిత్ర శత్రు కారణములు, భూములు, గృహ యోగ లక్షణములు, విద్య ఉద్యోగ వివరం, బిజినెస్ లేక యితర వృత్తులు, ధనజాతకమా, భక్తి సాధ్యయోగ, దేశాంతరప్రఖ్యాతి, స్థానం మార్పు వివరములతో కీర్తిమానం అంత్యం తెలుపుటకు భూత భవిష్యత్ వర్తమానంలో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీకు యిష్టమగు ఒకపండు పేరున్ను, మీ యింటిపేరు, తండ్రిపేరు, మీ పేరు మరియు వయస్సువేసి, కార్డువ్రాసే టైంవ్రాస్తూ మీ సరియగు అడ్రసుతో పంపితే 3 రోజులలో మీ జాతకము వ్రాసి పంపుతాము. యిందుకు ఛార్జీ వీ. పి తో సహా రు. 3-8-0 లు మేము పంపిన ఫోగట్లా సరిలేనిఎడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించి చూడుడు.

మరియు నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం

కొందరికి దుష్టనవగ్రహములవల్ల దశమర్యంకలిగి వర్తేపనుల యిష్టప్రకారం జరగక, విద్య భిన్నం, ఉద్యోగ చిక్కులు, బిజినెస్ నష్టములు, తాయింటి అపకారం, లావాదేవీ రుణ కారణం, సర్కార్ వ్యవహార చిక్కులు, ఆటంకములు, వృత్తుల చెడిపోవడం, బంధువులలో యితరులలో చేసే పనులలో శత్రువులు, స్త్రీ సమంత కుచితహాతక వ్యతిరేకములు, అనవసర ఖర్చులు, త్రిప్పట, తనకున్న యింట్లోవారికి శరీరదోషములు, సుఖంగోష్ఠుల తగ్గి, విచారములు, యితరులతో అనవసర ఆలోచనలు, గృహవృద్ధితగ్గి అన్ని క్షీణింపులు కలిగినయెడల, యిలాంటి కర్మదోషములు గలవారికి యీ మహామాశసమందం అమరియూత్ పెల్ల 41 రోజులు సాధనతో తయారు చేయబడిన బీజాక్షరములుగల నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం పై దోషములున్నాగాను 3 సంవత్సరములు గ్యారంటీగా శాంతిపర్చి మంత్రకాసతం చేతబడి ప్రయోగం సాగక పై దోషములకు పనిచేయును యిందుకు ఛార్జీ రాయిత్తు వి. పి. తో సహా రు. 7-10-0 లు. ఆతవారికి గ్రహ రక్తికా చేరి దోషంకు వర్చు మొగపిల్లవారికి, ఆడపిల్లలకు హాహవి దోషంకు, సంటిబిడ్డలకు, బాలగ్రహకు గ్యారంటీ తావీజులు వున్నవి. కోరేవారికి వివరములు తెల్పుతాము.

20 సం॥ నుండి గుంటూరులో ప్రఖ్యాతిగాంచిన— ఇట్లు,

M. IBRAHIM KHAN

Artrologer, Pothurivari Thota, Guntur (M & S M Ry)

భవిష్యద్వాణి

మీ విషయమై 1949 సం॥లో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుననేది, మీ సరియైన భర్మ గురించిన్ని మీవు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీవు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుడు.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నియామకు, అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును. మీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డల మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధివిశేషములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మూనవాసిగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. చార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్నయెడల శాంతికేమి విధానము కూడా తెలుపుడు చేయుదగుదును. వివరముల మా హామినెపై పంపబడును. మేము పంపిన ఫోగట్లా మీకు తృప్తిగా నుండనియెడల, పైకము వాపసు చేయుదుము ఒకసారి పరీక్షించి చూడుడు. పండిత్ దేవ్‌దత్‌శాస్త్రి, రాజజ్యోతిష, (ఎ. పి. ఎం.) కర్తార్‌పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A P M) KARTARPUR, (E P)

వచ్చేవారంనుంచి

"ఆంధ్రప్రభ"

కొత్త సీరియల్

రాగరేఖ

నిగిపోతారు; కనక ప్రజల అభిమానాన్ని ఏనాడు చూరగొనడో అనాడే పదవినుంచి ఆ ప్రజల చేతనే దింపివేయబడాలి.

పంచాయితీదారులు

పంచాయితీలకు అధికారాలు పెంపొందించబడుతుంది. గాన వీరలకు గరిష్ట పరిమాణం కూడా ఏర్పర్చవలసివుంది. కనీసం మాతృభాషలో చదవటం, వ్రాయడంవచ్చి వుండాలి. పంచాయితీదారులకు ... సంవత్సరాలు నిండియుండాలి, గ్రామ సేవకు ... అర్హులు ... ఓటర్లు ... 21 సంవత్సరాలున్నవారు. అస్సాంలో 21 సంవత్సరాలుపైబడి వుంటాలని నియమం ఏర్పర్చారు. మన రాష్ట్రంలో పంచాయితీదారుకు 30 సంవత్సరాలు, అధ్యక్షునకు 35 సంవత్సరాలపైబడి వుండాలని ఏర్పర్చుట అనుచితము.

గ్రామోద్యోగి ఎన్ను అధికారాలు వుండి ఓటింగ్ హక్కులేకుండా వుంటాడని బిల్లులో ప్రకటించబడింది. 1938 లో రాష్ట్రపంచాయితీల తరపున అయినవేలఎంది సమావేశమై గ్రామోద్యోగియెవ్వరు సభ్యులుగా వుండరాదని తీర్మానించారు. కాంగ్రెసు మంత్రులందరు ఆనాడు సమావేశాలకువచ్చి తీర్మానాలకు విలువఇస్తామని వాగ్దానం చేశారు. ప్రజాభిప్రాయాన్ని మన్నించాలంటే ఈ గ్రామాధికారికి సంబంధించిన విధానం సవరించాలిని వుంటుంది. వి. పి. బేరార్, అస్సాంలలో ప్రభుత్వోద్యోగిగాని, అసెంబ్లీ సభ్యుడుగాని, మంత్రిగాని ఎవ్వరూ ఎన్నికకు నిలువరాదని నియమం చేశారు. అలాగే మనం కూడాచేసి మార్గ దర్శకులం కావాలి. ఎన్ను

(మిగతా 6 వ కాలంలో)



ఇటీవల పూనాలోని దక్షిణ భారత సైనిక కార్యాలయానికి వెళ్ళినప్పుడు సైనిక వందనం గైకొంటున్న మేజర్-జనరల్ రుద్రా

తేలీకా మందిర్

గ్వాలియర్ కొండపైవున్న తొమ్మిదవ శతాబ్దినాటి తెలుగు దేవాలయం

రచన
శ్రీ జి. ఎస్. ఎన్

గ్వాలియర్ కొండపై ఒక పెద్దదేవాలయం వున్నది. దీనిని "తెలికామందిర్" అని వ్యవహరిస్తారు. ఉత్తరభారతంలోను మధ్యభారతంలోను కల తక్కిన దేవాలయాలకు దీనికి చాలా భేదంకలదు. ఈ దేవాలయంపై దక్షిణ భారతీయ వాస్తు శాస్త్ర సంప్రదాయం ప్రకారం గోపురం నిర్మించబడివున్నది.

ఈ దేవాలయం బహుశా 9 వ శతాబ్దంలో నిర్మించబడినట్టు చరిత్రకారుల అభిప్రాయం. ఇది మొదట విష్ణు దేవాలయం, తర్వాత క్రమంగా శివాలయంగా మారింది. దీని గోపురం ఎత్తు 100 అడుగులకుపైగానే. దేవాలయ సింహద్వారం ఎత్తు 35 అడుగులు. ద్వార బంధంపైన గరుడుని విగ్రహం (విష్ణ్వాలయ సూచకంగా) చెక్కబడి వున్నది.

ఈ దేవాలయం దక్షిణ భారతీయ సంప్రదాయానికి చెందిందేమోనని "తేలికా మందిర్" అనే పేరులోనే ధ్వనితం కావడంలేదూ? తెలంగాణా మందిర్ అనడానికి తేలికా మందిర్ అనేది అపభ్రంశరూపమై వుంటుంది. తెలంగాణా మందిర్ అంటే తెలుగువారు కట్టిన దేవాలయ మన్నమాట. ఇది, తెలుగు శిల్పి వర్యవేక్షణక్రిందనన్నా నిర్మితమైవుండాలి. లేదా అప్పటికి గ్వాలియర్‌లో వున్న తెలుగువారన్నా దీని నిర్మాణంలో పాల్గొని వుండాలి?

సింహద్వారం మాత్రం (క్రింది చిత్రాలలో కుడి పక్కనవున్న చిత్రం) దేవాలయాన్ని నిర్మించిన వారి వనితనంకాదు. దీనిని మేజర్ కీత్ ఆర్. ఇ. అనే ఇంగ్లీషు ఉద్యోగి 1881 లో కట్టించాడు. మేజర్‌కీత్‌కు దేవాలయం మరమ్మత్తు మున్నగునవి అప్పగించబడి వుండేవి. ఈ సింహద్వారం విడిగా దర్శనీయం కారణం దేవాలయ పరిసరాలలో వున్న శిథిల భాగాలతో దీనిని నిర్మించారట.

"ఆంధ్రరత్న"

శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

ఆంధ్ర రత్న గోపాలకృష్ణుడు అరవై యేండ్ల క్రిందట జననమొందెను. 1928 జూన్‌లో మరణించాడు. అతని జీవితకాలమందలి ఆంధ్ర మహాపురుషులలో శక్తి సామర్థ్యము లందును, నిర్మాణ కౌశలమందును, రసపిపాసయందును అతడద్వితీయుడని చెప్పవచ్చు. గత 21 ఏండ్లలో అతని పేరు మాసిపోలేదు. ఎట్టి యుద్ధంకులు వచ్చినా, అతని భావములు చిరస్మరణీయములై, సర్వ ఆనాదరణీయములై ప్రజాపోషకము లవుతున్న వనుట నిస్సంశయం, ఇందుకు ముఖ్య హేతువు ఏమిటి?

మత స్వరూపము

"మొదల జాడిన గడుగొవ్వ,
వివద గురుద యాడి కొంచము, తర్వాత
వదికమగుచు దనదు."

అను ఆర్యోక్తి మన మెరుగుదుము. ఇందు బుద్ధుడు, క్రీస్తు, కన్ఫ్యూసియస్, నానకు, మున్నగు మహనీయుల మతాలు రెండవగతి ననుకరించుటలో కానుపదపే. నేరు ప్రవంచమందంతయు మహావ్యాప్తి జెందిన బౌద్ధప్రపంతి బుద్ధునికాలమందు పల్లకాలుపవలె వుండేది. క్రీస్తు బోధలకు సైతమే ప్రవంచమైనా, అతని మతము నేటి ప్రపంచంలో బ్రహ్మాండంగా వ్యాపించినది. అట్లే చైనాలో కన్ఫ్యూసియస్, పంజాబులో గురునానకుల మతాలుకూడా. ఇట్టి శాశ్వత ఉద్యమాలను, భావాలను, ఎదికట్టి తూచుట సాధ్యంకాదు.

ఆంధ్రరత్న జీవిత సందేశాలగురించికూడ అప్పుడే మనము గ్రహించుటకు తగినవ్యవధిలేదు. అతడు నడివయసులో 33 వ ఏట దనిపోయాడు. అమితమైన రోగదశయే. అతని భావాలను గ్రహించుకొనవలెనని ప్రజలలో తగు ఆకాంక్ష గాని, ప్రబోధం కానిలేదు. "కలికాపతారము"ని యాతడు భావించిన గాంధీమహాత్ముడు కాని, తన అనుభూతు రాబోసిన కాంగ్రెస్ సంస్థగాని ఆతనియెడల తగు ప్రోత్సాహమునైన ఉత్సాహమునకు గోపాలకృష్ణుని నిర్యాణానంతరం రాష్ట్రకాంగ్రెసు యేర్పరచిన గోపాలకృష్ణ స్మారక సంఘం 33 మాపాయాలు మాత్రమే వసూలుచేసి యిప్పుంది!

సిద్ధికి అడ్డంకులు

1927 జూలైలో తన ఆశయాన్ని గురించి శ్రీ వర్నపాయ జగపతివర్మగారిపేర యిలా వ్రాశాడు. "నా కత్యంత సన్నిహితులగు స్నేహితులే యిద్దరు ముగ్గురికో తప్ప తక్కినవారలకు వివారజీమూర్ఖాలగూడ కలిగియున్న దైన్యవరికిని తోచియుండలేదు. కాని అది నా యంతరంగమున మాత్ర పతిష్ఠించుగ మన పదమైనన్నసదంతము బాధించు చుండెడిది ... ధర్మసేవయం దిదియే ప్రధానలక్ష్యము."

ఈ త్రితిలో యిప్పటికీ మార్పు ఏమీలేదు. నామిత్రుడు నేను గత 21 ఏండ్లలో అతని గోష్ఠి భావాలను-సోదర ప్రజలకు విన్నవించవానికి యథాశక్తి కృషిచేశానని చెప్పుకోవచ్చు. గోష్ఠి నాతోనిరాశయుపని అతడు డాక్టర్ ఆనందకుమారస్వామిపేర వ్రాశారు, కాని, 1928 నాటికి ఆవిషయం చాలామందికి తెలియదుకూడా. కాని నేడి "గోష్ఠి" శబ్దం ఏకైవేల మందిచేసిన విని వుంటారు. కవితాగోష్ఠి, గానగోష్ఠి, ఇష్టాగోష్ఠి మున్నగు పదాలు యినువటింటే హెచ్చు వాడుకలో వున్నాయినడం నిస్సంశయం. కాని అంతే, పెత్తనము దావనేసు. మొలక వచ్చిగానే వున్నది. కాని గోష్ఠియున్నం ఇంకా మహావృక్షం కాలేదు.

1922 నుంచి నేటివరకు అతని మరణము కూడా, ... (ప్రతిమా) ... అపకరించేటి రాసియుండి గిరివరము కిలాను వల్లనే

(శేకపటము) ఆరాధించుకొనే స్వేచ్ఛ గలస్థితియని గోపాలకృష్ణుడు నిర్వచించాడు. ఈ నిర్వచనాన్ని ఆ రోజులలో గాంధీ శ్రేష్ఠుడు మెచ్చుకొన్నాడు. తురకు దాదాపు ఈ భావనే గత యుద్ధ సమయంలో రూజ్వెల్టు మహాశయుని చే సూచింపబడినాయి.

బందరుకోర్టులో వాజ్మూలమిమ్మూ స్వరాజ్యం అంటే సర్వమతసారమే నని ఆతడు ఉద్ఘాటించాడు.

రూపరేఖావిలాసాలు

అనలు ప్రస్తుతః మనిషి దాదాపు ఆరడుగులకు దగ్గర యెత్తు— ఆజాను బాహువు— పెద్దమస్తుతో గూడిన విశాల వలకం— బ్రహ్మాండాన్ని సైతం పీల్చగల ముక్కు— వ్యూదుల ఎగిగిన జిహ్వ — గ్రావ్యము, గంభీరమువైన కంఠం--విశాలమైనవక్షం—పాదాలలో టివ్వేరేఖలు— ఆయుర్దాయ లోపమే లేనిచో తేత్యంతరంలో ఢిల్లీ మంత్రిత్వం అభించవలసిన జాతకం— రసపిపాసి— సార్వత్ర క్రియుడు— ఏ మానవునికి లొంగనివ్యక్తిత్వం— శ్రీరామభక్తి— నిజంగా ఆతనిని కలుసుకొన్నవారు సమ్మోహితులగుటలో ఆశ్చర్యం లేదు బాల్యమునుండే కళాదాహకుడు. ఇంగ్లండులో వున్న వృద్ధుడు డాక్టర్ ఆనందకుమారస్వామితో కలిసి "ముద్రాదర్శిని" అనే ఉద్గ్రంథాన్ని సంస్కృతంలోనుంచి అంగ్లంలోకి తర్జుమా చేసేదు. సంగీతంలో కల్యాణిరాగం పాడితే అతడే పాడాలని, అతడు గతించిపోయిన పిమ్మట మిత్రుడు శ్రీ॥ శ్రీ॥ బసవరాజు అప్పారావు

"వెన్నెలకు తోడు—మా
వేణుగోపాలుడు!
కన్నులవండువుగ!
కనుపించకుంటె — నే!
నేలాగాదేనింక!
యమునా కళ్యాణి!!"

అని విలపించాడు. కవిత్వానికి కవిత్వం— వక్తృత్వానికి విద్వత్తుత్వాయ— అమితప్రపంచం—లీలాల, పేరాల నీరులు—సాంప్రదాయకుడు—నంస్కృతి—వర్చకేళులు-మర్యాదలకుమూర్తి—రామదండునేత—గోష్ఠినిప్రాత-ఇట్టి వ్యక్తి ఇటీవల ఆంధ్రులలో మరొకరు పుట్టలేదనుట నిర్వివాదం.

అతని సిద్ధాంతాలు, భావాలు, సందేశాలు ఇంకా గొప్పవి.

రామరాజ్యం

1921 లోనే స్వరాజ్యం "రామరాజ్యం"గా వుండాలన్నవాడు మన గోపాలకృష్ణుడే. కొన్ని యేళ్ళపిమ్మట లోకప్రసిద్ధి పురుషుడు మహాత్మగాంధీ దీనిని అనుసరించాడు.

ఆ రోజులలోనే తన దౌర్జన్యరహిత అసహాయోద్యమం. బ్రహ్మీవ సాధన అని గాంధీ మహాత్ముడు వర్ణించగా "బ్రహ్మీవ సాధనమైనచో నా సింహముగ వరిణమించదా" యని ప్రశ్నించి గాంధీజీని విపర్తగునిగావించిన ధీశాలి—మన అంధ్రరత్నం.

1922 లోనే అంపూలలో అన్ని వర్ణాలకు ప్రవేశం వుండటం మంచిదని ఊహించాడు. వరెళ్ళ తర్వాత గాంధిమహాత్మ దీ పువ్వమాన్ని ఆశీర్వదించాడు.

చక్రధ్వజం

1920 లో గోపాలకృష్ణుడు తన రామదండు జెండాపై ఒక "చక్ర" రూపం చిత్రించాడు. మరునటి యేడు మహాత్ముడు "చర్కా"ను కాంగ్రెస్ జెండాపైకి తెచ్చాడు.

స్వరాజ్యం

1921 లోనే స్వరాజ్యమనగా యెల్లరకు తిన కూడు, కట్టబట్ట, నిలువనీడ, తన యిష్టదైవాన్ని

రామదండు

గోపాలకృష్ణుని రామదండు డాక్టర్ మూంజీ మహాశయుని నాటక "రామదండు"లకు ప్రోత్సాహమిచ్చింది. భక్తి, శ్రద్ధలలో ఆ రామదండుకు మించినదరకం మరొకటి లేదు.

గోపాలకృష్ణుని సాంఘికభావాలు విప్లవకరమైనవి. "వర్ణభేదము సర్వవినాశకరము. అయ్యది తొలగ, సాంఘికనైక్యము. అస్పృశ్యత, అంత్యజ, అగ్రజ భేదములు పోయినగాని ప్రజలలో ఏకత్వము లభించదు. హిందువులలో అన్ని వర్ణములకు సమానగౌరవము కలుగవలెను.

"హైందవులలో వందలాది ఏండ్లుగ ప్రబలిన పాపనిమోదనావిధి ఈ అస్పృశ్యతా నివారణ. ఇది ధనోన్మత్తులకు తమ పేదపేద కార్మికుల యెడ న్యాయవర్తనం బోధించును. దీనివల్ల అన్ని మతముల, కులముల మధ్య సమన్వయ మేర్పడగలదు.

బ్రాహ్మణగోష్ఠి

1925 లో ఆయన నాపేర ఇలా వ్రాశాడు.

"ఈ మతమందు నే నెట్టి సిద్ధాంతముననును అమ్ముడుపోలేదు ఏ సూత్రమునకును బందీని కాను. ఏ విధానమైననుసరే—నే వంగీకరించెదను కాని, కవిసము మన జీవితమంతైనను ఈ సాంఘిక ధర్మమున మనమైనను కొంతవని చేసి చూపుట మన కవీన ధర్మము."

గోపాలకృష్ణుడు సంకల్పించిన మాతనగోష్ఠి పూర్వమాన్ని గురించి 1922 అక్టోబరులో అతడు బందరులో తెల్పిన భావాలతో యీ వ్యాసం ముగిస్తాను.

"నేను గాయత్రీ మంత్రోపదేశమునే యెల్లరకు ద్విజత్వము నిచ్చుంప సంకల్పించు కొన్నాను. తక్కిన ఆచారములతో నాకు పనిలేదు, ఎవరి యిష్టమువారిది. బ్రాహ్మణులలో మాత్రము ఒకే విధమగు ఆచారము లున్నవా? ఆహారవిహారము లందును, వివాహములందు కట్టుబొట్టులయందు, వృత్తులందు, యెవరికులముప్రకారము వారుందవచ్చును. కాని, యెల్లరును గాయత్రీ మంత్రోపదేశమును బొంది, ఆహింసావ్రతమును, అద్వైత ధారణను స్వీకరింపవలెను. ఈ మూడే బ్రాహ్మణునకుండవలసిన నియమములు. నేను ప్రతిగ్రామమునం దొకబ్రాహ్మణగోష్ఠి నెలకొల్పెదను. ఇందు జేరువారెల్లరు బ్రాహ్మణులగ నెంచబడుదురు. ప్రతిగోష్ఠియు నొక విద్యాలయమును, ఒక వైద్యాలయమును నెలకొల్పవలెను. వీని కుపాంగములుగా నొక గ్రంథాలయమును, సహకార సంఘమును, పంచాయితీకోర్టును స్థాపింపవచ్చును. వీని మూలమున యీ గోష్ఠికి గ్రామపాలనాధికారము సిద్ధించును. ప్రతిగ్రామమును యీ విధముగ అలవడినయెడల సంఘశాంతము కలాలమునకైై స్వరాజ్యముమ "సాధ్యమగును."

పంచాయితీలు

(4 వ కాలం తరువాయి)

అఫిషియోగా తీసివేయటతోపాటు, ఎన్నికకు నిలిచే హక్కు కూడాలేకుండా తీసివేయాలి. గ్రామోద్యోగియులతోపాటు, స్త్రీలకుగాని, లొటుగాని ఎన్నికకు నిలిచేహక్కు లేకుండా చేయాలి. ఇలా అస్సాంలో చేశారుకూడా.

సివిల్, క్రిమినల్ అధికారాలు

ఈ బిల్లుద్వారా కలుగజేసే సివిల్ క్రిమినల్ అధికారాలు నామమాత్రమైనవి. నేడు పంచాయితీ కోర్టులుగాని, గ్రామాధికారికిగాని వుండే అధికారాలు మించి ఎక్కువ ఏమీన్నీ కలుగజేయబడలేదు. సివిల్ వ్యవహారాలలో రు. 200 లు మించకుండా, మహోపత్తి, మైనర్లు, లాండు ఆక్టు మీద భూమి సంబంధమైన తగాదాలు, రెగెనీమీద అధికారం లేకుండా మూ చేసి మిగిలిన వివాదాలకుం చేహక్కు ఏర్పరచాలి. ఈ కేసులు విచారించటానికి ఒక నూతన పక్కి తొక్కాలి. నాలుగు గ్రామాల అధ్యక్షులకలిసి ఒక ట్రిబ్యునల్‌గా ఏర్పరచి ఏ గ్రామంలో తగాదా వస్తే ఆ గ్రామంపెళ్లి వీరు విచారించి పరిష్కరించాలి. వీటిపైన సివిల్‌లో హైకోర్టుకి క్రిమినల్‌లో సెషన్సు జడ్జీకి అప్పీలు ఉండాలి. క్రిమినల్‌కు కూడా గరిష్ఠనియమం ఏర్పరచాలి. అంతకుమించిన దావా తగాదాలు నేడున్న మునసబ్, మేజస్ట్రేటు, మొదలగు కోర్టులే విచారించవచ్చు. ఈ ట్రిబ్యునల్ ఎదుట ప్లీడరు వాదించే హక్కు లేకుండా చేయాలి. మనకంటె వెనుకబడి వున్నదనుకొనే అస్సాం రాష్ట్రంలో ఇంతకంటె అనేక పురోభివృద్ధికరమైన మార్పులు తేబడ్డాయి. ముద్దాయి పంచాయితీదారు దగ్గర బంధువుగాని, వ్యాపారంలో భాగస్వామిగాని అగు పక్షంలో అంపని విచారించరాదని అస్సాం బిల్లులో గలదు. అంతవరకు మనం కోరుటలేదు, కనీసంపై అధికారాలన్నా కలుగజేయాలి.

రిజిస్ట్రేషన్ చేయుటకు ఆయినవేలకుమించి జనాభా గల గ్రామాలకే అవకాశం కలుగజేయబడింది. రు 100-0-0 లు కిమ్మతు గల క్రియాలవరకు, ప్రతి పంచాయితీ రిజిస్టరుచేసే అధికారం ఇస్తే చిన్న రైతులు, మధ్యతరగతి ప్రజలు ప్రతి చిన్న దస్తావేజుకు దూరంపోనవసరం లేకుండా పోతుంది.

ఆర్థిక పరిస్థితి.

ముఖ్యంగా సాలినా మూడువేలకోవు ఆదాయం వుండి మైనరు పంచాయితీలు అని పిలువబడే వాటికి లాండుసెస్సులు ద్వారా తప్ప వేరేరాబడి ఏమీలేదు; వీటికి రాబడి నియమం ఆలోచించాలి. నేడు ఇస్తూన్న 12 1/2% అప్పు పంచాయితీల మీద విధిస్తే ఒక్కొక్కదానికి రు. 400 లకు మించిరాదు. ఆదాయం ఏమాత్రం చాలదు. పైన చెప్పిన అధికారాలు (సివిల్, క్రిమినల్, రిజిస్ట్రేషను) ఇస్తే వాటివలనకూడా కొంతరాబడి వస్తుంది అన్ని విధాల గ్రామంలో వచ్చే రాబడిలో సగం వరకు అపంచాయితీకే పెంపింప వేయాలి.

ప్రస్తుత పెద్దయ్యాలు తరగతి వారిని కోలప్పచేసుకోవచ్చునన్నారు స్థానికపాలన మంత్రి. 10 సంవత్సరాలలో ఇనికూడా దానంతటది అంతమొందేటట్లు చేయాలి నూతన రాజ్యాంగంతో ముడిపెట్టకుండా ఈ సంస్కరణలన్నీ వెంటనే అమలు జరపాలి.

బొంబాయి, జూన్ 3—

రాయల్ ఇండియన్ నేవీకో రెండుసంవత్సరాల పాటు ఎనిపేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం అనుమతించిన ఇద్దరు నౌకాదళ ఉద్యోగులు కమాండర్ జె. యిల్. హెచ్. సి. మార్స్ ఇన్స్ట్రక్టర్, కమాండర్ పి. సిబ్స్ నేటి ఉదయం జలవహన్ ఓడలో ఇంగ్లండునుంచి ఇక్కడికి వచ్చారు.

స్వదేశీ గోల్డు కవరింగు నగలు

10 సం॥ గ్యారంటీ

లోహముపై బంగారు రేకు అంటించి తయారు కాబడినవి. అట్లుకాదని రుజువు చేసినవారికి రు. 500/- లు బహుమానము



800 ఆభరణముల కేటలాగు ఉచితము పార్సిలు ఛార్జీ 0-14-0 ప్రత్యేకం.
స్వదేశీ గోల్డు కవరింగు వర్క్సు
పోస్టుబాక్సు నెం. 1
చిలకలపూడి పోస్టు :: మచిలీపట్టణం

ధరించండి
SAMSONS DRESSES

పరిణామశూలలకు
GASTRIC AND DUODENAL ULCERS
దివ్యౌషధము

యీ వ్యాధి ఆహారము జీర్ణము అగునప్పుడు ఏర్పడును. కడుపునొప్పులు ఎన్ని సంవత్సరముల నుంచి యుండినను, ఎంత సోడా పుచ్చు సేవించి యుండినను, ఏ వయస్సులో యుండినను గ్యారంటీగా 100 కి నూరు కేసులు బాగు చేయబడును. 15 రోజులకు సరిపడు ఔషధం రు. 20-0-0 లు. రు. 5 లు అడ్వాన్సుగా పంపవలెను. అనేక వేల మందికి బాగుచేసియున్నాము. డాక్టరు పి. సుబ్రహ్మణ్యం, లక్ష్మీపురం, నెల్లూరు. (పరిణామశూలలకు స్పెషలిస్టు)

రక్తమును వృద్ధిచేయుటకు
అమోఘమైన
రసాయనము
బొంబాయి జండు ఫార్మసీవారి
హెపోఫెరమ్

ఇందు లివర్ యక్స్‌ట్రాక్టు, ఐరం, కాల్సియం గ్లిసరో ఫాస్ఫేట్సు, మాల్టు గలవు. రుచికరమైనది.

దీని సేవచే పాండురోగములనుండి తప్పించుకొని నూతన రక్తమును, బలమును, శక్తిని బడయగలరు.

జండు ఫార్మసీ ఏజంట్లందరివద్దను దొరకును. లేనియెడల క్రింది వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. ఒక 2 ఔన్సు బుడ్డీ ర్పూ. 2/-

దామోదర్ అండు కంపెని
113, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3
బ్రాంచి: ఆఫ్రికన్ షాప్ బిల్డింగ్సు, బెజవాడ.
ZANDU

స్త్రీలకు వరప్రసాదము
సర్వగర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టును. అన్ని షాపులలో దొరకును.
వెల రు 2/8. తపాలాఖర్చు రు. 1/- అదనం.
కృష్ణా లేబరేటరీ, బెజవాడ

ఉచితము



మా 555 నెం. గ్లో హెయిర్ ఆయిల్ ఉపయోగించిన ఏలాటి కురులైనా నల్లగా మారిపోతుంది. ఈ తైలం రాచుడు మున్నగు రోగాలను పారద్రోలి కురులను దీర్ఘంగాను, సుందరంగాను, కుటిలంగాను చేస్తవి. ఒక సీసా ధర రు. 2-4-0 3 సీసాలు (పూర్తి కోర్సు) రు. 5-15-0.

ఈ తైలాన్ని ప్రచారం నిమిత్తం మేము అందమైన ఒక ఫ్యాన్సీ మూగ రిస్టువాచీని, ఒక (న్యూ గోల్డ్) వుంగరాన్ని ఒక సీసా తైలం కొనే వారికి, మూడు సీసాలు కొనేవారికి నాలుగు మూగ రిస్టువాచీలు, నాలుగు న్యూ గోల్డు ఉంగరాలు ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించుకున్నాము. ఈ తైలం మీకు పసందు కాకపోతే ధర వాపసు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో నే వ్రాయాలి.

AMERICAN TRADING AGENCY
P.B. 75 (A.P.) AMRITSAR

రోమ నిర్మూలనకు వాడండి
రిజిష్టర్డ్ నెం.790
రాజారాణీ స్నో
వెసబ్బులుగల పెట్టె వెల ఒక రూపాయి
టి. వి. లాల్ & కో, బొంబాయి. 2

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, నిరపాయమైన ఋతు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిష్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యథాప్రకారము మొదలు పెట్టును. రు. 5-0-0 వంతాన నిరోధమునకు వర్షతీ తాత్కాలికము రూ. 3. ఎల్లకాలము రూ. 6-0-0. వి. పి. అణాలు 14.

(ఒరుబీజము) పెద్దకాయవాపు, బూరకాలు ఒరుబీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 3. లోపికి మందు రూ. 2. వి. పి. అణాలు 0-14-0.

KAVIRAJ R. N. CHAKRAVARTY (A.P.), Bhowanipore :: CALCUTTA 25
Stockists: APPAH & CO., 286 Netaji Subash Ch. Bose Road or Esplanade, MADRAS.

గనోక్వాల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

నెరిసిన వెంట్రుకలకు స్వస్తి

రంగులేవీ ఉపయోగించవద్దు. ఆయుర్వేద శాస్త్రరీత్యా సిద్ధపరచిన మా సుగంధ తైలాన్ని వాడండి. నెరసిన వెంట్రుకలు నల్లబడతాయి ఇక నెరిసిపోవు. ఈ సుగంధ తైలం మెదడుకు శక్తి నిస్తుంది. మైకాన్ని, తలనొప్పిని పోగొడుతుంది. చూపుకు బలాన్నిస్తుంది. కొంచెం నెరసివుంటే రు. 2-8-0 వెంగల సీసాను వాడండి. అంతకంటె ఎక్కువగా నెరిసివుంటే రు. 3-8-0 సీసా. తల పూర్తిగా నెరిసివుంటే రు. 5-0-0 ల సీసా. గుణం ఇవ్వకపోతే డబ్బు వాపస్. వివరాలకు: VISHWAKALYAN AUSHADHALOY (2)
Post Box No. 7895, Calcutta-12

నారసింహ లేహ్యము
(బంగారు చేరినది)

మేహములు, నిర్వాతము, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, పాండుమాలిక మొదలగువాని నివారించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు దాటును. 20 తులముల డబ్బి రు. 3-4-0. వి. పి. ఛార్జి ప్రత్యేకం

పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద వైద్యశాల, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.

హెచ్చరిక:- అశాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజో-వినోమోచిని" తీసికొనుడు. నిరపాయమైనది. ఎటువంటి పరిస్థితులలోను, 4, 5 మాసములుగా నిలిచిపోయినను, 24 గంటలలో తిరిగి క్రమస్రావము ప్రారంభమగును. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు. 3—8—0. వి. పి. అ. 0—13—0 లు. రోధకి: సంతాన నిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు. ఒక మారు కడుపులోనికి తీసికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును. వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును ఖరీదు శాశ్వతమునకు రు. 5/- తాత్కాలికము రు. 2-8. వి. పి. అ. 13. తెలుగు యింగ్లీషులో వ్రాయుడు. KAVIRAJ—M. BHATTACHARYA (A.M.), KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA, 120|1|1, Upper Circular Road, Calcutta, 9.

WANTED candidates (both sex) to be trained as Signallers, Telegraphists, Wireless Operators, etc., with free lodge and scholarship. Appointment secured. Apply with stamps to: SUPERINTENDENT, 'V' Telegraph and Wireless School (Regd) H. O. Quilon or Branches: Trichur, Calicut, Karaikudi and Tuticorin

ఆయురారోగ్యాలు

13. ఏది ఉత్తమ ఆహారం?

వెనుకటి వ్యాసాలలో ఆహారంలో ముఖ్య భాగములయిన ప్రోటీనులు, శర్కరా ద్రవ్యములను గురించి విపులంగా తెలుసుకున్నాము. జీవిత కార్యక్రమానికి కావలసిన శక్తినిచ్చేవి గనుక ఆ మూటికి శక్తిదములు అనిపేరు. కేవలం శక్తి నివ్వడమే కాక శరీరాన్ని వ్యాధిగ్రస్తము కాకుండాను, క్రిమివ్యాధులు మొదలయినవి రాకుండాను రక్షించే కొన్ని వస్తువులు కూడా ఆహారంలో ఉండాలి అవి (1) విటమిన్లు, (2) లవణములు, (3) నీరు. రక్షకములుగా విటమిన్లు, లవణములు చాలా అవసరము. నీరులేందే శరీరంలో యే రసాయనిక మార్పులు జరగవు. అందుచేత నీరులేకపోతే జీవితమేలేదు.

ఇందులో అతి ముఖ్యములయిన విటమిన్లను గురించి క్రమంగా తెలుసుకుందాము.

1924 సంవత్సరమునకు ముందు విటమిన్లను గురించి అంతగా తెలియదు. 1932 నాటికి కొన్ని విటమిన్లను గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు తెలుసుకున్నారు. 1932 నుంచి వివిధములైన విటమిన్లను వాటి రసాయనిక స్వరూపము, అవి లభించే చోటు, దినభోజనంలో అవి వుండవలసిన పరిమాణము, కృత్రిమంగా వాటిని తయారు చేయటానికి ప్రయత్నము వీటన్నింటిని గురించి తెలుసుకోడానికి చాలా తీవ్రమయిన కృషి జరిగింది. ఇప్పటి విటమిన్లను గురించి తెలుసుకున్న విషయాలు సంపూర్ణము కాకపోయినా చాలా సమగ్రములని గ్రహించాలి. ఇప్పటికి ఎనిమిది విటమిన్లను శాస్త్రజ్ఞులు కనుక్కున్నారు. క్రిములు శరీర ధాతువులలో ప్రవేశిస్తే శరీరం ఎలా రోగగ్రస్తమవుతుందో అలాగే, శరీరంలో కొన్ని విటమిన్లు లోపిస్తే విశిష్టములయిన కొన్ని రోగములు కలుగుతవి.

విటమిన్లు కొంచెంగనయినా శరీరానికి శక్తి నివ్వవు. శరీరం పెరగడానికి, ఆరోగ్యంగా వుండడానికి అవి చాలా అవసరం. స్వయంగా అవి ఏరసాయనిక వికృతిని శరీరంలో పొందవు కాని, అవి అనేక రసాయనిక వికృతులను శీఘ్రవేగంగా నడిపిస్తవి. ఆహార పరిమాణంలో ఆహారంలో అవి వుంచవలసి పరిమాణం హస్తమశకాంతర న్యాయంలో వుంటుంది. కాని వాటి లోపం వ్యక్తీ, చెరిచెరి, నికెట్సు మొదలయిన వ్యాధులను కలిగిస్తవి.

లభించే వస్తువులనుబట్టి ద్రావణ స్వభావాన్నిబట్టి విటమిన్లు (1) తైలద్రావణములు. (2) జలద్రావణములు అని రెండు విధములుగా విభజింపబడ్డవి.

తైలద్రవ్యములలో కరగకుండే విటమిను కొంతవరకు వేడిని భరించును. అవి నీటిలో కరగవు. అందుచేత నీటి ద్వారా వెలికిపోవు అంతేకాక శరీరానికి అత్యవసరంలో కావలసిన పరిమాణాల్లోనే వుండకుండా శరీరంలో అవి నిలవుండడానికి వీలున్నది. అందుచేత వీటి లోపం అంత శీఘ్రంగా ఏర్పడదు.

"డాక్టర్"

నీటిలో కరిగే విటమిన్లు వేడివల్లా ఆక్సిజన్ వల్లా త్వరితంగా నశింపబడతవి. శరీరంలో అవి నిలవ వుండటానికి వీలులేదు. ఎప్పటి కప్పుడు ఆహారంలో అవి సరఫరా కావలసిందే. అందుచేత అవి లోపించినప్పుడు కలిగే దుష్ఫలితాలు వెంటనే సంభవిస్తవి.

ఇక వరుసగా వీటినిగురించి తెలుసుకొందాము.

విటమిన్ ఎ: రసాయనంగా స్పష్టింపబడినపుడు కొంచెం పసుపురంగు స్ఫటికముగా యిది వుంటుంది. రసాయనికంగా యిది ఆల్కహాలీను పోలివుంటుంది. చెట్లలో వుండే పచ్చని కెరోటీన్ అనే వస్తువులకు యిది చాలా సన్నిహితమైంది. ఈ కెరోటీన్‌ను మొదటిసారి కేరట్సు అనే దుంపలనుండి తీశారు. ఈ కెరోటీన్ నుంచి విటమిన్ ఎ తయారవుతుంది. కెరోటీన్, విటమిన్ ఎ ఈ రెండూ నీటిలో కరగవు. కెరోటీన్ నుండి విటమిను ఎ ను తయారుచేసే శక్తి నివరకు వున్నది. విటమిన్ ఏ తైలములలోను, కొవ్వు పదార్థములలోనూ, ద్రవస్వయావం వున్న పేరఫిన్ అనే వస్తువులలోనూ కరుగుతుంది. ఐహూకాలం, పేరఫిన్ తైలమును వాడితే ఈ విటమిన్ శరీరంలో లోపించడానికి అవకాశం వుంది. మూలవ్యాధి, మలబద్ధకం వున్నవారు దీనిని విరివిగా వాడతారు. వారు ఈ విషయం గ్రహించాలి విటమిన్ డిలా కాకుండా విటమిన్ ఎ కొంతవేడిని భరించగలదు. అందు చేత మామూలు వంట విధానాలలో అది నాశనంకాదు.

విటమిన్ ఎ గుణాలు:

శరీరం పెరగడానికి, సంతానవంతులు కావడానికి, పిల్లలతల్లులలో పుష్కలంగా పాలుఏర్పడడానికి ఈ విటమిన్ విరివిగా కావాలి. శరీరోపరి భాగాన్ని, శరీరాంతర్భాగములను "ఎపి తీరియము," అన్ పొరకప్పివుంటుంది విటమిన్ ఎ లోపం యీ పొరను నాశనంచేసి, దానిని రోగక్రిములకు లోబడేటట్లు చేస్తుంది. ఈ పొర ముఖ్యంగా కళ్ళు, చెవులు, ఊపిరితిత్తులు, నాసికారంధ్రములు, జీర్ణకోశం వీటిలో విటమిన్ "ఎ" లోపంవల్ల త్వరగా నశిస్తుంది. తల్లి పాలులేని పిల్లలలో చాలా చిన్నవయస్సులోనే చెవులోనుంచి చీముకారడం, తరుచుపడిశెలపట్టడం యిందువల్లనే, శరీరంలో విటమిన్ "ఎ" విరివిగా చేర్చగానే ఈ వ్యాధులు ఏర్పడవు.

విటమిన్ "ఏ" లోపంవల్ల వచ్చేవ్యాధులు ముఖ్యంగా మ్యూకస్‌మెంబ్రేన్ ఆవహిస్తవి. అవి చాలా తీవ్రవ్యాధులు.

రోగక్రిములవల్ల. దేహంలో పొరలను రక్షించే శక్తి దానికి వున్నా, ఆహారం రోగగ్రస్తములయినతరువాత ముందుగా దానిని వాడుకుండా మంచి ప్రయోజనం వుండదు. కాని, ఆ వ్యాధులు రాకుండా రక్షించటానికి విటమిన్ "ఎ" చాలా ప్రయోజనకారి (సశేషం)

ఇథియోపియా రాయబారి మిస్టర్ అతో ఇమాన్యుయల్ తన పదవిని స్వీకరించిన సందర్భంలో గవర్నర్ జనరల్ రాజాజీ అభినందించినప్పటి చిత్రం

భోపాల్ సంస్థానం బట్టలపై, పంచదారపై ఎక్సైజు సుంకం

భోపాల్, జూన్ 3— కొత్తగా చీఫ్ కమీషనర్ రాష్ట్రంగా ప్రకటించబడిన "భోపాల్"కు ఇండియన్ యూనియన్ ఎక్సైజు చట్టాన్ని త్వరలో వర్తింపచేసినప్పుడు బట్టలమీద, పంచదారమీద, ఎక్సైజు సుంకాన్ని ప్రభుత్వం విధించగలదని సెంట్రల్ ఎక్సైజు కలెక్టర్ శ్రీ వి. మణిక్‌లాల్ ప్రకటించాడు. ఈ చట్టాన్ని వర్తింపచెయ్యడంవల్ల భోపాల్ ఏటా ఆదాయం 800000 రూపాయిలు పెరగగలదని అంచనా వేయబడుతున్నది.

తారాబలం-చంద్రబలం

[జూన్ 5 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 11 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి:

మేషంలో రాహువు; వృషభంలో సూర్య, కుజ, బుధులు; మిధునంలో శుక్రుడు; సింహంలో శని; తులలో కేతువు; మకరంలో గురువు (వక్రం); కన్య, తుల, వృశ్చిక, ధనుస్సులలో చంద్రుడు.

• • •

ఈ వారం చివర బంగారు ధర తేలిగా ఉంటుంది 8, 9 లలో తేలీ వేసిపెరగ వచ్చు ధరలో అంతగా పెరుగుదల కనబడదు. కాని, మానె ధర పెరుగుతుంది.

• • •

పసుపు ధర పెరుగుతుంది.

మేషం [అశ్వని, భరణి, కృత్తిక 1 వ పాదం.]

మిత్రుల సహాయంతో ధనాదాయం పెరుగుతుంది. వృత్తి, ఉద్యోగాలలో ఈవారం మీకు యిష్టలేని మార్పులు కొన్ని వచ్చేసూచనలున్నవి. అయితే, మీరు శాంతంగా, గట్టిగా ప్రయత్నం చేస్తే ఆ మార్పులు మీకు అనుకూలంగా మారటానికి అవకాశం ఉంది. దూర ప్రయాణాలు నెరవేరుతవి. వాటివల్ల వ్యవహారాలలో అనుకూలత, విరోధులు అనుకూలురుగా మారటం జరుగుతుంది. ప్రస్తుతం మీకు తెలియకుండా మితిలేని దుబారా ఖర్చులు వచ్చిపడుతవి. మీరు సాధ్యమయినంత వరకు వాటిని తగ్గించుకోటానికి ప్రయత్నం చెయ్యండి. ఇతరులకు సాయం చేయటానికి ప్రవేశించిన సందర్భంలో కలహాలు యేర్పడుతవి. అధికారులవద్దనుంచి అనుకూలవార్తలు వినగలరు. దూరమందున్న ఆప్తుల విషయమై మనస్సుకు ఆరాటం. 9. 10 లలో ముఖ్య ఆప్తుల విషయములో దుర్వార్త, అసౌఖ్యం, వచ్చే ఆదాయానికి ఆటంకాలు.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా, రోహిణి మృగశిర 1, 2 పా]

ఇది చాలా మంచికాలం అని అనుకోవచ్చు. కొంత కాలం క్రిందట మీకు అసాధ్యంగా కనబడిన అనేక పెద్ద వ్యవహారాలను యీ కాలంలో మీరు ధైర్యంతో నిర్వహించగలరు. అందుకు అవసరమయిన మనుష్య సహాయము, ధన సహాయము లభిస్తుంది. ఈ వారం ప్రయాణ కార్యక్రమాలు కొంత తారుమారుగా జరుగుతవి. ఆ సందర్భంలో మీ ఆరోగ్యం, డబ్బు జాగ్రత్తగా కాపాడుకొనవలసి వుంటుంది. కుటుంబంలోకి విలువయిన నగలు, వస్త్రాలు, వాహనాలు కొనగలుగుతారు. కుటుంబంలో శుభ సంతోష కార్యాలు నెరవేరుతవి. భూములు, యిండ్లు వాటికి సంబంధించిన ప్రయత్నాలు చురుకుగా కొనసాగుతవి. స్వంత మనుష్యులతో విరోధ ప్రసంగాలు వస్తవి. అప్పుతెచ్చి వైభవంచేసే ఆలోచనలు పెట్టుకోవద్దు. వృత్తిలో చిక్కులు తొలగిపోతవి. 7, 8 లలో చోరభయం, అనారోగ్యం, వృత్తిలో కొద్ది లాభం.

మిథునం [మృగశిర 3, 4 పా, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

ఇది ఉత్తమమయిన యోగకాలం. భగవంతుడిపైన విశ్వాసం ఉంది. ధైర్యంతో, సాహసంతో చేసే ప్రతిపనీ విజయవంతంగానే నెరవేరుతుంది. మీ మనస్సును మీరు వంచించుకోవద్దు. కొందరు మీకు సాయం చేస్తున్నట్లుగా నటిస్తూ, లోపల అపకారానికి దారిచేస్తారు. అందువల్ల సాధ్యమయినంతవరకు మీ బుద్ధిని, మీ ప్రయత్నాలను ఆధారంగా చేసుకొని వ్యవహరించండి. డబ్బు విషయంలో కొంత శ్రమగా ఉంటుంది. అయినా, అందువల్ల మీ పనులు యేవీ వెనకపోవు. ఒకటి రెండు ప్రయాణాలు కొనసాగుతవి. కాని, ప్రయోజనం అంతగా కనబడదు. వృత్తి, ఉద్యోగాలలో సాహస ప్రయత్నాలు చేయవద్దు. కొద్ది రోజులలో మీ వృత్తిలో గౌరవాభివృద్ధిగల మార్పు రానున్నది. దంపతులకు మధ్య చికాకులు యెక్కువ. పిల్లల శుభకార్యపు ఆలోచనలు ఒక విఘ్నానికి రాగలవు. 5, 6 లలో అతి శ్రమమీద కొద్దిగా ధనలాభం, అనారోగ్యం, పుణ్యకార్యాలు.

కర్కాటకం [పునర్వసు 4 పా, పుష్యమి ఆశ్లేష.]

ఈ వారం మీధనకష్టం తొలగిపోయేసూచనలు బాగా కనబడుతున్నవి. అనేకమంది మిత్రులు మీకు సాయంచేయుటం జరుగుతుంది. కుటుంబంలో యిదివరకు రేగిన అశాంతి తగ్గిపోయి శాంతి, ఆనందం యేర్పడుతవి. శుభకార్య ప్రయత్నాలు కూడివచ్చే సూచనలున్నవి. ఒక ఇద్దరు బంధువుల వంటివారు మంచిగా కనబడుతూ చిక్కులకు దారితీస్తారు. అందువల్ల జాగ్రత్తగా ఉండటం చాలా అవసరం. వస్త్రాలు, వాహనాలు, విందులు మొదలయిన ఆనందాలు ఈవారం అనుభవింప గలుగుతారు వారం చివర ఒకమిత్రునితో డబ్బు విషయంలో తగాదా వస్తుంది. ఎంత ముఖ్యమైనా యితరుల వ్యవహారాలలో మధ్యవర్తితనం చేయటం మంచిదికాదు. వృత్తి, ఉద్యోగాలలో స్థానంమార్పుతో అభివృద్ధివచ్చే సూచనలు తెలుస్తవి. 10, 11 లలో దేహారోగ్యం బాగుండదు. డబ్బుచిక్కులు, ఆప్తుల విషయమై అసంతోషకర వార్తలు.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

శ్రమ యెక్కువ. బాధ్యతలు యెక్కువ. వృత్తి ఉద్యోగాలలో పైవారి ఆదరాభిమానాలు లభించి, తృప్తికరమయిన అభివృద్ధి వస్తుంది. సామాన్యంగా కుటుంబంలో చిక్కులుగా ఉంటుంది. తగాదాలు యేర్పడుతవి వాటితో ముఖ్యమయిన ప్రయత్నాలకు ఆటంకాలు యేర్పడేటట్టు కావచ్చు. పెద్ద ధనాదాయం, స్థిరాస్తి, లాభం మొదలయినవాటికి భంగంకూడా వస్తుంది. ఇతరులవల్ల ఎదురుచూసిన ధనసహాయం జరగదు. ఏమయినా, మీరు దృఢమయిన మనస్సుతో పైనపెట్టుకొన్న పనులను ముందుకు సాగించటానికి ప్రయత్నించటం అవసరం. ఇంటిలో దొంగతనం జరిగి కొద్ది విలువగల వస్తువులు కొన్ని పోయేటందుకు సూచన కనబడుతుంది. ఆడంబర కార్యాలకు పోవద్దు క్రొత్త ధనాదాయ ప్రయత్నాల విషయంలో దిగులు వద్దు. శుభవార్త వింటారు 5, 6 లలో డబ్బు విషయమై అనేకయిబ్బందులు, కలహాలు, ముఖ్యఆప్తుల విషయమై చింత.

కన్య [ఉత్తర 2, 3, 4, పా, హస్త చిత్త 1, 2, పా.]

ప్రస్తుతం యిది చాలా మంచికాలం, గౌరవం, వృత్తి వ్యాపారాలలో లాభం పెరుగుతవి. మీరు యింతకుముందు ప్రయత్నించిన్నీ అనుకూలించక [illegible] పని [illegible] కొన్ని యీ [illegible] ఉన్నవి. అందువల్ల ఉత్సాహంతో, ధైర్యంతో ప్రయత్నం చేయటం మంచిది. ఈ వారం వ్యవహార రంగంలో మీ యుక్తి చాతుర్యంవల్ల అనుకూలత ఉంటుంది. ఎవరితోనూ తీవ్రమాటలు మాట్లాడవద్దు. డబ్బు విషయంలో సహాయం చేస్తామన్నవారు తిరిగి వెనకఅడుగు వేస్తారు అయినా అధైర్యపడవద్దు. సమయంలో మీకు నాయకత్వ మీ గౌరవం కాపాడగల మనుష్యులను దేవుడు చూపిస్తాడు. శుభకార్యాలు నెరవేరే సూచనలున్నవి. తీర్థయాత్రలు యీ వారం సాగవు. చట్టా వ్యాపారంలో జాగ్రత్త. 9, 10, 11లలో ధనలాభం, శుభవార్త, సభాగౌరవం, పెద్దవారితో వాగ్వివాదాలు.

తుల [చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం మీ ధనాదాయం పెరిగే సూచనలున్నవి. అంతేకాదు, మీరు తలపెట్టిన ముఖ్య ప్రయత్నాలన్నీ సులభంగా నెరవేరుతవి. కుటుంబంలో అంతగా శాంతి ఉండదు, విరోధ భావాలు, లేదా ముఖ్య ఆప్తుల విషయమై విచారకరమయిన వార్త వినటం. యిటువంటివాటికి సూచనలున్నవి. అయినా, ధైర్యం వహించి అవసరానికి తగినట్లు నడవటం చాలా మంచిది. ఒక ముఖ్యమయిన ప్రయాణం చేయవలసి వస్తుంది. దానివల్ల వ్యవహార చిక్కులుతొలగి, ఋణశ్శాంతియేర్పడుతుంది, పిల్లలకు శుభకార్యములు నెరవేరగల సూచనలున్నవి. అయితే, ఆ సందర్భంలో చిన్న వివాదాలు కొన్ని రేగే సూచనలున్నవి. ఓర్పుతో నడవటం ముఖ్యం. భూములు, తోటలు వగైరా వృద్ధిచేయగలరు. వృత్తి వ్యాపారాలలో క్రొత్త మార్పులు వస్తవి. వాటివల్ల గౌరవం, లాభం పెరుగుతవి. 7, 8 లలో అనవసరమయిన వివాదాలు, డబ్బు ఉండిన్నీ సమయంలో ఉపయోగపడక యిబ్బందులు. కుటుంబంలో అశాంతి.

వృశ్చికం [విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ]

ఈ వారంలో జరిగే ప్రతి సంఘటనా మీకు కొంత ఆశ్చర్యం కలిగించకపోదు దానివల్ల మీకేదో పెద్ద లాభం కలుగుకుందనీ, సుఖంగా కూడి వస్తుందనీ అనుకొన్న ప్రయత్నం విరక్తంగాపోవచ్చు. లాభంలేదని స్పృహకోల్పోవడలి ఊరుకొన్న పనులు మీకు అనుకొన్న దానికన్నా యెక్కువగా సులభంగా నెరవేరి లాభించవచ్చు. వృత్తి, ఉద్యోగాలలో ప్రస్తుతం మీ ప్రయత్నాలు కొంత మందగమనంలోపడుతవి, యోగ్యులయిన పెద్దమనుష్యుల సహాయం ఉంటుంది, అందువల్ల ముందు ముందు ప్రయోజనం కలుగుతుంది. మీరు ధనవిషయమై కొంత జాగ్రత్తగా ఉండటం అవసరం. జూదంలాంటి ప్రయత్నాలు మనస్సులోనికి రానీయవద్దు వృత్తిలో శ్రమ. యెక్కువ; ప్రోత్సాహం తక్కువ. వృధాసంచారం దండగ ఖర్చులు యేర్పడుతవి, 5,6,7,8 లలో ఉపయోగం లేని తిరుగుడు. అందివచ్చినట్టున్న పనులలో వెనకబాటు.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం గత వారంకన్నా కొంత మేలుగా కనబడుతుంది దేహారోగ్యం తృప్తికరంగా ఉంటుంది గత వారంలో కుటుంబంలో యేర్పడిన అశాంతికూడా తగ్గే సూచనలున్నవి. డబ్బు విషయంలో ఏ మంత అనుకూలంగా కనబడదు. ఆదాయం సాధారణంగా ఉంటుంది, ఖర్చులు మాత్రం చాలా యెక్కువగా వచ్చిపడుతవి పెండ్లి మొదలయిన శుభకార్య ప్రయత్నాలు నెరవేరుతవి, కాని, ఆ సందర్భంలో కలహాలు రేగకుండా చూచుకొనండి. ప్రయాణాలు తృప్తికరంగా సాగవు వ్యాపార, ఉద్యోగాలలో ఈ వారం వ్యక్రమయిన మార్పులు రాగల అవకాశాలు కనబడుతున్నవి. ఒక దగ్గరబంధువు మూలంగా డబ్బు చిక్కు రావచ్చు. మీరు హుషారుగా ఉంటే యిబ్బందిలేదు. 10,11 లలో త్రిప్పట. పిల్లల శుభ కార్యాలకై ధనవ్యయం; అధికారులవల్ల గౌరవ మర్యాదలు.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణ. ధనిష్ఠ 1, 2 పా.]

గత వారంకన్నా ఈవారం యింకా ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉండగలదని గ్రహ సూచనలు కనబడుతున్నవి డబ్బు విషయమైన యిబ్బందులు ఉంటవి, కొన్ని సమయాలలో మర్యాదకు యిబ్బంది వస్తుందేమోనని భయంకూడా కలుగుతుంది, కాని అంతటి క్లిష్టసమయాలలో దైవికంగా ఒక మిత్రుడు సాయపడతాడు, యిబ్బంది లేకుండా గడిచిపోతుంది. ఇండ్లు కట్టటం, తోటలు మొదలయినవి వృద్ధిచేయటం, వాహనాలుకొనటం యీ మొదలయిన ప్రయత్నాలు యీవారం కొనసాగే సూచనలున్నవి. దూర ప్రయాణాలు నెరవేరుతవి. వాటివల్ల ప్రస్తుతం పెద్దగా ప్రయోజనం కనబడదు. అయితే, మీ జీవితానికి క్రొత్తప్రాణం పోయగల కొందరు పెద్దమనుష్యులతో మైత్రి యేర్పడుతుంది ముహ్మందు లాభిస్తుంది. 5 6, 7 లలో ప్రయాణాలు, కుటుంబ సౌఖ్యం, విలాస ఆనందాలు.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారంలో మీ ఆరోగ్యం జాగ్రత్తగాచూచు కొనవలసిన అవసరం ఉన్నట్లు కనబడుతున్నది. డబ్బుఖర్చు గత కొన్నివారాలకన్నా యెక్కువ అవుతుంది. క్రొత్త వృత్తి, వ్యాపారాలకై విశేషంగా ధనంపెట్టుబడి పెట్టవలసిన సందర్భాలు యేర్పడుతవి. అయితే, మీరు యీ సందర్భంలో తగినంత జాగ్రత్త ఉండి, మీ బుద్ధి బలాన్ని ఉపయోగించకపోతే, చాలా చిక్కులు వస్తవి. నగలు, వాహనాలు, విలాసాలు సౌఖ్యం బాగా అనుభవించగలరు ఈ వారం బంధుమిత్రులు మీ యింటికి విశేషంగా వస్తారు. మీకు డబ్బు ఖర్చు పెట్టటంతోపాటు శరీర శ్రమకూడా యెక్కువగా పడవలసివస్తుంది. ప్రయాణాలను గురించి ఆలోచించటమే గాని, నెరవేరే సూచనలు తక్కువ 7, 8, 9 లలో అనారోగ్యం, మనస్సుకు చికాకు యెక్కువ, వృత్తిలో లాభకర సూచనలు.

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి.]

మీ ధైర్యమే మీకు దారిచూపుతుంది యీ వారం మీ ధనాదాయం పెరిగే అవకాశాలు కనబడుతున్నవి; అయితే, అందుకు తగినఖర్చులు సిద్ధంగా కాచుకొని కూర్చుంటవి. ఆప్తులుగా కనబడేవారితో ఉన్నట్టుగా వుండి చిన్న తగాదాలు రేగే సూచనలు కనబడుతున్నవి. వృత్తి, ఉద్యోగాలలో మీకు రానున్న అభివృద్ధిని భంగపరచటానికి కొందరు ప్రయత్నించే సూచనలు కనబడుతున్నవి. గనుక, మీరు హుషారుగా ఉంటటం అవసరం. మీకన్నా తక్కువస్థితిలో ఉండే మీ పోషకులు మీతో విరోధించటం జరుగుతుంది. శుభ కార్యములు సామాన్యంగా నెరవేరుతవి. [illegible] 5, 6, 7 లలో పిల్లల శుభకార్యాలు. సంతోషం, ధనలాభం, విలాస సౌఖ్యాలు.

—నాహరి సుబ్బరాయశాస్త్రి.

ఇండియా నైపుణ్యం!

శ్రీ కలగిర సత్యనారాయణగారు, నూజివీడు తాలూకా యువజన కాంగ్రెసు అధ్యక్షులు వగైరా, ది 20-5-49 ని ఈలా వ్రాస్తున్నారు.

"మీరు పంపిన తేలుమందు ముగ్గురికి వాడితిమి. నన్నే వ్యయముగా కుడిచేతివ్రేలును కుట్టినది. వెంటనే రెండు బిళ్ళలు వేడినీటిలో కలిపి వాడితిని. మరుక్షణములోనే బాధ నివారణ అయింది. 5 నిముషములలో చాలాభాగము తగ్గినది. తరువాత మరల ఒకబిళ్ళ వాడితిని. పదిహేను నిముషములకు బాధ పూర్తిగా తగ్గినది. అరగంట సేపటికి కుట్టినచోటునుండి మాయమైపోయినది. ఇటువంటి అమోఘమైన మీ మందు ఇతర దేశాలకుకూడా పంపించి, ఇండియా నైపుణ్యాన్ని చాటగలరని ఆసిస్తున్నాను. తేలు విషమును తీసివేయుటకు ఇది సంజీవనడానికి ఏ మాత్రమూ సందేహములేదు. నాకు వెంటనే నాలుగు సీసాలు పంపండి."



6 బిళ్ళల ప్యాకెట్టు	0—2—6.	36 బిళ్ళల సీసా	0—14—0.
12 ప్యాకెట్లు (డజను)	1—8—0.	12 సీసాలు	9—0—0.
12 డజన్లు (గ్రోసు)	16—8—0.	24 ,,	17—0—0.

గమనిక

1. 6 సీసాలకుగాని, 6 డజను పెట్టెలకుగాని పోస్టేజి పది అణాలే; ప్యాకింగు వేరు.
2. డజను సీసాలుగాని, గ్రోసు ప్యాకెట్లుగాని అన్ని ఖర్చులూ మేమే భరించి పంపుతాం.
3. డజనులోపు ప్యాకెట్లు వి. పి. లేదు. 0-2-0 స్టాంపులు పంపితే శాంపిలు పంపుతాం.

అన్ని పెద్ద పట్టణాలలోనూ స్టాకిస్టులు కావాలి

ఆంధ్రదేశం అంతటనూ సరుకు సప్లయిచేశాం. అన్ని మంచి షాపులలోనూ దొరుకుతుంది. మీకు దగ్గర షాపులో అడగండి. లేదంటే ఇంత మంచి మందులేని షాపువల్ల ప్రజల కేం ఉపయోగమో ఖచ్చితంగా అడిగి వెంటనే మాకు వ్రాయండి.

తేలుమందుడిపో, పిఠాపురం
NPI

హిందుస్తాన్ కో-ఆపరేటివ్
ఇన్స్యూరెన్స్ సొసైటీ లిమిటెడ్

విజయవాడ బ్రాంచి:
గవర్నర్‌పేట:: విజయవాడ.

పై ఆఫీస్ పోస్ట్‌బాక్స్ విజయవాడ టౌన్ పోస్ట్ ఆఫీస్‌నుంచి బకింగ్‌హామ్ పేట పోస్ట్ ఆఫీసు (విజయవాడ)కు మార్చబడింది. బాక్సు నెంబర్ 12 లో మార్పు ఏమీలేకుండా అలాగేవుంది. ఇటుపైన సొసైటీ బ్రాంచి ఆఫీసుకు ఉత్తరాలు, మనియార్డర్లు వెంటనే మాకు అందడానికి వీలుగా పోస్ట్‌బాక్స్ నెం. 12. బక్కింగ్‌హాంపేట పోస్ట్ ఆఫీస్, విజయవాడ అని వ్రాయాలి.

ఐ. కె. రాయ్
బ్రాంచి మానేజర్.

శ్రీ వీరేశలింగం పంతులుగారి
గ్రంథముల పునర్ముద్రణము

సంపుటము 10 ఆంధ్రకవుల చరిత్ర (మొదటి భాగం) రు. 4-0-0
సంపుటము 11 స్వీయ చరిత్ర (రెండు భాగములు) రు. 4-0-0

ఇప్పుడు సంపుటములన్నీ గ్లేజు కాగితంమీద పెద్ద టైపుతోను, క్యాలికో బైండుతోను పునర్ముద్రణము చేయబడుచున్నవి. ప్రతి సంపుటము 810 పేజీలుగలిగి డెమ్మీ సైజులో ముద్రింపబడుచున్నది. ప్రజల కందుబాటులో నుంచుటకుగాను సమాజంవారు ప్రతుల వెలను సాధ్యమైనంతవరకు తగ్గించి, ప్రతి వెల రు 6/- లకు నిర్ణయించినారు పై రెండు సంపుటములు ఒకేసారి యిప్పుడు తెప్పించుకొని చందాదారులుగా రిజిష్టరు చేయించుకొన్నవారికి ముందు ప్రచురించబోవు సంపుటములను కమిటీవారు నిర్ణయించిన రేటు రు 6/- లకు ఒక రూపాయి తగ్గించి, రు 5/- లకు మూడు మాసముల కొక సంపుటము చొప్పున అన్ని సంపుటములుకున్ని, కావలసిన వాటినిగాని, వి. పి గా అందజేయుటకు సమాజంవారు యేర్పాటు చేసియున్నారు. పై రెండు సంపుటములు అవసరములేనివారు వారిపేర్లను యిప్పుడు రిజిష్టరు చేయించుకొన్నచో అట్టివారికి ప్రతి రు. 6/- కు యివ్వబడును. ప్రస్తుతము మొదటి సంపుటము, ప్రహసనములు అచ్చగుచున్నవి. గాన, ప్రతివారు చందాదారులుగాచేరి, గ్రంథముల పునర్ముద్రణమును ప్రోత్సహించగలందులకు ప్రార్థించుచున్నాము

దంగేటి నారాయణస్వామి,
కార్యదర్శి,
హితకారిణీ సమాజం.

రాజమండ్రి,
31-5-49.

ఆంధ్రప్రభ "సీరియల్"

అపరాధి ఎవరు?

ఇంతవరకు జరిగిన కథ: డిటెక్టివ్ నాగరాజన్ వానుఫోటోను జనార్దనానికి చూపి, దానిపైపడ్డ వ్రేలిముద్రలు పాతరికార్డులలో వున్నవేమో చూచిరమ్మని ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావును మదరాసు పంపిస్తాడు. తాను స్వయంగా రాజారాఘవరావుగారి అమ్మాయిని కలుసుకొంటాడు. శేషు సౌరాష్ట్రభవనందగ్గరపొంచివున్న సమయంలో వెనకపాటున ఎవరో దెబ్బతీసి భూగర్భగృహంలోకి త్రోసివేస్తారు. మదరాసునుంచి అసిస్టెంట్ కమీషనర్ జనార్దనం జన్మోదంతపు వివరాలతోరాగా గణపతి శంకర్ ప్రభృతులను అరెస్టు చెయ్యడానికి నాగరాజన్, విశ్వనాథన్‌లు బయలుదేరుతారు. ఆ తర్వాత సంఘటనలనె ఈ తుదిఘట్టం వివరిస్తుంది. —ఎడిటర్

స్వాస్తి భవన్‌కు కొంచెం దూరంలో పోలీస్ వాన్ ఆగింది. హోటల్ చుట్టూ కావలివున్న పోలీసులలో ఇద్దరు వాన్‌ను చూడగానే ముందుకు వచ్చారు. లక్ష్మణరావు వారిని పలకరించాడు. గణపతి, శంకర్ ప్రభృతులందరు హోటల్‌లోనే వున్నారని, ఎవరు బయటికి పోలేదని చెప్పారు.

లక్ష్మణరావు సింహద్వారం జాగ్రత్తగా చూస్తూ వుండవలసినదని చెప్పి, నాగరాజన్, విశ్వనాథన్‌లను పాతిద్వారంవైపు తీసుకువెళ్ళాడు.

మామిడిచెట్టు నీడనుగల దొడ్డితలుపు తడకు తానువెళ్ళి చూడనా అని ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు అడిగ్గా, తానెవెళ్ళి చూస్తానని డిటెక్టివ్ నాగరాజన్ ముందుకు వెళ్ళాడు.

దొడ్డి తలుపు ఓరవాకిలిగా వుంది. నాగరాజన్ లోపలకు తొంగిచూశాడు. చీకటిగా వుంది. క్రిందకు మెట్లు కనిపించాయి. సన్నని దీపపు వెలుతురుకూడా కానవస్తున్నది. నాగరాజన్ క్రిందకువంగి చూశాడు. క్రింద చేతులు ఆనుకొన్నవుడు తడిగా తగిలింది. ఏమిటా అని పరీక్షించాడు. రక్తం. వెంటనే శేషు జ్ఞప్తికి వచ్చాడు.

ఇంతలో వెనుక ఎవరిదో అడుగు వినిపించింది. అది విశ్వనాథన్‌కాని, లక్ష్మణరావుకాని కాదని ఎందుకోగాని నాగరాజన్‌కు తట్టింది. ఉత్తర క్షణంలో శిరస్సుపై దెబ్బ తప్పిమని తగిలింది.

"అమ్మో" అంటూ నాగరాజన్ కూలబడ్డాడు. ఒక్క నిమిషం నిశ్శబ్దం. వెనుకనుంచి దెబ్బ తీసిన వ్యక్తి క్రిందకువంగి "ఏయ్ పట్టుకోండి" అని కేకవేశాడు. కిందకు వంగిన ఆ వ్యక్తి లేవకుండానే వెనుకనుంచివచ్చిన అసిస్టెంట్ కమీషనర్ తన పత్తులకొలిపి పిస్టోలు మడమతో నెత్తిపై ఒక్క పెట్టుపెట్టి—ఆ మెట్లమీదినుంచి క్రిందికి దిగాడు!

ఆ వేలమాత్ర గదిలో ఎలెక్ట్రిక్‌వంకా, క్రింద టేబులు చుట్టూ కూర్చొనివున్న గణపతిని, శంకర్‌ను, వడివేలును అసిస్టెంట్ కమీషనర్ విశ్వనాథన్ చూశాడు.

"ఏయ్ గణపతి! గుప్త అనే మారుపేరుపెట్టుకుని ఇక్కడవున్నావా, అక్కడివారంట్లన్ని ఎగిరిపోతయనుకొన్నావు కాబోలు అవిఇక్కడికి పోలేదు. అన్ని అలానే వున్నాయ్. అప్పుడంటె తప్పించుకపోయావు—ఇప్పుడో?"

గణపతి నిశ్చేష్టుడైనాడు. అటుఇటు చూశాడు. ఈలోగా ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు ఆమెట్లనుంచే లోపలకు వచ్చాడు.

"మిస్టర్ లక్ష్మణరావు, ముందువాళ్ళ దగ్గర వున్న ఆయుధాలు లాక్కోండి— పెంకితనంచేస్తే గుండెలు ప్రేల్చివేస్తా" నని విశ్వనాథన్ గర్జించాడు.

లక్ష్మణరావు ముందుకు వెళ్లాడు. గణపతి కూర్చొన్నచోట టేబుల్ అరలాగి, అందులోని పెద్ద బాకును లాక్కొన్నాడు శంకర్, వడివేలు దగ్గర ఏ ఆయుధాలు లేవు.

గణపతి అటు ఇటు చూశాడు. టేబిల్‌మీద రెండు లిక్కరు సీసాలున్నాయి. ఒక సీసాను త్రాగబోతున్నట్లు నోటిదగ్గర పెట్టుకొని బోతుండగా లక్ష్మణరావుకేసి; "మెట్లదగ్గర కాచుకో" అని కేకవేశాడు.

మరుక్షణంలో గణపతి చేతిలోని సీసా పైకెగిరింది లైటుకు తగిలింది. బల్బు ముక్కలై, గది అంధకారబంధురమైంది. రెండవ సీసాను గణపతి విశ్వనాథన్‌వైపు గిరవాటు వేశాడు.

అప్పుడే ఆయన క్రిందకు వంగినాడేమో అది గోడకు తగిలి తుత్తునియలైంది.

శంకర్‌ను ముందుకుత్రోసి "కొట్టరాయ్" అని అరిచాడు గణపతి.

శంకర్‌పై పిస్టోలు ప్రేల్చాడు విశ్వనాథన్. కుయ్యోమొర్రోమంటూ వాడు నేలకూలాడు.

లక్ష్మణరావును త్రోసివేసిపోదామని గణపతి ఒక్కఊపున పైకెళ్ళబోయాడు. శక్తికొలది ముఖంపైకరచి, కుస్తీపేచీ ప్రయోగించి క్రిందపడవేసి, తనతో కలియబడబోతున్న వడివేలు దవడ పగిలేటట్లు కుడిచేతి పిడికిలితో కొట్టాడు లక్ష్మణరావు.

ఈ కల్లోలంలో టార్చిలైట్ వెలిగింది.

"విశ్వనాథంగారూ! జనార్దనాన్ని బంధించాను భయంలేదు. మన మిత్రుడు ఏ స్థితిలోవున్నారు?" అంటూ లేవబోతున్న గణపతి కాలిపైన రివాల్వర్ ప్రేల్చాడు.

లక్ష్మణరావు ఈలోగా వడివేలును క్రిందపడవేసిజేబులోని సంకెళ్ళను తీసి వడివేలు, శంకర్, గణపతులకు తగిలించాడు.

"మెడమీదనే-ఆమెట్లకు పైగా పడివున్నాడు జనార్దనం లాక్కు రండి" అన్నాడు నాగరాజన్.

"నేను దెబ్బతినలేదు. ప్రక్కకు తిరిగాను. భుజానికే తగిలింది. క్రింద పడిపోయాను దెబ్బ తగిలినట్లు నటిస్తూ. మీరు లక్ష్మణరావు కిందకు దిగారు. నేను సింహద్వారంనుంచి వెళ్ళి జనార్దనం పనిపట్టాను."

లక్ష్మణరావు పైకివెళ్ళి నలుగురు పోలీసులతో పాటు మరోదెబ్బ తీసుకుని జనార్దనాన్ని ఈడ్చుకవచ్చాడు.

"దుండగి! వాడిపూలాన్ని మాకి 'అవరా' నిశ్చేపంలా హోటల్ పెట్టుకుని బ్రతుకుతుంటే దాచరించాడు." అన్నాడు గణపతి.

నాగరాజన్ చేతిదెబ్బలతో ఆపఖుదై పడివున్న జనార్దనం కళ్ళుతెరిచి చూశాడు.

గదిమళ్ళా విద్యుద్దీపకాంతితో నిండిపోయింది. గదిలో ఒక ప్రక్కగా లిక్కరు దమ్ములున్నాయి.

"శేషు ఎక్కడ?" అని అడిగాడు నాగరాజన్.

ఎవరూ సమాధానం చెప్పలేదు. అతడువెళ్ళి ఒక పీపాయిమూత తెరిచాడు. గ్లాస్కో బాసు బున్నాయి మరోపీపా చూశాడు. రకరకాల పిండియున్నాయి. ఇంకొక పీపా చూశాడు—టిపలిన్, గ్లాస్కో డబ్బాలున్నాయి.

మరో పీపా తీశాడు. దాని వెనకపడి వున్నాడు శేషు.

అతని నోట్లో గుడ్డలు కుక్కబడి వున్నాయి.

ఆగుడ్డలను బయటికి తీసి అక్కడనే టీపు వాలోవున్న ఒక విస్కీసీసామూత లాగి లక్ష్మణరావు ఒక గాసులో కొంచెం విస్కీ కలిసి శేషుచే త్రాగించాడు. దానితో స్మృతి కోల్పోయిన శేషు కళ్లుతెరిచి ఎదటవున్న దుష్టచతుష్టయాన్ని చూశాడు.

"అన్నా! వానును చంపింది జనార్దనమే నేను ఒక్క తెలియపడ్డితిలో వున్నా ననుకొని పీడ్ల ఎన్నో చెప్పుకొన్నారు. నన్ను నగరం వెలుపలకు తీసుకువెళ్ళి-ఏ కారునో, లారీనో పైనుంచి పోనిచ్చి చంపివేద్దామని గణపతి అంటే-ఇక్కడే పాతేద్దామని జనార్దనం అన్నాడు.

'వాను హత్యజరిగిననాడు జనార్దనం మదరాసులో వున్నాడు. అతడ్ని పట్టుకున్నాను కూడా వానును తాను చంపలేదని వాళ్ళతో చెబుతున్నాడు. పట్ల స్నేహితుడు పైగా రాఘవరావుగారి అమ్మాయి తనకోసం ఎన్నుకొంతో దిగివున్నా దీనికంటే ప్రగల్భాలు పలుకుతున్నాడు."

నాగరాజన్ జనార్దనాన్ని చూసి 'రాజారాఘవరావుగారి ఇంటిలో క్రిందటి సంవత్సరం చోరి జరిగింది. ఈ చోరికి నాధ్యులు గణపతి, వడివేలు, శంకర్లే అనుకున్నాను. ఇప్పుడు నువ్వే మూలకారకుడవని తేలింది. మీరంతా కలిసే చోరీలు సాగిస్తున్నారు. బ్లాక్‌మార్కెట్ వ్యాపారం చేస్తున్నారు.

"తంజావూర్ బోర్‌స్టల్ స్కూల్‌నుంచి ఏనాడో పారిపోయిన నేరంకూడ ఇంకావుంది. కొత్తనేరం వానుహత్య. ఈ నేరాలకైన మీ నలుగురినీ అరెస్టు చేసి కేసు పెడతాము" అన్నాడు.

"సరే, బ్లాక్‌మార్కెట్ వ్యాపారం, దొంగతనాలు నిజమే. కాని, వానును నేను చంపలేదు. నేను ఆవేళ అతణ్ణి కలుసుకొన్నమాట నిజం. వందరూపాయలు ఇచ్చినమాట నిజం. రెండేళ్లనుంచి అతను నాదగ్గర నెలకు నూరురూపాయల వంతున బెదిరించి వసూలు చేస్తున్నమాట కూడా నిజం."

"ఎందుకు వసూలు చేస్తున్నాడు?"

"నేను తంజావూర్ బోర్‌స్టల్ స్కూల్‌నుంచి పారిపోయివచ్చానని, గణపతితో కలిసి చోరీ, బ్లాక్‌మార్కెట్ వ్యాపారం చేస్తున్నానని కనిపెట్టాడు. నాకు సంబంధించిన కొన్ని అంతరంగిక రహస్యాలు కూడా కనిపెట్టాడు. ఇవి ఎలా కనిపెట్టాడో నాకే ఆశ్చర్యంగావుంది. నెలకు నూరురూపాయలవంతున చెల్లించకపోతే ఈ రహస్యాలన్నీ బయటపెడతానని బెదిరించాడు. తన రేస్‌ఏప్ప్ వ్యాపారానికి ఇక్కడనుంచి పేరు వచ్చేటట్లు చేసి, పదిమంది అపే కొనేటట్లు చెయ్యమన్నాడు.

"తంజావూరు నుంచి పారిపోయిన సమయంలో కొన్నాళ్ళపాటు ఆశ్రయమిచ్చినందుకు ప్రతిఫలంగా గొప్పవారి ఇళ్ళలో మనయింటి అనుపాను చెబితే-చోరీలు సాగించి డబ్బు సంపాదిద్దామని గణపతి ఒకమారు. తాను చెప్పినట్లు వినకపోతే ఈ రహస్యాలన్నీ బయటపెట్టి వేస్తానని వాను ఒకవంక బెదిరించేవాడు. ముందుకు వెళితే నుయ్యి—వెనక్కు వెళితే గొయ్యి అన్నట్లయింది నాపని. నేను వానును కలుసుకొన్న సమయానికి అతను జీవించేవున్నాడు."

"అప్పటికి ఎన్నిగంటలైయుండి?" అని ప్రశ్నించాడు నాగరాజన్.

"రాత్రి సుమారు ఏడు-ఏడున్నర గంటల మధ్య."

"ఇది నువ్వు ఋజువుచెయ్యగలవా?" అన్నాడు నాగరాజన్.

"చెయ్యలేను. కాని ఋజువు చెయ్యదలచుకొంటే మరొకరు చెయ్యగలరు. నేను వానును కలుసుకొని వెళ్ళిపోయిన తర్వాత ఆయన అక్కడికే వస్తుండగా చూశాను."

"ఆయన ఎలావుంటాడో చెప్పగలవా?"

"ముఖంఅంత పరీక్షగా చూడలేదు. కాని కొంచెం పొడవరి లావుగావున్నాడు. 45, 50 సంవత్సరాల వయస్సుంటుంది—"

నాగరాజన్ సందిగ్ధావస్థలో పడ్డాడు బస్సు స్టాండ్‌దగ్గర నిలబడ్డ విద్యార్థికూడా ఎవరో 40 లేక 50 సంవత్సరాల ప్రాయంగల వ్యక్తి రెండు సార్లు వానుకోసం వెళ్ళి పిలిచి చక్కాపోయాడని చెప్పాడు.

అయితే వాను హత్య చేసినది జనార్దనం కాదన్నమాట?

ఇంతలో లక్ష్మణరావు "ఏమండీ" పీళ్ళను పోలీసు స్టేషన్‌కు పంపించి వేద్దామా?" అని అడిగాడు.

విశ్వనాథన్ నాగరాజన్ వంక చూశాడు.

"మనం ఇంక ఇక్కడవుండనేమి ఏమీలేదు ఒకసారి పోలీస్ కమీషనర్‌ను కలుసుకొంటాము. తెల్లవారగానే, విమానంలో వీరిని మదరాసు తీసుకుపోదాము. అంతవరకు ఇక్కడి పోలీస్ స్టేషన్ లాకప్‌లోనే వుంచుదాం" అన్నాడు నాగరాజన్.

12

ఆగ్రాతంతా హోటల్‌లో ఏడుకొండ నాగరాజన్ వాను హంతకుడు ఎవరైవుంటాడా అని యోచన సాగించాడు. వేకువఝామునలేచి—అసిస్టెంట్ కమీషనర్ విశ్వనాథన్ జనార్దనం విషయమై తీసుకువచ్చిన నివేదికను పరిశీలించాడు. అందులో రెండుమాటలు చాలా ముఖ్యంగా కనిపించాయి. "ఓహో! ఇదా! ఓహో! ఇదా" అనుకొన్నాడు.

ఆ క్షణంలోనే కేసు పరిష్కారమై పోయినట్లే అని తలపోశాడు.

ఉదయం ఎనిమిది గంటలకు విమానం మదరాసులో దిగగానే విమానాశ్రయంనుంచే నాగరాజన్ సరాసరిగా టాక్సీలో మాంబళంవెళ్ళి, అడ్వొకేట్ రంగనాథస్వామిని కలుసుకొన్నాడు.

"క్రిందటిసారి మిమ్మల్ని కలుసుకొన్నప్పుడు ప్రతినెల బెంగుళూరులోని జనార్దనం అనే యువకునికి [illegible] డబ్బు పంపుతున్నమని చెప్పారు. జ్ఞాపకం వుందా?

"ఎవరో గోవర్ధనరావు అన్న ఆయన రెండేళ్ళ క్రితం కొంత పైకమిచ్చి ఈ విధంగా పంపమన్నాడనే కదూ మీరు చెప్పింది? ఇప్పుడాయనను చూస్తే గుర్తుపట్టగలరా?

"ఆహా! గుర్తుపట్టగలననే అనుకుంటాను. ఆయన తనపేరు గోవర్ధనాచారి అని చెప్పినట్లు జ్ఞాపకం. మా అయ్యంగార్లే ననుకొంటా."

"దయవుంచి నాతోపాటు ఒకసారి మైలాపూర్ వస్తారా?"

ఆయన వస్తానన్నాడు ఉభయులు టాక్సీలో తిన్నగా శాంథోమ్ హైరోడ్డులోని అడ్వొకేట్ రాజగోపాల్ అయ్యంగారి ఇంటికి వెళ్లారు.

నాగరాజన్ లోపలకు కార్డు పంపించాడు.

రాజగోపాల్ అయ్యంగారు స్వయంగా బయటకు వచ్చి—నాగరాజన్ వెనకనున్న రంగనాథస్వామిని చూసి తెల్లబోయాడు. "హలో! మిస్టర్ గోవర్ధనాచారి" అన్నాడు రంగనాథస్వామి.

"సరే, ఇంతే మీతో పని. క్షమించరూ [illegible]"

విమానాశ్రయం నుంచి ఇంటికి వెళ్ళిన శేషు నాగరాజన్ కారుతో నపోయిండు అను ఇన్న ప్రకారం అక్కడికు రాగా రంగనాథస్వామిని టాక్సీలో పంపివేసి, నాగరాజన్, శేషు హాలులోకి వెళ్ళారు.

"ఏమిటి దీని అర్థం!" అని అయ్యంగారు అడిగాడు.

"బెంగుళూరులో బి. వి. జనార్దనం అనే యువకునికి ఇప్పుడు వచ్చిన రంగనాథస్వామిగారి ద్వారా నెలకు ఆయను వందరూపాయలు పంపుతున్న కారణం చెబుతారా?"

అయ్యంగారు జవాబివ్వలేదు.

"ఆ డబ్బు మీది కాదని—మీరు మీ పాక్షికం డబ్బు దుర్వినియోగ పరుస్తున్నారని మీ అడిజర్లు చెప్పారు. నిజమేనా."

"మీరు ఇద్దరు వెంటనే మర్యాదగా బయటికి వెళతారా?"

"కాదంటుండి ఆ జనార్దనాన్ని నిన్న రాత్రి బెంగుళూరులో పోలీసులు అరెస్టుచేశారు."

అయ్యంగారి ముఖం అమాంతంగా వివర్ణమైపోయింది.

"ఎందుకు?"

"వానును హత్యచేసిన నేరానికి—"

"అబద్ధం. వానును జనార్దనం ఎరుగడు."

"మీ నమ్మకొంటున్నారు. మిమ్మల్ని బెదిరించి ఏవిధంగా రెండేళ్ళనుంచి నెలనెలాడబ్బు గుంజుకొంటున్నాడో ఆదేవిధంగా అతనిదగ్గరకూడా తీసుకొంటున్నాడు. జనార్దనమే వానును చంపాడు."

"మీరు పొరబడుతున్నారు. జనార్దనంకాదు, వానును చంపింది నేను."

"ఎందుకోసం—?"

"నా సామ్రాజ్యం అంతా అతనికితెలుసు గనుక."

"ఆ రహస్యమేమో చెబుతారా?"

"చెప్పుతాను మిలేను అతను నన్ను రెండేళ్ళనుంచి బెదిరిస్తున్నాడు. చివరిసారి మూడువేల రూపాయలు ఇమ్మన్నాడు. ఇవ్వకపోతే పోలీసులకు రిపోర్టు చెస్తానన్నాడు. సరే ఇస్తానన్నాను. ఏడు గంటలకు వెళ్లాను. పిలిచాను. తలుపుతీశాడు. లోపలికి వెళ్లి తగ్గుపెంచి, అప్పైన దంచి వేశాను."

"ఎక్కడికి పోయాలోనా [illegible]"

"ఆ పైసం నాకు గుర్తులేదు నిజానికి నేను డబ్బు తీసుకు వెళ్లలేదుకూడా"

"వానుతో నే ఆ ఒజే చంపారా?"

"మన్నార్గుడు. ఏమను"

"నా ప్రశ్నకు జవాబు చెప్పండి—!"

"నేనే చంపాను. నేను ఇంకేమీ చెప్పను. నన్ను అరెస్టుచేసి తీసుకుపొండి. వేధించకండి."

అంతవరకు కూర్చొన్న నాగరాజన్ లేచాడు అయ్యంగారు టేబులు దొరువు తీస్తుండగా—చెయ్యి గట్టిగాపట్టుకొని పైకెత్తి "శేషు! లాగు ముందుకి" అన్నాడు.

శేషు దొరుపుని రివాల్వరు లాగివేశాడు.

"మీ దగ్గర రివాల్వరుందని పోలీసు కమీషనరు ఆఫీసులోని లైసెన్సు రిజిష్టర్‌లో గమనించకపోలేదు. ఇప్పుడు మీ రహస్యం తెలిపోయింది. మీరు నిజంగా వానును చంపుదామనే వెళ్ళారు. మీరు వానును చూడలేదు. కలుసుకోలేదు. మీరు రెండుసార్లు పిలిచారు. అతను పలకలేదు కారణం — అప్పటికే అతడు మరణించివున్నాడు. అతన్ని కత్తితో పొడిచి చంపారు. ఆ కత్తి రాగెల దుకాణందారు నాయరిది. ఆ కత్తిని ఉపయోగించినవాడు జనార్దనం. ఈ నేరాన్ని అతడే ఒప్పుకొన్నాడు. జనార్దనం చేసిన నేరాన్ని మీరు మీ మీద పెట్టుకోవడానికి కారణం లేకపోలేదు. అతడు మీ కుమారుడు........"

రాజగోపాలయ్యంగారు తడబడ్డాడు. కుర్చీకోసం తడుముతూ విలువున నేలకూలాడు.

• • •

అరగంట సేపటికి తెప్పరిల్లి— అయ్యంగారు జరిగినదంతా ఈ విధంగా చెప్పుక వచ్చాడు:

"నిజం: జనార్దనం నా కుమారుడు. అతణ్ణి కన్నతల్లి మాధవి మలయాళ మహిళ. ఆమెను నేను త్రివేంద్రంలో చదువుకొంటున్నప్పుడు కలుసుకొన్నాను. అప్పుడే మాకు స్నేహం అయింది. అయితే కులంవేరు కనక పెళ్ళికి భయపడ్డాను. నేను తిరిగి మద్రాసు వచ్చిన తర్వాతనే [illegible] వుంటుంది. ఆ తర్వాత మదరాసులో ప్రాక్టీసు పెట్టుకున్నాను ఆమెను మరచిపోయాను.

"1943 లో కాబోలు జనార్దనం ఎవరో స్త్రీని చెరచి హత్య చెయ్యడానికి యత్నించాడనే నేరానికి అరెస్టయినాడనీ, అతని తరఫున వచ్చి వాదించవలసిందనీ, జామీనివ్వడంగాని జరపవలసిందని మేజిస్ట్రేట్ కోర్టునుంచి సమను వచ్చింది.

"అప్పటికి మాధవి చనిపోయింది. అయితే అర్భకం నా పోలికలోనేవున్న నా బిడ్డను చూసి—విశ్వేణ్ణుండనైనాను ఆమె నా సంగతి చెప్పింది. నేనంటే ద్వేషంకూడా రేపింది.

"అయినా నేను ఎందుకో—నైతికంగానైనా బాధ్యత వలనపించి, కేసు పెటిన ఆ స్త్రీ పెదమికి లంచమిచ్చి, ఇతడు కాదనిపించాని రికార్డులు కూడా అపహరించేసి, కేసు కొట్టివేయించాను. ఆ తర్వాత రాజా రాఘవరావుగారి ఇంటికి తీసుకువెళ్ళి వారిపిల్లతో పరిచయం కలిగించాను. నెలనెల 500 పంపిస్తు కాలేజిలో చదువుకోమని చెప్పాను. ఏదో పైకంప్రాప్తకే భ్రమతో-నా అజ్ఞానాకే చాలకపోవడంవల్ల ప్రాంత డబ్బు అవహరిస్తూ వచ్చాను. చివరికి ఈ సంగతంతా బయటపడి నేను అరెస్టయినా, అతను కిందపడకుండా వుండాలనే రంగనాథస్వామిద్వారా పంపిస్తూ వచ్చాను రాజాగారి డబ్బుకూడా తిన్నాను కనక వాళ్ళపిల్లని పెళ్ళాడితే. నేను ఎత్తవేసి-ఆమెతో చనువుగావుండి వివాహానికిప్రయత్నించమన్నాను.

"ఏమైతేనేం. చదువుకు స్వస్తి చెప్పి, ఈ విధంగా తయారైనాడు. అప్పుడే సంబంధాన్ని కాదని-మాధవిని పెళ్ళాడివుంటే—ఇంతవరకు ముందుకు వచ్చేదికాదు వాడి సర్వనాశనం చేశాను నేను సర్వనాశనమైనాను" అని కుంగిపోయి అయ్యంగారు చిన్న పిల్లవానిలా వెక్కి వెక్కి ఏడ్చాడు.

నాగరాజన్ ఒక్కనిట్టూర్పువిడిచి "బాయీ పోదాంరా" అన్నాడు.

వాను ఇంకా క్రిందకు దిగనేలేదు శేషు ఆ టేబుల్ మీదనే దిగవిడిచిపెట్టిన రివాల్వర్ బాల్మని ప్రేలింది.

"ఎరే! ఆయన తన జీవితాన్ని స్వయంగానే తెల్లవార్చుకొన్నాడు" అంటూ నాగరాజన్ కారులో కూలబడ్డాడు.

అయ్యంగారి ఆత్మహత్య సంగతి తెలియగానే తనకిక నిలకడలేదని, తన తరఫున వాదనకు కూడా అవకాశంలేదని జనార్దనం గ్రహించాడు.

ఏడున్నరదాకా తనతోవున్నట్లు అబద్దమాడకపోతే దేశాంతరాలకు వెళ్ళిపోతానని బెదిరించడం వల్లనే తాను అతడు చెప్పమన్నట్లు చెప్పానని రాజా రాఘవరావుగారి అమ్మాయి చెప్పింది.

శంకర్, వడివేలు, గణపతులకూడా అప్రూవరుగా మారిపోయి అతడే హంతకుడన్నారు.

ఇక బుకాయింపు ప్రయోజనం లేదని గ్రహించి జనార్దనం తన్నుకూడా మూడువేల రూపాయలిప్ప తిరాలని వాను బెదిరించాడని [illegible] ఒప్పుకొన్నాడు.

• • •

ఇన్‌స్పెక్టర్ రాజారావు, కమీషనర్, అసిస్టెంట్

(మిగతా 10వ పేజీలో)

గత శుక్రవారంనాడు మైలాపూర్ (చెన్నపురి)లోని శ్రీనివాస గాంధీ నిలయంలో జరిగిన సమావేశంలో ఉపన్యసించడానికి పూర్వం ధ్యాననిమగ్నుడై వున్న ఆచార్య వినోబాభావే

కన్యకా బ్యాంక్ లిమిటెడ్
హెడ్ఆఫీస్: కోడంబాకం, మద్రాసు - 24
స్థాపితం: 1930 లో

అథరైజ్డ్ కేపిటల్	రు. 20,00,000
వసూలైన మూలధనం	రు. 45,00,00
రిజర్వు అండ్ అదర్ ఫండ్	రు. 20,56,00

అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహింపబడుతాయి.
ఈ బ్యాంకు శాఖలు అన్నిశాఖలలోను ఈ క్రింది వడ్డీ రేట్లప్రకారం ఫిక్సెడ్ డిపోజిట్లు స్వీకరించబడుతాయి:
6 నెలలకుపైన 1 సంవత్సరానికి 3½%
1 సంవత్సరానికి 2 సంవత్సరాలకు 4%
2 సంవత్సరాలకుపైన 3 సంవత్సరాలకు 4¼%
3 సంవత్సరాలకు పైబడిన 4½%
రు 5,000/- కు అంతకుమించిన మొత్తాలకు ¼% అధిక వడ్డీ యివ్వబడును
M. S. పాపన్న, కె. ఎ. ముత్తుకృష్ణచెట్టియార్, (బి.కామ్.) మేనేజింగ్ డైరెక్టర్. సహాయ కార్యదర్శి.

కుష్టు ★ బొల్లి
మొదలగు సమస్త మేహ చర్మవ్యాధులకు చికిత్స గ్యారంటీ
రు. 1,000 లు బహుమానం
మా "ఆనార్య కుష్టురోగ సంహారిణి" గుణము లేదని ఋజువుచేయువారికి
వివరములకు తెల్గాగు ఉచితము
జయరామ్ అండ్ కో.,
(రిజిష్టర్డు)
వినలపూడి, రామచంద్రపురం తాలూకా
తూర్పు గోదావరిజిల్లా

కాండిల్ సబ్బు బకెట్ | ఏజెన్సీ
ఏజెన్సీ వివరాలకు కింది చిరునామాకు వ్రాయండి
మాన్యుఫ్యాక్చరర్లు:
JHAJHARIA & CO.,
160, CROSS STREET,
CALCUTTA (7).

కొక్కోకము
24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1-8-0. పోస్టు ఖర్చులు అదనం రు. 1-14-0 ఎమ్.ఓ. చేయవలెను. వి. పి. లేదు. హింద్ బుక్ డిపో, ఆదుణాపతి మొదలివీధి, 39 నెం. మద్రాసు

గృహసంబంధమగు అర్జంటు ప్రయాణములకు నాగరికత రెక్కలనుఇచ్చింది - అనగా హిందూదేశములోని అంతర్దేశీయ విమానములయొక్క రెక్కలు. కాలమునిజముగాముఖ్యమయినచో మీచోటు రిజర్వు చేసుకొనుటకువెంటనే కుక్స్ ఆఫీసుకు వెళ్లండి. వేగమునకు, అద్భుతమ్కువకు మద్రాసునుంచి కలకత్తా వెళ్లుమార్గము అందరికితెలిసియేయున్నది. 6 గంటల 40 నిముషములలో రాను పోను చార్జి రు. 418/-.

విమానప్రయాణమా? కుక్స్
బ్రాంచీలు: బొంబాయి-కలకత్తా-కొలంబో-కరాచి లాహోరు - మద్రాసు - న్యూఢిల్లీ రంగూను - సిమ్లా - సింగపూరు
ప్రయాణసౌకర్యమునకు వెళ్లండి థామస్‌కుక్ అండ్ సన్ (కాంటినెంటల్ అండ్ ఓవర్‌సీస్) లిమిటెడ్.
NO. 2,TE


తంతి: "MAHAL"
అసలైన రంగూన్ వజ్రాలు
బెల్జియం స్టార్ వజ్రాలు
నం. 2971
రెండుమార్లు పాలిష్ చేయబడినవి. చక్కగా కోయబడినవి.
అందరు ఉపయోగపడేట్లు ముద్దుగా తీర్చబడినవి
ధరల వివరాలకు క్రింది చిరునామాకు వ్రాయండి:
తాజ్‌మహల్ డైమండ్స్
బిగ్‌బజార్, తిరుచిరపల్లి
స్టాకిస్టులు:
(1) వెంకటరత్నంగారు డైమండ్‌హౌస్ తెనాలి
(2) మెస్సర్స్ ఏకరీ డైమెండ్‌హౌస్ మెయిన్‌రోడ్డు గుంటూరు.
(3) మున్నా సుబ్బారావు నగల వ్యాపారి పాలకొల్లు
(4) నల్ల తాతయ్యనాయుడు అండ్ సన్స్ అమలాపురం.
(5) తోట రంగనాయకులు అండ్ సన్స్ పాలకొల్లు.
(6) నేర్వటి బాలయ్యచెట్టి నంద్యాల.

ఇంగ్లాండులో తయారుచేయబడిన
"ఓల్డ్ హోమ్ బ్యాటరీలు"
6, 12 ఓల్టులు; 13, 15, 17, 21 ప్లేటులు; 90, 108, 118, 151 ఆంపియర్లు.
కార్లకు, బస్సులకు, లారీలకు, రేడియోలకు పనికివచ్చును.
అన్నిచోట్లా డీలర్లు కావలెను.
గుంటూరు, కృష్ణా ఉభయ గోదావరి జిల్లాలకు సోల్ - డిస్ట్రిబ్యూటర్లు:
వినపాముల సీతారామయ్య అండ్ కంపెనీ
పార్కురోడ్డు: విజయవాడ — రైలుపేట: గుంటూరు

కోమల పరిమళయుగల "వ్యాసలైన్" బ్లూసీల్ పోమేడు శిరోజములను కాపాడి, వాటికి ఆరోగ్యము, మెఱుపునిచ్చును ప్రతిరోజు క్రాఫ్గా వాడుడు.
అన్ని దుకాణము లందు
వ్యాసలైన్ బ్లూ సీల్ పోమేడునే తెమ్మనుడు
Copyright

ఋజాగా వస ఇప్పుడే వచ్చింది. స్విస్ తయారీ, ప్రతిదీ రెండు సంవత్సరాలు గ్యారంటీ

నెం. 20	గుండ్రనిది సెంటర్ సెకండ్	రు. 30/-
నెం. 6	,, చిన్న సెకండ్	రు. 24/8/-
నెం. 51	రెక్టాంగ్యులర్ క్రోమ్ కేసు	రు. 31/8/-
నెం. 56	,, రోల్డ్‌గోల్డ్ కేసు	రు. 45/-
నెం. 180	పాకెట్ వాచ్	రు. 24/-

పోస్టేజీ రు. 1/- అదనం (రెండు గడియారాలు ఉచితం)


INDIAN WATCH FEDERATION P. Box 6708 (Sec 76), Calcutta

నవజీవనమ్ చిత్ర సమీక్ష

శ్రీ రాజరాజేశ్వరీవారి కొత్త తమిళ చిత్రం

శ్రీ రాజరాజేశ్వరీ పిక్చర్స్‌వారి కొత్త తమిళ చిత్రం "నవజీవనమ్" ప్రివ్యూ ఈ నెల మొదటి తేదీని కాసినో థియేటర్‌లో జరిగింది.

"ధనిక కార్మికవర్గాల సంబంధాలు, సమ్మెల నివారణావశ్యకత, అధికోత్పత్తి—ఇది "నవజీవనమ్" చిత్రంలోని ఇతి వృత్తం.

కమల ఒక మిల్లు యజమాని కుమార్తె వనజ ఒక బ్యాంకరు కుమార్తె. ఇద్దరు ప్రభాకర అనే యువకుణ్ణి ప్రేమిస్తారు.

ప్రభాకర్‌కు అతని అన్న మహదేవన్, వదినె అన్నపూర్ణ ఎంతో కష్టపడి చదువు చెప్పిన్నారు ప్రభాకర్ కమలను పెళ్ళిచేసుకొంటాడు. కమల తండ్రి మరణించగానే ప్రభాకర్ మిల్లుయజమాని అయి, భార్యమాటలువిన్నమ్మి అన్నను వదినను నిరసిస్తాడు. కార్మిక హితైషిగా వుండే వాడు అధికారం చేపట్టగానే వారిని పీకించి అన్న ఆగ్రహానికి గురిఅవుతాడు. చివరకు అతనిచే అవమానించబడి అన్న వదినె ఇంటినుంచి వెళ్ళిపోతారు క్లబ్బులు పికెట్లు ఆటపాటలు మొదలైన వాటిలో మునిగి తేలుతూ చివరకు భర్తనే కమల నిరాదరించ మొదలు పెడుతుంది.

ఈలోపుగా వనజ ప్రభాకర్ ప్రేమను చూరగొనడానికి యత్నిస్తుంది. ఇద్దరు కలిసి ఎంతగా కమలచూసి భర్తను మన్నిస్తుంది. అతడు అన్న వదినెలవద్దకు తిరిగివచ్చి వారి పాదాలపై బడి క్షమార్పణ కోరుకుంటాడు.

కమల అన్న వనజను చంపివేస్తాడు. ప్రభాకర్ వదినె అన్నపూర్ణను గాయపరుస్తాడు. చివరకు కమలకూడా తన అక్రమ ప్రవర్తనకు పశ్చాత్తాపపడి బావ, తోటికోడలి క్షమాభిక్ష వేడుకొంటుంది.

మిల్లు కార్మికుల కోర్కెలను ప్రభాకర్ మన్నించడంతో సమ్మె ముగుస్తుంది. శుభాంతంగా కథ ముగుస్తుంది.

అన్నపూర్ణ, మహదేవన్ భూమికలను నిర్వహించిన శ్రీమతి కన్నాంబ శ్రీ నాగయ్యగార్ల అభినయ కౌశలాన్ని గురించి ప్రత్యేకంగా పొగడవలసినక్కర్లేదు.

కమల భూమికను శ్రీమతి వరలక్ష్మి హుషారుగా చక్కగా నిర్వహించింది. వనజగా టి. ఏ. జయలక్ష్మి బ్యాంకర్ దొరస్వామిగా నారాయణరావు, కమల తెలివితక్కువ అన్నగా టి. ఆర్. రామచంద్రన్ నటించారు.

కొన్ని పాటలు బాగున్నాయి. ఛాయా, శబ్దగ్రహణాలలో జెమినీ స్టుడియో విశిష్టత కనిపిస్తుంది. చిత్రం ఆసాంతం ఆకర్షణీయంగా వుండగలదనడానికి సందేహంలేదు.

ఈ చిత్రాన్ని డైరెక్టుచేసినది శ్రీ కె. నాగభూషణం.

శ్రీ భరణీ పిక్చర్స్‌వారి "లైలామజ్ను" చిత్రం షూటింగ్ త్వరగా సాగుతూవుంది. లైలాభూమికను శ్రీమతి భానుమతి, మజ్నూపాత్రను శ్రీ నాగేశ్వరరావు నిర్వహిస్తున్నారు.

ఇటీవల శ్రీనగర్ వెళ్లినప్పుడు "బాదమీబాగ్"లో జరిగిన ఇండియా సైనికులసభలో ప్రధాని పండిట్ నెహ్రూ ఉపన్యసించినప్పటి చిత్రం

రూపవాణి

ఫిల్ము టెక్నీషియనులు ★★

"మరాకు తగిన ఉపకరణాలే వుంటేనా—ఎంతచక్కగానైనా చలనచిత్రాలను తయారు చెయ్యగలిగే వాళ్ళం" అని మన ఫిల్ము టెక్నీషియనులలో కొందరు అంటూవుంటారు

అంటే మన చలన చిత్రాలు అధ్వాన్నంగా వుండడానికి కారణం తగిన సాధన సంపత్తి లేకపోవడమేననీ, నటీనటుల అభినయ కౌశలం కాదనీ వీరి తాత్పర్యం.

నిజం చెప్పవలసివస్తే—గత 30 సంవత్సరాలలోను తయారైన చలన చిత్రాలలో సాంకేతికంగా ఉత్తమ మనదగిన చిత్రాలు ఏ పదో, పన్నెండో వుంటాయేమో.

"హాలీవుడ్, బ్రిటిష్ చిత్రాలు బాగుంటాయి. వాటిలో టెక్నిక్కే వేరు. ఆ మజా మన చిత్రాలకెలా వస్తుంది? మన నిర్మాతలు తపస్సుచేసినా—అంత అద్భుతంగా చిత్రాలను నిర్మించలేరు" అని మన ప్రేక్షకులు కొందరు విమర్శిస్తూ వుంటారు.

విదేశాలనుంచి వచ్చే చలనచిత్రాలు టెక్నికల్‌గా—అన్నీ కాకపోయినా నూటికి 90 పాళ్లు ఆయినా బాగుండడానికి కారణం ఏమిటి? మన చిత్రాలకు ఆ సౌభాగ్యం లేకపోవడానికి హేతువేమిటి? అని యోచిస్తే—స్టుడియోలలో తగు యంత్రపరికరాలు కొరవడడం అటుండగా, అవి వున్నా వాటిని ప్రతిభాపూర్వకంగా ఉపయోగించడగు నేర్పున్నవా రెంతమంది అనే ప్రశ్న ఉదయిస్తుంది

ఛాయాగ్రహణంలోగాని, శబ్దగ్రహణంలోగాని, లేబరేటరీ పనిలోగాని సిద్ధహస్తులని పేర్కొనదగినవారు దేశంలో ఎందరున్నారు?

చలనచిత్ర నిర్మాణానికి అవసరమైన ఆధునాతన యంత్రసామగ్రిని తెప్పించినప్పటికీ, వాటిని ఉపయోగించడగు పరిజ్ఞానం ఎందరికి కలదు?

ఈ పరిజ్ఞాన సముపార్జననుగాని, నవీన యంత్రసాధన సంపత్తితో స్టుడియోలను సన్నద్ధం చెయ్యడానికిగాని ముందు యత్నించకుండా "ఉపకరణాలే వుంటేనా?" అని అనుకోవడం ఎందుకు?

ఇటీవల బొంబాయిలోని బ్లావెస్కీ-లాక్టర్ కోడక్ కంపెనీ ఉద్యోగి జాక్ కెర్షా "ఫిలిం పరిశ్రమకు సంబంధించిన కొన్ని సమస్యల"ను గురించి ప్రసంగించినపుడు ఆ ఉపన్యాసాన్ని వినడానికి హాజరైన టెక్నీషియనుల సంఖ్యను బట్టే, ఫిలిం టెక్నిక్ పట్ల దేశంలో ఎందరికి ఎంత అభిమానం కలదో స్పష్టమయిందని ఒక పత్రికా విలేఖరి వ్రాశాడు.

"మీ స్టుడియోలు శుభ్రంగావుండవు. సౌండ్ ప్రూఫ్‌సదింకా దుమ్మే. లేబరేటరీలలో ఫిలిం ప్రాసెసింగ్‌కు ఉపయోగించే రసాయనిక పదార్థాలు చాలా చౌకరకం. ఆధునిక యంత్రోపకరణాలు కల స్టుడియోల సంఖ్య బహు తక్కువ. స్టుడియోలలో శాస్త్రయుక్తంగా, శిక్షణంగా సాంకేతిక విద్యను నేర్చిన ప్రవీణుల సంఖ్య బహు స్వల్పం. మరి మీ దేశపు చిత్రాలు ఎలా బాగుంటాయి?" అని మిస్టర్ కెర్షా నిష్కర్షగా ప్రశ్నించాడు.

ఎవరో విదేశీయ నిపుణుడు ఈ విధంగా ఆక్షేపించినపుడు ఒక్క నిర్మాత "ఇది నిజం కాదని అనలేదు. ఫిలింటెక్నిక్‌కు సంబంధించినంతవరకు దేశంలోని శోచనీయపరిస్థితికి ఇదే కారణం.

దేశంలోని స్టుడియోలు 50 లేక 60 వుంటాయి వీటిలో ఏవో కొన్ని స్టుడియోలు మట్టుకే సమగ్రసాధన సంపద్విలసితములని చెప్పవచ్చు.

ఒక్కవక్క పందరంగుల చిత్రాలను నిర్మించగోరుతూ అనుభవంగల టెక్నీషియనులకోసం స్టుడియోలు ప్రయత్నించక పోవడం, విదేశాలకు పంపి శిక్షణ నిప్పించకపోవడం లేదా ఏ హాలీవుడ్, బ్రిటిష్ స్టుడియోలనుంచి అయినా తాత్కాలికంగా కొందరిని రప్పించి, వారిచే శిక్షణకు తగు ఏర్పాట్లు చెయ్యకపోవడం చాలా గొప్ప లోపాలని చెప్పవచ్చు.

ప్రేక్షకులకు కథ బాగుండి పాటలు, నృత్యం వుంటే చాలునని—టెక్నిక్ తెలియదని అనుకోవడం పొరపాటు నేటి ప్రేక్షకులకు, పదేళ్ల నాటి ప్రేక్షకులకు ఎంతో తేడా వుంది

ఈనాడు బెడతరగతి ప్రేక్షకులుకూడా ఛాయా శబ్దగ్రహణముల విశిష్టతను గుర్తించగలుగుతున్నారు.

మరి కొన్నాళ్ళపోతే సాంకేతికంగా తృప్తినివ్వని చిత్రాన్ని బహిష్కరించాలని నొక్కి చెప్పగలరు.

మన నిర్మాతల—స్టుడియోల ప్రప్రథమ కర్తవ్యం—ఒక్కటే—"సమగ్ర పరిజ్ఞానంగల టెక్నీషియనుల సేకరణ."

ఈ టెక్నీషియనుల శిక్షణకు తగు ఏర్పాట్లు చెయ్యడం అవసరం. నిపుణులైన టెక్నీషియనులు ప్రతి స్టుడియోలోను వుండాలి అప్పుడే చలనచిత్రాల ప్రమాణం పెరగ్గలదు పరిశ్రమ మరింతటిగుడగు ముందుకు పోగలదు. విదేశాలుకూడా మన చిత్రాలను హర్షించి అభినందించగలవు.

—రాధాకృష్ణ

(9 వ పేజీ తరువాయి)

కమ్మినను నాగరాజన్‌ను, శేషును అభినందించాలి.

నేటి సుజనాని నాయన్ సకుటుంబంగా వచ్చి నాగరాజన్ వాదాలమీద కృతజ్ఞతా పూర్వకంగా పెట్టుకునాయిని లిప్పోయాను.

నాగరాజన్ ... [illegible]

(సమాప్తం)

చిత్రజగతి

"గుణసుందరి" పూర్తికాగానే శ్రీ వాహినీవారు "విప్రనారాయణ"చిత్రం తమిళభాషలో తయారు చెయ్యడానికి యోచిస్తున్నారని తెలుస్తున్నది.

ప్రతిభావారి "స్వప్నసుందరి" చిత్రం దాదాపు పట్టకు తయారయింది ఈచిత్రాన్ని శ్రీ ఘంటసాల బలరామయ్యగారు డైరెక్టు చేస్తున్నారు.

సేవకుని ఇంట విందారగించిన మంత్రి మొరార్జిదేశాయ్

కుంభవర్షంలో 12 మైళ్లు నడచి వెళ్ళాడట

బొంబాయి, జూన్ 2—
బొంబాయి హోమ్‌మంత్రి మొరార్జీదేశాయ్ తన సేవకుడు విఠల్ లక్ష్మల్ ఇంట విందారగించడం కోసం తనకూడా ఇంకొతా కలిసి మహాబలేశ్వర్‌లో హోరున వర్షం కురుస్తూవుండగా 12 మైళ్లు నడచి వెళ్ళాడు.

మహాబలేశ్వర్ సమీపంలో గల తన ఇంటికి వచ్చి భోజనం చెయ్యవలసిందని ఈచోప్‌దార్ మంత్రి మొరార్జిని ఆహ్వానించగా, ఆయన ఆ ఆహ్వానాన్ని వెంటనే అంగీకరించి ఆ విందుపెట్టిన పప్పుడి మెతుకులు సంతోషంగాతిన్నాడు.

మంత్రి మొరార్జీ ఈ గ్రామంలో మూడు గంటలుండి గ్రామస్థులతో కులాసాగా గడిపాడు.

విధి నిర్వహణాలో ప్రభుత్వాన్ని సరకు చేయని మేజిస్ట్రేటు

కలకత్తా, జూన్ 1—
కలకత్తా రేషనింగ్ పద్ధతిని సిటీ మేజిస్ట్రేటు విశితంగా ఎదుర్కొంచాడని, అతడు దానిని పునసంహరించుకోవాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేసిన ఫిర్యాదును కలకత్తా హైకోర్టు త్రోసిపేసింది

రేషన్ విధానం అమలులోవున్న కలకత్తా ప్రాంతానికి దొంగతనంగా బియ్యం తీసుకుని వచ్చిన ఒక పేదవానికి సిటీ మేజిస్ట్రేటు ఒక అణా జరిమానా విధిస్తూ రేషన్‌కార్డులవల్ల దొరికే బియ్యం వారానికంతా చాలదని, అందా జరిమానా విధించబడ్డ ఈ పేదవానిసంటి వారూ, ముఖ్యంగా బియ్యమే ప్రధానాహారంగా కలవారు వారంలో రెండు రోజులు బియ్యం లేకనే ఉపవసించవలసి వుంటుందని ఆక్షేపించాడు.

ఈ ఆక్షేపణ రేషనింగ్ పద్ధతికి భంగకరమని, కాగా దీనిని ఉపసంహరించుకోవాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టుకు ఫిర్యాదు చేసింది

ఈ ఫిర్యాదును న్యాయమూర్తి శ్రీ జె. పి. మిత్తర్ త్రోసిపేశాడు. మేజిస్ట్రేటు తన హద్దు లనుమించి ఆక్షేపించలేదని, అందరూ మనసులో అనుకుంటున్న భావాలనే ధైర్యంగా బహిరంగ పరిచాడని, ఇంతమాత్రాన రేషనింగ్ విధానానికి వాటిల్లిన భంగమేమీలేదని తీర్పుచెప్పాడు

మేజిస్ట్రేట్ ప్రకటించిన భావాలు రేషన్ నియమాలకు విరుద్ధం కాదని న్యాయమూర్తి ఏవితే చాలని ప్రభుత్వ న్యాయవాది అన్నాడు.

న్యాయమూర్తి శ్రీ మిత్తర్ క్రిందివిధంగా జవాబు చెప్పాడు:—

"మేజిస్ట్రేటు చేసిన ఆక్షేపణ రేషనింగ్ పద్ధతికి భంగకరంకాదని ప్రభుత్వానికి మనవ్రాయండి. అదిచాలు"

అటువంటి ఆక్షేపణలు, వివిధ రేషనింగ్ నియమాలను మరింత కట్టుదిట్టం చెయ్యాలని న్యాయమూర్తిని పి ని ముఖ్యసి అన్నాడు.

నాగపూర్, జూన్ 3—
1941 జూన్‌లో సి పి బీరార్ ప్రభుత్వం చేసిన యుద్ధ తాత్కాలిక ... [illegible] 1949 జూన్ 21 వ తేదీనాడు వెలువడిన ... ప్రభుత్వం ప్రకటించింది.

ధన కనక వస్తువాహనాలు

ఎన్ని కంట్రోల్స్ పెట్టినప్పటికీ ధరలు తగ్గుముఖం కావేమి?

శ్రీ సీతంరాజు సుబ్రహ్మణ్య శర్మ

భారతదేశం స్వతంత్రమైనప్పటినుంచీ ప్రజలను, ప్రభుత్వాన్ని కలవరపెడుతున్న ఆర్థిక సమస్య ఇన్‌ఫ్లేషన్. అధికధరలు, నాణ్యాల అధిక చలామణీ రూపంలో ఇన్‌ఫ్లేషన్ ద్యోతకమౌతుంది. మన దేశంలో ధరలు యుద్ధానికి పూర్వంకంటె ఇప్పటికి దాదాపు నాలుగురెట్లు పెరిగాయి. ధరలు దాదాపు తొమ్మిదేండ్లనుంచి పెరుగుతున్నా గత రెండు సంవత్సరాలుగానే ఇది ఒక సమస్యగా పరిగణింపబడుతున్నది.

కంట్రోల్స్ అమలులోవున్నా, బ్లాక్‌మార్కెట్ ధరలసంగతి, ప్రజలు ఎప్పుడు దొరకక ఇబ్బంది పడుతున్న సంగతి అంతగా పట్టించుకొనక పోవటంవల్లనే గత రెండు సంవత్సరాలకు పూర్వం ఇన్‌ఫ్లేషన్‌ను గురించిగాని ధరలను గురించిగాని కలవరపాటు ఎవరూ పొందలేదు. కంట్రోల్‌ధరల ప్రకారం భారత ప్రభుత్వ ఆర్థిక శాఖాధికారులు ఒక ఘాతసూచీ సంఖ్యను తయారు చేస్తుండేవారు. ప్రభుత్వ అవసరాలకు కావలసిన వస్తువులు కంట్రోల్స్ ధరలకే సేకరిస్తూండటం వల్ల బ్లాక్‌మార్కెట్ ధరలు ఏ విధంగా వున్నా అధికారులు పట్టించుకోలేదు

కంట్రోల్ ధరలనే పెంచవలసిన అవసరం యుద్ధానంతరం కొంతవరకు గుర్తింపబడింది. ఆటుతర్వాత కంట్రోల్స్ తొలగించాలనే ప్రచారం ప్రారంభమై మహాత్మాగాంధీ ఆశీర్వాదంతో పెంపొంది, కొంతవరకు సఫలమైంది. అప్పుడు ధరలు విపరీతంగా పెరిగి, ప్రభుత్వం, ప్రజలు అటువైపు తమదృష్టి కేంద్రీకరించవలసి వచ్చింది

అధిక ధరలు

అధిక ధరలు ప్రతి వ్యక్తికీ బాధాకరంగానే వుంటాయి. అందువల్లనే మన ఆర్థిక సమస్యలలో అధిక ధరల సమస్య అతి ప్రధానంలోకి వచ్చింది. మన ఆర్థిక వ్యవస్థలో వున్న ఇతర ముఖ్య లోపాలు—అవి అధికధరలకంటే ముఖ్యమైనవే—ఏకొద్దిమందికో తప్ప ప్రజాసామాన్యానికి అంతగా తెలియవు. ప్రజాసామాన్యానికి సంబంధించినంతవరకు అధిక ధరలే మన ప్రధాన ఆర్థిక సమస్య. 1946 47,48 సంవత్సరాలలో మన దేశంలో ధరలు ఏవిధంగా పెరుగుతున్నదీ ఇక్కడ పరిశీలిద్దాము.

1939 వ సంవత్సరం ఆగష్టు నెలలో అంతమయ్యే సంవత్సరం ధరలు 100 గా భావించి, ఎకరో పోల్సి యుతరమాసాల, సంవత్సరాల ధరలలో పెరుగుదలను సూచిస్తూ ఘాతసూచీ సంఖ్యలు మనదేశంలో తయారు చేస్తున్నారు దీని ప్రకారం 1946-47 సంవత్సరంలో ధరలు 275.4 వరకు పెరిగాయి. 1947 వ సంవత్సరంలో ధరలు 276.4 స్థాయిలోవున్నాయి. 1947 వ సంవత్సరం ధరల పెరుగుదల ఈ క్రింద గమనించండి.—

1948	ధరల ఘాతసూచీ సంఖ్య
జనవరి	329.2
ఫిబ్రవరి	341.3
మార్చి	340.7
ఏప్రిల్	347.9
మే	367.2
జూన్	381.2
జులై	389.6
ఆగష్టు	383.1
సెప్టెంబర్	381.3
అక్టోబర్	381.7

భారతప్రభుత్వం ఆర్థిక సలహాదారు తయారుచేసిన అంకెల ప్రకారం 1947 వ సంవత్సరంలో ధరలు 1946 లో కన్న తక్కువగా, నెమ్మదిగా పెరిగాయి. కాని 1948 లో ధరలు అతి విపరీతంగా పెరిగాయి. 1948 జనవరి-జూన్ నెలల మధ్య ధరలు దాదాపు 60 పాయింట్లు పెరిగాయి. ఆటుతర్వాత పెరుగుదల ఏమీ లేదు ధరల పెరుగుదల ప్రస్తుతానికి ఆగిపోయినదేమో నవిపించేటట్లుగా 1948 జూన్ నెల నుంచి ధరలు ఒకే స్థాయిని వుంటున్నాయి ఆహార పదార్థాలు, గుడ్డలు మొదలైన వస్తువులమీద కంట్రోల్స్ 1947 వ సంవత్సరం ఆఖరులో తొలగించడం వల్ల ధరలు ఇంత ఎక్కువగా పెరిగినవని తేలికగానే మనం నిర్ణయించుకోవచ్చును. ధరలపై కంట్రోల్ తొలగించగానే ధరలు ఒక్కుమ్మడిగా విపరీతంగా పెరగటం సహజం. మార్కెట్ పరిస్థితి చక్కబడి, కొనుగోలుదారుల అవసరాలు వర్తకులు సరిగా గుర్తించి, మార్కెట్‌లో స్టాకులు ఎంతవున్నదీ అందరికీ తెలిసేటప్పటికి ధరలు కంట్రోల్ ధరలకన్న కొంచెం పెరిగినా, న్యాయస్థాయిలో వుండటానికి వీలవుతుంది. ఇదే ప్రకారంగా, ధరలు కొంతవరకు పెరిగి, జూన్ నెలనుంచి ఒకే స్థాయిలో స్థిరంగా వున్నవి. ఇక ముందు ధరలు పెరగవని మనం అభిప్రాయపడవచ్చు.

కాని ఇదేకాలంలో వస్తువులపై కంట్రోల్స్ కొంతవరకు తిరిగి విధించబడ్డాయి అందువల్ల ధరల పెరుగుదల ఆగిపోవటానికి కారణం కంట్రోల్స్ తిరిగి విధించడమో లేక మార్కెట్ పరిస్థితి ఒక దోవకువచ్చి స్థిరపడటమో? ఈ విషయమై అభిప్రాయభేదా లున్నవి.

కంట్రోల్స్ తిరిగి విధించడం తప్పనివారు ఈ విధంగా వాదిస్తారు. కంట్రోల్స్ తొలగించిన తర్వాత ధరలు క్రొత్తస్థాయిలో స్థిరపడినాయి ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించి, అధికోత్పత్తి జరిగినప్పుడు ధరలు క్రమేణా తగ్గటం మొదలయ్యేది ధరలు ఇంకా పెరిగేవి కావు. కంట్రోల్స్ తిరిగి విధించటంవల్ల సరుకు ఎక్కువగా లేదనే ధైర్యం కలిగి వర్తకులు బ్లాక్‌మార్కెట్ ప్రారంభించటానికి అవకాశం ఇచ్చినట్లయింది. కంట్రోల్ విధించటంవల్ల పారిశ్రామిక వేత్తలు నిరుత్సాహపడి అనుకున్నంతగా సరుకుల ఉత్పత్తి వృద్ధిచేయ లేకపోయారు.

ఈ వాదం పూర్తిగా నిజమని అంగీకరించటానికి వీలులేదు ఉత్పత్తి పెరగక పోవటానికి కంట్రోల్ విధించడం ఏమంత ముఖ్యమైనకారణం కాదు. అసలు ఆహారవస్తువుల ధరలకూ, కంట్రోలుకూ ఇంత స్వల్పకాలంలో ఏమీ సంబంధం వుండదు. ఇతర వస్తువుల ఉత్పత్తికూడా రవాణా సౌకర్యాలు, ముడిసరుకుల సప్లయి, కార్మికుల వివాదాలు మొదలైన అనేక ఇతర కారణాలనుబట్టి మారుతుంటుంది కంట్రోల్స్ విధించకపోతే, ఉత్పత్తి పెరిగి ధరలు పడిపోయివుండేవని ఎంత సమంజసంగా వాదించవచ్చునో, కంట్రోల్స్ విధించకపోతే, ఉత్పత్తి అదే స్థాయిలోవుండి, ధరలు ఇంకా పెరిగివుండేవని కూడా అంత సమంజసంగానే వాదించవచ్చు.

1948 వ సంవత్సరం జనవరి-జూన్ నెలల మధ్య ధరలు దాదాపు 60 పాయింట్లు పెరిగాయి ఈ పెరుగుదలలో ముఖ్యభాగం వాణిజ్యమైన వస్తువుల ధరల పెరుగుదల. వీటి ధరలు 1948 జనవరిలో 292.9 వుండి, జూన్ నెలకు 370.1 వరకు దాదాపు 77 పాయింట్లు పెరిగాయి "ఇతర వస్తువుల" జాబితాలో చేర్చిన వాటి ధరలుకూడా ఈ కాలంలో 455.7 నుంచి 520 వరకు పెరిగాయి. అవి ఇంకా పెరుగుతూనే వున్నాయి ఈ రెండు వస్తువుల ధరలు పెరుగుతున్నంత ఎక్కువగా ఆహారపదార్థాల ధరలుగాని, పారిశ్రామిక ముడిపదార్థాల ధరలుగాని పెరగలేదు. 1949 వ సంవత్సరంలో అన్ని రకాల వస్తువుల ధరలు సగటున 60 పాయింట్లు మాత్రమే పెరిగినప్పటికీ, వ్యావసాయిక వస్తువుల ధరలు నెమ్మదిగా పెరుగుతూ, పారిశ్రామిక వస్తువుల ధరలు త్వరత్వరగా, ఎక్కువగా పెరుగుతున్నవని దీనివల్ల స్పష్టపడుతున్నది. గత సంవత్సరంలో ధరల పెరుగుదలవల్ల కాపిటలిస్టులు, వ్యాపారులు మాత్రమే ఎక్కువ లాభాలు పొందారని దీనివల్ల బోధపడుతున్నది.

ధరల పెరుగుదలకు ఇంకొక కారణంకూడా వుంది. అది ప్రభుత్వ విధానాలకు, నాణ్యాల చలామణీకి సంబంధించినది. గత రెండు మూడేండ్లుగా మన దేశంలో వున్న ధనం దాదాపు ఒకే స్థాయిలోవున్నది—

ఇది చలామణీలో వున్న ధనానికి సంబంధించిన మాటకాదు. చలామణీలో వున్న ధనము, (బ్యాంకులలో డిపాజిట్లు మొదలైన ఇతరాలన్నీ కలిపి చూడగలిగే సూచన) ఇదే కాలంలో ఉత్పత్తి బాగా పడిపోయింది. పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి నూటికి 15పాళ్ళు, వ్యావసాయక వస్తువులఉత్పత్తి నూటికి అయిదాళ్ళు ఈ కాలంలో తగ్గినట్లు లెక్కలవల్ల తెలుస్తున్నది. ధనం ఒకేస్థాయిలో వుండి వస్తువుల మొత్తం తగ్గుతున్నప్పుడు ధరలు పెరిగి తీరుతాయనేది ఆర్థిక శాస్త్రంలో ఒక ముఖ్య సూత్రం.

తక్కువ ఆదాయం: ఎక్కువ వ్యయం

గత మూడేండ్లుగా ప్రభుత్వ ఆదాయ వ్యయాల పరిస్థితికూడా విషమంగానే వున్నది. ప్రభుత్వ ఆదాయంకన్న వ్యయం చాల ఎక్కువగా వుంటున్నది. ఇందుకు కారణాలను పరిశీలించటానికి ఇది సమయంకాదు కాని, ఆదాయంకన్న వ్యయం ఎంత ఎక్కువవుంటున్నదో ఇక్కడ గమనిద్దాము:

సంవత్సరము	ఆదాయంకన్న వ్యయం ఎంత ఎక్కువ
1946—47	106.79 కోట్లరూపాయలు
1947—48	223.89 ,,
1948—49	114.63 ,,

ప్రతి ఏటా ఇంత మొత్తం ప్రభుత్వానికి లోటు వస్తున్నది ఈ లోటు క్రొత్తనోట్లు ముద్రించటం ద్వారానే చాలవరకు భర్తీచేయటం జరుగుతున్నది ఇందువల్ల చలామణీలోవుండే ధనం మరీ ఎక్కువై ధరలు ఎక్కువగా పెరుగుతున్నవి.

ధరలు పెరగటానికి కారణాలను పరిశీలించాం. ధరలు తగ్గాలంటే ఇవి క్రమేణా సర్దుబాటు కావాలి ప్రభుత్వం క్రొత్తనోట్లు ముద్రించటం మానివేయాలి. వస్తువుల ఉత్పత్తి పెరుగుతూ, దేశంలో మొత్తంధనం పెరగకుండావుంటే ధరలు క్రమేణా తగ్గటం ప్రారంభిస్తాయి. ఇందుకు ప్రభుత్వము, పారిశ్రామిక వేత్తలు, ఆర్థిక శాస్త్రవేత్తలు, కార్మికులు సంయుక్తంగా ఏకీభావంతో ఒక ప్లాను తయారుచేసి, దానిని సక్రమంగా ఆచరణలో పెట్టాలి. ఆ విషయం ఈ దఫా గమనిద్దాం.

తోలుబొమ్మలు

(3వ పేజీ తరువాయి)

లమ్మే వుంటవి ఆయితే, ఇండొనేసియా ప్రజలకు ఇవి చాలా వంటబట్టిపోయాయి ఈ రెండు జాతుల పురాణ గాథలలోనే వుండలకొండి నాటకులకు కథావస్తువులు లభించినాయి ఈ కథలలో గల ధర్మబోధ ప్రజలను ఇంతగా ఆకర్షిస్తుంది ముఖ్యంగా వినోదకరమైనది. తత్త్వబోధచేసే సంభాషణలు ప్రజలను ఎక్కువగా రంజింపచేస్తవి.

ఇస్లాం మతగ్రంథమైన "కురాన్" కంటే ప్రాచీనమైన ఈ నాటకాలు ఇండొనేసియా ప్రజలకు ధర్మబోధకంగా వుంటవి. ఇండొనేసియా ప్రజలలో అధిక సంఖ్యాకులు నేటికి మహమ్మదీయులైనప్పటికీ ఈ పురాణగాథలు ప్రజల ప్రేమాభిమానాలకు పాత్రమైవున్నవి. నూటికి దాదాపు 90 పాళ్ళమంది ఎనిమిది ... ప్రజలు గ్రంథ పరిచయంలేనివారైనా, నాటకాల ద్వారా ధర్మాన్ని ఆర్జించుకొనటం గొప్ప విషయము. (సశేషం)

వెలువడినవి!

★

జ్యోతి
(సచిత్ర కథల పక్షపత్రిక)
విడిప్రతి 6 అణాలు.
సాలుచందా రూ 9/-లు

★

రేరాణి
(విజ్ఞాన విషయక మాసపత్రిక)
విడిప్రతి 8 అణాలు.
సాలుచందా రూ. 6/-లు

★

సినీమా
(సమగ్రలలిత కళావాణి)
విడిప్రతి 8 అణాలు.
సాలుచందా రూ. 6/-లు

★

వివరాలకు:
జ్యోతి కార్యాలయం
తెనాలి



మిస్టర్ సుందర్‌ను కలుసుకోండి... మీ జీవితాన్ని ఇన్‌ష్యూర్ చేయడమేగాక మీకు ఆనందంకూడా చేకూర్చగలడు .. మీకు ఆనందం కావాలి కదూ!

మరి అతనిని గృహస్థి లో చూడండి

నటీనటులు:
యాకూబ్ - సులోచన ఛటర్జీ - మీర్జాముష్రాఫ్-పండిట్ - ప్రాన్

కలకత్తాలో 50 వారాలు.
ఢిల్లీ, లాహోర్‌లలో 25 వారాలు నడిచి
బొంబాయిలో 31 వ వారం జరుగుతూంది
సాగర్-బెంగుళూరు సిటీలో 3-6-49 నుంచి ప్రారంభం
సాగర్-మద్రాసులో ఈసారి మార్పు

ప్రస్తుతం ప్యాలెస్-హైదరాబాద్ (దక్కన్)లో
మేల 14 వ వారము

చెరువులు మరమ్మతు ప్రణాళిక

మద్రాసు ప్రభుత్వానికి కేంద్ర ఆర్థిక సహాయం

మద్రాసు జూన్ 3—

మద్రాసు ప్రభుత్వం ఆమలుపరప దలచిన చెరువుల మరమ్మతు ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ఆర్థికసహాయం పొందగలుగు తుందని ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి శ్రీ దౌలత్‌రాం నేటి సాయంకాలం ఢిల్లీనుంచి విమానంమీద యిక్కడికువచ్చినప్పుడు చెప్పారు.

ఆంధ్రపత్రిక విలేఖరి ఆయనను సందర్శించగా యిలా అన్నారు:

"చెన్నరాష్ట్రంలో ఆహారోత్పత్తిని సాధించ డానికి ప్రభుత్వం తయారుచేసిన ప్రణాళికలను గురించి తెలుసుకొని, కేంద్రం ఏవిధంగా ఎంత వరకు సహాయం చేయవలసివుంటుందో తెలుసు కుందామని ప్రస్తుతం నేను యిక్కడకు వచ్చాను."

"ఆహారోత్పత్తి ప్రణాళికలలో ముందుగా కొన్ని పరిశీలనలు సర్వేలు జరగవలసింది, మద్రాసు ప్రభుత్వం చెరువుల మరమ్మతు ప్రణాళిక విషయంలోనే."

"ఈ చెరువుల మరమ్మతు ప్రణాళికకు సంబం ధించినంతవరకు ఇతర విషయాలలో సహాయం ఎలావున్నా కొంత ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం చేస్తుంది" అన్నారు.

మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం, మంత్రి శ్రీ కే. మాధవమీనన్, మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, మంత్రి మిస్టర్ రోషె విక్టోరియా, విమానాశ్రయం దగ్గర శ్రీ దౌలత్‌రామ్‌కు స్వాగతం చెప్పారు. సివిల్ సప్లయిల కమిషనర్ శ్రీ వి. కే. విజయ రాఘవన్, జమీన్ రద్దుకు ప్రత్యేకంగా నియమింప బడిన డైరెక్టరు మిస్టర్ హెచ్‌మదీ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మిస్టర్ సుందరం, ఆహారశాఖ కమీషనర్ మిస్టర్ మహబూబ్ మైయన్, ఆహారశాఖ కార్యదర్శి శ్రీ వి. కుమారయ్య, పి. డబ్లు. డి. శాఖ కార్యదర్శి శ్రీ విశ్వనాథ అయ్యర్, చెంగల్పట్టు జిల్లా కలెక్టర్ మిస్టర్ అబ్దుల్ వహాబ్ సాహెబ్‌కూడా అక్కడకు వచ్చారు.

శ్రీ దౌలత్‌రాం విమానాశ్రయంనుంచి కారులో, మౌంట్‌రోడ్డులోని ప్రభుత్వ అతిథుల భవనానికి వెళ్లారు. అతిథుల భవనానికి చేరిన వెంటనే మద్రాసు గవర్నర్ శ్రీ కుమారస్వామి రాజా ఆయనను కలుసుకొని కొద్దిసేపు సంభా షణలు జరిపారు.

రేపు ఉదయం పదకొండుగంటలకు మద్రాసు సెక్రటేరియట్‌లో శ్రీ దౌలత్‌రాం, మద్రాసు మంత్రులను కలుసుకుంటారు. సాయంకాలం ఆంధ్ర వాణిజ్యమండలిని సందర్శిస్తారు. ఆది వారం ఉదయం చెంగల్పట్టుజిల్లాలోని కొన్ని చెరువులను పరిశీలిస్తారు. సాయంకాలం ఆహార శాఖల వర్తక సంఘ సభ్యులను కలుసు కొంటారు.

శ్రీ దౌలత్‌రాం రాయలసీమ పర్యటన వాయిదా

మద్రాసు, జూన్ 3—

మద్రాసు ప్రభుత్వం ఆహారోత్పత్తి ప్రణాళి కలను పరిశీలించడానికి వచ్చిన కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ దౌలత్‌రాం ఇదివరలో అనుకున్నట్లు రాయలసీమలో పర్యటన చేయరని జూన్ ఆరవ తేదీ ఉదయానికి ఢిల్లీ వెళతారని తెలుస్తున్నది.

శ్రీ దౌలత్‌రాం ఇతర రాష్ట్రాలలో కూడా పర్యటనచేసి, అక్కడ జరుగుతున్న ఆహారో త్పత్తి కార్యక్రమాలను పరిశీలించి, వారికి కేంద్రం చేయవలసిన సహాయాన్ని గురించి స్వయంగా తెలుసుకుంటారట. ఆయన ఇదివరకే తూర్పు పంజాబు అహ్మదాబాదులను సందర్శించారు.

ఇప్పటికి సాగులోవున్న ప్రాంతాలలోనే అధ నపు సౌకర్యాలుచేసి, 1951 నాటికి ఆహారం విషయంలో స్వయంపోషకం కావాలని ఇండియా ప్రభుత్వం కొన్ని ప్రణాళికలు తయారుచేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ ప్రణాళికలను తయారు చేసుకొన్నవి.

రాష్ట్ర ప్రభుత్వాలకు కావలసిన ఇనుము, ఉక్కు సిమెంటు. మొదలగు వ్యవసాయ సంబంధమైన అత్యవసర సామగ్రులను సత్వరంగా సప్లయి చేయించడానికి కేంద్రప్రభుత్వం స్పెషల్ ఆఫీ సరును నియమించింది.

రాష్ట్రాలలో మైనర్ ఇరిగేషన్ పనులకు కేంద్రం యిచ్చే గ్రాంటులను హెచ్చించడానికికూడా ఆలో చన జరుగుతున్నదట.

అమలాపురం మునిసిపాలిటీ
టెండర్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న బళ్ళను సప్లయి చెయ్యడానికి 15.6.49 సాయంకాలం 4 గంటల వరకు అమలాపురం మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసరుచే సీలువేసిన టెండరు స్వీకరింప బడుతవి. టెండరుదార్లు ధరావతు క్రింద రు. 100/- చెల్లించాలి. ఇతర వివరాలు వ్రాసి తెలుసుకోవచ్చు.

చెత్త బళ్లు	4
నైట్‌సాయిల్ బళ్లు	2
నిపేటీ బళ్లు	2

మునిసిపల్ ఆఫీసు, అమలాపురం, 30.5.49 — (సం) ఎస్. రామమూర్తి, స్పెషల్ ఆఫీసర్, అమలాపురంమునిసిపాలిటీ.

తక్షణమే డెలివరీ ఇవ్వడానికి సిద్ధంగా వున్నవి. పెట్టర్, రస్టన్, క్రాస్లీ, కార్లిసాన్, నేషనల్ ఇంకా ఇతరరకాల ఆయిల్ ఇంజనులు. హారిజాంటల్, వెర్టికల్, స్లోస్పీడ్ పంపుసెట్లు, ఎలెక్ట్రిక్ మోటార్లు, మిలు స్టోర్సు వగైరామైన వాటిలకు సప్లయి చెయ్యబడును. ఈ క్రింది విలాసానికి వ్రాయండి. లేదా నేరుగా కలుసుకోండి.

ఆనందా మిల్ స్టోర్స్,
68, తంబుచెట్టి వీధి, మదరాసు 1.

సంఘ సేవా సంస్థలకు గాంధీ నిధినుంచి విరాళాలు

న్యూఢిల్లీ, జూన్ 3—

మహాత్మా గాంధి సూచించిన నిర్మాణ కార్యక్రమ ప్రణాళిక ననుసరించి సాంఘికోద్ధరణ కార్యాలు కొనసాగించడానికి గాంధీ జాతీయ స్మారకనిధి అధ్యక్షుడు నిధినుంచి రు. 1,53,077 లు ఆయిదు సంస్థలకు విరాళంగా యిచ్చారు.

గాంధీజీ స్మారకనిధి నియమాలకు అనుగుణమైన సంస్థలకు అధ్యక్షుడు తన విచక్షణాధికారం వుపయోగించి విరాళాలు యివ్వడానికిగాను 5 లక్షల రూపాయలు ప్రత్యేకించారు. ఇలా ప్రత్యేకింప బడిన మొత్తంనుంచి పైన పేర్కొనబడిన విరాళాలు యివ్వబడినాయి. వీటిలో హిందుస్థానీ తాలిమీ సంఘానికి రు. 50,000 లు. అఖిలిండియా హరిజన సేవక సంఘానికి రు 36,577 లు, భారతీయ ఆదిమజాతి సేవక సంఘానికి రు 12,500 లు విరాళాలు యివ్వబడినాయి. గోండు లు, యితర కొండజాతుల వుద్ధరణకోసం సి. పి. లోని వనవాసి సేవా మండల్‌కు రు. 15,000 లు రాజ్‌ఘాట్ వద్ద గాంధీ మంటప నిర్మాణం కోసం ఢిల్లీలోని సర్వోదయ దివస సమితికి 40,000 లు విరాళం యిచ్చారు.

గాంధీజీచే స్థాపించబడి ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థలకు ఈనిధినుంచి మరికొంత మొత్తం యివ్వబడుతుందని తెలుస్తున్నది. తమ నిర్మాణ కార్యక్రమం త్వరితగతిని కొనసాగించడానికి గాను దశవర్ష ప్రణాళికలను సంసిద్ధపరచవలసి వదిగా ఈ సంస్థలను కోరారు.

ఈ నిధినుంచి తమకు విరాళాలు యివ్వవలసినదిగా కోరుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అనేక సంస్థలు దరఖాస్తులు పంపించాయి వీటన్నింటివిగురించి జులై మాసాంతంలోగా జరిగే సమావేశంలో ఆలోచిస్తారు.

గాంధి శాంతిస్థాపక సంస్థ

న్యూఢిల్లీ, జూన్ 3—

గాంధీ మహాత్ముని పేరుతో ఒక శాంతిస్థాపక సంస్థ నెలకొల్పాలని గాంధీజీ స్మారకనిధివారు యోచిస్తున్నారు. ఈ సంస్థను స్థాపించడానికి గల అవకాశాలను పరిశీలించడానికి కాకా కలేల్కర్ అధ్యక్షతను ఒక కమిటీని కూడా నియమించారు ఈ సంస్థ స్థాపించబడితే అది ఇండియాలోనే కాక ప్రపంచమంతటా శాంతి, సుభ్రాతృత్వాలను పెంపొందించడానికి కృషిచేస్తుందని తెలుస్తున్నది.

జూలై నెలాఖరున జరిగే గాంధీజీ స్మారకనిధి కార్యవర్గ సమావేశంలో ఈ కమిటీ ఒక ప్రాథమిక నివేదికను సమర్పిస్తుందని తెలుస్తున్నది.

జయప్రకాశ్‌కు కోర్టు నోటీసు

నిషేధాజ్ఞలను ధిక్కరించి సభ జరిపినందుకు కేసు

పాట్నా, జూన్ 3—

బీహార్ ప్రజాశాంతిరక్షణచట్టానికి విరుద్ధంగా గిరెంబరు 28 వ తేదీన డాల్మియా నగరలో బహిరంగ సభను జరిపినందుకు ప్రముఖ సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్‌పై ప్రభుత్వం కేసు పెట్టింది. ఈ కేసు వాయిదా జూన్ 22 వ తేదీన ఆరోజున స్వయంగా హాజరై గాని ప్లీడర్ ద్వారాగాని తనపై జరిగిన ఆరోపణలకు సమాధానం చెప్పుకోవలసిందిగా శ్రీ జయప్రకాశ్‌కు అర్రా డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు సమన్ జారీ చేశారు.

రేడియో
(సోమవారం, జూన్ 6)

విజయవాడ

307.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 7.30 పురాణం కనకయ్యశాస్త్రి, (పాట); 8.15 బి రుక్మిణీబాయి (పాట); సాయంత్రం 5.30 పురాణం కనకయ్యశాస్త్రి; (పాట); 6.10 స్థానిక ప్రకటనలు; వాతావరణము; 6.20 బి. రుక్మిణీబాయి (పాట); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 చిత్రవాణి (రికార్డులు) 8.0 సరిదె సుబ్బారావు (వీణ); 9.30 సరిదె సుబ్బారావు (వీణ); 10.0 సమాప్తి.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 లక్ష్మీ యజ్ఞనారాయణన్ (పాట); 8.15 గీతావళి (రికార్డులు).

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 సినిమా సంగీతము: (రికార్డులు); సాయంత్రం 5.30 పాశ్చాత్య సంగీతము; 6.10 స్థానిక ప్రకటనలు; 6.15 వాతావరణము; వాణిజ్య వార్తలు; 6.20 తెన్మఠం వరదాచార్యులు (వీణ); 7.30 సినిమా సంగీతము (రికార్డులు); 7.45 జంత్రసమ్మేళనము; 8.45 ఎస్. శంకరన్; (పాట)

41.32 మీటర్లలో ఉదయం 7 తెలుగులో వార్తలు; 7.15 మునిరి సుబ్రహ్మణ్యఅయ్యర్; (రికార్డులు); 8.30 టి. ఎస్. కృష్ణమూర్తి భాగవతార్ (పాట);

31.28 మీటర్లలో మధ్యాహ్నం 12.30 ఆర్. శివప్రకాశం (వేణువు) 1.10 తెలుగులో వార్తలు; 2.0 క్లాసు నోట్సు (విద్యార్థులకు); 2.15 హెచ్. ఆర్. నారాయణ్ (పాట), 2.45 కదంబము (రికార్డులు), సాయంత్రం 4.0 బాలల విభాగం; 6.20 రికార్డులు: 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 10.30 సమాప్తి.

"శంకరకృష్ణయ్య కుట్రదారు కాదు"

ప్లీడరు శ్రీ అవస్థే వాదన

సిమ్లా, మే 3—

గాంధీజీ హత్యా నియోగం అప్పీలు విచారణలో కార్కరేపక్షాన మిస్టర్ ఎస్. డి. డాంగే, నేడు యిక్కడ పంజాబు హైకోర్టులో ఆర్గ్యుమెంటు చెప్పారు.

జనవరి 15 వ తేదీన గోడ్సే, ఆప్టే, బాడ్గే, కార్కరేలు దీక్షిత్ మహారాజ్ ఇంటిదగ్గర సమావేశం కావడాన్ని గురించి సాక్ష్యంచెప్పవలసిన దీక్షిత్ మహారాజ్ నౌకరు మిస్టర్, అంగ్రిని ప్రాసిక్యూషన్‌వారు సాక్షిగా కోర్టుకు రప్పించలేదని తెలియజేశారు కార్కరే అనాడు దీక్షిత్ మహారాజా యింటిదగ్గర వున్నాడని రుజువు చేయడానికి ఈ సాక్షి అవసరంకాదా? అన్నారు.

జనవరి 20 వ తేదీన బిర్లాభవనం దగ్గర జరిగిన బాంబు ప్రమోగాన్ని గురించి ప్రస్తావిస్తూ బాంబు ప్రమోగం జరిగిన వెంటనే కార్కరే వగైరాలు మహాత్మా గాంధీమీద బాంబులు విసరాలని నిర్ణయించుకున్నట్టు బాడ్గేచెప్పాడని, కార్కరేకు సంబంధించినంతవరకు, బాడ్గేలో మార్పువున్నట్టు కనిపించలేదని. అలాంటప్పుడు కార్కరే వెంటనే తన చేతిబాంబును గాంధీజీమీద విసరకపోవడానికి కారణం ఏమిటి? అని ప్రశ్నించారు.

కుట్రకు సంబంధించిన ప్రతిముఖ్య విషయంలో కార్కరే మదన్‌లాల్ ఒకటిగా వుంటున్నాడన్న ప్రాసిక్యూషన్ వాదనను పేర్కొంటూ మదన్‌లాల్ అరెస్టు జరగడంలో, కార్కరే కుట్రతో సంబంధం వదులుకున్నాడనడం సముచితమే కదా? అన్నారు.

శ్రీ సావర్కార్ కూడా ఈ కేసులో వున్నారు గనుకనే కార్కరేనుకూడా కుట్రలోనే చేర్చారని అన్నారు.

బొంబాయి మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, డాక్టర్ జైన్, మిస్టర్, అంగదసింగ్ అబద్ధపు సాక్ష్యం చెప్పారని అంటూ జనవరి 21 వ తేదీన వారికి అసలు కుట్రకు సంబంధించిన సమాచారం తెలియదని, తెలిసివుంటే శ్రీ మొరార్జీ తప్పక తగు చర్యలు తీసుకొని వుండేవాడని తెలియజేశారు.

జనవరి 20 వ తేదీన కార్కరే ఒక సందితో బిర్లాభవనం దగ్గరకు వచ్చాడని ఛోటూరాం. ఛూర్ సింగ్‌లు సాక్ష్యం చెప్పారని-ఆయన అసంధి, కార్కరే దగ్గరకు ఎలాచేరింది ప్రాసిక్యూషన్ రుజువుచేయలేదని, దాని విషయమై బాడ్గే కూడా చెప్పలేదని అన్నారు: మెరినా హోటలునుంచి బయలుదేరడానికిముందు కార్కరే బొంగమిశాలు తిలకం పెట్టుకున్నాడని బాడ్గే చెప్పాడని. అవిషయాన్ని బిర్లాభవనం నౌకరులు తమ సాక్ష్యంలో వివరించలేదని కనక 20 వ తేదీన కార్కరే బిర్లాభవనానికి రాలేదని భావించవచ్చునని అన్నారు.

జనవరి 25 వ తేదీన బొంబాయి రవాణా దగ్గరకు కార్కరేవచ్చివుంటే, ఎప్పుడు వచ్చింది. ఎప్పుడు వెళ్లింది, శ్రీ వసంత జోషి తన సాక్ష్యంలో చెప్పవలసివుండేదని దీన్నిగురించి మరొక సాక్షి చెప్పిన విషయం పరస్పర విరుద్ధంగా వున్నది గనక అది నమ్మడానికి వీల్లేదని అన్నారు.

ఫిబ్రవరి 14 వ తేదీన కార్కరేను అరెస్టు చేసినప్పుడు ఆయన దగ్గరవున్న టిక్కట్లను గురించి ప్రాసిక్యూషన్ సరైన సాక్ష్యం దాఖలు పరచలేదని వివరించారు.

సిమ్లాలు శంకర కృష్ణయ్య లాయరు మిస్టర్ అనస్థే ఆర్గ్యుమెంటు చెప్పడం ప్రారంభించారు.

గాంధీజీ హత్యకు కుట్ర జరిగిందనడం చాలా అసహజంగా వుంది, దివాన్యరుకూడా ఉపయోగించడం చాలాని శంకరం కృష్ణయ్యకు కుట్రపాలు వున్నదనడంకూడా అసహజంగా వుందని తెలియజేశారు.

జనవరి 20 వ తేదీ మధ్యాహ్నం మెరీనా హోటలులో శంకర్‌కు కుట్రసంగతి తెలియజేశారని బాడ్గే చెప్పినసాక్ష్యం మినహా, శంకర్ ఈ కుట్రలో వున్నాడనడానికి తగిన సాక్ష్యం ఎక్కడా లేదని అన్నారు. జనవరి 20 వ తేదీన శంకర్, బిర్లాభవనందగ్గర వున్నాడనటానికికూడా తగు సాక్ష్యం లేదని వివరించారు.

సిమ్లాట కోర్టు సమావేశం సోమవారం నాటికి వాయిదా వేయబడింది.

మద్రాసు లెజిస్లేటివ్ సెక్రటేరియట్

మద్రాసు, జూన్ 2—

మద్రాసు ప్రభుత్వం నివిధ శాఖలలో ఒక భాగంగా వున్న లెజిస్లేటివ్ సెక్రటేరియట్‌ను, విడదీసి. దానిని ప్రత్యేకశాఖ చేయడానికి స్పీకర్ శ్రీ శివషణ్ముగం పిళ్లె, తగు ఆలోచనలు చేస్తున్నారని తెలుస్తున్నది.

అసెంబ్లీ స్పీకరు శ్రీ. శివషణ్ముగంపిళ్లై కౌన్సిల్ అధ్యక్షులు. శ్రీ, ఆర్. బి. రామకృష్ణ రాజుగారు. కలిసి సృష్టిగా ప్రభుత్వానికి ఈ విషయమై విజ్ఞప్తిచేయగలరని ఇండియా నూతన రాజ్యాంగం ప్రకారం అమలులోకి రాగల ఏర్పాటు యిప్పుడే చేయడం మంచిదని సూచిస్తారని తెలుస్తున్నది.

ఈమధ్యను వివిధరాష్ట్రాల స్పీకర్లు, కౌన్సిల్, అధ్యక్షులు, న్యూఢిల్లీ సమావేశమై, ఈవిషయమై ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం సిద్ధాంతరీత్యా ఆమోదించింది.

రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయంలో చేయవగు సూచనలను శ్రీ. రామకృష్ణ రాజుగారు, తయారు చేస్తున్నారట.

10 మంది అప్సరసలలో నలుగురు భారతీయులు

లండన్, జూన్ 1—

ప్రపంచంలో ప్రస్తుతం పదిమంది అప్సరసలున్నారనీ, వారిలో నలుగురు భారత వనితలనీ లండన్ 'పేపర్ ఫోటో గ్రాఫర్' అంటోనీ బ్యూచాంప్ నిర్ణయించాడు. ఇతడు పేర్కొన్న భారతవనితలు హైదరాబాదు నవాబు కోడళ్లు ప్రిన్సెస్ నీలోఫర్, ప్రిన్సెస్ దుర్రూషెహవార్, ప్రిన్సెస్ జైపూర్ మహారాణి. మిగిలిన ఆరుగురు పరిమాణాలు. వారి పేర్లు ఇవి—వివియన్‌లీ, యూనిస్ బెయిలీ. హెజెల్ కోర్ట్ (వీరు ముగ్గురు బ్రిటిష్ వనితలు), మిస్సెస్ డేవిడ్ నివెన్(స్వీడన్), మెరిలీమోగన్ (ఫ్రాన్సు); మెరీ స్కెల్ (స్విట్జర్లెండ్).

వ్యవసాయకోత్పత్తి అభివృద్ధి కృషి

ప్రభుత్వంచే సలహాసంఘ నియామకం

హైదరాబాద్, జూన్ 3—

సంస్థానంలో వ్యవసాయ ఉత్పత్తిని పెంపొందించడానికి, రైతుల సేవ్య ప్రవృత్తికి సుస్థిరత చేకూరి, వారు సంతృప్తితో జీవించడానికి అనువుగా తీసుకోవలసిన చర్యలను గురించి శిఫారసు చేసే నిమిత్తం హైదరాబాద్ ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో ఒక సలహా సంఘాన్ని నియమించింది.

ఈ సంఘానికి మైసూరు మాజీ దివాన్ శ్రీ ఎన్. మాధవరావుగారు అధ్యక్షుడుగా పనిచేస్తారు.

ఈ సంఘం, ఇతర విషయాలతో పాటు, ప్రస్తుతం అమలులో వున్న భూస్వామ్య చట్టంలోని అంశాలను పరిశీలించి, ఒక్కొక్క వ్యక్తికి స్వాధీనంలో వుండే వంట భూముల గరిష్ఠ ప్రమాణాన్ని కూడా నిర్ణయిస్తుంది.

వచ్చే మూడు మాసాల లోగా సలహా సంఘం ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించవలసివున్నది.

సిర్‌పూర్ పేపర్‌మిల్స్ కార్మికుల సమ్మె నోటీసు

యజమానులు తమ కోరికలను నెరవేర్చనందుకు

హైదరాబాద్, జూన్ 3—

ఇటీవల హైదరాబాద్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న సిర్‌పూర్ పేపర్ మిల్స్‌లో పని చేస్తున్న కార్మికులు యజమానులకు నేడు సమ్మె నోటీసును అందజేశారు. యజమానులు వీరి కోరికలను నెరవేర్చనందున వీరు బాలెట్ తీసుకుని తత్ఫలితంగా సమ్మె చేయడానికి నిశ్చయించారు.

ఈ యూనియన్ సర్వసభ్య సమావేశములో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ హైదరాబాద్‌శాఖ అధ్యక్షుడు. మిస్టర్ హెచ్. సి. హెడాను అధ్యక్షతవదవినుంచి తొలగించడానికి నిశ్చయించబడిదికూడా. (యు. పి. ఐ.)

హైదరాబాద్‌లో వైద్య సహాయ సౌకర్యాలకొరత

ప్రజారోగ్యశాఖా సభ్యుని వివరణ

హైదరాబాద్, జూన్ 3—

హైదరాబాద్ సంస్థానంలో 235 పడకలు మైళ్ళకు ఒక్కొక్కడిస్పెన్సరీవున్నమాత్రమే వుందనీ, చికిత్స పొందడానికి ఆస్పత్రులలో జనాలలో 68,000 మందికి ఒక్కొక్క మంచం మాత్రమే వున్నదని నేడిక్కడ జరిగిన హైదరాబాద్ నగరం మెడికల్ ఆఫీసర్ల సమావేశంలో ప్రారంభోపన్యాసంచేస్తూ హైదరాబాద్ ప్రభుత్వ ప్రజారోగ్య శాఖాసభ్యుడు నవాబ్ జైన్ యార్ జంగ్ వివరించేశారు.

ఇంతపెద్ద సంస్థానంలో వైద్యసహాయ సౌకర్యాలు ఇంత స్వల్పంగా వుండటం మిక్కిలి శోచనీయమని పేర్కొంటూ, సాధ్యమైనంత శీఘ్రంగా మెడికల్, ప్రజారోగ్య శాఖల అభివృద్ధి ప్రణాళికలు అమలుజరపవలసి వుంటుందని ఉందనీ నవాబ్ జైన్ యార్ జంగ్ తెలియజేశారు.

వరంగల్లులో ముస్లిం గూండాల దౌర్జన్యం

పత్రికలమ్మే బాలునిహత్యకై ప్రయత్నించారట

వరంగల్, జూన్ 1—

ఇక్కడ పత్రికలను అమ్మే యక్కయ్య అనే బాలుని హత్యచేయడానికి 30 వ తేదీ సాయంకాలం ప్రయత్నం జరిగింది.

ముస్లింగూండాలకుత ముఖ్యస్థుడుసదార్‌బావులి ప్రాంతంలో ఒక ముస్లిం యక్కయ్యవద్ద పత్రిక కొని డబ్బుకోసం లోపలికి రమ్మన్నాడట. ఈ పిల్లవాడు లోపలికివెళ్ళగానే పూర్వంనుండి అక్కడ జావమాడుతున్న ఆరుగురు ముస్లిములు దబ్బును కాజాలా. అంటూ దానమోదారట ఇతడు తప్పించుకొనిరా ప్రయత్నిస్తుండగా ఒక గూండా తన చెంతనున్న బాకు వినిరాడు. అదృష్టవశాత్తు అది గురి తప్పి పిల్లవాని పిక్కను గాయపరచింది.

పిల్లవాని ఈ సంగతి విన్న పౌరులు క్రోధావేశంతో ఆ గూండాలను పట్టుకొని పోలీసు వారి కప్పగించారు. ముగ్గురు గూండాలు పరారయ్యారని తెలుస్తున్నది. ముగ్గురుమాత్రమే పట్టుబడ్డారు పోలీసు చర్యల తర్వాత వరంగల్‌లో ముస్లింల దౌర్జన్యాల ఇదే మొదటిసారి.

నేపాల్ సత్యాగ్రహోద్యమం నిలుపుదల

శ్రీ కోయిరాలా సలహాపై కాంగ్రెసు అధ్యక్షుని నిర్ణయం

పాట్నా, జూన్ 4—

పౌరస్వత్వాల సంబంధమైన నేపాల్లో ప్రారంభించబడిన సత్యాగ్రహోద్యమం జూన్ 2 వ తేదీ సాయంకాలంనుంచి విరమించబడింది.

తాను నేపాల్ రాణాతో సంప్రదించేవరకు సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించవద్దని నిరాహారదీక్షను విరమించగానే, శ్రీ బి. పి. కోయిరాల పంపిన టెలిగ్రామ్ నకాలంలో నేపాల్ కాంగ్రెసు అధ్యక్షుడు మాత్రిక ప్రసాద్ కోయిరాలాకు అందలేదని, అందుచేత లోగడ అనుకున్న ప్రకారం జూన్ ఒకటవ తేదీన ఉద్యమం ప్రారంభించబడిందని తెలుస్తున్నది. మర్నాడు ఆ టెలిగ్రాము అందినందున ఉద్యమం విరమింప బడినట్లు జయప్రకాశ్ నారాయణ్‌కు ప్రసాద్ కోయిరాలా టెలిగ్రాముపంపారు. తాను క్రమేపీ కోలుకుంటున్నట్టు శ్రీ బి. పి. కోయిరాలా పంపిన టెలిగ్రాముకూడా నేడు జయప్రకాశ్‌కు అందింది.

చిట్టూరు తాలూకా మాజీ కాంగ్రెస్ అధ్యక్షుని అరెస్టు

ఇద్దరు ఆడకమ్యూనిస్టుల నిర్బంధంకూడా

హైదరాబాద్, జూన్ 4—

చిట్నూర్‌తాలూకా మాజీకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కిషన్‌రావు మే 31 వ తేదీన అరెస్టు చేయబడినట్టు ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

సంఘ ప్రతికూల చర్యలు జరిపిన కారణంగా ఈయన అరెస్టుచేయబడినాడట.

"సేవా" ఉరుదూ దినపత్రిక జనరల్ మేనేజర్ మిస్టర్ నిజాముద్దీన్‌ను నిన్న హైదరాబాద్ సి. ఐ. డీలు అరెస్టుచేశారు. అరెస్టు కారణం ఇంకా తెలీదు.

వరంగల్ జిల్లా బ్రాహ్మణపల్లి కమ్యూనిస్టులు శ్రీమతి పి. లలితాబాయి, శ్రీమతి మాణిక్యంగార్లను అరెస్టుచేయబడి వరంగల్లుకు తీసుకుని రాబడినట్టు తెలుస్తున్నది.

ఇతర వార్తలు

హైదరాబాద్, జూన్ 3—

నిరుడు సెప్టెంబర్ నెలలో బీదర్‌లో హత్య చేయబడ్డ మిస్టర్ ఎస్. ఎచ్. రోవెన్ "హైదరాబాద్‌కు ఆయుధాలను దొంగతనంగా రవాణాచేసిన సిడ్నీకాటన్ విమానాల (గ్రాండ్‌ఇంజనీర్) అస్థికలన్ని సమాధి చేయడానికి హైదరాబాద్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని తెలుస్తున్నది.

హైదరాబాద్ సంస్థానంలో మరనాగళ్లు చాలా జనాదరణ పొందుతున్నవి. ముఖ్యంగా బీడు భూములను సేద్యం చేయడానికి మరనాగళ్ళను చాలా ఎక్కువగా వుపయోగిస్తున్నారు.

గుల్బర్గా, బీదర్, ఉస్మానాబాద్ జిల్లాలలో 650 మంది అనాథస్త్రీలు కుటీర పరిశ్రమలలో శిక్షణ పొందారు. ఇంకా 400 మంది శిక్షణ పొందుతున్నారు. పోలీసుచర్యల తర్వాత నిస్సహాయులైన వారి సహాయంకోసం మిలిటరీ ప్రభుత్వం చర్యలు తీసుకొంది. 2,400 మంది అనాథస్త్రీలకోసం అదికలావాలవన్ను నుంచి 25 లక్షల రూపాయలు కేటాయించబడ్డవి. సివిల్ వివాహాలకోసం 50,000 రూపాయలు మంజూరు చేయబడ్డవి. 150 మంది వికలాంగులకు పెన్షన్ ఇవ్వబడింది.

గూండాలనుంచి స్వాధీన పరచుకున్న 6,35,000 రూపాయల విలువగల ఆస్తిలో 6,66,000 విలువగల సామగ్రి స్వంతదారులకు అప్పగించబడిందని రాయచూర్, ఆదిలాబాద్ నాందెడ్ జిల్లా సివిల్ పరిపాలనాధికారులు ప్రకటించారు.

కేంద్రప్రభుత్వం సిగరెట్లపై పన్ను విధించడం కారణంగాను, హైదరాబాద్‌లో జీవన వ్యయ ప్రమాణం మితిమీరి యున్నందునను హైదరాబాద్ ప్రజలు విదేశీ సిగరెట్లను మానివేసి సంస్థానపు సిగరెట్లనే వుపయోగించడం ప్రారంభించారు. దీనివల్ల 1948 అక్టోబర్‌లో అంతమైన సంవత్సరంలో సిగరెట్లదిగుమతి 47 లక్షల రూపాయలనుంచి 27 లక్షలకు దిగిందట

పశ్చిమ రాజ్యాలకు ఆముదాలు ఎగుమతి చేయడంలో హైదరాబాద్ సంస్థానానికి ప్రత్యేక దేశం పెద్ద పోటీగా వుంటున్నది 1948 అక్టోబర్‌తో సమాప్తమైన సంవత్సరంలో 33,000 టన్నుల ఆముదాలు ఎగుమతి చేయబడినవి, కాని ఈ సంవత్సరం బ్రెజిల్‌పోటీ మూలంగా ఎగుమతి తగ్గిపోయింది.

హైదరాబాద్ ప్రభుత్వ ప్రోత్సాహంతో సింగరేణి బొగ్గుగనుల కార్మికులు సహకార పరపతి సంఘాన్ని నెలకొల్పుకుంటారు. ఈ సంఘాన్ని కార్మికులే నిర్వహించుకొంటారు. బొగ్గుగని కార్మిక సహాయనిధి సంఘం ఈ సహకార పరపతిసంఘానికి సలహా నిస్తుంది.

కార్మికుల కుటుంబాలకు చెందిన వికలాంగులకు కుటీర పరిశ్రమలలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను సిద్ధపరిచింది.

గత నెల 28 వ తేదీన ఇల్లెందు తాలూకాలోని కాకరాలు గ్రామంవద్ద నాయకులైన దుండగులకు హైదరాబాద్ సైనికులకు సంఘర్షణ జరిగిందని. సైనికులు జరిపిన కాల్పులలో ఒకరు మరణించారని, దుండగులు పారిపోయినారని వార్త వచ్చినట్టు సుజాత్‌నగర్ పట్టీ కాంగ్రెస్ ఆర్గనైజర్ తెలుపుతున్నారు.

జిల్లాబోర్డు ఎన్నికలకు నామినేషన్ల గడువు

జులై 20 వ తేదీ తర్వాతనేనని రాష్ట్రకాంగ్రెసుకు మంత్రి చంద్రమౌళిగారి లేఖ

విజయవాడ, జూన్ 3—

జిల్లాబోర్డు ఎన్నికల నామినేషన్ తేదీ జులై 20 వ తేదిలోగా ఏర్పాటు చెయ్యవలదని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంవారు మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ చేసిన తీర్మానానికి సమాధానంగా స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు రాష్ట్రకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారికి ఒక లేఖవ్రాస్తూ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానంప్రకారం జులై 20 వ తేదీ తర్వాతనే నామినేషన్లు ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయించి తదనుగుణంగా ఉత్తరువులు జారీచేసినట్లు తెలియజేశారు.

భీమవరం మునిసిపల్ ఎన్నికల కార్యక్రమం

భీమవరం, జూన్, 3—

భీమవరం మునిసిపల్ ఎన్నికల కార్యక్రమం క్రిందివిధంగా జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ తెలియజేస్తున్నారు:

నామినేషన్లను స్వీకరించే తేదీలు జూన్ 13, 14, 15, నామినేషన్ల పరిశీలన 16 వ తేదీ, క్రమమైన పేర్ల జాబితాల ప్రకటన అప్పీళ్ల లేనిచో జూన్ 21 వ తేదీని. అప్పీళ్ల ఉన్నచో జూన్ 27 వ తేదీని చెయ్యబడుతుంది. పోలింగ్ జులై 7 వ తేదీని జరుగుతుంది. ఓట్ల లెక్కింపు జులై 8 వ తేదీని జరుగుతుంది.

బందరులో నలుగురు ఇనుప వర్తకుల అరెస్టు

హెచ్చుధరలకు విక్రయించిన కారణంగా

(మన విలేఖరి)

బందరు, జూన్ 4—

ఇనుప దువ్వలు వగైరా వస్తువులను విపరీత ధరలకు అమ్మిన నేరమునకుగాను వెంకట సుబ్బారావుగారి కుమారులు దేవల్ కృష్ణమూర్తి, దేవల్ రంగారావు, దేవల్ లక్ష్మీనారాయణ, దేవల్ పుల్లయ్య (ధనయ్య కుమారుడు) అనే ఇనుప దుకాణముల యజమానులు జూన్ 2 వ తేదీని అరెస్టు చేయబడ్డారు.

మద్రాసు ప్రభుత్వం 942 వ సంవత్సరం ఇనుము, ఉక్కువున్నపైల్ ఆర్డర్‌క్రింద బ్లాక్ మార్కెటు ... శాఖ (పోలీసు) వారు ఈ ... తెలుసు.

ఇందుకు అసమ్మతి తెల్పుతూ నేడు బందరులోని ఇనుప వర్తకులందరు దుకాణాలను మూసివేశారు.

పాకిస్తాన్ విదేశవాణిజ్యం

కరాచీ, జూన్ 3—

1948 లో పాకిస్తాన్‌కు అంతర్జాతీయ వ్యాపారములో 28 కోట్ల ఐదు లక్షల రూపాయలు లాభం వచ్చిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది. మారకపు సౌలభ్యంవున్న ప్రాంతాలకు పాకిస్తాన్ సరుకులు ఎక్కువగా ఎగుమతి జేయబడినవని, మారకపు సౌలభ్యంలేని ప్రాంతాలనుంచి చాలా తక్కువ విలువగల సరుకులు దిగుమతి చేయబడినవని కూడా తెలుస్తున్నది.

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 4—

అమ్మకం వస్తువు	రు. అ. పై.	
నవరం చిల్లరధర	76. 8.0	
ఫాట్లా బంగారం	120 4.0	
మూసా బంగారం	118. 8.0	
వెండి వందతులాలు	189. 0.0	
వెండి తులం	1.15.0	

వేరుశెనగ గింజలు

(681 పౌనులు) మెనిన్ వరకు బజారు ధర	172-0.0	172 8.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	356.0.0	357. 0.0

ఆముదం

"తిరుపత్తూరు" 500 పౌన్లు) ధారువ	315.0.0	325. 0.0
ఒంగోలు"	310.0.0	315. 0.0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గల తప్పు 1 కి	31.8.0	31. 8.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	34. 0.0
పాలొప్పేట (2 అందరు)	34. 0.0
చిల్లర ధర) వీసె 1.3	1. 5.0
బోరా (25 పౌనులు)	10. 0.0
సుగర్ (క్యాండీకి ..	13. 0.0
ఫ్లవర్ సుగర్ (క్యాండీ) ..	18.12.0
కాన్పూర్ ..	34. 0.0
శీనానగర్ (అందరు)	31. 4.0
బోరా (25 పౌనులు)	10. 0.0
సీసీ సుగర్ (క్యాండీ) ..	18. 4.0
2 అందరు) "ప్యారిస్"	10. 0.0

న్యూయార్కు ప్రత్తి [జులై]

న్యూయార్కు, జూన్ 3—

నేటి ఓపెనింగు	$32.33
నేటి క్లోజింగు	$32.29

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ నవమి ఆదివారం జూన్ 5-వ తేదీ

నవమి పాయంత్రం 5.40 గంటలవరకు
ఉత్తర నక్షత్రం రాత్రి 6.18 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 2-7 నుంచి 3.38 గంటలవరకు

పాకిస్తాన్‌లో బ్రిటిష్ పెట్టుబడులు

కరాచీ, జూన్ 1—

ఇండియా ప్రభుత్వానికి ఎక్కడికోవం వస్తుందో అని బ్రిటిష్ పెట్టుబడిదారులు పాకిస్తాన్‌లో పెట్టుబడులు పెట్టడానికి జంకుతున్నారని పాకిస్తాన్ ఆర్థిక శాఖామంత్రి కుమర్య చేసిన ప్రకటనకు కరాచీ వాణిజ్యమండలి అధ్యక్షుడు మిస్టర్ గ్రాహం తన అభ్యర్థన్ని తెలియజేస్తూ పత్రికలలో పెట్టుబడులు పెట్టడానికి పాకిస్తాన్‌లో కంటె ఇండియాలోనే పరిస్థితులు అనుకూలంగా వున్నవని నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.



మోటార్ భీమా

మీ మోటార్ బండ్లను దక్షిణాదిన మోటార్ భీమాకు మిక్కిలి పెద్దదియు అభివృద్ధికరమైనదియు, సరసమైన ప్రీమియము రేట్లకును, ఆలస్యము లేకుండ క్లెయిములు పరిష్కరించుటకును పేరుపొంది నట్టియు మోటార్ భీమా సంస్థవద్ద భీమా చెయ్యండి.

The VANGUARD FIRE & GENERAL INSURANCE Co., Ltd., Head office: MADRAS. I

ఆంధ్ర బ్రాంచి: ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట, బెజవాడ



తగ్గింపుధరలు

యినుప పెట్టెలు - బీరువాలు వగైరా

సుదర్శన్ కంపెనీ

హెడ్డాఫీసు: హైదరాబాదు

బ్రాంచీలు: ఏలూరు రోడ్డు, — విజయవాడ, గుంటూరు

కొచ్చిన్-చైనాభావి

వియత్‌నామ్‌కు చేర్చడానికి ఫ్రెంచి పార్లమెంటు నిర్ణయం

పారిస్, జూన్ 3—

కొచ్చిన్‌చైనాకు గల కాలనీ ప్రతిపత్తిని సమాప్తంచేసి, వియత్‌నామ్‌లో కొత్తఇండో-చైనా రాష్ట్రంగా దానిని చేర్చడానికి ఉద్దేశించిన ఒక బిల్లు నేడు ఫ్రెంచిపార్లమెంటులో ఆమోదించబడింది

బిల్లుకు అనుకూలంగా 367 మంది, ప్రతికూలంగా 221 మంది వోటు చేశారు.

ఇండో-చైనాలో పరిపాలకు ప్రసిద్ధికెక్కిన కొచ్చిన్ చైనాను వియత్‌నామ్‌తో చేర్చడాన్ని మాజీ అన్నాం చక్రవర్తి బావోడై ఒక షరతు పెట్టాడు. ఈ షరతు చెల్లింపబడి నట్లయితేనే ఫ్రాన్సుతో తను చేసుకున్న ఒడంబడికను పాలించగలనని బావోడై వక్కాణించాడు.

శ్రీ సాంబశివం ఉరిశిక్ష ఇప్పటికి నిలిపివేయ బడినట్టు జెహార్ ప్రభుత్వ ప్రకటన

సింగపూర్, జూన్ 4—

ఇండియన్ ట్రేడ్ యూనియనిస్టు యువకుడు శ్రీ సాంబశివం ఉరిశిక్ష ప్రస్తుతానికి నిలిపివేయబడిందని జెహోర్ ప్రభుత్వం నేడు అధికార రీత్యా ప్రకటించింది. మలయాలోని ఇండియా ప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ జె. ఎ. థివీ సాంబశివానికి విధించబడిన మరణదండనను రద్దుచేయించవలసిందిగా అతని తరపున నిన్న లండన్ ప్రీవీకౌన్సిల్‌కు అప్పీలు చేశాడు.

ఆయుధాలను కలిగివున్నాడనే కారణంచేత మలయన్ అత్యవసర చట్టాన్ని అనుసరించి సాంబశివానికి ఉరిశిక్ష విధించబడిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

శ్రీ సాంబశివంచేత సంతకం పెట్టించిన తరువాత అప్పీలును మలయన్ ప్రభుత్వం లీగల్ అడ్వయిజర్‌కు, జొహోర్ సంస్థానం ప్రధాన మంత్రికి మిస్టర్ థివీ అందచేశాడు.

తుది దినాలలో మిస్టర్ థివీ విమానంలో జెహోర్‌కు వెళ్ళి, జెయిలులోని సాంబశివం చేత అప్పీలుపై సంతకం పెట్టించాడు.

నిన్న అప్పీలు చెయ్యబడకపోతే జూన్ 4 వ తేదీని సాంబశివం ఉరితీయబడి వుండేవాడని, సాంబశివం తరపున న్యాయవాదులను ఏర్పాటుచేసి, అప్పీలుకు అయేఖర్చులను ఇండియా ప్రభుత్వం భరిస్తున్నదని మిస్టర్ థివీ తెలియజేశాడు.

చట్టవిరుద్ధంగా ఆయుధాలను ధరించివున్న నేరానికిఅత్యవసర చట్టం క్రింద మరణదండన విధించబడినవారు ఇంకా పదకొండు మంది వున్నారని, మలయాలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించబడినప్పటి నుంచి ఇంతవరకు ఈ నేరానికి ఉరిశిక్ష విధించబడిన మొత్తం 94 మంది లోను 15 మంది శిక్షలు, కారాగార వాసశిక్షకు తగ్గించబడ్డాయని మలయా ఫెడరేషన్ చీఫ్ సెక్రటరీ సర్ అలెక్స్ న్యూబోల్ట్ విశదం చేశాడు.

బ్రిటన్ కోరితే హాంగ్‌కాంగ్ రక్షణకై జపాన్‌లోని ఆస్ట్రేలియన్ ఆక్రమణ సేనలు తరలించబడగలవట

టోకియో, జూన్ 3—

ఆస్ట్రేలియానుంచి సైనిక సహాయాన్ని బ్రిటన్ అర్థించే పక్షంలో జపాన్‌లోని ఆస్ట్రేలియన్ ఆక్రమణ సేనలు హాంగ్‌కాంగ్‌కు రక్షణకై తరలించబడగలవని తెలుస్తున్నది.

జపాన్ నుంచి ఆస్ట్రేలియన్ విమానాలను, సైనికదళాలను త్వరితగతిని నేరుగా హాంగ్‌కాంగ్‌కు తరలించడానికి అప్పుడే అన్ని ఏర్పాట్లు సిద్ధంగావించబడ్డాయి. ఫైటర్ విమానాలు ఒకినావా, మనిలాలమీదుగా హాంగ్‌కాంగ్ చేరగలవు. జపాన్‌లోవున్న ఆస్ట్రేలియన్ మిలిటరీ స్టార్సును, భారీయుద్ధపరికరాలను, మందుగుండును, 2,000 మంది సైనికులను తరలించడానికి ఆదిలో కనీసం మూడు సైనిక నౌకలైనా వుండాలని ఆస్ట్రేలియన్ రవాణా శాఖాధికారులు అంచనా వేశారు

ఈ ఆస్ట్రేలియన్ సైనిక దళాలతో వాటి సర్వసేనాని లెఫ్టినెంట్ - జనరల్ రాబర్ట్సన్ కూడా వెళ్ళవచ్చునని, బహుశా అతడే హాంగ్ కాంగ్‌లో సర్వసేనానిగా నియమింప బడవచ్చునని తెలుస్తున్నది. జనరల్ రాబర్ట్సన్ గత రెండు ప్రపంచ యుద్ధాలలోనుకూడా పనిచేసి మంచి అనుభవం గడించినవాడు. (యు. పి. ఐ)

బెర్లిన్‌లో రహస్య చర్చల ఫలితం "గుడ్డిలో మెల్ల"

అమెరికన్, సోవియెట్ పథకాలపై రెండున్నరగంటలసేపు చర్చలు

పారిస్, జూన్ 3—

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు నేడిక్కడ ఓం ప్రథమంగా ప్రారంభించిన రహస్య సమావేశంలో బెర్లిన్‌పై అగ్రరాజ్య చతుష్టయం కంట్రోల్ పునస్థాపన సందర్భంగా అమెరికా, రష్యాలు ప్రతిపాదించిన పథకాలపై రెండున్నర గంటలసేపు చర్చలు జరిగాయి. ప్రతిష్టంభన సూచనలేమీ లేకుండా చర్చలు సరళ ధోరణిలో కొనసాగాయని తెలుస్తున్నది.

జర్మనీలోని అమెరికన్ మిలిటరీ ప్రభుత్వ రాజకీయ సలహాదారుడు మిస్టర్ రాబర్ట్ మర్ఫీ నేటి రహస్య సమావేశానంతరం, "చర్చలు అత్యంత సుహృద్భావ పూర్వకంగా కొనసాగాయ"ని తెలియజేశాడు.

సమావేశానంతరం అగ్రరాజ్య చతుష్టయం చేసిన సంగ్రహ ప్రకటనలో ఇలా వున్నది:

"నేడు సోవియెట్ విదేశాంగమంత్రి మిస్టర్ విషిన్‌స్కీ అధ్యక్షత క్రింద అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల రహస్య సమావేశం జరిగింది.

"బెర్లిన్ సమస్యకు సంబంధించి రష్యా, అమెరికాలు చేసిన సూచనలపై విదేశమంత్రులు చర్చలు జరిపారు.

"విదేశాంగమంత్రుల సమావేశం మళ్ళీ జూన్ 4 వ తేదీని జరుగుతుంది."

రేపు తిరిగి రహస్య సమావేశాన్ని జరపడానికి విదేశాంగమంత్రులు నిశ్చయించినందున బెర్లిన్‌పై నాలుగు మిత్రరాజ్యాల కంట్రోల్ పునస్థాపన విషయమై ఉభయపక్షాలవారు ఒకరి అభిప్రాయాలొకరు చక్కగా అవగాహన చేసుకోవాలని వాంఛిస్తున్నట్లు స్పష్టమౌతున్నదని, నేటి చర్చలు సరళధోరణిలో సాగినవనడానికి శెట్టి సందేహం లేదని అభిజ్ఞ వర్గాలవారు విశ్వసిస్తున్నారు

కొత్తగా స్థాపింపబడగల నాలుగు మిత్రరాజ్యాల కంట్రోల్ సంఘానికి సంబంధించినంతవరకు వీటో సూత్రం ఎంతవరకు వర్తించాలన్నదే ఇప్పుడు ప్రధానంగా తేల్చబడవలసిన విషయం.

పశ్చిమ రాజ్యత్రయానికి వోటింగ్ బలం అధికంగా వున్నందున అవి ప్రతి మాటికి రష్యన్లను వోటింగ్‌లో త్రోసిపుచ్చడానికి వీలులేకుండా రష్యాకు వీటో అధికారం తప్పక వుండాలని సోవియెట్ విదేశాంగమంత్రి పట్టుపడుతున్నాడు.

పరిపాలన సరళంగా సాగాలంటే మెజారిటీ ఆమోదం సూత్రానికే అందరు బద్ధులు కావలసి వుంటుందని పశ్చిమ రాజ్యాలు వాదిస్తున్నవి

"ఆర్థిక, వాణిజ్య, రవాణాసమస్యలపై చర్చలు కొంత ఫలితం కలిగించాయి. సోవియెట్ రవాణా శాఖ నిపుణులు హాజరు కాకపోవడంచేత ఎట్టి నిర్ణయాలు జరగలేదు."

అగ్రరాజ్య చతుష్టయం సైన్యాధ్యక్షుల చర్చలు

బెర్లిన్, జూన్ 3—

బెర్లిన్‌లోని అగ్రరాజ్య చతుష్టయం సైన్యాధ్యక్షులు సుమారు సంవత్సరం పిమ్మట నేడు సమావేశం జరిపారు.

వీరు ముఖ్యంగా బెర్లిన్ రైల్వే సమ్మె సమస్యను గురించి మూడున్నర గంటలసేపు చర్చలు జరిపారు. చర్చల పిమ్మట ఫ్రెంచి సైన్యాధ్యక్షుడు జనరల్ గనెవాల్, ఈ సంభాషణలవలన ఫలితమేమీ కలగలేదని చెప్పాడు

ఇంకా క్రింది విధంగా అన్నాడు:

"రైల్వే సమ్మెను సమాప్తి చేయించడానికై పాశ్చాత్య రాజ్యత్రయం సైన్యాధ్యక్షులు సాధ్యమైనన్ని విధాల ప్రతిపాదనలు చేశారు. కాని, సమాధానం కుదుర్చుకోడానికి జరుపబడిన ప్రయత్నాలన్నీ విఫలమయాయి."

ఈ సమావేశం జరగడంబట్టి, సైన్యాధ్యక్షుల సంఘం పునరుద్ధరించబడ్డదని అర్థం కాదని ఒక బ్రిటిష్ ప్రతినిధి అన్నాడు.

నేటి రాత్రి వెలువడ్డ బ్రిటిష్ ప్రకటనలో క్రింది విధంగా పేర్కొనబడింది:

"దిగ్బంధం విరమించబడిన ఫలితంగా, ప్రాక్పశ్చిమ మండలాలమధ్య వాణిజ్య సంభాషణలకై నేడు అగ్రరాజ్య చతుష్టయం నిపుణులు బెర్లిన్‌లో సమావేశమయారు.

ప్రకటన

నంద్యాలలో (కర్నూలుజిల్లా) మా దిన పత్రిక అమ్మడానికి ఒక ఏజెంట్ కావాలి

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

నీటిమీద సత్యాగ్రహం

వసుధైక ప్రభుత్వం అభిమాని అరెస్టుకు బ్రస్సెల్స్‌లో బ్రిటిష్ విద్యార్థి నిరసన

బ్రస్సెల్స్, జూన్ 3—

బ్రసెల్స్ కాలువలో "సత్యాగ్రహం" ప్రారంభించిన బ్రిటిష్‌విద్యార్థి ఈవాన్ కామెరాన్ నేడు దానిని విరమించాడు. ఇతడి వయస్సు 19 సంవత్సరాలు.

ఒక స్వీడిష్ యువకుడు ఆండర్స్ క్లారిన్‌ను అధికారులు జెయిలునుంచి విడుదల చెయ్యడంతో ఇతడు ఈ విచిత్ర సత్యాగ్రహాన్ని విరమించాడు.

వసుధైకప్రభుత్వం స్థాపింపబడాలని ఆండర్స్ క్లారిన్‌కోరిక. ప్యాస్‌పోర్టులలో అతడికి విశ్వాసం లేదు.

ఆండర్స్‌క్లారిన్ మే 17 వ తేదీన బ్రసెల్స్ నుంచి లండన్‌కు విమానంలో వెళ్ళాడు. దారిలో ఇంగ్లీషు ఛానల్ మీద తనప్యాస్‌పోర్టును చింపి పారవేశాడు.

"ప్రపంచ పౌరుడు"గా అతడు నార్తోల్ట్ విమానాశ్రయంలో దిగగానే, బ్రిటిష్ అధికారులు తిరుగు విమానంలో అతడిని బ్రసెల్స్‌కు పంపివేశారు.

బెల్జియన్ పోలీసులు క్లారిన్‌ను అరెస్టుచేసి జెయిలులో పెట్టారు

వసుధైక ప్రభుత్వం స్థాపింపబడాలని బ్రిటిష్ విద్యార్థికామెరాన్ కూడా వాంఛిస్తున్నాడు. అందుచేత, క్లారిన్ అరెస్టు పట్ల అసమ్మతితో "నీటిమీద సత్యాగ్రహం" ప్రారంభించాడు.

ఇతడు ఒక రబ్బరు డింగీ మీద ఎక్కి, బ్రసెల్స్ వద్ద నౌకలు వెళ్ళేకాలువలో క్లారిన్ వున్న జెయిలు సీన వడేవోట తేలియాడడం ప్రారంభించాడు. ఈ విధంగా కాలవ మీద 45 గంటలనుంచి వున్నాడు.

బ్రసెల్స్ మాజిస్ట్రేటు ఉత్తరువుల ననుసరించి పోలీసువారు కాలవ పొడున వున్నారు. కామెరాన్‌ను అరెస్టు చెయ్యడానికి కాలువలోకి వెళ్ళడానికి వీలుకాలేదు. ఎందుకంటే, అతడు కాలవ అవతలితీరం సమీపంగా వున్నాడు అది మోలెన్‌బీక్ పట్టణానికి చెందినభాగం. దాని మాజిస్ట్రేట్ ఉత్తరువులేనిదే పోలీసువారు వంతెన దాటి అవతలివైపునకు వెళ్ళరాదు. కాని, మోలెన్‌బీక్ మాజిస్ట్రేట్ కూడా వసుధైక ప్రభుత్వం ప్రచారకుడు, ప్రపంచ ఫెడరలిస్టు యూనియన్ సభ్యుడు అందుచేత అతడు కామెరాన్‌ను అరెస్టు చెయ్యడానికి ఉత్తరువు ఇవ్వలేదు.

బ్రసెల్స్ పోలీసువారు ఆండర్స్ క్లారిన్‌ను జెయిలు నుంచి విడుదల చేసి 24 గంటలలో బెల్జియం విడిచి వెళ్ళిపోవాలని ఉత్తరువు చేశారు.

విజయలక్ష్మీ పండిట్‌కు "డాక్టర్ ఆఫ్ లాస్" బిరుద ప్రదానం

నీగ్రోలు భారతీయులు పరస్పరం సహకరించాలని ఉద్బోధ

వాషింగ్టన్, జూన్ 3—

సమస్త జాతులకు, ప్రజలకు, వర్ణాలకు స్వేచ్ఛ లభించేవరకు, ప్రపంచంలో ఏ రాజ్యానికైనా స్వాతంత్ర్యం సుస్థిరం కాజాలదని అమెరికాలో ఇండియన్ రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఉద్ఘాటించింది.

హొవర్డ్ విశ్వ విద్యాలయంలో నీగ్రోల పట్టప్రదానోత్సవం సందర్భంగా ఆమెకు "డాక్టర్ ఆఫ్‌లా" బిరుదు ఇవ్వబడింది. విజయలక్ష్మి పండిట్ ఉపన్యసిస్తూ ఇంకా క్రిందివిధంగా అన్నది:

"సమస్త ప్రజలకు స్వేచ్ఛ వుండాలనేప్రధాన సూత్రంపై మన సఖ్యత ఆధారపడివుంది.

"ఇండియా స్వాతంత్ర్యానికై మేము నిర్విరామంగా పోరాటం సాగించిన విషమ పరిస్థితులలో సయితం దీనిని మేము విస్మరించలేదు. ఈ కారణంచేతనే పీడిత ప్రజల సముద్ధరణకై వారితో పాటు కృషిచేస్తున్నాము.

"మాదేశంలోగల మైనారిటీ వర్గాల అభివృద్ధికై మేము ఇతోధికంగా కృషిచేస్తున్నాము ఉద్యోగలేకుండా చెయ్యడానికేమి, వస్తువుల కొరతను తీర్చడానికేమి, పరపీడనా భయంలేకుండా చెయ్యడానికేమి మేము చర్యలు తీసుకుంటున్నాము."

"ప్రజల జీవన ప్రమాణాన్ని మానవునికి గౌరవ ప్రదంగా వుండవలసినంతగా హెచ్చించడానికై ప్రయత్నిస్తున్నాము అందువల్ల, భారతీయులు సమష్టిగాను, వ్యక్తిగతంగానూ కూడా ప్రపంచాభ్యుదయానికి పాటుపడగలరు.

"ప్రపంచ పీడిత ప్రజల సమస్య అమెరికన్ నీగ్రోలకు ఎంత ముఖ్యమైనదో, భారత ప్రజలకు కూడా అంత ముఖ్యమైనది.

"ప్రపంచ రాజ్యాలకు స్వాతంత్ర్యం అంటే కేవలం జాతీయ మైనదనో, భౌతిక మైనదనో మాత్రమే కాదు ప్రపంచ మానవకోటి మధ్య పరస్పర సంబంధ బాంధవ్యాలు నెలకొనడం ప్రపంచ రాజ్యాల స్వాతంత్ర్యానికి ముఖ్యావసరం.

"విశ్వమానవ స్వాతంత్ర్య సాధన కొరకు పాటుపడి వుండడం నీగ్రోయువకులకు, భారత యువకులకు కూడా సవాలు.

"భారత యువకులు జరుపుతున్న పోరాటం, మీరు జరుపుతున్న పోరాటం ఒకటే.

"మీకు మాఅవసరం వున్నట్లే, మాకు మీ అవసరం వున్నది. అందుచేత, మనం మానవసేవనే ఏకలక్ష్యంగా భావించి సంయుక్తంగా ముందుకు పోదాము."

వాలస్టినాలో మిత్రరాజ్య సమితి తరపున మాజీ మధ్యవర్తి రాల్ఫ్ బంచ్‌కి, అమెరికా దేశీయ శాఖ ఉపమంత్రి ఓస్కార్ చాప్‌మన్‌కు కూడా గౌరవ బిరుదులు యివ్వబడ్డాయి.

హాలెండ్‌కు డాక్టర్ బీల్ ప్రయాణం

బటేవియా, జూన్ 2—

ఏడునెలలపాటుగా ఇండొనేసియాలో నెదర్లాండ్స్ హైకమిషనర్‌గా ఉద్యోగం నిర్వహించిన డాక్టర్ లూయీబీల్ నేడు విమానంలో హాలెండ్‌కు బయలుదేరి వెళ్ళిపోయాడు.

న్యూఢిల్లీ, జూన్ 2—

ఇండియా-బ్రిటన్‌ల మధ్య విమాన సర్వీసులకు సంబంధించిన సమస్యలపై మే 2 వ తేదీన ఇక్కడ ప్రారంభమైన చర్చలు జూన్ ఏడవ తేదీవరకు వాయిదా వెయ్యబడినవి. ఆయిదవ తేదీకి యిక్కడకువచ్చే ఆస్ట్రేలియా ప్రతినిధి ఎల్లండాయన వాటి సంభాషణలలో పాల్గొంటాడు.

చైనీస్ కమ్యూనిస్టులకు మాస్కో లో తెగత్రెంపులా?

కోమిన్‌టాంగ్‌కు కూడా మిశ్రమ ప్రభుత్వంలో స్థాన మిప్పించడానికి బ్రిటన్, అమెరికాల యత్నం

వాషింగ్టన్, జూన్ 2—

చైనీస్ కమ్యూనిస్టులకు, సోవియెట్ ప్రభుత్వానికి మధ్య విభేదాలు పొడమినట్లు తనకు రహస్యంగా తెలియవచ్చిందని అమెరికన్ పత్రికా రచయిత డ్రూ పియర్సన్ నేడు వ్రాస్తున్నాడు.

షాంగ్‌హైలో సోవియెట్ కాన్సలేట్ కార్యాలయాన్ని మూసివెయ్యడాన్ని గురించి పేర్కొంటూ మిస్టర్ పియర్సన్ ఈ విధంగా తెలుపుతున్నాడు:

"చైనీస్ కమ్యూనిస్టులు ఆగస్టు నెలలోగాని కేంద్రప్రభుత్వాన్ని ఏర్పాటుచెయ్యరు. కేంద్రప్రభుత్వాన్ని అప్పట్లో ఏర్పాటుచేసినా చాంగ్ కై-షేక్ ఆధిపత్యంక్రింద వున్న కోమిన్‌టాంగ్ ప్రముఖులతో మిశ్రమ ప్రభుత్వాన్నే స్థాపిస్తారు. రష్యనులకు ఇది ఇష్టంలేదు.

"అయితే కోమిన్‌టాంగ్ ప్రభుత్వ ప్రతినిధులకు కొందరికైనా మిశ్రమ ప్రభుత్వంలో అవకాశమిస్తే బ్రిటన్ అమెరికాలు తప్పక గుర్తించగలవని బ్రిటిష్ అమెరికన్ రాయబారులు కమ్యూనిస్టు నాయకుడు మోసెటుంగ్‌కు రహస్యంగా సూచన చేస్తున్నారు."

హాంగ్‌కాంగ్‌లో డాక్టర్ సన్‌ఫో

హాంగ్‌కాంగ్, జూన్ 3—

మాజీ చైనీస్ ప్రధాని డాక్టర్ సన్‌ఫో నేడు కాంటన్ నుంచి ఇక్కడకు వచ్చాడు.

తాను పారిస్ వెళుతున్నట్లు వ్యాపించిన వార్తలు నిజంకావని హాంగ్‌కాంగ్‌లో కొంతకాలంపాటు వుంటాననీ అయన అన్నాడు.

"మా సైన్యాలు లెబనాన్ సరిహద్దు దాటలేదు"

సిరియా ప్రకటన

డమాస్కస్, జూన్ 1—

సిరియన్ సేనలు లెబనీస్ సరిహద్దును దాటినట్లు జరిగిన ఆరోపణ నిజంకాదని సిరియన్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

యూపీయులు రహస్యాలను కనిపెడుతున్నారనే అనుమానంపై ఒక లెబనీస్ పౌరుని హత్య చేసినట్లు నేరారోపణ చెయ్యబడిన ముగ్గురు సిరియన్ సైనికులను, ఒక సిరియన్ సైనికోద్యోగిని తమకు తిరిగి అప్పగించమని సిరియాకోరింది.

లెబనాన్ దీనికి తిరస్కరించింది.

ఈ విషయంలో ఉభయరాజ్యాల మధ్య రేగిన పేచీని పరిష్కరించడానికి ఒక ఉపసంఘం నియమించబడింది.

దక్షిణాఫ్రికా ఆర్థిక పరిస్థితి

పార్లమెంటులో మిస్టర్ లో వివరణ

కేప్‌టౌన్, జూన్ 2—

దక్షిణాఫ్రికా ఆర్థిక వ్యవహారాలమంత్రి మిస్టర్ ఇ. ఎచ్. లో నేడు అసెంబ్లీలో ఒక ప్రకటన చేస్తూ, ప్రస్తుత పరిస్థితులలో దక్షిణాఫ్రికా ప్రభుత్వము ఆర్థికంగా క్లిష్టపరిస్థితులను జయప్రదంగా ఎదుర్కొనగలదనే తన విశ్వాసమని పేర్కొన్నాడు.

దిగుమతులు తగ్గించుకోవడాన్ని గురించి ప్రస్తావించి మిస్టర్ లో ఇలా అన్నాడు:" కొంతనుంచి సరుకుల దిగుమతి. ఎం అపారంగా అర్డరు చేశారు వీటికోసమని బ్రిటన్‌లో రేపు పట్టణాలకు స్పెషల్ రైళ్ళను సైతం నడపవలసి వచ్చింది. వారందరికీ, ఇక ముందు నుంచి దిగుమతులు తీవ్రంగా తగ్గింపబడతాయి కనుక తాముకష్టపడక తప్పదని వారు గ్రహించగలరు.

"స్టర్లింగ్ ప్రాంతంనుంచి ప్రభుత్వావసారలకు మినహా 2,50,00,000 పౌనులు, ఇతర ప్రాంతాల నుండి 30,000,000 పౌనులు మాత్రమే దిగుమతులకోసం ప్రత్యేకింపబడింది.

"స్టర్లింగ్ దేశాలకు సంబంధించినంతవరకు మొత్తం ఆర్డరు ఇచ్చిన వాటిలో నాలుగోవంతు కన్న సరుకు దిగుమతిచేసుకోడానికి అనుమతించబడదు. ఇతర దేశాలకు సంబంధించినంతవరకు నూటికి 16 2/3 వంతులు మించి అనుమతించబడదు. స్టర్లింగ్ దేశాలకు, ఇతరదేశాలకు మధ్య ఏదో భేదంవున్నట్లు కనుపడుతున్నది కాని, నిజానికి అలాంటి దేమీ లేదు."

దిగుమతుల కంట్రోలుతోపాటు ఇతర చర్యలు కూడా తీసుకుంటున్నామని దక్షిణాఫ్రికా ఆర్థిక మంత్రి ప్రకటించాడు.

వ్యవసాయంలోను, ఏస్‌బ్రాన్, మాంగనీసు, క్రోమ్, బెర్మిస్యులైట్ పరిశ్రమలను ఇతోధికంగా ఉత్పత్తిచేయడానికై కొరక, ఎమి యుల సైతబడిన, యాత్రికుల పరిశ్రమను ఎటవృద్ధిచేసి విదేశ మారకద్రవ్యం ప్రోత్సహించవలయునన్నదని ఆయన వివరించాడు.

అల్బేనియాలో సోవియెట్ సైనిక సన్నాహాలు

గ్రీకు ప్రభుత్వం ఆందోళన

ఏథెన్సు, జూన్ 3—

అల్బేనియాలో రష్యనులు పెద్దఎత్తున చేస్తున్న సైనిక సన్నాహాలను గ్రీకుప్రభుత్వమూ, ఇక్కడి బ్రిటిష్, అమెరికన్ ఉద్యోగులూ ఎంతో జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. ఈ సన్నాహాలనుచూచి గ్రీకు ప్రభుత్వం ఆందోళన చెందుతున్నది.

ఏడ్రియాటిక్ తీర ప్రాంతంలోను దేశంలో ఇతర ప్రాంతంలోని కీలక ప్రదేశాలలోను, ముఖ్యకేంద్రాలలోను అల్బేనియనులను తొలగించి వారిస్థానే రష్యనులను నియమిస్తున్నారు. ప్రస్తుతంలో 10,000 మంది రష్యన్ నిపుణులు, ఉద్యోగులు ఉన్నట్లు అంచనా వేయబడింది. వలోనా సింధుశాఖలోని సజెనోదీవి ప్రధాన కార్యాలయంగా ఒక సోవియెట్ అడ్మిరల్ ఇగోర్జెలిన్‌స్కీ ఆధ్వర్యాన ఈ కార్యకలాపాలన్నీ జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

వలోనా సింధుశాఖ తీరంలోను వలోనా రేపులోను రక్షణ దృష్ట్యా గట్టి కట్టుదిట్టాలు చేయబడుతున్నవని, టాంకులు, విమానాలు వగైరా యుద్ధపరికరాలు రష్యన్, రుమేనియన్ నౌకలలోను, విమానాలలోను అల్బేనియాకు విశేషంగా పంపబడుతున్నవని కొంతకాలంగా గ్రీక్ జనరల్‌స్టాఫ్‌కు వార్తలు వస్తూనే వున్నవి. (యు. పి. ఐ)

మిత్రరాజ్య సమితి కృషి విఫలమైతే........

మరొక అంతర్జాతీయ సంస్థ ఏర్పడక తప్పదని సర్ జఫ్రుల్లా స్పష్టీకరణ

కరాచీ, జూన్ 2—

పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్, డమాస్కస్ నుంచి నేటి సాయంత్రం కరాచీకి తిరిగి వచ్చారు.

విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ మొత్తం లిబియా స్వాతంత్ర్యానికి, సమైక్యతకు భంగం రానిపక్షంలో సైరినైకా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోవడం ముదావహమనే అన్నాడు. పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించడంపైననే సైరినైకా స్వాతంత్ర్యాన్ని పాకిస్థాన్ గుర్తించడమనేది ఆధారపడివున్నదని తెలుపుతూ సర్ జఫ్రుల్లా ఇలా అన్నాడు.

"సైరినైకా స్వాతంత్ర్యంవల్ల లిబియా సమైక్యతకు భంగం వాటిల్లేటట్లయితే మనం కొంచెం ఆలోచించవలసి వుంటుంది. అది కేవలం నామమాత్ర స్వాతంత్ర్యంగా పరిణమించకుండా మనం తగు జాగ్రత్త తీసుకోవాలి."

లేక్‌సక్సెస్‌లో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరై కరాచీకి తిరిగి వచ్చిన సర్ మహమ్మద్ జఫ్రుల్లా విలేఖరులతో మాట్లాడుతూ "హైదరాబాదు సమస్య"పై భద్రతాసంఘం తటపటాయిస్తున్నట్లు కనపడుతున్నదని పేర్కొన్నాడు.

నానాజాతిసమితి విఫలమైనచోట మిత్రరాజ్య సమితి కృతకృత్యం కాగలదా అన్న ప్రశ్నకు జవాబు చెబుతూ, అంతర్జాతీయ వివాదాలను సామరస్య పూర్వకంగా శాంతియుతంగా పరిష్కరించుకోడానికి ఏదో ఒక అంతర్జాతీయసంస్థ అవసరమనే ఆయన అన్నాడు. ఒకవేళ మిత్రరాజ్య సమితి విఫలమైపోతే దానిస్థానే మరొకసంస్థ నెలకొల్పబడడం అవసరమని ఆయన స్పష్టం చేశాడు.

సిరియాలో వుండగా తాను సిరియన్ ప్రభుత్వాధికారులతో సంప్రతింపులు జరిపానని సిరియా తిరుగుబాటులో ఒక్క వ్యక్తిఅయినా మరణించలేదని, అది చరిత్రలో కల్లా అతి ప్రశాంతమైన తిరుగుబాటు అని వివరించాడు.

జెనీవాలో జూన్ 8 వ తేదీన ప్రారంభం కానున్న అంతర్జాతీయ కార్మిక మహాసభకు ఇండియా ప్రతినిధివర్గం నాయకుడుగా శ్రీ కె. టి. భాష్యం జూన్ 2 వ తేదీన బెంగుళూరునుంచి బొంబాయి వెళ్లాడు. అక్కడినుంచి జెనీవా వెడతాడు.

వీమా కయ్యే ఖర్చు బహు స్వల్పం

మీ కారు ఎంత ఖరీదు కలదైనప్పటికీ అన్ని ప్రమాదాలనుంచి రక్షించు ఒక 'పృథ్వీ' పట్టాను తీసుకొనే టట్లయితే మీరు నష్టపడజాలరు. నష్టము ఎందుకు కోరి తెచ్చుకొంటారు? కారు ఖరీదుతో పోల్చిచూస్తే సమగ్రరక్షణనిచ్చే ఈ ప్రీమియం బహు స్వల్పం. ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు ఆర్థికంగా సంభవించదగు నష్టాన్ని. ఆందోళననుకూడా అది పూర్తిగా సంరక్షిస్తుంది.

పైగా అన్ని ప్రమాదాలకు రక్షణ

పృథ్వీపట్టాతో జాగ్రతపడితే మీరు కారు విషయంలో ఏమీ నష్టపడరు

దెబ్బతిన్న కారుకు ఏర్పడునట్లు నష్టమును బదులు మీరు పృథ్వీ పట్టావల్ల ఎలా పొందవచ్చు కొత్తకారు ఈ చిత్రాలు చూపుతాయి.

పృథ్వీ పరిపూర్ణరక్షణ నిస్తుంది

పృథ్వీ ఇన్‌ష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
12, అంగప్పనాయకన్ స్ట్రీట్, మదరాసు 1.

కే. బాల్‌రాజయ్య

పెండ్లిండ్లకు అవసరమైన అన్నిరకాల వస్త్రాలు, ట్వీడ్స్, ఇంగ్లీషు సిల్కు, కాటన్ సూటింగ్స్, షర్టింగ్స్ - బెనారెస్ చీరెలు, ఇంకా నాజూకైన తాజారకాలు అనేకం సరసమైన ధరలకు లభించగలవు.

ఒక్కసారి రండి.

కే. బాల్‌రాజయ్య

బాంబే ఫ్యాన్సీ క్లాత్ మర్చెంట్

1596, జేమ్స్ స్ట్రీట్ (బ్రాన్ స్థాపిత్యాకర్త) - సికిందరాబాద్ (దక్కన్)

కే. బాల్‌రాజయ్య

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

1890 సంవత్సరం 9 ఇండియన్ రైల్వేస్ చట్టం సెక్షనులు 55, 56 క్రింద వేలం అమ్మకం నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన వస్తువులు హిందూపూర్ గూడ్సుషెడ్ దగ్గర, 20-6-49 తేదీ మధ్యాహ్నం 12 గంటలకు — అంతకుముందే వాటి స్వంతదారులు రైల్వేకు రావలసిన బాకీలన్నీ పూర్తిగా చెల్లించి తీసుకువెళ్ళలేకపోతే — బహిరంగంగా వేలం వేయడమవునని ప్రజలకు తెలియపరచడమైనది. ఖరీదు చేయదలచుకున్నవారు కూడా, సరుకు మొత్తం నాణ్యాన్ని గురించి తెలుసుకోవడం కోసం హిందూపూర్ స్టేషన్ మాస్టరుకు ముందుగా తెలియపరచి సరుకు పరీక్షించుకోవచ్చు. ఇందుకు తగు ఉత్తరువులు హిందూపూర్ స్టేషన్ మాస్టరుకు జారీ చేయబడినవి.

సరకుల వివరం: 83 అండ్ 86 బీడీ ఆకుల కట్టలు. ఇన్‌వాయిస్ నంబర్లు 11, 12. తేదీ 6-9-48. డిచ్‌పాలి (యస్. యస్. రైల్వే) నుంచి హిందూపూర్‌కు పంపినవాడు ఎ. వి. యస్. రెడ్డి. కన్‌సైనీ, హైదరాబాదు స్టేట్ బ్యాంకు. బరువు 81 మణుగులు.

షరతులు: పూర్తిరొక్కం చెల్లించాలి. పాట అయిపోయిన తరువాత, సరుకు సంగతిసరిగా తెలియలేదనికాని, తూకం తప్పుగా వుందనికాని, మరే ఇతర కారణంచేతనైనా ఖరీదు చేసినవారు. పాట పూర్తిఅయిన తరువాత సరుకు నిరాకరించడానికిగాని, డబ్బు చెల్లింపును నిరాకరించడానికిగాని వీలులేదు.

మద్రాసు.
1—6—49

చీఫ్ కమర్షియల్ మేనేజర్.

అమెరికన్ మోడల్ - లైసెన్సు అక్కరలేదు



6 గుళ్ళ వాడు, సమ్మెటింగ్ రకం ఆటోమేటిక్ పిస్తోలు పేల్చినప్పుడు పెద్ద చప్పుడు కలిగి పెద్ద పెద్ద నిప్పు రవ్వలు రాలును. దీని ధ్వనికి క్రూరమృగాలు, దొంగలు, ఇతర దుష్టులు పారిపోతారు. మీ ఆత్మరక్షణకు మీ వస్తువుల భద్రతకు ఈ పిస్టల్‌ను ఒకసారి ఉపయోగించి చూడండి.

నెం 11 / రు. 5లు నెం. 22 / రు 6. నెం 33/ రు 9. నెం. 44 / రు. 12.
(లైసెన్సుతో తయారుచేయబడినవి)

ప్రతి పిస్టలుతో 12 గుళ్లు ఉచితం. రెండు డజనుల గుళ్లు ప్రత్యేకంగా ఒక రూపాయి. నూనె సహా దర రూపాయి పిస్టల్ లెదర్ కేస్ రు 5-0-0. విడిగాలు

ORIENTAL TRADERS, (Section No 8)
23, Sadashiv Lane, P.O. Box No. 3607, Bombay—4.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road,

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 131
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు సోమవారం
6-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

నిర్బంధ సైనిక సమీకరణ

న్యూజిలెండ్‌లో రెఫరెండం సన్నాహాలు

వెల్లింగ్టన్, జూన్ 5—
నిర్బంధ సైనిక సమీకరణ సమస్యపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికిగాను రెఫరెండం జరిపేందుకు ప్రభుత్వానికి సర్వాధికార మివ్వగల బిల్లు జూన్ 28 న న్యూజిలెండ్ పార్లమెంట్‌లో ప్రతిపాదించబడుతుంది.

పోలీసుల నుంచి తప్పించుకొనిపోయిన డిటెన్యూ అరెస్టు

మద్రాసు, జూన్ 5—
గత డిశెంబర్‌లో రాజమండ్రి నుంచి కడలూరుకు పోలీసులు తీసుకొనివెళుతుండగా కస్టడీనుంచి తప్పించుకొని పారిపోయిన డిటెన్యూ శ్రీ కె. శేషాద్రి అయ్యంగార్ (నెల్లూరు జిల్లా) నేడు చెన్నపురిలో అరెస్టు గావించబడినాడు.

రెఫరెండం వాయిదాకు చంద్రనగర్ మునిసిపల్ కౌన్సిల్ వైముఖ్యం

ఫ్రెంచి పార్లమెంట్ అధ్యక్షుని సూచనల త్రోసివేత

అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షుని చర్యపట్ల అధిక్షేపణ

చంద్రనగర్, జూన్ 4—
చంద్రనగర్ భవితవ్య నిర్ణయానికై జూన్ 19 వ తేదీన రెఫరెండం జరపాలని తాను లోగడచేసిన నిర్ణయం మారబోదని నేటిరాత్రి యిక్కడ సమావేశమైన చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీ ఒక తీర్మానం చేసింది.

ఇండియాలోని తక్కిన ఫ్రెంచి స్థావరాలలో డిశెంబర్ 11 వ తేదీన ప్లెబిసెట్‌లు జరపడానికి నిర్ణయం జరిగింది కనుక, చంద్రనగర్‌లో కూడా ఆ తేదీనే రెఫరెండం జరగడం సముచితమని సూచిస్తూ ఫ్రెంచి పార్లమెంట్ అధ్యక్షుడు మునిసిపల్ అసెంబ్లీకి ఒక సందేశం పంపించిన ఫలితంగా ఈవిషయమై చర్చ జరగడం సంభవించింది.

నేటిరాత్రి జరిగిన మునిసిపల్ అసెంబ్లీ సమావేశం అనధికారపూర్వకమైనదని తెలుపబడింది. అధికారరీత్యా సమావేశాలు జరగడంకే ముందుగా పుదుచ్చేరిలోని ఫ్రెంచి అధికారుల అనుమతిని తీసికొనవలసివుంటుందని అధ్యక్షుడు తెలియజేశారు.

అసెంబ్లీ చేసిన తీర్మానం కిందివిధంగా వున్నది:

"చంద్రనగర్ రెఫరెండం తేదీని వాయిదా వెయ్యాలని ఫ్రెంచి ప్రభుత్వం ఈ తడవ ప్రయత్నించింది. రెఫరెండం డిశెంబర్ 11 వ తేదీని జరగాలని ఫ్రెంచి పార్లమెంట్ కాంక్షిస్తున్నట్లు ఫ్రెంచి యూనియన్ కౌన్సిల్ సభ్యుడు తెలియజేశారు.

కాని రెఫరెండం అవసరం లేకుండా నే మార్పును తీసికొనిరావలసిందని మునిసిపల్ అసెంబ్లీ తీవ్రతరంగా కోరినప్పటికీ—రెఫరెండం జరిగి తీరవలసిందేననీ ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ పట్టంలో తిరిగి రెఫరెండం తేదీని వాయిదా వెయ్యడానికి అసెంబ్లీ సమ్మతించజాలదు. పూర్వ నిర్ణయం మారబోదు."

చంద్రనగర్‌కు వేరుకొన్న పరిశీలకుని నియామకం ఇండియా ప్రభుత్వం సమ్మతితో జరగలేదనీ, అందువల్ల ఆ నియామకం తమకు ఆమోదయోగ్యంకాదనీ, ఇండియా ప్రభుత్వం విదేశాంగ వ్యవహారాల శాఖవారు పేర్కొంటున్నారు. చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీ సభ్యుడు, చంద్రనగర్ విదేశ వ్యవహారాలశాఖ నిర్వాహకుడు అయిన శ్రీ అమలచంద్రదత్తకు ఇండియా విదేశాంగ శాఖవారు ఒక తంతివార్తను పంపుతూ పై అంశాన్ని తెలియపరచారు.

చంద్రనగర్ రెఫరెండంను పరిశీలించే నిమిత్తం అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షుడు "తనంతతానై నియంతృత్వంతో" ఒక పరిశీలకుని నియమించినందుకు నిరసన తెల్పుతూ చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీ అధ్యక్షుడు పుదుచ్చేరిలోని ఫ్రెంచి రిపబ్లిక్ కమిషనర్‌కు ఒక తంతివార్తను పంపారు.

ఈ తంతివార్త ప్రతి ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకుకూడా పంపబడింది.

రెఫరెండం సమయంలో ఇండియన్ పరిశీలకులు,—ఉభయ ప్రభుత్వాలు సమ్మతించే పక్షంలో తటస్థ పరిశీలకులుకూడా—నియమించబడాలన్న అసెంబ్లీ సూచన త్రోసివేయబడిందనీ, ఈ విషయమై అసెంబ్లీతో సంప్రతించనైనా సంప్రతించ లేదనీ, ఇండియా ప్రభుత్వం సమ్మతితో నియమించబడని తటస్థ పరిశీలకునికి అధికారయుక్తమైన ప్రతిపత్తి సమకూరదనీ ఈ తంతివార్తలో తెలుపబడింది.

శ్రీ అమలచంద్రదత్త నేడొక ప్రకటనచేస్తూ ఇలా అన్నారు:

ఫ్రెంచి ప్రభుత్వం ధైర్యంతో వ్యవహరించి రెఫరెండంలేకుండానే న్యాయమైన పరిష్కార మార్గంద్వారా చంద్రనగర్‌ను ఇండియాకు అప్పగించివెయ్యాలి. జూన్ 19 వ తేదీలోపల ఫ్రెంచి ప్రభుత్వం ఇది ప్రకటన చేస్తేనే ఈ సమస్య సమున్నత రీతిని పరిష్కారమౌతుంది.

ఒక ప్రక్క ఫ్రెంచి ప్రభుత్వం "తనకు తానై" ఈ చర్య తీసికొన్నదని ఇండియా ప్రభుత్వం అభిప్రాయపడుతున్న తరుణంలోనే తటస్థ పరిశీలకులు చంద్రనగర్ రావడం ప్రజాస్వామ్యంలో అనుమానాలకు యెడమిస్తున్నది.

ఫ్రెంచి ప్రభుత్వానికి, అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షునికి మధ్య ప్రయివేటుగా జరిగిన వ్యవహారానికి ఇండియా ప్రభుత్వం కట్టుబడి వుండజాలదు. ప్రస్తుత పరిస్థితులలో ఈ తటస్థ పరిశీలకులను నిజమైన తటస్థ పరిశీలకులుగా పరిగణించడానికి వీలులేదు—వాస్తవానికి వీరు ఫ్రాన్సుచే నియుక్తులైన పరిశీలకులు మాత్రమే.

మద్రాసు, జూన్ 4—
రంగూన్‌నుంచి 500 మంది ప్రయాణీకులతో, వీరిలో 18 మంది శరణార్థులు—ఎస్. ఎస్. కరోనా నౌక నేటి ఉదయం మద్రాసు హార్బరుకు వచ్చింది.

గాలితో నడిచే యంత్రాలతో ఇరిగేషన్ ప్రాజెక్టులు

ఆరు నగరాలలో పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 4—
గాలిసహాయంతో నడిచే యంత్రాలు హాలెండ్‌లో చాలా ఎక్కువగా వున్నవి. అట్టి యంత్రాల సహాయంతో ఇండియాలో కూడా చిన్న చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్వహించడానికి ఆలోచనలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

అలహాబాద్, అహమ్మదాబాద్, బెల్గాం, కోయంబత్తూరు, ఢిల్లీ, పూనాలలో పరిశీలనకుగాను ఇలాంటి యంత్రాలు త్వరలో నే నిర్మించబడగలవు.

సెంట్రల్ వాటర్ పవర్ ఇరిగేషన్ నావిగేషన్ కమిషన్ నివేదికదృష్ట్యా ఈ విషయం జరిగినట్లు తెలుస్తున్నది.

ఇండియాలోని పరిస్థితుల దృష్ట్యా ఇట్టి యంత్రాలు పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులకు లాభదాయకం కావని ఈ కమీషన్ సూచించింది.

అర్జెంటీనాలో ఇండియా రాయబారి

బ్యూనోస్ ఎయిర్స్‌కు జంషెడ్ వెనుగర్ రాక

బ్యూనోస్ ఎయిర్స్, జూన్ 4—
వాషింగ్టన్‌లో ఇదివరకు ఇండియా సరఫరా సంఘానికి నాయకుడుగా పనిచేసిన శ్రీ జంషెడ్ వెనుగర్ అర్జెంటీనాలో ఇండియా తొలి రాయబారోద్యోగాన్ని స్వీకరించడానికి నేడు ఇక్కడకు విమానంలో వచ్చారు. సతీసమేతంగా వచ్చిన శ్రీ జంషెడ్ వెనుగర్‌ను విమానాశ్రయందగ్గర ఇండియా ప్రతినిధి ఆ ప్రభ్‌రాయ్ అర్జెంటీనా విదేశాంగశాఖ ఉద్యోగులు కలుసుకున్నారు.

ఇండియా నుంచి అర్జెంటీనాకు పంపదగు జనపనారకు బదులు అర్జెంటీనా ఇండియాకు ఆహారధాన్యాలను పంపే విషయమై అర్జెంటీనా ప్రభుత్వంతో సంప్రతించడానికి కిందటి రెండేళ్ళ క్రితం ఇక్కడకు వచ్చారు.

ఫ్రాంకో ప్రాసాదందగ్గర ప్రేలుడులు

మాడ్రిడ్, జూన్ 4—
జనరల్ ఫ్రాంకో నివసిస్తున్న పెడార్బిన్ ప్రాసాదం వైపునుండి నేటి ప్రాతఃకాలం వినిపించిన ఎనిమిది పెద్ద ప్రేలుడులతో బార్సిలోనా నేడు దద్దరిల్లిపోయినది.

ఈ ప్రేలుడులకు గల కారణం ఇంతవరకు వివరించబడలేదు. ఇవి బాంబులవలన సంభవించలేదని అధికారులు అన్నారు.

ఈ ప్రేలుడువల్ల కలిగిన నష్టమెంతో కూడా బోధపడలేదు.

స్పెయిన్ తూర్పు భాగంలో పర్యటన చేస్తున్న జనరల్ ఫ్రాంకో గత మంగళవారంనాడే బార్సిలోనాకు వచ్చారు.

రెఫరెండం విధానం

చంద్రనగర్ మునిసిపల్ కౌన్సిల్ సలహాల నిరాకృతి

పుదుచ్చేరి, జూన్ 4—
జూన్ 19 వ తేదీ ఆదివారంనాడు జరుగగల రెఫరెండంలో చంద్రనగర్ ఇండియన్ యూనియన్‌లో లీనంకావడమా, మానడమా అనే విషయమై నిర్ణయం చెయ్యవలసిందని ఫ్రెంచి ప్రభుత్వం చంద్రనగర్ వోటర్లను ఆదేశించింది.

రెఫరెండం జరిపే సందర్భంలో చంద్రనగర్ మునిసిపల్ కౌన్సిల్ చేసిన సిఫారసులు నిరాకరించబడినట్లు ఈ పుత్తరువులలో తెలుపబడింది. మునిసిపల్ కౌన్సిల్ చేసిన సూచనలివి.

(1) "ఇండియన్ యూనియన్‌లో లీనంకావాలన్న సూచనకు" "లీనం కానక్కరలేదన్న సూచనకు" వేర్వేరు రంగుల బాలట్ పత్రాలు వుండాలి. కాని రెండుబాలట్ పత్రాలు ఒకే రంగులో వుండవలెనని ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించింది.

(2) ఎన్నికల ప్రచారానికి మూడువారాల వ్యవధి వుండాలని కౌన్సిల్ సూచించగా, రెండు వారాల వ్యవధికి మాత్రమే ఫ్రెంచి ప్రభుత్వం అవకాశం కల్పించింది.

(3) రెఫరెండం సమయంలో ఇండియన్ పరిశీలకులను నియమించాలని కౌన్సిల్ కోరింది. అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షునిచే పరిశీలకులను నియమింప జేసింది, ఫ్రెంచి ప్రభుత్వం.

రెఫరెండం విషయంలో ఫ్రెంచి ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు కిందివిధంగా వున్నవి:

1948 జూన్ 8 వ తేదీన చెయ్యబడిన ప్రకటనలో నిర్దిష్టమైన రెఫరెండంను జరపడానికి చంద్రనగర్ వోటర్ల సమావేశం కావాలి. ఇటీవల తయారు చెయ్యబడిన వోటర్ల జాబితాలో పేర్లు నమోదు చెయబడిన వారందరు రెఫరెండంలో పాల్గొనాలి వోటర్లకు ఒకే ఒక ప్రశ్న వెయ్యబడుతుంది అది—"చంద్రనగర్ ఇక ముందు కూడా ఫ్రెంచి యూనియన్‌లో వుండడం మీకు సమ్మతమేనా?"

వోటర్లకు రెండు వోటింగ్ పత్రాలు ఇయ్యబడతవి. ఏదో ఒక దానిని అతడు వినియోగించవలసియుంటుంది. వోటింగ్‌నిమిత్తం చంద్రనగరను కొన్ని సెక్షన్‌లుగా విభజించారు అమలులో వున్న నియమ నిబంధనలకు ప్రకారమే వోటింగ్ జరుగుతుంది. పోలింగ్ అయినతర్వాత వోట్లను లెక్కించడం ప్రారంభమౌతుంది. ప్రతి పోలింగ్ బూత్‌వద్ద జరిగిన కార్యకలాపాన్ని వివరిస్తూ రెఫరెండం ఫలితాన్ని పరిశీలించే స్పెషల్‌కమిషన్ అధ్యక్షునికి ఒకనివేదిక పంపబడుతుంది, ఎన్నికల కార్యకలాపం సవ్యంగా జరగలేదని భావించే వోటర్లు 24 గంటలలోగా స్పెషల్ కమిషన్‌కు ఫిర్యాదు చెయ్యవచ్చు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారులు అనుమతించిన ప్రదేశాలలో, వివిధ రాజకీయ పక్షాలవారు గోడలపై కాగితాలను అంటించుకోవచ్చు. అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షునిచే నియమించబడే పరిశీలకుడు రెఫరెండంను పరిశీలిస్తారు.

(7 వ కాలం తరువాయి)

నియమావళిని మార్పు చేయడానికి శ్రీ గోల్వాల్కర్ నిరాకరిస్తూ, ఆరలు ప్రభుత్వం కోరుతున్న విషయాలు అనవసరమని పేర్కొనడం వలన ఆయన పంపిన సమాధానం చాలా అసంతృప్తికరంగా వున్నదని అధికార వర్గాలు భావిస్తున్నవి.

దేశం అంతటా ప్రస్తుతం మూడు నాలుగువేలమంది ఆర్. ఎస్. ఎస్. సభ్యులు జైళ్ళలో వున్నారని తెలుస్తున్నది. మైనరు లందరినీ విడుదలచేయబడ్డారు. ఇతర విషయాలలో అనేకమంది విడుదలచేయబడ్డారు మరికొందరిని విడుదల చేయడంకూడా జరుగుతుందని భావించవచ్చునని తెలుస్తున్నది.

నిర్బంధ బానిసత్వంపై విచారణ

అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్ణయం

జెనీవా, జూన్ 4—
నిర్బంధ బానిసత్వాన్ని గురించి, రష్యాలో కొన్ని చోట్ల "బానిసత్వం" అమలున వున్నట్లు జరిగిన ఆరోపణలనుగురించి వెన్వెంటనే దర్యాప్తు చేయించడానికి అంతర్జాతీయ కార్మికసంస్థ కార్యవర్గం నేడు నిర్ణయించింది

16 రాజ్యాల సభ్యత్వంగల ఈ సంస్థలోని తూర్పు యూరోపియన్ రాజ్యాలు పోలెండ్, చెకొస్లోవేకియాల ప్రతినిధులు ఈ ప్రతిపాదనకు అభ్యంతరమేమీ చెప్పలేదు.

అమెరికన్ కార్మికుల ఫెడరేషన్ ప్రతినిధి మిస్టర్ జార్జి పి. డెలానీ సూచనపైనే ఈ నిర్ణయం జరిగింది.

నిర్బంధ కార్మికత్వాన్ని గురించి, దానికిగల కారణాలను, పరిస్థితులనుగురించి విచారణచెయ్యడానికి ఒక నిష్పాక్షిక ఉపసంఘాన్ని నియమించవలసినదిగా కార్మిక కార్యాలయం సెక్రటరీ-జనరల్ ఆదేశించబడ్డారు.

ఇరాక్ పునర్నిర్మాణం

ఇంటర్నేషనల్ బ్యాంకు ప్రతినిధుల రాక

బాగ్దాద్, జూన్ 5—
ఇరాక్ పునర్నిర్మాణావసరాల పరిశీలనకై ఇంటర్నేషనల్ బ్యాంకు ప్రతినిధివర్గం నేడు ఇక్కడకు వచ్చింది.

ఈ ప్రతినిధివర్గాన్ని ఇరాక్ ప్రధాని జనరల్ నూరి సయ్యద్, ఆర్థికమంత్రి ఖలీల్ ఇస్మాయిల్ కలుసుకొన్నారు.

సింగపూర్‌కు బ్రిటిష్ రక్షణమంత్రి రాక

సింగపూర్, జూన్ 5—
బ్రిటిష్ రక్షణమంత్రి మిస్టర్ ఏ. వి. అలెగ్జాండర్ హాంగ్‌కాంగ్‌కు వయనపై వెడుతూ నేడు సింగపూర్ వచ్చారు.

విమానాశ్రయంలో దిగగానే ఆయన పత్రికా విలేఖరులతోను ముచ్చటించక సరాసరిగా ప్రభుత్వ భవనానికి వెళ్ళిపోయారు.

హాంగ్ కాంగ్‌కు రేపు బయలుదేరివెడతారు.

పండిట్ నెహ్రూతో దాదూ సమాలోచన

న్యూఢిల్లీ, జూన్ 4—
దక్షిణ ఆఫ్రికా భారతీయ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వై. యం. దాదూ, మిస్టర్ కచాలియా ప్రభృతులు నేటి సాయంత్రం ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూతో సంభాషించారు. దక్షిణ ఆఫ్రికాలోని భారతీయుల స్థితిగతులనుగురించి వీరు వర్ణించినట్లుగా తెలుస్తున్నది

పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులలో శకటాలపై కాబూల్ నిషేధాజ్ఞలు

పెషావర్, జూన్ 4—
పాకిస్థాన్—ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులలో శకటాల రాకపోకలపై ఆఫ్ఘన్ ప్రభుత్వం నిషేధాజ్ఞలను అమలుపరచినట్టు కాబూల్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

ఆఫ్ఘనిస్థాన్‌నుంచి పాకిస్థాన్‌కు వెడుతున్న శకటాలను (మోటారుబండ్లు) నడుపుతున్న డ్రైవర్లు ముందుగా ఆఫ్ఘన్ పర్మిట్లు పొంది చాలా ధనాన్ని డిపాజిట్టుచేసి, పదిరోజులలోగా ఆ శకటాన్ని ఆఫ్ఘనిస్థాన్‌కు తిరిగి చేర్చగలమని హామీ నివ్వవలసి వుంటుందని ఈ నిషేధాజ్ఞలలో ఒక షరతు వున్నట్టుకూడా కాబూల్ రేడియో వెల్లడించింది.

పాకిస్థాన్‌పై చర్య

సత్వరమే తీసుకోవాలని ఆఫ్ఘనిస్థాన్‌లో ఆందోళన

కాబూల్, జూన్ 4—
పాకిస్థాన్‌పై తక్షణమే చర్య తీసుకోవలసిందిగా అర్థిస్తూ ఆఫ్ఘన్ ప్రభుత్వానికి నేడు చాలామంది దరఖాస్తులు పెట్టారు.

సరిహద్దుజిల్లా ఖానీకోర్ట్‌లోని అహమ్మదీ కొండజాతులవారు తమ అధ్యక్షుని నాయకత్వాన వేడిక్కడికివచ్చి ప్రధానమంత్రికి దరఖాస్తులు దాఖలుచేశారు.

వారి దరఖాస్తులను తీసికొన్న పిదప ప్రభుత్వం శాంతియుత మార్గాలద్వారా తీసుకొంటున్న చర్యల ఫలితాలు తేలేవరకు ఓపికపట్టి వుండవలసిందని వారికి ఆఫ్ఘన్ ప్రధాని మహమ్మద్‌ఖాన్ హితోపదేశం చేశారు.

వాయవ్య సరిహద్దు రాష్ట్రంలోని పఠాన్‌జాతి వారందరు ఆఫ్ఘనిస్థాన్‌లో చేరిపోగల విధంగా సరిహద్దులను పునర్నిర్ణయించాలని పాకిస్థాన్‌ను ఆఫ్ఘనిస్థాన్ కోరుతున్నది.

పశ్చిమ పంజాబు ముస్లింలీగ్‌లో ముసలం

కార్యవర్గంనుంచి నలుగురి రాజీనామాలు

గవర్నర్ మూడీ విషయమై సంభవించిన విభేదాల ఫలితం

లాహోర్, జూన్ 4—
గవర్నర్ మూడీని తొలగించాలనే తీర్మానంపై అభిప్రాయభేదాలు పొడచూపడంవల్ల పశ్చిమపంజాబు ముస్లింలీగ్ కార్యవర్గసభ్యులు నలుగురు నేడు రాజీనామా చేశారు.

మూడీని తొలగించాలనే తీర్మానాన్ని చర్చించడానికిగాను రేపుఉదయం పశ్చిమపంజాబు ముస్లింలీగ్ కౌన్సిల్ సమావేశమయ్యేలోగా ఇంకా చాలామంది రాజీనామాలు చేయవచ్చునని తెలుస్తున్నది.

పశ్చిమ పంజాబు గవర్నర్ మూడీని తక్షణమే తొలగించి, ఆయన స్థానంలో పాకిస్థాన్ వాసిని ఎవరినైనా నియమించవలసిందిగా కోరుతూ మే 23 వ తేదీన పశ్చిమపంజాబు ముస్లింలీగ్ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

యూరోపియన్ అధికార్యాన నిర్వహించబడుతున్న ప్రభుత్వం పశ్చిమపంజాబు ముస్లింలీగ్‌ను అప్రతిష్ఠపాలు చేయడానికే కృషి చేస్తున్నదని కూడా ఈ తీర్మానంలో రాష్ట్ర ముస్లింలీగ్ కార్యవర్గం పేర్కొన్నది.

ఆర్. యస్. యస్. పై నిషేధం

ఇండియా ప్రభుత్వం కోరిన హామీలను గోల్వాల్కర్ యివ్వనిదే రద్దు జరగబోదట

న్యూఢిల్లీ, జూన్ 4—
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంపై నిషేధం తొలగించడం విషయంలో ఇండియా ప్రభుత్వానికి, ఆర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ ఎమ్. ఎస్. గోల్వాల్కర్‌కు మధ్య జరిగిన సంభాషణలలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించడానికి మధ్యవర్తి శ్రీ టి. ఆర్. వెంకటరామశాస్త్రిగారు తిరిగి ప్రయత్నాలు చేస్తారని తెలుస్తున్నది.

దీనికి సంబంధించినంతవరకు ప్రస్తుతం పరిస్థితులనుబట్టి ఆర్. ఎస్. ఎస్. మీద నిషేధం తొలగించడానికి అవకాశాలు చాలా తక్కువగా వున్నవని విశ్వసించబడుతున్నది.

ఇండియాలిబరల్ నాయకుడు శ్రీ టి. ఆర్. వెంకటరామశాస్త్రిగారిద్వారా గత ఏప్రిల్ నెలలో ప్రస్తుతం సివోనీ జైలులో వున్న శ్రీ గోల్వాల్కర్ కేంద్ర ప్రభుత్వానికి అందజేసిన ఆర్. ఎస్. ఎస్. నివేదికపై ఇండియాప్రభుత్వం అభిప్రాయాలకు శ్రీ గోల్వాల్కర్ అందజేసిన సమాధానంతో ప్రస్తుత ప్రతిష్టంభన ఏర్పడింది.

ఈ ఉత్తరాలను కేంద్రప్రభుత్వం శ్రీ వెంకటరామశాస్త్రిగారికి పంపించిందని, ఆయన ఈ విషయంలో తగు పరిష్కారంచేయడానికి త్వరలోనే ఢిల్లీరాగలరని తెలుస్తున్నది.

ఇండియా జాతీయ పతాకాన్ని ఆర్. ఎస్. ఎస్. అంగీకరిస్తుందని, మతతత్వంమీద తమకు విశ్వాసంలేదని రహస్యంగా వ్యవహారాలు సాగించమని, 18 సంవత్సరాలలోపు వయస్సు వారిని సభ్యులుగా చేర్చుకొనమని స్పష్టంగా చెప్పాలని ఇండియా ప్రభుత్వం శ్రీ గోల్వాల్కర్‌ను ప్రశ్నించదట.

"సర్‌సంఘ చాలక్" వారసుని నియమించడానికి హక్కును కలిగివుంటాడని ఆర్. ఎస్. ఎస్. నియమావళిలో పేర్కొనబడిన విషయానికి ఇండియాప్రభుత్వం అభ్యంతరం తెలియజేస్తున్నదని, ఇలా వుండటం ప్రజాస్వామికానికి విరుద్ధమని భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ గోల్వాల్కర్ దానికి సమాధానం పంపుతూ ఈ విషయంలో ప్రభుత్వం కోరుతున్నదానికి అర్థంలేదని, కారణంలేకుండా అనుమానించడం జరుగుతున్నదని తెలియజేశారట. మైనర్లను సభ్యులుగా చేర్చడం విషయంలో పెట్టినషరతుకు తన ఆశ్చర్యం తెలియజేశారట. కాంగ్రెసు, రాజకీయాలతో సంబంధంలేని ఇతర సంస్థలు 19 సంవత్సరాలలోపు వారిని తమ వాలంటీరు దళాలలో సభ్యులుగా చేర్చుకుంటూ వున్నప్పుడు ఆర్. ఎస్. ఎస్. కు మాత్రమే ఈ విషయంలో నిబంధన వుండటంలో అర్థం లేదని వివరించారట. అసలు ఆర్. ఎస్. ఎస్. ఆశయాలే నియమంగా "వున్నపుడు యువకులు కూడా దానిలో చేరకుండా నిషేధించవచ్చును కదా" అని కూడా ప్రశ్నించారట.

ఆర్. ఎస్. ఎస్. వంటి సైద్ధాంతిక సంస్థ భారతీయ సైద్ధాంతిక దోరణిలో యువకులకు తర్ఫీదు ఇవ్వడానికి స్వతంత్రం కలిగివుండటం ఆవశ్యకమనికూడా గోల్వాల్కర్ వ్రాశారని తెలుస్తున్నది.

ఆర్. ఎస్. ఎస్. ఎప్పుడూ జాతీయపతాకను గుర్తించి గౌరవిస్తూ వచ్చిందని, రహస్యంగా ఏకార్యక్రమం నిర్వహించ లేదని, ఎవరిమీద దురభిప్రాయాన్నికూడా కలిగివుండలేదని ప్రభుత్వానికి హామీయిస్తూ ఈ విషయాలన్నింటిలో మా తమ నియమావళిలో పొందుపరచడం అనవసరమని, కనుక ఆర్. ఎస్. ఎస్. నియమావళి విషయంలో ఇంకా తాను చేయగలిగింది ఏమీలేదనికూడా శ్రీ గోల్వాల్కర్ వివరించాడు.

ఆర్. ఎస్. ఎస్. విషయంలో ప్రభుత్వం అనవసరమైన అనుమానాలు పెట్టుకొనవలదని విజ్ఞప్తిచేస్తూ, తాను పంపించిన నియమావళిని అంగీకరించి ఆర్. ఎస్. ఎస్. మీద నిషేధం తొలగించవలసిందనికూడా విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం కోరిన విధంగా ఆర్. ఎస్. ఎస్.

(మిగతా 4 వ కాలంలో)

రామపాదసాగర్ ప్రాజెక్టు

విదేశాలనుంచి ధాన్యాదుల దిగుమతి చేసుకొనే పరిస్థితి తొలగేవరకు నిర్మాణం అసంభవమని శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్ వివరణ

మద్రాసు, జూన్ 5—
చెన్నపురి ఆంధ్రవాణిజ్య మండలివారు నిన్న సాయంకాలం ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ మంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్‌కు ఒక మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి శ్రీ గుంటూరు నరసింహారావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ దౌలత్‌రాం ఈ సమావేశంలో మాట్లాడుతూ, విదేశాలనుంచి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొనే అవసరం తొలగిపోయేవరకు రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవడం జరగదని తెలియజేశారు.

సూపర్ ఎరువులు తయారుచేయడానికి ఒక ఫ్యాక్టరీని మద్రాసులో నెలకొల్పడం జరుగుతుందనికూడా ప్రకటించారు. నిల్వలో వున్న ఆహారధాన్యాలు చెడిపోకుండా వుండేట్లు చేయడానికి తగు సలహాలు యివ్వడానికి మద్రాసులో ఒక సలహాసంఘం నెలకొల్పబడుతుందనికూడా చెప్పారు.

రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణాన్నిగురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు.—

"రామపాదసాగర ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించడం జరుగుతున్నది ప్రాధాన్యత అంటే ముందు ఈ ప్రాజెక్టు నిర్మాణంచేసి, ఆతరువాతనే మిగతా ప్రాజెక్టుల నిర్మాణానికి తలపెట్టాలన్న మాట."

"విదేశాలనుంచి సాలీనా ఆహారధాన్యాల దిగుమతికి ఇండియా ప్రభుత్వం చెల్లిస్తున్న 120 కోట్ల రూపాయలను, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కొన్ని మొత్తాలుగా ఐది సంవత్సరాలమీద వినియోగించాలని సూచిస్తున్నారు. అసలు 1948 లో నే విదేశాలనుంచి దిగుమతి చేసిన ఆహారానికి 120 కోట్లు వ్యయం జరిగింది ఇందులో ప్రభుత్వం మొత్తాలనుంచి సబ్సిడీగా వ్యయంచేసింది 120 కోట్లు మాత్రమే కనుక ప్రస్తుతం ఆ 120 కోట్ల రూపాయలను యిలా వినియోగించడానికి వీలులేదన్న మాట ఆహారధాన్యాలు దిగుమతి చేయవలసిన అవసరం లేనప్పుడు ఆ మొత్తం ఇలా వినియోగించవచ్చు.

"అదీగాక ఈ ప్రాజెక్టు నిర్మాణానికి బోలెడు పరికరాలు, యంత్రాలుకావాలి. తాళ్ళు, సైనింగ్‌ల సౌకర్యం ఎక్కువగావుండాలి. వీటి దిగుమతి సులభసాధ్యం కాగలదు ఆహారధాన్యాలు విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి తొలగిన తరువాత దానివల్ల కూడబెట్టిన విదేశ మారకాన్ని దాని నిర్మాణానికి ఉపయోగించవచ్చు"

రాయలసీమ అభివృద్ధి సమస్య

రాయలసీమలో తన పర్యటన కార్యక్రమం కొన్ని అవాంతరాలవలన వాయిదా వేసుకొనవలసి వచ్చిందని, వ్యవసాయం దృష్ట్యా రాయలసీమ అభివృద్ధి కార్యక్రమాన్ని గురించి నాయకులతో సంప్రతించుటకు అవకాశానికిగాను త్వరలోనే తిరిగి తాను రాయలసీమలో పర్యటన చేయగలనని తెలియజేశారు.

వెనుకబడి యున్న ప్రాంతాలకు సంబంధించి సంతతపడు రాయలసీమలో వెనుకబడినకూడా ఈ ప్రణాళికలో చేర్చబడినవని అన్నారు.

శ్రీ యతిరాజులుచెట్టి అభివందనంతో సమావేశం పూర్తి అయింది.

పోలిష్ ఓడనుంచి 110మంది ప్రయాణీకుల దింపివేత

అమెరికన్ ఇమిగ్రేషన్ శాఖ ఉద్యోగుల చర్య

న్యూయార్క్, జూన్ 4—
అమెరికన్ ప్రభుత్వపు ఇమిగ్రేషన్ శాఖ ఉద్యోగులు పోలిష్ నౌక "బాటోరి" నుంచి 110 మందిని క్రిందకు దింపివేసి, వెంటాడి అడగడం నిమిత్తం ఎలిస్ దీవికి తీసుకొనిపోయారు.

ఈ ఓడనుంచే అప్పటికి జర్మన్ కమ్యూనిస్టు అయిన గెర్‌హార్ట్ ఎస్లర్ యూరప్‌కు పారిపోయారు.

వీరిదగ్గర ఇమిగ్రేషన్ కాగితాలు లేవనీ, యాత్రికుల పాస్‌పోర్టులపైనే ప్రయాణం చెస్తున్నారనీ, ఆ పాస్‌పోర్టులైనా సక్రమంగా లేవనీ ఒక ఉద్యోగి అన్నారు.

ఓడలో 1,000 మంది ప్రయాణీకులు కలరట.

బొలీవియాలో సమ్మె సమాప్తి

ప్రభుత్వానికి, సమ్మె సంఘానికిమధ్య రాజీ ఒడంబడిక కుదిరిందట

లాపాజ్, (బొలీవియా) జూన్ 4—
వారంరోజులుగా సమ్మెచేస్తున్న బొలీవియన్ తగరపు గనుల కార్మికుల సమ్మె సంఘం నేడు సమావేశమై సమ్మె సమాప్తికి ప్రభుత్వంచే ట్రేడ్‌యూనియన్ హక్కుల గుర్తింపునకు అవకాశమిచ్చే ఒక తొమ్మిది సూత్రాల ఒడంబడికను నేడు ఆమోదించింది.

గనుల ప్రాంతాల కాటానియానుంచి తన సేనలను ఉపసంహరించుకొనడానికి ప్రభుత్వం సిద్ధపడుతున్నది.

ఈ ప్రాంతంలో గనుల కార్మికులు లేపిన తిరుగుబాటు ఫలితంగానే సుమారు 150 మంది మరణించారు.

సర్దార్ పటేల్

డేరాడూన్, జూన్ 4—
నిలబడి ఉపన్యసించడం కష్టము, అందువల్ల చాలా ఆయాసపడవలసివస్తుందని, ఇటీవల రాజ్యాంగ పరిషత్తులోకూడా కూర్చుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉపన్యసిస్తున్నారు. కాని, నేటి ఉదయం నాయకులతో ఉద్యోగుల శిక్షణ కేంద్రంలో కొత్త తరగతుల ప్రారంభోత్సవ సందర్భంలో ఒక గంటసేపు నిలబడి సైనిక వందనం స్వీకరించారు.

మార్పిడికి ఒక కుర్చీకూడా వేశారు సైనిక మర్యాదప్రకారం నిలబడి వందనం స్వీకరించారు. అయితే, ఇందువల్ల ఆయన ఆయాసపడలేదు.

ఉచితము



మా 555 నెం. బ్లాక్ హెయిర్ ఆయిల్ ఉపయోగించిన ఏలాటి జుట్టైనా నల్లగా మారిపోతుంది. ఈ తైలం రాయుట మున్నగు రోగాలను పారద్రోలి జుట్టును దీర్ఘంగాను, సుందరంగాను, ఒత్తుగాను చేస్తది. ఒక సీసా ధర రు. 2-4-0 3 సీసాలు (పూర్తి కోర్సు) రు. 5-15-0.

ఈ తైలాన్ని ప్రచారం నిమిత్తం మేము అందమైన ఒక ఫ్యాన్సీ మూగ రిస్టువాచీని, ఒక (మ్యాగ్నోల్డి) వుంగరాన్ని ఒక సీసా తైలం కొనే వారికి, మూడు సీసాలు కొనేవారికి నాలుగు మూగ రిస్టువాచీలు, నాలుగు మ్యాగ్నోల్డు ఉంగరాలు ఉచితంగా ఇవ్వడానికి నిశ్చయించుకున్నాము. ఈ తైలం మీకు ఎనందు కాకపోతే ధర వాపసు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయాలి.

AMERICAN TRADING AGENCY
PB. 75 (AP) AMRITSAR

చేనేత చీరలు

అందమైనవి. అన్ని రంగులలోను 3", 4". నిడివి... జరీబార్డరుల గలవి. తయారుచేసి టోకుగా తక్కువ ధరలకు సప్లయి చేస్తున్నాము

UNITED HANDLOOM TEXTILES
11/34, Teppakulam Street, COIMBATORE

హారిజాంటల్ కోల్డ్ స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజను 8/9 అండ్ 10/11 హార్సుపవర్. 18/20 బ్లాక్ స్టోన్. తాజారకం పి డి టి. యస్ షెప్ (1949 మోడల్) 12/15 షిటి మరియు 6 H.P. యార్న్ షెప్. వలయువారు: సూర్యా ట్రేడింగ్ కంపెనీ. 20 తింగిచెట్టి స్ట్రీట్. మద్రాస్ 1 అని వ్రాయండి

ప్రకటన

ఎంపోర్లులో (కిస్నాజిల్లా) మా దిన పత్రిక అమ్మకానికి ఒక ఏజెంటు కావాలి

మేనేజర్,
ఆంధ్రపత్రిక

ఆంధ్ర యూనివర్సిటీ సంస్కృత పరీక్షా ఫలితాలు

వాల్తేరు. జూన్ 5—

1949 ఏప్రిల్ నెలలో జరిగిన పరీక్షలలో క్రింద వివక్షించబడిన నెంబరుగలవారు ఉత్తీర్ణులైనారని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు వ్రాస్తున్నారు:

విద్యా ప్రవీణ

సాహిత్య

3 4 7 13 15 16 23 25 27 29 32 33 36 40 45 46 55 58 60 62 63 64 65 66 74 76 77 83 89 98 99 105 106 108 109

వ్యాకరణ

25 27 28 29 32 45 88 96.

మీమాంస

32 89.

న్యాయ

45 89 106.

వేదాంతం

32 45 89 106.

ఆయుర్వేద

19 84 107 108.

భాషా ప్రవీణ

తెలుగు

1 2 4 7 8 9 11 12 13 15 16 19 20 21 22 23 24 25 26 28 29 31 32 33 34 36 37 38 39 40 45 46 48 49 50 53 54 55 57 58 60 61 62 63 64 65 66 67 69 70 71 73 74 75 76 77 79 80 85 86 88 8[illegible] 91 92 93 94 95 99 100 101 10[illegible] 108 మరియు 109.

హిందీ

110 మాత్రమే.

చీరాలలో ఆంధ్రరత్న వర్ధంతి

చీరాల. జూన్ 1—

ఆంధ్రరత్న శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారి వర్ధంతి చిన్న రామవరంలో చీరాల పేరాల ప్రజలచే జరుపబడింది. సభకు శ్రీ మోతే నారాయణరావు (ఎం. ఎల్. ఏ) గారు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు ఆంధ్రరత్న ఆశయాలను గురించి, ఆయన జీవిత విశేషాలనుగురించి దీర్ఘంగా ప్రసంగించారు. ఆంధ్రరత్న స్మారకం ... వెంగోల్పబడినందుకు ఆంధ్ర బాలాజీలకు విద్యాస్థాపన్ని తెలియజేశారు. శ్రీ యనమండ్ర వెంకటప్పయ్యగారు తదితరులు గూడా ఉపన్యసించారు. సభకు ముందు ఆంధ్రరత్న పటం ఊరేగింపబడింది.

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం వాయిదా

బందరు. జూన్ 2—

జూన్ 9 వ తేదీని జరుపబడుతుందని లోగడ ప్రకటించబడ్డ తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం అనివార్య కారణాలవల్ల ఈ నెల 12 వ తేదీకి వాయిదా వెయ్యబడ్డదని తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ... కృష్ణమూర్తిగారు తెలియజేస్తున్నారు. ... కాలాలు మార్పులేదు.

... గ్రామోద్యోగుల సంఘం 14 వ ... జూన్ 11 వ తేదీని ఏలూరు ... లో జరుగుతుంది.

మన సాయుధబలాల ప్రతిభాప్రతిష్ఠలు

దేహ్రాడూన్ శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ సర్దార్ పటేల్ ప్రశంస

దేహ్రాడూన్, జూన్ 4—

ద్వితీయ ప్రపంచ సంగ్రామ ఫలితంగా, యుద్ధరంగా లన్నింటిలోను ప్రావీణ్యం సంపాదించి ప్రతిభా ప్రతిష్ఠలను ఆర్జించుకొన్న భారతీయోద్యోగుల స్వతంత్ర భారత సాయుధబలాల అధ్యక్షులై దేశాన్ని పరిరక్షించగలరన్న ఆశాభావాన్ని ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేడిక్కడ ప్రకటించారు.

ఇండియా సాయుధబలాల శిక్షణ కేంద్రానికి నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ, పైవిధంగా వక్కాణించారు. దేశరక్షణ శాఖామంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్, ఇండియా సర్వసేనాని జనరల్ కరియప్ప, ఎయిర్ మార్షల్ సర్ థామస్ ఎల్మ్‌హర్స్ట్ (వైమానికదళం అధ్యక్షుడు) ప్రభృతులైన ప్రముఖు లనేకమంది ఈ వుత్సవానికి హాజరైనారు.

మిలిటరీ తరహాలో ఇట్టి శిక్షణ కేంద్రం అపూర్వమని, మూడు సాయుధబలాలవారికీ కూడా ఒకే కేంద్రంలో శిక్షణ గరిపే పద్ధతి ప్రపంచంలో మరెక్కడా లేదని సర్దార్ పటేల్ వక్కాణించారు.

సర్దార్ పటేల్ ఇంకా కిందివిధంగా అన్నారు:

"ప్రపంచం నేడు అల్లోలకల్లోలమై వున్నది. అయినప్పటికీ, హింసాత్మక పద్ధతులద్వారా, సాయుధ సంఘర్షణలద్వారా అది శాంతిని పొందలేకపోతున్నది. శాంతియుతము, అహింసాపూర్వకము అయిన విధానాలద్వారానే ప్రపంచ శాంతి సంస్థాపన సాధ్యమౌతుందని గుర్తించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులనుకూడా మనం అవగాహన చేసికొంటూవుండాలి. ఈ పరిస్థితులలో మనం దేనికైనా సరే, సర్వసన్నద్ధులమై వుండడమే మన కర్తవ్యం.

"ఈ కేంద్రంలో శిక్షితులయ్యే ఆఫీసరందరు ఇక్కడ వున్నంతకాలమేకాక, ఇండియా సాయుధబలాలలో ఉద్యోగాలు స్వీకరించిన పిమ్మటకూడా ఆవిధంగానే ప్రవర్తించవలసి వుంటుంది.

"మీకంతరు శిక్షణను ముగించుకొని అభ్యుదయపథాన సాగిపోవాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ప్రాణాలనైనా పణంపెట్టి, మన దేశ పతాకాన్ని పరిరక్షించాలి. ఆ పతాకానికి కళంకం కలిగేట్టు, ఎన్నడు ప్రవర్తించవద్దు. మీ సైనిక విజ్ఞానాలను, మీ సమర్థతను చూచిన పిమ్మట, భారతదేశం మీ చేతులలో భద్రంగా వుంటుందనే ఆశ కలిగింది."

ప్రాథమికంగా ఇండియన్ మిలిటరీ ఎకాడమీ చరిత్రను సర్దార్ పటేల్ సంగ్రహంగా పేర్కొన్నారు:

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"స్వాతంత్ర్య సమరం సాగుతున్న కాలంలో పరాయిపాలకులు మనలను సాయుధబలాలనుండి దూరంచేస్తూ వచ్చేవారు, సైనికంగా మనలను బలహీనులను చేసినందువల్ల, ఈ రంగంలో మనం తగినంతగా అభివృద్ధి పొందలేదు. కాని, గత ప్రపంచ మహాసంగ్రామం విరుచుకొనిపడటంతో పరాయిపాలకులు విస్తరిల తెమ్మక తప్పింది కాదు అత్యవసరపరిస్థితిలో. అనేక యుద్ధరంగాలలో ఆరితేరిన ప్రవీణులు ఈనాడు మనకు లభ్యమైనారు.

"ఈ నాడు మన నేవిక, వైమానిక, నౌకాదళ ముల్నీ పూర్తిగా భారతీయం అవ్వడంకోసమని చెప్పవచ్చును మనం గర్వించవచ్చు. అయినప్పటికీ బ్రిటిష్‌వారితో మనకుగల సంబంధాలలో మార్పు వచ్చింది. సమష్టిగా ఉన్నత పదవుల నలంకరించిన బ్రిటిష్ వుద్యోగుల సహాయ సహకారాలు మనకు నేడు లభించినాయి. భారత ప్రతిష్ఠకు తగినట్లుగా మన సాయుధ బలాలను మూడింటినీ ఇక అభివృద్ధిపరచగలమని నా విశ్వాసం.

సోషలిస్టు ఎమ్. ఎల్. ఏ. కాంగ్రెసుపార్టీనుంచి బర్తరఫ్

లక్నో, జూన్ 4—

కాన్పూర్ కార్మికనాయకుడు, యు. పి సోషలిస్టు ఎం. ఎల్. ఏ శ్రీ రాజారాంశాస్త్రి యు. పి కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీనుంచి బర్తరఫ్ చెయ్యబడ్డారు. ఈయన కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికలలో జయంపొందారు. కాని ఏడాదికిందట కాంగ్రెస్‌నుంచి సోషలిస్టులు వీడిపోయినప్పుడు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీనుంచి తప్పుకున్నారు.

పోలీసులపై కలకత్తా కమ్యూనిస్టుల దౌర్జన్యం

కలకత్తా. జూన్ 2—

కలకత్తా దక్షిణభాగంలో నేటి సాయంకాలం జరిగిన బహిరంగ సమావేశంలో ఒక పోలీసు సబ్-ఇన్స్‌పెక్టరు, ఒకకానిస్టేబిల్ తీవ్రంగా గాయపడ్డారు. కమ్యూనిస్టులు జరుపుకుంటున్న మీటింగ్‌లో వీరు మామూలు దుస్తులలో పాల్గొనగా, కొందరు గుర్తించి తీవ్రంగా కొట్టారట.

హరిజనులకు భూముల మంజూరు

నెల్లూరు, జూన్ 3—

నిన్న జిల్లాకలెక్టర్ శ్రీ ఆర్. యస్. మలయప్పన్ కనుపూరు డెవలప్‌మెంట్ ఏర్యాలో అనేకగ్రామాలలో పర్యటనచేసి హరిజనులకొరకై కనుపూరులో 200 యకరాలు, చవటపాలెంలో 100 యకరాలు ప్రత్యేకించుటకు యేర్పాటు చేసినట్లు తెలుస్తున్నది.

చీరాల, జూన్ 1—

గత నెల 26 వ తేదీని జరిగిన స్థానిక మునిసిపల్ ఎన్నికలలో 9877 మంది ఓటర్లకు 5380 ఓటర్లు మాత్రమే వోటుచేశారని తెలుస్తున్నది.

పాకిస్థాన్‌లో జనరల్ ఎన్నికలు జరగడానికి ఏర్పాట్లు చేయుమని కరాచీ ప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వు చేయగలదనే ఉద్దేశ్యంతో తక్షణం పంజాబ్ ప్రభుత్వం ముందుగానే తగు ఏర్పాట్లు చేస్తున్నదని లాహోర్ వార్త.

ఫ్రెంచి ఇండియా భవితవ్య నిర్ణయంలో పారిస్‌కే సర్వ స్వతంత్రాధికారం—ఆండర్సన్ వాదం

మద్రాసు. జూన్ 5—

ఫ్రెంచి ప్రభుత్వం సర్వ స్వతంత్రాధికార యుతమైనదనీ, ఆ హక్కుతోనే అది ఫ్రెంచి ఇండియాలో రెఫరెండం జరపడానికి యేర్పాట్లు చేసిందనీ, కావాలనుకొంటే ఈ విషయమై భద్రతాసంఘానికి తెలియజెయ్యడానికి ఇండియా ప్రభుత్వానికి హక్కు కలదనీ చంద్రనగర్‌లో రెఫరెండంను పరిశీలించె నిమిత్తం అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షుడు నియమించిన ఇరువురు పరిశీలకులలో ఒకడైన హోల్గర్ ఆండర్సన్ నేడిక్కడ వక్కాణించాడు.

పుదుచ్చేరి వెళ్లుతూ, ఆయన నిన్న నేడిక్కడ చేరుకొన్నాడు. రెఫరెండం విషయమై— అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రయోగించ బడినపుడు ఆపదానికి గల అర్థాన్ని బట్టి— ఇండియా, ఫ్రెంచి ప్రభుత్వాల మధ్య వివాదమే లేదని ఆయన అన్నాడు.

"ఇండియా ప్రభుత్వం ఆర్థిక దిగ్బంధనను ప్రయోగించిందని ఫ్రెంచి ప్రభుత్వంచేసిన ఆరోపణలను గురించికూడా విచారించవలసిందని మీకు ఆదేశ మున్నదా?" అన్నప్రశ్నకు మిస్టర్ ఆండర్సన్ బదులుచెబుతూ, రెఫరెండం సన్నాహాలకు సంబంధించిన కొన్ని విషయాలను పర్యాలోచించి చంద్రనగరులో రెఫరెండంను పరిశీలించడమే తన కర్తవ్యమని అన్నాడు.

ఆర్థిక దిగ్బంధన విషయమైకూడా తాను పరిశీలన జరుపుతానని మిస్టర్ ఆండర్సన్ అన్నట్టు కలకత్తానుంచి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి పంపిన వార్తనలు తెలుపుతున్నది. అంతరంగికంగాగానీ, బహిరంగంగాగానీ ఎట్టివిధమైన వొత్తిడిలేకుండా దక్షిణ భారతంలోని ఫ్రెంచి స్థావరాలలో రెఫరెండం జరపడం సంభవమేనో నిశ్చయించే నిమిత్తమే తాను పుదుచ్చేరి వెళుతున్నట్టు ఆయన అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికికూడా తెలియజేశాడట.

తాను, ప్రస్తుతం చంద్రనగర్‌లోవున్న సీనార్ కాస్ట్రో పూర్తిగా తటస్థులేననీ, తాము వచ్చిన కార్యం రాజకీయమైనదికాదనీ మిస్టర్ ఆండర్సన్ అన్నారు.

ఫ్రెంచి ప్రతినిధి కార్యాలయంలో నిన్న సాయంత్రం పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఆయన ఇలా అన్నాడు:

"ఇరువురు తటస్థ పరిశీలకులను పంపవలసినదని ఫ్రెంచి ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షుని కోరింది. ప్రొఫెసర్‌గా, అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తగా ఆయనకు గల ప్రాముఖ్యాన్ని ... ఫ్రెంచి ప్రభుత్వం తాత్పర్యం. డాక్టర్ గ్యెవీల్లో తన సొంత పూచీమీదనే నన్ను నియోగించారని నొక్కి వక్కాణిస్తున్నాను"

ఈ విషయమై ఇండియా ప్రభుత్వాన్ని ఏల సంప్రతించలేదన్న ప్రశ్నకు ఆయన బదులు చెబుతూ, ఫ్రెంచి ఇండియాలో రెఫరెండం జరిపే విషయమై రెండు సంవత్సరాలనాడే ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఈ సందర్భంలో ఫ్రెంచి ప్రభుత్వం సర్వస్వతంత్రాధికారయుతమనే విషయాన్ని గ్రహించాలనీ అన్నాడు.

పైలెవెల్ సన్నాహాలు చెయ్యడానికి గల కొన్ని అధికారాలను పురస్కరిస్తూ, ఇటీవల ఫ్రెంచి అసెంబ్లీ ఒక బిల్లును ఆమోదించిందనీ, జరగబోయే రెఫరెండం ఈ అధికారాల పరిధులలో వుంటుందో లేదో, తాను దర్యాప్తు చేయవలసి వుంటుందనీ, పుదుచ్చేరి, కారైక్కాల్, మాహే, యానాంలలోని పరిస్థితిని తాను పరిశీలిస్తాననీ, సినార్ కాస్ట్రో జూన్ 19 వ తేదీన చంద్రనగర్‌లో జరుగగల రెఫరెండంను పరిశీలిస్తారనీ కూడా ఆయన అన్నాడు. తాము పూర్తిగా తటస్థులుగానే వ్యవహరిస్తామని ఆయన నొక్కి వక్కాణించాడు.

ఫ్రెంచి ప్రభుత్వం డాక్టర్ గ్యెవీలోకు వ్రాసిన లేఖలో ఆర్థిక దిగ్బంధన విషయమై ఆరోపణ లేవైనా చేసిందా అన్న ప్రశ్నకు బదులుచెబుతూ ఆ లేఖను తాను చూడలేదని అన్నాడు. పుదుచ్చేరిలోని ఇండియా ప్రతినిధిని తాను చూడవచ్చునని ఆయన అన్నాడు.

వోటర్ల జాబితా

వోటర్ల జాబితాలు చాలా లోపభూయిష్టమై వున్నవనీ, అర్హులైన అనేకమంది ... పేర్లు అందు ఏమోకూడాలేవనీ తెలుపగా, తానా విషయం వినడం ఇదే ప్రథమమనీ, ఏమైనా ఇటువంటి విషయమును గురించి తెలియజేసే అర్జీలతో, చంద్రనగరంలో తన సహచరుడు తప్పక చర్య తీసికోగలడనీ మిస్టర్ ఆండర్సన్ అన్నాడు.

ఫ్రెంచి ప్రభుత్వం తనంతటనే తీసికొన్న చర్యకు ఇండియా ప్రభుత్వం నిరసన తెల్పిన విషయమై ప్రశ్నించగా, పత్రికలలో ప్రచురించ బడిన వార్తలను తాను విశ్వసించలేదనీ, ఇండియా తెల్పిన ఆక్షేపణ పూర్తిపాఠాన్ని తాను చూడలేదనీ ఆయన తెలిపాడు.

అంతర్జాతీయ న్యాయస్థానంలో పనిచేసే వుద్యోగులు తాము వ్యక్తిగత వ్యవహారాలలో ఇతరత్ర వ్యవహరించకూడదనే నియమముకానీ, నిబంధనకానీ లేదని కూడా ఆయన ఒక ప్రశ్నకు బదులు చెప్పాడు.

మిస్టర్ ఆండర్సన్ ఇంకా కిందివిధంగా అన్నాడు:

"రేపు జరగబోయే రెఫరెండం ఫ్రెంచి ప్రభుత్వం సర్వస్వతంత్రాధికారాలకు సంబంధించినది. ఇది మొదటిమెట్టు. రెఫరెండం ఫలితాల విషయంలో ఇండియా ప్రభుత్వం పేచీపెట్టి, ఆ విషయమై పిర్యాదు చేసేటట్లయితే, అది అప్పుడు అంతర్జాతీయ సమస్యగా పరిణతి చెందుతుంది. అయితే, రెఫరెండం విషయంలో ఇండియా ఫ్రెంచి ప్రభుత్వాలు పరస్పరం ఒక అంగీకారానికి రాకుండా ఆటంకపరచేదేమీ లేదు."

"ఫ్రెంచి ప్రభుత్వం ఎలాగే ఇండియా ప్రభుత్వం కూడా రెఫరెండం పరిశీలకులను నియమించవలసిందని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని కోరవచ్చునా" అన్న ప్రశ్నకు బదులు చెబుతూ, సర్వ స్వతంత్రాధికార యుతమైన ఫ్రెంచి ప్రభుత్వం తనకు గల హక్కును వినియోగించుకొంటూ, రెఫరెండం జరుపుకొంటున్నది కనుక, ఇండియా ప్రభుత్వం అలా కోరడానికి వీలులేదని మిస్టర్ ఆండర్సన్ విదితపరచాడు.

ఆయన నేడే పుదుచ్చేరికి కారులో వెళ్లి, అక్కడ కొన్నిరోజులు గడుపుతాడు. జూన్ 15 వ తేదీన ఆయన చంద్రనగర్‌కు ప్రయాణం కావచ్చు.

చాంబర్‌తో పి. ఏ. మీనన్ సమావేశం

పుదుచ్చేరి. జూన్ 4—

ఇండియా ప్రభుత్వంవిదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ఏ మీనన్ నేటి మధ్యాహ్నం చెన్నపురినుంచి కారులో వచ్చి సాయంత్రం మస్యూర్ చాంబర్‌ను కలిసికొన్నారు.

ఇండియా ప్రభుత్వం కొత్తగా అమలుపరుస్తున్న సుంకాలవిధానంవల్ల ఫ్రెంచి ఇండియా ప్రజలకు ఇబ్బంది ఏమైనా కలిగిందేమో పరిశీలించే నిమిత్తం శ్రీ మీనన్ యిక్కడకు వచ్చారు.

ఆయన ఇక్కడకు వచ్చిన పిమ్మట ఫ్రెంచి స్థావరాలలోని ఆర్థిక పరిస్థితిని గురించి చాంబర్ సంభాషించ కోరుతున్నారని ఆయనకు అధికారికంగా తెలియజెయ్యబడింది.

ఫ్రెంచిప్రభుత్వానికి పుదుచ్చేరి పౌరుల అభ్యర్థన

మరల సుంకాల ఒడంబడిక చేసుకోవలసిందని

పుదుచ్చేరి. జూన్ 3—

ఫ్రెంచి ప్రభుత్వం, ఇండియాతో మరల సుంకాల ఒడంబడిక జరుపుకోవాలని కోరుతూ 50 మంది స్థానిక పౌర ప్రముఖులు ఫ్రాన్స్ విదేశాంగ మంత్రికి, ఫ్రాన్స్ వలసరాజ్యాల మంత్రికి, ప్రధానికి కేబుల్ పంపారు.

సుంకాల ఒడంబడిక రద్దయినప్పటినుంచీ ఫ్రెంచి-ఇండియా ప్రజలకు వారి నిత్య జీవితావసర వస్తువులు లభించడమే కష్టమౌతున్నదని, వ్యాపారం పూర్తిగా స్తంభించిపోయిందని ఆ కేబిల్‌లో వివరించబడింది.

గఫర్‌ఖాన్ ఆరోగ్యం

ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనర్ కార్యాలయం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 4—

సరిహద్దుగాంధీ ఖాన్ అబ్దుల్‌గఫార్‌ఖాన్ ఆరోగ్యాన్నిగురించి ఇండియాలోని పాకిస్థాన్ హైకమిషనర్ కార్యాలయం వారు నేనొక ప్రకటన చేస్తూ, గఫర్‌ఖాన్ ప్రత్యేకంగా ఒక ... లో వుంచబడ్డాడనీ, ఆయనకు కావలసిన సౌకర్యాలన్నీ ... యియబడినవనీ, ప్రత్యేకంగా వారికి ... (క్లైమేట్) కూడా ఏర్పాటు చేయబడ్డాయనీ వివరింపబడింది. ఆ "లాక్" చుట్టూ తోటలున్నాయి, ... తోట పెంచడానికి కావలసినంత జాగా వున్నదనీ, ఆ తోటపనిలో గఫర్‌ఖాన్ నిమగ్నుడై వుంటున్నాడని కూడా తెలియజేయబడింది.

మీజనే హరిపూర్ జైలునుంచి ఇక్కడకు ఖాన్ సైనీలను మాంటుగోమరీ జైలుకు మార్చారు. ఆయన గదికి సమీపంలోనే వుండటం జరిగిందనీ, ఆయన శారీరక వ్యాయామం చేయడానికి, బాడ్‌మింటన్ ఆడుకోవడానికికూడా అవకాశం యిచ్చారనీ, వారానికి నాలుగు ఉత్తరాలు వ్రాసుకొనడానికి ఏర్పాటు వున్నదని, పత్రికలు కూడా సప్లయి చేస్తున్నాం అని ప్రకటనలో వుంది.

ఆయన చాలా ఆరోగ్యంగా వున్నాడని, ప్రత్యేకంగా వైద్య సౌకర్యాలు చేయబడినవని కూడా పేర్కొనబడింది.

శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం

చెన్నపురి సమీప గ్రామాలలో పర్యటన

మద్రాసు జూన్ 5—

ఇండియా ప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీ దౌలత్‌రాం మద్రాసు చుట్టుపక్కలవున్న గ్రామాలలో పర్యటనచేసి, మద్రాసు ప్రభుత్వం ... కార్యక్రమాన్ని పరిశీలించడానికి నేడు ఉదయం బయలుదేరారు. పోరూరు, వెంబరపక్కం, తిన్ననూరు చెరువులను, కొత్తూరు అనకట్టను పరిశీలించారు

పత్తి ఫ్యాక్టరీలకు సమానంగా బొగ్గును సప్లై చేయడానికిగాను అవసరమైన సమాచారాన్ని ఫ్యాక్టరీ ... వలెనని ఇండియా ప్రభుత్వం బొగ్గు కంట్రోలరు ఒక ఉత్తర్వు జారీచేసింది.

పాకిస్థాన్ ఆహార ... మంత్రి మియాన్ అఫ్జల్ హుస్సేన్ ... అధ్యక్షత క్రింద కరాచీ ... జరిగింది.

చెన్నపురిలో మోటారు రవాణా సౌకర్యాలు

లండన్‌లో మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారి ప్రకటన

లండన్, జూన్ 4—

మద్రాసు ప్రభుత్వం పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరితో మాట్లాడుతూ డీజల్ బస్సులతో బస్సు సర్వీసులు నడుపడం చాలా లాభకారమైనదనీ, తాను మద్రాసు చేరగానే తక్కువగా డీజిల్ బస్సులు నడిపించడానికి తగు ఏర్పాట్లు చేయగలనని అన్నారు.

చెన్నపురి మోటారు రవాణా ప్రస్తుతం ప్రభుత్వం ఆజమాయిషీ క్రిందవుంది. 350 బస్సులు నగరంలో నడుపబడుతున్నవి. వాటిని రెట్టింపుచెయ్యడం జరుగుతుందని శ్రీ సీతారామరెడ్డిగారు ఈ సందర్భంలో తెలియజేశారు

ఇండియాలోని ముఖ్యమైన నగరాలు మోటారు రవాణాలో వృద్ధి, ... చేయడానికి మోటారు సర్వీసులను స్వల్ప వ్యయంతో నడపడానికి తగు ప్రణాళికతో శ్రీ సీతారామరెడ్డిగారు రేపు యిక్కడనుంచి ఇండియాకు బయలుదేరి వెళుతున్నారు.

ఇండియా చేరడానికి ముందు స్విట్జర్లాండులో కొన్ని రోజులుండి జూన్ తొమ్మిదవ తేదీన ఆక్కడినుంచి ఇండియాకు బయలుదేరి వెడతారు

లండన్ ట్రాఫిక్ చాలా శాంతంగా వుంటుందని అంటూ ఆయన ఇలా అన్నారు:-

"జూన్ ఒకటవతేదీన నేను యిక్కడకు వచ్చాను. అంతవరకు ఒక్కహారన్ మోతకూడా నేను వినలేదు. లండన్‌తో పోల్చిచూస్తే పారిస్, బ్రస్సెల్స్ నగరాలు చాలా మోతగా వుంటవి. ఈ విషయంలో వాటిని చెన్నపురితో పోల్చవచ్చు కూడా."

లండన్ ట్రాన్స్‌పోర్ట్ బోర్డు అధ్యక్షుడు లార్డు లాథమ్‌తో తాను జరిపిన సంభాషణలను గురించి, లండన్ బస్సుల రవాణా విషయంలో అవలంబించబడుతున్న పద్ధతులను గురించి తాను తెలుసుకొన్న విషయాలనుకూడా వివరించారు. లండన్‌లో నడపబడుతున్న 7,000 బస్సులలోనూ చాలా కొద్ది బస్సులు మాత్రమే పెట్రోలుతో నడపబడుతున్నవి. మిగిలినవన్నీ డీజిల్ ఆయిల్‌తోనే నడుపుతున్నారు.

డీజిల్ యంత్రాల బస్సులను నడపడంలో లండన్ ట్రాన్స్‌పోర్ట్ బోర్డువారు అవలంబిస్తున్న పద్ధతులనుకూడా ఆయన వివరించారు.

విశ్వవిద్యాలయం విందులో జాతివిచక్షణపట్ల ఆంగ్లవనిత ఆగ్రహం

మద్రాసు. జూన్ 4—

డర్బన్‌లోని శాస్త్ర కళాశాలలో మార్చి 19 వ తేదీ ... జరుగనున్న జాన్ యూనో ... వసంతోత్సవ విందుకు తనకు వచ్చిన ఆహ్వానాన్ని నిరాకరిస్తూ, డర్బన్‌లో విద్యాశాఖల సంబంధాలను పరిశీలిస్తున్న ఆంగ్లవనిత మిస్ మోనికా వెట్లీ ఆ ... సంఘం వారికి వ్రాసిన లేఖ మార్చి 20 వ తేదీని "నటాల్ ట్రిబ్యూను" పత్రికలో ప్రకటించబడింది. ఇక్కడ ... జరుగుతున్న జాతి వివక్షకు ఈ విందు మరొక ... నిదర్శనమని తాను భావిస్తున్నట్టు ఆమె లేఖలో పేర్కొన్నది.

ఆ లేఖలో ఆమె ఇంకా ఇలా వ్రాసింది:

"జాతివిచక్షణ, జాత్యహంకార విధానాలలో నాకు విశ్వాసంలేదు. ఈ పద్ధతి క్రైస్తవ మత సిద్ధాంతాలకు న్యాయానికి విరుద్ధమని, పూర్తిగా అనాగరికమని నా నమ్మకం."

"పద్దైన ఒక విశ్వవిద్యాలయంలో మేధస్సు కన్న వర్ణభేదానికే ఇకోటి ప్రాధాన్యం ఇవ్వడం నిజంగా హాస్యాస్పదం, ఇదిఘోరాతిఘోరంకాదా! ఒక మానవునిపట్ల మరొక మానవుడు సూచించే క్రూరత్వం చూచేవరికి ఎవ్వరికైనా ఏడుపు వస్తుంది.

ప్రజా స్వామ్యానికి స్వాతంత్ర్యానికి నా జీవితాన్ని అంకితం చేశాను. కనుక ... విందులో అయినా జాతి వివక్షత చూపడానికి నేను అంగీకరించ జాలను

మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచరుపార్టీ సమావేశం తేదీ మార్పు

మద్రాసు, జూన్ —

లోగడ ప్రకటించినట్టుకాక, జూన్ 24 వ తేదీనుంచి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగలదని తెలుస్తున్నది. ఈ మార్పుమూలంగా లోగడ జరవదలచుకున్న కాంగ్రెసు లెజిస్లేచరుపార్టీ సమావేశంకూడా జూన్ 19 వ తేదీనకాక జూన్ 23 వ తేదీన జరుగుతుంది.

అసెంబ్లీమాత్రం లోగడ ప్రకటించబడినట్టు జూన్ 13 వ తేదీనే ప్రారంభమౌతుంది.

639 వానుల పొగాకు జప్తు

టెక్కలి, జూన్ 2—

కొత్తూరు గ్రామంలో గద్ద వీరయ్య అనే ఆసామి పన్ను చెల్లించకనే తనయింటి అటకపై దాచిన 639 వానుల పొగాకును టెక్కలి సెంట్రల్ ఎక్సైజు ప్రివెంటివ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ డి. సత్యంగారు మే నెల 23 వ తేదీని జప్తు చేసిన పొగాకును గ్రామాధికారికి తాత్కాలికంగా ఒప్పచెప్పారు, కేసు దరియాప్తు జరుగుచున్నది.

ఆంధ్రవాస్తవ్య విద్యార్థి వసతి గృహ శంకుస్థాపన మహోత్సవం విజయవాడ శ్రీ దుర్గా కళామందిరము ప్రక్కన ... జూన్ 10 వ తేదీ ఉదయం 9-5 గంటలకు శ్రీ ... చే జరుప బడును.

రాజకోటలో మరి 58 మంది భూస్వాముల అరెస్టు

ఊరేగింపులపై నిషేధాజ్ఞ ధిక్కరించిన సందర్భంలో

రాజకోట. జూన్ 5—

ఊరేగింపులు జరపరాదన్న నిషేధాజ్ఞను ధిక్కరించిన నేరానికి 58 మంది భూస్వాములు నేడు అరెస్టు చెయ్యబడినారు.

దీనితో అరెస్టయిన భూస్వాముల సంఖ్య 148 కి హెచ్చింది.

భూస్వాములు సాగిస్తున్న ఆందోళన తగ్గిన పిదప తాము స్వయంగా వ్యవసాయం చేసుకోగోరిన భూస్వామిరైతును భూమినుంచి వెళ్లగొట్టే హక్కుపై సంప్రతింపులు సాగించడానికి ప్రభుత్వం ఇష్టపడగలదని తెలుస్తున్నది.

పీర్ పగారో గద్దె

ఆయన కుమారునకు తిరిగి ఇప్పించడానికి యత్నం

కరాచీ. జూన్ 4—

కీర్తిశేషుడైన పగారో పీరు కుమారుడు. చినాబ్‌వాలా పీర్ సాహెబ్ వచ్చేవారం. పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాఖత్ అలీఖాన్‌ను కలుసుకొని పగారో పీరు గద్దెను ఆయన కుమారునకు తిరిగి ఇప్పించేయడాన్ని గురించి చర్చిస్తారని పాకిస్థాన్ అసోసియేటెడ్ ప్రెస్ ద్వారా తెలుస్తున్నది.

పాకిస్థాన్ ప్రధానితో సంభాషణ కోసం ఈయన ఇక్కడకు నిన్న వచ్చారు. సింధు ప్రావిన్సు గవర్నరును, ప్రధానిని హోంమంత్రిని కలుసుకొన్నారు.

వీరితో జరిపిన సంభాషణల ఫలితంగా ఇంతవరకు విశేషప్రయోజనమేమీ సిద్ధించక పోయినప్పటికీ సర్వసనానంపట్ల తనకు ఆశాభావం కలదన్నారు.

సంభాషణలు విఫలమైతే మీరు "మిచేస్తారని ప్రశ్నించగా పీరుపగారో అనుచరులైన హూర్ తెగ ప్రజలు— 15 లక్షలమంది ఆ దర్శనం నిర్ణయించగల రన్నాడు.

నేరస్థులకు శిక్షలు

మానవస్వత్వాల ఒడంబడిక పాఠంలోని 14 వ సూత్రానికి సంఘం సమ్మతి

లేక్‌సక్సెస్. జూన్ 4—

శక్యాలానికి అమలులోగల జాతీయ న్యాయ సూత్రాల ప్రకారంగానీ, అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారంగానీ శిక్షార్హమైన నేరంగా పరిగణించబడని కృత్యాన్నికాని, పొరపాటును కానీ ఎవరయినా చేసినట్టయితే వారిని అపరాధులుగా పరిగణించరాదని నిర్దేశించేనిమిత్తం మానవ స్వత్వాల ఒడంబడిక పాఠంలోని 14 వ సూత్రాన్ని మానవ స్వత్వాల పరిశీలక సంఘం నేడు ఆమోదించింది.

తిరుపతిలో నీటి సరఫరా అభివృద్ధి ప్రణాళిక

తిరుపతి. జూన్ 4—

మద్రాసు ప్రభుత్వ పబ్లిక్‌వర్క్స్ శాఖామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం జూన్ 19 వ తేదీని తిరుపతికి వెళ్ళినప్పుడు తిరుపతి మునిసిపాలిటీ వారు నీటి సరఫరా అభివృద్ధి ప్రణాళికను అమలు పరచడానికి నిర్దేశించబడ్డ స్థలాన్ని పరిశీలిస్తారని తెలుస్తున్నది.

ఈ స్థలాన్ని స్థానికాధికారులు, ప్రజారోగ్య శాఖాధికారులు పరిశీలించి ఈ ప్రణాళికను ఆమోదించారు. ప్రణాళికను అమలు పరచడానికి పీ డబ్ల్యు డీ వారు తమ ఆమోదాన్ని తెలియజెయ్యడమే తరువాయి.

కోరాపుట్టి జిల్లాబోర్డు ఎన్నికలలో ఆంధ్ర అభ్యర్థి విజయం

గుణుపూర్, జూన్ 4—

కోరాపుట్టి జిల్లాబోర్డు ఎన్నికలలో కోరాపుట్టి జిల్లా ఆంధ్ర కాంగ్రెసు అభ్యర్థిగా నిలచిన శ్రీ కొప్పురెడ్డి రామమూర్తిగారు జయం పొందారని, స్వతంత్ర అభ్యర్థిగా నిలచిన శ్రీ శ్రీరామ మోహనబ్రహ్మంగారు ఓడిపోయారని వార్త వచ్చింది.

రాష్ట్ర ఆహార పరిస్థితి

మద్రాసు, జూన్ 4—

చెన్నరాష్ట్రం మొత్తంమీద మే 21 నాటికి అంతరగు వారంలో 23,710 టన్నుల ఆహార ధాన్యాలు సేకరించబడినవని నిల్వలో 4 51,553 టన్నులు వున్నవి. ప్రస్తుతం జరుగుతున్న వాడకాన్ని బట్టి చూస్తే యివి మూడున్నర నెలలకు సరిపోతవి.

తూర్పు గోదావరి జిల్లా మినహా మిగిలిన అన్ని మిగులు జిల్లాలలోనూ తక్కువగానే ధాన్య సేకరణ జరిగింది

పూనా, జూన్ 4—

పూనా జాయింటు సివిల్ జడ్జి మిస్టర్ యస్. యస్. ... గత మార్చి మాసంలో జరిగిన మ్యాట్రిక్యులేషన్ పరీక్షలలో ప్రశ్నపత్రాలు బహిరంగమైనందున ఫలితాలను జూన్ ఆరవతేదీని ప్రకటించకుండా ఇంజక్షన్ ఉత్తరువు జారీ చేయవలసిందని నలుగురు విద్యార్థుల తరఫున ఒక ప్లీడర్ దాఖలుచేసిన దరఖాస్తును నేడు నిరాకరించారు

రంగూన్, జూన్ 4—

ఇక్కడి ఒక భారతీయుని ఇంటిలో సాయుధులైన దొంగలు కొందరు జొరబడి— ఆయన భార్యపై కాల్పులు జరిపి 800 రూపాయలను ఎత్తుకపోయారు.

సేరి భూములపట్ల గద్వాలరాణి వైఖరి

తెలంగాణా కాంగ్రెస్ నాయకుల విమర్శ

గద్వాల, మే 31—

తెలంగాణా కాంగ్రెస్ నాయకులు శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ, శ్రీ ఉమ్మెత్తల కేశవరావు, శ్రీ పాగా పుల్లారెడ్డి, గద్వాల వకీలు శ్రీ నాగప్పగారలు రెండు రోజులక్రితం గద్వాల తాలూకాలోని వాహాపురం, అయిజగ్రామాలలో పర్యటనచేశారు. ప్రజలు పెద్దసంఖ్యలో నాయకులకు స్వాగతమిచ్చారు. శ్రీ టి. నాగప్పగారి అధ్యక్షతన సభలు జరిగాయి.

శ్రీ పి పుల్లారెడ్డిగారు ప్రజాపీకానికి నాయకులను పరిచయంచేశారు. తర్వాత ప్రస్తుత పేకీ సమస్యను గురించి ప్రసంగిస్తూ ... భూములను యుద్యానుసారంగా అనుభవించిన 9,000 ఎకరాల పేకీ భూమిని వినియోగించడం గద్వాలరాణిగారికి యెంతో కష్టంగావుందని, కాని ఆమెకు వున్న ఆస్తిలో శేషం శేషమంతా తిన్నంతటి వేయిమందికి పెట్టవచ్చునని, ... సంగతి ఆమె మరచిపోతున్నదని స్టేట్ కాంగ్రెస్ ప్రజాసమస్యలకే ప్రాధాన్యమిస్తుందని అన్నారు.

శ్రీ బొమ్మకంటి సత్యనారాయణగారు క్రిందివిధంగా ప్రసంగించారు: "మన రాష్ట్రమంతా దొంగలతో నిండుకున్నది. గజదొంగైన నవాబును గద్దెనుంచి దింపాము. కాని జాగీర్దారు, దేశముఖులులాంటి నవాబు అనుచరులు అనేకమంది వున్నారు. వీరు ఆత్మాభిమానంకూడా అంతరించి కేవలం ఎవ్వోవివ్వో అంటున్నారు. దాన్ని సేకరించడానికి రైతాంగంపైకి రౌడీలను పురిగొల్పుతున్నారు. గద్వాల రాణీగారికి అపకీర్తి వచ్చింది. అది ఆమె ఆజన్మాంతం వుండిపోతుంది. కాని వేగాన్ని మొదిరించడం సాధ్యంకాదు.

"గాంధీబోధించిన అహింసాసూత్రం ప్రపంచమంతా వ్యాపింపచేయకున్నది. తెల్లవారితే తల్లడిల్లిపోతుంది. ప్రజలు రాజకీయ చైతన్యం యిక్కువ కావాలి. అందరు గ్రామాల అధికారాన్ని తాము ఎవారి. ప్రతిగ్రామానికి, ప్రతి చిన్న విషయానికి నాయకులు రావాలి. ధర్మం, విశ్వాసం... దృష్టిలో పెట్టుకోండి. దుష్టశక్తులకు ప్రతిష్ఠ ముందు రావాలి. త్వరలో పంచాయతీ రాజ్యం ఏర్పడుతుంది. ప్రతివారు చదువుకోవాలి. చదువులేనివారందరు ప్రజా తెలుసుకోలేరు దుర్మార్గాన్ని నిర్మూలించలేరు. ప్రతివారు సమైక్యంతో స్టేట్ కాంగ్రెసును బలపరచి దృఢతరం చేయకపోతే మన సంకల్పాలు నెరవేరక కాలయాపనం జరుగుతుంది."

శ్రీ ఉమ్మెత్తల కేశవరావుగారు అధికోత్పత్తిని గురించి ప్రసంగించారు.

కమ్యూనిస్టనే అనుమానంతో చేనేత నాయకుని అరెస్టు

కోర్పకల్, జూన్ 1—

స్థానిక చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కోరం ... రాములును కమ్యూనిస్టు అనే అనుమానంతో పోలీసు సర్కిల్ యిన్స్‌పెక్టర్ శ్రీ శివరావు అరెస్టు చేశారు.

ఇల్లందూర్ తాలూకా కాంగ్రెస్ ఉపాధ్యక్షుని అరెస్టు

హైదరాబాద్, జూన్ 4—

ఇల్లందూర్ తాలూకా కాంగ్రెస్ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ దేశ్‌పాండె వెంకన్న జూన్ 1 వ తేదీని అరెస్టు చేయబడినట్టు ఖమ్మంమెట్టునుంచి ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి. ఆయనతో పాటు మరొక ఆయుధుడు కూడా అరెస్టు చేయబడ్డారు. వీరి అరెస్టుకు కారణం ఇంకా తెలియ వంలేదు. (యు. పి. ఐ)

ఆదిమవాసులబాలబాలికలకు వసతిగృహాలు

గుంటూరు జూన్ 2—

"గుంటూరులో స్థాపించబడిన ఏనాది బాలబాలికల విద్యా వసతిగృహాలు జూన్ 20 వ తేదీన తెరువబడుతవి. ఈ రెండు విద్యావసతి గృహములలో మూడవ తరగతి పూర్తిచేసిన ఎరుకల, ఏనాది, యానాదుల, లంబాడి, చెంచు, సొమ్మర, బోయ, మొండి, జంగ, సాములు మొదలగు ఆదిమవాసుల విద్యార్థులనుచేర్చుకొని వారికి వుచిత విద్యా, భోజన వసతులు కల్పించబడును. దరఖాస్తు ఫారాలు హాస్టల్ మేనేజరుకు జూన్ 16 వ తేదీలోపల పంపుకోవాలి" అని వసతిగృహ మేనేజర్ శ్రీ ... గారు తెలియజేస్తున్నారు.

ప్రాసెస్ సర్వర్ల జీతభత్యాల హెచ్చింపుకై రాష్ట్ర మహాసభ విజ్ఞప్తి

నెల్లూరు, జూన్ 2—

మే 30, 31 తేదీలలో ఇక్కడ జరిగిన మద్రాసు ప్రాసెస్ సర్వర్ల మహాసభలో వారి జీతం 35 రూపాయలనుంచి 50 రూపాయలవరకు పెంచవలసిందని, ప్రయాణ భత్యం నెలకు 30 రూపాయల చొప్పున యివ్వవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

ప్రాసెస్ సర్వర్లచేత ప్రస్తుతం చేయిస్తున్న ఆంటెండు పని వారిచేత చేయించరాదని కూడా కోరుతూ మరొక తీర్మానంచేశారు.

నిడుబ్రోలులో వెయ్యిబస్తాలధాన్యం సేకరణ

నిడుబ్రోలు. జూన్ 2—

గ్రెయిన్ పర్చేజింగ్ తహసీల్దార్ శ్రీ యం. వి. యస్. సుబ్రహ్మణ్యంగారు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీ వి. వి. సుబ్బారావుగారు, ధాన్య సేకరణ తహసీల్దార్ శ్రీ జి. వి. రంగారావుగారు యిక్కడ మే 31 వ తేదీన మొత్తం వెయ్యి బస్తాలధాన్యం సేకరించారు.

విదేశ మంత్రుల మంతనాలు

రెండవ నాటి రహస్య సమావేశంలో నాలుగు గంటల సేపు చర్చలు

పారిస్, జూన్ 4 —

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు నేటి మధ్యాహ్నం ఇక్కడ జరిపిన రెండవనాటి రహస్య సమావేశంలో బెర్లిన్ సమస్యను సంబంధించి అమెరికా, రష్యాలు ప్రతిపాదించిన పథకాలపై తిరిగి నాలుగు గంటలసేపు చర్చలు జరిగాయి.

మే 23 వ తేదీని విదేశాంగ మంత్రుల సమావేశాలు ప్రారంభమైన నాటినుంచి నేటివరకు ఇంతసేపు ఏ రోజున్నూ చర్చలు జరిపివుండలేదు.

సమావేశానంతరం వెలువడిన అధికార ప్రకటనలో ఇలా వున్నది:

"బెర్లిన్ సమస్యను సంబంధించి అమెరికా, రష్యాలు చేసిన ప్రతిపాదనలపై విదేశాంగ మంత్రులు నేడు తిరిగి చర్చలను కొనసాగించారు. నేటి సమావేశానికి మిస్టర్ అచిసన్ అధ్యక్షత వహించారు.

"విదేశాంగ మంత్రుల సమావేశం తిరిగి సోమవారం నాటి మధ్యాహ్నం 3.30 గంటలకు జరుగుతుంది."

సోమవారం నాడు జరిగే సమావేశం కూడా రహస్య సమావేశమే కాగలదని సమావేశ సన్నిహితవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు నిన్న తొలిసారిగా రహస్య సమావేశం జరిపారు. నిన్నటి చర్చలు ప్రతిష్టంభన ఏమీ లేకుండా మిక్కిలి సుహృద్భావపూర్వకముగా కొనసాగినట్లు ప్రకటించబడింది.

నేటి సమావేశంతో విదేశాంగ మంత్రులు మొత్తం 12 సమావేశాలు జరిపారు.

నేటి సమావేశానికి ముందు పశ్చిమరాజ్య త్రయం మంత్రులు ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంలో సమావేశమై తమలోతాము సంప్రతింపులు జరుపుకొన్నారు.

ఇదేకాక సమావేశానికి కలవని కలంపుగా బెర్లిన్‌లోని బ్రిటిష్ డిప్యూటీ కమాండెంటు బ్రిగేడియర్ ఇ. బెన్సన్ కూడావచ్చి పాల్గొన్నాడు.

బెర్లిన్ రైల్వే సమ్మెను విరమింప జేయడానికి తీసుకోవలసిన చర్యల విషయమై నిన్న బెర్లిన్‌లో జరిగిన నాలుగు మిత్రరాజ్యాల కమాండెంటుల సమావేశంలో అంగీకారం కుదరలేదని అతను విదేశాంగ మంత్రులకు విన్నవించినట్లు విశ్వసించబడుతున్నది.

విషిన్‌స్కీతో అచిసన్ విందు ఆరగింపు

పారిస్, జూన్ 4—

అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్ సోవియట్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆంద్రీ విషిన్‌స్కీతో నేటిరాత్రి అమెరికన్ రాయబార కార్యాలయంలో విందారగించారు.

ఈ విందులో అచిసన్ రాజకీయ సలహాదారు మిస్టర్ రాబర్ట్‌మర్ఫీ, పారిస్‌లోని అమెరికన్ రాయబారి మిస్టర్ డేవిడ్ బ్రూస్ విదేశాంగశాఖ సలహాదారు మిస్టర్ చార్లెస్ బోహ్లెన్‌లు కూడా పాల్గొన్నారు.

పెషావరు నగరం ఒబెరిభాగంలో అగ్నిప్రమాదం సంభవించడం వలన 60 దుకాణాలు, పన్నెండు రెండంతస్థుల మేడలు దగ్ధం చేయబడ్డవి.

చైనీస్ కమ్యూనిస్టులవల్ల బర్మాకు ప్రమాదం లేదట

ఉభయ ప్రభుత్వ వర్గాల సూచన

సరిహద్దుల రక్షణకు రంగూన్ బందోబస్తు

రంగూన్, జూన్ 4—

బర్మాపై దండెత్తే నిమిత్తం చైనా-బర్మా సరిహద్దువద్ద పెద్దపెద్ద చైనీస్ కమ్యూనిస్టు సేనలు విశేషంగా చేర్చబడుతున్నవని స్థానికంగాను, విదేశాలలోను పత్రికలలో వెలువడుతున్న వార్తలు "అతిశయోక్తులతో నిండివున్నవ"ని బర్మీస్ ప్రభుత్వవర్గాలవారు చైనీస్, రాజకీయవర్గాలవారుకూడా స్పష్టం చేస్తున్నారని రంగూన్‌లోని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

సరిహద్దు ప్రాంతంలో చైనీస్ బందిపోటు ముఠాల సంచలనాన్ని గురించి స్పష్టమైన సమాచారం తెలియడం కష్టమే అయినప్పటికీ 1946లో చైనీస్ దళాలు కాచిన్ ముఖ్య పట్టణమైన మిట్కీనావరకు చొచ్చుకొని వచ్చాయి. అప్పుడు బర్మా ప్రభుత్వం తన రాయబారిద్వారా తీవ్రమైన ఆక్షేపణను తెలియజేయగా ఆ దళాలు ఉపసంహరించుకోబడ్డాయి.

సరిహద్దులో ప్రస్తుత పరిస్థితుల గురించి విశ్వసనీయవర్గాల ద్వారా ఈ క్రింది వివరాలు తెలియవస్తున్నవి.

సరిహద్దు పొడుగున వున్న చైనీస్ గెరిల్లాలు ఇతర అనధికార సైనికదళాలు అట్టే పెద్ద పెద్ద సంఖ్యలలో లేవు. ఈ సైనికుల ముఠాలు సరిహద్దుకు 20, 30 మైళ్ళ దూరంలో అక్కడక్కడ చెదురుమదురుగా స్థావరాలను ఏర్పరచుకొని వున్నారు. వీరు బందిపోటు ముఠాలు, బర్మా సైన్యంనుంచి పారిపోయిన వారుతప్ప కమ్యూనిస్టు బలగానికి ఎట్టి ఆధారం కానరాదు. కనుక, వీరివల్ల బర్మాకు ఎట్టి ప్రమాదం ఒనగూడబోదు. పైగా, కాచిన్ జాతివారికి వీరితో బద్ధ వైరంకలదు ఉభయపక్షాల మధ్య సతతం పోరాటం జరుగుతూ వుంటుంది. అందుచేత, కాచిన్ జాతివారే వీరు బర్మా సరిహద్దును అతిక్రమించి రాకుండా తగు చర్యలను తీసుకోగలరు.

కాచిన్‌లు చైనా సరిహద్దునుదాటి సుమారు నూరుమైళ్ళదూరంవరకు విస్తరించి వున్నారు. బర్మా సరిహద్దుకు ఆవలకల గ్రామంలోని చైనీస్ కంటె వారిలోని కాచిన్‌ల సంఖ్యే అత్యధికంగా వున్నది. పైగా, బర్మా కమ్యూనిస్టులకు ఈ సరిహద్దుకవతలవున్న జాతులవారికి మధ్య ఎట్టి సంపర్కములు జరుగుతున్నట్లు లేదు. వీరికి వారికి మధ్య యున్నంతలో సుమారు 25 లక్షల మంది కొండజాతులవారు నివసిస్తున్నారు. ఎలా చూసినా సరిహద్దు ప్రాంతంలో వున్న చైనీస్ ముఠాల సంఖ్య మొత్తం 10,000 కంటె మించివుండదు.

బర్మా ప్రభుత్వం ఈ సరిహద్దు బందిపోటు ముఠాలను సమస్తంగా అణచి వేయగలనని ధైర్యముతో వున్నది. అక్కడ అనేక ప్రదేశాల నుంచి ముండగింద్రను తరిమివేసింది కూడా.

ఏమైనా బర్మాపై చైనీస్ కమ్యూనిస్టులు దండెత్తివచ్చే ప్రమాదం కలదని ఇక్కడ ఎవరూ భావించడంలేదు. ప్రభుత్వం అవసరమగుతత్తో సాధ్యమైన యావత్తు చర్యలను తీసుకుంటున్నది.

ఫ్రెంచి బడ్జెటులో వచ్చిన 8 31000 లక్షల ఫ్రాంకుల కొరతను పూడ్చడానికిగాను ఫ్రెంచి ప్రభుత్వ ఆర్థికమంత్రి మురైస్ పెట్చే తెచ్చిన బిల్లును నేడు ఫ్రెంచి అసెంబ్లీ రెండవసారి అంగీకరించింది. ఈ బిల్లుకు చాలామంది సభ్యులు ప్రాతికూల్యం తెలియజేశారు.

బర్మా అంతర్యుద్ధం:

పాప్యాన్‌దగ్గర కరెన్‌లపై ముట్టడి

20 మంది మరణం: 30 మందికిపైగా గాయాలు

రంగూన్, జూన్ 4—

రంగూన్‌కు నైరుతి దిశనున్న పాప్యాన్ జిల్లాలో బర్మీస్ ప్రభుత్వసైన్యాలు కరెన్‌దళాలపై ముట్టడి జరిపిన సందర్భంలో 20 మంది మరణించారనీ, 30 మంది గాయపడ్డారనీ బర్మీస్‌ప్రభుత్వ కార్యాలయం నేటిరాత్రి ప్రకటించింది.

3.00 మంది కరెన్‌లు పాల్గొన్న ఈ సంఘర్షణ అయిదు గంటలపాటు జరిగిందనీ, అయిదుగురు ప్రభుత్వ సైనికులు మరణించి, అయిదుగురు గాయపడ్డారనీకూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

అస్సాం బర్మా సరిహద్దుకు పశ్చిమంగా 15 మైళ్ళదూరంలోని మాలేయిక్ దగ్గర ప్రభుత్వ సైనిక దళాలకు విప్లవకారులకు మధ్య జరిగిన, ఒక చిన్న సంఘర్షణలో ఇద్దరు విప్లవకారులు మరణించారని కూడా ఈ ప్రకటన సూచిస్తున్నది

ఫ్రెంచిసైన్యానికి వ్యతిరేకంగా కుట్ర

అరెస్టయినవారిలో డిగోల్ పక్షంవారు కలరట

పారిస్, జూన్ 4—

ఫ్రెంచి సైనికుల నైతికపతనానికి కుట్ర చేశారనే నేరంపై 16 గురు అరెస్టు చెయ్యబడ్డారని, రెండు ఐస్ములవిండుగా ఆయుధాలు ఎకపరుచుకోబడినవని ఫ్రెంచి ప్రభుత్వం నేడు ప్రకటించింది.

అరెస్టయిన వారిలో జనరల్ డిగోల్ ప్రజాపక్షానికి చెందిన ముగ్గురు ఉన్నతోద్యోగులు, ఒకరు డిగోల్ ప్రయివేటు పోలీసుదళ సభ్యుడు కలరట.

ఈ కుట్రతో కమ్యూనిస్టులకున్నట్లే సంబంధం కలదని ఇంతవరకు జరిగిన దర్యాప్తువలన తేలుతూవుంది.

మలయాన్ షాపులలో పనివారు

భారతీయులను నియమించడానికి ఇండియా ప్రభుత్వం షరతులు

సింగపూరు, జూన్ 3—

మలయాలోని షాపులు మున్నగువాటిలో భారతీయులను అసిస్టెంటులుగా నియమించడం గురించి ఇండియా ప్రభుత్వం కొన్ని షరతులతో ఒక మెమొరాండంను తయారు చేసింది.

ఈ షరతులకు లోబడి యజమానులు భారతీయులను అసిస్టెంట్లుగా నియమించుకొనవచ్చు. ఈ మెమొరాండం వాణిజ్య సంఘాల వారందరికి పంపబడింది.

నిపుణులుకాని కార్మికులు ఇండియానుంచి వెళ్ళడంమీద, మలయాలో ప్రవేశించడంమీద నిషేధం వుంది. కాని, మలయాలోని షాపుల యజమానులకు-ముఖ్యంగా భారతీయులకు-అసిస్టెంటుల అవసరం చాలావుంది.

అసిస్టెంటులను నియమించడానికి ముందుగా వారికి యివ్వబడే జీతాలు, సెలవులు, అలవెన్సులు మున్నగువాటిని నిర్ణయించుకొని, యజమాని అసిస్టెంటుకలిసి ఒక అగ్రిమెంటు వ్రాసుకోవాలని. అసిస్టెంటులు పతిసంవత్సరమేతంగా విమానాలలోను, రైళ్ళలోను మలయాకు రావడానికి, తిరిగి స్వదేశానికి వెళ్ళడానికి యజమానులు ఖర్చులు భరించాలనీ, పోరాటం జరుగుతున్న ప్రాంతాలకు అసిస్టెంటులను పంపరాదని ఇండియా ప్రభుత్వం మెమొరాండంలోని ముఖ్యమైన షరతులు.

ప్రపంచ నైతిక సూత్ర నిర్మాణ సంఘ సభ

ఇండియా ప్రతినిధుల రాక

కాక్స్‌వరు మాంట్రూ, జూన్ 3—

ఇండియా ప్రభుత్వపు పోస్టు, టెలిగ్రాఫ్‌ల డైరెక్టరు జనరల్ శ్రీ కృష్ణప్రసాద్ పెక్కుమంది భారతీయ ప్రతినిధులతో రేపు ఇక్కడ ప్రారంభంకానున్న ప్రపంచ నైతిక సూత్ర నిర్మాణ సంఘ సమావేశంలో పాల్గొనడానికి వచ్చారు.

యమునానదీ గమనంలో సంభవించినమార్పు ఫలితంగా ఢిల్లీకి సమీపంలో వున్న జగత్పూరా గ్రామాన్ని విధ్వంసం కాకుండా రక్షించేందుకై శరవేగంతో అడ్డకట్ట నిర్మాణాన్ని పబ్లిక్‌వర్క్స్ శాఖ ప్రారంభించింది.

ఇండొనీసియా:

సురకార్తాలో విషమస్థితి

జోగ్జకార్తా రోడ్డు పొడుగున గెరిల్లాల చర్యలు

బటేవియా, జూన్ 3—

సురకార్తాలోను, చుట్టుపట్ల ప్రాంతాలలోను శాంతిభద్రతలకు సంబంధించినంతవరకు పరిస్థితులు దిగజారిపోతున్నవని నేడు వెలువడిన డచ్ ప్రకటన తెలుపుతున్నది.

ఈ ప్రకటనలో ఇంకా ఇలావున్నది:

"నగరాన్ని డచ్ అధికారులు ఆక్రమించుకొన్న కొన్నిరోజులనుండి వారితో సహకరించిన ఇండొనీసియన్ చైనీస్ పౌరులపైన, నెదర్లాండ్స్ సైనిక దళాలపై, పోలీస్ స్థానాలపైన కూడా కొంతవరకు దౌర్జన్యాలు జరిగినవి.

జోగ్జకార్తా రోడ్డుపొడుగున గెరిల్లా చర్యలు తీవ్రంగా జరుగుతున్నవి. ఈ రోడ్డు మీదుగానే రిపబ్లికన్ పునఃస్థాపనకు పూర్వం సుమారు 50,000 మంది శరణార్థులు తరలి చేయించబడుతున్నారు.

"వీరిలో పెక్కుమంది చైనీయులు. ఒక వంక గెరిల్లా చర్యలు సాగుతున్నప్పటికీ కొంత స్థల నిర్గమనం తృప్తికరంగా సాగుతూవుంది.

"జోగ్జకార్తా రోడ్డుగానే ఇటీవల గెరిల్లాలకు, డచ్ గస్తీ సైనికులకు మధ్య సంఘర్షణ జరిగింది దీనిలో 30 మంది గెరిల్లాలు నిహతులైనారు.

జావా ఒడంబడికపై "ఇజ్వెస్తియా" నిరసన

మాస్కో, జూన్ 5—

బటేవియాలో క్రిందటి నెల డచ్, ఇండొనీసియన్ ప్రతినిధులమధ్య జరిగిన తాత్కాలిక ఒడంబడిక విపరీత పరిణామాలకు దారితీయగల ఒక రాజకీయపుఎత్తు అని సోవియట్ ప్రభుత్వపత్రిక "ఇజ్వెస్తియా" నేడు ఆరోపించింది.

డచ్ సైనిక చర్యలను ముందు ప్రోత్సహించిన బ్రిటన్, అమెరికాలు పసిఫిక్ ఒడంబడిక సాధనకు ఆవాంతరాలులేకుండా చేసుకొనడం కోసమే ఇండొనీసియాలో రాజకీయ వివాద పరిష్కారానికి ప్రయత్నించినవనికూడా ఈ పత్రిక అన్నది

"మా షరతులకు ఒప్పుకుంటేనే మీ ఆమోదాన్ని హర్షిస్తాము"

అమెరికాకు చైనీస్ కమ్యూనిస్టుల సూచన

నాన్‌కింగ్, జూన్ 4—

ఒక చైనీస్ కమ్యూనిస్టు ప్రతినిధి నాన్‌కింగ్‌లోని అమెరికన్ రాయబారిని కలుసుకొని ఏ షరతులపై విదేశ ప్రభుత్వాల ఆమోదాన్ని తాము పొందగోరేదీ తెలియజేశాడు.

విదేశ ప్రభుత్వాలతోపాటు చైనీస్ కమ్యూనిస్ట్ ప్రభుత్వానికి సమాన ప్రతిపత్తి లభించాలని విదేశాలు చైనాలోని తమ యుద్ధనౌకలను, సైన్యాలను ఉపసంహరించుకోవాలని ఇతను కమ్యూనిస్టుల షరతులుగా పేర్కొన్నాడు.

కోమింటాంగ్ ప్రభుత్వంతో అమెరికా తెగతెంపులు చేసుకోవలెనని కమ్యూనిస్టులు ఆశిస్తున్నారని కూడా ఇతడు అన్నాడు.

(యు పి ఐ)

ఫిలిప్పైన్స్ ఆందోళన

బ్రిటన్, అమెరికాల ఆమోదం విషయంలో

వాషింగ్టన్, జూన్ 3—

చైనీస్ కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని బ్రిటన్, అమెరికాలు గుర్తించడానికి విశేషావకాశాలు కనిపిస్తూ వుండడం వాషింగ్టన్‌లోని ఫిలిప్పైన్స్ వర్గాలకు అత్యధికమైన ఆందోళన కలిగిస్తున్నది.

కమ్యూనిస్ట్ చైనాపట్ల అమెరికా అనుసరించదగు వైఖరిపై ఫిలిప్పైన్స్ ప్రభుత్వం ఆందోళన పడుతున్నట్లు వెలువడిన వార్తలు నిజమేనా అని ప్రశ్నించగా ప్రెసిడెంట్ ట్రూమన్ సమాధానం చెప్పడానికి నిరాకరించాడు.

ఈ సందర్భంలో ఫిలిప్పైన్స్, అమెరికన్ ప్రభుత్వాల మధ్య సంప్రతింపులు జరిగినవనీ, ఫిలిప్పైన్స్ తీవ్ర వైముఖ్యాన్ని వెలిబుచ్చిందనీ తెలుస్తున్నది.

ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు క్విరినో ప్రెసిడెంట్ ట్రూమన్‌ను ఈ సందర్భంలో చర్చలకోసమే కలుసుకొనడానికి వాషింగ్టన్ వస్తున్నట్లు కొన్ని వదంతులు వ్యాపించినవి. కాని, వాటి యాదార్థ్యం తమకు తెలియదని ఇక్కడి ఫిలిప్పైన్స్ రాయబారి కార్యాలయం అంటున్నది.

ఇతర పసిఫిక్ రాజ్యాలు "ఏం జరుగుతుందో చూద్దా"మనే ధోరణిలో వున్నాయి.

అమెరికన్ విదేశాంగ శాఖోద్యోగులు దూరప్రాచ్య దేశాల పరిస్థితిని అతిశ్రద్ధగా పరిశీలిస్తున్నప్పటికీ, కమ్యూనిస్టులు చైనాలో కేంద్ర ప్రభుత్వాన్ని స్థాపించేవరకు యునైటెడ్ స్టేట్స్ ఎట్టి నిర్దిష్టవిధానాన్ని నిర్ణయించుకోబోదని పరిశీలకులు తెలుపుతున్నారు.

ఫార్మోజాకు చైనీస్ పార్లమెంటు మార్పు

కాంటన్, జూన్ 4—

చైనీస్ లెజిస్లేటివ్ యువాన్ (శాసనసభ) సభ్యులు నిన్నరాత్రి ప్రభుత్వం కుదిర్చిన నౌకలో ఫార్మోజాకు వెళ్ళిపోయారు.

అయితే లెజిస్లేటివ్ యువాన్‌కు సంబంధించిన కార్యవర్గం మాత్రం చుంకింగ్‌కు వెళుతున్నది

కొత్త చైనీస్ ప్రధాని ఎన్. సి. షాన్ చాంగ్ కై-షేక్‌తో సంప్రతించడంకోసం ఫార్మోజాకు వెళ్ళారు.

అమెరికన్ కంపెనీలకు కమ్యూనిస్టుల ఆహ్వానం

వాణిజ్య వ్యాపారాల-విషయంలో

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 4—

హాంగ్‌కాంగ్‌లోని తమ ఏజంట్లు ద్వారా తమతో వాణిజ్య సంబంధాలు పెట్టుకొనవలసినదిగా చైనీస్ కమ్యూనిస్టులు అమెరికన్ వాణిజ్య సంస్థలను ఆహ్వానిస్తున్నారని అమెరికన్ ప్రభుత్వ యాజమాన్యంలో గల ప్రెసిడెంట్ షిప్పింగ్ లైన్స్ అధ్యక్షుడు జార్జి కిలియన్ అన్నాడు.

హాంగ్‌కాంగ్, మనిలా, టోకియోలలో రాజకీయ నాయకులతోను, వాణిజ్య ప్రముఖులతోను సంప్రతించి ఆయన నిన్ననే ఇక్కడకు వచ్చాడు. కమ్యూనిస్ట్ చైనాతోను, ఆసియా రాజ్యాలతోను సత్సంబంధ వ్యాపారాభివృద్ధికి అపూర్వ అవకాశాలుకలవని కూడా మిస్టర్ కిలియన్ అన్నాడు.

మత్తు పదార్థాల కంట్రోల్

మిత్రరాజ్యసమితి ఉపసంఘం తుది నిర్ణయాలు

లేక్‌సక్సెస్, జూన్ 3—

మిత్రరాజ్యసమితికి చెందిన మత్తు పదార్థాల కంట్రోల్ సంఘంవారు నేటి తుది సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలను సాంఘిక, ఆర్థిక సమస్యల సంఘంవారు ముందుగా చర్చించాలని తీర్మానించారు

మత్తు పదార్థాల కంట్రోల్ విషయంలో ఇంతవరకు వున్న ఒడంబడికలన్నింటినీ ఒక్క ఒడంబడికగా రూపొందించాలి.

దక్షిణ అమెరికాలో కోకో ఆకు నములడంవల్ల కలిగే ఫలితాల పరిశీలనకు ఒక ఉపసంఘాన్ని పంపాలి

మందులకోసం, శాస్త్రపరిశోధనలకోసం పరిమితంగా నల్లమందు తయారుచేసే సందర్భంలో ఉత్పత్తిచేసే దేశాలకు, ఎగుమతి వ్యాపారంచేసే దేశాలకు మధ్య ఒక ఒడంబడిక జరగాలి.

అమెరికాకు దక్షిణాఫ్రికా బంగారం ఎగుమతి

లండన్, జూన్ 2—

1948 డిసెంబరుతో అంతరించిన సంవత్సరంలో దక్షిణాఫ్రికా 110,000,000 పౌనుల విలువగల బంగారాన్ని అమెరికాకు ఎగుమతిచేసిందని బ్రిటిష్ ఆర్థికశాఖ కార్యదర్శి మిస్టర్ డగ్లస్ జే నేడు పార్లమెంటులో చెప్పాడు. ఇతర డొమినియన్ ప్రభుత్వాలు ఎగుమతిచేసే బంగారానికి బ్రిటిష్‌వారు బాధ్యత లేదని కూడా అన్నాడు.

ఢిల్లీ కమ్యూనిస్టులు అరెస్టు

న్యూఢిల్లీ, జూన్ 3—

నేటిఉదయం కొందరు కమ్యూనిస్టులు చాందినీచౌక్‌లో ఒక ఇంటితాళం బద్దలుకొట్టి ఇంటిలోని సామానును అంతా బయటపారవేశారని ఢిల్లీ పోలీసులు నేడు ఎనిమిదిమంది కమ్యూనిస్టులను అరెస్టు చేశారు.

ఈ భవనంలో మొదట కమ్యూనిస్టుల ఆఫీసు వుండేదట. తరువాత అది మరొకరికి అద్దెకు యివ్వడం జరిగిన మీదటనే ఈ దౌర్జన్యం చేశారని తెలుస్తున్నది.

పాలస్తీనా శరణార్థులకు సహాయం

లేక్‌సక్సెస్, జూన్ 3—

మిత్రరాజ్య ప్రధాన కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వీలీ నేడు ఒక ప్రకటనచేస్తూ పాలస్తీనా శరణార్థులకు తోడ్పడడం కోసం మిత్రరాజ్య సమితి తలపెట్టిన కార్యక్రమాన్ని అమలు జరపడానికి అనుకూలంగా అధిక సహాయం చేయవలసిందని తాను మిత్రరాజ్యసమితి సభ్యదేశాల విదేశాంగ మంత్రులకు విజ్ఞప్తి చేశానని వివరించాడు.

సంస్థానాధీశ్వరులకు అసెంబ్లీ సభ్యత్వం: బొంబాయి ఆలోచన

బొంబాయి, జూన్ 4—

బొంబాయి రాష్ట్రంలో విలీనం గావించబడిన దక్కన్, గుజరాత్ సంస్థానాల పరిపాలకులలో కొందరిని రాష్ట్రీ అసెంబ్లీలో సభ్యులుగా నామినేట్ చేయడం అత్యంత సంభవమని బొంబాయి హోంశాఖ మంత్రి మొరార్జీ దేశాయ్ నేడిక్కడ ఒక విలేఖరుల గోష్ఠిలో విశదం చేశాడు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, కొంతమంది సంస్థానాధీశ్వరులను ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులోనికి తీసుకోవాలని కూడా ఇండియా ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ దేశాయ్ తెలియజేశాడు.

దేశ పరిపాలనా కాలంలో పనిచేయడానికి సంస్థానాధిపతులు ముందుకు వచ్చినట్లయితే వారి నియామకం విషయమై రాష్ట్రీ ప్రభుత్వం కూడా యోచించగలదని కూడా ఆయన వివరించాడు.

శ్రీ మొరార్జీ దేశాయ్ ఇంకా ఇలా అన్నాడు:

"ఈ సందర్భంలో జంఖండిరాజా నిపుణే స్టేట్ ట్రాన్స్‌పోర్టు సర్వీసులో ప్రవేశించిన సంగతి గమనించదగ్గది.

"దక్కన్, గుజరాత్ సంస్థానాలు బొంబాయి రాష్ట్రంలో విలీనం గావించబడడానికి సంబంధించి కొద్దిరోజులలోనే ఇండియా ప్రభుత్వం ఒక ప్రకటన చేయబోతున్నది.

"ఈ విలీనీకరణ జూలై 1 వ తేదీనుంచి అమలులోనికి వస్తుంది ఒక్క బరోడా సంస్థానంమాత్రం ఆగస్టు 1 వ తేదీని బొంబాయిలో విలీనం గావించబడుతుంది

"ఇండియా ప్రభుత్వం నవరించబడిన ఇండియా ధర్మానికి అనుగుణంగా ఈ ప్రకటనను చేయబోతున్నది. దీని ప్రకారం చిన్న చిన్న సంస్థానాలు రాష్ట్రంలోని పరిసర జిల్లాలలో అంతర్భాగాలుగా కలిపివేయబడతాయి. పెద్ద సంస్థానాలు రాష్ట్రంలో కొత్త జిల్లాలుగా, ఏర్పరించబడతాయి.

"కేంద్ర ప్రభుత్వం బొంబాయి అసెంబ్లీకి నామినేట్ చేయబడిన దక్కన్, గుజరాత్ సంస్థానాల ప్రతినిధుల పేర్ల పట్టికను కూడా తన ప్రకటనలో పేర్కొంటుంది."

లోహియా ప్రభృతుల బెయిల్ రద్దు

సెషన్స్ కోర్టులో ఒక న్యాయవాది అపీలు

న్యూఢిల్లీ, జూన్ 3—

డాక్టర్ రామమనోహర లోహియాతోపాటు దాదాపు 48 మంది సోషలిస్టుపార్టీ సభ్యులకు లోగడ యిచ్చిన బెయిల్‌ను రద్దుచేస్తూ, ఢిల్లీ రెసిడెంట్ మేజిస్ట్రేటు జారీచేసిన ఉత్తరువుపై ఎందుకు అపీలు చేసుకొనరాదో తగు కారణం వివరించవలసిందిగా క్రౌన్ ప్రతినిధిని నేడు ఢిల్లీ సెషన్స్ జడ్జి ఆదేశించారు.

"న్యాయస్థానం స్నేహితుని" హోదాలో ఢిల్లీ బార్ అసోసియేషన్ సభ్యుడయిన మిస్టర్ రింక్ రాజ్ భాసన్ రెసిడెంటు మేజిస్ట్రేటు ఉత్తరువుపై సోషలిస్టుల తరఫున సెషన్స్‌కోర్టుకు అపీలు చేశారు. ఈ అపీలుపైనే సెషన్సు జడ్జి ఉత్తరువుచేశారు.

ఈ అప్లికేషన్‌పై విచారణను ఆర్గ్యుమెంట్స్ జరుగగలవు

సింధురాష్ట్ర రాజధాని నగరానికి తగు ప్రాంతాన్ని నిర్ణయించడానికి 8 మంది సభ్యులుగల ఉపసంఘం తొలినాటి సమావేశం జరిపింది.

స్టెర్లింగు విలువ ఈ ఏడాది తగ్గదట

న్యూయార్క్, జూన్ 3—

పౌను-స్టెర్లింగు మారకం రేటు తగ్గింపు ఈ ఏడాది జరగదని ఇంగ్లాండు బ్యాంకి డైరెక్టర్ మిస్టర్ కాబిన్ బ్రూక్ నేడు యిక్కడ ప్రకటించాడు. ప్రస్తుత పరిస్థితులలో ఇలాంటిది జరగదనికూడా అన్నాడు. ఈ మారకం రేటును తగ్గించాలని వత్తిడి జరుగుతున్నా, బ్రిటన్ ఆర్థిక సమస్యా పరిష్కారానికి అది సక్రమమార్గం కాదని, మారకం రేటు తగ్గించడంవలన బ్రిటిష్ ఎగుమతులు ఎంత హెచ్చుగా పెరిగినా అంత త్వరగా దాని అంతర్జాతీయ వాణిజ్యంలో లోటు ఏర్పడగలదనికూడా పేర్కొన్నాడు.

స్టెర్లింగ్ విలువను తగ్గించడంకంటె ఇంగ్లండు తన ఎగుమతులను తక్కువ ఖరీదుకు ముడిసరుకుల లభ్యపరచుకొని అధికోత్పత్తి సాధించడంద్వారా ఎక్కువ చేసుకోవడం సముచితమని కూడా తెలియజేశాడు.

ఎక్కువగా స్టెర్లింగ్‌లు కావాలని ఇరాక్ వాదన

లండన్, జూన్ 2—

ఇరాక్ నేషనల్ బ్యాంకి గవర్నరు జనరల్ అబ్దుల్ జిల్లా అఫీసా నేడు యిక్కడ మాట్లాడుతూ ఇరాక్‌కు చెందిన స్టెర్లింగ్ నిల్వలు అదనంగా విడుదల చేయించడానికి జరుగుతున్న సంప్రతింపులలో ఇంగ్లండు బ్యాంకివారు తనకు పూర్తి సహకారం చేస్తున్నారని తెలియజేశాడు

స్టెర్లింగుల విడుదల తక్కువగా వుండడం వలన బ్రిటన్-ఇరాక్‌లమధ్య పరస్పర వాణిజ్యంలో ఇబ్బంది ఏర్పడుతున్నదని, ఇరాక్ వ్యవసాయక దేశం కావడంవలన విదేశాలనుంచి ఎక్కువ సరుకులను దిగుమతి చేసుకొనవలసి వుంటుందని కూడా అన్నాడు. ఎక్కువగా తమకు స్టెర్లింగ్‌లు విడుదల చేయించుకొనడానికే ప్రస్తుతం సంప్రతింపులు జరుగుతున్నవని చెప్పాడు.

డాలర్ ప్రాంతాలతో ఇండియా వ్యాపారం

న్యూఢిల్లీ, జూన్ 3—

నేడు యిక్కడ దిగుమతుల సలహాసంఘం సమావేశమై డాలర్ ప్రాంతాలతో ఇండియా వాణిజ్యానికి సంబంధించిన సమస్యలను పరిశీలించారు. అమెరికాలో సరుకుల ధరలు తగ్గుతున్నందున డాలర్ ప్రాంతాలకు, నాణ్యాల మారక సౌలభ్యంలేని ప్రాంతాలకు ఇండియా ఎక్కువగా ఎగుమతులు చేయడం లాభదాయకం కాదేమో అనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది

స్టెర్లింగ్ నిల్వలను కొంతవరకైనా విడిపించుకొనడానికి లండన్ చర్చలలో నిర్ణయం జరిగితే, ఇండియా పారిశ్రామిక, వ్యవసాయక అధికోత్పత్తికి అత్యవసరంగా కావలసిన యంత్రాలు, పరికరాలకొరకు ఎక్కువ ఉత్పత్తి తగ్గుముఖం చూపగల ప్రమాదంవున్నదని కూడా అభిప్రాయం తెలియజేశారు

మంత్రి శ్రీ కె. సి. నియోగి వివరించినట్లు ఇండియా ప్రభుత్వం ఇంతవరకు అవలంబించిన దిగుమతుల విధానంపట్ల మొత్తంమీద తమ సమ్మతిని కూడా తెలియజేశారు.

ఉచితము

బాల్యమున, లేక వృద్ధాప్యమున వచ్చు వ్యాధులకు మీరు లోనైన పూర్తి వివరాలు మాకు వ్రాయండి. ఉచితంగా మీకు కొంత మాత్రలు శాంపిల్సుగా పంపెదము అది అద్భుతముగా పనిచేసి మీకు తృప్తిని కలిగించును. మీ జాబులు రహస్యముగా వుంచబడును. ఇంగ్లీషునందు వ్రాయు ఉత్తరములు గమనింపబడును

IMPERIAL CHAMBER OF SCIENCE, P.B. 61 (A P) Amritsar.

స్పాస్ప్రిట్

చికెన్
కాన్‌సెన్‌ట్రేటెడ్
ఎస్సెన్స్

చాలా మేలైన రకము. అలసట, జ్వరములు, న్యూమోనియా, జబ్బుపడి తిరిగి కోలుకొను సమయము—ఈ సందర్భాలన్నిటిలోను తీసుకొనతగినది.

కాలిస్సెన్ క్రూడ్ ఆయిల్ ఇంజన్లు

మితవ్యయంలో అతి సులభంగా నడపడానికి, మన్నికకు, బలానికి పేరెన్నికగన్నవి. ఇంజనులలో ఇంతకుమించిన ప్రశస్తమైన ఇంజన్ లేదని ప్రభుత్వం, ప్రయివేటు వర్గాలు ఇచ్చిన యోగ్యతా పత్రాలే నిరూపిస్తున్నవి. ఇంజన్లుగాని, ప్రశస్తమయిన పంపింగ్ సెట్లుగాని స్టాకునుంచి మిక్కిలి సరసమైన ధరలకు సప్లయి చెయ్యబడుతవి. దక్షిణ ఇండియాకు, సంస్థానాలకు సోల్ ఏజంట్లు:

(టాన్స్) - ఓషనిక్ లిమిటెడ్,
1/163, మౌంట్‌రోడ్, మదరాసు.
నీలగిరి ప్రాంతానికి డిస్ట్రిబ్యూటర్లు
వాకర్ అండ్ గ్రిగ్ (కూనూర్) లిమిటెడ్,
కూనూర్

మీరుకూడా సినీమాతార కావచ్చు

మీరు సినిమా నటుడులేక నటీమణిగా నెలకు రు. 100/- మొదలు రు 1,500/- వరకు ఆర్జించదలచినచో నేడే మాకు వ్రాయండి, మీరు పెద్ద వయసు వచ్చిన వారైనా చిక్కు లేదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

DIRECTOR: National Film Corporation, Halka No. 13, (A M.) Jullundur City.

నేత నిపుణులకు - నేత ఫ్యాక్టరీలకు

గొప్ప అవకాశం

10, 17 అండ్ 18 నెంబరు బొంబాయి మిల్లు నూలు త్వరలో వస్తున్నది. త్వరపడి మీ ఆర్డర్లు పంపండి. ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయండి.

P R S SRINIVASAN,
Yarn Merchant,
7, Manjanakkara Street,
MATHURAI (S I Ry)

సంతోష వార్త

క్షయ, కయ, పిచ్చి, ఏకవాతము, హిస్టీరియా, సుఖరోగములు, బోదె, పరిణామ మొ॥ సమస్త వ్యాధులు ప్రకృతి చికిత్సద్వారా తేలికగా బాగు చేయబడును. వ్యర్థమైన మందులువాడి మోసపోకండి. జీవితములో నిరాశ్రయులవకండి ఒకసారి దయచేసి అనుభవం చూడండి. ప్రకృతి ఆశ్రమమునకు దయచేయుడి. వివరములకు వ్రాయండి—

"యోగాసనప్రదర్శిని" డాక్టర్ కౌతాళి అమృతరావు N D డైరెక్టర్, గోదావరీ యోగాశ్రమము ప్రకృతి చికిత్సాలయము, ధవళేశ్వరం పోస్టు, తూర్పుగోదావరిజిల్లా.

కావలెను

మాచే తయారుచేయబడిన ... గాయల) సిరప్, వ్యాక్సిన్ అమ్ముటకు ప్రతి పట్టణంలోను అనుభవముగల ఏజెంట్లు, ప్రాక్టీసు కావలెను. వివరములకై రెండణాల తపాలాబిళ్ళలతో వ్రాయుడు.

ది నేషనల్ ఫ్రూట్ ఇండస్ట్రీస్,
మారీసుపేట, తెనాలి.

కావలెను

సంస్కృతము, తెలుగు బోధింపగల ఉపాధ్యాయులు. నెలసరి జీతము యోగ్యతలను తెల్పుడు.

అధ్యక్షుడు,
శంకరానందాశ్రమ సంస్కృత పాఠశాల
ఆళ్లగడ్డ (కర్నూలుజిల్లా.)

మిస్టర్ ట్రిగ్విలీకి కాశ్మీర్ కమిషన్ నివేదిక

భద్రతాసంఘం చర్చించ వలసిన పరిస్థితి రాలేదట

ఢిల్లీ, కరాచీల సమాధానాలపై త్వరలో అంతిమ నిర్ణయం

శ్రీనగర్, జూన్ 4—

తుది సూచనలకు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు పంపిన సమాధానాల సారాంశాన్ని సంగ్రహంగా వివరిస్తూ మిత్రరాజ్యసమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వీలీకి నేటి సాయంత్రం కాశ్మీర్ కమిషన్ తన తొలి నివేదికను పంపింది.

కాశ్మీర్ సమస్యను తిరిగి భద్రతాసంఘానికి ఎపిఫించవలసిన పరిస్థితి రాలేదని కమిషన్‌కు సన్నిహితవర్గాలవారు అంటున్నారు.

తుది సూచనలకు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు పంపిన సమాధానాలపై బుధవారమో, లేక గురువారమో గాని కమిషన్ అంతిమనిర్ణయం చేయగలదని తెలుస్తున్నది.

కమిషన్ నేడు సమావేశమైనప్పుడు ఇండియా పాకిస్థాన్‌ల సమాధానాలపై కమిషన్ సభ్యులు ఒకొక్కరే తమ అభిప్రాయాలను వివరించినట్లు తెలుస్తున్నది.

తిరిగి సోమవారంనాడు కూడా కమిషన్ సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి చర్చించగలదు.

కాశ్మీర్ ప్రతిపంభన వార్త

పాకిస్థాన్ మంత్రి వింత వ్యాఖ్యానం

కరాచీ, జూన్ 5—

కాశ్మీర్ యుద్ధవిరమణ సంధిని గురించి జరుగుతున్న రాయబారాలలో ఇరువర్గాలలో ఎవరో ఒకరు తాము లోగడ ఇచ్చిన హామీలను పాటించడానికి ఇష్టపడక పోయి ఉండవచ్చునని ప్రతిష్ఠంభన ఏర్పడ్డానికి వీలులేదని పాకిస్థాన్ ప్రభుత్వం కాశ్మీర్ వ్యవహారాలశాఖ మంత్రి నవాబ్ ముష్తాక్ అహమ్మద్ గుర్మాణి నేడు అన్నాడు.

ప్రతిష్ఠంభన ఏర్పడిందన్న వార్తపై వ్యాఖ్యానం చేస్తూ, తన కింతవరకు ఈ విషయమై అధికార పూర్వకంగా ఎటి సమాచారం తెలియదని, ప్రస్తుతం శ్రీనగర్‌లో ఇండియా, పాకిస్థానల సమాధానాలను కమిషన్ పరిశీలిస్తున్నదని అన్నాడు.

1948 ఆగస్టు 13 వ తేదీన, 1949 జనవరి 5 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన తీర్మానాలను ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు రెండూ ఆమోదించడంచేత అవి అంతర్జాతీయ ఒడంబడికలైనవి. ఈ ఒడంబడికలను ఇండియా, పాకిస్థాన్‌తోపాటు మిత్రరాజ్యసమితికూడా ఒక పక్షమైనది. ఆ తీర్మానాలను తిరుగతోడుగా పరవాన గల అధికారం ఏ ఒకపక్షానికి లేదనికూడా అన్నాడు.

కాశ్మీర్ యుద్ధంలో ఇండియా నష్టాలు

అంత పరిగణించతగినవి కావని బ్రిటిష్ ఉద్యోగి వివరణ

బొంబాయి, జూన్ 4—

కాశ్మీర్‌లో జరిగిన యుద్ధంలో ఇండియన్ సేనలకు సంబంధించిన నష్టం అత్యల్పమని ఇండియన్ ఆర్మీ ప్రధాన కార్యాలయానికి చెందిన ఆర్గనైజేషన్స్ డైరెక్టర్ పదవినుండి రిటైరు అవుతున్న బ్రిగేడియర్ టర్నర్ అన్నారు.

బ్రిగేడియర్ టర్నర్ 33 సంవత్సరాలు ఇండియన్ సైన్యంలో పనిచేశారు.

ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట సైనికదళాలకు కొత్త వారిని చేర్చుకోవడానికి సాగించబడిన ప్రచారం చాలా విజయవంతమైనదని, దీన్నిబట్టి ఇండియా సైనికదళం భవిష్యత్తుపై దాదా ఆశాభావం కలిగించదని అన్నాడు.

కాశ్మీర్ యుద్ధంకోసంగాక, దేశవిభజన ఫలితంగా ఇండియా సేనలలో తగ్గిపోయినవారిని భర్తీచేయడానికి కొత్త వారిని చేర్చుకోవడం జరుగుతున్నదని అన్నాడు.

ఆస్ట్రేలియా, పాకిస్థానల మధ్య విమానాల రాకపోకలు

రెండు ప్రభుత్వాలకు ఒడంబడిక

కరాచీ జూన్ 3—

ఆస్ట్రేలియా, పాకిస్థాన్ దేశాల మధ్య ఒక ప్రధాన విమాన సర్వీస్ ప్రారంభించేందుకుగాను ఒక ఒడంబడికకు అవి దిగినాయి. దీనిపై నేడు రెండు ప్రభుత్వాల ప్రతినిధులు సంతకాలు చేశారు.

ఈ ఒడంబడిక ననుసరించి ఆస్ట్రేలియా క్వాంటాస్ ఎంపైర్ ఎయిర్‌వేస్ సిడ్నీ నగరాలకు ఇండియా, బర్మా, సయాం, మలయా, ఇండోనేషియా దీవులమీదుగా విమానాల ప్రయాణాలను పాకిస్థాన్ ప్రారంభిస్తుంది.

ఆస్ట్రేలియానుండి సింగపూర్ కలకత్తా మీదుగా కరాచీకి ఒక సర్వీసు, ఇండోనేషియా మలయా సిలోన్ ఇండియాలమీదుగా కరాచీకి, అక్కడనుంచి లండనుకు, యితర అంతర్జాతీయ దేశాలకు మరొక సర్వీసును ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్వహిస్తుంది.

పాకిస్థాన్ రక్షణ శాఖాధికారుల సమావేశం

కరాచీ, జూన్ 3—

పాకిస్థాన్ రక్షణ సమస్యలసంఘం నేడు ప్రధాని లియాఖత్ అధ్యక్షతక్రింద కరాచీలో సమావేశమైంది. రక్షణశాఖ ఉద్యోగులు, మిలిటరీ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పాకిస్థాన్ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ సర్ డగ్లస్ గ్రేసీ ఈ సమావేశంలో పాల్గొనడానికి రావల్పిండినుంచి విమానంలో వచ్చాడు. సమావేశంనాడు యిక్కడినుంచి తిరుగు ప్రయాణం చేస్తాడు.

చెన్నరాష్ట్రంలో చెరువుల మరమ్మత్తుకు ఢిల్లీనుంచి దాదాపు 50 లక్షల గ్రాంటు

మద్రాసు జూన్ 4—

చెరువుల మరమ్మత్తు ప్రణాళికక్రింద ఈ సంవత్సరం మద్రాసు ప్రభుత్వం చేసే వ్యయంలో సగం వంతును ఇండియా ప్రభుత్వం సబ్సిడీ యివ్వగలదని కేంద్రప్రభుత్వంఆహారశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం నేడు సెక్రెటేరియట్‌లో మద్రాసు మంత్రులను కలుసుకున్నప్పుడు వాగ్దానంచేశారని తెలుస్తున్నది.

చెరువులమరమ్మత్తు ప్రణాళికలను సాధ్యమైనంత త్వరగా అమలు జరపాలని, ఈ ప్రణాళిక క్రింద వ్యయం పది పన్నెండుకోట్లకు తగ్గించి, అయిదారు సంవత్సరాలలో పూర్తయ్యే పథకాలుండునట్లుగా నిర్ణయం జరిగింది.

ఈ ఏడాది బడ్జెట్‌లో చెరువుల మరమ్మత్తు కార్యక్రమానికి మద్రాసు ప్రభుత్వం కోటి రూపాయలు మాత్రమే కేటాయించింది. కనక కేంద్రం ఈ ఏడాదికి ఈ ప్రణాళికకు గాను 50 లక్షల రూపాయలు సబ్సిడీ యివ్వగలదని అధికాహారోత్పత్తి ప్రణాళికలను యిప్పుడు సవ్యపరచినాక, ఇది అవసరంగా యిస్తారని తెలుస్తున్నది.

అధికాహారోత్పత్తికి ఇరిగేషన్ ప్రణాళికలు కాకుండాగాక, చెరువుల మరమ్మత్తు ప్రణాళికను మద్రాసు ప్రభుత్వం తయారుచేసింది. దీనికి 18 కోట్లు వ్యయం కాగలదని అంచనా వేయుటం జరిగింది. కాని మొత్తాన్ని పదిపన్నెండు కోట్ల రూపాయలకు తగ్గించవచ్చునట ఈ ప్రణాళిక పూర్తిగా అమలు జరగడానికి ఆయిదారు సంవత్సరాలు పడుతుందటకూడా.

చెరువుల మరమ్మత్తు ప్రణాళికను అమలు పరచడంలో ఈ ఏడాది కోటిరూపాయలకు మించి వ్యయం చేయడం మద్రాసు ప్రభుత్వానికి సాధ్యం కాదని, అదీగాక తక్కువ మరమ్మత్తులో ఎక్కువ ఎంత పండించడానికి వీలైనచెరువులనే ముందుగా చేరాలని కూడా సవరణ జరిగింది.

ఇప్పటికి 130 ప్రణాళికలను తయారుచేశారని, వీటిని ముందు ప్రారంభించడం జరుగుతుందట.

ఈ ప్రణాళికవలన అదనంగా 20 లక్షలటన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి కాగలవని, కనక చెన్నరాష్ట్రంలో లోటుగావున్న ఆహార ధాన్యాలను బాలా భర్తీచేసి స్వయంపోషకం చేయవచ్చు ననేది ఆపోహ అని నేటి సమావేశంలో స్పష్టపరచడం జరిగింది.

ఈ ప్రణాళికను అమలుపరచడంవలన లక్షన్నర టన్నులనుమించి అదనంగా ఆహార ధాన్యాలు ఉత్పత్తికావని కూడా అధికారులు స్పష్టం చేశారట.

నేడు సెక్రెటేరియట్‌లో జరిగిన సమావేశానికి మద్రాసు మంత్రులు ఎనిమిదిమంది (ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా, డాక్టర్ రాజన్, భక్తవత్సలం, శ్రీ మాధవమేనన్, శ్రీ గోపాలరెడ్డి, శ్రీ ఎ. బి. షెట్టి, శ్రీ సంజీవరెడ్డి, మిసెస్ రోషే విక్టోరియా) పాల్గొన్నారు. రెవిన్యూబోర్డు సభ్యులు నలుగురు, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు, వ్యవసాయ శాఖ డైరెక్టర్, రెవిన్యూ, ఆర్థిక, ఆహారశాఖ పబ్లిక్ వర్క్సుశాఖల కార్యదర్శులు, మద్రాసు ప్రభుత్వం ఆర్థిక సలహాదారు, ఇండియా ప్రభుత్వం వ్యవసాయశాఖ జాయింట్ సెక్రెటరీ శ్రీ ఎస్. వై. కృష్ణస్వామి (ఐ. సి. ఎస్.) పాల్గొన్నారు. సమావేశ ప్రారంభంలో మంత్రి డాక్టర్ రాజన్, ఇండియా ఆహారశాఖామంత్రికి స్వాగతం చెప్పారు.

పిమ్మట శ్రీ దౌలత్‌రాం మాట్లాడుతూ 1951 లోగా ఆహారం విషయంలో ఇండియా స్వయం పోషకం కావాలని అంటూ అధికాహారోత్పత్తి విషయంలో కేంద్రం నాలుగు విధాలుగా సహాయం చేస్తుందని వివరించారు. (1) పరిస్థితులను బట్టి ఆర్థిక సహాయం (2) రక్షణశాఖ విభాగం, మంత్రాలను సప్లయి చేయుటం, (3) అధికాహారోత్పత్తికి తయారుచేసిన ప్రాథమిక ప్రణాళికల అనుబంధంగా వివిధ రాష్ట్రాలు కార్యక్రమాలను ఏకోన్ముఖం చేయడం, (4) ఆహారశాఖ సంబంధించిన రవాణా సౌకర్యాలు విషయంలో కలుగుతున్న చిక్కుల పరిష్కారానికి తగు ఏర్పాట్లు.

రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించవలసిందిగా ఈ క్రింది సూచనలనుకూడా శ్రీ దౌలత్‌రాం చేశారు:

"అధికాహారోత్పత్తి ప్రణాళికలు అమలు జరపడానికి తగు శక్తిసామర్థ్యం ఆర్థికసహాయం వెంటనే జరిగేటట్లు ఏర్పాటు చేయాలి. దీనికిగాను ఆర్థిక మంత్రి సభ్యుడుగా ఒక మంత్రివర్గ సంఘం ఏర్పాటు చేయాలి. అధికోత్పత్తి విషయమై శ్రద్ధ తీసుకోవడానికి ప్రత్యేకంగా ఒక కమిషనర్ ఉండాలి.

కనీసం అయిదు సంవత్సరాల వరకు లేదా రెండు సంవత్సరాలకు కావలసిన ఇనుము, సిమెంటు వగైరాల అంచనాలను ముందుగా తయారుచేసి కేంద్రానికి పంపించి, పరిస్థితులను బట్టి తగు మార్పులు చేయడానికి తీసుకోవాలి. ఈ విషయాలన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రుల సమావేశంలో పరిశీలించబడి అంతిమ నిర్ణయాలు చేస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన మిగిలిన అన్ని కార్యక్రమాలను క్రమక్రమంగా అమలుపరచి, ఆహార ప్రణాళికల విషయంలో తగు శ్రద్ధవహించి ముందుగా పనులు జరిగేటట్లు చూడాలని కూడా విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ తీసుకునే విషయంలో చెరువుల మరమ్మత్తు ప్రణాళికను అధికాహారోత్పత్తి కార్యక్రమంగా పరిగణించాలని కూడా నిర్ణయించారు.

రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ఆహార ధాన్యాలకు కేంద్రం ఇస్తున్న రెండుకోట్ల రూపాయలను, కేంద్రం సబ్సిడీలు దాని ప్రణాళికలు అమలు జరపాలని కూడా నిర్ణయం జరిగిందట.

చెరువుల మరమ్మత్తు ప్రణాళిక పూర్తి పరిశీలనలు, వివరాల మీద ఆధారపడి తయారు చేయలేదని, కనక మొదటి సంవత్సరంలో కొందరు ఉద్యోగులను నియామకం, ప్రాథమిక పరిశీలనలు జరపడం మొదలైన పనులు జరగవని కూడా మద్రాసు ప్రభుత్వం అధికారులు సూచించారట.

మద్రాసు ప్రభుత్వం చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ, ఇరిగేషన్ సౌకర్యాలు చేయడం విషయంలో కలుగుతున్న చిక్కులు, లోపంగావున్న విషయాలను తెలియజేశారు. డెల్టా ప్రాంతాలలో ప్రస్తుతం అమలుజరుపుతున్న ప్రణాళికల వలన ఎక్కువ ఫలితాలు సిద్ధించగలవని, అక్కడి అయిదులక్షల ఎకరాలను అదనంగా సాగు చేయించి రెండున్నరలక్షల టన్నుల ధాన్యాలు ఉత్పత్తి చేయించవచ్చు జరగగలదని కూడా చెప్పారట. కనక ఈ విషయంలో కృషి చేస్తున్న ఉద్యోగులను చెరువుల మరమ్మత్తు కార్యక్రమానికి వినియోగించవలసిన అవసరం లేదని కూడా తెలియజేశారు.

కాని మెయిన్ ఇరిగేషన్ ప్రణాళికలను అమలు పరచవలసిన క్రమాన్నిగురించి విజ్ఞప్తి జరిగినవి.

ఈ ప్రణాళిక అమలుజరిగినంత కాలం కుడి మరమ్మత్తు కార్యక్రమం ఆపుచేయాలని కూడా నిర్ణయం జరిగిందట.

ఈ సమావేశం ముగింపుకాగానే శ్రీ దౌలత్‌రామ్ మద్రాసు ప్రభుత్వం ఆహారశాఖామంత్రి మిస్ రోషే విక్టోరియా, తదితర ఉన్నతాధికారులతో ఇష్టాగోష్టి సంప్రతింపులు జరిపారు.

రాయపేటలోని దక్షిణభారత ఆహారశాఖ కమీషనర్ కార్యాలయాన్ని నేటి మధ్యాహ్నం శ్రీ దౌలత్‌రాం సందర్శించారు.

సాయంకాలం కర్నూలు లోకసేవాసంఘం తరఫున పండిట్ డి. వి. సుబ్బారావుగారు ఒక మెమోరాండం అందజేశారు. కంట్రోల్సు రేషనింగ్ అమలుజరపడంలో వున్న లోపాలు, తెలియజేశారు. ప్రజలకు అందజేస్తున్న బియ్యం వగైరాలు తినడానికి వీలులేని స్థితిలో వుంటున్నవని కూడా వివరించి రేషనింగ్ వగైరాలను రద్దు చేయాలని కూడా సూచించారు.

కృష్ణా హైలెవెల్ ఛానల్ స్కీమ్

మంత్రులవద్దకు రాయబారం

మద్రాసు, జూన్ 4—

శ్రీ గుజ్జుల రామకోటేశ్వరరెడ్డిగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"మే 30 వ తేదీన గుంటూరు తాలూకా రైతులు (శ్రీయుతులు పేర్రోలు రామస్వామి గుంటుపల్లి సూర్యనారాయణ, మోపర్తి సీతారామస్వామి, నందిపాటి నారాయణ, గుజ్జుల రామకోటేశ్వరరెడ్డి, సూకవరపు మల్లేశ్వరరావు, పెద్ది అప్పయ్యగార్లు) మంత్రులు శ్రీయుతుల చందమౌళి, భక్తవత్సలంగార్లవద్దకు రాయబారం వెళ్లారు. కృష్ణా హైలెవెల్‌ఛానల్ సెపనందిపాడు ఇరిగేషన్ స్కీమునుగురించి వారు మంత్రులతో చర్చించారు.

"ఈ కాలువ ఉంగరంపల్లిరేవు దగ్గరనుండి బయలుదేరి పెదనందిపాడువద్ద పల్లపులలో కలుస్తుందని, చినకాకాని, కాజ, నంబూరు, తక్కెళ్ళపాడు, జుజంపాడు, అనంతవరపాడు, కమ్మరి మూడి, కత్రపాడు, గోగులమూడి, నందిపాడు మీదుగా ప్రవహిస్తుందని పి. డబ్ల్యు. డి. ఇంజనీరు ఎస్టిమేట్లను తయారుచేశారని వీని ప్రకారం సుమారు 65 వేల యకరాల భూమిని 81 లక్షల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టు క్రింద సాగుబడి చేయించగలవనివారు తెలియజేశారు.

"మంత్రులు సంగతులన్ని శ్రద్ధగా విని ఈ స్కీమును అమలుపరచడానికి పూనుకొంటామని వాగ్దానంచేశారు."

మద్రాసు ప్రభుత్వం పంచాయితీ బిల్లు

మంత్రివర్గం పరిశీలన

మద్రాసు, జూన్ 5—

మద్రాసు మంత్రివర్గం నిన్న సాయంత్రం సమావేశమై పంచాయితీబిల్లు చిత్తును ఆమోదించింది.

వచ్చేవారం గెజెట్‌లో బిల్లు ప్రకటించబడవచ్చు. జూన్ 11 వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశం ప్రారంభం కాగలదు. ఈ సమావేశంలో పంచాయితీ బిల్లును స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ప్రతిపాదించి దానిని సెలెక్ట్ కమిటీకి పంపవలసిందిగా కోరవచ్చు.

శిస్తువసూలు హక్కు

గ్రామపంచాయితీలకే యివ్వడానికి యు. పి. నిర్ణయం

లక్నో, జూన్ 4—

యు. పి. లో జమీందారీల రద్దు కార్యక్రమం పూర్తి అయిన పిమ్మట శిస్తువసూలు హక్కును గ్రామపంచాయితీలకు అప్పగించడానికి యు. పి. ప్రభుత్వం నిర్ణయించిందని స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి మిస్టర్ ఎ. జి. ఖేర్ అన్నారు.

గ్రామ పంచాయితీల ఇన్‌స్పెక్టర్లుగా శిక్షణ పొందుతున్న 500 మంది ఉద్యోగుల సమావేశంలో ఉపన్యసిస్తూ ప్రతివిషయంలో యు. పి. మంత్రి అన్నారు. ఏ పంచాయితీ అయిన తన విధులను సక్రమంగా నిర్వహించకపోతే దాని అధికారాలను ప్రభుత్వం హరించివేయగలదని కూడా ఈ సందర్భంలో మిస్టర్ ఖేర్ హెచ్చరించారు.

చెన్నపురిలోని ప్రాంతీయ ఆహారశాఖ కమిషనర్ కార్యాలయంలో గోధుమ రకాలను పరిశీలిస్తున్న ఇండియా ఆహారశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్

సంస్థానంలో కమ్యూనిస్టు చర్యల నిర్మూలన కృషి

స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గంచే ఉపసంఘ నియామకం

హైదరాబాద్, జూన్ 4—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం నేటి సమావేశంలో సంస్థానంలో కమ్యూనిస్టు చర్యలను అరికట్టడానికి "అవసరమైన చర్యలను" సూచించే నిమిత్తం ఇద్దరు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించింది.

ఈ ఉపసంఘం ప్రభుత్వానికి సమర్పించే నిమిత్తం ఒక మెమొరాండమును తయారుచేస్తుంది.

సంస్థాన కాంగ్రెస్ ఎన్నికల నిబంధనావళిని శైలాసను ప్రవచించే నిమిత్తం అఖిల హైదరాబాద్ కాంగ్రెస్ సంఘ సమావేశాన్ని జూన్ 29, 30 వ తేదీలలో జరపడానికి నేడు కార్యవర్గం నిశ్చయించింది కూడా.

ప్రాథమిక సభ్యులను చేర్చుకొనడానికి గడువు జూన్ 30 వ తేదీవరకు పొడుగించబడింది.

నాలుగు రోజులుగా జరుగుతున్న స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నేటి సాయంకాలంతో పరిసమాప్తమైంది. సమావేశం జూన్ 17, 18 వ తేదీలకు వాయిదా వేయబడింది.

లింగారెడ్డిపేట జమీందారు దౌర్జన్యం

హైదరాబాద్, జూన్ 4—

మెదక్ జిల్లా లింగారెడ్డిపేట జమీందారీలో 60 మంది రైతులు 60 సంవత్సరాలుగా సేద్యంచేసుకొని అనుభవిస్తున్న భూములను ఆ జమీందారు ఆక్రమించుకున్నాడని, రైతులను తరిమివేశారని వార్తలు వస్తున్నవి.

హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ ఈ విషయాన్ని పై అధికారులకు తెలియపరచిందట.

కమ్యూనిస్టు చర్యల నిరోధానికి కిసాన్ కాంగ్రెస్ కృషి

మిలిటరీ గవర్నరుతో డాక్టర్ చెన్నారెడ్డి సమావేశం

సికిందరాబాద్, జూన్ 4—

కొత్తగా స్థాపించబడిన అఖిల హైదరాబాద్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి గారు నేడు మిలిటరీ గవర్నరును కలుసుకొని కమ్యూనిస్టు దుండగాలను అరికట్టడానికి కిసాన్ కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానాలను ఆయనకు వివరంగా నివేదించారు.

స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం తృతీయదిన సమావేశం

హైదరాబాద్, జూన్ 4—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు—మూడవరోజు—మధ్యాహ్నం సమావేశమై గంటలకు పైగా చర్చలు జరిపింది. ఎన్నికల నిబంధనలకు సంబంధించిన 62 క్లాజులను ఆమోదించింది. కార్యవర్గం రేపు సమావేశమై స్టేట్ కాంగ్రెస్ వ్యవస్థకు సంబంధించిన చర్చలు కొనసాగిస్తుంది.

స్టేట్‌కాంగ్రెస్ అఖిలిండియా కాంగ్రెస్‌కు అనుబంధసంస్థ కావాలా వద్దా అనే సమస్యపై ఇటీవలనే స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన ప్రకటన దృష్ట్యా ఈ విషయమై స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గం ఏలాటి తీర్మానాన్ని చేయదని తెలుస్తున్నది.

ముగ్గురి హత్య: రు 15,000 అపహరణ

హైదరాబాద్, జూన్ 3—

నిజామాబాద్ జిల్లాలోని ఒక గ్రామంలో గత వారం రాయచూర్నన బందిపోటు దొంగలు వచ్చి ఒక పోలీసు పటేల్‌ను, అతని సోదరులను ఇద్దరిని హత్యచేసి, 15,000 రూపాయలను అపహరించి పారిపోయారని ఇక్కడ చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

కార్మికులకు మిలిటరీ ప్రభుత్వం హెచ్చరిక

సమ్మెలు చట్టవిరుద్ధమైనవని స్పష్టీకరణ

హైదరాబాద్, జూన్ 3—

హైదరాబాద్ కార్మికులు తరచు పని మానివేయడాన్ని, లాంఛనప్రాయంగా జరిపే సమ్మెలను నిరసిస్తూ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఇలాంటి సమ్మెలు సంస్థానంలో తరచుగా జరుగుతున్నవని, ఇటీ "చట్టవిరుద్ధ చర్యలకు పూనుకుంటున్న కార్మికులు పారిశ్రామికోత్పత్తిని కుంటుపరుస్తున్నారని" ఆ ప్రకటనలో పేర్కొనబడింది. వేతనాల నిబంధనల ప్రకారం సమ్మె చేసినప్పుడు కార్మికుల జీతాలు తెగకోసివేయబడగలవని, (తమ శ్రేయస్సుకే భంగకరమైన విధానాలను) కార్మికులు విడనాడవలెనని కూడా ఆ ప్రకటనలో హెచ్చరిక చేయబడింది.

కార్మికులపట్ల సుస్థిరవైఖరి అవసరం

హైదరాబాద్ మజ్దూర్ హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 2—

మిలిటరీ ప్రభుత్వం కార్మికులపట్ల స్థిర విధానాన్ని అనుసరించడం లేదని మధ్యవర్తి తీర్పులు మున్నగువాటిలో అనవసరంగా ఆలస్యం జరుగుతున్నదని, కాగా, ఈసద్దతిని వెంటనే సవరించకపోతే తగు చర్య తీసుకోవలసిందని కార్మిక సంఘాలకు సూచన ఇవ్వవలసిన అవసరం ఏర్పడగలదని హెచ్చరిస్తూ హైదరాబాద్ సంస్థానం మజ్దూర్ సంఘ కార్యవర్గం నేడు తీర్మానించింది.

ఇతర వార్తలు

ఔరంగాబాద్ కాలేజీ మాజీ లెక్చరర్ మహమ్మద్ ఇబ్రహీమ్ శుక్రవారంనాడు తిరిగి న్యాయశాస్త్రరీత్యా అరెస్టు గావించబడినారు. పోలీసు చర్య పూర్తి అయినవెంటనే రజాకార్ చర్యలలో పాల్గొనినందుకు అతడు అరెస్టు గావించబడినాడు. కాని, తదనంతరం జామీనుపై విడుదల చేయబడినాడు. అపిమ్మట తాను యిచ్చిన హామీని పాటించకుండా పాకిస్థాన్ వెళ్ళి, అక్కడ వచ్చి అబద్ధాలను కల్పించి నిజాం సంస్థానంలో ఇండియాప్రభుత్వం అనేక దుర్మార్గాలు జరుపుతున్నట్లు కరాచీ రేడియో బ్రాడ్‌కాస్టు చేసేవాడు. ఈ కారణంగా తిరిగి అతని అరెస్టు జరిగింది.

• • •

రెండు సంవత్సరాల క్రితం ఇండియా ప్రభుత్వంతో వివాదం సంభవించిన కారణంగా నిజాం ప్రభుత్వం విరమించిన ఏషియాటిక్ సాంకేతిక స్కీము తిరిగి త్వరలో ప్రారంభించబడగలదని తెలుస్తున్నది.

మైనారిటీ వర్గరక్షణ

ప్రభుత్వం ఉత్తరువు

సికిందరాబాద్, జూన్ 4—

మైనారిటీ వర్గంవారి ఆస్తి, ప్రాణరక్షణ విషయంలోగాని, వారిపట్ల ఆదరణను చూపడం విషయంలోగాని తమ విధ్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వహించని ప్రభుత్వోద్యోగులు కఠినంగా శిక్షించబడగలరని, అటి శిక్షలకు విశేష ప్రచారమివ్వబడగలదని కచ్చితంగా ప్రకటిస్తూ తగు చర్య తీసుకోవలసిందిగా సివిల్ అడ్మినిస్ట్రేటర్‌కు హైదరాబాద్ ప్రభుత్వం చీఫ్‌సెక్రటరీ ఉత్తరువులు జారీచేశారు.

హైదరాబాద్, జూన్ 4—

బొంబాయి ఆంగ్ల వారపత్రిక "బ్లిజ్" హైదరాబాద్ సంస్థానంలో ఎక్కడా అమ్మబడ కూడదని, దానిని ఎవరూ చదవకూడదని విధించబడిన నిషేధాజ్ఞ రద్దు గావించబడిందని హైదరాబాద్ ప్రభుత్వం హోంశాఖ నేడు ప్రకటించింది.

హైదరాబాద్, జూన్ 4—

హైదరాబాద్ సోషలిస్టు పార్టీవారు శ్రీ జయప్రకాశ్ నిధికి ఇంతవరకు 40,000 రూపాయలు సేకరించారు. శ్రీ జయప్రకాశ్ హైదరాబాదుకు వచ్చినప్పుడు ఈ నిధి ఆయనకు అందజేయబడుతుంది.

భట్టిప్రోలులో అగ్ని ప్రమాదం

184 గృహాల దగ్ధం

(మన విలేఖరి)

రేపల్లె, జూన్ 4—

నిన్న భట్టిప్రోలు గ్రామంలో 184 యిండ్లు, 25 గడ్డివాములు అగ్నికి ఆహుతి అయినవి. కడు బీదసాదల ఇండ్లకే నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదంలో చేనేతగాంఢ్ర మగ్గాలు 114. తయారుచేసుకున్న నూలుపేకలుకూడా తగులబడిపోయినవి.

చేనేత వస్త్రాలకు భట్టిప్రోలుకు చాలా ప్రశస్తి కలదన్న విషయం "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

మొత్తంమీద ఈ ప్రమాదంలో దాదాపు 50 వేల రూపాయల ఆస్తి నష్టమైనదని స్థానికులు అంటున్నారు.

కాచవరంలో అగ్నిప్రమాదం

గౌరీదేవిపేట, జూన్ 3—

భద్రాచలం తాలూకా కాచవరం గ్రామంలో మే 31 వ తేదీన ఆకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించినది. సుమారు ఆరువేల రూపాయల నష్టం కలిగినట్లు తెలియుచున్నది.

కాటూరు హత్య

మరికొన్ని వివరాలు

బందరు, జూన్ 3—

కాటూరులో ఇటీవల జరిగిన కాంగ్రెస్‌వాది రామలింగయ్యగారి హత్యను గురించిన వివరాలు క్రిందివిధంగా తెలుస్తున్నవి:

కాటూరు గ్రామం కమ్యూనిస్టులకు ముఖ్య కేంద్రం. ఇక్కడ కమ్యూనిస్టు నాయకులు పెక్కుమంది రహస్యంగా దాగివున్నారట. పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్న వారికి ఈ గ్రామంలో ఆశ్రయ మివ్వబడుతున్నదనికూడా తెలుస్తున్నది.

మే 28 వ తేదీని ఈ గ్రామంవద్ద పోలీస్ స్టేషన్ (ఔట్‌పోస్టు) ఏర్పాటు చెయ్యబడింది.

పోలీసు సూపరింటెండెంటు ఔట్‌పోస్టులోని సబ్ ఇన్‌స్పెక్టర్‌ను, కానిస్టేబిల్సును సస్పెండ్ చేసి దర్యాప్తు జరపడం ప్రారంభించారు.

గత సంవత్సరం వైకలూరు సబ్-జైలునుండి పారిపోయిన ప్రముఖ కమ్యూనిస్టు కాలాది వెంకటేశ్వరరావును అరెస్టు చెయ్యడంలో హత్యచెయ్యబడ్డ రామలింగయ్యగారు సహాయం చేశారట. గన్నవరం తాలూకా నిడమానూరు గ్రామవాస్తవ్యుడు. ప్రముఖ కమ్యూనిస్టు జగ్గయ్యరావు కాటరు అనే ఆతనిని పోలీసులు తరిమి పట్టుకోడానికికూడా రామలింగయ్యగారు తోడ్పడ్డారట.

పోలీసువారు సోదాలు చేస్తున్నారు.

నూజివీడు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు షేక్ నానాసాహెబ్ హత్యజరిగినచోటును చూచారు. స్పెషల్ డిప్యూటీ సూపరింటెండెంట్ మిస్టర్ ఎం. ఎల్. థామస్ రిజర్వుపోలీసుదళం సహాయంతో గాలిస్తున్నారు.

గన్నవరం తాలూకాలో సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ప్రదర్శనాలు జరపకూడదని సబ్ మేజిస్ట్రేటు 144 వ సెక్షన్‌క్రింద ఉత్తరువు జారీ చేసినట్లు తెలుస్తున్నది.

చర్మకారక సంఘానికి కమ్యూనిస్టు పార్టీతో సంబంధం కలదని అనుమానించడంచేత ఆ సంఘంవారికూడా సభలు జరపకూడదని ఉత్తరువుచేశారు.

నెల్లూరుజిల్లా ద్వితీయ గౌడ మహాసభ ఈనెల 24 వ తేదీని కోవూరులో జరుగుతుందని, సభకు జిల్లాకలెక్టర్ శ్రీ మలయప్పన్ ఆహ్వానించబడ్డారని జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ అన్నం శ్రీరాములు గారు తెలుపుతున్నారు.

రేడియో

(మంగళవారం, జూన్ 7)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గీతావళి (రికార్డులు); 7-30 దాలిపర్తి సూర్యనారాయణ (నాగస్వరము); 8-15 పి. రమణకుమారి (పాట); సాయంత్రం 5-30 దాలిపర్తి సూర్యనారాయణ (నాగస్వరము); 6-10 స్థానిక ప్రకటనలు; వాతావరణము, 6-20 ఎం. వి. నాగరాజా (పాట); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 రాష్ట్రపరిపాలనా విషయాలు; 7-30 గాన సుధ (రికార్డులు) 8-30 పి. రమణకుమారి (పాట); 9-15 సితార్ వినయ విద్యాంసుడు; 9-30 చిత్రవాణి (రికార్డులు); 10-0 సమాప్తి.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7-30 టి. ఎస్. కృష్ణయ్యగారి (పాట); 8-15 గీతావళి (రికార్డులు);

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12-30 బి. అచ్యుతరాయన్; (పాట); 1-40 కదంబము (రికార్డులు); సాయంత్రం 4-30 రికార్డులు, 5-30 ఎ. ఎస్. వెంకట్రాయన్ (పిడేలు), 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 వాతావరణము; వాణిజ్య వార్తలు: 6-20 మన్నార్‌గుడి ఎస్. నాగరాజయ్యర్ (పాట): 7-30 రికార్డులు; 9-15 పిడేలు; (వినయ విద్యాంసుడు);

41.32 మీటర్లలో ఉదయం 7 తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు; 8-30 కమలా నాగరత్నం (పాట);

31.28 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మహిళా మండలి; 1-15 తెలుగులో వార్తలు; 2-0 సారంగి (వినయ విద్యాంసుడు); 2-15 ఎం. వై. కామాక్షి (వీణ); 2-45 (రికార్డులు); సాయంత్రం 4.0 కల్యాణం స్వామినాథన్ (పాట); 6-20 రికార్డులు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7-15 రాష్ట్ర పరిపాలనా విషయాలు; 9.30 ఎస్. రాజగోపాలన్; (పాట): 10.0 వాద్య సంగీతము; (రికార్డులు); 10.30 సమాప్తి.

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ దశమి సోమవారం జూన్ 6-వ తేదీ

దశమి పగలు 3.20 గంటలవరకు

హస్త నక్షత్రం సా॥ 4-28 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 12-5 నుండి 1-35 గంటలవరకు

పశ్చిమ గోదావరిజిల్లాకు అదనంగా పోలీసుస్టేషన్‌లు

ఏలూరు, జూన్ 3—

ఆంధ్రజిల్లాలలో దౌర్జన్యవాదం ప్రమాదాన్ని అరికట్టడంనిమిత్తం చేస్తున్న కృషిలో ఒక భాగంగా పశ్చిమ గోదావరిజిల్లాలో కొత్తగా నాలుగు పోలీసుస్టేషన్‌లు నెలకొల్పబడినవి.

ఇందునిమిత్తం భీమవరంలో ఒక సర్కిల్ ఏర్పాటు చెయ్యబడింది.

కడవకొల్లులో పోస్టాఫీసు

కడవకొల్లు, జూన్ 3—

విజయవాడ సబ్ డివిజనల్ పోస్టాఫీసుల ఇన్‌స్పెక్టర్ శ్రీ యన్. సుబ్రహ్మణ్యంగారు కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా కడవకొల్లు గ్రామంలో మే 31 వ తేదీని పోస్టాఫీసును స్థాపించారు.



కేశవర్ధని రూ. 14; షాంపూ రూ. 14. అందరు డీలర్లవద్ద లభిస్తాయి.
లేక సౌత్ ఇండియా కెమికల్స్, క్రాస్‌కట్ రోడ్, కోయంబుత్తూరు వ్రాయండి.

అనుభవ హోమోపతి వైద్య చింతామణి

ఇందు రోగనిదానము, లక్షణనిధిపిక, చికిత్సావిధానము, ఇంజక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు, అనుభవశస్త్రచికిత్సలు వ్రాయబడినవి. ఈ గ్రంథ సహాయముచే ప్రతివారు వైద్యమే చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు ఇయ్యది హోమియో వైద్య శిక్షాలయవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు 6/-లు తృతీయ ముద్రణము నేడే వెలువడినది.

హోమియోపతి మెడికల్ హాల్
కింతాడ కోటపాడు పోస్టు, చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 132
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
7-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806808

రష్యాకు ఫ్రాన్స్ నోట్

పారిస్, జూన్ 5—

కూస్కోలో ఫ్రెంచి చర్చి (మతదేవళం) తాళపు చెవులను ఫ్రెంచి మతగురువుకు ఇచ్చివేయడానికి సోవియెట్ ప్రభుత్వం నిరాకరించిన సందర్భంలో తీవ్రమైన ఆక్షేపణ తెలుపవలసినదిగా ఫ్రాన్స్ విదేశాంగ శాఖ మాస్కోలోని తన రాయబారికి ఉత్తరవు చేశానని ప్రకటించింది.

అట్లాంటిక్ సంధి

అమెరికా సెనేట్ ఉపసంఘం పరిశీలన

వాషింగ్టన్, జూన్ 6—

అట్లాంటిక్ ఒడంబడిక పాఠంపై దర్చలు జరిపిన అమెరికా సెనేట్ విదేశవ్యవహారాలసంఘం రేపు అంతిమ నిర్ణయం చేయగలదు.

తదనంతరం ఒకవారంలోగా ఆ నివేదికను సెనేట్ దర్చించగలదు.

న్యాయపాలనలో రాష్ట్రాల, సంస్థానాల మధ్య భేదానికి స్వస్తి

ఏ హైకోర్టు తీర్పుపైనైనా సుప్రీం కోర్టుకు అప్పీలు అవకాశం

సుప్రీంకోర్టు అధికారాన్ని పార్లమెంట్ పరిమితం చేయరాదని రాజ్యాంగ పరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 6—

సివిల్ అప్పీల్సు విషయంలో సుప్రీంకోర్టు జూరిస్‌డిక్షన్‌ను నక్రమపరచే అధికారాన్ని పార్లమెంట్‌కు యివ్వడమా, మానడమా అనే విషయమై నేడు భారత రాజ్యాంగపరిషత్తులో పెక్కుమంది సభ్యులు చర్చ జరిపారు.

పార్లమెంట్‌కు ఈ అధికారమివ్వడం అవసరమని చెబుతూ ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా ప్రతిపాదించిన సవరణను తుదకు త్రోసిపుచ్చి, రాజ్యాంగ విధాన పాఠంలోని 111 వ సూత్రాన్ని డాక్టర్ అంబేద్కర్, శ్రీ రాయ్ బహదూర్‌లు ప్రతిపాదించిన సవరణలతో పరిషత్తు ఆమోదించింది.

రాష్ట్రాలలోను, సంస్థానాలలోను ఏకోర్టు యిచ్చే తీర్పుపైనైనా అప్పీలు చేసుకోడానికి సుప్రీంకోర్టు అనుమతించవచ్చుననికూడా పరిషత్తు నిర్ణయించింది.

ఈ జూరిస్ డిక్షన్ రాష్ట్రాలవరకే గాని, సంస్థానాలకు వర్తించకూడదని అసలు 112వ సూత్రంలో పొందుపరచబడిందికాని, ఈ విచక్షణను రద్దు చెయ్యాలని శ్రీ రామ్‌సహాయ్ ప్రతిపాదించిన సవరణ అనంతరం ఆమోదించబడిండి.

ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా తన సవరణను ఆమోదించవలసిందని పరిషత్తునుకోరుతూ, సివిల్ కేసులు ఎక్కువైపోయి సుప్రీం కోర్టుకు గుక్కతిప్పుకొనడం వీలుకాకపోతే, సుప్రీంకోర్టుకు అప్పీలుచేసే హక్కు విషయమై పార్లమెంట్ పునఃపరిశీలన జరిపి, దాని జూరిస్ డిక్షన్‌ను నక్రమపరచగలిగి వుండాలని పేర్కొన్నాడు.

20,000 రూపాయలకు తక్కువకాని మొత్తంపై కాపీ, లేదా పార్లమెంటు అన్యథా నిర్ధారించగల మొత్తంపై కాపీ వివాదం యేర్పడినప్పుడు హైకోర్టునుంచి సుప్రీం కోర్టుకు అప్పీలు పెట్టుకోవచ్చునని సూచిస్తూ డాక్టర్ అంబేద్కర్ ఒక సవరణ ప్రతిపాదించారు.

శ్రీ తిరుమల రావుగారు మాట్లాడుతూ, రాజ్యాంగవిధానపాఠంలో సూక్ష్మాతిసూక్ష్మములైన అన్నివివరాలను పొందుపరచడం అనభిలషణీయమనీ, అందరికీ న్యాయం కలుగజేయ్యాలని ఆశించేటప్పుడు రాజ్యాంగవిధానంలో ఇన్నినిరతములు వుండకూడదని వక్కాణించారు.

(మిగతా 2 వ పేజీలో)

జర్మనీ సమస్యా పరిష్కారానికి అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల స్థిర సంకల్పం

—ఫ్రెంచి విదేశాంగమంత్రి షూమన్ సూచన

పారిస్, జూన్ 6—

"జర్మనీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే దృఢసంకల్పమే లేకపోయినట్లయితే, అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు పారిస్‌లో సమావేశమై వుండేవారే కాదని" ఫ్రెంచి విదేశాంగమంత్రి ముష్యూర్ రాబర్ట్ షూమన్ నేడు పేర్కొన్నాడు.

ఉత్తర ఫ్రాన్సులో సార్లివమైన్స్‌దగ్గర జరిగిన పౌరసన్మాన సభలో ముష్యూర్ షూమన్ ప్రసంగిస్తూ కొన్ని వారాలలో పరిస్థితిలో క్లిష్టత తొలగి మరింతగా ధైర్యవిశ్వాసాలు కలగనవచ్చునన్నాడు.

"పెక్కువారాలపాటు మేము విశ్రాంతంగా కృషి చెయ్యవలసిన అవశ్యకత కలదు. సమావేశ ఫలితంపై ఇప్పుడప్పుడే తొందరపడి ఏ సంగతినైనా చెప్పడం దుస్సాహం" అని కూడా ఫ్రెంచి విదేశాంగమంత్రి అన్నాడు.

పాశ్చాత్య రాజ్యాలు వాయిదా కోరవచ్చు

యునైటెడ్‌స్టేట్స్ నాయకత్వాన పారిస్‌లో మంతనాలు సాగిస్తున్న పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు అగ్రరాజ్య చతుష్టయం మధ్య ఒడంబడికకు ఈవారంలో కొత్త అవకాశాలు కలిపించడానికి సమావేశం వాయిదా వెయ్యవలసినదిగా కోరవచ్చునని పరిశీలకులు తెలుపుతున్నారు.

బెర్లిన్ సమస్యపై రహస్య సమాలోచనల కోసం నలుగురు విదేశాంగమంత్రులు రేపు మూడవసారిగా సమావేశమౌతున్నారు.

ఇంతవరకు సాధించిన విశేషమేమీ లేకుండానే ఈ మూడవ సమావేశం జరుగుతూవుంది.

పశ్చిమ యూరోపియన్ రాజ్యత్రయం విదేశాంగమంత్రులు పాల్గొనవలసిన ఇతర సమావేశాలు, కార్యక్రమాలు ఎన్నో వున్నందున ప్రస్తుతపు పారిస్ చర్చలు ఏకొత్తదంతాను త్రొక్కని పక్షంలో ఈ సమావేశాన్ని సరి సమాప్తి నొందించడానికే వీరు యిష్టపడగలరని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్, ఫ్రెంచి విదేశాంగమంత్రి ముష్యూర్ రాబర్ట్ షూమన్‌లు జూన్ 25 వ తేదీని జరుగనున్న పశ్చిమ యూరోపియన్‌రాజ్యాల యూనియన్ సలహా సంఘసమావేశానికి లగ్జెంబర్గ్ పోవలసి వున్నారు.

వాషింగ్టన్‌వదలి మూడువారాలకంటె ఎక్కువ కాలంబయట వుండడానికి తనకు అవకాశంలేదని లేదని అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ ఆచిసన్ అప్పుడే స్పష్టీకరించారు.

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు రేపు బెర్లిన్‌లో సమావేశమైనప్పుడు నాలుగు రాజ్యాల కంట్రోల్ సంఘ పునస్థాపనను గురించి మొత్తం బెర్లిన్ నగరానికి ఒక సిటీ కౌన్సిల్‌ను ఏర్పాటు చెయ్యడాన్ని గురించి చర్చిస్తారు.

ఇంతపూర్వం జరిగిన బహిరంగ సమావేశం ధోరణినిబట్టి, ఇప్పుడు సాగుతున్న రహస్య సమావేశ వర్తమానాలనుబట్టి, అటు రష్యాగాని, ఇటు పాశ్చాత్య రాజ్యాలుగాని చర్చల నిర్వహణను పూనికతోను, ఉత్సాహంతోను జరపడం లేదని గ్రహించవచ్చు.

ఉభయపక్షాలు తమ ప్రతిపాదనలను పేర్కొన్నవి. తరువాత సంగతి సందర్భాలను రష్యా తెలియజేయాలని పాశ్చాత్యరాజ్యాలు, పాశ్చాత్య రాజ్యాలే కర్తవ్య నిర్ణయానికి గడంగవలెనని రష్యా నిరీక్షిస్తున్నవి.

కోమిన్‌ఫారమ్ సమర్థనకు రష్యన్ నాయకుల పూనిక

స్టాక్‌హోమ్ జూన్ 4—

పారిస్‌లో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశం జరుగుతున్న సమయంలోనే కోమిన్‌ఫారంను సమర్థిస్తూ మాస్కోలోని సోవియెట్ నాయకులు తీవ్రప్రచారం ప్రారంభించారు.

ప్రపంచమంతటా కోమిన్‌ఫారమ్ కార్యకలాపాలను బలపరచడం కోసమే ఈ ప్రచారం నిర్దేశించబడినదని తోస్తున్నది.

బోల్షివిస్ట్ ఉద్యమంపై లెనిన్ వ్రాసిన "ఒక అడుగు ముందుకు-రెండడుగులు వెనుకకు" అనే పుస్తకం ప్రకటించబడిన 45 వ వార్షిక దినోత్సవాన్ని పురస్కరించుకొనే రష్యన్ నాయకులు కోమిన్ ఫారాన్ని సమర్థిస్తూ పత్రికా ప్రచారం ప్రారంభించారు.

కోమిన్ ఫారం సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడమే సోవియెట్ కమ్యూనిస్ట్ పార్టీ ఆశయమని సోవియెట్ పత్రికలు ప్రకటించాయి.

మరొక యుద్ధమే సంభవిస్తే—?

బ్రిటన్, ఫ్రాన్సులు కలిసే పోరాడుతాయి

మాంట్‌గోమరీ ప్రకటన

హెర్మన్‌విల్లి, (నార్వే) జూన్ 5—

ఒకవేళ మరొకయుద్ధం సంభవించే టట్లయితే బ్రిటిష్ సైనికులు ఫ్రెంచిసైనికులతో కలిసి పోరాడడం ముమ్మాటికీ తథ్యమని ఈ విషయం ప్రత్యేకంగా వివరించ నగత్యంలేదనీ పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ సేనాని ఫీల్డ్‌మార్షల్ వైకౌంట్ మాంట్‌గోమరి నేడు ఇక్కడ జరిగిన ఆంగ్లో, ఫ్రెంచి పౌరుల సమావేశంలో అన్నాడు.

కరాచీ, జూన్ 6—

పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు చౌదరీ ఖలీకుజ్జమాన్ ఈ నెల 15 వతేదీనుంచి 15 రోజులపాటు తూర్పు పాకిస్థాన్ పర్యటన జరుపుతారు.

ఇటలీ వలసరాజ్యాల పునః సంపాదన: గ్రుడ్డి జాతీయ ప్రచారం ప్రమాదమని గాస్పెరీ హెచ్చరిక

మెపిన్, జూన్ 5—

తమ పూర్వపు వలసలను రాబట్టుకొనే కోరికతో ఇటాలియన్ ప్రజలు తిరిగి గ్రుడ్డి జాతీయతత్వాన్ని అవలంబించబూనడం అత్యంత ప్రమాదకర పరిణామాలకు దారితీయ గలదని ప్రధాని ఆల్సిడీ డీ గాస్పెరీ తన క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో నేటిరాత్రి హెచ్చరించాడు.

సీనార్ గాస్పెరీ ఇంకా ఇలా అన్నాడు:

"ఆఫ్రికన్ ప్రజల స్వాతంత్ర్యంపట్ల ఇటలీకి సానుభూతి లేకపోలేదు. తమ స్వాతంత్ర్య సంపాదన యత్నాలలో ఇటలీ వారికి సర్వవిధాల సహాయపడగలదుకూడా.

"అయితే, ఈ ఆఫ్రికన్ వలసలను తిరిగి రాబట్టుకొనడం విషయమై మనం ఎన్ని కోరికలను పెట్టుకొన్నప్పటికి అగ్రరాజ్యాలు చెయ్యదగు నిర్ణయాలకు కట్టుబడి వుండక తీరదు.

"అట్లాంటిక్ ఒడంబడిక తగని కష్టాలం తెచ్చిపెట్టింది ఆ వకీన ఈ ఒడంబడికలో ఇటలీ పాల్గొంటున్నదనే ప్రశ్న ఉదయించదు. ఈ ఒడంబడికలో పాల్గొనడంవల్ల ఇటలీకి లాభంకలగగలదనే ప్రభుత్వం విశ్వసిస్తున్నది."

కమ్యూనిస్టు ఉపద్రవం

ప్రధాని గాస్పెరీ ఉపన్యసించడానికి పూర్వం ఇటలీ దేశీయమంత్రి సీనార్ మారియో సెల్బా ప్రసంగిస్తూ దేశస్వాతంత్ర్యానికి కమ్యూనిస్టుపార్టీ మహోపద్రవం సంఘటిస్తున్నదని అన్నాడు.

చెన్నరాష్ట్రంలో తిరిగి పన్నుల హెచ్చింపు

వాణిజ్యపు పంటలపై, సినిమాలపై అదనపు రాబడికి కొత్త ప్రతిపాదనలు

తగుబిల్లులను మద్రాస్ ప్రభుత్వం ప్రకటించగలదట

మద్రాసు, జూన్ 6—

ఈ సంవత్సరం బడ్జెట్‌లో కలిగిన లోటును భర్తీ చేయడానికి మద్రాసు ప్రభుత్వం విధించే కొన్ని పన్నులకు సంబంధించిన బిల్లులు త్వరలో అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడగలవని తెలుస్తున్నది.

సినిమా ప్రదర్శనాలపై పన్ను విధించడానికి వీలుగా వినోదపుపన్ను చట్టాన్ని సవరించడానికి తలపెట్టిన బిల్లుకూడా వీటితోపాటు ప్రకటించబడగలదు. చెన్నపురిలో ప్రదర్శనానికి ఐదు రూపాయలచొప్పున సినిమా ప్రదర్శకులనుంచి వసూలు చేయబడుతుంది. పెద్ద మునిసిపాలిటీలలో ప్రదర్శనానికి నాలుగురూపాయల చొప్పున చిన్నమునిసిపాలిటీలలో మూడు రూపాయలచొప్పున, తక్కిన చిన్న ప్రదేశాలలో రెండు రూపాయల చొప్పున పన్ను వసూలు చేయబడుతుంది.

ఈ పన్ను మూలంగా 14 లక్షల రూపాయల రాబడివుండగలదట. ఈపన్ను 1949 జూలై 1 వ తేదీ నుంచి విధించబడగలదట.

వాణిజ్యపు పంటలపై పన్ను హెచ్చింపు

కొన్ని వాణిజ్యపు పంటలపై లోగడ రూపాయకు మూడు పైసల చొప్పున విధించబడిన పన్నును 4½ పైసలకు హెచ్చించడానికి వీలుగా మద్రాసు అమ్మకపు పన్ను చట్టానికి సవరణ చేయడానికి కూడా మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పన్ను కూడా జూలై 1 వ తేదీనుంచి విధించబడుతుంది దీనివల్ల దాదాపు ఒకకోటి రూపాయల అదనపు రాబడి వుంటగలదు ఈ వాణిజ్యపు పంటలపైన పంట సమయంలో పన్నును మినహా యించాలనే అభిప్రాయాన్ని ప్రభుత్వం మానుకుంది.

మూడవ పన్ను మద్రాసు మోటారు వెహికల్ పన్నుచట్టం సవరణకు సంబంధించింది ఈ సవరణమేరకు బస్సులు, టాక్సీలు, లారీలపైన మూడు నెలలకొకమారు విధించిన పన్ను హెచ్చించబడుతుంది

పత్రికలను, తక్కిన చోటను ప్రచురించే ప్రకటనలపై నూటికి 10 రూపాయల ప్రకారం పన్ను విధించడానికి ఒక బిల్లును మద్రాసు ప్రభుత్వం ప్రతిపాదించనున్నది.

ఈ బిల్లులోని వివిధాంశాలు పరిశీలించి నిబంధనలను సిద్ధపరచడానికి కొంతకాలం పడుతుందని భావించబడుతున్నాది.

ఇన్ని పన్నులు విధించినప్పటికి ఈ సారి బడ్జెట్టులోని నాలుగుకోట్ల రూపాయల లోటును పూర్తిగా భర్తీచేయలేక పోతున్నామని ఆర్థికశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు పత్రికా ప్రతినిధులతో అన్నారు.

పొరుగు రాజ్యాలపై గ్రీస్ ఫిర్యాదు

గెరిల్లాలకు సాయపడుతున్నవని

ఏథెన్సు, జూన్ 5—

గ్రీక్ విదేశాంగమంత్రి సాల్దిరాస్ మిత్రరాజ్య సమితి సెక్రెటరి జనరల్ ముష్యూర్ ట్రిగ్వీలీకి నేడు ఒక తంతినిస్తూ ఆల్బేనియా, బల్గేరియా యూగోస్లావియాల పైఖరి పూర్తిగా మారని పక్షంలో మిత్రరాజ్యసమితి ఇతోధిక తీవ్రచర్యలు తీసుకోవడం అవసరం కాగలదని అన్నాడు.

"సమితి జనరల్ అసెంబ్లీ వలదని ఆదేశించినప్పటికీ వినక ఈమూడు రాజ్యాలు గ్రీస్ గెరిల్లాలకు యిదా పూర్వంగా సహాయం కొనసాగిస్తూనే వున్నవని చెప్పడానికి నేను మిక్కిలి చింతిస్తున్నా"నని ముష్యూర్ సాల్దిరాస్ అన్నాడు.

ముఖ్యంగా ఆల్బేనియా సహాయం మరీ హెచ్చిపోయిందనీ, గత నవంబర్ 10 వ తేదీన జనరల్ అసెంబ్లీ నియమించిన మధ్యవర్తి సంఘంవారి ప్రతిపాదనలకు తాము కట్టుబడి, పరిహస్తుల ఒడంబడికలను చేసుకొనడానికి తాము సిద్ధపడగా ఆల్బేనియా, బల్గేరియా, యూగోస్లావియాలు అందుకు నిరాకరించినవనీ ముష్యూర్ సాల్దిరాస్ అన్నాడు.

సిరియాకు కొత్త అధ్యక్షుడు

జూన్ 25 వ తేదీని ఎన్నిక

డమాస్కస్, జూన్ 5—

సిరియన్ ప్రజలు జూన్ 25 వ తేదీని తమ కొత్త అధ్యక్షుని ఎన్నుకొంటారని నేడు అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

ఈ ఎన్నిక రహస్యపు వోటింగ్ విధానాన్ని అనుసరించి జరుగుతుంది.

అధ్యక్షుని ఎన్నికకు పిమ్మట నాలుగు నెలలలోపుగా కొత్త రాజ్యాంగ విధానాన్ని సిద్ధం చేయించి పార్లమెంట్‌లోగాని ప్లెబిసైట్ ద్వారాగాని ప్రజామోదాన్ని సంపాదించే అధికారం కూడా అధ్యక్షునకు యివ్వబడింది.

కరాచీ, జూన్ 5—

బదేండ్లలో తూర్పుపాకిస్థాన్‌లో కొల్లలు కొద్దీ తింపి గింజలు లభించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ఆహారశాఖ ఒక ప్రణాళికను సిద్ధపరుస్తున్నట్లు ఆదివారం నాడు కరాచీలో అధికారికంగా తెల్లడి చెయ్యబడింది. ఈ ప్రణాళికను అమలుపరచడానికి ఐదుకోట్ల రూపాయల వ్యయం కాగలదట.

ఉద్యోగ విరమణకు పోలిష్ ఉపప్రధాని యత్నం

లండన్, జూన్ 5—

తాను పూర్తిగా ట్రేడ్ యూనియన్ ఉద్యమం కోసమే తనకాలాన్ని వినియోగించగలగడం కోసం మంత్రి పదవినుంచి తప్పుకోవీయవలసిందిగా పోలిష్ అధ్యక్షుని కోరానని ఉప ప్రధాని ముష్యూర్ అలెగ్జాండర్ జవాకీ నిన్నరాత్రి అన్నాడు.

కలకత్తాలో పోలీసు కాల్పులు

ఒకని మృతి, పలువురికి గాయాలు

కాంగ్రెస్ ప్రచారకుల బహిరంగసభపై అల్లరిమూకలచే మంటల బాంబుల ప్రయోగం

కలకత్తా, జూన్ 5—

పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ బైఎలెక్షన్ సందర్భంలో కాంగ్రెస్‌వారు నేటి సాయంకాలం దక్షిణ కలకత్తాలో జరిపిన బహిరంగ సభలో అల్లరి చేసి, అనంతరం ఒక దుకాణానికి, మూడు కాంగ్రెస్ వాన్‌లకు నిప్పు పెట్టిన ఒక గుంపును చెదరగొట్టడానికి పోలీసులు తుపాకులు పేల్చారు. తత్ఫలితంగా ఒకరు మరణించారు.

పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ దక్షిణ కలకత్తా నియోజకవర్గం బైఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సురేష్ చంద్రదాస్‌ను బలపరచడానికై దేశప్రియ పార్కులో ఈ సభజరుప బడింది.

దౌర్జన్యపరులు సభికులపై మంటల బాంబులను, చెప్పులను కర్రలను విసరగా ప్రముఖ కాంగ్రెస్ ప్రచారకులతో సహా 25 మంది గాయపడ్డారు.

సభ ప్రారంభమైన 15 నిమిషాలకు సభికులలో ఒక వర్గంవారు చెప్పులు, కర్రలు విసరివేశారు. అనంతరం నాటుబాంబులనుకూడా విసరి సభను భగ్నం చేశారు. తదనంతరం కొందరు దుండగీండ్రు రాష్ బిహారీ ఎవెన్యూలోని ఒక ఫర్నిచర్ దుకాణంపై దాడిచేసి కిటికీలను బద్దలు కొట్టి నిప్పు అంటించారు అదేదారినే వెళుతున్న మూడు కాంగ్రెసు వాన్‌లకుకూడా నిప్పు అంటించారు.

బైఎలెక్షన్ సందర్భంలో రష్యారోడ్డు, రాష్ బిహారి ఎవెన్యూ కలిసేచోట కాంగ్రెస్‌వారు నెలకొల్పిన ఒక కార్యాలయాన్ని ఒక గుంపు తగులబెట్టినట్లు యునైటెడ్‌ప్రెస్ తెల్పుతున్నది

జాతీయ పతాకకు అవమానం

దేశప్రియ పార్కులో జరిగిన సభలో కొన్ని కుర్చీలు దగ్ధం చెయ్యబడినవి. జాతీయ పతాక కూడా తగుల పెట్టబడింది

అనంతరం పోలీసులు శ్రీ శరత్ చంద్రబోస్ పార్టీకిచెందిన ఒక ప్రచారక కార్యాలయాన్ని సోదా చేశారు.

ఈ బైఎలక్షన్‌లో నలుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు అభ్యర్థుల తరఫున చేయబడుతున్న ప్రచారంలో కొన్ని దుర్ఘటనలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

పోటీకోవాల్గొనే నలుగురు అభ్యర్థుల పేర్లు క్రింద తెల్పబడినవి:

శ్రీ సురేష్ చంద్రదాస్ (కాంగ్రెస్), శ్రీ శరత్ చంద్రబోస్ (సోషలిస్టు రిపబ్లికన్‌పార్టీ), శ్రీ డి. రాయ్ చౌదరి (డెమొక్రాటిక్ వాన్‌గార్డ్), శ్రీ ఎస్. పి. రాయ్ (స్వతంత్ర) శ్రీ దాస్, శ్రీ శరత్ చంద్రబోస్ మధ్యనే పోటీ తీవ్రంగా వుండగలదని తెలుస్తున్నది.

కాంగ్రెస్ నాయకుని ఖండన

కలకత్తా జూన్ 6—

దేశప్రియ పార్కులో నిన్న సాయంకాలం కాంగ్రెస్‌వారు జరిపినసభకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ ప్రియరంజన్ సేన్ నేడు ఒక ప్రకటన చేస్తూ కాంగ్రెస్ ఎన్నికప్రచారాన్ని అణచివెయ్యాలనే ఉద్దేశంతోనే దాడి జరిగిందని పేర్కొన్నారు. ఇటి దౌర్జన్య కాండను వెంటనే తుదముట్టించాలని విజ్ఞప్తిచేశారు.

బైఎలక్షన్ సందర్భంలో జూన్ 12 వ తేదీని పోలింగ్ జరుగుతుంది. కాంగ్రెస్‌వారు తమ అభ్యర్థి తరఫున ప్రచారం చెయ్యడానికి తొలిసారిగా నిన్నటే సభ జరిపారట.

నిన్న జరిగిన దుర్ఘటనల ఫలితంగా క్రింద తెల్పబడిన కాంగ్రెసు నాయకులు గాయపడ్డారు.

శ్రీ బి జయసింగ్ నహర్ (పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ కోశాధికారి). శ్రీ ఎ. చటర్జీ (కాంగ్రెస్ సేవాదళాధిపతి). శ్రీ సుధీర్ ఘోష్ (ఉత్తరకలకత్తాజిల్లా కాంగ్రెస్‌సంఘం కార్యదర్శి)

దుండగీండ్రు నిన్న బస్సుకార్లమునూడా ధ్వంసంచేశారని. ఒక వానును నాలుగుసార్లు తగులబెట్టినారని యిప్పుడే తెలియవచ్చింది. అగ్నిమాపక దళంవారు మూడువర్యాయాలు మంటలను ఆర్పివేసినారు

దుండగీండ్రు తగులబెట్టిన ఫర్నిచర్ దుకాణం శ్రీ సురేష్‌చంద్రదాస్‌కుచెందినదనీ, ఎన్నికప్రచార కార్యాలయాన్ని ఆయన తన దుకాణంలో నెలకొల్పాడని తెలియవచ్చింది. ద్రావకంబుడ్లు, మంటల బాంబులు, ఇనుప పూచలతో దుండగీండ్రు దాడిచెయ్యగా కాంగ్రెస్ ప్రచారకులు వారిని తరిమి వేశారట. అంతట దుండగులు మరికొందరిని వెంటవెడుకొని మరికొన్ని బాంబులతో దాడిచేసి దుకాణంలోని అలంకార సామగ్రిని దగ్ధం చేశారట.

దుండగులు మొత్తం మూడు కాంగ్రెస్ పతాకాలను దగ్ధంచేసినట్లు తెలుస్తున్నది.

అమెరికా, ఆఫ్ఘనిస్థాన్‌లమధ్య కలతలు: ఒక అమెరికన్ కంపెనీతో జరిగిన ఒడంబడిక రద్దు

లండన్, జూన్ 5—

ఆఫ్ఘనిస్థాన్-యునైటెడ్ స్టేట్సుఆఫ్ అమెరికాల సంబంధబాంధవ్యాలు నానాటికీ తీవ్రంగా విషమిస్తున్నవని మాస్కో రేడియో నిన్న రాత్రి ప్రకటించింది.

తనదేశంలో ప్రకృస్థావరాల నిర్మాణంనిమిత్తం ఒక అమెరికా కంపెనీతో 1945 వ చేసుకున్న ఒడంబడికను ఆఫ్ఘన్ ప్రభుత్వం రద్దు చేసుకొందని కాబూల్ దైనిక పత్రికలో ప్రకటించిన వార్తను మాస్కోరేడియో ప్రకటించింది.

ఈ అమూల్యమైన కట్టడాల నిర్మాణాన్ని అమెరికాకంపెనీ అమెరికా కూలీలకు అప్పగించిందని, వారు వాటిని నిదానంగా కట్టడంమాత్రమే కాక, సరిగా కటలేకపోయారని, చేయవలసిన పనికి అవసరమైన సాంకేతిక నిపుణులకంటె మూడింతలమందిని అధికంగా నియమించిందని ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆరోపించిందనికూడా మాస్కోరేడియో తెలిపింది.

ఆసియాకు ఆర్థిక సహాయం

కమ్యూనిజం వ్యాప్తి నిరోధానికి అవసరమని నయాట్ వాదం

లండన్, జూన్ 4—

యూరపులో కమ్యూనిజం వ్యాప్తి అరికట్టబడిన తర్వాత అది ఆసియాలో విస్తరించడం ప్రారంభించిందని బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు మిస్టర్ యల్. డి. గామన్స్ బి. బి. సి. నారి శుక్రవారం దర్చలో పాల్గొంటూ చెప్పారు. ఈ దర్చ మలయా పరిస్థితిపై కన్సర్వేటివ్ సభ్యుడు మిస్టర్ గామన్స్‌కు, లేబరు సభ్యుడు మేజర్ వుహో నయాట్‌కు మధ్య జరిగింది.

"పెకింగ్, కలకత్తాలమీదుగా పారిస్‌కు పోవడం దగ్గరత్రోవ" అని లెనిన్ చెప్పిన పథకాన్ని స్టాలిన్ అమలు జరుపుతున్నాడని మిస్టర్ గామన్స్ అన్నాడు. ఆసియా అంతా కమ్యూనిజం వ్యాప్తిస్తే ఆస్ట్రేలియాకుకూడా ఆదేశాలపడుతుందని, తర్వాత యూరపును కూడా కమ్యూనిజం నుంచి రక్షించడం ఎసరితరమూ కాదనే తాను భావిస్తున్నట్లు ఆయన వివరించారు. బలప్రయోగం ద్వారానే ఆసియాలో కమ్యూనిజాన్ని అరికట్ట కలుగుతామని పేర్కొన్నారు. చాంగ్‌కైషేక్ ప్రభుత్వంవలెనే బర్మా ప్రభుత్వంకూడా భగ్నమై పోతున్నదన్నాడు.

బ్రిటనుతోపాటు పశ్చిమ యూరపురాజ్యాలన్నీ కలిసి ఆసియాకు ఆర్థికంగా తోడ్పడటం ఉత్తమ మార్గమని మేజర్ వుహోనయాట్ సమాధానంగా చెప్పారు. బర్మా ప్రభుత్వం దేశీకమే ప్రజాశక్తియంగిగల ఎక్కువలైన యువకులతో కూడివున్నదన్నాడు. ఒకసారి బర్మా కమ్యూనిస్టులచేతిలోకి పోతే ఆ ప్రాంతాలతో కామన్‌వెల్తు సంబంధాలు కొనసాగించడం చాలా కష్టం. అందుచేత బర్మా ప్రభుత్వానికి కూడా మనం సాయంచేయాలని మేజర్ నయాట్ పేర్కొన్నాడు.

ఇండొనేసియన్ రిపబ్లికనులతో డచ్చివారు వెంటనే సమాధానపడి ప్రభుత్వంతో వారికి ప్రముఖస్థానం యివ్వాలని ఆయన సూచించాడు. ఆగ్నేయాసియాలో పశ్చిమ యూరోపా రాజ్యాలకు స్థానంకావాలంటే ఇకపై, మున్పెన్నడు వందసంవత్సరాల నాటి పాతవిధానాలను విడనాడక తప్పదనీ, ఇది వరకువలె అధికారం చెలాయించడమూని, మిత్రులవలె, భాగస్వాములవలె ఉచ్చస్థానం నిలుపుకోవాలని మేజర్ నయాట్ పేర్కొన్నాడు.

చైనా అంతటినీ కమ్యూనిస్టులు ఆక్రమించుకొన్నాక పశ్చిమరాజ్యాలపట్ల వారు వహించగల వైఖరి ఆగ్నేయాసియా అంతటా చెదరివున్న చైనా ప్రజలమైకి ద్రోహదమిస్తుందని మేజర్ నయాట్ వివరించారు. ఇంకా యిలా అన్నారు:

"చీనాలోని కమ్యూనిస్టు ప్రభుత్వంతో స్నేహ సంబంధాలు నెలకొల్పుకోవడానికి మనం ముఖ్యంగా ప్రయత్నించాలి. చైనా కమ్యూనిస్టులు మాస్కో చెప్పుచేతులలో వుండకుండా వారిని మనవైపుకు ఆకర్షించాలి హాంకాంగ్‌ను రక్షించుకోవాలనే విషయంతో ఏకీభవిస్తున్నప్పటికీ చైనాలోని కమ్యూనిస్టు ప్రభుత్వంపట్ల "బెదిరింపు విధానం" అవలంబించడానికి నేను వ్యతిరేకిని."

ఆదివారాలలో బ్రిటిష్ రైలు కార్మికుల సమ్మె

లండన్, జూన్ 5—

బ్రిటన్ ఈశాన్యప్రాంతంలో నేడు 13 రైళ్లు మాత్రమే ప్రయాణం చేశాయి.

ఆదివారాలుకూడా కొందరు ఇంజన్ డ్రైవర్లు ఫైర్మన్ ఇంటివగర వుండకుండా డ్యూటీలో వుండాలన్న ఉత్తర్వుకు వ్యతిరేకంగా పరసను ఇప్పటికి మూడు ఆదివారాలనుంచి సాగుతున్న సమ్మె ఫలితంగా స్థానిక రైళ్లు 250 దూరప్రయాణపు రైళ్లు 80 రద్దు చెయ్యబడ్డాయి.

ఉష

సచిత్ర సినిమా మాసపత్రిక

జూన్ నెలకు 12 వ తేదీకి వెలువడుతుంది ఇంతవరకు పాఠకుల అభినందనలు పొందిన "ఉష" గేజ కాగితంతో, ఆకర్షణీయమైన బొమ్మలతో మరీ అందంగా తయారవుతుంది సినిమా తారల జీవితచరిత్రలు - సినిమా పరిశ్రమ వివరాలు చిత్రసమీక్షలు ప్రత్యేక ఆకర్షణ. మీ కాపీ ముందుగా రిజర్వు చేసుకోండి ఏజంట్లు లేనిచోట్ల ఏజంట్లు కావాలి అన్ని వివరాలకు: మేనేజర్ "ఉష", ఏలూరు.

యం. యస్. యం. హైస్కూలు

గూడవల్లి

నడింపల్లి (పోస్టు) - గుంటూరు జిల్లా

జిల్లాబోర్డుల స్కేల్సుపై. మామూలు కరువు భత్యంపై క్రింద వివరించబడిన పదవులకు వెంటనే ఉపాధ్యాయులు కావాలి:

1. బి ఇడీలు.- మాథమాటిక్స్‌వారు ఇద్దరు. సైన్సువారు ఒకరు. హిస్టరీవారుగాని, జాగ్రఫీవారుగాని ఇద్దరు 2 వై. యం. సి. ఎ హయ్యర్ ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్ ఒకరు. 3 ఒటీర పరీక్షల (డ్రాయింగ్) ఇన్‌స్ట్రక్టర్ ఒకరు. 4 హిందీపండిట్ ఒకరు (ప్రవారం) అనుభవం కలిగివున్న ఉపాధ్యాయులకు తొలి అవకాశం (గ్రాడ్యుయేట్సుకూడా దరఖాస్తులు పంపుకోవాలి దరఖాస్తులు కరెస్పాండెంట్ పేర పంపాలి

కావలయును

చింతక్రింది కనకయ్య హైస్కూలు,

మంగళగిరి

1. మగువు బి యిడి టీచర్లు (ఇద్దరు కెళ్లల బి. యు డి. లు, ఒక కెమిస్ట్రి బి. యిడి.)
2. అయిదుగురు సెకండరీ గ్రేడ్ టీచర్లు.
3. ఒక తెలుగు పండితుడు.
4. ఒక హిందీ పండితుడు.
5. ఒక వ్యాయామ టీచరు (వై. ఎమ్. సి. ఎ హైయరు.)
6. ఒక ఫిజికల్ ట్రైనింగు ఇన్స్‌పెక్టరు (వై. ఎమ్. సి. ఎ. హైయ్యరు)
7. ఒక డ్రాయింగు టీచరు (హైయరు)
8. ఒక క్రాఫ్ట్ ఇన్స్‌పెక్టరు (ఫ్రీ.)

లోకల్‌బోర్డు స్కేల్సు ప్రకారం జీతము. గవర్నమెంటు రేట్ల ప్రకారం కరువుభత్యము ఇవ్వబడును. వయస్సు, యోగ్యతలు, పూర్వానుభవముతో 15-6-49 లోగా యీ క్రిందివారికి దరఖాస్తులు పంపుకొనవలయును. వ్యయముగా చూడబడినవారని కోరబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చుతో 19-6-49 న యీ క్రిందివారిని చూచుటకు సిద్ధముగా నుండవలయును. ఉద్యోగము ఇవ్వబడినవారు వెంటనే ప్రవేశించుటకు సిద్ధముగా నుండవలయును.

వేసవి సెలవుల అనంతరము మా హైస్కూలు 21-6-49 న తెరువబడును. ఈ సంవత్సరంలో క్రొత్తగా నాల్గవ ఫారములో రెండవ సెక్షను, మూడవ, రెండవ ఫారములలో మూడవ సెక్షను తెరువబడును.

మంగళగిరి, 6-6-49. } దాదివర్తి శ్రీకంఠము, బి. ఏ., యల్. యల్. బి. సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్.

పశువులు పోయినవి

నా శాలాకు ఈ క్రిందిగురుతులు గల 2 పడ్డలు, 2 గేదెలు వెంకటేశం క్రితము పోయినవి. కాబట్టి జాడ తెల్పినవారికి రు 50 బహుమానము ఇవ్వబడును. వీటిని గ్రామ బందిలి దొడ్డిలో పెట్టినయెడల ఒకవేళ వాటికిఅయిన బందిలీయిచ్చి తరి తెచ్చుకొనగలవారము. ఈ సంగతి మాకు తెలుపు చేయకుండా తెలియపర్చగలందులకు కోరుచున్నాము

1 6 సం. పొడవు, వెనుక కొమ్ములు. 2 సం. వయస్సుగల నల్ల వడ్డదూడ. 2. బోడితల, చిక్కిడి కొమ్ములు, ఎరిని పన్నెగల 3 సం. ముల వడ్డదూడ. 3. గిడ్డి కొమ్ములు. ఒక కన్ను గుడ్డిది, మూడు యీతలుగల గేదె. 4 పల్ల కొమ్ములు, కొంచెము పన్నాగలది. ముందుభాగము గండు రోమము, సుమారు మూడు యీతలుగల నల్ల గేదె-దూడిది. ఇట్లు, లావు లక్ష్మీనారాయణగారు, పురుషోత్తపట్నం, గన్నవరం పోస్టు కృష్ణాజిల్లా. 25-4-49

ప్రకటన

హైదరాబాదు సంస్థానమునందు ఈ దిగువ స్థలాలయందు "ఆంధ్రప్రభ, దినమణి ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికలను విక్రయించుటకు మంచి హమీగలవారు యేజంట్లు కావలెను.

1. వరంగల్.
2. బీదర.
3. మహబూబ్‌నగర్.

మేనేజర్,
6.6.49. "ఆంధ్రప్రభ"

వివాహ మహోత్సవం

నంద్యాల, జూన్ 3—

కేంద్రదేశీయవైద్య సంఘ సభ్యులు భిషగ్వర శ్రీ కె. ఎ. సుబ్రహ్మణ్యశర్మ (ఎ ఎం ఎ. సి.) గారి తృతీయ పుత్రుడు మహాసింధయ్య (ప్రాదేశనరీ పబ్లియన్ స్పెక్టర్) గారికి మద్రాస్ సి. ఐ. డి. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్ బాలసుబ్రహ్మణ్యం గారి జ్యేష్ఠపుత్రి చిరంజీవి సౌభాగ్యవతి సుశీలకు ఒగారిలో శ్రీ నరసింహశాస్త్రి గారి "కౌస్తుభ"లో జూన్ 2 వ తేదీ వివాహం జరిగింది వివాహమునకు రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, కాంగ్రెస్ కార్యవర్గ శ్రీ కా వెంకట్రామయ్యగారు మున్నగు ప్రముఖులు పంపినారు

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జూన్ 7, మంగళవారం

ఏటి కొకరు, కోటి కొకరు

మంత్రులైనవారు పర్యటన చెయ్యాలి, ప్రజలమధ్యకు వెళ్లాలి, ఫిర్యాదులు వినాలి, మహజర్లు అందుకోవాలి. సభలలోను, సమావేశాలలోను పాల్గొనాలి, ప్రసంగాలు చెయ్యాలి, ఉపన్యాసా లివ్వాలి, చర్చలు సాగించాలి—ఇవన్నీ కూడా ముఖ్యావసరాలే. ఫక్తు ఫైల్సులో "మునగానాం, తేలానాం" కావడం వల్ల ప్రజల మంచి చెడ్డలు తెలియవు: ప్రజారంజక పరిపాలన కొనసాగదు, ప్రజాస్వామికత్వం జయప్రదం కానేరదు.

కోరినన్ని సార్లు—లేదా కోరినప్పుడెల్ల—ప్రజల మధ్యకు వెళ్లడం సాధ్యపడక పోవచ్చు. అందువల్ల పత్రికల ద్వారా ప్రజాబాహుళ్యంతో సన్నిహిత సంబంధాన్ని పెట్టుకోవాలి కూడా.

ముఖాముఖిగానో, పత్రికలద్వారా పరోక్షంగానో ప్రజలతో సంబంధం పెట్టుకొనే సందర్భాలలో మంత్రులైనవారు స్వీయాభిప్రాయాలను, స్వీయవిధానాలను స్పష్టంగా వెల్లడించవలసి వుంటుంది. కేవలం ధర్మసూత్రాలను వల్లిస్తే, అది ఎవ్వరినీ సంతృప్తి పరచదు. ఊరికే నీతిబోధను చేయడంకూడా వ్యర్థమే. "చూస్తాము", "ఆలోచిస్తాము", "అదీ నిజమే" వగైరాలను విరివిగా వాడుతూ, ఆకును అందని, పోకను పొందని జవాబులు చెప్పడం సయితం నిష్ప్రయోజనమే.

అయితే, ప్రతిసారీ—ప్రతిదానికీ—స్పష్టమైన సమాధానాలివ్వాలన్న తాపత్రయంకొద్దీ మంత్రులైనవారు ఎవరికి తోచిన మాటను వారు చెప్పడం మాత్రం ఎంతమాత్రం భావ్యం కానేరదు.

మంత్రు లెందరైనా, ప్రభుత్వ మొక్కటే. అందువల్ల మంత్రులు సమష్టి బాధ్యతతో వర్తించాలి. ఏటి కొకటి, కోటి కొకటి లాగే ఎడ్లను కట్టినబండి ఎంత చక్కగా నడుస్తుందో, ఏ మంత్రికి తోచినమాట ఆ మంత్రి చెప్పే ప్రభుత్వం అంత సవ్యంగానే సాగుతుంది.

అయినా, ప్రస్తుతం పెక్కు సందర్భాలలో ఒకే విషయాన్నిగురించి వివిధ మంత్రులు వివిధ విధాలుగా ప్రసంగించడం తరచు తటస్థిస్తున్నది. ఇది మహా శోచనీయం.

ఉదాహరణకు, బస్ ట్రాన్స్‌పోర్టు విషయాన్నే చూడండి.

కావలసినవాటికంటె ఎక్కువ బస్సులే చెన్నపురిలో కలవని ట్రాన్స్‌పోర్టు మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అభిప్రాయం. అయినా, రెవిన్యూ మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు లండన్‌నుంచి ఒక ప్రకటనచేస్తూ, చెన్నపురిలోని బస్సులను త్వరలో రెట్టింపు చేయనున్నామని ప్రకటించారు. ఇందుమీదట "చెన్నపురికి మరి బస్సులు దేనికి? బహుశా మొత్తం చెన్నరాజధానిని దృష్టిలో పెట్టుకుని, సీతారామరెడ్డిగారు ఆ ప్రకటన చేసివుంటారు," అని గోపాలరెడ్డిగారు సర్ది చెప్పుకోవలసి వచ్చింది.

డీసెల్ బస్సుల విషయంలో కూడా ఇంతే జరిగింది. వాటి ఖరీదు అధికమని, పైగా, అవి తగినంత సంతృప్తికరంగా పని చేయడం లేదని గోపాలరెడ్డిగారి అభిప్రాయం. అయినా, సీతారామరెడ్డిగారు తాము చెన్నపురికి తిరిగి చేరినంతనే డీసెల్ బస్సులను మరింతగా వినియోగ పరచడంవిషయమై ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ వారితో చర్చించగలమన్నారు. దీన్ని గురించికూడా గోపాలరెడ్డిగారు ఏదో ఒక సర్దుబాటు మాట చెప్పుకోవలసి వచ్చింది.

తాము యూరప్‌కు వెళ్ళింది వేరే పనిమీద అయినప్పటికీ, సీతారామరెడ్డిగారు బస్ ట్రాన్స్‌పోర్టు విషయమై అక్కడి స్థితిగతులను క్షుణ్ణంగా తెలుసుకోవడం ఎంతైనా అభినందించదగిన విషయం. కాని, లండన్ నుంచి ఒక ప్రకటన చేయక, తిరిగి వచ్చిన తర్వాత ట్రాన్స్‌పోర్టు మంత్రితో చర్చ జరిపి, తగు ప్రకటనను ఆయననే చేయనిస్తే, అది సర్వోత్తమ మయ్యేది కాదా?

ఒక ప్రభుత్వానికి చెందిన ఇద్దరు మంత్రులు రెండు విధాల ప్రకటనలు చేయడంతోపాటు, రాష్ట్రీయ మంత్రులు ఒక మాట చెప్పగా, కేంద్ర ప్రభుత్వం మంత్రులు మరొకటి చెప్పడం సయితం తటస్థిస్తున్నది.

రామపాద సాగర్‌ను తక్కువ వ్యయభారంతో నిర్మించడానికి వీలు కలదేమో పరిశీలిస్తున్నామని నిన్న కాక మొన్న మద్రాస్ ప్రభుత్వం తరఫున ప్రకటన జరిగింది. కాని, నిన్నను కేంద్రప్రభుత్వం ఆహార మంత్రి శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్, "అది చాలా పెద్దపని. దాన్ని ఇంతలో తల పెట్టబోము" అని చెప్పారు. దీని ఫలిత మేమైంది? మద్రాసుప్రభుత్వం ప్రకటన "కన్నీటి తుడుపు"గా ఉద్దేశించబడిందనే అభిప్రాయాన్ని కలిగించడమే కాదా?

ఆహార ధాన్యాల రేషనింగ్ విషయంలోకూడా తిరిగి ఇదే పొరపాటు. మద్రాసు ప్రభుత్వం క్రొత్త ఆహార మంత్రి పదవీ స్వీకరణ చెయ్యగానే "త్వరలో రేషన్ పద్ధతికి పూర్తిగా స్వస్తి జరగగలదనే ఆశిస్తున్నాను" అని ప్రకటించగా, నాలుగైదు రోజులైనా తిరగక ముందే, ఢిల్లీ ఆహార మంత్రి 1951 తర్వాతకూడా బహుశా రేషనింగ్‌తప్పదు" అని వాక్రుచ్చారు.

ఏది నిజం? ఏది నిజం కాదు? ఎవరిని నమ్మడం? ఎవరిని నమ్మక పోవడం?—ఇట్టి సందేహాలకు అవకాశ మివ్వడం భావ్యమా? భావ్యమైనా కాకపోయినా, ఇది క్షేమమా?

ప్రభుత్వ రికార్డులలో కులాల వివరాలు

రద్దుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వాల సుముఖత

న్యూఢిల్లీ, జూన్ 4—

ప్రభుత్వం రికార్డులలోను, ఉద్యోగాలకు సంబంధించి కులాలు, మతాలు, తెగలు వివరించబడుతున్న ప్రస్తుత విధానాన్ని రద్దుచెయ్యాలనే తలంపుతో నియమించబడిన దివాకర కమిటీ నేడు సమావేశమైనది. ఈ సందర్భంలో వివిధ రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాల సమాధానాలను పరిశీలించడానికి కమిటీ ఒక ఉపసంఘాన్ని నియమించింది. వెనుకబడిన జాతుల స్థితిగతులను అభివృద్ధిచేస్తే ప్రభుత్వ రికార్డులనుంచి కులాల వివరాలను తొలగించడానికి వీలవుతుంది. వారి అభివృద్ధికిగల మార్గాలను యోచించి ఎంత త్వరలో ఈ సంస్కరణ అమలుపెట్టడానికి వీలయ్యేది సూచించాలని ఉపసంఘం కోరబడినది. శ్రీ ఆర్. ఆర్. దివాకర్, డాక్టర్ పి ఆర్. దేశముఖ్. డాక్టర్ బి. ఉక్‌చంద్‌గారు ఈ ఉపసంఘంలో సభ్యులు. వీరు ఈ నెలాఖరులోగా సమావేశమవుతారని తెలుస్తున్నది.

గత నాలుగు శతాబ్దాలనుంచి దేశంలో పాదుకున్న కుల, మత తత్వాలు దేశానికి చాలా హాని కలిగించాయి ముఖ్యంగా జాతీయ భావాలు సుసంఘటితం కాకుండా ఈ కుల విభేదాలు అడ్డుపడినాయి. ఇందుచేత ఆర్థికంగా అన్ని కులాలవారు అభివృద్ధి చెందడమే కాక, సాంఘికంగా ప్రజల దృక్పథంలో కూడా మార్పువస్తేనేతప్ప కుల విభేదాలు అంతరించడం సాధ్యంకాదని కమిటీ భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. కాని ఈ కుల, మత విభేదాలను, అందువల్ల సంభవించే స్పర్థలను, వాటికి సంబంధించిన సంస్థలను అంతరింపజేయడానికి ఒక ఉత్తమ విధానాన్ని ప్రభుత్వం కనిపెట్టాలని కమిటీ దృఢమైన అభిప్రాయంతో వున్నది ఈ విభేదాలను పూర్తిగా రద్దుచేయడానికి వీలుగా సాధ్యమయినంత త్వరగా ప్రభుత్వ రికార్డులలో కుల వివరాలను పేర్కొనడాన్ని తగ్గించాలి. రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలలో అధికాంశం కుల, మత విభేదాలను గుర్తించరాదనే సిద్ధాంతాన్ని అంగీకరించి, త్వరలో ఈ సంస్కరణ అమలులోపెడతామని తెలియజేసినందుకు కమిటీ సంతృప్తి చెందినదని తెలుస్తున్నది. 1951 వ సంవత్సరంలో తీయనున్న జనాభా లెక్కల వివరాలలో కులాలలో శాఖాభేదాలను వివరించ నక్కరలేదని ఖండితంగా సూచించాలని కమిటీ పేర్కొన్నది.

మార్షల్ సహాయం పొందే దేశాల మధ్య వాణిజ్య సౌకర్యాలు

పారిస్, జూన్ 4—

మార్షల్ సహాయం పొందే యూరపు దేశాల మధ్య డబ్బు చెల్లింపుకు సంబంధించిన ఒడంబడిక సందర్భంలో ఎట్టి సమాధానం కుదరలేదని ఐరోపా ఆర్థిక సహకారసంస్థ సంఘానికి చెందిన వర్గాలద్వారా ప్రకటింపబడినది ఈ సంఘ సమావేశం యిచ్చట రెండు రోజులు సమావేశమై నేటి రాత్రితో ముగిసింది.

పశ్చిమయూరపు దేశాలమధ్య పెట్టుబడి, సరకుల రవాణా స్వేచ్ఛగా అభివృద్ధి చెందడానికి వీలుగా ప్రస్తుతం వున్న భిన్నాభిప్రాయాలను సమన్వయ పరచడానికి ఈ సమావేశం జరిగింది. మార్షల్ సహాయం లభించిన మొదటి సంవత్సరంలోవలెనే రెండవ సంవత్సరంలో కూడా పరస్పరం వర్తక, వాణిజ్యాలు కొనసాగింపబడాలని బ్రిటన్ అభిప్రాయం. ఈ అభిప్రాయాన్ని స్కాండినేవియన్ దేశాలు బలపరుస్తున్నాయి.

పరస్పరం ద్రవ్యమారక సౌకర్యాలతోపాటు, పూర్తి స్వేచ్ఛతో వర్తకం జరగాలంటే, యిప్పటి మాదిరిగా ఒక దేశం మరొక దేశంతో ఒడంబడికలు చేసుకోవడం కాక, అన్ని దేశాలకు సంబంధించిన ఒడంబడిక జరగాలని మిగతా రాజ్యాలు భావిస్తున్నాయి. అమెరికాకూడా వీరిని బలపరుస్తున్నట్లు తెలుస్తున్నది.

యూరపుదేశాలమధ్య వర్తకాన్ని విస్తృతం చేయడానికి వీలైన కొన్ని సిద్ధాంతాలపైమాత్రం అందరు ఒక అంగీకారానికివచ్చారని ప్రకటింపబడినది. దీనిని గురించి ఈ నెలాఖరులోగా ఐరోపారాజ్యాల మంత్రులసంఘంవారు చర్చిస్తారు సంఘంలో ఐరోపా ఆర్థిక సహకార సంస్థలో అన్ని దేశాలకు ప్రాతినిధ్యంవున్నది. వీరు సమావేశం అయ్యేవరకు వివరాలను బయటపెట్టారు.

యూరపుదేశాలమధ్య వర్తక వాణిజ్యాల అభివృద్ధికి చేసే సందర్భంలో ఒక ఒడంబడిక కుదిరినందుకు తనకు సంతోషం కలిగిందని మార్షల్ ఒడంబడికకు సంబంధించిన అమెరికన్ రాయబారి మిస్టర్ అవిరెల్ హారిమన్ అన్నాడు.

చిలీ కమ్యూనిస్టు ప్రదర్శకులపై పోలీస్ కాల్పులు

ఒకని మరణం 20 మంది గాయాలు

శాంటియాగో డిలీ, జూన్ 5—

ప్రెసిడెంట్ గోన్జాలెజ్ సభ్యుడైన రాడికల్ పార్టీ సమావేశానికి వ్యతిరేకంగా, అధికారుల నిషేధాజ్ఞను ధిక్కరిస్తూ కమ్యూనిస్టులు జరిపిన ప్రదర్శనను చెదరగొట్టడానికి పోలీసులు నేడు కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల సందర్భంలో ఒకరు మరణించాడు. మరొకరు మరణించడానికి సిద్ధంగావున్నారు. 20 మంది గాయపడ్డారు వీరిలో కొందరు మరి తీవ్రంగా గాయపడ్డారుకూడా.

నగరం నేటిరాత్రి ప్రశాంతంగా వుంది.

"నియంతృత్వాన్ని ఎంతమాత్రం సహించను"

గోన్జాలెజ్ హెచ్చరిక

శాంటియాగోచిలి, జూన్ 5—

రాడికల్‌పార్టీ సమావేశంలో ప్రెసిడెంట్ గోన్జాలెజ్ నేడు ఉపన్యసించిన సందర్భాన విదేశీయులు ధన సహాయంచేస్తూ దేశంలో కమ్యూనిస్టు నియంతృత్వ విధానాలను ప్రవేశపెట్టడానికి చూస్తున్నారని, ప్రభుత్వం అట్టి యత్నాలను ఎంతమాత్రం సహించబోదని హెచ్చరించాడు.

దేశంలో శాంతిభద్రతలను భంగపుచ్చి, కల్లోలం రేపడానికి ఫాసిస్టువర్గాలు సాగిస్తున్న కుట్రలనుకూడా ప్రభుత్వం సహించబోదని ఆయన అన్నాడు.

బ్రిటనుకు ఇండియా ఎగుమతులు

అంతగా తగ్గిపోలేదని వివరణ

లండన్, జూన్ 6—

ఇండియా యితర దేశాలతో చేసుకొన్న ఒడంబడికలవల్ల బ్రిటనుకు ఇండియానుంచి ప్రధాన ముడిసరుకుల సప్లయ్ పెద్దగా పడిపోలేదని ఛేంబర్ ఆఫ్ ఇండియా లండను విలేఖరి శ్రీ కె. గోపాలన్ వ్రాస్తున్నారు.

ఈ ఒడంబడికలవల్ల తమకు నష్టం వస్తున్నదని ఈమధ్య బ్రిటిష్ పత్రికలు - ముఖ్యంగా "ఫైనాన్షియల్ టైమ్సు" పత్రిక విమర్శించాయి. తమకు రావలసిన సరుకంతా యితర దేశాలకు వెళ్లిపోతున్నదని గోలపెట్టాయి. కాని డాలరు మారకం అమలులోవున్న దేశాలకు తన ఎగుమతుల సందర్భంలో ఇండియా కొంతప్రాధాన్యం యివ్వవలసిన అవసరం వున్నదని కొన్ని వర్తక సంస్థలు అంగీకరిస్తున్నాయి. డాలరు మారక ప్రదేశాలకు ఎగుమతిచేయగా మిగిలిన సరుకులో బ్రిటన్‌కే ఎక్కువగా పంపబడుతున్నందుకు వీరు తమ హర్షంకూడా ప్రకటిస్తున్నారు.

ఇండియాకు డాలరు సంపాదించగల సరుకు ముఖ్యంగా జనుము. ముడిమాంగనీస్ ప్రస్తుతం యుద్ధానికిపూర్వం దీనిలో నూటికి 60 వంతుల జనుము మాత్రం బ్రిటనుకు లభిస్తున్నది. అయితే, బ్రిటిష్ ప్రభుత్వం డండీ జూట్‌మిల్లులను గోదాములకోసం స్వాధీనపరచుకొన్నది వాటిని తిరిగి యింతలో స్వంతదార్లకు స్వాధీనం చేయడం జరగదు. జూట్‌మిల్లులలో పని చేయడం అనవసరమనే భావంతో తగినంతమంది కార్మికులు కూడా బ్రిటనులో లభించడంలేదు అయినా యిప్పుడు సప్లయి అవుతున్న జనుంలో మరొక 1/3 వంతు జనుం అధికంగా లభిస్తేగాని ఈ పరిశ్రమలో ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులకు చేతినిండా పని దొరకదు.

1 వ పేజి తరువాయి

సుప్రీంకోర్టు

శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ అనంతరం ప్రసంగిస్తూ, ప్రొఫెసర్ షిబ్బన్‌లాల్ సక్సేనా సవరణ తాత్పర్యం తనకు సమ్మతమేననీ. కాని, రాజ్యాంగ విధాన పాఠానికి సవరణలు ప్రతిపాదించడం ద్వారానే సుప్రీంకోర్టు జూరిస్‌డిక్షన్‌ను మార్చడం సమంజసమనీ అన్నారు.

శ్రీ విశ్వనాథ్‌దాస్ మాట్లాడుతూ, జన సామాన్యం దృష్టిలో న్యాయం అనేది సత్యంపై ఆధారపడి వుంటుందనీ, ఆ సత్యంకొరకు సుప్రీంకోర్టువరకు వెళ్ళవలసి రావడం విస్మయకరమనీ, కుటుంబాలకు కుటుంబాలు నాశనమైన పిమ్మట న్యాయం కలిగిన ప్రయోజన మేమీ వుండదని అన్నారు.

సుప్రీం కోర్టుకు అప్పీలుచేసుకొనే హక్కు హైకోర్టులు లేని సంస్థానాల ప్రజలకుకూడా వుండాలని శ్రీ ఎ. ఎస్. పర్వతే అన్నారు.

శ్రీమతి దుర్గాబాయిగారు మాట్లాడుతూ, సక్సేనా సవరణలోని సూత్రాన్ని తాను ఆమోదిస్తున్నాననీ, సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకొనే విషయమై షరతులను నిర్ణయించే హక్కును పార్లమెంటుకు యివ్వాలని సవరణ తాత్పర్యమనీ, ఇప్పటి యేర్పాటు చాలా కఠినంగా వున్నదనీ పేర్కొన్నారు.

శ్రీ రోహిణీకుమార్ చౌదరి ప్రసంగిస్తూ, పరిషత్తులోని లాయర్లుమాత్రమేకాక, లాయర్లు కాని సభ్యులుకూడా రాజ్యాంగ విధానాన్ని రూపొందిస్తారనీ, అనంతా వారికిగల లోకజ్ఞానంపై ఆధారపడివుంటుందనీ, సుప్రీంకోర్టుకు అప్పీలు చేసేముందు హైకోర్టు సంస్థ చేయాలన్న యేర్పాటువుంటే చాలుననీ అన్నారు.

అనంతరం డాక్టర్ బక్షీ టేక్ చంద్ (తూర్పు పంజాబ్) మాటాడుతూ సక్సేనా సవరణపైకి అలా కనబడుతున్నది కాని, నిజంగా అది చాలా విప్లవాత్మకమైనదని, పార్లమెంటుకు అట్టి అధికారమిచ్చిననాడు సుప్రీంకోర్టు జూరిస్‌డిక్షన్‌నే రద్దుచేసే ప్రమాదమున్నదనీ అన్నారు.

ప్రొఫెసర్ షిబ్బన్‌లాల్ సక్సేనా సవరణను డాక్టర్ పి. కె. సేన్ ప్రతిఘటిస్తూ, ఈ సవరణ వల్ల అసలు సమస్యా స్వరూపమే మారిపోతుందనీ, కొన్నికొన్ని సివిల్ కేసుల విషయంలో సుప్రీంకోర్టుకు జూరిస్ డిక్షన్ వుండాలని అసలు సూత్రం నిర్దేశిస్తుంటే, పార్లమెంట్‌కే ఈ విషయమై సర్వాధికారాలు వుండాలని సవరణ నిర్దేశిస్తున్నదనీ అన్నారు.

అంబేద్కర్ జవాబు

చర్చకు డాక్టర్ అంబేద్కర్ సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"సివిల్ ప్రొసీజర్‌కోడ్‌లోని 109, 110 సెక్షన్లనే ఈ సూత్రంలో యథాతథంగా పొందుపరచాము. అందువల్ల, హైకోర్టులకు అప్పీళ్ళ విషయంలో పరిస్థితిలో ఏమీ మార్పులేదు. 75 సంవత్సరాల దీర్ఘకాలంపాటు సజావుగా సాగిపోయిన పద్ధతిని మార్చాలంటే, అందుకు బలమైన కారణాలు వుండితీరాలి.

"ఈ సవరణను ఆమోదించినందువల్ల సుప్రీంకోర్టుకు అప్పీలుచేసుకొనే హక్కు లేకుండాపోదు. అయితే, అట్టి అప్పీళ్ల సంఖ్యను తగ్గించే అధికారం పార్లమెంట్‌కు సిద్ధిస్తుంది. 20,000 రూపాయలకంటె తక్కువ మొత్తంపైన మాత్రమే వివాదం యేర్పడినప్పటికీ, కొన్ని కొన్ని కారణాలవల్ల సుప్రీంకోర్టు విచారించాలని హైకోర్టు భావించే ఎట్టయితే, దానిపై తప్పక అప్పీలు జరగవలసిందే. సుప్రీం కోర్టు నొకదానిని నెలకొల్పిన పిమ్మట, దాని అధికారాలన్నింటినీ కుంచించి వెయ్యడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించడం అర్థరహితమని చెప్పక తప్పదు అయితే, ఎంత మొత్తంపై వివాదం యేర్పడినపుడు సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనే హక్కు వుండాలనే విషయాన్ని నిర్ణయించే అధికారాన్ని పార్లమెంట్‌కు యివ్వవచ్చు"

డాక్టర్ అంబేద్కర్ సవరణను పరిషత్తు ఆమోదించి ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా సవరణను త్రోసిపుచ్చింది.

ఇండియన్ సంస్థానాలను ఈవిషయంలో మినహాయించకూడదని నిర్దేశించే శ్రీ రాజ్ బహదూర్ సవరణనుకూడా పరిషత్తు ఆమోదించింది.

క్రిమినల్ కేసుల విషయంలో కూడా సుప్రీంకోర్టు జూన్ సెక్షన్‌ను నిర్వచించేనిమిత్తం (111-ఎ) అనే క్రొత్తసూత్రాన్ని పొందుపరచాలని శ్రీ టి. టి. కృష్ణమాచారి, శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్లు ప్రతిపాదించిన సవరణలపై పరిశీలన వాయిదా వెయ్యబడింది సుప్రీంకోర్టు క్రిమినల్ జూరిస్ డిక్షన్‌కు సంబంధించిన సూత్రాలపై చర్చ జరిగేటప్పుడే. ఈ విషయమై కూడా పరిశీలన జరుగవచ్చునని పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవచేసిన సూచనపై ఈ విధంగా వాయిదాపడింది

ఇండియాలోని ఏ కోర్టుగానీ, — లేదా నిర్ధారణ సంఘం కానీ — యివ్వగల తీర్పుపై అప్పీలు చేసుకోడానికి సుప్రీంకోర్టు అనుమతించవచ్చునని నిర్దేశించే 112 వ సూత్రాన్ని పరిషత్తు అనంతరం ఆమోదించింది. సంస్థానాల విషయంలో సుప్రీంకోర్టుకు ఈ అధికారం వుండకూడదని అసలు సూత్రంలో వున్నది కాని, న్యాయపాలనంలో సంస్థానాల ప్రజలకు, ఇతరులకు వివక్షణచూపడం తగదని శ్రీరామ్‌సహాయ్ ప్రతిపాదించిన సవరణను పరిషత్తు ఆమోదించి ఈ వివక్షణను రద్దుపరచింది.

ఈ విషయమై జరిగిన చర్చలో శ్రీ భగత్‌రాయ్ ప్రసంగిస్తూ, సుప్రీంకోర్టు జూరిస్ డిక్షన్‌కు సంబంధించినంతవరకు రాష్ట్రాలకు, సంస్థానాలకు మధ్యవివక్షణ వుండకూడదని అన్నారు.

శ్రీ కృష్ణచంద్రశర్మ (యు పి) మాట్లాడుతూ ఈ సూత్రంవల్ల, న్యాయశాఖకు శాసన నిర్మాణ, కార్యనిర్వాహక శాఖలతోపాటు సమానప్రతిపత్తి కల్పించబడిందనీ, అది ప్రజలకు శ్రేయోదాయకమనీ వక్కాణించారు.

ఈ సూత్రంవల్ల "న్యాయశాఖకు స్వరాజ్యం" సిద్ధిస్తున్నదనీ, ప్రీవీ కౌన్సిలుకు ప్రస్తుతమున్న అధికారాలన్నీ సుప్రీం కోర్టులకువుండాలని పండిట్ ఠాకూర్ దాస్ భార్గవ అన్నారు.

మద్రాసు ప్రభుత్వ ఉన్నతోద్యోగులకు కరువు భత్యం

తిరిగి యివ్వడానికి అంగీకారం

మద్రాసు, జూన్ 6—

నెలకు వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు జీతాలు తీసుకుంటున్న ఉన్నతోద్యోగులకు నెలకు రు 150 లకు మించకుండా వారి జీతంలో నూటికి 10 వంతుల చొప్పున కరువు భత్యం యివ్వడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది. ఇది 1949 జనవరి నుంచి అమలులోకి వస్తుంది. బ్రహ్మచారులుగా వున్న ఉద్యోగులకు మాత్రం ఈ కరువుభత్యం యివ్వబడదు. ఇందువల్ల ప్రభుత్వానికి 2 04 లక్షల రూపాయలు అధికంగా ఖర్చు అవుతుంది.

1948 జనవరి 1 వ తేదీ నుంచి ఈ వుద్యోగులకు కరువుభత్యం యివ్వకుండా మద్రాసు ప్రభుత్వం నిలిపివేసింది. తర్వాత ఇండియా రాజ్యాంగ చట్టం సవరించబడటంద్వారా ఈ అధికారం కేంద్ర ప్రభుత్వానికి సంక్రమించింది. ఈ వుద్యోగులు ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసిన ఫలితంగా వీరికి కరువుభత్యం తిరిగి యివ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది

అధికాహారోత్పత్తి

మద్రాసు ప్రభుత్వాధికారులతో ఇండియా ఆహారమంత్రి చర్చ

మద్రాసు, జూన్ 6—

మద్రాసు రాష్ట్రంలో అధికాహారోత్పత్తి ప్రణాళికలను గురించి నిన్న మద్రాసు ఆహారశాఖ మంత్రి యితర అధికారులతో ఇండియా ఆహారశాఖ మంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్ చర్చలు జరిపారు.

ఇప్పుడు రాష్ట్రంలో పి. డబ్ల్యు. శాఖద్వారా అమలు జరుపుతున్న ప్రణాళికలవల్లగాని, అమలు జరగవలసిన ప్రణాళికలవల్లగాని 1951 సంవత్సరం డిసెంబరు నాటికి 2½ లక్షల ఎకరాలభూమి అదనంగా సాగులోకి వస్తుందని చీఫ్ ఇంజనీయర్ సమావేశంలో వివరించారు. ఇందువల్ల అదనంగా 1,25,000 టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతాయి. అయితే ఈ ప్రణాళికలను పూర్తి చేయడంలో మిలిటరీశాఖ చేస్తున్న సహాయానికి అమితంగా ఖర్చు అవుతున్నది. వారిరేట్లు చాలా హెచ్చుగా వున్నందున అది తగ్గకపోతే వారి తోడ్పాటు తీసుకోవడం సాధ్యంకాదని చీఫ్ ఇంజనీయర్ వివరించారు. ఈ విషయం రక్షణశాఖతో చర్చిస్తానని శ్రీ జయరాందాస్ చెప్పారు.

తర్వాత వ్యవసాయ శాఖవారు తయారుచేసిన ప్రణాళికలను చర్చించారు. మంచి విత్తనాలను పెంచడానికి తయారుచేసిన ప్రణాళిక క్రింద 40 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందనీ, ఇందుకు కేంద్రప్రభుత్వం విరాళం యివ్వాలని వ్యవసాయశాఖ డైరెక్టరు వివరించారు. రోడ్లు, పంటల ప్రక్కనున్న పోరంబోకు భూములను ట్రాక్టర్లతో దున్నించడానికయ్యే ఖర్చుకూడా కేంద్రప్రభుత్వం విరాళంగా యివ్వాలని అడిగారు యు. పి. లో వలె యిచ్చట పోరంబోకు భూములు సారవంతమైనవి కావని చెప్పారు.

డెల్టా భూములలో ఎక్కువ పంట పండటానికి సవుడు భూముల మరమ్మతులు అధికంగా వుపయోగించే పచ్చి ఆకు, ఎరువు విత్తనాల పంపకాన్నిగురించి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్తకపు పంటల కోసం ఎరువులు దురుపయోగం కాకుండా చూడాలని, అందిపట్టాల, యితర యినప సామానులు సరాసరి రైతులకే అందేటట్లు చూడాలని ఆయన హెచ్చరించారు.

నూతన ప్రణాళిక అమలు జరగడంలో దగా జరగకుండా తగిన జాయింట్ ఏర్పాట్లు చేయబడినవని ఇండియా ఆహారశాఖామంత్రికి వివరించబడినది.

శనగలపై కంట్రోలు

ఈ సంవత్సరం పంటలు తగ్గి చాలా రాష్ట్రాలు తమకు అధికంగా ఆహారధాన్యాలు కావాలని కోరినందున శనగలు కూడా ఆహారధాన్యాలలో చేర్చబడనాయని శ్రీ జయరాందాస్ పేర్కొన్నారు అందుచేత ప్రతిరాష్ట్రం నిర్ణీత మొత్తానికి మించి శనగలు తెప్పించుకోడానికి వీలుపడదని ఆయన అన్నారు.

తుంగభద్ర పొంగునల్ల యంత్ర సామగ్రికి నష్టం

(మన విలేఖరి)

సికిందరాబాద్, జూన్ 5—

గడచిన మే 22 వ తేదీని తుంగభద్ర ఒక్కసారిగా పొంగడంవల్ల మునిరాబాద్‌లో సంస్థాన ప్రభుత్వానికి చెందిన యంత్రసామగ్రి నీళ్ళలో మునిగిపోయినట్లు యిక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది

ఇందుమూలంగా 10,000 రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది నీటి మట్టం పూర్తిగా తగ్గగానే యంత్ర సామగ్రిని మరమ్మతు చేసి తిరిగి వినియోగించుకోవచ్చునట.

పోలీసు ఉద్యోగిపై కేసు

సికిందరాబాద్, జూన్ 5—

కుట, హత్యకు ప్రోత్సాహం, హత్య అనే నేరాలక్రింద మహబూబ్‌నగర మాజీ డి. ఎస్. పి. మిస్టర్ మహమ్మద్ ఏసన్‌రసూల్ మరి ఆరుగురిపై పెట్టబడినకేసు స్పెషల్ ట్రిబ్యూనల్ విచారణకు పంపుతూ మెదక్ అడిషనల్ సెషన్సుజడ్జి మిస్టర్ ఉస్మాన్ ఖాన్ నేడు ఉత్తరువులు జారీ చేశారు. ట్రిబ్యూనల్ ఖమ్మంమెట్టులో విచారణ జరుపుతుంది.

గడచిన సెప్టెంబర్ 18 వ తేదీని (నిజాం శరణువేడిన మరునటిరోజు) పి. ఆర్. శర్మ అనే రాజకీయ ఖైదీని తుపాకితో కాల్చిచంపినట్లు పై తెల్పిన ఏడుగురిపై కేసుపెట్టబడింది.

చెన్నపురి

దొంగిలించబడిన సైకిళ్ళను పట్టుకొనడానికై పోలీసులు కొన్నాళ్ళనుంచి జరుపుతున్న కృషి ఫలితంగా యిప్పటికి 20 సైకిళ్ళు దొరికినవని తెలుస్తున్నది. ఇదే సందర్భంలో, రాయపేటలో ఆరు నెలలక్రితం ఎత్తుకుపోబడిన ఒక టైప్‌రైటర్‌కూడా దొరికినదట.

• • •

మైలాపూర్‌లోని ఒక గుడిసెను ఆదివారం వుదయం పోలీసులు సోదాచేసి మూడు సీసాల సారాయిని, నాలుగుగాలన్ల వాష్‌ను పట్టుకొన్నారు. ఈ సందర్భంలో వరదరాజన్ అనే అతనిని అరెస్టుచేశారు.

• • •

మండవల్లిలోని ఒక గుడిసెను పోలీసులు సోదాచేసి ఒక బట్టీయంత్రాన్ని కనుగొన్నారు. ఆ యంత్రాన్ని కొంత వాష్‌ను స్వాధీనం చేసుకొని కే. రాజమొదలియార్ అనువానిని అరెస్టు చేశారు.

చెన్నపురిలో బస్సు సౌకర్యాలు

లండన్‌లో శ్రీ సీతారామరెడ్డిగారి ప్రకటనపై శ్రీ గోపాలరెడ్డిగారి వివరణ

మద్రాసు, జూన్ 6—

స్టేట్ బస్సుల సంఖ్య త్వరలో రెట్టింపుచెయ్యబడగలదని మద్రాసు ప్రభుత్వం రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు నిన్న లండన్‌లో ప్రెస్ట్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియ పరచిన విషయంగురించి రవాణా శాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని ఆంధ్రప్రభ విలేఖరి ప్రశ్నించగా ఆయన క్రిందివిధంగా అన్నారు:

"చెన్నపురిలో స్టేట్ బస్సులను రెట్టింపు చెయ్యాలని శ్రీ సీతారామరెడ్డిగారు భావించివుండరు. బహుశా రాష్ట్రంమొత్తంలో రవాణా సౌకర్యాలను గురించి ఆయన తలపోసి వుంటారు. చెన్నపురిలో మనకు అవసరమైన బస్సులకన్నా ఎక్కువే వున్నవి కూడా.

ఇంగ్లండులో డీసెల్ బస్సులు నడుపబడుతున్న విధానం ఆయనకు నచ్చినట్లుగా తోస్తున్నది. ఇక్కడ కూడా మరికొన్ని డీసెల్ బస్సులను వినియోగించ వలసిన ఆవశ్యకతను రవాణాశాఖ అధికారులకు వివరించాలని ఆయన తలపోసి వుండవచ్చు.

ఆసవారిష్టాల అమ్మకం

మద్రాస్, జూన్ 6—

లైసెన్సులు పొందివున్నవారు ఆసవారిష్టాలను తయారుచేసి అమ్మడానికి చట్టంలోనే సదుపాయం చూపబడిందని, అంచేత చట్టాన్ని సవరించవలసిన ఆవశ్యంలేదని ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

మద్రాసు మద్యనిషేధ చట్టంప్రకారం ఆసవారిష్టాల తయారీకి అమ్మకానికి చాలా యిబ్బందులు కలుగుతున్నవని, అందువల్ల వాటికి యివి వర్తించకుండా చెయ్యవలసిందని పెక్కు రాయబారాలు వచ్చినకారణంగా ప్రభుత్వంపై వివరణ చెయ్యవలసివచ్చింది.

న్యూఢిల్లీ, జూన్ 5—

అధికాహారోత్పత్తికి అవసరమైన గంధకాన్ని బొంబాయి రేపునుంచి ఢిల్లీకి చేరవెయ్యడానికి ప్రత్యేకంగా ఒక గూడ్సు ఏర్పాటు చెయ్యాలనే సూచనను నిన్న యిక్కడ సమావేశమైన కేంద్రరవాణా సలహా సంఘం ఆమోదించింది.

తాజావార్తలు

పుదుచ్చేరి తటస్థ పరిశీలకుడు చేరనేలేదట

రాజకీయవర్గాలలో వివిధాభిప్రాయాలు

పుదుచ్చేరి, జూన్ 6—

అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షునిచే పంపబడిన ఇండియా రెఫరెండం పరిశీలకులుగా నియమించబడిన వారిలో ఒకరైన మాన్ హోల్డర్ అండర్‌సన్ ఇంతవరకు ఇక్కడికి రాలేదు

ఆయన మద్రాసు వచ్చినవిషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. మద్రాసునుంచి నిన్ననే యిక్కడికి వచ్చివుండవలసింది. అట్టి సమయంలో నేడుకూడా ఆయన రాకపోవడం చేత ఇక్కడి వర్గాలవారు పలువిధాలుగా తలపోస్తున్నారు.

1950-51 సంవత్సరాలకు ఆహార విధాన నిర్ణయం

త్వరలో వివిధ ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం

కోటాలు ముందుగానే నిర్ణయిస్తామని, ఆ పైన రాష్ట్రాలు తమపాట్లు తామే పడాలని శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ ప్రకటన

ఆహారం విషయంలో చెన్నరాజధానిదే వెనుకంజగా వున్నదని హెచ్చరిక

మద్రాసు, జూన్ 6—

ఇండియా ప్రభుత్వ ఆహారవిధానాన్ని వివరిస్తూ 1951 తరువాత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు హెచ్చుగా సహాయం చేయలేకపోవచ్చునని నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియా ఆహారశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం పేర్కొన్నారు.

ఈ సందర్భంలో తరుగు రాష్ట్రాలకు ఇండియా ప్రభుత్వం సి. పి., ఒరిస్సాలవంటి మిగులు రాష్ట్రాల నిలవలనుంచే పరిమితంగా సహాయం చేయగలదని ఆయన వివరించారు.

"వివిధ రాష్ట్రాలవారు ఇప్పటికే కొన్ని అభివృద్ధి ప్రణాళికలను అమలు జరుపడలచుకోవడంచేత అధికోత్పత్తి ప్రణాళికలపై మరికొంత ఖర్చుపెట్టడానికి వారికి అంత ఇష్టం లేదు. అయితే అఖిల భారతదేశం అవసరాల దృష్ట్యా తమతమ రాష్ట్రాలలో అధిక ఉత్పత్తిని కొనసాగించడానికి ఇండియా ప్రభుత్వం వారిని అనేకవిధాల ప్రోత్సహిస్తున్నది. ఈ పరిస్థితులన్నింటి దృష్ట్యా వచ్చే రెండు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆహార పదార్థాల సరఫరాను క్రమంగా తగ్గించివేయగలదని రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం తెలియపరచింది" అనికూడా ఆయన అన్నారు.

కొత్త ప్రణాళిక

ఇండియా ఆహార శాఖామంత్రి ఇంకా ఇలా అన్నారు:

"కేంద్ర ప్రభుత్వం ఈ నెలాఖరులోనో, లేక జూలై మొదటివారంలోనో రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాల ఆహార శాఖోద్యోగుల సమావేశం జరుగగలదు. ఆ సమావేశంలో, తరుగు రాష్ట్రాలకు ఇండియా ప్రభుత్వం 1950, 51 సంవత్సరాలలో ఎంతెంత మొత్తం ఆహార ధాన్యాలను సరఫరా చేయగలదో ఆ వివరాలన్నిటినీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించగలదు. ఇందువల్ల తమకు కేంద్ర ప్రభుత్వం ఎంత సహాయం చేయగలదో వారికి స్పష్టంగా తెలియగలదు. క్రమంగా కేంద్ర ప్రభుత్వం చేయదలచిన సహాయాన్ని విరివి చెయ్యడంలో, తమ రాష్ట్రంలో పంట మొత్తం, ధాన్యసేకరణ విధానాలకు సంబంధించిన ప్రణాళికలను తగువిధంగా సవరించుకోవడానికి వారికి అవకాశం కలుగగలదు. అంతే తమ అవసరాలకు చాలినంత పంట పండించుకోవాలని రాష్ట్రాలకు అసలు సహాయం చేయబడదనికాదు. ఇలాంటి ప్రత్యేకసందర్భాలలో ఏకోంచెమైనా సహాయంచేయడమంటూ తటస్థిస్తే అది దేశంలో పండే పంటనుంచి మాత్రమే సాధ్యమవుతుందని వివరించడమే నా అభిమతం.

తమకున్న అర్థబలాన్ని, అంగబలాన్ని, ఇతర సౌకర్యాలను పరిశీలించి వాస్తవిక దృష్టితో అధికాహారోత్పత్తి ప్రణాళికలను తయారు చేయడంలో మద్రాసు ప్రభుత్వమూ, ఆహార శాఖోద్యోగులూ ప్రదర్శిస్తున్న ఉత్సాహం విశేషంగా ప్రశంసనీయం.

మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన చెరువుల మరమ్మతు ప్రణాళికను పూర్తిగా పరిశీలించడం కోసమే తాను మద్రాసు వచ్చానని వివరిస్తూ శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం పేర్కొన్నారు. ఈ సందర్భంలో తాను ఇదివరకు తూర్పు పంజాబు రాష్ట్రాన్ని సందర్శించి, ఆ ప్రభుత్వం తలపెట్టిన అధికాహారోత్పత్తి ప్రణాళికలను గురించి ఇటీవలనే తెలుసుకున్నానని ఆయన అన్నారు.

ఈ నెల రెండవవారంలో పశ్చిమ బెంగాలు రాష్ట్రాన్ని సైతం సందర్శించగలనని వివరిస్తూ ఆయన ఇలా అన్నారు:

"మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన చెరువుల మరమ్మతు ప్రణాళికపట్ల నాకు ఆసక్తిమెండు. గత ప్రభుత్వం దీనిని తలపెట్టి, దాని అమలు జరపడానికి వగం ఖర్చుకుతగ్గ ఆర్థిక సహాయం చేయవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించింది. ఆ సమయంలో ఈ ప్రణాళికను అమలు జరపడానికి 19 కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేయబడింది. ఇది వినడానికి చాలా పెద్ద మొత్తం కనుక రాష్ట్రప్రభుత్వం కేంద్రం ఆర్థిక సహాయాన్ని కోరింది. అయితే మద్రాసు ప్రభుత్వం కాని, మరే ప్రభుత్వం కాని తలపెట్టిన అహారోత్పత్తి ప్రణాళికలకు లేనిపోని అధిక ప్రాధాన్యం ఇవ్వడం నా అభిమతం కాదు. ఒక పెద్ద ప్రణాళికను తలపెట్టినప్పుడు, అందులో కొన్ని అంశాలు ఎక్కువ కష్టమైనవైనప్పుడు గత అనుభవాన్ని పురస్కరించుకొని ఏదిముందో ఏదివెనకో మనం నిర్ణయించుకోవలసి వున్నది.

బోదెల మరమ్మతుకు ప్రాధాన్యం

మద్రాసుకు సమీపంలో కొన్ని చెరువులను నేను పరిశీలించాను. ఈ చెరువులన్నింటిలోకి పేరు వచ్చే బోదెలను పూర్తిగా శుభ్రంగా మరమ్మతు చెయ్యడంవల్ల అనతికాలంలోనే సత్ఫలితాలు చేకూరగలవని నా విశ్వాసం. అయితే ఈ చెరువులను లోతుగా త్రవ్వడమనేది వేరే ముఖ్యమైన కార్యక్రమం. ఈ రెండింటిలోకి త్వరగా పూర్తి అయ్యే కార్యక్రమం వీటి వసతులను పరిశుభ్రం చెయ్యడం. ఇంతేకాకుండా ఈ చెరువులవల్ల సాగుఅయ్యే ప్రాంతాలన్నింటిలోని వర్షాభావంవల్ల మరేకారణం చేతనైనా చెరువులలో నీరు లేకపోయినా వ్యవసాయం నిర్విఘ్నంగా సాగడానికి, అక్కడక్కడ నూతులు త్రవ్వించడానికికూడా ఈ ప్రణాళికలో ఏర్పాట్లు చేయబడినవి.

ఈ విధంగా ఎక్కడికక్కడ నూతులను కూడా ప్రభుత్వం త్రవ్విస్తుంది.

చెరువుల మరమ్మతు ప్రణాళికను అమలు జరపడానికిముందు ఇంజనీర్లు స్థానిక గ్రామస్థుల సహాయాన్ని కూడా తీసుకోవాలని ఒక విలేఖరి సూచించగా, అది మంచిదనే కాని అందువల్ల అసలు కార్యక్రమం అమలు జరగడానికి విలంబన ఏర్పడరాదని శ్రీ జయరాందాస్ అన్నారు.

ఈ చెరువుల మరమ్మతు ప్రణాళిక పూర్తిగా అమలు జరిగినాడు 1 1/2 లక్షల టన్నుల మాత్రమే అదనంగా లభ్యంకాగలదని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి అంచనా వేయగా తెలియపరచిందనగా ఆయన ఇలా అన్నారు: "ఏమీ లేనప్పుడు ఈ మొత్తమైనా గమనార్హమైన లాభంగానే పరిగణించవలసివున్నది కదా!" అంటే 1 1/2 లక్షల టన్నులంటే 4 కోట్ల రూపాయలు ఖర్చు అన్నమాట. అవారకు మనకు డాలర్లు మిగులుతాయని ఆయన వివరించారు.

1951 డిసెంబరు తరువాత ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోరాదన్న తన నిర్ణయాన్ని ఇండియా ప్రభుత్వం ఏ విధంగా అమలుజరుపదలచిందని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు: "ఈ సందర్భంలో మేము తలపెట్టిన కార్యక్రమాలన్నింటిలో ముఖ్యమైనది చెరువుల మరమ్మతు కార్యక్రమం.

1951 నాటికి ఈ చెరువు బోదెలను బాగుచెయ్యడం పూర్తికావడమేకాకుండా సత్ఫలితాలు సైతం లభించగలవని కేంద్రప్రభుత్వం ఆశిస్తున్నది.

మరొక ప్రశ్నకు జవాబిస్తూ దేశంలోకల్లా మద్రాసు ప్రభుత్వమే అన్నింటికంటె ఎక్కువగా ఆహార ధాన్యాలను విదేశాలనుంచి దిగుమతి చేసుకునేదని, మద్రాసు రాష్ట్రంకోసమే కేంద్రప్రభుత్వం ముఖ్యంగా ఆహార ధాన్యాలను దిగుమతి చేయవలసి వస్తున్నదని, యుద్ధానికి పూర్వం సైతం మద్రాసు రాష్ట్రం బర్మా బియ్యాన్ని 16 లక్షల టన్నుల వరకు ఏటేటా దిగుమతి చేసుకుంటూవుండేదని ఆయన పేర్కొన్నారు.

విదేశాలనుంచి దిగుమతులకు పోసేడబ్బును మద్రాసురాష్ట్రంలో ఆహారోత్పత్తి ప్రణాళికలను అమలు జరపడానికి ఖర్చుపెట్టే ఆ డబ్బును అదా చెయ్యరాదా? అని ఒక విలేఖరి సూచించగా, మద్రాసు రాష్ట్రానికి డబ్బు లేకపోతే ఆ సంగతి ఆలోచించవచ్చునని శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం ఒక చలోక్తి విసిరారు.

మద్రాసు ప్రభుత్వం వచ్చే ఆరు ఋతువుల లోను అనుసరించదలచిన కార్యక్రమంలో ముఖ్యాంశం ఆహార ప్రణాళికలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా "రెడ్ టేప్" వల్ల ఆలస్యం జరుగకుండా తగు ఏర్పాట్లు చెయ్యడమే. ఈ కార్యక్రమాన్ని త్వరగా అమలు జరపడంకోసం మద్రాసు ప్రభుత్వం కొంత ప్రత్యేక సిబ్బందిని నియమించ దలచుకున్నది. ఒక శాఖనిన్ని ఎక్కువ ప్రభుత్వశాఖల ఆమోదం కావలసివున్న సందర్భాలలో పనిని సత్వరమే కొనసాగించడానికి వీలుగా మంత్రివర్గ ఉపసంఘం సైతం నిర్మించబడడం సంభవమే.

ఈ కార్యక్రమంలో ఏ విధంగాలపై ఖర్చుపెట్టిన ప్రతి దమ్మిడీ సద్వినియోగ మయ్యేటట్టు చూడడమే ప్రభుత్వ అభిమతమని తెలుస్తున్నది. ఇదివరకటి అనుభవాన్ని బట్టి, రాష్ట్రప్రభుత్వాలు తలపెట్టిన కార్యక్రమాలు, కావలసిన సరుకులన్ని సరిగా దొరకకపోవడంచేత దొరికిన సరుకు గ్రామసీమలకు చేరవెయ్యడంలో అలస్యమవడంచేత ఎంతో విలంబనతో అమలుజరిగేవి. ప్రస్తుతానికి ఈ విషయ ప్రాధాన్యాన్నిబట్టి, వీటిని అమలు జరపడానికి 1951 సంవత్సరంవరకుకావలసిన ఇనుము, ఉక్కు, సిమెంటు, డీసెల్ ఆయిలు వగైరా వివరాలను గురించి వాస్తవ పరిజ్ఞానంతో అతిశయోక్తులు లేకుండా ఆచరణ సాధ్యంగా అంచనాలు తయారు చేయవలసిందని రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం ఆదేశించింది. అప్పుడే కొన్నిరాష్ట్రాలు తమ అవసరాలను తెలియచేశాయి. మిగతా అన్ని రాష్ట్రాలు, సంస్థానాల దగ్గరనుంచి ఈ వివరాలు రాగానే, వీ టన్నింటికి తగుపద్ధతిలో సత్వరమే సరఫరా చెయ్యడానికి, కేంద్ర, ఆర్థిక, పారిశ్రామిక, సరఫరా, రవాణా శాఖామంత్రి వర్గాలలో సమాలోచించి దేశవ్యాప్తంగా అమలు జరుగదగిన ఒక ప్రణాళిక తయారుచేయబడుతుంది."

ధాన్యం వర్తకుల సభలో ప్రసంగం

ఇండియా ఆహారశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం నిన్న సాయంత్రం జరిగిన మద్రాసు రాష్ట్ర ధాన్యం వర్తకుల సంఘ సమావేశంలో ఉపన్యసిస్తూ, వచ్చే ఏడాది రాష్ట్రాలన్నీ ఆహార ధాన్యాలను అధికంగా పండించకపోతే పప్పు దినుసులపై కంట్రోలును తొలగించడం సాధ్యం కాదని స్పష్టంచేశారు.

ఈ సమావేశానికి శ్రీ జయరాందాస్ వెంట రాష్ట్ర ఆహారమంత్రి, ఆహారశాఖ కార్యదర్శి కూడా వచ్చారు.

ఈ సంఘం తరఫున శ్రీ సీతారాంసేట్ ఒక విజ్ఞప్తిని ఆహారశాఖామంత్రికి అందచేస్తూ తమ కష్టనిష్ఠురాలనుగురించి, పప్పు దినుసులపై కంట్రోల్సును తిరిగి విధించడంవల్ల తాము ఎదుర్కొనవలసివున్న ఇబ్బందులనుగురించి వివరించారు.

ఆహారధాన్యాలను రాష్ట్రంలో ఒక చోటినుంచి మరొక చోటికి ఎగుమతి చెయ్యడంలో తగు రవాణా సౌకర్యాలు తమకు లభ్యం కావడంలేదని ఆ మెమొరాండంలో ఆహారమంత్రికివారు విన్నవించారు.

శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం దీనికి జవాబు చెబుతూ ఏపరిస్థితులలో పప్పుదినుసులపై తిరిగి కంట్రోల్సు అమలుజరపవలసివచ్చిందో వివరంగా పేర్కొన్నతరువాత వచ్చే ఏడాది రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువగా ఆహారధాన్యాలు పండించకపోతే పప్పు దినుసులపై కంట్రోల్సును రద్దు చెయ్యడం సాధ్యపడదని వివరించారు. పప్పు దినుసులను ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకోవలసివస్తే దన్నువార్త వత్యదూరమని, వీటికి ఏర్పడిన కొరత కేవలం కృతకమైనదని ఆయన అన్నారు.

దేశంలో పప్పు దినుసులలో కొంతభాగం తిన డానికి వీలులేకుండా చెడిపోతడంతో పత్తుతులకు మేతడానికి వాడుతున్నారని ఇదొక్కటే దేశంలో వాటికొరతలేదని చెప్పడానికిచాలునని శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం అన్నారు.

దేశంలో చాలినంత పంటపండగానే గోధుమ, బియ్యం, పప్పు దినుసులు వీటన్నింటిపై కంట్రోల్సు తొలగిపోగలవని ఈ సందర్భంలో ప్రభుత్వం ప్రతివారి సంపూర్ణ సహకారాన్ని అర్థిస్తున్నదని ఆయన అన్నారు.

రవాణాలోగల ఇబ్బందులను అధిగమించడానికి తాను సర్వవిధాలా తోడ్పడడానికి ప్రయత్నించగలనని ఆహార శాఖామంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వం ఒక ప్రత్యేకోద్యోగిని నియమించిందనికూడా ఆయన తెలియపరిచారు.

ఈ సంఘం కార్యదర్శి శ్రీ మారుతిపిళ్లె అభివందనాలతో సభ ముగిసింది.

జాలరులకు వినతి

ఇండియా ఆహారశాఖామంత్రి జయరాందాస్ దౌలత్‌రాం నిన్న సాయంత్రం కాంఫోంలో జాలరుల సహకార సంఘం తనకు సమర్పించిన వినతిపత్రానికి జవాబు చెబుతూ, మత్స్య పరిశ్రమను పెంపొందించడానికి సంరక్షించడానికి ఇండియా ప్రభుత్వం తన శక్తివంచనలేకుండా పాటుపడగలదని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో చేపలను విశేషంగా పట్టుకొని కరువురోజులలో ప్రజలకు ఇంతతిండి పెట్టేప్రయత్నంలో ప్రభుత్వానికి ఇతోధికంగా తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేశారు.

ఈసంఘాధ్యక్షుడు శ్రీ మార్తాండంపిళ్ళె ఆహారశాఖామంత్రికి స్వాగతం ఇచ్చి వల్లెవారి కష్టనిష్ఠురాలను తెలుపుతూ ఒక నివేదికను అందచేశారు.

ఇతోధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన ప్రణాళికలను గురించి ప్రస్తావించి ప్రభుత్వానికి ఇతోధికంగా తోడ్పడవలసిందని ఆహారశాఖ మంత్రి విజ్ఞప్తి చేశారు.

వారి ఇబ్బందులను తుద ముట్టించడానికి కేంద్రప్రభుత్వం శక్తివంచనలేకుండా పాటుపడగలదని హామీ ఇచ్చారు.

శ్రీ యస్. జీవరత్నం, ఆహార శాఖామంత్రి ఉపన్యాసాన్ని అరవంలోకి అనువదించారు.

సర్ రామమూర్తిగారితో సంభాషణలు

ఇండియా ఆహార శాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం నేటి ఉదయం ఉపాహార విజ్ఞాన సంఘ సభ్యుడు సర్. యస్. వి. రామమూర్తిగారితో ఆ సంఘ కార్యకలాపాలను గురించి చర్చించారు. ఈ సంఘానికి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం అధ్యక్షుడన్న సంగతి పాఠకులకు విదితమే.

ఢిల్లీకి తిరుగుప్రయాణం

మద్రాసు, జూన్ 6—

ఇండియా ఆహార శాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం నేటి ఉదయం ఇక్కడినుంచి ఢిల్లీకి విమానంలో బయలుదేరి వెళ్లారు.

విమానాశ్రయంలో మద్రాసు మంత్రులు శ్రీ యం. భక్తవత్సలం, శ్రీ కె. మాధవమీనన్, శ్రీ ఎ. బి. షెట్టి అనేకమంది ఉద్యోగులు అనధికార ప్రముఖులు వీడ్కోలు ఇచ్చారు.

మిత్రరాజ్యసమితి తోడ్పాటుకు గాంబోవా ప్రయత్నాలు

ఆస్ట్రేలియన్ మహిళను పెళ్ళాడిన అమెరికన్ సైనికోద్యోగి

లేక్ సక్సెస్, జూన్ 6—

ఫిలిప్పీన్ దంపతులకు జన్మించిన అమెరికన్ ఆర్మీ వారెంటు ఆఫీసర్ గాంబోవా మెల్‌బోర్న్‌లోని తన భార్యను, పిల్లలను తీసుకుపోనే సందర్భంలో మిత్రరాజ్యసమితి సహాయాన్ని అర్థిస్తున్నాడు.

ఇమిగ్రేషన్ నిబంధనల సాకుగా తాను ఆస్ట్రేలియాలో ప్రవేశించరాదని ఆస్ట్రేలియన్ ప్రభుత్వం చేసిన ఉత్తరువు, మిత్రరాజ్య ప్రణాళిక సూత్రాలకు విరుద్ధంగావడక తనవిషయమై తగుచర్య తీసుకోవలసినదిగా గాంబోవా యాక్షెన్ వతిని, మిత్రరాజ్యసమితిలోని ఫిలిప్పీన్ ప్రతినిధి జనరల్ రోమ్‌లోను కోరుతాడని తెలుస్తున్నది.

డర్బన్ దౌర్జన్యంలో మలాన్ పాత్ర

డాక్టర్ దాదూచే అంతర్యం వివరణ

న్యూఢిల్లీ, జూన్ 6—

దక్షిణాఫ్రికా భారతీయ నాయకుడు డాక్టర్ వై. ఎం. దాదూ నేడిక్కడ రాజ్యాంగ పరిషత్భవనంలో సమావేశంలో ప్రసంగిస్తూ, ఇటీవల డర్బన్‌లో జరిగిన సంఘర్షణ మలాన్ ప్రభుత్వ విసర్జదార చరిత్రమేనని అన్నారు.

దక్షిణాఫ్రికాలోవున్న శ్వేతజాతుల ఆర్థిక ప్రయోజనాలను రక్షించడంకోసమే మలాన్ ప్రభుత్వం ఆఫ్రికావాసులను భారతీయులపై ఉసిగొల్పుతున్నదని అంటూ ఆయన ఇంకాక్రింది విధంగా వివరించారు:—

"దక్షిణాఫ్రికాలో శ్వేతేతర జాతివారందరూ వర్ణవిద్వేషానికి, దోపిడికి బలి అవుతున్నారు. 20 లక్షలమంది బ్రిటిష్ వారు చౌక కూలీల శ్రమనూ, దోపిడీ మూలంగాను దక్షిణాఫ్రికా ఆర్థిక వ్యవస్థను నడుపుతున్నారు.

"దక్షిణాఫ్రికా సమస్యా పరిష్కారానికి రౌండ్ టేబిల్ మహాసభను ఏర్పాటుచేయాలని మిత్రరాజ్యసమితి నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అమలు జరపకపోతే ఆ బాధ్యతంతా దక్షిణాఫ్రికా ప్రభుత్వందే.

"దక్షిణాఫ్రికాలో భారతీయుల పరిస్థితి, రంగుజాతుల పరిస్థితి ఒక్కటే. భారతీయులు ప్రత్యేకంగా ఇతరులనుంచి వేరుపరచబడ్డారు. వారు ఆర్థికంగా చాల వెనుకబడివున్నారు. పార్లమెంటులోవారికి ప్రాతినిధ్యంలేదు.

"అయినా, ఆఫ్రికావాసులకు, భారతీయులకు సన్నిహిత సంబంధం ఏర్పడుతున్నది. వీరిద్దరి మధ్య అభివృద్ధి పొందుతున్న ఐకమత్యం మలాన్ ప్రభుత్వానికి ప్రమాదకరం.

"దుష్టశక్తులను పుట్టబెట్టి, 80 లక్షల శ్వేతేతర జాతులకు సంపూర్ణ ప్రజాస్వామ్యాధికారాలు లభించేవరకు దక్షిణాఫ్రికా భారతీయులు తమ పోరాటాన్ని కొనసాగించడానికే నిశ్చయించారు. ఈ పోరాటంలో మునుపటిలాగే భారత దేశం సంపూర్ణంగా సహకరించాలని కోరుతున్నాను. భారతదేశ నైతికబలం దక్షిణాఫ్రికా భారతీయులకు ఉత్సాహోద్రేకాలను కలిగిస్తుంది."

భారత రాజ్యాంగ పరిషదధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇండియా ప్రభుత్వమూ, ప్రజలూ ఆఫ్రికా ప్రజలకు ఎల్లప్పుడూ తోడ్పడగలరని డాక్టర్ దాదూకు డాక్టర్ ప్రసాద్ హామీ ఇచ్చారు.

డాక్టర్ దాదూ రేపు కాశ్మీర్‌కు వెళ్ళి ప్రధాని షేక్ అబ్దుల్లాతో సంభాషిస్తారు. కాశ్మీరునుంచి తిరిగి వచ్చినపిదప బొంబాయిలో దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెస్ ఇండియన్ కమిటీని బొంబాయి ప్రధాన కార్యాలయంగా నెలకొల్పడం విషయం ఆలోచిస్తాడని తెలుస్తున్నది.

డాక్టర్ దాదూ త్వరలో శ్రీ కచాలియాతో పాటు త్వరలో దక్షిణాఫ్రికాకు బయలుదేరుతాడు.

మార్సేయిల్స్‌లో కొట్లాట

ఒక పోలీసు మరణం: పదిమందికి తీవ్ర గాయాలు

పారిస్, జూన్ 5—

500 మంది వర్ణజాతుల సైనికులు, పౌరులు కలిసి కొందరిమంది ఫ్రెంచి సైనికులపై రూడిన్ పెటిట్సమెరీన్ ఆవేశం తిరుగబడ్డారనే వర్తమానం రావడంతో 300 మంది నాయుదుసైన పోలీసులు, రిపబ్లికన్ గార్డ్సు మార్సేయిల్స్‌లోని అన్ని పేటలనుంచి హుటాహుటిగా వెళ్ళి అక్కడ కొన్ని సందర్భాలలో ప్రదర్శకులకు, పోలీసులకు మధ్య రివాల్వరు, తుపాకి కాల్పులు జరిగాయి.

41 ఏళ్ళ వయస్సుగల ఒక పోలీస్ మరణించాడు. కనీసం పదిమంది పౌరులు తీవ్రంగా గాయపడ్డారు. 60 మంది అరెస్టు చెయ్యబడ్డారు.

ఇద్దరు సెనిగలీస్ సైనికులకు ఒక వ్యాపారి పౌరునికి మధ్య వివాదంలోనే ఈ సంఘటన ప్రారంభమయింది. సెనిగలీస్ సైనికులు పౌరునిపై కలియబడి-గాయపరిచారు. పోలీసులు ఇది చూసి ఒక సైనికుని అరెస్టు చెయ్యడానికి ప్రయత్నించారు.

అంతలో ఒక సెనిగలీస్ సార్జెంటు ఆ ప్రాంతంలోని తన జాతివారినందరిని పిలుచుకు 500 మందిని రప్పించాడు. ఇంతలో పోలీసు ప్రధాన కార్యాలయానికి హెచ్చరిక చెయ్యబడింది. వెంటనే నగరం విభాగాలనుంచి పోలీసులు వాహనాల మీద వచ్చారు.

సెనిగలీస్ సార్జెంటు, మరి నలుగురు సైనికులు సంఘటన నిమిత్తం నిర్బంధించబడ్డారు.

1951 పిమ్మట కూడా బహుశా ఆహారం రేషన్

మద్రాసు, జూన్ 6—

రేషనింగ్ పద్ధతి 1951 తరువాత నయితం బహుశా సాగగలదనీ, దేశంలో ఆహారధాన్యాల మిగులు తేలేటట్టు పంటలు అభివృద్ధి చెందినప్పుడు తప్ప, రేషనింగ్ పద్ధతిని మానివెయ్యడం గురించి యోచించబడదనీ ఇండియా ఆహారశాఖా మంత్రి దౌలత్‌రాం నేటిరాత్రి పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ సూచించారు.

1951 వ సంవత్సరంలో ఇతోధిక ఉత్పత్తిద్వారా ఆహార స్వయం సమృద్ధిని సాధించినా, ధాన్యసేకరణ ద్వారా సంపాదించిన నిలవలను ప్రజ లందరికీ సక్రమంగా, సమానంగా అందజెయ్యడానికిగాను రేషనింగ్ పద్ధతిని మరికొంతకాలంపాటు అమలు జరపవలసివుంటుందనికూడా ఆయన వివరించారు.

"ప్రస్తుత దేశ పరిస్థితులలో రామపాదసాగర్ దుస్తరం"

—శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్

మద్రాసు, జూన్ 6—

"ఆహారధాన్యాల స్వయంసమృద్ధికి తలపెట్టిన స్వల్పకాల ప్రణాళికలలో రామపాదసాగర్ ప్రాజెక్టుకు అవకాశం లేకపోవడం సహజమే. ఇండియాలోని వివిధప్రాంతాల అభివృద్ధికోసం తలపెట్టిన దీర్ఘకాల ప్రణాళికలలో రామపాదసాగర్ ప్రాజెక్టుకు సముచితస్థానం తప్పక లభించగలదు." అని ఇండియా ప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ నిన్నరాత్రి రాజాజీ హాలులో పత్రికా ప్రజనిధుల గోష్ఠిలో ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

ప్రజాశ్రేయస్సు దృష్ట్యా కొన్ని ప్రాంతాల అభివృద్ధికి రామపాదసాగర్‌వంటి ప్రాజెక్టులను నిర్మించడం ఆవశ్యకమని పేర్కొంటూ ఆప్రాంతాల ప్రజల భాగ్యాభ్యుదయాలు ప్రాజెక్టులను నిర్మించడంపైనే విశేషంగా ఆధారపడివుంటుందని అన్నారు.

రామపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన కొలి కార్యక్రమాలు పూర్తి అయినవని వక్కాణిస్తూ, ఇంతపెద్ద ప్రాజెక్టును నిర్మించడానికేమి, దీని సత్ఫలితాలను పొందడానికేమి చాలా కాలం పట్టగలదనడం నిర్వివాదమని అన్నారు. కాగా, ప్రాజెక్టు నిర్మాణం శీఘ్రగతిని సాగించడానికి విశేషవ్యయంపై విదేశాలనుంచి యంత్ర సామగ్రి దిగుమతి చేసుకోవాలని, ఇందుమూలంగా మనకున్న డాలర్ సౌకర్యం చాలాభాగం తగ్గిపోగలదని వ్రాస్తున్నారు.

అంతేకాక, రామపాదసాగర్‌వంటి కొన్ని పెద్ద ప్రాజెక్టులు యిదివరలోనే ప్రారంభింపబడి త్వరగా నిర్మించబడుతున్నవనీ, అవి త్వరలో పూర్తిఅయ్యే మార్గములుకూడా కానవస్తున్నవని తెలియపరిచారు. అట్టి ప్రాజెక్టుల నిర్మాణం శీఘ్రగతిని సాగించడం అవసరమని వక్కాణించారు.

ఇదంతా సమగ్రమైన కార్యకలాపమని పేర్కొంటూ ఇప్పటి అవసరాలను, మున్ముందు ఏర్పడగల అవసరాలను తీర్చడానికి వీలుగా పెక్కు కార్యక్రమాలు సమీకరించబడుతున్నవని వివరించారు.

కృషి, కృషి, మరింత కృషి

అందరినిమించి ఆహారోత్పత్తి కొనసాగించగల రైతుకు బహుమతులు

మద్రాసు, జూన్ 6—

ఆహారోత్పత్తిని ఇతోధికంగా కొనసాగించిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ఇండియా ఆహారశాఖామంత్రి శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ నిన్న పత్రికా ప్రతినిధులగోష్ఠిలో వెల్లడించారు. రైతులు మరింత "కృషిసాగించే నిమిత్తం పోటీ పద్ధతిని ప్రవేశపెట్టడం అత్యవసరమని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.

అత్యధికంగా ఆహారధాన్యాలు పండించిన రైతుకు, గ్రామానికి, తాలూకాకు, జిల్లాకు ఒక బహుమతి, ఒక ప్రశంసాపత్రం పంతున యివ్వబడుతవని వెల్లడించారు.

ఆహారోత్పత్తికి యిట్టి పోటీపద్ధతిని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు యిదివరలోనే ప్రవేశపెట్టినవని వెల్లడిస్తూ, ఈ ఖరీఫ్ పంటకు తక్కిన రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలు కూడా ఇట్టి విధానాన్ని అమలుపరచగలవనే ఆ శాభావాన్ని ప్రకటించారు.

కొన్ని బహుమతులు, ప్రశంసా పత్రాలు నాయకుల పేర్ల యివ్వాలని కూడా తలపెట్టబడింది.

న్యూఢిల్లీ, జూన్ 6—

భారత రాజ్యాంగపరిషత్తు నేటిపుదయం సమావేశంకాగానే, దాదాపు 60 మంది సోషలిస్టుపార్టీ ఎంటీను భవనప్రాంగణంలో ప్రదర్శనాలు జరిపారు. జూన్ రెండవతేదీన లాకప్‌లో వుంచబడిన డాక్టర్ రామమనోహర్‌లో హియాను, మరి 46 మంది సోషలిస్టులను నిర్బంధరంగా విడుదల చెయ్యాలని వీరు కోరారు. అయితే ఎవ్వరినీ అరెస్టు చెయ్యలేదు. అనంతరం ప్రదర్శకులు డాక్టర్ లోహియా ప్రస్తుతం నిర్బంధింపబడివున్న తీహార్ జెయిల్ వద్దకు వెళ్ళిపోయారు.

తలవని తలంపుగా సింగపూర్‌కు డాక్టర్ హటా రాక

ఇండోనీసియన్ రిపబ్లిక్ ప్రధాని

సింగపూర్, జూన్ 6—

ఇండోనీసియన్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హటా నేడు తలవని తలంపుగా సింగపూరు వచ్చారు.

ఉత్తర సుమత్రాలోని కోటరాజకు 11 గురు ప్రతినిధులతోపాటు మిత్రరాజ్యసమితి మధ్యవర్తి సంఘంవారి విమానంపై బయలుదేరివెడుతూ విమానం పెట్రోల్ అయిపోయినందువల్లనే అనుకోకుండా ఆయన సింగపూర్‌లో దిగడం సంభవించింది.

కోటరాజలోనే ఇండొనీసియన్ అవర్గర్న ప్రభుత్వం వుంది.

ఇటీవల ఇండొనీసియన్ రిపబ్లికన్ నాయకులకు డచ్ ప్రతినిధులకు మధ్య బటేవియాలో జరిగిన ఒడంబడికపైన, స్వతంత్ర ఇండొనీసియన్ ఫెడరేషన్ సంస్థాపనపై హేగ్‌లో రౌండ్ టేబిల్ సమావేశం జరపడంపైన అవర్గర్న ప్రభుత్వామోదాన్ని సాధించడంకోసమే డాక్టర్ హటా వెడుతున్నారు.

విమానం కలాంగ్ విమానాశ్రయందగ్గర పెట్రోల్ నింపుకొంటున్న సమయంలో డాక్టర్ హటా మున్పటిస్తూ ఇండొనీసియాలో వాన్‌రోయెన్—రోయెం ఒడంబడికకు పూర్వం పరిస్థితికి నేటి పరిస్థితికి తేడాలేదనీ, అయితే పెక్కుమంది రిపబ్లికన్ నాయకులు విడుదల చెయ్యబడ్డారనీ, వారు తిరిగి తమ కార్యకలాపాలను యథాతథంగా సాగిస్తున్నారనీ డాక్టర్ హటా అన్నారు.

విమానం ఒక గంటసేపు వుండి అనంతరం ఉత్తర సుమత్రా కొనభాగంలోని కోట రాజకు వెళ్ళిపోయింది.

రష్యాతో ఒడంబడికకు పశ్చిమ రాజ్యాల అయిష్టత

"ఇజ్వెస్తియా" విమర్శ

లండన్, జూన్ 6—

జర్మనీ విషయమై రష్యాతో ఒడంబడికకు రావడానికి పాశ్చాత్య రాజ్యాలకు ఇష్టంలేనట్టు స్పష్టమౌతున్నదని సోవియట్ అధికార పత్రిక "ఇజ్వెస్తియా" నేడు ప్రకటించింది.

పారిస్ సమావేశ కార్యకలాపాలను సమీక్షిస్తూ జర్మనీ సమస్యా పరిష్కారానికి ముఖ్యసాధనం యాల్టా, పోట్స్‌డాం ఒడంబడికలను తిరిగి అమలు జరపడమేననికూడా ఈ పత్రిక వ్రాసింది.

హోటల్ మేనేజర్ నిర్ణయం

నాథన్‌కు పెద్ద ఉద్యోగం లభించడానికి కారణం



1. "మంచి అవసర సమయంలో కృష్ణా జబ్బుపడ్డాడు. రిసెప్షన్ డెస్కువద్ద అతని స్థానంలో ఒక అనుభవజ్ఞుని నియమించాలి."

2. "ఒక గుమాస్తాను ప్రొమోట్ చేయవచ్చునని కార్యదర్శి అంటే, అందుకు తగినవాడెవరూ కనబడడని మేనేజర్ అన్నాడు. "నాథన్ ఉన్నాడుగా" అన్నాడు.



3. మీరు చెప్పినవాడు చాలా ఆకర్షణీయంగా, బాగా క్షౌరంచేసుకుని వుంటాడు. అతనిని మా కార్యాలయానికి పంపండి" అన్నాడు మేనేజర్.

4. "నాథన్, నీవు ఈపనికి తగినవాడవు. కాని, నీవు రోజూ ఎలా క్షౌరం చేసుకోగలుగుతా" వన్నాడు మేనేజర్. నేను "సెవెన్ ఓ'క్లాక్" బ్లేడ్సుతో క్షౌరం చేసుకుంటా" నన్నాడు నాథన్.

★ సెలూన్‌లో వారానికి మూడుసార్లు క్షౌరం చేసుకోడంకన్న, నిత్యం సెవెన్ ఓ' క్లాక్ బ్లేడ్సుతో క్షౌరం చేసుకుంటే, ఖర్చు తక్కువని నాథన్‌కు తెలుసు. సెవెన్ ఓ' క్లాక్ బ్లేడ్లు మూడుసార్లు పదును పట్టబడినవి. ఇవి శ్రేష్ఠమైన ఉక్కుతో తయారైనవి.

నిత్యం క్షౌరం చేసుకోడానికి

7 o'clock

SLOTTED BLADES

సెవెన్ ఓ' క్లాక్ బ్లేడులు



ఈ బ్లేడు ఖరీదు తక్కువ. ఎక్కువసార్లు క్షౌరం చేసుకోవచ్చు.

5 బ్లేడ్ల ప్యాకెట్ 6 అణాలు.

తమిళనాడు పర్మినెంట్ ఫండ్ లిమిటెడ్

(Incorporated in India. Liability of the Members is limited)

హెడ్ ఆఫీసు : కుంభకోణం

బ్రాంచిలు : మధుర; వలంగిమాన్; ధర్మపురి; కృష్ణగిరి; తిరువత్తూరు; వాణియంబాడి; అంబూరు; కాళహస్తి; వెంకటగిరి; గూడూరు; నెల్లూరు

1. నెలవారి డిపాజిట్సు; ఫిక్సెడ్ డిపాజిట్సుకు సరసమైన వడ్డీకి తీసుకొనబడును.
2. దినసరి, నెలవారి పంపు చీట్లు జరుపబడును.

మా బ్రాంచిలు లేనిచోట్ల గ్రాంచిల నడుపుటకు దరావత్తు కట్టగలిగిన, బ్రాంచి మేనేజర్లు, ఏజెంట్లు కావలయును.

వివరములకు హెడ్ ఆఫీసుకు వ్రాయవలయును.

ఆర్. నటగోపన్,
మేనేజింగ్ డైరెక్టరు.

"సర్ ఫ్రాన్సిస్ మూడీని తొలగించాలి"

కార్యవర్గతీర్మానానికి పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ సర్వసభ్య సమావేశం ఆమోదం

లాహోర్, జూన్ 6—

పశ్చిమ పంజాబ్ గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ మూడీని పంపివేసి ఆయనస్థానంలో పాకిస్తాన్ వాడునే గవర్నర్‌గా నియమించాలని పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ కార్యవర్గం లోగడ చేసిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం నేడు నాలుగు గంటల తీవ్రచర్చ తర్వాత ఆమోదించింది.

అనుకూలంగా 147 మంది, ప్రతికూలంగా 47 మంది వోటుచేశారు. మొత్తం 375 మంది సభ్యులలో 216 మంది సమావేశానికి హాజరయారు. సర్వసభ్య సమావేశం ఉదయం 9-0 ప్రారంభమైంది.

కామన్‌వెల్తులో కొనసాగింపుల చేసుకోవాలని మిలిటరీ, కార్యనిర్వహణ శాఖలలోని ప్రధానోద్యోగాలలో పాకిస్తాన్ వారునే నియమించాలని, మరి రెండు తీర్మానాలు చేయబడ్డవి. మొదటి సమావేశాన్ని ఒక సభ్యుడు మాత్రం ప్రతిఘటించాడు. రెండవ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

సర్ మూడీని తొలగించరాదని

వాణిజ్యమండలి తీర్మానం

పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ తీర్మానం పాకిస్తాన్ శ్రేయస్సుకు భంగకరమని పాకిస్తాన్ ప్రజలు పాకిస్తాన్ ప్రధాని ధర్మాను బలపరుస్తున్నారని, రాష్ట్ర ముస్లింలీగ్ పాత విద్వేషాలను విస్మరించి ప్రధానితో సహకరించాలని పశ్చిమ పంజాబ్ వాణిజ్యమండలి తీర్మానించింది.

అమెరికా కోశాంగశాఖ ప్రధానోద్యోగి

ప్రథమపర్యాయం స్త్రీ నియామకం

వాషింగ్టన్, జూన్ 6—

అమెరికా కోశాంగశాఖ కోశాధికారిగా మిసెస్ జార్జి యానెస్సీ క్లార్క్‌ను ప్రెసిడెంట్ ట్రూమన్ నియమించారు. ఇంతకుముందు పలియం జూలియన్ ఈ పదవిలో వున్నారు. కోశాంగశాఖ మంత్రి పేరుతో సహా ఆకడిపేరు అమెరికన్ కరెన్సీనోట్లు అన్నింటిమీద ముద్రించబడింది ఇప్పుడు ఈమె పేరు ముద్రించబడగలదు.

అమెరికన్ కరెన్సీనోట్లపై స్త్రీ పేరు ముద్రించబడడానికి ఇదే ప్రథమం.

మిస్సెస్‌క్లార్క్, మిడ్‌వెస్టర్న్ నగరంలో బ్యాంకర్ రైతు కుటుంబానికి చెందినది. ఒక పత్రిక కూడా నడుపుతుంది.

ఆసియాకు మార్షల్ పథకం అవసరం

సర్దార్ జె. జె. సింగ్ సూచన

న్యూయార్క్, జూన్ 4—

అమెరికాలోని ఇండియా లీగ్ అధ్యక్షుడు సర్దార్ జె. జె. సింగ్ న్యూయార్క్ 'టైమ్స్' పత్రికకు ఒక లేఖ్రాస్తూ ఆసియాకు ఒక మార్షల్ ప్రణాళిక అవసరమని అన్నారు.

ఆసియా దేశాల సహకారాన్ని గాని, పసిఫిక్ ఒడంబడికను గాని మనంసాధించలేకపోయిన పక్షంలో ఆసియాలో ప్రజాస్వామిక రక్షణ కోసం మార్షల్ పథకం వంటి పథకాన్నిదేని నడుపకుండా కొనసాగించడం అవసరమనికూడా ఆయన అన్నారు.

ఢిల్లీలో ఆర్. యస్. యస్. బందీల విడుదల

న్యూఢిల్లీ, జూన్ 6—

రాష్ట్రీయ స్వయం సేవకసంఘం అఖిల ఇండియా కార్యదర్శి శ్రీ భయ్యాజీ దాణీ, ఢిల్లీరాష్ట్రీయ శాఖ కార్యదర్శి శ్రీ వసంతకృష్ణన్, మరి 12 మంది సంఘ సభ్యులు నేడు ఢిల్లీ జిల్లాజైలునుండి విడుదల గావించబడినారు.

ఇండియా ప్రభుత్వం, పరిశ్రమలు, సప్లయిశాఖ ఇనుము, ఉక్కు కంట్రోల్ మదరాసు సర్కిల్

పోస్టుబాక్సు నెం. 1236 : మదరాసు 2

టెండర్ నోటీసు

మదరాసులో గల ఈ ఆఫీసు ట్రాన్సిట్ డిపో దగ్గర ఉక్కు సామానును దింపడానికి, రవాణా చెయ్యడానికి, వచ్చినవాటిని వరుసలుగా పేర్చడానికి కార్మికులను సప్లయిచేసే సందర్భంలో సీలువేసిన టెండర్లు ఆహ్వానించబడుచున్నవి RDISC (M.291/Tender/2) టెండర్ ఫారం రీజనల్ డిప్యూటీ ఐరన్ అండ్ స్టీల్ కంట్రోలర్, మద్రాస్ సర్కిల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ సప్లయి - పోస్టుబాక్సు నెం. 1236-202/3 మౌంట్‌రోడ్డు, మదరాసు 2, కు ఫారం ఒక్కింటికి ఒక రూపాయి వంతున చెల్లించి పొందవచ్చు. టెండరు పంపుటకు కడపటి తేదీ 27-6-194 .

సి. వి. సుబ్రహ్మణ్యం

మదరాసు, రీజనల్ డిప్యూటీ ఐరన్

6-6-1949. అండ్ స్టీల్ కంట్రోలర్

తగ్గింపు ధరలకు బట్టల షోడా దొరుకుతుంది.

కో-ఆపరేటివ్ స్టోర్సులకు, 5 బస్తాలకుపైబడి కొనేవారికి ప్రత్యేకమైన ధరలు. వలయువారు: విజయనగరంలోని శ్రీ కృష్ణా కో-ఆపరేటివ్ స్టోర్సు కార్యదర్శికి వ్రాయండి.

ఎన్నుపురిలోని అశోకవిహార్ (ఆరోగ్యకేంద్రం) వార్షికోత్సవ సభకు (జూన్ 3 వ తేదీన) హాజరైన ప్రేక్షక సమూహంలో ఒక భాగం.

న్యాయమైన కూలి

ఢిల్లీ నియమించిన పరిశీలక సంఘంవారి చతుస్సూత్ర నివేదిక

"వైద్య, విద్యాసౌకర్యాలతోసహా సుఖజీవనానికి తగినంత అవకాశాన్ని కల్పించాలి"

న్యూఢిల్లీ, జూన్ 5—

కార్మికులకు న్యాయమైన వేతనాలను నిర్ణయించడానికి నియమించబడిన పరిశీలకసంఘంవారు రేపటినుంచి మూడురోజులు తమ తాత్కాలిక నిర్ణయాలపై విపులంగా చర్చించగలరు.

పరిశ్రమలలోని కార్మికులకు న్యాయమైన వేతనాలను స్థిరపరచడానికి గాను ప్రాతిపదికగా వుండదగు సూత్రాల విషయమై ఈ సంఘంవారు కొన్ని తాత్కాలికనిర్ణయాలకువచ్చి వాటిని తమ నివేదికలో పొందుపరిచారు.

కార్మికుల, పారిశ్రామిక యజమానుల అభిప్రాయాలకు గల వ్యత్యాసాన్ని గుర్తించి, మధ్యేమార్గాన్ని అనుసరించి వీరు ఈ నిర్ణయాలు చేసినట్లు తెలుస్తున్నది.

కార్మికుల తరపున, యజమానుల తరపున, ప్రభుత్వం తరపున వచ్చినటువంటి ప్రతినిధులు గల పరిశీలక సంఘంవారు ఇంతవరకు జరిపినచర్చల ఫలితంగా ప్రస్తుత నిర్ణయాలు జరిగినట్లు తెలుస్తున్నది.

అభ్యుదయకరదేశాలలో కార్మికుల జీవనానికి గరిష్టవేతనం ఎంతవుండాలని లక్ష్యంగా భావిస్తున్న ప్రమాణానికి, అత్యల్ప ప్రమాణానికి మధ్యగా ఏదు కార్మికుల వేతనాన్ని నిర్ణయించారట.

"జీవనానికి తగిన వేతనం" అంటే, కార్మికుడు తన ఆరోగ్యరక్షణకు, దక్కగా జీవించడానికి, మునలితనం వచ్చేటప్పటికి స్వల్పసౌఖ్యాలు అనుభవించడానికి సరిపడగల వేతనమని పరిశీలక సంఘసభ్యులు అంగీకరించినట్లు కానవస్తున్నది.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో ఈ "వేతన ప్రమాణం" త్వరలో సాధించబడవలసిన లక్ష్యంగా మాత్రం వుండగలదని సభ్యులు భావించారు.

సంఘ సభ్యులు తమ తాత్కాలిక నిర్ణయాలలో ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నారని తెలుస్తున్నది:

కార్మికులు తమ పిల్లలకు కొంతవరకు విద్య చెప్పించుకోడానికి, వైద్య సౌకర్యాలకు, ఉక్కిరిగా ఇతర సదుపాయాలు పొందడానికి తగినట్లుగా వారి అత్యల్ప వేతనం వుండాలి."

విద్య, వైద్య సౌకర్యాల ఖర్చులు ప్రభుత్వం భరించవలసినట్టివి మాత్రమేనని యజమానుల ప్రతినిధులు వాదించారట.

పరిశీలక సంఘంవారు కనీసపు వేతనాన్ని నిర్ణయించి, "అది న్యాయ వేతనంలో కనిష్ట పరిమితిగా వుంటాలి" అని పేర్కొన్నారని, గరిష్ఠ పరిమితి యజమానుల సామర్థ్యాన్నిబట్టి నిర్ణయించాలని సూచించినట్లు తెలుస్తున్నది.

"న్యాయవేతనం" ఈ క్రింది నాలుగు సూత్రాలపై ఆధారపడి వుండాలని సూచించబడినదట:

(1) కార్మికులు ఉత్పత్తిని చెయ్యగల శక్తిసామర్థ్యాలు;

(2) ఒక పరిశ్రమకు చెందిన ఫ్యాక్టరీలోని కార్మికుల వేతనం నిర్ణయించబడేటప్పుడు ఆ ప్రాంతంలోగల ఇతర ఫ్యాక్టరీలలోని కార్మికుల వేతనాన్నికూడా పరిగణించాలి.

(3) జాతీయ ఆదాయం పరిమితి, ఒక్కొక్క వ్యక్తికి దానిలో వచ్చే వాటాసుకూడా చూడాలి

(4) జాతీయ ఆర్థికసంపత్తిలో ఆ పరిశ్రమకు గల స్థానాన్ని గుర్తించాలి.

"న్యాయమైన వేతనాన్ని నిర్ణయించడానికి అవసరమైన ఈ ప్రాతిపదికలను నిర్ణయించినప్పుడు ఈ సూత్రాలు నాలుగింటిని పరిశీలించడంలో అవసరంకాగల వివరాలను ఈ సంఘ సభ్యులు రూపొందించారు.

కార్మికుని సామర్థ్యం

ఉత్పత్తి చేయడంలో కార్మికునికి గల సామర్థ్యాన్నిబట్టి న్యాయమైన వేతనాన్ని నిర్ణయించడం సముచితమని, కార్మికుని శక్తిసామర్థ్యాల నిర్ణయం అనుమానాస్పదంగా కానవచ్చినప్పుడు తగిన పరిస్థితులలో శాస్త్రయుక్తంగా పరీక్ష చేయవచ్చునని వీరు భావించారు.

ఒక పరిశ్రమ విషయం వచ్చినప్పుడు, ఆ పరిశ్రమలో ఆయాలలో గల కార్మికుల వేతనాలు నిర్ణయించవలసి వచ్చినప్పుడు ఆ పరిశ్రమకు సంబంధించిన ఒక ఫ్యాక్టరీలో కార్మికులందరు సంఘటితం కానందువల్లగాని, లేదా మధ్యవర్తి తీర్పు మూలంగాగాని నిర్ణయించబడిన వేతనాన్ని ప్రమాణంగా ఎంచి, "న్యాయమైన వేతనా"నికి అది చాలా సన్నిహితంగావున్నట్లు ఎంచవచ్చునని సభ్యులు అభిప్రాయపడినారు.

కార్మికులకు వేతనాలు యివ్వడంలో పరిశ్రమకుగల స్తోమతును నిర్ణయించే విధానంపై అభిప్రాయభేదాలు కానవచ్చినవి.

ఏ ఫ్యాక్టరీ విషయమై తగాదా వస్తే ఆ ఫ్యాక్టరీ విషయమే పరిశీలించవలెనా, లేక దేశంమొత్తంమీద ఆ పరిశ్రమను పరిశీలించవలెనా, లేక మొత్తం పారిశ్రామిక రంగాన్నే పరిశీలించవలెనా అనే సమస్య ఉత్పన్నమైనది. మొత్తం దేశంలోగల పారిశ్రామిక వ్యవస్థనే పరిగణించవలెనని కార్మిక ప్రతినిధులు అన్నారు. ఏ పరిశ్రమకు చెందిన తగాదా విషయంలో ఆ పరిశ్రమ పుష్టినే పరిగణించవలెనని యజమానుల ప్రతినిధులు అన్నారు. ఏ ప్రాంతంలో ని పరిశ్రమ సమస్య వచ్చినప్పుడు ఆ పరిశ్రమకు ఆ ప్రాంతంలోగల స్తోమతును పరిగణించవలెనని, ఆ ప్రాంతంలో ఆ పరిశ్రమలలోగల తదితర ఫ్యాక్టరీలన్నీ ఆ నిర్ణయాన్ని సాధ్యమైనంత అనుసరించవలెనని సూచించవచ్చునని, ఈ విధంగా న్యాయమైన వేతనంగా నిర్ణయించబడేదికూడా ఆ ప్రాంతంలోని తదితర పరిశ్రమలతో పోల్చి చూచినపుడు వైపరీత్యంగా కనుపించకుండా వుండేట్లు చూడాలని కూడా వేతన నిర్ణయ సంఘం తీర్మానించింది.

న్యాయ చట్టాలద్వారా కార్మికులకు తగు రక్షణ కల్పించే సమస్య సర్వసాధారణమైన అభిప్రాయం ఒక్కటే. "న్యాయమైన వేతనాన్ని" నిర్ణయించడంలో కార్మికులకు ఖర్చులుగా పరిగణించబడినవాటిలో కొన్ని ఖర్చులను తగ్గించేందుకు వీలుగా యజమానులు తీసుకోగల చర్యలను పరిగణించాలన్నదే ఈ అభిప్రాయం

కార్మికులకు అలవెన్సులను నిర్ణయించడంలో సర్వసాధారణమైన ఖర్చుగల ఒక కుటుంబాన్ని ఉదాహరణంగా తీసుకొని, ఆ కుటుంబానికయ్యే ఖర్చును పరిగణించి, దానినిబట్టి అలవెన్సును నిర్ణయించాలి.

వివిధ పరిశ్రమలలోని కార్మికులకు వారిలో వివిధ తరగతులకు చెందినవారికి "న్యాయమైన వేతన" విధానాన్ని అమలుజరిపే ప్రశ్నపై వివిధాభిప్రాయాలు వెల్లడించబడినవి. అన్నిరకాల పరిశ్రమలకు, ఆ పరిశ్రమలలోని అన్ని తరగతులకు చెందిన కార్మికులకు ఈ "న్యాయమైన వేతన" విధానం అమలు జరగాలని కార్మిక ప్రతినిధులు అంటున్నారు.

అయితే, ప్రారంభదశలో పరిపాలనదృష్ట్యా సంభవించగల అవరోధాలనుబట్టి సూపర్‌వైజర్ హోదావరకు గల కార్మికులకు మాత్రమే ఈ న్యాయమైన వేతన విధానాన్ని అనుసరింపచేయడం మంచిదని తుదకు అందరు ఆమోదించారు.

రాజు భావించిన పరిశ్రమలలో న్యాయమైన వేతనాన్ని నిర్ణయించేందుకు అప్పటప్పుడు అవసరాన్నిబట్టి స్థానిక ప్రభుత్వాలు వేతన నిర్ణాయక సంఘాలను నియమిస్తూవుండాలని తీర్మానించబడింది.

న్యాయమైన వేతనాలను నిర్ణయించడంలో ప్రాంతీయంగా పరిశ్రమకు గల స్తోమతునే పరిగణించవలెనని ఒక విభాగం, వారికి సమానమైన జీతం ముట్టేట్లు చూడాలనేవాదంపై ధర్మబద్ధమైన పుంఖనలే పురుషులకు వలె ...



పెమిమన్ మనుష్యులు

న్యూయార్క్, జూన్ 5—

అమెరికా విశ్వవిద్యాలయాలకు చెందిన ఒక వ్యక్తి 25 సంవత్సరాలలో "రాబట్" యంత్రాలు నిర్మించబడగలవని గణిత శాస్త్రజ్ఞుడు డాక్టర్ నోర్బెర్ట్ వైనర్ అన్నాడు.

గణిత శాస్త్రజ్ఞులకు కూడా అసాధ్యమైన గుణకారాలు మున్నగువానిని త్వరితకాలంలో చెయ్యడం మున్నగు అతి విచిత్రమైన పనులను ఇవి చెయ్యగలవు. ప్రపంచంలో ప్రస్తుతం ఇం ఒకటో, రెండో వున్నాయి

తృతీయ ప్రపంచయుద్ధమే వంభవిస్తే 'ఆటోమేటన్' అను కూడా శాస్త్రజ్ఞులు రెండు సంవత్సరాలలో తయారు చెయ్యగలరని ఆయన అన్నారు. ఆటోమేటన్ యంత్రాలు కార్మికులు చేసే పనులన్నింటికీ వినియోగపడగలవు ఉత్పాహాంకుకు. ప్రస్తుతం విమాన తయారుచేసే యంత్రాలలోని కార్మికులు ఆటోమేటన్‌ల నిర్మాణానికి వినియోగించదలిస్తే, ఆ తయారైనా ఆ కార్మికుల అవసరంలేకుండా విమానాలను తయారు చెయ్యగలవు.

సి. ఐ. డి. లచే విచక్షణలేకుండా టపా సోదా

ఆపివేయాలని సి. పి. ప్రభుత్వం వుత్తర్వు

ఎచ్‌మూరి, జూన్ 4—

వ్యక్తిగతమైన ఉత్తరప్రత్యుత్తరాలను విచక్షణలేకుండా చింపి చూడమనే పాతపద్ధతిని మానివేయవలసిందని, సి. ఐ. డి. పోలీసు శాఖకు సి. పి. ప్రభుత్వం వుత్తర్వు పంపినట్లు తెలుస్తున్నది.

... చించవలెననే విషయమై ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలుస్తున్నది.

వివిధ తరగతులకు చెందిన కార్మికులకు న్యాయమైన వేతనాలను నిర్ణయించడంలో ఆయా తరగతుల కార్మికులకు గల తెలివితేటలు, వారు వహిస్తున్న శ్రమ, వారికి గల అనుభవం మొదలైనవన్నీ పరిశీలించబడవలెనని. వివిధ తరగతులకు అవసరమైన యోగ్యతలను, విధులను నిర్ణయించి దేశమంతటా ఏకవిధానం అనుసరించబడేట్లు చూడాలనికూడా నిర్ణయించబడింది

స్త్రీ, పురుషుల సమానమైన పనిచేసినప్పుడు వారికి సమానమైన జీతం ముట్టేట్లు చూడాలనే వాదంపై ధర్మబద్ధమైనపుడు పురుషులకువలె స్త్రీ కార్మికులకు కూడా ... న్యాయమైన వేతనం నిర్ణయించబడవలెనని తీర్మానించారు. అయితే, పురుషునికి న్యాయమైన వేతనాన్ని నిర్ణయించడంలో అతనిపై ఆధారపడి వుండగల కుటుంబసభ్యుల సంఖ్యమీదుగా పరిగణించవలెనని, స్త్రీ కార్మికుల విషయంలో ఈ సంఖ్య రెండుగా మార్చబడవలెనని సూచించారు

ప్రాతిపదికవేతనం

1939 నాటి జీవన వ్యయప్రమాణాన్ని వందగా భావించి, 160 నుండి 175 వరకు ప్రస్తుత జీవన వ్యయప్రమాణంగా భావించి తక్కువ వేతనం కలవారికి నూటికి నూరు వంతులు, తతిమ్మవారికి జీతాన్నిబట్టి నష్టపరిహారం నిర్ణయించవలెనని, ప్రస్తుతపు కరువుభత్య విధానం సముచితంగా లేదని సూచించబడింది.

న్యాయమైన వేతనానికి సంబంధించిన నియమావళి అమలుజరిపించడంలో పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా మూడుఅంతస్థులు గల విధానాన్ని క్రిందివిధంగా సూచించింది.

"12 నుండి 16 మందివరకు సభ్యులతో రాష్ట్రాలలో రాష్ట్రీయ వేతన నిర్ణాయక సంఘాలు వుంటాలి. ఈ సంఘాలలో కార్మిక, యజమానుల ప్రతినిధులు చెరిసమంగా వుండాలి.

"ఒక్కొక్క పరిశ్రమకు ప్రత్యేకంగావుండగల ప్రాంతీయ సంఘాల కృషిని ఈ రాష్ట్రీయసంఘం సమన్వయ పరచాలి.

"ముగ్గురు స్వతంత్ర సభ్యులతో ప్రభుత్వం నియమించగల కేంద్రసంఘం వివిధ రాష్ట్రీయ సంఘాల కృషిని సమన్వయపరచాలి. ఇదే అప్పీలు విచారణసంఘంగా పనిచేయాలి."

వేతన నిర్ణాయకసంఘంవారి నిర్ణయాలు అమలు జరిపేందుకుగాను వివిధ రాష్ట్రాలలో ఇన్‌స్పెక్టర్లను నియమించాలనికూడా సూచించబడింది.

రేపు తిరిగి ఈ న్యాయవేతన పరిశీలక సంఘం సమావేశమై తన నివేదికను అంతిమంగా నిర్ణయించి కేంద్ర కార్మిక సలహాసంఘానికి పంపుతుంది. ఆ కేంద్ర సలహాసంఘం జూలై నెలాఖరుకు సమావేశం కానున్నది ఈ న్యాయవేతన పరిశీలక సంఘంవారి సిఫార్సులతోపాటుగా ఉపాధుల సంఘంవారి నివేదిక కూడా ఆ సమావేశంలో చర్చించబడగలవు.

జాతీయ సైనికపరిషత్తు స్థాపన

పూనా సమీపంలోని ఒక ప్రదేశం పరిశీలన

పూనా, జూన్ 5—

రాయల్ ఇండియన్ నౌకాదళం సర్వసైన్యాధిపతి వైస్ అడ్మిరల్ డబ్ల్యు. యి. పారీ, రాయల్ బలాల శ్రేయస్సుకు పాటుపడుతున్న మహిళా సంస్థకు అధ్యక్షురాలు మిసెస్ పారీలు నేడు పూనా సమీపంలో ఖడక్‌వాస్లావద్ద జాతీయ సైనిక పరిషత్తు స్థాపనకోసం నిర్దేశింపబడిన స్థలాన్ని సందర్శించారు. దక్షిణ ప్రాంతాల సైన్యాధికారి లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింగ్‌జీ, తదితర ప్రముఖులు కూడా వీరివెంట వున్నారు. వీరంతా జాతీయ సైనిక పరిషత్తుకోసం ప్రత్యేకించిన 10,000 ఎకరాల స్థలాన్నీ, అచ్చటవున్న విశాలమైన సరస్సును సందర్శించి పరిషత్తు ప్రణాళికకు సంబంధించిన వివరాలను పరిశీలించారు

ఈ సైనిక పరిషత్తు ఆసియాలో కెల్లా పెద్దదిగా వుంటుందని తెలుస్తున్నది. ఇది బ్రిటనులోని శాండ్ హర్స్ట్ కాలేజి, అమెరికాలోని "వెస్ట్ పాయింట్ అకాడమీ"ల వద్ధతిని పోలివుంటుంది. అన్నివిధాల ఆధునికంగావుంది, రెండువేలమంది సైనిక శిక్షణ పొందేవారు నివసించడానికి వీలుగా వుంటుంది

దీని నిర్మాణం ఈ సంవత్సరాంతంలోగా ప్రారంభమై నాలుగేళ్ళకు పూర్తి అవుతుందని తెలుస్తున్నది. ఇది పూర్తి అయ్యేసరికి త్రీ, నౌకా, విమానదళాల అధికారులకు శిక్షణయిచ్చే సర్వ సమృద్ధమైన పట్టణంగా తయారవుతుంది ఇందుకు చాలాకోట్లు ఖర్చు అవుతుంది

పరిషత్తు ప్రాంతంనుంచి పూనా, కిర్కీలకు వెళ్లే రోడ్లు తయారవుతున్నది. త్వరలో రైలు మార్గం కూడా నిర్మిస్తారు. ఇచ్చటవున్న సరస్సుకు ఒక డామ్‌కట్టి దానిని మరింత విశాలంగా చేస్తారు. ఈ సరస్సు నౌకాదళాధికారుల శిక్షణకు ఉపయోగిస్తుంది. విమాన దళాధికారుల శిక్షణకోసం ఇచ్చటకు కొద్దిమైళ్ళదూరంలో ఆంధ్‌వద్ద ఆధునిక పద్ధతులతో ఒక విమానాశ్రయం నిర్మించబడుతుంది.

పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన భవనాలు, వసతి గృహాలు, వ్యాయామశాలలు కాక ఒక పెద్ద "స్టేడియం"కూడా నిర్మించబడి ఆధునిక నగరాలలో వుండే సౌకర్యాలన్నీ యిచ్చట కల్పించబడతాయి.

మిస్టర్ అబీద్ ఆలీ జాఫర్‌భాయ్

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు బొంబాయిశాఖ అధ్యక్షునిగా ఎన్నిక

బొంబాయి, జూన్ 6—

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ బొంబాయి రాష్ట్రీయ శాఖవారు వచ్చే సంవత్సరానికి మిస్టర్ అబీద్ ఆలీ జాఫర్‌భాయ్‌ను అధ్యక్షునిగాను, శ్రీ పురుషోత్తమ్ టిక్కర్‌ను కార్యదర్శిగాను నేడు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు

మిస్టర్ జాఫర్‌భాయ్ నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, కార్మికులకు నిజమైన ప్రతినిధి సంస్థ యిండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ను వారిత కార్మికులందరు బలపరచవలెనని పిలుపు చేశారు.

బొంబాయి మునిసిపల్ కార్మిక సంఘం

అధ్యక్షపదవికి డాక్టర్ అంబేద్కర్ రాజీనామా

బొంబాయి, జూన్ 4—

బొంబాయి మునిసిపల్ కామ్‌గార్ సంఘ్ అధ్యక్షపదవికి డాక్టర్ అంబేద్కర్ రాజీనామా ఇచ్చారు.

కామ్‌గార్ సంఘ్ గతమూడు వారాలనుండి సమ్మె కొనసాగిస్తూ వుండడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ఈ సమ్మె ప్రారంభంలో బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ కార్మికులు 9,000 మంది పాల్గొన్నారు ఈ సంఘం ఏడేండ్ల క్రితం నెలకొల్పబడింది. సభ్యుల సంఖ్య 12,000.

ఈ సంఘోపాధ్యక్షుడు శ్రీ సి. టి. బోరాలే, ప్రధాన కార్యదర్శి శ్రీ జి. జె. మానే మరి 200 మంది సభ్యులు బొంబాయి ప్రజారక్షణ చట్టం క్రింద డిటెయిన్ చేయబడ్డారు.

సమ్మె పరిష్కారానికి, కార్పొరేషన్‌లోవున్న కాంగ్రెసేతర పక్షంవారు జెయిలులోవున్న సంఘ నాయకులతో జరిపిన సంభాషణలు ఫలించలేదు.

కార్పొరేషన్‌వారు కొత్తకూలీలను భర్తీ చేసుకుంటూనే వున్నారు.

రేడియో

(బుధవారం, జూన్ 8)

విజయవాడ

357.1 మీటరులో ఉదయం 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గీతావళి: ఎల్లూరి లక్ష్మీసీత; 7-30 పిడేలు: సుసర్ల లక్ష్మీనరసింహశాస్త్రి, 8-15 (పాట), వి. ఆంజయ్య; 9-30 పిడేలు: సుసర్ల లక్ష్మీ నరసింహశాస్త్రి, 6-10 స్థానిక ప్రకటనలు: వాతావరణము, 6-20 గీతావళి: ఎల్లూరి లక్ష్మీసీత, 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 రికార్డులు; 7-45 ఘన సంగీత సాంప్రదాయము: ప్రసంగము- పర్వతనేని వీరయ్యచౌదరి; 8-0 వీణ: కోకా సత్యవతి; 8-30 పాట: వి. ఆంజయ్య; 9-15 రికార్డులు; 9-30 వీణ. కోకా సత్యవతి; 10-0 ముగింపు

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 పాట: ఈమని సరస్వతి; 8-15 రికార్డులు

211-3, 41-32 మీటర్లలో మధ్యాహ్నం 1-40 రికార్డులు; 5-30 పాట; లక్ష్మీదేయి బాయి; 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 వాతావరణము; వాణిజ్య వార్తలు: 6-20 పాట: రాజలక్ష్మి సంతానం; 7-0 పాట: ఎమ్. ఎస్. సుందరవదనన్; 7-30 పాట: కొనల్; 8-30 పాట: పలయూర్ కె. వెంకటరామన్.

41.32 మీటర్లలో ఉదయం 7 తెలుగులో వార్తలు; 7-15 అరియకుడి రామానుజ అయ్యంగార్; (రికార్డులు); 8-30 పాట: వి. యస్. సరోజిని.

31.28 మీటర్లలో 12-30 సారంగి: బాబుఖాన్; 1-15 తెలుగులో వార్తలు; 2-0 గోటువాద్యం (నిలయ విద్వాంసుడు); 2-15 పాట: టి. ఎ. వెంకటరామన్: 2-45 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి రికార్డులు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-20 రికార్డులు, 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 8-0 వీణ: దేవకోట నారాయణ అయ్యంగార్; 9-30 వేణువు: ఎస్. కేసి; 10-0 రికార్డులు; 10-30 ముగింపు.

"పుష్కిన్ వర్ధంతి"

ప్రఖ్యాత రష్యన్ రచయిత

మాస్కో, జూన్ 6—

నేడు రష్యాలో "పుష్కిన్ వర్ధంతి" జరపబడింది. ప్రపంచ ప్రఖ్యాత కవిపుంగవుడు పుష్కిన్ 150 వ వర్ధంతిని విశేషంగా జరిపారు

ప్రతి సోవియెట్ దినపత్రిక పుష్కిన్ రచనలనుండి కొన్ని భాగాలను ప్రకటిస్తూ మూడేసి పేజీలకుపైగా ప్రకటించాయి.

కావలెను

మాచే తయారుచేయబడిన పిక్కెట్సు (ఊరగాయలు) సిరప్స్, స్క్వాషెస్ అమ్ముటకు ప్రతి పట్టణంలోను అనుభవముగల ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను. వివరములకై రెండణాల స్టాంపులతో వ్రాయుడు.

ది నేషనల్ ఫ్రూట్ ఇండస్ట్రీస్, మారీస్‌పేట, తెనాలి.

ఏజెంట్లు కావలెను

మావద్ద లభ్యమగు వాన్నీ సిల్కు చీరలు, షర్టింగ్ గుడ్డలు, సూటింగ్ గుడ్డలు అమ్ముటకు ఏజెంట్లు కావలెను నెలకు దాదాపు రు 300/-లు ఆదాయం వుంటుంది. ఉదారమైన షరతులు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి

INDIAN TRADERS,
TANDA (FAIZABAD) U. P.

ప్రకటన

"నావద్దనుంచి" గ్రామ కరణము మునసబ్, సర్వేపరిక్ష పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను. నా పేర గుంటూరుకు వ్రాయకూడదు. బాలేమర్తి నాగభూషణరావు. (S/o Late Lakshminarasimham) బాలేమర్రు పోష్టు గుంటూరు జిల్లా.

లివర్ మాంద్యం

బద్ధకానికి, నిరుత్సాహానికి హేతువు

ప్రతి ఉదయం ఉత్సాహంతో లేచి, చురుకుగా వ్యవహారాలు చూచుకోవాలి. దీనికై నిత్యం బైల్-బీన్స్‌ను సేవిస్తే, మీకు తగిన యౌవనోత్సాహం, శరీరపటుత్వం చేకూరుతుంది.

వైద్యులు బైల్ బీన్స్‌ను పరిశోధించి అది ఆదర్శప్రాయమైన టానిక్ విరేచన సాధనమని రుజువుచేసివున్నారు దీనిలో వృక్షసంబంధమైన అమూల్యమైన పది ఔషధాలు కలవు. ఇది మీ లివరును సక్రమస్థితిలోవుంచి రక్తాన్ని శుద్ధిచేస్తుంది. అప్పుడు మీకు అద్భుత శక్తి, ఉత్సాహం చేకూరుతాయి. ఇది బద్ధకం, లివర్ మాంద్యం, మలబద్ధం, తలనొప్పి, శక్తిహీనత మున్నగువాటిని నివారించి మీకు సంపూర్ణంగా ఆరోగ్యభాగ్యమొసగుతుంది. నేటి రాత్రినుంచే బైల్ బీన్స్‌ను వాడండి.



అన్ని మందుల షాపులలోను లభిస్తుంది.

భవిష్యద్వాణి

మీ విషయమై 1949 సంIIలో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన ధర్మ గురించిన్ని మీరు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము. లాభనష్టములు, జీవిక మార్గము, మీ వ్యవహారములో మీకు జయము కలుగును. మీ ఉద్యోగము విషయములో సంబంధి చెద్దల మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విద్యవిశేషములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మావారిగా వ్రాసెదము. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము వి. పి. చార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేదైన ఉన్నయెడల శాంతిచేయు విధానముకూడా తెలుపుడు చేయగలుగును. వివరముల మా భూపీపైని పంపబడును మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండని యెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తార్‌పూర్ (ఈ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A.P.M.) KARTARPUR, (E.P)



చెవుడు

"చెవుడునోట్టులేదు" ఎప్పటికిగాని, చెవికి సంబంధించిన మరియే జబ్బయినగాని పోగొట్టుటకై ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను నిశ్చయముగా పోవును. చెవిటివారు స్పష్టముగా వినుదురు. చెవులు హోరెత్తుట, చెవుడు మున్నగునవి పూర్తిగా పోవును. ... చెవుడు కారణము లేకుండా ... శక్తి కాలవు ... వెల రు 10 పోస్టేజి వేరు

... అన్నా అండ్ కంపెనీ 286 ... మద్రాసు

"ప్రజా సహకారంవినా ప్రభుత్వం కృషి రాణించదు"

శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగారి ఉద్బోధ

(మన విలేఖరి)

పత్తికొండ, జూన్ 1—

మద్రాసు శాసన సభ్యులు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగారు తమ నియోజకవర్గంలోని ప్రజల దైనందిన పరిస్థితులనుగూర్చి విచారించి వారికి తగు సహాయము చేయుటకు మే 28 వ తేదీ నుండి కర్నూలు, పత్తికొండ తాలూకా గ్రామాలలో పర్యటన చేశారు.

కోడుమూరు గ్రామమున జరిగిన బహిరంగ సభలో శ్రీ వెంకటసుబ్బయ్యగారు ఉపన్యసిస్తూ ప్రభుత్వము ప్రజాభివృద్ధికై అనేక దీర్ఘకాల ప్రణాళికలు, ప్లానులు, సంగమేశ్వరము, గాజులదిన్నె, ఎగువ పెన్నా మున్నగు ప్రాజెక్టు నిర్మాణంద్వారా రాష్ట్రంలో ఏర్పడ్డ క్షామాన్ని తగ్గించుటకు పూనుకున్నదని తెలియజేశారు. ప్రభుత్వము తలపెట్టిన ఈ ఉద్యమాన్ని జయప్రదము చేయుటకు ప్రజాసహకారముకూడా అవసరమన్నారు.

తరువాత మద్యనిషేధ చట్టాన్ని అమలుపరచవలసిన ఆవశ్యకతను గురించి ఆయన చెప్పారు. కలవారు కొన్నిచోట్ల నేడు దొంగసారాయి వంటకాన్ని ప్రోత్సహిస్తున్నందుకు విచారం తెలియజేశారు. సారావంట కొన్ని ప్రాంతాలలో గృహపరిశ్రమగా పరిణమించిందన్నారు.

నిరంతరం క్షామబాధకు గురియైన పత్తికొండ, కర్నూలు తాలూకాల నీటిపారుదల అభివృద్ధికై 12,000 యకరాలు సాగుఅయ్యే గాజులదిన్నె ప్రాజెక్టును, వెంటనే నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభలో తీర్మానం చేశారు.

కోడుమూరు, గోనేగండ్ల గ్రామాలమధ్య నున్న రోడ్డు వెంటనే మరమ్మత్తు చేయించవలసిందిగా కోరారు. సంజీవపురం వద్దయిచేసి చేనేత పరిశ్రమాభివృద్ధికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

తర్వాత శ్రీ వెంకటసుబ్బయ్యగారు మలేరియాకు గురియైన కరివేముల గ్రామాన్ని దర్శించి, ఆరోగ్యశాఖాధికారులకు పత్తికొండ తాలూకాలోగల మలేరియా పరిస్థితులను తెలియజేశారు.

ఇటీవలనే నిర్మింపబడిన గాంధీ గ్రామమునకు డాక్టర్ శ్రీ హరిరావుగారు, శ్రీ వెంకటసుబ్బయ్యగారిని ఆహ్వానించారు. ఈ గ్రామము సహకార పద్ధతులపై నిర్మింపబడిందనీ, 42 మంది సభ్యులతో సహకార వ్యవసాయం అమలుపరచబడుతుందనీ నీటిపారుదలకై, పంపింగ్ సెట్లు అవసరమనీ శ్రీ హరిరావుగారు తెలియజేస్తూ యింతవరకు జరిగిన కృషినిగురించి శ్రీ సుబ్బయ్యగారికి నివేదికను సమర్పించారు. ప్రభుత్వం గ్రామాభివృద్ధి ప్రణాళిక క్రింద సబ్సిడీలు నివ్వాలని కోరారు. శ్రీ వెంకటసుబ్బయ్యగారు యథాశక్తి సహాయము చేస్తామన్నారు. తర్వాత దేవకొండ గ్రామ చావిడిదగ్గర జరిగిన సభలో శ్రీ వెంకటసుబ్బయ్యగారు ఉపన్యసించారు. మరమ్మత్తు చేయవలసిన పాతచెరువులను ఆయనచూచి సుమారు 1,000 యకరాలు సాగుకు ఉపయోగపడగల చెరువులకు నిర్మించవలసిన స్థలాన్ని చూచారు.

పత్తికొండకు చేరుకోవటం కనకదిన్నె గ్రామంలో కలిసి రాత్రి పత్తికొండకు చేరారు.

"అధికోత్పత్తి లేనిదే అభివృద్ధి అసంభవం"

పత్తికొండ, జూన్ 3—

నెహ్రూ ప్రభుత్వాన్ని సర్వవిధాల బలపరచాలని శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (యం. యల్. ఏ) గారు జూన్ 1 వ తేదీన అటుకులగుండు గ్రామంలో జరిగిన రైతు మహాజనసభలో ప్రసంగిస్తూ హెచ్చరిక చేశారు. సభకు తాలూకా కాంగ్రెసు సభ్యులు శ్రీ యం హనుమంతరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

మద్రాసు ప్రభుత్వం రాష్ట్ర ఆర్థికాభ్యుదయమునకై తయారుచేసిన ప్రణాళికలను సవిస్తరంగా తెలుపుతూ, దేశములో ఏర్పడిన గడ్డు ఆహార సమస్య పరిష్కారము అత్యంత జరూరుగా జరగవలసివున్నదన్నారు. 1951 వ సంవత్సరానికి భారతదేశం స్వయంసమృద్ధి పొందాలన్నారు. అందుకనే మద్రాసు ప్రభుత్వం 3 సంవత్సరముల ప్రణాళిక నొకదానిని తయారుచేసి నీటిపారుదల వసతులను అధికంగా కల్పించి అధికాహారోత్పత్తి చేసిననాడే సర్వతోముఖంగా దేశం అభివృద్ధిపొందగలం సూచనలున్నవని శ్రీ వెంకటసుబ్బయ్యగారు చెప్పారు.

శ్రీ హెచ్. శ్రీరాములుగారు కాంగ్రెసు ప్రభుత్వ పరిపాలనను విమర్శిస్తూ మాట్లాడారు

ఊరూర, పల్లెపల్లె నీటి సరఫరా

నూతన ప్రణాళికలు

అమలుపరచడానికి ప్రభుత్వ నిర్ణయం

తిరుపతి, జూన్ 4—

పదేళ్ళలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు, 20 ఏళ్ళలో అన్నిపట్టణాలకు నీటి సరఫరా ప్రణాళికలను మురుగుకాల్వల సదుపాయాలను ఏర్పాటు చెయ్యడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించుకున్నది

ఈ విషయం నీటి సరఫరా సదుపాయ ప్రణాళిక సంఘంవారు అందజేసిన నివేదికపై ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులో వివరించబడింది.

పట్టణాలలో నీటి సరఫరా ఏర్పాట్లు, మురుగు సదుపాయాలు కలుగజెయ్యవలసిన బాధ్యత ముఖ్యంగా స్థానికాధికారులదేననీ, ఇందుకు గ్రాంటు లివ్వడంలోమాత్రం ప్రభుత్వ విధానంలో మార్పు జరిగించబడినట్లు కూడా ఆ ఉత్తరువులో తెలియజెయ్యబడింది.

[illegible], జూన్ 4 —

ఫిర్కా సప్లయి ఆఫీసర్ స్థానికపోలీసు సహాయంతో నంద్యాలనుండి ఒకరు అక్రమ రవాణాకు సిద్ధపరిచిన 60 బస్తాల ధాన్యమును స్వాధీనంచేశారు.

పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ సంఘం

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి చార్జి అప్పగింత

ఏలూరు, జూన్ 3—

శ్రీ పీసపాటి వెంకటనారాయణగారు నిన్న సాయంకాలం పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షస్థానం రాష్ట్రపతి శ్రీ దక్షిణ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి ఉత్తర్వులను అనుసరించి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు (యం. ఎల్. ఎ) గారికి అప్పగించారు

గత డిశెంబరు నెలలో జరిగిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల పోటీలో శ్రీ పి. వెంకటనారాయణగారికి 82 ఓట్లు, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారికి 81 ఓట్లు వచ్చినందున శ్రీ వెంకటనారాయణగారు ఎన్నుకోబడినట్లు ఎన్నికోద్యోగి ప్రకటించడము, అందుపై శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు జిల్లా కాంగ్రెసు ఎన్నికల ట్రిబ్యూనల్ వారివద్ద ఎన్నికల పిటిషన్ దాఖలుచేయగా, వారు శ్రీ వెంకటనారాయణగారి ఎన్నికను రద్దుపరచి శ్రీ సత్యనారాయణరాజుగారిని అధ్యక్షునిగా ఎన్నుకోబడినట్లు ప్రకటిస్తూ తీర్పునిచ్చుటయు, దానిపైన శ్రీ వెంకటనారాయణగారు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల ట్రిబ్యూనల్ వారివద్ద అపీలు దాఖలుచేయగా వారుకూడా అపీలును త్రోసివేసి క్రిందికోర్టు తీర్పును ఖాయపరుస్తూ తీర్పు నివ్వడము మొదలగు సంగతులు 'ఆంధ్రపత్రిక' పాఠకులకు విదితమే. ఈ తీర్పుపైన శ్రీ వెంకటనారాయణగారు ఇటీవల అఖిలభారత కాంగ్రెసు వర్కింగు కమిటీవారు రాష్ట్రపతికిచ్చిన అధికారమును పురస్కరించుకొని, రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారికి పిటిషన్ దాఖలు చేసినట్లు, దానిపైన రాష్ట్రపతి అపీలు దాఖలు చేసినమాట ఎల్లాఉన్నా, వెంటనే శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి చార్జీ అప్పగింత చేయాలని శ్రీ పి. పేరరాజుగారిని (కార్యదర్శి) కూడా ఆదేవిధంగా చేయమని చెప్పాలని, తంతిమూలకంగా శ్రీ వెంకటనారాయణగారికి నిన్న సాయంకాలం తెలియజేసినట్లును, దాని ఫలితంగా శ్రీ వెంకటనారాయణగారు నేటిసాయంకాలం చార్జీ అప్పగింత చేసినట్లును తెలియవచ్చినది.

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

ఏలూరు, జూన్ 3—

నిన్నసాయంకాలం జిల్లా కలెక్టరు జనాబ్ షేకు అహమ్మదుసాహెబు అధ్యక్షతను సమావేశమైన పశ్చిమగోదావరి జిల్లా రాజకీయ బాధితుల భూముల సంఘ సమావేశంలో దిగువ ఉదహరించిన రాజకీయ బాధితులకు భూములను ఇచ్చుటకు తీర్మానించినట్లు తెలియవచ్చినది.

శ్రీమతి. చుండూరి రత్నమ్మగారు, శ్రీమతి కంది నాగరత్నమ్మగారు, శ్రీయుతులు. డాక్టర్ దుగ్గిరాల రాజశేఖరరావు దుగ్గిరాల రాధాకృష్ణమూర్తి, డాక్టర్ ఉప్పులూరి పట్టాభిరామయ్య, జంపన సూర్యనారాయణ, కోదూరి ప్రకాశరావు, నడింపల్లి వెంకటరాజు, గాడ్లకు. కమిటీసభ్యులు శ్రీయుతులు, నడింపల్లి తిరుపతి రాజు, పోడూరి పేరరాజు. యూ సూరపరాజు, గదా రఘురాయలుగారు సమావేశమునకు హాజరయ్యారు.

మరి రెండు హైస్కూళ్లు

ఏలూరు, జూన్ 3—

నేటి సాయంకాలం పశ్చిమగోదావరి జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరు జనాబ్ షేకు అహమ్మదు సాహెబు అధ్యక్షత క్రింద జరిగిన సమావేశమైన జిల్లాబోర్డు 1949—50 నుంచి పెదపాడు, చింతలపూడి హైస్కూళ్ళలో ఆయా హైస్కూళ్ళ కమిటీలవారు జూన్ నెలాఖరులోగ స్కూలుభవనము నిర్మించు నిమిత్తం కావలసిన సొమ్మును డిపాజిట్టు చేయుపద్ధతిని, ఆరవఫారం క్లాసులను ప్రారంభించుటకు సిఫారసుచేస్తూ తీర్మానించినట్లు తెలియవచ్చినది.

పెదపాడు హైస్కూలు కమిటీవారు ఇవాళ బ్యాంకిలో రూ. 30,000-0-0 లు. డిపాజిట్టుచేసినట్లును, చింతలపూడి హైస్కూలు కమిటీవారు శ్రీ గద్దె విష్ణుమూర్తిగారి ఆధిపత్యమున స్పెషల్ ఆఫీసరుగారి వద్దకు రాయబారమువెళ్లి జూన్ నెలాఖరులోన రూ 10,000 లు, డిపాజిట్టు చేస్తామని చెప్పినట్లును, స్పెషల్ ఆఫీసర్ అంగీకరించినట్లును కూడా తెలియవచ్చినది.

నెల్లూరు పేదవారులకు ఇండ్లస్థలాల ఏర్పాటు

కలెక్టర్ అధ్యక్షతను ఉపసంఘం నియామకం

నెల్లూరు, జూన్ 2—

బీదప్రజలకు నెల్లూరు పట్టణంలో యిండ్లస్థలాలను సంపాదించి యివ్వడానికిగాను నిన్న సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీ మలయప్పన్ యొక్క అధ్యక్షతన కలెక్టర్ ఆఫీసులో సభ జరిగింది

ఈ పనికి శ్రీ మలయప్పన్ అధ్యక్షునిగాను, అసిస్టెంటు ఇంజనీర్ కార్యదర్శిగాను ఒక ఉపసంఘం నియమించబడింది.

మునిసిపల్ హద్దులలోపల వాసయోగ్యంగా వుండే మాగాణీభూములను కొనుగోలు చెయ్యడానికి స్థలం ఖరీదులో సగం మునిసిపాలిటీ భరించడానికి, మిగిలిన సగం స్థలం కావలసినవారు భరించడానికి తీర్మానించడమైనది

ఈ సహాయం, ప్రస్తుతం నెల్లూరు కాపురస్థులుగావుండి, పేదవారై స్వంతయిల్లు లేనివారికి, హరిజనులకు, యానాది మున్నగువారికి కలుగజేయుటకు వుండబ

స్థలం కొనుగోలు చెయ్యడానికి ముందు కావలసిన వారి కోరికను తెలుసుకొనే కార్యక్రమం ఉపసంఘం జరుపబడుతుందని తెలుస్తున్నది

చిత్తూరుజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం చిత్తూరులో జూన్ 12 వ తేదీన జరుగుతుంది.

తెలుగునాడు

గుంటూరు

గుంటూరు-తెనాలి మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం గుంటూరు కొత్తపేటలో జరిగింది. సంఘాధ్యక్షులుగా శ్రీ గనోడివేటి అడెయ్యగారు, కార్యదర్శిగా, శ్రీ పుండల వెంకటేశ్వర్లుగారు సహాయ కార్యదర్శిగా, శ్రీ ఉదయగిరి గోపాలరావుగారు కోశాధికారిగా, మిస్టర్ షేక్ ఖాసుమియా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు. సంఘ ముఖోద్దేశాలను గురించి, సంఘాన్ని రిజిస్ట్రేషన్ చెయ్యవలసిన ఆవశ్యకతను గురించి అధ్యక్షుడు మాట్లాడారు.

మండపేట

మే 28 వ తేదీ సాయంకాలము 6 గంటలకు మండపేట పంచాయితీబోర్డు గ్రంథాలయ ఆవరణలో విద్వత్పోషక శ్రీ సారంపాటి వీరన్నచార్యులు (కృష్ణాజిల్లా తహసీల్‌దారీ) గారి అధ్యక్షత క్రింద, సుప్రసిద్ధ జాతీయవాది ఆదివాసి సేవాపరాయణులు శ్రీ చిర్రావూరి నాగభూషణాచార్యులుగారు రచించిన "ఆదిమవాసులు" గ్రంథ ప్రకటనోత్సవం వైభవంగా జరిగినది. సదస్యులకు ఉపాహార పానీయములతోను, చందన తాంబూలాదులతోను సత్కారం జరిగింది ఆంధ్రనాటక కళాపరిషత్కార్యదర్శి శ్రీ మాధవాచార్యులుగారు గ్రంథకర్తను, గ్రంథమును ప్రశంసిస్తూ మాట్లాడారు శ్రీ పిచ్చిక రాజబ్బాయి, శ్రీ పున్నమరాజు జనార్దనరావుగార్లు కూడా మాట్లాడారు. శ్రీ నాగభూషణాచార్యులుగారు ఉచితరీతిని సమాధానమిచ్చారు.

కొవ్వలి

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు తాలూకా దెందులూరు ఫిర్కా శిల్ప పారిశ్రామిక సంఘ మహాజనసభ కొవ్వలి గ్రామంలో మే 31 వ తేదీని శ్రీ చిదరవోలు వీరభద్రాచార్యులుగారి అధ్యక్షతను జరిగింది. ఆంధ్రరాష్ట్ర శిల్ప పారిశ్రామిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కంభాన నన్నేశ్వరరావుగారు శిల్ప పారిశ్రామికుల స్థితిగతులను గురించి ఉపన్యసించారు. దెందులూరి ఫిర్కా శిల్ప పారిశ్రామిక సంఘానికి అధ్యక్షులుగా శ్రీ కాశ సూర్యనారాయణగారిని కార్యదర్శిగా కొల్లూరు మల్లికార్జునరావుగారిని ఎన్నుకోవడమైనది. ఆంధ్రులందరు తమ సంఘటితశక్తిని ప్రదర్శించి మదరాసుతోకూడిన ఆంధ్రరాష్ట్రము సిద్ధించు వరకు దీక్ష విడువరాదని కోరుతూ తీర్మానించడమైనది. ఈ సంఘమును ఆంధ్రరాష్ట్ర శిల్ప పారిశ్రామిక సంఘమునకు అనుబంధసంస్థగా నుంచుటకు తీర్మానించడమైనది.

యల్లయపాళెం

మే 31 వ తేదీని నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా, యల్లయపాళెం గ్రామంలో 1948 వ సంవత్సరం అక్టోబర్ 12 వ తేదీని స్థాపించబడిన శ్రీ అన్నపూర్ణాదేవి స్మారక గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవమును శ్రీ జనక అన్నపూర్ణమ్మ వర్ధంతిరోజు కోవూరుతాలూకా సౌత్ రేంజి సీ.ఏ. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ మిస్టర్ డేవిడ్ అధ్యక్షతన జరిగినది. ఈసందర్భములో డాక్టర్ నాగేశ్వరరావుగారు. శ్రీ నారపరెడ్డి రామిరెడ్డిగారు, శ్రీ కనుపర్తి రామమూర్తిగారు, శ్రీ కాళహస్తి లక్ష్మీకాంతశర్మగారలు గ్రంథాలయముల ఆవశ్యకత, వయోజన విద్య, హిందీ ప్రాముఖ్యం మున్నగు విషయాలను గురించి విపులముగా ఉపన్యసించిరి.

రంపచోడవరం

రంపచోడవరం తాలూకా రైతుకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం సంఘాధ్యక్షులు పెండ్యాల సత్యంగారి అధ్యక్షతను మే 28 వ తేదీని జరిగింది రంపచోడవరం తాలూకా కొండప్రాంతముగుటచేత రు 3,000/- లకుగాని నుయ్యి తయారుకాదనీ అందుచేత నుయ్యి ఒకటికి 1,500/- రూపాయలు సబ్సిడీ యివ్వాలనీ ప్రభుత్వాన్ని కోరారు; ఈ స్కీములో రంపచోడవరం తాలూకాకు 100 నూతులకు ఏర్పాటు చేయించాలనీ కోరారు. వ్యవసాయం తప్ప యితరవృత్తులు లేని రైతులుగల గ్రామాలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి రాబోయే రామపాదసాగర ప్రాజెక్టు ముంపులోచేరని గ్రామాలకు మరీ ఎక్కువ ప్రాధాన్యమిస్తూ వెంటనే దర్యాప్తు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు

తణుకు

పశ్చిమ గోదావరిజిల్లా సోషలిస్టుపార్టీ అడ్‌హాక్ కమిటీ తణుకులో శ్రీ నెక్కంటి నారాయణమూర్తిగారి అధ్యక్షతను సమావేశమయ్యెను తణుకు సోషలిస్టు నాయకులు శ్రీ యిప్రమల్లి నరసింహారావుగారు అతిథులను ఆహ్వానిస్తూ జాతీయ, అంతర్జాతీయ, రాజకీయ పరిస్థితులను సింహావలోకనము చేశారు. తరువాత పార్టీకి సంబంధించిన కొన్ని తీర్మానములు చేశారు.

• • •

వీరేశలింగం వర్ధంతి తణుకు పురమందిరంలో జరిగింది. ముదిగంటి జగ్గన్నశాస్త్రి, తెన్నేటి కోదండరామయ్యగార్లు వీరేశలింగంగారిని గూర్చి ఉపన్యసించారు.

గూడూరు

2 వ తేదీ సాయంత్రం మద్రాసు మైకా అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అసోసియేషన్ కార్యాలయమునందు జరిగినది. నూతన సంవత్సరానికి దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది:—అధ్యక్షుడు:—శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు. ఉపాధ్యక్షుడు:—శ్రీ సి. కృష్ణయ్యగారు. కార్యదర్శి:—శ్రీ పి దశరథరామరెడ్డిగారు, కోశాధికారి:—శ్రీ యం వెంకయ్యనాయుడుగారు. మరి ఏడుగురు కార్యవర్గ సభ్యులు.

నెల్లూరు

నెల్లూరు జిల్లా సేవా సమాజంవారు ఈ నెల 1 వ తేదీ సాయంత్రం కలెక్టరు ఆఫీసులో జిల్లా కలెక్టరు శ్రీ మలయప్పన్ అధ్యక్షతన సమావేశమై నెల్లూరు టవున్‌లో వయోజన విద్యావ్యాప్తికై ఒకఉపసంఘాన్ని నియమించారు ఈ సంఘానికి జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

నంద్యాల

కేంద్రదేశీయ వైద్యసంఘ సభ్యులు విశ్వగురు శ్రీ కె. ఎల్. బ్రహ్మణ్యశర్మ, (ఎ. ఎం. ఎ. సి) గారు దగ్గరి సమీపముననున్న సంగనపల్లె శ్రీ తారానాథ ఆయుర్వేద విద్యాపీఠమును బుధవారంనాడు దర్శించిరి కళాశాల ప్రధానాధ్యాపకులగు శ్రీ సామిరాయాచారి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ వి. కె మూర్తిగారు శ్రీ శర్మగారిని ఆహ్వానిస్తూ వైద్యాలయ మూలికల వనమూలికలు పెంచుతోట, ఔషధ నిర్మాణాగారములను చూపారు. శర్మగారికి సన్మానంలో అన్ని విద్యాపీఠములలో ఒకే విధమైన పాఠ్యక్రమమును నిర్ణయించిన సమంజసంగా ఉండునని సూచించారు. పి స్కటస్వామి రాయాచారిగారు చేసిన సూచన నామోదిస్తూ అల్లోపతీ వైద్యవిధానంలోని ఉత్కృష్టపద్ధతిని ఆయుర్వేద పద్ధతితో మేళవించిన అధిక ప్రయోజనం కలుగగలదన్నారు. అల్పాహారవిందు జరిగిన తర్వాత డాక్టర్ యస్. వెంకటరమణగారు కృతజ్ఞతాభివందనము అర్పించారు.

గుడివాడ

2 వ తేదీ పుదయం 9 గంటలకు గుడివాడలో క్రొత్తగా స్థాపింపబడిన మద్రాసు ప్రభుత్వ ఫైర్ సర్వీసు స్టేషన్‌కు విజయవాడ నార్తరన్ రేంజి డివిజన్ ఆఫీసర్ మిస్టర్ విలియమ్‌సీడ్ ప్రారంభోత్సవం జరిపారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చటి బ్రాంచి ఆఫీసర్‌గా నియమింపబడ్డ శ్రీ పి. వి. సుబ్బారావుగారు తమ కాయకష్టులా కృషిచేసి ప్రజల మన్ననల పొందగలరని ఆశిస్తున్నామన్నారు. ఉత్సవానికి డిప్యూటీ కలెక్టర్ తహసీల్దార్ మునిసిపల్ కమీషనర్, హెల్త్‌ఆఫీసర్ మున్నగు ప్రముఖులు హాజరైనారు.

టెక్కలి

శ్రీ మాడుగుల సూర్యప్రకాశరావు కవిగారు జూన్ 1 వ తేదీ సాయంత్రం యిచ్చట నరసింహస్వామి ఆలయంలో అష్టావధానము జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ శివల సుబ్బారావుగారు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు వి. యస్. శాస్త్రి, పండిట్ డి. యస్. శర్మగార్లు కవిగారి ప్రజ్ఞాధురీణతను గూర్చి ప్రశంసించారు, శ్రీ శాస్త్రిగారి కృతజ్ఞతతో సభ ముగిసింది.

జిల్లాబోర్డు ఎన్నికలు

కాంగ్రెస్ దరఖాస్తుదారులకు కొన్ని సూచనలు

విజయవాడ, జూన్ 2—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యాలయ కార్యదర్శి శ్రీ కె. యల్. నింహాగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"దరఖాస్తులో పేరు, గ్రామం, తాలూకా, జిల్లా, ఏనియోజక వర్గమునకు అభ్యర్థిగా నిలువదలచినదీ, జనరల్ స్థానమునకో, లేక రిజర్వుస్థానమునకో తెలుపుతూ నియోజక వర్గపు ఓటర్ల జాబితాలో యేగ్రామంలో తమ పేరువున్నదీ, ఆజాబితాలో నెంబరు వగైరాలవివరాలతో దరఖాస్తు పెట్టవలెను.

"దరఖాస్తుకోనే అభ్యర్థులు తమ రాజకీయ జీవిత విశేషాలను క్లుప్తంగా పేర్కొంటూ దరఖాస్తుకోపాటుగానే కాంగ్రెసు ప్రమాణ పత్రంపై సంతకాలుచేసి యివ్వ వలయును.

"ఇదివరలో 1946 లో జిల్లా బోర్డు యెన్నికల సందర్భమునగా దరఖాస్తు చేసుకొని రుసుము చెల్లించినవారు గూడా తిరిగి క్రొత్తగా దరఖాస్తు పెట్టుకుంటూ పూర్తి దరఖాస్తు రుసుము చెల్లించవలెను. అంతేగాని యిదివరలో దరఖాస్తు పెట్టుకుని రుసుముచెల్లించామని యెవరైనా ఈ సారి దరఖాస్తు పెట్టుకొనక ఉపేక్షించినచో అట్టివారి విషయం, ఆలోచించుటకు అవకాశము లేదని హెచ్చరించుచున్నాను."

శ్రీ పసుమర్తి వీరభద్రస్వామిగారి ప్రకటన

విజయనగరం, జూన్ 3—

విశాఖ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పసుమర్తి వీరభద్రస్వామి (ఎం ఎల్. సి) గారు క్రింది విధంగా తెలియ జేస్తున్నారు:

"జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు తరపున పోటీ చెయ్యగోరు అభ్యర్థులు తమ దరఖాస్తులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని పేర రు 60 లు రుసుముతో జూన్ 15వ తేదీ సాయంత్రంలోగా స్వయంగా గాని, పోస్టుద్వారా గాని పంపవచ్చును. దరఖాస్తు నకళ్ళు రాష్ట్ర సంఘంవారికి కూడా పంపవలెను.

జూన్ 15 వ తేదీన జరుగనున్న జిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో, ఎలెక్షన్ బోర్డు సభ్యులు ఎన్నుకోబడతారు ఎలెక్షన్ బోర్డు అభ్యర్థులుగా నిలువగోరువారు. అట్టి దరఖాస్తులను, జూన్ 10 వ తేదీ లోగా జిల్లా కాంగ్రెసు కార్యాలయమునకు చేరునట్లు పంపవలెను. వాటి నకళలను కూడా రాష్ట్రకాంగ్రెస్ సంఘంవారికి పంపవలెను.

చీరాల మునిసిపల్ కౌన్సిల్ తొలి సమావేశం

రోడ్ల మరమ్మత్తులకు 32,000 రూపాయల మంజూరు

చీరాల, జూన్ 3—

చీరాల మునిసిపల్ కమిషనర్ శ్రీ ఆర్. గణపతిరావుగారు జరిపిన కౌన్సిల్ సమావేశంలో కస్తూరిబా స్మారకనిధికి తక్షణం వంద రూపాయల విరాళం యివ్వడానికి తీర్మానించారు ఆఫీసు బంట్రోతులకు ఖద్దరు దుస్తులు సప్లయిచేయుటకు రోడ్లు బాగుచేయుటకు సుమారు రూ 32,000/లకు ఎస్టిమేట్లు, రోడ్డుప్రక్కల చెట్లు పెంచుటకు రు 100/లను మంజూరు చేశారు.

"పంచాయితీలలో ఓటర్లకు బాధ్యత కల్పించాలి"

ఇచ్ఛాపురం తాలూకా కాంగ్రెస్ తీర్మానం

కవిటి, జూన్ 3—

ఇచ్ఛాపురం తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం మే 30 వ తేదీని కుసుంపురం గ్రామంలో శ్రీ బల్లెడ అప్పలస్వామిగారి అధ్యక్షతను జరిగింది. పలువురు రూరల్ వెల్ఫేర్ ఆఫీసర్ కాంగ్రెస్-రైతు కాంగ్రెస్ వర్కర్లు హాజరైనారు.

49.50 బడ్జెట్టులో ప్రభుత్వం సమకూర్చిన మరు ఉత్తరవిశాఖ అభివృద్ధి కనుపరు ప్రాజెక్టులను వదలివేసినందుకు అసంతృప్తితెల్పుతూ, వచ్చే బడ్జెట్టులో ఈ తాలూకాలోని బాహుదానది, గొడ్డేరుగడ్డ పనులను చేర్పుటకుగాను, ఇప్పటినుంచీ ప్రాథమిక పరిశీలనలను ప్రభుత్వం జరిపించాలని కోరారు.

కేంద్ర వ్యవసాయ కూలీచట్టం మద్రాసు ప్రభుత్వం అమలు చేయాలని సూచించారు.

ఈ తాలూకా ప్రత్యేక పరిస్థితుల ననుసరించి, సబ్సిడీ నూతులకు రు 750 లు మంజూరు చేయాలని, సిమెంటు విరివిగా సప్లయి చేయాలనీ, విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం బర్మా కల్లోలమూలంగా వేనకువేలు వస్తున్న భారతీయులకు రక్షణకల్పించాలనీ, లోగడ బర్మాకాందిశీకులకు యిచ్చిన అలవెన్సులు ప్రస్తుత కష్టసమయంలో రద్దు చేయాలనీ అర్థించారు.

పంచాయతీ బిల్లులో ప్రభుత్వం గ్రామపంచాయతీల అధికారాలన్నీ చేతిలో పెట్టుకొనుచున్నందున అసంతృప్తి పొందుతూ, గ్రామపంచాయతీ ప్రజలకు (ఓటర్లకు) బాధ్యత వహించుటకు వీలుగా బిల్లు సవరించుటకు కొన్ని సూచనలు చేయుచూ, రెవిన్యూ ఆదాయంనుండి 50% పంచాయతీకి యివ్వాలని కోరుతూ తీర్మానించారు.

సాయంత్రం బహిరంగసభ జరిగింది.

అవసరమైన మార్పులు

ప్రొద్దుటూరు ఫిర్కా గ్రామసేవకుల సభ సూచనలు

ప్రొద్దుటూరు, జూన్ 4—

ప్రొద్దుటూరుకు రెండుమైళ్ళదూరంలో ఉన్న గోపవరం గ్రామంలో ఈ ఫిర్కాలోని గ్రామసేవాసంఘముల సమావేశము స్థానిక ఫిర్కా డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ బి. రామశాస్త్రిగారి అధ్యక్షతను మే 31 వ తేదీని జరుపబడింది. శ్రీ రావుల మునిరెడ్డిగారు సభను ప్రారంభించారు ఫిర్కాలోని గ్రామ సంఘాల ప్రతినిధులు సమావేశమునకు హాజరైనారు.

ఫిర్కా డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ బి. రామశాస్త్రిగారు, ఫిర్కా డెవలప్‌మెంటు శాఖ తరఫున, గ్రామ సేవాసంఘాల తరఫున యింతవరకు చేసిన పనిని వివరిస్తూ మాట్లాడారు. ప్రతినిధులు తమ కార్యనిర్వహణసందర్భంలో ఎదుర్కొనుచున్న క్లిష్టసమస్యలను గురించి సభికులకు తెలియజేశారు. వాటిని పరిష్కరించడానికి శ్రీ శాస్త్రిగారు కొన్నిసలహాలు యిచ్చారు. ప్రభుత్వము ప్రవేశపెట్టనున్న పంచాయితీబిల్లును గురించీ, యిందుమూలముగ గ్రామ పంచాయితీలకు సంక్రమించు వివిధ హక్కులనుగురించీ మాట్లాడుతూ, శాస్త్రిగారు ప్రజాసహకారానికి విజ్ఞప్తి చేశారు. శ్రీ దండే కేశవవర్మగారు, వెంకటసుబ్బారెడ్డిగారు మున్నగు ప్రముఖులుకూడా ఉపన్యసించారు.

నూతన పంచాయితీ బిల్లుకూడా చర్చించబడింది

రాష్ట్ర ఆదాయములో నూటికి 10 రూపాయలు గ్రామాభివృద్ధి స్కీములకుగాను వినియోగపరచవలెననీ, గ్రామాభివృద్ధి ఏరియా కనీసము రెండు ఫిర్కాలుగా వుండవలెననీ, ఫిర్కా డెవలప్‌మెంటు డిపార్టుమెంటుకు గ్రామాభివృద్ధి డిపార్టుమెంటు అని పేరు పెట్టవలెననీ, తీర్మానించారు.

గ్రామ సేవాసంఘములు నిర్మాణ కార్యక్రమములో పాల్గొనుసంస్థలు గాన వీటిని కాంగ్రెసు సంఘము గుర్తించవలెననీ, జిల్లా కాంగ్రెసు సంఘము, ప్రతి గ్రామములోను గ్రామ సేవాసంఘములను నెలకొల్పవలయుననీ కోరారు.

గ్రామాలలో అప్పటప్పట కక్షలవల్ల శాంతి పరిస్థితులు లేనందున, కక్షలు రాజీచేసి శాంతి స్థాపించుటకు ప్రయత్నించుటకై, తాలూకా కొక శాంతి సంఘము ఏర్పాటుచేయ నిశ్చయించబడెను తొమ్మిదిమంది సభ్యులుగల ఒక ఉపసంఘాన్ని ఈ పనికిగాను నియమించారు సదరు కమిటీకి శ్రీ రావుల మునిరెడ్డిగారిని సమావేశకర్తగా ఎన్నుకొని, ఇతరులను సభ్యులుగా చేర్చుకొనుటకు ఆయనకు అధికార మిచ్చారు.

సమావేశమును యేర్పాటు చేయుటకు అన్నివిధముల సహాయముచేసిన గోపవరం గ్రామసేవా సంఘసభ్యులకు, గోపవరం ఇడమడక లక్ష్మయ్యగారికి వందనము లర్పించుటతో సభ ముగిసింది.

300 జనాభాగల ప్రతి గ్రామానికి తప్పక గ్రామ పంచాయితీ వుండవలెననీ, 300 కు తక్కువగల చిన్న గ్రామాలను సమీపంలోని పంచాయితీకి చేర్చవచ్చుననీ, ప్రెసిడెంటును తీసివేసే అధికారం ఓటర్లకు వుండాలనీ, ప్రతి గ్రామంలోని భూమి రెవిన్యూలో రూపాయికి నాల్గణాలవంతున ఆ గ్రామ పంచాయితీకి ఇవ్వవలెననీ, ప్రతి ఫిర్కాకు ఒక పంచాయితీ ఆఫీసర్‌ను నియమించాలనీ, ఒక సంవత్సరం అనంతరము బిల్లును పరిశీలించి అవసరమైన మార్పులు చెయ్యాలనీ, స్త్రీలకు రెండు సీట్లు రిజర్వు చేయవలెననీ సూచిస్తూ తీర్మానాలు చేశారు.

తణుకు ప్రాంతంలో కలరా

తణుకు, జూన్ 2—

తణుకు దువ్వపల్లె గ్రామాలలో కలరావ్యాధి తీవ్రంగా వ్యాపిస్తున్నది. పెక్కుమంది ఈ వ్యాధికి బలిఅయినారు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆరోగ్య శాఖాధికారులు వ్యాధి నిర్మూలనకు శ్రద్ధగా కృషి చేస్తున్నారు.

ప్రొద్దుటూరులో ఎలెక్ట్రిక్ కంపెనీలో బైఠాయింపు సమ్మె

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, జూన్ 3—

నిన్నటినుంచి స్థానిక ఎలెక్ట్రిక్ కంపెనీ పనివారు పనిచేయుట విరమించారు. ఆఫీసునకు వెళుతున్నారేగాని ఎవ్వరుగాని పనిచేయుటలేదు గత నాలుగు మాసాలుగా వారికి జీతము లివ్వనట్లు బాహాటంగా తెలియుచున్నది.

కంపెనీ పనివారల యూనియన్ వుద్యోగులు జీతాలు, కరువు భత్యాలు, సెలవులు మున్నగు విషయాలను గురించిన యిబ్బందులను అనంతపురం లేబర్ ఆఫీసరుకు అనేక పర్యాయములు తెలియజేసుకొన్నారు. కాని, యింతవరకు ప్రభుత్వమువారుగాని కంపెనీ మేనేజిమెంటువారుగాని ఈ విషయమై చర్యతీసుకొన్న సూచనలేమియు కానవచ్చుటలేదు.

ఇటీవలనే పనివారి మేనేజిమెంటువారికి గల తగాదాల పరిష్కారం విజయవాడ పారిశ్రామిక వివాదాల విచారణ సంఘానికి అప్పగించబడింది కొంతమంది పనివారు తిండిలేక బాధపడుతున్నారు.

తిరుపతి యాత్రికులపై పన్ను విధింపు

నూతన రాజ్యాంగంలో సవరణ అవసరమని ప్రభుత్వ వివరణ

తిరుపతి, జూన్ 4—

యాత్రాస్థలాలనుంచి బస్సులలో వెళ్ళిపోవు యాత్రికులపై పన్ను విధించడం నూతన రాజ్యాంగ పాఠంలో సవరణ జరిగితేనేతప్ప సాధ్యంకాదని, అట్టి సవరణ ఆమోదించబడ్డ పిమ్మట ఉత్తరువులు జారీచెయ్యబడతవనీ మద్రాసు ప్రభుత్వం తిరుపతి మునిసిపల్ కౌన్సిల్‌కు తెలియజేసింది.

తిరుపతినుంచి బస్సులో వెళ్ళిపోయే యాత్రికులపై పన్ను విధించడానికి వీలుగా మద్రాసుజిల్లా మునిసిపాలిటీల చట్టం సవరణ చెయ్యవలసిందిగా లోగడ తిరుపతి మునిసిపల్ కౌన్సిల్‌వారు మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ చేసిన తీర్మానానికి సమాధానంగా ప్రభుత్వం పైన తెలియజేసిన విధంగా సమాధానం పంపింది.

కోరాపుట్టి జిల్లాబోర్డుకు సభ్యుల నామినేషన్లు

గుణుపురం ఆంధ్ర కాంగ్రెస్ సూచనలు

గుణుపూరు, జూన్, 2—

గుణుపూరు డివిజన్ ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ సమావేశం కమిటీ అధ్యక్షుడు శ్రీ కొప్పుసెట్టి రామమూర్తిగారి అధ్యక్షతను మే 16 వ తేదీని జరిగింది.

కోరాపుట్టి జిల్లాబోర్డు ఎనిమిది స్థానాలకు సభ్యులను ప్రభుత్వం నామినేటు చేసేటప్పుడు అన్నివిధాలా అర్హులైన శ్రీ జి. వైకుంఠం, శ్రీ జనపరెడ్డి రామకృష్ణరావు నాయుడుగార్లకు ప్రాధాన్యమివ్వవలసిందిగా ఒరిస్సా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

గుణుపూరు యూనియన్‌బోర్డుకు శ్రీ కొప్పుసెట్టి రామమూర్తిగారిని నియమించవలసిందిగా కోరుతూ తీర్మానంచేశారు.

ఆదోనిలో దొంగసొమ్ము దొరికిన వైనం

ఆదోని, జూన్ 1—

సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రకాశంగారు సిబ్బంది సహాయంతో చేసిన దర్యాప్తు ఫలితంగా యిక్కడ గుజరాతీ వర్తక ప్రముఖుని యింట దొంగలించబడ్డ నగలు దొరికినవి. కొన్ని నగలు ముస్లింల సమాధి స్థలంలో దొరికినవి. మరికొన్ని ఒకచోట దొరికినవి.

కిటికీ చువ్వలను దూరంచేసి దొంగలు వర్తకుని యింట ప్రవేశించి 3,000 రూపాయల ఖరీదుచేసే నగలపెట్టెను అపహరించారట.

అనుమానంపై ఫకీర్, ఖాదర్ అరెస్టు చెయ్యబడ్డారు. తరువాత వారే దొంగలించబడ్డ సొమ్ము ఎక్కడ ఉన్నదీ చెప్పారట. అంతట పోలీసువారు నగలను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రన్న అనే అతని యింటిలో కొన్ని వస్తువులు కొలిమి, పరికరాలు దొరికినవట.

ఖాదర్, ఫకీర్, ఎర్రన్నలపై చార్జిషీటు దాఖలు చెయ్యబడింది. ముద్దాయిలు నేరం ఒప్పుకున్నారు. సబ్ మేజిస్ట్రేటు శ్రీ ధనంజయరావుగారు ముద్దాయిలకు ఒక నేరానికి ఇండియన్ పీనల్‌కోడ్ 457 వ సెక్షన్ క్రింద ఆరు నెలలు, 380 వ సెక్షన్ క్రింద మరొక నేరానికి మరి ఆరు నెలలు కఠినశిక్ష విధించారు. రెండు శిక్షలు ఒకదాని తరువాత మరొకటి అనుభవించాలని ఆయన తీర్పులో తెలియజేశారు.

వర్ణాంతర వివాహం

తణుకు, జూన్ 3—

తణుకు తాలూకా తూర్పు విప్పర్రు గ్రామ కాపురస్థులు మంగలికులస్థుడు శ్రీ నరసింహారావుగారికి, తూర్పు గోదావరిజిల్లా గోపాలపురంలోని కాపు కులస్థురాలు చిరంజీవి నిర్మలకు తణుకు పురమందిరంలో వైభవముగా వివాహం జరిగింది ఎమ్మి సోమేశ్వరరావు, సరకాం సుశీల, కొవ్వలి శ్రీ రామచంద్రమూర్తిగార్లు తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘ సర్వసభ్య సమావేశం ఈ నెల 15 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు బందరులోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుంది.

స్వర్ణ రహట్



60 అడుగుల లోతు నూతులనుండి తేలికగా, స్వల్ప ఖర్చుతో నీరును తోడవచ్చును.

శ్రీ స్వర్ణ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ-లిమిటెడ్

H O. గాంధీనగర్-బెజవాడ : బ్రాంచి: ఏనికెపాడు

Publicity Arts

నాయకుల ఫోటోలు

మహాత్మాగాంధి, నెహ్రూ, సుభాష్, పటేల్, రాజాజీ, పట్టాభి, ప్రకాశం, రంగా, బుద్ధుడు, కస్తూరిబాయి, సరోజినీదేవి, రామకృష్ణ పరమహంస, వివేకానంద, టాగూరు, భారతి, లక్ష్మి, సరస్వతి, శివ, ఏసుక్రీస్తు మొదలైన పైపు సైజు బొమ్మలు 20"×14" సైజు ఆర్టుపేపరుపైని గోల్డు బేక్ గ్రౌండుతో, ఏవైనా 8 కాపీలు రు. 5/- 25 కాపీలు రు. 13/- మా ఫోటోలన్నియు ఒకేమాదిరి, ఒకేరకము, ఒకేసైజులో ఉండును కాబట్టి యిండ్లయందు, షాపులయందు, ఆఫీసులలోను అలంకరించిన చాలా అందముగా కనబడును. ఇండియాలో నాయకులపైపు సైజు బొమ్మలు ప్రచురణకు యిదే ప్రథమం. గోల్డెన్ పిక్చర్ కంపెనీ, 127, సింగన్నచెట్టి వీధి, చింతాద్రిపేట, మద్రాసు.

సుకుమార రసాయనం

సుఖ విరేచనముచేయును

శాంపిల్ సీసా 0-2-6.

మార్తాండ ఆయుర్వేద వర్క్స్ రాజమండ్రి.

ముఖ్బూల్ వాచ్ కంపెనీ

పోస్టుబాక్సు నెం. 79 - విజయవాడ

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

జెనిత్తు, వెస్టెండ్



తదితర వాచీలు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి ఒక్కసారి దయచేయగోరుచున్నాము

రిపేరింగు గ్యారంటీగా చేయబడును

PUBLICITY ARTS.

మీకు నచ్చిన



సాతేస్ మిల్క్ చాకొలెట్

సాతే

బిస్కట్ & చాకొలెట్ కంపెనీ, లిమిటెడ్

పూనా-2

కడప జిల్లాబోర్డు

కడప జిల్లాబోర్డు ఎలిమెంటరీ స్కూళ్ళలో పనులు చేయుటకు క్రింది టీచర్లు 15-6-49 తేదీలోగా ఈ ఆఫీసుకు దరఖాస్తులు పెట్టవలయును.

(1) సెకండరీ గ్రేడు టీచర్లు — పురుషులు, స్త్రీలు.

(2) హయ్యర్ గ్రేడు టీచర్లు — పురుషులు, స్త్రీలు, తెలుగు, ఉర్దు.

(3) 60 సంవత్సరాలయున్న రిటైర్డు టీచర్లు.

(4) అంట్రయిండు ఉర్దు టీచర్లు.

స్పెషల్ ఆఫీసర్ తరపున.

హైదరాబాద్‌లో ముగ్గురు అరబ్బుల అరెస్టు

బందిపోట్ల ముఠాకు నాయకులట

హైదరాబాద్, జూన్ 6—

హైదరాబాద్ నగర పరిసరాలలో తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు అరబ్బులను ఆత్రాఫ్ బల్దా పోలీసులు నిన్న అరెస్టు చేశారు. ఒక బందిపోటుల ముఠాకు వీరు నాయకులని తెలుస్తున్నది. కొన్ని తుపాకీలు, దోచుకోబడిన కొంత ఆస్తి వారివద్ద పట్టుబడినవి.

నిజాం స్టేట్ రైల్వే ఉద్యోగి అరెస్టు

కల్లోల కారకుడనే అనుమానంపై

హైదరాబాద్, జూన్ 6—

నిజాం స్టేట్ రైల్వే రోడ్డురవాణా శాఖకుచెందిన లోకో వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న శ్రీ బి. నాగభూషణంగారిని పోలీసులు నేడు అరెస్టుచేశారు. ఆయన కమ్యూనిస్టనీ, కల్లోలాన్ని రేకెత్తించడానికి ప్రయత్నిస్తున్నాడనే అనుమానంపై ఆయనను అరెస్టు చేశారట.

అరెస్టు సమయంలో ఆయనవద్ద కొన్ని కమ్యూనిస్టు గ్రంథాలు పట్టుపడినవి.

కమ్యూనిష్టు పుస్తకంపై నిజాం ప్రభుత్వం నిషేధం

హైదరాబాద్, జూన్ 6—

"హైదరాబాద్‌లో ఏమి జరుగుచున్నది" (వాట్ ఈజ్ హేపెనింగ్ ఇన్ హైదరాబాద్?) అనే పేరుతో ఇండియా కమ్యూనిస్టు పార్టీవారు ప్రచురించిన పుస్తకం సంస్థానంలో నిషేధించబడింది.

పాకిస్తాననుంచి ఇండియాకు తిండి గింజలు

కరాచీ, జూన్ 6—

ఇండియా పాకిస్తాన్‌లమధ్య అమలులో నున్న స్థాయి ఒడంబడిక ప్రకారం, మొత్తం 12,000 టన్నుల ఆహారధాన్యాలను (రెండవ రకానివి) పాకిస్తాన్ ఇండియాకు త్వరలోనే ఎగుమతి చెయ్యగలదని తెలుస్తున్నది.

గోధుమలను ఎగుమతి చేసే విషయంపై అధికారులు ఇంకా పరిశీలన జరుపుతున్నారట.

పాకిస్తాన్‌లోని గోధుమలపరిస్థితి ఇంకా అనిశ్చితంగానే వున్నదనీ, అందువల్ల ఎక్కువ వరకును ఎగుమతి చెయ్యడం సాధ్యమౌతుందో, లేదో చెప్పడం ఇప్పుడే సాధ్యంకాదనీ ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశాడు.

ఇప్పటి ఒడంబడిక ప్రకారం పాకిస్తాన్‌కు సాధ్యమయ్యే పక్షంలో గోధుమలు, తక్కిన ఆహారధాన్యాలను పాకిస్తాన్ ఇండియాకు ఎగుమతి చెయ్యవలసి ఉంటుందన్నమాట.

25 రూపాయల బహుమానం

గుర్రము పారిపోయినది

మా కాలాకు మూడు సంవత్సరాల వయస్సుగల గుర్రము. య్రారటరంగు, నాలుగుకాళ్ల గిట్టల దగ్గర తెలుపు, ముఖముమీద తెలుపుదార, కొమ్ము మీద గాయముదగ్గ దార మచ్చయున్నూగల ఆడ గుర్రము సుమారు నెలరోజులక్రింద పారిపోయినది. పట్టి ఇచ్చినవారికి రు. 25/- బహుమానం ఇవ్వబడును. పిడికిటి సీతారామయ్య,
గుండిమెడ, పెదవడ్లపూడి పోస్టు,
గుంటూరు తాలూకా.

రామదాసు సహకార శిక్షణాలయము రాజమండ్రి

1949 50 సంవత్సరపు సూపర్వైజర్ల ట్రెయినింగ్ తరగతి 2.7.49 వ తేదీన మొదలు పెట్టబడును. కాలేజీ కోర్సుకు లేక పబ్లిక్ సర్వీసుకు అర్హతగల ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసైనవారు చేర్చుకోబడుదురు. హెచ్చు విద్యాయోగ్యతలుగల వారికిన్ని, కో ఆపరేటివ్ సంస్థలలో 2 సంవత్సరములు తక్కువకాని సర్వీసు గలవారికిన్ని ప్రాముఖ్య మీయబడును. ముస్లిములు, షెడ్యూలు తరగతులవారు ఎస్. ఎస్. ఎల్. సి. తప్పినను చేర్చుకొనబడుదురు. తొమ్మిది నెలల కోర్సుకు మొత్తంఫీజుము రు 50/-లు దరఖాస్తుల పేరు, వయస్సు ఇతర యోగ్యతలు, ఎడ్రసు మొదలగు వివరములతో నెల్లూరు, తెనాలి, విజయవాడ, మచిలీపట్టణము, ఏలూరు, రాజమండ్రి, రామచంద్రపురము, అమలాపురము, కాకినాడ, విజయనగరము శ్రీకాకుళము సెంట్రల్ బ్యాంకుల ద్వారా ..-6-49 తేదీలోపల పంపబడవలయును.

ఇతర రాష్ట్రములు, సంస్థానములనుండి వచ్చెడి అభ్యర్థులకు మొత్తము రు. 10/- ల ఫీజు చార్జీ చేయబడును.

సూపరింటెండెంటు

టెండరు

ఈ క్రింద సంతకం చేసినవారికి 30-6-1949 తేదీలోగా యీ క్రింద ఉదహరింపబడిన ఆఫీసు సామానులు వగైరా ఆఫీసు ఉపయోగార్థమునకు ఎంతవరకు సప్లయిచేసేదీ తెలియపరుస్తూ, సీల్డు టెండరు పంపుకునేది. వివరములకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి వ్రాసుకునేది.

1. యినపపెట్టె, 2. ఆఫీసుకు కావలసిన టేబిల్సు, బీరువాలు, పిజన్‌హోల్సు అలమారా, ఆఫీసు స్టూల్సు, బిల్లు కలెక్టర్లకు డస్కులు, 3 ప్రింటింగు నామూనాలు, 4. సేషనరీ సామానులు

పంచాయితీబోర్డు ఆఫీసు, పెనుకొండ. యస్. వి. రంగపతిరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. గి. జూను

గత సంవత్సరం దుండగీంద్ర ముట్టడికిగురియైన సర్వనాశనమైపోయిన జమ్ము గ్రామాలు తిరిగి యిప్పుడిప్పుడే కుదుటపడుతున్నవి. నూర్పిళ్ళలో గ్రామవాసులకు సహాయంచేస్తున్న భారతీయసైనికులను చిత్రంలో చూడవచ్చు.

దాస్యశృంఖల విచ్ఛేదానికి గోవా పౌరుల వజ్రసంకల్పం

—"ఇండియా మా కన్నతల్లి" అని తీర్మానం

బెల్గాం, జూన్ 5—

గోవా ప్రజలకు ఇండియా కన్నతల్లి. తల్లిని విడిచి వారెక్కడికీ పోలేరు. విదేశ పరిపాలనను త్రోసివేసి, వారు ఇండియన్ యూనియన్ పౌరులు కాగోరుతున్నారని నేడు ఇక్కడ జరిగిన గోవా నేషనల్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

నిన్న ప్రారంభమైన ఈ సమావేశం నేటితో సమాప్తమైంది.

భౌగోళికంగాను, ఆర్థికంగాను, సైద్ధాంతికంగాను గోవా ఇండియన్ యూనియన్‌లో అభిన్న భాగమని నిన్న రాత్రి విషయ నిర్ణయసభ ఆమోదించిన తీర్మానంలో స్పష్టపరచబడింది.

గోవా జాతీయోద్యమాన్ని నైతికంగా బలపరచిన భారతజాతి జనకుడు గాంధీజీకి సభ్యులు ప్రతినిధులు జోహార్లర్పించారు.

భారతదేశంలో వున్న విదేశ స్థావరాలు రాజకీయంగా భారతదేశంతో అనుబద్ధమైనవని, వీటి భవిష్యత్తును నిర్ణయించవలసినవారు ప్రజలేనని జయపూర్ కాంగ్రెసు లోగడ చేసిన తీర్మానాన్ని బలపరుస్తూ మరొక తీర్మానం చేయబడింది.

గోవా ప్రజానాయకులను బలపరచినందుకు, మిత్రరాజ్యసమితిలో గోవా ప్రజల వాంఛను సమర్థించినందుకు ఇండియా ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతూ తీర్మానించబడింది.

కాంగ్రెస్ సమావేశానికి వస్తున్నారనే అనుమానంతో గోవానుంచి వస్తున్న ప్రయాణీకులను పోర్చుగీస్‌ప్రభుత్వం అరెస్టు చేసినందుకు నిరసన తెలుపబడింది.

పోర్చుగీసువారు గోవానుంచి వైదొలగాలా, వద్దా అనే సమస్యపై రెఫరెండం జరపడానికి గోవాప్రజలు ఏ పరిస్థితిలోను అంగీకరించరని మరొక తీర్మానం చేయబడింది.

అధ్యక్షత వహించిన మిస్టర్ డి సిల్వా సభా పేరాన్ని ఉపసంహరిస్తూ, స్వాతంత్ర్యం పతాక, త్రివర్ణపతాక గోవాలోని ప్రతి ఇంటిపైన ఎగిరే వరకు గోవా ప్రజల స్వాతంత్ర్య సమరం కొనసాగిస్తారని ఉద్ఘాటించారు.

మిస్టర్ డిసిల్వా హెచ్చరిక

బెల్గాం, జూన్ 4—

ఇండియాలో కేవలం అంతర్భాగమైన గోవానుంచి పోర్చుగీసువారు నిర్భయంగా వైదొలగిపోవాలని నేడిక్కడ జరిగిన గోవా జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షత వహించిన మిస్టర్ ఎస్. బి. డిసిల్వా నొక్కి వక్కాణించారు. ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నారు.

గోవాప్రజలు నికార్సైన భారతీయులే. వారి సమస్యను తమంతమే పరిష్కరించేటట్టు ఇండియా ప్రభుత్వాన్ని ప్రజలు ఒత్తిడిపెట్టాలి.

"భారతదేశంలో విదేశీయుల స్థావరాలను సహించమని కాంగ్రెస్ ప్రకటించడం ముదావహం. గోవా ప్రజల స్వాతంత్ర్య సమరాన్ని భారతీయులు సమర్థించగలరని ఆశిస్తున్నాను.

"గోవా ప్రజలు తమ విభేదాలను విస్మరించి, గోవా జాతీయ కాంగ్రెస్‌లోనే చేరి, ఆ సంస్థను బలీయంచెయ్యాలి."

గోవా నుంచి బెల్గామ్ వస్తున్న ప్రయాణీకులను,— వారు కాంగ్రెస్ సమావేశానికే వస్తున్నారనే అనుమానంతో పోర్చుగీసు ప్రభుత్వం అరెస్టుచేసిందనే వార్త చేరినందున విరాళాపూరిత వాతావరణంలో ఈ సమావేశం ప్రారంభమయింది.

ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపవలసిన కర్నాటక కాంగ్రెస్ నాయకుడు శ్రీగంగాధరరావ్ దేశపాండే అస్వస్థత కారణంగా హాజరు కాలేకపోయారు.

హాంగ్‌కాంగ్‌లో అలెగ్జాండర్

దీవి రక్షణపై సేనానులతో చర్చ

హాంగ్‌కాంగ్, జూన్ 5—

హాంగ్‌కాంగ్ రక్షణ గురించదగు కర్తవ్యంపై ఇక్కడి సేనానులతో చర్చించేకోసం వస్తున్న బ్రిటిష్ రక్షణ శాఖామంత్రి ఆల్బర్ట్ అలెగ్జాండర్‌కు స్వాగతం యివ్వడానికి ప్రజలు సన్నాహపడుతున్నారు.

కొన్నిదినాల క్రితం వరకు హాంగ్‌కాంగ్ భవిష్యత్తుగురించి నిరుత్సాహపడిన ఇక్కడి బ్రిటిష్ పౌరులలోనేమి, ఇతర పాశ్చాత్య రాజ్యాల పౌరులలోనేమి ఈయన రానున్నందున నైతిక ధైర్యం బాగా హెచ్చింది.

హాంగ్‌కాంగ్‌నగరం అతి ప్రశాంతంగా వున్నదని మిలిటరీ పోలీసులు అన్నారు.

ఈ మధ్య హాంగ్‌కాంగ్‌లో ఇదివరకు కంటె దౌర్జన్యాలు, దొంగతనాలు మున్నుగునవి తగ్గినవి. చైనాతోగల సరిహద్దు ప్రాంతాలలో బందిపోటుల ముట్టడులేమీ లేవు.

ఇంతమాత్రంచేత ప్రమత్తులై వుండరాదనీ, పరిస్థితి విషమంగానే వున్నదనీ, అదనంగా సైనికదళాలు ఎంత త్వరగా వస్తే హాంగ్‌కాంగ్ అంత సురక్షితంగా వుండగలదని సైనికాధికారులు తలపోస్తున్నారు.

ఆగ్నేయ ఆసియా రక్షణకు పథకం

అలెగ్జాండర్ పయనంపై పరిశీలకుల ఊహ

హాంగ్‌కాంగ్, జూన్ 5—

బ్రిటిష్ రక్షణమంత్రి మిస్టర్ ఏ. వి. అలెగ్జాండర్ హాంగ్‌కాంగ్‌కు రావడానికి, చైనాలోని కోమిన్‌టాంగ్ ప్రభుత్వంపట్ల బ్రిటిష్‌ప్రభుత్వం ఇటుపైన అనుసరించదగు వైఖరికి ప్రత్యక్ష సంబంధం కలదని అమెరికా యునైటెడ్ ప్రెస్ తెలుపుతున్నది.

దూర ప్రాచ్య వ్యవహారాలతో సంబంధంగల ప్రభుత్వ శాఖలన్నీ ఈ విషయమై మూగనోము పట్టినవి.

హాంగ్‌కాంగ్‌ను కాపాడు కొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం దృఢంగా సంకల్పించుకొన్నదనే ఈయన రాక సూచిస్తున్నదని మాత్రమే అధికార వర్గాల వారు అన్నారు.

ఆగ్నేయ ఆసియాలోని రాజ్యాల రక్షణ విషయమై కామన్వెల్తు రాజ్యాలు అనుసరించదగు ఒక పథకాన్ని అమలుజరపడానికి బ్రిటన్ నిర్ణయించుకొన్నదని కొన్నివర్గాలు తెలుపుతున్నాయి.

చైనాలో కమ్యూనిస్టు భూతల సైన్యాలదే పై చెయ్యిగావున్న సందర్భంలో దీవిరక్షణ దుర్బలమని తెలిసివుండికూడా అదనపు బలాలను పంపడం ఇక్కడి నాయుధబలాల నాయకులకు ఆందోళన కలిగించిందనీ, పంపించిన అదనపు బలాల విషయమై కమ్యూనిస్టులను రెచ్చగొట్టదగువిధంగా అనవసర ప్రచారం జరిగిందనీ ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

దక్షిణ చైనాలో కమ్యూనిస్టుల విజృంభణ ఫలితంగా ఇక్కడ అల్లరులు చెలరేగకుండా శాంతి భద్రతలను కాపాడడమే బ్రిటన్ లక్ష్యమనీ, ఇప్పుడు హాంగ్‌కాంగ్‌లో వున్న బలాలు ఆ లక్ష్యాన్ని ఎంతవరకు నెరవేర్చగలవో పరిశీలించడానికే మిస్టర్ అలెగ్జాండర్ వస్తున్నాడని కూడా వీరు అంటున్నారు.

చైనా అంతర్యుద్ధం:

యూలిన్ నగరం కమ్యూనిస్టులవశం

ఉత్తర షెన్సీరాష్ట్రంలోని కీలక నగరం

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 5—

చైనా కుడ్యానికి ఇదివైపున ఉత్తర షెన్సీ రాష్ట్రంలోని కీలకనగరం యూలిన్‌ను కమ్యూనిస్టులు ఆక్రమించుకొన్నారని పీపింగ్ రేడియో నేడు ప్రకటించింది.

యూలిన్‌లోని ప్రభుత్వ సైనికదళం కమ్యూనిస్టుల శాంతి షరతులకు సమ్మతించినమీదటనే ఈ ఆక్రమణ జరిగిందనికూడా పీపింగ్ రేడియో తన ప్రకటనలో తెలుపుతున్నది.

పాకిస్థాన్‌లో కొత్త ముస్లిం సంస్థ

ఆవిర్భవించడం సంభవమట

కరాచీ, జూన్ 6—

"దివతుక్టికల" ముస్లింలీగ్ కార్యకర్తలందరు పాకిస్తాన్‌లోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చి, ఆగస్టు 16, 17, 18 తేదీలలో ఇక్కడ నొక సమావేశం జరపనున్నారని తెలుస్తున్నది.

ఈ సమావేశంతోపాటు పాకిస్తాన్ సంస్థానాల ముస్లింలీగ్ వార్షిక సమావేశంకూడా జరుగుతుందని సంస్థానాల ముస్లింలీగ్ కార్యదర్శి మిస్టర్ మహమ్మద్ యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియజేశారు.

జమీందారీ, వ్యవస్థను రద్దుచెయ్యడం, జనసామాన్యానికి అక్షరజ్ఞానం కలిగించడం, కర్షకులకు భూములు చేకూర్చడం, ఇతర ఆర్థిక సమస్యలు మున్నగువాటిని గురించి ఈ సమావేశంలో చర్చ జరుగగలదట.

వీటిపై జరుగగల నిర్ణయాలను అమలు పరచడానికి ఒక నూతనసంస్థ ఆవిర్భవించ వచ్చునని తెలుస్తున్నది. పాకిస్తాన్ ముస్లింలీగ్‌ను ప్రజాస్వామిక విధానాలపై పునర్నిర్మించడానికి ప్రయత్నిస్తామనీ, కాని ముస్లింలీగ్ నాయకులు మొండికెత్తినట్లయితేమాత్రం మరొక పాకిస్తాన్ ముస్లింలీగ్‌ను నెలకొల్పవలసి వస్తుందనీ మిస్టర్ మహమ్మద్ పేర్కొన్నారు.

'ఫ్రెంచి ఇండియా మంత్రులు రాజీనామా చెయ్యాలి'

శ్రీ పురుషోత్తం హెచ్చరిక

పుదుచ్చేరి, జూన్ 6—

ఫ్రెంచి ఇండియా ప్రభుత్వంలో మంత్రిపదవులను నిర్వహిస్తున్న ఆరుగురు, పుదుచ్చేరి కారైక్కాల్ మునిసిపాలిటీల సభ్యులు తమ పదవులకు రాజీనామా ఇవ్వాలని ఫ్రెంచి ఇండియా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ్ నేడొక ప్రకటన చేశారు. ఇండియా ఆర్థిక దిగ్బంధనను విధించిన కారణాన రెఫరెండంను వాయిదా వెయ్యాలని ఈ మునిసిపాలిటీలు నిర్ణయించినప్పటికీ శ్రీ పురుషోత్తమ్ పై ప్రకటనచేస్తూ ఇంకా క్రిందివిధంగా అన్నారు.

"ఫ్రెంచి ఇంపీరియలిజమ్‌కు బలమిస్తున్నది ఈ రెండు వందలమంది (మునిసిపల్) సభ్యులేనని చెప్పవలసివుంటుంది. కాని, ప్రజాసామాన్యంతో మాట్లాడేటప్పుడు మాత్రం ఫ్రెంచి ప్రభుత్వం తమ మాటలను కాతరు చెయ్యడం లేదనీ, ఇదంతా సుంకాల విధానంలోని తికమకలవల్లనే కలిగిందనీ వీరు చెబుతూవుంటారు.

"ఇట్టి సందర్భంలో వీరు తక్షణమే తమ పదవులకు రాజీనామా ఇచ్చి, తమ చిత్తశుద్ధిని ప్రదర్శించుకోవాలని కోరుతున్నాను."

సీనార్ బారస్ కాస్ట్రో చంద్రనగర్‌కు రాక

రెఫరెండం పరిశీలనకు పంపబడిన ఇద్దరిలో ఒకడు

చంద్రనగర్, జూన్ 5—

చంద్రనగర్ రెఫరెండం సందర్భంగా అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షునిచే పరిశీలకుడుగా నియమించబడిన సీనార్ బారస్ కాస్ట్రో నిన్న యిక్కడకు వచ్చారు.

రెఫరెండం నిర్వహణను స్వతంత్ర పరిశీలకుడుగా గమనించగలననీ, అన్ని వర్గాలవారి అభిప్రాయాలను సేకరించగలననీ ఆయ నన్నారు.

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాల సమస్యగురించి యూరపియన్ రాజ్యాలకు విశేషంగా తెలియదని కూడా చెప్పారు.

(6 వ కాలం తరువాయి)

2744 అని ప్రభుత్వం గడచిన మార్చిలో మద్యనిషేధం అమలును సమీక్షిస్తూ చేసిన ప్రకటనలో పేర్కొనబడింది. గడచిన ఫిబ్రవరిలో మద్యనిషేధ చట్టంకింద 4721 కేసులు దాఖలు చెయ్యబడినవట. వీటిలో అక్రమంగా సారాయి తయారు చేసినందుకు పెట్టబడిన కేసులు 2053.

దొంగతనంగా సారాయి తయారు చేస్తున్న ప్రాంతాలను సోదాచెయ్యడంమూలంగా ఎక్కువమంది దోషులు పట్టుపడినారని, అంచేతనే కేసుల సంఖ్యకూడా పెరిగిందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

కేరళ యూనియన్ పరిపాలన

"మద్రాసు అధికారుల నియామకి వార్తల ఖండన

(మన విలేఖరి)

తిరువేంద్రం, జూన్ 5—

కొచ్చిన్—తిరువాన్కూరు యూనియన్‌లో వివిధశాఖోద్యోగాల నిర్వహణకు మద్రాసు ప్రభుత్వోద్యోగులు పంపబడుతారని కొన్ని పత్రికలు ప్రకటించినవార్తలపై కొచ్చిన్ ఆర్థిక న్యాయశాఖ మంత్రి శ్రీ వి. గోవిందమీనన్ వ్యాఖ్యచేస్తూ, శ్రీ పి. వి మీనన్ మాటలను మద్రాసు ప్రధాని అపార్థమన్నా చేసుకొని వుండాలి. లేదా, వారిద్దరు చెప్పినమాటలను పత్రికలవారన్నా పొరపాటుతో అన్యథా ప్రకటించివుండాలి అన్నారు.

ఈ వార్తలను తిరువాన్కూరు ప్రచురణ శాఖ డైరెక్టరుకూడా ఖండించారు.

కొచ్చిన్, తిరువాన్కూరు ప్రభుత్వోద్యోగుల కార్యనిర్వహణ రక్షితరు మద్రాసు ప్రభుత్వోద్యోగులకు ఏమాత్రము తీసిపోరని సూచించబడింది.

శ్రీ భావనారాయణ ఆలయంలో దొంగతనం

800 రూపాయల నగల అపహరణ

పొన్నూరు, జూన్ 4—

గతరాత్రి శ్రీ భావనారాయణస్వామివారి దేవాలయములో దొంగతనం జరిగినట్లు రిపోర్టు చెయ్యబడినది. దొంగలు తాళంతీసి ఆలయములోనికి పోయి స్వామి వెండి కళ్ళు, ముఖంమీది వెండి తొడుపు, వెండి పంగనామాలు, వెండి శఠగోపురం, వెండి గిన్నెలు, మరికొన్ని వస్తువులు ఎత్తుకుపోయినారట.

ప్రక్కనేవున్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రవేశించి బంగారం తాళిబొట్లు అపహరించారట. శ్రీ శివాలయం తాళముకూడా తీయబడినవి.

ఆలయంలోవున్న అర్చకుల పెట్టెను వరండాలోనికితెచ్చి పగలగొట్టారట.

దేవాలయ ట్రస్టీ పొరుగూరులో వుంటున్నట్లు, మేనేజర్ కావలా మనుష్యులు, అర్చకులు గ్రామాంతరం వెళ్ళినట్లు తెలుస్తున్నది. భావనారాయణ ఆలయంలో మామూలుగా జరుగవలసిన మంగళవాయిద్యములు, దీపారాధనలు నేటి ఉదయం ఆగిపోయినవి.

పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు. చోరీ ఆస్తి రు. 800 ల ఖరీదు వుంటుందట.

హోమియోపతి వైద్యుల రిజిస్ట్రేషన్

దరఖాస్తులు త్వరలో పంపాలని విజ్ఞప్తి

రాజమండ్రి, జూన్ 4—

ఆంధ్రరాష్ట్ర హోమియోపతి వైద్యసంఘ కార్యదర్శి డాక్టర్ మాచిరాజు రామకృష్ణరావుగారు క్రిందివిధంగా తెలియ జేస్తున్నారు.

"ఆంధ్రరాష్ట్ర హోమియోపతి వైద్యుల పదవ మహాసభ లోగడ ప్రకటించబడిన రీతిగా ఏప్రిల్ నెల ఆఖరు వారములో జరగలేదు. కేంద్ర ప్రభుత్వముచే నియమించబడిన హోమియోపతి వైద్యవిధాన పరిశీలక సంఘము వారి నివేదిక యింతవరకును ప్రకటింపబడలేదు. ఈ నివేదిక ప్రకటింపబడిన తరువాతనే మహాసభ జరుపుటకు మహాసభ ఉపసంఘం వారు నిశ్చయించారు. మహాసభ ఎప్పుడు జరుగునదీ త్వరలో నే సమావేశం కానున్న ఆంధ్రరాష్ట్ర హోమియోపతి వైద్యసంఘ కార్యవర్గంచే నిర్ణయింపబడుతుంది. రిజిస్ట్రేషన్‌బోర్డు సమావేశం కూడా త్వరలోనే జరుగుతుంది. ఇంతవరకు రిజిస్టర్ కాని హోమియోపతి వైద్యులెల్లరు వెంటనే తమతమ దరఖాస్తులను నిర్ణీతఫారాలపై ఆయాజిల్లా సంఘ కార్యదర్శుల ద్వారా రాష్ట్రసంఘమునకు వెంటనే పంపుకొనవలసిందిగా హెచ్చరించు చున్నాను."

శ్రీ గుడిసేవ సుబ్బయ్య అస్తమయానికి సంతాపం

గుంటూరు జూన్ 4—

బందరు పురవాసి శ్రీ గుడిసేవ సుబ్బయ్యగారి మరణవార్త మిక్కిలి హృదయ విదారకమయిందనీ గుంటూరులోవున్న ఆంధ్రక్రైస్తవుల విద్యాసంఘానికి వీరు అధ్యక్షులుగావుండి ఆ సంఘాభివృద్ధికి అతి ప్రశంసనీయమైన సేవ చేశారనీ, వీరు బ్రాహ్మ మతావలంబులై, సమాజము పద్ధతుల ప్రకారం అత్యంతభక్తిశ్రద్ధలతో ప్రవర్తించారనీ, నిరాడంబరులై, శాంతమూర్తులై దీనజనోద్ధరణలో జీవితం గడిపిన ఈ మహనీయుని ఆత్మకు భగవంతుడు శాంత్యానందముల గూర్చునని ప్రార్థిస్తున్నామనీ శ్రీ సిద్ధాంతపు రాఘవేంద్రరావుగారు ప్రకటిస్తున్నారు.

మద్యనిషేధచట్టం ఉల్లంఘించినందుకు అరెస్టు

పొన్నూరు, జూన్ 4—

మామిళ్ళపల్లి గ్రామంలో కొన్ని యిండ్లపై ప్రొహిబిషన్ సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ శివనాగయ్యగారు తన సిబ్బందితో దాడిచేసి కలకోటి వెంకటరెడ్డివద్ద ముప్పాతికతులా గంజాయిని, సూరిశెట్టి పున్నయ్య, వెంకటేశ్వర్లువద్ద 4 గాలన్‌ల సారాయిపూట, సారాయి తయారుచేసే పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. సూరిశెట్టి పున్నయ్య పరారి అయినాడు. మిగతా యిద్దరిని అరెస్టు చేశారు.

పటాన్ ఖాశింఖాన్, నిమ్మగోట కాపురస్థుడు గొంది అనందయ్య అనేవారు త్రాగిన నేరానికి అరెస్టు చెయ్యబడ్డారు.

విపణి వీథి

నవరను రేటు

మద్రాసు, జూన్ 6 —

అమ్మకం వస్తు	రు. అ. పై.
నవరం చిల్లరధర	76 10
పొన్ను బంగారం	120 4.0
మూపా బంగారం	118. 8.0
వెండి వందతులాలు	189 0.0
వెండి తులం	1.15.0

నేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషిన్ వరకు బజారు ధర	172.0.0	173 0.0
నేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	358.0.0	359. 0.0

ఆముదం

"తిరుపత్తూరు" 500 పౌన్లు ధారవ	315.0.0	325. 0.0
ఒగోలు"	310.0.0	315. 0.0

కొబ్బరినూనె

87 పౌన్లు గంటబ్బ 1 కు	31.8.0	31. 8.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	91. 0.0
హాస్పేట (2 అందరు)	94. 0.0
చిల్లర ధర) విసె 1.3	1. 5.0
బోరా (25 పౌనులు)	12. 0.0
సుగర్ (క్యాండీ ..	13. 0.0
పవర్ సుగర్ (క్యాండీ) ..	13. 8.0
ఏసీ సుగర్ (క్యాండీ) ..	18. 4.0

1949 విరోధినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి
మంగళవారం జూన్ 7-వ తేదీ
ఏకాదశి పగలు 12-35 గంటలవరకు
చిత్త నక్షత్రం పగలు 2-55 గంటలవరకు
వర్జ్యం రాత్రి 8-3 నుంచి 9-31 గంటలవరకు

మద్యనిషేధ చట్టంకింద నేరాలు

గడచిన మార్చిలో 5893 కేసులు పెట్టబడినవట

మద్రాసు, జూన్ 6—

గడచిన మార్చిలో మద్యనిషేధ చట్టంకింద 5893 కేసులు పెట్టబడినవని, వీటిలో అక్రమంగా సారాయి తయారు చేసినందుకు పెట్టబడిన కేసులు

(మిగతా 4 వ కాలంలో)

ఆయుర్వేద
THE SEAL OF QUALITY
ఈ మార్కునే కోరండి
నమ్మకమైన, నాణ్యమైన మందులకు, చక్కని పుష్టి నివ్వగల లేహ్యాలకు ఇది చిహ్నం.
నిపుణుల పర్యవేక్షణ, ప్రధాన వైద్యుడు: ఆయుర్వేదరత్న శ్రీ మూరియిల్ నారాయణన్ నంబిసాన్
ఉచితంగా పోస్టల్ సర్వీసు ద్వారా పంపే మా సలహాలను వినియోగించుకొండి
(ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ పూర్తిగా రహస్యంగా వుంచబడగలవు)
ముఖ్యమైన నగరాలలోను, ఇతర ప్రాంతాలలోను ఏజంట్లు కావాలి.
ది కొచ్చిన్ ఆయుర్వేదిక్ లేబొరేటరీస్ లిమిటెడ్
తిరుచూర్ . . . సౌత్ ఇండియా.

హిందూ కాలేజీ హైస్కూలు గుంటూరు

ప్రవేశ పరీక్షలు:- 1,2 ఫారములకు 18.6.49. ఉదయము 8 గంటలనుండి జరుగును. వివరములు నోటీసు బోర్డునందు గలవు.

కొత్త కోర్సులు:- నాల్గవ ఫారములో ప్రారంభము. శెక్రటేరియల్ 60 సీట్లు, ఇంజనీరింగు 48 సీట్లు. వీటికి దరఖాస్తులు ది 15.6.49 లోపల ఆఫీసులో అందజేయవలయును.

కావలెను:- మిడిలుస్కూలు భాగములో పని చేయుటకు తెలుగు పండితుడు. అర్హతగలవారు సెక్రటరీకి ది 15.6.49 లోపల దరఖాస్తు చేయవలయును.

ఆంస్ట్రాంగ్ సిడ్లీ
క్రూడ్ ఆయిల్ ఇంజన్లు
6 & 8 H.P.

క్రూడ్ ఆయిల్‌తో విశిష్టంగా మితవ్యయంతో పనిచేస్తాయి
స్టాకులో సిద్ధంగావున్న వాటినుంచి
ఓడలలో దిగుమతి కానున్న సరకునుంచి ఇంజన్లు ఏర్పాటుచేసి, వాటికి సర్వీస్ సౌకర్యాన్నిస్తూ, ఎల్లప్పుడు స్పేర్‌పార్టులు సప్లయి చెయ్యగలము. అవసరమైన అడ్వాన్సుతో మీ ఆర్డరులను వెన్వెంటనే పంపండి. కోరినవారికి పూర్తి వివరాలు తెలుపబడుతవి.
సోల్ ఏజెంట్లు: కె. ఎస్. శివజీ అండ్ కో — బ్రాడ్వే మద్రాసు

రాయంగానే హాయినిచ్చును. నొప్పిగల తలమీదను, వాపిన కీలుపైన లేక గాయపడినకండమీదగాని ఇది తగిలినంతనే ఆశ్చర్యకరముగా నెమ్మదించును
లిటిల్స్ ఓరియంటల్ బామ్
LITTLE'S ORIENTAL BALM
ఇది బాధనుపోగొట్టి దానిలో కలిసిన తైలములవలన కీళ్ళవ్యాధులు, నరములబాధ, బెణుకులు, గాయములు, దగ్గు పడిసెములు వీటిని త్వరితముగా నయముచేయును ఏ కుటుంబమైనను ప్రఖ్యాతిగాంచిన ఎసువు ఒక్కా లేకుండా వుండగూడదు
లిటిల్స్ ఓరియంటల్‌బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు బొంబాయి, కలకత్తా

కొత్త సరుకు వచ్చినది. విశేషమైన తగ్గింపు ధరలు. అందము, మన్నిక కలది స్విస్ మేడ్

3 ఏళ్ల గ్యారంటీ. రౌండ్ షేప (బొమ్మలోవలె)

క్రోమికేస్ సెంటర్ సెకండ్	రు. 19	రోల్డ్‌గోల్డ్ రు. 23
7 జ్యూవెల్స్	రు 29	.. .. రు. 39
15	రు 45	.. .. రు. 55

రెక్టాంగ్యులర్ కర్వ్ లేక బొమ్మ (బొమ్మలోవలె)

7 జ్యూవెల్స్ క్రోమ్ కేస్	రు. 36	రోల్డ్‌గోల్డ్ రు 40
15 జ్యూవెల్స్	రు. 52	.. .. రు 55
పాకెట్ వాచ్	రు. 12	హైక్లాస్ రు. 21
అలారం టైమ్‌పీసు	రు 16	హైక్లాస్ రు. 22

పోస్టేజి అదనం. ప్యాకింగు ఉచితం.
UNITED WATCH CO.
16-B, MADAN CHATTERJI LANE, CALCUTTA

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No M 3938

సంపుటి 12 సంచిక 133
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
8-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806809

ఆసియా వయోజన విద్యాసభ

న్యూఢిల్లీ, జూన్ 7—

ఆసియా గ్రామీణ వయోజన విద్యావిధానము పరిశీలించడానికి 18 దేశాల ప్రతినిధులు వచ్చే నవంబర్ మాసంలో ఇండియాలో సమావేశం కానున్నారు. ఈ సమావేశాన్ని జయపూర్‌లోనో, గ్వాలియర్‌లోనో జరపడానికి మిత్రరాజ్యసమితి శాస్త్ర, విద్యా, విజ్ఞాన సంఘం ఏర్పాట్లు జరుపుతున్నది. పెక్కు ఆసియాదేశాలు ఈ సమావేశంలో పాల్గొంటాయి. తక్కినదేశాలు తమ పరిశీలకులను పంపగలవట.

అగ్రరాజ్య విదేశమంత్రుల సమాలోచనల వైఫల్యం?

బెర్లిన్ సమస్యపై రష్యాతో పశ్చిమ రాజ్యాలకు సమాధానం కుదరలేదట

పరిష్కారయత్నం పునఃప్రారంభమైతే, విభాగిత జర్మనీ ప్రాతిపదికపై ప్రారంభం కావలెనట

పారిస్, జూన్ 7—

బెర్లిన్‌సమస్యపై తాము జరిపిన రహస్యసమావేశాలవల్ల సమాధానం కుదరక నిష్ఫలమై పోయినందున అగ్రరాజ్యచతుష్టయ విదేశాంగ మంత్రులు నేడు యథాప్రకారం బహిరంగ సమావేశం జరుపుతున్నారు. ఏ విధమైన అంగీకారానికి రాకుండానే వీరు తమ సమావేశాన్ని వాయిదావేయవలసి రావచ్చునని ఇచ్చటి పాశ్చాత్య పరిశీలకవర్గాలవారు అంటున్నారు.

ఒకవేళ సమావేశం వాయిదా పడకపోవడమంటూ తటస్థిస్తే, అప్పుడు జర్మనీ ఏది ప్రస్తుతం వున్నవిధంగానే తూర్పు బెర్లిన్‌లో కలిసి సోవియట్ మండలంగాను, పశ్చిమ బెర్లిన్‌తో సహా పశ్చిమ మండలంగాను, మొత్తం రెండు మండలాలుగా వుంచి. వాటిలో మొదటిదాని పరిపాలనను రష్యా ఆధ్వర్యం క్రింద, రెండవదాని పరిపాలనను పశ్చిమ రాజ్యాల (బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాల) ఆధ్వర్యం క్రింద కొనసాగింపచేయాలనే ప్రాతిపదికపై విదేశాంగ మంత్రులు తిరిగి సంప్రతింపులను మొదటినుంచి ప్రారంభించ వలసి వుంటుందని కూడా ఈ పరిశీలకవర్గాలవారు సూచిస్తున్నారు.

ఈ ప్రాతిపదికపైనే గనక తిరిగి సంప్రతింపులు ప్రారంభమయేపక్షంలో, అనిశ్చయమండలాల కలెప్పి, వాణిజ్య రవాణా విధానాలను పరస్పరం సమన్వయపరచి, రెండు పక్షాలవారికి ఆమోదయోగ్యమైన ఒక ఆదరణ సాధ్యమైన విధానాన్ని రూపొందించడానికి దోహదం చేయవచ్చునని కూడా వీరు విశదం చేస్తున్నారు.

నిన్నటిరహస్య సమావేశం వివరాలు

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు నిన్న ఇక్కడ జరిపిన రహస్య సమావేశంలో రెండున్నర గంటలసేపు చర్చలను కొనసాగించారు.

నేటి రహస్య సమావేశం ముగిసిన పిమ్మట. నేటితో విదేశాంగమంత్రుల రహస్య సమావేశాలు పరిసమాప్తమైనవని, వారు రేపటి నుంచి తిరిగి బహిరంగ సమావేశాలనే జరపగలరని ఒక ప్రతినిధివర్గ సభ్యుడు తెలియజేశాడు.

నిన్నటి రహస్య సమావేశ తరంవెలువడిన ప్రకటనలో ఇలావున్నది.

నేడిక్కడ అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ రాబర్టు షుమాన్ అధ్యక్షత క్రింద సమావేశమై బెర్లిన్ సమస్యా పరిష్కారార్థం రష్యా అమెరికాలు ప్రతిపాదించిన పథకాలపై చర్చలను కొనసాగించారు. విదేశాంగమంత్రులు తిరిగి రేపు మధ్యాహ్నం 3. 30 గంటలకు సమావేశమౌతారు."

నిన్నటి రహస్య సమావేశంపూర్తి అయిన వెనుక సభాభవనంనుంచి బయటికి వస్తూ, "ఇంతవరకు ఎటినిర్ణయాలు జరగలేదు"ని ఒక ప్రతినిధి తెలియజేశాడు.

ఈ సమావేశంలో బెర్లిన్ పరిపాలనకు సంబంధించి మిస్టర్ అచిసన్ సవివరమైన ఒక ప్రణాళికను ప్రతిపాదించాడని తెలుస్తున్నది.

మొన్నటి సమావేశంలో బెర్లిన్‌పై నాలుగు మిత్రరాజ్యాల కంట్రోల్ పునస్థాపనకు సంబంధించి సోవియట్ విదేశాంగమంత్రి ముష్యూర్ విషిన్‌స్కీ సవివరంగా కొన్ని సూచనలను చేశాడని ఇంతకుముందే ఒక ప్రతినిధి వెల్లడించాడు.

ఈ రహస్య సమావేశాలలో జరిగిన చర్చల వివరాలేమీ బయటకు తెలియరాకుండా తగు కట్టుదిట్టాలు చేయబడినప్పటికి ఇంతవరకులభించిన సూచనలను బట్టి విషిన్‌స్కీ చేసిన ప్రతిపాదనలను పశ్చిమ రాజ్యాల విదేశాంగమంత్రులు ఆమోదించలేదని తెలుస్తున్నది.

జర్మనీకి అమెరికా హైకమిషనర్

వాషింగ్టన్, జూన్ 6—

జర్మనీలో అమెరికన్ హైకమిషనర్ కార్యాలయం స్థాపించబడినట్లు ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు అధికారరీత్యా ప్రకటించాడు.

అధికార ప్రకటన వెలువడిందేగాని, [illegible] ప్రపంచ బ్యాంకి మాజీఅధ్యక్షుడు జాన్ మెక్లాయ్ జర్మనీకి అమెరికన్ హైకమిషనర్‌గా ఇదివరకే నియమించబడ్డాడు.

జర్మనీలో హైకమిషనర్ అమెరికా [illegible] పౌరాలకు సంబంధించినంతవరకు సర్వాధికారిగా వుండగలడని తెలుపుతూ ఈ ప్రకటన అతని విధులను వివరిస్తున్నది.

దక్షిణాఫ్రికాలో అణుశక్తి ఉత్పత్తి

బ్రిటన్, అమెరికాల ప్రతినిధులతో చర్చించగలమని గనుల మంత్రి ప్రకటన

కేప్‌టౌన్, జూన్ 6—

దక్షిణాఫ్రికాలో అణుశక్తి ఉత్పత్తినిగురించి చర్చించడానికి ప్రభుత్వ ఆహ్వానంపై బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులు కొలది మాసాలలో దక్షిణాఫ్రికాకు రానున్నారని దక్షిణాఫ్రికా గనుల మంత్రి మిస్టర్ ఇ. హెచ్. లో బడ్జెటు చర్చలో అసెంబ్లీలో ప్రకటించాడు.

"మాకు ఏనుగను బహూకరించండి"

నెహ్రూకు టోకియోపిల్లల వినతి

టోకియో, జూన్ 6—

కలకత్తా ఏనుగును బహూమతిగా పంపవలసిందని 1500 మంది టోకియోబడిపిల్లలు పండిట్ నెహ్రూకు విజ్ఞాపన పంపారు. టోకియోనుంచి ఇండియాకు బయలుదేరిన కలకత్తా వ్యాపారస్తుడు సమోగిద్వారా వీరు ఈవిజ్ఞాపన పంపారు. ఏనుగు లేని టోకియోనగర పిల్లలు ఈవిధమైన స్వాగతమిచ్చి తమ కోరిక తెల్పారు.

హాంగ్‌కాంగ్‌ద్వీప రక్షణ చర్చలు— బ్రిటిష్ మంత్రి ఆగమనం

హాంగ్‌కాంగ్, జూన్ 6—

బ్రిటిష్ రక్షణశాఖామంత్రి మిస్టర్ ఏ. వి. అలెగ్జాండర్ సింగపూర్‌నుంచి విమానంలో బయలుదేరి నేడిక్కడకు వచ్చాడు. ఆయన హాంగ్‌కాంగ్ రక్షణ ఏర్పాట్లను విస్తృతం గావించడం విషయమై ఇక్కడి దూరప్రాచ్య యుద్ధ తంత్ర కార్యాలయ నాయకులతో సంప్రతిస్తాడు.

మిస్టర్ అలెగ్జాండర్ ఇక్కడ సైనికోన్నతాధికారులతో రెండురోజులపాటు సంప్రతింపులు జరిపి, హాంగ్‌కాంగ్ రక్షణ ఏర్పాట్లను తణిఖీ చేస్తాడు. బ్రిటిష్ దూరప్రాచ్య పదాతి దళాల కమాండర్ జనరల్ సర్ నీల్ రిచీ, వైమానిక దళసేనాని సర్‌హ్యూ లాయిడ్, దూరప్రాచ్య సర్వసేనాని—వీరుముగ్గురు కూడా రక్షణ శాఖ మంత్రి విమానంలోనే సింగపూర్ నుంచి హాంగ్‌కాంగ్ వచ్చారు.

ఫ్రెంచి సేనానులతో అలెగ్జాండర్ చర్చలు

బ్రిటిష్ రక్షణశాఖా మంత్రి మిస్టర్ ఏ. వి. అలెగ్జాండర్ నేడు సైగాన్ విమానాశ్రయంలోని ఫ్రెంచి సేనానులతో 40 నిమిషాలసేపు చర్చలు జరిపాడు.

మిస్టర్ అలెగ్జాండర్‌తో ఆయన యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు ఎయిర్ మార్షల్ సర్ విలియం ఇలియట్, జనరల్ సర్ నీల్ రిచీ ఎయిర్ మార్షల్ సర్‌హ్యూ లాయిడ్ కూడా వున్నారు.

ఫ్రెంచి సేనలో దూరప్రాచ్యంలోని ఫ్రెంచి పదాతి దళాల కమాండర్ జనరల్ రోజర్ బ్లైకా, దూరప్రాచ్యంలోని ఫ్రెంచి వైమానిక దళసేనాని జనరల్ బోడెట్ మిస్టర్ అలెగ్జాండర్‌తో సంప్రతింపులు జరిపారు.

ఫార్మోజా స్వాతంత్ర్యోద్యమం

అనేక ప్రజాసంస్థలు కలిసి నడుపుతున్న ఫార్మోజా స్వాతంత్ర్యోద్యమం నాయకులు తమ ద్వీపం భవిష్యత్తును గురించి శ్రద్ధగా యోచించవలసిందని బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలకు విజ్ఞప్తిచేస్తూ ఒక ప్రకటన చేశారు. హాంగ్‌కాంగ్ స్వాతంత్ర్యోద్యమం పద్ధతులపైనే ఫార్మోజా స్వాతంత్ర్యోద్యమం కూడా నడుపబడుతుంది.

"ఆగ్నేయ చైనాతీరం యావత్తు ఇంక నేడో, రేపో కమ్యూనిస్టుల ఆధీనం క్రిందకు రావడం ఎలాగా తథ్యమే గనుక, వారు ఫార్మోజాపైకి దండెత్తిరాక మునుపే ఫార్మోజాకు స్వాతంత్ర్య ప్రదానం జరగాలని వీరు స్పష్టం చేశారు.

జనరలిస్మో చాంగ్‌కై-షేక్ గతమాసంలో ఫార్మోజాకు వచ్చినట్లు ప్రకటించబడింది. దీనిని బట్టి కడపటి శరణ్యంలో జాతీయప్రభుత్వం ఫార్మోజా ద్వీపాన్ని స్థావరంగా వినియోగించుకొనడానికి ఉద్దేశిస్తున్నదని ఇచ్చటి రాజకీయ పరిశీలక వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

హాంగ్‌కాంగ్‌లో చైనీస్‌పై నిర్బంధాల విధింపు

పీపింగ్ నాయకుల ఆరోపణ

హాంగ్‌కాంగ్‌లోని చైనీస్ రాజకీయపక్షాలపైన, ప్రజాసంస్థలపైన, పౌరులపైన హాంగ్‌కాంగ్ ప్రభుత్వం నిర్బంధాలను విధిస్తున్నదని ఆరోపిస్తూ గతవారాంతంలో పీపింగ్‌లోని చైనీస్ నాయకులు తమ ఆక్షేపణను ప్రకటించారని కమ్యూనిస్టు న్యూచైనా వార్తాసంస్థ ప్రకటిస్తున్నది.

ఆక్షేపణ ప్రకటనలో ఇలా వున్నది:

"బ్రిటిష్ ఇంపీరియలిస్టులు ప్రజలకు ఉద్రేకం కలిగించే అక్రమ విధానాలను అవలంబిస్తున్నారు ఇవి అనేక విధములైన ఉపద్రవకర పరిణామాలకు దారితీయక మానవు. ముఖ్యంగా బ్రిటన్‌కు, హాంగ్‌కాంగ్‌కు మధ్య ప్రస్తుతం గల సంబంధ బాంధవ్యాలకే ఇవి మోసం తేగలవు.

"కోమింగ్‌టాంగ్ అభివృద్ధి నిరోధకులకు మద్దతునిచ్చే నిమిత్తం బ్రిటిష్ యుద్ధనౌకలు యాంగ్సీ నదిలో కమ్యూనిస్టు బలాలపై ఫిరంగి గుండ్లను ప్రయోగించాయి. అసలు, హాంగ్‌కాంగ్ ప్రభుత్వం, మలయా ప్రభుత్వం కూడా చైనీస్‌కు వ్యతిరేకంగా అనేకవిధములైన చర్యలు తీసుకొంటున్నవి.

"కనుక, చైనీస్‌కు వ్యతిరేకంగా ప్రజాస్వామిక సిద్ధాంత విరుద్ధంగా బ్రిటన్ తీసుకొంటున్న ఈ ప్రతికూల చర్యలను గమనించవలసిందని ప్రపంచంలోని ప్రజాస్వామిక ప్రియులైన ప్రజలందరకు విజ్ఞప్తిచేస్తున్నాము."

జనరలిస్మో చాంగ్‌కై-షేక్‌కు ఇదివరలో యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడుగా పనిచేసిన మార్షల్ లీ చు-షెంగ్, కమ్యూనిస్టు అభిమానులైన ఇతర రాజకీయ నాయకులు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

వ్యవసాయ సంస్కరణల సంఘ నివేదిక

న్యూఢిల్లీ జూన్ 7—

జూలై 10 వ తేదీనాటికి కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణల సంఘం తన నివేదికను కాంగ్రెసు అధ్యక్షునికి అందజేయగలదని తెలుస్తున్నది.

అంతర్జాతీయ అత్యవసర ఆహార సంఘం [illegible] పాకిస్థాన్ కోరిందని తెలుస్తున్నది.

హైకోర్టు జడ్జీల నియామకం

పెక్కు సవరణలను త్రోసివేసిన పిమ్మట 193 వ సూత్రానికి రాజ్యాంగపరిషత్తు ఆమోదం

రాష్ట్రాలలోని, సంస్థానాలలోని హైకోర్టుల మధ్య విచక్షణను తొలగించడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 6—

హైకోర్టు జడ్జీల నియామకం విషయమై, వారి పదవీ కాలప్రమాణం విషయమై, నిర్దేశించేనిమిత్తం రాజ్యాంగవిధాన పాఠంలో పొందుపరచబడిన 193 వ సూత్రాన్ని, డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన ఆరు సవరణలతో భారత రాజ్యాంగపరిషత్తు నేడు ఆమోదించింది.

రాష్ట్ర సంస్థానాలలోని హైకోర్టుల మధ్యగల విచక్షణను తొలగించే నిమిత్తమే డాక్టర్ అంబేద్కర్ పైన పేర్కొన్న ఆరు సవరణలను ప్రతిపాదించాడు. పెక్కుమంది సభ్యులు ప్రతిపాదించిన తక్కిన సవరణలు త్రోసిపుచ్చబడినాయి.

హైకోర్టు జడ్జీల నియామకపు షరతులను గురించి రాజ్యాంగ విధాన పాఠంలో పొందుపరచబడిన సూత్రావళిపై పరిషత్తు నేటి పుదయం చర్చ ప్రారంభించినపుడు సభ్యులు విభిన్నాభిప్రాయాలను ప్రకటించారు. రాష్ట్ర సంస్థానాలలోని హైకోర్టు జడ్జీలను పదభ్రష్టులను చేసే విషయమై ఆయా రాష్ట్ర, సంస్థాన శాసనసభలకు అధికారముండాలా, అక్కర లేదా అనే విషయమైకూడా చర్చ జరిగింది.

ఇండియన్ యూనియన్‌లోని రాష్ట్ర సంస్థానాల జడ్జీల నియామకం విషయమై 193 వ సూత్రంలో వివరించబడింది.

హైకోర్టు జడ్జీల నియామకం గురించి రాష్ట్ర గవర్నర్లతో సంప్రతించాలని నిర్దేశిస్తున్న భాగాన్ని ఆ సవరణ సూత్రంనుంచి ఎత్తివేసే నిమిత్తం శ్రీ కృష్ణచంద్ర సిన్హా ఒక సవరణ ప్రతిపాదించాడు.

హైకోర్టుజడ్జీలు 60 వ ఏటనే పదవీ విరమణ చెయ్యాలనే ఈ వయః ప్రమాణాన్ని హెచ్చించే అధికారం పార్లమెంటుకు వుండవలెనని నిర్దేశిస్తూ, శ్రీ టి. టి. కృష్ణమాచారి ఒక సవరణ ప్రతిపాదించాడు. ఈ అధికారాన్ని పార్లమెంట్‌కు యిచ్చేటట్లయితే, స్వప్రయోజనం నిమిత్తం ఆ నిబంధనను దుర్వినియోగపరచే అవకాశం కలుగుతుందని ఆయన అన్నాడు.

హైకోర్టు జడ్జీల నియామకంగురించి, గవర్నరులతో సంప్రతించాలనే భాగాన్ని మాత్రం నుంచి ఎత్తివేయాలని ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా ఒక సవరణ ప్రతిపాదించాడు. ఇది న్యాయశాఖ స్వాతంత్ర్యతకు భంగం వాటిల్లజేసిందని ఆయన వాదం.

హైకోర్టు జడ్జీలను తొలగించే విషయంలో [illegible] శ్రీ హెచ్. వి. [illegible] ఒక సవరణ ప్రతిపాదించాడు. ప్రస్తుతం [illegible] పార్లమెంటులో అధిక సంఖ్యాకులు కోరినప్పుడు, యూనియన్ ప్రెసిడెంట్ హైకోర్టు జడ్జీలను తొలగించాలని అసలు సూత్రం నిర్దేశిస్తున్నది. కాని, రాష్ట్ర శాసనసభలలో అధికసంఖ్యాకులు కోరినప్పుడు, వారిని తొలగించాలని పార్లమెంట్ సభ్యులకంటె, రాష్ట్ర శాసన సభ్యులకే హైకోర్టు జడ్జీలను గురించి ఎక్కువ తెలిసివుంటుందని ఆయన అన్నాడు.

రాష్ట్రాలలోని హైకోర్టులకు, సంస్థానాలలోని హైకోర్టులకు మధ్యగల విచక్షణను రద్దుచేసే నిమిత్తం డాక్టర్ అంబేద్కర్ ఆరుసవరణలను ప్రతిపాదించాడు.

అడ్వకేట్లవలెనే ప్లీడర్లనుకూడా హైకోర్టుజడ్జీలుగా నియమించబడడానికి అవకాశం కల్పించాలని కోరుతూ మిస్టర్ మహమ్మద్ తాహిర్ ఒక సవరణ ప్రతిపాదించాడు.

హైకోర్టు చీఫ్ జడ్జీని, యూనియన్ ప్రెసిడెంట్ ఇండియా చీఫ్ జస్టిస్‌తో సంప్రతించిన పిమ్మట నియమించాలనీ తక్కిన హైకోర్టు జడ్జీల నియామకం విషయమై ప్రెసిడెంట్ ఆయా హైకోర్టు చీఫ్‌జడ్జీలతో సంప్రతించాలని కోరుతూ, శ్రీ కె. సి. శర్మ మరొక సవరణ ప్రతిపాదించాడు.

యూనియన్ ప్రెసిడెంట్‌కు కాకుండా హైకోర్టు జడ్జీలను నియమించే అధికారం ఇండియా చీఫ్ జస్టిస్‌కు మాత్రమే వుండాలని నిర్దేశిస్తూ, ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా మరొక సవరణ ప్రతిపాదించాడు.

హైకోర్టుజడ్జీ తన పదవికి రాజీనామా చెయ్యకోరితే, ఆ రాజీనామాను, అసలు సూత్రంలో నిర్దిష్టమైనట్లు రాష్ట్ర గవర్నర్‌కు కాక, ఇండియా చీఫ్ జస్టిస్‌కే పంపించాలని కోరుతూ, ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా మరొక సవరణ ప్రతిపాదించాడు. రాజీనామా పత్రాలను రాష్ట్రగవర్నరులకు పంపించడం న్యాయశాఖ ప్రతిష్ఠకే తీసికట్టుగాగలదని ఆయన అన్నాడు.

(మిగతా 2 వ పేజీలో)

మంత్రులపై ఆరోపణలు

ప్రాథమిక విచారణ జరిపే "సంప్రదాయం" కాంగ్రెసుకు కలదని రాష్ట్రపతి వివరణ

(మన విలేఖరి)

విజయవాడ, జూన్ 6—

మద్రాసు మంత్రులపై చేయబడిన ఆరోపణలనుగురించి శ్రీ శంకరరావు దేవ్‌ను విచారణకర్తగా నియమించినందుకు అసమ్మతి తెలియజేస్తూ, శ్రీ ఎ. కాళేశ్వరరావు, యం., యల్. ఏ. గొత్తు లచ్చన్న యం. యల్. ఎ., యస్. నాగప్ప యం. యల్. ఏ. యస్. శంకరరెడ్డి యం. యల్. సి. గార్లు రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి, యితర కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులకు ఒకలేఖ వ్రాశారు.

ప్రాథమిక విచారణ అంటూ ఒకటి జరపడం వల్ల ప్రయోగం లేకపోగా అనవసరపు అపఖ్యాతికి కారణ మవుతుందని, తనతో పాటు కాంగ్రెసు కార్యదర్శిగా వున్న శ్రీ కళా వెంకట్రావుగారిపైనకూడా కొన్ని ఆరోపణలు వున్నందున ఈ సందర్భంలో శ్రీ శంకరరావుదేవ్‌ను విచారణకర్తగా నియమించడం కూడదని, అందువల్ల ఆయనకు, ఫిర్యాదీలకుకూడా యిబ్బందులున్నాయని లేఖలో పేర్కొన్నారు. అందుచేత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం తీర్మానం ప్రకారం బెల్చర్ కేసులోవలె ఈ సందర్భంలో కూడా న్యాయశాఖద్వారా విచారణ జరిపించాలని లేఖలో కోరారు.

ఈ లేఖకు సమాధానంగా కాంగ్రెస్‌కు చేయబడిన ఫిర్యాదులనుగురించి—ముఖ్యంగా మంత్రులకు సంబంధించినవాటిలో ప్రాథమిక విచారణ అంటూ ఒకటి జరగడం ఆచారంగా వున్నదని రాష్ట్రపతి శ్రీ ఎ. కాళేశ్వరరావుగారికి తెలియజేశారు. ఈ సందర్భంలో తమపై గావించబడిన ఆరోపణలకు మంత్రులిచ్చిన సంజాయిషీని చేరిన వెంటనే డాక్టర్ జేరాంద్రప్రసాద్ అధ్యక్షుడుగా వున్నకాలంలోనే విచారణ నిమిత్తం శ్రీ శంకరరావుదేవ్‌ను పంపాలని నిర్ణయించారని రాష్ట్రపతి తన సమాధానంలో పేర్కొన్నారు. అప్పట్లో శ్రీ శంకరరావుదేవ్‌కు యితర పనులు వున్నందున ఈ విచారణ యిప్పటివరకు ఆలస్యమయిందని వివరించారు.

జూన్ 13 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు మద్రాసు ప్రభుత్వంవారి అతిథి గృహంలో ఈ విచారణ జరుగుతుందని, అప్పుడు తనను కలుసుకొని మాట్లాడవలసినదిగా కోరుతూ ఫిర్యాదులలో ఒకరైన శ్రీ కాళేశ్వరరావుగారికి శ్రీశంకరరావుదేవ్ తెలియజేశారు. ఈ విచారణలో పాల్గొనడమా, లేక ప్రాథమిక విచారణకు సంబంధించి సంతవరకు వేరారోపణ గావించి దానిని న్యాయ విచారణ సంఘానికి పంపడానికి ఇదివరకు తాము తెలిపిన విషయాలే సరిపోతాయి కాబట్టి విచారణకు హాజరైనా కుండా వుండటమా? అనే విషయం ఫిర్యాదుచేసిన శ్రీ ప్రకాశంగారివర్గం యింకా నిశ్చయించుకోలేదని తెలుస్తున్నది.

అరేబియన్ సముద్రంలో కూలిన విమానం

81 మంది ప్రయాణీకులు [illegible]

న్యూయార్క్, జూన్ 7—

81 మంది ప్రయాణీకులతో వున్న ఒక విమానం పోర్టోరికో సమీపంలో [illegible] సముద్రంలో కూలిపోయినట్లు తెలుస్తున్నది.

శాన్‌జువాన్‌నుంచి ఈ విమానం మయామీ కి వెళ్ళుతున్నదని ఇందులో 57 మంది ప్రయాణీకులు, 18 మంది పిల్లలు, ఆరుగురు సైమానికులు కలరని తెలుస్తున్నది.

సమీప ప్రాచ్య పురోభివృద్ధి

మిత్రరాజ్యసమితి కార్యదర్శి సూచన

దాటాహుగా, (టెన్నసీ), జూన్ 6—

సమీప ప్రాచ్యంలోని జోర్డాన్, టిగ్రిస్, యూఫ్రేట్స్ మున్నగు నదీజలాలను ఆ ప్రాంతాల ప్రజల పురోభివృద్ధికి వినియోగించుకోడానికి తగు ప్రణాళికలను మిత్రరాజ్యసమితి సభ్యులు తయారుచేయవలసిన సమయం ఆసన్నమైనదని తాను విశ్వసిస్తున్నానని నేడిక్కడ మిత్రరాజ్యసమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వేలీ అన్నాడు.

ఇక్కడి విశ్వవిద్యాలయంవారు ఏర్పాటుచేసిన సభలో ఉపన్యసిస్తూ పాలస్తీనాలో నేడు సమీప ప్రాచ్యంలోని రాజకీయ ఒడంబడికలద్వారా శాంతిని సుస్థిరంచేయడం అసంభవమని, ఆర్థిక పురోభివృద్ధియే దానికి తగుమార్గమని కూడా అన్నాడు.

బోనస్ చేసిన బాగు!

బొంబాయి కార్మికుని విషాద వృత్తాంతం

బొంబాయి, జూన్ 6—

పాండురంగ గోవింద్ అనే బొంబాయిలోని ఒక మిల్లు కార్మికుడు తనకు మంజూరుచేసిన నాలుగున్నర నెలల బోనసులో మొదటి ఇన్‌స్టాల్‌మెంటును పుచ్చుకొని, ఆ డబ్బుతో జూదమాడి చిల్లిగవ్వలేకుండా యింటికి తిరిగివెళ్ళి, భార్యతో పోట్లాడి, తనకు పట్టిన దుర్గతికి విలపించి ఆత్మహత్య చేసుకున్నాడు.

అర్ధరాత్రివేళ భార్య నిద్రిస్తుండగా తన దుస్తులపై కిరసనాయలు పోసుకొని నిప్పు అంటించుకొన్నాడట. కొంతసేపటికి అతనిభార్య లేచి, పొరుగింటివారి సహాయంతో మంటలను ఆర్పివేసింది. చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో అతనిని చేర్చినారు, కాని ప్రయోజనం లేకపోయింది. ఆదివారం ఉదయమే అతడు మరణించాడు.

బర్మా అంతర్యుద్ధం:

లాబుట్టా వద్ద మూడు గంటలసేపు పోరాటం

20 మంది కరేన్‌ల మృతి

రంగూన్, జూన్ 6—

రంగూన్‌కు నైరుతి దిశగా 120 మైళ్ళ దూరంలోగల లాబుట్టావద్ద మూడుగంటలసేపు జరిగిన పోరాటం ఫలితంగా 20 మంది కరేన్‌లు మరణించారని ఇంకా అనేక మంది గాయపడ్డారని నేటిరాత్రి బర్మా సైనికశాఖ ప్రకటించింది.

ప్రభుత్వ పక్షాన ముగ్గురు సైనికులు మరణించారు.

ఒక ప్రభుత్వ విమానం మౌల్మీన్ జిల్లాలోని విప్లవకారుల స్థావరాలపై బాంబులను వేసి కీలక ప్రదేశాలను ధ్వంసం గావించిందని కూడా ఈ ప్రకటనలో వున్నది.

మనియార్డర్ల స్వీకరణ నిలుపుదల

విదేశాలకు పంపబడే మనియార్డర్లను స్వీకరించడానికి బర్మా ప్రభుత్వపు పోస్టు ఆఫీసులు నేడు నిరాకరించాయి.

విదేశాలకు పంపబడే మనియార్డర్లను పట్టడం [illegible] ఉత్తరువుల ప్రకారం తాత్కాలికంగా నిలిపివేయబడిందని పోస్టల్ ఉద్యోగులు తెలియజేశారు.

యం. ఆర్. మసాని

బొంబాయి, జూన్ 6—

[illegible] ఇండియా రాయబారి పదవినుంచి విరమిస్తున్న మిస్టర్ యం. ఆర్. మసానిని బొంబాయి [illegible] కాంగ్రెస్ [illegible] జరిగింది [illegible] జూన్ 15 వ తేదీని మిస్టర్ మసానీ నామినేషన్ [illegible]

చైనా అంతర్యుద్ధం:

ప్రభుత్వ సైన్యం తిరుగుబాటు

కమ్యూనిస్టుల పక్షాన చేరినదని వార్తలు

హాంగ్‌కాంగ్, జూన్ 6—

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలోకి కమ్యూనిస్టు సైన్యాలు హోంకోన్ కాంటన్ రైలుమార్గంద్వారా పురోగమిస్తుండగా, ఈ రాష్ట్రంలో గెరిల్లాల ముట్టడులు తీవ్రతరమవుతున్నవని చైనావర్గాల వారు అంటున్నారు.

హాంగ్‌కాంగ్‌కు 70 మైళ్ళదూరంలో గల వైచౌవద్ద ఒక ప్రభుత్వ సైనికదళం శుక్రవారం నాడు తిరుగుబాటు జరిపినదని చైనీస్ వార్తాపత్రిక "వాకియుయత్" ప్రకటించింది.

తిరుగుబాటు జరిపిన ఈ సైన్యం ఈస్ట్‌రివర్ ప్రాంతంలోని కమ్యూనిస్టుల పక్షంగా చేరినదని విశ్వసనీయులు అంటున్నారు.

ఇటీవల గెరిల్లాల పక్షంగా చేరిన నలుగురు చైనాప్రభుత్వ సైనిక నాయకులు క్వాంటుంగ్ గవర్నరును ఇతర నాయకులను హెచ్చరించి. సమయం మించకముందే ప్రజాపక్షము పక్షంగా చేరమన్నారు.

తైవాన్‌నుంచి (ఫార్మోజా) విదేశీయులనౌకలు కమ్యూనిస్టులకు ఎట్టి సరుకులను కొనిపోరాదని రాష్ట్రప్రభుత్వం ప్రకటించిందని చైనాపత్రికలు తెల్పుతున్నాయి

అయితే, కమ్యూనిస్టు ప్రాంతాలనుంచి వచ్చిన విదేశీయుల నౌకలు ఫార్మోజాలో సరుకులను దింపుకోవచ్చునట.

క్వాంగ్‌టుంగ్‌రాష్ట్రంలో కమ్యూనిస్టుల ప్రవేశం

ఆయన విమానాశ్రయంలో దిగేసరికి కమ్యూనిస్టులు దక్షిణ క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలోనికి చొరుచుకొని ప్రవేశించారని చైనా నదిగడ్డనుంచి వచ్చినయుద్ధవార్తలు తెల్పుతున్నవి. హాంగ్‌కాంగ్ కాలనీ క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంతో కొద్దిగా చేరివున్నందున అక్కడపటిరెంటికి ఉమ్మడిగా కొంత ప్రదేశం సరిహద్దుప్రాంతమై వున్నది.

"కమ్యూనిస్టులతో శాంతి పొసగదు"

చైనా నూతనప్రధాని ప్రకటన

కాంటన్, జూన్ 6—

"తన ఆధీనంలో ఇంకా మిగిలివున్న భూభాగంలో ప్రతి అంగుళాన్ని కూడా శత్రువుల దాడుల నుంచి రక్షించడానికి చైనా జాతీయ ప్రభుత్వం కంకణంకట్టుకొన్నద"ని చైనీస్‌జాతీయప్రభుత్వం నూతన ప్రధాని మార్షల్ యెన్‌సీ-షాన్ నేడిక్కడ ఒక విలేఖరుల గోష్ఠిలో ప్రకటించాడు.

ఆయన ఇంకా యిలా స్పష్టం చేశాడు:

"నా మంత్రివర్గం యుద్ధాన్ని కొనసాగించే నిమిత్తమే స్థాపించబడింది.

"శాంతి సంధానాలకు రావలసిందని కమ్యూనిస్టులే మమ్మల్ని ఆహ్వానించినప్పటికి అందుకు మేమెన్నడూ సమ్మతించబోము.

"అంతర్జాతీయ దురాక్రమణ విధానాన్ని ప్రతిఘటించి పోరాడడంలో చైనాదే అగ్రగామిత్వమని మనదేశం సమస్త ప్రపంచానికి నిరూపించవలసి వున్నది.

"దురాక్రమణను నిర్మూలించడమే ప్రధాన లక్ష్యంగా గల దేశాలన్నీ ఏకమై చేయి చేయి కలిపి కృషిచేయగలవని చైనా ఆశిస్తున్నది."

ఇండియా సరిహద్దులో పాకిస్థాన్ దుండగుల తుపాకికాల్పులు

ఒక యూనియన్ పౌరుని మృతి

అమృతసర్, జూన్ 6—

రావినదీతీరానగల కాకర్ గ్రామం పొలిమేరలలో పశుగ్రహణానికై వచ్చిన పాకిస్థాన్ దుండగులు తుపాకులు కాల్చిన ఫలితంగా ఇండియన్ యూనియన్ పౌరుడు ఒకడు మృతిచెందాడు.

ఇండియన్ యూనియన్ ప్రాంతంనుంచి పశువులను అపహరించుకొని పోయే తలంపుతో దాదాపు 50 మంది దుండగులు పాకిస్థాన్ నుంచి వచ్చి పశువులను మేపుకొంటున్న యూనియన్ పౌరులపై తుపాకులు కాల్చారు. ఆ గ్రామంలోని మాజీ సైనికు పౌరులు ఆప్రాంతానికివచ్చి. దుండగులను యెదుర్కొన్నారు, అతడుకూడా వారిపై తుపాకులు కాల్చారు. ఈ కాల్పులు మూడు గంటలసేపు సాగినాయి ఒక యూనియన్ పౌరుడు మృతిచెందాడు కొందరు దుండగులకు గాయాలు తగిలినాయి, దుండగులు అపహరించుకొని పోయిన యిద్దరు యూనియన్ పౌరులను, సమయానికి అక్కడకు చేరుకొన్న మన పోలీసులు రక్షించగలిగారు. కొన్ని పశువులను మాత్రం దుండగులు ఎత్తుకొనిపోయారు.

రష్యాలో కొత్తప్రాంతాలలో వరిపంట

మాస్కో, జూన్ 7—

లండన్, దక్షిణ ఇంగ్లండ్‌లు గల అక్షాంశరేఖలోనే రష్యాలో గల ప్రాంతాలలో వరిపంట పండించబడుతున్నదని సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది. ఈ సంవత్సరం పంట బాగా బాగా వున్నదని కూడా ఈ వార్తాసంస్థ ప్రకటించింది.

కలకత్తా యూనివర్సిటీ ఆర్థిక వ్యవహారాలను గురించి విచారించడానికై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంచే నియమించబడిన ఉపసంఘం తొలిసారిగా సోమవారంనాడు సమావేశమైంది.

కావలెను

మూచే తయారుచేయబడిన పికెల్సు (ఊరగాయలు) సిరప్సు, స్క్వాష్ అమ్ముటకు ప్రతి పట్టణంలోను అనుభవముగల ఏజెంట్లు, స్టాకిస్టు కావలెను. వివరములకై రెండణాల తపాలాబిళ్ళతో వ్రాయుడు.

ది నేషనల్ ఫ్రూట్ ఇండస్ట్రీస్,
మారీస్‌పేట, తెనాలి

మద్రాసు కార్పొరేషన్
నోటీసు

పత్రిక పెంచేందుకుగాను క్రింద వివరించబడిన భూములను కవులుకు తీసుకోడానికి 15-6-49 తేదీ సాయంత్రం 3 గంటల వరకు టెండర్లు ఆమోదించబడును. ధరావతుగా ప్రతి టెండరుతో 100 రూపాయలు చెల్లించి, ఆ దలాఖాలు టెండరుకు జతపర్చి పంపవలెను.

ప్రాంతం.	వైశాల్యం (ఎకరాలలో)
ఓటేరి ఆర్. యస్. నెం. 2922, 2923/1, 2, 3 (భాగం). 2892. ఓటేరినల్లా, ఖానూర్ హైరోడ్ లకు సమీపంలోగల పరుకు సంబం ప్రాంతానికి చెందిన భూమి.	9.2
మైలాపూర్ (ఆర్. యస్. నెం. 4043, 4044/1 (బకింగ్‌హామ్ కాలువకు తూర్పుగా మైలాపూరుకు చెందిన పన్నన్‌మేకు ప్రైవేటు ఆనుకొని వుండే ప్రాంతం	5-16
సిపేకాపారమ్ (ఆర్. యస్. నెం. 4354/1. 4321 తండియార్‌పేటకు. సూర్యనారాయణ చెట్టి స్ట్రీట్‌కు సముద్రానికి మధ్యనవుండే ప్రాంతం	56
మొత్తం	70.36

మద్రాసు కార్పొరేషన్ రెవిన్యూ ఆఫీసరు వద్ద ఆఫీసు పనిచేసే రోజులలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోగా ఎప్పుడైనా టెండరు ఫారాలు దొరకగలవు.

రిపన్ బిల్డింగ్సు, 4-6-1949. } పి. నరసింహం, కమీషనర్.

టెండరు నోటీసు
శ్రీ మోహన రంగనాయక స్వామివారి దేవస్థానం

శ్రీరంగపురం అగ్రహారం — తెనాలి తాలూకా

పై దేవస్థానం తాలూకు యీ క్రింది పనులు చేయుటకు టెండరు తీసుకొనబడును. పనులు చేయగోరువారు 12-6-49 తేదీన దేవస్థానము యగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి తమ అప్లికేషను బద్దును డిపాజిట్ చేసుకొనవలయును. ఆ తేదీనే టెండరు నిర్ణయము జరుగును.

పనులు:
1. దేవస్థానము ధ్వజస్తంభం కొట్ల మరమ్మతు.
2. దేవస్థానము తంటగది, ఆఫీసుగది, వాహనశాల మరమ్మతు.

(సం.) యం. హనిమిరెడ్డి,
యగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ప్రకటన

హైదరాబాదు సంస్థానమునందు ఈ దిగువ స్థలాలయందు "ఆంధ్రప్రభ, దినమణి, ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికలను విక్రయించుటానికి మంచి అనుభవముగల యేజంట్లు కావలెను.

1. వడ్‌నగర్.
2. జడ్‌చర్ల.
3. మహబూబ్‌నగర్.

6-6-49. మేనేజర్, "ఆంధ్రప్రభ"

సమాచార ప్రచార స్వాతంత్ర్య ఉపసంఘం
శ్రీ దేవదాస్‌గాంధీ ప్రతిపాదనకు ఆమోదం

లేక్‌సక్సెస్, జూన్ 7—

మిత్రరాజ్య సమితి వార్తాప్రచార స్వాతంత్ర్య ఉపసంఘం నిన్నటి సమావేశంలో ఇండియా ప్రతినిధి శ్రీ దేవదాస్ ప్రతిపాదించిన ఒక సూచనను ఆమోదించింది. ఈ సూచనను అనుసరించి పత్రికలు, రేడియోలు, న్యూస్‌రీల్సు వగైరాలకు సంబంధించిన సకలవిధ సమాచారాన్ని సేకరించడానికి ఈ ఉపసంఘానికి అధికారం లభిస్తున్నది.

క్రింద పేర్కొన్న సమాచారాన్ని ఆయా ప్రభుత్వాలు దగ్గరనుంచి సేకరించడానికి మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వీలీకి అధికారం ఇవ్వాలని అర్థిక, సాంఘిక వ్యవహారాల కౌన్సిలును అభ్యర్థించే ఈ తీర్మానం 9-2 ఓట్లతో ఆమోదించబడింది.

(1) ఆయాదేశాలలో ప్రెస్, బ్రాడ్‌కాస్టింగ్, న్యూస్ రీల్సు వగైరా సంస్థలనుగురించిన పూర్తి వివరాలను. — ఈ ఉపసంఘం తన ఆశయ సిద్ధికి అవసరమైన సమాచారాన్నంతటినీ సేకరించడానికి వీలుగా — అందచేయవలసిందని వివిధ ప్రభుత్వాలనుకోరడం

(2) ఈ ఉపసంఘం నిర్ణయించిన ప్రత్యేకర సంస్థలనుంచికూడా సమాచారాన్ని సేకరించడం. ఈ రెండు పనులు నిర్వహించడానికి సెక్రెటరీ జనరల్‌కు అధికారమివ్వాలని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

బొంబాయి, జూన్ 8—

[illegible] పరిశ్రమకు, ఇతర పెద్ద పరిశ్రమలకు [illegible] సహాయం చెయ్యవలసిన అవసరం [illegible] నిర్ణయించవలసిందిగా ఇండియన్ [illegible] కేంద్ర ప్రభుత్వం కోరింది. [illegible] టూరిఫ్‌బోర్డువారు విచారణ ప్రారం

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జూన్ 8, బుధవారం

తిరిగి మొదటికి

కాశ్మీర్ సమస్య తిరిగి మొదటికి వచ్చింది.

అయితే, ఇది తలవని తలంపుగా జరగలేదు.

గడచిన జనవరి 1 వ తేదీ అర్ధరాత్రినుంచి యుద్ధవిరమణకు ఇండియా, పాకిస్థాన్‌లు తాత్కాలిక సమ్మతిని తెలిపినవని ప్రకటన జరిగిన తర్వాత కొద్ది రోజులకే తిరిగి పేచీలు తప్పవన్న సంగతి స్పష్టపడింది.

తాత్కాలిక యుద్ధవిరమణ సంధి పిమ్మట ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి ఎట్టి ప్రతిపత్తి లభించగలదు? ఆజాద్ కాశ్మీర్ సేనలు ఏమి కాగలవు? — ఈ రెండు ప్రధాన సమస్యలపై గడచిన జనవరిలోనే తీవ్ర మతభేదాలు అంకురించాయి.

కాశ్మీర్, జమ్మూలకు సంబంధించినంతవరకు షేక్ అబ్దుల్లా ప్రభుత్వమే సర్వసత్తాకమైనదని ("సావెరిన్ స్టేట్" అని) జనవరిలో జరిగిన తాత్కాలిక ఒడంబడికలో గుర్తించబడింది. అందువల్లనే, ప్లెబిసైట్ నిర్వహణాధికారి నియామక లాంఛనాన్ని షేక్ అబ్దుల్లా ప్రభుత్వమే జరపవలెనన్న షరతు ఆ ఒడంబడికలో పొందుపరచబడింది.

అయితే, యుద్ధవిరమణ నిమిత్తం తాత్కాలికంగా జరిగిన సంధి ఒక స్థిరరూపాన్ని ధరించినంతనే పాకిస్థాన్ సేనలు ఖాళీచేసిపోగల కాశ్మీర్ ప్రాంతాలను "ప్లెబిసైట్ నిర్వహణాధికారి పర్యవేక్షణ కింద స్థానికాధికారవర్గం "(లోకల్ అథారిటీ") పరిపాలించాలనే నియమం జనవరి సంధిలో కలదుకూడా. "స్థానికాధికారవర్గం" అనేదానికి తాత్పర్యమేమిటి? అది ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి కేవలం మరొక పేరు మాత్రమేనా?

"ఔ"నని గడచిన జనవరిలోనే పాకిస్థాన్ ప్రభుత్వం వాదించింది. ఇంతే కాదు. "ప్లెబిసైట్ నిర్వహణాధికారి పర్యవేక్షణ" అన్నప్పుడు అసలు సంధికే భంగం కలగకుండా పరిశీలించడమే కాని, "స్థానికాధికార వర్గం"పై పెత్తనం చేయడం కాదని కూడా వాదించింది.

దీని ఫలితం,—షేక్ అబ్దుల్లా ప్రభుత్వం సర్వసత్తాకమైనదని నామమాత్రంగానే గుర్తించడమైంది; ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాన్ని నామమాత్రంగానే త్రోసిపుచ్చడమైంది.

అయినప్పుడు ఈనాడు కాశ్మీర్ సమస్య తిరిగి మొదటికి రావడం అబ్బురం కాదుగదా?

కాగా, ఆజాద్ కాశ్మీర్ సైనిక దళాలను విచ్ఛిన్నం చేయడం, వాటిని నిరాయుధం చేయడం విషయమై కూడా గడచిన జనవరి సంధి విస్పష్టంగా లేదు.

యుద్ధవిరమణ సంధి ఒక స్థిరరూపాన్ని ధరించినవెనక, పాకిస్థాన్ పౌరులు, పాకిస్థాన్ సేనలు, కొండజాతివారు కాశ్మీర్ సరిహద్దుల నుంచి కదలిపోవాలని, ఆ పిమ్మట ఆజాద్ కాశ్మీర్ దళాలను ఏమి చెయ్యాలో కాశ్మీర్ కమిషన్‌వారు, ప్లెబిసైట్ నిర్వహణాధికారి, "స్థానికాధికారవర్గం" నిర్ణయించాలని గత జనవరి సంధిలో పేర్కొనబడింది.

ఇదికూడా వివాదాస్పదమైన నియమమని ఆనాడే విదితమైంది.

నాటి రాయబారాల సందర్భంలోనే ఆజాద్ కాశ్మీర్ దళాల విచ్ఛిత్తి మాత్రం చాలదని, వాటిని నిరాయుధం చేయాలని ఇండియా తరఫున ప్రధాని నెహ్రూ విదితం చేశారు. అంతట కాశ్మీర్ కమిషన్ సభ్యులు "[illegible] పరచు నిరాయుధం చేయవలసిన అగత్యం కల" దని అంగీకరించారు. అయితే, ఈ మాట కాశ్మీర్ కమిషన్‌కు, ఇండియా ప్రధానికి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలోనే మిగిలింది కాని, జనవరినాటి సంధిపాఠంలోకి ఎక్కలేదు.

దీన్ని ఆధారంగా చేసుకొని, గత జనవరి 16 వ తేదీనాడే పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ జఫ్రుల్లా "ఆజాద్ కాశ్మీర్ దళాలను విచ్ఛిత్తి చేసి, వాటిని నిరాయుధం చేయవలసిన అగత్యం ఎంతమాత్రం లేదని మాకు స్పష్టంగా చెప్పారు." అని ప్రకటించాడు.

దీన్నిబట్టి మనం అనుకోగలిగింది ఒక్కటే. అదీ,—సత్వర పరిష్కార సాధనేచ్ఛకొద్దీ కాశ్మీర్ కమిషన్‌వారు ఎవరికి చెప్పవలసినమాట వారికి చెప్పినారని.

ఏమైనా, కాశ్మీర్ సమస్య మొదటికి రానున్నట్లు ఏనాడో స్పష్టపడింది. అందువల్ల యుద్ధవిరమణ సంధికి స్థిరరూపమివ్వడానికి తాము నాలుగు నెలలుగా చేస్తున్న ప్రయత్నాలు ఫలించలేదని కాశ్మీర్ కమిషన్ నిన్న చేసిన ప్రకటన తలవనితలంపుగా జరిగినట్టిదికాదు.

1 వ పేజీ తరువాయి

హైకోర్టు జడ్జీలు

యూనియన్ ప్రెసిడెంట్ హైకోర్టు జడ్జీలను నియమించే విధానం తనకు నచ్చలేదనీ, రాష్ట్ర గవర్నర్‌తోను, రాష్ట్ర ప్రధానితోను సంప్రదించినమీదటనే ప్రెసిడెంట్ వారిని నియమించాలనీ, జడ్జీల తొలగింపు విషయంలో శ్రీ కామత్ సూచనను తాను బలపరుస్తున్నాననీ డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ అన్నారు. మిస్టర్ తాహిర్‌సూదించినట్లుగా, స్త్రీలకు అడ్వకేటులతోపాటు సమాన ప్రతిపత్తినివ్వడం మాత్రం తనకు సమ్మతం కాదని కూడా ఆయన అన్నారు.

డాక్టర్ బక్షీ టేక్‌చంద్ శ్రీ కామత్ సవరణను ప్రతిఘటిస్తూ, రాజ్యాంగవిధాన పాఠంలో నిష్పాక్షికమే చాలా ముఖ్యమైనదనీ, హైకోర్టు జడ్జీలను నియమించే అధికారం నిష్పాక్షికులైన వ్యక్తులకు మాత్రమే వుండాలనీ, స్పర్థలు, విద్వేషాలకు స్థానిక ప్రజలకు అధికారముండకూడదనీ, అన్నారు.

శ్రీ బ్రజేశ్వర హమ్మద్‌సింఫ్ కూడా శ్రీ కామత్ సవరణను ప్రతిఘటిస్తూ, ఆ సవరణను ఆమోదించేటట్లయితే, జడ్జీలను పదచ్యుతులను చెయ్యడం బహుళ సాధ్యమౌతుందనీ ఇందువల్ల న్యాయశాఖ స్వతంత్రతకు భంగం కలుగుతుందనీ, రాష్ట్ర సంస్థానాలలోని హైకోర్టుల మధ్యగల విచక్షణను తొలగించాలని డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణలను తాను బలపరుస్తున్నాననీ వక్కాణించాడు.

అనంతరం డాక్టర్ పి. కె. సేన్ ఇలా అన్నాడు: "హైకోర్టు జడ్జీలు 60 వ ఏటనే పదవీవిరమణ చెయ్యాలని నిర్ధరించే ముందు పరిషత్తు పెక్కు విషయాలను పరిశీలించవలసి వుంటుంది. ఈ విషయంలో అనుకూలంగాను, ప్రతికూలంగాను అనేకమంది అనేక విషయాలు తెలిపారు. నేను మాత్రం 60 సంవత్సరాలవరకు జడ్జీలు పని చెయ్యవచ్చునని అభిప్రాయపడుతున్నాను. జడ్జీలు జీతభత్యాలు, పింఛనులు, పదవీ విరమణ చేసినపిమ్మట వారు మరొక ఉద్యోగంలో చేరవచ్చునా, లేదా అనే విషయము — మున్నగునటి గురించి ముందుగానే పరిశీలించాలి హైకోర్టు జడ్జీగా పని చేసినవారు తర్వాత తిరిగి ప్రాక్టీసు చెయ్యకూడదని నిర్ధరిస్తూ వారికి చాలినంత పింఛను యివ్వకపోతే, జీవితం గడపడం దుర్భరమౌతుంది. అటి పరిస్థితులలో జడ్జీ పదవిని యిస్తామన్నా సమర్థులైనవారెవరూ ఆ పదవిని స్వీకరించరు అనారోగ్యంగా వుంటే, 60 సంవత్సరాల వయస్సు రాకపూర్వమే పదవీ విరమణ చెయ్యడానికి జడ్జీలకు స్వేచ్ఛవుండాలి.

ముస్లీ సమర్థన

60 సంవత్సరాల వయస్సు వచ్చిడగానే జడ్జీలు పదవీ విరమణ చెయ్యాలని రాజ్యాంగ రచనా సంఘంచేసిన యేర్పాటే అత్యుత్తమంగా వున్నదని శ్రీ కె ముస్లీ పేర్కొన్నాడు. పలురో కొందరు వ్యక్తులను దృష్టిలో పెట్టుకొనికాక, న్యాయశాఖను, దాని స్వాతంత్ర్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం చెయ్యాలనీ పదవీ విరమణ చేసినపిమ్మట తిరిగి ప్రాక్టీసు చెయడానికి హైకోర్టుజడ్జీలను అనుమతించకూడదనీ, శరీరపటుత్వాన్ని కోల్పోని జడ్జీలనుమాత్రం పదవీ కాలంముగిసినపిమ్మట సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించవచ్చుననీ ఆయన పేర్కొన్నాడు.

శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ (బీహార్) మాట్లాడుతూ హైకోర్టు జడ్జీలపదవీవిరమణ చేసేవయః ప్రమాణాన్ని నిర్ధరించకూడదని, అంతేకాక జడ్జీని ఎన్నుకొని చేసే అధికారం శాసనసభకు కివ్వడం [illegible] తనకు సమ్మతం కాదని అన్నాడు.

[illegible] మాట్లాడుతూ, ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా ప్రతిపాదించిన విషయాన్ని పరిషత్తు పరిశీలించాలనీ, సక్సేనా సవరణలోని సూత్రాన్ని 193 ఎ సూత్రంలో చొప్పి

చెన్నరాష్ట్రంలో కొత్త పన్నులు

మద్రాసు, జూన్ 7—

ఈ సంవత్సరం బడ్జెట్‌లో కానవచ్చిన లోటును భర్తీ చేయడానికిగాను మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన కొత్త ప్రతిపాదనలను నేడు బిల్లుల రూపంలో గజెట్‌లో ప్రకటించింది.

సినిమా ప్రదర్శనాలపై పన్ను పసూలు చేయడానికి వీలుగా వినోదపు పన్ను చట్టాన్ని సవరించడానికి, వాణిజ్యపు పంటలపై పన్ను విధించడానికి అనుకూలంగా అమ్మకంపన్ను చట్టాన్ని సవరించడానికి రెండు బిల్లులూ, పత్రికలలో ఎడ్వర్టైజుమెంట్లపై పన్ను విధించడానికి వీలుగా మూడవ బిల్లు నేడు ప్రచురించబడినవి.

జమీల రద్దుకు కృష్ణా జిల్లా నాంది: కమ్యూనిస్టులను అణచడానికి మద్రాసు ప్రభుత్వం చర్య

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి) విజయవాడ, జూన్ 7—

జమీందారీ రద్దు చట్టం చెన్నరాష్ట్రంలో తొలిసారిగా కృష్ణాజిల్లాలో అమలుపరచబడుతుందని, ఈ జిల్లాలో నానాటికీ మితిమీరుతున్న కమ్యూనిస్టు ప్రమాదాన్ని అనుగంటా తుడిచివేసే తలంపుతోనే మద్రాసు ప్రభుత్వం ఈ అవసరమైన చర్య తీసుకుంటున్నదని చెన్నపురినుంచి ఇక్కడికి వచ్చిన అతి విశ్వసనీయ వార్తలనుబట్టి తెలుస్తున్నది.

చల్లపల్లి, మునగాలతో ప్రారంభించి కృష్ణాజిల్లాలోని అన్ని జమీందారీలను స్వాధీనపరచుకొనడానికి కార్యక్రమపట్టిక సిద్ధపరచబడిందని, వాన్ రైత్వారీ ప్రాంతాలలో కమ్యూనిస్టు ప్రమాదాన్ని ఎదిరించడానికి పై చర్యలను గురించి జమీందారీ రద్దుచట్టం ఆమోదించబడక ముందునుంచికూడా చర్యలు జరుగుతున్నదని పైన పేర్కొన్న విశ్వసనీయ వర్గాలద్వారానే తెలుస్తున్నది. ఈ కార్యక్రమాన్ని అమలుపరచవలసిందిగా కృష్ణా జిల్లా కలెక్టరుకు త్వరలో ఉత్తరువులు జారీచేయబడుతాయట.

చల్లపల్లి, మునగాల జమీందారీలు రెండూ కమ్యూనిస్టులకు బలమైన స్థావరాలన్న సంగతి అందరికీ విదితమే. ఈ జమీందారీలను వశపరచుకున్న వెంటనే, వాటి నిర్వహణకు, రెవెన్యూ వసూలుకు ప్రత్యేకాధికారులు నియమించబడుతారు. చల్లపల్లి జమీనును మొదట స్వాధీనపరచుకొనబడుతుంది, తాసీల్దార్ హోదాగల ఉద్యోగి పరిపాలనాధికారిగా నియమించబడుతారు. మునగాలకు డిప్యూటీ తాసిల్దార్ హోదాగల ఉద్యోగి నియమించబడుతాడు. దీనికో ఈ రెండుప్రాంతాలు కృష్ణా జిల్లా కలెక్టర్ ఆధీనంలోగలవు.

జరిగిన సందర్భంలో పరిషత్తు ఆమోదించిందని, అసూత్రాన్ని ఇక్కడకూడా పొందుపరచినందువల్ల కలిగే హానిలేదనీ అన్నాడు.

హైకోర్టుజడ్జీల పదవీ పరమణ వయః ప్రమాణాన్ని నిర్ధరించే విషయంలోమాత్రం తుది నిర్ణయాన్ని ఇండియా చీఫ్ జస్టిస్‌కు, యూనియన్ ప్రెసిడెంట్‌కు వదిలివెయ్యాలని అన్నాడు. పిమ్మట శ్రీ పటాస్కర్ ప్రసంగిస్తూ, ఈ సూత్రమంతా చాలా తికమకగా వున్నదని 60 సంవత్సరాలకు జడ్జీలు పదవీ విరమణ చెయ్యాలని నిర్ధరించడమే తన అభిమతమని వక్కాణించాడు.

డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణలతోమాత్రం పరిషత్తు సూత్రాన్ని ఆమోదించింది. తక్కిన సవరణలు త్రోసి వెయ్యబడినవి.

ప్రొఫెసర్ షా సవరణ

సుప్రీంకోర్టులో కాని, హైకోర్టులో కానీ అయిదు సంవత్సరాలపాటు జడ్జీగా పనిచేసినవారు అనంతరం ఇండియా ప్రభుత్వంలో కార్యనిర్వాహణోద్యోగిగా—రాయబారిగాని కమిషనర్‌గాని, విదేశాలలో ప్రతినిధిగాని—పనిచెయ్యకూడదని విర్దేశించే నిమిత్తం కొత్త సూత్రాన్ని పొందుపరచాలని కోరుతూ, ప్రొఫెసర్ కె టి. షా ఒక సవరణను ప్రతిపాదించాడు. కార్యనిర్వాహకశాఖనుంచి, న్యాయశాఖను పూర్తిగా వేరుచెయ్యడమే ఈ సవరణ లక్ష్యమని ఆయన అన్నాడు.

శ్రీ హెచ్. వి. కామత్ ఈ సవరణను బలపరుస్తూ, రాజ్యాంగ విధానంలో ఇట్టి సూత్రం వుండడవల్ల న్యాయశాఖ స్వతంత్రత పరిరక్షించబడగలదని అన్నాడు.

డాక్టర్ అంబేడ్కర్ ఐదుట చెబుతూ ఇలా అన్నాడు:

"న్యాయ కార్యనిర్వాహక శాఖలను పూర్తిగా వేరుచెయ్యాలనే విషయంలో వివాదమేదీ లేదు సుప్రీంకోర్టు, హైకోర్టుల నిర్మాణానికి సంబంధించిన నిబంధనావళిని రూపొందించడంలో ఈ సూత్రంఆదినుంచీ అంతకోవరకు దృష్టిలో వుంచబడింది న్యాయ, కార్యనిర్వాహక శాఖలను వేరు చెయ్యాలంటే, న్యాయశాఖలో కార్యనిర్వాహకాధికారాలు వుండకూడదన్నమాట. కాని, కొన్ని సంవత్సరాలు న్యాయశాఖలో పని చేసినపిమ్మట, ఇక కార్యనిర్వాహకోద్యోగాన్ని స్వీకరించకూడదని నిర్దేశిస్తున్నది ఎక్సేనా సవరణ. న్యాయశాఖలో పనిచేసేవారి దృష్టితో చూస్తే, విజానికి రాజ్యాంగవిధానంలో మనం పొందుపరుస్తున్న సూత్రాలే అంత సంతృప్తికరంగా లేదని చెప్పవలసి వుంటుంది. ఇంగ్లండులో అమెరికాలో పలెకాకుండా 60 వ యేటనే పదవీ విరమణ చెయ్యవలసిందని వారిని కోరుతున్నాము. తగినంత పింఛను యిస్తే యేర్పాటుకూడా అంతంతమాత్రంగానే వున్నది. పదవీ విరమణ చేసినపిమ్మట మరొకచోట కొలువును కుదుర్చుకొనడానికి వీలుకాదని నిర్దేశిస్తుంటే ఈ పదవి ఎవ్వరికీ ఆకర్షవంతంకాదు."

పరిషత్తు ప్రొఫెసర్ షా సవరణను త్రోసిపుచ్చింది.

అనంతరం ఈ విషయానికి సంబంధించిన 194, 195, 196 సూత్రాలను పరిషత్తు సవరణలు లేకుండానే ఆమోదించింది. రాజ్యాంగ విధాన పాఠంలో పొందుపరచబడిన 195 వ సూత్రానికి బదులు డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన ఒక కొత్త సూత్రాన్ని పరిషత్తు ఆమోదించింది. ఈ రాజ్యాంగం అమలులోకి వచ్చినపిమ్మట హైకోర్టు జడ్జీగా పనిచేసినవారెవరూ, ఇండియాలోని ఏకోర్టు లోను, ఏ అధికారుల సమక్షంలోను వాదించకూడదని నిర్దేశిస్తున్నది ఈ సూత్రం.

దీనికి సర్దార్ హుకుంసింగ్ ఒక సవరణను ప్రతిపాదించగా పరిషత్తు దానిని త్రోసిపుచ్చింది.

హైకోర్టు జడ్జీల జీతభత్యాలకు సంబంధించిన 197 వ సూత్రంపై పరిశీలన వాయిదా వెయ్యబడింది.

198 వ సూత్రానికిబదులు ఒక కొత్తసూత్రాన్ని పొందుపరచే నిమిత్తం డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణను పరిషత్తు ఆమోదించింది. చీఫ్‌జస్టిస్ పదవిలో ఎవ్వరూ నియమింపబడని సందర్భంలోను, చీఫ్ జస్టిస్ తన విధులను నిర్వర్తించజాలని సందర్భం వచ్చినపుడు, ఆక్టింగ్ చీఫ్ జస్టిస్‌ను నియమించాలని సూత్రం నిర్దేశిస్తున్నది.

మత్స్య పరిశ్రమాభివృద్ధి
మద్రాసు ప్రభుత్వం ఢిల్లీని ధనసహాయం కోరవచ్చునట

మద్రాస్, జూన్ 6—

ప్రభుత్వ యాజమాన్యం క్రిందవున్న చేపలను ఎండబెట్టే కేంద్రాల నిర్వహణకు ధనసహాయం చెయ్యవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని మద్రాస్ ప్రభుత్వం అభ్యర్థించబోతున్నదని ఆహారశాఖామంత్రి మిస్టర్ జె. ఎల్. పి రోచ్ విక్టోరియా నేడు సెంట్జార్జికోటలో పత్రిక ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించాడు.

ఉప్పుపన్ను రద్దు చెయ్య బడకపూర్వం చేపలను ఎండబెట్టే కార్యక్రమం ప్రభుత్వానికి చెందిన కేంద్రాలలో నిర్వహించబడేది. అయితే ఆ పన్ను రద్దుచేసిన పిమ్మట వ్యక్తులు తమకు వస్తుతహ వున్న సదుపాయంతో ఆ కార్యక్రమం నిర్వహించుకొంటున్నారు. అంచేత ప్రభుత్వ కేంద్రాలలో పని తగ్గడం కొన్నింటిని మూసివెయ్యడం జరిగింది. అంచేత ఈ కేంద్రాల నిర్వహణకు ఢిల్లీనుంచి ధనసహాయం అత్యవసరమైనదని మంత్రి వివరించాడు.

కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసే మొత్తం చేపలకు చెడిపోకుండా భద్రపరచడానికి, చేపల అమ్మకానికి సదుపాయాలు కలుగజెయ్యడానికి కూడా వినియోగించబడుతుందట.

బ్రస్సెల్స్‌కు భారతదేశం బల్లులు

న్యూఢిల్లీ, జూన్ 7—

విపరీతమైన ఆకారంగల రెండు బల్లులు, ఎనిమిది తాబేళ్ళు నేడు విమానంలో ఢిల్లీనుంచి బ్రస్సెల్సుకు (బెల్జియమ్) పంపబడినవి. ఇవి బ్రస్సెల్స్‌లోని సైన్సుమ్యూజియంలో పెట్టబడుతవి.

ఇట్టివి ఇండియాలో తప్ప మరెక్కడా లభించవు. బెల్జియం శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా కోరగా ఢిల్లీ యూనివర్సిటీ జంతుశాస్త్రశాఖవారు వీటిని సమకూర్చారు.

ఓరాన్ (ఆల్జీరియా), జూన్ 6—

ఫ్రెంచి విదేశీయ సైన్యానికి చెందిన 2,000 మంది సైనికులు నేడిక్కడనుంచి ఒక నౌకపై ఇండోచైనాకు బయలుదేరి వెళ్లారు. మరొక 800 మంది సైనికులు నిన్నరాత్రి ఈ నౌకపై గల వారిని కలుసుకుని వారితో ఇండోచైనాకు వెడతారు.

దక్షిణాఫ్రికా భారతీయుల కడగండ్లు: శ్వేతజాతి ప్రోత్సాహప్రోద్బలాలతో ఆదివాసుల అమానుషకృత్యాలు

మద్రాసు, జూన్ 6—

దక్షిణాఫ్రికాలో భారతీయులపై ఆదివాసులు జరిపిన ఘోరదురంతాలనుగురించి నేటి ఉదయం ఓడలో డర్బన్ నుంచి చెన్నపురివచ్చిన నలుగురు భారతీయ కార్మికులు పత్రికా ప్రతినిధులకు వివరించారు దక్షిణాఫ్రికా ప్రభుత్వం బోనస్‌లు యిచ్చి స్వదేశానికి పంపివేసిన తొలి భారతీయులు వీరేనట. వీరందరు దక్షిణ భారతదేశానికి చెందినవారు. వీరిలో ఒక్కొక్కరికి 40 పౌనులు బోనస్‌గా యివ్వబడుతుంది. ఇదివరలో వీరికి 20 పౌనులు యివ్వబడేది.

వీరితోపాటు మరి 16 మంది కూడా చెన్నపురి వచ్చారు. ఈ 16 మందిలోను ముగ్గురు భారతీయులు. ఇండియాలో కొద్దికాలంపాటు వసించే నిమిత్తం వీరిక్కడకువచ్చినారట.

70 ఏళ్ళపైబడిన ఒక వృద్ధు ఆదివాసుల క్రౌర్యానికి తామేవిధంగా గురైనదీ వివరిస్తూ పొర్లివస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేకపోయాడు.

ఒకనాడు మార్కెట్‌లో పండ్లు, కూరగాయలు అమ్ముతుండగా ఒక్కపెట్టున ఆదివాసుల మూక తనపైబడి రాళ్ళు, కర్రలతో మోది కూరగాయలను వీధులలోకి విసరివేసినదని, ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని అంతరాణ శిబిరానికి పరుగులు తీయవలసివచ్చిందని తన కష్టగాథను వివరిస్తూ ఆ వృద్ధు కన్నీరు కార్చాడు. ఈ దౌర్జన్యం జరిపినవారికి వ్రాసికూడా కలరని వెల్లడించాడు.

ఎంతో ఆవేదనతో ఆయన యీక్రింది విధంగా అన్నాడు:

"ప్రిటోరియాలో 40 ఏళ్ళకుపైగా నివసించాను. ఇంతటి దుష్కృత్యం నేనెన్నడూ చూడలేదు. అక్కడి భారతీయులు శాంతస్వభావులు తమ బోధ్ని సంపాదించి గౌరవంగా బ్రతుకుతారు అయితే యేమి? శ్వేతజాతులచే రెచ్చగొట్టబడిన ఆదివాసులకు మేమంటే ఈర్ష్య. చేతికందినది తీసుకొని మాపైదాడి చేస్తుంటారు. ఈ ఉన్మాదులను జాలీ యువకులు దారిచూపారు.

ఆఫ్రికానుంచి బైటపడ్డాను. ఇది నా నుంచేకే అక్కడ ఆదివాసులచేత చావుదెబ్బలు తినడం కన్నా యిక్కడ మలమల మాడడమే మేలు."

ఒక యువకార్మికుడు తడబడుతున్న మాటలతో తమవిషాద గాథను యిలా వివరించాడు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి వివక్షణవిధానంఫలితంగా అక్కడి భారతీయులు పడుతున్న యిబ్బందులు చెప్పనలవికానివి. ఎక్కడచూచినా వారి పట్ల అగౌరవమైన ప్రవర్తనే.

తెల్లవారి బస్సులో భారతీయులు ఎక్కరాదు వారితోపాటు హోటలులో భోజనంకూడా చెయ్యరాదు. ధర్మంచాలక వారలాచేస్తే వీధులలోకి విసరివేస్తారు. ఆదివాసులకు పట్టినగతికూడా యిదే. అయితేయేం? భారతీయులపై వున్న ఈర్ష్య కొద్దీ వారావిషయమే అంతగా పట్టించుకోరు. పైగా సమయం వచ్చినప్పుడల్లా భారతీయులపై దాడిసాగిస్తారు. చేతికందినవాటితో అమానుషంగా దాడి చేస్తారు.

మొన్నటి కల్లోలాలలో భారతీయులు వసించే యిండ్లను ముట్టడించి, కిటికీలను బ్రద్దలు కొట్టారు, వారు ప్రయాణం చేస్తున్న బస్సులపై రాళ్ళు విసిరారు. దక్షిణాఫ్రికాలో జీవించడమే ప్రాణసంకటం చేశారు.

డర్బన్‌లో నేను పుట్టి పెరిగాను. ఇప్పుడు ఇండియాకు తరలివచ్చాను. తిరిగి డర్బన్ చూచే భాగ్యం వుండదు. నా స్వస్థలంగా పరిగణించు కొన్న డర్బన్‌ను వీడి రావలసివచ్చినప్పుడు హృదయభారంతోనే నెంతగా కృంగిపోయానో మీరే ఊహించుకోగలరు."

వీరితోపాటే వచ్చిన ఒక భారతీయుడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ దక్షిణాఫ్రికా భారతీయుల దుస్థితిని గవర్నర్-జనరల్ రాజాజీకి వివరించవలసిందిగా నేటాల్ ఇండియన్ కాంగ్రెస్‌వారు తనను అభ్యర్థించినారని వెల్లడించాడు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం పంపివేసిన నలుగురు కార్మికులకు స్థానిక వలసశాఖాలయం ఆశ్రయమిస్తుంది.

చెన్నపురి

సెంట్రల్ రెవిన్యూబోర్డు (ఇన్‌కమ్‌టాక్స్) సభ్యుడు శ్రీ కె. గోవిందన్ నాయర్ గౌరవార్థం దక్షిణ భారత వాణిజ్య మండలివారు సోమవారం తమ కార్యాలయంలో ఒక సభ జరిపారు. ఇండియా రాబడిపన్ను చట్టం మూలంగా వర్తకులకు కలుగుతున్న యిబ్బందులను వివరిస్తూ ఒక మెమోరాండంను శ్రీ గోవిందన్ నాయర్‌కు సమర్పించారు శ్రీ గోవిందన్ నాయర్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఈ విషయాలన్నింటిని గురించి ఇన్‌కమ్‌టాక్స్ కమిషన్ పరిశీలన జరుపుతున్నదని, త్వరలో ఈ యిబ్బందులు తొలగించబడగలవని అన్నాడు. ఇండియన్ ఇన్‌కమ్‌టాక్స్ మాన్యువల్ నేటి పరిస్థితులకు అనుగుణంగా సరిదిద్దబడుతున్నదని వెల్లడించాడు.

పిల్లైయార్‌కోయిల్ స్ట్రీట్‌లోని (ట్రిప్లికేన్) కార్పొరేషన్ గరల్స్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్‌కు జూన్ 16 వ తేదీ ఉదయం భావనగర్ మహారాణి ప్రారంభోత్సవం చేస్తుంది.

ఉద్యోగులు

మద్రాస్, జూన్ 6—

బళ్ళారి డివిజన్ ఆఫిషియేటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎ. రమణయ్యగారికి నాలుగు నెలల సెలవు మంజూరు చెయ్యబడింది. స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఏ. శేషావతారంగారు శ్రీ రమణయ్యగారి సెలవుకాలంలో ఆయన విధులను కూడా నిర్వహిస్తారు.

హెడ్‌క్వార్టర్సు డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వి. వి. ఎల్. రాఘవన్‌కు జూన్ 15 వ తేదీనుంచి నాలుగు నెలల సెలవు యివ్వబడింది. సెలవు పూర్తికాగానే ఆయన తన పదవినుంచి విరమిస్తారు.

నావూరులో 62 మంది కూలీల అరెస్ట్
పరాయి భూములను ఆక్రమింపబోయిన సందర్భంలో

(మన విలేఖరి)

నెల్లూరు, జూన్ 7—

నెల్లూరుజిల్లా ఆత్మకూరుతాలూకా నావూరు గ్రామంలో కమ్యూనిస్టు ఛాయాగం 62 మంది కూలీలను అరెస్టు చేసినట్లు యిక్కడికి వార్త వచ్చింది.

వారు వ్యక్తుల ప్రయివేటు భూములలోకి ప్రవేశించి, చెట్లు నరికివెయ్యడానికి, భూమిని దున్నుకొనడానికి ప్రయత్నించారట.

కలకత్తా, జూన్ 7—

ఇండియాలో ప్రభుత్వ వ్యవహారాలు సంస్కృతభాషలో జరిపించాలని నేడు యిక్కడ జరిగిన సంస్కృత పండితుల సభలో ప్రముఖులు సూచించారు.

మోనాజైట్ ఇసుక నుంచి యురేనియం ఉత్పత్తి
—రెండు ఫ్రెంచి కంపెనీలతో ఢిల్లీ ఒడంబడిక

న్యూఢిల్లీ, జూన్ 6—

ఇండియా పారిశ్రామికాభి వృద్ధికి విశేషంగా తోడ్పడగల "మోనజైట్" ఇసుకను పరిశుద్ధం చేసే పరిశ్రమను ఇండియా ప్రభుత్వమే నిర్వహించడానికి నిశ్చయించుకున్నదని, ఇందుకోసం అవసరమైన యంత్రసామగ్రిని తయారు చేయడానికి రెండు ఫ్రెంచి వైజ్ఞానిక సంస్థలతో ప్రభుత్వం 15 సంవత్సరాల ఒడంబడికను కుదుర్చుకున్నదని ఇండియా ప్రభుత్వం వైజ్ఞానిక శాఖవారు నేడు ఒక ప్రకటన చేశారు.

ఇండియా పరిశ్రమాభివృద్ధికి అనేక విధాలుగా ఉపయోగించగల ఈ మోనాజైట్ ఇసుక తిరువాన్కూరు తీరంలో పుష్కలంగా లభిస్తుంది దీనిని పరిశుభ్రంచేసి, దీనినుంచి థోరియం, సెరియం, వగైరా అమూల్యపదార్థాలను ఇండియాలోనే ఉత్పత్తిచేయడానికి ఎంతో అవకాశం కలదు గేస్‌మేంటిల్ పరిశ్రమలోను, ఇతర లోహ పరిశ్రమలలోను, ప్రత్యేకమైన తెరుముకిగాను, అల్యూమినియం బేస్ మిశ్రమాలు వగైరా తయారుచేయడంలో విశేషంగా ఉపయోగపడే వీటన్నింటిని ఇండియా ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నది.

అణుశక్తి ఉత్పత్తిలో వినియోగపడే యురేనియం కూడా కొంతవరకు ఈ మోనాజైట్ ఇసుకలో లభ్యం కాగలదు.

ఈ సందర్భంలో అవసరమైన యంత్రసామగ్రికోసం రెండు ఫ్రెంచి వైజ్ఞానిక సంస్థలతో తాము 15 సంవత్సరాల ఒడంబడికను కుదుర్చుకొన్న సంగతిని ప్రకటిస్తూ జాతీయ పరిశ్రమాభివృద్ధికి విశేషంగా తోడ్పడగల ఈ పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించగలదని ఇండియా ప్రభుత్వం వైజ్ఞానిక పరిశోధక శాఖామంత్రివర్గం నేడు ఒక ప్రకటన చేసింది.

తిరువాన్కూరు ప్రభుత్వంతో ఈ సందర్భంలో సంప్రదింపులు జరిపామని, ఈ పరిశ్రమనంతటినీ, తిరువాన్కూరు ప్రభుత్వమూ, ఇండియా ప్రభుత్వమూ సంయుక్తంగా పెట్టబడి పెట్టే ఒక భారతీయ కార్పొరేషన్ నిర్వహించగలదని ఆ ప్రకటనలో సూచించబడింది.

ఒక ఏడాదిలో ఈ మోనాజైట్ ఇసుకను పరిశుద్ధం చేసే యంత్రాగారం ఇండియాలో నెలకొల్పబడగలదని, అప్పటినుంచి ఇండియా తన అవసరాలకు తగినంత థోరియం, సెరియమ్ వగైరా దృష్ట్యా ఇతర దేశాలకు ఎగుమతి చేయగలిగేటంత ఉత్పత్తి సైతం జరగగలదని ఇండియా ప్రభుత్వం ఆశిస్తున్నదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఈ సందర్భంలో జరిగిన ఒడంబడిక ననుసరించి ఫ్రెంచి సంస్థలు నెలకొల్పే యంత్రాగారాలన్నీ భారతీయ వైజ్ఞానికుల పర్యవేక్షణలో నిర్వహించబడగలవు. భారతీయ వైజ్ఞానికు లందరికీ ఫ్రాన్సులోని ఈ సంస్థల లేబరేటరీలలో శిక్షణ గరపబడుతుంది. ఈ రెండు సంస్థల లేబరేటరీలలో పరిశోధన కొనసాగించడంకోసం ఇద్దరు యువక విజ్ఞానులు త్వరలోనే ఫ్రాన్సుకు పంపబడగలరు. వీటన్నింటి మించావలె ఈ ఫ్రెంచి సంస్థలకు యంత్రనిర్మాణ వివరాలు ఇండియా ప్రభుత్వానికి చేరినవెంటనే కొంత డబ్బు ఇవ్వబడుతుంది. ఏడాదికి 1,500 టన్నుల మోనాజైట్ ఇసుకను పరిశుభ్రం చేయడానికి వీలుగా యంత్ర నిర్మాణం పూర్తి అయిన తరువాత మరికొంత డబ్బు అందచేయబడుతుంది.

ఈ యంత్రాలయాన్ని నిర్వహించే డైరెక్టర్ల బోర్డుకు ఇండియా ప్రభుత్వం ముగ్గురు ప్రతినిధులను నియమిస్తుంది. డాక్టర్ భాభా, డాక్టర్ యస్. యస్. భట్నగర్, మిస్టర్ కె. ఆర్. కె. మీనన్, (ఆర్థికశాఖాకార్యదర్శి) మిస్టర్ జె. డి. చోక్సి (తాతాకంపెనీ ప్రతినిధి). డాక్టర్ కె. యస్. మీనన్ ఇందులో సభ్యులుగా వుంటారు. తిరువాన్కూరు ప్రభుత్వం నియమించగల ఇద్దరు ప్రతినిధులు ఇంకా నియమించబడలేదు కాని, మిస్టర్ చోక్సి డైరెక్టర్లబోర్డుకు అధ్యక్షులుగావుంటాడు.

ఈ కార్పొరేషన్ స్థాపనకు అవసరమైన ప్రాథమిక ఏర్పాటులను నిర్వర్తించడం కోసం ఒక కమిటీ నియమించబడింది.

ఫ్రెంచి ఇండియాతో సుంకాల ఒడంబడిక తిరిగి జరగగలదా?

కేరళవత్నేస్, జూన్ 6—

ఇండియా - ఫ్రెంచి ఇండియాలమధ్య లోగడ వున్న సుంకాల ఒడంబడికను మరల అమలు జరపడానికి ఉభయప్రభుత్వాలమధ్య త్వరలో సంప్రతింపులు ప్రారంభం కాగలవు. ఆ సంప్రతింపులు బహుశా ఫలించవచ్చునని ఇక్కడివారు దృఢంగా విశ్వసిస్తున్నారు.

సుంకాల ఒడంబడికను రద్దుచేసుకోవడం కారణంగా వుదయించిన చిక్కులను తొలగించుకొనడానికి ఉభయపక్షాలవారు ఇష్టపడేటట్టయితే ఉభయప్రభుత్వాల మధ్య ఇక పేచీలేవుండవని ఇక్కడి ఇండియా, ఫ్రెంచివర్గాలవారు నొక్కి చెబుతున్నారు.

సంప్రతింపుల వివరాలను గురించి తెలియదు గాని, అవి పుదుచ్చేరిలోనే ఫ్రెంచి అధికారులకూ ఇండియా కాన్సలు జనరల్‌కూ జరగగలవని తెలుస్తున్నది.

సుంకాల ఒడంబడికను కొనసాగించడానికి ఇండియా ప్రభుత్వం కోరగా ఫ్రెంచి ప్రభుత్వం సమాధానం చెప్పలేదని ఇండియావర్గాలవారు అంటున్నారు. చంద్రనగర్‌లో జరుగనున్న రెఫరెండాన్ని పరిశీలించడానికి అంతర్జాతీయ న్యాయస్థానోపాధ్యక్షుడు పంపిన పరిశీలకులవనికి భంగంకాగల ఏ చర్యను తీసుకోకూడదనే ఆలోచనలో ఫ్రెంచి ప్రభుత్వం వున్నట్టు తెలుస్తున్నది.

మిత్రరాజ్యసమితిలో ఇండియా శాశ్వత ప్రతినిధి సర్ బి. ఎన్. రావు మిత్రరాజ్యసమితి న్యాయశాఖాధికారులతో ఎప్పటికప్పుడు ఈ విషయాలను అతి సన్నిహితంగా చర్చిస్తూవే వున్నారు. ఫ్రెంచి ఇండియా సమస్య మిత్రరాజ్యసమితిలో ఏవిధంగానూ సంచలనం కలిగించరేదని ఆయన సంతృప్తిపడ్డారు.

"రెఫరెండం న్యాయంగా జరిగే అవకాశాలు లేవు"

—చంద్రనగర్ పరిపాలకవర్గం నివేదిక

చంద్రనగర్, జూన్ 6—

చంద్రనగర్ రెఫరెండం స్వేచ్ఛగాను, న్యాయంగాను జరిగే అవకాశాలు లేవని, తమకు ఇష్టం లేకపోయినా ఈ నెల 19 తేదీన దానిని జరపడానికి నిశ్చయించబడిందని చంద్రనగర్ పరిపాలకసంఘంవారు ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షునికి నేడు తంతి పంపించారు.

పరిపాలక సంఘాధ్యక్షుడు శ్రీ దేబిన్‌దాస్ ఆ తంతిలో క్రిందివిధంగా వివరించారు.—

"1948 జూన్ 8 వ తేదీనాటి ప్రకటనప్రకారం రెఫరెండం నిబంధనలు మునిసిపల్ అసెంబ్లీ ఇష్టప్రకారం నిర్ణయించవలసివుంది. రెఫరెండం ఎరిశీలకుల నియామకాన్ని గురించి, నిరక్షరాస్యులైన వోటర్ల సౌకర్యంకోసం కొన్ని గుర్తులతో వోటింగ్ జరగాలని మునిసిపల్ అసెంబ్లీ చేసిన ప్రతిపాదనలు, అసెంబ్లీ సమ్మతిలేకనే మార్చివేయబడ్డట్టు గత మే 25 వ తేదీన ప్రచురించిన పత్రికల వార్తలనుబట్టి తెలుస్తున్నది. అయినప్పుడు, రెఫరెండం స్వేచ్ఛగాను, న్యాయంగాను జరిగే అవకాశాలు కనిపించవు. అయినా జూన్ 19 వ తేదీనాటికి తప్పకుండా దానిని జరపడానికే పరిపాలక సంఘం నిశ్చయించింది."

ఫ్రెంచి ఇండియా ఇండియన్ యూనియన్‌లో లీనంకావాలని సూచించే బాలట్ కాగితంపై గాంధీజీ, త్రివర్ణపతాకాల చిత్రాలు వుండాలని, ఫ్రెంచి అధీనంలోనే వుండాలనే బాలట్ కాయితంపై ఫ్రెంచి జాతీయ పతాకాన్ని ఫ్రెంచి పౌరుడు పట్టుకొనివుంటున్నట్టున్న చిత్రం వుండాలి, అవి రెండు బాలట్ కాయితాలు వేర్వేరు రంగులలో వుండాలని "అవును" "కాదు" అన్నే సమాధానాలు స్పష్టంగా బాలట్ కాయితాలపై వ్రాయాలని మునిసిపల్ అసెంబ్లి సూచించింది. ఈ సూచనలు తీసివేయబడ్డవని చంద్రనగర్ పరిపాలక సంఘాధ్యక్షుని ప్రకటనవల్ల తెలుస్తున్నది.

రెఫరెండం మానివేసి, చంద్రనగర్‌ను స్వతంత్ర భారతానికి కానుకగా సమర్పించడమే ఉత్తమ పరిష్కారమార్గమని నగరపాలక సంఘం మాజీ అధ్యక్షుడు మిస్టర్ హెచ్. ఎన్. సేట్ ఫ్రెంచ్ నేషనల్ అసెంబ్లీ సభ్యుడు ముష్యూర్ మారిస్ గాడర్డ్ వ్రాసిన లేఖలో తెలిపారు.

ఇలా కానుకగా సమర్పించడం అనుగ్రహించడం మాత్రమేకాక, గౌరవప్రదమైనదని, దీనివల్ల చంద్రనగరి పౌరులకు స్వతంత్ర భారత పౌరులకుకూడా ఫ్రాన్సుపట్ల ఆదరభావం కలుగగలదని ఆయన స్పష్టపరిచాడు.

ఫ్రెంచి ఇండియా రెఫరెండం విషయమై ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుని సందేశాన్ని గత వారం చంద్రనగర్ మునిసిపాలిటీకి ముష్యూర్ గాడర్డ్ అందజేశారు.

ఫ్రెంచి ఇండియా మునిసిపల్ కౌన్సిల్స్

ఫ్రాన్స్ వలసరాజ్యాల కార్యాలయం ఒత్తిడి

మద్రాసు, జూన్ 7—

భారతదేశంలోని ఫ్రెంచిస్థావరాల భవిష్యత్తు విషయమై ఫ్రెంచివలస రాజ్యాంగశాఖకు, విదేశాంగ వ్యవహారశాఖకు కలిగిన అభిప్రాయభేదాలవల్ల ఫ్రెంచిఇండియా కమిషనర్ ముష్యూర్ బాంబన్‌కు, ఫ్రెంచి ఇండియాలోవున్న వలస రాజ్యాంగాల ప్రధానోద్యోగి ముష్యూర్ దిమాన్సెల్‌కూ మధ్య తీవ్ర పరిస్థితి ఏర్పడిందని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఫ్రెంచి ఇండియా పరిపాలనకు సంబంధించినంతవరకు వలసరాజ్యాంగశాఖలో సీనియర్ వుద్యోగిఅయిన ముష్యూర్ దిమాన్సెల్ అతి ముఖ్యుడే అయినప్పటికీ, ముష్యూర్ బాంబర్ ఉద్యోగరీత్యా "ఒకమెట్టు తక్కువే" అయినా, మాన్సెల్‌కున్న అధికార పరిమితులను హెచ్చరించాడని, దీని ఫలితంగా మాన్సెల్ తన కార్యక్రమాన్ని మార్చుకొనడానికి ఆలోచిస్తున్నాడని తెలుస్తున్నది.

ముష్యూర్ బాంబన్ ఫ్రెంచి విదేశాంగ వ్యవహారశాఖ క్రిందివుద్యోగి. రెఫరెండం జరిగేవరకు, ఫ్రెంచి ఇండియాలో ఫ్రాన్సు సర్వస్వతంత్రతకు భంగం వాటిల్లకుండా చూడడమే తనపని అని, ఈ పక్షాన వోటు చేయండని ప్రజలను ఒత్తిడి పెట్టడం తన పనికాదని ఆయన ప్రముఖులైన అనధికారులకు స్పష్టపరిచాడు.

ఇది ఇలావుండగా, ఫ్రెంచి వలసరాజ్యాల శాఖ, తన వుద్యోగుల మూలంగా, ఫ్రెంచి ఇండియా భూభాగాలు ఫ్రెంచి యూనియన్‌తో శాశ్వత సంబంధాన్ని కొనసాగించుకోవడానికి నిశ్చయించుకొన్నట్టు తీర్మానించవలసిందిగా కొత్తగా ఎన్నుకోబడిన మునిసిపల్ అసెంబ్లీలపై ఒత్తిడి చేస్తున్నదని తెలుస్తున్నది.

ఈ మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు తమ ఎన్నికలలో నెగ్గడానికి ఎట్టి పైదానాలను అవలంబించినా పైన పేర్కొన్న తీర్మానాన్ని మాత్రం చేయడానికి అంగీకరించడంలేదని విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఫ్రెంచి ఇండియా ప్రజలను ఇండియా వేధిస్తున్నదనడం కేవలం అభూత కల్పన

శ్రీ పి. ఎ. మీనన్ ప్రకటన

మద్రాసు, జూన్ 7—

"ఫ్రెంచి స్థావరాలపై సుంకాల నిర్బంధాలు తిరిగి అమలుపరచి, అచ్చటి ప్రజలను ఇండియా ప్రభుత్వం ఇబ్బందుల పాలుచేస్తున్నదనే ఆరోపణకు ఎంతమాత్రం ఆధారం లేదు," అని గత రాత్రి "ఆంధ్రప్రభ" విలేఖరితో ఇండియా ప్రభుత్వ విదేశ వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ పి. ఎ. మీనన్ వాక్రుచ్చారు.

ఫ్రెంచి స్థావరాల ప్రజలను యిబ్బంది పెట్టే ఉద్దేశం తమ కెంతమాత్రం లేదని ఇండియా ప్రభుత్వం పదేపదే ప్రకటించిన విషయం గుర్తుకుతెచ్చి, సరిహద్దులలో నియమింపబడిన సుంకాల అధికారులు ఇండియా ప్రభుత్వం ఆజ్ఞలను అక్షరాలా పాటిస్తున్నారని ఆయన స్పష్టపరిచారు.

సుంకాల నిర్బంధాలను తిరిగి అమలుపరచిన తర్వాత పుదుచ్చేరిలోను, చుట్టుప్రక్కల గల పరిస్థితులను రెండు రోజులపాటు పరిశీలించి శ్రీ మీనన్ గత రాత్రి మద్రాసు వచ్చారు.

ఈ పర్యటన సందర్భంలో ఫ్రెంచి ఇండియా కమిషనర్ ముష్యూర్ బాంబన్‌కు, శ్రీ మీనన్‌కు మధ్య మూడు సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలన్నిటిలోను ఇండియాతో ఫ్రాన్సుకు గల సంబంధాలు సాఫీగా సాగిపోవాలనే ఆతురతను ముష్యూర్ బాంబన్ వెల్లడించారని శ్రీ మీనన్ పేర్కొన్నారు. సుంకాల నిబంధనలలో కొన్ని మార్పులు చేయాలని సూచిస్తూ ఒక నివేదికను కూడా ఫ్రెంచి కమిషనర్ శ్రీ మీనన్‌కు అందజేశారు. ఈ నివేదికను ఇండియా ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందని శ్రీ మీనన్ హామీ యిచ్చారు.

ఫ్రెంచి కమిషనర్ మాటనలకు ఇండియా ప్రభుత్వం త్వరలోనే సమాధానం పంపిస్తుందని శ్రీ మీనన్ వివరించారు. నివేదిక వివరాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

అయినా, 1941 ఒడంబడికకు పూర్వం అమలులోవున్న సుంకాల నిబంధనలకు ముఖ్యంగా ప్రస్తుత నిబంధనలు కూడా వుండాలని ఫ్రెంచి కమిషనర్ నివేదికలో సూచింపబడినట్టు తెలుస్తున్నది. రెండు ప్రభుత్వాలు పరస్పర మిత్రభావంతో సుంకాల నిబంధనలు అమలు జరిగేటట్టు చూడాలనికూడా నివేదికలోవున్నట్లు తెలుస్తున్నది.

సుంకాల నిబంధనలు అమలుపరిచే సందర్భంలో ఇండియా మిత్రభావంతోనే వ్యవహరిస్తున్నదని, వర్తక, వ్యాపార సంబంధాలలో అంతర్జాతీయ విధి, విషేశాల కనుగుణంగానే ప్రస్తుత నిబంధనలు అమలు జరుగుతున్నాయని ఇండియా ప్రభుత్వం తరపున వివరించబడినది. ఎగుమతి, దిగుమతులకు సంబంధించి 1941 కి పూర్వం లేని నిషేధ నిర్బంధాలు ప్రస్తుతం చాలా వున్నందున అప్పటికంటె యిప్పుడు ఎక్కువ నిర్బంధాలున్నట్లు కనపడుతున్నదని సూచింపబడినది. ఈ నిర్బంధాలు ఒక్క ఫ్రెంచి స్థావరాలకే వర్తింపజేయడం లేదని, ఇండియాతో వర్తక సంబంధాలున్న అన్ని విదేశాలకు వర్తిస్తాయని ఫ్రెంచి అధికారులకు వివరింపబడినది.

ఇండియా భూభాగం మధ్యలోవున్న ఫ్రెంచి ప్రదేశాలకు పుదుచ్చేరి, కారైక్కాల్ నగరాలనుంచి ప్రయాణ సౌకర్యాలను, రవాణా సౌకర్యాలను కలిగించాలని ఫ్రెంచి నివేదికలో ముఖ్యంగా కోరారు. పుదుచ్చేరినుంచిగాని, కారైక్కాల్‌నుంచి గాని ఇండియా మధ్యలో గల ఒక ఫ్రెంచి ప్రదేశానికి సరుకులు పంపాలంటే ముందు వాటిని ఇండియాకు ఎగుమతిచేసి తర్వాత తిరిగి ఫ్రెంచి ప్రదేశంలోకి దిగుమతి చేసుకోవలసివస్తున్నది. ఇందువల్ల సరుకుల రవాణాలో చాలా ఆలస్యం జరుగుతున్నది. ఈ అసౌకర్యం వెంటనే తొలగించాలని ఫ్రెంచి నివేదికలో కోరారు. ఈ విషయం ఇండియా ప్రభుత్వం సానుభూతితో ఆలోచిస్తుందని శ్రీ మీనన్ చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రయాణీకుల రాకపోకలు సాధ్యమైనంతవరకు స్వేచ్ఛగా జరగాలని కోరగా పర్మిట్ పద్ధతిని రద్దు చేయడానికి వీలు లేదని, పోతే పర్మిట్లు యివ్వడంలో ఆలస్యం జరగకుండా చూస్తామని, ఈ సందర్భంలో మద్రాసు ప్రభుత్వాధికారులతో తాను త్వరలోనే సంప్రదిస్తానని శ్రీ మీనన్ చెప్పినట్లు తెలుస్తున్నది.

ఇంతకీ, ఫ్రెంచి కమిషనర్‌తో జరిగిన మూడు సమావేశాలలోను మనుష్యుల రాకపోకలు, సరుకుల రవాణా స్వేచ్ఛగా జరిగేటట్లు చూడాలని మాత్రం ఫ్రెంచి కమిషనర్ కోరినట్లు శ్రీ మీనన్ తెలియజేశారు. కమిషనర్‌తోకూడా ఫ్రెంచి "పేమాస్టర్ జనరల్"ను, వైద్యశాఖ ప్రధానాధికారి మున్నగు వున్నతాధికారులను కూడా శ్రీ మీనన్ కలుసుకున్నారు. సుంకాల నిబంధనలు అమలు చేయడంలో తమ శాఖలకు ఎట్టి చిక్కులు కలగడంలేదని వారు శ్రీ మీనన్‌తో చెప్పారు. వీరి పిర్యాదులను వెంటనే పరిష్కరించడంలో పుదుచ్చేరిలోని భారత ప్రభుత్వ ప్రతినిధి చూపిస్తున్న శ్రద్ధనువారు ప్రశంసించారు కూడా. ఈ విషయం గమనిస్తే ఇండియా ప్రభుత్వం విధించిన నిర్బంధాలవల్లనే ఫ్రెంచి స్థావరాల ప్రజలకు బాధలు లభించడంలేదనే ఆరోపణ నిరాధారమని బోధపడుతుంది.

కొన్ని సుంకాల చౌకీలను తాను స్వయంగా సందర్శించి అచ్చటి అధికారులతో సంభాషించానని శ్రీ మీనన్ తెలియజేశారు. ఈ అధికారులందరు ఇందుకోసం ప్రత్యేకంగా ఏరి నియమించబడ్డారు. వీరు తమ విధులను సక్రమంగానే నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మొదట్లో కొన్ని చిక్కులను ఎదుర్కొవలసి వచ్చినా, యిప్పుడవేమీలేవని ఆయన తెలియజేశారు.

ఇండియా ప్రభుత్వం అమలుపరిచిన సుంకాల నిర్బంధాల ఫలితంగా ఫ్రెంచి స్థావరాల ప్రజలు యిబ్బందుల పాలవుతున్నారనే ఆరోపణ బొత్తిగా నిరాధారమైనదని తన పర్యటనలో బోధపడినదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ మీనన్ ఈ రోజు మద్రాసులోవుండి రేపు ఢిల్లీకి ఎయనమైపై వెళ్తారు. అచ్చట ఇండియా ప్రభుత్వానికి తన నివేదికను సమర్పిస్తారు.

ఇండియా ప్రభుత్వ నిరసనకు ఫ్రెంచి సమాధానం నేడే చేరవచ్చు

న్యూఢిల్లీ, జూన్ 6—

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాల పరిస్థితుల పర్యవేక్షణకు పరిశీలకులను నియమించాలని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని కోరినందుకు ఇండియా ప్రభుత్వం తన అసమ్మతిని తెలియజేసింది. ఇందుకు నేటి అర్ధరాత్రిలోగా ఫ్రెంచి ప్రభుత్వ సమాధానం ఇండియా ప్రభుత్వానికి చేరవచ్చునని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ సమాధానాన్ని అనుసరించే చంద్రనగర్ రెఫరెండం సందర్భంలోను, అర్థిక దిగ్బంధానికి సంబంధించిన ఆరోపణలవిషయంలోను ఇండియా వైఖరి నిర్ణయింపబడుతుంది.

పుదుచ్చేరికి వెళ్లడమా? వెళ్లక పోవడమా?—తటస్థ పరిశీలకుని తటపట

మద్రాసు, జూన్ 7—

ఫ్రెంచి ఇండియా రెఫరెండం గురించిన కొన్ని అంశాలను పరిశీలించడానికి 6 వ తేదీన పుదుచ్చేరికి వెళ్ళవలసిన అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షుడు నియమించిన ఇద్దరు పరిశీలకులలో ఒకరు ముష్యూర్ అండర్సన్ ఇంకా ఇక్కడే వున్నాడని పుదుచ్చేరి ప్రయాణాన్ని ఇంకా నిశ్చయించుకోలేదని తెలుస్తున్నది.

ప్రయాణాన్ని ఎందుకు విరమించుకున్నారో చెప్పవలసిందని "ఆంధ్రప్రభ" ప్రతినిధి ఆయనను ఫ్రెంచి కాన్సలేట్ కార్యాలయంలో నిన్న రాత్రి కలుసుకుని ప్రశ్నించగా ఆయన కారణమేమీ వివరించలేదు.

జూన్ 10 వ తేదీన తను కారులో మాహే వెళ్తానని, అక్కడినుంచి వచ్చిన పిదప పుదుచ్చేరికి వెళ్ళవచ్చునని, రెఫరెండం జరిగే లోపుగానే చంద్రనగర్ వెళ్ళుతానని, రెఫరెండం తర్వాత రెండవ పరిశీలకునితోపాటు పుదుచ్చేరి వెళ్ళవచ్చునని. తమ భావి కార్యక్రమంలో మార్పుండదని అండర్సన్ అన్నారు.

మీ ప్రకటన ప్రకారమే, మీ కప్పగించిన కార్య భారాన్ని బట్టి ఎక్కడో వుండవలసింది పోయి, చెన్నపురిలోనే తిష్ట వేయటం విడ్డూరం కాదా అని అడుగగా, ఆయన తనకేమీ సంబంధంలేనట్టు చేతులు ఊపి పూరకున్నారు.

ఫ్రెంచి ఇండియా భాగాలలోని, ముఖ్యంగా రాజధాని అయిన పుదుచ్చేరిలోని స్థితిగతులను తెలుసుకోవడం తన వాంఛితమని, ఈ పనికి చంద్రనగర్ రెఫరెండం, తర్వాత పూనుకుంటానని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఫ్రెంచి ప్రభుత్వం "తనంతటతానై" తీసుకున్న చర్యకు ఇండియా ప్రభుత్వం పంపిన అక్షేపణ ఫలితంగా ఫ్రెంచి అధికారులు వుత్తరువు చేయుడం మూలాననే మీ ప్రయాణం ఆగిపోయినట్టు బలమైన వదంతులు వ్యాపించాయి. వాటికి మీ సమాధాన మేమిటని ప్రశ్నించగా, అలాంటిది ఎంతమాత్రమూ లేదని, ఇండియా ప్రభుత్వం నిరసనను గురించి తనకేమీ తెలియదని తన పుదుచ్చేరి ప్రయాణం వాయిదా వేయవలసిందని ఫ్రెంచి ప్రభుత్వంనుంచికాని, అంతర్జాతీయ న్యాయస్థానోపాధ్యక్షునినుంచికాని ఎట్టి వుత్తరువు తనకందలేదని అండర్సన్ అన్నాడు.

గడచిన రెండు రోజులలో ముష్యూర్ అండర్సన్ చెన్నపురి దృశ్యాలను చూచాడు మహాబలిపురాన్ని దర్శించి ముగ్ధుడైపోయాడు.

ఫ్రెంచి ఇండియా కమిషనర్ ముష్యూర్ బాంబన్ నేటి వుదయం పుదుచ్చేరినుంచి ఇక్కడికి వచ్చాడు. వచ్చిన వెంటనే అండర్సన్‌తో చర్చలు జరిపాడు.

బాంబన్ రేపు పుదుచ్చేరికి బయలుదేరుతాడు "రేపు మా పూరిలో రథోత్సవం ఈ వుత్సవం చాలా ఆనందదాయకంగా వుంటుందని భావిస్తున్నాను," అని ఆయన అన్నాడు

మీ ప్రకటన తీవ్ర వేదన కలిగించిన చంద్రనగర్‌పై కేంద్రీకృతమైందని, ఫ్రాన్సు ఫ్రెంచి ఇండియా సమస్యను దొడ్డిదారిని దొంగదారులతో ప్రపంచ న్యాయస్థానాన్ని ఎక్కించిందని, ప్రపంచ న్యాయస్థాన పరిశీలకులు అంతర్జాతీయంగా కాహతులేదని మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ చెప్పడంతో స్పష్టమైందని అన్నారు.

మునిసిపల్ కౌన్సిల్‌లో స్థానాలు 25 లోను 23 స్థానాలకుల కాంగ్రెస్ కర్మ పరిషద్ ఈ ప్రచార పక్షోత్సవాలలో బహిరంగసభలు, ప్రభాత్ పేరీలు, కరపత్రాలను అతికించడం మున్నగువాటిని ఏర్పాటు చేస్తుంది.

చంద్రనగర్ రెఫరెండం ప్రచార పక్షోత్సవాలు

శ్రీ దేబిన్‌దాస్‌చే ప్రారంభోత్సవం

చంద్రనగర్, జూన్ 5—

చంద్రనగర్ భవిష్యత్తు నిర్ణయంకోసం జరుగనున్న రెఫరెండం ప్రచార పక్షోత్సవాన్ని చంద్రనగర్ మునిసిపలు కౌన్సిలు అధ్యక్షుడు శ్రీ దేబిన్‌దాస్ నేడు ప్రారంభించారు

ప్రారంభోత్సవ సమయంలో శ్రీ దేబిన్‌దాస్ ప్రకటనచేస్తూ స్వతంత్ర భారతంలో లీనం కావడంతో చంద్రనగర్ తన సంపూర్ణ స్వతంత్ర సత్వాలను వినియోగించు కుంటుందని, చంద్రనగర్ ఇదివరకే తన భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తపరిచిందని అయినా, రాజకీయంగా మరొకమారు ప్లెబిసైట్ ద్వారా ఆ భావాన్ని ప్రకటించవలసి వచ్చిందని అన్నారు.

"సత్యదృష్టి: దృఢసంకల్పం"

జాతి అభ్యుదయానికి ముఖ్యంగా కావాలని పండిట్ నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 6—

సమస్త ప్రజలు దృఢ విశ్వాసంతో సత్యమార్గాన్ని అనుసరించిననాడే ఏజాతిఅయినా అభ్యుదయం చెందగలదని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు యిక్కడ జరిగిన ఒక సభలో ఉద్ఘాటించారు.

ప్రముఖ నేషనలిస్ట్ శిఖునాయకుడు బాబా ఖరక్ సింగ్ 82 వ జన్మదినోత్సవ సందర్భంలో ఢిల్లీ పురప్రముఖులు, పాకిస్తాన్‌నుంచి తరలివచ్చిన కొందరుశిఖ్నాయకులు ఈ సభ ఏర్పాటు చేశారు.

పండిట్ నెహ్రూ, ఖరక్‌సింగ్ గుణగణాలను పేర్కొంటూ, ఆయన చిత్తస్థైర్యం, దృఢనిశ్చయం కలవాడని జోహారు అర్పించాడు ఇట్టి గుణగణాలు భారతజాతి, ముఖ్యంగా శిఖ్ఖుజాతి కీర్తిప్రతిష్టలు కాపాడుతవని వక్కాణించారు.

సభికుల తరపున వెండి త్రివర్ణపతాకను ఆయనకు బహూకరిస్తూ "తన హోదాను, గౌరవ ప్రతిష్ఠలను కాపాడు, గల" ధీశాలికి జాతీయ పతాకను సమర్పిస్తున్నామని వ్యాకువ్వారు.

అంతట, బాబా ఖరక్‌సింగ్ ఉపన్యసిస్తూ నెహ్రూ ప్రభుత్వాన్ని బలపరచవలసిందిగా శిఖులను విజ్ఞప్తిచేశాడు నెహ్రూ ప్రభుత్వమే 'శిఖ్ఖుజాతి, ఎంత పేరు ప్రఖ్యాతులను ఇనుమడింపచెయ్యగలది'ని నొక్కివక్కాణించారు. శరణార్థులను పునరుద్ధరించగలదనే ఆశాభావాన్ని వెల్లడించారు కూడా.

ఇంతకు పూర్వం నేషనలిస్టు శిఖ్ఖువార్డ్ వలంటీర్లు పండిట్ నెహ్రూకు సైనిక వందనం సమర్పించారు.

పీర్‌పగారో గద్దె

సికిందర్ ఆలీషాను ఎక్కించడానికి ఆలోచన

కరాచీ, జూన్ 6—

సింధు రాష్ట్రంలోని హుర్ జాతి నాయకుడుగా ప్రస్తుతం ఇంగ్లండులో చదువుకుంటున్న సికిందర్ ఆలీషాను నియమించే విషయమై ప్రస్తుతం పాకిస్తాన్ ప్రభుత్వం ఆలోచన జరుపుతున్నది

పీర్‌పగారో గద్దెకు సికిందర్ ఆలీషావారసుడు ప్రస్తుతం ఆయన వయస్సు 23 సంవత్సరాలు. 1942 లో ఇండియా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించినందుకు పీర్‌పగారో పీరాధిపతికి ఉరిశిక్ష విధించబడింది. ఆయన కుమారుడే ఇతడు.

కలకత్తాలో రెండుమూడు రోజులలో ఋతుపవనం ప్రారంభం కాగలదని వాతావరణ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

కారైక్కాల్‌కు ఫ్రెంచి సైనిక నౌక రాక

కారైక్కాల్, జూన్ 6—

ఫ్రెంచి మిలిటరీ నౌక "డ్యూమాంట్ దుర్విల్లే" నేడు ఇక్కడికి వచ్చింది. ఈ సంగతిని కారైక్కాల్ తాత్కాలిక మేయర్, కారైక్కాల్ పరిపాలకుడు ప్రజలకు తెలియపరిచాడు

ఈనావ వచ్చినందుకు చిహ్నంగా, ప్రభుత్వ భవనాలు, రేవు ప్రక్కనవున్న వీధులు ఫ్రెంచి పతాకాలతో అలంకరించబడ్డాయి. నౌకాధికారులు, తక్కిన నౌకలోనివారూ పట్టణ దృశ్యాలను చూడడానికి బయలుదేరారు. ఈ నౌక మూడు రోజులపాటు ఇక్కడ వుంటుంది.

కారైక్కాల్‌నుంచి దొంగతనంగా సరకుల చేరవేత

నాగపట్టణం, జూన్ 6—

ఫ్రెంచి ఇండియాకు చెందిన కారైక్కాల్ నుంచి పరిసరపట్టణాలకు సరకులు దొంగతనంగా చేరవేస్తున్నట్టు ఇక్కడికి వార్తలు వస్తున్నవి.

దీనిని నివారించడం నిమిత్తం కస్టమ్సు అధికారులు ఇండియన్ యూనియన్ ప్రాంతాలలో దొంగసరకుకోసం సోదాలు ప్రారంభించారు. ఇంతవరకు చాలా సరకులను పట్టుకున్నారు.

న్యూఢిల్లీ, జూన్ 6—

ప్రజలకు పార్లమెంట్ వ్యవహారాలను పరిచయంచేసే తలంపుతో "ఢిల్లీపార్లమెంట్" అనే ఒక సంఘ యాజమాన్యాన నేటిసాయంత్రం ఉత్తుత్తి పార్లమెంట్ సమావేశం జరిపింది.

ఈ సమావేశానికి డాక్టర్ అంబేద్కర్ అధ్యక్షత వహించారు. హిందూ ధర్మశాస్త్ర్ర్రాల క్రోడీకరణబిల్లుపై ఇందులో చర్చ జరిగింది.

కలకత్తా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ శ్రీ పి. యన్. బెనర్జీ జూన్ 5 వ తేదీన ఎడింబరోనుంచి లండన్ చేరారు.

బిజాపూర్‌లో వున్న "గుసగుస" గుమ్మటం

పరిరక్షణకు ఇండియా ప్రభుత్వం సన్నాహాలు

పూనా, జూన్ 6—

బిజాపూర్‌లోవున్న "గోల్‌గుంబజ్"లోని విశ్వవిఖ్యాతమైన పలుకురాతి కట్టడాన్ని పునరుద్ధరించడానికి ఇండియా ప్రభుత్వం పూనుకుంది. పలుకురాతి కట్టడంలోవున్న ప్రతిధ్వని నిచ్చే సాధనసంపత్తిని భద్రపరచడానికి అప్పుడే మరమ్మతు ప్రారంభమయింది. ఈ మరమ్మతు పూర్తయేవరకు ప్రజాసామాన్యానికి ప్రవేశం లేకుండా గోల్‌గుమ్మటాన్ని ఈనెల 15 వ తేదీ నుంచి మూసివేస్తారు.

పలుకురాతి కట్టడంలోని ప్రతిధ్వని నిచ్చే సామగ్రి ఇటీవల కొంత క్షీణమైందని, ప్రతిధ్వని కొన్ని సంవత్సరాలక్రితం వున్నంత స్పష్టంగా ఇప్పుడులేదని ప్రముఖ శాస్త్రజ్ఞులు, ఇంజినీర్లు కనుగొన్నారు. ఈ భవనంలోపల ఇటీవల గోడపై వేసిన గచ్చు వడిపోయి ఇటుకలు కనిపిస్తున్నందుననే ఇలా జరిగిందని వారినిర్ణయం. గుమ్మటంలో మునుపు వున్నట్టి నిమ్నోన్నతాలను యథాతథంగా చక్కచేసి, గోడలను మునుపున్నట్లే నునుపుగాను, గరుకుగాను వుండేటట్టు మరమ్మతు చేసేపక్షంలో ఎప్పటిలాగే ప్రతిధ్వని వుదయించగలదని శాస్త్రజ్ఞుల నిశ్చితాభిప్రాయం.

ఈ గోల్ గుమ్మటాన్ని బిజాపూర్ సుల్తాన్ మహమద్ ఆదిల్‌షా 1656 లో తన సమాధి నిమిత్తం కట్టించాడు. ఈ గుమ్మటంలోపల 11 అడుగుల విస్తీర్ణంగల ఈ పలుకురాతి కట్టడం నేలమట్టానికి 109 1/2 అడుగుల ఎత్తున వ్రేలాడుతూవుంటుంది. నాలుగు అష్టకోట శిఖరాలతో పాటు ఈ గుమ్మటం పైకొలత 205 చదరపు అడుగులు. గుమ్మటంఎత్తు పునాదినుంచి శిఖరాగ్రంవరకు 189 1/2 అడుగులు. గుమ్మటం వెలుపలిభాగపు వ్యాసం 144 అడుగులు. లోపలిభాగపువ్యాసం 124 అడుగుల పదంగుళాలు.

డాక్టర్ లోహియా ప్రభృతి సోషలిస్టుల జామీనులు రద్దుకేసు

ఢిల్లీ సెషన్స్‌జడ్జి కోర్టులో విచారణ

న్యూఢిల్లీ, జూన్ 6—

డాక్టర్ రామమనోహర లోహియా ప్రభృతి 46 మంది సోషలిస్టుల జామీను బాండులను రద్దు చేయడానికి అసమ్మతినితెలుపుతూ ఢిల్లీ అడ్వొకేట్ శ్రీ తిలక్‌రాజ్‌జైన్ పెట్టిన దరఖాస్తుపై సెషన్సు జడ్జి ఎదుట నేడు వాదప్రతివాదాలు జరిగినవి.

ఢిల్లీ జిల్లామేజిస్ట్రేటు ఆమోదించిన జామీనును రద్దు చెయ్యడానికి ఆయనే సమర్థుడని పై ఉద్యోగి ఉత్తరువులను క్రింది ఉద్యోగి రద్దుచేయడానికి అవకాశంలేదని శ్రీ తిలక్‌రాజ్ వాదించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదిస్తూ ప్రభుత్వ రికార్డులనుబట్టి ఢిల్లీ రెసిడెంటు మేజిస్ట్రేటు ఈ జామీనును ఆమోదించినట్టు కలదని అన్నాడు.

అంతట సెషన్స్‌జడ్జియావత్తురికార్డులను పంపవలసిందని, అసలు ఉత్తరువునుకూడాఎంపవలసిందని జిల్లామేజిస్ట్రేటుకు లేఖ వ్రాయడానికి నిశ్చయించాడు.

ఈ కేసు విచారణ తిరిగి జూన్ 8 వ తేదీన జరుగగలదు.

రాయల్ ఇండియన్ నౌకాదళం సేనాని వైస్ అడ్మిరల్ పారీ జూన్ 6 వ తేదీన పూనానుంచి బొంబాయి వచ్చారు. ఆయన అయిదు రోజులు అక్కడ మకాం చేస్తారు.

పార్లమెంటు

ఈ సి. కి లక్ష్యంగా నిర్ణయించబడిన 4,75,000 టన్నులలోను ఇంతవరకు 1,61,000 టన్నుల ధాన్యాదులు మాత్రమే సేకరించబడినవి

ప్రాంతీయ రక్షకదళాలలో (హోంగార్డ్సు) యు. పి. లో ఇంతవరకు ఆరులక్షలమంది ఎర్చుకు చేరారు.

స్థానిక సంస్థల ఆధ్వర్యానగల ప్రాథమిక పాఠశాలలలో ఉచితమైన బోధనాపద్ధతులను నిర్ణయించడంలో ఉపాధ్యాయులకు గల అనుభవాన్ని వినియోగించుకొనే నిమిత్తం ప్రాథమికోపాధ్యాయులు ఆరుగురితో ఒక రాష్ట్రీయ సలహాసంఘాన్ని నియమించడానికి బొంబాయిప్రభుత్వం నిర్ణయించింది.

ఇండియా ప్రభుత్వంచే నియమించబడిన ఉత్పత్తి కంట్రోలు సలహాసంఘం చేసిన సూచనలపై టెక్స్‌టైల్ కమిషనర్ సలహా ల్విన్వడానికై సి పి మిల్లు యజమానుల తరపున ఒక రాయబారవర్గం త్వరలో బొంబాయి వెళుతుంది.

చేతితో తయారైన వస్తువులను విరివిగా అమ్మకం చెయించడంద్వారా కుటీరపరిశ్రమలకు ఇతోధిక ప్రోత్సాహ మివ్వడానికై ఇండోర్ సంస్థానంలోని వివిధప్రాంతాలలో చిన్నచిన్న దుకాణాలను ప్రారంభించడానికి మధ్యభారత పారిశ్రామిక శాఖ నిర్ణయించింది.

గంటకు ఎనభైమైళ్ళ వేగంతో సోమవారం అర్ధరాత్రి ఝంఝామారుతం వీచడంతో సిక్కింలో ఇళ్ళకప్పులు ఎగిరిపోయాయని ఎలక్ట్రిక్ తీగలు తెగిపోయాయని సిక్కిం వార్త.

ఫ్రెంచి ఉత్తర ఆఫ్రికాలో అధికారరీత్యా ఎనిమిదిరోజులు పర్యటనచేసిన ఫ్రెంచి అధ్యక్షుడు విన్సెంట్ ఆరియోల్ సోమవారంనాడు పారిస్‌కు తిరిగి వచ్చాడని పారిస్ వార్త.

కీ సొల్యూషన్ నెం. 30

మొత్తం 46

12	15	4	11
18	8	16	5
9	18	10	14
7	8	17	16

దీ ప్రభాత్ ట్రేడింగ్ కంపెనీ
16, సుంకురామచెట్టి స్ట్రీట్, మద్రాసు 1.

తగ్గింపు ధర
రు. 2-0-0 మాత్రమే

"హిందూదేశము పేటెంటు మందులు" అను పుస్తకపు ధర తగ్గింపబడినది. రు. 2-8-0 పంపినచో పుస్తకమును Regd-Post ద్వారా పంపెదము v p పద్ధతిలేదు. కొంది ప్రతులు మాత్రమే గలవు.
సాతులూరు పోస్టు, మేనేజర్,
గుంటూరు జిల్లా. సాహిత్య సదనము.

ద్వాదశ లవణ వైద్యము
12 మందులతో అన్ని రోగములను కుదర్చగల వైద్యవిధానము
గ్రంథం వెల రు. 1/4/-
12 మందులు రు. 3/-
హోమోపతి మెడికల్ హాల్
కోటపాడు పోస్టు, చోడవరం (S.O.)
విశాఖపట్నంజిల్లా.

మోటార్ భీమా



మీ మోటార్ బండ్లను దక్షిణాదిన మోటార్ భీమాకు మిక్కిలి పెద్దదియు అభివృద్ధికరమైనదియు, సరసమైన ప్రీమియము రేట్లకును, ఆలస్యము లేకుండ క్లెయిములు పరిష్కరించుటకును పేరుపొందినట్టియు మోటార్ భీమా సంస్థవద్ద భీమా చెయ్యండి.

The VANGUARD FIRE & GENERAL INSURANCE Co., Ltd., Head office: MADRAS.I

ఆంధ్ర బ్రాంచి: ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట, బెజవాడ

గుడ్ విల్ తెలుగుకాంపిటీషనుతో
గెల్వండి రు. 400.
పైగా గ్యారంటీ బహుమతులు

మొదటి బహుమతి రు. 125. 1 తప్పుకు రు. 75.
రెండు తప్పులకు రు. 50 ఎక్కువ ఎంట్రీలు పంపిన ఒకరికి రు. 25.
ప్రత్యేక పోటీకి రు. 50. LUCKY Nos 3 టికి రు. 75.

ముగింపు తేది 18-6-49. ఫలితములు 25-6-49. బహుమతులు 1-7-49.

ఆదర్శనంస్థ, విజ్ఞాన, వినోద చిత్రములకు సదవకాశము

మా 6 వ కాంపిటీషనునుండి 15 వ కాంపిటీషనువరకు వరుసగా పోటీచేయుచు ఎక్కువ బహుమతులు పొందిన మొదటివారికి, రెండవవారికి రు 300 లు పంచబడును. ఈ క్రిందనున్న 8 అసంపూర్తి మాటలలో నున్న ఖాళీలలో ఒక్కొక్క అక్షరము మాత్రమే వేసి పంపవలెను.

నెం.	మాటలు.	ఆధారములు.
1	రా—ము	ఎల్లరకు ఆకర్షణీయముగా దీనిని నడుపుట అందరు సాధించలేరు
2	—పకారి	ఇతనిని సాధారణముగా మరవలేము.
3	—ఫుడు	ఇతనితో విరోధించుట సమంజసము కాదు
4	—తము	దీని విషయములో ఈ కాలమందుకూడ ఎబ్బెట్టు చూపువారు కొందరున్నారు
5	—ర్థము	వేదాంతులకు దీనిచింత ఎంతమాత్రము ఉండదు.
6	—మ్మ	దీనిని నేర్పుగా వ్రాయుట ఎవరోగాని చెయలేరు.
7	—లిమి	ఇది ఉన్నవారు గర్వించక మానరు.
8	—చకుడు	సాధారణముగా యితడి నెవ్వరు గౌరవించరు.

కీ సొల్యూషను 14—6—49 తేదీ ఆంధ్రప్రభలో ప్రకటించబడును.

ఎంట్రీ ఫీ.- మూడు ఎంట్రీలు రు. 1-0-0 (అంతకు తక్కువ ఎంట్రీ ఫీజు అంగీకరించబడదు) ప్రత్యేక పోటీకి 9 ఎంట్రీలు అనగా రు 3-0-0 లు ఎంపి. ప్రతిఒక్కరు ఒక ఫ్రీ ఎంట్రీ ఎంపి మొదటి 5 మాటలు మాత్రమే వ్రాసి పంపవచ్చును. అవి కరెక్టుగా వ్రాసి పంపినవారికి రు 50 లు పంచబడును రు. 3-0-0 లు పంపిన ప్రతి ఒక్క ఎంట్రీ కవరుకు LUCKY No వేయబడును అట్టి ఎంట్రీ కవర్ల నెంబర్లు ముగింపు తేదీనాడు DRAW చేసి మొదటి మూడు నెంబర్లకు రు 25 లు చొప్పున పంచబడును.

ఎంట్రీ ఫీజు ఎంట్రీ కవరులతోపాటు M O. ద్వారాగాని, క్రాసుచేయని పోస్టలు ఆర్డరు ద్వారాగాని ముగింపు తేదీనాటికి M O. కూపను జతపర్చి పంపవలెను PRIZE LIST కావలసినవారు 0-2-0 ఎంట్రీఫీతో పంపవలెను. ఈ పోటీకి సంబంధించిన అన్ని విషయములలోను మేనేజిమెంటుదే తుది నిర్ణయము. అందుకు ఇష్టపడువారు మాత్రమే ఈ పోటీలలో పాల్గొనవలెను.

కీ సొల్యూషనులో వేయబడు ALTERNATIVE మాటలు: (1) రాజ్యము, రాట్నము (2) అపకారి, ఉపకారి (3) నృపుడు, రిపుడు (4) ప్రతము, మతము (5) స్వార్థము, ఆర్థము (6) కిమ్మ, బొమ్మ (7) కలిమి, బలిమి (8) యాచకుడు, వంచకుడు.

కీ సొల్యూషన్- గుడ్‌విల్ తెలుగు కాంపిటీషను నెం. 7

(1) కరియప్ప (2) నాయుడు (3) అనుమానము (4) చిత్రము (5) యోధుడు (6) ఎలుపు (7) కర్మము (8) చాయ

గుడ్‌విల్ తెలుగు కాంపిటీషన్ నెం. 8, కాకినాడ.

దక్షిణ కొరియాపై ఉత్తర కొరియా కమ్యూనిస్టుల ముట్టడి

సియోల్ (కొరియా) జూన్ 6—

ఉత్తర కొరియానుండి దాదాపు 1000 మంది కమ్యూనిస్టు సైనికులు దక్షిణ కొరియాపై దాడి చేశారని దక్షిణ కొరియా సివిల్ స్టాఫ్ అధిపతి బ్రిగేడియర్—జనరల్ చేయిబ్యుంగ్ డక్ నేడు ఇక్కడ చెప్పారు.

మే 21 వ తేదీన ప్రారంభమైన ఈ దండయాత్రవల్ల, తన సైనికులు దాదాపు 100 మంది హతవిహతులైనారని ఆయన అన్నారు. ఆయన ఇంకా వివరాలనుకూడా తెలిపారు.

"సియోల్ కు వాయవ్యదిశను 60 మైళ్ళ దూరంలోగల అంగిన్ ద్వీపకల్పం ప్రవేశించిన ముట్టడిదారులలో 40 మంది నిహతులైనారు. కమ్యూనిస్టుల ప్రాబల్యం కిందగల ఉత్తర కొరియాను, దక్షిణ కొరియాను వేర్పాటు చేస్తూ 150 మైళ్ళ పొడుగునగల సరిహద్దులోని దక్షిణ స్థావరాలలో మరింత కట్టుదిట్టాలు చెయ్యబడినవి. ఇకముందు దండయాత్రలు జరిగే పక్షంలో ఎదుర్కొనడానికి ఈ సన్నాహాలు"

"దక్షిణ కొరియానుంచి అంగిన్ ద్వీపకల్పాన్ని వేర్పాటుచేసే, అంటూ తన్ను వేరొండు వుంటేనేకు కముక, కావాలు కొంత ఉత్తర కొరియా సైనికులు ఆ ద్వీపకల్పాన్ని యావత్తు స్వాధీనం చేసుకోవచ్చునని, కాని, మరింకగా వెనుకనుంచి సైనిక సాహాయ్యం పొందుతూ వుండే నిమిత్తం సరిహద్దుకు దక్షిణానగల కొంత ప్రాంతాన్ని అక్రమించుకోవడంతోనే వారు తృప్తులైవున్నారని దక్షిణ కొరియా వర్గాలవారు చెబుతున్నారు. ఒకవంక ఈ యుద్ధం కొనసాగుతుండగానే, దక్షిణ కొరియానుంచి ఉపసంహరించుకొనడానికి అమెరికన్ బలాలు తమ ఎత్తు పోయిన కొనసాగిస్తున్నవి.

జూన్ 9 వ తేదీ నిజాం ప్రభుత్వం సెలవుదినం

హైదరాబాదు, జూన్ 6—

జార్జిరాజు జన్మదినోత్సవం సందర్భంగా జూన్ 9 వ తేదీని హైదరాబాద్ ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించింది.

గుండ్రావుపల్లిలో హరిజనుల నిరశనదీక్షవిరమణ

సికింద్రాబాదు, జూన్ 6—

ప్రభుత్వంనుంచి భూములు పొందడానికై మే 29 వ తేదీన నిరాహారదీక్ష ప్రారంభించిన గుండ్రావుపల్లి హరిజనులు జూన్ 3 వ తేదీ. దీక్షను విరమించారు.

ఒక్కొక్క హరిజన కుటుంబానికి 20 ఎకరాల భూమి, 300 రూపాయల తక్కావి ఋణం ఇవ్వబడగలదని హోమ్ మున్సబుడినమీదట వీరు నిరాహార దీక్షను విరమించుకున్నారు.

కమ్యూనిస్టుల దురంతం

రామన్నగూడెంలో నరసింహారావు హత్య

నిద్రపోతున్న కాంగ్రెస్ ప్రచారకులపై 20 మంది కమ్యూనిస్టుల ముట్టడి

సికింద్రాబాదు, జూన్ 6—

జనగాం తాలూకా రామన్నగూడెంలో నరసింహారావును జూన్ 4 వ తేదీన 20 మంది కమ్యూనిస్టులు దారుణంగా హత్యచేశారని తెలంగాణా కాంగ్రెస్ కమిటీవారు తెల్పుతున్నారు

నరసింహారావు, ఇంకా ఇతర కాంగ్రెస్ ప్రచారకులు నిద్రపోతుండగా కమ్యూనిస్టులు వారిపై ధ్వజమెత్తి దాడి జరిపారు

నరసింహారావు శవాన్ని ఎవికట్టే భువనగిరికి తీసుకు వెళ్లారు.

బీదర్ బాధితులకు సహాయక కార్యక్రమం

ఫలప్రదంగా జరుగుతున్నదట

హైదరాబాదు, జూన్ 6—

రజాకార్ బాధకులు కొంతశక్తులకూపర్యావస్థకీ గురియైన బీదర్ జిల్లాలో పునర్నిర్మాణ, సహాయకార్యక్రమం అత్యంత ఫలప్రదంగా జరుగుతున్నదని, శరణార్థుల పునరావాసశాఖ కార్యదర్శి నాగేంద్ర బహదూర్ ప్రకటిస్తున్నారు

ఈయన ఇప్పుడే బీదర్ జిల్లాలో పర్యటన ముగించి వచ్చారు.

బీదర్ జిల్లాలో తక్కావి ఋణాలకింద ఇంతవరకు 7,37,369 రూపాయలు, వితంతువులకు పెన్షనులకై 9100 రూపాయలు పంచిపెట్టబడినవన్నారు.

ముసాయి అయిదులక్షల రూపాయల విలువగల ఆస్తిపాస్తులు పట్టుబడినవనీ, ఇవి వారి సొంతదారులకు ఇవ్వబడినవనీ ఆయన చెప్పారు.

వితంతువుల పునర్వివాహాలకు సహాయార్థం 900 రూపాయలు మంజూరు చెయ్యబడినవట.

ఆలెన్ బ్రున్నెట్ కంపెనీ కార్మికుల విజయం

సికింద్రాబాదు, జూన్ 6—

నాలుగున్నర నెలలనుండి సమ్మె చేస్తున్న ఆలెన్ బ్రున్నెట్ కంపెనీ (ప్రింటర్సు) పనివారు నేడు తీర్మానపూర్వకంగా సమ్మె చాలించారు

నేడు లేబర్ కమిషనర్ సమక్షంలో కంపెనీ యాజమానులకు, కార్మికులకు సమాధానం కుదిరింది. రేపటినుంచి ఈ ప్రెస్సు తిరిగి పనిచెయ్యగలదు.

ఇండియా, పాకిస్థాన్ లచే కాశ్మీర్ కమిషన్ చేసిన తుది సూచనల త్రోసివేత

శ్రీనగర్, జూన్ 6—

కాశ్మీర్ కమిషన్ వారు ఏప్రిల్ 28 వ తేదీన అందచేసిన యుద్ధవిరమణ ప్రతిపాదనలకు నిర్నిబంధంగా సమ్మతించవలసిందనే కోర్కెను ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు మన్నించలేదని ఇక్కడగల కమిషన్ ప్రధాన కార్యాలయం నుంచి నేడు వెలువడిన ఒక ప్రకటన తెల్పుతున్నది.

కాశ్మీర్ కమిషన్ ప్రకటనలో క్రిందివిధంగా పేర్కొనబడింది:

"ఉభయ ప్రభుత్వాల సమాధానాలు ప్రథమ ఎత్యాయం తెలిసిన జూన్ 1 వ తేదీనుంచి కాశ్మీర్ కమిషన్ వారు ప్రస్తుత పరిస్థితిగురించి తదేకధ్యానంలో యోచిస్తున్నారు కొన్ని అంశాలపై ఉభయప్రభుత్వాలకుగల భేదాభిప్రాయాలు ఇంతవరకు చెప్పదగినంతగా తొలగిపోలేదు."

నాలుగు నెలలపాటు చర్చలు జరిగినప్పటికీ, ఈ సమస్యపై ఇంతవరకు సమాధానం కుదరలేదని కూడా అందులో పేర్కొనబడింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా వున్నది.

"ఈసందర్భంలో ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు అందచేసిన సమాధానాలను కాశ్మీర్ కమిషన్ జాగ్రత్తగా పరిశీలిస్తున్నది. ఇందుకు సంబంధించిన అంశాలన్నింటిని జాగ్రత్తగా సమాలోచించిన పిమ్మట తన భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించుకోగలదు. ఇండియా, పాకిస్థాన్లు రెండు కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నందున తన కృషి ఫలితంగా ఈ సమస్య జయప్రదంగా పరిష్కరింపబడగలదనే కాశ్మీర్ కమిషన్ విశ్వసిస్తున్నది.

జూన్ 1 వ తేదీని ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల సమాధానాలు ఏమిటో మాకు తెలియు. ఈ సమాధానాల దృష్ట్యా పరిస్థితులను కాశ్మీర్ కమిషన్ నాటినుంచి నేటివరకు ఏకధ్యానంతో పరిశీలించింది. కొన్ని ముఖ్యసమస్యలనుగురించి ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాల మధ్యగల అభిప్రాయభేదాలు ఇంకా పూర్తిగా సమసిపోలేదని స్పష్టమైంది.

"ఉభయ ప్రభుత్వాల అభిప్రాయ భేదాలలో ముఖ్యమైనది. సైన్యాలను సంస్థానంలో ఎక్కడెక్కడ వుంచడమో, వైదొలగించడం గురించినది. ఉభయ ప్రభుత్వాలు సమ్మతించిన ప్లెబిసైట్ నిర్వహణ సందర్భంగా ఈ సైన్యాల సమస్యపైన పేర్కొన్నవిధంగా భేదాభిప్రాయాలు కలవు."

1948 ఆగస్టు 13 వ తేదీని, 1949 జనవరి 5 వ తేదీని ఆమోదించిన తీర్మానాలలో జమ్ము కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఈ మిత్రరాజ్య సమితి కమిషన్ సూచనలు పొందుపరచబడి వున్నవి.

ఈ సమస్యా పరిష్కారంతో గమనార్హమైన సత్ఫలితం యుద్ధవిరమణకు ఉభయపక్షాలవారు అంగీకరించడం. అది 1949 జనవరి 1 వ తేదీని పాటించబడిందన్న సంగతిని ఎవ్వరూ విస్మరించకూడదు. అయినా నాలుగు మాసాలపాటు ఉభయప్రభుత్వాలతో సంప్రతించి కాయుకావాలి జరిపినప్పటికూడా ఈ యుద్ధవిరమణను ఎట్లు అమలు జరపాలన్న ప్రశ్నను గురించి ఏకాభిప్రాయం కుదరలేదని చెప్పవలసివున్నది. ఉభయ ప్రభుత్వాలు కూడా ఈ సమస్యా పరిష్కారానికి తమంత తాముగా నిర్దిష్టమైన సూచనలు ఏమీ చేయలేకపోవడంతో ఏప్రిల్ 15 వ తేదీన తన సూచనలను అందచేసింది వీటికి ఉభయప్రభుత్వాలు పంపిన సమాధానాలను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, ఉభయులకూ అదరణయోగ్యంగా వుండేట్లు కాశ్మీర్ కమిషన్ తన మొదటి ప్రతిపాదనలను సవరించుకున్నది.

ఈ విధంగా సవరింపబడిన ప్రతిపాదనలను న్యాయమైన పరిష్కారమార్గాన్ని తమకు చేశామనే విశ్వాసంతో కాశ్మీర్ కమిషన్ ఏప్రిల్ 28 వ తేదీని ఉభయప్రభుత్వాలకు అందచేసింది.

ప్రస్తుతంలో కాశ్మీర్ కమిషన్ ఉభయ ప్రభుత్వాలు అందచేసిన సమాధానాలను విపులంగా, జాగ్రత్తగా పరిశీలిస్తున్నది. ఇందుకు సంబంధించిన అంశాలు అన్నింటిని జాగ్రత్తగా పరిశీలించిన తరువాత తన భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించుకోగలదు. ఈ సమస్య ప్రాముఖ్యాన్ని పూర్తిగా గుర్తించింది ఈ సందర్భంలో ఇండియా పాకిస్థాన్ ఉభయదేశాల ప్రజలు ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని మనస్ఫూర్తిగా వాంఛిస్తున్న సంగతి కాశ్మీర్ కమిషనుకు తెలియకపోదు. ఈ సంగతే ఉభయప్రభుత్వాలు తమ సమాధానాలలో విస్పష్టంగా పేర్కొన్నవి కూడా, అందువల్ల ఈ సమస్య శాంతియుతంగా పరిష్కరింపబడగలదనే విశ్వాసం కాశ్మీర్ కమిషన్కు విశేషంగా కలదు.

అందువల్ల ఇలాంటి కార్యక్రమాన్ని అనుసరించడంవల్లనే ఈ లక్ష్యం సిద్ధించగలదని కాశ్మీర్ కమిషన్ భావిస్తున్నది.

కాశ్మీర్ కమిషన్ భావి కార్యక్రమం

శ్రీనగర్, జూన్ 6—

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి సంబంధించినంతవరకు ఇండియా పాకిస్థాన్ వివాదంలో మిత్రరాజ్యసమితి కాశ్మీర్ కమిషన్ తీసుకోబోయే భావి చర్య ఈ వారాంతంలోగా తేలగలదని తెలుస్తున్నది ఉభయపక్షాలమధ్య కల అభిప్రాయభేదాలను పూర్తిగా సమన్వయపరచడంకోసం కాశ్మీర్ కమిషన్ మరింత శ్రద్ధాసక్తులతో పాటుపడగలదని తెలుస్తున్నది

ఏప్రిల్ 28 వ తేదీని కాశ్మీర్ కమిషన్ చేసిన ప్రతిపాదనలవల్ల ఏవో ముఖ్యమైన రెండు మూడు సమస్యలు మినహా మిగతా అన్నింటిని గురించి ఉభయ ప్రభుత్వాల మధ్య ఇంచుమించు ఏకాభిప్రాయం కుదిరినట్టే చెప్పవచ్చు. ఇప్పటైనా సేనల ఉనికికి సంబంధించిన సమస్యపై మాత్రమే ఈ భేదాభిప్రాయం వచ్చింది.

యుద్ధ విరమణ సమయంలోను ఆ తరువాతను తమ తమ సేనల కర్తవ్యాన్ని గురించి ఉభయ ప్రభుత్వాలు కూడా ఎంతో పట్టుదలతో వున్నట్లు తెలుస్తున్నది.

ప్రశాంత కాశ్మీర్ కోసం ప్రాకులాడరాదట

రజా ఆలీ శ్రీరంగనీతులు

కరాచీ, జూన్ 6—

కాశ్మీర్ సమస్యను వ్యక్తిగత సమస్యగా చేయవద్దని అలా చేసినట్లయితే, జరిగే ప్రమాదంవల్ల రాజీసంబంధాలు ఉభయదేశాల ప్రజలను చిరకాలంపాటు దహించి వేయ్యగలవని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్లాల్ నెహ్రూను అభ్యర్థిస్తూ మాజీ దక్షిణాఫ్రికా ఏజంట్ జనరల్ సర్ రజా ఆలీ నేడొక ప్రకటన చేశారు.

కాశ్మీర్ విభజన పరిష్కారమార్గం కాదని ఎన్నో సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకున్న ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలు, కాశ్మీర్ ఇండియాలో చేరాలా, పాకిస్థాన్లో చేరాలో, నిర్ణయించడానికి విప్లవపాతంతో శాంతియుతంగా ప్లెబిసైట్ జరపాలనే విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోవడం విచారకరమని రజా ఆలీ అన్నారు:—

"మనమీవిషయంలో ధైర్యంతో ప్రవర్తిద్దాము ఇండియా ప్రభుత్వం పెట్టుకున్న వ్యామోహిత అభిమానాన్ని పరకుచేసి కాశ్మీర్ లాంటి చిన్న ప్రాంతంకోసం ప్రాకులాడడంకంటే ఇండియా పాకిస్థాన్ల సమిష్టి క్షేమమే తనకు చాలా ప్రియమైనదని పండిట్ నెహ్రూ నిరూపించడాని కిదే తరుణం.

ఇండియా పాకిస్థాన్ల మధ్య వివాదగ్రస్తమైన సమస్యలు శాంతియుతంగా పరిష్కరింపబడగలవనే ఆశిస్తున్నాను."

చిత్తరంజన్ అనే కమ్యూనిస్టు నాయకుని అరెస్టు చేయడానికి పోలీసుల ప్రయత్నాలను విరోధించిన జనసమూహంపై లాఠీ గంధం పోలీసులు కాల్పులు సాగించవలసివచ్చిందని వీటి ఫలితంగా అనేకమంది గాయపడ్డారని, ఒకడు మరణించాడని ముజఫర్పూర్ వార్త.

దిక్కులేని రైలు బిడ్డలు



ఏ దిక్కూ ఎవరి తోడూలేని బిడ్డలకోసం అనాథ శిసువులకంటె కాలయాపన ఉన్నది. కాని ఆలా పార్సెళ్ళు రైలుబిడ్డలు, అంటే గట్టిగా ప్యాక్ చెయ్యని, లేదా సరిగా లేబిల్ వెయ్యని, లేదా తిన్నగా మార్కు చెయ్యని పార్సెళ్ళు రైల్వేవారి నష్ట ద్రవ్యాల (లాస్టు ప్రాపర్టీ) ఆఫీసుకు చేరటంకన్న గతిలేదు. ఇందువల్ల అవి చేరవలసినవారికి అనేక రకంగా ఎంతో చిక్కు కలుగుతోంది. కాగా ఆనష్టం ఎవరో ఒకరు భరించాలి!

మీరు పంపే ప్యాకేజీ ఇలాంటి దిక్కులేని రైలుబిడ్డగా తయారవాలని మీరు కోరరు కదా! అయితే దాన్ని పంపేముందు అది కట్టుదిట్టంగా ప్యాక్ చేసి ఉందనీ, సరిగా లేబిల్ వేసి ఉందనీ, తప్పులేకుండా మార్క్ చేసి ఉందనీ రూఢిచేసుకోవలెను

మీరు సామానులకు ప్యాక్ లేబిల్ మార్కు శ్రద్ధ యివ్వండి

భారత ప్రభుత్వ రైల్వేలచే ప్రకటించబడినది.

గాంధీజీ హత్య కేసు అప్పీలు

వాద ప్రతివాదాల సమాప్తి

సిమ్లా, జూన్ 6—

గాంధీ హత్యాభియోగంలో గోడ్సే ప్రభృతులు చేసిన అప్పీలుపై విచారణ నేటితో సమాప్తమయింది. తీర్పు తర్వాత ఇవ్వబడగలదని ప్రకటించబడింది.

మే నెల రెండవతేదీన ప్రారంభమైన విచారణ జరపడానికి తూర్పు పంజాబ్ హైకోర్టు ఇంతవరకు 28 సార్లు సమావేశమయింది గాంధీజీని హత్య చేసిన నాథూరామ్ గోడ్సేమాత్రం స్వయంగా తన పక్షాన వాదించుకొనగా, తక్కిన ఆరుగురు ప్లీడర్లను పెట్టుకొన్నారు.

ప్రాసిక్యూషన్ తరపున శ్రీ సి. దఫ్తరీ వాదించారు

అప్పీలుచేసుకొన్న ముద్దాయిలలో, నాథూరామ్ గోడ్సేకు, నారాయణ్ ఆప్టేకుమాత్రం ఢిల్లీ స్పెషల్ కోర్టు మరణశిక్ష విధించింది.

నేటి విచారణలో మదన్లాల్, ఆప్టేల న్యాయవాది మిస్టర్ బెనర్జీ వాదిస్తూ జనవరి 20 వ తేదీన మహాత్మా గాంధీ హత్య జరగకపోవడానికి ప్రాసిక్యూషన్ చెప్పిన కారణాలను త్రోసివేయాలని కోరారు. ఆ రోజున ముద్దాయిలవద్ద రివాల్వరు వున్నట్లు రుజువుకాలేదని సెషన్సు జడ్జి పేర్కొన్నారు. రివాల్వర్లువున్నట్లు బాగ్డే చెప్పిన మాట విశ్వసించదగినదిగా లేకపోతే మిగతా ఆయుధాలు. మందుసామగ్రిని గురించి కూడా అతడు చెప్పిన విషయాలు సందేహించవలసివస్తుందని మిస్టర్ బెనర్జీ అన్నారు.

మదన్లాల్ వద్ద పట్టుబడిన పేలుడు గుండు గాంధీజీ హత్యకోసం ఉద్దేశింపబడినట్లు సాక్ష్యంలో ఎక్కడాలేదని ఆయన తెలిపారు. గాంధీ మహాత్ముని హత్యచేయాలనే కుట్రను గురించి వివరంగా డాక్టర్ జైయిన్కు మదన్లాల్ చెప్పివుంటే తిరిగి డాక్టర్ జైయిన్ ఢిల్లీ వెళ్ళేటప్పుడు మదన్లాల్ ఆయనను కలుసుకోవడం జరిగివుండదని ఆయన వాదించారు.

కుట్ర జరిగివుంటే జనవరి 15 వ తేదీన దీక్షిత్ మహరాజ్కు ఆయుధసామగ్రిని చూపించి వుండటం అనవసరమని, అసలు ఆయుధాలు కాశ్మీర్కోసం వుద్దేశింపబడినట్లు బాగ్డే చెప్పాడని దీక్షిత్ సాక్ష్యంలోవున్నదని మిస్టర్ బెనర్జీ పేర్కొన్నారు.

ఆప్టేకోటు ఒకటి మదన్లాల్ వద్ద దొరికినంత మాత్రాన దానిని జనవరి 20 వ తేదీనే మెరీనా హోటల్లో ఆప్టే మదన్లాల్కు యిచ్చినట్లుగా యితర సాక్ష్యాధారం లేకుండా నిర్ణయించరాదని ఆయన చెప్పారు. శరణార్థుల క్యాంపులో పని చేస్తున్న కార్కరే దానిని ఆప్టేనుంచి తీసికొని శరణార్థిగావున్న మదన్లాల్కు యిచ్చివుండవచ్చునని వివరించారు. జనవరి 25 వ తేదీన థానాలో గోడ్సే, ఆప్టే, కార్కరే, గోపాల్లు జరిపిన సమావేశంలో ఏమి జరిగినది సాక్ష్యంలో లేదని, అందుచేత ఈ సమావేశాన్ని కుట్రలో ఒక భాగంగా ఎంచడం కూడదని ఆయన చెప్పారు. ఈ సమావేశానికి ముందే గోడ్సే, ఆప్టేలు ఢిల్లీ వెళ్ళడానికి విమానంలో టిక్కెట్లు కొనివున్న విషయం గమనించాలని ఆయన న్యాయమూర్తులను కోరారు.

బాగ్డే చెప్పినకథకు జనవరి 20 వ తేదీ ఘటనలు స్పష్టంగా వ్యతిరేకంగా వున్నవని మిస్టర్ బెనర్జీ చెప్పారు. జనవరి 20 వ తేదీన కుట్ర జరగలేదని రుజువైతే తిరిగి జనవరి 30 వ తేదీన కుట్ర జరిపారనేదానికి సాక్ష్యాధారం ఏమీ వుండదని ఆయన అన్నారు. ఇంతకీ ముద్దాయిల మధ్య కుట్రకు కావలసిన "ఏకోద్దేశం" ఏదైనా వున్నట్లు ప్రాసిక్యూషన్ రుజువు చెయ్యలేదని చెప్పారు

"గోపాల్, శంకర్లకు సంబంధించినంతవరకు ఈ విషయం రుజువు కాకపోయినా మిగతా వారికి గాంధీజీ పాకిస్థాన్ పట్ల, ముస్లింలీగ్ పట్ల అనుకూల విధానం అవలంబిస్తున్నందుకు క్రోధం వున్నదిగదా?" అని జస్టిస్ అచ్చూరాం ప్రశ్నించారు:

అంతమాత్రాన వారికి గాంధీ మహాత్ముని హత్యచేసే వుద్దేశం వుండనక్కరలేదని మిస్టర్ బెనర్జీ అన్నారు. అంతగా కుట్ర అనేది వున్నా గాంధీజీ ఉపవాసం తర్వాతనే అది జరిగి వుండాలని అన్నారు. ఒక కుట్రలోనుండి ఎవరైనా మధ్యలో తప్పుకోవాలంటే కుట్రదారు లందరికి ఆ సంగతి తెలియజేసూలని పేర్కొనడం సరిగాదని చెప్పారు.

అప్రూవర్ కథనాన్ని బలపరచే సాక్షుల విచారణ అప్రూవరు బాగ్డే విచారణకంటె ముందు జరిగినందున వారిని క్రాస్ పరీక్షచేసే అవకాశం ముద్దాయిలకు లేకపోయిందని, అందుచేత వారి సాక్ష్యాన్ని కోర్టు నిరాకరించాలని విన్నవించి మిస్టర్ బెనర్జీ తన వాదం ముగించారు.

కలకత్తా దుర్ఘటనలు

డాక్టర్ బి. సి. రాయ్ ఖండన

కలకత్తా జూన్ 6—

దక్షిణ కలకత్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యాన నిన్న సాయంకాలం జరిగిన సభలో కొందరు దుండగీండ్రు చేసిన అల్లరులను ఖండిస్తూ శాంతిభద్రతల సంరక్షణకు ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదని పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ నేడు ఒక ప్రకటనలో అన్నారు.

పోలింగ్సమయంలో వోటర్లు ఎట్టి దౌర్జన్యాలకు గురికాకుండా స్వేచ్ఛగా వోట్లు వెయ్యడానికి అన్ని విధములైన ఏర్పాట్లను చెయ్యగలమని హామీ యిచ్చారు.

దుండగులను చెదర గొట్టడానికి పోలీసులు తుపాకులు పేల్చవలసి వచ్చిన పరిస్థితిని వివరిస్తూ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

ఇండియా ప్రభుత్వం రహదారుల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఖుర్షిద్ లాల్ కవిరాజా పారిస్లో దిగారు.

తన తీర్పుల పునఃపరిశీలనకు సుప్రీంకోర్టుకు అధికారం

112 వ సూత్రానికి రాజ్యాంగపరిషత్తు ఆమోదం

న్యూ ఢిల్లీ, జూన్ 7—

ఇండియా రాజ్యాంగపరిషత్తులో సుప్రీం కోర్టు అధికారాలను గురించిన 112 వ సూత్రాన్ని గురించి జరిగిన చర్చ వివరాలను అందినంత మట్టుకు "ఆంధ్రపత్రిక" నిన్ననే ప్రకటించింది మిగతా వివరాలను ఇప్పుడు ప్రకటిస్తున్నాం—(ఎడిటర్ "ఆంధ్రపత్రిక").

శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ సూత్రంలోని అంశాలన్నింటిని సమర్థించారు.

సుప్రీం కోర్టుకు ఇట్టి ప్రత్యేకాధికారాలు వుండడం అవసరమని శ్రీ హెచ్. వి. పటాస్కర్ అన్నారు.

అనంతరం పరిషత్తు 112—ఎ అనే ఒక కొత్త సూత్రాన్ని ఆమోదించింది.

తాను యిచ్చిన తీర్పునుకాని, జారీచేసిన వుత్తరువును పునఃపరిశీలించే అధికారం సుప్రీంకోర్టుకు వుండాలని, అయితే పార్లమెంటు చెయ్యగల చట్టాలకు ఈ అధికారం లోబడివుండాలని ఈ సూత్రం నిర్దేశిస్తున్నది.

సుప్రీంకోర్టుతో సంప్రతించడానికి అధ్యక్షునికి అవకాశం కల్పించే 119 వ సూత్రంకూడా ఆమోదించబడింది. శ్రీ టి. టి కృష్ణమాచారి, డాక్టర్ అంబేద్కర్లు ప్రతిపాదించిన సవరణలతో 121 వ సూత్రంకూడా ఆమోదించబడింది.

కోర్టు ప్రొసీజరును గురించి. ప్రాక్టీసు చేసే న్యాయవాదులవిషయంలోను, అప్పీళ్ళ విచారణ గురించి ప్రెసిడెంట్ ఆమోదంతో అప్పుడప్పుడు నియమనిబంధనలను రూపొందించడానికి సుప్రీంకోర్టుకు అధికారము వుండవని, అయితే పార్లమెంట్ అప్పుడప్పుడు చేస్తూవుండగల చట్టాలకు ఈ అధికారం లోబడి వుంటుందని ఈ సూత్రం నిర్దేశిస్తున్నది.

ప్రెసిడెంట్ ఆమోదం అవసరమనే భాగాన్ని సూత్రంనుంచి తొలగించాలని మిస్టర్ ఎచ్. హెచ్. లారి ఒక సవరణ ప్రతిపాదించగా, డాక్టర్ బక్షీ టేక్ చంద్, డాక్టర్ పంజాబ్రావ్ దేశముఖ్ ప్రొఫెసర్ సిబ్బన్లాల్ సక్సేనా ప్రభృతులు దానిని సమర్థించారు.

ఈ సూత్రం వల్ల, కార్యనిర్వాహక శాఖ న్యాయశాఖ కార్యకలాపాలలో జోక్యం చేసుకొన్నట్లు కాగలదని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ అన్నారు.

ఈ సవరణను శ్రీ కె. సంతానం ప్రతిఘటిస్తూ ఇలా అన్నారు:

"సుప్రీం కోర్టు ఎదుట వాదించడానికి ఎవరు సమర్థులన్న విషయం, అందుకు సంబంధించిన ఇతరులు మున్నగునవన్నీ ప్రభుత్వ విధానానికి సంబంధించినవి. నవభారత రాజ్యాంగం ప్రకారం స్థాపించబడిన ప్రతి సంస్థకన్న సుప్రీంకోర్టు భిన్నమైనదనే భావం సరికాదు.

ఒకవేళ సుప్రీంకోర్టు పార్లమెంటుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వుండేటట్టయితే దాని అధికారాలన్ని రద్దుచెయ్యగలవని అన్నారు.

డాక్టర్ అంబేద్కర్ ప్రసంగిస్తూ, సుప్రీం కోర్టు అధికారాలన్నీ అధ్యక్షుని ఆమోదం పొందాలన్న క్లాజును ఎందుకు చేర్చవలసివచ్చిందో వివరించారు. అలా లేకపోతే దేశాదాయంపై కొత్తగా కొంతబరువు పడవచ్చు. అంతేకాకుండా ఏ కేసును అయినా విచారించడానికి కనీసం ఎంతమంది జడ్జీలుండాలో నియమించే అధికారం సుప్రీం కోర్టుకుకలదని ఈ క్లాజులో పేర్కొనబడిందని, రాజ్యాంగ విషయాలకు, చట్టాలకు అన్వయం చెప్పవలసివచ్చినప్పుడు మాత్రం కనీసం అయిదుమంది జడ్జీలుండాలని ఇందులో పేర్కొనబడింది.

ఏ సందర్భంలోను సుప్రీం కోర్టు జమీరం గంగా కోర్టుగా తీర్పు చెప్పరాదని కూడా ఇందులో యాచించబడింది.

కొత్తరాజ్యాంగం అమలులోకి రావడంతోనే ఈ రెండు చట్టాలు రద్దయిపోతాయి కనుక ఇది అనవసరమని శ్రీ కె. సంతానం వివరించారు.

దీనిపై కొంచెం చర్చజరిగిన తరువాత డాక్టర్ అంబేద్కర్ ప్రసంగిస్తూ, ఈ పాతచట్టాలు రెండింటినీ రద్దుచేసివేస్తున్నా, వాటివల్ల పౌరులకు సంక్రమించిన ప్రత్యేక హక్కులకు, బాధ్యతలకుకూడా వ్యవస్థ చెప్పరంలేదని, అందువల్ల ఇలాంటి క్లాజు ఒకటి కొత్తరాజ్యాంగంలో వుండడం అవసరమని అన్నారు.

అంతట ఈ క్లాజును సభవారు ఆమోదించారు

సుప్రీం కోర్టుకు సంబంధించిన క్లాజు లన్నింటిని ఆమోదించడంతో రాష్ట్రాలలో హైకోర్టులకు సంబంధించిన క్లాజులను చర్చించడానికి రాజ్యాంగ పరిషత్తు పూనుకొన్నది. ఈ క్లాజు లన్నింటిని వెంటనే చర్చించాలన్న శ్రీ టి. టి. కృష్ణమాచారి గారి ప్రతిపాదనను సభవారు ఆమోదించారు.

సంస్థానాలలో హైకోర్టులను నెలకొల్పే విషయమై వివరించే 191, 192 సూత్రాలకు బదులుగా ఒక కొత్తసూత్రాన్ని పొందుపరచాలనీ, 192-ఎ అనే కొత్తసూత్రాన్ని కూడా పొందుపరచాలనీ డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన రెండు సవరణలను, స్వల్పంగా చర్చజరిపిన పిమ్మట పరిషత్తు ఆమోదించింది. ప్రతి హైకోర్టుకు చీఫ్ జస్టిస్ యూనియన్ ప్రెసిడెంటు ఎంతమందిని నిర్ధారిస్తే అంతమంది జడ్జీలు వుండాలని 192-ఎ నిర్దేశిస్తున్నది.

హైకోర్టు జడ్జీల నియామకానికి సంబంధించిన 193-ఎ సూత్రంపై చర్చ ప్రారంభమైనపుడు, ఆ సూత్రానికి బదులుగా ఒక కొత్త సూత్రాన్ని పొందుపరచాలని మిస్టర్ పోకర్ సాహెబ్ ఒక సవరణ ప్రతిపాదించారు.

హైకోర్టు చీఫ్ జస్టిస్ సిఫారసుపైన హైకోర్టు జడ్జీలను నియమించాలనీ, వారి వయఃపరిమితం 63 సంవత్సరాలని నిర్ధారించాలని చెబుతూ, హైకోర్టు జడ్జీల నియామకం రాజకీయాలకు అతీతంగా వుండాలని మిస్టర్ పోకర్ సాహెబ్ వాదించారు

ఈ సవరణ ప్రతిపాదించబడిన పిమ్మట సమావేశం రేపటికి వాయిదాపడింది.

మీ ప్రాణ విత్తమానాలను బందిపోట్ల, క్రూరమృగాల బారినుంచి రక్షించుకొండి.

ఇక్కడొవున్నప్పుడు, విందుల సమయంలో, దేశ ప్రయాణ సమయంలో రమ్యమైన ఈ రివాల్వర్ మీకు చేదోడు వాదోడుగా వుండగలదు. 6 షాట్ల ఆటోమాటిక్ రివాల్వింగ్ డిస్క్ అమర్చుగల ఈ రివాల్వర్ అసలైన అమెరికన్ పిస్టల్తో అన్నివిధాలా తులతూగుతుంది దీనికూతిక దాదాపు 15 అంగుళాల 9" పొడవు, అతి భయంకరమైనధ్వని పుట్టిస్తుంది. కళ్ళు మిరిమిట్లు గొల్పే అగ్నికణాలను వెదజల్లుతుంది. నేడే ఒక రివాల్వర్కు ఆర్డర్ ఇవ్వండి. స్వల్పమూల్యంగల ఈ అంగరక్షకుని ఎల్లప్పుడూ మీతో వుంచుకోవాలి.

షాట్సుతో సహా ధర

క్వాలిటీ నం. 222 333 444

ఒక్కొక్కటి రు. 6/8 7/8 8/8

అదనంగా 4 డజనుల షాట్లు రు. 4/8, పిస్టల్ కేసుతో లెదర్ బెల్టు ఒకటికి రు. 5/-. ల్యూబ్రికేటింగ్ ఆయిల్ ఒక సీసా రు. 1/-

WILSON TRADING CORPORATION
P B 247 CAWNPORE (U P)

గనోక్యోల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. బి. వి. రెడ్డి, (ప్రొప్రయిటర్), బి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

సహజ సౌందర్యం



వెలిగొంది స్త్రీల ప్రతిదినం కామినియా ఆయిల్ ఉపయోగించువారి శిరోజాలు పొందగ్గాన్ని పెంపొందించు కొనుచున్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చలవనిస్తుంది. బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్
రిజిస్టర్డ్
ఉచిత సాంపిల్ సీసాకు ఒక అణా సాంపు పంపండి

ఆటో దిల్ బహార్
రిజిస్టర్డ్
మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఆహ్లాదం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్ సీసాకు 4 అణాల స్టాంపు పంపండి. అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.

పోర్ ఏజెంట్లు

ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

మొటిమల నివారణ

3 రోజులలో క్రిమి వినాశనం

నిక్సోడర్మ్ను (NIXODERM) మొదటిసారి ఉపయోగించేవరికే, మొటిమలన్నీ అద్భుతంగా మాయమైపోతాయి నేటిరాత్రి నిక్సోడర్మ్ను (NIXODERM) ఉపయోగించండి. మీ చర్మం తిరిగి మృదువుగా, పరిశుభ్రంగా తయారౌతుంది. కొత్తగా సృష్టించబడిన ఈ నిక్సోడర్మ్ (NIXODERM) చర్మంమీద పనిచేసి, మొటిమలు, కురుపులు, పుండ్లు, తీట, తామర, వాపు మున్నగు వాటికి కారణభూతమైన క్రిములను సంహరిస్తుంది. మీ చర్మంలో సూక్ష్మరంధ్రాలలో నివసించే సూక్ష్మ క్రిములను మీరు పారద్రోలినప్పుడే మీకు చర్మవ్యాధులనుంచి విముక్తి కలుగుతుంది. కాబట్టి, నేడే మీ కెమిస్టునుండి నిక్సోడర్మ్ (NIXODERM) ను సంపాదించండి. నిక్సోడర్మ్ (NIXODERM) మొటిమలను రూపుమాపి, మీ చర్మాన్ని మృదువుగా, పరిశుభ్రంగా చేయగలదన్న హామీపై అమ్మబడుతుంది. గుణం కనిపించనిచో, ఖాళీ ప్యాకేజిని తిప్పి పంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది.

Nixoderm చర్మవ్యాధులకు నిక్సోడెర్మ్

లెజిస్లేటివ్ కౌన్సిల్ మాజీ సభ్యునిపై దౌర్జన్యం

ఆరుగురి అరెస్టు

(మన విలేఖరి)

తిరుపతి, జూన్ 5—

ఇటీవల మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు శ్రీ ఎం. రామకృష్ణారెడ్డిపై దౌర్జన్యం చేసిన సందర్భంలో తొండవాడ గ్రామమునకు చెందిన వి. శ్రీమన్నారాయణ రెడ్డి, వి. మదనమోహనరెడ్డి, బి. నాదముని రెడ్డి, వెంకటరామా రెడ్డి, నాదముని రెడ్డి, బోయ నాయుడు అనే వారిని చంద్రగిరి పోలీసువారు అరెస్టుచేసి ఇండియన్ పీనల్‌కోడ్ 148, 149, 323, 324, 307 సెక్షన్లక్రింద వారిపై చార్జిషీటు దాఖలు చేశారు. అరెస్టు చెయ్యబడ్డవారు సబ్ జైలులో రిమాండుక్రింద వుంచబడ్డారు. సబ్ మేజిస్ట్రేటు వారిని జామీన్‌పై విడుదల చెయ్యడానికి నిరాకరించారు.

తిరుపతి వేసంగి పాఠశాల కార్యక్రమం ముగింపు

తిరుపతి, జూన్ 5—

హిందూమతాన్ని గురించి శిక్షణ యివ్వడం నిమిత్తం తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యాన మే 2 వ తేదీని నెలకొల్పబడ్డ వేసంగి పాఠశాలా కార్యక్రమం సమాప్తమైంది.

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య విధాన సంస్థ డైరెక్టర్ శ్రీ పి. వి. రామానుజస్వామిగారు పాఠశాలలో జరిగిన కార్యక్రమం తెలియజేస్తూ, ముందు ముందు మతబోధ నిమిత్తం నెలకొల్పబడే వేసంగి పాఠశాలలకు యింతకంటె ఎక్కువ మంది విద్యార్థులు హాజరు కాగలరని ఆశిస్తున్నామని తెలియజేశారు.

అంత్యోపన్యాసంచేసిన శ్రీ వి. వీరాస్వామి నాయుడుగారు పాఠశాలలో శిక్షణపొందిన విద్యార్థులను అభినందించారు. హిందూమతాన్ని ప్రచారం చెయ్యవలసిందిగా ఉద్బోధించారు. వేసంగి పాఠశాలల ప్రయోజనం పొందవలసిందిగా దేవస్థానం స్కూళ్ళ ఉపాధ్యాయులకు హెచ్చరిక చేశారు. హిందూమత ప్రచారమేగాక, విద్యార్థులలో దైవభక్తి, ధర్మదృష్టి కలిగించడంకూడా ఈ పాఠశాల లక్ష్యమని చెప్పారు.

మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు

తిరుపతి, జూన్ 5—

మద్రాస్ ప్రభుత్వ స్థానిక సంస్థల శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు నేటి సాయంత్రం నెల్లూరునుండి తిరుపతికి వచ్చారు. తిరుపతి దేవస్థానం [illegible] తిరుపతి పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఫి. యస్. రామయ్యగారు, దేవస్థానం కమిషనర్ శ్రీ వి. వీరాసామినాయుడుగారు, పురపాలక సంఘ కమిషనర్ శ్రీ వి. వి. [illegible] నాయుడుగారు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ [illegible] రావుగారు, తిరుపతి డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ బి. వి. సుబ్బారావుగారు మంత్రికి స్వాగత మిచ్చారు.

వడ్డె కార్మికులకు ప్రభుత్వ సహాయం

ఆలూరుతాలూకా మహాసభ సూచనలు

అనంతపురం, జూన్ 4—

బళ్ళారి జిల్లా ఆలూరుతాలూకా ఆలూరు గ్రామంలో జూన్ 1 వ తేదీన తాలూకా వడ్డె లేబర్ మహాసభ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎస్. రామిరెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగింది. ఆంధ్రరాష్ట్ర వడ్డె లేబర్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఏ. నారాయణప్పగారు సభను ప్రారంభించారు.

శ్రీ ఎస్. రాయన్నగారు (రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి) సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీ డి. గోవిందదాసు (ఎం. ఎల్. ఏ) గారు పతాకోత్సవం చేశారు.

శ్రీయుతులు వి. గంగరాజు (రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి), డి. సుబ్బరాజుగారు (ఆర్గనైజర్), హెచ్. వెంకటేశ్వరరావు (జిల్లా కాంగ్రెస్ కమిటీ), ఎ. వి. పావన్నచౌదరి (తాలూకా కాంగ్రెస్ కమిటీ), శ్రీ వీరాపురం హనుమప్పగార్లు వడ్డె కార్మికుల కష్టనిష్ఠురాలను గురించి ప్రసంగించారు.

వడ్డె కార్మికులందరు సంఘాలుగా ఏర్పడాలనీ, కాంగ్రెస్ సంస్థను, ప్రభుత్వాన్నీ బలపరచాలనీ వక్తలు హెచ్చరించారు.

వడ్డె కార్మికులను షెడ్యూలు తరగతులలో చేర్చవలెననీ. వీరి కుల వృత్తి అయిన కంట్రాక్టు పనులన్నిటిలోను అర్ధభాగము - ఎస్టిమేటు రేట్లకు, ఈ సంఘమువారికి యివ్వాలనీ, జిల్లాకు, ఒక హాస్టల్‌ను స్థాపించి వడ్డె కులస్థుల బీద పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యాలను కల్పించాలనీ ఆ సంఖ్యను బట్టి శాసనసభలలోను, స్థానిక సంస్థలలోను, కొన్ని రిజర్వు స్థానములు ఇవ్వవలెననీ కడిరిలో జరిగిన రెండవ రాష్ట్ర మహాజనసభలో చేసిన తీర్మానము లన్నిటినీ త్వరలో ప్రభుత్వం అమలు జరపాలనీ కోరుతూ తీర్మానం చేశారు.

శ్రీ ఆలూరి సంజీవప్పగారి అభివందనముతో సభ ముగిసింది.

"పరాయిచోట పనిచేసేవారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి"

అనంతపురం, జూన్ 2—

2 వ తేదీ బళ్ళారిజిల్లా తుంగభద్ర కాలువపస్తు పనిచేసే వడ్డె కార్మికుల మహాసభ [illegible] శ్రీ ఎ నారాయణప్పగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ బి. గంగరాజుగారు సభను ప్రారంభించారు. శ్రీ వి. హనుమప్పగారు, శ్రీ డి. సుబ్బరాజుగారు ఉపన్యసించారు.

పరస్థలములలోవచ్చి పనిచేస్తున్న మా పని వాళ్ళ బిడ్డలకు కూలి హెచ్చించవలెననీ, క్యాంపులోనే ఒక స్కూలును స్థాపించి, ఈ పిల్ల బాలురకు విద్య నేర్పించాలనీ, క్యాంపులో ఒక ఆసుపత్రిని నెలకొల్పి వైద్యసహాయం చెయ్యాలనీ, రోజుకు 24 [illegible]

అరుణోదయ నాట్యమండలి వార్షికోత్సవం

శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారి భూరి విరాళం

విజయవాడ, జూన్ 5—

అరుణోదయ నాట్యమండలి వార్షికోత్సవం మే 29 వ తేదీని హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగింది. ఉదయం [illegible] కార్యక్రమం గురించి చర్చ జరిగింది.

శ్రీ బి. వి. నరసింహారావుగారు సభకు అధ్యక్షత వహించారు. ఆచార్య ఆత్రేయ చర్చను ప్రారంభించారు.

కళారాధనాదృష్టితోనే పనిచేసిన ఉత్సాహవంతులైన యువకులు ఆర్థికంగా దెబ్బతింటున్నారని ఆయన చెప్పారు. నాటక కళాభివృద్ధికి, ప్రభుత్వ సహాయం, సహకారం అవసరమన్నారు. ఏ వస్తువును చూచి ప్రభుత్వం చెదిరి, నాటకాలను నిషేధిస్తున్నదనీ, ఎమెచ్యూర్ నటకులు ఈ ఆటంకాలను అన్నిటినీ అధిగమించి పల్లె ప్రజలకు విజ్ఞానాన్ని కలిగించాలన్నారు.

శ్రీ నరసరాజుగారు మాట్లాడుతూ ఎమెచ్యూర్ నాటక సంఘాలను ఏకోన్ముఖమైన అభ్యుదయ పంథాలను నడిపించేందుకు ఒక కేంద్రసంఘాన్ని స్థాపించాలని సూచించారు.

"ఊరూరా సమాజాలు స్థాపించి, ప్రదర్శనలు యివ్వడం ముఖ్య కార్యక్రమం కావాలన్నారు. ప్రతి సమాజానికి ఒక నాటకకర్త కూడా వుండాలని చెప్పారు.

శ్రీ వింజమూరి శివరామారావుగారు మాట్లాడుతూ ప్రేక్షకులు, ప్రదర్శకులు, రచయితలు కలిసి కట్టుగా పనిచేస్తూండాలని చెప్పారు.

అధ్యక్షులు నరసింహారావుగారు మాట్లాడుతూ నాటకకళనే వృత్తిగా పెట్టుకున్నవారనీ, ఎమెచ్యూర్స్ అని విభాగించడం కళపట్లనే అపచారం చేసినవారం కాగలమని హెచ్చరించారు.

డాక్టర్ చిటుకూరి నారాయణరావుగారి అధ్యక్షతను మధ్యాహ్నం సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ కళారాధనకు అందరికీ హక్కు కలదన్నారు.

భరతనాట్య సాంప్రదాయాలగూర్చి ప్రసంగిస్తూ, శ్రీ బి. వి. నరసింహారావుగారు ప్రాచీన నాట్య సాంప్రదాయాలు అలాగే ఉండాలనుకోవడం పొరపాటనీ, జాతీయతను కోల్పోకుండా కాల, స్థలాల మార్పుకొ కొత్త సాంప్రదాయాలను చేర్చవచ్చుననీ, చెప్పారు. వివిధ దేశీయ నాట్య విధానాలను వికృతపరచి, క్రోడీకరించినదే భరతుని నాట్యశాస్త్రం అన్నారు. మహత్తరమైన జీవిత సందేశాన్ని అంద చేయడమే కళకు పరమావధి అన్నారు. ప్రపంచంలో వివిధ వస్తువులను విలక్షణమయిన విధానంలో ప్రదర్శించడమే కళోపాసకుల జీవితమావధి కావాలన్నారు.

తర్వాత జగ్గయ్యగారు మాట్లాడారు.

శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు కూడా ప్రసంగించారు.

ఉపన్యాసాలకు పూర్వం నెల్లూరుజిల్లా వాస్తవ్యులు శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారికి అరుణోదయ నాట్యమండలి తరపున సన్మానం చెయ్యబడింది. శ్రీ కె. వి. ఎస్. శర్మగారు సన్మానపత్రం సమర్పించారు. ఆయన కళాతత్పరతను, ఘోషను గూర్చి ప్రశంసిస్తూ, కృతజ్ఞాంజలి సమర్పించారు. శ్రీ వెంకటసుబ్బయ్యగారు ఉచితరీతిని సమాధానం చెప్పారు. ఆయన మండలికి 2000 రూపాయల విరాళం వాగ్దానం చేశారు.

రాత్రి "మా భూమి" "బలిదానం" నాటకాలను ప్రదర్శించారు.

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ

పన్ను చెల్లించని కౌన్సిలర్లకు కమిషనర్ నోటీసు

ప్రొద్దుటూరు, జూన్ 4—

మద్రాసు జిల్లా మునిసిపాలిటీ చట్టపు సవరణ క్లాజు ననుసరించి నోటీసు అందజేసిన మూడు మాసాలలోగా ప్రొద్దుటూరు మునిసిపాలిటీకి బాకీవున్న పన్నులను చెల్లించని స్థానిక మునిసిపల్ చైర్మన్ శ్రీ పాల్యం ఎర్రమునిరెడ్డిగారు, కౌన్సిలర్లు, సోమిశెట్టి కృష్ణమూర్తిశెట్టిగారు, కందుల నరిసిరెడ్డిగారు, జనాబ్ షేక్ బహదూర్ సాహెబ్, జనాబ్ బుడెన్ సాహెబ్, జనాబ్ అబ్దుల్‌అజీజ్, జనాబ్ ఇస్మాయిల్ హుసేన్ కమిషనర్ నోటీసునకు 7 రోజులలోపల సమాధాన మివ్వకపోతే కౌన్సిల్ సభ్యత్వాన్ని కోల్పోవలసి వస్తుందని స్థానిక మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎ. కొండారెడ్డిగారు వారందరికి నోటీసులను జారీచేసినట్లు అతి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

పోలీసు ఉద్యోగిపై దౌర్జన్యం

అనంతపురం, జూన్ 2—

పోలీసు ఉద్యోగిపై దౌర్జన్యం జరిపిననేరానికి బెలుగుప్ప పోలీసువారు బోరిగాడు (బెలుగుప్ప) అనే అతనిపై ఇండియన్ పీనల్‌కోడ్ 353 వ సెక్షన్ క్రింద కళ్యాణదుర్గం సబ్‌మేజిస్ట్రేటువద్ద కేసు పెట్టారు.

బోరిగాడు అనేవాని యింట్లో సారాయి దాచి వుంచబడ్డదనే అనుమానంపై పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ దాడి చెయ్యబోగా ఆయనను కొందరు అడ్డగించి దౌర్జన్యం జరిపారట.

బోరిగాడు అరెస్టు చెయ్యబడ్డాడు. అతను కస్టడీలో వున్నాడు.

[illegible] తాలూకా ద్వితీయ రైతు మహాసభ జూన్ 8 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ [illegible] (ఎం. ఎల్. ఎ) గారి అధ్యక్షతను [illegible]

[illegible]

తెలుగునాడు

ఏలూరు

8 వ తేదీన ఏలూరు పట్టణ జాతీయ టానరీ వర్కర్ల యూనియన్ ప్రథమ వార్షికోత్సవం జరిగింది. సభను శ్రీ జి. ఆదాముగారు ప్రారంభించారు. త్రివర్ణ పతాకను శ్రీ అముదాల అప్పలస్వామిగారు (అధ్యక్షుడు ఏలూరు పట్టణ జాతీయ లేబర్‌యూనియన్ కౌన్సిల్) ఎగురవేశారు. సంఘాభివృద్ధినిగూర్చి శ్రీ కొప్పుల సత్యనారాయణ (ఉపాధ్యక్షుడు ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) మిస్టర్ డి. జార్జి (యూనియన్ ప్రధాన కార్యదర్శి) శ్రీ కె. ఎర్రయ్య, శ్రీ హ. రామారావు (యూనియన్‌మాజీ అధ్యక్షుడు) మిస్టర్ యం. నాల్సన్ ఉపన్యసించారు తరువాత నూతన సంవత్సరమునకు దిగువ కార్యకర్తలు ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు: అధ్యక్షుడు:—శ్రీ మంది సూరరాజుగారు; ఉపాధ్యక్షుడు:—శ్రీ టి. నాసనయ్యగారు (ప్రధాన కార్యదర్శి):—మిస్టర్ డి. జార్జి. సహాయ కార్యదర్శులు.

గుంతకల్లు

8 వ తేదీన గుంతకల్లులో ఏర్పడ్డ వడ్డె కార్మికుల మహాసభ జరిగింది. సంఘ నాయకులను గాంధి చౌకువద్దనుండి సభావేదికవరకు మెరవణి (ఊరేగింపు) చేశారు. శ్రీ ఎ. నారాయణప్పగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ బి. గంగరాజుగారు సభను ప్రారంభించారు. సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక విషయాలను గురించి విపులంగా విశదీకరించారు. సభను ఏర్పాటుచేసిన ఆర్గనైజర్ శ్రీ బసవరాజుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఉరవకొండ

శ్రీ సాయినాథ అనాథ శరణాలయ స్థాపన సందర్భంలో శ్రీ గుజ్జుల వెంకన్న (జిల్లా బోర్డు [illegible] కార్యదర్శి)గారి అధిపత్యము క్రింద 1 వ తేదీ సాయంత్రం 4 గంటలకు గాంధిరోడ్డు వద్ద బహిరంగసభ జరిగింది. జిల్లా బోర్డు [illegible] శ్రీ బుక్కిట్ల బసప్పగారు సభను ప్రారంభించారు. శ్రీయుతులు కె. కృష్ణమూర్తి, శ్రీ ఎ. బజయ్యగార్లుకూడా ప్రసంగించారు. శ్రీ [illegible] నాగప్పగారు శరణాలయానికి రూ. 5/- [illegible] అనాథ శరణార్థుల గుడ్డలను వేతనములేకుండా ఉతుకుటకు వాగ్దానం చేశారు పిమ్మట క్రిందివారు [illegible] సభ్యులతో శరణాలయ కార్యవర్గం ఎన్నుకోబడింది. 1. అధ్యక్షులు శ్రీ ఎస్. బాలకృష్ణయ్య శ్రేష్ఠిగారు, 2. మేనేజరు, శ్రీ కె. కృష్ణమూర్తిగారు టీచరు, 3 కార్యదర్శి, శ్రీ కె. నాగప్పగారు. తరువాత అధ్యక్షుల అంత్యోపన్యాసంలో అనాథ శరణాలయం ఆశయములు-వాని నిబంధనలు వివరింపబడినవి.

నిడదవోలు

ఈ నెల 1 వ తేదీ సాయంకాలం స్వాతంత్ర్య భవన కమిటీ సభ్యులు పంచాయతీబోర్డు గ్రంథాలయంలో సమావేశమై "స్వతంత్ర భవన" నిర్మాణానికి అయిన జమాఖర్చులను ఆమోదించారు. స్వతంత్ర భవనమును నక్రమాభివృద్ధిచేయు నిమిత్తము నిడదవోలు పంచాయతీబోర్డు వారికి అప్పగించుటకుకూడా తీర్మానించారు. పిమ్మట అల్పాహారవిందు చేయబడింది.

నిడదవోలులో సుమారు వారం రోజులనుండి పంచదార దొరకక ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారు.

"రైతు అనేపేరుకు నిజానికి వ్యవసాయకూలియే తగు"

—ఏలూరు మహాసభలో శ్రీ కూర్మయ్య ప్రసంగం

(మన విలేఖరి)

ఏలూరు, జూన్ 5—

పదవ ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయ కూలి యూనియన్ మహాజన సభకు ప్రారంభోత్సవం చేయడానికి నేటి ఉదయం మెయిలులో మద్రాస్ ప్రభుత్వ హరిజనోద్ధరణ శాఖా మంత్రి శ్రీ పరమేశ్వరన్ అసెంబ్లీ సభ్యులు శ్రీయుతులు మాగంటి బాపినీడు, వేముల కూర్మయ్యగార్లతో కలసి ఏలూరు వచ్చారు. స్టేషన్‌లో ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ నక్కా చినవెంకయ్య, జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, చైర్మన్ శీర్ల బ్రహ్మయ్య, మోతే నారాయణరావు (ఎం. ఎల్. ఏ.) జిల్లాకలెక్టర్ జనాబ్ షేక్ అహమద్ సాహెబ్, పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. రామచంద్రారెడ్డిగార్లు మరికొందరు ప్రముఖులు మంత్రికి స్వాగతమిచ్చారు.

మంత్రిని ఊరేగిస్తూ కేసరిటాకీస్‌కు తీసుకొనివచ్చారు. మహాజన సభకు అనేకమంది వ్యవసాయ కూలీలు హాజరయ్యారు.

శ్రీమతి గోలి కస్తూరిబాయి జాతీయగీతాలాపనంతో సభా కార్యక్రమం ప్రారంభమైనది.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ నక్కా చిన వెంకయ్యగారు అతిథులకు, సభికులకు స్వాగతమిచ్చి, మంత్రి పరమేశ్వరన్‌గారిని సభాసదులకు ఎరుకపరచారు.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు జిల్లా కాంగ్రెసు తరపున మంత్రికి స్వాగతం చెప్పారు.

అసెంబ్లీ సభ్యులు శ్రీ మాగంటి బాపినీడుగారు జాతీయ జండా ప్రతిష్ఠాపనచేసి ప్రస్తుత రాజకీయములను గూర్చి సింహావలోకనంచేసి, కాంగ్రెసు మంత్రివర్గము హరిజనులకు చేసిన, చేయుచున్న సేవనుగురించి ముచ్చటిస్తూ ముఖ్యంగా శ్రీ వేముల కూర్మయ్యగారు హరిజనులకు చేసిన సేవను గురించి ప్రసంగించారు.

మహాజనసభకు మదరాసు ప్రభుత్వ మాజీ హరిజనమంత్రి వేముల కూర్మయ్యగారు అధ్యక్షత వహించారు.

సభను మంత్రి శ్రీ పరమేశ్వరన్ ప్రారంభించారు.

శ్రీ వేముల కూర్మయ్యగారు తమ అధ్యక్షోపన్యాసంలో క్రిందివిధంగా తెలియజేశారు:

"మే నెల 25 వ తేదీ నుంచి కాబోలు "కాంగ్రెస్ ప్రభుత్వాలు" అనే శీర్షికక్రింద, ఆంధ్రపత్రిక వరుసగా కొన్ని సంపాదకీయ వ్యాసాలు ప్రకటించింది. వాటిని చదివి, అర్థం చేసికొన్నవారికి మన ప్రస్తుత సమస్య తేటతెల్లమౌతుంది నిజానికి స్వాతంత్ర్యం ఎవరిచేతిలోకి వచ్చిందో మనం విచారించి చూచుకున్నప్పుడు స్వాతంత్ర్యంతోపాటుగా రావలసిన లాభాలు మనదాకా ఎందుకు రాలేదో మనం అర్థంచేసుకోవచ్చు.

"పైని కాంగ్రెస్ ప్రభుత్వాలంటూవున్నాయన్న మాటేగాని గ్రామాలలో నేటికూడా పెత్తనము చేస్తున్నవారు చాలావరకు కుల మత తత్వవాదులయిన ధనికులు, భూస్వాములు, మిల్లర్లు, షాహుకార్లు, బ్లాక్‌మార్కెట్‌దార్లు, స్వార్థపరులు లంచగొండులు, ఈ మానవ సహజశత్రువులను కాంగ్రెసు ప్రభుత్వాలు, బలపరచడం జరుగుతున్నది. ఇది సర్వనాశనానికి దారితీస్తున్నదని కాంగ్రెసు, కాంగ్రెసు ప్రభుత్వాలు యింకా గుర్తించక పోవడము శోచనీయము.

"హరిజన దుస్థితి ఎట్టిదో మొన్న రాజ్యాంగ నిర్మాణ సభలో సర్దార్ పటేల్ వ్యక్తపరచారు.

"ముఖ్యంగా [illegible] భూస్వాములు కాంగ్రెస్ [illegible] కాంగ్రెస్ అధికారులు [illegible] హరిజనులను కూడా కమ్యూనిస్టులని [illegible] భూములను లాగివేసి [illegible] భూస్వాములచేత [illegible]

ఎన్నోచోట్ల ఇలాంటి దౌర్జన్యాలుజరుగుతున్నాయి. మీకు కమ్యూనిస్టులను కామ్రేడ్లని అంటున్నారనే మీరు కమ్యూనిస్టులే అని హరిజనులను పోలీసులచేత కప్పిస్తున్నారు. అరెస్టులు చేయిస్తున్నారు. జైలులో తోయిస్తున్నారు. మేకతోళ్ళు కప్పుకున్న తోడేళ్ళవలె ఈ కాంగ్రెస్ భూస్వాములు కాంగ్రెస్ సంస్థకు గాంధీయిజానికి, చేస్తున్న ద్రోహం ఇంత అంతాకాదు. సామాన్య ప్రజలను వ్యవసాయకూలీలను, ఇతర పేదలను అనేక విధాల పీడించి వారందర్నీ కాంగ్రెస్ విముఖులుగా చేస్తున్నారు. అసలు కాంగ్రెస్ సిద్ధాంత మేమిటో తెలియక ఈ భూస్వాముల హింసాకాండయే కాంగ్రెస్ విధానం కాబోలు అనుకొని ప్రజలు దానియందు విముఖత వహిస్తున్నారు. నిజానికి కమ్యూనిజమనేది ప్రజలలో అంతగాలేదు. ప్రజలను కమ్యూనిస్టులుగా తయారు చేస్తున్నది మన కాంగ్రెసులో యున్న ముఠారాజకీయాలే.

"నూటికి 10 మంది వోటర్లతో 1946 వ సంవత్సరం యెన్నుకోబడిన ప్రభుత్వం యిది, కాంగ్రెసు ప్రజాసంస్థ కావలెనంటే అది మన కూలీల చేతులలోకి రావాలి. ప్రభుత్వం ప్రజాప్రభుత్వం కావాలంటే మన కూలీలే ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోవాలి. కూలీరాజ్యం స్థాపించువరకు మనకెన్ని కష్టములు వచ్చినను మన పట్టుదల వీడరాదు.

"మేకలను తినడానికి తోడేళ్ళకు స్వాతంత్ర్యమువస్తే, తోడేళ్ళను మట్టుపెట్టడానికి గొల్లలకు కూడా స్వాతంత్ర్యము వచ్చినది. ఈ విషయాన్ని ప్రజలంతా గ్రహించుకున్ననాడే గాంధీ మహాత్ముడు కలలుగన్న స్వరాజ్యము మనకు సిద్ధిస్తున్నది. సర్వమానవ సమానత్వమూ విశ్వమానవ ప్రేమా వీటితో కూడిన కుల. మతవర్గ రహితమైన మానవ సమాజమే స్వరాజ్యం. ఇట్టి స్వరాజ్యాన్ని నిర్మించ డానికి గాంధిమహాత్ముడే కొన్ని మార్గములు ఏర్పాటు చేశారు. అందులో ముఖ్యమైనవి శాసన సభలకు, కాంగ్రెసు సంస్థకు కూడా వయోజన వోటింగు పద్ధతిని ఎన్నికలు జరగడం,

"ప్రత్యక్షముగా పొలాన్నిదున్ని పంటపండించేవాడు వ్యవసాయ కూలీలే, నిజానికి రైతు అనే పేరు నేడు వ్యవసాయ కూలీకే చెందుతుంది. గట్టుమీద కూర్చుని, పట్టణాలలో కూర్చుని ఇతరుల చేత పంట పండింపజేసేవాడు రైతు కాడు. ఉత్పత్తిదారుడు కాడు అతడు భూస్వామి. ఈ నాడు భూమి చాలవరకు అట్టిస్వాముల చేతులలోవున్నది. రైతులకూ, ప్రభుత్వానికీ మధ్య భూస్వాములు దళారీలంటివారు. ఈ దళారీ పద్ధతిని మనం రూపుమాపాలి. ప్రత్యక్షంగా సేద్యము చేసేవారికే భూమిపై హక్కు భుక్తం కావాలి అందువల్లనే మన వ్యవసాయకూలీ యూనియన్ ముఖ్య నినాదం "దున్నేవాడికే భూమి" అని. ఈసిద్ధాంతం కాంగ్రెసు ఎన్నిక ప్రణాళిక లోనిదే, రైతుకూ, ప్రభుత్వానికి మధ్యగల దళారీలను భూస్వాములు తొలగించాలని కాంగ్రెసు సిద్ధాంతం అయితే అది నేటు జరుగదు.

"అందుకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వాలు భూస్వాముల పెత్తనంలో వుండడమే.

"వ్యవసాయమే వృత్తిగా గలవారందరూ ఈ యూనియన్‌లో చేరవచ్చు. ప్రత్యంగం, కమ్మరం, [illegible], బట్టల నేత, [illegible] వృత్తి మొదలైన వ్యవసాయక గృహపరిశ్రమలే జీవనంగా గలవారందరూ ఈ వ్యవసాయక కూలీ యూనియన్‌లో చేరవచ్చు. పేద, [illegible] [illegible] ఈ సమ్మెళనకు [illegible]

నందిగామతాలూకా రైతు కాంగ్రెసు కార్యవర్గం రద్దు

నూతన కార్యవర్గం నియామకం

విజయవాడ, జూన్ 1—

పశ్చిమ కృష్ణాజిల్లా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లింగంనేని పెదకుటుంబరావుగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:—

"నందిగామ తాలూకా రైతుకాంగ్రెసు సంఘం (పశ్చిమ కృష్ణాజిల్లా) తృప్తికరంగా పనిచేయుటలేనందుచేత, నూతన సభ్యత్వమును చేర్పించ గడువు సమీపిస్తున్నందున సదరు సంఘాధ్యక్షులు రాజీనామా చేయుటవల్ల, సదరు తాలూకా రైతు కాంగ్రెసును మే 31 వ తేదీని రద్దుచేయడమైనది. తిరిగి దిగువ సూచించిన వారిని నూతన కార్యవర్గముగా నియమిస్తూ జూన్ 1 వ తేదీనుండి చురుకుగా పనిచేయుటకు ఏర్పాటు చెయ్యడమైనది.

"శ్రీ ముత్తినేని నాగయ్యగారు (అధ్యక్షులు). శ్రీ బండారుపల్లి కోటయ్యగారు (ప్రధానకార్యదర్శి). శ్రీ కొలుసు లక్ష్మీనరసయ్య (సహాయ కార్యదర్శి) శ్రీయుతులు అనుముల రామగోపాల [illegible] నలబోతు రామనాధం, గడిపూడి రామయ్య, బాకు కోటయ్య, కినపర్తి లక్ష్మయ్య, కాపా లక్ష్మినారాయణ, పొనకా ప్రకాశం. యింటూరు కొండయ్య, గూడూరు సంగిరెడ్డి, కట్టమూరి రామారావు, వాకిరెడ్డి వెంకటసుబ్బయ్య. నాగిపుల్లయ్యగార్లు కార్యవర్గసభ్యులు."

అంబాజీపేటలో హరిజనుల హాస్టల్

అంబాజీపేట, జూన్ 6—

అంబాజీపేట నెహ్రూ హరిజనహాస్టల్ మేనేజర్ శ్రీ తిరుగుళ్ళ నాగన్నగారు క్రింది విధంగా తెలియ జేస్తున్నారు:

"అంబాజీపేట నెహ్రూ హరిజనవసతి గృహముకొ చేరదలచిన బాలబాలికలు జూన్ 15 వ తేదీలోగా తమతమ దరఖాస్తులు పంపాలి. హైస్కూలు మిడిల్ స్కూళ్ళలో చదువ దలచిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తులు పంపాలి. జిల్లాలేబర్ ఆఫీసర్‌గాని, తహసీల్దారుగాని, పోలీసు సర్కిల్ఇన్‌స్పెక్టర్‌గాని. గెజిటెడ్ ఉద్యోగులుగాని యిచ్చిన సిఫార్సుపత్రాలతో పంపిన దరఖాస్తులకు ప్రాధాన్య మివ్వబడుతుంది, దరఖాస్తులు దిగువ చిరునామాకు పంపాలి. తిరుగుళ్ళనాగన్న మేనేజర్ నెహ్రూ హరిజన హాస్టల్ అంబాజీపేట అమలాపురం తాలూకా.'

కోసం పాటుపడుతుంది.

"నేడు ప్రజలలో అసంతృప్తి మితిమీరివున్నది. కాంగ్రెస్ ధనికుల సంస్థగాని ప్రజల సంస్థకాదనే భావం ప్రజలలో దృఢపడుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనికుల పక్షము వహించి, పేదలను, కూలీలను. హరిజనులను హింసిస్తున్నాయి. ఒకప్రక్కను ధరలు పెరిగిపోయి, అవసర వస్తువులు దొరకక కూలీలు బాధపడుతుంటే మరియొకప్రక్క కాంగ్రెసులోనే ముఠాలు పెరిగి తమకు యిష్టములేనివారి నెల్లా కమ్యూనిస్టులుగా చిత్రించి, కూలీలను హింసపెడుతున్నారు. ఇట్టి పరిస్థితులలో కాంగ్రెస్ నిలవాలంటే, పేదల, వ్యవసాయ కూలీల సానుభూతిని తిరిగి పొందాలంటే క్రింది చర్యలను అత్యవసరంగా చేకొనాలి.

"ఆహారధాన్యాలు. వస్త్రాలు మొదలగు జీవితావసరములగు వస్తువుల ధరలను చాలవరకు తగ్గించాలి.

"సరుకు బ్లాక్ మార్కెట్టులోనికి పోకుండా అజమాయిషీ కఠినతరం చెయ్యాలి.

"కూలీలజోలికి పోకుండా పోలీసులను కట్టుదిట్టం చెయ్యాలి. ముఖ్యంగా ఆంధ్రదేశములో కమ్యూనిజము వ్యాపించడానికి కారణం పోలీసు దౌర్జన్యాలే కడుపుకాలే కూలీలను, పేదప్రజలను పోలీసు బలంతో అణచివెయ్యగలం అని తలంచడం తెలివితక్కువ. ఒక్కొక్క క్రొత్త పోలీసు స్టేషన్ ఒక్కొక్క ఫిర్కాను కమ్యూనిస్టు అధీనములుగా మార్చడానికే పనికివస్తుందని నా విశ్వాసం. పోలీసులు (ముఖ్యముగా నేటి భూస్వాముల గొడుగుల క్రిందవున్న పోలీసులు) ప్రజలను దూరంగా తరమడానికే పనికివస్తారు. అందుకే గాంధీజీ అసలు పోలీసులే వద్దన్నారు, ఇది నేటి కాంగ్రెసు పెద్దలూ, ప్రభుత్వాలు మరచారు. ప్రజల అవసరాలను తీర్చడంవల్లనే ప్రజల అనురాగాన్ని పొందగలం. కాని. వారి కష్టనష్టాలను విచారించక పైగా వారిని పోలీసులచేత అణచివేయడం వారిని విరోధులుగా చేసుకోవడమే.

"వ్యవసాయ కూలీలకు కూలీరేటును నిర్ణయించాలి. పనులువుండే కాలంలో యిచ్చేకూలి సంవత్సరము పొడుగునా సరిపోయేదిగావుండాలి. తాలూకా కొక్కటో లేక ఫిర్కా కొక్కటో చొప్పున కూలీల ప్రాతినిధ్యముతో కూలి నిర్ణయ బోర్డులుండాలి. అవి నిర్ణయించే కూలీరేటును నిర్బంధంగా అమలు జరపాలి.

"జమీందారీ చట్టాన్ని వెంటనే అమలు పరుస్తూ ఆ భూమిని నిజంగా భూమిని దున్ని సాగుచేసేవానికే యివ్వాలి. జాతీయ, అంతర్జాతీయ ఉత్పత్తిదార్ల మహాసభలకు వ్యవసాయ కూలీలనుంచే ప్రతినిధులను పంపాలి.

"కౌలుదార్ల చట్టాన్ని వెంటనే చెయ్యాలి. భూమిని కౌలుచేసే రైతుకు ఆ భూమిమీద హక్కు యేర్పడాలి. అతను యెన్నటికినీ తొలగింప బడకూడదు.

"రైతుకు, ప్రభుత్వానికీ, మధ్య దళారీలను (భూస్వాములను) రద్దుచెయ్యాలి, దున్నేవాడిదే భూమి అని ధ్రువంతేవారి ఏ వ్యక్తికి పల్లం 10 ఎకరాలు, మెట్ట 15 ఎకరాలకు మించి భూమి వుండకూడదు.

"నేషనల్ ట్రేడ్ యూనియన్ పద్ధతులమీద వ్యవసాయ కూలీలను ఆర్గనైజు చెయ్యాలి. పాలేళ్ళకు కార్మికచట్టం అనుసరించి న్యాయమైన జీవిత భత్యాలను యివ్వాలి.

హరిజనులకు, వ్యవసాయ కూలీలకు, పేదలకు నివేశనలు, గృహవసతులను, ఇతర అవసరాలను వెంటనే కల్పించాలి. వ్యవసాయ కూలీలలోని గర్భిణీ స్త్రీలకు, ముసలివారికి, బిడ్డలకు, రోగులకు, తగిన జీవనభృతులను ఏర్పాటు చెయ్యాలి, బాలబాలికలకు 16 ఏండ్లు వచ్చువరకు ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించాలి."

మీరు భద్రత సంపాదించే మార్గం?

ఇన్సూరెన్స్: అదే దీనికి సమాధానం. మితవ్యయానికి ఇన్సూరెన్సే మూలసూత్రం. మితవ్యయమే భద్రతకు మహోత్కృష్ట సాధనం. మీరు ఎన్నివిధాల యోచించినప్పటికీ పీటిని త్రోసిపుచ్చడం అసంభవం. భావినిగురించి యోచించవలసివచ్చినప్పుడు ఇన్సూరెన్స్ ఒక ముఖ్య సాధనం.

భావికోసం ఇప్పుడే జాగ్రత పడండి. మీరు భీమా చెయ్యవలసిన సంస్థ

స్టర్లింగ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

హెడ్ ఆఫీసు: న్యూఢిల్లీ

బ్రాంచీలు. ఏజన్సీలు ఇండియా అంతట కలవు.

అగ్ని, ఓడ, విమానం, మోటారుప్రమాదం, వర్క్‌మెన్స్ కంపెన్‌సేషన్ మున్నగు భీమాలనుకూడా నిర్వహిస్తుంది.

కంట్రోలింగ్ ఆఫీస్: 10 లింగిచెట్టివీధి. జి. టి. మదరాస్

దక్షిణ ఇండియాలో బ్రాంచీలు:

బెంగళూర్, కొచ్చిన్, కోయంబత్తూర్, కొలంబో, కుంభకోణం, మధుర, మదరాసు, మంగుళూర్, మరియు విజయవాడ.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:—విజయవాడ

బ్రాంచీలు:—గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.

సీజన్ డిపాజిట్లు

మూడు మాసములనుంచి ఆరు మాసములవరకు సీజన్ డిపాజిట్లు వందరూపాయలకుపైన అంగీకరించబడును.

సం॥ నూటికి రు. 4-0-0 చొప్పున వడ్డీ యివ్వబడును.

సదరు డిపాజిట్లు 31-10-1949 తారీఖు దాటకుండా యుండవలెను.

రు. 10,000 ల అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేటులు యివ్వబడును.

యం. సూర్యనారాయణ, మేనేజింగ డైరెక్టరు.



గ్రంథాలయోద్యమ ప్రగతి

తెలుగునాట విజ్ఞాన ప్రచారానికి ప్రధాన సాధనమైనదని 'సర్వోత్తమ భవన' ప్రారంభోత్సవ సందర్భంలో ప్రముఖుల ప్రశంస

విజయవాడ, జూన్ 3—

"సర్వోత్తమగ్రంథాలయ భవన" ప్రారంభోత్సవ కార్యక్రమము నేటితో పూర్తి అయింది. సభకు శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు అధ్యక్షతవహించారు. శ్రీ పాములపాటి వెంకట కృష్ణయ్య చౌదరిగారు ప్రారంభోత్సవం చేశారు. నూతనరాజ్యాంగంలో ప్రతి వయోజనునకు వోటింగు హక్కు కలదని ప్రతివ్యక్తి తన ఓటును సరిగా వినియోగించుకోవాలంటే, తమచే ఎన్నుకోబడిన శాసనసభ అవలంబిస్తున్న వరిపాలనావిధానమును అర్థము చేసుకోవడం అవసరమనీ అందుకు ప్రతి ఓటరు చదువునేర్చి వుండాలనీ. వయోజనవిద్యాప్రచారంలో గ్రంథాలయాలతో పాటు పత్రికా పఠనముకూడా ముఖ్యభాగమని, సర్వోత్తమభవనం గ్రంథాలయోద్యమ కేంద్రంగా నిర్మాణం చేయడం ప్రశంసనీయమని శ్రీ వెంకటకృష్ణయ్యగారు తమ ఉపన్యాసంలో తెలియజేశారు.

అధ్యక్షులు శ్రీ రామచంద్రరావుగారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రంథాలయాలు మొదలయిన ప్రజోపయోగకరమయిన సంస్థల నన్నింటిని పోషించాలని, వ్యక్తులు ప్రజాసంస్థలను నిర్మించినా వారితర్వాత సంస్థలు మూలబడిపోవడం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వసహాయం, సంపత్తులతో ఈసంస్థలుస్థిరంగావుండడమే కాకుండా అవి బాగా ఉపయోగపడాలన్నారు. దేశంలో గల సంపదఅంతా పట్టణాలకు అప్రయత్నంగా కేంద్రీకరింపబడి పోతూవుంటే, పల్లెటూళ్లు రోజురోజుకు బీదపడిపోతూవుంటే. ఇలాటి సంస్థల భారంకూడా పల్లెటూరివారు ఎంతోకాలం వహించలేరన్నారు.

భవన ప్రారంభోత్సవ సంఘాధ్యక్షులు శ్రీ వల్లూరు కేశవరావుగారు సభ్యులకు, ఇతర అతిథులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు నివేదికను చదివారు. భవన నిర్మాణంలో తోడ్పడిన దాతల పేర్లు ఆర్థికంగాను, వస్తురూపంగా వారుచేసిన సహాయం తెలియజేశారు. అతిథిగృహం, వసతిగృహం, భవనానికి చుట్టూ ప్రహరీగోడ కట్టించవలసివున్నదనీ, ఒక తెలుగు పండితుని, గ్రంథాలయాల శాస్త్రజ్ఞుని నియమించాలని కూడా ప్రస్తుతం భావిస్తున్నారని చెప్పారు.

శ్రీ కొమ్మూరి సీతారామయ్యగారు ఇంతవరకు భవననిర్మాణంలో చేసిన అపరిమితమైన సహాయం కాక అతిథిగృహనిర్మాణానికి 5,000 రూపాయలు, శ్రీ పాములపాటి వెంకట కృష్ణయ్యగారు 500 రూపాయలు, ప్రచార కార్యక్రమానికి పూనుకొనే పక్షంలో మరో 750 రూపాయలు గుంటూరు జిల్లా గ్రంథాలయోద్యమ ప్రచారానికిగాను ఒకరు ప్రణాళికకు ఖర్చులు, వాగ్దానంచేసినట్లు అధ్యక్షులు ప్రకటించారు. శ్రీ గోటేటి జోగిరాజుగారు తమ పుస్తకాల ప్రమాణ హక్కు గ్రంథాలయం వారికిస్తారని కూడా ప్రకటించారు శ్రీ కొమ్మూరి సీతారామయ్యగారు భవనప్రతిష్ఠను తెలుపు ప్రారంభకులకు వందనాలు సమర్పించారు.

శ్రీ పావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రోద్యమానికి పునాది అయిన గ్రంథాలయోద్యమం ఇప్పటికీ కూడా పరిపోషకులు లేకుండా ఉన్నదన్నారు. ఆంధ్రులలో పాఠకులు తక్కువ అని, వయోజన విద్యాప్రచారం ద్వారా ప్రజలలో గ్రంథాలను, పత్రికలను పఠించడంలో ఆసక్తిని కల్పించాలని, తెలుగుదేశం 3 కోట్ల జనాభా వున్నా లక్షప్రతులు చెల్లే పత్రిక ఒకటయినా లేకపోవడం తెలుగు వారు సిగ్గిలవలసిన విషయమని అన్నారు. ఒక్క రాజకీయాలకో, ఒక్క సంఘ సంస్కరణలకో ప్రాధాన్యమియ్యకుండా, రెంటిని మేళవించి, వయోజన కార్యక్రమాన్ని ఏర్పరుచుకోవాలని విద్యాప్రచారాన్ని చేయాలనిఅన్నారు. ఈ రోజు ఆంధ్ర సంస్కృతి పునరుద్ధరణకు దీక్షవింగా పరిగణించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

గ్రంథాలయ భవనసిబ్బందికి, అధ్యక్షులు శ్రీ హరిసర్వోత్తమరావుగారికి, కార్యదర్శి శ్రీ నాగభూషణంగారికి అతిథులకు నూతన వస్త్రాలను ఆంధ్ర గ్రంథాలయసంఘంవారు బహూకరించారు.

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు మాట్లాడుతూ వివిధ రంగాలలో ఆంధ్రోద్యమాలకు గ్రంథాలయోద్యమం ప్రాతిపదిక అన్నారు. తెలంగాణా వాస్తవ్యులు శ్రీ ఎల్లాప్రగడ కృష్ణమూర్తిగారు ఆంధ్ర, తెలంగాణా గ్రంథాలయోద్యమాలను ఏకీకరణంచేసి, విశాలాంధ్ర గ్రంథాలయోద్యమాన్ని స్థాపించాలని, దానిద్వారా భవిష్యత్ విశాలాంధ్ర స్థాపనకు పునాదివేయాలని హెచ్చరించారు.

శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మమ్మగారు ఉపన్యసిస్తూ రాష్ట్రోద్యమానికి ప్రాతిపదిక అయిన గ్రంథాలయోద్యమం దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడడానికి కావలసిన యువవీరులను, పరిపాలనా నిర్వాహకులను తయారుచేయడంలో ప్రముఖపాత్ర నిర్వహించగలదని విశ్వసిస్తున్నా మన్నారు. శ్రీ మారేపల్లి రామచంద్ర కవిగారు ఉపన్యసిస్తూ సర్వోత్తమ భవనం ప్రతిగ్రంథాలయ సేవకునకు గర్వకారణమన్నారు. శ్రీ కె. రామలింగారెడ్డిగారు తెలుగుదేశంలో, గ్రంథాలయోద్యమం రేకెత్తించిన చైతన్యమును గూర్చి ప్రసంగించారు,

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు గ్రంథాలయ భవనానికి తనపేరు పెట్టినందుకు కృతజ్ఞతను తెలుపుతూ, ఒక బ్రహ్మాండమైన ఉద్యమానికి చిహ్నమైన భవనమునకు తనపేరు చేర్చబడ్డందువల్ల తన జీవితం సార్థకమైనదన్నారు. విజ్ఞానికి భవన నిర్మాణానికి పైకి కనవడ్డ వ్యక్తులుగాక ఎందరో అపరిమితమైన సహాయం చేశారని వారందరికీ కృతజ్ఞత ప్రకటించారు.

మద్రాసు ప్రతిని శ్రీ కుమారస్వామిరాజా, బరోడాస్టేట్స్ లైబ్రరీ, శ్రీరాయసం వెంకటశివుడు శ్రీ వేదాంతం మేళం మున్నగుప్రముఖులు శుభసందేశాలు పంపారు.

వందన వాదకంతో భవన ప్రవేశ మహోత్సవ కార్యక్రమం పూర్తి అయింది.

రెండవనాటి కార్యక్రమం వయోజన విద్యా ప్రదర్శనంతో ప్రారంభమైంది. శ్రీ పావిలాల గోపాలకృష్ణయ్యగారు కార్యక్రమం ప్రారంభించారు. శ్రీ పెండెం వెంకట్రాముడు అధ్యక్షత వహించారు. అనంతరం శ్రీ గొర్రెపాటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతను కృష్ణాజిల్లా గ్రంథాలయ మహాసభ జరిగింది. శ్రీయుతులు నాగినేని వెంకయ్య, అంకి నాగేశ్వరరావు, మల్లెల శ్రీరామమూర్తి, అయ్యంకి వెంకటరమణయ్య, పావిలాల గోపాలకృష్ణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావుగార్లు మొదలయినవారు ఉపన్యసించారు.

మధ్యాహ్నం ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ సర్వసభ్య సమావేశం, గ్రంథాలయ వయోజన విద్యాశాఖ సమావేశం జరిగిన తరువాత గ్రంథాలయ ప్రవేశ పట్ట ప్రదానోత్సవం శ్రీ హరి సర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ మారేపల్లి రామచంద్రకవి స్నాతకోపన్యాసం చేశారు. ఈ పట్టభద్రుల ఉత్సాహ శక్తిపైనే గ్రంథాలయోద్యమం భవిష్యత్తు ఉన్నదన్నారు. శ్రీ నాగభూషణంగారు ఈ పటములను ప్రభుత్వం గుర్తించుటకు సంఘం చేసిన కృషిని వివరించారు. రేపేంద్రపాడు, పెదపాలెం తరగతులవలన ఉద్యమంతరిలో జరిగిన మార్పులను కలిగిన ఉత్సాహాన్ని వివరించారు. శ్రీమతి అయ్యదేవర బాల త్రిపురసుందరమ్మ గారి అధ్యక్షతను వీరేశలింగ గ్రంథావళి ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు ప్రత్తి శేషయ్యగారు వీరేశలింగంగారి గుణగణాలను ఆంధ్రాభ్యుదయానికి ఆయన చేసిన సేవను ప్రశంసించారు.

రాత్రి బుర్రకథ చెప్పబడ్డ తరువాత పటమట లంక వ్యాయామ సంఘంవారు వ్యాయమ విన్యాసాలను చూపారు.

మూడవరోజున శ్రీ సత్యనారాయణ రాజశేఖరం, శ్రీ పువ్వుల సూర్యంల పాటకచ్చేరీల తర్వాత విజ్ఞానుల సన్మానంతో సభలు ముగిసినవి.

అజ్ఞాతవాస భంగం

విజయవాడలో యువకుని ఆత్మహత్య

విజయవాడ, జూన్ 2—

మదిర శ్రీరామమూర్తి అనే యువకుడు, కాఫీహోటలులో పని చేస్తుండగా పరిచయస్థులు చూచి ప్రశ్నించినందుకు కించపడి, మచిలీపట్టణం పోయే రైలుబండి క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ యువకుడు తండ్రితో కలహించి యిల్లు విడిచిపెట్టాడనీ, తండ్రి విశాఖజిల్లా చోడవరంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడని తెలుస్తున్నది.

ఆంధ్ర ప్రముఖుల రౌండ్‌టేబిల్ సమావేశం

త్వరలో ఏర్పాటు చెయ్యవలసిందని రాజ్యాంగపరిషదధ్యక్షునికి తూర్పు కృష్ణా భాషారాష్ట్రసమితి విజ్ఞప్తి

బందరు, జూన్ 5—

చెన్నపురిని ప్రత్యేక రాష్ట్రంగా చెయ్యాలని థార్ కమిషన్ వారు చేసిన సూచనను ఆమోదిస్తూ, సత్వరం ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగాలని అగ్రనాయకత్రయంవారు చేసిన సూచనను బలపరుస్తూ నేటి వుదయం జరిగిన భాషాప్రయుక్త రాష్ట్రసమితి తూర్పు కృష్ణాజిల్లా శాఖవారు సమావేశంలో తీర్మానించారు.

ఆంధ్ర శాసనసభ్యులు, ఆంధ్రనాయక ప్రముఖులతో ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై వివాదాలను గురించి చర్చించడం నిమిత్తం త్వరలో ఒక రౌండ్ టేబిల్ సమావేశాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా రాజ్యాంగ పరిషదధ్యక్షునికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం చేశారు.

ఆంధ్రనాయకులందరు ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై త్వరలో ఒక నిర్ణయానికి రావలసిందిగా విజ్ఞప్తిచేస్తూకూడా తీర్మానం చేశారు.

పలువురు సభలలో, పత్రికలలో రాష్ట్రనిర్మాణంపై చేసిన విమర్శలను ఖండిస్తూ పెక్కుమంది మాట్లాడారు.

తెనాలిలో పశువైద్యశాల వార్షికోత్సవం

సంస్థాపకునికి, కవులకు సన్మానం

తెనాలి, జూన్ 5—

తెనాలిలోని శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య నాయుడు పశువైద్యశాల 20వ వార్షికోత్సవం యిప్పటి స్వరాజ్య టాకీస్‌హాలు లో శ్రీ యర్నేని సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను వైభవంగా జరిగింది. సుమారు రెండువేలమంది పౌరులు సభకు హాజరైనారు

ఈ సందర్భంలోనే "గోసేవ" మాసపత్రికను శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యనాయుడుగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ సన్నపనేని వెంకట్రామయ్యగారు అధ్యక్షత వహించారు.

పశువైద్యశాల వార్షికోత్సవాన్ని శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు ప్రారంభించారు. శ్రీ గోగినేని వెంకటేశ్వరరావుగారు గోపతాకనుఎగురవేశారు పశుసంపదను పెంపొందించడానికి మద్రాసు ప్రభుత్వం ఎట్టి కృషి చెయ్యలేదని వక్తలు విమర్శించారు.

శ్రీ యేలెశ్వ శ్రీరాములుగారు శ్రీ వెంకటసుబ్బయ్యగారికి రజతపళ్ళెరంలో సన్మానపత్రం సమర్పించారు. అనంతరం శ్రీ వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షపీఠంనుండి చేసిన ఉపన్యాసంలో ఆయుర్వేద వైద్యప్రాశస్త్యాన్ని ప్రశంసించారు. ఈవైద్యాన్ని మన ప్రభుత్వం తగినంతగా ప్రోత్సహించడం లేదన్నారు. శ్రీ యేలెశ్వ శ్రీరాములుగారిచే నడుపబడుతున్న ఆయుర్వేద పశువైద్యశాలలో జరుగుతున్న కృషిని శ్లాఘించారు. ఈ వైద్యశాలకు కలవారు విరివిగా సహాయం చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

గత 20 ఏండ్లుగా పశువైద్యశాల చేసినసేవను శ్రీ యేలెశ్వ శ్రీరాములుగారు తెలియజేశారు.

పశు అభ్యుదయంగా జరపవలసిందిగా కోరుతూ మంత్రులు శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, మైదు మార్ స్వామిరెడ్డిగార్లు, శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు మున్నగు ప్రముఖులు సందేశాలు పంపారు.

"ఆదర్శ బాలికా పాఠశాల" సంస్థాపకులు, ప్రధానోపాధ్యాయులు శ్రీ యలమంచిలి వెంకటప్పయ్యగారు, జాతీయ పశు వైద్య విద్యార్థులు, శ్రీ గోగినేని వెంకట సుబ్బయ్యగారిని సన్మాన పత్రాలు సమర్పించారు.

తరువాత శ్రీ యెర్నేని సుబ్రహ్మణ్యంగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఆయుర్వేద ప్రాశస్త్యాన్ని గురించి చెప్పి ప్రభుత్వం, ప్రజలు ఆ విధానాన్ని ఆదరించి ప్రయోజనం పొందవలసిందిగా హెచ్చరిక చేశారు.

శ్రీ మేకెర్ల శ్రీరాములుగారి కృషిని ఆయన అభినందించారు.

అనంతరం శ్రీ వెలువోలు సీతారామయ్యగారి అధ్యక్షతను కవి సన్మానం వైభవోపేతంగా జరిగింది. పిమ్మట కవులకు నూట పదహార్లు పండితకాలువలు సమర్పింపబడినవి.

చిత్రకళా విశారద శ్రీ గోలి శేషయ్యగారికి కూడా సత్కారంజరిగింది.

విద్యార్థిని జె. కన్యాకుమారికి కూడా ధన సహాయం చెయ్యబడింది.

విజయవాడ అరుణోదయ సంగీత నాట్య మండలివారి భరతనాట్య ప్రదర్శనంలో కార్యక్రమం ముగిసింది.

సభా కార్యక్రమం ప్రారంభం కాకముందు శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య నాయుడుగారిని, ఆయన అన్నకుమారుడు శ్రీ వెంకటేశ్వరరావు చౌదరిగారిని మోటారుకారులో ఊరేగించారు.

సన్మానం జరిన కవుల-శ్రీయుతులు తుమ్మల సీతారామమూర్తి చౌదరి, ఏటుకూరి వెంకట నరసయ్య, మాదవపెద్ది బుచ్చి సుందరరామశాస్త్రి, పెనుమర్తి కామేశ్వరరావు, జి. జాషువ, ఇంవాల..., జి. వెంకట కృష్ణరావు, కొనరాజు రాఘవయ్య చౌదరి, వెలగపూడి దానయ్య చౌదరి, వల్లమూడి వెంకటరత్నం, తుర్రా వెంకట సుబ్బారావు, శ్రీ మతి ఎర్నేని శేషమాంబ, కొడాలి లక్ష్మీనారాయణ మిక్కిలినేని భగవంతరావు, భల్లం జానకి రామరాజుగార్లు.

కీర్తిశేషులు

శ్రీ గుడిసేవ సుబ్బయ్యగారు

పెదపులివర్రు, జూన్ 6—

ఆంధ్ర రాష్ట్ర కళావంతుల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ గుంటూరు నాగభూషణంగారు ఇది ప్రకటన చేస్తున్నారు:

"గుడిసేవ సుబ్బయ్యగారి మరణవార్తవిని, కళావంతుల సంఘములో దుఃఖించనివారుండరు ఈ సంఘానికి ఆయనలేని లోటు ఎన్నటికి తీరదు సంస్కరణ సంఘానికి ఆయన చేసినసేవ మరపరానిది. ఈ పావనమూర్తి ఆత్మకు శాంతి ఒసగునాక అని భగవంతుని ప్రార్థిస్తు వారి కుటుంబమునకు సంతాపము తెలియజేయుచున్నాను."

మద్రాసు, జూన్ 7—

తిరువాన్కూర్ మహారాజా సపరివారంగా నేటి ఉదయం ప్రత్యేక విమానంలో తిరువేంద్రం బయలుదేరి వెళ్ళారు.

టి. ఎస్. ఎల్. సి. పరీక్షా ఫలితాలు

మద్రాసు, జూన్ 6—

గడచిన ఏప్రిల్‌లో జరిగిన టీచర్స్ స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ పరీక్షలలో (సెకండరీగ్రేడ్) ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లు క్రింద తెల్పబడినవి:—

11626 to 38 40 41 42 44 47 to 51 55 56 60 61 64 66 to 78 80 to 85 87 88 90 to 92 94 to 97 99 to 701 03 05 09 11 15 16 18 20 to 24 27 30 35 36 38 42 to 46 48 52 55 57 59 to 62 64 to 72 74 to 76 78 to 83 85 89 to 96 98 99 801 to 803 05 08 12 15 to 21 25 28 30 32A 33 to 38 41 to 48 50 to 52 54 to 57 59 to 61 64 67 70 to 81 84 85 87 to 90 92 to 95 97 to 908 10 12 13 15 21 22 27 29 30 33 35 39 to 42 44 46 to 52 54 55 57 59 60 61 62 66 68 69 71 72 73 75 79 82 to 85 88 90 to 94.
12,000 04 to 06 09 12 14 16 to 21 23 25 27 28 31 32 34 to 37 43 44 47 48 51 52 53 58 to 60 62 64 to 68 70 to 73 75 79 81 to 83 85 to 88 90 to 96 102 to 104 07 10 11 13 14 15 17 20 22 24 25 26 29 31 32 34 37 39 40 42 45 47 55 60 61 68 69 72 75 76 78 85 86 95 202 03 05 07 10 11 13 14 16 to 18 21 to 24 26 28 29 30 32 33 34 35 38 40 45 to 51 54 to 58 60 to 62 65 67 to 72 77 80 82 87 89 to 12304 06 to 13 16 to 18 19 21 22 27 29 to 34 37 50 41 to 43 45 to 51 55 to 57 62 63 66 to 68 71 76 to 78 80 to 82 85 90 92 98 99 12400 to 406 08 to 15 17 19 to 23 26 to 33 35 37 to 40 43 45 to 47 49 51 52 54 to 57 60 to 62 67 70 to 77 79 to 96 98 to 501 12 16 to 19 25 26 29 to 39 41 to 43 45 46 49 51 to 57 59 62 to 64 66 67 70 72 73 78 80 81 88 92 to 97 601 04 06 07 09 11 12 13 15 18 20 21 24 25 27 29 30 32 33 34 36 39 to 52 55 60 61 62 64 to 72 74 75 76 78 to 81 84 to 86 88 89 92 to 95 97 98 708 to 710 12 15 19 to 25 29 31 32 34 to 36 38 40 to 46 49 to 53 55 to 59 62 to 65 67 to 70 72 73 76 to 82 84 85 87 to 89 91 92 93 95 96 99 to 801 03 to 05 09 to 11 13 to 15 17 to 19 21 to 24 26 28 to 36 38 to 54 56 to 68 70 to 76 78 80 to 84 86 to 93 95 97 to 99 12903 05 07 to 09 12 14 to 17 20 21 23 25 to 27 31 32 35 to 42 45 to 47 52 to 65 67 to 71 72 to 76 79 80 83 85 88 92 to 94 96.
13002 to 13008 10 12 13 15 15A 17 to 21 23 25 26 28 30 to 37 39 42 45 to 48 51 55 60 61 62 63 67 68 70 71 73 74 76 to 79 83 84 87 to 90 94 13101 02 05 08 18 22 23 26 31 to33 35 to 38 40 to 43 45 46 48 to 58 60 61 63 69 70 72 to 74 76 79 81 85 89 to 205 07 to 20 22 24 26 to 31 34 37 to 53 55 56 58 59 61 to 75 77 to 82 84 to 300.
01 to 06 08 to 18 20 22 to 27 29 30 32 to 36 38 40 to 50 53 to 60 63 64 68 70 72 73 75 to 78 80 81 83 84 86 87 to 13404 07 10 12 to 30 36 to 42 44 to 57 59 to 61 63 to 65 68 to 73 76 78 79 83 to 86 90 95 97 to 505 07 to 19 21 23 to 34 38 to 53 55 to 57 59 61 63 to 65 67 to 78 81 to 88 90 to 96 599 to 620 23 to 25 28 29 31 to 37 39 to 45 47 to 52 54 to 68 71 73 to 79 81 83 to 86 88 to 95 97 to 711 13 to 15 17 18 20 to 28 30 32 34 to 36 37 to 41 43 44 46 47 50 51 53 to 55 60 64 70 76 77 79 to 81 86 89 to 93 95 97 to 99 801 04 06 16 18 19 22 30A 30C 31 to 34 36 to 45 47 to 65 67 68 71 to 86 88 to 901 04 to 20 23 25 to 30 32 33 35 to 41 44 to 49 51 to 53 55 to 59 65 to 70 72 to 75 79 80 82 84 to 88 91 95 to 98.
14007 08 10 to 20 23 to 25 27 to 30 34 39 41 43 47 50 51 55 to 58 60 to 63 65 67 68 70 71 73 to 75 77 79 to 83 87 88 92 94 95 97 to 102 05 06 08 to 118 20 23 24 27 30 31 33 35 to 51 54 55 57 to 60 62 to 70 72 to 74 77 to 79 81 84 to 88 93 to 202 04 to 06 08 09 11 12 14 15 17 19 to 21 23 to 25 27 to 29 31 to 33 35 to 38 42 to 45 47 to 49 54 55 62 66 to 68 72 74 to 77 79 83 84 86 to 92 94 95 98 99 14300A to 311 13 14 16 17 19 to 22 24 to 35 37 42 46 48 49 51 52 55 57 58 60 to 71 74 76 77 79 81 to 84 86 to 14406 08 to 10 12 to 21 23 to 30 32 to 35 37 to 40 42 to 45A 50 to 56 58 to 65 67 68 70 to 81 84 to 89 91 93 94 96 to 507 09 11 to 26 28 30 to 33 35 to 44 46 to 51 53 56 57 59 to 64 70 71 74 to 76 78 81 84 to 86 89 90 92 to 93C 96 97 99 14600 01 03 05 06 07 07B 610 11 13 17 18 22 23 28 33C 36 37 38 41 42 43A 45 48 to 50 52 53 55 57 59 61 to 70 72 74 75 75B 80 84 88 to 92 95 14700 04 09 16 18 721 to 24 26 28 30 32 41 45 49 52 54 55 61 62A 63 64 66 to 69 72 to 77 79 80 84 86 90 93 98 99 801 06 to 09 11 12 14 to 20 29 to 31 36 39 to 42 46 54 56 57 60 61 62 63 64 67 74 75 76 81 83 85 to 88 92 94 95A 95C 95E 95F 96 97 14912 16 17 19 21 22 25 28 31 40 42 43 45 to 53 65 69 77 to 82 84 87 to 89 91 93 96 97 98 15003 08 13 to 16 19 22 23 25 26 28 29 30 31 34 35 37 38 39 42 44 to 46 48 49 51 to 55 58 59 61 63 to 64B 66 to 68 74 75 75B 77 77B 78 80 81 83 84 85 86 87 88 89A 90 92 95 96A 96B 96F 97A 99 15100 01 to 03 06 to 08 10 to 11 15 to 20 22 22A 23 26 27 28 30 32 33 35 to 37C 40 to 43A 45 46 47 50 51 52 54 55 58 61 64 65 66 68 71 to 73 74D 75 76B 78 79 81 83 to 90 94 to 94E 95 99 200 02 to 06 08 11 12 16 18 19 20 23 to 25 27 28 30 31 31A 31B 34 to 36 38 40A 41 to 43 44 47 49 50 53 57 58 61 to 63 66 69 72 to 74 77 to 80 82 83E 84 86E 88 89 95 97 301 to 04 06 07 10 11 13 15 16 18 to 20 23 24 26 to 30 34 36 38 to 39A 41 to 44 47 to 50 52 52A 52E 52F 53 to 55 56 57 61.

పత్రికలు ప్రచురించే ప్రకటనలపై పన్ను

పత్రికాధిపతుల నిరసన

మద్రాసు, జూన్ 6—

ఇండియన్, ఈస్టరన్ న్యూస్‌పేపర్ సొసైటీకి చెందిన మద్రాసు రీజియనల్ కమిటీ శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్ అధ్యక్షతను నేడు "కస్తూరి బిల్డింగ్స్"లో (చెన్నపురి) సమావేశమై ఎన్నిరాయబారాలు పంపినా లెక్కచేయక పత్రికలలో ప్రచురింపబడే ప్రకటనలపై పన్ను విధించడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఆందోళన తెల్పుతూ ఒక తీర్మానం చేసింది.

ప్రపంచంలో ఎక్కడా ఇట్టిపన్ను విధించబడడంలేదని పునరుద్ఘాటిస్తూ ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం ఈ చర్యను విరమించుకోడానికి తాము తగు సాధనోపాయం చూడవలసి వుంటుందని ఆ తీర్మానంలో పేర్కొనబడింది. ప్రభుత్వ నిర్ణయంలో మార్పులేనిపక్షంలో మంత్రులకు, శాసన సభ్యులకు సంబంధించిన కొన్ని వార్తలు యికమీదట ఉచితంగా ప్రచురించబడవనిసూచించబడింది.

ఆహారధాన్యాల ధరలు

వివరాలు సేకరించడానికి భారతవాణిజ్యమండలి కృషి

మద్రాసు, జూన్ 6—

దేశంలో ఆహారధాన్యాల ధరల వివరాలు తెలియజేయాలని ఇండియాలోని వివిధ వాణిజ్య సంస్థలను భారత వాణిజ్యమండలి కోరినట్లు తెలుస్తున్నది.

ఆహారధాన్యాల క్రయవిక్రయాలకు ధరలలో వ్యత్యాసం చాలా వుంటున్నదని, సేకరణ పంపకం, రెండు ప్రభుత్వమే చేస్తున్నప్పుడు ప్రైవేటు వర్తకుల కంటె ఎక్కువ లాభాలు సంపాదించడానికి అవకాశం యివ్వబడినదని భారతవాణిజ్య మండలికి ఫిర్యాదులు వచ్చాయి ఈ ఫిర్యాదులపై 1948-49 సం॥ లో ఆహారపదార్థాల కొనుబడి ఖరీదును, ప్రభుత్వ ఏజన్సీల ద్వారా రేషనుషాపులకు ఏ ధరకు సప్లయి చేసినది. యితర చిల్లరవర్తకుల ద్వారా ఏ ధరలకు లభించింది వివరాలను తెలియజేయాలని వివిధ వాణిజ్య సంస్థలను భారత వాణిజ్యమండలి కోరినది.

మద్రాసు, జూన్ 6....

నుంగంబాకంలోని (చెన్నపురి) కార్పొరేషన్ హైస్కూలులో ఫోర్త్ ఫారంలో ఈ యేడాది నుంచి తెలుగు తరగతులు ప్రారంభించవలసిందిగా ఉత్తరువు చెయ్యబడింది, ఆరవ ఫారంలో ప్రత్యేకంగా విద్యార్థులకు తెలుగు తరగతులు ప్రారంభించవలసిందనికూడా ఉత్తరువు చెయ్యబడింది.

ఈ హైస్కూలులో ఫస్ట్ ఫారంనుంచి థర్డ్ ఫారంవరకు యిదివరకోనే తెలుగు తరగతులు ప్రారంభించబడినవి.

విపణి వీధి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 7—

		అమ్మకం ఎన్ను	రు. అ. పై.
నవరం చిల్లరధర			76 12.0
పాత్ర బంగారం			120 0.0
మూసా బంగారం			118 4.0
వెండి పందతులాలు			191 0.0
వెండి తులం			1.15.0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు			
బజారు ధర	172-0.0	175 0.0	
వేరుశెనగనూనె బజారు ,,			
(గ్యారంటి)	358-0.0	35.. 0.0	

ఆముదం

"తిరుపత్తూరు"		
500 పౌన్లు) బారువ	310.0.0	315.0.0
"ఓగోలు"		325.0.0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గరిటెలు 1 కి	31. 8.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	94. 0.0
హాస్పేట (2 అందరు)	94. 0.0
చిల్లర ధర) వీశె 1-కి	1. 5.0
బోరా (25 పౌనులు)	12. 0.0
సుగర్ (క్యాండీకి ,,	13. 0.0
వవర్ సుగం (క్యాడీ) ,,	13. 8.0
ఏసీ సుగర్ (క్యాడీ) ,,	18. 8.0

న్యూయార్క్ ప్రత్తి [జులై]

న్యూయార్క్, జూన్ 6—

నేటి ఓపెనింగు	32.24
నేటి క్లోజింగు	32.21

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి బుధవారం జూన్ 8-వ తేదీ

ద్వాదశి పగలు 9.58 గంటలవరకు

స్వాతి నక్షత్రం పగలు 12.58 గంటలవరకు

వర్జ్యం: సా॥ 6-9 నుంచి 7.37 గంటలవరకు

రేడియో

(గురువారం, జూన్ 9)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 వీణ. ఫిడేలు: విజయ విద్యాంసులు; 7-30పాట: కారుమంచి సామ్రాజ్యం; 8.15 ఫిడేలు: దాగంటి గంగరాజు; సాయంకాలం 5.30 పాట: కారుమంచి సామ్రాజ్యం; 6.10 స్థానిక ప్రకటనలు: వాతావరణము; 6-20 ఫిడేలు: దాగంటి గంగరాజు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు; 7.45 మన ఆహారస్వరూపము-ప్రసంగం: పి. వీరయ్య: 8.0 "సున్నేతి": రూపకము: 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా: 8.30 "కల్పలత": రికార్డులు: 9.15 సాంగి: విజయ విద్యాంసులు; 9.30 రికార్డులు; 10.0 ముగింపు.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 పాట: తిరువాడి ఎస్. కృష్ణమూర్తి; 8.15 సినిమా రికార్డులు:

211.3, 41.32 మీటర్లలో 12-30 పాట: జయభాగ్యం; 1.40 రికార్డులు; 5.30 నాగస్వరం: పి. ఎస్. గోవిందస్వామిపిళ్ళై; 6-10 స్థానిక ప్రకటనలు; 6.15 వాతావరణము - వాణిజ్య వార్తలు: 6.20 పాట: తిరుపత్తూర్ భాగ్యలక్ష్మి; 7.0 జంత్రసమ్మేళనము; 7.30 రికార్డులు; 8.15 వేణువు: రాగం, పల్లవి టి. ఆర్. రాధాకృష్ణన్.

41.32 మీటర్లలో ఉదయం 7 తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 ఫిడేలు: ఆర్. ఎల్. కృష్ణమాచారియార్:

31.28 మీటర్లలో 1.0 మహిళామండల కార్యక్రమం; 1.50 తెలుగులో వార్తలు; 2.0 దిల్‌రూబా: విజయ విద్యాంసులు; 2.15 వీణ: లలితాబాయి సామన్నా; 2.45 రికార్డులు; 4.0 పాట: కె. జి. శివన్.

60.98 మీటర్లలో 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.45 వెంకితెం. చిత్ర సమీక్ష: ఎస్. అన్నపూర్ణాదేవి; 9.30 పాట: మధుర హరిహరయ్యర్: 10.10 రికార్డులు; 10.30 ముగింపు.

తెలుగు సీమలో హరిజనాభ్యుదయోత్సవాలు

మద్రాసు, జూన్ 5—

మే 30 వతేదీన దిగువ గ్రామాలలో హరిజనాభ్యుదయోత్సవాలు జరిగి నట్లు మాకార్యాలయానికి వార్తలు వచ్చినవి — (ఎడిటర్)

హరిపురం (కోటబొమ్మాళితాలూకా) ముండ్లమూరు, ..., సోంపేట, కాశాపాటి, పాతపట్నం, కశింకోట, గూడూరు, పెదకన్నలి, పత్తికొండ, వేలేరు (నూజవీడు తాలూకా) నెల్లూరు, ..., తుని, ..., తుళ్ళూరు.

మద్రాసు, జూన్ 6—

జూన్ రెండవ తేదీనుంచి మోటారుకార్లకు ఎమ్. ఎస్. జె సీరీస్ క్రింద 32 మోటారుకార్లు రిజిస్టరు చెయ్యబడినవి. ఎమ్. ఎస్. పి సీరీస్ కింద 9999 నెంబర్లు రిజిస్టరు చేయబడిన కారణంగా కొత్త సీరీస్ ప్రారంభించబడినవి.

"స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు"

[1949 మే 1 నుండి ధరల తగ్గింపు]

గ్యారంటీమైన మేలురకం ఎల్లప్పుడూ లభించు

అందుబాటు వుంటవి

ఆకర్షణీయమైన అనేకరకములు. పాత్రకు తగ్గ తూకం, సరసమైన ధర.

మాన్యుఫాక్చరర్స్ షో రూముకు ఒకసారి రండి: ఇండియన్ మెటల్ & మెటలర్జికల్ కార్పొరేషన్

(1) 498, మింట్ స్ట్రీట్, మద్రాసు-3.
(2) 24/522, బిగ్‌బజార్‌స్ట్రీట్, కోయంబత్తూరు.
(3) నెం. 169/1429-30, మెయిన్‌రోడ్ బజారు వద్ద, శివపేట, సేలం.
(4) (శ్రీ అగస్త్య ఏజెన్సీస్) 67, సౌత్ కార్ స్ట్రీట్, చిదంబరం.
(5) ఇండస్ట్రియల్ సర్వీసెస్, 12-ఎ, మీనాక్షి కోయిల్‌స్ట్రీట్, (అన్ష్ చిత్రా స్ట్రీట్, సౌత్ ఎక్స్‌టెన్షన్) మదురు.
(6) ది కన్నడ కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్, 61. టాంక్ బండ్ రోడ్, రామకృష్ణపురం. బెంగుళూరు సిటీ.

మా సరకులు అమ్మేవా రందరివద్ద తగ్గింపు ధరలకు దొరకును.

గోల్డన్ డైమండ్ వుంగరం



దూపువారు ... వుంగరం ... రాళ్ల ... ప్రకాశించును. గోల్డ్ బంగారుతో కట్టబడినది. గ్యారంటీ. ... చాలా ప్రీతిగా వుపయోగించెదరు. ... రవ్వలవలె ప్రకాశించును. 9 రాళ్ల ... రు. 3-12-0. 7 రాళ్ల తెల్లకమ్మలు ... చంద్రలేఖ గోల్డన్ గాజులు ...

టి. ఆర్. రాయల్ కంపెనీ,

3, కృష్ణప్పనాయకన్‌టాంక్‌వీధి. ... మద్రాసు

హరిజాంటల్ కోల్డ్ స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు 8/9 అండ్ 10/11 హార్స్ 15/20 బ్రేక్ హార్స్, కావారకం సి. డి. టీ. యస్. ... మోడల్) 12/15 హెచ్.పి. మరియు 6 H. P. ... ..., వలయువారు: సూర్యా ... 20, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాస్ 1 ...

మీరుకూడా సినిమాతార కావచ్చు



మీరు సినిమా నటుడులేక నటీమణిగా నెలకు రు. 100/- మొదలు రు 1,500/- వరకు ఆర్జించదలచినచో నేడే మాకు వ్రాయండి. మీరు పెద్ద చదువు చదవక పోయినా చిక్కులేదు. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

DIRECTOR:
National Film Corporation, Halka No. 18, (A. M.) Jullundur City.

నెరసిన కురులులేకుండా చేసికొనండి

రంగులను వాడకండి: ఆయుర్వేదరీత్యా కావ్యంగా తయారుచేసిన మా సువాసన నూనెను ఉపయోగించండి. మీ నెరసిన కురులను అరవై ఏళ్ళ పర్యంతం నల్లగా నిగనిగలాడుతూ వుండేటట్లు చేసుకొనండి. మీ దృష్టి చక్కబడుతుంది. మీ తలనొప్పి తగ్గుతుంది. కొంచెంగా మాత్రమే నెరిస్తే రు. 2-8-0లు విలువచేసే సీసాను కొనండి. అంతకంటె ఎక్కువ నెరిస్తే రు. 3-8-0 సీసా కొనండి. తల చాలాభాగం నరిస్తే అయిదు రూపాయలు సీసా కొనండి. మందు పనిచెయ్యకపోతే రెట్టింపు ఖరీదు వాపసు.

SHRI INDRA PHARMACY
(109) P. O. Begusarai (Monghyr.)



ESTD. 1944 REGD NO.
FIRM REGD. 2283 48 520;2689;1038

ప్రకటన

శ్రీ రామకృష్ణా అండ్ కో.,

జట్కాల నిర్మాణదారులు - - విరుదునగరం - - ఎస్. ఐ ఆర్.

1949 సం. జూన్ నెల 8 వ తేదీనుండి గుంతకల్లులందు (ఎం. అండ్ ఎస్. ఎం రైల్వే) మాయొక్క శ్రీ రామకృష్ణా అండ్ కో, జట్కాల కర్మాగారము బ్రాంచి ఆరంభిస్తున్నాము.

శ్రీ రామకృష్ణా అండ్ కో

పార్ట్‌నర్సు,

C. V. DURIRAJLU NAIDU M. NARAYANASAMY
C. VEERASAMI C. V. VEERAMMAL

పూవు విూ అదృష్టము చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ నగిమైన చర్యగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ క్షేమము ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగును, మీ ఉద్యోగము విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహము లేవైన వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపుకు చేయబడుగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన లోగట్టు మీకు తృప్తిగా నుండని యెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.

Shree Swami Satyanarain Jyotish Ashram (A.P.M.), Hoshiarpur.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Com pound "CLUB HOUSE", Mount Road. Madras.

Andhra Prabha, Madras. ★ ★ ★ THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి సంచిక
12 134
6 పేజీలు వెల ::
:: ఒక అణా
మద్రాసు గురువారం
9-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు శం 6810

ఖైదీకి మామిడిపండ్లు

లోహియాకు నెహ్రూ ఉపాయనం

న్యూ ఢిల్లీ, జూన్ 8—

ఢిల్లీ జిల్లా జెయిలులో డిటెన్షన్‌లో వున్న సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియాకు ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ కలసి ఒక మామిడిపండ్ల బుట్టను పంపారు. దీనిని డాక్టర్ లోహియా సోమవారంనాడు అందుకున్నాడు. పండిట్ నెహ్రూ స్వంత సిబ్బందిలోని ఒక వ్యక్తి ఈ బుట్టను జెయిలుకు తీసుకొనివెళ్ళారు.

రైల్వే కార్మికులు

వేతన నిర్ణాయకసంఘం శిఫారసులలో వైపరీత్యాల పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 7—

రైల్వేలకు సంబంధించినంతవరకు కేంద్ర వేతన నిర్ణాయకసంఘం వారి శిఫార్సులలోగల వైపరీత్యాలనుపరిశీలించడానికి ఇండియాప్రభుత్వం కార్మిక శాఖఉద్యోగి మిస్టర్ యస్. జీజీభాయ్ అధ్యక్షతకు ఒక [illegible] సంఘాన్ని ఇండియా ప్రభుత్వం నియమించింది.

రైల్వే వర్కర్ల పట్ల శ్రద్ధగల సంస్థలవారు ఈ విషయాన్ని గురించి జూన్ 15 వ తేదీలోగా తమ అభిప్రాయాలను పంపవలెనని ఈ సంఘం కోరింది.

కలకత్తా యూనివర్సిటీ ఆర్థిక వ్యవహారాలను గురించి విచారించడానికై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంచే నియమించబడిన ఉపసంఘం తొలిసారిగా సోమవారంనాడు సమావేశమైంది.

కమ్యూనిస్ట్ చైనాతో స్నేహమే బ్రిటన్ విధానమట

అయితే, హాంగ్‌కాంగ్ రక్షణకు సర్వసన్నాహాలను చేసుకొనగలదట

బ్రిటన్ రక్షణశాఖా మంత్రి మిస్టర్ అలెగ్జాండర్ ప్రకటన

హాంగ్‌కాంగ్, జూన్ 8—

చైనాలో ఏ ప్రభుత్వం అధికారంలో వుంటే ఆ ప్రభుత్వంతో సాధ్యమైనంతవరకు స్నేహపూర్వక సంబంధాలను కలిగి వుండడమే బ్రిటన్ లక్ష్యమని హాంగ్‌కాంగ్ దీవిరక్షణలను పరిశీలించడానికి యిక్కడికి వచ్చిన బ్రిటన్ రక్షణ శాఖామంత్రి మిస్టర్ ఎ. వి. అలెగ్జాండర్ అన్నాడు.

పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ చైనీస్ అంతర్యుద్ధంలో తటస్థ వైఖరిని అవలంబించడమే బ్రిటన్ విధానమని చెబుతూ హాంగ్‌కాంగ్‌పై దాడి జరుగగల పక్షంలో దానిని ప్రతిఘటించగల స్తోమతు బ్రిటన్‌కు కలదని ధ్వనించే విధంగా మిస్టర్ అలెగ్జాండర్ సమాధానమిచ్చాడు.

శాంతి కోసం బ్రిటిష్ ప్రభుత్వంకంటే పాటుపడుతున్నవారెవ్వరూ లేరని, ఇకముందు కూడా బ్రిటన్ ఇలాగే కృషిచేయగలదనికూడా ఈసందర్భంలో అన్నాడు.

చైనాలో కొత్తగా కొలుకుతీసుకోబడిన ప్రాంతాలపై ముట్టడి జరగడమే సంభవిస్తే అది యుద్ధప్రకటనగా భావించబడదా అని ప్రశ్నించగా, మిస్టర్ అలెగ్జాండర్ ఇలా అన్నాడు.

"దాడి జరిగినపుడు సర్వసాధారణంగా జరిగేదేమిటి, ఆ దాడి ఎందుకు జరిగిందో, ఎలా జరిగిందో విచారించవలసి వుంటుందిగా అలాగే అన్ని విషయాలు పరిశీలించి, అప్పటికనువైన విధానాన్ని అనుసరిస్తాము.

చైనీస్ అంతర్యుద్ధంలో పూర్తిగా తటస్థ వైఖరిని అవలంబించడమే బ్రిటన్ విధానమని నొక్కివక్కాణిస్తూ, హాంగ్‌కాంగ్ దీవిపై దాడి జరిగినపుడు దాని రక్షణకు బ్రిటన్ అనుసరించగల వైఖరిని సంబంధించి పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సరాసరి సమాధానమివ్వడానికి ఆయన నిరాకరించాడు.

ప్రస్తుతం అత్యంత కల్లోలితంగా వుండి అమిత కష్టాలకులోనైన ప్రాంతమిది కావడంచేత తాను రక్షణ శాఖామంత్రిని కనుక పరిస్థితిని తెలుసుకోవడానికి యిక్కడికి వచ్చినానని అన్నాడు.

కొత్తగా కొలుకు తీసుకొబడిన ప్రాంతాలలో తాను జరిపిన పరిశీలన పూర్తిగా తృప్తికరించిందని, తాను ఎవరెవరితో సంప్రతించాడో వారందరు అప్రమత్తులై వున్నట్లుకూడా తనకు విశ్వాసం కలిగిందని అన్నాడు.

హాంగ్‌కాంగ్ దీవిరక్షణకు అక్కడగల నౌకా, సైనిక, వరాతిదళాలు సరిపోగలవా అని ప్రశ్నించగా "మాకుగల సాధనసంపత్తి అంతా ఇదే కాదుగా" అని మాత్రమే అలెగ్జాండర్ జవాబు ఇచ్చాడు.

అదనపు దళాలను పంపే విషయాన్ని నిర్ణయించవలసింది ఒక్క బ్రిటిష్ ప్రభుత్వమేనని వివరిస్తూ హాంగ్‌కాంగ్‌రక్షణకై తాను చేసుకొన్న నిర్ణయాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించాడు.

హాంగ్‌కాంగ్ విషయమై డొమినియనులతో సంప్రతింపులు జరిగినవా అని ప్రశ్నించగా ఇలా అన్నాడు:—

"అందరికి సంబంధించిన సమస్యలలో ఒక్కదాని విషయంలోనైనా డొమినియన్ ప్రభుత్వాలతో సంప్రతింపులు జరగకుండా వుండవు."

హాంగ్‌కాంగ్ విషయమై అమెరికాతో బ్రిటన్ సమాలోచనలు జరుపుతున్నదాఅన్న మరొక ప్రశ్నకు ఈ విషయాన్ని ఉభయదేశాల విదేశాంగ కార్యాలయాలను అడగవలసి వుంటుందని అన్నాడు.

హాంగ్‌కాంగ్ విషయమై కమ్యూనిస్టు రేడియో చేస్తున్న వ్యాఖ్యానాలను గురించి తానేమీ చెప్పజాలనని, ఆ వ్యాఖ్యలను తాను పరిశీలించవలసి వుంటుందని అన్నాడు.

దూరప్రాచ్యంలో బ్రిటన్ అనుసరించగల విధానాన్ని గురించి, దూరప్రాచ్యంగల తన ప్రతినిధుల దృక్పథంతో బ్రిటిష్ ప్రభుత్వం ఏకీభవించలేకుండా వున్నదన్న వదంతులను ఆయన ఖండించాడు.

యాంగ్సీనదిలో కమ్యూనిస్టులచే ముంచివేయబడిన "ఎమెథిస్టు" నౌక విషయమై రాయబారాలు జరుగుతున్నవని వివరిస్తూ, వాటి ఫలితాన్ని గురించి తానేమీ జోస్యం చెప్పజాలనని అన్నాడు.

పత్రికా విలేఖరులతో ముచ్చటించిన పిమ్మట నౌకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమెథిస్టు నావికులను పరామర్శించివచ్చాడు.

ఆసియా పునరుద్ధీపనకు జనరల్ స్మట్స్ విలాపం

ప్రపంచానికి మహావిపత్తు సంభవించనున్నదట

లండన్, జూన్ 7—

ఆసియాలోని పరిణామాలు కొన్ని శతాబ్దాలుగా ప్రపంచ చరిత్రలోనే కని విని యెరుగని మహోపద్రవకర పరిస్థితిని కల్పిస్తున్నాయని నేడిక్కడ జనరల్ స్మట్స్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో హెచ్చరించాడు.

ఏదో కీడు మూడనున్నదన్న భయం నేడు సర్వత్రా వ్యాప్తమై వున్నదనీ, లోలోపల ప్రపంచం కుతకుత లాడుతున్నదనీ జనరల్ స్మట్స్ పేర్కొన్నారు కూడా.

పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, దక్షిణాఫ్రికా మాజీ ప్రధాని కింది భావాలనుకూడా వెల్లడించాడు:

"ఆసియానుంచి యూరోపియనులందరినీ గెంటివేస్తున్నారు. మానవాళిలో మూడింట రెండువంతులు ఆసియాలోనే కలరు. ఈ ప్రాచ్య ప్రజాకోటిలో ఒక కొత్త జాతీయత తలయెత్తుతున్నది. ఇది ఎవ్వరికీ అంతు పట్టనంటి, ఘోరప్రమాద పరిస్థితి. ఒక శతాబ్దానికి పైనుంచీ ఆసియా ప్రజాకోటికి యూరోపియనులే, తమ శక్తి యుక్తులతో, సాధన సంపత్తులతో నాయకత్వం వహిస్తున్నారు. ఇట్టి యూరోపియనులే ఈ నాడు [illegible]. చైనాలో ఏమి జరగబోతున్నది? ఏమో, అది ఆ పరమాత్మునికే ఎరుక: ఈ పరిణామం ముందు యూరోప్‌లో జరుగుతున్న సంఘటనలు ఎంతో అప్రధానమైనట్టివి."

దక్షిణాఫ్రికాలోని భారతీయులను గురించి పత్రికా విలేఖరులు ప్రశ్నించగా జనరల్ స్మట్స్ ఇలా అన్నారు: "జాతివిభేదం ఒక సమస్యగా పరిణమించక తప్పదు. కాని, అది పరిష్కార సాధ్యమైనదేనని నా విశ్వాసం. ఈ సమస్య ఈనాటిది కాదు. నేను ఆదిలో ఆశించినట్లుగా ఇది దక్కుబడ్డంలేదు. పైగా, నానాటికీ విషమిస్తున్నది ఇండియాలో నివసిస్తున్న భారతీయులకన్న, దక్షిణాఫ్రికాలో వారు ఎక్కువ సౌఖ్యంగా జీవిస్తున్నారు దక్షిణాఫ్రికానుండి తరలివెళ్ళిన భారతీయులు అక్కడికి తిరిగి రావాలని తాపత్రయపడుతున్నారుకూడా."

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు, సమస్యలు పూనిన పరిష్కారసాధ్యాలు కానని, దైవికమైనవని, అనివార్యమైనవని నిస్పృహ చెందరాదు. ఈ అసహాయ స్థితిలోనుంచి త్వరలోనే తెప్పరిల్లి కార్యసాధనకు పూనుకోవాలని జనరల్ స్మట్స్ హెచ్చరించాడు.

"మానవాళ్ళే నేడు అయోమయ స్థితిలో పడిందని చెప్పవచ్చు పగలో, రాత్రో తెలియని మునిమాపువేళలో అది పడింది.

"మింగివేయడానికి నాగుపాము వస్తుంటే సమ్మోహిత మైనట్టు పక్షి నిశ్చలంగా కూర్చుండడంతగదు. మానవకోటి ప్రస్తుతం అట్టి దౌర్భాగ్య స్థితిలోనే కలదని చెప్పవచ్చు.

"ధైర్యం వహించండి; స్థిరచిత్తులు కండి మిమ్మల్ని ఆవహించిన జడత్వాన్ని త్యజించండి. మహత్తమైన సంఘటనలు జరుగనున్నవి. తమదే పైచేయి అనిపించుకోడానికి దుష్టశక్తులు చురుకుగా పాటుపడుతున్నాయి. మానవకోటికి ఎట్టి గతి పట్టనున్నదో చెప్పడం కష్టం. లేస్తూ, పడుతూ ముందుకు సాగిపోయే సముద్రపు కెరటాలతో మానవ సంఘటనలను పోల్చవచ్చు ఈనాడు మన ముందున్నది పైకిలేస్తున్న తరంగ శిఖరంపై కాదు; కిందికి కూలిపడిన అట్టడుగున."

బ్రిటిష్ ప్రజల మనఃప్రవృత్తిలోనే ఏదోమార్పు వచ్చినట్టున్నదని జనరల్ స్మట్స్ సూచించాడు. "ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి మారుగా, సర్వం విధికృతమనే నిస్పృహ వారిలో ఈనాడు ద్యోతకమౌతున్నది."

కామన్ వెల్తు విషయమై ప్రస్తావిస్తూ జనరల్ స్మట్స్ చెప్పినమాట లివి:—

ఆశకు అది ఆటపట్టు; ప్రతిష్టకు అది పట్టుగొమ్మ. ఈనాడు దాని ప్రతిష్ఠ అంతంతమాత్రం కావచ్చు. కాని, ఇంకను ఆశలను కోల్పడం లేదు.

"నేటి ప్రపంచ పరిస్థితులలో కామన్‌వెల్తు ఎంతో అవసరం. కామన్‌వెల్తు తోడ్పాటు లేకుండా ప్రపంచ పరిస్థితులు చక్కబడనేరవు. కామన్‌వెల్తు అంటే ప్రపంచానికి అంతగా గిట్టక పోవచ్చు కాని, ప్రపంచానికి మాత్రం దాని అవసరంఎంతో కలదు కామన్‌వెల్తుకుగల ఔదార్యాను [illegible] అంగ, అర్థబలాలు అపారమైనట్టిది. ఇంతేకాకుండా, విషయపరిజ్ఞానం, వివేకంకూడా దానికి విశేషంగా కలవు.

యూరప్ ప్రాచ్య పాశ్చాత్యాల విభేదం కేవలం ఒకచదరంగం ఆటవంటిది. ఏమాత్రంజాగరూకత వహించినా, ఈ వివాదం ప్రతిమించలేదు. కాగా, దృష్టిని సారించవలసింది ప్రాచ్యఖండంపైనే. అక్కడ అఖండ పరివర్తనం జరుగుతున్నది అయితే, దీన్నిచూచి నిరుత్సాహపడవలసిన పనిలేదు. యూరప్ పునరుద్ధీపన పొందుతున్నది; అమెరికా అట్లాంటిక్ సంధిలో ప్రవేశించింది. వీటిని పాశ్చాత్యజాతులకు అగాథంగా పరిగణించవచ్చు.

త్వరలోనే కాంటన్ పతనం సంభవం: నగరానికి 120 మైళ్ళలో గెరిల్లా దళాల మహోద్ధృత విజృంభణ

హాంగ్‌కాంగ్, జూన్ 7—

"దక్షిణ చైనా రాజధాని నగరం కాంటన్ పతనం కూడా స్థిరపడినట్లే. మావొసెటుంగ్ సేనలు ఈ నగరాన్ని ఆరు వారాలలో ఆక్రమించుకొంటాయా, లేక రెండు మాసాలు పడుతుందా అన్నదే ఇప్పుడు ఉదయిస్తున్న ప్రశ్న" అని ఇక్కడి ఒక అభిజ్ఞ అమెరికన్‌వర్గం పేర్కొన్నది.

కమ్యూనిస్టు గెరిల్లాలు కాంటన్‌కు ఈశాన్యంగా 120 మైళ్ళదూరంలో—170 మైళ్ళ రంగాన ముట్టడులు జరుపుతూ వుండడంతో కోమిన్‌టాంగ్ ప్రభుత్వం పరిస్థితి మరీ దిగజారింది.

కాంటన్ నగరానికి 400 మైళ్ళదూరంలో చాంగ్షాదగ్గర విజృంభిస్తున్న కమ్యూనిస్టు సైన్యాల వల్ల ఎంత ప్రమాదం వాటిల్లుతున్నదో, గెరిల్లా ముట్టడులనుంచికూడా అంతే ప్రమాదం ఏర్పడుతున్నదని చైనీస్‌వర్గాలవారు అన్నారు.

జనరల్ హోయంగ్ మిన్‌స్తావె కొత్తమంత్రి వర్గాన్ని ఏర్పాటు చెయ్యడానికి మార్షల్ ఎన్ సి షాన్ అంగీకరించడంతో ప్రభుత్వం విషమస్థితి నుంచి గట్టెక్క గలిగినప్పటికీ, నగరంలోని మునిసిపల్ పరిపాలన త్వరలోనే మూగిసే ప్రమాదం ఏర్పడుతున్నది

అమెరికన్ ఆర్థిక సహకారసంఘం తన కార్యాలయాన్ని అప్పుడే కాంటన్‌నుంచి తాత్కాలికంగా హాంగ్‌కాంగ్‌కు మార్చివెసుకొంది.

వెనుకూ వెనుకూ కాంటన్ నగరానికి కొంతకాలంపాటు సరిపోగల ఆహార ధాన్యాలనుకూడా విడిచివెళ్ళింది.

గెరిల్లాలతో ప్రభుత్వసైనికుల చేరిక

ప్రభుత్వ సైన్యాలను దిగవిడిచిపోయిన సైనికులు క్వాటుంగ్-ఫుకీన్ సరిహద్దువద్ద ప్రభుత్వ వ్యతిరేకులైన ఇతరులు గెరిల్లాదళాలలో కలరనీ. వీరిసంఖ్య 40,000 వుండగలదనికూడా వీరు అంటున్నారు.

ఈ మధ్య ప్రభుత్వ సైన్యాలను దిగవిడచిన సేనానులు గెరిల్లాదళాలను నడుపుతున్నారు.

రెండురోజుల క్రిందట గెరిల్లా సైనికులు కాంటన్‌కు 110 మైళ్ళలో ఉత్తరానగల హొంకా-కాంటన్ రైలు పంతెనను ప్రేల్చివేశారనీ, ఒక రైలుపై ముట్టడి జరిపారనీ విశ్వసనీయులు చెబుతున్నారు.

ప్రభుత్వ సైన్యాలు గెరిల్లాలను తరిమివేసిన పిమ్మట రైలుమార్గంలో నేడు తిరిగి రాకపోకలు జరుగుతున్నాయి.

చైనాకు ఆర్థిక సహాయం

అమెరికా కోశాంగ శాఖామంత్రి ప్రాతికూల్యం

వాషింగ్టన్, జూన్ 6—

చైనాకు 150 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయం అందజేయవలెనని ప్రతిపాదిస్తూ సెనేట్ ప్రవేశపెట్టబడిన బిల్లును అమెరికా కోశాంగ శాఖామంత్రి మిస్టర్ జాన్ డబ్ల్యు. స్నైడర్ తీవ్రంగా ప్రతిఘటించాడు.

సెనేట్ విదేశాంగ వ్యవహారాల సంఘ సభ్యుడు సెనేటర్ థియోడోర్ గ్రీన్ (డెమోక్రాట్)కు ఒక లేఖ వ్రాస్తూ, చైనాలో నేటి పరిస్థితులు ఈ బిల్లు ఉద్దేశిస్తున్నట్లు కరెన్సీ స్థిరకరణకు ఎంత మాత్రం అనుకూలంగాలేవని మిస్టర్ స్నైడర్ స్పష్టం చేశాడు.

"చైనాలో కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించకతీరదు"

"మాంచెస్టర్ గార్డియన్" హెచ్చరిక

మాంచెస్టర్, జూన్ 7—

చైనాలోని కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని గుర్తించకుండా బ్రిటన్ తనను తానట్టు ఇంకా అధికాలం కపుమూసుకుని కూర్చోడానికి వీలులేదని బ్రిటిష్ లిబరల్ పక్ష పత్రిక "మాంచెస్టర్ గార్డియన్" నేడు ప్రకటించింది.

ఈ పత్రిక ఇంకా యిలా వ్రాసింది:

"కమ్యూనిస్టు చైనాతో సంబంధ బాంధవ్యాలను పెట్టుకొనడం అంత సౌఖ్యంగా వుండకపోవచ్చు.

"ఏమైనా, త్వరలోనే అధికారికంగా ఏదో ఒకవిధంగా సంబంధ బాంధవ్యాలను నెలకొల్పక తీరదు. బ్రిటన్ అమెరికాతో సంప్రతించిన పిమ్మటనే ఈ విషయమై తగుచర్య తీసుకోవాలనడం నిర్వివాదం.

"పరస్పర విరుద్ధ లక్ష్యాలు గల ప్రభుత్వాలను శాంతియుతంగా కలిసి మెలిసి అన్యోన్యంగా ప్రవర్తిల్లేటట్లు చేయగలగడమే రాజనీతిక విజ్ఞుల ధర్మం."

మితిమీరిన భక్తి దుష్ఫలితం

అంబాలా, జూన్ 7—

హనుమంతుడిపై అమిత భక్తిగల పరిణంగా 50 సంవత్సరాల స్త్రీనొకరిను లాకప్‌లో పెట్టబడింది ఇక్కడ హనుమదాలయంలోని వెండి విగ్రహాన్ని అపహరించి. తానుమాత్రమే పూజచేసుకోడానికి ఇంటిలో దాచుకున్నదని నేరారోపణ చెయ్యబడింది.

ఇజ్రాయల్‌లోని క్రైస్తవ దేవళాలకు, పవిత్ర ప్రాంతాలకు అంతర్జాతీయ ప్రాముఖ్యత నిచ్చి, వాటిని క్రైస్తవులందరికి సంబంధించిన నగరాలుగా పరిగణించేవిషయంలో అమెరికాతో పోప్ రాయబారాలు నడుపుతున్నట్లు తెలుస్తున్నది.

జార్జి రాజు జన్మదినోత్సవం

సెలవు విషయమై రాజ్యాంగ పరిషత్తులో తర్జన భర్జనలు

న్యూ ఢిల్లీ, జూన్ 8—

జార్జిరాజు జన్మదినోత్సవ సందర్భంగా రేపు రాజ్యాంగపరిషత్తుకు సెలవు యివ్వడాన్ని నిరసిస్తూ నేడు పరిషత్తు ప్రారంభంకాగానే శ్రీ బి. దాస్ (ఒరిస్సా) ఇలా అన్నారు:—

"ఇంగ్లండు రాజు జన్మదినోత్సవానికి మనకు సెలవెందుకు?"

అంతట అధ్యక్షుడు [illegible] అందుకొని "రాజు జన్మదినోత్సవ సందర్భంగా జరిగే సభలకు హాజరుకాకుండా వుండడానికి మీకు స్వేచ్ఛగల" దన్నారు.

ఇంతలోనే శ్రీ టి. కృష్ణమాచారి (మద్రాసు) లేచి రేపు సెలవుగనుక యిందుకు బదులుగా శనివారంనాడు రాజ్యాంగపరిషత్తు సమావేశం జరుగగలదా అని ప్రశ్నించాడు. వెంటనే ఆ సూచనకు అనేకమంది సభ్యులు నిరసన తెలిపారు.

అంతటితో శనివారంనాడు సమావేశం కావడానికి చాలామందికి ఇష్టంలేదనే వున్నదని అధ్యక్షుడు అన్నాడు. రోజుకు ఒక్కొక్క సభ్యునికి 45 రూపాయలు యివ్వబడుతున్నదన్న సంగతి సభ్యులందరూ గ్రహించాలని శ్రీ కృష్ణమాచారి అన్నాడు.

అయినప్పటికీ సభ్యులలో మెజారిటీ అందుకు సుముఖంగాలేదు.

ఇజ్రాయల్ సేనచే జెరూసలెం తటస్థ మండలం ఆక్రమణ

యుద్ధవిరమణ సంధినిబట్టి ఆ ప్రాంతం తనుకే చెందాలని టెలవీవ్‌లో అధికార ప్రకటన

జెరూసలెం, జూన్ 7—

ఇజ్రాయల్ సైన్యాలు నేటి ప్రాతఃకాలం మైలులో ఎనిమిదింట అయిదు వంతుల మేర పురోగమించి ఇదివరలో పాలస్తీనా ప్రభుత్వ కార్యాలయంవున్న భవనంవద్దకు వెళ్ళేవరకు చొచ్చుకువచ్చింది.

తమ సైనికులు కదలడానికిముందు అరబ్బు మరతుపాకులు కాల్పడం తప్పితే— ఎట్టి సంఘర్షణలుగాని, జననష్టంగాని సంభవించలేదని జెరూసలెం రంగంలోని ఇజ్రాయల్ సేనాని లెఫ్టినెంట్ కర్నల్ మోషే దయాన్ నేడు అన్నాడు.

ఈ చర్యవల్ల మిత్రరాజ్యసమితి నియమించిన మధ్యవర్తి సంఘంవారు ఇజ్రాయల్ అధికారులకు ఆక్షేపణ తెలిపారు.

ఇప్పుడు జెరూసలెంలో ఇస్రేల్యం చెయ్యబడిన మండలం పాతప్రభుత్వ భవనం-దాని పరిసరాలూను.

ఈ వశపరచుకొన్న మేరలో ఇజ్రాయల్ రైతులు అప్పుడే వ్యవసాయం ప్రారంభించారు.

అరబ్ కళాశాల ప్రాంతం ఆక్రమణ

జెరూసలెముకు దక్షిణాన మిత్రరాజ్యసమితి ఆధ్వర్యానగల తటస్థ ప్రాంతంలోకి ఇజ్రాయలీ సేనలు నేడు చొచ్చుకొనిపోయి, పూర్వపు ప్రభుత్వ భవనం సరసనగల అరబ్ కాలేజీ భవనాలను మూసివేసినవని నేడిక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. పాలస్తీనా సమస్యా పరిష్కారానికి మిత్రరాజ్యసమితి నియమించిన మధ్యవర్తి సంఘ కార్యాలయమున్నది ఈ భవనాలలోనే.

ఇజ్రాయల్ చర్యవల్ల తమకార్యకలాపాలకు ఆటంకంకలిగిందని మిత్రరాజ్యసమితికి చెందిన ఒక ఉద్యోగి పేర్కొన్నాడు. తక్షణమే ఆ ప్రాంతంనుంచి ఉపసంహరించుకొనవలసిందని ఇజ్రాయల్ సేనలు కోరబడినవి. ఈ విషయమై భద్రతాసంఘానికి కూడ తెలియజెయ్యబడిందట.

యూదు ఉద్యోగి వివరణ

టెలవీవ్, జూన్ 7—

జెరూసలెంకు దక్షిణంగావున్న హౌస్ ఆఫ్ ఈవిల్ కౌన్సిల్ ప్రాంతం ప్రస్తుతం మిత్రరాజ్య సమితి మధ్యవర్తి సంఘం వారికింద తటస్థ మండలంగా వున్నప్పటికీ యుద్ధవిరమణ ఒడంబడిక ప్రకారం తమకే చెందుతుందని అన్నాడు.

ఏమెన్‌రాజు స్వంత ఎస్టేటు సమీపంలోవున్న వాడకంలోలేని విమానాశ్రయంలోకి మందులను దొంగతనంగా చేరవెయ్యడానికి ప్రయత్నించిన ఎనుగురికి శిక్ష విధించబడినదని. కైరో వార్త

సింధు ప్రభుత్వోద్యోగులు నలుగురి సస్పెన్షన్

కరాచి, జూన్ 7—

సింధు ప్రభుత్వానికి చెందిన ఉన్నతోద్యోగులు నలుగురు లంచగొండితనం నేరాలపై సస్పెండ్ చేయబడినారు. వీరిలో జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఒకరు, జెయిల్ ఇన్‌స్పెక్టర్లు ఇద్దరు, పారెవ్వ ఆఫీసర్ ఒకరు కలరు.

లంచగొండితనం నిర్మూలనశాఖవారి నివేదికపై వీరిని హోంశాఖ సస్పెండ్ చేసింది.

ఉత్తరచైనాలో పత్తి సాగుబడి

పీకింగ్, జూన్ 8—

ఉత్తర చైనాలో ఈ సంవత్సరం దాదాపు 40 వేల ఎకరాల భూమిలో అమెరికా పొడుగుపత్తి విత్తనని "న్యూ చైనా" (కమ్యూనిస్టు) వార్తాసంస్థ తెలుపుతున్నది.

నూతనరాజ్యాంగ సూత్రాలపై న్యాయశాస్త్ర మీమాంస

హైకోర్టులకు మాత్రమే అధికారం కలదని భారత రాజ్యాంగపరిషత్తు నిర్ణయం

న్యూ ఢిల్లీ, జూన్ 8—

ఇండియా నూతన రాజ్యాంగ చట్టంలోని సూత్రాలపై న్యాయశాస్త్ర మీమాంసకు అవకాశ మేర్పడగల కేసు లేవైనా కింది కోర్టులలో దాఖలైనట్టయితే, వాటిని ఆ కోర్టుల నుంచి ఉపసంహరించి, హైకోర్టులే స్వయంగా అట్టి కేసులను పరిష్కరించవలెనని వివరిస్తూ 204 వ సూత్రానికి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణను సుదీర్ఘ చర్చ తర్వాత నేడు రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

నిన్నటి సమావేశంలో శ్రీ కృష్ణస్వామి భారతి చేసినసూచన ననుసరించి 204 వ నిబంధనకు నేడు రాజ్యాంగపరిషత్తు సమావేశంలో డాక్టర్ అంబేద్కర్ ఒక సవరణ ప్రతిపాదించాడు.

ఒక హైకోర్టు తనక్రింది కోర్టులలో విచారణకానున్న ఏ కేసుకొనైనా రాజ్యాంగ సూత్రాలకు సంబంధించిన న్యాయశాస్త్రసమస్య యిమిడివున్నదని భావిస్తే, అట్టికేసును క్రిందికోర్టునుంచి వుపసంహరించి తానే విచారించాలని సవరణలో పేర్కొనబడినది. ఈ సవరణ ప్రకారం అలా వుపసంహరించిన కేసును పూర్తిగా హైకోర్టే పరిష్కరించవచ్చు. లేదా, అందులో యిమిడివున్న రాజ్యాంగ చట్టానికి సంబంధించిన న్యాయశాస్త్ర సమస్యను మాత్రం పరిష్కరించి, అందు కనుగుణంగా మిగతా కేసును క్రింది కోర్టే విచారించి పరిష్కరించాలని త్రిప్పి పంపవచ్చు.

సభ్యుల విమర్శ

ఈ నిబంధనను పలువురు సభ్యులు విమర్శించారు. రాజ్యాంగ చట్టంలో ఇలాంటి నిబంధనలు పొందుపరచవలసిన అవసరం ఎంత మాత్రం లేదని శ్రీ కామత్ అన్నారు. ఇందువల్ల లాయర్లకు మాత్రం లభిస్తుందని చెప్పారు.

ఇందువల్ల ప్రతి చిన్న కేసు హైకోర్టు విచారించవలసినగతి పట్టవచ్చునని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ అన్నారు.

రాజ్యాంగ సూత్రాలకు అర్థంచెప్పే అధికారం ప్రతి కోర్టుకు వున్నదనీ, ఈ నిబంధనవలన ఆ అధికారానికి భంగం కలగడంలేదని ఠాకూర్‌దాస్ భార్గవ ప్రశ్నించారు. ఇందువల్ల కక్షిదారుల ఖర్చులు పెరిగిపోతాయని చెప్పారు.

ఈ నిబంధన ప్రయోజనాలవల్ల లాభాలు చాలా సందేహాలు కలవని శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ పేర్కొన్నారు, ఇంకా ఇలా అన్నారు.

"ఒక్క రాజ్యాంగ సూత్రాలకు సంబంధించిన కేసు మాత్రమే అయితే ఈ నిబంధనవల్ల కక్షిదారులకు ఖర్చులు తగ్గి కేసు త్వరలో పరిష్కారమవుతుంది. కాని యితర సమస్యలతోపాటు రాజ్యాంగ సూత్రాలకు సంబంధించి సమస్యకూడా ఒకటి వున్నపుడు యిందువల్ల చిక్కులు వస్తాయి హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసు

(మిగతా 2 వ పేజీలో)

బ్రిటిష్ మంత్రివర్గంలో పెద్ద మార్పులు జరగవచ్చునట

లండన్, జూన్ 7—

ముందు సంవత్సరం బ్రిటన్‌లో ఎన్నికలు జరగనుండడాన్నిబట్టి మంత్రివర్గంలో పెద్ద మార్పులు రాగలవని ఈవెనింగ్ స్టాండర్డ్'' పత్రిక రాజకీయ విలేఖరి బ్లాక్‌పూల్‌నుంచి వ్రాస్తున్నాడు.

ప్రస్తుతంలో బ్రిటిష్ ఆరోగ్యశాఖామంత్రిగావున్న మిస్టర్ అన్యూరిన్ బెవన్ ఒకప్పుడు అట్లీ అనంతరం బ్రిటిష్ ప్రధాని కాగలడని అందరూ భావిస్తూవుండేవారు. ఆయన ఇప్పుడు వలస రాజ్య శాఖామంత్రి కాగలడని ఈ విలేఖరి వ్రాస్తున్నాడు.

బ్రిటిష్ మంత్రివర్గంలో ప్రస్తుతం కామన్‌వెల్తు సంబంధాల శాఖామంత్రి మిస్టర్ ఫిలిప్ నోయెల్ బేకర్, ప్రస్తుతంలో వలసరాజ్య శాఖామంత్రి మిస్టర్ ఆర్థర్ క్రీచ్‌జోన్స్ ఈ ఉభయులకూ కొత్తమంత్రివర్గంలో స్థానంవుండక పోవచ్చునని కూడా ఈ విలేఖరి వ్రాస్తున్నాడు.

బ్రిటన్‌లో రైల్వేలను జాతీయం చేయబడిన తరువాత అందులో హోటళ్ల నిర్వహణకు సంబంధించిన శాఖకు అధిపతి బి. బి. సి. మాజీ అధ్యక్షుడు లార్డ్ ఇన్‌మన్ మిస్టర్ బెవన్‌స్థానే ఆరోగ్యశాఖామంత్రి కాగలడని ఈ విలేఖరి సూచిస్తున్నాడు.

ప్రస్తుత ప్రభుత్వంలో స్టేట్ మంత్రిగావున్న మిస్టర్ హెక్టర్ మెక్‌నీల్ ఇదివరలో మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో బ్రిటిష్‌ప్రతినిధివర్గానికి 1948 లో పారిస్‌లో జరిగినసమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించాడు. మంత్రివర్గం మార్పులలో ఈయన కేబినెట్ మంత్రిగా నియమింపబడడం సంభవమేననీ, వారందరి నియామకాలు శరదృతువు ప్రారంభం కానున్న సమయంలో ప్రకటించబడగలవని ఈ విలేఖరి వ్రాస్తున్నాడు.

జనరల్ ఎన్నికలలో పోటీకి లేబర్ పార్టీ సన్నాహాలు

బ్లాక్‌పూల్, జూన్ 7—

బ్రిటిష్ లేబర్‌పార్టీ రహస్య సమావేశం ముగిసినవెంటనే, వచ్చే జనరల్ ఎన్నికలకు సంబంధించినంతవరకు లేబర్‌పార్టీ ప్రణాళిక వివరాలు తెలియవచ్చినవి.

కనీసం నాలుగుసంతాల పాలనలో ఒక పోరాట విధిని ప్రారంభించడం, ప్రస్తుతంలో లభించినవరకు మాత్రమేవున్న సభ్యత్వాన్ని వదింతల వరకు పెంచడం, ఎన్నికల ఏజంట్లను ఇతోధికంగా నియమించడం ఈ కార్యక్రమంలోని ముఖ్యాంశాలు.

మంచి సదుపాయములతో — పెక్కు సౌకర్యాలతో
మద్రాసులో మరొక వసతి గృహము ప్రారంభించబడినది
నియో గోకుల్ మహల్
750, ట్రిప్లికేన్ హైరోడ్
నగరంమధ్య - ఇటు మౌంట్‌రోడ్ గవర్నమెంట్ హౌసుకు - అటు చేపాక్ బీచికి అతి చేరువ - అతి విశాలమయిన గదులు.
ప్రొప్రయిటరు: వి. పూర్ణచంద్రరావు.

కావలెను

ఆంధ్ర, రాయలసీమ జిల్లాలలో అన్నిరకాల ఇన్సూరెన్సు వ్యాపారాన్ని చేయటానికి కమీషన్ మీదగాని, వెంతకంమీదగాని పనిచేయడానికి ఇన్ స్పెక్టర్లు, ఆర్గనైజర్లు కావాలి. వ్యాపారం గ్యారంటీ అక్కరలేదు. తగినవారికి మంచి షరతులు. దరఖాస్తులకు చిరునామా: బ్రాంచి మేనేజర్, ది ఇండియన్ మెర్కంటైల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, 327-తంబుచెట్టి వీధి, మద్రాసు 1.

హిందూ కాలేజీ హైస్కూలు గుంటూరు

ప్రవేశ పరీక్షలు:- 1,2 ఫారములకు 13-6-49 తేదీయందు 8 గంటలనుండి జరుగును. వివరములు నోటీసు బోర్డుయందు గలవు.

క్రొత్త కోర్సులు:- కాలేజీ ఫారములో ప్రారంభము: సెక్రెటేరియల్ 60 సీట్లు, ఇంజనీరింగు 48 సీట్లు, వీటికి దరఖాస్తులు ది 15-6-49 లోపల ఆఫీసులో అందజేయవలయును.

కావలెను:- మిడిలుస్కూలు భాగములో పని చేయుటకు తెలుగు పండితులు, అర్హతగలవారు సెక్రటరీకి ది 15-6-49 లోపల దరఖాస్తు చేయవలయును.

ఇండియా ప్రభుత్వం ఇండస్ట్రీ సప్లయిశాఖ

ప్రకటన

ఇండియన్ రబ్బర్ బోర్డు అధికార్యం క్రింద కొట్టాయమ్‌లో (తిరువాన్‌కూర్) రబ్బర్ ప్రొడక్షన్ కమీషనర్‌గా పని చేయటానికి అభ్యర్థులు కావాలి. అధునిక పద్ధతులపై మంచి రబ్బరును ఉత్పత్తి చేసే విధానాన్ని గురించి, పరిపాలనా నిర్వహణను గురించి అనుభవం కలిగివున్న వారే దరఖాస్తులు పంపుకోవాలి. ఇండియా రబ్బరు పరిశ్రమకు సంబంధించిన సమస్యలు క్షుణ్ణంగా తెలిసివున్నవారు అయితే చాలా మంచిది.

2. ఈ ఉద్యోగానికి అభ్యర్థిని ఇండియా ప్రభుత్వమే నియమించ మన్నప్పటికీ ఈ ఉద్యోగం మాత్రం గవర్నమెంట్ ఉద్యోగం కాదు. ఈ ఉద్యోగం చాలాకాలం వుండవచ్చు. ఎన్నుకోబడిన అభ్యర్థి ముందు మూడు మాసాలవరకు ప్రొబేషన్ మీద పనిచేయాలి. జీతం రు. 1000-100-1500. తగినవారికి సైమింగ్ స్కేల్‌లో అదిలోనే ఎక్కువ జీతమివ్వవచ్చు. బోర్డు చేయగల నియమావళి ప్రకారం ప్రావిడెంట్ ఫండు సౌకర్యం కలదు.

3. 1949 జూన్ 30 వ తేదీలోగా సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ సప్లయి, షైవర్కర్ హౌస్, న్యూ ఢిల్లీకి దరఖాస్తులు చేరాలి.

మద్రాసు కార్పొరేషన్

నోటీసు

కార్పొరేషన్ పాఠశాలలలో ఈ క్రింద పేర్కొన్న ఉద్యోగాలకు - వాటి కెదురుగా చూపబడిన వేతనాలకే గుఱుపైన పనిచేయుటకు అర్హతలుగల పురుషులనుండి, స్త్రీలనుండి 15-6-49 లోపుగా దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. దరఖాస్తులు నిర్ణీతమురైన ఫారాలలోనే పంపాలి. రిప్పన్ బిల్డింగ్స్‌లోని కార్పొరేషన్ ఎంక్వయిరీ ఆఫీసునుంచి ఈ ఫారాలు ఒక్కొక్కటి 8/- అణాలచొప్పున చెల్లించి పొందవచ్చు.

వేతనాల స్కేలు.

1. ఎల్. టి. అసిస్టెంట్లు హైస్కూలు తరగతులలో సైన్సు చరిత్ర పాఠాలు బోధించడానికి రు. 80-5-120-10-170
2. సెకండరీ గ్రేడ్ (ట్రెయిండ్) గైన టీచర్లు (తమిళం, తెలుగు, ఉర్దూ, భాషలలో బోధనకు) రు. 45-3-60-2-80
3. హైయ్యర్ గ్రేడ్ (ట్రెయిండ్) టీచర్లు (తమిళం, తెలుగు ఉర్దూ) రు. 35-1-55.
4. హైస్కూలు తరగతులలో తమిళం, సంస్కృతం బోధించడానికి మదరాసు ఎడ్యుకేషనల్ రూల్సు ప్రకారం అర్హతగల పండితులు రు. 80-4-100
5. ఒక హైస్కూలుకు మాన్యుయల్ (ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్) మదరాసు ఎడ్యుకేషనల్ రూల్సు ప్రకారం అర్హతకలవారు రు. 50-2-80

నోట్:- అమలులోవున్న ప్రభుత్వపు రేట్ల ప్రకారం కరువు భత్యం, ఇంటిబాడుగ యివ్వబడుతుంది.

రిప్పన్ బిల్డింగ్స్ 8-6-1949. పి. నరసింహం, కమీషనర్.

వరుడు కావలెను

15 సంవత్సరముల వయస్సుకలిగి, V ఫారం చదువుచున్న బ్రాహ్మణ (వైదిక) బాలికకు తగిన బ్రాహ్మణవరుడు కావలెను. వివరములకు: హిందూ స్త్రీ పునర్వివాహ సహాయ సంఘం, నర్సాపురం, ప. గో. జిల్లా.

ప్రకటన

నంద్యాలలో మా "ఆంధ్రపత్రిక", "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికల ఏజెంట్‌గా ఇకముందు కూడా శ్రీ జి. నారాయణచెట్టిగారే పనిచేస్తారు.

మేనేజర్,

8-6-49. "ఆంధ్రపత్రిక"

ఆంధ్రపత్రిక

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జూన్ 9, గురువారం

స్మట్స్ గోడు

ఎంత ఆందోళన! ఏమి ఆవేదన! ఎంతటి ఆక్రోశం!

ఇంతకీ జనరల్ స్మట్స్‌కు వచ్చిపడిన ముప్పేమిటి?

వ్యక్తిగతంగా ఏదైనా కీడు మూడిందా? ఏనాడో ప్రధానమంత్రి పదవి ఊడిపోవడంతప్ప, ఈ నాడు క్రొత్తగా మూడిన కీడేదీ లేదు.

మాతృదేశానికి ఏదైనా ప్రమాదం సంభవించిందా? అదీ లేదు. భారతీయుల సమస్య కొంతవరకు తలనొప్పిగా లేకపోలేదు గాని, వారెంత? వారి తాహతెంత? పైగా, ఆదివాసులకు వారిపై ఉసికొలిపితే, వచ్చిన దారినే వారు పారిపోరా? ఇక మిత్రరాజ్య సమితిని ధిక్కరించి నైరృతి ఆఫ్రికాను కలిపివేసుకున్నా, గట్టిగా అడ్డుపడ్డవారు లేరు. ఇంతేకాక, బంగారానికి మరింత గిరాకీ తగులుతున్నది. ఏవిధంగా చూచినా, స్వదేశ పరిస్థితులు సంతోషించ దగినవేకాని, చింతపడవలసిన పని ఎంతమాత్రం లేదు.

అయితే, స్వజాతికి (శ్వేతజాతికని మా తాత్పర్యం) కొండంత కష్టం ఏదైనా వచ్చిపడిందా? "స్మట్స్" కథనం ప్రకారమే అట్టి దేదీ లేదు. ప్రాక్పశ్చిమ యూరోప్‌ల మధ్య ప్రస్తుతం చెలరేగుతున్న వివాదం కేవలం చదరంగం ఆటను పోలినదని ఆయనే పేర్కొంటున్నారు. యూరప్ పునరుద్దీపన చెందుతున్న చిహ్నాలు కానవస్తున్నాయనికూడా ప్రకటిస్తున్నారు. అమెరికా అట్లాంటిక్ రక్షణసంధిలో చేరడం మహా విశేషమని సంబరపడుతున్నారు.

అయితే, ఇక జనరల్ స్మట్స్‌కు వచ్చిన బాధేమిటి?

ఈ ప్రశ్నకు ప్రత్యుత్తరాన్ని ఊహించుకోడానికి మనం ప్రయత్నించ నవసరంలేదు. తన బాధేమిటో ఆయనే తెగవేసి చెబుతున్నాడు. అది, — ఆసియా పునరుద్దీప్తి నొందడం!

శతాబ్దానికిపైగా ఆసియా తెల్లవాని కనుసన్నల ప్రకారం నాట్యం చేసింది; అతని కన్నెర్రకు గజగజ లాడింది. అతను చేయమన్న ఊడిగాన్ని కిమ్మనకుండా చేసింది; ఎంగిలి చేతిని విసిరితే, మహా వరప్రసాదమని తీసుకొని ఆడించింది. ఇట్టి ఆసియా ఈ నాడు "నేనుకూడా మనిషినే" అంటున్నది; "నీ ఎక్కువేమిటి?" అని అడుగుతున్నది.

అయినప్పుడు జనరల్ స్మట్స్‌కు కడుపు రగులుకు పోదా? కన్నీరు పొర్లుకురాదా? కళ్లు చీకట్లు క్రమ్ముకుపోవా? కంఠం రుద్ధమై పోదా?

ఆసియా అంటే మాటలా? మానవజాతిలో మూడింట రెండు వంతులు అక్కడే నివసిస్తున్నది. ఈ ప్రజాకోటి కదలనేరదు గాని, కదిలితే కేవలం ఆ జగన్నాధరథం కదిలినట్టే కాదా? అందుకనే కొన్ని శతాబ్దాలుగా మానవ చరిత్రలోనే కనరాని—వినరాని— మహోపద్రవాన్ని ఈ నాడు ప్రపంచం ఎదుర్కొంటున్నదని జనరల్ స్మట్స్ ఎలుగెత్తి చాటుతున్నాడు. ("గొంతు చించుకుంటూ హెచ్చరిస్తున్నా" డన్నా మాకు అభ్యంతరం లేదు".)

అయితే, ఈ దక్షిణాఫ్రికా నాయకుడేమి, ఈయనను పోలిన ఇతర శ్వేత ముఖులేమి, "ప్రపంచం" అన్నప్పుడు, అది తెల్లవాని ప్రపంచం.

తెల్లవాడు ఆఫ్రికాలో అమెరికాలో ఆస్ట్రేలియాలో ఆదికాలం నుంచీ అక్కడ నివసిస్తున్నవారిని జంతువులవలె వేటాడి, వారిని బానిసలుగా పట్టుకుని, ఆలు మగలను, తల్లి బిడ్డలను వేరుచేసి, వారిని సంతలో వేలంవేస్తే, అది ప్రపంచానికి ప్రమాదంకాదు. ఇంతటితో ఆగక, వారిని దాదాపు నమూలంగా నాశనంచేసి, వారి భూములను, పుట్టల్ని భుక్తంచేసుకుంటే, అది ప్రపంచానికి ప్రమాదం కాదు.

తెల్లవాడు ఆసియాలోకి వర్తకం పేరుతో "అయ్యా, చిత్తం" అంటూ వచ్చి, అబద్ధాలాడి, మోసాలుచేసి, అర్థమైన గద్దెతిని, దాటుమాటుగా దెబ్బతీసి, ఎలాగైతేనేమి రాజ్యాధికారాన్ని చేబట్టి, కోటానుకోట్ల ప్రజల రక్తమాంసాలను పిండి, వారిని ఎముకల ప్రోగులుగా, కదులాడే శవాలుగా మిగిల్చితే, అది ప్రపంచానికి ప్రమాదం కాదు.

కాగా, తెల్లవాని ఆశకు, వాని ఆకలికి ఒక హద్దుపెడితేనే ప్రపంచానికి ప్రమాదం. తెల్లవాని దుర్నీతికి, అతని దురహంకారానికి పరిమితి కలదంటేనే మానవాళికి మహోపద్రవం.

ప్రపంచ చరిత్రలోని అనేక ఘట్టాలలో అనేక విజేతలు తలయెత్తకపోలేదు. కాని, ఎవ్వరు— ఏనాడు—గడిచిన మూడునాలుగు శతాబ్దాలలో శ్వేతముఖులు పోయినంతటి దురాశకు పోలేదు; అంతటి క్రౌర్యానికి పాల్పడలేదు; అంత అమానుషంగా వర్తించలేదు.

ఏమైనా, ఈ శ్వేతముఖుల రోజులిక వెళ్లిపోయాయి, ఒక్క స్మట్స్ కాదు; లక్ష స్మట్స్‌లు ప్రతిఘటించినా, ఆసియా పురోగతి ఆగిపోదు.

డాక్టర్ లోహియా ప్రభృతులపై కేసు

ఢిల్లీ రెసిడెంట్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ ప్రారంభం

న్యూ ఢిల్లీ, జూన్ 7—

ప్రభుత్వ నిషేధాజ్ఞలను ధిక్కరించిన నేరానికి డాక్టర్ రామమనోహర లోహియా మరి 48 మంది సోషలిస్టులపై పెట్టబడిన కేసు నేడు న్యూఢిల్లీ రెసిడెంట్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణకు వచ్చింది.

మొదటి సాక్షి శ్రీ ఈశ్వరదయాళ్ (ఢిల్లీ జిల్లా మేజిస్ట్రేటు ఆఫీసులో గుమాస్తా) వలసలు నిషేధిస్తూ జిల్లా మేజిస్ట్రేటు జారీచేసిన ఉత్తరువు కాపీని కోర్టులో దాఖలు చేశాడు.

రెండవసాక్షి, పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. ఎస్. పాల్టా మే 25 వ తేదీని సోషలిస్టులు నిషేధాజ్ఞలను ఉల్లంఘించి నేపాల్ రాయబారి కార్యాలయంముందు ప్రదర్శన జరిపిన సంఘటనను వివరించాడు గుంపును చెదరగొట్టడానికి పోలీసులు ఎన్ని బాష్పవాయువు బాంబులను ప్రయోగించింది యిప్పటి కిప్పుడే చెప్పలేనని, పోలీసు రికార్డులను పరికించినట్లయితే ఆ సంగతి తెలియగలదని వాకుచ్చాడు.

తదుపరి విచారణ రేపటికి (బుధవారం) వాయిదా వెయ్యబడింది

మద్రాస్ ప్రధానికి అంతరంగిక కార్యదర్శి

శ్రీ ఏ. కె. డి. వెంకటరాజు గారి నియామకం

మద్రాస్, జూన్ 8—

మద్రాస్ ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా అంతరంగిక కార్యదర్శిగా కడలూరు సబార్డినేట్ జడ్జి శ్రీ కె. డి. వెంకటరాజుగారు నియమించబడినారు.

శ్రీ వెంకటరాజుగారు నేడే క్రొత్తపదవిని స్వీకరించారు.

శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్ ప్రధానిగా వున్నప్పుడు ఆయన అంతరంగిక కార్యదర్శిగా శ్రీ అంగిరిస్వామి పనిచేశారు. శ్రీ అంగిరిస్వామి న్యాయశాఖకు బదిలీ చెయ్యబడిన కారణంగా యిప్పటి వరకు ఆ పదవి ఖాళీగానే వున్నది.

ప్రధానికి ప్రధాన అంతరంగిక కార్యదర్శి కూడా వున్నారు. శ్రీ ఎమ్. ఎస్. జగన్నాయకులుగారే యిప్పుడు కూడా ఆ పదవిని నిర్వహిస్తున్నారు

లక్షద్వీపాలకు స్టీమర్ సర్వీసు

మద్రాసు ప్రభుత్వం యోచన

కాలికట్, జూన్ 7—

లక్షద్వీపాలకు స్టీమర్‌లను నడిపే విషయమై మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది ఈ ద్వీపాలు మంగళూరు తీరానికి దాదాపు 200 మైళ్ళదూరంలో హిందూ మహాసముద్రంలో వున్నవి లక్షద్వీపాలకు స్టీమర్ సర్వీసు ప్రవేశపెట్టవలసిందిగా కోయతూ ఆంద్రోత్ (లక్షదీవుల లో ఒకటి) ద్వీపవాసులు మద్రాసు ప్రభుత్వానికి ఇటీవలనే ఒక మెమోరాండము అందజేశారు.

బెర్లిన్ గొంగళి వేసిన చోటే

కంట్రోల్ సంఘం వీటోపైన, జర్మనుల కిచ్చే అధికారాలపైన ముఖ్యంగా తీవ్ర విభేదాలు

రష్యన్, అమెరికన్ పథకాల పాఠం ప్రచురణ

పారిస్, జూన్ 7—

బెర్లిన్ సమస్యాపరిష్కారానికి సోవియెట్ అమెరికన్ విదేశాంగమంత్రులు ప్రతిపాదించిన పరస్పర విభిన్నపథకాలపై అగ్రరాజ్యచతుష్టయ విదేశాంగ మంత్రులు నేటి రాత్రి బహిరంగ సమావేశం జరిపారు. నాలుగు గంటలపాటు సాగిన చర్చలనుంచి ఎట్టి నిర్ణయం రూపొందనందున యథాపూర్వంగా ప్రతిష్టంభన ఏర్పడ్డది.

బెర్లిన్ పరిపాలనకు నియోగించే నాలుగు రాజ్యాల కంట్రోల్ సంఘం వీటో అధికారం పైన, జర్మనులకు ఇవ్వదగు అధికార పరిమితిపైన ముఖ్యంగా వీరిలో పీరికి విభేదాలు పొడమినట్లు తోస్తుంది.

సమావేశానంతరం రష్యన్ విదేశాంగ మంత్రి విషిన్‌స్కీ, అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ అచిసన్‌ల పథకాల పాఠం ప్రకటించబడింది.

బెర్లిన్ పరిపాలనకు ఇదివరకటివలెనే నాలుగు రాజ్యాల కంట్రోల్ సంఘాన్ని తిరిగి ఏర్పాటు చెయ్యాలని రష్యన్ విదేశాంగమంత్రి ప్రతిపాదిస్తూ జర్మన్‌లకు పెక్కు విషయాలలో స్వతంత్రంగా వ్యవహరించదగు అధికారాన్ని ఇస్తూ తుది నిర్ణయం చేసే అధికారం కంట్రోల్ సంఘానికే వుండాలని, కంట్రోల్ సంఘానికి, జర్మనులకుమధ్య ఏదైనా వివాదంవస్తే దానిని అక్రమణ రాజ్యాలే పరిష్కరించాలి అన్నాడు.

బెర్లిన్ మునిసిపాలిటీకి నాలుగురాజ్యాల వర్యవేక్షణలో విర్బంధంగా ఎన్నికలు జరగాలని, ఆయితే రష్యన్ మండలానికి, పాశ్చాత్య మండలాలకు సమాన ప్రాతినిధ్యంగల సర్వసత్తా సంయుక్త జర్మన్ ఉద్యమమే ఈ ఎన్నికలను జరిపించాలని మిష్టర్ విషిన్‌స్కీ సూచించాడు.

ఎన్నికలకు పిమ్మట విశేషాధికారాలతో నగర పరిపాలనకు ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యవచ్చు నన్నాడు.

అచిసన్ సూచన

ఇక అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్ ప్రతిపాదించిన పథకంలో జర్మనులకు నగర పరిపాలనలో, న్యాయశాఖలో శాసనసభలో విస్తృతాధికారాలు ఇవ్వాలని పేర్కొన్నాడు.

బెర్లిన్ పరిపాలనాధికారం నిర్వహించే కంట్రోల్ సంఘం నిర్ణయాలు సాధ్యమైనంతవరకు ఏకగ్రీవంగా వుండవలెనని ఒకవేళ ఏ సమస్యపైనైనా నాలుగు రాజ్యాల మధ్య ఒడంబడికకుదరని పక్షంలో ప్రతి మండలపు సేనాని తనకు ఉచితమని తోచిన నిర్ణయాన్ని తన మండలంలో అమలు జరుపుకొనవచ్చునని అన్నాడు.

ఎన్నికల విషయంలోగాని, కరెన్సీ సమస్యా పరిష్కారానికిగాని మిస్టర్ అచిసన్ ఎట్టి ప్రతిపాదన చెయ్యలేదు.

తన పథకాన్ని మిష్టర్ విషిన్‌స్కీ విమర్శించగానే మిస్టర్ అచిసన్ వ్యాఖ్యానిస్తూ బెర్లిన్ మునిసిపాలిటీచేసే ప్రతినిర్ణయాన్ని వీటో చెయ్యడానికి సేనానులకు అధికారం మివ్వడమే దీనిలోని ముఖ్యలోప మన్నాడు.

ఈ పద్ధతిని బడిపంతుళ్ళ నియామకంకూడా కంట్రోల్ సంఘం ఆజమాయిషీకి రావలసి వుంటుందని మిస్టర్ బెవిన్ అన్నాడు.

తిరిగి 1946 నాటి పరిస్థితులను కల్పించడానికే విషిన్‌స్కీ యత్నించాడని ఫ్రెంచి విదేశాంగ మంత్రి అన్నాడు.

రేపటి సమావేశంలోకూడా విషిన్‌స్కీ తన పథకాన్ని వివరిస్తాడు.

పశ్చిమ జర్మనీకి టపా రవాణా కూడా ఇక విమానాలపైనే

పాశ్చాత్యరాజ్యత్రయ నిర్ణయం

బెర్లిన్, జూన్ 7—

బెర్లిన్ నుంచి పశ్చిమ జర్మనీకి వెళ్లే టపా రష్యన్ అధికారుల చేతులనుంచి తమకు అందేసరికి మితిమీరిన ఆలస్యమౌతున్నదని, కొన్ని సందర్భాలలో టపా అపహరింపబడుతున్నదని జర్మనులు ఫిర్యాదులు చెయ్యడంతో పశ్చిమ యూరోపియన్‌రాజ్యాల సేనానులు రేపటినుంచి ఆహార పదార్థాలను గొనిపోతున్న విమానాల ద్వారానే టపాను కూడా అందజేయడానికి నిర్ణయించారు.

పశ్చిమ జర్మనీలోని మేజిస్ట్రేటులకు, రష్యమేలుగు రింటని ఇతర అధికార సంస్థలకు ప్రాయబడిన ఉత్తరాలను రష్యనులు తూర్పు జర్మనీలో ఎటికిపోనీగా తీయ నియమించిన సంస్థలకు అందజేస్తున్నారనికూడా పాశ్చాత్యరాజ్యాల సేనానులకు ఫిర్యాదు చెయ్యబడింది.

తిరువాన్‌కూర్, కొచ్చిన్ సంస్థానాల సమ్మేళనం

జులై 1 వ తేదీన జరగగలదని ఢిల్లీ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 8—

ఒకే ప్రభుత్వం, ఒకే లెజిస్లేచర్, ఒక న్యాయస్థానం కలిగివుండి, ఒకే సంస్థానంగా వ్యవహరించడానికి వీలుగా జూలై ఒకటవ తేదీన తిరువాన్‌కూర్, కొచ్చిన్ సంస్థానాలు సమ్మేళనం కాగలవని నేడు ఇండియా ప్రభుత్వం ప్రకటించింది

తిరువాన్‌కూర్, కొచ్చిన్ యూనియన్‌కు కొచ్చిన్ రాజప్రముఖగా ప్రస్తుతపు తిరువాన్‌కూర్ మహారాజా స్వీకారాన్ని నవకరించగలడని, ఆయన జీవితపర్యంతం ఈ పదవిని నిర్వహించడానికి అధికారం కలిగివుంటాడనికూడా ఈ ప్రకటనలో వివరించ బడింది

రెండు సంస్థానాలలోనుగల దేవాలయాల నిర్వహణ విషయమై రెండు సంస్థానాల అధిపతులమధ్య జరిగిన ఒడంబడికలో ఒక షరతు కలదని, ఇది ఒక్కటే అన్నింటికంటె విశేషమైనదని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది

స్వతంత్ర భారత రిపబ్లికన్ రాజ్యాంగం

వచ్చేస్వాతంత్ర్య వీరసంస్మరణ దినోత్సవంనాడు ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 7—

స్వతంత్ర భారత రిపబ్లిక్ రాజ్యాంగం 1950 జనవరి 26 వ తేదీన, స్వాతంత్ర్య వీరుల సంస్మరణ దినోత్సవంనాడు ప్రకటించబడుతుందని రాజ్యాంగపరిషత్తు కాంగ్రెసుపార్టీ నేటిసాయంకాలం సమావేశంలో నిర్ణయించిన కార్యక్రమాన్నిబట్టి తెలుస్తున్నది.

గాంధీజీ జన్మదినోత్సవంనాడు—1949 అక్టోబర్ 2 వ తేదీన-నూతన రాజ్యాంగం ఆమోదించబడగలదట.

నవభారత రాజ్యాంగంపై కాజువారీ చర్చ జూలైలోనో, ఆగస్టులోనో సమాప్తం కాగలదని. నివస రాజ్యాంగ సూత్రాలను క్రమబద్ధంచేసి, పరిశీలించినమీదట దానిని ఆమోదించడం జరగగలదని తెలుస్తున్నది.

నూతన రాజ్యాంగాన్ని ప్రకటించడానికి ముందు, ఇప్పటి చట్టాలు, నిబంధనలు ఎంతవరకు మార్పులో పరిశీలించదగినవేది మరొక చిక్కైన పని.

రాజ్యాంగాన్ని కాజువారీగా చర్చించే సందర్భంలో పరిషత్తు సమావేశాన్ని వాయిదా వేయడం ఉచితం కాదని పార్టీ సమావేశంలో పలువురు సూచించారట. ఢిల్లీలోని ఎండ వేడిమి భరించలేమని చర్చలు వాయిదా వేయాలని కోరిన వారి బలం పూర్తిగా తగ్గిపోయింది.

తూర్పు ఆఫ్ఘనిస్థాన్‌లో తీవ్ర సంఘర్షణ

పితూరీచేసిన సఫీ నాయకులను అరెస్టుచేసే సందర్భంలో

పెషావర్, జూన్ 8—

తూర్పు ఆఫ్ఘనిస్థాన్‌లోని కనార్ లోయలో వసిస్తున్న సఫీ పర్వత జాతివారికి ఆఫ్ఘన్ సైనికులకు గతివారం తీవ్రసంఘర్షణ జరిగిందని ఇక్కడికి చేరినవార్తలనుబట్టి తెలుస్తున్నది.

1945 లో ఆఫ్ఘన్ ప్రభుత్వంపై విప్లవం సాగించిన ఇద్దరు సఫీ నాయకులను అరెస్టుచేయడానికి తూర్పు ఆఫ్ఘనిస్థాన్ రాష్ట్రగవర్నర్ పంపిన సైనికులతో కనార్ లోయలోని ఒక గ్రామంప్రజలు తలపడి యుద్ధం సాగించారని తెలుస్తున్నది. ఆ నాయకు లిద్దరూ ఈ గ్రామంలో దాగివున్నారట. వారిని అప్పగించడానికి గ్రామీణులు నిరాకరించగా ఈ పోరాటం జరిగింది అదనపుబలాలు రాగానే గ్రామీణులు లొంగిపోయారు. ఈలోగా ఆ ఇద్దరు విప్లవ నాయకులు తప్పించుకుని పారిపోయారు.

1945 లో సఫీ పర్వతజాతివారు విప్లవం కొనసాగించినప్పుడు ఆఫ్ఘన్ ప్రభుత్వం బ్రిటిష్ సహాయాన్ని కోరింది.

45 మంది దుర్మరణం

కారిబియాన్ సముద్రంలో విమాన ప్రమాదం వివరాలు

శాన్‌జువాన్ (ప్యూర్టోరికా), జూన్ 7—

ప్యూర్టోరికానుంచి మైయమీకి వెళుతున్న విమానం కారిబియాన్ సముద్రంలో పడిపోయినందువల్ల ఇంతవరకు చేరినసమాచారాన్నిబట్టి 45 మంది మరణించినట్లుగా తెలుస్తున్నది. ఆ విమానంలో మొత్తం 73 మందిమాత్రమే వున్నారని, ఇందులో 28 మంది ఒడ్డుకు చేరినారని సముద్ర తీరంలోని కావలావాండ్రు చెబుతున్నారు. ఒడ్డుకు చేరిన వారిలో వైమానికులు ఐదుగురు వున్నారట.

ఈ విమాన ప్రమాదం సంభవనకు సంబంధించిన వార్తనే చిన్న "ఆంధ్రపత్రిక" ప్రచురించినపుడు పొరపాటున అరేబియన్ సముద్రంలో అది పడింది. అది కారిబియాన్ సముద్రమని పాఠకులు గమనించాలి —ఎడిటర్.

బొంబాయిలో విలీనమైన సంస్థానాల నుండి బొంబాయి అసెంబ్లీకి మొత్తం 65 మంది సభ్యులు నామినేట్ చెయ్యబడుతారని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వార్షికసమావేశంలో ప్రధాని శ్రీ బి. జి. ఖేర్ ప్రకటించినట్లు బొంబాయి వార్త.

1 వ పేజీ తరువాయి

1 వ పేజీ తరువాయి

హైకోర్టులు

కునే అవకాశం కల్పించాలా లేదా? అన్న సమస్యకూడా ఉత్పన్నమవుతుంది. ఇందువల్ల కేసుల పరిష్కారంలో విపరీతమైన కాలహరణం జరగడమే కాక దీని గురించి హైకోర్టులలో లాయర్ల వాదప్రతివాదాలు పెద్దు పెరిగిపోతాయి. అంతిమనిర్ణయం ఎవరిదని ఎవయం వృష్టంగా పేర్కొనబడనందున ఈ నిబంధనవల్ల దావాలలో ఖర్చులు పెరిగిపోవడమే కాక, కాల హరణం కూడా జరుగుతుందని నా భయం. అందుచేత ఈ నిబంధన వుద్దేశం సఫలం కాగలదేమో సభ్యులు పరిశీలించాలి."

ఈ నిబంధనలేనందువల్ల ప్రజలకు నష్టంగం కలిగించదని, అందుచేత దీనిని పునసంహరించడమే మంచిదని శ్రీ రోహిణీకుమార్ చౌదరి అన్నారు. లేకపోతే రాజ్యాంగసూత్రాలకు సంబంధించిన దావాలన్నీ హైకోర్టుమాత్రమే పరిష్కరించాలని కాసించవలసి వుంటుందని చెప్పారు.

శ్రీ కె. యం. మున్షీ డాక్టర్ అంబేద్కర్‌ను బలపరిచారు రాజ్యాంగ సూత్రాల విషయంలో క్రింది కోర్టులు తలోకవిధంగా తీర్పులుచెప్పే అవకాశం వుండటం ఎంతమాత్రం తగదని, అందుచేత హైకోర్టులే ఈ సందర్భంలో తీర్పులు చెప్పడం వుచితమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ సమస్యలతో పాటు యితర సమస్యలుకూడా వుండే దావాల అధికంగా వుంటాయని, ఈ నిబంధనవల్ల కక్షిదారులకు నష్టం వస్తుందనేవాదం సమంజసంగాలేదని ఆయన అన్నారు. అట్టి దావాల విషయంలో ఏమి చెయ్యాలో హైకోర్టులే నిర్ణయించగలవని శ్రీ మున్షీ చెప్పారు.

రాష్ట్రప్రభుత్వానికి ఒకపద్ధతంటేనే అధికారం లేదని ఏదావానైనా వాదించినపుడు ఆ విషయం వెంటనే పరిష్కరించడం అవసరం. అలా కాకుండా ఏ నాలుగైదు సంవత్సరాలో ఆవిషయం పరిష్కరింపబడకుండావుండి. చివరకు సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వం చేసినచట్టం చెల్లనేరదని నిర్ణయిస్తే, యిందువల్ల పార్టీలకు కలిగేనష్టం చెప్పనలవికాకుండా వుంటుందని శ్రీ మున్షీ వాదించారు

"వివిధ దావాలలో క్రిందికోర్టుల జడ్జీలు తలోకవిధంగా తీర్పుచెప్పవచ్చు. చివరకు తీర్పులన్నిటిపై హైకోర్టుకు అప్పీలు చేయక తప్పదు. అలాంటప్పుడు ముందుగానే దావాలోని రాజ్యాంగ సూత్రాలకు సంబంధించిన సమస్యలపై హైకోర్టు విచారించి తీర్పుయిస్తే యిందువల్ల ఖర్చులు తగ్గుతాయేకాని ఎంతమాత్రం పెరగవు. రాజ్యాంగ సూత్రాలతో పాటు యితర సమస్యలుకూడా దావాలో యిమిడివుంటే మొత్తం కేసునంతటినీ హైకోర్టే పరిష్కరిస్తుంది." అని ఆయన వృష్టపరిచారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రసంగిస్తూ ఈ నిబంధన విషయంలో యిప్పటి "లాయరీ" మిత్రులే భిన్నాభిప్రాయాలు వెల్లడించినందున, వాదు పేర్కొన్న చిక్కులు సంభవించినపుడు శాసనసభ తీర్మానం తుది నిర్ణయంగా వుండటం మంచిదన్నారు.

శ్రీ అంబేద్కర్ సమాధానం

తర్వాత డాక్టర్ అంబేద్కర్ చర్చకు సమాధానం యిచ్చారు.

రాజ్యాంగ సూత్రాలకు సంబంధించిన ముఖ్యసమస్యను పరిష్కరించవలసివచ్చినపుడు సుప్రీంకోర్టు జడ్జీలు అయిదుగురు కలిసి పరిష్కరించాలని 121 వ నిబంధనలో శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యరు ప్రతిపాదించిన సవరణ యిదివరకే అంగీకరింపబడినదని, ప్రస్తుత నిబంధన అందుకు వ్యతిరేకంగా లేదని డాక్టర్ అంబేద్కర్ చెప్పారు. రాజ్యాంగ సూత్రాలకు సంబంధించిన సామాన్య విషయాలను మాత్రం హైకోర్టు పరిష్కరిస్తుందని, అతిముఖ్యసమస్యలను సుప్రీంకోర్టే పరిష్కరిస్తుందని చెప్పారు. అయినా సవరణలో పేర్కొనబడిన సవరణలవల్ల చిక్కులు రావచ్చని భావిస్తే తిరిగి దీనిని సవరించడానికి ప్రయత్నిస్తామని ఆయన వివరించారు. తర్వాత డాక్టర్ అంబేద్కర్ సవరణతో 204 నిబంధన ఆమోదించబడినది.

"గోవాలో ప్రత్యక్ష చర్య ప్రసక్తే లేదు"

స్థానిక కాంగ్రెసు నాయకుని స్పష్టీకరణ

బెల్గాం, జూన్ 8—

పోర్చుగీస్ గోవా సమస్యను సత్వరం పరిష్కరించవలసిన ఆవశ్యకతను గురించి భారత ప్రజలకు నచ్చచెప్పడమే తమ ప్రస్తుత కర్తవ్యమని గోవా జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు మిస్టర్ యస్. వి. డీసిల్వా నేడు విలేఖరులతో అన్నాడు బెల్గాంలో జరిగిన గోవా జాతీయ కాంగ్రెసు తీర్మానాలు త్వరలోనే భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాల శాఖకు, ఆలిండియా కాంగ్రెసుకు, పోర్చుగీసు ప్రభుత్వానికి పంపబడతాయని ఆయన పేర్కొన్నారు.

గోవా కాంగ్రెసు ప్రత్యక్ష చర్యకు పూనుకునే అవకాశం ఎంతమాత్రం లేదని తాను భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. మా ఆశలన్నీ భారత ప్రభుత్వంమీద, ప్రజలమీద వున్నాయి. వారు తలచుకుంటే దౌర్జన్యం, రక్తపాతం లేకుండానే గోవా సమస్య పరిష్కరింపబడగలదని మా నమ్మకం" అని ఆయన వృష్టపరిచాడు.

శ్రీ భోపత్కర్ ప్రకటన

పూనా, జూన్ 7—

పోర్చుగీసు ప్రభుత్వం ఇండియా వదలిపోయి, గోవా ప్రజలు ఇండియాలో ఒక భాగంగా అభివృద్ధిచెందే అవకాశం కల్పించాలని తీర్మానించినందుకు హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ యల్. బి. భోపత్కర్ గోవా జాతీయ కాంగ్రెసును అభినందిస్తూ ఒక ప్రకటనచేశారు

గోవా మహారాష్ట్రంలో ఒక భాగం కాబట్టి మహారాష్ట్రులందరు గోవా జాతీయ కాంగ్రెసును బలపరచాలని శ్రీ భోపత్కర్ ప్రకటించారు.

అనకాపల్లి ప్రాంతంలో కొందరు అధికారులపై వచ్చిన అభియోగాలను విచారించేందుకై ముగ్గురు సభ్యులతో ఒక విచారణ సంఘాన్ని నియమించడానికి తూర్పుగోదావరి ప్రభుత్వం నిర్ణయించింది.

జూన్ 30 వ తేదీన సినిమాల మూసివేత

పన్నుల విధింపు పట్ల నిరసన సూచకంగా

బొంబాయి, జూన్ 7—

రాష్ట్రప్రభుత్వాలు సినిమా పరిశ్రమపై హెచ్చు పన్నులు విధించడంపట్ల నిరసన సూచకంగా ఇండియాలోని అన్ని సినిమా థియేటర్లు (దాదాపు 2 200 వున్నవి.) జూన్ 30 తేదీని మూసివేయబడుతవి.

ఇండియాలో సినిమా పరిశ్రమకు సంబంధించిన 14 సంఘాలవారు నేడిక్కడ సమావేశమై నిర్ణయించారు.

భారత పిలింపర్మాతల సంఘం అధ్యక్షుడు శ్రీ చందులాల్ షా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆమోదించిన వార్తాచిత్రాలను విధిగా ప్రదర్శించాలని నిర్బంధించడం అక్రమమని నొక్కి వక్కాణించారు. ఈ డాక్యుమెంటరీ చిత్రాలలో మంత్రుల ప్రసంగాలు తప్ప ఏమీ లేదని, ప్రేక్షకులను యివి ఆకర్షించడం లేదని వివరించారు.

మద్రాసు ప్రభుత్వం క్రొత్త ప్రతిపాదనను ప్రస్తావించి ప్రతి సినిమా ప్రదర్శనకు రెండు రూపాయల నుండి ఐదు రూపాయలవరకు పన్ను కిందవసూలుచెయ్య తలపెట్టినట్లు బయటపెట్టారు.

వార్తా చిత్రాలు

విధిగా ప్రదర్శించాలని బొంబాయి ప్రభుత్వం ఉత్తరువు

బొంబాయి, జూన్ 7—

బొంబాయి రాష్ట్రంలోని అన్ని సినిమాథియేటర్ల యజమానులు ప్రతి ప్రదర్శనలో దాదాపు 2000 అడుగుల నిడివిగల "ఎప్రూవ్‌డ్‌ఫిలిం"లను విధిగా ప్రదర్శించాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది ప్రభుత్వం ఆమోదించిన వార్తాచిత్రాలు "ఎప్రూవ్‌డ్‌ఫిల్ము"గా పరిగణించ బడుతవి.

అంతర్జాతీయ వ్యవసాయదారుల సభ

కెనడా, అమెరికాల ప్రతిపాదనకు ఇండియా సమర్థన

అంటారియో, జూన్ 7—

ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ వ్యవసాయదారుల ఫెడరేషన్‌లో నిర్దిష్టకాలం వస్తువుల ధరలను స్థిరీకరించ జేయాలని అమెరికా, కెనడా ప్రతినిధులు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఇండియా ప్రతినిధియైన ఆచార్య యన్. జి. రంగా సమర్థించారు.

ఈ తీర్మానాన్ని ఉపసంఘాలు చర్చిస్తున్నవి.

గోధుమలను గురించిన అంతర్జాతీయ ఒడంబడికను తక్షణమే ఇండియా ఆమోదించాలని వివరిస్తూ ఇతర వస్తువుల విషయంలో కూడా ఇట్టి ఒడంబడికలను జాగ్రత్తగా పరిశీలన జరపడం అత్యవసరమని ఆచార్య రంగా అన్నారు.

కెనడాలోను, అమెరికాలోను వ్యవసాయ పరిశ్రమాభివృద్ధికి అవలంబించబడుతున్న విధానాలను పరిశీలించి తమ ప్రభుత్వానికి సలహా నివ్వగలమని ఇండియా ప్రతినిధి మరొకరు అన్నారు.

స్ట్రాంబోలీ, మెస్సీనా, సిసిలీ, జూన్ 7—

స్ట్రాంబోలీలో చిన్న బ్రద్దలైన అగ్ని పర్వత ఉద్రేకం నేటిసాయంకాలం తగ్గింది. మూట, ముల్లె సర్దుకొని ఆ దీవులనుంచి పరారికావడానికి సిద్ధమైన ప్రజలు తిరిగి స్వస్థలాలలోనే వుండిపోయారు. గడచిన ఐదేండ్లలో చిన్న మాత్రమే అగ్నిపర్వతం బ్రద్దలయినదట.

క్రోమ్‌పేటలో గవర్నమెంట్ కోచ్ బిల్డింగ్ ఫ్యాక్టరీకి క్రింద పేర్కొనబడిన టెండర్లు కావలసి వున్నవి:

I. (ఎ) కాడి నిర్మాణ సామగ్రి: (1) 8'×1"×8" సైజుగల చక్కగా ఆరబెట్టబడిన మలబారు టేకుకర్ర చెక్కలు దాదాపు 500 ఘనపుటడుగులు. (2) యం. యస్. కండూయిట్ పైపులు, 1" పైవ్యాసం 16 గాజ్ ఉండాలి. సీట్ ఫ్రేములకు పనికివచ్చే సాలిడ్ డ్రాన్. సీమ్‌లెస్ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వబడును. మొత్తం 7000 అడుగులు కావాలి. (4) అప్‌హోల్‌స్టరీకి ఉపయోగపడే, చక్కగ పదునుచేసి, స్ప్రింగు పెట్టబడిన గోవు చర్మం అసలురంగు, లేదా ఆకుపచ్చని రంగులో 10,000 చదరపు అడుగులు కావాలి. రుబరాయిడ్, మాల్తాయిడ్ వంటి ఆస్ఫాల్ట్ కోటింగ్‌వేసిన వస్తువులు పైకప్పుకు, అడుగు భాగానికి—మొత్తం 3000 చదరపు అడుగులు కావాలి. (5) 18 గాజ్ మెత్తని అల్యూమినియం రేకు—1 టన్ను కావాలి (6) మంచి రకం కొబ్బరిపీచు. (7) పాదా అడ్డం 1/4"—3/16" మందం. (8) షట్టర్లకు పెర్స్‌పెక్స్ ఛానల్స్ (9) బోల్టులు, నట్లు, స్క్రూలు, తీగమేకులు వగైరా. (10) పెయింటు, పెయింటు సరకులు.

(బి) మెషినరీ, టూల్స్: 1" — 1½" వరకు మందంతో ఒక పైప్ బెండింగ్‌మెషిన్, (2) లాత్: 4" — 6" బెడ్‌పొడుగు 8" — 14" చక్ సెంటర్, (3) ప్రెకిల్‌షియర్ దాదాపు 36", (4) పిల్లర్ డ్రిల్లింగ్ మెషిన్ 1½" వరకు.

II. ఇనుము, ఉక్కు ముక్కలు వగైరా తీసుకుపోవడానికి, ఫ్యాక్టరీ ఆవరణలో వివపడున్న రంపంపొట్టు తీసుకుపోవడానికి టెండర్లు కావలెను.

టెండర్లన్నీ క్రింద పేర్కొన్నవారికి, అవకాశంవుంటే నమూనాలతోసహా 20-6-49 నాడుగాని, ఆలోగాగాని చేరవలసివున్నది. ఇతర వివరాలన్నింటిని, ట్రాన్స్‌పోర్టు కమీషనర్ చాడిగార్డ్ లైన్స్ మద్రాసు, వారిదగ్గరనుంచి తెలుసుకోవచ్చును.

ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్.



నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచెమై యుండిన రు. 3-0-0. మధ్యరకమై యుండిన రు. 3-8-0. పూర్తిగా యుండిన రు. 5.

గమనింపు:— ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

GUPTHA LABORATORIES (F)
Commercial Bldgs.
Netaji Subhas Road, Calcutta.

తగ్గింపు ధరలకు బట్టల షోడా దొరుకుతుంది.

కో-ఆపరేటివ్ స్టోర్సుంతు, కలప్పులకుపైబడి కొనేవారికి ప్రత్యేకమైన ధరలు. వలయువారు: విజయనగరంలోని శ్రీ కృష్ణా కో-ఆపరేటివ్ స్టోర్సు కార్యదర్శికి వ్రాయండి.

ది ఆటో స్కూల్

(మద్రాసు ప్రభుత్వంచే రికగ్నైజ్ చేయబడింది)
61, జనరల్ పాటర్స్‌రోడ్డు - మద్రాసు 2.

7-7-49 తేదీనుంచి ప్రారంభం. కాసులలో చేరడానికి 30-6-49 తుదిరోజు. ఆటోమొబైల్ సర్వీసింగ్‌లో యస్. యస్. యల్. సి. గారి దానితో సమానమైనవిగాని చదువున్నవారికి శిక్షణ యివ్వబడును. రెండేళ్ళ కోర్సు, కార్ల యజమానులకు, డ్రైవర్లకు డ్రైవింగ్ శిక్షణ యివ్వబడును.

టెండరు

ఈ క్రింద సంతకం చేసినవారికి 30-6-1949 తేదీలోగా యీ క్రింద ఉదహరింపబడిన ఆఫీసు సామానులు వగైరా ఆఫీసు ఉపయోగార్థమునకు ఎంతవరకు సప్లయిచేసేది తెలియపరుస్తూ, సీల్డు టెండరు పంపుకునేది. వివరములకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి వ్రాసుకునేది.

1. యినుపపెట్టె, 2. ఆఫీసుకు కావలసిన టేబిల్సు, బీరువాలు, పిజియన్‌హోల్సు అలమారా, ఆఫీసు స్టూల్సు, కుర్చీలు కలెక్టర్లకు డస్కులు, 3 లైటింగు సామానులు, 4. సేషనరీ సామానులు

పంచాయితీబోర్డు ఆఫీసు, వినుకొండ, గుంటూరు జిల్లా.
యస్. వి. దళపతిరావు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆయిల్ ఇంజనుకు అడగండి

విజయా ఇండస్ట్రియల్స్
30 - తంబుశెట్టి వీధి, మదరాసు-1.

అద్భుత జ్యోతిష ఫలితములు

మీ జన్మకాలము ఎరుకయుగాని, పుట్టు పేరుగాని తెల్పుడి. సంవత్సర ఫలితము రు. 2. 3 సంవత్సరముల 4-8-0 పూర్తి జాతకము రు. 20. (అన్నిటిలో) 3 ప్రశ్నలకు రు 2 5-8 రు. 3. జాతకరత్నము రు. 1 పోస్టేజీ. జగద్విఖ్యాతిగాంచిన ప్రొఫెసర్. వంగిపురపు జి. వి. ఎ. హెడ్ పోస్టాఫీసు, బాక్సు, విశాఖపట్టణం జిల్లా.

ఇండియాకు "మార్షల్ సహాయం"

ట్రూమన్, అచిసన్‌లతో ఏంగా చర్చ జరపగలడట

ఒంటారియో, జూన్ 7—

అంతర్జాతీయ వ్యవసాయదారుల ఫెడరేషన్ మహాసభకు ఇండియా ప్రతినిధిగా యిక్కడికి వచ్చిన ఆచార్య యన్. జి. రంగాగారు, వచ్చే వారంలో వాషింగ్టన్ వెళ్ళినప్పుడు ప్రెసిడెంట్ ట్రూమన్‌ను, అమెరికా విదేశాంగ మంత్రి డీన్ అచిసన్‌ను కలుసుకొని ఇండియాకు కూడా మార్షల్ ప్రణాళిక క్రింద ఆర్థిక సహాయం చేసే సమస్యను గురించి చర్చించగలనని తాను ఆశిస్తున్నట్లు అన్నారు.

జూన్ 13 వ తేదీన వాషింగ్టన్‌లో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్‌ను తాను కలుసుకొనబోతున్నానని, అమెరికా ప్రభుత్వోద్యోగులతో తాను సమాలోచనలు జరపడానికి ఆమె తగు ఏర్పాటులు చేయగలదని తాను ఆశిస్తున్నానని కూడా ఆచార్య రంగా అన్నారు.

మానవ పౌరస్వత్వాల ప్రణాళిక

అమలు పరచడానికి తగు సిబ్బంది నియామకంపై పౌరస్వత్వాల ఉపసంఘంలో చర్చ

లేక్‌సక్సెస్, జూన్ 7—

మిత్రరాజ్యసమితి మానవ పౌరస్వత్వాల ఉపసంఘం, పౌరస్వత్వ ప్రణాళికను అమలుజరపడానికి నియమించవలసిన సిబ్బందిని గురించి, ఈ సంఘానికి ఫిర్యాదులు చేసుకునే హక్కు వ్యక్తులకుండాలా, లేక రాష్ట్రాలకు వుండాలా: అన్న ప్రధాన సమస్యను గురించి చర్చించింది.

ఈ సంఘానికి నరాసరిగా ఫిర్యాదుచేసుకునే హక్కు వ్యక్తులకు వుండాలని ఇండియా, ఫ్రెంచి ప్రతినిధివర్గాలు వాదించినవి.

ఈ హక్కు రాష్ట్రాలకుమాత్రమే పరిమితమై వుండాలని అమెరికా, బ్రిటను సంయుక్తంగా మరొక ప్రతిపాదనచేసినవి.

ప్రభుత్వం ప్రమేయంలేని కనీసం అయిదుగురు అధికార ప్రముఖులతో ఒక స్థాయీ సంఘాన్ని నియమించాలని, ప్రభుత్వాలు, ప్రజలు ప్రజాసంస్థలు పంపేఫిర్యాదులను ఈ సంఘం స్వీకరించాలని రాయబారాలద్వారా వీటిని పరిష్కరించాలని శ్రీమతి మెహతా ఒక ప్రతిపాదన చేసింది.

11 మంది సభ్యులతో ఒక కమిషన్‌ను నియమించాలని ఫ్రెంచి ప్రతినిధివర్గం ప్రతిపాదించగా మానవపౌరస్వత్వాల అంతర్జాతీయ కోర్టును స్థాపించాలని ఆస్ట్రేలియా ప్రతిపాదించింది.

అమెరికా స్నేహానికి ఫ్రాంకో అంగలార్పు: దానికి విహితులైనవారితో మంత్రివర్గనిర్మాణం సంభవం

బ్రిటన్ తన వాగ్దానాలను పాటించలేదని ఆరోపణ

మాడ్రిడ్, జూన్ 7—

జనరల్ ఫ్రాంకో వచ్చేవేసవిలో తన మంత్రివర్గాన్ని పునర్నిర్మించగలడని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

స్పానిష్ మంత్రివర్గంలో ఈ మార్పులు ఇటీవల స్పెయిన్ పార్లమెంటుకు జనరల్ ఫ్రాంకో సిఫారసు చేసిన నూతన విధానానికి అనుగుణంగానే వుండగలవని వీరు సూచిస్తున్నారు.

స్పానిష్ అమెరికాతో సంబంధ బాంధవ్యాలను కట్టుదిట్టం చేసుకోవడం, తన కలిమి, బలిమిచేత ఆధికారస్థానాన్ని ఆక్రమించిన ఉత్తర అమెరికాతో సహాయావత్తు అమెరికా ఖండంలోని ప్రజలందరితో ఇతోధిక సామరస్యసంబంధాలను నెలకొల్పుకోవడం స్పెయిన్ కొత్తవిధానానికి ప్రాతిపదికలు కాగలవని జనరల్ ఫ్రాంకో స్పెయిన్ పార్లమెంటుకు సిఫారసు చేసిన సంగతి పాఠకులకు విదితమే.

ఇది ఇలా ఉండగా, స్పెయిన్‌లో పత్రికలు, రేడియో బ్రిటనుకు వ్యతిరేకంగా గట్టి ప్రచారం చేస్తున్నాయి.

గ్రేట్ బ్రిటన్‌పై జనరల్ ఫ్రాంకో చేసిన ఆరోపణలు ప్రాతిపదికగా ఈ దుష్ప్రచారం జరుగుతున్నది.

యుద్ధానంతరం మధ్యధరా ప్రాంతంలో స్పెయిన్ అతి కీలకమైన రాజ్యంకావడానికి బ్రిటన్ సహాయం చేయగలదని చర్చిల్ ప్రభృతులు చేసిన వాగ్దానాలను గ్రేట్ బ్రిటన్ నెరవేర్చలేదని, స్పెయిన్‌ను ముట్టడించడం ద్వారా జర్మన్ ఆక్రమిత యూరోపు భూభాగంపై దండయాత్ర చెయ్యడానికి మొదట్లో బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యాలయం ఒక ప్రణాళికను సిద్ధపరచినా తరువాత సోవియెట్ రష్యా దానిని రద్దు చేసిందని జనరల్ ఫ్రాంకో బ్రిటన్‌పై ఇదివరలో కొన్ని ఆరోపణలు చేశాడు.

స్పానిష్ మంత్రివర్గంలో మార్పులు వచ్చినప్పుడు కొంతమంది ఫలాంగేపార్టీ సభ్యులకు బదులుగా, ప్రస్తుతం స్పానిష్ ప్రభుత్వాన్ని ఆమోదించని ఇతర దేశాల వారికి, ముఖ్యంగా అమెరికాకు అంగీకారం యోగ్యులైన రాజకీయవేత్తలు మంత్రులుగా నియమింపబడగలరనితెలుస్తున్నది.

మాడ్రిడ్‌లోని రాయబారులందరిని ఉపసంహరించుకోవాలని మిత్రరాజ్యసమితి సిఫారసు చేసినప్పుడు, లండన్‌లో స్పెయిన్ రాయబారిగావున్న డామింగో డిలా బెరినాస్ కూడా వెనుకకు పిలిపించి వేయబడ్డాడు. మంత్రివర్గం మార్పులలో ప్రస్తుత విదేశాంగ మంత్రి అల్బర్టో మార్టిన్ ఆర్టాజో కార్మిక మంత్రిపదవిని స్వీకరించగలడని ఆయన స్థానే లండన్‌లో మాజీ స్పెయిన్ రాయబారి డామింగోడిలా బెరినాస్ విదేశాంగ మంత్రిగా నియమింపబడడం సంభవమేనని తెలుస్తున్నది.

అలాస్కాలో సైనిక బలసంపత్తి

వృద్ధిచేసుకోడానికి అమెరికా ఆందోళన

లండన్, జూన్ 7—

అవసరమైతే జర్మనీనుంచి కొన్ని సైనిక దళాలను పిలిపించినైనా అలాస్కాలోని తన సైనిక బలసంపత్తిని వృద్ధిచేసుకోడానికి అమెరికా ఆందోళన పడుతున్నట్లు ఇక్కడికి చేరుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది. (యు. పి. ఐ)

"కాశ్మీర్ ప్రతిష్టంభన కారణం ఆజాద్ కాశ్మీర్ సేనలు రద్దు కాకపోవడమే"

—సర్ బి. యన్. రావ్ విశదీకరణ

లేక్‌సక్సెస్, జూన్ 7—

"ఆజాద్ కాశ్మీర్ సైన్యాలను రద్దుచేసి, వారిని నిరాయుధం చేయడాన్ని గురించి ఇండియా, పాకిస్థాన్‌ల మధ్యగల విభేదాలే ప్రస్తుతం మిగిలి వున్న ప్రధాన సమస్య." అని మిత్రరాజ్యసమితిలో ఇండియా తరపున శాశ్వత ప్రతినిధిగా నియమింపబడిన సర్ బి. నరసింగరావు నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

"ఆజాద్ కాశ్మీర్ సైన్యంలో ప్రస్తుతం 30,000 మంది ఆధునిక యుద్ధోపకరణాలు కలిగిన సాయుధ సైనికులు వున్నారు. యుద్ధ విరమణ పరిహద్దుకు అవతల ఈ సైన్యం వున్నంతకాలం స్వేచ్ఛగా, నిష్పక్షమైన ప్లెబిసైటు జరపడం సాధ్యంకాదు." అని కాశ్మీర్ కమిషన్ సూచించిన సంధి ప్రతిపాదనలకు ఇండియా అంగీకరించక పోవడానికి గల కారణాలను తెలియజేస్తూ సర్ బి. నరసింగరావు పేర్కొన్నారు.

ఇతరంగా కూడా ఒకటి, రెండు సమస్యలకు సంబంధించి రెండు ప్రభుత్వాలమధ్య అభిప్రాయ భేదాలు వున్నాయని ఆయన చెప్పారు.

మిత్రరాజ్యసమితిచే నియమింపబడిన కాశ్మీర్ కమిషన్ కార్యవిధానాన్ని ఆయన ప్రశంసించారు. కొన్ని సందర్భాలలో కమిషన్ కార్యకలాపాలకు ఆటంకాలు సంభవించినప్పటికీ, 1949 జనవరి 1 వ తేదీన రెండు ప్రభుత్వాలు యుద్ధ విరమణ ఆజ్ఞలు జారీచేయడానికి కమిషన్ ప్రధాన కారణమనే విషయం మరవకూడదని ఆయన అన్నారు. రెండుదేశాల ప్రజలు, ప్రభుత్వాలు కూడా ఈ సమస్య శాంతియుతంగా పరిష్కరింపబడాలని కాంక్షిస్తున్నారు. అందుచేత కాశ్మీర్ కమిషన్ తన విధిని జయప్రదంగా నిర్వహించగలదనే విశ్వసిస్తున్నదని అతడు వివరించాడు.

రెండు ప్రభుత్వాలమధ్యవున్న యితర విభేదాలను గురించి విలేఖరులు ప్రశ్నించగా సర్ బి. నరసింహరావు యిలా చెప్పారు:

"కాశ్మీర్ ఉత్తర భాగంలో 60,000 చదరపు మైళ్ళ వైశాల్యంలో బయటి ప్రాంతాలనుంచి వచ్చిన మంది సాయుధ ముఠాలకు చెందినవారున్నారు. వీరంతా ముందు కాశ్మీర్ వదలిపోవాలి. ఈ ప్రాంతంలో శాంతిభద్రతలకు ఇండియా బాధ్యత వహించాలి. జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వం ప్లెబిసైట్ పూర్తి అయ్యేవరకు ఏరి పాలనావ్యవహారాలను నిర్వహించాలి.

"ఆగస్టు 13 వ తేదీన చేయబడిన కాశ్మీర్ కమిషన్ తీర్మానంలో ఈ ప్రాంతాలను గురించి ఏమీ పేర్కొనబడలేదు. అయినా భారతప్రధానికి, కాశ్మీర్ కమిషన్‌కుమధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలలో ఇండియా వైఖరి స్పష్టపరచబడినది.

"గిల్‌గిట్ మినహా మిగతా ఉత్తర కాశ్మీర్ భూభాగంలో ఇండియా తన వాణిజ్య రహదారుల రక్షణకోసం సైన్యాలను వుంచుకోవలసిన అవసరంవున్నదని భారత ప్రధాని కాశ్మీర్ కమిషన్‌కు స్పష్టంగా తెలియజేశారు."

ఆజాద్ కాశ్మీర్ సైన్యాలతో పాకిస్థాన్ ప్రభుత్వానికి గల సంబంధాలను గురించి విలేఖరులు సర్ బి. నరసింగరావును ప్రశ్నించారు. ఆజాద్ కాశ్మీర్ సైన్యాల నిర్మాణం, వాటి యుద్ధచర్యలపై అధికారం యావత్తు పాకిస్థాన్ ప్రభుత్వానికే కలదని కాశ్మీర్ కమిషన్ రికార్డులను బట్టి సర్ బి. యన్. రావు విలేఖరులకు రుజువు చేశారు.

"కాశ్మీర్‌పై దాడులకు కారణం అది ఇండియాలో చేరడంకాదా?" అని విలేఖరులు ప్రశ్నించగా, ఈ దాడులు 1947 సెప్టెంబరులోనే ప్రారంభమైనాయని ఆయన పేర్కొన్నారు. తర్వాత కొన్ని వారాలకు, అనగా 1947 అక్టోబరు 26 వ తేదీన కాశ్మీర్ ఇండియాలో చేరడానికి మహారాజా అంగీకరించడం జరిగిందని ఆయన విశదం చేశారు.

"కమిషన్ విధులలో మార్పు జరగడంకాని, లేక ఈ సమస్యను తిరిగి భద్రతాసంఘం పరిశీలించాలని కోరడానికిగాని అవకాశాలు ఏమైనా వున్నాయా?" అని విలేఖరులు ప్రశ్నించగా ఆయన సమాధానం చెప్పడానికి నిరాకరించారు ప్రస్తుత విభేదాలను కమిషన్ పరిష్కరించ కలదనే తాను ఆశిస్తున్నానని అన్నారు.

ప్లెబిసైట్ ధోరణి ఎలావుంటుందని ప్రశ్నించగా, కాశ్మీర్‌లో ముస్లిం జనాభా ఎక్కువగా వున్నంతమాత్రాన వారు పాకిస్థాన్‌కు అనుకూలంగా వోటుచేస్తారని భావించడం పొరపాటు కాగలదని ఆయన పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాలలో నివసించే ముస్లింలజాతి, సంస్కృతి కూడా భారతప్రజలకు చెందినట్టివేనని చెప్పారు భారతీయుల భాషనే వారు మాట్లాడుతున్నారని, వారిపేర్లలోకూడా మార్పు రాలేదని వివరించారు అందుచేత ప్లెబిసైట్ ఫలితం ఎలా వుంటేది చెప్పడం సాధ్యం కాదన్నారు. ఏది ఎలావున్నా దాడుల కారణంగా సంస్థానం వదలిపెట్టిన ప్రజలందరు ప్లెబిసైట్‌కు ముందే స్వస్థానాలకు చేరవలసివున్నదని ఆయన [illegible]

ఇండియా అవతల [illegible]

ముస్లింలు కలరనే సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు. ఇండియా రాజ్యాంగవిధానంలో వీరికి అన్నివిధాల రక్షణలు కల్పించబడినాయని చెప్పి, ఇండియా పేరుకుమాత్రమేకాక, ఆచరణలోకూడా మతప్రమేయం లేని నవీన ప్రజా స్వామిక రాజ్యమని ఆయన స్పష్టీకరించారు.

"ఇండియా, పాకిస్థాన్‌లతో ఎట్టి సంబంధం లేకుండా కాశ్మీర్‌ను స్వతంత్రంగావుంచే అవకాశాన్ని గురించి ప్రశ్నించగా, ఈమధ్య జరిగిన సంఘటనలను దృష్టిలో వుంచుకొని అలా చేయడం ఎంతవరకు వుచితమో ఆలోచించవలసి వుంటుందని సర్ బి. నరసింగరావు అన్నారు.

దక్షిణాఫ్రికాలో యురేనియం

రాండ్ బంగారం గనులలో కలదట

జోహాన్స్‌బర్గ్, జూన్ 8—

ఆఫ్రికా ఆర్థిక మంత్రి యన్. సి. హావెంగా అధ్యక్షుడుగావున్న "ఆఫ్రికన్స్ వాండర్‌లాండ్" పత్రిక గత వారంలో దక్షిణాఫ్రికా యూనియన్‌లో కల్లా ఎక్కువ బంగారాన్ని ఇచ్చిన ఎరిపీటర్ బోర్‌హోల్ నుంచి యురేనియం సైతం విశేషంగా లభ్యం కాగలదని నేడు ఒక వార్తను ప్రకటించింది.

అత్యంత ఆధునికమైన అమెరికన్ పరికరాలతో ప్రభుత్వ నిపుణులు ఈ గనిని పరిశోధిస్తున్నారని తమకు అతి విశ్వసనీయ వర్గాల నుంచి తెలుస్తున్నదని ఈ పత్రిక ప్రకటించింది.

నాథూరాం గోడ్సే

సిమ్లానుంచి అంబాలా జెయిలుకు మార్పు

అంబాలా, జూన్ 8—

నాథూరాంగోడ్సేను నిన్న సాయంకాలం సిమ్లానుంచి అంబాలా సెంట్రల్ జెయిలుకు తీసుకువచ్చారు.

గాంధీజీ హత్యాభియోగ నిందితులు నారాయణ్ ఆప్టే తక్కిన ఐదుగురు ఇదివరకే సెంట్రల్ జెయిలుకు తీసుకొని రాబడ్డారు.

యుద్ధకాలపు శరణార్థులను బహిష్కరించడానికి ఆస్ట్రేలియా సన్నాహం

కాన్‌బెర్రా, జూన్ 7—

ఆస్ట్రేలియన్ ప్రభుత్వ ఇమిగ్రేషన్ శాఖా మంత్రి మిస్టర్ ఆర్థర్ కాల్వెల్ ప్రతినిధుల సభలో నేడు "యుద్ధకాలపు శరణార్థుల బిల్లును" ప్రవేశపెట్టారు.

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామ కాలంలో యుద్ధం కారణంగా ఆస్ట్రేలియాకువచ్చి, అప్పటినుంచి తిరిగి వెళ్ళిపోని ప్రతివ్యక్తికి ఈ బిల్లు వర్తిస్తుంది.

యుద్ధకాలంలో శరణార్థులుగా ఆస్ట్రేలియాలో ప్రవేశించినవారిని దేశంనుంచి పంపివేసే వ్యవహారంలో అమలుజరప నిర్దేశించబడిన తీవ్రనిర్బంధాలు పెక్కు ఈ బిల్లులో కలవు.

ఈ శరణార్థులను ఆస్ట్రేలియన్ ప్రభుత్వపు ఇమిగ్రేషన్‌శాఖ మూడు తరహాలుగా విభాగిస్తున్నది. ఈ మూడు తరహాలలో దేనిక్రింద లెక్కకు వచ్చే శరణార్థినైనా దేశంనుంచి, పంపివేయడానికి ఈ బిల్లు ప్రభుత్వానికి అధికారమిస్తుంది.

ఇమిగ్రేషన్‌శాఖ మంత్రి మిస్టర్ ఆర్థర్ కాల్వెల్ కొందరు శరణార్థుల విషయంలో చేసిన ఉత్తరువులు తీవ్ర వాదోపవాదాలకు దారితీసినవి.

ఫిలిప్పీన్ తలిదండ్రులకు జన్మించిన అమెరికన్ అర్మసార్జెంట్ గాంబోవా మెల్‌బోర్న్‌లోని తన భార్యను పిల్లలను కలుసుకోడానికి మిస్టర్ కాల్వెల్ నిరాకరించడంతో తీవ్ర విభేదాలు రేగినవి.

క్రిందటివారం ముగ్గురు చైనీయులను ఆస్ట్రేలియానుంచి పంపివెయడానికి ఇమిగ్రేషన్ శాఖాధికారులు నిర్ణయించగా, హైకోర్టువారు ఇమిగ్రేషన్ చట్టం ప్రకారం నిషిద్ధులుకారని తీర్పు చెప్పింది.

ఏ శరణార్థినైనా ప్రభుత్వం దేశంనుంచి పంపివేయడానికి వీలులేకుండా దాచిన వారి, లేదా వారు దాగొనడంలో సాయపడేవారికి 100 ఆస్ట్రేలియన్ పౌనులు జరిమానాగాని, ఆరు మాసాల శైదుగాని విధించాలని ఈ బిల్లు సూచిస్తుంది.

బిల్లులో ఆమోదించబడి, శాసనంగా రూపొందినదినమునుండి ప్రకటించబడే నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే వారికి 50 ఆస్ట్రేలియన్ పౌనులు జరిమానా, మూడు నెలల మించనిశైదు కూడా విధించబడగలదని ఈ బిల్లు నిరూపిస్తున్నది.

ఆస్ట్రేలియా నుంచి వెళ్ళిపోవలసినదిగా ఇమిగ్రేషన్ శాఖ ఉత్తరువు చేసిన ఉత్తరువును జయప్రదంగా ప్రతిఘటించిన మదాం అసీటికకు ఈ బిల్లు వర్తిస్తుంది.

ఈమె యుద్ధకాలంలో ఆస్ట్రేలియాకు వచ్చి, 1947 లో మిస్టర్ జాన్ వివియంటీస్ అనే ఆస్ట్రేలియన్‌ను పెళ్ళి చేసుకొంది. హైకోర్టు ఈమె విషయంలో చేసిన ఉత్తరువు తర్వాత ఇటువంటి కేసులు పెక్కింటికి శాశ్వతమయింది.

అట్లాంటిక్ రక్షణసంధి ధృవీకరణ

అమెరికన్ కాంగ్రెస్‌కు సూచన

వాషింగ్టన్, జూన్ 7—

అట్లాంటిక్ రక్షణ ఒడంబడికను ధృవపరచవలసినదిగా అమెరికన్ సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం సెనేట్‌కు సిఫారసుచేస్తూ తృతీయ ప్రపంచ మహాసంగ్రామాన్ని నివారించడానికి ఇంతకు మించిన ఉత్తమ సాధనంలేదని తెలియజేసింది.

అట్లాంటిక్ ఒడంబడిక పద్ధతిలోనే మధ్యప్రాచ్య రక్షణకు, పసిఫిక్ రక్షణకు కూడా అమెరికా ఒడంబడికలు సాధించాలన్న సూచనను పేర్కొని యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వం ప్రస్తుతంలో ఏ ఇతర ప్రాంతాల ఒడంబడికలలోగాని, రక్షణ ఏర్పాట్లలోగాని పాల్గొనే యోచన చెయ్యడం లేదన్నది.

సెనేట్‌కు అందజేసిన తన నివేదికలో ఈ ఉపసంఘం ఇంకా ఇలా పేర్కొన్నది:

"ప్రపంచం అంతట అట్లాంటిక్ ఒడంబడిక పద్ధతినే బాధ్యత వహించడానికి మనం అంగీకరించినా, లేక మన భద్రతను అంతమొందించేదిగా ప్రాంతాల రక్షణకు సిద్ధపడినా మన బలాలను సునిశ్చిత ప్రాంతాలలో వలదగా వెదుకుగా అర్థపెట్టదగు ప్రమాదం ఏర్పడగలదు.

"అట్లాంటిక్ యూనియన్‌లో సభ్యత్వంగల ఏ ఒక్క రాజ్యంపై ముట్టడి జరిగినా, అది తమపై జరిగినట్టుగానే అన్నిరాజ్యాలు భావించవలెనని ఈ ఒడంబడిక నిరూపించినప్పటికీ రాజ్యాంగరీత్యా ప్రెసిడెంట్ అధికారాలనుగాని, కాంగ్రెస్ అధికారాలనుగాని తగ్గించి వేయగలిగిన నిబంధనలు అందులో ఏమీలేవు."

ఒడంబడికను ధ్రువపరచవలసినదిగా తాను కాంగ్రెస్‌ను కోరడానికి కారణాలను వివరిస్తూ ఈ కమిటీ ఇలా అన్నది:

"ఒడంబడికను కాంగ్రెస్ ఆమోదించడంవల్ల తమ భద్రత విషయమై పెక్కురాజ్యాల కలతున్న ఆందోళన తగ్గిపోగలదు. భావిపట్ల విశ్వాసం పెంపొంది, తమ ఆర్థిక సౌభాగ్యాభ్యుదయాలకు అవసరమైన కృషిసాగించే ప్రోత్సాహమీయగలదు."

బ్రిటన్ సంతకం పెట్టిన అట్లాంటిక్ ఒడంబడిక ధ్రువీకరణ పత్రాన్ని వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్స్ అమెరికన్ విదేశాంగశాఖకు నేడు అందజేశారు.

ప్రపంచ కార్మిక సంస్థ పాలకవర్గం

ఈసారి మైసూర్‌లో సమావేశం కాగలదట

న్యూఢిల్లీ, జూన్ 7—

ప్రపంచ కార్మికసంస్థ పాలకవర్గం ఈ సారి మైసూర్‌లో సమావేశమౌతుంది.

జూన్ మూడవతేదీని జినీవాలో జరిగిన పాలకవర్గ సమావేశంలో శ్రీ ఎస్. లాల్ (పాలకవర్గం అధ్యక్షుడు, ఇండియా ప్రభుత్వం కార్మికశాఖ కార్యదర్శి) శరదృతువులో పాలకవర్గం మైసూర్‌లో సమావేశంకావాలని అభ్యర్థించారు. ఆయన అభ్యర్థన వెంటనే ఆమోదించబడింది.

ప్రపంచ కార్మికసంస్థ పాలకవర్గం ఆసియాలో సమావేశం కావడం ఇదే తొలిసారి కాగలదట.

ఇండియాలో నిరుద్యోగులు దాదాపు మూడులక్షలట

ప్రపంచ కార్మికసంస్థ సమీక్ష

న్యూఢిల్లీ, జూన్ 7—

25 దేశాలలో నిరుద్యోగ సమస్య ఏవిధంగా వున్నదీ సమీక్షిస్తూ ప్రపంచ కార్మికసంస్థ నేడు ఒక నివేదికను ప్రకటించింది.

శీతకాలంలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్నదని, వసంతంలో తగ్గుతున్నదని నివేదికవల్ల విదితమౌతున్నది.

1949 సంవత్సర ఆరంభంనాటి పరిస్థితులతో పోల్చిచూస్తే మార్చి, ఏప్రిలులకు నిరుద్యోగ సమస్య తీవ్రత తగ్గింది. ఇండియా, ఫిన్లాండు, ఫ్రాన్సు, జర్మనీ పశ్చిమ ప్రాంతాలు, స్పెయిన్‌లో మాత్రం పరిస్థితి యిందుకు భిన్నంగా వున్నది.

ఇండియాలో 1948 మార్చినుంచి నిరుద్యోగుల సంఖ్య క్రమేపీ పెరుగుతున్నది. 1948 మార్చికి 2,11,500 మంది ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకొన్నారు. 1949 మార్చికి 2,61,000 మంది ఉద్యోగాలకోసం వేచి వున్నారని ఆ నివేదికలో పేర్కొనబడింది.

సిమెంట్ ఫ్యాక్టరీ

యు. పి. ప్రభుత్వం నిర్మించగలదట

నైనిటాల్, జూన్ 6—

రోజుకు 700 టన్నుల సిమెంటు సుత్పత్తి చేయగల ఒక ఫ్యాక్టరీని మీర్జాపూర్‌కు 52 మైళ్ల దూరంలోవున్న రాబర్ట్‌సన్ గంజ్‌లో యు. పి. ప్రభుత్వం నిర్మించగలదని, ప్రభుత్వం తనపై దానుగా నిర్వహిస్తున్న సిమెంటు కంపెనీలలో ఇదే మొదటిది కాగలదని తెలుస్తున్నది.

కలకత్తా హైకోర్టు జడ్జిగా సర్ ప్రజాకాంత గుహా ఐ. సి. యస్.ను గవర్నర్ జనరల్ నియమించారు.

ప్రపంచ వైజ్ఞానిక సమితి

వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి విషయమై ఇక ముందు ప్రత్యేక శ్రద్ధ వహించనున్నదని సర్ రాధాకృష్ణన్ వివరణ

లండన్, జూన్ 6—

మిత్రరాజ్య సమితి తాలూకు ప్రపంచ వైజ్ఞానిక సమితి కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించడంకోసం సర్ యస్. రాధాకృష్ణన్ నేటి రాత్రి పారిస్‌కు బయలుదేరి వెళ్లారు.

ఈ కార్యవర్గ సమావేశాలు జూన్ 7 వ తేదీనుంచి 17 వ తేదీవరకు పారిస్‌లో జరుగుతున్నది. ఈ సమావేశంలో ఈ ఏడాదినుంచి ప్రపంచ వైజ్ఞానిక సమితి కార్యకలాపాలను సింహావలోకనంచేసి మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి ఒక నివేదికను అందచేయడం కోసమే ఈ సమావేశం జరుగుతున్నది.

బడ్జెట్టుకు సంబంధించిన ఇతర సమస్యలు కూడా ఈ సమావేశంలో చర్చకు రాగలవని తెలుస్తున్నది.

ప్రపంచ వైజ్ఞానిక సమితి కార్యక్రమాన్ని గురించి డాక్టర్ రాధాకృష్ణన్ ఇలాఅన్నారు:

"యుద్ధంవల్ల విధ్వంసమైపోయిన దేశాలతోను సరిగా అభివృద్ధిచెందని దేశాలలోనుఆర్థిక, వైజ్ఞానిక పునరుజ్జీవనమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. ఇంతవరకు యీ సంస్థ యుద్ధంవల్ల ధ్వంసమైపోయిన దేశాలపైనే తన కార్యకలాపాలను కేంద్రీకరించింది. ఈ ఏడాదినుంచి సరిగా అభివృద్ధిచెందని దేశాలలో తన దృష్టిని కేంద్రీకరించగలదు. ఇతర కార్యకలాపాలతో బాటు ఈ సంస్థ ప్రపంచమంతటా విద్యావ్యాప్తికి కృషిచేయగలదు."

"మిత్రరాజ్యసమితి ప్రణాళికలో పేర్కొనబడిన చతుర్విధ స్వాతంత్ర్యాలను అన్నిదేశాలు ఆర్జించుకొని పూర్తిగా అనుభవింపజేయాలంటే ప్రజలందరికీ విద్యగరపాలి. పుస్తకాలు, వార్తాపత్రికలు, సినిమాలు, రేడియోలు ఇందుకు ముఖ్యసాధనాలు, వీటిని ఉపయోగించడంవల్లనే వంశదైక ప్రజాస్వామ్యప్రభుత్వాన్ని సాధించాలనే మన ప్రధానాశయం సిద్ధించగలదు.

"ఒక దేశం సంగతిని మరొక దేశానికితెలియజెప్పడం కూడా ప్రపంచవైజ్ఞానిక సమితి కార్యక్రమంలో ఒక ముఖ్యాంశమే.

"ప్రతి దేశానికి ఒక ప్రత్యేకమైన సంస్కృతి కలదు. ఒక నాగరికతకు, మరొక నాగరికతకు మధ్య తేడా కలదంటే ఒకదానికన్న మరొకటి తక్కువని కాదు. అందువల్లనే, విభిన్న నాగరికతలవల్ల సంఘర్షణ ఏర్పడకుండావలసిన పనిలేదు"

ఇటీవల జరిగిన కామన్‌వెల్త్ ఒడంబడికను గురించి ప్రశ్నించగా, డాక్టర్ రాధాకృష్ణన్ ఇలా అన్నారు.

"ఎవరెంత విమర్శించినా ఇండియా తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడానికి తన స్వేచ్ఛను ఏవిధంగా కోలుపోలేదనే నా నమ్మకం. అందువల్ల ఇండియా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అవలంబించగలదు. ప్రపంచశాంతిస్థాపనకు తోడ్పడమే ఇండియా విదేశాంగ నీతికి ప్రధానలక్ష్యమని నేను వేరే ఏమీ చెప్పనక్కరలేదు. స్వాతంత్ర్య సంసిద్ధితో ప్రకృతిలో ఇండియా బాధ్యతలు అపారమైనవి, ఏయే ప్రణాళికలను అనుసరించదలచుకొన్నదీ అన్న అంశాన్నిబట్టికాక సామాన్య ప్రజానీకం జీవితప్రమాణాన్ని అభివృద్ధిచెయ్యడానికి ఇండియా ఏమేమి సాధించిందన్న దానినిబట్టే ఇండియా శక్తిసామర్థ్యాలను ప్రజలు నిర్ణయించగలరు. ఇందుకోసమే అక్కడ ఆర్థికంగా సాంఘికంగా వైజ్ఞానికంగా గొప్ప విప్లవం జరుగుతున్నది. ఈ సందర్భంలో ప్రభుత్వోద్యోగులు మనస్ఫూర్తిగా దేశ శ్రేయస్సు నాకాంక్షించి పాటుపడవలసి వున్నది. నేటి ప్రపంచంలో ఇండియా తలఎత్తుకొని తిరగాలంటే యిది జరగడం ఎంతో అవసరం."

ప్రపంచ వైజ్ఞానిక సమితి ఆగ్నేయ ఆసియా శాఖ కార్యాలయం కృషి

డాక్టర్ పూల్స్కి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 7—

ప్రపంచ వైజ్ఞానిక సమితి ఆగ్నేయ ఆసియా శాఖ కార్యాలయం డైరక్టర్ డాక్టర్ అలెగ్జాండర్ నేడు పత్రికా విలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ, ఆగ్నేయాసియాలో పరస్పరం పోటీపడుతున్న రెండుదేశాల వాతావరణ శాస్త్ర ఫలితాలను ఒకరికొకరు ఇచ్చుకునే ఏర్పాటుచేయడం తన కార్యాలయం సాధించిన ఘనవిజయాలలో ఒకటిని పేర్కొన్నారు. ఇండియా, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, సిలన్, బర్మా, మలయా, సయాం, ఇండొనీసియా దేశాలలో వైజ్ఞానికులతో తాము సంబంధాలు పెట్టుకుంటున్నామని ఆయన అన్నారు.

ఇతరత్రా లభ్యంకాని వైజ్ఞానిక రహస్యాలను సవివరంగా తెలియపరిచే మైక్రో ఫిలిములు తమ కార్యాలయంలో కలవని, ఈ అవకాశాన్ని ఆగ్నేయ ఆసియాలో వైజ్ఞానికులు పూర్తిగా ఉపయోగించుకో గలరని తాము ఆశిస్తున్నామని ఈయన అన్నారు.

ఆసియా దేశాలకు ఎక్కువగా ఉపకరించే "ఆగానిక్ సెంట్రర్స్" సమస్యలను గురించి లాటిన్ అమెరికా, దక్షిణ అమెరికాతోసహా యావత్తు ప్రపంచంనుంచి తగినసమాచారాన్ని సేకరించాము అని ఆయన అన్నారు. మిత్రరాజ్య ప్రపంచ వైజ్ఞానికసమితి ఆధ్వర్యంక్రింద ఇండియా ప్రభుత్వం ఎవరికి [illegible] న్నదని ఈయన ప్రకటించారు.

కొరియాకు 15 కోట్ల డాలర్ల సాయం: ఆసియాలో కమ్యూనిజం నిరోధానికి ఉత్తమమార్గమని ట్రూమన్ సూచన

వాషింగ్టన్, జూన్ 7—

దక్షిణ కొరియా రిపబ్లిక్‌కు జులై మొదటి తేదీతో ప్రారంభమయ్యే ఏడాదిలో ఆర్థికసహాయం కొనసాగించడానికి, 15 కోట్ల డాలర్లను కేటాయించ వలసినదిగా ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు కాంగ్రెస్‌ను కోరాడు.

ఈ సందర్భంలో ప్రెసిడెంట్ ట్రూమన్ కాంగ్రెసుకు ప్రత్యేక సందేశాన్ని అందజేస్తూ "కొరియా తోడ్పాటుకు నిర్దేశించ బడిన ఈ కార్యక్రమం క్షేమకరమైన ఆర్థిక విధానానికి దారితీయడమే గాక, దూరప్రాచ్యంలో ప్రజాస్వామిక పరిపాలనకేమి, శాంతి పరిరక్షణకేమి మనం పెట్టుకొన్న లక్ష్యాల సంసిద్ధికి దోహద మీయగలదు" అని పేర్కొన్నాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ కాంగ్రెస్‌కు అందజేసిన సందేశంలో ఇంకా ఈ విధంగా అన్నాడు:

"దక్షిణ కొరియా ప్రజలు, సోవియెట్ అధికారం క్రింద గల ఉత్తర కొరియాలోని స్వాతంత్ర్యప్రియులైన ప్రజలు తమదేశాన్ని ఏ దేశాధిపత్యంతో నిమిత్తంలేని సమైక్య స్వతంత్రరాజ్యంగా రూపొందించడానికి, మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం పొందడానికి వాంఛిస్తున్నారు.

"ఉత్తర కొరియాలో ప్రజలపై రష్యనుల విధించిన కమ్యూనిజం — దక్షిణ కొరియాలో రిపబ్లిక్ ఆచరిస్తున్న ప్రజాస్వామిక సిద్ధాంతాల పద్ధతులు, వాటి ఆచరణ, విశిష్టతలను మధ్య ప్రజలు సంపూర్ణ వ్యాఖ్యానమన్నది నిర్ణయించేది ఈ రెండు శక్తుల ఎంపిక మీద కొరియా పరీక్షిస్తూ ఉన్నది.

"కొరియన్ రిపబ్లిక్ తనకాళ్ళపై నిలబడుక్కొని, పురోభివృద్ధి నొందేస్థితి సంభవించేపక్షంలో ఆసియా ప్రజల మనః ప్రవృత్తిలో విశేషమైన మార్పురాగలదు.

"కొత్తగా కన్నుతెరిచిన రిపబ్లిక్ పొందే ఈ అపూర్వాభివృద్ధి దక్షిణ, ఆగ్నేయ ఆసియా ప్రజలలో నేమి, పసిఫిక్ దీవుల ప్రజలలోనేమి నలుగడలనుంచి క్రమ్ముకుంటున్న కమ్యూనిస్టు ప్రచారాన్ని ప్రతిఘటించే స్థిరసంకల్పం కలిగించగలదు."

ప్రెసిడెంట్ ట్రూమన్ కోరిన సహాయాన్ని కాంగ్రెస్ మంజూరుచేస్తే అది అమెరికన్ ఆర్థిక సహకార సంఘానికి ఇవ్వబడుతుంది. దక్షిణ కొరియా పునర్నిర్మాణ కార్యక్రమాన్ని జనవరినెల నుంచి ఈ సంఘమే నిర్వహిస్తూ వుంది. అంతకుముందు అమెరికన్ ఆక్రమణ సైన్యాధికారులే దీనిని కొనసాగించేవారు.

పాలస్తీనా భవితవ్యం

సుస్థిరశాంతి ఏర్పడగల సూచనలు కలవని డాక్టర్ బంచ్ విశ్వాసం

ఫిలడల్ఫియా, జూన్ 7—

పాలస్తీనాలో మిత్రరాజ్య సమితి మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంచ్ గత రాత్రి ఒకచోట ప్రసంగిస్తూ పాలస్తీనాలో సుస్థిర శాంతి నెలకొనే సూచనలు ఇప్పుడిప్పుడే కానవస్తున్నాయని అన్నాడు. పాలస్తీనాలో పోరు ముగిసిందనే తన విశ్వాసమని ఆయన పేర్కొన్నాడు.

లాసేన్‌లో ప్రస్తుతంలో సమావేశమవుతున్న యూదు, అరబ్బు ప్రతినిధుల వివేకంపై, రాజనీతిచాతుర్యంపై పాలస్తీనాలో సుస్థిరశాంతి ఆధారపడివున్నదని ఆయన అన్నాడు.

దక్షిణ కొరియాలో ప్రత్యేక పోలీసు దళాల రద్దు

సియోల్, జూన్ 7—

జాతి వ్యతిరేకచర్యల పరిశీలనకోసం నియుక్తమైన ఉపసంఘం క్రింది ప్రత్యేక పోలీసుదళాలను రద్దుచేస్తూ దక్షిణకొరియా రిపబ్లిక్ అధ్యక్షుడు సింగ్మన్‌రీ నేడు ఒక ఉత్తరువు చేశాడు.

పోలీసు దళాలు, ప్రత్యేక పోలీసుదళాలకు మధ్య పెరిగిన ప్రభుత్వం పోలీసు బలంలో పలిక ఏర్పడే ప్రమాదం ఎన్నిహెచ్చరికలు చేసినా ఈ చర్య జరిగింది.

"అమెరికా తన సర్వస్వాన్ని శాంతికి అంకితం చేస్తున్నది"

ప్రెసిడెంట్ ట్రూమన్ ఉద్ఘాటన

వాషింగ్టన్, జూన్ 6—

అమెరికా తన అపారమైన సంపదను, శక్తి సామర్థ్యాలను కూడా ఎల్లప్పుడు ప్రపంచ శాంతి అభ్యుదయాల సాధన కృషికే అంకితం చేయగలదని ప్రెసిడెంట్ ట్రూమన్ నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

ప్రెసిడెంట్ ట్రూమన్ హార్వార్డ్ విశ్వవిద్యాలయంలో ఉపన్యసిస్తూ ఇంకా యిలా అన్నారు:

"యూరప్ పునర్నిర్మాణ ప్రణాళికకు ప్రజాస్వామిక స్వయం వృద్ధిసాధన సూత్రాలే ప్రాణం.

"ఈ ప్రణాళిక పరస్పర భయసందేహాలకు, వివిధజాతుల ఏకాకి జీవన ప్రయత్నానికి చిహ్నమైన ప్రాచీనయుగానికి స్వస్తిచెప్పి, పరస్పర సహకార భావంతో సమస్త ప్రపంచ ప్రజల సుఖ సౌభాగ్యాలకు దారితీసే నూతన శకానికి తెరతీయగలదని ప్రత్యక్షించగలదని ఆశిస్తున్నాను."

సరిగా రెండు సంవత్సరాల క్రిందట ఈ విశ్వవిద్యాలయంలోనే అమెరికా మాజీ విదేశాంగ మంత్రి మిస్టర్ జార్జి మార్షల్ చేసిన మహోపన్యాసంలో యూరప్ పునరుద్ధరణ ప్రణాళికకు పునాదులను వేశారు.

ఈ సంఘటనకు హార్వర్డ్ విశ్వవిద్యాలయం వేడుక జరిపిన ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో ప్రెసిడెంట్ ట్రూమన్ పైవిధంగా ప్రకటించారు.

నేటి వార్షికోత్సవాలకు మిస్టర్ మార్షల్ కూడా అతిథి ముఖ్యుడుగా హాజరైనారు. 16 రాజ్యాల ప్రతినిధులుకూడా విందులో పాల్గొన్నారు.

అమెరికా సైనికశాఖ మంత్రిగా గార్డన్ గ్రే నియామకం

వాషింగ్టన్, జూన్ 7—

అమెరికా సైనికశాఖ మంత్రిగా గార్డన్ గ్రేను నియమించడానికి ప్రెసిడెంటు ట్రూమన్ నిశ్చయించారని నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

కెన్నెత్ రాయల్ గత నెలలో రాజీనామా యిచ్చినప్పటినుండి గ్రే తాత్కాలిక సైనికశాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఇతడు ఇంతవరకు సైనికశాఖ ఉపమంత్రి.

లండన్‌లో స్టర్లింగ్ సంప్రతింపులు

ఇండియా ప్రతినిధివర్గ సభ్యుల పయనం

బొంబాయి, జూన్ 7—

ఈనెల మూడవవారంలో లండన్‌లో జరుగనున్న స్టర్లింగ్ సంప్రతింపులలో పాల్గొనే నిమిత్తం ఆరుగురు ఇండియన్ ప్రతినిధివర్గ సభ్యులు నేటి మధ్యాహ్నమే విమానంలో బయలుదేరి లండన్ వెళ్ళారు. ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. కె. నెహ్రూ (ప్రతినిధివర్గానికి ఉపనాయకుడు.) ఆర్థికశాఖ అండర్ సెక్రటరీ శ్రీ కెయిత్ రామ్, అండర్ సెక్రటరీ శ్రీ పి. ఎస్. సూరి, ఆర్థికశాఖ ఉద్యోగి శ్రీ కె. ఎల్. రాదే, వాణిజ్యశాఖ ఉపకార్యదర్శి శ్రీ యు. ఎల్. గోస్వామి, పండిట్ నెహ్రూశాఖ ఉపకార్యదర్శి శ్రీ పి. సక్సేనా— వీరు ఇండియన్ ప్రతినిధివర్గ సభ్యులు.

ఇండియన్ ప్రతినిధివర్గానికి ఆర్థికశాఖ మంత్రి డాక్టర్ జాన్‌మత్తయ్ నాయకత్వం వహిస్తారు. ఆయన జూన్ 21 వ తేదీన లండన్ వెళ్తారు.

బొలీవియా సరిహద్దునవద్ద హొరాహొరీ పోరాటం

బ్యూనాస్ ఎర్స్, జూన్ 6—

బొలీవియన్ సరిహద్దుకొగలం విల్లాజాన్ పట్టణంలో అర్జెంటీనానుంచి వచ్చినబొలీవియన్ నేషనలిస్టులకూ, బొలీవియన్ ప్రభుత్వ సైనికదళాలకు మధ్య హోరాహోరీ యుద్ధం జరిగిందని అర్జెంటైనా—బొలీవియన్ సరిహద్దునుంచి నేడిక్కడకుచేరిన వార్తలు తెల్పుతున్నవి. బొలీవియన్ నేషనలిస్టులు పోరాటంలో డైనమైట్‌ను, రివాల్వర్లను ఉపయోగించారు.

సరిహద్దును దాటివచ్చి విల్లాజాన్‌లోని సైనిక స్థావరంపై దాడిజరిపిన సుమారు 50 మంది బొలీవియన్ నేషనలిస్టులను ప్రభుత్వ సైనికదళాలు చెదరగొట్టి పారద్రోలాయి వీరు అర్జెంటీనాకు పారిపోగా అక్కడ అరెస్టు చేయబడ్డారు.

బర్మాకు ఇద్దరు కొత్తమంత్రులు

రంగూన్, జూన్ 7—

నేడిక్కడ ప్రారంభమైన బర్మా పార్లమెంట్ సమావేశానికి 142 మంది సభ్యులు హాజరైనారు. అసలు పార్లమెంట్ సభ్యులసంఖ్య 255. లెఫ్టినెంట్—జనరల్ నీ విన్, యు ఖహాంగ్‌లను మంత్రులుగా నియమించాలని ప్రధాని థాకిన్ నూ చేసిన ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

అరగంటసేపు గడచినతర్వాత సమావేశం రేపటికి వాయిదా వెయ్యబడింది

బొంబాయి, జూన్ 6—

పెన్సిల్ పరిశ్రమకు, మరి ఏడు పరిశ్రమలకు ప్రభుత్వం సహాయం చెయ్యవలసిన అవసరం వున్నదీ లేనిదీ నిర్ణయించవలసిందిగా ఇండియన్ టారిఫ్‌బోర్డును కేంద్ర ప్రభుత్వం కోరింది ఈ విషయంపై టారిఫ్‌బోర్డువారు విచారణ ప్రారంభించారు.

సి పి లో పటిష్టమైన ఛత్తీస్‌గఢ్, తదితర ప్రాంతాలలోని భూములను సర్వేచేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

"ప్రజాస్వామిక రాజ్యాలకు బ్రిటన్ నేటికీ పట్టుకొమ్మ"

—లేబర్ పార్టీ మహాసభలో అట్లీ ప్రసంగం

బ్లాక్‌పూల్, జూన్ 7—

బ్రిటిష్ లేబర్‌పార్టీ సమావేశంలో నేడు ప్రధాని అట్లీ ఉపన్యసిస్తూ, బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న స్వతంత్రవిదేశ విధానంవలన ఇప్పుడు ఫలితం కానవస్తున్నదని ప్రకటించగా, సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

"ప్రపంచంలో ప్రజాస్వామ్యం చేసుకోగల రక్షణవిధంలో ప్రభుత్వాలు కాక, వాస్తవ ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఆత్మీయతాభావంతో ఒక త్రాటిపై నిలవడానికి బ్రిటన్ ప్రధానపాత్ర వహిస్తున్నది" అని అట్లీ వక్కాణించారు.

విదేశాంగమంత్రి బెవిన్‌ను గురించి ప్రసంగిస్తూ పశ్చిమ యూనియన్, యూరప్‌రాజ్యాల కౌన్సిల్ మున్నగువాటి స్థాపన, అట్లాంటిక్ ఒడంబడిక, బెర్లిన్ బ్లాకేడ్ విరమణమున్నగునవి ఆయన రాజకీయదక్షతకు ప్రబలతార్కాణాలని పేర్కొన్నారు.

కామన్వెల్తు ప్రసక్తితెచ్చి అట్లీ క్రింది విధంగా అన్నారు:

"బర్మా, ఐర్లెండ్‌లు కామన్వెల్తునుంచివెడలిపోయినందుకు విచారిస్తున్నాము. ఇండియా, పాకిస్థాన్, లంకలు ఇతర డొమినియన్‌లతో సమాన ప్రతిపత్తికలిగి సర్వసత్తాకస్వతంత్రరాజ్యాలుగా కామన్వెల్తులో వున్నందుకు మనం సంతసిస్తున్నాము."

బ్రిటిష్ ప్రధాని అట్లీ అనంతరం లార్డ్ స్ట్రాబోల్గి ప్రసంగిస్తూ సభ్యులందరి హర్షాన్ని యినుమడింపజేస్తూ ప్రధానిని అభినందించారు. వచ్చే శరదృతువులోనే ఎన్నికలు జరపడం మంచిదని ఆయన సూచించారు.

ఆయన తరువాత బ్రిటిష్ కోశాంగమంత్రి సర్ స్టాఫర్డ్‌క్రిప్స్ ప్రసంగిస్తూ దేశం ఆర్థికపరిస్థితి ఇంకా విషమంగానే వున్నదని, కమ్యూనిస్టులు కన్సర్వేటివ్‌లు సాగిస్తున్న దుష్ప్రచారానికి లొంగిపోరాదని హెచ్చరించారు.

కమ్యూనిస్టులు, కన్సర్వేటివ్ ప్రతిపక్షంవారూ సాగిస్తున్న ప్రచారంఅంతా కేవలం నిరాధారమని, సత్యదూరమని దానిని ఆయన ఖండించారు.

సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ప్రసంగం అనంతరం వేతనాలను హెచ్చించడంపై గల నిషేధాన్ని తొలగించ వలసిందని ప్రభుత్వాన్ని అమాల్గమేటెడ్ ఇంజనీరింగ్ సంఘం ప్రతిపాదించిన తీర్మానం ఎక్కువమంది వ్యతిరేకంగా ఓటు చెయ్యడంతో వీగిపోయింది.

బ్రిటన్‌నుంచి ఎగుమతులు ఎంత హెచ్చుగా జరుగుతున్నా, ఏడాదికి 300,000,000 పౌనుల విలువగల డాలర్ల కొరతను ఎదుర్కోవలసివస్తున్నదని, ప్రజల జీవిత ప్రమాణాన్ని యథాతథంగా వుంచాలంటే వచ్చే మూడు సంవత్సరాలలో, ఏదో విధంగా మన డాలర్ వ్యాపారాన్ని సరిచూచుకోవలసి వున్నదని సర్ స్టాఫర్డ్ క్రిప్స్ అన్నారు.

ఇప్పట్లో బ్రిటిష్ ప్రభుత్వం తలపెట్టిన చాతుర్వర్ష ప్రణాళిక ననుసరించి మార్షల్ సహాయం నిలిచిపోయే 1952 నాటికి ఈ పరిస్థితి ఏర్పడగలదని ఆశిస్తున్నాము.

త్వరత్వరగా లాభాలు సంపాదించాలనే పద్ధతి వల్ల ఏమీ లాభంలేదని ఆయన హెచ్చరించారు.

అతి ముఖ్యమైనవాటి కోసమే ప్రభుత్వం డబ్బు ఖర్చు పెడుతూ వుండగా, దేనికో ఒకదానికి తగ్గించకుండా ఖర్చు తగ్గే ఉపాయాన్ని ఎవ్వరూ చెప్పలేదని ఆయన విమర్శించారు.

రాజకీయంగా లేబర్‌పార్టీని ప్రతిఘటిస్తున్నవారికే కనక అధికారం చేజిక్కితే ఎగుమతుల ఇబ్బంది పాలుగా కార్మికులకు వేతనాలను తగ్గించివేయడానికి ప్రయత్నించగలరని సర్ స్టాఫర్డ్ హెచ్చరించారు. నేటి సమావేశంలో సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ప్రతిపాదించిన మితవ్యయ ప్రణాళికల్ని పెద్ద మెజారిటీతో ఆమోదించబడినవి. వేతనాల హెచ్చింపుపై ప్రభుత్వ నిషేధాజ్ఞలను తొలగించవలెనని ప్రతిపాదించబడిన ఒక తీర్మానం పెద్ద మెజారిటీతో నిరాకరించబడింది. ఇది సర్ స్టాఫర్డ్ క్రిప్స్ కొక విజయం. దేశంలో సర్వత్రా కార్మికులు అనధికారసమ్మెలను సాగిస్తున్న సమయంలో సర్ స్టాఫర్డ్ తీవ్రమైన విమర్శలను ఎదుర్కోవలసి వస్తుందనుకున్నారు, కాని వచ్చే శరదృతువులోనే ఎన్నికలు జరప వలసిందని లార్డ్ స్ట్రాబోల్గి చేసిన విజ్ఞప్తితో వాదు విన్నపోయారు.

మిస్టర్ హెర్బర్ట్ మారిసన్ చర్చకు సమాధానమిస్తూ జనరల్ ఎన్నికల తేదీని గురించి చర్చించ డానికి ఈ సమావేశం తగుస్థలంకాదని అన్నారు.

కామన్‌వెల్తుకు నవస్వరూపం

ప్రధాని అట్లీ సాధించిన ఘనవిజయ ప్రకంప

బ్లాక్‌పూల్, జూన్ 8—

బ్రిటిష్ లేబర్‌పార్టీ అధ్యక్షుడు, బ్రిటిష్ ప్రభుత్వంలో నేషనల్ ఇన్సూరెన్సు శాఖామంత్రి మిస్టర్ జేమ్సుగ్రిఫిత్సు నేడు ఇక్కడ సమావేశమైన లేబర్‌పార్టీ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ కామన్‌వెల్తులో బ్రిటన్ సాధించిన మార్పులు మానవచరిత్రలోనే అపూర్వమైనవని అన్నారు.

ప్రపంచ శాంతిస్థాపనకు, ప్రపంచాభ్యుదయానికి బ్రిటన్ ప్రభుత్వం చేసిన కృషి అంతటిలోకి, భారతీయ సమస్యను సముచితంగా పరిష్కరించడమే అగ్రగణ్యమైనదని ముందు తరాలవారు మెచ్చుకొనగలరనే తన విశ్వాసమని ఆయన పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"అంతర్జాతీయంగా సౌభ్రాతృత్వాన్ని సాధించడమే మన అత్యున్నత ఆశయం. యూరోపు ఆసియాలు ప్రత్యేకంగా పరస్పరం సహకరించుకోవడంద్వారా ఆచరించిన మన కామన్‌వెల్తు ఈ మహదాశయానికి ఒక ఉత్తమ నిదర్శనం."

అట్లాంటిక్ ఒడంబడిక ఎటువంటి ప్రజాస్వామిక రాజ్యాల కూటమి ఒక్కటే ఏర్పడింది. యూరోపు రాజ్యాల పునర్నిర్మాణం, సహకారానికి సంబంధించి నంతవరకు మార్షల్ ప్రణాళికవల్ల సత్ఫలితాలే లభించాయి. ఈ ప్రాంతంలో ముఖ్యంగా యూరోపు ప్రధాన కేంద్రంగా ఒక నవ సమైక సమాజాన్ని సాధించడమే మన అంతిమ లక్ష్యం. అంతేకాదు, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఆసియాదేశాలలో సైతం దారిద్ర్యాన్ని నిర్మూలించి, వాటిని సైతం సౌభాగ్యవంతంగా చెయ్యడం పైననే ఈ దీవుల భవిష్యం ఆధారపడి వున్నది.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"సోషలిజాన్ని అవలంబించడమంటే కమ్యూనిస్టు నియంతృత్వానికి దారి తియ్యడమని టోరీ వేటకాళ్లు ప్రజలలో ఒక భయాన్ని వ్యాపింపచేస్తున్నారు. ఈదుష్ప్రచారాన్ని మనం ఎదుర్కొని తిప్పికొట్టవలసి వున్నది. ఇందుకుగాను ప్రజాస్వామిక సోషలిజం ఒక్కటే కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి ఉత్తమ మార్గమని మనం ప్రజలకు నచ్చచెప్పాలి."

ఈ సమావేశానికి దాదాపు 1500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వీరందరూ ప్రస్తుతదశలో ఏమీ సవరణ లేకుండానే రెండవ పంచవర్ష ప్రణాళికను గురించి చర్చించదలచుకున్నారు.

ఇటీవల జరిగిన కొన్ని ఎన్నికలలో లేబర్‌పార్టీకి సంభవించిన పెద్ద ఓటమినిగురించి కొంతమందిసభ్యులు ధైర్యంగా విమర్శించారు. పార్లమెంటు సభ్యుడు మిస్టర్ పెర్సీడైన్స్ ప్రసంగిస్తూ మంత్రులకు అగ్రస్థానంకట్టబెట్టే సభలలో మర్యాదన్యూనపరచుకొంటూ అంతమాత్రానికే సంతృప్తి పడవద్దని విజ్ఞప్తి చేశారు

పార్టీ సభ్యులందరూ తమ కార్యక్రమంపట్ల ప్రజల విశ్వాసాన్ని పొందగోరడంకోసం సందుగొందులలో, ఫ్యాక్టరీ సింహద్వారాలలో తిరిగి సభలు జరపాలని ఈయన హెచ్చరించారు.

కొంతమంది సభ్యులు ప్రభుత్వ మంత్రులను పార్టీ నాయకులను నిశితంగా విమర్శించారు.

మిఠాయి పై రేషనింగ్‌ను రద్దు చెయ్యడం, కొత్తగా ఎన్నికలు జరగబోయే ముందు తెలివి తక్కువగా ప్రజలకు ఎవ్వరికీ అర్థంలేని బడ్జెటును ప్రకటించడంవంటి తెలివితక్కువపనులు చేస్తున్నారని కొందరు సభ్యులు తీవ్రంగా విమర్శిస్తూ వుండగా మంత్రులు స్వయంగా వివరణ చెప్పవలసివచ్చింది

ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని విమర్శిస్తూ ఎదురుతిరిగినందుకు కో. జిల్లియాకస్, లెస్లీ సోల్ అను పార్టీనుంచి తొలగించినందుకు ఆ పర్యంపై జరుగనున్న చర్చలలో ప్రభుత్వం, పార్టీ నాయకులు అతితీవ్రంగా విమర్శింపబడగలరని భావింపబడుతున్నది.

కొత్త ట్రేడ్ యూనియన్ ఉద్యమ నిర్మాణానికి బ్రిటన్ ప్రయత్నం

లండన్, జూన్ 6—

కమ్యూనిస్టుల నాయకత్వంలోని ప్రపంచ ట్రేడ్ యూనియన్‌ల ఫెడరేషన్ నుంచి పెక్కు సంస్థలు విడిపోవడం ప్రజాస్వామిక పక్షానికి చెందిన ట్రేడ్ యూనియన్‌లు బాగావిడనగలదని కాదని బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నేడు ప్రకటించింది.

జూన్ 25, 28 తేదీలలో కొత్త అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ సమావేశానికి సంబంధించిన తొలిసభలు జెనీవాలో జరగగలవనీ, ఈ సమావేశానికి కమ్యూనిస్టుల కంట్రోల్‌క్రిందగల ట్రేడ్ యూనియనులు లేవీ ఆహ్వానించబడవనీ కూడా తన "లేబర్" పత్రికలో ప్రకటించింది.

లేబర్ పార్టీ కార్యవర్గానికి కొత్త ఎన్నికలు

అందరికన్న ఎక్కువ ఓట్లలో మిస్టర్ బెవిన్ ఎన్నిక

బ్లాక్‌పూల్, జూన్ 7—

బ్రిటిష్ లేబర్‌పార్టీ కార్యవర్గానికి నిన్నటి సమావేశంలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో బ్రిటిష్ ప్రధాని అట్లీ తరువాత పార్టీనాయకుడుగా అనేకసార్లు పేర్కొనబడిన ఆరోగ్యశాఖామంత్రి మిస్టర్ అన్యూరిన్ బెవిన్‌కు అందరికన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయి. మొత్తం పోలు అయినవాటిలో ఈయనకు 7,65,000 ఓట్లు వచ్చాయి.

మొత్తం పార్టీసభ్యత్వంలో ఎవరికి ఎక్కువ ఓట్లువస్తేవారు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడతారు. కార్యవర్గాన్ని సభ్యత్వాన్ని సంపాదించడానికి, కామన్‌వెల్తుసంబంధాల శాఖామంత్రి మిస్టర్ ఫిలిప్ నోయెల్‌బేకర్, పార్లమెంటు సభ్యుడు మిస్టర్ రిచర్డ్ క్రాస్‌మన్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైపోయాయి

అందరికి ఆశ్చర్యం కొలిపిన విశేషమేమంటే ఈ ఏడాది కార్యవర్గసభ్యత్వానికి పోటీ చెయడం మానివేసిన లేబర్‌పార్టీ మాజీ అధ్యక్షుడు మిస్టర్ హెరాల్డ్ లాస్కీ స్థానే బెవిన్ విదేశాంగ విధానాన్ని తరచుగా విమర్శిస్తూవుండే పార్లమెంటు సభ్యుడు జర్నలిస్టు మిస్టర్ టామ్ డ్రైబర్గ్ కార్యవర్గ సభ్యుడుగా ఎన్నుకోబడడం.

మిస్టర్ మైకేల్ ఫుట్ (పార్లమెంటు సభ్యుడు జర్నలిస్టు) మిస్టర్ జేమ్సు గ్రిఫిత్స్ (ఇన్సూరెన్సు మంత్రి) మిస్టర్ హెర్బర్ట్ మారిసన్ మిస్టర్ మ్యాన్నింగ్ మిస్టర్ ఎమ్మాన్యుయెల్ షిన్వెల్ లేబర్‌పార్టీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

గత సంవత్సరం నుంచి ఎటువంటి పదవిలేని స్త్రీలలో జరిగిన ఎన్నికలలో ఆహారశాఖామంత్రికి పార్లమెంటరీ కార్యదర్శి డాక్టర్ ఎడిత్ సమ్మర్‌స్కిల్‌కు అందరికన్నా ఎక్కువగా ఓట్లు వచ్చాయి.

రైలుకు పావురం "రక్ష"

మార్గరిటా (అస్సాం), జూన్ 6—

రైలు ప్రయాణీకులను కాపాడవలసినపూచీ తనదే అన్నట్లు, ఒకపావురం గత పది రోజులనుంచి దిబ్రుగర్-లెడో ప్యాసింజరు రైలుముందు నడుస్తున్నది. ఈ రైలుమార్గం పొడవు 66 మైళ్లు. స్టేషనులలో రైలు ఆగినప్పుడు ఇంజనుకుగల సెర్చిలైటుమీద వాలి వుంటుంది. రైలు బయలుదేరగానే ఎగురుతుంది. రైలువేగం సాధారణంగా గంటకు 25 మైళ్లు. ఇంజను డ్రయివర్లు పావురాన్ని తమాషాచెయ్యడానికి వేగం ఎంతగా హెచ్చించి నప్పటికీ అదికూడా అంతగా వేగం హెచ్చించి ఎగురుతున్నది. అనేకమంది ఈ పావురాన్ని వింతగా చూస్తున్నారు. కొందరు దీనిపట్ల భక్తిప్రపత్తులతో మేత, నీళ్ళు పెడుతున్నారు మరికొందరు ఏదో కీడు మూడగల సూచన అంటున్నారు.

మిలిటరీ గవర్నర్‌తో నిజాం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని సమావేశం

రైతుల సమస్యపై సుదీర్ఘ చర్చ

హైదరాబాద్, జూన్ 7—

హైదరాబాద్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డిగారు 4 వ తేదీ ఉదయం మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురితో బొలారం రెసిడెన్సీలో సంభాషించారు.

తెలంగాణా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. బాస్కరరావు, శ్రీ నరసింగం గోపాలరెడ్డి, శ్రీ సీతారామరెడ్డి, శ్రీ టి. వి. కె. శర్మ, శ్రీ అరిగె రామస్వామిగారలుకూడా ఈ సంభాషణల సందర్భంలో హాజరయ్యారు.

కిసాన్ కాంగ్రెస్ ఉద్దేశాన్ని విధానాన్ని వివరించిన మీదట, కమ్యూనిస్టుల ప్రతిఘటనకు తీసుకొనదగు చర్యలు, గ్రామదళాలను నెలకొల్పడానికి కావలసిన, రైతులకు అవసరమైన ఇనుము, విత్తనాలు, ఎరువు మున్నగువాటి సరఫరా, వ్యవసాయోద్యమ వ్యాప్తి మున్నగు విషయాలను వీరు చౌధురితో చర్చించారని తెలుస్తున్నది.

కిసాన్ కాంగ్రెస్‌తో సంపూర్ణ సహకారం నెరపగలమని గవర్నర్ చౌధురి వారికి హామీయిచ్చారని తెలుస్తున్నది.

మొయిన్ నవాజ్ జంగ్ బర్తరఫ్

లాయిక్ ఆలీ పాలనలో మంత్రి

హైదరాబాద్, జూన్ 7—

హైదరాబాద్ సివిల్ సర్వీసు సభ్యత్వంనుంచి, ఆర్థిక శాఖామంత్రి పదవినుంచి నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ బర్తరఫ్ చేయబడినాడని హైదరాబాద్ ప్రభుత్వం నేడు గెజెట్‌లో ఒక ప్రకటన వేసింది. 1949 మార్చి 19 వ తేదీనుండి ఆయన బర్తరఫ్ చేయబడినట్టుగా ఆ ప్రకటనలో కలదు.

నవాబ్ మొయిన్ నవాజ్‌జంగ్ ప్రవర్తనను గురించి సమగ్ర విచారణ జరపగా సంస్థానపు డబ్బును దుర్వినియోగం చేసినాడని, మొత్తాలను రాబట్టు కొనడంలో అడ్డుతగిలినాడని హైదరాబాద్ ప్రభుత్వం నైజాం ఉత్తరువులను ఉల్లంఘిస్తూ వచ్చినాడని తత్ఫలితంగా ఆయన బర్తరఫ్ చేయబడినాడని ఆ ప్రకటనలో వివరించబడింది.

1948 సెప్టెంబర్ 17 వ తేదీన లాయిక్ అలీ మంత్రివర్గం రాజీనామా యిచ్చినప్పటినుంచి మొయిన్ నవాజ్ జంగ్ మంత్రిగా పరిగణించబడడంలేదని ఈ సందర్భంలో సూచించబడింది.

నల్లగొండలో మరల కమ్యూనిస్టుల ఉద్ధృతం

శ్రీమంతులు గ్రామాలు వదలి పట్టణాలు చేరుకుంటున్నారట

హైదరాబాద్, జూన్ 8—

కమ్యూనిస్టులు కాసముద్రం రైల్వే స్టేషన్ వద్ద గతవారం టెలిగ్రాఫ్ తీగలు తెంపివేశారని వార్తలు వస్తున్నవి.

కమ్యూనిస్టు చర్యలమరల ఉద్ధృతం కావడంతో నల్లగొండ గ్రామసీమలలోని శ్రీమంతులు గ్రామాలను వదలి ఆత్మరక్షణకోసం పెద్దపెద్ద పట్టణాలకు చేరుకుంటున్నారని తెలుస్తున్నది.

ఇటీవల బ్రాహ్మణపల్లిలో జరిగిన దేశ్‌ముఖ్ హత్యకారణంగా గ్రామాలలో మరింత భీతావహం అలముకుందట.

గద్వాల యువక విజ్ఞానసమితి వార్షికోత్సవం

గద్వాల, జూన్ 8—

యువక విజ్ఞానసమితి సప్తమ వార్షికోత్సవం ఈనెల 12, 13, 14 తేదీలలో జరుగగలదు. కృష్ణా నగర మైదానంలో ప్రత్యేక మండపం నిర్మించబడింది. ప్రముఖ చిత్రకారుడు, శాంతినికేతన గురుకులవాసి శ్రీ వి. శంకరరావుగారు ప్రత్యేకంగా దీనిని అలంకరిస్తున్నారు. ఆంధ్రరాష్ట్ర మహాపురుషులు, సారస్వతోపాసకులు, పత్రికాధిపతులు, పత్రికా రచయితలకు ఆహ్వాన సంఘపు ప్రచారకశాఖవారు ఆహ్వానములంపుతున్నారు. ప్రముఖులలో, శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు, ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు, శ్రీ కాళోజి నారాయణరావుగారు మున్నగు ప్రముఖులు ఆహ్వానాన్ని అంగీకరించారు.

ఈ సందర్భములో మహిళా సమావేశం హరిజనబాలికలచే "బుఱ్ఱకథ" ప్రదర్శనాలు ఏర్పాటు చేయబడినవి. శ్రీమతి వార్యదేవర అన్నపూర్ణాదేవి, జ్ఞానకుమారి హెడా మరికొందరు విదుషీమణులు పాల్గొంటున్నారు.

14 వ తేదీ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానందతీర్థ గారు మరికొందరు విఖ్యాతనాయకులు వస్తున్నారు. బహిరంగ ప్రత్యేక సభ జరుగనున్నవి.

సిక్కిం సంస్థానం

పరిపాలన బాధ్యత ఢిల్లీ కైవసం

న్యూఢిల్లీ, జూన్ 7—

శాంతి భద్రతల పరిరక్షణావశ్యకత దృష్ట్యా, సిక్కిమ్ పరిపాలనా బాధ్యతను నేటినుంచీ ఇండియా ప్రభుత్వం వహించినట్టు విదేశ శాఖ నేడొక ప్రకటనచేసింది.

సిక్కిమ్ స్టేట్ కాంగ్రెస్‌కు మహారాజాకు పడక కలిగినందువల్లనేమి, సంక్షోభ నివారణ మహారాజాకుగానీ, మంత్రివర్గానికిగానీ సాధ్యమయ్యేటట్టు కనబడనందువల్లనేమి ఇండియా ప్రభుత్వం ఈ చర్యతీసికోవలసి వచ్చిందని ఈ ప్రకటనలో వివరించబడింది.

శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం అవసరమైతే ఆదుకోడానికి ఒక చిన్న సైనిక దళంకూడా విదేశాంగశాఖ ఉపమంత్రి డాక్టర్ కేస్కార్ సూచనపై, సిక్కిమ్ రాజధాని నగరానికి తోగడ పంపించబడిందట.

పూర్వపు సుంకాల పద్ధతి పునరుద్ధరణ

ఇండియా, ఫ్రెంచి ప్రభుత్వాల మధ్య తిరిగి సంప్రతింపులు ప్రారంభమైనవట

పుదుచ్చేరి, జూన్ 7—

గడచిన మార్చినెల 31 వ తేదీతో రద్దయిపోయిన సుంకాలవ్యవస్థను తిరిగి ప్రవేశపెట్టే విషయమై ఇండియా ఫ్రెంచి ప్రభుత్వాలమధ్య తిరిగి సంప్రతింపులు ప్రారంభమైనవని ఇండియాలోని ఫ్రెంచి స్థావరాల కమిషనర్ మొస్యూర్ బారాన్ నేడు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరికి తెలియజేశారు. ఆయన ఇంకా క్రింది విధంగా అన్నారు.

"ఈవిషయమై మిస్టర్ మీనన్‌తో నేను సాగించిన సంభాషణలు చాలాసుహృద్భావ పూరిత వాతావరణంలో కొనసాగినాయి. ఉభయపక్షాలవారు పరిస్థితి జ్ఞానంతో వ్యవహరిస్తున్నారు. ఈ నూతన సౌహార్దంతో ఇప్పుడు ప్రారంభించిన సంప్రతింపులు ఫలప్రదం కాగలవనే ఆశిస్తున్నాను.

"ప్రస్తుతానికి మొత్తం ఈ విషయమై ఏమీ వ్యాఖ్యానించకూడదని మేము నిశ్చయించుకొన్నాము. ఇది రెండు ప్రభుత్వాలకు సంబంధించిన విషయం మాసంభాషణలను గురించి శ్రీ మీనన్ తన ప్రభుత్వానికి తెలియజేస్తున్నట్టుగానే, నేనుకూడా నా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను"

"రెఫరెండం వాయిదా పడదు"

దక్షిణభారతంలోని ఫ్రెంచిస్థావరాలలో రెఫరెండం జరపడానికి మునిసిపల్ కౌన్సిల్స్ సంయుక్త సమావేశం నిర్ణయించిన తేదీలో ఎట్టి మార్పుజరుగబోదని కూడా బారాన్ పేర్కొన్నారు.

(తాజా వార్తలు 8 వ పేజీలో)

కేరళ యూనియన్ రాజ్‌ప్రముఖ్

పదవీ స్వీకరణకు తిరువాన్కూర్ మహారాజా సమ్మతి

మద్రాసు, జూన్ 6—

నూతనంగా ఆవిర్భవించనున్న కేరళ యూనియన్‌కు రాజ్‌ప్రముఖ్‌గా వుండడానికి తిరువాన్కూర్ మహారాజా సమ్మతించారు. ఆయన జీవించినంతకాలం ఆయనే రాజ్‌ప్రముఖ్‌గా వుంటారు.

ఈ సందర్భంలో సిద్ధపరచబడిన ఒడంబడికకు ఆమోదించబడిందనీ, ఒకటి రెండు రోజులలో అది ప్రకటించబడగలదనీ తెలుస్తున్నది.

జూలై 1 వ తేదీన కేరళ యూనియన్‌కు ప్రారంభోత్సవం జరిగే సందర్భంలో రాజప్రముఖ్ కాగలరని సర్దార్ పటేల్ తెలియజేశారట.

తిరువాన్కూర్ మహారాజా నేటిసాయంత్రమే న్యూఢిల్లీనుంచి తిరిగివచ్చారు.

సర్ సి. పి. రామస్వామిఅయ్యర్, శ్రీ ఎన్. చంద్రశేఖర అయ్యర్, శ్రీ కె. ఎస్. జయరామ అయ్యర్ ప్రభృతులు విమానాశ్రయంలో ఆయనకు స్వాగతమిచ్చారు.

మహారాజా రేపు యిక్కడనుంచి విమానంలో తిరువాన్కూర్ వెళ్తారు.

హైదరాబాద్ సంస్థానంలో మరి కొన్ని యూనియన్ పోస్టాఫీసులు

(మన విలేఖరి)

సికిందరాబాద్, జూన్ —

హైదరాబాద్ సంస్థానంలో క్రింద తెల్పబడిన 11 పట్టణాలలోను ఇండియన్ యూనియన్ పోస్టాఫీసులు నెలకొల్పబడినవి.

నిజామాబాద్, నాందేడ్, జాల్నా, ఔరంగాబాద్, వరంగల్లు, ఖమ్మంమెట్టు, జాంగూరు, మహబూబ్‌నగర్, బీదర్, గుల్బర్గా, రాయచూర్.

రాజస్థాన్‌లో పోలీసు కాల్పులు

నలుగురు రైతుల మృతి, 60 మందికి గాయాలు

5000 మంది అసమ్మతి ప్రదర్శన ఫలితం

బొంబాయి, జూన్ 7—

మహాజనోర్ గ్రామంలో పోలీసువారు తుపాకులు కాల్చిన ఫలితంగా నలుగురు మరణించడం, సుమారు 60 మంది గాయపడడం జరిగింది.

ఈ గ్రామం రాజస్థాన్ యూనియన్ లోని మేవాడ్ లోనిది.

సుమారు 5000 మంది రైతులు ధాన్యం రూపంలో చెల్లించవలసిన పన్నుపట్ల అసమ్మతి ప్రదర్శన జరిపి, దౌర్జన్యంచెయ్యగా పోలీసువారు తుపాకులు కాల్చారని తెలుస్తున్నది.

రాజస్థాన్ ప్రభుత్వం కొత్తగా తెచ్చిన ప్రకారం రైతులు పన్నులను ధాన్యంరూపంలో చెల్లించాలి రైతులు ఈ ఉత్తరువుపట్ల అసమ్మతి తెల్పి, ప్రభుత్వం పన్నుల రూపంగా వసూలు చేసిన ధాన్యం గిడ్డంగులపై పడ్డారట.

పోలీసువారు వచ్చి స్వల్పంగా లాఠీచార్జి చేసి, గాలిలో తుపాకులు కాల్చినప్పటికీ, రైతులు చెదరిపోలేదు. అందుచేత కాల్పులు జేశారట.

అయితే, రైతులు పోలీసువారిపై తిరగబడి, కర్రలతో ముట్టడించారు.

రైతులలో కొంతమంది అరెస్టు చెయ్యబడ్డారు

అధికాహారోత్పత్తికి మద్రాసు ప్రభుత్వం ద్వివర్ష ప్రణాళిక

వారంరోజులలో సిద్ధం కాగలదట

మద్రాసు, జూన్ 7—

ఇండియా ప్రభుత్వం ఆహారశాఖా మంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్‌తో జరిపిన చర్చల పర్యవసానంగా మద్రాసు ప్రభుత్వం మన రాష్ట్రంలో ఆహారోత్పత్తిని అధికం చెయ్యడం నిమిత్తం ద్వివర్ష ప్రణాళికను యిప్పుడు సిద్ధపరుస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆ ప్రణాళికకు కాగల వ్యయంగురించి, దీనికి అవసరపడదగినవాటికోసం, సిమెంటు, తీపులు, ఇనుము, ఉక్కు, ట్రాక్టర్లు మున్నగుసాధన సామగ్రి కేంద్రప్రభుత్వంనుంచి తెప్పించుకోవడం గురించి నిన్న యిక్కడ ఇరిగేషన్, సివిల్ సప్లయిస్, వ్యవసాయశాఖ తదితర ఉద్యోగుల యిష్టాగోష్ఠి జరిగినట్లు తెలుస్తున్నది.

నేడుకూడా అట్టి సమావేశమే జరిగింది. విశేషంగా ఆహార ధాన్యాలు పండించే రైతులకు బహుమతులు యివ్వడం గురించి వివరాలు నేడు చర్చించబడినవట.

అత్యధికాహారోత్పత్తికి తలపెట్టబడిన ద్వివర్ష ప్రణాళిక-వారం రోజులలో సిద్ధం కాగలదట. అప్పుడు తమకు అవసరమైన సాధన సామగ్రికోసం ఢిల్లీకి రాష్ట్రప్రభుత్వం విజ్ఞప్తి చేస్తుందని తెలుస్తున్నది. మైనర్ ఇరిగేషన్ పనులు, చెరువుల మరమ్మతు ఈ ప్రణాళికలోనే చేర్చబడునవట.

ఫిర్కా అభివృద్ధి ప్రణాళిక

మద్రాసు మంత్రివర్గం త్వరలో సమీక్షిస్తుందట

మద్రాసు, జూన్ 7—

గడచిన 18 నెలల నుంచి 34 ఫిర్కాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మద్రాసు మంత్రివర్గంత్వరలో సమీక్షించగలదని తెలుస్తున్నది మరిరెండు ఫిర్కాల అభివృద్ధికి ప్రభుత్వం పూనుకోవాలని సూచిస్తూ శ్రీ జి రామచంద్రన్ యిటీవల అందజేసిన తాత్కాలిక నివేదికనుకూడా పరిశీలిస్తుందట.

ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షా ఫలితాలు

శనివారంనాడు ప్రకటన

మద్రాసు జూన్ 8—

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ఫలితాలు జూన్ 11 వ తేదీ (శనివారం) మధ్యాహ్నం ప్రకటించబడును.

రాజకీయాలలో ముస్లింలీగ్ నాయకత్వం

ఇండియాలో ఇక తొలగిపోయినట్టే

బొంబాయి, జూన్ 8—

ఇండియన్ యూనియన్‌లోని ముస్లిములు మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ నాయకత్వాన్ని ఆమోదించబోరని వివరిస్తూ ముస్లింలీగ్ పునరుద్ధరణకు ఎంతమాత్రం సమ్మతించబోరని "అల్‌వాహీద్" పత్రికా సంపాదకుడు మిస్టర్ రంజాన్ అబ్దుల్‌సత్తార్ ఇండియన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్‌కు ఒక లేఖ వ్రాశారు

రాజకీయాలలో మిస్టర్ ఇస్మాయిల్‌ను ముస్లిం ప్రజానీకం అనుసరించగల దనుకోవడంకంటే భ్రమ మరొకటిలేదని ఈ లేఖలో ఆయన స్పష్టం చేశారు.

రాజకీయాలలో కాంగ్రెసు నాయకత్వాన్ని మత విషయాలలో జమైత్ సంస్థను ముస్లిం ప్రజానీకం అనుసరించ గలదనికూడా ఆయన స్పష్టం చేశారు.

రాబర్ట్స్
ఆల్ వేవ్ త్రీ బ్యాండ్
రేడియో
అన్నింటికంటె శ్రేష్ఠమైనది



మోడల్ p4D
ఆల్ వేవ్ 3 బ్యాండ్స్ మల్టిక్ వాల్వ్సు. 90+1½ వోల్ట్సు బ్యాటరీపై పనిచేస్తుంది.
క్యాటలాగ్ ధర రు. 395
(ప్యాకింగ్ అదనం)
సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
జె. ఓ. పోన్ కంపెనీ
128, రామస్వామిస్ట్రీట్ - - జి. టి. మద్రాసు
Tele 4660
ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు డీలర్లు:
మూర్తి అండ్ కంపెనీ, పార్కురోడ్, బెజవాడ.

ఉబ్బసం-శ్వాసకాస
కఫం కరిగిపోతుంది
దగ్గు, ఊపిరినొప్పి పోతుంది
దగ్గు, గురక, ఊపిరినొప్పిలో కూడుకున్నట్టి ఉబ్బసం, శ్వాసకాస మీ శరీరానికి విషప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి. ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం కొన్ని నిమిషాలలో రక్తంద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణచివేస్తుంది. ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాళాన్ని అణిచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును. రాత్రుల హాయిగా నిద్రపట్టుతుంది, రోగులను కాల్చి పొగపీల్చడంగాని, ఇంజక్షనులుగాని అవసరంలేదు. రుచిరహితమైనట్టి, మనోహరమైనట్టి మెండాకో (MENDACO) బిళ్లలు సేవిస్తే, ఇదివరలో ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, మీరు శ్వాసకాసతో బాధపడుతున్నప్పటికి, క్షణంలో ఆ బాధ నివారణ కాగలదు. మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలుపడేలాగ చేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని హామీ. గుణం కనిపించనిచో, ఖాళీప్యాకేజిని పంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీ కెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు హామీ ఇస్తుంది. ఉబ్బసాన్ని, శ్వాసకాసను, ఆస్తాన్ని నివారిస్తుంది.
Mendaco
మెండాకో

చేతి గడియారం
ఉచిత బహుమతులతో
రెండు గడియారాలు ఖచ్చితంగా టైము తెలుపగలవు. ఎల్లకాలం చెక్కు చెదరకుండా వుండే యంత్రాలు. మూడు సంవత్సరాలవరకు గ్యారంటీ. తృప్తిగా లేకపోతే డబ్బు వాపసు ఇవ్వబడును.



4 జ్యూయెల్సుతో, హాఫ్ రోల్డుగోల్డు చిన్నది 8¾ గుండ్రపు సైజు ఖరీదు రు. 19-4-0
7 జ్యూయెల్సుతో తళతళ మెరిసే క్రోమియం కేసు అందంగావుండే 7½ సైజు రెక్టాంగ్యులర్ షేప్. ఖరీదు రు. 37-8-0
ప్రతి గడియారంతో ఒక మనీబాగ్, ఒక ఎవరెడీ టార్చిలైట్, ఒక గోల్డు వాటర్ ఒక ఫౌంటెన్ పెన్, ఒక పాకెట్ దువ్వెన ఉచితం.
Indian Union Traders (A.P.A.)
137, Cotton Street, Calcutta-7

కొక్కోకము
24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1-8-0. పో. ఖర్చులు అ 6. రు. 1-14-0 ఎం.ఆర్డర్ పంపవలెను. వి. పి. లేదు జైహింద్ బుక్ డిపో. అరుణాచల మొదలివీధి, 29 నెం. మద్రాసు.

లేఖలు

మిల్లు బట్ట అమ్మకంలో చిల్లర వర్తకుల యిక్కట్లు

అయ్యా!

1948వ సంవత్సరం బట్టలకంట్రోలు ఉత్తర్వు ననుసరించి, చిల్లర బట్టల అమ్మకానికి ప్రభుత్వమువారు వర్తకులకు లైసెన్సులు ఇరివిగా యిచ్చారు. కాని, ప్రజలకు కావలసిన రకములు వచ్చయి కానందున చిల్లర వర్తకులు తమ కోటాలను టోకు వర్తకులవద్దనుండి సరిగా తీసుకొన లేకున్నారు. అట్లు తీసికొనక పోవుటకు సంజాయిషీ ఇం కూడ యివ్వవలెనని ఎనున్నది.

ఈ సంవత్సరం మార్చినుంచి ఉత్పత్తి చెయ్యబడుతున్న ముతక, మధ్యరకం బట్టలకు గజం ఒకటికి 3 దమ్మిడీల చొప్పున, సన్నానికి రూపాయికి అణా చొప్పున, మిక్కిలి సన్నానికి రూపాయికి నాలుగణాల చొప్పున ఎక్స్‌మిల్లు రేటుమీద డ్యూటీ వసూలు చేస్తున్నారు. వర్తకులు తాము వ్రాసే బిల్లులో చిల్లర అమ్మకం రేటునకుగాను ఎక్స్‌మిల్లు రేటుమీద 100 రూపాయలకు 20 రూపాయల చొప్పున కలిపి బిల్లు వ్రాస్తున్నారు.

1947 కంట్రోలులో ప్రతి బట్టపైని ఎక్స్‌మిల్లు రేటు, చిల్లర రేటు కూడ ఉండేవి కాని యిప్పుడు ఎక్స్‌మిల్లు రేటు మాత్రమే ఉన్నది. ఎక్స్‌సైజు డ్యూటీమాత్రం ఎక్స్‌మిల్లు రేటు మీదనే పదరు పైరేటు ప్రకారం వసూలుచేసి బిల్లులో వ్రాయాలి. ఒక్క బిల్లులో 2 లేక 3 రకములు యిచ్చినపుడు వాటికి అయ్యే ఎక్స్‌మిల్లు రేటు మొత్తం సొమ్ము వేసేకట్టకాని అందుపైని డ్యూటీ వసూలు చేయవలెను. ఈ డ్యూటీ కొనుగోలుదారు తీసికొను అన్నిరకములపైని ఉండదు. దేనికి డ్యూటీ ఉన్నదో దేనికిలేదో జాగ్రత్తగా పరిశీలించి ఉన్న దానికే ఎక్స్‌మిల్లు రేటుమీద మాత్రం డ్యూటీ వసూలు చేయవలెను.

ఇది యిట్లుండ పులిమీదపుట్రలాగు బొంబాయి సేల్‌టాక్సు మరియొకటివచ్చినది. దానికి కూడ బిల్లులో తీసికొను ఏ బట్టకు వసూలు కావలెనో అక్కరలేదో జాగ్రత్తగా విమర్శించి వసూలు చేయవలెను. బిల్లు మొత్తంలో డ్యూటీ సొమ్ము మినహాయించి మిగిలినదానికే మద్రాసు సేల్‌టాక్సు వసూలుచేయవలెను. అనగా ఒక బిల్లులో 3 లేక 4 వస్తువులకు తక్కువ ఉంటవి. దీనివలన చూడ ఒకబిల్లువ్రాయుటకు 10, 15 నిమిషములకు తక్కువ పట్టదు. ఇంతకు డ్యూటీ, సేల్‌టాక్సులు వసూలుచేయుటలో ఏ పొరపాటు వచ్చినా, బుద్ధి పూర్వకముగా చేసినదనే అధికారులు భావిస్తారు. అతడు డిపోజిట్ కూడ కోలుపోవలసివస్తుంది ఈ బిల్లుల వ్రాయుటకు ప్రతి వర్తకుడు కనీసము డ్యూటీ పైవల్ పరీక్ష అయినను ప్యాసై యుండవలెను. పన్నులు, డ్యూటీలు చిల్లర వర్తకులను వసూలుచేయుమని బాధపెట్టుటకు బదులుగా, సరుకు ఉత్పత్తి అయి విడుదలఅయ్యే చోటనే ప్రభుత్వము వసూలుచేయదలచుకొన్న యీపత్తు పన్నులు, డ్యూటీలు వసూలుచేసి ఆయా రాష్ట్రప్రభుత్వములే పంచుకొనిన సరిపోదా? పెక్కు చదువుల నెర్వని చిల్లర వర్తకులను పదరు పన్నులను వసూలుచేయుమనుటవల్ల వారికి అనవసరంగా విశేష శ్రమ కలిగించడమే అవుతున్నది.

యలమంచిలి 4-6-1949

ఇట్లు
అప్పల్ల వీరభద్రం,
కార్యదర్శి,
బట్టల వర్తక సంఘం.

వికేంద్రీకృతమైన కుటీర పరిశ్రమల పునరుద్ధరణే సర్వజన సౌఖ్యానికి మార్గం

—శ్రీ కాళీపట్నం కొండయ్యగారి సూచన

పటమట, జూన్ 3—

"మూడవ ప్రపంచయుద్ధం రాకుండా చేసుకోవాలంటే గాంధీజీ బోధించిన అహింసా విధానం వికేంద్రీకృతమైన కుటీర పరిశ్రమలపై నిర్మించే ఆర్థిక విధానాన్ని త్రికరణశుద్ధిగా ప్రపంచమంతటి అన్ని రాజ్యాలు అనుసరించాలి" అని ప్రఖ్యాత ఆంధ్ర రసాయన విజ్ఞానశాస్త్రవేత్త శ్రీ కాళీపట్నం కొండయ్యగారు "సర్వోత్తమభవన" ప్రవేశ మహోత్సవ సందర్భంలో చేసిన సన్మానానికి చెప్పిన సమాధానంలో వివరించారు.

"సర్వోత్తమ భవన" ప్రవేశ మహోత్సవ సందర్భంలో శ్రీ గోటేటి జోగిరాజు, శ్రీ యేకెళ్ళ శ్రీరాములు, శ్రీ కాళీపట్నం కొండయ్యగార్లకు (ముగ్గురు తెలుగు వైజ్ఞానికులు) సన్మానంచేశారు.

శ్రీ గోపరాజు రామచంద్ర రావుగారు ప్రసంగిస్తూ, విజ్ఞానాన్ని ప్రజలకు సన్నిహితంగా చెయ్యడానికి కృషిచేస్తున్నందులకే ఈసన్మాన మన్నారు. అనంతరం సన్మానితులకు నూతన వస్త్రబహూకరణ జరిగింది.

శ్రీ కొండయ్యగారు సన్మానానికి ప్రత్యుత్తరమిస్తూ గురుతుల్యులు చేసిన ప్రశంసలు తనకార్యశక్తిని ఉద్దీపింప చేస్తున్నవని చెప్పారు. అయితే ఈ రోజుల్లో వైజ్ఞానిక పరిశోధనకు లాభనష్టాల నమసార్చనవే లౌకిక వ్యాపారదృష్ట్యా గీటురాయి పరిగణించ బడుతున్నదని, తనకూ అదే వర్తిస్తుందని, చెప్పారు. విజ్ఞానం పత్రిక పదునుపు మొదలయిన వాటిగూర్చి ప్రస్తావించుచూ ఇతరులను విజ్ఞానులనుగా చేయుటలోనే ఒకవిధమయిన ఆనందం కలిగేదని అన్నారు. ఆయన యింకా క్రింది విధంగా తెలియజేశారు:

"కార్ల్‌మార్క్స్ ఆర్థికవాదంలో తిండి, బట్ట, యిల్లు వుంటే తృప్తికలుగుతుందంటాడు. అలాగ జరిగితే మానవస్వభావమే మారిపోతుంది, అటువంటి సంతృప్తి కలుగుతుందనే పునాదిపై నిర్మించిన మేడ అంతా కూలిపోతుంది. మానవునిలో గల ఈ విరుద్ధప్రకృతిని లెనిన్, ఎంగెల్సు గుర్తించారు కూడా. ఆర్థిక సదుపాయాలు అన్నీ వుంటే స్వర్గం అవుతుందనుకోవడం పొరపాటు మార్క్సువాదం అక్కడనే తప్పుమార్గానపడింది. ఇతరుల క్షేమాన్ని నా క్షేమంగా పరిగణించే పరిస్థితులలోనే యిది సాధ్యం.

"ఆధునిక వైజ్ఞానికరంగంలో జరిగిన మార్పులను పరిశీలిస్తే, మానవజీవితం ఏమవుతుందా అనే సంశయం కలుగుతుంది. వెల్సు వైజ్ఞానిక పరిశోధనల గూర్చి వ్రాస్తూ ఒక నవలలో మనుష్యుని జీవితవిధానంలో ఏమీ మార్పులేదని, అయితే ప్రకృతిలో గల వస్తుసంపదను సృష్టిచేసుకోవడానికే వుపయోగపడుతుందన్నాడు. నిజానికి మానవుని భావప్రపంచంలో వైజ్ఞానిక పరిశోధనా ఫలితాలు విపరీత కల్లోలం కల్పించింది. ఈ పరిశోధనాయుగంతో—అంటే న్యూటన్, స్టీవెన్‌సన్ ప్రభృతులతో—ప్రారంభమై పారిశ్రామికయుగం మార్పుఅయింది. అంతవరకు మనిషి అభ్యున్నతిపైనే వస్తూత్పత్తికి ఆధారపడేవారు. ప్రకృతి సహాయంలేదు. వస్తూత్పత్తి సమస్యలు కొత్తమార్గాలకు, కొత్త విషయాలకు, కొత్త ఊహలకు అవకాశం కల్పించింది. ప్రకృతి ప్రతిఊహకు సమాధానంచెప్పింది. ప్రతి పరిశోధనకు ఆదేశాలకబడ్డ ప్రకృతి సమాధానంపైనే పరిశోధన, సత్యాసత్యాల నిర్ణయం ఆధారపడివుంటుంది. సమస్య మేధస్సును రెచ్చగొడితేనే విజ్ఞానం హెచ్చవుతుంది. పాశ్చాత్యులు పారిశ్రామిక రంగంలో బాహ్య ప్రకృతి మార్పును గూర్చి పరిశోధనచేస్తే, భారతీయులు యితర ప్రాగ్దేశీయులు ఆధ్యాత్మికరంగంలో అంతశ్శత్రువులను జయించేందుకు కృషిచేశారు. అక్కడ వైజ్ఞానిక పరిశోధన ఫలితమే పారిశ్రామిక విప్లవం, వస్తుసంపద ఉత్పత్తి హెచ్చుకావడం.

"అయితే మితిలేని వస్తూత్పత్తి విధానమే మొదటి ధనికవాదానికి, తర్వాత సామ్యవాదానికి కారణమైంది. సంఘంలో వివిధ వృత్తుల వాధారం చేసుకొని నిర్మించబడ్డ శాఖలు (కులాలు) యంత్ర పరిశ్రమల అభివృద్ధితో వృత్తులూ, కులాలకూ సంబంధం లేకపోయిందని, ఆ కారణంగానే కులాల మధ్య స్పర్థలు, వైషమ్యాలు కలుగుటకు అవకాశం కలిగిందని, కాని కులాలు వృత్తి ప్రాతిపదికంగా సంఘానికి అవసరం. నేతపరిశ్రమలో అన్ని కులాలవారు చేరటంతో పల్లెవారికి వారి వృత్తి హేయ మనిపించింది. అలాగే పింగాణీ పరిశ్రమం ప్రారంభంతో కుమ్మరి వృత్తి కూడా అలాగా ననిపించింది. ఈ మార్పుతో కులక్రమాగతమైన విద్యలకు ఆస్కారం లేకుండా పోయింది. శాస్త్ర విజ్ఞానం కుటీర పరిశ్రమలకు ఎక్కువ పుష్కలత్తిచేసుకోవేందుకు ప్రయోజనపడితేనే తమతమ కుల వృత్తులయందు ఆసక్తి, అదరాభిమానాలు కలుగుతాయి. స్త్రీలలో గృహనిర్వహణ పట్ల కూడా న్యూనతాభావం పెరగడానికి ఈ మార్పే కారణం. రష్యాలో సోవియటిజమ్ స్థాపించిన వెంటనే లెనిన్ విసిరితుల యింటలో ఇరుపురకు ఎవరు సంపాదిస్తున్నా చెరి సమానమైన హక్కు వుంటుందని ఆజ్ఞాపించినట్లుగా మన ప్రభుత్వం కూడా అలా చేస్తే, ఉద్యోగం చేయడమే జీవనోపాధి అని స్త్రీ అనుకొనే పరిస్థితి తొలగిపోతుందన్నారు. గృహనిర్వహణముకూడా గౌరవమైన వృత్తిగా పరిగణించబడుతుంది.

"భారతదేశానికి నేడు యిది యుగసంధి. ప్రపంచయుద్ధాలకు దారితీసే ఆధునాతన యంత్ర పారిశ్రామిక విధానాన్ని, దానిపై నిర్మించబడే ఆర్థిక వ్యవస్థను అంగీకరించడమా లేక వికేంద్రీకృతమైన కుటీర పరిశ్రమల ప్రాతిపదికగా గల వ్యవస్థను నిర్మాణము చేయుటా అనేది నిశ్చయం చేసుకోవాలి. గాంధీజీ నిస్సంకోచంగా పల్లెటూళ్ళ, కుటీర పరిశ్రమలను ఆధారం చేసుకోవాలని చెప్పారు. భారత దేశానికి ముఖ్యంగాగల ధనము (పెట్టుబడి) మనుష్యులు. ఏ ఆర్థిక విధానమైనా వీరికి కూడూ గుడ్డా కల్పించే పరిశ్రమలు ప్రోత్సహించాలి. పైగా ప్రతివ్యక్తి ఒక్కొక్క వృత్తిలో నిపుణత్వం సంపాదించిన వారు వారందరికీ వారి వృత్తులలో పని కల్పించాలి. కుటీర పరిశ్రమల పునరుద్ధరణలో రాజకీయ వేత్తలేనే శాస్త్రవేత్తలుకూడా ఆసక్తి తీసుకోవలసి వున్నది ప్రతి వృత్తిపనివారు తన వృత్తిలో తక్కువ శ్రమతో, ఎక్కువ జీవన భృతిని గడించుకొనే మార్గాలను తెలుసుకొన గలిగినవారు, నేత, కమ్మరం, వడ్రంగ పరిశ్రమ మొదలయినవి తేలికగా కుటీర పరిశ్రమలుగామార్చవచ్చును.

"ఇంతవరకు విజ్ఞానశాస్త్రవేత్తలు పెట్టుబడిదారులకు ఉపాంగంగా పనిచేశారు. అయితే నేడు వారు కుటీర పరిశ్రమలను ఏవిధంగా వృద్ధి పర్చడమనేది ఆలోచించి, అందుకు కావలసిన విధానాలు కనిపెట్టాలి. అంతవరకు దేశానికి సౌభాగ్యం లేదు. శాస్త్రవేత్తలు ధనికులకు అమ్ముడుపోవడం చేతనే దుంపనెయ్యి వంట "అపకృతి" ఆహారాలను తయారుచేయడం జరుగుతుంది. ప్రభుత్వం తిండి, బట్ట, నివాసం విషయాలలో అనాది సిద్ధమయిన ఏర్పాట్లను మార్పు చేయకూడదు. ప్రకృతికి అనుగుణంగా మార్పు పొందే గుణం జీవికి వున్నది. వందల సంవత్సరాలుగా అలవాటైన ఈ విషయాలలో బహావిక్కడిద్దిగా తయారైయ్యే తేనెతప్ప మార్పు చెయ్యకూడదు. ఇట్టి నిర్ణయాలను చేయడానికి శుద్ధనిర్మలమైన విజ్ఞానదృష్టి కావాలి.

"అటంబాంబు కనిపెట్టడంతో సృష్టినాశనం జాలాశేలిక అయింది. హింసావిధానాన్ని అవలంబించడమా, సహకారభావంతో శాంతియుతంగా వుండడమా అనేసమస్య నేడు ముఖ్యమైయింది."

ఉపన్యాసాన్ని పూర్తిచేస్తూ శ్రీ కొండయ్యగారు శాస్త్రపరిచయము గలవానిగా తను గాంధీజీ మార్గాన్ని అనుసరించడమే లోకకల్యాణ మార్గమని విశ్వసిస్తున్నా మన్నారు. వికేంద్రీకృతమయిన కుటీర పరిశ్రమలే వస్తూత్పత్తిని అవసరమునకు తగినట్లు పరిమితపరచగలవని, వస్తూత్పత్తి అధికం కావడంచేత కలిగే దోపిడి, సామ్రాజ్యవాదం, ధనికవాదం, సోషలిస్టు వంటివి మొదలయిన సమస్యలు. మార్గాలు ఉత్పన్నంకావని అన్నారు.

శ్రీ యేకెళ్ళ శ్రీరాములుగారు ప్రత్యుత్తరమిస్తూ దేశంలో గ్రామసౌభాగ్యానికి చిహ్నమైన పశుసంపద విషయంలో ఇకముందు కూడా పరిశోధనలు సల్పి దేశసేవ చేయగలమన్నారు.

శ్రీ గోటేటి జోగిరాజుగారు అనారోగ్యంచేత రాలేకపోయారు. సన్మానాహ్వానానికి ప్రత్యుత్తరమిస్తూ తెలుగు రైతులు ఎరువులవాడకంలో సాంప్రదాయాలనువిడిచిపెట్టకూడదని జోగిరాజుగారన్నారు, ధనార్జనదృష్టిలోగాక, లోకసేవాధర్మంగా కుటుంబపోషణ సాధనంగా వ్యవసాయాన్ని అభివృద్ధిచేసుకోవాలి. నేటి ఆహార దుస్థితినుండి దేశాన్ని గట్టెకించేందుకు ప్రభుత్వానికి తోడ్పడాలన్నారు. ఏప్రాంతమునకు ఆ ప్రాంతం స్వయం సమృద్ధముగా నుండునట్లు చేయుటకు వ్యష్టిగనూ, సమష్టిగనూ యత్నించవలెనని సలహాయిచ్చారు. సాంప్రదాయ సిద్ధమైన సేద్యవిధానాన్ని, శాస్త్రీయ పరిశోధనను సంయోగం చేసుకుంటూ, అనుభవపూర్వకమైన మార్పులు చేసుకుంటూ పోవాలన్నారు. చిన్నచిన్న రైతులు వీలైనప్పుడు స్వంత పశువులను పెంచడానికి బదులు అన్యోన్య సహకారంతో తక్కువ ఎడ్లతో వ్యవసాయం చేసుకోవాలన్నారు. విద్యాప్రణాళికలో వ్యవసాయం ఒక విషయం కావాలన్నారు.

శ్రీ హరిసర్వోత్తమరావుగారి అంతిమోపన్యాసంతో తర్వాత, శ్రీ నాగభూషణంగారి వందన వాచకంతో సన్మానసభ సమాప్తిచెందింది.

విజయవాడలో ఆంధ్రరత్న జన్మదినోత్సవం

శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీ నరసింహారావుగారి అధ్యక్షతను

విజయవాడ, జూన్ 1—

ఆంధ్రరత్న శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జయంతి షష్టిపూర్తి మహోత్సవము విజయవాడ స్థానికగోష్ఠి సంఘం యాజమాన్యాన వైభవోపేతంగా జరుపబడింది. ఉత్సవ కార్యక్రమానికి శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారు అధ్యక్షత వహించారు. పురప్రముఖు లనేకులు ఉత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ గుమ్మిడిదల సుబ్బారావుగారు ఆంధ్రరత్న తైల చిత్రపటావిష్కరణచేస్తూ, ఆనాటి తెలవారు జామున ఆంధ్రరత్న తనకు కలలో కనిపించారన్నారు. గోష్ఠి లోకవ్యవహారముందు గురించి ఆంధ్రరత్న తమ్ము ప్రశ్నించారట: దేశం స్వాతంత్ర్యం పొందినా స్వరాజ్యస్థాపన కాలేదని, ఆంధ్రరత్నచే సూచింపబడిన రామరాజ్య భావాన్నే గాంధీజీ అంగీకరించారని ఆంధ్రరత్న చెప్పారట. గాంధీజీ హత్యను గూర్చి చెప్పగా ప్రహ్లాద సాధనచేస్తే నారసింహం పరిణామం తప్పదనే తన హెచ్చరికను ఆంధ్రరత్న జ్ఞప్తికి తెచ్చారట. గోష్ఠియత్నముల జయప్రదం కావాలని ఆంధ్రరత్న ఆశీర్వదించారని. యిది కలఅయినా నిజంగా ఆంధ్రరత్న జీవితలక్ష్యాలు వర్థిల్లగలవని తనకు విందు విశ్వాసమున్నదని అన్నారు.

శ్రీ నరసింహారావుగారు తన అధ్యక్షోపన్యాసంలో ఆంధ్రనాయకులలోని భేదాభిప్రాయాలను తొలగించడంలో నేడు ఆంధ్రరత్న సజీవుడై యుంటే ఎంతయో ఉపకరించే వాడని అన్నారు. జీవితంలో తనకు ఆంధ్రరత్నతోగల సన్నిహిత సాహచర్యముగూర్చి, ఆయన వ్యక్తిగతమైన గుణవిశేషముల గూర్చి జ్ఞప్తికితెచ్చుకొని దుఃఖోద్వేగులయ్యారు. ఆంధ్రులలో వ్యక్తిత్వం, వక్తృత్వము గల వ్యక్తి ఆయన ఒక్కడే నన్నారు.

సభాప్రారంభంలో మద్రాసుప్రభుత్వ ఆస్థానకవి బ్రహ్మ శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు శ్రీయుతులు వేదాంతకవి, చురిడి లక్ష్మీనారాయణ, సూరిపెద్ది కృష్ణమూర్తి, చెళ్ళపిళ్ళ దుర్గేశ్వరశాస్త్రి, కె. కె. యస్. ప్రసాద్, కె వెంకటపలపతి, శ్రీమతి కొండపల్లి కనకాంబగార్లు "ఆంధ్రరత్న"ను ప్రశంసిస్తూ వ్రాసిన పద్యాలు చదివారు

ఆంధ్రరత్న విషయంలో శ్రీ సుబ్బారావుగారు సేకరించిన విజ్ఞానయమును ప్రకటించాలని శ్రీ వెంకటరమణయ్యగారు అన్నారు. శ్రీ కాళేశ్వర

(మిగతా 3 వ కాలంలో)

తెలుగునాడు

సోంపేట

6వ తేదీన శ్రీ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతను తాలూకా కాంగ్రెసు కార్యవర్గ అత్యవసర సమావేశము జరుపబడినది. సదరు సమావేశమునకు ప్రధాన కార్యదర్శి శ్రీ డి. దాసన్నగారు తాలూకాలో గల ఎస్టేటువారు పాతబకాయిలను రైతాంగమువద్ద నిర్బంధముగా వసూలుచేయుచున్నందున ఆందోళన చెందుచున్నారుగాన, పాత బకాయిల వసూళ్లు నిలుపుదల చేయించవలసిందనీ, ఇరిగేషన్ పనులు వెంటనే ప్రారంభించవలసిందనీ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి. రానున్న జిల్లాబోర్డు ఎన్నికలకు, ఒక కమిటీని నియమించవలసినదిగా శ్రీ గోరకల సూర్యనారాయణగారు ప్రతిపాదింపగా శ్రీయుతులు అప్పన్న పాణిగ్రహి, సిందిరి రామస్వామి, దున్న యర్రయ్యవర్మగార్లను ఒక కమిటీగా నియమించారు.

మంగళగిరి

శ్రీ విజయలక్ష్మీ టాకీస్ వారి ప్రథమ వార్షికోత్సవం స్థానిక డిప్యూటీ తహశీల్దారు శ్రీ సందూరు సీతారామారావుగారి అధ్యక్షతను జయప్రదముగా జరిగింది. పురప్రముఖులందరు కార్యక్రమంలో ఉత్సాహంతో పాల్గొన్నారు. టాకీసు తరపున శ్రీ దామర్ల రమాకాంతరావుగారు సినిమా వ్యాపారములో గల కష్టనిష్టురములు, గత సంవత్సరము వారు గడించిన అనుభవములను తెలియజేశారు, అల్పాహారవిందు చెయ్యబడింది.

పొదిలె

పొదిలెతాలూకా 6వ జమీన్‌రైతు మహాసభ 4వ తేదీన శ్రీ బత్తిని పెరుమాళ్ళనాయుడుగారి అధ్యక్షతను జరిగింది. సభకు తాలూకా అంతటనుండి 5, 6 వేలమంది ప్రజలు వచ్చారు. సభలో నాయకులు జమీందారీ సమస్యలను గురించి, రేషన్-కంట్రోలు విధానాన్ని గురించి ప్రసంగించారు. సభకు ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన నెల్లూరు జిల్లాకలెక్టర్, జిల్లా వ్యవసాయ, పశు, శాఖాధికార్లు కూడా మాట్లాడారు. సాయంత్రము పశువులసంత జరిగింది. ఊరుపుపోటీలు జరిగాయి. అందమైన పశువులకు, కోడెలకు బహుమతులు యివ్వబడినవి. రాత్రికి డాక్టర్ చంద్రశేఖరంగారి వినోద ప్రదర్శనం జరిగింది.

ప్రొద్దుటూరు

5వ తేదీన బ్రహ్మశ్రీ వేదాంతం రామాచార్యులుగారు వేదమంత్రపఠనము - పూజ చేసిన పిమ్మట విశ్వేశ్వరస్వాములవారి దేవాలయమునకు శంకుస్థాపన చెయ్యబడింది. శ్రీయుతులు వి శంకరరావు, ఎ కె. ముని, కె. కృష్ణయ్య, రాజశేఖర శాలపఠాధిగార్లు ఆలయ కట్టడమునకై పుణ్యముగా స్థలమిచ్చినందుకు శ్రీ సంతోజీరావునకు సంపూర్ణాయురారోగ్యం నిమిత్తం ప్రార్థించారు ఈ ఆలయమునకు దాదాపు 2000 రూపాయలు ఖర్చు అగునట్లు అంచనా వేయబడినది

"హరిజనులలో గల కుల విభేదాలు అంతరించాలి"

—మంత్రి శ్రీ పరమేశ్వరన్ ఉద్బోధ

ఏలూరు, జూన్ 6—

6వ తేదీన ఐదవ రాష్ట్ర వ్యవసాయకూలీ మహాసభ శ్రీ వేముల కూర్మయ్యగారి అధ్యక్షతను యిక్కడ జరిగింది.

అధ్యక్షోపన్యాసం "ఆంధ్రప్రభ" విన్ననే ప్రకటించింది.

మహాసభను మంత్రి శ్రీ పరమేశ్వరన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ఆయన క్రింది విధంగా చెప్పారు:

"నేను హరిజన సబ్‌కమిటీ సభ్యుడుగా లోగడ ఒకమారు ఏలూరుకు వచ్చాను. కాంగ్రెసు వర్కర్లలో భేదాభిప్రాయాలు వున్న ఈ రోజులలో ఆహ్వానమును అంగీకరించడమంటేనే చాలా కష్టంగా ఉన్నది. ఇతర పార్టీలలోకూడా ఈ భేదాభిప్రాయాలు ఉన్నవని నేను ఎరుగుదును మంత్రివర్గంలో నేను హరిజనుల ప్రతినిధిగా వున్నా కాంగ్రెస్‌పార్టీ సభ్యుడనని చెప్పుకోవడమే నాకు ముఖ్యం, భారతదేశంలో ద్వంద్వ పరిపాలన ప్రారంభమౌతున్నది. ఈ సంధి సమయంలో భేదాభిప్రాయము ఉండడం సహజం. పరదేశీయులనుండి హక్కులను లాగుకొనడం కంటే గృహచ్ఛిద్రాలను సర్దుకోవడం చాలా కష్టం వ్యవసాయకూలీలలో మాటకి 75 గురు హరిజనులగుటచేత వారి సమస్యలకే ఎక్కువ ప్రాధాన్య మివ్వవలసివుంటుంది. ఆంధ్రదేశంలో మాల, మాదిగలలో గల భేదాభిప్రాయములను గూర్చి మీకు నేను చెప్పనక్కరలేదు. ద్వంద ప్రభుత్వము విజయవంతముగా కొనసాగాలంటే సవర్ణుల హృదయములలో మార్పురావాలి హరిజనులలో గల భేదములను సవర్ణులు ఎత్తి చూపుటవలన ప్రయోజనంలేదు. హరిజనులకు చేసిన అన్యాయములకు సవర్ణులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని మహాత్ముడు చెప్పారు.

"కాంగ్రెసు ప్రభుత్వము వచ్చినపిదప హరిజనుల పరిస్థితులు కొంత బాగుపడినవి. హరిజనోద్ధరణకే కాంగ్రెసు ముఖ్యంగా మద్యనిషేధం ప్రవేశపెట్టింది. మీ అధ్యక్షులు శ్రీ వేముల కూర్మయ్యగారిని మనము ఎంతేని అభినందించవలసివున్నది. హరిజనుల అభ్యుదయానికి వారు చేసిన దేవాలయ ప్రవేశ శాసనము, పారవశ్యహక్కుల చట్టం మరుపురానివి. హరిజన విద్యార్థులకు ఉచిత వేతనా లిప్పించుటలో పాటుపడ్డారు. ఇక్కడ ఎవరు మంత్రి అనేది ప్రశ్నకాదు. ఇవన్నీ చేసినది కాంగ్రెసు పార్టీ అనేది ముఖ్యమైన విషయం.

"జస్టిసు పార్టీవారు తమ హయాంలో హరిజనుడైన శ్రీ యన్. శివరాజుకు పార్లమెంటు కార్యదర్శి పదవిని కూడా ఇవ్వలేకపోయారు అయితే కాంగ్రెసుపార్టీ ఇప్పుడు మద్రాసు అసెంబ్లీ స్పీకర్ పదవిని శ్రీ షణ్ముఖం పిళ్లైగారి కిచ్చారు. మంత్రి పదవులను ఇచ్చారు. మన హరిజనసోదరుడు డాక్టర్ అంబేడ్కర్ కేంద్రప్రభుత్వంలో న్యాయ శాఖామంత్రిగానుండి స్వతంత్ర భారత దేశ భావిరాజ్యాంగ చట్టమును నిర్మించుచున్నారు కులమత వివక్షతలేని నాయకుడు నెహ్రూ, పటేల్ ప్రభృతుల నాయకత్వంక్రింద భారతదేశము పాలింపబడుచుండుట మిగులఅదృష్టము, దేశంలో ఆర్థిక ఇబ్బందులవలన ఇంకా ఎక్కువగా హరిజనులకు ప్రభుత్వము సహాయము చేయలేక పోవుచున్నది. మూడు వత్సరముల క్రింద మద్రాసులో కాంగ్రెసు ప్రభుత్వమును స్వీకరించకయేయున్న యెడల నిజంగా బెంగాలులో వలెనే మద్రాసుకూడా క్షామమునకు గురియైవుండేదే. కాబట్టి హరిజనులకు కాంగ్రెసే శరణ్యమని మరవకూడదు. హరిజనులు ఇంకా సవర్ణులతో కలిసిమెలిసి వ్యవహరించాలి. భారత రాజ్యాంగ చట్టములో ఇటీవలనే జాయింటు ఎన్నికలపద్ధతి అవలంబించిన సంగతి హరిజనులు మరువకూడదు. సవర్ణుల, హరిజనుల భావి భాగ్యోదయం ఇరువురి కలయికపై ఆధారపడి వున్నది. సవర్ణులుకూడా హరిజనులపట్ల తమ బాధ్యతలను మరువకూడదని హెచ్చరిస్తున్నాను."

తరువాత వ్యవసాయ కూలీలను గురించికూడా విపులంగా ముచ్చటించారు.

తిరిగి 6వ తేదీ సాయంకాలం శ్రీ వేముల కూర్మయ్యగారి అధ్యక్షతక్రింద 6వ ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయకూలీ మహాజనసభ జరిగింది. దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది:

శ్రీ వేముల కూర్మయ్యగారు అధ్యక్షులు, శ్రీ మరుపిళ్ల చిట్టిగారు-కార్యదర్శి; శ్రీయుతులు మంతెన వెంకట్రాజు, కే. సింహాచలం, కే. శాంతప్పగార్లు ఉపాధ్యక్షులు. శ్రీ పద్రేంద్ర వెంకటసుబ్బయ్య, శ్రీ డి. సంజీవరావు గార్లు సహాయ కార్యదర్శులు, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు కోశాధికారి.

జిల్లాల వారీగా 28 మంది సభ్యులు ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ నాయకులు శ్రీ వేముల కూర్మయ్యగారు గత మూడుసంవత్సరాలలో మద్రాసు ప్రభుత్వ హరిజనోద్ధరణ మంత్రిగా హరిజనులకు, వ్యవసాయకూలీలకు చేసిన అపారసేవకు కృతజ్ఞత తెలియజేశారు. వారి నాయకత్వంపట్ల సంపూర్ణ విశ్వాసం ప్రకటించారు. ఇకముందుకూడా హరిజనులకు, వ్యవసాయ కూలీలకు వారే నాయకత్వం వహించవలెనని కోరారు.

మద్రాసు కాంగ్రెసు ప్రభుత్వమువారు హరిజనయువకులైన శ్రీ వి. పరమేశ్వరన్‌గారిని హరిజనోద్ధరణ మంత్రిగా నియమించినందుకు మద్రాసు ప్రభుత్వంవారిని అభినందించారు.

ప్రస్తుతం భారతదేశంలో సంస్థానాలు, ఆహారము కాందిశీకులుమొదలుగా గల అతిక్లిష్ట సమస్యల నెదుర్కొని దేశమును అతిసమర్థతతో నడుపుతున్న భారత కాంగ్రెసు ప్రభుత్వం వారిపట్ల ఈ సభవారు తమ భక్తి విశ్వాసం ప్రకటించారు.

వ్యవసాయకూలీ యూనియన్‌ను గుర్తించవలసినదిగా అఖిల భారత కాంగ్రెసుసంఘం వారిని కోరారు.

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ యూనియన్ సంఘమును అఖిల భారత జాతీయ ట్రేడ్‌యూనియన్‌కు అనుబంధం చెయ్యడానికి తీర్మానించారు.

బీదలైన హరిజనులకును వ్యవసాయ కూలీలకును కమ్యూనిస్టులనే పేరుతో పోలీసులుచేత కొట్టించి జైలులోపెట్టిస్తూ వారిని అనేక విధములుగా బాధపెడుతున్నారు. ఈ విధంగా జరుగుటకు కారణం,— కాంగ్రెస్‌లోగల రాజకీయాలే. కాబట్టి ప్రభుత్వంవారు వ్యవసాయ కూలీలు కమ్యూనిస్టులనిగాని, దౌర్జన్యముగా ప్రవర్తిస్తున్నారనిగాని వచ్చిన రిపోర్టులను సక్రమంగా, న్యాయంగా విచారించి పోలీసుల దౌర్జన్యమును అరికట్టవలయునని ప్రభుత్వము వారిని సభవారు విజ్ఞప్తి చేశారు.

పరిణయ మహోత్సవం

గుంటూరు, జూన్ 6—

శ్రీ కాసరనేని సదాశివరావు (ఎం. బి. బి. ఎస్) గారికి, శ్రీ దలసాని లక్ష్మీనారాయణ చౌదరిగారి పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి జయప్రదకు (ఎం. బి. బి. ఎస్ విద్యార్థిని) శ్రీ కోడే గోపాలకృష్ణయ్యగారి గృహంలో వివాహం జరిగింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఆచార్యత్వం వహించారు. అనేక మంది పెద్దలు వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు పంపించారు. కట్నం, కానుకలు లేకుండా జరిగినవివాహ మిది.

గ్రామాని కొక సహకారసంఘం చొప్పున మొత్తం రాష్ట్రంలో లక్ష సహకారసంఘాలను స్థాపించడానికి యు పి ప్రభుత్వం కృషిచేస్తున్నదని మంత్రి మాళవ్యా అన్నారు.

• • •

మరమగ్గాలమీద నేసిన గుడ్డను ఇండియాలో ఒక చోటునుండి మరొక చోటికి రవాణా చెయ్యాలంటే పర్మిట్ అక్కరలేదని ఇండియాప్రభుత్వం పరిశ్రమల శాఖామంత్రి ప్రకటించింది.

(1 వ కాలం తరువాయి)

రావుగారు గోపాలకృష్ణుని మేధాశక్తికి జోహారులర్పించారు. శ్రీయుతులు పోనుగుపాటి వెంకట నాగభూషణం, మాడభూషి వెంకటాచారిగారు, మారెళ్ళ కామేశ్వరరావు: వేదాంతకవి శ్రీరామచంద్రమూర్తి (ఆంధ్రరత్న కుమారుడు) శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవిగార్లు ఆంధ్రరత్న గుణగణాలను ప్రశంసిస్తూ ఉపన్యసించారు.

శ్రీ ప్రభల రాధాకృష్ణమూర్తిగారి వందన వాచకంతో సభముగిసింది. "ఉదయం గోష్ఠి విద్యాలయంలో ఆంధ్రరత్నపూజ, ప్రార్థనాదికములు జరిగాయి. మధ్యాహ్నం అన్నదానసమారాధన అపరాహ్ణంలో బీదలకు అన్నదానం జరిగింది

సభలు: సమావేశాలు

కృష్ణాజిల్లా విద్యార్థికాంగ్రెస్ కార్యకర్తల సమావేశం విజయవాడ ఆంధ్రరత్న భవనంలో ఈ నెల 15వ తేదీని జరుగుతుంది

• •

గద్వాల యువక విజ్ఞానసమితి సప్తమ వార్షికోత్సవాలు జూన్ 12, 13 తేదీలలో గద్వాలలో జరుగుతవి. శ్రీ జయంతి తీర్థాచార్యులు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు, శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు శ్రీమతి నందగిరి ఇందిరాదేవిగారు, మున్నగు ప్రముఖులు ఉత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

గుంటూరుజిల్లా బాపట్లతాలూకా మాజీ సైనిక అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జూన్ 12వ తేదీని శ్రీ బాపట్ల వెంకయ్యగారి అధ్యక్షతన బాపట్ల రహదారీ బంగళా ఆవరణలో జరుగుతుంది.

• • •

ఈ నెల 12వ తేదీ ఉదయం 7-30 గంటలకు జిల్లా కాంగ్రెసు భవనం, (చిత్తూరు)లో చిత్తూరుజిల్లా రాజకీయ బాధితుల సర్వసభ్య సమావేశం జరుగుతుంది.

• • •

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసుసంఘ సర్వసభ్య సమావేశం తాడేపల్లిగూడెంలోని ప్రభాత్ టాకీసు హాలునందు జూన్ 15వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది.

మదికి

మదికి ఫిర్కా యువజన కాంగ్రెసు కార్యకర్తల సమావేశం సంఘ కార్యాలయంలో 2వ తేదీని జరిగింది. సమావేశమునకు శ్రీ విమునకవి శ్రీరామమూర్తిగారు అధ్యక్షత వహించారు. ప్రత్యేకాహ్వానంపై ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు, డిఫెన్సు కౌన్సిల్ సభ్యులు శ్రీ వి. వి. రామజగపతిగారు, తూర్పుగోదావరిజిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ముట్నూరి వెంకట సోమసుందరంగారు హాజరయ్యారు. వివిధ నిర్మాణ సమస్యలను గురించి అనుబంధసంఘాల ప్రతినిధులకు, రాష్ట్రజిల్లా అధ్యక్షులు సమవేత సలహాలిచ్చిరి. భవిష్యత్కార్యక్రమాన్నిగూర్చి, కాంగ్రెసు సేవాదళం నిర్మాణావశ్యకతను గురించి ఉద్బోధించారు. రాత్రి జరిగిన బహిరంగసభలో యువజన నాయకులు రైతు, యువజన సమస్యలను గురించి, జాతీయ ప్రతికూలశక్తుల అరాచక చర్యలను గురించి, కంట్రోల్సును గురించి ముచ్చటించారు.

ముంజేరు

శ్రీ ఏ. ఏ. ఆర్. మూర్తి (ఆంధ్రరాష్ట్ర జాతీయ లోక్సు కార్మిక సంఘ కార్యదర్శి)గారు, భీమునిపట్నం తాలూకాలో, బోగాపురం, తంగవరం, నడివల్లి, కొప్పెర్ల, వనపాం, పెల్లూరు, మజ్జిపేట, గ్రామాలలో మే నెల 28,29 తేదీలలో పర్యటనచేసి హరిజనోద్ధరణకై ప్రచారం జరిపి, 30వ తేదీ ఉదయం ముంజేరు గ్రామం వచ్చారు హరిజనులు, శ్రీ మూర్తిగారిని అచ్చట మేళతాళములతో ఊరేగించి హరిజనవాడలో సభాప్రదేశమువద్దకు తీసుకునివచ్చిరి. పిదప అచ్చట ముంజేరు ఫిర్కా హరిజన మహాసభ జరిగింది. శ్రీ ఏ. ఏ. ఆర్. మూర్తిగారు అధ్యక్షత వహించారు. 15 గ్రామముల హరిజనులు సభకు హాజరైనారు శ్రీ జి టి. నాయుడుగారు సభను ప్రారంభించారు. శ్రీ జి. అప్పలస్వామి, ఏ రామారావు, పి. శ్రీరాములుగార్లుకూడా హరిజనుల కర్తవ్యమునుగురించి మాట్లాడారు.

భద్రాచలం

భద్రాచలం ఏజన్సీ తాలూకాలో "నారన్" పుగాకు వృత్తిదారులకు వసతులు కల్పించుటకు గాను కొవ్వూరు బ్రాంచి మేనేజర్ శ్రీ శంకరరావుగారు, ఒక ఇంజనీరుతో సహా భద్రాచలం జూన్ 1వ తేదీకి వచ్చారు. ఈ ప్రాంతాన్ని పరిశీలించిన తరువాత ఇచ్చట ఒకబ్రాంచిని స్థాపించడం అవసరమని నిర్ణయించుకున్నట్లు త్వరలో బ్రాంచి నెలకొల్పనున్నట్లు తెలియవచ్చింది, భద్రాచలం వాస్తవ్యులు శ్రీ కురిచేటి జనార్దనంగారు కూడా యిందుకనుకూలంగా చెప్పినట్లుగా కూడా తెలియుచున్నది.

విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 8—

అమ్మకం సరుకు	రు. అ. పై.
సవరం చిల్లరధర	76 10.0
పొట్లా బంగారం	110- 4.0
మూసా బంగారం	113- 0.0
వెండి పండకులాలు	190. 0.0
వెండి తులం	1.15.0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషిన్ సరకు బజారు ధర	173.8.0	175.0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	356.0.0	357.0.0

ఆముదం

"తిరువత్తూరు" 500 పౌన్లు) బజారు	330.0.0	335.0.0

కొబ్బరి నూనె

37 పౌన్లు) గల డబ్బ 1కి	31. 4.9

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	34. 0.9
హాస్పేట (2 అందరు)	33.12.9
చిల్లర ధర) వీసె 1.3	1. 5.0
బోరా (25 పౌనులు)	12. 0.0
సుగర్ (క్యాండీకి ..	12.12.0

న్యూయార్కు ప్రత్తి [జులై]

న్యూయార్కు, జూన్ 7—

నేటి ఓపెనింగు	32.24
నేటి క్లోజింగు	32.56

1949 విరోధినామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి
గురువారం జూన్ 9-వ తేదీ
త్రయోదశి ఉదయం 7.11 గంటలవరకు
విశాఖ నక్షత్రం పగలు 11-5 గంటలవరకు
వర్జ్యం: పగలు 2-50 నుంచి 4-20 గంటలవరకు

జనపనార మిల్లు కార్మికులకు ప్రత్యేకంగా ఒక అఖిలభారత ట్రేడ్ యూనియన్‌ను ప్రారంభించాలని పశ్చిమ బెంగాల్ న్యాయశాఖామంత్రి మజుందార్ అధ్యక్షతను జూన్ 6వ తేదీన కలకత్తాలో జరిగిన సభలో నిర్ణయించబడింది.

షాలిమార్ తయారీలకు ఆర్డరు ఇచ్చేటప్పుడు మీ పనిని వివరించండి



ఖచితంగా చెప్పండి
షాలిమార్
డ్యూకోలాక్
ఆదర్శప్రాయమైన ఇనామెల్

షాలిమార్ డ్యూకోలాక్ ఇనామెల్ పూటిల 38 ఇంపైన రంగులలో ప్రత్యేక్కదానివలన నిగనిగలాడుతూ బాగా ప్రకాశిస్తూ, కట్టిగా అరి, పింగాణీమాదిరిగానుండే పూత అతిశీఘ్రముగా లభిస్తుంది. ఇంటిలో పని యానకరములకూ, అమర్పులకూ, బల్లలు కొందరైన సామానులకూ ఆదర్శప్రాయమైనది. చాలా మంచిఫలితం కలగాలంటే, డ్యూకోలాక్ అడుగుపూత మీద పట్టించండి.

SHALIMAR PAINT, COLOUR & VARNISH CO., LTD.
Post Box 136, Madras 1. Stockist: Sripada Narasimham Bros.,
Coconada - Vizagapatam - Vizianagram - Bezwada - Rajahmundry

పాండియన్ ఇన్స్యూరెన్సుకంపెనీ, లిమిటెడ్
(ఇండియాలో స్థాపితము: 1933)
హెడ్ ఆఫీసు: మధుర
ఉన్నత సేవచేయుచున్నది
అగ్ని, నౌకా, మోటారు, ప్రమాదములు
మొదలగు భీమాలను నిర్వహించును
మొత్తము ఆస్తులు ... రూ. 70,00,000
బ్రాంచీలు:— బొంబాయి — అహమదాబాదు — కలకత్తా — నాగపూరు
చీఫ్ ఏజంట్లు: ఏ. అండ్ ఎఫ్. హార్వీ లిమిటెడ్. మధుర
కె. యం. ఎస్. లక్ష్మణ అయ్యరు అండ్ సన్సు, లిమిటెడ్
మధుర, తిండివనం, మద్రాసు, నగరి, బెజవాడ, కాకినాడ, విజయనగరము.

హోటల్స్, కాఫీహోటల్స్ తినుబండారాలపై పన్ను

కొన్ని వాణిజ్యపు పంటలపై మరింత అమ్మకంపన్ను

మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన బిల్లుల వివరాలు

మద్రాసు, జూన్ 8—

హోటల్స్, కాఫీ హోటల్స్‌లో అమ్మబడే తినుబండారాలపైన, పానీయాల పైన రూపాయకు నాలుగున్నర పైసల చొప్పున అమ్మకం పన్ను విధించడానికి వీలుగా అమ్మకంపన్ను చట్టాన్ని సవరించడానికి విన్న మద్రాసు ప్రభుత్వం ఒక బిల్లు ప్రకటించింది.

బడ్జెటు లోటును భర్తీ చేయడానికిగాను క్రొత్త ప్రతిపాదనలను వివరిస్తూ, విన్ననే మూడు బిల్లులను మద్రాసు ప్రభుత్వం ప్రకటించినట్లు "ఆంధ్రప్రభ" ప్రకటించింది. ఆ బిల్లులలో ఒకటి అమ్మకం పన్ను చట్టం సవరణబిల్లు. ఆ బిల్లు సారమిది:—

1939 సంవత్సరం అమ్మకంపన్ను చట్టానికి ఒక సవరణబిల్లును క్రిందివిధంగా ప్రభుత్వం ప్రకటించింది.

1. (1) దీనిని 1949 సం॥ మద్రాసు అమ్మకంపన్ను సవరణచట్టం అని పిలవాలి.

(2) ఈ సెక్షన్ మాత్రం వెంటనే అమలులోకి వస్తుంది. చట్టంలోని మిగతా సెక్షనులు ఫోర్టు సెంట్ జార్జి గెజెట్‌లో రాష్ట్రప్రభుత్వం ప్రకటించే తేదీనుంచి అమలు జరుగుతాయి.

2. 1939 సం॥పు మద్రాసు అమ్మకం పన్ను చట్టం 3 వ సెక్షన్ 1 వ సబ్ సెక్షన్‌కు క్రింది విషయం చేర్చాలి.

"ఇదివరకు చెప్పబడిన మొత్తం వ్యాపారం క్రింది వస్తువులకు సంబంధించి వున్నప్పుడు విధింపబడేపన్ను ప్రతిరూపాయకు 4 1/2 పైసల వంతున లెక్కించాలి:—

1. హోటల్‌లోగాని, వసతి గృహంలోగాని వంటశాలలోగాని అమ్మబడే ఆహారం, పానీయాలు.
2. బీడీలు.
3. ఎండుమిర్చి.
4. కొబ్బరి, కొబ్బరికాయలు.
5. కాఫీ.
6. వేరుశనగ, ఇతర నూనె విత్తనాలు.
7. మిరియాలు.
8. బంగాళాదుంపలు (తరుగులు మినహా)
9. రబ్బరు (రబ్బరుతో చేసినవస్తువులు మినహా)
10. చెరుకు
11. వసుపు."

3. సైచట్టం 8 వ సెక్షన్‌లో:— (ఎ) 1 వ క్లాజులో "దానికి సంబంధించిన" అనేమాటలు వదలివేయాలి. (బి) క్లాజు వదలివేయాలి (సి) క్లాజులో "అమ్మకం" అనేమాట తర్వాత దానికి సంబంధించిన అనేమాట చేర్చాలి.

బిల్లు ఉద్దేశాలు, కారణాలు

రాష్ట్ర ఆదాయాన్ని ఎక్కువ చేయడానికి 1939 వ సం॥ మద్రాసు అమ్మకం పన్ను చట్టం క్రింద యిదివరకు రూపాయకు మూడుపైసలు చొప్పున వసూలు చేస్తున్న పన్నును పైన చెప్పిన సరుకులకు సంబంధించి మరొక 1 1/2 పైస ఎక్కువగా విధించడమే ఈ బిల్లు వుద్దేశమని పేర్కొనబడినది.

అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్నుకు బిల్లు

పత్రికలలో ప్రకటించబడే వాటితోసహా అడ్వర్టయిజ్‌మెంట్లు అన్నింటిపైన పన్ను విధించే నిమిత్తం మద్రాసు ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లు నేడు అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడింది. దీనిని "1949 మద్రాసు అడ్వర్టయిజ్‌మెంట్లు బిల్లు" అని వ్యవహరిస్తారు.

ఈ బిల్లును ప్రవేశపెట్టడానికిగల కారణాలను ఈ బిల్లు లక్ష్యాలను వివరించే నిమిత్తం, బిల్లుతో జతపరచబడిన ప్రకటనలో ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఇలా పేర్కొన్నారు.

"అడ్వర్టయిజ్‌మెంటుపై పన్ను విధించడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వాదాయానికి, వ్యయానికి మధ్యగల వ్యత్యాసాన్ని తగ్గించే నిమిత్తమే ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది. పత్రికలలో ప్రకటించబడే అడ్వర్టయిజ్‌మెంట్లపైన, అడ్వర్టయిజింగ్ ఏజంట్లు ప్రకటించే అడ్వర్టయిజ్‌మెంట్లపైన పన్నులు వెయ్యబడే భారం [illegible] పన్నుగా వసూలు చెయ్యబడుతుంది ఇతర విధముల చెయ్యబడే అడ్వర్టయిజ్‌మెంటుకు [illegible] వార్తాపత్రికల పబ్లిషర్లు, తక్కిన అడ్వర్టయిజింగ్ ఏజెంట్లు, ప్రెస్సులను ఇతర విధములైన అడ్వర్టయిజ్‌మెంట్లను చేసేవారు పర్మిట్లను పొందవలసివుంటుంది.

లైసెన్సుగాని, పర్మిట్‌గాని దరఖాస్తుచేసేవారు. దీనిపై విధింపబడగల పన్ను వప్పటికప్పుడు వప్పంగా చెల్లింపబడగలదనే హామీ నిమిత్తం. ఆ యా అధికారులు నిర్ణయించదగల మొత్తాన్ని ధరావత్తు కట్టాలి. ముందు తాత్కాలికంగా కొంత మొత్తాన్ని పన్నుగా నిర్ణయించడానికి, పన్ను విషయమై తేది నిర్ణయం జరిగిన పిమ్మట అంతవరకు చెల్లించబడిన పన్ను విషయములో తగిన సర్దుబాట్లు చేసుకొనడానికి అధికారం యివ్వబడింది.

ఏ అడ్వర్టయిజ్‌మెంట్‌పైనైనా, లేదా ఏ రకమైన, అడ్వర్టయిజ్‌మెంట్‌పైన గానీ, ఏ వ్యక్తులపైనైనా లేదా ఏ తరగతికి చెందిన వ్యక్తులపైనైనా గానీ ఈ పన్ను విధించబడకుండా మినహాయించబడడానికి ప్రభుత్వానికి అధికారం వున్నది.

చెన్నపురిలో అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధించడానికి మద్రాసు కార్పొరేషన్‌కు అధికారమిస్తున్నా 1919 వ సంవత్సరపు చెన్నపురి మునిసిపల్ చట్టం లో 128— ఎ నుంచి 12— ఎఫ్ వరకు గల సెక్షన్లు రద్దయిపోతవి కావు. ఇందుమూలంగా కార్పొరేషన్‌కు కలుగగల నష్టానికి ప్రభుత్వం పరిహారమిస్తుంది

"మా హామీలకిది విరుద్ధంకాదు"

మంత్రి గోపాలరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, జూన్ 7—

అడ్వర్టయిజ్‌మెంటుబిల్లు ప్రస్తావించవిషయమై తుదినిర్ణయం జరిపేటప్పుడు, అమ్మకపుపన్ను విధింపునుంచి ఈ వార్తాపత్రికలను మినహాయించే విషయమై పరిశీలన జరుపుతామని లోగడ యిచ్చిన హామీకి విరుద్ధంగా ప్రభుత్వం యిప్పుడు వ్యవహరించడంలేదని ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, నేడు సెక్రటేరియట్‌లో పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ప్రస్తుతం విధిస్తున్న అమ్మకపు పన్ను మాత్రమేకాక, అడ్వర్టయిజ్‌మెంట్లపై అదనపు పన్నును కూడా విధించాలనే మద్రాసు ప్రభుత్వ ప్రతిపాదనలకు నిరసనతెల్పుతూ, ఇండియన్, ఈస్టరన్ న్యూస్ పేపర్స్ సొసైటీకి చెందిన రీజనల్ కమిటీ వారు విన్న చేసిన తీర్మానంగురించి మాట్లాడుతూ శ్రీ గోపాలరెడ్డిగారు పై విధంగా పేర్కొన్నారు. ఆయన ఇలా కింది విధంగా అన్నారు.

"శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్, శ్రీ కె. శ్రీనివాసన్ మిస్టర్ ఎ. ఎ. హెయిల్స్ (సంపాదకులు) వచ్చి నన్ను కలిసికొన్నప్పుడు ఈ విషయమే నేను వారికి చెప్పాను. అట్టి హామీలకు ప్రభుత్వమేమీ విరుద్ధంగా వ్యవహరించలేదు.

"దర్బారు. రాయితీలు జరిగిన వెనువెంటనే బెదిరింపుల చెయ్యడం, సహాయ నిరాకరణం చేస్తామని హెచ్చరించడం జరిగినందుకు విచారిస్తున్నాను. మద్రాసు పత్రికలు ఇట్టి తీవ్ర వైఖరిని అవలంబించవలసిన అగత్యం రాదనే నా విశ్వాసం"

వినోదపు పన్ను చట్టం సవరణ బిల్లు

1939 నాటి వినోదపు పన్ను చట్టాన్ని సవరించడానికి మరొక బిల్లుకూడా ప్రకటించబడింది.

చెన్నపురిలో ప్రదర్శింపబడగల ప్రతి సినిమా ప్రదర్శనానికి 5 రూపాయల చొప్పున ప్రభుత్వం ముందు ప్రకటించగల మునిసిపాలిటీలలో ప్రతి సినిమాప్రదర్శనానికి 4 రూపాయల చొప్పున, ఇతర మునిసిపాలిటీలలో ప్రతి ప్రదర్శనానికి మూడురూపాయల చొప్పున, మిగతా ప్రాంతాలలో ప్రతి ప్రదర్శనానికి రెండు రూపాయల చొప్పున పన్ను వసూలు చేయడానికి ఈ బిల్లు మూలంగా ప్రభుత్వానికి అధికారం చేకూరుతుంది.

ఇందుమూలంగా వచ్చే ఆదాయమంతా రాష్ట్ర ప్రభుత్వానికే చెందుతుందని, ఇది జూలై ఒకటవ తేదీనుంచి అమలులోకి రాగలదని కూడా ఇందులో వివరించబడింది.

'నేపాల్‌లో నా కర్తవ్యం'

కొత్త రాయబారి

సర్ నారాయణసిన్హా వివరణ

పాట్నా, జూన్ 8—

నేపాల్ దేశములకు ఇండియా ఆశయ ఆదర్శాలను వ్యక్తీకరించి, ఉభయదేశాల మధ్య [illegible] ద్వారా సంబంధ బాంధవ్యాలు పెంపొందడానికే తాను కృషి చెయ్యదలచినానని నేపాల్‌లో ఇండియా రాయబారిగా నియమించబడిన సర్ చంద్రేశ్వర ప్రసాద్ నారాయణసిన్హా నేడు యిక్కడ జరిగిన ఒక సభలో ఉద్ఘాటించారు. కాట్‌మండుకు ఆయన వెళ్ళనున్న సందర్భంగా ఈ సభ ఏర్పాటు చెయ్యబడింది.

సర్ చంద్రేశ్వర్ పాట్నా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేశారు. తన ప్రసంగక్రమంలో విశ్వవిద్యాలయాల విద్యాస్వాతంత్ర్యం గురించి ప్రస్తావిస్తూ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే విశ్వవిద్యాలయాలు స్వయం నిర్ణయాధికారం కలిగివుండాలని నొక్కిచెప్పారు. ఆర్థిక ప్రయోజనాలకోసం విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తిని బలియివ్వడం తగదని హెచ్చరించారు.

"మంత్రులపట్ల మర్యాద మన్ననలు ప్రదర్శించండి"

ఉన్నతాధికారులకు యు. పి. ప్రభుత్వం ఆదేశం

లక్నో, జూన్ 7—

మంత్రులు జిల్లాలలోని పట్టణాలను సందర్శించినప్పుడు వారి పట్ల మర్యాద మన్ననలను ప్రదర్శించవలసిందిగా యు. పి. ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల అధికారులకు, డివిజన్‌ల కమిషనర్‌లకు, జిల్లా సెషన్సు జడ్జీలకు సర్క్యులర్‌లు పంపబడినవి. మంత్రుల పర్యటన పూర్తికాగానే వారిని కలుసుకొని, అనంతరం ఏర్పాట్లు [illegible] ఆ సర్క్యులర్‌లో వివరించబడింది.

చంద్రనగర్‌లో రెఫరెండం ఏర్పాట్లు— పరిశీలనకు కమిషనర్ రాక

చంద్రనగర్, జూన్ 7—

ఫ్రెంచి ఇండియా కమిషనర్ మిస్యూర్ తీస్ దాంబన్ ఈ వారం ఆఖరున ఇక్కడికి వస్తారని, రెండు రోజులపాటు వుంటారని తెలుస్తున్నది.

చంద్రనగర్ రెఫరెండం పరిశీలనకు అంతర్జాతీయ న్యాయస్థానం ఉపాధ్యక్షుడు పంపిన తటస్థ పరిశీలకుని ఇండియా ప్రభుత్వం గుర్తించకపోవడం పొరపాటని తన వ్యక్తిగతాభిప్రాయమైనట్లు చంద్రనగర్ పరిపాలకుడు మిస్యూర్ హైంర ఒక ఇంటర్వ్యూలో అన్నారు. ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నారు.

"చంద్రనగర్, కాశ్మీర్ సమస్యలు భిన్నమైనవి. కాశ్మీర్‌లో మిత్రరాజ్యసమితి నియమించిన పరిశీలకులను ఇండియా-పాకిస్థాన్ ప్రభుత్వాలు రెండూ గుర్తించవలసివుంది.

"చంద్రనగర్ ఫ్రెంచి యూనియన్‌లోనే వుండడానికి నిర్ణయిస్తే పౌరులకు సంపూర్ణ స్వాతంత్ర్యం వుంటుంది. పౌరులపై ఫ్రెంచి ప్రభుత్వం ఎట్టి నిర్బంధాలూ విధించదు. నగరాన్ని అభ్యుదయ మార్గంలో ఇతోధికంగా అభివృద్ధిపరచడానికి ఫ్రెంచి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది

"రెఫరెండం శాంతంగా జరగడంకోసం రెండు మూడు రోజులు ముందుగా 20 మంది పోలీసులు ఇక్కడికి పంపవలసిందని పుదుచ్చేరి అధికారులను కోరినాను. ఈ పోలీసులు ఐదారు రోజులు మాత్రమే ఇక్కడ వుంటారు "

"రెఫరెండం కొనసాగనివ్వకుండా ఫ్రెంచి ప్రభుత్వం పన్నుగడ జరుపుతున్నదని చంద్రనగర్ పరిపాలకవర్గం విదేశాంగ సమాచారశాఖ సభ్యుడు శ్రీ అరుణచంద్ర దత్తా చేసిన ఆరోపణ సత్యదూరం. అలాంటి ఆరోపణలను ఫ్రెంచి ప్రభుత్వంపై మోపడం ఆశ్చర్యకరం. ఈ ఆరోపణలన్నిటినీ రుజువు చేయవలసిందని నేను శ్రీ దత్తాను కోరుతున్నాను. చంద్రనగర్ ఇండియన్ యూనియన్‌లో చేరకుండా, ఫ్రెంచి యూనియన్ లోనే వుండాలని ప్రచారంచేయడంకోసం రహస్యంగా కొందరికి ధనసహాయం చేస్తున్నాననడం మరింత సత్యదూరం. తనవాదం నెగ్గించుకోవడం కోసం జాతీయవాద, దేశభక్తుడు అలాంటి కారణాలను ఎలా చూపుతారో ఆశ్చర్యకరం.

మిస్యూర్ గాదర్ట్

ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ సభ్యుడు మిస్యూర్ మారిస్ గాదర్ట్ నేడు కలకత్తామీదుగా పుదుచ్చేరి బయలుదేరారు.

ఫ్రెంచి ఇండియా రెఫరెండం గురించి ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడు పంపిన సందేశాన్ని చంద్రనగర్ మునిసిపల్ కౌన్సిల్‌కు అందజేయడంకోసం ఈయన గతవారం ఇక్కడికి వచ్చారు.

వోటింగ్ కాయితాల రంగుల నిర్ణయం

పుదుచ్చేరి, జూన్ 7—

ఈనెల 19 వ తేదీన జరిగే చంద్రనగర్ రెఫరెండంలో వోటింగ్ కాగితాలకు తెలుపు, గులాబీ ఈ రెండు రంగులూ వుపయోగించాలని ఫ్రెంచి ప్రభుత్వం వుత్తరువుమేరకు ఫ్రెంచి ఇండియా కమిషనర్ నేడు నిర్ణయించారు.

"స్వతంత్ర చంద్రనగర్ ఫ్రెంచి యూనియన్‌లో వుండడం సమ్మతమేనా?" అనే ప్రశ్న, "సమ్మతమే."అనే సమాధానంతోపాటు తెల్ల వోటింగ్ కాయితంపై నల్లటిసిరాతో ముద్రించబడుతుంది.

గులాబీ కాయితంపై "సమ్మతంకాదు."అనే సమాధానం ముద్రిస్తారు. ప్రశ్నలు సమాధానాలు ఫ్రెంచి, బెంగాలీ భాషలలో ముద్రించబడుతుంది.

ఈలాటి వోటింగ్ కాయితాలు 30,000 పుదుచ్చేరిలో సిద్ధంగా వున్నవి.

చంద్రనగర్ జనాభా 45,000 మందిలోను రెఫరెండంలో పాల్గొనే అర్హతకలవారు 15,000 మంది మాత్రమే.

మునిసిపల్ కౌన్సిల్‌ను జన ప్రకారం వోటర్ల సౌకర్యంకోసం పోలింగ్ స్టేషనులు ఎక్కువగా ఏర్పాటు చేయబడ్డవి.

జూన్ 19 ఆదివారం ఉదయం 7.0 నుంచి సాయంకాలం 6.0 వరకు వోటింగ్ జరుగుతుంది.

రెఫరెండం సమయంలో తను చంద్రనగర్‌లో వుండనని మిస్యూర్ దాంబన్ అన్నారు.

పుదుచ్చేరికి వెళ్లడానికి పర్మిట్లు మంజూరు

తంజావూర్, దక్షిణార్కాడుజిల్లా డిప్టీ కలెక్టర్లకు అధికారం

మద్రాసు, జూన్ 7—

ఇండియా-ఫ్రెంచి ఇండియాల పరిహద్దులలో మరింత కట్టుదిట్టాలు చేయడం, పుదుచ్చేరి, కారైకాల్ పట్టణాలకు వెళ్లేవారికి పర్మిట్లు ఇవ్వడానికి మరికొన్ని అధికారాలు కలిగించడం మున్నగువాటిని గురించి నేడు సెక్రటేరియట్‌లో ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ వుపకార్యదర్శి శ్రీ ఎ. ఎ. మీనన్ మద్రాసు ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డిగారలు చర్చించినట్లు తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం హోంశాఖ ఉపకార్యదర్శి శ్రీ ఫతేసింగ్, దక్షిణార్కాటు జిల్లా కలెక్టరూ ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఫ్రెంచి ఇండియాకు చెందిన పుదుచ్చేరి, కారైక్కాల్ పట్టణాలకు వెళ్ళదలచిన ఇండియన్ యూనియన్ పౌరులకు పర్మిట్లు జారీచేయడానికి దక్షిణార్కాటు, తంజావూరు జిల్లాల రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లకు మరికొన్ని అధికారాలివ్వడానికి నిర్ణయించబడ్డది ఈ రెండు జిల్లాల సబ్ మేజిస్ట్రేట్లకుకూడా ఈ అధికారాలు ఇవ్వబడతాయని తెలుస్తున్నది.

వ్యాపారం కారణంగాను, స్వకుటుంబంవారు వున్నందువలను తరచుగా ఫ్రెంచి ఇండియాకు రాకపోకలు సాగించవలసినవారు ఈ రెండు జిల్లాలలోను ఎక్కువమంది వున్నారని, ఇలాంటివారి ఇబ్బందులు తొలగించడంకోసమే పై విధంగా నిర్ణయం జరిగిందని. ఫ్రెంచిఇండియాలో అత్యవసర కార్యాలపై—రోగులైన తమ చుట్టాలను చూడడం మున్నగునవి—వెళ్ళకున్న వారికిపైన పేర్కొన్న రెండుజిల్లాల ఉద్యోగులేకాక, ఇక్కన జిల్లాల మేజిస్ట్రేటులు కూడా పర్మిట్లు ఇవ్వడానికి అవకాశం కల్పించబడిందని తెలుస్తున్నది.

సరిహద్దులలో తగు కట్టుదిట్టాలు జరిపి, రెవెన్యూ పోలీసు, కస్టమ్సు ఉద్యోగుల మధ్య ఘనిష్ట సహకారాన్ని నెలకొల్పడానికి కూడా ఈ సమావేశంలో నిర్ణయించబడింది.

శ్రీ ఎ. ఎ. మీనన్ మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రాముణ్ణిమీనన్‌తో కూడా చర్చలు జరిపారు.

ఇండియా ప్రభుత్వానికి శ్రీ మీనన్ సిఫార్సు

మద్రాసు, జూన్ 7—

ఫ్రెంచి ఇండియా సరిహద్దులలోని సుంకాల ఏర్పాట్లనుగురించి ఫ్రెంచి ఇండియా కమిషనర్ మిస్యూర్ దాంబన్ అందజేసిన నివేదికపై తన సిఫారసులను తంతిద్వారా ఇండియా ప్రభుత్వానికి తెలియ జేశానని ఇండియా ప్రభుత్వం విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. ఎ. మీనన్ నేటి వుదయం యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నారు. ప్రభుత్వం తగు సత్వర చర్యలు తీసుకొనడానికి వీలుగా ఈ తంతి పంపానని అన్నారు.

సుంకాల ఒడంబడిక రద్దయినపిదప ఫ్రెంచి ఇండియాలో ఏర్పడిన పరిస్థితిని గురించి. తను చేసిన పరిశీలనపై ఈ సిఫారసులు ఆధారపడి వున్నవని శ్రీ మీనన్ అన్నారు.

ఇండియా ప్రభుత్వం ఆర్థిక దిగ్బంధం విధించినందువల్ల రెఫరెండం వాయిదా వేయాలనే వాదం ఎంతవరకు సమ్మతించదగినదని ప్రశ్నించగా, ఆర్థిక దిగ్బంధమన్నమాటే లేదని ఇండియా ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదని కాగా, రెఫరెండం వాయిదా వేయడం తగదని అన్నారు.

తమిళ్-ఫ్రెంచి వారపత్రికపై నిషేధం

మద్రాస్, జూన్ 7—

పుదుచ్చేరి నుంచి ప్రకటించబడుతున్న 'రిపబ్లిక్ ఫ్రాన్సైస్' అనే తమిళ్-ఫ్రెంచి వారపత్రికను మద్రాసు ప్రభుత్వం నిషేధించింది.

ఢిల్లీ నిరసనకు కారైక్కాల్ ప్రజల హర్షం

కారైక్కాల్, జూన్ 6—

రెఫరెండం పరిశీలకులను ఎంపకంలో ఫ్రెంచి ప్రభుత్వం తనంతతానై తీసుకున్న చర్యకు ఇండియా ప్రభుత్వం తన నిరసన తెలిపినందుకు ప్రశంసిస్తూ కారైక్కాల్ నేషనల్ కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీ ఎన్. శ్రీకంఠరామను అధ్యక్షతను తీర్మానించారు.

ఫ్రెంచి యుద్ధనౌక "డర్వ్రే" పుదుచ్చేరి రేవులో లంగరువేసినట్టు పుదుచ్చేరి పరిపాలనాధికారి మిస్టర్ హైకాట్ ఇచ్చిన సూచన పరోక్షంగా బెదిరింపు వంటిదేనని తీర్మానించబడింది ఈ సూచనను ప్రజలు లక్ష్యపెట్టనందుకు వారి ధైర్యసాహసాలను పొగడుతూ తీర్మానించబడింది.

1948 జూన్ 8 వ తేదీనాటి ఒడంబడిక ప్రకారం రెఫరెండంనిమిత్తం ఇండియా ప్రభుత్వం అవసరమైన చర్యలన్నిటిని తీసుకోవాలని కోరుతూ మరొక తీర్మానం చేయబడింది.

శ్రీ ఎ. ఎ. మీనన్ ఢిల్లీ ప్రయాణం

మద్రాసు, జూన్ 8—

పుదుచ్చేరినుంచి ఇక్కడికి వచ్చిన ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. ఎ. మీనన్ నేటి వుదయం విమానంలో ఢిల్లీకి బయలుదేరారు.

కేరళ యూనియన్‌లో తాము బ్రతకలేరట

మద్రాసురాష్ట్రంలో చేరడానికి తిరువాన్కూర్ తమిళుల తహతహ

(మన విలేఖరి)

నెయ్యూర్, జూన్ 7—

తిరువాన్కూర్ తమిళనాడు కాంగ్రెస్ కరికుళం తాలూకా సంఘం విన్న ఇక్కడ సమావేశమై తిరువాన్కూర్ సంస్థానంలోని తమిళ ప్రాంతాలను వెంటనే మద్రాసురాష్ట్రంలో లీనం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించింది.

తిరువాన్కూరు మంత్రివర్గం తమిళుల శ్రేయస్సుకు భంగకరంగా బుద్ధిపూర్వకంగా పన్నుగడ పన్నుతున్నదని, తిరువాన్కూర్ సంస్థానంలోనైతేనేమి, భావి కేరళ రాష్ట్రంలో నైతేనేమి తమిళులు ఆత్మగౌరవంతో జీవించడం కష్టమని. కాగా, తిరువాన్కూర్‌లోని తమిళ ప్రాంతాలను వెంటనే మద్రాసు రాష్ట్రంలో చేర్చివేయడానికి తగు చర్యలు తీసుకోవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని, సంస్థాన కాంగ్రెస్‌ను అభ్యర్థిస్తున్నదని ఆ తీర్మానంలో వివరించబడింది.

అండమాన్ దీవులలో కొత్త కమిషనర్

న్యూఢిల్లీ, జూన్ 8—

అండమాన్, నికోబార్ దీవులలో మిస్టర్ మజీద్ ఐ. సి. యస్. స్థానంలో చీఫ్ కమిషనర్‌గా శ్రీ ఎ. కె. ఘోష్ ఐ. సి. యస్. ను నియమిస్తూ ఇండియా ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

మిస్టర్ మజీద్ తిరిగి అస్సాం ప్రభుత్వం సర్వీసులో చేరగలరు.

రేడియో

(శుక్రవారం, జూన్ 10)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గీతావళి (రికార్డులు); 7.30 గాదిలక్ష్మమ్మ (వీణ); 8.15 జాలూరి అరుంధతీదేవి (పాట); సాయంత్రం 5.30 పేరంటము: మహిళామండలి; 6.10 స్థానిక ప్రకటనలు; 6.20 ఎమ్. సి. వరదరాజు (పాట); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు; 8.0 గాదిలక్ష్మమ్మ వీణ; 8.30 జాలూరి అరుంధతీదేవి (పాట); 9.15 "సతీ సులోచన" హరికథ. ఇప్పా వీరరాఘవశాస్త్రి; 10.0 ముగింపు

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 ఎస్. అండాలమ్మాళ్ (పాట); 8.15 గీతావళి (రికార్డులు); మధ్యాహ్నం 1.40 కదంబము (రికార్డులు).

211.3, 41.32 మీటర్లలో సాయంత్రం 4.30 రికార్డులు; 5.30 ఎస్. మనోన్మణి (పాట); 6.10 స్థానిక ప్రకటనలు; 6.15 వాతావరణము- వాణిజ్య వార్తలు: 6.20 టి. వి. విజయరాఘవన్ (పాట); 7.30 వయొలిన్ యుగళము (విలయ విద్వాంసులు) 7.45 గీతావళి (రికార్డులు); 8.45 డి. కిట్టప్ప (గోటువాద్యం).

41.32 మీటర్లలో ఉదయం 7 తెలుగులో వార్తలు; 7.15 ఎన్. వి. పార్థసారథి రికార్డులు; 8.30 సి. ఆర్. రంగనాథన్ (వేణువు)

31.28 మీటర్లలో మధ్యాహ్నం 12.30 ఆర్. మహాలక్ష్మి (పాట); 1.50 తెలుగులో వార్తలు; 2.0 వేణువు విలయ విద్వాంసుడు; 2-10 ఎడ్వర్డు పాల్ (సితారు); 2.45 గీతావళి (రికార్డులు). 4.0 బి, రాజమయ్యర్ పాట.

60.98 మీటర్లలో 6.20 గీతావళి (రికార్డులు); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 9.30 కోరుకోరిన రికార్డులు; 10-0 తులసీదాస్ భజనలు, కె మల్లికార్జునరావు; 10.0 ముగింపు.

నాలుగు నౌకా శిక్షణాలయాలు

కొచ్చిన్ రేవులో స్థాపించడానికి ఇండియా ప్రభుత్వంచే 12 కోట్ల మంజూరు

(మన విలేఖరి)

ఎర్నాకులం, జూన్ 7—

కొచ్చిన్‌లో నాలుగు నౌకా శిక్షణాలయాలను- గన్నెరీ, టార్పెడో, నౌకావ్యాపారం, నౌకా సంచలనం ఈ నాలుగు విషయాల శిక్షణాలయాలను— స్థాపించడానికి ఇండియా ప్రభుత్వం 12 కోట్ల రూపాయలను మంజూరుచేసిందని తెలుస్తున్నది.

ఈ శిక్షణాలయాల నిమిత్తం 160 ఎకరాల చిన్న సింధువాకా ప్రాంతాన్ని మరల స్వాధీన పరుచుకోవడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

ఈనాలుగు శిక్షణాలయాలూ యిదివరకే తాత్కాలికంగా ఇక్కడ పనిచేస్తున్నవి. ఇవి ఇప్పుడు శాశ్వతంగా నెలకొల్పబడుతవి.

కొన్ని పట్టణాలలో రేషనింగ్ అమలుకు సన్నాహాలు

మద్రాసు, జూన్ 7—

నెల్లూరు, గుంటూరు, కృష్ణ, తూర్పు గోదావరిజిల్లాలలోని తరుగు తాలూకాల గ్రామసీమలలో రేషనింగ్ అమలు జరపడానికి తగు ఏర్పాట్లు చెయ్యబడుతున్నవి.

గుంటూరు, నరసరావుపేట, చీరాల, పేరాల, విజయవాడ, రాజమండ్రిలో కూడా చట్టరీత్యా రేషనింగ్ అమలు జరపడానికి చర్య తీసుకొనబడుతున్నది.

చెన్నరాష్ట్రంలో మురుగు సౌకర్యాలు

మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం

మద్రాసు, జూన్ 7—

చెన్నరాష్ట్రంలో నీటి సరఫరా, మురుగుపారుదల సదుపాయాలు కలుగజేసేనిమిత్తం కాశేశ్వరరావు కమిటీ చేసిన సిఫారసులను పరిశీలించడానికై నియమించ బడిన మంత్రివర్గ ఉపసంఘం నేడు సెక్రటేరియట్‌లో సమావేశమై ఐదేండ్లలో 5,20,00,000 రూపాయల వ్యయంపై ఈ సదుపాయాలు కలుగజెయ్యడంకోసం ఒక ప్రణాళికను తయారు చెయ్యడానికి నిర్ణయించింది.

పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ కార్యవర్గం

రాజీనామాచేసిన నలుగురు సభ్యుల సంయుక్త ప్రకటన

లాహోర్, జూన్ 7—

పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ కార్యవర్గంనుంచి గతవారం రాజీనామా యిచ్చిన నలుగురు సభ్యులు నేడు చేసిన సంయుక్త ప్రకటనలో గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ మూడీని పంపించివేయడంలో రాష్ట్ర లీగ్ అధ్యక్షుడు అవలంబించిన పద్ధతే తమ రాజీనామాకు కారణమని వివరించారు.

తీవ్రభావ సర్ ఫ్రాన్సిస్‌పై ఆరోపించిన నిరాధారమైన నేరాలు — ఈరెండు విషయాలనుబట్టి ఆ తీర్మానంతో తాముఏకీభవించలేదని వారన్నారు.

భవిష్యద్వాణి

ఏ విషయమై 1949 సం॥లో ఏమి జరుగబోవును?

ఏ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, ఏ సరియైన దశ గురించియిన్ని మీవు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపై ఏ కిశమును ఒక పుష్పము పేరును వ్రాయు తేదీ వేళ వివరములు [illegible] ఏ సరియైన చిరునామాయుతో వెంటనే వ్రాసివంపుము

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీ యొక్క అదృష్టము లాభనష్టములు, జీవిక మార్గము, వ్యవహారములో మీకు జయము కలుగును [illegible] ఉద్యోగము [illegible] మొదలగువానిని గురించి స్పష్టముగా మా వారిచే వ్రాసెదము. [illegible] దుష్టగ్రహము [illegible] శాంతిచేయు విధానము కూడా తెలుపుదుము. [illegible] ఒకసారి పరీక్షించి చూడుడు. పండిత్ దేవదత్‌శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తార్‌పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A P M) KARTARPUR (E.P)



ఒక్క మోతాదు అజీర్ణమువలని హృదయపు మంటను మాన్పును.

"మెక్లీన్ బ్రాండ్" స్టొమక్ పౌడరు ఒక్క మోతాదు బాధాకరమగు అంత్రవాయువు, అన్న పిత్తము, హృదయపు మంట, వికారము, కడుపు నొప్పి, పైత్యము, మొదలగు యితర అజీర్ణ బాధా లక్షణములను నివారించి త్వరలో స్పష్టమగు ఉపశాంతిని కలిగించును. కారణమేమంటే దీనియోగము పరిపూర్ణమగు సమరూపములోనున్నది. "ఎలెక్స్ సి. మెక్లీన్" అను సంతకము కలదానినే కొనండి. అదే అసలైనది.

MACLEAN Brand Stomach Powder

Alex. C. Maclean

Lovely lustrous hair

స్త్రీ సౌందర్యానికి కేశములే మకుటాయమానం. శ్రేష్ఠమైన ఆముదాన్ని వండి విటమిన్ "ఎఫ్"తో చేర్చి తయారుచేసినదే కాస్టోరాల్. ఇది చక్కని పరిమళంతో పాటు కురులకు అభివృద్ధి నిస్తుంది.

CASTOROL

Sweetly Scented hair oil

WITH VITAMIN 'F'

A CALCUTTA CHEMICAL product

ఫిలిప్స్ సంపూర్ణ బ్రిటిషు మేలురకపు సైకిళ్లు

ఫిలిప్స్ సొంతదార్లు ఎంతో సంతృప్తిపొందుతున్నారు



ఎందుచేతనంటె

నా తుర్కి వంటికష్టభూమిలోనూ ఇండియాలోకి కోడలలో ఎట్టి ఒడిదుడుకులకైనా తట్టుకొని నిలిచే సైకిలు బాటి ఉన్నది. చిక్కులేకుండా సుఖంగాను, భద్రంగాను సైకిలు ప్రయాణాన్ని అనుభవించే ఫిలిప్స్ సైకిల్ సొంతదార్లు తరతరాలుగా [illegible] సంతృప్తిని పొందండి.

J. A. PHILLIPS & CO. LTD BIRMINGHAM • ENGLAND.

RENOWNED THE WORLD OVER

ఫిలిప్స్ సంపూర్ణ బ్రిటిషు మేలురకపు సైకిళ్లు

ఇండియన్ గ్లోబ్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(హెడ్డాఫీసు : బొంబాయి — స్థాపితము 1939)

భద్రత, ప్రజాసేవగా, సాంప్రదాయముగా మిక్కిలి నిష్ఠతో సువ్యవస్థితంగా నిర్వహించబడుచు జీవితబీమా వ్యాపారమునకు విలువను, ప్రాముఖ్యతను తెలికొనినగల పదిమంది ఏరులను ప్రజలు సగర్వముగా మన్నికొనదగిన ఉత్తమ బీమాసంస్థ

"ఇండియన్ గ్లోబ్"

అగ్ని, నౌకా, మోటార్, ప్రమాదములు మొదలైన బీమా వ్యాపారముకూడా చేయబడును.

బ్రాంచి ఆఫీసు.

310/11, లింగిచెట్టివీధి — మద్రాసు : బ్రాంచి సెక్రటరి త్రికందాస్ శివ్‌జి.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha, Madras. ★ ★ ★ THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 135
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
10-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు: 80681

లంచాలు తీసరాదని బుద్ధిమంతుల శపథం

న్యూఢిల్లీ, జూన్ 8—

తూర్పు పంజాబ్, పాటియాలా సంస్థానాల యూనియన్‌కు చెందిన ప్రభుత్వోద్యోగులు లంచాలను పట్టకూడదని "శపథం" చేసుకున్నారని బర్నాల అవినీతి వ్యతిరేక సంఘం కార్యదర్శి నేడు ప్రకటించాడు.

న్యాయమైన కూలి

శరదృతు సమావేశంలో బిల్లు ఆమోదించబడగలదట

న్యూఢిల్లీ, జూన్ 8—

న్యాయమైన కూలీని నిర్ణయించే నిమిత్తం నియమించబడిన ఉపసంఘంవారు అందజేసిన నివేదికను అనుసరించి పార్లమెంటు శరదృతు సమావేశంలో ఒక బిల్లు ఆమోదించబడగలదని తెలుస్తున్నది. గత సంవత్సరం పార్లమెంటు ఆమోదించిన కనీసపు వేతనాల బిల్లుకు మారుగా ఈ బిల్లు అమలు జరుగుతుందన్నమాట.

సర్కార్ బంజరులకు శాశ్వత పట్టా హక్కులు

ముందుగా రాజకీయ బాధితుల కివ్వడానికి మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

కప్పల తక్కెడ పోయి....

న్యూఢిల్లీ, జూన్ 8—

ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ తలపెట్టిన సంస్థానాల సమ్మేళన కార్యక్రమం కొచ్చిన్-తిరువాన్కూర్ యూనియన్ నిర్మాణంతో సమాప్తి చెందినట్టే. ఇదివరలో కప్పలతక్కెడగా ఆరు వందల పైచిలుకుగల సంస్థానాలకు మారుగా ప్రస్తుతం (1) ఆరు సంస్థానాల యూనియన్‌లు, (2) కేంద్రప్రభుత్వం పాలిస్తున్న కచ్, హిమాచల ప్రదేశ్, భోపాల్, రాంపూర్, బిలాస్‌పూర్ ఈ ఐదు, (3) స్వయంపోషకమైన మైసూరు, హైదరాబాద్, కాశ్మీర్ సంస్థానాలు (4) బెనారెస్, టెహ్రీగడ్‌వాల్, కూచ్‌బీహార్, ఖాసీ, మణిపూర్, త్రిపుర సంస్థానాలు ప్రస్తుతానికి మిగిలినవి. (ఈ చివరి ఆయిదు సంస్థానాలు త్వరలో పరిసర రాష్ట్రాలలో లీనం చేయబడగలవు.)

కేరళ యూనియన్‌తో జరిగిన ఒడంబడిక—మూడు ప్రత్యేకాంశాలు

న్యూఢిల్లీ, జూన్ 9—

ఇతర సంస్థానాల యూనియన్‌లతో ఇండియా చేసుకున్న ఒడంబడికలలో లేని మూడు ప్రత్యేకాంశాలు తిరువాన్కూర్—కొచ్చిన్ యూనియన్‌తో జరిగిన ఒడంబడికలో కలవు.

ఒడంబడిక ప్రకారం యూనియన్ పరిపాలన సాగించడానికి తాము భావించినప్పుడు, రాజప్రముఖుడు (ప్రస్తుత తిరువాన్కూరు మహారాజా) ముందుగానే ఇండియాప్రభుత్వం అనుమతిపొంది, శాసనసభకు చెందిన అన్ని అధికారాలనో, కొన్నింటినో తమస్వీకరించినట్లు ప్రకటించగలడు.

ఇతర సంస్థానాల యూనియన్‌లపై ఇండియా ప్రభుత్వానికి కంట్రోలుకలదు. వాటిని అది పరిశీలించగలదు. కాని, నూతన రాజ్యాంగ చట్టంలో రాష్ట్రాల గవర్నర్లతో సమానంగా ఈ యూనియన్ రాజప్రముఖునికి అధికారాలుండాలని భావించి, పైవిధంగా అధికారాలు ఏర్పాటుచేశారు.

ఇలదైవమైన శ్రీ అనంతపద్మనాభస్వామికి తప్ప అన్యులకు తల ఒగ్గకూడదని తిరువాన్కూర్ మహారాజాకున్న "అంతరాత్మకు సంబంధించిన అభ్యంతరం" కూడా ప్రస్తుతం తొలగిపోయింది.

తిరువాన్కూర్ పరిపాలకులు 1750 నుండి తమ రాజ్యాన్ని, ఆ స్వామి అనంతపద్మనాభస్వామికి అర్పితంచేసి, దానికి ధర్మకర్తలుగా మాత్రం వ్యవహరిస్తున్నారు. ఇప్పటి మహారాజా పద్మనాభ సేవకుడుగా వాసికెక్కినవాడు.

కేరళ యూనియన్ రాజప్రముఖుడు ఇండియా ప్రభుత్వం పట్ల భక్తి విశ్వాసాలు ప్రదర్శిస్తూ ప్రమాణం స్వీకరించాడు. కాని భారత రాజ్యాంగం మన్న మన్నదానిని నిలవరుస్తూ, దాని రక్షణ కోసం, యావద్భారత ఏకీరక్షణ కోసం, ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడతానని "హృదయపూర్వకమైన హామీ" ఇస్తూ ఇండియా ప్రభుత్వానికి కొకలేఖ వ్రాస్తారు. జూలై 1 వ తేదీన జరుగనున్న యూనియన్ ప్రారంభోత్సవ సమయంలో కేరళ యూనియన్ ప్రధాన న్యాయమూర్తి రాజప్రముఖ్ తిరువాన్కూర్ మహారాజాఎదుట ఈ లేఖను చదివిస్తారు.

రెండవ అంశం, తిరువాన్కూరు, కొచ్చిన్‌ల పన్నులు మున్నగువాటి సమ్మేళనకు చెందినది. కేంద్రంనుంచి విధించబడే పన్నులతో పాటు రాజప్రముఖునికి పార్లమెంటరీ పన్నులను విధించడానికి అధికారం యివ్వబడింది.

హిందూదేవాలయాలు, వాటి ఆస్తులవిషయంలో ఉభయ మహారాజులు ప్రత్యేకాధికారాలను కోరారు.

దేవాలయాల సందర్భంగా తిరువాన్కూరుకు ఒకబోర్డు, కొచ్చిన్‌కు ఒకబోర్డు వుండగలవు. రెండింటిలో ఒక్కొక్క హరిజన ప్రతినిధివుండగలడని తెలుస్తున్నది. తద్వారంగా, హరిజనులకు ఓం ప్రథమంగా దేవాలయాల వ్యవహారాలపై తగినంత ప్రాబల్యం ఏర్పడగలదు.

తిరువాన్కూరు మహారాజాకు 18 లక్షల రూపాయలు, కొచ్చిన్ మహారాజాకు రెండున్నర లక్షల రూపాయలు సొంతఖర్చులకై సాలీన యివ్వబడగలవు. వీరి వారసుల సొంతఖర్చులకు యివ్వబడగల ధనమెంతో ఇకముందు ఇండియా ప్రభుత్వం నిర్ణయించగలదు.

ఇటీవలనే తిరువాన్కూర్ మహారాజా సాలూకు జమలక్షల రాబడిగల 60,000 ఎకరాల స్వంత భూమిని సంస్థాన ప్రభుత్వానికి అప్పగించారు.

మిస్టర్ ఎన్. ఎం. బుచ్ నాయకత్వాన నెలకొన్న కొచ్చిన్—తిరువాన్కూరు సమ్మేళన సంఘం సమ్మేళనానంతరం వుదయించే సమస్యలను గురించి, హైకోర్టు, తక్కిన శాఖల స్థానాన్ని గురించి జూలై 1 వ తేదీనాడు ఒక నివేదికను అందచేస్తారు.

కేరళయూనియన్ రాజధాని తిరువేంద్రం నగరమే కావచ్చునని అతివిశ్వసనీయంగా తెలుస్తున్నది.

కేరళయూనియన్ ఒడంబడికపై తిరువాన్కూరు మహారాజా, కొచ్చిన్ మహారాజా, ఇండియా ప్రభుత్వం తరఫున వి. పి. మీనన్ లు సంతకాలు చేశారు.

తిరువాన్కూర్, కొచ్చిన్ మహారాజులకు ప్రస్తుతంగల హక్కులు, అధికారాలు, తమ సంస్థానాల ఆదాయ వ్యయాలు, ఆస్తిపాస్తులు, బాధ్యతలు జూలై 1 వ తేదీన యూనియన్ ప్రభుత్వానికి చెందగలవని, ప్రస్తుత తిరువాన్కూర్ మహారాజా తన జీవితకాలం రాజప్రముఖుడుగా వుండగలడని పేర్కొనబడ్డది.

రాజప్రముఖుడు మరణించినా, రాజీనామా చేసినా, మరొక రాజప్రముఖుని నియమించవలసిన పద్ధతిని ఇండియా గవర్నరు జనరల్ నిర్ణయించగలడు.

హాజీ సైనికులకు, హరిజనులకు, తదితరులకు తరువాతనే

అయితే, ఇప్పుడు పేదవారి ఆక్రమణలో వున్నవాటిని తిరిగి స్వాధీనం చేసుకొనబోమని ప్రకటన

మద్రాసు, జూన్ 8—

ప్రభుత్వాధీనంలోవున్న బంజర్లు మున్నగు భూములను యితరులకు శాశ్వతంగా పట్టాలు యిచ్చేసందర్భంలో అవలంబించబోయే విధానాన్ని నేడు మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది. దీనిప్రకారం పట్టాలు యిచ్చేటప్పుడు రాజకీయ బాధితులకు ముందు అవకాశం యిస్తారు. అందుకని పేదరైతులను వారి ఆక్రమణలో వున్న భూములనుంచి తొలగించరు.

ఒక స్పష్టమైన విధానం నిర్ణయించబడేవరకు వ్యవసాయానికి పనికి వచ్చే ప్రభుత్వ భూములపై ఇతరులకు శాశ్వతంగా పట్టాలు యివ్వరాదని 1948 లో జారీచేసిన ఉత్తరువులను రద్దు చేయడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంలో ప్రభుత్వ విధానం యిప్పుడు స్పష్టంగా నిర్ణయించబడినది. ఈ నిర్ణయం ప్రకారం క్రింద పేర్కొన్న వరుసలో ప్రభుత్వ భూములపై పట్టా యిచ్చేటప్పుడు ఆయా తరగతుల ప్రజలకు ముందు అవకాశం యివ్వాలి.

(1) రాజకీయ బాధితులు.

(2) 5 ఎకరాల పల్లంగాని, 10 ఎకరాల మెట్టగాని లేని రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులు, ఆజాద్ హింద్ ఫౌజ సైనికులు.

(3) హరిజనులు, వెనుకబడిన జాతులకు సంబంధించిన వారికోపాటుభూమి లేని విరుపేదలు.

పైవారికి పట్టాయిచ్చే భూమికి ఖరీదు వుండదు. కాని ఆ భూమిలో భవనాలు, బావులు, చెట్లు మున్నగువాటిఖరీదు, సర్వేఛార్జి, హద్దుపెట్టడానికి అయ్యేఖర్చు పట్టా దారునుంచి వసూలు చేయబడుతుంది.

పదేళ్ళవరకు ఈ భూమిని అమ్మరాదు. ఇతర విధంగా అన్యాక్రాంతం కూడా చేయకూడదు అలాచేస్తే ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది.

పట్టాపొందిన మూడు ఏండ్లలోగా సాగు చేయకపోతే ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు.

మూడేళ్లవరకు భూమిపన్ను వసూలుచేయరు. కాని ప్రభుత్వపు నీటి వనరులనుంచి నీరు పారించుకొన్నప్పుడు తీర్వామాత్రం వసూలు చేస్తారు.

తనకుటుంబంలో వివారి ద్వారాగాని, కూలీలను వినియోగించికాని భూమిని పట్టాదారు స్వయంగా సాగుచేయాలి.

ప్రస్తుతం సివాయ్ జమీ ఆక్రమణ-అనగా అధికారం పొందకుండా యితరుల ఆక్రమణ క్రిందవున్న భూముల విషయంలో ప్రభుత్వం క్రొత్తగా ఆలోచించి ఆక్రమణ దారులను భూముల నుంచి తొలగించడానికే నిర్ణయించింది. కాని, యిలా తొలగించేటప్పుడు క్రిందివిధానం అమలు జరుపుతారు.

(1) భూమిలేని విరుపేదలు (5 ఎకరాల పల్లం లేక 10 ఎకరాల మెట్టను మించి లేనివారు) అధికారం పొందకుండా ఆక్రమించి వున్నప్పటికి భూములనుంచి తొలగించబడరు. ఇతర విధంగా అభ్యంతరాలు లేకపోతే ఆభూమిపై వారికే పట్టా యివ్వబడుతుంది.

పోతే వారి సొంతభూమి, ఆక్రమించుకొన్న భూమి కలిసి 5 ఎకరాల పల్లం, లేక 10 ఎకరాల మెట్టకు మించివుంటే, ఈ పరిమితికి మించివున్న భూమినుంచి వారు తొలగింపబడతారు.

(మిగతా 2 వ పేజీలో)

అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ

అధ్యక్షునిగా భారతీయుని ఎన్నిక

మాంట్రియల్, జూన్ 8—

అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ మూడవ సమావేశానికి ఇండియా ప్రతినిధి సర్దార్ హరదత్ సింగ్ మల్లిక్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు.

ముస్లిం రాజ్యాల రక్షణ సమస్య: సమష్టి విధానం రూపొందగలదని సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఆశాభావం

కరాచీ, జూన్ 8—

రక్షణ కార్యకలాపాలలో ముస్లిం రాజ్యాలు పరస్పర సహకారంతో వ్యవహరించ వచ్చునని నేడిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ వెల్లడించారు.

లేక్ సక్సెస్‌లో రాజకీయ రంగంలో ముస్లిం రాజ్యాలన్నీ పరస్పర సహకార వైఖరిని అవలంబించినవనీ, ఇట్టి విధానాన్నే ఇతర రంగాలలో కూడా అవి అనుసరించవచ్చునని ఆయన అన్నారు.

ప్రపంచంలో వైశాల్యంలో పెద్దదియైన ముస్లిం రాజ్యాలు ఒకదానినొకటి ఆనుకొని వరసగా వుండడమేగాక, మత, సాంస్కృతిక విషయాలలో అవిచ్ఛిన్నమైన సంబంధం కలిగి వుండడంచేత,

ఈ రాజ్యాలన్నీ వైజ్ఞానిక, పారిశ్రామిక, వాణిజ్య, రక్షణ రంగాలలో పరస్పర సహకారంతో ఏకమార్గాన్ని అనుసరించవచ్చునని కూడా సర్ జఫ్రుల్లాఖాన్ అన్నారు.

వచ్చే శీతకాలంలో, కరాచీలో ఇస్లాం మహా సభను జరపడానికి సన్నాహాలు జరుగుతున్నట్టు తనకు తెలిసిందని, అయితే ఈ సన్నాహాలు ఎంతవరకు పూర్తిఅయినవో తనకు తెలియదని కూడా ఆయన అన్నారు.

ఇస్లాం ప్రజాసంస్థ నిర్మాణ సన్నాహం

ఖలీ కుజ్జామన్ పర్యటించగలడట

కరాచీ, జూన్ 8—

రాజకీయ, ఆర్థిక రంగాలలో వివిధ ముస్లిం రాజ్యాలు పరస్పర సహకారంతో ఏకమార్గాన వ్యవహరించేందుకు దోహదమివ్వగల విధంగా ఒక ఇస్లాం ప్రజాసంస్థను నిర్మించే విషయమై సమాలోచనలు జరపడానికి త్వరలోనే తాను మధ్యప్రాచ్య రాజ్యాలలో పర్యటన చేయనున్నట్లు నేడు పాకిస్తాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు చౌధురి ఖలీ కుజ్జామన్ ప్రకటించాడు.

ముస్లిం రాజ్యాలన్నీ కలసి ఏక ముస్లింరాజ్య వ్యవస్థను స్థాపించడం అత్యవసరమని తాను పర్యటనలో ప్రచారం చేయగలననికూడా మిస్టర్ ఖలీకుజ్జామన్ అన్నారు.

స్టాలిన్‌తో ముఖాముఖీ సంభాషణలు జరపాలని ప్రెసిడెంట్ ట్రూమన్ యోచన?

లండన్, జూన్ 8....

మార్షల్ స్టాలిన్‌తో ముఖాముఖి సంభాషణలు జరపాలని ప్రెసిడెంట్ ట్రూమన్ యోచిస్తున్నాడని ఒక న్యూయార్క్ వర్తమానం తెల్పుతున్నది. ఈ సందర్భంగా క్రెమ్లిన్‌కు ట్రూమన్ మిత్రుడు బెర్నార్డ్ బరూచ్ ఈసారి కూడా దూతగా పంపబడగలడట.

న్యూయార్క్ సమాచారం బ్రిటిష్ ప్రభుత్వ కార్యాలయంలో పెద్ద అలజడి కలిగించింది.

అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగమంత్రుల సమావేశం అనిర్ణయంగా కొనసాగడానికి సమ్మతించమని బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి విదేశాంగమంత్రులు పారిస్‌లో విషిన్‌స్కీకి నోటీసు యివ్వగలరని భావించబడుతున్న ఈ సమయంలో న్యూయార్క్ వర్తమానం బ్రిటిష్ ప్రభుత్వానికి చిక్కులి అసంతృప్తి కలిగించిందని అంటున్నారు.

రష్యాతో సంభాషణలు జరపడంద్వారా జర్మనీ సమస్యా పరిష్కారానికి ప్రయత్నించాలని ట్రూమన్ తలపోస్తున్నట్లు కొందరు రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

అమెరికా, రష్యాలను దూరంగా వుంచాలని బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ తలంపని, ఈ విధానాన్ని అనుసరించడంలో అతడు పారిస్ దర్బారులో కృతకృత్యుడయ్యాడనీ వాషింగ్టన్‌లో విశేషంగా వదంతులు బయలుదేరాయి.

బెర్నార్డ్ బరూచ్‌ను గత ఆకురాలు కాలంలో మాస్కోకు పంపాలని ట్రూమన్ యోచించాడనీ, జార్జి మార్షల్ తీవ్రంగా ప్రతిఘటించాడు.

హాంగ్‌కాంగ్ ద్వీప రక్షణకు అదనపు బ్రిటిష్ సేనలు

హాంగ్‌కాంగ్, జూన్ 8—

హాంగ్‌కాంగ్ ద్వీప రక్షణకు క్రొత్త బ్రిటిష్ సైనికదళాలు "ఎంపైర్ ట్రూపర్" నౌకపై శుక్రవారంనాడు బయలుదేరవని తెలుస్తున్నది.

కమ్యూనిస్టు బలాలు విజయవంతమవుతున్నందున దక్షిణ చైనానుండి విదేశ మత ప్రచారకులు, వారి కుటుంబాలు కూడా బయటకు వచ్చి వేస్తున్నారని ఇక్కడ ట్రావెల్ ఏజన్సీలు ప్రకటించినవి.

హాంగ్‌కాంగ్ పోలీసుపై బందిపోటుల ముట్టడి

లాంటావో దీవిదగ్గర దాటున పొందివుండి ముట్టడి జరిపిన సందర్భంలో పోలీసులు వారిపై కాల్పులు జరపడం గాక పెక్కుమందిని అరెస్టు చేశారని కూడా తెలుస్తున్నది.

హాంగ్‌కాంగ్ ప్రాంతంలో గత రెండు మాసాలలోను పోలీసులపై దాడి జరగడానికి ఇది నాలుగవ సారి.

ఇజ్రాయల్, సిరియాల వివాదం

మధ్యవర్తి బంచ్ కొత్త సూచన

ఇవీ విఫలమైతే తిరిగి భద్రతాసంఘం విచారణ

లేక్‌సక్సెస్, జూన్ 8—

ఇజ్రాయల్, సిరియాలమధ్య ప్రస్తుతం సాగుతున్న రాయబారాలు త్వరలో ఫలించని పక్షాన పాలస్తీనాసమస్యపై భద్రతాసంఘం పునర్విచారణ చెయ్యవచ్చునని తెలుస్తున్నది.

ఇజ్రాయల్ ప్రతినిధి మిస్టర్ అబ్బా ఇబాన్ భద్రతాసంఘాధ్యక్షుడు ఆర్నెసుండే (నార్వే)ను కలుసుకొని పరిస్థితిని సమగ్రముంగా చర్చించారు.

వివాద గ్రస్తమైన మీష్మార్ ప్రాంతంనుండి తన సేనలను ఉపసంహరించుకొనడానికి సిరియా నిరాకరించడమే ఒడంబడికకు ప్రతిబంధకంగా వున్నట్లు మిస్టర్ ఇబాన్ తెలియజేశాడట.

ఇట్టి పరిస్థితిలోనే లెబనాన్ భూభాగంలో ప్రవేశించిన ఇజ్రాయల్ సైన్యాలు ఉపసంహరించబడి రాయబారాలు సాఫీగా కొనసాగినవనికూడా మిస్టర్ ఇబన్ అన్నాడు.

పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంచ్ ఈ వివాదాన్ని పరిష్కరించదగు రాజీ ప్రతిపాదనలతో జనరల్ రైలీని తిరిగి పంపించాడు

మీష్మార్ ప్రాంతంనుంచి సిరియన్ సేనలు వైదొలగాలని, అయితే అవి వైదొలగినంతనే ఆ స్థానాన్ని ఇజ్రాయల్ బలాలు ఆక్రమించుకోరాదనీ, ఈ విధంగా ఆ ప్రాంతం నిస్సైన్యం కాగలదని డాక్టర్ బంచ్ తెలియజేశాడని అనుకొంటున్నారు.

ఈ ప్రతిపాదనల పర్యవసానం శుక్రవారం నాటు తేలిపోవచ్చునని, ఒకవేళ ఇవి విఫలమయ్యే పక్షంలో భద్రతాసంఘానికి నివేదించు చెయ్యడంవినా డాక్టర్ బంచ్‌కి మార్గాంతరం వుండబోదని పెక్కుమంది తలపోస్తున్నారు.

"కళ"

(సచిత్ర మాస పత్రిక)

జూన్ సంచిక 15 వ తారీఖున—అంజలిదేవి ముఖ చిత్రంతో, లింగమూర్తి, రాజేశ్వరరావు, బాల్యకళాప్రపూర్ణ కృష్ణమాచార్యుల రచనలతో, అబ్బూరి అర్జునపాత్ర - డైరెక్టరుగారికి లేఖ మొదలైన వ్యాసాలతో ఆకర్షణీయంగా వెలువడుతూంది. ఏజంటు లేనిచోట కావాలి. వివరాలకు: మేనేజరు, "కళ", సూర్యారావుపేట, కాకినాడ.

అమెరికన్ ఫౌంటెన్ పెన్ ఉచితం

స్విట్జర్లెండ్‌లో తయారైన విక్టరీగా పేరు పొందిన గడియారాలు. బలిష్ఠమైన యంత్రాలు. చిరకాలం మన్నగలవు. అందమైనవి. ప్రతి గడియారానికి యేడు సంవత్సరాల గ్యారంటీ. మూడు జ్యూయెల్సుతో ఫ్లాట్ షేప్ క్రోమియం కేసుతో రు. 13-8-0. ఒంది రకం రు. 16-8-0 నాలుగు జ్యూయెల్సుతో రోల్డుగోల్డు కేసుతో రు. 20 అయిదు జ్యూయెల్సుతో క్రోం కేసుతో రు. 22 ఎది హేను జ్యూయెల్సు రౌండ్ ప్లాట్ షేప్ రు. 28 రెక్టాంగ్యులర్, కర్వ్ అండ్ బోస్కూ షేప్ రు. 31. అయిదు జ్యూయెల్సుతో రోల్డుగోల్డు కేసుతో 12 సంవత్సరాల గ్యారంటీతో రు. 35 7 జ్యూయెల్సుతో రు. 38 క్రోం కేసుతో 44. 15 జ్యూయెల్సు రోల్డుగోల్డు కేసుతో రు. 58 పేటు కం రు. 64 ఎంపీన్ 14-8. మెలుపకం రు. 18 పోస్టేజి ప్రత్యేకం. ఒకేసారి రెండింటిని కొనేవారికి పోస్టేజి. అమెరికన్ ఫౌంటెన్ పెన్ కూడా ఉచితం. ఇంగ్లీషులో వెంటనే ఉత్తరప్రత్యుత్తరాలు జరగాలి.

ORIENTAL FANCY STORE (SOEP 20)
15,1 Joymitra Street, Calcutta-5

నోటీసు

"ఆర్. బి. ఎ. ఎస్. సి. కి చెంది వదరన్ కమాండు టోపుపైన్టే ఆయిన సైనికులకు, పూర్తి సైనికులకు)

ఎదరన్ కమాండ్ ఆర్. బి. ఏ. యస్. సి. ఎడ్యుకేషన్ ఎండోమెంట్ ఫండు.

సదరన్ కమాండ్ ఆర్. బి. ఏ. యస్. సి. ఎడ్యుకేషన్ ఎండోమెంట్ ఫండ్ కింద ప్రస్తుతం ఉద్యోగంచేస్తున్న, లేదా లోగడ ఉద్యోగం చేసిన రాయల్ ఇండియన్ ఆర్మీ సర్వీసు కోర్పు (అన్ని శాఖలకు) చెందిన సైనికుల కుమారులకు, కుమార్తెలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడును.

పూర్తి వివరాలు, అప్లికేషన్ ఫారము కూడా కమాండ్, ఆర్. బి. ఏ. యస్. సి. సెంటర్ (సౌత్). బెంగుళూరు - 7. కు నాలుగు అణాల పోస్టేజ్ స్టాంపులు పంపుతే లభ్యం కాగలవు.

వేలం నోటీసు

ఏలూరు బెజర్డిపేటలో ఉన్నటువంటి వేణుగోపాల రైస్‌మిల్లుకు సంబంధించిన భవనములు, ఈ క్రింది మిషనరీతో కూడుకొన్న రైసుమిల్లు ది 18-6-49 తేదీ ఉదయం 9 గంటలకు మిల్లు వద్ద బహిరంగ వేలములో అమ్మబడును. మిషనరీ వివరములు : 80 హార్సుపవర్ ఓ. హెచ్. రెడ్డు కోల్డు స్టార్టింగ్ ఆయిల్ ఇన్‌జన్ ఎక్విప్‌మెంటుతో సహా, క్రాసెస్ కంపెనీ (ఇంగ్లండు) వారి 2 1/2 అడుగుల డిసెంట్‌గేటర్, నెం. 2. పాల్లిష్లు 3, 3 1/2 పెల్లర్లు. 2. వివిధములైన స్పేర్‌పార్ట్సు, ఇతర సామానులు. మిల్లు బాగా పనిచేయుచున్నది. షేలము షరతులు ఇతర వివరములు ఈ క్రింద సంతకము చేసినవారివద్ద సంధి తెలుసుకొనవచ్చును.

ఏలూరు, 10-6-9 — పాకల రామారావు, కమీషనరు.

ప్రకటన

ఛత్రపూరిలో (ఒరిస్సా రాష్ట్రం) మా దిన పత్రికలను అమ్మటానికి ఏజెంటు కావాలి

మేనేజర్, "ఆంధ్ర ప్రభ"

8.6.49

ప్రకటన

భీమవరంలో "ఆంధ్రప్రభ", "దినమణి" "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికలను విక్రయించటానికి మంచి అనుభవముగల యేజెంటు కావలెను. వివరాలకు: మేనేజర్, "ఆంధ్రప్రభ"

ఏడుగురు జాపనీస్ యుద్ధాపరాధులకు మరణదండన

టోకియో, జూన్ 8—

నెదర్లెండ్స్ ఈస్టిండీస్ దీవులలో యుద్ధాపరాధులకు విచారించే మరణదండన విధింపబడిన ఏడుగురు జాపనీస్ అపరాధులు నేడు ఉరితీయబడినారని వీరిలో ఒక ఆర్మీ లెఫ్టినెంటు, ఇద్దరు సార్జెంట్ మేజర్లు ఒక సార్జెంటు, ఒక పోలీస్ ఇన్‌స్పెక్టరు ఉన్నారని మెకార్థర్ సేనాని ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

యుద్ధానంతరం అమెరికాలో నిరుద్యోగులు

వాషింగ్టన్, జూన్ 7—

అమెరికా యునైటెడ్ స్టేట్సులో నిరుద్యోగుల సంఖ్య మొత్తం మే నెలలో 273000 వరకు ఉండగా ఇప్పుడది 3289000 పెరిగింది. యుద్ధానంతరం అమెరికాలో నిరుద్యోగులసంఖ్య ఇంత హెచ్చుకావడం ఇదేనని సెన్సస్ బ్యూరో నేడు ప్రకటించింది.

ఆంధ్ర ప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1949 జూన్ 10, శుక్రవారం

ఆత్మహత్యలు

ఏ పరిస్థితులలో నైనా ఆత్మహత్య శోచనీయం.

అది ప్రకృతికి విరుద్ధం. ప్రతి ప్రాణి జీవించాలనే కోరుతుంది. వీలైనంత కాలం—వీలైనంత సుఖంగా—జీవించాలని కోరుతుంది. జీవించడానికి పరిస్థితులు ప్రతికూలమైనప్పుడు కూడా జీవింపగోరుతుంది; జీవితం బాధాకరమైనప్పుడు కూడా జీవించ గోరుతుంది.

మొండెంగా నిలపబడినచెట్టు కొత్త రెమ్మలు, కొమ్మలు వేయడం ఈ జీవితేచ్ఛ కారణంగానే. రెండుగా మధ్యకు నరకబడిన వానపాము రెండు వానపాములు కావడం ఈ జీవితేచ్ఛ కారణంగానే క్షయను పోలిన ఘోర వ్యాధి ఒక్క అంగుళం ఊపిరి తిత్తిని మిగిల్చినప్పటికీ, ప్రాణాలు బొందిని వీడక పోవడం ఈ జీవితేచ్ఛ కారణం గానే.

నిజానికి జీవితేచ్ఛ లేకపోతే సృష్టి లేదు; స్థితి లేదు; లయంలేదు.

దేవత్వానికి అమరత్వం ఒక ప్రధాన లక్షణం అకారణంగా కాలేదు. అమరత్వవాంఛ ప్రతి ప్రాణిలో ఒక మహాశక్తివలె గర్భితమై వుంటుంది. శారీరకంగా అమరత్వం దుస్సాధ్య విషయం కావడమే వంశం అంతరించరాదన్న ఆవేదనకు కారణం. అదే అమరకీర్తి సముపార్జనాయత్నానికి మూలం.

వంశాన్ని నిలబెట్టుకోవాలన్న ఆవేదన లేనిచోట సంఘాభ్యున్నతి లేదు. అమరకీర్తి సముపార్జన యత్నం లేనిచోట కవిత్వం లేదు, కళలు లేవు, శాస్త్రాలు లేవు, సభ్యతే లేదు.

విస్సందేహంగా ఆత్మహత్య ప్రకృతి విరుద్ధం. ఇంతే కాదు. అది ఆశపై నిరాశకు, మనోదార్ఢ్యంపై మనోదౌర్బల్యానికి, వివేచనాశక్తిపై తాత్కాలిక మౌఢ్యానికి, జీవచ్ఛక్తిపై జడత్వానికి ఆత్మహత్య పట్టాభిషేకం కూడా.

ఇట్టి ఆత్మహత్య ఏ పరిస్థితులలో నైనా అతి శోచనీయం. కాగా, స్వల్ప కారణాలకు జరిగినప్పుడు అది పూర్తిగా గర్హనీయం.

ఇట్టి గర్హనీయమైన ఆత్మహత్య వార్తలే ఇటీవల మనదేశంలో విశేషంగా వినవస్తున్నాయి.

ఉద్యోగం దొరకలేదని ప్రాణం తీసుకునే వారు కొందరు, ప్రేమించిన పడుచును పెండ్లి చేసుకోలేక పోయినామని ప్రాణం తీసుకునేవారు కొందరు, పరీక్షలలో తప్పిపోయినామని ప్రాణం తీసుకునేవారు కొందరు (ఇట్టి ఒక ఆత్మహత్య నిన్ననే బొంబాయిలో జరిగింది), పైఖర్చుకు తల్లిదండ్రులు డబ్బు లివ్వలేదని ప్రాణం తీసుకునేవారు కొందరు, భర్త తనను పుట్టింటికి పోనివ్వ లేదనో, అత్తమామలు ఈసడించినారనో, జూదంలో డబ్బు పోయిందనో (ఇటీ ఆత్మహత్య రెండు మూడు రోజులనాడు బొంబాయిలోనే జరిగింది). నీచమైనట్టిదిగా తాను భావిస్తున్న ఉద్యోగాన్ని ఉదర పోషణార్థం చేసుకొంటుండగా, పరిచయస్థుల కంటపడవలసి వచ్చిందనో (మొన్నను బెజవాడలో ఒక యువకుడు ఇందుకే ఆత్మహత్య చేసుకున్నాడు), కోరిన నగలు అమరలేదనో ప్రాణాలు తీసుకునేవారు కొందరు. ఇంతటి స్వల్ప కారణాలపై ఆత్మహత్యలు జరగడం—పైగా వాటి సంఖ్య నానాటికి పెరుగుతున్నట్లు కానరావడం—అత్యంత గర్హనీయం కాదా?

ఆత్మహత్యల సంఖ్య పెరగడం—ఒక జాతి మనోధైర్యాన్ని కోల్పోతున్న దనడానికి, నైతికంగా పతనం చెందుతున్న దనడానికి నిదర్శనం.

ఆత్మహత్యల సంఖ్య పెరిగిన తర్వాతనే జర్మనీలో నాజీజం ప్రబలింది. ఆత్మహత్యల సంఖ్య ఆది నుంచీ హెచ్చు కనుకనే, జపాన్‌లో ఏనాడూ ప్రజాస్వామ్యం పాదు కోలేదు.

ప్రతి ఆత్మహత్యను విధిగా ఖండించ నక్కరలేదు. ఉదాహరణకు, ప్రాణరక్షణకంటె మాన రక్షణే అధిక మన్న పరిస్థితిలో ఆత్మహత్య జరిగితే, దాన్ని ఖండించరాదు. ప్రియురో, ప్రేయసినో కోల్పోయినందువల్ల కలిగిన దుఃఖోద్వేగం ఆత్మహత్యకు కారణమైతే, దాన్ని ఖండించరాదు. చికిత్స లేని దుర్భర వ్యాధిపీడితుడు జీవితాన్ని అంతం చేసుకుంటే, అతడు సానుభూతికే పాత్రుడౌతాడు.

కాని, నిరాశ, నిస్పృహ, అశాంతి, జీవితం అర్థరహితంకావడం, మానసిక దౌర్బల్యం—ఇట్టివి ఆత్మహత్య కారణాలుగా పరిణమించిన దేశం సాంఘిక వ్యవస్థలోనో, సంస్కృతీసభ్యతలలోనో ఏదో లోపం కలదని తీర్మానించుకోవలసి వుంటుంది.

ఇటీవల ఇద్దరు ప్రముఖులు ఆత్మహత్యను చేసుకునేవరికి ఎక్కడ, ఏమి లోపం కలదో తెలుసుకోడానికి యునైటెడ్‌స్టేట్స్ ప్రభుత్వం విచారణ సంఘాన్ని నియమించాలని ఆలోచిస్తున్నది. ఇట్టి సంఘం మన దేశంలోకూడా అవసరమేమో!

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

మేడమెట్ల మీదనుంచిపడగా కాలు బెణికిన వైనం

వాషింగ్టన్, జూన్ 8—

అమెరికాలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ నేడు రాయబార కార్యాలయం మేడమెట్లు ఎక్కుతూవుండగా కాలుజారిపడినందున ఆమె చీలమండలు బెణికింది. అట్టే ప్రమాదమేమీలేదనీ, అయితే రెండుమూడురోజులవరకుమాత్రం ఆమె ఎక్కడకు వెళ్ళకుండా తన ఐవలోనే వుండిపోగలదనీ ఒక రాయబార కార్యాలయోద్యోగి తెలియజేశారు.

కరాచీ, జూన్ 8—

కాయిదే ఆజం జిన్నా సంస్మరణార్థమై అనేక రకాల పోస్టుబిళ్ళలను ముద్రించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం నిర్ణయించింది.

తూర్పుపంజాబు ప్రభుత్వోద్యోగులలో వివిధ కులములవారికిగల ప్రాతినిధ్య సమస్యనుగురించి చర్చించేనిమిత్తమై తూర్పుపంజాబు మంత్రివర్గం అసెంబ్లీ సభ్యులలో ప్రధానులు జూన్ 22 వ తేదీన సమావేశం కానున్నారు.

(1 వ పేజీ తరువాయి)

(2) ఎవరు కాని 25 సెంటు వల్లు, లేక 50 సెంట్లు మెట్టను మాత్రం ఆక్రమించివుంటే ఇతఃపూర్వం అభ్యంతరం లేనప్పుడు వారినికూడా భూమినుంచి తొలగించరు. ఇట్టి చిన్న ఆక్రమణల సందర్భంలో జిల్లా కలెక్టరు ఆ భూమిని తమకు యుక్తమని తోచిన విధంగా ఆక్రమణదారుకే కౌలుకో, పట్టామీదనో యిచ్చివేయవచ్చు.

(3) అధికారం పొందకుండా ఆక్రమించుకొన్నప్పటికీ భూములను సాగుచేసే పేదవారికి, మరమ్మతులకు ఎవరైనా చాలా సొమ్ము కష్టం వినియోగించి వున్నట్లయితే వారిని కూడా భూముల నుంచి తొలగించరు. ఇతర విధాల అభ్యంతరం లేకపోతే ఆభూములపై ఆక్రమణదారులకే పట్టాలు యివ్వబడతాయి. లేకపోతే వారు వెచ్చించినసొమ్ము పూర్తిగా తిరిగి రాబట్టుకునే దానికి వీలుగా ఎక్కువ కాలం కౌలుకు యివ్వబడతాయి.

(4) గ్రామ సరిహద్దుల సమీపంలో వున్న ప్రభుత్వ భూమిలో ఆటస్థలాలు, స్కూళ్ళకున్నగు సాముదాయక కార్యాలకోసం 5 ఎకరాల వరకు ప్రత్యేకించివుంచాలి. దానిపై ఎవరికీ పట్టా యివ్వ కూడదు. సాముదాయక కార్యాలకోసం ప్రత్యేకించిన ఉమ్మడి పోరంబోకులు విరేకించబడిన కార్యాలకోసంగాని, ఇతర సాముదాయక కార్యం కోసంగాని అవసరంలేనప్పుడు వాటిపై యితరులకు పట్టాలు ఇవ్వవచ్చు.

ఏ రిజర్వు ఫారెస్టులోనైనా చెట్లు పెరగక పోయి, అటవీశాఖ అధికారులు వాటిని "రిజర్వు" నుంచి తొలగించ వచ్చునని అభిప్రాయ పడినప్పుడు అట్టివి అవసరమైనపోట్ల యితరులకు పట్టామీద యివ్వబడగలవు.

(5) ఏకమొత్తంగావున్న పెద్ద బంజరులపైన 1 వ పేరాలో చెప్పబడిన వారితో ఏర్పడిన సహకార సంఘాలకే సాధారణంగా యివ్వబడతాయి

ఎన్నికల ప్రచార సందర్భంలో దౌర్జన్యకృత్యాలు - నెహ్రూ నిరసన

కలకత్తా, జూన్ 8—

స్వాతంత్ర్యంవల్ల కలిగిన బాధ్యతలను నిర్వహించటప్పుడు ప్రభుత్వం ఏమిచేసినా కాదని ఖండించడమే ప్రధానంగా పెట్టుకోక దేశపరిస్థితులను ఆలోచించి సమన్వయదృష్టితో పరిశీలించాలని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ కలకత్తా ప్రజలకు నేడు ఒక సందేశం పంపారు.

పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ బై ఎలక్షన్ సందర్భంలో ఈ సందేశాన్ని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళావెంకట్రావుగారి ద్వారా పంపించారు. బై ఎలెక్షన్‌లో శ్రీ సురేష్ చంద్రదాస్ (కాంగ్రెస్) శ్రీ శరత్ చంద్రబోస్ (సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ), శ్రీ డి. ఎ. రాయ్ చౌదరి (డెమొక్రాటిక్ వాన్‌గార్డ్), శ్రీ ఎస్. సి. రాయ్ (స్వతంత్ర) పోటీచేస్తున్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఆదివారంనాడు దక్షిణ కలకత్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగిన ఎన్నికల ప్రచార సభపై దుండగీడు బాంబులు, దావకంబుల్ని ప్రయోగించడం గురించి ప్రస్తావించి పండిట్ నెహ్రూ యిలా అన్నారు:

"ఈ విధంగా ఎలెక్షన్‌లో పోటీచెయ్యడం ఒక వింతగా వున్నది. ఇంతకన్న బాధాకరమైన విషయము జాతీయ పతాకలను దగ్ధం చెయ్యడం జాతీయ చిహ్నాలను దగంచేసే మన జాతి గౌరవాన్నే మంటగలిపిన ఈ మహనీయు లెవ్వరు?

ఒక విదేశీయుడే యిట్టి దుష్కృత్యం చేసినట్లయితే దేశమంతా క్రోధాగ్ని జ్వాలలు అయు కొనేవి.

ఇప్పుడు భారతీయులమని చెప్పుకొనేకొందరు జాతీయపతాకపట్ల అనాదరణచూపుతున్నారు వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారు? ఇండియాకా.

స్వతంత్రభారత చిహ్నాన్నే దగ్ధంచేసిన వాడు ఇండియాకు ఎలా ప్రాతినిధ్యం వహిస్తారు? భారత ప్రజాసీకం స్వేచ్ఛాస్వాతంత్ర్యానికి సంబంధించిన ఉద్యమానికి చెందినవారై వుంటారు. ఈ జాతిప్రతికూల శక్తులతో శ్రీ శరత్ చంద్రబోస్ చేతులు కలిపినట్లే కనిపిస్తున్నది. ఆయనవారి చెప్పు చేతల్లోనే వుంటున్నారు కూడా."

న్యాయదృష్టిలేకుండా కాంగ్రెస్ పరిపాలనను ఖండించడంవల్ల దేశానికేటి ప్రయోజనం వుండబోదని హెచ్చరిస్తూ యిలా అన్నారు:

"స్వాతంత్ర్యంవల్ల కలిగిన బాధ్యతలను నిర్వహించేటప్పుడు ప్రభుత్వం ఏమిచేసినా కాదని ఖండించడంకాక దేశపరిస్థితులను అధిగమించి సమన్వయదృష్టితో పరిశీలించాలి. ప్రజాభిప్రాయం అనుసరించి మనం మన లోపాలను సవరించుకొని వారి ప్రజా సహకారంతోనే మన మెల్లపుడూ పని చెయ్యాలి.

ప్రజాస్వామ్యానికి ప్రాణంపోసేవి విమర్శలే. కాదని ఎవ్వరూ అనరు. అయితే ఎప్పుడైనా, ముఖ్యంగా నేటి క్లిష్టాతిక్లిష్ట సమయంలో అట్టి విమర్శలు న్యాయంగాను, నిర్మాణాత్మకంగాను వుండాలి.

విదేశాలలో ఇండియా కీర్తి ప్రతిష్ఠలకు భంగం కలిగేటట్లు శ్రీ శరత్ చంద్రబోస్ పెక్కు ప్రకటనలు చెయ్యడం నన్ను మరింతగా బాధపెట్టింది. ఆయన ప్రకటనలను ఆధారంగా తీసుకొని ఇండియాకు విరుద్ధంగా మన శత్రువులు విషప్రచారం సాగించారు.

అట్టి ప్రకటనలు చెయ్యడం—ఏవిధంగా చూచినా—ఘోరతప్పిదమని చెప్ప సాహసిస్తున్నాను.

కాంగ్రెస్ సభ్యులుగా, పరిపాలకులుగా మేము తప్పులు చేశామనడానికి సందేహించను. అయితే కాంగ్రెస్ విధానంపై న్యాయదృష్టి లేకుండా హానికరమైన ఖండనలు చెయ్యడంవల్ల దేశానికి ఎట్టి ప్రయోజనం కలగగలదో నేను ఊహించలేకుండా వున్నాను."

పోలింగ్‌నాడు అదపోలీసులు నియమించబడుతారట

కలకత్తా, జూన్ 8—

జూన్ 12 వ తేదీని పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ బై-ఎలెక్షన్ సందర్భంలో పోలింగ్ జరుగుతుంది. ఆనాడు పోలీసుపాలిగా అదనపు పోలీసులు డ్యూటీకి పంపబడుతారు

ఎన్నికల సందర్భంలో కొట్లాటలు జరుగకుండా పోలీసు బందోబస్తు తీవ్రతరం చేయబడుతున్నది దక్షిణ కలకత్తాలో వోటర్లు మొత్తం 60 000 మంది. 21 పోలింగ్ కేంద్రాలలో 63 పోలింగ్ బూత్‌లు వున్నవి. స్త్రీలకు ప్రత్యేకించిన పోలింగ్ కేంద్రాలు 10 పీటికి అదపోలీసులు కాపలా వుంటారు.

కలకత్తాలో శ్రీ కళా వెంకట్రావుగారు

కలకత్తా, జూన్ 8—

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు ఢిల్లీ నుంచి విమానంలో నేడు కలకత్తా వచ్చారు. జూన్ 14 వ తేదీ వరకు యిక్కడే వుంటారు

శ్రీ శరత్‌చంద్రబోస్ సందేశం

కలకత్తా, జూన్ 8—

పశ్చిమబెంగాల్ లెజిసేటివ్‌అసెంబ్లీ బై ఎలెక్షన్ సందర్భంలో కలకత్తా పౌరులకు శ్రీ శరత్‌చంద్రబోస్ స్విట్జర్లండునుంచి ఒక సందేశం పంపారు.

వైద్యుల సలహా పొందేనిమిత్తం ఆయన కొద్ది దినాల క్రితం స్విట్జర్లండు వెళ్ళారు. జూలై మాసాంతంలోగా స్వదేశం మరలివస్తారు.

కాంగ్రెస్‌తో తనకు కలిగిన విభేదాలను ఆ సందేశంలో ఆయన క్రిందివిధంగా వివరించారు:

కాంగ్రెస్ హైకమాండ్‌లో అత్యధిక సంఖ్యాకులు బ్రిటిష్ ఇంపీరియలిస్టులతో రాజీపడడానికి తహతహలాడుతున్నట్లు 1946 డిసెంబర్‌లో నాకు మనవిదితమైనది. అప్పుడు బ్రిటిష్ రాజనీతిదే పైచెయ్యి అయినది. అట్టి సందర్భంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో, కాంగ్రెసులో సభ్యత్వం పొందివుండడం నా నమ్మకాలకు, విశ్వాసాలకు, నైతిక సంప్రదాయాలకు ద్రోహం చెయ్యడమేనని ఎంచింది.

ఇండియాకు అదినివేశ ప్రతిపత్తి సిద్ధించగానే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలలో నిరాయితీ క్షీణించి, అవినీతి, బంధుప్రీతి, సన్నిహితులపట్ల అమితాదరణ ప్రబలింది.

కొద్దిమంది కాపిటలిస్టులు ప్రభుత్వ యంత్రాంగాన్ని నడుపుతున్నారు. నిన్న మొన్నటివరకు అభివృద్ధి నిరోధకులు బీదలవారిని దోపిడిదారులు అయిన వ్యక్తులు నేడు మన భాగ్యవిధాతలు, మార్గదర్శకులు. ఇట్టి పరిస్థితులలో బ్లాక్ మార్కెటింగ్, అవినీతి ప్రబలింపంటే ఆశ్చర్యమేముంది?

ఇట్టి పత్రికల నోళ్ళకు తాళాలువేశారు పౌరస్వాతంత్ర్యాలు భగ్నంచేశారు. వీరిని ప్రశ్నించేవారి నోళ్ళు మూరబెట్టుకొంటే బ్రిటిష్‌వారి పాలనలోవలె లాఠీలు, బాష్పవాయువు తుపాకులు, బాయొనెట్‌లతో సమాధానమిస్తారు.

ఇన్‌ఫ్లేషన్ నిరోధించబడలేదు నిత్యజీవావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెచ్చు పెరిగిపోతున్నవి. బీదసాదలకు మధ్య తరగతి ప్రజలకు కూడు గుడ్డలే కరువైపోతున్నవి.

ఒకే పక్షంవారి అధికారం సాగుతున్న కేంద్ర రాష్ట్ర శాసనసభలు కొందరు పెద్దల శాసనాలను అమలులో పెడుతున్నవి

ఇందులో ప్రతి అక్షరం పశ్చిమ బెంగాల్‌కు కూడా వర్తిస్తుంది. పశ్చిమ బెంగాల్ మునుగడకే ముప్పు వాటిల్లింది. పశ్చిమ బెంగాల్ మనుగడకు, బెంగాలీల ఆదర్శాలకు, నవభారత నిర్మాణానికి బహుముఖంగాను శాసన సభారంగంలో కూడా పోరాటం సాగాలి."

సర్దార్ పటేల్ ఉద్బోధ

డెహరాడూన్, జూన్ 9—

నేటి ఆవశ్యకతను గుర్తించి, ప్రమాదాలను గ్రహించి తమ విజయమే ప్రతిసిదినే ఎన్నుకో వలసిందిగా కలకత్తా పౌరులను ఉద్బోధిస్తూ ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేడు ఒక సందేశంపంపారు.

పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ బై ఎలక్షన్‌లో కాంగ్రెస్ టిక్కెట్టుపై పోటీచేస్తున్న శ్రీ సురేష్ చంద్రదాస్‌ను బలపరుస్తూ బెంగాలీలు ముఖ్యంగా బెంగాల్ కాంగ్రెస్ వాదులు తమ విభేదాలకు స్వస్తిచెప్పి కాంగ్రెస్ సంస్థను పటుతరం చెయ్యడానికి నడుంకట్టాలని ఉద్బోధించారు.

డాక్టర్ లోహియా ప్రభృతులపై కేసు

సెషన్స్ జడ్జిచే తీర్పు వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 8—

డాకర్ రామమనోహర్ లోహియా ప్రభృతి సోషలిస్టు నాయకుల జామీనుదాండ్లను రద్దుచెయ్యడానికి ఢిల్లీ రెసిడెంటు మేజిస్ట్రేటుకుగల అధికారాన్ని సవాలుచేస్తూ శ్రీ తిలకరాజ్ భాసిన్ పెట్టిన దరఖాస్తుపై ఢిల్లీ సెషన్సు జడ్జీ తన తీర్పును చెప్పడం వాయిదా వేశారు.

జిల్లా మేజిస్ట్రేటు జారీచేసిన వారంటులు, తన దగ్గరే దాఖలు చేయబడినా వాటిని రద్దుచేయడానికి రెసిడెంటు మేజిస్ట్రేటుకు అధికారం లేదని శ్రీ తిలకరాజ్ భాసిన్ వాదించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదిస్తూ ఒక మేజిస్ట్రేటు నిందితుడు తన స్వేచ్ఛను దుర్వినియోగ పరచగలడని భావించినప్పుడు మరొక మేజిస్ట్రేటు మంజూరుచేసిన జామీను దాండ్లను కేసు విచారణకు పూనుకొన్న మేజిస్ట్రేటు రద్దు చేయవచ్చునని 1940 లో బొంబాయి హైకోర్టు తీర్పును ఉదహరించారు.

శ్రీ బాసన్ తన వాదానికి అనుగుణంగా సింధు చీఫ్ కోర్టు తీర్పును లాహోరు హైకోర్టు తీర్పును ఉదహరించారు.

పోర్చుగీస్ ఇండియా పట్ల పోర్చుగల్ విధానం

తన సర్వస్వాతంత్ర్యాన్ని నిలుపుకొనదలమేనట

లిస్బన్, జూన్ 8—

"వరిపాలనా స్వాతంత్ర్యాలకు స్వస్తి చెప్పడానికి కంకణం కట్టుకొన్నాము"ని గోవా జాతీయ కాంగ్రెస్ ప్రకటించినట్టు వెలువడిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ, "పోర్చుగీస్ ఇండియాలో తనసర్వస్వాతంత్ర్యాన్ని చిరస్థాయిగా నిలుపుకొనదలమే" ఈ సందర్భంలో పోర్చుగీస్ ప్రభుత్వం అవలంబించగల నిశ్చిత విధానమని అధినుంచి ఉద్ఘాటించబడుతున్నది. ఈ విధానంలో అణు మాత్రం కూడా మార్పు రాలేదని నేటి రాత్రి ఇక్కడ అధికారవర్గాలవారు వివరం చేశారు.

మశూచి మహామారి

రాజ్‌కోట్, జూన్ 7—

ఈ సంవత్సరం అనగా 1949 జనవరినుంచి మే నెలాఖరువరకు గడిచిన అయిదునెలల్లోను సౌరాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో మొత్తం మీద 6 వేలమందికి మశూచి సోకిందని అందులో 2,600 మంది మరణించారని నేడు ప్రకటించబడింది.

కొలంబియా యూనివర్సిటీ అధ్యక్షుడు జనరల్ ఐసెన్‌హోవర్‌ను కలుసుకొని, ఇండియాకు రావలసిందిగా ఆయనను ఆహ్వానించగలనని మంగళవారంనాడు లండన్‌నుంచి మాంట్రియల్ వెళ్తోతూ కలకత్తా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ బెనర్జీ అన్నారు.

తూర్పు పాకిస్థాన్ విద్యాలయాలలో అన్యమతవిద్వేషప్రచారం

ఢాకా, జూన్ 7—

తూర్పు బెంగాల్‌లోని సెకండరీ విద్యాలయాలలోను, ఢాకా విశ్వవిద్యాలయానికి అనుబంధించిన కాలేజీలలోను పాఠ్య గ్రంథాలుగా నిర్ణయించబడిన పుస్తకాలు మతపరమైన, అన్యమత విద్వేషాలను దృఢతరం కావడానికి దోహదమిచ్చేవిధంగా వుండడంచేత అట్టివాటన్నిటిని తొలగించవలసిందిగా కోరడానికి తూర్పు బెంగాల్ విద్యాశాఖా మంత్రివద్దకు మైనారిటీల హక్కుల సంరక్షణ సంఘం ఒక రాయబారాన్ని పంపదలచింది.

విద్యావిధానంలో ఇట్టి సంకుచిత దృక్పథం ఎంతటి విపత్కరమో ఈ రాయబారవర్గం వివరించగలదు

వినోదపుపన్ను విధింపుపై నిరసన

జూన్ 30 వ తేదీన దేశం మొత్తంమీద సినీమా థియేటర్ల మూసివేత

నాగపూర్, జూన్ 9—

సి. పి. ప్రభుత్వం వినోదపుపన్నును విధించినందుకు ఫలితంగా సినీమా పరిశ్రమలో నూటికి 40 నుంచి 50 వంతులవరకు ఆదాయం పడిపోయిందని, ఇందువల్ల తిరిగి ప్రభుత్వాదాయం కూడా తరిగిందని తెలుస్తున్నది.

ఇకియాలోని ఇతర ప్రాంతాలకంటె సి. పి. లోనే ఎక్కువగా వినోదపుపన్ను విధించబడుతున్నదట. టిక్కెట్లరేట్లు సగంమొత్తం పన్నుగా విధించబడుతున్నదట.

ఇందుకు నిరసనగా ఏప్రెల్ నెల మొదటి వారమంతా రాష్ట్రంలోకల సినీమాహాల్సు అన్నీ మూసివెయ్యబడినవి. అప్పటినుంచీ ప్రతినెల మొదటితేదీని కూడా హాళ్ళు మూసివెయ్యబడుతున్నవి.

రాష్ట్రప్రభుత్వాలు విపరీతంగా విధిస్తున్న వినోదపు పన్నులకు నిరసనగా దేశంమొత్తంమీద 2,200 సినిమా హాల్స్ ఈ నెల 30 వ తేదీన మూసివెయ్యబడుతవి.

జార్జి రాజు జన్మదినం

న్యూఢిల్లీ, జూన్ 9—

నేడు జార్జిరాజు జన్మదినోత్సవ సందర్భంగా ఇండియా త్రివర్ణపతాకమూ, బ్రిటిష్ యూనియన్ జాక్ ఇండియా ప్రభుత్వం సెక్రటేరియట్ పైన ప్రభుత్వ భవనంపైన, తక్కిన ప్రభుత్వ కార్యాలయాలపైన ఒకదాని ప్రక్కన ఒకటి ఎగిరాయి.

ప్రభుత్వ కార్యాలయాలన్ని మూసివేయబడ్డాయి. దుకాణాలు కూడా చాలావరకు మూసివేశారు.

జార్జిరాజు జన్మదినోత్సవం భారతదేశంలో జరగడం ఇది తుదిసారి అని భావిస్తున్నారు. కారణం, ఇంకొక జన్మదినోత్సవం వచ్చేలోగా భారతదేశం రిపబ్లిక్‌గా ప్రకటింపబడివుంటుంది.

జార్జిరాజుకు ఈసారి గవర్నర్‌జనరల్ పంపిన అభినందన సందేశపు శైలికి, పూర్వపు గవర్నర్ జనరల్స్ పంపుతున్న సందేశాల శైలికి చాలా అంతరం వుండడం పరిశీలకులు అంటున్నారు. పూర్వపు గవర్నర్-జనరల్స్ దాస భావంతో అతి వినయంగా సందేశాలు పంపేవారు.

జార్జి రాజుకు ఇండియా గవర్నర్-జనరల్ శుభకాంక్ష

న్యూఢిల్లీ, జూన్ 7—

జన్మదినోత్సవ సందర్భంగా జార్జి రాజుకు ఇండియా గవర్నర్ - జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి ఈ క్రింది సందేశాన్ని పంపించారు:

"ఇండియా ప్రభుత్వం తరఫున ఇండియా ప్రజానీకం తరఫున మీ జన్మదినోత్సవంనాడు నేను పంపుతున్న శుభాకాంక్షలు అందుకొంది పూర్ణారోగ్యం చేకూరి, మీరు చిరంజీవిగా వర్ధిల్లాలని భగవానుని ప్రార్థిస్తున్నాను."

అస్సాం తేయాకు తోటలలో నల్లదయ్యం

పారద్రోలడానికి సాయుధులైన పోలీసుల నియామకం

గౌహతి, జూన్ 7—

ఎగువ అస్సాంలోని తేయాకు తోటలలో రాత్రివేళల ఒక నల్లదయ్యం స్వైరవిహారం చేసి పిల్లలను అపహరించి భక్షిస్తున్నదని, ఈ పీడను తొలగించక పోయినట్లయితే నమ్మకస్థులైన మన తోటపనివారలు తమ యజమానికి తెలియపరిచారు.

తోటల చుట్టూ యిప్పుడు సాయుధులైన పోలీసులు కాపలా కాస్తున్నారు

దేశంలో వెండి ధర తగ్గేటట్లు చూడవలసిందని ఆర్థిక మంత్రి వర్గానికి వినతి

బొంబాయి, జూన్ 8—

వెండి విపరీతంగా పెరిగి పోతున్నదని ఇందువల్ల కరెన్సీ పరిస్థితి తారుమారైపోక ముందే దానిని అరికట్టడానికి తగు చర్య తీసుకోవలసిందని బొంబాయి వెండి బంగారు వర్తకుల సంఘం తరఫున 68 మంది ప్రతినిధులు రిజర్వు బ్యాంకి గవర్నరుకు, ఇండియా ప్రభుత్వం ఆర్థిక మంత్రివర్గానికి విజ్ఞప్తి చేస్తూ ఒక మెమొరాండం అందజేశారు.

పాకిస్థాన్ రాష్ట్రాలతో కేంద్రం సంబంధాలు

సలహా లివ్వడానికి ఆర్థికనిపుణుని రాక

కరాచీ, జూన్ 8—

ఆస్ట్రేలియా ప్రభుత్వం ఖజానాశాఖకు చెందిన సీనియర్ ఉద్యోగి మిస్టర్ యఫ్. సి. ప్రయర్ ప్రస్తుతం ఇక్కడ వున్నారు.

పాకిస్థాన్ కేంద్రప్రభుత్వానికి, రాష్ట్రప్రభుత్వాలకు మధ్య వుండవలసిన ఆర్థిక సంబంధబాంధవ్యాలకు సంబంధించి ఈయన కొన్ని సలహాలిస్తారు. ఇందు నిమిత్తమై ప్రత్యేకంగా పాకిస్థాన్ ఆహ్వానించడంచేత, ఆయన ఇక్కడికి వచ్చారు.

తూర్పు పాకిస్థాన్‌నుంచి జరిగే జనపనార ఎగుమతులపై విధించబడిన సుంకంలో తనకు 60 వంతులు రావాలని తూర్పు పాకిస్థాన్ కోరుతూ వుండగా, 40 వంతులుమాత్రమే యివ్వగలమని కేంద్రప్రభుత్వం అంటున్నది. యిట్టివే మరి కొన్ని సమస్యలుకూడా వున్నవి. వీటన్నింటిని గురించి ఈయన సలహాలు యిస్తారు.

విమానాలద్వారా టపా చేరవేత

డైరెక్టర్ జనరల్‌చే విలంబన కారణాల వివరణ

బొంబాయి, జూన్ 8—

విమానయాన సౌకర్యమున్న ప్రాంతాలకు విమానంద్వారా టపా చేరవేయడం నిజయవంతంగా సాగించడానికి ఇండియాప్రభుత్వం రహదారిశాఖ కృతనిశ్చయమై వున్నదని తంతి, తపాలాశాఖ తాత్కాలిక డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ కర్నల్ ఎస్. షెరాడ్ స్మిత్ నేడు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రతినిధితో అన్నారు. లెఫ్టినెంట్ కర్నల్ స్మిత్ మూడు రోజులపాటు బొంబాయి పర్యటనకోసం వచ్చారు. సార్టర్సు తక్కువగా వున్నందునను, ప్రజలు ఉత్తరాల చిరునామాలను సరిగా స్పష్టంగా వ్రాయకపోవడం వల్లనూ మున్నగు ఒకటి రెండు ఇబ్బందులు తప్ప మరేమీలేవని ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నారు:—

"ఉత్తరాలన్నిటిని తొలివిమానంలో పంపించి వేయడమే మా లక్ష్యం "వాతావరణం సరిగా లేకపోవడమూ, పని తొందరనుబట్టి సార్టర్సు చేసే పొరపాట్లవల్లనూ ఉత్తరాలు బట్వాడా చేయడంలో ఆలస్యం కావడానికి ముఖ్యకారణాలు. మూడింట రెండువంతుల ప్రజల అజ్ఞానంవల్లను, అనహకారంవల్లను కలుగుతున్నవి.

సార్టింగ్ పని బాగా వినుగుపుట్టించేది కనుక, దీనికి కొత్తవారెవరూ రావడంలేదు.

హిందీ సర్వసామాన్య భాష అయ్యేవరకూ, ప్రజలు ఇంగ్లీషులో చిరునామా వ్రాయాలని, ఇంగ్లీషురానివారు ఏ భారతీయ భాషలోనైనా సరే తప్పులులేకుండా చిరునామా వ్రాయాలని కోరుతున్నాను.

ఒరిస్సా నూతనరాజధాని

కటక్‌నుంచి భువనేశ్వర్‌కు కార్యాలయాల మార్పు ప్రారంభం

కటక్, జూన్ 8—

ఒరిస్సా రాజధానిని కటక్‌నుంచి భువనేశ్వరానికి మార్చడం నేటితో ప్రారంభమైంది.

పి. డబ్ల్యు. డి. సెక్రటేరియట్ మొట్టమొదట నూతన రాజధాని భువనేశ్వరానికి మార్చబడింది.

ఈ సందర్భంగా జరిగిన ఉత్సవంలో ప్రధాని శ్రీ హరేకృష్ణ మెహతాబ్ ప్రసంగిస్తూ, ఒరిస్సా చరిత్రలో నేడు అపూర్వదినమని చెప్పవచ్చుననీ, వున్న రాజధాని మరొక చరిత్రాత్మక నగరానికి మార్చబడుతున్నదని అన్నారు.

రాజధాని మార్పులో ముందడుగువేసిన పి. డబ్ల్యు. డి. శాఖను ప్రశంసిస్తూ ఆ శాఖలోని అధికారులు భావిస్తున్నదానికంటె శీఘ్రంగా ఈ రాజధాని నిర్మాణానికి పూనుకోవాలని హెచ్చరించారు.

తండులాలు నిండుకుంటున్నవట

ప్రపంచాహార పరిస్థితిపై అంతర్జాతీయ కార్మికసంస్థ నివేదిక

జెనీవా, జూన్ 8—

ప్రపంచ కార్మికసంస్థ 32 వ వార్షిక సమావేశానికి ప్రపంచ కార్మికసంస్థ కార్యాలయం అందజేసిన నివేదికలో ప్రపంచ ప్రజలకు అవసరమైనంత బియ్యం సరఫరా చేయడంలోగల ఇబ్బందిని గురించి ప్రత్యేకంగా ప్రస్తావించబడింది. ఏసియా ఆహార పదార్థాలు దొరికే ఎనుముయంలో బియ్యం పూర్తిగా కరవైపోయేదని. దీనికి కారణం, బియ్యం ప్రధానాహారంగాగల జనాభా సంవత్సరానికి కోటిన్నర పెరిగిపోతున్నదని, దీనికి అనుగుణంగా సంవత్సరానికి కనీసం 10 లక్షల 30 వేలటన్నుల బియ్యం అదనంగా పండవలసి వుందని ఆ నివేదికలో సూచించబడింది

దక్షిణ, తూర్పు ఆసియాలో నూటికి 10 వంతులు బియ్యం అధికంగా పండినా, దానికి రెండింతలు జనాభా హెచ్చిందట.

1948 లో పండిన బియ్యం అవసరమైన దానికి నూటికి 40 వంతులు తక్కువ.

తమ దేశాలకు ఎంత కేటాయించవలసివుంటుందో, తమదేశంలోని సాధన సంపత్తిని వుపయోగించుకునే విధాన్ని గురించి మధ్యప్రాచ్య దూరప్రాచ్య దేశాలు, ఆఫ్రికా ఇదివరకే నిర్దిష్టపర్యటనలు తీసుకున్నవని భారతదేశంలో కూడా ఆర్థిక ప్రణాళిక సంఘాన్ని నెలకొల్పే ఆలోచనకలదని ఆ నివేదికలో కలదు.

వ్యక్తుల హక్కుల భంగపాటు

మానవస్వత్వాల సంఘంలో ఫ్రాన్సు, ఫిలిప్పీన్స్‌ల తీర్మానం త్రోసివేత

లేక్‌సక్సెస్, జూన్ 8—

తన హక్కులకు భంగం కలిగిందని భావించే దశంలో ఆ విషయాన్ని గురించి నేరుగా మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చేసుకోడానికి ప్రతివ్యక్తికీ హక్కు కలదని వ్యక్తంచేస్తూ మిత్రరాజ్య సమితి మానవస్వత్వాల సంఘంలో ఫిలిప్పీన్స్, ఫ్రాన్స్ కలిసి ప్రతిపాదించిన రెండు సూత్రాలను ఇండియా నేడు గట్టిగా సమర్థించింది.

అయితే, మొదటి ప్రతిపాదనకు అనుకూలంగా ఎనిమిదివోట్లు, ప్రతికూలంగా ఎనిమిదివోట్లు వచ్చినందున అది ఎటూ నిర్ణయించ దానికి వీలు లేక పోయింది. రెండవ దానికి వ్యతిరేకంగా ఎనిమిది, అనుకూలంగా ఏడు మాత్రమే వోట్లు రావడంతో అది వీగిపోయింది.

ప్రతిపాదనలకు అనుకూలంగా వోటు చేసిన దేశాలలో ఇండియా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, లెబనాన్, ఫిలిప్పీన్స్ ముఖ్యమైనవి.

ప్రతికూలంగా వోటుచేసిన దేశాలలో బ్రిటన్, అమెరికా, చైనా, రష్యాలు వున్నవి.

మిత్రరాజ్యసమితి మానవస్వత్వాల సంఘంలో ఇండియా ప్రతినిధి శ్రీమతి హంసా మెహతా సమావేశానంతరం ఇలా అన్నది:

"ప్రతివ్యక్తికీ మిత్రరాజ్యసమితికి సరాసరి ఫిర్యాదు చేసుకోడానికి హక్కు కలదని అంగీకరించడానికి నిరాకరిస్తున్నవారు ఎందుకో భయపడుతున్నా రన్నమాట.

"ఇలాగ ప్రతివ్యక్తికీ ఫిర్యాదులను చేయడానికి అవకాశం కల్పించి నట్టయితే మిత్రరాజ్యసమితి కార్యాలయానికి తట్టుకోలేనంతగా పని ఏర్పడగలదని కొందరు వాదిస్తున్నారు. తక్కినవారు ఈ సూత్రాన్ని సమర్థించినట్టయితే అది తమకే వ్యతిరేకంగా పరిణమించగలదని భయపడుతున్నారు.

"వేరుగా ఫిర్యాదు చేసుకోడానికి ప్రతివ్యక్తికీ అవకాశం కల్పించినంత మాత్రంచేత మిత్రరాజ్య సమితి కార్యాలయానికి ఊపిరి సలపనంతగా ఫిర్యాదులువచ్చి పడగలవని మనం భయపడనవసరంలేదు. ఇట్టి ఫిర్యాదులను చేయడానికి సంబంధించి కొన్ని నిబంధనలు అమలు జరపవలసివున్నదన్న సంగతి అందరూ అంగీకరించినదే.

"వ్యక్తుల హక్కులు సమర్థంగా పరిరక్షింపబడాలని కోరుతున్నామని బాహాటంగా ప్రకటించిన రాజ్యాలే ఇప్పుడీ సూత్రాన్ని మానవస్వత్వాల ప్రణాళికలో చేర్పించడానికి భయపడటం చూడగా మిక్కిలి విచిత్రంగా వున్నది.

"వ్యక్తుల హక్కుల రక్షణ విషయంలో మిత్రరాజ్యసమితి జోక్యానికి ఈ రాజ్యాలు ఆమోదించదల్చుకోలేదన్నదే సత్యం.

"మానవస్వత్వాలను పేర్కొని, ప్రకటించినంత మాత్రంచేత మన పని పూర్తికాదు. ఆ స్వత్వాల రక్షణకు తగు కట్టుదిట్టాలనుకూడా మనం చేయవలసివున్నది."

వ్యక్తులవద్దనుండియేమి, వర్గాలు, సంస్థలు, రాజ్యాలు మున్నగువాటినుండియేమి తమ హక్కులకు భంగం కలిగినట్లు వచ్చే ఫిర్యాదులను స్వీకరించే నిమిత్తం అందుకుగాను స్వతంత్ర వ్యక్తులతో ఒక శాశ్వతసంఘం నెలకొల్పబడాలని ఇండియా ఇంతకుముందే ప్రతిపాదించింది.

మతం మార్చుకోవడానికి అందరికీ స్వేచ్ఛ

పౌరస్వత్వాల ఉపసంఘంచే తీర్మానం ఆమోదం

లేక్‌సక్సెస్, జూన్ 8—

మిత్రరాజ్య సమితి మానవ పౌరస్వత్వాల ఉపసంఘం నిన్నటి సమావేశంలో మతాన్ని మార్చుకోవడానికి మానవునికి కల హక్కును గురించి చర్చించింది.

మత స్వాతంత్ర్యానికి సంబంధించిన సూత్రంపై చర్చ జరిగే సందర్భంలో దీని ప్రస్తావన వచ్చింది చర్చానంతరం క్రింది తీర్మానాన్ని ఈ ఉపసంఘం ఆమోదించింది.

"ప్రతివ్యక్తికీ భావ స్వాతంత్ర్యం, మత స్వాతంత్ర్యం కలదు అంటే తనకు తానైనా, ఇతరులతో కలిసిగాని తన మతాన్ని మార్చుకోవడానికి ఉపదేశించడానికి, ఆచరించడానికి కూడా హక్కు కలదు."

"తన మతాన్ని మార్చుకోవడానికి కలహక్కు" అనే పదాలను ఈ తీర్మాన పాఠంనుంచి తొలగించవలసిందని ఈజిప్టు ప్రతినిధి మిస్టర్ జీపురి బేప్టీ కోరాడు. ఈ హక్కును ఇందులో పొందుపరచినట్టయితే అరబ్బు రాజ్యాలు దీనిని ఆమోదించజాలవని ఆయన అన్నాడు.

లెబనాన్ ప్రతినిధి మిస్టర్ చార్లెస్ మల్లిక్ ప్రసంగిస్తూ మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ పారిస్ సమావేశంలో సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ చేసిన ఒక ప్రకటనను ఉల్లేఖిస్తూ మహమ్మదీయ నాయకులందరూ మతం మార్చుకోడానికి ప్రతివ్యక్తికి కల హక్కును బలపరుస్తూనే వున్నారని అన్నాడు.

మిస్టర్ బేప్టీ దీనికి జవాబు చెబుతూ సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ ప్రసంగం మానవ పౌరస్వత్వాలకు సంబంధించినదే కాని ఇప్పటి ఒడంబడికకు సంబంధించినది కాదని అన్నాడు.

బ్రిటిష్ రేవు కార్మికుల సమ్మె

లండన్, జూన్ 8—

లివర్‌పూల్ రేవుకు వచ్చిన కెనడా నౌకంనుంచి ఆహారపదార్థాలను దింపడానికి కార్మికులు నిరాకరిస్తున్నందున, ఇందునిమిత్తం సైనికులను రప్పించవచ్చునని తెలుస్తున్నది. మరి విలంబన లేకుండా ఆహారపదార్థాలను దింపడానికి యేర్పాటు జరగకపోతే, బ్రిటిష్ ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చునని చెయ్యబడిన ప్రకటన. "సైనికులను రప్పించగలము సుమీ" అనే బెదరింపు మాత్రమే నని భావించబడుతున్నది.

అగ్రరాజ్య చతుష్టయ మత విభేదాలు

బెర్లిన్ సమస్యకు పారిస్ సభ పరిమితం కాగలదా?

పారిస్, జూన్ 8—

మొత్తంమీద జర్మనీకి సంబంధించిన సమస్యలపై చర్చను ప్రస్తుతానికి నిలిపివేసి, బెర్లిన్ బ్లాకేడ్ విరమణ సందర్భంలో ఇటీవల ఏర్పడ్డ విభేదాల పరిష్కారానికే అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు తీవ్రంగా యత్నిస్తారని తెలియవస్తున్నది.

బ్లాకేడ్ విరమణానంతరం వాణిజ్య, రవాణా సమస్యలపైన, ఇతర విషయాలపైన ఏర్పడ్డ విభేదాలను నాలుగురోజుల లోపుగా పరిష్కరించుకోవలసినదిగా బెర్లిన్‌లోని నలుగురు సేనానులకు ఆదేశించాలంటూ యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్ చేసిన ప్రతిపాదనను గురించి వీరు చర్చిస్తారని అనుకొంటున్నారు.

మిస్టర్ అచిసన్ సూచించినట్లు బెర్లిన్‌లోని నలుగురుసేనానులు జూన్ 13 వ తేదీలోపుగా తమ విభేదాలను పరిష్కరించుకొనలేక పోయినపక్షంలో అమెరికా ఎట్టి వైఖరి అనుసరించగలదో అది అధికారపూర్వకంగా వివరించబడలేదు.

బెర్లిన్ బ్లాకేడ్‌ను రష్యా తొలగించే షరతుపైనే జర్మనీ సమస్యపై చర్చలకు పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు అంగీకరించినవి.

బ్లాకేడ్ తిరిగి విధించబడితే ఈ సమావేశం ప్రయోజనం ఆదిలోనే తుడిచిపెట్టుకపోతుంది.

బెర్లిన్ బ్లాకేడ్ పూర్తిగా తొలగనేలేదు. కనక ప్రస్తుతం పారిస్‌లో జరుగుతున్న సంభాషణలను నిలిపివేసి, విదేశాంగమంత్రులు ఎవరిమటుకు వారు తమ దేశాలకు వెళ్ళిపోనగునని పాశ్చాత్యరాజ్య త్రయం ప్రతిపాదించినప్పటికీ, వారివల్ల అది అనుచిత కార్యం కానేరదనే చెప్పవచ్చు.

బెర్లిన్ బ్లాకేడ్ తొలగింపు విషయమై మిస్టర్ అచిసన్ చేసిన ప్రతిపాదన తప్పితే నేటి సమావేశంలో క్రొత్త విషయాలేమీ రాలేదు.

నేటి సమావేశంలో చర్చలు మూడు గంటలపాటు జరిగాయి.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ బ్లాక్‌పూల్‌లో జరుగుతున్న లేబర్‌పార్టీ సమావేశానికి విమానంలో వెళ్ళినందున, ఆయన స్థానే విదేశాంగ ఉపమంత్రి లార్డ్ హెండర్సన్ సమావేశంలో పాల్గొన్నారు. మిస్టర్ బెవిన్ రేపు రాత్రికి తిరిగి వస్తారు.

టపా రవాణాలో రష్యనుల జోక్యం

బెర్లిన్, జూన్ 8—

ఒక పశ్చిమ బెర్లిన్ పోస్టల్ ఉద్యోగి అన్నట్లు రష్యనులు తమ మండలంలో నిలిపివేసి, చించి నాశనంచెయ్యకుండా పశ్చిమ బెర్లిన్‌కు వచ్చే ఉత్తరాలు, ఆహార సరఫరాలు గొనివచ్చే బ్రిటిష్, అమెరికన్ విమానాలే నేటినుండి గొనిరావా రారంభించినవని తెలుస్తున్నది.

తూర్పు బెర్లిన్‌లోని సోవియట్ పోస్టల్ అధికారులు పశ్చిమ జర్మనీ, పశ్చిమ బెర్లిన్‌లకు చేరవలసిన లేఖలలో 50,000 నుంచి 60,000 వరకు తొక్కిపెట్టి వేస్తున్నారట.

జర్మన్ కార్మికుల ఆక్షేపణ

కర్మాగారాల యంత్రాలను తొలగించడం సందర్భంలో

డూసెల్‌డోర్ఫ్, జూన్ 7—

అక్రమణ రాజ్యాలు కొన్ని యంత్రాలను తొలగించడానికి చేసుకొన్న నిర్ణయంవల్లను, కొన్ని పరిశ్రమలపై జారీచేసిన నిషేధాజ్ఞవల్లను ఆవేశంగా జర్మన్ కార్మికులు నేడు ఉత్తర రైన్ తీరంలో వెస్ట్ ఫాలియా పార్లమెంటు వరకు జెండాలతో ఊరేగుతూ వెళ్లారు.

దర్ రాష్ట్రంలో రెండు ఫ్యాక్టరీలలో యంత్రాలను తొలగించడానికి ఒక మిలిటరీ ఉద్యోగిని వెంటపెట్టుకుని ఒక కంట్రాక్టరు, అతని నౌకరులు రాగా వారిని లోపలకు వెళ్ళనీయకుండా కార్మికులు వారించారు. కాంట్రాక్టర్, అతని పరివారం కూడా వెళ్ళిపోయారు.

పశ్చిమ బెర్లిన్ రైలు కార్మికులతో సంఘర్షణ

బెర్లిన్, జూన్ 8—

రష్యనుల అధీనంలోని తూర్పు బెర్లిన్ రైల్వే అధికారుల ఉత్తరువులవల్ల ఆక్షేపణగా మూడువారాలనుంచి సమ్మె చేస్తున్న పశ్చిమ బెర్లిన్ రైలు కార్మికులు సుమారు 200 మంది అమెరికన్ మండలంలోని ఒక రైల్వే స్టేషన్‌ను ఆక్రమించుకొనగా అది సమ్మెకు విరుద్ధమైన చర్యగా నిర్ణయించి 500 మంది పశ్చిమ బెర్లిన్ పోలీసులు, నలుగురు రష్యన్ సైనికోద్యోగుల సహాయంతో వారిని స్టేషన్‌నుంచి బయటకు పంపివేశారని తెలుస్తున్నది.

500 మంది పశ్చిమ బెర్లిన్ పోలీసులు స్టేషన్ నుంచి వెళ్ళిపోగానే రష్యన్ ఉద్యోగులు ఆ స్టేషన్‌ను మూసివేశారు.

అంతర్జాతీయ గోధుమ ఒడంబడిక

దక్షిణాఫ్రికా కూడా పాల్గొంటుందట

కేప్‌టౌన్, జూన్ 8—

గోధుమలకు న్యాయసమ్మతమైన ధరలు నిర్ణయించడమే లక్ష్యంగాగల అంతర్జాతీయ ఒడంబడికలో ఆగస్టు మొదటి తేదీ నుంచి చేరడానికి దక్షిణాఫ్రికా నేడు నిర్ణయించుకొంది.

ఈ ఒడంబడికలో దక్షిణాఫ్రికా సభ్యత్వ కాలపరిమితి నాలుగేళ్ళట.

నావికుల సమ్మెకారణంగా మూడువారాల నుంచి రేవులో చిక్కుకు పోయిన కెనేడియన్ నౌక "మాంట్రియాల్ సిటీ"నుంచి సరుకును, ఇతర సామగ్రిని సైనికులు క్రిందకు దింపడం ప్రారంభించారని లండన్ వార్త.

హంగరీ కొత్త అధ్యక్షుడుగా కరోలీ పీల్ట్ ఎన్నిక

బుడాపెస్ట్, జూన్ 8—

క్రొత్త హంగరియన్ పార్లమెంటు నేడు తొలిసారిగా సమావేశమై మాజీ ప్రజాభ్యుదయ శాఖ మంత్రి, కమ్యూనిస్టు అయిన మిస్టర్ కరోలీ పీల్ట్‌ను అధ్యక్షునిగా ఎన్నుకొంది.

కరోలీ తన తొలి ప్రసంగంలో రష్యా అడుగుజాడలలోనే నడువగలదని, క్రొత్త పార్లమెంటు నవహంగరీ నిర్మాణానికి కృషిచెయ్య గలదనే తాను ఆశిస్తున్నానని అన్నాడు.

ఇండోనీసియా-యుద్ధవిరమణ సమస్యపై రాయబారాలలో తిరిగి ప్రతిష్టంభన ఏర్పడిందట

బటేవియా, జూన్ 8—

"జోగ్జకార్తాలో ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వ పునస్థాపనకు ముందుగానే యుద్ధవిరమణ ఒడంబడిక జరగవలెనా, లేక ఆ పిమ్మట దాన్ని చేసుకొనవచ్చునా?" అనే విషయమై డచ్, ఇండొనీసియన్ ప్రతినిధుల సంభాషణలు క్లిష్టస్థితిలో పడినవని తెలుస్తున్నది.

రిపబ్లికన్ ప్రభుత్వం ఈ మాస మధ్యంనుంచే తన పరిపాలనను యథాతథంగా ప్రారంభింపవలెనని ఇదివరలో నిర్ణయించబడినప్పటికీ, అది ఈ నెలలో కూడా సాధ్యపడక పోవచ్చునని మిత్రరాజ్యసమితివర్గాలవారు లోపాయకారీగా ఒప్పుకున్నారు.

మే నెల ఏడవ తేదీని ఉభయపక్షాలు ఆమోదించిన తాత్కాలికఒడంబడిక షరతుల ప్రకారం రిపబ్లికకు ఇండొనీసియా యునైటెడ్ స్టేట్‌లో రాష్ట్ర ప్రతిపత్తి మాత్రమే లభించినందున సైన్యాన్ని అట్టే పెట్టుకొనడానికి అవకాశంలేదని డచ్‌వారు వాదిస్తున్నట్లు కనిపిస్తుంది.

జోగ్జకార్తాలో రిపబ్లికన్ ప్రభుత్వ పునస్థాపనకు ముందు యుద్ధవిరమణ ఒడంబడికపై సంతకాలు పెట్టడం సంభవిస్తే, గెరిల్లాలను సాయుధ రిపబ్లికన్ సైనికులుగా గుర్తించవలసివుంటుందని డచ్‌వారు భయపడుతున్నారట.

రిపబ్లికన్ ప్రభుత్వ పునస్థాపనకు విశేషంగా కృషిచేసిన జోగ్జకార్తా సుల్తాన్ జోగ్జకార్తా రెసిడెన్సీ ప్రాంతం అంతటా యుద్ధం విరమించవలసిందిగా నేడు ఉత్తరువుచేశాడు.

అయితే ఈయన ఇచ్చిన యీ ఉత్తర్వు తమ సమాలోచనలను త్వరితంగా తెమిల్చివేయవలసినదిగా డచ్ ఇండొనీసియన్ ప్రతినిధులను కోరగలదని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

జోగ్జకార్తాలో పరిస్థితి తిరిగి "దిగజారుతున్నట్లు తెలుస్తున్నది."

కొరియా నుంచి అమెరికన్ సేనల ఉపసంహరణ

త్వరలోనే జరగగలదట

వాషింగ్‌టన్, జూన్ 8—

కొరియాలో అమెరికన్ సహాయ సంఘ మొకటి నెలకొల్పబడిందనీ, త్వరలోనే అక్కడి నుంచి అమెరికన్ సేనల ఉపసంహరణ జరుగగలదని విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

ఈ సంఘంలో ఎంతమంది నియమింపబడ్డారో ఇంకా తెలియలేదు. ప్రపంచ దేశాలన్నీ పూర్తిగా బలపరచినప్పుడే కొరియా స్వతంత్రతను నిలుపగలదని విదేశాంగ శాఖ పేర్కొన్నది. ఉత్తర కొరియా ప్రజలపై నిర్బంధ పూర్వకంగా పాలనసాగిస్తున్న వరాయువారే, దక్షిణ కొరియా రిపబ్లిక్‌లో కూడా ధర్మసంస్థాపితమైన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రయత్నించి వంతకాలం ప్రపంచదేశాల సమర్థన అత్యవసర్యకమేనని ఈ ప్రకటనలో విశదం చెయ్యబడింది.

దక్షిణ కొరియాకు మార్షల్ ప్రణాళిక

వాషింగ్‌టన్, జూన్ 8—

దూరప్రాచ్యంలో కమ్యూనిజంలో వ్యాప్తి నిరోధానికి దక్షిణ కొరియాను సాధనంగా నుపయోగించుకొనే నిమిత్తం, దానిపై ఒక చిన్న మార్షల్ ప్రణాళికను రూపొందించాలని మిస్టర్ పాల్. జి. హాఫ్‌మన్ సూచించాడు. కేవలం ధన సహాయం చేసినంతమాత్రాన కలిగే ప్రయోజనం వుండదని కూడ ఆయన అన్నాడు.

దక్షిణాఫ్రికాలో భారతీయుల కడగండ్లు

మణిలాల్ గాంధి ప్రకటన

ఆంస్టర్‌డాం, జూన్ 8—

డర్బన్‌నుంచి వెలువడే "ఇండియన్ ఒపీనియన్" పత్రిక సంపాదకుడు, గాంధిమహాత్ముని కుమారుడు అయిన శ్రీ మణిలాల్‌గాంధి, దక్షిణాఫ్రికాలో డాక్టర్ డేనియల్ మలాన్ ప్రధానమంత్రి అయిన పిమ్మట అచ్చటి భారతీయుల కడగండ్లు మరింత అధికమైపోయినవని నేడిక్కడ స్పష్టంచేశాడు.

కేప్‌టౌన్‌నుంచి దక్షిణాఫ్రికాకు తిరిగి వెడుతూ శ్రీ మణిలాల్ గాంధి నేడిక్కడ విమానాశ్రయంలో తాను జోహాన్స్‌బర్గ్‌కు ప్రయాణంచేయవలసిన విమానంకొరకు నిరీక్షిస్తూ 45 నిమిషాలసేపు గడిపాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

"దక్షిణాఫ్రికాలో శ్వేతజాతులవారు అచ్చటి ఆదివాసులను భారతీయులపై కలహాలకు ప్రేరేపించారు."

డర్బన్ కల్లోలాలకు శ్వేతజాతులవారే కేవలం కారకు లనడానికి ఏటి సందేహం లేదు.

"భారతీయులను శాశ్వతంగా ఇండియాకు పంపించివేయడం ఎప్పటికీ జరిగే పనికాదు. భారతీయులు దక్షిణాఫ్రికాలోనే వుండిపోవాలని కోరుతున్నారు."

బ్రిటన్ రక్షణ సమస్యలు

చర్చిల్, అట్లీల చర్చలు త్వరలోనే సంభవమట

లండన్, జూన్ 8—

బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ, ప్రతిపక్షనాయకుడు మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ త్వరలోనే సమావేశమై, బ్రిటన్ రక్షణ పరిస్థితిని గురించి చర్చించగలరని తెలుస్తున్నది. మిస్టర్ చర్చిల్ సూచనపైనే ఈ సంభాషణలు జరగనున్నవట. దేశరక్షణ విధానంగురించి బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీకి పంపిన మెమొరాండంను ప్రభుత్వ పక్షాన కొందరు నిపుణులు పరిశీలించిన పిమ్మటనే చర్చిల్, అట్లీల సంప్రతింపులు ప్రారంభం కాగలవని భావించబడుతున్నది. కన్సర్వేటివ్ నాయక ప్రముఖులు, యుద్ధకాలంలో పనిచేసిన సైనికోద్యోగులు కలిసి ఈ మెమొరాండంను తయారుచేశారు.

ఇటలీని బలీయం చెయ్యడానికి అమెరికా యత్నం

ఇటలీ దీవులైన సిసిలీ, పాన్ టెలీరియా, లాంపెదూసాలను అభేద్యదుర్గములుగా నిర్మించడానికి అమెరికా తీవ్రయత్నం గావిస్తున్నది. ఇటలీ ప్రభుత్వ సహకారతోనే ఈ యత్నం సాగుతున్నదని ఒక టాస్ వార్తవల్ల తెలుస్తున్నది.

సిసిలీనేడు పూర్తిగా అమెరికన్ అజమాయిషీ క్రిందనే వున్నట్లు భావించవచ్చు. అంతేకాక, అక్కడ అమెరికన్ల ప్రవర్తన స్థానిక ప్రజలకు క్రోధకారణమౌతున్నదికూడా. వర్కోహారులు ఇటీవలనే అమెరికన్ రాయబారి కార్యాలయంముందు నిరసన ప్రదర్శనాలు కూడా సలిపారు.

మధ్యధరాసముద్ర ప్రాంతంలో అమెరికన్ బలం అధికమైనందున బ్రిటన్‌కుగల ప్రతిపత్తి అక్కడ తగ్గిపోతున్నది.

వార్తాప్రచార స్వాతంత్ర్యం

మిత్రరాజ్యసమితి ఉపసంఘంచే త్రివర్షప్రణాళిక ఆమోదం

లేక్‌సక్సెస్, జూన్ 7—

మిత్రరాజ్యసమితి వార్తాప్రచార స్వాతంత్ర్య ఉపసంఘం వచ్చే మూడుసంవత్సరాలలో అమలు జరపడానికిగాను పదిహేనుసూత్రాలతో ఒక త్రివర్షప్రణాళికను ఆమోదించింది. ఇన్ఫర్మేషన్ విధులతోపాటు, అంతర్జాతీయ నియమావళికూడా ఈ ప్రణాళికలో నిర్వచింపబడినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుత సమావేశాన్ని జూన్ 14 వ తేదీతో ముగించడానికి, వచ్చే సమావేశాన్ని మొదట్లో అనుకున్నట్టు 1950 జనవరిలో కాక ఏప్రిల్ నెలలో ఏర్పాటు చేయవలసిందని "కో ఆర్డినేటింగ్ కమిటీ"ని కోరడానికి నేటి సమావేశంలో నిర్ణయించబడింది. నిన్నటి సమావేశంలో శ్రీ దేవదాస్ గాంధీ ప్రతిపాదనను రష్యా, యూగోస్లావియా ప్రతినిధులు ఇద్దరూ ప్రతిఘటించారు.

నేటి సమావేశం వివరాలు

లేక్‌సక్సెస్, జూన్ 8—

మిత్రరాజ్యసమితి వార్తాప్రచార స్వాతంత్ర్యం ఉపసంఘం నేటి సమావేశంలో క్రింది తీర్మానాన్ని ఆమోదించింది.

"ఈ సంఘ కార్యకలాపాలకు సంబంధించినంతవరకు, సంప్రతించదగినంత న్యాయిగల ఏ అనధికార సంస్థతో అయినా ఈ సంఘం లయజాన్ సంబంధాలు పెట్టుకోవచ్చునని ఈ సంఘం తీర్మానిస్తున్నది."

ఇతర అనిర్మించబడ్డ సమాచార సంస్థలతో అవసరమైనంతవరకు లయజాన్ సంబంధాలను నెలకొల్పుకునే హక్కు తనకు మాత్రమే కలదని ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

యుగోస్లోవియా, రష్యా ప్రతినిధులు ఇద్దరూ ఈ తీర్మానాన్ని ప్రతిఘటించారు. దీనిని బ్రిటిష్ ప్రతినిధి ఫ్రాన్సిస్ విలియమ్స్ ప్రతిపాదించాడు.

ఈ కమిషన్‌కు వచ్చే లేఖలకు జవాబు వ్రాయడానికి సంబంధించినంతవరకు సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఇందుకు సంబంధించి అమెరికా ప్రతినిధి మిస్టర్ బైండర్ ప్రతిపాదించిన తీర్మానం నిరాకరింపబడింది. ఆమోదయోగ్యంగా రాజీమార్గం సూచించే తీర్మానాన్ని రచించటంకోసం శ్రీ దేవదాస్‌గాంధి (ఇండియా) మిస్టర్ మహమ్మద్ అజీ (ఈజిప్టు) [illegible] (చైనా)లతో ఒక ఉపసంఘం నియమించబడింది.

బడ్జెట్టుపై పార్లమెంట్‌కు మరింతగా కంట్రోల్

— భారత రాజ్యాంగ పరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 8—

బడ్జెట్‌ను చర్చించి దాన్ని పార్లమెంట్ ఆమోదించే విధానంలో అతి ముఖ్యమైన మార్పులను సూచిస్తూ నేడు రాజ్యాంగపరిషత్తులో ఇండియా న్యాయ శాఖామంత్రి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కొన్ని ప్రతిపాదనలు చేశారు.

ఈ మార్పులవల్ల ఆర్థిక వ్యవహారాలలో పార్లమెంటుకు ఎక్కువ అధికారాలు సంక్రమించడమే కాక, బడ్జెట్‌ను పార్లమెంటు సభ్యులు యిప్పటి కంటె సవివరంగా చర్చించడానికి వీలు పడుతుంది. నిర్ణీతకాలంలోగా బడ్జెటు ఆమోదించబడాలి కనుక, ఇప్పటివలె కొన్ని సందర్భాలలో చర్చలేకుండానే బడ్జెటు ప్రతిపాదనలపై ఓటు తీసుకోవలసిన అవసరం వుండదు.

ఇండియా ఆదాయం అంతా ఒక కేంద్రీకృతనిధి క్రింద జమకట్టబడుతుంది, ఇప్పటివలె ఖర్చు పద్దులను అధ్యక్షుడు సర్టిఫై చేయవలసిన అవసరంలేకుండా పార్లమెంటు ఏ శాఖకు ఎంత వెచ్చించాలో నిర్ణయిస్తూ చట్టం చేసే అవకాశం కల్పించబడుతుంది. ఖర్చు పద్దులను సర్టిఫై చేసే అధికారంకూడా పార్లమెంటుకే వుంటుంది.

బడ్జెటును సవివరంగా పార్లమెంటు చర్చించే కాలంలో తాత్కాలికంగా ప్రభుత్వం ఖర్చు పెట్టడానికి వీలుగా కేంద్రీకృతనిధినుంచి కొంత మొత్తం ప్రత్యేకించబడాలని కోరడం మరొక ముఖ్యమైన మార్పు.

ఇండియన్ యూనియన్ ఆర్థిక వ్యవహారాల డబ్బు బిల్లులకు సంబంధించి లోగడ చర్చించకుండా ఆపివేసిన సూత్రాలపై నేడు రాజ్యాంగ పరిషత్తు చర్చ సాగించింది.

కేంద్రీకృత నిధి ఒకటి ఏర్పరచి, దానినుంచి ఏయే శాఖలకు ఎంత వెచ్చించాలో నిర్ణయించే డబ్బు బిల్లుల రూపాన్ని నిర్వచిస్తూ 90 వ సూత్రానికి డాక్టర్ అంబేడ్కర్ ఒక సవరణ ప్రతిపాదించారు. ప్రతిపాదనపై మాట్లాడుతూ ఇండియా ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి మూడు ముఖ్యమైన మార్పులు చేయబడుతున్నాయని చెప్పారు.

"పార్లమెంటు చట్టం లేకుండా ఎట్టి పన్నులు విధింపరాదనడం మొదటి మార్పు. ఈ విషయం రాజ్యాంగ చట్టంలో పేర్కొనబడుతుంది.

"కేంద్రీకృతనిధి ఒక దానిని ఏర్పరచడం రెండవమార్పు. ఇండియా ప్రభుత్వానికి పన్నుల వల్ల వచ్చే ఆదాయం అంతా ఈ నిధిక్రింద జమకట్టబడుతుంది ఇంగ్లండులో మొదటిసారిగా 1877 లో ఇలా కేంద్రీకృత నిధిని ఏర్పాటు చేయవలసి వచ్చింది. ఇంతకు ముందు కొన్ని ప్రత్యేక ఖర్చులకోసం విధించబడిన పన్నులవల్ల వచ్చే ఆదాయం ఆ పద్దులకే ఖర్చుపెట్టవలసి వచ్చేది ఇతర కార్యకలాపాలకు బడ్జెటులో డబ్బు మిగిలేది కాదు. అందుచేత ఆదాయమంతా కేంద్రీకృతనిధిలో జమకట్టి అందులోనుంచి ఇతర పద్దులకు కూడా ఖర్చుపెట్టడానికి వీలు కల్పించబడినది. ఇదే పద్ధతిని ఇండియాలోకూడా రాజ్యాంగ చట్టం ద్వారా కేంద్రీకృత నిధి ఏర్పాటు చేయబడుతున్నది.

"ఇదివరకువలె ఖర్చు పద్దులన్నిటిని అధ్యక్షుడు సర్టిఫై చేయవలసిన అవసరంలేకుండా ఏ శాఖకు ఎంత వెచ్చించాలో పార్లమెంటు చట్టంద్వారానే కేటాయించబడుతుంది, అలా కేటాయించిన సొమ్ము ఎలా ఖర్చుపెట్టాలో సర్టిఫై చేసే అధికారంకూడా పార్లమెంటుకే వుంటుంది. కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటిష్ రాజ్యాంగ చట్టాలలో ఈ పద్ధతి అంగీకరించబడినది.

"బడ్జెటుపై చర్చ జరిగేకాలంలో ప్రభుత్వం వెచ్చించడానికి వీలుగా కొంతసొమ్ము ప్రత్యేకించడం మూడవమార్పు. 93 వ నిబంధన ప్రకారం బడ్జెటు మొత్తంగా ఆమోదించబడనిదే ఎంతమాత్రం సొమ్ము ఖర్చుపెట్టడానికి వీలులేదు. బడ్జెటులో పెద్దపెద్ద మొత్తాలకు సంబంధించి ఎన్నో పద్దులు వుంటాయి.

ఆర్థిక సంవత్సరం ముగియక మునుపే బడ్జెటు ఆమోదించవలసి వుంటే చర్చకు తగినంత సమయం లభించదు. అందుచేత బడ్జెటును చర్చించే కాలంలో ఒకటి, రెండు మాసాల పాటు మామూలు ప్రభుత్వ కార్యకలాపాలకు ప్రభుత్వం వెచ్చించడానికి వీలుగా కేంద్రీకృత నిధినుంచి కొంత మొత్తం ప్రత్యేకించడమే సవరణ వుద్దేశం. లేనిచో బడ్జెటును ఆమూలాగ్రంగా చర్చించడానికి తగిన వ్యవధి సభ్యులకు లభించదు." అని డాక్టర్ అంబేడ్కర్ సవరణ వుద్దేశాన్ని సభ్యులకు వివరించారు.

"ఇండియా ఆదాయం" అనేపదానికి బదులు "కేంద్రీకృతనిధి" అని పేరు మార్చినంతమాత్రాన వచ్చే ప్రయోజనం ఏమీ వుండదని, అందరికి తెలిసినపదం వాడటమే మంచిదని డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ అన్నారు.

బడ్జెటు ప్రతిపాదనలపై యిప్పటిలాగా ఏ అయిదు, ఆరు నిమిషాలో కాకుండా ఎక్కువసేపు వివరంగా మాట్లాడే అవకాశం సభ్యులకు వుండటం బాగా వున్నదని చెప్పుతూ శ్రీ సిధ్వా సవరణను బలపరిచారు. శ్రీ సిబ్బన లాల్ సక్సేనా, బి. దాస్, టి. టి. కృష్ణమాచారిగార్లు కూడా సవరణను బలపరిచారు. సవరణవల్ల పార్లమెంటుకు ఆర్థిక వ్యవహారాలపై ఎక్కువ అధికారాలు లభిస్తాయని వారు చెప్పారు. నవంబరు 1 నుంచి అక్టోబరు 31 వరకు ఆర్థిక సంవత్సరంగా నిర్ణయిస్తే ముందు వేసంకాలంలో బడ్జెటు సమావేశం జరగవలసిన అవసరం వుండదని శ్రీ సక్సేనా సూచించారు.

బడ్జెటు చర్చల కాలంలో వ్యయంచేయడానికి ప్రత్యేకించిన మొత్తం దుర్వినియోగం చేయబడే అవకాశంవున్నదని శ్రీ కె. టి. షా వ్యతిరేకించారు.

ఇప్పుడున్న పద్ధతే బాగా వున్నదని శ్రీ జగత్ నారాయణలాల్ అన్నారు.

[illegible] ... ఏమీలేదనికూడా ఆయన అన్నారు.

[illegible] ... ఆమోదించి ... అవసరాన్ని ... సవరణ వుద్దేశమని శ్రీ టి. టి. కృష్ణమాచారి వివరించారు. అలా కాకుండా రాష్ట్రప్రభుత్వాలు శాసనసభ అంగీకారంతో ఫలానా తేదీనాటికే బడ్జెటు ఆమోదించబడాలని నిర్ణయించుకుంటే ఎవరికీ అభ్యంతరంలేదన్నారు.

డాక్టర్ అంబేడ్కర్ సవరణలతో ఈ నిబంధన ఆమోదించబడినది. ఇతరుల సవరణలన్నిటిని నిరాకరించారు.

92 వ నిబంధనపై చర్చ ప్రారంభంకాగానే పరిషత్తు సమావేశం జూన్ 16 వ తేదీకి వాయిదాపడింది.

స్వదేశానికి మరలిన భారత విద్యార్థుల విధులు

ప్రజాసేవలో ప్రభుత్వంతో సహకరించడమేనని రాజకుమారి అమృతకౌర్ ఉద్బోధ

ఆక్స్‌ఫర్డ్, జూన్ 7—

ఇండియా ఆరోగ్యశాఖామంత్రి రాజకుమారి అమృత్‌కౌర్ నేడు ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం లోని 40 మంది భారతీయ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ, విద్యను పూర్తిచేసి ఇండియాకు మరలివచ్చిన విద్యార్థుల జ్ఞానాన్ని భారత ప్రభుత్వం అమూల్యంగా భావిస్తుందని అన్నది.

మద్రాసు విశ్వవిద్యాలయోపాధ్యక్షుడు సర్ లక్ష్మణస్వామి మొదలియార్ ఇండియా ప్రభుత్వం ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రాజాగారంతో సహ ఆమె ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాన్ని దర్శించింది బ్రిటన్‌లో ఇండియా హైకమిషనర్ శ్రీ వి. కె. కృష్ణమీనన్ కూడా వారి తోపాటు వున్నారు.

విద్యార్థులను ఉద్దేశించి ఆమె ఇంకా క్రింది విధంగా పుద్బోధించింది.

"మీరు స్వదేశానికి మరలి వెళ్ళిన పిదప, దేశానికి ప్రజలకూ, కాయకష్టులా సేవ చేయాలి. భారత ప్రభుత్వ లక్ష్యం ప్రజాసేవ. ఈ మహా కార్యంలో ఆక్స్‌ఫర్డ్‌లోవున్న భారతీయ విద్యార్థుల సహాయం అమూల్యం.

విశ్వవిద్యాలయ శిక్షణను గురించి నివేదిక సిద్ధపరచడానికి భారత ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నెలకొల్పిందని సర్ లక్ష్మణస్వామి మొదలియార్ తన ప్రసంగంలో అన్నారు.

పిర్‌పగారో పీఠం వారసుల సమస్య

లియాకత్ అలీఖాన్‌తో సింధు ప్రధాని చర్చ

కరాచీ, జూన్ 8—

పీర్‌పగారో పీఠంలో ఆయన కుమారుడు సాహెబ్ జాదాసికందర్ అలీషాను నెలకొల్పాలని హూర్ పక్షంవారు చేస్తున్న ఒత్తిడినిగురించి సింధు ప్రధాని మిస్టర్ యూసఫ్ హరూన్, పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్‌తో రెండు గంటలసేపు చర్చలు జరిపారు.

త్వరలో మరొకమారు వీరిద్దరు సమావేశం కాగలరని, అప్పుడు సింధు ప్రధాని, హూర్లను గురించి వారి సమస్యలను గురించి మరికొన్ని వివరాలు తెలుపగలడని అనుకొంటున్నారు.

సింధు ప్రధాని పాకిస్థాన్ ప్రధానితో జరిపిన చర్చల దృష్ట్యా హూర్ సమస్యలను సమీక్షించడానికి సింధు మంత్రివర్గం ఒకటిరెండురోజులలో సమావేశం కాగలదు.

ఫ్రెంచి ఇండియా భవితవ్యం

పూర్వనిర్ణయం ప్రకారం ఢిల్లీ, పారిస్ నగరాలకు రాయబారవర్గం వెళ్లదట

పుదుచ్చేరి, జూన్ 8—

లోగడ నిర్ణయం జరిగినట్టుగా ఫ్రెంచి ఇండియా భవితవ్యం విషయమై రాయబారాలు జరిపేనిమిత్తం ఫ్రెంచి ఇండియానుంచి ముగ్గురు సభ్యుల ప్రతినిధివర్గం త్వరలో పారిస్, ఢిల్లీలకు వెళ్ళబోవడంలేదు.

"అసలు మేము బయలుదేరుతామో, లేదో కూడా సంశయాస్పదమే." అని ఒక ప్రతినిధి వర్గసభ్యుడు నేడు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియజేశాడు.

దక్షిణ భారతంలోని ఫ్రెంచి స్థావరాల మునిసిపల్ సంఘాల సంయుక్తసమావేశం, పై తెల్పిన ప్రతినిధివర్గాన్ని నియమించి రెఫరెండం జరగడానికి డిశెంబర్ 11 వ తేదీని నిర్ణయించింది.

ఫ్రెంచి ఇండియా మంత్రులు మున్స్యూర్ గేబర్ట్, శ్రీ ఎమ్. కరణేంద్ర మొదలియార్లు, ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖలో వున్నతోద్యోగి మున్స్యూర్ ఎమ్మాన్యుయెల్ బెస్సా— వీరు ముగ్గురు ఈ ప్రతినిధి వర్గంలో సభ్యులుగా నియమించబడ్డారు.

ఇండియన్ యూనియన్‌లోచేరితే తమకు ఎట్టి ప్రతిపత్తి కల్పించబడుతుందో ఫ్రెంచి యూనియన్‌లో చేరితే తమకు ఎట్టి ప్రతిపత్తి కల్పించబడుతుందో తెలిసికొనే నిమిత్తం వీరు పారిస్, ఢిల్లీలకు వెళాలని నిర్ణయించబడింది. వీరి ప్రయాణ వ్యయం నిమిత్తం ఫ్రెంచి ఇండియా శాసనసభ 22 000 రూపాయలను మంజూరు చేసింది.

ప్రతినిధివర్గ సభ్యులైన ముగ్గురిలోను ఒకరు ఆరోగ్య కారణాలవల్ల ప్రయాణం చెయ్యజాలరని తెలియజేశారు.

పుదుచ్చేరికి తటస్థ పరిశీలకుని పయనం

మద్రాసు, జూన్ 8—

ప్రపంచ న్యాయస్థానం ఉపాధ్యక్షుడు నియమించిన ఇరువురు తటస్థ పరిశీలకులలో ఒకరైన మిస్టర్ హాల్గర్ అండర్సన్ నేటిపుదయమే మాహేకు బయలుదేరి వెళ్ళారు.

పుదుచ్చేరికి గొడర్ట్ పయనం

మద్రాసు, జూన్ 8—

ఫ్రెంచి పార్లమెంట్ సభ్యుడు మున్స్యూర్ గొడర్ట్ కలకత్తానుంచి చిన్న విమానంలో ఇక్కడకు వచ్చి, తిరిగి సాయంత్రమే పుదుచ్చేరికి కారులో వెళ్ళిపోయాడు.

సుంకాలవిషయమై సంప్రతింపులు

ఫలించగలవని పారిస్ ఆశాభావం

పారిస్, జూన్ 8—

సుంకాల ఒడంబడిక విషయమై, ఇండియా ఫ్రెంచి ఇండియాలమధ్య ప్రారంభమైన సంప్రతింపులు ఫలప్రదం కాగలవనే ఆశాభావాన్ని ఫ్రెంచి ప్రభుత్వ విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు ప్రకటించాడు.

ఇండియా ఫ్రెంచి ఇండియాలమధ్య పూర్వపు సుంకాలపద్ధతి పునరుద్ధరించే విషయమై ఇటీవల ప్రారంభించిన సంప్రతింపులు అనుకూలంగానే, సరళంగానే సాగుతున్నవని ఫ్రెంచి ఆక్టింగ్ హైకమిషనర్ మున్స్యూర్ కాంబన్ చెన్నపురిలో తెల్పిన విషయాన్ని ఈయన పునరుద్ఘాటించాడు.

ఫ్రెంచి ఇండియాకు వెళ్ళిన తటస్థ పరిశీలకులు అక్కడి రాజకీయ పరిస్థితినిమాత్రమే పరిశీలిస్తున్నారు. కాని, ఆర్థికపరిస్థితిని పరిశీలించడంలేదని ఆయన అన్నాడు.

ఒకవేళ, ఆర్థిక విషయాలపై సాగుతున్న సంప్రతింపులు భగ్నమయినపక్షంలో, పరిశీలకులకు సంబంధించినంతవరకు ఫ్రాన్సు స్వేచ్ఛగా వ్యవహరిస్తుందని ఆయన అన్నాడు.

శ్రీ గోల్వాల్కర్‌ను బేతుల్ జెయిల్‌కు మార్చారట

నాగపూర్, జూన్ 7—

రాష్ట్రీయ స్వయం సేవక సంఘ సర్ సంఘచాలక్ శ్రీ ఎమ్. ఎస్. గోల్వాల్కర్‌ను జూన్ 7 వ తేదీన సియోనీ జెయిల్ నుంచి బేతుల్ జెయిల్‌కు మార్చారని నేడిక్కడ తెలియవచ్చింది. నాగపూర్‌కు 115 మైళ్ళ దూరంలోవున్న పట్టణమిది.

నేషనల్ రహట్

60 అడుగుల లోతుగల నూతులనుండి నీరు తోడును



★ బలిష్ఠమైన పనిముట్లు ★ హెచ్చు మన్నిక ★

★ తక్కువ పనితనము ★ ఖర్చులేని నడక ★ సులభమైన [illegible] ★

బావులు, చెరువులు, పొలాల తోటలకు [illegible] నూతులనుండియైన నీరు తోడవచ్చును. రెండెడ్లతో [illegible] తోడవచ్చును. సామానులు యావత్తు బలిష్ఠమయిన [illegible] తయారైనవి.

ది నేషనల్ యింజనీరింగు వర్క్సు, మెయిన్ రోడ్డు, కాకినాడ

లియాకత్ కు స్టాలిన్ ఆహ్వానం

సతీసమేతంగా మాస్కోకు త్వరలో పాకిస్తాన్ ప్రధాని ప్రయాణం

కరాచీ, జూన్ 8—

'మాస్కోకు రావలసింది' అని సోవియట్ ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని పాకిస్తాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ దంపతులు ఆమోదించారని నేడు ప్రకటించబడింది. అయితే, వీరు ఎప్పుడు బయలుదేరేదీ తెల్పబడలేదు.

పాకిస్తాన్ ప్రధాని మాస్కో ప్రయాణం జరిగితే నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో పాకిస్తాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ప్రసంగించారు.

మూడు, నాలుగు రోజుల క్రితమే రష్యా ఆహ్వానం అందిందని కూడా ఈ సందర్భంలో ఆయన బయలుపెట్టారు.

మాస్కోకు పాకిస్తాన్ ప్రధాని ప్రయాణంవల్ల, పాకిస్తాన్, రష్యాలలో ఒండొరుల రాయబారుల నియామక కార్యక్రమం త్వరలోనే పూర్తికావచ్చునని కూడా సర్ జఫ్రుల్లాఖాన్ అన్నారు.

సాధ్యమైనంత త్వరలో మిస్టర్ లియాకత్ అలీఖాన్ మాస్కో వెళ్ళగలడని తరువాత అధికారవర్గాలవారు అన్నారు.

పాకిస్తాన్ ప్రధానికి రష్యా ఆహ్వానం పంపడం అతి ముఖ్యమైన విషయమనికూడా ఇక్కడి వర్గాలవారు అంటున్నారు.

కాశ్మీరు సమస్యపై బ్రిటన్, అమెరికాల పరిశీలన

లేక్ సక్సెస్, జూన్ 8—

కాశ్మీర్ సమస్యపై ఏర్పడ్డ ప్రతిష్టంభనను గురించి బ్రిటన్, అమెరికన్ ప్రభుత్వాలు పరిశీలిస్తున్నవనీ, అయితే భావిచర్య గురించి ఎట్టి నిశ్చయాలను చెయ్యలేదనీ నేడు అభిజ్ఞవర్గాలవారన్నారు.

తమనిర్ణయాన్ని ఇండియా, పాకిస్తాన్ లపై రుద్దాలని ఆలోచించడం లేదని అంటున్నారు.

ఇండియా, పాకిస్తాన్ లు సమాధానపడేటట్లు కాశ్మీర్ కమిషన్ సభ్యులు చెయ్యగలరని వీరు ఆశిస్తున్నారు.

కాశ్మీరు కమిషన్ సమావేశం

భావి కార్యక్రమం గురించి రెండు గంటలు చర్చలు

శ్రీనగర్, జూన్ 8—

కాశ్మీర్ కమిషన్ సభ్యులు నేడు రెండు గంటలసేపు సమావేశమై, కాశ్మీరు సమస్య శాంతియుతంగా పరిష్కారానికి భావి కార్యక్రమం గురించి ఇంకా చర్చలు జరిపారు.

కాశ్మీర్ కమిషన్ ఈసారి ఏమి చర్యతీసుకో గలదో శుక్రవారంనాడు ప్రకటించబడగలదని భావించబడుతున్నది.

కలకత్తా జెయిల్ లో రాజకీయ ఖైదీలకు, పోలీసులకు ఘర్షణ

కొందరికి తీవ్రమైన గాయాలు తగిలినవట

కలకత్తా, జూన్ 8—

కలకత్తాలోని ప్రెసిడెన్సీ జెయిల్ లో గతరాత్రి రాజకీయ ఖైదీలకు, పోలీసులకు మధ్య సంఘర్షణ సంభవించిన ఫలితంగా దక్షిణ కలకత్తా డిప్యూటీ పోలీసు కమిషనర్ కు గాయాలు తగిలినవి. కొంతమంది రాజకీయ ఖైదీలకుకూడా తీవ్రమైన గాయాలు తగిలినవని, వారిని ఆసుపత్రిలో చేర్చినారని మాత్రమే తెలుస్తున్నది.

రాత్రి ఒంటిగంటకు పరిస్థితి అదుపులోనికి వచ్చిందట. ఇంతకు మించి వివరాలేమి తెలియలేదు.

పోలీసు కాల్పులు

కార్మికుల సమ్మె ఫలితంగా జరిగిన సంఘర్షణలో ఒకని మరణం

కలకత్తా, జూన్ 8—

తూర్పు కలకత్తాలోని ఒక ఇంజనీరింగ్ ఫ్యాక్టరీలో సమ్మెసాగిస్తున్న కార్మికులకు, యజమానులకు మధ్యసంఘర్షణ సంభవించిన ఫలితంగా తుదకు పోలీసులు కాల్పులు సాగించగా ఒక వ్యక్తి మరణించాడు.

సమ్మె సాగిస్తున్న కార్మికులు మధ్యాహ్నం ఫ్యాక్టరీలో ప్రవేశించి అల్లరి చేయడం ప్రారంభించగా యజమానులు సహాయంకోసం పోలీసులకు కబురు పంపారు. పోలీసులు వచ్చి కార్మికులను పట్టడానికి ప్రయత్నించగా, వారిపై కార్మికులు రాళ్లు రువ్వారు. ఇందుమూలంగా ఒక పోలీసుకు, మరొక పోలీసు అధికారికి గాయాలు తగిలినవి. పరిస్థితి చేయిదాటిపోయేటట్లు కనుపించగా తుదకు పోలీసులు తుపాకులుకాల్చారు.

పోలీసులు 15 సార్లు బాష్పవాయువు ప్రయోగించినప్పటికీ లాభం లేకపోగా 65 సార్లు కాల్చారు. కార్మికులలో ఎంతమందికి తుపాకి తూటాలు తగిలినవో తెలియదు.

కాని, పొద్దుపోయినతరువాత అందిన సమాచారాన్నిబట్టి మొత్తంమీద 27 మందికి ఈ సంఘర్షణలో గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది వీరిలో 12 మంది పోలీసులుకూడా వున్నారు.

లోగడ పోలీసులచే అరెస్టు గావించబడిన ఇద్దరు కార్మికులను తక్షణం వదిలి పెట్టాలని కార్మికులు ప్రదర్శనం ప్రారంభించారని, తుదకు దాని ఫలితం ఈవిధంగా పరిణమించిందని తెలుస్తున్నది.

బెల్గ్రేడ్, జూన్ 7—

బెల్గ్రేడ్ లోని హంగరీ ప్రతినిధికార్యాలయంలో నలుగురు ఉద్యోగులు తమ పదవిని దుర్వినియోగం చేస్తూ, విధ్వంసక కార్యకలాపాలకు పూనుకున్నారనే నేరంపై యుగోస్లావ్ ప్రభుత్వం వారిని 48 గంటలలోగా దేశాన్ని వదలిపెట్టి పోవాలని ఉత్తరువులు జారీచేసింది.

మారక సౌలభ్యంగల దేశాలనుంచి గంధకాన్ని ఓపెన్ జనరల్ లైసెన్సు క్రింద దిగుమతి చేసుకోవడానికి ఇండియా ప్రభుత్వం అనుమతించిందని వాణిజ్య శాఖామంత్రివర్గం ప్రకటించింది.

హ్యూనాన్ రాష్ట్రంలో చైనీస్ కమ్యూనిస్ట్ సేనల ప్రవేశం

పదిరోజుల విరామం పిమ్మట పునర్విజృంభణ

కాంటన్, జూన్ 8—

హాంకాంగ్-కాంటన్ రైలు మార్గంగుండా దిగువకు జనరల్ లిన్-పియావో నాయకత్వాన గల కమ్యూనిస్టు సైన్యాలు తిరిగి పురోగమనం ప్రారంభించినవనీ, పదిరోజులనుంచి యుద్ధరంగంలో ఏర్పడ్డ విరామం ఈ చర్యతో నేడు తొలగినదనీ కాంటన్ వచ్చిన వార్తలు తెల్పుతున్నవి.

కమ్యూనిస్టు సైన్యాలలో అగ్రగాములదళాలు ఇప్పుడు హ్యూనాన్ రాష్ట్రంలో ప్రవేశించినవని కూడా ఈ వార్తలలో పేర్కొనబడింది.

యాంగ్సీనదిలో తిరిగి రాకపోకలు

నాన్ కింగ్, జూన్ 8—

యాంగ్సీ నదిని కమ్యూనిస్టు బలాలు అధిగమించిన సమయంలో నాన్ కింగ్ నుంచి షాంగ్ హై పోంకౌల మధ్య నిలిపివేయబడిన స్టీమరు సర్వీసు నేడు పునః ప్రారంభించబడిందని కమ్యూనిస్టు న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

కమ్యూనిస్ట్ సైన్యానికి జర్మన్ నిపుణులు

లండన్, జూన్ 8—

అమెరికాలోని సోవియట్ మండలంనుంచి చైనీస్ కమ్యూనిస్టులు యుద్ధవ్యవహారాలలో ఆరితేరిన జర్మన్ నిపుణులను, సలహాదారులను రిక్రూట్ చేస్తున్నారని ఇక్కడకు నేడు చేరిన వర్తమానాలు తెలుపుతున్నవి.

కమ్యూనిస్టు చైనాకు, ఇతర రాజ్యాలకు మధ్య రాజకీయ సంబంధబాంధవ్యాలు ఏర్పడేవరకు ఈ సందర్భంలో రష్యాను ఎట్టి సహాయం కోరకుండా వుండడానికి కమ్యూనిస్టులు నిశ్చయించారు.

షాంగ్ హై నగరంలో కరెన్సీ మార్పు

శాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 8—

కోమింటాంగ్ గోల్డ్ యువాన్ కరెన్సీని పీపుల్స్ బ్యాంకి కరెన్సీగా కమ్యూనిస్టులు పూర్తిగా మార్చి వేశారని నేడు ఇక్కడ వినిపించిన పీపింగ్ రేడియో వార్త తెలుపుతున్నది.

మొత్తం 35 కోట్ల 90 లక్షల కమ్యూనిస్టు డాలర్ నోట్లు జారీచెయ్యబడినవట.

పుష్కిన్ జయంతి

ముల్క్ రాజ్ ను రానివ్వలేదని మాస్కో రేడియో విమర్శ

లండన్, జూన్ 8—

ప్రస్తుతం మాస్కోలో జరుగుతున్న ప్రఖ్యాత రచయిత అలెగ్జాండర్ పుష్కిన్ 150 వ జయంత్యుత్సవాలలో పాల్గొనకుండా ఒక భారతీయుని, ఒక అమెరికన్ ను, ఒక జపానీస్ ను ఇండియా అమెరికా ప్రభుత్వాలు నిరోధించినవని నేడు మాస్కో రేడియో ప్రకటించింది.

ప్రఖ్యాత రచయిత ముల్క్ రాజ్ ఆనంద్ కు యిచ్చిన పాస్ పోర్ట్ ను ఇండియా ప్రభుత్వం ఉపసంహరించుకున్నదని, జపానీస్ రచయిత కొరిహిటా కౌరహారా జపాన్ వెళ్ళడానికి మెకార్థర్ ప్రభుత్వం అనుమతి నివ్వలేదనికూడా మాస్కో రేడియో ప్రకటించింది.

అభ్యుదయ భావాలు కలిగివున్నందుకు ప్రముఖ అమెరికన్ రచయిత హోవర్డ్ ఫాస్ట్ ను అమెరికన్ కోర్టు శిక్షించిందని, ప్రస్తుతం ఆయన జైలులో వున్నాడనికూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

నాలుగువేలమంది మేమ్యో భారతీయులు

స్వదేశానికి తరలిరావడానికి ఆతురత

రంగూన్, జూన్ 8—

ఎగువ బర్మా మేమ్యో పట్టణంలో నివసిస్తున్న 10 వేల మంది భారతీయులలో నాలుగువేల మంది భారతదేశానికి వెళ్ళాలని వాంఛిస్తున్నారని ఇక్కడి ఇండియా రాయబార కార్యాలయంలో విజ్ఞప్తి చేసుకొనడానికి వచ్చిన మేమ్యో భారతీయ ప్రతినిధివర్గమొకటి తెలుపుతున్నది.

మేమ్యో భారతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం. బెనర్జీ, కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. ఆహూజా మున్నగువారు ఇక్కడవున్న భారత ప్రభుత్వ రాయబారి డాక్టర్ ఎం. ఎ. రవూఫ్ ను కలుసుకుని భారతీయులను స్వదేశానికి తరలించడానికి ఏర్పాటు చేయవలసిందని కోరారు.

ఎగువ బర్మాలో ఒక ఇండియా ప్రభుత్వ ప్రతినిధి కార్యాలయం నెలకొల్పాలని, ఇండియా రాయబార కార్యాలయోద్యోగులు తరచు భారతీయుల స్థితిగతులను పరిశీలిస్తూవుండాలని రాయబారవర్గాన్ని కోరినట్లు శ్రీ ఎస్. ఆర్. ఆహూజా ప్రెస్ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నారు.

గత ఆరునెలలలోను భారత రాయబార కార్యాలయంవారు మేమ్యోకు రెండుసార్లు రాపకింపబట్ట అక్కడి భారతీయులలో నూతనోత్సాహం పుట్టించిందని మేమ్యోలో భారతీయుల జీవన పరిస్థితి చక్కగానే వుందని. కాని, మనుష్యులు సౌకర్యాలు లేనందున స్వదేశంలో వున్న బంధువులకు డబ్బుపంపే అవకాశంలేదని, బర్మా ప్రభుత్వ నిబంధన ప్రకారం భారత పౌరులుగా రిజిస్టర్ చేసుకొనడంలో చిక్కులు కలుగుతున్నవని మేమ్యోలోవున్న 10,000 మంది భారతీయులలో దాదాపు 500 మంది మాత్రమే రిజిస్టర్ చేసుకున్నారని శ్రీ ఆహూజా అన్నారు.

"దయ్యము, శిష్యుడు" అనే పేరుతో ప్రఖ్యాత నాటక రచయిత జార్జి బెర్నార్డ్ షా వ్రాసిన నాటకాన్ని బెర్లిన్ లో ప్రదర్శించడం ద్వారా ఈసారి ఆయన జన్మదినోత్సవాన్ని జరుపడానికి న్యూయార్కులో నిర్ణయించబడింది

ఎగువ బర్మాలో విప్లవ కేంద్రంపై తీవ్రమైన ముట్టడి

ఎర్రజెండా కమ్యూనిస్టులలో కరెన్ నాయకుని చర్య

రంగూన్, జూన్ 8—

ఎగువబర్మాలోని ష్వెబో జిల్లాలో కినూదగ్గర వున్న విప్లవకారుల ప్రధాన కార్యస్థానంపై బర్మీస్ ప్రభుత్వ సైనికులు దాడి జరిపిన సందర్భంలో 17 గురు విప్లవకారులు నిహతులైనారనీ, పెక్కుమంది గాయపడ్డారనీ బర్మా ఆర్మీ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

మూడువారాల క్రితం బర్మా ప్రభుత్వ సైన్యాలు ఇన్ సీన్ ను వశపరుచుకొన్నప్పుడు పలాయనం చిత్తగించిన కరెన్ నేషనల్ యూనియన్ వాయకుడు సాబా యుగ్వీ రంగూన్ కు నైరృతి దిశను 40 మైళ్ళ దూరంలోని మావిన్ కు చేరుకున్న లెత్పాంగన్ దగ్గర ఎర్రజెండా కమ్యూనిస్టులతో సంప్రతిస్తున్నాడనికూడా బర్మా ఆర్మీ రేడియో పేర్కొన్నది.

ఎర్రజెండా కమ్యూనిస్టులు ట్రోట్స్కీ సిద్ధాంతవాదులు. మిగిలినవారు తెల్లజెండా కమ్యూనిస్టులు. ఉభయవర్గాలుకూడా ప్రభుత్వంతో యుద్ధం చేస్తూనే వున్నవి.

చైనీస్ కమ్యూనిస్ట్ ఘనవిజయాలు

బర్మా సోషలిస్టుపార్టీ ప్రశంస

రంగూన్, జూన్ 8—

చైనీస్ కమ్యూనిస్టు విజయాలను హర్షిస్తూ అవి ప్రజల ఘన విజయాలని ఉగ్గడిస్తూ బర్మా సోషలిస్టు పార్టీ నేడొక ప్రకటన చేసింది.

బర్మా పార్లమెంటులో అత్యధిక సంఖ్యాకులు సోషలిస్టు పార్టీకే కలరు.

ఆ పార్టీ క్రింది వర్గం నేడు చేసిన ప్రకటనలోని ప్రధానాంశాలివి:

చైనా ప్రజానీకం ఒకదానివెంట మరొకటిగా సాధిస్తున్న ఘన విజయాలకు బర్మా సోషలిస్టు పార్టీ సంతసించకుండా వుండజాలదు.

"చైనా ప్రజల విజయమంటే అది ప్రపంచ ప్రజల విజయమన్నమాట. చైనాలోవలె బర్మాలోకూడా మేము ప్రజావిప్లవాన్ని నిర్వహిస్తున్నాము."

బర్మాలో కమ్యూనిస్టులమని చెబుతుంటున్న వారిని ఖండిస్తూ వారు గ్రుడ్డివిధానాన్ని అనుసరిస్తున్న విధ్వంసక కాముకులని ఈ ప్రకటనలో బర్మా సోషలిస్టుపార్టీ కార్యవర్గం విమర్శించింది.

మార్క్సిస్టు, లెనినిస్టు న్యాయాలపైన తన భావి కార్యక్రమాన్ని నిర్ధరించుకోగలమని గతమాసంలోనే బర్మా సోషలిస్టుపార్టీ ప్రకటించింది.

బర్మా-చైనా సరిహద్దు రక్షణ

రంగూన్, జూన్ 7—

చైనా బర్మా సరిహద్దు ప్రాంతాల ప్రతినిధులు నేడు ఇక్కడ సమావేశమై సరిహద్దుల వెంబడి గున జరుగుతున్న బందిపోటు దొంగతనాలను అణచివేసే సందర్భంలో అవసరమైన సమష్టి చర్యలను తీసుకొనడానికి నిర్ణయించారు.

బర్మా చైనాలమధ్య నామరస్య పూర్వక సంబంధాలను కొనసాగించడానికికూడా వీరు నిశ్చయించారు.

నేడు వెలువడిన అధికార ప్రకటనను బట్టి బర్మా చైనా సరిహద్దు ప్రాంతాల ప్రతినిధులు ఉత్తర షాన్ సంస్థానంలోని మోంగ్యాదగ్గర సమాలోచనలు జరిపిన సందర్భంలోనే ఈ నిశ్చయాలు జరిగినవి. కచిన్, షాన్ జాతి నాయకులు కూడా ఈ చర్చలలో పాల్గొన్నారనీ తెలుస్తున్నది

రాష్ట్రాలలో అమ్మకం పన్నులలో వ్యత్యాసం

తొలగించడానికై ఇండియా ప్రభుత్వం ప్రయత్నం

మ్యాడ్రిస్, జూన్ 8—

ఇండియాలోని అన్ని రాష్ట్రాలలో అమ్మకం పన్ను ఒకేవిధంగా వుండేటట్లు చెయ్యడానికై ఇండియా ప్రభుత్వం త్వరలో కొందరు వార్లమెంటు సభ్యులతో చర్చలు జరపగలదని తెలుస్తున్నది:

అమ్మకం పన్ను ప్రస్తుతం బొంబాయి, మద్రాసు, పశ్చిమ బెంగాల్, యు. పి. బీహారులలో కలదు.

ఈ రాష్ట్రాలలో అమ్మకంపన్నులలో వ్యత్యాసాలు వున్నాయి. దీనిని తొలగించాలని వర్తకులు చాలాకాలంనుంచి ఆందోళన చేస్తున్నారు.

వి. పి. లోని పన్నెండు జిల్లాల అటవీ ప్రాంతాలలో పశు, ప్రాణనష్టం కలిగిస్తున్న అడవి మృగాలను చంపినవారికి 25 రూపాయల మొదలు 400 రూపాయలవరకు బహుమానాలు యిస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లు వాగపూర్ వార్త.

హైదరాబాద్ లో అవినీతి నిర్మూలన

కొందరు ఉద్యోగులపై తీవ్ర చర్యలు

హైదరాబాద్, జూన్ 8—

అయిదుగురు ప్రభుత్వోద్యోగులు సస్పెండ్ చెయ్యబడ్డారని నేడు హైదరాబాద్ ప్రభుత్వం గెజెట్ లో ప్రకటించబడింది.

వీరిలో మాజీ ఖమ్మం తహసిల్దార్ తక్వీ అలీ ఖాన్, లాతూర్ అసిస్టెంటు సివిల్ పరిపాలకుడు కే. జో సెఫ్ లు వున్నారు.

మాజీ బీదర్ తాలూక్దార్ అహమ్మద్ అబ్దుల్ జబార్ మున్నగు 12 మంది ఉద్యోగులు డిస్మిస్ చెయ్యబడ్డారని కూడా గెజెట్ లో ప్రకటించబడింది. వీరిలో నలుగురు హైదరాబాద్ సివిల్ సర్వీసు అధికారులు

నలుగురు అధికారుల రిటైరు అనూరనీ, ఇంకా ఇద్దరి రాజీనామాలు ఆమోదించబడినట్లు తెల్పబడింది.

తాలూక్దార్ల బర్తరఫ్

ప్రభుత్వోద్యోగులలో అవినీతి నిర్మూలనకై ప్రత్యేకంగా నియమించబడిన కర్నల్ రహమాన సిఫారసుల ననుసరించి అదిలాబాద్ వస్తు తాలూక్దార్ నజిముద్దీన్, నల్లగొండ వస్తు తాలూక్దారు మొఅజ్జం హుస్సేన్, జనగాను అసిస్టెంట్ తాలూక్దార్ ఇక్బాల్ అహమ్మద్ హాసిసీ డిస్మిస్ చెయ్యబడ్డారు.

దుంపనెయ్యిపై పన్ను

నిజాం సంస్థానంలోని ఏ ఫ్యాక్టరీలోనైనా తయారు చేయబడే దుంపనెయ్యిపై హండ్రెడ్ వెయిట్ కు 8-2-8 చొప్పున మిలిటరీ ప్రభుత్వం ఎక్సైజ్ పన్ను విధిస్తూ నేడు ఒక ప్రకటన చేసింది.

సంస్థానంలో తయారు చేయబడుతున్న నిప్పుపెట్టెలపై ఎక్సైజ్ పన్ను మార్పు చేయబడింది 60 పుల్లలుగల పెట్టెల గ్రోసుకు మూడు రూపాయలు, 40 పుల్లలు గల పెట్టెల గ్రోసుకు రెండు రూపాయలు పన్ను విధించబడింది

ధాన్యాదుల రవాణాపై నిషేధాల సడలింపు

సంస్థానంలోని కొన్ని జిల్లాలలో ఆహార పదార్థాల కొరత ఏర్పడ్డందుచేత ముఖ్యంగా బీదర్, నాందేడ్, పర్భణి జిల్లాలమధ్య ధాన్యాదుల రవాణాలపై అమలులో వున్న నిషేధాజ్ఞలు రద్దుచేయబడినవి.

షమ్సుజ్జమాన్ అరెస్టు

హైదరాబాద్ సంస్థానంలోని కమ్యూనిస్టులకు ఆయుధాలను, మందుగుండు సామగ్రిని సప్లయి చేస్తున్నాడనే నేరంపై నేడు సి. ఐ. డి. పోలీసులు నూనికల్, కొలతల ఇన్ స్పెక్టర్ షమ్సుజ్జమాన్ ను అరెస్టు చేశారు.

• • •

హైదరాబాద్ నగరంలోని కొన్ని ప్రాథమిక పాఠశాలలలో 5, 6, 7 తరగతులలో ప్రాంతీయ భాషలైన తెలుగు కన్నడం, మరాఠీ, హిందూస్తానీలలో విద్యాబోధనకు ఈ సంవత్సరం తగు ఏర్పాట్లు చేయబడినట్లు నేడు ప్రకటించబడింది

• • •

"కార్మికులపై, కమ్యూనిస్టులపై నెహ్రూ ప్రభుత్వం జరుపుతున్న 'పెద్దయుద్ధం'" అనే పేరుతో బొంబాయిలో ప్రచురించబడిన పుస్తకాన్ని హైదరాబాద్ ప్రభుత్వం నిషేధించింది.

మిత్రరాజ్యసమితిలో హైదరాబాద్ సమస్య

తుది ఫలితం చెప్పలేనని జఫ్రుల్లాఖాన్ వివరణ

కరాచీ, జూన్ 8—

మిత్రరాజ్యసమితిలో హైదరాబాద్ సమస్యపై తుదకు జరగగల నిర్ణయం ఏ విధంగా వుండగలదో తాను చెప్పజాలనని నేడు పత్రికా విలేఖరులగోష్ఠిలో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ అన్నారు.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లి తృతీయ సమావేశాన్ని సమీక్షిస్తూ ఇండోనేసియా స్వాతంత్ర్య సమస్యపట్ల, దక్షిణాఫ్రికా భారతీయ సమస్యపట్ల పాకిస్తాన్ అవలంబించిన వైఖరిని బలపరిచారు. (యు పి ఐ)

ఫ్రెంచి ఇండియా సరిహద్దులలో సుంకాలు

ఉద్యోగుల సమావేశం ఏర్పాటు

మద్రాసు, జూన్ 8—

ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖకార్యదర్శి శ్రీ కె. పి. ఎ. మీనన్ తో మద్రాసు ప్రభుత్వం జరిపిన సంప్రతింపుల ఫలితంగా ఫ్రెంచిఇండియా సరిహద్దులలో సుంకాల విధింపు సమస్యను గురించి పరిశీలించడానికిగాను జూన్ 10 వ తేదీన కడలూరులో ప్రభుత్వోద్యోగుల సమావేశం ఏర్పాటు చేయబడింది.

ఈ సమావేశంలో శ్రీ మీనన్ యిచ్చిన సలహాలదృష్ట్యా పోలీసు, రెవిన్యూ సుంకాల శాఖల మధ్య ఇతోధిక సామరస్యం కుదిర్చి, అవినీతినణచి కృషిచేయడానికి దోహదమివ్వగల కార్యక్రమం నిర్ణయించబడగలదు.

ఆఫ్ఘనిస్తాన్ పార్లమెంట్ అధ్యక్షుడు

కాబూల్, జూన్ 1—

ఆఫ్ఘన్ పార్లమెంట్ అధ్యక్షుడుగా మిస్టర్ అబ్దుల్ హాదీఖాన్ దావీ నేడు ఎన్నుకొనబడినట్లు ఆఫ్ఘనిస్తాన్ ఎంబసీ ప్రకటించింది.

కమ్యూనల్ జి. ఓ. ఉపసంహరణ

మద్రాసు అసెంబ్లీలో శ్రీ టెన్నేటి విశ్వనాధంగారు ప్రతిపాదించనున్న తీర్మానం

మద్రాస్, జూన్ 8—

జూన్ 13 వ తేదీన జరిగే అసెంబ్లి సమావేశంలో దిగువ తీర్మానం ప్రతిపాదించ దలచినానని శ్రీ టెన్నేటి విశ్వనాధంగారు నోటీసు యిచ్చారు.

"ప్రభుత్వోద్యోగాలకు అభ్యర్థులను ఎన్నుకొనేటప్పుడు కేవలం యోగ్యతలకే ప్రాధాన్యమిచ్చి 1949 లో నూటికి 33 మందిని, 1950 లో నూటికి 66 మందిని, 1951 లో నూటికి నూరుమందిని తీసుకోవాలని, ఆ విధ్యుక్త కులం వారి ఉద్యోగాలిచ్చే పద్ధతికి స్వస్తి చెప్పడానికి కమ్యూనల్ జి ఓ. ను సవరించవలసిందిగా ప్రభుత్వానికి అసెంబ్లీ సూచిస్తున్నది.

అసెంబ్లీ సమావేశ కార్యక్రమ వివరాలు

ఈ నెల 13 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మద్రాస్ అసెంబ్లీ సమావేశంలో కొత్తపన్నులకు సంబంధించిన బిల్లులను గురించి, బ్లాక్ మార్కెటింగ్ నిర్మూలన బిల్లునుగురించి చర్చలు జరుగగలవని తెలుస్తున్నది.

సమావేశం రెండవరోజునవే, కొత్త పన్ను బిల్లులు సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపబడగలవు. పరిశీలనకు అవకాశం ఇవ్వడంవిమిత్తం అటుపిదప రెండు, మూడు రోజులవరకు సమావేశాలు జరుగవని తెలుస్తున్నది

సమావేశం తొలిరోజున కొత్తగా ఎన్నుకొబడ్డ సభ్యుడు మిస్టర్ హెచ్. జి. కోర్మాక్ ప్రమాణస్వీకారం చేస్తారు. తర్వాత ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు పబ్లిక్ అక్కౌంట్సు కమిటీకి తొమ్మండుగురిని, గృహనిర్మాణ సంఘానికి అయిదుగురిని ఎన్నుకోవలసిందని ప్రతిపాదిస్తారు

సౌత్ ఇండియన్ రైల్వే సలహా సంఘంలో అసెంబ్లి పక్షం ఒక ప్రతినిధిని ఎన్నుకోవలసిందని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ప్రతిపాదిస్తారు.

పిదప ఆర్థికమంత్రి వినోదపుపన్ను, అమ్మకం పన్ను, ప్రకటనలపై పన్నుల బిల్లులను ప్రతిపాదించి వాటిని సెలెక్ట్ కమిటీ పరిశీలనకు పంపాలని కూడా కోరుతారు. తర్వాత దేవాలయ వనరుల బిల్లుపై చర్చలు జరుగుతవి.

ఆ మీదట గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు మద్రాసు అద్దె కంట్రోలు చట్టం సవరణబిల్లుపై జాయింట్ సెలెక్ట్ కమిటీ సిద్ధపరచిన నివేదికను అందజేస్తారు. అనంతరం బ్లాక్ మార్కెటింగ్ నిర్మూలనబిల్లు ప్రతిపాదింపబడుతుంది.

ప్రెసిడెన్సీ కాలేజీలో కొత్త కోర్సులు

మద్రాసు, జూన్ 8—

వచ్చే జూలైనుంచి మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో క్రింది కోర్సులు ప్రారంభించడానికి ప్రభుత్వం సమ్మతించింది:

జాగ్రఫీ: బి. ఎస్. సి (ప్యాస్); బి. ఎస్. సి (ఆనర్సు). బి. ఏ. (ఆనర్సు)

హైకాలజీ: బి. ఏ (ప్యాస్), బి. ఏ. (ఆనర్సు)

తెలుగు, తమిళం: బి. ఏ (ఆనర్సు)

స్టాటిస్టిక్: బి. ఎస్ సి. (ఆనర్సు).

కాశిలో గాంధీజీ స్మారక చిహ్నం

కాశి, జూన్ 7—

భగవద్గీత శ్లోకాలు, కురాన్ గీతాలు, గ్రంథ్ సాహిబ్ పద్యాలు, బైబిల్ సూక్తులు పాలరాతిపై చెక్కి గాంధీ స్మారక చిహ్నం నెలకొల్ప దానికి కాశీ నగర కాంగ్రెస్ సంఘం తీర్మానించింది.

వాషింగ్టన్, జూన్ 7—

అమెరికా సైనికశాఖ మంత్రిగా గార్డన్ గ్రేను నియమించడానికి ప్రెసిడెంటు ట్రూమన్ నిశ్చయించాడని నేడుఅధికారరీత్యా ప్రకటించబడింది.

కెన్నెత్ రాయల్ గత నెలలో రాజీనామా యిచ్చినప్పటినుంచి గ్రే తాత్కాలిక సైనికశాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఇతడు ఇంతవరకు సైనికశాఖ ఉపమంత్రి.



ప్రకటన

"నా వద్దనుంచి" గ్రామకరణము మున్సబ్, సర్వేపరీక్ష పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను. నా పేర గుంటూరునుండి వ్రాయబడదు. బొబ్బిలి నాగభూషణరావు. (S/o. Late Lakshminarasimham) వాచేపల్లి పోస్టు గుంటూరు జిల్లా.

హెరిటేజ్ కోర్టు నాంగ్ (బాడ్ అయిల్ ఇంజను 8/9 అండ్ 10/11 హార్సు, 18/20 బ్లాక్ స్టోన్, జాజాపకం పి. డి బి. యస్. లైట్ (1949 మోడల్) 12/15 కిలోవాట్ మరియు 6 H.P. యార్. మర్. వలయునావారు మాడ్యా (ట్రేడింగ్ కంపెనీ 20, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాస్ 1 అని వ్రాయండి.



LUCAS

లూకాస్ ఆల్ ఇండియన్ సర్వీస్



దీనిలో చేరినవి...

లూకాస్ బ్యాటరీస్ మరియు ఆటోమొబైల్ ఎలెక్ట్రికల్ ఎక్విప్ మెంట్ సి. ఎ. వి. ఫ్యూయెల్ ఇంజక్షన్ సిస్టమ్స్. రోటాక్స్ ఎయిర్ క్రాఫ్ట్ ఎక్విప్ మెంట్. క్రిప్టన్ ఎలెక్ట్రికల్ గరాజ్ ఎక్విప్ మెంట్. లువాక్స్ షాక్ అబ్జార్బర్స్, డాంపర్స్.

బొంబాయి	15, న్యూ క్వీన్స్ రోడ్.	ఫోన్: 23301
కలకత్తా	46, వెల్లెస్లీ స్ట్రీట్.	ఫోన్: కల్. పి.కె. 2576-7
మదరాసు	పాతుల్లాస్ రోడ్డు, మౌంట్ రోడ్డు.	ఫోన్: 86941

Bombay
15, NEW QUEEN'S ROAD, PHONE, 23301
Calcutta
46, WELLESLEY STREET PHONE: CAL PK 2576-7
Madras
PATTULLOS ROAD, MOUNT ROAD, PHONE, 86941

ఇండియన్ సర్వీస్ లిమిటెడ్

LUCAS

బట్టలను కాపాడుడు

బట్టలు నేడు చాలా విలువైనవి. కావున 501 సబ్బుతో వాటిని జాగ్రత్తగా ఉతికితే అవి చాలాకాలము మన్నును. ఈ సబ్బులు ఎక్కువకాలము మన్నుటయేగాక వీటితో బట్టలు ఎక్కువ తెలుపుగావస్తాయి. అందుచే ఈ సబ్బులనువాడుట చాలా పొదుపైన పద్ధతి.

501 సబ్బులు

అన్ని చోట్ల తగ్గింపు ధరలకే దొరకును

★ 501 సబ్బులవల్ల ఖర్చు తగ్గును

★ బట్టలు కాపాడబడును

★ శ్రమ తగ్గును

మీ అభిమానపాత్రమగు 501 బారు ఎప్పుడు సగము సైజులో కూడ సగము ధరలకే దొరకును.

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

గ్రామస్థులచే గ్రామస్థుల సంక్షేమం నిమిత్తం గ్రామాల పరిపాలన

"విలేజ్ రిపబ్లిక్"ల సంస్థాపనకు మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు రూపొందించిన పథకం

మద్రాస్, జూన్ 8—

గ్రామ పరిపాలనను ప్రజాయత్తం చేయడానికీ, గ్రామసీమ పురోభివృద్ధి సాధనకు తగు శక్తిని, ఆర్థిక స్తోమతను గ్రామ పంచాయతీలకు కల్పించడానికీ మద్రాసు ప్రభుత్వం సిద్ధపరచిన పంచాయతీల బిల్లు పూర్తి పాఠం నేడు ఫోర్టు సెయింటు జార్జి గెజెట్‌లో ప్రకటించబడింది.

అప్పుడో 71 పుటలు వుండిన ఈ బిల్లులో 135 క్లాజులు, నాలుగు షెడ్యూళ్ళు కలవు.

బిల్లును ప్రవేశపెట్టడానికి గల కారణాలు దాని ఆశయాలు ఈ క్రింది విధంగా వివరించబడ్డాయి:—

ప్రస్తుతం అమలులోగల 1920 వ సంవత్సరపు మద్రాసు లోకల్‌బోర్డుల చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలపై ఒకవైపున జిల్లాబోర్డుల ఆధ్వర్యం మరొకవైపున లోకల్‌బోర్డ్సు, మునిసిపల్ కౌన్సిల్సు ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంకూడా వుంటున్నది.

ఈ విధంగా ద్వివిధమైన ఆధ్వర్యంక్రింద పని చేయవలసి రావడంవల్ల పంచాయతీల పరిస్థితి సంతృప్తికరంగా వుండడానికి వీలులేక పోతున్నది. ఈ ఉమ్మడి అజమాయిషీ విధానం సమర్థంగా పనిచేయడంలేదని అన్నియుజిల్లి హయాంకాలంలో ప్రభుత్వానికి నివేదించబడింది. అంతకు, పంచాయతీలను 1920 వ సంవత్సరపు లోకల్‌బోర్డ్సు చట్టం ఆధ్వర్యంక్రిందనుంచి తప్పించి, ప్రత్యేకంగా ఒక చట్టాన్నిచేసి గ్రామ పంచాయతీలను జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంక్రింద వుంచడం అవసరమని నిర్ణయించారు. తదనుగుణంగా వేరే 93 వ సెక్షన్‌క్రింద జరిగిన పరిపాలనకాలంలో గవర్నర్ 1946 వ సంవత్సరపు మద్రాసు గ్రామ పంచాయతీల చట్టాన్ని నిర్మించవేశారు. అనంతరం మంత్రివర్గం పదవిలోనికి వచ్చినపిమ్మట ఈ చట్టంలోని నిబంధనలు సమ్నిటిని పునః పరిశీలించి, పంచాయతీలు నిజంగా ప్రజాస్వామిక సంస్థలుగా పనిచేయ గలగాలంటే అవి జిల్లా బోర్డు, మునిసిపల్ కౌన్సిళ్ళు యిన్‌స్పెక్టర్ కంట్రోల్ క్రిందవుండరాదని, శాంతిభద్రతల భంగం కలగకుండా తగుచర్యలను తీసుకోవడం, ఆస్తి ప్రాజెక్టు మున్నగు అత్యవసర విషయాలలో మాత్రమే పంచాయతీలపై జిల్లా కలెక్టర్లకు కంట్రోల్ వుండాలని, 1888 వ సంవత్సరపు మద్రాసు విలేజ్ కోర్టుల చట్టంప్రకారం కొన్ని పంచాయతీలకు పంచాయతీకోర్టులుగా వ్యవహరించే అధికారం యివ్వబడాలని, సాధ్యమైనంతవరకు పంచాయతీల ఎగ్జిక్యూటివ్ అఫీసర్లకు 1908 వ సంవత్సరపు ఇండియన్ రిజిస్ట్రేషన్ చట్టంక్రింద దస్తావేజులను రిజిస్ట్రేషన్ చేసే అధికారం యివ్వబడాలని ప్రభుత్వం నిర్ణయించింది.

1946 వ సంవత్సరపు మద్రాసు గ్రామ పంచాయతీల చట్టంలోని 1948 ఏప్రిల్‌లో కాల దోషం పట్టినపిమ్మట, అవసరమైన మార్పులతో ఈ చట్టంలోని పై నిబంధనలను పునరుద్ధరిస్తూ, వాటికి ఈ క్రింది వాటినికూడా జతపరచడానికి మంత్రివర్గం నిర్ణయించింది.

చట్టానికి ప్రాతిపదిక సూత్రాలు

(1) 500 మందిగాని, అంతకంటె ఎక్కువమందిగాని జనసంఖ్యగల ప్రతి గ్రామానికీ ఒక పంచాయతీ వుండాలి. 500 మంది కంటె తక్కువ జనాభాగల గ్రామాలను వాటి పరిసర గ్రామంతో గాని, గ్రామాలతోగాని చేర్చి వ్యవహరించాలి.

(2) 5,000 మందిగాని, అంతకంటె ఎక్కువగాని జనాభాకలిగి, సాలీనా 10,000 రూపాయలకు పైబడి ఆదాయంవచ్చే పంచాయతీలు మొదటి తరగతి పంచాయతీలుగాను, తక్కినవి రెండవ తరగతి పంచాయతీలుగాను పరిగణించ బడాలి.

(3) పంచాయతీలలో స్థానాలను ప్రత్యేకించే విధానం రద్దు గావించబడాలి.

(4) కొన్ని మైనారిటీవర్గాల ప్రతినిధులకు, స్త్రీ సభ్యురాండ్రకు యివ్వబడే స్థానాలు మొత్తం ఒక్కొక్క పంచాయతీలో మూడుకంటె అధికంగా వుండరాదు.

(5) గ్రామపెద్ద ఎన్నికలలో పోటీకి అభ్యర్థిగా నిలువరాదు. అయితే, అతడు వోటింగు హక్కు లేకుండా పంచాయతీలో ఎక్స్-అఫీషియో సభ్యుడుగా వుంటాడు. ఇతర ప్రభుత్వోద్యోగులెవరూ కూడా పంచాయతీలలో సభ్యులుగా వుండకూడదు.

(6) పంచాయతీ అధ్యక్షుణ్ణి గ్రామంలోని వోటర్లందరు కలిసి ఎన్నుకోవాలి. ఉపాధ్యక్షుడు మాత్రం పంచాయతీ సభ్యులచే ఎన్నుకోబడాలి.

(7) పంచాయతీ ఆమోదించిన ఏ తీర్మానమైనా అమలు జరపడానికి వీలులేదని పంచాయతీ అధ్యక్షుడు భావించే పక్షంలో అట్టి తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపి దానిని అమలు జరపడమా, మానడమా అనే విషయమై ప్రభుత్వం నుంచి ఉత్తరువులను పొందాలి.

(8) ప్రతి మొదటి తరగతి పంచాయతీకి, నోటిఫై చేయబడిన ప్రతి రెండవ తరగతి పంచాయతీకి ఒక్కొక్క ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వుంటాడు.

(9) కొన్ని పంచాయతీలు ఒక్కొక్కటి కూటంగా చేరి తమకు అవసరమైన వైద్యాలయాలు, రీడింగు రూములు మున్నగు సంస్థలను స్థాపించుకొని వాటికయే ఖర్చులను ఉమ్మడిగా భరించాలి.

(10) పంచాయతీలకు ఇండ్లపన్ను, వృత్తి పన్ను, ఇండ్లపన్ను విధించే అధికారం వుంటుంది. లోకల్‌బోర్డులు, మునిసిపల్ కౌన్సిళ్ళ ఇన్‌స్పెక్టర్ అనుమతిని పొంది పంచాయతీలు గ్రామంలో అమ్మకానికి వచ్చిన సరుకుపైన, వాటి వినియోగం, అమ్మకాలపైన పన్నును, ఆక్రమిత భూములపై వాటి సాలీనాశిస్తు విలువపై రూపాయికి మూడుపైసలు చొప్పున భూమిపన్నును, వ్యవసాయపు భూములపై పన్నును కూడా విధించవచ్చు.

(11) రెండవ తరగతి పంచాయతీలకు గ్రాంటుల నిచ్చేనిమిత్తం రాష్ట్రంలో భూములవల్ల వచ్చే రెవిన్యూ మొత్తంనుంచి నూటికి 12½ వంతులకు తక్కువకాకుండా రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకిస్తుంది.

2. పై నిర్ణయాలను బిల్లు అనుసరిస్తుంది.

విశిష్ట విషయాలు

3. బిల్లులోని ఈ క్రింది విశిష్ట విషయాలు గమనించ తగ్గవి:—

(1) ఒక్కొక్క పంచాయతీలో ఎన్నుకోబడిన సభ్యుల సంఖ్య మొత్తం అయిదుకంటె తక్కువగాగాని, 15 కంటె ఎక్కువగాగాని వుండకూడదు. ఆయా గ్రామాలలోని జనసంఖ్యను బట్టి వాటి పంచాయతీలలో వుండవలసిన సభ్యుల సంఖ్యను నిర్ణయించి లోకల్‌బోర్డుల ఇన్‌స్పెక్టర్ ప్రకటిస్తారు.

(2) సర్వ సామాన్యంగా పంచాయతీలకు మూడేసిఏళ్ళకు ఒకసారి ఎన్నికలు జరగవలసివున్నది.

(3) రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల ఆధీనంలో వున్న రహదార్లు, జిల్లాబోర్డు ఆధ్వర్యం క్రింద వుండే రోడ్లు తప్ప గ్రామంలోవుండే తక్కిన అన్నిరోడ్లు కూడా దాని పంచాయతీ అధికారం క్రిందే వుంటాయి.

(4) ఒక పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ఆధ్వర్యంక్రింద వుండేవితప్ప తక్కిన అన్ని నిడుముత్తిన పీటపారుడం సౌకర్యాలు, కాలువలు, బావులు, చెరువులు, గ్రామం ఉమ్మడి ఆస్తులన్నీ కూడా పంచాయతీ అధికారంక్రిందే వుంటాయి.

(5) గ్రామానికి చెందిన అడవులపైన, ధర్మాదాయ సంస్థలపైన అధికారం పంచాయతీలకు అప్పగించబడడానికి సంబంధించి బిల్లులో ప్రత్యేక నిబంధనలు గలవు.

(6) పంచాయతీ నిర్వహణ క్రమం రెండు విధాలుగా విభాగించబడింది. మొదటిది, గ్రామంలోని రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, మురుగుపీటి పారుదల, దీపాలు, గ్రామ పారిశుద్ధ్యం, మంచినీటి వసతులు మున్నగు దట్టరీత్యా తప్పనిసరిగా నిర్వర్తించవలసిన విధులతో కూడినది. రెండవది, అవసరాన్ని, అవకాశాన్నిబట్టి ప్రాథమికవిద్య, గ్రంథాలయాలు, మార్కెట్టులు, ఇండ్లునిలిచే స్థలాలు, కుటీర పరిశ్రమలు, వైద్యాలయాలు మున్నగువాటి స్థాపన, వాటి నిర్వహణ.

(7) రాష్ట్రంలోగల అన్ని పంచాయతీల నిర్వహణ క్రమాన్నికూడా లోకల్‌బోర్డుల ఇన్‌స్పెక్టరు అజమాయిషీ చేస్తారు. ఒక్కొక్క రెవిన్యూ జిల్లాకు ఒకజిల్లా పంచాయతీ ఆఫీసర్‌ను, ఒకర్నిగాని, అంతకంటె ఎక్కువ మందినిగాని డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్లను పంచాయతీల నిర్వహణను తనిఖీచేసే నిమిత్తం అవసరమని తోచేపక్షంలో ఇంకా యితర ఆఫీసర్లను కూడా ప్రభుత్వం నియమించవచ్చు. పంచాయతీల తనిఖీ, అజమాయిషీలకు అయ్యే యావత్తు ఖర్చును రాష్ట్రప్రభుత్వమే భరిస్తుంది.

4. ఈ బిల్లుకు అనుగుణంగా 1920 వ సంవత్సరపు మద్రాసు లోకల్‌బోర్డుల చట్టం, 1939 వ సంవత్సరపు మద్రాసు ప్రజారోగ్య చట్టంకూడా సవరించబడ్డాయి.

ప్రధాన సూత్రాలు

బిల్లులోని ప్రధాన సూత్రాలు క్రింద పేర్కొనబడుతున్నాయి.

(1) కార్యనిర్వాహకాధికారి అనగా 29 వ సెక్షన్ 1 వ సబ్‌సెక్షన్ప్రకారం గెజెట్‌లో ప్రకటింపబడిన మొదటి తరగతికి చెందిన, లేక తదితర పంచాయతీల కార్యనిర్వాహకాధికారి. అతడు లేనప్పుడు పంచాయతీ అధ్యక్షుడు అని అర్థం.

(2) ఇతర పంచాయతీల విషయంలో వాటి అధ్యక్షులు.

కార్యనిర్వాహకాధికారి అనగా పంచాయతీ యొక్క కార్యనిర్వాహకాధికారి.

ఇన్‌స్పెక్టర్ అనగా మునిసిపల్ కౌన్సిళ్ళ, లోకల్‌బోర్డుల ఇన్‌స్పెక్టరు లేక ఇన్‌స్పెక్టరు విధులలో వేటినైనా నిర్వహించవలసినదిగా ఈ చట్టం క్రింద ప్రభుత్వంచే అధికారం యివ్వబడిన యితర అధికారి.

500 జనాభా గలిగిన ప్రతి రెవిన్యూ గ్రామాన్ని ఈ చట్టం విధుల నిర్వహణకు ఒక గ్రామంగా పేర్కొంటూ ఇన్‌స్పెక్టరు ప్రకటన చెయ్యాలి.

ఏ రెవిన్యూ గ్రామంలోనైనా 500 లకు తక్కువ జనాభావుంటే, ఆ గ్రామాన్ని దానికి అంటివున్న యితరగ్రామం, లేక గ్రామాలతో కలిసి ఈ చట్టం క్రింద ఒక గ్రామంగా ప్రకటిస్తూ ఇన్‌స్పెక్టరు దానికొక పేరుకూడా సూచించాలి. ఇలా కలిపి వేయబడిన గ్రామాల జనాభా 500 లకు తక్కువ వుండకూడదు.

ఇన్ని గ్రామంనుంచి ఇన్‌స్పెక్టరు ఒక ప్రకటన ద్వారా ఏదైనా రెవిన్యూగ్రామాన్ని విడదీసి, దానిని మరొక పంచాయతీ గ్రామంలో కలపవచ్చు. పై ప్రకటనలో పేర్కొనబడిన తేదీ లగాయతు ప్రతిగ్రామానికి ఒక పంచాయతీ ఏర్పరచాలి.

తరగతుల విభజన

5,000 జనాభా కలిగి రు 10,000 లకు తక్కువ లేకుండా ఆదాయం వచ్చేవాటిని మొదటి తరగతి పంచాయతీలుగా ప్రభుత్వం ప్రకటించాలి.

ఇతర పంచాయతీలను రెండవ తరగతి పంచాయతీలుగా గుర్తించాలి.

అధ్యక్షుడు, ఎక్స్ అఫీషియో సభ్యులు, ఇందులో చెప్పబడిన విధంగా నియమించబడిన లేక కో ఆప్ట్ చేసుకోబడిన సభ్యులు కాక ఒక పంచాయతీలో ఎందరు సభ్యులు వుండవలసినది యిన్‌స్పెక్టరు ప్రకటించాలి. ఈ సభ్యుల సంఖ్యను జనాభా ననుసరించి నిర్ణయించాలి. వీరి సంఖ్య ఎప్పుడు 5 గురికి తక్కువగాని, 15 మందికి ఎక్కువ కాని వుండకూడదు.

ఎక్స్ అఫీషియో సభ్యులు, చట్టంలో చెప్పిన విధంగా కో ఆప్ట్ చేసుకోబడిన లేక నియమించబడిన సభ్యులు మినహా మిగతా సభ్యులు చట్టం ప్రకారం ఎన్నుకోబడాలి.

ఒక పంచాయతీలోని ప్రతిరెవిన్యూ గ్రామ మునసబు ఆ పంచాయతీలో ఎక్స్ అఫీషియో సభ్యుడుగా పరిగణింపబడతాడు. కాని, అతనికి పంచాయతీ వోటింగులో ఓటింగు అధికారం వుండదు.

నియమించబడు సభ్యులు

ఈ చట్టంలో పేర్కొనబడిన విధంగా ముస్లింలు, ఇండియన్ క్రిస్టియన్లు, షెడ్యూల్డు తరగతులు లేక స్త్రీలనుంచి ప్రతి పంచాయతీ ముగ్గురు సభ్యులకు మించకుండా కో-ఆప్ట్ చేసుకోవాలి. ఇలా కో-ఆప్ట్ చేసుకోబడిన సభ్యుల పేర్లు ఓటర్లలిస్టులో నమోదైవుండాలి.

పైన చెప్పిన విధంగా ఏ పంచాయతీ ఐనా ఒక సభ్యుని కో ఆప్ట్ చేసుకొనక తప్పితే పంచాయతీ సభ్యుడుగా వుండటానికి అర్హుడైన వ్యక్తిని యిన్‌స్పెక్టరు సభ్యునిగా నియమించాలి.

ఇలా కో ఆప్ట్ చేసుకోబడిన, లేక నియమించబడిన సభ్యునిస్థానం ఖాళీ అయితే తిరిగి ఆ స్థానాన్ని కో ఆప్షన్ ద్వారాగాని, నియామకం ద్వారాగాని భర్తీ చేయాలి.

కో ఆప్ట్ చేసుకోబడిన, లేక నియమించబడిన సభ్యులకు మరొక సభ్యుని కో ఆప్ట్ చేసుకొనే సందర్భంలో ఓటింగు అధికారం వుండదు.

పంచాయతీ సభ్యుల ఎన్నికలు జరిపేటప్పుడు ఆ పంచాయతీని సంప్రదించినతర్వాత ఆ గ్రామాన్ని నాలుగు వార్డులకు తక్కువకాకుండా విభజిస్తూ, ఆయావార్డులకు ఎన్నుకోవలసిన సభ్యులసంఖ్యను సూచిస్తూ యిన్‌స్పెక్టర్ ఒక ప్రకటనచెయ్యాలి. ఏ వార్డుకు ముగ్గురికంటె ఎక్కువ సభ్యులు వుండకూడదు.

సాధారణఎన్నికలలో ఎన్నుకోబడిన సభ్యులు పంచాయతీ స్థానాలు ఖాళీగా ప్రకటింపబడిన తేదీ నుంచి, వేరు విధంగా ప్రకటింపబడితేతప్ప మూడు సంవత్సరాలకాలం సభ్యులుగా వుంటారు.

ఈ చట్టంలో పేర్కొనబడిన విధంగా ప్రతి పంచాయతీ ఎన్నికలకోసం ఓటు వేయడానికి అర్హులైన వారి పేర్లపట్టికను తయారుచేసి ప్రకటించాలి. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆయా అధికారులచే ఇలా ప్రకటింపబడిన పట్టికను సవరించాలి.

ఆ యా పంచాయతీ గ్రామాలకు సంబంధించిన ప్రాంతీయ, లేక ప్రత్యేక నియోజకవర్గాలనుంచి మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నుకోబడటానికి అర్హులైనవారి పేర్లన్నీ పంచాయతీ ఎన్నికల పట్టికలో చేర్చబడాలి.

పంచాయతీ ఓటర్ల పట్టికలో ఒక వ్యక్తిపేరు ఒకసారికంటె ఎక్కువసార్లు నమోదుచేయరాదు. మతి స్థిమితం లేకపోయినా, మూగ, చెవుడు లేక కుష్ఠువ్యాధిపున్నా అట్టివ్యక్తులు ఓటు చేయడానికి అర్హులుకారు.

అభ్యర్థుల యోగ్యతలు

ఓటర్ల పట్టిక నమోదుకానివారు అభ్యర్థులుగా వుండటానికి వీలులేదు.

గ్రామమునసబు, కరణం, గ్రామసేవకుడు, తదితర ప్రభుత్వ ఉద్యోగులు, వీరిలో ఎవ్వరు ఎన్నికసభ్యులుగాగాని, కో-ఆప్ట్ చేసుకోబడిన లేక నియమించబడిన సభ్యులుగా గాని వుండటానికి వీలులేదు.

రాజకీయ కారణాలకుగాని, లేక అవినీతికి సంబంధించని యితర నేరాలకుగాని కాకుండా ఏవ్యక్తి

అయినా ద్వీపాంతరవాసం, లేక ఆరుమాసాలకు తక్కువకాని శిక్ష విధింపబడినప్పుడు (ఆ శిక్ష రద్దుచేయడంగాని, తగ్గించడంగాని జరగనప్పుడు) శిక్ష అనుభవిస్తున్న కాలంలోను, తర్వాత ఆయుదు సంవత్సరాలవరకు ఆ వ్యక్తి సభ్యుడుగా వుండటానికి అర్హుడుకాడు.

మతి స్థిరంలేనివారు, చెవుడు, మూగ రెండూ వున్నవారు, కుష్ఠురోగి, ఇన్‌సాల్వెంటులు, ఈ చట్టం నిబంధనల ప్రకారం అనుమతించబడితే తప్ప పంచాయతీ పను లకు సంబంధించి చేసుకోబడిన కంట్రాక్టులో సంబంధం వున్నవారు, పంచాయతీ తరపున కేసులలో డబ్బు పుచ్చుకొని వాదించడానికి నియమించబడిన, లేక దానికి వ్యతిరేకంగా పని చేస్తున్న లాయర్లు, పంచాయతీ ఉద్యోగి లేక నౌకరు, పంచాయతీ ఏరియాపై అధికారం కలిగిన గౌరవ మేజిస్ట్రేటు, పదవీకాలం పూర్తికానటువంటి లేక ప్రారంభంకానటువంటి పంచాయతీ సభ్యుడు, అప్పటికి సభ్యుడుగా వున్నవాని నౌకరు, యజమాని, పైఅధికారి, క్రింది వుద్యోగులలో ఎవరుగాని, నోటీసుద్వారా తెలియపరచినప్పటికి ఆ సంవత్సరంలోగాని, అంతకు ముందు సంవత్సరంలోగాని పంచాయతీకి యివ్వవలసిన బిల్లును చెల్లించకుండా వాకి పడివున్నవారు ఎన్నికలలో అభ్యర్థులుగా నిలవడానికి అర్హులుకారు.

అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు

ప్రతి పంచాయతీకి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు వుంటారు. పంచాయతీ వోటర్ల జాబితాలో పున్న వ్యక్తుల తమలో ఒకరిని అధ్యక్షుడుగా ఎన్నుకుంటారు.

ఈ సబ్‌సెక్షన్‌క్రింద జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడు ఎన్నుకోబడక పోయినట్టయితే కొత్త ఎన్నికలు జరగాలి.

పంచాయతీ సభ్యుల ఎన్నికలు జరిగే సమయంలోనే, ఆ స్థలంలో అధ్యక్షుని ఎన్నికకూడా జరగవచ్చు.

ఈ పంచాయతీ చట్టంలో పేర్కొనబడిన, పేర్కొనబడున్న పరిస్థితులలో మినహాయించి, సాధారణంగా అధ్యక్షుని పదవీకాలం మూడు సంవత్సరాలు.

క్రిందిషరతులకు లోబడి మామూలుగా ఖాళీ అయ్యే అధ్యక్ష స్థానాన్ని ఎన్నికల ద్వారా భర్తీ చేయవచ్చు, అలాటి ఖాళీని పూర్తిచేయడానికి ఎన్నుకోబడ్డ అధ్యక్షుడు, తాను ఎవరి స్థానంలో ఎన్నుకోబడ్డాడో, వారి పదవీ కాలంవరకే పని నిర్వహించాలి.

ఇన్‌స్పెక్టర్ ప్రత్యేకంగా పొడగించవచ్చు తక్కిన సమయాలలో అధ్యక్షుని ఎన్నికకు నిర్ణయించిన తేదీకి మూడువెలల లోపుగా జరగకూడదు.

అధ్యక్షుడు పంచాయతీ అధికార సభ్యుడుగా వుంటారు. పంచాయతీ సమావేశాలలో వోటు వేసే హక్కు ఆయనకు వుంటుంది.

ఉపాధ్యక్షుడు పంచాయతీ సభ్యుల నుంచే ఎన్నుకోబడుతాడు.

(1) ఉపాధ్యక్షుని ఎన్నికల ఏర్పాట్లు జరపడానికి (2) పంచాయతీని సమావేశ పరచడానికి (3) పంచాయతీ రికార్డులను పరిశీలించడానికి, (4) తన విధులను నిర్వర్తించి అధికారాలన్నింటినీ వినియోగించుకొనడానికి అధ్యక్షునికి అధికారంవుంటుంది.

అధ్యక్షుని స్థానం ఖాళీ అయ్యేపక్షంలో నూతన అధ్యక్షుని ఎన్నిక జరిగేటంతగు ఉపాధ్యక్షుడే ఆ పదవిని నిర్వహిస్తాడు.

అధ్యక్షుడు 15 రోజులకుపైగా స్థానికంగా హాజరుకాకపోయినా, తన విధులను నిర్వహించడంలో అసమర్థుడైనా, ఈ రెండు పరిస్థితులలోను ఉపాధ్యక్షుడే అధ్యక్షుని విధులను నిర్వహించవలసి వుంటుంది.

అధ్యక్షుడుగాని, ఉపాధ్యక్షుడుగాని ఏకారణంచేతనన్నా, ఈ చట్టంప్రకారం నిర్దేశించిన తమ విధులను నిర్వహించలేక పోతున్నారనో, అధికారాలను చెలాయించలేక పోతున్నారనో ఇన్‌స్పెక్టరుకు తోచినపక్షంలో, ఈ చట్టంలోగాని, నియమ నిబంధనలలోగాని నిమిత్తంలేకుండా అధ్యక్షోపాధ్యక్షులకు భిన్నులైన సభ్యులను నిర్దిష్ట కాలంవరకు అధ్యక్షోపాధ్యక్షుల విధులను నిర్వహించ వలసిందని ఆయన వ్రాతమూలకమైన వుత్తర్వు జారీచేయవచ్చు.

పంచాయతీ నిధినుంచి పంచాయతీ సభ్యులకు ఎట్టి మొత్తమూ ముట్టదు. ఏ హోదాలో ఎంత సేవచేసినా జీతంగాని, ఇతరంగాని పుండవు.

కార్యనిర్వహణాధికారులు

మొదటి తరగతిది, రెండవ తరగతిది అని నిర్దేశిస్తున్న పంచాయతీలకు ప్రభుత్వం కార్యనిర్వహణాధికారులను (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు) నియమిస్తుంది.

కార్యనిర్వహణాధికారులు నియమించబడని పంచాయతీలలో అధ్యక్షుడే చట్టంలో నిర్దేశించబడిన నిబంధనలకు లోబడి కార్యనిర్వహణాధికారి విధులను నిర్వహిస్తాడు.

పంచాయతీల వర్గీకరణ. కార్యనిర్వహణాధికారిని నియమించే విధానం, ఉద్యోగపు షరతులు, జీతం భత్యం, క్రమశిక్షణ, ప్రవర్తన మున్నగు వాటిని నిర్దేశించడానికి ప్రభుత్వానికి అధికారం వుంటుంది.

(1) పంచాయతీల నిర్ణయాలను అమలు జరపడం, (2) పంచాయతీలోని అధికారులను, సేవకులను అదుపులో పెట్టుకోడం, తన విధులను నిర్వహించి, తనకు గల అధికారాలను చెలాయించడం కార్యనిర్వహణాధికారి కర్తవ్యాలు. పంచాయతీ ఆమోదించిన తీర్మానాలలో దేనినన్నా అమలు పరచనవసరం లేదని అధ్యక్షుడు అభిప్రాయపడేటట్లయితే ఈ సంగతిని కార్యనిర్వహణాధికారి ప్రభుత్వానికి తెలియపరచాలి. ఈ సందర్భంలో ప్రభుత్వానిదే తుది నిర్ణయం కాగలదు.

చట్టంలో పేర్కొనబడిగల నిబంధనలకు లోబడి కార్య నిర్వహణాధికారి తన విధులను పంచాయతీలోని అధికారికో, ఉద్యోగికో, తక్కిన ప్రభుత్వాధికారులకో వ్రాతమూలంగా అప్పగించవచ్చును.

సిబ్బంది

పంచాయతీ సిబ్బందిని నియమించడం; మార్చడం, సంఖ్యను నిర్ణయించడం, కార్యనిర్వహణాధికారి విషయంలో తప్ప తక్కిన పంచాయతీ అధికారులు, ఉద్యోగుల జీతం భత్యములు, గ్రేడులను నిర్ణయించడం మున్నగువాటిని చట్టంలో పేర్కొనబడున్న నియమనిబంధనలకు లోబడి పంచాయతీ ఇన్‌స్పెక్టరే చేస్తారు.

రెండు పంచాయతీలుగాని, అంతకు మించిన పంచాయతీలుగాని నియమ నిబంధనలకు లోబడి ఒకే ఉద్యోగిని సమాన విధుల నిర్వహణకో, వివిధ కార్యనిర్వహణకో నియమించుకొనవచ్చును.

ఈ పంచాయతీ చట్టం, మద్రాసు మునిసిపాలిటీల చట్టం (1920) మద్రాసుజిల్లా బోర్డుల చట్టం (1920) - వీటితో నిమిత్తం లేకుండా, ఒక పంచాయతీకి సంబంధించిన అధికారిని కాని, ఉద్యోగిని గాని, (1) పంచాయతీల ఇన్‌స్పెక్టర్ వేరే పంచాయతీకి బదిలీ చేయవచ్చు. (2) మద్రాసు జిల్లా బోర్డు చట్టం ప్రకారం నెలకొన్న జిల్లాబోర్డుకు గాని, మునిసిపల్ చట్టం ప్రకారం నెలకొన్న మునిసిపాలిటీకిగాని వారిని ప్రభుత్వం బదిలీ చేయవచ్చు.

ప్రతి పంచాయతీ సమావేశంలో జరిగిన కార్యక్రమ నివేదిక, ఈ సమావేశాలలో అభిప్రాయ భేదాలు కలిగేపక్షంలో వాని వివరాలు, సమావేశం జరిగిన 48 గంటలలోగా అధ్యక్షునికి చేరాలి. వాటిని అధ్యక్షుడు మూడురోజులలోగా ఇన్‌స్పెక్టరుకు అందజేయాలి.

కంట్రోల్

రాష్ట్రంలోని పంచాయతీ అన్నింటిపై పర్యవేక్షణ పరిపాలనను ఇన్‌స్పెక్టరు కొనసాగించాలి. జిల్లాకు ఒకరిద్దరు పంచాయతీ ఆఫీసర్లను, ఒకరిద్దరు డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించవచ్చు. పంచాయతీ ఆఫీసర్ల జీతాలు, సిబ్బంది జీతాలు రాష్ట్రపు ఆదాయంనుంచి చెల్లించబడతవి.

ఇన్‌స్పెక్టరుగాని, ఆఫీసరుగాని, ప్రభుత్వమున్నా లేక ఇన్‌స్పెక్టరన్నా, నియమించినవ్యక్తిగాని, ప్రజాహిత కార్యవిషయంలో పంచాయతీకి ఉత్తరువులివ్వవచ్చు. (1) పంచాయతీ నిర్ణయాన్ని అమలుచేయడానికి, జారీచేసిన ఉత్తరువులుకాని, లైసెన్సులుకాని, అనుమతినిగాని రద్దుచేయడానికి, చేయనున్న పనినికాని, చేస్తున్న పనినికాని ఆపివేయడానికికూడా ఆయన వ్రాతమూలకంగా ఉత్తరువు రువు పంపవచ్చు.

అధ్యక్షుని తొలగింపు

అధ్యక్షుడుగాని, ఉపాధ్యక్షుడుగాని, ఈ చట్టంలోని నిబంధనలనో, ఉపనిబంధనలనో, బుద్ధిపూర్వకంగా వుల్లంఘిస్తున్నారని కాని, తమ అధికారాలను దుర్వినియోగపరుస్తున్నారని గాని సందేహం కలిగేపక్షంలో ఇన్‌స్పెక్టర్ ప్రకటన ద్వారా నిర్దిష్టమైన తేదీనాటినుంచి వారిని వారి పదవులనుంచి తొలగించవచ్చు.

ఏ పంచాయతీ అయినా తన విధులను సమర్థతతో నిర్వహించడంలేదనికాని, విధి నిర్వహణలో తరచు తప్పులు చేస్తున్నదనికాని, తన అధికారాలను దుర్వినియోగ పరుస్తున్నదనిగాని ప్రభుత్వం అభిప్రాయపడినప్పుడు (1) ఒక ప్రకటనద్వారా ఆ పంచాయతీని నిర్దిష్టమైన తేదీనుంచి రద్దుచేసి, దాని స్థానంలో వెంటనే కాని, క్రమంగాకాని మరొకదానిని నెలకొల్పవచ్చు. (2) లేక, పంచాయతీకి చెందిన కొన్ని అధికారాలను ప్రభుత్వం ఇదివరకే రద్దుచేయనిపక్షంలో - రెండేండ్లకు మించకుండా రద్దు చేయవచ్చు.

పంచాయితీల అధికారాలు, విధులు

తన ఆదాయం పరిమితికి లోబడి క్రింది విషయాలకు సంబంధించినంతవరకు గ్రామం అవసరాలకోసం పరసమైన మొత్తాన్ని ఖర్చుపెట్టడం కూడా ఈ పంచాయతీల విధులలో ముఖ్యమైనవి

(ఎ) గ్రామంలో పబ్లిక్ రోడ్ల నిర్మాణం, మరమ్మతులు వగైరా. (జిల్లా రోడ్లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన హైవేస్‌గా ప్రకటించబడిన వాటికి ఇది వర్తించదు.) వంతెనలు, తూములు, రోడ్లు వగైరా వాటిని నిర్మించడం; మరమ్మతు చెయ్యడం.

(బి) పబ్లిక్ రోడ్లు, ఇతరత్రా పనికుండే ప్రాంతాలు వీటిలో దీపాలు వెలిగించడం. (సి) మురుగునీటికాలువలు నిర్మించడము, మురుగునీటి వినియోగం (డి) రోడ్లు, వీధులు తుడవడం, పెంటకుప్పలు ఎత్తి పారపోయించడం, నాగజెముడు మున్నగు అడవి మొక్కలను నరికించి వెయ్యడం, వాడుకలోలేని పాతబావులు, మురికి గుంటలు, గోతులు, పల్లాలు వగైరా పూడిపించి మట్టం చేయించడంతోపాటు గ్రామారోగ్యాన్ని కాపాడడానికి అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవడం. (ఇ) పబ్లిక్ పాయిఖానాలను ఏర్పాటుచేయడం, పబ్లిక్ పాయిఖానాలతోపాటుగా ప్రైవేటు వాటినికూడాఎప్పటికప్పుడు శుభ్రంచెయ్యడానికితగుఏర్పాట్లుచెయ్యడం (యఫ్) శ్మశానాలను ఏర్పాటుచేయడం. (జి) నూతులు త్రవ్వించడం, మరమ్మతు చేస్తూవుండడం, చెరువులు, కొనేర్లు వగైరా కొత్తవి త్రవ్విస్తూ వుండడం, పాతవి మరమ్మతు చేస్తూవుండడంద్వారా ప్రజలకు స్నాన పానములకు, మంచినీటి వసతి ఏర్పాట్లు చేయడం, వాటర్‌వర్క్సు నిర్మించి, మరమ్మతు చేస్తూవుండడం, (హెచ్) అంటువ్యాధులు రాకుండాను, వస్తే చికిత్సచేయడానికి తగు ఏర్పాట్లు చేయడం, మలేరియావంటి వ్యాధుల సందర్భంలో ప్రభుత్వం జారీచేసే ఉత్తరువులను అమలు జరపడం,(ఐ) ఈచట్టం అమలులోకి రాకపూర్వం పబ్లిక్ వర్క్సుడిపార్టుమెంటు ఆధీనంలోవున్న ఇరిగేషన్ చెరువులు వగైరా సాగుబడికి పుపకరించే వాటన్నింటిని ఎప్పటి కప్పుడు మరమ్మతు

చేస్తూ ఎల్లప్పుడూ ఉపయోగకరంగా వుండేటట్లు చూడడం ఈ పంచాయతీల విధులు.

గ్రామం అవసరాలదృష్ట్యా క్రింద పేర్కొనబడిన విషయాలకు సంబంధించినంతవరకు అవసరమని తోచిన నియమాలనేర్పరచుకొని తగు చర్యలు తీసుకోవచ్చును.

(ఎ) గ్రామంలో జిల్లా రోడ్లకు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు చెందిన రోడ్లకు ఇరుప్రక్కలా చెట్లను నాటి పెంచడం(బి) జిల్లా మార్కెట్టులుగా పేర్కొనబడినవి మినహా, ఇతర మార్కెట్టులను నిర్మించడం, నిర్వహించడం, జిల్లా అంతటికి సంబంధించిన సంతలు, సంబంధాలుగా పేర్కొనబడినవి మినహా మిగతా సంతలు, సంబంధాలు వాటన్నింటిని అదుపు చెయ్యడం. (డి) కాదులు, బండ్లు వగైరాలు ఆగే చోట్లు ఏర్పరచి, నిర్వహించడం పబ్లిక్ గొడ్ల పాకల్ని నిర్మించడం, నిర్వహణ, (ఇ) కసాయి ఖానాలను నిర్మించి నిర్వహించడం, (యఫ్) జిల్లాబోర్డు సత్రాలుగా పేర్కొనబడినవి మినహా ఇతరత్రా సత్రాలను నిర్మించడం, నిర్వహించడం, (జి) గ్రామనివేశన స్థలపుస్థానాన్ని పెంపుచేస్తూ గృహనిర్మాణాన్ని సక్రమపద్ధతులలో అదుపుచెయ్యడం (హెచ్) జనన, మరణాలను నమోదుచెయ్యడం. (ఐ) వ్యవసాయ పద్ధతులను అభివృద్ధిచేసి, వ్యవసాయ ప్రదర్శనాలు జరపడం.(జె) గృహపరిశ్రమలను స్థాపించి, ప్రోత్సహించడం. (కె) ప్రాథమికపాఠశాలలను స్థాపించి ప్రోత్సహించడం.

(1) జిల్లా బోర్డు లైబ్రరీలుగా పేర్కొనబడినవి మినహా, ఇతరత్రా పఠనమందిరాలను, గ్రంథాలయాలను నిర్వహించడం. (యం) రేడియో రిసీవర్లను ఏర్పాటుచేసి, నిర్వహించడం. ఆటస్థలాలు, ఆటల క్లబ్బులు, వ్యాయామ కేంద్రాలను స్థాపించి, నిర్వహించడం (యన్) అన్నత్రులను స్థాపించి నిర్వహిస్తూవుండడం, అందులో పనిచేసే వైద్యులకు సబ్సిడీలు ఇస్తూవుండడం.

(ఓ) మాతా, శిశు సంరక్షణాలయాలను స్థాపించి నిర్వహిస్తూవుండడం, (పి) పశువైద్య సౌకర్యాలను కలిగించడం, (క్యు) గ్రామస్థులకు, సౌఖ్యము, రక్షణ, భద్రత, ఆరోగ్యము కలిగించే ఇతర చర్యలు.

రెండుగాని, అంతకు మించిగాని కొన్ని పంచాయతీలుకలిసి సంయుక్తంగా అన్నత్రులను, సూతికాగృహ రక్షణ కేంద్రాలను ఇతర సంస్థలను నెలకొల్పి నిర్వహించవచ్చును.

పశువులమేతకోసం, కట్టెలకోసం, లేక ఇతర అవసరాలకోసం రిజర్వుచేయబడ్డ గ్రామ అడవుల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం ఈ పంచాయితీలకు అప్పగించవచ్చును.

రెవిన్యూబోర్డు పంచాయతీ అనుమతితో ఒక ప్రకటన ద్వారా, ఏదైనా ధర్మాదాయసంస్థ నిర్వహణ పర్యవేక్షణ బాధ్యతను పంచాయతీకి అప్పగించవచ్చును.

ఇదివరలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఒక ధర్మ సంస్థను పంచాయతీ ఆమోదించింది ప్రభుత్వం ఆ పంచాయతీకి తిరిగి స్వాధీనం చెయ్యవచ్చును.

ఏదైనా ఒక ప్రత్యేక కార్యనిర్వాహణకోసం ఉద్దేశించబడిన నిధులకు విరాళాలను స్వీకరించడమే కాకుండా పంచాయతీలు వాటికి ధర్మకర్త

(మిగతా 6 వ పేజీలో)

చెన్నరాష్ట్రంలోని దుకాణాలు

ఉదయం 6 గంటలకు ముందు రాత్రి 10 గంటల తరువాత తెరచి వుంచరాదని ఉత్తరువు

మద్రాసు, జూన్ 8—

చెన్నరాష్ట్రంలోవున్న ఏ దుకాణమైనా ఉదయం ఆరుగంటలకు పూర్వంగాని రాత్రి 10 గంటలతరువాతగాని తెరచివుంచడాన్ని నిషేధిస్తూ షాపులకు గుమస్తాలచట్టంకింద మద్రాసు ప్రభుత్వం నేడొక ఉత్తరువు జారీచేసింది.

వాణిజ్య సంస్థలకు, కాఫీహోటల్సు, హోటల్సు నాటక, సినిమా శాలలు మున్నగు వాటికి, వాటి ప్రత్యేకపరిస్థితులకు అనుగుణంగా అవి పనిచేయవలసిన గంటలు నిర్ణయించబడినవన్న సంగతి అందరికి తెలిసిందే.

జిల్లాల మధ్య నూలు రవాణా

నిర్బంధాల సడలింపు

మద్రాసు, జూన్ 8—

రాష్ట్ర టెక్స్‌టైల్ కమిషనర్ క్రింది ప్రకటన చేశారు:

"రాష్ట్రంలో సహకార సంఘాలవారి వగ్గర, లైసెన్సు వర్తకులదగ్గర నిల్వవుండి పోయిన నూలు త్వరగా అమ్ముడు పోవడంకోసం 1949 జులై 3 వ తేదీవరకు 1949 ఏప్రిల్ 1 వ తేదికి పూర్వమే కట్టబడిన నూలు కట్టలు రాష్ట్రంలో ఒక జిల్లానుంచి, మరొక జిల్లాకు స్వేచ్ఛగా అన్ని సంబర్ల నూలును రవాణా చేయడానికి ప్రభుత్వం అనుమతించింది.

మరమగ్గాలు, లేసుకుట్టు వగైరా ఫ్యాక్టరీలకు మినహా వేతగాళ్ళకు, తదితరులకు ఎంత నూలు అయినా అమ్మడానికి కూడా ప్రభుత్వం అనుమతిస్తున్నది. మర మగ్గాలకో వహా లేసు వగైరా కుట్టుపని ఫ్యాక్టరీలు మామూలుగా తమకు ఆ నెలలో ఇచ్చేదానికన్న రెట్టింపు ఖరీదు చెయ్యడానికి మాత్రమే వీలున్నది. ఇందులో వారికి ప్రత్యేకించిన మాట కూడా చేరుతుంది.

ఇతర వివరాలు కావలసిన వారు ఆయాజిల్లా కలెక్టర్ల దగ్గరనుంచి తెలుసు కోవచ్చు."

విశాఖపట్నంజిల్లాలో పశువులకు పెద్ద రోగాల నివారణ

మద్రాసు, జూన్ 8—

విశాఖపట్నం జిల్లాలో పెద్ద రోగంవల్ల అనేక పశువులు చనిపోతూ వుండడంచేత ఆ వ్యాధిని అరికట్టడానికిగాను మద్రాసు ప్రభుత్వం ఒక స్కీమును ఆమోదించింది.

ఈ ఒక్క జిల్లాలోనె ఈ వ్యాధి వుండడంచేత ఆజిల్లా అంతట సీరమ్ ఇంజక్షన్లు యిచ్చి, ఈ వ్యాధిని అరికట్టడానికి పె ఒక్క రీకాల ఒక స్కీమును తయారుచేసింది. ఈ స్కీమును ప్రభుత్వం ఆమోదించింది.

చిత్తూరు జిల్లాబోర్డు పునర్నిర్మాణం

మద్రాసు, జూన్ 8—

చిత్తూరు జిల్లాబోర్డు పునర్నిర్మాణాన్ని సెప్టెంబర్ ఒకటవ తేదీవరకు వాయిదావేస్తూ మద్రాసు ప్రభుత్వం నేడు ఉత్తరువుల జారీచేసింది.

నూటికి నూరుపాళ్లు!

తాజా వెన్నను రసాయన శాస్త్రరీత్యా పరీక్షించి అతి శుభ్రము, ఆరోగ్యకరమైన పద్ధతులపై కాచిన "స్వాన్ బ్రాండ్" నెయ్యి....
—మీ అభిమాన పాత్రమునైన

"స్వాన్ బ్రాండ్" | ఫ్రూటాల్ - స్క్వాషులు
పరబత్‌లు - జామ్‌లు
మామిడి గుజ్జు

తయారుచేయుచున్నవారే మీ కందజేయుచున్నారు గనుక—

..... నమ్మకంగా వాడండి!!

దీ ఇండియా క్యానింగ్ యిండస్ట్రీస్ లిమిటెడ్, బెజవాడ

Publicity Arts.

Kills GERMS

NEVER HARMS CLOTHES

జబ్బుతోవున్నవారి పక్కలను పిల్లలుగాని, పెద్దలుగాని అంటుకోవడం మంచిదికాదు. అందులో లక్షలాది అతిసూక్ష్మ క్రిములు వుండవచ్చు. ముందు జాగ్రత్త పడండి. పూర్తిగా, పరిశుభ్రంగా ఆ గుడ్డలు ఉతకండి. అందుకు కల్పక కార్బాలిక్ సోప్ ఒక్కటే మంచిది. అటు క్రిములను, అనుమానాన్ని ఒక దెబ్బతో సంహరించగలిగింది అది ఒక్కటే.

Kalpaka CARBOLIC SOAP



KALPAKA OIL MILLS, LTD.
EDACOCHI P. O.
FAS 307

ఆంధ్రదేశమున ఏజంట్లు: శ్రీపాద రామయ్య, B. A. మాన్యుఫాక్చరర్సు రిప్రజెంటేటివ్సు, పో. బా. నెం. 4, కాకినాడ.

ప్రకటన

దీ తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూల్ వారిచే తయారుచేయబడిన పరిశుద్ధమైన "స్వాద్" బ్రాండ్ వేరుశెనగ నూనె అమ్మకం ప్రారంభించగలమని ప్రకటించడానికి చాలా సంతసిస్తున్నాము.

వివరాలకు:- ఆంధ్ర, రాయలసీమ, తమిళనాడులకు చీఫ్ డిస్ట్రిబ్యూటర్లు అయిన

టి. కన్నా అండ్ కంపెనీ,
ఖిలీ మాన్షన్సు, 35, మౌంట్‌రోడ్, మద్రాసు.

జిల్లాబోర్డు ఎన్నికలపై రాష్ట్ర కాంగ్రెస్ సర్క్యులర్

నెల్లూరుజిల్లా కాంగ్రెస్‌సంఘం ఖండన

నెల్లూరు, జూన్ 7—

నెల్లూరుజిల్లా కాంగ్రెసుసంఘ సర్వసభ్య సమావేశం నిన్న సాయంత్రం వెంకటగిరి రాజాగారి కళాశాలాభవనంలో శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు మే 10 వ తేదీని జరిగిన సభలో, రాష్ట్రకార్యవర్గం వారికి జిల్లా బోర్డులకు అభ్యర్థులను నియమించడం విషయమై తగు మార్పులు చేయుటకుగాను యిచ్చిన విశేషాధికారాన్ని పురస్కరించుకొని, రాష్ట్రకాంగ్రెస వారు, నూతన నియమావళిని సూచిస్తూ మే 28 వ తేదీని జారీచేసిన సర్క్యులర్‌ను ఖండిస్తూ తీర్మానం చేశారు.

తీర్మానాన్ని శ్రీ బొమ్మా శేషురెడ్డిగారు ప్రతిపాదించారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ దివి కొండయ్యగారు బలపరచారు. రాష్ట్రకార్యవర్గ సభ్యుడు శ్రీ బత్తిని రామకృష్ణారెడ్డిగారు తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, అధీన సంఘాలు రాష్ట్ర సంఘాన్ని విమర్శించడం ఆశాస్త్రీయమనీ ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమనీ, ఇది ఇంచుమించు రాష్ట్రసంఘంమీద విశ్వాసరాహిత్యమని వాదిస్తూ తీర్మానాన్ని ఉపసంహరించుకొనవలసిందిగా కోరారు.

తీర్మానాన్ని ప్రతి పాదించిన శేషురెడ్డిగారు ప్రాథమిక సూత్రాలవేతాను మాదు చేసేపడంగా తీర్మానాన్ని చేసుదలచినపుడు దానిని కార్యక్రమంలోచేర్చి సభ్యులందరికీ ముందుగానే తెలియపరచియుండవలసిందనీ, అట్టివిధానంద్వారా సంఘం ఆచరించకుండా నిరంకుశంగను, అక్రమంగాను వర్తించిందనీ, అధీన సంఘాలకు పై సంఘాలను విమర్శించటానికి విశ్వాసరాహిత్యం తెలియజెయ్యడానికీకూడా హక్కు గలదనీ, చెప్పారు.

తీర్మానాన్నిగూర్చి శ్రీయుతులు కె. యల్. నారాయణరావు, బత్తిని పెరుమాళ్ళనాయుడు, త్వరితని నారాయణరావుగార్లు మాట్లాడారు.

తీర్మానం అత్యధిక సంఖ్యాకులచే ఆమోదింపబడింది. తీర్మానానికి 68 అనుకూలంగా 18 మంది ప్రతికూలంగా వోటుచేశారు.

అఖిలిండియా కాంగ్రెస్ కమిటీవారు వెంటనే ఈ విషయమై జోక్యంకలుగజేసుకుని నూతన నియమావళి రద్దుచేసి, పాతపద్ధతు ప్రకారము ఎన్నికల కార్యక్రమము ఏర్పాటు చేయించవలసిందిగా కోరారు.

అవసరమైనచో, అఖిలిండియా కాంగ్రెస్ కార్యదర్శికి నివేదించుటకు ఒక రాయబారం పంపడానికి అధ్యక్షునికి అధికారమిస్తూ తీర్మానం చేశారు.

నెల్లూరుటవునులో 30 పోలీసు లక్షున కేసి వేయమని శ్రీ ముత్తరాజా గోపాలరావుగారు తెచ్చిన తీర్మానం ఆమోదింపబడింది.

జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల దరఖాస్తులు

కర్నూలుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

కర్నూలు, జూన్ 6—

కర్నూలుజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అంకిరెడ్డిగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"రామన్న జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసుపక్షం తరఫున పోటీచెయ్యదలచిన అభ్యర్థులు ఈనెల 15 వ తేదీలోగా జనరల్ స్థానానికి 60 రూపాయలు రిజర్వ్డుస్థానానికి 10 రూపాయలు రుసుముతో దరఖాస్తు పంపాలి. దరఖాస్తు నకలు రాష్ట్రకాంగ్రెసు సంఘమునకు పంపాలి. దరఖాస్తు ఫారాలు కార్యాలయంలో దొరకగలవు."

రేడియో

(శని-వారం, జూన్ 11)

విజయవాడ

317.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 గీతావళి రికార్డులు); 7.30 ఎస్. సి. హెచ్. కృష్ణమాచార్యులు (వీణ); 8.15 ఎస్. సి. హెచ్. కృష్ణమాచార్యులు (వీణ); సాయంత్రం 5.30 బొమ్మరిల్లు; 6.10 స్థానిక ప్రకటనలు; వాతావరణము; 6.20 ఎం. నాగరత్నమ్మ (పాట); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 ఉభయకళలోపెరి; 9.15 ఆంధ్రదేశ జానపదగేయములు; 9.30 గానసుధ (రికార్డులు); 10.0 ముగింపు.

మద్రాసు

211.3-31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 సరోజిని. శ్రీనివాసన్ (పాట); 8.15 గీతావళి (రికార్డులు).

211.3-41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 కదంబము (రికార్డులు); 4.30 రికార్డులు; 6.10 స్థానిక ప్రకటనలు; 6.15 వాతావరణము-వాణిజ్య వార్తలు; 6.20 గోమతి శంకర (పాట); 7.0 ప్రేమా దొరైస్వామి (పాట); 7.30 గీతావళి (రికార్డులు): 7.45 ఎమ్. ఎమ్. దండపాణి దేశికర (పాట); 10.0 రికార్డులు.

41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7.15 మధుర మణిఅయ్యర్ (పాట); 8.30 బాలానందం.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మహిళామండలి; 1.50 తెలుగులో వార్తలు; 2.0 వీణ; విశయ విద్యాంసుడు; సాయంత్రం 5.30 ఎస్. చొక్కమ్మ (వీణ); 6.20 గానమంజరి. 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులోవార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 9.30 వి. వి. శశగోపన్ (రికార్డులు); 9.40 కళావాహిని అర్పణ; 10.0 రికార్డులు; 10-30 ముగింపు.

5 వ పేజీ తరువాయి

పంచాయితీల పునర్నిర్మాణ పథకం — మద్రాసు బిల్లులోని ముఖ్యాంశాలు

దురాగా వ్యవహరించవచ్చును.

రైత్వారీ ప్రాంతంలో కింద పేర్కొనబడిన వాటిని అదుపుచెయ్యడానికి ప్రభుత్వం అమలు పరచిన నియామావళికి లోబడి పంచాయితీకి కొన్ని అధికారాలు కలవు. పశువుల మేతబయళ్ళు, ఇవ్వలు నూయ్యకొనే వుంతలు, శ్మశానాలు, పశువుల దొడ్లు, కళ్ళ స్థాండులు, తోటలు, పోరంబోకులు ప్రభుత్వ యాజమానంలో వుండే వాటిపై అధికారం వుంటుంది.

పన్నులు—ఆదాయం

ప్రతి పంచాయితీ గ్రామంలో ఇళ్ళపన్ను, వృత్తిపన్ను, బళ్ళపన్ను తప్పక విధించాలి.

ఇన్‌స్పెక్టర్ ఆమోదంతో (ఎ) గ్రామంలో అమ్మకానికి, వాడకానికి వచ్చే వస్తువులపై పన్ను. (బి) ఆక్రమణలోవున్న మొత్తం భూమిపై ఏడాదికి విధించే శిస్తులో నూటికి మూడు పైసలు భూమిపన్ను (సి) వ్యవసాయ భూమిపై పన్ను విధించవచ్చును.

గ్రామంలోవున్న ప్రతి యింటిమీద వాటి సాలసరి ఆదాయంగాని, వాటి ఖరీదునుబట్టిగాని లేక ఇదివరలో ఆమోదించబడిన మరే పద్ధతిగాని ప్రాతిపదికగా స్వీకరించి ఇళ్లు పన్నులను విధించాలి.

వృత్తి పన్నును ప్రతి అర్ధ సంవత్సరానికి (1) గ్రామంలో అర్ధ సంవత్సరంలో మొత్తం మీద 60 దినాలు వ్యాపారం సాగించిన ప్రతి కంపెనీ, (2) ఆ అర్ధ సంవత్సరంలో ఏ ఒక వృత్తిని అవలంబించినా, ఏదైనా వ్యాపారం చేసినా, ప్రైవేటుగా, లేక పబ్లిక్‌గా ఒక వ్యాపారం సాగిస్తున్న—(1) ఆ గ్రామంలో మొత్తంమీద 60 రోజులు తన వృత్తిని కొనసాగించినా, (2) ఆ గ్రామంలో వ్యాపారం చెయ్యకపోయినా, మొత్తమీంద 60 రోజులు ఆ గ్రామంలో నివసించినా—లేక పెన్షన్ పుచ్చుకుంటున్న, పాత పెట్టుబడులమీద ఆదాయాన్ని అనుభవిస్తున్న—వృత్తిపన్ను విధించవలసి వున్నది.

పంచాయితీబోర్డు ఇదివరలో నిర్ణయించుకున్న కనిష్ఠ, గరిష్ఠ ప్రమాణాలకు తగ్గకుండా, మారకుండా నిర్ణీతమైన మొత్తాన్ని వృత్తిపన్నుగా వసూలు చెయ్యాలి.

ఒకపేళ భూమి పెన్నును విధించడానికి పంచాయితీ నిర్ణయించుకునేపక్షంలో, ఆ పెన్ను అన్నిరకాల భూములపైన విధించవలసివున్నది. 1920 మద్రాసు జిల్లా బోర్డుల చట్టం క్రింద ఆగ్రామంలో ఇదివరలో విధించబడిన భూమి పన్నుకు దానిని అదనంగా భావించవలసివున్నది.

తమదస్తావేజులు, దానపట్టాలు, తనఖాల వగైరాల ద్వారా పంచాయితీ పరిస్థితులలోకల స్థిరాస్తుల యాజమాన్యం మార్పులపై, ఇండియన్ స్టాంపు చట్టం ప్రకారం విధించబడిన డ్యూటీకి సర్‌చార్జిగా కొత్తగా పన్ను విధించబడగలదు. అయితే, ఆస్తి విలువ, తనఖా దస్తావేజు ప్రకారం ఎంత ఆస్తి సంక్రమించింది వీటన్నింటివిలువ నూటికి ఐదు వంతులు మించకుండా ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారం ఈ అదనపు డ్యూటీ విధించబడగలదు.

పంచాయితీకి రావలసిన పన్ను ఏదైనా బాకీ వుంటే కలెక్టరు ఒక జనరల్ ఆర్డరు ద్వారాకాని, ప్రత్యేకమైన ఉత్తరువుల ద్వారాకాని అనుమతించినప్పుడు మొత్తం వసూలుచేసిన పన్నులో నూటికి 6 1/4 వంతులు మించకుండా వసూలు ఛార్జీలను చెల్లించి గ్రామ మునసబుద్వారా పన్నులను వసూలు చేయించడానికి కార్యవర్గానికి అధికారం వుంటుంది.

పంచాయితీ నిధి

పంచాయితీకి వచ్చే ఆదాయం అంతా కలిసి పంచాయితీనిధి ఏర్పరచ బడుతుంది. ఈ పంచాయితీ నిధిని ఈ చట్టంలో పొందు పరచబడిన సూత్రాలకు అనుగుణంగా ఖర్చు పెట్టవలసివున్నది.

ఈ పంచాయితీ నిధిలో క్రింది అంశాలు జమకట్టబడతయి. (1) ఇళ్ళపన్ను, వృత్తిపన్ను, బండ్లపన్ను, ఇతర పన్నులు, సెస్సులు. (2) ఆస్తుల యాజమాన్యం మార్పులపై పన్ను విధించగా వచ్చే ఆదాయం. (3) మద్రాసు జిల్లాబోర్డుల చట్టం 78 సెక్షన్ క్రింద గ్రామంలో వసూలైన భూమిశిస్తులో నాలుగో వంతు ఆదాయం, (4) జిల్లా పంతకి సంబంధించిన ఉత్సవమని పేర్కొనబడిన, పునహా, జిల్లాబోర్డుల చట్టం 110 సెక్షన్ క్రింద గ్రామంలో జరిగే ఉత్సవాల సందర్భంలో పంచాయితీ విధించిన యాత్రికుల పన్నువల్ల వచ్చే ఆదాయం, (5) మద్రాసు పబ్లిక్ హెల్త్ చట్టం 117, 118 సెక్షన్ల క్రింద విధించబడిన పన్నులు, లోన్ల వగైరాలపై రాగల ఆదాయం, (6) గ్రామంలో వున్న బజారులను జిల్లా బోర్డుల యాజమాన్యం క్రిందికి తీసుకున్నందువల, జిల్లా బోర్డు వారలకు వాటికి సంబంధించినంత వరకు ప్రభుత్వ నిర్ణయించిన రేట్ల ప్రకారం జిల్లా బోర్డు చెల్లించే పరిహారం, (7) గ్రామనివేశన స్థలాలు, రోడ్లు, గ్రామంలో కన్నిభాగాలు వగైరాలను తాత్కాలికంగా ఆక్రమించు కున్నందుకు ఆక్రమణదారులు చెల్లించగా వచ్చిన రుసుములు (8) ఈ చట్టంలో అంశాలను అనుగుణంగా పంచాయితీ కొత్తగా విధించిన పన్నుల వల్ల వచ్చే ఆదాయం (9) గ్రామంలో ప్రాథమిక పాఠశాలలను స్థాపించి నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వం రేట్ల ప్రకారం జిల్లాబోర్డు ఇచ్చేవిరాళం, (10) పంచాయితీబోర్డు ధర్మకర్తృత్వం నెరవుతున్న సంస్థల వల్ల వచ్చే ఆదయం, (11) ఈ చట్టం అనుసరించి వచ్చిన తరువాత ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఈనాములపై వచ్చే ఆదాయం, (12) పంచాయితీ నిర్వహణలో వున్న చేపల పరిశ్రమవల్ల, నావలవల్ల వచ్చే ఆదాయం (13) యజమానులు ఎవ్వరూ లేకపోవడంచేత పంచాయితీలకు సంక్రమించిన నిధుల వగైరా (14) గ్రామంలో రోడ్లకు ఉపకరించే రాళ్లవగైరా ల త్రవ్వుకోనిచ్చినందుకు ఆ సువ్వయం దగ్గరనుంచి ప్రభుత్వం వసూలుచేసుకునే మొత్తానికి సరిసమానంగా ప్రభుత్వం ఇచ్చేడబ్బు (15) పంచాయితీ యాజమాన్యంలోవున్న పోరంబోకులవల్ల వచ్చే ఆదాయం (16) గ్రామమంతా రైత్వారీప్రాంత పైవున్నా, పోరంబోకులు పంచాయితీ యాజమాన్యంలో లేకపోయినా, వీటిల్లో వుండే చెట్లమీద వచ్చే ఆదాయం; (17) పంచాయితీ స్వాధీన పరచుకున్న ప్రభుత్వం ఆ స్థలాను కౌలుకు ఇవ్వడంద్వారా వచ్చిన ఆదాయం (18) ఈ చట్టాన్ని అనుసరించి కాని, ఇతరచట్టాలను అనుసరించి గాని, గ్రామంలో మొత్తం జరిగిన నేరాలకు మేజస్ట్రేట్లు వసూలుచేసిన జరిమానాలలో 9/10 వంతులకు తుల్యమైన మొత్తం (19) ప్రభుత్వం ఇచ్చే విరాళాలు (20) పైన పేర్కొన్నవికాకుండా పంచాయితీ నిధినుంచి సొమ్ము ఖర్చుపెట్టి లేక పంచాయితీ నిర్వహించిన వాటివల్ల వచ్చే ఇతర విధాలైన ఆదాయాలు వగైరా ఈ పంచాయితీ నిధిలో చేరుతాయి.

ప్రభుత్వం, రాష్ట్రం మొత్తంమీద ఆ ఏడాదిలో వసూలైన భూమిశిస్తు నూటికి 12½ వంతులకు తక్కువకాకుండా వచ్చిన మొత్తాన్ని ఒక నిధిగా ప్రత్యేకించి ఇవ్వాలి ప్రత్యేకించిన ఈ నిధిలోనుంచి రెండవ తరగతి పంచాయితీ బోర్డులకు జనాభా లేక మరే ఇతర నిష్పత్తి ప్రాతిపదికగా విరాళాలు ఇస్తూ వుండగలదు.

కార్యవర్గం ఏటేటా పంచాయితీ ఆదాయం అంచనాలను, ఖర్చుల అంచనాలను పొందుపరచి ఒక బడ్జెటును ముందుగా తయారుచేస్తుంది. ఈ బడ్జెటును పంచాయితీగా ప్రతిపాదించి సవ్యులను తన ఇచ్చవచ్చిన మార్పులతో, సవరణలతో పంచాయితీ దీనిని ఆమోదించవలసి వున్నది.

ఆడిటర్ల నియామకం

పంచాయితీనిధి ఆయవ్యయాలకు సంబంధించిన అకౌంటులను తనిఖీ చేసేనిమిత్తం ప్రభుత్వం ఆడిటర్లను నియమిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్ 21 వ సెక్షన్ నిర్వచనం ప్రకారం వీరు "ప్రభుత్వోద్యోగులు"గా పరిగణించ బడుతారు.

చట్టం ఉల్లంఘన శిక్షార్హం చేస్తూ ప్రభుత్వం ఈ చట్టంకింద ఎట్టి నిబంధనైనా చెయ్యవచ్చు. చట్టం ఉల్లంఘించినట్లయితే నూరు రూపాయల వరకు జరిమానా, జరిమానా విధించినా ధిక్కరణ సాగిస్తున్నట్లయితే అప్పటినుంచి రోజుకు 15 రూపాయలకు మించి జరిమానా శిక్షగా నిర్ణయించవచ్చు.

ఈ చట్టం మరే యితరచట్టం నిబంధనల మేరకు, అన్నదవ్వకు చెయ్యబడే నిబంధనల మేరకు కూడా పంచాయితీ, ఇన్‌స్పెక్టర్ ఆమోదంపై బైలాన్‌ను జారీ చెయ్యవచ్చు.

చట్ట నిబంధనలను అతిక్రమించి నట్లయితే 10 రూపాయల నుంచి 500 రూపాయలవరకు జరిమానాలు విధించే అవకాశం చూపబడింది.

న్యాయ నిర్వహణాధికారం

1888, మద్రాసు పంచాయితీకోర్టుల చట్టంతో నిమిత్తంలేకుండా (ఇకమీదట యిది "పై చట్టం"గా వ్యవహరించబడుతుంది.)—

(1) మొదటి తరగతి పంచాయితీ వున్న ప్రాంతం, అట్టి పంచాయితీ నెలకొల్పబడిన తేదీనుంచి దాని జూరిస్ డిక్షన్‌కిందవున్న ప్రాంతం. అట్టి పంచాయితీలో అంతర్భాగం కాగల ప్రాంతం—వీటికి సంబంధించిన పంచాయితీ దాని జూరిస్ డిక్షన్‌కిందవున్న ప్రాంతానికి పంచాయితీ కోర్టుగా వ్యవహరించబడుతుంది. పంచాయితీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, సభ్యులు పంచాయితీ కోర్టు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, సభ్యులుగా వ్యవహరించబడుతారు.

పైచట్టం 13 వ సెక్షన్‌లోని "50 రూపాయల మొత్తం" అనేపదాలకు బదులు "నూరురూపాయల మొత్తం" అనే మాటలు చేర్చబడుతవి.

ప్రస్తుతపు కోర్టులలో పై తెల్పబడిన తేదీకి పైచట్టంకింద విచారణలోవున్న అన్ని సూట్స్ క్రిమినల్ తదితర కేసులు కొత్తపంచాయితీకోర్టులకు మార్చబడినట్లుగా భావించబడుతుంది.

(2) మొదటి తరగతి పంచాయతీ రద్దు చేయబడినప్పుడు, అది రద్దు చేయబడిన తేదీకి పంచాయితీకోర్టులో విచారణలోవున్న అన్ని సూట్స్ క్రిమినల్ తదితర కేసులు ఆ ప్రాంతం జూరిస్ డిక్షన్‌గా కల కోర్టుకు మార్చబడినట్లుగా భావించబడుతుంది.

ఒక పంచాయితీ జూరిస్ డిక్షన్‌లో పైచట్టం ప్రకారం సబ్‌రిజిస్ట్రార్ లేక పోయినట్లయితే, క్రింది విషయాలలో పంచాయితీ కార్యనిర్వహణాధికారి సబ్‌రిజిస్ట్రార్ విధులను నిర్వహించవచ్చునని రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్, 1908 ఇండియన్ రిజిస్ట్రేషన్ ఆక్టుతో నిమిత్తం లేకుండా ఉత్తరువు చెయ్యవచ్చు:

(1) స్టాంపు డ్యూటీ లేక రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించమని ఇన్‌స్పెక్టర్ జనరల్ జారీచేసే ఉత్తరువులో పేర్కొనబడే డాక్యుమెంట్లు (2) ఈ చట్టం నిబంధనల ప్రకారం "స్వల్పకాలపు డాక్యుమెంట్లు"గా పరిగణించబడే డాక్యుమెంట్లు.

రాష్ట్రగ్రామ పంచాయితీల మహాసభ

ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా అధ్యక్షతను

రాజమండ్రి, జూన్ 7—

రాష్ట్రగ్రామ పంచాయితీల మహాసభ ఈ నెల 21 వ తేదీని రాజమండ్రిలో జయటాకీస్ హాలులో మద్రాసు ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా అధ్యక్షతను జరుగుతుంది, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు సభను ప్రారంభిస్తారు. మహాసభకు డెలిగేట్లను పంపుటకు అయ్యేటు పుయాణఖర్చులు ఆయాపంచాయితీలు భరించడానికి స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ అనుమతించారు.

డెలిగేట్లకు భోజన వసతులు నాళం వారి సత్రంలో ఏర్పాటు చేయ్యబడినవి. డెలిగేటు రుసుము మూడు రూపాయలు.

స్థానిక సంస్థల పునర్నిర్మాణం

మంత్రి శ్రీ చంద్రమౌళిగారి వివరణ

నెల్లూరు, జూన్ 6—

"ఒక్క నెల్లూరునే కాదు, రాష్ట్రంలో ఏ పట్టణానికి వెళ్ళినా, త్రాగుటకు మంచినీరు దొరక, మురుగు వసతిలేక ప్రజలు చాలా బాధపడుతున్నారనే ఆందోళన ఉన్నది. ఇది వాస్తవం కూడాను. ప్రభుత్వం ఈ దుర్భర పరిస్థితి చక్కపరిచి పౌర జీవనం సార్థకం చెయ్యడానికి కృషి చేస్తున్నది ప్రజల సహకారంతో ప్రభుత్వం ఎంతటి మహత్కార్యాన్నైనా సరే సాధించగలదు.

"ప్రస్తుత మునిసిపల్ శాసనం ద్వారా పౌర జీవనాన్ని సుఖమయం చెయ్యడానికి అవకాశాలు లేనందు చేతనే, సవరణలకు పూనుకోక, పౌర జీవితం అన్ని విధములా ఆరోగ్యమిందడానికి అనువుగా వుండేలాగున ప్రభుత్వం ఒక సమగ్రమైన శాసనం చెయ్యబోతున్నది. ఈ నూతన పద్ధతిలో స్థానిక సంస్థల నిర్వహించవలసిన విధులనే కాకుండా ఆ నిర్వహణ సందర్భంలో అవసరమైన అధికారము, ద్రవ్యవసతి కూడా ఏర్పాటు చేయబడింది" అని మద్రాసు స్థానిక స్వపరిపాలనమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు నిన్నటిదినం నెల్లూరు పురపాలక సంఘంవారు సమర్పించిన వినతిపత్రానికి చెప్పిన సమాధానంలో తెలియజేశారు.

శ్రీ చంద్రమౌళిగారు నిన్న ఉదయం మద్రాసు నుండి రాగా యిచ్చటికి వచ్చారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు బొమ్మా శేషురెడ్డి, మన్నేపల్లి హనుమంతరావు, వేమూరు లక్ష్మయ్య, వంగల్లు కోదండరామిరెడ్డి, ముత్తరాజా గోపాలరావు, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, అనేకులు ప్రముఖులు మంత్రికి రైల్వేస్టేషనులో అఖండ స్వాగతమిచ్చారు. అల్పాహారానంతరం పురపాలక సంఘానికి వెళ్ళి వినతి పత్రాన్ని అందుకున్నారు.

ఆంధ్రరాష్ట్రాన్ని గురించి ప్రస్తావిస్తూ, దేశ విభజనవల్ల అనేక క్లిష్ట సమస్యలు ఏర్పడ్డవని, వీటిని పరిష్కరించడంలో ప్రభుత్వం చాలా వ్యయ ప్రయాసలకు లోనుగావలసివస్తున్నదని, అట్టి పరిస్థితులలో దేశంలో ఐకమత్యాన్ని పెంపొందించి భారతదేశం ప్రపంచ జాతి కూటమిలో, యితర దేశములతోపాటు సమున్నతమైన, గౌరవపురస్సరమైన స్థానాన్ని అలంకరించుటకు కావలసిన బలాన్ని చేకూర్చుటకు మారుగా, స్థానికాభిమానాన్ని పురస్కరించుకొని దేశ విభజనను కాంక్షించడం అంత వాంఛనీయం కాదన్నారు. కాని, దేశాన్ని భాషా ప్రయుక్తరాష్ట్రాలుగా విభజించమని కోరడం దేశ విభజన కాదని, పరిపాలనా సౌకర్యాంకొరకు దేశాన్ని విభజించే సందర్భంలో మానవ జీవితంతో అత్యంత సన్నిహితంగా సంబంధించిన భాషను ప్రాతిపదికగా పెట్టుకొన మనడం సమంజసమని, ఆంధ్రులు రాష్ట్ర నిర్మాణంకొరకు 30 సంవత్సరాలకు పైనుండి ఆందోళన చేయుచున్నారని, వారి కోర్కె న్యాయమైనదని వెంటనే పరిష్కరించుట అవసరమని, కాని, ఆంధ్ర నాయకులు విద్యార్థి దశనుండి అందరు యేకరువు పెడుతుంటే "సంఘీభావమే బలం" అనే సూత్రాన్ని కార్యరూపేణా అవలంబించనందువల్ల ఆంధ్ర రాష్ట్ర నిర్మాణవిషయంలో జరుగుతుండే ఆలస్యానికి కారణమని, ఈ విషయాన్ని గ్రహించి, యితర విషయాల్లో అభిప్రాయభేదాలున్నా, రాష్ట్ర విషయంలోనైనా ఆంధ్ర నాయకులు వెంటనే కలసి, కార్యసాధనకు అనువైన అభిప్రాయానికి రావలయునని కోరినారు.

మునిసిపల్ కార్యాలయం నుంచి మంత్రి నెల్లూరికి రెండుమైళ్ళ దూరంలో దంతారెడ్డిపాలెం వెళ్ళి అక్కడ హరిజనులచే ఏర్పాటు చేయబడిన ఒక సహకార వస్త్రాలయం దివోతు ప్రారంభోత్సవం జరిపినారు.

వారొసంగిన సన్మానపత్రానికి జవాబు చెపుతూ, మంత్రి హరిజనులను వేలకొలది సంవత్సరాల నుండి వేధిస్తుండిన అస్పృశ్యతా పిశాచాన్ని నిర్మూలించి, వారికి హిందూసమాజంలో సవర్ణులతోపాటు గౌరవప్రదమైన స్థానాన్ని కలిగించినందుకు మహాత్మునికి వారు ఋణపడుండాలని, ప్రభుత్వం, ముఖ్యంగా హరిజనుల అభ్యుదయాన్ని కాంక్షించే సంవత్సరానికి 17 కోట్ల రొఖ్ఖున నష్టమైనా, మద్యనిషేధానికి పూనుకొన్నదని, అది అర్థికంగా సామాన్యప్రజలకు సహాయకారి కాగలిగిందని, అందువల్ల ఆ కార్యక్రమాన్ని జయప్రదంగా సాగించే విషయంలో ప్రత్యేకంగా హరిజనులు ప్రభుత్వానికి తోడ్పడవలసిందని హెచ్చరించారు.

వాగ్దానాలు చెయ్యడం సులభమే కాని, వాటిని నెరవేర్చడం కష్టమని, అందువల్ల మీ ఐద్యలోకివచ్చి, మేము మీ వారమని, మీ కష్టములే మా కష్టములు, మమ్ములను అనుసరిస్తే మీకష్టములన్ని ఒక్కసారి తీరుతాయని చెప్పే కల్లబొల్లి మాటలను విశ్వసించవద్దని, దేశంలో ఆహారవిషయంలో ప్రజలు చాలా బాధపడుతున్నారని, ఈ సత్యాన్ని ప్రభుత్వం గుర్తించి ఒకటి రెండు సంవత్సరాల లోపున ఆహారపుసమస్యను పరిష్కరించి దేశాన్ని స్వయం సమృద్ధం చేయుటకు విశ్వప్రయత్నాలు చేస్తున్నదని. ఈ సందర్భముకో ప్రజలు, ముఖ్యముగా రైతులు, హరిజనులు ప్రభుత్వానికి హృదయపూర్వకమైన సహాయం చేయవలెనని ఉద్బోధించారు.

తదనంతరం శ్రీ చంద్రమౌళిగారు జిల్లాకో-ఆపరేటివ్ బ్యాంకి తనిఖీచేసి కళాశాలలో దైర్ఘ్యప్రదర్శనాదిప్రారంభించే ప్రారంభింపబడిన కుటీర పరిశ్రమ విభాగాన్ని దర్శించారు. ఈ సమాజంవారు ఇచ్చిన వినతి ప్రజానికి సమాధానంచెబుతూ, దేశసౌభాగ్యం చేకూర్చడానికి కుటీర పరిశ్రమలు పునాదియని, ఈ సమాజాలన్నీ, స్థానికంగా కావలసిన వస్తువులను తయారు చేయవలెనని, పాలలు వీనికి తగిన ప్రోత్సాహం కలుగ జేయవలెనని సహాయిస్తూ వారు కోరిన తుష్టిని యంత్రాన్ని. అల్కైనాను యిస్తాముతున్నానని వాగ్దానం చేశారు.

నెల్లూరుజిల్లా హోల్‌సేల్ కో-ఆపరేటివ్ స్టోర్సు వారు తన గౌరవార్థం చేసిన విందులో మంత్రి పాల్గొని, మధ్యాహ్నం రెండుగంటలకు తిరుపతికి వెళ్లారు.

కామన్‌వెల్త్ నుంచి పాకిస్తాన్ తక్షణమే వీడిపోవాలనీ, ముఖ్యమైన ప్రభుత్వోద్యోగాలన్నిటిలోను పాకిస్తానీయులనే నియమించాలని సింధు మ్యునిసిపల్ కార్యవర్గంలోని 15 మంది సభ్యులు ఒక ప్రకటన చేశారు.

సమగ్రాంధ్ర రాష్ట్ర నిర్మాణం

ఆంధ్ర నాయకులకు శ్రీ సి. వామనమూర్తిగారి విజ్ఞప్తి

తెనాలి, జూన్ 6—

రాష్ట్రేతరాంధ్ర మహాసభ కార్యదర్శి, ఆంధ్ర మహాసభ కార్యవర్గ సభ్యుడు శ్రీ సి. వామనమూర్తి (ఎం. ఎ., బి. ఎల్)గారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై అగ్ర నాయకత్రయంవారు చేసిన యాదనల పై ఆంధ్ర నాయకులలో వివాదాలు ఏర్పడ్డం ఆంధ్రుల దురదృష్టం. రాష్ట్ర నిర్మాణానికి ఆంధ్రమహాజనులు రాష్ట్రపతిపై కొండంత ఆశపెట్టుకున్నారు. కాని, చెన్నపురిపై శాశ్వతంగాను, ఒరిస్సా మున్నగు ప్రాంతాలపై తాత్కాలికంగాను ఆంధ్రులు తమ హక్కులు వదులుకొంటేనేగాని ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సాధ్యంకాదని రాష్ట్రపతి చెబుతున్నాడు. ఎట్టి అధనుమిస్కుండా తమ హక్కులు సంపూర్ణంగా వదులుకోవాలని ఏ రాజకీయ వేత్త తన అనుచరులకు ఆరంభంలోనే చెప్పగా మనం వినడంలేదు ఆంధ్రులు చెన్నపురిని వదులుకోవాలని అగ్రనాయ త్రయ నివేదికలో చెప్పబడలేదు. ఆ నివేదికలో ద్వారా వనాగాయనక సంతసం చేసినాడే. చెన్నపురి విషయము డాక్టర్ పట్టాభి గారి అభిప్రాయం నివేదికకోసం అభిప్రాయానికి భిన్నంగా ఉంటే అందులో తన అభ్యంతరం ఎందుకు తెలియజెప్పలేదు? నివేదిక ప్రచురించనే ఆయన ప్రకటనలు చెయ్యడంవల్ల ప్రజలు ఆంధ్రాపహేళనానికీ, రచరకావా అనుకోవడానికి అవకాశం కలిగింది.

"ఒరిస్సాలోని ఆంధ్రుల పరిస్థితి తదితర ప్రాంతాలలో నివసిస్తున్న ఆంధ్రుల పరిస్థితి వంటిదికాదు గంజాం, కోరాపుట్టిజిల్లాలలో దాదాపు పది లక్షలమంది ఆంధ్రులు నివసిస్తున్నారు ఒరిస్సా సరిహద్దు నిర్ణాయకసంఘ వారు తమ నివేదికలో గోపాలపురం, బరంపురం, పర్లాకిమిడి తాలూకాలు ఆంధ్రప్రాంతాలనని స్పష్టంగా వ్రాశారు.

"చరిత్ర, సాంప్రదాయాలు, జనసంఖ్య మున్నగు అంశాలదృష్ట్యా ఈ ప్రాంతాలు ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలసినదనని స్పష్టంగా తెలుస్తున్నది. పార్లమెంటరీ సబ్‌కమిటీ వైట్ పేపర్ ఈ అభిప్రాయాన్నే బలపరుస్తున్నది.

"థార్ కమిషన్‌వారు ఇవి తెలుగుప్రాంతాలేనన్న విషయం కాదనలేకపోయినారు. ఒరిస్సాలోని తెలుగుప్రాంతాలు వివాదాస్పదమైన ప్రాంతాలుగా పరిగణింపబడరాదు. ఇవి ఆంధ్రరాష్ట్రంలో చేర్చితీరవలసిన ప్రాంతాలే అన్న విషయం యిదివరకే సిద్ధాంతం చెయ్యబడింది.

"దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు ఆంధ్రప్రముఖుల రౌండ్‌టేబిల్ సమావేశం ఏర్పాటు చెయ్యవలసిందని ఆంధ్రమహాసభవారిని కోరడం ఎంతో సమంజసం.

"నేను కూడా ఆంధ్రమహాసభ కార్యవర్గ సభ్యుడనే. ఇట్టి ముఖ్య విషయాలను గురించి 25 మంది సభ్యులకు బొమ్మిదిమంది సమావేశమై చేసిన తీర్మానానికి విలువ ఉండదు.

"భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణంత్వానికి అంగీకరించిన కాంగ్రెస్‌వారు సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని నియమించి పరిష్కారం చేయించడానికి భయపడటం శోచనీయం. గత 15 సంవత్సరాలుగా ఒరిస్సాలో ఏమి జరుగుతున్నదో మాకు తెలుసు అదే మళ్ళీ జరగవలసి వస్తుంది.

"ఆంధ్ర నాయకులందరు ఏకగ్రీవంగా సమగ్ర ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకోసం కృషిచెయ్య వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

పాండవోద్యోగ పోటీ నాటక ప్రదర్శనాలు

శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి ప్రకటన

విజయవాడ, జూన్ 7—

శ్రీ కళావధాని వెంకటశాస్త్రి సన్మాన సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లుగారు ఈ నెల 1 వ తేదీని ఆంధ్ర దినపత్రికలో పాండవోద్యోగ పోటీనాటక ప్రదర్శనమును గురించి చేసిన ప్రకటనను విన్ననే చూచాను. ఈ నాటకమును వివిధ ప్రదేశములందు ఆడుతున్న సమాజములను ఉద్దేశించి శ్రీ వెంకటేశ్వర్లుగారు హెచ్చరికగా దీనిని వ్రాసి పుంరని అనుకున్నాను. ఇన్ని చోట్ల ఇన్ని సమాజములను సమకూర్చి నాటక ప్రదర్శనములను చేయించేవారం సన్మాన సంఘము వహించవలసి వుంటుందని శ్రీ వెంకటేశ్వర్లుగారు ఉద్దేశించి వుండరనుకుంటాను. ఆయన హెచ్చరికను గమనించి దానిని అనుసరింప దలచిన సమాజములకు ఈ పోటీలు అస్తు రాశాలవు. ఈ సన్మాన సంఘం కేవలం ధనార్జన కొరకే ఈ పోటీలను ఏర్పాటు చెయ్యలేదనీ, శ్రీ శాస్త్రిగారికి యిలాంటి సన్మానపద్ధతి కాగలదని ఎంచితిమనీ విన్నవించుచున్నాను. ఇదివరకు ఈ నాటకములను ప్రదర్శిస్తున్న ప్రముఖ నటులతోనూ శ్రీ వెంకటేశ్వర్లుగారును ఈ పోటీలలో పాల్గొందురని ఆశిస్తున్నాను."

జూహూడి కేసులో శిక్షలు

విసుక్రోడు, జూన్ 1—

జూహూడి కేసులో ఏడవ ముద్దాయి ఎజ్జా వెంకట్రామయ్యకుకూడా 147 వ సెక్షన్‌కింద ఒక నెల, 323 వ సెక్షన్‌కింద 2 నెలలు 365 వ సెక్షన్‌కు సరియగు 140 వ సెక్షన్‌కింద 6 నెలలు కారాగార శిక్ష, నూరు రూపాయలు జరిమానా విధించబడినవి.

జూన్ 1 వ తేదీ "ఆంధ్రప్రభ"లో శిక్షలు విధించబడ్డ ఆరుగురు ముద్దాయిల పేర్లు ప్రకటింపబడినవి.

ఇండియా ప్రభుత్వం వారిగ్రామిక శాఖామంత్రి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జూన్ 13 వ తేదీ నాటి తన నాగపూర్ ప్రయాణాన్ని జాగ్రత్తనెలకు వాయిదా వేసుకున్నాడని పత్రాపురికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

గుంటూరు జిల్లాలో రాజకీయ బాధితుల సంఘాలు

ప్రతి పట్టణంలో స్థాపించడానికి ఏర్పాటు

తెనాలి, జూన్ 7—

తెనాలి తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ నల్లూరి రామయ్యగారి అధ్యక్షతను గుంటూరు జిల్లా రాజకీయబాధితుల మహాసభ జరిగింది.

జిల్లాలో ప్రతి రాజకీయబాధితుడు సభ్యత్వ రుసుము, సంవత్సరము చందా వెంటనే సంఘ కార్యాలయానికి పంపాలని, జిల్లాలో తాలూకా పట్టణ సంఘాలను స్థాపించి కార్యక్రమాన్ని చురుకుగా సాగించాలని కోరుతూ కార్యదర్శులకు ముగ్గురికి క్రిందివిధంగా తాలూకాలు కేటాయించారు.

ప్రధాన కార్యదర్శి డాక్టర్ పసుపులేటి కృష్ణమూర్తిగారికి: తెనాలి, రేపల్లె, గుంటూరు, సత్తెనపల్లి తాలూకాలు

సహాయ కార్యదర్శి శ్రీ కారంచేటి విశ్వనాథం గారికి: ఒంగోలు, బాపట్ల తాలూకాలు.

సహాయకార్యదర్శి శ్రీ ఉన్నివ వెంకటరామయ్యగారికి: నర్సారావుపేట, వినుకొండ, పల్నాడు తాలూకాలు

రేపల్లె తాలూకా రాజకీయ బాధితులకు కమిటీ వారు సిఫార్సుచేసిన భూములు సొసైటీలు వ్యక్తులకు ఇచ్చునట్లు తెలుస్తున్నదని వెంటనే ఆ ఉత్తరవు రద్దుచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

గత ఏప్రిల్ 17 వ తేదీని జిల్లా రాజకీయ బాధితుల మహాసభలో ప్రభుత్వంవారి వద్దకు రాయబారం వెళ్ళేవర్గంలో ఎం. ఎల్. ఎ. లను ఎం. ఎల్. సి. లను చేర్చుకోడానికి తీర్మానించారు.

మద్రాసు రాష్ట్రంలో నలుగురు పోలీసు ఉద్యోగులకు జార్జిరాజు పతకం బహూకరణ

లండన్, జూన్ 8—

ఈ జార్జిరాజు జన్మదినోత్సవ సందర్భంలో మద్రాసు రాష్ట్రంలో నలుగురికి రాజుగారి పోలీసు పతకం బహూకరింపబడినట్లు ప్రకటించబడింది

పోలీసు కమిషనర్ మోనప్ప, డిప్యూటీ సూపరింటెండెంట్లు శ్రీ డి. వెంకటేశ్వర్లు, కె. కె. మీనన్, యస్. ఆర్. పిళ్లైగార్లకు మద్రాసు రాష్ట్రంలో బహూకరింపబడినవి.

అస్సాం పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ జె. ఇ. రీస్‌కు కూడా ఈమెడల్ బహూకరింపబడింది

మద్యపానీయాల ఎగుమతి లైసెన్సులు

మద్రాసు, జూన్ 7—

ప్రస్తుతం చెన్నరాష్ట్రంలో గల మద్యపానీయాల నిల్వలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికిగాను లైసెన్సు లివ్వడానికి మద్యనిషేధచట్టంప్రకారం మద్యనిషేధ కమిషనర్‌కు అధికారమివ్వబడింది.

ప్రస్తుతం కస్టమ్స్‌వారి అధీనంలో వున్న నిల్వలనుకూడా ఈవిధంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయవచ్చు.

పిపీలికా వీథి

సవరను రేటు

మద్రాసు, జూన్ 9—

అమ్మకం పన్ను	రు. అ. పై.	
సవరం చిల్లరధర	78 8 0	
పొల్లా బంగారం	118 10.0	
మూపా బంగారం	118. 0.0	
వెండి పందతులాలు	190 0.0	
వెండి తులం	1.15.0	

వేరుశెనగ గింజలు

681 పౌనులు) మెయిన్ వరకు		
బజారు ధర	176-0.0	177 .0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)		351. 0.0

ఆముదం

"తిరుపత్తూరు"		
500 పౌన్లు) బారువ	313.0.0	325. 0.0

పంచదారి

ఉయ్యూరు (2 అందరు)	33. 8.0
హాస్పేట (2 అందరు)	33.8.0
దిబరు ధర) ఒక 1..	1. 5.0
బోరా (25 పౌనులు)	12. 0 0
మగర్ (క్యాండీకి ..	13. 0.0

న్యూయార్క్ ప్రత్తి [జులై]

న్యూయార్క్, జూన్ 8—

నేటి ఓపెనింగు	32 67
నేటి క్లోజింగు	32 72

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమ శుక్రవారం జూన్ 10-వ తేదీ

పూర్ణిమ రాత్రి 2.10 గంటలవరకు

అనూరాధ నక్షత్రం పగలు 9.27 గంటలవరకు

వర్జ్యం: పగలు 2-46 నుంచి 4-16 గంటలవరకు

మద్య నిషేధ చట్టం ఉల్లంఘించినందుకు శిక్షలు, జరిమానాలు

(మన విలేఖరి)

మంగళగిరి, జూన్ 8—

స్థానిక సబ్‌మేజిస్ట్రేటు శ్రీ వందూరు సీతాపతిరావుగారు మంగళగిరి ప్రొహిబిషన్ పోలీసు ఉద్యోగులు పెట్టిన కేసులలో క్రిందివిధంగా శిక్షలు విధించినారు.

మునలినాగయ్య (ఆత్మకూరు) కు సారాయి అమ్మినందుకు రెండునెలలు కఠినశిక్ష.

బిసుగువరపు శ్యామల వెంకయ్య (తూనికిక్కు) కు సారాయికయారుచేసే పరికరములు దగ్గర వుంచుకొన్నందుకు నాలుగు నెలలు కఠినశిక్ష.

శగినం సరస్వతమ్మ (మూడికి)కు సారాయి దగ్గర ఉంచుకున్నందుకు నూరురూపాయలు జరిమానా.

కలకోటి పండు (మంగళగిరి) కు సారాయి తాగినందుకు 50/ రూపాయలు జరిమానా.

పండు విూ జీవితం ఆఖరివరకు ఫలితం చెప్పును



పితురార్జితం, స్వార్జితం, యితర ప్రాపర్టీ సంప్రాప్తయోగం, కాయిలా గండములు, యెన్ని వివాహాల వివరం, సంతాన సంప్రాప్తం, బంధుమిత్ర శత్రు కారణములు, భూములు, గృహయోగ లక్షణములు, విద్య వుద్యోగ వివరం, బిజినెస్ లేక యితర వృత్తులు, ధనజాతకము ఋణ జాతకము, భక్తి స్వాంకయోగ, దేశాంతరప్రఖ్యాతి, స్థానం మార్పు వివరములతో తీరుమానం అంత్యం వరకు భూత భవిష్యత్ వర్తమానంలో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీకు యిష్టముగు ఒకపండు పేరున్ను, మీ యింటిపేరు, తండ్రిపేరు, మీ పేరు సుమారు వయస్సువేసి, కార్డువ్రాసి ప్రైవంత్రాస్తూ మీ సరియగు అడ్రసుతో పంపితే 3 రోజులలో మీ జాతకము వ్రాసి పంపుతాము. యిందుకు చార్జీ వీ. పి. తో సహా రు. 3.8.0 మేము పంపిన ఛోగట్టా సరిలేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించి చూడుడు.

మరియు నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం

కొందరికి దుష్టనవగ్రహములవల్ల దశమధ్యంకలిగి పడేపనులు యిష్టప్రకారం జరగక, విద్య భిన్నం, ఉద్యోగ చిక్కులు, బిజినెస్ నష్టములు, జాయింట్ అపకారం, లావాదేవీ ఋణ కారణం, సర్కార్ వ్యవహార చిక్కులు, ఆటంకములు, వృత్తులు చెడిపోవడం, బంధువులలో యితరులలో చేసే పనులలో శత్రువులు, స్త్రీ సమంద కుచితఘాతక వ్యతిరేకములు, అనవసర ఖర్చులు, త్రిప్పట, తనకున్న యింట్లోవారికి శరీరదోషములు, సుఖంపోషణ తగ్గి, విచారములు, యితరులతో అనవసర ఆలోచనలు, గృహవృద్ధిరిగ్గి అన్ని పీడింపులు కలిగివుంటును. యిలాంటి ఖర్మదోషములు గలవారికి యీ మళయాళసమంధం అమరియాతవల్ల 41 రోజులు సాధనతో తయారు చేయబడిన అక్షరములుగల నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం పైదోషములన్నిగాను 3 సంవత్సరంలు గ్యారంటీగా శాంతిపర్చి మంత్రకారణం చేతబడి ప్రయోగం సాగక పై దోషములకు పనిచేయును. యిందుకు చార్జి తాయిత్తు వి. పి. తో సహా రు. 7-10-0 లు. ఆడవారికి గ్రహ రక్షకా తేరి దోషంకు పన్ను మొగపిలవారికి, ఆడపిల్లలకు మోహిని దోషంకు, నంటబిడ్డలకు, బాలగ్రహకు గ్యారంటీ తావీజాలు వున్నవి. కోరేవారికి వివరములు తెల్పుతాము.

20 సంవత్సరం నుంచి గుంటూరులో ప్రఖ్యాతిగాంచిన— ఇట్లు,

M. IBRAHIM KHAN

Astrologer Pothurivari Thota, Guntur (M & S. M. Ry)

ది ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్ — మద్రాసు

ఆమోదింపబడిన మూలధనం	రు. 1,00,00,000
జారీచేయబడిన మూలధనం	రు. 72,00,000
జారీచేయబడి, వసూలైన మూలధనం	రు. 53,00,000
రిజర్వు నిధి	రు. 62,00,000

సేవింగ్స్ డిపాజిట్లు

చెన్నరాష్ట్రంలోని బ్రాంచీలు, హెడ్ ఆఫీసు ఇకనుంచి రు 10,000 లు. అంతకు మించి సేవింగ్స్ డిపాజిట్లు మూడు నెలలవరకు, ఏడాదికి నూటికి రు. 2-4-0 లు వడ్డీ చొప్పున ఆమోదించగలవు.

యస్. గోపాలఅయ్యర్,

సెక్రెటరీ.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Com pound "CLUB HOUSE", Mount Road, Madras.

Morning Edition ఆదివారం ★ BY AIR MAIL
Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 11 సంచిక 23
12 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
12-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 80016

పాకిస్థాన్ యుద్ధసన్నాహం?

శ్రీనగర్, జూన్ 11—

పాకిస్థాన్ ప్రభుత్వం 1947 నవంబర్‌నుంచి కేవలం తన ఆధీనంలోవున్న గిల్గిట్‌లో యుద్ధ సన్నాహాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. సరిహద్దు రాష్ట్రంలోని బలాకోట్‌నుంచి లడక్ జిల్లాలోని స్కార్డూ పట్టణాన్ని కలుపుతూ ఇటీవల 325 మైళ్ల మిలిటరీరోడ్డు ఒకటి స్కార్డుకు ఆగ్నేయంగా 90 మైళ్లలో శత్రువశంలోవున్న మరోలీకు మరొకరోడ్డు నిర్మించ బడినవి. మరోల్ నగరం ఇండియాసేనల ఆధీనంలోవున్న కార్గిల్‌కు 15 మైళ్లలో వున్నది.

"జాతీయ యువజన కాంగ్రెస్"

న్యూఢిల్లీ, జూన్ 11—

భారత యువకులకు ఒక సంస్థ నెలకొల్పే సందర్భంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నియమించిన ఉపసంఘం నిన్న యిక్కడ సమావేశమై సంస్థ నియమావళిని తిరిగి రచించినట్లు తెలుస్తున్నది. "జాతీయ యువజన కాంగ్రెస్" పేరుతో ఆ సంస్థను నెలకొల్పాలని సూచించినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్య సత్వర పరిష్కారానికి పాకిస్థాన్ తహతహ

కమిషన్‌తో సంబంధం లేకుండా ఇండియాతో సరాసరి సమాలోచనలకు ప్రాకులాట

శ్రీనగర్‌లో సంయుక్త సంభాషణలు జరపాలని కాశ్మీర్ కమిషన్ సూచన

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి) శ్రీనగర్, జూన్ 10—

కాశ్మీర్ సమస్యపై ఇండియా ప్రతినిధులతో ముఖాముఖి చర్చలను జరపాలనే పాకిస్థాన్ ప్రభుత్వం తహతహలాడుతున్నదని, కాశ్మీర్ కమిషన్ సమక్షంలోగాని, దాని ప్రమేయంతో నిమిత్తం లేకుండాగాని ఉభయ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య ప్రత్యక్ష సంప్రతింపులు జరగాలనే సూచన ఆదిలో పాకిస్థాన్ నుంచే బయలుదేరిందని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

యుద్ధ విరమణ ప్రతిపాదనలకు ఇండియా తెల్పిన సమాధానంపట్ల కమిషన్ వైఖరిని వ్యక్తపరిచి, ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధులమధ్య సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయడానికిగల అవకాశాలను పరిశీలించే నిమిత్తమే డాక్టర్ లోజానో ఢిల్లీకి బయలుదేరి వెడుతున్నాడని, బహుశా ఇండియా ఈ సూచనను ఆమోదించవచ్చునని ఇచ్చటి రాజకీయ పరిశీలక వర్గాలవారు విశదం చేస్తున్నారు.

తాను చేసిన కాశ్మీర్ యుద్ధవిరమణ ప్రతిపాదనలకు ఇండియా, పాకిస్థాన్‌లు అందజేసిన సమాధానాలను విప్పి జూన్ 1వ తేదీని వాటిని పరిశీలించి నప్పటి నుంచి కూడా తాను ఇక ముందు అవలంబించ వలసిన కార్యక్రమాన్ని నిర్ణయించు కొనే నిమిత్తం కాశ్మీర్ కమిషన్ ఇక్కడ ప్రతిరోజం ఒకటి, రెండుసార్లు సామావేశమై దీర్ఘ చర్చలను జరుపుతున్నది. గత పది రోజులుగా ఈ సందర్భంలో ప్రతిపాదింప బడుతున్న అనేక విధములైన ప్రత్యామ్నాయ సూచనలపై చర్చలు కొన సాగుతున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రత్యామ్నాయ సూచనలలో ఈ క్రిందివి ముఖ్యమైనవి; మొదటిది; ప్రస్తుత పరిస్థితిని గురించి లేక్‌సక్సెస్‌లోని భద్రతాసంఘానికి కాశ్మీర్ కమిషన్ నివేదించడం. ఇట్టి చర్యవల్ల తనకృషి విఫలమైపోయినట్లు కాశ్మీర్ కమిషన్ కొనినట్టే కాగలదు గనక- అంతగా అని వార్యమైతే తప్ప దీనికి పూనుకొనవానికి కమిషన్ సభ్యులలో అధిక సంఖ్యాకులు తమ వైముఖ్యాన్ని ప్రకటిస్తున్నట్లు తెలుస్తున్నది.

తమ కృషిఫలితంగా ఉభయపక్షాలచేత యుద్ధాన్ని తాత్కాలికంగా నిలిపివేయించేవరకు వచ్చింది గనక, కాశ్మీర్‌లో ఇంక సంపూర్ణ యుద్ధ విరమణను కూడా సాధించి తమ కర్తవ్యంలోని ద్వితీయ ఘట్టాన్నికూడా జయప్రదంగా ముగించాలని వీరు ఉవ్విళ్లూరుతున్నారు. యుద్ధ విరమణ ఒడంబడికను ఉభయ పక్షాలచేత ఆమోదింపజేయడం విషయంలో తమ కృషి నిష్ఫలమైపోయిందని అంగీకరించడం ఎంతమాత్రం యిష్టం లేదు గనకనే తన ప్రతిపాదనలను ఇండియా, పాకిస్థాన్‌లు ముఖ్యంగా ఇండియా—త్రోసిపుచ్చి నవనికాక "కొన్ని షరతులతో ఆమోదించాయి"ని కాశ్మీర్ కమిషన్ జాగ్రత్తగా ప్రకటించింది.

ఇండియా, పాకిస్థాన్‌లు ప్రకటించిన వైఖరుల దృష్ట్యా, ముఖ్యంగా ఇండియా వైఖరి దృష్ట్యా, తాను అవలంబించవల్సిన కొన్ని మరొక నూతన విధానాన్నిగురించి కమిషన్ సుదీర్ఘ చర్చలు సాగించిందని తెలుస్తున్నది. దీని ఫలితంగానే డాక్టర్ లోజానో, కొంసరల్‌లు న్యూఢిల్లీకి, తక్కిన కమిషన్ సభ్యులు గుల్మార్గు ఈ వారాంతంలో విమానాలలో బయలుదేరి వెడుతున్నారు. ఇంతవరకు లభించిన సమాచారాన్ని బట్టి యుద్ధవిరమణ ప్రతిపాదనలకు ఇండియాప్రభుత్వం సుస్పష్టంగా తెలియజేసిన సమాధానం పట్ల కమిషన్ అభిప్రాయాలను దానికి సున్నితంచేసి "పాకిస్థాన్‌తో ముఖాముఖిగా సంయుక్త సంభాషణలను జరపడానికి ఇండియా సంసిద్ధంగా వున్నదా? అడ్మిరల్ నిమిట్జ్ కాశ్మీర్ అగుటానికి ఇండియా తగు అవకాశాలను కల్పించ దల్చుకున్నదా, లేదా? అనే విషయాలను ముందు తేల్చుకోదల్చుకున్నట్టు తెలుస్తున్నది.

అడ్మిరల్ నిమిట్జ్ కాశ్మీర్‌లో ప్లెబిసైట్ నిర్వహణాధికారిగా పదవిని స్వీకరించడానికి ముందు ఆయనను ఇండో-పాకిస్థాన్ వివాదాన్ని పరిష్కరించే నిమిత్తం మధ్యవర్తిగా నియమించడానికి గల అవకాశాలను గురించికూడా కమిషన్ సభ్యులు సభ్యులు ఒక ఘట్టంలో చర్చించారు.

పాకిస్థాన్‌తో సంప్రతింపులు జరిపే నిమిత్తం కమిషన్ తరఫున మరొక ప్రతినిధివర్గం రావల్పిండి, కరాచీలకు వయనమై వెళ్ళకుండాకూడా సంభవమే. అయితే పాకిస్థాన్ ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు జరపాలనే సూచనపట్ల డాక్టర్ లోజానో ముందుగా ఇండియా వైఖరి తెలుసుకోవలసి వున్నదని నెను, కమిషన్ చేసిన యుద్ధవిరమణ ప్రతిపాదనలోని అంశాలన్నిటికి కూడా పాకిస్థాన్ సమగ్రమైన సమాధానాలను యిచ్చి వున్నందున నేమి పాకిస్థాన్ ప్రతినిధులతో సంప్రతింపులకు కమిషన్ ప్రతినిధులు వెంటనే బయలు దేరబోరు. ఇండియా తన సమాధానంలో కమిషన్ ప్రతిపాదనలోని ప్రధానాంశాల పట్ల మాత్రమే తన వైఖరిని స్పష్టంగావించి, తక్కిన వాటిని విడిచి పుచ్చిందని తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్యనుగురించి ఇండియాతో చర్చించడానికి పాకిస్థాన్ ఆదినుంచికూడా తన సుముఖత్వాన్ని ప్రకటిస్తూనే వున్నది. కానీ, ఇండియా మాత్రం ప్లెబిసైట్ కేవలం ఇండియా ప్రభుత్వానికి, జమ్ము-కాశ్మీర్ ప్రజలకు మాత్రమే సంబంధించిన విషయమని, దీనితో పాకిస్థాన్‌కు ప్రత్యక్షంగా ఎట్టి నిమిత్తం లేదని పట్టుపడుతున్నది.

మిత్రరాజ్య సమితి సమక్షంలోగాని, పరోక్షంలోగాని కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య సంప్రతింపులు జరగాలనే సూచన పాకిస్థాన్ రేకెత్తించినది [illegible] జరిగినదేనని, దీనికి బ్రిటిష్ పత్రికలు, ఇండియన్ పత్రికలు విశేష ప్రచారాన్ని యిచ్చినవని ఇచ్చటి రాజకీయ పరిశీలకవర్గాలవారు పేర్కొంటున్నారు.

గత వసంతకాలంలో కమిషన్ సమక్షంలో కాశ్మీర్ సమస్యపై న్యూఢిల్లీలోని ఐరోడా భవనంలో ఇండియా, పాకిస్థాన్ సైనిక ప్రతినిధుల మధ్య జరిగిన సంయుక్త సమావేశాలలో ప్రత్యక్ష సంభాషణలపట్ల ఇండియా తన విముఖత్వాన్ని స్పష్టంగా ప్రకటించిన మాట నిజమే అయినప్పటికి, ఇప్పుడు ఇండియా ప్రత్యక్ష సంభాషణలకు ఆమోదించవచ్చుననే కమిషన్ సన్నిహితవర్గాలవారు ఆశిస్తున్నారు.

ఏమైనా, ఈ విధానానికి ఇండియా ఆమోదించగలదనే కమిషన్ వర్గాలవారు ఆశాభావాన్ని ప్రకటిస్తున్నారు. అందుకనే కాశ్మీర్ కమిషన్ నేడు చేసిన అధికార ప్రకటనలో నూతన కార్యక్రమమేమీ సూచించ బడలేదు. ఉభయ ప్రభుత్వాలు కూడా ఇందుకు సమ్మతించే పక్షంలోనే ఇది ప్రకటించ బడుతుంది. కాని, పాకిస్థాన్‌తో ముఖాముఖి సంభాషణలకు ఇండియా సమ్మతించకపోవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ నగర్‌లో ఉభయ ప్రభుత్వాల ప్రతినిధుల మధ్య సైనిక రాజకీయ సంప్రతింపులను ఏర్పాటు చేయించడానికి కాశ్మీర్ కమిషన్ సభ్యులద్వారా పాకిస్థాన్ కొంతకాలంగా ప్రయత్నిస్తున్నదని తెలుస్తున్నది. ఇట్టి సమావేశం ఏర్పాటు చేయబడే పక్షంలో తన మంత్రులను, ఇతర సైనిక వున్నతాధికారులను పాకిస్థాన్ శ్రీనగర్‌కు పంపించడానికి ఒక మంచి అవకాశం కలుగుతుంది. శ్రీనగర్ నేటికికూడా కీలకస్థానం ఆక్రమిస్తున్నది. కనుక, యుద్ధతంత్రం దృష్ట్యా ఈ సమావేశం పేరు చెప్పుకొని ఇచ్చటి పరిస్థితిని స్వయంగా పరిశీలించ డానికేమి, ఇచ్చటి ప్రజలను కలుసుకోడానికేమి పాకిస్థాన్ అధికారులకు అవకాశం లభిస్తుంది.

కాశ్మీర్ కమిషన్ శ్రీనగర్‌లోనే తన సమావేశాలను జరుపుతున్నదనే మిషతో పాకిస్థాన్ మంత్రులు సైనికాధి కారులు కాశ్మీర్ లోయను చేరడానికి అనేక విధాల ప్రయత్నాలు చేశారుగాని అవి ఇంతవరకు ఫలించలేదు. ఉభయపక్షాలమధ్య ముఖాముఖి సంభాషణలు జరగాలనే పాకిస్థాన్ ప్రతిపాదనలలోని అంతర్యం ఇదే.

ఇండియా, పాకిస్థాన్‌లు ప్రత్యక్ష సంప్రతింపుల ద్వారా కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకో గలిగిన నాడు ఇంక కాశ్మీర్ కమిషన్ చేయవలసిన పని ఏమీ వుండదనడం నిర్వివాదం. అయితే కమిషన్ వర్గాలవారు ఈ అభిప్రాయాన్ని ఆమోదించడంలేదు. ఒకవేళ ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య ముఖాముఖి సంభాషణలు జరగడమే తటస్థించినాను, తత్ఫలితంగా కాశ్మీర్ సమస్య పూర్తిగా పరిష్కారం కాని దానివల్ల ఆటంకం లేకపోయినప్పటికి, ఈ ముఖాముఖి సంభాషణలు యుద్ధవిరమణ ప్రతిపాదనలకు సంబంధించినమాత్రమే జరగవలెనని వుంటుందని. అప్పటికి కమిషన్, ప్లెబిసైట్ నిర్వాహకుడు కూడా ఇక్కడే వుండి కాశ్మీర్‌లో ప్లెబిసైట్ సన్న(

(మిగతా 2 వ పేజీలో)

రాజస్థాన్ మంత్రివర్గం రాజీనామా: ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో తీర్మానం ఆమోదం

తీర్మానంపట్ల అసమ్మతితో 40 మంది నిర్గమనం

జయపురం, జూన్ 11—

రాజపుటానా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నేడు సమావేశమై ప్రస్తుత రాజస్థాన్ మంత్రివర్గం రాజీనామా యివ్వాలని తీర్మానించింది.

రాజస్థాన్ మంత్రివర్గం రాజీనామా యివ్వాలనే తీర్మానానికి అనుకూలంగా 88 మంది వోటు చేశారు.

కమిటీ అధ్యక్షపదవికి రాజీనామా యిచ్చిన శ్రీ లల్ భయీభట్ స్థానే జయనారాయణ్ వ్యాస్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన పిదప పై తీర్మానం వోటింగుకు పెట్టబడింది.

తీర్మానాన్ని వోటింగుకు పెట్టినందుకు అసమ్మతి తెల్పుతూ 40 మంది కమిటీ సభ్యులు వోటింగులో పాల్గొనకుండా వెళ్ళిపోయారు.

పెట్టికేలకు చైనా ప్రభుత్వ మంత్రివర్గ స్థాపన

కాంటన్, జూన్ 11—

మార్షల్ యెన్‌షి-షాన్ మంత్రివర్గాన్ని నేడు [illegible]. కేంద్ర కార్యవర్గంవారు ఆమోదించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

"యుద్ధ" మంత్రివర్గంలో విదేశ ఆర్థిక శాఖలు అత్యంత ప్రధానమైనవనీ, ఆ శాఖలు ఈ మంత్రివర్గాల చేతిలో కేంద్రీ చెయ్యబడగలవనీ, మార్షల్ యెన్ అన్నాడు.

మాజీ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రి మురియా-హువన్ ఉపప్రధానిగా నియమించబడ్డాడు.

హుషీ విదేశాంగమంత్రిగాను, హాసుకన్ ఆర్థికశాఖామంత్రిగాను, హున్‌లి-పు విద్యాశాఖా మంత్రిగాను నియమించబడ్డారు.

అమెరికాలో ఆర్థిక విషమ పరిస్థితి

త్వరలో ఏర్పడగలదని ఊహ

లండన్, జూన్ 11—

అమెరికా ఆర్థిక పరిస్థితి మిక్కిలి విషమించగలదన్ని, మిత్రరాజ్యసమితి కార్యాలయంలోని ఆర్థిక శాస్త్రజ్ఞులు జోస్యం చెబుతున్నారు.

కొలది నెలలలో 60 లక్షల మంది నిరుద్యోగులు కాగలరనీ, అధమం రెండు సంవత్సరాలైనా ఈ విషమ పరిస్థితి వుండగలదనీ, ప్రెసిడెంటు ట్రూమన్ ప్రణాళికలు దీనిని తొలగించలేవని వీరు అంటున్నారు.

రాష్ట్రాలలో అమ్మకాల పన్ను సమస్య

కొందరు పార్లమెంటు సభ్యులతో ప్రభుత్వం సమాలోచన

న్యూఢిల్లీ, జూన్ 11—

నూతన రాజ్యాంగచట్టం క్రింద రాష్ట్రాలలో అమ్మకాల పన్నులపై కొన్ని పరిమితులు ప్రయోగించాలని ఇండియా ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయం త్వరలో ఇండియా రాజ్యాంగ పరిషత్తులో చర్చించబడగలదట.

మంత్రివర్గం ఆర్థిక ఉపసంఘంవారు, కొందరు ప్రముఖ కాంగ్రెస్ సభ్యులు నిన్న సెక్రటేరియట్‌లో ఇందునిమిత్తమై సమావేశం జరిపారు.

30 మంది ప్రయాణికుల మరణం

బ్రహ్మపుత్రనదిలో పడవప్రమాదం

గౌహతి, జూన్ 11—

పాండు, హామింగోవన్‌ల మధ్య తిరుగుతున్న ఒక పడవ నిన్నసాయంత్రం బ్రహ్మపుత్రనదిలో మునిగిపోయింది. దీనిలో గల వారిలో 30 మంది ప్రయాణికులు మునిగిపోయి వుంటారని అంటో శనగావుంది.

పడవలో మొత్తం 40 మందికిపైగా వున్నారు 11 మంది మాత్రం రక్షించబడ్డారు. గాడ్పుల మూలంగా పడవబోల్తా కొట్టినదట.

ఢిల్లీలో లోజానో చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 11—

కాశ్మీర్ కమిషన్‌లోని కొలంబియన్ ప్రతినిధి డాక్టర్ ఆల్‌ఫ్రెడో లోజానో, ఇండియా విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌తో, యుద్ధవిరమణ ప్రతిపాదనలకు ఇండియాపంపిన సమాధానంలోని కొన్ని అంశాలపై వివరాల నిమిత్తం నేడు సంభాషించారు.

డాక్టర్ లోజానో, సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌తో ఇంకా రెండు మూడు రోజులు సంభాషణలను సాగించగలరు.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షపదవి: పోటీ చెయ్యడం గురించి రామానంద అనిశ్చయం

పోటీ చెయ్యరని వెలువడ్డ వార్త నిజం కాదట

హైదరాబాద్, జూన్ 11—

హైదరాబాదు స్టేట్‌కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామిరామానందతీర్థ నేడు యునైటెడ్‌ప్రెస్ విలేఖరితో యిలా అన్నాడు:

"ఇండియా ప్రభుత్వం పోలీసు చర్యకు పూర్వం స్టేట్‌కాంగ్రెస్ ప్రచారకులు దౌర్జన్యాలను జరిపినారనే ఆరోపణలో వారిని అరెస్టు చెయ్యటంగాని [illegible] ప్రభుత్వాధికారులకు తగినపనికాదు."

"ఇటీవల కొన్ని జిల్లాలో కొందరు కాంగ్రెస్ ప్రచారకులను అరెస్టుచేసినవారు పెకదారి ననుసరించిన స్వల్ప వుద్యోగులు, అరాజకుల నందరినీ అరెస్టుచెయ్యక వీరికి ఉత్సాహం మితిమీరి ఈ విధంగా చేశారు, ఉన్నతాధికారులు ఈ పనులను సరిదిద్దుతున్నారు.

కాంగ్రెస్ ఎన్నికలు

"ఈసారి జరగబోయే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ ఎన్నికల తేదీలు నిర్ణయించబడగలవు. ఎన్నికల నియమావళిని అఖిల హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీవారు ఆమోదిస్తారు.

"నేను ఈ సారి ఎన్నికలో అధ్యక్షపదవికి పోటీచెయ్యనని కొన్ని పత్రికలలో వెలువడిన వార్త నిజంకాదు. ఈ విషయమై నేను దాపరికం లేకుండా చెబుతున్నాను. ఇంతవరకు ఏ విషయాన్ని నిశ్చయించుకోలేదు."

తను పర్యటనచేసిన జిల్లాలలో పరిస్థితులను తెలియచెప్పడానికై స్వామిజీ రేపు మిలిటరీ గవర్నరును కలుసుకుంటున్నాడు.

మహబూబ్ నగర్ జిల్లాలో ధాన్యసేకరణ

హైదరాబాద్, జూన్ 11—

తీవ్రంగా ధాన్యసేకరణ జరిగిన ఫలితంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంతవరకు మొత్తం 2,58,404 మణుగుల ధాన్యం లభించింది.

గత పదిహేను రోజులలో 81,000 మణుగుల ధాన్యం సేకరింపబడింది.

తిగెల సత్యనారాయణ భార్య అరెస్టు

విధ్వంసక చర్యలు జరుపుతున్నదట

హైదరాబాదు, జూన్ 11—

విధ్వంసక చర్యలలో పాల్గొంటున్నదనే అనుమానంపై తిగెల సత్యనారాయణ భార్యను నిన్న పోలీసువారు వరంగల్ జిల్లాలోని ఒక గ్రామంలో అరెస్టుచేశారు. తిగెలసత్యనారాయణను ప్రభుత్వం దేశద్రోహిగా ప్రకటించింది.

ఫ్రెంచి ఇండియాతో ఒడంబడిక

నాలుగు ముఖ్యమైన సిఫారసులకు ఇండియా ప్రభుత్వం సమ్మతి

ఢిల్లీ, జూన్ 11—

ఇండియా విదేశాంగశాఖ జాయింటు కార్యదర్శి ఏ. ఏ. మీనన్, ఫ్రెంచి ఇండియాతో కస్టమ్సు ఒడంబడిక సందర్భంగా చేసిన నాలుగు ప్రధాన సిఫారసులను ఆమోదించామని, ఫ్రెంచి అధికారులు న్యాయంగా ఫిర్యాదు చెయ్యడానికి వీలగు షరతుల సన్నింటిని తొలగించడానికే ఈ విధంగా చేశామని ఇండియా ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది.

20 మంది వియత్‌నామ్ సివిల్ ఉద్యోగుల అరెస్టు

హోచిమిన్‌కు ధనసహాయం చేస్తున్నారని ఆరోపణ

సైగాన్, జూన్ 11—

ఇండోచైనా జాతీయనాయకుడు డాక్టర్ హోచిమిన్‌తో వెంటనే ఫ్రెంచివారు సంభాషణలు జరపవలసిందని కోరుతూ ఒక మానిఫెస్టోమీద సంతకాలుచేసిన 20 మంది ఇండోచైనీస్ సివిల్ ఉద్యోగులను నేడు ఫ్రెంచి పోలీసు అధికారులు సైగానులో అరెస్టు చేశారు.

వీరు ఒక రహస్య సంఘానికి చెందినవారనీ, వియత్‌నామ్ విప్లవకారుల సంస్థలకు ధనసహాయము చేస్తున్నవారనీ ఆరోపించబడింది.

పాకిస్థాన్ ముస్లింలీగ్ కార్యవర్గ సభ్యుని రాజీనామా

పెషావర్, జూన్ 10—

పాకిస్థాన్ ముస్లింలీగ్ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, కార్యవర్గసభ్యుడు అయిన ఖాన్ మహమ్మద్ ఇబ్రహీం ఖాన్ షగర్నా, ముస్లింలీగ్ కార్యవర్గంలోని ఒక సభ్యుడు అయిన ఖాన్ మహమ్మద్ ఇబ్రహీం రాష్ట్రసంఘంనుంచి రాజీనామా యిచ్చారు.

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభ

పండిట్ నెహ్రూ, పటేల్ మున్నగు నాయకుల సందేశాలు

పత్రికలు తమ ధర్మాన్ని నెరవేర్చడంలేదని లంక సుందరంగారి హెచ్చరిక

బెజవాడ, జూన్ 11—

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభను నేడు డాక్టర్ లంక సుందరంగారు (కామెర్స్ అండ్ ఇండస్ట్రీస్ పత్రిక ఎడిటర్) ప్రారంభోత్సవంచేస్తూ, పత్రికలు ప్రజాస్వామ్య రక్షణనుంచి దిగజారినవనీ, పెట్టుబడిదారుల చేతులలో వ్యాపారంగా నడపబడుతున్నాయనీ, వర్గవిభేదాల రాజకీయాలతో కొట్టుమిట్టాడుతున్నాయనీ అన్నారు.

అత్యుత్తమ పత్రికలుకూడా స్వార్థపరుల రాజకీయ వాంఛలను బలపరచడం శోచనీయమన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు జి. వి. సుబ్బారావుగారు, ప్రతినిధులకు స్వాగతమిచ్చారు. తెలంగాణా జిల్లాలనుంచికూడా ప్రతినిధులేతెంచారు.

ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సభ దిగ్విజయంగా జరగాలని ఆశీర్వదిస్తూ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, ఇతర కేంద్రప్రభుత్వ మంత్రులు, మద్రాసు, బొంబాయి, పశ్చిమబెంగాల్, ఒరిస్సా గవర్నర్లు, మద్రాసు ప్రధాని, ఇతరమంత్రులు, ఇండియాలోని దిన పత్రికల ఎడిటర్లు, హైదరాబాదు మిలిటరీ గవర్నరు సందేశాలు పంపారు.

(అధ్యక్షోపన్యాసం 10 వ పేజీలో)

ముగ్గురు భార్యలతో భర్త నిరశన దీక్ష

తూర్పుపాకిస్థాన్ దినపత్రిక ఎడిటర్

చిట్టగాంగ్ (పాకిస్థాన్), జూన్ 10—

ఒక దినపత్రిక ధరావతు కట్టాలని తూర్పు బెంగాల్ ప్రభుత్వం ఉత్తరువు చెయ్యగా, ఆ పత్రిక ఎడిటర్, అతడి ముగ్గురు భార్యలు ఆమరణ నిరశన దీక్ష ప్రారంభించారు.

ఈ పత్రిక "పూర్వా పాకిస్థాన్" ఎడిటర్ జనాబ్ అబ్దుల్ సలాం ప్రభుత్వం ఉత్తరువు ప్రకారం 3000 రూపాయలు ధరావతు కట్టాలి.

అతడి భార్యలలో ఒకామె ఏషా ఖన్నమ్ మరొక దినపత్రిక "హమ్దద్"ను ప్రారంభించింది.

పాకిస్థాన్‌లో ఒకస్త్రీ ఎడిటర్‌గా పనిచేస్తున్న మొదటి దినపత్రిక ఇదే.

భారత రహదారుల శాఖామంత్రి శ్రీ యం. కుర్షిద్‌లాల్ బ్రిటన్, ఫ్రాన్సు, స్విట్జర్లండు దేశాలలోని ప్రయాణీకుల విమానాలను పరిశీలించడం పూర్తిచేశారు.

హెయిర్ - వీటా
మీరుకూడా మీ శిరోజాలను పెంచుకోవచ్చు
సొంపైన పరులకు హెయిర్ - వీటా
మైసూరు గవర్నమెంట్
పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంటువారు నిరపాయకరమైనదని, ఇంపైన సువాసన పదార్థాలు కలవని సర్టిఫికేట్ ఇచ్చారు.
సోల్ ఏజెంట్స్:
M.I.G.A.
పోస్టుబాక్సు 32 - - - బెంగుళూరు.

మంచి సదుపాయములతో — పెక్కు సౌకర్యాలతో
మద్రాసులో మరొక వసతి గృహము ప్రారంభించబడినది
నియో గోకుల్ మహల్
750, ట్రిప్లికేన్ హైరోడ్
నగరంమధ్య - ఇటు మౌంట్‌రోడ్ గవర్నమెంట్ హౌస్‌కు - అటు బీచ్‌కి బీచికి అతి చేరువ - అతి విశాలమయిన గదులు.
ప్రొప్రయిటరు : వి. పూర్ణచంద్రరావు.

జింటాన్
చాలా రోజులకు మళ్లీ
ప్రపంచ ఖ్యాతిగాంచిన జపానీస్ నిస్సన ఆరోమాటిక్ రిఫ్రెషింగ్ మాత్రలు
ఎరుపు అండ్ తెలుపు

320 ఎరుపు మాత్రలుగల ప్యాకెట్	రు.	2-0-0
60 డిటో	రు.	0-8-0
1,000 తెలుపు (సిల్వర్) మాత్రలుగల ప్యాకెట్	రు.	2-0-0
150 డిటో	రు.	0-8-0

పోస్టేజి, తదితర ఖర్చులు అదనం.
స్టాకిస్టులు: ఏ. బి. పరేఖ్, 48, బందరు స్ట్రీటు, మద్రాసు-1.
సోల్ ఏజంట్లు: యస్. వైద్య అండ్ కంపెనీ, 12, అండర్సన్ స్ట్రీటు, మద్రాసు-1.

స్త్రీ సుధ, స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి

అమ్మకము

మంచి గన్నింగు కండిషనులోనున్న 1939 మోడల్, మోరీసు 14 H.P. సిడన్‌బాడీ కారు (క్రొత్త టైర్లు, పిస్టన్లు, రంగు, హుడ్ వేయబడినవి.) అమ్మకమునకు సిద్ధముగా నున్నది.

ది నేషనల్ ఇంజనీరింగ్ వర్క్సు, కాకినాడ

నోటీసు

గుంటూరు జిల్లా కాంగ్రెసు ఎన్నికల న్యాయస్థానము: బాపట్ల.

ఓ. పి. 2/49.

ఇరుగులపాటి గోవిందరావు—పిటీషనరు.

ఎదిరి

ఆలపాటి వెంకట్రామయ్య, యడ్లపల్లి.
ఆరె వీరారెడ్డి, దిమ్మలపాడు.
సత్తెనపల్లి తాలూకా.
బండా సుబ్బారావు, అగ్నిగుండల.
వినుకొండ తాలూకా.
గాదె ఛాయన్‌రెడ్డి, రెంటచింతల,
పల్నాడు తాలూకా.
పంజవరపు వెంకటరెడ్డి, ఉప్పలపాడు.
నర్సరావుపేట తాలూకా
దొడ్డా ఆదినారాయణ, గురజాల,
పల్నాడు తాలూకా.
మరి 10 మంది—రెస్పాండెంట్లు.

పై నెంబరు దాఖలా పిటీషను యీ న్యాయస్థానములో దాఖలు చెయబడినది. ఈ నోటీసు ప్రకటింపబడిన తర్వాత వారం రోజులలోగా మీ సమాధానమును యీ న్యాయస్థానమునకు చేరునట్లుగా పంపగోరుచున్నాము.

ఆచంట రంగనాయకులు,
8-6-49 ప్రధాన న్యాయమూర్తి.

ప్రకటన

మాకు, కమ్యూనిస్టుపార్టీకి ఎట్టి సంబంధము లేదు. మేము ఎప్పుడూ కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకులమే. కొందరు వ్యతిరేకుల దుష్ప్రచారం వల్ల ఈ ప్రకటన చేయవలసివచ్చింది.

మహేశ్వరపురం, 1. దేగపూడి యానాదిరెడ్డి,
గుడివాడ తాలూకా, అనే వెంకటపతిరెడ్డి.
10-6-49. 2. కుమ్మరి వీరయ్య.

చిత్తూరుజిల్లా పుంగనూరుపంచాయతీబోర్డు
యెగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి

ప్రకటన

పుంగనూరు పంచాయతీ బోర్డులో శాశ్వత ఖాళీలో పనిచేయుటకు అర్హతలుపొందిన శ్యానిటరీ ఇన్‌స్పెక్టర్లు అపాయింటుమెంటుకు గాను 25-6-49 లోపుగా అర్జీలు పంపుకొనవచ్చును. పదరు అర్జీలు నిర్వహణాధికారికి చేరవలయును.

(సం.) కుప్పాల వెంకటాచలం.
యెగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ప్రకటన

భీమవరంలో "ఆంధ్రప్రభ", "దినమణి" "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికలను విక్రయించుటానికి మంచి అనుభవముగల యేజెంటు కావలెను. వివరాలకు:
మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ప్రకటన

కొల్లూరురోడ్ (గుంటూరుజిల్లా) లో మా దిన పత్రికలు అమ్మడానికి ఏజెంట్ కావాలి.
మేనేజర్,
"ఆంధ్రప్రభ"

పారిస్ సమావేశం విఫలమైనట్లే

బ్రిటిష్ రాజకీయవర్గాల ఊహాగానం

లండన్, జూన్ 10—

పారిస్‌లో జరుగుతున్న అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశం విఫలమైనట్లేనని ఇక్కడి రాజకీయవర్గాలవారు జోస్యం చెబుతున్నారు.

బ్లాక్‌పూల్ లేబర్‌పార్టీ సభలో ప్రసంగించిన ధోరణినిబట్టి జర్మనీ విషయంలో అగ్రరాజ్య చతుష్టయం ఒడంబడిక మూలంగా ప్రపంచ సమస్యలను పరిష్కరించవచ్చునన్న ఆశను, విశ్వాసాన్ని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ కోల్పోయినట్లు నష్టపడుతున్నదని వీరు అన్నారు.

అసలు సమావేశం జరిగిన ప్రాతిపదికే లోపభూయిష్టమైందని పాశ్చాత్యరాజ్య ప్రతినిధివర్గం సభ్యులు భావిస్తున్నారు.

కొత్త లారీలకు పెట్రోల్

మద్రాస్, జూన్ 11—

1949 మే 16 వ తేదీ తర్వాత రిజిస్టరు చేయబడి, రూటులకు పర్మిట్లు యివ్వబడిన కొత్త లారీలకు పెట్రోల్ యివ్వడం తిరిగి ప్రారంభించ వలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జూన్ 12, ఆదివారం

పత్రికా రచయితలు

దీర్ఘ విలంబన తర్వాతనైనా ఆంధ్ర రాష్ట్ర పత్రికారచయితల మహాసభ తిరిగి జరగడం ముదావహం.

నాలుగు సంవత్సరాలనాడు ఈ మహాసభ చెన్నపురిలో జరిగింది. నాటికీ, నేటికీ దేశంలో వచ్చిన మార్పులు అసంఖ్యాకం.

ఈ నాలుగేండ్ల లోపల పర ప్రభుత్వం తొలగింది. దేశం రెండు భాగాలై పోయింది. మత విద్వేషాలు చెలరేగాయి. రక్త స్రవంతులు ప్రవహించాయి. లక్షలాది ప్రజలు ఇళ్లు వాకిళ్ళను కోల్పోయి, దిక్కులేని పక్షులై పోయారు. గాంధీజీ హత్య జరిగింది. అరాజకం తప్పదేమోనని తోచినప్పటికీ, దేశ పరిస్థితులు కొంత కుదుట పడ్డాయి. సంస్థానాలు మాయని గాయాలు కానున్నట్టు శంకించ వలసి వచ్చింది. కాని, ఆ బాధ కూడా క్రమంగా తొలగింది. ఇదే విధంగా మరెన్నెన్నో సమస్యలు ఉద్భవించాయి. వాటిలో కొన్ని పరిష్కారమైనాయి; మరి కొన్ని పరిష్కారం కానున్నట్టు ఆశలు కొల్పుతున్నాయి; వేరొక కొన్ని పరిష్కారాతీతమైనట్టివిగా కన్పిస్తున్నాయి.

ఏమైనా, ఒక్కటిమాత్రం సత్యం. గడిచిన దానివలె గడుస్తున్నది కూడా క్లిష్ట సమయం. నిజానికి గడిచిన దానికంటె కూడా గడుస్తున్నది క్లిష్టతర సమయం. స్వాతంత్ర్యాన్ని సాధించడం కంటె దాన్ని సార్థకం చేసుకొనడమే కష్టతరం. మొదటి దాని సాధనలోకంటె రెండవదాని సాధనలో, అధిక ధైర్యం కావాలి, దీక్ష కావాలి, త్యాగం కావాలి, దక్షత కావాలి.

స్వాతంత్ర్య సముపార్జనలో తెలుగు పత్రికలు సముచిత పాత్రను నిర్వహించి, ప్రశంసలను అందుకొన్నవి. ఇప్పు డిక స్వాతంత్ర్యాన్ని సార్థకం చేసుకొనడంలో ఇవి ఇతఃపూర్వం కంటె అధిక ప్రతిభా విశేషాలను ప్రదర్శించ వలసి వున్నది, గురుతర బాధ్యతలను వహించవలసి వున్నది.

ఈ కర్తవ్య నిర్వహణకు పత్రికా రచయితల మహాసభలు దోహద మివ్వగలవనడం నిర్వివాదం. పత్రికా రచయితలు మహాసభ పేరుతో ఒక చోట చేరినప్పుడు తాము సాధించిన దాన్ని సింహావలోకనం చేసుకొనడానికీ, తాము సాధించ వలసినదాన్ని నిర్ణయించుకోడానికీ అవకాశం లభిస్తుంది.

విజయవాడలో సమావేశమౌతున్న ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభ ఇందుకే బహుధా ఉపకరించగలదని మేము ఆశిస్తున్నాము.

దేశ సమస్యలు అటుండగా, పత్రికలకు సంబంధించినవే అనేకం పరిష్కృతం కావలసి వున్నాయి. పర ప్రభుత్వం తొలగినంత మాత్రంచేత పత్రికాస్వాతంత్ర్యం పదిలం కాలేదు. పరప్రభుత్వానికివలె స్వకీయమైన దానికి కూడా నిజమాడితే నిష్ఠురం గానే తోస్తుంది. దానికివలె దీనికి పొగడ్త రుచించినట్టు విమర్శ రుచించదు. అందువల్ల పెక్కు విధాలుగా పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టడానికి ప్రయత్నం జరుగుతున్నది. స్వతంత్ర పత్రికలు లేకపోతే, స్వతంత్ర ప్రజా స్వామ్యమే లేదని ఒక వైపున ఉద్ఘాటిస్తున్న వారే మరొక వైపున పత్రికలనోటికి తాళం వేయడానికి సంకోచించడం లేదు. ఈ ప్రమాదాన్ని పత్రికలేమి, పత్రికా రచయితలేమి చులకన చెయ్యరాదు. దీన్ని ఎదుర్కొనడంలో ఇదివరలో వలె ఇప్పుడు కూడా ధైర్యాన్ని చూపాలి, ఐకమత్యాన్ని ప్రదర్శించాలి.

ప్రభుత్వం తమ స్వాతంత్ర్యాన్ని హరించకుండా— లేదా, పరిమితం చేయకుండా జాగరూకత వహించడమే కాకుండా, ప్రజలకు నూత్న, వినూత్న రూపాలలో ఇతోధిక సేవ చేయవలసి వున్నది కూడా. ఇదివరలో కేవలం పర ప్రభుత్వ విమర్శతో సరిపెట్టినప్పటికీ చెల్లిపోయింది. ఇప్పుడు నిర్మాణాత్మకమైన రచనలను కొనసాగించడం అత్యవసరం.

ఇంతే కాక, పత్రికా రచయితల వేతనాలకు, సెలవులకు, ఇతర సౌకర్యాలకు సంబంధించిన అనేక సమస్యలున్నాయి కూడా.

ఈ సమస్యల పైకి దృష్టి నిసారించడానికే కాక, వీటి పరిష్కార మార్గాలను సూచించడానికి సయితం విజయవాడ మహాసభ పూనుకొనగలదనే ఆశిస్తున్నాము.

ఇండియా రైల్వేలకు ఉక్కు రైలుపెట్టెలు

బొంబాయి, జూన్ 10—

పూర్తిగా ఉక్కులో తయారుచేయబడిన తేలిక రకం 50 రైలుపెట్టెలు స్విట్జర్లాండునుంచి 1950 సంవత్సరం మొదటి మూడు మాసాలలో ఇండియాకు దిగుమతి కాగలవని, "షెల్స్" అనబడే ఇవన్నీ ఇండియాలోని రైల్వే కర్మాగారాలలో కూర్చబడి, ఆ తరువాత రెండు మూడు మాసాలకు పనిచేయడం ప్రారంభించగలవని ఇండియా రైల్వే శాఖామంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ నేడు ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

కాశ్మీర్ సమస్య

(1 వ పేజీ తరవాయి)

మంగా జరిగేట్టు చూడవలసి వుంటుందని వీరు పేర్కొంటున్నారు.

అడ్మిరల్ నిమిట్జ్‌ను కాశ్మీర్ రంగంలో సాధ్యమైనంత శీఘ్రంగా ప్రవేశపెట్ట వేయాలని కమీషన్ ఉవ్విళ్ళూరుతున్నదిగాని, యుద్ధవిరమణ ఒడంబడిక జరగడం ఆలస్యమౌతున్న మేరకు ఆయన రాకలో కూడా జాగుజరగక తప్పడం లేదు.

ఆజాద్ కాశ్మీర్ సైన్యానికి చెందిన మొత్తం 32 పటాలాలను కూడా వెంటనే రద్దు గావించడం, కాశ్మీర్ రంగంలో ఉభయపక్షాల సైన్యాలు నిలవవలసిన స్థానాలమధ్య పరిహద్దు, బుర్జెల్‌కనుమ ప్రాంతం రక్షణ మున్నగు ప్రధాన విషయాలపై ఇంకా సమాధానం కుదరకపోవడమే కాక, కుదిరే సూచనలుకూడా కానరాకున్నందున యుద్ధవిరమణ ఒడంబడికపై ఇంకా ఎప్పుడు సంతకాలు జరిగేదీ ఇదమిత్థంగా చెప్పడానికి వీలులేకపోతున్నది.

కమిషన్ సభ్యులమధ్య అనేక విషయాలపై అభిప్రాయభేదాలు వున్నప్పటికీ, వారు కాశ్మీర్ సమస్యా పరిష్కారావకాశాలపట్ల ఆశాభావాన్ని ప్రకటిస్తున్నారే కాని, తాము ఇకముందు అవలంభించవలసిన కార్యక్రమాన్ని గురించి ఇంతవరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్టు తోచదు.

ప్రస్తుతానికి రంగస్థలం శ్రీనగర్‌నుంచి న్యూఢిల్లీకి మార్చబడింది. అక్కడ లోజానో, కాంపర్ రేపు బాజ్‌పాయిని కలుసుకొని చర్చలు జరుపుతారు.

ఢిల్లీలో డాక్టర్ లోజానో

న్యూఢిల్లీ, జూన్ 11—

మిత్రరాజ్య సమితిచే నియమించబడిన కాశ్మీర్ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆల్‌ఫ్రెడో లోజానో (కొలంబియా) శ్రీనగర్ నుంచి విమానములో నేడిక్కడకు వచ్చాడు. ఏప్రిల్ 28 వ తేదీని కాశ్మీర్ కమిషన్ చేసిన యుద్ధ విరమణ ప్రతిపాదనలకు ఇండియా అందచేసిన సమాధానములోని కొన్ని అంశాలను ఈయన ఇండియా ప్రభుత్వం స్పష్టీకరించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కోరడానికే ఇక్కడకు వచ్చాడు.

"ఇండియా, పాకిస్థాన్‌ల వైఖరులను సమన్వయపరచి ఉభయ ప్రభుత్వాలచేత యుద్ధవిరమణ ప్రతిపాదనలకు సమ్మతింప జేసే నిమిత్తం మరొకసారి గట్టిగా ప్రయత్నించడానికి నిన్న శ్రీనగర్‌లో జరిపిన సమావేశంలో కాశ్మీర్ కమిషన్ తీర్మానించుకొన్నది.

నేపాల్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

బనారస్, జూన్ 10—

నేపాల్ సరిహద్దులలోని రూపైడియాలో జూన్ 22 వ తేదీన నేపాల్ జాతీయ కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై రాజకీయ పరిస్థితిని పర్యాలోకించగలదని ఇక్కడ ప్రకటించబడింది.

నేపాల్ రాజకీయ మహాసభను జరిపి, నేపాల్ ప్రజానీకానికి సిద్ధమైన రాజకీయ కార్యక్రమాన్ని అందివ్వడానికి తగు ప్రణాళికనుకూడా కార్యవర్గం ఈ సమావేశంలో రూపొందిస్తుంది.

న్యూఢిల్లీ, జూన్ 11—

అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ విదేశ వ్యవహారశాఖా కార్యదర్శి డాక్టర్ ఎస్. ఏ. రాజబహూర్ జూన్ 14 వ తేదీని చంద్రనగర్ పయనము కావచ్చునని తెలుస్తున్నది. ఆయన అక్కడ కొద్ది రోజులు మాత్రమే వుంటాడట.

పరిశ్రమలకు పన్నుల భారం తగ్గింపు—ఇండియా ప్రభుత్వం ఆర్డినెన్స్

న్యూఢిల్లీ, జూన్ 10—

పన్నుల చట్టం సవరణ బిల్లులో నిర్వివాదమైన అంశాలను కొన్నింటిని చేర్చడానికి వీలుగా ఇండియా ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును ప్రకటించింది.

దేశంలో ఉత్పత్తి ఇతోధికంగా ప్రోత్సహించడంకోసం పరిశ్రమలకు కొన్ని సౌకర్యాలను కలిగిస్తూ ఈ సవరణ బిల్లు ఏప్రిల్ 2 వ తేదీని ఇండియా పార్లమెంటులో ప్రతిపాదించబడింది. ఏప్రిల్ 8 వ తేదీని ఈ బిల్లు సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపబడింది. పార్లమెంటు వచ్చే సమావేశం మొదటివారంలో ఆఖరురోజులోగా ఈ బిల్లుపై తన నివేదికను అందచెయాలని సెలెక్టు కమిటీకి పార్లమెంటు అప్పుడు ఆదేశించింది.

1949-50 లెక్కలు తీసుకోవడం ప్రారంభమైన నాటినుంచి ఈ సౌకర్యాలు అమలు పరిశ్రమలకు వర్తించగలవని, ఏ ఆర్డినెన్సులకు బదులుగా ఈ బిల్లు తయారుచేయబడ్డదో ఆ ఆర్డినెన్సులు బిల్లు ఆమోదింపబడడానికి పూర్వమే రద్దయిపోతున్నందున, ఈ బిల్లులోని అంశాలన్నింటిని పొందుపరిచి ఒక ఆర్డినెన్సును జారీ చెయ్యడం అవసరమైంది. అందువల్ల గవర్నర్ జనరల్ ఈ బిల్లు నిర్వివాదమైన అంశాలన్నింటిని చేర్చి ఈ ఆర్డినెన్సును జారీచేశాడు.

గాంధీ జాతీయనిధికి విరాళాలు ఇచ్చిన సందర్భంలో నియమించబడిన గరిష్ఠ ప్రమాణాన్ని తొలగించడానికి ఆదాయం పన్ను చట్టంలో 15 (బి) సెక్షన్‌కు ఒక సవరణ కూడా ఇందులో పొందుపరచబడివున్నది.

ఏప్రిల్ 1948 వ కాని, ఆ తరువాతకాని నిర్మించబడ్డ కొత్త భవనాలు, నూతన యంత్రాలు, వీటన్నింటికి ఇప్పుడున్న రేట్లకంటె రెండురెట్లు తరుగుదల నిధి సౌకర్యాలను ఏర్పాటుచేస్తూ ప్రస్తుతం ఆదాయం పన్ను చట్టానికి ఇందులో ఒక సవరణ ప్రతిపాదించబడింది.

పారిశ్రామిక సంస్థలలో పెట్టుబడిలో నూటికి ఆరువంతులవరకు ఆదాయంపన్ను మినహాయిస్తూ మరొక సవరణకూడా ఈ ఆర్డినెన్సులో చేర్చబడింది. 1949-50 సంవత్సరంనుంచి ఈ రెండూ కూడా అయిదు సంవత్సరాలు అమలులో వుండగలవని ఇందులో పేర్కొనబడింది.

ఈ ఆర్డినెన్సు ఆరు మాసాలపాటు మాత్రమే అమలులో వుండగలదు. ఈ అందువల్ల ఏర్పాటు 1949—50 సంవత్సరానికి మాత్రమే వర్తిస్తుంది. కొత్త పారిశ్రామిక సంస్థలకు చూపబడిన మినహాయింపు సౌకర్యం, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రకటనద్వారా మినహాయించిన పరిశ్రమలకుతప్ప, మిగతా అన్ని కొత్త పరిశ్రమలకు వర్తించగలదు.

జర్మనీతో శాంతి సంధి

మూడు నెలలలోగా పాఠాన్ని సిద్ధం చేయాలని పారిస్ సభలో ముష్యూర్ విషిన్‌స్కీ ప్రతిపాదన

ఒడంబడికపై సంతకాలు జరిగిన పిదప ఏడాదిలోగా ఆక్రమణ సేనల ఉపసంహారం జరగాలని సూచన

పారిస్, జూన్ 10—

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు జర్మనీ శాంతి ఒడంబడికకు ఒక ముసాయిదా తయారు చెయ్యాలనీ, ఈ ఒడంబడికపై సంతకాలు జరిగిన ఏడాదిలోపున నాలుగు రాజ్యాల ఆక్రమణ సేనలు జర్మనీనుంచి ఉపసంహరించబడాలనీ సోవియెట్ విదేశాంగ మంత్రి ముష్యూర్ ఆండ్రీ విషిన్‌స్కీ నేడు ప్రతిపాదించాడు.

మూడు గంటలపాటు చర్చలు జరిగిన నేటి విదేశాంగ మంత్రుల సమావేశంలో రష్యన్ విదేశాంగ మంత్రి ముష్యూర్ విషిన్‌స్కీ ఈ క్రింది ప్రతిపాదనలు చేశాడని సమావేశానంతరం ఒక సోవియెట్ ప్రతినిధి అన్నాడు:

మొదటిది: అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచి, సోవియెట్ ప్రభుత్వాలు మూడు మాసాలలోపుగా జర్మనీ శాంతి ఒడంబడిక ముసాయిదాను సిద్ధం చెయ్యాలి.

రెండవది: ఒడంబడిక పూర్తి అయిన ఏడాదిలోపున నాలుగు ఆక్రమణరాజ్యాల సైన్యాలు జర్మనీనుంచి ఉపసంహరించబడడానికి ఈ ఒడంబడిక ముసాయిదాలో అవకాశ మివ్వాలి.

మూడవది: ఈ ముసాయిదా సిద్ధంచెయ్యడానికి అవసరమైన కార్యక్రమాన్ని విదేశాంగమంత్రులు ప్రస్తుత సమావేశాలలోనే చర్చించాలి.

విషిన్‌స్కీ చేసిన ఈ ప్రతిపాదనలను బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి విదేశాంగమంత్రులు ముగ్గురు విసర్జించారు.

ఈ ప్రతిపాదనలు విధి విరామాలులేని చర్చకు దారితీయగలవని అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ అచిసన్ అన్నాడు.

వచ్చేవారానికి పిమ్మట తాను పారిస్‌లో వుండజాలనని, అమెరికాకు వెళ్ళిపోవలసినపని కలదని మిస్టర్ అచిసన్ అన్నాడు.

ఈ చర్చలు త్వరలో తెమిలిపోకుంటే రష్యా ప్రస్తుతం అనుసరిస్తున్న విలంబనపద్ధతుల కొనసాగితే ఏ ఒడంబడికైనా పూర్తికావడానికి 50 సంవత్సరాలు పట్టగలదనికూడా అమెరికన్ విదేశాంగమంత్రి అన్నాడు.

రష్యా తాను అనుసరిస్తున్న "సర్వజిత్వ" వైఖరిని వదిలిపెట్టడం యుక్తమని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ అన్నాడు.

ఈ ప్రతిపాదనలకు వెంటనే తమ డిప్యూటీలకు పంపించ నగునని ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ రాబర్ట్ షూమన్ ప్రతిపాదించగా మిగిలిన ముగ్గురు దీనికి సమ్మతించారు.

సోవియెట్ ప్రతిపాదనపై విదేశాంగ మంత్రులు చర్చ సాగిస్తూవుండగా ఒక రష్యన్ ప్రతినిధి లోపల జరుగుతున్న చర్చలపై పత్రికా ప్రతినిధులకు తన వ్యాఖ్యను తెలియజేయడానికి మూడుసార్లు రోజ్ పేలస్ వెలుపలకు వచ్చాడు.

నేటి సమావేశానికి ముష్యూర్ షూమన్ అధ్యక్షత వహించాడు.

ఇండియా స్టర్లింగ్ నిలవలు

లండన్ సంప్రతింపుల ప్రారంభం

బొంబాయి, జూన్ 10—

ఇండియా స్టర్లింగ్ నిలవలను గురించి, ఇండియా, బ్రిటిష్ ప్రభుత్వాల ఉద్యోగులమధ్య నేడు సంప్రతింపులు ప్రారంభమైనవి. ఇండియా ఆర్థికశాఖసంయుక్త కార్యదర్శి శ్రీబి కె. నెహ్రూ, ఇండియా ప్రతినిధివర్గంలో మరి అయిదుగురు సభ్యులు ఈవారంలో న్యూఢిల్లీనుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు.

ఇండియా స్టర్లింగ్ నిలవలను గురించి బ్రిటిష్ ఎక్స్‌చెకర్ ఛాన్సెలర్ సర్ స్టాఫర్డ్ క్రిప్సుతో సంప్రతించడానికి ఇండియా ఆర్థికమంత్రి డాక్టర్ జాన్‌మత్తయ్ జూన్ 21 వ తేదీని న్యూఢిల్లీలోనుంచి లండన్‌కు బయలుదేరగలడని తెలుస్తున్నది.

కొందరు మద్రాసు మంత్రులపై ఆరోపణలు

కాంగ్రెసు కార్యదర్శి విచారణకు ఉభయవర్గాల సన్నాహం

మద్రాసు, జూన్ 11—

శ్రీ టంగుటూరి ప్రకాశంగారు నేటి ఉదయం "ఆంధ్రప్రభ" విలేఖరితో సంభాషిస్తూ, మద్రాసు మంత్రులపై జరిగిన ఆరోపణల విచారణకు సంబంధించినంతవరకు తాను, తన మిత్రులు అవలంబించగల వైఖరి, జూన్ 13 వ తేదీని చెన్నపురికి రానున్న కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్‌తో సంభాషించిన తరువాతనే నిర్ణయించబడగలదని అన్నాడు.

శ్రీ కె. ఆర్. కరంత్, శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావుగారు శ్రీ ప్రకాశంగారిని నేడు ఆయన బసలో కలుసుకున్నారు.

ఈ విచారణ ఏవిధంగా జరుగగలదన్న అంశాన్నిగురించి ఇందుకు సంబంధించిన మంత్రులకు శ్రీ శంకరరావుదేవ్ దగ్గరనుంచి ఎట్టి సమాచారమూ చేరలేదని తెలుస్తున్నది. 1948 లో చేసిన ఆరోపణ తరువాత మళ్ళీ కొత్తగా ఏదైనా ఆరోపణలు చేశారా అన్నసంగతి గురించి కూడా వారికి ఎలాంటి సమాచారమూ చేరలేదని తెలుస్తున్నది. డాక్టర్ రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వుండగా ఈ ఆరోపణల పత్రం, నకలు ఒక దానిని అప్పటి ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియారుకు అందచేశాడని, ఆయన దానిని అందుకు సంబంధించిన మంత్రులకు అందచేశాడని తెలుస్తున్నది. అప్పుడు ఆ మంత్రులందరూ ఆ ఆరోపణ పత్రంలో పేర్కొనబడిన ఆరోపణలకు తమకు సంబంధించినంతవరకు తమ జవాబులను ప్రధానికి అందచేయగా, ఆయన వాటిని డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు తిరిగి పంపించాడని తెలుస్తున్నది.

ఈ "ఛార్జిషీటు"పై సంతకంచేసినవారిలో కొందరు, ఈ విషయాన్ని గురించి "న్యాయమూర్తుల విచారణ" జరగాలని పట్టుబడుతున్నట్టు తెలుస్తున్నది. ఏమైనా ఇందుకు సంబంధించిన మంత్రులందరూ ఈ విచారణ వెంటనే జరగాలని కోరగలరని, అందువల్ల ఈ విషయం వెంటనే పూర్తిగా పరిష్కారమై పోగలదని ఆశిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా ప్రకాశం మంత్రివర్గం హయాంలో జరిగిన కొన్ని అవకతవకలను గురించి కూడా శ్రీ శంకరరావుదేవ్ విచారణ జరిపేటట్టు చెయ్యవలెనని కొంత కృషి జరుగుతున్నట్టు తెలుస్తున్నది. ఈసందర్భంలో అవసరమైన సాధనసామగ్రి సాక్ష్యం అంతా స్వీకరించబడుతున్నదని. ఈవివరాలన్నీ కొన్ని ప్రభుత్వ వాణిజ్య ప్రణాళికలను, "సైలెంటు వాలీ అడవి" కాంట్రాక్టుకు సంబంధించినవేనని కూడా తెలుస్తున్నది.

ఈ విచారణ జరిగేటప్పుడు మంత్రులందరూ ఎవరికి వారు తమ స్వంత హోదాలోనే, అవసరమైన సందర్భాలలో మాత్రమే ప్రభుత్వోద్యోగుల తోడ్పాటుతో తమ సంగతిని నివేదించుకోగలరని కూడా తెలుస్తున్నది.

10 వ పేజి తరువాయి

జర్నలిస్టుల సభ

తప్పుదోవలు తొక్కుతున్న సోదరులను సక్రమ మార్గానికి త్రిప్పడానికి అనువుగా జర్నలిస్టులందరికీ ప్రచారం చెయ్యాలి. పత్రికారచన వృత్తిగౌరవాన్ని కాపాడడంకోసమేకాకుండా తమ వ్రాతలద్వారా ప్రజల నైతిక సంపదను భగ్నం చేసేవారిని ఎదుర్కొనడానికికూడా ఇట్టి ప్రచారం జరగడం ఎంతో అవసరం.

తన ప్రకటనలను వివిధ వార్తాపత్రికలకు అందచేయడానికి సంబంధించినంతవరకు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని గురించి ఒక్క మాట చెప్పవలసివుంది.

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్ తన అధ్యక్షోపన్యాసంలో ఈ సంగతిని ప్రస్తావించాడు. ప్రభుత్వం తన అడ్వర్టయిజ్‌మెంట్లను ఇవ్వడంలోకాని నిలిపివెయ్యడంలోకాని రాజకీయ కారణాలు, ఇతర కారణాలు అడ్డురాకూడదని ఆయన సూచించాడు. ఈ మాట నిజమే. అయితే, నేను ఇంకొక సంగతికూడా చెప్పదలచుకున్నాను. ఆ దేమిటంటే పత్రిక సర్క్యులేషన్ ఎంత అనే సంగతినే ప్రధానంగా ప్రభుత్వం గమనించకూడదు అడ్వర్టయిజ్‌మెంటులక్రింద ప్రభుత్వం ఖర్చుపెడుతున్న ప్రజాధనంలో సాధ్యమైనన్ని హెచ్చు పత్రికలకు వాటావుండడం మరింత సమంజసంగా వుండగలదు అయితే ఆ పత్రికలు ప్రభుత్వము, లేక ప్రభుత్వశాఖలు పేర్కొన్న ఇతర అర్హతలను కలిగివుండవలసి వున్నది.

ఏయే ప్రజల అభిరుచులకు ఈ పత్రిక అనుగుణంగా వున్నది. ఏయే ప్రాంతాలలో ఎక్కువ ప్రచారంలో వున్నది అనే సంగతిని కూడా ప్రభుత్వం గమనించకుండా కేవలం "సర్క్యులేషన్" ప్రాతిపదిక అడ్వర్టయిజ్‌మెంటులను ఇవ్వదలచుకుంటే, చాలా స్వల్పసంఖ్య పత్రికలకు మాత్రం లభ్యమవుతాయి. కొత్త పత్రికలకు అసలు ప్రభుత్వ ప్రకటనలు రాకనే పోవచ్చు. ఈ సంగతి ప్రభుత్వం గమనించగలదనే నా విశ్వాసం.

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల సంఘం వారికి నేను ఒక సలహా చెప్పదలచుకున్నాను. కేవలం తమందరి శ్రేయస్సునుకాంక్షించి అయినా దక్షిణ భారత జర్నలిస్టుల సమాఖ్య వారితో వృత్తికి సంబంధించిన అన్ని సమస్యలలో సహకరించి పనిచేయవచ్చునని నా సూచన. ఆంధ్రదేశంలో జర్నలిస్టులలో అనేక మంది మద్రాసు నగరంలో ప్రచురింపబడే పత్రికలలో పనిచెయ్యడం, పత్రికా రచయితల శ్రేయస్సుకు సంబంధించినంతవరకు ఈ రెండు సంస్థల ఆశయాలు ఒకటే కనుక, పరస్పర సహకారంతో ఉభయులూ వ్యవహరించవచ్చు. వచ్చే ఏడాది ఈ ఉభయ సంస్థల మధ్య పరస్పర సహకారం ప్రారంభం కాగలవని నేను ఆశిస్తున్నాను.

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల సంఘం ఇంకా [illegible] కనుక అందుకు సంబంధించిన విషయాలను గురించే నేను నా ప్రసంగంలో ఎక్కువగా ప్రస్తావించాను. ఈ సందర్భంలో అవకాశం వున్నప్పుడెల్లా ప్రభుత్వము, ఆలిండియా ఎడిటర్స్ కాన్ఫరెన్సు వారు ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల సంఘంతో, పత్రికారచన వృత్తికి, ఇతర సమస్యలకు సంబంధించిన విషయాలను, వార్తాపత్రికలకు సంబంధించిన కమిటీల నిర్మాణాన్ని గురించి చర్చించేటప్పుడు, సంప్రతించవలసివున్నదని విజ్ఞప్తి చేస్తున్నాను.

మద్రాసు ప్రెస్ అడ్వయిజరీ కమిటీ, మద్రాసు వయోజన, దృశ్య విద్యాసంఘం, మద్రాసు ఫిలిం సెన్సార్ బోర్డు వగైరా సంస్థలలో జర్నలిస్టులకు ప్రాతినిధ్యం ఇవ్వడానికి అవకాశం కలదుకాని సాధారణంగా ఆంధ్రదేశపత్రికా రచయితలను ఆలక్ష్యంచెయ్యడం సంభవిస్తున్నది. ఇకముందు కూడా ఇలాగే జరగడం వాంఛనీయంకాదు. ప్రభుత్వమూ, ఆయాసంస్థలవారూ ఈ సంగతిని గమనించి సమయంవచ్చినప్పుడు తగుచర్య తీసుకోగలరని ఆశిస్తున్నాను. నాకు ఈ సమావేశానికి అధ్యక్షతవహించే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఆంధ్రదేశంలో పత్రికా రచయిత లందరి మధ్య సమైక్యంతో ఈ సంస్థ దినదినాభివృద్ధి చెందగలదనే నా విశ్వాసం—

బర్మా అంతర్యుద్ధం:

ప్రభుత్వ సైన్యాలచే ఎనాంగ్యాంగ్ పునరాక్రమణ

నగరనుంచి దక్షిణంగా విప్లవకారుల పలాయనం

రంగూన్, జూన్ 11—

బర్మీస్ ప్రభుత్వ సైన్యాలు నిన్నరాత్రి మధ్య బర్మాలోని పెట్రోల్ కేంద్రం ఎనాంగ్యాంగ్‌ను పునరాక్రమించుకొన్నవని నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

ఎనాంగ్యాంగ్ రంగూన్‌కు వాయవ్యంగా 360 మైళ్ళదూరంలో వుంది.

ఈ పట్నాన్ని నాలుగు నెలలుగా తమఅదుపులో పెట్టుకొన్న వైట్‌బాండ్ సభ్యులు దక్షిణదిశను 40 మైళ్ళదూరం తిరోగమించారు.

అమెరికన్ కళాశాలలలో నిగ్రోలకు ప్రవేశం

ఒక్లహోమా గవర్నర్ ఉత్తరువు

ఒక్లహోమాసిటీ, జూన్ 11—

నీగ్రో విద్యార్థులను ఇక్కడి కళాశాలలలో ప్రత్యేక తరగతులలో చేర్చుకొనడానికి అవకాశమిచ్చే ఒక బిల్లుపై ఒక్లహోమా గవర్నర్ మిస్టర్ రాయ్ జె. టర్నర్ నేడు సంతకం చేశాడు.

నిర్వాసితుల పునరావాసంకోసం జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం గత ఏప్రిల్ నెలలో 7,00,000 రూపాయలు ఖర్చుపెట్టింది.

విశేష వీథి

సవరను రేటు

మద్రాసు, జూన్ 11

	అమ్మకం పన్ను రు. ఆ.
సవరం విల్లరధర	76-
హాల్లా బంగారం	118
మూసా బంగారం	117-
వెండి పందకులాలు	190-
వెండి తులం	1-14

1949 విరోధినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ విదియ
ఆదివారం జూన్ 12-వ తేదీ
విదియ రాత్రి 11-27 గంటలవరకు
మూలా నక్షత్రం ఉదయం 7-26 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 5-53 నుంచి 7-26 గంటలవరకు—

రేడియో

(సోమవారం, జూన్ 13)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగులో వార్తలు; 7-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 7-30 మల్లాది శ్రీరామమూర్తి (పాట); 8-15 సరస్వతుల వెంకటరావు (పాట); సాయంత్రం 5-30 మల్లాది శ్రీరామమూర్తి (పాట); 6-10 స్థానిక ప్రకటనలు: వాతావరణము; 6-20 సరస్వతుల వెంకటరావు (పాట); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 చిత్రవాణి (రికార్డులు;) 8-0 నోరి నాగభూషణం (ఫిడేలు); 9-30 రావపూడి సీతాపతిరావు (పాట); 9-30 నోరి నాగభూషణం (ఫిడేలు); 10-0 సమాప్తి.

మద్రాసు

211.3-31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 సురోచనా రాఘవన్ (పాట); 8-15 సినిమా పాటలు (రికార్డులు).

211.3-41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-40 కదంబము (రికార్డులు); 4-30 రికార్డులు; సాయంత్రం 5-30 పద్మావతి నారాయణస్వామి (పాట): 6-10 స్థానికప్రకటనలు. 6-15 వాతావరణము; వాణిజ్య వార్తలు; 6-20 హెచ్. ఎస్. కృష్ణమూర్తి (వీణ); 7-30 సినిమా సంగీతము (రికార్డులు); 7-45 జంత్ర సమ్మేళనము.

41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగులో వార్తలు; 7-15 ఎస్. జి. కిట్టప్ప (రికార్డులు) 8-30 ఎస్. కుప్పుస్వామి (పాట); మ... 12-30 తంజావూరు వి. ఆర్. మణి. క... 1-50 తెలుగులో వార్తలు; 2-0 (క... నిలయ విద్వాంసులు; 2-15 షిన్‌కో... పద్మనాభన్ (పాట); 2-45 ఆర్కెస్ట్రా (రికార్డు...

60.98 మీటర్లలో సాయంత్రం 4-0 చందావకేశన్ (ఫిడేలు); 6-20 గీతమంజరి (రికార్డులు); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 8-0 అనంతలక్ష్మి నాగరాజన్ (పాట) 8-30 తిప్పే కృష్ణయ్యంగార్ (పాట); 9-15 వేణువు: నిలయ విద్వాంసుడు; 9-30 ఎస్. రాజలక్ష్మి (పాట); 10-0 సినిమా సంగీతము (రికార్డులు); 10-30 సమాప్తి.

యస్. యస్. ఎల్. సి. పరీక్షా ఫలితాలు

(12 వ పేజీ తరువాయి)

89 to 94 96 601 02 03 05 to 12 14 to 17 19 20 22 to 25 27 28 30 to 44 45 46 47 49 50.

SRI RAMAKRISHNA MISSION HIGH SCHOOL, (North Branch) THYAGARAYANAGAR: 26655, 57 to 60 62 to 73 75 76 80 81.

THE THYAGARAYANAGAR HIGH SCHOOL, MADRAS: 26687 94 96 703 09.

TEACHERS' COLLEGE MODEL HIGH SCHOOL, SAIDAPET; 26725 30 34 38 39 4[?] 43 to 48 50 54 55 57 58 59 62 75 77 80.

CORPORATION HIGH SCHOOL, SAIDAPET; 26781 to 84 89 92 96 97.

BESANT THEOSOPHICAL HIGH SCHOOL, ADYAR: 26798 801 03 05 06 08 14 15 18 22.

VIDYODAYA GIRLS' HIGH SCHOOL, MADRAS; 26823 to 841.

SRI SARADA VIDYALAYA GIRLS' HIGH SCHOOL, THYAGARAYANAGAR; 26842 44 45 60 63 66 68 72 to 76 78 79 to 83 86 8[?] to 91 94 to 98 900 01 04 to 08 10 11 13 [?] 18 21 to 28 30 to 33 35 to 39 43 46 to [?] 52 55 to 57 59 62 63 65 to 69 72 74 [?] 77 82 83 85 86 89 90 92 to 27000 03 06 [?] 10 to 12 15 18 20 to 22 24 25 to 30 32 to 37 38.

ST. ANNE'S HIGH SCHOOL, MADR[AS]: 27040 to 53 55 to 57 59 63 64 66 67 6[?] 71 72 73 75 77 to 79 81

C. S. M. GIRLS' HIGH SCHOOL, NOR[TH]WICK, RAYAPURAM: 27082 to 90 92 to [?]

C. S. M. MADRAS GIRLS' DAY H[IGH] SCHOOL, GEORGE TOWN, 27096 to 1[?] 11 to 26 29 to 36 38 to 51.

GOVERNMENT SECONDARY SCH[OOL] FOR MUSLIM GIRLS, G. T: 27157 1[?]

A. R. C GIRLS' HIGH SCHOOL, MAD[RAS] 27167 to 72 74 77 80 82.

THE BENTINCK GIRLS' HIGH SCH[OOL] VEPERY: 27185 90 to 204 06 to 25 27 t[o]

LADY M. CT. MUTHIAH CHETTIAR GI[RLS'] HIGH SCHOOL, PURASAWALKAM: 2[?] to 36 38 40 41 42 46 48 50 51 to 56.

L. E. L. M. AUGUSTA GIRLS' HIGH SCHOOL, MADRAS: 27258 to 60 64 to 67 69 72 73 77 78

PRESIDENCY HIGH SCHOOL FOR GIRLS' EGMORE: 27279 80 86 87 89 to 91 93 to 95 98 99 27300 03 04 to 06 08 to 10 12 13 14 15 17 18 21 to 23 25 27 28 32 33 34 37 39 45 46 47 49 51 52.

THE CHINTADRIPET GIRLS' HIGH SCHOOL, CHINTADRIPET: 27360 to 62 64.

MADRAS SEVA SADAN HIGH SCHOOL, MADRAS: 27365 66 68 to 72 77 to 80.

LADY WILLINGDON HIGH SCHOOL, MADRAS: 27381 to 89 91 to 93 95 to 99 404 05 07 09 to 11 17 18 21 to 23 26 36 44 48 49 51 to 53

THE NATIONAL HIGH SCHOOL (GIRLS') TRIPLICANE. 27456 60 63 to 66 68 69 72 75 78 80 82 88 to 91 93 95 96 98 500 03 07 10 12 13

GOVERNMENT HOBART MUSLIM GIRLS' HIGH SCHOOL, ROYAPETTA: 27521 27 30 to 32 34 38 39 41.

ST. EBBA'S GIRLS' HIGH SCHOOL, MADRAS: 27542 46 48 to 50 52 to 57 59 to 62 64 66.

METHODIST GIRLS' HIGH SCHOOL, ROYAPETTA: 27563 70 to 80.

SACRED HEART GIRLS' HIGH SCHOOL, TEYNAMPET: 27581 to 89 91 to 601 03.

LADY SIVASWAMI AYYAR GIRLS' HIGH SCHOOL, MYLAPORE. 27605 to 08 10 to 15 17 19 21 to 24 26 to 30 33 36 to 40 41 43 to 45 48 to 52 57 60 61 66 67 71 to 73 77 78 to 82 84 to 89 91 94 95 97 to 700.

ST. RAPHAEL'S GIRLS' HIGH SCHOOL, MADRAS 27702 to 09 11 12 14 to 18 20 21 22 25 to 28 30 to 35

ST. ANTHONY'S GIRLS' HIGH SCOOL, MADRAS: 27736 38 39 44 to 46 48 to 50.

BOARD HIGH SCHOOL, PONNERI: 27752 53 69 73 75 78 79 83 to 86 89 97 801 04 11.

BOARD HIGH SCHOOL, UTTIRAMERUR 27817 20 23 26 38 to 40.

వివిధవ్యాసానుబంధం

వీరెంగ్ - మన వీరంగాన్ని పోలి బలిద్వీపంలోగల నృత్య విశేషం

నాటక, నృత్యాలలో పాత కొత్తల మేలు కలయికకు ఇండొనీసియాలో కొనసాగుతున్న కృషి

మన దేశంలో ముఖ్యంగా శైవులకు ఇలవేల్పు పూజలో వీరంగం ఒక ముఖ్యాంగం. ప్రాచీన కాలంలోనే మన సంస్కృతితోపాటు మన శైవమతాన్ని స్వీకరించిన బలిద్వీపం మన వీరంగాన్నికూడా తన సంస్కృతిలో మిళితం చేసుకొని "వీరెంగ్" అని పేరుపెట్టుకొని, దానిని ప్రత్యేక నృత్యకళగా ఎంతో అభివృద్ధి చేసుకొన్నది.

ఇండొనీసియాలో నాటక, నృత్యకళలను గురించి మిస్టర్ డాక్టర్ సోహార్సో వ్రాసిన వ్యాసంలో తొలి భాగాన్ని గతవారం ప్రచురించాము. శేషాన్ని ఈ వారం ప్రచురిస్తున్నాము. —ఎడిటర్, "ఆంధ్రప్రభ"

సంప్రదాయ సిద్ధమైన నాటకాలను ప్రదర్శించేటప్పుడు ముందుగా, ఒక పాత్ర ప్రాయమైన ఒక గేయాన్ని 'దలాంగ్' సూత్రధారుడు గానం చేస్తాడు. "గమేలన్" వాద్య సమ్మేళనంతో, ఆగానం వీనులవిందు చేస్తుంది. నటులందరుకూడా నృత్యం చేస్తూనే రంగస్థలిపై అవతరిస్తారు. ప్రారంభించి రాజు ప్రవేశిస్తాడు. ఆయనవెంట, మహామంత్రి, పిన్నలు రాజుల వారం. అటువర్యాతి రాజవంశీయులు. చివరకు సరతిగణం వస్తారు. దేశంలోని ప్రజలను గురించి రాజు చర్చిస్తారు. విదూషకుడు వచ్చి, దేశాన్ని పీడిస్తున్న రాక్షస మూకలు ముట్టడించనవనే విషాదవార్తను ప్రకటిస్తాడు.

ముందుకు త్రోసుకొనివస్తున్న శత్రుసైన్యాన్ని నిరోధించడానికి తక్షణమే చర్యలు తీసుకోబడతాయి. రణరంగానికి సర్వసైన్యాధ్యక్షుడు పంపబడుతాడు. తక్కిన పురోహితులు, సైనికులు—చివరకు స్త్రీలు కూడా తగు రీతిని పుత్తరువులు ఇవ్వబడుతవి. ఇంతటితో మొదటి అంకం సమాప్తమౌతుంది.

రెండవ అంకంలో ఒక మతగురువు ప్రవేశిస్తాడు. తపస్సాధనకై ఆయన వనవాసం చేస్తూవుంటాడు. తన ముముక్షుణ్ణి చేరబిలిచి చెబుతాడు— "నాయనా! నీ విద్యాభ్యాసనం ముగిసింది. ఇక నీవు రాజధానీ నగరానికి వెళ్ళి, రాజ్యాశ్రయం చెయ్యాలి సుమా!" అని.

పూర్వపు రాజులలో మతగురువు అంటే, కేవలము ఆధ్యాత్మిక బోధలను చేసే తత్వవేత్త మాత్రమేకాదు. అతడు రణతంత్ర నిష్ణాతుడు కూడా అయి వుండాలి. ఆ యుద్ధ నటనం, గురు పుస్తా రీ రథపారత్యం మున్నగువాటిని నేర్చి వుండాలి. యూరప్‌లోని మధ్యయుగాలనాటి నైటుకునకి, "క్షత్రియునికి" చాలా సామ్యం వున్నది అందువల్ల, మతగురువు ఆక్షత్రియునికి తన తుదిసలహా చెప్పి వీడ్కోలిస్తాడు. ఆ యువకుడు సెలవు తీసికొని వెళ్ళుతుండగా తెర వ్రాలుతుంది.

మూడవ అంకం:— ఈలోపల, రాజు సైన్యానికీ, రాక్షస గణానికీ భీకరమైన సంగ్రామం జరుగుతుంది. ఎన్నో రాజసైన్య విపహాలు ఓటమి క్రింది తిరోగమిస్తవి. ఈ యుద్ధ దృశ్యాలను నర్తకులు ప్రదర్శిస్తారు. మల్లయుద్ధం, బల్లాలతో పోట్లాట, ధనుర్బాణాలతో సంఘర్షణ మున్నగునవి ప్రదర్శింపబడుతవి. గమేలన్ వాద్య సంగీతం సంగ్రామ తీవ్రతను సూచిస్తుంది. చివరకు సైనికోద్యోగులు రణరంగంనుంచి పరువెత్తిపోయి, రాజుకు సంగతి సందర్భాలను నివేదిస్తారు. రాజ్యత్యాగంచేసి, రాజు అడవులకు వెళ్ళి పోవడం మంచిదని సలహాదారు చెబుతారు.

నాల్గవ అంకం:—అడవుల దృశ్యం. రాజ కుటుంబీకులు, పరివారం సమావేశమౌతారు. ఇంతలోనే వారికొక వాండుకు కనబడుతారు. అతడు రాజప్రాసాదానికి వెళ్తూవుంటాడు.

మతగురువువద్ద సెలవుతీసికొని. బయలుదేరిన క్షత్రియ యువకుడు ఈతడే. రాజును ముఖాముఖీగా చూచేసరికి క్షత్రియునికి కరచరణాలు ఆడవు కాని. వెంటనే అతడు తెప్పరిల్లుకొని, తాను రాజుకు సేవచేసి, తోడ్పడతానని వాగ్దానం చేస్తాడు. రాజు ఏమీక ఆమోదిస్తే, తాను స్వయంగా యుద్ధరంగానికి పయనమై అదృష్టం ఎలా వుంటుందో చూస్తానని అంటాడు. వెంటనే. చెదిరిపోయిన సేనలను సమకూర్చుకొని, హఠాత్తుగా శత్రువుపై లంఘిస్తాడు.

అయిదవ అంకం:— ఈ యుద్ధం మంచి ముమ్మరంగా సాగుతున్న దృశ్యం ప్రదర్శితమౌతుంది. ఈ అంకంలో. సంగీతం కూడా తదనుగుణంగానే వుంటుంది. పరిణయ దృశ్యాలలో వలె ఈ దృశ్యంలో కూడా స్వల్పంగా సంభాషణలు సాగుతవి. నటులు వాటిని పాడుతారు. ఈ సంభాషణలు ఎలా వుంటవో, క్రింది వుదాహరణనుబట్టి తెలిసికొనవచ్చు.

మహాభారత నృత్యనాటకంలో ఘటోత్కచ పాత్రధారి

రక్కసి:—దురాత్మా! నీవెవ్వరవు? నా మార్గాన్ని అడ్డగించే సాహసం నీకు ఎలా కలిగింది?

క్షత్రియుడు:—నీ కాలం ముగిసింది. నీ రాక్షసత్వానికి గోరి కడుతాను. సిద్ధంగా వుండు.

రక్కసి:—ప్రాణాలపై ఆశ వుంటే, అధిక ప్రసంగం చేయకు

క్షత్రియ:—క్షత్రియుడెప్పుడూ శత్రువుకు వెన్ను చూపడు. ఈ దేశంనుంచి వైదొలగావా సరే. లేదా నీ కుత్తుక నుత్తరించివేస్తాను.

రక్కసి:—చాలా బీరాలు పలుకుతున్నావే! ఈ కళకళలు మాత్రం నా వద్ద సాగవు.

క్షత్రియుడు:—అన్నంతపనీ చేసేవాణ్ణి సుమా నేను!

రక్కసి:—అంతదాకా వున్నదేం? చూడు నా తడాఖా! మొకాలితో వెన్నున ఒక్కపోటు పొడిచానంటే, చిత్తుచిత్తు అయిపోతావు.

క్షత్రియుడు:— నీ బల మెంతవున్నా, అది నీకిప్పుడు అక్కరకురాదు.

రక్కసి:— ఒక్క దగ్గరపెట్టుకొని మాట్లాడు. క్షణంలో నిన్ను కబళించివేస్తాను.

క్షత్రియుడు:—కాని, చివరకు అది నీకే ముప్పుగా పరిణమిస్తుంది. నన్ను నువ్వు కబళించుకొన్నా, నీ కడుపు చీల్చుకొని బయటపడుతాను.

రక్కసి:- అయితే, మృత్యువును ఎదుర్కొనడానికి ఇక సిద్ధంగావుండు. దైవాన్ని స్మరించుకో. దానికి కూడా ఇక నీకు వ్యవధి లేదు.

క్షత్రియుడు:—నేను సిద్ధమే.

ఈ సమయంలో రణదుందుభులు మ్రోగుతవి.

జన సామాన్యానికి బహుసులభంగా అవగాహనమయ్యే సంభాషణ యిది. తికమకలు లేని, స్పష్టమైన భాష ఇది. ఈ సంభాషణలు దేశీయ భాషలో కాక. "దలాంగ్" భాషలో నడవడంవల్ల, "అవి ప్రజలకు మరింతగా ఆకర్షణీయములౌతవి." అన్నట్లు చివరకు ఆక్షత్రియుడు రక్కసి మూకలను ఎదిమార్చి, విజయశ్రీని వరిస్తాడు.

ఆరవ అంకంలో తిరిగి రాజకుటుంబీకులు, పరివారం, సైనికులు ఆనందోత్సాహాలతో సమావేశమౌతారు. కథానాయకునికి బహుమానాలను సమర్పిస్తారు.

అతి లోకసుందరి అయిన రాకొమారితను ఆ వీరునికిచ్చి. వివాహం చేస్తారు. రమ్యంగా అలంకృతమైన రాజప్రాసాదంలో శోభాయమానంగా పరిణయమహోత్సవం జరుగుతుంది.

ఇటువంటి కథలు ప్రజానీకాన్ని విశేషంగా ఆకర్షిస్తవి. ఇప్పటి రాజకీయ సంఘటనలవల్ల, ఈ నృత్య నాటకాలకు కొత్త సొబగులు కూర్చబడుతున్నవి. నేడు దేశాన్ని ఎదుర్కొంటున్న వారందరు దుష్టశక్తుల రూపంలో చిత్రించబడుతారు. అందువల్ల ఇప్పటి సంఘటనలకు అనుగుణంగా, ఆ ప్రదర్శనలు జరుగుతూవుంటవి.

ఉదాహరణకు రామాయణంలోని దశముఖుని నిరంకుశత్వానికి, అధికార వ్యామోహానికీ, దర్పానికి, భోగత్వానికి చిహ్నంగా ప్రదర్శిస్తారు. నేటి రాయబారులకు రెండు నాల్కలే వుంటే. దశకంఠునికి పది నాల్కలు వుంటాయి!

ఈ నాటకాలద్వారా ఇండొనీసియాలోని రాజకీయ పరిస్థితులనుగురించి ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజెయ్యబడుతూ వుంటుంది. ఇంపీరియలిజంను, ఫాసిజంను ప్రతిఘటించే నిమిత్తం ప్రజలు ఎట్టి దృఢదీక్ష వహించాలో ఈ నాటకాల ద్వారా ప్రచారం జరుగుతుంది. కథాసృత్తంలోని వీరశిఖామణులు వారికి ఆదర్శ ప్రాయులౌతారు.

ఇండొనీసియా ప్రజలకు ఆదినుంచీ ధర్మబోధ జరిపింది నాటకాలేనని చెప్పవచ్చు. నాటకాలద్వారానే వారు జీవిత రహస్యాలను తెలిసికొని, జీవనవాహినిలోని ఖేద, మోద తరంగాలపై ఈదులాడుతూ, కడగండ్లను, అగచాట్లను దాటుకొని పోవడం నేర్చుకొంటారు. ఈ నాటకాలలో మానవుని సుగుణ దుర్గుణాలు చిత్ర విచిత్ర రీతులు ప్రదర్శింపబడుతవి. ప్రదర్శనాలను చూచిన పిమ్మట— ధైర్యం, పరిశీలనం, భక్తివిశ్వాసాలు, దేశద్రోహం, శౌర్యం, పతిత్వం, స్వార్థత్యాగం, పవిత్రత, కర్తవ్యజ్ఞానం, నిష్ఠత్వం, మున్నగు ప్రవృత్తులను గురించి ప్రేక్షకులు చర్చించుకొంటూ వుంటారు.

ప్రాచీనమైన ఇండొనీసియా నాటకానికి, నృత్యగానాలు ప్రాణంవంటివి. నృత్యానికి గానం సహాయకారిగా వుంటుంది. ఈ నృత్యగానాలు మాత్రమేకాక కథాశిల్పాన్ని వివరిస్తూ. "నాటకానికి రక్తికట్టించే "దలాంగ్" పలుకులు కూడా వినవస్తూవుంటాయి.

"దలాంగ్"నాటకానికి మాత్రతమాయీ కథకుడు కూడా. నటనకు బదులుగా నృత్యమే సాగుతూ వుంటుంది. నటనంలో నటులు ప్రదర్శించే భంగిమలకు సంగీతాన్ని జోడించగా కలిగే పరిణామమే నృత్యం తుదకు అది స్వతంత్రమైన కళగా వెలిసింది.

కాలకేయునితో అర్జునుని సంగ్రామ దృశ్యం

ఈ నాటక ప్రదర్శనాలలో మధ్యే మధ్యే పాటలు పాడుతూ వుంటారు, పాటలు కూడా పూర్తిగా సంభాషణల రూపంలోనే పాడబడే నాటకరీతికూడా ఒకటి వున్నది,

మధ్యజావాలోని సోలోనగరంలో మాంగ్‌కునేగోరో రాజదర్బారులో, "లాంగేంద్రియ" అనే చిత్రమైన ఒకనాటకం ప్రదర్శింపబడేది. ఈ నాటకంలో, సంగీతం, నృత్యం, గానం—మూడు కూడా బహు ముచ్చటగా మేళవించబడేవి.

మజపహిత్ అను మహారాజ్యచరిత్రలోని ఒక ఇతివృత్తంతో రూపొందించబడిన నాటకమే— ఈ లాంగేంద్రియం.

మజపహిత్ రాణి అయిన రాతు అయుకు సంబంధించినకథ ఇది. ఆమె చాలా అందకత్తె. బ్లాంబన్‌గన్ పాలకుడైన మెంక్ జింగో మజపహిత్‌ను జయించి, రాతు అయును తన రాణిని చేసుకోవాలని తలపోస్తాడు.



గజేంద్రునితో భీముని యుద్ధం

అతనిని పరిణయ మాడడానికి రాణి నిరాకరించినందున మెనక్ సేనలు దాడి సాగిస్తవి. తనవద్దగల మంత్రదండ ప్రభావంచే అతడు అజేయుడై ముందుకు సాగిపోతూ వుంటాడు. మజపహిత్ పరిస్థితి విషమంగా పరిణమిస్తుంది. కాని, నిరాశాపూరితురాలై వున్నతరుణంలో రాతు అయుకొక భవ్యావేశం కలుగుతుంది. డమార్ వులాన్ అనే ఉత్తముని సహాయంతో దేశానికి ఈ విపత్తు తొలగిపోగలదని ఆమెకు స్ఫురిస్తుంది.

సరే. మేసమావు యింటివద్ద ఆయనను కలిసికొని, రణరంగానికి పంపిస్తారు. కాని, అతడు యుద్ధరంగానికి వెళ్ళకుండా, మేనక్ శిబిరానికి రహస్యంగా వెళ్ళి. ఒక స్త్రీ సహాయంతో అతని వద్దగల మంత్రదండాన్ని అపహరిస్తాడు

మెనక్ అతనిని చూచి, క్రోధోద్రిక్తుడై, తనతో పోరు సల్పవలసిందని ఆహ్వానిస్తాడు. కాని.మంత్రదండ ప్రభావం లోపించినందున మెనక్ ఓడిపోతాడు. మల్లయుద్ధంలో అతనికి శిరచ్ఛేదనం జరుగుతుంది డమార్ వులాన్ ఆ శిరస్సును చేకొని, మజపహిత్ వస్తుండగా, రాణితాను ఆయను పరిణయ మాడుతారు.

అద్భుతమైన అకల్పరచనతో, మధురమైన, శాస్త్రీయ సంగీతంతో, కన్నులను తనియించే నృత్యాలతో లాంగేంద్రియ నాటకం అతిశోభాయమానంగా వుండునని క్లెయిర్‌హోల్ట్ అన్నారు. "థియేటర్ ఆర్ట్స్" అనే పత్రికలో 1940 లో "జావానీస్ నాటకం" అనే వ్యాసంలో పిల్లిముం ఫిషర్ క్రిందివిధంగా వ్రాశారు:—జావా ప్రజల లాంగేంద్రియనాటకం అనుదర్శకమైందని సకల నాటక లక్షణ సమన్వితమైందని నాటక నిపుణుల అభిప్రాయం.

నృత్య నాటకరీతులు ఒక్కొక్క రాజదర్బారులో ఒక్కొక్కటొకటి సంపూర్ణ వికాసాన్ని పొందాయి. ఉదాహరణకు వెరిపి నృత్యనాటకం సోలోనగరపాలకుడు సుసాన్ రాజు దర్బారులోను, లంగెన్ వసర జోగ్జకార్తా సుల్తాన్ దర్బారులోను పూర్ణంగా వికసించాయి. ఈ నాటక ప్రదర్శనాలకన్నిటికీ మత సంప్రదాయాలే మూలం —గ్రీక్ యుగంలో డియోనిసస్ పూజను ఉపహరించవచ్చు. కాని జావా దర్బారులకు పూజా విధానాలతో సంబంధం పూర్తిగా ఏకాలంలోనో నష్టమైపోయింది. ప్రాచీనమైన ఆత్మసిద్ధాంత భావనలు, సుగంధధూపాదులలోను; సుగంధ తైలాన్ని అలదడంలోను ఇంకా మిగిలివున్నట్లు తోస్తున్నది. అయినా నాటకాలు మాత్రం ఉత్సవ వినోద ప్రదర్శనాలుగా మాత్రమే ఇక్కడ జరిగించబడుతున్నవి.

బలిద్వీప నాటకాలు, నృత్యాలు

కాని, బలిద్వీపంలో నాటకాలు మత సంబంధమైనవనీ. నృత్యాలు చారిత్రకమైనవని విభజించవచ్చు. మత సంబంధమైన నాటకాలలో — దేవాలయ నృత్య ప్రదర్శనాలలో — సంఘ్యాంగ్, బారిస్, కేట్జక్, బరోంగ్‌లను పేర్కొనవచ్చు వీటిని దేవాలయోత్సవాలలోను, అంటువ్యాధులు వ్యాపించిన కాలంలో వీధులలో పూరేగింపులలోను ప్రదర్శిస్తారు. సంఘ్యాంగ్ ప్రదర్శనంలో నర్తకులకు సుగంధ ద్రవ్యాలతో మైమరపు కలిగేట్లు చేస్తారు. స్త్రీలు బృందగీతాలాపం జరుపుతారు. కేట్జక్‌లో నాట్యంకంటే సంగీతమే ఎక్కువ. అందులోను పురుషుల బృందసంగీతం.

బరోంగ్ ఒక విశిష్ట లక్షణ లక్షితమైన నాటకం. దీనిలో పురాణాలలో వర్ణించబడ్డ చైనా సింహాన్నో, సర్పాన్నో పోలిన రాక్షసునితో యుద్ధం జరుగుతుంది. ఈ నాటకానికి పురాణకథ ఇతివృత్తం. శ్వేతమాయ బరోంగ్, కృష్ణమాయ రంగ్డాతోపోరి జయించడం, ఈ ఇతివృత్తంలోని ప్రధానాంశం. రంగ్డా ఓటమేకాని, నాశంమాత్రం పొందలేదు. బారిస్ దేవాలయాలలోను, అంత్యక్రియలలోను జరపబడే నాట్యం.

చారిత్రక నాటకాలివి: టోపెంగ్, వయాంగ్, కెబియార్, లెగోంగ్, జాంగెర్. టోపెంగ్ నృత్యంలోని విశిష్టత ముసుగులు ధరించడం. పాత్రోచితమైన రంగు రంగుల ముసుగులు వేసుకుని నృత్యం చేస్తారు. ఈ నృత్యంలో మజపహిత్, సింగోసరి రాజ్యాలకు సంబంధించిన చరిత్రాంశాలు వివరించబడుతవి. సంగోసరి తూర్పు జావాలో మజపహిత్ రాజ్యాని(ముందు —, 13 వ శతాబ్దికి ముందు— వున్న రాజ్యం. వయాంగ్ జావాని తోలుబొమ్మలాట వంటిది దాని లాగనే జనాదరణ పొందినది. బలిద్వీపపు తోలుబొమ్మలు జావా తోలుబొమ్మలకంటె అతి సహజంగా వుంటవి. వయాంగ్‌వోంగ్‌ను కూడా బలిద్వీపంలో ఆడుతారు. కాని రామాయణ గాధలను మాత్రమే ప్రదర్శిస్తారు. కెబియార్ నృత్యం పూర్తిగా సంగీత ప్రధానమైనది. ఈ నృత్యంలో అభినేత కూర్చుని యంత్రసంగీతానికి అనుగుణంగా అభినయిస్తాడు. లెగోంగ్ నృత్యంలో ఇద్దరు బాలికలు పాల్గొంటారు. ఇది ఉత్తమ బలిద్వీప నృత్యాలలో ఒక్కటి. నాటకం పక్కిలో ఇది సుగ్రీవ-సుబాలి (రామాయణంలోని గాథ) సమ్మందన. లింగోద్భవ మున్నగు నాటకాలను పోలినది.



గంభీ భేరుండ పక్షితో ఘటోత్కచుని సంగ్రామ దృశ్యం

జాంగెర్‌లో బాలురు, బాలికలు వలయాకారముగా కూర్చుని పాడుతారు. బాలికల పాట ముగియగానే బాలురు కెవ్వున అరుస్తారు. ఆ కేకప్రతికేకతో మరల పాట ప్రారంభమౌతుంది.

శృంగారాది రసాల సంపూర్ణస్ఫూర్తి, అంగవిన్యాసాలలోని గతిగమకాలు బలిద్వీప నాటకాల విశిష్టత. ఇవే పాశ్చాత్యులను చాల ఆకర్షించేవి. కాగ, సంగీతంతో మేళవించి, నాటకానికి ప్రధానాంగంగా వున్న ఇండొనీసియా నృత్యం. కాలక్రమేణ వేర్పడి స్వతంత్రమై ప్రత్యేక కళగా అభివృద్ధి పొందింది. ప్రకృతి సౌందర్య చిత్రణంనుంచి వేర్పడిపోయి అభివృద్ధి పొందిన రూపచిత్ర లేఖనంతో దీనిని పోల్చవచ్చు. ఈ కారణంగా ఇండొనీసియా నృత్యాలు చాలవరకు పరంపరాగతమైన నాటకాల భాగాలని సులభంగా గ్రహించవచ్చు. మధ్యజావాలో అత్యంత వ్యాప్తిలోవున్న వీరెంగ్ నృత్యం, చరిత్ర కథలను ప్రదర్శించే వయాంగ్ వారంగ్ నాటకాలలోని దృశ్యాల భాగంమాత్రమే. కాని, ఇది క్రమంగా—ఆధ్యాత్మికంగాను, శాస్త్రీయంగాను—అభివృద్ధిపొంది పూర్తిగా స్వతంత్ర కళగా వెలయనాగింది.

వీరెంగ్ నృత్యం స్త్రీ నృత్యమనీ, పురుష నృత్యమని రెండు విధాలుగా పేర్కొనవచ్చు. వాటిలోను ఎన్నోరీతులు వున్నవి. అంటే, పురుషుల లాస్యాలూ, స్త్రీల తాండవాలు కలవన్నమాట వీటిని సామాన్యులు గ్రహించలేరు. అనుభవజ్ఞులైన ప్రేక్షకులే గ్రహించగలరు. ఈ పద్ధతి కూడా వ్రాతానుగుణంగా ప్రదర్శించబడుతుంది. వీరెంగ్‌లోని ఈ నృత్యనూతన పద్ధతులే దాని జీవగర్ర. ఇవే ప్రజలను మిక్కిలి ఆకర్షించేవి. ఈ పద్ధతులలో ముఖ్యమైనవి కిప్రా నృత్యం, విజయనృత్యం, ప్రేమనృత్యం మున్నగునవి. ఈ నృత్యాలు జావానృత్యకళకు పరాకాష్ఠవంటివి. వీటి వైభవాన్ని ఒకమారు దర్శించిన వారు జన్మలో విస్మరించలేరు.

నాటకాల సంబంధం అలావుండగా ఈ నృత్యరీతులలో భావస్ఫూర్తి, దర్శనీయత హెచ్చించుకోవడం మరికొన్ని క్రొత్త పద్ధతులుకూడా ప్రవేశపెట్టబడినవి. గొలెక్, బోండన్, గంబ్యోంగ్ నాట్యరీతులలో కొన్నితప్ప తక్కిన అన్నిటినీ స్త్రీలే అభినయిస్తారు. గోలెక్ నృత్యంలో బాలిక కేశసంస్కారం, ముఖాలంకరణం, పెదవులకు రంగువేసుకోనడం, తను బొడలను తీసుకొనడం మున్నగు స్త్రీజన సహజకృత్యాలలో అభినయిస్తుంది. ఈ నృత్యంలో భావంతోనికి సలాబయా అతిసహజంగా వుంటుంది. బోండక్ గ్రామీణ జీవితాన్ని చిత్రించే నృత్యం. ఒకొక్కప్పుడు ఈ నృత్యంలో శిశుపోషణ అభినయించబడుతుంది. ఛత్రనృత్యం కూడా దీనిలోనిదే. గంబ్యోంగ్ పూర్తిగా వినోదప్రాయమైన నృత్యం. దీనిని ఒకరో లేక పదుగురో స్త్రీలు అభినయిస్తారు. కట్టకడపట ముగ్గురు తీరుస్తారు.

బలిద్వీపంలోకూడా జావాలో లాగానే నూతన నృత్యరీతులు కనుగొన్నారు. ఈ సందర్భంలో నెగాంగ్ నృత్యరీతులలో—కాయెపోన్ (సీతాకోకచిలుకలనృత్యం) కోయన్ టోమెల్ (ఒకనృత్యం) తోపోన్ (వానర నృత్యం) మున్నగువాటిని పేర్కొనవచ్చు.

(మిగతా 9 వ పేజీలో)

కలరు కుంకుమ
నూతనమైన రకములు తయారు చేయబడును
మొత్తముగాను, చిల్లరగాను విక్రయింపబడును
టి. గురుస్వామి శెట్టి
నెం. 144, ఆదియప్పనాయక్ వీధి - - - జి. టి. మద్రాసు-1.



మోటార్ భీమా



మీ మోటార్ బండ్లను పడిజాదిన మోటార్ భీమాను మిక్కిలి పెద్దదియు అభివృద్ధికరమైనదియు, సరసమైన ప్రీమియము రేట్లకును, ఆలస్యము లేకుండ క్లెయిముల పరిష్కరించుటకును పేరుపొంది నట్టియు మోటార్ భీమా సంస్థవద్ద భీమా చెయ్యండి.

The VANGUARD FIRE & GENERAL INSURANCE Co., Ltd.,
Head office: MADRAS.I
H.201

ఆంధ్ర బ్రాంచి: ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట, బెజవాడ

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు:—విజయవాడ
బ్రాంచీలు:—గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.
సీజన్ డిపాజిట్లు
మూడు మాసములనుండి ఆరు మాసములవరకు సీజన్ డిపాజిట్లు వందరూపాయలకుపైన అంగీకరించబడును.
సం॥ నూటికి రు. 4-0-0 చొప్పున వడ్డీ యివ్వబడును.
సదరు డిపాజిట్లు 31-10-1949 తారీఖు దాటకుండా యుండవలెను.
రు. 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేటు ఇవ్వబడును.
యం. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్.

సాలీడు - బట్టల నేతలో మానవునికి మొదటి గురువు

శ్రీ వి. పాల్ ప్రసాదరావు, యం. యస్ సి.
శ్రీమతి వి. హేమలత జాన్, యం. యస్ సి. (ఆనర్స్)

సాలీడు కాలిగోళ్లు—లంకెలు (భూత అద్దంతో చూచినప్పుడు)

ఇళ్ళు దులపడం నాలుగు రోజులు ఆలస్యమైతే మూలమూలలా సాలెగూళ్ళు మనకు ప్రత్యక్షమవుతూవుంటాయి మనకు ఇంత సర్వసాధారణంగా కనపడే ఈ సాలెగూళ్ళ సంగతి చాలా విచిత్రంగా వుంటుంది. నూతన కల్పనలు చెయ్యడంలో, ఉచ్చులూ వలలూ పన్నడంలో, దారం అల్లుకొని అది ఆధారంగా ఎగిరి పోవడములో వీటికి ఇవేసాటి. మొట్టమొదట "సైనింగ్ బెల్"ను కనిపెట్టింది. భూమి క్రింద కందకాలు చేసి తలుపులు అమర్చినవి. చిన్నవాగుల మీద మొదటగా వంతెనలు కట్టిందీ సాలీడే అని చెబితే అందులో అతిశయోక్తిలేదు. దీని అలవాటులను పరిశీలిస్తే ఇదే అన్ని కీటకాల కన్న ఎక్కువ తెలివైనదని చెప్పడానికి అవకాశం వుంది. శరీర నిర్మాణంలో దీనికీ ఇతర కీటకాలకు ఎంతో తేడా వుంది, నాలుగు జతల కాళ్లు, రెండు జతల దవుడలు వున్నాయి దీనికి. ఇతర కీటకాలవలె తట్టి చూచే మీసాలూ లేకపోయినా, రెండు సన్న గిట్టలు మాత్రం వున్నాయి, ఇందులో ఉబ్బిన దానిని మగది జననేంద్రియంగా ఉపయోగించుకుంటుంది.

సాలీడుకు మెడ ఎదురురొమ్ము కలిసిపోవడం వల్ల దేహం రెండుభాగాలుగా వున్నట్టు మనకు కనిపిస్తుంది. అప్పుడే పుట్టిన సాలీడులో శిథిలమైన అవయవాలు మనకు విశేషంగా కనిపిస్తాయి. ఇవి చూచే వీటిని తేళ్లు, కాళ్ళజెర్రులనికూడా మనవారు అంటూఉంటారు. ఈ అవయవాలలో ఒకటి శరీరంలో ఒక చివరని దారంతీసే అవయవంగా మారుతుంది. దీనినే వైజ్ఞానిక పరిభాషలో స్పిన్నెరెట్టు అంటారు. ఇదిసంవత్సరానికి ఎనిమిదిసార్లయినా పైగూడును వదిలివేస్తూ వుంటుంది. దీనికాళ్ళు అంతా కీళ్ళమయం పొడుగు గిట్టలకు ఆరుకీళ్ళు పొట్టిగిట్టలకు రెండుకీళ్లు అందుకనే వీటిని కీళ్ళజంతువులన్నా తప్పులేదు. కాలికి చివర, ఎండ్లగోళ్ళుంటాయి నున్నటి గోడలు ఎగప్రాకడంలోను తలక్రిందులుగా నడవడానికి ఇవి తోడ్పడుతాయి. ఒకవేళ పట్టుతప్పి జారి పడితే దారం వదలుకొంటూ క్రిందకు దిగుతుంది. అప్పుడు ఆదారం చుట్టుకుంటూ తిరిగి పైకి ఎక్కిపోతుంది. ఇప్పుడు సాలీడులో ఈ దారం తయారుచేసే స్పిన్నెరెట్ అవయవ విశేషాలను పరికిద్దాం. దీనికి నాలుగు నుంచి ఆరు వరకు సూక్ష్మ రంధ్రాలుంటాయి. దీని శరీరాంతర్భాగంలో వున్న ఆరు వందల సిల్కు పంచుల నుంచి కొన్ని గొట్టాలుపయోగించి, ఈ అవయం ఆద్రవాన్ని వెలుపలికి చిమ్ముతుంది. ఇట్లు పైకి చిమ్మబడిన ద్రవం గాలితగులగానే గట్టికట్టి దారంగా సాగుతుంది. ఇట్లు ఈ రంధ్రాలనుంచి వచ్చిన ద్రవం గట్టిపడడం వల్లనే సాలీడు దారం తయారవుతూంది దానికి సాయంగా మరొకరకం జిగటదారాన్ని మూడో కాలు మొదటనుంచి వదుల్తుంది.

సాలీడుకు గుండెగొట్టం సన్నగా ఉంటుంది సర్వసాధారణంగా, తాను పట్టుకున్న క్రిమికీటకాదుల రసాన్నే పీల్చి ఇది పొటనింపుకుంటుంది. దాని జీర్ణకోశం ఇందుకు అనుగుణంగానే వుంది.



పైకిఎక్కిన తరువాత పాతదారం తీసేసి కొత్తది అతికిస్తుంది సాలీడు



'స్పిన్నరెట్'నుంచి సాలీడు దారం వదలడం

దీనికి గుండె వుంది. కాని అందులో మూడే గదులు. రంగు ఏమీలేని పరిశుభ్రమైన రక్తం శరీరమంతా ప్రసరించడానికి ఇది తోడ్పడుతుంది. ఇది ఊపిరి తీసేపద్ధతి రెండు రకాలు. ఈగలలో వలె గాలిగొట్టాలు లోపలి రక్తాన్ని పరిశుభ్రం చేస్తాయి. అయితే ఇది మనవలె ఊపిరితిత్తుల ద్వారా గాలిపీలుస్తోంది దీని శ్వాసకోశాలు



ఆ దారం ఆసరాగా ముందుకాళ్లపై ఎక్కుతుంది. తక్కిన కాళ్లతో పురిపెడుతుంది

మనని "మనీపర్సు" తెరిచి మూసినట్టు పనిచేస్తూ వుంటాయ ప్రతీతి, ఇక సాలీళ్ళకండ్లు మనకండ్లం వలె గుండ్రంగానే వుంటాయి కాని దానికండ్లు మాత్రం నెత్తిమీదుంటాయి. దాదాపు ఆరువరకు ఉండే ఈకళ్ళకు దగ్గరచూపే కానిదూరపు చూపు లేనేలేదు. ఇవి వస్తువుల రంగును గుర్తించ గలవు: కొంతవరకు వాసననీ కొంతవరకు రుచినీ తెలుసుకోవడానికి దానిశరీరములో కొన్ని ఏర్పాట్లు కలవు. దీనికి స్పర్శజ్ఞానం చాలా ఎక్కువ కాళ్ళ చివర, పెద్ద గిట్టలు చివర, స్పర్శజ్ఞానం ఎక్కువగా కేంద్రీకరించబడినట్లు కనబడుతుంది. సీటి తోడ్పాటుతో ఇది శత్రువులను మిత్రులనే కాకుండా వలలో చిక్కిన ఆహారాన్ని సైతం గుర్తించగలదు. సాలీడు సర్వసాధారణంగా తాను పన్నినవల కేంద్రం నుంచి ఒక దారాన్ని సూటిగా తన గూటిలోనికో, లేక దాగున్న ప్రాంతానికో తెచ్చి, దానిని పట్టుకుని నక్కి ఉంటుంది. ఆవలలోని ఏదివచ్చినా, దాని వివరాలు అన్నింటినీ తానుపట్టుకున్న దారంద్వారా ముందుగా తెలుసుకుంటుంది. అందువల్ల ఆవచ్చినది. శత్రువైనది. మిత్రువైనదీ, మట్టిగడ్డ అయినదీలేక ఆహారమైందీ గ్రహిస్తుంది. ఈ స్పర్శలేకపోతే దానికి లోకమేలేదు. ఏవో కొన్నింటికి తప్ప, తక్కిన రకాల సాలీళ్ళకు వినికిడి శక్తిలేనట్టే వున్నది. సమశీతోష్ణ మండలాలలో సాలీళ్ళకు హేమంతమువస్తానిద్రపోయేటువు. సాలీళ్ళలో కొన్నిరకాలు, క్రిమికీటకాలను వేటాడి పొట్టనింపుకుంటాయి. ఈ సాలీళ్లు అనేక రకాలు మచ్చల సాలీళ్ళు కొన్ని, తోడేలు సాలీళ్ళుకొన్ని టరాంటుల్లా సాలీళ్ళు, దొమ్మ సాలీళ్ళు కొన్ని, ఈ విధంగా తిండి సంపాదించుకుంటాయి. మన దేశంలో, అంగుళమున్నర వాడవున్న మైగేలి రకం సాలీళ్ళు ఉన్నాయి. ఇవి రాత్రిలు వేటాడుతాయి, సాధారణంగా చిన్నచిన్న తేనెపిట్టలను పట్టుకొనిరసం పీల్చేస్తూవుంటాయి బ్రెజిల్ దేశంలో మూడంగుళాలు వాడువున్న సాలీళ్లుకూడా వున్నాయట. ఇవి వేటాడేసమయంలో జిగటదారాన్ని ఏగుండుకో తగిలించి, రెండవ కొనను అంటిపెట్టుకుని పచారుచేస్తూ వుంటాయట. దారిలోఏవైనా క్రిమికీటకాలు ఆ జిగటదారానికి అంటుకుంటే దగ్గరకు లాగి పీల్చి పిప్పిచేసేస్తాయి, మరొక రకం సాలీడుపేరు దివ్యసుందరి. ఈ జాతిలో ఆడుది వింతరంగుల్లో మెరుస్తూ ఉండడంచేతనే ఆస్ట్రేలియనులు దీనికి ఆపేరు పెట్టినట్లు తోస్తుంది. ఇది తిండి సంపాదించుకునే పద్ధతి కేవలం వేరు. ఎగిరే పురుగులను ఇది ఉచ్చుపన్ని పట్టుకుంటుంది. సాధారణంగా ఆసమయాలలో ఏచెట్టు కొమ్మకైనా దారం అతికించి పై అంతస్థుమీదికెక్కి తలక్రిందులుగా, ఆ దారాన్ని పట్టుకొని, స్పినెరెట్ నుంచి అంగుళం, అంగుళమున్నర దారం వదిలి దాని చివర చీమ తలకాయంత జిగురు గోలికాయ అమరుస్తుంది. ఏదన్నా కీటకం ఇది తెలియక అదారి ఎగిరివస్తుంటే, ఈ ఉచ్చును ముందుకా

మైగేలి సాలీడు చిన్నపిట్టలను సైతం పొట్టను పెట్టుకుంటుంది

ళ్ళతో పట్టుకొని దారాన్ని ఆమెరిసే గోలికాయని గుండ్రంగా పైకి క్రిందికి ఆడిస్తుంది. పాపం ఆ పురుగు ఆ చిత్రాన్ని చూచి దానికేసి ఆకర్షింపబడి దగ్గరకు రాగానే దీని వలలో చిక్కుతుంది. అంతట సాలీడు ఆదారాన్ని దగ్గరకు లాగుకొని దానిని, చప్పరించేస్తుంది. ఆఫ్రికాలో ఈ రకం సాలీడు ఒకటుంది. ఇది పుష్టిగాఉంటుంది. ఇది ఎగిరివచ్చే కీటకం మీదకు ఉచ్చు విసరకుండా దానికదే ఉచ్చును మ్రింగేస్తూ కొత్త ఉచ్చును సృష్టిస్తూ ఉచ్చుకు పురుగు అంటుకునేవరకు చేస్తూనే వుంటుంది. కొన్ని రకాల సాలీళ్ల ఒకటికి నాలుగైదు దారాలు ఉచ్చుపట్టుకొని మేత కొరకు ఈదుకుంటూ బయలుదేరుతాయి. ఇవే గడ్డిపూవలమధ్య బల్బులలాటి గుండ్రనిసంచులను వ్రేలాడ కడతాయి. కొన్ని దారల సాలీళ్ల గుండ్రటి గుడ్ల సంచులను చిన్నచెట్లకు వ్రేలాడతీస్తాయి. సర్వసాధారణంగా మన ఇళ్ళలో కనబడే సాలీడు బల్లపరుపుగా వుండే గుడ్లసంచిని తన పొట్టక్రింద వేసుకుని తిరుగుతూ వుంటుంది. కొన్ని రకాల సాలీళ్లు భూమిలో కందకాలు త్రవ్వుకొని చిత్రవిచిత్రాలైన తలుపులు అమర్చుకొని మేతను సంపాదించుకుంటాయి.

మరికొన్ని రకాలు ఈ కందకాలకు తలుపులు అమర్చి, లోపలి భాగమంతా మెత్తటి సిల్కు దిండ్లను పేర్చి ఆగూటిలో గ్రుడ్లుపెడుతాయి. అక్క



"కుట్టితే ఇంకే ముంది? శివమెక్కుతుంది"అని పాశ్చాత్యులను భయపెట్టిన 'టూరంటులా' సాలీడు



ఇంటిసాలీడు పొట్టక్రింద—గుడ్లసంచితో

కొమ్మపైన కాళ్ళసాలీడు క్రింద—తోడేలు సాలీడు

రక్షణకే ఈగూడు నిర్మాణమంతా కొన్నిసాలీళ్ళు ఈ గూళ్ళకు ప్రక్కన కందకాలు త్రవ్వి బంటలుపులు పెటడంకూడా పరిపాటి. ఐరోపా ఖండంలో టారంటూలా అనే నల్లబొట్టు సాలీడు నేలలో బెజ్జంచేసి పైన చిన్నపిట్టగోడ పెట్టుకుంది. ఇవి గుడ్లుపెట్టి అవి పిల్లలైన తరువాత వాటిని వీపుమీద ఎక్కించుకుని ఒకవారంరోజులు అటూ ఇటూ తిరుగుతుంది. ఇది కనక కాటు వేస్తే పిచ్చి ఎక్కుతుందని ఆదేశవాసులు విశేషంగా భయపడేవారు. కాని ఈ భయం కేవలం నిరాధారమని పరిశోధనలవలన నిరూపితమైంది, మామూలుగా అన్ని రకాల సాలీళ్ళలోనూ విషము ఉంటుంది. తాను తిండి కోసం పట్టుకొన్న కీటకాన్ని, దాని మొదటి కాలిదగ్గరవున్న కత్తివంటి సాధనంతో గాయపరచి విష గ్రంథుల నుంచి విష మెక్కించడంతో ఆ దెబ్బకు అది కీటకమైనా, పిట్ట అయినా, మూర్ఛపోతుంది. క్షుద్రజంతువులమీద ఇంతగా

"కోటీశ్వరులైనా "సిల్కుడేరాలు" కోసం నాతో పోటీపడగలరా?" కోత్తోసాలీడు

పనిచేసే ఈ విషం మానవులమీద అంతగా పనిచేసినట్టు కనపడదు. కాలిగిట్టలతో ఇది కొద్దిగా కొరుకుతుందని ప్రతీతి, పొలంలో నీళ్ళ మీద సాలీళ్ళబూజు మనకు కనిపిస్తూనే వుంటుంది. ఈ బూజులో అంతపెద్దపనితనం ఏమీలేదు. కొన్ని దేవాలవంటి గూళ్ళు కడతాయి. ఇంటి మూలలలో కాళ్ళ సాలీళ్ళు కనపడుతూవుంటాయి. కాని ఇవి నిజమైన సాలీళ్ళుకావు. ఆరేడుకాళ్లు ముందు పొట్టి మీసాలు రెండు కొంచెం పెద్దరకం సాలీళ్ళు అరబేక ముప్పాతిక అంగుళం పొడుగువుంటాయి. ఆడవి తెల్లటిగుడ్ల సంచిని పొట్టక్రింద తగిలించుకొని తిరుగుతూ ఉంటాయి. ఇంట్లో దీనికి చూపు తక్కువే దీనిని పట్టుకొని బలవంతంగా ఆ సంచినిలాగి కొద్ది దూరంలో పారవేస్తే తిరిగి తీసుకువెళ్తుంది. బహుదూరంగా పారవేస్తే చూడలేదు, దీనికి పసిపట్టే శక్తి ఉంది. చిన్న తెల్ల రొట్టెముక్కను తీసి దానిగుడ్ల, సంచికి గట్టిగారుద్ది దానిదగ్గరపడవేస్తే ఆ వాసనపట్టి గుడ్లసంచిని తిరిగి తీసుకెళ్తుంది.

సాలీడు నేసిన వలలో మనకువడుపక్రమాన్ని సాటించడం కనపడుతుంది. ఈ గుణం వీటికి పుట్టుకతో వచ్చినదే: లేతపయస్సులోవున్న చిన్న సాలీళ్ళదారం అంత గట్టిగా ఉండదు పెద్దసాలీళ్ళదానికి జిగి ఎక్కువ. ఇది ఏ రెండు వస్తువులమధ్యనోవల అల్లాలనుకున్నప్పుడు ముందు ఒక వస్తువుమీదనుంచి మరొక వస్తువుకు జిగట దారం అంటిస్తుంది. అంతట ఆదారంలాగి గట్టిగా పురెక్కించి బిగుస్తుంది. ఈ విధంగా నాలుగో ఆయిదో గట్టిదారాలను అమరుస్తుంది. ఈ దారాలు ఎన్నిసార్లు వలఅల్లకానికైనా పనికివస్తాయి అంతపై దారాన్ని మధ్యకుతీసుకువస్తుంది. అక్కడనుంచి దారం వదులుకుంటూ క్రింది కొనదాక క్రిందికి జారుతుంది, అంతట ఆదారాన్ని కొద్దిగాబిగించి, ఈ నిలువుదారంతో మధ్యకెక్కి సెంటర్ ఏర్పాటు చేస్తుంది. అక్కడ మళ్ళీ దారం అతికించి పైకెక్కి మూలమూలలకూ వెళ్ళి ఆదారాన్ని బిగలాగుతుంది, ఆ తరువాత మళ్ళీ కేంద్రంనుంచి ఎదురుమూలకు దారం ఈడుస్తుంది. ఈ విధంగా కేంద్రము చుట్టూ బండి ఆకులలాగా నిర్మించి మధ్యకు వస్తుంది. అక్కడనుంచి ఆవలకు దారం అతికిస్తూ పెద్దపెద్ద చుట్లువేస్తూ వల చివరికి వెళ్ళుకుంది ఇది మొదటిచుట్టు. ఆ తరువాత పరిధినుంచి మొదలుపెట్టి క్రమంగా తగ్గిస్తూ కేంద్రానికి వస్తుంది. అల్లటప్పుడే ఇదదట్టంగా అల్లుకువస్తుంది. ఆ తరువాత మొదటిచుట్లను తీసివేస్తూ కేంద్రం చేసుకుంటుంది. అప్పుడు అక్కడనుంచి ఒక దారాన్ని గూటికి లాగుకొని పట్టుకుంటుంది దీనిని ఆనవాలు దారమనవచ్చు. దీనితోనే వలలోజరిగే నాటకాన్ని అది తెలుసుకుంటుంది. ఈ వలఅంతా ఇది తెల్లవారేసరికి అల్లేస్తుంది. పొద్దున్నలేచి దొడ్లోకి వెళ్ళితేచాలు మంచుబిందువులతో మనకు కనపడుతుంది.

కొన్ని సాలీళ్ళు పచ్చ నరాలను అమ్మకంగా అమరుస్తాయి చిన్న కొయ్యలమును పడటం, మొదట్లో ఇవి కాయుమెల్లిను పుల్ల



నేలలోబెజ్జంచేసి దానికి 'సిల్కులైనింగ్', మరతలుపులు అమర్చే—తలుపు సాలీడు

చెట్లు ఎక్కువుండట అంతటగాలి వీటి కడ్డంగా వీస్తున్నప్పుడు దారం వదుల్తుందట. అప్పుడు ఈ గాలికి ఈ పోగుపెళ్ళి అవతలి ఒడ్డునవున్న ఏ చెట్టుకో,గుట్టకో అంటుకుంటుంది ఆపైన ఈసాలీడు ఆదారాన్ని గట్టిగా ఒగించి మెల్లిగా కాలువను దాటుకుంది ఈ కొత్తప్రవాదాకడంతో ఇక కావలిసినన్నిదారాలను అవతలమంది. ఇవన్నెను ఇవతలనుంచి అవతలకు అల్లేస్తుంది ఇవి ఆసరాగా ఆపైన మామూలుగా వలని అల్లేస్తుంది ఈ విధానంచూచే మన ఇంజనీరు వ్రేలాడే బ్రిడ్జీలను నిర్మించే విధానం తెలుసుకున్నారేమో, పర్వతశిఖరాలమధ్య అపారపారావారంమధ్యగాను లనగా (మధ్యను స్తంభాలు నిర్మించడానికి వీలు లేనిచోట్ల) ఇలాంటి బ్రిడ్జీలను నిర్మిస్తూ వుంటారు యుద్ధసమయంలో వీటి ఉపయోగం ఎక్కువ. సాలీళ్ళకు మామూలుగా తెలివితేటలు లేకపోలేదు కొన్ని సాలీళ్ళు వలను నిలువబెట్టడంతో ఎంతో తెలివితేటలు చూపుతాయి మరికొన్ని సాలీళ్ళు వల ముడతలు పడకుండా ఉండటానికి చిన్న రాళ్ళబరువును (మనం పొట్లకాయలకు కట్టినట్లు) వ్రేలాడదీస్తాయంటే వాటి తెలివితేటలు ఊహించుకోవచ్చు. బ్రిటిష్ దేశంలో ఒక వైజ్ఞానికుడు పరిశోధనకు వెడుతూ తను పదమూడేండ్ల కొడుకును వెంటబెట్టుకొని వెళ్ళాడు. ఆ ప్రాంతాలలో ఒకరకం సాలీడు వుంది. అంతకు పూర్వం దాని తిండి సంగతి అలవాటు ప్రసంగాని కంతగా తెలియవు. ఈ విషయాన్ని ఎలాగైనా తెలుసుకోవాలని ఆ బాలుడు పంతం పట్టుకు కూర్చున్నాడట. అంతట నిద్రాహారాలు లేకుండా మేలుకొని, ఆ సాలీడు చర్యలను పరీక్షించడం మొదలు పెట్టాడు. ఇలా చూస్తూవుండగా వేసవికాలమున గూటినుంచి ఆ సాలీడు బయటకువచ్చి గూడు కట్టడం గమనించాడు. ఆ తరువాత సూర్యుడు లేచేసరికి వలతీగాళ్ళనువిప్పి మడిచి వీపునపెట్టి గూడుచేరినసంగతి కూడా చూచాడు. అన్నుడు ఆ వలను పరిశీలింపగా రాత్రులు చాలసేపు ఎగిరే ఈగరకాలు వేటకునేలేచితిరిగే ఈగలూ అందులో చిక్కుకున్నట్లు తేలింది. వీటిని పట్టుకోవడానికి ఆ సాలీడు వలపన్నిన వేళయే సరియైందని కూడా తేలింది.

సాలీళ్ళలో సాధారణంగా ఆడవి బరువుగాను, లావుగానూ వుంటాయి. మగవి తేలిక. పైగా పొట్టి మాటవరసకి ఆడ సాలీడు మామూలు మనిషంత బరువుంటే మగది, వాడిసేలు అంత బరువు వుంటుంది దాన్నే ఇంకొకలాగా కూడా చెప్పవచ్చు. ఆడ సాలీడు మామూలు మనిషంత పొడుగువుంటే, మగది, వాడి జానెడంత పొడుగు కూడా ఉండదు. ఇంత వ్యత్యాసానికి కారణం ఏమిటో పరికించిచూద్దాం. మగదానికి పురుషత్వం ఎక్కువ. అందువల్లనే దానికి మంచి రంగుకూడా ఉంటుంది. ఉపసర్పణకాలం వచ్చేసరికి మగదానికి కలహప్రియత్వం ఎక్కువవుతుంది. మరొక మగపురుగు కనుపిస్తే చాలు, పోట్లాటకు సిద్ధం. ఈ పోరాటం కొన్ని సమయాలలో గంటలతరబడి జరుగుతుంది. కయ్యం అయిపోయిన తదుపరి వాటిదేహంమీద ఒక్క దెబ్బకూడా కనపడదు. ఇవి చావనన్నా చావవు. మరొక ముఖ్య విశేషం మగదాని అభినయం. మగది ఆడదానికి కొంచెందూరంలో నిలబడి ఆడదానిగూటి తాడుచేతబట్టి ఆట మొదలెడుతుంది. గిట్టలు తిప్పుతుంది. ఎగురుతుంది. గంతులు వేస్తుంది. చుట్టు తిరుగుతూ ఎగిరెగిరి నాట్యం చేస్తుంది. ఇది అంతా ఆడది కనిపెడుతూనే ఉంటుంది. అక్కడక్కడమగది ఆగి ప్రక్క ఆడదానికేసి చూపు తిప్పుతుంది ఏదో సర్దుకుంటున్నట్లు నటిస్తుంది ఇవన్నీచూచి ఆ ఆడది ఉద్రేకం పట్టలేక, మగదాని అంకెయిరుకొని, చంపి, ఆత్రీపేయతో దీనిరసం పీల్చేసినట్టి సందర్భాలు కొన్ని లేకపోలేదు. అందుకనే మగది ప్రేమచూపడంలో, పక్కబెదురుతో ఆడదానికి కొంచెందూరంలోనే వుంటుంది బరువుతక్కువ కావడంచేత ప్రమాదవశాన ఇంటికి ఉపాయించ దానికివీలుంది, పొట్టిది కావడంతో జిటుల మోరి గా ఉంటుంది అయితే మగదానిలో లోపాలు లేకపోలేదు అది గూడు అల్లలేదు మగవి కొన్ని ఆడ దాని అండనే బ్రతుకుతాయి వీళ్ళలోనే ఎక్కువ కాలం గడిపే సాలీడు ఒకటుంది. దీంట్లో మగదే ఆడదానికన్నా పెద్దది. రెండూ కలానాగ జీవితం గడుపుతాయి. వీటిలో తాంబపమూలేదు, తగువూలేదు ఇవి నీళ్ళలో వున్నప్పుడు వెండిబుడగల మధ్యవున్న గాలిబుడగలవల్ల తెల్లగా మెరుస్తున్నట్లు కనుపిస్తాయి ఇవి గూడుకట్టుకునేటప్పుడు నీటి క్రింద భూమిమీద చెట్లకు రాళ్ళకు తాళ్ళు బిగించి మధ్య ఒక గుడారం అల్లుతుంది అంటే ముక్కకి వెళ్ళి గాలిపట్టుకువచ్చి ఈ గూడు క్రింద, దించిపెట్టుతుంది. ఈ విధంగా ఎన్నోసార్లు చేయడంతో ఆ గుడారం పైకి లేస్తుంది. దాని క్రింద తగినంత గాలి చేర్చిన తరువాత దాంట్లో గుడ్లు పెడుతుంది దానినే నివాసంగా చేసుకొంటుంది. కొన్ని సాలీళ్ల నాలాగ్లో గడ్డిపూవులమధ్య అడ్డవారంవేసి వ్యాయామం చేస్తూ ఉంటాయి. ఇవి ఎగరడం, తాడుమీద నడవడం త్వరితంగా పరుగెత్తడం అన్నికూడా చూడవచ్చు. బెదిరిస్తే వెంటనే దూకి ఆకులలో మాయమైపోతాయి కందిరీగలూ, బల్లులూ, పిట్టలూ, కప్పలూ, సాలీళ్ళను నానా రకంగా మింగుతూ వుంటాయి ఇంత విధినుంచి ఎన్నోవిధాలుగా తప్పించుకు పోతూ, అవి కంట పడగానే ఎక్కడో నక్కుతాయి. కొన్నిసార్లు కదలకుండా అలాగే స్తంభించిపోతాయి మరికొన్నిసార్లు రంగులుండడంవల్ల ఆత్మరక్షణ చేసుకుంటాయి వివిధ నేల రంగుల సాలీళ్ళు. చెట్లమొదళ్ళలోవుంటే సాలీళ్లు ఆకురంగు సాలీడు పువ్వురంగు సాలీళ్లు పరిసరాలలో కలిసిపోతూవుంటాయి. ఉపద్రవకరమైన ఆయుధాలు ఏవీ లేకపోయినా ఇవి తనజాతిని నిలబెట్టుకోగలుగుతోంది. సాలీళ్ళలో స్వయం వ్యవచ్ఛేదనగుణము వున్నది ఏదైనా శత్రువు దీని కాళ్లను పట్టుకుంటే ఆ కాలును ఆకీలువరకు ఛేదించి పారిపోతుంది. తరువాత మెల్లగా కాలును పిలుకొద్ది పెంచుకుంటుంది ప్రొద్దున్నేలేచి పొలంలోకి వెడితే బహు సన్నటి సాలీడు దారాలు ఎగురుతూ ఉంటాయి.

ఏ సాలీడు అయినా తాను వున్నప్రాంతంనుంచి ఇంకొకచోటికి ఎగిరిపోవాలనుకుంటే, పొడుగుగావుండే గడ్డిపోచో, చెట్టో ఎక్కి గాలికి ఎదురుగా ముఖంపెట్టి ఈ దారం వదుల్తుంది. కొన్ని ఒకటి వదిలితే మరికొన్ని ఆయిదారు దారాలుకూడా వదుల్తాయట. అంతట గాలి వీస్తున్నప్పుడు తలక్రిందులుగా తిరిగి పట్టు వదలేస్తుంది. ఆ గాలికి ఆ దారాల ఆధారంతో ఎగురుకుంటూ పోతుంది. ఇలా వెళ్ళడం దాని తెలివితేటకో లేక పుట్టుకతో పుట్టిన బుద్ధో చెప్పడం కష్టం సాధారణంగా సాలీడు తీసినంత సన్నటిదారాన్ని మనం ఇప్పటికీ తియ్యలేకపోతున్నాం. కొన్ని సాలీళ్ళు వీటిని అంటీఅంటనట్లుగా. వీటి మీద నడిచిపోతాయి, ఏమైనా కేవలం తన తెలివితేటలవల్లనే సాలీడు బ్రతుకగలుగుతున్నదన్న సంగతి నిర్వివాదం.

పంచాయితీల బిల్లు

కులాలవారీకాక, వృత్తులవారీ ప్రాతినిధ్యం సముచితం

—శ్రీ—
చి. వే. సు. అవధానులు

గ్రామ పంచాయితీ అధ్యక్షుణ్ణి నేరుగా ప్రజలే ఎన్నుకోవాలి అలాచేతే ఆయన పంచాయితీలోని మెజారిటీపార్టీకి చెందకపోవచ్చునని కొంతమంది శంకిస్తున్నారు. ఆయన మెజారిటీ పార్టీకి చెందకపోవడం నష్టంకాదు. పై పెచ్చు లాభం కూడా. మెజారిటీవారికి మెజారిటీబలం వుండనే వుండగా, అధ్యక్షుడు కూడా తమపార్టీకే చెందివుండాలని కోరడం దురాశ అవుతుంది. మెజారిటీపార్టీ మాటకు వ్యతిరేకం అంటూ ఉండగూడదంటే అది నిరంకుశత్వమౌతుంది. అప్పుడు మైనారిటీ పార్టీవారు మన్ను గొట్టుకుపోవలసిందే. కనుక అధ్యక్షుడు మెజారిటీ పక్షంవాడు కాగూడదనిన్నీ మైనారిటీ పక్షంవాడే అయివుండాలని నియమం ఉండడం కూడా అవసరం.

కులాలవారీగా ప్రత్యేకస్థానాల్ని ఏర్పాటు చెయ్యడం పనికిరాదు. వృత్తులవారీగా ప్రత్యేకస్థానాల్ని ఏర్పాటు చేసి గ్రామమంతా ఒకే నియోజకవర్గంగా ఉండేట్లుచేస్తే మంచిది. లేకపోతే గ్రామంలో కొంతమంది శాశ్వతంగా అల్పసంఖ్యాకులైపోతారు. వాళ్ళకు గ్రామంలో ఉండడమే దుర్భరమయ్యే స్థితికూడా ఏర్పడవచ్చు. కనుక ప్రాతినిధ్యం వృత్తులవారీగా ఏర్పరచాలి అప్పటిని స్వీకరించని పక్షంలో ఎన్నుకోబడే మొత్తం సభ్యుల్లో సగంమందికంటె ఎక్కువమంది ఒకే వృత్తికి చెందినవారు కాకూడదనాలి.

చిన్నగ్రామాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఉండరన్నారు. పదివేలకు లోబడిన జనసంఖ్యగల గ్రామాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను వేరుగా వెయ్యనక్కర్లేదు. గ్రామోద్యోగుల్నే, (ఎక్స్ఆఫీషియో) (జాయింట్) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పనిచెయ్యమనవచ్చు. భూమిపన్ను మొదలైన వాటితోపాటు పంచాయితీపన్నులు కూడా కరణాలనే వసూలు చెయ్యమనవచ్చు. తక్కిన పనులు మునసబుచేత చేయించవచ్చు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను క్రొత్తగా వేసి డబ్బు దండుగచెయ్యడం కంటె ఇదివరకు పనిచేస్తూన్న వాళ్ళకే తగినంత పని చెప్పి కావాలంటే జీతాలు హెచ్చించవచ్చు

ప్రభుత్వాధికారం

పంచాయితీ పరిపాలనంలో ప్రభుత్వపు అధికారమేమీ ఉండగూడదనడం "అతి" అవుతుంది. అధ్యక్షుణ్ణి తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉండవచ్చునా, ఉండగూడదా? అన్నదొక ప్రశ్న. గడువుకాలం ముగిసేలోగా అధ్యక్షుణ్ణి తొలగించే అధికారం ఎవరికీ ఉండనక్కరలేదు; ఉండకూడదు. పరిపాలన సరిగాలేదనే కారణంచేత తొలగించవలసివస్తే, బోర్డును "సూపర్సీడ్" చెయ్యడంవంటి అధికారం ఉంటుందో అటువంటి అధికారమే ప్రభుత్వానికి వుండాలి.

బోర్డు ఏ శాఖకు సంబంధించిన పని చెయ్యదలచుకొంటుందో ఆశాఖకు సంబంధించిన ప్రభుత్వాధికారుల అనుమతిని పొందితేకాని రోడ్లు వేయించవలసినప్పుడు ఇంజనీరు, స్కూలు పెట్టవలసినప్పుడు స్కూల్సు ఇన్స్పెక్టరు - ఇలాగే ఆయాశాఖల అధికారులు అనుమతి యివ్వడం ముఖ్యావశ్యకమే.

జనసంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతిగ్రామానికీ ఒక గ్రామపంచాయితీ ఉండాలి వాటిపైన తాలూకా, జిల్లా పంచాయతీలు కూడా ఉండాలి. ఉన్నప్పటికి, వాటికి క్రింది పంచాయతీలమీద ఏమీ అధికారం ఉండకూడదు. అవి సలహాలు మాత్రమే చెప్పాలి అవి తమ సలహాల్ని పాటించకపోతే, ప్రభుత్వానికి రిపోర్టుచెయ్యాలి. అప్పుడు ప్రభుత్వం ఆ రిపోర్టుల్ని ఆయాశాఖల అధిపతులకు పంపి వారిచేత తీర్పులు చెప్పించాలి.

తాలూకా, జిల్లా పంచాయతీలకు కూడా వృత్తులవారీగా స్థానాల ఏర్పాటుండాలి ఎన్నికలు పరోక్షంగాను, నేరుగాను జరగాలి. పరోక్షంగా మాత్రం జరగగూడదు. కాదు కూడదంటే నేరుగా ఎన్నుకోబడిన సభ్యులతోపాటు, ఆయా తాలూకా పంచాయితీల ప్రతినిధుల్ని గూడా జిల్లా పంచాయితీల సభ్యులుగా చెయ్యవచ్చు.

భూమిపన్ను దగ్గరినుంచి అన్ని పన్నులూ పంచాయతీ ఆదాయంగానే పరిగణించి, ఆ మొత్తములో ఆరవవంతు ఆ పంచాయతీకి విడిచిపెట్టాలి.

జిల్లాబోర్డుల పని అంతా జిల్లాపంచాయితీలకే అప్పగించి జిల్లాబోర్డుల్ని రద్దుచెయ్యాలి. ఆ పద్ధతి ఆయా పంచాయితీల మొత్తం ఆదాయం నుంచి, ఆరవవంతు జిల్లా పంచాయితీకు యివ్వవచ్చు.

ఏ గ్రామాని కాగ్రామం ప్రత్యేకంగా పంచాయితీ కోర్టులు పెట్టకోవాలి అంతేగాని పంచాయితీబోర్డులకే న్యాయపరిపాలనాధికారం యివ్వకూడదు.

శ్రీ గోల్వాల్కరుకు జెయిలులో సౌకర్యాలు

లోపం జరగడంలేదట

సివనీ, జూన్ 7.

సేవనీ జెయిలులో నిర్బంధింపబడ్డ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రధాన సంచాలకుడు గ్రా ఎం. ఎస్. గోల్వాల్కరుకు జెయిలు అధికారులు తగు సౌకర్యాలు కలిగించడంలేదని ప్రకటించబడిన కొన్ని వార్తలను సి. పి. ప్రభుత్వ ప్రతినిధి నేను ఖండించాను.

సేవనీ వాతావరణం చల్లగావున్నందునే అక్కడి జెయిలులో ఆయన నిర్బంధించబడి వున్నాడని. ఆయన ఆహారంకోసం రోజుకు 2-8-0 కాక, నెలకు 100 రూపాయలు అలవెన్సుకూడా ఇవ్వబడుతున్నాయని అన్నాడు. ఇక పత్రికల విషయంలో, ఆయన ఆర్. ఎస్. ఎస్. సిద్ధాంతానికి అనుగుణమైన పత్రికలను తప్ప తక్కిన వాటిని ముట్టుకోడంలేదని. ఆయన ఆహారం ప్రత్యేకంగా వండుతున్నారని ఆయన తేనీటిని తనగదిలోనే తయారుచేసుకుంటాడని పండ్లుకూడా సరఫరా చేస్తున్నామని, ఆయనకు ఫాన్ సౌకర్యం కూడా కలదని, ఎండకాలమైనందున ఆరు బయట పడుకొనే ఏర్పాట్లు చేయబడినవని, ఇంతకూ శ్రీ గోల్వాల్కర్ ఎప్పుడూ ఏ విషయాన్ని గురించి కూడా జెయిలు అధికారులకు ఫిర్యాదుచేయలేదని ఆయన అన్నాడు.

బెల్గ్రేడ్, జూన్ 7—

బెల్గ్రేడ్‌లోని హంగరీ ప్రతినిధికార్యాలయంలో నలుగురు ఉద్యోగులు తమ పదవిని దుర్వినియోగం చేస్తూ, విధ్వంసక కార్యకలాపాలకు పూనుకున్నారనే నేరాలపై యుగోస్లావ్ ప్రభుత్వం వారిని 48 గంటలలోగా దేశాన్ని వదలిపెట్టిపోవాలని ఉత్తరువులు జారీచేసింది.

అద్భుత జ్యోతిష ఫలితములు

మీ జననకాల వివరములుగాని, పువ్వుపేరుగాని తెలుపుడు. సంవత్సర ఫలితము రు. 2. 3 సంవత్సరములకు రు. 4-8-0. పూర్తి జాతకము రు. 20. (అర్జంటుతో) 3 ప్రశ్నలకు రు. 2. 5-కి రు. 3. జాతకరత్నము రు. 1. పోస్టేజీవేరు. జగత్ప్రఖ్యాతి గాంచిన ప్రొఫెసర్: పంజీవరావు జి.ఐ.ఎ. హెచ్. పోస్టు భాసింకోట, విశాఖపట్టణం జిల్లా.

వేలం నోటీసు

శ్రీ ద్వారకా తిరుమల దేవస్థానం డిప్పిలో 7-3-49 లగాయతు నిల్వవున్న వెండి బంగారములన్నూ, మొక్కుబడి తలవెంట్రుకలున్నూ ది 19-6-49 తేదీ మధ్యాహ్నం 12 గం. లగాయతు వేలం వేయబడును.

మూదిరెడ్డి మాధవరావు,
మేనేజర్.
ద్వారక తిరుమల దేవస్థానం.

ప్రకటన

మాజేమ పంపింగు అండ్ ఇన్వస్టేషన్ వారి యీ దిగువ నుదహరించిన సామాగ్రి 22-6-49 తేదీన సాయంత్రం 4 గంటలకు బందరు మినర్వా టాకీసువద్ద వేలంపాట పాడబడును. పాట పాడదలచినవారు ముందుగా రు. 500/- లు ధరావతు కట్టవలెను. పాటపాడగా కొట్టివేసిన మొత్తములో 4 వ వంతు వెంటనే చెల్లించి రశీదు పొందవలెను. మిగిలిన సొమ్ము 15 రోజులలోగా చెల్లించి రిజిస్టరీ చేయించుకోవలయును. మిగిలిన షరతులు పాట కాలమందు తెలుపబడును. ఈ లోగా మాట్లాడదలంచినవారు శ్రీ కూనపరెడ్డి వీరరాఘవయ్య నాయుడుగారిని కలుసుకొనవచ్చును

సామాగ్రి వివరం:

నేషనల్ కోల్ స్టార్టింగ్ ఇంజన్.
సెల్ఫు స్టార్టింగ్ యింజన్.
హెచ్. పి. 70—80 హార్సు పవరు.
20—16 రష్టన్ హారిజిల్ పెకన్ డిలీవరి సెంట్రిఫికల్ పంపు.
2 అం 2½ రష్టన్ సెంట్రిఫికల్ పంపు
60 అడుగుల పొడుగుగల హేయిర్ బెల్టు.
యింజన్ డ్రైవింగ్ పుల్లి నీళ్ళతొట్టి యినుపది.
కంప్లీటు రన్నింగ్ ఆర్డరు.
టిన్ రేకుల షెడ్డున్నూ, అది వుండియున్న 1/2 యకరం భూమియున్నూ.

మాజేమ బందరు, చల్లపల్లి రోడ్డుమీద సుమారు 8 మైళ్ళ దూరములో వున్నది చూడదలచుకొన్నవారు చూడవచ్చును.

నేషనల్ ప్రెస్, మసుల.

WANTED candidates (both sex) to be trained as Signallers, Telegraphists, Wireless Operators, etc., with free lodge and scholarship. Appointment secured. Apply with stamps to: SUPERINTENDENT, V' Telegraph and Wireless School (Regd.), H. O.: Quilon or Branches: Trichur, Calicut, Karaikudi and Tuticorin



భవిష్యద్వాణి

నీ విషయమై 1949 సం॥లో ఏమి జరుగబోవును?

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన చర్య గురించిన్ని నీవు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును. నీ ఉద్యోగము విషయముగా మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. చార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేమైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుడు చేయడమగును. వివరములు మా పూచిపై పంపబడును. మేము పంపిన జోస్యము నీకు తృప్తిగా నుండనియెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవ్‌దత్‌శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తర్‌పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI. (A.P.M.) KARTARPUR. (E.P)

కోర్కెలు తీరనేరని పేద కుటుంబస్థితి—కొరమాలిన తండ్రి—రోగిష్టి తల్లి—ఒక ప్రక్క తమ్ముళ్ల సంరక్షణ—వేరొక ప్రక్క చదువు పూర్తి చేసుకొని స్వతంత్రంగా జీవించాలనే ఆశ—మధ్యన పెళ్లి చేసుకోమని ప్రియుని ఒత్తిడి—ఈ పరిస్థితుల నెదుర్కొన్న ఒక సామాన్య యువతి జీవితంలోని నిమ్నోన్నత ఘట్టాల కథనమే "రాగరేఖ" చిన్న నవలకు ప్రాతిపదిక.

—ఎడిటర్

ఆంధ్రప్రభ "సీరియల్"

నళిని చెబుతుంది:

"ఈ పిల్లల్నందర్నీ ఎలా వదిలివేసి రాను. అందులోను పాప-నాలుగువారాల పసి గ్రుడ్డాయె లేదంటే కొన్ని మాసాలైనా...."

"కొన్ని మాసాలుకాదు, కొన్నిరోజులైనా వుండలేను. నా పనులన్నీ పాడవుతున్నాయ్. అసలు పెళ్ళిమాట తలపెట్టడమే తప్పులా కనిపిస్తోంది. ఏదో ఒకరి నౌకరం చూడుకొన్న వేళా విశేషమని కాని అసలు నాకంత యిష్టమే లేదు. స్వేచ్ఛగా తిరగడానికి వీల్లేకుండా అప్పుడే ఎందుకురా నీకు పెళ్ళి అని స్నేహితులు అంటున్నారు కూడాను."

"అందుకనే ఓ ఏడాదిపాటు ఆగకూడదా అని నేనన్నది అప్పటికి పిల్లల విషయంలో ఏదో ఒక దారి ఏర్పాటవుతుంది. పాపాయిమాట ఎలా వున్నాను"

"నళినీ! నువ్వు ఏం చెప్పు నాకు ఈ పిల్లల సంగతి నచ్చలేదు. నీ వయస్సు 18 ఏళ్లు నిండిందోలేదో చక్కగా చదువుకొన్నావు పరీక్షలు ప్యాసైనావు. టైపు, షార్టుహాండు వచ్చు. ఎక్కడైనా - ఉద్యోగం చేసుకోగలవుకూడా. నువ్వు ఏ కంపెనీలో అయినా చేరి ఉద్యోగం చేసుకుంటానంటే నాకు అభ్యంతరంలేదు. ఇద్దరమూ హాయిగా సంపాదించుకోవచ్చు. సుఖంగా జీవించవచ్చు. ఈ పిల్లలు నీపిల్లలా నువ్వు తాను త్రయం పడడానికి వీళ్ళనిపించడానికి కేందార్యత, మీ నాన్నే ఆ సంగతంతా చూసుకొంటాడు. యౌవనత్వాలన్నీ వీళ్ళకోసం నాశనం చేసుకుంటావా? నీ జీవితోత్సాహమంతా వీళ్ళకోసం పరిత్యజిస్తావా?"

"అదికాదు మోహన్! అమ్మపోయి నాలుగు వారాలైనా కాలేదు. నాయనమాత్రే ఒక్కక్షణమైనా ఇంట్లోవుండడు. సంపాదించిందంతా త్రాగి తగలేస్తున్నాడయ్యే. అనంత్, రాము-కేశవ్ వీళ్ళందరికి అన్నం ఎవరు వండిపెడతారు. ఈ కసుగందుల సంరక్షణ ఎవరు చేస్తారు? పాపాయికి పాలు పట్టించడం దగ్గర నుంచి వాళ్ళే చేసి ఎంతో కష్టపడుతున్నారయ్యే. బయటకంతా కల్లోలంగా వుంది. నిజం చెప్పవలసివస్తే ఇది మనం పెళ్ళినిగురించి మాట్లాడవలసిన సమయం కూడా కాదిది."

"ఆ పద్ధతిలో నీ ఆశను వదలుకోమంటావా? నీకోసం నా భావిని పాడుచేసుకోమంటావా? స్టేన్స్ రేడియోకంపెనీవాళ్ళు నెలకు 250 రూపాయలు జీతం ఇస్తాం రమ్మంటున్నారు. మనం వేరే వుండడానికి ఇల్లు చూశాను. మా అమ్మ ఒప్పుకొంది. మా చెల్లెలు ఋండే సంతోషంతో ఉరకలు వేస్తూవుంది. అంతా సిద్ధంచేసుకొన్నానాయె ఈ పనులన్నీ పూర్తి కాగానే స్థిరపడదామనుకొన్నాంగదా? ఇప్పుడూ నువ్వేమో లేనిపోని పెడద తెచ్చిపెట్టుకొన్నావు. ఇది నువ్వు వదల్చుకొందామన్నా వదలదు: వల్లమాలినపీడ. నాపల్లు కాకపోయినా చంటిదాన్ని తెచ్చుకుని, పెంచుతానంటే నేను అడ్డుచెప్పను. మిగిలిన వాళ్ళని నేను నెత్తిన పెట్టుకోను. అసిమ్ముట్టుకు తానుం."

నేను ఒకసారి పిల్లలవంక చూశాను. అనంత్ పద్నాలుగేళ్ళవాడు. వంటగదిలోఅందరికి కంచాలు పెట్టి భోజనాలువడ్డిస్తున్నాడు. రాము పదేళ్ళవాడు- దీపందగ్గర కూచుని లెఖ్ఖలు వేసుకొంటున్నాడు. కేశవ్ ఆరేళ్ళవాడు ఏదో బొమ్మల పుస్తకం పేజీలు తిరగవేస్తూ వాకిలోవాడే ఏమో కబుర్లు చెప్పుకుంటున్నాడు. పాపాయి దుర్గ ఉయ్యాలలో సుఖంగా నిశ్చింతగా నిద్రిస్తూవుంది, దాని బ్రతుకే మేలు. తన విపన్నస్థితిని ఊహించుకోడానికైనా వీల్లేని ప్రాయం. జీవితంలో చీకటంతా తెలిని బాల్యమే మేలుకదా!

"నేను వాళ్ళని వాళ్ళగతికి వదిలిపెట్టి వెళ్ళిపోతే ఏమౌతారు. ఆకలివేస్తే అన్నం పెట్టమని ఎవర్ని అడుగుతారు. బట్టలు మాస్తే వాటిని ఎవరు ఉతికి శుభ్రంచేసి, పిల్లల్ని బడికివంపిస్తారు, ఉన్నా మానినా, తిన్నా, వస్తున్నా అమ్మవున్ననాళ్ళు గుట్టుగా సాగిపోయిన కాపురానికి ముప్పు తిప్పలు వచ్చి పడ్డాయి. ఈ సమయంలో మన స్నేహాన్ని బట్టి అయినా, ప్రేమనుంచి అయినా సానుభూతి చూపి సాయం చెయ్యవలసినవాడవు. నువ్వే ఇలా అంటే...."

"కష్టాలు అందరికి ఉన్నవే కాదనలేదు. కాని, మనవి మనం భరించకతీరదు. అనుభవించక తప్పదు. కాని ఇతరుల కష్టాలుకూడా పైన వేసుకోవడం అంటే చేజేతుల గొంతు కోసుకోవడమే. పోనీ ఓనాటి రెణ్ణాళ్ళా, పిల్లలు ఎప్పటికి పెద్దవాళ్ళకాను అయినా మీ నాయనకులేని బాధ్యత నీకేమిటంటాను వాళ్ళసంగతి నంద న్నాలను గురించి ఆలోచించవలసినవాడు ఆయన తాపత్రయపడవలసినవాడు ఆయన మధ్యన నీకెందుకోయ్. సరే ఈ జంజాటాన్ని వదిలిరావాలని నీకు లేదు. అది స్పష్టపడిపోయింది. ఇంక నీమాట వదులుకొని మరో ఏర్పాటు చేసుకోవడమే కాని మార్గాంతరంలేదు. ఆఖరుసారిగా నిన్ను అడుగుతున్నాను, ఏమంటావు? ఇదివరలో అనుకున్న ప్రకారం వీళ్ళందర్ని మీ నాయనకు వదిలిపెట్టి వస్తావా? లేక పొమ్మంటావా? ఏదో ఒకటి తేల్చు నేను రేపు ఉదయం ఎనిమిది గంటలకు వస్తాను."

"నీ మాటనే పట్టుకుని కూడునే పక్షంలో ఎనిమిదింటికి వచ్చినా ఏడింటికి వచ్చినా ప్రయోజనం వుండదు. నాతోపాటు రక్తం పంచుకు పుట్టిన ఈ పసివాళ్ళను నేను వదిలి రాలేను."

ఈ మాట వినగానే మోహన్ నా వంక ఒక్కసారి క్రుద్ధంగా చూశాడు. ఆ ఉత్తరక్షణం లోనే తలుపు గభాలున వేసి చక్కా పోయాడు.

ఒకటి రెండు నిమిషాలు నేను నిశ్చేష్టురాలనై అలానే వుండిపోయాను. నాకళ్ళనుంచి అశ్రువులు కారుచ కట్టాయి. గుండె బరువెక్కింది. కట్టలు త్రెంచుకొన్న ఏరువలె లోపలనుంచి ఉబికి ఉబికి పైకివస్తున్న దుఃఖాన్ని ఆపుకో లేకపోయాను.

"ఏడవకు అక్కా" అని అనంత్ దగ్గరకు వచ్చి ఓదార్చాడు. దాంతో నాకు మరింతగా పొంగి పొరలివచ్చింది దుఃఖం. ఎంతో కష్టపడి ఆపుకున్నాను.

2

ఆర్నెల్లక్రితం మోహన్‌ను నేను ఎరగను. మోహన్ చెల్లెలు కాంత అప్పుడప్పుడు చెబుతూ వుండేది వాళ్ళ అన్నయ్య యుద్ధంలోకి వెళ్ళి తిరిగి రాబోతున్నాడని. ఎక్కడో ఇరాక్‌నుంచి, ఈజిప్టునుంచి, ఇటలీనుంచి, సైప్రస్‌నుంచి రాసే వుత్తరాలను చూపిస్తూ వుండేది

కాంత, లీల, నేను—ముగ్గురం ఇంచుమించు సమవయస్కులం - ముగ్గురి కాపురాలు మాహీంలోనే. మాయింటికి ఒకఫర్లాంగుదూరం పోవుగానే కాంతఇల్లు, లీల ఇల్లుమాత్రం మా యింటికి దగ్గరగా ముప్పావుమైలు దూరంలో వుంది.

ముస్లిం సెయింట్ జేవియర్ హైస్కూల్లో మెట్రిక్యులేషన్ తరగతులు చదువుతున్నాం. నాలుగవ పరీక్షలు ఇంకా పదిరోజు లున్నాయి. పరీక్షలతోపాటు సెలవలివ్వడానికిముందు స్కూలు వార్షికోత్సవా లున్నాయి.

వార్షికోత్సవానికి నాటకాలు, వక్తృత్వపు పోటీలు విచిత్రవేషధారణ—ఇంకా ఎన్నో జరగాలని హెడ్మాస్టర్‌గారు రోజూ హెచ్చరిస్తున్నారు; ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆవేళ శుక్రవారం. ఆఖరు పీరియడ్ జరుగుతూవుంది. నా దృష్టి పాఠంమీద లేదు. వార్షికోత్సవంనాటికి మంచి చీరగాని, జాకెట్‌గాని లేదే ఎంచెయ్యనా అనే నా ఆందోళన.

ఇంతలో కాంత ఒక చిన్నచీటీవ్రాసి, నా బల్ల మీదికి త్రోసింది. అందులో ఇలా వుంది:

"నళినీ! లీల అన్నగారు వచ్చారు. నిన్న సాయంకాలం లీలా, ఆ అన్నాయి మా యింటికి వచ్చారు. ఎంత అందంగా వున్నాడనుకొన్నావు. ఇవాళ స్కూలుకు వస్తానన్నాడు కూడాను. లీల నీకీ సంగతి చెప్పలేదూ?"

ఈ చీటిని పూర్తిగా చదివానో లేదో ప్యూన్ వచ్చి "హెడ్మాస్టరు పిలుస్తున్నారమ్మా" అన్నాడు.

ఎందుకో అని భయపడుతూ వెళ్లాను. ఆయన ప్రక్కనే ఎవరో పెద్దమనిషి కూర్చున్నాడు.

పెద్దమనిషంటే మరీపెద్దవాడుకాదు. పాతిక ముప్పైయేళ్ళకంటె ఎక్కువ వుండదు వయస్సు. సూట్, హాట్, బూట్, ధరించి హుందాగా వున్నాడు.

హెడ్మాస్టర్‌గారు నన్ను పిలిచి "నళినీ! ఈయన సురేష్ మెహతా. ఎల్. ఎల్. బి. పరీక్ష ప్యాసయి రెండేళ్ళనుంచి ప్రాక్టీసు చేస్తున్నారు. ఈయన తండ్రిగారు నేను బాల్యస్నేహితులం. టైపిస్టుగా పనిచేసే పిల్ల ఎవరైనావుంటే చెప్పమని అడుగుతున్నారు. రోజూ సాయంత్రం రెండుగంటలు. శనివారాలు పనిచేసే చాలు. వేసవి సెలవుల్లో కూడా పనిచెయ్యవచ్చు. ఆ తర్వాత ఏ కాలేజీలో అయినా చేరదలచుకొంటే ఈ పని మామూలుగా సాయంత్రంవేళ చేసుకోవచ్చు. నీ పరిస్థితి నాకు కొంచెం తెలుసు కనక నిన్ను పిలిచాను. టైపు షార్ట్‌హ్యాండ్ లోయర్‌గ్రేడ్ ప్యాసయ్యావుకదూ. ఏమంత కష్టంవుండదు. నూటయాభైరూపాయలు జీతం ఇస్తారు" అని అన్నారు.

"నేను సెలవులు పూర్తికాగానే ఏ యూరోపియన్ కంపెనీలో అయినా చేరాలనుకొంటున్నా నండీ మేష్టారూ" అన్నాను.

"సెలవలైనాక కదా ఆ ప్రయత్నం. అంతవరకు రోజూ రెండుగంటలపాటు నాపని చేసిపెట్టు. ఆతర్వాత నీకు నచ్చితే ఏ యూరోపియన్ కంపెనీ అయినా ఇచ్చే జీతం నేనే ఇస్తాను ఓ రెండు మాసాలపాటు ఈ పని ఎలావుంటుందో చూడు వీలుగావుంటే రేపు సోమవారంనుంచేరా. ఇదిగో నా అడ్రసు" అని ఆయన తన చిరునామావున్న ఒక విజిటింగ్ కార్డ్ ఇచ్చాడు.

అప్పటికే ఇంటిలో పరిస్థితి నాకేమో అంతో కంత కలిగిస్తూవుంది. ఆపరిస్థితి అంతా వివరించి చెబుదామా అనుకొన్నాను. కాని, నోటమాట రాలేదు.

నన్నుచూసి హెడ్మాస్టరు క్లాసుకు వెళ్ళమ్మా అన్నాడు.

నేను గదిగుమ్మందాటి బయటకు వచ్చానే కాని, ముందుకు వెళ్ళడానికి కాళ్లాడలేదు

"లేనికావరం. తండ్రి వట్టి త్రాగుబోతు. తల్లి రోగిష్టి. ఈపిల్ల-ముద్దులు మూడగట్టే ముగ్గురు తమ్ముళ్లూను. సంసారాన్ని ఎలా ఈదుకు వస్తున్నారో-ఈపిల్ల ఓమూల ఇంట్లో చాకిరి అంతా చేసుకుంటూ ఎలా చదువుకొంటూ వుందో భగవంతుడికే తెలియాలి" అని హెడ్మాస్టర్ అంటున్న మాటలు వినిపించాయి.

చిక్కుపడ్డందువల్ల దుఃఖం కలిగినా, చిక్కులను గురించి ఎవరైనా ప్రస్తావించినా, ఓదార్చినా మరింత బాధ కలుగుతుంది.

క్లాసులోకి వెళ్ళి కూర్చున్నానే కాని, మనస్సంతా ఎందుకో వికలమైపోయింది. స్కూల్ బస్సులో మాహీంకు తిరిగి వచ్చాం. లీల ముందుగా వాళ్ళ యింటి దగ్గర దిగిపోయింది. నేను కాంత చర్చిదగ్గర దిగాం. అక్కడనుంచి ఇద్దరం నడిచి వస్తూవుండగానే కాంత అడిగింది హెడ్మాస్టర్‌గారు ఎందుకు పిలిపించారో చెప్పమని. చెప్పాను. "అదృష్టవంతురాలవు ఏం చేదా, నెలకు పందమ్మాయలు. రెండు గంటలపని. వార్షికోత్సవం నాటికి మంచి సిల్కుచీర కొనుక్కోవచ్చును. ఒప్పుకున్నావా? సందేహిస్తున్నావా? నేనైతే ఎగిరి గంతువేసి ఒప్పుకొనేదాన్ని. ఆ ఉద్యోగం ఒక్కకాసైనా ఇంట్లో ఇవ్వాల్సినపని వుండదు. ఏది కావలిస్తే అది కొనుక్కోవచ్చు. నాకుకూడా అలాంటిపని దొరికితేనా....?" అంది కాంత.

నేను మా యింటికి మళ్లాను. ఆమె తన యింటికి వెళ్ళిపోయింది.

"ఇంట్లో చాకిరిగొడవవొకటి. ఇది లేకపోతే చక్కగా నూరురూపాయలు. నాయన కానీ ఇవ్వక పోయినా ఇంటి ఖర్చుకి, నాకు పిల్లలకు గుడ్డలు కొనుక్కొనడానికికూడా సరిపోయేది. ఏమైనా సరే కష్టపడి పనిచేస్తాను. అమ్మతో చెబుతాను. ఏదుర్ముహూర్తంలో పుట్టానో— ఊహ తెలిసినప్పట్నుంచి నా బ్రతుకు కష్టాలతోనే నిండిపోతూవుంది. అదృష్టానికి పెట్టిపుట్టింది కాంత, ఏదికావాలన్నా కొని పెట్టే తలిదండ్రులు.

(మిగతా 6 వ పేజీలో)



ఇది చూచి హిమాలయాలు అనుకునేరు: కాదు. పశ్చిమార్థగోళంలోకల్లా ఎంతో ఎత్తైన 'మిక్కిన్‌లే' గిరి శిఖరం ఇది. అలాస్కాలో 20,000 అడుగుల ఎత్తువున్న పర్వతాగ్రం సమతలంనుంచి ఆకాశంలో సూటిగా చొచ్చుకుపోయినట్టుంది.



ఇంత ఎత్తుగావుండే ఈ పర్వతశ్రేణి 'కాస్మిక' కిరణ పరిశోధనకు ఎంతో అనువైన తావు. అందుకనే బోస్టన్ సైన్స్ మ్యూజియం, ఆర్. కె. ఒ. పిక్చర్స్ ఈ రెండు సంస్థలూ కలిసి అక్కడ ఈ పరిశోధనలు సాగించారు వైజ్ఞానికులు క్రిందకు దిగిరావడం మనకు ఈ చిత్రంలో కనపడుతుంది.



ఈ పర్వత శ్రేణిలో 18,000 అడుగుల ఎత్తునగల శిఖరంనుంచి గాలిపాటుకు కొట్టుకువస్తున్న మంచు ముక్కలు. దీనిని 'సర్వే' చేయవచ్చిన సాహసికులను కూడా మనం ఈ చిత్రంలో చూడవచ్చు.



తగ్గింపు ధరలు
యినుప పెట్టెలు - బీరువాలు వగైరా
సుదర్శన్ కంపెనీ
హెడ్డాఫీసు: హైదరాబాదు
బ్రాంచీలు: ఏలూరు రోడ్డు, విజయవాడ. గుంటూరు

లుకోనా
స్త్రీల తెల్లకుసుమ వ్యాధికి దివ్యౌషధము రెండు రోజులలో గుణమిచ్చును.
మోడల్ ఫార్మశి విజయవాడ



సరసమైన ధరలో నాణ్యమైన సరకు
ఉక్కు బీరువాలు
ఫైర్ ప్రూఫ్: ఇనుపపెట్టెలు - బర్గలర్ ప్రూఫ్: క్యాష్ బాక్సులు
లభించే స్థలము
లల్లూరాం అండ్ కో స్థాపితం 1928 విజయవాడ



రెండూ అచ్చంగా బటాణీ గింజలకి మల్లేనే వున్నాయి....

అయితే ఒకదానికి పేరులేదు!

పై పటాటోపం అత్యధిక వంచనకరం రెండు గడియారాలు ఒకే మాదిరిగా కనిపించవచ్చు. కాని పనిచెయ్యడం మాటకువస్తే పేరుగల గడియారమే ఎప్పుడూ గెలుపొందుతుంది. విన్నాదానికి, నమ్మకానికి, చిరకాలం పని చెయ్యడానికి, ఆకర్షణీయమైన రూపానికీ వెస్టెండ్ వాచ్ కంపెనీ 75 ఏళ్ళకు పైబడిన ప్రసిద్ధినిపొందింది. మీరు చెల్లించే ధర—మీరు ఎన్నుకునే నమోనాల మాట ఎలా వున్నప్పటికీ "మీ వెస్టెండ్" గడియారానికి ఈ విశిష్టత కద్దు. స్టాకు ఇప్పటికీ చాలినంతగా లేదు అయినప్పటికీ సాధ్యమైనంతవరకు గిరాకీ తీర్చడానికి మేము శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నాము.

వెస్ట్‌ఎండ్ వాచ్ కో., బొంబాయి - కలకత్తా

West End Watch Co.
BOMBAY CALCUTTA
జెంటీల్ జేబు గడియారం నికెల్ రు. 60 రోల్డ్‌గోల్డ్ రు. 112



సోనాల్ (భారత్ డ్రగ్ హౌస్) మధుర

సకల చర్మ వ్యాధులకు సాటిలేనిమందు. అనేకమంది వైద్యులు, ప్రజలచే సుపయోగింపబడి ఖ్యాతి చెందినది సోనాల్.

గజ్జి, తామర, కుడుపులు, తామర, కాళ్ళు పుండ్లు, గాయములు, ఎగ్జిమా, మొటిమలు మున్నగువానికి దీనికి పెట్టినది పేరు.

గమనింపు: ఎంతటి మృదు చర్మమైనను హానిచేయదు. మండదు. దుస్తు లక్కులపాడు కావు. ఉపయోగం సులభం—ధర సామాన్యం.

డిస్ట్రిబ్యూటర్లు: టి. ఎస్. సి. నాగలింగం పిళ్లే అండ్ సన్సు, కెమిస్టు. 35-36, ఉత్తర చిత్తరై వీధి, మధుర.

స్వదేశీ గోల్డు కవరింగు నగలు
10 సం॥ గ్యారంటీ
లోహముపై బంగారు రేకు అంటించి తయారు కాబడినవి. అట్లుకాదని రుజువు చేసినవారికి రు. 500/- లు బహుమానము



600 ఆభరణముల కేటలాగు ఉచితము పార్సిలు చార్జీ 0-14-0 ప్రత్యేకం.
స్వదేశీ గోల్డు కవరింగు వర్క్సు
పోస్టుబాక్సు నెం. 1
చిలకలపూడి పోస్టు :: మచిలీపట్టణం

PRESIDENT VEGETABLE HAIR OIL
RATHOD TRADING CO
SOWCARPET, MADRAS.

కొక్కోకము
24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు. 1-8-0. పోస్టుఖర్చులు అ. 6. రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. జై హింద్ బుక్ డిపో. అరుణాచల మొదలివీధి, 29 వీధి, మద్రాసు

మహాలక్ష్మి మెటల్ వర్క్సు
విజయవాడ
"లక్ష్మి బ్రాండ్"
అల్యూమినియం పాత్రలు నాణెమైనవి అన్ని రకములు దొరుకును.
LUXMI BRAND GUARANTEED PURE

"హలో! హలో!!" లండన్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లో ఆపరేటర్ దైనందిన జీవితం

ఆడ్రే వోయ్‌సే— ఈమెకు యూరప్ ఖండమంతా కొట్టినపిండి.

సుదూర ప్రాంతాలతో టెలిఫోన్ సంభాషణలకు ఏర్పాటుచేసే లండన్ నగరంలోని టెలిఫోన్ ఎక్స్చేంజెస్‌లో దాదాపు 4000 మంది టెలిఫోన్ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. వీరిలో యూరప్ ఖండంలోని వివిధ నగరాలకు, లండన్‌కు మధ్య టెలిఫోన్ కనెక్షన్‌లను ఏర్పాటు చేసే 500 మంది ఆపరేటర్లలోను ఆడ్రే వోయ్‌సే అనే ఆమె ఒకరు. ఈమె ఒక్కవారంలో తన తోటి దేశస్థులు ఎన్నడూ కని వినియెరుగనన్ని యూరోపియన్ నగరాలతోను పట్టణాలతోను సంభాషణలు జరుపుతుంది.

"హెడ్ ఫోన్"తోను, "మౌత్‌పీస్"తోను సన్నద్ధమై డ్యూటీకి వస్తున్న టెలిఫోన్ ఆపరేటర్ ఆడ్రే వోయ్‌సే

టెలిఫోన్ ఆపరేటర్లలో కడునిపుణురాలని ఈమె నేడు పేరుపొందినప్పటికీ వెనక ఒకప్పుడు ఒక రాజకుటుంబీకునకు పారిస్ నగరంతో టెలిఫోన్ కనెక్షన్ యివ్వవలసివచ్చినప్పుడు ఒళ్ళంతా ముచ్చెమటలుపోసి తాను పడిన కంగారు గాభరాలో చాలా సేపటి వరకు ఒక్క ఫ్రెంచి మాట అయినా నోటికిరాక తబ్బిబ్బుపడడం జ్ఞాపకం వచ్చినప్పుడల్లా నేటికీ ఈమె మనస్సు కలవరం చెందుతూ వుంటుంది.

లండన్ నగరంలో యూరప్ ఖండానికి టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఫేరడే భవనంలో వున్నది. (నూరు సంవత్సరాలకు పూర్వం ఫేరడే అనే శాస్త్రజ్ఞుడు ఎలక్ట్రో-మాగ్నెటిక్ ఇండక్షన్‌పై జరిపిన పరిశోధనల ఫలితంగానే టెలిఫోన్ విధానం కనిపెట్టబడినందున బ్రహ్మాండమైన ఈ టెలిఫోన్ ఎక్స్చేంజి భవనానికి ఫేరడే భవనమని పేరు పెట్టారు.)

తాను జన్మించిన పట్టణంలోని టెలిఫోన్ ఎక్స్చేంజిలో కొంతకాలం పనిచేసిన పిమ్మట ఆడ్రే వోయ్‌సే 1946 లో లండన్ వచ్చి అప్పటినుంచి ఈ ఎక్స్చేంజిలోనే స్విచ్‌బోర్డు ఆపరేటరుగా పని చేస్తున్నది.

ఈమె ఎక్స్చేంజిలో రోజుకు 8½ గంటలు పనిచేస్తుంది. నగరపు శివారులలో వున్న తన ఇంటినుంచి కార్యాలయానికి వచ్చిపోవడానికి రెండు గంటలు పడుతుంది. భోజనం చేయడానికి, అత్యవసరమైన తక్కిన సొంతపనులను చూసుకొనడానికి తప్ప ఇంక ఆటపాటలలో పాల్గొనడానికి గాని, ఇతర వినోదాలతో కాలక్షేపం చేయడానికిగాని ఈమెకు తీరిక వుండదు.

ఆడ్రే టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యాలయంలో తన స్థానంలో కూర్చుని, తరువాత కనెక్షన్ యివ్వవలసిన టెలిఫోన్ పిలుపు వివరాలు గల టిక్కెట్టును పరిశీలిస్తున్నది.

అయినా, తన ఉద్యోగ కార్యకలాపాలపైనే ఈమెకు అభిమానమెందు. తన విధులను ఎట్టి పొరపొచ్చం లేకుండా శ్రద్ధగా సక్రమంగా నిర్వర్తించడంలోనే ఈమెకు ఆనందం ఎక్కువ.

ఆడ్రే వయస్సు 22 ఏళ్ళు. ఇంకా అవివాహిత. ఈమె త్వరలోనే ప్రపంచంలోని బ్రహ్మాండమైన టెలిఫోన్ ఎక్స్చేంజీలలో ఒకటైన లండన్ ఎక్స్చేంజిలో సబ్‌స్టిట్యూషన్ ఆఫీసర్‌గానో, డిప్యూటీ సూపర్‌వైజర్‌గానో ఉన్నతోద్యోగాన్ని అందయబోతున్నది.

ఈమె హుందాగా, ఆకర్షణీయంగా వుంటుంది. లండన్ శివారైన ఈలింగ్‌లో తనతోపాటు ఎక్స్చేంజిలోనే పని చేస్తున్న ఒక నేస్తంతో కలిసి ఒక యిల్లు అద్దెకు తీసుకొని నివసిస్తున్నది. నగర మధ్యంలోకంటె చుట్టు ప్రక్కల వున్న పేటలలో తక్కువ ఖర్చుతో జీవించవచ్చు. రాత్రికి భోజనం స్వయంగా వండుకోవాలి. బట్టలు ఉతికి ఆరవేసుకొని చినిగినవి వుంటే తనే కుట్టి బాగు చేసుకోవడం, గదులను కడిగి శుభ్రపరుచుకోవడం మున్నగువాటితో ఆమెకు ప్రొద్దుగడచి పోతుంది. ఆడ్రేది శాంత స్వభావం. ఖర్చులో పొదుపు ఎక్కువ. లేనిపోని ఆడంబరాలకుపోదు. ఎప్పుడు చూసినా కలకలలాడుతూ ప్రసన్నంగా వుంటుంది.

ఆడ్రేకు జీతం వారానికి అయిదు పౌనులు (67 రూపాయలు), ఏమైనా నాలుగు రూపాయలు వెనకవేసుకో గలిగింది అంటే ఆ సొమ్మును ఈమె మంచిదుస్తులను కొనుక్కోడానికి వినియోగించుకుంటుంది. డబ్బు పొదుపుగా వాడుకొనక పోతే చాలదు. శీతకాలానికి ఒక మంచి ఉన్నికోటు కొనుక్కోవాలంటే అయిదారు పౌనులదాకా ఖర్చయిపోతుంది. లండన్‌వంటి మహానగరంలో అసలు దైనందిన జీవనావసర వస్తువులకే ఈ జీతం చాలదు. హోటలులో మధ్యాహ్నం భోజనానికి రోజూ రెండురూపాయ లౌతుంది. భూగర్భంలోని రైలుమార్గంలో మూడుమాసాల సీజన్ టిక్కెట్టుకు దాదాపు నాలుగుపౌనులు (53 రూపాయలు) అవుతుంది. ఇవికాక, ధోబీవాడి కూలికి, ఇంటిఅద్దె, సబ్బుబిళ్ళలు, పౌడర్లు మున్నగువాటికయే ఖర్చు వేరే చెప్పనక్కరలేదు. నెలకు వచ్చేజీతం నెలకయ్యే ఖర్చులకు బొటాబొటిగా సరిపోతుందేతప్ప, మిగుల్చుకోడానికేమీ చాలదన్నమాట.

యూరప్ ఖండపు టెలిఫోన్ ఎక్స్ఛేంజి వారానికి యూరప్, లండన్‌ల మధ్య 40,000 టెలిఫోన్ పిలుపులకు కనెక్షన్ యివ్వవలసి వుంటుంది. తక్కిన సుదూరప్రాంతాలతోడి ఎక్స్చేంజీలు దూరప్రాంతాలతోనేమి, బ్రిటన్‌లోని యితర ప్రాంతాలతోనేమి, రేడియో స్టేషన్లతోనేమి వారానికి సుమారు 35,00,000 పిలుపులకు కనెక్షన్ ఏర్పాటుచేస్తాయి. లండన్ నగరం బ్రిటిష్ సామ్రాజ్యంలో వివిధ ప్రాంతాలతోనే కాక, సమస్త ప్రపంచంతోను, టెలిఫోన్ సౌకర్యాలను కలిగివున్నది. ఇంత పెద్ద టెలిఫోన్ సర్వీసును ఎక్కడా పొరపొచ్చాలులేకుండా నిర్వహించేనిమిత్తం ఫేరడే భవనంలో నిత్యం 700 మంది ఇంజినీర్లు 24 గంటలూ పనిచేస్తూ వుంటారు.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలనుంచి ఎడతెగకుండా ఊపిరి సలపకుండా టెలిఫోన్ పిలుపులు వచ్చిపడుతూవుంటే ఎక్స్చేంజి హాలు ఒక విధమైన రొదతో దాదాపు దద్దరిల్లిపోతూ వుంటుంది. ఇట్టి వాతావరణంలో, కార్యాలయంలో వున్నంతసేపు ఫ్రెంచి భాషనే ఉచ్చరిస్తూ, మునివేళ్ళపై నిలబడి విధినిర్వహణలో వారం రోజులపాటు పనిచేసిన పిమ్మట ఇంక ఆడ్రే కోరుకొనేది ఒక్కటే: అది విశ్రాంతి.

ఈమె కుటుంబంవారందరు దక్షిణతీరంలో నివసించడం ఈమె అదృష్టమనే చెప్పాలి. దాదాపు ప్రతి ఆదివారం ఈమె అక్కడకువెళ్ళి విశ్రాంతిగా కాలక్షేపం చేస్తూవుంటుంది.

ఆడ్రే మౌత్‌పీస్‌ను, హెడ్‌ఫోన్సును సిద్ధంగా ధరించివచ్చి తాను వచ్చేవరకు డ్యూటీలో వున్న ఆమెను ఇంటికి పంపించి వెంటనే ఆ స్థానంలో కూర్చుంటుంది. ఒక్కక్షణమైనా టెలిఫోన్ సర్వీస్ విరిచిపోకూడదు.

ఆపరేటర్లు యూరప్‌నుంచి వచ్చేపిలుపులకు, యూరప్‌కు వెళ్ళేపిలుపులకు కనెక్షన్‌లు యిస్తూ వుంటే, యూరోపియన్ ఎక్స్చేంజి సముద్రం రొదలాగ హోరుపెడుతూ వుంటుంది. ఒక్క హాలెండ్, జర్మనీ, నార్వే, స్వీడన్, డెన్మార్కులతో తప్ప తక్కిన అన్నిదేశాలలోను ఫ్రెంచి భాషలోనే వ్యవహారమంతా జరుగుతుంది. పైన పేర్కొన్న దేశాల విషయంలో మాత్రం ఆంగ్లభాష వినియోగించబడుతుంది.

ఆడ్రే తన స్థానంలో కూర్చుని ఎదురుగా బల్లపైగల క్లిప్పులోని టిక్కెట్టును తీస్తుంది. దానిపై, ప్రస్తుతం నడుస్తున్న టెలిఫోన్ పిలుపు తరవాత ఆమె కనెక్షన్ యివ్వవలసిన పిలుపు తాలూకు వివరాలు లిఖించబడివుంటాయి. ఆమె ఫ్రాన్సులోని ఒక నగరానికి కనెక్షన్ యివ్వవలసివున్నదనుకొందాము. ఆ ఫ్రెంచి నగరంలో నెంబరును పిలిచి మాట్లాడవలసిన వ్యక్తి ముందు యూరోపియన్ ఎక్స్చేంజిని పిలిచి, తాను చెప్పవలసిన వివరాలన్నిటిని చెబుతాడు. అవి ఆ టిక్కెట్టుపై వ్రాసి సిద్ధంగా వుంచబడతాయి. ఒకవేళ ఫ్రెంచి నగరంలోని వ్యక్తి నంబరును పిలవడానికి లైను ఖాళీగా లేకపోతే కొంచెం ఆలస్యమౌతుందని లండన్‌నుంచి మాట్లాడవలసివున్న వ్యక్తికి తెలుపుతారు. పిమ్మట ఆ టిక్కెట్టు "క్యూ"లో వుంచబడుతుంది. ఫ్రెంచి పట్టణంలోని వ్యక్తి మాట్లాడడానికి సిద్ధంగావున్నట్టు తెలియపరచబడగానే ఆడ్రే లండన్‌లో వేచివున్న వ్యక్తిని ట్రంక్ ఎక్స్చేంజి ద్వారా పిలిచి ఆ విషయం తెలియజేస్తుంది.

ట్రంక్ టెలిఫోన్ పిలుపులకు ఇంచుమించుగా యుద్ధానికి పూర్వం వసూలు చేయబడే ఛార్జీలే ఇప్పుడుకూడా వసూలు చేయబడుతున్నవి. లండన్ నుంచి పారిస్‌లోవున్న ఒక వ్యక్తితో టెలిఫోన్‌లో మాట్లాడాలంటే మూడు నిమిషాలకు ఆరు రూపాయలౌతుంది.

అనేక కోట్ల మైళ్ళ పొడుగుగల టెలిఫోన్ తీగెలను వినియోగించి యూరప్‌లోని నగరాలు, పట్టణాలు, గ్రామాలమధ్య టెలిఫోన్ సౌకర్యం ఏర్పాటు చేయబడివున్నది. ఇంత బ్రహ్మాండమైన టెలిఫోన్ సిస్టంను ఒక్క ఆపరేటర్ ఒక్క ప్లగ్‌ను పెట్టి, స్విచ్‌ని వేయడంతో సులువుగా పనిచేయించవచ్చు. యూరప్ తీరంనుంచి మిక్కిలి దూరంగావుండే "దాకని" తీగెలచుట్టలు ఇంగ్లీషు ఛానల్ సముద్ర గర్భంలో నుంచి ఫేరడే భవనం క్రిందిభాగంలోగల పెద్దపెద్ద వార్డ్ల లోపలకు వేయబడివున్నవి ఇక్కడనుంచి ఈ తీగెలు వేరే వేరే స్విచ్‌బోర్డులకు కలపబడతాయి.

ఆదివారంనాడు తన ఊర్లో ఆడ్రే తన సోదరీసోదరులతో బీచ్‌కి షికారు వెళుతున్న దృశ్యం

ఈ ఎక్స్చేంజిని సందర్శించడానికి సాలీనా 8,000 మందికి పైగా ప్రేక్షకులు వస్తూవుంటారు. వారిని తనతో కూడా తీసుకువెళ్ళి ఎక్స్చేంజి నంతను చూపడమంటే ఆడ్రేకు అమిత సరదా.

ప్రతి మంగళవారం ఆడ్రే, ఆమె స్నేహితురాలు కలిసి తమ గదిని కడిగి శుభ్రపరుచుకొని, బట్టలను ఉతికి ఆరవేసుకుని దాచుకుంటారు. ఈ విధంగా వీరికి చాకలి ఖర్చు కలిసి రావడమే కాక, బట్టలు చాలాకాలం మన్నురాయట కూడా.

ఇంక, ఆదివారం నాటికి ఆడ్రే విశ్రాంతికై తన కుటుంబం వారంతా వున్న దక్షిణతీరపట్టణానికి వెళుతుంది. ఆ నాటి ఉదయం ప్రార్థన పూర్తికాగానే ఆడ్రే తన సోదరీసోదరులతో కలిసి హాయి మనిపించే సముద్రపు గాలిని పీలుస్తూ ఎస్ప్లనేడ్‌లో వాహ్యాళికి వెళుతుంది. పిమ్మట భోజనాలు చేసి విశ్రాంతి తీసుకుంటారు.

మంగళవారంనాడు సాయంకాలం ఆడ్రే, ఆమె నేస్తం ఇల్లు శుభ్రపరచుకొని, బట్టలు ఉతికి ఆరవేసుకుంటున్న దృశ్యం



[illegible] తిన్నని వలలాగ బ్రహ్మాండంగా తీగల చుట్టలతో అమర్చబడిన లండన్‌లోని ఫేరడే టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యాలయాంతర్భాగంలో ఒక వైపు

5వ పేజీ తరువాయి

రాగరేఖ

ఖర్చు పెట్టుకోవడానికి బోలెడు డబ్బు. చీకు చింత లేనికాపరం. ఎంతహాయి. ఎంత సంతోషం—!"

ఇలా అనుకొంటూనే ఇల్లు చేరాను.

అమ్మ వంటగదిలో నేలపైన పడుకొని వుంది. "అమ్మా" అని పిలిచాను.

"నువ్వు వచ్చేలోగా ఎలాగైనా వంట పూర్తి చేద్దామని ప్రయత్నించాను. కాని, నావల్ల కాలేదు. ఈ ఆయాసం, దగ్గూను, రోజూ స్కూలునుంచి ఇంటికి రాగానే, కాస్సేపు ఆడుకోకుండా, పాడుకోకుండా, ఏ అల్లికఅయినా చూసుకోకుండా నిన్నెం చంపనా అని ప్రయత్నిస్తే, ఆయాసం హెచ్చి లేవలేక పడుకొన్నాను. పిల్లలు దొడ్లో మొక్కలకి నీళ్ళు పోస్తున్నారు, తల్లీ" అంది.

అమ్మ ఆరోగ్యం ఆరోజు కారోజుకు దిగజారుతువస్తోంది. పైగా ఏడునెల్లు నిండాయి. మళ్ళీ పాపాయి పుడుతుంది. అయితే పాపాయి పుడుతుందని అమ్మకి సంతోషంలేదు.

"ఎవరు సంతోషించారమ్మా! ఉన్న పిల్లలను పోషించడానికే తలకిందపడుతున్నాం. మీ నాయన తెచ్చే జీతం కాస్తా త్రాగుడుకు ఖర్చుపెడతారు. ఈ మధ్య చంద్రాబాయ్ ఇంటికికూడా వెళుతున్నారట. పాల మనిషి చెప్పింది. పగలు రాత్రి ఒక్క క్షణమైనా ఇంట్లోవుండరు. చచ్చామో—బతికే వున్నామో అడా పడా ఏమీ అక్కర్లేదు. ఈ సారి నేను కడతేరడం తప్పదు. నీకోసం, ఆ పిల్లలకోసం కాకపోతే, ఏనాడో ఇంత విషంత్రాగి నా కష్టాలు గట్టెంకించుకుండేదాన్ని. ఓయి భగవంతుడా! ఎప్పటికి నీకు దయవస్తుందో"—

"అలాంటి అవాచ్యపు మాటలు అనుకోకూడదమ్మా. మనం ఏమాట అనుకున్నా పైన దేవతలు తథాస్తు అంటూవుంటారట. కీడు ఎప్పుడూ ఎంచుకోకూడదు. కోరుకో కూడదు. ఇవాళే మా హెడ్మాస్టరు ఓ లాయర్ దగ్గర రెండుగంటలసేపు పైపని చేసిపెడితే వందరూపాయలు ఇప్పిస్తానన్నారు. స్థితి ఇలావుంది. లేకపోతే ఒప్పుకొనివుండేదాన్ని. ఏమైనాకాని, దేముడే మనల్ని కాపాడతాడు. నువ్వు అధైర్యపడకు" అన్నాను.

ఇలు తుడిచాను. వంట పూర్తి చేశాను. పిల్లలకి నీళ్ళుపోసి, భోజనాలు పెట్టాను. అమ్మకు జావకాచి యిచ్చి దగ్గర కూర్చున్నాను.

"నువ్వు ధైర్యంగావుంటేనేకాని ఆరోగ్యంగా వుండలేవు. నేను స్కూలునుంచి సరాసరిగా ఇంటికే వచ్చేస్తాను. ప్రొద్దున్న, సాయంత్రం కూడా నీకు వంటబాధ లేదు. పిల్లలకోసం కూడా నువ్వేం కష్టపడవద్దు. ఈ రెండు మూడ్నెల్లూ ఎలాగో గడిపివేద్దాం" అన్నాను.

అన్నానేకాని హృదయంలో ఏమో చెప్పరాని బాధ.

వార్షికోత్సవం మా కెందుకు? ఆరోజుకి చీర?— మా నెయ్యాలనుందేనా? సురేష్ మెహతా దగ్గర పని మాట అదీ వదులుకోవాలసిందేనా? అయ్యో! ఎంత దురదృష్టవంతురాలినో. ఎటుచూసినా నిరాశ. నిస్పృహ, హృదయాన్ని త్రుంగదినే దారిద్ర్యం.

ఇలా ఏమేమో తలపోస్తూనే — సహించని భోజనాన్ని ఎలాగో పూర్తిచేసి, చెయ్యికడుక్కుంటూ వుండగానే "నళిని" అన్న పిలుపు వినిపించింది.

అనంత తలుపు తెరిచాను. లీల, మరొక యువకుడు లోపలకు వచ్చారు.

"మా అన్నయ్య మోహన్ నళిని" అంది లీల.

వెంటనే కొంత చీటిలో వ్రాసినమాట "ఎంత బాగుంటా వనుకొన్నావు?" అన్నది జ్ఞాపకం వచ్చింది.

అంతవరకు హృదయాన్ని క్రమ్ముకున్న విషాద మేఘాలన్నీ ఎందుకోగాని, ఒక్కసారిగా విచ్చిపోయాయి. ఏదో చెప్పలేని సంతోషంతో ఎదనిండిపోయింది. ఆ సంతోష పారవశ్యంలో "హలో" అనడం కూడా మరిచిపోయాను. మోహన్‌ను నేను తొలిసారిగా చూసింది అప్పుడే.

(సశేషం)

"దయ్యము, శిష్యుడు" అనే పేరుతో ప్రఖ్యాత నాటక రచయిత జార్జి బెర్నార్డ్‌షా వ్రాసిన నాటకాన్ని టెలివిజన్‌లో ప్రదర్శించడం ద్వారా ఈ నాటి ఆయన జన్మదినోత్సవాన్ని జరిపివానికి న్యూయార్కులో నిశ్చయించబడింది.

అంతకంతకు ఎక్కువమంది చెప్పుకుంటున్నారు...

కొనడం మంచిది

కాప్స్టన్

అవి బాగా పదును చేయబడినవి

10 సిగరెట్లు వెల 7½ అణాలు, 50 సిగరెట్లు రు. 2/8 స్థానికపన్నుల సవరణలకు పాత్రమగును.

W. D. & H. O. WILLS, BRISTOL & LONDON

CAP/230

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, నిరపాయమైన బుతు ప్రవర్తిని (గవర్న్‌మెంటు రిజిస్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యథాప్రకారము మొదలు పెట్టును. రు. 5-0-0 సంతాన నిరోధమునకు వర్తితి తాత్కాలికము రూ. 3. ఎల్లకాలము రూ. 8-0-0. వి. పి. అణాలు 14.

(ఒరుబీజము) పిచ్చుకాయవాపు, బూరకాలు ఒరుబీజము, వాతరోగము. వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 3. లోనికి మందు రూ. 2 వి. పి. అణాలు 0-14-0.

KAVIRAJ R. N. CHAKRAVARTY (A.P.), Bhowanipore : : CALCUTTA
Stockists: APPAH & CO., 236 Netaji Suba Ch. Bose Road or Esplanade, MADRAL.

నెల తప్పిందా? ఆందోళన వలదు!

బహిష్టు బుతుదాయిని పుచ్చుకుంటే బుతుస్రావ మవుతుంది. నాలుగైదు నెలలవరకు ఆగిపోయినా—అతి క్లిష్టమైన కేసులైనా, 24 గంటలలో గ్యారంటీ చికిత్స రు. 4/- వి. పి. 14 అణాలు. శక్తివంతమైనది రు. 15/- వి. పి. రు. 1/6/- ఉదయిని చిరస్థాయకరమైనది. శాశ్వతంగా గుణమునిచ్చేది రు. 5/- తాత్కాలికంగా గుణమునిచ్చేది రు. 2/8/- వి. పి. 14 అణాలు.

Kaviraj, S. K. CHAKRAVARTY (A. M.), 125/3, Hazra Road, CALCUTTA-26.
Stockist:—MILTON & MILLER, 157, Broadway......MADRAS.

మెంథాల్ బిళ్లలు

(జపాన్, బెజియంలలో తయారైనది)

1 ఔన్సునుండి, 22 పౌనుల ప్యాకెట్లలో

పచ్చకర్పూరపు బిళ్లలు:

యుద్ధానంతరము మొదటిసారిగా జపానునుండి అసలు ప్యాకింగులో దిగుమతి కాబడినది.

కర్పూరపు పొడి

అసలు జర్మన్ మరియు అమెరికన్ ఉత్పత్తి. పై సరుకులన్నీ సరసమైన పోటీ ధరలకు, టోకుగాను, చిల్లరగానులభించును.

గోపాల్జీ ఛాంపీ అండ్ కంపెని

పోస్టు బాక్సు నెం. 1732

30, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు

ఫోను : 2170

“సత్యాన్వేషణ, సత్యప్రచారం, సత్యనిరతి”

జర్నలిజమ్ పవిత్రాశయం

శ్రీ గుమ్మిడిదల వెంకట సుబ్బారావు

“ఇండియన్ రిపబ్లిక్” సంపాదకులు శ్రీ పావలి వెంకట హనుమంతరావుగారి అధ్యక్షతను విజయవాడలో శనివారంనాడు జరిగిన పదవ ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభలో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ గుమ్మడిదల వెంకట సుబ్బారావుగారు అధ్యక్షునికి, ప్రతినిధులకు స్వాగతమిస్తూ చేసిన ఉపన్యాసాన్ని వ్యాసరూపంలో ఇక్కడ ప్రచురిస్తున్నాము. —ఎడిటర్

“మన నడుమ తెలంగాణా మిత్రులు వచ్చియుండుట ముదావహము. గత సాలున భారత ప్రభుత్వమును, వారి సైనిక శాఖ ఈ హైదరాబాదు ప్రజలను అరాజకము నుండి తప్పించినందులకు వారిని ప్రశంసించి మన తెలంగాణా సోదరులనభినందింపక తప్పదు. ఈ మహాసభకు సందేశము నంపిన మహనీయులలో పలువురు ప్రస్తుత పరిస్థితులలో మన పత్రికా రచయితలు మన దేశమందలి కాంగ్రెసు ప్రభుత్వములకు ప్రతిపక్ష వర్గముగ వ్యవహరించుట యవసరమని తెల్పిరి. ఈ సలహా యెంతయు ఆకర్షణీయముగ గన్పించవచ్చును-కాని యిందలి సాధకబాధకములను బాగుగ యోచించక మనమీ పనికి పూనుకొనరాదు.

“ఇంతియగాక, గత 50-60 సంవత్సరములలో బ్రిటిష్ దాస్యముతో మన మొనర్చిన దీర్ఘ పోరాటములో మన జాతీయ పత్రికలన్నియు రాజకీయములందు విమగ్నము లగుటచే, జాతి జీవితమందలి యితర సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక శాస్త్ర సమస్యలు, కొంతవరకు కుంటుబడి పోయినవి. అందుచే ప్రస్తుత రాజకీయములకుగాని, మరొక రాజకీయములకుగాని మనము గడంగబూనుట అనుచితమే యగును.

“అందు ముఖ్యముగ మన ఆంధ్ర రచయితలు రాజకీయ రంగమున ప్రతిపక్ష వర్గముగ వ్యవహరించుటకు మరికొన్ని ఆక్షేపణలు గలవు. ఉదాహరణకు మన తెలంగాణా మిత్రుల విషయమై చూడుడు: వారు మొన్ననే నైజాం దాస్యము నుండి తప్పుకొనిరి. కాని, వారికింకను లభించిన స్వత్వమేర్పడియు గానము. వారి ప్రభుత్వము మిలిటరీ రాజ్యము-కఠినము లోగడ వారికి యుండెడి పురాతన శాసనసభనైనను వీరు రద్దుపరచ కుండినచో యిప్పటికంటె ప్రజాభిప్రాయము హెచ్చుగ ప్రకటితమగుటకు అవకాశముండెడిది. ఈ స్థితిలో మన తెలంగాణా రచయితలెట్టి ప్రతిపక్షవర్గము నేర్పరచగలరు? దాని ఫలితమేమగును? అటులనే యిప్పుడు మన ఆంధ్ర జిల్లాలలో కూడా ఈ మిశ్రమ మంత్రివర్గములు, ముఖ్య రాజకీయములు పార్టీపరత్వ మహిమలో మన మెట్టి ప్రతిపక్షవర్గము నేర్పరచగలము? అసలే మనజాతి రజోగుణ ప్రధానమైనది. ఇందు మన జర్నలిస్టులలో బహుసంఖ్యాకులు లోగడగాని, యిప్పుడుగాని, రాజకీయవేత్తలే. ఇందుమనకు క్రమశిక్షణాలోపము ముఖ్య రాజకీయముల ప్రబలియున్నవి. అట్టితరుణమున మన స్వధర్మమును-పత్రికాధర్మమును విడిచి యెట్టి రాజకీయ యత్నములకు గడంగుట ఆత్మఘాతకమేయగును. అట్టిపనివల్ల దేనికైనను ఉపకరించునని తోచదు.

“సత్యమేవ జయతి”

“పత్రికా రచనకు ధ్రువపత్రము కేవల సత్యమేనని నా యభిప్రాయము. ఈ యాదర్శముకు మనమిప్పు డెంతదూరముగానున్నామో! ఒక్కసారి ఆత్మవిమర్శన మొనర్చుకొందము గాక! ఈ సందర్భముననే నేడు భారత ప్రభుత్వము “సత్యమేవజయతి” అను సూత్రమును తమ చిహ్నముగ స్వీకరించినమాటను మనము మరవజనదు.

“కాని, కేవల ఆదర్శములవల్ల మన పనులు పూర్తికావు. మంత్రములకు చింతకాయలు రాలవందురు. మన రచయితలకు దైనందిన పోషణయు అవసరమే. వెనుక రామానుజమ్ అను సుప్రసిద్ధ గణితవేత్త “నా మేధస్సు నిలుపుకొనుటకు నాకు అన్నము అవసరమ”ని వ్రాసెను. కేవల తత్త్వమే బ్రహ్మముకాదు. అన్నమును బ్రహ్మమేనని ఉపనిషత్తులు చెప్పినవి. ఈ దృష్ట్యా చూచినచో మనలో యెందరకు కడుపునిండ తిన కూడు, కట్టబట్ట, నివసనీడ యున్నవి? ఈ అన్న సమస్య, ఆర్థిక సమస్య కొంతవరకు సాంఘికమును— కొంత ప్రభుత్వనీతిపై ఆధారపడి యున్నది. కాని కొంతవరకు యిందు మన స్వయంకృషి యవసరమే.

“ఆర్థిక విషయమై మన చిన్న చిన్న పత్రికా సంపాదకులు, రిపోర్టర్ల యథార్థ స్థితిని గమనించి, వారి దుర్భర స్థితికి తగు నివారణోపాయములను ఆరయుడని మిమ్ముల గోరుచున్నాను. పెద్దపెద్ద పత్రికాధిపతులు లక్షాధికారులైవారు గ్రేడులవారు కొందరులో “ఉపకార వేతనము” లొందుచో ఆ వృత్తి యెటుల బాగుపడగలదు? మహాసభ కార్యవర్గమువారు యిందుగూర్చి యుదాత్త పరిస్థితులను గురించి వానిని బాగుపరచుటకు యత్నించుట అవసరము, ఎన్ని పత్రికలు ప్రారంభించి, మూసిపోవుచున్నవో దీనిబట్టి మనము గ్రహింపగలము.

“ఈ సందర్భమున ఆంధ్రా యూనివర్సిటీ వారు - మన శ్రీ కాశేశ్వరరావు పంతులుగారి సూచనపై - పత్రికా రచయితలు శిక్షణాలలో చేరకయే ఉన్నత విద్యావ్యాసము జేయుటకు వసతి కలుగజేసినందులకు వారికి మనము కృతజ్ఞులము. ఈ అవకాశమును నువవారిలో యువకులగువారు హెచ్చుగా వినియోగించుకొనెదరుగాక! యూనివర్సిటీ చదువులలో యిటులనే జర్నలిజము కూడా నొక పాఠ్యవస్తువుగా నంగీకరించుటకును మనము యత్నింపవలయును. ఇప్పటి నొక పత్రికా పాఠశాలయు అవసరమే.

ఆంధ్రరాష్ట్ర సమస్య

“కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావు గారు ఆంధ్రరాష్ట్ర విషయమై మన మహాసభ తీర్మానింపవలెనని కోరిరి.

“గత రెండు మాసములలో పేపరుపల్ల కాబోలు, యిందుగూర్చి గాలిదుమారములు చెలరేగినవి. ఇప్పుడు మృగశిరా ప్రవేశమైన తోడనే కొంతవరకంతయు ఉపశమించినది. కాని, క్లిష్ట పరిస్థితి దాటలేదు. ఈ విషయము మీయందరి మనములలో హత్తుకొని యున్నదని నే నెఱుగుదును. కావున యిందుగూర్చి నాకు గల యనుభవముతో ఉన్నస్థితి నెఱిగించి, నాకు తోచిన మార్గమును సూచించెదను. పత్రికా రచయితలును, ఆంధ్ర మహాజనులును, ప్రభుత్వాధికారులను దివ్యచిత్తమునకు దెచ్చెదరుగాక!

“ఆంధ్రరాష్ట్ర విషయమై ప్రస్తుత పరిస్థితిని వర్ణించుటకు ఇదియొక “వడ్లగింజలో బియ్యపుగింజ” వర్తుగున్నదని యిటీవలనే చెప్పితిని. మూడు ముక్కలలో చెప్పవలెనన్నచో,

1. “నిర్వివాదముగు పదకొండు తెలుగు జిల్లాలలో వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పడవలెను.

2. “ప్రస్తుతం దేశపరిస్థితులవల్ల వివాదగ్రస్తముగు సరిహద్దు ప్రాంతములను ఐదు ఏళ్ళవరకు తాత్కాలిక నిర్ణయములతో నంగీకరించుట- ఆటు పిమ్మట నొక సరిహద్దు సంఘము మీ అంశములను పరిష్కరించుట.

3. “ఇట్టి వివాదాంశములలో చెన్నపురి నిధి వ్యత్తను చేరవలెను. పై జెప్పిన సరిహద్దు సంఘము నిర్ణయము చేయునరకు తాత్కాలికముగ చెన్నపురి తెలుగులకును, తమిళులకును ఉమ్మడి రాజధాని కావలెను.

“చెన్నపురిపట్ల ఆంధ్రులు తమ సర్వహక్కులను యిప్పుడే వదలుకొనవలెననుట సబబుకాని, న్యాయముకాని కానేరదు.”

“ఇందుకు కారణములు: (1) ఇందుగూర్చి శ్రీ రైళీకుత్తక సంఘము మెట్టి విధానమును అవలంబించలేదు. ఈ విషయమై లోగడ కొంత విచారించిన ధార్ కమిషన్ వారు జె. వి. పి. రిపోర్టుకు భిన్నముగ సిఫారసుచేసిరి. (2) ప్రజాభిప్రాయ హక్కులను యింతవరకు యెవరును విడిచిపెట్టకూడదు. (3) అట్టి హక్కు విడుదల క్రొత్త రాజ్యాంగ చట్టము క్రింద పెత్తనముకు భిన్నముగుటచే నది అశాస్త్రీయమగును. ఉదాహరణకు - రేపు చెన్నపురి నగరమందలి అధిక సంఖ్యాక శాసన సభ్యులు చెన్నపురిని ఆంధ్రరాష్ట్రము నుండికాని, తమిళనాడునుండికాని విడిపరచమని కోరవచ్చు.

“కావున చెన్నపురిని, ఢిల్లీలోను గల మన ఆంధ్ర శాసనసభ్యులు విషయమై శ్రద్ధ వహించి, తమ వ్యక్తి ధర్మమును నిర్వహించెదరుగాక యని కోరుచున్నాను.

“ఇంతవరకు మాకు స్వరాష్ట్రముకల్ల అక్కర్లేదు పూవుచువచ్చిరి. ఉదాహరణకు ఢిల్లీలోని ఆంధ్ర పరిషత్సభ్యులలో పెక్కుమందికి విచారణ సంఘమునకును, సరిహద్దు సంఘమునకును తేడాయే తెలియలేదు. శ్రీమాన్ ఓమందూరి ప్రభుత్వ మందలి ఆంధ్ర మంత్రులు చెన్నపురి ప్రత్యేక రాష్ట్రము కాకూడదని అంగీకరించిరి. థార్ కమిషన్ నివేదికగాని, జె. వి. పి. రిపోర్టు కాని మన చెన్నపురి శాసనసభ్యులు తమ పార్టీ మీటింగులోనైన యింతవరకు చర్చించలేదు. ఇప్పుడైనను వీరీ యుదాసీనతను విడచి తమ ఆంధ్ర ధర్మమును నిర్వహించెదరని ఆశించుచున్నాను.”

“మన యువకులకు పత్రికా రచనలో శిక్షణ గరపించవలెను. ఈ సభా ప్రారంభకులు సుప్రసిద్ధ డాక్టర్ అంక సుందరంగారు ఆగమెరిగిన బ్రాహ్మణులు. సభాధ్యక్షులు శ్రీ హనుమంతరావుగారు పీహాతు, వంజాలు. చెన్నపురిలో అనుభవము గడించినట్టి పత్రికా ప్రదర్శనా ప్రారంభకులు మంత్రి శ్రీ భక్తవత్సలంగారి చేతులలో మనవృత్తి ఆధారముయుండును. ప్రదర్శనాధ్యక్షులు శ్రీ నరోత్తమరెడ్డిగారు మన గోల్కొండ మన కిప్పించుటకు హామీయిచ్చారు. ఇతర మహనీయు లెందరో యిప్పుడీ సభనలంకరించియున్నారు. వారందరకు నా సుస్వాగతము. మీ యెల్లర సహకారముతో ఈ మహాసభ జయప్రదమగుగాక!”

ఇటీవల చెన్నపురి వచ్చినప్పుడు ఇండియా ఆహారశాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్ నగరపరిసరాలలోని చెరువులను సందర్శించిన సందర్భంలో పొరూర్ చెరువువద్ద తీసిన ఫోటో.

ఏరువాక ★★★

రైతులోకానికి పర్వదినం

శ్రీ రావెళ్ళ హనుమంతరావు

ఏరు ముందా? ఏరువాక పున్నమి ముందా? అని. అవి రెంతూ ఒకదానికంటె ముందు వేరొకటి రావాలనే పట్టుదలతో పోటీలుపడి వరుగుటు, వరుగులు వేసుకుంటూ వచ్చేస్తున్నాయి.

ప్రతి సంవత్సరమూ జ్యేష్ఠమాసములో పౌర్ణమి రాగానే గత సంవత్సరంనుంచి ఆనాటివరకు రైతుల దగ్గర పనిచేస్తున్న పాలేర్లు మానుకోవడం దీకి స్థానంలో రైతు కొత్త పాలేర్లను కుదుర్చుకోవడం—అదేవిధంగా ఒక రైతుదగ్గర పనిచేసి మానుకొన్న పాలేరు మరొక రైతుదగ్గర కుదరడం మళ్ళీ తిరిగి సంవత్సరం జరిగి వచ్చేవరకు రైతు పాలేరుగా పనిజేసుకోవడం. ఇది మనకు పూర్వం నుంచి వస్తున్న ఆలవాటు....

పూర్వకాలంలో యీ పండుగ ఆటుపాలేర్లకును ఇటు నౌకర్లకుగూడా ఎంతో ఉత్సాహకరంగానూ, వుల్లాసకరంగానూ వుండేది. పౌర్ణమిరోజు దగ్గర కొచ్చిన కొద్దీ రైతుల్లో సంతోషాతిశయాలు పొంగి పోతూండేవి. వారి కుటుంబాలు కళకళలాడుతూ, గొప్ప పండుగ కోసం ఎదురుచూస్తూండేవి.

పౌర్ణమి వచ్చేసరికి కొత్త మోకు, కొత్త పగ్గము, కొత్త పారిణె, కొత్త కాడి తాళ్ళు, కొత్త ఉల తాళ్ళు, కొత్త ములుకర్ర అన్నిటిని సరికొత్త వాటిని తయారుచేసుకుంటాడు. ఆరోజు మధ్యాహ్న మయ్యేసరికల్లా మంచి సమయం చూచుకొని, నౌరును పనిలోకి తీసుకవచ్చి అతనికి పప్పు, పాయసంతో షడ్రసోపేతంగా భోజనం పెట్టించేవాడు. భోజనాలు అయిన తరువాత రైతు-పాలేరు ఇద్దరూ గలసి ఏరువాకను సాగుతున్నామనే సంతోషంతో నాగలి "కోడెదు" లేని ముంది ముత్తైదువను ఎదురుగా రమ్మని ఎద్దులు కట్టుకొని పొలంలోకి వెళ్ళేవారు. పొలంవెళ్ళి కోతేదు పూడదీసి "ఏట" జన్ని ఆనాటికి రెండు కొండ్రలు నెలమాత్రం దున్ని ఇంటికి తిరిగివచ్చేవారు. అప్పటినుంచి ఆపాలేరు-రైతు కలసి వ్యవసాయం పనులు చేసుకుంటూ సంవత్సరం గడిపేవారు. ఈ విధానం ఇప్పుడుగూడా అక్కడక్కడ కొద్ది చోట్లలో మాత్రం ఆచరణలో వుంది.

అధిక మాసం తెచ్చే తగాదాలు

ఈ విధంగా జరుగుతూవచ్చిన ఏరువాక పున్నమి పండుగ సందర్భంలో చిన్న పేచీ ఒకటి వచ్చింది. క్రమేణా అది తగాదాలకు దిగింది. దీన్నే మనం శ్రద్ధగా చూసి మనకనుకూలంగా పరిష్కరించుకోవలసి వచ్చింది.

తెలుగు మాసాల లెక్క ప్రకారం—అంటే: చైత్ర వైశాఖాల లెక్కల ప్రకారం నెలకుండవలసిన రోజుల్లో తేడా వస్తుంది. ఈ తెలుగు మాసాల్లో ఒక్కొక్కదానికి 29 రోజులుమాత్రమే వుంటాయి కొన్ని మాసాలు ఇంతకంటే తక్కువ రోజులకోనే పూర్తవుతాయి. ఈ విధంగా మూడు సంవత్సరాలు జరిగేసరికి మొత్తంమీద ఒక నెల రోజులు తేడా వస్తుంది ఇంగ్లీషు మాసాల లెక్క ప్రకారం చూసుకుంటె ఏమి తేడావుండదు సంవత్సరానికి వుండవలసిన 365 రోజులు సరిగానే సరిపోతాయి. తెలుగు మాసాల లెక్కప్రకారం మూడు సంవత్సరాలకు ఒక నెల తేడా వస్తుంది దీన్నే అధికమాస మంటారు. ఈ విధంగా అధిక మాసం వస్తేనేగాని మొత్తం సంవత్సరాలకు తెలుగు లెక్కప్రకారము రోజులు సరిపోవు.

ఈ అధికమాసం వచ్చిన సంవత్సరమే రైతు పాలేరు మధ్య తగాదాలు వస్తున్నాయి. "అధిక మాసం వచ్చింది. గనుక నేనీ నెలరోజులు మీ కెందుకు పూరకనే పనిచేయాలి" అంటాడు పాలేరు. "సంవత్సరం మొత్తంమీద నీవు మాకు పనిచేసేది 360 రోజులేను. మూడు సంవత్సరాల మీద లెక్కజూసుకుంటే! అంతకంటే ఎక్కువ చేయడంలేదు. గనుక, మాకు "ఏరో పౌర్ణమి" వరకు పనిజేయవలసిందే" అంటారు. రైతు. అటు పాలేరు—ఇటు రైతు అన్యోన్యంగా కలసి మెలసి పనిజేసుకోవలసినవారిమధ్య వివాదాలకు—వైమనస్యాలకు కారణమౌతున్న యీ సమస్యను ఎంతత్వరగా పరిష్కరించుకుంటే అంత త్వరగా మంచి చేకూరుతుంది.

తగాయిదాలకు మూలం

అధికమాసం వచ్చినపుడు యజమాని—నౌకరు మధ్య వాదోపవాదాలు జరగడం - ముఖాముఖీ చీలిపోవడం, మరల తిరిగి మాట్లాడుకోవడం. తరువాత పెద్దలని పిలవబడేవాళ్లు ఏదో నిర్ణయించడం. తాత్కాలికంగా పంచి కుదుర్చుకోవడంతో ఇంతవరకు కాలం జరిగిపోతున్నది. లోలోపల విభేదాలు మాత్రం అధికమవుతూనే వున్నాయి. ఒకరిపై వేరొకరికి ఈర్ష్య-ద్వేషము. అసూయ ప్రబలిపోతూనే వున్నాయి. అంతరాత్మలలోనున్న ఉద్దేశ్యాలు వేరు గావడంచేత ఇద్దరు ఒకరినొకరు వాదించాలని చూస్తూనే ఉన్నారు. సమయానుకూలంగా ప్రవర్తిస్తూనే ఉన్నారు.

ఇక దీన్ని వెంటనే పరిష్కరించకపోతే పరిస్థితులు మరింత విషమదశకు వెళ్లుతాయి. అప్పుడు ప్రభుత్వానికి — ప్రజలకుగూడా చాలా బాధలు వస్తాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి, తెలుగు మాసాల లెక్క వదలి ఇంగ్లీషు మాసాల లెక్క ప్రకారం నౌకర్లను కుదుర్చుకోవడం—పని చేయించుకోవడం జరిపితే బాగుంటుంది. మొత్తంమీద ప్రతిసంవత్సరం జూన్ మాసంలో "ఏరువాక" పూర్తవుతుంది. గనుక ఇకముందునుంచి పౌర్ణమి లెక్క వదలి జూన్ ఒకటిగాని, లేక పదిహేనుగాని: నౌకర్లను కుదుర్చుకునే రోజుగా నిర్ణయించటం అవసరం.

ప్రభుత్వ కర్తవ్యం

ఈ పనికి ప్రభుత్వం వెంటనే పూనుకోవాలి. చెన్నపురిలో సమావేశంకానున్న "అసెంబ్లీ"లో యీ సమస్యను పరిష్కరించడానికి తీర్మానం చేయాలి. పైజెప్పిన తారీఖులలో దేన్నో ఒకదాన్ని నిర్ణయించి, ఆ విషయం ప్రజలకు తెలియజేయాలి లేకుంటే ప్రమాదంవస్తుంది. ఆ పిమ్మట చేతులు కాలిన తరువాత—ఆకులు పట్టుకున్నా" లాభముండదు ఇలాంటి విషయాల్లో ప్రభుత్వం జోక్యం కల్పించుకోకుండగా పూరుకోవడం—"గోళ్ళతో గిల్లవలసిన దాన్ని—గొడ్డళ్ళతో నరకటానికి కూడా అలవిగానట్లుగా ముదిరిపోనీయడం కాగలదు: తమవాళ ఏదో ఒకపక్షం తరపున జోక్యంచేసుకోవడం—సామాన్యంగా ధనవంతుల తరపునే జోక్యం కల్పించుకొని వ్యవసాయకూలీలను బాధించడం—ఇవన్ని పరిస్థితులను మరింత చెడుగా పరిణమింపచేస్తాయి.

ఉదాహరణకు గడిచిన రాబోకా ఏరువాక సంగతి చూడండి. జూన్ 1వ తేదీవచ్చేసరికి నౌకర్లంతా పని మానుకున్నారు. ఇప్పటినుంచే సంవత్సరం లెక్క కట్టుకుంటామన్నారు. మళ్లీ సంవత్సరానికి జీతంమాట్లాడుకొని నౌకర్లను కుదుర్చుకోండి. పనికి వస్తామన్నారు. రైతులు దీని కంగీకరించలేదు కాదు గూడదు ఏరువాకపూర్ణిమ వచ్చేవరకు పనిచేయ వలసిందేనన్నారు. ఇద్దరిలోను భేదాభిప్రాయాలు గల్గాయి. పాలేర్లు పనిలోకి వెళ్ళకుండా మానుకున్నారు.

ఈ విధంగా వెంటనే ఎందుకు మానుకున్నారని పాలేర్లనడిగితే, గత సంవత్సరం మేము నౌకర్లుగా కుదిరే సమయమందే యీ విషయం చెప్పాము. రైతులు మేమూ కలిసి యీ విషయం మాట్లాడుకొని అంగీకారానికి వచ్చాము. జూన్ 1వ తేదీ పని మానుకునేట్లు నిర్ణయించుకున్నాము. గనుక మేము పనినుండి మానుకోవడం తప్పేమీ లేదంటారు. మళ్ళీ వచ్చే సంవత్సరం జూన్ 1 వరకు పని చేస్తామంటారు.

రైతులు దీని కంగీకరించరు. గత సంవత్సరం ఎవరు మాట్లాడుకున్నారు? ఏమి మాట్లాడుకున్నారు? మాకు తెలియదు. గనుక పౌర్ణమి వచ్చేవరకు పని చేయవలసిందేనన్నారు. అలా పనిచేయడానికి పాలేర్లు నిరాకరించారు. కాబట్టి వెంటనే ప్రభుత్వానికి రిపోర్టుచేశారు. ఈ రిపోర్టులో వున్నవి, లేనివికలిపి మరింత అధికంచేసి పంపించారు.

కూలీ సంఘాలంటేనూ, సమ్మెలంటేనూ మండిపడే ప్రభుత్వోద్యోగులు వెంటనే పరుగెత్తుకొచ్చారు. కూలీపేటపై దాడిచేసి దాదాపు 100 మందిని పట్టుకపోయారు. వీరిలో కొంతమందిని వదిలివేశారు. మరికొంతమందిని నిర్బంధంలో వుంచారు. వీరిమీద కేసు బనాయించవచ్చు, లేదా వీరిని కూడా విడుదల చేయవచ్చు.

దీనివలన ఎవరికి ఏవిధంగానూ వచ్చిన ఫలితం కనుపించదు. పాలేర్లను తీసుకువెళ్ళి నిర్బంధంలోవుంచడం వలన రైతుకువచ్చిన లాభమేమీవుండదు. ఆయనకు పదేవని చెరుతూనే వుంది. పోనీ యీ రూపంగా కసితీర్చుకుంటున్నాము. గతా అనుకుంటే; అదీవుండదు సరికదా కసితీరిపోయిందని సంతోషిస్తూవుంటే లోపలనున్నవాళ్ళ క్రోధం మరింత అధికమవుతూవుంటుంది.

ప్రభుత్వం కూడా అసలు సమస్యను పరిష్కరించకుండా అత్యవసరంగా ఒకపక్షం తరపున జోక్యం కల్గించుకొని పరిస్థితులను మరింతగా విషమింపజేయడం మంచిదేనా? గనుక సర్వత్రా ఒకే విధానముండునట్లు వెంటనే చట్టం చేయాలి.

రైతుల కర్తవ్యం

రైతులుగూడా వెనుకటి సిద్ధాంతాలనే పట్టుకొని ప్రాకులాడకుండగా సమయాన్నిబట్టి నడవడికను మార్చుకోవాలి. పూర్వకాలంనుంచి ఏరువాకపౌర్ణమి ఆచరణలోవుంది. కాబట్టి ఇకముందు కూడా అదే ఆచరణలో వుండి తీరాలని మొండి పట్టు పట్టడం మంచిదికాదు. ఇంతకు ఏరువాకలో చాలామంది పండుగ చేయడంలేదు. కాబట్టి వివాదగ్రస్తమైన యీ విషయాన్ని పైవిధంగా మార్చుకోవడం అవసరం. ఆ విధంగా మార్చుకొని సంవత్సరం పొడుగునా తమ దగ్గర పనిజేసే పాలేర్లతో కలసిమెలసి వుండడం మంచిది. ఇది ఎప్పటికీ వుండిపోతుంది.

పాలేర్ల కర్తవ్యం

పాలేర్లు గూడా యీ విషయాన్ని శాశ్వతంగా పరిష్కరించుకోవడానికి ముందుకురావాలి. ఈ సంవత్సరం పౌర్ణమి వెళ్ళిన వెంటనే జూన్ 15 తారీఖు వస్తుంది. గనుక ఇకముందు నుంచి ప్రతి సంవత్సరం జూన్ 15 ననే క్రొత్త నౌకర్లను కుదుర్చుకోవాలి. దీని కొరకై ప్రతిచోటినుంచి ఆందోళన చేయాలి.

యు. పి. లో పండ్ల ఉత్పత్తి

లక్నో, జూన్ 9— యు పి. లో పండ్ల పరిశ్రమ అధికం చేయడానికిగాను షహరాన్‌పూర్‌లో మరొక ఫల పరిశోధనాలయం నెలకొల్పబడుతున్నది. రాష్ట్రంలో లభించే రకరకాల పండ్లను సరికొదించి వాటిని డబ్బాలలో నిల్వచేసి విదేశాలకు పంపే అవకాశాన్ని గురించి యిప్పటి పరిశోధనలు జరుగుతాయి. చౌబత్తిలో ఒకటి, షహరాన్ పూర్‌లో మరొకటి రెండు పరిశోధనాలయాలు యు. పి. లో యిదివరకే వున్నాయి. విభజన తర్వాత ఇండియాలో యు పి. రాష్ట్రమే ఎక్కువ పండ్లను ఉత్పత్తి చేస్తున్నది. 2,36,000 ఎకరాలలో ఇప్పుడు ఫలకృషి జరుగుతున్నది. ఎకరానికి 40 చెట్లు వుంటే, చెట్టుకు రు 5/- లు ఆదాయం వస్తుందని అంచనా వేస్తే ఈ రాష్ట్రంలో పండే పండ్ల ఖరీదు రు 5,32,06,000 లు వుంటుంది.

రాంపూర్, బోవాలి, చేబత్తియ్యా నైనిటాల్, ఆల్మోరా మున్నగుచోట్ల శీతల ప్రదేశాలలోవుండే ఆపుల్సు, పీచెస్, చెర్రీలు స్ట్రాబెర్రీలు మున్నగునవి. షహరాన్ పూర్, లక్నో, వారణాసి, గోరఖ్‌పూర్, కాశీ, అలహాబాద్ మున్నగుచోట్ల వేడిప్రదేశాలలో పండే కోర, పుళ్ళా, మామిడి, నారింజ, కమలా, అనాస, గోవా, పిచ్చి మున్నగు ఫలాలు యు. పి. లో పండుతున్నాయి.

ఫలవృక్షాల తెగుళ్ళు, పండ్లకు వచ్చే పురుగుల నివారించడానికి కాన్పూరులో వున్న పరిశోధనాలయంలో ప్రభుత్వ శాస్త్రజ్ఞులు ఉత్పత్తిదారులకు సలహాలు యిస్తున్నారు. కొత్తగా 8458 ఎకరాలలో పండ్లతోటలు వేయబడినవి [illegible] ఎకరాల పాతతోటలను మరమ్మతులు చేశారు.

డేరాడూన్‌లో సాయుధబలాల ఉద్యోగుల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన పిమ్మట సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక వందనాన్ని స్వీకరించినప్పటి చిత్రం.

ఆయుర్వేద ప్రగతి

ఆయుర్వేదవైద్య పునరుద్ధరణకు జీవితాన్ని అంకితంచేసిన మహనీయుని గాథ

[ఆయుర్వేద విలేఖరి]

సాధన ఔషధాలయం అధ్యక్షుడు డాక్టర్ జోగీష్ చంద్రఘోష్ తన కార్యాలయంలో పనిచేస్తున్న సమయంలో ఆయుర్వేద వైద్య విద్యాభిమాని అయిన ఒక విలేఖరి ఆయనను కలుసుకుని సంభాషించిన పిమ్మట ఈ విధంగా ప్రశంసించాడు. “శ్రద్ధా సక్తులతో నిరంతరం కృషిచేస్తున్న ఒక దీక్షాపరుడు తన వైజ్ఞానిక దృష్టితో అతి ముఖ్యమైన ఒకరంగంలో జాతీయ జీవనాన్ని పునరుద్దీపింప జెయ్యగలడో నాకిప్పుడు బోధపడింది.”

తరతరాలనుంచి తనకు సంక్రమిస్తున్నదని స్వతంత్ర భారతం సగర్వంగా చెప్పుకోదగ్గ విద్యలలో ఆయుర్వేదం ముఖ్యమైనది. నిజానికి ఆరోగ్య సంపూర్ణమైన చికిత్సా విధానం. వైద్యములో, శస్త్ర చికిత్సలో, ప్రసూతి తంత్రంలో, ఆరోగ్య శాస్త్రంలో, ప్రజారోగ్య విధానంలో ఆయుర్వేదం సంపూర్ణత్వం పొందినది. ఆయుర్వేద వైద్యం అంతటితో ఆగిపోలేదు. పునర్యవ్వనాన్ని కలిగించి, ఆయుః ప్రమాణాన్ని పొడిగింపగల రహస్యవిశేషంకూడా ఈ శాస్త్రంలో చెప్పబడింది.

శతాబ్దాలకొలది ఈ శాస్త్రానికి ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోయినా మన దేశంలో ఈ విద్య నశించక పోవడాన్ని బట్టే దానిలో ఎంత పటిమ కలదో స్పష్టపడుతున్నది. నేటికికూడా ఈ వైద్య విధానానికి ప్రభుత్వాదరణ చెప్పదగినంతగా లభించడంలేదు. అయినప్పటికి, విదేశీయ వైద్య విధానాలన్నీ కలిసి చేస్తున్న సహాయంకంటె, ఆయుర్వేదంవల్లనే ప్రజల కెక్కువగా వైద్యసహాయం లభిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలవారు, ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు ఆయుర్వేద వైద్యవిద్యయందు ఇప్పుడిప్పుడే ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇది సంతోషించదగ్గ విషయమే.

భరతఖండంలో నిరుక్తమైన ఆయుర్వేదవిద్యను పునరుద్ధరించి దానివ్యాప్తికై అవిరళ కృషిచేస్తున్న కొద్దిమంది ప్రముఖులలో ఢక్కాలోని సుప్రసిద్ధమైన సాధన ఔషధాలయానికి అధ్యక్షులుగా పనిచేస్తున్న డాక్టర్ జోగీశ్ చంద్ర ఘోష్ ఎం. ఏ., ఆయుర్వేద శాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) గారొకరు ఈయన యిదివరలో భగల్‌పూర్ కాలేజీలో రసాయన శాస్త్ర అధ్యాపకులుగా పనిచేశారు. ఢక్కా యిప్పుడు తూర్పు పాకిస్థాన్ ముఖ్య పట్టణం.

బహుకాలం ఆయుర్వేద వైద్యానికి ఢక్కా ప్రముఖ కేంద్రమైంది దేశ విభజన జరిగిన తర్వాత అక్కడ ఆయుర్వేదంలో కృషి ఏవిధంగా జరుగుతున్నదో పరిశీలించాలనీ, డాక్టర్ ఘోష్‌గారి దర్శనం చేసుకోవాలనీ కుతూహలం కలగగా ఇటీవలనే నేను ఢక్కా వెళ్లాను. డాక్టర్ ఘోష్‌గారు నాకు ఆదరంతో ఆతిథ్య మిచ్చారు

డాక్టర్ ఘోష్‌గారికి కీర్తిశేషులైన ఆచార్య సర్ పి. సి. రాయ్‌వద్ద ఆయుర్వేద విద్య నభ్యసించే అదృష్టం పట్టింది. సర్ పి. సి. రాయ్ భారత దేశంలో వైజ్ఞానిక విద్యాబోధలో ఒక నవశకాన్ని ప్రారంభించిన మహనీయుడు ప్రాచీన హైందవ రసాయనశాస్త్రం చదివి ఆచార్య రాయ్ ముగ్ధుడైపోయినారు. ఆ శాస్త్రంలో చెప్పబడ్డ విధానాల ప్రకారం పూర్వం ఆయుర్వేద ఔషధాలను తయారు చేయ్యబడేవి. 35 సంవత్సరాల క్రితం కాబోలు ఆచార్య రాయ్ ప్రబోధ ప్రోత్సాహంవల్ల డాక్టర్ ఘోష్ ఆయుర్వేద వైద్య పునరుద్ధరణకు దీక్ష వహించారు. నాటి నుంచి నేటివరకు ఆయన ఒక్కరోజు విశ్రాంతి తీసుకోలేదు.

డాక్టర్ ఘోష్ తన కృషి ప్రారంభించిన స్వల్పకాలంలోనే అనేకమంది ఆయుర్వేద వైద్యులు తయారుచేసే ఔషధాలు లోపమాయిష్టంగా ఉన్న సంగతి గ్రహించారు. ఇందుకు శాస్త్రం, ఔషధాలను తయారుచెయ్యవలసిన పద్ధతులను సూచించే సూత్రాలు సరిగా తెలియకపోవడమే ముఖ్యకారణమని కూడా ఆయన గ్రహించారు. అయినప్పటికీ ఈ ఔషధాలవల్ల అద్భుతమైన ఫలితాలు కలిగినవి. ఇక ఔషధాలను సరిగా నిర్దిష్టంగా [illegible] తప్పకుండా శాస్త్రంలో చెప్పినట్లుగానే తయారుచేస్తే, శాస్త్రంలో పేర్కొనబడ్డ దినుసులనే ఉపయోగిస్తే వాటివల్ల ఎంత మహత్తరమైన ఫలితాలు కలుగుతాయో సులభంగా ఊహించుకోవచ్చు. డాక్టర్ ఘోష్‌గారు సశాస్త్రీయంగా ఔషధాలను తయారుచెయ్యడానికి పూనుకున్నారు.

ప్రతివైద్యుడు తాను ఉపయోగించే ఔషధాలను తానే స్వయంగా తయారు చేసుకోవాలంటే రోగుల విషయమై ఎక్కువ శ్రద్ధ వహించడానికి అవకాశం ఉండదు. రోగుల వ్యాధిని కుదర్చాలన్న ఆసక్తి ప్రధానంగా కలవారికి మందులు తయారు చేసుకుంటూ కూర్చోవలసివస్తే తన ధర్మాన్ని తిన్నగా నిర్వహించలేకపోతారు. ఔషధాలను తయారు చేసుకోవలసిన భారం లేకపోతే ఆతడు రోగ నిదానంలో, చికిత్సా విధానంలో తన జ్ఞానం, శక్తి, కాలం అధికంగా వినియోగించ గలుగుతాడు. తన మందులను తానే తయారు చేసుకోవలసిన వైద్యుడు అనేక యితర దారాలకు పాల్పడవలసి వస్తుంది. ఏ ఒక్క వైద్యుడు తనకు అవసరమైన అన్ని ఔషధాలను తాను తయారు చేసుకొని నిలవ చేసుకోలేడు. అందుచేత తనవద్ద వున్న మందులతోనే పని గడుపుదామన్న తలంపు కలగడం సహజం. ఈ విధంగా వ్యవహరించడంచేత రోగులు ధరించవలసిన మందు ధరలు తరచు మించినవిగా ఉండేవి. అందుచేత ఆయుర్వేద ఔషధాలు ఒకప్పుడు ధనవంతులకే అందుబాటులో ఉండేవి.

జోగీశ్ చంద్ర ఘోష్

చాలాకాలంనుంచి ఏకదీక్షగా చేస్తున్న కృషి వల్ల పరిశుద్ధమైన, శాస్త్రీయమైన ఆయుర్వేద మందులను తయారు చేయడంలో డాక్టర్ ఘోష్ కృతకృత్యులైనారు. ఇందు నిమిత్తమై దేశంలోని ఏ మూలనైనాగల ఆయుర్వేద వైద్య సూత్రాలను ఆయన గాలించి సాధించగలిగారు.

అనేక ఎకరాల వైశాల్యంగల ఆవరణలో వున్న తన సాధన ఔషధాలయ ఫ్యాక్టరీలోని ప్రతి గదిలోనికి నన్ను తీసుకొని వెళ్ళి అక్కడ జరుగుతున్న పనిని నాకు చూపించారు.

ఆ ఫ్యాక్టరీలో జరుగుతున్నంత అంతపనిచూస్తే నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. అంతేకాదు. దాదాపు 2 వేల రకాల మందులను తయారుచేయడానికి అక్కడగల సాధన సంపత్తిని, పరికరాలను చూచి నేను చాలా విభ్రాంతి చెందాను. మందులను తయారుచేయడం దగ్గరనుంచి, వాటిని జాగ్రత్తగా పెట్టెలలోపెట్టి కట్టేవరకు అక్కడ తీసుకొనబడుతున్న శ్రద్ధచూస్తే నాకు చాలా ఆశ్చర్యం వేసింది.

నాకు అన్నింటికంటె మరింతగా ఆశ్చర్యం కలిగించిందేమంటే, డాక్టర్ ఘోష్‌గారు స్వయంగా ప్రతి స్వల్పవిషయాన్ని అత్యంత శ్రద్ధగా పరిశీలించడం, సాధన ఔషధాలయం ఇంత సమర్థనీయంగా ఇంతటి విశిష్టమైన మందులను ఎందుకు తయారు చేయగలుగుతున్నదో ఇప్పుడు నాకు అర్థమైంది.

వివిధ వ్యాధులతో నానాఅవస్థలు పడుతున్నవారికి అనవరతం సేవజేయడంలో డాక్టర్ ఘోష్‌గారికి గల సాధనం సాధన ఔషధాలయం ఒక్కటే. కడు పేదవారికినయితం అందుబాటులో వుండగల విధంగా ధరలను అతిసరసంగా నిర్ణయిస్తాడు.

సాధన ఔషధాలయం శాఖాకు వివిధప్రాంతీయులైనగల వైద్యులు, ఎలాంటి ఫీజులు పుచ్చుకోకుండా తమ యిండ్లవద్ద పేదవారికి వైద్యం చేయడానికి తగు వసతులుకూడా ఆయన కల్పించారు.

పాకిస్తాన్ అధికారులకు ఆయుర్వేద వైద్యంపై మంచి గురికలదని ఇండియా, పాకిస్తాన్ల మధ్య సుహృద్భావం వున్నట్లయితే, ఆయుర్వేదానికి చిరకాలం దాకా నగరం సేవచేస్తూ వుండగలదని కూడా డాక్టర్ ఘోష్ నాతో అన్నారు.

సమ్మర్ స్పెషల్ ఆఫర్!

రు. 40,000 గెలుచుకోండి

గెలుచుకోడం సులభం   పోటీ నం. V

ఆల్‌కరెక్ట్ ఆన్సర్లకు మొదటి బహుమతి రు. 25,000.

మొదటి మూడు స్థానాలు కరెక్ట్ ఆన్సర్లకు రెండవ బహుమతి రు. 12,000.

హెచ్చు కూపన్లు పంపువారికి రు. 3,000.

ముగింపు తేదీ 25-6-49   ఫలితం ప్రకటన 6-7-49

ప్రవేశరుసుము — ఒక కూపన్‌కు రు. 0-8-0. పన్నెండు కూపన్లకు రు. 5-0-0

దీనిలో ఐదు చదరపు గళ్లు కలవు. వాటిలో 4 మొదలు 8 వరకుగల సంఖ్యలను ఉపయోగించి కూడితే మొత్తం 30 వచ్చేలాగ చూడండి. ప్రతి అంకె ఒకదఫా మాత్రమే వాడాలి.

30

కరెక్ట్ సొల్యూషన్ పుదుక్కోట యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారివద్ద డిపోజిట్ చేయబడివున్నది. పోటీ నిబంధనల ననుసరించి మామూలు కాగితంమీద వ్రాసి ఫీజుతోసహా ఎన్ని కూపన్లైనా పంపవచ్చును. ప్రవేశ రుసుము మనియార్డర్‌ద్వారా, లేక పోస్టల్ ఆర్డర్‌ద్వారా పంపాలి. మనియార్డర్ పంపితే మనియార్డర్ రసీదును కూడా కూపన్లతోసహా పంపాలి. ఈ మనియార్డర్ రసీదు లేకుండా పంపే కూపన్లు స్వీకరించబడవు. నిబంధనల ప్రకారం బహుమతుల నిర్ణయంలో మేనేజర్ నిర్ణయమే న్యాయం. పోటీ విషయమై ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. సమానమైన మొత్తాన్నిబట్టి బహుమతి మొత్తం పంచబడుతుంది. కరెక్ట్ ఆన్సరు, బహుమతుల పట్టిక కోరువారు కూపన్లతోకూడా 0-2-0 తపాలా బిళ్ళ పంపాలి. ఇతర నిబంధనలు మామూలే. కూపన్‌లో మీ విలాసాన్ని ఇంగ్లీషులోనే వ్రాయాలి.

SAIBABA CONCERNS (A.M.)

SANTHANAPURAM.   PUDUKKOTTAI. S. I.

అమృతాంజనం

NEW CONSIGNMENT
All watches of high class swiss craftmanship, and fitted with plastic band EACH GUARANTEED-3 Years.



No. 1 Size 7¾" ape
5 Jewels Chrome 32/- Rolled gold 40/.
7 ,, ,, Sup 35/- Rolled gold 45/-
15 ,, ,, 52/- Rolled gold 62/
No 2 Size 6¾"
5 Jewels Chrome 36/- Rolled gold 42/-
7 ,, ,, Sup. 38/- Rolled gold 48/-
15 ,, ,, 55/- Rolled gold 65/
No 3 Size 10½"
5 Jewels Chrome 24/- Superior 28/-
7 Jewels Sup, 33/- Rolled Gold 45/-
15 Jewels Chrome Sup 48/- Rolled Gold 60/-
No. 4 Size 11½"
Chrome case 16/- with Second 18/-
Centre Second 30/- Superior 22/-
15 Jewels Chrome 30/- Superior 35/-
ALARM TIME PIECE 16/.
Superior 20/-, Best 25/. Postage extra
12½% discount on order for any 3 watches at a time
PioneerWatchCo
POST BOX NO 11428 CALCUTTA

రోమ నిర్మూలనకు వాడండి
రిజిష్టర్డ్ నెం.790
రాజారాణి
వెసబ్బులుగల పెట్టె వెల ఒక రూపాయ
టి. వి. లాల్ & కో, బొంబాయి. 2

రక్తమును వృద్ధిచేయుటకు
అమోఘమైన
రసాయనము
బొంబాయి జండు ఫార్మసీవారి
హెపో ఫెరమ్

ఇందు లివర్ యక్స్‌ట్రాక్టు, ఐ యం, కాల్సియం గ్లిసరో ఫాస్ఫేట్సు, మొదలు గలవు. దీని సేవచే పాండురోగములనుండి తప్పించుకొని నూతన రక్తమును, బలమును, శక్తిని బడయగలరు.

జండు ఫార్మశీ ఏజంట్లందరివద్దను దొరకును. లేనియెడల క్రింది వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. ధర 2 ఔన్సు బుడ్డీ రూ. 2/-

దామోదర్ అండు కంపెని
113, నైనియప్ప నాయకన్ వీధి, మదరాసు-3
బ్రాంచి: ఆఫ్రికన్ షాప్ బిల్డింగ్సు, బెజవాడ
ZANDU

గనోక్వేల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మశీ, రాజమండ్రి

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.
హెచ్చరిక:-అశాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజో-నియోమోని" తీసికొనుడు. నిరపాయమైనది. ఎటువంటి పరిస్థితులలోను, 4, 6 మాసములుగా నిలిచిపోయినను. 24 గంటలలో తిరిగి క్రమస్రావము ప్రారంభమగును. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు. 3—8—0. వి. పి. అ. 0—13—0 లు. రోధకి: సంతాననిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు. ఒక మారె కడుపులోనికి తీసికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును. వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు శాశ్వతమునకు రు. 5/- తాత్కాలికమునకు రు. 2-8. వి. పి. అ. 13. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.
KAVIRAJ—M. BHATTACHARYA (A.M.). KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA,
120 1/1, Upper Circular Road, Calcutta, 9

నాటకరంగం

పల్లె ప్రజలలో ప్రబోధానికి పట్టుకొమ్మ నాటక రంగం

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

నేడు మన నాటకాలు ముఖ్యంగా పట్టణాలలోనే ప్రదర్శించ బడుతున్నాయి. జీవితంలో నాటకానికున్న వున్నత స్థానాన్ని గురించి ప్రజలకు తెలియాలన్నా, నాటక ప్రదర్శనాల ద్వారా ప్రజా సామాన్యానికి విజ్ఞానం కలగాలన్నా అదర్శమైన, సంఘ జీవితాన్ని ప్రతిబింబించే నాటకాలను గ్రామాల్లో ప్రదర్శించాలి. సరియైన రంగస్థలాలు (హాల్సు) లేకపోయినా, బహిరంగ ప్రదర్శనాలే యివ్వాలి అందుకు ఆర్థికంగాచిక్కులు వుంటాయని భయపడనక్కరలేదు. మనం మంచి నాటకాలను ప్రదర్శించ గలిగినప్పుడు ప్రజాదరణకు ఏ విధమైన లోపమూ వుండదు.

దేశం బాగుపడాలంటే ముందుగ్రామాలు బాగుపడాలి, అందుకు మనం వుపన్యాసాలు, పత్రికల ద్వారానే కాకుండా నాటకాలద్వారా, యితర వైజ్ఞానిక రూపాలద్వారా ప్రజలలో ఎక్కువ ప్రబోధం చేయగలుగుతాం. ఈవిధంగానే మనభారతీయ నాగరికత ప్రారంభంనుండినిలబడివుంది. దేశంలో అవిద్యను ఆధారంగా తీసుకుని ప్రజలను దోచుకునే ప్రజాకంటకులు అన్నికాలాల్లోనూ వున్నారు. వీరికి వ్యతిరేకంగా ప్రజా సామాన్యానికి విజ్ఞాన ప్రబోధం చెయ్యడానికి మనపూర్వులు అనేక విధాలుగా పూనుకున్నారు. మనం చూచే వీధిభాగవతాలు, తోలుబొమ్మలు, బుర్రకథలు. భరత నాట్యం, విచిత్రమైన వేషాలు మొదలైన వైజ్ఞానిక రూపాల సహాయంతో ఒక నాడు ధర్మప్రబోధం, మత, రాజకీయ ప్రచారం మనపూర్వులు కొనసాగించారు. ఈ విధంగా ఎంతో అభివృద్ధి పొందిన మన వివిధ ప్రాచీన కళారూపాలు ప్రస్తుతం మూలబడిపోయాయి, వాటినన్నిటినీ పునరుద్ధరించాలి; పూడిపోయిన బంగారాన్ని పైకి తీసి మెరుగులు పెట్టాలి; దేశంలో ఒకమహోజ్వలమైన చైతన్యాన్ని తేవాలి. పైన వివరించిన కళారూపాలద్వారా నేటి పరిస్థితులకు అనుగుణ్యంగా కొందరుప్రదర్శనాలు యిస్తున్నారు ఈ విధానాన్నే మనకళాకారులు, ప్రజలూ, ప్రభుత్వమూ ఆదరించాలి.

ప్రతి గ్రామంలోను నాట్యకళలో ఆసక్తి గలిగిన యువకులందరూ యీ కార్యక్రమం నిర్వహించాలి. మంచి నాటకాలు, నాటికలు, పాటలు, ఇంకా యితర వైజ్ఞానిక రూపాలను ప్రదర్శించి గ్రామ ప్రజలకు విజ్ఞాన, వినోదాలు కలిగించాలి. అప్పుడు గ్రామప్రజలు సంతోషించి ఎంతైనా ధనసహాయం చేస్తారు. వుచితంగా, అందరికి అందుబాటులో వుండే భాషలో ప్రదర్శనాలిస్తే ఎంతో జనరంజకంగా వుంటాయి. ఆరుబయట పెద్దదిబ్బపోసి, మంచి స్టేజి నిర్మించి ప్రేక్షకస్థానం పల్లంగావుంచితే ప్రదర్శనం కొద్ది ఖర్చులతో హాయిగా చూడగలుగుతారు. గ్రామ యువకుల తోడ్పాటు వుంటే యింతకు పెద్దఖర్చు వుండదు. కావలసినవి ముఖ్యంగా తెరలు, లైట్లు, దుస్తులు. ఇవి అద్దెకు తేకుండా స్వంతంగా ఒకేసారి ఖరీదుచేస్తే ఎన్నో నాటకాలు ఆడవచ్చును. ఆయా రసాలకు చెందిన సామాగ్రులు తెరలు ఒక్కసారి కుట్టించితే చాలు. పైకి లాగకుండా రింగుల సహాయంతో ప్రక్కకు లాగేటట్లు సరిచేసుకోవచ్చు, దీనికంతా గ్రామస్థులు ముఖ్యంగా, యువకులు పూనుకోవాలి.

పాఠశాలల్లో అనేక మంది బాలబాలికలు చదువుకూ వుంటారు. వారిచేత బాలుర భవిష్యత్తుకు సంబంధించిన, విజ్ఞాన ప్రబోధకాలైన చిన్న చిన్న నాటకాలు, ఆట పాటలను ప్రదర్శింప జేయవచ్చు. ఇందుకు ఎక్కువగా వుపాధ్యాయులు తోడ్పడాలి. అప్పుడు విద్యార్థులకు నీతిబోధకంగా వుండే వినోద కార్యక్రమంద్వారా బాలబాలికలలో విజ్ఞానం వ్యాపింప జేసుగలుగుతాం, యిటా తయారయిన బాలబాలికల దళాలు క్రమేపీ అభివృద్ధి పొంది యువకులైన తర్వాత నెర్పుతో ప్రదర్శనాలు యివ్వగలుగుతారు. అనుభవాన్ని సంపాదించ గలుగుతారు. బాలబాలికలకు చిన్నతనం నుంచి ఏమి నేర్చుకోవాలని కుతూహలంగా వుంటుందో గమనించి, దాని నాధారంగా చేసుకుని వారిని కళారూపాల ప్రదర్శనకు వినియోగించుకోవాలి ఇందుకు ప్రభుత్వం పాఠశాలలకు ప్రత్యేక గ్రాంటులనిచ్చి పోషించితే, బాలకబాలికల భవిష్యత్తును తీర్చి దిద్దగలుగుతుంది.



న్యూయార్కులో ఇండియా లీగ్‌వారు తన గౌరవార్థమై చేసిన విందుకు అమెరికాలోని ఇండియా రాయబారిణి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ హాజరైనప్పుడు లీగ్ అధ్యక్షుడు సర్దార్ జె. జె. సింగ్ (కుడివైపు) కార్యదర్శి హెచ్. కె. రాక్షిత్‌లతో ఆమె తీయించుకున్న ఫోటో

కళలద్వారా ప్రతిపల్లెలో విజ్ఞానం వ్యాపింపజేయాలంటే అందుకు తగిన వుత్సాహవంతులైన యువకుల నందరిని సమకూర్చి వారికి తగిన తరిఫీను నివ్వాలి. అందుకు ఒక కళాశాల ఎంతో అవసరం. ఆ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి. ఇంతవరకు మన నెత్తిమీదవున్న పరాయి ప్రభుత్వాలు మన కళలను, సంస్కృతిని ఎంతవరకు నాశనం చేయాలో చేసిపోయినాయి. కాని, నేడో, మన జాతీయ నాయకులు ప్రభుత్వాధికారులై వున్నారు. మన కళలను సంస్కృతిని పునరుద్ధరించి, అభివృద్ధి చేయవలసిన బాధ్యత వారికివుంది. ఇందుకు ప్రజలంతా ఆందోళనచేసి ప్రభుత్వం కళా పోషణకు పూనుకునేటట్లు చేయాలి. ఏ దేశ చరిత్ర చూచినా ఆ దేశం ప్రతిష్ఠ అంతా లలితకళలమీదే ఆధార పడివుంది. వాటి అభివృద్ధికి మన స్థానిక సంస్థలు కూడా పూనుకోవాలి నేను సోవియెట్ యూనియన్‌లో వివిధ కళాశాలల ద్వారా ఎన్నో మూలబడిపోయిన కళా రూపాలను, అభివృద్ధి పంథాకు తెచ్చారు. పైన వివరించిన కళా కాంలను ప్రత్యేక వ్యక్తులు నిర్వహించలేరు. అందుకు ప్రజా సంస్థలు, ప్రభుత్వం పూనుకోవాలి. సంగీతం - సాహిత్యం - నాట్యం - నృత్యం - శిల్పం మొదలుగాగల మన కళాసంపత్తిని ఏర్చి కూర్చటానికి వాటిని వున్నత స్థాయికి తీసుకుపోవడానికి ప్రభుత్వ సహకారం ఎంతో అవసరం.

ప్రతిగ్రామంలోనూ నాటక సమాజాన్ని స్థాపించగలిగినా, వీరు ఏవో కొన్ని ప్రదర్శనాలు మాత్రం నేర్పుతో ప్రదర్శించగలుగుతారు కాని, అన్ని ప్రదర్శనాలు ఒకే గ్రామం పూర్తిచేయలేదు. ఒకదళం నాటకం తీసుకుంటే యింకో దళం బుర్రకథ; అట్లే వివిధగ్రామదళాలు వివిధ ప్రదర్శనాలు తీసుకున్నప్పుడు అవి ఎంతగానో రాణిస్తాయి. ఒకే నాటకాన్ని చూచి ప్రేక్షకులు కొద్దిసార్లు ఆనందింప గలుగుతారు. కాని, అన్నిసార్లు ఆనందించలేరు. అందుకుగాను ఒక వూరి ప్రదర్శనం ఇంకో వూరికి తీసుకుపోవడం. ఆ వూరి ప్రదర్శనం యీ వూరికి రప్పించడం ద్వారా ప్రజలు యింకో కొత్తరూపాన్ని చూడగలగడం, దానిద్వారా విజ్ఞానాన్ని సంపాదించటం జరుగుతుంది. నటనా కౌశలాన్ని, కళయొక్క గొప్పతనాన్ని చూడగలుగుతారు. ఇందుకు ప్రభుత్వం స్థానిక సంస్థల ద్వారా సహాయం చేయవచ్చు. ఉదాహరణకు మ్యాజిక్ లాంతరుద్వారా ఆరోగ్యప్రచారం ఎలా చేస్తున్నారో, చేయిస్తున్నారో అవిధంగా

(మిగతా 9 వ పేజీలో)

తారాబలం-చంద్రబలం

[జూన్ 12 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 18 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి :

మీనంలో రాహువు, కుజబుధులు వృషభంలో మిధునంలో శుక్రుడు; సూర్యుడు జూన్ 14 వరకు వృషభంలో, 15 నుంచి మిధునంలో; శని సింహంలో కన్యలో కేతువు మకరంలో గురువు, ధనుర్మకర కుంభ మీనాలలో చంద్రుడు:

• • •

ఈ వారం బంగారుధర 16,17లు తప్ప మిగతా రోజులలో తేజీగానే ఉంటుంది.

• • •

వేరుసెనగ వుప్పు, నూనెధరలు కొద్దిగా తేజీ అవుతవి.

మృగశిర 1, 2 పా]

• • •

మేషం [అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం.]

ఈ వారం మీ మనస్సుకు క్రొత్త ధైర్యం ఉత్సాహం కలుగుతవి. కొంత కాలం నుంచి యోచనచేస్తూ ఉన్న ముఖ్యమయిన ఆలోచనలను కార్యరూపం పొందించి సాధించగల మనోధైర్యం ఈ వారం కనబడుతుంది. దగ్గర బంధువులతో కొందరితో మాట మాటాపెరిగి గట్టి విరోధాలుగా పరిణమించే సూచనలు కనబడుతున్నవి. వృత్తి ఉద్యోగాలలో మిమ్ములను రెచ్చగొట్టి, మీ పైన దోషంమోపించి మీకు రానున్న అభివృద్ధికి ఆటంకాలు కలిగించటానికి కొందరు ప్రయత్నిస్తారు. మీరు తగినంతగా ఓర్పుచూపితే తప్పించుకొనగలరు. ఈ వారంలో కొద్ది ధనలాభాన్ని ఆశించి యెక్కువగా శ్రమపడే సూచనలు కనబడుతున్నవి. రేసులతోటి సాహసవృత్తుల తోలిగిపోరాదు. కుటుంబంలో అనారోగ్యాలు. వివాదాలు రేగే సూచనలు కనబడుతున్నవి. వ్యవహారాలలో అనుకూలత రాగలలక్షణాలు తెలుస్తవి. 14,15లో డబ్బుచిక్కు. సత్పురుషుల సహవాసం ఇతరుల చిక్కులు తీర్చటం.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా, రోహిణి మృగశిర 1 2 పాదాలు]

కొంతకాలంనుంచీ మీ నెత్తిని ఉన్న, పెద్ద బాధ్యత ఒకటి ఈవారం మీ ప్రయత్నాలు లేకుండానే తృప్తికరంగా తొలగిపోతుంది. అప్పులలో మంచి గౌరవం పొందుతారు. వృత్తి, ఉద్యోగాల సందర్భంలో దూరప్రయాణాలు చేయటం జరుగుతుంది. అందువల్ల లాభమే, శరీరారోగ్యంలో యిబ్బంది యేమీ ఉండకపోయినా, శక్తికిమించి శ్రమపడవలసిరావటం వల్ల దేహసౌఖ్యం ఉండదు. ఒక ముఖ్యబంధువు గురించి అనుకోనకుండా శుభక్షేమవార్త వింటారు. మీ ధనాదాయ ప్రయత్నాలకు తగిన మనుష్య సహాయం దొరుకుతుంది. ధనాదాయం బాగున్నా తెలియకుండాఏవేవో చిక్కులువచ్చిఎర్పడటంవల్ల డబ్బు చెల్లాచెదరుగా ఖర్చు అయిపోతుంది. చివరకు మీ ముఖ్యఖర్చులు అట్లాగే నిలిచిఉండవి. ఈవారంలో పిల్లల శుభ సంతోషకార్యాలు జరుగుతవి. 12, 13 లలో ప్రయాణాలు, హోదాలో ఉన్న పెద్ద మనుష్యుల పరిచయంవల్ల ధైర్యం; లాభయాచనలు.

మిథునం [మృగశిర 3, 4 పా, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

పరిస్థితులు చాలా విచిత్రంగా కనబడుతవి. మీపైన ఆదరాభిమానాలు చూపి, మీకు మేలు చేయగోరే యిద్దరు పోటీ దారులయిన మిత్రుల మధ్య చాలా జాగ్రత్తగా మెలగకపోతే, యిద్దరికి విరోధులవుతారు. కార్యభంగం మొదలయిన ఇబ్బందులున్నూ పడ్తవి. బుద్ధిని పొరపాటుపడనియవద్దు. దూరప్రయాణాలు ఈ వారం సాగేటట్టు లేదు. ఉద్యోగ వ్యాపారాలలో రేగిన పేచీలు కొంతవరకు అణిగిపోతవి. దేహారోగ్యం చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. కుటుంబంలోని శుభకార్యాల విషయమై యింకా ఒక నిర్ణయం యేర్పడదు. పుణ్యకార్యాలు చాలాజోరుగానే నెరవేరిసాటివారిలో మంచిపేరు వస్తుంది. ఒక అప్తునిగురించి కష్టమనిపించే కబురువింటారు. యంత్రశాలలు వగైరాలలో చోరభయం, అగ్నిభయం వీటికి అవకాశాలు లేకుండా చూచుకొనండి. 16, 17 లలో స్త్రీరాస్తి వ్యవహారాలు, శుభకార్యాలు అనుకూలం, కుటుంబ సౌఖ్యం.

కర్కాటకం [పునర్వసు 4 పా, పుష్యమి ఆశ్లేష.]

వ్యవహార సందర్భంలో ఆలోచనలేకుండా, తొందరపడి యేదో ఒకటి మాట్లాడవద్దు. కొందరు మిమ్ములను పొరపాటు పనులకు పోయేటట్లు చెస్తారు. కాని, మీరు మీ బుద్ధి బలాన్ని ఉపయోగించి చిక్కులు రాకుండా చూచుకొనండి భూములు కొనటం యిల్లు కట్టటం మొదలయిన పనులకు యీ వారం అంతగా అనుకూలమయినది కాదు. ఈ వారం మీ యింట్లో తరచూ ఎవరికో ఒకరికి అనారోగ్య బాధ కనబడుతూ ఉంటుంది; అందుకు ముందుగానే జాగ్రత్తపడుతూ ఉండటం అవసరం అసమర్థులయిన మనుష్యులను నమ్మి భారమయినపనులు ప్రారంభించవద్దు రేసులు లాటరీలు-వీట్లలో నష్టంవస్తుంది. మీ యిరుగు పొరుగు మనుష్యులతో విరోధాలువచ్చే సూచనలున్నవి, మీరు సౌమ్యంగా విరోధాలు రాకుండా చూచుకోవచ్చు. వృత్తి, ఉద్యోగాలలో అనుకూలమయిన మార్పులు 15,16 లలో జీర్ణ కోశ సంబంధమయిన అనారోగ్యం: ఉన్నట్లుండి డబ్బుకు శ్రమ.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

వృత్తి, వ్యాపారాలలో కొంతకాలంనుంచీ కనబడుతూ ఉన్న అసంతృప్తి యీ వారంనుంచీ తగ్గేటట్లు కనబడుతున్నది. ధనాదాయం కూడా క్రమంగా పెరుగుతుంది. అంతమాత్రంచేత యిప్పుడే తలకు మించిన ఖర్చులు పైన పెట్టుకోటానికి పరుగులెత్తవద్దు. శుభకార్య సందర్భాలలో డబ్బు యిబ్బంది, అనారోగ్యం-ఇవి కలిగే సూచనలు కనబడుతున్నవి గనుక తగినట్టు జాగ్రత్తగా మెలగటం అవసరం. ఈ వారం ముఖ్యమైన ప్రయాణాలు రెండు మూడు నెరవేరుతవి. అధికార హోదాగల పెద్ద మనుష్యుల సహాయం చేయడంవల్ల వ్యవహారాలలో విజయం, సంఘంలో గౌరవస్థానం లభిస్తవి. భార్య ఆరోగ్యం బాగుండేటట్లులేదు. గనుక ఆ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండండి. 13 14, 15లో మనస్సుకు అశాంతి, ధననష్టం, స్వజనులలో కలహాలు. అనారోగ్యం.

కన్య (ఉత్తర 2, 3, 4, పా, హస్త చిత్త 1, 2, పా.)

పైకి చాలా బంపరోజులైనా కనబడుతూనే క్రమంగా చిక్కులు దారి తీసేకాలం వచ్చింది, గనుక, మీరు యిప్పటినుంచి ధనాదాయం, ఖర్చులు, వ్యాపార, ఉద్యోగాల మొదలయిన విషయాలూ తగినంత జాగ్రత్తగా ఉండవలసి ఉంది. మీకో కలిసివచ్చేకాలమూ, సహాయపడుతున్నట్టుగా కనబడేవ్యక్తి ఒకడు మిమ్ములను మీ గౌరవ స్థానంనుంచి తప్పించటానికి తలపెట్టటం జరుగుతుంది, శుభకార్య సందర్భాలలో అనుకూలం. అశాంతి ఎక్కువ, బంగారుసరకులు మొదలయిన విలువగల వస్తువులు వుండగా కాపాడుకొనటం అవసరం. వ్యవహార సందర్భాలలో ఇతరుల మాటలపైన భరవసాగాఉంది, తొందరపడి ఏకాగితంలోనూ చిక్కుకోవద్దు. రావలసిన డబ్బుచేతికి రాకను, దండఖర్చులు వచ్చిన్నీ డబ్బుయిబ్బందులు, 12.13 లలో విలాస వినోదాలకై ఖర్చులు. పుణ్యకార్యాలు; వ్యవహారాలలో వెనకబాటు.

తుల (చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

ఈ వారంనుంచీ కుటుంబ పరిస్థితిలో కొంత అనుకూలత కనబడుతుంది. వృత్తి వ్యాపారాలలో కూడా ఇంతకుముందున్న నిరుత్సాహ పరిస్థితి తొలగిపోయి, క్రొత్త అభివృద్ధి సూచనలు కనబడుతవి. ధనాదాయం క్రమంగా పెరుగుతుంది. బంధుమిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాలలో జయప్రదంగా వుంటుంది. మీ శత్రువులు మీకు అనేకవిధములయిన ఇబ్బందులు కలిగించటానికి ప్రయత్నిస్తారు. అయినా ఇది మీకు మంచికాలం కావటంవల్ల ఏమీ ఇబ్బందులు రావు. శుభకార్యాలు తలపెట్టితే సౌమ్యంగా నెరవేరే అవకాశాలు తక్కువ. స్థిరాస్తి. పశువులు, యంత్రాలు మొదలయినవి కొనటానికి దాసుంది, వాటివల్ల లాభకరంగా వుంటుంది. 17, 18 లలో సంచారం, కొద్దిలాభం, పుణ్యకార్యాలు.

వృశ్చికం (విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారం మీరు అన్ని వ్యాపార వృత్తులు మానుకొని, శాంతంగా కాలం వెళ్ళబుచ్చటం చాలామంచిది. వృత్తి, ఉద్యోగాలలో లోగడకన్నా శ్రమ, బాధ్యతలు యెక్కువ అవుతవి, దీనికి తగినట్టు శత్రుబాధలున్నూ పెరుగుతవి. డబ్బును గురించి ప్రతిక్షణమూ ఆందోళన కలుగుతూ ఉంటుంది. అందువల్లనే యింకా ఒకటి రెండు వారాలదాకా విశేషం డబ్బు అవసరమయ్యే భారమయిన వ్యవహారాలు యేవి ప్రారంభించవద్దు ఒక ఆప్తమిత్రుని సహాయంవల్ల సాంఘిక వ్యవహారాలలో జయమందొంది, గౌరవం పెంపొందించుకో గలుగుతారు. అసాధ్యమయిన అనేక పనులను గురించి మనస్సులో ఆలోచనలు పొంగుతవి. ధనలాభవృద్ధిలో సాహస స్వభావంగల ..., మోసాలు, పాదాలు-ఈ ప్రవృత్తి కాలంలో నవాలకాధ కనబడుతుంది.

16, 17 లలో శుభకార్యాలలో బంధు మిత్రులతో ఆనందకాలక్షేపం, హంగుయింద్ని సౌఖ్యలోపం.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

మీరు చెప్పేమాట న్యాయయుక్తమయినదే అయినా, అది ఎవరి చెవికి ఎక్కదు. అందువల్లనే మీ వృత్తి, ఉద్యోగాలలో కొన్ని రోజులుగా అభివృద్ధికి అడ్డం-లు వచ్చుకుతూ వస్తున్నవి. అధికారులతో, యితర పెద్దమనుష్యులతో విరోధాలు ఏర్పడుతవి. ప్రముఖులెవరైనా గౌరవ హోదాలకోసం ప్రాకులాడటం అంతమంచిదికాదు, అందుకోసం డబ్బు దండగగా ఖర్చు చేయవద్దు. బంధు మిత్రులకోసం ఖర్చులు యెక్కువ చేయటం జరుగుతుంది. కుటుంబంలో ఒక పెళ్ళి విషయం యేర్పడుతవి. అందువల్ల పెద్దవాళ్ళకు క్రొత్త ఎరువై పైన ... ప్రతిసందర్భంలోనూ జాగ్రత్తగా ఉండటం మంచిది. కోర్టు కచ్చేరీ వ్యవహారాలలో ప్రస్తుతం అనుకూలం తక్కువ. ఆదిత్యహృదయం నిత్యమ పారాయణ చేసుకొనుటం మంచిది. 12 13 లలో అకస్మాత్తుగా ధనలాభం; అధికారుల మైత్రి; అనారోగ్యం. ప్రయాణంలో దొంగలభయం.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా, శ్రవణ ధనిష్ఠ, 1, 2 పా.]

ప్రతి పనిలోనూ ప్రారంభంలో చాలానిరుత్సాహంగా కనబడుతుంది, అన్ని ఆటంకాలే అయినా అదృష్టం అనేది కొంత బాగుండటంవల్ల మీకు సమర్థులయిన మిత్రులసహాయం లభించి మీ పనులు సుఖంగా నెరవేరుతవి. ఇండ్లు, వాహనాలు మొదలయినవి కొనటం యంత్రశాలలు స్థాపించటం—ఈ మొదలయిన ప్రయత్నాలకు డబ్బు యిబ్బంది ఎక్కువగా అడ్డంరాగల అవకాశాలు లేకపోలేదు; అయినా ముఖ్యమయిన సమయం వచ్చేటప్పటికి ఏదోఒక దరినుంచి సహాయం జరిగిపోతుంది. కుటుంబంలో పిల్లల ఆరోగ్యం, ఆనందం—యీ పరిస్థితి సరిగా ఉండదు. గనుక ఆ విషయమై మీరు యెక్కువగా శ్రద్ధ చూపవలసి ఉంటుంది. ఉద్యోగ వ్యాపారాల విషయమై అన్ని విధాలా జాగ్రత్త అవసరం. అధికారులు వ్యతిరేకంగా కనబడతారు. 16,17 లలో మీశ్రమ ఫలించి గౌరవ, ధనలాభం సంఘంలో బాధ్యతగల హోదా.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం లోగడకన్నా ఉత్సాహవంతంగా కనబడుతుంది. దూరగ్రామాల నుంచి మీరు ఎదురుచూస్తూఉన్న అనుకూలవార్త యీ వారమే తెలియ వస్తుంది, కుటుంబంలో డబ్బు చిక్కు అధికం ఈ వారం కుటుంబ సహితంగా ఒకటి రెండు ప్రయాణాలు చేయటం జరుగుతుంది. ఉద్యోగ వ్యాపారాలలో క్రొత్త అభివృద్ధికి అవకాశాలు కనబడుతున్నవి. క్రొత్త పెద్దమనుష్యుల సహాయం లభిస్తుంది. వివాహం మొదలయిన శుభకార్యాలు అత్యల్పశ్రమ లేకుండా సులభంగా నెరవేరుతవి. దగ్గరఆప్తులలో ఒకరికి, పెద్ద డబ్బు చిక్కుగాని. వ్యవహార యిబ్బందిగానివచ్చి దానిగాలి మీకు కూడా తగులుతుంది గౌరవరాజకీయాలలో ఈ వారం అనుకూలత ఉంటుంది. మీ ఒకరికి యిబ్బంది తెచ్చే పరోపకారానికి పోవద్దు హఠాత్తుగా అదృష్టం వచ్చి పడుతుందనే ఆశకు పోవద్దు. 14 15 లలో ఆరోగ్యం సరిగా ఉండదు దొంగభయం. స్వజనంతో కలతలు.

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి.]

ఈ వారం బంధుమిత్రులతో అనవసరమైన కలతలురేగే సూచనలున్నవి ఆ విషయంలో మీరు ముందు జాగ్రత్తతోను. సహనంతోనూ మెలగటం చాలా మంచిది. ఈ సమయం. మీ ధనాదాయం పెరగవచ్చు, కాని, ఖర్చులు కూడా బాగా యెక్కువ కావటంవల్ల ధనసాయం పెరిగిన ఉపయోగం మీ వయస్సుకు తోచదు. శరీరారోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి. వృత్తి వ్యాపారాభి వృద్ధి ప్రయత్నాలు అనుకూలమయ్యేటట్టు కనబడుతున్నవి, ఆ సందర్భంలో మీరు నమ్మి ఉన్న పెద్దమనుష్యులు కొరులేకుండా సాయపడతారు, అనుకోకుండా ప్రయాణాలు చెయ్యటం, వినోదానందాలు అనుభవించటం జరుగుతుంది. ఉద్యోగ విషయంలో అనుకూలవార్త తెలుస్తుంది కాని, దానిలో కొన్ని మెలిక చిక్కులు ఉంటవి. గనుక హుషారుగా ఉండండి. వార్తకదుపులో నరాలు బాధచేస్తవి. 16, 17, లలో పిల్లలకు అనారోగ్యం, తలచిన పనులలో వ్యర్థాలు.

—పాతూరి సుబ్బరాయశాస్త్రి.

అరుణ జాపము
హెయిర్ ఆయిల్
నిపుణ వైద్య సమ్మతముగా ప్రసిద్ధ వనమూలికలు పరిశుద్ధ కొబ్బరినూనెలతో తయారైన పరిమళతైలము
అరుణకాంతి జగములకు వృద్ధి. అరుణజాపమి కురులకువృద్ధి
కురులు సౌందర్యమును పెంచును. అరుణజాపమి కురులను పెంచును
అరుణ ప్రాడక్ట్సు (తెనాలి) చీరాల.

పండు విూ జీవితం ఆఖరీవరకు ఫలితం చెప్పును

పితురార్జితం, స్వార్జితం, యితర ప్రావర్డీ సంప్రాప్తయోగం, కాయిలా గండములు, యెన్ని వివాహాల వివరం, సంతాన సంప్రాప్తం. బంధుమిత్ర శత్రు కారణములు, భూములు, గృహ యోగ లక్షణములు. విద్య వుద్యోగ వివరం, బిజినెస్ లేక యితర వృత్తులు, ధనజాతకమూ ఋణ జాతకమూ, భక్తి స్థానయోగ, దేశాంతరప్రఖ్యాతి, స్థానం మార్పు వివరములతో తీరుమానం అంత్యం వరకు భూత భవిష్యత్ వర్తమానంలో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీకు యిష్టమగు ఒకపండు పేరున్ను, మీ యింటిపేరు, తండ్రిపేరు, మీ పేరు షుమారు వయస్సువేసి, కార్డువెనె ఇంగ్లాంస్తు మీ సరియగు అడ్రసురో పంపితే 3 రోజులలో మీ జాతకము వ్రాసి పంపుతాము. యిందుకు చార్జీ వీ పి తో సహా రు. 3-8-0 లు మేము పంపిన భోగట్టా సరిలేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించి చూడుడు.

మరియు నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం

కొందరికి దుష్టనవగ్రహములవల్ల దళమధ్యంకలిగి పట్టేపనులు యిష్టప్రకారం జరగక, విద్యభిన్నం, ఉద్యోగ చిక్కులు, బిజినెస్ నష్టములు, జాయింట్ అపకారం, లావాదేవీ ఋణ కారణం, సర్కార్ వ్యవహార చిక్కులు, ఆటంకములు, వృత్తుల చెడిపోవడం, బంధువులలో యితరులలో చేసే పనులలో శత్రువులు, స్త్రీ సమంధ కుచితఘాతక వ్యతిరేకములు, అనవసర ఖర్చులు, త్రిప్పట, తనకున్ను యింట్లోవారికి శరీరదోషములు, సుఖంపోషణ తగ్గి, విచారములు, యితర్లతో అనవసర ఆలోచనలు, గృహవృద్ధితగ్గి అన్ని ఖీడలు కలిగివుండును. యిలాంటి ఖర్మదోషములు గలవారికి యీ మహాయాకసమందిం అమరియాత్ వల్ల 41 రోజులు సాధనతో తయారు చేయబడిన బీజ అక్షరములుగల నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం పై దోషములక్కగాను 3 సంవత్సరములు గ్యారంటీగా శాంతిపర్చి మంత్రకారణం చేతబడి ప్రయోగం సాగక పై దోషములకు పనిచేయును యిందుకు చార్జి తాయిత్తు వి. పీ. తో సహా రు. 7-10-0 లు. ఆడవారికి గ్రహ రక్షికా ఉరిదోషంకు పసుపు మొగపిల్లవారికి, ఆడపిల్లలకు మోహిని దోషంకు, సంటిబిడ్డలకు, బాలగ్రహకు గ్యారంటీ తావీజులు వున్నవి. కోరేవారికి వివరములు తెల్పుతాము.

20 సం॥ నుంచి గుంటూరులో ప్రఖ్యాతిగాంచిన— ఇట్లు,
M. IBRAHIM KHAN
Astrologer Pothurivari Thota, Guntur (M & S. M. Ry)

TEL "MAHAL" TRICHY. REGISTERED NO 2971.
బెల్‌జియం స్టార్ డైమండ్స్
(రియల్ రంగూన్ డైమండ్స్)



స్టాకిస్టు:
పి. వెంకటరత్నంగారు
డైమండ్ హాల్ - తెనాలి.
మెస్సర్స్: విక్టరి డైమండ్ హాల్
మెయిన్ బజారు - గుంటూరు.
నున్న సుబ్బారావుగారు
డైమండు మర్చంటు - పాలకొల్లు.
నల్ల తాతయ్య నాయుడు అండ్ సన్సు
అమలాపురం.
తోట రంగనాయకులు అండ్ సన్సు
పాలకొల్లు.
డబల్ పాలీసుతోను, నైసు కటింగుతోను రంగూన్‌లో తయారుచేసినది
వివరములకు:
తాజ్‌మహల్ డైమండ్స్ కంపెనీ - తిరుచ్చి

వసంత కుసుమాకరం.
అతిమూత్రము.
మధుమేహము (DIABETES)
మొదలగు వ్యాధులను
పోగొట్టి బలము నిచ్చును
వేంకటేశ్వరఆయుర్వేదనిలయం.
చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా

గవర్నమెంటు రిజిస్టర్డ్ నెం. 375
బహుమతుల మొత్తం రు. 10,000
నమ్మకమైన వ్యవహరణ: పూర్తిగా గ్యారంటీ కాంపిటేషన్ నెం. బి
ప్రతి ఆల్ కరెక్టు ఎంట్రీకి మొదటి బహుమతితోపాటు అదనంగా రు 100/- ల బహుమానం
మొదటి ప్రయిజు: ఆల్ కరెక్టు రు 6,000
రెండవ ప్రయిజు. ఎక్కువ ఎంట్రీలు పంపేవారికి రు. 4,000
పోస్టుచెయ్యడానికి కడపటి తేదీ 25-6-49 ఫలితములు 4-7-49
ప్రవేశరుసుము: ఎంట్రీ ఒకటికి 8 అణాలు. 12 ఎంట్రీలు రు. 5/-
ఈ క్రింది చతురములో ఏవరుస నిలువు, అడ్డం ఐ మూలగా కూడినా 66 మొత్తం వచ్చేటట్లుగా వెయ్యాలి. కరెక్టు సొల్యూషన్ రిలయన్స్ బ్యాంకి ఆఫ్ ఇండియా లిమిటెడ్ మదరాస్‌లో డిపాజిట్ చెయ్యబడింది.
66
22
ఎన్ని చతురములైనా తెల్లకాగితంపై వేసి మీ పేరు, చిరునామాను పెద్ద అక్షరాలతో వ్రాసి పంపవచ్చు. చతురములతోపాటు ప్రవేశరుసుమును మనియార్డర్ద్వారా ఎంపి ... లేదా ఇండియన్ పోస్టల్ ఆర్డరులను పంపాలి. అన్ని విషయములలోను మేనేజర్ నిర్ణయమే న్యాయమైనది ఖాయమైనది. కరెక్టు సొల్యూషన్, బహుమతుల జాబితాలోం మీరు పంపే ప్రవేశరుసుముతోపాటు రెండణాలు చేర్చి పంపండి.
ప్రవేశరుసుము ఎంట్రీలు ఈ చిరునామాకు పంపండి:—
COMPETITION NO B
GOLD DIGGER (A) 9, Sembudoss St., Madras-1.

ఆయురారోగ్యాలు

14. ఏది ఉత్తమ ఆహారం?

విటమిన్ "ఏ" ప్రయోజనములు:- విటమిన్ "ఏ" శరీరవృద్ధికి, సంతానోత్పత్తికి, పంటి చిగుళ్ల అభివృద్ధికి చాలా అవసరం. శరీరంలో అంతర్భాగములన్నీ లోపలిపైపు ఒక పొరతో కప్పబడివున్నవి. వీటిని మన పూర్వులు ఉపదేహములు ("మెంబ్రేనులు) అన్నారు. ఈ పొర మ్యూకస్ అనే జిగురుపదార్థమును స్రవింపజేస్తూ వుంటుంది. అందుచేత ఈ పొరను మ్యూకస్ మెంబ్రేన్ అంటారు. శరీరంలో నవరంధ్రాల ద్వారం దగ్గరనుండి ఇవి వైపుకుంటూ లోపలికి పోతుంటాయి. అంటే శరీరం పైభాగం చర్మముతోనూ అంతర్భాగములు మ్యూకస్ మెంబ్రేనుతోనూ కప్పబడివున్న దన్నమాట. ఈ రెంటికీ అత్యంత పరిభాగం ఎపిథీలియము అనే పొరతో కప్పబడివున్నవి. ఈ ఎపిథీలియము క్రిములనుంచి రోగగ్రస్తం కాకుండా

"డాక్టర్"

చర్మాన్ని మ్యూకస్ మెంబ్రేనునూ కాపాడుతుంది. విటమిన్ "ఏ" సమగ్రంగా లేనప్పుడు ఈ ఎపిథీలియం జీర్ణస్థితిపొంది రోగక్రిములకు వశమైపోతుంది. ముఖ్యంగా శ్వాసకోశముల లోపలిభాగం క్రమ్మివుండే మ్యూకస్ మెంబ్రేను విటమిన్ "ఏ" లోపం ఏర్పడ్డప్పుడు త్వరగా చెడిపోతుంది. ఆ విషయం తరువాత చెబుతాను.

ఈ ధాతువులు పూర్తిగా విటమిన్ "ఏ" లోపంవల్ల చెడినప్పుడు పరిమితి విటమిన్ "ఏ" మ్రింగుతూ ఆ లోటు తీరదు. ఆలా ఇతర విటమిన్ల లోపం తీరడానికి వీలుంది. కాని, నిత్యసేవనంవల్ల విటమిన్ "ఏ" కన్ను, చెవులు, శ్వాసకోశము, నాసికారంధ్రము వాటి ననుసరించిన గహ్వరములు, జీర్ణకోశం నీటిని, జీర్ణస్థితి పొందకుండా క్రిమిగ్రస్తములు కాకుండా కాపాడుతుంది. ముఖ్యంగా ఈ విటమిన్ లోపం చిన్నబిడ్డలో విడవని పడిసెమూ, చెవుల నుంచి చీము కారడం కలిగిస్తుంది.

"ఏ" విటమిన్ లోపించడంవల్ల మున్ముందు చెడిపోయే ధాతువు చర్మధాతువు శరీరం మార్దవమూ, లావణ్యమూ నశించి చర్మం బిరుసు వారిపోతుంది రోమమూలము లన్నీ వాడి కరకరలాగా గరుకు తేలి. ఈ మార్పు ముఖ్యంగా ముంజేతుల పైభాగంలోను, కాళ్ళ ముందుభాగంలోను పిరుదులమీద, పొత్తికడుపుమీద ఎక్కువగా గనుపిస్తుంది. తక్కువ చర్మవ్యాధులలో వున్నట్లు ఈ స్థితిలో నొప్పిగాని, దురదగాని వుండదు. కాని, త్వరలోనే చర్మం క్రిమిగ్రస్తమై ఈ లక్షణాలు ఏర్పడవచ్చును.

నేత్రగోళమును కమ్మి "కంజెక్టైవా" అనే పొరవున్నది. ఇది నునుపు, మెరుపు కలిగి, కంటి గ్రుడ్డుకు అందము నిస్తుంది. విటమిన్ "ఏ" మాత్రం లోపంవల్ల ఈ మెరుపు నునుపు నశిస్తుంది. కంటినల్లగ్రుడ్డు ముందు వుండే గ్లాసువంటి కార్నియా అనే భాగం కాంతిహీనమై పింగాణీలాగా, కాంతికిరణములు లోపలికి పోవడానికి వీలు లేనిదిగా అయిపోతుంది. ఈ విటమిన్ మరీ లోపించితే కనుగ్రుడ్లే కొయ్యిలాగా అయి అంధత్వము ఏర్పడుతుంది.

నోటిలోనూ, నాలుకమీద, తళతళ లాడే స్వభావం పోయి గరుకుదేరి ఆర్ద్రత నశించి, పొడివారి పోతుంది. చిగుళ్లలోనుండి చీముకారే పయోరియావ్యాధికి అవకాశం ఏర్పడుతుంది.

శ్వాసకోశములలో రోగనిరోధక శక్తి నశించి, న్యూమోనియా, క్షయ, బ్రాంకో న్యూమోనియా వ్యాధులు తరుచు వస్తవి. దీర్ఘకాలం ఈ విటమిన్ లోపిస్తే క్షయవ్యాధి రావడానికి అవకాశం వున్నది.

చిన్నపిల్లలలో ఈ విటమిన్ లోపిస్తే నవళంగా ఎదగక గిటక బారిపోతారు. పిల్లల తల్లులు ఇచ్చిందే పాలు ఎండిపోతవి. యౌవనులు పటుత్వమున్న రజఃకణములు, వీర్యాణువులను ఉత్పత్తిచేయలేక వినష్టంతువులవుతారు.

విటమిన్ "ఏ" నిత్యావసరపరిమాణం:— ఈ విటమిన్లను అంతర్జాతీయంగా ఒకమాదిరి పయిన యూనిట్లుగా కొలుస్తారు. సాధారణ కాలంలో వయస్కులు నిత్యమూ 6,000 యూనిట్ల విటమిన్ తీసుకోవాలని అంచనా వేయబడింది. ఎదిగేపిల్లలు, గర్భవతులు, బాలింతలు నిత్యం 6,000 యూనిట్లకు తక్కువలేకుండా తీసుకోవాలి. ఆకుకూరలు, టోమేటోపళ్లు, కేరట్లు దుంపలు, పాలు, చేపలు, గ్రుడ్లు, లివర్ వీటన్నింటిలోనూ విటమిన్ "ఏ" వున్నది. అందుచేత శాకాహారులు మిశ్రమాహారం తీసుకొనేవారికో ఈ విటమిన్ లోపం రావడానికి అవకాశం మెలేదు కాని, ఎదిగేవారికోనూ గర్భవతులకోనూ, ఇవి మరీ పుష్టికావున్న కాడ్ లివర్ ఆయిలులాంటివి వాడటం అవసరం.

నిత్యమూ లభించే వస్తువులలో ఈ విటమిన్ పరిమాణం ఈ క్రింది పట్టీలో సూచించబడింది.

జంతుజములు

(1) చేప లివర్లోనుంచి తీసిన నూనెలు, వీటిలో విటమిన్ "ఏ" హాలిబట్ లివర్ ఆయిల్ ఉత్పత్తికము ఇందులో యొక్కటు 1200 నుంచి 1400 యూనిట్లదాకా, విటమిన్ "ఏ" లభిస్తుంది కాడ్, షార్కు అనే పెద్దచేపల లివరు గ్రాముకు, 500 నుంచి 2000 యూనిట్లదాకా విటమిన్ "ఏ" వున్నది.

జంతువుల లివర్లో గ్రాముకు 70 నుంచి 1600 యూనిట్లు గ్రుడ్డులో పచ్చనిభాగంలో 40 యూనిట్లు. ఐస్క్రీము: 8 ఔన్సులలో 170 నుంచి 4,000 దాకా.

వెన్న: ఔన్సుకు, 750 నుంచి 5700 యూనిట్లు. చీజ్లో ఔన్సుకు 1060 యూనిట్లు.

వృక్షజములలో:

ప్రతి 3 1/2 ఔన్సులకొను క్రింది వస్తువులలో విటమిన్ "ఏ" ఈ విధంగా కనిపించినది.

		యూనిట్లు
(1)	పచ్చి టొమాటో	—14000—36000
(2)	కేరట్	2000 నుంచి 4500 ,,
(3)	కేబేజి	2000 ,,
(4)	కొత్తిమెర	10,500 ,,
(5)	స్పైనాష్	2500—5000 ,,
(6)	ఇప్పలి	2200 ,,
(7)	పుదీనా	2700 ,,
(8)	మునగకాడలు	1,1300 ,,
(9)	కర్వేపాకు	12,800 ,,
(10)	మెంతికూర	3900 ,,
(11)	మామిడిపళ్లు	1800 నుంచి 4800 ,,
(12)	బొప్పాయి	2020 ,,
(13)	నారింజరసం	300—400 ,,
(14)	ఆకు కూరలు	6700 ,,

తక్కిన వాటిలోను విటమిన్ ఏ. లేకపోలేదు కాని విరివిగా దొరికే వస్తువులే యిక్కడ పేర్కొనబడినవి. ఇందులో ఆంధ్రదేశంలో నిత్యమూ వాడే, మునగ, కొత్తిమెర, కర్వేపాకుల ప్రాశస్త్యం ఈ పట్టీవల్ల తెలుస్తుంది.

8వ పేజీ తరువాయి

నాటకాలు

సహాయపడవచ్చు. ఈ విధమైన ప్రభుత్వ సహకారమున్ననాడు దళాలు ఎంతో కృషిచేస్తాయి. మన కళా సంస్కృతులు శిఖరాల నందుకుంటాయి.

ఈనాటికి మనం కొన్ని సంచార సమాజాలను చూస్తూనేవున్నాం. అవి మన వీధి భాగవతాలు. తోలుబొమ్మలు, బుర్రకథలు, యానాది, గొల్ల భాగవతాలు ఇవి నేడు ఎంతో విచ్ఛిన్న ప్రదర్శనాలై పోయాయి. వీటికి తగిన పోషణలేదు. అందుచే వీళ్ళున్నవాళ్లే పొట్టకోసం కళను వుపయోగించుకుంటూ గ్రామాలు పట్టుకు తిరుగుతూ అపూర్వమైన పాండిత్యంతో, చినిగిపోయిన తెరలతో, జీర్ణమైన పాత చెమ్కీ పూసల కోటులతో, రంగువోయిన తోలుబొమ్మలతో కాలంవెళ్ళ బుచ్చుతున్నారు. ఆ ప్రదర్శనాలు నేటి ప్రజాజీవితానికి సంబంధించి లేవు. ఇవిసూటా రానురాను క్షీణించిపోతున్నాయి వీటిని పునరుద్ధరించడం మన ధర్మం.

గ్రామ పంచాయితీలు, గ్రామ ఆరోగ్యం, నీటి సౌకర్యం, రోడ్ల సౌకర్యం, గ్రంథాలయ సౌకర్యం చూచినట్లుగానే ఈ నాటక రంగానికి కూడా చేయూతనివ్వాలి. ఇందుకు ఒక సభ్యుని ప్రత్యేకించాలి. ఆతనే నాటకదళ సభ్యులను సమీకరించి వారికి కావలసిన సర్వసహాయం చేసి ప్రదర్శనలు జయప్రదమయ్యేటట్లు చూడాలి. దళాలను పుత్సాహపరచి కొద్ది కొద్ది బహుమతులు ఇప్పించితే నటులు పుత్సాహంతో కృషి చేస్తారు. ఇందుకు కావలసిన సొమ్ము స్థానిక సంస్థల పద్దుల్లో ప్రత్యేకించాలి గ్రామాలలోని గ్రంథాలయాలకు విరాళాలు యిచ్చినట్లే ప్రభుత్వం ఏ విధంగా ప్రోత్సహిస్తున్నదో అదే విధంగా నాటక సమాజాలకుకూడా విరాళాలు యిచ్చి ప్రోత్సహించడం ప్రభుత్వం విధి. ఈ కర్తవ్యాలను ప్రజలు, ప్రభుత్వం నిర్వహించగలిగిననాడు మన కళాదేవత శోభ నయనపర్వంగా, జ్ఞాన ప్రదాయినిగా వుంటుంది.

ఇటీవల ఢిల్లీలో డాక్టర్ అంబేద్కర్ అధ్యక్షతన "వికట పార్లమెంట్" సమావేశం జరిగినప్పుడు అందులో హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణ బిల్లును గురించి శ్రీమతి సుచేతా కృపలానీ ఉపన్యసించినప్పటి దృశ్యం

వయోజనులకు విద్యాదానం

అవిద్యా నిర్మూలనలో దేశభాషా పత్రికలు

నిర్వహించగల ప్రముఖ పాత్ర వివరణ

దేశ సేవలో తమ సర్వస్వం కోల్పోయి, స్వరాజ్య సాధనలో ప్రముఖ పాత్ర వహించిన ఆంధ్ర జర్నలిస్టులు నాటివలె నేడుకూడా మాతృదేశ సేవ, పీడిత ప్రజాకోటి అభ్యున్నతే తమ లక్ష్యంగా పెట్టుకోవలసిన ఆవశ్యకత, వ్యక్తిగత భావాలను ప్రతిబింబించక ప్రజాక్షేమం మాత్రమే దృష్టిలో వుంచుకొని పత్రికలను ప్రభుత్వానికి మధ్య సహకార సమన్వయాలు పెంపొందడానికి కృషి సల్పవలసిన ఆవశ్యకత—వీటిని ప్రతిభా పూర్వకంగా వివరిస్తూ మద్రాసు మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలంగారు ఆంధ్ర జర్నలిస్టుల మహాసభ సందర్భాన ఏర్పరచబడిన వార్తా పత్రికల, తదితర వార, పక్ష, మాసపత్రికల ప్రదర్శనానికి ప్రారంభోత్సవంచేస్తూ విజయవాడలో 11 వ తేదీని చేసిన ప్రసంగమే ఈ వ్యాసం.

ఆంధ్రభూమహారథులైన ఆంధ్రజర్నలిస్టుల మహాసభలో ప్రారంభోత్సవం జరిపే మహావకాశమిచ్చి నన్నెంతగానో గౌరవించిన సన్మాన సంఘంవారికి నే నెంతైనా కృతజ్ఞుణ్ణి.

గతంలో ఇండియాలో జర్నలిజం ఉద్యమం వరుసలు తీవ్ర ప్రచారానికి ఉత్తేజపరచిన సమయంలో మన మీ రాష్ట్రంలోనే కాక వైతరాష్ట్రాలలో కూడా అమోఘ కృషి జరిపారు ఎక్స్ప్రెస్ పున్న అలహాబాద్లో జర్నలిస్టుగా ప్రకాశించి ఇండియన్ జర్నలిజంకు అపార సేవచేసి చిరస్మరణీయుడైన శ్రీ చింతామణికి ఇట్టి తరుణంలో జోహార్లు అర్పించడం మనవిధి.

స్వాతంత్ర్య సంగ్రామం సాగిన రోజులలో ఆంధ్రావనిలో ఎందరో జర్నలిస్టు ప్రముఖులు ఉదయించారు. స్వరాజ్య సాధనలో వారు వహించిన పాత్ర అతి ప్రశంసనీయమైనది. దేశభక్తి ప్రపూరితులైన ఈ ప్రముఖులు తమ పత్రికల ద్వారా విదేశీయులతో పోరు సల్పారు. అధికారుల ఆగ్రహావేశాలకు గురై విశేషంగా నష్టపడ్డారు. సోదర ప్రజానీకం అభ్యున్నతికి మాతృదేశ సేవకు తమజీవితం అంకితంచేసిన ఈ త్యాగధనులు తమ సర్వస్వం కోల్పోయారు. ఇండియన్ జర్నలిజానికి పునాదులు యిట్టి నిరుపమ త్యాగనిరతే.

పత్రికల లక్ష్యం

నేటి నవయుగంలో కూడా పత్రికల లక్ష్యం ప్రజాసేవే కావాలి. మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. స్వాతంత్ర్య సత్ఫలితాలను పూర్తిగా పొందడానికి మనమింకా కృషి సాగించాలి.

ప్రకాశకానికి సన్నిహితమైన సాధనాలలో విద్య గరపడానికి పత్రికలు విశేషంగా తోడ్పడుతాయి. వయోజనులకు విద్యాభిక్ష పెట్టి సద్గుణులను మహద్భాగ్యం మీకు లభించింది.

సంఘ జీవనంలో పత్రికల ప్రముఖ పాత్రను ప్రపంచమంతా గుర్తించింది. ఇండియాలో యిప్పుడు దేశభాషా పత్రికలకు అగ్రస్థానం ఇవ్వబడింది ఇదే ముమ్మాటికి సత్యం. దేశభాషా పత్రికలకు మహోజ్జ్వల భవిష్యత్తు కలదని వేరే చెప్ప నవసరంలేదు.

పత్రికలు నిజంగా ప్రజాసేవకే ఉద్దేశింపబడినట్లయితే మాతృభాష ద్వారానే అవి అపారసేవ చెయ్యగలవు. అయితే దేశభాషలలో పత్రికల ప్రచారానికి పెక్కు సదుపాయాలు కావాలి. ఆ భాషల సంక్షిప్తలేఖనం అభ్యసించాలి. అచిరకాలంలోనే ఈ ఆదర్శాలన్నీ పొంగి రాజమార్గం ఏర్పడగలదనే ఆశిస్తున్నాను.

వార్తా పత్రికలు, ఇతర పత్రికలు ఎట్టి సేవ చెయ్యగలవనే విషయాన్ని పరికించుదాము ప్రజానీకం పక్షాన వార్తాపత్రికలు నిర్వహిస్తున్న గురుతర బాధ్యతలను పురస్కరించుకొనే వాటికి సంఘజీవనంలో ఉన్నతస్థానం ఇవ్వబడింది.

మనం చెయ్యవలసిన సేవ ప్రజానీకానికి సన్న విషయం ప్రజలేమి, ప్రభుత్వమేమి విస్మరించరాదు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వమైనా ప్రజాభిప్రాయాన్ని నెరవేర్చవిధానాలు ప్రజాప్రభుత్వం కాజాలదు. ఆదేవిధంగా పత్రికలు తమ ఆధిపతుల అభీష్టాలనే ప్రతిబింబింపజేసినట్లయితే ప్రజాసంస్థలు కాజాలవు.

దీనజనోద్ధరణకే మనమిక్కడున్నాము. వారిని దోపిడీ చెయ్యడానికి కాదు. ఈ దుర్మార్గానికే ఎవరైనా ఒడిగట్టుతున్నట్లయితే అందువల్ల తమకు కలిగే ప్రయోజనం పూజ్యమని గుర్తించాలి పీడిత ప్రజాకోటిపైనే మీ జీవితం ఆధారపడివున్నది. ఎల్లకాలమూ వారిని మోసగించలేము.

ప్రభుత్వం, పత్రికలు కూడా ఈ విషయం గమనించాలి. ఈ రెంటిమధ్య ఎట్టి ఘర్షణవుండరాదు. స్వతంత్రదేశాలలో ప్రజలకు, పత్రికలకు మధ్య సన్నిహితసంబంధాలు వుండాలని ప్రతివారు కాంక్షిస్తారు. ప్రభుత్వం ఎప్పుడు విమర్శలపట్ల అసహనం ప్రదర్శించకూడదు. మేము విమర్శను ఆహ్వానిస్తాం. సరియైన విమర్శ ప్రజాక్షేమానికి, విద్యకు, వికాసానికి తోడ్పడుతుందని మాకు తెలుసు. విమర్శలనుంచి లాభం పొందాలనే మా సంకల్పం. అందువల్ల మా పొరపాటులను సవరించుకోడానికి, తప్పులను దిద్దుకోడానికి వీలవుతుంది. ఎంత గొప్పవారికైనా పొరపాట్లు తప్పవు.

కాని ప్రజాలాభంకోసమే విమర్శ ఉద్దేశింపబడాలనే నా కోరిక. కొన్ని సందర్భాలలో పత్రికలు తమ యజమానుల, సంపాదకుల, లేక ఒకే పార్టీకి చెందిన ప్రజాబవ్యక్తి గతభావాలను ప్రతిబింబిస్తాయి.

జర్నలిజంపేర దుష్ప్రచారం

ఎక్కువ ప్రజాదరణకు పాత్రమైన ప్రముఖ పత్రిక అయినప్పటికీ, అది మద్యనిషేధం అమలు పరచినందుకు ప్రభుత్వాన్ని తప్పుపట్టితే ప్రభుత్వం నిర్లక్ష్యం చేయవచ్చు, అందుకని ఆ పత్రికద్వారా వెల్లడింపబడిన ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం తృణీకరించిందని నిందించడం కూడదు.

ప్రభుత్వ చర్యలకు, ఉద్దేశాలకు బుద్ధిపూర్వకంగా అపార్థాలు కల్పించ పూనుకున్న కొన్ని పత్రికలు ప్రభుత్వోద్యోగులపై వ్యక్తిగతమైన ఆరోపణలు చేస్తున్నాయి. వారిపై కులాభిమానాన్ని ఆరోపిస్తున్నాయి. మరికొన్ని పార్టీ పత్రికలు తమ పార్టీవిధానాలను అనుగుణంగా కుల, మత తత్వాలను, దౌర్జన్యాలను రెచ్చగొట్టడం కూడా తెలిసిన సంగతే.

ఇట్టి ధోరణలను ప్రజాభిప్రాయంగా ప్రభుత్వం పరిగణించకూడదు. "జర్నలిజం" పేరుతో కొందరు వ్యక్తులు సాగిస్తున్న ఈ దుష్ప్రచారాన్ని ఏ బాధ్యతగల ప్రభుత్వం తనకు పట్టనట్లు చూస్తూ వూరుకోదు. పత్రికాధిపతులకు, సంపాదకులకు నాదొక విజ్ఞప్తి. పత్రికలకు, ప్రభుత్వానికి మధ్య సహకార, సమన్వయాలు పెంపొందడానికిగాను వారు ప్రజాక్షేమాన్ని మాత్రమే దృష్టిలో వుంచుకొని విమర్శలు సాగించాలి.

రాజధాని నగరానికి వెలుపల ప్రకటింపబడే పత్రికలపైన గొప్ప బాధ్యతలున్నాయి. ఎక్కువగా చదువరులు వుండవచ్చు. అయినా అన్నీ నాగరికంగాను. రాజకీయంగాను వారికి స్వంత భావాలు వేరేవుండవచ్చు. కాని వారిభావాలు వ్యక్తిపరంగా వుండకూడదు తమ పత్రికలద్వారా సరియైన వార్తలనే ప్రచురించడానికి శ్రద్ధవహించాలి. కొన్ని సమయాలలో పుత్సాహంవుండి తెలిసితెలియక పత్రికా విలేఖరులు ఏవేవో వార్తలు ప్రకటిస్తారు. తర్వాత ఆ వార్తలు ఎంత మాత్రం పనికిరావని తేలుతుంది. అధికంగా ఊహించి అసత్య వార్తలు ప్రకటించడం వారి పత్రికల క్షేమానికే విరుద్ధమని నేను వారితో చెప్పుతూ వుండేవాడిని. రాష్ట్రమంతటా కల పత్రికా రచయితలు తమ మహత్తర కర్తవ్యాన్ని గుర్తిస్తారని, ప్రజలను విద్యావంతులనుగా చేయడంలో తమకు లభించిన మహదవకాశాన్ని కారవినియోగించగలరని చెప్పడానికి నాకెట్టి సందేహంలేదు.

పత్రికలలో ప్రకటించబడే అడ్వర్టైజ్మెంట్లను నిషేధించాలనే ప్రభుత్వ సూచనపై తీవ్రంగా వాదవివాదాలు చెలరేగుతున్నాయి. అసలు విజ్ఞానికి కొన్నాళ్ళక్రితం అతి సమర్థుడని పేరు పొందిన పత్రికా సంపాదకుడే నాకీ సూచన చేశారు. ఈ సందర్భంలో ప్రభుత్వం యిప్పుడే ఒక బిల్లు ప్రకటించింది. దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తర్వాత సెలెక్టు కమిటీ విచారణకు పంపిస్తారు. వారు ఆ బిల్లును అమూలాగ్రంగా పరిశీలిస్తారు. అడ్వర్టైజ్మెంట్లు ఎమ్మతోపాటు పత్రికలపై అమ్మకం పన్నును కూడా యింకా కొనసాగించాలా, లేదా అనే విషయంలో యింకా ఏ నిర్ధారణ జరగలేదు

ఈ సందర్భంలో కొందరు మద్రాసు పత్రికాధిపతులు తమ పత్రికలలో మంత్రుల శాసనసభ్యుల ప్రకటనలకు తావివ్వమని బెదిరించేవరకు వెళ్ళారు. ఈ వైఖరి చాలా ఆశ్చర్యకరంగా వున్నది. వీరికి ఉద్దేశం ఎందుకో నాకు బోధపడటం లేదు వారికి నాదొక వినతి ఇక్కడ ఎవ్వరికి సొంతదర్పా వాయించుకోవాలని లేదు పత్రికలు ప్రజలకోసం వుద్దేశింపబడినవని. తమ పత్రికలలో ఏ విషయం ప్రచురింపనా ప్రజాక్షేమాన్ని దృష్టిలో వుంచుకునే ప్రచురించాలి.

ఆంధ్రదేశంలోని వార్తాపత్రికల, తదితర మాస, పక్ష పత్రికల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేయగలిగినందుకు నాకు చాలా ఆనందంగా వున్నది. ఇచ్చట ప్రదర్శింపబడిన పత్రికల నన్నిటిని సేకరించిన నిర్వాహకులను అభినందించాలి. ఇది నిజంగా మంచి కృషి.

మన కవసరమైన పత్రికలు

ఆంధ్రదేశంలో విద్యాప్రబోధకాలైన పత్రికలెన్నో ప్రభవిల్లినాయి బ్రిటన్ అమెరికాలలోని ప్రముఖ పత్రికల ధోరణిలో నిర్మాణాత్మకమైన యోచనలకు దోహదమిచ్చే పత్రికలు యిప్పట మరికొన్ని రావాలని నా వాంఛ. కళాభ్యుదయం పట్ల ఆసక్తి కలిగి విద్యా వికాసాలకు దోహదమిచ్చే పత్రికలు మనకు కావాలి. ప్రజల జీవితానికి అత్యావశ్యకమైన రాజకీయ, ఆర్థిక సమస్యలను విపులీకరించి చెప్పే పత్రికలు కావాలి యువజనస్వాతంత్ర్యప్రవాహానికి మన సందేశం అందించడానికి ఇట్టి విద్యాప్రబోధకాలైన పత్రికలను ప్రారంభించడానికి మన కృషి తప్పనిసరి ప్రోత్సాహం కలిగిస్తుందని నేను ఆశిస్తున్నాను.

పరోక్షకృపాలు ... పత్రికా రచయితలు తామీ డబ్బుకు అమ్ముకుపోయి బాధ్యతారహితంగా వ్రాయడంగాని, ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడంగాని జరగకూడదు మునుముందు ప్రజల శ్రేయస్సును మాత్రమే దృష్టిలో వుంచుకొని కలిసి పనిచేస్తాం ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినవారినందరిని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

సమీక్షలు

వాణి: ఆలిండియా రేడియో తెలుగు కార్యక్రమాలను తెలిపే పక్షపత్రిక. వెల అయిదు అణాలు. సంవత్సర చందా 7-8-0. వలయువారు ఎగ్మూరులో వున్న ఆలిండియా రేడియో కేంద్రానికి వ్రాసి తెప్పించుకోవచ్చును. తెలుగుదేశంలో ఇతరత్రా కూడా దొరికే ఏర్పాట్లు చేయబడ్డాయి.

దేశదేశాలలోను విజ్ఞాన వ్యాపక సాధనాలలో రేడియో అగ్రగణ్యమైనదని అందరూ అంగీకరించిన విషయమే. విజయవాడలో తెలుగు రేడియో కేంద్రం స్థాపించడంతో తెలుగు నాట రేడియో శ్రవణం చాలా ఎక్కువైందనే చెప్పవచ్చు. అయినా రేడియో కార్యక్రమాలు అన్ని అట ఇంగ్లీషులోను, కొన్ని దేశభాషలలోనూ మాత్రమే ప్రచురింపబడుతూ వుండడంచేత తెలుగు మాత్రమే తెలిసిన ప్రజలకు ఎప్పుడు ఏకార్యక్రమం జరుగుతున్నదో తెలుసుకోవడానికి అంతగా అవకాశం లేక పోయేది.

ఇప్పుడు తెలుగులకు ప్రత్యేక రేడియో కేంద్రం రావడంచేత, తెలుగు నాట రేడియో శ్రోతల సంఖ్య హెచ్చు కావడంచేత, ఆలిండియా రేడియో వారు ఈ "వాణి"ని ప్రచురించ పూనుకున్నారు. ప్రతి పదిహేనురోజులకూ ప్రచురించబడే ఈ "వాణి" విజ్ఞానం, సారస్వతం, చిత్రలేఖనం వగైరా చతుష్షష్టికళలలో కోవిదులైన వారి ప్రసంగభాగాలతో విజ్ఞానప్రదములైన వ్యాసాలతో ఆయా కార్యక్రమాలలో పాల్గొంటున్న ప్రముఖుల ఛాయా చిత్రాలతో ఆకర్షణీయంగా వున్నది.

తెలుగు పోస్టుమన్ హెరాల్డ్

ఆల్ ఇండియా పోస్టుమెన్ లోయర్ గ్రేడ్ స్టాఫ్ యూనియన్ రాజమండ్రి బ్రాంచివారిచే ప్రచురించబడుతున్న మాసపత్రిక. విడి ప్రతిక నాలుగు అణాలు, సంవత్సర చందా రు. 3-0-0. సంపాదకులు: పాలకోడేటి సూర్యప్రకాశ రావు.

భిన్నమైన వృత్తులలో పనిచేస్తూ, ట్రేడ్ యూనియన్లద్వారా సంఘటితులౌతున్న వివిధ వర్గాలవారు నేడు స్వతంత్రంగా పత్రికలను నిర్వహించుకొంటూ, తమవర్గ శ్రేయస్సుకై కృషి చెయ్య బూనుకొనడం హర్షణీయం. తెలుగు నాడులో, పోస్టల్ శాఖలో పనిచేస్తున్నవారి తరఫున రాజమండ్రి శాఖవారు ఈ మార్గాన్నే అనుసరించి ఈ పత్రికను ప్రకటించారు, తపాలా పనివారి సమస్యలకు సంబంధించిన విషయాలను గురించి వ్యాసాలు, వార్తలు, ఇందులో ప్రచురింపబడినవి. వీటినిగురించి మాత్రమేకాక, ప్రజలకు అభిరుచి వుండే సాంఘిక, రాజకీయాది విషయాలనుగురించి కూడా రచనలున్ననాడు, పోస్టల్ వుద్యోగులకు మాత్రమేకాక, తక్కినవారికి కూడా పత్రిక ఆకర్షణీయమౌతుంది; సంపాదకుల ప్రయోజనం నెరవేరి, పత్రిక సార్థక్యం చెందుతుంది.

ఈ మొదటిసంచిక ఒక పుస్తకంవలె వున్నది కాని, పత్రికవలె ముద్రబడలేదు. మరింత సమర్థతతో సంపాదించిననాడు, ఈ లోపం తీరి, పత్రిక జనరంజకం కాగలదు.

పత్రికా సంపాదకుల స్థాయి సంఘ సభ్యులు

మద్రాస్, జూన్ 7—

ఇటీవల బెంగుళూరులో జరిగిన అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభలో మహాసభ స్థాయి సంఘ సభ్యులుగా క్రిందివారు ఎన్నుకోబడినారని శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్ (అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షులు) ప్రకటిస్తున్నారు.

శ్రీ కస్తూరి శ్రీనివాసన్ (ది హిందూ) శ్రీ రామనాథ్ గోయెంకా (ఇండియన్ ఎక్స్ప్రెస్) శ్రీ ఎస్. శంభుప్రసాద్ (ఆంధ్రపత్రిక) శ్రీ ఎ. ఎన్. శివరామన్ (దినమణి) శ్రీ హెచ్. ఆర్. మొహాని (సంయుక్తకర్ణాటక) మిస్టర్ జోకిమ్ ఆల్వా (ఫోరమ్) శ్రీ హెచ్. ఎమ్. జోషి (లోకశక్తి) శ్రీ ఎ. డి. మణి (హితవాద) శ్రీ పి. డి. ధవా (మహారాష్ట్ర) శ్రీ తుషార్కాంతిఘోష్ (అమృతబజార్ పత్రిక) శ్రీ సురేష్ సి మజుందార్ (హిందూస్థాన్ స్టాండర్డ్) శ్రీ బి. సేన్గుప్తా (యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా) శ్రీ బి. పి మిశ్రా (భారత్) డాక్టర్ నాదిన్ సేన్ (ఇండియన్ నేషన్) శ్రీ కాంత్ శాఖార్ (ఆర్యావర్త) శ్రీ దేవదాస్ గాంధి (హిందూస్థాన్ టైమ్స్) శ్రీ కె. దేశబంధు గుప్త (తేజ్) శ్రీ జె పి. కృపానిధి (ఇండియన్ న్యూస్ క్రానికల్) శ్రీ ఎస్. సదానంద్ (ఫ్రీప్రెస్ జర్నల్) మిస్టర్ హాటన్ (అజ్మల్ డెయిలీ) శ్రీ కె. శ్రీనివాసన్ (ఇండియన్ పార్లమెంట్)

స్థాయిసంఘం అధ్యక్షునిచే క్రింది ముగ్గురు సభ్యులుకూడా నామినేట్ చేయబడినారు.

మిస్టర్ ఐవన్ స్టీవెన్స్ (స్టేట్స్మన్), శ్రీ జె నటరాజన్ (ది ట్రిబ్యూన్) శ్రీ కె పి. కేశవమీనన్ (మాతృభూమి).

సెంట్రల్ ప్రెస్అడ్వయిజరీ కమిటీకి క్రింది సభ్యులు నామినేట్ చెయ్యబడినారు.

శ్రీ దేవదాస్ గాంధి, శ్రీ దేశబంధు గుప్త శ్రీ జె పి. కృపానిధి, మిస్టర్ జె. కె. కౌల్ (స్టేట్స్మన్). శ్రీ కె. నరేంద్ర డెయిలీ ప్రతాప్, శ్రీ పి. డి. శర్మ (యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా), మిస్టర్ హెచ్. ఎ. జావేరి

శ్రీ కె. శ్రీనివాసన్ (ఇండియన్ పార్లమెంట్) శ్రీ ఏ. డి. మణి గౌరవకార్యదర్శులుగాను, శ్రీ దేశబంధు గుప్త గౌరవ కోశాధికారిగాను నియమించబడినారు.

లాహోర్, జూన్ 8—

ఇదివరకే శిథిలమై కూలిపోవడానికి సిద్ధంగా వున్న షా హుమాయూ గేటుకు బదులుగా మరొకటి నిర్మించడానికి ఉత్తమమైన నమూనా యివ్వడానికి రెండువేల రూపాయలు బహుమానం ఇవ్వగలమని లాహోర్ నగరాభివృద్ధి సంఘం ప్రకటించింది.

కుష్టు ★ బొల్లి

మొదలగు సమస్త మేహ చర్మవ్యాధులకు చికిత్స గ్యారంటీ

రు. 1,000 బహుమానం

మా "ఆరాధ్య కుష్టురోగ సంహారిణి" గుణము లేదని రుజువుచేయువారికి వివరములకు తెల్లగు ఉచితము

జయరామ్ అండ్ కో., (రిజిష్టర్డు)

పసలపూడి, రామచంద్రపురం తాలూకా తూర్పు గోదావరిజిల్లా

సంజీవి బారు సబ్బు

SANJEEVI SOAP CO.,
(SANJEEVI HOUSE)
Telegrams "IMMORTAL" Post Box No 37
KAKINADA (East Godavari District)

నరిసిన వెంట్రుకలకు స్వస్తి

రంగులేవీ ఉపయోగించవద్దు. ఆయుర్వేద శాస్త్రరీత్యా సిద్ధపరచిన మా సుగంధ తైలాన్ని వాడండి. నరసిన వెంట్రుకలు నల్లబడతాయి ఇక నరిసిపోవు. ఈ సుగంధ తైలం మెదడుకు శక్తినిస్తుంది. మైకాన్ని, తలనొప్పిని పోగొడుతుంది. చూపుకు బలాన్నిస్తుంది. కొంచెం నెరసివుంటే రు. 2-8-0 వెలగల సీసాను వాడండి. అంతకంటె ఎక్కువగా నెరిసివుంటె రు. 3-8-0 సీసా. తల పూర్తిగా నెరిసివుంటే రు. 5-0-0 ల సీసా. గుణం ఇవ్వకపోతే డబ్బు వాపస్. వివరాలకు:
VISHWAKALYAN AUSHADHALOY (2)
Post Box No. 7895, Calcutta-12

ధరించండి

SAMSONS DRESSES

నారసింహ లేహ్యము
(బంగారు చేరినది)



మేహములు, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, పాలుమాలిక, మొదలగువాని నివారించి మిక్కిలి బలము, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు దాటును. 20 తులములు నప్పి రు. 3-4-0. వి. పి. చార్జి ప్రత్యేకం.

పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

బెంగాల్-నాగపూర్ రైల్వే

ప్రయాణాలు చేసేవారికి సౌకర్యాలు

రైళ్ళలో ప్రయాణంచేసేవారికి మంచినీరు దొరకని యిబ్బందిని తొలగించడానికిగాను, ప్రతి రైలు స్టేషనులోని ప్రయాణీకునికి మంచినీరు యివ్వడానికిగాను, ఈ వేసవికాలంలో ఈ క్రింది రైలు స్టేషనులలో, పదిమంది మంచినీరు పోసేవారిని (పగలు అయిదుగురు; రాత్రి అయిదుగురు) ఏర్పాటు చేయడం జరిగిందని యిందుమూలంగా తెలియజేస్తున్నాము.

వాల్తేరు.

కుర్దారోడ్.

ఈ స్టేషనులలో మంచినీరు యివ్వడంలో ఏ విధమైన లోటుపున్నా, తగిన చర్యలు తీసుకొనడానికి డిస్ట్రిక్టు కమ్మర్షియల్ ఆఫీసరుకు, కుర్దారోడ్, గారికి వెంటనే తెలియజేయాలి

కమ్మర్షియల్ ట్రాఫిక్ మేనేజరు,
బి. ఎన్. రైల్వే.

ఇండియా ప్రభుత్వం ఇండస్ట్రీ సప్లయిశాఖ

ప్రకటన

ఇండియన్ రబ్బర్ బోర్డు ఆధిపత్యం క్రింద కొట్టాయమ్లో (తిరువాన్కూర్) రబ్బర్ ప్రొడక్షన్ కమీషనర్గా పని చేయడానికి అభ్యర్థులు కావాలి. ఆధునిక పద్ధతులపై ముడి రబ్బరును ఉత్పత్తి చేసే విధానాన్ని గురించి, పరిశ్రమల నిర్వహణను గురించి అనుభవం కలిగివున్న వారే దరఖాస్తులు పంపుకోవాలి. ఇండియా రబ్బరు పరిశ్రమకు సంబంధించిన సమస్యలు క్షుణ్ణంగా తెలిసివున్నవారు అయితే చాలా మంచిది.

2. ఈ ఉద్యోగానికి అభ్యర్థిని ఇండియా ప్రభుత్వమే నియమించ నున్నప్పటికీ ఈ ఉద్యోగం మాత్రం గవర్నమెంట్ ఉద్యోగం కాదు. ఈ ఉద్యోగం చాలాకాలం వుండవచ్చు. ఎన్నుకోబడిన అభ్యర్థి ముందు మూడు మాసాలవరకు ప్రొబేషన్మీద పనిచేయాలి. జీతం రు. 1000-100-1500. తగినవారికి హెచ్చుమింగ్ స్కేల్లో ఆరంభంలోనే ఎక్కువ జీతమివ్వవచ్చు. పోస్టు చేయగల నియమావళి ప్రకారం ప్రావిడెంట్ ఫండు సౌకర్యం కలదు.

3. 1949 జూన్ 30 వ తేదీలోగా సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ సప్లయి, డిస్పాచ్ నార్త్, న్యూఢిల్లీకి దరఖాస్తులు చేరాలి.



రూపవాణి

కళకు ప్రాధాన్యం లేని చిత్రాలు

ఇటీవల చలనచిత్రాలపై ఎక్కడ ఎవరు విమర్శించినా, వ్యాఖ్యానించినా, ప్రస్తావించినా "కళ" అనేది ఏ చిత్రంలోను మచ్చుకైనా కనిపించడంలేదుగదా అనే అంటున్నారు.

దేశంలో సాలుకు 250నుంచి300 లకు మధ్యగా ఇప్పటికీ చిత్రాలు తయారౌతున్నాయి. ప్రజలు చూస్తున్నారు. బాగుంటే మెచ్చుకుంటున్నారు. బాగుండకపోతే తిడుతున్నారు.

చిత్రాలను స్థూలంగా చూసి అక్కడక్కడ బాగోగులను గురించి తమకు తోచిన నిర్ణయం ఏదో చేస్తున్నారేగాని, ప్రజలువిమర్శదృష్టితో చిత్రాలను చూడడంలేదు. కళాదృష్టితో చిత్రాలను పరిశీలించడంలేదు.

కనుకనే నిర్మాతలకు "కళ"గాక, "వినోదమే" ప్రధాన లక్ష్యమయింది.

చలనచిత్ర నిర్మాణం అపూర్వమైనకళ. వాస్తవికతను, అమూతకల్పనతో జతపరచి, హృదయాలలో గాఢంగా హత్తుకుపోదగువిధంగా ప్రేక్షకుల చిత్తాలను ఒక ఉన్నతస్థాయికి గొనిపోయే ఈ మహత్తర సాధనం నేడు నూరింట 90 సందర్భాలలో దుర్వినియోగ పడుతున్నదని అనేకులు వాపోతున్నారు.

నిజానికి "కళ"కు ప్రాధాన్యమిచ్చి, ఈనాడు చలనచిత్రాలు తయారుచేసేవారు ఎంత మంది వున్నారని ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం కష్టం.

నేటి ఫిల్ముల దుస్థితికి బాధ్యులెవ్వరంటే "నిర్మాతలే"నని ప్రసిద్ధ ఫిలిం దర్శకుడు శ్రీ పి. సి. బారువా అన్నాడు.

శ్రీ బారువా ఈ సందర్భంలో అన్నదిది.

"ఇటీవల విడుదలయిన చిత్రాలను దేనిని తీసుకొనండి. అధ్వాన్నంగానే వుంటోంది. దీనికి కారణం ఏమిటి? చలనచిత్రాలు ఈనాడు ఇంత అన్యాయకరంగా తయారుకావడానికి బాధ్యులెవరు? దీనికి ఒకటే సమాధానం. నిర్మాతల మన ప్రవృత్తి మారింది.

"అసలు చలనచిత్రాలన్నా - వాటిలో నటించే నటీనటులన్నా ప్రజలు మూతి విరిచిన రోజులు ఎన్నో వున్నాయి. ఆరోజులలో మనం - నిర్మాతలం, టెక్నీషియనులంకూడా కలిసిమెలిసి ఏకాభిప్రాయంతో "కళ" ప్రధాన లక్ష్యంగా కష్టపడి పనిచేశాం. మన కష్టానికి ఫలితంగా ఉత్తమ చిత్రాలు—అపూర్వ కళాఖండాలని జోహారులు చెయ్యదగ్గవి తయారైనాయి. డబ్బూ, కీర్తి కూడా వాటంతటవాటే వచ్చాయి. అంతా సంతోషించారు. డబ్బు ఎక్కువగా సులభంగా చేతికి రావడానికి చలనచిత్రాన్ని మించిన సాధనం లేదని నిర్మాతలు కనిపెట్టారు. సులభంగా సొమ్ము సంపాదించగోరారు. "కళ"కు స్వస్తి చెప్పారు. "ధనానికి" ప్రాధాన్యం ఇచ్చారు. తత్ఫలితంగానే "చెత్త" చిత్రాలు అనేకం తయారౌతూ వున్నాయి. దీనికి నిర్మాతలే బాధ్యులు కాదంటే ఋజువు చెయ్యండి."

బారువా చెప్పింది నిజంకాదని ఎవరూ అనలేరు.

ఉత్తమ చిత్రం దానంతట అదే డబ్బును, పేరును గొనివస్తుంది. శాంతారాం తయారుచేసిన "రామ్‌జోషి" చిత్రాన్ని తీసుకోండి.

"అది పేరును-పేరుతోపాటు ద్రవ్యాన్నికూడా ఆర్జించి పెట్టిం"దని శాంతారాం స్వయంగా ఒప్పుకొన్నాడు.

"చంద్రలేఖ" తీసుకోండి. నిజానికి "చంద్రలేఖ" చిత్ర నిర్మాణానికి రెండు సంవత్సరాలు పట్టింది. ఎంతోడబ్బు వ్యయమయింది. అయితే నిర్మాతలు ఒకలక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని, దానిని సాధించడానికి విపరీతమైన కృషిచేశారు. అది ఈనాడు దేశంలో పొందుతున్న ఘనవిజయాన్ని చూసి నిర్మాతలు నిశ్చేష్టులౌతున్నారేకాని—అటువంటి చిత్రాల నిర్మాణానికి చేసిన ప్రయత్నం ఏది?

నిర్మాతలు వ్యాపార సరళిలోనే చిత్ర నిర్మాణానికి ఎప్పుడైతే పూనుకొన్నారో "కళ" కోసమే జీవితాన్ని అంకితం చేసిన టెక్నీషియనులు కూడా తమ ఉదరపోషణకోసం తమ ఆదర్శాలకు స్వస్తి చెప్పవలసి వచ్చింది

బ్రిటన్, హాలీవుడ్‌లలో విఖ్యాత దర్శకులు చిత్రం నిర్మించడానికి కోరిన వ్యవధినిచ్చి—అగుడువుకో చిత్రంపూర్తికావడానికి, ఒక షెడ్యూల్‌ను నిర్ణయించి, దానిపైనే పబ్లిసిటీ, విడుదల సన్నాహాలు చేసుకుంటారు.

మనదేశంలో నో— నూటికి కోటికి ఒకరిద్దరు తప్పితే, "ఇంతకాలంలో- ఇంత మొత్తం మించకుండా చిత్రం తయారుచేసి ఇవ్వగలరా" అనే నిర్మాతదర్శకుని ప్రశ్నిస్తారు.

దేశం మొత్తంమీద పెక్కుమంది నిర్మాతలు ఈ పద్ధతి నవలంబించడంవల్లనే—పరిశ్రమకు 40 ఏళ్ళు గడిచినా అనిశ్చిత పరిస్థితి తప్పింది కాదు. తక్కువ ఖర్చులు, ఎక్కువ లాభాలు ఆర్జించడానికి నిర్మాతలుచేస్తూవచ్చిన ప్రయత్నాలు ఈనాడు విషమవ్యూహం ధరించినది—అసంపూర్తిగా పడివున్న చిత్రాల సంఖ్యనుబట్టే తెలుస్తున్నది.

కళదృష్ట్యా విశిష్టమైన చిత్రాలే చివరికి నిలుస్తాయి. చౌకబారుచిత్రాలు చౌకబారు అర్థనవేచేసి నిర్మాతలకు పశ్చాత్తాపాన్నే కలిగిస్తాయి.

ఇప్పుడైనా మి.చిపోలేదు. నిర్మాతలు పుడోకిన్ అన్నట్లు"అనేకకళకుల మధురసమ్మేళన" మనదగిన చలనచిత్రాల మహోత్కృష్టతను ప్రజలు గ్రహించి ఆనందించి విజ్ఞానవికాసం పొందదగు విధంగా చిత్రాలను తయారుచేసి సత్ఫలితాన్ని సాధించవచ్చు.

—రాధాకృష్ణ

"గృహస్థి" చిత్రంలో శ్రీమతి కులదీప్

చిత్రజగతి

శ్రీ రేణుకావారు "కుమ్మరి మొల్ల" వితంజీ చిత్రంగా తయారు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

• • •

శ్రీ సాధన ఫిలింస్‌వారి "సంసారం" చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం కానున్నది శ్రీ నాగేశ్వరరావు శ్రీమతి లక్ష్మీరాజ్యం ప్రధాన భూమికలు నిర్వహిస్తారు. దర్శకుడు శ్రీ ప్రసాద్.

బాలానందం

నరేంద్రుని జైత్రయాత్ర

శ్రీ చింతలపూడి వెంకటేశ్వరరావు

అవంతీరాజ్యమును విక్రముడను వరాక్రమశాలి పరిపాలిస్తువుండేవాడు. ఆ రాజ్యముసర్వసంపదలకు, సమస్తకళలకు ఆలవాలమై సుఖసౌఖ్యములతో అలరారుచుండెడి. విక్రమునకు చాలకాలమునకుగాని సంతానప్రాప్తి లేదు. చివరకొక పుత్రుడు దేదీప్యమాన దేహచ్ఛాయతో ఉద్భవించాడు. ఆతనికి నరేంద్రుడని నామకరణము చేశారు. నరేంద్రుడు దినదిన ప్రవర్ధమానమగుచూ, పురాణ భారతాది గ్రంథములందు, ఇతిహాసములందు శరవిద్యయందు సాటిలేని మేటి తనయు డనిపించుకొన్నాడు.కుమారుని విజ్ఞాన చైతన్యమునకు తండ్రి మురిసిపోయాడు, నరేంద్రుడు పెద్దవా డయ్యాడు.

తండ్రి కుమారుని పిలిపించి, "నాయనా! సమస్త విద్యలయందు మంచి ప్రావీణ్యతను పొందితివి కాని రాచకార్యములందు ఉత్తీర్ణుడు కాలేదు. నీవు దేశయాత్రలుచేసి, ఆయాదేశములందు జరుగు ప్రతివిషయము తెలుసుకొని రాజ్యాభిషిక్తుడవు కావలసియున్నాడవు!" అని చెప్పి కొంతధనమును, పంచకళ్యాణి గుఱ్ఱమును యిచ్చి పంపించాడు.

నరేంద్రుడు రాత్రింబవళ్ళనక, దేశపర్యటన చేస్తూ, ఒక మహారణ్యములోనికి ప్రవేశించే సరికి, నాల్గుదిక్కులు రేచీకటులు కమ్మి, మార్గము గమ్యగోచరమయింది. కేసర, శార్దూలముల బొబ్బరింతలు, ఏనుగుల ఘీంకారములు తప్ప మరొక శబ్దమును అరణ్యములో వినుపించుటలేదు. ఆ చీకట్లను చీల్చుకుంటూ నరేంద్రుడు అరణ్యాంతమునకు జేరుకొన్నాడు.అచ్చటొకజ్యోతి మిణుకు, మిణుకుమని వెలుగుచుండెను. ఆప్రదేశమునకు నరేంద్రుడు సమీపించగా అచ్చట ఒక ముదుసలి సుందరమైన వస్త్రములు ఉతుకుచున్నది.

నరేంద్రుడు ఆమెతో "అమ్మా! ఈ అరణ్యంలో వంటరిగా వుతుకుతున్న ఆ వస్త్రము లెవరివో తెలిపెదవా?" అని ప్రశ్నించాడు. అంత ఆమె "నాయనా! ఈ వస్త్రాలు దేవకన్యవి.ఆమె ఈ సమీపములోనే ఒక దానిమ్మఫలమునందు నివసించుచున్నది!" అని చెప్పి ఆదేవకన్యవుండు వుద్యానవనమును చూపించింది. నరేంద్రుడు తిన్నగా ఆవనమున సమీపించి, దానిమ్మవృక్షము కడకు వెళ్ళాడు. అచ్చట ఒక పెద్దసర్పముల వుటవుండెను. నరేంద్రుని శబ్దము వినిపించిన వెంటనే, సర్పరాజము, పడగవిప్పి, బుసలు కొడుతూ బయటకు వచ్చింది. నరేంద్రుడు ఒరలో వున్న కత్తినిదీసి, ఆసర్పరాజకుత్తుకను కత్తిరించి, ఫలమును కోసి, ప్రయాణము సాగించాడు

సూర్యుడు ఉదయించగానే నరేంద్రుడు ఒక పట్టణముచేరుకొని, ఆ పట్టణమునందు ఒక సత్రమున బస తీసుకొన్నారు. ప్రయాణ బడలికచే, తన వస్త్రములుదీసి, చిన్న కునుకు తీయుచుండెను. దానిమ్మఫలములో నున్న చిన్నది దాహముగా నుండుటచే నిజరూపము ధరించి బయటకు వచ్చింది. ఆ సత్రముకద్ది బయటనున్న ఒక బావివద్దకు వెళ్ళగా అచ్చటొక అంధురాలు ఏడ్చుచున్నది.

దేవకన్య ఆమెనుద్దేశించి. "అమ్మా! ఎందుల కిట్లు విలపించుచుంటివి. ఎవరైనా ఏమన్నా అంటిరా? లేక కొట్టిరా? అని అడుగగా ఆమె "నన్నెవరు కొట్టలేదు. నాజీవితంలో ఒక కోర్కె వున్నది. అదెట్లు నెరవేరుతుందా అని ఆలోచించాను. కాని ఏఆలోచన తోచలేదు. అందు కిట్లు ఏడ్చుచున్నాను!" అని మరీ బిగ్గరగా ఏడ్వసాగింది.

ఆమె తెలివితక్కువ తనమునకు దేవకన్య నవ్వి, "ఆ కోర్కె చెప్పిన సాధ్యమైనంతవరకు నెరవేర్చెదనని అన్నది అంత ఆ గ్రుడ్డిది "నీవు ధరించిన దుస్తులు నాకిచ్చి నాదుస్తులు నీవుధరించు అప్పుడు మనలో ఎవరు అందంగా వుంటారో చూడాలని వుంది" అని తన కోర్కెను వెలిబుచ్చింది. ఉభయులు వస్త్రములు మార్చుకొని, నూతిలో వారి సౌందర్యమును చూచుకొనుచుండిరి. గ్రుడ్డిది దేవకన్య అందాన్ని సహించలేక, ఆ అమ్మాయిని నూతిలోనికి పడవేసింది. మేడ్యంగులో గ్రుడ్డిది నరేంద్రునికడకు జేరుకొంది. అప్పుడే నిద్రనుంచి మేల్కొనిన నరేంద్రుడు ఆమె ముఖమును పరీక్షించకుండా ఆ సుందరమైన దుస్తులు చూచి, ఆమె నే దానిమ్మఫలములోని చిన్నదిగ యెంచుకొన్నాడు

బావిలో పడిన దేవకన్య ఒక పెద్ద తామర పుష్పముగ మారి అందచందమున శోభిల్లింది నగరములోనుండలి జనులు ఆ పుష్పరాజమును తీయుటకు ప్రయత్నించారు. కాని, వారి ప్రయత్న ములు ఫలించలేదు ఆవార్త నరేంద్రునకు తెలిసినది. నరేంద్రుడు బావివద్దకు వచ్చి, బావిలో తొంగిచూడగా, ఆపద్మము పైకివచ్చి చేతికందింది. అతడా పుష్పమును తీసుకొని దేవకన్య అనుకొనుచున్న అంధురాలికిచ్చింది ఆ పుష్ప వృత్తాంతము తెలిసియున్న ఆగ్రుడ్డి దా పుష్పమును ముక్కలుగా త్రుంచి పెరటిలో విసరగొట్టింది ఆ ముక్కలు మామిడిచెట్లుగా మారి, ఫలములతో విరాజిల్లెను. ఆమార్గాన పోవుచున్న నరేంద్రుని సేవకుడు ఆ మామిడి ఫలము నొకటి కోసి, తన భార్యకిచ్చాడు

సేవకుని భార్య ఆ ఫలమును కోయగా అందుండి ఒక చిన్నదిశతకోటి విద్యుద్దీపములవలె ప్రకాశించుచు ప్రత్యక్షమయింది. వీరు ఆశ్చర్యపడి, ఒక మడిమువరకు తెలుకొనలేదు ఈ వార్త గ్రుడ్డిదానికి తెలిసింది. ఆ దేవకన్యను ఏ విధంగానైనా చంపి, రాజునూధుని వివాహము జేసుకోవలెనని యత్నించి ఒక ఉపాయము ఎన్నింది. తనకు తలనొప్పి బాధ ఎక్కువగా నున్నదని, ఆ బాధను నివారించుట కొకకన్య రక్తము కావలెనని నరేంద్రునకు వర్తమానము పంపింది. నరేంద్రుడు తక్షణమే సేవకులను పంపించాడు. వారా దేవకన్యను అపహరించి. ఒక అరణ్యమునకు తీసుకొనిపోయి అచ్చటామెను ఏ మొండమునకో మొందెటు ఖండించి, రక్తమును తీసుకొనివెళ్ళారు

దేవకన్య తల ఒక దేవాలయముగాను, పొట్ట ఒక చిన్నకోలనుగాను, కాళ్ళు చేతులు స్తంభాలుగాను, రెండు నేత్రములు రెండు చలువలుగాను మారాయి. ఒకనాడు నరేంద్రుడు వేటకై అరణ్యమునకు వచ్చాడు. వేటాడి, అలసియుండుటచే ఆ కొలను సమీపముననున్న చెట్లక్రింద విశ్రాంతి దీసుకొన్నాడు అప్పుడు చెట్టపై రెండు చిలుకలు దానిమ్మలో నివసిన్నదాని వృత్తాంతము, నరేంద్రుని తెలివితక్కువ తనమును, ఆగ్రుడ్డిదాని ద్రోహము పూసగ్రుచ్చినట్లు చెప్పుకొనుచున్నాయి. నరేంద్రుడు చిలుక పలుకులకు విచారించుచుండగా, ఆ దేవాలయము శిరస్సుగా, కోలను ఉదరముగా, స్తంభాలు కాలుచేతులుగా, చిలుకలు నేత్రములుగా మారి, అవి అన్నీ కలసి, మామూలు దేవకన్యగా మారాయి. నరేంద్రుడు పరుగునవచ్చి ఆమెను తానుజేసిన తప్పులకు క్షమాపణ వేడుకొన్నారు. నరేంద్రుడు, దేవకన్యను గుఱ్ఱముపై నెక్కించి. సత్రమునకు దీసుకొని వెళ్ళాడు. అతడు గ్రుడ్డిదాన్ని పిలిపించి, మరణదండన విధించగా, దేవకన్య "ఈ గ్రుడ్డిదిజేసిన వాపమునకు ఆమెయే కృశించి నశించును విడిచిపెట్టుము" అనిచెప్పి విడిపించింది

నరేంద్రుడు దేవకన్యతో స్వరాజ్యమునకు చేరుకున్నాడు. కుమారుని రాకకై ఎదురుచూస్తున్న విక్రముడు వారిరువురికి వైభవంగా వివాహము చేశాడు. కుమారునికి పట్టముగట్టి ఆనందించాడు నరేంద్రుని పరిపాలన దేశమునకు తరని వన్నె తెచ్చింది.

పత్రికారచయితల ధర్మానుశాసనం

స్వార్థపరులు ప్రవేశించకుండా తగు కట్టుదిట్టాల ఆవశ్యకత

విజయవాడలో శనివారం ఉదయం జరిగిన ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సంఘ ఐదవ మహాసభకు అధ్యక్షత వహించిన "ఇండియన్ రిపబ్లిక్" పత్రికా సంపాదకుడు శ్రీ చాపలి వెంకటహనుమంతరావుగారు చేసిన ఉపన్యాసాన్ని ఇక్కడ వ్యాసరూపంలో ప్రకటిస్తున్నాము—ఎడిటర్.

నాలుగేళ్ళ క్రితం శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గారి అధ్యక్షతను జరిగిన మహాసభను ప్రారంభోత్సవం చేసే భాగ్యంపట్టింది.

నాటికి తిరిగి నేడు వార్షిక సమావేశ మంటూ జరగడం, దీనిని బట్టి ఆంధ్ర జర్నలిస్టులకు మహాసభలు జరపడం ఏడుస్తూ ఏ వాటి గద్దె వున్నదీ తెలుస్తునే వున్నది. నాలుగేళ్ళ కొకసారి వార్షిక సభలు జరుపుకునే పక్షంలో మనం సాధించ గలిగిన ప్రయోజన మంతగా ఉండదు. తప్పు లెంచడం కోసం నేనీ మాట చెప్పడం లేదు.

"జర్నలిస్టుల ఫెడరేషన్‌లో యిప్పటి కంటె యింకా ఎక్కువ మందికి ప్రాతినిధ్యం ఉండాలి

జర్నలిస్టులలో అనేక మందికి ప్రాతినిధ్య మున్నప్పుడే మహాసభలో చేసే తీర్మానాలకు ఎక్కువ విలువ ఉంటుంది. అంతేకాదు ఈ దేశంలో జర్నలిస్టులు సుసంఘటితులు కాలేదని చెప్పాలి

ప్రభుత్వానికి ఉన్న సంఘబలం మనకు లేదు, ముఖ్యంగా తెలుగు జిల్లాల జర్నలిస్టుల సంఘం మరీ అసంతృప్తికరంగా పనిచేస్తున్నదని చెప్పక తప్పదు

"మనకు రెండే తెలుగు దినపత్రికలున్నవి. మూడు, నాలుగు ఇంగ్లీషు వారపత్రిక లున్నవి. ఇవి అధికంగా బాగా నడుచుకున్నవి. ఇవిగాక తెలుగు మాసపత్రికలు, పెక్కు మాసపత్రికలు ఉన్నవి. ఈ రాష్ట్రంలోను, యితర ప్రాంతాలలోను వారాపత్రికలలో, వారపత్రికలలో పనిచేసే వారేగాక అనేక పత్రికలకు జిల్లాలనుంచి వార్తలు పంపుతుండే విలేఖరులుకూడా ఉన్నారు. పెక్కుమంది ప్రాతినిధ్యంతో బలీయమైన సంస్థను నిర్మించడానికి మనకు కావలసినంత అవకాశమున్నది. సంస్థకు బలంచేకూరినదో జర్నలిస్టు వృత్తిలో అనేక సౌకర్యాలు కల్పించడానికి జర్నలిస్టు వృత్తి నవలంబిస్తున్నవారిలో పరస్పర సౌహార్దాన్ని పెంపొందించడానికి సాధ్యమవుతుంది.

"మనసంస్థ యింకా బాల్యదశలోనే ఉన్నది. సంస్థను విస్తృతం చెయ్యడానికి, దృఢంగా నిర్మించడానికి చెయ్యవలసిన పనియెంతో ఉన్నది. అన్నిటికంటె ముందుగా చెయ్యవలసినపని సంఘాన్ని బలీయంగా చెయ్యడం. ఇది అతి ముఖ్యమైన పని. తెలుగు జర్నలిస్టుల అసోసియేషన్‌తో సంబంధంఉన్న ప్రతిజర్నలిస్టు యిందుకు పూనుకోవాలి వచ్చే సంవత్సరం అసోసియేషన్ కార్యకర్తలు ప్రతి ఒక తెలుగు పత్రికా రచయితను— తెలుగు పత్రికలతోగాని ఇంగ్లీషు పత్రికలతోగాని. దిన పత్రికలతోగాని వార,మాస పత్రికలతోగాని ఏ విధమైనసంబంధం కలిగివున్నారు—ఈ అసోసియేషన్‌లో సభ్యునిగా చేర్పించాలి.

"అసోసియేషన్‌వారు తరుచు సమావేశమవుతూండాలి. వృత్తికి సంబంధించిన వివిధ విషయాలను గురించి చర్చిస్తుండాలి జర్నలిస్టు వృత్తిలో వున్నవారికి జర్నలిజమ్‌ను గురించి అవసరమైన సలహాలు యివ్వగలుగుతుండాలి. ఆంధ్ర జర్నలిస్టు లందరికి ప్రాతినిధ్యం వహించి విశిష్టమైన ప్రతిపత్తిని పొందేట్లు ఈ అసోసియేషన్‌ను పునర్నిర్మాణం చెయ్యాలి.

అన్నిటికంటె ముందుగా చెయ్యవలసిన ఈ పనిని నిర్వహించడానికి అసోసియేషన్‌వారు తెలుగు జిల్లాలలోని జర్నలిస్టులందరి సహకారం జర్నలిజం యందు అభిమానంగలవారి తోడ్పాటు పొందవచ్చు.

"ఇటువంటి మహాసభలో జర్నలిజమ్ వృత్తిగా పెట్టుకున్నవారి స్థితిగతులనుగురించి పర్యాలోచించక తప్పదు ఆంధ్ర జిల్లాలలో జర్నలిస్టులు అనేక ప్రాంతాలలో దూరదూరంగా ఉన్నారు వారికి పరస్పర సాన్నిహిత్యంలేదు. వారివారి స్థితిగతులనుగురించి కొత్తగా తెలియదు. ఇండియాలోనే పత్రికా రచయితలు సుసంఘటితులు కానప్పుడు తెలుగు దేశంలో మన సంస్థ యింకా వెనుకబడివుండడంలో ఆశ్చర్యంలేదు. అందులు స్వరాష్ట్రం లేకపోవడం కూడా యిందుకు ఒక ముఖ్యకారణం.

"ఆంధ్రదేశంలోని జర్నలిస్టుల సంఖ్యా వివరాలను సేకరించి, దినపత్రికలలో, వార, పక్ష, మాస పత్రికలలో పనిచేస్తున్నవారి స్థితిగతుల వివరాలను తెలుసుకోడానికి మహాసభ ఒక ఉపసంఘాన్ని నియమించవలసిందని సూచిస్తున్నాను. ఏ ప్రయోజనాన్ని సాధించడానికి గాని, ఏ సమస్యను పరిష్కరించడానికి గాని, ఏ కృషి చెయ్యడానికి గాని ముందు ఈ పని జరగడం ఆవశ్యకరం.

వివిధ రంగాలలో కృషిచేస్తున్న మన సోదర పత్రికారచయితలు తమవిధినిర్వహణ ఎట్టి ప్రమాణాలను అనుసరిస్తున్నారో అది దేశంలో ఇతర ప్రాంతాలలో అనుసరిస్తున్న ప్రమాణాలకు ఎంతవరకు సరిపోయి ఎక్కడెక్కడ మనం అభివృద్ధి పొందవలసియున్నదో తెలుసుకోడానికి ఈ కృషి విశేషంగా తోడ్పడ గలదు.

తెలుగు భాషలో, యితర రాష్ట్రాలలోని ప్రాంతీయ భాషలలో కొత్త పత్రికలను త్వరత్వరగా స్థాపించే లక్షణం విశేషంగా ఉన్నదని నా అభిప్రాయం. ఇదే పరిస్థితి వాంఛనీయమే అయినా యిందువల్ల ఎవరు పడితేవారు పత్రికా సంపాదకులు కావచ్చునని, పత్రికలు ప్రారంభించవచ్చునని భ్రమించే అవకాశం వున్నది.

"ప్రజలందరి అభిమతముగాని, కొన్ని వర్గాలవారి అభిమతముగాని తీర్చే పక్షంలో క్రొత్త పత్రిక లెన్నివచ్చినా అభ్యంతరంలేదు. నాలుగు డబ్బులు చేతపట్టుకొని పత్రికలను నడపగలమని ప్రతివారు ఈవృత్తిలో ప్రవేసించి దాని గౌరవాన్ని తగ్గించడానికి ప్రయత్నించడం జర్నలిజమే జీవితావలంబనంగాగల మనంమాత్రం సహించడం తగదు ప్రజాభిప్రాయ నిర్దేశకులు. జర్నలిస్టు అనబడే వశివ్యక్తికి కొన్ని విధులు, బాధ్యతలు కలవు.జర్నలిస్టు తనబాధ్యతను స్వతంత్రంగా నిర్వహించడానికి కొంతశిక్షణ, జ్ఞాన సంపద అవసరం. మనవృత్తి హీనం కానివ్వకూడదు.

అంటే మనం వృత్తి కొన్ని ప్రమాణాలను ఏర్పరచుకొని వాటిని అనుసరించా లన్నమాట ఈ సందర్భంలో బెంగుళూరులో జరిగిన అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభలో ఆమోదింపబడిన తీర్మానాన్ని ప్రస్తావింప దలచాను. పత్రికా రచయితల ధర్మాలను నిర్వచించడానికి శ్రీ దేవదాస్‌గాంధీ, శ్రీ పి. ఆర్. శ్రీనివాసన్, శ్రీ శరీనేన్, ఎ. డి. మణిగారలతో ఒక ఉపసంఘం నియమింపబడింది, సెప్టెంబర్ 1 వ తేదీనాటికి ఈ ఉపసంఘం తన నివేదికను అందచేయాలి. అఖిలభారత పత్రికా సంపాదకుల సభవారు దానిని ఆమోదించిన తరువాత ఈ సభవారుకూడా దానిని గురించి ఆలోచించవచ్చు. అవసరమైతే అందులో కొన్ని మార్పులుకూడా చేసుకోవచ్చు. ఏమైనా ఇలాంటి నియమావళి ఉండవలసిన ఆవశ్యకత నేడు చాలా హెచ్చు అనడం నిర్వివాదం ఇలాంటిది లేకుండా ఏ వృత్తి కూడా సక్రమంగా అభివృద్ధి చెందజాలదు.

అయితే కొత్తపత్రికలను ప్రారంభించడంలో ఒక పరిమితి వుండాలని సూచించడం నా అభిమతంకాదు ఇది వాంఛనీయము కాదు ఆచరణసాధ్యమూకాదు. కాని జర్నలిస్టులుగా మనకు కావలసిందేమంటే పత్రికారచయితలు, పత్రికా సంపాదకులు కాదలచుకున్న వారు తమ విద్యచేత, వివకంచేత, ఇతరులచేత ప్రజాభిప్రాయాన్ని కొత్తరీతులలో మలచే మన వృత్తికి వన్నె తేగలిగిన సమర్థులుగావుండాలనిమాత్రమే. అంతేకాదు, కుక్కగొడుగులవంటి పత్రికలు విశేషంగా బయలుదేరడంవల్ల పత్రికా రచయితల అభ్యుదయం కుంటుపడుతుంది. లేని పరిస్థితుల ప్రాబల్యానికో, లేక కొందరు వ్యక్తులదయాదాక్షిణ్యాలకో వారు బలైపోకుండా తగు జాగ్రత్త వహించాలి. పత్రికారచయితలలో విశేషంగా ప్రచారం చెయ్యడంవల్ల ఇప్పుడు నేను ప్రస్తావించిన ప్రమాదకర పరిస్థితిని చాలవరకు అరికట్టవచ్చు. మన వృత్తి గౌరవాన్ని జర్నలిస్టుల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కాపాడగలగడమే కాకుండా ఉద్యోగాలు భద్రంగా వుండేటట్టుకూడా చేయవచ్చు. మనదేశంలో జర్నలిజం వృత్తినిరోధమైన మహాసంప్రదాయాలపై అభివృద్ధి పొందేటట్లు చెయ్యవచ్చు.

అందువల్ల ఈ వృత్తిపావిత్ర్యాన్ని కాపాడడమే కాకుండా, కేవలం న్యాయమైన పత్రికారచన ఆశయాలలోనే కాకుండా ఇతర ఆశయాలతో వచ్చేవారు ఈ వృత్తిని చేపట్టకుండాకూడా నిరోధించవచ్చు.

ఈ మహాసభలో సభ్యులుగావున్నది కేవలం వార్తాపత్రికల సంపాదకులే కాదు. జిల్లాలలో పత్రికా విలేఖరుల వార్తాపత్రికల మేనేజర్లు, వారపత్రికల సంపాదకులు వీరందరూ కూడ సభ్యులుగావున్నారు. వీరందరికి సంబంధించిన కొన్ని సమస్యలను ఇక్కడ ప్రస్తావించ దలచుకున్నాను. సర్వసాధారణంగా వాస్తవిక వార్తలకోసం వార్తాపత్రికలు విలేఖరుల పైననే ఆధారపడివుండడం సహజం. వార్తాపత్రికల ప్రచారానికి, నిజమైన వార్తలు ప్రచురించబడడానికి బాధ్యులు, అందువల్ల వీరిబాధ్యత అపారమైనట్టిది. కాగా వారు విధి నిర్వహణంలో అప్రమత్తులుగా వుండాలి. వార్తలను సేకరించడంలో మెళుకువనాన్ని, ఆయాపత్రికలకు పంపడంలో బాధ్యతాయతమైన వివక్షణాశక్తిని వారు ప్రదర్శించవలసివున్నది. అందరికంటె ముందుగా వార్తలను పంపాలనే కౌతుకం ఉండడం సహజమేకాని,తాముపంపినవార్తలు నిజమైనవని మాత్రమే నమ్మకంతో తగు జాగ్రత్త తీసుకోవాలి. ఈ సందర్భంలో సత్యనిష్ఠయే పత్రికా రచయితల పరమధర్మంకావాలి. ఏ పత్రికకు అయినా ఘనమైన వార్తలను సకాలంలో ప్రచురించడంపైననే దాని ప్రతిష్ఠ ఆధారపడివుంటుంది.

ఇక వార,మాసపత్రికలకు సంబంధించినవారికి ఒక చిన్న సలహా చెప్పదలచాను. ప్రజాబాహుళ్యంలోవున్న క్షుద్రవాంఛలను సంతృప్తిపరచి తమ పత్రిక ప్రచారాన్ని పెంపొందింపచేసుకోవాలనే కోరిక వీరిలో మిక్కుటముగా వున్నట్టు కనపడుతున్నది. అయితే ఏ పత్రిక అయినా చిరకాలం బ్రతకాలంటే ఆర్థికంగా విజయవంతం కావలసి వున్నదన్న సంగతిని ఎవరూ కాదనలేరు. అందుకోసం చేసే ప్రయత్నాలను గురించి ఎవ్వరికీ వివాదం ఉండనక్కరలేదు. కాని జర్నలిస్టులుగా ప్రజాభిప్రాయ నిర్మితంలో, ప్రజలలో విజ్ఞానబోధన చేసేది మనమే అందువల్ల ధనార్జన ప్రధాన లక్ష్యంగా ఈ ఆదర్శాన్ని తక్కువగా చూడరాదు.

ఇటీవల పత్రికలలో బాధ్యతారహితమైన వ్రాతల ప్రచురణనుగురించి చాలా తర్జనభర్జన జరిగింది. ప్రజలను రెచ్చగొట్టే వ్రాతలను వ్యక్తులను, పార్టీలను దూషించే వ్రాతలను ప్రచురించడం ఈవిధమైన బాధ్యతారహితమైన చర్యల క్రిందికి వస్తుంది.

పత్రికా రచయితలలో ప్రబలుతున్న ఈ స్వభావాన్ని చట్టరీత్యా అరికట్టడానికి ప్రయత్నించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అయితే ఈ వృత్తిలో వున్నవారు తమ బాధ్యతను గుర్తించి

(మిగతా 2 వ పేజీలో)

3 వ పేజీ తరువాయి

వీరెంగ్

ఇతర ఇండొనీసియా ద్వీపాలలో ప్రాచీనమైన వివిధ నృత్యరీతులు ప్రచారంలో వున్నవి ఏటిలో కాక్‌పేటే (యుద్ధనృత్యం) మొదటిదాని జలసంధి ప్రాంతంలోను, సెలెబెడీస్ ద్వీపంలో జేమువులు నాట్యం పశ్చిమ సుమాత్రాలో భరతనాట్యముఖ్యమైనవి. ఇండొనీసియా ద్వీప సమూహమంతటా బహుళవ్యాప్తిలోవుంది పెంటజాక్ నృత్యం. ఇది ప్రత్యేక కౌలితో కూడిన శాస్త్రీయ యుద్ధనాట్యం.

యీ కళాత్మక నాట్యాలు ఇండొనీసియా ద్వీపసమూహాన్నాయ మంతటా వ్యాపించి వుండడంవల్ల నైతేనేమి ఇంతటా ఇవి కొందరు కళాకారులు కల్పించినవికాక, కొందరివరకె పరిమితంగా వుండక, తరతరాలుగా ప్రజాస్వామ్యానికి సంక్రమిస్తున్నవనే సత్యం రుజువవుతుండడంవల్ల నైతేనేమి, ఇండొనీసియా ప్రజలు కళాదృష్టికల ఉద్రేక పూరిత జాతికి చెందిన వారని రుజువవుతున్నది.

సాంకేతిక విద్యలలోను, హేతువాదంలోను వారు వెనుకబడి వున్నవారి సంస్కృతి మాత్రం సహజాన్నాదని ఈ విషయంలో వారు ప్రపంచం లోని ప్రాచీన నాగరిక జాతులలో పరిగణించదగినవారు.

ఇండొనీసియాలో నేడు అస్కెటా—సాంకేతిక విద్యాభివృద్ధిలోను, అంతర్జాతీయ సహకారంలోను నవశకం వుదయించింది. ఈ విశ్వాసంతోనే ఇండొనీసియా ప్రజలు సర్వసమానత్వ భావంతో పరోగతి జ్ఞానంతో ఇతర దేశాలతో సంబంధ బాంధవ్యాలు కలిగించుకుంటున్నది.

గ్యారంటీ! బహుమతులు! గ్యారంటీ!

రూ. 26,000 గెలవండి!

గవర్నమెంటు రిజిష్టర్డు నెం. 642 పోటీ నెం. 32

దీనియొక్క సిలు అన్సరు మద్రాసు ప్రిమియరు బ్యాంకు ఆఫ్ యిండియా లిమిటెడ్ వారివద్ద సీలుచేసి వుంచడమైనది. సీలు అన్సరుతో అంతా రైటుగా పంపినవారికి రు. 16,000 లు మొదటి బహుమతి. మొదటి రెండు వరుసలు రైటుగా పంపినవారికి రు 6,000 లు రెండవ బహుమతి. మొదటి ఒక వరుస రైటుగా పంపినవారికి రు. 2,500 లు మూడవ బహుమతి మొదటి రెండు సంఖ్యలు రైటుగా పంపినవారికి రు. 1,000 నాలుగవ బహుమతి. హెచ్చుచతురములు పంపినవారికి రు. 500 లు ఐదవ బహుమతిన్నీ యివ్వబడును.

54

పోస్టుచేయుటకు ఆఖరు దినము 25-6-49 ఫలితములు 5-7-49

ప్రవేశరుసుము 1 చతురముకు రు. 1-0-0

6 చతురములకు రు. 5-0-0

ఈ చతురములో 6 మొదలు 21 వరకు గల సంఖ్యలు వాడి అడ్డము, నిలువు, మూలగాగాని వేసి కూడినచో 54 మొత్తం రావలెను. ప్రతి చతురములోను ఒకసంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను. ప్రవేశరుసుము మనియార్డరుద్వారా గాని, పోస్టల్ ఆర్డర్ద్వారా గాని పంపి, తెల్ల కాగితంపైని యెన్నిచతురములైనా వేసి 6 చతురములకు రు. 5/- లు చొప్పున పంపవలెను. మనియార్డరు కట్టిన రశీదు చతురములతోపాటు పంపవలెను. ఫలితములకు 0-2-0 కవరుపై మీ అడ్రసు వ్రాసి పంపవలెను. ప్రవేశ రుసుములనుబట్టి పై బహుమతుల సొమ్ము మార్చబడును ఈ పోటీ విషయములో మేనేజరుగారి తీర్పు ఖాయముగా నుండును. మద్రాసులో వున్నవారు మా ఆఫీసుకు 25 6 49 తేదీ సాయంకాలం 5 గంటలవరకు వచ్చి చతురములు సొమ్ము కట్టవచ్చును.

నెం. 30 సీలు అన్సరు 46 మొత్తం

12	19	4	11
18	8	15	5
9	13	10	14
7	6	17	16

మనియార్డర్లు, చతురములు యీ క్రింది అడ్రసుకు పంపవలెను:

THE PRABHAT TRADING CO., (A.P.)

16, Sunkurama Chetty St., Madras. 1.

బిందెడు బంగారం కోసం

దేశాన్ని "అమ్మి"వేసే వారిలో

మీరు చేరతారా?



—న్యాయమూర్తి తీర్పు విన్నాక మీ అంతట మీరే దీని సమాధానం గ్రహిస్తారు.

జాకమ్ వారి

సమ్వాదు (తమిళం)

వసంత ఋతువుతోపాటు మీకడకు వస్తున్న శ్రీ వి శాంతారాం కళాసృష్టి

అప్నాదేశ్ (హిందీ)

తెలుగు పాటలతో

అప్నాదేశ్ (హిందీలో)

డిస్ట్రిబ్యూటర్లు: అలంకార చిత్ర లిమిటెడ్ 7. కెంపెగౌడ రోడ్ - - బెంగుళూరు సిటీ.

నిర్మాతలు: పారమౌంట్ పిక్చర్స్ ఎర్నాకులం

Telegrams: "ALANKAR" PHONE 2663

క్రిక్కిరిసివున్న ప్రేక్షక సమూహాలకు ఇప్పుడు ప్రదర్శింపబడుతున్నది

సాగర్ - మద్రాసు సాగర్ - బెంగుళూరు

అందరికి కావలసిన కథ:

తండ్రికీ, తల్లికీ, కొడుకుకీ, కూతురికీ, భార్యకూ, భర్తకూ వీరందరి జీవితాలు ఇందులో ప్రతిబింబిస్తున్నవి

గృహస్థి



అద్భుతంగా తయారుచేసిన చిత్రం. ఇది చూడగానే పెద్దది ఎరిక్కజేసింది మంచిది మన్నించే ఆవశ్యకత మనకు కళ్ళకు కట్టినట్లవుతుంది

సులోచనా చటర్జీ - యాకూబ్ - మీర్జా ముష్రాఫ్ ఇందులో నటిస్తున్నారు

త్వరలో

వుడ్‌లాండ్స్ — మైసూరు		సరస్వతి పిక్చర్ పాలెస్ — బెజవాడ	
సెల్వం టాకీస్ — పళాయపట్టణం		ముబారక్ మహల్ — బళ్ళారి	
పాలస్ టాకీస్ — కాకినాడ		ఇతర ముఖ్య కేంద్రాలలోకూడా విడుదల	

ప్రస్తుతం పాలెస్-హైదరాబాద్ (దక్కన్)లో

మేలా 15 వ వారము ప్రదర్శింపబడుతున్నది

జాగీర్దార్ల జిత్తులు

సికిందరాబాద్, జూన్ 11—

జాగీర్ల రద్దు అమలుజరుగక తప్పదనే ఉద్దేశంతో జాగీర్దార్లు తమ రైతులను భూముల నుంచి వెళ్ళగొడుతున్నారని, ఈ కారణంగా రైతులు వ్యవసాయమే మానివేస్తున్నారనీ, కొన్ని కొన్నిచోట్ల జాగీర్దార్లు జాగీర్ భూములను అమ్మివేస్తున్నారని, మహబూబ్‌నగర్ జిలా పర్యటన ముగించుకొనివచ్చిన స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామానందతీర్థ నేడొక ప్రకటన చేశారు.

కౌలుదార్ల చట్టాన్ని అమలుపరచడమే దీనికి తగు పరిష్కారమార్గమని, ఈ సంవత్సరంలో అధికారులు తగు సహాయం చేయవలెనని కాంగ్రెస్ కార్యకర్తలకు తాను ఆదేశించానని, ఈ అనిశ్చిత పరిస్థితిని జాగీర్దార్, జామీందార్ రద్దుచట్టం మూలంగా తుదముట్టించాలని ఆయన అన్నాడు.

ఫ్రెంచి ఇండియా సమస్య

ఫ్రెంచి విదేశాంగ మంత్రికి పండిట్ నెహ్రూ లేఖ

పారిస్, జూన్ 10—

ఫ్రెంచి ఇండియా స్థావరాలలో వచ్చే డిసెంబరులో జరుగనున్న రెఫరెండంలో వోటింగ్ విధానాన్ని పరిశీలించడానికి ఎన్నుకొనే తటస్థ పరిశీలకుల జాబితాను తన ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి పంపడానికి తలపెట్టిందని ఫ్రెంచి విదేశాంగ మంత్రి మూస్యూర్ రాబర్ట్ షూమన్ నేడు ఫ్రెంచి మంత్రివర్గానికి తెలియజేశాడు.

ఫ్రెంచి ఇండియా పరిస్థితిని షూమన్ సమీక్షించినమీదట, ఫ్రెంచి ఇండియా ఇండియన్ యూనియన్‌లో చేరాలా, ఫ్రెంచి యూనియన్ లోనే వుండాలా, అనే విషయాన్ని పరిష్కరించుకొనడానికి "స్నేహపూర్వక విధానాన్ని" అవలంబించాలని అన్నట్లు మంత్రివర్గ ప్రతినిధి అన్నాడు.

మూస్యూర్ షూమన్ ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఈ మధ్య అత్యంత స్నేహపూర్వకంగా తమ భావాలు ప్రకటించుకున్నారని ఫ్రెంచి ఇండియా సమస్య ఏమాత్రమూ రాజకీయ సమస్య కాదని ఈ సందర్భంలో షూమన్ అన్నాడనీ ఇది పరస్పర రాయబారాలద్వారా పరిష్కరించుకో దగిన సామాన్య విషయమనీ ఆ ప్రతినిధి అన్నాడు.

షూమన్ స్నేహ సద్భావాలను ప్రశంసిస్తూ పండిట్ నెహ్రూ వ్యక్తిగతంగా ఒక సందేశం పంపుతూ, పుదుచ్చేరీలో ఏర్పడిన క్లిష్టపరిస్థితులను చక్కబరచడానికి ప్రత్యేక ప్రతినిధిని పంపుతానని తెలిపాడట.

ఈ వ్యక్తిగత సందేశమూ, శ్రీ పి. ఎ మీనన్ ఇటీవల పుదుచ్చేరి వెళ్ళిరావడమూ సద్భావ సహకారాలను అభివృద్ధి పరచాయని భావింపబడుతున్నది.

కలకత్తాలోని కిడ్డర్‌పూర్ హార్బరులో సరుకు దిగుమతి చేస్తున్న "జలమత్స్య" నౌకలోని నావికులకు, అక్కడి కూలీలకు శుక్రవారంనాడు సంఘర్షణ సంభవించగా దానిలో 15 మందికి గాయాలు తగిలినవి.

నాగపూర్ రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షునిపై సి. ఐ. డి. నిఘా?

నాగపూర్, జూన్ 10—

వార్ధా జిల్లాలో పర్యటన ముగించుకొని ఇక్కడకు తిరిగివచ్చిన నాగపూర్ రాష్ట్ర కాంగ్రెస అధ్యక్షుడు శ్రీ కన్నంవార్ పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ తన పర్యటన సమయంలో సి. ఐ. డీలు తన్ను వెన్నంటి వున్నారని ప్రకటించాడు.

ఒక సి. ఐ. డి. ని కలుసుకొని తాను ప్రశ్నించగా, పై అధికారుల ఉత్తరువులు అట్లున్నవని ఆ సి. ఐ. డి. జవాబు ఇచ్చాడనికూడా ఆయన ప్రకటించాడు.

అస్సాం రాజకీయాలలో తిరిగి ముస్లింలిగ్ ప్రవేశం?

షిల్లాంగ్, జూన్ 10—

అస్సాం ముస్లింలీగ్ త్వరలోనే తిరిగి రాజకీయ రంగంలో ప్రవేశించగలదని తెలుస్తున్నది.

ఈ సమస్యపై చర్చించే నిమిత్తం పాత రాష్ట్రీయ ముస్లింలీగ్‌కు చెందిన ప్రధాన నాయకులు కొందరు గౌహతిలోగాని, లేదా మరొక ప్రదేశంలోగాని త్వరలోనే సమావేశం కానున్నారని కూడా తెలుస్తున్నది.

బర్మాకు కామన్‌వెల్త్ రాజ్యాల సహాయం: కఠిన షరతులు లేవని విదేశమంత్రి వివరణ

రంగూన్, జూన్ 10—

బర్మాకు సహాయంచేసే సందర్భంలో కామన్వెల్తు దేశాలు ఎట్టి కఠినమైన షరతులను పెట్టలేదని బర్మీస్ ప్రభుత్వ విదేశాంగమంత్రి మాంగ్ నేడు పార్లమెంట్ సమావేశంలో పేర్కొన్నాడు.

కామన్‌వెల్తు రాజ్యాల సహాయం ఏ విధంగా జరగగలదన్న ప్రశ్నకు సమాధానమిస్తూ సాధ్యమైనంత త్వరితంగా దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పడానికే ఈ సహాయం నిర్దేశించబడిందనీ, ఈ సహాయానికి మరే ఇతర విషయాలతోను సంబంధంలేదని మాంగ్ అన్నాడు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ బర్మాలో కొన్ని ఖనిజసంపదలు అభివృద్ధి చెయ్యడానికి ప్రభుత్వానికి తగిన సాధన సంపత్తి లేనందున, విదేశ సంస్థల పెట్టుబడికి అవకాశమివ్వడం అవసరమౌతున్నదనీ, ఈ పెట్టుబడికి అవకాశమిచ్చే బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టామనీ చెప్పి, ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ఈ బిల్లును బర్మా ఆర్థిక సంఘం ఈవరకే ఆమోదించింది. ఆంగ్లో బర్మీస్ ఒడంబడికను అమలు జరపడానికి కూడా ఈ బిల్లు అవసరం కాగలదు. బ్రిటిష వాణిజ్య సంస్థలను ప్రయోజనాలకు భంగం కలిగించబోమనే ఆ ఒడంబడికలో బర్మా అంగీకరించినది."

ఈ బిల్లును బర్మా పార్లమెంట్ సెలెక్టు కమిటీకి పంపింది.

గాంధీజీ లక్ష్యాల ప్రచారం

అమెరికాలో ప్రత్యేకంగా స్మారక సంస్థ నిర్మాణం

న్యూయార్క్, జూన్ 10—

గాంధిమహాత్ముడు ప్రబోధించిన సత్యాహింసాది మానవాభ్యుదయకర సిద్ధాంతాలను ప్రచారం గావించే నిమిత్తం నేడిక్కడ "మహాత్మాగాంధి స్మారక సంస్థ" సంస్థాపించబడిందని అమెరికాలోని ఇండియా లీగ్ అధ్యక్షుడు సర్దార్ జె. జె. సింగ్ ప్రకటిస్తున్నాడు.

న్యూయార్క్ సుప్రీంకోర్టు జడ్జి మిస్టర్ జస్టిస్ డెనిస్ ఒలిరీ కోహలాన్ ఈ సంస్థ ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్టును నేడు ఆమోదించాడు.

సర్దార్ జె. జె. సింగ్ ఇంకా యిలా అన్నాడు: "గాంధి మహాత్ముడు ప్రబోధించిన సిద్ధాంతాలు, సూత్రాలు చిరస్థాయిగా జ్ఞాపకముండే విధంగా తగు స్మారక చిహ్నాలను నెలకొల్పడం ఈ సంస్థ ఆశయాలలో ఒకటి.

"గాంధి మహాత్ముని విశ్వమానవ సౌభ్రాత్ర లక్ష్యాన్ని అమెరికా ప్రజలు చక్కగా ఆకళింపుకొనడానికి, తద్వారా ప్రాక్పశ్చిమ జాతుల మధ్య సంపూర్ణ సామరస్య సాధన సుస్థిర శాంతిస్థాపనలకు దోహదకరంగా ఈ సంస్థ ప్రధాన కార్యాలయం అమెరికాలో నెలకొల్పబడుతున్నది.

"పరస్పరం విద్యార్థి ఉపకార వేతనాలు ఫెలోషిప్‌లు యిచ్చుకొనడం వంటి విధానాల ద్వారా అమెరికా, ఇండియా ప్రజల మధ్య సంస్కృతి సంబంధ బాంధవ్యాలను పెంపొందించాలని, అమెరికాలో భారతీయ చిత్రకళా వస్తు ప్రదర్శనాలను ఏర్పాటు చేయించాలని కూడా ఈ సంస్థ ఉద్దేశిస్తున్నది."

మహాత్మాగాంధి స్మారక సంస్థ వ్యవస్థాపకులలో ఈ క్రింది ప్రముఖులు ముఖ్యులు:

అమెరికన్ ప్రాచ్యపాశ్చాత్య సంఘం డైరెక్టర్ మిస్టర్ రోజర్ ఎస్. బాల్డ్విన్; నోబెల్ బహుమానం పొందిన ప్రఖ్యాత రచయిత్రి మిస్ పెర్ల్ ఎస్. బక్, (ఈమె అమెరికాలోని ఇండియా లీగ్‌కు గౌరవాధ్యక్షురాలు కూడా); ప్రఖ్యాత రచయిత మిస్టర్ లూయీ ఫిషర్; అమెరికా సెనేటర్ మిస్టర్ ఫ్రాంక్ పి. గ్రాహం (ఉత్తర కెరోలినా); న్యూయార్క్ కమ్యూనిటీ చర్చికి చెందిన డాక్టర్ జాన్‌హోమ్స్; అమెరికాలోని ఇండియాలీగ్ కార్యదర్శి హేమేంద్ర కె. రక్షిత్; వసుధైక ప్రభుత్వ సాధన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ జే. హోమ్స్-స్మిత్; యుద్ధానంతర ప్రపంచ సంఘాధ్యక్షుడు మిస్టర్ నార్మన్ థామస్; మిస్టర్ రిచర్డ్ జె. వాల్ష్; సర్దార్ జె. జె. సింగ్.

ఈ సంస్థ లక్ష్యాలను కార్యరూపం పొందించడానికి అవసరమైన ధనాన్ని సేకరించేనిమిత్తం విశేషంగా విరాళాలను వసూలుచేయడానికి నిశ్చయించబడింది.

ఈ సందర్భంలో మిస్టర్ జె జె. సింగ్ ఇంకా యిలా వివరించేశారు:

"వాషింగ్టన్ నగరంలో గాంధి మహాత్ముని జ్ఞాపకార్థం ఒక స్మారక చిహ్నాన్ని నెలకొల్పడానికి అమెరికాలోని ఇండియా లీగ్‌కుగాని, అందు నిమిత్తం కృషిచేయగల మరొకసంస్థకుగాని అధికారమీయవలసిందిగా కోరుతూ 1949 జనవరి 3వ తేదీని మిస్టర్ ఇమాన్యుయల్ సెల్లర్ అమెరికా కాంగ్రెస్‌లో ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన సంగతి అందరకు జ్ఞప్తియందు వుండే వుంటుంది.

అమెరికన్ విశ్వవిద్యాలయంలో హిందీబోధ

కోయంబత్తూర్, జూన్ 7—

తమ యూనివర్శిటీలో నేర్పే విదేశభాషలలో హిందీభాషను కూడా చేరుస్తామని మిచిగన్ స్టేట్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ జాన్ ఎ. హన్నా తనతో చెప్పాడని కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలకు చెందిన డాక్టర్ యస్. కృష్ణమూర్తి ఇచ్చట తెలియజేశారు.

డాక్టర్ కృష్ణమూర్తి ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికా వెళ్ళి ఉత్తీర్ణులై తిరిగి వచ్చారు. అమెరికాలోని ముఖ్యమైన వ్యవసాయ కేంద్రాలను దర్శించడమేకాక, వండ్ల పరిశ్రమలో తాను ప్రత్యేకంగా కృషి చేసినట్లు చెప్పారు.

పులవ పెట్టనికల్లుపై నిషేధం తొలగింపు

ఇండియా ప్రభుత్వ ప్రకటన

న్యూ ఢిల్లీ, జూన్ 10—

మద్యపాన నిషేధం అమలు జరుగుతున్న ప్రాంతాలలో పచ్చికల్లు తీయడానికి, పులవపెట్టకుండా దాని నమ్ముకోడానికి ఇండియా ప్రభుత్వం అనుమతి యిస్తున్నది.

వ్యవసాయ శాఖామంత్రివర్గ కార్యాలయంచేసిన ఒక ప్రకటనలో క్రిందివిధంగా పేర్కొనబడింది:

"పచ్చికల్లులో మత్తుపదార్థంలేదని. కొన్ని సంవత్సరాలనుంచి తెలిసిన విషయాలవల్లనేమి, అనుభవంవల్లనేమి నిర్ధారణ అయింది. అందుచేత, అది మత్తుపదార్థం కాజాలదు."

"పచ్చికల్లులో పంచదార విశేషంగా వుంది గనుక. దానిని పులవపెట్టినప్పుడే మత్తుపదార్థం కాగలదు. అందుచేతనే పులవపెట్టిన కల్లు నిషేధించబడింది."

ఇది, తాటి, కొబ్బరి, ఈతచెట్లనుంచి అప్పటి కప్పుడు తీసిన కల్లుకే వర్తిస్తుంది.

కలకత్తాలో తిరిగి కల్లోలం

కమ్యూనిస్టు కార్మికుల సమ్మె పర్యవసానం

కలకత్తా, జూన్ 11—

డండం, ప్రెసిడెన్సీ జైళ్ళలోని ఖైదీలపై జరిగిన పోలీసు కాల్పులపట్ల నిరసన తెల్పుతూ నేడు కమ్యూనిస్టుల ఏలుబడిలో వున్న ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సమ్మెను ప్రకటించింది.

నేడే ఉదయం బాలీగంజ్ ప్రాంతంలో ఒక ట్రాంకారు దగ్ధం చెయబడినది. అప్పటి నుంచి నగరంలో చాలా చోట్ల ట్రాముల రాకపోకలు నిలిచిపోయినవి. బస్సు రాకపోకలు కూడా క్రమంగా లేవు. కొన్నిచోట్ల బస్సులలోని ప్రయాణీకులను దిగిపొమ్మని ప్రోత్సహించడం జరిగింది. ఇంతకుమించి నగరం ప్రశాంతంగానే వున్నది.

సమ్మెదారులు ఈ సాయంత్రం కాల్పులపట్ల నిరసన తెల్పడానికిగాను దేశప్రియ పార్కులో (దక్షిణ కలకత్తా) బహిరంగసభను కూడా ఏర్పాటు చేశారు.

నేటి వుదయం దక్షిణ కలకత్తాలో ప్రజలు చిన్న, చిన్న గుంపులుగా చేరి ఊరేగింపులు జరిపిన కారణంగా ఆ ప్రాంతంలో ఒక గంటసేపు ట్రాముల రాకపోకలు నిలిపివేయవలసి వచ్చింది. రెండు ట్రాముల మూకలు తగలబెట్టారు. వాటికి చాలా నష్టం కలిగింది.

దక్షిణ కలకత్తాలోని ముఖ్యవీధులలో సాయుధ పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. రోడ్ల కూడలి ప్రాంతాలలో పోలీసుకాపలా ఏర్పాటు చేశారు.

ఉత్తర కలకత్తాలో కూడా ఎర్ర జెండాలతో నినాదాలుచేస్తూ చిన్న చిన్న ఊరేగింపులు జరిపారు. ఈ ప్రాంతంలో కార్మికులను పనిలోకి వెళ్ళకుండా నిరోధించినందుకు ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

డండం, ప్రెసిడెన్సి జైళ్ళలో ఖైదీలపై జరిగిన పోలీసు కాల్పులపట్ల నిరసన తెల్పుతూ బెంగాల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రకటించిన సమ్మెలో ఈ ప్రదర్శనలుకూడా ఒక భాగమని తెలుస్తున్నది. అయినా, ఈ సమ్మెవలన నగరంలో పౌరజీవితానికి ఏమీ దెబ్బ తగలలేదు.

ఫ్రెంచి ఇండియాతో సుంకాల ఒడంబడిక

రెండు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలపై చర్చలు

పుదుచ్చేరి, జూన్ 11—

పూర్వపు సుంకాల పునరుద్ధరణ విషయమై ఇండియా, ఫ్రెంచి ఇండియా ప్రభుత్వాలమధ్య సంతృప్తికరంగా కొనసాగుతున్న సంప్రతింపులు క్రింద పేర్కొన్న రెండు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలపై ఆధారపడివున్నవని సాధారణంగా విశ్వసనీయమైన వర్గాలనుంచి తెలుస్తున్నది.

మొదటి ప్రత్యామ్నాయ ప్రతిపాదన ఇది:—

(1) సముద్రపు సుంకాలు 1949 ఏప్రిల్ ముందున్నలాగే కొనసాగాలి. (2) ఇండియాలో వున్న ప్రమాణంతోనే సుంకం విధించాలి. వసూలైన మొత్తాన్ని పుదుచ్చేరీలోని ఫ్రెంచి ఇండియా అధికారులకు అప్పగించాలి.

(3) సుంకాల వసూలుకోసం నియమించబడిన ఇండియా సిబ్బంది ఖర్చును ఫ్రెంచి ఇండియా ప్రభుత్వమే భరించాలి.

(4) ఫ్రెంచి ఇండియా వ్యాపా[illegible] ఎగుమతి దిగుమతులకు కచ్చితమైన కోటాను నిర్ణయించాలి. ఈ ఎగుమతి, దిగుమతులపై తక్కిన సరకులకువలెనే ప్రత్యేకమైన సుంకం విధించవచ్చు.

రెండవ ప్రతిపాదన వివరాలివి:

ఈ సుంకాల ఏర్పాట్లను ఇండియా అధికారి పర్యవేక్షణ క్రింద ఫ్రెంచి ఇండియా ప్రభుత్వమే నిర్వహించాలి. ఇండియా ప్రభుత్వోద్యోగులు వీటిని పరిశీలించాలి.

ఈ సంప్రతింపులు ఫలించగలవని ఆశిస్తున్నారు. దీనిఫలితం ఒకవారంలో తెలియగలదు.

బొంబాయిలో 114 గురు వీధులూడ్చేవారి అరెస్టు

బొంబాయి, జూన్ 11—

ప్రస్తుతం సమ్మె చేస్తున్న వీధులు ఊడ్చే బొంబాయి మునిసిపల్ కార్మికులు 114 మంది యితరులను పనిలోనికి వెళ్ళవద్దని అభ్యంతరం పెట్టినందుకు నేటిఉదయం పోలీసులు బాయ్‌వాడాలో అరెస్టు చేశారు. వీరిలో 14 మంది స్త్రీలుకూడా వున్నారు.

మొత్తం సమ్మెచేస్తున్న 4000 మంది కార్మికులు తమ కోరికలు అంగీకరించు బడేవరకు సమ్మెసాగించడానికే నిశ్చయించారు.

బెరిల్లి జిల్లా కాంగ్రెస్ కార్యాలయాల మూసివేత

యు. పి. మంత్రి ప్రసంగానికి కినుక

లక్నో, జూన్ 11—

బెరిల్లీ కాంగ్రెసు సంఘం తన కార్యాలయాన్ని తన అధీనంలో వున్న కాంగ్రెస్ సంఘాల కార్యాలయాలను వెంటనే మూసివేయడానికి తీర్మానించింది.

యు. పి. ఆహారశాఖామంత్రి బెరిల్లీ జిల్లాలో జోహావాటి దగ్గర మే 28 వ తేదీని జరిగిన పోలీసు కాల్పులపై వ్యాఖ్యానిస్తూ, జిల్లా కాంగ్రెసు సంఘానికి, జిల్లా అధికారులకు మధ్య ఇతోధిక సన్నిహిత సహకారం వుంటే ఈ కాల్పులు జరిగి వుండకపోయేవని అన్నందుకు అసమ్మతి సూచకంగా జిల్లా కాంగ్రెస్ సంఘం ఈ చర్య తీసుకొంటున్నట్లు తెలుస్తున్నది.

యు. పి. కాంగ్రెస్ సంఘమూ, యు. పి ప్రభుత్వమూ ఈ సంగతిని గురించి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అభ్యర్థిస్తూ బెరిల్లి జిలాకాంగ్రెసు సంఘం మరొక తీర్మానం ఆమోదించింది.

బెర్లిన్ రైల్వేకార్యాలయముందగ్గర పికెటింగ్

బెర్లిన్, జూన్ 11—

బెర్లిన్ రైల్వే ప్రధాన కార్యాలయం దగ్గర సమ్మె చేస్తున్న రైలు కార్మికులు నేడు కూడా పికెటింగ్ చేశారని తెలుస్తున్నది.

జూన్ లోపుగా జోగ్జకర్తాలో రిపబ్లికన్ ప్రభుత్వ పునస్థాపన

బటేవియా, జూన్ 10—

జోగ్జకార్తా రెసిడెన్సీ పరిపాలనాధికారాన్ని జోగ్జకార్తా సుల్తాన్ జూన్ నెల 20 వ తేదీని స్వీకరించగలడనీ, ఆ తర్వాత మరి అయిదు లేక ఏడు రోజులకు రిపబ్లికన్ నాయకులు జోగ్జకార్తాలో ప్రవేశించవచ్చుననీ రిపబ్లికన్ ప్రతినిధివర్గం అధ్యక్షుడు మహమ్మద్ రోయెం నేడు "మెర్డెకా" పత్రికా విలేఖరితో పేర్కొన్నాడు.

రిపబ్లికన్ ప్రతినిధివర్గ నాయకుడు మహమ్మద్ రోయెమ్. డచ్ ప్రతినిధివర్గ నాయకుడు జాన్ వాన్‌రోయెన్‌లు ఇరువురూ కలిసి రిపబ్లికన్ పత్రిక "మెర్డెకా" విలేఖరితో జరిపిన ఇంటర్వ్యూలో యుద్ధవిరమణవిషయమై తుది చర్చలు జోగ్జకార్తాలో రిపబ్లికన్ ప్రభుత్వ పునస్థాపన జరిగిన పిమ్మటనే జరగగలవన్నారు.

అయితే యుద్ధ విరమణను సాధించదగు మార్గం వారాంతంలోపుగా నిర్ణయించబడవచ్చుననే తాము అనుకుంటున్నామనికూడా వీరు అన్నారు.

డచ్ సైన్యాలు జోగ్జకార్తానుంచి ఉపసంహరించడానికి ఒక వారంరోజులు పట్టగలదని కూడా వీరు అన్నారు.

ప్రెసిడెంట్ సోకర్నో, ఇతర రిపబ్లికన్ నాయకులు జూన్ 27 వ తేదీ ప్రాంతంలో జోగ్జకార్తాకు తిరిగిరాగానే ఇండొనీసియన్ ఫెడరలిస్టులతో ఒక సమావేశం జరగగలదనీ, ఇది జరిగిన పిమ్మటనే హేగ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం జరగగలదనికూడా వీరు అన్నారు.

చర్చలలో ఫెడరలిస్టులుకూడా పాల్గొంటారట

మిత్రరాజ్యసమితి నియమించిన మధ్యవర్తి సంఘం ఆధ్వర్యంలో నేడు జరిగిన సమావేశానికి ఇతర ఇండొనీసియన్ ప్రాంతాల ప్రతినిధులు కూడా చర్చలలో పాల్గొనడానికి అను సమావేశ వ్యాఖ్యానసరణి విధానాన్ని మార్చారు.

దీనినిబట్టి మొత్తంమీద ఇండొనేసియా బాపిపై జరగదగు ఏ చర్చలలోనైనా పాల్గొంటామని ఫెడరలిస్టులు ఇంతకు ముందు ప్రకటించి వుండడంవల్ల వారే వీటిలో పాల్గొనవచ్చునని పరిశీలకులు అన్నారు.

డచ్ ఇండొనేసియన్ సంఘర్షణలు

ఒకప్రక్క డచ్ సైనికులకు ఇండొనేసియన్ గెరిల్లాలకు మధ్య సంఘర్షణలు మితిమీరి జరుగుతూ వుండగానే జోగ్జకార్తానుంచి 4,000 మంది శరణార్థులను పంపివేశామని డచ్ అధికారులు నేడు అన్నారు. రిపబ్లికన్ రాజధానిగా తిరిగి అవతరించడానికి వీలుగా జోగ్జకార్తానుంచి డచ్ ఆక్రమణకు పిమ్మట వచ్చిన శరణార్థులు పంపివేయబడుతున్నారు.

అల్ ఫ్రెడో లోజానో ఢిల్లీ ఆగమనం

న్యూ ఢిల్లీ, జూన్ 11—

కాశ్మీర్ కమిషన్ సభ్యుడు డాక్టర్ అల్‌ఫ్రెడో లొజానో తన ప్రత్యామ్నాయ సభ్యుడు మిస్టర్ హెర్నాండో సాంపెర్నోతో కలిసి శ్రీనగర్ నుంచి నేటిమధ్యాహ్నం ఢిల్లీచేరుకొన్నాడు. కమిషన్ చేసిన ప్రతిపాదనలకు ఇండియా ప్రభుత్వం పంపిన సమాధానంలోని కొన్ని విషయాలపై ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించడానికి వీరు వచ్చారట.

పాకిస్థాన్ ప్రధాని మాస్కో యాత్ర

కేవలం స్నేహపూర్వకమైనదేనని లియాకత్ ఆలీఖాన్ ప్రకటన

రావల్పిండి, జూన్ 10—

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ నేడు ఇక్కడకు విమానంలో వచ్చాడు. ఇక్కడ పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ పొరుగు దేశంపట్ల తనకు గల మిత్రభావాన్ని ప్రదర్శించడానికే తాను త్వరలో మాస్కో వెళ్ళనున్నానని వివరించాడు.

మాస్కోకు వెళ్ళడానికి తాను ఎంతో కుతూహల పడుతున్నానని, అన్ని దేశాలవారితోను స్నేహంగావుండడం, ప్రపంచశాంతికి యథాశక్తి తోడ్పడం పాకిస్థాన్ ప్రభుత్వం ప్రధానాశయాలని ఆయన ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

మాస్కోకు ఎప్పుడు వెళ్ళగలరని ప్రశ్నించగా ప్రయాణం తేదీ ఇంకా నిర్ణీతంకాలేదని, ఒక నెలరోజులపాటు విదేశాలలో ఉండి తాను ఇప్పుడే తిరిగివచ్చానని, అత్యవసరమైన అనేక ముఖ్య సమస్యలను గురించి ఆలోచించవలసివున్నదని, అయితే సాధ్యమైనంత త్వరలో మాస్కోకు వెళ్ళగలనని, మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ వివరించాడు. మరొక ప్రశ్నకు జవాబు యిస్తూ రక్షణ మంత్రిహోదాలో సైన్యానికి సంబంధించిన అనేక సమస్యలను గురించి సైనికాధికారులతో చర్చించడానికే తాను రావల్పిండి వచ్చానని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ అన్నాడు.

'హాంగ్‌కాంగ్‌ను నిలుపుకోగలము'

బ్రిటిష్ రక్షణ మంత్రి అలెగ్జాండర్ విశ్వాసం

సింగపూర్, జూన్ 10—

బ్రిటిష్ రక్షణ మంత్రి మిస్టర్ ఏ. వి. అలెగ్జాండర్ నేడు బ్రిటన్‌కు తిరిగి వెళ్ళిపోతూ సింగపూర్‌లో ఆగిన సందర్భాన పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ తాను వచ్చినప్పటికంటె మరింత ఎక్కువ ధైర్య విశ్వాసాలతో తిరిగి పెడుతున్నానన్నాడు.

ఈమాటను విపులీకరించడానికి నిరాకరిస్తూ "నా అభిప్రాయాలను బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేస్తా" నన్నాడు.

హాంగ్‌కాంగ్‌కు ముట్టడి ప్రమాదం కలదా అన్న ప్రశ్నకు "1941 నాటి పరిస్థితికీ నేటి పరిస్థితికీ చాలా తేడా వున్న"దన్నాడు.

"ఎటు నుంచి ఎటు వచ్చినప్పటికీ, హాంగ్‌కాంగ్‌ను బ్రిటన్ కాపాడుకొని తీరగల"దని కూడా మిస్టర్ అలెగ్జాండర్ పేర్కొన్నాడు.

బ్రిటిష్ సేనల ప్రయాణానికి ఆస్ట్రేలియన్ నౌక

"ప్రస్తుతం శరణార్థులను గొనిపోవడానికి ఉపయోగించబడుతున్న ఆస్ట్రేలియన్ నౌకలలో ఒకటి బ్రిటన్ నుంచి హాంగ్‌కాంగ్‌కు సైనికులను గొనిరావడానికి పంపబడుతున్న"దని ఆస్ట్రేలియన్ ప్రధాని మిస్టర్ జోసెఫ్ చీఫ్లీ నేడు అన్నాడు.

హాంగ్‌కాంగ్ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం మా సహాయం కోరినది ఇంతేనని కూడా మిస్టర్ చీఫ్లీ అన్నాడు.

కమ్యూనిస్ట్ చైనాకు ఆస్ట్రేలియా ఆమోదం?

చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని సర్వాధికార సమన్వితమైన ప్రభుత్వంగా గాకపోయినప్పటికీ, ప్రస్తుతం అధికారంలోగల ప్రభుత్వం అదే అయినట్లు ఆస్ట్రేలియా గుర్తించవచ్చునని ఒక ఆస్ట్రేలియన్ ప్రభుత్వప్రతినిధి నేడు కాన్‌బెరాలో అన్నాడు.

ఈ విషయమై ఇప్పుడు జరుగుతున్న చర్చలలో ఆస్ట్రేలియా పాల్గొంటున్నదనికూడా ఈ ప్రతినిధి అన్నాడు.

ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఈ వార్తపై వ్యాఖ్యానిస్తూ చైనాలో ఇంకా కమ్యూనిస్టుల ప్రభుత్వం ఏర్పడనేలేదు. కనుక చర్చల ప్రసక్తి రానేరాదన్నాడు.

కమ్యూనిస్టులతో బ్రిటన్ వాణిజ్యం

కమ్యూనిస్టు చైనాతో బ్రిటన్ వాణిజ్య వ్యాపారం చెయ్యదలచుకొన్నదని షాంగ్‌హై నుంచి శాన్‌ఫ్రాన్సిస్కోకు వచ్చిన ఇద్దరు బ్రిటిష్ వ్యాపారస్థులు అన్నారు.

తమ అభివృద్ధి పూర్తికావాలంటే అది బ్రిటనుతో వ్యాపారంవల్లనే సాధ్యపడుతుంది కనక చైనీస్ కమ్యూనిస్టులు బ్రిటన్‌తో వ్యాపారాన్ని మానుకొనరని, హాంగ్‌కాంగ్‌పై దండయాత్ర కూడా జరపరని సర్ హొరొల్డు హోపిట్ అనే బ్రిటిష్ ప్రముఖుడు నేడు అన్నాడు.

హాంగ్‌కాంగ్‌పై దాడి జరగక పోవచ్చు

టోకియో, జూన్ 3—

పశ్చిమ పసిఫిక్ రంగంలోని అమెరికన్ నౌకాదళాధ్యక్షుడు వైస్ అడ్మిరల్ ఆస్కార్ బాడ్గర్ నేడిక్కడ ప్రసంగిస్తూ, కమ్యూనిస్టులు హాంగ్‌కాంగ్‌పై ముట్టడి జరుపుతారనడం సంశయాస్పదమైన విషయమని పేర్కొన్నాడు.

హాంగ్‌కాంగ్‌కు వెళ్ళడానికి సముద్ర మార్గాలు సురక్షితంగా వున్నంతకాలం ఆర్థిక దిగ్బంధాల వల్ల ప్రయోజనముండదనికూడా ఆయన అన్నాడు.

కాంటన్ నగరం మూడు, లేక ఆరు వారాలలో కమ్యూనిస్టులకు కైవశం కావచ్చునని తను భావిస్తున్నట్లుకూడా అడ్మిరల్ బాడ్గర్ అన్నాడు.

లోహియా ప్రభృతులకు బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ, జూన్ 11—

డాక్టర్ రామమనోహర్ లోహియాను మరి 40 సోషలిస్టులకు మంజూరు చెయ్యబడిన బెయిల్ రద్దుచేస్తూ, న్యూఢిల్లీ రెవరెంట్ మాజిస్ట్రేట్ జారీచేసిన ఉత్తరువు క్రమబద్ధంకాదని శ్రీ తిలక్‌రాజ్‌దాసిన్ పెట్టిన దరఖాస్తును ఢిల్లీ సెషన్సుజడ్జి నేడు త్రోసివుచ్చాడు.

నిజాంలో భూస్వామ్య వివాదాల పరిష్కారం

శ్రీ బూర్గుల రామకృష్ణరావు సూచనలపై మిలిటరీ ప్రభుత్వం సమాలోచన

(మన విలేఖరి)

సికిందరాబాద్, జూన్ 10—

స్టేట్‌కాంగ్రెస్ కార్యకర్తలు, మిలిటరీ గవర్నర్ చౌదురీ, ప్రధాన సివిల్ పరిపాలకుడు శ్రీ బాఖ్లే మే 22 వ తేదీన జరిపిన సంయుక్త సమావేశంలో భూస్వామ్య వివాదాల పరిష్కారానికి శ్రీ బూర్గుల రామకృష్ణ రావుగారు చేసిన సూచనలను హైదరాబాద్ ప్రభుత్వం తీవ్రంగా సమాలోచిస్తున్నదని తెలుస్తున్నది.

ఈ సూచనలప్రకారం నల్లగొండ, వరంగల్, మెదక్, హైదరాబాద్ ఈ నాలుగు జిల్లాలలో విచారణ సంఘాలు నెలకొల్పబడుతవి. ఈ విచారణ సంఘంలో ముగ్గురు—జిల్లా సివిల్ పరిపాలనాధికారిగాని, జిల్లా ముస్సిఫ్‌గాని, మరి యిద్దరుఅనధికారులు—సభ్యులుగా వుంటారు. ఈ విచారణ సంఘాలకు సంపూర్ణాధికారాలుండాలని, దీని తీర్పుపై హైకోర్టులో తప్ప తక్కినచోట్ల అప్పీలు కొనుకొనే అవకాశం వుండకూడదని, హైకోర్టుకూడా అత్యవసర పరిస్థితిలో తప్ప, విచారణ సంఘం తీర్పును మార్చకూడదని శ్రీ రామకృష్ణరావుగారి సూచనలలో ముఖ్యాంశాలు.

ఈ విచారణ సంఘాలు త్వరగా నెలకొల్పితే కౌలుదార్ల సమస్యలన్నీ పరిష్కరించబడగలవని గవర్నర్ ఆశిస్తున్నాడు.

సాలార్‌జంగ్ స్వంత ఆస్తిపాస్తుల జాబితా

హైదరాబాద్, జూన్ 10—

హైదరాబాద్ ప్రభుత్వం రెవిన్యూ శాఖామంత్రి శ్రీ ఎం. శేషాద్రి సాలార్‌జంగ్ భవనానికి స్వంత ఆస్తిపాస్తుల జాబితాను సిద్ధపరచాలని ఉత్తర్వు చేశారు.

బండలేమూరు జాగిర్‌లో కమ్యూనిస్టులచే ఒక వితంతువు అపహరణ

సికిందరాబాద్, జూన్ 11—

హైదరాబాద్ జిల్లా షర్కీ తాలూకా బండలేమూరు జాగిరులో 20 మంది కమ్యూనిస్టులు 20 ఏండ్ల వితంతువును డబ్బు, బియ్యం, ఊరుగాయలకుండతోసహా అపహరించారని తెలుస్తున్నది. వరి పొలంలో ఈమె కావలా కాస్తుండగా కమ్యూనిస్టులు ఆమెను చెరబట్టి, 3,000 రూపాయలు అపరాధం చెల్లించవలసిందని నిర్బంధించారట. దీనికి నిరాకరించగా, ఆమెను అపహరించారని తెలుస్తున్నది.

హైదరాబాద్, జూన్ 10—

హైదరాబాదు ప్రభుత్వం సమాచారశాఖకు చెందిన నాటక సంఘంవారు నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం సందర్భంగా నాటకాలు ఆడారు.

ఢిల్లీలో బందిపోటు దొంగల అరెస్టు

ఫిలిమ్ కంపెనీని నడుపుతున్నారట

న్యూఢిల్లీ, జూన్ 10—

ఢిల్లీలో 2,35,000 రూపాయల బందిపోటు దొంగతనానికి సంబంధించిన ఒక బందిపోటు దొంగల ముఠాలో అయిదుగురిని ఢిల్లీ పోలీసులు బుధవారం నాడు ఒక ఫిలిం కంపెనీపై హఠాత్తుగా దాడిచేసి అరెస్టుచేసి ఢిల్లీ మేజిస్ట్రేటు ఎదుట హాజరు పరిచారు. వీరందరిని జెయిలులో పెట్టవలసిందని ఢిల్లీ మేజిస్ట్రేటు ఉత్తరువులు జారీ చేశారు. వీరిలో ఇద్దరు ఇంకా పరారీలో వున్నారు.

వీరందరూ ఢిల్లీలో ఒక ఫిలిం కంపెనీని నడుపుకున్నట్లు తెలుస్తున్నది.

సిమ్లా కొండలలో నల్లమందును దొంగతనంగా రవాణాచేస్తున్న ఒక అంతర్జాతీయ జట్టు గలదని ప్రతి సంవత్సరం ఈ జట్టు దాదాపు 550 మణుగుల మందును రవాణాచేస్తున్నదని శుక్రవారం నాడు బయటపడింది.

సవరణ

"ఆంధ్రపత్రిక" జూన్ 11 వ తేదీ సంచికలో ప్రకటించబడిన "ఏది విజ్ఞానసర్వస్వం" అనే వ్యాసంలో (6వకాలంలో) "ఎన్‌సైక్లో పీడియా బ్రిటానికా" అనడానికి మారుగా "బ్రిటానిక్ బో" అని "ఆంధ్రదేశీయులు నాగార్జునుడు, వేమన, విశ్వనాథుడు," అనడానికి మారుగా "రావణుడు," అని "తెలుగు విజ్ఞానాన్ని ప్రపంచించడానికి" మారుగా "ప్రకాశించడానికి" అని అచ్చు తప్పులు దొర్లినవి. వాటిని గమనించాలి.

—ఎడిటర్

ఆయిల్ ఇంజన్లకు
ఈ క్రిందివారిని కలుసుకొనుడు
ది నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ,
పోస్టుబాక్సు నెం. 1616 - - - మద్రాసు 1.
టెలిఫోన్ - 55188.

కాల్‌గేట్
టూత్ పౌడర్



తెల్లగా, అతి పరిశుద్ధముగా పళ్లను శుభ్రపరచును. పెద్ద సైజు కొని ఆదా చేసుకొండి.

అన్ని చౌకగా దొరకే చోటు
ఏమి కావాలన్నా. కాశీ గాజు సీసాలు. కార్కులు. కేప్సూలులు. అనేకరంగులలో వేక్‌సైట్ చిమ్నీలు. [కేప్సు సోపులు వగైరా వగైరా
వివరాలకు:
మహేంద్రా బాటిల్ స్టోర్సు.
228/31 - గోవిందప్ప నాయక్ వీధి, జి. టి. మద్రాసు - 1.

ఫొటోగ్రాఫ్ స్టూడియోలోను, వర్క్సులోను అసిస్టెంటులుగా పనిచెయ్యడానికి టెక్నిక్, అర్థు తెలిసిన అనుభవజ్ఞులు కావాలి. ఎంతకనీసపు వేతనానికి సమ్మతించేదీ వివరాలతో వ్రాయండి : శ్రీ నాగేశ్వర్ ఫొటో స్టూడియో, విశాఖపట్నం.

ప్యారీ కంపెనీ ఎరువులు
వరి, పసుపు, అరటి, చెరకు, వేరుసెనగ, దారపొగాకుకు ప్రత్యేక ఎరువులు వాడండి. మంచి లాభముపొందండి. మెట్ట, మాగాణిభూములకు యెముకల పొడితో తయారుచేయబడిన బోను మూనరు వాడండి.
గమనిక : త్రైసుందు మార్కు చూచికొనండి.
కంపెనీ ధరలకు దొరుకుచోటు:
ఘంటా బ్రహ్మయ్య, మారీసుపేట, తెనాలి.

1. మద్రాసులో బాగా లభించే పిల్లల మాస పత్రికకు తెలుగు చదువుతున్న భాగస్థుడు కావాలి. తను సుమారు అయిదువేల రూపాయలు పెట్టుబడిపెట్టి మద్రాసులో నివసించాలి.
2. మద్రాసులో మంచి వ్యాపారపు సెంటరులో చక్కని హోటలు పెట్టుటకు పూర్తి మేడ మొదలైనవన్నీ సిద్ధముగా వున్నాయి. పది వేల రూపాయలు పెట్టుబడిపెట్టగలిగే భాగస్థుడు కావాలి.
వివరాలకు:
పోస్టుబాక్సు నెం. 377, కేరాఫ్ "ఆంధ్రప్రభ", మద్రాసు.

పంటల నూర్పుడు మిషను
డెన్మార్కు దేశము తయారుచేయబడిన మిషను. వరి, రాగి, జొన్న మొదలగు ధాన్యమును అతిత్వరలో శుభ్రముగా నూర్చును. గంటకు 10 బస్తాల ధాన్యం వెరుచేయును. ఒక బస్తాకు రెండు అణాలు మాత్రమే ఖర్చు అగును.
పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు సబ్ డిస్ట్రిబ్యూటర్లు:
ఎస్. వి. ఎల్. అగ్రికల్చరల్ అండ్ ఆటోమొబైల్ స్టోర్సు, ఏలూరు.



బోరాటాల్క్ బేబీ
బోరాటాల్క్ టాల్కమ్‌పౌడరు అద్దుకోనడం ప్రతి పిల్లకు బహు సరదా.
బోరాటాల్క్ పౌడర్‌వాడి ప్రతి శిశువు అందంగా వుండే అవకాశం చేకూర్చండి.
శిశువులే కాదు మాతకూడా ఆ పౌడరు అద్దుకొని చాలా హాయి అనుభవించవచ్చు.



యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితాలు

మద్రాసు, జూన్ 11— ఆంధ్ర, మద్రాసు విశ్వవిద్యాలయాలకు చెందిన సెకండరీ స్కూల్సులో గత మార్చి నెలలో జరిగిన యస్. యస్. యల్. సి పరీక్షలలో కృతార్థులైన విద్యార్థుల సంఖ్యలను ఇక్కడ ప్రచురిస్తున్నాము.

ANDHRA UNIVERSITY

PRIVATE CANDIDATES—TEACHERS

ICHCHAPURAM: Nil. TEKKALI Nil CHICACOLE· 20 30 42. PALAKONDA· 66 71 NARASANNAPETA Nil PARAVATIPURAM. 110 121. BOBBILI 134 VIZIANAGARAM. 141 144 151 152 BIMLIPATNAM. Nil. VIZAGAPATNAM Nil VIZAGAPATINAM, (Girls.) Nil CHODAVARAM Nil. ANAKAPALLI. Nil YELLAMANCHILI· Nil NARASAPATNAM 176-B SALUR 177 BHADRACHALAM· Nil. TUNI· Nil PITHAPURAM. Nil. PEDDAPURAM· 205 208 209. KAKINADA. 212 214 215 226 234. RAMACHANDRAPURAM: 239 247 RAJAHMUNDRY. 269. RAJAHMUNDRY (Girls) Nil KOTHAPETA: Nil. AMALAPURAM. 292, 298 RAZOLE. Nil POLAVARAM: Nil NARASAPUR Nil PALACOLE. 345. BHIMAVARAM Nil PENTAPADU· 409. UNDI Nil. TANUKU. 421 423. KOVVUR. 434 36 37 NIDADAVOLU Nil. ELURU. 451 462 471. Girls· Nil. VIRAVASARAM: 480. NUZVID Nil TIRUVUR. Nil. GANNAVARAM. 492 NADIGAMA Nil VIJAYAVADA· 509 516A (Girls): Nil. PUNADIPADU: Nil. GUDIVADA 555 566 KAIKALUR· Nil TADANKI· Nil. MASULIPATNAM: 575 579 (Girls). Nil AVANIGADDA Nil

SATTENAPALLE. 614 16 21 22. GURZALA· 646. GUNTUR 678 682 (Girls).Nil. TENALI. Nil. REPALLE 722 29 37 38 BAPATLA 748 58 66 67 77 80 ONGOLE 787 98 810 21 22 CHIRALA: Nil. VINUKONDA· 836 NARASARAOPET· Nil. NIDUBROLE Nil KANIGIRI 872 KANDUKUR 885. KAVALI. 892 902 903 NELLORE· 914 15 38 41 (Girls) Nil BUCHIREDDIPALEM· Nil GUDDUR Nil. SULURPET· Nil VENKATAGIRI TOWN Nil. ATMAKUR Nil

PRIVATE CANDIDATES

ICHCHAPURAM· 959 71 75 TEKKALI 984 VIZAGAPATNAM·-CHICACOLE 990 1004 06 15 PALAKONDA· 1024 NARASANNAPETA· 1035 1038 PARVATIPURAM. Nil BOBBILI Nil VIZIANAGARAM: 1056 59 64 65 71 79 91 93 94 1102, 03 10 22 24 BIMLIPATNAM. Nil. VIZAGAPATNAM: 1138 39 45 47 55. (Girls): Nil

CHODAVARAM· Nil ANAKAPALLI· 1195 YELLAMANCHILI: Nil NARASAPATNAM. Nil. SALUR: Nil. SRUNGAVARAPUKOTA· 1217. BHADRACHALAM Nil TUNI 1230 32 33 PITHAPURAM. 1243 PEDDAPURAM: 1247. KAKINADA. 1257 64 65 81 91 93 RAMACHANDRAPURAM. 1309 17 24 26 RAJAHMUNDRY 1328 39 60 63-A (Girls) Nil KOTHAPETA: 1371 72 74 77 AMALAPURAM. 1390 94 1402. RAZOLE: 1420. POLAVARAM· Nil

NARASAPUR: 1441-A 1449 53 58 60 76 PALACOLE: 1482 84. NARUTERU: 1486 BHIMAVARAM. Nil. RENTAPADU· 1568 71 72 73 76 78 79 80. UNDI· 1583 86. TANUKU. 1600 07 08 15. KOVVUR· 1626 33 38 41 NIDADAVOLE· Nil ELURU· 1654 65 68 70 76 (Girls) Nil. VIRAVASARAM· Nil NUZVID: Nil. TIRUVUR: Nil GANNAVARAM Nil NADIGAMA. 1707. VIJAYAVADA·: 1724 1729 (Girls): Nil PUNADIPADU 1763. GUDIVADA: 1766 1786 KAIKALUR 1801 to 1803. MASULIPATNAM 1807 10 19 25 39 (Girls)· Nil AVANIGADDA· 1849. PAMARRU: Nil. SATTENAPALLE: 1862 63 67. GURAZALA: 1878. GUNTUR 1894 1903 08 24 29 42 54 Girls· Nil TENALI: 1965 66 70 82 87 94 98 2003. REPALLE: 2007 08 14 16 21 23 31 35 37 56 BAPATLA: 2061 73 80 89 2091-A 96 97 2101. ONGOLE: 2107 15 16 24 27. CHIRALA: Nil. VINUKONDA: Nil NARASARAOPET: Nil. NIDUBROLU. 2181. KANIGIRI: Nil. KANDUKUR: Nil. KAVALI: 2205. NELLORE: 2211 14 28 34 48 60 Girls· Nil BUCHIREDDIPALEM: Nil. GUDUR: Nil SOLURPET: Nil. VENKATAGIRI: Nil. INCHAPURAM: 51498. PALAKONDA· 51500 PARVATIPUR: 51502. BOBBILI. Nil. VIZIANAGARAM: 51505. VIZAGAPATNAM: 51509 512 CHODAVARAM Nil. YELLAMANCHILI: Nil. SALUR. Nil. TUNI: Nil. PITHAPURAM Nil. PEDDAPURAM: Nil. KAKINADA· 51530 532 533 545 549. RAMACHANDRAPURAM: Nil. RAJAHMUNDRY: 51559 560. Girls ·Nil. KOTHAPETA: 51573. AMALAPURAM: 51575 576. RAZOLE: Nil. Narasapur· Nil. PALACOLE: Nil. MARUTERU: 51598. BHIMAVARAM: Nil. PENTAPADU: Nil. UNDI: Nil. TANUKU: 51614 to 616. KOVVUR. 51624 628 to 630. ELURU: 51634 637 639. TIRUVUR Nil. GANNAVARAM: Nil. NANDIGAMA: Nil. VIJAYAVADA: Nil; Girls: Nil. PUNADIPADU: Nil. GUDIVADA: Nil. KAIKALUR: Nil. TADANKI· Nil. MASULIPATNAM: 51714 Girls: Nil. AVANIGADDA. Nil. PAMARRU: Nil VANAPAMULA. Nil. SATTENAPALLI 51723 724. GURAZALA: 51726 GUNTUR: 51735 740 751 756 758-A 759. Girls 51760 TENALI 51766 770 773 779 780 REPALLE. Nil. BAPATLA: Nil. ONGOLE: 51793 CHIRLA: Nil VINUKONDA: 51801. NARASARAOPET: 51803 NIDUBROLE: Nil. NELLORE: 51807 808 813 817 823 829 830 Girls: Nil. BUCHIREDDIPALAM: Nil. GUDUR. 51835. VENKATAGIRI TOWN: Nil

PRIVATE CANDIDATE—TEACHERS

CHODAVARAM: Nil. KAKINADA· Nil RAMACHANDRAPURAM. Nil. RAJAHMUNDRY· Nil. BHIMAVARAM. Nil ELURU. Nil. NANDIGAMA· Nil GUDIVADA· Nil KAIKALUR: Nil. GUNTUR. Nil. REPALLE: Nil. BAPATLA: 51419 ONGOLE: 51420 CHIRALA Nil VENUKONDA· Nil NARASARAOPET. Nil. KANDUKUR: Nil. NELLORE· Nil

SURANGI HIGH SCHOOL ICHAPURAM: 6899 6915 18 22 26 28 31 32 40

SRI RAJAH'S HIGH SCHOOL MANDASA· 6947 58.

BOARD HIGH SCHOOL TEKKALI: 6966 66-A 75 to 78 80 82 to 86 88 90 to 93 95 96 98 to 7002 04 to 06 09 10 12 to 19 23.

MUNICIPAL HIGH SCHOOL CHICACOLE 7039 40 47 49 50 52 54 56 58 to 62 64 68 72 to 74 77 to 82 85 86 88 90 98 to 7100 02 03 06 to 08 15 16 18 to 20 23 25 30 33 36 42 44 46 51 56.

BOARD HIGH SCHOOL PALAKONDA 7164 65 68 71 72 74 76 80 86 87 95 7201 04 06 11 12 16

BOARD HIGH SCHOOL NARASANAPETA 7222 23 26 29 to 34 36 37 39 to 41 43 45 to 47 49 to 51

BOARD HIGH SCHOOL PARVATIPUPURAM 7255 58 61 to 67 73 74 76 to 78 80 to 84 89 to 92 94 97 99 to 7310 14 to 16 19

BOARD HIGH SCHOOL SOMPETA· 7320 22 to 25 27 to 30 33 to 36 43 45

SAMASTHANAM HIGH SCHOOL BOBBILI 7352 53 55 57 60 69 70 74 76 77 79 to 82 85 to 88 91 93 to 96 98 99 7401 03 05 08 10 13 14 16 17 19 27

MAHARAJAH'S COLLEGE HIGH SCHOOL VIZIANAGARAM 7439 43 44 46 50 52 54 67 73 to 75 77 84 85 87 91 92 94 95 7500 02 03 04 06 13 14 18 20 21 24 to 26 29 30 34 38 to 41 43 47 50 52 54 to 60 63 to 68 70 71 73 74 79 83 to 88 95 98 to 7601 03 04 08 13 15 17 20 to 22 29 to 31 33 to 34 36 39 43 to 45 50 52 55 to 57 59 61 63 65 to 68 75 76 78 81 83.

MUNICIPAL HIGH SCHOOL, VIZIANAGARAM. 7685 86 89 702 04 05-A 06 12 13 16 17 21 23 25 26 28 31 34 36 39 to 43 45 to 47 51 52 54 60 62 67 74 to 76 83 84 89 90 91 94 95 800 to 803 08 10 16 19 20 21 26 28 31 35 38

GOVERNMENT GIRLS' HIGH SCHOOL, VIZIANAGARAM· 7842 44 46 49 53 54

MUNICIPAL HIGH SCHOOL, BIMILIPATAM 7856 58 to 60 63 to 67 71 to 73 77 to 79 81 83 to 85 88 89 94 95

MRS A V N COLLEGE HIGH SCHOOL, VIZAGAPATINAM 7898 903 09 13 17 20 21 24 26 28 29 31 33 35 to 37 40 45 46 48 50 to 57 59 60 62 to 70 73 74 76 to 79 82 84 86 to 88 90 to 92 95 97 to 99 8001 05 06 08 09 11 13.

C B M HIGH SCHOOL VIZAGAPATINAM 8015 to 27 31 33 34 37 40 47 48 59 to 61 63 67 70 71 73 86 90 91 95 107 25 29 47-B

MAHATMA GANDHI MUNICIPAL HIGH SCHOOL VIZAGAPATAM. 8150 52 to 54 56 60

R. C. M ST ANTHONY'S H SCHOOL VIZAGAPATINAM· 8164 66 68 to 74 76 to 78 80 81 83 to 86.

QUEEN MARY SECONDARY AND TRAINING SCHOOL VIZAGAPATAM: 8188 90 92 94 to 99 202 to 204 06 to 11 13 14 16 17 20 21

BOARD HIGH SCHOOL CHOLAVARAM· 8225 29 30 33 to 36 39 to 41 44 to 46 47 to 49 52 to 55 57

MUNICIPAL HIGH SCHOOL ANAKAPALLE· 8262 64 69 70 72 74 to 76 80 81 85 88 90 to 94 99 302 to 04 06 to 09 12 to 15 17 18 20 to 24 27 to 29 31 to 37 43 45 to 49 51 53 55 58 to 63 66 67 69 71 72 74 76 to 80

BOARD HIGH SCHOOL YELLAMANCHILI 8382 84 85 87 to 90 91 93 to 98 401 02 04 07 09 11 12 15 16 17 to 19 21 to 25 28 29 31 32 34 to 38 39

BOARD HIGH SCHOOL NARASAPATNAM 8451 52 55 56 58 to 60 65 to 70 72

BOARD HIGH SCHOOL SALUR 8473 75 76 84 85 90 92 to 95 98 99 501 03 07 10 11 13 17 18 20 to 22 24 26 28 30 32 34 35 39 40

BOARD HIGH SCHOOL SRUNGAVARAPUKOTA: 8546 49 54 56 to 59 62 63.

BOARD HIGH SCHOOL, BHADRACHALAM: 8569 71 73 74 76 77 79 to 81.

SRI RAJAH'S HIGH SCHOOL, TUNI. 8589 97 606 07 11 16 to 21 23 32 34 36 37 38 39 43 44 47.

R R R BH. HIGH SCHOOL, PITHAPURAM· 8640 51 58 65 71 73 74 80 82 83 85 86 88 89 92 to 702 04 to 07 09 to 11 13 to 17 19 to 23 25 26 28 to 30 33 to 35 37 38 40 to 42

U L C. M. HIGH SCHOOL, PEDDAPUR· 8745 46 48 54 55 57 58 60 63 to 67 69 to 74 76 to 85 88 to 802 05 to 07 09 10 12 to 14 16 17 20 22 24 to 26 28 to 30

BOARD HIGH SCHOOL, SAMALKOTA· 8838 40 46 55 58 61 65 67 69 70

PITHAPUR RAJAH'S COLLEGIATE HIGH SCHOOL, KAKINADA. 8875 to 77 82 85 87 88 93 95 98 900 03 07 08 12 to 15 19 31 32 35 45 49 55 66 70 72 74 76 79 81 82 86 88 to 92 94 96 to 99 9001 02 04 06 09 to 12 15 to 17 19 22 to 26 28 29 32 to 34 41 to 47 49 to 58 62 66 68 to 70 72 73 75 78 80 to 84 87 89 95 99 100 02 03 04 08 to 10 12 to 19 21 to 24 29 to 30 32 33 35 40 47 54 56 57 59 62 64 66 67 72 75 78 80 81 83 to 86 88 to 94 95 97 98 200 02 05 to 07 09 14 17 19 20 to 24 29 30 36 37 40 43 44 47 48 50 55 56 59 60 61.

McLAURIN HIGH SCHOOL, KAKINADA· 9264 65 73 75 83 85 86 89 92 94 96 to 98 300 05 12 to 14 17 to 21 24 30 31 33 to 36 39 to 42 44 to 46 48 50 to 56 61 63 to 67 69 to 71 76 78 79 81 to 86 91 to 95 96 97.

M. S. N. C. HIGH SCHOOL, KAKINADA: 9398 to 400 03 05 to 07 09 14 17 to 23 25 26 28 30 33 35 to 37

BOARD NATIONAL HIGH SCHOOL RAMACHANDRAPURAM: 9440 47 50 64 67 69 71 73 75 76 80 to 83 85 88 89 91 95 97 98 99 501 to 06 10 to 14 17 19 24 27 29 30 to 32 35 36 38 39 46 48 to 50 54 56 59 61 62 65 69 to 71 74 to 76 78 80 82 85.

GOVERNMENT MODEL SECONDARY SCHOOL RAJAHMUNDRY: 9591 to 99 601 to 03 07 09 to 11 14 to 16 18 to 26 28 30 to 35 37 to 50 52 to 59 61 63 to 65-A

VIRESALINGAM THEISTIC HIGH SCHOOL RAJAHMUNDRY: 9671 75 76 78 80 to 82 88 91 92 96 98 700 01 04 05 11 12 14 16 to 19 23 24 27 to 30 33 35 to 37 39 to 41 46 to 48 50 to 53 55 to 59 61 63 65 to 70 75 77 to 79 81 82 84 87 90 91 94 to 96 99 to 804

MUNICIPAL HIGH SCHOOL RAJAHMUNDRY· 9816 17 29 40 41 45 46 54 55 60 to 62 64 66 68 70 71 74 76 77 79 81 86 88 95 97 99 900 05 to 07 13 16 18 20 22 23.

GOVERNMENT SECONDARY AND TRAINING SCHOOL FOR WOMEN RAJAHMUNDRY. 9928 30 31 34 44 to 46 48 49

SCHADE HIGH SCHOOL FOR GIRLS RAJAHMUNDRY 9953 55 57 to 62 64 66 67 69 71 to 73 76 78 to 82 84 85

BOARD HIGH SCHOOL KOTHAPETA· 9998 99 10005 07 09 14 17 20 22 27 29 to 33 35 to 37 39 to 41 43 44 47 51 to 55

BOARD HIGH SCHOOL MANDAPETA· 10059 64 66 71 73 to 78 81 to 83 85 86 88 to 91 93 to 96 98 to 10103 05 07 08 10 11 16 18 19.

BOARD HIGH SCHOOL AMALAPURAM 10120 23 24 28 29 33 38 to 140 42 44 45 48 50 62 65 70 71 76 81 to 188 91 92 94 to 97 99 to 205 07 to 09 11 to 14 16 20 22 24 26 to 28 31 33 34 38 41 to 44 46 to 48 52 to 54 59 61 63 64 66 68 69 71 to 77 80 81 85 88 to 95 99 301 to 03 05 to 07 10 13 15 17

DNS & DVR BOARD HINDU HIGH SCHOOL PERURU 10321 22 28 30 to 33 35 to 38 41 to 46 48 50 to 52 54 55 57 60 61 63 65 67 69 70 72 74 78 79.

BOARD HIGH SCHOOL RAZOLE 10382 84 87 89 400 404 05 to 12 17 18 20 22 to 26 29 30 32 34 36 37 39 to 44 50 54 55.

GOVERNMENT HIGH SCHOOL POLAVARAM 10462 64 67 73 to 79 81

TAYLOR HIGH SCHOOL NARASAPUR 10488 93 96 97 500 11 15 16 22 23 25 to 27 29 33 35 to 38 40 41 43 45 to 47 49 51 52 55 56 to 59 61 62 64 to 70 72 to 75 78 80 to 82 85 to 87 89 to 92 93 94 97 98 600 to 02 04 07 to 11 13 14 16 to 18 22 to 25 28 30 31 36 38 39 41 43 45 53 to 56 57

MM. & KNMH SCHOOL PALACOLE 10665 69 to 71 73 to 82 84 86 88 89 91 to 93 95 98 to 704 07 09 11 13 14 17 19 22 24 to 29 32 34 to 37 39 42 45 to 49 51 to 55 58 60 to 62

SVG HIGH SCHOOL, MARUTERU 10774 79 80 83 84 88 89 93 95 to 98 801 02 04 06 08 to 10 12 14 19 20 22 23 26 31 32 34

ULCM HIGH SCHOOL, BHIMAVARAM Will be published later

STVN HINDU HIGH SCHOOL PENTAPADU· 11102 09 18 20 22 25 31 32 35 36 40 to 44 49 50 52 54 55 57 to 59 61 to 63 65 67 to 70 72 73 76 to 79 82 83 89 90 98 to 200 02 03 08 to 10 12 15 to 17 19 21 23 to 27 31 to 34 36 38 41 43 46 to 56 58 59

BOARD HIGH SCHOOL, UNDI 11261 64 to 66 67 69 71 72 75 76 80 82 88 92 303 06 11 13 14 16 18 23 25 29 36 37 41 43 44

BOARD HIGH SCHOOL, TANUKU· 11346 48 51 to 54 58 59 63 65 69 73 75 to 80 83 84 86 to 88 91 93 96 98 400 02 to 13 15 16 18 23 28 29 30 32 to 36 38 to 48 51 to 56 59 60 62 to 65 67 70 71 73 76 to 79 81 84 85 87 to 90 93 94 96 to 502 04 05 09 10 11 16 to 19 22 to 28 30 to 35

BOARD HIGH SCHOOL KOVVUR 11547 to 51 53 54 56 57 59 to 61 63 64 66 68 70 72 73 74 77 78 80 84 85 87 88 92 to 94 99 to 601 08 to 10 13 14 16 18 20 21 31 37 38 43 44

BOARD HIGH SCHOOL NIDADAVOLE 11645 46 49 50 52 54 to 59 60 65 67 to 69 72 79 82 86 708 16 19 27 38 49 50 52

MUNICIPAL HIGH SCHOOL ELURU 11755 68 70 74 to 76 81 86 88 94 96 802 06 to 10 14 19 20 23 24 26 28 to 30 32 34 35 37 to 43 45 46 48 51 53 54 to 56 58 60 61 63 64 65 68 69 72 73 75 77 79 81 to 83 85 to 89 93 94 96 98 900 to 903 05 to 07 09 to 13 15 17 to 28 30 31 33 35 36 37 39 to 42 44 45 to 52 54 55 58 59 61 63 to 65 67 69 70 72 to 74 73 79 85 89 90 93 94

ST. THERESA'S GIRLS' HIGH SCHOOL ELURU 11996 98 99 12003 05 to 07 09 10 12 13 15 16 18 19 21

MRK BOARD HIGH SCHOOL VIRAVASARAM 12029 32 33 35 to 41 43 44 47 48 50 55 58 61 64 65 70 to 72 79 80 85 to 87 90 91 94 95 97 99 101 02 03

THIMMALAPALLI MANIKAYAM BOARD HIGH SCHOOL, RELANGI 12105 06 08 10 11 13 16 19 28 to 30 38

BOARD HIGH SCHOOL ATTILI 12140 51 to 54 57 58 60 65 65 67 71 72 75 77 83 to 82 84 90 91.

BOARD HIGH SCHOOL, ACHANTA. 12194 95 209 15 16 18 19 21 22 24 to 26 30

SKR. HIGH SCHOOL NUZVID 12233 35 37 40 43 to 45 47 to 55 60 62 to 68 70 71 73 to 77 79 to 81 83 to 86 90

BOARD HIGH SCHOOL, TIRUVUR 12295 303 06 07 08 09

BGK HIGH SCHOOL PEDANA· 12314 16 18 to 28 30 to 34

BOARD HIGH SCHOOL GANNAVARAM 12338 56 59 64 to 66 68 to 70 72 76 78 79 81 82 86 to 88 91 92 95 98 99 401 03.

BOARD HIGH SCHOOL, KONDAPALLI 12412 13 16 22 24 30 31

BOARD HIGH SCHOOL JAGGAYAPET 12436 40 42 43 45 46 50 51 55 57

BOARD HIGH SCHOOL, NANDIGAMA· 12465 71 72 74 75 77 79 81 84 87 91 93 94 97 to 501 03 04 06 to 08 09.

SERM HIGH SCHOOL, GUDLAVALLERU 12521 to 24 26 27 31 to 33 40 42 to 48 50 to 53 55 56 58 59 61 64.

SKPVV HIGH SCHOOL VIJAYAVADA· 2565 72 77 80 87 98 to 600 07 09 to 14 19 22 23 28 36 39 to 41 45 48 49 52 to 54 57 60 66 68 71 72

GANDHI MUNICIPAL HIGH SCHOOL, VIJAYAVADA· 12693 702 04 22 40 48 54 59 66 68 70 73 76 77 79 80 82 90 93 800 13 14 19 20 25 28 32 34 46 51 53 59 60 65 67 70 72 75 83 91 97 99 905 06.

GOVERNORPET MUNICIPAL HIGH SCHOOL, VIJAYAVADA. 12911 18 20 25 34 36 41 44 45 47 48 51 52 54 65 66 68 to 72 75 79 81 82 86 to 88 90 91 93 to 95 97 99 13004 06 to 08 13 15 to 17 19 to 20 22 to 24 32 34 38 48

BISHOP AZARIAH GIRLS' HIGH SCHOOL VIJAYAVADA 13054 56 60 to 62 64 65 67 71 72 76 to 79 82

BOARD HIGH SCHOOL, PUNADIPADU 13094 100 05 06 14 19 23 25 26 29 30 32 42 45 53 55 59 62 64 70 74 76 79 80 91 to 93 201 03 04 06

BOARD HIGH SCHOOL, GUDIVADA: 13232 34 37 42 51 53 54 56 61 64 67 70 79 81 82 87 90 91 94 96 99 300 02 to 04 07 08 11 12 to 17 27 39 41 43 41 47 to 49 51 53 54 56 57 59 to 61 63 72 75 to 77 80 to 82 87 89 400 02 06 07 09 11 to 16 20 to 24 26 27 33

GOVERNMENT GIRLS' HIGH SCHOOL, ANGALUR. 13431 to 38.

BOARD HIGH SCHOOL, KAIKALUR· 13443 49 to 51 53 to 55 57 59 to 61 63 to 67 71 to 75 78 to 80

BOARD HIGH SCHOOL, TADANKI· 13491 97 506 09 11 13 to 16 18 19 23 to 30 32 35 to 38 41 to 47 52 55 57 59 to 62 69 71 73 74 76 80 84 85 90.

NOBLE HIGH SCHOOL, MASULIPATANAM. 13596 97 604 06 07 12 13 16 22 24 26 28 30 35 38 39 41 44 to 47 52 54 55 58 to 60 63 65 66 68 to 70 72 to 74 75.

HINDU COLLEGE HIGH SCHOOL, MASULIPATNAM 13676 80 to 83 90 91 93 99 706 11 13 16 17 20 33 36 38 39 41 to 44 46 49 53 54 58 to 60 63 to 67 69 70 74 to 77 80 31 83 85 to 87 89 to 91 93 97 99 803 05 10 11 13 15 19 21 24 to 26 29 to 34 40 to 42 44 46 47 49 to 55 57 59 62 64 67 to 72 74 76 to 80 84 87 to 92 94 96 901 02 03 04

LADY AMPTHILL GOVT SECONDARY TRAINING SCHOOL FOR WOMEN MASULIPATNAM 13906 to 09 11 13 to 15 17 18 22 to 32

BOARD HIGH SCHOOL, AVANIGADDA· 13941 42 44 45 50 to 52 57 to 59 62 63 66 to 68 70 73 75 87 90 93.

SREEMANTHU RAJAH'S HIGH SCHOOL, CHALLAPALLI. 13993 99 14002 04 06 07 09 11 13 14 17 to 19 23 24 26 30 33 34 36 37 38 39 43 to 45 48 52 53

BOARD HIGH SCHOOL, PAMARRU 14055 60 62 65 68 72 76 77 81 85 87 88 91 92 94 100 to 02 04 07 08 10 14 15 17 18 22 26 29 to 32 34 36 to 38 41 42 48 51 52 57 59 61 66 to 68.

S.R.R HIGH SCHOOL VANAPAMULA. 14176 77 86 88 92 to 94 96 to 200 02 04 05 08 11 13 14 16 18 22 24 27 to 30 32 to 34 36 37 to 39 42 43 47 49 50

ST PAUL'S HIGH SCHOOL, PHIRANGIPURAM· 14252 to 76 78 to 87 89 to 91 93 to 96 98 99

RAMAKRISHNA HINDU HIGH SCHOOL, AMARAVATI· 14302 15 18 19 25 33 35 36 39 41

S.N.S.B.V.S.G. HINDU HIGH SCHOOL, SATTENAPALLE· 14344 45 49 53 55 56 60 61 64 to 76 78 79 81 to 86 89 91 to 93 95 97 to 400 02 05 06 10 to 14

SURYADEVARA NARASAIAH HIGH SCHOOL, CHEBROLE. 14417 20 25 29 30 33 34 44.

BOARD HIGH SCHOOL, GURAZALA. 14456 58 63 66 69 71 72 75 77 to 82 85 90 92 94

SRI KOGANTIVARI HIGH SCHOOL, KUCHIPUDI· 14495 96 98 500 03 04 06 to 08 13 14 16 21 23 25 27 31 33 to 34-A

ULCM HIGH SCHOOL, GUNTUR 14538 39 42 to 44 49 51 to 54 56 57 59 61 to 63 67 71 73 75 77 78 80 to 83 88 to 94 96 to 14604 06 07 12 13 15 to 18 20 to 23 26 27 28 29

HINDU COLLEGE HIGH SCHOOL, GUNTUR· 14630 31 35 49 60 75 95 96 701 to 03 06 07 10 13 14 16 20 23 27 32 to 34 36 43 45 50 51 53 54 60 64 66 70 73 75 77 79 82 83 85 86 91 95 96 802 03 10 14 21 28 29 31 32 34 to 36 38 50 52 53 64 to 66 68 73 75 76 79 84 85 87 91 to 93 96 901 06 08 09 11 12

MAJESTY GURAVAIAH HIGH SCHOOL, BRODIPET GUNTUR. 14925-A 27 32 to 34 36 40 46 48-A to 51 54 55 58 60 60-A 61 64 to 66 68 70 72 74 75 to 78 81 87 91 to 93 98 99 15004 06 to 08

GOVT. MUSLIM HIGH SCHOOL, GUNTUR 15019 21 24 26 38 41 to 43 45

STALL GIRLS' HIGH SCHOOL, GUNTUR· 15046 to 51 53 to 59 62 to 66 68 to 72 76 to 80 82 to 89

ST JOSEPH'S GIRLS' HIGH SCHOOL, GUNTUR. 15092 95 96 98 to 102 05 to 07 09 to 14 16 17

C.K. HIGH SCHOOL, MANGALAGIRI 15128 31 36.

BOARD HIGH SCHOOL, DUGGIRALA. 15142 50 51 58 62 65 67 to 70 73 74 78 83 to 85 88 89 98 99 202 07 13 14

SREE VEMANA BOARD HIGH SCHOOL, MODUKUR: Certificates not received.

SRI VELLANKY VENKAPPAIAH HIGH SCHOOL, TADIKONDA. 15237 39 42 44 47 48 51 54 to 58 60 61 63 64

GEORGE CORONATION BOARD HIGH SCHOOL, THIRUMELLA· 15274 81 85 to 87 91 92 94 97 98 301 08 09 16 19 26 28 29 33 41 45 52 55 61 62 66 70 73 to 75 77 79

BOARD HIGH SCHOOL, MACHERLA: Certificates not received

TALUK HIGH SCHOOL, TENALI: 15410 19 21 22 25 26 30 33 37 41 43 45 48 40 51 52 57 61 62 67 69 70 72 to 75 77 79 to 83 86 88 89 91 92 94 95 97 to 500 03 07 to 12 16 18 to 21 24 25 27 to 31 33 35 36 38 45 49 50 52 to 55 57 to 60 65 67 to 70 75 to 79 82 85 87 89 91 to 94 96 98 to 601 03 to 05 07 09 11 to 13 18 20 21 24 25 27 29 to 31 33 34 36 38 39 42 to 44 46 47 53 56 to 60 64 to 68 72 75 78 80

MUNICIPAL HIGH SCHOOL FOR GIRLS, TENALI 15683 89 91 92 95 96

KATRAGADDAVARI BOARD HIGH SCHOOL, INTUR 15706 09 10 14 16 17 19 23

BOARD HIGH SCHOOL, KOLLUR 15731 35 41 44 46 48 to 51 53 to 57 60 to 65 67 68 70 71

BOARD HIGH SCHOOL, KOLLIPARA· 15775 78 89 90 91 94 95 97 98 800 03 to 05 08 11 14 15 16

BOARD HIGH SCHOOL, REPALLE 15820 21 25 27 28 30 31 34 45 52 55 56 59 60 62 72 74 77 78 80 85 87 901 07 15 16 20 24 to 26 27 29 31 to 34 37 to 40 42 45 47 48 50 to 52 54 to 60 62 63 65

TADAVARTHY BAPAIAH HIGH SCHOOL, DHULIPUDI 15936 68 70 71 78 to 83 85 to 94 97 98 16000 03 05 06 07 08 10 to 12 to 13

MNM HIGH SCHOOL GUDAVALLI TENALI 16015 17 19 25 27 28 30 to 32 to 37 42 to 45 48 49 52 53

BOARD HIGH SCHOOL, BAPATLA 16054 58 62 71 72 79 81 84 87 94 97 99 to 101 05 06 08 09 11 13 16 19 20 22 26 to 29 31 32 36 40 47 50 51 55 to 57 62 63 65 67 72 to 75 83 85 88 89 to 91 93

SARASWATHI MEMORIAL HIGH SCHOOL FOR GIRLS BAPATLA 16194 96 97 to 203

RVSCVS HIGH SCHOOL, CHILAKALURPET 16206 07 12 17 20 to 22 25 27 to 29 31 33 35 39 44 45 47 48 to 50 52 54 55 57 to 60 62

TM RAO'S HIGH SCHOOL, BHATTIPROLU 16276 77 79 81 84 86 87 89 93 94 96 99 to 301 03 04 08 13 16 18 to 20 25 26 28 32 35 36

BOARD HIGH SCHOOL KAVUR 16343 46 to 48 50 52 58 to 60 61 62

ABM HIGH SCHOOL ONGOLE: 16365 68 69 73 77 81 81 85 87 89 92 96 99 405 to 08 11 to 14 16 19 20 21 28 31 37 40 42

MUNICIPAL HIGH SCHOOL ONGOLE 16451 53 59 to 61 63 65 to 68 70 to 73 75 79 80 81 to 86 89 91 to 93 95 97 to 500 02 03 05 06 08 to 11 13 to 25 27 to 30 32 33 35 to 38 40 42 to 44 46 to 49 53 to 51 57 58 61 to 66

N R & P BOARD HIGH SCHOOL, CHIRALA 16571 77 91 to 95 609 17 19 21 25 to 29 30 31 34 40 42 44 to 47

BOARD HIGH SCHOOL, VINUKONDA 16659 60 69 to 71 73 75 83 90 92 96 98

MUNICIPAL HIGH SCHOOL, NARASARAOPET 16699 715 17 19 20 21 to 28 30 31 37 33 40 to 41 46 48 to 50 53 55 57 59 to 63 65 66 69 to 71 73 79 81 83 86 to 89 92 96

BOARD HIGH SCHOOL NARASARAOPET 16801 02 10

EDWARD BOARD HIGH SCHOOL NIDUBROLE 16812 13 16 18 19 21 22 25 31 34 36 to 40 42 to 53 54 55 57 to 61 63 64 66 to 75, 78 79 81 90 91

NEHRU BOARD HIGH SCHOOL APPIKATLA [illegible]

BOARD HIGH SCHOOL, PEDANANDIPAD 16926 [illegible] to 29 11 13 50.

PRAKASAM BOARD HIGH SCHOOL, ADDANKI 16964 71 73 76 78 79

M. H BOARD HIGH SCHOOL, EDDANAPUDY 16981 83 84 87 88 90

BANDLA BAPAIAH HINDU HIGH SCHOOL, VETAPALEM· 16993 99 17002 04 05 06 07 13 14 16 19 21 22 24 to 26 28 to 30 32 to 35 37 39 40 43

BOARD HIGH SCHOOL, CHINNAGANJAM 17054 to 57 63 66 70 73

RAMAKRISHNA HIGH SCHOOL, ALLUR 17077 81 to 84 87 88 90 to 92 94 95 97 to 107 10 to 17 19 20

BOARD HIGH SCHOOL, KANIGIRI 17123 to 17149 52 53 55 59 60

BOARD HIGH SCHOOL, KANDUKUR. 17162 67 69 72 73 77 79 to 84 86 to 88 90 92 to 96 99 200 02 to 07 09

BOARD HIGH SCHOOL, KAVALI 17215 19 27 28 31 35 42 44 45 48 52 55 59 61 62 65 to 71 73 74 76 to 81 83 to 85 87 89 to 93 95 to 98 300 to 02 04 06 to 11 13 14 16 18 19 20 21 23 25 27 to 30 32 33 35 to 40 41.

CAMM HIGH SCHOOL, NELLORE 17342 44 49 52 55 to 57 62 66 68 to 74 76 79 to 82 85 87 89 90 92 93 98 99 402 04 to 08 09 to 20 22 to 32 33 to 35 37 to 39 41 43 45 to 47

V R COLLEGE SCHOOL NELLORE 17451 63 64 69 77 78 83 85 87 96 500 01 26 31 34 40 47 48 50 51 53 54 56 68 70 84 85 87 94 95 97 99 601 03 04 08 09 14 16 17 23 25 29 41 43 45 53 to 55 59 62 to 64 66 67 69 71 72 73 74 79 81 82 90 to 94 704 05 10 17 22 23 31 33 36 37 41 42 46 49 to 52 57 59 60 65 66 75 to 78 80 84 87 to 89 90 94 to 96 99 800 04 05 to 09.

ST PETER S HIGH SCHOOL, NELLORE. 17811 14 16 18 22 24 25 28 30 34 to 39 41 45 47 to 49 51 52 54 to 56 60 to 63 67 to 69 71 to 74 77 to 79 82 to 85 88 89

A B M GIRLS' HIGH SCHOOL, NELLORE 17891 93 to 95 97 to 900 02 to 05 07 10 12 13 15 16 18 19 20

ST. JOSEPH'S GIRLS' HIGH SCHOOL, NELLORE· 17921 to 27 29 30

SRI KASTURI DEVI GIRLS' HIGH SCHOOL, NELLORE 17931 34 38 39 42 43 46 50

BOARD HIGH SCHOOL, BUCHIREDDIPALEM. Certificates not received

BOARD HIGH SCHOOL, GUDUR 17936 98 18001 to 04 08 to 11 13 17 23 28 32 33 34 37 38 40 to 44 46 47 51 52 57 65 69 73 74 76 to 80 82 87

SHEATSLEY MEMORIAL GIRLS' HIGH SCHOOL, GUDUR. 18091 93

BOARD HIGH SCHOOL, SULURPET· 18095 to 97 106 10 to 13 15 18 to 26 28 30 32 to 38 41 44 45 49 50

R V M HIGH SCHOOL, VENKATAGIRI· 18158 61 to 66 69 to 71 74 80 82.

BOARD HIGH SCHOOL, ATMAKUR 18191 96 to 98 18200 to 03 05 07 14

MADRAS & ANNAMALAI UNIVERSITIES

TEACHER CANDIDATES

KURNOOL 2364 HOSPET 2428 PENUDONDA 2462 PRODDATUR 2497 CUDDAPAH 2506 PUTTUR 2638 48 TIRUPATI 2652 59 60 65 MADANAPALLE 2674 83 CHITTOOR 2719 VELLORE 2752 53 ARNI 2876 ARKONAM 2925 MADRAS 2956 75 78 3005 20 34 36 54 60 69 A 98 MADURANTAKAM 3160 TINDIVANAM 3188 VILLUPURAM 3205 10 16 CUDDALORE 3248 VRIDHACHALAM 3274 CHIDAMBARAM 3293 3309 11 SHIYALI 3329 34 KUMBAKONAM 3353 56 67 69 TANJORE 3376 86 91 TIRUVADI 3404 A NAGAPATTINAM 3408 NANNILAM 3428 TIRUTURAIPUNDI 3451 TIRUVARUR 3473 82 KULITALI 3498 LALGUDI 3544 SRIRANGAM 3549 53 TIRUCHIRAPALLI 3556 57 59 83 84 90 96 KONAPET 3606 PALNI 3609 DINDIGUL 3624 UTTAMAPALAYAM 3656 PERIYAKULAM 3675 USILAMPATTI 3695 96 MATHURAI 3717 26 33 39 41 MELUR 3771 KARAIKUDI 3774 78 DEVAKOTTAI 3794 PARAMAKUDI 3807 SIVAKASI 3868 71 SRIVILLIPUTTUR 3878 RAJAPALAYAM 3892. KOILPATTI 3921 TUTICORIN 3933. NANGUNERI 3952. SRIVAIKUNTAM 3965 67 71 NAZARETH 3977 TIRUNELVELI 4037 44 55. KALLIDAIKURICHI 4063 66. TENKASI 4079 HOSUR 4134 37 DHARMAPURI 4161 RASIPURAM 4246 NAMAKKAL 4252. GOBICHETTIPALAYAM 4291. UDAMALPET 4337 43 COIMBATORE 4365 86 COONOOR 4398 PALGHAT 4418 19 31 37 43. OTTAPALAM 4461. SHORANUR 4467 CHARPALCHERI 4475 84 PERINTALMANNA 4489 96 4500 08 MALAPPURAM 4528 42 PONNANI 4546 55. CHOWGHAT 4579. TIRUR 4591 93 MANJERI 4605 08 KOZHIKODE 4637 72 83 87 92 CHERUVANNUR 4694 4700. QUILANDI 4706 20 30 35 40 42 BADAGARA 4752 54 TELLICHERRY 4781 88 to 90 92 95 98 KADIRUR 4810. KANNANORE 4847 71 73. PAYYANUR 4911. NILESHWAR 4917. KASARAGOD 4927. MANGALORE (BOYS) 4927 A 30 31 33 38 A 52.

MANGALORE (GIRLS) 4955 57 61 KARKALA 4978 79 81 89 95 97. UDIPI 5004 05 09 12 25 26 32 40 43 44 COONDAPOOR 5053 65 BANGALORE (GIRLS) 5081

PRIVATE CANDIDATES

NANDYAL 5114. BELLARY 5185 HOSPET 5199. TADPATRI 5214. GOOTY 5216. TIRUTTANI 5363. TIRUPATTI 5389 90 AMBUR 5487 TIRUPATTUR 5497 ARKONAM 5544 MADRAS (BOYS) 5564 85 93 5604 28 38 44 50 75 82 88 93 5707 09 15 19 37 41 49

MADRAS (GIRLS) 5757 58 59 63 POONAMALLE 5780. MADURANTAKAM 5808 KALLAKURICHI 5828. TIRUKKOYLUR 5837 CHIDAMBARAM 5871 SHIYALI 5891 93 TANJORE 5942 53 NAGAPATTINAM 5971 72 73 74 79 87 88 PATTUKKOTTAI 6002. TIRUVARUR 6009 ARIYALUR 6028. LALGUDI 6036 42 43 50 SRIRANGAM 6053 TIRUCHIRAPALLI 6059 60 61 62 65 69 70 83 88 89 91 PUDUKKOTTAH 6100. UTHAMAPALAYAM 6146 47 50 51 52. MATHURAI 6174 78 91 95 6205 PASUMALAI 6229. TIRUMANGALAM 6232. KARAIKUDI 6236-A 38 SIVAGANGA 6250 KOVILPATTI 6296 TUTICORIN 6303 PALAMCOTTAH 6330 32 34 TIRUNELVELI TOWN 6349 53 PATTAMADAI 6369. TENKASI 6380 87 DHARMAPURI 6407. ATTUR 6413 SALEM 6420 21 46. COIMBATORE 6547 PALGHAT 6576 79. PAVARATTY 6647. KOZHIKODE 6666 76. CANNANORE 6754 69 CHIRAKKAL 6776 78 MANGALORE 6832 38. UDIPI 6858 MULKI 6867 BANGALORE 6873 75 81 84. VIRAJPET 6887 89 90. MERCARA 6894 96 BELLARY 51429.

KURNOOL 51844 ANANTAPUR 51897 KALYANDRUG 51899. TIRUPATI 51930 TIRUVANNAMALAI 51966. ARKONAM 51973 MADRAS 52011 15 40 46 to 50 54 59 63 CHIDAMBARAM 52127 SHIYALI 52136 SRIRANGAM 52169 TIRUCHIRAPPALLI 52171 76 77 78 79 83 86 93 95 96 52202 05 12 13 15 16 19 20 DINDIGUL 52228 31 UTTAMPALAYAM 52237 MATHURAI 52252 55. PARAMAKUDI 52268 SIVAKASI 52278. SALEM 52313. OOTACAMUND 52344 PALGHAT 52354 71 KOZHIKODE 52404 TELLICHERRY 52448. CANNANORE 52450 MANGALORE 52476

BOARD HIGH SCHOOL, MARKAPUR. 18223 29 30 33 35 to 37 43 44 48

S P G. HIGH SCHOOL, NANDYAL R S· 18276 77 84 89 91 94 95 99 304 07 08 13 18 32 33 34 38

MUNICIPAL HIGH SCHOOL, NANDYAL 18349 52 54 61 66 69 70 74 75 76 77 80 83 85 89 90 92 94 95 96 98 99 400

MUNICIPAL MUSLIM HIGH SCHOOL, NANDYAL 18416 19 20 27 29

BOARD HIGH SCHOOL, CUMBUM 18434 42 43 46 63 69 73 75 79 83 88 94 96 97 98 500 05 07 08 09 19 to 21 23 24 27

MUNICIPAL HIGH SCHOOL, KURNOOL 18530 33 48 49 51 52 53 56 58 60 63 65 70 71 76 80 81 84 85 to 87 91 92 93 95 97 to 602 05 09 to 15 19 27 29 31 to 33 35

COLE'S MEMORIAL HIGH SCHOOL, KURNOOL 18637 43 47 67 68 72 76 78 to 81 83 86 88 90 95 99 720

GOVERNMENT MUSLIM HIGH SCHOOL KURNOOL 18729 30 31 38 42 45 50 53 54 57 59 63 65 69 72 73 77

GOVERNMENT SECONDARY SCHOOL FOR GIRLS, KURNOOL 18788

BOARD HIGH SCHOOL, KOILKUNTLA. 18799 800 04 05 08 10 11 12 14 15 19 20 21 22 23 26

GANDHI MEMORIAL HIGH SCHOOL, NANDIKOTKUR 18833 34 35 45 47

BOARD HIGH SCHOOL, ATMAKUR 18855 to 58 60 61 66 69 73 78 79 80 86 87 88 90 91 93 94 95 96

VIVEKANANDA HIGH SCHOOL, GIDDALUR 18906 12 15 17 18 20 21 24

BOARD HIGH SCHOOL, PATTIKONDA 18935 37 43

KANYAKA PARAMESWARI HIGH SCHOOL DHONE 18957 58 65 66 68 81 84

BOARD RYOTS HIGH SCHOOL ALLAGADDA 18985 90 91 93 to 95 97 99 19001 03 07 11 12 13 16 17

BOARD HIGH SCHOOL, SANJAMALA 19024 28 29 33

MUNICIPAL HIGH SCHOOL, ADONI 19077 81 83 104 18

BOARD HIGH SCHOOL, ALUR 19122 24 26 28 31 32

MUNICIPAL HIGH SCHOOL BELLARY· 19162 65 71 72 74 to 76 78 80 81 85 93 97 202 07 11 19 20 23 to 25

MUSLIM HIGH SCHOOL, BELLARY 19260 68 76 78 79 90 92

WARDLAW HIGH SCHOOL, BELLARY 19313 26 34 46 53 55 56 57 58 71 76 82 87 90 91 93 96 97 99 403 10 14

ST JOHN'S HIGH SCHOOL, PORT BELLARY 19316 18 20 21 22 23 27 30 32 36 to 38 40 41 44 46 to 49 51 52 55 56 61 to 64

SETRA GURUSANTHAPPA HIGH SCHOOL BELLARY 19474 76 79 85 87 90 95 to 97 510

GOVT SECONDARY SCHOOL FOR GIRLS, BELLARY 19511 16 20 23 30.

BOARD HIGH SCHOOL RAYADRUG: 19532 39 to 42 44 45 47 49 52 54 57

MUNICIPAL HIGH SCHOOL, HOSPET: 19558 73 76 78 79 82 85 88 to 91 93 94 601 to 08 10 to 12 17 22 25 26 27 28.

BOARD HIGH SCHOOL, KOTTUR: 19633 to 35 37 38 42 43 45

BOARD HIGH SCHOOL HADAGALLI. 19648 51 to 54

BOARD HIGH SCHOOL, HARPANAHALLI: 19661 64 66 68 70 71 to 75 80 83

SHA MIYACHAND BOARD HIGH SCHOOL KAMPLI 19685 90 to 94.

BOARD HIGH SCHOOL, YEMMIGANUR: 19707

BOARD HIGH SCHOOL, KUDLIGI. 19719 21 22 25

MUNICIPAL HIGH SCHOOL, TADPATRI 19729 30 33 36 39 to 42 45 47 to 49 52 53 58 to 61 63 64 70

S K BOARD HIGH SCHOOL, URAVAKONDA· 19781 87 89 93 99 801 to 03 10 13

LONDON MISSION HIGH SCHOOL, GOOTY 19815 17 27 29 30 32 38 42 to 44 46 47 52 53 55 57 58 60 62 66 to 68 70 to 74 78

MUNICIPAL HIGH SCHOOL, ANANTAPUR· 19882 84 86 95 907 17 28 31 32 38 43 46 48 55 57 59 60 63 67 70 71 74 79 81 85 to 87 91 92 95 to 97 20000 01 to 03 05 07 09 10 11 23 32 33 to 34 35 37 41

SRI SAI BABA NATIONAL HIGH SCHOOL ANANTAPUR· 20043 46 48 50 to 54 57 to 59 63 64 67 to 70 72 73 74 75 78 80 81.

GOVT SECONDARY TRAINING SCHOOL FOR WOMEN, ANANTAPUR. 20084 to 86 90 to 94 96 to 98

K C BOARD HIGH SCHOOL, KALYANDRUG· 20103 to 05 07 to 12 14 to 16 18 19 21 22

E C MUNICIPAL HIGH SCHOOL, HINDUPUR· 20134 36 46 47 48 50 62 64 to 68 71 to 76 78 80 85 86 90 95 96

BOARD HIGH SCHOOL, MADAKASIRA: 20193 202 04 to 06 09 12 15 17 to 23.

DISTRICT BOARD HIGH SCHOOL, PENUKONDA. 20237 40 to 43 51 54 59 61 63 64

DISTRICT BOARD HIGH SCHOOL, DHARMAVARAM. 20277 79 81 88 89 91 94 301 02 04 05 07 13 14

BOARD HIGH SCHOOL KADIRI: 20330 36 43 47 49 55 57 58 60 62 69 70

SREE JAGADGURU PANDITHARADHYA HIGH SCHOOL, GUNTAKAL 20382 88 89 93 94 96 98 to 401 03 05 09 10 12 16 to 18 20 23 24 31.

BOARD HIGH SCHOOL, PULIVENDLA 20434 35 37 44 to 46 48 50 52 55 to 59 62 to 67 68 69 71 72

BOARD HIGH SCHOOL, KAMALAPURAM. 20475 77 78 80 to 84 86

MUNICIPAL HIGH SCHOOL, PRODATUR 20492 514 15 18 to 22 24 25 27 36 37 45 47 50 52 57 59 to 62 66 67 70 to 74 77 79 83 86 87.

MUNICIPAL HIGH SCHOOL, CUDDAPAH. 20588 90 to 92 94 624 35 36 38 39 50 55 56 59 66 68 70 72 73 94 96 97 708 09 17 20 24

MUNICIPAL MUSLIM HIGH SCHOOL, CUDDAPAH. 20727 34 35 40 42 44 to 46 48 50.

GOVERNMENT SECONDARY AND TRAINING SCHOOL FOR WOMEN, CUDDAPAH: 20754 to 57 59 61 67

BOARD HIGH SCHOOL, RAJAMPET 20769 75 79 89 90 92 to 97 99 801 03 04 07 13 14 15 16 19 to 22 24 27 28 30 33 34

BOARD HIGH SCHOOL, BADVEL. 20835 40 to 44 46 47 49 to 53

BOARD HIGH SCHOOL, RAYACHOTI: 20869 74 77 81 82 83.

BOARD HIGH SCHOOL, JAMMALAMADUGU· 20884 89 93 94 96 to 99 901 03 to 09 11 12 14 to 17 18.

S. B. V D SABHA HIGH SCHOOL, PULLAMPET. 20921 22 24 29 to 34 37 to 40 41 42

R. P B. S BOARD HIGH SCHOOL KALAHASTI· 20962 65 67 70 73 75 76 79 80 81 83 84 87 90 94 95 96 98 21004

BOARD HIGH SCHOOL, TIRUTTANI. 21018 22 29 30 32 33 35 36 43 47 50 51 52 54 56 57

BOARD HIGH SCHOOL, PUTTUR 21060 63 65 68 69 71 74

DEVATHANAM HINDU HIGH SCHOOL, TIRUPATI· 21087 93 95 98 100 01 07 10 11 15 to 18 20 21 23 30 to 36 39 to 45 47 to 49 52 53 55 57 58 to 66 69 to 71 73 75 77 78 83 87 to 89.

PFEIFER MEMORIAL HIGH SCHOOL. RENIGUNTA· 21193 97 202 05 06 13 14 19

BOARD HIGH SCHOOL, CHANDRAGIRI· 21222 25 to 28 30 33 34 36 38 to 48 50 51 53 to 57 59 61 64 to 67.

BOARD HIGH SCHOOL, PAKALA. 21268 70 74 79 80 82 to 84 86 87 95 99 301 05

BOARD HIGH SCHOOL, MADANAPALLE 21316 17 21 to 23 26 36 38.

THEOSOPHICAL HIGH SCHOOL, MADANAPALLE· 21346 47 53 54 57 61 65 67 to 70 75 77 79 81 84 85 87 88 90 90-A 91 93 98 406 07 10 14 16 25

GOVERNMENT SECONDARY & TRAINING SCHOOL FOR WOMEN, MADANAPALLE: 21430 32.

THE HIGH SCHOOL RISHI VALLEY: 21441 42 44 48 49 54 57 61.

P. V. C. BOARD HIGH SCHOOL, VAYALPAD. 21466 72 73 75 78 79 80 82 83 84 87 to 89 91 93.

BOARD HIGH SCHOOL, KUPPAM 21501 to 07 09 11 to 13 15 17 19 to 28

BASAVA RAJA HIGH SCHOOL, PUNGANUR· 21537 42 to 45 47 51 56 63 65 66.

BOARD HIGH SCHOOL, CHITTOOR: 21572 79 80 82 600 21 38 to 41 58 59 62 63 64 65 68 to 72 78 79 80 85 87 88 90 92 93 94 700 01 04 08 11 23 24 31 35 36 39 44 to 46 48 57 58 61 to 65 67 68 70 73 74 81 83 86 89

BANGARI ZAMINDAR'S HIGH SCHOOL, CHITTOOR· 21801 04 05 06 11 13 15 16 17 19 20 to 22 29 31 32 34 36 37 39 47 52 57 63 67

SHERMAN MEMORIAL GIRLS' HIGH SCHOOL, CHITTOOR: 21872 74 75 76 77 78 80 81 82 84 85 87 93.

VOORHEES HIGH SCHOOL, VELLORE: 21902 05 12 22 24 25 26 30 32 39 42 45 46 49 55 to 59 61 64 65 67 69 71 75 76 81 84 86 87 90 91 93 95 96 22001 03 06 08 12 15 to 22 26 27 28 32 34 38 44 to 49 51 53 to 55

SRI MAHANT'S DEVASTHANAM HINDU HIGH SCHOOL, VELLORE: 22062 63 79 82 to 84 92 94 96 104 08 14 18 20 21 26 to 30 32 33 34 36 37 39 44 45 47 48 49 59 61 62 63 77 84 85 86 91 95 98 201.

GOVERNMENT MUSLIM HIGH SCHOOL VELLORE 22212. 14 16 17 23

DON BOSCO HIGH SCHOOL, VELLORE· 22232 33 37 42 48 52 53 57 58 61 72 74.

MUNICIPAL HIGH SCHOOL, VELLORE. 22277 80 81 85 87 89 to 96 98 99 304.

BOARD HIGH SCHOOL, KATPADI: 22307 08 10 13 14 16 18 to 23 25 28

GOVT. SECONDARY AND TRAINING SCHOOL FOR MISTRESS, VELLORE 22331 to 34 40 to 42 47 53 57 to 61 63 69

MUNICIPAL HIGH SCHOOL, GUDIYATTAM. 22372 74 to 78 85 to 89 91 92 94 95 to 400 02 03 05 07 to 14 17 to 25

MAZHARUL ULOOM HIGH SCHOOL, AMBUR. 22431 34 35 39 41 42 47 48 49 51.

CONCORDIA HIGH AND TRAINING SCHOOL, AMBUR 22452 57 59 61 63 69 70 73 75 to 78 83

HINDU HIGH SCHOOL, AMBUR: 22490 91 97 500 to 03 05 07 09 10 11 12 13

ISLAMIAH HIGH SCHOOL, PERNAMBUT 22522 25

ISLAMIAH HIGH SCHOOL, VANIYAMBADI 22530 48 49 55 to 58 63 66 67 71 to 73 74 75 77.

MUNICIPAL HIGH SCHOOL, TIRUPATTUR 22582 94 97 608 11 13 17 25 47 to 50 53

BOARD HIGH SCHOOL, JALARPET. 22668 70 to 73 75 79 82 83 84 85 86

MUNICIPAL HIGH SCHOOL, TIRUVANNAMALAI· 22698 99 709 10 13 17 to 20 23 26 to 28 30 32 36 37 43 to 45 48

DANISH MISSION HIGH SCHOOL, TIRUVANNAMALAI 22765 72 73 77 86 87 89 91 92 93 94 96 97 800 02 04 09 to 13 16

BOARD HIGH SCHOOL, CHENGAM. 22818 20 21 23 to 25 27 to 35 39.

BOARD HIGH SCHOOL, POLUR· 22843 55 57 59 to 61 64 66 70 to 72 76 to 78 82 84 86 87 92 93 95

BOARD HIGH SCHOOL, ARNI· 22902 12 15 to 17 19 24 31 32 35 40 42 48 to 51 56 57 60 62 84 85

BOARD HIGH SCHOOL, WANDIWASH· 22992 23000 05 06 09 12 14 to 20 25 to 30 32 to 35 38 to 40 44 to 46

BOARD HIGH SCHOOL, CHEYYAR· 23050 58 60 62 69 70 72 to 75 77 to 79 81 83 to 85 89 90 92 94 95 98 100 01 02 04 06 13 15 to 17 19 20

ISLAMIAH HIGH SCHOOL, MELVISHARAM 23127 to 29 30 31 34 to 36 39 48 50 51

ABDUL HAKIM SAHIB HIGH SCHOOL, ARCOT 23157 61 62 69 70 72 76 77 79 81 to 83 86 87 89 91 98 203 05 07 08 10 13 22 25

MUNICIPAL HIGH SCHOOL, WALAJAPET 23241 to 43 49 51 59 66 72 74 76 77

LITTLE FLOWER'S CONVENT HIGH SCHOOL, RANIPET 23282 83 85 86 90

BOARD HIGH SCHOOL, KAVERIPAK. 23292 305 06 14 16 23 29 30 31 33 34 35 40

A P M HIGH SCHOOL, SHOLINGHUR· 23341 43 47 50 52 55 58 59 60 64 66 to 71

C S M High School, Arkonam 23370 88 89 91 92 95 403 to 06 16 20 to 22 24 25 26 30 to 35 37 38 40 41 42 46 47 50 53 55 to 58 61 62 66 to 68 70 to 74 75 76

THEAGARAYA CHETTY HIGH SCHOOL WASHERMANPET 23478 83 84 88 89 91 99 502 07 to 10 12 21 23 24 26 27 29 30 31 34 38 40 44 46 51 60 70 76 77 80 84 88 90 92

THE MADRAS PROGRESSIVE UNION HIGH SCHOOL MADRAS· 23597 605 14 15 19 25 28 30 31 38 42 43 45 51 56 57 59 62 63 67

MADRAS CHRISTIAN COLLEGE SCHOOL, MADRAS 23668 70 71 73 74 76 79 81 to 86 87 88 90 91 93 94 97 700 01 05 06 10 to 18 20 to 23 26 28 29 to 33 35 36 37 38 40 41 to 49 51 to 58 60 to 70 72 to 85 87 to 90 92 to 96 98 800 01 03 to 07 09 12 13 14 18 19 21 22 24 25 26 27 28 29 32 33 37 39 41 44 47 49 52 53 55 to 59 61 to 63 65 67 68.

MUTHIALPET HIGH SCHOOL, MADRAS: 23872 75 77 82 to 84 91 94 96 901 02 04 17 19 20 23 25 27 to 30 32 33 35 36 38 to 48 51 53 57 59 64 to 66 68 to 71 73 78 82 89 90 92 94 95 99 24002 03 04 07 08 11 13 to 15 24 26 28 38 39.

GOVERNMENT MUSLIM HIGH SCHOOL GEORGE TOWN 24046 to 49 54 55 57 to 62

ST GABRIEL'S HIGH SCHOOL, MADRAS 24069 76 78 85 87 to 92 95 96 98 100 01 to 06 09 10 15 16 18 20 22 23 24 26

PACHAIYAPPA'S HIGH SCHOOL, MADRAS 24132 73 83 89 90 92 94 98 200 01 03 to 06 14 18 to 20 23 24 29 31 32 35 39 41 to 43 57 60 61 72 75 76 78 81 83 84 87 88 90 92 95 303 05 09 11 14 16.

THE HINDU THEOLOGICAL HIGH SCHOOL, MADRAS 24320 22 26 27 31 to 33 37 39 to 44 46 to 48 50 to 57 59 to 67 69 to 73 77 79 to 86 89 to 412 14 to 21 25 to 55 57 58 59 60 63 to 82 84 88 to 91

T. T. V. HIGH SCHOOL, MADRAS· 24504 05 10 27 30 33 34 37 38 41 46 51 53 56 to 60 62 66 to 75 79 80 82 84 to 89 91 92 94 96 98 to 600 01 03 05 06 08 08-A 10 11 13 15 16 18 20 to 22 25 26 29 32 38 39 40 43 44 48

SHRI A. G JAIN HIGH SCHOOL MADRAS: 24650 51 53 56 to 59 61 to 80 82 to 94.

THE CHINTADRIPET HIGH SCHOOL, CHINTADRIPET. 24696 703 05 07 12 21 22 26 27 30 to 36 40 41 43 45 48 50 51 55 58 60 62 69 73 75 76 80 83 87 94 96 98 800 01 10 11 21 22.

THE EGMORE HIGH SCHOOL, MADRAS. 24830

ST PAUL'S HIGH SCHOOL, VEPERY: 24842 45 46 56 58 60 to 63 69 74 76 to 82 84 to 91 93 to 95 97 98 901 05 07 09 10 11 to 14 16 to 26 28 to 30 32 34 to 39 40 to 45.

SREE THIRUVATTEESWARAR FREE HIGH SCHOOL. 24951 53 59 64 69

SIR M CT MUTHIAH CHETTIAR'S HIGH SCHOOL, PURASAWALKAM 24971 74 78 80 82 84 to 90 93 94 96 98 25000 01 03 04 05 to 08 11 to 20 22 to 25 27 to 40 42 to 52 54 56 to 63 65 to 73 75 to 84 86 to 92 94 to 96 98 to 101 03 to 06 09.

E L M. FABRICIUS HIGH SCHOOL, PURASAWALKAM· 25117 19 28 30 33 36 40 41 45 49 to 51 53 to 56 58 to 61 63 66 67 71 72

R B. C. C. C'S HIGH SCHOOL, PERAMBUR 25174 76 79 81 to 86 88 to 90 95 96 202 05 09 12 13 17 18 21 23 to 25 28 to 39 41 to 50 52 to 54 56 58 61 64 66 68 to 74 79 to 83 85 87.

GOVT. MADRASA-I-AZAM, MADRAS· 25309 17 21 22 38 43 44 46 50 51 53 to 56 58 62 63 66 to 68 71 to 73 76 79 81 85 93 94

WESLEY HIGH SCHOOL, ROYAPETTAH. 25397 98 413 15 19 35 43 45 50 52 to 54 57 59 60

MUSLIM HIGH SCHOOL, TRIPLICANE: 25480 82.

HINDU HIGH SCHOOL, TRIPLICANE: 25488 90 91 505 13 18 21 23 to 27 39 43 44 48 53 57 58 62 to 64 66 67 69 70 75 to 77 79 82 to 86 88 89 92 93 to 95 97 to 600 02 03 04 07 08 10 to 15 17 18 21 to 24 27 to 30 35 37 40 41 44 to 61 63 to 69 71 to 75 77 to 79 82 84 86 to 88 90 92 93 97 700 to 04 06 07 09 13 to 16 20 21 24 to 26 28 33 37 42 45 48 56 58 62 64 66 68 to 71 73 75 76 to 78 82 84 85 86.

THE KELLETT HIGH SCHOOL, MADRAS: 25788 96 97 801 04 05 07 08 12 14 to 17 19 to 23 26 to 32 34 to 36 38 to 41 43 to 50 52 to 54 57 58 61 63 64 66 to 68 71 72 74 76 78 80

KESARI HIGH SCHOOL, MYLAPORE. 25883 84 87 89 to 91 93 95 to 98 900 02 08 13.

PS HIGH SCHOOL, MYLAPORE. 25919 26 31 34 to 36 38 41 42 49 53 54 58 60 61 67 68 83 to 85 89 93 94 95 97 to 99 26001 03 04 06 to 11 16 17 19 to 22 24 to 27 30 32 37 to 41 44 45 47 48 50 to 52 54 55 58 60 61 63 65 66 67 69 to 71 74 to 82 85 86 88 to 91 94 96 to 98 102 to 07 09 to 11 13 16 17 21 26 27 29 31 32 36 37 40 41 42 45 47 to 50 52 53 55 57 58 60 to 66 68 71 72 75 77 78 80 82 84 86 87 90 92 to 96 98 99 201 to 03 05 06 08 09 11 14

SAN THOME HIGH SCHOOL; 26220 23 27 31 41 43 to 46 50 52 59

CORPORATION HIGH SCHOOL NUNGAMBAKKAM: 26276 83 84 to 88 91 93 95 99 301 02 03 05 06 13 to 15 16 19 to 21 24 26 to 28 31 32 34 35 37 38 39 42 44 46 47.

SRI RAMAKRISHNA MISSION HIGH SCHOOL THYAGARAYANAGAR· 26354 55 62 67 69 71 to 74 83 85 87 to 90 92 93 95 to 97 99 401 02 04 05 09 13 to 26 28 to 31 33 to 36 41 to 44 46 48 49 51 53 to 55 57 58 60 61 63 64 66 to 69 71 to 73 74 to 84 86 to 88 91 to 502 04 to 06 08 to 18 20 to 24 26 to 30 34 36 37 38 41 43 44 46 to 50 53 to 55 57 59 60 62 63 65 67 to 75 77 to 84 86 87

(మిగతా 2 వ పేజీలో)

సర్ సి. రామలింగారెడ్డి కాలేజి, ఏలూరు.

27-6-1949 తేదిన తిరిగి తెరువబడుతుంది.

ఈ కాలేజీలో క్రింది కోర్సులు [illegible]వు:—

ఒకటవ పార్టు: ఇంగ్లీషు

రెండవ పార్టు: తెలుగు - సంస్కృతం - ఉర్దూ - హిందీ.

మూడవ పార్టు: ఐ. ఎస్. సి. (ఇంటర్మీడియేట్ సైన్సు).

[ఎ] మాథమాటిక్స్ - ఫిజిక్స్ - కెమిస్ట్రీ.

[బి] బయాలజీ - ఫిజిక్స్ - కెమిస్ట్రీ.

[సి] బాటనీ - ఫిజి[illegible] - కెమిస్ట్రీ.

మూడవ పార్టు: ఐ ఏ. (ఇంటర్మీడియేట్ ఆర్ట్సు.)

[ఎ] ఇండియన్ హిస్టరీ - బ్రిటిష్ హిస్టరీ - ఎకనామిక్స్ అండ్ బ్యాంకింగ్.

[బి] ఇండియన్ హిస్టరీ - బ్రిటిష్ హిస్టరీ - అడ్వాన్సుడ్ తెలుగు.

1949 మార్చిలో జరిగిన పరీక్ష ఫలితాలు:

మొత్తం ఫస్టు క్లాసులు వచ్చినవారు 30. మొత్తం ప్యాసు అయినవారు నూటికి 52 మంది.

మూడవ పార్టులో ప్యాసు అయినవారు:

	నూటికి
ఎమ్. పి. సి. గ్రూపు	80
బి. పి. సి. గ్రూపు	60
హి. ఓ. క్.	82

దరఖాస్తు పోస్టేజి, తమ చిరునామా వున్న ఎన్వలప్‌లను పంపినట్లయితే ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారమ్ పంపబడుతవి.

డి. ఎస్. సుబ్రహ్మణ్యం,

10-6-49. ఎం. ఏ., బి. ఇ డి. ప్రిన్సిపాల్.

సవరణ

చింతక్రింది కనకయ్య హైస్కూలు, మంగళగిరి, "ఆంధ్రప్రభ" 7 వ తేదీ పత్రికలో ప్రచురింపబడిన ప్రకటనయందు 6, 8 అయిటములు పొరబాటున తప్పుగా ముద్రింపబడినవి. ఈ క్రింది అంశములు సరైనవి. మా పాఠకులు ఈ సవరణను గమనించ ప్రార్థన.

6. ఒక ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్.

8. ఒక హోంక్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్ స్త్రీ.

THE NARSAPUR COLLEGE, NARSAPUR.

The college opens on 28th June 1949 and admissions to the I. Sc. (Intermediate in Science) Junior class begin from the 21st. The college offers instruction in the following subjects: Part I—English; Part II—Telugu or Sanskrit or Hindi; Part III—(i) Mathematics, Physics & Chemistry (ii) Agriculture, Physics & Chemistry. Prospectus and application forms will be sent on application with postage.

Narsapur (W. G. Dist). CORRESPONDENT.

S.S.L.C. STUDENTS? LOOK HERE!!

మార్చి S.S.L.C. పరీక్షలో ఫెయిలయిన విద్యార్థులును, ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులును నేడే ఈ సంస్థలోచేరి 12 వారములు POSTAL TUITION పొందవచ్చును. అమూల్యమగు మానసహాయముతో ప్రతి పాఠము చక్కగానేర్చి SEPTEMBER పరీక్షలో ప్యాసు కావచ్చును. మా NOVEL SCHEME ప్రతి సబ్జక్టులో 50% మార్కులకు పైగా వచ్చునట్లు చేయును. ఒక ఖరారయిన గ్యారంటీ క్రింద ఈ సంస్థలో చేరి అన్ని సబ్జక్టులోగాని లేక కొన్నింటిలోగాని తపాలు మూలము ట్యూషన్ పొందవచ్చును.

సమర్థత, అనుభవముగల ఈ సంస్థలోని ఉపాధ్యాయుల GUIDANCE వలన మీరు ఈసారి సులభముగా ప్యాసు కాగలరు.

పూర్తి వివరాలకు 4 అణాల తపాల బిళ్లలతో:

THE SECRETARY,

Murthy's Tutorial Institute, Villupuram, S.I.Ry.

ఉదయా ట్యుటోరియల్ కాలేజీ

గౌతమీ గ్రంథాలయం - రాజమండ్రి

ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్యులేషన్, ఇంటర్మీడియేట్ పరీక్షలకు తయారుచేయుదురు. అనుభవనీయులగు లెక్చెరర్లుగలరు.

20 జూన్‌నుండి కాలేజీ ప్రారంభం—ఇంటర్మీడియేట్ అన్నిపార్టులు (గ్రూపు యం. పి. సి., హిస్టరీలు, లాజిక్కు లేక తెలుగు) ప్రారంభం 1 వ జూన్—

ప్రాస్పెక్టస్‌కు:—ప్రిన్సిపాల్

కళోదయ ట్యుటోరియల్ కాలేజి

బ్రాడీపేట: గుంటూరు

పునఃప్రారంభం - 15-6-"49

తరగతులు:

ఆంధ్రమెట్రిక్ - ఇంటర్ - ఎస్. ఎస్. ఎల్. సి. అండ్ ఇ. ఎస్ ఎల్. సి.

(సెప్టెంబరు అండ్ మార్చి) పరీక్షలకు బాలా లాడ్జింగ్ - బోర్డింగ్ వసతులు కలవు.

వివరములకు 0-9-0 స్టాంపులు పంపవలెను. ప్రిన్సిపాల్.

లోటస్ బ్రాండు సిమెంటు రంగులు

ఎంతో నాణ్యమైనవి

కెమికల్స్ లిమిటెడ్ నిడదవోలు

(పశ్చిమ గోదావరి జిల్లా)



తారామండలం

హిందీతారల జీవిత సంపుటి. దాదాపు 70 తారా చిత్రాలతో. వారి ఆశయాలు, అభిరుచులతో వెలువడింది. ఖరీదు రు. 1-0-0 (పోస్టేజి ప్రత్యేకం) వివరాలకు: యం. డి. ప్రసాదరావు. సంపాదకుడు. చిత్రకళా ప్రచురణములు. సత్యనారాయణపురం - విజయవాడ.

అవుల సిద్దారెడ్డి కొమారుడు బాలనాగిరెడ్డి తప్పించుకొని పోయినాడు. 18 సంవత్సరముల వయస్సు. చామనచాయ. దృఢంగా వుంటాడు. కుడిచెంపమీద గాయపుచ్చు వుంది. ఈ పిల్లవాని ఆచోకి తెలిపినవారికి బహుమానం యివ్వబడును.

అడ్రసు:

వి. లక్ష్మిరెడ్డి,

బి. తమ్మపల్లి - ఎవనంపల్లి పోస్టు.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Com pound "CLUB HOUSE", Mount Road, Madras.

BY AIR MAIL ★ Morning Edition

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి సంచిక
12 135
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
13-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఇండియా ప్రెసిడెంట్ గిరి

న్యూఢిల్లీ, జూన్ 12—

ఇండియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ పదవికి ఎన్నుకొనబడగలవారని వివరిస్తూ కొందరి పేర్లను ఉదహరించడాన్ని ఖండిస్తూ, అది ఎంతటి గొప్ప పదవియైనా శ్రీ రాజగోపాలాచారికి తనకు పోటీ జరగడం అసంభవమని పేర్కొంటూ రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడొక ప్రకటన చేశారు. (యు. పి. ఐ.)

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ బై ఎలెక్షన్

ప్రశాంతంగా పోలింగ్

కలకత్తా, జూన్ 13—

దక్షిణ కలకత్తా నియోజక వర్గంనుంచి పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి ఒక సభ్యుని ఎన్నుకొనుటకు గాను నేటి పుదయం 9 గంటలకు పోలింగు ప్రారంభమైనది. ఈ స్థానానికి నలుగురు అభ్యర్థులు పోటీచేస్తున్నారు. కాని, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సురేష్ చంద్రదాస్, సోషలిస్టు రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి శ్రీ శరత్ చంద్రబోస్ వీరిరువురి మధ్యనే ముఖ్యంగా పోటీ జరుగుతున్నది.

ఈ పేళ తెల్లవారినకడనుంచి కలకత్తాలో పెద్ద వర్షం కురుస్తున్నది. మొత్తం 21 పోలింగు కేంద్రాలలో ఓట్లు తీసుకుంటున్నారు. ప్రతి కేంద్రంలోను పోలీసు కాపలా ఏర్పాటు చేయబడినది. వారికి తోడుగా రెండు కంపెనీల సాయుధ సైనికులు ఉక్కు శిరస్త్రాణాలు ధరించి వీధులలో అల్లరులు జరగకుండా గస్తీ తిరుగుతున్నారు. 400 మంది పోలీసు అధికారులు, 1500 మంది సాయుధ పోలీసులు నేడు ఈ నియోజకవర్గంలో శాంతికి భంగం కలగకుండా చూస్తున్నారు.

కొన్ని పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు ఎక్కువగానే వున్నారు, వారు వరుసలో నిలిచారు. కాంగ్రెస్, సోషలిస్టు రిపబ్లికన్ పార్టీల బలాబలాలను పరీక్షించడానికి నగరమంతటినుంచి వచ్చిన ప్రజలు తండోపతండాలుగా పోలింగ్ స్టేషన్లవద్ద చేరారు.

ఈ నియోజకవర్గంలో మొత్తం 62,000 మంది వోటర్లు వున్నారు. వీరిలో 20,000 మంది ఆడ వోటర్లు. కాని మధ్యాహ్నం 12-52 గంటల వరకు చాలా తక్కువమంది మాత్రమే వోటు చేశారు, ఇందుకు వర్షమే ప్రధాన కారణమంటున్నారు.

రెండు పక్షాల అభ్యర్థుల తరఫున వాలంటీర్లు మాత్రం చురుకుగానే పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు ఏ కేంద్రంనుంచి కూడా అల్లరులు జరిగినట్లు వార్తలేమీ రాలేదు.

పోలింగు పూర్తి కాగానే బ్యాలట్ పెట్టెలు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ఎళం చేసుకుంటారు, బలమైన సాయుధ సైనికదళం ఈ పెట్టెలకు కావలాగా వుంటుంది. మంగళవారం పుదయం ఈ పెట్టెలను డల్హౌసీ ఇన్‌స్టిట్యూటుకు తీసుకువెళ్ళి 10 గంటలకు లెక్క ప్రారంభిస్తారు.

ఓట్లు లెక్కపెట్టడానికి ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటులనుంచి, ఇతర వున్నతోద్యోగులనుంచి 32 గురు అధికారులను నియమిస్తారట.

శ్రీమతి సుచేతా కృపలానిపై అత్యాచారం

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యురాలు శ్రీమతి సుచేతా కృపలానీ, రాజ్యాంగ పరిషత్తు సభ్యురాలు శ్రీమతి రేణుకా రాయ్ కలసి నేటి మధ్యాహ్నం పోలింగ్ కేంద్రాలను పరిశీలించడానికై పర్యటన చేస్తూ వుండగా, ఒకచోట ఒక గుంపు వారికి వ్యతిరేకంగా ప్రదర్శనం జరిపారు. తుదకు ఆ గుంపు త్రోసుకుంటూవచ్చి చుట్టివేసి, వారిపై ఇసుక చల్లారు. ఈలోగా పోలీసులు వచ్చి తప్పించి వారిని తీసుకొని వెళ్ళారు.

“అద్యతనభావిలో ఆంధ్రరాష్ట్రావతరణ అసంభవం” పట్టాభి ఉద్ఘాటన

అయితే, ఇప్పటికైనా పరిస్థితి పూర్తిగా చెయిదాటి పోలేదని వివరణ

పోస్టు బిళ్లలు అమ్మే కొత్త యంత్రాలు

ఇండియా ప్రభుత్వం కొనగలదట

మద్రాసు, జూన్ 12—

తనంతట తానే పోస్టు బిళ్లలు అమ్మడమే కాకుండా మిగిలివున్న చిల్లరను సైతం తిరిగి ఇవ్వగల ఒక యంత్రాన్ని కొనడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది. ఈ యంత్రాలు జెనీవాలో నిర్మింపబడుతున్నవి. ఇటీవల బ్రస్సెల్సులో జరిగిన ట్రాన్స్‌పోర్టు మహాసభకు ఇండియా ప్రతినిధిగా వెళ్లిన మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు ఈ ఫ్యాక్టరీని సందర్శించారట. ఇండియా ప్రభుత్వం యంత్రాలు వివరాలకు వ్రాసిందని శ్రీ సీతారామరెడ్డిగారితో ఫ్యాక్టరీ యజమానులు చెప్పారట.

“అగ్రనాయకత్రయ నివేదికను నేటికైనా ఆంధ్ర ప్రజానీకం ఆమోదించి, స్వరాష్ట్రాన్ని కోరవచ్చు”

మద్రాసు, జూన్ 13—

అద్యతనభావిలో ఆంధ్రరాష్ట్రం అవతరించబోదని రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు గత రాత్రి ఢిల్లీనుంచి యిక్కడికి వచ్చినవెంటనే “ఆంధ్రప్రభ” ప్రత్యేక ప్రతినిధి ఇంటర్వ్యూ చేయగా అన్నారు.

అయితే, యిప్పటికైనా పరిస్థితి పూర్తిగా మించిపోలేదని, అగ్రనాయకత్రయ సంఘ నివేదికను ఆమోదించి ఆంధ్రరాష్ట్రాన్ని ప్రత్యేకించవలసిందిగా ఇప్పుడైనా ఆంధ్ర ప్రజానీకం కోరవచ్చునని కూడా ఈ సందర్భంలో రాష్ట్రపతి సూచించారు.

ఇటీవల సంభవించిన పరిణామాలనుబట్టి అగ్రనాయకత్రయ సంఘ నివేదిక “బుట్ట దాఖలు” చేయబడగలదా అని ప్రశ్నించగా, ప్రజలు సహకరించినట్లయితే, అది తప్పక అమలు జరుపబడగలదని, అలాకాక దానిని వారు పూర్తిగా త్రోసిపుచ్చినట్లయితే, మరి అది “బుట్టదాఖలు” కాక తప్పదని డాక్టరుగారు సమాధానమిచ్చారు.

విశాఖపట్నం జిల్లాను విభజించడానికి మద్రాసు ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని హర్షిస్తూ ఇది ఎన్నాడో జరిగివుండవలసిందని, అయితే, కొన్ని పరిస్థితులదృష్ట్యా ఇంతవరకు వాయిదా వేయక తప్పిందికాదని కూడా శ్రీ సీతారామయ్యగారు అన్నారు.

జనవరి 26 వ తేదీన రిపబ్లిక్ అవతరణ

ఇండియా రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమాన్ని గురించి వివరిస్తూ అక్టోబర్ 2 వ తేది నాటికి రాజ్యాంగపరిషత్తు కార్యక్రమం పూర్తికాగలదని, వచ్చేసంవత్సరం (1950) జనవరి 26 వ తేదీన (స్వాతంత్ర్య దీక్షా స్వీకార దినోత్సవంనాడు) ఇండియన్ రిపబ్లిక్ అవతరించగలదని రాష్ట్రపతి అన్నారు.

ఈ సందర్భంలోనే డాక్టర్‌గారు ఇంకా ఇలా పేర్కొన్నారు:—

“ఇంకా నిర్ణయించబడవలసిన సమస్యలు అనేకం వున్నాయి, రాజ్యాంగవిధానం షెడ్యూలు, పౌరసత్వాధికారం మున్నగు అతి ప్రధాన విషయాలపై ఇంకా అంతిమ నిర్ణయం జరగనేలేదు.

“జాతీయ భాషా సమస్య, ఎకౌంట్ జనరల్ అధికారాలు, ఆడిటర్ జనరల్ అధికారాలు, రాష్ట్రాలకు, కేంద్రానికి ఆర్థికసంబంధబాంధవ్యాలు మున్నగు అనేక సమస్యలు ఇంకా పరిష్కరింపబడనేలేదు,

ఈ సమస్యల పరిష్కారానికి చాలా వ్యవధి కావాలి. అంతేగాక ఈ సమస్య లన్నింటిపైన వివిధ రాష్ట్రాల ప్రధానులతోను సమాలోచనలు జరపవలసివున్నది కూడా. త్వరలోనే ఇందు నిమిత్తమై ఒక సమావేశం జరుగవచ్చు.

“ఇవన్నీగాక, ప్రస్తుతం అమలులోవున్న న్యాయశాస్త్రంలో నూతన రాజ్యాంగాన్ని ఎంతవరకు అమలుజరపగలమో కూడా పరిశీలించవలసి వున్నది.

రాష్ట్రపతి సీతారామయ్యగారు నిన్న సాయంత్రమే ఢిల్లీనుంచి యిక్కడికి వచ్చారు. జూన్ 25 వ తేదీవరకు చెన్నపురిలోనే వుండదలచినావని, రాజ్యాంగ పరిషత్తు సమావేశం వాయిదా పడినట్లయితే, మరికొంతకాల యిక్కడే వుండగలనని కూడా డాక్టరుగారు అన్నారు.

నిజాం స్కూల్సులో మతబోధకు స్వస్తి

హైదరాబాద్, జూన్ 12—

ప్రభుత్వ పాఠశాలలలో మతబోధను గరపే ఆచారానికి స్వస్తి చెప్పాలని హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికిబదులు విద్యార్థులందరికీ—వారిది ఏ కులమైనా, ఏ మతమైనా—నైతిక సూత్రాలను బోధించాలని సూచించబడింది.

హైదరాబాద్‌లో రాష్ట్రపతి పట్టాభి

స్టేట్ కాంగ్రెస్ నాయకుల సమాలోచనలు

(మన విలేఖరి)

సికిందరాబాద్, జూన్ 12—

“కాంగ్రెస్‌పై నిత్య ఖద్దరుధారులైనవారు చేసే ఫిర్యాదులను మాత్రమే నేను వింటాను” అని చుట్టు చేరినవారందరు కడుపుబ్బ నవ్వేటట్లుగా తన చిరకాలమిత్రునితో రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నేడు ఎకసక్కెమాడారు.

ఢిల్లీనుంచి చెన్నపురి వెడుతూ హకింపేట విమానాశ్రయంలో రాష్ట్రపతి నేడు దిగి కొంచెం సేపు యిక్కడ వున్నారు.

ఈ సమయంలో ఆయనను చూడడానికి స్టేట్ కాంగ్రెసు నాయకులు, ఆయన మిత్రులు అనేక మంది వచ్చారు. అందులో ఆయన మిత్రుడొకరు మల్లెపూవుపంటి మల్లుగుడ్డలతోరాగా ఆయనను చూచి పై విధంగా డాక్టరుగారు హాస్యం చేశారు.

తన దృక్పథం తెలపడానికి మాటుగా కొందరు అనవసరంగా కాంగ్రెసును విమర్శిస్తూ వున్నారని కూడా ఈ సందర్భంలో డాక్టరుగారు అతి తీవ్రంగా హెచ్చరించారు.

అఖిలభారత కాంగ్రెసు సంఘానికి అనుబంధ సంస్థగా నిజాం స్టేట్ కాంగ్రెసు చేరే విషయమై “ఆంధ్రప్రభ” విలేఖరి చేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇది కేవలం నిజాం స్టేట్ కాంగ్రెసు నాయకులు, ఇండియా ప్రభుత్వం కలిసి పరిష్కరించుకోవలసిన సమస్యయని, తన అభిప్రాయాన్ని బయట పెట్టానని అన్నాడు.

ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానం ప్రవేశించేవరకు అఖిలభారత కాంగ్రెసుతో ఇట్టి అనుబంధం పెట్టుకొనే ప్రసక్తి రాదని ఇటీవల స్వామి రామానందతీర్థ చేసిన ప్రకటన సంగతి తిరిగి “ఆంధ్రప్రభ” విలేఖరి సూచించగా “అనంగతివారినే అడగండి” అన్నారు.

స్టేట్ కాంగ్రెసు వాదులు కొందరు సంఘవిద్రోహక చర్యలకు ఒడిగట్టుతున్నారని పత్రికలలో ప్రచురించబడిన వార్తలను గురించి ప్రశ్నించగా వాటిని తాను చూడలేదని, అయినప్పటికీ హైదరాబాద్‌లో ప్రతిష్ఠమైన ప్రభుత్వం కలదని, అదే అట్టి చర్యలను నిరోధించగలదని అన్నాడు.

రాష్ట్రపతి పట్టాభిగారితో దాదాపు 10 నిమిషాలసేపు స్వామీజీ అంతర్యంగా స్టేట్ కాంగ్రెసు వ్యవహారాలను గురించి ముచ్చటించారు.

శ్రీ బూర్గుల రామకృష్ణరావు, డాక్టర్ మేల్కోటేగార్లతోకూడా తదనంతరం డాక్టరుగారు కొంచెంసేపు మంతనాలు జరిపారు.

శ్రీ జి. రామాచారి, కూడా వెంకటరంగారెడ్డి, డాక్టర్ చెన్నారెడ్డి, హరిశ్చంద్ర హెడా, జి. యమ్. శ్రాఫ్‌గారలుకూడా విమానాశ్రయానికి వచ్చి రాష్ట్రపతికి స్వాగతమిచ్చారు.

హైదరాబాద్ గౌడ కోఆపరేటివ్ సంఘం తరఫున ఒక రాయబారవర్గంకూడా డాక్టర్ పట్టాభిగారిని కలుసుకున్నది.

సికిందరాబాద్ దేవాలయాలలో హరిజన ప్రవేశం

హైదరాబాద్, జూన్ 12—

సికిందరాబాద్‌లో నేడు నాలుగుదేవాలయాలలో హరిజనులకు ప్రవేశమివ్వబడింది. నవ్వ హిందువుల నాయకత్వాన హరిజనులు నేడు పూరేగింపుగా బయలుదేరి ఈ ఆలయాలకు వెళ్ళి ప్రార్థనలు సలిపారు. స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ కూడా ఈ సందర్భంలో హాజరైనారు.

ఇప్పటి అమ్మకాన్ని పూర్తిగా నిషేధిస్తూ మైసూర్ ప్రభుత్వం శుక్రవారంనాడు గెజెట్‌లో ఒక ప్రకటన చేసిందని బెంగుళూరు వార్త.

మంత్రులపై ఆరోపణలు

ప్రాథమిక విచారణ జరిగినపిమ్మట అవసరమైతే, న్యాయమూర్తులసంఘ నియామకం సంభవమని రాష్ట్రపతిడాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి సూచన

మద్రాసు, జూన్ 13—

కొందరు మద్రాసు మంత్రులపై జరిగిన ఆరోపణలను గురించి ప్రాథమిక విచారణ పూర్తి అయినపిమ్మట, అవసరమైతే న్యాయమూర్తుల సంఘ విచారణకూడా జరుగగలదని గత రాత్రి పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు అన్నారు.

అసలు విచారణకు ఎందుకు ఉత్తరువులు జారీ చేయవలసి వచ్చిందని ప్రశ్నించగా రాష్ట్రపతి ఇలా సమాధాన మిచ్చారు:

“తన లోపాలనేమి, తప్పిదాలనేమి దాచుకోడానికిగాని, లేదా బహిర్గతంచేయకుండా అణచివేసివుంచడానికిగాని అణుమాత్రమైనా ఆందోళన చెందని సంస్థకు చెందినవారము కనుకనే ఆ ఉత్తరువును జారీచేయవలసివచ్చింది. కాంగ్రెస్ మంత్రుల చర్యలనుగురించిగాని, కాంగ్రెస్‌వాదుల ప్రకటనలను గురించిగాని కాంగ్రెసు సంస్థయే విచారణజరిపించడం దాని గౌరవ ప్రతిపత్తులకు ఎంతమాత్రం భంగకరంకాదు సరిగదా, పైగా దానికి విశిష్టత చేకూరుస్తుంది.”

ప్రత్యేకంగా చెన్నరాష్ట్రి సమస్యను గురించి ముచ్చటిస్తూ ఇది చాలా పాత విషయమని, ఇందులో క్రొత్తేమీలేదని వివరించి, ఆరోపణలు జరిగిన లగాయతు నడచిన కథ విశదీకరించి, ఇందులో చాలా గోరంతలు కొండంతలు చేయబడినవేనని డాక్టరుగారు అన్నారు.

మంత్రులపై జరిగిన ఆరోపణల విచారణ పూర్తిగా శ్రీ శంకరరావుదేవ్ ఒక్కడే నిర్వహించగలడని, ఇందు నిమిత్తమై తాను అనుసరించదలచిన విధానాన్ని కూడా ఆయనయే స్వేచ్ఛగా నిర్ణయించుకోగలడని అన్నాడు.

ప్రాథమిక విచారణ పూర్తిచేసి శ్రీ శంకరరావుదేవ్ నివేదిక పంపించినమీదట, ఆ నివేదికను కాంగ్రెసు వర్కింగ్ కమిటీ పరిశీలించి, న్యాయమూర్తుల సంఘ విచారణ అవసరమో కాదో నిర్ణయించగలదని రాష్ట్రపతి సూచించాడు.

రేకపల్లివద్ద బస్సు ప్రమాదం

ఒకని మరణం: పలువురికి గాయాలు

భద్రాచలం, జూన్ 11—

కూనవరం-వుపూరు లైనుమీద నడుస్తున్న శ్రీ గోపాలకృష్ణ మోటారు ట్రాన్స్‌పోర్టువారి బస్సు 8 వ తేదీని మధ్యాహ్నం సుమారు 12 గంటలవేళ రేకపల్లి సమీపంలో ప్రమాదవశాత్తు బోల్తాపడింది. రేకపల్లి యిచ్చటికి సుమారు 35 మైళ్ళదూరంలో ఉన్నది. బస్సులోని ప్రయాణీకులు ప్రమాదంనుంచి తప్పించుకోడానికి ప్రయత్నించారు. భద్రాచలం కాపురస్థుడు శ్రీ బాదం రామజోగయ్యగారు బస్సుకిందపడగా ఆయన తల, మొండెము వేరయిపోయినవి. పలువురు ప్రయాణీకులకు బలమైన గాయాలు తగిలినవి. బస్సుడ్రైవర్ హబ్బులు అనే అతను కూడా గాయపడ్డాడు.

కూనవరం పోలీసు సిబ్బంది ప్రమాదం జరిగిన స్థలానికి వెంటనే వెళ్లారు. మరణించిన రామజోగయ్యశవాన్ని కూనవరం పంపి శవపరీక్షచేయించి, పిదప వారిచుట్టాలకు యిచ్చారు. గాయపడ్డవారిలో కొందరిని దగ్గరనున్న ప్రైవేటు ఆసుపత్రికీ, మరికొందరిని కూనవరం ఆసుపత్రికీ చికిత్సకు పంపారు. గాయపడ్డవారిలో ఒక ముదుసలి ప్రమాదావస్థలో వున్నట్లు తెలుస్తున్నది. బ్రేక్ ఇన్‌స్పెక్టర్ రాకపై బస్సు కదల్చకుండా ఎదురుచూస్తున్నారు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

దర్బార్ బాధ్యా నిరశనవ్రత విరమణ

రాజకోట్, జూన్ 12—

సౌరాష్ట్ర ప్రభుత్వం హామీపై నిరశనవ్రతం సాగిస్తున్న దర్బార్ బాధ్యా నేడు దీక్షను విరమించారు.

గిరాసీదార్ల సత్యాగ్రహోద్యమం సందర్భంగా భూస్వామ్య సంస్కరణలు అర్థిస్తూ ఆయన నిరాహారదీక్షను ప్రారంభించారు.

భూస్వామ్య సంస్కరణలకు సంబంధించిన ఒక బిల్లును తయారుచేయడానికికూడా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

నిజాం సంస్థానంలో జాగీర్ల రద్దు

మిలిటరీ గవర్నర్‌తో స్వామీజీ చర్చలు

హైదరాబాద్, జూన్ 12—

నేటి ఉదయం బోల్లారం రెసిడెన్సీలో మిలిటరీ గవర్నర్‌తో స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ సంభాషించారు.

ఈ సమయంలో సంస్థానంలో జాగీర్ల రద్దుకై ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకతను మిలిటరీ గవర్నర్‌కు స్వామీజీ వివరించినట్లుగా తెలుస్తున్నది.

ఇటీవల తాను వివిధ జిల్లాలలో పర్యటన చేసినప్పుడు తనకు తోచిన అభిప్రాయాలనుకూడా ఆయన వివరించినట్లు తెలుస్తున్నది.

అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆదేశాలు: అమలు జరపడంలో ఇండియా ముందంజ

మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారి వివరణ

మద్రాసు, జూన్ 12—

అంతర్జాతీయ కార్మిక సంస్థ తీర్మానాలను, సిఫార్సులను అమలుజరపడంలో ఇతర సభ్యదేశాలకంటె ఇండియా ముందడుగు వేస్తున్నదని మద్రాసు రెవిన్యూ, కార్మికశాఖలమంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు నేడు యిచ్చట పత్రికా విలేఖరుల సభలో తెలియచేశారు.

బ్రసెల్స్ నగరంలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆధ్వర్యాన ఆయాదేశాలలోని రవాణామార్గాలను గురించి చర్చించడానికి నియమింపబడిన ఉపసంఘసభలో ఇండియా ప్రతినిధిగా పాల్గొన్న శ్రీ సీతారామరెడ్డిగారు నిన్న సాయంత్రం మద్రాసు తిరిగివచ్చారు.

ఈ ఉపసంఘం కార్యకలాపాలకు సంబంధించి ఇండియా అందజేసిన సమాచార వివరాలను సమావేశానికి హాజరైన 40 దేశాల ప్రతినిధులు ఎంతో మెచ్చుకున్నారని శ్రీ సీతారామరెడ్డిగారు తెలియజేశారు.

ఈ ఉపసంఘ సభ మేనెల 18 వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు జరిగింది. ప్రాచ్యదేశాల నుంచి ఒక్క ఇండియా ప్రతినిధులే సమావేశంలో పాల్గొన్నారు,

1947 ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యం సంపాదించినది మొదలు గాంధీజీ ప్రసాదించిన సత్యం, అహింస, ప్రేమ అనే మహత్తర సిద్ధాంతాలను భారత కార్మికోద్యమం చాలవరకు ఆచరణలో పెట్టగలుగుతున్నదని వుపసంఘ సమావేశంలో ఆయన వివరించారు. గాంధీజీ సిద్ధాంతాననుసరించి వివాదాలను ఎలా పరిష్కరించుకోవాలో మహాత్ముడు నెలకొల్పిన అహమ్మదాబాదు వస్త్ర కార్మిక సంఘం రుజువుచేసినదని ఆయన పేర్కొన్నారు.

శరణార్థుల, ఆహార సమస్యల మూలంగా ఇండియాలో రవాణామార్గాలపై ఒత్తిడి ఎక్కువైనదని, ప్రస్తుతం కొంత అభివృద్ధి కన్పించినా, ఇంకామామూలుపరిస్థితులకు రాలేదనివివరించారు.

ఇండియా రవాణా మార్గాలు అభివృద్ధి చెంది, ఎక్కువ మందికి పనులు దొరికే అవకాశం వున్నదన్నారు. కొన్నిచోట్ల పాతవిమానాలను, బస్సులను ప్రభుత్వమే నిర్వహిస్తున్నదని, వీటిలో అభివృద్ధి కన్పరుతున్నదని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిష్కారం ప్రకారం ఇండియా రైల్వేశాఖలో ఎక్కువ మంది ఉద్యోగులను నియమించడానికి అవకాశం లభించిందన్నారు. మోటారు ప్రమాదాలు మినహా, మిగతా రైలు బండ్లు, ట్రాములు, ఓడరేవులలో జరిగే ప్రమాదాల వివరాలను సేకరించడానికి ఇండియాలో ఏర్పాట్లు జరిగినవని చెప్పారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ సంప్రదాయాలననుసరించి ఇండియాలో మోటారు డ్రైవర్లు, కండక్టర్లు వారానికి 48 గంటలకు మించి పనిచేయకుండా చట్టం చేయడానికి భారత ప్రభుత్వం వుద్దేశించిందని, అంతకంటె కూడా పనికాలం తగ్గించడం, ప్రస్తుతం సాధ్యంకాదని ఆయన వుపసంఘానికి తెలియజేశారు. ధరల ప్రమాణాన్ని అనుసరించి కార్మికుల వేతనాలను నిర్ణయించడానికి కూడా ఇండియా యోచిస్తున్నదని పేర్కొన్నారు.

ఇతర దేశాల ప్రతినిధులుకూడా వుపన్యసించిన తర్వాత, వుపసంఘం తర్వాత జరిగే మహాసభ కార్యక్రమంలో చేర్చడానికి వీలుగా కొన్ని తీర్మానాలను చేసింది.

దేశంలోపల నిర్వహించబడే రవాణా సర్వీసులలో స్త్రీలను వుద్యోగులుగా నియమించడాన్ని గురించి, వారి కివ్వవలసిన సౌకర్యాలను గురించి వుపసంఘంవారు ఒక తీర్మానం చేశారు. దూరప్రయాణాలుచేసే మోటారు సర్వీసులలో పని గంటలు, విశ్రాంతి సమయం మున్నగు విషయాలను తీర్మానంలో వివరించారు. కాల్వలలోను, నదులలోను ప్రయాణంచేసే నౌకలలో 14 ఏండ్లలోపు వయస్సు కలిగిన బాలురు పనిచేయకుండా నిషేధించాలని ఒక సూచన చేయబడినది.

రేవుపనివారి రిజిష్ట్రు ఒకటి ప్రతి రేవులోను వుంచాలని, అలా రిజిస్టరు కాబడినవారికే ముందు పనియివ్వాలని, సాధ్యమైనంతవరకు కొంతమొత్తం పని లభిస్తుందన్న హామీ వారికి యివ్వబడాలని కమిటీ సూచించింది.

కమిటీ సూచనలు చాలావరకు ఇండియా ఇదివరకే ఆచరణలో పెట్టిందని తాను సమావేశంలో చెప్పినట్లు శ్రీ సీతారామరెడ్డిగారు పత్రికా విలేఖరులకు తెలియజేశారు. త్వరలోనే సమావేశంలో తాము చేసిన పనిని గురించి ఒక నివేదికను ఇండియా ప్రభుత్వానికి అందజేస్తానని ఆయన అన్నారు.

ఆసియా పునరుజ్జీవనం

ప్రాచ్య, పాశ్చాత్యరాజ్యాల విభేదాలకంటె అతిముఖ్యమైన సంఘటనయని ట్రిగ్వేలీ వివరణ

లేక్‌సక్సెస్, జూన్ 12—

“ప్రాచ్య ప్రపంచంలో సామ్రాజ్యవాదాన్ని, కలోనియలిజంను కొనసాగించే రోజులు గతించిపోతున్నాయి. ఆసియా, ఆఫ్రికా ఖండాల ప్రజాకోటి పారతంత్ర్య శృంఖలాలను తెంచుకొని, ఇతర దేశాలతో సమత్వానికేమి, మానవ స్వత్వాల పరిరక్షణకేమి మహోద్ధతితో పురోగమిస్తున్నది. రూసో—అమెరికన్ విభేదాలను మాత్రమేకాక, ఈ నూతనశక్తుల ప్రాముఖ్యాన్నికూడా ప్రపంచం శ్రద్ధాసక్తులతో గ్రహించడం అత్యావశ్యకం” అని మిత్రరాజ్యసమితి సెక్రటరీ మిస్టర్ ట్రిగ్వేలీ నేడిక్కడ వుపన్యసించాడు.

ఆయన ఇంకా కింది విధంగా అన్నాడు:

“సోవియెట్ యూనియన్‌కు పశ్చిమ రాజ్యాలకు మధ్య జరుగుతున్న ఘర్షణలను గురించే ప్రపంచం పరిశీలిస్తున్నది కాని, దూరదృష్టితో తిలకిస్తే, అంతకంటె విశేష ప్రాముఖ్యంకల మరొక సమస్యపట్ల చాలావరకు నిర్లక్ష్యం వహిస్తున్నది.

“నేడు ఆసియా, ఆఫ్రికా ఖండాలలో అనేక మంది ప్రజలు పారతంత్ర్యంనుంచి విముక్తిచెంది, ప్రపంచంలోని ఇతర దేశాలతో సమత్వానికై పురోగమిస్తున్నారు ప్రపంచంలోని వివిధ ప్రాంతంలోను మానవస్వత్వాల పరిరక్షణ జరగాలని ఆందోళన జరుగుతున్నది.

“శాన్‌ఫ్రాన్సిస్కోలో మిత్రరాజ్యసమితిని నెలకొల్పిన 50 దేశాలలో ఆసియా, ఆఫ్రికా ఖండాలకుచెందిన దేశాలు ఎనిమిది మాత్రమే,

“అటుతర్వాత ఎన్నోమార్పులు జరిగినాయి, ఇండియా, ఫిలిప్పీన్స్ సంపూర్ణ స్వతంత్ర దేశములైనాయి పాకిస్తాన్, బర్మా, థాయిలెండ్, ఆఫ్ఘనిస్తాన్, ఎమెన్, ఇజ్రాయల్ దేశాలు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం వహించాయి.

“మిత్రరాజ్యసమితి స్థాపించబడిన పిమ్మట ఈ దేశాల ప్రాబల్యం ఎలా వచ్చిందో నిరూపించడానికే ఈ దేశాల పేర్ల జాబితాను ఉదాహరించాను.

“ఆసియాలో సామ్రాజ్యవాదాన్ని, కలోనియలిజమును కొనసాగించే రోజులు గతించిపోతున్నాయి. సమత్వ, స్వాతంత్ర్యాల సంసిద్ధికై తాము సాగిస్తున్న పురోగమనంలో మిత్రరాజ్యసమితి సాహచర్యం శక్తిప్రదాయకమనే సత్యాన్ని ఆసియా ప్రజలు గుర్తిస్తున్నారు.

“ఇటలీ వలసల భవిష్యత్తు విషయంలో పశ్చిమ యూరోపియన్ దేశాలు, అమెరికా రాజీ ప్రణాళికకు సమ్మతించినవి కాని, ఆసియా, ఆఫ్రికాల దేశాలు మాత్రం అందుకు ఆమోదించలేదు. ఆ ప్రణాళికను అవి ఆమోదించకుండానే చేసినవి.

“ఈ విషయం బాగోగులను గురించి ఎవరికెట్టి అభిప్రాయాలున్నా, రష్యా, అమెరికాలో మాత్రమే కాక ప్రపంచం గుర్తించవలసిన ఈ నూతన శక్తులుకూడా వున్నవనే విషయం ఈ చర్చలవల్ల స్పష్టమయింది.”

శాన్‌జోస్ (కోస్టారికా) జూన్ 11—

సుహృద్భావ సూచనగా ఇటలీనుంచి దక్షిణ అమెరికాకు వస్తున్న ఇద్దరు ఇటాలియనులు గల విమానం ఇక్కడ కూలిపోవడంవల, విమానంలో వున్న రాయబారు ఇరువురూ మరణించారు.

జర్మనీతో శాంతి ఒడంబడికలు

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల చర్చ

పారిస్, జూన్ 12—

జర్మనీతో శాంతిఒడంబడికల పాఠాలను మూడు నెలలలోగా తయారుచేయాలని రష్యా ప్రతినిధి మిస్టర్ విషిన్‌స్కీ చేసిన ప్రతిపాదనపై చర్చ జరిపేందుకుగాను నేడు అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు సమావేశమైనారు.

జర్మనీ విభాగితమై వుండగా, దానితో శాంతి ఒడంబడికల సంగతి చర్చించడం అర్థంలేని విషయమని పాశ్చాత్యరాజ్యాల విదేశాంగమంత్రులు మొన్ననే వివరించాదన్న విషయం “ఆంధ్రప్రభ” పాఠకులకు విదితమే.

అయితే, బెర్లిన్ బ్లాకేడ్ విరమణగురించి న్యూయార్కులో జరిగినఒడంబడిక ఎలా అమలు జరుగుతున్నదో నివేదించవలసిందిగా విదేశాంగ మంత్రులు కోరినందున ఆ నివేదిక అందేవరకు కాలక్షేపం చేయడానికి ఈ సమావేశం జరిగిందని రేపు నివేదిక అందగలదని అభిజ్ఞులు అంటున్నారు.

అమ్మకపన్నునుంచి తిరిగి మినహాయింపులు

మిరపకాయలు, కొబ్బరికాయలు తొలగింపు

మద్రాసు ప్రభుత్వప్రతిపాదనలో మరికొన్ని మార్పులు

మద్రాసు, జూన్ 13—

మద్రాసు అమ్మకం పన్ను చట్టాన్ని సవరించడానికై ఇటీవల మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన బిల్లులో అమ్మకం పన్ను విధించడానికిగాను నిర్ణయించబడిన వాణిజ్యపు పంటలనుంచి మిరపకాయలు, కొబ్బరికాయలు మినహాయించబడగలవని తెలుస్తున్నది.

గతరాత్రి మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ కార్యవర్గం సమావేశమై ఈ రెండింటిని మినహాయించాలని తీర్మానించినట్లు తెలుస్తున్నది.

నేడు అసెంబ్లీ సమావేశం కాగానే ఈ బిల్లును ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రతిపాదిస్తారు.

ఆ సందర్భంలో మిరపకాయలపైన, కొబ్బరికాయలపైన అమ్మకం పన్ను మినహాయించబడగలదని ఆయన ప్రకటిస్తాడు. అయితే, పసుపుపైన, బిల్లులో ఉదహరించబడిన తదితర వస్తువులపైన యధాప్రకారమే పన్ను విధించబడుతుంది,

పంచాయితీ బిల్లు, బ్లాక్‌మార్కెట్ నిషేధపు బిల్లు, అడ్వర్‌టైజ్‌మెంట్స్‌పై పన్ను విధింపు బిల్లు మున్నగువాటిపై జూన్ 19 వ తేదీన తిరిగి కార్యవర్గం సమావేశమై చర్చిస్తుంది.

బస్సు రేట్లను మైలుకు అరుపైసలనుంచి ఆరున్నర పైసలకు పెంచాలని ఆర్థికమంత్రి చేసిన ప్రతిపాదనపై నేటి సమావేశంలో తీవ్రంగా చర్చ జరిగినట్లు, అధిక సంఖ్యాకులు ఆ ప్రతిపాదనను త్రోసిపుచ్చినట్లుకూడా తెలుస్తున్నది. మోటారుబండ్ల చట్టం సవరణ బిల్లుపైన కూడా నేడు చర్చ జరిగింది.

పెడసనగల్లు హరిజనహాస్టల్

పెడసనగల్లు, జూన్ 10—

పెడసనగల్లు (కృష్ణాజిల్లా)లోని హరిజన హాస్టల్‌లో చేరదలచిన హరిజన విద్యార్థులు ఈ నెల 16 వ తేదీలోగా దరఖాస్తులు పంపవలెనని కార్యదర్శి శ్రీ యార్లగడ్డ వెంకటకృష్ణారావుగారు వ్రాస్తున్నారు.

నూలు అమ్మకం

ఏప్రిల్ నెలకు పూర్వం సెక్స్ మార్కు వేయబడిన నూలును రాష్ట్రంలో ఒక జిల్లానుంచి మరొక జిల్లాకు స్వేచ్ఛగా రవాణా చేసుకోగల సౌకర్యంతో అమ్మడానికి ప్రభుత్వం అనుమతించింది. కనుక, మార్చి నెలలోను, అంతకు పూర్వము, సెక్స్ మార్కు వేయబడిన అన్ని నంబర్ల నూలును బేళ్ళగాను, చిల్లరగాను మా ఎంపోరియములలో, తదితర నూలువర్తకులదగ్గర అమ్మకానికి సిద్ధంగా వున్నది.

బిజినెస్ మేనేజరు,
మద్రాసు హ్యాండ్‌లూమ్ వీవర్స్ ప్రావిన్షియల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,
34, పాండియన్ రోడ్డు,
ఎగ్మూర్, మద్రాసు.

వేలం అమ్మకం

వాల్తేర్‌లోని 9, బి. ఆర్. యస్. డి. లోని ఫర్నిచర్, స్టోర్ మున్నగునవి. విశాఖపట్నం లోని జి. ఇ. ఆఫీసులోని పగిలిపోయిన మెటల్, స్టోర్ బిల్డులు మున్నగునవి జూన్ 15 వ తేదీ ఉదయం 10 గంటలకు, సాయంత్రం 3 గంటలకు వరుసగా వేలం వేయబడును.

మ్యూరేన్.

టెండరు నోటీసు

ఆఫీసు ఫర్నిచర్ సరఫరా చెయ్యడానికి సీలు వేసిన టెండర్లు 20—6—49 తేదీ సాయంత్రం నాలుగు గంటలవరకు అమలాపురం మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌చే స్వీకరించబడును. ప్రతి టెండరుదారు రు. 75/-లు డిపాజిట్ చేయవలసివున్నది. ఫర్నిచర్ వివరాలు, టెండర్ షరతులు వగైరా వివరాలను దరఖాస్తుచేసి తెలిసికోవచ్చు.

మునిసిపల్ ఆఫీసు (సం.) యస్. రామమూర్తి,
అమలాపురం 2-6-49. స్పెషల్ ఆఫీసర్.

నోటీసు

"ఆర్. ఐ. ఎ. యస్. సి. కి చెందిన సదరన్ కమాండు డొమిసైల్డ్ అయిన సైనికులకు, మాజీ సైనికులకు"

సదరన్ కమాండ్ ఆర్. ఐ. ఎ. యస్. సి. ఎడ్యుకేషన్ ఎండోమెంట్ ఫండు.

సదరన్ కమాండ్ ఆర్. ఐ. ఎ. యస్. సి. ఎడ్యుకేషన్ ఎండోమెంట్ ఫండుకింద ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న, లేదా లోగడ ఉద్యోగం చేసిన రాయల్ ఇండియన్ ఆర్మీ సర్వీసు కోర్పు (అన్ని శాఖలకు) చెందిన సైనికుల కుమారులకు, కుమార్తెలకు స్కాలర్‌షిప్‌లు యివ్వబడును.

పూర్తి వివరాలు, అప్లికేషన్ ఫారము కూడా కమాండ్, ఆర్. ఐ. ఎ. యస్. సి. సెంటర్ (సౌత్), బెంగుళూరు-7 కు, నాలుగు అణాల పోస్టల్ స్టాంపులు పంపుతే లభ్యం కాగలవు.

ప్రకటన

భీమవరంలో "ఆంధ్రప్రభ", "దినమణి" "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికలను విక్రయించుటానికి మంచి అనుభవముగల యేజెంటు కావలెను.
వివరాలకు: మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ప్రకటన

కొల్లూరు (గుంటూరుజిల్లా) లో మా దిన పత్రికలు అమ్మడానికి ఏజెంట్ కావాలి.
మేనేజర్,
"ఆంధ్రప్రభ"

1949 విరోధినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ తదియ
సోమవారం జూన్ 13-వ తేదీ
తదియ రాత్రి 11-2 గంటలవరకు
పూ-షా నక్షత్రం ఉదయం 7-23 గంటలవరకు
వర్జ్యం: ప॥ 3-36 నుంచి 5-14 గంటలవరకు

బోనస్ క్రింద నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్స్

జారీచేయవచ్చునని ఇండియా ప్రభుత్వం ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, జూన్ 11—

బోనస్ చెల్లింపుకు సంబంధించిన పారిశ్రామిక వివాదాలలో పారిశ్రామిక న్యాయస్థానం, ఆ బోనస్‌లో కొంతభాగం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ రూపంలో చెల్లించవలసిందని తీర్పు చెప్పడం చట్టసమ్మతమేనని వివరిస్తూ, ఇండియా ప్రభుత్వం నేడు ఒక ఆర్డినెన్సును జారీచేసింది.

కనీసం ఒక మాసం జీతమైనా కార్మికులకు నగదుగా ఇవ్వాలని, బోనస్ మొత్తంలో సగానికి మించకుండా మాత్రమే నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ కొనవచ్చునని ఈ ఆర్డినెన్సులో పేర్కొనబడింది. బొంబాయిలోని పారిశ్రామిక న్యాయస్థానం, బొంబాయి వస్త్ర పరిశ్రమలో కార్మికులకు 1948 సంవత్సరం బోనస్‌కు సంబంధించిన తీర్పుకు కూడా ఈ ఆర్డినెన్స్ వర్తించగలదని ప్రకటించబడింది.

అస్సాం సరిహద్దులలో బర్మా అంతర్యుద్ధం: విప్లవకారులపై ప్రభుత్వసేనల ముట్టడి

రంగూన్, జూన్ 11—

అస్సాం సరిహద్దుకు హుటాహుటిగా పంపబడిన బర్మీస్ ప్రభుత్వ సైన్యాలు సరిహద్దుకు 20 మైళ్ల దూరంలో చిండ్విన్ నదిపైగల వంతెనలను పేల్చివేసిన కమ్యూనిస్టు విప్లవకారులతో సంఘర్షణకు తలపడినవని బర్మా ఆర్మీ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

ఈ సంఘర్షణలో ఆరుగురు కమ్యూనిస్టులు నిహతులైనారు. ప్రభుత్వ సైన్యాలు మేమ్యోనుంచి ఇంఫాల్‌మీదుగా అస్సాం సరిహద్దుకువచ్చి, అక్కడి నుంచి విప్లవకారుల నెదుర్కొనడంకోసం మాలెయిక్ వైపుగా పురోగమించినవి.

టెనాస్సేరిం కోస్తాలోని బర్మీస్ ప్రభుత్వ సైనిక దళాలు మోల్మీన్ ప్రాంతంలో గుప్తంగా దాచబడిన ఆయుధాలకోసం సోదాచేసి, పెక్కు చేతిబాంబులను, రైఫిల్సును వశపరుచుకొన్నవని కూడా ఈ రేడియో ప్రకటన తెలియజేస్తున్నది.

మధ్య బర్మాలోని పెట్రోల్ కేంద్రం ఎనాంగ్యాంగ్‌ను నాలుగు నెలలకు పిమ్మట పునరాక్రమించుకొన్న ప్రభుత్వ సేనలకు స్థానిక ప్రజలు మహదానందంతో స్వాగతమిచ్చారని నేటిరాత్రి వెలువడిన బర్మా ప్రభుత్వ ప్రకటన పేర్కొన్నది.

టిగ్యాంగ్ విప్లవకారుల కైవసం

మాండలేకు 100 మైళ్ళ దూరంలోగల టిగ్యాంగ్ విప్లవకారుల కైవసమైందని నేటిరాత్రి వెలువడిన ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

టిగ్యాంగ్‌లోని ప్రభుత్వ సైనికులు తమ ఆయుధ సామగ్రి పూర్తిగా చెల్లిపోయేవరకు పోరు సాగించారట.

డెల్టాజిల్లా మాబిన్‌లో ఒక కరెన్ బౌద్ధ సన్యాసి హత్య పర్యవసానంగా బౌద్ధ సన్యాసులకు, కరెన్ క్రైస్తవులకు మధ్య పోరాటం జరిగింది.

పెక్కు గ్రామాలలో కరెన్‌లు తమలోతాము పోరాడుకొంటున్నారట.

ఆరకాన్‌లో ముస్లిం విప్లవకారులు ప్రభుత్వ శాంతి రాయబారవర్గానికి తమ ఆయుధాలను అప్పగించి వేస్తున్నారు.

చైనీస్ గెరిల్లాలచే పావోషాన్ ఆక్రమణ

చైనీస్ గెరిల్లాలు (కమ్యూనిస్టులు కారు) యునాన్ రాష్ట్రంలోకి కీలక బర్మారోడ్డు పట్టణం పావోషాన్‌ను వశపరుచుకొన్నట్లు రంగూన్‌లోని చైనా రాయబారి డాక్టర్ ఖయూన్‌టాన్ చెరు అన్నాడు.

పావోషాన్‌కు ఉభయపార్శ్వాలలోను బర్మారోడ్డు గెరిల్లా విముక్తమయిందని, పావోషాన్ ప్రాంతాన్ని పూర్తిగా గెరిల్లా విముక్తం చెయ్యడానికి యునాన్ ప్రభుత్వం యత్నిస్తున్నట్లు కున్మింగ్ నుంచి వర్తమానం వచ్చిందని డాక్టర్ టూ అన్నాడు.

సుస్థిర ప్రపంచ శాంతికి ట్రూమన్ త్రైసూత్ర ప్రణాళిక

యూరప్ ఆర్థిక సౌష్టవానికి అమెరికా తోడ్పడవలసిన కారణాల వివరణ

లిటిల్‌రాక్ (ఆర్కన్సాస్), జూన్ 11—

ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ఇక్కడ ప్రసంగిస్తూ సుస్థిర ప్రపంచ శాంతిస్థాపనకు మూడు ముఖ్యసూత్రాలు కలవని ఉద్ఘాటించారు.

ఆ మూడు సూత్రాలను ప్రెసిడెంట్ ట్రూమన్ ఈ విధంగా వివరించారుకూడా.

మొదటిది: అమెరికా బలిష్ఠంగా, సౌభాగ్య విలసితంగా వుండాలి.

రెండవది: శాంతి స్వాతంత్ర్యాల పరిరక్షణకే తమ శక్తిస్తోమతలను అంకితం చేస్తున్న ఇతర రాజ్యాలు కూడా బలిష్ఠములై, సౌభాగ్యవంతములై వుండాలి.

మూడవది: అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించి, శాంతిని పరిరక్షించగల ప్రపంచ వ్యవస్థనొకదానిని ఏర్పాటు చెయ్యాలి.

లిటిల్‌రాక్ దగ్గర ప్రపంచ సంగ్రామ స్మారక చిహ్నంగా ఒక పార్కును ఏర్పాటుచేసిన సందర్భంలో ప్రసంగిస్తూ, యూరోపియన్ రాజ్యాల ఆర్థిక సౌష్ఠవానికై యునైటెడ్ స్టేట్స్ సహాయపడడం దాని యోగక్షేమాల అభివృద్ధికే దోహదమివ్వగలదని చెప్పి ప్రెసిడెంట్ ట్రూమన్ ఇంకా ఈవిధంగా అన్నారు.

"ప్రపంచ వ్యవహారాలతో తనకు నిమిత్తం లేనట్లుగా వ్యవహరించబూనడంవల్ల ఏరాజ్యం కూడా నేడు అభ్యున్నతి నొందజాలదు."

అట్లాంటిక్ రక్షణ ఒడంబడికను గురించి చర్చిస్తూ ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నదిది:

"సెనేట్ అత్యధికమైన మెజారిటీతో అట్లాంటిక్ రక్షణసంధిని ఆమోదించగలదనే నేను విశ్వసిస్తున్నాను. అలా ఆమోదించడంవల్ల యూరప్ ఆర్థిక సౌష్టవానికి అవరోధాలుగా పరిణమించిన పెక్కు రాజ్యాల భయసందేహాలు తక్షణమే తొలగిపోగలవు. ఈ ఒడంబడికకు తోడ్పడనే యెట్టి దురాక్రమణనైనా ప్రతిఘటించదగు శక్తిస్తోమతలను పెంపొందించుకొనడానికి యూరోపియన్ రాజ్యాలకు సైనిక సహాయంచేసే కార్యక్రమంకూడా అనుసరింపబడాలి."

సుస్థిర ప్రపంచ శాంతిస్థాపనకు తాను పేర్కొన్న సూత్రత్రయాన్ని వివరిస్తూ ప్రపంచం అంతట ఆర్థిక పునరుజ్జీవనం నెలకొనడానికి అమెరికా సౌభాగ్య సంపద్విలసితమై వుండడం ముఖ్యమన్నాడు. అమెరికా అభ్యుదయపథ పురోగమనానికిఅంతరాయం ఏర్పడేపక్షంలో ఇతర రాజ్యాలలో అరాచకం, అశాంతి, కల్లోలం తప్పవని ఆయన హెచ్చరించాడు.

"మన ఆర్థికవ్యవస్థ సుస్థిరమైనది కాదనీ, ఇది స్వతంత్ర ప్రపంచరాజ్యాల వినాశానికే దారితీయగలదని కమ్యూనిస్టులు అంటున్నారు. ఇంతకంటే పరాక అభిప్రాయం ఏది వుండబోదు" అని ప్రెసిడెంట్ ట్రూమన్ పేర్కొన్నాడు.

యూరప్ ఆర్థిక సౌష్టవానికి కావలసిన ద్రవ్యం కేటాయింపును గురించి ఇప్పుడు కాంగ్రెస్ చర్చిస్తున్నదనీ ఈ సందర్భంలో కాంగ్రెస్ ఎట్టి అత్యంతరాలనైనా పెడితే అది కమ్యూనిస్టులకే లాభకరం కాగలదని, యూరప్ సహాయానికి కేటాయించే ద్రవ్యం మొత్తాన్ని తగ్గించకూడదనే తాను విశ్వసిస్తున్నాననీ కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

తూర్పుపంజాబు ప్రధాని శ్రీ భీమసేన్ సాచర్ రాష్ట్రంలో కాంగ్రెసుల అస్తులను అక్రమంగా ఆక్రమించుకున్నవారు వాటిని వెంటనే ప్రభుత్వపరం చేయాలని, లేకపోతే చర్య తీసుకోబడుతుందని ప్రకటించారు.

ఇండో చైనాయుద్ధం:

రుషెస్ మైదానంలో వారం రోజులుగా తీవ్ర పోరాటం

500 మంది వియత్‌మీన్ సైనికులు మరణించినట్లు ఫ్రెంచి అధికార ప్రకటన

సైగాన్, జూన్ 11—

సైగాన్‌కు సుమారు 66 మైళ్ళదూరంలోని రుషెస్ మైదానంలో వారం రోజులపాటు ఫ్రెంచి భూతల నౌకా వైమానిక దళాలు వియత్‌మీన్ సేనలపై సాగించిన చర్యల ఫలితంగా 500 మంది వియత్‌మీన్ సైనికులు మరణించారనీ, 180 మంది ఖైదీలుగా పట్టుబడ్డారనీ నేటి ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

మొన్న బుధవారంతో ఈ యుద్ధ చర్యలు జయప్రదంగా ముగిసినవని ఈ ప్రకటన పేర్కొంటున్నది.

వియత్‌మీన్ సైనికులపై జరిగిన ఈ ముట్టడులలో ఫ్రెంచి పెరాషూట్ దళాలుకూడా పాల్గొన్నాయని వీటికి ఒక వియత్‌నామ్ సైనికదళం తోడ్పడిందని, ఈ దళం సహాయంతో ఫ్రెంచి సైనికులు కొన్ని వియత్‌మీన్ సైనిక స్థానాలను ధ్వంసం చెయ్యడమేగాక విశేషంగా ఆయుధ సామగ్రినికూడా వశపరుచుకొన్నారని ఈ ప్రకటన తెలుపుతున్నది.

మధ్య అన్నామ్‌లో ఒక ఫ్రెంచి యుద్ధనౌక, మందుగుండు సామగ్రిని గొనిపోతున్న 23 వియత్‌మీన్ నావలను ముంచివేసిందని కూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

యుద్ధ పరిహారాలు

జపాన్ ఇక చెల్లించజాలదని అమెరికా ప్రకటన

వాషింగ్టన్, జూన్ 10—

జపానీయులు నేడు పూర్తిగా నిరాయుధులై, సాధ్యమైనంత త్వరలో తమ దేశాన్ని స్వయం సమృద్ధం చెయ్యడానికి యత్నిస్తున్నారని అమెరికన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

యుద్ధంలో కలిగిన నష్టాలకు జపాన్ పరిహారమివ్వకుండా అమెరికా నిలిపివేసిందని చెయ్యబడుతున్న విమర్శలను గురించి ప్రస్తావిస్తూ అపవాదాన్ని బట్టి మాత్రమే అమెరికా అట్టి నిర్ణయాలను చేసిందనీ, యుద్ధపరిహారాలను ఇకముందు కూడా చెల్లించేటట్లయితే జపాన్ ఇప్పట్లో స్వయం సమృద్ధం కాజాలదనీ జపాన్‌లో తిరిగి సైనిక వాదం తలెత్తకుండా వుండాలంటే, జపాన్‌కు స్వయం సమృద్ధం చెయ్యడం తప్ప మార్గాంతరంలేదనీ అమెరికన్ ప్రభుత్వం ఈ ప్రకటనలో తెలిపింది.

చైనా, ఫిలిప్పీన్స్, ఇతర దేశాలు చేసిన విమర్శలకు సమాధానంగా ఈ ప్రకటన చెయ్యబడింది.

న్యూఢిల్లీ, జూన్ 12—

ఈసంవత్సరం తరుగు ప్రాంతాలకు 3,53,000 టన్నుల ధాన్యాలను ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ కేటాయించింది.

రైల్వే వివాదాల పరిష్కారానికి సంస్థ

కార్మిక ప్రతినిధులతో సమాలోచనకు ఢిల్లీ యత్నం

మద్రాసు, జూన్ 12—

రైల్వే కార్మిక ప్రతినిధులతో సంప్రతించిన మీదట రైల్వేలో పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి శాశ్వతమైన ఒక సంస్థను ఏర్పరచడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచనలు జరుపుతున్నది.

ఇటీవల బ్రసెల్స్‌లో అంతర్జాతీయ రోడ్డు రహదారి మార్గాల సమావేశానికి హాజరైనపుడు ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు ఈ సంగతి ఆ సమావేశంలో వెల్లడించారు.

చెన్నపురిలో మురికినీటి సాగు కేంద్రాలు

మద్రాసు కార్పొరేషన్ డాక్టర్ తలాటీ ప్రణాళికను అమలు జరుపగలదట

మద్రాసు, జూన్ 12—

అధికాహారోత్పత్తి ప్రణాళిక క్రింద, మద్రాసు నగరం బాహ్య సరిహద్దులలో మురికినీటితో సాగు అయ్యే వ్యవసాయ కేంద్రాలను స్థాపించడానికి వీలుగా ఒక ప్రణాళికను తయారుచేయవలసిందని ఇండియా ప్రభుత్వం వ్యవసాయ శాఖ డాక్టర్ ఆర్. పి. తలాటీని మద్రాసుకు పంపించింది. ఈయన గౌరవార్థం మద్రాసు కార్పొరేషన్ కమీషనర్ నిన్న సాయంత్రం రిప్పన్ భవనంలో ఒక విందు చేశారు.

మద్రాసు నగరం సరిహద్దులలో మొత్తం 3800 ఎకరాలను, 2 కోట్లగాలన్ల మురికినీటితో సాగుచేయడానికి ఈయన ఒక ప్రణాళికను తయారుచేశారు. దీనికి మొదట్లో 50 లక్షలు రూపాయలు ఖర్చుపెట్టవలసివస్తుందట. ఇది కాక ఏటేటా 25,000 రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తుందట. ఇందువల్ల కార్పొరేషన్‌కు 30 లక్షల రూపాయలు, ఆదాయం కాగలదట. అధికాహారోత్పత్తి ప్రణాళికక్రింద 15 లక్షల రూపాయల కిమ్మతుగల పంటలు పండుతాయట.

డాక్టర్ తలాటీ తన ప్రణాళికను గురించి మద్రాసు ప్రభుత్వానికి ఒకటిరెండురోజులలో ఒక నివేదికను అందచేయగలదని తెలుస్తున్నది.

కొచ్చిన్‌రేవు అభివృద్ధి ప్రణాళిక

బొంబాయి, జూన్ 10—

పడమటికోస్తాలోవున్న కొచ్చిన్‌రేవు ప్రధాన నౌకా స్థావరంగా అభివృద్ధి చేయబడుతుందని రాయల్ ఇండియా నౌకాసేనాని వైస్ అడ్మిరల్ ప్యారీ నేడు పత్రికా రచయితల సభలో అన్నారు.

భారతదేశంలో తొలిసారిగా కొచ్చిన్‌ను విమాన వాహక నౌకాస్థావరంగా నెలకొల్పడం మాత్రమేకాక, ఇక్కడ, టార్పెడో, శిక్షణాలయం, నౌకాయాన శిక్షణాలయం, మరొక శిక్షణాలయం నెలకొల్పబడుతవని ఆయన అన్నారు.

భారతదేశానికి ప్రధాన నౌకాస్థావరంగావుండడానికి కొచ్చిన్ ఉత్తమోత్తమమైన రేవని ఆయన అన్నాడు.

విశాఖపట్టణంలో వున్న సింధియా నౌకా నిర్మాణ కేంద్రాన్ని ప్రభుత్వం వశపరుచుకొనడము విషయమై చర్చించడానికి వైస్ అడ్మిరల్ ప్యారీ నిరాకరించారు. మా నౌకా సేనకు నౌకలు కావాలి గనుక, నౌకా నిర్మాణ కేంద్రాన్ని మేము వశపరచుకోవాలని కోరడం సహజమే. కాని, ఆ కేంద్రంలో మాకు కావలసిన నౌకలు తయారవుతాయో, లేదో చెప్పలేం." అని ఆయన ఫలోక్తిగా అన్నాడు.

ఇండియా ఆహార వ్యవసాయ ఉపసంఘ సభ్యుల ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 10—

ఇండియా ప్రభుత్వం ఆహార శాఖ మంత్రివర్గం ఏర్పాటుచేసిన ఆహార వ్యవసాయ ఉపసంఘానికి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్, సర్దార్ భోపేంద్ర సింగ్, శ్రీ కె. హనుమంతయ్య, ఆచార్య రంగా, శ్రీ సతీష్‌చంద్ర సమంత, ప్రొఫెసర్ ఎన్. సి. లాస్కర్, శ్రీ కళా వెంకటరావు గార్లు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

చౌదరీ హక్తార్‌సింగ్, శ్రీ జి. ఐ. నారాయణ, శ్రీ యస్. కె. వా ఖారే, శ్రీ హతీలాల్ ముఖర్జీ గాంధీ, అసుతోష్ భట్టాచార్యలు అనధికార సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

సబ్-ఇన్‌స్పెక్టర్ చేతిరివాల్వర్

బొంబాయి, జూన్ 10—

బావమరదిని రివాల్వర్‌తో కాల్చి చంపి, దాని తోనే అతని పుత్రుని గాయపరచిన ఒక సబ్-ఇన్‌స్పెక్టర్ (బొంబాయి సిటీ పోలీసుశాఖ) ప్రస్తుతం పోలీసు కస్టడీలో వున్నాడు.

ఏదో గృహచ్ఛిద్రం గురించి బావమరిదితో మర్దనపడుతూ, ఆ సబ్-ఇన్‌స్పెక్టర్ వెంటనే రివాల్వర్ బయటకులాగి, గురిచూచి పేల్చాడట. బావమరది కొడుకు అడ్డుపడబోయేసరికి అతనికి కూడా గాయం తగిలింది.

సంఘటనవిని, ఇరుగూ పొరుగూవచ్చి, అతనిని పోలీసులకు అప్పగించారు.

కేరళ కాంగ్రెసు వ్యవహారాలు

ఎర్నాకులం, జూన్ 11—

కేరళ కాంగ్రెసు వ్యవహారాలను గురించి తనతో చర్చించే నిమిత్తమై చెన్నపురికి రావలసిందిగా కేరళ కాంగ్రెసు నాయకులను శ్రీ శంకరరావుదేవ్ ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

13 వ తేదీన ఆయన చెన్నపురికి వస్తున్న విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఫ్రెంచి స్థావరాలపై సుంకాల నిబంధనల సడలింపు-ఢిల్లీ ఔదార్యం

న్యూఢిల్లీ, జూన్ 11—

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలపై అమలు జరుపబడుతున్న సుంకాల నిబంధనలలో అచ్చటి ప్రజలకు ఎంతమాత్రం ఇబ్బందిలేకుండా చేయడానికి కొన్ని ముఖ్యమైన మార్పులు చేయవలసివున్నదని శ్రీ పి. ఎ. మీనన్ చేసిన సిఫార్సులను అంగీకరిస్తూ నేటి రాత్రి ఇండియా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఇండియా ప్రభుత్వ విదేశాంగశాఖ జాయింట్ కార్యదర్శి శ్రీ పి. ఎ. మీనన్ క్రింది సిఫార్సులు చేశారు:

(1) పుదుచ్చేరి చుట్టుప్రక్కల ఇండియా భూభాగం మధ్యలోకల ఫ్రెంచి స్థావరాలు పరస్పరం సరుకులు రవాణా చేసుకున్నప్పుడు ఇండియా ప్రభుత్వం ఎగుమతి, దిగుమతి నిబంధనలు అమలుజరపరాదు. వాటిపై సుంకాలనుకూడా విధించరాదు. అక్రమపు చర్యలు జరగకుండా కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.

(2) ఇండియా మధ్యలోకల ఒక ఫ్రెంచిస్థావరం నుంచి మరొక ఫ్రెంచి ప్రదేశానికి ప్రయాణం చేసే వ్యక్తులు "ఐడెంటిటీ సర్టిఫికేటు"లు పొందనక్కరలేదు.

(3) సుంకాలశాఖ ముద్రతో పుదుచ్చేరి, కారైక్కాల్ నగరాలమధ్య రవాణా కాబడే సరుకులపై సుంకం వసూలుచేయకూడదు. ఎగుమతి, దిగుమతి నిబంధనలు కూడా పాటించరాదు. ఇందువల్ల ఈ రెండు నగరాలకు సరకులరవాణా త్వరితగతిని జరగడమేకాక, ఇప్పటివలె అనవసరంగా ఆలస్యం కాకుండా వుంటుంది. (4) 1949 ఏప్రిల్ 1 వ తేదీకి ముందే కాంట్రాక్టు జరిగిన సరుకులు పుదుచ్చేరి, కారైక్కాల్ నగరాలకు రవాణా చేయబడుతున్నపుడు వాటిపై సుంకాల నిబంధనలు అమలు జరుపకూడదు.

ఈ నెల 4, 7 తేదీలలో ఇండియాలోని ఫ్రెంచి స్థావరాల సరిహద్దులను స్వయంగా పరిశీలించి కొత్తగా సుంకాల నిర్బంధాలు అమలుచేసినందువల్ల కలుగుతున్న ఇబ్బందులనుగురించి ఫ్రెంచి ఇండియా కమిషనర్ ముష్యూర్ బారన్ తోను, పుదుచ్చేరిలోని ఇండియా రాయబారి, తదితర అధికారులతోను చర్చించినమీదట ఇండియా ప్రభుత్వానికి శ్రీ పి. ఎ. మీనన్ పై సిఫార్సులు గావించారు.

ఈ సిఫార్సులను అంగీకరిస్తూ నేటిరాత్రి చేసిన ప్రకటనలో ఫ్రెంచి ఇండియా ప్రజలను అనవసరపు యిబ్బందులకు గురిచేసే ఉద్దేశం తమ కెంతమాత్రం లేదని ఇండియా ప్రభుత్వం పేర్కొన్నది. ప్రకటనలో ఇంకా క్రిందివిషయాలు వున్నాయి.

"1941 లో చేసుకోబడిన సుంకాలఒడంబడిక అంతం కాగానే పుదుచ్చేరి, కారైక్కాల్ నగరాల సరిహద్దులలో సరుకులపై మామూలుగా విదేశ భూభాగాలకు వర్తింపజేసే సుంకాల నిర్బంధాలు అమలు జరుపబడినాయి. దీనితోపాటు ఇండియా భద్రతకోసం రెండు ప్రాంతాలమధ్య వ్యక్తుల రాకపోకలపైన కూడా కొన్ని నిర్బంధాలు ప్రవేశపెట్టబడినాయి. మార్చి 31 వ తేదీన సుంకాల ఒడంబడిక అంతంకాగానే ఇండియా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకోలేదు. ఫ్రెంచి ఇండియా అధికారుల కోరిక ననుసరించి మూడుమాసాల తర్వాత ఈ నిబంధనలు అమలుజరిగాయి.

"ఈ నిర్బంధాలు అమలు జరిపినందున ఫ్రెంచి ఇండియా ప్రజల జీవనం దుర్భరమైపోతుందని ఫ్రెంచి అధికారులు ఫిర్యాదు చేశారు. దానిపై రెఫరెండం పూర్తి అయ్యేవరకు సుంకాల ఒడంబడికను పొడిగించడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించినా ఫ్రెంచి ప్రభుత్వం ఇష్టపడలేదు. ఇండియా ప్రభుత్వం చర్యలవల్ల ఫ్రెంచి స్థావరాలు ఆర్థిక దిగ్బంధానికిలోనైనాయని ఆరోపించడం జరిగింది. ఈ సందర్భంలో ఇండియాలోవున్న కంట్రోల్స్ వలన సరుకుల ఎగుమతి, దిగుమతులకు సంబంధించిన కొత్త చర్యలవలన కొంత అసౌకర్యం కలగడం సహజమేనని ఇండియా ప్రభుత్వం స్పష్టం చేసింది. అయినా ఈ చర్యలవలన ఫ్రెంచి ఇండియా ప్రజలు అనవసరమైన యిబ్బందులకు నిజంగా గురి అవుతున్నారేమో స్వయంగా విచారించి తెలుసుకోడానికి శ్రీ పి. ఎ. మీనన్‌ను పంపించాము.

"ఫ్రెంచి అధికారుల ఆరోపణలు అతిశయోక్తులు మాత్రమేనని శ్రీ మీనన్‌కు సంతృప్తి కలిగింది. కాని పుదుచ్చేరి, దానిచుట్టువున్న ఫ్రెంచి స్థావరాలలో ప్రజలు వస్తువులకూడా ఒక చోటినుంచి మరొకచోటికి వెళ్ళవలసి వచ్చినపుడు ఇండియా భూభాగంమీదుగా వెళ్ళాలి. అందుచేత కొన్ని సందర్భాలలో అచ్చటి ప్రజలు చాలా అసౌకర్యాలకు లోనౌతున్నారని శ్రీ మీనన్ గ్రహించారు. పరిస్థితులు నిర్నిమిత్తంగా సాకల్యంగా విచారించి ఆయన చేసిన సిఫార్సులను యిక ముందు ఫ్రెంచి ఇండియా ప్రజలకు ఎట్టి అసౌకర్యం కలుగకుండా వుండేటందుకు ఇండియా ప్రభుత్వం అంగీకరించింది."

శాంతి స్థాపనకు తగు చర్యలు జరపండి"

మిత్రరాజ్య సమితికి ఫిలిప్పీన్స్ విజ్ఞాపన

న్యూయార్క్, జూన్ 10—

ప్రపంచ శాంతిస్థాపన విషయంలో మిత్రరాజ్య సమితి ఇంతవరకు నైతిక కృషిమాత్రమే చేసినదని, అలాగాక తగు కట్టుదిట్టాలను చెయ్యవలెననీ ఫిలిప్పీన్స్ ప్రతినిధి కార్లోస్ పి రోములో నేడు మాడిసన్ స్క్వేర్‌లో జరిగిన ఒక సమావేశం సందర్భాన విజ్ఞాపన చేశారు.

మిత్రరాజ్యసమితి ఒక పోలీస్ బలాన్ని ఏర్పాటు చెయ్యడం ఈ సందర్భంలో యుక్తమైన చర్యకాగలదని మిస్టర్ రోములో అన్నారు.

కలకత్తాలో కమ్యూనిస్టుల సమ్మె వైఫల్యం

కలకత్తా, జూన్ 11—

నేడు కలకత్తాలో కమ్యూనిస్టులు ప్రకటించిన సమ్మె ఇంచుమించు పూర్తిగా విఫలమయింది. ఈ ఉదయం కొంతసేపు ట్రాములు, బస్సులు సరిగ్గా నడవడం సాధ్యంకాదేమో అనిపించినా తర్వాత మామూలుగా రాకపోకలు జరిగాయి. కాని, తర్వాత ఒక ఊరేగింపు బయలుదేరిన కారణంగా బాలీగంజ్ లైనులో ట్రాం ప్రయాణాలు రద్దుచేయబడినవి. ఊరేగింపు శాంతంగానే జరిగింది.

హౌరాలోని ఆలెన్‌బెర్రీ కర్మాగారంలో గడచిన మూడుదినాలనుంచి 7,000 మంది కార్మికులు బైఠాయింపు సమ్మె కొనసాగిస్తున్నారు. వారు సమ్మెను శాంతంగా నే సాగిస్తున్నారు. ఇప్పుడు సమ్మెదారులసంఖ్య క్రమంగా తగ్గిపోతున్నట్లు కన్పడుతున్నది. అల్లరులు జరగకుండా ఒక స్పెషల్ పోలీసుదళం కర్మాగారంవద్ద సంసిద్ధంగా వుంది.

సమాచారంకోసం నిరీక్షణ

మిస్టర్ ట్రిగ్వేలీ ప్రకటన

లేక్‌సక్సెస్, జూన్ 10—

"కాశ్మీర్ పరిస్థితినిగురించి తాజా వర్తమానమేదైనా వచ్చిందా?" అని నేను ప్రశ్నించగా మిత్రరాజ్యసమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వేలీ ఇలా అన్నాడు:

"కాశ్మీర్ కమిషన్‌నుంచి తాజా వర్తమానం కోసం నే నింకా ఎదురుచూస్తున్నాను. ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు పంపిన సమాధానాలను అది పరిశీలిస్తున్నది. తుది నిర్ణయాలుగాని, ప్రతిపాదనలను గురించిన వివరాలుగాని నాకు ఇంకా అందలేదు.

కమిషన్ తుది సూచనలను ఇండియా, పాకిస్థాన్‌లు ఆమోదించజాలక పోయినవని లోగడ ప్రకటించబడ్డందేత, ఆరెండు ప్రభుత్వాల సమాధానాలపై ఈ వారంలోగా కమిషన్ నిర్ణయాలను చేయవచ్చునని ఇక్కడ భావించబడుతున్నది.

తాను పంపిన ప్రతిపాదనలలోని షరతులను కాశ్మీర్ కమిషన్ మార్చుకోగల అవకాశమేదైనా కలదా అని ప్రశ్నించగా మిస్టర్ ట్రిగ్వేలీ ఇలా అన్నాడు:

"నా కాసంగతి ఏమీ తెలియదు. నాకు తెలిసినదంతా చెప్పాను. కాశ్మీర్ సమస్య ఇప్పటి కింకా కమిషన్ చేతిలోనే వున్నది.

సంఘంలో సభ్యత్వం కొరకు వచ్చిన దరఖాస్తు లన్నింటిని విచారించడానికి గురువారం నాడు భద్రతాసంఘం సమావేశం కాగలదని కూడా మిస్టర్ ట్రిగ్వేలీ అన్నాడు.

కాశ్మీర్‌కు ఇండియా నుంచి ఆహారధాన్యాల సరఫరా

సంస్థానంలో మరికొన్ని పట్టణాలలో రేషనింగు అమలు

శ్రీనగర్, జూన్ 7—

గతసంవత్సరం కాశ్మీర్‌లో వరదలమూలంగా పంటలు పోయినందున అద్భుత ఆహారధాన్యాల కొరత తీర్చడానికి ఇండియాప్రభుత్వం అదనంగా 17,000 వేల టన్నుల ధాన్యాలను కాశ్మీర్‌కు కేటాయించింది. ఇందులో 10 వేల టన్నుల బియ్యంగాను, మిగతా మొక్కజొన్నలు, గోధుమల రూపంలోను యిస్తారు. ఈ ధాన్యాలు ఇప్పటికే చాలాభాగం సంస్థానంలో చేరినవి.

కాశ్మీర్ లోయలో మొత్తం 25 పట్టణాలలో రేషనింగు అమలుజరపడానికి సంస్థాన ప్రభుత్వం నిశ్చయించింది. ప్రస్తుతం ఒక్క శ్రీనగర్‌లోనే రేషనింగు వున్నది. రేషనింగు అమలు పరిచిన ప్రాంతాలలో 300 రూపాయల లోపు జీతగాళ్ళకు దిగుమతి ధరకంటె తక్కువకు ఆహార ధాన్యాలు సరఫరా చేస్తారు.

సయాముకు బ్రిటన్ ఆయుధాలు

సింగపూర్, జూన్ 11—

కమ్యూనిస్టులను అణచివేయడానికి సయాం సైనికులకు బ్రిటన్ సప్లయిచేస్తున్న ఆయుధాలు త్వరలోనే బాంగ్‌కాక్ నగరానికి చేరుకున్నాయని సయాం పోలీసు అధికారి జాంగ్‌వార్స్ ట్రాకన్ జోనన్ వివరించారు. ఆయన నేడు అచ్చట "స్ట్రెయిట్స్ టైమ్స్" బాంగ్‌కాక్ విలేఖరితో ప్రసంగిస్తూ ఈ మధ్య సయాంలో కమ్యూనిస్టుల చర్యలు ఎక్కువైనాయని పేర్కొన్నాడు. చైనా కమ్యూనిస్టులు, వియత్నామ్ కమ్యూనిస్టులు కలిగి సయాంలో సమావేశాలు జరుపుతున్నారని, భారీసంఖ్య రాకెట్ తుపాకులుకూడా వున్నట్లు తనకు సి. ఐ. డి. రిపోర్టులు అందినాయని వివరించారు.

జూన్ 20 వ తేదీన హోనోలూలూలో ప్రారంభంకానున్న పాన్ పసిఫిక్ వైద్య మహాసభలో పాల్గొనడానికై సర్ ఏ. ఎ. రామస్వామి అయ్యర్ కనిపారంగా బొంబాయినుంచి బయలుదేరి అమెరికా వెళ్లారు.

కర్ణాటక్ రాష్ట్రంతో మైసూర్ ఏకీకరణ

సంస్థానంలో ప్లెబిసైట్ తీసుకొనే సంకల్పం లేదట

బెంగుళూరు, జూన్ 10—

కర్ణాటకలో మైసూర్‌ను విలీనం చెయ్యడం గురించి సంస్థానంలో ప్రజాభిప్రాయం సేకరించే తలంపు, ప్రస్తుతంలేదని నేడు జరిగిన మైసూర్ అసెంబ్లీ సమావేశంలో ప్రధాని శ్రీ కె. సి. రెడ్డిగారు తెలియజేశారు.

యు. పి. జమీందారీల రద్దు బిల్లు ప్రకటన

లక్నో, జూన్ 10—

నేడు యు. పి. జమీందారీల రద్దు బిల్లు ప్రకటింపబడినది. ఈ బిల్లు ప్రకారం జమీందారులకు తమ నికరాదాయంపైన 8 రెట్లు ప్రతిఫలం ఇవ్వబడుతుంది. రు 5,000 లకు లోపు భూమిశిస్తు చెల్లించే చిన్న జమీందార్లకు 2 రెట్లనుంచి 20 రెట్లవరకు క్రమానుసారంగా పునరావాస విరాళం ఇవ్వబడుతుంది.

ఆర్థిక సంబంధమైన చిక్కులను నష్టకోడానికిగాను జమీందారీల రద్దుకోసం రైతులు తాము ప్రస్తుతం చెల్లిస్తున్న శిస్తుకు 10 రెట్ల సొమ్ము రమంతతాము ప్రభుత్వానికి చెల్లించాలని బిల్లులో కోరబడినారు. రైతులు యిలా చెల్లిస్తే త్వరలో జమీందారీలను రద్దుచేయడానికి వీలుపడటమేకాక, ఇన్‌ఫ్లేషన్ అరికట్టడానికి కూడా వీలవుతుందని బిల్లులో పేర్కొన్నారు.

భూమిపై శాశ్వతంగా సాగు హక్కులేని వ్యవసాయదారులు వారిసాగుక్రిందవున్న భూముల నుంచి 5 ఏళ్ళవరకు తొలగించబడకుండా రక్షణ యిచ్చారు. అయిదేళ్ళతర్వాత తాము వంశపారంపర్యంగా చెల్లిస్తున్న శిస్తుకు 15 రెట్లుయిస్తే వారికి భూములపై శాశ్వతంగా సాగుహక్కు యిస్తారు.

శరీరదార్ఢ్యం లేనివారు, మతిస్థిమితంలేనివారు, వితంతువులు, మైనర్లు తప్ప మరెవ్వరు భూములను కౌలుకు యివ్వరాదని, 30 ఎకరాలకుమించి క్రయంద్వారా, దానంద్వారా ఎవరు భూములు సంపాదించరాదని బిల్లులో చెప్పబడింది.

ఏనుగుతో వ్యవసాయం

రాజకోట, జూన్ 10—

భోగంపడితే ఏ మహీపతికో పట్టపు ఏనుగై రాజవైభవం అనుభవించడమో, మరికతాకష్టమైతే, ఏ కలపసామగ్రిని మోయడానికి లొంగిపడివుండడమో, ఇంతవరకే నేమో కాని, ఇప్పుడు దానిచే దానికి సౌరాష్ట్రంలో ప్రయత్న దని వార్త చేరింది.

రెండు ఏనుగులను—ఒకటి మొగది, రెండవది ఆడది—పోషించడం ఎలాగనేది సౌరాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద సమస్యగా పరిణమించింది. సౌరాష్ట్రంలో నేడు వణ్యాపానికి కొరత యేర్పడింది. ఇప్పటి ధరలనుబట్టి ఒక్కొక్క ఏనుగకు నెలసరి 600 రూపాయలైన వ్యయమౌతున్నదట. ఇదంతా చూచి, ఈ ఏనుగులు ఏదైనా పని చేస్తేనే, వాటిని పోషించడం సాధ్యమౌతుందని ప్రభుత్వం నిర్ణయించింది. వాటిచే పొలం దున్నించడానికి ప్రయత్నించవలసిందని మావటీన్లకు ఆదేశించారు.

ఆడఏనుగు వ్యవసాయానికి తొగానే అంకాటు పడిందట. రోజుకు అయిదుఎకరాల నేలను దున్నుతున్నదట. కానిమగఏనుగుమాత్రం ఇంకా లొంగడంలేదు. ఏమైనా మావటీనికి అధికారులు చెప్పివేశారు— "15 రోజులలోగా దానికి వచ్చిందా సరే, సరిలేదా దాని వి రో లె య్యక తప్పదు."

జనరల్ కరియప్ప

భువనేశ్వర్, జూన్ 12—

ఇండియా సర్వసేనాని జనరల్ కరియప్ప నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

ఇక్కడ కొంచెంసేపు వుండి అతి ప్రఖ్యాతిగాంచిన భువనేశ్వర్ దేవాలయాన్ని సందర్శించి, స్పెషల్ ట్రెయిన్‌లో ఆయన పూరీ వెళ్ళారు.

ఇండియా గవర్నర్-జనరల్‌కు జార్జిరాజు ధన్యవాదాలు

న్యూఢిల్లీ, జూన్ 10—

తన జన్మదినోత్సవ సందర్భంగా ఇండియా గవర్నర్-జనరల్ పంపిన శుభసందేశానికి కృతజ్ఞత తెలుపుతూ జార్జిరాజు నేడిలా సమాధానం పంపారు.

"నా జన్మదినోత్సవ సందర్భంలో ఇండియా ప్రభుత్వం తరపున, ప్రజల తరపున పంపిన శుభసందేశానికి హృద[illegible] కృతజ్ఞతా వందనాలు."

బస్సుకు అగ్నిప్రమాదం

భాగల్పూర్, జూన్ 11—

భాగల్పూర్ రోడ్డుమీద నేడు వెళుతున్న బస్సుకు అకస్మాత్తుగా నిప్పంటుకున్నందున వెంటనే ఒకరు మరణించారు.

న్యూఢిల్లీ, జూన్ 11—

జాతీయ శిఖ్ఖునాయకుడు బాబా ఖరక్‌సింగ్ దేశంలో జరుగుతున్న దౌర్జన్య చర్యలను నిరసిస్తూ ఒక ప్రకటనచేశారు. అల్లరులు ప్రేరేపించి ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘించేవారి దౌర్జన్య చర్యలను అన్నిపక్షాల ప్రజాసేవకులు ఖండించాలని ఆయన ప్రకటనలో కోరారు. ప్రస్తుత ప్రభుత్వంపట్ల యిష్టంలేనివారు చట్టబద్ధంగా శాంతియుత చర్యలద్వారా దానిని తొలగించవచ్చునే కాని దౌర్జన్యచర్యలకు పూనుకోరాదని హెచ్చరించారు.

గ్వాల్ఫ్, జూన్ 10—

అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదారుల సమాఖ్యకు శ్రీ నెల్లూరి వెంకట్రామానాయుడుగారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

హాంగ్‌కాంగ్ రక్షణకు విమాన దళాలు

అవసరమైతే చాలినంతగా పంపబడగలవట

హాంగ్‌కాంగ్, జూన్ 11—

హాంగ్‌కాంగ్‌కు ముట్టడిప్రమాదం సన్నిహిత మయ్యేవకంలో కావలసిన మేరకు అదనపు విమాన దళాలు రాగలవని ఇక్కడి అభిజ్ఞవర్గాల వారు నేడు అన్నారు.

ద్వీపానికి విషమ పరిస్థితి సంభవించినప్పుడే ఈ అదనపు విమానదళాలు దూర ప్రాచ్యంలోని వేర్వేరు కేంద్రాలనుంచి, సింగపూర్, మలయాల నుంచి రాగలవని వీరు అన్నారు.

ఇప్పుడు హాంగ్‌కాంగ్‌లో ఒక స్పిట్ ఫైర్ విమానదళం వుందనీ, ఇక్కడి విమానాశ్రయం చిన్నది కావడంవల్ల అవసరమైతే ఒక విమాన వాహక నౌక రప్పించబడగలదనీకూడా వీరు సూచించారు.

కమ్యూనిస్టు చైనా గుర్తింపుపై చర్చలు

పియర్సన్ వార్తపై ఖండన

లండన్, జూన్ 11—

కమ్యూనిస్టు చైనాను గుర్తించే విషయమై లండన్‌లో చర్చలు జరుగుతున్నట్లు అమెరికన్ పత్రికా రచయిత డ్రూపియర్సన్ ప్రచురించిన వార్త ఎంతమాత్రం నిజంకాదని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు అన్నాడు.

హాంగ్‌కాంగ్‌ను నిలుపుకొనే ఉద్దేశంతో షాంగ్‌హై పతనానికి పిమ్మట రెండువారాల లోపుగానే చైనీస్ కమ్యూనిస్టులను గుర్తించడానికి బ్రిటన్ సిద్ధపడ్డదనీ, అయితే లండన్‌లోని అమెరికన్ రాయబారి కొంత విలంబన చెయ్యవలసినదిగా బ్రిటిష్ ప్రభుత్వానికి సలహా యిచ్చాడనీ పియర్సన్ వ్రాశాడు.

ఈ పద్ధతిలో అసలు ఏమోచన జరగనేలేదని బ్రిటిష్ ప్రతినిధి అన్నాడు.

జపాన్‌పై సైన్యాధికారుల కంట్రోల్

ఇప్పటియేర్పాటును అమెరికా తనంత తానుగా మార్చజాలదట

టోకియో, జూన్ 10—

[illegible] నికి మూడుగా అమెరికన్ [illegible] జపాన్‌పై కంట్రోల్ కలిగి [illegible] విషయమై ఇటీవల చర్చలు జరిగి [illegible] గురించి టోకియోలో ఎవరికీ ఏమీ తెలియదని జనరల్ మెకార్థర్ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెల్పారు.

దూరప్రాచ్య పరిస్థితి పరిశీలక సంఘంలో ప్రాతినిధ్యంవహించిన 11 దేశాలు సమ్మతించిన పిదపనే ఏదీ మార్పునైనా చెయ్యడం సంభవమౌతుంది కాని, అమెరికా తనంతట తానుగా ఎట్టి చర్యను గైకొనజాలదని కూడా ఆయన అన్నాడు.

అమెరికన్ విదేశాంగశాఖ తాత్కాలికమంత్రి మిస్టర్ జేమ్స్‌వెబ్ వాషింగ్‌టన్‌లో విదేశవ్యవహారాల పరిశీలక సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ, అమెరికన్ విదేశాంగశాఖయే జపాన్‌పై కంట్రోల్ తీసికోడానికి అవసరమైన చర్యలను అమెరికా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ప్రకటించాడు.

జర్మనీనుంచి యంత్రాల తొలగింపు

తాత్కాలికంగా వాయిదా వేయబడిందట

బెర్లిన్, జూన్ 10—

వాటుగు రర్ ఫ్యాక్టరీలలో మూడురోజులకు పూర్వమే జరగవలసివున్న యంత్రాల తొలగింపు రేపు అర్ధరాత్రి బ్రిటిష్ "అల్టిమేటమ్" గడువు పూర్తి అయ్యేవరకు నిలిపివేయబడినదని ఒక బ్రిటిష్ ప్రతినిధి నేటి ప్రాతఃకాలం ప్రకటించాడు.

యంత్రాలు తొలగించడం కోసం వెళ్ళిన ఉద్యోగులను జర్మన్ కార్మికులు ప్రతిఘటిస్తూ వుండడంవల్ల ఇదితాత్కాలికంగా వాయిదా వేయబడిందని కూడా ఇతడు అన్నాడు.

అంతర్జాతీయ కార్మిక మహాసభ

ఇండియా దక్షిణాఫ్రికా ప్రతినిధుల అర్హతల విషయమై పరిశీలన

జెనీవా, జూన్ 10—

అంతర్జాతీయ కార్మిక మహాసభకు హాజరైన ఇండియా దక్షిణాఫ్రికా ప్రతినిధుల అర్హతలు సంకీర్తిపబడినవని అంతర్జాతీయ కార్మిక సంస్థ కార్యాలయం ప్రకటించింది.

ప్రతినిధుల అర్హతలను పరిశీలించే సంఘం ప్రస్తుతం దక్షిణాఫ్రికా ప్రతినిధుల విషయమై చెయ్యబడిన ఆక్షేపణలను పరిశీలిస్తున్నది. వచ్చేవారం భారతీయ ప్రతినిధులను గురించి పరిశీలన జరుగుతుంది.

బర్మాలో విదేశీయుల రిజిస్ట్రేషన్

మరొకనెల గడువు పొడిగింపు

రంగూన్, జూన్ 12—

బర్మాలోని విదేశీయులు 7,00,000 మంది భారతీయులు, సుమారు 2,50,000 మంది చైనీయులు పోలీసులవద్ద జూన్‌నెల 30 వ తేదీలోగా రిజిస్టర్ చేసుకోవాలన్న గడువును మరొకనెల పొడిగించడానికి బర్మా ప్రభుత్వం అంగీకరించి నట్లు తెలుస్తున్నది.

వెనుకబడివున్న దేశాలకు పదికోట్ల డాలర్ల సహాయం

వచ్చేవారంలో అమెరికన్ కాంగ్రెసుకు ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రతిపాదించనున్న బిల్లు వివరాలు

వాషింగ్టన్, జూన్ 11—

వెనకపడివున్న దేశాల అభివృద్ధికై యునైటెడ్ స్టేట్స్ సహాయం చేసే నందర్భాన ప్రెసిడెంట్ ట్రూమన్ వచ్చేవారం కాంగ్రెస్‌సభలో ఒక విపుల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టగలడని అనుకొంటున్నారు.

ఈ నందర్భంలో సుమారు పదికోట్ల డాలర్లను కేటాయించవలసినదిగా ప్రెసిడెంట్ ట్రూమన్ కాంగ్రెస్‌ను కోరవచ్చునని తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ ట్రూమన్ గత జనవరిలో కాంగ్రెస్‌కు తొలిగారిగా పంపిన సందేశంలో సూచించిన నాల్గవసూత్రాన్ని పురస్కరించుకునే ఈ కార్యక్రమం సిద్ధంచెయ్యబడినట్లు వ్యక్తమౌతున్నది.

ఈ కార్యక్రమంలోని ప్రధాన భాగాలు మూడు తరగతులక్రింద పరిగణనకు రాగలవని అనుకొంటున్నారు:

మొకటిది: ఒక ప్రభుత్వం మరొక ప్రభుత్వానికి సహాయం చేసేపద్ధతిని అమెరికన్ నిపుణులను పంపి సాయపడేనందర్భంలో యునైటెడ్ స్టేట్స్‌కు, ఇతరరాజ్యాలకు మధ్య ఉభయతారకమైన ఒడంబడికలు జరగాలి.

ఈ సందర్భంలో ప్రెసిడెంట్ ట్రూమన్ మూడు లేక నాలుగుకోట్ల డాలరు కొత్తగా కేటాయించవలసినదిగా కాంగ్రెస్‌ను కోరవచ్చునని నిపుణులు జోస్యం చెబుతున్నారు.

రెండవది: వెనకబడివున్న దేశాల అభివృద్ధికై మిత్రరాజ్యసమితి చేసే కృషిలో అమెరికా పాల్గొని సహకరించాలి.

దీనికై అమెరికా సుమారు అయిదుకోట్ల డాలర్లను ఖర్చుపెట్టవచ్చు.

మూడవది: వెనుకబడివున్న దేశాల అభివృద్ధికై కృషి చెయ్యగోరే ప్రయివేటు పారిశ్రామిక, వాణిజ్య సంస్థలకు ప్రోత్సాహం కలిగించదగు చర్యలను కూడా అమెరికా తీసుకోవాలి.

చతుస్సూత్ర ప్రణాళిక ననుసరించి ఎప్పుడు వచ్చితే అప్పుడు నగదు పనుకొనడానికి వీలిచ్చే బాండ్లను జారిచేయడానికి ఎక్స్‌పోర్ట్ ఇంపోర్ట్ బ్యాంకుకు అధికార మివ్వవలసినదిగా కాంగ్రెస్‌ను కోరడానికి అమెరికన్ ప్రభుత్వం ఆవశ్యకమని సిద్ధంగావుందనీ, ఈ విషయాన్ని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ తన సందేశంలో పేర్కొంటాడనీ తెలియవస్తున్నది.

వెనుకబడివున్న దేశాల అభివృద్ధిని కోరే ఇతర దేశాలతో అమెరికా ఈ సందర్భంలో ఏ ఒడంబడికలను చేసుకొన్నప్పటికీ, ప్రస్తుతం విదేశాలలో వర్తక వ్యాపారం సాగిస్తున్న అమెరికన్ ప్రయివేటు వాణిజ్యసంస్థల ప్రయోజనాలకు ఎట్టి నష్టం కలుగకుండా చూడబడుతుందని ఒక్కవేళ ఏ పరిశ్రమలనైనా జాతీయంచేసే పరిస్థితిలో తగు పరిహారం చెల్లించబడగలదని వ్యక్తమౌతున్నది.

సెనేటర్ల విమర్శ

వెనకబడివున్న దేశాల అభివృద్ధికి ప్రభుత్వం తలపెట్టిన సహాయాన్ని యూరప్‌కు మార్షల్ పథకం క్రింద అందజేస్తున్న సహాయాన్నిగురించి కాంగ్రెస్ ఉభయపక్షాల సెనేటర్లు నేడు తీవ్రంగా విమర్శించారు.

వెనకబడ్డ దేశాల అభివృద్ధికై కొంత ద్రవ్యం కేటాయింపుతో కార్యక్రమం ప్రారంభించడం ఉత్తమమై వుండేదని సెనేట్ విదేశ వ్యవహారాల సంఘాధ్యక్షుడు టాంకోనల్లి అన్నాడు.

వెనుకబడివున్న దేశాలలో ఉత్పత్తిని హెచ్చించడానికి ఆదిలో నిపుణుల సహాయాన్ని మద్దుకే కోరివుండవలసిందని కూడా ఈయన అన్నాడు.

అట్లాంటిక్ రక్షణ సంధివల్లనే రష్యాను యుద్ధానికి కాలుదువ్వకుండా నిరోధించడానికి అవకాశ మేర్పడగా యూరోపియన్ రాజ్యాలను ఆయుధ సన్నద్ధం చెయ్యడంవల్లనే శాంతి స్థాపన జరుగగలదని ప్రెసిడెంట్ ట్రూమన్ ఇటీవల వాదించడం విరుద్ధ ఫలితాలకు దారితీయగలదని సెనేటర్ టాఫ్ట్ అన్నాడు.

మార్షల్ ప్రణాళికక్రింద యూరప్‌కు చేసే సహాయంతో నూటికి 10 వంతులు కోతపెట్టినప్పటికీ పర్వాలేదన్నాడు కూడా.

పోత్సహించవలసి వున్నదని కూడా సూచించాడు.

ఇటు ఇండియా ఉద్యోగులు, ప్రజలూ, అటు అమెరికన్ ప్రజలతో ఉద్యోగులతో ఇతోధిక సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవడమే వెంటనే జరగవలసినదని శ్రీ బిర్లాఅన్నాడు.

మంచి మంచి భారతీయసినిమలుమృచ్ఛకటిక. శకుంతల వగైరా పేరుపొందిన ఉత్తమమైన సంస్కృత నాటకాలు అమెరికాలో విశేషంగా ఆంగ్లభాషలో ప్రదర్శింపబడాలని కూడా ఆయన సూచించాడు.

దేశంలో ఉత్తమోత్తములైన, సమర్థులైన నటులచే ఇలాంటి ప్రదర్శనాలను ఇండియా ప్రభుత్వం ప్రోత్సహిస్తే సత్ఫలితాలు చేకూరకపోవని ఆయన అన్నాడు.

ఇండియా అభివృద్ధి కార్యకలాపాలను, విరూపించే విద్యావిషయక చిత్రాలను సైతం అమెరికాలో ఇండియా రాయబార కార్యాలయం ద్వారా ప్రదర్శింప చెయ్యడం కూడా మంచిదని ఆయన సూచించాడు.

ఇండియా ప్రభుత్వం యాత్రికుల పరిశ్రమను ప్రోత్సహించడానికి సత్వరమే తగు చర్యలు తీసుకునేటట్టయితే ఇండియాకు కొంత డాలర్ నిల్వ ఏర్పడగలదని ఆయన అన్నాడు.

శ్రీ ఘనశ్యామదాస్ బిర్లా జూన్ 21 వ తేదీని "క్వీన్ మేరీ" ఓడపై లండన్‌కు బయలుదేరుతున్నాడు.

ఇంగ్లండులో సాయిగు వారాలు వున్న తరువాత ఆయన ఫ్రాన్సు, జర్మనీ, స్విట్జర్, ఇటలీల మీదుగా ఇండియాకు తిరిగి రాగలడని తెలుస్తున్నది.

ఇండియా అమెరికాల మధ్య సన్నిహిత సహకారం

ఇతోధికం కావలసిన తరుణం వచ్చిందని శ్రీ బిర్లా ప్రకటన

న్యూయార్క్, జూన్ 11—

ఇండియాలో ప్రఖ్యాత పారిశ్రామిక వేత్త శ్రీ ఘనశ్యామదాస్ బిర్లా ఇండియా, అమెరికాలు, రాజకీయంగానే కాక, ఆర్థిక సాంస్కృతిక రంగాలలో సైతం సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోవలసిన తరుణం వచ్చిందని నేడు ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

యుద్ధానంతరం ఇండియాలో పరిశ్రమాభివృద్ధికై జరుగుతున్న కృషిలో అమెరికా సన్నిహితంగా సహకరించడానికి అవకాశం కలదేమో పరిశీలించడానికి, శ్రీ బిర్లా మూడువారాలనుంచీ అమెరికాలో పర్యటిస్తున్నాడు.

ఇండియా తరఫున న్యూయార్క్‌లో ఆర్థిక విషయాల లయజాన్ ఉద్యోగిని నియమించాలని ఈఉద్యోగిఅమెరికన్ ఆర్థిక వాణిజ్యవర్గాలవారితో తగు సంబంధాలు నెలకొల్పుకొని, వారి అభిప్రాయాలను ఎప్పటికప్పుడు ఇండియా ప్రభుత్వానికి తెలియపరచాలని కూడా శ్రీ ఘనశ్యామదాస్ బిర్లా అన్నాడు. ఇండియాలోని పెద్ద వ్యాపార సంస్థలవారు ఇక్కడ తమ కార్యాలయాలను ప్రారంభించేటట్లు ఇండియా ప్రభుత్వం వారిని

బెర్నార్డ్‌షా లైబ్రరీ వేలంపాట

లండన్, జూన్ 11—

దాదాపు 20 సంవత్సరాలు తన నివాసమైన వైట్‌హాల్ కోర్టులోని అన్ని వస్తువులను అమ్మివేయవలసిందిగా ప్రఖ్యాతరచయిత జార్జి బెర్నార్డ్‌షా నేడు ఆదేశించాడు.

ఈ యింటిలో వున్నప్పుడే ఆయన చాలా గ్రంథాలను రచించాడు.

ప్రస్తుతం దానిలో అనేక పుస్తకాలు, కుర్చీలు, బల్లలు, చిత్రాలు మున్నగునవి వున్నవి. ఈ వస్తువులన్నీ సాదరచేసే కంపెనీవారిచే వచ్చే మాసంలో వేలం వేయబడగలవు. యిప్పుడు ఆ కంపెనీవారు వస్తువుల జాబితాను తయారు చేస్తున్నారు.

ఇంతవరకు సెంట్ లారెన్స్‌లోని ఆయింటిలో జార్జి బెర్నార్డ్‌షా నివసిస్తున్నాడన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. తన పడకగది, వంటగది, డ్రాయింగ్ రూమ్‌లలోని కొంత సామానును ఇటీవలనే ఆయన అమ్మివేశాడు. వైట్‌హాల్ కోర్టులో చిన్నఅంతను ఒకటి తీసుకొన్నాడు.

ఆయన పుస్తక భాండాగారం, కవికర సామగ్రిలో చాలాభాగం అమ్మకానికి రాగలదని తెలుస్తున్నది. అయితే వేలంలో అవి ఎంతకు అమ్ముడు పోయేదీ చెప్పడం కష్టం. ఎందుచేతనంటే, సామాను ఖరీదును బట్టికాక, ప్రఖ్యాతరచయిత పైగల మక్కువకొలదీ చాలామంది ఆవస్తువులను ఖరీదు చేయడానికి ఉత్సుకులు కాగలరు. కనుకనే ఆయన కూర్చున్న కుర్చీని, పడుకున్న పడకను, వండుకున్న వంటసామగ్రిని విశేషమైన ధర పెట్టి, కొని తమదగ్గర వుంచుకోవాలనేవారు ప్రపంచంలో అనేక వేలమంది వున్నారు. అందుచేత ఈ వేలం అమ్మకంలో ఆయనకు చాలా గిట్టవచ్చు. (యు. పి. ఐ.)

పౌరుల సమావేశ స్వాతంత్ర్యం

సూత్రాలకు మానవస్వత్వాల సంఘం ఆమోదం

లేక్‌సక్సెస్, జూన్ 10—

దేశరక్షణ, ప్రజాశాంతి భద్రతలు, ఇతర ప్రాథమిక స్వత్వ స్వాతంత్ర్యాలు మున్నగువాటికి భంగకరంకాని పద్ధతిని శాంతియుతంగా సమావేశాలను జరుపుకొనడానికి, సంఘాలుగా ఏర్పడడానికి మానవు లందరకు సంపూర్ణమైన హక్కులనని విధిస్తున్నప్రణాళికలలోని సూత్రాలను నేడు మానవస్వత్వాల సంఘం ఆమోదించింది.

వార్తాప్రచార స్వాతంత్ర్యం

మిత్రరాజ్య సమితి ఉపసంఘం చర్చలో అమెరికా, రష్యాల పరస్పర ఆరోపణలు

లేక్‌సక్సెస్, జూన్ 10—

వార్తా ప్రచార స్వాతంత్ర్యాన్ని గురించి నేడు జరిగిన మిత్రరాజ్య సమితి ఉపసంఘం చర్చలో అమెరికా, రష్యా ప్రతినిధులు పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు.

ఈజిప్టు ప్రతినిధి మిస్టర్ అజ్మీ బాయ్ దేశంలోను, ఇతర దేశాలలోను గల ప్రచురణ పరిస్థితులను ముందు వివరించారు. తరువాత చైనా ప్రతినిధి మిస్టర్ వాంగ్ మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో పత్రికలు ప్రజలకు వార్తలు అందించడానికికాక రాజకీయ సిద్ధాంతాల ప్రచారానికి వినియోగించబడుతున్నాయని పేర్కొన్నారు. ఇదివరకు డజన్లకొలది పత్రికలు వుండే ఒక మహానగరంలో ప్రస్తుతం రెండే రెండు పత్రికలు వున్నాయని చెప్పాడు. "విప్లవ వ్యతిరేకులను తొలగించడమే పత్రికపని" అని అచ్చటి అధికారులు అంటున్నారనికూడా వివరించాడు.

అమెరికాలోని పత్రికల పరిస్థితులనుగురించి మిస్టర్ బైండర్ వివరించారు. ఇంగ్లండు తరఫున మిస్టర్ ఫ్రాన్సిస్ విలియమ్స్ మాట్లాడుతూ బ్రిటన్‌లో కొత్త పత్రిక ఏదైనా పెట్టాలంటే పెట్టుబడి చాలా కావలసివస్తున్నదని చెప్పాడు.

కొద్ది ఖర్చుతో ప్రజలు తమ అభిప్రాయాలను అచ్చువేసి ప్రకటించడానికి వీలుగా కొన్ని ముద్రణాలయాలను ఏర్పాటుచేస్తే బాగుంటుందేమోనని సూచించాడు. ప్రకటనలుచేసేవారికి వ్యాపారస్థుల పలుకుబడి ప్రాబల్యం పత్రికలమీద లేదని అన్నాడు.

రష్యా ప్రతినిధి మిస్టర్ ఎ. పి. జొనోవ్ పత్రికలను గుత్తకొనే విధానాన్ని ఖండించాడు అమెరికాలోను, ఇంగ్లండులోను కొద్దిమంది వ్యక్తులకు పత్రిక లన్నిటిపైన గుత్త అధికారం వున్నదని, వారే ప్రజలు ఏ వార్తలు చదవాలనే విషయం నిర్ణయిస్తారని చెప్పాడు. అమెరికాలోని 10,000 పత్రికలలోని వార్తలలో నూటికి 95 వంతులు మూడు వార్తా సంస్థలద్వారా సప్లయి అవుతున్నాయని పేర్కొన్నాడు. రష్యాలో ఏమీ నిషేధాలు లేవనీ, ప్రతిక లన్నీ ప్రజల చేతులలోనే వున్నాయని చెప్పాడు. 1913 లో కంటె ఈ రోజున రష్యాలో పత్రికల సంఖ్య 50 రెట్లు పెరిగిందని వివరించాడు.

తర్వాత రష్యా ప్రతినిధికి జవాబు చెప్పడానికి మిస్టర్ బైండర్ అధ్యక్షుని అనుమతి పొందాడు. రష్యాలో 12 గురు పోలిట్‌బ్యూరో సభ్యులు పత్రికలపై నియంతృత్వాధికారం చెలాయిస్తారనీ, ఈమాదిరి గుత్త అధికారం ఇంగ్లండు అమెరికాలలోలేదని ఆయన అన్నాడు. ఆంగ్లో సోవియెట్ ఒడంబడికను 20-25 సంవత్సరాలు పొడిగించాలని బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ చేసిన ప్రకటన రష్యన్ పత్రికలలో చాలారోజులవరకు ప్రకటించనే లేదని, ఆదేరోజులలో పాశ్చాత్యరాజ్యాలు రష్యాపై సాగించగల సాయుధ దండయాత్రను గురించి ప్రకటనలు పడినాయని మిస్టర్ బైండర్ వివరించాడు. అమెరికాలో యజమానులకు ఆగ్రహం కలిగి వుద్యోగాలులోయినా విలేఖరులు తమ వృత్తి వదలనక్కరలేదని, రష్యాలో అలాకాదని అన్నాడు. రష్యాలో కార్మిక నియంతృత్వాన్ని గాని, సోవియెట్ ప్రభుత్వాన్నిగాని విమర్శించే గ్రంథాలను ప్రచురించడంతా విశేషించే అధికారాలు యిస్తూ చట్టబద్ధంగా "గ్లావ్‌లిట్" అనే ఒక సంస్థ కూడా నిర్మింపబడినదని ఆయన వెల్లడించాడు.

ఈమాదిరి పరస్పర నిందారోపణలు చేసుకోవడంమంచిదికాదని అధ్యక్షుడు మిస్టర్ సాల్వడార్ లోపెజ్ (ఫిలిప్పీన్స్) ప్రతినిధులకు విజ్ఞప్తి చేశాడు.

ఉపసంఘం చర్చలు

లేక్‌సక్సెస్, జూన్ 10—

వార్తా ప్రచార స్వాతంత్ర్య పరిశీలకోపసంఘం ఎజెండాలోని అంశముల పరిశీలనను ముగించింది, ప్రపంచ ప్రజలందరికి తగినంతగా వార్తలు చేరుతున్నవా, లేదా అనే విషయం గురించి, ప్రజలకు వార్తలు నిర్నిరోధంగా చేరకుండ గల ఆటంకాలను గురించి సంఘం యిప్పుడు పరిశీలన ప్రారంభించింది.

మిస్టర్ ఫ్రాన్సిస్ విలియమ్స్ (బ్రిటన్) చర్చను ప్రారంభిస్తూ తగినంతగా వార్తలు చేరుతున్నవా లేదా అనే విషయమై పరిశీలన ప్రారంభించాలంటే, ప్రపంచంలోని అన్ని దేశాలలో తప్పిన్నను సేకరించడం మొదలు పెట్టాలనీ, అంతకంటే నిర్నిరోధంగా వార్తలు చేరకుండగల ఆటంకాలను పరిశీలించడం సముచితమనీ అన్నాడు. ఈ ప్రతిబంధకాలను ఆయన నాలుగు తరగతులక్రింద విభజించాడు.

(1) రాజకీయంగాను, న్యాయ సూత్రాలవల్లను కలిగే ప్రతిబంధకాలు.

(2) వాణిజ్యసంస్థల ప్రాబల్యంవల్ల కలిగే ఆటంకాలు.

(3) ఆర్థికకారణాలవల్ల కలిగే ఆటంకాలు.

(4) వృత్తిరీత్యా కలిగే యిబ్బందులు.

ప్రపంచ వైజ్ఞానిక సమితి నియమించిన వివిధ సంఘాల కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం ఈ ఉపసంఘసభ్యులలో కొంతమందినికూడా ఆహ్వానించాలని వైజ్ఞానిక సమితిని కోరుతూ ప్రారంభంలో ఒక తీర్మానం చెయ్యబడింది.

పాశ్చాత్య దేశాలలో ముఖ్యంగా అమెరికాలో పత్రికారంగంలో కొద్దిమంది మాత్రమే ప్రాబల్యం వహించి, ఎక్కువ పత్రికలను గుత్తగొంటున్నారని వార్తాప్రచార స్వాతంత్ర్య సంఘ సమావేశంలో నేడు విమర్శలు చెయ్యబడినవి.

మిస్టర్ అజ్మీ (ఈజిప్టు) తన దేశంలోని పత్రికల పరిస్థితులను గురించి ప్రపంచంలోని ఇతర ప్రాంతాల స్థితిగతులను గురించి వివరించిన పిమ్మట, మిస్టర్ పి. హెచ్. చాంగ్ (చైనా) మాట్లాడుతూ, నేడు పెక్కు ప్రాంతాలలో పత్రికలను వార్తా ప్రచార సాధనలను కాక, రాజకీయ ప్రయోజనాల సిద్ధికి సాధనాలనుగామాత్రమే పరిగణిస్తున్నారని అన్నాడు.

అరబ్ రాజ్యాల సమైక్యత

కొత్త విధాన నిర్ణయ సందర్భంలో ఈజిప్టు ప్రధానితో ఇరాక్ ప్రతినిధి చర్చలు

కెయిరో, జూన్ 12—

ఇరాక్‌కు, అరబ్‌లీగ్ కార్యవర్గానికి మధ్య ఏర్పడ్డ విభేదాలనుగురించి ఈజిప్షియన్ ప్రధాని అబ్దుల్ హాదీపాషాతో చర్చించడం కోసం ఇరాక్ ప్రధాని అంతరంగిక రాయబారి ముజాహిమ్ ఎల్ పాచ్చాచి నేడు ఇక్కడకు వచ్చాడు.

ఒక కొత్త అరబ్ విధానాన్ని నిర్ణయించడం కోసం ఇరాక్, ఈజిప్టు, లెబనాన్ ప్రధానుల సమావేశాన్ని ఏర్పాటు చెయ్యగలరనే తాను ఆశిస్తున్నానని ముజాహిమ్ ఎల్ పాచ్చాచి అన్నాడు.

అరబ్ లీగ్ ప్రణాళికను సవరణ చేస్తూ, లీగ్ కార్యదర్శి పదవినుంచి అజ్జాం పాషాను తొలగించవలసినదిగా ఇరాక్ ఒత్తిడి చేయుతున్నదనే ఇక్కడి అరబ్ వర్గాలవారు తలపోస్తున్నారు.

అజ్జాంపాషా లీగ్ కార్యవర్గం అధికారాలను మించి ప్రవర్తించి రాజకీయాలలో చేరిపోవ ప్రోత్సాహం కలిగించుకొంటున్నాడనీ ఇరాక్ విదేశాంగమంత్రి డాక్టర్ ఫదిల్ జమాలీ క్రితంటి నెలలో ఆరోపణచేశాడు.

పాలస్తీనా యుద్ధంలో అరబ్ రాజ్యాలు ఏకాభిప్రాయం లేకుండా వ్యవహరించడం వలితంగానే అరబ్ రాజ్యాలమధ్య విభేదాలు పొడమినవి.

అరబ్ యూదు ముఖాముఖీ చర్చలకు ఇజ్రాయల్ సూచన

లాసేన్, జూన్ 11—

అరబ్‌రాజ్యాలకు తనకు మధ్య పాలస్తీనా మధ్యవర్తి సంఘంద్వారా జరుగుతున్న చర్చలు క్లిష్టపరిస్థితిలో పడడంతో వివాదగ్రస్త సమస్యలపై యూదు అరబ్ ప్రతినిధులు ముఖాముఖీ చర్చలు జరపగలగడానికి వీలుగా అయిదు ఉపసంఘాలను నియమించవలసిందని ఇజ్రాయల్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ ఇటాన్ నేడు మధ్యవర్తిత్వయానికి ప్రతిపాదించాడు.

ముస్లిం రాజ్యాల ఆర్థిక సమావేశం

కరాచీ, జూన్ 10—

ముస్లింరాజ్యాల ఆర్థిక పరిస్థితిని చక్కబరచదగు మార్గాల అన్వేషణకై కరాచీలో వచ్చే నవంబర్ మాసాన ఒక అంతర్జాతీయ ఆర్థిక సమావేశం జరిపించడానికి పాకిస్థాన్ వణిక్ప్రముఖులు నిర్ణయించారు.

ఈ సందర్భంలో 22 ముస్లిం రాజ్యాలకు అప్పుడే ఆహ్వానాలు పంపబడినవట.

షాంగ్‌హై, జూన్ 9—

చైనాలో అత్యధిక భాగ్యవంతమైన కుటుంబాలు నాలుగింటిలోని ఒక కుటుంబానికి చెందిన మాజీ ప్రధాని హెచ్. హెచ్. కుంగ్ ఆస్తిని, ప్రస్తుత ప్రధాని ఎస్. సి. షాన్ ఆస్తిని స్వాధీన పరచుకొనడానికి కమ్యూనిస్టులు ముందు ఏర్పరించారు.

చైనాలోని భాగ్యవంతుల జాబితాలో కుంగ్ కుటుంబం, సూంగ్ కుటుంబంకూడా అగ్రస్థానంలోనే వున్నవి కుంగ్, మాజీప్రధాని టి. వి. సూంగ్‌కూడా జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ భార్య మరదులే.

బెర్లిన్ రైల్వే సమ్మె త్వరలో ముగియవచ్చు

కార్మికులకు అమెరికన్ సేనాని విజ్ఞాపన

బెర్లిన్, జూన్ 11—

బెర్లిన్‌లోని అమెరికన్ సేనాని మేజర్ జనరల్ ఫ్రాంక్ హౌలీ పాశ్చాత్య రాజ్యాల తరఫున పశ్చిమ బెర్లిన్ రైల్వే కార్మికుల నుద్దేశించి ఒక విజ్ఞాపన చేస్తూ సోవియెట్ కంట్రోల్‌లోని రైల్వే అధికారుల ప్రతిపాదనలను ఆమోదించవలసిందని కోరడంతో, రైల్వే కార్మికుల సమ్మె త్వరలోనే ముగియగలదనే ఆశాభావం కలిగింది.

వేతనంలో నూరింట 60 వంతులు పశ్చిమ బెర్లిన్ కరెన్సీలో ఇస్తామని రైల్వే అధికారులు చేసిన ప్రతిపాదనకుబదులు నూరింట 15 వంతులు మాత్రమే ఎక్కువవంతున తూర్పు బెర్లిన్ కరెన్సీకి బదులు బెర్లిన్ కరెన్సీని ఇస్తామని పాశ్చాత్య రాజ్యాలు వాగ్దానం చేశాయి. దీనితో నూరింట 75 వంతులు పశ్చిమ బెర్లిన్ మార్కుల రూపంలోనే ముట్టుతుంది.

సమ్మెదారుల నాయకులు రేపు సమావేశమౌతున్నారు.

బెర్లిన్ బ్లాకేడ్ విరమణ

అగ్రరాజ్య ఆర్థిక నిపుణుల చర్చలో ప్రతిష్టంభన

బెర్లిన్, జూన్ 12—

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రుల ఆదేశాన్ని అనుసరించి బెర్లిన్ బ్లాకేడ్ విరమణ విషయంలో గైకొనదగు చర్యలను గురించి నిన్న ఏడుగంటలపాటు చర్చ జరిపిన నాలుగు రాజ్యాల ఆర్థిక నిపుణులు ఒడంబడికకు రాలేకపోయారనీ, నేటిమధ్యాహ్నం 12 గంటలకు తిరిగి సంభాషణలు ప్రారంభిస్తారనీ నేడు బ్రిటిష్ ఆర్థిక సలహాదారు సర్ ఇ. పి. ఎ. వేన్ నేడు వెల్లడించాడు.

గఫర్‌ఖాన్ కుటుంబానికి అలవెన్సు

పెషావరం, జూన్ 12—

సరిహద్దు రాష్ట్ర మాజీ రెవిన్యూ మంత్రి కాజీ అతుల్లా, ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ కుమారుడు ఖాన్ అబ్దుల్ గనీఖాన్‌లు ప్రస్తుతం డిటెన్షన్‌లో వున్నందున వారి కుటుంబాలకు నెలసరి అలవెన్సు లివ్వడానికి సరిహద్దు ప్రభుత్వం నిర్ణయించింది.

ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ కుటుంబానికి నెలకు 500 రూపాయలు, కాజీ అతుల్లా కుటుంబానికి నెలకు 300 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇంతకుపూర్వం కాజీ అతుల్లా కుటుంబం ప్రస్తుతం ఇంగ్లండులో విద్యాభ్యాసం చేస్తూవున్నందున అతనికి నెలకు 300 రూపాయలను ప్రభుత్వమే ఏర్పాటుచేసింది.

Sparkling Teeth & Healthy Gums

నీమ్ టూత్ పేస్టును వాడి మీ పళ్ల స్వచ్ఛంగా మిలమిలలాడుతున్నట్లున్నూ, చిగుళ్లు, దృఢతరముగ నుండునట్లు చూచుకొనండి. అధునాతన భౌతిక విజ్ఞాన సిద్ధాంతముల ననుసరించి, మిక్కిలి ఆరోగ్యకారక వస్తువులతో తయారైన ఆదర్శ దంతధావనికాక్షిణి. వేప చెక్కయొక్క నివారకగుణము కలది.

A Calcutta Chemical Product

K. BALRAJIAH

FRESH STOCKS OF ALL VARIETIES OF CLOTHING FOR MARRIAGE SEASON TWEEDS, ENGLISH SILK AND COTTON SUITINGS AND SHIRTINGS—BENARES SAREES AND VARIOUS OTHER LATEST DRESS MATERIALS AT MOST COMPETITIVE RATES

Visit

K. BALRAJIAH

Bombay Fancy Cloth Merchant,
1596, James Street,
(Near Brass Statue),
SECUNDERABAD—(Dn.).

K. BALRAJIAH

GOVERNMENT OF INDIA

DISPOSALS

ఏలం అమ్మకం

స్టోర్సు :- అలంక్రోమ్, హార్డెనర్ లిక్విడ్, పొటాషియం మెటబిసల్ఫైట్, సోడియం సల్ఫేట్, డెవలపింగ్ పౌడర్, షార్ట్ స్టాప్, సాల్ట్ ఆసిడ్, ఏక్సింక్ కాట్ మొదలుగాగల అమూల్యమైన ఎక్స్‌రే, ఫోటో రసాయనిక పదార్థాలు.

స్థలం :- ఆర్మీ మెడికల్ స్టోర్సు, పూనా.

తేదీ, కాలం:- 20-6-1949 ఉదయం 10-30 గంటలకు.

ఏలంపాట జరిపేవారు:- మెసర్సు శంకర్ రామచంద్ర అండ్ బ్రదర్సు, 128 - మహాత్మా గాంధి రోడ్డు, పూనా.

స్టోర్సు పూర్తి వివరాలు తెలిపే జాబితా, అమ్మకం షరతులు ఇతర వివరాలు ఏలంపాటదారులనుంచి పొందవచ్చు.

ఏ సరుకు ఎంత లభించగలదో సూచించే జాబితాలు డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్స్ - న్యూ ఢిల్లీనుంచిగాని, బొంబాయి - కలకత్తా - మద్రాసు - కాన్పూర్‌లలోని రీజనల్ కమీషనర్ కార్యాలయాలనుంచిగాని పొందవచ్చు.

జారీ చేసినది:
రీజినల్ కమీషనర్ (డిస్పోజల్స్)
మర్కెంటైల్ ఛాంబర్స్
గ్రాహం రోడ్ - బాలార్డ్ ఎస్టేట్ - బొంబాయి.
ఫోన్ నెం. 30041.

AC/RCD-R/37.



ఆభరణాలు - రిస్టువాచీలు

రు. 1000/- లు విలువగలవి.

ఉచితంగా ఇచ్చివేయబడుతున్నవి.

ప్రసిద్ధి పొందిన మా బాలకలా తైలం నెం 1 ను తెల్లవెంట్రుకలను సహజంగా నల్లబరచడమే కాకుండా తెల్లవెంట్రుకలు పెరగకుండా శాశ్వతంగా నిరోధించగలదు. తలవెంట్రుకలు ఉంగరాలు చుట్టుకొని నల్లగా నిగనిగలాడుతూ ఉండటమేకాకుండా కురులు రాలిపోకుండా చేస్తుంది. కొత్తకేశజాలను పెంచడమే కాకుండా, కంటిచూపుకూడా మంచిది. అనేమానం బుర్రతో పనిచేయవలసివచ్చే వారికి మంచిదని సిఫారసు చేయబడింది. శిరస్సుకు చల్లదనం, హాయిని చేకూర్చుతుంది. పరిమళముగలది, అట్టుకు రంగువేసేదికాక అమూల్యమైన వనమూలికలతో తయారు చేయబడింది. ఒక సీసా వెల రు. 2-8-0 లు మూడు సీసాలతో పూర్తిసెట్టు ధర రు. 6-8-0 లు. ఈ తైలాన్ని ప్రజలలో బాగా ప్రచారం చెయ్యడానికిగాను, ఒక సీసా తైలం కొన్నవారికి ఒక ప్యాన్సీ మూగ తేలికడియారం, ఒక చేతి ఉంగరం, ఒక మినర్వా స్వ్యాగోల్డుతోచేసిన జతలోలకులు ఉచితంగా ఇవ్వడానికి కంపెనీ నిశ్చయించింది. ఆలస్యం కాకముందే నేడే వ్రాయండి.

THE HILSON WATCH IMPORT CO. BAPA, KOTHI MEM (A.P.M.) DELHI.

పేట మార్కెట్టువద్ద గాంధీజీ శిలావిగ్రహం

మునిసిపల్ పార్కులోకి తరలింపు

చీరాల, జూన్ 7—

నేటి దినము అపరాహ్ణంవేళ స్థానిక రెవిన్యూ అధికారులు సాయుధ పోలీసుల సహాయంతో మునిసిపల్ సిబ్బందిని తీసుకొనివచ్చి పేరాల మార్కెటుకువెళ్ళి అక్కడవున్న గాంధీమహాత్ముని విగ్రహాన్ని పెకిలించి మునిసిపల్ పార్కులో పెట్టారు.

స్థానిక అధికారులు ఈ విషయం ముందుగా యెవ్వరికీ తెలియజెయ్యక రహస్యంగావుంచారు. 12 గంటలు రెండుకార్లలో రిజర్వు పోలీసులు సాయుధులైవచ్చి గాంధీ విగ్రహానికి చుట్టూ నిలుచున్నారు. ఆ దారిని బండ్ల రాకపోకలుకూడా నిలిపివెయ్యబడినవి. విగ్రహాన్ని వదిలంగా తీసి లారీలో పెట్టుకొని పంపారు. విగ్రహాన్ని తొలగించినప్పుడుగాని, తరువాతగాని యెట్టి అలజడి కలుగలేదు.

విగ్రహాన్ని తొలగించినప్పుడు ఒంగోలు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, చీరాల డిప్యూటీ తహసీల్దారు, చీరాల మునిసిపల్ కమిషనర్, తెనాలి పోలీసు సూపరింటెండెంటు చీరాల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. విగ్రహాన్ని మునిసిపల్ పార్కులో ప్రతిష్ఠించారు. గాంధీజీ విగ్రహాన్ని మార్కెటు సమీపంలో ఆచార్య రంగాగారు గత జనవరిలో ఆవిష్కరణ మహోత్సవం జరిపిన విషయం ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే. లోగడ ఈ విగ్రహాన్ని అక్కడనుంచి తొలగించడానికి, అధికారులు చాలాకాలంనుంచి ప్రయత్నాలు చేస్తూనే వచ్చారు.

విజయవాడలో మరొక యువకుని ఆత్మహత్య

(మన విలేఖరి)

విజయవాడ, జూన్ 9—

కనగాల వెంకటనరసయ్య అనే 30 సంవత్సరాల యువకుని శవాన్ని యిక్కడ ఒక హోటల్ గదిలో పోలీసులు కనుగొన్నారు. అతను నందిగామతాలూకా పెమోలుగపల్లె గ్రామస్థుడనీ, జీవితంపై రోతపుట్టి ఆత్మహత్య చేసుకున్నాడని తన తల్లిదండ్రుల పేర అతడు చనిపోయేముందు వ్రాసిన వుత్తరాలనుబట్టి తెలుస్తున్నది. విజయవాడలో పదిరోజుల వ్యవధిలో జరిగిన రెండవ ఆత్మహత్య యిది.

గుడివాడతాలూకాలో గాంధీ స్మారకనిధి వసూళ్ళు

గుడివాడ, జూన్ 8—

గుడివాడతాలూకాలో ఏప్రిల్ నెలాఖరుకు గాంధి స్మారకనిధి వసూళ్ళ కమిటీద్వారా మొత్తం 8289 రూపాయలు వసూలైనవి. వసూళ్ళ వివరాలివి:—గుడివాడ ఫిర్కా:—రు. 873/ నందివాడ ఫిర్కా:—రు. 200/ గుడ్లవల్లేరు ఫిర్కా:—రు. 400/ ముదినేపల్లి ఫిర్కా:—రు. 1016/ పంచాయతీలు:—రు 5,800/—

సపత్ అండ్ కో

DEPT. MSMS—3. బొంబాయి - 2.

ఆయిల్ ఇంజన్లకు

అడగండి

విజయా ఇండస్ట్రియల్స్

30 - తంబుశెట్టి వీధి, మదరాసు-1.

దగ్గు : ఆయాసం

ధాత్రీ ప్రభ



క్షయ, దగ్గు, ఆయాసము, దమ్ము, ఎగశ్వాస, ఊపిరితిత్తులు బిగపట్టుట, గుండె దడ హరించును. 20 దినములకు సీసా రు. 6/- ఖర్చు 0-12-0 వేరు.

చరకాశ్రమం - పోస్టుబాక్స్ 93

42, టౌన్ పోలీసుస్టేషన్ వద్ద - బెజవాడ 1

బ్రాంచీలు:— గుంటూరు, బళ్లారి, నరసరావుపేట

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

విశాలాంధ్ర నిర్మాణంలో పత్రికా రచయితల విధి

శ్రీ నరోత్తమ రెడ్డిగారి ఉద్బోధ

"స్వీయ ప్రాబల్యాకాంక్షులైన నాయకులను ప్రతిఘటించి, ప్రజలను సుముఖులుగా చేయాలి"

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

విజయవాడ, జూన్ 11—

"తెలంగాణా, రాయలసీమ ఆంధ్ర ప్రజానీకంలో సర్కారు జిల్లాల ఆంధ్రుల పట్లగల అనుమానాలను పోనడిచి, పరస్పర సమైక్య కృషితో విశాలాంధ్ర" రాష్ట్ర సంసిద్ధికి పాటుపడేటట్లు ప్రజానీకాన్ని ఉత్తేజ పరచవలసిన బాధ్యత ఆంధ్రపత్రికా రచయితలదే' అని, "గోలకొండ" పత్రికా సంపాదకులు శ్రీ సూకల నరోత్తమరెడ్డిగారు నేటి సాయంత్రం ఇక్కడ, ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభ సందర్భంలో జరిగిన పత్రికా ప్రదర్శన అధ్యక్ష పీఠంనుంచి ఉద్బోధించారు.

శ్రీ నరోత్తమరెడ్డిగారు ఇంకా యిలా ఉపన్యసించారు:—

"విశాలాంధ్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన పత్రికా రచయితలు ఉత్తర హిందూస్థానం మున్నగు యితరప్రాంతాలలో పేరు గాంచిన ఆంధ్రపత్రికా రచయితలు యిచట సమావేశమైనారు, ఆంధ్రరాష్ట్ర నిర్మాణముకొరకు పాతిక సంవత్సరాలకు పైగా ఆందోళన ప్రయత్నము జరుగుచున్న ఇట్టి సమయంలో ఆంధ్రపత్రికా రచయితలందరు ఒకచోట సమావేశమై, ఒండొరుల కష్టసుఖములను విచారించి ఆంధ్రుల చిరకాల వాంఛితమైన ఆంధ్రరాష్ట్ర స్థాపనకు సర్వశక్తులా ప్రయత్నించవలసిన ఆవశ్యకత యెంతేని కలదు. ప్రస్తుతమిచట సమావేశమైన పత్రికా రచయితలందరు వివిధ ప్రాంతాలకు చెందినవారైనా, సంస్కృతి, భాష, ఆచారములు సంబంధ బాంధవ్యములు వీటన్నింటివలన మనమందరము ఒక్కటే. అందుచే, ఆంధ్రులందరిని యేకంజేసి, వారికి భారతదేశంలో ప్రత్యేక గౌరవస్థానము కలిగింపజేయవలసిన బాధ్యత నాయకులతోపాటు పత్రికా రచయితలమైన మనపై కూడా సమానంగా కలదు. ఈ విషయాన్ని గుర్తించి ఆంధ్ర పత్రికా రచయితలందరు (వారు ఆంధ్ర ప్రాంతముకొనున్నను లేకున్నను) తదేకదృష్టితో కృషిజేసిన యెడల, ఆంధ్రరాష్ట్రం మనం అనుకున్ననాటి కన్న ముందే యేర్పడవచ్చు.

భారతదేశంలో రెండుకోట్లకుపైగా ఆంధ్రు లున్నా, భారతదేశ చరిత్రలో ఆంధ్రులకు, ఆంధ్ర రాజులకు ప్రత్యేక గౌరవస్థానమున్నా, నేడు ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రములేక వారందరు మద్రాసు, హైద్రాబాదు, మైసూరు, మధ్య రాష్ట్రాలు, ఒరిస్సా ప్రాంతాలలో వేర్వేరుగా నివసించవలసివచ్చుట వారి దౌర్భాగ్యమే. ఈప్రాంతాలలో ఆంధ్రులు ముఖ్యంగా మద్రాసు హైద్రాబాదులలో యెక్కువగావున్నారు. మద్రాస్‌లోనివారి కెట్టిస్థానమున్నదీ, గత రెండు సంవత్సరాలనుంచి స్పష్టముగా చూస్తూనే యున్నాము. హైద్రాబాదు పరిస్థితి కూడా యీ 9 నెలలనుంచి చూస్తూనే వున్నాము. అధిక సంఖ్యాకులుగానున్న ఆంధ్రుల స్థితి యేవిధముగావున్నదనే విషయము పత్రికా రచయితలైన మీకు నేను ప్రత్యేకముగా చెప్పనవసరంలేదు—

భాషా ప్రయుక్త రాష్ట్రాల స్థాపనను గూర్చి ఆలోచించుటకు యేర్పాటు చేయబడిన ధార్ కమిటీ నివేదికతోపాటు జయపూరు కాంగ్రెసు మహాసభలో నియమింపబడిన అగ్రనాయకుల కమిటీ సిఫారసులను కూడా పరిశీలించాము. ఆంధ్రులు తమ చిరకాల వాంఛితమును బడయుటకు యెత్తెగని కృషిచేయవలసియే వున్నది. కాని, ముందుగా మనము యీ విషయంలో మన అభిప్రాయభేదాలను దూరము చేసుకోవలసివున్నది. ఆంధ్ర నాయకులలో అభిప్రాయభేదా లుండడంచేత యీ సమస్య వెనుకబడి పోవుచున్నదని చెప్పడానికి మనం సిగ్గుపడరాదు. జయపూర్ కాంగ్రెసు మహాసభలో నియమింపబడిన ఉపసంఘ సభ్యులైన డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు, ఆంధ్రులు మద్రాసు పటణంపై హక్కులు శాశ్వతంగా వదలుకొంటేనే ఆంధ్రరాష్ట్ర స్థాపన త్వరగా జరుగుతుందంటున్నారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసువారు దీన్ని ఖండిస్తూ, విజయవాడలో జరిగిన సమావేశంలో తీర్మానాలు ఆమోదించారు. మద్రాసు పట్టణ విషయాన్ని సావకాశంగా విచారించడానికి నిపుణుల సరిహద్దు కమిటీకి వదలివేసి ఆంధ్ర జిల్లాలతో గూడిన ప్రత్యేక రాష్ట్రమును తవకాశమున్నది. అందుచే యీ సమస్యనుగూర్చి యిచ్చట సమావేశమయిన పత్రికా రచయితలు ఒక దృఢనిర్ణయానికివచ్చి యేకకంఠముతో యావదాంధ్రుల కోరికను వెల్లడించవలెను. మూలసూత్ర విషయంలో అభిప్రాయభేదాలులేవు. వివరాలలోగూడా అభిప్రాయ భేదాలుండరాదు. అప్పుడు మనకోరిక సఫలమగునని నా దృఢవిశ్వాసం."

ఆంధ్ర రాష్ట్రముతో సన్నిహిత సంబంధమున్న సమస్య మరియొకటున్నది. అది హైద్రాబాదు సంస్థానాన్ని భాషాప్రయుక్త ప్రాంతాలలోనికి విభజించి, మొత్తం వైశాల్యంలో సగముకన్న నధికముగా నున్న తెలంగాణమును ఆంధ్రరాష్ట్రములో చేర్చడం. ఈ సమస్యపట్ల స్టేట్ కాంగ్రెస్ విధానాన్ని గమనించవలసియున్నది. హైద్రాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులు మొదటినుండియు భాషాప్రయుక్త విభజనకు అనుకూలాభిప్రాయాలను వెల్లడిస్తూ యున్నారు తెలంగాణా ప్రజలుకూడా యివే అభిప్రాయాలు కలిగివున్నారు. గణపురములో జరిగిన హైద్రాబాదు ఆంధ్ర కాంగ్రెసు స్థాయి సంఘ సమావేశములో ఆమోదింపబడిన తీర్మానాలలో భాషాప్రయుక్త విభజనకు స్టేటు కాంగ్రెసు ప్రయత్నించవలసిందిగా కోరుతూ సిఫారసు చేసిన తీర్మానము ముఖ్యమైనది. ఇది ఇలా వుండగా "హైద్రాబాదును భాషాప్రయుక్త భాగాలలోనికి విభజించడం స్టేటుకాంగ్రెసు అధికార అభిప్రాయము కాద"ని స్టేటుకాంగ్రెసు అధ్యక్షులు స్వామీ రామానందతీర్థ అభిప్రాయపడినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రాంత కాంగ్రెసువారు సత్వరమే ప్రకటన జారీ చేయాలి. తన వ్యక్తిగత అభిప్రాయాలను ఆంధ్రుల నెత్తిపై రుద్దుటకు యెంత గొప్పనాయకునికైనను అధికారంలేదు. ఆంధ్రపత్రికా రచయితలు యిట్టి విభిన్న అభిప్రాయాలు వెల్లడించు నాయకుల ప్రకటనలను ఖండించి ప్రజలకు సరియైన మార్గమును చూపెట్టాలి.

ఆంధ్రపత్రికా రచయితలపై మరొక బాధ్యత వున్నది, రాయలసీమ ఆంధ్రులకు, తెలంగాణాంధ్రులకు, సర్కార్ల ఆంధ్రులనుగూర్చి కొన్ని అనుమానాలున్నవి. పూర్వం జరిగిన శ్రీ బాగ్ ఒడంబడికకు యిట్టి అనుమానాలే ముఖ్యకారణము. తెలంగాణము ఆంధ్రరాష్ట్రములో చేరుటకుముందు శ్రీబాగ్ ఒడంబడికవంటి ఒడంబడిక జరుగుట అవసరమని కొందరు తెలంగాణా వాసులు అభిప్రాయపడుటకు యీ అనుమానాలే కారణము. హైద్రాబాదు సంస్థానములో రజాకార్ల ఫాసిస్టు ముఠా యేర్పడి ప్రజలపై అత్యాచారాలు సాగించుటవలన గత సంవత్సరం వేలమంది ప్రజలు తమ ప్రాణ మాన ధనములను రక్షించుకోడానికి పరిసరరాష్ట్రాలలో తలదాచుకొన్నారు. సంస్థానం వెలుపలికి వెళ్ళిన ఆంధ్రులలో అధిక సంఖ్యాకులు మద్రాస్ రాష్ట్రంలోని ఆంధ్రజిల్లాలలో విడిద యేర్పరచుకొన్నారు. అప్పుడు ఆ ప్రాంతాల ఆంధ్రులు ప్రాణములను గాపాడుకొనుటకు తమ అండకు వచ్చిన సోదర ఆంధ్రులను సరిగా ఆదరించలేదు. ఆదరణమాట వదలి శరణార్థులై వచ్చినవారినుండి లాభపడుటకు ప్రయత్నించారు. ఆంధ్రదేశములోని ఒక ప్రఖ్యాత వార పత్రిక శరణార్థులై వచ్చినవారిని యెగతాళి చేస్తూ వ్యాసములు ప్రకటించింది. దీనిమూలంగా సోదర ఆంధ్రులు తమకు సహాయపడెదరని గంపెడాశతో వచ్చిన శరణార్థులకు నిరాశ కలుగడమేగాక యీ ప్రాంతాల ఆంధ్రులపట్ల చెడ్డ అభిప్రాయంకూడా కలిగింది. ఈ ప్రాంతాల ఆంధ్రులు తమకేదో ప్రత్యేకత యున్నదనియు, తమ ఆచారాలే సరియైన ఆచారాలనియు, తమ భాషయే సరియైన భాషయనియు, యిట్టివే యింకెన్నో అహంభావాలు గలిగియున్నట్లు తెలంగాణా నుండి వచ్చినవారు భావించారు, విశాలాంధ్రంకోసం ప్రయత్నము జేయవలసిన యీ సమయంలో యిట్టి భావాలు గలిగియుండుట యెంతమాత్రం సమంజసముకాదని మనవిజేయుచున్నాను. ఆంధ్రపత్రికా రచయితలందరూ యీ విషయాన్ని దృష్టియందుంచుకొని తెలంగాణా ఆంధ్రులకుగాని యితర ప్రాంతాల ఆంధ్రులకుగాని విసుగుజనించునట్లు ప్రవర్తించరాదు. పత్రికా రచయితలకు ఇదీ నామనవి. తెలంగాణా ఆంధ్రులు యితర ప్రాంతాల ఆంధ్రులకన్న వెనుకబడి యున్నమాట వాస్తవమే. నిజాం నిరంకుశ పరిపాలన క్రింద అణగద్రొక్కబడి యుండుటయే దీనికి ముఖ్యకారణము. తమకన్న కొంత ముందుగానున్న ఆంధ్రజిల్లాలవారు తమకు సరియైన అవకాశాలు గలిగించరేమోనని తెలంగాణవాసులలో కొందరు భీతిజెందుట వింతగాదు. ఇట్టి అపోహలను దూరముచేయు బాధ్యత యిప్పటి ప్రజల పత్రికారచయితలు మరియు నాయకులపై వున్నది. హైద్రాబాదు నగరం విశాలాంధ్రమునకు రాజధానిగానుంటేనే తెలంగాణా, ఆంధ్రరాష్ట్రంలో చేరుట కంగీకరించవలెనని కొందరు కోరుట కిట్టి అపోహలే కారణము. ఈ ప్రాంతాల ఆంధ్రులు విశాలహృదయముతో సోదరభావంతో మెలంగినచో, తెలంగాణా వాసులు యెట్టిషరతులను పెట్టరనియే నావిశ్వాసము."

ఈ ప్రాంతపు పత్రికలు తెలంగాణములో వ్యాప్తిలోనున్నట్లు, తెలంగాణా పత్రికలు ఈ ప్రాంతంలో వ్యాప్తిలో లేవు అన్ని ప్రాంతాల వారు యితరుల అభిప్రాయాలను దెలిసికొనుటకు ఆ ప్రాంతాల పత్రికలు చదవడం అవసరం.

పత్రికలలో ప్రకటనలపై పన్ను

విధించడం తథ్యమని మద్రాసు ప్రధాని వివరణ

తిరునెల్వేలి, జూన్ 10—

"మంత్రులకు, శాసన సభ్యులకు సంబంధించిన వార్తలను ప్రచురించబోమని పత్రికాధిపతులు చేసిన బెదరింపులకు ప్రభుత్వం లొంగిపోదని" మద్రాసు ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా నేడు యిక్కడ ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

పత్రికలలో ప్రచురింపబడే అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధించవలెనను ప్రభుత్వ నిర్ణయంపై పత్రికాధిపతులు నిరసన ప్రకటించడం గురించి ప్రస్తావిస్తూ "పత్రికలు సహాయించకపోతే ప్రభుత్వం రేడియోను వినియోగించుకొని "సవాలు" నెదుర్కొంటుందని అన్నారు.

"ఈ విషయంలో ప్రజలు ప్రభుత్వాన్ని బలపరచక పోయినట్లైతే రాజీనామా పెట్టడానికి మంత్రివర్గం సంసిద్ధమే"నని నొక్కి వక్కాణించారు.

అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధించడం నిమిత్తం సిద్ధపరచబడిన బిల్లును మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ చేత ఆమోదింప చెయ్యడానికే ప్రభుత్వం సంకల్పించుకొన్నదని విన్న కోయిల్ పట్టిలో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజా ఉద్ఘాటించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఒ. పి. రామస్వామి రెడ్డియార్ (మద్రాస్ మాజీప్రధాని) మాట్లాడుతూ పత్రికాధిపతులు యికనైనా ఆందోళన చెయ్యడం విరమించుకోవాలని ఉద్బోధించారు.

ఈ బిల్లును ప్రతిపాదించింది తనేనని చెబ్తూ దానిని అమలు పరచే బాధ్యత ప్రస్తుత ప్రధానిపైనని పల్కాణించారు.

పరీక్షలు తప్పిన విద్యార్థి ఆత్మహత్య

మద్రాసు, జూన్ 11—

యస్. యస్. యల్. సి. పరీక్షలో ఎలాగైనా ఉత్తీర్ణుడు కావాలని రెండుసార్లు ప్రయత్నించి విఫలుడైన 17 సంవత్సరాల విద్యార్థి ఒకడు నిన్న సాయంత్రం బీచ్‌లో ఎవ్వరూ లేకుండా చూసి మైల్‌తుత్తం మ్రింగి ప్రాణాలు తీసుకున్నాడు. ఇతడు రాయపురం మన్నడి కొలింపీధిలో నివసిస్తున్నాడు. పేరు తిరువేంగడం, వాషర్‌మన్‌పేట్ హైస్కూలులో చదువుతున్నాడు.

మైల్‌తుత్తం మింగిన తరువాత రాయపురం స్టాన్లీ ఆస్పత్రిలో చేర్పడానికి తీసుకు వెళ్ళారు. కాని, త్రోవలోనే అసువులు బాశాడు.

స్కూలు ఫైనలు పరీక్షలో రెండుసార్లు తప్పిపోయాను. ఈ పరీక్షలో ప్యాసైతే తల్లిదండ్రులకు కాస్త చేదోడు వాదోడుగా వుండగలననుకున్నాను. కాని, నాకు తీరని ఆశాభంగం కలిగింది." అని విద్యార్థి తన ఆత్మహత్యకు పూర్వం ఒకలేఖ వ్రాసిపెట్టి పోయాడట.

ఈతని శవాన్ని పరీక్షకు పంపారని రాయపురం పోలీసులు తెలియచేశారు.

మరొక విద్యార్థి దుర్గతి

తిరువళ్ళిక్కేణి హైరోడ్డులో వరదరాజు అనే విద్యార్థి ఉన్నాడు. స్కూల్‌ఫైనల్ పరీక్షలో తప్పిపోయిన సంగతి తెలుసుకోగానే ఆత్మహత్య చేసుకుందామనో, ఏమో గాజుపొడి మింగాడు. ఈతడ్ని తీసుకువచ్చి చికిత్సకోసం జనరల్ ఆస్పత్రిలో చేర్పించారు.

విదేశాలకు ముతక నూలు ఎగుమతి

మద్రాసు, జూన్ 10—

12 అంతకు తక్కువ నెంబరు ముతక నూలును పాకిస్థాన్‌కు వినా తక్కిన విదేశాలకు ఎగుమతి చేయవచ్చునని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

దాదాపు ఆరు నెలల వరకు ఈ సదుపాయం వుండగలదు. 1949 ఫిబ్రవరిలో; లేక అంతకు పూర్వం ప్యాక్ చేసిన నూలును మాత్రమే విదేశాలకు ఎగుమతి చెయ్యవచ్చునట.

ధర్మసంస్థల నిర్వహణ బిల్లు పరిశీలన

చెన్నపురిలో జాయింటు సెలెక్టుకమిటీ సమావేశం

మద్రాసు, జూన్ 10—

హిందూ ధర్మాదాయ దేవాదాయ సంస్థల నిర్వహణ బిల్లును పరిశీలించే నిమిత్తం నియమించబడిన జాయింట్ సెలెక్టుకమిటీ నేడు చెన్నపురిలో తిరిగి సమావేశమై బిల్లుపై ప్రముఖుల అభిప్రాయాలను సేకరించింది. మంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ నేటి సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ వి. వి. శ్రీనివాస అయ్యంగార్, ఫెడరల్ కోర్టు అడ్వొకేట్ శ్రీ ఎన్. నటేశఅయ్యర్ బిల్లుకు ప్రతికూలంగా తమ అభిప్రాయాలను ప్రకటించారు.

విదేశాలలో మంత్రి సీతారామరెడ్డిగారు చూచిన విశేషాలు

మద్రాస్, జూన్ 11—

బ్రసెల్సులో అంతర్జాతీయ కార్మిక మహాసభ ఆధ్వర్యాన జరిగిన ట్రాన్స్‌పోర్టు మహాసభకు ఇండియా ప్రతినిధిగా హాజరైన మంత్రి సీతారామరెడ్డిగారు పారిస్‌లో నాలుగురోజులపాటు మకాం చేసి, ఒక లోకోమోటివ్ ఫ్యాక్టరీని సందర్శించినట్లు తెలుస్తున్నది.

జ్యూరిచ్‌లో వున్నప్పుడు ఆయన హైడ్రో ఎలెక్ట్రిక్ జెనరేటింగ్ సామగ్రిని ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని సందర్శించారట.

"విడుదలై"కు నోటీసు

మద్రాసు, జూన్ 11—

చెన్నపురి నుంచి వెలువడుతున్న తమిళ దినపత్రిక "విడుదలై" నుంచి 10 వేల రూపాయల ధరావతు కోరడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది ఇదివరలో ఈ పత్రిక చెల్లించిన 2000రూపాయల ధరావతును ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది.

ఈ పత్రిక విద్వేషాన్ని రెచ్చగొట్టే వ్యాసాలను 1948, ఏప్రిల్‌లో ప్రచురించిన కారణంగా ఈ చర్య తీసుకొనబడుతుందట.

మద్రాస్, జూన్ 10—

1949 జూన్ 15 వ తేదీ నుంచి మద్రాస్ బొంబాయి ఎక్స్‌ప్రెస్ పుత్తూరు(నగరి రేణిగుంటల మధ్య) స్టేషన్‌లో ఆగుతుందని ఎమ్. ఎస్. ఐ. రైల్వేల పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ప్రకటించారు.

విశాఖజిల్లా విభజన

సత్వరమే అమలు జరపడానికి ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, జూన్ 11—

విశాఖపట్టణం జిల్లాను సాధ్యమైనంత త్వరలో ఉత్తర, దక్షిణ విశాఖజిల్లాలుగా విభజించవలెనని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్టు నేడు ప్రకటించబడింది.

ఈ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం తరఫున క్రింది ప్రకటన వెలువడింది:

"విశాఖపట్టణం జిల్లా విభజనకు సంబంధించిన ప్రతిపాదన లన్నిటిని జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, డివిజనులు, తాలూకాలు తిరిగి ఏర్పాటు చేసినతరువాత, ఆయా డివిజనుల ప్రధాన కార్యస్థానాలను కింద పేర్కొన్నరీతిగా ఏర్పరుస్తూ, విశాఖపట్టణం జిల్లాను రెండుగా విభజించవలెనని, 1947 జనవరి ఆరోతేదీని జి. ఓ. నెం. యం. యస్. 36 (రివెన్యూ) లో ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

(1) శ్రీకాకుళం, టెక్కలి, పార్వతీపురం డివిజన్లు చేరి ఉత్తర విశాఖజిల్లా ఏర్పడుతుంది. దీనికి శ్రీకాకుళం ప్రధాన కేంద్రం.

(ఎ) శ్రీకాకుళం డివిజన్ ఒక డిప్యూటీ కలెక్టర్ అధీనంలో వుంటుంది. శ్రీకాకుళం, నరసన్నపేట చీపురుపల్లి తాలూకాలు ఇందులో చేరినవి. వీటికి శ్రీకాకుళం ప్రధాన కార్యస్థానం

(బి) టెక్కలి డివిజన్ ఒక ఐ. సి. యస్. ఉద్యోగి అధీనంలో వుంటుంది. టెక్కలి, సోంపేట, పాతపట్నం, ఇచ్ఛాపురం తాలూకాలు ఇందులో వుంటాయి. సోంపేట దీనికి ప్రధాన కార్యస్థానం.

(సి) పార్వతీపురం డివిజన్ ఒక ఐ. సి యస్. ఉద్యోగి పాలనలో వుంటుంది. పార్వతీపురం, పాలకొండ, బొబ్బిలి, సాలూరు తాలూకాలు ఇందులో చేరినవి. పార్వతీపురము ప్రధాన కార్యస్థానము.

(2) నరసపట్నం, విజయనగరం, విశాఖపట్నం డివిజనలతో విశాఖపట్టణం జిల్లా ముఖ్య పట్టణంగా దక్షిణ విశాఖజిల్లా ఏర్పరచబడుతుంది.

(ఎ) నరసపట్నం డివిజన్ ఒక ఐ. సి. ఎస్. ఉద్యోగి పాలనలో వుంటుంది. గొలుగొండ, సర్వసిద్ధి వీరవల్లిగూడెం తాలూకాలు ఇందు చేరినవి.

(బి) అనకాపల్లి, విశాఖపట్నం తాలూకాలతో చేరివుండే ఈ డివిజన్ ఒక డిప్యూటీ కలెక్టర్ ఆధీనంలో వుంటుంది. దీని ప్రధాన కార్యస్థానం విశాఖపట్టణం,

(సి) శృంగవరపుకోట, విజయనగరం, భీమిలిపట్నం తాలూకా చేరిఉండే ఈ డివిజను ఒక ఐ. సి. యస్. ఉద్యోగి పాలనలో వుంటుంది. విజయనగరం దీని ప్రధాన కార్యస్థానం.

ఈ విశాఖపట్టణం జిల్లా విభజన ప్రణాళికనంతనీ విశాఖపట్టణం జిల్లా గెజెట్‌లో ప్రకటించి, ఏవైనా అభ్యంతరాలు ప్రజలవద్దనుంచి తెలియవస్తే వాటికి సంబంధించినంతవరకు తన అభిప్రాయాలను, సిఫారసులను ఒకనివేదికలో పొందుపరచి ప్రభుత్వానికి తెలియపరచవలసిందిగా రెవిన్యూబోర్డుకు అప్పట్లో ఉత్తరువులు జారీచేయబడినవి.

విశాఖపట్టణం జిల్లా గెజెట్‌లో ప్రచురించబడ్డ ఈ ప్రణాళికపై అనేక అభ్యంతరాలు, సూచనలు, ప్రజలదగ్గరనుంచి, అనధికార సంస్థలదగ్గరనుంచి ప్రభుత్వానికి చేరినవి. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలన్నింటిని జాగ్రత్తగా పరిశీలించింది. పైన పేర్కొన్న ప్రభుత్వ ఉత్తరువులో సూచించబడిన విశాఖజిల్లా విభజన ప్రణాళికను సాధ్యమైనంత త్వరలో అమలుపరచవలసి వున్నదని ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీకాకుళంలో కొత్త భవనాలు నిర్మింపబడే వరకు విశాఖపట్టణమే ఈ కొత్తజిల్లాలు రెంటికీ ముఖ్యపట్టణంగా వుండగలదనికూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ సందర్భంలో రికార్డుల పంపకం, భవనాలను ఏర్పరచుకోవడం, అదనపు సిబ్బంది నియామకం, వగైరా విశాఖజిల్లా విభజన ప్రణాళికను అమలు జరపడానికి ఒక తేదీని సూచించవలసిందని ప్రభుత్వం రెవిన్యూబోర్డును కోరింది. రెవిన్యూబోర్డు సూచన అందగానే ఈ ప్రణాళికను అమలు జరపవలసిందని ప్రభుత్వం తగు ఉత్తరువులు జారీచేయగలదు.

జిల్లాబోర్డు ఎన్నికలు

కాంగ్రెసు టిక్కెట్లకై దరఖాస్తుల గడువు పెంపు

విజయవాడ, జూన్ 12—

జిల్లా బోర్డుల ఎన్నికలలో కాంగ్రెసు టిక్కెట్ల నిమిత్తమై దరఖాస్తులు పంపడానికి లోగడ నిర్ణయించబడిన గడువును మార్చవలసిందిగా అనేకమంది కాంగ్రెసువాదులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కోరడంచేత, ఆగడువు జూన్ 18 వ తేదీ దాకా పెంచబడిందని వివరిస్తూ ఆంధ్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కందుల ఓబుల రెడ్డిగారు వ్రాస్తున్నారు.

విశాఖజిల్లాలో సెలక్షన్ కమిటీ పర్యటన కార్యక్రమం

సర్దార్ గౌతు లచ్చన్నగారి ప్రకటన

శ్రీకాకుళం, జూన్ 10—

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సర్దార్ గౌతులచ్చన్న (ఎం. ఎల్. ఎ) గారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"విశాఖజిల్లా బోర్డు ఎన్నికలకు పోటీ చెయ్య దలచుకున్న కాంగ్రెస్ అభ్యర్థుల అర్హతలను పరిశీలించడం నిమిత్తం త్వరలో జిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంచే ఎన్నుకోబడనున్న సెలక్షన్ కమిటీ సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్‌చే నియమింప బడే యిద్దరు సభ్యులతో కలిసి దిగువ కార్యక్రమంప్రకారం ఈ జిల్లాలో పర్యటన చేస్తారు.

"సెలక్షన్‌కమిటీవారు తొలి సారిగా ఇచ్ఛాపురంలో 19 వ తేదీని సమావేశమై అధ్యక్షుని ఎన్నుకుంటారు. తరువాత అభ్యర్థుల అర్హతలను నిర్ణయించే విధానాన్నిన్ని గురించి చర్చిస్తారు. పట్టణ కాంగ్రెస్ సంఘంవారు సమావేశాలను ఏర్పాటు చేస్తారు.

"సెలక్షన్‌కమిటీ పర్యటన కార్యక్రమం:— 20 వ తేదీ వుదయం 10 గంటలకు కవిటిలో— ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థుల సమావేశం. 21 వ తేదీ వుదయం 8 గంటలకు సోంపేట నియోజక వర్గం అభ్యర్థుల సమావేశం నాటి సాయంత్రం 4 గంటలకు హరిపురంలో సోంపేట, మందసా నియోజక వర్గాల అభ్యర్థుల సమావేశం, 22వ తేదీ ఉదయం 8 గంటలకు కాశీబుగ్గలో సమావేశం. సాయంత్రం 4 గంటలకు టెక్కలిలో టెక్కలి, పలాసా నియోజక వర్గాల అభ్యర్థుల సమావేశం, 23వ తేదీ వుదయం 8 గంటలకు నరసన్నపేటలో సమావేశం. సాయంత్రం 4 గంటలకు తిలారులో నరసన్నపేట, పాలతలగం నియోజకవర్గాల అభ్యర్థుల సమావేశం. 24 వ తేదీ వుదయం 8 గంటలకు నవతల సాయంత్రం 4 గంటలకు హీరమండలంలో పాతపట్నం, కొత్తూరు నియోజకవర్గాల అభ్యర్థుల సమావేశం 25వ తేదీ వుదయం 8 గంటలకు శ్రీకాకుళంలో ఆముదాలవలస నియోజకవర్గాల అభ్యర్థుల సమావేశం.

"సోంపేట, కొత్తూరు, ఆముదాలవలస నియోజకవర్గాలకు హరిజన స్త్రీలు, ముస్లిం రిజర్వుడు స్థానాలకు దరఖాస్తులు పెట్టుకొన్న అభ్యర్థుల విషయమైకూడా పరిశీలన జరుగుతుంది. అభ్యర్థులుగా నిర్ణయింపబడ్డ వారిపేర్లు జూన్ 30 వ తేదీని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రచురింపబడుతవి. పరిశీలన జరపడానికి అభ్యర్థుల సమావేశాలను ఏర్పాటుచేసి సెలక్షన్ కమిటీ పర్యటన కార్యక్రమం సక్రమంగా నెరవేరేటట్టు సహాయపడవలసిందిగా కోరుతున్నాను."

డాక్టర్ పి. శోభనాచలపతిరావుగారి హెచ్చరిక

బందరు, జూన్ 6—

బందరు మునిసిపల్ కౌన్సిల్ సభ్యుడు, కృష్ణాజిల్లాబోర్డు మాజీ సభ్యుడు డాక్టర్ పోతరాజు శోభనాచలపతిరావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

కాంగ్రెసు తరఫున జిల్లాబోర్డు ఎన్నికలకు పోటీచెయ్యవలసిందిగా హెచ్చరిస్తూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారు, తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘంవారు ప్రకటనలుచేశారు కొత్తగా దరఖాస్తులు స్వీకరించే తేదీలుకూడా నిర్ణయింపబడ్డవి.

"లోగడ రెండు సంవత్సరాల క్రితం బోర్డు ఎన్నికల నిమిత్తం కాంగ్రెసు సంఘాలు అభ్యర్థి దరఖాస్తులను 60 రూపాయల రుసుముతో తీసుకున్నవి. తీరా ఎన్నికలు సమీపించే సమయానికి ప్రభుత్వం ఎన్నికలను వాయిదావేసింది. అంతటితో దరఖాస్తులు అటకలెక్కినవి. అభ్యర్థి రుసుము బహుశా ఏబ్యాంకులోనో మూలుగుతుండవచ్చు.

"తిరిగి యిప్పుడు ప్రారంభమైన ఎన్నికలను గూర్చి రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ సంఘాలు చేసిన ప్రకటనలలో వెనుకటి దరఖాస్తుల ప్రసక్తేలేదు. ఇది నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. వెనుకటి దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను యిప్పుడు విచారణలోనికి తీసుకోవలసిందిగా కోరడానికి పూర్తి హక్కువున్నది. వెనుకటి దరఖాస్తుల విషయమైన ఉపేక్ష వహించినయెడల విషమపరిస్థితులు ఏర్పడగలవని ఎన్నికల కార్యక్రమంతో సంబంధించిన కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మద్యనిషేధప్రచారకుల కాంగ్రెస్ సభ్యత్వం

రద్దుకాలేదని పశ్చిమ గోదావరిజిల్లా అధ్యక్షుని ప్రకటన

ఏలూరు, జూన్ 8—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సభ్యులు శ్రీయుతులు వల్లపట్ల సింహాద్రి అప్పారావు, కొయ్య వెంకటస్వామిగార్లు మద్రాసు ప్రభుత్వం వారిచే మద్యనిషేధ ప్రచారకులుగా నియమింపబడినందునవారికి గల జిల్లా కాంగ్రెసు సభ్యత్వం వారికి కాంగ్రెసు సంఘంలో గల యితర పదవులు రద్దు చెయ్యబడినవని లోగడ మే 5 వ తేదీని పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు జారీచేసిన ఉత్తర్వులపై సదరు సభ్యులు మే 9 వ తేదీని ఇచ్చిన జవాబులు సమంజసముగను, న్యాయముగను ఉన్నవి గనుక, వారికిగల జిల్లా కాంగ్రెసు సభ్యత్వములు, తదితర కాంగ్రెసు పదవులును నిలిచియే ఉన్నవని, రద్దుకాలేదని తెలియజేస్తూ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు సదరు సభ్యులకు తెలియజేసినట్లు రూఢిగా తెలియవచ్చినది.

మలికిపురం హైస్కూలులో స్కూల్‌ఫైనల్ తరగతి

మద్రాసు, జూన్ 11—

పశ్చిమ గోదావరి జిల్లా మలికిపురం హైస్కూలులో ఈ సంవత్సరంనుంచి స్కూల్‌ఫైనల్ తరగతిని, ఇంజనీరింగ్‌కు అవసరమైన ప్రాథమిక సాంకేతిక శిక్షణ తరగతిని నడపడానికి విద్యాశాఖ డైరెక్టర్ అనుమతియిచ్చారు.

శ్రీ పి. సుబ్బరాజుగారి మృతి

రేలంగి, జూన్ 7—

స్థానికపత్రికకు, "ఆంధ్రప్రభ" ఏజెంటు శ్రీ పి. సుబ్బరాజుగారు (30) యిక్కడ ప్రమాదవశాత్తు ఒక గోడ కూలిపోయిన సందర్భంలో మరణించారు.

తగ్గింపు ధరలకు అమ్మకం

నవీనమైన స్విస్ తయారీ గడియారాలు. ప్రతిదీ మూడు సంవత్సరాలు నమ్మకంగా పనిచేయ గలదని గ్యారంటీ చేయబడింది. సరుకు పరిమితంగానే వున్నందున వెంటనే ఆర్డర్ బుక్ చెయ్యండి.

నెం. 1 రౌండు (సైజు 8¾)



5 జు॥ క్రోమియం 22 రోల్డుగోల్డు 25
15 ,, ,, 55/8 ,, 61/8

నెం 2 రౌండు (సైజు 10½)



2 జు॥ క్రోమియం 19/8 రోల్డుగోల్డు 22
15 ,, ,, 34 ,, 44/8

నెం. 3 సెంటర్ సెకండ్ (సైజు 10½)



5 జు॥ క్రోమియం 21/8 రోల్డుగోల్డు 25/8
15 ,, ,, 40 ,, 54

నెం. 4 వాటర్‌ప్రూఫ్ సెంటర్ సెకండ్ (సైజు 10½)



15 జు॥ క్రోమియం రేడియం డయల్ 68/8
15 జువెల్స్ క్రోమియం కేసు రేడియం డయల్ స్పెషల్ 65
15 జువెల్స్ రోల్డుగోల్డు షాక్‌ప్రూఫ్ స్పెషల్ 71
17 జువెల్స్ క్రోమియం కేస్, షాక్ అండ్ డస్ట్‌ప్రూఫ్ 81
17 జువెల్స్ క్రోమియం కేస్, షాక్ అండ్ డస్ట్‌ప్రూఫ్ (సైజు 8¾) 90

నెం. 5. రెక్టాంగ్యులర్ షేప్ (సైజు 7¾)



5 జు॥ క్రోమియం 36 రోల్డుగోల్డు 40
15 ,, ,, 50/8 ,, 60/8
17 జువెల్స్ రోల్డుగోల్డు స్పెషల్ 85/8

నెం. 6. టోన్యూ షేప్ (సైజు 8¾)



5 జు॥ క్రోమియం 38 రోల్డుగోల్డు 40
15 జు॥ క్రోమియం 50/8 రోల్డుగోల్డు 60/8

నెం. 7 స్క్వేర్ షేపు (సైజు 8¾)



15 జు॥ క్రోమియం 44/8 రోల్డుగోల్డు 55/

నెం. 8 లేడీస్ (సైజు 5¼)



5 జు॥ క్రోమియం 36/ రోల్డుగోల్డు 44/
15 ,, రోల్డుగోల్డు బ్యూటిఫుల్ 61/8
15 ,, 18 కేరట్ సాలిడ్ గోల్డు కేస్ 106/

నెం. 9 లేడీస్ (సైజు 5¼)



5 జు॥ క్రో॥ కేసు 36/ రోల్డుగోల్డు 44/8
15 ,, రోల్డుగోల్డు 65/
17 ,, రోల్డుగోల్డు 85/8

అలారం టైమ్‌పీస్ (సైజు 4¼)



టేబ్ మోడల్ అలారం టేబిల్ క్లాక్ 22/
టేబ్ మోడల్ సెంటర్ సెకండ్‌తో 20/
ఇంగ్లీషు అలారం క్లాక్ 20/
స్విస్ అలారం క్లాక్ 18/

ఉచితము



ఉచితము: అమెరికన్ నాన్ ఫిల్లింగ్ ఫౌంటెన్ పెన్ (ఒక సంవత్సరం గ్యారంటీ చేయబడింది) ఏకకాలంలో రెండు గడియారాలకు ఆర్డరు ఇచ్చేవారికి ఉచిత బహుమానంగా ఇవ్వబడును.

EASTERN SALES (Watches), Depot No. 3, 23, Sadashiv Lane, Post Box No. 3607, BOMBAY 4.

దీ ఆటో స్కూల్

(మద్రాసు ప్రభుత్వంచే రికగ్నైజ్ చేయబడింది.) 51, జనరల్ పాటర్స్‌రోడ్డు - మద్రాసు 2. 7-7-49 తేదీ నుంచి ప్రారంభం. క్లాసులలో చేరడానికి 30-6-49 ఆఖరిరోజు. ఆటోమొబైల్ సర్వీసింగ్‌లో యస్. యస్. యల్. సి. గాని దానితో సమానమైనదిగాని చదువున్నవారికి శిక్షణ యివ్వబడును. రెండేళ్ళ కోర్సు, కొన్ని యథాసూలకు. డ్రైవర్లకు డ్రైవింగ్ శిక్షణ యివ్వబడును.

BY AIR MAIL ★ Morning Edition

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 139
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
14-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఫ్రెంచివారి అబద్ధాలు

కాలికట్, జూన్ 13—

ఫ్రెంచి ఇండియా రెఫరెండం పరిశీలకుడుగా ప్రపంచ న్యాయ స్థానంచే నియమించబడిన మిస్టర్ హల్గర్ ఆండరున్ మొన్న యిక్కడికి వచ్చినపుడు మాహేలో ఇంకా 14 మంది డిటెన్యూలు వున్నారనివిని ఆశ్చర్యచకితుడై వారిని అదివరకే విడుదలచేసినట్టు తనకు వర్తమానం వచ్చిందని అన్నాడు.

కారైక్కాల్‌లో ఇండియన్ వైస్-కాన్సల్

సేలం, జూన్ 13—

కారైక్కాల్‌లో ఇండియా ప్రభుత్వపు వైస్-కాన్సల్‌గా నియమించబడిన శ్రీ ఇ. ఎస్. రామానుజులునాయుడుగారు నిన్న ఇక్కడకు వచ్చారు. అనేకమంది అధికారులు, అనధికార ప్రముఖులు కూడా ఈయనకు స్వాగత మిచ్చారు.

కారైక్కాల్‌లో ఇండియన్ వైస్-కాన్సల్ కార్యాలయం త్వరలోనే పని ప్రారంభిస్తుంది.

"మంత్రి పదవి, అధికారం దుర్వినియోగం చెయ్యబడినవా?"

నవ భారతంలో...

"నరేంద్రు"లకు స్వస్తి

న్యూఢిల్లీ, జూన్ 13—

నవభారతంలో "నరేంద్రు"లకు స్థానం లేని కారణంచేత 'భారత సంస్థానం పరిపాలకుడు' అనే అర్థం రాగల మరొక పదంకోసం యిప్పుడు ఆలోచనలు జరుగుతున్నవి.

"స్టేట్స్" అవతరణ

న్యూఢిల్లీ, జూన్ 13—

నవభారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలు, సంస్థానాలు రద్దయి వాటి స్థానే "స్టేట్స్" అవతరిస్తాయి. ఇప్పటి రాష్ట్రాలకు ముమ్ముందుకూడా గవర్నర్లే అధినేతలు. సంస్థానాలవిషయమై త్వరలో నిర్ణయం జరుగుతుంది.

ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ విమానం దాడిచేసిందా?

కాబూల్, జూన్ 13—

పాకిస్థాన్‌కు చెందిన ఒక విమానం గడచిన ఆదివారంనాడు ఆఫ్ఘనిస్థాన్‌లోని మొఘలకైపై దాడిచేసి ఐదు బాంబులను కురిపించినదని, ఈ దాడి మూలంగా 15 మంది దుర్మరణం పాలైనారని ఆఫ్ఘన్ దక్షిణరాష్ట్ర సైనిక ప్రధాన కార్యాలయానికి వార్త చేరినట్లు బక్తార్ వార్తాసంస్థ ప్రకటించింది.

పాకిస్థాన్ సరిహద్దులనుంచి కొండజాతివారు దాడి చేయగలరనే భయాందోళనకూడా ఉత్పన్నమైనది. స్థానిక స్వచ్ఛంద సేవకులు రక్షణ చర్యలు తీసుకొనవలెనని వచ్చిందనికూడా ఆఫ్ఘన్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ స్థావరాలను మొదట ఒక విమానం వచ్చి పరిశీలించిందని, ఆ పిమ్మట మరొక విమానం వచ్చి బాంబులను పడవేసిందనికూడా వార్తాసంస్థ ప్రకటించింది. ఈ దాడి మూలంగా 15 మంది మరణించారు. 12 మంది క్షతగాత్రులైనారు.

అరకాన్ తీరంలో తిరిగి కల్లోలం: ప్రభుత్వాధికారులు రంగూన్‌కు తరలి వెళ్ళినారట

రంగూన్, జూన్ 13—

దక్షిణ ఆరకాన్ తీరంలో అకస్మాత్తుగా తిరిగి కల్లోలం ప్రజ్వలించిందని బర్మీస్ పత్రికలు నేడు ప్రకటించినవి.

కల్లోలాలను తిరిగి అణచివేసే నిమిత్తం బర్మా యుద్ధనౌక "మాయు" పంపబడిందని కూడా పత్రికలు ప్రకటించినవి.

అక్కడనుంచి మిలిటరీ పోలీసులు తరలి వెళ్ళిన కారణంగా కల్లోలం ఉత్పన్నమైనదట. ప్రముఖ ప్రభుత్వోద్యోగులు, పోలీసు అధికారులు కూడా రంగూన్‌కు తరలి వెళ్ళినారట.

వంకాపె, కేక్‌ప్యా రేవులను దుండగీండ్రు ముట్టడిస్తున్నారు.

బొంబాయి హిందూ మహాసభ

తిరిగి రాజకీయరంగంలో ప్రవేశించినట్లు ప్రకటన

బొంబాయి, జూన్ 13.

అఖిలభారత హిందూ మహాసభ తీర్మానాన్ని అనుసరించి బొంబాయి రాష్ట్ర హిందూమహాసభ తిరిగి రాజకీయ రంగ కార్యకలాపాలలో పాల్గొనడము ప్రారంభించినట్లు రాష్ట్రీయ సభ ప్రధాన కార్యదర్శి ప్రకటిస్తున్నాడు.

నిన్న ఇక్కడ జరిగిన బొంబాయి రాష్ట్ర హిందూమహాసభ సర్వసభ్య సమావేశంలో శ్రీ అనంతహరిగడేకీ అధ్యక్షుడుగా, శ్రీ గోకులచంద్ర గోయల్ ప్రధాన కార్యదర్శిగా నూతన కార్యవర్గం ఎన్నుకొనబడింది కూడా.

(యు. పి. ఐ.)

మహబూబ్‌నగర్, జూన్ 12—

ధాన్యసేకరణ కార్యక్రమాన్ని తీవ్రంగా కొనసాగిస్తున్న ఫలితంగా ఈ సీజన్‌లో మహబూబ్‌నగర్ జిల్లాలో 2,58,404 మణుగుల ఆహార ధాన్యాలు సేకరించబడినట్లు తెలుస్తున్నది.

(7 వ కాలం తరువాయి)

జిల్లా మేజిస్ట్రేటు వెంటనే మిలిటరీ సహాయముతో పరిస్థితిని అదుపులోకి తెచ్చి దుండగీండ్రను అరెస్టు చేశారు. కర్ఫ్యూకూడా అమలు పరచబడింది.

ఈ సంఘటన సందర్భంలో మొత్తం 250 మంది అరెస్టు చేయబడినారు. ఇప్పుడు పరిస్థితి అదుపులోకి వచ్చింది.

విసాపూర్ శిబిరంనుంచి శరణార్థులు వచ్చినట్లైతే తప్పు శైలికు పోరాదని 114 వ సెక్షన్ క్రింద ఉత్తరువులు జారీ చేయబడినవి.

విసాపూర్-అహమ్మద్‌నగర్‌ల స్టేషన్ల రైళ్ళ రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేయబడినవి. నేటినుంచి (మంగళవారం) రాకపోకలు తిరిగి కొనసాగగలవని తెలుస్తున్నది.

ఇండియా మంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనా

గురువారంనాడు స్వామి రామానంద తీర్థతో సంభాషణలు

హైదరాబాద్, జూన్ 13—

ఇండియా ప్రభుత్వం శ్రీ మోహన్‌లాల్ సక్సేనా జూన్ 16 వ తేదీ మధ్యాహ్నం విమానంలో హైదరాబాద్ మీదుగా బెంగుళూరు వెళ్ళేటప్పుడు హైదరాబాద్‌లో కొద్ది గంటలు సేపు నిజాం స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థతో సంభాషణలు జరపగలడని తెలుస్తున్నది.

పత్తిపంట, అమ్మకాల అభివృద్ధి

ఇండియా ప్రభుత్వంచే సలహాసంఘ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 13—

పత్తి పంటను, దాని అమ్మకాన్ని అభివృద్ధి పరచడానికి తగు సూచనలను చేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నియమించినట్లు నేడు ఇండియా వ్యవసాయశాఖ ప్రకటించింది.

ఈ సంఘానికి రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు డాక్టర్ పి. ఎస్. దేశముఖ్ అధ్యక్షుడుగాను, శ్రీ హెచ్. సిద్దవీరప్ప, మిస్టర్ రణబీర్‌సింగ్ సభ్యులుగాను నియమించబడ్డారు.

డాక్టర్ రాజకుమార్ చంద్రనగర్ ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 13—

ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ విదేశాంగ వ్యవహారాల శాఖా కార్యదర్శి డాక్టర్ ఎస్. వి. రాజకుమార్ రేపు ఇక్కడనుంచి చంద్రనగర్‌కు బయలుదేరి వెళుతున్నాడు. చంద్రనగర్ పౌరుల అనేకరాజకీయ విజ్ఞప్తులు చేసినమీదట ఈయన అక్కడకు పంపబడుతున్నాడు.

(యు. పి. ఐ)

జలంధర్, జూన్ 12—

హిస్సార్ జిల్లాలోని సెక్పూరా గ్రామంలో నేడు 8 వ విద్యార్థిగృహదహనం ఆరెస్టుగావించబడింది.

శ్రీ శంకరరావుదేవ్ జరపనున్న విచారణ

పక్షపాతరహితంగా విచారణ కొనసాగగలదని కాంగ్రెస్ కార్యదర్శి హామీ

మద్రాసు, జూన్ 14—

మంత్రి పదవిని, అధికారాన్ని దుర్వినియోగ పరచినట్లుగా చెయ్యబడిన ఆరోపణలను తాను విచారించగలనని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ నిన్నరాత్రి "ఆంధ్రప్రభ" విలేఖరికి ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు.

మంత్రులుకాని ఇద్దరు ముగ్గురితోసహా మొత్తం 10 మందిపై ఆరోపణలు చెయ్యబడినవని తెలియపరుస్తూ తాను జరిపే విచారణ న్యాయశాస్త్రరీత్యా కంటె అధికార పూర్వకంగా వుంటుందని విశదం చేశాడు. ఈ విషయంలో మద్రాసు ప్రభుత్వం తనకు తోడ్పడుతుందని పేర్కొంటూ అవసరమైతే ప్రభుత్వానికి సంబంధించిన ఫైల్సుకూడా తనిఖీ చేస్తానని వెల్లడించాడు.

కొందరు మద్రాసు మంత్రులపై జరిగిన ఆరోపణల విషయమై పరిష్కారంచేసేనిమిత్తం రాష్ట్రపతి ఆదేశాలపై శ్రీ శంకరదేవ్ నిన్న సాయంకాలమే విమానంలో న్యూఢిల్లీనుంచి యిక్కడకు వచ్చారు.

మద్రాసు పబ్లిక్‌వర్క్స్ శాఖామంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం ఆయనకు స్వాగతం యిచ్చారు.

మీనంబాకం విమానాశ్రయంనుంచి శ్రీ శంకర్‌రావ్‌దేవ్ మౌంట్‌రోడ్డులోని గవర్నమెంట్ హౌస్‌కు కారులో వెళ్ళారు. అక్కడ పత్రికా ప్రతినిధులతో కొద్దినిమిషాలసేపు సంభాషించారు.

హైకమాండ్ నిర్దేశించిన విచారణ విధానాన్ని పేర్కొంటూ జూన్ 19 వ తేదీవరకు చెన్నపురిలోనే వుండగలనని, ఈ ఐదు రోజులలోనే ఆరోపణలు చెయ్యబడినవారిని చేసినవారిని కలుసుకొనగలనని అన్నారు. తాను జరిపే విచారణ గురించి వారందరికి యిదివరలోనే తెలియపరచానని వెల్లడించారు.

విచారణ సందర్భంగా ఎ. ఐ. సి. సి. కార్యాలయం అందజేసిన ఫైల్సును పరిశీలించవలసి వున్న కారణంచేత ఇప్పుడే యింతకుమించి ఆయన ఏమీ వెల్లడించలేదు.

"విచారణ కొనసాగుతుండగా మరికొందరిని కూడా కలుసుకొనవలసిన అవసరం ఏర్పడినట్లయితే అటివారితో సంభాషణలు జరుపుతాను. ఫైలులో పేర్కొనబడిన అన్ని విషయాలను నేను విచారించాలి" అని ఈ సందర్భంలో తెలియజేశారు.

"న్యాయశాస్త్రం అనుసరించి ఈ విచారణ జరుగగలదని పేర్కొనవచ్చునా?" అని ప్రశ్నించగా అట్టిదేమీ లేదని అన్నాడు.

"నేను న్యాయశాఖకు సంబంధించినవాడను కాను, అధికార పూర్వకంగా లేదా డిపార్ట్‌మెంటల్‌గా జరిగే విచారణ వంటిదిది. కొందరిపై చెయ్యబడిన ఆరోపణలను సూక్ష్మాతి సూక్ష్మంగా పరిశీలించి అవి నిజమైనవో నిరాధారమైనవో తేల్చివేస్తాను" అని కూడా అన్నారు.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారిపై కూడా ఆరోపణలు చెయ్యబడినవన్న వార్తను జ్ఞాపకం చెయ్యగా అదే నిజమైనదైనట్లయితే వారితోపాటే ఆయనకూడా విచారించబడుతారని, కాంగ్రెస్ కార్యదర్శి అయినంతమాత్రంచేత ఎట్టి ఆదరణ చూపబడదని విశదం చేశారు.

ఈ విచారణలో శ్రీ కళా వెంకట్రావుగారి జోక్యం వుంటుందా అని ప్రశ్నించగా కాంగ్రెస్ న్యాయదృష్టిని పూర్తిగా విశ్వసించవలసిందని ఉద్బోధించారు.

"ద్వివిధమైన ఆరోపణలు చెయ్యబడినవా?" అని ప్రశ్నించగా ఈ విషయమై ఇదమిత్థంగా చెప్పలేనని అన్నాడు. "మంత్రి పదవి అధికారం దుర్వినియోగం చెయ్యబడినట్లుగా ఆరోపించబడిందని సూచించారు.

"అధికార దుర్వినియోగాన్ని నిర్వచించగలరా? అవినీతికి పాల్పడినారని, బంధుమిత్రులపట్ల అమితాదరణ చూపినారని ఆరోపించబడిందా?" అని ప్రశ్నించగా "అధికార దుర్వినియోగం అనేకరూపాలలో వుండవచ్చునని నుడివారు. మంత్రులు కాని ఇద్దరు ముగ్గురితో సహా 10 మందిపై ఆరోపణలు చెయ్యబడినవని ఇదే సందర్భంలో వెల్లడించారు.

ఆ యిద్దరు, ముగ్గురు ఎమ్. ఎల్. ఏలా? అని అడుగగా మంత్రుల మిత్రులై వుండవచ్చునని వారు కాంగ్రెస్ వాదులైనా కావచ్చునని పేర్కొంటూ ప్రతి కాంగ్రెస్‌వాది ఎమ్. ఎల్. ఏ కాడుగదా! అని వ్యాఖ్యానించారు.

ఆరోపణలు చెయ్యబడినవారు ఇదివరలోనే తమ సంజాయిషీలను అప్పటి రాష్ట్రపతి రాజేన్‌బాబుకు పంపుకొన్నారని వెల్లడిస్తూ యివి కొత్త ఆరోపణలేమో చెప్పలేనని అన్నాడు.

శ్రీ టంగుటూరి ప్రకాశంగారిని తాను కలుసుకొంటానని వెల్లడిస్తూ యిలా అన్నారు:

"నా సముఖంలో సాక్ష్యమిచ్చే నిమిత్తం కొందరిని పిలువనంపాలనే తలంపే లేదు. ఆరోపణలకు సంబంధించినవారిని కలుసుకొంటాను. ఫైల్సును పరిశీలిస్తాను, ఎవ్వరి ప్రకటనా లిఖిత పూర్వకంగా ధ్రువపరచబడదు. మహా అయితే, వాగ్మూలంగా జరిపిన విచారణగా వుంటుంది. అవసరమైతే గవర్నమెంట్ ఫైల్సుకూడా తెప్పిస్తాను. ఈ విషయంలో ప్రభుత్వం నాకు తగువిధంగా తోడ్పడుతుందనుకుంటాను.

విచారణ పూర్తికాగానే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి నా నిర్ణయాలు తెలియపరుస్తాను.

ఏది ఎలావున్నా కాంగ్రెస్ వాదులు ఒకరిపై

(మిగతా 4 వ పేజీలో)

"న్యాయమూర్తుల సంఘమే విచారించాలి"

శ్రీ ప్రకాశంగారి పట్టుదల

మద్రాసు, జూన్ 13—

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నేడు "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ న్యాయమూర్తుల సంఘం విచారణ జరుపుతేనే తనకు తృప్తికరంగా వుంటుందని పునరుద్ఘాటించారు.

శ్రీ శంకర్‌రావుదేవ్‌ను కలుసుకోవలెనా లేదా అనే విషయంపై యింకా నిర్ణయం చెయ్యలేదని, కలుసుకొనడంవల్ల ప్రయోజనం వుంటుందని తోచినట్లయితే తప్పక ఆయనతో చర్చిస్తానని వెల్లడించారు.

తంజావూరుజిల్లాలో మిరాస్దారులకు, రైతులకు వివాదాలు ఉత్పన్నమైన ప్రాంతాలను మిస్టర్ జె. దేవసహాయం (మద్రాసు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్) సందర్శించారు. ఆదివారం ఉదయమే ఆయన చెన్నపురి తిరిగివచ్చారు.

శాసన నిర్మాణాధికారాలు

అత్యవసర పరిస్థితులలో కేంద్రానికే అన్ని హక్కులు

227 వ క్లాజుకు రాజ్యాంగపరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 13—

నేడు రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో శాసనాలుచేసే సందర్భంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అధికారాలను నిర్వచించేముఖ్యసూత్రాలను సభ్యులు చర్చించి, ఆమోదించారు. అనిర్దిష్ట అధికారాలను గురించి చట్టాలుచేసే హక్కు కేంద్ర ప్రభుత్వానిదేనని నిర్ణయించారు. స్టేట్స్‌కౌన్సిల్ మూడింట రెండువంతుల మెజారిటీతో అత్యవసర పరిస్థితులు ఏర్పడినవని తీర్మానిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయాలలోకూడా పార్లమెంటు శాసనాలు చేయవచ్చునని రాజ్యాంగ పరిషత్తు తీర్మానించింది. అసాధారణ పరిస్థితులలో పార్లమెంటుకు సర్వాధికారాలు యివ్వబడినవి.

రాజ్యాంగ విధులకు లోబడి పార్లమెంటు ఇండియా అంతటికీ, లేక ఒక ప్రాంతానికి రాష్ట్ర శాసనసభ రాష్ట్రమంతటికీ, లేక ఒక భాగానికి వర్తించే శాసనాలను చేయవచ్చునని సూచించే 216 వ సూత్రం నేడు రాజ్యాంగపరిషత్తు సమావేశంలో ఆమోదించబడినది.

శాసనాధికారాలను మూడుభాగాలుగా విభజించే 217 వ సూత్రంకూడా అంగీకరించబడింది. పార్లమెంటు, రాష్ట్రశాసనసభలు ఏయేవిషయంపై చట్టాలు చేయవచ్చునో, ఏవిషయాంపై కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రెంటికి చట్టాలుచేసే అధికారం వుంటుందో ఈ సూత్రంలో వివరింపబడినది.

సుప్రీంకోర్టుకు సంబంధించిన చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకే కలదని సూచించే 218 వ సూత్రం రాజ్యాంగ చట్టంనుంచి తొలగింపబడినది.

కొన్ని సందర్భాలలో అవసరంగా కోర్టులు స్థాపించడానికి పార్లమెంటుకు అధికార మిచ్చే 219 వ సూత్రం చర్చలేకుండానే సభలో ఆమోదించారు.

హైకోర్టుల స్థాపన, అధికారాలు మున్నగు విషయాలకు సంబంధించిన 220, 221, 222 సూత్రాలను రాజ్యాంగ చట్టంనుంచి తొలగించారు.

అనిర్దిష్ట విషయాలలో శాసనాలు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికే కలదని వివరించే 223 వ సూత్రం కూడా అంగీకరింపబడినది.

224, 225, సూత్రాలపై చర్చ ప్రస్తావనకు వాయిదా వేయబడినది. రాష్ట్రాలకు సంబంధించిన విషయాలలో పార్లమెంటు చేయగల శాసనాల విషయం ఈ సూత్రాలలో పేర్కొనబడినది.

226 వ సూత్రం స్టేట్సు కౌన్సిలు మూడింట రెండువంతుల మెజారిటీతో తీర్మానించినపుడు రాష్ట్రప్రభుత్వం అధికారంలోగల ఏదైనా విషయంపై మొత్తం దేశక్షేమానికి అవసరమయ్యే సందర్భంలో చట్టం చేయడానికి పార్లమెంటుకు అధికారం మిస్తుంది.

ఈ సూత్రానికి డాక్టర్ అంబేద్కర్ ఒక సవరణ ప్రతిపాదించారు. స్టేట్సు కౌన్సిల్ చేసే తీర్మానం ఒక సంవత్సరానికి మించకుండా మాత్రమే అమలులో వుంటుందని, ఈ తీర్మానం ఆధారంపై పార్లమెంటు చేసినచట్టం తీర్మానం రద్దయిన ఆరుమాసాల అనంతరం చెల్లదని సవరణలో పేర్కొనబడింది.

ప్రొఫెసర్ సిబ్బన్‌లాల్ సక్సేనా సవరణను ప్రతిఘటించారు. ఒక సంవత్సరంలోగా అత్యవసర పరిస్థితులు తొలగిపోవడం సాధ్యం కాకపోవచ్చునని, ఏటాపేటా అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్లు స్టేట్ కౌన్సిల్ తీర్మానించడం సరికాదని ఆయన చెప్పాడు.

శ్రీ హరి వినాయక్ పటాస్కర్ అసలు తీర్మానాన్నే ప్రతికూలించారు. ఈ తీర్మానం రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను సంకుచితపరుస్తుందని ఆయన చెప్పారు. రెసిడ్యుయరీ అధికారాలకింద కేంద్రప్రభుత్వానికి అత్యవసర పరిస్థితులలో చట్టాలుచేయగల అధికారం వుండగా తిరిగి ఈ సూత్రం ఎందుకని ఆయన ప్రశ్నించారు.

శ్రీ ఎ. అళగేశన్ ప్రసంగిస్తూ, ఈసూత్రంలో చాలా దురుద్దేశం యిమిడివున్నట్లు కనపడుతున్నదని చెప్పారు. స్టేట్స్ కౌన్సిల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలలో కేంద్రప్రభుత్వం జోక్యంచేసుకుంటే రాష్ట్ర స్వపరిపాలన అంటూ ఏమీ మిగలదని ఆయన పేర్కొన్నారు. ఈ సూత్రాన్ని రద్దుచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి సవరణను బలపరిచారు. అసలు సూత్రంలో ఏదైనా దురుద్దేశం వుందని భావించినా, ఈ సవరణ దానిని తొలగించిందని చెప్పారు. సవరణలో పేర్కొనబడిన కాలపరిమితి రాష్ట్ర ప్రభుత్వాధికారాలను సంకుచితపరచే వుద్దేశం కేంద్ర ప్రభుత్వానికి ఎంతమాత్రంలేదని స్పష్టపరుస్తున్నదని వాదించారు.

శ్రీ బ్రజేశ్వర్ ప్రసాద్ అసలు తీర్మానాన్ని బలపరిచారు, కాలపరిమితిని నిర్ణయించడం సరికాదని చెప్పారు.

ఈ సూత్రం రాష్ట్ర శాసనసభలపట్ల అవిశ్వాసాన్ని తెలుపుతున్నదని శ్రీ జి. యస్. గుప్త అన్నారు.

శ్రీ మహావీరత్యాగి తీర్మానాన్ని బలపరిచి సవరణను వ్యతిరేకించారు. మొత్తం దేశక్షేమానికి సంబంధించిన విషయాలలో పార్లమెంటు చట్టాలకు కాలపరిమితి నిర్ణయించడం ఎంతమాత్రం కూడదని వాదించారు.

ఈ సూత్రం చాలా విస్తృతాధికారాలు కలిగివున్నదని అందుచేత సవరణవుండితీరాలని శ్రీ నరవాటే వచించారు.

అసలు సూత్రమే బాగున్నదని శ్రీ వి. కృష్ణమూర్తిరావు పేర్కొన్నారు.

తర్వాత డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణతో సహా 226 వ నిబంధన అంగీకరింపబడినది.

అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్లు చేసిన ప్రకటన అమలులోవున్నపుడు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన శాసనాలలో పరస్పర వైరుధ్యాలున్నపుడు రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అధికారాలకు సంబంధించి కూడా పార్లమెంటు చట్టాలు చేయవచ్చునని ప్రతిపాదించే 228, సూత్రాన్ని తర్వాత చర్చ లేకుండానే ఆమోదించారు.

పార్లమెంటు ఆమోదించిన చట్టాలకు రాష్ట్ర

(మిగతా 2 వ పేజీలో)

మారణాయుధాల సమేతంగా కొందరు కమ్యూనిస్టు ముఖ్యుల అరెస్టు: షర్కీ తాలూకాలో సంఘటన

హైదరాబాద్, జూన్ 13—

మరతుపాకి, రైఫిల్సుతో సాయుధులై షర్కీ తాలూకా బీబీ నగర్ బ్రిడ్జివద్ద మాటువేసివున్న 14 మంది కమ్యూనిస్టులను సాయుధులైన ప్రత్యేక కానిస్టేబిల్ దళంవారు నిన్న అరెస్టు చేశారు.

షర్కీ తాలూకా అత్రాఫ్ బల్దా జిల్లాకు చెందినది.

కమ్యూనిస్టుల వద్దవున్న ఒక మరతుపాకి, ఒక డబల్‌బార్ తుపాకి, మూడు రైఫిల్సును కొంత మందుగుండు సామగ్రిని కానిస్టేబిల్ దళంవారు స్వాధీనం చేసుకున్నారు.

మూసివేయబడిన నిజాం రైలు మార్గాలు

కొన్నింటి పునరుద్ధరణ

(మన విలేఖరి)

హైదరాబాద్, జూన్ 12—

నిజాం స్టేట్ రైల్వేకు చెందిన మీటర్‌గేజ్ సెక్షన్‌లలో లోగడ మూసివేయబడిన కొన్ని రైలు మార్గాలలో నేడు తిరిగి రాకపోకలు ప్రారంభించబడినవి.

ఆక్టింగ్ ఛీఫ్ జస్టిస్

హైదరాబాద్ హైకోర్టులో సీనియర్ జడ్జి మిస్టర్ జస్టిస్ మహమ్మద్ అలీ కుజ్జమాన్ సిద్దిక్ ఛీఫ్ జస్టిస్‌గా తాత్కాలికంగా నియమించబడినారు.

నిజామాబాద్‌జిల్లాలో వరిపంటకు తెగుళ్ళు

హైదరాబాద్, జూన్ 12—

నిజామాబాద్ జిల్లాలో వరిపంటకు "హిస్పా" అనే కొత్తరకం తెగులుపట్టినట్లు వార్తలు వచ్చినవి. తెగుళ్ళ నిర్మూలనకు వ్యవసాయశాఖవారు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

జహీరాబాద్ సమీపంలో బస్సు ప్రమాదం

హైదరాబాద్, జూన్ 12—

గడచినవారంలో జహీరాబాద్ సమీపంలో షోలాపూర్‌రోడ్డువద్ద ఒక బస్సు చెట్టును ఢీకొని కాలవలో పడినకారణంగా 10 మంది మరణించారు. 20 మంది గాయపడ్డారు. తెల్లవారుజామున పెండ్లివారిని గొనిపోతున్న బస్సు మలుపు తిరుగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించింది.

క్షతగాత్రులు చికిత్స నిమిత్తం జహీరాబాద్ కొనిరాబడినారు.

అహమ్మద్‌నగర్ కల్లోలంలో ఐదుగురి మృతి

మతాంతరవివాహంసందర్భాన శరణార్థుల దుశ్చర్య

250 మంది అరెస్టు

బొంబాయి, జూన్ 13—

గడచిన శనివారంనాడు అహమ్మద్ నగర్‌లో ఇరువర్గాలవారు ఘర్షణపడిన కారణంగా ఐదుగురు దుర్మరణం పాలైనారు. 14 మంది క్షతగాత్రులైనారు.

కల్లోలం చెలరేగిన ప్రాంతాలలో మిలిటరీ కాపలా వుంచబడింది. నిన్న రాత్రినుంచి కర్ఫ్యూ అమలు పరచబడింది. 114 వ సెక్షన్ కూడా జారీ చెయ్యబడింది.

నేడు పరిస్థితి శాంతించినా పోలీసులు, సైనికులు గస్తీ తిరుగుతూనే వున్నారు.

కల్లోల కారణాలు గురించి యిలా తెలుస్తున్నది:

శుక్రవారంనాడు అహమ్మద్‌నగర్‌లో భిన్న మతాలకు చెందినవారు వివాహమాడగా అందుకు నిరసన తెల్పడం నిమిత్తం విసాపూర్ రక్షణ కేంద్రానికి చెందిన దాదాపు 300 మంది నిర్వాసితులు కత్తులు, కటారులతో సాయుధులై శనివారంనాడు రైలులో అహమ్మద్‌నగర్ చేరినారట.

ఊరేగింపుగా వస్తున్న నిర్వాసితులను నగర సరిహద్దులలో జిల్లా మేజిస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంట్ కలుసుకొని నగరంలో ప్రవేశించడానికి అనుమతి యివ్వలేదు. అతి ప్రశాంతంగా ఊరేగింపు జరుపుతామని హామీ యిచ్చినమీదట వారిని ముందుపోనిచ్చారు.

కొంతసేపటికి నిర్వాసితులలో కొందరు దుండగీండ్రు తమపైనే దాడిజరగగలదనే భ్రాంతి కొద్దీ తామే అల్లరి ప్రారంభించిముగ్గురిని బలిగొన్నారు. ఈ ఘర్షణలో 18 మంది గాయపడ్డారు, వీరిలో ఇద్దరు నేడు మరణించారు.

దుండగీండ్రు ఒక హోటలును కూడా దగ్ధం చేశారు.

(మిగతా 1 వ కాలంలో)

ప్రకటన

దిహిందూస్తాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ, స్యాషిప్పుయార్డు వర్క్సు, విశాఖపట్నం.

విశాఖపట్నం హిందూస్తాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ కార్మికులకు ఇందువలన తెలియచేయునదేమనగా,

విశాఖపట్నంలో వున్న మిస్త్రర్స్ సింధియా స్టీము నావిగేషను కంపెనీవారు యీ కంపెనీ వారికి యిచ్చిన కంట్రాక్టు పనులు పూర్తి అయినందున విశాఖపట్నం సింధియా స్టీము నావిగేషను కంపెనీవారు వారి స్యాషిప్పు యార్డులో యీ కంపెనీ వారిని వర్క్సు ఖాళీచేయమని వుత్తరువు యిచ్చినందున యీ కంపెనీ కార్మికుల పనులు యింక అవుసరం లేదుగనుక యీ కంపెనీలో స్యాషిప్పుయార్డు విశాఖపట్నంలో పని చేయుచున్న కార్మికులందరయూ తే 1-7-49 దీ నుండి యింక వారు పనులుచేయ అవుసరంలేదనియు, వారి పనులు యీ కంపెనీవారు తే 1-7-49 దీ లగాయతు ముగింపు చేయుట అంతము చేయుచున్నారనియు, యిందు మూలముగా తెలియచేయడమైనది. గనుక యివియే అందరు విషయమై నోటీసు క్రింద భావించవలెను—గనుక తే 30-6-1949 దీ వరకు యీ కంపెనీ, కార్మికులకు రావలసిన రోజువారీ వేతనములు కార్మికులు తే 30-6-49 దిన, కంపెనీవారి పే ఆఫీసునువచ్చి పూర్తి పరిష్కారం క్రింద పుచ్చుకోవలయును.

కార్మికులు తే 27-6-1949కి లోగా వారికి రావలసిన వేతనములు ఏరోజునైనా పుచ్చుకోవాలని వుద్దేశమున్నయెడల వారి వుద్దేశము యీ కంపెనీవారికి ఆరోజుకు ఇరవై నాలుగు గంటలు ముందు వ్రాతమూలముగా తెలియపరచవలెను.

ఇప్పుడు జరగబోయే విజయనగర యిండస్ట్రియల్ ట్రిబ్యునల్ వారిచ్చే యివార్డు ప్రకారం కార్మికులకు తే 30-6-1949 దీ వరకు మాత్రమే యివ్వవలసిన సొమ్ము ఏదయినా వుంటే అది కార్మికులకు యివ్వడము అభ్యంతరము వుండదు.

విశాఖపట్నం స్యాషిప్పుయార్డు వర్క్సు,
హిందూస్తాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ, లిమిటెడ్ వారి తరపున
(ఎం. డి. జాందేకర్)
యింజనీరు యిన్‌ఛార్జి.

గొప్ప నాటకము

తెనాలి వెంకటేశ్వర టాకీసులో

15-6-49 బుధవారం

తెనాలి జయలక్ష్మి నాట్యమండలి వారి

"కురుక్షేత్రము"

ఆర్. కోటీశ్వరరావు నాయుడు— యస్. పి. రాజారావునాయుడు—ఏ. వి. సుబ్బారావు. యస్. పి. లక్ష్మణస్వామి—బి. వి. రంగారావు. ముప్పవరపు. మాలతి—శ్రీమతి రాజ్యం మొదలగు ప్రఖ్యాతనటులు పాల్గొందురు.

ఇదే కోరండి

Milar

ఇండియన్ బ్యాటరీ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా వారిచే తయారుచేయబడింది.

సోల్ ఏజెంట్సు:— కలకత్తా మోడరన్ ట్రేడర్సు లిమిటెడ్, పి. బి. నెం. 244, మద్రాసు 1.

ఆంధ్ర, హైదరాబాద్‌లకు సబ్ ఏజెంట్లు:— ఇంజనీర్స్ అండ్ ట్రేడర్స్, లిమిటెడ్, కుటుకులూరు. (తూర్పు గోదావరి)

మద్రాసు హోమియోపతిక్

మెడికల్ కాలేజి అండ్ హాస్పిటల్

155, లాయడ్స్‌రోడ్డు, రాయపేట, మదరాసు 14

డాక్టర్ ఎన్. ఎం. చౌధురి (కలకత్తా)

గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఆయనే ఈకాలేజీకి ప్రిన్సిపాల్‌గావుంటారు. అనాటమీ, ఫిజియాలజీ, పాథాలజీ, మెడిసిన్, సర్జరీ, మెటీరియా మెడికా, సమగ్రమైన "కోర్సు"తో హోమియోపతి మెటీరియా మెడికా సమకూర్చబడుతుంది.

కొత్త సెషన్ 4-7-1949 న ప్రారంభం

కొందరు విద్యార్థులకు, విద్యార్థినులకుకూడ వసతి సౌకర్యం కలిగించబడుతుంది. ఎనిమిది అణాల పోస్టు బిళ్ళలతో ప్రాస్పెక్టస్‌కోసం రిజిస్ట్రార్‌కు వ్రాయండి.

జూపూడి పోలీస్‌స్టేషన్‌పై కమ్యూనిస్టుల దాడి

ఒక యువకుని మరణం:
ముగ్గురు పోలీసులకు గాయాలు.
50 మంది అరెస్టు

విజయవాడ, జూన్ 12—

బాపట్ల తాలూకా జూపూడిగ్రామంలో క్రొత్తగా స్థాపించబడ్డపోలీసు స్టేషన్‌పైన, కాంగ్రెస్ సేవాదళం శిబిరంపైన 10 వ తేదీ ఉదయం దాదాపు 200 మంది సాయుధులై దాడిజరిపారు. ఈ సందర్భంలో ముగ్గురు పోలీసులకు గాయాలు తగిలినవి. వారిలో ఒకనికి బాకు పోటువల్ల బలమైన గాయం తగిలింది.

దాడిజరిపినవారు కమ్యూనిస్టులే నని తెలుస్తున్నది. నాటి పుదయంనుంచి వారు వినాదాలుచేస్తుంటూ బ్రాహ్మణ కోడూరుమీదుగా జూపూడికి వెళ్ళారు.

ఘర్షణ తీవ్రమైనసందర్భంలో పోలీసులు ఆత్మసంరక్షణార్థం ఎనిమిదిసార్లు తుపాకులు పేల్చారు. ఒక హరిజనయువకుడు మరణించాడు. గుండు దెబ్బబలంగా తగిలిన ఒకనిని దాడి జరిపిన వారు ఎత్తుకొని పోయినారట.

ఈ వార్త తెలియగానే గుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటు పోలీసుల సహాయంతో వెళ్ళి జూపూడి గ్రామ పరిసరాలలో దాగివున్న 50 మందిని అరెస్టుచేశారు. విజయవాడ మకాం చేస్తున్న శ్రీ జి. పార్థసారథి అయ్యంగార్ (నార్తరేంజి డిప్యూటీఐజి)జూపూడికి వెళ్ళారు.

పరిస్థితి అదుపులోకి వచ్చినట్టు తెలుస్తున్నది.

రాకడ: పోకడ

మద్రాసు, జూన్ 12—

మద్రాసు ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా, మంత్రులు మిసెస్ జె. ఎల్. పి రోచ్ విక్టోరియా, శ్రీ ఎ బి. షెట్టి, రాజపాలయం నుంచి నేటి ఉదయం చెన్నపురి తిరిగి వచ్చారు.

విదేశ ధాన్యాల రవాణా సంఘం అధ్యక్షుడు శ్రీ రతిలాల్ ముల్జిగాంధి, ముగ్గురుసభ్యులు, కేంద్రియ ఫుడ్‌కమిషనర్ మిస్టర్ ఎన్. మహబూబ్ మియా నేటి ఉదయం విమానంలో ఢిల్లీ పట్టణానికి బయలు దేరి వెళ్ళారు.

మద్రాసు మంత్రి శ్రీ వి. పరమేశ్వరన్ కారులో నెల్లూరుకు బయలుదేరి వెళ్ళారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జూన్ 14, మంగళవారం

మంచి సలహా

కల్లోలాలు లేకపోవడం శాంతి కాదు; రక్తపాతం జరగకపోవడం శాంతి కాదు.

ఇదే శాంతి కాగల పక్షంలో ఇది బ్రిటిష్‌వారి పరిపాలన కాలంలోనే ఈనాటికంటె అధికమని చెప్పవచ్చు.

నిజానికి, ఆనాడు బ్రిటిష్‌వారు "దేశానికి మేము శాంతి నివ్వలేదా?" అని సగర్వంగా చాటుకునేవారు కూడా. ఇందుకు వారికి ఆనాడు గాంధీజీ చెప్పిన సమాధాన మిది: "మీరు మా దేశానికి కూర్చిన శాంతి శ్మశానవాటిక శాంతి."

కల్లోలాలు లేకపోవడం, రక్తపాతం జరగకపోవడం,—ఈ శ్మశాన వాటిక శాంతికాదు ఈనాడు మనకు కావలసింది.

సుభిక్షంనుంచి, సంతృప్తినుంచి, సౌఖ్యానందాలనుంచి బాహిరిల్లగల శాంతే వాస్తవికమైన శాంతి, అదే మనకు కావలసిన శాంతి.

సుభిక్షం, సంతృప్తి, సౌఖ్యానందాలు—వీటిని సాధించడం సులభం కాదు. ఇందుకు అవిరళకృషి కొనసాగాలి. అది కొంతకాలంపాటు—కనీసం రెండు, మూడు దశాబ్దాలపాటు—కొనసాగాలి. ఇందు నిమిత్తం దేశంలో కల్లోలం లేకుండా చూచుకొనవలసిందే. రక్తపాతం జరగకుండా జాగ్రత్త పడవలసిందే. రెండువందల సంవత్సరాలకుపైగా బ్రిటిష్‌వారు కొనసాగించిన కుతంత్రాల తర్వాత, వారు పెంచి, పెద్ద చేసిన మతవిద్వేషాల తర్వాత, మనకు స్వాతంత్ర్యం సంప్రాప్తించి నందున, కల్లోలాన్ని, రక్తపాతాన్ని నివారించడానికే ప్రాధాన్య మివ్వవలసిన ప్రాణావసరం 1947 ఆగస్టు 15 తర్వాత మనకు కలిగిందికూడా.

అయితే, 1947 ఆగస్టు నాటి తక్షణ ప్రమాదం తొలగిపోయిన పిమ్మటకూడా కల్లోలం లేకపోవడమే, రక్తపాతం జరగకపోవడమే శాంతికి నిర్వచనంగా చెప్పుకొనబడుతున్నట్టు సంకోచించవలసివస్తున్నది.

ఇది అకారణంగా జరుగుతున్న విమర్శకాదు. విధి నిషేధాలను పరిపాలింపచేయడం విషయమై చూపబడుతున్న శ్రద్ధలో దశాంశమైనా సుభిక్షాన్ని, సంతృప్తిని, సౌఖ్యానందాలను సాధించడం విషయమై చూపబడుతున్నదనగలమా?

ఇందువల్లనే పండిట్ హృదయనాథ్ కుంజ్రూవంటి బాధ్యతాయుత ప్రముఖుడు "శాంతిభద్రతలను కాపాడాలనే వజ్రసంకల్పంతోనే నేటి అశాంతికిగల మూలకారణాలు తొలగజో"వని హెచ్చరించవలసి వచ్చింది.

ఈ హెచ్చరిక [illegible]ముచితమైనదే కాక, సకాలంలో జరిగినట్టిది కూడా.

స్వాతంత్ర్య సంసిద్ధివల్ల బాముకున్నది ఏదీ లేకపోగా, ఇతఃపూర్వపు అంతంతమాత్రం స్వేచ్ఛ సయితం మరింత సంకుచితమై పోయిందన్న గగ్గోలు నలుదిక్కులనుంచి అప్పుడే వినవస్తున్నది.

ఈ పరిస్థితిలో వివిధ రాష్ట్రాలు "ప్రజాశాంతి రక్షణచట్టాల" పేరుతో చేసిన కఠిన శాసనాలను ఇక క్రమంగా ఉపసంహరించడమే ఉత్తమం కాగలదు.

ఈ సలహానే పండిట్ కుంజ్రూ యిస్తున్నారు కూడా. ఆయన అతివాది కాడు; విప్లవకారి కాడు; ప్రస్తుత సాంఘిక వ్యవస్థ విచ్ఛిత్తిని కోరేవాడుకాడు. ఆయన కాంగ్రెస్ వాది కాకపోవచ్చు. కాని, కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఆయనను మించిన మిత్రుడు లేడు. అందువల్ల ఆయన సలహా పాటించబడగలదనే ఆశించవచ్చునా?

మద్రాస్ అసెంబ్లీలో ఉపసంఘాలకు సభ్యుల ఎన్నిక

మద్రాసు జూన్ 13—

మదరాసు అసెంబ్లీ ప్రశ్నకాలానికి పిమ్మట అసెంబ్లీ నాయకుడు శ్రీ బి. గోపాలరెడ్డిగారు చేసిన పెక్కు ప్రతిపాదనలను అసెంబ్లి ఆమోదించింది.

స్పీకర్ శ్రీ జె. శివషణ్ముగం పిళ్లె అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో ఈ సమావేశకాలాన అధ్యక్షులుగా వ్యవహరించడానికి బేగం సుల్తాన్ అమీరుద్దీన్, శ్రీ జి. రాజమన్నార్ చెట్టి, శ్రీ కందస్వామి పిళ్లెగార్లను స్పీకర్ పేర్కొన్నారు.

మదరాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ ఆరవ సమావేశానికి సంబంధించిన పబ్లిక్ అక్కౌంట్సు కమిటీకి అసెంబ్లి తొమ్మండుగురు సభ్యులు ఎన్నుకోవాలని శ్రీ గోపాలరెడ్డిగారు ప్రతిపాదించారు.

ఈ ఎన్నికకు జూన్ 15 వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలలోపుగా నామినేషన్లు అందాలని స్పీకర్ నిర్ణయించారు.

హౌస్ కమిటీకి ఆరుగురు సభ్యులను ఎన్నుకోవాలన్న ప్రతిపాదనకు కొందరు ఆక్షేపణ చెప్పినప్పటికీ ఆమోదించబడింది.

శ్రీ పి. యస్. కుమారస్వామిరాజాగారి స్థానే సౌత్ ఇండియన్ రైల్వే స్థానిక సలహాసంఘంలో 1949 అక్టోబర్ 31 వ తేదీవరకు సభ్యుని ఎన్నుకోవాలని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంగారు చేసిన సూచనను అసెంబ్లీ ఆమోదించింది. జూన్ 15 వ తేదీ మూడుగంటలలోపుగానే ఈ ఎన్నికకు కూడా నామినేషన్లు అందాలని స్పీకర్ నిర్ణయించారు.

1949వ సంవత్సరానికి మదరాస్ వృత్తి(వ్యాపారపు నరకు విల్లు) పెన్షన్‌బిల్లు పరిశీలనకు ప్రభుత్వం నియమించిన సెలెక్టు కమిటీలో సభ్యుడుగా వ్యవసాయమంత్రి శ్రీ ఏ. బి. షెట్టిని, మదరాసు విద్యాసంస్థల (ప్రోపర్టీ రిక్విజిషన్) బిల్లు పరిశీలించే సెలెక్టు కమిటీలో సభ్యుడుగా విద్యామంత్రి శ్రీ మాధవమీనన్, మదరాసు పేర్ హౌసెస్ బిల్లు పరిశీలించే సెలెక్టుకమిటీ సభ్యుడుగా పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ సి. పెరుమాళ్‌స్వామి రెడ్డిగారిని నియమించాలంటూ శ్రీ గోపాలరెడ్డిగారు చేసిన ప్రతిపాదనసుకూడా అసెంబ్లీ ఆమోదించింది.

మిశ్రవు ఎరువులు

చెన్నపురిలో రెండు డిపోల స్థాపన

మద్రాసు, జూన్ 13—

మిశ్రవు ఎరువులు సిద్ధపరచడంకోసం చెన్నపురి కార్పొరేషన్ ఏర్పాటుచేసిన డిపో అప్పుడే తన పనిని ప్రారంభించింది. జులై నెల మొదట్లోనే, ఈ ఎరువు అమ్మకం ప్రారంభమౌతుంది.

కార్పొరేషన్‌వారు ఓటేరిలో నెలకొల్పిన మరొక డిపోకూడా, పని ప్రారంభించింది. ఈ రెండు డిపోలూ జులైనెలకు రోజుకు 20 టన్నుల ఎరువును తయారు చేస్తాయి.

ఇండియా ప్రభుత్వం వ్యవసాయశాఖ రసాయనశాస్త్రజ్ఞుడు డాక్టర్ ఆర్.పి. తలాటి, కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. ఇ. ద్వి మాసిలామణిగారితోనహా పై రెండు డిపోలను పరిశీలించి, ఎరువులను తయారుచేసే పద్ధతిపట్ల సంతృప్తి ప్రకటించారు.

చంద్రనగర్‌కు ఫ్రెంచి ఇండియా కమిషనర్ పయనం

రెఫరెండం ఏర్పాట్ల తణిఖీ నిమిత్తం

మద్రాసు, జూన్ 13—

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాల కమిషనర్ ముష్యూర్ జీన్ జార్జెస్ ఛాంబన్ పుదుచ్చేరినుంచి కారులో ఇక్కడకువచ్చి, నేటి ఉదయం ఇక్కడనుంచి విమానంలో కలకత్తాకు బయలుదేరివెళ్లారు. కలకత్తానుంచి ఈయన చంద్రనగర్ వెళతారు.

ముష్యూర్ ఛాంబన్ తో అంతర్జాతీయ న్యాయస్థాన ఉపాధ్యక్షునిచే నామినేట్ చేయబడిన పరిశీలకుడు ముష్యూర్ హోల్గార్ ఆండర్సన్ కూడా బయలుదేరి వెళ్ళారు.

సరుకు రవాణా విషయంలో నిర్బంధాలను సడలిస్తూ ఇండియా ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రకటన మిక్కిలి సంతృప్తికరంగా వున్నదనీ, ఈ విషయంలో ఇండియా విదేశాంగ వ్యవహారాల శాఖకుచెందిన శ్రీ పి. ఏ. మీనన్ ప్రభుత్వానికి తగు శిఫార్సులను చేసినందుకు ఆయనను అభినందిస్తున్నానని ముష్యూర్ ఛాంబన్ ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

చంద్రనగర్‌లో ఈ నెల 19 వ తేదీన జరగగల రెఫరెండంకు చేయబడిన ఏర్పాటుల నన్నిటిని స్వయంగా తణిఖీచేసి ఈయన రెఫరెండం ప్రారంభం కాకముందే పుదుచ్చేరికి తిరిగివస్తారు.

సమైక్య, పటిష్ఠ భారతావని

నిర్మాణం-స్టేట్స్‌శాఖ సాగించిన కృషి సమీక్ష

న్యూఢిల్లీ, జూన్ 12—

"భారత సంస్థానాలను నామరూపాలు లేకుండా చేసివేయడం ద్వారా కాక, వాటిని ఏకరూప సమన్వితాలైన యూనియన్‌లుగా సమైక్యపరచడం ద్వారా, ఇండియాను సర్వ సమర్థ సమైక్య రాజ్యంగా రూపొందించడానికే 1947 జూలైలో సంస్థాపించబడినప్పటినుంచీ కూడా ఇండియా ప్రభుత్వ సంస్థానాల శాఖ కృషిచేస్తున్న"దని సంస్థానాల వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ యం. కె. వెల్లోడీ నేటి రాత్రి ఇక్కడ వివరం చేశారు.

రేడియో ద్వారా ఉపన్యసిస్తూ శ్రీ వెల్లోడీ ఇంకా యిలా అన్నారు:

"దైనందిన ప్రజా జీవన విధానాల విషయంలో నేమి, ఆర్థిక, రాజకీయ పరిపాలనా వ్యవహారాల విషయంలో నేమి భారత సంస్థానాలకు రాష్ట్రాలతో తుల్యమైన పాటవాన్ని సమకూర్చడానికి సంస్థానాల శాఖ సంకల్పించింది. దీనిని కార్యరూపం పొందించడానికి ముందు కొన్నికొన్ని సంస్థానాలను చేర్చి పరిపాలనా సౌలభ్యంగల యూనియన్‌లుగా స్థాపించడం ఆవశ్యకం. సంస్థానాల సమైక్య కార్యక్రమం ఒక నిర్దిష్టమైన ప్రణాళికప్రకారం నడిపించబడింది. సంస్థానాలలో ప్రజాస్వామిక ప్రభుత్వాలు స్థాపించబడుతున్నవి.

"సంస్థానాలను పరిపాలనా పాటవాది విషయాలలో రాష్ట్రాలతో తుల్యమైనస్థితికి గొనిరావాలంటే దానికి కొంత వ్యవధి అవసరం. మొత్తంమీద సంస్థానాల యూనియన్‌లకు అన్ని విషయాలలోను రాష్ట్రాలతో సరిసమాన ప్రతిపత్తిని సమకూర్చడమే సంస్థానాల శాఖ లక్ష్యమై వున్నది. ఇండియా రాజ్యాంగవిధానం దృష్ట్యా సంస్థానాల యూనియన్‌ల ప్రభుత్వాలు దాదాపు అన్నివిషయాలలోను రాష్ట్ర ప్రభుత్వాలను పోలివుండగలవు.

"ప్రస్తుతం వున్న రాష్ట్రాలలో వాటిపరిసర సంస్థానాలను విలీనం గావించడంవల్ల కలగగల ఫలితాలను ఇప్పుడే ఊహించి చెప్పడం కష్టం. రాష్ట్రాలలో విలీనం గావింపబడిన సంస్థానాలు రాష్ట్రాంతర్భాగాలుగా పరిగణించబడుతాయి. అనగా సంస్థానాల పరిపాలనా వ్యవహారాల రీత్యా ఇంతవరకు కేంద్రప్రభుత్వం ఆధీనంలోవుంటున్న శాఖలను కేంద్ర ప్రభుత్వమే నిర్వహిస్తూ వుంటుంది, రాష్ట్రప్రభుత్వాల క్రిందవుండే విషయాలను ఆయా సంస్థానాలను విలీనం గావించుకొన్న రాష్ట్రప్రభుత్వాలు నిర్వహిస్తాయి.

సంస్థానాధిపతుల సొంత ఆస్తులు

"సంస్థానా దీశ్వరులకు వుండవలసిన సొంత ఆస్తిపాస్తుల నిర్ణయం విషయంలో ఇండియా ప్రభుత్వం అవసర ఔదార్యాన్ని ప్రదర్శించిందని కొందరు శంకిస్తున్నారు. సంస్థానాల సాలీనా ఆదాయంలో మొదటి లక్షరూపాయలలోను నూటికి 15 వంతుల చొప్పున, ఆపైన రెండు లక్షల మొదలు అయిదులక్షల వరకు నూటికి 10 వంతుల చొప్పున, అయిదు లక్షల పైన వచ్చే మొత్తంలో నూటికి $7\frac{1}{2}$ వంతుల చొప్పున సంస్థానాధీశ్వరుల సొంత ఆదాయం వుండాలని నిర్ణయించబడింది. ఏ సంస్థానాధిపతికికూడా ఈ సొంత ఆదాయం పదిలక్షలకు మించి వుండరాదని హద్దు విధించబడిందికూడా, కొన్ని పెద్ద సంస్థానాల విషయంలోమాత్రం ఈ మితి అతిక్రమించబడింది. ఈ హద్దుమించిన మొత్తాలైనా ప్రస్తుతం అధికారంలోవున్న ఆయా సంస్థానాల పరిపాలకులకు మాత్రమే చెల్లించబడతాయి వచ్చేతరంలోమాత్రం ఏ సంస్థానాధిపతికి కూడా పదిలక్షలకు మించి స్వధనంగా వాడుకొనడానికి అనుమతించబడదు. ఈ విధంగా సొంత ఆదాయంగా నిర్ణయించబడిన విధానాన్నే సంస్థానాధిపతుల వారి విడిదిభవనాలు, కుటుంబ ఖర్చులు, వివాహాది శుభకార్యాలు మున్నగు వాటికి వెచ్చించుకోవలసి వుంటుంది.

కేంద్రంతో సంబంధ బాంధవ్యాలు

"ప్రస్తుతానికి రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వానికి మధ్యవున్న సంబంధ బాంధవ్యాలకు సంస్థాన ప్రభుత్వాలకు కేంద్రంతోగల సంబంధ బాంధవ్యాలకు ఇంకా వ్యత్యాసం వున్నది. రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వాల మధ్య సంబంధ బాంధవ్యాలు రాజ్యాంగరీత్యా 1935 వ సంవత్సరపు ఇండియాప్రభుత్వ చట్టంప్రకారం ఏర్పడివున్నవి సంస్థానాల విషయంలో మాత్రం వాటికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్యగల సంబంధబాంధవ్యాలు కేంద్రప్రభుత్వంతో రాజప్రముఖులు చేసుకొన్న ఒడంబడికలలోని షరతుల ప్రకారం అమలు జరుగుతున్నవి.

"సంస్థానాలలో పరిస్థితి ఇంతవరకు వెరకబడి వున్నందుననేమి, కేంద్రం, సంస్థానాల మధ్య సుస్పష్టమైన రాజ్యాంగ విధానమేమీ అమలులో లేనందుననేమి, సంస్థానాలలో పరిపాలనాసౌష్ఠవం కొరవడివున్నందున నేమి సంస్థానాల యూనియన్‌ల పరిపాలనా వ్యవహారాలపై కేంద్ర ప్రభుత్వం కంట్రోల్ వహించవలసిన అగత్యం ఏర్పడింది. అందుచేతనే ఇటీవల యూనియన్‌లతో జరిగిన ఒడంబడికలలో ఈ షరతు పేర్కొనబడింది. వీటిప్రకారం కేంద్రప్రభుత్వం సంస్థానాల యూనియన్‌లపై వహించే కంట్రోల్ అది రాష్ట్రప్రభుత్వాలపై వహించే కంట్రోల్ కంటె విస్తృతంగా వుంటుంది.

భావి సమస్యలు

"సంస్థానాల యూనియన్‌లను వటుతర దేశాంతర్భాగాలుగా రూపొందించవలసిన క్లిష్టమైన కార్యభారాన్ని ఇంకా నిర్వహించవలసి వున్నది మునుముందుగా సంస్థానాలలోను, యూనియన్‌లలోను కూడా సమర్థమైన పరిపాలనా యంత్రాంగాలను, బాధ్యతాయుత ప్రభుత్వాలను నెలకొల్పవలసివున్నది. ఆ పిమ్మట సంస్థానాల ఆర్థికాభివృద్ధికై కృషి సాగించవలసి వున్నది.

"సంస్థానాలను యూనియన్‌లుగా సంఘటిత పరచడానికిగాని, మరి చిన్నసంస్థానాలను పరిసర రాష్ట్రాలలో విలీనం కావించడానికిగాని సంబంధించి ఆదిగో ఎటి నిర్దిష్టప్రణాళికను రూపొందించుకొని బయలుదేరి వుండనందున సంస్థానాల శాఖ ఇంతటి గురుతర కార్యభారాన్ని ఇంతవరకు నిర్వహించుకొని రాగలిగడం ప్రశంసనీయమే అని అంగీకరించక తప్పదు. ఈ సందర్భంలో సంస్థానాల వ్యవహారాలశాఖ అనేక క్లిష్ట సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. అయితే, స్టేట్స్ శాఖామంత్రి ప్రదర్శించిన దూరదృష్టి, విజ్ఞత్య సంస్థానాధిపతులు, ప్రజలు చూపిన హృదయపూర్వక సహాయ సహకారాలే ఈ కార్యక్రమం ఇంత జయప్రదంగా నిర్వహించ బడడానికి విశేషంగా తోడ్పడ్డాయి."

గవర్నర్-జనరల్‌చే పోలీసు ఆఫీసర్లకు పతకాల బహూకరణ

మద్రాస్, జూన్ 13—

ఇండియా గవర్నర్-జనరల్ చెన్నరాష్ట్రంలోని క్రింది పోలీసు ఆఫీసర్లకు "ఇండియన్ పోలీస్ మెడల్" బహూకరించినట్లు తెలుస్తున్నది.

శ్రీ డి. ఎస్. పృథ్వీరాజ్ సింగ్ (పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్, విజయవాడ), శ్రీ జి. పశుపతిగారు (పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్, గుంటూరు), శ్రీ ఎన్. నాగేశ్వరరావు గారు (సి. ఐ. డి. సబ్ ఇన్‌స్పెక్టర్, మద్రాసు), మిస్టర్ డబ్ల్యు. జి. థాంప్సన్ (సార్జెంటు మేజర్, గుంటూరు), శ్రీ ఎం. కె కుంజిరామన్ నంబియార్ (మద్రాసు) శ్రీ ఆర్. కె. నకురామన్ (మద్రాసు) శ్రీ కరుణాకర నాయర్ (కొచ్చిన్), మిస్టర్ టి. డి. జాన్, శ్రీ కె దామోదరం (సబ్ ఆఫీసర్ మద్రాస్ ఫైర్ సర్వీసు.)

మద్రాస్ అసెంబ్లీ: సినిమా ప్రదర్శనాలపై పన్ను

ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారిచే బిల్లు ప్రతిపాదన

మద్రాసు, జూన్ 13—

ఈ సంవత్సరం బడ్జెట్‌లో కానవచ్చిన లోటును భర్తీచేయడానికి మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన ప్రతిపాదనలలో ఒకటియైన సినిమా ప్రదర్శనాలపై పన్ను విధింపుకు అవకాశమివ్వగల వినోదపుపన్ను సవరణబిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించవలసిందిగా నేడు మద్రాసు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రతిపాదించారు.

ఈ బిల్లు పాఠాన్ని గెజెట్‌లో ప్రభుత్వం ప్రకటించిననాడే "ఆంధ్రప్రభ" ప్రచురించిన సంగతి పాఠకులకు విదితమే.

వినోదాలపన్ను సవరణ బిల్లులోని ముఖ్యాంశాలను ఆయన విపులపరుస్తూ క్రిందివిధంగా అన్నారు:

"సినిమా ప్రదర్శనాల మీద క్రొత్త పన్ను విధించాలని ఈ ప్రతిపాదన ఉద్దేశ్యం. పన్ను విధింపు ప్రదర్శనాల సంఖ్యపై ఆధారపడుతుందిగాని, టిక్కెట్ల సంఖ్యపైకాదు.

"నగరాలలో ప్రతి ఆటకు 5 రూపాయల చొప్పున, కొన్ని పెద్ద మునిసిపాలిటీలలో ప్రతి ఆటకు 4 రూపాయల చొప్పున, కొన్ని ఇతర మునిసిపాలిటీలలో 3 రూపాయల చొప్పున, మునిసిపాలిటీలు కానిచోట్ల 2 రూపాయల చొప్పున పన్నువిధించబడాలి.

"గత ఫిబ్రవరి 28 వ తేదీన 949—50 బడ్జెటును ప్రవేశ పెడుతూ ఈ సంవత్సరానికి రాగలదని అందనా వేయబడ్డ నాలుగుకోట్ల రూపాయలను భర్తీ చెయ్యడానికి విధించబడిన క్రొత్త పన్నులను గురించి క్లుప్తంగా వివరించారు.

క్రింది విధంగా సూచించ బడిన ప్రకారం కొంతవ్యయం తగ్గించబడినప్పటికీ పైవిధంగా లోటు రాగలదని అందనా వెయ్యబడింది.

"ఉద్యోగుల తగ్గింపువల్ల 90 లక్షలు; ట్రావెలింగ్ అలవెన్సులు, ఇతర అలవెన్సులు తగ్గింపువల్ల 25 లక్షలు, ఆఫీసులలో ఖర్చులు తగ్గించడం వలన 25 లక్షలు, పర్మనెంటుమీద వ్యయం తగింపువల్ల 90 లక్షలు, వెరసి 230 లక్షల రూపాయలు.

"ఈ విధంగా కొంతలోటు సాధ్యమైనంతగా భర్తీ కావడానికై ప్రభుత్వం క్రింది ఉత్తరువులను చేసింది:

(1) ఉద్యోగులను రిట్రెంచి చెయ్యడానికి సంబంధించిన ప్రతిపాదనలను అక్షరాలా అమలు జరపాలి.

(2) యుద్ధానంతరపు అభివృద్ధి ప్రణాళికలకుగాని అఖిల ఇండియా ప్రభుత్వం గ్రాంటులకు అర్హంకాని ఆహార ధాన్యాల అధికోత్పత్తి పనులకుగాని సంబంధించని పద్దులు ఇంతవరకు ప్రారంభించబడనిపక్షంలో వాటిని సాధ్యపడితే వాయిదా వెయ్యాలి. పనులు ప్రారంభించబడివున్న పక్షంలో నష్టం కానిరీతిగా మెల్లగా సాగించాలి.

(3) అత్యవసరమైన సందర్భాలలోమాత్రమే ప్రభుత్వభవనాల మరమ్మత్తులు మున్నగునవి జరపాలి.

(4) ఆఫీసరులందరు తమ పర్యటనలను పరిమితంచేసుకొని, క్రింది పుద్యోగులను సాధ్యమైనంతవరకు బదిలీచెయ్యడం మానివెయ్యాలి.

"ప్రభుత్వ కార్యకలాపాలలో దుర్వ్యయం జరగకుండా ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకొంటున్నది.

"అయితే, పరిపాలనా వ్యవహారాలు కుంటుపడకుండా జరగాలంటే, ఆదిగో ఆశించినంతగా లోటు భర్తీ అయేటట్లులేదు అదా కాగల వాటిలో ఏమాత్రం తగ్గింపు జరిగినా ఈ సంవత్సరానికి లోటు హెచ్చ గలదు.

ప్రతిపక్ష సభ్యుల ఆక్షేపణ

ఈ తీర్మానాన్ని అబ్దుల్ హమీద్‌ఖాన్ వ్యతిరేకిస్తూ" ఈ పన్నులను ఇప్పుడు ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతమాత్రం లేదన్నారు. అమ్మకపుపన్ను ఆ ఏటి కా ఏడు హెచ్చించబడుతున్నదనీ, తను అందనాలకంటె ఒక కోటి రూపాయలు అదనంగా లభించగలదనీ, మొత్తం ఈ ఆదాయం 14 కోట్లరూపాయలు మించదగు పరిస్థితిలో నాలుగుకోట్ల రూపాయలలోటును భర్తీ చెయ్యడానికి ఆర్థికమంత్రి క్రొత్తపన్నులు విధించబూని, వాటిని సమర్థిస్తున్న విధానం తనకు బోధపడలేదని అన్నారు.

మదరాసురాష్ట్రం పరిమితినిబట్టి ఇది ఒక గొప్పలోటుకాదని, ప్రజలు చెల్లించగల శక్తిని మించి పన్నులు విధించడం ప్రభుత్వంపట్ల న్యాయంకాదనీ అబ్దుల్ హమీద్‌ఖాన్ అన్నారు.

సినిమాలపై పన్ను ఫలితంగా కొన్నిథియేటర్లు మూసివేయబడవచ్చుననీ, మద్యనిషేధానికి పిమ్మట ప్రజల వినోదానికి అవసరమైన సినిమా పరిశ్రమ సంభించి, ప్రజలకు అసౌకర్యం కలగవచ్చుననీకూడా ఆయన అన్నారు.

రాష్ట్రంలో సినిమా పరిశ్రమ ఏ పరిస్థితిలో వున్నదీ మంత్రి వివరించాలని శ్రీ ఎస్. ఎస్. వరదాచారి సూచించారు.

వరదాచారిగారి సూచనను యోచించడానికి ప్రభుత్వం సుముఖంగావున్నట్లు కనిపించడం లేదని, ఎంతసేపు శాసనాలుచేసి డబ్బు సంపాదించడానికే ప్రభుత్వం తాపత్రయపడుతున్నట్లు తోస్తుందనీ శ్రీ సి. నటేశ మొదలియార్ అన్నారు. మెల్లగా నెమ్మదిగా వ్యవహరించడానికి బదులు ఆర్థికమంత్రి తొందరపాటు వహిస్తున్నారనీ పత్రికల ప్రకటనలపై పన్ను విధించడం వ్యాపారస్థులకు నష్టదాయకమనీ కూడా శ్రీ నటేశ మొదలియార్ అన్నారు.

ఆర్థికమంత్రి విధించిన పన్నులు పేదవారికే మరీ ఇబ్బందిం కలిగిస్తున్నవనీ, ఉత్పత్తి తగ్గిందనీ, సినిమా థియేటర్లకే ఇప్పుడు ఆదాయం తగ్గిపోయిందనీ శ్రీ సి. ఎం. కొఠారి అన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారు జవాబిస్తూ, ఇది సరియైన మాట కాదని, క్రిందటి ఏడు వినోదపుపన్ను క్రింద ప్రభుత్వానికి 50 లక్షల రూపాయల ఆదాయం లభించిందని చెప్పారు.

సినిమా థియేటర్లపై పన్ను విధించడంవల్ల వచ్చే రాబడి 14 లేక 15 లక్షలు మాత్రమే వుండగలదని తెలిపివుండికూడా ఈ పన్నును తీసుకోవడం న్యాయంకాగలదా అని శ్రీ కె. భాష్యం ప్రశ్నించారు.

సాయంకాలం త్రాగడానికి మద్యంలేకపోగా చివరకు వినోదాన్నిచ్చే సినిమాలకు పేదప్రజలు నోచుకోకుండా ఈ అన్యాయం కలిగించే ఈ పన్నులు పక్రమం కావేరవని కూడా భాష్యంగారు అన్నారు.

మద్యనిషేధం రాష్ట్రంలో విఫలం కాలేదనీ అలా విఫలమైన దనడం కూడా పాతకమే కాగలదనీ ఆయన అనగా హమీద్‌ఖాన్ లేచి "పాతకం" అన్నమాటకు ఆక్షేపణ తెలియజేశారు.

ఆ మాట ఆయన అనకుండా వుండవలసిందని స్పీకర్ అన్నట్లు వినిపించింది.

రజాఖాన్ క్రొత్త పన్నులను విమర్శిస్తూ ఆర్థిక మంత్రి రాష్ట్రంలోని ఆర్థికపరిస్థితిని సరిగా గ్రహించలేదనీ, ప్రవీణుల సలహా తీసుకొని రాష్ట్రంలో పరిస్థితిని సమగ్రంగా గ్రహించి వుండవలసిందని అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినతర్వాత ఆరోజుకారోజు పన్నులు హెచ్చిపోతున్నవనే భావం వ్యాపిస్తున్నదనీ, ఈ పన్నులు ప్రజా సామాన్యానికే ఎక్కువ బాధాకారంగా వున్నవనీ రజాఖాన్ అన్నారు.

పత్రికలలో ప్రకటనలపై పన్నులు విధించే సందర్భాన ప్రధానమంత్రి అనకూడని మాటలను అన్నాడనీ, ప్రజలపై పన్నులు ఇంకా విధించవలసినదిగా ప్రధాన మునిసిపాలిటీలకు సలహా ఇవ్వడంకూడా అనుచితమేనని మిస్టర్ రజాఖాన్ అన్నారు:

ఒకవేళ సినిమా థియేటర్లపై పన్నులు విధించడమే కనక అవసరమైతే ఆ మొత్తాన్ని మునిసిపాలిటీలకు ఇవ్వడం సముచితం కాగలదని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు అన్నారు.

మద్యనిషేధం జరిగివుండకపోతే ప్రభుత్వ ఆర్థికపరిస్థితి బాగుండివుండేదన్నమాట సత్యదూరమనీ, మద్యనిషేధం జరిగివుండకపోయినప్పటికీ పన్నుల విధింపు అవసరమైవుండేదని కూడా ఆయన అన్నారు.

ఆ తర్వాత భోజనాల కోసం సభ్యులు లేచారు.

పెషావర్, జూన్ 13—

కోహట్ కనుమకు వచ్చే మార్గం నుంచి విద్యుచ్ఛక్తి సప్లయిచేయనున్నట్లు సరిహద్దు రాష్ట్ర ప్రధాని ఖాన్ అబ్దుల్ కయూంఖాన్ నేడు ఇక్కడ ప్రకటించారు. ఈ కనుమ పొడవు 17 మైళ్ళు.

న్యూఢిల్లీ, జూన్ 13—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ డెహ్రాడూన్ లో రెండురోజులు గడిపిన పిమ్మట నేటిఉదయం న్యూఢిల్లీకి తిరిగివచ్చారు. (యు. పి. ఐ.)

మద్రాస్ అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

మద్రాసు, జూన్ 13—

నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో వివిధవిషయాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రులు తెల్పినసంగతులను క్రింద సంగ్రహంగా ప్రకటిస్తున్నాము. —ఎడిటర్]

పెన్షన్ సహాయాలు

శ్రీ గోపాలరెడ్డిగారు: పెన్షన్‌తోపాటు ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్ సహాయాలుండే పెన్షన్ ప్రస్తుతపు పెన్షన్ విధానాన్ని పునర్నిర్మించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ విషయమై ఇంకా తుది నిర్ణయం చెయ్యలేదు.

మంత్రి వర్గంలో రెడ్డికులస్థుల నియామకం

శ్రీ గోపాలరెడ్డిగారు: మద్రాస్ ప్రభుత్వం గురించి ఒకమారు ప్రస్తావిస్తూ "రెడ్లకోసం, రెడ్లచే రెడ్ల రాజ్యపాలన" అని అసంబ్లీలో నేనొకమారు ప్రకటించిన మాట వాస్తవమే, అయితే వేరేఉద్దేశం లేకుండా ధర్మార్థిగా అడిగిన ఒకప్రశ్నకు సమాధానంగా కేవలం స్నేహభావంతోనే అలా వ్రాశాను.

శిక్షతు లైన నర్సులు

డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్:

1945-46 లో 26 మంది, 1946-47 లో 14 మంది, 1947-48 లో ఏడుగురు, 1948-49 లో 12 మంది పురుషులు నర్సులుగా శిక్షణ పొందారు. ఆ సంవత్సరాలలో వరుసగా 82; 112; 141; 144 మంది స్త్రీలు నర్సులుగా శిక్షణ పొందారు. నర్సింగ్‌లో శిక్షణ యిచ్చేనిమిత్తం అభ్యర్థులను ఎన్నుకొనే టప్పుడు కమ్యూనలి జీ. వో.ను పాటించ లేదు.

మంత్రులకు అభ్యర్థనలు

శ్రీ కె. మాధవమీనన్ వర్తకుల, వదితరుల తరపున మంత్రుల సమక్షంలో, న్యాయశాఖకు సంబంధించని ఆఫీసర్ల సమక్షంలో లాయర్లు వాదనాలు చెయ్యవచ్చునా లేదా అన్న విషయంపై ఇండియా ప్రభుత్వం నుంచి మద్రాస్ ప్రభుత్వానికి ఒక సర్క్యులర్ వచ్చింది. ఈ విషయంపై హైకోర్టు న్యాయవాద సంఘం అభిప్రాయాలకోసం వేచి వున్నాము.

సిమెంటు కంట్రోల్

శ్రీ ఎం. భక్తవత్సలం అన్ని ఫ్యాక్టరీలనుంచి విదేశాలనుంచి విశేషంగా సిమెంటు సప్లయి చేయబడుతున్న కారణంగా దానిపై కంట్రోల్ ఎత్తివేసే విషయమై మదరాస్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

మంత్రుల జీతాలు

శ్రీ గోపాలరెడ్డిగారు: 1949 ఏప్రిల్ ఒకటో తేదీ పిమ్మట మంత్రుల జీతాలు కాని, ప్రయాణ ఖర్చులు, యితర అలవెన్సులు కాని హెచ్చించబడలేదు.

మద్రాసు ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్

శ్రీ సి. పెరుమాళ్‌స్వామిరెడ్డియార్:

మద్రాసు ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ వాటాల మూలధనం రెండు కోట్ల రూపాయలు. ఈ కార్పొరేషన్ డైరెక్టర్లుగా శ్రీ ఆర్. కె. షణ్ముఖంచెట్టి, ఆర్థికశాఖ సెక్రటరీ వాణిజ్య, పారిశ్రామికశాఖ డైరెక్టర్ నియమించబడినారు. వాటాదార్లు ఇప్పటివరకు 52,02,000 రూపాయలు వసూలు చేయించినవి. మొత్తం మూలధనం త్వరగా వసూలుకావడానికి కృషి సల్పబడుతుంది. ఈ సంస్థ కార్య విధానాన్ని అవసరమైనప్పుడల్లా సభవారు పరిశీలించవచ్చు.

1 వ పేజీ తరువాయి

రాజ్యాంగపరిషత్తు చర్చ

ప్రభుత్వ శాసనాలు విరుద్ధంగా వుండే పార్లమెంటు శాసనాలే చెల్లాలని 228 వ సూత్రంలో పేర్కొనబడినది. ఇది కూడా చర్చ లేకుండానే ఆమోదింపబడినది.

ఒక రాష్ట్ర శాసనసభ అంగీకారంతో దానికి సంబంధించిన విషయాలపై పార్లమెంటు చట్టాలు చేయవచ్చునని పేర్కొనే 229 వ సూత్రం డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణతో ఆమోదింపబడినది. ఈ సందర్భంలో రెండు మూడు రాష్ట్రాలు కోరినప్పుడే ఏదైనా రాష్ట్రీయ విషయంపై పార్లమెంటు శాసనం చెయ్యాలని, అలా చేసిన శాసనం అన్ని రాష్ట్రాలకు వర్తించాలని సవరణలో పేర్కొనబడినది.

పార్లమెంటుకు అంతర్జాతీయ ఒడంబడికలను అమలుపరచే అధికారాలను ప్రసాదించే 230 వ సూత్రాన్ని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

231, 232, 233, 234 సూత్రాలు కొద్దిపాటి సవరణలతోను 235 వ సూత్రం సవరణలేకుండాను ఆమోదింపబడినాయి.

236, 237 సూత్రాలపై చర్చ ప్రస్తుతానికి విరమింపచేయబడినది.

238, 239, 240 సూత్రాలను సవరణలతో సహా ఆమోదించారు.

ఏరాష్ట్రమైనా తన భూభాగంలోని నదులు మున్నగు ప్రకృతి సిద్ధమైన నీటి వనరుల ఉపయోగం విషయంలో అప్పటిస్థితులకు అన్యాయం జరుగుతున్నప్పుడు అధ్యక్షునికి ఫిర్యాదుచేయవచ్చునని 239 వ సూత్రంలో పేర్కొనబడినది. ఆ ఫిర్యాదు ముఖ్యమని తోచినపుడు ఒక విచారణ సంఘం నియమించి, దాని నివేదిక ననుసరించి కొన్ని షరతులను లోబడి ఫిర్యాదును అధ్యక్షుడు పరిష్కరించవలసిన విధానం 240 వ సూత్రంలో వివరింపబడినది.

బెర్లిన్ సమస్యా పరిష్కారానికి రష్యా చేసిన కొత్త సూచనపై రహస్య సమాలోచనలు

పారిస్, జూన్ 12 —

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు నేటి రాత్రి రహస్య సమావేశం జరిపారు. ఈ సమావేశం బెర్లిన్ సమస్యా పరిష్కారానికి దోహదం చేయగల ఒక పథకాన్ని గురించి తీవ్రంగా పర్యాలోచించడంకోసమే జరిగిందని పరిశీలకులు సూచిస్తున్నారు.

నేటి బహిరంగ సమావేశంలో జర్మనీ సమైక్యాన్ని గురించి, అగ్రరాజ్యాల కంట్రోల్ సమస్యను గురించి తానొక కొత్త ప్రకటన చెయ్యదలచుకొన్నానని సోవియట్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆండ్రీ విషిన్‌స్కీ పేర్కొనగా, రేపటి సమావేశంలో తిరిగి జర్మనీ శాంతి ఒడంబడికపై సమాలోచనలు జరపడానికి పాశ్చాత్యరాజ్య విదేశాంగ మంత్రులు ముగ్గురు సమ్మతించారు.

నాలుగున్నర గంటలపాటు బహిరంగ సమావేశంలో చర్చలు జరిపినప్పటికి ఇరువురు విదేశాంగమంత్రులు రహస్య సమావేశం జరపడానికి కారణం రేపటి సమావేశ కార్యక్రమాన్ని నిర్ణయించడం కోసమే అయివుండాలని సమావేశానికి సంబంధించిన వర్గాలవారు అన్నారు.

అయితే, నేటి బహిరంగసమావేశంలో చర్చలు అసమగ్రంగా జరిగినట్లు పైకి కనిపించినప్పటికి బెర్లిన్ విషయంలో ఎవరికీ ఎటి ఇబ్బంది కలగకుండా ఒక పరిష్కారం చేసుకొనడానికి యథార్థంగా ప్రయత్నాలు జరుగుతున్నవనే తెలుస్తున్నది.

జర్మనీ శాంతి ఒడంబడిక ముసాయిదా విషయమై సోవియట్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆండ్రీ విషిన్‌స్కీ చేసిన ప్రతిపాదనపై ఎట్టినిర్ణయం జరగలేదని ఒక రష్యన్ ప్రతినిధి నేడు అన్నాడు.

రేపటి బహిరంగ సమావేశంలో చర్చించవలసిన సమస్యలను నిర్ణయించుకొనడంకోసమే విదేశాంగ మంత్రులు రహస్య సమావేశం జరిపారని అమెరికన్ ప్రతినిధి అన్నాడు.

నేటి బహిరంగ సమావేశాన ఎజెండాలోని మూడవఅంశం కొత్తశాంతి ఒడంబడిక ముసాయిదాను సిద్ధం చేసే విషయమై విదేశాంగ మంత్రులు చర్చలను ముగించారు.

జర్మనీ శాంతిఒడంబడిక ముసాయిదాను సిద్ధం చెయ్యడం, తూర్పు, పశ్చిమ జర్మనీల ఏకీకరణ ఒకేసారి జరగాలని అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఆచిసన్ వాదించాడు.

జర్మనీ సమైక్యత ప్రయత్నాలపైఒడంబడికకు రాలేకపోయిన సందర్భంలో శాంతిసంధినిగురించి విషిన్‌స్కీ ప్రతిపాదనలు చెయ్యడం "ప్రచారం" కోసమే అయివుండాలన్నారు.

ఆక్రమణ సేనలను ఉపసంహరించుకొనడానికి ముందు ఎట్టి జర్మనీ రూపొందగలదో తమకు స్పష్టంకావాలని ఫ్రెంచివిదేశాంగమంత్రి మిస్టర్ షూమన్ అన్నారు.

జర్మనీవల్ల ప్రమాదంలేదనే నమ్మకం చిక్కేవరకు ఆక్రమణ సేనలను ఉపసంహరించుకొనే ప్రసక్తిరాదని మిస్టర్ బెవిన్ అన్నారు.

దీనితో శాంతి ఒడంబడిక విషయమై సంప్రదింపులు పూర్తిఅయినట్లే అని అంగీకరించబడింది.

జర్మనీకి సంబంధించిన మూడు అంశాలపైనే రేపు తిరిగి చర్చించడమూ, లేక ఎజెండాలోని నాలుగవ అంశం ఆస్ట్రియా ఒడంబడికపై సమాలోచనలు ప్రారంభించడమూ అనే సమస్యపై చర్చతో నేటి సమావేశం ముగిసింది.

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల విదేశాంగ మంత్రులు ఆస్ట్రియా శాంతి ఒడంబడికపై చర్చపట్ల సుముఖత్వం చూపగా విషిన్‌స్కీ జర్మనీ సమస్యపైనే చర్చలను సాగించడంపట్ల సుముఖత్వం వెలిబుచ్చాడు.

సమావేశంతుదకు జర్మనీ కంట్రోల్‌సమైక్యత సమస్యపై తానొక కొత్త ప్రకటన చెయ్యగోరుతున్నానని విషిన్‌స్కీ అనగా రేపటి బహిరంగ సమావేశాన ఎజెండాలోని మొదటిఅంశంపై తిరిగి చర్చ సాగించడానికి అంగీకరించబడిందని బ్రిటిష్ వర్గాలవారినుంచి తెలియవచ్చింది.

రవాణాసమస్యపైనేముఖ్యంగావిభేదం

బెర్లిన్‌లోని నాలుగురాజ్యాల ఆర్థిక ప్రతినిధులు బ్లాకేడ్ విరమణ చర్చలలో ఏకీభవించ లేకపోవడానికి కారణం.

రవాణా సమస్యపై కంట్రోల్ పూర్తిగా తమ క్రిందవుండాలని రష్యనులు పట్టుపట్టడమే నని బ్రిటన్ నేడు అధికారపూర్వకంగా ప్రకటించింది.

జర్మన్ కార్మికులకు మరొక హెచ్చరిక

డూసెల్‌డార్ఫ్, జూన్ 12 —

అగ్రరాజ్యాలు యంత్రాలు తొలగించవలసినదిగా ఉత్తరువుచేసిన నాలుగు రబ్ ఫ్యాక్టరీల విషయంలోను జోక్యం కలిగించుకుంటే, దానిని మిలిటరీ ప్రభుత్వ ఆజ్ఞను ధిక్కరించినట్లుగానే గుర్తించి చర్య తీసుకొంటామని ఉత్తర రైన్ వెస్ట్‌ఫాలియా రీజినల్ కమిషనర్ మేజర్-జనరల్ డబ్ల్యు. హెచ్. ఏ. బిషప్ నేడు మరొక హెచ్చరిక చేశారు.

"బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు నిషేధించిన పరిశ్రమకు సంబంధించినంతవరకు మాత్రమే యంత్రాలు రేపు తొలగించబడగలవనీ, కార్మికులు ఈ నాటికూడా ప్రతిఘటిస్తే ఫ్యాక్టరీలను పూర్తిగా మూసివేస్తామనీ జనరల్ బిషప్ అన్నారు.

బెర్లిన్ రైలు సమ్మె

రాజీ షరతులపై ఓటుకు కార్మికుల నిర్ణయం

బెర్లిన్, జూన్ 12 —

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల సేనానులు కోరినవిధంగా రైల్వే అధికారుల రాజీ పరిష్కార ప్రతిపాదనలను ఆమోదించడమా, మానడమా అన్న సమస్యపై మూడువారాలుగా సమ్మె చేస్తున్న పశ్చిమ బెర్లిన్ రైలు కార్మికులు 14,000 మంది మంగళవారంనాడు వోటుద్వారా నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

సమ్మెదారుల ప్రతినిధులు నేడు బెర్లిన్‌లోని బ్రిటిష్ మండలంలో సమావేశమై ఈ విషయాన్ని వోటువేయడం మూలంగా నిర్ణయించడానికి తీర్మానించారు.

ఈ సమావేశంలో రష్యనులు రైల్వే కంట్రోల్ ప్రస్తావన జరిగినపుడల్లా కార్మికులు అల్లరిచేస్తూ వచ్చారు.

దీనిలో పాల్గొన్న 860 మంది ప్రతినిధులు రాజీ సూచనలను ఓటుకు పెట్టవలెనన్నగురించి నిర్ణయించడానికి పూర్వం ఈ క్రింది అయిదు విషయాలలోను పాశ్చాత్య రాజ్యాల హామీని కోరారు:

పశ్చిమ బెర్లిన్ రైలు కార్మికులను పశ్చిమ బెర్లిన్ స్టేషనులలోను, రైళ్ళలోను మాత్రమే నియమించాలి.

సమ్మెలో పాల్గొన్న తూర్పు బెర్లిన్ రైలు కార్మికులకుకూడా పశ్చిమ బెర్లిన్ రైళ్ళలోనే ఉద్యోగా లివ్వాలి.

అరెస్టయిన కార్మికులను తక్షణమే విడుదల చెయ్యాలి.

ఉద్యోగంనుంచి బర్తరఫ్ చెయ్యబడినవారికి తిరిగి ఉద్యోగా లివ్వాలి.

పశ్చిమ బెర్లిన్ రైళ్ళకు పశ్చిమ బెర్లిన్ పోలీసువిభాగం ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యాలి సోవియట్ కంట్రోల్‌లోని రైల్వే పోలీసులు పశ్చిమ బెర్లిన్‌కు రాకుండా నిషేధించాలి.

మాతృ ప్రేమ

కుమారుని రక్షించబోయి గంగానదికి తల్లి బలి

కాన్పూరు, జూన్ 12 —

గంగానదిలో స్నానంచేయడానికివెళ్ళి, కాలుజారి నదిలోపడిన తన కుమారుని రక్షించబోయి నడివయస్సులోవున్న ఒక స్త్రీ మరణించింది.

మొన్న పర్వదినం కావడంచేత, నదిలో స్నానం చేయడానికి తన అయిదుగురు కుమారులను ఆమె సర్సయ్య ఘట్టానికి తీసుకొని వెళ్ళింది.

ఈ అయిదుగురు కుమారులలోను అయిదేండ్ల వయస్సుగలవాడు కాలు జారి నదిలో పడిపోగా, అతనిని రక్షించడానికి తల్లి నదిలో దూకింది. కాని, జలప్రవాహానికి ఆమె కొట్టుకొనిపోయింది, తల్లినిజూచి తతిమ్మా పిల్లలు నదిలో దూకారు. అయితే, ఆ పిల్లలందరినీ అక్కడ వున్నవారు బయటకుతీసి వారిని ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో 12 సంవత్సరాల వయస్సుగల కుర్రవాడు ఆసుపత్రిలో మరణించాడు.

కలకత్తాలో విపరీతంగా వర్షాలు కురుస్తూ వున్నందున హౌరాడివిజన్‌లో ఖేడియా బెల్‌పూర్ మధ్యగల రైల్వే వంతెన ప్రమాద భరితంగా వున్నదని ప్రకటించబడింది.

"జపాన్‌లో రష్యా అశాంతినీ, కల్లోలాన్నీ ప్రోత్సహిస్తున్నది"

—జనరల్ మెకార్థర్ ఆరోపణ

టోకియో, జూన్ 12 —

ప్రశాంతంగానున్న జపానులో అరాజకాన్ని, దౌర్జన్యాలను రష్యా ప్రోత్సహిస్తున్నదని మిత్రరాజ్య సైన్యాధ్యక్షుడు జనరల్ మెకార్థర్ నేడు ఆరోపించాడు.

జపానులో గల మిత్రరాజ్య కంట్రోలు కౌన్సిల్‌లోని సోవియట్ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ డెరెవ్యంకో లేఖకు మెకార్థర్ సమాధానమిస్తూ పై విధంగా పేర్కొన్నాడు.

జపానులో ట్రేడ్‌యూనియన్ ఉద్యమాన్ని పోలీసు అధికారులు అణచివేస్తున్నారని డెరెవ్యంకో తన లేఖలో ఆరోపించాడు.

జనరల్ మెకార్థర్ తన లేఖలో ఇంకా క్రింది విధంగా ఉదహరించాడు:

"జపాను వ్యవహారాలలో రష్యనులు వహిస్తున్న పాత్రను డెరెవ్యంకో పూరిగా బట్టబయలు చేస్తున్నాడు. ఒక వేళ ఎంతైనా ఆవిధంగా కాదంటే, రష్యనులు మామూలుగా సాగిస్తున్న ప్రచారమేనని. ఈ లేఖను లక్ష్యం చెయ్య నవసరంలేదు.

"జపానులోని మైనారిటీవర్గాల్ని రెచ్చగొట్టి, అరాజకాన్ని ప్రేరేపించడానికిమాత్రమే ఇకడి లేఖ ఉద్దేశింపబడింది.

"ప్రాథమిక మానవ స్వత్వాల రక్షణ బాధ్యత తమదేనంటూ రష్యనులు ఒకవైపున ప్రకటిస్తూ, రెండవ వైపున యుద్ధఖైదీలపట్ల తమకేమీ పట్టనట్లు ప్రవర్తించడం, రష్యనుల పరస్పర విరుద్ధచర్యలకు ప్రబల నిదర్శనం.

"యుద్ధఖైదీలపట్ల శ్రద్ధవహించక, వారికి బాధలను కలిగించకుండా కాపాడటం అమెరిక సభ్య చరిత్రలో మరొక ఉదాహరణలేదు.

"రష్యనుల చర్యపట్ల కమ్యూనిస్టులు సయితం అనుమానం తెల్పారు.

"కానిగాని జపాన్ యుద్ధఖైదీల సంగతేమిటని ప్రశ్నిస్తే, రష్యనులు తగు సమాధానం చెప్పలేక, యుద్ధఖైదీల సంఖ్య తప్పుగావేశారని నాకు చెబుతున్నారు. అనేకవేల జపాన్ కుటుంబాలకు చెందిన యుద్ధఖైదీల విషయంలో ఈ నాకు చెప్పడంవలన జపానువారికి ఎంతమాత్రం సంతృప్తి కలగదు.

"జపానులో కార్మికుల ప్రతినిధి గురించి రష్యనులు శ్రద్ధవహిస్తున్నా మనడం కుతంత్రం తప్ప మరేమీకాదు.

"నిరంకుశత్వంకింద, నిర్దాక్షిణ్యంగా అణచబడి వ్యక్తిస్వాతంత్ర్యంలేని రష్యన్ ప్రజలకంటె జపాను కార్మికులు ఎక్కువ హక్కులు, అధికారాలు, రక్షణలు కలిగివున్నారు."

మాహేలో రాక్షస పరిపాలన

ఫ్రెంచి ఇండియాతో జరిగిన ఒడంబడికను రద్దు చేయవలసిందిగా పండిట్ నెహ్రూకు విజ్ఞప్తి

కాలికట్, జూన్ 12 —

"మాహే ప్రజలకు శాంతిలేదు. ఫ్రెంచివారు కొత్తగా నియమిస్తున్న పోలీసువారేమి, హోంగార్డు లేమి ఇదివరలో దౌర్జన్యాలకు శిక్షింపబడిన ఖైదీలుమాత్రమే. ఇండియన్ యూనియన్‌లో ఫ్రెంచి ఇండియా విలీనం కావాలని ప్రచారంచేస్తున్నవారి యిళ్ళలో వీరు దోపిడీలుచేస్తూ, ప్రజలను హింసపెడుతున్నారు," అని సి. ఇ. భరతన్ నేడొక ప్రకటనలో పేర్కొన్నాడు.

"దక్షిణ భారతదేశంలోని ఫ్రెంచి స్థావరాలలో మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించడం, వోటర్ల కొత్త పట్టికలను తయారు చెయ్యడం, రాజకీయ ప్రచారకులపై కేసులను ఉపసంహరించడం, రాజకీయ ఖైదీలను విడుదలచేసి, వారికి తగు పరిహారం యివ్వడం మున్నగునవి జరిగేవరకు, ఫ్రెంచి ఇండియా రిఫరెండంతో ఇండియా ప్రభుత్వం సంబంధాన్ని పెటుకోవలదని కోరుతున్నాము" అని ఫ్రెంచి ఇండియా మహాజనసభ ప్రధాన కార్యదర్శి సి. ఇ. భరతన్ దానిలో ప్రకటించాడు.

ఇంకా క్రింది విధంగా పేర్కొనబడింది:

"ఫ్రెంచివారు జూన్ 8 వ తేదీ ఒడంబడికను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నప్పుడు దానిని అనుసరించడంలో ప్రయోజనంలేదు. ఈ ఒడంబడికను రద్దుచేసుకోడానికి పండిట్ నెహ్రూ ప్రభుత్వము సంకోచించదని నా విశ్వాసం."

దేశద్రోహులతో సహకరిస్తూ పోలీసువారు మాహేలో అనుసరిస్తున్న దమనవిధాని ఖండించారు. మాహేకు వెలుపలగలవారు తమకు పట్టనట్టు కూర్చొనజాలరన్నారు." స్వతంత్ర భారత పౌరులు మమ్మల్ని నష్టేట ముంచరని మా గాఢ విశ్వాసం" అని పేర్కొన్నాడు.

ఇంకా క్రింది విధంగా ప్రకటించాడు:

"చంద్ర నగరంలోని మా సోదర ప్రజలపట్ల మా కింతయు సానుభూతి కలదని సందేశం పంపుతున్నాము, ఫ్రెంచివారి కుతంత్రాల నన్నింటిని వారు ప్రతిఘటించ గలరనీ, అవసరమైతే సత్యాగ్రహం చెయ్యగలరనీ విశ్వసిస్తున్నాము. వారు విజయం పొందగలరని ఆశిస్తున్నాము.

"ఫ్రెంచి స్థావరాలపై ఇండియా ప్రభుత్వం ఆర్థికంగా ఒత్తిడి చేస్తున్న దనడంలో అణుమాత్రమైనా సత్యంలేదు. మాహేకు వెళ్ళడానికి ఎటువంటి పర్మిట్ అవసరంలేదు. కష్టమ్సు అవరోధాలు కూడా లేవు"

ఫ్రెంచివారు ఇండియాకు వచ్చినప్పుడు 1725 లో మొదట స్థావరం ఏర్పరచు కొన్నది మాహేలో. ఇది చిన్న పట్టణం. కాలికట్‌కు ఉత్తరాన 45 మైళ్ళలో సముద్రతీరాన మాహేనది వొడ్డుమీద కలదు. దీని వైశాల్యం 26 చదరపు మైళ్ళు. జనాభా 18,000 మంది.

మాహేలో నాలుగు రాజకీయ పక్షాలున్నాయి. వీటిలో ఒకటి సి. సి. కుమారన్ నాయకత్వానగల ఫ్రెంచి ఇండియన్ సోషలిస్టుపార్టీ. ఇండియాతో సంబంధం లేకుండా ఫ్రెంచి యూనియన్‌లో మాహే ఒకయూనిట్‌గా వుండాలని ఈ పార్టీవారి కోరిక.

రెండవది మహాజనసభ పార్టీ. ఇది 1938 లో స్థాపించబడింది. దీని నాయకుడు ఐ. కే. కుమారన్. ఫ్రెంచి స్థావరాలు నిర్నిబంధంగా ఇండియన్ యూనియన్‌లో విలీనం కావాలని ఈపార్టీ వారికోరిక. దీనిలో 1,500 మంది సభ్యులు కలరు.

మూడవది. 30 మంది సభ్యులు గల ఇండియన్ సోషలిస్టుపార్టీ. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌నుంచి సోషలిస్టుపార్టీవారు వీడిపోయినట్లే ఈపార్టీవారు కూడా 1947 లో మహాజనసభనుంచి విడిపోయారు. అయితే, ఇండియన్ యూనియన్‌లో ఫ్రెంచిఇండియా కలిసిపోవాలని మహాజనసభవారివలెనే వీరుకూడా కోరుతున్నారు.

నాలుగవది.50మంది సభ్యులుగల కమ్యూనిస్టు పార్టీ.వీరి విధానం ఒక పద్ధతిగా లేదు. 1947 లో మొదటఇండియన్ యూనియన్‌తోవిలీనంకావాలనీ, డిసెంబర్ నెలలో ఫ్రెంచియూనియన్‌లో ఫ్రెంచి ఇండియా స్వతంత్రంగా వుండాలనీ అన్నారు. ఇప్పుడు మళ్ళీ ఇండియన్ యూనియన్‌లో విలీనం కావాలంటున్నారు.

మహాజన సభవారు 1945 నుంచి ఎన్నికలలో పోటీచేస్తూ మెజారిటీ స్థానాలను పొందుతున్నారని ప్రధాన కార్యదర్శి తెల్పుతున్నారు.

మాహే ప్రధానాధికారికి సలహాలు యివ్వడానికి 12 మంది మునిసిపల్ కౌన్సిలర్లు ఎన్నుకోబడుతూ వుంటారు. పుదుచ్చేరిలోని ఫ్రెంచి ఇండియా అసెంబ్లీలో మాహేకు మూడుస్థానాలు కలవు.

విదేశ కరెన్సీ మారకంలో ప్రయివేటు వ్యాపారానికి స్వస్తి

చైనీస్ కమ్యూనిస్టుల కొత్త ఉత్తరువు

టోకియో, జూన్ 12 —

షాంగ్‌హై, నాన్‌కింగ్ నగరాలుసహా తూర్పు చైనాలో విదేశకరెన్సీ మార్పువిషయమై పీపింగ్ కమ్యూనిస్టు రేడియో నేడు తాత్కాలికంగా కొన్ని నిబంధనలను బ్రాడ్‌కాస్ట్ చేసింది.

ప్రజాసైన్యపు తూర్పు చైనా ప్రధాన సైనిక కార్యాలయం జారీచేసిన ఈ నిబంధనలు విదేశ వాణిజ్యాభివృద్ధికి, విదేశాలలోని చైనీయుల సహాయానికి, వాణిజ్య పరమైన బాకీలలో ఎట్టి ఒడుదుడుకులు లేకుండా నిలకడ చెయ్యడానికి, స్పెక్యులేషన్ నివారణకు, సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి ఉద్దేశించబడినవి.

విదేశపు కరెన్సీ మారకానికి సంబంధించిన వ్యవహారాల పరిష్కారానికి పీపుల్స్‌బ్యాంకి తూర్పు చైనాలో బ్యాంక్ ఆఫ్ చైనాకు అధికారమిచ్చింది.

ఎగుమతి వర్తకంద్వారా సంపాదించిన విదేశపు కరెన్సీ, ఓడల కిరాయా ద్వారా సేకరించిన "కరెన్సీ, విదేశాలలోని చైనీయులుపంపిన మొత్తాన్ని బ్యాంకు ఆఫ్ చైనాలోనే డిపాజిట్ చెయ్యాలనీ, లేదా పీపుల్స్ బ్యాంకు నోట్ల క్రింద మార్చుకోవచ్చునని కూడా పీపింగ్ రేడియో ఈ సందర్భంలో పేర్కొన్నది.

'యుద్ధభయం తగ్గింది'

ఆస్ట్రేలియా ప్రధాని ప్రసంగం

సిడ్నీ, జూన్ 12 —

గడచిన నాలుగుమాసాలలోను యుద్ధభయం తగ్గినదని ఆస్ట్రేలియా ప్రధాని జోసెఫ్ చిఫ్లీ నేడిక్కడ ప్రకటించాడు.

న్యూ సౌత్ వేల్స్ లేబర్‌పార్టీ వార్షిక సమావేశంలో ఉపన్యసిస్తూ "రష్యా తెలివితక్కువగా మరొక యుద్ధంలో చిక్కుకుంటుందని నేనెన్నడూ విశ్వసించలేదు" అని చిఫ్లీ చెప్పాడు.

"ఇనపతెర వెనక దేశాలలో కార్మికుల పరిస్థితులు ఆస్ట్రేలియాలోకంటె బాగావున్నాయని చెప్పేవారు ఉన్మాదులైనా కావాలి లేక అబద్ధాలకోరులైనా అయివుండాలి, ఆస్ట్రేలియా కార్మికుల ప్రస్తుత జీవన ప్రమాణాన్ని అందుకోడానికి రష్యా మరొక 50 ఏండ్లు కష్టపడాలి" అని ఆయన పేర్కొన్నాడు.

లక్నో, జూన్ 12 —

యు. పి. ముస్లిం వియోజకవర్గంనుంచి ఇండియా రాజ్యాంగపరిషత్తు సభ్యత్వానికి జరుగనున్న పోటీనుంచి శ్రీమతి బాప్లా ఖాతూన్ ఉపసంహరించుకున్నది.

చెక్-యూగోస్లావ్ వివాద తీవ్రత

ఎగుమతులను నిషేధిస్తూ ప్రాగ్ ఉత్తరువు

బెల్గ్రేడ్, జూన్ 12 —

చెకోస్లోవకియా యూగోస్లావియాలకు ఎగుమతుల నన్నిటినీ నిలిపివేసి, ఉభయరాజ్యాలమధ్య వాణిజ్యాన్ని స్తంభింపజేసిందని యూగోస్లావ్ ప్రభుత్వం నేడు అధికారపూర్వకంగా ప్రకటించింది.

చెకోస్లోవాకియా ఎగుమతులపై నిషేధాజ్ఞను మే మాసారంభంలోనే విధించిందనీ, యూగోస్లావియా దీనికి ప్రతీకారంగా 50 కోట్ల దినార్లు (సుమారు 25,00,000 పౌనులు) విలువగల ఎగుమతులను నిలిపివేసిందనీ యూగోస్లావ్ ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

ఉభయదేశాల మధ్య వాణిజ్యం విషయంలో ఏర్పడ్డ ప్రతిష్టంభనను పరిష్కరించుకొనే ఉద్దేశంతో క్రిందటివారం ప్రాగ్‌కువెళ్ళిన యూగోస్లావ్ ప్రతినిధులకు చెకోస్లోవాకియా అతి కఠినమైన, అంగీకారానికి యోగ్యం కానిషరతులను విధించిందట.

చెకోస్లోవాకియా గైకొన్న ఈ చర్య అంతర్యం కోమిన్‌ఫారం విధించిన బ్లాకేడ్‌ను మరింత తీవ్రం చెయ్యడమేనని పెక్కుమంది తలపోస్తున్నారు.

ఇది యుగోస్లావియాకు అపాయకరమని బెల్‌గ్రేడ్‌లోని విదేశ పత్రికలు విశ్వసిస్తున్నారు.

ఇనుము లేక ఇతరలోహాల ధరలు పడిపోయినపుడు తన పంచవర్ష ప్రణాళిక నిర్వహణకై కావలసిన భారీయంత్రాలకోసమని యూగోస్లావియా పశ్చిమ యూరోపియన్ రాజ్యాలకు సరఫరా చెయ్యవలసిన ఇరకాటపు స్థితిలో పడ్డదని కూడా వీరు అన్నారు.

ఆరోగ్య రక్షణకు 1,70,00,000 డాలర్ల ఖర్చుతో కొత్త పథకం

ప్రపంచ ఆరోగ్య మహాసభ ద్వితీయ సమావేశ కార్యక్రమ వివరాలు

రోమ్, జూన్ 12 —

మిత్రరాజ్యసమితికి చెందిన ప్రపంచఆరోగ్య మహాసభ ద్వితీయ సమావేశం రేపు ప్రారంభమైనపుడు 80 దేశాలనుంచి వచ్చిన ఆరోగ్య ప్రతినిధులు పాల్గొని, ప్రపంచంలోని మహానర్థకర వ్యాధుల నిర్మూలనకు 1,70,00,000 డాలర్లవ్యయంపై ఒక కార్యక్రమాన్ని నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

ఈ సమావేశానికి కనీసంలో 20 దేశాలైనా తమ ఆరోగ్యమంత్రులనుగాని, ప్రజారోగ్యశాఖ డైరెక్టరులనుగాని పంపివుంటాయి.

ఈ సమావేశంపట్ల ముఖ్యంగా దూరప్రాచ్య రాజ్యాలు అధిక శ్రద్ధాసక్తులను వెలిబుచ్చుతున్నాయి. పరిపుష్టమైన ఆహారంలేమి పెక్కువ్యాధులకు చిక్కి బాధపడుతున్న ఆసియా ప్రజల ఆరోగ్య విషయ పరిశీలనకు ఏర్పడ్డ ప్రాంతీయ ఆరోగ్యసంఘం ఇప్పటికే అపూర్వమైనకృషిని సాధించింది.

ఈ సమావేశానికి ఇండియా ప్రభుత్వం తన ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృత కౌర్‌ను పంపింది.

ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులు, పరిశీలకులుకూడా ప్లేగ్‌నుంచి పడిసంవరకు సమస్త వ్యాధుల నిర్మూలనకు 1950 సంవత్సరంలో అనుసరించదగు కార్యక్రమాన్ని చర్చిస్తారు. ముఖ్యంగా క్షయ, మలేరియాల నివారణ క్రియలపట్ల వీరు మరింత పరిశీలన సాగిస్తారు. ఈ రెండు వ్యాధులు సాలీనా 70 లక్షలమంది పౌరులను బలిగొంటున్నవి.

ఆరోగ్య ప్రదర్శనలు

1950 వ సంవత్సరపు కార్యక్రమంలోని ఒక విశేషం ఆరోగ్య ప్రదర్శనల ఏర్పాటు. కొన్ని ప్రాంతాలను ఈప్రదర్శనల కోసం ప్రత్యేకిస్తారు. అంతర్జాతీయ ప్రసిద్ధిపొందిన నిపుణులు, ఆధునిక వైద్య చికిత్స పరికరాలలో జట్టుజట్టుగా ఈ ప్రాంతాలకు వచ్చి వ్యాధి నిర్మూలన విధానాలను ప్రదర్శిస్తూ వుంటారు.

సమైక్య ప్రభుత్వ సాధనకు ఇండియాలో సంఘ స్థాపన

న్యూఢిల్లీ, జూన్ 12 —

సమైక్య ప్రభుత్వ నిర్మాణం సాధించడానికి నేడిక్కడ జరిగిన సభలో ఒకసంఘం స్థాపించబడినది. సమైక్య ప్రభుత్వం స్థాపించవలసిన అవసరాన్ని గురించి ఈ సంఘం ప్రచారం కొనసాగిస్తుంది. రాజ్యాంగ పరిషత్తు సభ్యులు శ్రీ అనంతశయనం అయ్యంగారు దీనికితాత్కాలిక అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. 12 గురు కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. ఆచార్య కృపలానీ, శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ, మిస్టర్ ఆర్థర్ మూర్ కార్యవర్గ సభ్యులలో వున్నారు. సంఘ నియమావళిని తయారు చేయడంలో వీరు అధ్యక్షునికి తోడ్పడతారు

సమైక్య ప్రభుత్వ ఉద్యమంతరపున వచ్చే ఆగస్టులో స్టాక్‌హోమ్ నగరంలో ప్రపంచ మహాసభ జరుగుతుంది. ఆ సభకు ఇండియా నుంచి ప్రతినిధులను పంపాలని సభలో సూచించారు. బొంబాయి, మద్రాసు, బీహారు రాష్ట్రాలలో ఈ ఉద్యమానికి బలం ఏర్పడినదని పేర్కొనబడిన అభిప్రాయం.

సమైక్య ప్రభుత్వ ఉద్యమానికి లార్డ్ బాయిడ్ ఓర్ ప్రస్తుత అధ్యక్షులు. సమైక్య ప్రభుత్వ స్థాపనే మరొక యుద్ధాన్ని నివారించగలదని వీరి లక్ష్యం.

అశాంతి నిర్మూలన మార్గం

ఆర్థిక సమస్యల పరిష్కారమేనని పండిట్ కుంజ్రూ హెచ్చరిక

ప్రజా శాంతి రక్షణ చట్టాలపై నిశిత విమర్శ

పూనా, జూన్ 12 —

దేశంలో అశాంతిని రూపుమాపాలంటే శాంతి రక్షణ చట్టాలు చేసినంతమాత్రాన సరిపోదని, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వెంటనే పూనుకోవాలని నేడు యిచ్చట ప్రసంగిస్తూ పండిట్ కుంజ్రూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వివిధ రాష్ట్రాలలో చేయబడిన ప్రజా శాంతిరక్షణ చట్టాలలో ప్రజల హక్కులు పాటింపబడలేదని కూడా ఆయన పేర్కొన్నారు.

సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ 44 వ వార్షికోత్సవ సందర్భంలో జరిగిన సభలో వుపన్యసిస్తూ దేశంలో ఆశించిన విధంగా అధికోత్పత్తి జరగడంలేదని పండిట్ కుంజ్రూ అన్నారు. తగినంతగా ఉత్పత్తిపెరిగితే తప్ప ఆర్థిక కారణాలచే పెచ్చుపెరిగిపోతున్న అశాంతి అణగిపోతుందనుకోడానికి వీలుపడదని ఆయన చెప్పారు. "ఈ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించాలంటే పరిపాలనా విషయాలలో దృఢవైఖరి నవలంబించడం కావాలి. ఈ అశాంతికిగల మూలకారణాలను తొలగించడానికిగాను కేవలం శాంతిభద్రతల రక్షణకోసం పట్టుదల వహించడం చాలదు ఉత్పత్తిని అధికం చేయడానికి అన్ని పార్టీలు తోడ్పడే విధంగా ప్రభుత్వం ఒక నూతన వాతావరణం సృష్టించాలి." అని కుంజ్రూ అన్నారు.

తర్వాత వివిధ రాష్ట్రాలలో చేయబడిన శాంతి రక్షణ చట్టాలను, వాటిక్రింద ప్రభుత్వోద్యోగులకు యివ్వబడిన అసాధారణాధికారాలను గురించి ఆయన వివరించారు. శాంతి భద్రతల రక్షణ ప్రభుత్వ విధియని, దేశంలో ముఖ్యంగా కొన్ని రాష్ట్రాలలో అత్యవసర పరిస్థితులున్నమాట నిజమే నని ఆయన పేర్కొన్నారు. అయినా ఈ శాంతిరక్షణ చట్టాలపట్ల ప్రజలలోకల అసంతృప్తిని గమనించకుండా వుండటానికి వీలులేదని అన్నారు.

ఈశాంతి రక్షణచట్టాలు చాలా తీవ్రంగానూ, అనవసరమైనవిగాను, ప్రజల హక్కులకు భంగకరంగాను వున్నాయని పండిట్ కుంజ్రూ పేర్కొన్నారు.

కామన్‌వెల్తులో వుండటానికి ఇండియా నిశ్చయించినందుకు ఆయన హర్షించారు. ఇందు వలన ఇండియాకు స్వీయ పురోభివృద్ధిని సాధించడమే కాక, ప్రపంచశాంతి స్థాపనకుకూడా తోడ్పడగలుగుతుందని ఆయన అన్నారు. ఈ ఒడంబడిక అంతర్జాతీయంగా ఇండియా ప్రతిష్టను ఇనుమడింప జేసిందని, ఉన్నతాదర్శాలు ప్రాతిపదికగాగల ఈ విధానం వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా వున్నదని ఆయన చెప్పారు.

ఇండియాలో సంస్థానాల విలీనకరణ కార్యక్రమం దాదాపు పూర్తి అయినందుకు ఆయన సంతృప్తి వెలిబుచ్చారు, కాని ఇందువల్ల, రెండు ప్రధాన సమస్యలు ఉద్భవించినవని, వీటిని పరిష్కరించడానికి వెంటనే శ్రద్ధవహించాలని చెప్పారు. మొదటిది, సంస్థానాల యూనియన్లలో వివిధవర్గాల మధ్య నాయకత్వం కోసం ఏర్పడుతున్న పోటీ, రెండవది వీటిలో శిక్షణ అనుభవంగల సివిల్ అధికారుల కొరత. ఈ రెండవ సమస్య కొంతవరకు రాష్ట్రాలలోకూడా కలదని, నీతిమంతులు, సమర్థులయిన పరిపాలనాధికారులను తయారుచేయవలసిన అవసరం చాలా కలదని ఆయన వివరించారు. ఇక వివిధ వర్గాలమధ్య పోటీలు ప్రభుత్వ విధానంపట్ల భిన్నాభిప్రాయాలుండటం వలన ఏర్పడటంలేదు. స్వార్థపరత్వం, వ్యక్తిగత ద్వేషాలు కారణంగా ఈ స్పర్ధలు ఏర్పడటం విచారకరమని పండిట్ కుంజ్రూ అన్నారు. ఈ చిక్కులను పరిష్కరించడానికి సర్దార్ పటేల్ సర్వశక్తుల ప్రయత్నిస్తున్నారు. సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడినప్పుడే దేశానికి భవిష్యత్తుకలదని సంస్థాన ప్రజలు గుర్తించినప్పుడే దానికొక పరిష్కారమార్గం కన్పడగలదని ఆయన పేర్కొన్నారు.

"దేశంలో ప్రబలుతున్న అవినీతిని గురించి ఎన్నో ఫిర్యాదులు చేయబడుతున్నాయి. ఉన్నత పదవులలో వున్న వారిపైకూడా అవినీతికి సంబంధించిన ఆరోపణలు చేయబడుతున్నాయి జాతీయ ప్రభుత్వం అమలులోకిరాగానే అవినీతి అంతరించి పోతుందని భావించాము. కాని, ఈ అవినీతిని క్రమంగా మూలచ్ఛేదం చేయడంగాని, తగ్గించటంగాని జరుగలేదని చెప్పారు. మద్రాసు, బీహారు రాష్ట్రాలలో ఈ సందర్భంలో కాంగ్రెసు పూర్వాధికారులు విచారణలు జరిపిస్తున్నందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు. మంత్రులపై కావించబడిన ఆరోపణలు నిష్కారణాలని రుజువౌతుందని తాము ఆశిస్తున్నామనిచెప్పారు. అలాకాకుండా ఆవశ్యకతకూడా విచారణ కొనసాగించవలసిన అవసరం వచ్చినప్పుడు ఉన్నత సాంప్రదాయాలు నిలబెట్టడంకోసం తగిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

ఉద్యోగస్థుల నియామకం సందర్భంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారాలు పరిమితం చేయబడుతున్నాయని, అధికారులు, అనధికారులు కూడా తమవారికి వుద్యోగాలు యివ్వాలని కమిషన్ సభ్యులను ఒత్తిపెడుతున్నట్లు తెలుస్తున్నదని అన్నారు. ఏ పార్టీ అధికారంలో వున్నా రాజకీయంగాకాని, మతపర విభాగంకాని పక్షపాతం లేకుండా పరిపాలన కొనసాగాలంటే ఈ దురలవాటును వెంటనే అరికట్టాలని పండిట్ కుంజ్రూ హెచ్చరించారు.

ఇటలీలో ఉద్రిక్త పరిస్థితి

కార్మికుల సమ్మె ఫలితం

రోమ్, జూన్ 13 —

ప్రస్తుతం సమ్మె సాగిస్తున్న దాదాపు 15 లక్షల మంది వ్యవసాయ కూలీలకు సానుభూతి సూచకంగా దేశం మొత్తంలో కార్మికులు 24 గంటల సేపు సమ్మె సాగించవలెనని కార్మిక సమాఖ్య ప్రకటించినందున నేడు ఇటలీలో ఉద్రిక్తపరిస్థితి ఏర్పడింది.

ప్రత్యేక నియోజక వర్గాల రద్దు

ఒరిస్సా ముస్లిముల ఆమోదం

కటక్, జూన్ 11 —

శాసనసభలలో స్థానాల కేటాయింపును రద్దు చేసినందుకు రాజ్యాంగపరిషత్తుకు హృదయపూర్వకంగా అభినందిస్తూ నేడిచ్చట జరిగిన అఖిల ఒరిస్సా ముస్లిం మహాసభలో ఒకతీర్మానం ఆమోదించారు.

సభకువచ్చిన 250 మంది ప్రతినిధులలో లోగడ ముస్లింలీగ్ నాయకులైనవారు చాలామంది వున్నారు. బీహారు మంత్రి డాక్టర్ సయ్యద్ మహమ్మద్ రాని కారణంచే ఒరిస్సా ప్రధాని శ్రీ హరికృష్ణ మెహతాబ్ సభకు అధ్యక్షత వహించారు.

స్వతంత్ర భారతదేశం భవిష్యత్తును రూపొందించడంలో ప్రతి ముస్లిం పాల్గొనాలని తీర్మానంలో కోరారు. తమరాజకీయ,ప్రజాస్వామిక హక్కుల రక్షణ కోసం ముస్లిములంతా కాంగ్రెసులో చేరాలనీ, జమైత్ ఉలేమా సంస్థతో దృఢసంబంధాలు ఏర్పరచుకోవాలని మరొక తీర్మానంచేశారు.

స్థానాల కేటాయింపు పద్ధతి అల్ప సంఖ్యాకులకే హానికరమని, ఇండియాలో వివిధ జాతులు శాంతియుతంగా జీవించాలంటే పరస్పర సహనం అత్యవసరమని శ్రీ హరికృష్ణ మెహతాబ్ అధ్యక్షోపన్యాసంలో చెప్పారు. అల్పసంఖ్యాకులు దేశ పరిపాలనలోను, ఇతర అభివృద్ధి కార్యక్రమాలలోను పాల్గొనేవిధంగా అధిక సంఖ్యాకులు ప్రవర్తించాలనికోరారు. అల్పసంఖ్యాకుల అవిశ్వాసానికి తావులేకుండా నూతన సంప్రదాయాలు నెలకొల్పడానికి కాంగ్రెసు సంస్థ ప్రయత్నించాలని ఆయన పేర్కొన్నారు.



"నేను ముందు"-"నేను ముందు"
అని పోటీపడుతున్నారు
హమామ్ సబ్బుతో
నిత్య స్నానమునకు



హమాం సబ్బు
టి టాటా ఆయిల్ మిల్స్ కం., లిమిటెడ్

MYERS

పోటీలేని నీటి సరఫరా

మీ నీటికొరత సమస్య లన్నిటినీ మెయర్స్ పంపు తీరుస్తుంది దానికదే ఆయిలింగ్ చేసుకొని, స్టాక్ అయి ఆగిపోదు. ఎల్లవేళల తగుమాత్రం ఒత్తిడిలో నీరు సరఫరా చేస్తుంది.



AUTOMATIC ELECTRIC PUMP

DEEP WELL

WATER SUPPLY SPECIALISTS LIMITED
23-34 Second Line Beach, Madras
Telephone 4836
Telegram: PUMPMEN

మద్రాసు ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతి నిర్మూలన కృషి

గత ఫిబ్రవరిలో 250 మందిపై కేసులు: 10 మందికి శిక్షలు

మద్రాసు, జూన్ 13—

1949 వ సంవత్సరం ఫిబ్రవరిలో మొత్తం 250 మంది ప్రభుత్వోద్యోగులు అవినీతి, లంచగొండితనాలకు ఒడిగట్టినట్లు ప్రభుత్వం జరిపిన దర్యాప్తులవల్ల తేలింది.

ఈ సంఖ్యలో అంతకు ముందు మాసాంతం నాటికి కేసుల విచారణ ఇంకా పూర్తి కాని పుద్యోగులు కూడా వున్నారు.

పైన పేర్కొనబడిన మొత్తం 250 మంది ప్రభుత్వోద్యోగులలో ను 16 మంది మీద మోపబడిన నేరాలు ఋజువు కానందున వారిపై కేసులు కొట్టివేయబడ్డాయి. ఆ నెలాఖరు నాటికి 224 మంది కేసులపై ఇంకా విచారణ కొనసాగుతున్నది.

తక్కిన 10 మంది అవినీతి, లంచగొండితనాలకు ఒడిగట్టినట్టు స్పష్టంగా, సులభంగా నిరూపించబడింది.

వీరికి తగు శిక్షలు విధించబడ్డాయి కూడా.

ఈ పది మంది పేర్లు, వారి ఉద్యోగాలు వారికి విధించబడిన శిక్షలు ఈ క్రింద యివ్వబడుతున్నవి:

ఎస్. వి. నీలకంఠ అయ్యర్ (హెల్త్ ఇన్స్పెక్టర్, మంజేరి)—జీతం తగ్గించబడింది.

కె. రామమూర్తి (సబ్-ఇన్‌స్పెక్టర్, కోసూరు గుంటూరు జిల్లా)—డిస్మిస్ చేయబడ్డాడు.

ఎ. వి. జాన్సెన్ (పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్)—డిస్మిస్ చేయబడ్డాడు.

వై. అప్పయ్యనాయుడు (పోలీసు ఇన్స్పెక్టర్, గురజాల సర్కిల్)—డిస్మిస్ చేయబడ్డాడు.

కానిస్టేబులు వడదన్ నాయుడు (దక్షిణ ఆర్కాటుజిల్లా)—డిస్మిస్ చేయబడ్డాడు.

వటరాజన్ (కానిస్టేబుల్, రామ్నాడ్ జిల్లా)—డిస్మిస్ చేయబడ్డాడు.

కానిస్టేబుల్ మైలసామి (కోయంబత్తూరు జిల్లా)—ఉద్యోగం నుంచి తొలగించబడ్డాడు.

ఎ. ముద్దుకృష్ణదాస్ (పెర్మనెంట్ లోయర్ డివిజన్ గుమాస్తా, ఆక్టింగ్ స్టేషనరీ సబ్-మేజిస్ట్రేట్, తిరునెల్వేలిజిల్లా) - డిస్మిస్ చేయబడ్డాడు.

ఎ. సుబ్రహ్మణ్యచెట్టి (వైర్మన్, కలపాటి) - డిస్మిస్ చేయబడ్డాడు.

వి మునిస్వామి (మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్) - రెండు సంవత్సరాల వరకు ఇంక్రిమెంటు నిలిపి వేయబడింది.

ఢిల్లీ కోర్టులో లోహియా వాజ్మూలం

ఊరేగింపు జరపడానికి బాధ్యత తనదేనని ఒప్పుదల

న్యూఢిల్లీ, 13—

"నేను ఢిల్లీ నగర మేజిస్ట్రేట్ కోర్టులో డాక్టర్ రామమనోహర్ లోహియా, మరి 44 గురు సోషలిస్టులు "గత మే 25 వ తేదీని నేపాలిస్ రాయబారి కార్యాలయానికి అభిముఖంగా ఊరేగింపును బయలుదేర తీసినట్లు అంగీకరిస్తూ, అందుకు బాధ్యత యావత్తు తమదేనని ఒప్పుకొంటూ" ఒక సంయుక్త వాజ్మూలాన్ని దాఖలు చేశారు.

(యు. పి. ఐ.)

వాణిజ్యపు పన్నుల పరిశీలక సంఘం నియామకం

మద్రాసు ప్రభుత్వం ఆలోచన

మద్రాసు, జూన్ 13—

వాణిజ్యపు పన్నులశాఖ నియమావళి సిద్ధంకాగానే వాణిజ్యపు పన్నుల విచారణ సంఘాన్ని నియమించే ప్రశ్నపై సమాలోచనలు జరగగలవని ఆర్థికశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేటి పుదయం మద్రాసు అసెంబ్లీ ప్రశ్నసమయంలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

ఈ నియమావళిని సిద్ధపరచడానికి ఒక ప్రత్యేకోద్యోగి నియమించబడుతాడని, ఉద్యోగులు, ఈ విషయంలో శ్రద్ధా సక్తులు గల ప్రజలూ తెలుసుకొనే నిమిత్తం నియమావళి ప్రచురించబడుతుందని ఆయన అన్నారు.

అమ్మకం పన్నువల్ల వచ్చిన ఆదాయం వివరాలను శ్రీ రెడ్డిగారు క్రిందివిధంగా వివరించారు.

"1939-40 లో తొలిసారిగా ప్రవేశపెట్టబడిన అమ్మకం పన్నురాబడి 30 లక్షల 99 వేలు. 1948-49 కి 13 కోట్ల రెండు లక్షలకు పెరిగింది సంవత్సరాలవారీ అమ్మకం పన్ను ఆదాయం వివరాలివి.—

1939-40 లో 33 లక్షల 99 వేలు 1940-41 లో 71 లక్షలు. 1941-42 లో 67 లక్షలు 1942-43 లో 89 లక్షలు. 1943-44 లో 249 లక్షలు. 1944-45 లో 523 లక్షలు 1945-46 లో 602 లక్షలు. 1946-47 లో 746 లక్షలు. 1947-48 లో 1,302 లక్షలు."

శ్రీ రాఘవయ్యగారు:—"అమ్మకం పన్నువల్ల ప్రజలకు చాలానష్టం కలుగుతున్నట్లు ఏ జీటా అది అభివృద్ధి కావడంవల్ల స్పష్టం కావడంలేదా?"

సమాధానం:—"అమ్మకం పన్ను పెక్కు సంవత్సరాలుగా అమలులో వున్నది. ప్రజలు దానిని చెల్లించడానికి అలవాటు పడ్డారు కూడా."

శ్రీ నటేశన్:—"అమ్మకం పన్నుద్వారా మరింత ఆదాయం అవసరమని ఆర్థికమంత్రి భావించడానికి కారణం?"

సమాధానం:—"నేను లోగడ బడ్జెటు ప్రసంగంలో పేర్కొన్నట్టు నాలుగుకోట్ల రూపాయల లోటు రావడం సంభవం గనక."

శ్రీ జి. రాజమన్నార్ చెటి:—"అన్ని రాష్ట్రాలలోను అమ్మకం పన్ను ఒకేవిధంగా వుండాలని ఇండియా ప్రభుత్వం సూచించిందా?"

సమాధానం:—"ప్రస్తుతం రాష్ట్రాలలో విధించబడిన అమ్మకంపన్ను సవ్యంగాలేదని ఇండియా ప్రభుత్వం సూచించలేదు. కాని, మరికొన్ని సూచనలు చేసింది. దానికి రాష్ట్రప్రభుత్వాలు పంపిన సమాధానాలను పరిశీలిస్తున్నదికూడా."

మిస్టర్ హమీద్‌ఖాన్:—"మద్య పాన నిషేధంవల్ల కలిగిన 18 కోట్ల నష్టాన్ని ప్రభుత్వం ఎప్పట్లో పూర్తి చేస్తుందో చెబుతారా?"

సమాధానం:—"అది ఎప్పటికి సాధ్యమో కచ్చితంగా చెప్పలేను. ఇప్పుడు విధించదలచిన అదనపు పన్నులవల్ల కలిగే రాబడి ఒక కోటి మాత్రమే. మద్యపాన నిషేధంవల్ల కలిగిన నష్టాన్ని పూర్తిగా పూరించడానికి ఇంకా అమ్మకం పన్ను విధింపును సవరించవలసివుంటుంది."

శ్రీ డి. వి. రామస్వామి:—"అమ్మకం పన్ను శాఖ సిబ్బంది ఖర్చెంతంది?"

సమాధానం:—"రెవిన్యూశాఖ సిబ్బందిఖర్చుతో పోల్చిచూస్తే చాలా తక్కువే."

మిస్టర్ హమీద్‌ఖాన్:—"మరింత రాబడికోసం న్యాయమైన మరొకమార్గాన్ని ఆర్థిక మంత్రి ఆలోచించలేదా?"

సమాధానం:—"మార్గాంతరాలు కూడా వున్నాయి. వాటిని త్వరలో ప్రతిపాదిస్తాను."

పన్నుల ఎగవేతను అరికట్టడం నిమిత్తం ప్రభుత్వంవారు వ్యాపార పరిస్థితులను సూక్ష్మాతిసూక్ష్మంగా పరిశీలించడానికి ఏర్పాట్లు చేయాలని శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగారు చేసిన సూచనకు సమాధానంగా ఈ పరిశీలనకు మిక్కిలి నైపుణ్యం కావాలని, అయినా ఆయన సూచనను పరిశీలిస్తామని మంత్రి అన్నారు.

1948-49 లో అమ్మకం పన్నువల్ల రాబడి 1,302 లక్షలని, (13 కోట్ల, రెండు లక్షలు) 1949-50 బడ్జెట్ అంచనాల ప్రకారం 1227 లక్షలని శ్రీ ఎ. నటేశన్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

మద్రాసు చక్కెర ఫ్యాక్టరీల కంట్రోలు బిల్లు

అసెంబ్లీకి సెలెక్టు కమిటీ నివేదిక

మద్రాసు, జూన్ 13—

1948 వ సంవత్సరపు మద్రాసు పంచదార ఫ్యాక్టరీల కంట్రోల్ బిల్లును గురించి చర్చించు నిమిత్తం నియమించబడిన సెలెక్టు కమిటీ తన నివేదికను అసెంబ్లీకి సమర్పించింది.

చక్కెర పరిశ్రమతో సహా తక్కిన అన్ని పెద్ద పరిశ్రమలపైన కూడా ఇండియా ప్రభుత్వానికే కంట్రోల్ వుండాలను ఒక బిల్లు ప్రతిపాదించబడుతున్నప్పటికీ సెలెక్టు కమిటీ తన పరిశీలనకై పంపబడిన మద్రాసు బిల్లుపై చర్చను కొనసాగించడానికే నిశ్చయించినట్టు తెలుస్తున్నది.

బిల్లుపై సమగ్ర చర్చలను జరిపినమీదట 1938 వ సంవత్సరపు యు. పి. చక్కెర ఫ్యాక్టరీల చట్టంలో పేర్కొనబడినట్లు ఒక సలహా సంఘం నియమించబడాలని, చెరకు పంటదార్లతో చెరకు అమ్మకానికి సంబంధించి ఒక ఒడంబడిక చేసుకోబడాలని, ప్రత్యేకంగా ప్రకటించబడిన ప్రాంతాలలో చెరకు వినియోగంపైన, అమ్మకంపైన పన్ను విధించాలని ఈ కమిటీ సిఫార్సు చేయడానికి నిశ్చయించినట్టుకూడా తెలుస్తున్నది.

సెకండరీ స్కూల్సుకు పాఠ్య పుస్తకాలు

ఈ నెలలోగా గెజెట్ ప్రకటన

మద్రాసు, జూన్ 13—

ఎలిమెంటరీ స్కూల్సుకు పనికివచ్చే పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం యిప్పట్లో ప్రచురించదని, లభ్యమైన పుస్తకాలనే పాఠ్యపుస్తకాలుగా నిర్ణయించుకోవచ్చునని ప్రభుత్వం స్థానిక సంస్థలకు తెలియపరచింది.

సెకండరీ తరగతులకు కొత్త సిలబస్ ప్రకారం రచించబడిన పుస్తకాలపేర్లను పాఠ్యగ్రంథ నిర్ణాయక సంఘంవారు ఈ నెలలోగా గెజెట్‌లో ప్రకటించగలరని కూడా ప్రభుత్వం ఈ సందర్భంలో పేర్కొన్నది.

ఇతోధికంగా సిల్కు ఉత్పత్తి

బెంగుళూరు, జూన్ 13—

సిల్కు ఉత్పత్తి రెట్టింపుచెయ్యడానికి, ముడిసిల్కుధర తగ్గించడానికి తుది సూచనలు చేసే నిమిత్తం సెంట్రల్ సిల్కుబోర్డుకు చెందిన టెక్నికల్ డెవలప్‌మెంటుకమిటీ జూలై ఐదవ తేదీని న్యూఢిల్లీలో సమావేశ మౌతున్నది. ఈ కమిటీచేసే సూచనలను ఆమోదించే నిమిత్తం సిల్కు బోర్డుకుచెందిన స్థాయిసంఘం మరి రెండు రోజులలో సమావేశ మౌతుంది.

ఆంధ్రదేశ పంచాయితీల మహాసభ

జూన్ 21 వ తేదీని

మద్రాసు, జూన్ 13—

ఆంధ్రదేశ పంచాయితీల మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"ఆంధ్రదేశ పంచాయితీల మహాసభ రాజమండ్రిలో ఈ నెల 21 వ తేదీని జరపడానికి నిశ్చయించబడింది. మహాసభకు అధ్యక్షత వహించడానికి కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు, మహాసభకు ప్రారంభోత్సవం చెయ్యడానికి మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు అంగీకరించారు. పంచాయితీలవారు తమ ప్రతినిధులను మహాసభకు పంపడానికి స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ అనుమతించారు.

"అన్ని పంచాయితీలు తమ ప్రతినిధులను పంపవలసిందిగా కోరుతున్నాను."

డిటెన్యూల విడుదలకు ఉత్తరువు

మద్రాసు, జూన్ 12—

మద్రాసు ప్రజా శాంతిరక్షణచట్టం కింద డిటెన్షన్‌లో వుంచబడిన శ్రీ రుద్రరాజు సీతారామరాజు అనే చిన్నిబాబుగారిని (పశ్చిమ గోదావరిజిల్లా), మరి నలుగురిని విడుదల చెయ్యవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

"ఇండియా సైన్యం ప్రబలతరం కావాలి"

పూరీలో జనరల్ కరియప్ప వివరణ

పూరీ, జూన్ 12—

సామరస్య పూర్వక సంప్రతింపులద్వారా మానవారిష్టదాయకములైన అంతర్జాతీయ వివాదాలు పరిష్కరించబడి, ప్రపంచంలో సుస్థిరశాంతి నెలకొనే పర్యంతం మన దేశానికి ఒక ప్రబలతరమైన, అరిజన దుర్నిరీక్ష్యమైన సైన్యం వుండడం అత్యంత అవసరమని ఇండియా సర్వ సేనాని జనరల్ కె. యం. కరియప్ప నేడిక్కడ ఉద్ఘాటించారు.

నేడిక్కడ సర్వసేనాని గౌరవార్థం ఒరిస్సా ప్రధాని ఏర్పాటు చేసిన విందులో ఒరిస్సా ప్రజల తరఫున సమర్పించబడిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ జనరల్ కరియప్ప పై విధంగా వివరించారు.

ఒరిస్సా గవర్నర్ మిస్టర్ ఆసఫాలీకూడా ఈ విందుకు హాజరైనారు.

ఇక్కడకు రాగానే జనరల్ కరియప్పకు ఒరిస్సా మిలిటరీ పోలీసుకు చెందిన ఒక పటాలం సైనికవందనం సమర్పించింది

ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నారు:

"పై దేశాలవారు దండెత్తినా జయించకుండా దేశాన్ని రక్షించడమే సైన్యానికి పరమలక్ష్యం అత్యవసర పరిస్థితులలో సివిలియన్ ప్రభుత్వం కోరినప్పుడెల్లా దేశంలో శాంతి భద్రతల రక్షణకై కూడా సైన్యం తోడ్పడుతూవుంటుంది."

చిల్కా సరస్సును నౌకాదళ పరిశోధనా కేంద్రంగా నిర్మించి, ఒరిస్సాలో ఒక కంటోన్మెంటునుకూడా స్థాపింపజేయవలసిందని సన్మానపత్రంలో చేయబడిన విజ్ఞప్తికి జవాబు చెబుతూ జనరల్ కరియప్ప ఇలా అన్నారు.

"చిల్కా సరస్సును నౌకాదళ పరిశోధనా కేంద్రంగా నిర్మించవలసిన ఎని ఇండియా నౌకాదళ యోచించవలసినది. ఈ విషయాన్ని నేను నౌకా శాఖవారికి తెలియజేస్తాను.

"ఉత్కళ, సదర్న్ కమాండ్ల రక్షణ స్థావరాలు ఒకదానికొకటి చాల దూరదూరంగా వున్నమాట నిజమే. కనుక, ఒరిస్సాలో ఏదో ఒక ప్రాంతంలో, ఈ రెండుకమాండ్లకు మధ్య మార్గంలో, ఒక సైనిక స్థావరాన్ని స్థాపించవలసిన అవకాశాలను గురించి యోచిస్తాను. అయితే దీనికి కొంతవ్యవధి అవసరం.

"ప్రకాశజాలంలో క్రమశిక్షణను పెంపొందింపజేసే నిమిత్తం సివిలియన్ పటాలాలకు సైనిక శిక్షణ యివ్వబడుతున్నది. ఇటి సైనిక శిక్షణ కేంద్రాలను ఇండియాలో ప్రస్తుతానికి 14 పట్టణాలలో ప్రారంభించాము. ప్రజలుకూడా ఈ విధానంపట్ల అమితోత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. కటక్‌లోను, పూరీలోను కూడా ఇట్టి సైనిక శిక్షణ కేంద్రాలను ప్రారంభించడానికి ఉత్తర్వు చేయదల్చుకున్నాను.

"పూర్వకాలంలో ఒరియా సైనికులు మంచి యుద్ధ నిపుణులని పేరుపొందారు. అయితే, నేటి ఒరియావాసులలో ఆ శౌర్యప్రతాపాలు అంతగా కానరావడంలేదు. సైనికులుగా వుండదగినలక్షణాలుగల ప్రతివ్యక్తికి సైన్యంలోచేరి తన ధైర్యసాహసాలను నిరూపించుకొనడానికి నేను అవకాశం కల్పించబడింది. ఈ అవకాశాన్ని పురస్కరించుకొని ఒరియాలు తమ జాతికి సహజమైన వీరప్రతాపలక్షణాలను నిరూపించుకొనగలరని ఆశిస్తున్నాను"

ఇండియా సర్వసేనాని జనరల్ కరియప్ప నేటి మధ్యాహ్నం ఒక స్పెషల్‌ట్రెయిన్‌లో భువనేశ్వర్‌నుంచి ఇక్కడకువచ్చారు. సెషన్‌లో ఒరిస్సా గవర్నర్ కార్యదర్శి ఆయనకు స్వాగతమిచ్చారు.

ఒరిస్సా ప్రధాని శ్రీ హరికృష్ణ మెహతాబ్ ఈయన గౌరవార్థం నేటిసాయంకాలం ఇక్కడ తేనేటివిందు చేశారు.

జనరల్ కరియప్ప జూన్ 14 వ తేదీవరకు పూరీలో వుంటారు.

'సైనికులకు రాజకీయాలతో సంపర్కం తగదు'

సన్మాన సభలో స్పష్టీకరణ

జబ్బల్పూర్, జూన్ 12—

సైనికుల క్రమశిక్షణకు, ప్రభుత్వంపట్ల వారు ప్రదర్శించే భక్తి విశ్వాసాలకు భంగం కలగకుండా వుండాలంటే సైనికవర్గాలను రాజకీయాలతో ఎట్టి సంబంధంలేకుండా దూరంగావుంచడం అత్యంత అవసరమని ఇండియా సర్వసేనాని జనరల్ కరియప్ప నిన్న ఇక్కడ తన గౌరవార్థం ఏర్పాటు చేయబడిన సన్మానసభలో స్పష్టంచేశారు.

జబ్బల్పూర్ కంటోన్మెంటు బోర్డువారు తనకు సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానమిస్తూ, జనరల్ కరియప్ప ఇంకా ఇలా అన్నారు:

"నేను సైనికుడను మీ సేనకై నేనిక్కడకు వచ్చాను.

"సైనికులను సివిలియన్‌లతో కలిసిమెలిసి యథేచ్ఛగా తిరగనిచ్చి, వారు రాజకీయాలలో కూడా పాల్గొనడానికి అనుమతించినట్టయితే వారి క్రమశిక్షణకు, ఆరోగ్యానికి, ప్రభుత్వంపట్ల భక్తి విశ్వాసాలకు భంగం కలుగుతుందనడానికి సందేహంలేదు. కనుక, ఇది దేశక్షేమానికి, రక్షణ స్థావరాలకి అస్వాభావికంగా పరిణమించకమానదు. కనుక, సైనిక దళాలను ప్రజాసామాన్యంతో ఎట్టిసంపర్కం లేకుండా ఆ కంటోన్మెంటు ప్రాంతాలను దాటిపోకూడదని శాసించడం మిక్కిలి అవసరం"

ఇండియా సర్వసేనాని నేటిఉదయం ఇక్కడనుంచి విమానంలో పూరీకి బయలుదేరి వెళ్లారు.

క్వెట్టా, జూన్ 11—

బెలూచిస్థాన్‌లో పాకిస్థాన్ గవర్నర్ జనరల్ ఏజెంటుకు సలహాదారులుగా నియమించబడిన మిస్టర్ ఖాజీ మహమ్మద్ ఈసా, సర్దార్ నూర మహమ్మద్ గోలా నేడు ప్రమాణస్వీకారం చేశారు. బెలూచిస్థాన్ కౌన్సిల్ సభ్యులు 15 మంది కూడా నేడే ప్రమాణస్వీకారం చేయవలసియున్నది కాని, మరికొన్నిరోజులవరకు యిది వాయిదా పడింది.

"మద్రాసుకు ఉపమంత్రుల, పార్లమెంటరీ కార్యదర్శుల నియామకం ఇంతలో లేదు"

—అసెంబ్లీలో ప్రకటన

మద్రాసు, జూన్ 13—

పార్లమెంటరీ కార్యదర్శులనుగాని, డిప్యూటీ మంత్రులనుగాని నియమించాలని ప్రస్తుతం మద్రాసు ప్రభుత్వం ఆలోచించడంలేదని నేడు మద్రాసు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ సభానాయకుడు మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అన్నారు.

1949-50 బడ్జెట్టు ఆమోదం పొందిన తర్వాత ప్రారంభమైన తొలిసమావేశం ఇది. అసెంబ్లీ నేడు సభ్యులతో క్రిక్కిరిసి పోయింది. కొత్త ఆహారశాఖ మంత్రి మిస్టర్ రోషే విక్టోరియాతో సహా 12 మంది మంత్రులు 11 గంటలవ్వేళకే హాజరయ్యారు. పలువురు ఎం. ఎల్. ఎ. లు కొత్తమంత్రిని హస్తస్పర్శచేసి అభినందించారు.

మద్రాసు యూరోపియన్ వ్యాపారుల ప్రతినిధి మిస్టర్ ఎచ్. ఐ. కోర్మాక్ శాసన సభ్యుడుగా ప్రమాణ స్వీకారంచేశారు.

"పార్లమెంటరీ సెక్రటరీలనైతేనేమి, ఉపమంత్రులనైతేమి నియమించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? అలా నియమించే పక్షంలో వారి వారి విధులు బాధ్యతలు మున్నగువాటిని ప్రధాని తెలియపరుస్తారా?" అని మిస్టర్ రజాఖాన్ ప్రశ్నించారు.

ప్రధాని పక్షాన ఆర్థికశాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సమాధానమిస్తూ, పార్లమెంటరీ సెక్రటరీలనుగాని, ఉపమంత్రులను గాని నియమించాలనే పలోచన ప్రభుత్వానికి ప్రస్తుతం లేదని, అలాంటప్పుడు వారి విధులు బాధ్యతలు మున్నగువాటి వివరణ ప్రశ్నే ఉదయించదని అన్నారు.

శ్రీ వి. వి. నటేశ మొదలియార్:—పార్లమెంటరీ కార్యదర్శులను నియమించే సంభవం కొంతకాలం తర్వాతనైనా కలదా?

సమాధానం:—అలాంటి సంభవం ఎప్పుడూ వున్నది.

"ప్రాన్సుకన్నా మెరుగే"

చెన్నరాష్ట్రంలో మంత్రివర్గాల మార్పులు గురించి ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా వ్యాఖ్య

తూత్తుకుడి, జూన్ 14—

గడచిన బుధవారం రాత్రి తూత్తుకుడి పట్టణ కాంగ్రెస్ సంఘం తనకు చేసిన సన్మానంలో ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా మాట్లాడుతూ చెన్నరాష్ట్రానికి ఏటేటా కొత్తమంత్రివర్గాలు ఏర్పడడం గురించి ప్రస్తావించారు.

"ఇట్టి మార్పు వాంఛనీయం కాదు. అయితే ప్రాన్సుకంటె మనం మేలే. అక్కడ నెలకొక మంత్రివర్గం మారుతున్న"దని ఈ సందర్భంలో పేర్కొన్నారు.

ప్రత్యేక రాష్ట్రాలకై జరుగుతున్న ఆందోళన గురించి ప్రస్తావిస్తూ యిలా అన్నారు:

"మననుంచి వీడిపోవలెననే ఆంధ్రులు కోరుతున్నారు. ఇందుకు మనం విచారించ నవసరం లేదు. మన చెంతనున్నంతకాలం వారితో మనం స్నేహభావంతో ప్రవర్తించాలి. మలయాళీలు, కన్నడులుకూడా ప్రత్యేక రాష్ట్రాలకై ఆందోళన సాగిస్తున్నారు. వారి వాంఛితాలను ప్రభుత్వం మన్నించక పోయినట్లయితే, మైనారిటీల పట్ల అలక్ష్యం చూపబడుతున్నదన్న నిందరాగలదు."

విచక్షణ లేకుండా సమాన హక్కులు

మానవస్వత్వాల సంఘంచే కొత్త సూత్రం ఆమోదం

లేక్‌సక్సెస్, జూన్ 11—

ఇండియా ప్రతినిధి శ్రీమతి హంసామెహతా ప్రతిపాదనకు సమ్మతినే మానవస్వత్వాలకు సంబంధించిన ప్రణాళికలో ఒకే ముఖ్య సూత్రాన్ని మానవస్వత్వాల సంఘం నేడు ఆమోదించిందని రాయిటర్ ఆని ఇండియావిలేఖరి వ్రాస్తున్నాడు.

శ్రీమతి హంసామెహతా ప్రతిపాదించిన తీర్మానం పాఠమిది.

"ఈ ప్రణాళికలో పేర్కొనబడిన హక్కులు, స్వాతంత్ర్యాలు జాతి మత వర్ణ భాషావిచక్షణలతోగాని, మరే ఇతర విచక్షణలతోగాని నిమిత్తం లేకుండా అందరకు చెందాలి.

"ఈ విచక్షణపరంగా ఎట్టి ముటములు యెవరిపైన జరగకుండా, యెట్టి ఆగ్రహానికి పాలుగాకుండా తగురక్షణ నివ్వాలి."

ఈ వ్యాసానికి అనుకూలంగా 11 రాజ్యాలు ఓటు వేశాయి. ఒక్క రాజ్యం వ్యతిరేకంగా ఓటు చెయ్యలేదు.

నేపాల్‌లో ఇండియా రాయబారి

పాట్నా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవిని పరిత్యజించబోడట

పాట్నా, జూన్ 13—

నేపాల్‌లో ఇండియా రాయబారిగా నియమించబడిన సర్ సి. పి. ఎన్. సింగ్ తన పాట్నా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షపదవిని వదులుకొనదలచలేదని తెలుస్తున్నది. ఆయన ఏకకాలమందే రెండు పదవులను నిర్వహించడానికి ఇండియా ప్రభుత్వం ఆమోదించినట్లు కూడా తెలుస్తున్నది సర్ సి. పి. ఎన్. సింగ్ బీహార్ అసెంబ్లీలో తన సభ్యత్వానికి రాజీనామా యియబోవటం కూడా.

(యు. పి. ఐ)

1 వ పెజి తరువాయి

శంకరరావుదేవ్ హామీ

ఒకరు బహిరంగంగా ఆరోపణలు చేసుకొనడం నాకు సమ్మతిగా గిట్టదు. ఇందువల్ల ఎవ్వరికీ ప్రయోజనంలేదు. పైగా కాంగ్రెస్ సంస్థకే కళంకం. సంస్థతోపాటు సభ్యునికికూడా కళంకం వస్తుంది.

ఎవరైనా ఆరోపణలు చెయ్యదలచినప్పుడు వాటిని విచారించేది ఏకాయివారు కాదని వ్రాస్తివారేనని గుర్తించుకోవలసింది. కాంగ్రెస్ వాదులకు నా మనవి. పార్టీ ఛత్రచాయ కింద వున్నప్పుడు బహిరంగంగా పరస్పర నింద తగదు. మాతృసంస్థకే తాను సాధక బాధకాలు విన్నవించుకోవాలి. పార్టీపట్ల వారికి అచంచల విశ్వాసం వుండాలి"

"ప్రకాశం మంత్రివర్గంపై కూడా ఆరోపణలు చెయ్యబడినవా? అని ప్రశ్నించగా "నా ఫైల్సుకే ఎరుక" అని అన్నాడు.

మంత్రులతో సమావేశం

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకర్‌రావ్ దేవ్ నేడు మద్రాసు ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజాను ఆయన ఇనలో కలుసుకున్నాడు.

గడిచిన రాత్రి మంత్రులు శ్రీ కె. మీనన్, శ్రీ నీలం సంజీవరెడ్డిగారు గెస్టుహౌసులో శ్రీ శంకరరావ్ దేవ్‌ను దర్శించారు.

మంగళవారంనుంచి ఆయన (కాంగ్రెస్ కార్యదర్శి విచారణ ప్రారంభిస్తారు.

అసెంబ్లీలో ప్రస్తావన

మద్రాసు, జూన్ 13—

కొందరు మంత్రులపై శ్రీ టి. ప్రకాశంగారు చేసిన ఆరోపణలను గురించి నేడు అసెంబ్లీ సమావేశంలో చాలా ప్రశ్నలు వచ్చినవి.

శ్రీరామస్వామిరెడ్డియార్ మంత్రివర్గంలోను, ప్రస్తుత మంత్రివర్గంలోను సభ్యులైన కొందరు మంత్రులపై చేయబడిన ఆరోపణలతో కాంగ్రెసు అధ్యక్షునికి శ్రీ టి. ప్రకాశంగారు పంపించిన మెమోరాండమును ప్రధానికి కూడా అందజేయబడిందేమో వివరించవలసిందిగా మిస్టర్ మహమ్మద్ రజాఖాన్ ప్రశ్నించారు.

శ్రీ టి. ప్రకాశంగారు చేసిన ఆరోపణలను ప్రధాని పరిశీలించారో లేదో వివరించవలసిందని, మంత్రులపై జరిగిన ఆరోపణలను విచారించి, మంత్రుల గౌరవాన్ని కాపాడ్డానికి ఒక విచారణ సంఘాన్ని ప్రధాని నియమించగలరో లేదో తెలుపవలెనని, ఆ మెమోరాండం నకళ్ళు అసెంబ్లీ సమావేశంలో సభ్యులకందజేయబడానికి అవకాశం కలదేమో వివరించాలనికూడా అనుబంధంగా మరికొన్ని ప్రశ్నలను మిస్టర్ రజాఖాన్ వేశారు.

అసెంబ్లీలో అప్పుడు ప్రధాన మంత్రి కుమారస్వామిరాజా హాజరై వున్నప్పటికీ, ఆయన తరఫున ఈ ప్రశ్నలకు సభా నాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానమిస్తు మెమొరాండం ప్రధాన మంత్రికి అందజేయబడలేదని, అందుచేత అనుబంధ ప్రశ్నలకు అవకాశమే లేదని అన్నారు.

మిస్టర్ రజాఖాన్:— మీ రిచ్చిన సమాధానం మీ అభిప్రాయమా లేక ప్రధాని అభిప్రాయమేనా.

శ్రీ గోపాలరెడ్డి:—ప్రధాన మంత్రిని ఉద్దేశించి వేయబడిన ప్రశ్న. దానికివ్వబడిన సమాధానంకూడా ప్రధాని ఆమోదించినదే.

మిస్టర్ రజాఖాన్:—మంత్రులపై జరిగిన ఆరోపణలంటూ విపరీతంగా ప్రచారం చేయబడుతున్నవి కనుక అట్టి ఆరోపణలంటూ ఏవీ లేవని తెలియజేయడానికి ప్రభుత్వం ఒక ప్రకటన చేయరాదా?

శ్రీ గోపాలరెడ్డి:—అట్టి ఆరోపణలను ఇంతవరకు ప్రధానికి ఎవ్వరూ అందజేయలేదు.

ప్రభుత్వ సంస్థకు చెందిన కార్మికుల సమ్మె నిర్ణయం

హైదరాబాద్, జూన్ 13—

హైదరాబాద్ గవర్నమెంట్ డిస్టిలరీ వర్కర్స్ సర్వసభ్య సమావేశం నేడు యిక్కడ జరిగింది.

ప్రస్తుతానికి తమ జీతాలను, కరువు భత్యాన్ని హెచ్చించక పోయినట్లయితే జూన్ 25 వ తేదీ నుంచి సమ్మె ప్రారంభించాలని నేటి సభలో తీర్మానించబడింది.

ఒంగోలు, జూన్ 10—

ఒంగోలు హరిజన హాస్టల్ మేనేజర్ శ్రీ వి. సి. కేశవరావుగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు.

"ఒంగోలు హరిజన బాలుర వసతిగృహం 1948 జూలై నుంచి 27 గురు విద్యార్థులతో నడుపబడుతున్నది. ఈ వసతిగృహంలో పేద హరిజన విద్యార్థులకు ఉచిత భోజనవసతులు ఏర్పాటు చెయ్యబడుతున్నవి. ఈ సంవత్సరం పది మంది విద్యార్థులను అదనంగా చేర్చుకోవడానికి నిశ్చయించబడినది వసతిగృహంలో చేరదలచుకున్న హరిజన విద్యార్థులు అర్జీలను. హైస్కూలు సర్టిఫికేట్ లోగడ చదివిన తరగతి, గత సంవత్సరం వచ్చిన మార్కులు వగైరా వివరాలతో ఈ నెల 20 వ తేదీలోపుగా పంపుకోవలసియున్నాను."

ఆయుర్వేద

THE SEAL OF QUALITY

ఈ మార్కునే కోరండి

నమ్మకమైన, నాణ్యమైన మందులకు, చక్కని పుష్టి నివ్వగల లేహ్యాలకు ఇది చిహ్నం.

నిపుణుల పర్యవేక్షణ, ప్రధాన వైద్యుడు: ఆయుర్వేదరత్న శ్రీ మూరియల్ నారాయణన్ నంబిసాన్

ఉచితంగా పోస్టల్ సర్వీసు ద్వారా పంపే మా సలహాలను వినియోగించుకొండి

(ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ పూర్తిగా రహస్యంగా వుంచబడగలవు)

ముఖ్యమైన నగరాలలోను, ఇతర ప్రాంతాలలోను ఏజంట్లు కావాలి.

ది కొచ్చిన్ ఆయుర్వేదిక్ లేబొరేటరీస్ లిమిటెడ్

తిరుచూర్ - - - సౌత్ ఇండియా.

మీకు నచ్చిన

సాతీస్ మిల్క్ చాకొలెట్

సాతీ

బిస్కట్ & చాకొలెట్ కంపెనీ, లిమిటెడ్

పూనా - 2

నాయకుల ఫోటోలు

మహాత్మాగాంధి, నెహ్రూ, సుభాష్, పటేల్, రాజాజీ, పట్టాభి, ప్రకాశం, రంగా, బుద్ధుడు, కస్తూరిమాత, సరోజినీదేవి, రామకృష్ణ పరమహంస, వివేకానంద, టాగూరు, భారతి, లక్ష్మి, సరస్వతి, శివ, ఏసుక్రీస్తు మొదలైన లైఫు సైజు అనగా 20"×14" సైజు ఆర్టుపేపరుపైన గోల్డు బేక్ గ్రౌండుతో, ఏవైనా 8 కాపీలు రు. 6/- 25 కాపీలు రు. 13/- మా ఫోటోలన్నియు ఒకేమాదిరి, ఒకేరకము, ఒకేసైజులో ఉండును కావున యిండ్లయందు, షాపులయందు, ఆఫీసులలోను అలంకరించిన చాలా అందముగా కనబడును. ఇండియాలో నాయకులపైపు సైజు బస్టులు ప్రచురణ యిదే ప్రథమం. గోల్డెన్ పిక్చర్ కంపెనీ, 127, సింగన్నచెట్టి వీధి, చింతాద్రిపేట, మద్రాసు.

సుకుమార రసాయనం

సుఖ విరేచనముచేయును

శాంపెల్ ప్యాకెట్టు 0-2-6.

మార్తాండఆయుర్వేదవర్క్సు రాజమండ్రి.

ప్రకటన

"నా వద్దనుంచి" గ్రామకరణము, మునసబ్, సర్వేపరీక్ష పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను. నా పేర గుంటూరుకు వ్రాయకూడదు. బాలయర్తి నాగభూషణరావు. (S/o Late Lakshminarasimham) నాదేమ్ర గుంటూరు జిల్లా.

సత్వరపరిష్కారానికి, సహాయానికి నిదర్శనలు

నర్సాపురం, 7-6-1949.

A TOWER OF STRENGTH

ది స్టెర్లింగ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారికి న్యూఢిల్లీ.

ఆర్యా!

స్వర్గస్థులైన నా భర్తగారు 6411 నెంబరు పాలిసీకి సంబంధించిన రు. 4,741-0-0 పూర్తి పరిష్కారానికి చెక్కురూపంగా నాకు అందజేసినందుకు మీకు నా కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు.

ఇందుకు అవసరమైన కాగితాలు నేను మీకు పంపిన రెండు వారాలలోగానే ఈ వ్యవహారాన్ని కంపెనీవారు బహు చురుకుగా పూర్తిగా పరిష్కరించి అత్యంతశీఘ్రంగా నాకు రావలసినది పంపినందుకు నాకు ఆశ్చర్యం, హర్షంకూడా కలిగింది.

ఇట్లు,
(సం) పట్నాల చిట్టెమ్మ,
కీ॥శే॥ పట్నాల బ్రహ్మం భార్య, నర్సాపురం, పశ్చిమగోదావరిజిల్లా.

స్టెర్లింగ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(హెడ్డాఫీసు. న్యూఢిల్లీ)

కంట్రోలింగ్ ఆఫీసు: 10, లింగచెట్టి వీధి, మద్రాసు 1.

విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరిజిల్లాలలో ఇన్స్పెక్టర్లు, ఆర్గనైజర్లు పదవులకు కొన్ని ఖాళీలు ఉన్నవి. షరతుల వివరాలకు దిగువ చిరునామాకు వ్రాయండి:

కె. ఎస్. రామమూర్తి. ఎం. ఏ., డిప్యూటీ జనరల్ మేనేజర్.

మధుమేహము

జగత్ప్రసిద్ధమైన "గిల్బర్ట్స్ డయబెటీస్ క్యూర్" ప్రస్తుతం ఇండియాలో లభిస్తున్నది. ఇది మధుమేహానికి అమోఘమైన ప్రత్యేకౌషధమని అత్యున్నత వైద్యశాఖాధికారులు కూడా ఒప్పుకుంటున్నారు. వ్యాధి ఎంత తీవ్రమైనా, ఎంతకాలంగావున్నా, ఇది తక్షణం మధూత్పత్తిని అరికట్టి, శరీరస్థితిని చక్కబరుస్తుంది. ప్రఖ్యాతమైన ఈ "గిల్బర్ట్స్ డయబెటీస్ క్యూర్"ను వెంటనే వాడి. ఆది మీ సుదీర్ఘ జీవితానికి, ఆరోగ్య వికాసానికి ఏ విధంగా తోడ్పడుతుందో పరిశీలించండి. 15 రోజులకు సరిపడే సీసా వెల రు. 10½, తపాలాఖర్చు 12 అణాలు అదనం. దేశం అంతటా అమ్మబడుతున్నది.

ఏజెంట్లు: అప్పా అండ్ కంపెనీ, 286, చైనాబజార్ రోడ్డు, మద్రాసు.

లేఖలు

"సత్యమేవ జయతి"

ఆర్యా!

ఇండియా ప్రభుత్వపు ముద్రస్వరూపములో "సత్యమేవ జయతే" అని వ్రాయుట సంస్కృత వ్యాకరణమునకు విరుద్ధము "జయతి, అని ఇకార ముండవలెనుగాని ఏకారాంతముగానుండకూడదు ఆ ధాతువు పరస్మైపదముగాని ఆత్మనేపదము గాదు. భారతీయ సంస్కృత వ్యాకరణమునకు విరుద్ధముగా వ్రాయుట భారత ప్రభుత్వమునకు పాడిగాదు. ఈ విషయమును ప్రభుత్వమువారు గుర్తించి మార్పు చేయుదురని ఆశించుచున్నాను.

నరసాపురం, 4-6-49. — ఇట్లు, పల్లాది విశ్వనాథశాస్త్రి.

"సత్యమేవ జయతే"

ఆర్యా!

భారత ప్రభుత్వముచే ప్రకటింపబడిన జాతీయ చిహ్నముపైన ముద్రింపబడిన "సత్యమేవ జయతే" అను సూత్రమునందలి "జయతే" అను ప్రయోగము వ్యాకరణశాస్త్ర విరుద్ధమని కొందరు అభిప్రాయ పడుచున్నట్లు తెలియుచున్నది. అది లౌకిక వ్యాకరణమునను సరించి ఆ సాధువైనను, వైదిక ప్రక్రియ ననుసరించి సాధువే. ఈ సూత్రము ముండకోపనిషత్తునందలి తృతీయ ముండక ప్రథమఖండములోని ఆరవ శ్లోకమునం దలిది. ఆశ్లోకమిది;"సత్యమేవ జయతే నానృతం, సత్యేన పంథావితతో దేవయానః, యేనాక్రమంతి ఋషయోహ్యాప్తకామా, యత్రతత్ సత్యస్యపరమం నిధానమ్" వైదికభాషలో పరస్మైపదాత్మనేపదముల వ్యత్యస్తముల కావచ్చునని పాణిన్యాచార్యులుగూడ "వ్యత్యయో బహుళం" అను సూత్రముచే కావున పై సూత్రముచే చెప్పియున్నారు. కావున పై సూత్రమున తప్పేమియు లేదు. పైగా లౌకిక భాషనుబట్టి దానిని "సత్యమేవ జయతి" అనిమార్చిన యెడల నాధ్యాత్మికకారి విశేషార్థస్ఫురణ పోవుటయే కాక దాని ప్రాశస్త్యము తగ్గిపోవును భారత సంస్కృతిని ప్రతిబింపచేయు మన ప్రాచీన వాఙ్మయమునుండియే ఇట్టి లక్ష్యసూత్రముల గ్రహించుట యుక్తము గాని కల్పించుట తగదు. మన విశ్వవిద్యాలయముల గూడ "తేజస్వినావధీతమస్తు". "విద్యయా మృతమశ్నుతే" మున్నగు నుపనిషద్వాక్యములనే లక్ష్యములుగా బెట్టుకొన్నవి. దాస్యస్థితియందు గూడ భారతదేశ గౌరవమును నిలబెట్టిన ఉపనిషత్సంస్కృతికంటె మనము విశ్వసముగా చెప్పుకొన దగిన దింకేమికలదు? కాన, ఇట్టి సముచిత లక్ష్యము నేర్పాటుచేసిన భారతప్రభుత్వమెంతయు నభినందింపదగినది.

కొవ్వూరు, పశ్చిమ గోదావరి, 7-6-49. — కె. వెం. న్ప. అప్పారావు. ప్రిన్సిపాల్, సంస్కృత కళాశాల.

యస్. యస్. యల్. సి. పరీక్షలు

ఆర్యా,

నూతన విద్యా విధాన ప్రణాళిక ననుసరించి ముఖ్యముగా యస్. యస్. యల్. సి. విద్యార్థులకు ఈ సంవత్సరములో అభిమాన విద్యకు అవకాశము తీరిపోవుచున్నది. కొన్ని సంవత్సరములుగా నవజయము పొందిన యస్. యస్. యల్. సి. విద్యార్థులకును, ఉపాధ్యాయులకును, దేశభాషా పండితులకును రెండు సంవత్సరముల వ్యవధాన మొసగి పరీక్షలకు గూర్చుండుటకు విద్యాశాఖవారిచ్చిన అవకాశము మిగుల కొనియాడ దగినది. ఇప్పటికిని అనేక మంది పరీక్షలలో ను త్తీర్ణులు కాలేదు. సెప్టెంబర్, మార్చి, పరీక్షలలో తప్పిపోయిన సబ్జెక్టులను పూర్తిచేసికొన్నచో సెకండరీగ్రేడ్ ట్రెయినింగ్కు సర్వీస్ కమిషన్, పరీక్షలకు అవకాశమే గలదు. కాని, ఇంటర్మీడియేట్ పరీక్షలకు కళాశాలలో చదువుటకుగాని ప్రయివేటుగా కూర్చుండుటకుగాని అవకాశములేదు. కావున ఈ సంవత్సరము సెప్టెంబర్, మార్చినెలలలో జరుగు పరీక్షల యందు తప్పిపోయిన సబ్జెక్టులను పూర్తిచేసికొన్నవారికి కళాశాలా విద్యాసౌకర్యమును కల్పించినయెడల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మహోపకారమే లభించగలదు. ముఖ్యముగా పాఠశాలా కార్యభారముల నిర్వహించుచు పరీక్షలకు చదువు ఉపాధ్యాయుల కిట్టి అవకాశము విద్యాభివృద్ధికి దోహదమే.

ఉన్నత పాఠశాలలలోని దేశభాషా పండితులకు సైతము యస్. యస్. యల్. సి. బి. ఓ. యు. మొదలగుగల యోగ్యత లుండవలయునన్న నిర్బంధమున కీ అవకాశము మిగుల ఉపకరించి, వారి విద్యాభివృద్ధిని ప్రోత్సహించగలదు, విద్యాభివృద్ధి విశేషంగా జరగాలని ఆశించు మన దేశమునకు దేశకాల పాత్రాదులననుసరించి కొన్ని నిర్బంధముల సడలించి ప్రభుత్వము దోహదమొసగ ప్రార్థన.

మద్రాసు, 12-6-49 — ఇట్లు, విద్వాన్ వి. భావనారాయణ, సీనియర్ తెలుగు పండితుడు. త్యాగరాయచెట్టి హైస్కూల్, వాషర్మన్‌పేట.

నెల్లూరు జిల్లా కలెక్టర్ వద్దకు కనిగిరి డివిజన్ మోటారు పనివారి రాయబారం

పొదిలె, జూన్ 6—

పొదిలెతాలూకా 6 వ జమీన్ రైతు మహాసభ 4 వ తేదీని జరిగిన సందర్భమున యిప్పటికి వచ్చిన నెల్లూరు జిల్లా కలెక్టరుకు కనిగిరి డివిజన్ మోటారు లేబరు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు రావిపాటి మహానంద, రావూరి సుబ్బరాయుడుగార్లు కలెక్టరును కలుసుకొని మోటారు కార్మికుల యిబ్బందులగురించి చెప్పారు. ఈ విషయమై వారు ఒక మెమోరాండం సమర్పించారు. జిల్లా కలెక్టరు వారు చెప్పిన దానిని సావధానంగా విని త్వరలో సహాయం చేస్తానని మాట యిచ్చారు.

సహకారపద్ధతిని సమిష్టిసేద్యం

బల్లిమరి గ్రామ రైతుల మహత్తర కృషి

మదనపల్లి, జూన్ 9—

ఇక్కడికి 15 మైళ్ళదూరాన మెసూరు సంస్థానంలోని శ్రీనివాసపురం తాలూకా బల్లిమరి గ్రామంలో జరిగిన రైతుసభలో ప్రథమ ప్రయత్నంగా నూరుయెకరాల జమీలో సహకారపద్ధతిని సమష్టిగా సేద్యం చెయ్యడానికి రైతులు తీర్మానం చేశారు. సభకు కోలారు జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ హెచ్. సి. లింగారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

రాయల్‌పాడు క్యాంపులో శిక్షణ పొందుచున్న కాంగ్రెసు సేవాదళ సమితివారి ప్రయత్నంగా బల్లిమరిగ్రామంలో సుమారు 15 సంవత్సరాలుగా వుండిన పార్టీ విభేదాలు ఒక్కసారిగా అంతమొందినాయి.

కాంగ్రెసు సేవాదళం శిక్షకులు రాయల్‌పాడు, ముసిమడుగు, మర్రమువారిపల్లి, బల్లిమరి, గుడిశివారిపల్లి, కదిరంపల్లి గ్రామాలలో గ్రామాభివృద్ధికరమైన కార్యక్రమాన్ని కొనసాగిస్తూ రోడ్లు వేయుట, సాంచెట్లు నాటుట, పెంటకుప్పలకు అనువైన విధానములను యేర్పాటుట, వయోజన విద్యా కేంద్రములను నెలకొల్పుట మొదలైన పునర్నిర్మాణ కార్యక్రమంలో గ్రామీణులకు ఎక్కువగ తోడ్పడి అభివృద్ధికి తెచ్చారు. శ్రీ హెచ్. సి. లింగారెడ్డి, జనాబ్, కె. ఎ. హాస్సేన్ సాహెబ్, జి. నారాయణస్వామి మొదలైనవారు రైతుల నుద్దేశించి ఉపన్యసించారు

జిల్లాబోర్డు ఎన్నికలు

కాంగ్రెస్ వాదులకు పశ్చిమ గోదావరిజిల్లా సంఘం అధ్యక్షుని వినతి

ఏలూరు, జూన్ 7—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు క్రింది విధముగా తెలియజేస్తున్నారు:

"పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు సభ్యత్వమునకు అభ్యర్థులను నిర్ణయించుటకుగాను ఏడుగురు సభ్యులతో సెలెక్టుకమిటీని నియమించవలసి వున్నది. సదరు కమిటీ సభ్యులలో జిల్లాకాంగ్రెస్ సంఘమునుంచి ఐదుగురు సభ్యులను ఎన్నుకొందురు. ఇద్దరిని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారు నామినేటు చేస్తారు. కాన పై సెలెక్టుకమిటీలో సభ్యులుగా నుండగోరువారు జూన్ 10 వ తేదీ లోపుగా పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్‌సంఘ కార్యాలయమునకు దరఖాస్తును పంపుతూ దాని నకలును ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారికి కూడా పంపించవలసినదిగా కోరుచున్నాను.

"రాబోవు పశ్చిమగోదావరి జిల్లా బోర్డు ఎన్నికలలో జిల్లాబోర్డు సభ్యత్వమునకు కాంగ్రెస్ అభ్యర్థులుగా నిలబడగోరువారు జూన్ 15 వ తేదీ లోపుగా అభ్యర్థి రుసుం రు. 60/-లతో తమ దరఖాస్తును జిల్లా కాంగ్రెసు కార్యాలయమునకు పంపుతూ దరఖాస్తు నకలు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారికికూడా పంపించాలి.

"దరఖాస్తు రుసుము స్వయముగా గాని, మణియార్డరు ద్వారాగాని చెల్లించి రసీదు పొందవలెను.

"అభ్యర్థుల దరఖాస్తు పారములు కావలసినవారికి జిల్లా కాంగ్రెస్ కార్యాలయములో యివ్వబడును.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, జూన్ 4—

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పేట బాపయ్యగారు క్రింది ప్రకటన జేస్తున్నారు:—

"జిల్లాబోర్డు ఎన్నికలు త్వరలో జరుగనున్నట్లు మద్రాసు ప్రభుత్వము ప్రకటించినది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు తరఫున అభ్యర్థులను నిర్ణయించుటకు తీర్మానించారు. కాన, జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా నిలువగోరినవారు జూన్ 15 వ తేదీ సాయంత్రం 5 గంటలకోగా, తమ అభ్యర్థిత్వ దరఖాస్తులను దుసుముతోసహా జిల్లాకాంగ్రెసు కార్యాలయములో దాఖలుచేసుకోవాలి ఒక నకలును రాష్ట్రకాంగ్రెసు సంఘముకుకూడ పంపాలి.

"ఈ సందర్భముగా కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించుటకు ఒక ప్రత్యేక నిర్ణాయసంఘమును (సెలక్ట్ కమిటీ) ఎన్నుకొనవలసివున్నది. అట్టి ఎన్నిక ఈ నెల 12 వ తేదీన జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో జరుగుతుంది. కాన సెలక్షన్ కమిటీలో సభ్యులుగా నుండగోరువారు తమ దరఖాస్తులను జూన్ 10 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా జిల్లాకాంగ్రెసుకార్యాలయమునకు అందచెయ్యాలి.

"జిల్లాబోర్డు అభ్యర్థిత్వ దరఖాస్తు పారములు జిల్లాకాంగ్రెసు కార్యాలయములో దొరకును."

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రకటన

శ్రీకాకుళం, జూన్ 5—

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ త్రిపురాన రాఘవదాసుగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:—

"ఈనెల 15 వ తేదీని చిట్టివలస గ్రామంలో (శ్రీకాకుళం తాలూకా) ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరుగుతుంది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ తీర్మానాన్ని అనుసరించి జిల్లాలో గల స్థానిక సంస్థలకు అభ్యర్థులను నిర్ణయించే సెలక్షన్ కమిటీకి ఐదుగురు సభ్యుల ఎన్నిక, ఆంధ్రరాష్ట్ర నిర్మాణం, విశాఖమండల విభజన, ధాన్య సేకరణ, జమాఖర్చులు మున్నగు విషయములు పరిశీలించబడి చర్చించబడుతవి.

"సెలక్షన్ కమిటీ అభ్యర్థులు జూన్ 10 వ తేదీలోగా, జిల్లాబోర్డు అభ్యర్థులు జూన్ 15 వ తేదీలోగా (రు. 60 లతోసహా) దరఖాస్తులను జిల్లా కాంగ్రెసు కార్యాలయానికి పంపాలి.

తెలుగునాడు

బందలాయి చెర్వు

8 వ తేదీ సాయంత్రం శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు (ఎం. ఎల్. ఎ) గారిచే బందలాయి చెర్వు కాంగ్రెస్ సేవాదళానికి ప్రారంభోత్సవం జరుపబడింది జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఏలేశ్వరపు కృష్ణమూర్తిగారు సభకు అధ్యక్షత వహించారు. ఆయన సేవాదళం ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు. శ్రీ కాళేశ్వరరావుగారు కమ్యూనిస్టులు ఘోరదురంతాలు చేస్తూ అరాజకత్వాన్ని లేవగొట్టుతున్నారనీ ప్రజల ధనమాన ప్రాణరక్షణ నిమిత్తం, నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించడం నిమిత్తం సేవాదళాలు అత్యవసరమని చెప్పారు. యువకులంతా సేవాదళములో చేరి ప్రజాసేవ చెయ్యాలన్నారు మనమంతా క్రమశిక్షణగా మెలగకపోతే మనం కష్టాలను దాటి గట్టెక్కలేమన్నారు, తర్వాత జి. ఓ. సి. ఎల్. అప్పారావు, జిల్లా సేవాదళబోర్డు కార్యదర్శి, మండలి వెంకటకృష్ణారావుగార్లు సేవాదళ కార్యక్రమాన్ని విశదీకరించారు. 25 మంది సేవాదళంలో చేరినారు. సెంట్రల్ క్యాంపులోనున్న సేవాదళములు విన్యాసాలు చేశారు.

కావలి

కావలిలో 3 వ తేదీని హరిజన దినోత్సవం శ్రీ యేనుగ పట్టాభిరామిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. అస్పృశ్యతా నిర్మూలనావశ్యకతను గురించి బ్లాక్‌మార్కెటింగ్ నిర్మూలన శాఖ సూపరెంటుండెంటు శ్రీ రామదాస్‌గారు ప్రసంగించారు జిల్లా కలెక్టర్ శ్రీ మలయప్పన్ మాట్లాడుతూ హరిజనులు తమలో గల విభేదాలను తొలగించుకోవాలని సలహా యిచ్చారు. కావలి తాలూకా కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ తేరి వెంకట్రామయ్యగారు మహాత్ముని విశిష్టతను గురించి చెప్పారు.

యలమంచిలి

యలమంచిలి శ్రీ వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో స్థానిక తాలూకా కిసాన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పిల్లా కన్నయ్య నాయుడుగారి అధ్యక్షతను సర్వసిద్ది తాలూకా రజక జనసేవా సంఘ మహాసభ జరిగింది. సభకు వివిధ గ్రామాలనుంచి సుమారు 500 మంది ప్రతినిధులు హాజరైనారు. అధ్యక్షోపన్యాసానంతరం అనకాపల్లి రజకజన సేవాసంఘ కార్యదర్శి శ్రీ పైల అప్పన్నగారు, సర్వసిద్ధి తాలూకా రజకజన సేవాసంఘ అధ్యక్షుడు చెలవాక వెంకటస్వామిగారు, కడిమి అల్లారిగారు యింకా కొంతమంది తమతమ యిక్కట్టులను గురించి రజకుల కష్టనిష్ఠూరాలనుగురించి ప్రసంగించారు. తదనంతరం శ్రీ భాదం గురుమూర్తిగారు మాట్లాడారు తదుపరి రజకుల వృత్తిరక్షణ, బాకీరేపుల గురించి తీర్మానాలు చేశారు.

బుచ్చిరెడ్డిపాలెం

నెల్లూరుజిల్లా మద్యనిషేధ సంఘ సమావేశం 8 వ తేదీని కోవూరుతాలూకా, బుచ్చిరెడ్డిపాలెంలో జిల్లాకలెక్టర్ శ్రీ ఆర్. యస్. మలయప్పన్ అధ్యక్షతను జరిగింది. జిల్లాలో ముఖ్యంగా మెట్టతాలూకాలలో దొంగతనంగా సారాయిని తయారుచేసే దుర్వ్యాపారాన్ని అరికట్టే నిమిత్తం, ప్రతి గ్రామంలో విజిలెన్సు కమిటీలను ఏర్పాటు చేయవలెనని, త్రాగుడు నేరములలో పెద్దపెద్ద జరిమానాలు విధించవలెనని తీర్మానించారు. ప్రకాశీమూనాన్ని మూరగొన్న కాంగ్రెస్‌వారు ప్రచారం చేసినట్లయితే మద్యనిషేధ ప్రచారం జయప్రదం కాగలదని కొందరు అభిప్రాయ మిచ్చారు.

పొద్దుటూరు ఫిర్కా డెవలప్ మెంటు కమిటీ సమావేశం

కడప జిల్లా కలెక్టర్ అధ్యక్షతను

ప్రొద్దుటూరు, జూన్ 8—

ప్రొద్దుటూరుకు రెండు మైళ్ళ దూరమందున్న కొత్తపల్లి గ్రామమందు స్థానిక ఫిర్కాడెవలప్‌మెంటు కమిటీ సమావేశం కడప జిల్లాకలెక్టర్ శ్రీ బి. మాధవరావు నాయుడుగారి అధ్యక్షతను జరిగింది.

ఈ ఫిర్కాలోని ప్రతిగ్రామమందును ఫిర్కాభివృద్ధి ప్రణాళిక క్రింద గావింపబడిన పనులను గురించి నివేదిక చదువ బడింది.

లింగాపురం—కొత్తమాపురం మధ్య రోడ్డు వేయుంటకై 9300 రూపాయలు మంజూరు చెయ్యబడింది.

పిమ్మట శ్రీ డి. కె. వర్మగారు కలెక్టరు కొక నివేదికను సమర్పించారు. ప్రభుత్వమువారు ఎర్రగుంట్ల—నంద్యాల స్టేషనులు కలుపుచు రైలు మార్గమును వేయించవలెననీ, స్థానిక ఎలెక్ట్రిక్ కంపెనీని ప్రభుత్వమువారు స్వాధీనము చేసుకొని వ్యవసాయమునకు నయితము సులభముగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలెననీ ప్రస్తుతపు ఫిర్కాకు తోడుగా మరొక ఫిర్కాయందు ఫిర్కాభివృద్ధి ప్రణాళిక ప్రవేశ పెట్టవలెననియు, కుడిమరమ్మతు పట్టములను రద్దుపరచవలెననీ వీటిపాదుదల సంబంధమయిన మరమ్మతులను ప్రభుత్వమువారే చేయించవలెనీ విజ్ఞప్తి చేశారు.

గ్రామీణులు కలెక్టరుకు స్వాగతపత్రం సమర్పించారు. ఫిర్కాభివృద్ధి కాభిద్యోగుల గ్రామములందింతవరకు గావించిన అభివృద్ధిని గురించి కలెక్టర్ తమ సంతోషమును తెలియ జేశారు. ఉద్యోగులతో సహకరించి వారి సేవలను గ్రామీణులసర్వతోముఖాభివృద్ధికి వినియోగించుకొనునట్లు హితవొసంగిరి. ప్రస్తుతము ప్రవేశపెట్టబడిన ఫిర్కాలో ఫిర్కాభివృద్ధి ప్రణాళిక సంపూర్ణముగా జరిగినపిమ్మట యితర ఫిర్కాలో ప్రవేశపెట్టువిషయము ఆలోచించవచ్చునని కలెక్టర్‌గారు తెలియచేశారు.

రెవరెండు కె. జాన్ అభినందనములతో సభా కార్యక్రమ ముగిసింది.

పరిణయ మహోత్సవం

(మన విలేఖరి)

రేపల్లె, జూన్ 9—

శ్రీ గద్దె రామయ్య చౌదరి (కమ్మకులస్థులు) గారికి శ్రీమతి బోపు సీతారత్నమ్మ (కాపు కులస్థురాలు) గారికి నిన్న రేపల్లెలో వివాహం జరిగింది. వివాహానికి శ్రీ నాగళ్ళ శివరామ కృష్ణయ్యగారు, (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు) ఆచార్యత్వం వహించారు. శ్రీయుతులు కె. వి. కృష్ణయ్యచౌదరి, కాండూరి సీతారామయ్య, వెనుగళ్ళ సుబ్బయ్య చౌదరి (తాలూకా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు) బి. నరహరి నారాయణ, కోటలక్ష్మయ్యనాయుడు (జిల్లా అసిస్టెంటు టెక్స్‌టయిల్ ఆఫీసర్) డాక్టర్ దావులూరి భాస్కర రామయ్యచౌదరిగార్లు వధూవరులను ఆశీర్వదించారు. తదుపరి అల్పాహార విందు జరిగినది

బరంపురంలో ఆంధ్రరత్న జయంతి

బరంపురం జూన్ 11—

ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్యగారి వర్ధంతి మే 31 వ తేదీని బ్రహ్మపురాంధ్ర భాషాభివర్ధనీ సమాజములో జరిగింది. డా॥ పూడిపెద్ది సత్యనారాయణగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ దారులపాటి వామనమూర్తిగారు ఆంధ్రరత్న జీవితాశయాలనుగురించి ఉపన్యసించారు. సభలో ఆంధ్రరత్నగారిని సంస్మరిస్తూ ఆ మహానుభావుని ఆశయాలు ఆచరించవలసి ఆంధ్రులను హెచ్చరిస్తూ తీర్మానించడమైనది. ఈ సభ గాస్తే తర ఆంధ్రమహాసభ ఆధ్వర్యాన జరిగింది.

'కమ్యూనిస్టుప్రమాదాన్ని అరికట్ట గలిగినది కాంగ్రెస్ సేవాదళమే'

శ్రీ బొమ్మసాని వెంకటేశ్వర రావుగారి ప్రకటన

విజయవాడ, జూన్ 7—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సేవాదళం ఆఫీసర్ కృష్ణా జిల్లా సేవాదళాధికారి శ్రీ బొమ్మసాని వెంకటేశ్వర రావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"అఖిల భారత కాంగ్రెస్ సేవాదళోత్సవము ఆంధ్రరాష్ట్రంలో దిన దినాభివృద్ధి చెందుచున్నందుకు సంతోషం, ఒక్కమాటలో చెప్పాలంటే ఈ రోజున నందిగామ, దివి, గన్నవరం తాలూకాలలో కాంగ్రెసువారు కొంతవరకైనా ధైర్యం వహించగలగడానికి సేవాదళాలు చేస్తున్న కృషే కారణమని చెప్పారు. నాగజెముడులాగ వ్యాపిస్తున్న కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మూలించడానికి సేవాదళాలు అత్యవసరం.

"కృష్ణాజిల్లాలోని పెదముత్తేవి, వెలివోలు, కాటూరు గ్రామాలలో నిర్ణీతమైన స్థలంలో జరుగుతున్న హత్యాకాండ ప్రజలకు, ప్రభుత్వానికి సవాల్ అని మనం గ్రహించాలి. ముఖ్యంగా కృష్ణాజిల్లాలో సేవాదళాలను విరివిగా స్థాపించాలి. లేనిచో ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ గలుగదు. గ్రామ గ్రామంలోను సేవాదళం విర్మించడానికి ప్రభుత్వం, ప్రజలు హృదయ పూర్వకముగా సహకరించాలి. ప్రతి గ్రామంలోనుగ్రామస్థులందరు సేవాదళాన్ని విర్మించుకోవాలి.

"అలా నిర్మించదలచు కొన్న గ్రామంవారు తమ చిరునామాలను మాకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను."

గోరంట్లలో ఉన్నత పాఠశాల

విరాళాలకు విజ్ఞప్తి

గోరంట్ల, జూన్ 6—

గోరంట్ల ఉన్నత పాఠశాలను గురించి శ్రీ జి. చేదిరెడ్డిగారు ఇలా వ్రాస్తున్నారు:

"అనంతపురం జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ శ్రీ వి. వివేకానందమూర్తిగారి అధ్యక్షతను గోరంట పౌరులలోగడ సమావేశమై స్థానికంగా ఒక ఉన్నత పాఠశాలను స్థాపించడానికి తీర్మానించిన విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ఇందుకోసం విరాళాలు కూడా ప్రోగుచేయబడి సెంట్రల్ బ్యాంకులో డిపాజిట్ చేయబడినవి. ఈ పాఠశాలను సత్వరమే ప్రారంభించడానికి స్పెషల్ ఆఫీసర్ వాగ్దానము చేశారు. ఐదివసతికి, పిల్లల విద్యాసౌకర్యములకు తగు ఏర్పాటులు గావించుచున్నాము. కాన ఈ ప్రాంతపు పౌరులందరూ మా పాఠశాల అభివృద్ధికి సర్వవిధాల ప్రోత్సాహమివ్వగలరని ఆశిస్తున్నాము."

రేలంగిలో హరిజన వసతిగృహం

రేలంగి, జూన్ 8—

"తణుకు తాలూకా రేలంగిలోని శ్రీ తుమ్మలపల్లి మాణిక్యంగా రిబోర్డు హైస్కూలులో చదివే ప్రాంతముల నుండి వచ్చి చదువుకుంటున్న హరిజన బాలబాలికలకు, భోజనవసతుల కల్పించి విద్యాసౌకర్యములు కలిగించునిమిత్తం హాజరు దాతలు శ్రీ తుమ్మలపల్లి మాణిక్యంగారి పేరు మీదనే ఒక హరిజన వసతిగృహమును స్థాపించుటకు చురుకైన ఏర్పాటు జరుగుచున్నవి. ఆ వసతిగృహంలో చేరదలచుచున్న హరిజన బాలబాలికలు జూన్ 20 వ తేదీలోగా తమ దరఖాస్తులను ఆరెజింగ్ కార్యదర్శికి అందజేయవలయును ఉపాధ్యాయులు. నాయుడు ఈ కృషిలో తోడ్పడగోరుచున్నాను" అని ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కృపానిధిగారు తెలియజేస్తున్నారు.

"ప్రొద్దుటూరు కమిషనర్ నోటీసు చట్టవిరుద్ధం"

కౌన్సిలర్ల సమాధానం

ప్రొద్దుటూరు, జూన్ 10—

ప్రొద్దుటూరు మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు ఏడుగురిని మునిసిపాలిటీకి పన్నులు బాకీపడ్డ సందర్భంగోవారికి కమిషనర్ నోటీసు జారీ చేస్తూ వారం రోజులలోగా సరియైన సమాధానమివ్వని పక్షంలో కౌన్సిల్ సభ్యత్వాన్ని కోల్పోవలసి వుంటుందని హెచ్చరించాడు.

కమిషనర్ పంపిన నోటీసులో పేర్కొనబడిన ఆరోపణలు చట్టవిరుద్ధమని, అక్రమమనీ వివరిస్తూ కౌన్సిలర్లు తమ సమాధానాలను పంపుకొన్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

జిల్లా మునిసిపాలిటీచట్టం సవరణ ననుసరించి కౌన్సిలర్లు తమ పన్నులను చెల్లించని పక్షాన డిమాండు నోటీసునకు తోడుగా చట్టంలో ఉదహరింపబడినట్లు అనధికారముగాగాని, రిజిస్టర్ ద్వారాగాని బాకీ విషయమై కమిషనర్ తెలియజేయవలెననీ, చట్టరీత్యా తమకు (కౌన్సిలర్లకు) తగినరీతి పద్ధతిలో బిల్లులను జారీచెయ్యలేదనీ తమ పన్నులను చెల్లించుటయందు అలస్యం జరగలేదనీ, ఆ విషయం ఎలాఉన్నా కౌన్సిలర్లు తమ సభ్యత్వం పోతుందన్న విషయాన్ని తెలియజేసే నోటీసు నియమిత సకాలములో నివ్వక చాలవిలంబన జరిగినదనీ, కౌన్సిలర్లు కమిషనర్‌కు తెలియజేశారట.

కౌన్సిలర్లు యివ్వవలసిన పన్నులను గురించి ఒక ప్రత్యేక రిజిస్టరును వ్రాసియుంచక పోవుట వల్లనే యినోటీసు యివ్వబడినదనీ, యిట్టివన్ని రిజిస్టరు వ్రాసిపుంచవలసిందిగా అధికారుల వుత్తర్వులున్నప్పటికీ, వాటిని లక్ష్యము పెట్టక తన విధి నిర్వహణమందు నేరము చేశాడనీ కమిషనర్‌కు తెలియజేసుకున్నారట.

ఏడుగురు కౌన్సిలర్లు పన్ను చెల్లించని నేరస్తులు కారనికూడా తెలియజేశారు. బహుశః అంతిమ నిర్ణయం జిల్లాజడ్జీ వుత్తర్వులపై ఆధారపడవచ్చునని యిక్కడివారు అనుకుంటున్నారు.

స్థానిక సంస్థల నియమావళిలో మార్పు

"రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గానికి అధికారం కలదు"

విజయవాడ, జూన్ 8—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యాలయ కార్యదర్శి శ్రీ కె. యల్. నింహాగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"స్థానిక సంస్థల కాంగ్రెసుపార్టీల నియమావళిలోను అభ్యర్థుల నిర్ణయ విధానంలోను రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గము మే 27 వ తేదీ చేసిన మార్పులను గురించి పలుపురు పలువిధములయిన ప్రకటనలు చేస్తున్నారు. మే 10 వ తేదీని విజయవాడలో ఆచార్య రంగాగారి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గమును అట్టి మార్పులుచేయు అధికారము ఇస్తూ శ్రీ మల్లిపుడుగుల జగన్నాధరావుగారిచే ప్రవేశపెట్టబడిన తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడినది. నాటి సర్వసభ్య సమావేశంలో చెయ్యబడ్డ తీర్మానము ననుసరించియే రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గము నియమావళిలో మార్పులు చేసింది. కావున కార్యవర్గముచే పైవిధముగ మార్పులు చేయబడుట ఏ విధముగను అక్రమము గాజాలదు. అది గాక యిలాంటి ముఖ్యమైన విషయాలపై నిర్ణయాలు తీసికొనదగిన ఆ కార్యవర్గ సమావేశముకు వివిధ జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులను, శాసనసభ్యుల అధ్యక్షులను యితరప్రముఖ కాంగ్రెసువాదులను గూడ ఆహ్వానించివున్నాము. సమావేశమునకు హాజరైన వారందరి ఆలోచనలు తెలిసికొన్న మీదటనే రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గము నియమావళిలో మార్పులు చేసింది. ఈ యథార్థము తెలియక శ్రీ బొమ్మా శేషురెడ్డిగారు వగైరాలు రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గమును అపార్థము చేసుకొన్నారు.

"రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గమువారు నియమావళి మార్పులను రద్దుచేయనిచో అలిండియా కోర్టును జోక్యము కల్గించుకోవాలని గూడ వారు సూచిస్తున్నారు.

స్థానిక సంస్థల వ్యవహారాలు రాష్ట్ర రాష్ట్రమునకు వేర్వేరుగా వుంటాయి. అన్ని రాష్ట్రములకు ఒకేవిధమైన విధానము, నియమావళి నిర్ణయించుట సాధ్యంగాదు. ఈసత్యాన్ని గుర్తించియే అలిండియా కాంగ్రెసు సంఘము ఈ విషయములో జోక్యం కల్పించుకో ప్రయత్నించలేదు, ఒకవేళ ఎప్పుడయినా అట్టి ప్రయత్నాలుజేసినా, వానిని వెంటనే విరమించుకోవటమే జరిగింది. కావున తమకు యిష్టంకానివిధంగా నియమావళిలో మార్పులు చేయబడినవని పైవారి జోక్యం కోరుట సబబుకాదు. రాష్ట్రీయ వ్యవహారాలలో కూడా పైవారు జోక్యం కల్గించుకొంటే యిక రాష్ట్రసంఘాంతోనే నిమిత్తంలేకుండా ప్రతిచిన్న విషయానికినాడ పైకెగ ప్రాకటం జరుగుతుంది. అది కాంగ్రెసుకు ప్రధానమైన అధికార వికేంద్రీకరణ సిద్ధాంతమునకు భిన్నం. కావున రాష్ట్రీయ వ్యవహారాలలో అఖిల భారత కాంగ్రెసు సంఘ జోక్యమును ఆర్థించుట తగదు."

ఇద్దరు కమ్యూనిస్టుల అరెస్టు

ప్రొద్దుటూరు, జూన్ 11—

జమ్మలమడుగు తాలూకా పెద్దపసుపుల వాస్తవ్యులు వి. ఆర్. సంజీవిరెడ్డి నూకల కొండయ్య అనే ఇద్దరు కమ్యూనిస్టులను జమ్మలమడుగు పోలీసు ఇన్‌స్పెక్టర్ ఈనెల 8 వ తేదీన అరెస్టు చేసినట్లు రూఢిగా తెలుస్తున్నది.

మైలవరం, జూన్ 7—

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా మైలవరం హైస్కూలు లోగడ ప్రకటించినట్లు ఈ నెల 26 వ తేదీగాక 20 వ తేదీనే తెరవ బడుతుందని కార్యదర్శి శ్రీ మండకొండ వెంకటలక్ష్మయ్య గారు తెలియజేస్తున్నారు.



అందమైన రెండు వాక్సాల్ కార్లు

దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు:

టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ లిమిటెడ్.

మధుర, తిరుచిరాపల్లి, తిరునల్వేలి, పుదుకోట.

సుందరమ్ మోటార్స్ లిమిటెడ్.

మౌంటురోడ్, మదరాసు.

పురుగులను క్షణంలో నాశనం చేస్తుంది



కాని ప్రజలకు నిరపాయకరమయినది

ఇండియాలోనే తయారుచేయబడింది

బాంబే కెమికల్స్ లిమిటెడ్

129, మహాత్మాగాంధీ రోడ్ - బొంబాయి 1 - ఫోన్: 31670.

ఏజెంట్స్:

కె. యస్. అండ్ సన్స్

నలేహా మాన్షన్ - - టక్కర్స్ లేన్ - - బ్రాడ్వే - - మద్రాసు 1.

ఆర్సినో టైఫాయిడ్

బోదకాలు (ఫైలేరియా)కు మందు

బోదకాలు ఏ స్థితిలో వున్నప్పటికి గుణమిస్తుందని స్పష్టపడింది.

బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్

6, చౌరంగీ రోడ్డు — కలకత్తా.

కాశ్మీరపు మలయ మారుతములు...

ఓరియంట్ పంఖాలు

● సీలింగ్ మరియూ టేబిల్ పంఖాలు ఎ.సి. మరియూ డి.సి.

● ఎలెక్ట్రిక్ మరియూ చేతి పంపులు

● ఎలెక్ట్రిక్ మోటార్లు

ది కలకత్తా ఎలెక్ట్రికల్ మాన్యుఫేక్చరింగ్ కంపెనీ లిమిటెడ్,

4, ప్రేంగర్ వీధి, మదరాసు

ఆఫీసులు:—కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, కాన్పూరు, పాట్నా.

చెన్నపురి

రాయపురం, కన్నప్పనయనార్ కష్టగం ఎలిమెంటరీ పాఠశాలలో ఏడవ తరగతిని, మంత్రి మాధవమీనన్ నేటిఉదయం ప్రారంభించాడు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కె. యం. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించాడు.

ఈ సభలో శ్రీమతి ఆర్. రాజమ్మ, శ్రీమతి పట్టిమాలుఅమ్మ, మిస్టర్ శ్రీనివాసన్ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ యం. కె. ఆర్ముగం వందన సమర్పణతో సభ ముగిసింది.

• • •

గడచిన శుక్రవారంనాడు మద్రాసు ట్రాంవే వనివారల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రతి ఏటా యిచ్చే బోనస్ ఈతూరి మంజూరు చెయ్యనందుకు నిరసన ప్రకటిస్తూ, వెంటనే జోక్యం కల్పించుకొని 14 రోజులలోగా పరిష్కారం చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ప్రభుత్వం జోక్యం కల్పించుకోని పక్షంలో 14 రోజులలోగా సత్యాగ్రహం చెయ్యగలమని నోటీసు యివ్వడానికి కార్యవర్గానికి అధికారం యివ్వబడింది.

• • •

దక్షిణ భారత చిత్రకారుల సంఘంవారు శనివారం రాయంకాలం చాఊఖానా ఆర్ట్ అకడమీ (మైలాపూర్) కార్యాలయంలో సమావేశమై ఆగస్టు రెండు మూడవవారాలలో చెన్నపురిలో చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడానికి తీర్మానించారు.

• • •

1942 ఆగస్టులో విధించబడిన సాముదాయక జరిమానాలలో యిప్పటివరకు వాపసుయివ్వకుండా మిగిలిన మొత్తంతో చెన్నపురిలో మృతవీరుల స్మారక చిహ్నం నెలకొల్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఆదివారం యిక్కడ సమావేశమైన మద్రాసు జిల్లాకాంగ్రెస్ సంఘం (తమిళనాడు) తీర్మానించింది.

సౌరాష్ట్రంలో త్వరలో కౌలుదార్లచట్టం అమలు

గిరాస్‌దార్లచే ఉద్యమం విరమణ

రాజ్‌కోట్, జూన్ 12—

ఆచార్య భన్సాలీ అభ్యర్థన ఫలితంగా భద్వ గిరాస్‌దార్ (జమీందార్) 18 రోజులుగా జరుపుతున్న నిరాహారదీక్షను నేడు మానివేశాడు. తక్కిన గిరాస్‌దార్లు 14 రోజులుగా కొనసాగిస్తున్న ఉద్యమాన్నికూడా మానివేయాలని ఆయన కోరాడు. గిరాస్‌దార్లు జరుపుతున్న ఆందోళన సందర్భంగా అరెస్టు చేయబడిన 300 మందిని విడుదల చేయడానికి సౌరాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

సౌరాష్ట్ర మంతట లక్షమంది గిరాస్‌దార్లు వున్నారు. సౌరాష్ట్రంలోని భూమిలో ఆరవవంతు వీరివశంలోవున్నది. ఈ భూమిలో వ్యవసాయం చేస్తున్న రైతులను వెళ్ళగొట్టి తామే వ్యవసాయం చేయాలని వీరు ఆందోళన సాగించారు. రైతులను వెళ్ళగొట్టకూడదని సౌరాష్ట్రప్రభుత్వం ఈ సంవత్సరారంభంలో ఒక ఆర్డినెన్సు జారీచేసింది.

ఈ సందర్భంలో గిరాస్‌దార్లకూ, సౌరాష్ట్ర యూనియన్ రెవిన్యూమంత్రికీ జరిగిన ఒడంబడికను అమలులో పెట్టాలని కోరుతూ భద్వగిరాస్‌దార్ నిరాహారవ్రతం ప్రారంభించాడు. ఈయన సౌరాష్ట్ర రాజ్యాంగసభ సభ్యుడు కూడా సాగుబడి చేస్తున్న రైతులకు ఇబ్బంది కలుగకుండా గిరాస్‌దార్లకు వారి భూమిని అప్పగించడాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ దృష్టితోనే పెద్ద గిరాస్‌దార్ల భూములలో రైతులకు భూస్వామ్యం ఇప్పించడానికి ప్రయత్నిస్తున్నది. ఈ విషయంలో ఇంకా ఏలాటి పరిష్కారమూ కాలేదని, సంప్రతింపులు జరుపుతూ వుండడనే భద్వ గిరాస్‌దార్ నిరాహార దీక్ష ప్రారంభించాడని ప్రభుత్వం ప్రకటించింది.

సౌరాష్ట్ర ప్రభుత్వం త్వరలో కౌలుదార్ల చట్టాన్ని అమలుజరపాలని ఆలోచిస్తున్నది.

గిరాస్‌దార్ల విడుదలకు ఉత్తరువులు జారీచేయబడ్డాయి. విడుదలతర్వాత, గిరాస్‌దార్లు, కౌలుదార్లు తమతమ దృక్పథాలను ప్రభుత్వానికి తెలుపుతారు. దీనినిబట్టి, కౌలుదార్ల చట్టంకూడా సవరణ చేయబడుతాయి.

జమ్మువారి

లివర్ క్యూర్

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు
మద్రాసు 4 (ఫోన్ నెం 8133)
బ్రాంచీలు:-బొంబాయి 4, కలకత్తా, లక్నో, బెజవాడ విజయనగరం.

VENKATESWAR RAO, at the "Indian Edited Printed and Published by NARLA pound "CLUB HOUSE", Mount Road, Express" Press, Old Madras Club Com Madras.

ఇండియన్ రిపబ్లిక్ అధ్యక్ష పదవి

స్పర్ధలను ఆపాదించవలదని డాక్టర్ రాజేంద్రప్రసాద్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 12—

ఇండియన్ రిపబ్లిక్ అధ్యక్షపదవి విషయమై కొందరు వ్యక్తుల మధ్య జరుగుతున్న చర్చలను ఖండిస్తూ భారతరాజ్యాంగ పరిషదధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు క్రిందివిధంగా ప్రకటించాడు:—

"నవభారత రాజ్యాంగం అమలుకరాగానే, ఇండియన్ రిపబ్లిక్ అధ్యక్ష పదవికి పోటీచేసేవారు ఇద్దరున్నారని ఎవరో వ్యాపింపజేస్తున్న వదంతులు విని నాకు ఆశ్చర్యం కలిగింది. ఈ వదంతి నిరాధారం. రిపబ్లిక్ అధ్యక్షత వంటి వున్నత పదవిని గురించి కొందరు వ్యక్తులు ఈ విధంగా చర్చలు జరపడాన్ని నేను హేయముగా భావిస్తాను. ఏ గౌరవ ప్రదమైన పదవి విషయంలోనూ నాకు రాజాజీకి మధ్య స్పర్థలు రావు. రాబోవు కాలములో కూడా, ఇలాటి ప్రచారానికి మోసపోవద్దని నేను ప్రజలను కోరుతున్నాను."

కార్మికోద్యమానికి ప్రమాదం

శ్రీ అశోక మెహతా ప్రకటన

బొంబాయి, జూన్ 12—

నేడు యిక్కడ జరిగిన సోషలిస్టు హింద్ మజ్దూర్ సభ బొంబాయి శాఖ ప్రథమ మహాసభలో శ్రీ అశోక మెహతా (సభ ప్రధాన కార్యదర్శి) ఉపన్యసిస్తూ, కార్మిక ప్రజాకోటి మజ్దూర్ సభ అండనే నిలచే ప్రజాస్వామిక పద్ధతులలో స్వేచ్ఛగా కార్మికోద్యమం కొనసాగించడానికి తోడ్పడాలని ఉద్బోధించాడు.

మజ్దూర్ సభ ఉపాధ్యక్షురాలు మిస్ మణిబెన్ కారా అధ్యక్షత వహించిన ఈ సభకు బొంబాయి రాష్ట్ర మంతటినుంచి 350 మందికిపైగా ప్రతినిధులు హాజరైనారు. బొంబాయి శాఖకు అనుబంధంగా 78 కార్మిక సంఘాలు వున్నవని, వీటి సభ్యత్వం 1,60,000 ని తెలుస్తున్నది.

"మునిగినా, తేలినా ఇండియాతోనే"

కాశ్మీర్ ఉపప్రధాని ఉద్ఘాటన

జమ్మూ, జూన్ 13—

భారతరాజ్యాంగ పరిషత్తుకు కాశ్మీర్ సంస్థానం నుంచి నలుగురు ప్రతినిధులు ఎన్నుకోబడడంతో ఇండియా, కాశ్మీర్ సంబంధ-బాంధవ్యాలు పటుతరమైనవని బక్షీగులాం మహమ్మద్ (కాశ్మీర్ ఉపప్రధాని) నేడు యిక్కడ ఒక సమావేశంలో అన్నాడు.

ఈ నలుగురు ప్రతినిధులలో ఒకరైన పండిట్ మోతీరామ్ బైగ్రా గౌరవార్థం జరిగిన సమావేశంలో మిస్టర్ మహమ్మద్ ఉపన్యసిస్తూ, మునిగినా, తేలినా ఇండియాతోనే అని కాశ్మీర్ ప్రజలు చేసుకొన్న దృఢ నిశ్చయానికి తిరుగులేదని నొక్కి వక్కాణించాడు.

ఇపుడు ఇండియానుంచి కాశ్మీరును వేరు చెయ్యడం బ్రహ్మాతరంకాదని వాక్రుచ్చాడు.

పాకిస్థాన్‌లోని అజాద్ హింద్ ఫౌజ్ సైనికులు

ప్రభుత్వోద్యోగాలకు అర్హులని ప్రకటన

కరాచి, జూన్ 12—

గత యుద్ధంలో బ్రిటిష్ సైన్యాల నెదిరించి పోరాడిన అజాద్ హింద్‌ఫౌజు సైనికులు పాకిస్థాన్ ప్రభుత్వంలోని అన్నిశాఖలలో ఉద్యోగాలు పొందడానికి అర్హులని పాకిస్థాన్ అసోసియేటెడ్ ప్రెస్ సంస్థ ప్రకటించింది

అజాద్ హింద్‌ఫౌజు సైనికులకు ఉద్యోగాలు యివ్వవచ్చునని కేంద్రరాష్ట్రప్రభుత్వాల శాఖాధికారుల కందరికీ ఉత్తర్వులు పంపబడ్డాయి.

కాండ్లారేవు అభివృద్ధి

కనీసం ఐదేండ్లు పట్టవచ్చునని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ వివరణ

బొంబాయి, జూన్ 12—

కాండ్లా రేవును పూర్తిగా అభివృద్ధిపరచడానికి కనీసం ఐదేండ్లుపట్టవచ్చునని ఇండియాప్రభుత్వం రవాణాశాఖ మంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ నేడు ఒక ఇంటర్వ్యూలో అన్నారు

శ్రీ అయ్యంగార్ కాండ్లా సందర్శించి నిన్న సాయంకాలమే బొంబాయివచ్చారు. కాండ్లా చాలా అనువైన ప్రదేశమని ఇండియాలోని ముఖ్యమైన పెద్ద రేవుపట్టణాలవలె దీనినికూడా పునర్నిర్మించే అవకాశాలు చాలా వున్నవని ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

కచ్‌లోని చిన్నరేవులను అభివృద్ధి పరచవలసిందిగా కోరుతూ శ్రీ అయ్యంగారుకు కచ్ వాణిజ్యమండలివారు ఒక మెమోరాండం సమర్పించారని ఈ క్షేత్రం అభివృద్ధికిగల అవకాశాలను పరిశీలించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించగలదని ఆయన హామీ నిచ్చారని భుజ్‌నుంచి చేరినవార్త తెల్పుతున్నది

పత్రికలపై కొత్తగా పరోక్ష పన్ను — ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల నిరసన

పత్రికలపై నిర్బంధాలు తొలగాలని కూడా హెచ్చరిక

విజయవాడ, జూన్ 12—

పత్రికలలో ప్రకటించే అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధించడం నిమిత్తం ప్రభుత్వం సిద్ధపరచిన బిల్లుపట్ల నిరసన ప్రకటిస్తూ, ఈ పన్ను విధింపు ప్రయత్నాన్ని విరమించుకోవలసిందని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ నిన్న, నేడు ఇక్కడ సమావేశమైన ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభలో తీర్మానించారు.

పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరమైన ప్రెస్ ఎమర్జెన్సీ చట్టాన్ని రద్దు చెయ్యవలసిందిగాకూడా విజ్ఞప్తి చేశారు.

ఏ పత్రికగాని, పత్రికా రచయితగాని హద్దుమీరి వ్యవహరించే పక్షంలో మామూలుగా చట్టం ప్రకారం తగుచర్య తీసుకోదగునని సూచించారు.

ప్రెస్ అడ్వయిజరీ బోర్డు ఫిలిమ్ సెన్సార్ బోర్డు మున్నగు సంఘాలలో ఆంధ్ర జర్నలిస్టులకు తగు ప్రాతినిధ్య మివ్వాలని కోరారు.

చెన్నపురి, వివాదగ్రస్తమైన యితర తెలుగు ప్రాంతాల నిర్ణయం ప్రస్తుతానికి నిలిపివేసి, పదకొండు తెలుగుజిల్లాలతో సత్వరమే ఆంధ్రరాష్ట్రం నిర్మించవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని, మద్రాసు ప్రభుత్వాన్ని అర్థించారు.

ఆంధ్రా జర్నలిస్టుల సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ చావలి వెంకట హనుమంతరావు ("ఇండియన్ రిపబ్లిక్" సంపాదకులు)గారు, ఉపాధ్యక్షుడుగా శ్రీ నార్లవెంకటేశ్వరరావు ("ఆంధ్రప్రభ" సంపాదకులు) గారు ఎన్నుకోబడ్డారు.

"సహకారోద్యమ పితామహుడు"

కీర్తిశేషులు శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ మద్రాసు ప్రధాని శ్రీ కుమారస్వామి రాజా జోహార్లు

మద్రాసు, జూన్ 12—

మద్రసురాష్ట్ర సహకారసంస్థల సమ్మేళనంలో శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, పంతులుగారి గుణగణాలను, విశేషాలను మద్రాసు ప్రధాని శ్రీ పి. యస్. కుమారస్వామి రాజాగారు ప్రశంసించారు.

ఆసందర్భంలో మద్రాస్ ప్రధాని చేసిన ప్రసంగంలోని కొన్ని ముఖ్యభాగాలు యివి:—

"పాతిక సంవత్సరాలుగా సహకారోద్యమం ప్రస్తావన వచ్చినప్పుడెల్లా ప్రజలు పంతులుగారి పేరును ఇంటింటా చెప్పుకునేవారు, రాజకీయాల్లో, ముఖ్యంగా సహకార రంగంలో పంతులుగారితో నా పరిచయం ఈనాటిదికాదు. సహకారోద్యమాన్ని సర్వవిధాలా అభివృద్ధిపరచాలని ఆయన మనఃపూర్వకంగా వాంఛించేవారు. అందుకనే సహకారోద్యమాన్ని సంస్కరించడంకోసం నవనవోత్సాహంతో ఆయన కొత్త పద్ధతులను ప్రవేశపెడుతూవుండేవారు. ఈ సందర్భంలో ఆయన ఎల్లప్పుడూ ప్రదర్శించే ఉత్సాహం మరవడానికిలేదు, పాండిత్య ప్రకర్షను ప్రదర్శిస్తూ ఆయన చేసే వాదనలు, వివేకవంతమైన ఆయన సలహాలు, అనేక మహాసభలలో సహకారులకు మార్గదర్శకంగా వుండే ఆయన ఆలోచనలు నాకు ఇప్పటికీ బాగా జ్ఞాపకమే. వస్తుతః సమర్థుడైన న్యాయవాది. దానికి తోడు సునిశిత మేధావంతుడు. అందుకనే సహకార రంగంలో ఆయన తన సంస్కరణలను జయప్రదంగా అమలు జరపగలిగేవారు.

"తాను న్యాయమని నమ్మినదానికోసం గట్టిగా పోరాడే యోధుడాయన. ఇతరులకు ప్రోత్సాహకరంగా వుండే ఆయన వాదం. ఆయన పాల్గొనే చర్చలకు హుందాగా వుండేది. ఆయనలో గల ఉత్తమ లక్షణాలను గమనించగల అదృష్టం నాకు అనేకసార్లు కలిగింది.

"దేశ మాతృ ప్రజాసేవ యే ఆయన చర్యలన్నింటికి ప్రాతిపదిక. ప్రజాసేవ చేయాలనే ఆకాంక్షవల్లనే ఆయన ప్లీడరీ పనికి స్వస్తిచెప్పి, ప్రజాసామాన్యాన్ని ఉద్ధరించే సహకారోద్యమం కోసం తన సర్వస్వాన్ని ధారబోయగలిగారు.

"రాజకీయంగానే కాక ఆర్థికంగా కూడా ఇండియా స్వేచ్ఛను పొందవలసివున్నదని ఆయన సదా పరితపిస్తూ వుండేవాడు. అందుకనే ఆయన సహకారోద్యమాభివృద్ధికే తన జీవితాన్ని ధారబోయాలనే నిర్ణయానికి రాగలిగాడంటే అందులో అతిశయోక్తిలేదు. మనదేశం మొత్తం మీద, ముఖ్యంగా గ్రామసీమలలో ప్రజలదుఃఖభారం చూచేసరికి ఆయన మనస్సు కరిగిపోయింది భారతీయ రైతులు నిరుపేదలుగా అప్పుచేయడం తప్పనిసరిఅయ్యే పరిస్థితులలో, అప్పులతోపుట్టి, అప్పులతో పెరిగి, తుదకు అప్పులతో చనిపోవటం సంభవిస్తున్నదనే సంగతిని గురించడంతో బాటుగా సహకారోద్యమంలో ఆయన అచంచల విశ్వాసం దినదినాభివృద్ధి చెందింది. నిత్య దారిద్ర్యంనుంచి, దుర్భరమైన ఋణబాధనుంచి వారిని రక్షించడానికి సహకారోద్యమమే శరణ్యమని ఆయన విశ్వసించారు. సహకారోద్యమానికి సంబంధించినంతవరకు మద్రాసురాష్ట్ర సకల భారతదేశంలోను అగ్రగామిగా వున్నదంటే అందుకు కారణం శ్రీ రామదాసు పంతులుగారి నిరంతర కృషే.

"ఆయన నిర్వహించినవి, స్థాపించినవి సంస్థలు లెక్కలేనన్ని. ఆయన మద్రాసు రాష్ట్ర సహకార సమ్మేళనానికి అధ్యక్షుడు. సహకార విద్యావ్యాప్తికి సంబంధించిన అనధికార సంస్థ ఇది. ఈ ప్రణాళికను అమలు జరపడానికి కావలసిన డబ్బును సంపాదించడం ఒకసమస్య అయిపోయింది. శ్రీ రామదాసు పంతులుగారు రాష్ట్రసహకార బ్యాంకికి అధ్యక్షులు కూడా. ఆయన తన సామర్థ్యంచేత ఈ ప్రణాళికను అమలు జరపడానికి తగు ధన సహాయం చెయ్యడానికి ఆ బ్యాంకిచేత ఒప్పించగలిగారు. దక్షిణ భారత సహకార భీమా సంస్థను స్థాపించినవాడు ఆయన. 1941 లో అనారోగ్య కారణంచేత రాజీనామా ఇచ్చేవరకు దానికి అధ్యక్షత వహించి పనిచిడ్డను సాకినట్లు సాకినారు.

"ప్రస్తుతంలో ఆ సంస్థ ఇంత అభివృద్ధిలో వున్నదంటే దానికి కారణం నాకు శ్రీ రామదాసు పంతులుగారు వేసిన గట్టి పునాదులేనంటే అది అతిశయోక్తికాదు. ఈ మూడు సంస్థలలోను కూడా ఆయనతోపాటు డైరెక్టర్‌గా వుండగల అదృష్టం నాకు పట్టింది.

'ఇండియాలో కాని, మద్రాసు రాష్ట్రంలో కాని శ్రీ రామదాసుపంతులుగారు సందర్శించని ప్రముఖ సహకార సంస్థలు అతి అరుదు. అసలు లేవనే చెప్పవచ్చునేమో. ఆ రోజులలో ఆయన వాద ప్రాబల్యానికి లొంగి, అనుభవప్రోక్తమైన ఆయన ఆలోచనలను ఆమోదించని సహకార విధారణ సంఘాలు చాలా కొద్ది.

అల్ ఇండియా బ్యాంకింగ్ కమిటీ నివేదికలో చాలా భాగం ఆయన రచించినదే అన్నది అందరికీ తెలిసిన సంగతే. విషయపరిజ్ఞానంలో, వివరణ చాతురిలో దానికదేసాటి. సహకారోద్యమానికి ఆయన చేసిన మహత్తర సేవను గురించి ఇండియా ప్రభుత్వం "సర్" బిరుదం ఇవ్వజూపినది కాని ఆయన దానిని కృతజ్ఞతతో తిరస్కరించారు.

"ప్రచ్ఛన్నంగా, అజ్ఞాతంగా దేశానికి ఓపినంత సేవ చెయ్యడమే ఆయన పరమ లక్ష్యం.

"సహకారోద్యమం, గ్రామీణ ఆర్థిక సమస్యలు, బ్యాంకింగ్ వ్యవహారాలలో అపారమైన ఆయన పరిజ్ఞానము, కొత్త కార్యక్రమాలను, విధానాలను నిర్వచించడంలో ఆయన చూపించే పొందిక, వాటిని అమలు జరపడానికి ఆయన చూపించే కొత్త మార్గాలు ఏటన్నింటివల్ల ఆయన త్వరలోనే ఆయావిషయాలలో సాధికారంగా ప్రసంగింపగల మాన్యులలో ఒకరుగా వాసికెక్కారు. అఖిలభారత సహకార సంస్థల సమ్మేళనం, ఇండియన్ ప్రొవిన్షియల్ కోపరేటివ్ బ్యాంకుల సంఘంవంటి రెండు అఖిలభారత సంస్థలకు చిరకాలం అధ్యక్షులుగా వుండడమే ఈ అంశాన్ని నిరూపించగలదు.

"ఆయన కార్యకలాపాలు ఒక్క ఇండియాకే పరిమితం కాలేదు. భారత సహకారోద్యమ నాయకుడుగా ఆయన అంతర్జాతీయ సహకార సంఘంలో కూడ సభ్యుడుగా వుండేవారు. 1934 లో లండన్‌లో జరిగిన అంతర్జాతీయ సహకార కాంగ్రెస్‌కు ఆయన భారతీయ ప్రతినిధిగా హాజరయ్యారు.

"కోపరేటివ్ జర్నలిజం" అభివృద్ధికి ఆయన కృషి ఇంతింతనరానట్టిది. సహకార సిద్ధాంతాలను ప్రజాసామాన్య ఆర్థిక శ్రేయస్సు నభిలషించి ప్రజలలో విరివిగా ప్రచారం చేయవలెనన్న పత్రిక ఎంత అవసరమో ఆయన గ్రహించారు. "ఇండియన్ కోపరేటివ్ రెవ్యూ" పత్రికను స్థాపించి దానికి, ఆమరణాంతం సంపాదకులుగానిర్వహించేవారు.

"మద్రాసు సహకార సమ్మేళనం ఆధ్వర్యాన "మద్రాసు జర్నల్ ఆఫ్ కోపరేషన్" ప్రచురింపబడింది. ఆ పత్రికాభివృద్ధి అంతా శ్రీ రామదాసు పంతులుగారి చేతిదలమే. 1941 లో జబ్బుపడడానికి ముందుగా భారత సహకారోద్యమం "ఇయర్ బుక్" ప్రచురణ బాధ్యతను ఆయన తీసుకున్నారు.

"ఇంతటి బహుముఖమైన ఆయన ప్రజాహిత జీవనంలో సహకారోద్యమం ఒక అంశం. మద్రాసు రాష్ట్ర పంచాయితీల యూనియన్, నేషనల్ ప్లానింగ్ కమిటీ, ఆంధ్రరాష్ట్ర హరిజన సేవక సంఘం, మద్రాసు ఎకనమిక్ అసోసియేషన్ వగైరా అనేక సంస్థలలో ఆయనకు సంబంధం వుండేది. కాంగ్రెసులో చేరి స్వాతంత్ర్యోద్యమానికి సైతం ఆయన విశేషంగా సేవ చేశారు.

"స్టేట్ కౌన్సిల్ కాంగ్రెసు పార్టీకి ఆయన చిరకాలం నాయకులుగా వుండేవారు.

"ఆయన మరణంవల్ల కలిగిన లోటు ఎప్పటికీ తీరనిది. అయితే భౌతికంగా ఆయన మన వంటపడకపోయినా ఆయన ప్రజలకూ, సహకారోద్యమానికి చేసిన సేవ చిరస్థాయి అయినది. ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించడం ఆయనను ఒక విధంగా గౌరవించడమే. కాని ఆయన అమృతాత్మకు మనం చేయగల ఘన గౌరవం ఆయన తన జీవితాన్ని అంకితం చేసుకున్న సహకారోద్యమ వ్యాప్తికి పాటుపడడమే. సహకారోద్యమంలో మన లక్ష్యసాధనకు మనం చేసే కృషిలో ఆయన ఆత్మ మనలను పెన్నంటి నిరంతరం ఉత్తేజింప చేయగలదనే నా విశ్వాసం."

ఈ సందర్భంలో శ్రీ పంతులుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించడం తనకు ఎంతో ఆనందాన్ని కలుగజేస్తున్నది అంటూ ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

మద్రాసు రాష్ట్ర సహకార సంఘాధ్యక్షుడు శ్రీ చిక్కాని వెంకటరత్నంగారు ప్రధాని, తక్కిన అతిథులకు స్వాగతమిచ్చారు. ప్రస్తుత పరిస్థితులు కో-ఆపరేటివ్ కామన్‌వెల్త్ నిర్మాణానికి అనుకూలమై వున్నవని, రాష్ట్ర సహకారసంఘం నిర్మాణ కార్యక్రమం జరుపుతున్నది గనుక, ప్రభుత్వం అధికంగాను, ఇతర విధాలుగాను సహాయం చేయాలని, సహకారసంఘ సంస్థాపకులయిన శ్రీ రామదాసుపంతులుగారు రాష్ట్రంలో సహకారోద్యమ వ్యాప్తికి మహోత్కృష్ట సేవ చేసినవారని అన్నారు.

స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు సహకారసంఘం మాజీ కార్యదర్శి శ్రీ వియ్యన్న పంతులుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ వియ్యన్నగారు గుప్తంగా స్వార్థరహితంగా సేవచేసిన మహాపురుషుడని, పంచాయితీల విషయంలో కూడా ఆయన చాలా శ్రద్ధ కనపరిచాడని అన్నారు. డాక్టర్ పి. నటేశముదలియార్ వందన సమర్పణతో సమావేశం సమాప్తమైంది.

ఎవిక్‌పర్ట్స్ శాఖామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, శ్రీ టి. ఎ. రామలింగ చెట్టియార్ మున్నగు సహకారోద్యమ కార్యకర్తలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు జూన్ 13 —

అమ్మకం ధర్లు	రు. అ. పై.	
నవరం చిల్లరధర	75 12.0	
పాల్గా బంగారం	117 12.0	
మూసా బంగారం	116 12.0	
వెండి పంచతులాలు	191 0.0	
వెండి తులం	1.14 6	

కొబ్బరినూనె

(37 వీస్సు) గల డబ్బా 1	31-7.0	31-4.9

వేరుశెనగ గింజలు

(631 పౌనులు) మెసిన్ నరకు బజారు ధర	174-0.0	175-0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)		360-0.0

ఆముదం

"తిరుపస్సూరు" (500 పౌన్లు) బారువ		320-0.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	92-8.0	93 0.0
బొ్బిలి (2 అందరు)	92-8.0	93-8.0
విలర ధర) విజె 1-3		1-5.0
బోరా (25 పౌనులు)		12-0.0
సుగర్ (క్యాండీ ..)		13-0.0
ప్యవర్ సుగర్ (క్యాండీ) ..		13-4.0
కాన్పూర్	93-8.0	94-0.0

1949 విరోధినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ చతుర్థి
మంగళవారం జూన్ 14-వ తేదీ
ఉ-షా నక్షత్రం ఉదయం 7-23 గంటలవరకు
వర్జ్యం: ప॥ 3-36 నుంచి 5-14 గంటలవరకు

రేడియో

(బుధవారం, జూన్ 15)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగులో వార్తలు; 7-15 గీతావళి (రికార్డులు); 7-30 ఆరిపిరాల సత్యనారాయణమూర్తి (పాట); 8-15 జి రామమూర్తిశాస్త్రి (పాట); సాయంత్రం 5-30 ఆరిపిరాల సత్యనారాయణమూర్తి (పాట); 6-10 స్థానిక ప్రకటనలు; వాతావరణము; 6-20 వి. అన్నపూర్ణ (పాట); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 చిత్రవాణి (రికార్డులు); 8-0 కాలం మార్పు; 8-45 జి రామమూర్తిశాస్త్రి (పాట); 9-15 (చిత్రవాణి రికార్డులు); 9-30 ములుగు శివానందశాస్త్రి (పాట); 10-0 ముగింపు.

మద్రాసు

211.3,31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 ఆర్. వీల (వీణ); 8-15 గీతావళి (రికార్డులు).

211.3-41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-40 కదంబము (రికార్డులు); 4-30 రికార్డులు; 5-30 ప్రాక్టికల్‌దాసన్ (సితార్); 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 వాతావరణము; వాణిజ వార్తలు; 6-20 కె. లక్ష్మి, కె. సరస్వతి (పాట) 7-0 కె ఆర్. చంద్రశేఖరన్ (పాట); 7-30 క. ఎ. సీతానారాయణన్ (పాట); 8-45 ఎన్. రాధాకృష్ణనాయుడు (క్లారొనెట్).

41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగులో వార్తలు; 7-15 (రికార్డులు); 8-30 ఎ. లలిత (పాట); మధ్యాహ్నం12-30 ఇ ఆర్. పద్మనాభ భాగవతార్ (పాట); 1-50 తెలుగులో వార్తలు; 2-0 గోటువాద్యం (విలయ విద్వాంసుడు); 2-15 ఎం. ఎం. సుబ్బు (పాట) 2-45 రికార్డులు.

31 28 మీటర్లలో సాయంత్రం8-20 రికార్డులు; 8-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-30 మాయవరం బి. సరస్వతి (పాట); 10-0 రికార్డులు; 10-30 ముగింపు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్

బొంబాయి, జూన్ 13—

కాండ్లారేవును పరిశీలించడానికై యిక్కడికి వచ్చిన ఇండియా ప్రభుత్వం రైల్వే శాఖామంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్ నేటి ఉదయం మద్రాసు నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

భవిష్యద్వాణి

నీ విషయమై 1949 సం॥లో ఏమి జరుగబోవును?

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, నీ సరియైన వర్య గురించిన్ని నీవు తెలిసికొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపై నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ వేళ వివరములున్నూ, నీ సరియైన విరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును, నీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసెదము. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. చార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుట చేయగలుగును. వివరములు మా పుస్తకములో పంపబడును. మేము పంపిన ఫోర్కాస్టు నీకు తృప్తిగా నుండనియెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవ్‌దత్‌శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తర్‌పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A.P.M.) KARTARPUR. (E.P)

పూర్వము — ఇప్పుడు



మన పూర్వులు వేప, బత్తెంక మొదలగు చెట్ల పుల్లలతో దంతములను శుభ్రపరచి శరీరము నారోగ్యముగ నుంచుకొనిరి.

మనకు ఇప్పుడు శాస్త్రజ్ఞానము సహాయముగా నుండుటచే బాగుగా మిగడవంటి నురుగువచ్చి పండ్ల సందున కూడ శుభ్రపరచి నోటిని మంచి వాసనతో రుచిగావుంచి ఆనందమును కలుగజేయు కాలినస్ టూత్ పేస్టును వాడవచ్చును.

KOLYNOS



రాయంగానే స్వస్థత నిచ్చును

లిటిల్స్ ఓరియంటల్ బామ్

LITTLE'S ORIENTAL BALM

శ్రీ మృదు హస్తముతో రాసినప్పుడు నొప్పిబాధ మాయమగుటకు లిటిల్స్ ఓరియంటల్ బామ్‌కు సమానమయినది లేదు.

ఏ కుటుంబమైనను ప్రఖ్యాతిగాంచిన ఎరుపుడబ్బా లేకుండా ఉండగూడదు.

లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్, లిమిటెడ్
మద్రాసు — బొంబాయి — కలకత్తా





BY AIR MAIL ★ Morning Edition

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి సంచిక
12 139
6 పేజీలు వెల ::
:: ఒక అణా
మద్రాసు బుధవారం
15-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800019

"ఫ్రెంచి ఇండియా విధిగా అంతరించాలి" — అరవింద యోగి

పుదుచ్చేరి, జూన్ 14 —

పుదుచ్చేరి, చంద్రనగర్‌ల సమేతంగా ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలన్నీ ఇండియన్ యూనియన్‌లో లీనం కావలెనని, ప్రపంచానికి ఆధ్యాత్మిక రంగంలో ఇండియా నాయకత్వం వహించాలని శ్రీ అరవిందఘోష్ అభిప్రాయమని ఆయన ప్రతినిధి నేడు ప్రకటించాడు.

సమష్టి చర్యలు

ఇండియా, పాకిస్తానులు కలసి ప్రయత్నించవచ్చునట

కరాచీ, జూన్ 13 —

దక్షిణాఫ్రికాలో భారతీయులపట్ల అనుసరించబడుతున్న విధానాలను గురించి దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో సమాలోచనలు జరపడానికి ఇండియా, పాకిస్తానులు సమష్టిగా ప్రయత్నం చేయవచ్చునని ఇక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

మద్రాసు మంత్రులపై వచ్చిన ఫిర్యాదుల విచారణ ప్రారంభం

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్‌చే వాఙ్మూలాల స్వీకరణ

మద్రాసు, జూన్ 14 —

కొందరు మద్రాసు మంత్రులపైన, కాంగ్రెసువాదులపైన లోగడ జరిగిన ఆరోపణలను విచారించడానికై కాంగ్రెసు పార్లమెంటరీబోర్డుచే నియమించబడిన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ నేటిఉదయం ప్రాథమిక విచారణ ప్రారంభించాడు.

నేటి విచారణలో మద్రాసు మాజీ మంత్రులు శ్రీ కె. ఆర్. కరంత్, వేముల కూర్మయ్యగారలు, శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావుగారు (యమ్. యల్. ఏ) సాక్ష్య మిచ్చినట్టు తెలుస్తున్నది.

శ్రీ ఓమందూరు రామస్వామిరెడ్డియార్ మంత్రివర్గంలోని ఏడుగురు మంత్రులపై శ్రీ అయ్యదేవర కాళేశ్వర్ రావుగారు, (యం. యల్. ఏ) మరొక ఆరుగురు అసెంబ్లీ సభ్యులు ఫిర్యాదుచేశారు.

ఆరోపించబడిన ఏడుగురు మంత్రులలోను ఆరుగురు ప్రస్తుత మంత్రివర్గంలో సభ్యులు.

నేటి ఉదయం గవర్నమెంట్ భవనంలోని "గెస్ట్ హౌస్" లో శ్రీ శంకరరావుదేవ్‌తో ముందుగా మాజీ మంత్రి శ్రీ కె ఆర్. కరంత్, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు (యం. యల్. ఏ) గారలు సంభాషించారు.

(మిగతా 3 వ పేజీలో)

కమ్యూనిస్టా? హంతకుడా?

హైదరాబాద్, జూన్ 14 —

కమ్యూనిస్టు అనే అనుమానంపై అరెస్టు చెయ్యబడి, తదనంతరం విడుదల చెయ్యబడిన శ్రీ శివలింగం ఒకే పెట్టున హత్యలు సాగించి, యిప్పుడు అజ్ఞాతవాసంలో వున్నట్లు తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

కాశ్మీర్ కమిషన్ సూచనకు పాకిస్థాన్ అంగీకారం

ఇండియా సమ్మతికోసం ప్రాకులాట

("ఆంధ్రప్రభ" ప్రత్యేకవిలేఖరి) శ్రీనగర్, జూన్ 14

పాకిస్థాన్ కొద్దిపాటి షరతులు కొన్ని పెట్టినప్పటికీ కాశ్మీర్ కమిషన్ చేసిన యుద్ధవిరమణ ప్రతిపాదనలను మొత్తంపై ఆమోదించిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

తమ ప్రతిపాదనలను పాకిస్థాన్ ఆమోదించినట్లుగా పరిగణించవచ్చుననే కారణంచేతనే కాశ్మీర్ కమిషన్ సభ్యులు పాకిస్థాన్ విషయమై చికాకు పడడంలేదని వారి సన్నిహిత వర్గాలద్వారా తెలుస్తున్నది.

కమిషన్ ప్రతిపాదనలకు ఇండియా త్రోసివేసిందని, ఆ యాచనలపై విమర్శ చెయ్యవలసిన అవసరంలేదని కూడా భావిస్తున్నదని ఆవర్గాల ద్వారానే తెలుస్తున్నది.

కమిషన్ కపటనాటకం

ఇండియా, పాకిస్థాన్‌తో సముష్టి సంభాషణలకు అంగీకరించేదీ లేనిదీ ఒక చెంప విచారిస్తూ

(మిగతా 3 వ పేజీలో)

నిజాంలో కమ్యూనిస్టు ప్రమాద నివారణ: ఢిల్లీ, డేరాడూన్‌లలో ముఖ్య సమాలోచనలు

పటేల్, నెహ్రూలను కలుసుకొనే నిమిత్తం మేజర్-జనరల్ చౌధురి ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జూన్ 14 —

హైదరాబాద్ సంస్థానాన్ని ఎదుర్కొంటున్న పెక్కుసమస్యలుగురించి ముఖ్యంగా కమ్యూనిస్టు ప్రమాదంగురించి, నిజాం మిలటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో సమాలోచనలు జరుపబోతున్నాడు.

మేజర్ జనరల్ చౌధురి నేటి ఉదయమే హైదరాబాద్‌నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఢిల్లీ చేరుకున్నాడు. సర్దార్ వల్లభాయిపటేల్‌తో చర్చలు సాగించేనిమిత్తం ఆయన దేరాడూన్‌కు పయనమౌతాడు.

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూతోకూడా అధికారపూర్వక విషయాలు గురించి ఆయన చర్చిస్తాడు.

డోర్నకల్లులో కమ్యూనిస్టు ఏజెంటు అరెస్టు

హైదరాబాద్, జూన్ 14 —

గడచిన శనివారంనాడు డోర్నకల్‌లో సంజీవరావు అనే కమ్యూనిస్టు ఏజెంటు అరెస్టుచేయబడినట్లు ఖమ్మంమెట్టునుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

శ్రీ ఆర్. ఎస్. నాయక్

హైదరాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియామకం

హైదరాబాద్, జూన్ 14 —

మిస్టర్ జస్టిస్ గంగానాథ్ సానే హైదరాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా శ్రీ ఆర్. ఎస్. నాయక్‌ను నిజాం ప్రభుత్వం నియమించినట్లు నేడు ఒక ప్రకటన వెలువడింది.

రష్యా, పాకిస్థానుల వాణిజ్య ఒడంబడిక చేసుకొనడాన్ని గురించి రాయబారాలు జరుగుతున్నవని పాకిస్థాన్ వాణిజ్య మంత్రి [illegible] ఫజ్లూర్ రహమాన్ నేడు ఇక్కడ ఒక చేశాడు.

శ్రీ శరత్‌బోస్ విజయం

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ బై-ఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి

కలకత్తా, జూన్ 14 —

దక్షిణ కలకత్తా నియోజకవర్గంనుంచి పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి జరిగిన బై-ఎలెక్షన్‌లో శ్రీ శరత్ చంద్రబోస్ విపరీతమైన మెజారిటీ వోట్లతో విజయం పొందాడు.

శ్రీ బోస్ ప్రత్యర్థి, కాంగ్రెస్‌అభ్యర్థి శ్రీ సురేష్ చంద్రదాస్‌కు 13,250 వోట్లు తక్కువ వచ్చినవి. [illegible] మిగిలిన ముగ్గురు అభ్యర్థులకు డిపాజిట్లుకూడా పోయినవి.

వోట్ల వివరాలు క్రింద తెల్పబడినవి:

శ్రీ శరత్‌చంద్రబోస్,
(సోషలిస్టుపార్టీ రిపబ్లికన్‌పార్టీ)—19,030
శ్రీ సురేష్‌చంద్రబోస్,
(కాంగ్రెస్)—5780
శ్రీ దిలీప్‌రాయ్ చౌధురి,
(డెమొక్రాటిక్ వాన్‌గార్డ్)—51
శ్రీ ఎస్. సి. రాయ్,
(స్వతంత్ర)—13
శ్రీ ఎస్. ఎమ్. భట్టాచార్జి,
(స్వతంత్ర)—12

శ్రీ భట్టాచార్జి తన నామినేషన్‌ను గడువుదాటిన పిమ్మట ఉపసంహరించుకున్నాడు.

శ్రీ శరత్ చంద్రబోస్ సోదరుడైన శ్రీ సతీష్ చంద్రబోస్ అస్తమించిన కారణంగా ఈ బై-ఎలక్షన్ జరిగింది.

ఎన్నిక ఫలితం ఇంకా కౌంటింగ్ సెంటర్‌లో ప్రకటించబడుతుందనగా సాయంకాలం 4-30 గంటలకు వోట్లు లెక్కించబడుతున్న దల్‌హౌసీ ఇన్‌స్టిట్యూట్ వద్ద శ్రీ శరత్ చంద్రబోస్ పక్షంవారు విశేష సంఖ్యలలో సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ పతాకాలతోను, నేతాజీ పటాలతోను వచ్చి గుమికూడి ఎన్నిక ఫలితం ప్రకటించబడడంతోనే విజయధ్వానాలతో ఊరేగుతూ వెళ్ళారు.

అర్థగంట అనంతరం కమ్యూనిస్టులు డల్‌హౌస్ ఇన్‌స్టిట్యూట్‌నుంచి సెక్రిటేరియట్, లాల్‌బజార్ పోలీసు ప్రధాన కార్యాలయంమీదుగా ఊరేగింపు వెళ్ళారు పోలీసులు అడ్డగించలేదు.

"కలకత్తా పౌరుల విశ్వాసాన్ని చూరగొనడానికి కాంగ్రెస్ ప్రయత్నించాలి"

శ్రీ శంకరరావ్‌దేవ్ ఉద్బోధ

మద్రాసు, జూన్ 15 —

దక్షిణ కలకత్తా బై-ఎలక్షన్ ఫలితాలపై కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావ్‌దేవ్ నేడు యిక్కడ విమర్శిస్తూ దక్షిణ కలకత్తా వోటర్లు కాంగ్రెసుకు విరుద్ధంగా వోటుచేసిన కారణంచేత ఈ మారైనావారి విశ్వాసాన్ని చూరగొనడానికి కాంగ్రెస్ కృషిచెయ్యాలని పేర్కొన్నారు.

ప్రముఖుల విమర్శ

దక్షిణ కలకత్తా బై ఎలక్షన్‌లో కాంగ్రెస్ ఓటమిని విమర్శిస్తూ ప్రముఖులు నేడు ప్రకటనలు చేశారు. ఇది"కాంగ్రెస్‌కు చెంపదెబ్బ" అని శ్రీ వి. జి. దేశపాండె (అఖిలభారత హిందూమహాసభ కార్యదర్శి). ప్రజాస్వామ్యానికి కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహించడం లేదిపోయిందని పశ్చిమ బెంగాల్ సోషలిస్టుపార్టీ కార్యదర్శి, ప్రజాహితం సోషలిస్టు మార్గాన్ని అనుసరిస్తున్నదని సుస్పష్టమైందని శ్రీ అశోక మెహతా. "ఇది-చారిత్రాత్మక సంఘటన" అని శ్రీ ఆర్.

శ్రీ కళా వెంకట్రావుగారి ఢిల్లీ ప్రయాణం

ఎస్. రుయికర్ (ఫార్వర్డ్‌బ్లాక్) తమ తమ ప్రకటనలలో పేర్కొన్నారు.

కలకత్తా, జూన్ 14 —

దక్షిణ కలకత్తా బై-ఎలక్షన్ సందర్భాన పండిట్ నెహ్రూ ప్రత్యేకంగా పంపిన సందేశంతో వారం రోజులక్రితం యిక్కడకు వచ్చిన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు నేటి రాత్రి ఢిల్లీకి తిరిగి వెళ్ళారు.

బోదకాలు వ్యాధి నివారణలో లంక ప్రభుత్వానికి సలహా లివ్వడానికై ప్రపంచఆరోగ్య సంస్థచే నియమించబడిన డాక్టర్ యమ్. ఓ. టి. అయ్యంగార్ సోమవారంనాడు కొలంబో చేరాడు.

మధ్యబర్మాలో ప్రభుత్వసైన్యాల ఘన విజయం: చౌక్ పట్టణం పునరాక్రమణ

ట్యాంటే, మాగ్వే నగరాల కైవశం కూడా

రంగూన్, జూన్ 14 —

మధ్యబర్మాలోని ప్రధాన నూనెగనుల కేంద్రమైన చౌక్‌ను తమసైన్యాలు తిరిగి ఆక్రమించుకున్నవని బర్మాప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది.

అక్కడనుంచి ప్రభుత్వ సైన్యాలు దక్షిణాభిముఖంగా సైట్‌టౌండ్ వలంటీర్ స్థావరమైన మింబపైకు పురోగమించినవనికూడా ప్రకటించబడింది.

ఐరావతి పశ్చిమతీరాన ఆ స్థావరం కలదు.

రంగూన్‌కు నైరుతి దిశగా 17 మైళ్ళ దూరములోవున్న "ట్యాంటే" పట్టణాన్నికూడా కైవసం చేసుకొన్నవట.

రంగూన్‌కు వాయవ్యంగా 300 మైళ్ళ దూరములో నదీతీరంపైగల కీలక పట్టణం మాగ్వేను ప్రభుత్వ సైన్యాలు వశపరచుకొన్నట్లు ఆదివారం రాత్రి బర్మా రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది.

కరెన్‌లచే స్వంతకరెన్సీ చెలామణి

తాము వశపరచుకున్న ప్రదేశాలలో కరెన్‌లు స్వంత కరెన్సీ నోట్లను చెలామణీలో పెడుతున్నారని ఇక్కడ వదంతిగావుంది.

ఈ కరెన్సీ నోట్లు 5 రూపాయలకు, 10 రూపాయలకు విడుదల చెయ్యబడ్డాయట. విడుదల చెయ్యబడ్డ నోట్ల విలువ ఇంతవరకు లక్ష రూపాయలకు మించివున్నదట.

మూలిన్‌జిల్లాలో కరెన్ విప్లవకారులు ఒక రెడ్‌క్రాస్‌దళాన్ని ఏర్పాటుచేశారని కూడా మరొక వార్త తెల్పుతున్నది.

హైదరాబాద్, జూన్ 14 —

సంస్థానంనుంచి యితర ప్రాంతాలకు నువ్వులు 50,000 పల్లాల (మూడుకోట్ల బస్తాలు) వరకు ఎగుమతి చేయబడడానికి హైదరాబాద్ ప్రభుత్వం అనుమతించింది. నువ్వుల ధర ప్రస్తుతం వున్నదానికంటె నూటికి 25 వంతులకు పెరగ గానే వీటి ఎగుమతి నిలిపివేయబడుతుంది.

కొత్త వియత్‌నామ్

బావోడైచే రాజ్యపరిపాలనాధికారం స్వీకరణ

సైగాన్, జూన్ 14 —

అన్నాం మాజీ చక్రవర్తి బావోడైకి కొత్త వియత్‌నామ్ రాజ్యపరిపాలనాధికారం నేడు అధికారరీత్యా సంక్రమింపజెయ్యబడింది

టాన్‌కింగ్, అన్నాం, కొచ్చిన్ చైనాలతో కొత్త వియత్‌నామ్ రూపొందిన విషయం పాఠకులకు విదితమే.

చైనా సంపూర్తి విముక్తిపిదప ఫార్మోజా దీవిపై దండయాత్ర — కమ్యూనిస్టుల

టోకియో.

"చైనా విముక్తి సంపూర్తిగా సాధించబడిన పిమ్మట సాధ్యమైనంత త్వరలో ఫార్మోజా ద్వీపంకూడా విముక్తి చెయ్యబడగలదు" అని పెకింగ్ కమ్యూనిస్టు రేడియో నేటి ప్రాతఃకాలం బ్రాడ్‌కాస్ట్ చేసింది.

భావిలో చైనాపై దండయాత్ర జరపడానికి సౌలభ్యంగా ఫార్మోజాను అన్యాక్రాంతం చేసుకోవాలని అమెరికా ప్లాను చేస్తున్నదని కూడా బ్రాడ్‌కాస్ట్‌లో ఆరోపించబడింది.

ద్వీపాన్ని విముక్తి చెయ్యడానికై ఫార్మోజన్ ప్రజలు చైతన్య పూరితులై కమ్యూనిస్టులకు సహాయపడగలరని పీపింగ్ రేడియో చెప్పింది.

హాంకాంగ్ పత్రిక కథనం

కాంటన్, జూన్ 14 —

ఇండో-చైనాలోని హోచి మిన్ నేషనలిస్ట్ దళాలతో చేయికలపడానికి వీలుగా చైనా దక్షిణ రాష్ట్రాలైన క్వాంటుంగ్, క్వాంగ్సీలను సాధ్యమైనంత త్వరగా ఆక్రమించుకోవలసిందిగా కమ్యూనిస్టు హైకమాండ్ ఆదేశాల పంపినట్లు హాంగ్‌కాంగ్‌నుంచి వెలువడే "వహ్‌క్యుఅటో" అనే ప్రముఖ చైనీస్ దినపత్రిక నేడు ప్రకటించింది.

ఈ రెండురాష్ట్రాలలో ఏదిముందుగా విముక్తి చెయ్యబడగలదో స్పష్టంకాలేదు కూడా ఆ పత్రిక ప్రకటించింది.

కాంటన్ అభిజ్ఞవర్గాలనుంచి తమకీ సమాచారం చేరినట్లుగా ఆ పత్రిక వెల్లడించింది

హాంకాంగ్ విషయమై అలెగ్జాండర్ ప్రకటన

లండన్, 14 —

హాంకాంగ్, మాల్టా రాజ్యస్థానాలను సందర్శించి లండన్ మరలివచ్చిన బ్రిటిష్ రక్షణశాఖ మంత్రి మిస్టర్ అలగ్జాండర్ నేడు ఒకప్రకటన చేస్తూ హాంకాంగ్‌లో పరిస్థితి ప్రోత్సాహకరంగా వున్నది, అక్కడ ప్రజానీకంలో చిత్తస్థైర్యం సడలలేదని పేర్కొన్నాడు.

(తొలివార్తలు 3 వ పేజీలో)

గ్రామ పంచాయతుల కార్యదర్శుల సమావేశాన్ని మీరట్‌లో సోమవారంనాడు ప్రారంభిస్తూ ప్రజానీకం న్యాయశాఖ్యానికి గుర్తించగల అవకాశమివ్వడానికే యు. పి. ప్రభుత్వం గ్రామపంచాయతీలను స్థాపించనున్నదని యు. పి. పార్లమెంటరీ కార్యదర్శి చౌధురి చరణ్‌సింగ్ అన్నాడు.





మావద్ద G. M. ఇండస్ట్రియల్ టైపు 865/7 H. P. ఆయిల్ ఇంజన్, ఫిల్టర్ ప్రెస్ 25"×25" (28 ప్లేట్లు) డిసింటి గ్రేటర్లు, వాక్యూమ్ పంపు, 6" రబ్బరు బెల్టు ట్రాన్ వాల్వులు, డనప్ బండి ఇరుసులు, చక్రాలు, ప్లాట్ ఫారం ట్రాలీ, గన్ వెల్డింగు సామాను వగైరా సామానులు అమ్మకమునకు వున్నవి.

వివరములకు: ఎ. వి. సూర్యనారాయణ, కనుపర్తి, గుంటూరు జిల్లా అని వ్రాయవలెను.

గనో క్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశీ రాజమండ్రి

SRI RAJAH RANGAYYAPPAROW & CHUNDURU VENKATAREDDI COLLEGE, VIJAYAWADA.

Re-opening date: 27-6-'49.
Admissions Commence from 20-6-'49.
Applications and prospectus can be had on requisition.
Subjects under Part I & II.
Part I: English.
Part II: Telugu, Sanskrit & Hindi.
Groups:
Intermediate:
1. Mathematics, Physics & Chemistry.
2. Biology, Physics & Chemistry.
3. Mathematics, Accountancy & Banking.
4. Economic Geography, Accountancy & Banking.
5. Indian History, British History & Banking.
6. Indian History, British History & Logic.
7. Indian History, British History & Advanced Telugu.
8. Indian History, Advanced Sanskrit & Advanced Telugu.
9. Indian History, Advanced Sanskrit & Logic.
(Any of the above combinations of subjects of study will be permitted only if at least a minimum of students offer the same).
B.A.
Group (1): Mathematics.
B.Com.
S. R. R. & C. V. R. College,
M. RAGHAVACHARYULU, M.Sc.,
Ag. Principal.
Vijayawada: D|10-6-'49.
PUBLICITY ARTS

మచిలీపట్నం మునిసిపాలిటి
కావలయును

తెలుగు లోయర్‌గ్రేడు ట్రెయినింగు పొందిన ఉరుదూ టీచర్లు. స్కేలు. 40-1½-55-2-75. దీనికి ఇతర మామూలు కరువుభత్యము ఉద్యోగములు మహమ్మదీయ విద్యార్థుల స్కూళ్ళలో. వయస్సు, అర్హతలు, పూర్వానుభవము వున్నయెడల, వాటితో దరఖాస్తులు 25-6-49 తేదీకి పంపవలయును.

మునిసిపల్ ఆఫీసు, మచిలీపట్నం. } పి. నాగభూషణంనాయుడు కమీషనర్.

నోటీసు

జయపూర్ సంస్థానానికి చెందిన ఫారెస్ట్ సేల్స్ వేలంపాట మడగోల్‌లో 25-6-1949 వ తేదీన, రాయఘడ్‌లో 28-6-49 తేదీన, జయపూర్‌లో 30-6-49 తేదీన జరుగగలవు.

వివరాలకు కింది చిరునామాకు వ్రాయండి:

(సం) వి. బాలకదాస్, యం. ఆర్. హెచ్.
చీఫ్ ఫారెస్ట్ ఆఫీసర్, జయపూర్,
కోరాపుట్టి జిల్లా (ఒరిస్సా)

ప్రకటన

గుడియాత్తంలో (ఉత్తరార్కాటుజిల్లా) మా దిన పత్రిక అమ్మకానికి ఏజెంట్ కావాలి.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జూన్ 15, బుధవారం

పాత గాడి

ప్రభుత్వం నడవవలసింది పన్నుల ద్వారానే. పన్నులను చెల్లించవలసిన వారు ప్రజలే. ప్రజోపయోగ కార్య ప్రణాళికలను అధికంగా సాధించదలచిన కొలదీ పన్నులు పెరిగితీరవలసిందే.

ఈ అన్ని విషయాలు నిరాక్షేపణీయాలే. అయినప్పటికీ, మద్రాసు ప్రభుత్వం అనుసరిస్తున్న పన్నుల విధానాన్ని విమర్శించక తప్పదు.

1949-50 వ సంవత్సరానికి నాలుగుకోట్ల రూపాయల లోటు రావచ్చునని బడ్జెటును ప్రవేశపెట్టిన సందర్భంలో పేర్కొన్నారు. ఆ లోటు భర్తీకి ఏవో కొన్ని కొత్త పన్నులను వేస్తామని, కొన్ని పాత పన్నులను హెచ్చిస్తామని ప్రకటించారు.

తర్వాత కొద్దిరోజులకు—పాత మంత్రివర్గం స్థానంలో కొత్తది ఏర్పడినందున కాబోలు—బడ్జెటు సందర్భంలో చేయబడిన ప్రతిపాదనలను కొంత సవరించారు. పోయిన మంత్రివర్గం ఒక పార్టీదై, వచ్చింది మరొక పార్టీదైతే, కొద్దిపాటి సవరణలే కాదు; పెద్దవి జరిగినప్పటికీ అది సమంజసమే కాగలదు. కాని, ఈ సందర్భంలో జరిగింది. మంత్రివర్గంలోని కొందరు మారడం మాత్రమే. ఒకే పార్టీ బడ్జెటుకు ముందువలె, ఆ తర్వాతకూడా ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నప్పుడు పన్నులను పోలిన ముఖ్యవిషయంలో చంచలత్వం తగునా?

ఇంతేకాక, ఈ కొత్త మంత్రివర్గం పాత ప్రతిపాదనలను ఒకసారి సవరించడంతో సంతృప్తి చెందలేదు. ఈ క్షణంవరకు ఏవేవో కొద్దికొద్ది మార్పులను అది చేస్తూనే పోతున్నది.

ఈ చంచలత్వం ప్రజలను సందిగ్ధావస్థలో పడవేయదా?

చంచల మనస్కునికి సహజమైన సాహస విహీనత్వం కూడా మద్రాస్ మంత్రివర్గం పన్నుల విధానంలో కానవస్తున్నది.

భర్తీ చేయవలసిన లోటు నాలుగు కోట్ల రూపాయలు మాత్రం. చెల్లించగల తాహతుగలవారిపై ఈ భారాన్ని ఏ ఒకటి, రెండు పన్నుల రూపంలోనో వేస్తే సరిపోయేది కాదా?

ఇందుకు మారుగా, పదేసి, పదిహేనేసి లక్షల రూపాయల ఆదాయం వచ్చే చిన్న పన్నులను పెక్కింటిని వేస్తామంటున్నారు. పై పెచ్చు, కలవారిపై పన్నులు వేసే హక్కు మాకు లేదు; అందువల్ల మేము లేని వారి నెత్తి మొట్టవలసిందే అని చెబుతున్నారు కూడా.

పత్రికలలోని ప్రకటనలపై పన్ను. కాఫీహోటల్సు, కాఫీహోటల్సు తినుబండారాలపై పన్ను. సినిమా ప్రదర్శనాలపై పన్ను. మరేవేవో చిల్లర మల్లర పన్నులు. ఇందువల్ల వచ్చే రాబడి తక్కువ; జరిగే అల్లరి ఎక్కువ. అయినప్పుడు మద్రాసు మంత్రివర్గ విధానం సవ్యమైనదని ఎవరనగలరు?

పాతప్రభుత్వ వ్యవస్థ పోయింది; కొత్తది నెలకొన్నది. ఈ పరిస్థితిలో అసలు పన్నుల విధానం ప్రాతిపదికే మారిపోవాలి. కాని, ప్రస్తుతం జరుగుతున్నది. పాత ప్రాతిపదికకు ఇక్కడ ఒక చెక్కు ఊడగొట్టడం, అక్కడ ఒక అతుకు వెయ్యడం—ఇంతే.

కలవారిపై తాము పన్నులు వేయలేమని మద్రాసు ఆర్థికమంత్రి నిన్న అసెంబ్లీలో చెప్పిన ఒక్క ముక్కలోనే ఆయన పన్నుల విధానంపై తిరుగులేని విమర్శ గర్భితమై లేదా? బ్రిటిష్‌వారి అడుగుజాడలలోనే తాము నడుస్తున్నట్టుగా ఒప్పుదల దీనిలో కలదు. కొత్తదారిని పోగల సాహస విజ్ఞతలు తమకు లేవన్న ఒప్పుదల సయితం దీనిలో కలదు.

"మాకు అధికారాలు లేనప్పుడు మేము చేయగలిగిన దేమున్నది?" అని తప్పించుకోడానికి మద్రాస్ ఆర్థిక మంత్రి చూడవచ్చుగాని, అది నిష్ప్రయోజనం. ఉదాహరణకు వ్యవసాయాదాయాలపై పన్ను వేయడానికి ఆయనకు అధికారం లేదా? ఈ పన్ను వేసే సందర్భంలో సెంటు, కుంట పండించుకునే పేదరైతులపై పన్నుభారాన్ని పూర్తిగా తొలగించడానికి ఆయనకు అధికారంలేదా?

అసలు విషయం,—పాత గాడులలోనుంచి తప్పుకోలేక పోవడమే? శ్రమ తక్కువ దారివెంట నడవగోరడమే.

ఈ చిత్తవృత్తి దేశ క్షేమానికి సర్వవిధాల మహానర్థదాయకం.

ఇండొనేసియాలో ఇప్పటికీ యుద్ధం
సాగుతూనే వున్నదని రిపబ్లికన్ సైన్యాధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 14—

ఇండొనేసియాలో పోరాటం ఇప్పటికీ జరుగుతూనే వున్నదని నేడు ఇండొనేసియన్ వార్తాసంస్థ ప్రకటించింది.

తూర్పు జావాలో రిపబ్లికన్ సర్వసైన్యాధ్యక్షుడు కర్నల్ సుంకోనో రిపబ్లికన్ ఆపద్ధర్మ ప్రభుత్వానికి పంపిన ఒక నివేదిక ప్రకారం, యుద్ధం యథావిధిగా జరుగుతున్నది.

ఒక రిపబ్లికన్ సైన్యం మే నెలలో 78 డచ్ సైనికోద్యోగులను సైనికులను వధించినదనీ, 124 మందిని గాయపరచినదనీ ఒక సమాచారం తెల్పుతున్నదని అతడు పేర్కొన్నాడు. ఈ పోరాటంలో 12 మంది రిపబ్లికన్ సైనికులు మరణించారు.

మే నెలలో డచ్ విమానాలు బ్లిటర్, మలాంగ్, డిశెంబర్ ప్రాంతాలపై ముట్టడి జరిపిన ఫలితంగా 91 మంది గ్రామస్థులు మరణించారు.

సుమత్రాలో డచ్ సైన్యాలు దురాక్రమణను సాగిస్తున్నవి.

జూన్ 5 వ తేదీన డచ్ యుద్ధనౌకలు అనక్పేర్పా, కిడ్డంగ్ గ్రామాలపై ఫిరంగి కాల్పులు చేశాయి.

రూర్ ఫ్యాక్టరీల యంత్రాల తొలగింపు
నేడు విధిగా ప్రారంభం కాగలదట

బెర్లిన్, జూన్ 14—

జర్మనీ ప్రజలు తీవ్ర అసమ్మతి తెల్పుతున్నప్పటికీ నాలుగు రూర్ ఫ్యాక్టరీలను సైనికుల కావలాకింద విడగొట్టడం నేడు ప్రారంభం కాగలదని భావిస్తున్నారు.

చిన్న జర్మనీ కార్మికులు ఫ్యాక్టరీని విడగొట్టడానికిఆటంకం పడిన ఎస్సెన్ బొగ్గుగనిని 300 మంది బెల్జియన్ సైనికులు టాంకుల సహాయంతో కావలా కాస్తున్నారు.

6 వ పేజీ తరువాయి

మైన పన్ను విధించబడకుండా మద్రాసు ప్రభుత్వం రాష్ట్రాలతో ఏదో ఏర్పాటు చేసుకోకూడదా?

సమాధానం:— ఎగుమతి సరకుల విషయంలో దేశమంతటా ఏకైక విధానం అవలంబించవచ్చుననే విషయంలో ఇండియా ప్రభుత్వంతో మద్రాసు ప్రభుత్వం ఒడంబడింది.

మిస్టర్ అబ్దుల్ మజీద్:—ఈ అమ్మకం పన్ను తాత్కాలికమా, శాశ్వతంగా వుండేదినా, చెబుతారా?

సమాధానం:—ఇది శాశ్వతంగావుండేదేనండి

శ్రీ ఎల్. ఎస్. గోపాలస్వామి:—ముడి పదార్థాలపై పన్ను విధించడంలో ప్రభుత్వ విధానమేమిటో తెలియ జేస్తారు?

సమాధానం:—ఈ విధానం విషయమై ఇతర రాష్ట్రాలతో సంప్రతింపులు జరుగుతున్నవండీ

శ్రీ వి. ఎం. రామస్వామి మొదలియార్:—ఆహారవస్త్రాలకు సంబంధించిన వస్తువులపై అమ్మంపన్నును సవరించే ప్రతిపాదన ఏమైనా వుందాండి?

సమాధానం:—ఆహార వస్త్రాలకు సంబంధించి సరకులకు అమ్మకం పన్నునుంచి మినహాయించే ప్రతిపాదన లేదండీ

అబ్దుల్ మజీద్ ఖాన్:—అమ్మకం పన్ను విక్రించడకు గరిష్ఠప్రమాణాన్ని విస్తరిస్తారాండి?

సమాధానం:— లేదండి. దానిని గురించి ఆలోచన జరుగలేదు.

విజయవాడ ఫ్లయింగ్ క్లబ్
ప్రభుత్వ సహాయాన్నిగురించి మద్రాసు మంత్రుల హామీ

విజయవాడ, జూన్ 12—

పౌరవిమాన యానానికి మద్రాసు ప్రభుత్వం సర్వవిధాల సహాయంచేస్తూ ప్రోత్సహించగలదని మద్రాసు మంత్రులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, శ్రీ ఎం. భక్తవత్సలం, తమకు విజయవాడ ఫ్లయింగ్ క్లబ్ వ్యవస్థాపక సంఘంవారు సన్మానంచేసిన సందర్భంలో సమాధానంచెబుతూ హామీ యిచ్చారు.

విమానాశ్రయం ఆవరణలోని అతిథిగృహం సమీపంలో మంత్రులకు సన్మాన పత్రాలు సమర్పింపబడినవి. విజయవాడ మునిసిపల్ చైర్మన్ శ్రీ టి.వి.ఎస్. చలపతిరావుగారు సన్మాన పత్రాలను చదివారు. ఫ్లయింగ్‌క్లబ్‌వారు సమర్పించిన పత్రంలో ప్రయాణీకుల సౌకర్యార్థం ఒక భవనం కట్టించవలసిందనీ, ఇప్పటికంటె తక్కువ ఖర్చుతో ప్రయాణం చెయ్యడానికి ఏర్పాటు చేయించ వలసిందనీ, ప్రభుత్వాన్ని కోరారు.

విమానాశ్రయం వద్దనుంచి పట్టణంలోకి సిమెంటు రోడ్డు నిర్మించ వలసిందని కూడా అర్థించారు.

మద్రాస్ ఫ్లయింగ్ క్లబ్‌లో శిక్షణపొందే 60 మంది ఆంధ్రయువకుల దరఖాస్తులు వెయిటింగ్ లిస్టులో వున్నవని తెలియజేస్తూ రాష్ట్రప్రభుత్వాదాయంనుంచి 50,000 రూపాయల సహాయం చేసి వెంటనే విజయవాడలో ఫ్లయింగ్‌క్లబ్‌ను స్థాపించి యువకులు వైమానికశిక్షణ పొందడానికి అవకాశం కల్పించవలసిందిగా మంత్రులను కోరారు.

ఫ్లయింగ్ క్లబ్బులవిషయంలో ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు చేస్తున్న సహాయానికి కృతజ్ఞత తెలియజేశారు.

మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానమిస్తూ త్వరలోనే యిప్పుడున్న వ్యవస్థాపక సంఘం రద్దు అయి దానిస్థానంలో అధికార పూర్వకమైన సభ్యులతో ఫ్లయింగ్‌క్లబ్ స్థాపనకాగలదని ఆశిస్తున్నానన్నారు. దేశానికి యిప్పుడున్న వారికంటె యింకా ఎక్కువమంది వైమానికులు కావాలన్నారు. వైమానికుల కొరత ఫ్లయింగ్ క్లబ్‌లవల్ల తీరగలదని చెప్పారు. విమానాశ్రయాలలో విజయవాడ ముందు ముందు ప్రాముఖ్యం వహించగలదన్నారు. వ్యవస్థాపక సంఘంవారు ప్రభుత్వాన్ని కోరిన 50,000 రూపాయలకు సరిపడగల ప్రణాళిక వివరాలను సిద్ధపరచవలసిందిగా కోరారు.

కోరిన సొమ్ముకు వివరాలలో ప్రణాళికను తయారుచేసే వరకు ప్రభుత్వం సంఘం వారి కోరికను తీర్చ జాలదు, త్రోసివెయ్య జాలదని చెప్పారు.

ఆచార్యరంగాగారు కూడా తనకు విజయవాడలో ఫ్లయింగ్‌క్లబ్ స్థాపన విషయమై వ్రాశారని మంత్రి తెలియజేశారు. ఇటువంటి స్కీములను బడ్జెట్టులోనే ఏర్పాటు చేసినప్పటికే సంతృప్తికరంగా ప్రణాళిక వివరాలను తెలియజేస్తేనేగాని ప్రభుత్వసహాయం లభించవజాలదన్నారు.

పౌరవిమాన యానాన్ని ప్రోత్సహించడం నిమిత్తం రహదారి శాఖ ఉపమంత్రి ఖుర్దలాల్ చేసిన సూచనపై మద్రాసు ప్రభుత్వం విమానయానానికి ఉపయోగించే పెట్రోల్‌పై వసూలుచేసే పన్నులో సగం తిరిగి యివ్వడానికి నిశ్చయించిందనీ, యింకా ఎక్కువ సహాయం చెయ్యడం అవసరమని నచ్చచెప్పే పక్షంలో పన్ను పూర్తిగా రద్దు చెయ్యబడగలదనీ చెప్పారు.

దేశ రక్షణ సైన్యాలలో యువకులు అధికసంఖ్యాకులుగా చేరవలసిందిగా ఆయన ఉపోద్ఘాటించారు. మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం గారు సమాధానం చెబుతూ ఆంధ్రులు విమానచోదకులుగా శిక్షణపొందడంలో ఎక్కువ ఆసక్తి చూపగలుగుతారని ఆశిస్తున్నానన్నారు. సంఘంవారు కోరిన సహాయం విషయమై ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచించగలదన్నారు. విజయవాడలో, విశాఖపట్టణంలో క్లబ్బులను నెలకొల్పడం విషయమై తనకు మద్రాసు ఫ్లయింగ్ క్లబ్‌వారితో జరిగిన చర్చలను గురించి చెప్పారు. ఫ్లయింగ్ క్లబ్బులకు ప్రభుత్వం ఎంతవరకు సహాయం చెయ్యగలుగుతుందో ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు.

విమానయానానికి అయ్యే ఖర్చు తగ్గించడం విషయమై ఆలోచించవలసిన బాధ్యత ఇండియా ప్రభుత్వానిదే నన్నారు.

సంఘం కార్యదర్శి శ్రీ రాజారావుగారు వందన సమర్పణ చేస్తూ ప్రభుత్వాన్ని కోరిన గ్రాంటుకు వివరాలను తెలియజేశారు.

బి. తరగతి విమానచోదక శిక్షణ యివ్వడానికి గంటకు 65 రూపాయలు ఖర్చు అవుతుందనీ, శిక్షణ పూర్తికావడానికి 200 గంటలు పడుతుందని చెప్పారు. 65 రూపాయలలో కేంద్ర ప్రభుత్వం 40 రూపాయలు ఇస్తుందనీ, విద్యార్థి 25 రూపాయలు భరిస్తాడనీ చెప్పారు. 30 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంలో ఒక్కొక్కరికి 15 రూపాయల చొప్పున వచ్చేలోటును భర్తీ చెయ్యడం నిమిత్తం 50 వేల రూపాయల గ్రాంటు కోరారని ఆయన తెలియజేశారు.

మద్రాసు ఫ్లయింగ్ క్లబ్బువారు క్లబ్‌ను స్థాపించి మొదటి రెండేండ్లు నిర్వహిస్తామని తనకు చెప్పినట్టు తెలియజేశారు.

ఇద్దరు స్త్రీలను చంపి హంతకుడు ఆత్మహత్య చేసుకున్న వైనం

నిడుబ్రోలు, జూన్ 13—

భార్యను, భార్య అవ్వను చంపి హంతకుడు ఆత్మహత్య చేసుకున్నట్టు ఇక్కడికి మూడు మైళ్ళ దూరంలో బోడవాడు హరిజనులనుంచి వార్త వచ్చింది.

కటికల చిన్నఅంకులు అనే అతను తనభార్య నాగేంద్రమ్మ తనతో కూడా యింటికిరా నిరాకరించి నందుకు కత్తితో పొడిచాడట. నాగేంద్రమ్మ అవ్వ (60 సంవత్సరాలు) అడ్డం పోగా ఆమె కూడా దెబ్బలు తగిలి చనిపోయింది.

వారిద్దరు మరణించిన తర్వాత చిన్న అంకులు తన్ను తాను పొడుచుకొని చనిపోయినాడు

ఇక్కడి గవర్నమెంటు ఆసుపత్రికి మృతుల శవాలు పరీక్ష నిమిత్తం తీసుకురాబడినవి.

ఇండియాలోని విదేశీయ స్థావరాలు
రాష్ట్రపతి హెచ్చరిక

మద్రాసు, జూన్ 14—

ఇండియాలోని ఫ్రెంచి, పోర్చుగీస్ స్థావరాలలో ప్రస్తుతం జరుగుతున్న పోరాటం తమ ప్రాభవాన్ని ఇంకా నిలుపుకోవాలని ప్రాకులాడుతున్న ఆవిదేశీయ ప్రభుత్వాలచే నియమించబడిన కీలుబొమ్మ అధికారులకు, స్వాతంత్ర్య ప్రియులైన అచ్చటి ప్రజా బాహుళ్యానికి మధ్య జరుగుతున్నదే నని రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి ప్రత్యేకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరం చేశారు.

రాష్ట్రపతి ఇంకా యిలా అన్నారు;

"అక్కడ ప్రజాసామాన్యం తనకంటె అనేక రెట్లు శక్తివంతమైన అధికారవర్గాలతో పోరాడుతున్నది. ప్రభుత్వాధికారులు ప్రజోద్యమాన్ని తమ పశుబలాన్ని చూపి భయపెట్టి అణచివేయడానికి ప్రయత్నించవచ్చు.

"ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికి విదేశీయ ప్రభుత్వం ఆధ్వర్యం క్రింద ప్లెబిసైట్‌ను జరపడం ఎంత మాత్రం వాంఛనీయంకాదు. "విభజించి పాలించు" అనే కుత్సిత రాజనీతి వినియోగించకుండా వున్నవాడు బ్రిటిష్‌వారుగాని, ఫ్రెంచివారుగాని, పోర్చుగీస్‌వారుగాని, మన దేశానికి పరిపాలకులై వుండగలిగేవారేరూ. విదేశీయ పాలకులు ఇట్టి కుతంత్రాన్ని సాగిస్తున్నట్టు మొదట గాంధిమహాత్ముడు కనిపెట్టాడు. ఆయన ప్రబోధం ద్వారానే మనదేశ ప్రజలలో రాజకీయ నైతిక చైతన్యం వెల్లివిరిసింది. తత్ఫలితంగానే ఇప్పుడు ఇండియన్ యూనియన్ తన రాజకీయ స్వాతంత్ర్యాన్ని సముపార్జించు కున్నది.

"ఫ్రెంచి, స్థావరాలలో నేమి, పోర్చుగీస్ స్థావరాలలో నేమి ప్లెబిసైట్ ఫలితం ఏ విధంగా వుండగలదో నే నిప్పుడు చెప్పజాలను

ఫ్రెంచి పోర్చుగీస్ ఇండియాలలోని ప్రజలు ఇండియాలో కలిసివుండడానికి తమకు గల జన్మహక్కును ప్రకటించుకొన గలగడంపైనే వారి భవితవ్యం ఆధారపడి వుంటుంది. భారతీయులందరు కలిసి ఏక కుటుంబంవలె జీవించాలనే ఈశ్వరేచ్ఛ మానవుడు విఘాతం కలిగించకుండుగాక!" (యు. పి. ఐ.)

ఇటలీలో రైతు కార్మికులతో పోలీసుల సంఘర్షణ
11 గురికి గాయాలు: 48 మంది అరెస్టు

రోమ్, జూన్ 13—

బొలోగ్నా రాష్ట్రంలోవిక్తై వాల్‌కర్‌లో సమ్మె చేస్తున్న వ్యవసాయ కార్మికులు సుమారు 2,000 మంది సమ్మెలో పాల్గొనని 20 మంది కార్మికులపై ముట్టడికి పూనుకొన్న సందర్భంలో పోలీసులకు, సమ్మెదారులకు మధ్య నిన్నరాత్రి నాలుగుగంటలపాటు పోరాటం జరిగింది. 11 గురు సమ్మెదారులు గాయపడ్డారు. 48 మంది అరెస్టు చెయ్యబడ్డారు.

ఆస్ట్రేలియా శరణార్థుల బిల్లుకు ప్రతిక్రియ
సింగపూర్ శాసనసభలో ప్రోగ్రెసివ్ పార్టీ యోచన

సింగపూర్, జూన్ 13—

ఆస్ట్రేలియన్ పార్లమెంటులోఇమిగ్రేషన్ మంత్రి మిస్టర్ ఆర్థర్‌కాల్వెల్ ప్రవేశపెట్టిన యుద్ధకాలపు శరణార్థులబిల్లుకు ప్రతిక్రియగా ఒక చట్టంచేసే విషయమై సింగపూర్ శాసనసభలోని ప్రోగ్రెసివ్ పార్టీ యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. పార్టీ కార్యవర్గం సమ్మతించేపక్షంలో ఒక బిల్లు శాసనసభలో త్వరలోనే ప్రవేశపెట్టబడవచ్చునట.

కోడుమూరు పోలీసు సబ్ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్
పోలీస్ కానిస్టేబిల్ మరణించిన సందర్భంలో

కర్నూలు, జూన్ 14—

కోడుమూరులో ఇటీవల మరణించిన జోసఫ్ అనే పోలీసు కానిస్టేబిల్ శవాన్ని కర్నూలు సెషనరీ సబ్ మేజిస్ట్రేటు ఎదుట సమాధిలోనుంచి తీయించి శవపరీక్ష నిమిత్తం కర్నూలులో గవర్నమెంటు ఆసుపత్రికి పంపారు. దేహంమీద గాయాలు తగిలినట్లు శవపరీక్షలో తేలింది,

అనుమానంపై కోడుమూరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ భాషాహుస్సేన్‌ను సస్పెండుచేశారు. దర్యాప్తు సులభంగా జరగడం నిమిత్తం కోడుమూరు పోలీసు లందరిని మరొక చోటికి పంపివేశారు.

దర్యాప్తు జరుగుతున్నది.

మద్రాసు వినోదపుపన్ను సవరణబిల్లు పరిశీలన

మద్రాసు, జూన్ 14—

మద్రాసు వినోదపుపన్ను సవరణ బిల్లును పరిశీలించే నిమిత్తం నియమించబడిన సెలెక్టకమిటీ రేపటిరోజున (బుధవారంనాడు) చెన్నపురిలో సమావేశమై ప్రముఖుల అభిప్రాయాలను సేకరించగలదని తెలుస్తున్నది.

ఈ సంవత్సరం మేనెల 15 వ తేదీనుంచి ఇంతవరకు తూర్పు పంజాబు జైళ్ళనుంచి దాదాపు వెయ్యమంది రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు విడుదల చెయబడినారు.

3 వ పెజి తరువాయి

సుప్రీంకోర్టు

యివ్వనక్కరలేదని శ్రీ బాలకృష్ణశర్మ అన్నారు.

112 వ సూత్రం ప్రకారం అప్పీలుకు అనుమతియిచ్చే అవకాశం హైకోర్టుకు వున్నప్పుడు తిరిగి ఈ సూత్రంలోని మూడవ ఉపనిబంధన ఎందుకని సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ ప్రశ్నించారు. క్రిమినల్ అప్పీళ్ళకు సంబంధించి సుప్రీంకోర్టు అధికారాలను పార్లమెంటు నిర్వచిస్తేనే బాగుంటుందని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అయినా, ఈ పరిస్థితులలో సవరణను వ్యతిరేకించడం తమ అభిమతం కాదన్నారు.

దేశంలో నేరాలు ఎక్కువగా జరుగుతున్నా యని అందుచేత క్రిమినల్ అప్పీళ్ళను గురించి పార్లమెంటుకే అధికారం వుండటం మంచిదని శ్రీ రాజ్ బహదూర్ చెప్పారు.

లోగడ లాహోర్ హైకోర్టు జడ్జీగా పనిచేసిన శ్రీ బక్షీ టేక్‌చంద్ సవరణను బలపరిచారు. అన్ని సందర్భాలలోను సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకునే అవకాశంవుంటే చాలాప్రమాదం వున్నదని, సుప్రీంకోర్టు కాలమంతా యిందుకే సరిపోతుందని ఆయన అన్నారు.

డాక్టర్ అంబేడ్కర్ సమాధానం

సుప్రీం కోర్టుకు కార్యభారం ఎక్కువ కాకుండాను, ముద్దాయిలకు న్యాయం లభించేటట్లుగాను ఈ సవరణ రచింపబడినదని చర్చకు సమాధానం యిస్తూ డాక్టర్ అంబేడ్కర్ పేర్కొన్నారు. మరణ శిక్షనుగురించి యితరదేశాల అభిప్రాయాలను, మన సాంప్రదాయాలను ఆలోచించి ఆ శిక్షను పార్లమెంటు రద్దుచేయడమే సంభవిస్తే మరణశిక్షలకు సంబంధించినంతవరకు అప్పీళ్ళ ప్రశక్తి వుండదని ఆయన అన్నారు. ఇంకా యిలా అన్నారు.

"మరణ శిక్షవిధింపబడిన వ్యక్తికి కనీసం ఒకసారి అప్పీలుచేసుకునే అవకాశం వుండటం న్యాయమని అందరూ అంగీకరిస్తారు, కాని మూడు సందర్భాలలో ప్రస్తుతం ఈ అవకాశం లభించడంలేదు. జిల్లా జడ్జి సెషన్సు విచారణలో ఒక ముద్దాయిని వదలివేసినప్పుడు అప్పీలులో వానికి హైకోర్టు మరణ శిక్ష విధించినపుడు ప్రస్తుతం అప్పీలులేదు. రెండవది, కలకత్తా, మద్రాసు, బొంబాయి హైకోర్టు సెషన్సులో ఒక ముద్దాయిని నిరపరాధిగా వదలివేసినపుడు అదే హైకోర్టు బెంచి అప్పీలులో వానికి మరణ శిక్ష విధిస్తే అప్పీలులేదు. మూడవది: క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 526 వ సెక్షన్ క్రింద క్రింది కోర్టులో విచారింపబడుతున్న కేసును హైకోర్టు తన వద్దకు రప్పించుకొని విచారణచేసి మరణ శిక్ష విధిస్తే కూడా ప్రస్తుతం అప్పీలులేదు. ఈ మూడు సందర్భాలలోను ఈ సవరణ ప్రకారం అప్పీలుకు అవకాశం లభిస్తుంది."

క్రింది కోర్టులో శైదుకు శిక్ష మాత్రం విధింపబడి హైకోర్టు అప్పీలులో మరణ శిక్షగా మారినపుడు ఏం జరగాలని అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రశ్నించారు. అప్పుడు కూడా మరణ శిక్ష మొదటి సారిగా విధింపబడినట్లేగదా? అని అడిగారు.

ఈ సూత్రంలో ఆ విషయం పేర్కొనబడలేదని, అట్టి కేసులలో అప్పీలు అవకాశం ఇవ్వాలంటే అవసరమైన చట్టం చేయుటానికి పార్లమెంటుకు పూర్తి స్వేచ్ఛ కలదని డాక్టర్ అంబేడ్కర్ చెప్పారు.

మూడవ ఉపనిబంధనను గురించి వివరిస్తూ క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 411 వ సెక్షన్ ప్రకారం ప్రస్తుతం కలకత్తా, బొంబాయి మద్రాసు హైకోర్టులకు గల అధికారాలు అన్ని రాష్ట్రాల హైకోర్టులకు ప్రసాదించడానికే ఈ వుప నిబంధన వుద్దేశింపబడినదని ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ అంబేడ్కర్ సవరణను రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

తదుపరిరాష్ట్రీ శాసనసభలు చర్చలు నడిపించవలసిన విధానం, ఓటింగు, మున్నగు విషయాలను వివరించే 164 వ సూత్రం కొద్దిపాటి సవరణలతో ఆమోదింపబడినది.

రాష్ట్రీ శాసనసభలో బిల్లులను ప్రవేశపెట్టడం అంగీకరించడం మున్నగు వివరాలుకల 171 వ సూత్రం చర్చలేకుండానే ఆమోదింపబడినది.

అత్యవసర పరిస్థితులలో శాసనసభ సమావేశం జరగని కాలంలో గవర్నర్లకు ఆర్డినెన్సులు ప్రకటించేఅధికారం కలదని పేర్కొన్న 187 వ సూత్రంకూడా సవరణలేకుండానే ఆమోదింపబడినది.

ఒక హైకోర్టు విచారణాధికారంలోనుంచి కొన్ని ప్రాంతాలను కలపడానికిగాని, తగ్గించడానికిగాని పార్లమెంటుకు అధికారంయిచ్చే 207 వ సూత్రం డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణతో అంగీకరింపబడినది.

ఒక రాష్ట్రం వెలుపలి ప్రాంతాలపై విచారణాధికారంగల హైకోర్టు ఆ రాష్ట్రంలో వున్నంత మాత్రాన శాసనసభ ఆకోర్టునుశాసించే చట్టాలను చేయరాదని విధించే 208 వ సూత్రం, ఒకటికంటె ఎక్కువ రాష్ట్రాలపై విచారణాధికారం హైకోర్టుకువున్నపుడు దానివిషయంలకుసంబంధించిన కొన్ని వివరాలు తెలిపే 209 వ సూత్రం కూడా రాజ్యాంగ పరిషత్తుచే ఆమోదింప బడినవి.

తరువాత సమావేశం మరునాటికి వాయిదా పడింది.

ఇదివరకంటె అధ్వాన్నం
బియ్యంతినే ప్రాంతాల ఆహార పరిస్థితిపై మిస్టర్ డాడ్ ప్రకటన

పారిస్, జూన్ 13—

సయాం, బర్మా, ఇండొనేసియాలను మినహాయిస్తే దూరప్రాచ్యంలో బియ్యంతినే ప్రజల ఆహార పరిస్థితి ఎన్నడూలేనంత అధ్వాన్నంగా వున్నదని మిత్రరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థకు డైరెక్టర్ జనరల్ మిస్టర్ నోరిస్ ఇ. డాడ్ ఒక నివేదికలో పేర్కొన్నాడు.

మిస్టర్ డాడ్ ఈ మధ్యనే సమీప ప్రాచ్య దేశాలలోను ఆసియా ఖండంలోను పర్యటించి అచ్చటి ప్రజల ఆహార పరిస్థితిని పరిశీలించాడు.

మద్రాస్ అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

మద్రాసు, జూన్ 14—

నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో వివిధవిషయాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రులు తెల్పినసంగతులను క్రింద సంగ్రహంగా ప్రకటిస్తున్నాము. —ఎడిటర్]

సత్యాగ్రహుల జరిమానాలు

శ్రీ గోపాలరెడ్డిగారు—1930-32 లో సత్యాగ్రహులనుంచి వసూలు చేసిన జరిమానాల వాపస్ చేయలేదు. దరఖాస్తులు వచ్చాయికాని వాటిని ప్రభుత్వం 1937 లో నిరాకరించింది. 1940 లో విధించిన జరిమానాలను రద్దు చేస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసినందున అప్పుడు తప్పని సరి అయింది.

బళ్ళారి, అనంతపురం జిల్లాలలో రిజిస్ట్రేషన్

శ్రీ గోపాలరెడ్డిగారు:—రిజిస్ట్రేషన్‌కు సంబంధించినంత వరకు బళ్లారి, అనంతపురం జిల్లాలను చేర్చివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయాన్ని పర్యాలోచించాలని రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ కోరాడు. ఈ కోరికపై ఆలోచన జరుగుతున్నది!

అద్దె కంట్రోల్ చట్టం

శ్రీ పిలం సంజీవిరెడ్డి:—దేవాలయాల, మఠాల నిర్మాణం 1946 అద్దెకంట్రోలు చట్టంనుంచి మినహాయించబడినట్లు మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

చౌక ధాన్యం దుకాణాలు

మిస్టర్ రోషే విక్టోరియా:—పక్రమ విధానాలపై ప్రభుత్వాన్ని కోరేపక్షంలో జిల్లాలలో భూమిలేని కార్మికుల సౌకర్యార్థం చౌక ధాన్యపు దుకాణాలు నెలకొల్పబడుతవి.

అమ్మకపు పన్ను సవరణ బిల్లుపై చర్చ
సభ్యుల తీవ్ర విమర్శ

మదరాసు, జూన్ 14—

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లి నేటిఉదయం స్పీకర్ శ్రీ శివషణ్ముగంపిళ్లై అధ్యక్షతను పునస్సమావేశమైనపుడు ఆర్థిక మంత్రి నిన్నటి సమావేశంలో ప్రతిపాదించిన అమ్మకపుపన్ను సవరణ బిల్లుపై చర్చజరిగింది.

ఈ బిల్లునుకూడా వినోదపుపన్ను సవరణబిల్లు పరిశీలనకు నియుక్తమైన [illegible] పాలనే ఆర్థికమంత్రి సూచించారు.

దీనిని మిస్టర్ అబ్దుల్ హమీద్‌ఖాన్ వ్యతిరేకిస్తూ ఏ బిల్లునైనా ప్రవేశపెట్టడానికి ముందు దీనివల్ల పేద ప్రజలకు ఎంత నష్టం కలగగలదో ప్రభుత్వం యోచించాలన్నారు.

ఇదివరకున్న పన్నును సగానికి సగం హెచ్చించడం చాలా అక్రమమనీ, పేదప్రజలపై పన్ను విధించవలసివచ్చినా ఒక మితి వుండాలనీ మిస్టర్ హమీద్‌ఖాన్ అన్నారు.

ఆహార పదార్థాలపైన—అందులోను పచనం చేసిన వాటిపైన పన్ను విధించడం కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల ఘోరమని, ఈ బిల్లుకు తాను వ్యతిరేకంగా వోటు చేస్తాననీ కె. భాష్యంగారు అన్నారు.

ఆహారపదార్థాల పైనకూడా పన్ను విధిస్తే అది ప్రభుత్వపు రాబడిమార్గాలన్నీ మూసుకుపోయినవనే దురభిప్రాయాన్ని ప్రజలలో కలిగించగలదనికూడ ఆయన అన్నారు.

ఆర్థికమంత్రి కొత్త పన్నుల విషయమై చేసిన ప్రతిపాదనలు జీవితవ్యయ ప్రమాణాన్ని హెచ్చించగలవనీ; ముడిపత్తిపైన, టీపైన పన్ను విధిస్తే అది పూర్తిగా దెబ్బతినగలదని శ్రీ పి. ఎం. కొఠారీ అన్నారు.

ఈ ప్రతిపాదనలను వేర్వేరుగా గాక అన్నిటిని ఒక బిల్లులో చేర్చి ప్రతిపాదించడం సముచితం కాగలదని బేగం సుల్తాన్ అమీరుద్దీన్ అన్నది.

ఆహార పదార్థాలపై పన్నులు విధించే సందర్భంలో కనీసం మరపకాయలనైనా వదలివేయండని కూడా ఆమె అన్నది.

ఆర్థిక మంత్రి: దయవుంచి నేను జవాబు చెప్పే వరకు ఆగండి.

అసలు ఈ బిల్లునే వదలివేస్తే క్షేమమని ఆమె అన్నది.

శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఆదిలో ఈ బిల్లును ప్రవేశపెట్టినపుడు ఆహార పదార్థాలపైన, గుడ్డలపైన పన్ను విధించే తలంపేలేదని శ్రీ ఎం. జి. నంజీకంకెట్టి అన్నాడు.

ఆర్థికమంత్రి ఎండా, గాలిపైనకూడా పన్ను విధించబోలేదు నయమని చిన్న కాజియర్ అన్నారు. (నవ్వు)

ఈ ఘట్టంలో సభ్యులు ఫలహారాలకు లేచారు.

పాకిస్తాన్‌లో విదేశాల పెట్టుబడులు
ఆర్థికమంత్రిచే ప్రభుత్వ విధానం వివరణ

పారిస్, జూన్ 13—

రాజకీయంగా ఎట్టి షరతులు విధించని పక్షంలో విదేశ వాణిజ్యసంస్థల పెట్టుబడులకు పాకిస్తాన్ సమ్మతించగలదని పాకిస్తాన్ ఆర్థికమంత్రి గులాం మహమ్మద్ నేడు ఇక్కడ పేర్కొన్నాడు.

"విదేశ వాణిజ్యసంస్థలు పాకిస్తాన్ ప్రజలకు నూటంట 51 వంతున షేరు ఇవ్వవలసి వుంటుంది. మా ప్రజల జీవన ప్రమాణం వచ్చేటట్లు చూడడమే మా లక్ష్యం. మా విధానమంతా ఈ లక్ష్యంపైనే ఆధారపడివుంది" అనికూడా ఆయన అన్నాడు.

1వ పేజీ తరువాయి

కొందరు మంత్రులపై ఆరోపణల విచారణ

దాఖలు చేసిన ఫిర్యాదులకు అప్పటి కాంగ్రెసు అధ్యక్షుడు రాజేన్‌బాబుకు మంత్రులు ఇచ్చిన సమాధానం నకలును శ్రీ శంకరరావుదేవ్‌ను ఫిర్యాదుచేసినవారు అడిగినట్టుగా తెలుస్తున్నది.

మధ్యాహ్నం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం మాజీ కార్యదర్శి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు శ్రీ శంకరరావుదేవ్‌ను కలుసుకొన్నారు. మంత్రులతోపాటువీరిపైనకూడా ఫిర్యాదులు చేయబడినవి. తనపై జరిగిన ఆరోపణలకు బ్రహ్మయ్యగారు వ్రాతపూర్వకంగా సమాధాన మిచ్చినట్టు తెలుస్తున్నది.

సాయంత్రం తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజనాడార్ కాంగ్రెసు కార్యదర్శితో సంభాషించారు.

ప్రస్తుతం చెన్నపురిలోవున్న కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ పట్టాభిగారిని వార్యాదికోసం మధ్యాహ్నం శ్రీ శంకరరావు దేవ్ చూచివచ్చారు సాయంత్రం మాజీమంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు శ్రీ శంకరరావుదేవ్‌ను కలుసుకున్నారు తనపై జరిగిన ఆరోపణలకు ఆయన సమాధానమిచ్చినట్టు తెలుస్తున్నది.

సాయంత్రం తిరిగి శ్రీ దేవ్‌తో, శ్రీ కాశేశ్వరరావు, శరంభ్‌గారలు సంభాషించారు.

నిర్ణయానికి ఒకటి రెండురోజులు పట్టగలదని శంకరరావ్ వివరణ

మద్రాసు జూన్ 14—

నేటి సాయంకాలం పత్రికా విలేఖరులు ఇంటర్వ్యూ చెయ్యగా శ్రీ శంకరరావ్ దేవ్, కొందరు మద్రాసు మంత్రులపై ఆరోపణల సందర్భంగా యిలా అన్నారు:

"నేను ప్రాథమిక విచారణ మాత్రమే జరుపుతున్నాను నా అభిప్రాయం కావాలంటే పత్రికలు ఒకటి రెండు రోజులు వేచివుండాలని కోరుతున్నాను. నేను విచారణకు అనుసరిస్తున్న పద్ధతి ప్రజలకు సంబంధించినదికాదు. ప్రజలకు అవసరమైనది దీని ఫలితమేగాని నేను అనుసరిస్తున్న పద్ధతికాదు"

మంత్రి భక్తవత్సలంగారు నేడు పొద్దుపోయిన తరువాత శ్రీ శంకరరావ్‌దేవును కలుసుకుంటున్నారు.

అసెంబ్లీలో అడ్జర్నుమెంటు ప్రతిపాదనకు స్పీకర్ నిరాకరణ

మద్రాసు, జూన్ 14—

మదరాసు లెజిస్లేటివ్ అసెంబ్లి నేటి ఉదయం సమావేశమైనపుడు అసెంబ్లి సభ్యుల అధికారాలకు భంగకరం కాదగు ఒక అతి ముఖ్యమైన విషయాన్నిగురించి చర్చించడానికి మహమ్మద్ రజాఖాన్ చేసిన అడ్జర్నుమెంటు ప్రతిపాదన క్రమబద్ధం కాదని స్పీకర్ శ్రీ జె. శివషణ్ముగం పిళ్ళె తోసివేశారు.

ప్రస్తుత మంత్రివర్గంలోని ఆరుగురు సభ్యులపై జరిగిన నేరారోపణలనువారు సంజాయిషీ చెప్పవలసిన అసెంబ్లీ నియమించదగు న్యాయమూర్తుల సంఘంగాక ఒక వ్యక్తిచెప్పి విచారించబూనడాన్ని గురించే చర్చించాలని మిస్టర్ రజాఖాన్ ప్రతిపాదించారు.

ఈ ప్రతిపాదనను చదివిన పిమ్మట స్పీకర్ తాను దీనిని క్రమబద్ధంగా లేవికారణాన త్రోసివేయ దలచుకున్నానని అయితే ఈ ప్రతిపాదన చేసిన పరిస్థితి వివరించడానికి మిస్టర్ రజాఖాన్‌ను అవకాశమిస్తా నన్నారు.

ఈ ప్రతిపాదన మూలంగా ప్రభుత్వానికి అందోళన కలిగించడం తన మతంకాదని చెప్పి మిస్టర్ రజాఖాన్ ఇలా అన్నారు:

'సభాసభ్యులు కొందరు ప్రభుత్వ సభ్యులపైన కొన్ని నేరాలను ఆరోపించారు బహుశా అది నిజం కాకపోవచ్చు అయితే దురదృష్టవశాత్తు ఈ ఆరోపణలపై విపరీతమైన ప్రచారం జరిగింది.

అయితే ఈ ఆరోపణలేవో తెలుసుకొనడానికి ప్రజలకు అధికారంవుంది. అసలు పరిస్థితిని స్పష్టీకరించడం ప్రభుత్వానికి విధి. ఈ రాష్ట్రానికి చెందని వ్యక్తి అధికారంలోగల పార్టీకి చెందిన ఆయన ఈ ఆరోపణలను విచారించడానికి వచ్చారని సమావేశం జరుగుతూ వుండగానే తన తీర్పును నిర్ణయించునని పత్రికలు ప్రకటించినవి మంత్రులు అసెంబ్లీకి బాధ్యులుగాని ఇతరులకు కాదు పైగా ఈ వచ్చినవారికి ప్రభుత్వ పత్రాలన్నీ చూపవలసి వుంటుందట ఈ ప్రతిపాదనను ఆమోదించి, అసెంబ్లి నాయకుడు నిజపరిస్థితిని స్పష్టం చేస్తారని నేను నమ్ముతున్నాను"

స్పీకర్ అనుమతిపై శ్రీ కె. భాష్యంగారు ఈ ప్రతిపాదనను సమర్థిస్తున్నానన్నారు.

ప్రతిపాదన క్రమబద్ధం కాదన్నపిమ్మట భాష్యంగారు ఎలా మాట్లాడుతున్నారని అబ్దుల్ హమీద్‌ఖాన్ ప్రశ్నించారు.

ఈ ప్రతిపాదన క్రమబద్ధమైనది కాదనే తాను త్రోసివేయ గోరుతున్నా నన్నానని, ఇంకా త్రోసివేయలేదని స్పీకర్ అన్నారు.

భాష్యంగారు మాట్లాడుతూ ఇటీవల బ్రిటిష్ మంత్రివర్గాన్ని గురించి గుసగుసలు బయలుదేరినపుడు బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ఒక న్యాయమూర్తుల సంఘాన్ని ఏర్పాటు చేశాడనీ, అలాగే స్పీకర్ కూడా అసెంబ్లి సభ్యుల అధికారాలు భంగపడకుండా చూడాలనీ అన్నారు.

ఇంగ్లాండు పరిస్థితికి, ఇండియా పరిస్థితికీ తేడా వుందనీ, అక్కడ మంత్రులపై జరిగే ఆరోపణలను ప్రత్యేక న్యాయస్థానాలు విచారించేవనీ 1935 వ సంవత్సరం ఇండియాచట్టం 71 వ సెక్షన్‌లో పేర్కొనబడిన హాటకంతో అసెంబ్లి ఎక్కువ అధికారాలను వినియోగించుకొనజాలదనీ స్పీకర్ అన్నారు.

ఇంగ్లండులో అమలువున్న ఏర్పాటువంటివి ఇక్కడ మనంకూడా చేసుకోలేమని. అసెంబ్లి సభ్యుల అధికారాలు భంగపడనందున మిస్టర్ రజాఖాన్ ప్రతిపాదన త్రోసివేస్తున్నాననిమాత్రా స్పీకర్ అన్నారు.

క్రిమినల్ కేసులలో సుప్రీంకోర్టు అధికారాలు

—రాజ్యాంగపరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 14—

క్రిమినల్ కేసులలో సుప్రీంకోర్టుకు గల అప్పీలు అధికారాలనుగురించి నిన్నటి చర్చ తర్వాత నేటి సమావేశంలో డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణ 90 నిమిషాలు చర్చ జరిగిన పిమ్మట రాజ్యాంగ పరిషత్తుచే ఆమోదింపబడినది.

ఈ సవరణ ప్రకారం కొత్తగా చేర్చబడే 111 (ఎ) సూత్రంక్రింద క్రిందికోర్టులో వదలిపెట్టబడిన ముద్దాయికి అప్పీలులో హైకోర్టు మరణశిక్షవిధించినపుడు, (2) క్రింది కోర్టులో విచారణ జరుగుతున్న ఒక కేసును హైకోర్టుకు రప్పించుకొని అందులో ముద్దాయికి మరణశిక్ష విధించినప్పుడును (3) ఏదైనా కేసు అప్పీలుకు తగివున్నదని హైకోర్టు సర్టిఫై చేసినపుడును సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకునే అవకాశం వుంటుంది.

పార్లమెంటు కూడా ఒక చట్టంద్వారా అందులో పేర్కొనబడిన విధుల ననుసరించి ఏ హైకోర్టు తీర్పుపైనైనా అప్పీళ్ళను వినే అధికారం సుప్రీంకోర్టుకు ఈ సూత్రం ననుసరించి ప్రసాదించవచ్చు.

ఒక కేసులో ముఖ్యమైన న్యాయశాస్త్రసమస్య యిమిడివున్నపుడు, అసాధారణ పరిస్థితులలో నియమింపబడే ప్రత్యేక న్యాయస్థానాల తీర్పులపైన కూడా సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకునే అవకాశం వుండాలని మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ చెప్పారు.

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ సవరణ అందరు ఆమోదించదగినదిగా వున్నదన్నారు అయినా, పౌరస్వాతంత్ర్య రక్షణ సందర్భంలో పార్లమెంటు కంటె సుప్రీంకోర్టుకు ఎక్కువ అధికారాలు ప్రసాదించాలని వివరించారు.

ఉరిశిక్షకు సంబంధించిన తీర్పును సుప్రీంకోర్టు పరిశీలించదనేది ఏవ్యక్తిని ఉరితీయరాదని శ్రీబ్బన్‌లాల్ సక్సేనా అన్నారు. పండిట్ లక్ష్మీకాంత మైత్ర సవరణను బలపరిచారు

క్రిమినల్ కేసులలో న్యాయమైన విచారణ జరగడానికి ముద్దాయిలకు అన్ని అవకాశాలు యివ్వబడుతున్నాయని, అందుచేత హైకోర్టు తీర్పులపై సుప్రీంకోర్టుకు అప్పీలు అధికారం

(మిగతా 2 వ పేజీలో)

పాల్వంచ తాలూకాలో కమ్యూనిస్టుల గాలింపు

10 మంది అరెస్టు: నాలుగు తుపాకులు స్వాధీనం

(మన విలేఖరి)

భద్రాచలం, జూన్ 15—

హైదరాబాద్ సంస్థానానికి చెందిన పాల్వంచ తాలూకా కుకునూరు పట్టీ గ్రామాలలో కమ్యూనిస్టు చర్యలు విపరీతరూపం దాల్చినవి. ఇటీవల మే 26, 30, 31 తేదీలలో కుకునూరు నాకా పోలీసు యిన్‌స్పెక్టర్ రామారావు తన సిబ్బందితో కలసి చిగురుమామిడి, యడపల్లి, గొట్టెంరెడ్డిపాడు, కోయిద, కావవరం మున్నగు గ్రామాలపై దాడులు జరిపి "ప్రసాదరావు" దళంలో పనిచేసిన పలువురిని అరెస్టుచేసి, ఖమ్మంమెట్టు జైలుకు పంపారు.

1. కొవ్వాసి బుల్లోడు, 2. కొచ్చెర్ల చిన్నం రెడ్డి, 3 వల్లా భీమారెడ్డి, 4. వల్లా రామిరెడ్డి, 5 యినుముల కృష్ణమూర్తి, (సి. ఐ. డి.) 6. ఆకుల రాములయ్య, 7. గూడపెల్లి లక్ష్మయ్య, 8, యడ్లపూరి రాములు, 9. కుంజా వీలెను, 10. పూరె ముఖ్యాలు పట్టుబడ్డారు మునూరు నాలుగు తుపాకులు, జరిపెలుకూడా పట్టుబడినవి. మిగతావారు అడవులలో పీలునుబట్టి సంచరిస్తున్నట్లు తెలుస్తున్నది.

పర్కి తాలూకాలో 14 మంది కమ్యూనిస్టుల అరెస్టు

హైదరాబాద్, జూన్ 14—

హైదరాబాద్ జిల్లాలోని పర్కి తాలూకాలో గత వారాంతంలో 14 మంది కమ్యూనిస్టులు అరెస్టు చేయబడ్డారని ఇప్పటి కాంగ్రెస్ వర్గాలకు చేరిన వార్తలు తెల్పుతున్నవి. అయితే ఈ వార్తలు ఇంకా ధ్రువపరచబడలేదు.

అరెస్టు చేయబడిన కమ్యూనిస్టుల వద్దనుంచి ఒక బ్రెన్ తుపాకిని, 303 రైఫుల్సును, ఒక డబుల్ బేరల్ తుపాకిని, ఇంకా మందుగుండును పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తున్నది. (యు పి ఐ.)

రజ్వి, లాయిక్ అలీల విచారణలో విలంబన

సికిందరాబాద్, జూన్ 10—

మాజీ నిజాం ప్రధాని మీర్‌లాయిక్ అలీ రజాకార్ నియంత సైయద్ కాశింరజ్వీ యున్నగువారి అభియోగాలను విచారించడంలో అనవసరంగా విలంబన జరుగుతున్నదని స్థానిక ఇంగ్లీషు దినపత్రిక నేడు హైదరాబాద్ ప్రభుత్వాన్ని విమర్శించింది.

పోలీసు చర్యలు జరిగినపిదప హైదరాబాద్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి లొంగిపోయిన సందర్భంలో సి. ఐ. డి. శాఖవారు పోలీసుశాఖల రికార్డులన్నింటిని ధ్వంసంచేసినందున పోలీసువారు దర్యాప్తు చేయడానికి అనుగుణంగా ఆటంకాలు కలుగుతున్నవని తెలుస్తున్నది. రాజకీయ పక్షంనిష్పక్షతలేకుండా, ఎవరు దౌర్జన్యంచేసినా ప్రధాన కార్యాలయానికి తెలుపవలసిందని సి. ఐ. డి శాఖకు లాయిక్‌అలీ ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చినదనీ దీని మేరకు పంపిన నివేదికలు నాశనంచేయడం జరిగిందని దర్యాప్తు చేయగా తెలిసింది.

చట్టవిరుద్ధమైన చర్యలు జరుపుతున్నవారిపై చర్యలు తీసుకోవాలని పట్టుదలమాపిన సి ఐ డి. ప్రధానోద్యోగి రజాకార్ హయాములో జిల్లాలకు మార్చి వేయబడ్డాడని. కాగా, పోలీసులు క్రమపడి సాక్ష్యాన్ని పోగుచేయవలసి వున్నందువనే వీరి విచారణలో ఆలస్యం జరుగుతున్నదని తెలుస్తున్నది.

శ్రీ కొమిట్ ఉపోద్ఘాత

జబల్‌పూర్, జూన్ 10—

జబల్‌పూర్‌లో సోషలిస్టు నాడు జరిగిన సెంట్రల్ తక్షిణపోస్టు, టెలిగ్రాఫ్ ఉద్యోగుల సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంలో దేశంలో అత్యున్నతమైన రివాజా మార్గం తమ చేతిలో గలదని గ్రహించి అనావశ్యకాలను తగ్గించుగా ఉద్యోగులు వ్యవహరించాలని ఇండియా రాజ్యాంగపరిషత్తు సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ అన్నారు.

ఆసియాలో ప్రజాస్వామ్యం అపురూపమట

పాకిస్థాన్ కార్మికనాయకుని వాదం

జెనీవా, జూన్ 13—

అఖిల పాకిస్థాన్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ కోశాంగ కార్యదర్శి అఫ్తాబ్ అలీ నేడిక్కడ మాట్లాడుతూ ఆసియా ఖండంలో ఇంతవరకు ప్రజాస్వామ్యం నెలకొన నవలేదని అన్నాడు.

అంతర్జాతీయ కార్మిక సంస్థకు పాకిస్థాన్ ప్రతినిధిగా ఆయన యిక్కడికి వచ్చారు

ఇండియా, పాకిస్థాన్ నాయకులు ప్రజాస్వామ్యాన్ని అమలు జరవాలని యిబుకూ, చైనాలో కమ్యూనిస్టుల విజయం ఇండియా, పాకిస్థాన్‌లలోని కమ్యూనిస్టులకు ఎనలేనిబలం చేకూర్చిందని అన్నాడు.

కోమిన్‌ఫారం రాజ్యాల సమావేశం

పోలెండ్‌లో రహస్యంగా జరుగుతున్నదట

వార్సా, జూన్ 14—

పోలెండ్‌లో ఎక్కడో కోమిన్‌ఫారం రాజ్యాల సమావేశం జరుగుతున్నదని వార్సానగరంలో ప్రబలంగా వదంతులు బయలుదేరాయి.

యూగోస్లావియాపై చర్యలు తీసుకోడానికి కోమిన్‌ఫారం రాజ్యాలు ప్లానువెయ్యడానికి చర్చలు జరుగుతున్నాయంటున్నారు.

మార్షల్ టిటో విద్రోహంగా ప్రవర్తించినందున, అందుపై ఏర్పడిన సమస్యల సందర్భంగా చర్యలు తీసుకోవాలనే మాత్రమే తూర్పు యూరప్ రాజ్యాల నాయకుల అభిప్రాయమని విషయజ్ఞులంటున్నారు. కాని, మూడవ కోమిన్‌ఫారం సమావేశం జరుగుతున్నదని కొందరు, జరగడంలేదని కొందరు అంటున్నారు.

సమావేశం ప్రోలాండో (ఇదివరలో బ్రెస్‌లావ్ అని దీనిపేరు) జరుగుతున్నదని కొందరంటున్నారు.

ఒక ప్రముఖపోలీష్ వ్యాఖ్యాత యిలా అన్నాడు;

"పాలిస్ చర్చలలో పాశ్చాత్య విదేశాంగ మంత్రులను విషిన్‌స్కీ సమాధానపరచలేకపోయాడు గనుక, బెదిరింపుల యుద్ధం పునికిపెంచడం జరుగనియ్యదు తద్యం. కోమిన్‌ఫారం లోని రాజ్యాలను కూడా గట్టుకొనడం రష్యాకు అవసరం."

ఇంతకు పూర్వం కోమిన్‌ఫారం రాజ్యాల సమావేశం 1948 జూన్‌లో జరిగినట్లు తెలిసింది. యూగోస్లావియాను కోమిన్‌ఫారంనుంచి గెంటివేసినట్లు అప్పుడే ప్రకటించబడింది.

ఫార్మోజాదీవికి సైనికసహాయం

అమెరికాను చాంగ్‌కైషేక్ అర్థిస్తున్నాడట

లండన్, జూన్ 14—

ఫార్మోజా సుస్థిరతకు, రక్షణకు ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని, సైనిక సహాయాన్ని చెయ్యవలసిందని జనరలిస్సిమో చాంగ్‌కైషేక్ అమెరికాను అర్థిస్తున్నాడని నేడు లండన్ వచ్చిన ఒక సమాచారం తెల్పుతున్నది.

"విజయసాధనే నూతన మంత్రివర్గం ఆశయం"

ప్రధాని యన్‌షి-షాన్ ప్రకటన

కాంటన్, జూన్ 13—

చైనా నూతన మంత్రివర్గం ప్రథమ సమావేశం నేడుజరిగినప్పుడు, "విజయాన్ని సాధించడమే నాప్రథమ కర్తవ్యం" అని ప్రధాని యన్‌షి-షాన్ చెప్పారు.

ఇంకా క్రింది విధంగా అన్నారు:

"యుద్ధరంగంలోని సైన్యాలతో సహకరించడానికే మనం అన్ని ప్రయత్నాలను చెయ్యాలి. విజయాన్ని సాధించాలంటే ప్రభుత్వం దాక్షదక్షంగా చర్యలు తీసుకోవాలి. అవినీతిని నిర్మూలించాలి."

తన "యుద్ధ మంత్రివర్గం" బాధ్యత నిర్వహించడానికై దృఢకాయుల నందరినీ సైన్యాలలో చేర్చాలన్నారు.

చైనాలో విషమ స్థితిని తొలగించడానికై మంత్రులందరు తనతో సహకరించ వలసిందని ఈ సమావేశానికి హాజరైన ప్రెసిడెంట్ లీ అన్నారు.

కమ్యూనిస్టు సైనికుల సద్వర్తన

పారిస్, జూన్ 13—

చైనాలో విజేతలైన కమ్యూనిస్టులపట్ల ఇంగ్లండు, చైనాల ప్రమాదం కలుగగలదని బ్రిటిష్, అమెరికన్ పత్రికలు తెగ ఆందోళనపడుతూ వుంటే, ఫ్రెంచి పత్రికలు దీని జాడేదనట్లుయినా లేదు లండన్ "టైమ్స్" పత్రికతో పోల్చదగిన 'లీమోండీ' పత్రిక సయితం చైనీస్ కమ్యూనిస్టులనేమి, కమ్యూనిస్టు పరిపాలననేమి ముక్కోటి ప్రశంసిస్తున్నది.

"లీమోండి" పత్రిక షాంగ్‌హై విలేఖరి చైనీస్ కమ్యూనిస్టులను గురించి"మరొక ఋండలం నుంచివచ్చిన సైనికులు" అని పేర్కొంటూ, వారిని క్రిందివిధంగా ప్రశంసించారు:

"చైనీస్ కమ్యూనిస్టులకు విజయం సాధించడం తెలుసు విజేతలైన పిమ్మట వారు ప్రజలను దోచుకోరు నిర్దాక్షిణ్యంగా కాల్చులుచేసి పగతీర్చుకోరు. ప్రజలను గెంటివేసి ఇళ్ళను ఆక్రమించుకోరు, వీధి చప్టాల మీద పడుకుంటారు. ప్రజలు భోజనానికిగాని, టీకిగాని ఆహ్వానిస్తే మర్యాదగా నిరాకరిస్తారు. ట్రాములలోను, సినిమాలలోను, రైళ్ళలోను జబర్దస్తీ చెయ్యక టిక్కెట్లు కొనుక్కుంటారు.

"కమ్యూనిస్టు పరిపాలన గురించికూడా ప్రజలు ఆశ్చర్యపడుతున్నారు. చైనాలో యిప్పుడైనా కావడాని నీతినియమాలేమి, హాదుపేమి, దాకదక్ష్యమేమి కమ్యూనిస్టు పరిపాలనలో ప్రజలుచూచి పరమానందపడుతున్నారు"

(1 వ పేజీ తరువాయి)

మనాలు చెంపు మీ షరతు లేమిటని ఇండియాకు డాక్టర్ లోహాకో వత్తిడి చెసుతున్నారు.

కమిషన్ సైనిక ప్రధాన సలహాదారు జనరల్ డెల్వో... ప్రస్తుతముగ్ని యుద్ధవిరమణ సరిహద్దును కాక వేరొక సరిహద్దును నిర్ణయించాలని. కమిషన్ ఈ హద్దు లను ఇంకా ఆమోదించనప్పటికీ పరిష్కారం అసంభవముష్య పక్షంలో దానినే తుది సరిహద్దుగా ఆమోదించగలవని తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్యా పరిష్కారం సందర్భంలో పాకిస్థాన్‌నుంచి సంభాషణలు జరపడం సంభవం కాదని విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసి తెలియ వచ్చినట్లు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

ఆరబ్ రాజ్యాలకు బ్రిటిష్ ఆయుధాల సప్లయి

భద్రతాసంఘానికి ఇజ్రాయల్ అసమ్మతి

లేక్‌సక్సెస్, జూన్ 13—

అరబ్‌రాజ్యాలకు బ్రిటన్ తిరిగి ఆయుధాలను సప్లయి చెయ్యగలదనే వార్తలను పురస్కరించుకొని నేడు ఇజ్రాయలీ ప్రభుత్వం భద్రతాసంఘానికి లాంఛనంగా ఫిర్యాదుచేసింది.

ఆరబ్‌రాజ్యాలకు బ్రిటన్ ఆయుధాలను సప్లయి చెయ్యడం శాంతికి భంగకారణం కాగలదనీ, లాసాన్ సంభాషణలు విఫలం కాగలవనీ ఇజ్రాయలీ ప్రతినిధి భద్రతా సంఘం అధ్యక్షుడు ఆంద్రీ జఫాన్‌కు ఒకలేఖ వ్రాశారు.

జెరూసలేం రంగంనుంచి సైన్యాల నిర్గమనం

జెరూసలేం, జూన్ 14—

ఇజ్రాయలీ, హాషిమైట్ సామ్రాజ్యం (ట్రాన్స్ జోర్డాన్) సైన్యాలు నేటి మధ్యాహ్నం జెరూసలెం దక్షిణ భాగానగల ప్రభుత్వ భవనం ప్రాంతాలనుంచి విరమించగలవు. ఈ ప్రాంతాలను ఇప్పుడు యిద్దరే పంచుకుంటున్నాయి.

విన్న ఇజ్రాయలీ, హాషిమైట్ ప్రతినిధుల యుద్ధవిరమణ సంఘంవారు ఆరుగంటలపాటు చర్చలు జరిపిన ఫలితంగా పై నిశ్చయం జరిగింది

పాకిస్థాన్ ఆరోపణ

ఇపీఫకీర్ అనుయాయులు తమ విమానంపై దాడిచేశారట

రావల్పిండి, జూన్ 13—

ఉత్తర వజీరిస్థాన్‌పై గస్తీ తిరుగుతున్న తమ విమానంపై కొందరు ఆఫ్ఘనిస్థాన్ సుంకాలకాయ సైనికులు, ఇపీఫకీర్ అనుచరులు కొందరు కాల్పులు సాగించారని పాకిస్థాన్ రక్షణశాఖ నేడు ఒక ప్రకటన చేసింది.

పాకిస్థాన్ విమానం ఎదురు కాల్పులు సాగించిందని. దీనివల్ల కొందరు ఉత్తసహతులైనారని ఆ ప్రకటనలో తెలుపబడింది. ప్రకటన పూర్తి పాఠ మిది:—

"రాయల్ పాకిస్థాన్ విమానాలు గడచిన 12 వ తేదిన ఉత్తర వజీరిస్థాన్‌లో వర్యవేక్షణ జరుపుతుండగా, పాకిస్థాన్ సరిహద్దు వైపునవున్న దవాగర్ ప్రాంతంలో మంచగుటల బలమైన కేంద్రమొకటి కనిపించింది ఈ దుండగులలో ఇపీఫకీర్ అనుచరులు, ఆఫ్ఘనిస్థాన్ సుంకాలశాఖకు చెందిన సైనికులూ కలరు. ఇపీఫకీర్ కతిప్పకూడా ఒకటక్కడ కనిపించింది. గస్తీచర్యలు జరుపుతున్న విమానాలు ఆ ప్రాంతంమీదికి వెళ్ళగానే వారు అకస్మాత్తుగా రైఫుల్సు కాల్చారు. దీనివల్ల ఒక విమానం దెబ్బతిన్నది. మా విమానాలుకూడా ఎదురుకాల్పులు కాల్చాయి. దీనివల్ల కొందరు ఉత్తసహతులైనారని తెలుస్తున్నది ఈ సంఘటనను గురించిన పూర్తి వివరాల సేకరణ జరుగుతున్నది."

న్యూస్‌ప్రింట్ కంట్రోల్ కు స్వస్తి

న్యూఢిల్లీ, జూన్ 13—

న్యూస్‌ప్రింట్ సలహాసంఘంవారు గడచిన మే 24 వ తేదీన ఢిల్లీలో జరిపిన సమావేశంలో ఏకగ్రీవంగా చేసిన సూచనలప్రకారం ఇండియా ప్రభుత్వం న్యూస్‌ప్రింట్‌పైవున్న అన్ని విధాలైన కంట్రోల్సును—ధరల కంట్రోల్సుతో సహా—ఈ నెల 14 వ తేదీనుంచి ఉపసంహరించిందని పరిశ్రమలు, సరఫరాశాఖ నేడు ప్రకటనచేసింది.

1947 నాటి న్యూస్‌ప్రింట్ కంట్రోల్ (నం. 2) ఉత్తర్వు న్యూస్‌ప్రింట్ గరిష్ఠ ధరలను నిర్ణయిస్తూ 1948 మే 14 వ తేదీన జారీచేసిన ప్రకటన, 1949 జూన్ 14 వ తేదీ నాటి అసాధారణ గెజెట్‌లో ఇండియా ప్రభుత్వం పరిశ్రమ, సరఫరా శాఖచేసిన ప్రకటన ద్వారా రద్దయాయి.

ఇండియాకు నెలకు 4,600 టన్నుల న్యూస్‌ప్రింట్ అవసరమట. ప్రస్తుతం పత్రికల వారివద్ద, వ్యాపారులవద్ద 22,000 టన్నుల న్యూస్ ప్రింట్ నిలవలో వున్నది.

మారక సౌలభ్యంలేని ప్రదేశాలకోకన్నా సౌకర్యాలకు మారకసౌలభ్యంకల ప్రదేశాలనుంచి న్యూస్‌ప్రింట్ ఇప్పుడు విరివిగా దొరుకుతున్నది. మారకసౌలభ్యం కల ప్రాంతాలనుంచి దిగుమతి చేసుకోగలిగే లైసెన్సులు పొందే ఏర్పాటు చేసుకోవాలి.

నిజాంలో సమ్మెలు మూలంగా ఉత్పత్తికి నష్టం

గడచిన ఆరు నెలలో 17 సమ్మెలు కొనసాగినవట

హైదరాబాద్, జూన్ 14—

గడచిన ఆరునెలలలోను హైదరాబాద్ సంస్థానంలో పెద్దపెట్టున 17 సమ్మెలు కొనసాగినవని తెలుస్తున్నది.

వీటిలో, ఎక్స్‌ప్రెస్ పత్రికలో జరిగిన సమ్మెలు పది.

ఈ సమ్మెలలో 29,373 మంది కార్మికులు పాల్గొన్నారు సమ్మెల దుష్ఫలితంగా 4,34,000 పనిగంటలు వృథా అయినవి.

కమ్యూనిస్టు వ్యతిరేక సంస్థ

వాలంటీర్ దళ నిర్మాణానికి ఉపసంఘ స్థాపన

హైదరాబాద్, జూన్ 14—

కమ్యూనిస్టు వ్యతిరేకోద్యమాన్ని సాగించే నిమిత్తం ఇటీవల హైదరాబాద్ సంస్థానంలో స్థాపించబడిన అనధికార సంస్థ నిన్న సాయంకాలం సమావేశమై కమ్యూనిస్టుల దుర్మార్గాలనుంచి, దుష్ప్రేరణల నుంచి తప్పించి కర్షక కార్మిక విద్యార్థివర్గాలను తమవైపునకు త్రిప్పుకొనే నిమిత్తం తగు ప్రచారం గావించగల ఒక స్వచ్ఛంద సేవకదళాన్ని నిర్మించడానికి ఒక తాత్కాలికసంఘాన్ని స్థాపించింది.

ఈ సంస్థ లక్ష్యాలను వివరిస్తూ, సంఘంలోని ధనమంతా కొద్ది మంది వ్యక్తులవద్దనే చేరిపోయి, ప్రజాబాహుళ్యం పేదస్థితిలో వుండడానికి కారణభూతములౌతున్న ప్రస్తుత సాంఘిక అసమత్వాలను నిర్మూలించి, ప్రతి పౌరునికి, ముఖ్యంగా కర్షకులకు, కార్మికులకు, వ్యాపసాయక కార్మికులకు సంస్కరణలద్వారా సంతృప్తికరమైన జీవన ప్రమాణాన్ని సంతరింపజేయడమే కృషి సాగించడానికి కంకణం కట్టుకున్నామని దీని వ్యవస్థాపకులు ప్రకటించారు. (యు. పి. ఐ)

నిజాం బొగ్గుగని కార్మికుల స్థితిగతులు

హైదరాబాద్ ప్రభుత్వానికి విచారణ సంఘంచే నివేదిక సమర్పణ

హైదరాబాద్, జూన్ 14—

హైదరాబాద్ సంస్థానంలోని బొగ్గుగని కార్మికుల స్థితిగతులను పరిశీలించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం నియమించిన సంఘం మొన్నటి ప్రభుత్వానికి తమ నివేదికను అందజేసినట్లు తెలుస్తున్నది.

ఈ నివేదిక ఈ వారంలో ప్రకటించబడవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ విచారణ సంఘానికి అధ్యక్షుడు శ్రీ డి. జె మిశావ్ (కేంద్ర ప్రభుత్వానికి చెందిన రీజియనల్ లేబర్ కమిషనర్). విచారణ సంఘంవారు గడచిన మార్చిలో సంస్థానంలోని బొగ్గుగనులను సందర్శించి, అక్కడి కార్మికుల స్థితిగతులను గురించి కార్మిక సంఘాల ప్రతినిధులేకాక మరి కొంతమంది ప్రముఖుల అభిప్రాయాలను సేకరించింది.

భాషా సమస్య

సమాలోచనలకై భారత రాజ్యాంగపరిషత్సభ్యుల సంకల్పం

న్యూఢిల్లీ, జూన్ 14—

భాషా సమస్య, పౌరధర్మములు మున్నగు వివాదగ్రస్తమైన విషయాలు గురించి సమాలోచించి కొత్త సూత్రాలు ప్రతిపాదించడానికి వీలుగా భారత రాజ్యాంగపరిషత్తును జూలై 20 వ తేదీ వరకు వాయిదా వెయ్యవలసిందని కోరడానికి నేడు యిక్కడ సమావేశమైన పరిషత్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని తెలుస్తున్నది. జూన్ 16 వ తేదిని జరిగే పరిషత్సమావేశంలో ఈ విధమైన ప్రతిపాదన చెయ్యబడవచ్చు.

అమ్మకం పన్నునుంచి వార్తాపత్రికల మినహాయింపు

శ్రీ గోపాలరెడ్డిగారి సూచన

మద్రాసు, జూన్ 14—

అడ్వర్టయిజ్‌మెంటుల పన్ను బిల్లు చట్టరూపం పొందడంతోనే వార్తాపత్రికలు అమ్మకం పన్ను నుంచి మినహాయింపబడగలవని అమ్మకం పన్ను సవరణబిల్లుపై జరిగిన చర్చకు నేడు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు విశదం చేశారు.

ఆయన ఇలా అన్నారు:

"అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధింపు బిలు కిచెట్ట స్వరూపం తిర్చిదిద్దడం పూర్తికావడంతోటే వార్తా పత్రికల ప్రతినిధివర్గాలు కోరగల న్యాయమైన కోరికలు మేము బహుశా ఆమోదించవలసి వుంటుంది. మేము బహుశా వార్తా పత్రికలను అమ్మకం పన్నునుంచి మినహాయించవలసి రావచ్చు కూడా."

గోవాలో పోర్చుగీస్ సైనిక దళాలు

అధికతరం చెయ్యబడుతున్నవట

కార్వార్, జూన్ 14—

గోవాకు మరికొన్ని దళాలను పంపి పోర్చుగీస్ ప్రభుత్వం తమసైనిక సంపత్తిని వృద్ధిచేసుకొంటున్నట్లు తెలుస్తున్నది.

ఇట్టిచర్యవల్ల గోవా ప్రజలలో కొంతసందలనం కలిగినట్లుగా కూడా తెలుస్తున్నది.

శ్రీ కె. బి. శివస్వామి అరెస్టు

జామీన్‌పై విడుదల

మధురై, జూన్ 13—

మద్రాసు సివిల్ లిబర్టీస్ యూనియన్ అధ్యక్షుడు, సోషలిస్టుపార్టీ ప్రాంతీయ కిసాన్ సంఘం కార్యదర్శి శ్రీ కె. బి. శివస్వామి, శ్రీ ఎస్. పి. గోపాలన్‌గార్లు ఇక్కడికి 12 మైళ్ళ దూరంలో వున్న శోలవందాన్‌లో అమలులో వున్న నిషేధాజ్ఞలను వుల్లంఘించినందుకు నేటి సాయంకాలం మధుర రైల్వే స్టేషనులో అరెస్టు చేయబడ్డారు.

శ్రీ శివస్వామిని, శ్రీ గోపాలన్‌ను పోలీసులు సబ్ మేజిస్ట్రేటు ఎదుట హాజరుచేశారు. సబ్ మేజిస్ట్రేట్‌వారిని జామీన్‌పై విడుదలచేసి ఈ 27వ తేదీన మరల హాజరుకావలసిందని వుత్తరువు చేశారు.

రేడియో

(గురువారం, జూన్ 16)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 గంటలకు తెలుగులో వార్తలు;7-15 క్లారొనేట్, వేణుగానం; 7.30 (పాట): మామిడి సత్యవతి, తార; 8.0 గంటలకు పిడేలు: వి. దేవి; సాయంత్రం 5.30 (పాట) మామిడి సత్యవతి, తార; 6-10 స్థానిక వార్తలు; 6-20 ఫిడేలు: వి. దేవి; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 రికార్డులు; 7-45 "కాలచక్రం" తెలుగులో ప్రసంగ; 8.0 గంటలకు తెలుగు నాటిక; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 8-30 రికార్డులు; 9.15 నారంగి;9.30 రికార్డులు; 10-0 ముగింపు.

మద్రాసు

211.3.31.28 మీటర్లలో ఉదయం 7-0 గంటలకు స్వాగతం; 7.30 పాట: వి. ఎన్. రాజన్; 8-15 (రికార్డులు).

211.3-41.32 మీటర్లలో మధ్యాహ్నం12.30 పాట: ఎ. వి. వల్లప్ప 1.40 (రికార్డులు); సాయంత్రం 5-30 నాగస్వరం: ఎస్. డి. కుప్పుస్వామి; 6-20 పాట: జి. సుబ్బులక్ష్మి; 7 గంటలకు జంత్ర సమ్మేళనం; 7-30 రికార్డులు; 8.15 ఫిడేలు; మైసూరు టి. చౌడయ్య.

41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగులో వార్తలు; 7-15 (రికార్డులు); 8.30 పిడేలు: కె. వి. రామస్వామి అయ్యర్.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం; 1.50 తెలుగులో వార్తలు; 2 గంటలకు దిల్‌రుబా 2-15 పి ఆర్. ఎస్. కల్పకం 2.45 రికార్డులు; 4.0 గంటలకు పాట: మహారాజపురం వి. కోదండరామన్.

60: 98 మీటర్లలో సాయంత్రం 6.20 (రికార్డులు); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం 7.45 "పునరావాసం" తెలుగులో ప్రసంగం; 8 గంటలకు కర్ణాటక సంగీతం 9.30 పాట: కె. ఆర్. ఎస్. మణి అయ్యర్; 10 గంటలకు రికార్డులు.

బొంబాయి, జూన్ 13—

జూన్ 19 వ తేదీ నుంచి జూలై 10 వ తేదీ వరకు బెల్జియంలో జరగనున్న ప్రపంచ ఫిల్ముల, లలిత కళల ద్వితీయ వార్షిక మహోత్సవంలో పాల్గొనవలసిందిగా బెల్జియమ్ పంపిన ఆహ్వానాన్ని ఇండియా ఆమోదించింది.

ఈ మహోత్సవ సందర్భంలో జరిగే ప్రదర్శనాల పోటీకి కొన్ని ఫిల్ములను పంపడానికి, ఇండియా ప్రభుత్వం బ్రాడ్‌కాస్టింగ్ శాఖ ఫిల్ము డివిజన్ నిర్ణయించింది. ఇందుకై ప్రత్యేకంగా ఎడిట్ చేయబడిన [illegible] చిత్రాలుకూడా ఇందులో వుండగలవు.

ఫిల్ము అధ్యయనశీలోర్ధ సమావేశం [illegible] వారంలో బొంబాయిలో జరిగింది.



ప్రకటన

ది హిందూస్థాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ, స్టీవెడోర్సు వర్క్సు, విశాఖపట్నం.

విశాఖపట్నం హిందూస్థాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ కార్మికులకు ఇందువలన తెలియచేయునదేమనగా,

విశాఖపట్నంలో వున్న మిస్సర్సు సిండియా స్టీము నావిగేషన్‌ను కంపెనీవారు యీ కంపెనీ వారికి యిచ్చిన కంట్రాక్టు పనులు పూర్తి అయినందున విశాఖపట్నం సిండియా స్టీము నావిగేషను కంపెనీవారు వారి స్టీవెడోర్సు యీ కంపెనీ వారిని పని ప్రస్తుతం ఆపుచేయమని వుత్తరువు యిచ్చినందున యీ కంపెనీ కార్మికులు పనులు యింక అవసరం లేనందున యీ కంపెనీలో స్టీవెడోర్సు విశాఖపట్నంలో పని చేయుచున్న కార్మికులందరూ తే 1-7-49 దీ నుండి యింక వారు పనులు చేయ అవసరంలేదనియు. వారి పనులు యీ కంపెనీవారు తే 1-7-49 దీ లగాయతు ముగింపు చేయుట అంతము చేయుచున్నారనియు, యిందు మూలముగా తెలియచేయడమయినది. గనుక యినియే అందు విషయమై నోటీసు క్రింద భావించవలెను—గనుక తే 30-6-1949 దీ వరకు యీ కంపెనీ. కార్మికులకు రావలసిన రోజువారీ వేతనములు కార్మికులు తే 30-6-49 దిన, కంపెనీవారి పే ఆఫీసునందు పూర్తి పరిష్కారం క్రింద పుచ్చుకోవలయును.

కార్మికులు తే 27-6-1949 దీ లోగా వారికి రావలసిన వేతనము పేరోజునైనా పుచ్చుకోవాలని వుద్దేశమున్నయెడల వారి వుద్దేశము యీ కంపెనీవారికి ఆరోజుకు ఇరవై నాలుగు గంటలు ముందు వ్రాతమూలముగా తెలియచేయవలెను.

ఇప్పటు జరగబోయే నియమానికి యిండస్ట్రియల్ డిస్ప్యూట్ వారిచ్చే యవార్డు ప్రకారం కార్మికులకు తే 30-6-1949 దీ వరకు మాత్రమే యివ్వవలసిన సొమ్ము ఏమైనా వుంటే అది కార్మికులకు యివ్వబడు అవసరంతరము వుండదు.

విశాఖపట్నం స్టీవెడోర్సు వర్క్సు.

హిందూస్థాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ, యింజినీర్ వారి తరఫున

(ఎం. డి. జాంబేకర్)

యింజనీర్ యిన్‌ఛార్జి.

ఆగ్నేయ ఆసియాలో కొత్త డొమినియన్

బ్రిటిష్ ప్రభుత్వం యోచన

హాంగ్‌కాంగ్, సింగపూర్ మలయాలతో స్థాపనకు పథకం

లండన్, జూన్ 13—

ఆగ్నేయ ఆసియాలో మలయా, సింగపూర్, హాంగ్‌కాంగ్, సారవాక్, బోర్నియోలతో కొత్త డొమినియన్‌ను స్థాపించాలని బ్రిటిష్ ప్రభుత్వం యోచిస్తున్నది.

"స్కెచ్" పత్రిక రాజకీయ విలేఖరి క్రింది విధంగా వ్రాస్తున్నారు:

"మాల్కాం మాక్డొనాల్డ్ గతవారం సింగపూరు వెళ్ళినప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం ప్లానును కొనిపోయారు. డొమినియన్ ప్రతిపత్తి నివ్వడానికి పూర్వం ఈ ప్రాంతాలతో ఫెడరేషన్‌ను స్థాపించడం మాక్డొనాల్డ్ తక్షణ కర్తవ్యం.

"ప్రస్తుతంవున్న పద్ధతులతో, సైనికదళాలతో హాంగ్‌కాంగ్ రక్షణ 90 రోజులకంటె సాధ్యపడదని సైన్యాధ్యక్షులు బ్రిటిష్‌ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హాంగ్‌కాంగ్‌ను కాపాడుకోవాలంటే కామన్‌వెల్త్‌కు కూడా సంబంధం వుండగల, అవసరమైతే అమెరికాను కూడా చేర్చి, ఒక పెద్ద యుద్ధతంత్రాన్ని తయారు చెయ్యవలసి వుంటుంది. ఇటువంటి జాయింటు రక్షణ పథకానికి ప్రస్తుతం ఆటంకం ఇండియా వహిస్తున్న వైఖరిమాత్రమే.

"కాని, హాంగ్‌కాంగ్, మలయా మున్నగువాటికి తుదకు స్వపరిపాలనాధికారంతో డొమినియన్ ప్రతిపత్తి యివ్వగలమని బ్రిటన్ వాగ్దానం చేసేట్లయితే, కమ్యూనిస్టు ఉపద్రవాన్ని అరికట్టడానికి ఇండియా సంయుక్తరక్షణ పథకంలో చేరగలదని ఇక్కడ ఆశిస్తున్నారు."

బర్మాకు కామన్‌వెల్త్ రాజ్యాలనుంచి ఋణం

వెంటనే అత్యవసరంకాదట

లండన్, జూన్ 13—

సెలవుపై ఈ నెలలో బ్రిటన్‌కు రాగలదని భావించబడుతున్న రంగూన్‌లోని బ్రిటిష్ రాయబారి రేజినాల్డ్ బౌకర్ బహుశా బర్మా పరిస్థితిపై బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంలో సంప్రతింపులు జరపగలడని నేడొక విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నారు.

బర్మాకు కామన్‌వెల్త్ రాజ్యాలు అప్పు పెట్టడంపై రంగూన్‌లో సంభాషణలు జరుపుతున్న కామన్వెల్త్ ప్రతినిధులసంఘంలో బౌకర్ ఒక సభ్యుడు.

బర్మా సైనికదళాలు మూడువారాల క్రిందట కొల్లలుగా బియ్యం గిడ్డంగులుగల ఇన్‌సీన్ రేవును వశపరుచుకొనడంచేత, కామన్వెల్త్ రాజ్యాలనుంచి బర్మాకు వెంటనే ఋణావశ్యకత లేదని ఒక విశ్వసనీయ వర్గంద్వారా తెలుస్తున్నది.

స్వజనం ఈసడింపుల మధ్య సైగాన్‌కు బావోడై రాక

—అడుగడుగుకు ఫ్రెంచిసేనల కాపుదల

సైగాన్, జూన్ 13—

గత ఏప్రిల్‌లో జరిగిన ఫ్రెంచి-వియత్‌నమీస్ ఒడంబడిక ప్రకారం కొత్త వియత్‌నామ్ రాజ్య పరిపాలనాధికారం స్వీకరించే నిమిత్తం అన్నాం మాజీచక్రవర్తి బావోడై నేడు డలాట్‌నుంచి ఇక్కడికి వచ్చారు.

బావోడై ఆగమనంపట్ల నిరసనసూచకంగా 6000 మంది సైగాన్ లైసె (హైస్కూల్) విద్యార్థులు గత శనివారంనాడు పాఠశాలలకు పోకుండా హర్తాళ్ చేశారు.

1946 నుంచ ఫ్రెంచివారితో పోరాటం కొనసాగిస్తున్న వియత్‌నమీస్‌జాతీయపక్ష నాయకుడు డాక్టర్ హోచిమిన్‌తో తిరిగి సంప్రతింపులను కొనసాగించవలసిందని ప్రాన్సును కోరుతూ సైగాన్‌లోని 400 మంది "విజ్ఞులు" సంతకాలు పెట్టి ఒక మెమొరాండంను ప్రకటించిన మీదట అనేక మంది వియత్‌నమీస్ ఉన్నతోద్యోగులు అరెస్టు చేయబడ్డారు. ఈ "విజ్ఞులు" "ప్రభుత్వస్థాపన యత్నంమాని వియత్‌మిన్ నాయకులతో రాయబారాలను జరిపేనిమిత్తం ఒక ప్రజా ప్రతినిధుల సంఘాన్ని నెలకొల్పవలసింది" అని బావోడైని కోరుతూ మరొక మెమొరాండంను కూడా ప్రకటించారు.

బావోడై తన సొంతవిమానంలో నేడు సైగాన్ విమానాశ్రయంలో దిగాడు. విమానంపై వియత్‌నమీస్ పతాకం ఎగురుతున్నది. కొచిన్-చైనా వియత్‌నామ్ రాజ్యంలో విలీనం గావించబడిన పిమ్మట వియత్‌నామ్ రాజ్యంలో బావోడై అధికారరీత్యా కాలుపెట్టడానికి ఇదే తొలిసారి. బావోడైతో ఆయన అంతరంగిక కార్యదర్శి ప్రిన్స్ బూ లాక్, వియత్‌నామ్ తాత్కాలిక కేంద్ర ప్రభుత్వ ప్రధాని జనరల్ వాన్‌జువాన్ కూడా వున్నారు.

విమానాశ్రయంలో కొచిన్-చైనా ప్రధాని ట్రాన్‌వాన్‌హూ, ఇండో-చైనాలోని ఫ్రెంచి సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ రివర్స్, దూరప్రాచ్యంలోని ఫ్రెంచి సర్వసేనాని జనరల్ రోజర్ బ్లైజాట్, ఇతర ఫ్రెంచి సైనికాధికారులు, రాయబారి కార్యాలయ ప్రముఖులు బావోడైకి స్వాగతమిచ్చారు.

ఫ్రెంచి పోలీసులు, సైనికులు రాజమార్గానికిరు వైపుల బారులు తీరగా బావోడై విమానాశ్రయం నుంచి కారులో తిన్నగా రాజప్రాసాదానికి వెళ్ళాడు.

వియత్‌మిన్ విప్లవకారులు ఒకవేళ దాడులను చేసినట్లయితే నూతన వియత్‌నామ్ రాజ్యాధినేతను వాటినుంచి రక్షించే నిమిత్తమే ఇంత విశేషంగా బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

బావోడైని సమర్థించే జాతీయ పక్షం ప్రతినిధులందరు కలిసి కొత్త వియత్‌నామ్ పరిపాలనని బలపరచడానికి ఒక సమైక్యపక్షాన్ని స్థాపించే ఉద్దేశంతో గత వారాంతంలో ఒక సమావేశం జరిపారు. ఈ సమైక్యపక్షానికి కూడా బావోడై ప్రభుత్వంలో ప్రాతినిధ్యమివ్వబడవలసి వున్నది.

అనేక మంది వియత్‌నమీస్ జాతీయ వాదులు ఈ నూతన ప్రభుత్వంలో స్థానానికి నిరాకరించారు కూడా.

1945, ఏప్రిల్‌లో ఓంప్రథమంగా స్వతంత్ర వియత్‌నమీస్ ప్రభుత్వాన్ని నెలకొల్పిన ట్రాన్ ట్రాంగ్‌కిమ్ నూతన మంత్రివర్గానికి ప్రధాని కావడానికి అవకాశాలు ఇనుమడించినవని ఇప్పుడు భావిస్తున్నారు. ఇతడు వెనుక బావోడై అధికారంలోవున్న కాలంలో ఆయనకు ప్రధానిగా పనిచేశాడు కూడా. జనరల్ జువాన్ ఇప్పటివలెనే దేశ రక్షణశాఖను నిర్వహించవచ్చు.

మిత్రరాజ్యసమితి

తృతీయ సంగ్రామాన్ని నివారించగలదని అధ్యక్షుని విశ్వాసం

సిడ్నీ, జూన్ 13—

మిత్రరాజ్యసమితికి సుస్థిరత్వ మేర్పడిందని, తృతీయ ప్రపంచ సంగ్రామాన్ని నివారించగల శక్తిసామర్థ్యాలు దానికి చేకూరినవని తాను విశ్వసిస్తున్నానని జనరల్ అసెంబ్లీ సమావేశం పూర్తి అయిన పిమ్మట లేక్ సక్సెస్‌నుంచి బయలుదేరి యిక్కడికి వచ్చిన అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ అన్నాడు:

అగ్రరాజ్యాల మధ్య విభేదాలు ప్రాయాలు పొడసూపడమే మిత్రరాజ్యసమితి నిలకడకు అగ్నిపరీక్ష సంభవించడానికి కారణమని వివరిస్తూ డాక్టర్ ఇవాట్ ఇలా అన్నాడు:

"జర్మనీ, జపాన్‌లతో శాంతి ఒడంబడికల సమస్యను అగ్రరాజ్యాలు శాంతియుతంగా పరిష్కరించుకొనకపోతే ఆ సమస్యనుకూడా పరిష్కరించవలసిన మిత్రరాజ్యసమితియే ప్రయత్నించవలసి వస్తుందని అన్నాడు."

పాకిస్థాన్‌లో ఇండియా పత్రికల ప్రవేశం

సుంకాల మినహాయింపు

కలకత్తా, జూన్ 13—

ఇండియా వార్తాపత్రికలకు పాకిస్థాన్‌లో ఇక సుంకా లుండవు:

సుంకాలు లేకనే ఇండియా వార్తాపత్రికలు స్వేచ్ఛగా పాకిస్థాన్‌లో ప్రవేశించవచ్చునని పాకిస్థాన్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి తెలియజేసింది.

లంక రబ్బరు కొనేందుకు సోవియట్ రష్యా ప్రయత్నాలు చేస్తున్నదని కొలంబో పత్రిక ప్రకటించింది.

జర్మనీపై పారిస్ చర్చలు

అమీ తుమీ తేల్చివెయ్యడానికి విదేశాంగ మంత్రుల పూనిక

పారిస్, జూన్ 14—

అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగమంత్రులు నేటి సమావేశంలో జర్మనీ భావిపై తమకు కొంతవరకైనా సమాధానం పొసగిందనో, లేక చర్చలు విఫలమై పారిస్‌సభ సమాప్తమైందనో ప్రకటించడానికి నిశ్చయించుకోగలరని భావించబడుతున్నది.

విదేశాంగ మంత్రులు నేటి చర్చలకు తయారు చేసుకున్న ఎజెండా ముందుగా తెలపడంలేదు. అయితే, జర్మనీ భావిపై పాశ్చాత్య రాజ్యత్రయం ఒక ప్లానును విషిన్‌స్కీకి అందజేశారని సర్వత్రా భావించబడుతున్న అభిప్రాయాన్ని పత్రికలలో పొక్కుతున్న వార్తలు బలపరుస్తున్నాయి.

బెర్లిన్‌లో ఉద్రిక్త పరిస్థితిని తొలగించి అగ్రరాజ్య చతుష్టయం సంప్రతింపులకు మార్గ సౌలభ్యాన్ని చెయ్యడానికి, తూర్పు, పశ్చిమ జర్మనీల మధ్య వాణిజ్యం క్రమశః పునరుద్ధరించడానికి వీరి ప్లానులో సూచనలు చెయ్యబడ్డాయట.

వాణిజ్యం ఒడంబడిక సందర్భంగా విషిన్‌స్కీ తన అభిప్రాయాలను వ్యక్తపరిచాడని తలపోస్తున్నారు.

వాణిజ్య పునరుద్ధరణకు ఎట్టి ప్లానును తయారుచేసినా, పాశ్చాత్యరాజ్యాలవారు పశ్చిమ బెర్లిన్‌కు యథేచ్ఛగా వెళ్ళడానికి అధికారం వుండాలని ఒక షరతు పెట్టబడగలదని పరిశీలకులన్నారు.

నిర్మాణాత్మక చర్యలు తీసుకొనే నిమిత్తం సంభాషణలు జరపనుద్దేశించి గత 36 గంటలలో జరిగిన చర్చలను విదేశాంగమంత్రులు అతి రహస్యంగా వుంచారు.

నేటి సమావేశంలో కొంతవరకు సమాధానం పొసగినట్లయితే, రేపు రాత్రికి చర్చలు పూర్తి కాగలవు.

జూన్ 17 వ తేదీన లగ్జెంబర్గ్‌లో జరగగల పశ్చిమ యూనియన్ సలహాసంఘ సమావేశానికి బెవిన్, షూమన్‌లు హాజరుకావలసివుంది.

మలాన్‌కు మాయని మచ్చ

డాక్టర్ దాదూకు పాస్‌పోర్ట్ నిరాకరణ అక్రమమని, నిరంకుశ పరిపాలన కొనసాగుతున్నదని ట్రాన్స్‌వాల్ సుప్రీంకోర్టు విమర్శ

ప్రిటోరియా, జూన్ 13—

ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ దాదూ పాస్‌పోర్ట్‌ను ఆయనకు తిరిగి యిచ్చివేయాలని క్రిందికోర్టు చెప్పిన తీర్పుకు వ్యతిరేకంగా దక్షిణాఫ్రికా దేశీయ శాఖామంత్రి మిస్టర్ టి. జి. డోంగెస్ చేసిన అప్పీలును ట్రాన్స్‌వాల్ సుప్రీంకోర్టు నేడు కొట్టివేసింది.

అప్పీలు దరిఖాస్తు నిరాకరించబడవలసివున్నదని, అయినా ఈ కేసును విచారించిన జడ్జీలలో మరొకరితో సంప్రతించినపిమ్మట తన నిర్ణయాన్ని మధ్యాహ్నం ప్రకటిస్తానని, ఆ జడ్జి ప్రస్తుతం కోర్టులో లేనందున ఈ ఆలస్యం అనివార్యమైందని నేడు సుప్రీంకోర్టు జడ్జి విశదం చేశారు.

సుప్రీంకోర్టు జడ్జీలు మిస్టర్ జస్టిస్ మలాన్, మిస్టర్ జస్టిస్ డీ విల్లియర్స్, ఆక్టింగ్ జస్టిస్ డీవెట్—ఈ ముగ్గురు కలిసి ఏకాభిప్రాయానికి వచ్చి నేడు పై విధంగా తీర్పుచెప్పారు.

మిస్టర్ జస్టిస్ మలాన్ తన తీర్పులో ఇలా తెలియజేశారు:

"డాక్టర్ దాదూ పాస్‌పోర్టు తిరిగి ఆయనకు తక్షణం యివ్వివేయబడాలని, దేశీయ శాఖామంత్రికి వ్యతిరేకంగా మిస్టర్ జస్టిస్ ముర్రే జారీచేసిన ఉత్తరువులపై ఈ అప్పీలు చేయబడింది.

"డాక్టర్ దాదూకు యిచ్చిన పాస్‌పోర్టును కుతంత్రం చేసి ప్రభుత్వం అక్రమంగా లాక్కున్నదని నేను నిర్ణయిస్తున్నాను. ఈ విధంగా డాక్టర్ దాదూకు పాస్‌పోర్ట్ లేకుండా చేసి న్యాయశాస్త్ర విరుద్ధంగా ప్రవర్తించినందుకు దక్షిణాఫ్రికా మంత్రి విచారణకు గురికావలసి వున్నది.

అప్పీల్‌లో ఈ క్రింది మూడు ముఖ్యాంశాలపైన వాదం జరిగింది. అవి (1) దేశీయ శాఖామంత్రి ప్రత్యేక ప్రభుత్వాధికారాన్ని వినియోగించి డాక్టర్ దాదూ పాస్‌పోర్ట్‌ను రద్దు గావించాడు గనక ఆయన చర్యపై విచారణ జరపడానికి న్యాయస్థానానికి హక్కు లేదు; (2) ఉపసంహరించుకోబడిన పాస్‌పోర్టును న్యాయశాస్త్ర దృష్ట్యా ఒకవ్యక్తి సొంతవస్తువుగా పరిగణించడానికి వీలులేదు. కనుక ప్రభుత్వం తానుఇచ్చిన పాస్‌పోర్టును ఉపసంహరించుకోవడం అక్రమం కానేరదు (3) పాస్‌పోర్టు పూర్తిగా రద్దు గావించడం తప్పుకాదు.

జస్టిస్ మలాన్ తనతీర్పులో ఇంకా యిలా వివరించారు:

"మొదటి అంశం పాస్‌పోర్ట్‌నే ఉపసంహరించు కోడానికి దేశీయ శాఖామంత్రి ప్రత్యేక ప్రభుత్వాధికారాన్ని వినియోగించడాన్ని స్పష్టం చేస్తున్నది. ఈ ప్రత్యేకాధికారం పూర్వం రాజులు రాజ్యాలు చేసేకాలంనాటినుంచి అనూచానంగా వస్తున్న నిరంకుశాధికార చిహ్నంతప్ప వేరేమీ కాదు. నిరంకుశంగా ప్రవర్తించ దల్చుకున్న వ్యక్తి ప్రభుత్వాధికారులు ఈ ప్రత్యేకాధికారం తమకు గలదని వాదిస్తూ వుంటారు. కాని ప్రస్తుత కాలంలో ఇటి నిరంకుశాధికారాలు ఎంతమాత్రం చెల్లనేరవు. ఇవి కేవలం చట్ట బాహ్యములు.

"ప్రతిస్వతంత్ర పౌరునకు కూడా తన దేశం నుంచి యథేచ్ఛగా మరొకదేశానికి వెళ్ళి పర్యటించివచ్చే నిమిత్తం పాస్‌పోర్ట్‌ను పొందడానికి సంపూర్ణమైన హక్కువున్నది. అటువంటప్పుడు పాస్‌పోర్ట్‌లను యివ్వడానికిగాని ఇచ్చినవాటిని తన యిష్టప్రకారం ఉపసంహరించుకోడానికిగాని మంత్రికే సర్వాధికారం వున్నదనే ప్రభుత్వం వాదం విపరీతంగా వున్నది:"

"తక్కిన అంశాలను కూడా నేను ఆమోదించజాలను. పాస్‌పోర్ట్ ఒక వ్యక్తి సొంత ఆస్తి కాజాలదని, కనక ప్రభుత్వం దానిని ఉపసంహరించుకోవడం అక్రమం కాబోదని చేయబడుతున్న వాదంకూడా సహేతుకమైనదికాదు"

గత సంవత్సరం సెప్టెంబర్‌లో పారిస్‌లో జరిగిన మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలకు హాజరయే నిమిత్తం డాక్టర్ దాదూ యూరప్‌కు ప్రయాణమౌతుండగా దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆయన ప్రయాణానికి ఆటంకం కలిగించేనిమిత్తం ఆయన పాస్‌పోర్టును స్వాధీనం గావించుకొన్నది.

అప్పుడు ప్రిటోరియా సుప్రీంకోర్టు డాక్టర్ దాదూ ప్రయాణాన్ని నిరోధించవలదని దేశీయ శాఖామంత్రి ఉత్తరువులు జారీచేసి ఆయన యూరప్‌కు వెళ్ళడానికి అనుమతి నిచ్చింది.

అంతట డాక్టర్ దాదూ లండన్ వెళ్ళారు కాని, ఫ్రెంచిప్రభుత్వం పాస్‌పోర్టు నిరాకరించడంతో ఆయన లండన్‌నుంచి పారిస్ వెళ్ళడానికి వీలు లేకపోయింది. అంతట డాక్టర్ దాదూ తూర్పు యూరోపియన్ రాజ్యాలలో పర్యటనం గావించి మే 4 వ తేదీకి బొంబాయి చేరుకున్నారు. ప్రస్తుతం ఆయన ఇంకా ఇండియాలోనే వున్నారు.

మరొక "మాలపల్లి" బిల్లు

ప్రిటోరియా, జూన్ 13—

దక్షిణాఫ్రికాలోని భారతీయుల ఆర్థిక జీవనాన్ని పూర్తిగా శిథిలంగావించే ఉద్దేశంతో యూనియన్ ప్రభుత్వం 20 క్లాజులతో రూపొందించిన మరొక "మాలపల్లి"బిల్లును ప్రస్తుతం దక్షిణాఫ్రికా పార్లమెంటుచే నియమించ బడిన సెలెక్టు కమిటీ పరిశీలిస్తున్నది.

దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న ఆసియా వాసులకు ఎక్కడా నిలువనీడ లేకుండా అన్యాయంచేసి, కేవలం వారిని అవమానించడానికి కెట్టి సందేహం లేదు. ఆసియా వాసులు యావన్మందిని సంఘ విద్రోహులుగా పరిగణిస్తూ వారిని తక్షణం దక్షిణాఫ్రికానుంచి గెంటివేయాలని బిల్లు ప్రతిపాదిస్తున్నది. మలాన్ ప్రభుత్వం హిట్లర్ అవలంబించిన నాజీ విధానాలనే అవలంబిస్తున్నదని దానికి ఈ బిల్లే ప్రబల నిదర్శనం. యుద్ధానికిపూర్వం హిట్లర్ జర్మనీ నుంచి యూదుల నందరిని హింసించి తరిమివేయించాడు; ఇప్పుడు మలాన్ దక్షిణాఫ్రికాలోని భారతీయులకు సర్వనాశనం కల్పించడానికి పూనుకున్నాడు.

ఈ కొత్త బిల్లులోని ప్రతి క్లాజుకూడా నిక్కచ్చి జాతివిచక్షణా విధాన విషపూరితమై వున్నది. పార్లమెంటు అనుమతితో కూడా నిమిత్తం లేకుండానే ప్రభుత్వం భారతీయులపై సర్వవిధములైన ఆంక్షలను విధిస్తున్నది.

ప్రజాస్వామిక విధానానికి ఏనాడో స్వస్తి చెప్పబడింది.

దక్షిణాఫ్రికాలో ఆసియా జాతులవారికి గల కోట్లాది పౌనుల విలువగల ఆస్తిపాస్తులను హస్తగతంగావించుకొనడానికి ప్రభుత్వానికి ఈ బిల్లు అధికారమిస్తున్నది. భారతీయులు ట్రాన్స్‌వాల్‌లోగాని, ఇతరత్రాగాని తమకుగల ఆస్తిపాస్తులు తమవే అని నిరూపించుకోవలసి వున్నదని ఇది విధించడం మిక్కిలి విపరీతమైనవిషయం ఇంతకంటె అన్యాయం వేరొక టుండబోదు. స్థానికంగాగాని, విదేశాలలోగాని వున్న ఆసియాజాతుల వారికి ఇకమీదట దక్షిణాఫ్రికాలో పారిశ్రామిక సంస్థలను స్థాపించుకోడానికి ఎంతమాత్రం అవకాశంలేకుండా చేయబడుతున్నది.

బోరెడు ధనంపోసి కొనుక్కున్నప్పటికీ ఇక ముందు దక్షిణాఫ్రికాలో ఆసియా జాతులవారికి సొంత ఆస్తి అనేది లేకుండా చేయబడుతున్నది.

యూరోపియన్ సంస్థలలో నేమి, షాపులలో నేమి ప్రస్తుతం పనిచేస్తున్న ఆసియా జాతులవారికి యూరోపియన్ పేట్లలో నివసించడానికి అర్హత లేదని బాహాటంగా ప్రకటించబడుతున్నది.

"పాతమాలపల్లి" చట్టానికూడా మించిపోతున్న,కొత్త బిల్లు ఫలితంగా ట్రాన్స్‌వాల్ గ్రామీణప్రాంతాలలో భారతీయుల వర్తక వ్యాపారం పూర్తిగా స్తంభించిపోక మానదని భయపడుతున్నారు. ట్రాన్స్‌వాల్‌లోని 10,000 మంది భారతీయ వ్యాపారస్థులకు ఇదొక పెద్దదెబ్బ.

శ్వేతేతర జాతులకు పౌరసత్వం పూర్తిగా నిరాకరించబడింది. జాతి విచక్షణా విధానం పరాకాష్ఠనందింది.

త్వరలోనే దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ కార్యవర్గం దారుణ పర్యవసానాలకు దారితీసే ఈ బిల్లు సాధకబాధకాలను గురించి చర్చించి, యూనియన్ పార్లమెంటుకు, మిత్రరాజ్యసమితికి, ఇండియాకు, పాకిస్థాన్‌కు తన తీవ్రమైన నిరసనను తెలియజేయగలదని, ఈ బిల్లువల్ల తమకు కలగగల అనర్థాలనుగురించి దక్షిణాఫ్రికా భారతీయ వర్గాలలో ప్రబోధంగావించే నిమిత్తం ఒక ఉద్యమాన్ని ప్రారంభించగలదని తెలుస్తున్నది.

తూర్పు పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుని రాజీనామా

ఢాకా, జూన్ 11—

తూర్పు పాకిస్థాన్ ముస్లిం లీగ్ అధ్యక్షుడు మౌలానా అక్రమ్‌ఖాన్ నేడు తన పదవికి రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నది.

తన పదవిని నిర్వహించడంలో ప్రతిబంధకాలుగా పరిణమించిన అనేక కారణాలను వివరిస్తూ ఆయన ఒక లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

ఈవారంలో రాష్ట్రీయ ముస్లింలీగ్ కౌన్సిల్ సమావేశం జరిగినప్పుడు ఈ లేఖపై చర్చ జరుగుతుంది.

పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు చౌదరి ఖలీక్‌జమాన్ ఈ సమావేశానికి హాజరు కాగలరని తెలుస్తున్నది.

డచ్-ఇండొనీసియన్ రౌండ్‌టేబుల్ చర్చలు

ఆగస్టులో జరగగలవట

హేగ్, జూన్ 13—

గతనెలలో డచ్-ఇండొనీసియన్ ప్రతినిధులు అంగీకరించిన రౌండ్ టేబుల్ సమావేశం బహుశా ఆగస్టు 1 వ తేదీనుంచి ప్రారంభం కాగలదని ఇక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

అయితే, ఇండొనీసియాలో కార్యకలాపాలు త్వరగా జరిగినట్లయితే, రౌండ్ టేబుల్ సమావేశం మరొక రెండు మూడు వారాలు ముందుగా జరపబడవచ్చునని కూడా అన్నారు.

ఇది జూలై 15 వ తేదీనే ప్రారంభం కాగలదనే బతేవియా వర్గాల అభిప్రాయం. "మితిమీరిన ఆశ" అని చాలా మంది పరిశీలకులంటున్నారు.

కమ్యూనిస్టు పత్రికపై డాక్టర్ బీల్ పరువునష్టం దావా

ఇండొనీసియాలో మాజీ డచ్ కమిషనర్ డాక్టర్ లూయీ బీల్ కమ్యూనిస్టు పత్రిక "డి వార్‌హైడ్" మీద పరువునష్టం దావా వేస్తున్నారని నేడిక్కడ తెలిసింది

"డాక్టర్ బీల్‌పై వదంతులు" అనే వ్యాసాన్ని అది ప్రకటించినందుకు ఇతడు దావావేస్తున్నాడట

బ్యాంకి వివాదాల పరిష్కారం

ప్రత్యేక విచారణ సంఘ స్థాపన

న్యూఢిల్లీ, జూన్ 13—

బ్యాంకింగ్ కంపెనీలలో వచ్చే వివాదాలను పరిష్కరించడం నిమిత్తం ముగ్గురు మాజీ హైకోర్టు జడ్జీలతో ఒక పారిశ్రామిక విచారణ సంఘాన్ని నియమించినట్లు ఇండియా ప్రభుత్వం కార్మికశాఖ నేడు ప్రకటించింది.

బొంబాయి ఇండస్ట్రియల్‌కోర్టు అధ్యక్షుడు, మాజీ బొంబాయి హైకోర్టు జస్టిస్ శ్రీ కె. సి. సేన్ ఈ విచారణ సంఘానికి అధ్యక్షుడు. ధన్‌బాద్ పారిశ్రామిక విచారణ సంఘాధ్యక్షుడు, మాజీ పాట్నా హైకోర్టు జస్టిస్ శ్రీ ఎస్. పి. వర్మ, కలకత్తా హైకోర్టు మాజీ జస్టిస్ శ్రీ జె. ఎన్. మజుందార్ సభ్యులుగా వుంటారు.

బ్యాంకి ఉద్యోగుల జీతం, బత్తెం, ఇంటి అద్దె అలవెన్సు, ప్రావిడెంట్ ఫండు, బోనసు, పెన్షను వృద్ధాప్యంకోసం ఇన్‌ష్యూరెన్సు, లీవు నిబంధనలు, ఉద్యోగంలో చేర్చుకొనే పద్ధతి, వైద్య సౌకర్యం, ప్రయాణపు బత్తెం మున్నగు 18 అంశాలను ఈ విచారణ సంఘం పరిశీలిస్తుంది.

ఇంతవరకు 60 బ్యాంకి వివాదాలు ఏర్పడినవని, వీటిలో 40 యు. పి. లోను, 1 బొంబాయిలోను ఏర్పడ్డాయట. 72 షెడ్యూల్డు బ్యాంకులలో వివాదాలు ఏర్పడ్డమో, ఏర్పడే ప్రమాదమో జరిగిందని ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడింది.

బ్యాంకుల వివాదాల పరిష్కార సంఘం పద్ధతినే ఇన్స్యూరెన్సు కంపెనీల వివాదాల పరిష్కారానికి కూడా ప్రత్యేకసంఘాన్ని నెలకొల్పాలని ఇండియా ప్రభుత్వం యోచిస్తున్నది.

ప్రస్తుతం అధికారంలోవున్న ప్రభుత్వాన్ని సమర్థించకుండా వున్నందున ప్రపంచ కార్మిక మహాసభకు వెళ్ళనున్న లంక కార్మిక రాయబార వర్గంలో లంక భారతీయ కార్మిక యూనియన్‌కు ప్రాతినిధ్యం లేకుండా చేయబడిందని అఖిల అంతర్జాతీయ కార్మిక సంస్థ డైరెక్టరుకు యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. రాజలింగం ఒక లేఖ వ్రాశాడు.

2,00,00,000 రూపాయలు



పోయిన లేదా దెబ్బతిని పాడైపోయిన కన్‌సైన్‌మెంట్ల నష్ట పరిహారం క్రింద మన రైల్వేలు ఏటా దాదాపు రెండుకోట్ల రూపాయలు చెల్లిస్తున్నవి. సామాన్లు పంపేవారు వాటిని సరిగా ప్యాక్ చెయ్యకపోవటం, వాటికి సరిగా లేబిల్ వెయ్యకపోవటం, స్పష్టంగా మార్కు చెయ్యకపోవటంవల్ల ఈ నష్టం కలుగుతోంది.

రైల్వేలు ప్రజలసొత్తు, వాటి నష్టం ప్రజల నష్టం.

ప్యాక్, లేబిల్, మార్కుల విషయంలో శ్రద్ధతీసుకుంటే రైల్వేలు నష్టపరిహారాలిచ్చుకొనటం, రైల్వేల నుపయోగించేవారు తమ సరకులు చేరవలసినచోట, చేరవలసిన వేళకు, చేరవలసిన స్థితిలో చేరకపోవటంచేత ఆశాభంగం పొందటం తప్పగలదు.

మీ సామాన్లకు ప్యాక్ లేబిల్ మార్కు శ్రద్ధయివ్వండి.

భారత ప్రభుత్వపు రైల్వేలచే ప్రకటించబడినది.

AJF R 5

పండిత డి. గోపాలాచార్యులవారి

అరుణ

గర్భాశయరోగనివారిణి

Golden Jubilee 1898-1948

ఆరోగ్యమే సౌందర్యం. నిశ్చింతమైన ఆరోగ్య జీవనము ప్రతి స్త్రీకి జన్మ హక్కు. ఋతుదోష నివారిణి 'అరుణ' విశ్వసనీయమైన స్త్రీజన మిత్రము. స్త్రీలకు ప్రత్యేకముగు వ్యాధులన్నింటిని పారద్రోలి వారికి ఆరోగ్య ఆనంద జీవనమును ప్రసాదిస్తున్నది. ఏబదియేండ్ల అనుభవ బలముగల 'అరుణ' మీకు అండగా నిలుచును గాక.

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
(స్థాపితము 1898)
మద్రాసు. 17

7 నిమిషాలలో తీట క్రిముల సంహారం

మీచర్మములో దాదాపు 5 కోట్ల అతిసూక్ష్మమైన గంధ్రాలున్నాయి. వాటిలో సూక్ష్మక్రిములుదాగి వుండి విపరీతమైన తీట, బిటలు, చర్మం వాపు, మంటలు, పొరలు వూడిపోడం, గోకుడుపుండ్లు, తామర, సొరెయిసిస్, నల్లకురుపులు, మొటిమలు, పాదాంపై కురుపులు మున్నగునవి బయలుదేరుటకు కారణమౌతాయి సామాన్య చికిత్సమూలంగా తాత్కాలికోపశమనం మాత్రమే కలుగుతుంది. ఎందుకంటే, అవి ఈ బాధలకు మూలకారణమైన క్రిములను చంపవు. ప్రస్తుతం క్రొత్తగా కనిపెట్టబడిన నిక్సోడర్మ్ (NIXODERM) ఏడు నిమిషాలలో ఆ క్రిములను [illegible] లలో చర్మం యథారీతిగా మృదువుగా, [illegible] ఆకర్షణీయంగా తయారవడానికి పూచీ. ఇలా అవకపోతే, ఖాళీ ప్యాకేజిని పంపితే సొమ్ము వాపసుచేయబడుతుంది. పూచీగల నిక్సోడర్మ్‌ను (NIXODERM) మీ కెమిస్టునుండి నేడే మీరు కొని, చర్మవ్యాధులకు మూలకారణాన్ని తొలగించుకోండి.

Nixoderm చర్మవ్యాధులకు

నిక్సోడెర్మ్

సహజ సౌందర్యం

[illegible] స్త్రీలు ప్రతిదినం కామినియా'ఆయిల్ ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పెంపొందింపచేసుకుంటున్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చలవనిస్తుంది బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్

రిజిస్టర్డ్

ఉచిత సాంపిల్‌సీసాకు ఒక అణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్

రిజిస్టర్డ్

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్‌సీసాకు 4 అణాల స్టాంపు పంపండి. అందరు పెర్‌ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.

సోల్ ఏజెంట్లు

ఆంగ్లో-ఇండియన్ డ్రగ్ అండ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

కుష్ఠు ★ బొల్లి

ఎగ్జిమా మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స; క్యాటలాగు ఉచితం. టి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. టి. రెడ్డి అండ్ కో, (R4 నెం) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

లేఖలు

చెన్నపురిలో తెలుగు బాల బాలికలకు విద్యా సౌకర్యాలు

అయ్యా!

సుమారు ఒక సంవత్సరంనుంచి యిత్పటి ముఖ్యంగా తెలుగు బాల బాలికల విద్యాభోధకై మా సంఘం కృషి చేస్తున్నది. మేము పరిశీలించిన తెలుసుకొన్న సంగతు లివి:

తెలుగు అక్షరాలుకూడా రాని తెలుగు బాల బాలికలు ఈ నగరంలో అనేకమందున్నారు. వీరి సంఖ్య పెరుగుతున్నది.

దరిదాపులో ప్రాథమిక తెలుగు పాఠశాలలు లేవు.

ఉన్న పాఠశాలలో తెలుగు పిల్లలకు స్థానం దొరకుట దుర్లభముగా నున్నది.

తెలుగు ప్రయివేటు పాఠశాలలు అక్కడక్కడ చెదురుగా నున్నవి.

తెలుగు హైస్కూలుకు ఇక్కడ తగిన అవకాశమున్నది.

హైస్కూలు స్థాపననిమిత్తం ఇటీవల "త్యాగరాయనగరి తెలుగు పేరెంట్సు అసోసియేషన్" కృషి చేయుచున్నది.

తెలుగు విద్యాపోషణకు కావలసిన తెలుగు శ్రీమంతులున్నారు.

ఈ కారణములచేత త్యాగరాయనగర్‌లో తెలుగుపాఠశాల అవసరము చాలావున్నది. ఈ విషయంలో "కార్పొరేషన్" వారు, "కేసరీ హైస్కూలు కమిటీ" వారు, భాషాభిమానులయిన యితర పెద్దలు శ్రద్ధతీసుకుని బహు భాషా ప్రాంతమైన ఈ నగరంలో నివసిస్తున్న తెలుగు పిల్లలకు విద్యాసౌకర్యం కలుగజెయ్యడానికి వెంటనే శ్రద్ధ తీసుకొందురుగాక.

ఇట్లు,
త్యాగరాయనగర్, 9—6—49. } పంచాయితీ, మహాతెలంగాణా విద్యార్థి సంఘం.

ఆంధ్రదేశ గ్రంథాలయ పాలకవర్గం ఎన్నిక

పటమట, జూన్ 12—

పటమట లంకలోని శ్రీ సర్వోత్తమ భవనంలో 2 వ తేదీని జరిగిన ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ సర్వసభ్యసభ సమావేశంలో వయోజన విద్యా శాఖకు విరోధి సంవత్సరానికి దిగువ సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు అధ్యక్షులు. శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రి, శ్రీమతి అయ్యదేవర కాళ్లాత్రిపుర సుందరమ్మ, శ్రీ సురవరము ప్రతాపరెడ్డి శ్రీ నాగినేని వెంకయ్యగార్లు ఉపాధ్యక్షులు. శ్రీ కొమ్మూ సీతారామయ్యగారు, కోశాధిపతి శ్రీ పాతూరి నాగభూషణంగారు, కార్యదర్శి. శ్రీమతి సూర్యదేవరరాజ్యలక్ష్మీదేవి, శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి, శ్రీ కోదాటి నారాయణ ~~రావు, శ్రీ ...త్రిశేషయ్యగార్లు~~ సహాయకార్యదర్శులు మరి 14 మంది సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

రాజకీయ బాధితులలో సోషలిస్టులకు కూడా భూముల మంజూరు

(మన విలేఖరి)

కుప్పం, జూన్ 12—

ఒకప్పుడు కాంగ్రెస్‌సేవచేసి జైళ్ళకుపోయి, తర్వాత సోషలిస్టులుగా మారిపోయిన వారికి కూడా ప్రకృతపు స్కీము క్రింద భూములను మంజూరు చెయ్యదగునని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందనీ, ఆ ప్రకారం కుప్పంలో యింతకు పూర్వము ప్రముఖ కాంగ్రెస్ వాదిగా పనిచేసి యిప్పుడు సోషలిస్టుగ మారిపోయిన శ్రీ ఎల్. సుందరరాజ అయ్యంగార్‌కు కూడా భూములు మంజూరు చెయ్యబడగలవనీ చిత్తూరు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

గుంటూరుజిల్లాలోని తాలూకా కాంగ్రెస్ కమిటీల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం గుంటూరు తాలూకా కాంగ్రెస్‌కమిటీ కార్యాలయంలో త్వరలోనే జరుపుటకు ఏర్పాట్లు జరుగుచున్నట్లు సత్తెనపల్లి తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బత్తుల రామదాసుగారు తెలియజేస్తున్నారు—

విశాఖజిల్లాలో మైనర్ ఇరిగేషన్ పనులు

వెంటనే ప్రారంభించవలసిందిగా యలమంచిలితాలూకా సభ విజ్ఞప్తి

పాయకరావుపేట, జూన్ 10—

పాయకరావుపేటలో యలమంచిలి తాలూకా ఇరిగేషన్ మహాసభ శ్రీ గెద్దం సన్యాసిరావు (ఎం. ఎల్. ఎ.)గారి అధ్యక్షతను 7 వ తేదీని జరిగింది. సభకు తాలూకాలోని వివిధ గ్రామాలనుండి సుమారు 100 మంది ప్రతినిధులు హాజరైనారు.

తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రావుర్తి జగన్నాథరావుగారు సభను ప్రారంభించారు. ఇరిగేషన్ కమిటీని ఏర్పాటుచేసి, మైనర్ ఇరిగేషన్ పనులను ప్రభుత్వంవారు చేయించినచో, అధికోత్పత్తి కలుగగలదని ఆయన చెప్పారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ ఈ జిల్లాఅంతటా పంటలకు వర్షాలమీద ఆధారపడవలసి వస్తున్నదన్నారు.

ప్రభుత్వము అధికోత్పత్తిని ఆశించి నూతులు త్రవ్వించుటకు సబ్సిడీలు యిచ్చుటవల్ల ఎక్కువ ఉపయోగము కనబడ్డంలేదనీ, సమిష్టిగా ఉపయోగించే చెరువులను, కాలువలను వెంటనే మరమ్మత్తు చేయించినచో అధికోత్పత్తి ఎక్కువగా జరగగలదని సూచించారు.

తరువాత 15 మంది సభ్యులతో తాలూకా ఇరిగేషన్ కమిటీ ఎన్నుకోబడింది. కమిటీకి శ్రీ వప్పల బాపునాయుడుగారు అధ్యక్షులు శ్రీ రావుర్తి హనుమంతరావుగారు కార్యదర్శి.

కేంద్రప్రభుత్వంవారు మైనర్ ఇరిగేషన్ పనులకు సబ్సిడీలను ఇవ్వదలచుకున్న ప్రాంతాలలో విశాఖజిల్లాను చేర్చనందుకు నిరుత్సాహాన్ని తెలుపుతూ తీర్మానంచేశారు. ఈ జిల్లాలోకూడా సబ్సిడీ సహాయంచేసి వెంటనే పని ప్రారంభవలసినదిగా కోరారు.

అధికోత్పత్తికై ఉపయోగపడుననే కారణమున వ్యక్తులకు నూతులు త్రవ్వించుటకు సబ్సిడీలు యిచ్చుటకన్న సదరు సబ్సిడీలను సమిష్టిగా ఉపయోగపడు చెరువులు, కాలువను మరమ్మత్తు చేయించుటకు ఎక్కువగా ఉపయోగించవలసినదిగా ప్రభుత్వమువారిని అర్థించారు.

తాండవ, వరాహ, శారదానదులలో ప్రవహించే నీరు చాలా మట్టుకు నిరుపయోగముగా సముద్రమునకు పోవుచున్నదిగాన, సదరు నదులకు ఆనకట్టను కట్టించి నీటిని రిజర్వు చేసి పంటలకు ఎక్కువగా ఉపయోగపడేటట్లు చేయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆహారం కొరత ఎక్కువగా మద్రాసు రాష్ట్రములో ఉన్నదని కేంద్రప్రభుత్వమువారు గుర్తించి సదరు కొరతను నివారణ చెయ్యగల రామపాద సాగర్ ప్రాజెక్టు పనిని మద్రాస్ ప్రభుత్వమే యింతవరకు ప్రారంభింప చేయనందుకు చింతిస్తూ సదరు ప్రాజెక్టును వెంటనే ప్రారంభింపజెయ్య వలసినదిగా కోరారు.

చెన్నపురినుంచి తిరుమలకు నేరుగా బస్సు సర్వీసు

(మన విలేఖరి)

తిరుపతి, జూన్ 12—

ఈ నెల 15 వ తేదీ లగాయతు ప్రతిరోజూ చెన్నపురినుంచి తిరుపతికి తిరుత్తణిమీదుగా రెండు బస్సులు, కాళహస్తి మీదుగా రెండుబస్సులు ప్రయాణం చేస్తవని ప్రకటించబడింది. చెన్నపురినుంచి తిరుమలకు నేరుగా ప్రయాణం సాగించడానికికూడా ప్రభుత్వం రవాణాశాఖవారు తిరుపతి దేవస్థానం రవాణావారితో ఏర్పాటు చేసుకున్నారు.

"ఆంధ్రప్రభ" విలేఖరితో తిరుమల తిరుపతి దేవస్థానం కమిషనర్ శ్రీ బి. వీరాసామినాయుడుగారు మాట్లాడుతు చెన్నపురినుంచి నేరుగా తిరుమలకు ప్రయాణంచేసేవారికి మాత్రం తిరుమల దేవస్థానంబస్సులలో ఏర్పాటు చెయ్యబడగలదనీ, మధ్య ఊళ్ళనుంచి ప్రయాణంచేసే వారికి యితర యాత్రికులకిచ్చే సదుపాయాలు చెయ్యబడుతవనీ తెలియచేశారు. చెన్నపురి బస్సులో రాత్రిపూట తిరుమలకు వచ్చేవారికి మరునాడే తిరుమలకు వెళ్ళే ఏర్పాటు చెయ్యబడుతుందట.

తిరుపతి రైల్వే ప్రయాణీకుల సంఘం కార్యదర్శులు శ్రీ యన్. వరదాచారి, శ్రీ ఏ. రంగసామిగార్లు చెన్నపురినుంచి వచ్చే యాత్రికులకు కలుగజేసే సౌకర్యాలవల్ల రైలులోవచ్చే యాత్రికులకు యిబ్బంది కలగకూడదని అన్నారు. ఇందువల్ల రైలు ప్రయాణీకులకు యిబ్బంది కలగదన్నారు.



కండరాల వాపులు, పోట్లను జగత్ప్రసిద్ధమైన జాం-బక్ నివారిస్తుంది

మెల్లిగా జాం-బక్‌ను మర్దనచేస్తే వెంటనే బాధ తగ్గుతుంది. మూలికలతో తయారైన ఈ అద్భుతమైన మలామాలోని తైలాలు చర్మంలోకి ఇంకి, వాచినట్టి, సలుపుతున్నట్టి కండరాలకు తీవ్రతగిగిన కీళ్ళకు ఉపశమనం కలిగిస్తుంది. దీనిలో జంతు సంబంధమైన కొవ్వు చేరలేదని హామీ.

Zam-Buk

చర్మవ్యాధులు, గాయాలు, క్రిముల కాటు, అరుసు పుండ్లు, కండరాల వాపుల సందర్భంలో వాడుటకు తులామానే ఎల్లప్పుడు వాడండి సర్వోత్తమమయినది.

ఏజంట్లు:— మెంస్సు దాదా లంప్ కో. నైనియప్ప నాయక్ వీధి. మద్రాసు

తెలుగునాడు

రేపల్లె

శ్రీ పరమేశ్వరన్ హరిజనబాలుర వసతి గృహానికి, కస్తూరీమాతా హరిజన బాలికావసతి గృహానికి ఆలపాటి వెంకటరామయ్య (గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు)గారు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ నాగళ్ళ శివరామకృష్ణయ్యగారు (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు) అధ్యక్షత వహించారు. శ్రీ కొండూరి సీతారామయ్యగారు పతాకోత్సవం చేశారు. తాలూకా కాంగ్రెస్ ఆఫీసులో శ్రీ నాగళ్ళ శివరామయ్యగారు శ్రీ వెంకటరామయ్యగారికి తేనీటివిందు చేశారు.

హొన్నాళి

సోంపేట తాలూకా హొన్నాళి గ్రామంలో హరిజన దేవాలయప్రవేశం సోంపేటతాలూకా డిప్యూటీ తహశ్శీల్దారు శ్రీ గోనెల నరసింగరావుగారి అధ్యక్షతన 8 వ తేదీన జరుపబడింది. జిల్లా హరిజన వెల్‌ఫేర్ కమిటీసభ్యుడు శ్రీ కొత్తపల్లి నరసయ్యగారు, మందసా ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టర్ తాలూకా హరిజన సంఘసభ్యులు శ్రీయుతులు మిసక వల్లయ్య, కె. వల్లయ్య, తలగాన కొయిరయ్యగార్లు ఉత్సవంలో పాల్గొన్నారు. తరువాత శ్రీ కొత్తపల్లి నరసయ్యగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. శ్రీ నరసింగరావు, ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టర్‌గారు, శ్రీ మిసక వల్లయ్యగారు ఉపన్యసించారు.

ఏలూరు

ఏలూరు 22 వ వార్డు శ్రీ ఆంధ్రకేసరి శిబిర పంచమ వార్షికోత్సవం 5 వ తేదీని జరిగినది. శ్రీ శ్రీరి అప్పారావు(పట్టణజాతీయ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి)గారు సభను ప్రారంభించారు. యువకుల బాధ్యతనుగూర్చి శ్రీ కొప్పుల సత్యనారాయణ (ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు) గారు ఉపన్యసించారు. నూతన సంవత్సరమునకు ఎన్నికలు జరిగినవి. అధ్యక్షులు:—శ్రీ చిట్టి లక్ష్మయ్యగారు. కార్యదర్శి:—శ్రీ పందరిపల్లి సూర్యప్రకాశరావుగారు సహాయకార్యదర్శులు:— యాగాటి సూర్యనారాయణ, జాకోటు అప్పయ్యగార్లు; మరి ఏడుగురు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

హిందూపురం

హిందూపురం కో-ఆపరేటివ్ సొసైటీ మహాసభ 12 వ తేదీన బ్యాంకిభవనంలో జరిగింది. ఇకముందు ప్రతి వాటాదారు సొసైటీ డైరెక్టర్‌గా ఎన్నుకోవచ్చునని తీర్మానించారు. నూతన సంవత్సరానికి సొసైటీ అధ్యక్షుని కార్యదర్శిని, కోశాధికారిని, కార్యవర్గ సభ్యులను అందరిని మొత్తంగా ఒకరు ప్రతిపాదించడం ఆ వర్గాన్ని మరొకరు వ్యతిరేకించుట, దానిపై ఓట్లుతీసుకోడం అనే పద్ధతిపై కార్యవర్గం ఎన్నుకోడానికి నిర్ణయించారు. సుమారు తొంబై సభ్యులపేర్లను కార్యవర్గ సభ్యులుగా ప్రతిపాదించారు. ఓట్లను లెక్కించిచూడగా హాజరైయిన సభ్యులసంఖ్యకన్న ఓట్లసంఖ్య అధికముగా కనబడింది. కొంత సేపు గందరగోళం జరిగింది. ప్రతిపాదించిన పది జాబితాలలో ఒక జాబితాలోని వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నట్లు తెలియుచున్నది. తేనీటి విందుతో సభ ముగిసింది.

• •

హిందూపురం కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకి మహాసభ బ్యాంకి భవనంలో 12 వ తేదీని జరిగింది. బ్యాంకి కార్యదర్శి 1949-50 సంవత్సరం ఆదాయ వ్యయ అంచనా పట్టికను చదివారు. బ్యాంకి కార్యవర్గ సభ్యుల ఎన్నికలలో వెనుకటి సంవత్సరం వున్నవారినే ఈ సంవత్సరానికికూడా ఎన్నుకొన్నారు; మద్రాస్ రాష్ట్రయూనియన్ అనంతపురం జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి హిందూపురము యల్. సి. యూనియన్‌లకు ప్రతినిధులను ఎన్నుకొన్నారు. కొన్ని బైలాలకు సవరణలు చేశారు.

తిరుపతి

మాజీ యం. యల్. సి. యం. శ్రీ రామకృష్ణారెడ్డిగారిపై దౌర్జన్యం జరిగిన సందర్భంలో అరెస్టుచెయ్యబడ్డ వారిని చంద్రగిరి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ కె. సాంబశివరావుగారు జామీన్‌పై విడుదల చేశారు.

• •

మైసూరు అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ కె. హనుమంతయ్యగారు తిరుమలకు వచ్చారు. తిరుమల దేవాలయ పార్పత్యదార్ శ్రీ యం. రంగారెడ్డిగారు ఆయనకు తేనీటివిందు చేశారు.

మద్యనిషేధంలో మద్రాస్ ముందంజ —మంత్రి శ్రీ సంజీవరెడ్డి సంతృప్తి

(మన విలేఖరి)

వత్తికొండ, జూన్ 11—

"ఏ రాష్ట్రంలోను—మహాత్ముడు జన్మించిన గుజరాతులో కూడా ప్రవేశ పెట్టబడని మద్యనిషేధ చట్టాన్ని మద్రాసు ప్రభుత్వం చెన్నరాష్ట్రంలో ప్రవేశ పెట్టగలగడం చిన్నవిషయం కాదు. ప్రజల ఆర్థిక నైతికాభ్యున్నతిని కాంక్షించే పెద్ద ఆదాయాన్ని కోల్పోవడానికికూడా సిద్ధపడి ప్రభుత్వం ఈ పనికి పూనుకున్నది. కాని, ప్రజలు సంపూర్ణంగా సహకరించనిదే ఏ చట్టంగాని జయప్రదంగా అమలు జరగదు." అని, మద్రాసు ప్రభుత్వమద్యనిషేధశాఖా మాత్యులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు జూన్ 7 వ తేదీన మద్దికెర గ్రామ సత్రం ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించారు. సభకు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (యం. యల్. ఏ.) గారు అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కర్నూలు జిల్లాలో జూన్ 7 వ తేదీ నుంచి పర్యటన చేస్తున్నారు, గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో శ్రీ సంజీవరెడ్డిగారికి శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (ఎం. ఎల్. ఎ) గారు, శ్రీ పిడతల రంగారెడ్డిగారు, రాష్ట్ర కాంగ్రెసు సభ్యులు శ్రీ కుక్కల పురుషోత్తమరెడ్డిగారు, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. నరసింహారెడ్డిగారు, వత్తికొండ తాలూకా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి దొరణాలరత్నంగారు, కర్నూలు జిల్లా కలెక్టర్ ప్రొహిబిషన్ వుద్యోగులు స్వాగతమిచ్చారు.

మద్దికెర గ్రామంలో పంచాయతీ బోర్డు వారు, గ్రామప్రజలు మంత్రి స్వాగతమిచ్చారు. మద్దికెర గ్రామానికి నీటివసతి, విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగజెయ్యాలనీ గ్రామంలో హైస్కూలు నొకదానిని స్థాపించాలనీ మద్దికెర, ఆస్పరి, రోడ్డు వేయించాలనీ, వ్యవసాయ కొరముట్లు సప్లయి చేయించాలనీ వారు మంత్రిని అర్థించారు.

"శ్రీ సంజీవరెడ్డిగారు విజ్ఞాపనలకు ఉచితరీతిని సమాధానంచెబుతూ గ్రామీణుల స్థితిగతులు దేశమంతటా ఒకేవిధంగా వున్నవన్నారు.

గ్రామీణుల నీటి సౌకర్యమునకై ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేయనున్నదని తెలియజేశారు. వ్యవసాయానికి విద్యుచ్ఛక్తివల్ల మంచి భవిష్యత్తు గలుగగలదన్నారు. రోడ్ల మరమ్మత్తు మున్నగు చిన్నచిన్న పనులుకూడా రాష్ట్ర ప్రభుత్వంతోక్యం కలుగచేసుకోవడంచాలా శోచనీయమని చెప్పారు కొన్ని నెలలలో జిల్లాబోర్డు ఎన్నికలు జరుగుతవనీ, ప్రజలు ఎన్నుకొనేవారి చేతనే అవి పరిపాలించబడుతవని అన్నారు.

వ్యవసాయ పనిముట్లకొరతను గురించి చెప్పుతూ తానుకూడా రైతునేననీ, రైతులకు కావలసిన కొరముట్లకొరతను నివారించడానికి తగుసహాయం చేస్తానని మాటయిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో నీటి సౌకర్యాలను వృద్ధిచేయడం అత్యవసర మన్నారు పాడువడ్డ, పూడిపోయిన చెరువులు, కుంటలు అనేకం ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలో చేర్చబడ్డవని తెలియజేశారు. వాటి మరమ్మత్తులే మనకరవు కాటకాల నివారణకు శ్రీరామరక్షఅని చెప్పారు.

ధాన్య సేకరణలో ప్రభుత్వానికి సహాయంచేసి ఆహార కాటకాన్ని నివారించాలని హెచ్చరించారు. ఆయన యింకా క్రిందివిధంగా తెలియజేశారు:

"ప్రభుత్వంలో లంచగొండితన మున్నమాట వాస్తవమే. కాని, దానిని క్రమపద్ధతిని ఎదుర్కొని నిర్మూలించాలి. ఉదాహరణకు ఒక గ్రామంలోని ప్రజలంతా దొంగలు అనడం ఎంతన్యాయమో, ప్రభుత్వంలోని వుద్యోగులంతా లంచగొండులు అనడం కూడా అంత న్యాయమే."

తర్వాత మంత్రి సంజీవరెడ్డిగారు వత్తికొండకు వస్తూ దారిలో యం. అగ్రహారంవద్ద రైతులు సమర్పించిన స్వాగతపత్రాన్ని స్వీకరించారు. పెరవలి గ్రామములో గ్రామకాంగ్రెస్, కోఆపరేటివ్ సంఘాలు స్వాగతమిచ్చినవి.

తాలూకా కాంగ్రెస్ తరపున శ్రీ కుక్కల పురుషోత్తమ రెడ్డిగారు ఒక విన్నతిపత్రాన్ని సమర్పిస్తూ తాలూకాలో నిర్మించదగు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులనుగురించి గ్రామాలలోని ప్రజలు పడుతున్న అనేక యిబ్బందులనుగురించీ వైద్య సహాయం లేకపోవడాన్నిగురించి తెలియజేశారు. మంత్రి సమాధానం చెబుతూ శక్తివంచనలేకుండా సహాయం చేస్తానన్నారు. తుగ్గలిగ్రామంలో మంత్రికి గ్రామ కాంగ్రెస్‌తరపున సోమూరు లక్ష్మీనరస్సయ్యగారు స్వాగత మిచ్చారు.

వత్తికొండకు దాదాపు 12 గంటలకు తమపరివారముతోసహా చేరారు. రహదారీ బంగళాలో జరిగిన బహిరంగసభలో మంత్రి సంజీవ రెడ్డిగారికి పంచాయతీబోర్డు తరపున మాజీ పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీవనం శంకరశర్మ స్వాగత పత్రం సమర్పించారు.

పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ దొరణాల రత్నంగారు ఒక నివేదికను సమర్పిస్తూ, తాలూకాలోని మలేరియా పరిస్థితినిగురించి చెప్పారు. వత్తికొండ పట్టణమునకు సిమెంటురోడ్డు కావాలనీ, నీటికొరతను తొలగించడానికి నీటి వంపుల ఏర్పాటు జరగాలనీ కోరారు. హైస్కూలు పూర్వవిద్యార్థిసంఘం తరపున శ్రీ కె. హంసయ్యగారు మంత్రికి నివేదికను సమర్పించారు. అందులో హైస్కూలు స్థితిగతులను వివరించారు.

మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నివేదికలకు సమాధానం చెబుతూ తాను రాయలసీమ గ్రామ రైతుననీ రాయలసీమ ప్రజల యిక్కట్లు తనకు పూర్తిగా తెలుసుననీ అన్నారు తనకు చేతనైన సహాయం వారికి విధిగా చేస్తానన్నారు.

ఈ ఇబ్బందులు రాష్ట్రంలో అంతటా ముఖ్యంగా రాయలసీమ అంతటా ఉన్నవేననీ "అవి చేస్తాను. ఇవి చేస్తాను" అని చెప్పేదానికంటే శక్తివంచనలేకుండా క్రియారూపంలో చేసిచూపుతానన్నారు.

మంత్రి సంజీవరెడ్డిగారితో తాలూకా గ్రామీణుల పక్షాన శ్రీ యస్. శేషశర్మగారు మాట్లాడుతూ తాలూకాలో పెక్కు గ్రామాలలో మలేరియా తీవ్రంగా వ్యాపించివున్నదనీ జల్లలు పెరిగి, గ్రామాలలో చాలామంది నిర్వీర్యులగుచున్నారని మరణాలు హెచ్చుగా సంభవిస్తున్నవనీ, వైద్య సహాయం లభించడంలేదనీ తెలియజేశారు. గ్రామాలలో మలేరియాను నిరోధించడానికి గ్రామాభివృద్ధి ప్రణాళికక్రింద కొంత డబ్బును వ్యయపరచి గ్రామాన్ని పునర్నిర్మించవలసిందిగా కోరారు. మంత్రి నీలం సంజీవరెడ్డిగారు జనాభా ప్రతిపాదిత వృద్ధిలో నుండగా వత్తికొండతాలూకాలో జనక్షయం జరుగు తున్నందుకు ఆశ్చర్యపడ్డారు. తాను చెన్నపురి చేరగానే ఆరోగ్య శాఖాధికారులతో సంప్రతించి మలేరియా నివారణకు సహాయం చేస్తానని చెప్పారు.

శ్రీమతి పెండేకంటి లక్ష్మమ్మగారి పేదవిద్యార్థి శరణాలయములో మంత్రి గౌరవార్థం విందు జరిగింది.

కర్నూలుకు వెడుతూ మంత్రి సంజీవరెడ్డిగారు దేవనకొండగ్రామానికి సమీపమున నిర్మించబడ్డ గాంధీగ్రామం దర్శించారు. మంత్రి ఆయనకు గ్రామ నిర్మాత శ్రీ హరిరావుగారు స్వాగతమిచ్చారు.

డాక్టర్ శ్రీ హరిరావుగారు గ్రామస్థుల తరపున ఒక నివేదికను మంత్రికి సమర్పించారు.

గ్రామానికి ఒక ఫర్లాంగు దూరమునగల ఆదోని, కర్నూలు రోడ్డునుంకు రోడ్డు వేయించాలని, గ్రామానికి సమీపమునగల పోరంబోకులను దిబ్బగుంతలకు, వామిదొడ్లకు, శ్మశానానికి యిప్పించాలనీ కోరారు.

గాంధీగ్రామాన్ని ప్రభుత్వం ఇతర గ్రామాల పట్టీలలో చేర్చాలని కోరారు.

మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు తగిన సహాయం చేస్తానని శ్రీ శ్రీ హరిరావుగారి కృషిని ప్రశంసించారు. తర్వాత మంత్రి కర్నూలు వెళ్ళారు.

ప్రొద్దుటూరు ఎలెక్ట్రిక్ కంపెని పనివారి సమ్మె

లేబర్ ఆఫీసర్ కృషి వైఫల్యం

ప్రొద్దుటూరు, జూన్ 9—

గత ఫిబ్రవరి మాసమునుండి స్థానిక ఎలెక్ట్రిక్ కంపెనీ పనివారికి జీతము లివ్వనందున వారు బైఠాయింపు సమ్మెను సాగించుచున్న సందర్భంలో అనంతపురం లేబర్ ఆఫీసర్ నేటిదినం ఇచ్చటికి వచ్చి మేనేజిమెంటువారికిని పనివారికిని గల తగాదాలను పరిష్కారం చెయ్యడానికి ప్రయత్నించారు. కాని, ఫలితం కనబడలేదు.

ఈ సందర్భంలో కంపెనీ పనివారి యూనియన్ కార్యదర్శి, శ్రీ సి. హెచ్. పద్మనాభశాస్త్రిగారు పనివారితో కలిసి స్థానిక శాసన సభ్యుడు శ్రీ కె. బాలనారాయణరెడ్డిగారిని కలుసుకొని తమ యిబ్బందులను వివరిస్తూ విజ్ఞప్తి నొకదానిని వారి కందజేసి వారి యిడుముల బాపుటకై శ్రీ రెడ్డిగారి సహాయమును అర్థించినారు. శ్రీ బాలనారాయణరెడ్డిగారు వారి విన్నపమును సావధానముగా విని, తమ శాయశక్తులు వినియోగించి అధికారులకు ఈ విషయమును తెలియజేసి తగు సహాయము చేకూర్చునట్లు వాగ్దానం చేశారట.

తగాదాలకు తోడు కంపెనిలో నూనె కూడా లేకపోవడం వలన విద్యుచ్ఛక్తి సరఫరా నిలిచిపోయినట్లు తెలియుచున్నది. దీపములు బొత్తిగా లేవు. పట్టణమంత చీకటి మయమై యున్నది. గత మూడు సంవత్సరములుగా ఇలాటి అనుభవం తరుచు గలుగుచునేయున్నది. ప్రభుత్వము వారు ఈ కంపెనీని స్వాధీనపరచుకొని ఈ దుర్గతిని నివారింప వలసిందిగా ప్రజలు ఆశిస్తున్నారు.

పండిత సత్కారం

జొన్నగడ్డల సత్యనారాయణ మూర్తిగారికి సన్మానం

ఖర్గపురం, జూన్ 12—

ఈ నెల 5 వ తేదీ సాయంకాలము 5 గంటలకు శ్రీ బండారు దండపాణిపంతులుగారి అధ్యక్షతను శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారికి తెలుగు విద్యాపీఠంవారు పండిత సన్మానం చేశారు.

శ్రీ మరువాడ ప్రసాదరావుగారు సభాసదులకు శ్రీ సత్యనారాయణ మూర్తిగారిని పరిచయం చేశారు. తరువాత తేనీటివిందు చెయ్యబడింది.

శ్రీకాకుళ వాస్తవ్యులు శ్రీ కనకం ముఖలింగంగారు, వారికుమారులు చిరంజీవి మణికుమారి పాటకచ్చేరిచేశారు.

శ్రీ సత్యనారాయణ మూర్తిగారు తమ ఉపన్యాసంలో ప్రాచీనార్వాచీన విద్యాపీఠాల ఆదర్శాలలో గల భేదాలను వివరించారు. నేటి స్వతంత్ర భారతావనిలో మహోత్కృష్టమయముల ద్వారా, సాంస్కృతిక, వైజ్ఞానిక, ఆర్థిక, నైతిక, అభివృద్ధికి విద్యాపీఠములు పాటుపడవలెనన్నారు. ఈ తెలుగు విద్యాపీఠముకూడ తగిన సమయమున. తగినచోట నెలకొల్పబడినదని ప్రకటించారు. కనుక నిర్ణీతవిధానముల ననుసరించి తన ఉత్కృష్టాశయముల నెరవేర్చునని దృఢంగా నమ్ముచున్నా నన్నారు. అధ్యక్షుని ధన్యవాదములతో సభ ముగిసింది.

"కవిబ్రహ్మ"కు సన్మానం

విరాళాలకు విజ్ఞప్తి

గుంటూరు, జూన్ 11—

"కవిబ్రహ్మ" సాహిత్యమండలి ప్రధాన కార్యదర్శి కొల్లా శ్రీ కృష్ణారావుగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు;

"కవిబ్రహ్మ" శ్రీ ఏటుకూరి వేంకటనరసయ్యగారిని తెలియని ఆంధ్రుడు లేడు. వీరు సువ్రాంధ్ర కవితోపాసకులు. కళారాధకులు. సంస్కృతీపరులు వీరిభాషాసేవ శ్లాఘనీయము ఆంధ్రభాషా లలితాంగియంట దీపము వెలిగించుచున్న మహాకవి. ఈనాటికి సహృదయాంధ్రలోకం మిట్టి నిసర్గద్యుతులు గల రత్నమును గుర్తించి, అఖండ సన్మానముజేయ సమకట్టింది. ప్రజలందరు ఉత్సాహంతో సన్మానసంఘానికి భూరివిరాళము లొసంగి, తత్కార్యం జయప్రదంగా జరిగేటట్టు జేయవలయునని కోరుతున్నాను."

మద్యనిషేధచట్టం కింద శిక్షలు

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, జూన్ 9—

నేటిదినం స్థానిక ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యస్. రాజశేఖరుగారు సిబ్బంది సహాయంతో ముగ్గురివద్ద 12 గ్యాలన్‌ల పంటసారాయిని పట్టుకొని వారిని వెంటనే అరెస్టుచేసి స్థానిక సబ్ మేజిస్ట్రేటు మిస్టర్ టి. జె. సాలమన్ యెదుట హాజరుపెట్టారు. సబ్ మేజిస్ట్రేటు ముద్దాయిలు కొక్కొక్కరికి 3 మాసముల కఠినశిక్ష విధించినారు.

తాడిపత్రి తాలూకాలో మద్యనిషేధ చట్టం

నిర్భయంగా ఉల్లంఘించబడుతున్నదని మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి విజ్ఞప్తి

తాడిపత్రి, జూన్ 12—

మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, శ్రీ పి. రంగారెడ్డి,(ఎం. ఎల్. సి.) శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శ్రీ మల్లు సుబ్బారెడ్డిగార్లతో కలిసి కర్నూలుజిల్లా పర్యటన కార్యక్రమం ముగించుకొని 9 వ తేదీ రాత్రి 9 గంటలకు బనగానపల్లె, అవుకు గ్రామాలనుంచి తాడిపత్రికి వచ్చారు. మంత్రికి శ్రీ జి. ఆంతరెడ్డి (ఎం. ఎల్. ఏ.) గారు, శ్రీ చిదంబరరెడ్డిగారు, శ్రీ జి. ఎస్. ఎస్. రావుగారు స్వాగతమిచ్చారు.

శ్రీ జి. ఎస్. ఎస్. రావుగారు మంత్రిని కలుసుకొని ఇతరజిల్లాల పరిస్థితులు వేరు. తాడిపత్రి తాలూకా పరిస్థితులు వేరనీ, రోజు రోజుకు మద్యం ఉత్పత్తి, అమ్మకం ఈ తాలూకాలో అధికమైపోతున్నదనీ ఈ తాలూకా విషయమై శ్రద్ధవహించక పోతే పరిస్థితులు చాలా విషమించిపోగలవనీ, చెప్పి, ఒక రోజు ఈ తాలూకాలో పర్యటన చేసి విషయములు స్వయంగా గ్రహించ వలసిందిగా ఆయన మంత్రినికోరారు. అందుకు మంత్రి అంగీకరించారు. మంత్రికి శ్రీ జే. సి. నాగిరెడ్డిగారు విందుచేశారు.

విందుకు గ్రామప్రముఖులు, అధికారులు చాలా మంది వచ్చారు. మంత్రి 10 వ తేదీ ఉదయం బొంబాయిమెయిలో అడవానికి వెళ్ళారు.

హరిజనుల పెండ్లి ఊరేగింపుపై దౌర్జన్యం

39 మందిపై ఛార్జిషీటు

(మన విలేఖరి)

పొన్నూరు, జూన్ 10—

ఇటీవల కనుకుర్రులో హరిజనపెండ్లి ఊరేగింపుపై దౌర్జన్యం జరిగిన సందర్భంలో ఇండియన్ పీనలకోడ్ 147, 149, 323, 427 సెక్షన్ల క్రింద పోలీసువారు స్థానిక సబ్ మేజిస్ట్రేటు శ్రీ బి. వి. సుబ్బారావుగారి కోర్టులో 39 మంది మీద ఛార్జిషీటు దాఖలు చేశారు.

ఈ కేసు ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటువల్ల విచారించబడవలసిన దగుటచే ఒంగోలు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు పంపబడినది.

39 మంది ముద్దాయిలలో 38 మంది తెలగలు. ఒక బ్రాహ్మణుడు అని తెలుస్తున్నది.

గురక వ్యాధివల్ల పశువుల మరణం

(మన విలేఖరి)

విడువలూరు, జూన్ 12—

ఇక్కడికి ఒకటిన్నరమైలు దూరాన వున్న పద్దిముక్కల అగ్రహారంలో పశువులకు గురక వ్యాధి తగులుతున్నదనీ, ఇంతవరకు ఈ వ్యాధివల్ల 20 పశువులు మరణించినవనీ తెలుస్తున్నది.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, జూన్ 14—

అమ్మకం ధర్లు	రు. అ. పై.
సవరం చిల్లరధర	75-8-0
పొట్లా బంగారం	117-0-0
మూసా బంగారం	116-0-0
వెండి పంచకులాలు	190-0-0
వెండి తులం	1-15-0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గల డబ్బా 1	31-7-0	31-8-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెసిన్ పరకు బజారు ధర	175-0-0	177-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)		364-0-0

ఆముదం

"తిరుపత్తూరు" (500 పౌన్లు) వారువ	330-0-0

పంచదార

కాన్పూర్ (2 అందరు)	92-0-0	93-8-0
ఉయ్యూరు ,,		93-0-0
బోరా (25 పౌనులు)		12-0-0
సుగర్ (క్యాండీకి ,,		13-0-0
చిల్లర ధర) వీసె 1-కి		1-5-0

న్యూయార్క్ ప్రత్తి [జులై]

న్యూయార్క్, జూన్ 13—

నేటి ఓపెనింగు	32.90
నేటి క్లోజింగు	32.81

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ పంచమి

బుధవారం జూన్ 15-వ తేదీ

శ్రవణ నక్షత్రం పగలు 9-21 గంటలవరకు

వర్జ్యం: ప॥ 1-45 నుంచి 3-29 గంటలవరకు

పొన్నూరులో కలరా

(మన విలేఖరి)

పొన్నూరు, జూన్ 10—

ఈ గ్రామంలో 1 వ వార్డులో నిన్నటివరకు ముగ్గురికి కలరా తగిలింది. ఇద్దరు చనిపోయారు. ఈ ప్రాంతంలో కలరా తీవ్రంగా వున్నది. ఈ రోజు వుదయం మరొకరికి కలరా తగిలినదని వార్త చేరింది.

వివాహమహోత్సవం

కుప్పం, జూన్ 10—

ఇక్కడి వెంకటరమణస్వామి ఆలయంలో వేట్రాయని పల్లి వాస్తవ్యుడు శ్రీ బి. వి. నారాయణరెడ్డిగారికి చింతమాకులపల్లి చిరంజీవి సౌభాగ్యవతి సావిత్రమ్మకు వివాహం జరిగింది.

పశ్చిమ గోదావరిజిల్లా రైతు కాంగ్రెస్ కార్యవర్గ తాలూకా అధ్యక్ష, కార్యదర్శుల సంయుక్త సమావేశం ఈ నెల 18 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు తాడేపల్లి గూడెం శ్రీకృష్ణా బాలాజీ టాకీస్ హాలులో జరుగుతుంది.

మోటార్ భీమా

మీ మోటార్ బండ్లను దక్షిణాదిన మోటార్ భీమాకు మిక్కిలి పెద్దదియు అభివృద్ధికరమైనదియు, సరసమైన ప్రీమియము రేట్లకును, ఆలస్యము లేకుండ క్లెయిములు పరిష్కరించుటకును పేరుపొంది నట్టియు మోటార్ భీమా సంస్థవద్ద భీమా చెయ్యండి.

The VANGUARD FIRE & GENERAL INSURANCE Co., Ltd
Head office: MADRAS.I

ఆంధ్ర బ్రాంచి: ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట, బెజవాడ

ఆంస్ట్రాంగ్ సిడ్లీ

క్రూడ్ ఆయిల్ ఇంజన్లు
6 & 8 H. P.
క్రూడ్ ఆయిల్‌తో విశిష్టంగా మితవ్యయంతో పనిచేస్తాయి
స్టాకులో సిద్ధంగావున్న వాటినుంచి

ఓడలలో దిగుమతి కానున్న సరకునుంచి ఇంజన్లు ఏర్పాటుచేసి, వాటికి సర్వీస్ సౌకర్యాన్నిస్తూ, ఎల్లప్పుడు స్పేర్‌పార్ట్‌లు సప్లయి చెయ్యగలము. అవసరమైన అడ్వాన్సుతో మీ ఆర్డరులను వెన్వెంటనే పంపండి. కోరినవారికి పూర్తి వివరాలు తెలుపబడుతవి.

సోల్ ఏజంట్లు: కె. ఎస్. శివజీ అండ్ కో — బ్రాడ్వే మద్రాసు

మద్రాస్ అసెంబ్లీ:

వినోదపు పన్ను సవరణ బిల్లు

సెలెక్టు కమిటీకి పంపడానికి అసెంబ్లీ ఆమోదం

పన్నుల విధింపులో రాష్ట్రప్రభుత్వానికి గల పరిమిత అధికారాలనువివరిస్తూ సభ్యులకు ఆర్థికమంత్రి జవాబు

మదరాసు, జూన్ 13—

ఫలహారాల విరామానికి పిమ్మట అసెంబ్లీ పునస్సమావేశం కాగానే ఎస్. ఎస్. వరదాచారిగారు వినోదపు పన్ను సవరణ బిల్లుపై ప్రసంగించారు. ఆర్థిక మంత్రి ఉపన్యాసాన్ని బట్టి ఈ సంవత్సరంపు బడ్జెట్‌లో లోటు నాలుగు కోట్లకు, అయిదు కోట్ల రూపాయలకు మధ్యగా వుండవచ్చునని. ఉద్యోగులను పనినుంచి తొలగించవలసినదిగా వేర్వేరు శాఖలకు ప్రభుత్వం పంపిన ఉత్తరువును ఆ శాఖల అధికారులు అమలు జరగని పక్షంలో ఈ లోటు మొత్తం ఇంకా విపరీతంగా పెరిగి పోగలదని అన్నారు.

ఈ లోటు భర్తీ కాదగు మార్గాలను యోచించి విన్నవించడం ప్రభుత్వానికి సముచితం కాగలదన్నారు.

ప్రభుత్వ వ్యయం హెచ్చిపోయిందన్న ఆర్థిక మంత్రి ప్రకటనను పేర్కొంటూ, ప్రభుత్వ వ్యయం ఎంత ఎక్కువగా పెరిగింపో ప్రజలకు అంత ఎక్కువ లాభం కలిగిందో లేదో చెప్పలేనన్నారు. అధికంగా అలవెన్సులు గ్రాంటులు ఇవ్వడంవల్లనే ప్రభుత్వ వ్యయం విశేషంగా హెచ్చిందని చెప్పి ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పెక్కు సంవత్సరాలుగా ప్రభుత్వ వ్యయ విధానం ఒకేఒక పద్ధతిలో వుంటున్నది. బడ్జెట్ అంచనాలకంటె సవరణ చెయ్యబడ్డ అంచనాలు ఎప్పుడు తక్కువగా వుంటున్నాయి. సవరణ చెయ్యబడ్డ అంచనాలకంటె అసలు ఖర్చుపెట్టే మొత్తం తక్కువగా వుంటున్నది. ఈ పద్ధతిని బడ్జెట్‌లో ఎక్కువ ఖర్చుకు కేటాయింపు జరిగినప్పటికీ, అది నిర్దేశించబడిన పనికి పూర్తిగా వినియోగించబడే పూచీ ఏది?

"ఆ ఏటికాయేడు బడ్జెట్‌లోటు హెచ్చగలదని అంటారు. నిజానికి అది హెచ్చడమే లేదు. కాంగ్రెస్ అధికారం స్వీకరించేనాటికి రిజర్వు ఫండు 28 కోట్ల రూపాయలు దానిలో ఒక కాని కూడా ఖర్చు కాలేదు. ఈనాడు మన బడ్జెట్ రిజర్వుల నన్నిటి కలిపితే సుమారు 30 కోట్ల రూపాయలు వుంటుంది.

"ప్రభుత్వం ఈ వ్యయం సందర్భాన ఎప్పుడు ఒకే పరిస్థితిలో వుండాలని నేను అనడంలేదు. నాలుగుకోట్ల రూపాయలకుపైగా బడ్జెట్‌లో లోటుంటే—దీనిని భర్తీచెయ్యడానికి ఒకటి రెండు మార్గాలున్నాయి. పన్నుల విధింపు విషయంలో ధైర్యంతో వ్యవహరించడం అవసరం. అంతే కాని ఇక్కడ కొన్నిలక్షలు, అక్కడ కొన్ని లక్షలు వచ్చే విధానాన్ని అనుసరించడంవల్ల అగమ్య పరిస్థితి ఏర్పడగలదు.

"ప్రభుత్వానికి పైకం అవసరమైతే వ్యవసాయ ఆదాయపు పన్నుస్కీము లేదా? దానిని అలా వదలివేయడం ఎందుకు? ఇప్పుడు రకరకాల పన్నులు విధించబూనడం దేనికి?

"ప్రభుత్వం డబ్బు రాబట్టే మార్గాలను యోచించి. వీటిని ఆచరణలో పెటాలి. మదరాసు నగరంలో ప్రభుత్వం బస్‌సర్వీస్ నడుపుతూ వుంది. దీనివల్ల 12 లక్షల రూపాయలు రాబడి వుంది. నగరంలోనుంచి చుట్టుపట్ల గ్రామాలకు పోయే బస్‌సర్వీసులను కూడా జాతీయం చేసి లోటును భర్తీ చేసుకోవచ్చు.

"ప్రభుత్వం పన్నులు విధించదలచు కొన్న పుడు వాటిని చెల్లించగలవారిపైనే విధించాలి. అలా విధిస్తే పేదలకు మేలు కలిగేటట్లు చూడాలి.

"ధనార్జనకు దోహదమిచ్చే స్కీములన్నిటిని పరిశీలించి, వాటిని ఆచరణలో పెట్టకుండా పన్నులు విధించడానికి ప్రభుత్వంచేసే ప్రయత్నాలకు నేను పూర్తిగా వ్యతిరేకిస్తాను"

సినిమా థియేటర్లపై ప్రభుత్వం విధించదలచు కొన్న పన్నుపై వరదాచారిగారు వ్యాఖ్యానిస్తు మదరాసు నగరంలో ప్రదర్శనకు ఆరు రూపాయల వంతున విధించే పన్ను థియేటర్ యజమాని రాదాయంలో నూరింట మూడు వంతు లుంటుందనీ, రాష్ట్రంలోని ఇతర చోట్ల టూరింగ్ సినీమాలపైన ఈ పన్ను నిష్పత్తి మరింత హెచ్చు గలదని. ఇది సినిమా థియేటర్ యజమానులకు దుర్భరం కాక మానదనీ అన్నారు.

పన్నుల విషయంలో ఉద్యోగుల తొలగింపునకుగాక రాష్ట్రం రాబడిమార్గాల పునర్నిర్మాణానికి దారితీయదగు విశాల విధానాన్ని ప్రభుత్వంఅనుసరించ గలిగడానికే తాను చిల్లర మల్లరగా కొత్త పన్నులు విధించడాన్ని విమర్శించానని వరదాచారి గారు అన్నారు.

నగరంలోని ట్రాము సర్వీస్‌ను, రాష్ట్రంలోని బస్సు సర్వీస్‌ను జాతీయం చెయ్యడమేగాక చిల్లరమల్లరగా పన్నులు విధించేపద్ధతిని ప్రభుత్వం విడిచిపెట్టగలదనే తాను ఆశిస్తున్నానని వరదాచారిగారు అన్నారు.

వేసినదానిపైనే పన్ను వెయ్యడంకంటె కొత్త వాటిపై ప్రభుత్వం పన్ను విధించివుంటే బాగుండేదని శ్రీ ఆర్. వి. స్వామినాథన్ అన్నారు. ఫిర్కా అభివృద్ధి ప్రణాళిక నిరర్ధకమన్నారు.

సినిమాథియేటర్లపై కొత్తపన్ను విధించడం పరిశ్రమకు నష్టమనికూడా ఆయన అన్నారు.

ఈ పన్ను ప్రజలకు, సినిమాపరిశ్రమకు కూడా నష్టదాయకమని గుంటూరు నరసింహారావు గారు అన్నారు.

ప్రభుత్వవిధానం సమర్థన

రాష్ట్రంలో మద్యనిషేధ కార్యక్రమం విఫలం కాలేదనీ, ఫిర్కా అభివృద్ధి ప్రణాళిక సత్ఫలితాల నిచ్చిందనీ ఎల్. ఎన్. గోపాలస్వామిగారు అన్నారు. సినీ పరిశ్రమకు ఈ పన్ను అంతభారం కానేరదనికూడా ఆయన అన్నారు.

కొత్తపన్నులను సమర్థిస్తూ ఫిర్కా అభివృద్ధి ప్రణాళికవంటి ప్రయోజనకరమైన ప్రణాళికలను కాంగ్రెస్‌వాదులు విమర్శించ బూనడం శోచనీయమనకతీరదని శ్రీ కె. వరదాచారిగారు అన్నారు.

ఏ పన్నులను విధించేటప్పుడైనా ప్రభుత్వం ప్రజలలో ఎట్టి అభిప్రాయం కలగగలదో పరిశీలించాలనీ, ప్రభుత్వం ఏ సంస్థకైతే ప్రాతినిధ్యం వహిస్తుందో, దాని లక్ష్యాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నదనే భావం కలగరాదనీ అట్టి భావం కలిగినప్పుడే ప్రజలు ఇతర పార్టీలను బలపరిచే భ్రమకు లోనౌతారని శ్రీ ఎం. పి. గోవిందమీనన్ అన్నాడు.

రెవిన్యూబోర్డును, మరికొన్ని శాఖలను రద్దు చెయ్యడంద్వారా ప్రభుత్వం చాలాధనంకూడా బెట్ట వచ్చుననికూడా ఆయన అన్నాడు.

శ్రీ మీర్జాపురం జమీందారుగారు మాట్లాడుతూ ఫిలిం ప్రొడ్యూసర్లు, సినిమాథియేటర్ యజమానులు విపరీతంగా లాభాలను. ఆర్జిస్తున్నారనుకోవడం పొరపాటనీ, తగినంత లాభాలు లేకపోగా థియేటర్ యజమానులు అపారంగా పెట్టుబడి పెట్టవలసివస్తున్నదనీ అన్నారు.

రెండున్నర మాసాలకు ఒకసారి కొత్త పన్నులు విధించేపద్ధతి తనకు నచ్చలేదని శ్రీ టి. ఎస్. పట్టాభిరామన్ అన్నారు. వినోదపు పన్ను సవరణ బిల్లు పేదవారికి అంత ఇబ్బంది కలిగించదు కనక తాను సమర్థిస్తానని కూడా ఆయన అన్నాడు.

ఈ వినోదపు పన్ను సవరణ బిల్లు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో చర్చకు రాకపోవడం విచారకరమని ఏ. కామేశ్వరరావుగారు అన్నారు. ఈ కొత్త పన్నులు ఆమోదించబడితే కాంగ్రెస్ మరింత అప్రతిష్ఠపాలు కాగలదని గ్రామప్రాంతాలలో ఖద్దరు ధరించినవారిని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారనీ, గాంధీతత్వానికే స్వస్తి చెప్పేకాలం నామిత్రుడు శ్రీ గోపాలరెడ్డిపై పడినందుకే తాను విచారిస్తున్నానని అన్నారు.

ఇది పేదవానికడుపు కొట్టడంకంటె వేరు కాదని కూడా ఆయన అన్నారు.

సినీమాథియేటర్లు సంపాదించే ఆదాయందృష్ట్యా ఈ పన్ను అంతభారమైనది కాదని శ్రీ నాగరాజ మణిగర్ అన్నాడు.

కె రాజారామ్‌రాయనుగారు కూడా బిల్లును సమర్థించారు.

ఆర్థికమంత్రి సమాధానం

ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు చర్చకు సమాధానమిస్తూ కొంతమంది సభ్యులు ప్రభుత్వ విధానం పైన, మద్యనిషేధం పైన, ఆర్థిక పరిస్థితి పైన, ఫిర్కా అభివృద్ధి ప్రణాళికపైన తమ అభిప్రాయాలను వివరించడం సక్రమమేననీ, అయితే ఎవరుకూడా సినీమాలపై విధించిన పన్నును థియేటర్ యజమాని చెల్లించలేరని రుజువు చెయ్యలేదనీఅన్నారు.

ఈ పన్నును గుర్తించి తాను బడ్జెట్ ప్రసంగంలోనే సూచించాననీ, అనాలోచితంగా ప్రవేశపెట్టలేదనీ, థియేటర్ యజమానులకు ఈ పన్ను చెల్లించే శక్తి కలదో లేదో పూర్తిగా యోచించిన మీదటనే ఈ ప్రతిపాదన చేశాననీ చెప్పి, శ్రీ గోపాలరెడ్డిగారు ఇంకా ఇలా అన్నారు:

"మదరాసు ప్రభుత్వం ఒకదారి తెన్నులేకుండా పన్నులను విధిస్తున్నదని విమర్శించేవారిని ఇండియా చట్టం ఒకసారి పరిశీలించవలసినదని కోరుతున్నాను.

"ఈ చట్టాన్ని పరిశీలిస్తే భాగ్యవంతులంతా కేంద్రప్రభుత్వం ఆజమాయిషీ క్రిందకు వస్తారనీ, మిగిలినవారే రాష్ట్రప్రభుత్వం ఆజమాయిషీకి లోనౌతారనీ వ్యక్తమౌతుంది. రాష్ట్రంలోని పెద్దపెద్ద పారిశ్రామిక సంస్థలపై పన్ను విధించాలని నాకు కోర్కెవుంది. కాని, రాజ్యాంగచట్టం రీత్యా నాకు ఆ అధికారంలేదు. కేంద్ర ప్రభుత్వానికే ఆ అధికారంవుంది.

తమకున్న స్వల్పావకాశంలో రాష్ట్రప్రభుత్వం పన్నులు విధించకతీరదు. సినిమాలపై పన్ను విధించడంలో ప్రభుత్వం ఎట్టి అక్రమానికి పాల్పడలేదు. గత 20 మాసాలలోను ఒక్క ఆర్థిక బిల్లుకూడా అసెంబ్లీలో ప్రవేశ పెట్టబడలేదని సభ్యులకు జ్ఞాపకం చేస్తున్నాను.

"ఒక సభ్యుడు రాష్ట్రానికి నాలుగుకోట్ల రూపాయలలోటు ఏ మంత పెద్దలెక్కలోనిది కాదన్నాడు. సామాన్యునికి తిరిగిలోటు ఏర్పడడం—అది నాలుగు కోట్ల రూపాయలే అయినా మూడుకోట్ల రూపాయలే అయినా క్షేమకరంకాదు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఇన్‌ప్లేషన్ అవకాశాన్ని వినియోగించుకోవడం సమంజసం. ధరలు పడిపోతే పన్నులే వుండవు. ధరలు పెరిగివున్నంతకాలం పన్నులు చెల్లించడానికి ప్రజలు వెనుదీయరు.

"కొందరు సామ్యవాదులలో కొత్తదనమేమీ లేదన్నారు. ఏదిఏమైనా ఆర్థిక సంవత్సరంలో ఇది ప్రారంభదశే. 1939 మే నెలలో అయిదు బిల్లులు ప్రవేశపెట్టబడిన సందర్భంలోనూ లేకపోలేదు.

"బొంబాయి, బెంగాల్, యు. పి. లతో పోల్చి చూస్తే మదరాసు రాష్ట్రంలో వినోదపుపన్ను ఒక లెక్కలోనిది కానేకాదు.

ఇటీవల బొంబాయిలో థియేటర్ యజమానులు అనుమతి సూచనగా ఒక రోజును పరిగణించడానికి ఇప్పుడు సభలో ప్రవేశపెట్టిన పన్నుల ప్రతిపాదనకు సంబంధంలేదు. సినిమాథియేటర్లపై విధించబూనిన పన్ను ఏమంత ఎక్కువది కాదు. థియేటర్ యజమానులు దీనిని చెల్లించలేరంటారా? ఋజువు చెయ్యండి.

"ధనికులపైనే పన్ను విధించి పేదవారిని వదిలివేయాలని పదే పదే అంటారు. ఇది లక్ష రూపాయలకుపైన పెట్టుబడిపెట్టే ధనికునిపైన విధించే పన్నుగాక మరేమి? దీని విషయంలో ఇంత ఆక్షేపణ ఎందుకు?

"కాంగ్రెస్ ప్రజాభిమానాన్ని కోల్పోతున్నదని మరొక హెచ్చరిక 1939 లో అమ్మకపు పన్ను ప్రవేశపెట్టబడినపుడు ఎంతో ఆందోళన జరిగింది. కాంగ్రెస్‌ప్రభుత్వం పని ఇక సరి అని అనేకులు జోస్యంచెప్పారు. ఈ పన్ను విధించబడిన వెంటనే ఎన్నికలు జరిగినవి. ఒక్కటితప్ప అన్నిసీట్లు కాంగ్రెస్‌కే లభించినవి.

"ఆ మరుసటి సంవత్సరం రామనాద్ నియోజకవర్గం బై ఎలెక్షన్ సమయంలోకూడా ప్రాతికూల్యం కానరాలేదు.

ఒకరు: చెంగల్పట్టు మాట—?

ఆర్థికమంత్రి: చెంగల్పట్‌లో కూడా కాంగ్రెస్ దే విజయం. ఈ పన్నులవల్ల గ్రామీణులకు నష్టం లేదు. మద్యనిషేధం వారికి మేలు కలిగించింది. జమీందారుల రద్దువల్ల మరింత మేలు ఒనగూడగలదు.

"ఈ కొత్త పన్నులవల్ల కాంగ్రెస్ పేరు ప్రతిష్టలు తగ్గవు. వచ్చే జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెస్‌కు సంపూర్ణ విజయం తప్పదు. కాంగ్రెస్ తన పలుకుబడిని కోల్పోయి, అధికారంనుంచి వైదొలగవలసివచ్చినా, కొత్తప్రభుత్వం జాతీపున నిర్మాణ కార్యకలాపాలను కొనసాగించడానికి ఇతోధికంగా ద్రవ్యం సమకూడుతుంది.

"సినీమా థియేటర్లపై పన్నువల్ల 14 లక్షల రూపాయలు మాత్రమే రాబడివుంటుంది కనక వెయ్యదగ్గది కాదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రతివిషయంలోను కోట్లకు కోట్లగా ఆదాయం రాదు. ముఖ్యమైన భూమిశిస్తు రాబడి అయినా ఏడు కోట్ల రూపాయలు దాటలేదు. విద్యుచ్ఛక్తిపైన వచ్చినది 13 లక్షలు. గుర్రపు పందెలలో బెట్టింగ్‌పన్ను రెండులక్షలు, చిన్న చిన్న పన్నులవల్లనే లోటు భర్తీచేసుకోవడం అవసరం.

"వినోదపుపన్ను ఇటీవల హెచ్చింపడంవల్ల దాని ఆదయం తగిందనడం పొరపాటు 1944—45 లో 28 లక్షలు, 1945—46 లో 45 లక్షలు, 1946—47 లో 54 లక్షలు, 1947—48 లో 74 లక్షలు, 1948—49 లో 1,02,28,000 ఆదాయం లభించినది.

"సినిమాలకు పేదవాడు వెళ్ళడమేలేదు మధ్య తరగతిప్రజలే వెళుతున్నారు. అక్కడక్కడ టిక్కెటురేటు ఒక కాని హెచ్చయినా ప్రజలు దానికి బాధపడరు.

రజాఖాన్: టిక్కట్ల రేట్లను సినిమా థియేటరు హెచ్చించకుండా వారించడానికి మార్గం ఏమైనా వుందా?

ఆర్థికమంత్రి: ఒక్కటే మార్గం-అలా రేట్లు పెంచే థియేటర్లకు ప్రజలు వెళ్ళకపోవడం.

మిస్టర్ రజాఖాన్ మరొక ప్రశ్న వేయడానికి ఆర్థిక మంత్రి అవకాశమివ్వలేదు.

బస్సుల సమస్య

బస్ సర్వీసును జాతీయంచేసేవిధానాన్ని ఇతర ప్రాంతాలకుకూడా విస్తరించేవిషయం మోటార్ బండ్లపన్ను సవరణబిల్లుపై చర్చించే సందర్భాన పరిశీలించవచ్చునని ఆర్థిక మంత్రి అన్నారు.

రాజ్యాంగ పరిషత్తు ఏకో ఒకదాణిమాపని పక్షంలో గ్రామపారిశుద్ధ్యం, నాటిసరఫరా, డ్రైనేజీ స్కీములను డబ్బులేని కారణాన అలా విడిచివేసి వుంచవలసి వస్తుందని ఆయన అన్నారు

జమీందారీల రద్దుతో వ్యవసాయ ఆదాయం పరిస్థితి ఎలా పరిణమిస్తుందో చూడవలసి వుందనీ, యు. పి. ప్రభుత్వం ఈ దర్యద్వారా కొన్ని లక్షల రూపాయలను పుట్టుకే రాబట్టుతున్నందున అది రాష్ట్ర ఆర్థిక సమస్యను పరిష్కరించ గలదనీ శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి పన్నులు విధించే అవకాశం బహు పరిమితమన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం లోటు భర్తీ చేయడానికే సినిమాలపై పన్ను విధించబడుతున్నందున మునిసిపాలిటీలకు కేటాయించే ప్రసక్తి రానేరదన్నారు.

ఈ చిన్న చిన్న పన్నులను అసెంబ్లీ ఆమోదించడం అవసరమని కూడా ఆయన అన్నాడు.

ఆర్థిక మంత్రి ప్రతిపాదనపై బిల్లు సెలెక్టు కమిటీకి పంపబడింది. సెలెక్టుకమిటీలో ఆర్థిక మంత్రి (అధ్యక్షుడు) గాను, శ్రీ ఎస్. ఎస్. వరదాచారి, రొక్కం రామమూర్తి, కె. కోటిరెడ్డి, కె. రాజారామ్‌నాయుడు, ఎ. కూర్మయ్య, ఎం. ఏ. ఈశ్వరన్, బి. ఎస్. శంకరసుబ్రహ్మణ్యమొదలియార్, టి. ఎస్. పట్టాభిరామన్. సి. ఎం. కొఠారి. డి. జె. డియోకార్డ్, మహమ్మద్ రజాఖాన్, ఏ. కె. ఖాదర్‌కుట్టి, మీర్జాపూర్ జమీందార్, శ్రీమతి అమ్మన్నరాజాగార్లు ఎన్నుకోబడ్డారు.

అమ్మకపు పన్ను బిల్లు

ఆర్థిక మంత్రి అమ్మకపు పన్ను సవరణ బిల్లును ప్రవేశపెడుతూ వినోదపు పన్ను సవరణ బిల్లును పరిశీలించే సెలెక్టు కమిటీకే దీనిని కూడా పంపాలన్నాడు.

ఈ బిల్లుప్రకారం హోటళ్ళలో అమ్మే ఆహార పదార్థాలపైన, పానీయాలపైన, వాణిజ్య పంటలపైన అమ్మకపు పన్ను హెచ్చించబడుతుంది.

ఈ ఘట్టంలో స్పీకర్ సమావేశాన్ని 14 వ తేదీ ఉదయం 11 గంటలకు వాయిదావేశారు.

మంత్రి గోపాలరెడ్డిగారి సూచనలలో మరికొన్ని వివరాలు

మద్రాసు, జూన్ 14—

మద్రాసు అసెంబ్లీలో వినోదాల పన్నుపై ఆర్థికశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రతిపాదనలు చేస్తూ ఈ క్రిందివిధంగా ఉపన్యసించారు. (దీనిలో తొలి భాగాన్ని "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది):

రెవిన్యూకి సంబంధించి నంతవరకు 1948—49 ఎక్సయిజు పన్నుల మంజూరిలో 366 లక్షల రూపాయలు జమ అయింది. రాష్ట్ర మంతటా మద్యపాన నిషేధం అమలు జరపబడినందున ఈ సంవత్సరం ఎక్సయిజు మింజూవలె ఆదాయం నామమాత్రంగా నుండగలదు

"1948-49 అమ్మకాలపన్నుతో పోల్చిచూచినట్లయితే ఈ సంవత్సరం దీనికింద పెద్దఎక్కువ ఆదాయం కానరాదు.

"ఒకవైపున రెవిన్యూ పైవిధంగా తగ్గుతూ వుండగా, ప్రజాక్షేమాభివృద్ధికై వివిధ అభివృద్ధి ప్రణాళికలను ప్రభుత్వం అమలుజరపడం అనివార్యం అవుతున్నది.

ప్రభుత్వం అభ్యుదయకరమైన చర్యలు తీసుకోవాలంటే, ప్రజాక్షేమానికి సంబంధించిన కార్యాలకు అంతకంతకు వ్యయం చెయ్యడం తప్పదు.

"మద్రాసు రాష్ట్రం అభివృద్ధికి సాలీనా ఎంతెంత వ్యయం చెయ్యబడుతున్నదో ఈ క్రింది పట్టిక వ్యక్తపరచగలదు:

(ప్రిలిమినరి సంఖ్య అక్కౌంట్స్ రాంతంలో)

	1944-45	1945-46	1946-47	1947-48	1948-49	1949-50
	లక్షల రూపాయలు	ల. రు.	ల. రు.	ల. రు.	ల. రు.	ల. రు.
విద్య	366 16	459 72	590 27	703 70	8 80.58	93?.93
వైద్యం	152.62	180 00	215.88	238.48	2.64 16	254 01(ఎ)
ప్రజారోగ్యం	41.94	54 48	8 ,37	190 5(బి)	1,08 76	100 18
ఇరిగేషన్ పద్దులు	94 19	97 42	154 68	254 39	321 47	682 12
వ్యవసాయం	45.11	74 06	105 70	116 93	128 33	136.24
పశువైద్యం	20 69	23 64	26 95	31.81	40.07	43 64
సహకార సంస్థలు	22 04	30 93	44 33	42 61	51,61	61.32
పరిశ్రమలు	65 14	72 48	97.78	112 .5	127.75	256 07
పోలీసు	249.73	298 03	405 71	464.8	631.09	604 54
మొత్తం	1060,02	1190,77	1728,77	2156,08	2552.62	3077 0

"ఇండియా ప్రభుత్వం మద్రాసు రాష్ట్రంలో యుద్ధానంతర ప్రణాళికలకు, అధికాహారోత్పత్తి కార్యక్రమాలకు 5కోట్లరూపాయల బ్లాక్‌గ్రాంటును మంజూరుచేసింది. ఇవే పనులకు 1948-49 సంవత్సరానికి 3 కోట్ల 10 లక్షల రూపాయలే మంజూరుచెయ్యబడ్డాయి.

"అందుచేత, ఇండియా ప్రభుత్వం గ్రాంటును మద్రాసు రాష్ట్రం పూర్తిగా పొందాలంటే ఈ స్కీములపై మనం ఎక్కువగా వ్యయం చెయ్యవలసివుంది.

"బడ్జెటులో అధికాహారోత్పత్తి మింజువలె కేటాయించబడిన ధనం 366 లక్షల రూపాయలు 1951 సంవత్సరాంతంలోగా ఇండియా తిండి గింజల విషయంలో స్వయంసమృద్ధతను సాధించడం అత్యవసరమని ఇండియా ప్రభుత్వం ఈ మధ్య వక్కాణించింది. తిండిగింజలను దిగుమతి చేసుకోంటూ డబ్బును, ఇతర మారకాలను ఇండియా వ్యయపరచుకోకుండా వుండాలని ఇండియాప్రభుత్వం అభిప్రాయం.

"ఈ రాష్ట్రంలో తిండిగింజలకు ఇంకా కొరతగానే వున్నదనే సంగతి సభ్యులకు విదితమే. అందుచేతకేంద్రప్రభుత్వం విధానానికి అనుగుణంగా, ఆహారధాన్యాల విషయంలో ఇతర రాష్ట్రాలకు వెనుకబడకుండా వుండడానికై, ఈ సంవత్సరం అధికాహారోత్పత్తికై మద్రాసుప్రభుత్వం ఎక్కువ వ్యయం చెయ్యవలసివుంటుంది.

"కొత్త పంచాయతీల బిల్లు ఆమోదించబడి నప్పుడు రెవిన్యూ నుంచి కోటి రూపాయలను, 5000 మందికి తక్కువ జనాభాగల పంచాయితీలకు చెల్లించవలసి వుంటుంది.

"పైన పేర్కొన్న అంశాలను బట్టి బడ్జెటులో గల 4 కోట్లలోటు తగినంతగా భర్తీకాగల అవకాశంలేదు.

1948—49 సంవత్సరం బడ్జెటులో కూడా లోటు కలదు అయితే, అకౌంటెంటు జనరల్ అపద్దర్మంగా 366 లక్షల రూపాయలను రెవిన్యూ అకౌంటుకు మార్చారు. ఆ సంవత్సరం తుది లెక్కలను తేల్చినప్పుడు లోటును భర్తీ చెయ్యడానికై ఇంత పెద్దలోటును ట్రాన్సుఫర్ చెయ్య నవసరం వుండక పోవచ్చు.

"కాని, పైన పేర్కొన్నరీతిగా ఈ సంవత్సరంలో ఆదాయం తక్కువకావడం, వ్యయం ఎక్కువకావడం ఫలితంగా, తుది లెక్కలు తేల్చినప్పుడు మిక్కిలి పెద్దలోటు కానరాగలదని స్పష్టపడుతున్నది.

"అప్పుడప్పుడు బడ్జెటులలో రాగల లోటులను భర్తీచెయ్యడానికి రిజర్వు నిధినుంచి డబ్బు తియ్యడం అనాలోచితమైన విధానం

"అంతేకాదు, దేశంలో ఇన్‌ప్లేషన్ ఏర్పడివున్న సమయంలో రిజర్వు ఫండునుంచి డబ్బు తియ్యరాదు. ప్రస్తుతపు రెవిన్యూలనుంచే వ్యయం చెయ్యాలి.

"పై పరిస్థితులలో ప్రభుత్వాదాయాన్ని అభివృద్ధి పరచడంకోసం కొత్త పన్నులు తప్పనిసరి. బడ్జెటు ప్రసంగంలో సూచించిన వివిధ ప్రతిపాదనలు, అసెంబ్లీలో జరిగిన విమర్శల దృష్ట్యా పరిశీలించబడ్డాయి. వాటిలో (1) పట్టణాలలో వున్న వినోదములధరల పెరుగుదలపై పన్నును, (2) చెన్నపురిలోను, తక్కిన మునిసిపాలిటీలలోను వున్న ఆస్తి పన్నుపై సర్‌ఛార్జిని ఉపసంహరించుకొనడానికి నిశ్చయించింది.

(3) బస్సులచార్జీలను హెచ్చించడానికిమారుగా మోటార్లపైన, సరకులుతీసుకొని వెళ్ళే మోటార్లపైన పన్ను విధించబడుతుంది. చెన్నపురిలోను, తక్కిన పట్టణ ప్రాంతాలలోనుతప్ప తక్కినప్రదేశాలలో రవాణా చార్జీలు హెచ్చించడానికి మోటారు యజమానులకు అనుమతి ఇవ్వబడుతుంది.

(4) విద్యుచ్ఛక్తిపై అమ్మకం పన్ను విధించడాన్ని తాత్కాలికంగా ఆపివేయడానికి, హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాంతాలలో వున్న పరిశ్రమలపైన ఇండ్లలో వాడుకొనే విద్యుచ్ఛక్తిపైన, మద్రాస్ ఎలెక్ట్రిసిటీ సిస్టంక్రింద ఎల్. టి విద్యుచ్ఛక్తిని వుపయోగించే పరిశ్రమలపైన నూటికి 10 వంతులు సర్‌చార్జి విధించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

సూక్ష్మంగా పరిశీలన జరిపినపిదప చేర్చిన వివరణలతో కొత్త పన్నుల ప్రతిపాదనలను అమలు జరపడం విమితమే ఈ బిల్లులను నేడు నేను ప్రతిపాదిస్తున్నాను."

డండం దుండగుల సాహస చర్య: పోలీసులపై తుపాకులు కాల్చి, అరెస్టు కాకుండా పరారీ

కలకత్తా, జూన్ 13—

డండం విమానాశ్రయంపై గత ఫిబ్రవరినెలలో దాడిజరిపి, పారిపోయిన దుండగులలో ఇద్దరికి నేడు ఇక్కడి పోలీసులతో సంఘర్షణ జరిగిందని దుండగులు ఈసారికూడా కాల్పులు సాగించి ముగ్గురిని గాయపరచితప్పించుకుపోయారని తెలుస్తున్నది.

వా రిద్దరివద్ద రివాల్వర్లు వున్నవని, దాదాపు 12 బాదులు కాల్చారని తెలుస్తున్నది.

డండం విమానాశ్రయంపైన, మెస్సర్స్ జెస్సోప్స్ కంపెనీపైన, అదే ప్రాంతంలోవున్న సర్కారీ మందుగుండు కార్ఖానాపైన గత ఫిబ్రవరిలో ఒకే మారు దాడి జరగడం ఆ తర్వాత గౌరీపూర్ పోలీసు స్టేషన్, బాసింహాట్ పోలీసు స్టేషన్ సబ్ జెయిల్, సబ్ ట్రెజరీలపై దాడి చెయడం "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే. ఈ దాడులలో ఏడుగురు మరణించారు. పలువురికి గాయాలు తగిలాయి. ఎంతో ఆస్తి నష్టం కూడా కలిగింది.

డండం దాడిలో తప్పించుకున్న వారొకడూ మరొక వ్యక్తి చిత్తరంజన్ ఎవెన్యూ... వెళుతున్నారని కలకత్తా స్పెషల్‌పోలీసు ఇన్‌స్పెక్టరుకు వార్త రాగానే. ఇన్‌స్పెక్టర్ వారిని వెంబడించి బీడన్‌వీధివద్ద వారిని తరమిపట్టుకొనడంకోసం ఒక పోలీసులారీని పంపవలసిందని కబురు పంపాడు

కొంతదూరం వెంబడించినమీదట ఇన్‌స్పెక్టర్ వెనుక పాటున దుండగీనిపైబడి పట్టుకున్నాడు. కాని, దుండగీడు ఆయనను తోసిపడవేశాడు. ఇంతలో ప్రక్కనేవున్న దుండగుని సహచరుడు మరొక వ్యక్తితో పాటువచ్చి కాల్పులు ప్రారంభించాడు. ఇన్‌స్పెక్టరుకు తోడ్పడడానికి లారీనుంచి దిగి వస్తున్న ఒక పోలీసుకు గుండెపై గుండు దెబ్బ తగిలింది; ఆయన పరిస్థితి ప్రమాదకంగా వున్నది. దారిని వెళ్ళు మరొక పేమనికూడా దుండగులు కాల్చారు. క్షతగాత్రులిద్దరిని ఆస్పత్రిలో చేర్చారు. దుండగులు త్రోయగా పడిన ఇన్‌స్పెక్టరుకు మోకాలిపై దెబ్బ తగిలింది.

జులై 1 వ తేదీనుంచి సమ్మె చేయడానికి హోటల్సు నిర్ణయం

కొత్తపన్నుల విధింపుపట్ల నిరసన

మద్రాసు. జూన్ 13

మద్రాసు ప్రభుత్వం, ఆహార పానియ పదార్థాలపైన అమ్మకంపన్ను విధించనున్నందుకు, భోజనాలయాలలో ఉపయోగిస్తున్న ముడి పదార్థంపై అమ్మకంపన్నును హెచ్చించనున్నందుకు నిరసనగా చెన్నరాష్ట్రంలోని హోటల్సు, కాఫీ హోటల్సు జులై 1 వ తేదీ నుంచి మూసి వేయబడుతాయని. మద్రాసు హోటల్సు యజమానుల సంఘం నిన్న తీర్మానించింది.

ఈ తీర్మానాన్ని అమలు పరచడానికి చెన్నరాష్ట్ర హోటల్సు యజమానులసంఘం అత్యవసర సమావేశం త్వరలో జరుపబడుతుంది.

ఈ బిల్లులవల్ల హోటల్సుకు కలుగుతున్న కష్టనిష్టూరాలను ప్రభుత్వానికి, బిల్లుల సవరణకు నెలకొల్పబడే సెలెక్ట్ కమిటీకి తెలుపాలనికూడా తీర్మానించబడింది.

అమ్మకం పన్నులో మార్పులు

మద్రాసు విషయంలో వుండబోదని శ్రీ గోపాలరెడ్డిగారి స్పష్టీకరణ

మద్రాసు, జూన్ 14—

"చెన్నరాష్ట్రంలో అమ్మకం పన్ను వుండితీరుతుంది. ఇకమీద కూడా అది శాశ్వతంగానే వుంటుంది" అని ఆర్థికశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు మద్రాసు అసెంబ్లీ ప్రశ్న సమయంలో ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు. అమ్మకం పన్నుల నిర్వహణలో రాష్ట్రప్రభుత్వంలో జోక్యం చేసుకోవద్దని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతామని కూడా ఆయన అన్నారు.

స్పీకర్ శ్రీ శివషణ్ముఖం పిళ్లె అధ్యక్షత వహించారు.

మిస్టర్ రజాఖాన్:—అమ్మకం పన్నుల నిర్వహణను రాష్ట్రప్రభుత్వాలనుంచి స్వాధీన పరచుకొని, స్వయంగా కొనసాగించడానికి ఇండియాప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు మద్రాసు ప్రభుత్వానికి వర్తమానం వచ్చిందా? అలాటి వర్తమానం వచ్చివుంటే, దానికి మద్రాసు ప్రభుత్వం ఎలాంటి జవాబు పంపింది?

ఆర్థిక మంత్రి:—అమ్మకం పన్నును యావద్భారత దృష్టితో నిర్వహించాలని, ఆ పన్నుల నికరమైన రాబడిని రాష్ట్రాలమధ్య కేటాయించాలని సూచిస్తూ, ఈ సూచనపై తమ అభిప్రాయాలను వివరించవలసిందని 1948 లో ఇండియా ప్రభుత్వం రాష్ట్రాలన్నిటికి లేఖ పంపింది. రాష్ట్రానికి ఎక్కువరాబడి కలిగించేది ఒక్క అమ్మకం పన్నేననీ, రాష్ట్రం అవసరాన్నిబట్టి, దాని నిర్వహణ రాష్ట్రానికే వదలిపెట్టడం వుచితమని ఈ ప్రభుత్వం జవాబు పంపింది.

మిస్టర్ రజాఖాన్:—ఈ ప్రతిపాదనపై ఇటీవల కేంద్రప్రభుత్వం నుంచి తాఖీదేమైనా వచ్చిందా అండి?

సమాధానం: లేదండీ లేదు.

శ్రీ ఎ. ఎం. రామస్వామి ముదలియార్:—అమ్మకంపన్నుల ఫలితంగా ఒక రాష్ట్రానికి చెందిన వ్యాపారం మరొక రాష్ట్రానికి తరలి వెళ్లనుందనే సంగతిని గ్రహించారా?

సమాధానం:—వ్యాపారం తరలిపోవడం సిద్ధాంతరీత్యా సంభవమైనా, వాస్తవానికి అదెప్పుడూ అలా జరగలేదు.

ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయబడుతున్న ఆహార పదార్థాలపైన, పరిశ్రమలకు సంబంధించిన ముడిపదార్థాలపైన అమ్మకం పన్ను విధించరాదనే విషయమై ఇటీవల జరిగిన ఆర్థిక మంత్రుల మహాసభలో చర్చించబడిందని ఉపప్రశ్నలకు సమాధానంగా ఆర్థిక మంత్రి అన్నాడు.

శ్రీ గుంటూరు నరసింహారావు:— అమ్మకం పన్నువిషయంలో మద్రాసుప్రభుత్వమే ముందంజ వేసింది గనుక. రాష్ట్రాలన్నిటిలోను ఒకేవిధమైన పన్నుల విధింపులో కేంద్రప్రభుత్వం సహకరించదా అండి?

సమాధానం:—అన్నిరాష్ట్రాలలోను అన్ని విషయాలలోను ఒకేవిధమైన పన్నులు వుండాలనే జబలాట ఇండియా ప్రభుత్వం ఉత్కంఠగా వుందని అనుకోను అమ్మకం పన్నును కేంద్ర ప్రభుత్వం నిర్వహించాలని కోరేపక్షంలో మేము మా నిరసనను తెలియపరుస్తాము.

శ్రీ ఎస్. ఎస్. వరదాచారి:—అమ్మకంపన్ను రాష్ట్రపు అవసరాలకోసమే ప్రత్యేకంగా విధించేది గనుక రాష్ట్రానికి మధ్య జరిగే వ్యాపారవిషయంలో తప్పతక్కిన అమ్మకం పన్ను అన్నిరాష్ట్రాలలోనూ ఒకే తీరుగా వుండాలని ఇండియా ప్రభుత్వం కోరరాదనుకుంటాను.

సమాధానం:—మా అభిప్రాయం కూడా అదే మద్రాసు రాష్ట్రానికి చెందిన అమ్మకపు పన్నుల నిర్వహణలో జోక్యం కలిగించుకోవద్దని ఇండియా ప్రభుత్వాన్ని మేము కోరుతాము.

రజాఖాన్:— ఎగుమతి సరకులపై అత్యధిక

(మిగతా 2 వ పేజీలో)

మీ ప్రాణ విత్తమానాలను బందిపోట్లు, క్రూరమృగాల బారినుంచి రక్షించుకోండి.

ఇళ్ళలోవున్నప్పుడు, విందుల సమయంలో, లేక ప్రయాణ సమయంలో రమ్యమైన ఈ రివాల్వర్ మీకు చేదోడు వాదోడుగా వుండగలదు. 6 షాట్ల ఆటోమాటిక్ రివాల్వింగ్ డిస్కు అమర్చుగల ఈ రివాల్వర్ అసలైన అమెరికన్ పిస్టల్‌తో అన్నివిధాలా తులతూగుతుంది. దీనియొక్క దాదాపు 15 బొమ్ములు 9" పొడవు, అతి భయంకరమైనధ్వని పుట్టిస్తుంది. కళ్ళ మిరిమిట్లు గొల్పే అగ్నికణాలను వెదజల్లుతుంది. నేడే ఒక రివాల్వర్‌కు ఆర్డర్ ఇవ్వండి. స్వల్పమూల్యంగల ఈ అంగరక్షకుని ఎల్లప్పుడూ మీతో వుంచుకోవాలి.

షాట్స్‌తో సహా ధర

క్వాలిటీ నం. 222 333 444

ఒక్కొక్కటి రు. 6/8 7/8 8/8

అదనంగా 4 డజనుల షాట్లు రు. 4/8, పిస్టల్ కేసుతో లెదర్ బెల్టు ఒకటికి రు. 5/- లూబ్రికేటింగ్ ఆయిల్ ఒక సీసా రు. 1/-

WILSON TRADING CORPORATION P. B 247, CAWNPORE (U. P.)

"స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు"

[1949 మే 1 నుంచి ధరల తగ్గింపు]

గ్యారంటీయైన మేలురకం ఎల్లప్పుడూ తళతళలాడుతూ వుంటవి

ఆకర్షణీయమైన అనేకరకములు. పాత్రకు తగ్గ తూకం, సరసమైన ధర.

I.M.M.C MADRAS

మాన్యుఫాక్చరర్సు షో రూముకు ఒకసారి రండి: ఇండియన్ మెటల్ & మెటలర్జికల్ కార్పొరేషన్

(1) 498. మింట్ స్ట్రీట్, మద్రాసు.3.
(2) 22/522, బిగ్‌బజార్‌స్ట్రీట్, కోయంబత్తూరు.
(3) నెం. 169/1429.30, మెయిన్‌రోడ్ రథం వద్ద, శివపేట, సేలం.
(4) (శ్రీ అశ్వత్థ ఏజెన్సీస్) 87, సౌత్ కార్ స్ట్రీట్, చిదంబరం.
(5) ఇండస్ట్రియల్ సర్వీసెస్, 12-ఎ, మీనాక్షి కోయిల్‌స్ట్రీట్, (ఈస్ట్ చిత్రా స్ట్రీట్, సౌత్ ఎక్స్‌టెన్షన్) మధుర.
(6) ది కన్నడ కమ్మర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్, 61, టాంక్ బండ్ రోడ్, రామకృష్ణపురం, బెంగుళూరు సిటీ.

మా సరకులు అమ్మేవా రందరివద్ద తగ్గింపు ధరలకు దొరకును.

ఒక్క సెకండునుకూడా చూడవచ్చు

నెం. 7 చిన్న సెకండుతో 22/-

నెం. 25 సెంటర్ సెకండుతో 30/-

నెం. 31 (మేలిరకం) సెంటర్ సెకండ్‌తో 38/8



స్విస్ తయారీ 5 జ్యూవెల్సు మంచిమిషన్ వైట్‌క్రోమ్ కేసు సెంటర్ సెకండుతో అందమైన మీడియంసైజు. రెండు సంవత్సరాలు గ్యారంటీ.

INDIAN WATCH FEDERATION. Post Box No. 6708, Calcutta.

నెరసిన కురులులేకుండా చేసికొనండి

రంగులను వాడకండి: ఆయుర్వేదరీత్యా శాస్త్రీయంగా తయారుచేసిన మా సువాసన మానెను ఉపయోగించండి. మీ నెరసిన కురులను అరవై ఏళ్ళ పర్యంతం నల్లగా నిగనిగలాడుతూ వుండేట్టు చేసుకొనండి. మీ దృష్టి చక్కబడుతుంది. మీ తలనొప్పి తగ్గుతుంది. కొలదిగా మాత్రమే నెరిస్తే రు 2-8-0లు విలువచేసే సీసాను కొనండి. అంతకంటె ఎక్కువ నెరిస్తే రు 3-8-0 సీసా కొనండి. తల వెంట్రుకలన్నీ నెరిస్తే అయిదు రూపాయల సీసా కొనండి మందు పనిచెయ్యకపోతే రెట్టింపు ఖరీదు వాపసు.

SHRI INDRA PHARMACY (109) P O Begusarai (Monghyr.)

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:—విజయవాడ

బ్రాంచీలు:—గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.

సీజన్ డిపాజిట్లు

మూడు మాసములనుంచి ఆరు మాసములవరకు సీజన్ డిపాజిట్లు పందరూపాయలకుపైన అంగీకరించబడును.

సం॥ నూటికి రు. 4—0—0 చొప్పున వడ్డీ యివ్వబడును.

సదరు డిపాజిట్లు 31—10—1949 తారీఖు దాటకుండా యుండవలెను.

రు. 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేటులు యివ్వబడును.

యం. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టరు.

పూవు మీ అదృష్టము చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ నిగూఢమైన చర్యగురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని నీ క్షేమము ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డువ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయముకలుగును, ఏ ఉద్యోగము విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ. ఆకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహము లేవైన వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపుడు చేయబడును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన ఫోగట్టా నీకు తృప్తిగా నుండని యెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.

Shree Swami Satyanarain Jyotish Ashram (A.P.M.), Hoshiarpur.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press. Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

BY AIR MAIL ★ Morning Edition

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 140
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
16-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

800020

356 మంది ఖైదీల నిరశనవ్రతం?

కలకత్తా, జూన్ 15 —
పశ్చిమ బెంగాల్‌లోని పెక్కు జెయిళ్లలో మొత్తం 356 మంది ఖైదీలు దాదాపు వారం రోజులనుంచి అన్నం ముట్టడం లేదని రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది. కొందరు కేవలం గ్లూకోజ్ మాత్రం స్వీకరిస్తున్నారట. వారికన్ని సౌకర్యాలు చెయ్యవలసిందిగా కోరుతూ ఖైదీలు యిట్టి చర్యకు పూనుకున్నారని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

భర్తప్రాణం కాపాడ్డానికి బెబ్బులితో పోరు

కాలికట్, జూన్ 14 —
ఆమె చూస్తే అబల. పైగా నిస్సహాయురాలు. అందులోనూ అడ్డానవు ఆడది. అయినా సాహసించేసి పులికోరలలో చిక్కిన పతిని బ్రతికించుకుంది. ఈ వీరగాథ అంతా నీలాంబూర్ నుంచి తెలిసింది. ఈ నీలాంబూర్‌కు ఇక్కడికి నలభై మైళ్ళదూరం.

జూన్ 5 వ తేదీన అలీ, మగడు ఇద్దరూ కలిసి నీలాంబూర్‌కు 60 మైళ్ళదూరంలో వున్న ముద్దక్కాడ్ అడవికి అల్లం ఏరడానికి వెళ్లారు. ఏమరిపాటున ఏరుతూ వుండగా పక్కపొదనుంచి ఒక పెద్దపులి హఠాత్తుగావచ్చి మగనునిషిని ఒడిసిపట్టుకుంది. అతను అక్కడికి ఎంతో ధైర్యంతో పులిని ఎదిరించి కొంచెంసేపు పెనుగులాడాడు. కాని పులిదే పైచేయి కావడంతో నెత్తురుకారుతూ వుండగా నేలమీద పడిపోయాడు. దాపుననే వున్న భార్య ఇది చూచింది. వెంటనే ఒక కర్ర చేతబట్టి మగనికి సాయం వెళ్ళింది. ఆ కర్రతో ఆ పులి నడ్డిమీద అదేపనిగా మోదడం మొదలుపెట్టింది. ఈ దెబ్బలధాటికి ఆగలేక, చేజిక్కిన "ఎర"ను వదలిపెట్టి బ్రతుకుజీవుడా అంటూ ఆ పులి అడవిలోకి పలాయనం చిత్తగించింది.

సతి సాహసం కారణంగా పులినోటినుంచి తప్పించుకు బయటపడ్డ ఆ అదృష్టశాలి ఇప్పుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కమిషన్

నియామకాధికారం ప్రెసిడెంట్‌దేనని రాజ్యాంగపరిషత్తులో తీర్మానం

కలకత్తా కాంగ్రెస్ నాయకుల ఇండ్లపై కమ్యూనిస్టుల దాడి

బాంబులను ప్రయోగించి విశేషంగా ఆస్తి నష్టం కలిగించారని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

కలకత్తా, జూన్ 15 —
కలకత్తాలో నేటిరాత్రి కాంగ్రెస్ ప్రతికూలురైన దాదాపు 300 మంది ప్రముఖ కాంగ్రెస్ నాయకులైన శ్రీ సురేంద్ర మోహన్‌ఘోష్, డాక్టర్ ప్రతాప్ చంద్ర గుహ రాయ్‌గార్ల గృహాలపై దాడివెడలి విశేషంగా ఆస్తినష్టం కలిగించారు. తన గృహాన్ని ముట్టడించింది కమ్యూనిస్టులేనని శ్రీ ఘోష్ ఒక ప్రకటన ద్వారా వెల్లడించాడు.

శ్రీ సురేంద్రమోహన్ ఘోష్, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు. డాక్టర్ ప్రతాపచంద్ర గుహ రాయ్ మొన్న మొన్నటివరకు రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా పనిచేశారు. దాడి జరిపిన సమయంలో వీరుభయులు తమ యిండ్లలో లేరట.

దాడి వివరాలు గురించి యిలా తెలుస్తున్నది.

కమ్యూనిస్టులు, వారి అనుయాయుల ఆధ్వర్యాన హజ్రాపార్కులో నేటిసాయంకాలం ఒక సభజరిగింది. సభ నంతరం అలీపూర్ సెంట్రల్ జెయిలుకు వారు పెద్ద ఊరేగింపుగా వెళ్లారు. జెయిలు ముంగిట ప్రదర్శనంజరిపి "జెయిలు గేట్లనుబ్రద్దలు కొట్టి కాంగ్రెస్ నాయకులపై పగ సాధించండి" అనే నినాదాలు చేశారు.

కొందరు దౌర్జన్య పరులు గుంపుగా చేరి కాంగ్రెస్ ప్రతికూల నినాదాలుచేస్తూ డాక్టర్ ప్రతాపచంద్రగుహరాయ్ యింటిపై దాడి వెడలారు. ఇంటిపై ద్రావకంబుడ్లు ప్రయోగించారట. అనంతరం యింటిలో ప్రవేశించి డాక్టర్ రాయ్ కుటుంబీకులపై దౌర్జన్యం జరిపారు. ఆయన భార్య, మరికొందరు గాయపడినట్లు తెలుస్తున్నది.

గోడలకువున్న కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలను తొలగించి, అలంకార సామగ్రిని ధ్వంసంచేసి, ఇతర వస్తువులను చిందర వందరంగా విసరివేశారు.

టెలిఫోన్ యంత్రాన్ని ఊడబెరికి పోలీసులు వచ్చేలోపల పలాయనం చిత్తగించారు.

ఈ దుండగులే శ్రీ ఘోష్ యింటిపైకూడా దాడి సల్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ ఘోష్ యింటిలో ప్రవేశించి విశేషంగా ఆస్తినష్టం కలిగించారు. దుండగీండ్రు ఇటుకలు విసరి, బల్లసామాగ్రిని ముక్కలు ముక్కలుచేసి కిటికీలను బ్రద్దలు కొట్టి, పాత్రలను చిందరవందరగా విసరినట్లు తెలుస్తున్నది, పోలీసులు రాగానే దుండగీండ్రు పరారైనారు.

ఉభయుల యిండ్లముందు పోలీసులు కావలా వుంచబడినారు. ఇప్పటివరకు అరెస్టులుజరగలేదు.

శ్రీ ఘోష్ ప్రకటన

శ్రీ ఘోష్ నేటిరాత్రి ఒక ప్రకటనచేస్తూ తన యింటిని ముట్టడించింది కమ్యూనిస్టులేనని అన్నాడు. తన కుటుంబీకుల వారిపైన, పొరుగు యింటివారిపైన అత్యాచారం జరిపారని వెల్లడించారు. తన యింటికి నిప్పుపెట్ట ప్రయత్నించారుట కూడా అన్నాడు.

దుండగులు కత్తులు కఠారులతో దాడివెడలి, బాంబులను ప్రయోగించారని తెలియజేశాడు.

చైనా కమ్యూనిస్టు సైన్యం పతాకం

పీపింగ్ రేడియో ప్రకటన

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 14 —
ఎర్రగుడ్డపై బంగారపురంగులో ఒకనక్షత్రం పైన ఎడమచేతివైపున చైనీస్‌భాషలో "ఆగస్టు మొదటితేది" అనే అక్షరాలు—చైనీస్ నూతన కమ్యూనిస్టు సైన్య పతాకంపై వుండగలవని ఇక్కడ నేడు వినిపించిన పీపింగ్ రేడియో ప్రకటన తెలుపుతున్నది.

ఇదేచిహ్నం కమ్యూనిస్టు సైనికుల ఉడుపుల పైనగాని, టోపీపైనగాని వుండగలదని కూడా ఈ రేడియో పేర్కొన్నది.

1927 ఆగస్టు మొదటి తేదీన అవతరించిన కమ్యూనిస్టు పార్టీ దేశం అంతటా ఉజ్వల కాంతులతో వెలుగొందుతున్నదనే ఈ పతాక చిహ్నం అంతర్యమట.

చైనాలో తిరిగి శాంతి రాయబారాలు?

కాంటన్, జూన్ 15 —
యాంగ్సీ నదిమీదుగా చైనీస్ కమ్యూనిస్టు సేనలుముట్టడి ప్రారంభించడానికి పూర్వం కమ్యూనిస్టు నాయకులతో శాంతిస్థాపన, యుద్ధవిరమణను గురించి చర్చించడంకోసం పీపింగ్‌కు వెళ్ళిన చైనీస్ ప్రభుత్వ శాంతి రాయబారవర్గసభ్యులు అయిదుగురిలోను ఒకరైన జనరల్ లూయీ గత శనివారం రహస్యంగా హాంగ్‌కాంగ్‌కు వచ్చాడని ఒక విశ్వసనీయవర్గంవారిద్వారా తెలుస్తున్నది.

జనరల్ లూయిని ప్రెసిడెంట్ లీసుంగ్‌జెన్‌తో రహస్యంగా సమావేశం జరిపాడనికూడా ఈ వర్గంవారు అన్నారు.

జనరల్ లూయిని రహస్యంగా హాంగ్‌కాంగ్‌కు వచ్చి ప్రెసిడెంట్ లీతో సంభాషించిన వివరాలను తెలుపడానికి ఈ వర్గంవారు నిరాకరిస్తూ హ్యానాన్ యుద్ధరంగంలో ఏర్పడ్డ తాత్కాలిక ప్రతిష్టంభనను గురించే వీరు ముఖ్యంగా చర్చించివుంటారని సూచించారు.

జనరల్ లూయ్‌కి, ఇతర చైనీస్ ప్రభుత్వ ప్రతినిధులకు విశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకాగానే ముఖ్యమైన ఉద్యోగాలిస్తామని కమ్యూనిస్టు నాయకులు వాగ్దానంచేసిన వర్తమానాన్ని "ఆంధ్రప్రభ" ఈ వరలోనే ప్రకటించింది.

రాష్ట్రీయ శాసనసభల ఎన్నికలపై అజమాయిషీ కూడా ఈ సంఘానిదే

న్యూఢిల్లీ, జూన్ 15 —
నేడు రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో దేశంలో ఎన్నికల కార్యకలాపం యావత్తు నిర్వహించడానికి ఒక కమిషన్ ఇండియా అధ్యక్షునిచే నియమింపబడాలనే 289 వ సూత్రంపై చర్చ జరిగింది. రాష్ట్ర శాసనసభలకు, పార్లమెంటుకుకూడా ఓటర్లలిస్టులు తయారు చేయడం మొదలుకొని, ఎన్నికల ట్రిబ్యునల్స్‌ను నియమించేవరకు యావత్తు బాధ్యత ఈ కమిషన్‌కే వుంటుంది.

సుప్రీంకోర్టు జడ్జిని ఏపరిస్థితులలో ఏవిధంగా తొలగించడానికి వీలవుతుందో, ఆ పరిస్థితులలోనే ఈ కమిషన్ అధ్యక్షునికూడా తొలగించడానికి వీలవుతుంది, అన్యథాకాదు.

ఎన్నికల కమిషన్ అధ్యక్షుని సలహాతో ఇండియా అధ్యక్షుడు అవసరమైనపుడు ప్రాంతీయ ఎన్నికల కమిషనర్లనుకూడా నియమించవచ్చునని డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణలో పేర్కొనబడినది. ఎన్నికల కమిషన్ అధ్యక్షుడు కోరినప్పుడు అతనికి కావలసిన సిబ్బందిని, అధ్యక్షుడుగాని, గవర్నర్ లేక పరిపాలకుడుగాని విధిగా సప్లయిచేయాలి.

ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలంటే అందులో ప్రభుత్వ జోక్యం వుండరాదని, అందుచేత ఒక ప్రత్యేక కమిషన్‌కు అన్ని అధికారాలు యిచ్చేవిధంగా సవరణ ప్రతిపాదింపబడినదని అంబేడ్కర్ వివరించారు.

శాశ్వతంగా ఒక ఎలెక్షన్ కమిషన్‌ను నలుగురైదుగురు సభ్యులతో నియమించడమా, లేక ఎన్నికల సమయంలో తాత్కాలికంగా కమిషన్లను నియమించడమా అన్న సమస్యను విచారించి మధ్యేమార్గం ఒకటి అవలంబించమని ఆయన చెప్పారు. దీనిప్రకారం ఎలెక్షన్ కమిషన్‌కు ఒక శాశ్వత అధ్యక్షుడు వుంటాడు. ఓటర్ల పట్టికలను ఎప్పటికప్పుడు తాజాగా వుంచడం, మధ్య మధ్య బై ఎలెక్షన్లు మున్నగు వాటిని నిర్వహించడం మున్నగు పనులన్నీ ఈయన నిర్వహిస్తాడు. ఎన్నికల సమయంలో మాత్రం మరికొందరు కమిషనర్లు ఈయనకుతోడుగా నియమింపబడతారని డాక్టర్ అంబేడ్కర్ వివరించారు.

ఈ సూత్రంపై చర్చ ఇంకా కొనసాగుతున్నది

నిజాం ప్రభుత్వం సమదృష్టి

మైనారిటీవర్గంపట్ల ఆదరణ చూపవలసిందిగా ప్రభుత్వోద్యోగులకు ఆదేశం

హైదరాబాద్, జూన్ 15 —
మైనారిటీ వర్గంపట్ల అమితాదరణ ప్రదర్శించవలసిన ఆవశ్యకతను ప్రభుత్వోద్యోగులకు విశదం చేసినామని హైదరాబాద్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

మైనారిటీవర్గంవారి ప్రాణ మానాలను ఆస్తిపాస్తులను సంరక్షించడంలో బాధ్యత తప్పి ప్రవర్తించినా, విధి నిర్వహణలో వారిని ప్రత్యక్షంగా నేమి, పరోక్షంగా నేమి, ఈసడించుకొన్నా లేదా అగౌరవపరచినా తగు చర్య తీసుకొనబడగలదని హెచ్చరిక చేస్తున్నట్లు కూడా వెల్లడించింది.

మైనారిటీ సంఘంలో భయోత్పాతాలు జనించే రీతిని ప్రవర్తించే వారిపై తీవ్రమైన చర్య తీసుకొనబడుతుందనికూడా హెచ్చరించింది. ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

అన్ని వర్గాలపట్ల నిష్పాక్షికంగా ప్రవర్తించాలనే విధానానికి అనుగుణంగా ఇట్టి చర్య తీసుకొనబడిందట.

లింగపల్లిలో మరొక ఆస్పత్రి

హైదరాబాద్, జూన్ 14 —
హైదరాబాద్ నగరంలోవున్న ఆస్పత్రులలో రద్దీని తగ్గించడంకోసం నగరం శివార్లలోవున్న లింగపల్లిలో 1000 మంది రోగులకు వసతిచూపగల మరొక ఆస్పత్రిని నెలకొల్పడానికి మిలిటరీ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

పిచ్చుకపై బ్రహ్మాస్త్రం!

హైదరాబాద్, జూన్ 15 —
ఖమ్మంమెట్టు తాలూకా వెంకటగిరి గ్రామంలో గడచిన సోమవారం నాడు సాయుధులైన కమ్యూనిస్టులు గొడ్లుకాసే ఒక పిల్లవానిని దారుణంగా హత్యచేశారు.

దుండగులను పట్టుకొనడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

బ్రిస్టల్ రేవుకార్మికుల సమ్మె విరమణ

బ్రిస్టల్, జూన్ 15 —
బ్రిటన్ పశ్చిమభాగంలోని బ్రిస్టల్, అవన్‌మౌత్ రేవు కార్మికులు ఆరువారాలనుంచి జరుపుతున్న సమ్మెను నేడు విరమించారు.

బాసీన్‌లో కరెన్ స్థావరాలపై బాంబుల వర్షం

రంగూన్, జూన్ 15 —
రంగూన్‌కు పశ్చిమంగా 90 మైళ్ళదూరంలో బాసీన్ రేవుకు సమీపంగావున్న కరెన్‌ల స్థావరాలపై ప్రభుత్వపు విమానాలు నేడు బాంబుల వర్షం కురిపించినవని ఒక ప్రకటన వెలువడింది.

ప్రభుత్వదళాలు, హ్యాపన్ జిల్లాలో కమ్యూనిస్టుల అధీనంలోవున్న రెండు గ్రామాలను తిరిగి ఆక్రమించుకొని 20 మంది విప్లవకారులను హతమార్చినవట.

భద్రతా సంఘంలో హైదరాబాద్ సమస్య

జఫ్రుల్లాఖాన్ సూచన

కరాచీ, జూన్ 15 —
హైదరాబాద్ సమస్యలో జోక్యం కలిగించుకోడానికి తనకు అధికారంలేదని భద్రతాసంఘం భావించేపక్షంలో ఆ సమస్యను పరిష్కారం కొరకు ప్రపంచ న్యాయస్థానానికి ప్రతిపాదించవలసి వుంటుందని పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ నేడిక్కడ విశదంచేశాడు.

బర్మా: నాబాయుగ్యీ ప్రధానిగా కరెన్‌లచే ప్రత్యేక ప్రభుత్వ స్థాపన

రంగూన్, జూన్ 15 —
బర్మా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవం సాగిస్తున్న కరెన్‌లు తమముఠాకు ప్రత్యేకంగా ఒక మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసుకొన్నారని కరెన్ రేడియో నిన్న రాత్రి ప్రకటించినట్లు బర్మీస్ వార్తా పత్రికలు నేడు ప్రకటించాయి.

38 ఏళ్ళ ప్రాయంగల కరెన్ నేషనల్ యూనియన్ అధ్యక్షుడు సాబా యుగ్యీ ప్రధానమంత్రిగా ఎన్నుకొనబడినాడని; హోం, యుద్ధ రవాణాశాఖామంత్రులుకూడా నియమించబడినారని ఈ పత్రికలు ప్రకటించినవి.

కరెన్ మంత్రివర్గం ఏవిధంగా తన విధులను నిర్వహించడం తెలియకుండేవని పరిశీలకులు సందేహం వెలిబుచ్చుతున్నారు.

కరెన్ మంత్రివర్గంలో రవాణాశాఖకు కోన్సన్ పోమిన్, హోంశాఖకు మాన్‌సీన్‌టీన్ మంత్రులట. కరెన్ బలాలు విశేషంగా రంగూన్‌కు ఉత్తరదిశను 160 మైళ్ళ దూరంలోని టౌంగూ ప్రాంతంలోనే కలవు.

ఇండియాకు చెయ్యదగు సహాయం విషయమై ప్రెసిడెంట్ ట్రూమన్‌తో ఆచార్య రంగాగారి సంభాషణలు

వాషింగ్టన్, జూన్ 15 —
వెనుక పడిన దేశాల అభివృద్ధికై తలపెట్టబడిన కార్యక్రమంలో భాగంగా ఇండియాకు చెయ్యదగు ధనసహాయం గురించి అఖిలభారత కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగాగారు నేడు యిక్కడ ప్రెసిడెంట్ ట్రూమన్‌తో చర్చలు సాగించారు.

ఆచార్య రంగాగారు రెండు రోజుల క్రితమే వాషింగ్టన్ వచ్చారు. నేడు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఆర్థిక రంగంలో ఇండియా అభివృద్ధి చెందడానికి అమెరికా సహాయం అత్యవసరమని తాను ప్రెసిడెంట్ ట్రూమన్‌కు తెలియజేశానని వెల్లడించారు.

ఇండియాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు 200 కోట్ల డాలర్లు వ్యయంకాగలదని వెల్లడించారు. ఈ మొత్తంలో ఇండియా సగంభరించగలదని సుడివారు.

వ్యవసాయక, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చెందాలని ఇండియా ఆసక్తి చూపుతున్నందుకు ప్రెసిడెంట్ ట్రూమన్ చాలా సానుభూతి చూపాడని వెల్లడించారు. తన కార్యక్రమం సాంకేతిక విషయాలలో తగు సహాయం చెయ్యడానికి సంబంధించినదని ప్రెసిడెంట్ ట్రూమన్ సూచించినాడట. ఇండియాలో తగు హామీలపై విదేశీపెట్టుబడులకు అవకాశం యివ్వాలని కూడా ఆయన సూచించినాడట.

దారుస్సలాంలో దొంగ నిల్వలు

హైదరాబాద్ జూన్ 15 —
దారుస్సలాంలో పోలీసులు యిప్పుడు జరుపుతున్న సోదాలు ఫలితంగా ఆహారధాన్యాలు దాచబడివున్న బస్తాలు ఉక్కుటోపీలు గంగాళాలు బైటపడినవని తెలుస్తున్నది.

దారుస్సలాంనుంచి ఒక బండిలో ఆహారధాన్యాలు చేరవెయ్యబడుతున్నవని జూన్ 13 వ తేదీన పోలీసులకు సమాచారం చేరినదట. వెంటనే పోలీసులు దర్యాప్తు ప్రారంభించి పైతెల్పిన వాటిని కనుగొన్నారు.

దారుస్సలాం ఇదివరలో రజాకార్లకు ప్రధాన స్థావరమన్న విషయం పాఠకులకు విదితమే.

"నిజపరిస్థితిని గుర్తించాలి"

కాంగ్రెస్ వారికి డాక్టర్ చెన్నారెడ్డిగారి హితబోధ

శ్రీ శరత్‌బోస్ విజయంపై విమర్శ

హైదరాబాద్, జూన్ 15 —
కాంగ్రెస్‌వారు తమసరంత కీర్తి ప్రతిష్ఠలతోనే చెలామణి కాగలమనే భావాన్ని వదలుకోవాలని హైదరాబాద్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డిగారు, దక్షిణ కలకత్తా బై ఎలక్షన్‌లో శ్రీ శరత్ చంద్రబోస్, విజయంపొందడంపై వ్యాఖ్యానిస్తూ ఒక ప్రకటన చేసిన సందర్భంలో పేర్కొన్నారు.

ఇకనైనా కాంగ్రెస్‌వాదులు వాస్తవిక పరిస్థితులనుగుర్తించాలని హెచ్చరిస్తూ ప్రజాసామాన్యం అభ్యున్నతికి నడుంబిగించాలని వక్కాణించారు.

కలకత్తా పౌరులకు నేతాజీ ఆయన కుటుంబం పట్ల అశేషమైన భక్తి ప్రపత్తులువున్న కారణంచేత శ్రీ శరత్‌చంద్రబోస్ పోటీలో నెగ్గినాడని అంచేత శ్రీ శరత్‌బోస్, లేక ఆయన పార్టీయే సాధించిన విజయంగా దీనిని పేర్కొన వలెనని డాక్టర్ రెడ్డిగారు వివరించారు.

శరత్‌బోసుకు మైసూరు అసెంబ్లీ అభినందన

తీర్మానాన్ని అధ్యక్షుడు నిరాకరించగా 60 మంది సభ్యుల వాకౌట్

బెంగుళూరు, జూన్ 1 —
నేడు మైసూరు అసెంబ్లీ సమావేశంలో ప్రజామండల్ పార్టీకి చెందిన 60 మంది సభ్యులు అధ్యక్షుడు చేసిన రూలింగ్‌పట్ల తమ అసంతృప్తిని ప్రదర్శించేనిమిత్తం ఒక్కసారిగా సభనుంచి లేచి వెళ్ళిపోవడంతో పెద్ద సంచలనం కలిగింది.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి జరిగిన బై-ఎలక్షన్‌లో శ్రీ శరత్‌చంద్రబోస్ అత్యధిక సంఖ్యాకమైన వోట్లతో విజయం పొందినందుకు ఆయనను అభినందిస్తూ ఈ సభ్యులు ప్రతిపాదించదల్చుకున్న తీర్మానానికి అసెంబ్లీ అధ్యక్షుడు అనుమతి నిరాకరించిన కారణంగా వీరు అసమ్మతి యాచకంగా సభనుండి లేచి వెళ్ళిపోయారు.

అంతట శ్రీ రెడ్డి పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ ప్రభృతులు ఈ అసెంబ్లీ సభ్యులు కాకపోయినప్పటికి వారిని అభినందిస్తూ వెనుక తీర్మానాలు ఆమోదించబడ్డాయని జ్ఞప్తికి తెచ్చాడు.

ప్రభుత్వానికి, వ్యక్తులకు మధ్య వ్యత్యాసాన్ని పాటించవలసి వుంటుందని అధ్యక్షుడు పేర్కొనడంతో ప్రతికూలపక్షానికి చెందిన 60 మంది సభ్యులు తమ అసమ్మతిని తెలిపేనిమిత్తం సభనుంచి లేచివెళ్ళిపోయి అయిదునిమిషాలు పోయిన పిమ్మట తిరిగివచ్చారు. (యు పి ఐ.)

రాజ్యాంగ పరిషత్తు సమావేశం

అయిదు వారాలపాటు వాయిదా

అపరిష్కృత సమస్యలపై రాష్ట్రీయ ప్రభుత్వాలతో సమాలోచనలు జరపడానికి నిర్ణయం

న్యూఢిల్లీ జూన్ 15 —
రేపటినుంచి అయిదువారాలవరకు రాజ్యాంగపరిషత్తు సమావేశం వాయిదా పడుతుందని అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు సభ్యులకు తెలియజేశారు. ఈ మధ్యకాలంలో రాజ్యాంగచట్టంలోని కొన్ని నిబంధనలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చర్చించి ఒక నిర్ణయానికి వస్తాయని తెల్పారు. సరిగా ఏ తేదీన పరిషత్తు తిరిగి సమావేశమయ్యేది తర్వాత ప్రకటింపబడుతుందని అన్నారు.

ఇప్పటికే రాజ్యాంగచట్టంలో దాదాపు మూడొంతుల భాగం చర్చ పూర్తయినట్లే నన్నారు. మిగతా పాతికవంతు చర్చకూడా పూర్తిఅయితే రెండవ ప్రతిపాదనపై చర్చ సాంతం అవుతుందన్నారు.

అత్యవసరమైన పనుమీద ఆర్థికమంత్రి డాక్టర్ జాన్‌మత్తయ్ లండను వెళ్ళనున్నందున ఆయన తిరిగి వచ్చేవరకు ఆర్థికవిషయాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సంప్రతింపులు జరగడానికి వీలుపడదని, అందుచేత ఈ వాయిదా అవసరమయిందని డాక్టర్ రాజేంద్రప్రసాద్ వివరించారు. రెండవ ప్రతిపాదన సాంతం అయితే మూడవ ప్రతిపాదనకు అపేక్షించిన కాలంపట్టదని, ఎక్కువచర్చ జరపవలసిన అవసరం వుండదు కాన త్వరలోనే చట్టం పూర్తి అవుతుందని అన్నారు.

ఈ వాయిదావలన అనుకున్నవిధంగా చట్టం పూర్తికావడానికి ఏమీ అభ్యంతరం వుండదనే అంటున్నారు. గడచిన అక్టోబరునుంచి రాజ్యాంగ పరిషత్తులో పని చురుకుగా జరిగింది. చాలాసూత్రాలు చర్చించి ఆమోదింపబడినాయి. అందుచేత ఆగస్టులో క్లాజువారీ చర్చముగిసి, గాంధీ మహాత్ముని జన్మదినమైన అక్టోబర్ 2 వ తేదీకి మొత్తం చట్టం ఆమోదించబడటానికి, 1950 జనవరి 26 వ తేదీన స్వాతంత్ర్య స్మారకదినోత్సవంనాడు కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చినట్లు ప్రకటించడానికి ఎంత మాత్రం యిబ్బంది వుండదు.

రాష్ట్రంలోని కోర్టులపై హైకోర్టుకు అధికారాలు

రాజ్యాంగ పరిషత్ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 15 —
నేటి వుదయం రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో, తన అధికారం క్రిందగల ప్రాంతంలో అన్ని కోర్టులను, ట్రిబ్యునల్స్‌ను హైకోర్టు అజమాయిషీ చేయవచ్చునని పేర్కొనే 203 వ సెక్షన్ డాక్టర్ అంబేడ్కర్ సవరణతో ఆమోదింపబడినది.

ఈ సవరణద్వారా కార్మికవివాదాల విచారణకు నియమింపబడే ట్రిబ్యునల్స్‌పైనకూడా హైకోర్టుకు అజమాయిషీ అధికారాలు ప్రసాదించినందుకు శ్రీ సిబ్బన్ లాల్ సక్సేనా అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వ అప్పులు

కొత్తరాజ్యాంగం అమలులోకి రాగానే ఇండియన్ డొమినియన్ రాష్ట్రాలలోని అప్పులు, ఆస్తులు, ఆదాయాలకు సంబంధించి ఇప్పటి ఇండియా ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు వారసత్వరూపేణా అధికారం కలిగి వుండాలని 270 వ సూత్రంలో పేర్కొనబడినది. డాక్టర్ అంబేడ్కర్ సూచించిన కొద్దిపాటి సవరణతో ఈసూత్రం కూడా ఆమోదింపబడినది.

దీనికి "ఇండియన్ డొమినియన్" అనే పదానికి బదులుగా "ఇండియా ప్రభుత్వం" అనే పదం వాడాలని మిస్టర్ నజీరుద్దీన్ అహమద్ సవరణ ప్రతిపాదించారు.

ఇండియాలోని సంస్థానాల స్థానం స్పష్టంగా తేలేవరకు ఈ సూత్రంపై చర్చ వాయిదా వెయ్యాలని శ్రీ కె. సంతానం చెప్పారు.

కొన్ని సంస్థానాలను చేర్చడంవల్ల, తదితర కారణాలవల్ల రాష్ట్రాల రూపమే మారిపోతున్నదని సంస్థానాల విషయం ఇందులో గుర్తించబడలేదని కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చేనాటికి ఈరూపం ఎలా వుంటుందో యిప్పుడే వూహించడానికి వీలులేదు కనుక ఈ సూత్రంపై చర్చ వాయిదా వెయ్యడమే సమంజసమని శ్రీ హెచ్. వి. కామత్ వాదించారు.

"డొమినియన్ ఆఫ్ ఇండియా" అనే దానికి బదులు "ఇండియన్ యూనియన్ (ప్రభుత్వం)" లేక "ఇండియన్ రిపబ్లిక్ (ప్రభుత్వం)" అనే మాటలు చేర్చాలని ఆయన కోరారు. "డొమినియన్" శబ్దంవుండాలో, అక్కరలేదో నిర్ణయించుకునే అధికారం ఆయాదేశాలదేనని కామన్‌వెల్త్ ప్రధానుల సభలో అంగీకరింపబడిందని శ్రీ కామత్ పేర్కొన్నారు.

ఈ సూత్రం అవసరమేలేదని, దీని అసలు వుద్దేశం వివరించబడాలని శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా కోరారు.

కామన్‌వెల్త్‌లో వుండటానికే మనం నిశ్చయించుకున్నాము, కనుక "డొమినియన్" శబ్దం వాడటానికి సంకోచింపనక్కరలేదని శ్రీ మహావీరత్యాగి అన్నారు. శ్రీయుతులు ఆర్. కె. సిధ్వా, కృష్ణమూర్తిరావు తీర్మానాన్ని బలపరిచారు.

రాష్ట్రాలలో చేరిన సంస్థానాలకు సంబంధించిన సూత్రాన్ని సవరించవలసిన అవసరం కొంతవున్నప్పటికి ప్రస్తుతానికి ఈసూత్రం ఆమోదించడానికి అభ్యంతరం వుండనక్కరలేదని సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ అన్నారు. శ్రీ టి. టి. కృష్ణమాచారి తీర్మానాన్ని బలపరుస్తూ అవసరమైతే సంస్థానాలకు సంబంధించి కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చేలోగా తిరిగి ఆలోచించ వచ్చునన్నారు.

సంస్థానాల విషయంకూడా ప్రత్యేకంగా పేర్కొనబడాలని మిస్టర్ మహబూబ్ అలీబేగ్ చెప్పారు.

అప్పులు, ఆదాయాలలో స్టెర్లింగు నిల్వలను స్పష్టంగా పేర్కొనాలని శ్రీ బి. దాస్ సూచించారు.

ఈ సూత్రం ప్రకారం భారత స్వాతంత్ర్యానికి 1942 లో ఎలె వ్యతిరేకంగా పనిచేసిన వుద్యోగులకు పెన్షను ముందువచ్చే ప్రభుత్వంకూడా విధిగా యివ్వాలనే నిర్బంధం వుంటుందా? అని సర్వాతే ప్రశ్నించారు.

(మిగతా 2 వ పేజీలో)

ప్రకటన

ది ఆంధ్రా బ్యాంక్, లిమిటెడ్

హెడ్ ఆఫీసు : మచిలీపట్నం

1949 జూన్ 15 వ తేదీన బాపట్లలో (గుంటూరుజిల్లా) బ్యాంకి సబ్ ఆఫీసు ప్రారంభింపబడింది. అన్నిరకాల బ్యాంకింగ్ వ్యాపారాలు ఈ సబ్ ఆఫీసు సలుపగలదు.

కె. వారణాశి
ఎమ్. ఏ., బి. కామ్., ఎల్. ఎల్. బి., సి. ఏ. ఐ. ఐ. బి.,
జనరల్ మేనేజర్.

అమెరికన్ కమెరా

ఇప్పుడే వచ్చి అమెరికన్ కమెరాతో చిన్నపిల్లలు సయితం చక్కటి ఫోటో తీయవచ్చు. ఒక డీలక్సు లెదర్ కేసు, 16 ఫోటోలు తీయడానికి పనికివచ్చే ఫిల్ము, తగు సూచనలుకల పుస్తకం ఉచితంగా యివ్వబడుతవి. దర రు. 15-8-0 లు.

INDIAN UNION TRADERS (A.P.A.)
137, Cotton Street, Calcutta-7.

అమాయకుడు తప్పిపోవుట

నామేనల్లుడు పెల్లటూరు అంజనేయం. ఎలుకపాడు వయస్సు 22. ఎత్తు 5½ అడుగులు. సన్నదుక్రాపు. బొద్దుగా, చామనచాయ, ఎడమ ప్రక్క రొమ్ముమీద పులిపిడికాయ, కుడికంట్లో మచ్చ. ఈనెల 8 వ తేదీ బందరు నుండి గుంతకల్లు బండిలో తప్పిపోయినాడు పైగుర్తులు గలవారు. ఎవరైనా జాడ తెల్పినవారికి రు 20/- బహుమానం. అడ్రసు:- పోడవరపు సుబ్రహ్మణ్య శాస్త్రి, ఎలుకపాడు పుంగుటూరు పోష్టు, (వయా) యిందుపల్లి, కృష్ణాజిల్లా.

రామమోహన ఆయుర్వేద కళాశాల గుంటూరు

ఈ కళాశాల జూన్ 21 వ తేదీన తెరవబడును. ప్రభుత్వాంగీకారముగల "ఆయుర్వేద ప్రవీణ" చదువు విద్యార్థులు జులై 5 వ తేదీలోగ చేరవలయును. సంస్కృత పరీక్షలకు చదువువారికి శుల్కములేదు.

చోప్రాకమిటీ:—శిఫార్సుల ప్రకారము గ్రామవైద్యుల శిక్షణకై కేంద్రప్రభుత్వాంగీకారముతో ప్రైవేటు శిక్షణ కేంద్ర మిందే ఏర్పాటుచేయబడినది. 60 మందికి మాత్రమే అవకాశ మొసంగబడును. ఈ నెల 25 వ తేదీలోగా చేరిన దరఖాస్తులే యోచింపబడును. వివరములకు వ్రాయుడు:

డి. రంగాచార్యులు, ప్రిన్సిపాల్.

ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్— రు. 2-8-0
స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్— రు. 2-8-0
మెకానిక్స్ గైడ్— రు. 2-8-0
ప్రద్యుమ్నాభ్యుదయము— 1-4-0

మొదటి మూడు పుస్తకముల వలన గవర్నమెంటు పరీక్షలు సులభముగా గెలుపొందవచ్చు. క్యాటలాగు పుచితము. నాలుగవది తెలుగు నాటకము. కోట యజ్ఞరామశర్మ. యం. ఇ., చింతగుంటపాలెం, బందరు. (కృష్ణా జిల్లా)

నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా పెనుమంట్రపోస్టు నేలమూరు గ్రామములో వుంటూవున్న రేటు. కుచ్చర్లపాటి వెంకటరాజుగారు తమకు ఆంధ్రఇన్సూరెన్సు కంపెనీ వారొసగిన నె 26418 గల పట్టాను పోగొట్టుకొనినట్లు వారి కుమారుడైన కుచ్చర్లపాటి సీతారామరాజుగారు మాకు తెలియపర్చిరి. కావున, యీ తేదీ లగాయతు నెలదినములలోగా యిందు విషయమై ఎవరికైనా ఆక్షేపణలున్నయెడల మాకు తెలియపరచ కోరెదము. లేనియెడల వారికి డూప్లికేటుపట్టా జారీచేసి క్లెయిం పరిష్కరింపబడును.

ఇట్లు,
మచిలీపట్నం, ధూర్జటి సుబ్రహ్మణ్యం.
11-6-49 యం.ఏ.,ఎఫ్.ఎస్.ఎస్.,ఎ.ఐ.ఐ
కార్యదర్శి
ఆంధ్ర ఇన్సూరెన్సు కం. లిమిటెడ్.

నళినీ ఏజెన్సీస్ (ఇండియా)

117, అర్మీనియన్ స్ట్రీట్
పి. బి. 1568 మద్రాసు ఫోన్: 3402
మీకు కావలసిన

కెమికల్స్:
కాస్టిక్ సోడా, సోడాయాష్, బ్లీచింగ్ పవుడర్, సోడియమ్ సల్ఫైడ్, హైడ్రోస్, హైపో, ఆగ్జాలిక్‌యాసిడ్, స్టీయరిక్, మటన్‌టాల్లో, ఇతర కెమికల్స్.

యంత్రాలు:
యాన్మార్, ఇతర ఆయిల్ ఇంజనులు స్టాక్ రెడీగావున్నది. వెంటనే డెలివరీ చేయగలం.

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

కాంట్రాక్టు యం. ఆండు యం నె 160 రు స్టోన్‌వేర్ సప్లయి—స్పెషల్స్.

పైన పేర్కొన్న కాంట్రాక్టుకు సీలువెయబడిన టెండర్లు 1949 జూన్ 30 వ తేదీ గురువారం సాయంత్రం 3 గంటలవరకు రిపన్‌బిల్డింగ్సులో కార్పొరేషన్ కమిషనరు చే స్వీకరించబడును. ప్రతి టెండరు ఇందుకు నిర్ణీతమైన ఫారములోనే దాఖలు చేయబడాలి. ఈ ఫారాలు ప్రతిఒకటికి ఒక రూపాయి చెల్లించి కార్పొరేషన్ స్పెషల్ ఇంజనీరు దగ్గరనుంచి పొందవచ్చును. ప్రతి టెండరుతోను టెండర్ డిపాజిట్టుగా రు 250/-లు కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి ఆ రశీదును జతచేర్చి పంపాలి.

రిపన్‌బిల్డింగ్సు, సి. నరసింహం,
మద్రాసు కమీషనర్.
13-6-1949

ప్రకటన

గుడియాత్తంలో (ఉత్తరార్కాటుజిల్లా) మా దిన పత్రికలు అమ్మడానికి ఏజెంట్ కావాలి.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జూన్ 16, గురువారం

రెండు సంఘటనలు

ఈ మధ్య బొంబాయిలోను, నిన్న కలకత్తాలోను రాష్ట్రీయ శాసనసభలకు జరిగిన బై-ఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయారు.

ఈ రెండు నగరాలలోను కాంగ్రెస్ అభ్యర్థులపై పోటీ చేసినవారు ఇదివరలో కాంగ్రెస్‌కు చెందినట్టివారే కావచ్చు. కాంగ్రెస్ అభ్యర్థులకంటె వీరు పేరు ప్రతిష్ఠలు కలవారే కావచ్చు. అయితే, అంతమాత్రం చేతనే కాంగ్రెస్ అభ్యర్థులు పరాజితులైనారని సరిపెట్టుకోడానికి వీలు లేదు.

బొంబాయి ఎన్నిక సందర్భంలో శ్రీ పురుషోత్తమ్‌దాస్ త్రికమ్‌దాస్ పక్షాన జరిగినదానికంటె కాంగ్రెస్ అభ్యర్థిపక్షాన అధిక ప్రచారం కొనసాగింది. ఈ ప్రచారానికి ఎక్కువ మొత్తం ఖర్చుపెట్టబడింది. పైగా, దీనిలో స్థానికపు కాంగ్రెస్ మంత్రులు, కాంగ్రెస్ నాయకులు స్వయంగా పాల్గొన్నారు. అయినా కాంగ్రెస్ అభ్యర్థికి పరాజయం తప్పలేదు.

ఈ సందర్భంలో గమనించదగు మరొక విశేషంకూడా లేకపోలేదు. బొంబాయి బై-ఎలెక్షన్ జరిగింది. మహారాష్ట్రులు అధికంగా నివసిస్తున్న ప్రాంతంలో దీన్ని దృష్టిలో పెట్టుకున్నందువల్లనే కాబోలు కాంగ్రెస్ అభ్యర్థిగా మహారాష్ట్రుని నిర్ణయించారు. ఇక, శ్రీ త్రికమ్‌దాస్ మహారాష్ట్రుడు కాడు; గుజరాతీ. అయినప్పటికీ గెలుపు ఆయనదే అయింది.

పోతే, కలకత్తాలో శ్రీ శరత్ చంద్రబోస్ విజయం ఇంత విశిష్టమైనదనలేము. ఆయన పక్షాన కొనసాగిన ప్రచారసందర్భంలో వాక్స్వాతంత్ర్యమేమి, సమావేశ స్వాతంత్ర్యమేమి దుర్వినియోగం చేయబడినవి. దూషణ, తిరస్కార, దౌర్జన్యాలు విశృంఖలంగా కొనసాగాయి. శ్రీమతులు సుచేతా కృపలానీ, రేణుకారాయ్ మొదలైన మహిళా మణులపట్ల సభ్యతారహితంగా వర్తించడం సయితం సంభవించింది.

ఈ దుర్నీతి—ఈ దౌర్జన్యం—క్షంతవ్యాలు కావు. అయినప్పటికీ శ్రీ శరత్‌చంద్రబోస్‌కు కాంగ్రెస్ అభ్యర్థిపై వచ్చిన 13,000 వోట్ల మెజారిటీ బెదరింపులు, సదిరింపులు వల్లనే వచ్చిందని అనుకోలేముగదా?

మరొక విషయాన్ని కూడా ఈ సందర్భంలో గమనించాలి.

కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించవలసిందిగా పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ ప్రభృతులు స్వయంగా విజ్ఞప్తులు చేసినప్పటికీ కాంగ్రెసు అభ్యర్థికి, అతని ప్రత్యర్థికి వోట్లలో ఇన్ని వేల వ్యత్యాసం వచ్చింది.

"రెండుచోట్ల ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోవడం అంత ప్రమాద విషయమా?" అని ఈ బొంబాయి, కలకత్తా సంఘటనలను త్రోసిపుచ్చడానికి వీలులేదు. ఇదివరలో కాంగ్రెసుకు ఎన్నికలలో పరాజయమన్నదే లేదు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంతటి అనామకుని నిలబెట్టినా, అతనినే విజయం వరించింది. ప్రత్యర్థిని కించపరచడానికి అతనికి పోటీగా ఒక పాకీవానిని (సి. పి. లో అని జ్ఞాపకం) నిలబెట్టగా, అతడు సయితం గెలిచిన సందర్భమొకటి లేకపోలేదు.

కాంగ్రెసు పేరు ఎన్నికలలో విజయానికి కేవలం పర్యాయపదంగా కొన్ని దశాబ్దాలపాటు చెల్లుబాటు కాగలిగినదన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న పక్షంలో బొంబాయి, కలకత్తా సంఘటనల ప్రాధాన్యం విదితం కాకపోదు.

నిజం చెప్పడం నిష్ఠురమైనప్పటికీ, కాంగ్రెస్‌కు నిన్న, మొన్నటివరకు గల పలుకుబడి ఈనాడు లేదు. కాంగ్రెసు వాదులైనవారు కొందరు—వీరి సంఖ్య అనల్పమైనది కాదు కూడా—ఇతఃపూర్వపు తమ సేవాధర్మాన్ని, తమ త్యాగనిరతిని, తమ లక్ష్యశుద్ధిని కొంతవరకు విస్మరించడమే ఇందుకు కారణం.

కాంగ్రెస్ ప్రభుత్వాలు వివిధ రంగాలలో సాధించిన కొన్ని విజయాలు ఘనమైనవే కావచ్చు. మరింత పురోభివృద్ధి సాధనకు తగు వ్యవధి ఇంకను వాటికి లభ్యం కాలేనడం కూడా నిజమేకావచ్చు. అయినప్పటికీ, స్వరాజ్యసాధనతోను, కాంగ్రెసు ప్రభుత్వస్థాపనతోను ఏ నవశకోదయం జరగగలదని ప్రజానీకం ఉవ్విళ్లూరిందో, అది ఉదయించనే లేదని చెప్పక తప్పదు. ఈ విషయమై ఇదివరలో పెట్టుకోబడిన ఆశ చాలా పెద్దది. అందువల్ల ఇప్పటి ఆశాభంగంకూడా చాలా పెద్దదే. కాంగ్రెసు పలుకుబడి ఇటీవల కొంత తగ్గిపోవడానికి ఇది మరొక కారణం.

ఏమైనాగాని, బొంబాయి, కలకత్తా సంఘటనలు ప్రతి కాంగ్రెసువాదిని ఆత్మపరీక్షకు ప్రోత్సహించదగినట్టివి. గత ప్రతిష్ఠపై కాంగ్రెసు జీవించలేదని ఇవి చాటుతున్నాయి. కాంగ్రెసు అధికారంలో నిలవడం పూర్వపు విశిష్టతను అది కాపాడుకొన్నప్పుడేనని ఇవి హెచ్చరిస్తున్నాయి.

మంత్రులపై ఆరోపణల విచారణ

రెండవనాటి కార్యక్రమం

ఫిర్యాదీలు మరొక నివేదికను తయారుచేశారా?

మద్రాసు, జూన్ 15—

కొందరు మద్రాసు మంత్రులపై జరిగిన ఆరోపణలనుగురించి నేడుకూడా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ విచారణ సాగించారు.

గవర్నమెంటు భవనంలోని "గెస్ట్‌హౌస్"లో నేటిఉదయం శ్రీ కె. ఆర్. కరంత్, తెన్నేటి విశ్వనాథంగారలు శ్రీ శంకరరావు దేవ్‌తో నేడాదాపు ఒక గంటసేపు సంభాషించారు.

తాము చేసిన ఫిర్యాదులకు అప్పటి కాంగ్రెసు అధ్యక్షుడు రాజేన్‌బాబుకు మంత్రులు ఇచ్చిన సమాధానం పత్రికలకు తమకివ్వవలసిందిగా తిరిగి నేడు వీరు శ్రీ దేవ్‌ను అడిగినట్లు తెలుస్తున్నది.

తదనంతరం శ్రీ టంగుటూరి ప్రకాశంగారు వచ్చి మూడు నిమిషాలు మాత్రమే శ్రీ దేవ్‌తో మాట్లాడి వెళ్ళిపోయినారు.

ఇది కేవలం పార్టీ దృక్పథంతో జరుగుతున్న విచారణగాని, న్యాయశాస్త్రరీత్యా జరుగుతున్న విచారణ కాదని పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ నేడు తిరిగి శ్రీ శంకరరావుదేవ్ అన్నాడు.

ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానమిస్తూ 1946 నాటి మద్రాసు మంత్రివర్గం (ప్రకాశంమంత్రివర్గం పై)గలఆరోపణలను కూడా విచారించవలెనని [illegible] తమిళనాడు కాంగ్రెసు సంఘంచేసిన తీర్మానంకూడా తన వద్దవున్న కాగితాలలో కలదని శ్రీ దేవ్ అన్నారు.

మధ్యాహ్నం రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారి ఇంటికివెళ్ళి ఆయనతో 10 నిమిషాలసేపు కాంగ్రెసు కార్యదర్శి సంభాషించాడు.

మరొక ఫిర్యాదుల జాబితా

ఆదిలో కొందరు మంత్రులపై ఫిర్యాదును చేసిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రభృతులు ప్రభుత్వ పరిపాలనా నిర్వహణలోగల అక్రమాలను వివరిస్తూ మరొక మెమోరాండమును తయారుచేస్తున్నారని శ్రీ శంకరరావుదేవ్ ఇక్కడినుంచి బయలుదేరి వెళ్లేలోగా ఈ మెమోరాండమును కూడా ఆయనకు అందజేయగలరని తెలుస్తున్నది.

"ఆజాద్ కాశ్మీర్" గుర్తింపు సమస్య

ప్లెబిసైట్ తర్వాతనేనని పాకిస్థాన్ ప్రధాని స్పష్టీకరణ

రావల్పిండి, జూన్ 14—

కాశ్మీర్ సంస్థానం పాకిస్థాన్‌కు చెందాలో, ఇండియాకు చెందాలో ప్లెబిసైట్‌ద్వారా నిర్ణయం జరిగేవరకూ, "ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వాన్ని గుర్తించాలనే సమస్యే వుదయించదని పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ నేడు అన్నాడు.

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాన్ని కాశ్మీర్ అధికారం నెరపే ప్రభుత్వంగా గుర్తించాలని దాని అధ్యక్షుడు సర్దార్ మహమ్మదు ఇబ్రహీం ఖాన్ గడచిన మాసం పాకిస్థాన్‌కు కోరడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

బియ్యంపై సర్‌ఛార్జీ మణుగుకి ఏడు అణాలు తగ్గింపు

జూన్ 15 వ తేదీనుంచి బియ్యం ధరలో తగ్గుదల

అయితే, రైతులకు రాగల నష్టంలేదని వివరణ

మిరపకాయలపై, కొబ్బరికాయలపై కొత్తగా అమ్మకాలపన్ను విధింపబడవని మద్రాస్ అసెంబ్లీలో ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, జూన్ 14—

బియ్యంమీద సర్‌ఛార్జీని మణుగుకు పన్నెండణాలనుంచి అయిదణాలకు వెంటనే తగ్గించడానికి ప్రభుత్వం నిశ్చయించినందున జూన్ 15 వ తేదీనుంచి ప్రజలకు బియ్యం చౌకగా లభ్యం కాగలదని ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మద్రాసు అసెంబ్లీ నేటి సమావేశంలో జనరల్ సేల్స్ టాక్స్ (సవరణ) బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ ఒక ప్రకటన చేశారు.

ఈ బిల్లు సెలెక్టుకమిటీ పరిశీలనకు పంపబడింది.

ఈ సందర్భంలో ఆర్థికమంత్రి ఇంకా ఇలా అన్నారు: ఎవరి శ్రేయస్సును ఈ సభవారు ఆకాంక్షిస్తున్నారో అట్టి పేదవారికి ఇందువల్ల కొంత సౌకర్యం కలగగలదు. ఇప్పుడు కలుగుతున్న ఈ సౌకర్యం దృష్ట్యా, పేదవారు, ఈ బిల్లు ప్రకారం విధించబడగల స్వల్ప సుంకాన్ని చెల్లించడానికి అంత బాధపడరనే నా నమ్మకం. అమ్మకాల పన్ను ఎక్కువచేయుటానికిగాను ఈ బిల్లులో పేర్కొనబడ్డ వస్తువుల జాబితానుంచి మిర్చి, కొబ్బరి తొలగించబడగలవు అరటిపండ్లను ఈ జాబితానుంచి ప్రభుత్వం ఇదివరకు తొలగించింది ఏది వ్యాపారపు పంటలో, ఏది ఆహారపు పంటలో ముందుగా నిర్ధరించి, వ్యాపారపు పంటలపైనమాత్రమే ప్రభుత్వం పన్ను విధించదలచింది. ఈ దృష్టితో చూచినప్పుడు అరటిపండు వ్యాపారపుపంట అని చెప్పడానికి అవకాశం లేదు.

వార్తాపత్రికలలో అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధింపుకు సంబంధించిన సూచనలు నిర్దిష్టమైన తరువాత, వార్తాపత్రికల యజమానుల సహేతుకమైన విజ్ఞాపనలను పాటించి ప్రభుత్వం "వార్తాపత్రికల"ను అమ్మకాల పన్నునుండి మినహాయించడానికి అవకాశం లేకపోలేదు.

మద్రాసు అసెంబ్లీలో అమ్మకాలపన్ను సవరణ చట్టంపై జరిగిన చర్చను మధ్యాహ్నం ఫలహారాల వేళవరకు "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. మధ్యాహ్నపు సమావేశంలో జరిగిన మిగతా చర్చ వివరాలను ఇక్కడ ప్రకటిస్తున్నాము. —["ఎడిటర్ ఆంధ్రప్రభ"]

ఫలహారానంతరం అసెంబ్లీ తిరిగి సమావేశమైనప్పుడు మోటారువిండ్లపట్టం సవరణ బిల్లును గురించి చర్చించడంకోసం అసెంబ్లీ రేపు మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం కాగలదని, అప్పుడు ప్రశ్నోత్తరాల సమయం వుండదని స్పీకర్ శివషణ్ముఖంపిళ్లై ప్రకటించారు.

అంతట మిస్టర్ హమీద్‌ఖాన్ ప్రసంగిస్తూ ఈ విధంగా ఇకముందుకూడా ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దుచేయడం ఒక సంప్రదాయం కాకుండా చూడవలసిందని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

అంతట సభానాయకుడు మిస్టర్ హమీద్‌ఖాన్‌కు జవాబు చెబుతూ సభ్యులు నోటీసు ఇచ్చిన ప్రశ్నలన్నింటికి ఈ సమావేశంలోనే ప్రభుత్వం జవాబు చెప్పగలదని అన్నారు.

ఫలహారాల వేళవరకు పూర్తికాని తన ప్రసంగాన్ని తిరిగి ప్రారంభిస్తూ మిస్టర్ చిన్న కాశిమ్ ఇలా అన్నారు:

"పేదలపై పన్నువిధించడమే ఆర్థిక మంత్రి తన విధానంగా పెట్టుకున్నట్టు కనపడుతున్నది. వారందరూ కలిసి ధనికులకోసం, ధనికులచే పాలింపబడే ధనికస్వామ్యాన్ని స్థాపించబూనుకున్నట్టు కనపడుతుంది. ప్రభుత్వం విధించబోయే పన్నులన్నింటిని చివరకు పేదలే చెల్లించుకోవలసివస్తున్నది. అమ్మకాలపన్ను విధించడంలో మద్రాసు రాష్ట్రమే దారి చూపింది ఇప్పుడు వార్తాపత్రికలమీద కూడా పన్ను విధించ దలచుకొని మన ఆర్థిక మంత్రి అంతర్జాతీయ ఖ్యాతి నార్జించుకొన్నాడు. (సభ్యుల నవ్వులు)

శ్రీ వి. ఐ. మునిస్వామిపిళ్లై ప్రసంగిస్తూ, టీ, కాఫీ, బంగాళా దుంపలతోటలలో పనిచేస్తున్న లక్షలాది వ్యవసాయ కూలీలను దృష్టిలో వుంచుకొని వాటిపై అమ్మకాలపన్ను విధించరాదని, వంటఇండ్ల వాడుకొనే వాటిపై పన్ను వుండరాదని సూచించారు.

మిస్టర్ రజాఖాన్ ప్రసంగిస్తూ బొగ్గుపై పెంచుకునే యజమానులపై పన్ను విధించడం వాంఛనీయమేకాని, చివరకు ఈ పన్ను ప్రజల నెత్తిపై పడకుండా జాగ్రత్తపడవాలని అన్నారు.

కొత్తపన్నుల జాబితానుంచి "మిరపకాయలను" తొలగించడంద్వారా ఆంధ్రులను, కొబ్బరికాయలను తొలగించడంద్వారా మలయాళీలను అరటిపండ్లను అనాసాలను తొలగించడంద్వారా తమిళులను, ఈ విధంగా సంతృప్తిపరచడానికి ప్రయత్నిస్తున్నట్టు కనపడుతున్నదని మిస్టర్ రజాఖాన్ అన్నారు.

కొత్తపన్నులు విధించడానికి ఇది అదను కాదని ఇప్పటికే అమ్మకంపన్నును ఇదివరకటికన్న 1 1/2 పైసలు హెచ్చించారని ఇకముందు హెచ్చింపబడదనే నమ్మకం ఏమిటని మిస్టర్ రజాఖాన్ ప్రశ్నించాడు.

శ్రీ విశ్వనాథంగారు ప్రసంగిస్తూ ఆహారపదార్థాలపై పన్ను ఎక్కువచెయ్యడంకంటె, రాష్ట్రంలోని ముఖ్యనగరాలన్నింటిలో మోటారు రవాణాను జాతీయంచేసి ఆర్థికమంత్రి బడ్జెటులోలోటును తీర్చగా పూడ్చవచ్చునని సూచించారు. కొత్తపన్నుల విధింపుద్వారా ఆదాయాన్ని పెంపొందింపచేసుకోగల మార్గాలను సూచించడం కోసం ఒక కమిటీని నియమించడం మంచిదని ఆయన సూచించారు.

మిస్టర్ డబ్ల్యు. జె. ఫెర్నాండజ్ ప్రసంగిస్తూ, మిరపకాయలమీద పన్ను వెయ్యడం మంచిదే, అయినా "కాఫీ" మీద పన్ను వెయ్యడం మంచిది కాదని అన్నాడు.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రసంగిస్తూ, ఇప్పటికే తలకుమించిన బరువును మోస్తున్న ప్రజలపై కొత్తపన్నులు విధించడం మూలిగే నక్కపై తాటికాయపడ్డట్టు కాగలదని అన్నారు.

శ్రీ యన్. యస్. ఏందాదారిగారు ప్రసంగిస్తూ హోటళ్ళలోను, వసతిగృహాలలోను అమ్మబడే భక్ష్య పానీయాలపై పన్ను విధించరాదని అన్నారు.

మిస్టర్ వహబ్ ప్రసంగిస్తూ, ఆర్థిక సాంఘిక సంస్కరణలకు తాను వ్యతిరేకినికానని, అయితే ప్రభుత్వం తన ఆదాయాన్ని దేశశ్రేయస్సుకోసం నిర్మాణాత్మకంగా ఖర్చుపెట్టాలని సూచించారు.

శ్రీ నాగరాజ మోసిగారు ప్రసంగిస్తూ సినిమాలపై పన్ను విధించదలచుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు ప్రసంగిస్తూ, సామాన్యజనులు ఉపయోగించే ఆహారపదార్థాలపైన, ధరించే వస్త్రాలపైన పన్ను విధించడం న్యాయంకాదని విమర్శించారు. కొత్త పన్నులను విధించబోయేముందు పాత పన్నులు పూర్తిగా వసూలుచేసుకోవడానికి ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేసుకోవలసివుందని అమ్మకాలపన్ను విధించడం తనకు ఇష్టమేనని ఇంతకీ ఈ చట్టం సద్వినియోగం కావడంలేదని ఏమైనా పార్టీ క్రమశిక్షణ ననుసరించి తాను ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు చెయ్యనని శ్రీ కాళేశ్వరరావుగారు అన్నారు.

శ్రీ ఆర్. సుబ్బయ్య, ప్రసంగిస్తూ, ఆహారపదార్థాలపై విధించిన పన్ను ఒక ఏడాది తరువాత రద్దు కాగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

శ్రీ కె. లింగరాజుగారు ప్రసంగిస్తూ పార్టీ క్రమశిక్షణ లేకపోతే తాము ఈ బిల్లును ఏవిధంగానూ బలపర్చలేమని అన్నారు. నూనె విత్తనాలను అమ్మకాలపన్నునుంచి మినహాయించాలని ఆయన సూచించారు.

చర్చకు ఆర్థిక మంత్రి జవాబు

చర్చకు ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు జవాబు చెబుతూ, అమ్మకాల పన్ను విధింపును గురించి ఎప్పుడు చర్చ జరిగినా సభ్యుల విమర్శలు ఇంచుమించు ఒకేదోరణిలో వున్నాయని అన్నారు. ఇప్పుడు కొత్తగా పన్నులు విధించడంవల్ల పేదల జీవితవిధానంలో పెద్దమార్పు ఏమీ రాబోవని అన్నారు. 1939 నాటికన్న పేదసాదల ఆర్థిక పరిస్థితి ఇప్పుడే బాగున్నదని అన్నారు.

1947 లో అమ్మకాల పన్నును ఒకపైసా హెచ్చించినప్పుడు పేదల పొట్టపై కొట్టడమనీ, వంటఇళ్ళమీద పన్ను వెయ్యడమని ఎందరో విమర్శించారు. ఈ రెండేళ్ళలోనూ అసెంబ్లీ సభ్యులు సూచించిన ప్రమాదం ఒక్కటికూడా జరగలేదని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"కొత్తపన్నులు విధించడంవల్ల ప్రభుత్వం ప్రజానురాగాన్ని కోల్పోగలదనే వాదం విని మోసపోకండి. అది కాంగ్రెసు ప్రభుత్వమైనా, కాక మరే ప్రభుత్వమైనా సరే కొత్తపన్నులను విధించి తీరవలసిందే. సర్వత్రా ఖర్చులు పెరిగిపోయాయి. పైగా పెద్ద పెద్ద ప్రణాళికలను అమలు జరుపదలచుకున్న ఏ ప్రభుత్వమూ పరిస్థితిని యథాతథంగా ఉంచజాలదు.

ఇతోధికమైన అభివృద్ధిని సాధించాలంటే డబ్బును చాలా ఎక్కువగా ఖర్చుపెట్టాలి. ఎక్కువ డబ్బు కావాలంటే ఎక్కువగా పన్నులను విధించక తప్పదు. స్వాతంత్ర్య సంసిద్ధివల్ల సంక్రమించే బాధ్యతలను ప్రజలు తప్పుకుంటూ నిర్వహించవలసిందే.

నిర్బంధ విద్యా విధానంలో, గ్రామసీమల ఆరోగ్యం, రవాణా, సౌకర్యాలు వీటన్నింటికి సంబంధించినంతవరకు పెద్దప్రణాళికలను అమలు జరుపవలసే వున్నది.

ప్రభుత్వం మద్యనిషేధం అమలు జరపాలని గుర్రం పందెములను రద్దుచెయ్యాలని, టోల్సును రద్దు చెయ్యాలనీ, వినోదం పన్నులెల్ల వచ్చే ఆదాయాన్ని మునిసిపల్ కౌన్సిల్సుకు ఇచ్చివెయ్యాలని కోరుతూవుంటారు. అయితే కొత్త పన్నులు వేస్తామంటే అభ్యంతరం చెబుతూవుంటారు.

అనేక శీర్షికలక్రింద ప్రభుత్వం ఇంకా అదనంగా ఖర్చు పెట్టవలెనని, సభ్యులు కోరకుండా వుండేటట్టయితే కొత్త పన్నుల ప్రతిపాదనలను ఉపసంహరించుకోవడానికి నాకు అభ్యంతరం ఏమీలేదు. కాని ప్రజలు ఇతోధిక సౌకర్యాలను కోరుతున్నప్పుడు, ధనికులో, పేదలో ఎవరిమీదనో ఒకరిమీద పన్నువేసి ఎక్కువ ఆదాయం గడించవలసిన అవసరం కలుగుతుంది. పన్నులద్వారా అదనంగా రాబట్టబడిన ఆదాయంఅంతా ప్రజలకు ఇతోధిక సౌకర్యాలకోసమే ఖర్చుపెట్టబడుతుంది, రేపు గ్రామ గ్రామానికి అనేక సౌకర్యాలు చేసినప్పుడు ప్రజలు ఇవాళ కొద్దిగా పన్నులు విధించినందుకు అంతగా బాధపడరు. ఈ సందర్భంలో ప్రజలను అడిగితే "నాదగ్గరనుంచి కావలసినంత డబ్బు తీసుకొనండి" అని గట్టిగా చెప్పగలరనే నా విశ్వాసం.

స్వరాజ్యం వచ్చినప్పటినుంచి ప్రజలు ఎక్కువ సౌకర్యాలకోసమే బాధపడుతున్నారు. కాని, పన్నులను గురించి కానేకాదు. అమ్మకాలపన్ను వ్యవహారాలు సరిగా సాగడంలేదని, కొందరు విమర్శించారు. అయితే ఇక ఈ శాఖకు సంబంధించిన వ్యవహారాలన్నీ క్రమంగా జరిగేటట్లు ప్రభుత్వం తగిన కట్టుదిట్టాలు చేసింది. ఆపాటికే యేమి, ఈ డిపార్టుమెంటుద్వారా ఎక్కువమొత్తం పన్నులు వసూలు అవుతూనే వున్నవి. అయినా అంతా పూర్తిగా వసూలు అవుతున్నదని, ఎగవెయ్యడం జరుగుతున్నదని చెప్పలేను. అనేకమంది బాగా డబ్బున్నవారే తమ ఆదాయం ఎంతో తెలుపకుండా దాచుకుంటున్నారు. చాలాకాలం నుంచి అమలులోవున్న ఆదాయం పన్ను శాఖవారే ఈ ఎగవేతను అరికట్టలేకుండా వున్నారు. అలాంటప్పుడు నిన్నకాక మొన్న ప్రారంభించిన అమ్మకాల పన్ను శాఖ ఎట్లు దీనిని అరికట్టగలదు?

ఇప్పుడు ఈ పన్నులు విధింపకపోతే ఏటి చివర ఇబ్బందిపడవలసి వస్తుంది.

ఈ అమ్మకంపన్నుకు సంబంధించిన ఖాతా పుస్తకాలు తమకు లేవుకనుక దానినుంచి తమ్ము మినహాయించవలసిందని కూరలు అమ్మేవారు, పూలు అమ్మేవారు, మాంసం వగైరా అమ్మేవారు రోజూరోజుకూ అనేక అర్జీలు పంపుతుంటున్నారు.

ఖాతావార్లనుంచి వసూలు చెయ్యలేక పోతున్నాము కనుక తమ్ముకూడా అమ్మకాల పన్నునుంచి మినహాయించవలసిందని హోటలు యజమానులు సైతం కోరుతున్నారు.

ఇకవార్తాపత్రికలకు సంబంధించినంతవరకు 1947 లో జిల్లాలలో ఏజెంట్లు అమ్మకాల పన్ను చెల్లించ నవసరంలేదని ప్రభుత్వం మినహాయించింది. ఇప్పుడు అడ్వర్టయిజుమెంట్లపై పన్ను నిర్ధారణ అయితే, అప్పుడు అమ్మకాలపన్నును పూర్తిగా తీసివేయడానికి ప్రభుత్వం అంగీకరించవచ్చు.

ఇటీవల అమ్మకాల పన్నుకు సంబంధించినంతవరకు ఇండియా ప్రభుత్వం తలపెట్టిన చర్యల దృష్ట్యా అమ్మకాలపన్ను ఆదాయం కొంత తగ్గి పోతవచ్చు. అప్పుడు మరికొన్ని వస్తువులమీద కఠినంగా పన్నులు విధించక తప్పదు.

కాఫీహోటళ్ళు, వసతిగృహాలపై పన్నులను గురించి ఒక్కమాట. 1939 నుండి వారు చెల్లిస్తున్న పన్నులకు తోడుగా ఇప్పుడు నూటికి 12 1/2 అణాలవంతున మాత్రమే చెల్లించవలసిందని ప్రభుత్వం కోరుతున్నది. ఆంధ్రదేశంలో ఏమీలేకుండావచ్చి హోటళ్లుపెట్టి కుబేరులైనవారు అనేకం వున్నారు. ఈ కొద్దిపన్ను చెల్లించడం వారికి అంతకష్టమైన పనికాదనే ప్రభుత్వం విశ్వాసం.

ఇంతకీ పేదలు హోటళ్ళకి వెళ్ళనే వెళ్ళరు కదా! అలాగే పల్లెటూళ్ళలో వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలుకూడా వెళ్ళరు. అందువల్ల ఏలాగా వెళ్ళగలిగిన మధ్యతరగతివారు మరి కొంత చెల్లించకతప్పదు. ఇక ఇతర వస్తువులకు సంబంధించినంతవరకు కేవలం వ్యాపారం పంటలమీదనమాత్రమే ప్రభుత్వం పన్ను విధించ దలచుకున్నది.

టీ, కాఫీలకు సంబంధించినంతవరకు ఎక్కడో ఒకచోటమాత్రమే ప్రభుత్వం పన్ను విధించదలచుకున్నది. ఇందువల్ల హోటలువారికి వచ్చిన ఇబ్బంది ఏమీలేదు. బడ్జెటులో కొరత ఏర్పడినమాట వాస్తవమే. రెవిన్యూ రిజర్వు ఫండునుంచి డబ్బు తీసివాడరాదా అని కొందరు అన్నారు. నిజమే కాని ధరలు తగ్గిపోవటంతో ముందు ముందు ఇంకా పెద్దలోటును ఎదుర్కొవలసి వస్తుంది. అందుకోసం ఈ నిధిని ఇంకా వృద్ధిచెయ్యాలి.

"ఈ పన్నులవల్ల పేదలకు దెబ్బతగులుతుందంటున్నారు. కాని దేశంలో అందరూ పేదలే అందువల్ల ఏ పన్నువిధించినా వారికి దెబ్బతగులక తప్పదు."

ఆర్థిక మంత్రి గోపాలరెడ్డిగారి సమాధానం తరువాత, ఈ బిల్లును సెలెక్టుకమిటీ పరిశీలనకు పంపాలన్న తీర్మానాన్ని సభవారు ఆమోదించారు. అంతట అసెంబ్లీ సమావేశం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా వేయబడింది.

సర్‌ఛార్జి తగ్గింపు

రైతులకు ఏమీ నష్టం వుండబోదట

మద్రాసు, జూన్ 15—

బియ్యంపై సర్‌ఛార్జిని ప్రభుత్వం పన్నెండు అణాలనుంచి అయిదు అణాలకు తగ్గించింది. ఈ సంగతిని మద్రాసు అసెంబ్లీ నిన్నటి సమావేశంలో ఆర్థికమంత్రి ప్రకటించారు. ఇందువల్ల కొనుగోలుదారునకు ఎంతో లాభం కలుగనున్నది బియ్యం చౌకగా గిట్టుబాటు అవుతాయి.

ఈ సర్‌ఛార్జీని ఇదివరలో ధాన్యసేకరణ ఏజెంటు దగ్గరనుంచి వసూలు చేసేవారు. (ప్రభుత్వ నియమితులయిన ఈ ఏజెంటు మిల్లుదారుకావచ్చు, డీలర్ కావచ్చు) ఈ ఏజెంటు రైతు దగ్గర నుంచి ధాన్యం ఖరీదు చేసేవారు. రైతుకీ ఈ సర్‌ఛార్జికి ఏమీ సంబంధంలేదు) వెంటనే, తాను ఖరీదు చేసిన ధాన్యానికి లేదా బియ్యానికి చెల్లించవలసిన సర్‌ఛార్జిని ప్రభుత్వం దగ్గర డిపాజిట్ చేసేవారు ఆ తరువాత ఈ అమ్మకం కాతాలో తనకు రావలసిన అన్ని బాకీలతోపాటు ఈ సర్‌ఛార్జి కూడా వసూలు చేసుకునేవారు: ఈ విధంగా ఈ సర్‌ఛార్జిని కొనుగోలుదారులే చివరకు చెల్లించవలసి వచ్చేది.

ఇప్పటివరకు బియ్యంపై మణుగుకు పన్నెండు అణాలు సర్‌ఛార్జి అమలులో వుండేది. ఇక వడ్లకు అయితే మణుగుకి ఎనిమిది అణాలు. నేటినుంచి బియ్యంపై ఈ సర్‌ఛార్జిని తగ్గిస్తున్నామని అసెంబ్లీలో ఆర్థికమంత్రి ప్రకటించారు. ఇక వడ్లకు సంబంధించికూడా ఈ తగ్గింపు అమలుజరుగగలదు.

ఈ సర్‌ఛార్జి తగ్గింపువల్ల ఉజ్జాయింపున మద్రాసులో ఒక్క ధరలో 3 1/2 పైసలు తగ్గగలదు.

సినిమా ప్రదర్శనాలపై పన్నునుంచి మినహాయింపులు

సెలెక్టుకమిటీ నిర్ణయాలు

మద్రాసు, జూన్ 15—

మునిసిపాలిటీలకు అయిదుమైళ్ళు, సినిమాహాలుకు రెండుమైళ్ళులోపున్న టూరింగ్ సినిమాలు, సినిమాప్రదర్శనం పన్నునుండి మినహాయించబడవచ్చునని తెలుస్తున్నది.

మొన్న ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అసెంబ్లీలో ప్రతిపాదించిన వినోదపు పన్ను చట్టం సవరణబిల్లుపై నేడు సెలెక్టుకమిటీ చర్చలలో తాత్కాలికంగా పై నిర్ణయాలు జరిగినట్టు తెలుస్తున్నది. ఈ సమావేశానికి శ్రీగోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ప్రతిసినిమా ప్రదర్శనానికి పన్ను విధించడానికి మారుగా నెలలో ఇన్ని సినిమా ప్రదర్శనాలకు, అనగా నెలకు 50 నుంచి 60 ప్రదర్శనాలకు మాత్రమే పన్ను విధించబడగలదని నిర్ణయించడం మంచిదని సెలెక్టుకమిటీ సభ్యులు ఆమోదించినట్టు తెలుస్తున్నది. అయితే, ఈ విషయమై అంతిమ నిర్ణయం రేపు జరుగుతుంది.

పైన వివరించబడిన తాత్కాలిక నిర్ణయాలకు రావడానికి ముందుగా సినిమా నిర్మాతలు, ప్రదర్శకుల తరపున కొందరిని సెలెక్టు కమిటీ విచారించింది.

నిర్మాతల తరపున జెమినీస్టుడియో యజమాని శ్రీయస్. యస్. వాసన్ సాక్ష్యమిస్తూ సినిమా ప్రదర్శనాలపై పన్ను విధించడంవల్ల ఫిల్ముల నిర్మాణానికి నష్టం వాటిల్లుతుం తథ్యమని ప్రస్తుత పరిస్థితిలో ఫిల్ముల నిర్మాణాన్ని నిరుత్సాహపరచడం మంచిదికాదని చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రదర్శకుల తరపున మరి కొందరు సాక్ష్యమిచ్చారు. సెలెక్టు కమిటీచేసిన నిర్ణయాలను అసెంబ్లీ ఆమోదించగలపక్షంలో సినిమాప్రదర్శనల పన్ను మూలంగా రాగలదనుకొన్న ఆదాయంలో సగం తగ్గిపోగలదట.

లాసేన్, జూన్ 14—

ఇజ్రాయిల్, ఈజిప్టు, లెబినాన్, సిరియా, ట్రాన్స్‌జోర్డాన్‌లమధ్య ఏడువారాలుగా సాగిన నిష్ఫల సమాలోచనలపై భద్రతా సంఘమధ్యవర్తి తొలినివేదికను అందజేసిందని తెలుస్తున్నది. నివేదిక వివరాలు ఏమీ ప్రకటించబడలేదు.

(1 వ పేజీ తరువాయి)

డాక్టర్ అంబేద్కర్ చర్చకు సమాధానం యిస్తూ 1935 ఇండియా చట్టంద్వారా ఆదివరకు "సెక్రటరీ అఫ్ స్టేట్ ఇన్ కౌన్సిల్" కెక్కడ పేరనే వున్న ఆస్తులు, అప్పులు ఇండియా ప్రభుత్వానికి, రాష్ట్రప్రభుత్వాలకు మధ్య విభజించబడినాయని చెప్పారు. ఇప్పుడు 1935 చట్టం కూడా రద్దుకానున్నది రాజ్యాంగం అమలులోకి రాగానే ప్రభుత్వాలకు సంక్రమించే ఆస్తులు, అప్పులకు ఉత్తరాధికారులను ఈ చట్టంలో స్పష్టంగా పేర్కొనవలసిన అవసరం వచ్చినదని వివరించారు.

సంస్థానాలు, రాష్ట్రాలలో కలిసిపోయినప్పుడు రెండు ప్రభుత్వాల మధ్య ఆస్తి, అప్పులకు సంబంధించి జరిగిన ఒడంబడికలు, [illegible] సంస్థానాల విషయం ప్రత్యేకంగా ఉదహరించనందున ఏవో చిక్కులు కలవని బాధించకూడదని ఆయన చెప్పారు. మైసూరువంటి ప్రత్యేక సంస్థానాలు, కొచ్చిన్, తిరువాన్కూరు లవలె సమ్మేళనం అయిన సంస్థాన ప్రభుత్వాలు తమరాజ్యాంగ విధానాలలో అప్పటి ఆస్తి అప్పులకు తామే బాధ్యులనుని ఉదహరించుకుంటాయని డాక్టర్ అంబేద్కర్ వివరించారు. కొత్తరాజ్యాంగం అమలులోకి వచ్చాక జరిగే ఒడంబడికల సందర్భంలో కొత్తసూత్రం పొందుపరచాలని అన్నాడు. డాక్టర్ అంబేద్కర్ సమాధానం పిమ్మట 270 వ సూత్రం ఆమోదింపబడినది.

దికె. సి. పి. లిమిటెడ్

పుదుక్కోట

ఈ కంపెనీ షేరు ట్రాన్స్‌ఫర్

రిజిష్టరు 30-6-49 లగాయతు 6-7-49 వరకు ఈ రెండు రోజుల సహా), డైరెక్టర్లబోర్డు ప్రకటించిన "ఇంటెరింతోడివిడెండు" చెల్లింపుకు సంబంధించినంతవరకు మూసివేయబడునని అందరుకూ తెలియచేయడమైనది.

(బోర్డు అనుమతి)
పుదుక్కోట, యం. సీతారామారావు
11-6-1949. సెక్రటరీ

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

ఓటేరి (టెంచింగ్ గ్రవుండ్ నుంచి) (టెంపీయు "నైట్‌సాయిల్" ఎరువును, పెరవళ్లూరు టెంచింగ్ గ్రవుండ్ నుంచి 62 టెంచీల ఎరువు తొలగించుకొనే హక్కు 20-6-1949 వ తేదీని సాయంత్రం 3 గంటలకు రిపన్ బిల్డింగ్సులో వున్న రెవిన్యూ ఆఫీసరుచే బహిరంగంగా వేలం వేయబడును, రెవిన్యూ ఆఫీసర్‌దగ్గరనుంచి వేలంషరతులు వగైరా వివరాలను తెలుసుకోవచ్చును.

రిపన్ బిల్డింగ్సు, } సి. నరసింహం,
మద్రాసు 13-6-49 } కమీషనర్.

వియత్నామ్ గద్దెపై బావోడై అధిష్ఠాపన— ఫ్రెంచి ఇంపీరియలిస్టుల చర్య

ఆగ్నేయ ఆసియా దేశాలతో తన రాజ్యం చెలిమిని వాంఛిస్తున్నదని మాజీ అన్నాం చక్రవర్తి ప్రకటన

సైగాన్, జూన్ 14 —

అన్నాం మాజీ చక్రవర్తి బావోడై నేడు టోన్‌కింగ్, అన్నాం, కొచిన్ చైనా రాష్ట్రాలతో కూడిన కొత్త వియత్నామ్ గద్దె ఎక్కించబడ్డాడు. 1949, మార్చి 8 వ తేదీని జరిగిన ఫ్రెంచి- వియత్‌నమీస్ ఒడంబడిక ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమిషనర్ సమర్పించడంతో బావోడై నూతనపదవి స్వీకారోత్సవం పూర్తి అయింది

[ఈ వార్తను "ఆంధ్రప్రభ" నిన్ననే సంగ్రహంగా ప్రకటించింది]

పురమందిరం ఎద్ద చేరిన్న సుమారు 15,000 మంది పౌరులను పుద్దేశించి ఉపన్యసిస్తూ బావోడై ఇలా ప్రకటించాడు.

"దట తమ్మతమైన అంతర్జాతీయ ప్రతిపత్తిని సంతరించుకొనే నిమిత్తం నేను తాత్కాలికంగా నా చక్రవర్తిపదును నిలుపుకోవలసివున్నది

"వియత్నామ్ బావి రాజ్యాంగం తమ దేశ స్వాతంత్ర్యం కొరకై అసమాన ధైర్య సాహసాలతో పోరాడిన దాని ప్రజల చేతనే నిర్ణయించబడగలదని నేను ఈ సమయంలో ప్రకటిస్తున్నాను.

"అంతర్జాతీయ పరిస్థితి యేమి, మన దేశంలో రాజకీయ సమస్యలేమి దేశమంతటా వెంటనే జనరల్ ఎన్నికలను జరిపించడానికి అనుకూలంగా లేనందుననే వియత్నామ్ పరిపాలనా భారాన్ని స్వీకరించడానికి ఈ నాడు నేను అంగీకరించాను.

"అంతర్జాతీయ దృక్పథం రీత్యా విదేశాలలో తన రాయబారులను నియమించు కోవడానికేమి అంతర్జాతీయ ఒడంబడికలను చేసుకొనడానికేమి, మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం పొందడానికేమి సర్వాధికారాలుగల స్వతంత్ర రాజ్యమై వర్ధిల్లడానికి వియత్నామ్ సర్వలక్షణ సమన్వితమై వున్నది.

"వియత్నామ్ బావి ప్రభుత్వం ఆగ్నేయ ఆసియాదేశాలలోను, ఇండియా, సయాం, చైనాలలోను తక్షణం తన కౌన్సల్స్‌ను రాయబారులను నియమించుకొని, వియత్నామ్‌కు తమప్రతినిధులను పంపించవలసిందిగా మిత్రదేశాలనన్నిటిని ఆహ్వానించవలసివున్నది.

"ఇంక, దేశంలో సాంఘిక వ్యవస్థను చక్కదిద్దుకొని, ప్రతికర్షకునకు పండించుకొనడానికి ఇంతభూమి, ప్రతికార్మికునకు నివసించడానికి ఒక గృహం లభ్యమయ్యేవిధంగా వెంటనే ఆర్థిక వాణిజ్య వ్యావసాయక పారిశ్రామికాది అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలుపరచడం కూడా అత్యవసరమే.

"వియత్నామ్‌లో నివసిస్తున్న విదేశీయులకు న్యాయసమ్మతమైన సౌకర్యాలు చేకూర్చబడగలవు; వారి ఆస్తిపాస్తులకు, సంస్థలకు రక్షణ యివ్వబడుతుంది."

బావోడై ప్రకటనను వింటున్న ప్రజాసమూహం చుట్టూ వియత్ నమీస్ పోలీసుదళాలు కావలా వుంచబడ్డాయి.

ఫ్రెంచి, వియత్ నమీస్ పతాకాలతో అలంకరించబడిన రాజ్యాధికారప్రదానోత్సవ మందిరంలో వియత్నామ్ నూతనాధ్యక్షునకు 'వియత్నామ్‌ను ఫ్రెంచి యూనియన్‌లో ఒక స్వతంత్ర రాజ్యంగా గుర్తిస్తూ ఫ్రాన్సు ప్రెసిడెంటు విన్సెంట్ ఆరియోల్ సంతకంపెట్టి పంపిన అధికార ప్రకటనను ముష్యూర్ పిగ్నాన్ సమర్పించాడు. అంతట ఫ్రెంచివారితో జరిగిన ఒడంబడికను తాను ఆమోదిస్తున్నట్టు విశదంచేస్తూ ఒక లేఖను బావోడై ముష్యూర్ పిగ్నాన్‌కు అందజేశాడు. పిమ్మట ఉభయులు సహర్షంగా కరస్పర్శ చేసుకున్నారు.

అధ్యక్ష పదవీ స్వీకారోత్సవం పూర్తి అయిన పిమ్మట బావోడై వియత్‌నమీస్ సైనిక దళాలను సమీక్షించి, యుద్ధంలో మృతినొందిన వియత్‌నమీస్ సైనికుల సంస్మరణార్థం జరిగిన స్మారక సభకు హాజరైనాడు.

వేయిమంది రాజకీయ బందీల విడుదల

బావోడై నిర్ణయం

సైగాన్, జూన్ 14 —

సైగాన్‌కు నైరుతిదిశగా 12 మైళ్ళ దూరంలో వున్న పులాం జైలులోవున్న సుమారు 1000 మంది రాజకీయ నిర్బంధితులను రేపు విడుదల చేయడానికి బావోడై నిశ్చయించాడని ఆయన మంత్రివర్గానికి చెందిన ఒక ఉన్నతాధికారి నేడిక్కడ విశదంచేశాడు.

మరి కొంతమంది రాజకీయ నిర్బంధితులు కూడా వారి ప్రవర్తన సంతృప్తికరంగా వున్నట్లు తోచిన పక్షంలో, విడుదల చేయబడ వచ్చునని కూడా ఈ అధికారి వివరించాడు.

న్యాయ, కార్యనిర్వాహణ శాఖల విభజన

బిల్లుపై బొంబాయి మంత్రివర్గం చర్చ

బొంబాయి, జూన్ 14—

బొంబాయిరాష్ట్ర శాసనసభ పూనా సమావేశంలో ప్రతిపాదించబడే కొన్ని బిల్లులను గురించి రాష్ట్ర మంత్రివర్గం నేడు చర్చించింది.

ప్రభుత్వం రవాణా కార్పొరేషన్, న్యాయ, కార్యవర్గశాఖల విభజనలకు సంబంధించిన రెండు బిల్లులను గురించి నేడు చర్చ జరిగింది.

గుజరాత్ విశ్వవిద్యాలయ స్థాపన, కోటి తాలూక్దార్ పద్ధతుల రద్దు పూనా, అహమదాబాద్ మునిసిపాలిటీలను కార్పొరేషన్‌గా మార్చివేయుడం, దేవాదాయధర్మాదాయ సంస్థల నిర్వహణ మున్నగువాటికి సంబంధించిన బిల్లులుకూడా చర్చించబడ్డవి.

శాసనసభ ఆగస్టు తుదివారంలోకాని, సెప్టెంబర్ తొలివారంలోగాని పూనా నగరంలో సమావేశం కాగలదని ప్రధాని బి. జి. ఖేర్ అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నాడు.

ఆసవాలు, అరిష్టాలు మున్నగు ఆయుర్వేదౌషధాల నిర్మాణం విషయంలో ప్రత్యేక సంఘం చేసిన సిఫార్సులను మంత్రివర్గం నేడు ఆమోదించింది.

పాకిస్థాన్‌లో నవవిద్యా విధానం

ఇస్లాం ధర్మసూత్రాలే ప్రాతిపదిక కాగలవట

లండన్, జూన్ 14—

ఇస్లాం ధర్మసూత్రాలు, సంస్కృతి-ప్రాతిపదికలుగా పాకిస్థాన్‌లో కొత్తవిద్యా విధానం రూపొందించబడగలదని, ప్రస్తుత విధానాన్ని పూర్తిగా సంస్కరించవలసి వున్నదని నేడిక్కడ జరిగిన సభలో పాకిస్థాన్ విద్యాశాఖ మంత్రి ఫజ్లూర్ రహమాన్ అన్నాడు.

డాక్టర్ రాధాకృష్ణన్

సెప్టెంబర్ నెలలో మాస్కోలో ఇండియా రాయబారి పదవీస్వీకారం?

లండన్, జూన్ 15—

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు పారిస్ నుంచి యిక్కడికివచ్చి రేపు బయలుదేరి ఇండియా వెళ్లి, రష్యాలో ఇండియా రాయబారి పదవిని స్వీకరించడానికై సెప్టెంబర్‌లో అక్కడినుంచి మాస్కో వెళ్ళగలడని తెలుస్తున్నది.

ఆస్ట్రేలియాకు ప్రతిక్రియ

సింగపూర్, జూన్ 14—

ఆస్ట్రేలియా వలస శాఖామంత్రి మిస్టర్ ఆర్థర్ కాల్వెల్ ఆసియావాసుల పట విచక్షణాపూరితంగా తయారుచేసిన బిల్లుకు ప్రతిగా ఆస్ట్రేలియనుల పట్ల విచక్షణ చూపగల ఒక బిల్లును తయారుచేయడానికి సింగపూర్‌లో కొత్తగా స్థాపించబడిన లేబర్‌పార్టీ ఆరాటపడుతున్నది.

లాహోర్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సర్ అబ్దుల్ రషీద్ జూన్ 27 వ తేదీ నుంచి పాకిస్థాన్ చీఫ్ జస్టిస్‌గా నియమించబడినట్లు కరాచీలో ప్రకటన వెలువడింది

ఇండియా సర్వసేనాని జనరల్ కరియప్ప పూరీలో రెండు రోజులుండి మంగళవారం నాడు బయలుదేరి ఢిల్లీ వెళ్లాడు.

ఉబ్బసము

జర్మన్ కెమిస్టు డాక్టర్ కే. గోల్డుస్టీన్‌చే తయారైన

పల్మోడాల్ విత్ ఎఫిడ్రిన్

ఉబ్బసమునకు దివ్యౌషధము. రెండు చెంచాల మందును సేవించిన వెంటనే ఆయాసము ఉపశమించును. అన్ని మందుషాపులలోను దొరుకును.

6 ఔన్సుల సీసా 1 కి రు. 3-12-0.

ది బెజవాడ కమ్మర్షియల్ కార్పొరేషన్, సూర్యారావుపేట - - - - - బెజవాడ.

(సోల్ ఏజంట్లు)

భోజనమే గండం?

కడుపునొప్పి, వాయువు, గుండెమంట మూలంగా మీకు భుజించడమే గండమనిపిస్తే, భోజనానంతరం కొంచెం "బిస్‌మాగ్" "BISMAG" ("బైసురేటెడ్" మెగ్నీషియా)ను సేవించండి. అది జీర్ణకోశబాధలకు మూలకారణమైన అదనపు ద్రవాలను విరిచివేస్తుంది. అప్పుడు మీకు ఇష్టం వచ్చినవి తిని చక్కగా వాటిని జీర్ణించుకోవచ్చును.

అప్పుడు మీకు కావలసింది

"బిస్‌మాగ్"

BISMAG

అందరు కమిస్టులవద్ద, బ్లాస్లలోను పౌడర్, టేబ్లెట్లుగా లభిస్తుంది.

ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు.

శియోఫ్రే మానర్స్ అండ్ కో: లిమిటెడ్

బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మదరాసు.

దక్షిణాఫ్రికా పౌరస్వత్వాల బిల్లు

దేశమంతటా నిరసన సభలు

బిల్లును శాసనం చేయించడానికి డేనియల్ మలాన్ కృతనిశ్చయం

జోహాన్స్‌బర్గ్, జూన్ 14—

ప్రస్తుతం జరుగుతున్న యూనియన్ పార్లమెంటు సమావేశం ముగియక ముందే తాను ప్రవేశపెట్టిన పౌరస్వత్వాల బిల్లును పార్లమెంటుచేత ఆమోదింప జేయడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేస్తున్న విపుల యత్నాన్ని తీవ్రంగా ప్రతిఘటించే నిమిత్తం దక్షిణాఫ్రికాలోని పౌర ప్రముఖులు సంస్థలు ఏకమై సముష్టిగా ఉద్యమాన్ని ప్రారంభించారని "రాండ్ డెయిలీ మెయిల్" పత్రిక నేడు ప్రకటించింది.

దేశంలో ఈ మూలనుంచి ఆమూలవరకు ఈ కొత్త బిల్లును ప్రతివారుకూడా తీవ్రంగా నిరసిస్తున్నారు. ఈ బిల్లు బ్రిటిష్ పౌరస్వత్వం రద్దుగావించబడాలని ప్రతిపాదిస్తున్నది. బ్రిటన్‌నుంచి ఇక్కడకు వలసవచ్చినవారు దక్షిణాఫ్రికా యూనియన్ పౌరులుగా పరిగణించబడి వోటింగు అధికారం పొందడానికి దీనిప్రకారం అయిదు సంవత్సరాలు వేచివుండవలసి వున్నది.

నేటి ఉదయం నేటాల్ వార్తాపత్రికలన్నీ ఈ పౌరస్వత్వాల బిల్లును పెద్ద పెద్ద శీర్షికలనిచ్చి ప్రముఖంగా ప్రకటించాయి.

బిల్లు పట్ల అసమ్మతిని ప్రకటిస్తూ నేడు దక్షిణాఫ్రికా అంతటా నిరసన సభలు జరుపబడ్డాయి.

మారిజ్ బర్గ్‌లోని నేటాల్ రాష్ట్రీయ కౌన్సిల్ కొత్తబిల్లు పట్ల ప్రధాని డాక్టర్ డేనియల్ మలాన్‌కు తన నిరసనను తెలిపేనిమిత్తం నేటికి కార్యకలాపాలను కట్టిపెట్టి సమావేశాన్ని వాయిదా వేసింది.

డర్బన్ పురమందిరంలో నేడు 7000 మంది పౌరులు సమావేశమై పరిశీలన నిమిత్తం బిల్లును సెలెక్టు కమిటీకి పంపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడానికి తీర్మానించారు.

జోహాన్స్‌బర్గ్‌లో నేటి మధ్యాహ్నం బిల్లుపట్ల అసమ్మతిని తెలిపేనిమిత్తం స్ప్రింగ్‌బాక్ లీజియన్ ఆధ్వర్యంక్రింద ఒక బ్రహ్మాండమైన బహిరంగసభ జరపబడింది.

కొత్త పౌరస్వత్వాల బిల్లుపై కడకంటాచర్చ జరిపించి దాన్ని పార్లమెంటుచేత పూర్తిగా ఆమోదింపజేయడానికే దక్షిణాఫ్రికా ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నదని ప్రధాని డాక్టర్ మలాన్ నేటి రాత్రి యూనియన్ పార్లమెంటులో ప్రకటించాడు.

బిల్లుకు పార్లమెంటు మలిసమ్మతిని పొందడానికి మూడురోజులుగా జరుగుతున్న చర్చ సందర్భంలో నేటిరాత్రి ప్రధానిచేసిన ప్రకటనతో సభ్యులు విపరీతంగా హర్షధ్వానాలు చేయడాన్ని బట్టిచూడగా, మొత్తం దేశమంతటా అసమ్మతి ప్రకటించబడుతున్నప్పటికీ, ఈబిల్లు పార్లమెంటు ప్రస్తుత సమావేశం ముగియకముందే తప్పక ఆమోదించబడగలదని తోస్తున్నది.

బిల్లుకు లేబర్‌పార్టీ సవరణ

దక్షిణాఫ్రికా పౌరులందరికీ "సమాన ప్రతిపత్తి"ని కల్పించడానికి సంబంధించి బిల్లును ప్రవేశపెట్టడం అభిలషణీయం అవునా, కాదా అనే విషయాన్ని పరిశీలించే నిమిత్తం ఒక కమిషన్‌ను నియమించగలనని ప్రభుత్వం హామీనిచ్చేవరకు ఈ బిల్లుకు మలి సమ్మతి ఇయ్యడానికి సభవారు నిరాకరించాలని నేడు లేబర్‌పార్టీ పార్లమెంటులో దక్షిణాఫ్రికా పౌరస్వత్వాల బిల్లుకు ఒక సవరణను ప్రతిపాదించింది.

పౌరస్వత్వాన్ని యివ్వడానికిగాని, రద్దు చేయడానికిగాని దేశీయ శాఖామంత్రికి అధికారమియ్యబడాలని కూడా ఈ బిల్లు ప్రతిపాదిస్తున్నది.

అప్పీలు చేసుకోడానికి డోంగెస్‌కు అనుమతి

ప్రిటోరియా, జూన్ 14—

ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ వై. యం. దాదూ పాస్‌పోర్టును ఆయనకు తిరిగి యిచ్చివేయవలసిందిగా చేయబడిన ఉత్తరువులపై సుప్రీంకోర్టు అప్పెలేట్ శాఖకు అప్పీలు చేసుకోడానికి దక్షిణాఫ్రికా దేశీయశాఖా మంత్రి మిస్టర్ టి. ఇ. డోంగెస్‌కు ట్రాన్స్‌వాల్ సుప్రీంకోర్టు నేడు అనుమతి నిచ్చింది.

మిస్టర్ డోంగెస్ అప్పీలును సుప్రీంకోర్టు నిన్న కొట్టివేసింది. తిరిగి అప్పీలు చేసుకోడానికి అనుమతి నిరాకరించబడాలని జడ్జి నిన్న ప్రకటించాడుకూడా. అయితే, ఈ కేసు విచారణలో పాల్గొన్న మరొక జడ్జీతో సంప్రతించిన పిమ్మట ఆయన తన నిర్ణయాన్ని మార్చుకొని తిరిగి అప్పీలు చేసుకోడానికి మిస్టర్ డోంగెస్‌కు అనుమతి నిచ్చాడు.

గత సంవత్సరం సెప్టెంబరులో పారిస్‌లో జరిగిన మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి బయలుదేరుతూవుండగా డాక్టర్ దాదూ పాస్‌పోర్టును దక్షిణాఫ్రికా ప్రభుత్వం రద్దుగావించిన సంగతి పాఠకులకు విదితమే.

కార్లపై హిందీ నంబర్లు

తమ ఉద్యోగులపై చర్యకు ఇండియా ప్రభుత్వానికి యు. పి. నిరసన

బారెల్లీ, జూన్ 14—

ఢిల్లీలో వుండగా యు. పి. ప్రభుత్వోద్యోగులు తమ కార్లపై హిందీ నంబర్లతో తిరుగుతూవుండగా, ప్రాసిక్యూట్ చేయబడినట్టుగా తెలిసి, అందుకు నిరసన తెలుపుతూ ఇండియా ప్రభుత్వానికి యు. పి. ప్రభుత్వం ఒక సందేశాన్ని పంపించింది.

యు పి. ప్రభుత్వోద్యోగులే కాక, పార్లమెంటరీ కార్యదర్శులు, యు. పి. నుంచి రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నుకోబడిన సభ్యులుకూడా ప్రాసిక్యూట్ చేయబడినట్లు తెలుస్తున్నది.

ఆల్ ఇండియా రేడియో రీసెర్చి ఇంజనీర్ మిస్టర్ యం. యల్. శాస్త్రి మంగళవారంనాడు బయలుదేరి పారిస్ వెళ్లాడు.

కామన్‌వెల్త్ సంబంధ బాంధవ్యాలు

చర్చించడానికి కెనడాలో అనధికార మహాసభ

భారతదేశం కూడా పాల్గొంటుందట

న్యూఢిల్లీ, జూన్ 14—

కామన్‌వెల్త్ సంబంధ బాంధవ్యాలను గురించి చర్చించడానికి వచ్చే సెప్టెంబర్ 8 వ తేదీనుంచి 18 వరకు బిగ్విన్ ఇన్, మోన్కాకో(కెనడా)లో జరిగే అనధికార సమావేశంలో ఇండియా కూడా పాల్గొంటుందని తెలుస్తున్నది.

కెనడా అంతర్జాతీయ వ్యవహారసంస్థ ఆహ్వానంపై ఈ సమావేశం జరుగనున్నది. కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్ అంతర్జాతీయ వ్యవహారసంస్థలు, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, ఇండియా దేశాల ప్రపంచ వ్యవహార సంస్థల ప్రతినిధులు మిస్టర్ హెచ్. వి. హడ్సన్ అధ్యక్షతను ఇటీవల చాథంహౌస్‌లో సమావేశమైనప్పుడు నియమించబడిన ప్రత్యేక సంఘంపై సమావేశం తొలి సన్నాహాలను జరుపుతున్నది. ఈ సంఘమే ఈ సమావేశం ఏర్పాట్లను జరిపి కార్యక్రమాన్ని నిర్ణయించింది.

యుద్ధానంతరం కామన్‌వెల్త్ సభ్యత్వంకల దేశాల పరిస్థితిని వాటి పరస్పర సంబంధబాంధవ్యాలను, ప్రపంచ శాంత్యభ్యుదయాల దృష్ట్యా వాని విధానంలో చేయవలసిన మార్పులనుగురించి చర్చలు జరుగుతాయి. 1933 లో టోరంటోలో తొలిసారిగా జరిగిన ఈలాటి సమావేశాన్ని ఏర్పాటు చేసిందికూడా కెనడా విదేశ వ్యవహార సంస్థే.

ఈ సమావేశం పూర్తిగా అనధికార పూర్వకమైంది.

ఈ సమావేశానికి భారతీయ ప్రతినిధి వర్గాన్ని పంపే ఏర్పాటును ఇండియా ప్రపంచ వ్యవహార సంస్థ జరుపుతున్నది.

మధ్యప్రాచ్యంలోని బ్రిటిష్ ప్రతినిధుల సమావేశం

లండన్‌లో జులై నెలాఖరున జరగగలదట

లండన్, జూన్ 14—

మధ్య ప్రాచ్యదేశాలలోని బ్రిటిష్ ప్రతినిధులనందరను ఆహ్వానించి జులై నెలాఖరున విదేశాంగమంత్రి బెవిన్ ఇక్కడ ఒక సమావేశం జరపబోతున్నాడని నేడు తెలియవచ్చింది.

ఈ సమావేశంలో క్రిందపేర్కొనబడిన ముఖ్య విషయాలపై సమాలోచనలు జరగగలవు, అనే. (1) 1945 వ సంవత్సరం ఆకారాలు కాలంలో మధ్యప్రాచ్యంలోని బ్రిటిష్ ప్రభుత్వప్రతినిధుల సమావేశంజరిగినపిమ్మట ఆ ప్రాంతంలోని దేశాలలోవచ్చిన ఆర్థిక, రాజకీయ పరిణామాలు; (2) పాలస్తీనా యుద్ధఫలితంగా ఏర్పడిన అరబ్ కాందిశీకుల సమస్య; (3) మధ్య ప్రాచ్యంలోని బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి కార్యాలయాలు జరిపిన కృషి సమీక్ష.

పాటియాలా తూర్పు పంజాబు సంస్థానాల యూనియన్ కాంగ్రెసు కమిటీని రద్దుచేసి దాని స్థానంలో "అడ్‌హాక్" సంఘాన్ని స్థాపించవలసిందిగా మంగళవారంనాడు సామానా జిల్లా కాంగ్రెసు కమిటీ ఒక తీర్మానం చేసింది.

బెర్లిన్ సమస్యపై మరొకసారి రహస్య సమాలోచనలు

మాస్కోతో విషిన్‌స్కీ టెలిఫోన్ సంభాషణ జరిపిన పిమ్మట ఏదో ఒక నిర్ణయం జరగగలదట

పారిస్, జూన్ 14—

బెర్లిన్ సమస్యపై రేపు మరొక రహస్యసమావేశం జరపడానికి, ఇంతవరకు సాగిన చర్చలను గోప్యంగా వుంచడానికి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు నేడు మూడున్నర గంటలవరకు జరిగిన సమాలోచనలలో నిర్ణయించారు.

ఈ మూడున్నర గంటలలోను రెండుగంటలపాటు రష్యన్ విదేశాంగమంత్రి ముష్యూర్ ఆండ్రీ విషిన్‌స్కీ కొత్త ఆదేశాలకోసం మాస్కోకు టెలిఫోన్ చెయ్యడానికే పట్టింది.

నేటి సమావేశంలో ఒకగంటసేపు చర్చలు జరగగానే ముష్యూర్ విషిన్‌స్కీ తన ప్రతినిధులతో హఠాత్తుగా సోవియట్ రాయబార కార్యాలయానికి వెళ్ళిపోగా, ముగ్గురు పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు బెర్లిన్ సమస్యా పరిష్కారానికి ఆదివారంనాటి రహస్య చర్చలలో తాము చేసిన కొత్త ప్రతిపాదనలపై రష్యన్ విదేశాంగ మంత్రిచేసిన ఎదురు ప్రతిపాదనలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

నేటి సమావేశానంతరం సమావేశ వివరాలను గురించి ప్రకటన వెలువడగలదని అనుకొన్నారుగాని, ఏ ప్రకటన చెయ్యకుండా వుండడానికే విదేశాంగమంత్రులు నిర్ణయించుకొన్నారని అధికారవర్గాలవారు అన్నారు.

నేటి సమావేశ ప్రారంభంలో బెర్లిన్‌లోని ఉద్రిక్తపరిస్థితిని సడలించడం విషయమై పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు చేసిన ప్రతిపాదనలకు విషిన్‌స్కీ కొంతవరకు సమాధానమిచ్చాడు.

ఈ సందర్భంలోనే కొత్త సందేహాలు ఉత్పన్నం కావడంతో విషిన్‌స్కీ సోవియట్ రాయబార కార్యాలయానికివెళ్ళి కొత్త ఆదేశాలకై మాస్కోకు టెలిఫోన్ చెయ్యగలగడానికి, సోవియట్ ఎదురు ప్రతిపాదనలపై ఈలోపు బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి విదేశాంగమంత్రులు సంప్రతించుకొనడానికి వీలుగా సమావేశాన్ని వాయిదా వెయ్యడానికి నిర్ణయించబడింది.

విషిన్‌స్కీ, ఆయన సహచరులు వెళ్ళిపోవడంతో వారు సభాస్థలినుంచి కోపంతో వెళ్ళిపోతున్నారని కొందరు శంకించారు.

ఒక బ్రిటిష్ ప్రతినిధి "అదేమీలేదు. అంతా సక్రమంగానే వుంది. వారు మంచి హుషారుగానే వున్నా"రని అన్నాడు.

సమావేశానంతరం అందరు ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంలో ముష్యూర్ షూమన్ చేసిన విందుకు వెళ్లారు.

కమ్యూనిస్టు డిటెన్యూల నిరాహారదీక్ష విరమణ

లక్నో, జూన్ 14—

ఆగ్రాజిల్లా జైయిలులో మే 25 వ తేదీ నుంచి నిరాహార దీక్షను సాగిస్తున్న 18 మంది కమ్యూనిస్టు డిటెన్యూలు నిన్న బేషరతుగా దీక్షను విరమించినట్టు తెలుస్తున్నది.

మేనెలలో అబ్కారీ చట్టం ఉల్లంఘించబడిన కేసులు 1004. నల్లమందు నిషేధ చట్టం అతిక్రమించబడిన కేసులు 7, నల్లమందు త్రాగుడు నిషేధచట్టం ఉల్లంఘించబడిన కేసులు 6 బొంబాయిలో మద్యనిషేధశాఖకు దొరికినవి.

ప్రపంచాహార పరిస్థితి

మిత్రరాజ్యసమితి ఆహార వ్యవసాయసంస్థ సమీక్ష

పారిస్, జూన్ 14—

"ప్రపంచాహారోత్పత్తి నేడు యుద్ధాత్పూర్వమున్నదానితో సమానమే. కాని, ఈ సంవత్సరంలో ఇంకా చాలా నెలలు గడవవలసివున్నది. గనుక ప్రజలు చాలా తక్కువ ఆహారం తీసుకుంటున్నారు." అని మిత్రరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ నేడు ప్రకటించింది. ప్రకటనలోని ముఖ్యాంశాలివి :—

"ప్రపంచంలో, ముఖ్యంగా యూరప్ ఖండంలో గత 12 నెలలుగా ఆహారోత్పత్తి, వినియోగాలు హెచ్చాయి. వివిధ దేశాలు ఆహారవిషయంలో స్వయం పోషకం అవుతుండగా, అమెరికా కర్షకులు చాలా ఆతురత చూపుతున్నారు.

"ఆహారధాన్యాల ఎగుమతి 1948 లో జరిగినట్టు 1930 నుంచి ఎప్పుడు జరగలేదు. చక్కెర యుద్ధాత్పూర్వం వున్న పరిమాణాన్ని అందుకుంది. అదనంగా కూడా వుంటుందేమోనని శంకించవలసివుంది. చక్కెరను తక్కువగా పండించాలని క్యూబా ఆలోచిస్తున్నది.

"దూరప్రాచ్యంలో అధికోత్పత్తి కృషి ఫలించలేదు. మీదు మిక్కిలి అవసరాలు ఎక్కువయాయి. కొన్ని దేశాలలో కూరగాయలు కొంత ఎక్కువగా పండాయి. ఈ దేశాలకు పశ్చిమార్ధగోళంనుంచి బియ్యం మున్నగుధాన్యాలు ఎగుమతి చేయబడుతున్నవి.

"జపాన్‌లో 1948 వరిపంట యుద్ధం ముందు లెక్కలను మాటికి రెండు వంతులు మించింది. కాయధాన్యాలు అధికంగా పండాయి అయినా, జనాభా పెరగడంవల్ల, యుద్ధ కైదీలు తిరిగిరావడంవల్ల రేషన్‌విధానం అమలులో వుండక తప్పిందికాదు.

భారతదేశంలో ఆహార సరఫరా పరిస్థితి గడచిన సంవత్సరం పశ్చిమార్థంలో వర్షాలు లేనందున పరిస్థితి విషమించింది. వచ్చే సంవత్సరం కొంత మార్పువుండవచ్చునని భావిస్తున్నారు.

"సమీప ప్రాచ్యదేశాలలో ఆహార పరిస్థితి 1947 కంటె 1948 లో మేలు.

"కెనడా, యునైటెడ్ స్టేట్స్‌లలో గోదుమ చాలా యెక్కువగా పండింది. మొక్కజొన్న పంటకూడా చాలా యెక్కువే.

ఆస్ట్రేలియాలో గోధుమ పంట బాగా దెబ్బతిన్నది.

ఆహార, వ్యవసాయ సంస్థ వార్షిక సమావేశం ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంలో సోమవారం నాడు ప్రారంభం కాగలదు.

పాకిస్థాన్‌కు రష్యా సుహృద్భావ రాయబారవర్గం

కరాచీ, జూన్ 14—

సోవియట్ రష్యా నుంచి అధికారపూర్వకమైన సుహృద్భావ వాణిజ్య రాయబారవర్గ మొకటి త్వరలో యిక్కడికి రానున్నట్లు తెలుస్తున్నదనీ, ఇందులో మొత్తం అయిదుగురు సభ్యులుండగలరనీ, వారిలో ముగ్గురు ముస్లిములని తెలుస్తున్నదనీకూడా స్థానిక దిన పత్రిక ఒకటి నేడు ప్రకటించింది. (యు. పి. ఐ)

కుష్ఠరోగ నివారణ

మలేరియా, క్షయ వ్యాధులకంటే ముందు జరగాలని రాజకుమారి అమృత్‌కౌర్ హెచ్చరిక

రోం, జూన్ 14—

మిత్రరాజ్యసమితి ప్రపంచారోగ్యసంస్థ ద్వితీయ సమావేశంలో ఇండియా ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ రాజకుమారి అమృత్‌కౌర్ ప్రసంగిస్తూ ప్రపంచారోగ్యోద్యమంలో కుష్ఠరోగనివారణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని అభ్యర్థించింది.

కుష్ఠు కోట్లకొలది ప్రజలనుపొట్టపెట్టుకుంటున్న భయంకర వ్యాధి అనీ ఇది వ్యక్తులను మాత్రమే కాక సంఘాలను కూడా నాశనం చేసేదని ఆమె అన్నది. మలేరియా, క్షయవ్యాధుల నివారణకు ఎంత తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నవో కుష్ఠరోగ నివారణకు కూడా అలాంటి ప్రయత్నాలు జరగాలని ఆమె నొక్కి వక్కాణించింది. క్షయవ్యాధి నివారణ కార్యక్రమం కొనసాగించడానికి డెన్మార్కులో వున్నట్టే, ఆసియా దేశాలకు ఒక దానిని యెన్నుకోవాలని ఆమె సూచించగా 300 మంది ప్రతినిధులు హర్షధ్వానాలు కావించారు.

ప్రజాసామాన్యం ఆరోగ్యపద్ధతుల ననుసరించి జీవించే అవకాశాలు కల్పించాలని ఆమె అన్నది.

ఆరోగ్య ప్రదానాలకోసం సరఫరా చేసే మందుల వ్యయాన్ని ప్రభుత్వాలు భరించాలనే ప్రతిపాదన సరికాదనీ ఆమె ఆక్షేపించింది.

పిదప లంక ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి ఎస్. డబ్లు. ఆర్. డి. బండార నాయకే ప్రసంగిస్తూ, లంకవంటి దరిద్రదేశాలకు ఇతోధికంగా మందుల సరఫరా అత్యవసరమనీ ఇక నాలుగేండ్లలో లంకలో మలేరియా రూపుమాపి పోగలదని, ప్రపంచ శాంతి భద్రతలు ఆశియా మీద, యూరోప్, అమెరికాలమీద ఆధారపడి వుంటవనీ, యుద్ధాన్ని, శాంతిని నిర్ణయించగలిగింది ఆసియాయేనని, ఆయన అన్నాడు.

పాకిస్థాన్ ప్రభుత్వోద్యోగులు వెయ్యిమంది అధికజీతాల నర్థిస్తూ మంగళవారంనాడు ఒక సభ జరిపి, తదనంతరం గవర్నర్ జనరల్ నజీముద్దీన్ వద్దకు రాయబారం వెళ్ళగా, వారిసంగతి ఆలోచించగలనని ఆయన వాగ్దానంచేశాడు.

ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ వివాదం

విమానదాడినిగురించి పరస్పర అధిక్షేపణలు

కాబూల్, జూన్ 14—

ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్‌ల సరిహద్దులో జూన్ 12 వ తేదీన జరిగిన సంఘటనలపై కాబూల్, కరాచీలు పరస్పరం అధిక్షేపణ సందేశాలు పంపుకొనగలవని తెలుస్తున్నది.

ఆఫ్ఘనిస్థాన్ సుంకాలశాఖకు చెందిన ఉద్యోగులపై మొన్న పాకిస్థాన్ విమానాలు దాడి చేసినందుకు నిరసన తెలుపుతూ కరాచీకి కాబూలీ ఒక అధిక్షేపణ సందేశాన్ని, సరిహద్దు గా అతిక్రమించివచ్చి అనాగర్‌లో ఇపీ ఫకీర్ అనుచరులకూ, కలసినందుకు నిరసన తెలుపుతూ కాబూల్‌కు కరాచీ ఒక అధిక్షేపణ సందేశాన్ని పంపించనున్నవని తెలుస్తున్నది.

ఆఫ్ఘనిస్థాన్ సుంకాలశాఖకు చెందిన ఉద్యోగులపై మొన్న పాకిస్థాన్ విమానాలు దాడిచేసినందుకు అధిక్షేపణ సందేశాన్ని అందజేయడానికిగాను నిన్న కాబూల్‌లోని పాకిస్థాన్ రాయబారిని తన కార్యాలయానికి ఆఫ్ఘన్ విదేశాంగమంత్రి పిలిపించినట్లుగా ఆఫ్ఘన్ వార్తాసంస్థ "భక్తర్" ప్రకటించింది.

జూన్ 12 వ తేదీన పాకిస్థాన్ విమానాలు దాడిచేసినట్టు నిన్ననె "ఆంధ్రప్రభ" ప్రచురించింది.

సరిహద్దులు అతిక్రమించి, తమ ప్రాంతాలపై పాకిస్థాన్ విమానాలు దాడి జరిపినందుకు ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగమంత్రి అలీ మహమ్మద్ తీవ్ర అధిక్షేపణ తెలుపుతూ, ఇందుకు తక్షణమే సంజాయిషీ యివ్వవలసిందిగా పాకిస్థాన్ రాయబారిని అడిగినాడని "భక్తర్" వార్తాసంస్థ వివరించింది.

ఇస్లాం సూత్రాలకేమి, మానవధర్మాలకేమి, అంతర్జాతీయ న్యాయశాస్త్రానికేమి, ఇరుపొరుగు రాజ్యాల మధ్య వుండవలసిన స్నేహపూర్వక సంబంధబాంధవ్యాల కేమి, పరస్పర యోగక్షేమాలకేమి ఈ విమానదాడి పూర్తిగా విరుద్ధమైనదని పాకిస్థాన్ రాయబారిని ఆఫ్ఘన్ విదేశాంగమంత్రి హెచ్చరించినాడనికూడా ఈ వార్తలో కలదు.

ఈ చర్యపట్ల నిరసన తెలుపుతూ పాకిస్థాన్ రాయబారి కార్యాలయానికి వ్రాతపూర్వకంగా ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం ఒక అధిక్షేపణ సందేశాన్ని పంపగలదని కూడా "భక్తర్" వార్తాసంస్థపేర్కొన్నది.

పాకిస్థాన్ సామ్రాజ్యవిస్తరణ వాంఛకు ఆఫ్ఘన్ స్వాతంత్ర్య వాంఛ ప్రతిబంధకం కావడంచేత ఆఫ్ఘనిస్థాన్ పట్ల పాకిస్థాన్ మాత్సర్యం వహించిందని, తన దుష్ట లక్ష్యాల సాధనకై యోచిసినంతవరకు అది కృషిచేయగలదని వివరిస్తున్న ఒక ప్రకటన కాబూల్‌పత్రిక "ఇస్లాహ్"లో ప్రచురించబడింది

పాకిస్థాన్ అధిక్షేపణ

కరాచీ, జూన్ 14—

సరిహద్దులను అతిక్రమించివచ్చి 'అనాగర్'లోని ఇపీ ఫకీర్ అనుచరులతో ఆఫ్ఘనిస్థాన్ సుంకాల శాఖాధ్యోగులు చేయి కలిపినందుకు త్వరలోనే ఆఫ్ఘనిస్థాన్‌కు ఒక అధిక్షేపణ సందేశాన్ని పాకిస్థాన్ పంపించగలదని పాకిస్థాన్ అసోసియేటెడ్ ప్రెస్ తెలుపుతున్నది.

సరిహద్దుకు ఈవలనే, అనగా ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని పాకిస్థాన్ భూభాగంలోనే ఈ సంఘటన జరిగిందని పాకిస్థాన్ దేశరక్షణ శాఖకు చెందిన ఒక ప్రతినిధి అన్నట్టుగా పాకిస్థాన్ అసోసియేటెడ్ ప్రెస్ తెలుపుతున్నది.

ఈ విషయమై పాకిస్థాన్ సైనికదళానికి చెందిన వైమానికశాఖ విచారణ జరిపిందని, సరిహద్దుకు ఈవలగల పాకిస్థాన్ భూభాగంలో చేరివున్న వారే పాకిస్థాన్ విమానంపై కాల్పులుచేసినారని ఆ విచారణలో ధృవపడిందనికూడా ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

ఆఫ్ఘనిస్థాన్ ప్రాంతంలోని స్థావరమైన మొగలాజీ పైనగాని, తదితర ప్రాంతాలపైనగాని పాకిస్థాన్ విమానాలు దాడిచేయలేదనికూడా ఆయన ఖండించాడు.

కలకత్తాలో మంత్రులపై అత్యాచారం: పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ సభలో జరిగిన దుర్ఘటన

నూతనాధ్యక్షుడుగా సురేంద్రమోహన్ ఘోష్ ఎన్నిక

కలకత్తా, జూన్ 14—

డాక్టర్ సురేంద్రచంద్ర బెనర్జీ అధ్యక్షతనవున్న ప్రస్తుత పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కార్యవర్గం తొలగించబడింది. దాని స్థానంలో శ్రీ సురేంద్రమోహన్ ఘోష్ (యుగాంతర్‌పక్షం) అధ్యక్షునుగాను, శ్రీ చారుచంద్ర భండార్ (ఖాదీపక్ష) కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు. నూతన కార్యవర్గాన్ని అధ్యక్షుడు క్రమంగా నియమిస్తాడు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని పునర్నిర్మాణం చేయాలని 107 మంది సభ్యులు చేసిన అభ్యర్థనను పరిశీలించడానికి నేటి మధ్యాహ్నం జరిగిన పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ సమావేశంలో మూడుగంటలపాటు అతితీవ్రమైన చర్చలు జరిగాయి. సమావేశం వెలుపల దౌర్జన్య కృత్యాలు కూడా జరపబడ్డాయి.

ప్రముఖ కాంగ్రెస్ వాదులపై దౌర్జన్యం జరుగకుండా నివారించడానికి సాయుధ పోలీసులను రప్పించవలసి వచ్చింది. పశ్చిమ బెంగాల్ మంత్రులు శ్రీ నీహారేందుదత్ మజుందార్, శ్రీ పి. సి. సేన్, శ్రీ ఎన్. బి. మైటీ శ్రీ కె. బి. ముఖర్జీ— ఈ నలుగురిని ప్రజలు పైబడి కొట్టారు. రెండుటపాకాయలు కూడా ప్రేల్చబడినవి.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పదవీ భ్రష్టుడైన అధ్యక్షుడు డాక్టర్ సురేంద్రచంద్ర బెనర్జీ ప్రస్తుతం జెనీవాలో ప్రపంచ కార్మిక సంస్థ సమావేశంలో పాల్గొంటున్నాడు.

కాంగ్రెస్ సమైక్యం నిమిత్తం సభ్యులు తమ విభేదాలను తొలగించుకోవాలనీ, రాష్ట్రంలో తలయెత్తుతున్న అభివృద్ధి నిరోధకశక్తులను అణచివేయడం కోసం కాంగ్రెస్‌వారందరు ఐకమత్యంతో మెలగాలని, ఈఐకమత్యం ముఖ్యంగా, దక్షిణ కలకత్తా ఎన్నికల భావి ఫలితం దృష్ట్యా అత్యవసరమనీ, (అప్పటికి శ్రీ శరత్‌చంద్రబోస్ విజయవార్త ఇంకా ప్రకటించబడలేదు), కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు సలహా యిచ్చినట్టు తెలుస్తున్నది. కాంగ్రెసు సభ్యులు తమ స్వీయలాభాలకోసం ప్రాకులాడితే, కాంగ్రెస్ సంస్థ వుండదని ఆయన హెచ్చరించాడట.

శ్రీ కళా వెంకటరావుగారి అభ్యర్థనను శ్రీ సురేంద్ర మోహన్ ఘోష్ సమర్థించాడు. కాని, అత్యధిక సంఖ్యాకులు దీని నప్పలేదు.

శ్రీ సురేంద్రమోహన్ ఘోష్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడాలని డాక్టర్ పి. సి. ఘోష్, శ్రీ కాళీపాద ముఖర్జీ, శ్రీ పి. సి. సేన్, శ్రీ అతుల్యఘోష్ డాక్టర్ ప్రతాప్‌చంద్ర మహా మున్నగు తొమ్మిదిమందిలో సంప్రతించిన మీదట అధ్యక్షుడు నూతన కార్యవర్గాన్ని నియమించాలని రాజీమార్గం సూచించబడింది. దీనికి అత్యధిక సంఖ్యాకులు అంగీకరించనందున వీటో తీసుకోబడింది.

శ్రీ కళా వెంకటరావుగారు నేటిరాత్రి ఢిల్లీకి బయలుదేరారు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవెల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్లై వీధి, తెప్పకుళం. P. O.

బెర్లిన్ రైలు కార్మికుల సమ్మె

కొనసాగించడానికే మెజారిటీ నిర్ణయం

బెర్లిన్, జూన్ 14—

25 రోజులుగా సమ్మె చేస్తున్న పశ్చిమ బెర్లిన్ రైలు కార్మికులు సమ్మెను కొనసాగించడానికే అత్యధికమైన మెజారిటీతో నిర్ణయించారు. సమ్మెను విరమించవలసినదిగా బ్రిటిష్ సేనాని రేడియోలో విజ్ఞాపన చేసినప్పటికీ వీరు వినలేదు.

సమ్మెను కొనసాగించవలసినదిగా 12,626 మంది విరమించవలసినదిగా 2085 మంది వోటు వేశారు. సమ్మె చేస్తున్న 15,000 మంది కార్మికులలోను నూరింట 95 మంది వంతున వోటు వేశారు.

సమ్మె కొనసాగించడానికి జరిగిన నిర్ణయం ఫలితంగా పశ్చిమ జర్మనీనుంచి పశ్చిమ బెర్లిన్‌కు రావలసిన 30 గూడ్సుబండ్లు తూర్పు బెర్లిన్ సరిహద్దులోనే వుండిపోతాయి.

పశ్చిమ బెర్లిన్ ప్రజలు విమానాలద్వారాను, నావలమీదుగాను వచ్చే సరఫరాలపైనే ఆధారపడవలసివుంటారు.

సమ్మెదారుల యూనియన్ అధ్యక్షుడు హేర్ హీన్స్ బ్రాక్ట్ ఒక ప్రకటన చేస్తూ సమ్మె చేస్తున్న వారి విషయమై రష్యనులు సూచించిన హామీలు చాలినంతగా లేవు కనకనే సమ్మె కొనసాగుతున్న దన్నాడు.

అమెరికన్ సేనాని జనరల్ హౌలీ చేసిన రాజీ ప్రతిపాదనలను రష్యన్ అధికారులు పమర్శించారన్న వార్త నిజం కాదని సోవియెట్ అధికారపత్రిక "తగ్లిషీ రుండోషా" వ్రాసిన సంపాదకీయ వ్యాసమే ఈ సమ్మె కొనసాగించవలసినదిగా కార్మికులు వోటు చెయ్యడానికి విశేషంగా కారణమైందని పశ్చిమ యూరోపియన్ రాజ్యాల పరిశీలకులు తలపోస్తున్నారు.

హిరోషిమా ఉక్కు కర్మాగారంలో కార్మికుల బైఠాయింపు సమ్మె

పోలీసులతో సంఘర్షణలో 100 మందికి గాయాలు

టోకియో, జూన్ 15—

హిరోషిమా నగరంలో జపానీస్ స్టీల్ కంపెనీలో 20 వేలమంది కార్మికులు సమ్మె చేశారు. వీరందరు కర్మాగారం ముందర గుమిగూడడంతో వారిని చెదరగొట్టడంకోసం పోలీసులు చెయ్యి చేసుకోవలసివచ్చింది. ఈ ఘర్షణలో 20 మంది గాయపడ్డారు.

అనేక వేల మంది సమ్మెదారులు నగరంలోని సామ్యవాది సభ్యులతోసహా ఫ్యాక్టరీలోకి చొరబడి బైఠాయింపు సమ్మె చేశారు. పోలీసులు నిన్న రాత్రి బాహాబాహీ యుద్ధం చేసి ఈ ఫ్యాక్టరీని ఆక్రమించుకున్నారు.

దాదాపు రెండువేలమంది పోలీసులు, మూడు వేలమంది ఉక్కు కార్మికులతో గతరాత్రి హోరాహోరీగా పోరాడవలసివచ్చింది. ఈ ఘర్షణలో 30 మంది పోలీసులు 80 మంది కార్మికులు గాయపడ్డారు.

30 మంది సమ్మెదారులు అరెస్టు చెయ్యబడ్డారు

యుద్ధానంతర పరిహారాల క్రింద ఫ్యాక్టరీని సైతం విదేశాలకు తరలించి వేయడానికి ఏర్పాట్లు చేయబడింది.

ఫ్యాక్టరీ యజమానులు వ్యయకర్తన కార్యక్రమం క్రింద 622 మంది కార్మికులను పదవినుంచి తొలగించడంతో ఈ అల్లరి ప్రారంభమైంది.

కార్మికులు తమ అసమ్మతిని తెలియపరచినప్పుడు లోపలికి రావద్దని కంపెనీ కార్యవర్గం వారిని నిషేధించింది. అంతట వేయిమంది సానుభూతిపరులతో కలిసి కార్మికులు లోపలికి చొరబడి బైఠాయింపు సమ్మె చేశారు.

ప్లెబిసైట్‌లో పాకిస్తాన్‌కు ప్రమేయంలేదు

పండిట్ మోతీరాం హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 15—

భారత రాజ్యాంగ పరిషత్తులో కాశ్మీర్‌కు ప్రాతినిధ్యం యిచ్చినందుకు ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారని పండిట్ మోతీరాం (రాజ్యాంగ పరిషత్తులో కాశ్మీర్ ప్రతినిధి) ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. షేక్ అబ్దుల్లా నాయకత్వాన కాశ్మీర్ ప్రజలు ఇండియానుంచి వేరుపడడానికి ఎన్నటికీ అంగీకరించరని ఆయన పేర్కొన్నాడు. కాశ్మీర్ సంస్థానం శాశ్వతంగా ఇండియాలో చేరిపోయిందని, ప్లెబిసైట్ ప్రశ్న ఇండియా కాశ్మీర్‌లకు సంబంధించినదేకాని పాకిస్తాన్‌కు ఏమీ ప్రమేయం లేదని ఆయన స్పష్టపరిచాడు.

ఎస్. ఎస్. ఎల్. సి. అక్టోబర్ పరీక్షలు

మద్రాసు, జూన్ 15—

1949 మార్చిలోను, అంతకు ముందు సంవత్సరాలలోను ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలలో తప్పిన విద్యార్థుల సౌకర్యార్థం తిరిగి పరీక్షలు అక్టోబర్ 5 వ తేదీ బుధవారంనుంచి ప్రారంభమౌతాయి.

మద్రాసు, జూన్ 15—

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ నేటి మధ్యాహ్నం మరల సమావేశమైన సందర్భంలో ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మోటారు బండ్ల పన్నుల సవరణ బిల్లును ప్రతిపాదించారు. ఈ బిల్లు వల్ల వచ్చే రాబడి ఒక కోటి రూపాయలకు మించి వుంటుందని ఆయన అన్నారు.

ఈ బిల్లుపై ఇంకా చర్చ జరుగుతున్నది.

"బర్మా ప్రభుత్వం గండం గడిచి గట్టెక్కినట్టే": ప్రధాని థాకిన్ నూ ప్రకటన

విదేశదండయాత్రల ముప్పు ఎదుర్కొనడానికి సమష్టి లక్ష్యాలుగల రాజ్యాలతో ఆర్థిక, రక్షణ ఒడంబడికలు జరగనున్నవని కూడా పార్లమెంట్‌లో ప్రసంగం

రంగూన్, జూన్ 14—

సమష్టి ప్రయోజనాలుగల రాజ్యాలతో పరస్పర యోగక్షేమదాయకములైన ఆర్థిక, రక్షణ ఒడంబడికలను చేసుకొనడం విషయమై బర్మా ప్రభుత్వం 'సర్వవిధాల' యోచిస్తున్నదని ప్రధాని థాకిన్ నూ నేడు పార్లమెంటులో పేర్కొన్నాడు.

దేశంలోని విప్లవాన్ని అణచివేయడమేగాకుండా, విదేశాలనుండి సంభవించదగు దండయాత్ర ప్రమాదంనుంచి బర్మాను కాపాడుకొనడానికి అవసరమైన సన్నాహాలనుకూడా ప్రభుత్వం చేస్తున్నదని థాకిన్ నూ ఉద్ఘాటించాడు.

బర్మీస్ ప్రభుత్వం తన్నెదుర్కొన్న గండాన్ని గడిచి గట్టెక్కినట్లే విశ్వసిస్తున్నానని కూడా బర్మీస్ ప్రధాని అన్నాడు.

థాకిన్ నూ ఇంకా ఈవిధంగా అన్నాడు:

"బర్మా స్వతంత్ర రాజ్యంగా అవతరించి ఏడాది గడిచినప్పటికీ, అవసరమైన సమయంలో ఆధారపడడానికి మనకు ఏ ఆర్థిక ఒడంబడికగాని, రక్షణ ఒడంబడికగాని లేదు. నియతిలేకుండా మనం ఇదే పరిస్థితిలో కాలం గడపడం కష్టసాధ్యమని స్పష్టపడుతున్నది. మనతోపాటు సమష్టి ప్రయోజనాలుగల రాజ్యాలతో రక్షణ విషయంలో నేమి, ఆర్థికంగా నేమి పరస్పర యోగక్షేమదాయకములైన ఒడంబడికలనో, ఏర్పాటులనో చేసుకొనవలసిన సమయం ఆసన్నమయిందని చెప్పకతీరదు.

భారీ యంత్రాలను, నిపుణులైన పనివారిని, అనుభవజ్ఞులైన కార్యనిర్వాహకులను పంపి దేశంలో పారిశ్రామాభివృద్ధికి తోడ్పడవలసినదిగా తనతో మైత్రిగల రాజ్యాలను కోరడానికికూడా బర్మా ప్రభుత్వం సంకల్పించుకొన్నది.

కామన్వెల్త్ రాజ్యాల కృతజ్ఞత

ప్రభుత్వం అతి క్లిష్టపరిస్థితుల నెదుర్కొంటున్న సమయంలో, దేశంలో సత్వరంగా శాంతిభద్రతలు నెలకొల్పగలగడానికి, ప్రజాస్వామిక ప్రభుత్వ పరిరక్షణకు మనకు అవసరమైన సాధనసంపత్తిని నైతిక ప్రోద్బలాన్ని ఇవ్వడం కోసం చేతులుకలిపిన ప్రజాస్వామిక రాజ్యాలు ఇండియా, పాకిస్తాన్, సింహళం, బ్రిటన్‌లకు నేను మనఃపూర్వక కృతజ్ఞతాభివందనలను తెలియజేయుచున్నాను.

"ఇక దేశంలో చెలరేగుతున్న కల్లోలంమాట. ఈ సందర్భంలో బర్మా గండం గడిచి గట్టెక్కిందనే చెప్పవచ్చు. మనకందరకుకూడా అతి తీవ్రమైన ఆవేదనను, ఆందోళనను కలిగించిన ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాలనాటి గడ్డురోజులు తిరిగి రావనే నేను విశ్వసిస్తున్నాను.

"దేశంలో ఇప్పుడు సంఘర్షణలు సాగుతున్నది. ప్రభుత్వానికి, విప్లవకారులకుకాక ప్రజాస్వామిక పరిపాలనలో విశ్వాసం కలవారికి, ఖడ్గ బలంలోనే ముక్తికలదని నమ్మేవారికి మధ్యనే జరుగుతూవుంది.

"పోరు విరమించి రాజ్యాంగ సమ్మతములైన విధానాలద్వారానే తమ లక్ష్యాలకోసం కృషిచేసుకోవలసినదిగా విప్లవకారులకు విజ్ఞాపన చేస్తున్నాను. ప్రస్తుత పరిస్థితిలో ఏ పక్షానికైనా బలప్రయోగం మూలంగా రాజకీయాధికారాన్ని కైవసం చేసుకొనలేకపోవడం నిశ్చయమని చెప్పకతీరదు.

"వాదానికిగాని, ప్రేమాభిమానాలకుగాని లొంగరని తెలిసినప్పటికీ కమ్యూనిస్టులను ఉద్దేశించికూడా నేను ఈ వినతిచేస్తున్నాను. కరెన్‌లు, బర్మనులు ఒకరు లేనిదే ఒకరు జీవించలేరు కనక బర్మనులతో చేతులు కలపవలసినదిగా కరెన్‌లనుకూడా కోరుతున్నాను.

విదేశాల పెట్టుబడి ఆవశ్యకత

ప్రభుత్వ విదేశాంగ విధానంపై పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన ఒక ప్రకటనలో విదేశాల పెట్టుబడి సహాయాన్ని గురించి థాకిన్ నూ ఈవిధంగా పేర్కొన్నాడు;

"దేశంలోని ఖనిజసంపదలను అభివృద్ధిచెయ్యవలసిన అవసరం ఇప్పుడెంతైనా వుంది. విదేశాలు బర్మాలో ఈ సందర్భాన సుమారు 200 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టవలసివుంటుందనుకొంటాను. ఈ ఖనిజసంపదలు సక్రమంగా అభివృద్ధిచెయ్యబడితే ఈ మొత్తాన్ని బర్మా 10 లేక 15 సంవత్సరాలలో తిరిగి చెల్లించగలదు.

"విదేశాల పెట్టుబడి సహాయం లభించగలదా అన్నది ఒక ప్రశ్న; ప్రస్తుత పరిస్థితిలో అది సంభవసాధ్యం కాకపోయినప్పటికీ బర్మాను ప్రజాస్వామిక రాజ్యంగా నిలపవలసిన అవసరం దృష్ట్యా అగ్రరాజ్యాలకు ఈవిషయం నచ్చచెప్పవచ్చు.

"విదేశాలు పెట్టుబడి పెడితే లాభంమాట ఎలావున్నా అసలైనా పోకుండా చూచుకోవడం సహజం. కమ్యూనిజం దేశాన్ని దిగమ్రింగితే ఈ పెట్టుబడుల విషయమై విదేశాలకు ఆందోళన కలుగుతుంది. ఈ పరిస్థితి సంభవించకపోయినప్పటికీ, ఇట్టి విషయాలపై చర్చ జరిగినపుడు కీడు మేలు కూడా ఎంచాలి.

"దేశంలోని వివిధ ముఖ్యప్రణాళికలను మనం స్వయంగా నిర్వహించుకోగలగడానికి విదేశాల నుంచి ద్రవ్యాన్ని ఋణరూపంలో పొందడమే యుక్తమనుకొంటాను. దేశం ఆర్థిక వ్యవస్థతో ప్రత్యక్ష సంబంధం పెట్టుకొననేరని ప్రయివేటు పరిశ్రమల విషయంలో "పెట్టుబడి"గా గుర్తించడమే మంచిదని నా అభిప్రాయం.

కరెన్‌లచే స్వంతకరెన్సీ చెలామణి

తాము వశపరుచుకున్న ప్రదేశాలలో కరెన్‌లు స్వంత కరెన్సీ నోట్లను చెలామణిలో పెడుతున్నారని ఇక్కడ వదంతిగా వుంది.

ఈ కరెన్సీ నోట్లు 5 రూపాయలకు, 10 రూపాయలకు విడుదల చెయ్యబడ్డాయట విడుదల చెయ్యబడ్డ నోట్ల విలువ ఇంతవరకు లక్ష రూపాయలకు మించి వున్నదట.

మాదిన్ జిల్లాలో కరెన్ విప్లవకారులు ఒక రెడ్‌క్రాస్ దళాన్ని ఏర్పాటుచేశారని కూడా మరొక వార్త తెల్పుతున్నది.

ఎగువ బర్మాలో వైట్‌బాండ్ విప్లవకారుల దారి దోపిడీలు

రంగూన్, జూన్ 14—

మాదిన్ జిల్లాలో విప్లవకారుల ఆధీనంలోని రెండు గ్రామాలపై ప్రభుత్వ సైనికులు ముట్టడి జరిపి, 14 గురు కరెన్‌లను హతమార్చారని బర్మా సైనిక కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

మాదిన్‌కు పశ్చిమంగా బాస్సీన్ జిల్లాలో ప్రభుత్వ సైనికులకు, విప్లవకారులకు మధ్య స్వల్పంగా సంఘర్షణలు జరిగినవని ఈ ప్రకటన పేర్కొంటున్నది.

విప్లవకారులు మాండలే - లాషియో రైలు మార్గంలో ఒక రైలును ఆపుచేసి ఇంజన్ భాగాలను దోచుకొన్నారనీ, ఇదే ప్రాంతంలోగల సెట్క్యున్ రైలుస్టేషన్‌పైకూడా ముట్టడి జరిపారనీ ఈ ప్రకటన సూచిస్తున్నది.

ఎగువ బర్మాలో మాండలేకు ఉత్తరంగా 180 మైళ్ళ దూరంలోని కాథా పట్టణాన్ని వైట్ బాండ్ విప్లవకారులు వశపరుచుకొనడానికి యత్నించిన సందర్భంలో ప్రభుత్వ సైనికదళాలు అధికంగా నష్టం కలిగించినవని బర్మీస్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

మరణించినవారిని అక్కడనే వదిలివేసి విప్లవకారులు పలాయనం చిత్తగించారని, కాథాకు దక్షిణంగా ష్వెబో జిల్లాలో ప్రభుత్వబలాలు చుట్టివేతచర్యలను సాగిస్తున్నవనీ కూడా బర్మా రేడియో ప్రకటించింది.

కొలంబో జైలులో గుప్త ఆయుధాల జప్తు

ఖైదీలను తప్పించడానికి జరిగిన యత్న వైఫల్యం

కొలంబో, జూన్ 15—

కొలంబోలోని వెలికాడే జైలు గదులలో నేటి ఉదయం తోటాలతోవున్న రివాల్వర్లు, డైనమైట్ పట్టుబడడంతో వెంటనే సాయుధులైన పోలీసు దళాలు జైలు కావలాకు తరలించబడ్డాయి

జైలు ఆవరణకు వెలుపల వేచివున్న ఒక మోటారు కారులో విసురుడు బాంబులుకూడా పట్టుబడ్డాయి.

జైలు నుంచి ఖైదీలను తప్పించడానికి పెద్ద ప్రయత్నం జరిగిందని అధికారులు విశ్వసిస్తున్నారు. జైలుచుట్టూ దిట్టమైన సాయుధ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

మూడీ బర్తరఫ్‌కై ఆందోళన

లియాకత్ ఆలీ వద్దకు పశ్చిమ పంజాబ్ విద్యార్థుల రాయబారం

రావల్పిండి, జూన్ 14—

పశ్చిమ పంజాబ్ ముస్లిం విద్యార్థుల ఫెడరేషన్ ప్రతినిధివర్గం నేడు పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్‌ను కలుసుకొని పంజాబ్ గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ మూడీని పదవి నుంచి తొలగించి ఆ స్థానంలో ఒక పాకిస్తాన్ పౌరుని నియోగించవలసిందిగా కోరుతూ ఆయనకు ఒక మెమొరాండంను సమర్పించారు.

కరాచీలో జరపదల్చుకున్న ఇస్లాం రాజ్యాల మహాసభతోపాటు ఇస్లాం రాజ్యాల విద్యార్థుల మహాసభను జరిపించడానికి తగు ఏర్పాటులను చేయించవలసిందనికూడా విద్యార్థులు తమ మెమొరాండంలో ప్రధానిని కోరారు.

శ్రీ శంకర్‌రావ్‌దేవ్‌తో కేరళ కాంగ్రెస్ నాయకుల ఇష్టాగోష్ఠి చర్చలు

మద్రాసు, జూన్ 15—

శ్రీ శంకర్‌రావ్‌దేవ్ ఆహ్వానంపై కేరళ కాంగ్రెస్ నాయకుల ప్రతినిధివర్గం ఆయనను జూన్ 16 వ తేదీని కలుసుకొని సంభాషణలు జరపగలరని తెలుస్తున్నది.

కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కేలప్పన్, కేరళ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ కె. ఎ. దామోదరమీనన్ నేడు శ్రీ శంకర్‌రావ్‌దేవ్‌ను కలుసుకొని ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు.

కాశ్మీర్‌లో దుండగీండ్ర అత్యాచారాలు

మౌల్వీ కబీర్‌షా వివరణ

శ్రీనగర్, జూన్ 14—

ప్రధాని షేక్‌అబ్దుల్లా దర్శనంకోసం తౌబల్ యిలాకానుంచి శ్రీనగర్‌వచ్చిన 90 ఏండ్లవృద్ధుడు మౌల్వీ పీర్‌షా నేడు పత్రికా విలేఖరులతో తన ప్రాంతంలో దుండగీండ్రు జరిపిన అత్యాచారాలను వివరించాడు. మొట్టమొదటగా గిల్గిత్‌నుంచి దుండగీండ్రు స్థానిక పాకిస్తాన్ సేనాని హుస్సేన్‌ఖాన్ నాయకత్వాన గురెజ్ తాలూకాపై దాడి చేశారని ఆయన చెప్పాడు. పిమ్మట వరానులు, చిత్రాలులో దాడిచేశారని వీరందరికి మేజర్ ఐహ్‌సానుద్దీన్ నాయకత్వం వహించాడని అన్నాడు. ఆక్రమణ కాలంలో గ్రామస్థులు చిత్రహింసలకు గురి అయినారని, ఆస్తులు దోచుకోబడినవని, స్త్రీలు సమూహంగా మానభంగానికి గురిఅయినారని వివరించారు. భారత విమానాల దాడుల ఫలితంగా దుండగీండ్రు అచ్చటినుంచి పారిపోతూ చీపురుపుల్లయినా మిగల్చకుండా దోచుకుపోయారని చెప్పాడు.

తమకు విముక్తి కలిగించడమే కాక ప్రజల క్షేమాన్ని పాటిస్తున్న భారత సైనికులను అభినందించారు. ఆహారం, దివ్య మున్నగు విషయాలలో కాశ్మీర్ ప్రభుత్వం చేస్తున్న సహాయానికి సంతృప్తి ప్రకటిస్తూ కిషన్ గంగానదికి ఉత్తరతీరంలో గల యావత్తు ప్రాంతం భవిష్యత్తు కాశ్మీర్, ఇండియాలపైనే ఆధారపడివున్నదని అన్నాడు.

ప్లెబిసైట్ ఒక్కటే పరిష్కారమార్గం

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ ప్రధాని ప్రసంగం

రావల్పిండి, జూన్ 14—

నేడిచ్చట జరిగిన శరణార్థుల సభలో పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రసంగిస్తూ కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కరించడానికి ప్లెబిసైట్ ఒక్కటే మార్గమని పేర్కొన్నాడు. పాకిస్తాన్‌వలె ఇండియా కూడా కాశ్మీర్ ఒడంబడికను చిత్తశుద్ధితో బలపరచి నిష్పక్షపాతమైన ప్లెబిసైట్ ద్వారా ఈ సమస్య పరిష్కారం కావడానికి తోడ్పడుతుందని ఆశించాడు.

కాశ్మీర్ ప్రజలకు ప్రభుత్వానికి విశ్రాంతి వుండదన్నారు. తమ వాంఛకు భిన్నంగా కాశ్మీర్ ప్రజలు హిందూ ఇండియాకు బానిసలుగా వుండటానికి పాకిస్తాన్ ఎన్నడూ అంగీకరించదని ఆయన పేర్కొన్నాడు

రాజ్యాంగపరిషత్తులో కాశ్మీర్ సభ్యులు

నేడే ఢిల్లీకి పయనం

శ్రీనగర్, జూన్ 14—

భారత రాజ్యాంగపరిషత్తుకు కాశ్మీర్ ప్రతినిధులుగా ఎంపికోబడిన కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా, రెవిన్యూమంత్రి మీర్జా అఫ్జల్‌బేగ్, జాతీయ మహాసభ కార్యదర్శి మౌలానాసయీద్, ఉదంపూర్‌జిల్లా జాతీయ మహాసభ కార్యదర్శి పండిట్ మోతీరాం రేపు ఢిల్లీకి బయలుదేరుతున్నారు.

కాశ్మీర్ కమిషన్‌కు ఎక్కువ అధికారాలు కావాలట

ఈ సమస్యను తిరిగి భద్రతా సంఘానికి నివేదించి కొత్త సూచనలకోసం వేచివుండడమే మంచిదని కాశ్మీర్ కమిషన్‌తో సంబంధంకల కొన్నివర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అన్ని ప్రయత్నాలు విఫలమైనాక, అవసరమైతే ప్లెబిసైట్‌ద్వారానే కాక, ఆదరణయోగ్యమైన యితర మార్గాలద్వారాకూడా ఈ సమస్యను పరిష్కరించడానికి కమిషన్‌కు అధికారం యివ్వాలనికూడా భద్రతాసంఘాన్ని కోరాలని వీరు అంటున్నారు.

రెండు మూడు రోజులలో డాక్టర్ లోజానో శ్రీనగర్‌కు తిరిగి వెళ్ళేలోగా ఈ విషయమై సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌తో మరికొన్ని సంభాషణలు సాగించవచ్చునని తెలుస్తున్నది.

పాకిస్తాన్‌నాయకుల ఉపన్యాసాలు

వాయవ్య సరిహద్దు రాష్ట్రప్రధాని ఖాన్ అబ్దుర్ కయూంఖాన్ నిన్న కోహాట్‌లో ఉపన్యసిస్తూ కాశ్మీర్ సమస్యనుగురించి ఇండియా తానుచేసిన వాగ్దానాలనుంచి తప్పించుకోడానికి గట్టిగా ప్రయత్నిస్తున్నదని పేర్కొన్నాడు. ఆయన మాటలప్రకారం న్యాయమైన పరిష్కారానికి ఇండియా అంగీకరిస్తుందని సభావించామని, కాని ఈ మధ్య కొన్ని వారాలనుంచి ఇండియా వైఖరి బొత్తిగా మారిపోయిందని ఆయన అన్నాడు. ఈ మార్పుకు అనుగుణంగానే పండిట్ నెహ్రూ, ఇతర భారతనాయకులు తమ ఉపన్యాసాలలో దృఢవైఖరిని అవలంబిస్తున్నారని ఆయన పేర్కొన్నాడు.

పాకిస్తాన్ రహదారులశాఖా మంత్రి సర్దార్ అబ్దుల్ రాబ్ నిష్తార్ నిన్న ముజఫరాబాదులో ఉపన్యసిస్తూ, కాశ్మీర్ సమస్యపట్ల ఇండియా వైఖరి అక్రమంగా వున్నదని నిందించాడు. ఎట్టి పరిస్థితులు సంభవించినా పాకిస్తాన్ కాశ్మీర్ ముస్లింలకు అండగా నిలుస్తుందని హామీయిచ్చాడు. కొన్ని ప్రాతిపదిక సిద్ధాంతాలను ఇండియా అంగీకరిస్తే ఈ సమస్య తేలికగానే పరిష్కారం చేయవచ్చునన్నాడు.

శరణార్థుల ఆస్తిపాస్తులు

ఇండియా, పాకిస్తాన్ మంత్రుల సమావేశం

కరాచీ, జూన్ 14—

శరణార్థుల ఆస్తిపాస్తుల సమస్యనుగురించి జూన్ 24 వ తేదీన ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలతరఫున ఉభయదేశాల మంత్రులు సమావేశమై చర్చ జరుపగలరని తెలుస్తున్నది.

కలకత్తా ఎన్నికలలో గూండా చర్యలు

తనకు జరిగిన అవమానాన్ని గురించి శ్రీమతి కృపలానీ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 13—

దక్షిణ కలకత్తా ఎన్నికల సందర్భంగా నిన్న జరిగిన సంఘటనను గురించి నేడు ఇక్కడికి వచ్చిన శ్రీమతి సుచేతా కృపలానీ క్రిందివిధంగా ప్రకటన చేసింది:—

"కాంగ్రెస్ ప్రత్యర్థులనుంచి నాకు కలిగిన అవమానంగురించి వివరించి చెప్పడం అభిలషణీయం కాకపోయినప్పటికీ, ఎన్నికలలో నిజంగా ఏమి జరిగిందో ప్రజలూ, ప్రభుత్వమూ తెలుసుకొనడం మాత్రం అవసరం.

"అశుతోష్ కాలేజి పోలింగ్‌స్టేషన్‌లో జరిగిన ఏర్పాట్లను చూడడంకోసం కాంగ్రెస్‌వారు నన్ను ఆహ్వానించగా వెళ్లాను. పోలింగ్‌స్టేషన్ చుట్టూ కాంగ్రెస్ అభ్యర్థికి ప్రతికూలురైన గూండాలు మూగివున్నట్లు నేనక్కడికి వెళ్ళగానే తెలిసింది. శరత్ చంద్రబోసుకు వోటు చేయవలసిందిగా వారు ఓటర్లను నిర్బంధించడం చూశాను.

"రక్తానికి బదులు రక్తం" మున్నగు నినాదాలు వారు చేయడం విన్నాను. నేను వెంటనే కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయానికి వెళ్ళి అశుతోష్ కాలేజీ ఎన్నికలలో సహాయం చెయ్యడంకోసం ఒక మోటార్ ట్రక్కుతోపాటు వాలంటీర్లను పంపించాను. నేను శ్రీమతి రేణుకారాయ్, శ్రీమతి దాస్, (దేశబంధు చిత్తరంజన్‌దాస్ కోడలు,) కుమారి దాస్ (చిత్తరంజన్‌దాస్ మనుమరాలు) గారలతో సహా తిరిగి పోలింగ్ స్టేషనుకు వచ్చాను. దీనితో శరత్ బాబు పక్షం వారు రెచ్చిపోయారు. నా సమక్షంలో వోటర్లను నిర్బంధించలేమని వారు భయపడ్డారు. నేను వారిద్దరితోపాటు పోలింగ్ స్టేషన్‌లోకి వెళ్లకుండగా నన్ను కొందరు గుర్తుపట్టి "స్త్రీలను చంపిన మంత్రివర్గాన్ని బలపరుస్తున్నావని" నన్ను తిట్టడం ప్రారంభించారు. 'బెంగాలునుంచి వెళ్ళిపో' అని "నవఖాళీకి బయలుదేరు" అని "సిగ్గు, సిగ్గు" అని రకరకాలుగా అరవడం ప్రారంభించారు. ఇంతేకాక బండ బూతులు తిట్టారు. నన్ను ఏ విధంగానైనా పోలింగ్ స్టేషన్ నుంచి వెళ్ళగొట్టడానికి నిశ్చయించుకున్నారు.

"నేను ఏర్పాట్లన్నీ ముగించుకొని పోలింగ్ స్టేషన్‌నుంచి వెలుపలికి వస్తుండగా, అల్లరిమూక నాచుట్టూమూగి నన్ను కొట్టడం తన్నడం ప్రారంభించింది. నన్ను రక్షించడానికి కొందరు కాంగ్రెస్ వాలంటీర్లు పరిగెత్తివచ్చారు. కాని, వారిపైకూడా అత్యాచారం జరిగింది. ముందుకు ఒక్క అడుగైనా వేయలేక నేను, మరల పోలింగ్‌స్టేషన్‌లోకి వెళ్లాను. శ్రీమతి రేణుకారాయి ఇంతలో పోలీసులకు ఫోన్ చేసింది. ఆమీదట పోలీసు అధికారులు కొందరు కారులలో మా వెంట వచ్చారు. అల్లరిమూక మరొకసారి నాపై దౌర్జన్యం కొనసాగించడానికి ప్రయత్నించింది. కాని, నేను పోలీసు కావలాలో వున్నాను. సాధ్యంకాలేదు. కాని, నా వైపు వుమ్మివేసి, మురుగుకాల్వలలోని బురదను నాపై విసరి సంతృప్తిపడ్డారు. నేను కారులో ఎక్కబోతుండగా ఒక దుండగీడు నన్ను తన్నడానికి ప్రయత్నించాడు. కాని ఆ తన్ను గురితప్పి, కాంగ్రెస్ వాలంటీరుకు తగిలింది. ఆయన గాయపడ్డాడు.

"తక్కిన పోలింగ్ స్టేషన్లలో పనిచేస్తున్న కాంగ్రెస్ స్వచ్ఛంద సేవికలకు కూడా ఈ విధంగానే అవమానం జరిగినట్టు తెలిసింది.

"ఈ విధంగా, శరత్‌బాబు అనుయాయులు వాక్ సమావేశ స్వాతంత్ర్యాలను దుర్వినియోగ పరచుకున్నారు."

వింధ్యప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ

రాష్ట్ర కాంగ్రెస్‌గా వ్యవహరిస్తుందని కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 15—

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు లోగడ నియమించిన వింధ్య ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్‌కమిటీ మామూలు రాష్ట్రకాంగ్రెస్ సంఘంగా వ్యవహరిస్తుందని అఖిలిండియాకాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నేడు ప్రకటించాడు.

ఈ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుని కార్యవర్గ సభ్యుని ఎ. ఐ. సి. సి. సభ్యులను ఈనెల 26 వ తేదీ ఉదయం 8-30 కి ఎన్నుకొంటుంది.

అడ్‌హాక్ కమిటీని నియమించడానికి ముందు వున్న వింధ్యప్రదేశ్ కాంగ్రెస్ సంఘం గత ఏప్రిల్ నెలలో వింధ్యప్రదేశ్ మంత్రి వర్గంతో పాటు రద్దుచేయబడింది.

చంద్రనగర్ ప్రజలకు డాక్టర్ జీవరత్నం జోహార్లు

పుదుచ్చేరి, జూన్ 10—

చంద్రనగర్ పౌరులు ఇండియన్ యూనియన్‌లో చేరడానికి దృఢంగా నిశ్చయించుకున్నందుకు అభినందిస్తూ పుదుచ్చేరి పట్టణ కాంగ్రెస్, నేషనల్ ఫ్రంట్ లిబరేషన్‌ల అధ్యక్షుడు డాక్టర్ జీవరత్నం శ్రీలహోచెగారు చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీ, అధ్యక్షుడు శ్రీ దేవేంద్రనాథ్‌దాస్‌కు ఒక తంతి పంపారు

ధైర్య సాహసోపేతమైన చంద్రనగర్ ప్రజల నిర్ణయం దక్షిణ భారతంలోని ఫ్రెంచి భూభాగాల ప్రజలకు మార్గదర్శకం కాగలదని ఆశిస్తున్నామని ఆ తంతిలో వివరించబడింది.

పారిశ్రామిక వివాదాల చట్టానికి గవర్నర్-జనరల్ సమ్మతి

మద్రాస్, జూన్ 15—

లోగడ మద్రాసు శాసనసభలో ఆమోదించిన పారిశ్రామిక వివాదాల పరిష్కార చట్టాన్ని జూన్ 10 తేదీ గవర్నర్-జనరల్ ఆమోదించినట్టుగా నేడిక్కడికి వచ్చిన సమాచారంవల్ల తెలుస్తున్నది

కొలంబో జెయిలు విధ్వంసనకు విఫల యత్నం

కొలంబో, జూన్ 14—

కొలంబోలోని వెలికడే జెయిలును డైనమైట్‌తో విధ్వంసం చెయ్యడానికి ప్రయత్నం జరిగింది

జెయిలు గదులలో రివాల్వర్‌లు, డైనమైట్‌లు వున్నట్లుసంగతిని అధికారులు తెలుసుకొని పోలీసు సహాయం కోరగా సాయుధులైన పోలీసులు అక్కడకు వెంటనే వచ్చి జెయిలు గేటువద్ద గ్రెనేడ్‌లతో సిద్ధంగావున్న ఒక కారును స్వాధీనం చేసుకొన్నారు.

ఈ సంఘటన సందర్భంగా విచారణలోవున్న ఇద్దరు ఖైదీలు న్యాయస్థానానికి కొనిపోబడినారు.

ఆఫ్ఘనిస్థాన్‌పై అమానుల్లా సోదరుని దండయాత్ర

పాకిస్థాన్ ఏజంట్ల ప్రయత్నంతో నివారించబడిందట

కరాచీ, జూన్ 14—

మహమూద్ కొండజాతి వారు ఆఫ్ఘనిస్థాన్‌పై దండయాత్రను పాకిస్తాన్ పొలిటికల్ ఏజంట్సు తమ పలుకుబడిని వినియోగించి నివారించగలిగారని కరాచీలోని అతి విశ్వసనీయవర్గాల నుంచి తెలుస్తున్నదని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్ నేడు తెలుపుతున్నది.

మాజీ ఆఫ్ఘనిస్థాన్‌రాజు అమానుల్లా సోదరుడు అమీన్‌జాన్ పాకిస్తాన్ వాయువ్య సరిహద్దునుంచి మహమూద్ కొండజాతి సైన్యంతో ఆఫ్ఘనిస్థాన్‌పై దండెత్తి తన సోదరుని సింహాసనాన్ని స్వాధీనపరచుకొనేడానికి ప్రయత్నించాడని, అమీన్ జాన్ ఆఫ్ఘన్ సరిహద్దు చేరుకొనే వేళకు 30 మంది మహమూద్ సైనికులు మాత్రమే మిగిలారని, దీనిపై అమీన్‌జాన్ తన ప్రయత్నం మానుకున్నాడని పై విశ్వసనీయ వర్గాలనుంచి తెలుస్తున్నది.

ఈ కుట్రపై తగుచర్య తీసుకోవలసిందని ఆఫ్ఘన్ ప్రభుత్వానికి పాకిస్తాన్ ప్రభుత్వం తగు తరుణంలో తెలియపరచిందట కూడా.

భార్యను, ఆమె ముత్తవ తల్లిని చంపి, పిదప ఆత్మహత్య

నిడుబ్రోలు, జూన్ 13—

భార్యను, ఆమె ముత్తవతల్లిని చంపి హంతకుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఇక్కడికి మూడుమైళ్ళ దూరంలో బోడపాడు హరిజనవాడనుంచి వార్త వచ్చింది.

కటికల చినఅంకులు అనే అతను తనభార్య నాగేంద్రమ్మను తనతో కూడా యింటికిరావలసిందని కోరగా ఆమె నిరాకరించినందుకు కత్తితో పొడిచాడట. నాగేంద్రమ్మ ముత్తవతల్లి (60) జోక్యంకలుగ జేసుకోబోగా ఆమెను కూడా పొడిచాడట.

వారిద్దరు మరణించిన తర్వాత చిన అంకులు తన్ను తాను పొడుచుకొని చనిపోయినాడు.

ఇక్కడి గవర్నమెంటు ఆసుపత్రికి ముగ్గురు శవాలు పరీక్ష నిమిత్తం తీసుకురాబడినవి.

చూళై మిల్లులు

పది ఏళ్ళకు పిమ్మట తిరిగి పని ప్రారంభం

మద్రాసు, జూన్

దాదాపు పది సంవత్సరాలుగా మూసివేయబడి వున్న చూళై మిల్లులు నిన్నటి నుంచి తిరిగి పని ప్రారంభించాయి.

సంతతం మూడు నాలుగు వేలమంది కార్మికులు పనిచేస్తూవుండే ఈమిల్లులు, కార్మికులకు యజమానులకు మధ్య వేతనాలు, బోనసులు, సెలవులు మున్నగువాటి విషయంలో ఏర్పడిన వివాద ఫలితంగా 1939 లో మూసివేయబడ్డాయి.

నిన్న చూళై మిల్లులు తిరిగి తెరవబడ్డాయి. ఈ సంస్థ యజమాని మిస్టర్ ఇంద్రసేన్ ఇండియా రక్షణశాఖామంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్‌కు బంధువు

నిన్న యజమానులు సుమారు 400 మంది కార్మికులను మాత్రమే పనిలోనికి తీసుకోవడంతో కొందరు కార్మికులు అసంతృప్తితో మిల్లుల్లో ఒకటి, రెండు రాళ్ళు రువ్వారని, ఇంతలో పోలీసులువచ్చి పరిస్థితిని అదుపులోనికి తెచ్చారని తెలుస్తున్నది.

నామతో కూడుకున్న తామరపువ్వు అతిమనోహరంగా వుంటుంది. దీర్ఘ వినీల శిరోజాలతో కూడుకున్నవని తల ముఖమండలం అంతకన్న మనోహరంగా వుంటుంది

కేశవర్ధని అ. 14; సాంపూ అ. 14. అందరు డీలర్లవద్ద లభిస్తాయి.
లేక సౌత్ ఇండియా కెమికల్స్, క్రాస్‌కట్ రోడ్, కోయంబుత్తూరుకు వ్రాయండి.

ప్రకటన
త్వరలో ప్రారంభం
సూరపనేని వెంకయ్యచౌదరి ఫోటో స్టూడియో
గవర్నర్‌పేట - విజయవాడ
ప్రారంభకులు:
సూరపనేని సత్యనారాయణ చౌదరి
ఫోటో స్పెషలిస్టు
ఉస్మాన్ రోడ్ మద్రాసు 17.

ప్రకటన
ది హిందూస్తాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ,
న్యూషిప్‌యార్డు వర్క్సు, విశాఖపట్నం.
విశాఖపట్నం హిందూస్తాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ కార్మికులకు ఇందువలన తెలియచేయడమేమనగా.

విశాఖపట్నంలో వున్న మిస్సర్సు సింధియా స్టీము నావిగేషను కంపెనీవారు యీ కంపెనీ వారికి యిచ్చిన కంట్రాక్టు పనులు పూర్తి అయినందున విశాఖపట్నం సింధియా స్టీము నావిగేషను కంపెనీవారు వారి న్యూషిప్‌యార్డులో యీ కంపెనీ వారిని పని లిక్విడేట్ చేయమని వుత్తరువు యిచ్చినందున యీ కంపెనీ కార్మికుల పనులు యింక అవసరం లేదుగనుక యీ కంపెనీలో న్యూషిప్‌యార్డు విశాఖపట్నంలో పని చేయుచున్న కార్మికులందరూ తే 1-7-49 దీ నుండి యిక వారు పనిచేయ అవసరంలేదనియు, వారి పనులు యీ కంపెనీవారు తే 1-7-49 దీ లగాయతు ముగింపు చేయుటకు అంతము చేయుచున్నారనియు యిందు మూలముగా తెలియచేయడమయినది. గనుక యిపుడు యీ విషయమై నోటీసు క్రింద భావించవలెను — గనుక తే 30-6-1949 దీ వరకు యీ కంపెనీ, కార్మికులకు రావలసిన రోజువారీవేతనములు కార్మికులు తే 30-6-49 దీన, కంపెనీవారి పే ఆఫీసువద్ద పూర్తి పరిష్కారం క్రింద పుచ్చుకోవలయును.

కార్మికులు తే 27-6-1949 దీ లోగా వారికి రావలసిన వేతనము ఏరోజునైనా పుచ్చుకోవాలని వుద్దేశమున్న యెడల వారి పుస్తకము యీ కంపెనీవారికి ఆరోజున ఇరవైనాలుగు గంటలు ముందు వ్రాతమూలముగా తెలియపరచవలెను.

ఇప్పుడు జరగబోయే విశాఖపట్నం యిండస్ట్రియల్ ట్రిబ్యునల్ వారి తీర్పు ప్రకారం కార్మికులకు తే 30-6-1949 దీ వరకు మాత్రమే యివ్వవలసిన సొమ్ము ఏదయినా వుంటే అది కార్మికులకు యివ్వబడు అభ్యంతరము వుండదు.

విశాఖపట్నం న్యూషిప్‌యార్డు వర్క్సు.
హిందూస్తాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ, లిమిటెడ్ వారి తరఫున
ఎం. డి. జాంబేకర్)
యింజనీర్ యిన్‌చార్జి.

"మద్రాసు మంత్రులపై జరిగిన ఆరోపణల విచారణ విషయమై మేము ఎన్నడు పట్టుదల సడలించలేదు"

—కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటనకు ఫిర్యాదీ యం. యల్. ఏ. ల సమాధానం

మద్రాసు, జూన్ 14—

మద్రాసు అసెంబ్లీసభ్యులు శ్రీ ఎ కాశేశ్వర రావు, కె. కోటిరెడ్డి, కె. ఆర్. కరంత్, టి. విశ్వనాధం, కె. లింగరాజుగారలు క్రింది విధంగా నిన్న ఒక పత్రికా ప్రకటన చేశారు:

"నేటివుదయం పత్రికలలో కాంగ్రెస్‌అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు పత్రికా విలేఖరులకుయిచ్చిన ఇంటర్వ్యూ వివరాలు ప్రకటింపబడినవి, ముఖ్యంగా "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికలో ప్రకటింపబడిన వివరాలకుసంబంధించి క్రింది విషయాలు తెలియజేయడం మా విధి. మద్రాసు మంత్రులపై ఆరోపణలు చేసినవారిలో మేము కూడా వున్నందున ఇది అవసరమయింది.

మంత్రులపై ఆరోపణలను గురించి విచారణ ప్రారంభం కానున్న ఈ సమయంలో విచారణోద్దేశాలకు భంగకరంగా తమ తీర్పునుకూడాయిస్తూ డాక్టర్‌గారు ప్రకటనలుచేయబూనడం విచారకరం. ఆయన చేసిన కొన్ని ప్రకటనలు సరియైనవికావు,

మద్రాసు మంత్రులపై ఆరోపణలుచేసి చాలా కాలమైనట్లు ఆయన పేర్కొన్నారు. గత ఆగస్టులో మద్రాసు మంత్రులపై డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు ఫిర్యాదు చేయబడినదని, దానిని ఆయన మద్రాస్ ప్రధానికి పంపగా శ్రీ రామస్వామి రెడ్డియార్ కాంగ్రెస్ అధ్యక్షునికి వివరంగా సమాధానం పంపారని, అంతటితో ఆవిషయం అసెంబ్లీ పార్టీ నాయకుని ఎన్నిక సమయం వరకు ఎవరూ కదిలించనే లేదని డాక్టర్ పట్టాభిగారు ప్రకటించారు

అసలు ఫిర్యాదు చేసింది ఆగస్టులో కానేకాదు, అది 1948 ఏప్రిల్ 26 వ తేదీనే చేయబడింది. ఈ సందర్భంలో బొంబాయిలో ఎ. ఐ. సి. సి. సమావేశం జరిగేటప్పుడు తాము చెప్పే వివరాలను ఆలకించవలసినదిగా కోరుతూ 24 గురు మద్రాసు శాసన సభ్యులు ఢిల్లీలో వున్న రాజేంద్రప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు. అందుకాయన అంగీకరించారు. 1948 ఏప్రిల్ 26 వ తేదీన బొంబాయిలో మేము, మరి యిరువురం కలిసి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వద్దకు రాయబారం వెళ్ళి ఆరోపణలకు సంబంధించిన వివరాలతో ఒక స్టేటుమెంటు అందజేశాము. దానిపై మంత్రులను సమాధానం కోరతామని, జూన్ నెలలో మద్రాసు వచ్చి విచారణచేస్తామని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. జిల్లాలకువెళ్లి ఈ విషయాలలో ప్రజలు చెప్పే వాటినికూడా వినాలని ఆయనను కోరాము

మా రాయబారం సందర్భంలో మద్రాసు ప్రధానినికూడా బొంబాయికి రమ్మని రాజేంద్రప్రసాద్‌కోరినట్లు మాకు అక్కడ తెలిసింది, కాని ఆయన రాలేదు. రెండురోజుల తర్వాత ఏప్రిల్ 28 వ తేదీన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్రాసుప్రధానిని ఢిల్లీలో కలుసుకుని మా ఫిర్యాదును ఆయనకు యిచ్చి మంత్రుల సమాధానాలు తనకు పంపవలసినదిగా కోరినట్లు మాకు తెలిసింది. తర్వాత ఒక నెలకు మంత్రులసమాధానం పంపారట. మంత్రుల సమాధానాలుచేరిన పిమ్మట డాక్టర్ రాజేంద్రప్రసాద్ డిసెంబరులో అధ్యక్షపదవినుంచి విరమించే వరకు ఏమిజరిగినదీ; ఈ విషయంలో ఎందుకు చర్య తీసుకోనిదీ ఆయనే చెప్పాలి.

1949 మార్చిలో పార్టీ నాయకుని ఎన్నిక జరిగేవరకు ఈ విషయం ఎవరు కదిలించనేలేదని డాక్టర్ పట్టాభి చెప్పిన సంగతి నిజంకాదు, చాలాకాలం వేచివుండి 18-9-1948 వ తేదీన మాతో కలిసి 18 మంది శాసనసభ్యులు ఈ సందర్భంలో కాంగ్రెసుఅధ్యక్షునికి ఒక వుత్తరం వ్రాశాము. కాని ఆ వుత్తరం అందినట్లు మాకు తెలియజేయబడలేదు. మరి కొంతకాలం ఆగి 22-10-48 వ తేదీన 27 మంది శాసనసభ్యులం కలిసి కాంగ్రెసు అధ్యక్షునికి, పార్లమెంటరీబోర్డు సభ్యులకు మరొక వుత్తరం వ్రాశాము. ఈ వుత్తరంకూడా తమకు అందినట్లువారు మాకు తెలియజేయలేదు.

తదుపరి పార్టీనాయకుని ఎన్నిక పూర్తికాగానే 4-4-49 న శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు కాంగ్రెసు అధ్యక్షునికి, ఆయన కార్యదర్శికి ఒకవుత్తరం వ్రాశారు. వారివైఖరి పక్షపాతయుతంగా వున్నందున కొత్తమంత్రివర్గ నిర్మాణంలో కలుగజేసుకోవద్దని శ్రీ ప్రకాశంగారు ఆ వుత్తరంలో కోరారు. దీనిని కాంగ్రెసు అధ్యక్షుడు, ఆయన కార్యదర్శి లక్ష్యం చేయలేదు. కొత్తమంత్రివర్గం నిర్మింపబడినది. కొత్తమంత్రివర్గ నిర్మాణాన్ని గురించిన విషయాలు పార్లమెంటరీబోర్డుకు తెలియజేసి వారి సలహా తీసుకోవాలని ప్రధాని శ్రీ కుమారస్వామి రాజాగారిని 4-5-1949 న శ్రీ ప్రకాశం పంతులుగారు వ్రాతమూలకంగా కోరారు. ప్రధాని ఈ విషయం కాంగ్రెసు అధ్యక్షునికి తెలియజేసే వుండాలి. కాని ఆయన పార్లమెంటరీబోర్డులో ఈ విషయం చర్చకు పెట్టలేదని మాకు తెలిసింది.

28-5-1949 వ తేదీన ఢిల్లీలో శ్రీ కాశేశ్వరరావు, మరి 30 మంది శాసన సభ్యులు కలిసి పార్లమెంటరీబోర్డు సభ్యులకు ఒక జాబు పంపించారు. అందులో మంత్రులపై గల ఆరోపణలను గురించి న్యాయమూర్తుల ద్వారా విచారణ జరిపించాలని కోరబడింది. ఈ సందర్భంలో డాక్టర్ పట్టాభి పక్షపాత వైఖరినిగురించి కూడా అందులో వివరింపబడినది. మంత్రివర్గ నిర్మాణంలో ఆయన జోక్యం చేసుకున్నవిధం, ఆరోపణలు చేయబడినప్పటికీ శ్రీ కళా వెంకట్రావుగారిని కాంగ్రెసు కార్యదర్శిగా ఎంచుకున్న విషయం ఆ జాబులో పేర్కొనబడినది.

ఇందుకు డాక్టర్ పట్టాభి యిచ్చిన సమాధానం, తదితర ఉత్తర ప్రత్యుత్తరాలు దీనితో ప్రకటిస్తున్నాము.

ఈ పరిస్థితులలో ప్రాథమిక విచారణ జరపవలసిన అవసరం ఏమిటో మాకు బోధపడటం లేదు. అంతగా అవసరం అనుకుంటే అన్నివిధాల స్వతంత్రత గలిగివున్న వ్యక్తికి ఈ విచారణ బాధ్యత అప్పగించి వుండాల్సింది. అంతేకాని శ్రీ కళా వెంకట్రావుగారి సహచరుడు, ఒకవిధంగా కాంగ్రెసు అధ్యక్షునిక్రింద పనిచేసేవాడు అయిన శ్రీ శంకరరావుదేవ్‌ను యిందుకు నియమించవలసినదికాదు. ఇవంగా చేయడమే కాక ఈవిధంగా ఇంటర్వ్యూలు యివ్వడం కాంగ్రెసు అధ్యక్షునికి ఎంతమాత్రంవుచితంకాదు.

కాంగ్రెసు అధ్యక్షుని వుద్దేశంలో ఫిర్యాదులలో చాలా భాగం అతిశయోక్తులు: కేవలం ధర్మసూత్రాలద్వారాను, నీతి సూత్రాలద్వారాను మనం పరిపాలన సాగించలేమని, ప్రస్తుతం మనం రంధ్రాన్వేషణ సాగించడమే పనిగా పెట్టుకున్న స్థితిలో వున్నామని ఆయన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇందువల్ల ఈ విషయంపై ఆయన తీర్పుకూడా యిచ్చినట్లే భావించవచ్చు. ఈ ఆరోపణలను ఆయన బహిరంగంగా త్రోసిపుచ్చడానికి పూనుకున్నట్లు స్పష్టమౌతుంది.

ఈ ప్రకటనల తర్వాత యింకా శంకరరావుదేవ్ విచారణ చేయడానికి మిగిలిందిమాత్రం ఏముంది? రాజ్యాంగపరిషత్తులో పని వదలిపెట్టి శ్రీ శంకరరావుదేవ్‌కంటె ఒక రోజు ముందుగా డాక్టర్ పట్టాభి యిక్కడకు రావడం, విచారణఉద్దేశాలకు విరుద్ధంగా ప్రకటనలు చెయ్యడం విచిత్రంగా వున్నది.

ఇప్పటి రాజకీయ ముఠాలతో ఎంతమాత్రం సంబంధం లేని న్యాయవిచారణసంఘం ద్వారా తగిన అధికారాలిచ్చి ఈ విచారణ జరిపించాలని మేము కోరుతున్నాము. అప్పుడే అవసరమైన గవర్నమెంటు పత్రాలను హాజరుపరచడానికి సాక్షులను పిలిపించి విచారించడానికి వీలు వడుతుంది."

ఉత్తర ప్రత్యుత్తరాలు

ఈ ప్రకటనతోపాటు ప్రచురణకై అసెంబ్లీ సభ్యులు పంపించిన ఉత్తర ప్రత్యుత్తరాలను దిగువ ప్రకటిస్తున్నాము—ఎడిటర్.

అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు 18-9-48 తేదీన మద్రాసునుంచి పంపించబడిన లేఖ:—

ఆర్యా,

26-4-48 తేదీన మిమ్ము బొంబాయిలో కలుసుకొని మద్రాసు మంత్రివర్గంపై కొన్ని ఆరోపణలను మేము అందజేశాము. ఈ సందర్భంలో మీ రిక్కడికివస్తున్నట్లు చాలాసార్లు మాకు తెలియజేయబడింది. అప్పుడే 5 నెలలు గడిచిపోయినవి. ఇంతవరకు ఈ విషయమై ఏమీ జరుగనేలేదు. మీరేమీ చేయదలచుకోక పోయినట్లయితే ఇది వరకే మాకు ఆసంగతి చెప్పివుంటే బాగుండేది. ఇప్పటికైనా మీరేమి చేయదలచుకున్నదీ మాకు తెలియజేస్తే మేము మాకు తోచిన తగిన పై చర్యను నిర్ణయించుకోడానికి వీలుంటుంది.

పార్లమెంటరీ బోర్డుకు లేఖ

చెన్నపురినుంచి 22-10-48 వ తేదీన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుని పేర ఢిల్లీకి వ్రాయబడిన లేఖ:—

ఆర్యా,

మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సభ్యులమైన మేము ఈ క్రింది విషయాలను మీకు తెలియపరచదలచి ఈ లేఖ వ్రాస్తున్నాము:—

(1) మాలో కొంతమంది కాంగ్రెసు అధ్యక్షునికి పంపిన టెలిగ్రాము ప్రకారం (నకలు జతపరుస్తున్నాము) బొంబాయిలో 26-4-48 తేదీన కాంగ్రెసు అధ్యక్షుని (రాజెన్‌బాబు) కలుసుకొని మద్రాసు మంత్రివర్గంపై వ్రాతపూర్వకమైన ఫిర్యాదును (నకలు పంపుతున్నాము) ఆయనకు అందజేసి, త్వరలో ఈ విషయాన్ని విచారింపవలసిందిగా అర్థించాము.

17-8-48 తేదీన జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ఈ ఫిర్యాదుల గురించి తక్షణం విచారణ జరపవలసిందిగా ఒక తీర్మానం గావించబడినట్లు మాకు తెలిసింది.

(2) మా ఫిర్యాదులను మద్రాసు మంత్రివర్గానికి పంపించబడినట్లు, అందుకు సమాధానాలుకూడా గైకొనబడినట్లు మాకు తెలిసినప్పటికీ, మాకేవిధమైన సమాధానంగాని, వర్తమానంగాని అందలేదు. మా ఫిర్యాదులను విచారించడానికి ఎట్టి చర్యలు గైకొనబడుతున్నవో, మా ఆరోపణల దృష్ట్యా పరిస్థితిని చక్కబరచడానికి ఎట్టి చర్యలు గైకొనబడగలవో కూడా మాకేమీ తెలియబర్చబడలేదు. అందుచేత, 28-9-48 తేదీన సర్దార్ వల్లభాయ్‌పటేల్ ద్వారా కాంగ్రెసు అధ్యక్షునికి మరొక విజ్ఞాపన పంపించాము.

(3) మా ఫిర్యాదుల నకళ్ల ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు, విద్యాశాఖామంత్రి మౌలానా ఆజాద్‌కు కూడా పంపించాము. గత జూలై మాసంలో ప్రధాని పండిట్ నెహ్రూ చెన్నపురి వచ్చినపుడు మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సభ్యుల, మంత్రుల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందని కోరాము.

ఈ సమావేశంలో మద్రాసు మంత్రులను గురించి ముఖాముఖిగా ఆయన చేసిన హెచ్చరికల అనంతరం ఆత్మగౌరవం కల వ్యక్తులెవరైనా తమ పదవులకు రాజీనామాలివ్వకతప్పదు.

(4) ఇటీవలనే తమిళనాడు కాంగ్రెసు కార్యవర్గం మద్రాసు మంత్రివర్గాన్ని అభినందిస్తూ తీర్మానం చేసినట్లు మాకు తెలిసింది.

(5) ఇన్ని జరిగినప్పటికీ, కిందటి నెలలోనే ఈ విషయాన్ని జ్ఞాపకంచేస్తూ మేము ఒక లేఖ వ్రాసివున్నప్పటికీ ఈ విషయంలో కాంగ్రెసు అధ్యక్షుడు మౌనంవహించి పరిస్థితులు నానాటికీ అధ్వాన్నం కావడానికి అవకాశం కల్పించినందుకు మేము చాలా చింతిస్తున్నాము. ప్రస్తుతం పరిస్థితులు అతి విషమస్థితికి చేరినవి. ఈ విధంగా ఒక్కరోజైనా జరుగనివ్వడం ఇక ఏమాత్రం మంచిదికాదు.

తగు చర్య ఇంతవరకు గైకొనబడనందువల్ల మేము ఈ విజ్ఞాపనను మీకు పంపుతున్నాము మేము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాలకుగాని, మొత్తం రాష్ట్రానికిగాని అసెంబ్లీ సభ్యులముగా చేయవలసిన విధ్యుక్త ధర్మాన్ని గురించిన మేము రోజు, రోజుకు కాంగ్రెసును అప్రతిష్ఠపాలు చేస్తున్న ఈ పరిస్థితులను చూస్తూ మౌనం దాల్చలేకపోయాము.

అందుచేత మేము పంపిన తొలి ఫిర్యాదులను గురించి, మా ఫిర్యాదుల అనంతరం జరిగిన అట్టి సంఘటనలను గురించి ఉన్నతమైన న్యాయమూర్తుల సంఘంచే బహిరంగ విచారణ జరిపించాలని కోరుతున్నాము.

కాంగ్రెసు సిద్ధాంతాలకు యింకా విరుద్ధంగా వ్యవహరిస్తున్న మంత్రివర్గాన్ని బలపరచకుండా కాంగ్రెసు సిద్ధాంతాలకు అనుగుణంగా లెజిస్లేచర్‌లో వ్యవహరించడానికి మాకు స్వాతంత్ర్యమిప్పించవలసిందిగా అర్థిస్తున్నాము

గత నెలలో నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలు

28-5-49 తేదీన ఢిల్లీనుంచి శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావుగారు, మరికొందరు అసెంబ్లీసభ్యులు కలసి కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సభ్యులకు న్యూఢిల్లీనుంచి వ్రాసిన లేఖ:—

ఆర్యా,

21-4-48 తేదీన మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సభ్యులు 24 మంది కలిసి మద్రాసు మంత్రివర్గంపైన, ప్రత్యేకంగా కొందరు మంత్రులపైన అతి తీవ్రమైన ఆరోపణలతో అప్పటి కాంగ్రెసు అధ్యక్షుడు రాజెన్‌బాబుకు పంపిన టెలిగ్రాము, దాని ప్రకారం 26-4-48 వ తేదీన బొంబాయిలో ఆయనకు స్వయంగా వారు అందజేసిన మెమోరాండమునుగురించి మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులమైన మేము జ్ఞాపకం చేస్తున్నాము.

అప్పటి కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మా ఫిర్యాదుల నకలును మంత్రివర్గానికి పంపించి, వారి సమాధానాన్ని స్వీకరించినట్లు మాకు తెలిసింది.

అయితే, అంతకు మినహా మరేమీ చర్య గైకొనబడనందున 18-9-48 తేదీన కాంగ్రెసు అధ్యక్షునికి ఆ సంగతి జ్ఞాపకంచేస్తూ మరొక విజ్ఞాపన పంపాము. దానికి కూడా 'సమాధానమేదీ రానందున 22-10-1948 తేదీన 28 మంది కాంగ్రెసు అసెంబ్లీ సభ్యులు కలసి పార్లమెంటరీ బోర్డుసభ్యులకు; అధ్యక్షునికి మరొక వినతిని పంపించాము. దీనికికూడా సమాధానమేదీ రాలేదు.

ఇంతకాలం జరిగిపోయినప్పటికీ, కాంగ్రెసు లెజిస్లేచర్లు కోరినట్లుగా విచారణకై న్యాయమూర్తుల సంఘనియామకం జరుగనందుకు చాలా చింతిస్తున్నాము.

ఇంతేకాదు. రెవిన్యూమంత్రిగా అతి తీవ్రమైన నేరాలు చేసినవాడని మేము ఎవరిమీదనైతే ఫిర్యాదులు చేసినామో ఆ కళా వెంకటరావుగారినే తాను కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకొనబడిన వెంటనే కాంగ్రెసు కార్యదర్శిగా డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నియమించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోను, పార్లమెంటరీ బోర్డులోనుకూడా శ్రీ వెంకటరావుగారికి డాక్టర్ గారు సభ్యత్వమిప్పించారు.

గత మార్చినెలలో జరిగిన మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుని ఎన్నికకు పూర్వం కొంతసమయముపై చెన్నపురివచ్చిన సందర్భంలో డాక్టర్ పట్టాభి సీతారామయ్య, శ్రీ కళా వెంకటరావుగారు లిద్దరూ తిరిగి ఎలాగైనా శ్రీ రామస్వామిరెడ్డియారునే నాయకునిగా ఎన్నిక చేయించాలని, పాత మంత్రివర్గాన్ని యధాతథంగా నిలబెట్టాలని ప్రయత్నంచేశారు.

అప్పటికి దాదాపు మూడు మాసాల క్రితం నుంచి, ఆ మంత్రివర్గంపై ఆరోపణలు తమ చేతిలోనున్నప్పటికీ, డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు యిలా వ్యవహరించారు.

గత డిసెంబర్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకొనబడి నప్పటినుంచి డాక్టర్ సీతారామయ్యగారికి ఈ విషయాలన్నీ పూర్తిగా తెలుసు.

ఈ కృషిలో వారిరువురు విజయం పొందజాలక, కొత్త నాయకుడు ఎన్నుకొనబడిన తరువాత 4-4-49 తేదీన కొత్త మంత్రివర్గ నిర్మాణంలో జోక్యం కలిగించుకోవలదని అభ్యర్థిస్తూ శ్రీ టి. (ప్రకాశంగారు) యమ్. యల్. ఏ.) డాక్టర్ పట్టాభిగారికి, శ్రీ కళా వెంకటరావుగారికి కూడా లేఖ వ్రాశారు. పాత మంత్రివర్గంతో వారికి సంబంధం కలదు. కనుక. ఈ లేఖ వ్రాస్తూ కొత్త మంత్రివర్గ నిర్మాణంలో జోక్యం తగదని, ఈ బాధ్యతను పూర్తిగా పార్లమెంటరీబోర్డుకే వదలివేయాలని, పాత మంత్రులపై ఫిర్యాదులు అమలులో వున్నందున ఆ సంగతి తేలేవరకు వారిని కొత్త మంత్రివర్గంలో చేర్చుకొనరాదని కూడా ఈ లేఖలో శ్రీ ప్రకాశంగారు వివరించారు

వారిరువురు శ్రీ ప్రకాశంగారి కోరికను త్రోసిపుచ్చి, వారివారుగా పూనుకొని చేయకపోయినా, పాత మంత్రులు దాదాపు ఏడుగురితో నిర్మింపబడిన కొత్త మంత్రివర్గాన్ని ఆశీర్వదించారు.

ఈ ఏడుగురు మంత్రులలోను ఆంధ్రులైన శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, కల్లూరి చంద్రమౌళి, హెచ్. సీతారామరెడ్డిగారలు గాక కొత్తగా మంత్రిగా నియమించబడిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారుకూడా డాక్టర్ పట్టాభి సీతారామయ్య, కళా వెంకటరావుగారల అనుయాయులని, మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీలోను, ఆంధ్రకాంగ్రెసు సంఘంలోను పేరుగాంచిన పట్టాభి వర్గానికి చెందినవారని గమనించడం అత్యవసరం. ఈ వర్గానికి చెందినవారు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో 35 మంది వున్నారు. వారిలో నలుగురు మంత్రులయినారు.

ఈ వర్గానికి చెందిన ఆసెంబ్లీ సభ్యులు కొందరు, కంట్రోలు వస్తువులకు లైసెన్సులు సంపాదించి సొంత పేరుతోనో లేక బంధువుల పేరుతోనో వ్యాపారాలు సాగిస్తున్నారు.

కాంగ్రెసు వాదుల ప్రవర్తనకు సంబంధించి జయపూర్ కాంగ్రెస్‌లో తీర్మానం చేయబడిన పిమ్మట ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీవారి కోరికపై ఇట్టి ఏర్పాట్లు పొందివున్న అసెంబ్లీ సభ్యులందరూ తమ పర్మిట్లను వదలివేయాలని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఒక తీర్మానం చేసింది. అయితే, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం ఉత్తరువు అమలు జరగకుండా డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు "స్టే ఆర్డర్" వేశారు. (దానిని 1-6-49 తేదీన "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రిక ప్రచురించింది) ఈ విషయంలో ఇండియా కంతటికీ వర్తించగల ఒక విధానాన్ని తాను తయారు చేయనున్నానని ఈ ఉత్తరువులో డాక్టర్‌గారు పేర్కొన్నారు.

మద్రాసు నుంచి వెలువడుతున్న పత్రికలు కొన్ని, ఇతర రాష్ట్రాలలోని పత్రికలు మరికొన్ని కూడా పైన వివరింపబడిన ఫిర్యాదులను తక్షణం విచారించడం అత్యవసరమని, ప్రభుత్వ కార్యకలాపాలలో అవినీతికి తావులేకుండా చేయడానికి మాత్రమే గాక ప్రజలకు విశ్వాసాన్ని కలిగించడానికికూడా విచారణ జరపడం అత్యవసరమని వ్రాసినవి. కొన్నిపత్రికలలో వ్రాసిన సంపాదకీయాలను కూడా ఈ లేఖతో పంపుతున్నాము.

అయితే, 4-5-49 తేదీన ఈ ఫిర్యాదులన్నీ చాలా పాతవని, వానిని రాజెన్‌బాబు విచారించారని మంత్రివర్గంవారు అంటున్నారని ఒక మద్రాసు పత్రిక ప్రకటించింది.

ఫిర్యాదులేమిటో తమకు తెలియవని, ఎవరిపైన ఆ ఫిర్యాదులు జరిగినవో తనకు తెలియదని వాటికి మంత్రులిచ్చిన సమాధానాలు కూడా తనకు తెలియవని, బహుశా ఫిర్యాదులేమిటో రాజేంద్రప్రసాద్‌కు కూడా తెలిసి వుండకపోవచ్చునని ప్రధాని కుమారస్వామిరాజా అన్నట్లుగా మద్రాసు పత్రిక 8-5-49 తేదీన ప్రకటించింది.

అయితే, మద్రాసు మంత్రులపై జరిగిన ఫిర్యాదులను తాను పరిశీలించలేదని, వాటిని ఆ మంత్రులకు పంపించినానని, వారు సమాధానాలు పంపినారని, ఆకాగితాలు చేరేసరికి తాను కాంగ్రెస్ అధ్యక్షపదవినుంచి వైదొలగినానని డాక్టర్ రాజేంద్రప్రసాద్ సెంట్రల్ ప్రెస్ విలేఖరి ఇంటర్వ్యూలో అన్నట్లు 17-18-19 తేదీనాటి కొన్ని పత్రికలలో ప్రచురించబడింది.

17-8-48 తేదీనే మంత్రులపై జరిగిన ఆరోపణలను విచారించవలెనని ఆంధ్ర కాంగ్రెసు సంఘం తీర్మానించింది. తిరిగి 10-5-49 తేదీనాటి సమావేశంలో విచారణకై న్యాయమూర్తుల సంఘాన్ని నియమించవలసిందిగా ఆంధ్ర కాంగ్రెసు తీర్మానించింది.

పరిస్థితులు ఇలా పరిణమించినపిమ్మట విచారణ ఆయన పెట్టకుండా విచారణ జరిపించడానికి తాను ఉత్తరువుచేసినట్లు ఇటీవల మద్రాసులో కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ప్రకటించారు. విచారణకై శ్రీ కళా వెంకటరావుగారే నియమించబడినారని ఒక పత్రిక ప్రకటించింది. శ్రీ శంకరరావుదేవ్ నియమింపబడినట్లుగా మరికొన్ని పత్రికలు ప్రకటించినవి.

ఎవరిపైనైతే ఆరోపణలు చేయబడినవో వారిలో శ్రీ కళావెంకటరావుగారు ముఖ్యుడు. గనుక, శ్రీ శంకరరావుదేవ్ ఆయన సహచరుడు కావడంచేత విచారణకు ఆయనను నియమించడం వల్ల ఫిర్యాదు చేసినవారు, ముద్దాయీలుకూడా అతి సంకటస్థితిలో పడగలరు.

అయితే నేను ప్రాథమిక విచారణ తిరిగి తుది విచారణ జరగడం కేవలం వృధా ప్రయాస కాలయాపనకూడా అందుచేత, ప్రాథమిక విచారణ జరపాలన్న అభిప్రాయాన్ని విరమించుకోవలసిందిగా మేము కోరుకున్నాము.

ఉన్నత న్యాయమూర్తుల సంఘమే విచారించవలెనని ఏకగ్రీవంగా (ఒక్క డిసెంట్) ఆంధ్ర కాంగ్రెసు సంఘం 10-5-49 తేదీన తీర్మానించింది.

22-10-48 వ తేదీనాటి అసెంబ్లీ సభ్యుల విజ్ఞాపనలో వివరించబడినట్లుగా ఆదినో 1948 ఏప్రిల్‌లో మేము ఫిర్యాదు చేసిన నాటినుంచి ఇప్పటివరకు ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణలో మరికొంత అన్యాయం, మరికొంత అవినీతి జరిగింది.

నిజం చెప్పవలెనంటే, తమపై ఎట్టిచర్యలు గైకొనబడనందున పాతమంత్రివర్గంనుంచి కొత్త మంత్రివర్గంలోనికి ప్రవేశించినవారు కొందరు అనేక ఘోరకార్యాలు చేస్తున్నారు. విచారణ సంఘం నియమించబడితే వారికివిషయాలు మేమేగాక తదితర అసెంబ్లీసభ్యులు మరికొందరు కూడా వివరించగలరు. మంత్రివర్గంపైన, వారినిని సమర్థించే వారి పైన బాధ్యతగల వ్యక్తులు ఎంతోకాలంక్రితం చేసిన ఫిర్యాదును ఇంతకాలంవరకు విచారణ జరపకుండా పోవడంవల్ల మద్రాసు రాష్ట్రపరిస్థితి నానాటికీ అధ్వాన్నమై పోవడమేకాక, ప్రజలకు కాంగ్రెస్‌పట్ల అభిమానాలు కూడా చాలావరకు తగ్గిపోతున్నవి. దెల్హర్, ఖుర్హో, సిన్హాగారం విచారణలాగా ఈ విషయంలోను న్యాయశాఖకు చెందిన అధికారుల సంఘం విచారణ జరిపితే కాంగ్రెస్ అగ్రనాయకులపై మాత్రమే కాక, ఇండియా ప్రభుత్వంపైన కూడా ప్రజా సామాన్యానికి మంచి గురి కలుగుతుంది.

కాంగ్రెస్ న్యాయంకోసం పాటుపడే సంస్థ అని, దుష్కార్యు సంఘంలో ఎంతటివారైన కాంగ్రెస్ అగ్రనాయకులు వానిని శిక్షించక వదలరని ప్రజలు గ్రహిస్తారు.

కాగా, ఈ ఆరోపణ లన్నింటిని పూర్తిగా విచారణ చేయడానికి న్యాయశాఖకు చెందిన ఉన్నతాధికారులతో విచారణ సంఘాన్ని నెలకొల్పవలసిందని ఇండియా ప్రధాని కోరవలసిందని మేము పార్లమెంటరీ బోర్డును అర్థిస్తున్నాము. ఈ విషయమై ప్రధానిని ప్రత్యేకంగా మేము అర్థిస్తున్నాముకూడా.

రాష్ట్రపతి లేఖ

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు 1949 జూన్ 1 వ తేదీన న్యూఢిల్లీ నుంచి శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావుగారికి వ్రాసిన లేఖ.

ప్రాథమిక విచారణ నిమిత్తం శ్రీ శంకరరావు దేవ్ చెన్నపురికి రానున్నాడని మీకు తెలుసు. ఆయన 13 వ తేదీన అక్కడికి వస్తాడనుకుంటాను. ప్రతి ఫిర్యాదు విషయంలోను—

(మిగతా 6 వ పేజీలో)

NEW CONSIGNMENT
All watches of high class swiss craftmanship, and fitted with plastic band EACH GUARANTED-3 Years.



No 1 Size 7¾" ape
5 Jewels Chrome 32/- Rolled gold 40/
7 „ „ Sup 35/- Rolled gold 45/
15 „ „ 52/- Rolled gold 62/

No 2 Size 6¾"
5 Jewels Chrome 36/- Rolled gold 42/
7 „ „ Sup. 38/- Rolled gold 48/
15 „ „ 55/- Rolled gold 65/

No. 3 Size 10½"
5 Jewels Chrome 24/- Rolled gold 30/
7 „ „ Sup. 48/- Rolled gold 60/
15 „ „ 70/- Rolled gold 85/

No. 4 Size 11½"
Chrome case 16/- with second 18/-
Centre second 20/- Superior 32/
15 Jewels Chrome 30/- Superior 35/-
ALARM TIME PIECE 16/-
Superior 20/-, Best 25/- Postage extra.
12½% discount on order for any 3 watches at a time.

H. DAVID & CO
POST BOX NO 11424 CALCUTTA

ఉబ్బసం, శ్వాసకాసకు నూతనౌషధ సృష్టి

దగ్గు, గురక, ఊపిరినొప్పితో కూడుకున్నట్టి ఉబ్బసం, శ్వాసకాస మీ శరీరానికి విష ప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి. ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 3 నిమిషాలలో రక్తంద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణిచివేస్తుంది. ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాళాన్ని అణిచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును. రాత్రుళ్లు హాయిగా నిద్రపట్టుతుంది, పొడుములను కాల్చి పొగపీల్చడంగాని, ఇంజక్షనులుగాని అవసరంలేదు. భుజించునప్పుడు రుచి రహితమైనట్టి, మనోహరమైనటి మెండాకో (MENDACO) టేబ్లెట్లు సేవిస్తే, ఇదివరలో ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, మీరు శ్వాసకాసతో బాధపడుతున్నప్పటికీ, క్షణంలో ఆ బాధ నివారణ కాగలదు. మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలు పడేలాగ చేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని పూచీ. గుణం కనిపించనిచో, ఖాళీప్యాకేజినిపంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీకెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు హామీ ఇస్తుంది. ఉబ్బసాన్ని. శ్వాసకాసను, జ్వరాన్ని నివారిస్తుంది.

Mendaco
మెండాక

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమై యుండిన రు. 3-0-0. మధ్యరకమై యుండిన రు. 3-8-0 పూర్తిగా యుండిన రు. 5.

గమనింపు:— ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము

CUPTHA LABORATORIES (F)
4, Commercial Bldgs
Netaji Subhas Road, Calcutta.

అద్భుత జ్యోతిష ఫలితములు

మీ జననకాల వివరములుగాని, పుష్పము పేరుగాని తెలుపుడు. సంవత్సర ఫలితము రు. 2. 3 సంలకు రు. 4-8-0. పూర్ణ జాతకము రు. 20. (అద్వాన్సుతో) 3 ప్రశ్నలకు రు. 2. 5-కి రు. 3. జాతకరత్నము రు. 1. పోస్టేజి వేరు. జగత్ప్రఖ్యాతి గాంచిన ప్రొఫెసర్ సంజీవరావు బి.ఎ హెచ్. పోస్టు ఖాసింకోట, విశాఖపట్టణం జిల్లా.

ఆయిల్ ఇంజన్లకు
ఈ క్రిందివారిని కలుసుకొనుడు
ది నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ,
పోస్టుబాక్సు నెం. 1616 - - - మద్రాసు 1.
టెలిఫోన్ - 55183.

కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1-8-0. పోస్టు ఖర్చులు అ. 6 రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. హింద్ బుక్ డిపో.
అరుణాచల మొదలివీధి, 29 నెం. మద్రాసు.



SHILPI SOM 41 TEL.

సేల్సు డిపోలు

మదరాసు: 14, సింగర్స్ రోడ్, బ్రాడ్వే.
విశాఖపట్నం: 18/10 శివాలయం వార్డ్, మెయిన్ రోడ్.
బెంగుళూరు సిటీ: అవ్యాట్ శ్రీనివాసాచార్ రోడ్.
ట్యూటికోరిన్: నెం. 15, విక్టోరియా స్ట్రీట్.
మంగుళూరు: 20/165, నిర్వేశ్వలాయా రోడ్.
దేవనగిరి: మండీపేట.
హైదరాబాద్ (దక్కన్): 62, బ్లాక్ 4 షారాహె ఉస్మాని సుల్తాన్ బజార్.
కొచ్చిన్: కల్వెట్టి రోడ్.



భోజనానంతరము మీకు కడుపులో నొప్పి లేక యితర అశాంతులు ఉన్నచో ఒక్క మోతాదు మెక్లీన్ బ్రాండ్ స్టొమక్ పౌడరును వాడి చూడండి. పరిపూర్ణమగు సమయోగముతో తయారై ప్రపంచ ప్రఖ్యాతి నందిన ఈ ఔషధము అజీర్ణ బాధాలక్షణములను త్వరగా నివారించి సుఖమును జీర్ణశాంతిని కలిగించును. కొనునప్పుడు దీనిపై "ఎలెక్స్ సి. మెక్లీన్" అను సంతకము ఉన్నదేమో గమనించండి. అదే అసలైనది.

ఇంకా: అంత్రవాయువు, హృదయములో మంట, కడుపు నొప్పులు, అమ్లపిత్తము, వికారము, మరియు ఇతర అజీర్ణ లక్షణములను నివారించును.

MACLEAN Brand Stomach Powder
Alex. C. Maclean

అన్ని ప్రాంతాలలోనూ న్యూస్ ఏజంట్లు కావాలి

"ముంకోల" ప్రతినెల 1, 8, 15, 22 తేదీలలో వెలువడు క్రిసెక్ వారపత్రిక. కలరు టైటిల్ 12 పేజీలు, క్రౌన్ సైజు. వెల రు. 0-2-0. ముందుముందు కార్టూన్లు కూడా వేయబడతాయి.
"పరమానందయ" ఆతిత్వరలో రాముని హాస్యరస వారపత్రిక—శంకర్సు వీక్లీ. ఆనంద వికటన్ పంథాలో నడుస్తుంది. కలర్సు ముఖచిత్రాలు, వ్యంగ్య చిత్రాలతో వుంటుంది. ముందు సైజు, ధర తెలుపబడుతుంది.
"ముంకోల 9 వ జన్మదిన సంచిక" విడుదలై — వివిధ ప్రాంతాలకు పంపబడింది. కొద్ది ప్రతులు మాత్రమే వున్నాయి. 100 పేజీలు వెల రు. 0-12-0. న్యూస్ ఏజంట్లు అయినవారు 1/4 కమీషన్ మినహాయించుకుని డబ్బు పంపితే సంచికలు పంపబడుతాయి.
ముంకోల: బెజవాడ.

భవిష్యద్వాణి

నీ విషయమై 1949 సంగలో ఏమి జరుగబోవును?

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన చర్య గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము. లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును. నీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మానవారిగ వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. చార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుచు చేయగలుగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన భోగట్టా నీకు తృప్తిగా నుండనియెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవ్‌దత్‌శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తర్‌పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A.P.M.) KARTARPUR. (E.P)

"కార్మికచట్టాలను అక్షరాల అమలు జరిపించాలి"

ప్రభుత్వానికి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 12—

భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ కార్యవర్గ సమావేశం సర్దార్ గౌతు లచ్చన్న (యం. యల్. ఏ) గారి అధ్యక్షతన నిన్న మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ ఆంధ్రరత్న భవనంలో జరిగింది.

రాష్ట్రీశాఖ రుసుములు యింతవరకు చెల్లించని అనుబంధ సంస్థలకు జూన్ నెలాఖరువరకు గడువు పొడిగిస్తూ, గడువులోగా చెల్లించని అనుబంధ సంస్థలనుబంధం రద్దుచేయాలని నిర్ణయించారు.

వివిధ కార్మికచట్టాల ననుసరించి జీతాల బట్వాడ, విద్య, వైద్యం, సెలవులు, పనివేళలు, సర్వీసులు, వర్క్సు కమిటీ నియామకాలు మున్నగు సౌకర్యాలు వివిధ పరిశ్రమలలో అమలు జరుపకపోవడం వల్ల నిరసన తెలుపుతూ, ఆయా సౌకర్యాలు కలిగించుటకె యజమానులు పూనుకోవాలని, ప్రభుత్వం వారు అమలు జరిపించాలని తీర్మానం చేశారు.

ఆహార పదార్థాలు, జీవితావసర వస్తువుల కొనే సందర్భంలో వ్యవసాయ కార్మికులు ప్రస్తుతం అనుభవిస్తున్న దుర్భరమైన యిబ్బందులు తొలగించుటకై, ప్రతిగ్రామంలో అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పరచాలని ప్రభుత్వానికి సూచనచేశారు.

ఏలూరులో క్రమవిరుద్ధంగా మూసివేసిన తోళ్ళ షాపులను తెరవాలని, తోళ్ళషాపు యజమానులను కార్మికులతో తదితర ప్రెస్సు యజమానులు పరిష్కారం చేసుకున్నట్లు, కాంగ్రెసు వాదియైన ఏటాభిరామావరం ప్రెస్సుయజమాని పరిష్కారం చేసుకోవాలని కోరుతూ తీర్మానం చేశారు.

యం. యస్. యమ్. రైల్వే యజమానులు నిర్బంధ విధానానికి గురిచేసిన యం యస్, యం. రైల్వే మెన్సు సంఘ అధ్యక్షుడు శ్రీ యస్. పాండురంగారావుగారి విషయమై ప్రభుత్వం అడ్జుడికేషన్ ఏర్పాటు చేయ్యాలని ప్రభుత్వం వారిని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

కృష్ణాజిల్లాలో రైస్, ఆయిల్, కార్మికులను సంఘటిపరచడానికి శ్రీ సమ్మెట అప్పలస్వామి గారికి అధికారమిస్తూ, దిగువ జిల్లాలకు లేబర్ ఆర్గనైజర్లను నియమించుటకై క్రింద పేర్కొన్న వారికి అధికార మిచ్చారు:

ఉత్తర విశాఖజిల్లా:—శ్రీ త్రిపుర నరహరిరావు గారు. దక్షిణ విశాఖజిల్లా: శ్రీ బీసెట్టి అప్పారావు గారు, తూర్పుగోదావరి: శ్రీ ముట్నూరి సోమ సుందరంగారు, పశ్చిమ గోదావరి:—శ్రీ అమలాల అప్పలస్వామిగారు. గుంటూరు:—శ్రీ ప్రగడ కోటయ్యగారు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, బళ్ళారి జిల్లాలు:—శ్రీ యస్. నరసింహారెడ్డిగారు.

కృష్ణాజిల్లాలోని జమీలాలు

వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ సూచన

విజయవాడ, జూన్ 12—

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ సర్వసభ్యసమావేశం శ్రీ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతన విజయవాడలో "ఆంధ్రరత్నభవనం" లో 12 వ తేదీన జరిగింది.

జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే ఎలక్షన్ కమిటీ సభ్యులుగా శ్రీకాకాని వెంకటరత్నం, పేట బాపయ్య, పెద్దర్ల వెంకట సుబ్బయ్య, కోతాడ వెంకటేశ్వర్లు, కలపాల సూర్యప్రకాశ రావుగార్లు ఎన్నుకోబడ్డారు.

సమావేశమునకు 64 మంది సభ్యులు హాజరైనారు. కాటూరు గ్రామములో కమ్యూనిస్టుల దారుణకృత్యములకు గురియై, అసువులు గోల్పోయిన ముఖ్య కాంగ్రెస్ వర్కర్ శ్రీ నన్నె రామలింగయ్యగారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేసూ తీర్మానంచేశారు.

అధికారోత్పత్తి గాను, జిల్లాలోని ఇరిగేషన్ పనులను త్వరలో పూర్తిచేయించినచో అదనంగా 20 వేల యకరములభూమి సాగు అవుటకు అవకాశమున్నదని, ప్రస్తుతమున్న ఇంజనీరింగ్ సిబ్బందువలన పనులు పూర్తియగుట అసంభవముగాన, వెంటనే ఒక ఇంజనీర్, మరి యిద్దరు ఓవర్‌సీర్లను నియమించి, ఇరిగేషన్ పనులు త్వరలో పూర్తిగావించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఈ జిల్లాలోనె జమీందారీప్రాంతము ఎక్కువగా ఉన్నందున రైతులకు-జమీందారులకు వచ్చే ప్రతి చిన్నతగాదాను ఆధారంగా తీసుకొని కమ్యూనిస్టులు ప్రభుత్వంపై రైతులను రెచ్చగొడుతున్నారు. కాన ఈ జిల్లాలోని జమీలన్నింటినీ వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సూచించారు.

రాజకీయ బాధితులకు భూములను ప్రభుత్వమే విచారణజేసి వెంటనే యిప్పించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

గంజాం, కోరాపుట్టి ఆంధ్ర మహాసభ 3 వ సమావేశం ఈ నెల 26, 27 తేదీలలో బరంపురంలో జరుగుతుంది. భారత రాజ్యాంగ పరిషత్సభ్యులు శ్రీ ఎం. అనంతశయనంగారు అధ్యక్షత వహించడానికి తిరుమలరావుగారు ప్రారంభోత్సవంచెయ్యడానికి ఆహ్వానించబడ్డారు. శ్రీ జి. నారాయణమూర్తి (ఎం. ఎల్. ఏ.) గారు అధ్యక్షులుగా, శ్రీ సి. వామనమూర్తి, జె. వి రమణమూర్తిగారు కార్యదర్శులుగా, 20 మంది సభ్యులతో ఆహ్వానసంఘం ఎన్నుకోబడింది.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

ఇండియా ప్రభుత్వం పేరు

న్యూఢిల్లీ, జూన్ 15—

నేడు రాజ్యాంగ పరిషత్తులో 27 వ క్లాజుపై చర్చ జరుగుతున్న సందర్భంలో నూతన రాజ్యాంగంలో ప్రస్తుత ప్రభుత్వం 'గవర్నమెంట్ ఆఫ్ ది డొమినియన్ ఆఫ్ ఇండియా" (ఇండియన్ డొమినియన్ ప్రభుత్వం) అని పేర్కొనబడిందని. కామన్‌వెల్తులో సభ్యత్వంగల ప్రతిదేశం తనయిష్టం వచ్చినపేరు పెట్టుకొనడానికి స్వాతంత్ర్యం కలదంటూ బ్రిటిష్ ప్రధాని చేసిన ప్రకటన దృష్ట్యా "ఇండియన్ యూనియన్ గవర్నమెంట్" అని గాని, "ఇండియన్ రిపబ్లిక్ గవర్నమెంట్" అనిగాని మార్చాలని శ్రీ హెచ్. వి. కామత్ సూచించారు.

ఇంతలో మహావీరత్యాగి లేచి "శ్రీ కామత్ వారం కొత్త పెండ్లికూతురు తన పుట్టింటిపేరు మార్చరానన్నట్టుగా వున్న"దనేసరికి సభ్యులందరు ఘొల్లున నవ్వారు.

మంత్రి ఉపన్యాసవేదిక కూలి పోయిన వైనం—బోగవోలు సంఘటన

ఇద్దరికి అతి బలమైన గాయాలు

నెల్లూరు, జూన్ 13—

"హరిజనుల, ఇతర వెనుకబడిన జాతుల పురోభివృద్ధి సవర్ణుల అభ్యుదయంతో అనుసంధింపబడి వున్నది. ఒండొరుల స్నేహ సహకారముల మీదనే భారతదేశ భవితవ్యం ఆధారపడి వున్నది. హరిజనాభ్యుదయానికై, బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులు చేసిన కృషి మరువదగినది కాదు. ఇక మహాత్ముడు వారి భాగ్యవిధాత, మానవసేవాతత్పరులకు మార్గదర్శకుడు. ఇట్టి పరిస్థితులలో హరిజనులు సవర్ణులపట్ల ద్వేషభావం కలిగివుండడం అన్యాయం. హరిజనులు ప్రస్తుతం పొందుతుండే సంపుగౌరవం వారిసేవ ఫలమే సుమా!" అని నిన్నసాయంత్రం మద్రాసు హరిజనాభ్యుదయ శాఖామంత్రి శ్రీ వి. పరమేశ్వరన్ కావలితాలూకా బోగవోలులో ఒక బ్రహ్మాండమైన హరిజన మహాసభలో ఉపన్యసిస్తూ ఉద్ఘాటించారు.

కాంగ్రెసు సంస్థ దేశమునకు చేసిన సేవను ఉగ్గడిస్తూ, గాంధీజీ, సూచించిన అహింసా విధానం వల్లనే ప్రపంచములో నిజమైనశాంతినెలకొల్ప గలదనీ చెప్పారు. హరిజనులు పృథక్పాపం పెంపొందే మనస్తత్వానికి స్వస్తి చెప్పినగాని యితర జాతులతోపాటు పురోగమించజాలరని, కులతత్వం మానవజాతికి వేరుపురుగు వంటిదని, వక్కాణించారు.

ప్రభుత్వం ముందు ఆహారకొరతను తొలగించనిదే యితర సమస్యలను పరిష్కరించజాలదన్నారు. ప్రజలు ప్రభుత్వంతో సంపూర్ణంగా సహకరించి ఒకటి రెండు సంవత్సరాలలో పున దేశమును స్వయంపోషకంగా చేయనిదే యితర సమస్యలు వీటిని పరిష్కరించడం సాధ్యము కావని, కమ్యూనిస్టు దేశ హితైషులు కారని చెప్పారు.

సరిగా ఈ సమయంలో ఉేకు పలకలతో అమర్చబడిన సభావేదిక, ఫటాలున నేలకూలింది. వేదికమీద ఆసీనులైన ప్రముఖులు, ఉద్యోగులు, ఉపన్యసిస్తున్న మంత్రి అందరు చిందర వందరగా ఒకరిమీదనొకరు పడిపోయినారు. కుర్చీలు విరిగిపోయినాయి. ఈ సందర్భంలో ఇద్దరికి బలమైన గాయాలు తగిలాయి, వారిని వెంటనే బిట్రగుంట రైల్వే ఆసుపత్రిలో చేర్చారు, ఒకరిని ఎక్స్‌రే పరీక్షార్థం ఈ దినం ఉదయం నెల్లూరు పెద్ద ఆసుపత్రికి తీసుకొని వచ్చారు.

ఈ గలభా జరగడానికి పదినిమిషాలకుముందు కమ్యూనిస్టు భావాలుగల యిద్దరు యువకులు మంత్రికి ఒక వినతి పత్రాన్ని సమర్పించడానికి ప్రయత్నించారు. కాని, ఉపన్యాసం మధ్యలో అట్టివి జరిగితే సభలో అల్లరి జరుగుతుందని కావలి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు అభ్యంతర పెట్టారు. వారు వినకపోవుట వా రిద్దరిని కస్టడీకి తీసుకొన్నారు. సభానంతరం వారిని వదిలివేసినట్లు తెలుస్తున్నది.

గలభా సర్దుబాటుఅయిన వెంటనే సభ జరిగింది మంత్రి ప్రసంగించిన తర్వాత శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు, శ్రీ యస్. యస్. వరదాచారి గారు, (యం. యల్. ఎ.) ఉపన్యసించారు.

ఉదయం, అచ్చట అస్పృశ్యతా నివారణను గురించి, మద్యనిషేధాన్ని గురించి, కావలితాలూకా సంఘ కార్యదర్శి శ్రీ కేసరి వెంకట్రామయ్యగారు కోరాబత్తిని చిన్నయ్యగారు వడియారం కాయప్పగారు ఉపన్యసించారు

శ్రీ పరమేశ్వరన్ నిన్న ఉదయం కారులో మద్రాసునుండి యిక్కడికి వేంచేశారు.

మంత్రి స్థానిక కాంగ్రెసు వాదులు జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకింగ్ యూనియన్ భవనంలో స్వాగత మిచ్చారు.

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మన్నేపల్లి హనుమంతరావుగారు మంత్రికి కాంగ్రెసు సేవకులందరిని పరిచయం చేశారు. మంత్రి గౌరవార్థం అల్పాహారవిందు చేశారు.

ఇచ్చటనుండి మంత్రి సపరివారంగా నెల్లూరు మునిసిపాలిటీ కార్యాలయానికివెళ్ళి అచ్చట వారి వినతి పత్రాన్ని అందుకున్నారు.

ఆ తర్వాత, నెల్లూరు స్పెషల్ సబ్‌జైలులో, శ్రీ వెలగపూడి సుందరరామదత్తు గారిచే బహూకరింపబడిన గాంధీ ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించారు.

ఆ సందర్భంలో మంత్రి మాట్లాడుతూ గాంధీపేరు ఉచ్చరించినంతమాత్రాన్నే లాభంలేదనీ, వారిఅహింసాసత్వాలను దైనందిన కార్యంలో అనుసంధించ జేయవలెననీ, ఏవో స్వార్థాలను మనస్సులో పెట్టుకొని గాంధీ పేరును దుర్వినియోగం చేయరాదని హెచ్చరించారు.

తర్వాత శ్రీ ఆత్తిసరం వెంకట్రామిరెడ్డి గారిచే బహూకరింపబడిన రేడియోకు ప్రారంభోత్సవం చేశారు,

యానాదిబాలుర వసతిగృహం, హరిజన విద్యార్థుల వసతిగృహం, కనాదీనాతెంలోని శ్రీ జనాభ్యుదయ సంఘం అయినా సాంఘికమంలి మంత్రి సందర్శించారు మంచి నడవడికను అలవరచుకొనమని హరిజన విద్యార్థులకు సలహా యిచ్చారు.

అనాధి శరణాలయంలో మంత్రి తన గౌరవార్థం శ్రీ సుంకు వెంకట్రాయ శ్రేష్ఠిగారిచే ఏర్పాటు చేయబడిన విందులో పాల్గొన్నారు.

నెల్లూరు అఫిషియల్ క్లబ్బువారు రాత్రి మంత్రికి విందుచేశారు.

కడపనుంచి మైసూరుకు రైలు మార్గం

పరిశీలనకై మద్రాసు ట్రాన్స్‌పోర్ట్ బోర్డు సిఫార్సు

మద్రాసు, జూన్ 15—

మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డిగారి అధ్యక్షతను నిన్న సాయంకాలం మద్రాసు ట్రాన్స్‌పోర్టుబోర్డు సమావేశం కౌన్సిల్ భవనంలో జరిగింది. రెవిన్యూ శాఖామంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు ఈ సమావేశంలో హాజరయ్యారు.

కడపనుంచి మైసూరుకు రైలు మార్గాన్ని నిర్మించే విషయమై ట్రాఫిక్, ఇంజనీరింగ్ శాఖలు సర్వే చేయాలని, దానికి సంబంధించిన అధికారాలకు సిఫార్సు చేయడానికి నిశ్చయించబడినట్లు తెలుస్తున్నది.

మద్రాసునుంచి బెంగుళూరుకు నేరుగా బస్సు రవాణా ఏర్పాట్లు చేయాలనే ప్రతిపాదన అంగీకరించబడలేదని తెలుస్తున్నది.

సత్య మంగళం: హొసనూరుల మీదుగా కోయంబత్తూరు - మైసూరులకు బస్సు ఏర్పాట్లు అనవసరమని బోర్డు అభిప్రాయపడింది.

మీనంబాకంనుంచి పారిస్ కార్నర్‌వరకు ఎక్స్‌ప్రెస్ బస్సులను నడిపించాలనే ప్రతిపాదన కూడా తోసివేయబడింది.

రవాణాశాఖకు సంబంధించిన ఉద్యోగులు కాక మద్రాసు పోర్ట్‌ట్రస్ట్ అధ్యక్షుడు, ఎం. ఎస్. ఎం., ఎస్. ఐ. ఆర్. రైల్వే ప్రతినిధులు, మైసూరు రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ జనరల్ మేనేజర్, రాష్ట్రీ విమానయాన సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

జూపూడిలో కమ్యూనిస్టులదాడి వివరాలు

నిడుబ్రోలు, జూన్ 13—

జూపూడిలో 11 వ తేదీ ఉదయం 9-30 గంటలకు రిజర్వు పోలీసులకు - కమ్యూనిస్టులకు జరిగిన సంఘర్షణను గురించి క్రింది వివరాలు తెలుస్తున్నవి.

ఏరువాక పౌర్ణమి ఉత్సవం జరిగిన 10 వ తేదీన వ్యవసాయ కూలీ ఒక్కొక్కనికి 30 బస్తాల కూలీ ఇవ్వాలనివినాదాలు చేసుకుంటూ 200 మంది ప్రముఖ కమ్యూనిస్టులు కర్రలు, బరిసెలు, జెండాలతో ఒక పూరేగింపుగా ముప్పాళ్లే నుండి బయలుదేరి బ్రాహ్మణ కోడూరు, గోళ్ళమూడి పాలు గ్రామాలమీదుగా తమ కేంద్రమయిన జూపూడికివచ్చిచేరి పెద్దప్రదర్శనం జరిపారు

8 వ తేదీన జూపూడిలో క్రొత్తగా పోలీసు స్టేషన్ తెరచిన సందర్భంలో నియమించినబడిన కొలది మంది రిజర్వుపోలీసులమీద వారు దాడి జరుపగా పోలీసులు కాల్పులు చేశారు. ఈలోగా జిల్లాపోలీస్ సూపరింటెండెంటు శ్రీ బి. కల్యాణ రావు (ఇన్‌ఛార్జి జిల్లామేజిస్ట్రేటు) గారు, శ్రీ యి. ఆం. దాసు, (సబ్‌మేజిస్ట్రేటు) గారు, శ్రీ బి. వి. సుబ్బారావుగారు రెండు రిజర్వు దళాలతోఅచ్చటికి వచ్చారు, పోలీసుబలాలను చూడడంతో గుండు దెబ్బలు తగిలిన వారిని ఎత్తుకొని కమ్యూనిస్టులు పరారీ అయినారట.

తుపాకి దెబ్బవల్ల మరణించినవాని శవపంచాయతీ జరిగింది. ఇతడు యెచ్చటివాడో గుర్తు తెలియదు.

ఆ సాయంకాలానికి డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ వి. వి. వేణుగోపాల మొదలియార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. సీతారామయ్యగారు దెబ్బలు తగిలిన వారిని ఆసుపత్రికి పంపించారు.

ఒంగోలు సబ్‌కలెక్టర్ శ్రీ ఎ. కృష్ణస్వామిగారు, నార్తరన్ రేంజి డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పార్థసారథి అయ్యంగార్లు నిన్న జూపూడికి వచ్చారు.

రిజర్వు దళాలు పోలీసు స్టేషన్‌కు కాపలా కాస్తున్నవి. ఈ సందర్భంలో 54 మంది అరెస్టు చేయబడి గతరాత్రి యిచ్చటికిగొని రాబడి రిమాండు చేయబడినారు.

పశ్చిమ కృష్ణాజిల్లాలో ఇరిగేషన్ స్కీములు

మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంగారికి కాంగ్రెస్ ప్రముఖుల మెమొరాండం

విజయవాడ, జూన్ 11—

మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖా మాత్యులు శ్రీ ఎం. భక్తవత్సలంగారు విజయవాడకు వచ్చిన సందర్భంలో పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ పేట బాపయ్యగార్లు నందిగామ తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రేపాల బుచ్చి రామశేషయ్యశ్రేష్ఠిగారు, శ్రీ దుగ్గ సదాశివేశ్వర ప్రసాద్ (రాష్ట్రీకాంగ్రెస్ సభ్యుడు) గారు, జిల్లా రైతుకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కోతాడు వెంకటేశ్వర్లుగారు, జగ్గయ్యపేట పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లక్ష్మీపతిగార్లు మంత్రిని కలుసుకొని జిల్లాలో అధికాహారోత్పత్తికి గల అవకాశాలకు గురించి ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ స్కీములను గురించి పూర్తి వివరాలను తెలియజేస్తూ ఒక మెమోరాండం సమర్పించారు. ప్రస్తుత ఆహారపరిస్థితిని గురించి వారు మంత్రితో చర్చించారు.

మంత్రి మెమోరాండంలో సూచించిన పనులను త్వరలో విచారించి తనకు పంపవలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు ఉత్తర్వుచేశారు.

నందిగామ తాలూకా కాంగ్రెసు సంఘంవారు తక్కువ వ్యయంతో అధికంగాసాగు అగుటకు గాను కొడవరం, గొట్టెముక్కల, పోచంపల్లి, చందాపురం, ఉస్తేపల్లి వగైరా గ్రామాల ప్రాజెక్టుల నిర్మాణమును గురించి తమ మెమోరాండములో సూచించారు.

నందిగామ తాలూకాలో విద్యుచ్ఛక్తి సరఫరా విషయమై మంత్రితో చర్చించి ఒక మెమోరాండంలను గూడా సమర్పించారు.

పెదకూరపాడులో హరిజన విద్యార్థినులకు వసతి గృహం

పెదకూరపాడు, జూన్ 12—

సత్తెనపల్లితాలూకా పెదకూరపాడు గ్రామంలో జూలై 1 వ తేదీని సరోజినీ నాయుడు హరిజన బాలికల వసతి గృహం ప్రారంభం జరుతుందని 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదువుకొను బాలికలు పేదరికపు ధ్రువపత్రాలతో దరఖాస్తులను ఈ నెల 25 వ తేదీలోగా తనకు పంపవలసిందిగా కార్యదర్శి శ్రీ దరిశి లక్ష్మయ్య గారు తెలియజేస్తున్నారు.

మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యాలయాన్ని జినీవాకు మార్చవలెనని సమితిలో సభ్యత్వంగల దేశాలు తిరిగి ప్రతిపాదించగలవని, న్యూయార్క్‌లో తమ ప్రతినిధి వర్గాల మంచకంవల్ల దాలర్లచిక్కు వస్తుండడమే దీనికి కారణమని తెలుస్తున్నది.

5వ పేజీ తరువాయి

మంత్రులపై ఆరోపణలు

ముఖ్యంగా మంత్రులను గురించిన ఫిర్యాదులలో ఇదే కాంగ్రెస్ ఆచారం, శ్రీ రాజేంద్రప్రసాద్ కాలంలో మద్రాసు మంత్రులందరు పంపిన జవాబులు ఈ కార్యాలయానికి చేరాయి. శ్రీ శంకరరావు దేవ్ ను కొంతకాలం క్రిందటే ప్రాథమిక విచారణకోసం పంపాలని నిశ్చయించబడింది. కాని, వివిధ కార్యాంతరాల వల్ల ఆయన ఇంతవరకు రాలేకపోయారు."

శ్రీ శంకర్‌రావ్‌దేవ్‌కు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గారి లేఖ

తనపై చేయబడిన ఆరోపణలకు సమాధానంగా

మద్రాసు, జూన్ 14—

లోగడ ఆంధ్ర రాష్ట్రీ కాంగ్రెసు సంఘానికి కార్యదర్శిగా పనిచేసిన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గారు తమపై చేయబడిన ఆరోపణలకు సమాధానంగా శ్రీ శంకర్‌రావ్ దేవ్‌కు ఒకలేఖ అందజేశారు

తాము డాక్టర్ పట్టాభి శ్రీ ప్రకాశం, ఆచార్య రంగా గ్రూపులలో దేనికి చెందననీ, 1946 నుంచి ముఠా రాజకీయాలకు వెలిగా వుంటూ, చేతనైనంత వరకు స్వతంత్రంగా కాంగ్రెసుకు సేవ చెస్తున్నానని శ్రీ బ్రహ్మయ్యగారు తమలేఖలో పేర్కొన్నారు. తమపై చేయబడిన ఆరోపణలు నిరాధారాలని, కల్పితాలని వివరించారు.

తాము ఎన్నడు ఇనుం, ఉక్కు పర్మిట్లకోసం స్వయంగా కాని, ఇతరుల ద్వారాగాని దరఖాస్తు చేయలేదన్నారు. "జైహింద్‌టాకీస్"వారు (విజయవాడ) సినిమాహాలు కట్టుకోవానికి ఇనుముకోసం దరఖాస్తు చేయగా, ఆ సందర్భంలో మాత్రం శ్రీ ఎం. టి. రాజుగారిని రెండుసార్లు కలుసుకున్నాననీ, ఆ దరఖాస్తుమీద మంజూరైన ఇనుంతో వారు సినిమాహాలు కట్టుకున్నారని పేర్కొన్నారు

ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసుసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు ప్రభావిక వ్రాతమూలకంగా ఫిర్యాదుచేయడం, ప్రధాని ఎట్టి విచారణ జరపకుండా దానిని విశ్వసించడం విచిత్రంగా వున్నదని, ఇది తమపై అభాండాలు వేయడంతప్ప మరేమీకాదని శ్రీ బ్రహ్మయ్య గారు తెలిపారు.

"శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, దుగ్గిరాల బలరామకృష్ణయ్య, ఓబుండూరి రామస్వామిరెడ్డియార్‌గార్లు నాపైగల ఆరోపణలు నిజమేనని తాము విశ్వసిస్తున్నట్లు భగవత్సాక్షిగా ప్రమాణం చేయడానికి సంసిద్ధమైతే, నాకై నేను శాశ్వతంగా రాజకీయాలనుంచి విరమించగలను, లేనిచో, ఎవరిద్వారా విచారణ జరిపించినప్పటికీ నాకు అభ్యంతరంలేదు" అని శ్రీ బ్రహ్మయ్యగారు స్పష్టపరిచారు.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, జూన్ 15—

అమ్మకం వస్తు	రు. అ. పై.	
సవరం చిల్లరధర	75 0-0	
ఫాన్లా బంగారం	118 4-0	
మూసా బంగారం	116-0-0	
వెండి వందతులాలు	190 0-0	
వెండి తులం	1-15 0	
కొబ్బరినూనె		
(37 పౌన్లు) గల డబ్బా 1	31-7-0	31-6-9
వేరుశెనగ గింజలు		
(531 పౌనులు) మెషిన్ సరకు		
బజారు ధర	175-0-0	178-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	366-0-0	
ఉయ్యూరు (2 అందరు)	92-12-9	
హొస్పేట (2 అందరు) స్టాకులేదు		
చిల్లర ధర) వీసె 1-5	1-5-0	
బోరా (25 పౌనులు)	12-0-0	
సుగర్ (క్యాండీకి ..)	13-0-0	
ఫ్లవర్ సుగర్ (క్యాడీ) ..	13-8-0	
కాన్పూర్ (2 అందరు)	92-0-0	93-4-9

న్యూయార్క్ ప్రత్తి [జులై]

న్యూయార్క్, జూన్ 14—

నేటి ఓపెనింగు	32.84
నేటి క్లోజింగు	32.94

1949 విరోధినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ షష్ఠి
గురువారం జూన్ 16-వ తేదీ
షష్ఠి రాత్రి 2-2 గంటలవరకు
ధనిష్ఠ నక్షత్రం పగలు 10-53 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 7-25 నుంచి 9-12 గంటలవరకు

రేడియో

(శుక్రవారం, జూన్ 17)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గీతావళి: ఎమ్. రామలింగశాస్త్రి: 7-30 వీణ: కె. జోగారావు; 8-15 (పాట) నాళం వనజాగుప్త;

సాయంత్రం 5-30 "పేరంటము"; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6-20 (పాట) ఎమ్. రామలింగశాస్త్రి; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 రికార్డులు; 7-45 "శరీర మాద్యంఖలు ధర్మసాధనం" తెలుగులో ప్రసంగం: - ముష్టి లక్ష్మీనారాయణ; 8-0 వీణ: కె. జోగారావు; 8-30 (పాట) నాళం వనజాగుప్త; 9-15 భక్త భల్లన": హరికథా కాలక్షేపం; 10-0 ముగింపు.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 గంటలకు స్వాగతం; 7-30 పాట: ఎమ్. ఎస్. కమలాదేవి; 8-15 సినిమా (రికార్డులు).

211.3, 41.32 మీటర్లలో 1-0 మహిళా మండలి; 1-40 సినిమా సంగీతం; 5-30 పాట: తంగం అయ్యాదొరై; 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 వాతావరణము-వాణిజ్య వార్తలు; 6-20 పాట: ఆర్. ఎస్. శ్రీనివాసన్; 7-30 రికార్డులు; 8-15 వీణ: వి. శ్రీకంఠ అయ్యర్.

41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగులో వార్తలు; 7-15 తంజావూరు లక్ష్మీనారాయణయ్యర్ (రికార్డులు) 8-30 వేణువు: ఎన్. కోదండపాణి.

31.28 మీటర్లలో 12-30 పాట: ఎన్. భువనేశ్వరి; 1-50 తెలుగులో వార్తలు; 2 వేణువు: నిలయ విద్వాంసుడు; 2-15 ఫిడేలు: ఎన్. ఇంద్రగోపాల్; 3-45 (రికార్డులు) జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం; 4 0 పాట: ఎన్. విశ్వనాథన్.

60; 68 మీటర్లలో 6-20 రికార్డులు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-30 రికార్డులు; 10-0 "అష్టపదులు": ప్రయోగ నరసింహశాస్త్రి; 10-30 ముగింపు.

శ్రీ కర్ణవీర నాగేశ్వరరావుగారికి పండిత సన్మానం

చీరాల, జూన్ 13—

నిన్న సాయంకాలం సంస్కృతాంధ్ర హిందీ విద్యాలయంవారి ఆధిపత్యాన, "సాహిత్య శిరోమణి" పండిత కర్ణవీర నాగేశ్వరరావుగారికి విద్యార్థులు సన్మానసభ ఏర్పాటుచేసి, పండిత సన్మానం క్రింద అర్థమూట పదహార్లు సమర్పించారు. సభకు శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు పంతులుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు, శ్రీ బంద సుబ్రహ్మణ్య కవిగారు, శ్రీ అచ్యుతుని గోవింద రావు పంతులుగారు నాగేశ్వరరావుగారు చేస్తున్న సంస్కృతాంధ్ర హిందీ భాషా సేవనుగురించి ఉపన్యసించారు శిఖాకొల్లి కోటేశ్వరమ్మ అనె 10 సంవత్సరాల బాలిక వాల్మీకి జీవితమును గురించి చక్కగ నుపన్యసించినది.

పండిత నాగేశ్వరరావుగారు సంస్కృతాంధ్ర హిందీ భాషల ఆవశ్యకతనుగురించి ముచ్చటిస్తూ విద్యార్థులు తమకు చేసిన సన్మానానికి ధన్యవాదాలర్పించారు. నాగేశ్వరరావుగారి శిష్యకోటి ఒక సంఘంగా ఏర్పడి ఆయన రచించిన హిందీ సంస్కృత ఆంధ్ర రచనలు ప్రచురించడం ఉచితమని అధ్యక్షుడు హెచ్చరించాడు.

ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రమాణ పత్రాలు యివ్వబడినవి.

పాదరక్షలు సవ్యంగా కొనేమార్గం

పాదరక్షల నాణ్యంసంగతి మీకేమీ తెలియకపోతే, మంచివి కొనుక్కోడానికి ఒక్కటే మార్గం. అదేమంటే పేరున్న మంచి కంపెనీ సరకు కొనడమే. ఫ్లెక్స్ పాదరక్షలన్నీ మంచివే. ఫ్లెక్స్ పేరు ప్రత్యేకం కావాడగలిగినవే. అడుగున ఫ్లెక్స్ పేరు వుంటుంది. అవి చాలాకాలం మనగలవు కనుక చాలా చౌక అయినవి కూడా. ఇప్పుడు మీ వూర్లోని ఫ్లెక్స్ వ్యాపారి వద్దకు వెళ్లిచూడండి. రకరకాల పాదరక్షలు మీకు అందుబాటులో కనుపించగలవు. ఇండియా అంతటా ఫ్లెక్స్ వ్యాపారులు కలరు.

ఫ్లెక్స్ పేరు ఒక్కటి తెలిస్తేచాలు



PRICES TO SUIT ALL

బ్రోగాన్	రు. 19/8/-
సెమీబ్రోగాన్	„ 19/8/-
స్కీషూస్	„ 19/8/-
డెర్బీషూస్	„ 15/8/-
ఆక్స్‌ఫర్డ్స్	„ 15/4/-
ఫుల్‌స్లిప్పర్స్ (గీషిన్స్)	„ 16/4/-
సలీమ్‌షూస్	„ 15/4/-
ఫుట్‌బాల్‌షూస్	„ 12/4/-
సమ్మర్‌సాండిల్స్	„ 15/12/-
బాయిస్‌షూస్	„ 14/8/-
పిల్లల జోళ్ళ	„ 13/8/-
	„ 5/10/-

మంచివికొనండి అవి ఫ్లెక్స్

చీఫ్ ఫ్లెక్స్ ఏజెంట్లు: ది భలా షూ కంపెనీ, మెస్టన్ రోడ్, కాన్పూర్, యు. పి.

FLEX Reliable Shoes FOR MEN, BOYS & CHILDREN

తయారుచేసేవారు ది నార్త్ వెస్ట్ టానరీ కంపెనీ, కాన్పూర్, యు. పి. ఒక్కటే.

F. 108

స్థానిక ఫ్లెక్స్ వ్యాపారులు కరీమ్ షూ మార్కెట్ (బ్రాడ్వే బస్సుస్టాండ్‌కు ఎదురుగా) మద్రాసు

రైతు సోదరులారా!

ప్యారీకంపెనీ రసాయనిక ఎరువులు

చాలా కాలమునుంచి ఉపయోగించి ఫలితమును పొంది అనేకమంది సంతసించుచున్నారు.

మంచి తరుణము! త్వరపడుడు!

వెలసరసము - ఫలమధికము

మెట్ట, మాగాణి వగైరా అన్ని పరిచేలకు - వేరుశనగ, జొన్న వగైరా మెట్ట పైరులకు మిరప, పసుపు, చెరకు తోటలకు, వర్జీనియా (దొర) పొగాకు, నాటుపొగాకు తోటలకు ప్రత్యేకముగా తయారుచేయబడిన ఎరువులు విరివిగాకొని ఉపయోగించి లాభమును పొందుడు.

రైతుల సౌకర్యార్థము ఏర్పాటు చేయబడిన:

కంపెనీ ధరలకు దొరకు డిపోలు

కృష్ణాజిల్లా: విజయవాడ, నూజివీడు, గుడివాడ, మచిలీపట్నం, వల్లపల్లి, అవనిగడ్డ, ఉయ్యూరు, నందిగామ.

గుంటూరు జిల్లా:- పెద్దపరిమి, మంగళగిరి, తుళ్ళూరు.

విజయవాడ. 15-6-49. పచ్చవ పాపయ్య, ముప్పా నారాయణరావు. ప్యారీకంపెనీ ఎరువులకు కృష్ణా, గుంటూరు జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్లు.

మావద్ద వర్జీనియా పొగాకు క్యూరింగు బారనులకు కావలసిన పూర్తి ఫర్నేసు సెట్లు, వాటి పనిముట్లు, ప్యారోమీటర్లుకూడ దొరకును.



BY AIR MAIL ★ Morning Edition

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 141
6 పేజీలు వెల ఒక అణా
మద్రాసు శుక్రవారం
17-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

"తెల్ల" రాజ్యంలో న్యాయం

ఇర్విన్ టన్, జూన్ 15—
యునైటెడ్‌స్టేట్స్ జార్జియా పరగణాలో కాలెబ్ హిల్ అనే 28 సంవత్సరాల నీగ్రోను చిత్రవధ చేసిన ఇద్దరు అమెరికన్‌లను కోర్టువారు విడుదల చేశారు. తెల్లవారు మాత్రమే జడ్జీలుగాగల గ్రాండ్ జూరీ డెనిస్ లామర్ పుర్విస్ (37), మాల్కొం విలియమ్ పియర్స్ (27) నీగ్రోను హత్య చేసినట్లు తగు సాక్ష్యాధారం లేదన్నది. కాలెబ్ హిల్ ముగ్గురు బిడ్డల తండ్రి. మే 30 వ తేదీన ఇతనిని హంతకులు జెయిలు నుంచి ఈడ్చుకునిపోయి, చావమోది, తుపాకితో కాల్చి, పెట్రోలుపోసి తగలబెట్టారు.

సినిమా ప్రదర్శనలపై కొత్త పన్ను

మద్రాస్ ప్రభుత్వ ప్రతిపాదనకు సెలెక్ట్‌కమిటీలో విశేషంగా సవరణలు

మద్రాసు, జూన్ 16—
వినోదపు పన్ను చట్టాన్ని సవరించడానికై మద్రాసుప్రభుత్వం తయారుచేసిన బిల్లును పరిశీలిస్తున్న సెలెక్టుకమిటీ బిల్లు ప్రతిపాదనలను చాలవరకు మార్చివేస్తూ నేడు నిర్ణయాలు చేసింది.

బిల్లులో ప్రతి సినిమా ప్రదర్శనానికి కొంత పన్ను వసూలు చేయాలని సూచించబడగా ఒక్కొక్క సినిమా హాలులో జరిగిన ప్రదర్శనాలలో నూటికి 50 వంతులకు మాత్రమే పన్ను విధించాలని సెలక్టు కమిటీ నిర్ణయించినది.

చెన్నపురిలో సినిమా ప్రదర్శనం ఒక్కొక్కదానికి అయిదు రూపాయలు పన్ను విధించాలని బిల్లులో సూచించబడగా ఈ పన్ను రెండున్నర రూపాయలుగా మాత్రమే సెలక్టు కమిటీ నిర్ణయించింది.

పెద్ద మునిసిపాలిటీలలో ప్రదర్శనానికి రెండు రూపాయలు, చిన్న మునిసిపాలిటీలలో 1-8-0, తతిమ్మవాటికి రూపాయి వసూలు చెయ్యాలకూడా నిర్ణయించబడింది. బిలులో 4, 3, 2 రూపాయల చొప్పున వసూలు చేయాలని ప్రతిపాదించబడింది.

మునిసిపాలిటీలలోను, పదివేలకు మించిన జనాభాగల పెద్ద పంచాయతీలలోను వుండేవి తప్ప తక్కిన మిగతా టూరింగ్‌సినిమా లన్నింటిని మినహాయించాలని కూడా నిర్ణయించబడింది.

కొత్త పోస్టు కవర్లు

బొంబాయి, జూన్ 15—
నేడే అమ్మకం ప్రారంభించబడిన రెండణాల కవర్ల కోసం నేడు బొంబాయి జనరల్ పోస్టాఫీసుకు ప్రజలు విపరీతంగా ఎగబడ్డారు.

ఎర్రటి రంగుపై నవభారతం ముద్ర-మూడు సింహాలు, అశోక స్తంభం-తెల్లగా ముద్రించబడింది.

ఇంతవరకు వుంటున్న జార్జిరాజు బొమ్మకు మారుగా ఈ బొమ్మ వేయడం ఇదే మొదలు.

కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుల పీడ

మద్రాసు అసెంబ్లీలో త్వరలో అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదన

మద్రాసు, జూన్ 16—
కృష్ణాజిల్లాలో కమ్యూనిస్ట్ చర్యల మూలంగా ఏర్పడిన పరిస్థితిపై చర్చ జరిపేనిమిత్తం మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లి సమావేశంలో ఒక అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదనను చెయ్యడానికి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య (ఎమ్. ఎల్. ఏ.) గారికి ప్రధాని, లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు అనుమతి యిచ్చారు.

జూన్ 20 వ తేదీని ఈ ప్రతిపాదన చెయ్యబడగలదని తెలుస్తున్నది.

కాశ్మీర్ ప్రతినిధులకు భారత రాజ్యాంగపరిషత్తు స్వాగతం

న్యూఢిల్లీ, జూన్ 16—
నేడు రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో 40 లక్షల మంది జమ్ము-కాశ్మీర్ సంస్థాన ప్రజల తరఫున నలుగురు ప్రతినిధులు మొదటిసారిగా చర్చలలో పాల్గొన్నారు. వీరికి ఈ సమావేశంలో బ్రహ్మాండమైన స్వాగతంయివ్వబడినది.

కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా, రెవిన్యూ మంత్రి మీర్జాఅఫ్జల్‌బేగ్, కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యదర్శి మౌలానా మహమ్మద్ సయీద్, ఉధంపూర్‌జిల్లా జాతీయ మహాసభ కార్యదర్శి పండిట్ మోతీరాంగార్లు నేడు రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో కాశ్మీర్ ప్రతినిధులుగా తమ స్థానాలలో ఆసీనులయ్యారు.

షేక్ అబ్దుల్లా, అతని సహచరులు బ్రహ్మాండమైన హర్షధ్వనులమధ్య ప్రమాణ స్వీకారంచేసి రిజిష్టరులో సంతకంపెట్టిన తదుపరి అధ్యక్షస్థానం వైపుకునడచి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌తో కరచాలనంచేశారు. ఈ కార్యకలాపాన్నంతటినీ కళ్ళు మిరుమిట్లుగొలిపే ఆర్కి-లాంపుల సహాయంతో ఫిలిం తీశారు.

తర్వాత కాశ్మీర్ ప్రతినిధులకు పరిషత్తు తరఫున అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్వాగతమిస్తూ ప్రసంగించారు.

ఇప్పటికే ఇండియాలో చేరిన అన్ని సంస్థానాలకు రాజ్యాంగపరిషత్తులో ప్రాతినిధ్యం లభించిందని ఆయన చెప్పారు. కాశ్మీర్ ప్రతినిధులు ఈ సభకు రావడానికి కొంత ఆలస్యం జరిగినప్పటికి వారు సరియైన సమయానికే వచ్చారని ఆయన అన్నారు. మిస్టర్ షేక్ అబ్దుల్లా ముందు స్థానాలలో ప్రధాని నెహ్రూ ప్రక్కనే కూర్చున్నాడు.

చైనా రాజధాని

చుంగ్‌కింగ్‌కు మార్పిడి సంభవమట

హ్యూనాన్‌లో వరదల వల్ల కమ్యూనిస్టుల ముట్టడికి ఆటంకం

కాంటన్, జూన్ 15—
చైనాలో ధాన్యం పంటకు ప్రసిద్ధికెక్కిన హ్యూనాన్ రాష్ట్రంలో వరదల మూలంగా 20,000 మంది ప్రజలు మునిగిపోయారని చైనీస్ సెంట్రల్ న్యూస్ ఏజన్సీ తెల్పుతున్నది. అయితే, ఈ వార్త ఇంకా ధ్రువపడలేదు.

వరదలు ఇంకా తీవ్రముగానున్నవనీ, చైనా ఆపద్ధర్మ రాజధానీ నగరం కాంటన్ దిశగా కమ్యూనిస్టుల పురోగమనం విలంబనకాగలదనీ ఒక ప్రభుత్వప్రతినిధి అన్నారు.

చైనాను కమ్యూనిస్టుల ఉపద్రవంనుండి

(మిగతా 4 వ పేజీలో)

బొంబాయిలో కమ్యూనిస్టు కార్యాలయాల సోదా

బొంబాయి, జూన్ 16—
బొంబాయిలోని కమ్యూనిస్టుపార్టీ, కర్మాగార యూనియన్, అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యాలయాలను, కొందరు కమ్యూనిస్టు కార్యకర్తల యిండ్లను నేటిసాయంకాలం పోలీసులు సోదాచేశారు.

నిషిద్ధ సాహిత్యాన్వేషణ సందర్భంలో ఈ దాడులు జరుపబడినవి.

కలకత్తాలో 144 వ సెక్షన్

కలకత్తా, జూన్ 16—
కలకత్తాలో జరిగిన అల్లరుల పర్యవసానంగా నేడు నగరంలో 144 వ సెక్షన్ తిరిగి అమలు పరచబడినది. అరాజకాలను అణచివేయడానికి తాము కృతనిశ్చయులైతిమని ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

9 మంది అరెస్టు

కలకత్తా, జూన్ 16
పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అ... సురేంద్రమోహన్ ఘోష్, ప్రముఖ నాయకుడు డాక్టర్ ప్రతాప్ చంద్రగుహా యిండ్లపై దాడిజరిగిన సందర్భంగా మధ్యాహ్నానికి 9 మందిని పోలీసులు అ... నట్లు తెలుస్తున్నది.

జూన్ 12 వ తేదీన దక్షిణ కలకత్తా ఎన్నికలు జరిగినపుడు పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ ఇంటిముందు, బాంబు ప్రేలిన సందర్భంలో అరెస్టు కాబడిన వ్యక్తిని జూన్ 21 వరకు పోలీసు కస్టడీలో వుంచడానికి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ఉత్తరువు చేశాడు.

కేరళ యూనియన్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ

జూన్ 25 వ తేదీని నాయకుని ఎన్నిక

మద్రాసు, జూన్ 17—
కేరళ యూనియన్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నుకొనే నిమిత్తం కొచ్చిన్, తిరువాన్కూర్ సంస్థానాల శాసనసభల కాంగ్రెస్ పార్టీలు జూన్ 25 వ తేదీని సమష్టి సమావేశం జరుపతలని కొచ్చిన్ ప్రధాని మిస్టర్ ఇక్కండి వారియర్ నిన్న సాయంకాలం "ఆంధ్రప్రభ" విలేఖరికి ఒక ఇంటర్వ్యూలో తెలియజేశాడు. యూనియన్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీనాయకుడు తన మంత్రివర్గంలో ఎవరెవరికి, మొత్తం ఎంతమందికి స్థానం వుండవలసిందీ నిర్ణయించుకుంటాడని పేర్కొన్నాడు.

కొచ్చిన్ తిరువాన్కూర్ సమ్మేళన సంఘం తన కార్యకలాపాలను ముగించిందని వెల్లడించాడు.

కేరళ యూనియన్ జులై ఒకటవ తేదీని అవతరిస్తోందని తెలియజేశాడు.

జూన్ 25 వ తేదీ సమావేశం గురించి ప్రశ్నించగా "మేము ఏక కుటుంబీకులుగా పరిగణించు కుంటున్నాము. వేర్వేరు సంస్థానాల వారమేననే భావమే లేదు" అని అన్నాడు.

శ్రీ శంకరరావుదేవ్ ఆహ్వానంపై మిస్టర్ వారియర్ నిన్న సాయంకాలమే చెన్నపురి వచ్చాడు. బహుశా కేరళ కాంగ్రెస్ వ్యవహారాలు గురించి చర్చించడంకోసం శ్రీ శంకరరావ్‌దేవ్ ఆయనను పిలిపించి వుండవచ్చు. ఆయన రేపే కొచ్చిన్‌కు తిరిగి వెడతాడు.

శంకరరావ్‌దేవ్ జరుపుతున్న విచారణలో ప్రతిష్టంభన

మంత్రుల సంజాయిషీ నకళ్ళను తమకు ఇవ్వవలసిందని ఫిర్యాదీల పట్టుదల

మద్రాసు, జూన్ 16—
కొందరు మద్రాసు మంత్రులపై ఆరోపణలు చేసినవారు నేడు శ్రీ శంకరరావ్‌దేవ్‌ను కలుసుకొని, లోగడ డాక్టర్ రాజేంద్రప్రసాదుకు మంత్రులు పంపిన సమాధానం నకళ్ళను తమ కివ్వవలసిందని, లేనిపక్షంలో విచారణలో తాము పాల్గొనడం సాధ్యంకాదని ఖచ్చితంగా చెప్పివేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

"మంత్రుల సంజాయిషీతో ఎట్టినిమిత్తం లేకుండా ఆరోపణలను రుజువుచెయ్యవలసిందని" శ్రీ దేవ్ ఫిర్యాదీలకు తేల్చిచెప్పినట్లుగా కూడా తెలుస్తున్నది.

మంగళవారంనాడు శ్రీ దేవ్ విచారణ ప్రారంభించినప్పటినుంచి శ్రీ కరంత్‌కు ఆయనకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవని దాని పర్యవసానమే ఇది అని తెలియవచ్చింది.

మంత్రులు ఏ పంథాను నిర్ణయించుకున్నారో తెలియకుండా విచారణలో పాల్గొనడం ఫిర్యాదీలకు దుస్సాధ్యంగా వున్నదనితెల్పుతూ శ్రీ కరంత్ శ్రీ శంకరరావ్‌దేవ్‌కు నేడు రెండుజాబులు పంపినాడట. మంత్రులు ఏ ఆరోపణలను ఒప్పుకొన్నదీ లేనిదీ ఆరోపణలను త్రోసిపేసిందీ తెలిస్తేనేకాని కేసు నడపడం వీలుకాదని నొక్కి చెప్పినట్లు తెలుస్తున్నది.

విచారణలో ప్రతిష్టంభన ఏర్పడిందని, దానిని తొలగించవలసిన సమయం దాటిపోయిందని ఫిర్యాదుల సన్నిహిత వర్గాలవారు అనుకొంటున్నారు.

అయితే నేటిరాత్రి చాలా ప్రొద్దుపోయాక శ్రీ శంకరరావ్‌దేవ్ "ఆంధ్రప్రభ" విలేఖరితో "విచారణ కొనసాగుతునే వున్నదని" పేర్కొన్నాడు.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు (ఎం. ఎల్. ఏ) నేటి సాయంకాలం శ్రీ శంకరరావ్‌దేవ్‌ను కలుసుకొని కాంగ్రెస్ సంస్థను పవిత్రం చెయ్యవలసిన ఆవశ్యకత గురించి ఆయనతో చర్చించారు.

శ్రీ ప్రకాశంగారితో కాంగ్రెసు కార్యదర్శి చర్చ

మద్రాసు, జూన్ 16—
కొందరు మంత్రులపైన కాంగ్రెసు వాదులపైన జరిపిన ఆరోపణల విచారణ సందర్భంలో నేటి ఉదయం శ్రీ టి. ప్రకాశంగారింటికివెళ్ళి ఆయనతో కొంచెంసేపు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ సంభాషించారు.

విచారణ ప్రారంభమయి నేటికి మూడు రోజులయింది.

నేటి ఉదయం అందరికంటె ముందుగా శ్రీ బి. భీమారావుగారు (యం. యల్. సి.) శ్రీ శంకరరావుదేవ్‌తో సంభాషించారు.

గవర్నమెంట్ భవనంలోని "గెస్ట్ హౌస్"లో ప్రస్తుతం కాంగ్రెసు కార్యదర్శి బసచేసి అక్కడే విచారణ జరుపుతున్నాడన్న విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ఈ గెస్ట్ హౌస్ ప్రక్కనే వున్న ఇంట్లో శ్రీ టంగుటూరి ప్రకాశంగారు వుంటున్నారు.

శ్రీ భీమారావుగారు మాట్లాడి వెళ్ళినపిమ్మట కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ ప్రకాశంగారింటికి వెళ్ళి ఆయనతో 15 నిమిషాలసేపు మాట్లాడివచ్చాడు; బహుశా తిరిగి ఆయనతో శ్రీ దేవ్ మాట్లాడవచ్చు.

మధ్యాహ్నం మద్రాసు ప్రధాని శ్రీ కుమారస్వామిరాజాగారు మర్యాదకోసం శ్రీ శంకర్‌రావుదేవ్‌ను కలుసుకొని, కొంచెంసేపు ఆయనతో సంభాషించారు.

విచారణకు ప్రభుత్వం తోడ్పాటు

నేటి ఉదయం పత్రికా విలేఖరులతో ప్రధాని కుమారస్వామి రాజా మాట్లాడుతూ వుండగా కొందరు మంత్రులపై జరుగుతున్న విచారణ గురించి ప్రశ్నించగా ఈ విచారణకు అవసరమైన పత్రాలన్నింటిని కాంగ్రెసు కార్యదర్శికి ప్రభుత్వం అందజేసి తోడ్పడుతున్నదని అన్నాడు.

మద్రాస్ హార్బర్ కార్మికుల సమ్మె

మద్రాసు, జూన్ 16—
తమ వేతనాలను హెచ్చుచేయవలసిందిగా కోరుతూ మద్రాస్ హార్బర్‌కు చెందిన దాదాపు 1,000 మంది కార్మికులు నేటిఉదయం ఆకస్మాత్తుగా సమ్మెప్రారంభించారు.

ఇట్టి ఫలితంగా నేడు హార్బర్‌లో చాలాపనులు స్తంభించిపోయినవి.

యెనంగ్యాంగ్‌లో 150 మంది విప్లవకారుల వధ

బర్మా ప్రభుత్వ సైన్యాలు ఘనవిజయం సాధించినట్లు ప్రకటన

రంగూన్, జూన్ 16—
మధ్యబర్మాలో ప్రధాన నూనెగని కేంద్రమైన యెనంగ్యాంగ్‌కు మూడు మైళ్ళదూరంలో విప్లవకారులతో హోరాహోరీ పోరాడి తుదకు వారిలో 140 మందిని ఖైదీచేసినామని బర్మా సైనిక రేడియో నేడు బ్రాడ్‌కాస్టుచేసింది. ఈ సంఘర్షణలో 150 మంది విప్లవకారులు హతమారినట్లు కూడా ప్రకటించబడింది.

రంగూన్‌కు దక్షిణంగా వున్న హరిహవాడి జిల్లాలో జరిగిన పోరాటంలో 55 మంది విప్లవకారులు మరణించారనికూడా బర్మా సైనిక రేడియో ప్రకటించింది.

హైదరాబాద్, జూన్ 15—
గుల్బర్గా జిల్లాలో నిర్వాసుల పునరావాసం నిమిత్తం 1,50,000 రూపాయలు ఇది వరకే తక్కావీ అప్పుల క్రింద హైదరాబాద్ ప్రభుత్వం పంచి పెట్టింది.

నల్లగొండ జిల్లాలో పునరావాసం నిమిత్తం 6,25,000 మొత్తం తక్కావీ అప్పుల క్రింద పంచి పెట్టబడింది.

అల్లాగూడ కొండలలో ముగ్గురు కమ్యూనిస్టుల అరెస్టు: వారి రేడియోసెట్టు స్వాధీనం

హైదరాబాద్, జూన్ 16—
సికింద్రాబాదులోని అల్లాగూడ కొండలవద్ద నిన్న పోలీసులు ముగ్గురు నల్లగొండజిల్లా కమ్యూనిస్టులను ఒక స్థానిక కాంగ్రెసువాది సాయంతో అరెస్టు చేశారు.

వారి యిండ్లను సోదాచేయగా ఒక రేడియో సెట్టు, 8 రివాల్వర్లు, 15 చేతి బాంబులు పోలీసులకు దొరికాయి.

నల్లగొండ, వరంగల్లు జిల్లాలకు ప్రత్యేక సైనికోద్యోగి

కమ్యూనిస్టులను అణచివేసే నిమిత్తం

హైదరాబాద్, జూన్ 16—
నల్లగొండ, వరంగల్లు జిల్లాలలో కమ్యూనిస్టులు తిరిగి విజృంభించినారని వార్తలు వచ్చిన కారణంగా, ప్రత్యేకంగా వారి దౌర్జన్యాలను నిర్మూలించే నిమిత్తం భారత సైనికదళానికి చెందిన బ్రిగేడియర్ ధగోల్కర్‌ను హైదరాబాద్ ప్రభుత్వం నియమించినట్లు తెలుస్తున్నది.

మూడు నెలలలో సంస్థానంలో కమ్యూనిస్టులు నేలరాచి వేయబడుతారని ఒక ప్రముఖ పోలీసు ఉన్నతోద్యోగి నేడు పేర్కొన్నాడు.

రైల్వే సిబ్బంది పని గంటలు విశ్రాంతి మున్నగువాని విషయమై రాజాధ్యక్ష నిర్ణయాన్ని అమలు జరపడానికి నిజాం స్టేట్ రైల్వే అధికారులు ఒక ప్రత్యేక ఉద్యోగిని నియమించారు.

లాయిక్ అలీ ముఠా విచారణ

త్వరలో స్పెషల్ ట్రిబ్యూనల్ నియామకం

హైదరాబాద్, జూన్ 16—
మీర్ లాయిక్ అలీ, ఆయన సహచరుల విచారణకు త్వరలో స్పెషల్ ట్రిబ్యూనల్ నెలకొల్పబడుతుంది. ఈ ట్రిబ్యూనలే సెయిద్‌కాశీం రజ్వీని కూడా విచారణ చేస్తుందని తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో ఉన్నత పోలీసు ఉద్యోగి అరెస్టు

ఒక హత్య సందర్భంలో

హైదరాబాద్, జూన్ 16—
చార్మినార్ ఏరియా (హైదరాబాద్ నగరం) పోలీసు అసిస్టెంట్ కమిషనర్ మీర్ అహమ్మద్ అలీ నేడు తన కార్యాలయంలో పనిచేస్తూవున్న సమయంలో అరెస్టు చేయబడినాడు.

వరంగల్లులో జరిగిన ఒక హత్యసందర్భంలో ఈయన అరెస్టుచేయబడినాడు.

ఇరాక్ ప్రభుత్వం ఖండన

సిరియా సరిహద్దులలో తమ సేనలను సమీకరించలేద

బాగ్దాద్, జూన్ 1.
సిరియన్ సరిహద్దుకు తమ సేనలను ... లించలేదని ఇరాక్ ప్రభుత్వం నేడు అధికార రీత్యా ప్రకటించింది.

ఇరాక్-సిరియన్ సరిహద్దువద్ద తమ సేనలు సమీకరించబడినట్లు వెలువడిన వార్తలు కేవలం నిరాధారములని ఇరాక్ విదేశ వ్యవహారాలశాఖ ఉపమంత్రి నేడు ప్రకటించాడు.

హైదరాబాద్, జూన్ 15—
హైదరాబాద్ ప్రభుత్వం ఖజానాలకాపలా నిమిత్తం 3000 మంది భటులను కొత్తగా తర్ఫీదు చేస్తున్నారని తెలుస్తున్నది.

లోగడ అరబ్బు సైనికులు ఖజానాలకాపలా కాసేవారు. పోలీసు చర్యల తర్వాత వారి స్థానే పోలీసులు నియమింపబడ్డారు.

ఫిలిప్పైన్స్‌కు చైనానుంచి కమ్యూనిస్టులు తరలివస్తున్నారా?

మనీలా, జూన్ 15—
జనసంఖ్య చాలా తక్కువగా వున్న లూజాన్ ద్వీపం తూర్పుకోస్తాకు చట్టవిరుద్ధంగా చైనానుంచి ప్రవాసితులను చేరవేస్తున్న నౌకలకోసం ఫిలిప్పీన్ గస్తీనౌకలు సోదాలు జరుపుతున్నవి.

ఎంతో గుర్తుపట్టరాని నౌకలు, సబ్‌మెరీన్లు కూడా చైనానుంచి మనుష్యులను, దొంగసరకును అత్యధిక సంఖ్యతో చేరవేస్తున్నట్లు పత్రికల వార్తలవల్ల తెలుస్తున్నది.

దక్షిణచైనా కోస్తాకు ఆవలవున్న అమోయ్ పార్మోజా ద్వీపాలనుంచి చట్ట విరుద్ధంగా ప్రవాసితులను తీసుకొని పెక్కు నావలు ఫిలిప్పీన్స్‌కు బయలుదేరాయని వార్తలు రాగానే, గస్తీ చర్యలు జరపవలసిందని నౌకాసేనకు ఉత్తర్వు పంపబడిందని ఫిలిప్పీన్ విదేశాంగ శాఖ ప్రతినిధి నేడన్నాడు.

ఈ నావలలో వలస వచ్చే వారందరూ కమ్యూనిస్టులని, లూజాన్ ద్వీపం తూర్పు కోస్తాలోని పర్వతాలలోవున్న కమ్యూనిస్టు దుండగుల సహాయంకోసం వస్తున్నారని కొన్ని వార్తలు తెలుపుతున్నవి.

పోలీసు చర్య అనంతరం
హైదరాబాద్ చరిత్రను చదువండి

హైదరాబాద్ పునర్జన్మ

సమగ్రమైన, సత్యమైన చరిత్రలో ముఖ్యఘట్టం కాగల వివరాలు
175 పేజీలు 12 ఆర్టు ప్లేట్స్ ధర రూపాయి మాత్రమే
త్వరలోనే ప్రచురించబడగలదు

ది డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్,
హైదరాబాద్ (దక్కన్)
ప్రతులు కావలసినవారు దరఖాస్తులు పెట్టుకోవచ్చు

పాకిస్థాన్ వైమానికదాడికి ఆఫ్ఘనిస్థాన్ అధిక్షేపణ

న్యూఢిల్లీ, జూన్ 16—
గడచిన ఆదివారంనాడు తమ ప్రాంతంపై పాకిస్థాన్ విమానాలు దాడిచేసినందుకు ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వానికి తీవ్రమైన నిరసనను తెలియపరచి అట్టి దుశ్చర్యకు సంజాయిషీ యివ్వవలసిందిగాకూడా కోరినదని ఇండియాలో ఆఫ్ఘన్ రాయబారి సర్దార్ నజీబ్ ఉల్లాఖాన్ నేడిక్కడ పత్రిక ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించాడు.

ఈ సంఘటనను ప్రస్తావించి ఆయన క్రింది విధంగా అన్నాడు:—

"ఈ దుర్ఘటనలో 15 మంది మరణించారు. 26 మంది క్షతగాత్రులయ్యారు. మొదట పాకిస్థాన్ గస్తీవిమాన మొకటివెళ్ళి ఆ ప్రదేశాన్ని పరిశీలించింది. ఆ పిదప రెండవ విమానం బాంబులు పడవేసింది. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వానికి తన తీవ్రనిరసనను పంపింది. సంజాయిషీకూడా కోరింది. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం పాకిస్థాన్ జవాబుకై వేచివున్నది."

"డూరండ్ శ్రేణికి సింధునదికి మధ్య నివసిస్తున్న పుష్టు ప్రజలు తమ స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్నమాట వాస్తవమే. వీరి స్వాతంత్ర్యాన్ని ప్రపంచం గుర్తించక తప్పదు."

"ఈ పర్వతజాతివారు బ్రిటిష్ ఇండియాలో భాగంగా పరిగణించబడలేదు. ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌ల మధ్య సద్భావపూర్వకమైన సంబంధ బాంధవ్యాలు నెలకొనేటట్లు చూడదలచిన దేశాలు పర్వతజాతివారి సమస్యను శాంతియుతంగాను, వివేకంతోను పరిష్కరించడానికి పూనుకోడం శ్రేయస్కరం."

సర్దార్ నజీబ్ ఉల్లాఖాన్ ఇంకా క్రిందివిధంగా అన్నాడు:

"పాకిస్థాన్‌తో ఘర్షణ పడడం మా అభిమతం కాదని, ఆదేశంపై మాకు దురుద్దేశాలు లేవని మేము పెక్కుసార్లు ఎలుగెత్తి చెప్పాము కాని, ఈ సమస్యను పరిష్కరించడంలో పాకిస్థాన్ అవలంబిస్తున్న పద్ధతి కాలానుగుణంగాను, వాస్తవమైనశాంతిసంప్రదాయానికి, ప్రజాస్వామ్య ప్రియులైన ప్రజలవిధానానికి అనుగుణంగాను లేదు."

ప్రకటన

ది హిందుస్తాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ,
న్యాషిప్పుయార్డు వర్క్సు, విశాఖపట్నం.

విశాఖపట్నం హిందుస్తాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ కార్మికులకు

ఇందుమూలముగా తెలియపరచడమేమనగా,

విశాఖపట్నంలో వున్న మిస్సర్సు సిందియా స్టీము నావిగేషన్ కంపెనీవారు యీ కంపెనీ వారికి యిచ్చిన కంట్రాక్టు పనులు పూర్తి అయినందున విశాఖపట్నం సిందియా స్టీము నావిగేషను కంపెనీవారు వారి న్యాషిప్పు యార్డులో యీ కంపెనీ వారిని పనులు ఖాళీచేయమని వుత్తరువు యిచ్చినందున యీ కంపెనీ కార్మికుల పనులు యింక అవసరం లేదు గనుక యీ కంపెనీలో న్యాషిప్పు యార్డు విశాఖపట్నంలో పని చేయుచున్న కార్మికులందరూ తే 1-7-49 దీ నుంచి యిక వారు పనులు చేయ అవసరంలేదనియు, వారి పనులు యీ కంపెనీవారు తే 1-7-49 దీ ఆఖరున ముగింపు చేయుటకు అంతము చేయుచున్నారనియు, యిందు మూలముగా తెలియచేయడమైనది. గనుక యిప్పుడు అందు విషయమై నోటీసు క్రింద భావించవలెను — గనుక తే 30-6-1949 దీ వరకు యీ కంపెనీ, కార్మికులకు రావలసిన రోజువారీ వేతనమును కార్మికులు తే 30-6-49 దిన, కంపెనీవారి పే ఆఫీసునకువచ్చి పూర్తి పరిష్కారం క్రింద పుచ్చుకోవలయును.

కార్మికులు తే 27-6-1949దీ లోగా వారికి రావలసిన వేతనము ఏరోజునైనా పుచ్చుకోవాలని వుద్దేశమున్నయెడల వారి వుద్దేశము యీ కంపెనీవారికి ఆరోజుకు ఇరవైనాలుగు గంటలు ముందు వ్రాతమూలముగా తెలియచేయవలెను.

ఇప్పుడు జరగబోయే విజయనగర యిండస్ట్రియల్ ట్రిబ్యూనల్ వారిస్సే యవార్డు ప్రకారం కార్మికులకు తే 30-6-1949 దీ వరకు మాత్రమే యివ్వవలసిన సొమ్ము ఏదయినా వుంటే అది కార్మికులకు యిచ్చుటకు అభ్యంతరము వుండదు.

విశాఖపట్నం న్యాషిప్పుయార్డు వర్క్సు.
హిందుస్తాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ, లిమిటెడ్ వారి తరఫున
ఎం. డి. జాంబేకర్)
యింజనీర్ యిన్ చార్జి.

6 H.P. యాన్మార్ హారిజాంటల్. క్రూడ్ ఆయిల్ యింజన్లు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి.

వివరములకు వ్రాయండి:

ది నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్, విజయవాడ

కాబోవు రాజధాని

విజయవాడ (గవర్నరుపేట)లో 300 చ.గ.ల స్థలం (2 గదులు, ప్రహరీతో) అమ్మబడును పోస్టాఫీసు, బస్టాండుసమీపం. చ. గ. 1-కి రూ. 25/-లకు దగ్గరగా కొనదలచువారు వెంటనే వ్రాయండి. వెంటనే స్వాధీనం చేయబడును.

ఇంకా చిన్నమేడ, సినిమాహాలుకు, షాపులకు తగుస్థలం అమ్మకమునకు కలదు.

పోస్టుబాక్సు 82, విజయవాడ 1.

టెండరు నోటీసు

ఈ ఆఫీసుకు 300 కాండిలు పవరుగల 12 పెట్రొమాక్సులైట్లు సప్లయి చేయుటకై ఈ క్రింది ఆఫీసరుచే 30-6-49 వ తేది వరకు, సీల్డు టెండర్లు పుచ్చుకోబడును. రేట్లు కిరీదు తుగ్గిరి (ఆర్. ఎస్.) చేర తెలుపవలయును.

యం. ఆర్. రెడ్డి,
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు, పంచాయితీబోర్డు,
పత్తికొండ (కర్నూలు జిల్లా)

నా తాలూకు రెండు సంవత్సరముల నాలుగు మాసముల కోడెదూడను దొంగలు క్రిందటి నెల 7 వ తేదీ సాయంత్రము తోలుకుపోయినారు. ఎన్నె వలుపు, తెలుపు. మూపు మూర్లమెత్తు, అంగుళంన్నర వెనకచూపున వస్తున్న కొమ్ములు. దీనిని ఆజూకుతెలిసి పట్టిచ్చినవారికి రు. 50/ లు బహుమానం యివ్వబడును. ఇట్లు, బండ్ల సాంబశివ రామశాస్త్రి, చినఓగిరాల, ఉయ్యూరుపోస్టు, కృష్ణాజిల్లా.

నోటీసు

జయపూర్ సంస్థానానికి చెందిన ఫారెస్ట్ సేల్సు మదగోల్‌లో 25-6-1949 వ తేదీన, ...లో 28-6-49 తేదీన, జయపూర్‌లో ...49 తేదీన జరగగలవు.

వివరాలకు క్రింది చిరునామాకు వ్రాయండి:

(సం) బి. శంకర్‌దాస్, యం. ఆర్. హెచ్.
చీఫ్ ఫారెస్ట్ ఆఫీసర్, జయపూర్,
కోరాపుట్టి జిల్లా (ఒరిస్సా)

జాతి విద్వేష సమస్యల పరిశీలన సంఘం

ఫలప్రదంగా పనిచెయ్యడానికై అమెరికన్ ప్రతినిధి సూచనలు

లేక్‌సక్సెస్, జూన్ 16—

జాతివిద్వేష నిర్మూలనకేమి, మైనారిటీల హక్కుల రక్షణకేమి సంబంధించిన అత్యవసర సమస్యలను పరిష్కరించే నిమిత్తం అమెరికన్ సభ్యుడు జోనథన్ డేనియల్స్ కొన్ని ప్రతిపాదనలు చేశారు.

ఫిర్యాదులను పరిశీలించే సంఘాన్ని కూడా స్థాపించాలని ఇతడు సూచించాడు.

డేనియల్స్ ప్రతిపాదనలు ఉపయుక్తమైనవి, ఆచరణ యోగ్యమైనవని, ఇండియన్ ప్రతినిధి మసానీ అన్నారు.

డేనియల్స్ చేసిన ప్రతిపాదనలలో క్రింది విధంగా పేర్కొన బడింది:

ఒకటి- జాతివిద్వేషం పాటించబడుతున్నదనే ఆరోపణలన్నింటినీ జాతివిద్వేష పరిశీలన సంఘంవారు పరిశీలించాలి.

రెండు- జాతివిద్వేషానికి సంబంధించిన దరఖాస్తులన్నింటిని మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి పరిశీలించి, తనదృష్టిలో అత్యవసర సమస్యలనుకున్న వాటిని పరిశీలన సంఘంవారికి తెలియచెయ్యాలి.

మూడు—పరిశీలన సంఘంలోని ముగ్గురి సభ్యులు దరఖాస్తుల సంఘంగా ఏర్పడి, ఫిర్యాదు చేసిన రాజ్యానికి తోడ్పడే నిమిత్తం అవసరముగు సమాచారాల నన్నింటిని దానినుంచి పొందడం.

నాలుగు—ఆరోపణలు చెయ్యబడిన విషయాలలో మిత్రరాజ్య సమితివారు ఇంకా యోచించవలసి వుంటే ఆ విషయాలపై దరఖాస్తుల సంఘంవారు నివేదికను పంపడం.

అయిదు—తనపై జరిగిన ఆరోపణ కేవలం ఆంతరంగిక సమస్యలకు చెందినదని ఏ రాజ్యమైనా తెలియచేసినట్లయితే, ఫిర్యాదుదారుగురించి దరఖాస్తుల సంఘంవారు పరిశీలన సంఘంనుంచి ఉత్తరువులు పొందడం.

ఫ్రాన్సులో ఇండియా కొత్త రాయబారి

సర్దార్ హర్దిత్‌సింగ్ నియామకం సంభవమట

పారిస్, జూన్ 15—

పాటియాలా సంస్థానం మాజీ ప్రధానమంత్రి సర్దార్ హర్దిత్‌సింగ్ మాలిక్ త్వరలో ఫ్రాన్సులో ఇండియా రాయబారిగా నియమించబడగలడని న్యూఢిల్లీనుంచి తన విలేఖరి పంపిన వార్తను పేర్కొంటూ ప్రెస్ ఏజెన్సీ ప్రకటించింది.

అపహృతవనితల పునరుద్ధరణ, బ్యాంకింగ్ సమస్యలు, భూమి మార్పిడి మున్నగు సమస్యలను పరిశీలిస్తున్న తూర్పు, పశ్చిమ పంజాబు ప్రభుత్వాల ప్రతినిధుల సంఘం జూలై ఓటవ తేదీనుంచి తిరిగి సమావేశాలు ప్రారంభించగలదు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జూన్ 17, శుక్రవారం

అనుచితం

రాజస్థాన్‌లో కొత్త పన్నులు వేయాలని, పాత పన్నులను హెచ్చించాలని ఆలోచిస్తున్నారట.

దేశంలో ప్రతిచోట కొత్తపన్నుల విధింపు తప్పడంలేదు; పాత పన్నుల హెచ్చింపు తప్పడం లేదు. అయినప్పుడు రాజస్థాన్‌లో ఇట్టి ఆలోచన జరగడంలో విడ్డూరం లేదని తోచవచ్చు.

కాని, తక్కిన చోట్లలో పన్నుల భారం పెంచడానికి కారణం ఒకటైతే, రాజస్థాన్‌లో కారణం మరొకటి.

జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలను కొనసాగిస్తున్నందువల్ల ప్రజలపై మరింతగా పన్నులభారం మోపక తప్పదని తక్కినచోట్ల పేర్కొనబడుతున్నది. కాగా, రాజస్థాన్‌లో పన్నులను పెంచగోరడం,—అక్కడి సంస్థానాధీశులకు సంస్థానాల శాఖవారు నిర్ణయించిన "స్వంత ముల్లె" ("ప్రీవీ పర్స్")ను చెల్లించడానికే.

రాజస్థాన్‌లోని పదముగ్గురు సంస్థానాధిపతుల స్వంత వ్యయానికిగాను నిర్ణయించబడిన సాలీనా మొత్తం 84,77,000 రూపాయలు. ఈ పదముగ్గురిలో హెచ్చు మొత్తం జయపూర్ మహారాజాకు (సాలుకు 18,00,000 రూపాయలు); తక్కువ మొత్తం షాహపుర సంస్థానాధిపతికి (సాలుకు 1,00,000 రూపాయలు.)

దేశంలోని అతి నిరుపేద ప్రాంతాలలో అగ్రస్థానం ఈ రాజస్థాన్‌దే కావచ్చు. ఇక్కడి ప్రజానీకం దైన్యస్థితి వర్ణనాతీతం. వీరింతటి దుస్థితికి దిగజారడానికి వీరిపై కొన్ని శతాబ్దాలుగా వీరి పరిపాలకులైన ఈ పదముగ్గురు సంస్థానాధీశులు కొనసాగిస్తున్న నిర్దయపూర్వక పరిపాలనే.

"రాజస్థాన్" అవతరణతో రాజపుటానా ప్రజానీకం కడగండ్లు ఇకనైనా తొలగగలవని ఆశించినవారికి ఇతఃపూర్వపు నిరంకుశ పరిపాలకుల సౌఖ్య విలాసాల నిమిత్తం కొత్త పన్నులు తప్పవనడం ఎంతైనా బాధాకరం కాదా?

ఒక్క రాజస్థాన్‌లోనేకాక, ప్రతి ప్రాంతంలో సంస్థానాధిపతులపట్ల అనవసర ఔదార్యం ప్రదర్శించబడుతున్నది. దేశానికి అనేక సందర్భాలలో, అనేకవిధాలుగా, మహాపకారాలను చేసిన ఈ అయిదారు వందల వ్యక్తులకోసం కోటానుకోట్ల ప్రజలను ఇంకను దారిద్ర్యాన్ని, కష్టాలను భరించమనడం భావ్యమా?

ఎన్నికల కమిషన్ సూత్రంపై ప్రస్తుతానికి చర్చ నిలుపుదల

సభ్యుల విమర్శదృష్ట్యా అంబేద్కర్‌చే కొత్త సవరణల ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూన్ 16—

సర్వ స్వతంత్రమైన ఎన్నికల కమిషన్ నియమించడానికి ఇండియా అధ్యక్షునికి అధికారమిస్తూ నిన్న రాజ్యాంగ పరిషత్తులో డాక్టర్ అంబేడ్కర్‌చే ప్రతిపాదింపబడిన 289 వ సూత్రంపై నేడుకూడా దీర్ఘమైన చర్చ జరిగిన పిమ్మట సభ్యుల విమర్శల దృష్ట్యా ఈ సూత్రానికి తిరిగి కొత్త సవరణలు ప్రతిపాదింపబడినాయి. ఈ సవరణలను వివరంగా చర్చించడానికిగాను సభ్యుల కోరికపై ఈ సూత్రంపై చర్చ ప్రస్తుతానికి ఆపుచేయబడినది. తర్వాత మరికొన్ని సూత్రాలు ఎక్కువ చర్చలేకుండా ఆమోదింప బడినాయి.

ఎన్నికలకమిషన్‌ను ఇండియా అధ్యక్షుడే నియమించాలని నిన్న రాజ్యాంగ పరిషత్తులో డాక్టరు అంబేడ్కర్ ప్రతిపాదించిన 289 వ సూత్రానికి శ్రీ శిబ్బన్‌లాల్ సక్సేనా ఒక సవరణ ప్రతిపాదించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పార్లమెంటులో మూడింట రెండువంతుల సభ్యుల విశ్వాసం పొంద గలిగినవాడై వుండాలని శ్రీ సక్సేనా సూచించారు. ఉద్యోగంనుంచి తొలగించబడే సందర్భంలో ఎలక్షన్ కమిషనర్లకు హైకోర్టు జడ్జీలకువలె హక్కులే వుండాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్ల, ప్రాంతీయ కమిషనర్ల ఉద్యోగపు కాలం, షరతులు పార్లమెంటు చట్టం ద్వారా నిర్ణయించాలని చెప్పారు.

ఇలా సవరిస్తే ఎన్నికలు జరిపించే ఉద్యోగులపై కార్యనిర్వాహకాధికారుల పలుకుబడి లేకుండా చేయగలుగుతామన్నారు. డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సూత్రంలో ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వాలకు పెత్తనం లేకుండా చేయబడినప్పటికీ, కేంద్రప్రభుత్వాధికారుల పెత్తనం అలాగే వుండిపోతుందని పేర్కొన్నారు. ఇండియా ప్రధానిలో సలహామీదనే అధ్యక్షుడు చీఫ్ ఎలక్షన్ కమిషనరును నియమిస్తాడని అన్నారు.

ఎన్నికలపై ప్రభుత్వాధికారుల పెత్తనం వుండగూడనిమాట నిజమే, కాని ఈ సూత్రంలో పేర్కొనబడిన విధంగా సర్వాధికారం కేంద్రప్రభుత్వం చేతిలోనే పెత్తనం దాగుండలేదని శ్రీ పటాస్కర్ అన్నారు. ఇందువలన రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య అవిశ్వాసం ప్రబలే ప్రమాదం వున్నదన్నారు. ప్రజాస్వామిక సూత్రాలను రాష్ట్రాలు భంగపరుస్తాయని భావించడం కూడదన్నారు. ఇండియా ఒక ఫెడరల్ ప్రభుత్వం అయినా ఫెడరేషన్ ముఖ్య సిద్ధాంతాలనే మార్చుటానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

శ్రీ పటాస్కర్ ఉపన్యాసం పూర్తికాకముందే సమావేశం నేటికి వాయిదాపడింది.

తిరిగి నేడు తన ఉపన్యాసం కొనసాగిస్తూ ఎన్నికల కమిషన్‌విధులు రాజ్యాంగచట్టం పేర్కొనేవాటికంటె పార్లమెంటుచట్టంద్వారా సవరిస్తే సరిపోయేదని శ్రీ పటాస్కర్ అన్నారు.

శ్రీ ఆర్. కె. సిధ్వా తీర్మానాన్ని బలపరచారు. ఎన్నికల కమిషన్‌వలన రాష్ట్రప్రభుత్వాల అధికారాలకు భంగం కలిగించనున్నవాన్ని ఆయన నిరసించారు.

శ్రీ కులధరచాలిహా (అస్సాం) ఈ సూత్రం వల్ల కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వాలపై విశ్వాసం లేదని విశదమవుతున్న దన్నారు.

ఇందువలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య విభేదాలు మరింత పెచ్చుపెరిగి తుదకు వినాశనానికి దారి తీసుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్వాహకులకంటె మీరే ఎక్కువ బుద్ధిమంతులని, గుణవంతులని భావించడం కూడదని, రాష్ట్ర ప్రభుత్వాలపై అనుమానంతో వ్యవహరిస్తూ రాష్ట్ర శాసనసభలను మున్సిపల్ కమిటీలుగా మార్చివేస్తున్నారనే భావం ప్రజల కివ్వడం వుచితంకాదని హెచ్చరించారు.

రాష్ట్ర మంత్రివర్గాల సలహామీద ఎక్కడైనా ఓటర్ల లిస్టులో అల్పసంఖ్యాక వర్గాలవారి పేర్లు లేకుండా చేసినట్లు జరుగ లేదని పండిట్ కుంజ్రూ పేర్కొన్నారు. వారే దేశపు ఫెడరల్ రాజ్యాంగ చట్టంలోను ఎన్నికల నిర్వహణ కేంద్ర ప్రభుత్వం చేతిలో పెట్టలేదన్నారు.

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎన్నికల నిర్వహణపై కేంద్ర ప్రభుత్వానికే అధికారం వుండటం మంచిదని మిస్టర్ నజీరుద్దీన్ తీర్మానాన్ని బలపరిచారు.

శ్రీ కె. యం. మున్షీ తీర్మానాన్ని బలపరిచారు. ఎన్నికల కమిషన్ సర్వస్వతంత్రమైనదని, దానిపై కేంద్రప్రభుత్వం పలుకుబడి వుంటుందనడం సరికాదని ఆయన చెప్పారు. ఈ కమిషన్‌ను నియమించడానికి అధ్యక్షుని కంటె మరొక ఉన్నతాధికారి లేనందున ఆయనే నియమిస్తాడు. కాని కమిషనర్లపై అధ్యక్షునికి ఎంత మాత్రం అధికారం వుండదని శ్రీ మున్షీ వివరించారు. అనవసరంగా ఎన్నికలు జరగని కాలంలో కూడా ఖర్చులు భరించ నక్కర లేకుండా కమిషనర్లను తాత్కాలికంగా నియమించాలని పేర్కొనబడినదని ఆయన చెప్పారు. ఒకసారి నియమించబడిన తర్వాత ఎన్నికలు పూర్తి అయ్యేవరకు కమిషనర్లను తొలగించడానికి వీలుపడదని, అధ్యక్షునికికూడా వారిపై ఏమీ అధికారం వుండదని వివరించారు.

"వీటికి మాటికి రాష్ట్రాల హక్కులకు భంగం కలుగుతున్నదని సభ పేర్కొనడం పరిపాటి అయిపోయింది. కేంద్రీకృత పరిపాలనద్వారానే ఇండియా ఐక్యతను కాపాడగలుగుతాము. మౌర్య, గుప్త, మొగల్ సామ్రాజ్య కాలాలలో కేంద్ర పరిపాలన బలంగా వున్నందుననే ఆ రోజులలో ఇండియా ఉన్నతిని అందుకున్నది. రాష్ట్రాలు, సంస్థానాలు స్వయంపరిపాలన సాగించినకాలమే ఇండియా చరిత్రలో దుఃఖప్రదమైనది. మనం తిరిగి నాటి పొరపాటు చెయ్యరాదను, ఏమైనా పరిస్థితులు దాపురించినపుడు సర్వాధికారాలు కేంద్ర ప్రభుత్వానికి వుండాల్సిందే." అని శ్రీ మున్షీ ఉపన్యసించారు.

తర్వాత డాక్టర్ అంబేడ్కర్ చర్చలో సూచింపబడిన వివిధ విషయాలను సమీక్షించి అంటు తీర్మానానికి నాలుగు సవరణలు ప్రతిపాదించారు. ఈ సవరణలు వివిధ దృక్పథాలకు అనుగుణంగా వుంటాయన్నారు.

ఈ సవరణల ప్రకారం చీఫ్ కమిషనరను నియమించే విషయంలో అధ్యక్షునికే సర్వాధికారం వుండదు. చీఫ్ కమిషనరను నియమించే సందర్భంలోను, కమిషనర్ల ఉద్యోగకాలం, షరతులు నిర్ణయించే విషయంలోను పార్లమెంటుచేసే చట్టాలకులోబడి, అందు కనుగుణంగా అధ్యక్షుడు చర్యతీసుకోవాలని విధించబడినది.

ఇంత ముఖ్యమైన సవరణలను తుదిక్షణంలో ప్రవేశపెట్టినందుకు పలువురు సభ్యులు అసమ్మతి ప్రకటించారు. శ్రీ టి. టి. కృష్ణమాచారిగారి సలహాపై చివరకు ఈ సూత్రంపై చర్చ ప్రస్తుతానికి నిలిపివుంచారు.

తదుపరి 289 ఏ, 289-బి అనే రెండు కొత్త సూత్రాలను చేర్చాలని డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగ చట్టం ముసాయిదాకు ఒక సవరణ ప్రతిపాదించారు.

పార్లమెంటు రెండుసభలకు, రాష్ట్రాలకు చెందిన రెండుసభలకు సంయుక్త నియోజకవర్గాల ద్వారా ఎన్నికలు జరగాలని, వార్లమెంటు ప్రజా ప్రతినిధి సభకు, రాష్ట్రాలదిగువ సభలకు వయోజన వోటింగువిధానంపై ఎన్నికలు జరగాలని ఈ సూత్రాలలో పేర్కొనబడింది.

శ్రీ బ్రజేశ్వర్ ప్రసాద్ వయోజన వోటింగు విధానానికి ఆక్షేపణ తెలిపారు. అంతట అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ వయోజన వోటింగు విధానం 149 వ సూత్రంలో యిదివరకే పరిషత్తుచే ఆమోదింపబడినదని స్పష్టపరిచారు. ఈ సూత్రాలను రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

"ఇది ప్రజాసామాన్య నిర్ణయం కాదు"

కలకత్తా ఎన్నికల ఫలితంపై పండిట్ నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 15—

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి సాయంకాలం కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ దక్షిణ కలకత్తా బైఎలక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అపజయకారణాలను విశ్లేషించి, శ్రీ శరత్ బోసు జయం ప్రజాసామాన్య నిర్ణయంగా భావించరాదని అన్నారు.

అయినా, ప్రతి కాంగ్రెస్ సభ్యుడూ ప్రజాసామాన్యంతో సన్నిహిత సంబంధం పెట్టుకొని, వారిని వివేకవంతులను చేయాలని పండిట్ నెహ్రూ ఉద్బోధించారు.

పశ్చిమ బెంగాల్ ప్రధాని ప్రశంస

కలకత్తా, జూన్ 15—

కలకత్తా బైఎలెక్షన్‌లో విజయం పొందినందుకు శ్రీ శరత్‌బోసును పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ ప్రశంసిస్తూ నేడొక ప్రకటన చేశారు. రెండేండ్లతర్వాత మరల ఆయన పార్లమెంటరీ జీవితంలో ప్రవేశించినందుకు డాక్టర్ రాయ్ సంతోషించారు.

బై ఎలక్షన్ సందర్భంలో అతి మాతల ముఖ్యార్థంలోనై అనుమానించిన శ్రీమతి సుచేతా కృపలానికి డాక్టర్ రాయ్ అభినందనలు చెప్పు చున్నారు.

ఏవో కొన్ని చిన్న సంఘటనలు తప్ప, ఎన్నికలు శాంతియుతంగా జరిగిపోయాయని డాక్టర్ రాయ్ సంతృప్తి ప్రకటించారు.

"కాంగ్రెస్‌వారికి కనువిప్పు"

శ్రీ దేశపాండే ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 15—

దక్షిణ కలకత్తా బైఎలెక్షన్ ఫలితం కాంగ్రెస్‌కు కనువిప్పుకాగలదని, ఇది శరత్‌బోస్ వ్యక్తిగత విజయం కాదని, ఇది దేశంలో ఎంతో వివేకవంతులైన నియోజకవర్గంవారు కాంగ్రెస్‌కు ప్రతికూలంగా చేసిన నిర్ణయమని అఖిల భారత హిందూమహాసభ కార్యదర్శి శ్రీ వి. జి. దేశపాండే ప్రకటించారు.

శ్రీ అశుతోష్ లాహిరీ విమర్శ

డాక్టర్ బి. సి. రాయ్ నాయకత్వానవున్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దమన విధానాన్ని ప్రజలు ఖండిస్తున్నారనడానికి శ్రీ శరత్‌బోస్ విజయమే తార్కాణమని అఖిలభారత హిందూ మహాసభ ప్రధానకార్యదర్శి శ్రీ అశుతోష్‌లాహిరీ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

శ్రీ శరత్‌బోస్ ధన్యవాదాలు

మాంట్రే, జూన్ 15—

దక్షిణ కలకత్తా బైఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థికంటె అత్యధికమైన మెజారిటీతో నెగ్గిన శ్రీ శరత్‌చంద్రబోస్ తన అనుయాయులకు ధన్యవాదాలు అర్పిస్తూ, తాను చికిత్స పొందుతున్న నర్సింగ్‌హోంనుండి తంతి పంపించారు.

"మీరు నాపైగల విశ్వాసాన్ని పునరుద్ఘాటన చేసినందుకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు. బ్రిటిష్ కామన్‌వెల్త్‌తో సంబంధంలేని సర్వస్వతంత్ర సోషలిస్టు రిపబ్లిక్ ఇండియా సంస్థాపనోద్యమంలోను, భాషారాష్ట్ర నిర్మాణంలోను, అవినీతిలేని ప్రభుత్వపరిపాలనను నిర్వహించడానికి మీరు సాయం తోడ్పడితే పుటాలర ఆశిస్తాను."

శ్రీ బోస్ జూలై 21 వ తేదీన భారతదేశానికి మరల వెడలుతారు.

కాశ్మీర్ ప్రధాని

న్యూఢిల్లీ, జూన్ 15—

కాశ్మీర్ ప్రధాని షేక్‌మహమ్మద్ అబ్దుల్లా నేటి సాయంత్రం శ్రీనగర్‌నుంచి యిక్కడికి విమానంలో వచ్చారు. కాశ్మీర్ ప్రభుత్వం రెవిన్యూ మంత్రి మీర్జా మహమ్మద్ అఫ్జల్ బేగ్, కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యదర్శి మౌలానా మహమ్మద్ సయ్యద్, పండిట్ మోతీరామ్‌బెగ్రాకూడా వచ్చారు.

ఆహార సమస్యా పరిష్కారంలో సహకార సంఘాల బాధ్యత, విధులు_రాష్ట్రమహాసభలో మంత్రుల వివరణ

మద్రాసు, జూన్ 26—

మద్రాసు రాష్ట్రంలో సహకార మార్కెటింగ్ ఫెడరేషన్లు, హోల్‌సేల్ స్టోర్సు, సెంట్రల్ బ్యాంకుల ప్రతినిధుల సమావేశం నేటి ఉదయం చేపాక్‌లోని సెనెట్ హౌస్‌లో ప్రారంభమైంది. ఈ సమావేశాన్ని ఆహార శాఖామంత్రి మిస్టర్ రోషే విక్టోరియా ప్రారంభించారు. సహకార శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలనుండి అనేక మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. వీరందరికీ సహకారశాఖ రిజిష్ట్రార్ మిస్టర్ జె. సి. రాయన్ స్వాగతమిస్తూ ఇలా అన్నారు. "మద్రాసు రాష్ట్రంలో సహకార సంఘాలద్వారా ఏటాదికి 17 కోట్ల రూపాయల విలువగల ఆహార ధాన్యాల వ్యాపారం సాగుతున్నది. ధాన్యాన్ని సేకరించడమే కాకుండా దానిని ప్రజలందరికీ సమానంగా పంచిపెట్టే బాధ్యతనుకూడా ఈ స్టోర్సు నిర్వహిస్తున్నవి. అందువల్ల ప్రజలూ ప్రభుత్వము కూడా వీటి నిర్వహణపట్ల ఇవి ఎదుర్కొంటున్న సమస్యలపట్ల ఎక్కువ శ్రద్ధవహించవలసి వున్నది."

ఇంతపెద్ద వ్యాపారాన్ని నిర్వహించే సందర్భంలో తాము కేంద్ర సహకార బ్యాంకులపైన, ప్రభుత్వంపైన ఎంతవరకు ఆధారపడవచ్చునో స్పష్టంగా తెల్సుకోవడం కోసమే కేంద్ర సహకార బ్యాంకుల ప్రతినిధులను సైతం ఈ సమావేశానికి ఆహ్వానించామని మిస్టర్ రాయన్ పేర్కొన్నారు.

రాష్ట్రంలోని వివిధ హోల్‌సేల్ స్టోర్సు కార్యకలాపాలను సమన్వయ పరచడానికి వీలుగా ప్రావిన్షియల్ కోఆపరేటివ్ హోల్‌సేల్ స్టోర్సును ఏర్పాటు చెయ్యడాన్నిగురించి చర్చించడానికి ప్రధానంగా ఈ సమావేశం ఏర్పాటు చేయబడిందని ఆయన పేర్కొన్నారు.

ఆహార శాఖామంత్రి ప్రారంభోపన్యాసం

ఆహారశాఖ మంత్రి మిస్టర్ రోషే విక్టోరియా మహాసభను ప్రారంభిస్తూ గత 6-7 సంవత్సరాలలో చెన్నరాష్ట్రంలో సహకారోద్యమం, ఇతర రాష్ట్రాలలోకన్నా విశేషంగా అభివృద్ధి చెందిందని అన్నారు. తనకు కొనుగోలుదారుల సహకారోద్యమంపట్ల ఆసక్తి మెండని, చెన్నరాష్ట్రంలో ఈ ఉద్యమం సైతం విశేషంగా అభివృద్ధి చెందినదని కూడా ఆయన ప్రశంసించారు. కొనుగోలుదారుల సహకారోద్యమాభివృద్ధిని వివరించి, యుద్ధకాలంలోను, తదుపరి సహకార సంఘాలు ప్రజలకు ఎట్లు తోడ్పడినవో ఆహారశాఖామంత్రి సోదాహరణంగా వివరించారు.

1948 ఆగస్టులో మిల్లు బియ్యపు పంపకంపై కంట్రోల్సు తిరిగి విధించబడ్డప్పుడు కొత్తఏర్పాటు జరిగే వరకు సహకార సంఘాల ద్వారానే ప్రజలకు ఇది అందజేయబడిందని, ప్రస్తుతంలో హోల్‌సేల్ కోఆపరేటివ్‌స్టోర్సుద్వారా నెలకు 3000 టన్నుల మిల్లుబియ్యం పంపకం జరుగుతున్నదని ఆయన అన్నారు.

సహకారోద్యమంలో అవినీతి ప్రబలుతున్నందుకు చింతిస్తూ తప్పు చేసినవారిని నిర్దాక్షిణ్యంగా శిక్షించడానికి సంకోచించరాదని ఆహారశాఖ మంత్రి అన్నారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితిని గురించి చర్చిస్తూ నేటికి నేడు మన రాష్ట్రం ఎదుర్కొనవలసి వస్తున్న క్లిష్టసమస్యలలో ఆహారసమస్య ఒకటి అని ఈ సమస్యను పరిష్కరించడంలో తనతోటి మంత్రులు, ప్రభుత్వోద్యోగులు అందరూ సంపూర్ణంగా తోడ్పడగలమని వాగ్దానం చేశారని ఇండియా ప్రభుత్వం తనకు చేతనైనంతవరకు తోడ్పడడానికి వాగ్దానంచేసిందని ఆయనఅన్నారు.

1951 ఆఖరునుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోకూడదని ఇండియా ప్రభుత్వం నిర్ణయించిందని వివరిస్తూ ఆహారశాఖామంత్రి ఇలా అన్నారు: అందువల్ల ఆహారధాన్యాలను ఇతోధికంగా సేకరించి ప్రజలకు పంచడమే కాదు. హెచ్చుపంటను ప్రోత్సహించవలసిన బాధ్యత సైతం సహకార సంస్థలదే. ఆహార ధాన్యాలను ఇతోధికంగా పండించడంకోసం ప్రభుత్వం అనేక ప్రణాళికలను తలపెట్టింది. ఆ ప్రణాళికలను అమలుజరపడంలో సహకార సంస్థలకు సైతం కొంత ప్రత్యేక బాధ్యత కలదు.

ధాన్య సేకరణకు సంబంధించినంతవరకు సహకారసంస్థలు ప్రభుత్వానికెంతో తోడ్పడ్డాయి. ఈ సందర్భంలో సహకార సంస్థల కృషిని ప్రభుత్వం ఎంతో ప్రశంసించడమే కాకుండా, ధాన్య సేకరణకోసం రెండుకోట్ల రూపాయిలను రాష్ట్ర సహకార బ్యాంకికి ఇంపీరియల్ బ్యాంకి అప్పు ఇచ్చే ఏర్పాటును చేసింది. ఈ సందర్భంలో సహకారసంస్థలు కొనసాగిస్తున్న ధాన్య సేకరణ కృషిలో ఇతరుల పోటీలేకుండా చెయ్యడానికి ప్రభుత్వం తన శక్తివంచనలేకుండా కృషి చెయ్యగలదు."

చంద్రమౌళిగారి అధ్యక్షోపన్యాసం

సభకు అధ్యక్షత వహించిన సహకారశాఖ మంత్రి చంద్రమౌళిగారు ప్రసంగిస్తూ ఆహార ధాన్యాల సేకరణలో పంపకంలో సహకార సంఘాలు నిర్విరామ కృషిని విశేషంగా ప్రశంసించారు.

వల్లనే కొనుగోలుదారుల సహకారోద్యమం విస్తరిల్లినదని ఆయన పేర్కొన్నారు. ఆహార ధాన్యాలను సేకరించడంలో 1948 ఏప్రిల్ 30 వ తేదీ నాటికి మొత్తం 141 సంఘాలు పనిచేస్తున్నవని ఆయన వివరించారు. సహకారోద్యమంలో అవినీతి ప్రబలుతున్నందుకు చింతిస్తూ దోషులను నిర్దాక్షిణ్యంగా శిక్షించి సహకార ఉద్యమం ప్రతిష్ఠను కాపాడవలసి వున్నదని మంత్రి చంద్రమౌళిగారు హెచ్చరించారు.

ప్రస్తుతం కంట్రోల్సు వ్యాపారం మాత్రమే చేస్తున్న సహకారసంఘాలు తమ కార్యకలాపాలను ఇతర రంగాలకుకూడా విస్తరింపచేయాలి. లేకపోతే, తరువాత దెబ్బతినగలవని ఆయన హెచ్చరించారు.

సహకారోద్యమాన్ని సర్వవిధాలా ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ విధానమని ఆయన పేర్కొన్నారు:

ధాన్యసేకరణలో సహకార సంఘాలకు ప్రభుత్వం సర్వవిధాలా సహాయం చేస్తున్నా, అవి సేకరించిన ధాన్యాన్ని అనుకున్నంత త్వరలో వాటిని విడుదల చేయలేక పోవడంచేత సొసైటీలు సకాలంలో అప్పులను తిరిగి చెల్లించలేకపోతున్నాయని ఆయన అన్నారు.

ఇకరన్తా ఏమీ లాభం లేకపోయినప్పుడే తుదివరకుగా ప్రభుత్వ సహాయాన్ని అర్థించవలసి వున్నదని కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పడగలవని ఆయన అన్నారు.

శ్రీ టి. ఎ. రామలింగ చెట్టియార్ ప్రసంగిస్తూ ఆర్థికంగా, ప్రభుత్వము, సహకార సంఘాలు నిర్వర్తించవలసిన బాధ్యతలను గురించి ఒక నిర్ణయం ఈ సమావేశంలో జరిగేట్లు చూడవలసిందని మంత్రి చంద్రమౌళిగారికి విజ్ఞప్తిచేశారు.

మంత్రి చంద్రమౌళిగారు జవాబు చెబుతూ ప్రజాప్రభుత్వం ప్రజలకు తోడ్పడవలసివున్నా ఆ ప్రయత్నంలో సహకార సంస్థల బాధ్యత కూడా విశేషంగాకలదని అన్నారు.

ప్రస్తుతం యుగసంధిలో వున్నామనే సంగతిని గుర్తించి సెంట్రల్ బ్యాంకులు వట్ల ఉదారంగా వ్యవహరించవలసిందని రాష్ట్రసహకార బ్యాంకి అధ్యక్షులైన శ్రీ రామలింగచెట్టియార్‌కు మంత్రి చంద్రమౌళిగారు విజ్ఞప్తిచేశారు.

కాలికట్ ప్రతినిధి శ్రీ వి. కె. బ్రాడీ వందన సమర్పణతో నేటికి సభముగిసింది. ఈసమావేశం రేపుకూడా జరుగుతున్నది.

ఆఫ్ఘన్ ప్రభుత్వంపై కుట్రలకు పాకిస్తాన్ తోడ్పడుతున్నదా?

కాబూల్, జూన్ 15—

"ఆఫ్ఘన్ జాతినంతటిని సమూలంగా నాశనం చేయ బూనుకున్న పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఆఫ్ఘన్ ప్రజలందరు వెంటనే ఏకంకావాలి" అని ప్రభుత్వానుకూల పత్రిక "అనీస్" నేడు హెచ్చరించిందని ఆఫ్ఘన్ న్యూస్ ఏజన్సీ "బఖ్తర్" ద్వారా తెలుస్తున్నది.

జూన్ 12 వ తేదీన ఆఫ్ఘన్ ప్రజలపైన, ఆస్తులపైన అనుచితమైన పాకిస్తాన్ విమానం బాంబులువేసిన ఘటనపై సంపాదకీయంలో "అనీస్" యిలా వ్రాసింది.

"పాకిస్తాన్ ఆఫ్ఘనిస్థాన్‌కు వ్యతిరేకంగా కుట్రలు ప్రారంభించింది. ఆఫ్ఘన్ ప్రభుత్వానికి ప్రతికూలంగా చురుకుగా చర్యలు సాగించే నిమిత్తం మాజీ ఆఫ్ఘన్ రాజు అమీనుల్లా సోదరుడైన మహమ్మద్ అమీన్ జాన్‌ను పాకిస్తాన్ ఆఫ్ఘన్ సరిహద్దులకు తెచ్చింది. చివరకు స్వయంగా ఆఫ్ఘన్ భూభాగంపై బాంబులువేసి వాలానుండి సోదరప్రజలను గాయపరచడమేకాక చంపివేసింది."

కాబూల్‌కు ఆగ్నేయంగా 100 మైళ్ళ దూరాన కల ఖోస్ట్‌లో మరణించినవారి ఆత్మకు శాంతి కోరుతూ ప్రార్థనలుజరిగాయి. ఆఫ్ఘన్ యుద్ధమంత్రి ఈ ప్రార్థనలలో పాల్గొని విమానంలో కాబూల్‌కు తిరిగి వచ్చాడని "బఖ్తర్" పేర్కొన్నది.

పాకిస్తాన్ దురాక్రమణపట్ల క్రోధావేశాలను ప్రకటిస్తూ ఆఫ్ఘన్ ప్రభుత్వ ఆదేశాల ననుసరించి తమ దేశాన్ని, జాతీయ ప్రతిష్ఠను సంరక్షించుకోడానికి అక్కటి ప్రజలు ప్రతిజ్ఞచేశారని ప్రకటింపబడింది. ఈ ప్రార్థన సమావేశంలో సరిహద్దులోని స్వతంత్ర ప్రజలు, దక్షిణరాష్ట్రంలోని కొండజాతులు పాల్గొన్నారు.

ఖోస్టులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయపడినవారిని ఆఫ్ఘన్ యుద్ధమంత్రి స్వయంగా చూచి పరామర్శించారు. ఈ విమానదాడిలో 15 గురు చనిపోయారని, 12 గురికి దెబ్బలు తగిలాయని పత్రికలలో ప్రకటింపబడినట్లు "బఖ్తర్" నిన్న పేర్కొన్నది.

ఆఫ్ఘన్ వార్తాపత్రిక "ఇస్లా" క్రిందివిధంగా ప్రకటించింది.

"పాకిస్తాన్ రాజ్యకాంక్షకు ఆఫ్ఘనిస్తాన్ స్వాతంత్ర్య ప్రతిపత్తి, ప్రేమభావం అడ్డుగా వున్నాయి. ఆఫ్ఘన్ జాతిని సమూలంగా నాశనం చేయడానికి పాకిస్తాన్‌ప్రభుత్వం నిశ్చయించుకుంది. తన దురుద్దేశాలను సఫలం చేసుకోడానికి పాకిస్తాన్ సర్వవిధాల ప్రయత్నిస్తుందనడంలో సందేహంలేదు."

ఆఫ్ఘన్ పార్లమెంటు సమావేశం

కరాచీ, జూన్ 15—

గడచిన ఆదివారంనాడు ఆఫ్ఘన్ ప్రాంతంపై పాకిస్తాన్ విమానంచేసిన దాడినిగురించి చర్చించడానికి నేడు ఆఫ్ఘన్ పార్లమెంటు సమావేశమై అధికార నివేదికయింకా అందనందున తిరిగి వాయిదా పడినదని నేటిరాత్రి యిచ్చట ఒక ఆఫ్ఘన్ రాయబారి కార్యాలయ ఉద్యోగి తెల్పారు. గాయపడిన వారికి చికిత్స ఏర్పాట్లు చేయబడింది. ఘటన వివరాలను సేకరించడానికి ఆఫ్ఘన్ రక్షణ మంత్రి స్వయంగా విమానదాడి జరిగిన ప్రాంతానికి వెళ్లాడని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీ, జూన్ 15—

యు. పి. ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఎన్. ఝా రాజస్థాన్ ప్రభుత్వం సలహాదారుగా నియమించబడ్డాడని తెలుస్తున్నది.

పరమాణుశక్తిపై ప్రతిష్టంభన

ఇకపై సమావేశాలు జరగరాదని నిర్ణయం

పరమాణుశక్తి వర్కింగ్ కమిటీ తీర్మానానికి రష్యా అసమ్మతి

లేక్‌సక్సెస్, జూన్ 15—

పరమాణు శక్తి వినియోగంపై అగ్రరాజ్యాలు ఏకాభిప్రాయానికి వచ్చేవరకు ఇకపై సమావేశాలు జరపడం వలన ప్రయోజనం లేదని నేడు మిత్రరాజ్య సమితి పరమాణుశక్తి వర్కింగ్ కమిటీవారు నిర్ణయించారు.

పరమాణుశక్తి వినియోగ సంఘం ఉపసంఘంగా ఇది నియమించబడి నట్టిది.

పై తీర్మానానికి అనుకూలంగా ఎనిమిది రాజ్యాలు, ప్రతికూలంగా రష్యా, యుక్రెయిన్‌లు వోటు చేశాయి. ఈజిప్టు తటస్థంగా వోటు చేసింది.

పరమాణుశక్తి వర్కింగ్ కమిటీవారు సమావేశం అవుతూ వుండాలని రష్యా యుక్రెయిన్‌లు కోరాయి.

పరమాణుశక్తి వినియోగం గురించి రష్యాకు, బ్రిటన్ అమెరికాలకు మధ్య సంభాషణలలో రెండు సంవత్సరాలనుంచి ఏర్పడిన ప్రతిష్టంభనను ఈ తీర్మానం ధ్రువపరుస్తున్నది

కేరళ యూనియన్ నిర్వహణ

కొందరు మద్రాసు ఉద్యోగుల నియామకం సంభవమట

మద్రాసు, జూన్ 16—

మద్రాసు ప్రభుత్వానికి చెందిన కొంతమంది సీనియర్ అధికారులను కొచ్చిన్ - తిరువాన్‌కూర్ యూనియన్ పరిపాలన నిర్వహణకోసం, కొంతకాలంపాటు సడలవలసిన విషయాన్ని గురించి ఇండియా ప్రభుత్వంనుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సూచన అందిందని ప్రధాని శ్రీ కుమారస్వామి రాజా నేడు పత్రికా ప్రతినిధుల గోష్టిలో ముచ్చటించారు.

ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ రాజ్యాంగ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ ఇటీవల ఇక్కడికివచ్చినప్పుడు, కేరళ యూనియన్‌లో ఇన్‌స్పెక్టర్ జనరల్‌గాను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగాను, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గాను కొంతకాలం పనిచేయడానికి మద్రాసు రాష్ట్రంలోని ఉన్నతాధికారులను పంపుతారా అని ప్రశ్నించారని, కాని, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన సూచనలో పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రస్తావనలేదని ఈ విషయమై ఇంకా చర్చ జరుగుతున్నదని, నిర్ణయమేమీ జరగలేదని ప్రధాని శ్రీరాజా అన్నారు.

కేరళ యూనియన్ ప్రధాన కార్యదర్శి పదవికి ఇక్కడి సివిల్ సర్వీస్ ఉద్యోగిని కేంద్ర ప్రభుత్వం కోరింది అని, ఈ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం అభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ కె. జి. మీనన్ (ఐ. సి. ఎస్.) పేరు సూచించబడిందా అని పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా, బహుశా, ఆ సివిల్ సర్వీస్ యూనిట్ అవసరం కావచ్చునని ప్రధాని అన్నారు.

మద్రాసు మంత్రివర్గంలో 13 వ మంత్రి నియామకం తనకే కొత్తదని, ఆ విషయమై తన కేమీ తెలియదని అన్నారు.

న్యాయ, కార్యనిర్వహణ శాఖల విభజన కార్యక్రమం పూర్తయిందని, దానిని ప్రభుత్వం అమలుపెట్టే విషయమై నిర్ణయించలేదనిఅన్నారు.

అమ్మకంపన్ను చట్టం సవరణ బిల్లు

సెలక్టుకమిటీ చర్చలు

మద్రాసు, జూన్ 16—

అమ్మకంపన్ను చట్టం సవరణకై మొన్న మద్రాసు ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లును పరిశీలించడానికై నేడు మొదటిసారిగా సెలక్టుకమిటీ సమావేశమైంది.

యునైటెడ్ ప్లాంటర్సు అసోసియేషన్ ప్రతినిధులు, కాఫీ హోటల్సు యజమానుల ప్రతినిధులుకూడా నేడు సెలక్టుకమిటీకి తమ అభిప్రాయాలు తెలియచేశారు. రేపు తిరిగి సమావేశం జరుగుతుంది.

ఇండియన్ మెడిసిన్ సెంట్రల్‌బోర్డు

మద్రాసు, జూన్ 16—

ఇండియన్ మెడిసిన్ సెంట్రల్‌బోర్డు సభ్యులుగా క్రిందివారిని మద్రాసు ప్రభుత్వం నామినేట్ చేసింది:—

(1) మద్రాసులోని ఇండియన్ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ (2) డాక్టర్ యం. జి. హైదర్ మెడికల్ ఆఫీసర్, మునిసిపల్ యునాని ఆసుపత్రి, మంగుళూరు, శ్రీమతి హన్నీ మేకీ, పునర్ మెడికల్ ఆఫీసర్, తిరుచునాపల్లి జిల్లాబోర్డు.

ఇజ్రాయల్ బడ్జెట్

టెలవీవ్, జూన్ 14—

ఇజ్రాయల్ 1949-50 సాధారణ బడ్జెట్‌ను నేడు ఆర్థిక శాఖామంత్రి ఎలిజెర్ కాప్లన్ పార్లమెంటులో ప్రతిపాదించారు. దీనిప్రకారం ఈ సంవత్సరం ఇజ్రాయల్ వ్యయం 370 లక్షల స్టర్లింగ్‌లు.

దీనిలో రక్షణవ్యయం, యూదు శరణార్థులసౌకర్యాలకు వ్యయం చేర్చబడలేదు. బడ్జెట్‌పై చర్చల విషయం ఏటిని గురించి రహస్య సమావేశంలో యోచించారు.

సిరియాతో రాజకీయ సంబంధాలు నెలకొల్పుకోడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదన్న వార్తలను ఖండిస్తూ పాకిస్తాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ లండన్‌లో నిన్న ఒక ప్రకటన చేశారు.

అరకాన్‌లో యుద్ధ తీవ్రత

రెండు పట్టణాలు విప్లవకారుల వశం

ఆక్యాబ్ రక్షణకు మరికొన్ని ప్రభుత్వదళాల ప్రయాణం

రంగూన్, జూన్ 15—

కరెన్ విప్లవకారుల ముట్టడి ప్రమాదం కలగ నున్న పశ్చిమ బర్మా నౌకాశ్రయం అక్యాబ్‌కు బలీయమైన అదనపు సైనికదళాలు పంపబడు తున్నవని నేడొక ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

పశ్చిమతీరం అరకాన్‌లో పరిస్థితి "మరింత క్షీణించినది" అనీ, సండొవేనుంచి అక్యాబ్ కేసి విప్లవకారులు పురోగమిస్తున్నారనీ, మిలిటరీ పోలీసులలోని కొందరు విద్రోహులు విప్లవ కారులతో కలిశారనీకూడా ఇతడు వివరాలు తెల్పాడు.

రామ్రీ ద్వీపంలోని సండొవే, క్యాక్‌ఫ్యూలు రెండు కూడా విప్లవ కారుల వశంలో వున్న వన్నాడు.

విప్లవ కారుల ముటకుల ఫలితంగా మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి క్యాక్‌ఫ్యూనుంచి పలా యనం చేశాడనే వార్త నిరాధారమైనదని, వంప కంపుల కొరకు రంగూన్ వచ్చాడని ఒకటి రెండు రోజులలో రామ్రీ ద్వీపానికి తిరిగి వెళ్ళగలడని కూడా ఇతడన్నాడు.

వార్తా స్వాతంత్ర్యం

మిత్రరాజ్యసమితి ఉపసంఘంలో తీర్మానం

లేక్‌సక్సెస్, జూన్ 14—

మిత్రరాజ్యసమితి తాలూకు వార్తా ప్రచార స్వాతంత్ర్యాలకు సంబంధించిన ఉపసంఘ సమావేశం రెండు వారాలసమ్మెట నేడు ముగి సింది.

అభ్యుదేశాలలో మాత్రం పనిచేసే వార్తా సంస్థల అభివృద్ధికి మిత్రరాజ్యసమితి తోడ్పడా లనే తీర్మానం లెబనాన్ ప్రతినిధి మిస్టర్ కరీం అజ్‌కోల్ ప్రతిపాదించగా 9-2 ఓట్లతో ఆమోదింప బడినది. ఇందుకోసం వెనుకబడిన దేశాలఅభివృద్ధి కోసం పనిచేసే మిత్రరాజ్యసమితి తాలూకు సాంఘిక, ఆర్థిక అభివృద్ధి సంస్థవారు ప్రత్యేక శ్రద్ధ వహించి సహాయం చేయాలని తీర్మానంలో కోరబడినది. బ్రిటిష్, అమెరికా ప్రతినిధులు తీర్మానాన్ని వ్యతిరేకించారు.

మధ్య, ప్రాచ్య యూరప్, బాల్కన్, బాల్టిక్ దేశాలకు చెందిన స్వతంత్ర పత్రికా రచయితల అంతర్జాతీయ సమాఖ్యవారి వాదాన్ని వెంటనే వరానికి వినవక్కరలేదని 8-3 ఓట్లతో మరొక తీర్మానం చేయబడినది.

ఇండియాలో పత్రికాస్వాతంత్ర్యం

ఇండియాలో కొన్ని నిర్బంధశాసనాలు వున్న ప్పటికీ పత్రికా స్వాతంత్ర్యం హెచ్చుగానే కల దని శ్రీదేవదాసుగాంధీ ఉపసంఘ సమావేశంలో వివరించారు.

ఇండియా స్వతంత్రమైనాక ఏర్పడిన ప్రమాద కర పరిస్థితులలో శాసనసభ అంగీకారంతో కొన్ని నిర్బంధచట్టాలు అమలు జరిగాయనీ, వాటిలో పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరమైన విధులను రద్దు చేయవలసినదిగా జరుగుతున్న ఆందోళన ఫలప్రదం కాగలదని అన్నారు. పత్రికా సంపా దకుల సిఫార్సులను ప్రభుత్వం నూటికి 90 వంతులు పాటిస్తూనే వున్నదని పేర్కొన్నారు.

వార్తా పత్రికల అచ్చుకు తగినంత కాగితం దొరకడంలేదని, ఇప్పుడు దొరికేకాగితం అన్ని దేశాలకు పంచడానికి వీలుగా తమ పత్రికల పైజు కొంత తగ్గించుకోవడం అవసరమని అమెరికన్ పత్రికాధిపతులు గుర్తించాలని కోరారు.

ప్రస్తుత పరిస్థితులలో పత్రికా స్వాతంత్ర్యం ఇండియాలో దుర్వినియోగమయ్యే అవకాశంకూడా లేకపోలేదని, ఐనా మరు సమావేశంలో ఇండియా లోని నిర్బంధచట్టాలు రద్దయినట్లు తెలుపగలననే ఆశిస్తున్నానని శ్రీ దేవదాస్ గాంధి సూచించారు.

మాల్టా, సైప్రస్, ఫిజీదీవులలోని పరిస్థితులపై ఉపసంఘం ప్రత్యేకశ్రద్ధ వహించాలని కోరారు.

ఫ్రెంచి ప్రతినిధి ముస్యూర్ ఆండ్రీగిరా సోవి యట్ ప్రతినిధి వాసిలీ జొనోవ్‌కు సమాధానంగా వ్రాస్తూ, ఇంగ్లండులలో పత్రికా స్వాతంత్ర్యం చాలా హెచ్చుగానే కలదని చెప్పారు. అయితే కొందరు ఆందోళనకరమైన వార్తలకు ప్రా ధాన్యం యిస్తున్నారని, వారు స్వేచ్ఛ... అందడానికి ప్రతిబంధకంగా వున్నారని పేర్కొ న్నారు.

జపాన్ కోలుకొంటే—

"మాంచస్టర్ గార్డియన్" బెడద

మాంచెస్టర్, జూన్ 16—

జపాన్ ఆర్థికంగా కోలుకోవడానికి జనరల్ మెకార్థర్ అనుసరిస్తున్న విధానం అమెరికా కంటె ఇతర దేశాలకే ఎక్కువ ఆనందకరంగా వుండగలదని మాంచెస్టర్ గార్డియన్ పత్రిక నేడొక సంపాదకీయ వ్యాసాన్ని ప్రకటించింది.

ఒకవేళ జపాన్ తిరిగి పుంజుకుని ఆసియా దేశాలకు యంత్రసామగ్రిని సరఫరా చేయగలిగితే బ్రిటన్ ఎగుమతులకు కొంతవరకు దెబ్బతగులో వచ్చునని ఆ పత్రిక వ్రాసింది.

పాకిస్థాన్ కుబ్రిటిష్ వాణిజ్య రాయబారం పర్యం

లండన్, జూన్ 15—

ఆంగ్లో-పాకిస్థాన్ వాణిజ్య సమస్యలను గురించి చర్చించి భావి సంబంధబాంధవ్యాలకు గాతివదిక ఏర్పరుచుకోడానికి ఒక వాణిజ్య రాయబారవర్గాన్ని త్వరలో కరాచీకి బ్రిటన్ పంప గలదని తెలుస్తున్నది.

హంగేరీతో చెకోస్లొవాకియా చేసుకున్న పర స్పర సహాయ సంధిని నేటిరాత్రి చెకోస్లొవాకియా ప్రభుత్వము ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఇండొనీసియాతో డచ్‌వారి "రెండునాల్కల" వ్యవహారం

1949 లోగా "యునైటెడ్‌స్టేట్సు" స్థాపన వాగ్దానానికి "సాధ్యపడినపక్షంలో" అని కొత్త షరతు

హేగ్, జూన్ 15—

"ఆసియాలో వ్యాపిస్తున్న కమ్యూనిజం దృష్ట్యా ఇండొనీసియా భావి పట్ల జరిగే నిర్ణయా లను బ్రిటన్ అమెరికాలు పరిగణిస్తూ వుండా లని డచ్ ప్రభుత్వం అభిప్రాయం" అని నేడు అమెరికన్ జర్నలిస్టుల సమావేశంలో డచ్ విదేశాంగమంత్రి స్టిక్కర్ ప్రకటించారు.

ఇంకా క్రిందివిధంగా తెలియచేశారు:

"ఇండొనీసియనులు స్వాతంత్ర్యాన్ని కోరు కున్నారు. సాధ్యపడితే ఈ సంవత్సరాంతంలోగా సర్వ స్వతంత్ర ప్రతిపత్తిగల ఇండొనీసియన్ యునైటెడ్‌స్టేట్సును స్థాపించాలని డచ్‌ప్రభుత్వం కోరిక.

"ఇండొనీసియాలో అన్నివర్గాలవారు ప్రాతి నిధ్యాన్ని పొందగల పరిస్థితులలో ఇండొనీసియన్ ప్రభుత్వాన్ని స్థాపించాలని, నాయకులైన మైనా రిటీ వర్గంవారు మిగిలినవారిపై ప్రతీకార చర్యలు జరపకుండా చూడాలనీ మా అభిప్రాయం.

"శాంతి భద్రతలను కాపాడగలిగి, విదేశ పెట్టు బడిదారుల ప్రయోజనాలనుకాపాడి, ఇండొనీసియా రాజకీయ, ఆర్థికాభివృద్ధికి పాటుపడగల ప్రజా స్వామిక ప్రభుత్వాన్ని స్థాపించా లనుకుంటు న్నాము. ఇంతకు మినహా మరే ప్రభుత్వాన్ని స్థాపించినా ఇండొనీసియాలో అరాజకం బయలు దేరడం, కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం మాత్రమే జరగగలదు.

"ఇటువంటి ప్రభుత్వ స్థాపన జరిగేవరకు పశ్చిమ ప్రజాస్వామిక రాజ్యాల సహకారాన్ని ఇండొనీసియనులలో అధిక సంఖ్యాకులు కోరు తున్నారు."

ఫెడరలిస్టులకు త్రైరాజ్యసంఘంవారి ఆహ్వానం

బటేవియా, జూన్ 15—

బటేవియాలో త్రైరాజ్య సంఘంవారితో ప్రస్తుతం చర్చలు జరుపుతున్న రాజకీయ పక్షాల హక్కులకే, కోరికలకేమి ఎట్టి ఆటంకం కలగని రీతిగా తమతో చర్చలు జరప వల సిందని మిత్రరాజ్య సమితి త్రైరాజ్య సంఘంవారు ఫెడరలిస్టు నాయకుడు సుల్తాన్ హమీద్‌కు, మరో అయిదుగురకు ఆహ్వానం పంపించారు.

ఈ వారి జరగ గల సమావేశం తేదీని త్రైరాజ్య సంఘంవారు నిర్ణయించలేదు.

ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు చెందనంగల వారితో కూడా సంభాషణలు జరపడానికి వీలుగా ఇంతకు ముందు నియమావళి మార్చబడిన ఫలి తంగా ఫెడరలిస్టులను ఆహ్వానించడం జరిగింది.

శుక్రవారం ఇండొనీసియాకు డచ్ మంత్రి ప్రయాణం

హేగ్, జూన్ 15—

కొంది రోజులలో డచ్ విదేశ స్థావరాల మంత్రిగా నియమించబడనున్న వాన్‌మార్సెవీన్, ఇండొనీసియా పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకో డానికై శుక్రవారంనాడు ఇండొనీసియాకు వెళ్ళ గలడని నేడు తెలుస్తున్నది. ఇతడు ప్రస్తుతం డచ్ దేశీయ శాఖామంత్రి.

ఆస్ట్రియాతో త్వరలోనే శాంతి సంధి—అగ్రరాజ్య విదేశాంగమంత్రుల ఒడంబడిక

జర్మనీ సమస్యపై కూడా ఏకాభిప్రాయం

పారిస్, జూన్ 16—

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు నేడు రెండు ఒడంబడికలను చేసుకోగలరని తెలుస్తున్నది.

గత కొంది రోజులుగా రహస్యచర్చలు జరిగిన ఫలితంగా ఆస్ట్రియా శాంతి సంధి చేసుకోడానికి, జర్మనీపట్ల అనుసరించదగు విధానం గురించి ఒడంబడికలు చేసుకోడానికి ఒకసూత్రంపై సమా ధానం పొసగినదని నేటి ఉదయం బ్రిటిష్, అమె రికన్ ఫ్రెంచి అధికారులు విశ్వసిస్తున్నారు.

నిన్నరాత్రి జరిగిన రహస్య సమావేశంలో పశ్చిమ బెర్లిన్ రైల్వే సమ్మె నివారణోపాయం గురించిమాత్రమే చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

పశ్చిమ బెర్లిన్ రైల్వే సమ్మె పరిష్కారానికై సూచనలు చెయ్యవలసిందని పశ్చిమ బెర్లిన్ అధి కారులు విదేశాంగమంత్రుల సభవారికోరడం చేత, పైవిధంగా రహస్య చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

విదేశాంగ మంత్రులు చేసిన ఒక ప్రకటనలో క్రింది విధంగా పేర్కొనబడింది:

"అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగ మంత్రులు గత కొంది రోజులుగా రహస్య చర్చలు జరు పుతూ, ఆస్ట్రియా శాంతి సంధి సమస్యను, జర్మనీ పట్ల అనుసరించదగు విధానాన్ని యోచి స్తున్నారు.

"విదేశాంగ మంత్రులు వేర్వేరు సూచనలు చేశారు. వీటిని పరిశీలించడానికై చర్చలను జూన్ 16 వ తేదీకి వాయిదా వెయ్యడం జరి గింది."

ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంలో 75 నిమి షాలు రహస్య చర్చలు జరిగిన పిమ్మట పై ప్రక టన వెలువడింది.

బెర్లిన్‌పై ఇకమీద బాకేడ్ వుండదట

పారిస్ సమావేశంనుంచి బహుశా ఈ క్రింది మూడు ఫలితాలు రాగలవని ఫ్రెంచి అధికార వర్గాలవారు అంటున్నారు.

ఒకటి—ఆస్ట్రియా శాంతి ఒడంబడిక ఇంత వరకు చాలాభాగం పూర్తి అయింది. దానిపై త్వరలోనే సంతకాలు జరగగలవు కూడా.

రెండు—బెర్లిన్ బ్లాకేడ్ తిరిగి విధించడం జరగదు.

మూడు—అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల మధ్య స్థిర సంబంధ బాంధవ్యాలకు ఏర్పాటు జరగగలదు.

సెప్టెంబరు 1 వ తేదీలోగా ఆస్ట్రియా శాంతి సంధి జరగగలదని ఫ్రెంచి విదేశాంగమంత్రి షూమన్ నిన్న ఫ్రెంచి మంత్రివర్గ సమావేశంలో ప్రకటించారు.

మార్షల్ టిటోపై ప్రతీకారం

కోమిన్‌ఫారం నిర్ణయం

వార్సా, జూన్ 15—

మార్షల్ టిటో నాయకత్వానగల యూగోస్లా వియాపై ఆర్థికంగా ఆంక్షలను ప్రయోగించాలని సోవియట్ ఉత్తరువును అమలు పరపడానికి జరి గిన తూర్పు యూరప్‌రాజ్యాల కోమిన్‌ఫారం సమావేశం సమాప్తమైనదని నేడిక్కడికి చేరు తున్న వార్తలను బట్టి తెలుస్తున్నది.

ఈ వార్తలు ధ్రువపడడానికి అవకాశంలేదు కాని, పత్రికా ప్రకటనల వైఖరినిబట్టి, పోలిష్ కమ్యూనిస్టు నాయకులు నగరంలో లేకపోవడం బట్టి, బాధ్యతగల పోలిష్ ప్రభుత్వ వర్గాలనుంచి బయలుదేరిన వదంతులనుబట్టి కోమిన్‌ఫారం సమావేశం జరిగిందనీ, మార్షల్ టిటోను పదవీ భ్రష్టుణ్ణి చెయ్యడానికి ప్లానులు పూర్తి అయినవనీ తెలుస్తున్నది.

మార్షల్ టిటోను తుదముట్టించడం సమస్యేపిక ఎజెండాలో మొట్టమొదట కలదట.

హంగరీ, చెకోస్లొవాకియాలవలెనే పోలెండ్‌కు కూడా ఇంతవరకు యూగోస్లావియాతో వాణిజ్య సంబంధాల్ని త్రెంచుకోలేదు.

కోమిన్‌ఫారం రాజ్యాలు యూగోస్లావియాతో రాజకీయ సంబంధ బాంధవ్యాల్ని త్రెంచుకొనడం అత్యంత సంభవమని ఇక్కడ భావించ బడు తున్నది.

గతసంవత్సరంకోమిన్‌ఫారంనుంచితొలగించ బడిన యూగోస్లావియాపై తీసుకోదగు చర్యలతో పాటు జర్మనీ, గ్రీస్, చైనాల సమస్యలను గురించి, తూర్పు యూరప్ రాజ్యాలలో మత సమ స్యల గురించి కూడా చర్చించారని భావించబడు తున్నది.

పోలిష్ దిగువ సైలేషియాలో మారుమూల ఈ సమావేశం జరిగినట్లు వదంతిగా వుంది

యుగోస్లావియాలో ప్రజల ఆందోళన

బెల్‌గ్రేడ్, జూన్ 15—

కోమిన్‌ఫారం రాజ్యాల సమావేశం పోలెండ్‌లో ఇప్పుడే సమాప్తమైనట్లు సమాచారాలు రాగా మార్షల్‌టిటోకు వ్యతిరేకంగా కొత్తచర్యలు తీసుకో బడగలవని నేటిరాత్రి అనేకులు యూగో స్లావ్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

కోమిన్‌ఫారం రాజ్యాల సమావేశం గురించి యూగోస్లావ్ పత్రికలు ఇంతవరకు ప్రకటనలు చెయ్యలేదుగనుక, అధికారవర్గాల అభిప్రాయాలు తెలపడంలేదు.

ఏమైనా, కోమిన్‌ఫారం రాజ్యాలు యూగోస్లా వియాపై ఆర్థికంగా బ్లాకేడ్‌ను తీవ్రతరం చెయ్య గలవనీ, లేదా, దానితో రాజకీయ సంబంధాలను తెగగొట్టుకోగలవనీ ఇక్కడ ప్రబలంగా ఊహాలు బయలుదేరాయి.

లాహోరులో ప్రకటించబడుతున్న ఉర్దూదిన పత్రిక "పక్స్" బాంబూలాల్‌నుంచి ప్రచురించ బడుతున్న ఉర్దూ పక్షపత్రిక ఇనసాఫ్‌లను యు. పి. ప్రభుత్వం నిషేధించింది.

బొంబాయి రాష్ట్రప్రజల జీవన విధానం

భోగట్టా సేకరణ కృషి

బొంబాయి, జూన్ 15—

ఉద్యోగ వసతులు, ప్రజల ఆదాయం, ఖర్చులు మున్నగువాటిని గురించి రాష్ట్రమంతటా భోగట్టా సేకరించడానికి బొంబాయి ప్రభుత్వం నిశ్చ యించింది.

వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ఎంతెంత ఆదాయం వస్తున్నదీ, వారెలా దానిని ఖర్చు చేస్తున్నదీ తెలుసుకోడమే ఈ భోగట్టా సేక రణలో ప్రధాన లక్ష్యం.

ఇండియా ప్రభుత్వం సప్లై శాఖామంత్రి శ్రీ యన్. వి. గాడ్గిల్ బుధవారంనాడు సిమ్లా చేరారు.

సరిహద్దు రాష్ట్రంలో పోటీలీగ్ నాయకుల నిర్బంధం

పెషావర్, జూన్ 15—

ఇటీవల సరిహద్దు రాష్ట్రంలో స్థాపించబడిన పోటీ ముస్లింలీగ్ ప్రముఖ నాయకుల నలుగురు నేడు ఫ్రాంటియర్ క్రైమ్స్ రెగ్యులేషన్స్ (నేరాలచట్టం) ప్రకారం జిస్నా జైలులో నిర్బంధించబడినారు.

ఈ నలుగురిలోను సరిహద్దు అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు ఖాజీ షరీఫ్‌ఫీర్ సాహిబ్‌కూడా వున్నాడు. ఈయనను దేరా యిస్మాయిల్‌ఖాన్ జిల్లామేజిస్ట్రేటు విచారించి, 15 మంది జామీనుతో 30 వేల ధరావతు చెల్లించాలని, లేనిపక్షంలో మూడు సంవత్సరాలు కఠినశిక్ష అనుభవించాలని తీర్పు యిచ్చారు. మిగతా నలుగురూ ధరావతు చెల్లించడానికి నిరాకరించారు. (యు. పి. ఐ.)

"రాజస్థాన్ మంత్రివర్గం స్టేట్సు శాఖకే ఉత్తరవాది"—సర్దార్ పటేల్

రాష్ట్రకాంగ్రెస్ ప్రతిపాదించిన విశ్వాసరాహిత్యతీర్మానం చెల్లదని శ్రీ జయనారాయణవ్యాస్‌కు సందేశం

న్యూఢిల్లీ, జూన్ 15—

రాజస్థాన్ ప్రధాని, ఆయన మంత్రివర్గ సభ్యులు ఎన్నికలు జరిగి రాజస్థాన్ శాసనసభ ఏర్పడగలవరకు ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖకే ఉత్తర వాదులు కాని, రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి కాదని రాష్ట్ర కాంగ్రెస్‌లోని ప్రతి కూలపక్ష నాయకుడు శ్రీ జయనారాయణవ్యాస్‌కు ఈ నెల 12 వ తేదీన పంపిన తంతిలో సర్దార్ వల్లభాయిపటేల్ స్పష్టపరచినట్లు తెలుస్తున్నది.

రాజస్థాన్ ప్రధాని శ్రీ హీరాలాల్‌శాస్త్రిపైన తక్కిన మంత్రులపైన ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానానికి సంబంధించిన రాజ్యాంగ పరిస్థితిని సర్దార్ పటేల్ ఆ తంతిలో క్రింది విధంగా వివరించారు.

శాసనసభగా వ్యవహరించడానికి అధికారాలు లేని రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి, శ్రీ హీరాలాల్ శాస్త్రి ప్రధాని హోదాలో ఉత్తరవాది కాదు. శ్రీ శాస్త్రి నాయకుడుగా ఎన్నుకోబడినందువల్లనో రాష్ట్ర కాంగ్రెస్ సంఘం నిర్ణయించడంవల్లనో ప్రధాని కాలేదు. అందరి కోరికమీద నేను ఆయ నను నాయకునిగా నియమించి నందువల్లనే ఆయన ప్రధాని అయాడు. ప్రధాని గాను, మంత్రులుగాను వారందరూ ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖకు ఉత్తరవాదులౌతారు, వచ్చే శాసనసభ ఎన్నికలు జరిగేవరకూ,—మా విశ్వాసాన్ని పోగొట్టుకొనకుండా వుంటే తప్ప— ఈ విధంగానే మంత్రులుగా వారు వ్యవహ రిస్తారు.

"ఈ సంగతి మీకు పూర్తిగా తెలిసి కూడా అనభిలషణీయమైన హానికరమైన విధానాన్ని మీరు అనుసరించడం మీకే ప్రమాదకరం మీ ఉపాయాలన్నీ, మన ముందన్న ప్రముఖులుగా వున్న కాంగ్రెస్ సంస్థకు హానిని కలిగించేవి. మీ సం ఘటితదృష్టికి అలా తోచక పోవచ్చు.

"శ్రీ గోకుల్ భాయీభట్ రాజీనామా యివ్వ డం, ఆయన స్థానంలో శ్రీ జయనారాయణ వ్యాస్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకో బడడం పూర్తిగా మీ అంతరంగిక విషయం. వాటి సంబంధించిన సంగతికాదు."

శ్రీ జయనారాయణవ్యాస్ తంతి

రాజస్థాన్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ జయనారాయణవ్యాస్ ఈ నెల 11 వ తేదీన సర్దార్‌పటేల్‌కు క్రిందివిధంగా తంతిపంపాడు.

"రాజస్థాన్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రత్యేక సమా వేశం శ్రీ గోకుల్‌భాయీభట్ రాజీనామాను ఆమో దించి, నన్ను అధ్యక్షుడుగాఎన్నుకుంది. పండిట్ హీరాలాల్‌శాస్త్రి, తక్కిన కాంగ్రెస్ మంత్రులు రాజీనామా యివ్వాలని రాష్ట్రకాంగ్రెస్ సంఘం తీర్మానించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 88 ప్రతికూలంగా ఒకరు వోటు చేశారు. ఒక రిద్దరు తటస్థంగా వున్నారు. ఈ తీర్మానం చర్చకొ వుండగా శ్రీ గోకుల్‌భాయి భట్ ఆయన మంత్రులతో మహాసభనుంచి నిష్క్రమించారు."

శ్రీ హీరాలాల్‌శాస్త్రి ప్రకటన

ఏలాంటి చిత్తసంక్షోభమూ లేకుండా ప్రధానిగా వ్యవహరించవలసిందని సర్దార్ వల్లభాయి పటేల్ ఇచ్చిన సలహాప్రకారం తాను ప్రధానిగా వ్యవహ రించడానికే నిశ్చయించుకున్నానని ప్రధాని శ్రీ హీరాలాల్‌శాస్త్రి నేడొక ప్రకటన చేశారు. ప్రక టన వివరాలివి:—

"కాంగ్రెస్ నియమావళికి సంబంధించిన పరి స్థితి నాకు మొదటినుంచి సుస్పష్టమే. ఈ సంద ర్భంలో ఆ విషయాన్నిగురించి నొక్కి చెప్పవల సిన అవసరం నాకెంతమాత్రం లేదు. నియమావళికి సంబంధించిన కొన్ని విషయాలు అలావుండగా, నా మంత్రివర్గం నెల కొన్ని వారంలోపుగానే దానినిపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించడంలో న్యాయం ఏమైనా వుందా? మంత్రులను ఎన్నుకోవడంలో నేను కాంగ్రెస్ సంస్థను ఉపేక్షించాననే దొక్కటే నాపై చేసిన ఆరోపణ.

"నా మిత్రులు ఈ విషయంలో ఏమన్నాసరే, నేను కాంగ్రెస్‌పట్ల భక్తి ప్రపత్తులలో ఎవరికీ తీసిపోనని, రాజపుతానా రాష్ట్ర కాంగ్రెస్ సంఘంపై విశ్వాసంకల సభ్యుడనిన్నీ పునరుద్ఘాటిస్తున్నాను.

ప్రస్తుత పదవిని వదలిపెట్టకపోవడం, దానిని ఎవిధంగానైనా అంటిపెట్టుకొని వుండాలనే ఆసక్తి కొద్దీకాదని, నా కర్తవ్యాన్ని వదలుకొనే స్వాతంత్ర్యం లేనందువల్లనేనని మీరు గుర్తిస్తారని నా విశ్వాసం. నామంత్రివర్గానికి ప్రకటోటా, విశేష ప్రజాబలం వుందని నేను ప్రధాని అయినతర్వాత రాజస్థాన్‌లో జరిపిన పర్యటనవల్ల తెలుసు కున్నాను. కాగా, ప్రజలకు యావచ్ఛక్తితో సేవ చేయడానికి ప్రధానిగా వుండడమే ఉత్తమమని అభిప్రాయపడుతున్నాను.

ఇండియన్ రైల్వేబోర్డు ఆర్థికశాఖ జాయింట్ డైరెక్టర్ ఎ. ఆం. పెక్వీరియా, చీఫ్ మెకానికల్ ఇంజనీర్ మిస్టర్ యస్. సక్సేనా కలిసి మంగళ వారం నాయంత్రం బయలుదేరి ఇంగ్లండు వెళ్లారు.

వచ్చే ఎన్నికలలో హిందూమహాసభ పోటీ చేస్తుందట

ప్రధాన కార్యదర్శి శ్రీ లాహిరీ ప్రకటన

నాగపూర్, జూన్ 15—

వచ్చే ఎన్నికలలో హిందూమహాసభ ప్రత్యేక రాజకీయపక్షంగా పోటీచేస్తుందని ప్రధాన కార్య దర్శి శ్రీ అశుతోష్ లాహిరీ నేడు పత్రికా ప్రతి నిధులగోష్ఠిలో ముచ్చటించారు.

కమ్యూనిజం, మత విద్వేషాలు ఏ రూపంలో వున్నా, రూపుమాపడానికి హిందూమహాసభ ప్రభు త్వంతో సహకరిస్తుందని, హిందూ మహా సభను కట్టుదిట్టంగానడపడం ప్రస్తుత ప్రధానో ద్దేశమని, హిందూమహాసభ మరే రాజకీయ పక్షంతోను చేతులుకలపదని శ్రీ లాహిరీ అన్నారు.

శ్రీ లాహిరీ శ్రీ సావర్కార్‌తో సంభాషించి బొంబాయినుంచి కలకత్తా వెళ్తూ దారిలో ఇక్కడ దిగారు. నేటి రాత్రి ఆయన కలకత్తా బయలు దేరుతారు.

సముద్రాలలో దొరికే వస్తువులపై హక్కు

కేంద్ర ప్రభుత్వానిదేనని రాజ్యాంగపరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 15—

వారసత్వం రద్దయినందు వలన కాని, వార సులు లేకపోయ నందునకాని, గడువు దాటిపోయి నందున కాని ఇండియా ప్రభుత్వానికి చెందవల సిన ఆస్తులను గురించి వివరించే 271 వ సూత్రాన్ని డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణలతో రాజ్యాంగపరిషత్తు నేడు ఆమోదిం చింది.

తర్వాత డాక్టర్ అంబేద్కర్ ఒక కొత్త సూత్రాన్ని చేర్చవలసినదిగా ప్రతిపాదించారు. ఈ సూత్రంప్రకారం ఇండియా తీరస్థ సముద్రజలాల లోని ఖనిజాలు, దీవులు, ఇతర విలువకల వస్తువులు ఇండియా ప్రభుత్వానికి చెంది, దాని ఉపయోగంకోసం ప్రత్యేకించబడతాయి. ఈ సూత్రం చాలా ముఖ్యమైనదని అంబేద్కర్ అన్నారు. ముందు ముందు భారత రాష్ట్రాలలో ఏదైనా రాష్ట్రం తనకు ప్రత్యేక హక్కులు కావా లని కలహించకుండా ఈ సూత్రం ఉపయోగిస్తుం దని అన్నారు.

విలువగల వస్తువులంటే ఏవో, తీరస్థజలాలు అంటే ఏమిటో స్పష్టంగా నిర్వచింపబడాలని శ్రీ కామత్ అన్నారు.

సముద్రతీరంపై ఇండియా ప్రభుత్వానికి అధి కారంవుండాలనడం సరిఅయినా, అన్ని వస్తువులు దానికే చెందాలనడం సరికాదని, అందువల్ల కొన్నిరాష్ట్రాలు ప్రస్తుతం అనుభవిస్తున్న హక్కు లకు భంగం కలుగుతుందని శ్రీ థానుపిళ్లై అన్నారు. చేపలుకూడా విలువగల వస్తువే కదా అన్నారు. యూనియన్ రక్షణకు అవసరమైతే తప్ప రాష్ట్రాలకు ప్రస్తుతంవున్న హక్కులకు భంగం కలుగరాదని కోరారు.

సర్ అలాడి కృష్ణస్వామి అయ్యర్ తీర్మా నాన్ని బలపరిచారు. తీరస్థజలాలు ఏవో నిర్వ చనం చేయనక్కరలేదని చెప్పారు. శ్రీ సరవాటే తీర్మానాన్ని సమర్థించారు.

డాక్టర్ అంబేద్కర్ సమాధానం యిస్తూ చేపలు రాష్ట్రాలకే చెందుతాయని రాష్ట్రవిష యాలకు చెందిన పట్టికలో వివరింపబడినదని చెప్పారు. సముద్రతీరంలో గల సంస్థానం యూని యన్‌లో చేరినప్పుడు తీరస్థ జలాలపై సర్వ హక్కులు ఇండియా ప్రభుత్వానికే చెంద గలవని స్పష్టంగా పేర్కొనబడటం అవసరమని వాక్రు చ్చారు. తర్వాత సూత్రం ఆమోదింపబడినది.

తూర్పు పంజాబు రాష్ట్రంలోని హిస్సార్ జిల్లా అంతటా బహిరంగ సభలు, సమావేశాలు నిషే ధిస్తూ మంగళవారంనాడు 144 వ సెక్షన్ జారీ చేయబడింది.

ఆసియాపై అంతర్జాతీయ కార్మికసంస్థ శీతకన్ను

జెనీవా సభలో ఇండియా ప్రతినిధి విమర్శ

జెనీవా, జూన్ 14—

అంతర్జాతీయ కార్మిక సంస్థ బహిరంగ సమా వేశం నేడు ఇక్కడ ప్రారంభమైంది. ఈ సమా వేశానికి దేశదేశాలనుంచి మొత్తం 61 మంది ప్రతినిధులు హాజరయ్యారు. నేటి సమావేశంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ కార్యాలయం వారి వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ, ఇండియా, దక్షి ణాఫ్రికా, పోలెండు ప్రతినిధులు ప్రసంగించారు.

భారత కార్మికుల ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ సురేశచంద్ర బెనర్జీ ప్రసంగిస్తూ ఈ సంస్థ ఆసియాదేశాలపట్ల నిర్లక్ష్యభావాన్ని ప్రదర్శిస్తున్న దని విమర్శించారు. వ్యవసాయ దేశాలను అలక్ష్యంచేసి పారిశ్రామికదేశాల సమస్యలపట్ల ఎక్కువ శ్రద్ధ చూపుతున్నదని కూడా ఆయన విమర్శించారు. ఇకముందునుంచి ఈ లోపాన్ని ఈ సంస్థ తప్పక సవరించుకోవలసివున్నదని ఆయన సూచించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"యూరోపియను రాజ్యాలకంటె ఆసియాదేశా లకే ఇలాంటిసంస్థ అవసరం ఎక్కువ. అంతర్జా తీయ కార్మిక సంస్థ యూరోపియన్ దేశాలు, ఎక్కువగా అమెరికా పలుకుబడిలో వున్నదని మా దేశంలో అనేకమంది అనుకుంటున్నారు. నాభావం కూడా అదే. ఇండియావగైరా ఆసియా దేశాలలో జనాభాఎక్కువ. ఈదేశాలసంగతిని వీరుఅంతగా పట్టించుకోవడం లేదు.

ఆదేశాల సమస్యలు ప్రత్యేకమైనవి. విచిత్ర మైనవి. ఏ సాంఘిక సేవకుడైనా దిశానుపరచ గలిగినట్టివి, వాటి సంగతి ఈ సంస్థ ఎజెండాలో అరుదుగా కనపడుతూ వుంటుంది.

ఇకముందు అంతర్జాతీయ కార్మిక సంస్థ ఇది వరలో తాను ఆమోదించిన తీర్మానాలను అమలు జరుపడంపట్ల యెక్కువ శ్రద్ధవహించాలి. వివిధ జాతులకు సంబంధించిన సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి సాంఘికంగా వెనుకబడ్డ దేశాలను సంద ర్శించాలి. వాటిఅభివృద్ధికి తగుకృషిచేయ బూనుకో వాలి ఏ దేశంలోనైనా కార్మికుల శ్రమనుదోచుకో వడం, నిరంకుశత్వం వగైరాలు అమలులోవుంటే నిర్భయంగా నిష్పక్షపాతంగా నిష్పంకోచంగా దానిని బయలుపెట్టడానికి పూనుకోవాలి, ఒక్కమాటలో ప్రపంచంలో కార్మికులందరి సాంఘిక హక్కు లను కాపాడడానికి కంకణం కట్టుకోవాలి.

ఆఫ్రికాలో, ఆసియాలో లక్షోపలక్షలు స్త్రీలు, పురుషులు, పిల్లలకు వ్యవసాయమే జీవితాలు. ఆ అనేక దేశాలలో వీరి శ్రేయస్సుకు తోడ్పడగల చట్టాలు లేనేలేవు. ఒక్కొక్కప్పుడు తక్కువ జీతాలతోను, మరొక సమయంలో నిరుద్యోగం తోను బాధపడుతూవుంటారు. వారికి కనీస వేతన మైనా కనీసం నిర్ణయించబడలేదు. మానవులుగా తమ హక్కులేమిటోకూడా వారికి అసలు తెలి యనే తెలియదు.

ఇందుకోసం వచ్చేఏడాది వీలైతే ఏప్రాంతాని కాప్రాంతం ప్రత్యేకంగా వ్యవసాయ సమావేశాలు జరపడం మంచిది. పారిశ్రామిక శాంతి సర్వత్రా నెలకొనాలంటే యజమానులు కార్మికులకు ఎట్టి అసంతృప్తికి అవకాశంఇవ్వకూడదు. ప్రపం చంలో కార్మికులు సైతం ఓపినంతవరకు అధికో త్పత్తికి తోడ్పడాలి.

కార్మికులను ఒక దేశంనుంచి మరొక దేశాని కేమి, ఒక ఖండంనుంచి మరొక ఖండానికేమి వలస పంపేటప్పుడు ఇండియా ప్రభుత్వంతో కూడా సంప్రతించాలి.

ప్రపంచంలో ఒకమూల లక్షమందిప్రజలు చేతినిండా పనిలేకుండా అల్లాడిపోతున్నప్పుడు మరొకమూల సారవంతమైన భూఖండాలు నిర్జ నంగా బంజర్లుగా పడివుండడం ఏది వైపరీత్యం కాక మరేమిటి?"

పోలీసు ఇన్‌స్పెక్టర్ హత్య

పాటియాలా, జూన్ 15—

మేలర్‌కోట్లా పోలీసు ఇన్‌స్పెక్టర్ సర్దార్ కులదీప్‌సింగ్ కొత్వాల్‌ను ఒకరౌడీ మూక హత్య చేసినట్టు ఇక్కడికి చేరిన వర్తమానంవల్ల తెలు స్తున్నది.

ఈ వార్త రాగానే పాటియాలా, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్ పోలీసు ఇన్ స్పెక్టర్ జనరల్ బయలుదేరి మేలర్‌కోట్లా వెళ్ళారు.

తగ్గింపు ధరలు

అమెరికా స్విస్ గడియారాలు—ప్రతి ఒక్కటీ మూడు సంవత్సరాలు నిర్దుష్టంగా పని చెయ్యగలదని హామీ—సరుకు స్వల్పం గానే ఉన్నందున త్వరపడి ఆర్డర్లను పంపండి.

నెం. 2. రౌండ్ (సైజు 10½)



2 జ్యూ॥ క్రోమియం 19-8 రోల్డుగోల్డు 22
15 „ „ 34 „ 44-8

నెం. 3. సెంటర్ సెకండ్ (సైజు 10½)



5 జ్యూ॥ క్రోమియం 21-8 రోల్డుగోల్డు 26-8
15 „ „ 40 „ 54

నెం. 5. రెక్టాంగ్యులర్ ఆకృతి (సైజు 7¾)

5 జ్యూ॥ క్రోమియం 38 రోల్డుగోల్డు 40
15 „ „ 50-8 „ 60-8
17 జ్యూయల్స్ రోల్డుగోల్డు స్పెషల్ 85-8

నెం. 6 టొనూ (సైజు 6¾)



5 జ్యూ॥ క్రోమియం 38 రోల్డుగోల్డు 40
15 „ „ 50-8 „ 60-8

నెం. 8. లేడీస్ (సైజు 5¼)

5 జ్యూ॥ క్రోమియం 38 రోల్డుగోల్డు 44
15 జ్యూయల్స్ రోల్డుగోల్డు స్పెషల్ 61-8
15 „ 18 కారెట్ సాలిడ్ గోల్డు 106

అలారమ్ గడియారం

స్విస్ 18 ఇంగ్లీషు 20 రేడియం సెకండ్ 20

ఉచితం



ఒకటి: అమెరికన్ నాన్ లీకింగ్ ఫౌంటెన్ పెన్ కలం (ఒక సంవత్సరం గ్యారంటీ) రెండు గడియారాలకు ఒక్కసారిగా ఆర్డరు ఇచ్చినవారికి బహుమానం ఇవ్వబడుతుంది.

EASTERN SALES (Watches),
Depot No. 3, 23, Sadashiv Lane,
Post Box No. 3607, BOMBAY 4.

ప్రకటన

"నా వద్దనుంచి" గ్రామకరణము, మునసబ్, సర్వేపరికర పుస్తకములు తెప్పించు కానువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంప వలెను. నా పేర గుంటూరుకు వ్రాయకూడదు. బాలేమర్తి నాగభూషణరావు. (S/o. Late Lakshminarasimham) బాలేమర్రు పోస్టు గుంటూరు జిల్లా.

ప్రకటన

గుడివాడ ప్రాంతంలో (ఉత్తరార్కాటుజిల్లా) మా దిన పత్రికలు అమ్మకానికి ఏజెంట్ కావాలి.

మేనేజర్,
"ఆంధ్రపత్రిక"

ఇండియా గవర్నమెంటు

డిస్పోజల్సు

1. రెండు టానాక్ టగ్స్ } హౌరాలో షిప్‌యార్డు, కాలేజ్ సాండ్స్
2. ఒక స్టీమర్, ఎ. యస్. సావిత్రి } దగ్గర వున్నవి.
3. ఒక టూసా టగ్ - బొంబాయి. కొలాబాలో సాసూన్ డాక్‌లో వున్నది.
4. లాండింగ్ క్రాఫ్ట్ పెరసనల్ "చింకరా" కొచ్చిన్ నేవల్ బేస్, కొచ్చిన్‌లో నేవల్ ఆఫీసర్-ఇన్-చార్జి దగ్గర వున్నది.
5. రెండు రాంగర్ బోట్లు నెం. 10, సి. ఓ. డి. జబ్బల్‌పూర్‌లో వున్నవి.
6. 10", 12" చిక్సాన్ ఆల్ మెటల్ ఫ్లెక్సిబుల్ మెరైన్ హోస్, మద్రాసులో మెసర్స్ బర్మా షెల్ ఆయిల్ స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా దగ్గర వున్నది.
7. 10" చిక్సాన్ ఆల్ మెటల్ ఫ్లెక్సిబుల్ మెరైన్ హోస్, కలకత్తాలో మెసర్స్ బర్మాషెల్ ఆయిల్ స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా దగ్గర వున్నది.

6, 7 నెంబర్లలో పేర్కొనబడ్డ (మెటల్ ఫ్లెక్సిబుల్ మెరైన్ హోస్)

రెండూ ఎగుమతి చెయ్యడానికి ఈ ఆఫీసు సిఫారసు చెయ్యడానికి అవకాశం కలదు.

టెండర్లన్నీ నిర్ణీతమైన ఫారాలలో దాఖలు చెయ్యాలి. ఈ ఫారాలను ప్రతి ఒకటి రు. 1 లు నగదుగాకాని, మనియార్డరుద్వారాకాని చెల్లించి న్యూఢిల్లీ, బొంబాయి, కలకత్తా, కాన్పూరు, మద్రాసు లలోవున్న డిస్పోజల్సు ఆఫీసులనుంచి పొందవచ్చును. పైన పేర్కొన్న వాటన్నింటి కొలతలు, టెండరు షరతులు, అమ్మకం షరతులు, వాటిని పరిశీలించడానికి పర్మిట్ వగైరా వివరాలన్నీ ఈ టెండర్ ఫారంతో సరఫరా చేయబడగలవు.

ఇందుకు సంబంధించిన టెండర్లు అన్నింటిని డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్సు, మిసిలేనియస్ మెటల్ అండ్ హార్డ్‌వేర్ డైరెక్టరేట్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ అనే చిరునామాకు 18-7-1949 తేదీనాటికి చేరేలాగున పంపించాలి.

జారీ చేసినది

డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్సు, న్యూఢిల్లీ.

పాకిస్థాన్‌తో వాణిజ్యంలో ఇండియా పొందుతున్న నష్ట నివారణ — త్వరలోనే కరాచీలో సభ

న్యూఢిల్లీ, జూన్ 15—
జూన్ 21 వ తేదీన కరాచీలో ప్రారంభం కానున్న ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో గత సంవత్సరం జరిగిన వాణిజ్య రాయబారాలు ప్రాతిపదికగా పరస్పరం వస్తువుల సరఫరా చేసుకోవడాన్ని గురించి చర్చలు జరగగలవని తెలుస్తున్నది.

ప్రస్తుతం అమలులోవున్న ఇండో-పాకిస్థాన్ వాణిజ్య ఒడంబడిక జూన్ 30 వ తేదీతో సమాప్తం కానున్నది. ఈ ఒడంబడిక ననుసరించి ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన వాణిజ్యంలో ఇండియానుంచి ఎగుమతులు తక్కువగాను, ఇండియాకు దిగుమతులు ఎక్కువగాను జరిగినవి. ప్రస్తుత పరిస్థితులలో ఇండియా ఖాతాలో ఈ వ్యత్యాసం దాదాపు 30-35 కోట్ల వరకు వుండవచ్చునని తెలుస్తున్నది.

ఈ ఒడంబడిక ప్రకారం తనకోసం కేటాయించబడిన సామగ్రి అంతటినీ ఇండియా దిగుమతి చేసుకొనగా పాకిస్థాన్ ఇండియానుంచి తన వంతువాటాను దిగుమతి చేసుకొలేదని, ఇండియా ఖాతాలో దిగుమతుల వ్యత్యాసం ఇంత హెచ్చుగా వుండడానికి ఇదే కారణమని తెలుస్తున్నది.

ఈ ఒడంబడికను అనుసరించి తనకోసం ప్రత్యేకించబడిన 60 లక్షల బేళ్ళ జనపనారలోను ఇండియాప్రభుత్వం అప్పుడే 45 లక్షల బేళ్ళను దిగుమతి చేసుకొన్నది. ఆగస్టు 31 వ తేదిలో అంతంకాగల ఒక ఏర్పాటు ననుసరించి తనకు ప్రత్యేకించిన 65 లక్షలబేళ్ళ ప్రత్తి మిలులోని ఇండియాప్రభుత్వం దాదాపు 4 లక్షలబేళ్ళను దిగుమతి చేసుకొన్నది.

ఇక బియ్యం, గోధుమలకు సంబంధించినంత వరకు పంటలు సరిగా పండనందున తన వాటాను నెరవేర్చజాలనని పాకిస్థాన్ ఇండియా ప్రభుత్వానికి తెలియపరచినట్లు తెలుస్తున్నది.

ఇవి ఇలా వుండగా ఇండియా తనకు ప్రత్యేకించిన సరుకులను, బట్టలను పాకిస్థాన్ పూర్తిగా దిగుమతి చేసుకోలేక పోయిందని, పాకిస్థాన్ తన వాటాను పూర్తిగా దిగుమతి చేసుకొనేటట్లైతే ఇండియా ఖాతాలో ఎగుమతులు, దిగుమతులు సమానంగానేవుండేవని అభిజ్ఞులు సూచిస్తున్నారు.

ఉభయదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రోత్సహించడమే ఇండియా ప్రభుత్వం అభిమతం. ఈ దృష్టితోనే అనేక రకాల వస్తువులను పాకిస్థాన్‌కు స్వేచ్ఛగా ఎగుమతి చేయ్యడానికి ఇండియా ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇండియాలోనే అంతంత మాత్రంగా లభ్యమయ్యే "అవమానె"ను సైతం ఎగుమతి చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం వాక్యాలు కల్పించింది. ఇండియా ప్రభుత్వం తలపెట్టిన స్వేచ్ఛా వాణిజ్య ప్రణాళికను అమలు జరపడానికి పాకిస్థాన్ ప్రభుత్వం విధించిన దిగుమతి సుంకాలు, దిగుమతులపై నిషేధాలు కొంత ఆటంకంగా పరిణమించాయని ఇక్కడి అధికారవర్గాలవారు భావిస్తున్నారు.

వచ్చేసమావేశంలో ఈవిషయాలన్నీ చర్చించబడగలవని తెలుస్తున్నది.

శరణార్థుల ఆస్తిపాస్తులకు సంబంధించిన సమస్యలనుగురించి చర్చించడంకోసం ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల ప్రత్యేక సమావేశం జూన్ 25 26 తేదీలలో కరాచీలో జరుగగలదని తెలుస్తున్నది.

ఫ్రెంచి-ఇండియాతో సుంకాల ఒడంబడిక — కొత్తది జరగవచ్చు

పుదుచ్చేరి, జూన్ 6—
సముద్రంద్వారా జరిగే ఎగుమతి—దిగుమతి వ్యాపారంపై సుంకాలను తిరిగి విధించడానికి ఇండియా, ఫ్రాన్సు ప్రభుత్వాలు పరస్పరం అంగీకరించినట్టు ఇక్కడి ఉన్నతాధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇందును గురించి న్యూఢిల్లీలో ఉభయ ప్రభుత్వాల ప్రతినిధుల మధ్య సెక్రటేరియట్ హోదాలో చర్చలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

ఈ సుంకాలను తిరిగి విధించడానికి అవకాశం కలదో సెంట్రల్ రెవిన్యూబోర్డు వివరాలను పరిశీలిస్తున్నదని, ఆ తరువాత వీటిని ఇండియా ప్రభుత్వం హోం, పరిశ్రమలు, వాణిజ్యం, విదేశాంగ వ్యవహారాలు, ఆర్థికశాఖ మంత్రివర్గాలు పరిశీలించగలవని తెలుస్తున్నది.

పెద్ద ఆటంకాలేమీ ఏర్పడకపోతే ఈ సుంకాలను తిరిగి విధించడాన్ని గురించి ఒకనెల రోజులలో ఒక నిర్ణయం జరుగవచ్చునని ఇక్కడి అధికారవర్గాలవారు భావిస్తున్నారు.

ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సి. ఎ. మీనన్ సిఫారసుల ననుసరించి ఇండియా ప్రభుత్వం సుంకాల నియమాలను చాలవరకు సడలించింది. ఇట్లు ఈ నియమావళిని సడలించడంవల్ల గత ఏప్రిల్ మాసంలో కస్టమ్స్ ఒడంబడికను రద్దుచేయడంవల్ల ఏర్పడిన పరిస్థితి కొంతవరకు చక్కబడిందనే చెప్పవచ్చు. పుదుచ్చేరి కారైక్కాల్‌లోను, ఇతర ఫ్రెంచి ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు నిత్య జీవితావసర వస్తువులు ఇప్పుడు స్వేచ్ఛగా లభ్యమవుతున్నాయి ఇట్లు ఈ నిబంధనలను సడలించడం వల్ల ఇండియా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని ఇక్కడి ప్రజలందరూ భావిస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితులలో ఎగుమతి దిగుమతి సుంకాలను తిరిగి విధించడానికి తగు మార్గం ఏర్పడిందనే చెప్పవచ్చు. ఇందువల్ల ఇతర ముఖ్యసమస్యలు కూడా పరిష్కరింపబడవచ్చునని ఇక్కడి రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

సిరియా సరిహద్దులపై ఇరాక్ సేన సమీకరణ

డమాస్కస్, జూన్ 15—
సిరియన్ సరిహద్దు వద్ద 6000 మంది ఇరాకీ సైనికులను సమీకరించవలసిందని ఇరాక్ ప్రధాని జనరల్ నూరి ఎస్. సయ్యద్ పాషా ఉత్తరువు చేశాడని సిరియన్ పత్రికలు నేడు అనధికారికంగా ప్రకటించాయి.

ఇరాకీ—సిరియన్ సరిహద్దు ఈశాన్యభాగంలో అబుకెమాల్ వద్ద సిరియన్ ఆగ్నేయ దళాలు అప్పుడే కేంద్రీకరించబడ్డాయనికూడా ఈ పత్రికలు పేర్కొన్నాయి.

ఇరాక్ "అమి తత్వదళ్య", సిరియాలోని విదేశ ఎన్ తెగవారిని రెచ్చగొట్టాలనో, ఇజ్రాయల్‌తో జరుగుతున్న సంభాషణలలో సిరియాను బలహీనం చెయ్యాలనో ఆలోచిస్తుందని ఇవి ఆరోపిస్తున్నాయి.

మిత్రరాజ్యసమితిలో ఇండియా శాశ్వతప్రతినిధి

సర్ బి. నరసింగరావుచే పదవీస్వీకరణ

న్యూయార్క్, జూన్ 15—
మిత్రరాజ్యసమితిలో ఇండియా శాశ్వత ప్రతినిధి పదవిని నేడు సర్ బి. నరసింగరావు స్వీకరించారు.

ఒకటి, రెండు రోజులలో తన నియామకానికి సంబంధించిన చిహ్నాలను మిత్రరాజ్యసమితి కార్యదర్శికి శ్రీ నరసింగరావు సమర్పిస్తారు.

మిత్రరాజ్యసమితిలో శాశ్వత ప్రాతినిధ్య పదవి స్వీకరించినవారికి రాయబారి హోదా లభిస్తుంది.

అయితే, శ్రీ నరసింగరావు ఇండియా ప్రభుత్వానికి రాజ్యాంగ సలహాదారుడు కావడంచేత, నవభారత రాజ్యాంగంపై చర్చలు అతి ప్రధాన ఘట్టంలోనికి చేరినందున ఆయన వచ్చే వారంలో బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు. ఆయనస్థానంలో ఇండియా ప్రతినిధిగా ప్రధాన కార్యదర్శి శ్రీ గోపాలమీనన్ వ్యవహరిస్తారు.

పరిశ్రమల పురోభివృద్ధి

మైసూరు, మద్రాసు ప్రభుత్వ ప్రతినిధుల చర్చ

మద్రాసు, జూన్ 16—
మద్రాసు, మైసూరు ప్రభుత్వాలు రెండింటికి సమానమైన శ్రద్ధగల కొన్ని పరిశ్రమల పురోభివృద్ధిని గురించి చర్చించే నిమిత్తమై నేడు మద్రాసు ప్రధాని గదిలో మైసూరు, మద్రాసు ప్రభుత్వ ప్రతినిధులు సమావేశం జరిపారు.

తదనంతరం పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ డాలర్లు సంపాదించడానికి వీలైన పరిశ్రమలపట్ల మైసూరు ప్రభుత్వానికి శ్రద్ధకలదని దక్షిణాది ఆర్థికంగా చాలా అభివృద్ధిగాంచవలసి వుండడమే దీనికికారణమని మైసూరు ప్రతినిధి శ్రీ దానప్ప అన్నారు.

దక్షిణ హిందూస్థానంలో ఎక్కడైనా ఒక చోట సైకిల్‌ఫ్యాక్టరీని స్థాపించే విషయంకూడా సమావేశంలో చర్చించినటు తెలుస్తున్నది. దీనిని మద్రాసు రాష్ట్రంలోనే స్థాపించడానికి మైసూరు ప్రభుత్వం సహకరించాలని కోరినట్లు కూడా తెలుస్తున్నది.

తూర్పు పంజాబులో ప్రముఖ వర్తకుల అరెస్టు

ఇనుము, ఉక్కు బ్లాక్‌మార్కెట్ చేశారని ఆరోపణ

అంబాలా, జూన్ 16—
తూర్పు పంజాబు అసెంబ్లీ సభ్యుడు, ప్రముఖ వర్తకుడు అయిన లాలా బిహారీలాల్ చనానా పోవడని, కుమారుని నిన్న సాయంత్రం స్పెషల్ పోలీసులు అరెస్టు చేశారు. ఇనుము ఉక్కు కోటాలను బ్లాక్‌మార్కెట్ చేసినట్లు ఆరోపించబడినట్లు తెలుస్తున్నది.

ఇదే సందర్భంలో నిన్నటిరోజునే స్థానిక కంపెనీ ప్రొప్రయిటరు శ్రీ కాంతిస్వరూప్, సర్దార్ కర్తార్‌సింగ్ అహ్లూవాలియా, శ్రీ చమన్‌లాల్‌గార్లు కూడా అరెస్టు కాబడినారు.

హైదరాబాద్ పరిసరాలలో అరాజకం

అదనంగా పోలీసు ఠాణాలు స్థాపించాలని జాగాత్ కాంగ్రెస్ సంఘం సూచన

హైదరాబాద్, జూన్ 15—
హైదరాబాద్‌జిల్లా జాగాత్ తాలూకా కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గం ఇటీవల శ్రీ భోజిరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై నిజాం ప్రజా సమరంలో పాల్గొని జైలులో అనుభవించిన జాగాత్ తాలూకా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ కే. నరసింహారెడ్డిగారికి జోహార్లర్పిస్తూ తీర్మానించింది. జాగాత్ కాంగ్రెస్ కార్యాలయాన్ని హైదరాబాదులో నెలకొల్పాలని తీర్మానించబడింది.

మాల్కాపురం, ఇబ్రహీం పట్టణం, షాబాద్, ఆజీజ్ నగరం గ్రామాలలో ఆస్పత్రులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది. తాలూకా కేంద్రమైన ఇబ్రహీం పట్టణంలో పశు వైద్యశాలను స్థాపించాలని, తొన్నపాడ బాలాపురం, బోగర్, అముదాపురం, గోమ్మడపెల్లి, చిన్న గోల్కొండ, పెద్ద తూండ్ల, జాపాల, కంగాపురం గ్రామాలలో పాఠశాలలు స్థాపించాలని, హైదరాబాద్ పరిసర గ్రామాలలో మునుపటిలాగా రేషనింగ్ విధానం అమలు పరచాలని, హైదరాబాద్ పరిసరాలలో అరాజకం, లూటీలు జరగకుండా తగినన్ని పోలీసుఠాణాలు స్థాపించి ప్రజలకు చిత్తస్థైర్యం కలిగించాలని, అవసరమైతే తగినవారికి ఆయుధాలుకూడా ఇచ్చే ఏర్పాటు చేయాలని తీర్మానించబడింది.

హిందూ సేవాసంఘం అధ్యక్షుని బీదర్ ప్రయాణం

హైదరాబాద్, జూన్ 16—
బీదర్‌లోని పెక్కు మంది హరిజనులు క్రైస్తవ మతాన్ని అవలంబించారనే వార్తను విని దానిని పరిశీలించడం కోసం హిందూ సేవా సంఘాధ్యక్షుడు శ్రీ వి. మోరార్జీకర్ నేడు బీదర్ బయలుదేరారు.

లాయిక్ అలీ హయాములో రజాకార్లతో కలిసి వున్నందుకు శిక్షపడుతుందని భయపడి దానినుంచి తప్పించుకొనడానికి ఇటీవల 10,000 హరిజనులు క్రైస్తవమతాన్ని స్వీకరించారట.

న్యూఢిల్లీ, జూన్ 15—
కొన్నిరకాల చేనేత వస్త్రాలను స్వేచ్ఛగా ఇండియానుంచి ఏ ప్రాంతానికైనా ఎగుమతి చెయడానికి అవకాశమివ్వడానికి నిర్ణయించబడిందని వివరిస్తూ ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ నేడొక ప్రకటన చేసింది.

చేతులే గుడ్డలు, ధోవతులు, చేతిగుడ్డలు, తుండ్లు మున్నగునవి ఇలా ఎగుమతి చేయబడవచ్చు.

"ఇండియాలో విలీనం కావడానికే మీ ఓటు"

చందనగర్ ప్రజలకు ఉద్బోధ

చందనగర్, జూన్ 16—
చందనగర్ రెఫరెండం సందర్భంలో వామపక్షీయులతో ఏర్పరచబడిన కార్యాచరణ సంఘం వారు నేడు ఒక ప్రకటనచేస్తూ ఇండియన్ యూనియన్‌లో విలీనంకావాలనే ప్రగాఢవాంఛను ప్రకటిస్తూ అందుకే వోటు యివ్వవలసిందిగా చందనగర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇండియాలో చందనగర్ విలీనంకాగానే, ఇతర భారతీయులతోపాటు తాముకూడా విశాలమైన ప్రజాప్రభుత్వం నెలకొల్పడానికి ఏకకృషి సాగించాలని ఈ సందర్భంలో ఉద్బోధించారు.

ఫ్రెంచి ఇండియానుంచి ప్రయాణీకుల రాకపోకలు

అనుమతి పత్రాలపై ఫోటోలను అంటించాలనే నియమం రద్దు

పుదుచ్చేరి, జూన్ 16—
ఫ్రెంచి స్థావరాలనుంచి వచ్చేటప్పుడుగాని, వెళ్లేటప్పుడుగాని ప్రయాణీకులు అనుమతి పత్రాలపై తమ ఫోటోలనుకూడా అంటించవలసిన అవసరంలేదని నేడు ప్రకటించబడినది.

బొంబాయిలో మునిసిపల్ సమ్మె పరిస్థితి

95 మంది వీధులూడ్చేవారి అరెస్టు

బొంబాయి, జూన్ 16—
పనిలోకివెళ్లే మునిసిపల్ కార్మికులపై దాడి జరిపిన కారణంపై నేడు బొంబాయిలోని వివిధ ప్రాంతాలలో మరొక 95 గురు వీధులూడ్చే పనివారిని పోలీసులు అరెస్టు చేశారు.

వీధి సమ్మె పరిస్థితిలో ఎట్టి మార్పు రాలేదని మునిసిపల్ కమిషనర్ శ్రీ బి. కె. పటేల్ నేడు తెలిపారు.

రష్యాలో విద్యాబోధ

మాస్కో, జూన్ 16—
సోవియట్ రష్యాలో అని ఏ తరగతికిచెందినవైనా మొత్తంమీద 2,20,000 విద్యాలయాలు వున్నవి. వీనిలో 345 లక్షల మంది చదువుకుంటున్నారు. 13 లక్షల మంది ఉపాధ్యాయులు వీటిలో పని చేస్తున్నారు.

1వ పెజి తరువాయి

హ్యానాన్‌లో వరదలు

కాపాడడానికి అవసరమైతే ప్రభుత్వ కేంద్రం "తుది శరణ్యంగా" యుద్ధకాలపు రాజధాని చుంగ్‌కింగ్‌కు మార్చబడగలదనికూడా ఇతడన్నాడు.

కాంటన్‌లోని విదేశ కార్యాలయం ప్రభుత్వ పత్రాలతో నిండిన ప్యాకేజీ పెట్టెల మయమైవుంది ఇవి తుదకు చుంగ్‌కింగ్‌కు చేరగలవు.

చైనా అధికారుల చర్యపట్ల బ్రిటన్ ఆగ్రహం

లండన్, జూన్ 15—
చైనీస్ కమ్యూనిస్టుల వశంలో గల రేవులకు వెళ్ళవలసిన వాణిజ్య నౌకలు ఫార్మోజాకు వచ్చినప్పుడు, వాటిని వెళ్ళనివ్వరాదని ఫార్మోజాలోని చైనా ప్రభుత్వాధికారులు తీర్మానించుకొనడం పట్ల బ్రిటిష్ విదేశాంగకార్యాలయంవారు ఆగ్రహపడుతున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

నౌకలను ఆటంక పరచడం అంతర్జాతీయ వాణిజ్యచట్టాన్ని అతిక్రమించడమనీ, అందుచేత చైనా అధికారుల నిర్ణయం విషయంలో ఎట్టిచర్య తీసుకొనదిమో గురించి బ్రిటిష్ అధికారులు యోచిస్తున్నారనీ ఇక్కడ భావించబడుతున్నది.

షాంగ్‌హైమీద తిరిగి విమానదాడి

షాంగ్‌హై, జూన్ 16—
ఒకే ఒక చైనీస్ ప్రభుత్వవిమానం షాంగ్‌హై దక్షిణ సివారులోని లుంఘువా విమానాశ్రయంమీద నేడు బాంబులు వేసింది.

విమాన విధ్వంసక శతఘ్నుల గర్జనలు, బాంబుల ప్రేలుడులు నగరం మధ్య భాగానికి స్పష్టంగా వినిపించాయి.

కమ్యూనిస్టుల వశమైన పిమ్మట షాంగ్‌హై మీద విమానదాడి జరగడానికి ఇది రెండవ పర్యాయం.

టైప్‌రైటింగ్ పరీక్షా ఫలితాలు

మద్రాసు, జూన్ 15—
గత ఏప్రిల్‌లో జరిగిన గవర్నమెంట్ టెక్నికల్ పరీక్ష (టైప్‌రైటింగ్)లలో ఉత్తీర్ణులైన వారి నెంబర్లు కింద ప్రచురిస్తున్నాము. అయితే, వీరందరు త్వరలో జరుగనున్న మెకానిజమ్ పరీక్షకు హాజరు కావలసివుంటుంది.

TYPEWRITING (ENGLISH)-LOWER GRADE.

6 7 8 10 16 18 20 22 25 26 28 29 33 35 42
45 46 48 50 51 52 169 176 177 180 183 188 192
210 210-A 211 213 214 215 217 219 to 223 225
226 230 236 238 240 254 255 256 257 261 262 263
271 276 277 279 306 309 312 320-C 320-D 320-F
320-G 565 570 575 576 578 584 to 587 591 608
609 611 612 613 615 616 630 to 632 635 to 641
663 667 668 670 678 922 924 925 926 932 933
934 936 939 947 950 952 954 955 957 959 961 975
983 987 990.
1004 06 11 12 14 16 20 23 33 34 59 63 64 66
69 71 1142 46 47 49 52 56 57 62 63 68 69 1424
26 30 31 49 51 52 54 61 62 64 66 69 75 79 80
89 90 91 92 94 97 99 1500 01 02 05 07 12 14
1602 03 04 08 10 11 13 27 32 34 36 37 40 49
51 52 58 65 66 90 91 93 94 96 1703 05 37-C
76 79 80 82 83 84 85 87 91 92 95 1800 09 10
14 16 17 18 19 23 25 31 46 49 51 55 56 58 67
68 72 74 98 1900 01 02 03 51 54 55 56 57 59 60
71 73 75 76 77 78 80 82 99.
2078 79 81 85 88 89 91 92 93 95 96 99 2100
02 03 44 46 47 48 50 51 56 57 58 59 60 74 77
78 81 82 83 86 95 96 2197 98 2204 33 35 38 41
44 50 52 53 61 2317 18 19 24 25 32 55 57 58
59 60 61 62 65 66 67 68 69 71 72 77 80 82 83
85 86 90 2409 18 19 20 23 25-A 57 58 68 70 71
72 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87
88 89 90 91 92 93 95 96 97 98 2529 30 31 32
33 35 36 37 38 39 40 42 43 44 51 52 54 56 57
58 59 60 63 67 70 73 76 79 82 83 84 85 87 88
90 94 2606 07 10 12 14 15 2718 21 22 25 28
29 40 41 43 46 47 48 49 50 54 55 75 88 89 93
2827 28 29 58 59 60 61 62 63 64 65 66 67 69
70 71 72 73 74 75 76 79 81 82 83 90 92 93 95
97 99 2900 01 02 03 05 06 07 08 09 12 14 15
16 20 21 22 23 24 25 26 28 29 30 31 33 34 61
73 75 78 79 80 81 84 85 88 89 92 94 96 99.
3000 18 24 26 36 38 43 47 49 50 53 54 55 77
79 80 81 83 84 86 87 89 90 91 92 93 95 96 97
99 3106 07 08 10 12 14 15 16 17 20 21 22 24
25 56 57 59 60 61 62 64 69 70 71 72 74 75 77
78 79 80 82 83 84 85 3222 33 35 38 40 42 43 44
45 48 49 50 53 57 61 62 63 64 68 70 71 72 73
75 88 89 92 96 3301 20 21 23 25 28 40 42 43 79
81 82 95 97 98 99 3400 01 02 03 05 06 07 08
09 10 14 15 43 46 65 83 84 86 87 88 90 94
95 96 3505 06 07 09 10 11 12 16 17 18 19 20
44 46 57 70 71 75 78 81 97 3612 13 15 20 22
25 29 30 31 33 60 62 77 79 83 3703 08 09 12 14
15 17 18 20 21 22 24 25 26 27 42 46 63 69 70
71 74 76 78 79 82 85 98 3802 05 07 08 09 11
13 14 16 18 21 51 54 55 56 57 58 69 70 72 76
78 82 84 96 3909 10 12 14 16 39 50 3954 56
62 63 70 73 74 75 78 81 85 87 89 92 94 95 99.
4000 04 05 06 36 43 45 46 53 61 62 78 84
85 89 92 93 4102 04 05 06 10 14 21 26 30 31 34
35 38 44 45 46 47 48 49 52 55 56 57 58 60 62
64 65 67 91 92 96 97 4200 03 08 4349 53 55
60 61 62 64 66 72 96-A 96-G 96-J 4438-A 43 44
52 55 58 60 61 62 71-B 83 84 89 91 93 94 95
96 97 4500 02 05 17 20 22 24 26 27 28 31 32
4614 16 18 21 22 23 25 27 28 29 30 31 35 36 37
57 58 59 63 65 67 68 70 72 83 84 85 87 90
91 93 95 98 4708 09 23 26 27 28 29 30 31 33
34 39 41 42 43 44 45 46 47 48 53 54 56 57 59
61 62 66 67 68 71 4772 74 75 77 79 80 4800 01
02 03-A 06 07 26 31 45 47 50 52 59 71 80 82
83 94 4905 06 10 28 30 33 75 76 93 94 98.
5000 04 09 11 13 14 19 23 34 40 41 42 44
46 51 54 58 59 67 81 82 86 94 95 5100 01 02
04 07 08 10 13 17 79 80 81 82 91 92 95 99 5205
07 09 10 12 21 23 26 28 54 73 74
78 92 93 94 97 99 5301 02 04 06
07 08 15 25 31 36 37 41 42 43 57 60 70 72 77
79 80 83 84 85 86 87 88 89 5419 20 5510 11 12
13 15 16 23 24 26 29 30 31 32 36 39 42 43 45 46
50 51 55 56 57 58 59 64 65 66 67 68 69 70
71 72 74 76 78 80 84 85 88 89 90 94 95 5601
03 04 05 10 11 45 46 56 57 62 63 64 67 68 69
71 72 73 74 75 76 77 78 79 80 82 83 85 86 90
93 94 95 98 5729 35 36 37 38 45 48 49 50 51
54 55 57 60 62 64 67 68 70 73 75 90 91 5807
08 09 11 12 13 14 15 17 18 19 20 22 24 28 29
45 48 50 51 54 57 60 72 84 92 94 95 97 99 5900
01 05 14 16 19 32 35 37 74 85 86 87 90 91 94
96.
6003 04 07 09 10 11 12 13 14 15 18 19 21
22 23 24 25 26 27 28 29 31 32 33 34 35 36 38
39 42 43 54 55 61 62 63 64 65 66 67 68 70 72
77 79 81 82 83 84 85 86 87 88 89 91 92 94 95
96 6111 13 14 16 18 21 31 34 35 41 42 45 46 47
48 49 50 51 52 60 72 77 83 84 88 89 91 95 6200
04 05 10 12 15 19 29 31 32 33 34 37 38 39 40
50 52 58 67 71 6320 21 22 24 25 29 33 61 62
63 64 65 66 67 71 73 74 75 81 83 86 87 90 04
96 97 6401 03 18 19 23 25 26 27 29 33 39 45 47
48 49 50 51 55 56 58 61 67 81 82 84 86 87 88
90 6501 02 04 06 09 10 11 13 14 19 25 29 39
40 41 42 45 46 48 49 50 54 55 56 61 67 68 72
73 75 79 80 81 82 92 93 98 99 6600 01 02 04 06
07 14 17 20 21 25 28 31 44 47 50 51 59 60 65 70
71 72 74 77 78 6721 26 31 32 38 41 44 50 51
55 59 61 62 77 84 85 86 87 89 90 92 96 98 6801
02 03 04 05 06 08 10 11 15 16 18 19 25 25-A
26 31 40 6911 13 21 22 24 25 27 28 30 31 36
53 55 69 70 74 80 81 82 84 85 86 89 99.
7004 06 07 12 14 36 37 59 60 65 90
96 7101 08 16 20 24 34 37 38 46 66 69 74 90
7223 24 26-A 39 41 44 46 47 48 50 52 54 72 74
92 7301 04 09 12 17 18 19 23 39 78 80 85 87
88 90 7400 01 09 12 23 25 26 27 37 38 41 46 49
50 59 60 61 66 68 78 84 85 90-A 7517 18 31 34
38 41 42 44 45 47 50 51 52 60 62 63 68 79
86 91 92 98 7600 06 59 60 64 66 68 72 82 88
89 90 91 97 7701 05 07 09 10 12 13 15 16 17
18 27 29 31 37 38 61 66 7802 09 12 13 14 15 16 17
20 28 29 32 33 34 35 36 37 38 39 40 41 44 46 47
49 50 54 56 57 63 64 65 66 67 68 74 85-A.
8019 26 27 29 31 33 38 71 73 75 76 87 89 92
8100 04 08 09 12 15 18 19 25 26 27 29 41 45 51
52 54 66 8380 8403 06 07 08 11 13 14 15 16 20
30 31 37 38 40 41 44 46 47 49 53 54 62 67
93 8504 06 07 10 12 14 16 19 20 51 53 55 60
61 62 73 74 75 77 81 92 98 8601 03 05 8830
33 35 37 39 43 44 45 46 48 49 50 52 56 57 60
61 65 66 69 71 72 73 77 78 81 85 88 98 99 8900
04 07 08 09 11 13 21 22 23 25 26 28 31 35 38
50 52 53 63 65 70 74 78 83 84 86 88 89 90 91
93 94 95 96 97 98.
9007 08 10 11 12 13 15 19 20

TYPEWRITING (ENGLISH)--HIGHER GRADE.

32 196 197 199 203 313 320 595 596 604 623
627 629 646 647 648 996.
1008 25 76 77 1166 1436 37 39 59 60 1508 10
13 21 26 1735 78 1838 41 1904 05 06 08 09
61 63 70.
2126 68 69 88 2209 63 64 74 2314 29 97 99
2459 3546 47 49 65 2616 17 19 2794 95 96 2830
2935 37 38 39 40 41 44 46 47 48 2953 55 63.
3002 03 04 05 07 08 57 63 78 3126 27 28 29
30 31 35 36 37 38 41 42 45 89 90 91 92 93 94
95 97 98 3224 27 77 78 80 84 85 86 3302 08 10
13 45 83 84 85 3448 3523 25 26 30 31 33 40
48 62 85 3635 40 42 97 98 3701 10 32 34 35
36 57 61 86 87 91 92 99 3824 30 31 32 34 38
80 81 95 3920 21 23 38 57 58.
4009 10 11 12 13 14 16 17 18 19 20 21 47 48
55 4103 13 22 70 4311 12 73 74 75 77 80 83 88
89 95 96-F 4466 85 4508 11 25 4640 41 42 47
51 75 4700 19 22 51 64 4810 11 36 38 55 56 74
95 4982.
5035 47 48 71 73 96 97 5184 5234 35 38 41 85
86 87 95 5319 21 49 97 5421 24 5520 5615 16
20 21 24 25 26 27 29 30 5700 02 04 06 09 10 79
82 95 96 98 5800 01 32 37 39 42 5907 21 75 78.
6045 46 56 76 98 6100 03 23 38 39 40 53 81
6202 22 28 6336 37 38 40 6405 07 08 09 10 14 69
78 6534 36 51 76 6687 6710 22 71 73 79 6832
34 80 6942 44 46 50 51 59 92 93 94 95 96.
7008 73 98 7267 7369 75 7572 75 76 77 87
7677 7757 7822 24 26 27
8288 8377 83 8424 76 78 80 81 82 84 85 96
8564 65 66 68 69 8999
9001 03

TELUGU TYPEWRITING--LOWER GRADE.

567 585 599 673 674 1412 1442 1528 2203

TELUGU TYPEWRITING--HIGHER GRADE.

587 600 1413 43.

శ్రీ మోహన్‌లాల్ సక్సేనా

జూన్ 19 న మద్రాసుకురాక

మద్రాసు, జూన్ 16—
ఇండియా ప్రభుత్వంలో శరణార్థుల పునరావాసశాఖ, ఇండియా, పాకిస్థాన్ వ్యవహారాల శాఖల మంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనా జూన్ 19 వ తేదీ ఆదివారంనాడు బెంగుళూరునుంచి మద్రాసుకు విమానంలో వస్తారు. తిరిగి జూన్ 20 వ తేదీన ఢిల్లీకి పయనమై వెడతారు.

మద్రాస్, జూన్ 16—
తమిళ దినపత్రిక "విడుదల" సంపాదకురాలు శ్రీమతి కె. ఎ. మణి అమ్మయార్ నేడు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కోర్టులో 10 వేల రూపాయలు ధరావతు చెల్లించి, తిరిగి ఆ పత్రిక సంపాదకురాలుగా డిక్లరేషన్ పొందింది.

లోగడ చెల్లించబడిన రెండువేల రూపాయల ధరావతును స్వాధీన పరచుకొని తిరిగి పదివేల రూపాయలు చెల్లించవలసిందిగా మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు జారీచేసిన ఫలితంగా తిరిగి ధరావతు చెల్లించవలసి వచ్చింది.

రేడియో

(శనివారం, జూన్ 18)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 - గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గీతావళి; విజయలక్ష్మి 7.30 ఫిడేలు: తివిభావ్యం నారాయణశర్మ; 8.15 ఫిడేలు: తివిభావ్యం నారాయణశర్మ; సాయంత్రం 5-30 పిల్లల కార్యక్రమం (తెలుగు) 6-10 వాతావరణము; వాణిజ్య వార్తలు; 6-20 పాట: వి. విజయలక్ష్మి; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 "ఉభయకుశలోపరి" 9-30 రికార్డులు; 10-0 ముగింపు.

మద్రాసు

211.3,31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 పాట: ఎస్. త్రిపురసుందరి; 8-15 సినిమా రికార్డులు.

211.3,41.32 మీటర్లలో 1-40 సినిమా రికార్డులు; 6-15 వాతావరణము-వాణిజ్య వార్తలు; 6-20 పాట: శారదాశంకర్; 7-0 పాట: జి. వి. రంగనాయకమ్మ; 7-30 రికార్డులు; 7-40 పాట చెంబై వైద్యనాథ అయ్యర్; 10-0 రికార్డులు

41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు; 8-30 బాలనందం తెలుగులో ప్రసంగం.

31.28 మీటర్లలో 1-0 స్త్రీల కార్యక్రమం; (తెలుగు) 1-50 తెలుగులో వార్తలు; 2-0 ఫిడేలు; విలయవిద్యాంసుడు.

60.18 మీటర్లలో 5.30 వీణ: ఎస్. రామనాథన్; 6-20 రికార్డులు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-15 వాణిజ్య వార్తలు; 9-30 వి. వి. శఠగోపన్ (రికార్డులు) 10-0 రికార్డులు; 10-30 ముగింపు.

THE CANARA INDUSTRIAL AND BANKING SYNDICATE, LTD.

ది కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్

స్థాపితం: 1925

మద్రాసు ఆఫీసు: 13/14, సెకండ్‌లైన్ బీచి, మద్రాసు.

"ఇన్‌ఫ్లేషన్"- మనమంతా ఏకమై దీనిని నిర్మూలిద్దాం

ఇన్‌ఫ్లేషన్ నిర్మూలన ఒకరి పనికాదు. అందరి పనీని. దీనిని నిర్మూలించవలెనంటే మనం అందరం ఎంతో కొంత కృషి చెయ్యవలసివున్నాం. బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్న మేము ప్రజావసరాలను ఇతోధికంగా తీర్చే ఉత్పత్తి వ్యాపారాలకు సాధ్యమైనంత ఎక్కువగా ద్రవ్యం సమకూర్చడానికి యత్నిస్తున్నాము. ఈ సందర్భంలో మీరు చెయ్యవలసినదేది: మీరు నిజంగా ఎంత అవసరమో - అదే న్యాయమైన ధరలకు కొనుక్కోండి. మీ అంత మీరు సేవింగ్స్ బ్యాంకి అకౌంట్లు ఏర్పాటుచేసుకొనడమే గాక - మీకుటుంబంలోని సభ్యు లందరి పేర్లమీద కూడా అకౌంట్లు పెట్టి - క్రమంగా డబ్బు నిలవ చేసుకోండి.

టి. ఏ. పాయ్, జనరల్ మేనేజర్.

శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీ వారి

నవజీవనం

నాగయ్య, కన్నాంబ, యస్. వరలక్ష్మి, శ్రీరామ్.
టి. ఎ. జయలక్ష్మి, టి. ఆర్. రామచంద్రన్, యన్. నారాయణరావు.

డైరెక్షన్ — కె. బి. నాగభూషణం

ఈ క్రింది కేంద్రాలలో ప్రదర్శింపబడుతున్నది

విజయవాడ	శ్రీరామ
కాకినాడ	మినర్వా
రాజమండ్రి	మినర్వా
ఏలూరు	శ్రీ కేసరి
తెనాలి	సత్యనారాయణ
గుంటూరు	న్యూ బాంబె

మరియు క్రౌన్ అండ్ స్టార్ — మద్రాసు

మద్రాసునందు ప్రతిరోజు 3 ప్రదర్శనాలు: 2.30, 6 అండ్ 9.30

వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్

4, మల్లికేశ్వరస్వామి గుడిసందు - లింగిసెట్టివీధి - మద్రాసు 1.

సంస్కృత గ్రంథములు - తెనుగు లిపి

మేఘసందేశము: మల్లినాథ వ్యాఖ్య. తెనుగు ప్రతిపద టీకా తాత్పర్య వద ప్రయోజన చర్చ — ఆక్షేప సమాధానములు. సంస్కృత మారంభించువారు ఈ తెనుగు సంపూర్ణ టీకచేత దీనిని చదివి సులువుగా రసము గ్రహించి సాహిత్యము పొందవచ్చును. రు. 2-8-0 లు.

రఘువంశము: మొదటి ఆఱుసర్గలు. తెనుగు ప్రతిపద టీకా తాత్పర్యములు. మల్లినాథ వ్యాఖ్య. ఉపాధ్యాయుడు లేకయే సాహిత్య మందదలచువారికి ఉత్తమ సాధనము. రు. 3-0-0 లు.

కుమారసంభవము. మొదటి ఆఱుసర్గలు.	పైదానివలెనే	రు. 3-0-0.
హితోపదేశము.	మూలముమాత్రము	రు. 1-0-0.
దశకుమార చరిత్రము.	మూలముమాత్రము	రు. 1-0-0.
పంచతంత్రము.	మూలముమాత్రము	రు. 1-8-0.

ప్రియదర్శికా నాటిక - శ్రీ హర్షకృతి - తెనుగు టీక, సంస్కృత టిప్పణము - గద్యపద్యములుగా ఆంధ్రీకరణము - నాటకలక్షణము మొదలైనవి కలవు. రు. 1-0-0.

ఆర్డరులతో సగముసొమ్ము అడ్వాన్సు పంపవలెను.

GOVERNMENT OF INDIA

DISPOSALS

ఏలం అమ్మకాలు

ఏలం జరిగే స్థలం: వెహికిల్స్ డిపో, ఢిల్లీ కంటోన్మెంట్.
తేదీ, కాలం: 27-6-49 (సోమవారం), 28-6-49 (మంగళవారం) ఉదయం 9 గంటలకు.
స్టోర్స్: సుమారు 200 సర్‌ప్లస్ వెహికిల్స్; చెవ్రొలెట్, ఫోర్డ్, స్టుడిబేకర్, ట్రోపీ క్రాఫ్ట్ ట్రాన్స్‌పోర్టు ట్రక్కులు; వించ్ మౌంటెడ్ వెహికిల్స్; ఇండియన్, రాయల్ ఎన్‌ఫీల్డ్, నార్టన్, ఏరియల్, బి. యస్. ఎ. మోటారు సైకిళ్లు; అనేకరకములైన ఇతర ట్రయిలర్లు.

28-6-49 (మంగళవారం) సాయంకాలం 4 గంటలకు కూడా: రెండుజీ. ఎం. సి. ట్రక్కులు, ఒక ప్లిమౌత్ కారు, ఒక ఆడింగ్ మెషిన్—డిస్పోజల్స్ ఆఫీస్, షాజహాన్ రోడ్డు, న్యూ ఢిల్లీ దగ్గర ఏలంద్వారా అమ్మకం.
ఏలం పాటదారు: పండిట్ రామ్‌కృష్ణ జైట్లీ అండ్ కో., కత్రా నీల్, ఢిల్లీ.

ఏలం స్థలం: ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ స్టోర్స్ డిపో, లక్నో.
తేదీ, వేళ: 29-6-1949 (బుధవారం) 30-6-1949 (గురువారం) ఉదయం 9 గంటలకు.
స్టోర్స్: రమారమి ఎనిమిదిలక్షల రూపాయల విలువగల మందులు — ఎక్స్‌ట్రాక్షన్ మాల్టికం ఓలియో 2916 పౌనులు, వోలియం ఎసెటీ 10915 బొన్నులు, ఓలియం అరాచిస్ (బఠాణీ నూనె) 19076 పౌనులు, పెయిలా స్కిల్లాక్ కాంపోజిటీ 1490855 నెంబర్లు; నోజులతో సహా 4 ఔన్సుల ట్యూబులలో సల్ఫనామైడ్ 8295 ట్యూబులు, తబెల్లా సల్ఫగ్వానిడ్ ఓ. 5 జీ — 5997960 నెంబర్లు; ఆయిల్ సెడార్ ఉడ్ 33788 జాన్సులు; తబెల్లా ఆసిడ్ ఆస్కార్బిక్ (విటమిన్ సి) 3073000 నెంబర్లు; తబెల్లా జెంటియన్ వైలెట్ (వయోలా క్రిస్టలినా) 1623105 నెంబర్లు; సోడియం డీ హైడ్రోజన్ ఫాస్ఫేట్ 700000 గ్రాములు; దాదాపు 20 లక్షల రూపాయల విలువగల పోర్సెప్స్, సిరంజెస్, క్రవస్, ఎనామెల్ సామగ్రి, ట్రాన్స్‌ఫ్యూజన్ సిసాలు, ఫెల్ట్ ఆర్థో పేడిక్ 30"$\times$18"$\times$1/4" మందం. (ఫెల్ట్‌కుషన్) 12000 ముక్కలు, స్ప్లింటింగ్ ఉడ్ (గూచ్ కంపెనీది) 48"$\times$22" (విండో స్క్రీన్‌గా ఉపయోగించవచ్చు) 1000 ముక్కలు బకిల్సుతో సహా పేపులు; పెప్పింగ్‌పెడ్ 1"; ఎన్సెఫెలన్ ఎపరేటస్‌కు కార్ట్ స్టాప్ 47000 గజాలు; కొయ్యపెట్టెలు సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్లు, అప్లయిన్సులు వగయిరా.
ఏలం పాటదారు; మెసర్స్ దురాదాస్ కృపారాం, ఖ్రాసొమొహల్, సలమతుల్లా బిల్డింగ్ ఎదుట, కాన్పూర్.

ముఖ్యగమనిక: (1) అమ్మకం షరతులు ఏలంపాట సమయంలోనే ప్రకటించబడుతాయి.
(2) ఏలంనుంచి ఏ సరుకునైనా పాటకు పెట్టకుండా నిలిపివేయవచ్చు.
(3) ఆక్ట్రాయ్ / టెర్మినల్ పన్నుపున్న సందర్భాలలో కొనుగోలుదారులు దానిని కూడా చెల్లించాలి.
(4) ఏలానికి రెండు రోజులముందు, ఆయా డిపోలదగ్గర సరుకును తనిఖీ చేసుకోవచ్చు.

రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్)
15/250 సివిల్ లైన్స్,
కాన్పూరు.

AC RCDK 46

లేఖలు

ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులకు నెలసరి గ్రాంట్లు

అయ్యా!

ఇదివరలో ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులకు మూడు నెలల కొకసారి గ్రాంట్లు ఇచ్చుచుండెడివారు.

1949 వ సంవత్సరము జనవరి నెలనుండి నెలవారిగా గ్రాంట్లను యిచ్చెదమని ప్రభుత్వమువారు ప్రకటించారు. ఇంతటినుండి ప్రతినెల గ్రాంట్లువచ్చునవి, తమ బాధలు కొంతవరకైనా తగ్గునని ఉపాధ్యాయులంతా ఆశించారు. కాని, వారి ఆశలు నిరాశలగుచున్నందుకు వారు చాలా విచారమును, బాధను పొందుచున్నారు. ఈ సంవత్సరములో యిప్పటికి ఐదు మాసములు గడిచి ఆరవమాసము జరుగుచున్ననూ యింతవరకు ఒక్కనెల గ్రాంటుకూడా ఉపాధ్యాయులకు ముట్టలేదు. మొన్న మొన్ననే జనవరినెల గ్రాంట్లు కొన్ని పాఠశాలలకు ముట్టినట్లు తెలియుచున్నది. పై ఆరు మాసములనుండి గ్రాంట్లురాక ఎయిడెడ్ ఉపాధ్యాయులు పడుచున్న బాధలు వర్ణనాతీతము. ఈ కరవుకాలములో ఐదు మాసములనుండి జీతములు లేక ఉపాధ్యాయుల జీవితములు దుర్భరములగుచున్నవి. కావున ఇప్పటికైనను ప్రభుత్వమువారు ఉపాధ్యాయుల బాధలను గుర్తించి వెంటనే గత 4 నెలల గ్రాంటును యిచ్చుటయేగాక, ప్రతినెల గ్రాంటును ఆ మరుసటినెల 10 వ తేదీలోగా యిచ్చునట్లు ఏర్పాట్లు చేయవలెనని శ్రీ విద్యాశాఖ మంత్రిని కోరుచున్నాను.

నెలసరి గ్రాంట్లను యిచ్చుటలో చాల లోపములున్నవి. అవి మొదట డైరెక్టర్ ఆఫీసులో వ్రాయబడి, తరువాత జిల్లా విద్యాశాఖాధికారి ఆఫీసుకు వెళ్ళి అచటినుండి ట్రెజరీ డిప్యూటీ కలెక్టర్ ఆఫీసువారిద్వారా ఉపాధ్యాయులకు ముట్టుచున్నవి. ఇట్టి డొంకతిరుగుడు పద్ధతి ద్వారా ప్రతి ఆఫీసులోను వారముల కొద్ది మనియార్డర్లు నిలువవుండి అనవసర కాలయాపన జరిగి ఉపాధ్యాయులకు చాల నష్టము కలుగుచున్నది. కావున యిట్టి పద్ధతిని రద్దుచేసి నేరుగా డైరెక్టర్ ఆఫీసు నుండియో, లేక జిల్లా విద్యాశాఖాధికారి ఆఫీసు నుండియో గ్రాంట్లను జారీ చేయునట్లు యేర్పాటు చేయవలసియున్నది.

అంతేగాక ఉపాధ్యాయుల జీతములనుండి మనీయార్డర్ కమిషన్ మినహాయింపు జేయుట వల్ల ప్రతినెల ఒక్కొక్క టీచరుకు 0-8-0లు పైగా నష్టమగుచున్నది. కావున కమిషన్ ఛార్జిని ప్రభుత్వమువారే భరించునట్లు చేసి, పై లోపములను సవరించి వెంటవెంటనే గ్రాంట్లను పంపు ఏర్పాటు చేయవలెనని మంత్రిని, డైరెక్టర్‌ని కోరుచున్నాను.

ఈ విషయమై, సెంటర్ క్లాసులు, తాలూకా, జిల్లా ఉపాధ్యాయ సంఘములు తీర్మానాలు, రాయబారాలద్వారా తీవ్రమైన ఆందోళన చేయవలెనని కోరుచున్నాను.

తెనాలి. } ఇట్లు,
6-6-49 } యం. లక్ష్మీనారాయణ కార్యదర్శి.
గుంటూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం.

మాడుగుల గ్రామంలో ప్రజల ఆకటిబాధ

అయ్యా,

వీరవల్లితాలూకా మాడుగుల గ్రామంలో నేటికి సుమారు 10 రోజులనుంచి ప్రతివారం యిచ్చే కోటాధాన్యంగాని, బియ్యంగాని అమ్మడం లేదు తాలూకా సప్లయి ఆఫీసర్ నిర్లక్ష్యమైన అమ్మకం ధర తెలుపకపోవడమే ఇందుకు కారణమట బియ్యం పుడికూడా ఈ గ్రామంలోని డిపోలవారు సప్లయి చెయ్యడంలేదు. తిండిలేక బీద ప్రజలు డిపోలవద్ద వేనవేలు అల్లాడుచున్నారు వారు తమ స్థితిని జిల్లాధికారులకు తంతిద్వారా తెలియజేశారుకూడా. ఆయినా అధికారులు చర్య తీసుకొన్నట్లు తోచదు.

ఈ విధంగానే మరొకవారంకూడా గడిచేటట్లు తోస్తున్నది. తిండిలేక ప్రజలు పడేపాట్లను గురించి ప్రభుత్వోద్యోగులు కన్నుతెరవకపోతే ప్రజలగతి ఏమికావలసియున్నదో ఊహించలేకున్నాము.

మాడుగుల, } ఇంద్రకంటి సత్యనారాయణ
13-6-49 } (భాగవతార్)

"అభ్యుదయ"కు డిక్లరేషన్

ఆంధ్ర అభ్యుదయ రచయితల సభ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, జూన్ 11—

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి శ్రీ ప్రయాగ కోదండరామ శాస్త్రిగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"రొగడ నిలిపివెయ్యబడ్డ "అభ్యుదయ" పత్రికను తిరిగి ప్రచురించడానికి అనుమతించవలసిందిగా ప్రముఖులు పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారు చేసిన కృషిఫలితంగా జూన్ 10 వ తేదీని కృష్ణాజిల్లా కలెక్టర్ నాకు డిక్లరేషన్ పొందవలసిందిగా తెలియజేశారు. నేను ఆయన వద్దకు వెళ్ళగా నా డిక్లరేషన్ అంగీకరిస్తూ వెంటనే సెక్యూరిటీ ధరావతు చెల్లించవలసిందిగా ఒక నోటీసు అందజేశారు. ఈ నెల 20 వ తేదీలోగా ధరావతు చెల్లించకపోతే డిక్లరేషన్ రద్దుకాగలదనికూడా నోటీసులో ఉన్నది.

"అభ్యుదయ" ఏ రాజకీయ పక్షానికి చెందినది కాదు. అది కేవలం అభ్యుదయ సాహిత్య రచనకే ఉద్దేశించబడిందని ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తిచేస్తున్నాను. నేను కూడా ఏ రాజకీయ పక్షానికీ కట్టుబడిన వాడనుకాదు, ఒక్క అభ్యుదయ రచయితల సంఘ కార్యకలాపాలలో తప్ప మరే యితరకార్యక్రమంలో పాల్గొనేవాడను కాను, ధరావతు షరతును ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

గుంటూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం

రేపల్లెలో

(మన విలేఖరి)

రేపల్లె, జూన్ 11—

గుంటూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారిని రేపల్లె కాంగ్రెస్ సంఘంవారు నిన్న బ్యాండువగైరా మంగళ వాద్యములతో ఊరేగించారు. తాలూకా మైదానంలో శ్రీ కొత్తపల్లి సుందరరామయ్యచౌదరిగారి అధ్యక్షతను సన్మానసభ జరిగింది.

శ్రీయుతులు కాండూరి సీతారామయ్యగారు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారిని సదస్యులకు పరిచయంచేసి ఆయనను పుష్పమాలాలంకృతులను చేసి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీయుతులు యార్లగడ్డ శేషయ్య, నేతి వెంకటరమణ (పంచాయితీబోర్డు అధ్యక్షులు), నూతక్కి సాంబశివరావు, నాగళ్ళ శివరామకృష్ణయ్య (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు), అళ్ళ చలమాదాసుగార్లు శ్రీ వెంకట్రామయ్యగారిని ప్రశంసిస్తూ మాట్లాడారు. తరువాత ఆయన తనకు చేసిన సన్మానానికి ధన్యవాదములు తెలుపుతూ ఉచిత రీతిని సమాధానం చెప్పారు. రాత్రి పట్టణకాంగ్రెస్ వారు శ్రీ వెంకట్రామయ్యగారి గౌరవార్థం విందు చేశారు.

దమ్మాలపాడులో

సత్తెనపల్లి, జూన్ 11—

గుంటూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ప్రధానకార్యదర్శి శ్రీ ఆరే వీరారెడ్డిగార్లకు ఈ నెల 8 వ తేదీ సాయంకాలం సత్తెనపల్లి తాలూకా దమ్మాలపాడుగ్రామంలో సన్మానం జరుపబడింది. ఈ సందర్భంలో శ్రీ పసుపులేటి కృష్ణమూర్తిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. అధ్యక్ష కార్యదర్శులను పలువురు అభినందిస్తూ మాట్లాడారు.

పంటలకు ఎలుకల ముప్పు

నివారణకు శ్రీ కాకాని వెంకటరత్నంగారి సూచన

విజయవాడ, జూన్ 13—

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు క్రింది ప్రకటన జేస్తున్నారు:—

"కృష్ణా జిల్లాలో ముఖ్యంగా గన్నవరం, విజయవాడతాలూకా పల్లపుగ్రామాలలో ఎన్నడూ కని విని ఎరుగని ఎలుకలదండు ఈ సంవత్సరం వరినారు మళ్ళమీద ప్రారంభమైంది. యుద్ధరంగ సైనికులు లాగ వందలకొలది ఎలుకలు యాత్రగా బయలుదేరి, వరినారును నాశనంజేస్తున్నవి. పెంచిన వరినారు పాడైపోవుచున్నది. రైతులు రాత్రింబవళ్లు కాపలాగాచి ఎంత బెదురుపెట్టినమా ఎలుకలు ఎదురు తిరుగుచున్నవంటే అతిశయోక్తి కాదు. తయారైన నారుమళ్ల ధ్వంసమైన, మరల నారును పెంచి నాట్లువేయుటవల్ల యకరానికి 4, 5 బస్తాల పంట తక్కువ కాగలదు. కాన, రైతులు ఎలుకలబాధను తప్పించుకొనుటకు వ్యవసాయ శాఖ వారి వద్దవున్న "జింక్‌సల్ఫేట్" మందును అన్నంలోకలిపి ఎలుకలు ఉండే ప్రాంతంలో చల్లిన ఎలుకలు చచ్చిపోతవి

"గన్నవరం, విజయవాడ తాలూకా గ్రామాలలో చాలాచోట్ల ఈ మందును ఉపయోగించి చాలాభాగము నారుమళ్ళను కాపాడుకొనుచున్నారు. వ్యవసాయశాఖవారి తాలూకా డిపోకోను, విజయవాడలోను కావలసినంతమందును తెప్పించారు. రైతులు ముందుగనే జాగ్రత్తపడి, పైర్లు పాడువడకుండా జాగ్రత్తపడండి. ముందుగ జాగ్రత్తపడకపోయిన పైర్లు పెరిగి పంటమీదకు వచ్చేటప్పటికి ఈ సంవత్సరము ఎలుకల గుంపులు, పంటలన్నింటిని నాశనము చేయునట్లు కనబడుచున్నవి. కాన నాట్లు వేయక మునుపే, ఎన్నడూ ఎరుగనట్టి ఎలుకలదండును భూములనుండి తొలగించుకొండి. ప్రతి తాలూకా వ్యవసాయశాఖ డిపోలో "జింక్‌సల్ఫేట్"ను 4 తులముల పొట్లము రెండు అణాలు చొప్పున విక్రయించుచున్నారు, డిపార్టుమెంటువారు యిచ్చిన సలహాల ప్రకారం రైతులందరూ ఉపయోగించుకొని పైర్ల రక్షణకు ముందు జాగ్రత్తపడవలెనని హెచ్చరించుచున్నాను."

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభ ప్రతినిధులకు సత్కారం

విజయవాడ, జూన్ 13—

విజయవాడలో ఈ నెల 11, 12 తేదీలలో శ్రీ చావలి వెంకట హనుమంతరావు ("ఇండియన్ రిపబ్లిక్" సంపాదకులు) గారి అధ్యక్షతను జరిగిన ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభకు వచ్చిన ప్రతినిధుల గౌరవార్థం ఆంధ్రా ఆర్ట్సు థియేటర్‌వారు, అరుణోదయ సంగీత, నాట్యమండలివారు నృత్య, గాన, నాటక ప్రదర్శనాలు జరిపారు. శ్రీమతి కె. సావిత్రిగారు నృత్య ప్రదర్శనమిచ్చారు.

ఆహ్వాన సంఘంవారు ప్రవర్తకులకు బహుమానాలివ్వగలమని ప్రకటించారు. "గోల్కొండ"సంపాదకులు శ్రీ ఎస్. నరోత్తమరెడ్డిగారు, "నవోదయ" సంపాదకులు శ్రీ నీలంరాజు శేషయ్యగారు, శ్రీ ఎం. చంద్రశేఖరంగారు, "విజయవాడ" సంపాదకులు శ్రీ నళ్ళెళ్ళ శ్రీరామమూర్తిగారు, శ్రీ బి. వి. సుబ్బారావుగారు ప్రదర్శనలను ప్రశంసిస్తూ మాట్లాడారు.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డి; విజయవాడ ఛైర్మన్ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగార్లు, ఆంధ్రా ఇన్సూరెన్సు ఏజెంట్ల సంఘంవారు, ఆంధ్రా ఇన్సూరెన్సు పాలిసీ హోల్డర్ల సంఘంవారు ప్రతినిధులకు విందులు, తేనీటి విందులు చేశారు.

విశాల ఆంధ్ర హోమియో వైద్యుల సమ్మేళన కార్యవర్గ సమావేశం ఈనెల 19 వ తేదీ మధ్యాహ్నం 1-30 గంటలకు తెనాలిలోని స్వరాజ్యటాకీసులో జరుగుతుంది.

తెలుగునాడు

అవనిగడ్డ

అఖిల భారత కాంగ్రెస్ సేవాదళం ఆర్గనైజర్ ఎస్. వి. ఈనాందార్ ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాలలో పర్యటనచేసి అవనిగడ్డలో నడపబడుతున్న కాంగ్రెస్ సేవాదళం కేంద్ర శిబిరానికి 4 వ తేదీ మధ్యాహ్నం వచ్చారు. ఆయనతో కూడా అసిస్టెంటు జి. ఓ. సి. జి. హనుమంతరావుగారు కూడా ఉన్నారు. రాష్ట్రసేవాదళ్ జి. వి. సి. ఎల్. అప్పారావుగారు జిల్లా సేవాదళం బోర్డు కార్యదర్శి మండలి వెంకటకృష్ణారావుగారు సేవాదళం ఆఫీసర్లు, సభ్యులు వారికి స్వాగతమిచ్చారు. సేవాదళంవారు సైనిక వందనం చేశారు. సాయంత్రం ఆయన సేవాదళ సభ్యులతో ప్రసంగించారు.

కోసూరు

ఈ నెల 10 వ తేదీని కోసూరులోని భారతీయ గ్రంథాలయషష్ఠమ వార్షికోత్సవం జరిగింది. సభకు శ్రీ కోసూరి శ్రీహరిరావుగారు అధ్యక్షతవహించారు. ఈ సందర్భంలో యువకులకు, యువతులకు వక్తృత్వ విజ్ఞానంలో, వక్తృత్వంలో లక్షణంలో పోటీ పరీక్షలు ఏర్పాటు చెయ్యబడినవి. లోకజ్ఞానంలో ఐదవ తరగతి లోపువారికి, ఒకటవ ఫారం నుంచి 3 వ ఫారం విద్యార్థులకు, 3 వ ఫారంనుంచి 6 వ ఫారం విద్యార్థులకు వేర్వేరుగా మూడు పరీక్ష పత్రాలివ్వబడినవి. గెలుపొందిన బాలబాలికలకు బహుమతులివ్వబడినవి. కార్యదర్శి నివేదిక చదివిన తర్వాత శ్రీ గోగినేని వెంకట్రామయ్యగారు, శ్రీ వేమూరి రామకృష్ణయ్యగారు, శ్రీ రెండుచింతల నాంచారయ్యగారు ప్రసంగించారు.

నిడుబ్రోలు

గుంటూరుజిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీ టి సౌందరరాజన్ యిక్కడి గవర్నమెంటు ఆసుపత్రిని సందర్శించారు. సబ్‌మేజిస్ట్రేటు బి. వి. సుబ్బారావుగారి సమక్షంలో మెడికల్ ఆఫీసర్ సబ్‌జైలును కూడా చూచారు.

నెల్లూరు

11 వ తేదీ సాయంత్రం శ్రీ ఒంగోలు వెంకటరంగయ్యగారి మరణం పట్ల సంతాపాన్ని తెలుపుటకై శ్రీ తూములూరు శివరామయ్యగారి అధ్యక్షతన పురమందిరంలో సభ జరిగింది. వెంకటరంగయ్యగారిని గురించి శ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మ, గాజులపల్లి హనుమచ్ఛాస్త్రి, నేలమాతల కృష్ణమూర్తిగార్లు మాటాడారు.

కాకినాడ

గత ఆదివారం సాయంకాలం ఈ పట్టణంలోని పిఠాపురం రాజావారి కాలేజీ హాలులో "సంగీత విద్వత్సభ" వారి నెలవారి 17 వ గానసభ జరిగింది. శ్రీమతి టి కె. యశోదాదేవిగారు (మద్రాసు) తమ గాత్ర పాటతో సభికులను ఆనందింపచేశారు.

రేబాల

ఆజాద్ హింద్ గ్రంథాలయ తృతీయ వార్షికోత్సవ మహాసభ 12 వ తేదీ రాత్రి 8 గంటలకు శ్రీరాములవారి మందిరంలో నెల్లూరుజిల్లా గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ పన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. సభకు హాజరు కాలేకపోయినవారు పెక్కుమంది శుభసందేశాలు పంపారు. చిత్రకళా పోటీపరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి బహుమతులు పంచిపెట్టబడినవి. కార్యదర్శి వందన సమర్పణతో సభముగిసింది.

తిరుపతి

రైల్వేస్టేషన్ ఆరోగ్యవసతి సౌకర్యాభివృద్ధి సంఘంవారు శ్రీ ఎ. వి. రామన్‌గారి అధ్యక్షతను తిరుపతికివచ్చి యిక్కడి రైల్వే స్టేషన్‌లోని శానిటరీ ఏర్పాట్లను తనిఖీచేశారు. తిరుపతి స్టేషన్ మాస్టర్ శ్రీ ఎ. రామసామి అయ్యంగార్ వారికి స్టేషన్ శానిటరీ ఏర్పాట్లను తెలియజేశారు, కమిటి వారు తిరుపతి రైల్వేస్టేషన్ ఆరోగ్యవిషయాభివృద్ధికి సలహాలిమ్మని దేవస్థానం కమిషనర్‌ను అడిగినట్లుతెలుస్తున్నది.

జిల్లాబోర్డు ఎన్నికలకు సోషలిస్టు అభ్యర్థుల పోటీ

సెలక్షన్ కమిటీ నియామకం

నెల్లూరు, జూన్ 14—

జిల్లాబోర్డు ఎన్నికలకు ఆంధ్ర జిల్లాలలో సోషలిస్టుపార్టీ తరపున నిలువదలచిన అభ్యర్థుల విషయమై తుది నిర్ణయం చెయ్యడానికిగాను జూన్ 10 వ తేదీని మనుబోలులో సమావేశమైన ఆంధ్ర అడ్‌హాక్ కమిటీవారు, శ్రీ ఎ. చక్రధర్, శ్రీనివాస రాఘవాచారి, జి. రాజారావు గార్లతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఆయాజిల్లాలపార్టీ కార్యదర్శులు ఆయాజిల్లాలలో పార్టీ అభ్యర్థులుగా నిలువవలసిన వారి దరఖాస్తులను అందుకొని, వారి సిఫారసులతో ఉపసంఘానికి పంపుతారు.

పార్టీ అభ్యర్థుల జాబితా జులై 17 వ తేదీలోగా ప్రకటింపబడుతుంది. దరఖాస్తు రుసుము 10 రూపాయలు. శ్రీ యం. వెంకట సుబ్బారెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రరాష్ట్ర హరిజన సేవకసంఘం అధ్యక్షుడు

శ్రీ మాగంటి బాపినీడుగారి నియామకం

ఏలూరు, జూన్ 14—

అఖిలభారత హరిజన సేవక సంఘం ఆంధ్ర శాఖకు శ్రీ మాగంటిబాపినీడు (ఎం. ఎల్. ఎ) గారిని అధ్యక్షులుగా నియమిస్తూ శ్రీమతి రామేశ్వరి నెహ్రూ (అఖిలభారత హరిజన సేవకసంఘం తాత్కాలికాధ్యక్షురాలు) ఆయనకు లేఖవ్రాసింది. ప్రభుత్వ సహాయంతో రాయలసీమ జిల్లాలలో స్థాపించబడ్డ హరిజన హాస్టళ్ళపై తనిఖీ చెయ్యడంలో ఎక్కువ శ్రద్ధవహించవలసిందిగా ఆమె శ్రీ బాపినీడుగారిని కోరింది

చిత్తూరుజిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

సెలక్షన్ కమిటీ నియామకం

(మన విలేఖరి)

తిరుపతి, జూన్ 14—

ఆదివారంనాడు చిత్తూరులో శ్రీ ఆర్. వెంకటరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో జిల్లాబోర్డు ఎన్నికలలో పోటీ చెయ్యడానికి తీర్మానించారు.

కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించడానికి శ్రీయుతులు ఆర్. వెంకటరెడ్డి, ఆర్. నాథమునిరెడ్డి, డి. ఆర్. కృష్ణగార్లు, మిస్టర్ మూసాషా మరొక సభ్యునితో సెలక్షన్ కమిటీ నియమింపబడింది.

శారద గ్రంథాలయ భవన నిర్మాణం

తాడేపల్లిగూడెం, జూన్ 13—

సతీహిత సమితివారి శారదాగ్రంథాలయ భవన నిర్మాణం చాలభాగం పూర్తి అయినది. అది ఇటీవలనే రిజిస్టరుకూడా చెయ్యబడింది. స్థానిక పంచాయితీ బోర్డువారిచ్చుటకు తీర్మానించిన 500 రూపాయలు, మరికొందరు దాతలు వాగ్దానంచేసిన విరాళాలు వసూలు కాగానే భవనం పూర్తిచెయ్యబడుతుందట. ఈ పరిసరముల కిది ప్రథమ తరగతికి చెందిన మహిళాగ్రంథాలయం. దీనిని ఆదర్శప్రాయముగా నడుపుటకు పెద్దలెల్లరు ప్రయత్నించుచున్నారు.

తెనాలి తాలూకా రాజకీయ బాధితుల మహాసభ తెనాలిలోని శ్రీ సత్యనారాయణ టాకీస్‌లో ఈనెల 20 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ జాస్తి బసవ షన్నయ్యగారి అధ్యక్షతన జరుగుతుంది.

"గ్రామానికొక హైస్కూలు కావాలి"

మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి అభిభాషణ

కోవెలకుంట్ల, జూన్ 12—

మద్రాసు ప్రభుత్వ మద్యనిషేధ శాఖామాత్యులగు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కోవెలకుంట్ల నుంచి నొసంగ్రామం 9 వ తేదీన వెళ్లారు. ఆయనతోకూడా శ్రీ కె. అంకిరెడ్డి (జిల్లాకాంగ్రెస్ సంఘ ప్రధాన కార్యదర్శి)గారు మద్రాసు శాసనసభ్యులు శ్రీ బి వెంకటరెడ్డి, నివర్తి వెంకటసుబ్బయ్యగార్లు, జిల్లాకలెక్టర్ మిస్టర్ యస్. జోసఫ్‌రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ మున్నగువారు వున్నారు. అల్పాహారవిందు జరిగిన తర్వాత బోర్డు హైస్కూలు ఆవరణలో బహిరంగసభ జరిగింది. పుర ప్రముఖుల తరపున శ్రీ మొరుసుకల రెడ్డిగారు ఉన్నత పాఠశాల సంఘం వారు మంత్రికి వినతిపత్రములు సమర్పించారు.

మంత్రి మాట్లాడుతూ ఇటువంటి చిన్న గ్రామాలలో కూడ ఉన్నతపాఠశాలలను నెలకొల్పడం అవసరమనీ, వాటి నిర్వహణకు ప్రభుత్వం సహాయం చెయ్యగలదనీ చెప్పారు. తరువాత మద్య నిషేధ కార్యక్రమాన్నిగూర్చి విపులంగా ప్రవచించి ఈ విషయమై ప్రభుత్వానికి తోడ్పడవలసిందిగా హెచ్చరించారు.

మంత్రి వెంటనే తిరిగి కోవెలకుంట్లకు 1 గంటకు వచ్చారు. శ్రీ సుబ్బారెడ్డిగారి యింటియందు భోజనంచేశారు.

3 గంటలకు బయలుదేరి మంత్రి బనగానపల్లి సబ్ తాలూకా పంజామలగ్రామం బయలుదేరి వెళ్లారు.

తిరువూరులో హరిజన బాలికలకు వసతి గృహం

తిరువూరు, జూన్ 13—

తిరువూరులోని శ్రీ కస్తూరిబా హరిజనబాలికా వసతి గృహానికి ఈ నెల 20 వ తేదీన హరిజన నాయకులు శ్రీ నంబూరు శ్రీనివాసరావుగారిచే ప్రారంభోత్సవం జరుపబడుతుంది. ఈ సంవత్సరం 20 మంది బాలికలకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చెయ్యబడుతవని హాస్టల్‌లో చేరగోరువారు ఈ నెల 25 వ తేదీలోగా పావర్టీ సర్టిఫికెట్లతో దరఖాస్తులను పంపవలసిందిగా శ్రీరామ వెంకటనరసయ్య (హాస్టల్ వ్యవస్థాపకులు) తెలియజేస్తున్నారు.

వివాహ మహోత్సవాలు

తాడిపత్రి, జూన్ 12—

శ్రీ జి. శేషప్పగారి కుమారుడు చిరంజీవి వెంకట నాయుడుగారికి, ధర్మవరం తాలూకా పుల్లంపల్లె వాస్తవ్యులు యం. పెద్ద వెంకటపతిగారి పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి లీలావతికి కొండెపల్లె గ్రామంలో జి శేషప్పగారి గృహంలో నేడు వివాహం జరిగింది. శ్రీ జి. వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఏ) గారు, మున్నగు పెద్దలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బీదలకు అన్నదానం జరిగింది.

తెక్కలి, జూన్ 13—

విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హరికృష్ణగారు తనకుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సుశీలను శ్రీ కిల్లి అయ్యమ్మనాయుడుగారి కుమారుడు శ్రీ నారాయణకు యిచ్చి నిన్న పణుకూరు గ్రామంలో వివాహంజేశారు. జిల్లాలోని పెద్ద మందికాంగ్రెసు, రైతుకాంగ్రెసు సేవకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు

గుంటూరు జిల్లా పంచాయతీబోర్డు అధ్యక్ష, ఉపాధ్యక్షుల మహాసభ ఈ నెల 20 వ తేదీ సాయంత్రం 3 గంటలకు తెనాలి వెంకటేశ్వర టాకీసు హాలులో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి (ఎం. ఎల్. ఎ) గారి అధ్యక్షతను జరుగుతుంది. మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సభను ప్రారంభిస్తారు.

సహకార సంఘాలద్వారా రాయలసీమకు గృహనిర్మాణ సౌకర్యం

నంద్యాల సభలో మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి వివరణ

(మన విలేఖరి)

నంద్యాల, జూన్ 12—

"నూటికి తొంబై మందికి పైగా బీదస్థితిలోఉన్న మన దేశంలో అందరికి గృహవసతి కలుగజెయ్యడం ఏ ప్రభుత్వానికైనా అసాధ్యమైన పనే. అయినప్పటికీ ప్రజల సహకారం పూర్తిగా లభించేపక్షంలో రాయలసీమ గృహనిర్మాణ కార్యక్రమాన్ని అన్నిటికంటె ముందుగా ప్రారంభించడానికి నా శాయశక్తుల కృషి చేస్తాను." అని పీపిల్స్ అసోసియేషను శ్రీమల్లు సుబ్బారెడ్డి (అడ్వకేటు)గారి అధ్యక్షతను జరిగిన పౌరసభలో మద్రాసు ప్రభుత్వ గృహనిర్మాణ శాఖా మంత్రులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు చేసిన ఉపన్యాసంలో తెలియజేశారు.

మంత్రి బేతంచెర్లనుంచి, పాణ్యంవద్దనున్న సుగాలి మెట్టవద్ద సుగాలీల పరిస్థితులను పరిశీలించి, కారులో సాయంత్రం 5 గంటలకు నంద్యాల వచ్చారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి, సంయుక్త కార్యదర్శులు, జిల్లా ప్రముఖ ఉద్యోగులు మంత్రితోకూడా ఉన్నారు. మంత్రికి ఊరి వెలుపలనే ఎదురేగి కాంగ్రెసు ప్రముఖులు ఆయనను పుష్పమాలాలంకృతుని చేశారు. పిమ్మట పట్టణంలో ఊరేగింపు చేశారు.

సాయంత్రం 1 వ వీధిలో నూతనముగ నిర్మించిన సిమెంటురోడ్డుకు, పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఆత్మకూరి నాగభూషణం శ్రేష్ఠిగారి అధ్యక్షతను జరిగిన సభలో మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ప్రభుత్వంవారు మునిసిపాలిటీ వారు చేసే ఏర్పాట్లతోపాటు ప్రజలు కూడా పట్టణ పారిశుద్ధ్య విషయంలో బాధ్యత గుర్తెరిగి నడుచుకోవాలన్నారు.

పిమ్మట శ్రీ ఆత్మకూరు నాగభూషణం శ్రేష్ఠిగారు మంత్రి గౌరవార్థం అల్పాహారవిందుచేశారు.

మునిసిపల్ హైస్కూలులో మునిసిపల్ కౌన్సిల్ తరపున వైస్‌ఛైర్మన్ మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. 60 సంవత్సరాల క్రితమే ఈ పట్టణానికి మునిసిపాలిటీ ఏర్పాటుచెయ్యబడ్డప్పటికి ఆధునిక పట్టణ సౌకర్యాలిప్పటివరకు చెయ్యలేదని, మంచినీటి వసతికిగాను మూడవప్రణాళికలు సిద్ధంగా ఉన్నవనీ, మూడవ ప్రణాళికకు కాగల 25 లక్షల ఖర్చుతో నీటిసౌకర్యం కలుగజేయించవలసిందని వారు మంత్రిని కోరారు.

ఇప్పటికే పౌరులు పన్నుల భారంతో క్రుంగిపోతున్నారనీ, ఈ వ్యయంలో మూడువంతులు గ్రాంటుగాను, ఒకవంతు ఋణంగాను యిప్పించవలసిందిగా అభ్యర్థించారు. రైల్వేస్టేషన్‌కు, నూనెపల్లికి మధ్యఉన్న స్థలంలో మునిసిపాలిటీ వారు గృహనిర్మాణానికిగాను ఒక ప్రణాళికను సిద్ధపరచారనీ, దానికికూడా సహాయం చెయ్యవలసిందని కోరారు. శ్మశానవాటికను మార్చడానికి దిబ్బలు తీసివెయ్యడానికి, వివక్కర వ్యాపారాలను పట్టణం వెలుపలికి మార్చడానికి మద్దు లేరుమీదుగా ఒక వంతెన నిర్మించడానికి ప్రభుత్వ సహాయము మను అభ్యర్థించారు. ఫ్యాక్టరీ, రైల్వేకార్మికుల గృహవసతికిగాను కేంద్ర ప్రభుత్వానికి సిఫారసుచేసి సంపూర్ణ సహాయం చేయించవలసిందిగాను, హరిజనుల గృహవసతికి సహాయం చెయ్యవలసిందిగాను మంత్రిని అర్థించారు.

మంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు స్వాగతపత్రానికి సమాధానం చెబుతూ, స్టేషన్ నూనెపల్లి మధ్యగల స్థలంలో గృహవసతి ఏర్పాటుచెయ్యాలనే సూచనకు ఆమోదాన్ని తెలియజేశారు.

పురపాలకసంఘాలు శ్రద్ధగా పని చేస్తే, ప్రభుత్వసహాయం తప్పకుండా లభించగలదన్నారు. రాయలసీమలో గృహనిర్మాణం సహకార సంఘాలద్వారా చేయించాలని తమ అభిమతమన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ఒకకోటి రూపాయలను ఈ ప్రణాళికకుగాను ప్రత్యేకించినదనీ, నిజానికి ఈ సొమ్ము చాలదనీ, ఈ విధానం పట్ల తనకు గల అభిమానాన్ని చూపడంకోసమే ప్రభుత్వం ఈ సొమ్ము కేటాయించిందనీ ఆయన వివరించారు. నంద్యాలతర్వాత ఏర్పరుపబడిన కొవ్వూరు, ఆదోనిలలోని సహకార గృహనిర్మాణ సంఘాలు చురుకుగా పనిచేస్తున్నవనీ, నంద్యాలవారు పొత్తిగా మెతకనివారో, చేతగానివారో అయివుంటారన్నారు, రెండవ తరగతిని చెందినవారు కారని భావిస్తానన్నారు. తరీభూములలోనో, కుష్కీ భూములలోనో, గృహవసతి త్వరలో ఏర్పాటు చేయిస్తానన్నారు.

తదనంతరం శ్రీ మల్లు సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను పీపిల్స్ అసోసియేషన్‌లో బహిరంగసభ జరిగింది.

కర్నూలుజిల్లా వ్యవసాయకూలీ కాంగ్రెసు తరపున శ్రీ తాళ్లూరి వెంకటయ్యగారు సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ టి. జియ్యరు దాసుగారు గాంధి ఆయుర్వేద కళాశాల (రిజిస్ట్రరు) తరపున మంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

నంద్యాల మునిసిపల్ యూనియన్ సంఘం తరపున పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గుండం వెంకటరెడ్డిగారు వినతి పత్రం చదివారు.

ఫ్యాక్టరీ వర్కర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీ బండారు నాగన్నగారు మాట్లాడుతూ రాయలసీమ విద్యార్థులకు, యోగ్యులకు ప్రభుత్వంలో సరియైన పదవులు దొరకడంలేదని, మద్య నిషేధ శాఖవారు నిరపరాధులపై కేసులు బనాయిస్తున్నారనీ, డిపో విక్రయమైన తర్వాత కూపంలోని సామానులకు అటవీశాఖవారు బాధ్యులు కారనే షరతువల్ల వేలంపాడిన వారికి చాల అన్యాయం జరుగుతున్నదనీ, ఆషరతును తీసివేయించ వలసినదని కోరారు.

మోటారు వర్కర్ల యూనియన్ అధ్యక్షుడు శ్రీ వై. రాధాకృష్ణమూర్తిగారు మాట్లాడుతూ ప్రభుత్వంవారు మోటారు పనివారికి 1946 వ సంవత్సరం అవార్డు ఇచ్చినప్పటికి, మోటారు యజమానులవే. ఆ అవార్డును ఆచరణలో పెట్టించక, ప్రత్యేక లేబర్ ఉద్యోగిని నియమించి కాలహరణం చేస్తున్నారని, రాయలసీమ ఆర్థికాభివృద్ధికిగాను కృష్ణా, పెన్నారు, గండికోట మొదలగు ప్రాజెక్టులను నిర్మించవలసినదనీ కోరారు.

మంత్రి సన్మానపత్రాలకు సమాధానమిస్తూ, తాను మంత్రినైన తర్వాత ప్రభుత్వం యిబ్బందులు తనకు బాగా తెలుస్తున్నవన్నారు.

రాయలసీమ ఆర్థికంగా, విజ్ఞాన విషయకంగా వెనుకబడినదన్నారు. మన సీమ యితర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధిపొందాలంటే కొన్ని దశాబ్దాలు పట్టవచ్చుననియు, రాయలసీమలో అనేక వేల చెరువులు మరమ్మతు గావలసి వున్నవనియు అన్నారు.

రాయలసీమపై నిరాదరణచూపారని యిదివరకు మంత్రివర్గాన్ని తాను నిందిస్తూ వచ్చానన్నారు. 77,000 రూపాయలు ఖర్చుపెట్టి పెన్నానదికి అనకట్టకట్టి పేరూరు ప్రాజెక్టు నిర్మిస్తే ఆరువేల యకరాలు సాగుకాగలదనీ ఈ ఆలోచన 15 సంవత్సరాలనాటిదనీ చెప్పారు.

ఈ నదీజలం మద్రాసు, మైసూరు ప్రభుత్వాలకు సంబంధించినదనీ రెండు ప్రభుత్వాలకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలతో సంవత్సరాలు గడిచిందనీ తెలియజేశారు.

శాసన సభ్యులు శ్రీయుతులు నివర్తి వెంకటసుబ్బయ్య, బి. వెంకటరెడ్డిగార్ల కృషి ఫలితంగా నంద్యాలలోను తాడిపత్రిలోను థర్మల్‌స్టేషన్‌లు ఏర్పాటు చెయ్యబడుతున్నవన్నారు. ఈ మధ్య ప్రదేశంలోని గ్రామాలలో విద్యుచ్ఛక్తితో పంటలు పండించడానికి ఏర్పాటు చెయ్యబడుతున్నదన్నారు.

దేనియల్ పురంలో మంత్రి శ్రీ పి. ఏసుదాసుగారు సమర్పించిన వినతి పత్రం స్వీకరించారు, వినతి పత్రంలో దేనియల్ పురానికి సమీపంలో పడమటి వైపున ఉన్న మూడుఎకరాల భూమిని యిప్పించి అచ్చట నడుప బడుతున్న వసతి గృహానికి ధన సహాయం చేయించవలసిందిగా కోరారు. మంత్రి సహకార సంఘం ఏర్పాటు చేసి కొన్నచో తగు సహాయం చేయిస్తానన్నారు.

కొవ్వూరు పోలీసు కానిస్టేబిల్ అరెస్టు

నగల చోరీసందర్భంలో

కొవ్వూరు, జూన్ 14—

ఈనెల 6 వ తేదీన 2195 రూపాయల విలువగల బంగారు, వెండి నగల చోరీజరిగిన సందర్భంలో ఒక స్త్రీని, కొవ్వూరు పోలీసుకానిస్టేబిల్ యస్. సింహాచలాన్ని కొవ్వూరు పోలీసువారు అరెస్టు చేశారు. కొవ్వూరు తాలూకాఆఫీసు ఆవరణలో పాతిపెట్టబడిన వెయ్యిరూపాయలు విలువగల వస్తువులు దొరికినవి. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. యస్. ఆర్. స్వామినాయుడుగారు సబ్‌యిన్‌స్పెక్టర్ శ్రీ యమ్. సుబ్బారావుగారు దర్యాప్తు చేస్తున్నారు.

పర్చూరులో హరిజన వసతిగృహం

ఇడుపులపాడు, జూన్ 14—

బాపట్లతాలూకా, పర్చూరు గ్రామంలో నిర్మింపబడుతున్న హరిజనవసతి గృహం జులైనుంచి నడుపబడుతుంది. బీద హరిజన విద్యార్థులకు మాత్రమే భోజన, వసతి సదుపాయాలు ఉచితంగా ఏర్పాటుచెయ్యబడుతవనీ, ఈ హాస్టల్‌లో చేరదలచుకొన్న విద్యార్థులు, తమ దరఖాస్తులను జూలై 10 వ తేదీలోపల క్రింది చిరునామాకు పంపాలనీ, శ్రీ దాసరి అయ్యోరు తెలియజేస్తున్నారు: చిరునామా:— ఇడుపులపాడు పోస్టు (వయా) వేటపాలెం.

నంద్యాలలో, తాడిపత్రిలో థర్మల్ స్టేషన్‌లు

మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి కోవెలకుంట్ల పౌరుల అభ్యర్థన

కోవెలకుంట్ల, జూన్ 12—

కర్నూలుజిల్లా పర్యటన సందర్భంలో మద్రాసు ప్రభుత్వ మద్యనిషేధశాఖ మాత్యులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నంద్యాలనుంచి కోవెలకుంట్లకు నిన్న ఉదయం వచ్చారు. ఆయనవెంట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అంకిరెడ్డిగారు, శ్రీ బి వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఎ) గారు, శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (ఎం. ఎల్. ఎ) గారు, జిల్లా కలెక్టర్ మిస్టర్ యస్. జోసఫ్‌రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ ఉన్నారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు, శ్రీ డి. పి. సుబ్బారెడ్డిగారు, శ్రీ ఓబులపు రామసుబ్బారెడ్డిగారు, పంచాయితీబోర్డు అధ్యక్షులు, మున్నగు పుర ప్రముఖులు మంత్రికి స్వాగతమిచ్చి మంగళ వాద్యాలతో సభాస్థలికి తీసుకొనివచ్చారు.

బోర్డు హైస్కూలు ఆవరణలో శ్రీ డి. పి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఆ సభయందు కోవెలకుంట్ల పంచాయితీ బోర్డు తరపున ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎల్. సి. తిమ్మప్పగారు, తాలూకా కాంగ్రెసు సంఘం తరపున శ్రీ వై. నారాయణరెడ్డిగారు, రైతు కాంగ్రెసు సంఘం తరపున శ్రీ నాగిరెడ్డిగారు మంత్రికి వినతిపత్రాలు సమర్పించారు. పంచాయితీ బోర్డువారు తమ వినతి పత్రంలో కోవెలకుంట్లలోని ముఖ్యవీధులలో సిమెంట్‌రోడ్లు వేయించాలని, బస్సుస్టాండు ఏర్పాటు చేయవలసిందని కోరారు.

తాలూకా కాంగ్రెసు సంఘంవారు తమ వినతి పత్రంలో నంద్యాల, తాడిపత్రిగ్రామాలలో థర్మల్ స్టేషన్‌లు నెలకొల్పి కోవెలకుంట్లకు కూడా విద్యుచ్ఛక్తి సరఫరాచేయించవలసిందని అభ్యర్థించారు. మద్రాసు - రాయచూరు రైల్వేలైన్‌ను కోవెలకుంట్ల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు గ్రామాలకు అందుబాటులో ఉండేటట్లు పునర్నిర్మించాలని విజ్ఞప్తిచేశారు.

తరువాత శ్రీ నీలం సంజీవరెడ్డిగారు చేసిన ఉపన్యాసంలో వినతిపత్రాలలో తెలియజేసిన విషయాలకు సముచితరీతిని సమాధానం చెప్పారు. మద్య నిషేధాన్నిగూర్చి, ప్రభుత్వం తలపెట్టిన యితర ముఖ్య ప్రణాళికలనుగూర్చి ఆయన చెబుతూ, ముఖ్యంగా ప్రజల సహకారం లేనిదే ఏ కార్యక్రమం జయప్రదంగా జరగదన్నారు. ప్రజలు యిప్పటికంటె యింకా ఎక్కువగా ప్రభుత్వంతో సహకరించవలసిందిగా హెచ్చరించారు.

భారతావనిలో ఏమి జరిగింది? అసలు విభజన పథకం ఏమిటి? అది ఎలా అమలు జరిగింది? దేశ విభజనానంతరం సంభవించిన కల్లోలం ఏమిటి? నేటికి ఇండియాను ఎదుర్కొంటున్న సమస్య లేవి? ఇండియా విదేశాంగ విధానాలేమిటి? పాకిస్తాన్‌తో ఇండియా సంబంధాలు ఎలా వున్నాయి?

అధికారపూర్వకమైన ఛోగట్టాలు వివరిస్తూ, నవభారత స్వరూపాన్ని చూపెట్టగల ఈ పుస్తకం చదవండి.

రు. 3/8 మాత్రమే

ఓల్డ్ సెక్రటేరియెట్, ఢిల్లీలోని పబ్లికేషన్సు డివిజన్ వారిచే ప్రచురించబడింది.

మీ కాపీకోసం ఇప్పుడే జాగ్రత్తపడండి.

AC 5

అమెరికన్ ఫౌంటెన్ పెన్ ఉచితం



స్విట్జర్లెండ్‌లో తయారైన విక్కచ్చిగా టైము చూపగల గడియారాలు, బలిష్ఠమైన యంత్రాలు. చిరకాలం మన్నగలవు. అందమైనవి. ప్రతి గడియారానికి యేడు సంవత్సరాల గ్యారంటీ. మూడు జ్యూయెల్స్‌తో ప్లాట్ షేప్ క్రోమియం కేసుతో రు. 12-0-0. మంచి రకం రు. 14-0-0. నాలుగు జ్యూయెల్స్‌తో రోల్డుగోల్డు కేసుతో రు. 19. అయిదు జ్యూయెల్స్‌తో క్రోం కేసుతో రు. 21. పదిహేను జ్యూయెల్స్‌తో ప్లాట్‌షేప్ రు. 26. రెక్టాంగ్యులర్, కర్వ్ అండ్ టోన్యూ షేప్ రు. 29. అయిదు జ్యూయెల్స్‌తో రోల్డుగోల్డు కేసుతో 12 సంవత్సరాల గ్యారంటీతో రు. 33. 7 జ్యూయెల్స్‌తో రు. 35 క్రోం కేసుతో 42. 15 జ్యూయెల్స్ రోల్డుగోల్డు కేసుతో రు. 55. మేలురకం రు. 62. పై 12-8. మేలురకం రు. 14. పోస్టేజి ప్రత్యేకం. ఒకేసారి రెండింటిని కొనేవారికి పోస్టేజి, అమెరికన్ ఫౌంటెన్ పెన్‌కూడా ఉచితం. ఇంగ్లీషు ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలి.

ORIENTAL FANCY STORE (SCEP 20
15|1 Joymitra Street, Calcutta-5.

ధర్మనాల్

మూలికా మలాము
ప్రపంచఖ్యాతి బడసినది
పుండ్లు కోతగాయములు
కాల్చుట, గజ్జి మొదలగు
సమస్తచర్మవ్యాధులకు
శ్రేష్ఠమైనది
అన్నిచోట్ల అమ్మబడును
ది ఇండియన్ డ్రగ్‌హౌస్
మైసూరు

LEARN HINDI

మా "The Self Hindi Teacher" సహాయంతో ఉపాధ్యాయునితో నిమిత్తం లేకుండా అతిస్వల్ప వ్యవధిలో హిందీ నేర్చుకొని, భావిభారత జాతీయభాషలో వ్యవహారపరిజ్ఞానం సంపాదించండి. పుస్తకం ఖరీదు రు. 3/- పోస్టేజి 7 అణాలు. ఇంగ్లీషులోనే ఆర్డర్లు పంపాలి.

DEEN BROTHERS, Aligarh 17



శ్వాసనాళ సంబంధమైన బాధలు, ఎల్లప్పుడు బాధించే దగ్గు, ఊపిరి బాధల నివారణకు మీకు పెప్స్ ముఖ్యావసరం

రుద్యమైన పెప్స్ టేబిల్లెట్లు శ్వాసనాళానికి, శ్వాసకోశానికి సంబంధించిన బాధల నివారణకు సర్వోత్తమమైనవి. దీనిని చప్పరించగానే దీని సారం మీ శ్వాసతోచేరి శ్వాసకోశంలో ప్రవేశించి దగ్గును నివారిస్తుంది. కఫాన్ని కోసి, వాపు పోగొట్టి, క్రిములను సంహరించి బాధోపశమనం కలిగిస్తుంది.



PEPS

పెప్స్ ఆంటిసెప్టిక్ థ్రోట్ అండ్ చెస్ట్ టేబ్లెట్స్

ఏజెంట్లు: మెసర్స్ దాసా అండ్ కో., రైవియప్పనాయక్ వీధి, మద్రాసు.

"ప్లెబిసైట్ ఫలితం ఏమైనా, ఫ్రెంచి స్థావరాలు ఇండియన్ యూనియన్‌లో చేరక తప్పదు"

—చంద్రనగర్‌కు రాష్ట్రపతి సందేశం

మద్రాసు, జూన్ 15—

"మన రక్తంలో రక్తంగా, కండలో కండగా వున్న ఫ్రెంచిఇండియా పౌరులకు ఇండియాలో అవిభాజ్యంగా వుండ గల జన్మహక్కును ధ్రువపరచడానికిగాని, రద్దు చేయడానికిగాని, ప్లెబిసైట్ దోహదమివ్వజాలదు" అని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు చంద్రనగర్ ప్రజలకు 19వ తేదీన జరుగనున్న ప్లెబిసైట్ సందర్భంగా నేడు సందేశం పంపారు. ఆయన తమ సందేశంలో ఇంకా ఇలా అన్నారు:

"భారతదేశంలోవున్న ఫ్రెంచి స్థావరాలయితేనేమి, పోర్చుగీసు ప్రాంతాలయితేనేమి. ఇండియన్ యూనియన్‌కు వేర్పడి వుండజాలవు. ఫ్రెంచి పోర్చుగీస్, ఇండియాల పౌరులూ మనమూ తరతరాలుగా అన్నివిధాల ఒక్కరమే. భారత భాగరికతలో మేళవించిపోని విదేశీయులు రావచ్చు, వెళ్ళిపోవచ్చు. కాని, మనమందరమూ శాశ్వతంగా ఇక్కడవుండే వాళ్ళమే. తమ భవిష్యత్తును తమ ఇష్టానుసారం నిర్ణయించుకోగలవారు తామేనని చంద్రనగర్ సోదరీ సోదరులకు, శక్తిన ఫ్రెంచి ఇండియా పోర్చుగల్ ఇండియా భాగ్యవర్గానికి వేరే చెప్పాలా? మన రక్తంలో రక్తంగా మన కండలో కండగా వున్న ఫ్రెంచి ఇండియా ప్రజలకు భారతదేశంలో అవిభాజ్యంగా వుండదగు జన్మహక్కును ధ్రువపరచడానికి కాని, రద్దు చేయడానికి కాని ప్లెబిసైట్ సమర్థమైనది కాదని స్పష్టపరుస్తున్నాను."

ఫ్రెంచిఇండియా సరిహద్దులో మద్య నిషేధశాఖ సిబ్బంది తగ్గింపు సంభవం

మద్రాసు, జూన్ 15—

ఫ్రెంచి ఇండియా సరిహద్దులలో సుంకాల కంట్రోలువిషయమై ఈ నెల 10వ తేదీన కడలూరులో జరిగిన మద్రాసు ప్రభుత్వోద్యోగుల సమావేశం ఫలితంగా మద్యపాన నిషేధ ప్రచార శాఖలో నూటికి 50 వంతులు సిబ్బంది తగ్గించబడగలదని తెలుస్తున్నది.

ప్రజల ఇబ్బందులను తగ్గించడంకోసం మద్య నిషేధ ప్రచార, పోలీసు, సుంకాల శాఖల కార్యక్రమాలు పరస్పరానుగుణంగా జరగాలని మద్రాసు ప్రభుత్వంతో, ఇండియా విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎ. మీనన్ అన్నాడట.

కల్లు, సారాయి మున్నగు మత్తుపదార్థాల సహరణను నివారించడానికి కడయార్ సభ చేసిన సూచనల ద్వారా మద్యనిషేధ ప్రచారక శాఖలో సగం సిబ్బందిని తగ్గించవలసివస్తుంది. ముఖ్యమైన చెక్కులలో మాదక వస్తువుల తనిఖీ సుంకాల శాఖకే అప్పగించబడుతుంది.

చంద్రనగర్ రెఫరెండం

కమిషనర్ వివరణ

చంద్రనగర్, జూన్ 15—

"చంద్రనగర్ రెఫరెండం పూర్తిగా ఫ్రెంచి యూనియన్ అంతరంగ విషయం ఫ్రెంచి ఇండియా ప్రజలు ఫ్రెంచి యూనియన్‌లో వుంటారో, లేహో తెలుసుకొనడమే ఫ్రెంచి ప్రభుత్వం ఉద్దేశం. ఇది సూటిగాగాని, దీనికి ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని ఇతర విషయాలతో సంబంధంలేదు" అని ఫ్రెంచి ఇండియా కమిషనర్ ముష్యూర్ జీన్ బాంబన్ నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటించాడు.

రెఫరెండం ఫలితం, అది జరిగిన రెండు రోజులలోగా, అనగా, జూన్ 21వ తేదీలోపుగా ప్రకటించబడుతుందని ఆయన అన్నాడు.

ముష్యూర్ బాంబన్ ఇంకా ఇలా అన్నాడు:

"చంద్రనగర్ ప్రజలు ఇండియన్ యూనియన్‌లో చేరాలనే భావాన్ని ప్రకటించేపక్షంలో, రెఫరెండం తర్వాత ఇండియాప్రభుత్వంతో సంప్రతింపులు జరిపినమీద ఒక ఒడంబడిక చేసుకుంటాము. తర్వాత చంద్రనగర్ ఇండియన్ యూనియన్‌కు అప్పగించబడుతుంది.

"ఇలా కాకుండా ఫ్రెంచి యూనియన్‌లో వుండడానికే నిర్ణయించబడేటట్టయితే ఫ్రెంచి యూనియన్‌లో చంద్రనగర్‌కు ఏ విధమైన ప్రతిపత్తి ఇవ్వాలో ఆలోచన జరుగుతుంది. ఫ్రెంచి భూభాగంలో చేరిపోవడం మొదలుకొని సంపూర్ణ స్వాతంత్ర్యం స్వంత పోలీసులు, స్వంతచట్టాలు, మున్నగువాటివరకు ఫ్రెంచి యూనియన్‌తో ఎన్నో ప్రతిపత్తులు కలవు.

"ఈ నెల 19వ తేదీన జరుగనున్న చంద్రనగర్ రెఫరెండం ప్రయత్నాలు సక్రమంగా సాగుతున్నవి. అధికారులందరూ చాలా వుత్సాహంతో పనిచేస్తున్నారు. రెఫరెండం న్యాయంగా జరగగలదని, ఎలాటివిఘ్నాలూ వుండవని అనుకుంటున్నాను.

"రెఫరెండంలో మెజారిటీ వోటుద్వారానే ఫలితం నిర్ణయించబడుతుంది కాని వున్నవోటర్లలో ఇంతమంది తప్పకుండా వోటుచేయాలనే నియమమేమీలేదు. ఒకేఒకమనిషి వోటుచేసినా దాని ఫలితం చెల్లుతుంది.

"రెఫరెండ సమయంలో శాంతిభద్రతలు కాపాడడం నిమిత్తం ఇక రెండురోజులలో తగినంత పోలీసు సిబ్బంది చంద్రనగర్‌కు వస్తుంది. పోలీసుస్టేషన్ వెలుపల పోలీసు కావలా వుంటుంది. పోలింగ్‌స్టేషనులో ప్రవేశించడానికి వారికి అవకాశం వుండదు.

"రెఫరెండం సమయంలో ఎన్నికలను పెడదారిపెట్టించి అశాంతిని కలిగించే విధ్వంసక శక్తులు చంద్రనగర్‌లో లేవనుకుంటాను. చంద్రనగర్ పశ్చిమ బెంగాల్ సరిహద్దులలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పోలీసు కావలా పెట్టడం మంచిదే. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో మేము మైత్రితోనే వున్నాము. ఇప్పటి పరిస్థితిబట్టి, రెఫరెండం సమయంలో పశ్చిమ బెంగాలీ ప్రభుత్వంనుంచి పోలీసు సహాయం పొందవలసిన అవసరం కనిపించదు."

"ఇండియా-ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య మైత్రిభావం నానాటికి వృద్ధిఅవుతున్న సూచనలు కనిపిస్తున్నవి. ఇటీవలనే రెండు ప్రభుత్వాలమధ్య సమావేశం జరిగాయి. ఇంతవరకు పరిష్కారం కాని సమస్యలన్నీ సమంజసంగా పరిష్కరించబడగలవని ఆశిస్తున్నాను."

రెఫరెండం పరిశీలకులలో ఒకరు సీనార్‌కాస్త్రో చేసిన ప్రకటనను ప్రస్తావించి, చంద్రనగర్ సమస్య రెఫరెండం తర్వాతనే అంతర్జాతీయ సమస్య కాగలదని, అప్పుడుకూడా, ఫ్రాన్సు, ఇండియా ప్రభుత్వాలమధ్య సంప్రతింపులు జరగగలవే కాని, మిత్రరాజ్యసమితి జోక్యం వుండదని ముష్యూర్ బాంబన్ అన్నాడు.

ముష్యూర్ బాంబన్ నేటి మధ్యాహ్నం కలకత్తా మీదుగా పుదుచ్చేరి బయలుదేరాడు. కలకత్తాలో రేపటి వుదయంవరకు వుండి, ఆమీదట పుదుచ్చేరికి వెళ్లుతాడు.

చంద్రనగర్ రెఫరెండం ఫలితాల పరిశీలనకు స్థానిక మేజిస్ట్రేటు అధ్యక్షతను ముగ్గురు సభ్యులతో ఒక కమిషన్ నెలకొల్పబడింది. శ్రీ కృష్ణలాల్ దాస్, శ్రీ ఫణీంద్రనాథ్ ఘోష్ ఈ కమిషన్ సభ్యులు.

పంటల భీమా

వివిధ ప్రణాళికలపై మద్రాసుసభలో చర్చ

మద్రాసు, జూన్ 15—

నేడిక్కడ యునైటెడ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్సుకంపెనీ భవనంలో భీమాకంపెనీ లెక్కల పరిశీలకుల (యాక్చ్యురీ) క్లబ్బును మద్రాసు ప్రధాని శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ టి. యస్. స్వామినాథన్ ప్రధానికి స్వాగతమిస్తూ మద్రాసురాష్ట్రంలో భీమాకంపెనీల లెక్కల పరిశీలకులు 15 గురికంటె మించి లేరని తెలియజేశారు.

ప్రధాని ఉపన్యసిస్తూ భీమా కంపెనీల యాజమాన్యం అంతా లెక్కల పరిశీలకులపైనే ఆధారపడివున్నదని చెప్పారు. ఈ వృత్తికి చాలా విలువ కలదని, అసాధారణ మేధావంతులైతేగాని ఈ వృత్తిలో ఎవరూ ప్రవేశించరని పేర్కొన్నారు. విదేశాలలో ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన అన్ని విషయాలలోను భీమా కంపెనీల ప్రాముఖ్యం అధికంగా వున్నదని, మన దేశంలో కూడా ప్రజలకు అన్నివిధాల తోడ్పడేందుకు వీలుగా భీమా కంపెనీల నిర్వహణకు యాక్చ్యురీలు పూనుకోవాలని ప్రధాని కోరారు.

పంటల భీమా

శ్రీ యస్. వి. నాయుడు ప్రసంగిస్తూ మద్రాసు ప్రభుత్వ ఆర్థిక సలహాదారు డాక్టర్ నటరాజన్ తయారుచేసిన పంటలభీమా ప్రణాళిక యితర ప్రణాళికలకంటె బాగున్నదని చెప్పారు. అందులో నిర్ణీత పంటను పొందడానికి రైతుకు హామీ యివ్వబడటం బాగున్నదని చెప్పారు.

పంటల భీమావల్ల వచ్చే లాభాలను ప్రభుత్వం తన ఆదాయంలో జమకట్టుకోకుండా, నీటివసరులు అధికం చేయడంద్వారా రైతుకే ముట్టచెప్పబడాలని అన్నారు.

అపుడుగా పంటలు నష్టమయ్యే ప్రాంతాలకే ఈ భీమా వర్తింపజేయాలని డాక్టర్ నటరాజన్ ప్రణాళికలో సూచింపబడినదని, నిజానికి తరుచుగా నష్టమయ్యే ప్రాంతాలకే భీమా అవసరమని శ్రీ ఎ. యస్. మణి అన్నారు.

ప్రణాళికలో సూచింపబడిన విధంగా నూటికి 75 వంతులు కాక 50 వంతులు మాత్రమే పంట హామీ యివ్వాలని, ప్రీమియంలు పంట, నష్టం కూడా డబ్బు రూపంలో చెల్లింపబడాలని డాక్టర్ డి. ఎస్. అయ్యర్ చెప్పారు.

ఇందులో లాభాలు ఎక్కువగా రావని, అయినా ప్రణాళికను అమలు జరపడం మంచిదని శ్రీ టి. వి. రామమూర్తి పేర్కొన్నారు.

వరదలువచ్చి, లేక వర్షాభావంవల్ల పంటలు నష్టమైతే భీమా ద్వారా నష్టానికి హామీ యివ్వాలేకాని నూటికి 75 వంతుల పంటకు హామీ యివ్వడం కూడదని, ఇందువల్ల ఉత్పత్తి తగ్గిపోయే ప్రమాదంకూడా కలదని శ్రీ స్వామినాథ అయ్యర్ వివరించారు.

శ్రీ జె. ఆర్. రాజా ప్రసంగించిన తర్వాత డాక్టర్ నటరాజన్ చర్చకు సమాధానం ఇచ్చారు. లాభాలు తిరిగి వ్యవసాయదారులకే ముట్టచెప్పాలనడంలో తనకేమీ అభ్యంతరంలేదని, ప్రీమియం, నష్టం భర్తీకూడా ధన రూపంలోకంటె ధాన్య రూపంలోనేవుంటే బాగుంటుందని ఉద్యోగస్థుల అనుభవంలో తెలిసినదని ఆయన పేర్కొన్నారు.

మోటారు బండ్లపై పన్ను హెచ్చింపు—మద్రాసు ప్రభుత్వ ప్రతిపాదన

అసెంబ్లీలో కొందరి తీవ్ర విమర్శ

మద్రాసు, జూన్ 15—

మద్రాసు అసెంబ్లీ నేటి మధ్యాహ్నం శ్రీ శివషణ్ముఖంపిళ్ళెగారి అధ్యక్షతను సమావేశమైనప్పుడు మోటారు బండ్ల చట్టం సవరణ బిల్లును ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపించాలని ప్రతిపాదించారు.

ఈ సవరణబిల్లు ప్రతులు తమకు అందజేయలేదని అనేకమంది సభ్యులు ఫిర్యాదు జేశారు.

ఈ ఫిర్యాదుకు జవాబు చెబుతూ శ్రీ గోపాలరెడ్డిగారు ఇలా అన్నారు: "ఈ సవరణ ప్రతులను ఈ సమావేశం తొలిరోజున అసెంబ్లీలో సభ్యులందరికీ అందజేశాము. అంతేకాదు, ప్రతివారికీ పోస్టుద్వారాకూడా పంపించాము."

ఈ బిల్లులో అంశాలను వివరిస్తూ ఆర్థికమంత్రి ఇలా అన్నారు.

"ఈ సవరణను అనుసరించి, బస్సుల యజమానులందరూ ఇకనుంచి సీటు 1కి మూడేసి మాసాలకు 17 రూపాయలు అదనంగా పన్ను చెల్లించవలసి వున్నది. లారీలుమాత్రం నూటికి 50 వంతులు అదనపుపన్ను చెల్లించవలసి వస్తుంది.

బస్తీలలో బస్సులకు, గ్రామ ప్రాంతాలలో తిరిగే బస్సులకు కొంత వ్యత్యాసం చూపబడింది. జిల్లాలలో బస్సులు సీటు 1కి 17 రూపాయ అదనంగా చెల్లించవలసివుండగా, బస్తీలలో తిరిగే బస్సులు నూటికి 50 వంతులు పన్ను అదనంగా చెల్లించవలసి వస్తున్నది. ఇందుకు కారణం గ్రామాలలో బస్సులు ఎగుడు దిగుడు రోడ్ల వెంట, ప్రయాణంచేయడం ఎక్కువ మరమ్మతు సౌకర్యాలు తక్కువ. ఇక బస్తీలలో బస్సులంటే రోడ్లు సౌకర్యాలు ఎక్కువ. మరమ్మతు సౌకర్యాలుకూడా అందుబాటులో వుంటాయి.

బస్సుల యజమానులు ప్రభుత్వానికి ఈ పన్ను చెల్లించవలసిరావడంచేత వారికి మరొక సౌకర్యం కలుగచేయబడింది. ప్రస్తుతపు ఏర్పాట్ల ననుసరించి వారు మైలుకి అర్థణావరకు వసూలు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. ఇకనుంచి మైలుకు మరొక అరదమ్మిడీ హెచ్చు వసూలు చేయడానికి ప్రభుత్వం అనుమతించగలదు. ఈ సందర్భంలో వారు వసూలు చేసే అదనపురేటు రెండుదమ్మిడీలు వుండేటట్టయితే కానీవరకు వసూలు చేయడానికి అధికారం ఇవ్వబడగలదు. ఇక బస్తీలలో తిరిగేబస్సులలో ప్రతిరోజు ప్రయాణాలు జరుగుతూనే వుంటాయి. కనుక వీరు బస్సురేట్లను పెంచడానికి అవకాశం ఇవ్వకుండా వుండడానికే ప్రభుత్వం నిశ్చయించింది. అందువల్ల ప్రస్తుతం రేట్లే అమలులో వుండగలవు.

లారీలకు సంబంధించినంతవరకు రవాణా ఛార్జీలను ప్రభుత్వం నిర్ణయించదలచుకోలేదు. కాగా లారీల యజమానులు తమ ఇష్టంవచ్చినంత వసూలు చేసుకోవచ్చును. బహుశా ఇప్పుడు చెల్లించవలసివచ్చే కొత్తపన్ను రాబట్టుకోడానికి వారు కొంత హెచ్చువసూలు చేయడం సంభవమే.

ప్రస్తుతంలో టాక్సీలవారు మూడేసిమాసాలకు 60 రూపాయలు చెల్లిస్తున్నారు. ఇకనుంచి వారు ఈ సవరణ ప్రకారం 90 రూపాయలు చెల్లించవలసి వస్తుంది.

ఈ సవరణవల్ల ప్రభుత్వానికి మూడులక్షల రూపాయల ఆదాయం రాగలదని అంచనా వేయబడుతున్నది. ఇదేమీ తక్కువ మొత్తం కాదు. ఈ ప్రతిపాదనను సభవారు ఆమోదించగలరని నా విశ్వాసం."

చర్చవివరాలు

ఆర్థికమంత్రి ఉపన్యాసం అనంతరం చర్చను మిస్టర్ అబ్దుల్ హమీద్‌ఖాన్ ప్రారంభించారు.

బడ్జెటులోటును పూర్తిచేయడానికి ప్రభుత్వం ఈ పన్ను విధించడానికి ట్రాన్స్‌పోర్టు సలహా సంఘం కొంతవరకు ఆమోదించింది. కాని ఇంత హెచ్చు పన్నువిధింపబడగలదని ఎవ్వరూ భావించలేదని ఈయన అన్నారు. ఇప్పుడు విధించిన ఈ పన్నులు హెచ్చుగా ఉండడమే కాకుండా ఆదరణ సాధ్యంకూడా కాదని ఆయన విమర్శించారు. ఎక్కువ ఆదాయం కావాలంటే, హెచ్చు పన్నులు విధించడం కంటె బస్సులను ఎక్కువగా నడిపించడం మంచిదని ఆయన సూచించారు.

బేగం అమీరుద్దీన్ ప్రసంగిస్తూ ఆర్థికమంత్రి నిన్న పేదల ఆహారంపై పన్నువిధించగా ఇప్పుడు పేదల ప్రయాణ సౌకర్యాలపై పన్ను విధిస్తున్నారని ఆక్షేపించింది.

పశ్చిమ బెంగాలులో బై ఎలక్షన్ ఫలితాలు మద్రాస్ రాష్ట్రంతో సహా, అన్ని రాష్ట్రాలవారికి కనువిప్పు కావలెనని ఆమె అన్నది. పన్నులను హెచ్చుగా విధించడంవల్ల కాంగ్రెసు ప్రభుత్వాలను విమర్శించడానికి ప్రత్యర్థులకు హెచ్చు అవకాశం కలుగగలదని ఆమె పేర్కొన్నది. కొత్త ఎన్నికలు జరిగి వాటి ఫలితాలు తెలిసేవరకు కొత్త పన్నుల ప్రతిపాదనలను నిలిపివుంచవలసిందని ఆమె అన్నది.

శ్రీ కె. ఆర్. కరంత్ ప్రసంగిస్తూ మోటారు బండ్లపై పన్నును హెచ్చుచేయడం న్యాయంకాదని అంత వాంఛనీయంకాదని అన్నారు. ఏవో ఒకటి రెండు బస్సులు నడుపుకుంటూ పొట్టపోసుకుంటున్న చిన్న చిన్న యజమానులకు ఈ హెచ్చు పన్నువల్ల దెబ్బతగులుతుందని విమర్శించారు.

బస్సుల యజమానులు వెనుకటినుంచి చెల్లించే పన్నులన్నీ ఇటీవలనే హెచ్చింపబడినవని ఇప్పుడు అదనంగా హెచ్చించడంవల్ల మోటారు రవాణా పరిశ్రమకే ఇబ్బంది కలుగవచ్చునని ఆయన సూచించారు.

కొత్త పన్నులు విధించకుండా బడ్జెటులోటును పూర్తిచేయలేక పోతే వ్యయకర్తన సంఘ సిఫారసులను అమలుజరపడం మంచిదని ఆయన సూచించారు.

మిస్టర్ మహమ్మద్ రజాఖాన్ ప్రసంగిస్తూ మోటారు రవాణా పరిశ్రమ ఈ అదనపు బరువును సైతం మోయగలదా అన్న సంగతిని సరిగా ఆలోచించకుండానే ఆర్థికమంత్రి ఈ పన్ను విధించడానికి పూనుకున్నారని విమర్శించారు.

శ్రీ యస్. యస్. వరదాచారి గారు ప్రసంగిస్తూ ప్రభుత్వం బస్సు రవాణాలను జాతీయం చేయడం మానివేయడమే కాకుండా ప్రయివేటు యజమానులు సైతం దీనిని నిర్వహించడానికి వీలులేకుండా చేస్తున్నారని విమర్శించారు. మోటారు రవాణాపరిశ్రమ ఈ అదనపు బరువును ఏమాత్రం మొయ్యజాలదని ఆయన అన్నారు.

శ్రీ వి. సి. పళనిస్వామి గౌండర్ ప్రసంగిస్తూ వ్యవసాయంకోసం ఉపయోగపడే లారీలను ఈ పన్నునుంచి మినహాయించవలసిందని విజ్ఞప్తి చేశారు.

శ్రీ యం. ఎ. సలాం ప్రసంగిస్తూ మోటారు బండ్లపై హెచ్చుపన్ను విధించడానికి తన అసమ్మతిని తెలియపరిచారు.

శ్రీ పి. నటేశన్ ప్రసంగిస్తూ ప్రస్తుత మంత్రివర్గం కొత్తపన్నులు హెచ్చుగా వేస్తే వచ్చే ఎన్నికలలో దెబ్బతినవలసివస్తుందని హెచ్చరించారు.

మిస్టర్ చిన్నకాజిర్ ప్రసంగిస్తూ ఆర్థికమంత్రి ప్రతిపాదనలను బలపరిచారు. శ్రీ వి. ఐ. మునిస్వామిపిళ్ళెకూడా ఈ బిల్లును బలపరిచారు.

చిన్నచిన్న బస్సుల యజమానులకు దెబ్బ తగులకుండా ఈ బిల్లును సవరించవలసిందని మిస్టర్ యం. ఎ. అన్సారీ సూచించారు.

ఈ సితిలో వుండగా సాయంత్రం ఆరు గంటలవరకు వుండి దానిపై చర్చను పూర్తిచేయడం మంచిదని స్పీకర్ సూచించగా పలువురు దీనికి తమ అభ్యంతరాన్ని తెలియజేశారు. అంతట సభానాయకులు శ్రీ గోపాలరెడ్డిగారు మిగతా చర్చను పూర్తిచేయడానికి అసెంబ్లీ తిరిగి రేపు మధ్యాహ్నం మూడుగంటలకు సమావేశం కావచ్చునని సూచించారు. అంతటసభ రేపుమధ్యాహ్నం మూడుగంటలకు వాయిదా వేయబడింది.

అసెంబ్లీ నేటి మధ్యాహ్నం సమావేశమైనప్పుడు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు లేచి అసెంబ్లీ సమావేశాలు ఒకటి రెండు రోజులు జరిపి తిరిగి నాలుగైదు రోజులపాటు వాయిదావెయ్యడం వల్ల సభ్యులకు ఇబ్బందిగా వున్నదని, కనీసం తడవతడవకు వారంరోజులైనా అసెంబ్లీ సమావేశం కావడం మంచిదని సూచించారు.

సభానాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు జవాబిస్తూ, అసెంబ్లీ మొదట్లో జూన్ 18వ తేదీని సమావేశం కావాలని ప్రభుత్వం భావించిందని, ఇప్పుడు అమ్మకాల పన్ను సెలెక్టు కమిటీ రెండురోజులు సమావేశం కావలసివున్నందున సభ్యులందరు కోరినపక్షంలో జూన్ 20వ తేదీని తిరిగి సమావేశం కావడానికి తనకేమి అభ్యంతరంలేదని అన్నారు.

స్వల్ప విరామంలో శాసనసభ సమావేశం కావడం తమకు ఇబ్బందిగా వున్నదని శ్రీ రాఘవయ్యగారు అనగా తాము ఆ సంగతిని విచారించగలమని స్పీకర్ అన్నాడు.

అంతట మంత్రి గోపాలరెడ్డిగారు ప్రతిపాదించిన సవరణను గురించి చర్చించడానికి సభవారు పూనుకొన్నారు.

విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 16—

అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర	76-0-0
పాళ్లా బంగారం	119-0-0
మూసా బంగారం	117-0-0
వెండి పందతులాలు	190-0-0
వెండి తులం	1-15-0

ఆముదం

"తిరుపత్తూరు" (500 పౌన్లు) బారువ		330-0-0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గల డబ్బా 1	31-4-9	31-8-9

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ వరకు బజారు ధర	178-0-0	180-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)		367-0-0

పంచదార

కాన్పూర్ (2 అందరు)		93-0-0
ఉయ్యూరు (2 అందరు)		92-8-6
బోరా (25 పౌనులు)	10-0-0	12-0-0
చిల్లర ధర) వీశె 1-3		1-5-0

న్యూయార్క్ ప్రత్తి [జులై]

న్యూయార్క్, జూన్ 16—

నేటి ఓపెనింగు	32.96
నేటి క్లోజింగు	32.97

1949 విరోధినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ సప్తమి
శుక్రవారం జూన్ 17-వ తేదీ
సప్తమి తెల్లవారి 4-22 గంటలవరకు
శతభిషం నక్షత్రం పగలు 1-50 గంటలవరకు
వర్జ్యం రాత్రి 9-10 నుంచి 10-57 గంటలవరకు

నకళ్ళను చూచి మోసపోకండి!
ఎర్రలేబిలు కాఫీని కొనునప్పుడు
Stanes
"స్టేన్సు" అను పేరుకై చూడండి
3, 7, 14, మరియూ 20 పౌనుల డబ్బాలలో దొరకును

మా కాఫీ అంత ప్రఖ్యాతి జెందుట వలన మా "ఎర్రలేబిలు" అనే పేరును ఇతర ఉత్పత్తిదారులు వాడుచుండవచ్చును. అందుచే అతిజాగరూకతతో నకళ్ళుగాయున్న హీనపు రకములను పరిశీలించి చూడండి. "స్టేన్సు" అనే పేరును డబ్బామీద చూచినపుడే మీరు మంచిరకపు సరుకును కొనుచున్నారని దృఢపరుచుకోండి.

ఎప్పుడైనా మీ దుకాణదారుడు "స్టాకు లేదు" అని చెప్పినయెడల, స్టేన్సువారి సరుకు విలువలోనున్నూ, వాసనలోనున్నూ శ్రేష్ఠమగుటవలన అపేక్ష చేయదగిన వివ గుర్తుంచుకొనండి.

THE PICK OF THE SOUTH

ఏజెంట్లు.
మెసర్స్: వెంకటేశ్వర అండ్ కో.,
చెంతిట్టయ్, ద్వారై, తిరువెంద్రం
మిస్టర్ జి. ఆర్. హరిహరన్,
టౌన్ రైల్వేస్టేషన్ దగ్గర సేలం.

ఆరోగ్యమే సౌభాగ్యము!

వేసవి యెండలు, వడగాల్పులు, నీడను కూర్చున్నవారినికూడా తహ తహ లాడించి నిరుత్సాహపరులను చేయును. ....కాని మీ అభిమానపాత్రమైన "స్వాన్ బ్రాండ్" ఫ్రూటాల్‌ను త్రాగిన, వేసవి బడలిక వదలుటయేగాక అనారోగ్యములుపోయి ఆరోగ్యవంతు లగుదురు.

ప్రసిద్ధిచెందిన
"స్వాన్ బ్రాండ్"
ఫ్రూటాల్
స్క్వాషులు
షరబత్‌లు
జామ్‌లు
మామిడి గుజ్జు
వాడండి
తాజా వెన్నకాచి తయారుచేసిన "స్వాన్ బ్రాండ్" నెయ్యి అన్ని సైజుల టిన్నులలో దొరకును.
ది ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
బెజవాడ
Publicity Arts.

సత్వరపరిష్కారానికి, సహాయానికి నిదర్శనం

నర్సాపురం,
7-6-1949.

A TOWER OF STRENGTH

ది స్టెర్లింగ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారికి
న్యూఢిల్లీ.

అయ్యా!

స్వర్గస్థులైన నా భర్తగారూకు 6411 నెంబరు పాలిసీకి సంబంధించిన రు. 4,7,41-1-0 పూర్తి పరిష్కారానికి చెక్కురూపంగా నాకు అందజేసినందుకు మీకు నా కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు.

ఇందుకు అవసరమైన కాగితాలు నేను మీకు పంపిన రెండు వారాలలోగానే ఈ వ్యవహారాన్ని కంపెనీవారు బహు చురుకుగా పూర్తిగా పరిష్కరించి అత్యంతశీఘ్రంగా నాకు రావలసినది పంపినందుకు నాకు ఆశ్చర్యం, హర్షంకూడా కలిగింది. ఇట్లు,

(సం) పట్నాల చిట్టమ్మ,
శ్రీ త్రిశేషులైన పట్నాల బ్రహ్మం భార్య, నర్సాపురం, పశ్చిమగోదావరిజిల్లా.

స్టెర్లింగ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
(హెడ్డాఫీసు, న్యూఢిల్లీ)
కంట్రోలింగ్ ఆఫీసు; 10, లింగచెటి వీధి, మదరాసు 1.
విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరిజిల్లాలలో ఇన్‌స్పెక్టర్లు. అర్హతలుగల పదవులకు కొలది ఖాళీలు ఉన్నవి. షరతుల వివరాలకు దిగువ చిరునామాకు వ్రాయండి:
కె. ఎస్. రామమూర్తి, ఎం. ఏ., డిప్యూటీ జనరల్ మేనేజర్.

ది ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్ – మద్రాసు

ఆమోదించబడిన మూలధనం	రు.	1,00,00,000
జారీచేయబడిన మూలధనం	రు.	72,00,000
జారీచేయబడి, వసూలైన మూలధనం	రు.	53,00,000
రిజర్వు నిధి	రు.	62,00,000

సీజన్ డిపాజిట్టులు

చెన్నరాష్ట్రంలోని బ్రాంచీలు, హెడ్ ఆఫీసు ఇకనుంచి రు 10,000 లు. అంతకు మించి సీజన్ డిపాజిట్టులు మూడు నెలలవరకు, ఏడాదికి నూటికి రు. 2-4-0 లు వడ్డీ చొప్పున ఆమోదించగలవు.

యస్. గోపాలఅయ్యర్,
సెక్రెటరీ.



అత్యంత లాభకారియైన మా సరికొత్త సహాయ ప్రణాళికను (నావల్ రిలీఫ్ స్కీమ్) మంచి లాభదాయకమైన షరతులపై ప్రచారం చేయడానికి పలుకుబడిగల కాన్వాసింగ్ ఏజెంట్లు ప్రతిచోటా కావాలి. ఆర్థిక సహాయంద్వారా మీకు తీరికగల సమయాన్ని ప్రజాసేవకు వినియోగించి లాభం పొందండి.

ఏజెన్సీ కమీషన్ గురించి, మా ప్రణాళిక వివరాలను తెలుసుకొనడానికి ఒక అణా స్టాంపుతో దరఖాస్తులు పంపండి.

The Financial Development of India Ltd.,
Coimbatore, S. India.

LTS. 192-196 TL.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

BY AIR MAIL

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

Morning Edition

సంపుటి 12 సంచిక 142

6 పేజీలు వెల :: ఒక అణా

మద్రాసు శనివారం

18-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

మందుల షాపులలో మద్యం అమ్మకం

మద్రాసు, జూన్ 17—

కొన్ని మందుల దుకాణాలలో మందుకన్న 'పేరు'తో సారాయి అమ్ముతున్నారని మద్రాసు ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చినవి. ఈ విషయాన్ని విచారించవలసిందిగా తాను ఆదేశించినట్లు మద్యనిషేధశాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు పత్రికా విలేఖరులతో అన్నారు.

సయాం మంత్రివర్గం రాజీనామా

బాంకాక్, జూన్ 16—

నేడు సయాం పార్లమెంట్ సమావేశం ప్రారంభం కాగానే, ప్రధాని పీబూల్ సోన్‌గ్రామ్ తన మంత్రివర్గం రాజీనామాను దాఖలు చేశారు.

పార్లమెంటు సభ్యుడు కాకపోయినప్పటికీ, ఉభయ శాసనసభలలోను ఆయనను బలపరుస్తున్నవారు చాలామంది వున్నందున తిరిగి పీబూల్ ప్రధానిగా నామినేట్ చేయబడవచ్చునని ఇక్కడి వర్గాలవారు అంటున్నారు.

"వచ్చినపని ముగించుకునే వెడతాను" - శ్రీ శంకరరావ్‌దేవ్ ప్రకటన

తగు భోగట్టా సేకరించి, నివేదిక అందజేస్తే తుది నిర్ణయం చేసేది వర్కింగ్ కమిటీయేనని వివరణ

'ఫిర్యాదీలు పాల్గొనకపోయినా విచారణ ఆగిపోదు'

మద్రాసు, జూన్ 17—

కొందరు మంత్రులపై తాము చేసిన ఆరోపణలకు వారిచ్చిన సమాధానాల నకళ్ళను తమకివ్వనిదే ఇంక విచారణలో పాల్గొనడానికి తమకు అవకాశం వుండబోదని ఫిర్యాదీలు తనకు చెప్పిన కారణంగా విచారణకై తాను ఏర్పాటు చేసుకొన్న కార్యక్రమంలో ఎలాంటి మార్పు వుండబోదనీ, తాను ఆదిలోనే అనుకున్నప్రకారమే విచారణ పూర్తిచేయగలననీ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావ్‌దేవ్ నేడు "ఆంధ్రప్రభ" విలేఖరితో అన్నాడు.

తాను తగిన భోగట్టా సేకరించి, నివేదిక అందజేస్తే తుది నిర్ణయం చేసేది కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీయేననికూడా శ్రీ దేవ్ స్పష్టపరిచాడు.

తాము చేసిన ఆరోపణలకు మంత్రు లిచ్చిన సమాధానాల నకళ్ళను తమ కివ్వవలసిందిగా కోరుతూ లోగడ వ్రాసినఉత్తరాలుకాక, తిరిగి గత రాత్రి మరొక లేఖను కూడా ఫిర్యాదీలు కాంగ్రెసు కార్యదర్శికి వ్రాసినారని తెలుస్తున్నది. ఈ లేఖకు ఇంకా శ్రీ దేవ్ సమాధానం పంపలేదని ఫిర్యాదులలో ఒకరు అన్నారు.

నేటిఉదయం డాక్టర్ పి. సుబ్బరాయన్ "గెస్ట్ హౌస్"కు వచ్చి శ్రీ శంకరరావుదేవ్‌తో దాదాపు 30 నిమిషాలసేపు సంభాషించారు. తిరిగి వెళుతూ కాంగ్రెసు కార్యదర్శిని మర్యాదకోసం పలకరించి వెళ్ళడానికి వచ్చినానని కాంగ్రెసు వాదులపై జరిగిన ఆరోపణలను గురించి తానేమీ చర్చించలేదని పత్రికా విలేఖరులతో శ్రీ దేవ్ అన్నాడు.

తదనంతరం ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా వచ్చి కొంచెంసేపు శ్రీ దేవ్‌తో సంభాషించారు. ప్రస్తుతం జరుగుతున్న విచారణకు అవసరమైన పత్రాలు మున్నగునవి ఆయనకు సరిగా అందుతున్నవో లేవో విచారించడానికే స్వయంగా తాను వచ్చినానని ప్రధాని అన్నారు.

ఆదిలో అనుకున్నట్లుగా రేపు సాయంత్రానికే చెన్నపురిలో తనపని పూర్తి కాగలదని, ఆదివారం ఉదయాన బయలుదేరి వెళ్ళగలనని శ్రీ శంకరరావుదేవ్ పత్రికా విలేఖరులతో అన్నాడు.

శ్రీ రామస్వామి రెడ్డియార్‌తో ముఖ్య సంభాషణలు

మద్రాసు, జూన్ 17—

కొందరు మద్రాసు మంత్రులపై చేయబడిన ఆరోపణలను విచారిస్తున్న కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావ్‌దేవ్, మద్రాస్ మాజీ ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్‌తో నేడు మూడుగంటలసేపు సంభాషణలు సాగించారు. ఐదురోజులనుంచి జరుగుతున్న ఈ విచారణలో యిది అతి ముఖ్య ఘట్టంగా పేర్కొనబడుతున్నది.

విచారణ ప్రారంభించి నప్పటినుంచి శ్రీ దేవ్ ఇంతటి సుదీర్ఘ సంభాషణలు ఎవ్వరితోనూ జరపలేదు.

సమావేశానంతరం శ్రీ దేవ్ "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ మంత్రివర్గంలో సభ్యులైన కొందరిపై ఆరోపణలు చెయ్యబడిన కారణంగా శ్రీ రెడ్డియార్‌ను కలుసుకొని సంభాషించడం అత్యవసరంగా పరిగణించానని పేర్కొన్నారు.

సరిగా మధ్యాహ్నం 2-30 గంటలకు మద్రాస్ మాజీ ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ "గెస్ట్‌హౌస్"కు వచ్చారు. తనతోపాటు ఒక పెద్ద తోలు పెట్టె ఒకటి తెచ్చారు. బహుశా విచారణకు సంబంధించిన ఫైల్సు డాక్యుమెంట్‌లు దానితో తెచ్చి వుండవచ్చు.

సాయంకాలం 5-30 గంటలకు తిరిగి పెట్టె తీసికొని బైటకు వచ్చారు.

పత్రికాప్రతినిధులు ఆతృతతో ఆయనను చూడగా శ్రీ దేవ్ ఆహ్వానంపై తానిక్కడకు వచ్చానని శ్రీ రెడ్డియార్ వెల్లడించారు.

కేవలం శ్రీ దేవ్‌ను చూడడం కోసమే పనిగట్టుకు వచ్చానని, ఒకటి రెండు రోజులలో తన గ్రామానికి తిరిగి వెళ్ళగలనని తెలియపరచారు. మద్రాస్ లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ జరిపే ఇష్టాగోష్ఠి సమావేశానికి తాను హాజరు కావడంలేదని వెల్లడించారు.

శ్రీ రెడ్డియార్ వెళ్ళిన పిదప శ్రీ దేవ్ పరిశీలనార్థం గవర్నమెంట్ హౌస్‌నుంచి కొన్ని ప్రభుత్వపు ఫైల్సు పంపబడినవి.

నిన్నరాత్రి కాంగ్రెస్ కార్యదర్శి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ చిత్తశుద్ధి, పాపభీతి కలవాడని ప్రశంసించాడు. ఆయనపై ఎట్టి ఆరోపణ లేదని విదితం చేశాడు. ఆయనతో "పని పూర్తి చేసుకొన్నా" నని వెల్లడించాడు.

ఇంకా క్రిందివిధంగా అన్నాడు.

"ఫిర్యాదుకు సంబంధించిన అన్నివిషయాలు గురించి ఆయనతో మామూలుగా మాట్లాడాను. వివరవిషయాలను తెలుసుకొనడానికి ఉభయులము ప్రయత్నించాము. మద్రాస్ ప్రధానిగా, పరిచేయడంచేత, ఆయన మంత్రివర్గంలో కొందరు సూచనలపై ఫిర్యాదు చెయ్యబడడంచేత శ్రీ రెడ్డియార్‌ను నేను పిలువనంపాను."

"నాపని కేవలం సేకరణే"

మంత్రుల సమాధానం నకళ్ళను యివ్వవలసిందిగా ఫిర్యాదులు కోరడం గురించి ప్రశ్నిస్తూ యిలా అన్నాడు.

"ఇది న్యాయశాస్త్ర రీత్యా జరుగుతున్న విచారణ కాని కారణంచేత ముందు మీ ఆరోపణలకు పూర్తి ఆధారాలు చూపవలసిందని ఫిర్యాదీలకు చెప్పినాను."

"విచారణలో ఫిర్యాదీలు పాల్గొనకపోవడం చేత యిబ్బంది కలుగుతుందా?" అని ప్రశ్నించగా యిలా అన్నాడు:

"ఇప్పుడే నేనేమీ చెప్పలేను. అవసరమైన వాటిలో దొరికినన్ని వివరాలను సేకరించడంలో యిప్పుడు నిమగ్నుడనై వున్నాను. వీటన్నింటిని సరియైన క్రమంలో కూర్చి వుంచాలి. ఒక్క ప్రాతిపదికపై పనిచేసుకు పోతున్నాను. ఉపయోగమని తోచినదానినల్లా భద్రపరుస్తాను. ఇప్పుడు నేను చేసేది కేవలం వివరాలను సేకరించడమే ఒక అభిప్రాయం ఏర్పరచుకోడానికి ప్రయత్నించడం లేదు.

భగవద్గీతలో నాకు అచంచలమైన నమ్మకం వున్నది. ఏదో ఒక అభిప్రాయంతో, కొట్టుకు పోక నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నాను. ప్రభుత్వంవారు నాకు అవసరమైన ఫైల్సు అన్నింటిని అందజేస్తున్నారు."

"ప్రభుత్వపు రికార్డులను పరిశీలించడం చట్ట విరుద్ధంకాదా?" అని ప్రశ్నించగా యింతటి సూక్ష్మతియుక్తమైన విషయాలను పట్టించుకోనని పేర్కొన్నాడు.

"వర్కింగ్ కమిటీదే తుది నిర్ణయం"

తాను సేకరించినవాటి నన్నింటిని పరిశీలించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి నివేదించగలనని, తుదినిర్ణయం చేసేది వర్కింగ్ కమిటీనని ఈ సందర్భంలో వెల్లడించాడు.

"న్యాయమూర్తుల సంఘంచేత విచారణ జరిపించవలసిందని సిఫారసు చేస్తారా" అని ప్రశ్నించగా "ఆ విషయం ఆలోచించలేదు"ని నుడివాడు.

శనివారంతో తన పనిని ముగించుకొని, ఆదివారంనాడు పూనాకు పయనమౌతానని వారం రోజులనంతరం ఢిల్లీ చేరుకొని కాంగ్రెస్ కార్యవర్గానికి నివేదిక సమర్పిస్తానని వెల్లడించాడు.

శ్రీరామస్వామిరెడ్డియార్ శ్రీ శంకరరావ్ దేవ్‌తో స్వేచ్ఛగాను, హృదయమిచ్చి సంభాషించినట్లు తెలుస్తున్నది.

శనివారం సాయంకాలం రాజాజీహాల్‌లో జరిగే బహిరంగసభలో శ్రీ శంకరరావ్ దేవ్ ఉపన్యసిస్తారు. తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజనాడార్ సభకు అధ్యక్షత వహిస్తారు.

శ్రీ శంకరరావ్‌దేవ్ చెన్నపురినుంచి బయలుదేరే ముందు రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని కలుసుకొనవచ్చునని తెలుస్తున్నది.

యూనాన్‌లో అరాజకం

చైనా ప్రభుత్వ చర్యపట్ల సెనేటర్ల అసమ్మతి

కల్లోలాన్ని అణచడానికి సైన్యాన్ని పంపవలదని ప్రెసిడెంట్‌కు తంతి

రంగూన్, జూన్ 16—

బర్మా సరిహద్దులోగల చైనారాష్ట్రం యూనాన్ లోని సెనేటర్లు అత్యవసర సమావేశం జరిపి, యూనాన్‌లో అరాజకాన్ని అణచడానికై ఒక సైనికదళాన్ని పంపాలనే చైనా ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిఘటించారని రంగూన్‌లోని చైనీస్ దినపత్రిక న్యూ చైనా" నేడు ప్రకటించింది.

కున్మింగ్ నుంచి వచ్చిన సమాచారాలను ఉదహరిస్తూ ఇంకా ఈ క్రింది వివరాలను ప్రకటించింది:

యూనాన్ రాష్ట్రం సెనేటర్ల సమావేశం గతవారం కున్మింగ్‌లో జరిగింది.

"యూన్నా రాష్ట్రానికి చెందని సైనికులు అరాజకాన్ని అణచాలని వచ్చినట్లయితే రాష్ట్ర ప్రజలు [illegible] తెల్పగలరనీ, అందుచేత క్వైచోనుంచి 303 వ సైన్యాన్ని పంపవలదనీ చైనా ప్రెసిడెంట్ లీసుంగ్‌జెన్‌కు, రక్షణ శాఖామంత్రి జనరల్ హోయింగ్‌చింగ్‌కు, మధ్య చైనా సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ పైచుంగ్‌షీకి వెంటనే టెలిగ్రామ్‌లు పంపాలని సెనేటర్లు తీర్మానించారు.

"యూనాన్‌లో అరాజకాన్ని అణచేబాధ్యత యూనాన్ సైనికదళాలకే వదలడం మంచిదని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చి, ప్రజలయిబ్బందులను తీర్చదగు చర్యలగురించి నిర్ణయాలు చేశారు."

యుద్ధతంత్రరీత్యా కీలకమైన బర్మాపట్టణం పాషాన్ చైనీస్ విప్లవకారుల చేతిలోపడ్డ దని గతవారం ప్రకటించబడింది.

హాంగ్‌కాంగ్‌పై దాడి జరిగితే

అమెరికా అనుసరించగల వైఖరి వివరించాలని బ్రిటన్ సందేశం

న్యూయార్క్, జూన్ 17—

హాంకాంగ్‌పై చైనీసు కమ్యూనిస్టులు దాడి చేయగల పక్షంలో తా ననుసరించ దలచిన విధానాన్ని వివరించవలసిందిగా అమెరికాను బ్రిటన్ కోరినట్లు వాషింగ్టన్‌నుంచి తన విలేఖరి పంపిన వార్తను నేడు న్యూయార్క్ "హెరాల్డ్" పత్రిక ప్రకటించింది.

ఈ విషయమై అమెరికా విదేశాంగశాఖ ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదని అయితే, అగ్రనాయకులు ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నదని కూడా ఈ విలేఖరి వ్రాశాడు.

కాశ్మీర్ కమిషన్ ప్రతిపాదనలకు ఇండియా సమాధానం

సర్ బాజ్‌పాయ్‌తో డాక్టర్ లొజానో సంభాషణలు

న్యూఢిల్లీ, జూన్ 17—

కాశ్మీర్ కమిషన్ యుద్ధవిరమణ ప్రతిపాదనకు ఇండియా సమాధానం గురించి కొన్ని వివరాలు తెలుసుకొనే నిమిత్తం కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆల్ఫ్రెడో లొజానో కేంద్ర ప్రభుత్వం విదేశవ్యవహారాలశాఖ సెక్రటరీ జనరల్ సర్ గిరిజాశంకరబాజ్‌పాయ్‌తో నేడు తిరిగి సంభాషణలు కొనసాగించాడు.

అంతకు పూర్వం డాక్టర్ లోజానో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ చేసిన విందుకు హాజరైనాడు.

సర్ బాజ్‌పాయ్‌తో తాను జరిపిన సంభాషణల ఫలితాన్ని కమిషన్‌కు నివేదించే నిమిత్తం డాక్టర్ లొజానో ఒకటి రెండు రోజులలో [illegible]కు పయనం కావచ్చునని తెలుస్తున్నది.

1941—50 లో సింధురాష్ట్రంలో 1,00,000 [illegible] ఎకరాల భూమి సాగుబడికి రాగలదని [illegible].

జావాలో గెరిల్లా యుద్ధ చర్యలు

కమ్యూనిస్టుల ఒత్తిడి ఫలితంగా

డచ్ సైనిక కార్యాలయం ప్రకటన

బటేవియా, జూన్ 16—

మధ్యజావా అంతటా గెరిల్లా చర్యలు జోరైనవని, జోగ్జాకార్తాలో రాత్రివేళల కాల్పులు జరుగుతున్నవని డచ్ సైనిక కార్యాలయం ప్రతివారం ప్రకటిస్తున్న సమీక్షలో వెల్లడించింది.

ఈ సంఘటనలకు కమ్యూనిస్టుల ఒత్తిడే కారణమని పేర్కొన్నది.

తూర్పుజావాలో డచ్‌వారితో సహకరిస్తున్న ఇండోనీషియనులను కమ్యూనిస్టులు బెదరిస్తున్నారని, మాడియున్, సురకార్తాలమధ్య కమ్యూనిస్టులు విశేషంగా చర్యలు జరుపుతున్నవని కూడా ఈ ప్రకటనలో డచ్‌వారు తెలియజేశారు.

పశ్చిమ జావాలో ఇస్లామిక్ తీవ్రవాదుల పక్షం "దురుల్ ఇస్లాం"యొక్క ఉత్తరంగాగల గ్రామాలను దోచుకొని, దగ్ధం చేస్తున్నారని, సుమత్రాలోకూడా పరిస్థితి అనుకూలంగా వున్నదని డచ్‌వారు అన్నారు.

భారత సైన్యంలో భోపాల్ సైన్యాల చేరిక

చీఫ్ కమిషనర్‌కు తోడ్పడే నిమిత్తం సలహాదారు నియామకం

భోపాల్, జూన్ 17—

భోపాల్ చీఫ్ కమిషనర్ శ్రీ ఎన్. బి. బెనర్జీకి సైనిక సలహాదారుగా మద్రాస్ రెజిమెంట్ ఎనిమిదవ బెటాలియన్ కమాండిష్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ పి. గోపాలయ్య నియమించబడినాడు.

భారత సైన్యంలో భోపాల్ సైనిక దళాలను చేర్చే కార్యకలాపాలలో లెఫ్టినెంట్ కర్నల్ గోపాలయ్య శ్రీ బెనర్జీకి తోడ్పడుతాడు.

విక్రమాదిత్య చక్రవర్తి స్మారకంగా వచ్చే డిసెంబర్‌లో కాశీనగరాన "అంతర్జాతీయ సంగీత నాటక ప్రదర్శనాన్ని" జరపడానికి అఖిలభారత విక్రమ పరిషత్ నిర్ణయించింది.

ఫ్రెంచి-ఇండియా రెఫరెండం

ఉభయులు సమ్మతించే తటస్థ పరిశీలకులనే నియమించాలనే ఢిల్లీ సూచనకు ఫ్రాన్సు ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 17—

ఫ్రెంచి ఇండియా రెఫరెండం సందర్భంలో, ఉభయప్రభుత్వాలు సమ్మతించే తటస్థ పరిశీలకులను మాత్రమే నియమించాలనే ఇండియాప్రభుత్వం సూచనకు ఫ్రెంచి ప్రభుత్వం తన ఆమోదం తెల్పినట్లు నేడు యిక్కడ అధికారరీత్యా తెలియవచ్చింది.

దక్షిణ భారతంలోని నాలుగు ఫ్రెంచి స్థావరాలకు కొందరు పరిశీలకుల పేర్లను పంపడానికి వాటిలో ఇండియా ప్రభుత్వం తమకు సమ్మతించిన వారిని ఎన్నుకొనడానికి తాము సిద్ధమేనని ఫ్రెంచి ప్రభుత్వం తెలియపరచింది.

చంద్రనగర్‌లో వచ్చే ఆదివారంనాడే రెఫరెండం జరగనున్న కారణంచేత పరిశీలకుల పేర్లను సూచించి, ఢిల్లీ ఆమోదం పొందేటంత వ్యవధిలేదని ఫ్రెంచి అధికారులు భావిస్తున్నారట.

"ఇండియాలో కాశ్మీర్ ప్రవేశం అనాలోచిత చర్య కాదు"

—ప్రధాని షేక్ అబ్దుల్లా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 17—

"ఉద్రేకాలకు లోనై కాని, విరోధ హేతుకై కాని ఇండియన్ యూనియన్‌లో చేరిపోవడానికి కాశ్మీర్ ప్రజలు నిర్ణయించుకోలేదు. బుద్ధిపూర్వకంగానే వారు యూనియన్ ప్రవేశ విధానాన్ని వరించారు." అని కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా నేడు యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో నొక్కి వక్కాణించాడు.

ఆయన ఇంకా కిందివిధంగా అన్నాడు:

"ఇండియా, కాశ్మీర్ ప్రజలవి ఒకేఆదర్శాలు కావడంవల్లనేమి, స్వతంత్రతా సంసిద్ధికై వారు సమానంగా కష్టనష్టాలకు గురైనందువల్లనేమి వారిలో ఈ భావం పెంపొందింది. ఆ విధంగానే, ఇండియా ప్రజల సమైక్యం ఘనీభవించింది. మత ప్రసక్తిలేని అచ్చటమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలనే సూత్రానికి ఇండియా కట్టుబడి వున్నది. ఆ పరమలక్ష్యసాధనకే మేము కూడా బద్ధకంకణులమైనాము. రణయజ్ఞ దీక్షితులమైన మేము, ఈ ప్రతిజ్ఞాపాలనార్థమే, దీక్షాప్రాప్తితో ఈ పరిషత్తుకు వచ్చాము.

"చాలాకాలం క్రిందటనే మేము భారత రాజ్యాంగ పరిషత్తులో సభ్యత్వం వహించవలసింది, కాని, సిద్ధాంతింపని ఆ ప్రజలకు కష్టకాలం దాపురించింది, దౌర్జన్యాలు చెలరేగాయి. విద్వేషాలు ప్రకోపించాయి. కాశ్మీర్ ప్రజలు శతాబ్దాల తరబడిగా అనుభవిస్తున్న శాంతి సౌఖ్యాలు [illegible] పరిస్థితులు యేర్పడినాయి. అవి నిజంగా పరీక్షా సమయం. కాని కాశ్మీర్ ప్రజలు నిలబడ్డారు. అందరకావృతమై, సంక్షుభితమైవున్న ఆ రోజులలో కాశ్మీర్ ప్రజలు దైర్య సాహసాలతో, మానవుని సుగుణాలంట, మానవ నాగరికతపట్ల విశ్వాసంతో పోరుసల్పారు, తత్పర్యవసానంగా, అసంభావ్య మనుకొన్నది సాధ్యపడింది.

"ద్వేషాలన్ని నిరోధించబడినందువల్ల జనసామాన్యానికి తిరిగి విశ్వాసం కలిగింది

(మిగతా 4 వ పేజీలో)

అఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ దురాక్రమణ

రుజువైనదని సర్దార్ అహమ్మద్ వివరణ

బొంబాయి, జూన్ 17—

పాకిస్థాన్ విమానాలు ఈనెల 12వ తేదీన అఫ్ఘనిస్థాన్ ప్రాంతంపై బాంబులువేసి వెళ్ళిన తర్వాత అక్కడ రెండు పేలని బాంబులు కనుగొనబడ్డాయని కాబూల్‌నుంచి తనకు వార్త వచ్చినట్లు ఇక్కడ వున్న అఫ్ఘనిస్థాన్ కౌన్సలు సర్దార్ ఫజల్ అహమ్మద్ నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధికి తెలిపారు.

పేలిపోని బాంబులూ, పేలిన బాంబులకు చెందిన భాగాలు, అంతర్జాతీయ శాంతియుతాలకు భంగకరంగా పాకిస్థాన్‌ప్రభుత్వం అఫ్ఘనిస్థాన్‌పై దురాక్రమణ జరుపుతున్నట్లు రుజువవుతున్నదని ఆయన అన్నాడు.

మాహేలో తిరిగి దౌర్జన్యాలు

మాహే, జూన్ 13—

మాహేలో తిరిగి దౌర్జన్యాలు ప్రారంభమైనవట. ఫ్రెంచివారికి అనుకూలురైన గూండాలు ఫ్రెంచి ప్రతికూలురుగా తాము అనుమానిస్తున్న వారిని బాధపెడుతున్నారు. స్త్రీలపట్ల, పిల్లలపట్ల కూడా విచక్షణ చూపడంలేదు.

లంక ప్రభుత్వ కొత్తబాటకపు నిబంధనల వల్ల అక్కడినుంచి తొలుత భారత దేశానికి [illegible] పంపే అవకాశాలు [illegible] 10,000 కుటుంబాలు దెబ్బతినవలసి వస్తున్నదని తెలుస్తున్నది.

నెలలోగా జాగీర్లకు స్వస్తి

నిజాం స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం

(మన విలేఖరి)

సికిందరాబాద్, జూన్ 17—

నెలలోగా జాగీర్దారీ, జమీందారీ విధానాలకు స్వస్తి చెప్పాలనిరెండురోజులుగా యిక్కడ సమావేశమైన నిజాం స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది.

వ్యవసాయ సంస్కరణల సంఘం నివేదిక మూడునెలలలోగా సిద్ధంకావాలని, భూవసతిపోయిన రైతులకు తిరిగి ఆసరు [illegible] పాలని కూడా తీర్మానించింది.

నేటి సమావేశానికి స్టేట్‌కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థం అధ్యక్షత వహించారు.

స్వామి రామానంద తీర్థ, సర్దార్ జమలాపురం కేశవరావుగారు, తెలంగాణా కమ్యూనిస్టు దౌర్జన్యాలు సాగిన ప్రాంతాలలో 15 రోజులపాటు వుండి తగు భోగట్టాసేకరించాలని నిశ్చయించుకొన్నారు.

కమ్యూనిస్ట్ చర్యలను అణచివెయ్యడానికి కొన్ని సూచనలు చేసే నిమిత్తం మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదురివద్దకు రాయబారం వెళ్ళడానికి క్రింద తెల్పబడిన వారు నియమితులైనారు:

శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు, సర్దార్ జమలాపురం కేశవరావుగారు, శ్రీ దిగంబరరావు బిందు, శ్రీ మాడపాటి రామచంద్రరావుగార్లు.

స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తిరిగి జూన్ 28 వ తేదీన సమావేశమౌతుంది. అప్పుడు ఎన్నిక ప్రచార ప్రణాళిక విషయమై చర్చ జరుగుతుంది.

ఆహార విషయంలో నిజాం స్వయం సమృద్ధి

1955 నాటికి సాధ్యపడగలదట

హైదరాబాద్, జూన్ 16—

హైదరాబాద్ సంస్థానంలో ప్రారంభింపబడిన తుంగభద్ర, గోదావరి ప్రాజెక్టులు 1955 నాటికి సమాప్తికాగానే, సంస్థానం ఆహారవిషయంలో స్వయంసమృద్ధంకావడం మాత్రమేకాక, ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయడానికికూడా సమర్థం కాగలదని ప్రాజెక్టు నిర్మాణశాఖకు చెందిన ప్రతినిధి ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

తుంగభద్రా ప్రాజెక్టుక్రింద సాగుకాగల భూమి 7,48 000 ఎకరాలని, ఈ ప్రాజెక్టుక్రింద జరుగగల హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రణాళికవల్ల, 88 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి తయారుకాగలదని, గోదావరి లోయ ప్రాజెక్టువల్ల 11 లక్షల 59 వేల ఎకరాలు సాగుబడి కాగలదని, లక్ష 75 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని ఆయన అన్నాడు.

ఈ ప్రణాళికలన్నీ శ్రీ ఎం. ఎస్. సీతారా[illegible]

(మిగతా 4 వ పేజీలో)

కార్మికులచే ఫ్యాక్టరీ కైవశం

కలకత్తాలో సమ్మెదారుల దురాగతం

కలకత్తా, జూన్ 17—

దక్షిణ కలకత్తా శివార్లలోని ఒక రబ్బరు ఫ్యాక్టరీని నిన్న కార్మికులు దౌర్జన్యంపై వశపరచుకొని, ఒక ఉద్యోగిని దారుణంగా హత్యచేశారు.

అనంతరం ఫ్యాక్టరీ గిడ్డంగిని లూటీచేసి ఆస్తి నష్టం కలిగించినట్లు తెలుస్తున్నది.

టాలీగంజ్ ప్రాంతంలో ఈ ఫ్యాక్టరీ వున్నది. కొద్ది రోజులనుంచి కార్మికులు సమ్మె సాగిస్తున్నారట.

ఫ్యాక్టరీ కాపలాపనివారి మేస్త్రి హత్య

నిన్న జరిగిన దాడిలో కాపలావారి పై మేస్త్రీని హత్యచేసి, అతని శవాన్ని అక్కడే కార్మికులు పాతిపెట్టారు.

వర్క్‌షాపును మూసివేయగలమని నిన్న యజమానులు ప్రకటించగా, వెంటనే కార్మికులు ఫ్యాక్టరీని వశపరచుకొని లోపలికి ఎవ్వరూ ప్రవేశించడానికి వీలులేకుండా చుట్టూ మోటారు ట్రక్కులు పెట్టి ఎవ్వరూ ఫ్యాక్టరీలోనికి ప్రవేశించడానికి వీలులేకుండా బందోబస్తు చేసినారట. కార్మికులు మామూలుగా తర్వాత తామే పనిచేశారు. తెల్లవారేసరికి ఒక్క పురుగయినా లేకుండా రాత్రి పనిచేసిన 300 కార్మికులు తలోదారిన వెళ్ళిపోయారు. ఉదయం పోలీసులువెళ్ళి ఫ్యాక్టరీని పరిశోధించగా ఒక ప్రక్కకింద గోతిలో పాతిపెట్టబడి వున్న మేస్త్రీ శవం దొరికింది.

మరొక ఫ్యాక్టరీలో కొట్లాట

60 మందికి గాయాలు

కలకత్తా, జూన్ 17—

బెలియాఘాట్‌లోని రబ్బర్ ఫ్యాక్టరీలో నేటి ఉదయం పోటీ ట్రేడ్ యూనియనులు రెండింటిని బలపరుస్తున్న ఇరువర్గాలవారి మధ్య సంఘర్షణ సంభవించిన ఫలితంగా దాదాపు 60 మందికి గాయాలు తగిలినవి.

పోలీసులు లాటీచార్జీచేసి, గుంపును చెదరగొట్టిదాదాపు 60 మందిని అరెస్టు చేశారు.

ఫ్యాక్టరీకి చెందిన ఒక అధికారిపై ముందు ఒక యూనియన్‌కు చెందిన కార్మికులు కలియబడి కొట్టగా, ఆ అధికారి తరఫునపోటీ యూనియన్‌కు చెందిన కార్మికులువచ్చి వారిని అటకాయించారు. దానిఫలితంగా పెద్ద కొట్లాటజరిగి పోలీసుల జోక్యం కలిగించుకోక తప్పిందికాదు.

55 మంది మున్సిపల్ కార్మికుల అరెస్టు

బొంబాయి సమ్మె సందర్భంలో

బొంబాయి, జూన్ 17—

గడచిన 36 రోజులనుంచి బొంబాయి నగరంలో సాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంలో నేటిఉదయం పనిలోకి వెళ్ళనందుకుగాను 55 మంది వీధులూడ్చే పనివారిని పోలీసులు అరెస్టుచేశారు.

అక్కడ కూడ విధ్వంసక చర్యలు సాగింపబడుతున్నట్లు నేటి ఉదయం తెలిసింది. కొన్నిచోట్ల ముగ్గురు కొళ్ళాయిలను రాత్రివేళ సమ్మెదారులు పూడ్చివేసినట్లు చెబుతున్నారు. విధ్వంసక చర్యలు జరగకుండా మున్సిపల్ అధికారులు చాలాచోట్ల కాపలా ఏర్పాట్లు చేసినట్లుకూడా తెలుస్తున్నది.

చీరాల సమీపంలో రైలు ప్రయాణీకులకు ప్రమాదం

చీరాల, జూన్ 16—

మద్రాసుకు వెళుతున్న రైలులోనుంచి నలుగురు ప్రయాణీకులు చీరాల సమీపంలో ఈపురుపాలెం లెవెల్ క్రాసింగ్ వద్ద ప్రమాదవశాత్తు కింద పడిపోయినారు. నలుగురిలో [illegible] 20 ఏళ్ళలో వారు, ఒకరు మధ్య వయస్కుడు.

వెంటనే తోటి ప్రయాణీకులు చెయిను లాగ్యగా రైలు ఆగింది.

గాయపడ్డవారు చీరాల గవర్నమెంటు ఆసుపత్రిలో చేర్పబడ్డారు.

ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలినవి. వారికాళ్లు తీసివెయ్యవలసివచ్చింది. వారివద్దనుంచి స్థానిక సబ్ మేజిస్ట్రేటు వాఙ్మూలాన్ని తీసుకుని రికార్డు చేశారు.

తక్కినవారందరు కోలుకుంటున్నారు.



టిస్లా రేడియోలు

టెలిఫన్‌కిన్‌వారి క్రొత్త సెట్

ఈ క్రింద పేర్కొన్నవారిని మా సబ్ డిస్ట్రిబ్యూటర్లుగా నియమించినామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

కృష్ణా, తూర్పు-పశ్చిమ గోదావరి, విశాఖపట్నం: మెసర్స్: ఎం. వి. భద్రయ్య అండ్ బ్రదర్స్, గవర్నర్‌పేట - బెజవాడ.

గుంటూరు: మెసర్స్: ప్రభాత్ ఎలెక్ట్రిక్ స్టోర్సు, తెనాలి.

దక్షిణ ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: ఓరియంటల్ ట్రేడ్ అస్సైనర్స్.

14, లింగిచెట్టి స్ట్రీట్ - మదరాసు.

లేతులు, డ్రిల్లింగ్స్, వెల్డింగ్ మున్నగు యంత్రాలతో సర్వసౌకర్యాలు కలిగి, సక్రమంగా నిర్వహించబడుతున్న ఒక చిన్న ఇంజనీరింగ్ కంపెనీ అమ్మకానికి వున్నది. చెన్నపురి నడిబొడ్డులో ఈ కంపెనీ వుండడం విశేషం. వలయువారు: బాక్స్ నెం. 83 C/o "ఆంధ్రప్రభ", మద్రాసు 2 అని వ్రాయాలి.

నోటీసు

ది కరాచి మ్యూచువల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు, అజ్మీర్

1938 ఇన్సూరెన్స్ చట్టంలో 48 వ సెక్షన్‌ను అనుసరించి, కంపెనీ పాలసీ హోల్డర్ల నుంచి ముగ్గురు డైరెక్టర్లను ఎన్నుకోవడానికి 1949 సెప్టెంబర్ 17 వ తేదీ శనివారం మధ్యాహ్నం 3-30 గంటలకు అజ్మీర్‌లో నయాబజార్‌లోని (అమర్ శారదా బిల్డింగ్స్)లో కరాచీ మ్యూచుయల్ అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పాలసీ హోల్డర్ల మహాసభ జరుగగలదని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

క్రిందిపేరాలో పేర్కొనబడిన అర్హతలుకలిగి, డైరెక్టర్ పదవిని నిర్వహించడానికి సంసిద్ధులైన వ్యక్తులు తమ దరఖాస్తులను సమావేశాలానికి రెండునెలలు ముందుగా ఈ కార్యాలయానికి చేరేటట్లు రిజిస్టర్ పోస్టుద్వారా పంపవలసిందని కోరుతున్నాము. ఈ అభ్యర్థులందరూ తమపేర్లు, చిరునామాలు, పాలసీ నంబరు ఆయా పాలసీలపై ఇన్స్యూర్ చేయబడిన మొత్తం, ఈ దరఖాస్తులో వివరంగా పేర్కొనాలి. ఈ మొత్తాన్ని బట్టే అభ్యర్థిత్వానికి వారి అర్హత నిర్ణయించబడగలదు.

కరాచీ మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్, అజ్మీర్, జారీచేసిన: లైఫ్ అస్యూరెన్సు "ఎన్డౌనీ" పాలసీలుమినహా ఇతర పాలసీలను కలిగి వున్నవారందరూ మాత్రమే అభ్యర్థులుగా నిలబడడానికి అర్హులు. అయితే, ఆ పాలసీలపై వేయిరూపాయలకు తక్కువకాకుండా ఇన్స్యూరు చేయడమేకాకుండా, అవి ఎన్నిక తేదీకి ఒక ఏడాదినాటినుంచి అమలులో వుండాలి. అర్హతలు కలిగిన వారందరూ పాలసీహోల్డర్ల తరఫున అభ్యర్థులుగా నిలబడవచ్చును.

ఈ కంపెనీ జారీచేసిన లైఫ్ అస్యూరెన్స్ పాలసీలు గత ఆరుమాసాలుగా అమలులో వున్న వారందరూ ఈ డైరెక్టర్ల ఎన్నికలలో ఓటు చేయవచ్చును.

ఈ డైరెక్టర్ల ఎన్నికలలో పాల్గొనదలచిన ప్రతిపాలసీ హోల్డరు అడ్మిషన్ సర్టిఫికేట్‌కోసం కంపెనీకి దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తులు కంపెనీకి, ఎన్నికల తేదీకి రెండునెలలుముందుగా కంపెనీకి చేరాలి. పైన పేర్కొన్న అర్హతలు ఆ దరఖాస్తుదారుకు కలవని కంపెనీకి సంతృప్తి కలిగిన తరువాత సమావేశకాలానికి కనీసం ఒకనెలరోజులు ముందుగా అడ్మిషన్ సర్టిఫికేట్ జారీచేయబడగలదు.

ఇలాంటి సర్టిఫికేట్‌కోసం పోస్టుద్వారా దరఖాస్తు చేస్తే పాలసీహోల్డరు చిరునామాకుమాత్రమే పంపబడగలదు. ఒకవేళ స్వయంగా దరఖాస్తుచేస్తే తన పాలసీని చూపించిన తరువాతనే ఇవ్వబడు. ఈ అడ్మిషన్ సర్టిఫికేట్‌ను ఇంకొకరిపేర బదిలీ చెయ్యడానికి లేదు.

డైరెక్టర్ల ఎన్నికలకు ఓట్లను సమావేశ కాలములో స్వయంగా కాని, ప్రాక్సీద్వారా కాని వేయవచ్చును. ప్రాక్సీని నియమించే పత్రం, 1939 ఇన్సూరెన్స్ రూల్సుకు అనుబంధంగా పేర్కొనబడ్డ, 4-ఎ ఫారంలో వ్రాసి పంపాలి. ఈ ఫారాలు కావాలంటే కంపెనీకి వ్రాసి తెప్పించుకోవచ్చు. ఇలాంటి ప్రాక్సీలన్నింటిని సమావేశ కాలానికి ఒకనెల రోజులు ముందుగానే పైన పేర్కొనబడ్డ కార్యాలయంలో అందజేయాలి.

అజ్మీర్. 27 మే. 1949 } సం॥ యల్. వి. సూజాన్, మేనేజింగ్ డైరెక్టర్.

కెయిరో, టెహరాన్‌లతో కరాచీకి వైర్‌లెస్ సంబంధం

కరాచి, జూన్ 16— కెయిరో, టెహరాన్ నగరాలలో కరాచికి సరాసరి వైర్‌లెస్ సంబంధాలు నెలకొల్పబడగలవని అధికారవర్గాలద్వారా నేడు తెలిసింది.

ఇంతవరకు కరాచీనుంచి మధ్యప్రాచ్య రాజ్యాలకు పంపబడే వార్తలన్నీ లండన్ మీదుగా పంపబడుతున్నవి.

ఈ నెలాఖరులోగా కరాచీనుంచి ఢాకాకు రేడియో టెలిఫోన్ మార్గం ఏర్పాటు చేయబడగలదనికూడా తెలుస్తున్నది.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జూన్ 18, శనివారం

ఉత్సవ విగ్రహం

బావోడైని గద్దె నెక్కించడానికి ఫ్రెంచివారు పట్టుదల చూపడంలో ఆశ్చర్యం లేదు. ఉత్సవ విగ్రహం దొరకడం ఏ ఇంపీరియలిస్టులకైనా బ్రహ్మానందమే. ఆ విగ్రహాన్ని చాటు చేసుకుని తాము ఏ ఆటలైనా ఆడవచ్చు. అన్ని కఠిన శాసనాలను దానిపేర ప్రకటించవచ్చు: అన్ని నిరంకుశ చర్యలను దానిపేర సాగించవచ్చు: అన్ని అన్యాయాలను దానికే అంటగట్టవచ్చు. ఇందువల్ల తమకు లోకనింద తప్పుతుంది. కాగా, తాము సాధించగోరుతున్న స్వార్థాల కేమీ భంగం రాదు.

వియత్‌నామ్ గద్దెపై బావోడైని కూర్చోబెట్టాలని ఫ్రెంచివారు పట్టుదల చూపడం ఎంత మాత్రం ఆశ్చర్యంకాదుగాని, ఉత్సవ విగ్రహం కావడానికి ఈ మాజీ అన్నాం చక్రవర్తి సమ్మతించడమే మహాశ్చర్యం.

అయితే, ఏమాట కామాట ఫ్రెంచివారు పెట్టిన ప్రలోభాలను బావోడై కొంతకాలంపాటు ప్రతిఘటించాడు. అన్నాంపై నామమాత్రపు పరిపాలనాధికారాన్ని వదులుకొని, ప్రవాసంలోకి వెళ్లినినాటినుంచీ ఆయనను మొత్తం వియత్‌నామ్‌కు ఉత్సవ విగ్రహాన్ని చేయాలని ఫ్రెంచివారు కుయత్నాలు చేస్తూనే వచ్చారు. ఆదిలో ఈ కుయత్నాలకు ఆయన లొంగలేదు. "డాక్టర్ హో ఛి మిన్ వియత్‌నమీస్ ప్రజానాయకుడు. ఆయనతోనే మీరు వ్యవహరించాలి" అని ఆయన చెప్పడంకూడా జరిగింది.

ఈ విజ్ఞతను బావోడై చివరివరకు నిలుపుకొనలేకపోవడమే శోచనీయం. రాజ్యాధికారాన్ని వాస్తవంగా అనుభవించకపోయినా, రాజాడంబరానికి అలవాటుపడిన ప్రాణం. అందువల్లనే కాబోలు తుదివరకు ఫ్రెంచివారి ప్రలోభాలను ప్రతిఘటించడంలో కృతకృత్యుడు కాలేకపోయాడు.

పేరు కిప్పుడు బావోడై స్వపరిపాలక వియత్‌నామ్ రాజ్యానికి అధిపతి. కాని, నిజానికి తన రాజప్రాసాదంలో బందీ. తన ప్రజల జుగుప్సనుంచి, వారి క్రోధంనుంచి తన ప్రాణాలను కాపాడుకోడానికి తాను ఫ్రెంచి సైనికదళాలను కాపుదల పెట్టుకొనవలసినవాడే. మొన్న తాను సైగాన్‌లో అడుగుపెట్టిన సందర్భంలో తన రక్షణకోసం ఫ్రెంచి సైన్యాలు వీథులవెంట బారులు తీరవలసివచ్చింది కూడా.

ఈ హైన్యస్థితికి లోబడనే రాదుగాని, ఒకసారి ఇది జరిగిన తర్వాత మరి ఎంతటి దైన్యానికైనా ఒడిగట్టడంలో సంకోచం విలుప్తమై తీరుతుంది. బావోడై విషయంలో కూడా ఇంతే జరిగింది. మొన్నను గద్దె ఎక్కుతూ, వియత్‌నమీస్ ప్రజలకు ఆయన ఏవేవో పెద్ద పెద్ద వాగ్దానాలు చేశాడు. తమ దేశంలో వ్యవసాయాన్ని, పరిశ్రమలను, వాణిజ్యాన్ని అభివృద్ధి చేయడానికి తాను ప్రయత్నించగలడట. "ప్రతి కూలీకి ఒక ఇల్లు, ప్రతి రైతుకు కొంత పొలం" సాధించడమే తన లక్ష్యమట.

ఈ వెర్రి మొర్రి వాగ్దానాలు వియత్‌నమీస్ ప్రజలను మోసగించలేవు. తమను, తమదేశాన్ని బావోడై ఫ్రాన్సుకు అమ్మివేయగోరుతున్నాడని వారికి తెలుసు. ఫ్రెంచివారితో ఒడంబడికద్వారా బావోడై తమకు తెచ్చింది "నేతిబీరకాయ స్వాతంత్ర్యం"అని వారికి తెలుసు. తమ విదేశ వ్యవహారాలపై ఫ్రెంచివారు కంట్రోల్ మిగుల్చుకున్నారని వారికి తెలుసు. తమ దేశంనుంచి ఫ్రెంచి సేనలు తొలగపోవడంలేదని వారికి తెలుసు. అందువల్ల హో ఛి మిన్ నాయకత్వాన సంపూర్ణ స్వాతంత్ర్య సంసిద్ధివరకు వారి జాతీయ సమరం నిలవబోదు.

బావోడై దేశాన్ని అమ్మజూపుతున్నాడుగాని, చివరికి జరిగేది స్వదేశచరిత్రలో "మహాద్రోహి"గా తన పేరును శాశ్వతంగా నమోదు చేయించుకొనడమే.

ముస్లిం రాజ్యాల లక్ష్య విశిష్టత

సర్ జఫ్రుల్లా ఖాన్

కరాచి, జూన్ 16— "ముస్లిం ప్రపంచ శ్రేయస్సుదృష్ట్యా, సకల మానవాభ్యుదయం దృష్ట్యా స్వీయ ప్రయోజనాలను, వ్యక్తిగత లాభాలను కొంతవరకు పరిత్యజించడానికి ముస్లిం రాజ్యాలన్నీ సంసిద్ధమైన"వని నేటి రాత్రి యిక్కడ జరిగిన విందులో పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ వెల్లడించాడు.

సౌదీ అరేబియా రాయబారి ఎల్. సయ్యద్ అబ్దుల్ హమీద్ ఎల్. ఖతీబ్ నేటిరాత్రి పాకిస్థాన్ విదేశాంగమంత్రికి విందుచేశాడు.

ప్రపంచంలోని ఏ ఒక్క రాజ్యంపట్లనైనా ఎలాంటి వైమనస్యభావం లేకుండా పారతంత్ర్య పీడితరాజ్యాలకు బాసటగా నిలిచి, వాటి అభ్యుదయానికి కృషిచేయడమే మిత్రరాజ్య సమితిలో పాకిస్థాన్ విధానమనికూడా ఈ సందర్భంలో సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ అన్నాడు.

మిత్రరాజ్య సమితి అవతరించి చాలా స్వల్పకాలమే అయినప్పటికీ ఇంతవరకు దాని చరిత్రను పరికించినట్లయితే, ఎలాంటి విభేదాలులేకుండా అనేక రాజ్యాలు పరస్పర సహకారంతో కృషి చేయగలవని అనుకోవడం కేవలం విశ్వాసమని స్పష్టం కాగలదని కూడా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి అన్నాడు.

సర్ జఫ్రుల్లాఖాన్‌కు స్వాగతమిస్తూ, ధర్మరక్షణకు, సత్యవిజయానికి తోడ్పడడానికి మిత్రరాజ్యసమితితో సభ్యత్వం కలిగివున్న దేశాలతో ముస్లిం రాజ్యాలు సహకరిస్తున్నవని సౌదీ అరేబియా రాయబారి అన్నాడు.

అంతర్జాతీయ మానవ స్వత్వాల ప్రణాళిక

రష్యా, ఆస్ట్రేలియాదేశాల ప్రతిపాదనలకు ఇండియా అనంగీకారం

లేక్‌సక్సెస్, జూన్ 18— అంతర్జాతీయ మానవ స్వత్వాల ప్రణాళికకు రష్యా, ఆస్ట్రేలియా దేశాలు ప్రతిపాదించిన విధులు కూడా చేర్చబడితే దానిపై ఇండియా సంతకం పెట్టడం జరగదని తెలియజేయబడినది.

ఆకలివలనకానీ, అతి శ్రమవలనకాని మరణానికి గురికాకుండా ప్రతివానికి తన వృత్తిని ఎంచుకుని పనిచేసుకునే హక్కులను ప్రభుత్వాలు హామీయివ్వాలని సోవియెట్ రష్యా ప్రతిపాదించింది.

సాధారణంగా ఒక దేశంలో నివసించే ప్రతి మానవునికి అతనికి ఉపయోగకరమైన పని చేసుకునే అవకాశాన్ని ఆయాప్రభుత్వాలు తనకు వీలైనంతవరకు కల్పించాలని ఆస్ట్రేలియా ప్రతిపాదనలో వున్నది.

సాధ్యమైనంత త్వరలో ఈ హక్కులను ఆదరణలో పెట్టాలని ఇండియా కోరుతున్నప్పటికీ వీటిని మానవస్వత్వాల ప్రణాళికలో చేర్చితే దానిని అంగీకరించడం సాధ్యంకాదని ఇండియా ప్రతినిధి శ్రీమతి హంసమెహతా ఉపసంఘానికి తెలియజేసింది. ఎన్నో సంవత్సరాలనుంచి ఇండియా సంపద కొల్లగొట్టబడినదని, అందుచేత ముందుగా ఇండియా ఆర్థికంగా బలపడవలసి వున్నదని ఆమె పేర్కొన్నది.

పనిచేసుకునే హక్కు ప్రతి మానవునికి కలదనే అంశాన్ని సూత్రప్రాయంగా ప్రపంచ దేశాలన్నీ ఆమోదించినవని, ఆర్థిక, సాంఘిక హక్కుల విషయం మరొక ప్రణాళికలో పేర్కొనబడాలని జినీవాలో నిశ్చయింపబడినదని ఆమె వివరించింది. ప్రస్తుత ప్రణాళిక కేవలం పౌర, రాజకీయ హక్కులను మాత్రమే సూచించడానికి వుద్దేశింపబడినందునకూడా రష్యా, ఆస్ట్రేలియా దేశాల ప్రతిపాదనలను వ్యతిరేకించవలసి వస్తున్నదని చెప్పింది.

మిత్రరాజ్యసమితి ఉద్యోగులపై కాల్పులు

ఉత్తరకొరియా సరిహద్దుమీదుగా

సియోల్, జూన్ 16— దక్షిణ కొరియా రాజధాని సియోల్‌కు ఈశాన్యంగా 45 మైళ్ళదూరంలోని చున్‌చోన్ దగ్గర కొరియన్ సైనిక స్థావరాలను, శరణార్థి శిబిరాలను పరిశీలిస్తున్న మిత్రరాజ్యసమితి పరిశీలక సంఘోద్యోగులపై, ఉత్తర కొరియా సరిహద్దు మీదుగా కాల్పులు జరిగినవని ఆ సంఘంలోని ఆస్ట్రేలియన్ ప్రతినిధి మిస్టర్ ఆర్థర్ జేమిసన్ నేడు అన్నాడు.

మిత్రరాజ్యసమితి ఉద్యోగులతోపాటు ఇండియా వాస్తవ్యుడు శ్రీ అనూప్‌సింగ్ కూడా వున్నాడట.

పత్రికలపై పన్ను

కేంద్ర ప్రభుత్వం జోక్యం కలిగించుకోవాలి

ఇండియన్, ఈస్టర్న్ న్యూస్‌పేపర్స్ సొసైటి అభ్యర్థన

బొంబాయి, జూన్ 18— పత్రికలలో ప్రకటనలపైన, పత్రికల అమ్మకంపైన పన్ను విధించడానికి పూనుకున్న రాష్ట్ర ప్రభుత్వాలకు, తమ పూనికను మానివేయవలసిందిగా సలహా యివ్వాలని ఇండియా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ, ఇండియన్ ఈస్టర్న్ న్యూస్‌పేపర్స్ సొసైటి నేడిక్కడ అత్యవసర సమావేశం జరిపిన సందర్భంలో తీర్మానించింది.

ఈ అత్యవసర సమావేశం తాజ్‌మహాల్ హోటల్‌లో జరిగింది. సొసైటి అధ్యక్షుడు శ్రీ దేశబంధుగుప్త ఈ సమావేశానికి అధ్యక్షత వహించాడు. శ్రీ కస్తూరి శ్రీనివాసన్, శ్రీ ఎమ్.ఎన్.ఛాయా, మిస్టర్ డబ్ల్యు. జె. టి. వార్కర్, శ్రీ తుషారకాంతిఘోష్, శ్రీ రామనాథ్ గోయంకా, శ్రీ ఎ. డి. మణి, శ్రీ ఎస్. సదానంద్, శ్రీ ఎస్. దాస్ గుప్త, మిస్టర్ ఎఫ్. టి. కొల్టన్, శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్, శ్రీ నిర్మల్ ఘోష్, శ్రీ బి. శివరావ్, శ్రీ అఠవలే (కార్యదర్శి) పాల్గొన్నారు.

పత్రికల ప్రకటనలపై విధించదలచుకొన్న పన్నును మానివేయాలనే పత్రికలవారి కోరికలను బొంబాయి, మద్రాసు ప్రభుత్వాలు నిరాకరించినందువల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించినమీదట క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది;

"పత్రికలలో ప్రకటనలపై విధించనున్న పన్నును మానివేయాలని చేసిన అభ్యర్థనలకు బొంబాయి ప్రభుత్వం ఆర్థికశాఖపంపిన సమాధానానికి ఇండియన్, ఈస్టర్న్ న్యూస్‌పేపర్స్ సొసైటి కార్యనిర్వాహకవర్గం చాలా ఆందోళన చెందుతున్నది. మద్రాసు ప్రభుత్వం, ఎన్నిసార్లు మొరపెట్టినా చెవిని బెట్టి, పత్రికల అమ్మకంపై ఇదివరకే పన్ను విధించింది. దీనికి తోడు, పత్రికలలో ప్రకటనలపై మాటికి 10 వంతులప్రకారం పన్ను విధిస్తున్నది.

"తక్కిన రాష్ట్ర ప్రభుత్వాలుకూడా, వీని అడుగుజాడలలో నడవవచ్చునని ఈ కార్యవర్గం భీతిల్లుతున్నది. ఈ విషయాన్ని యావద్భారత దృష్టితో పరిశీలించి పరిష్కరించకపోతే పత్రికల శ్రేయస్సుకు, తద్వారా ప్రజల శ్రేయస్సుకు కూడా హానికలుగగలదని పైరెండు రాష్ట్రాల ప్రభుత్వాల చర్యలవల్ల స్పష్టం అవుతున్నది: కాగా, ఇతర దేశాలలోని పత్రికల పరిస్థితి దృష్ట్యా భారతదేశపత్రికల పరిస్థితిని పరిశీలించి, ఇక్కడి పత్రికలు ప్రజాసేవలో తమ కర్తవ్యతలను, విధులను సర్వవిధాలా నిర్వహించడంలో తగుసహాయ సౌకర్యాలు కల్పించవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని అర్థించాలని ఈ కార్యనిర్వాహకవర్గం అభిప్రాయపడుతున్నది.

"ఇతర దేశాలలో పత్రికలలోని ప్రకటనలపైన, అమ్మకంపైన పన్ను విధించకపోవడం మాత్రమేకాక, న్యూస్ ప్రింట్, యంత్రసామగ్రి మున్నగునవి పత్రికలు దిగుమతి చేసుకున్నప్పుడు కూడా పన్నులు లేవనే విషయాన్ని ప్రభుత్వానికి ఈ సందర్భంలో తెలియపరచడం తన విధిగా ఈ కార్యనిర్వాహకవర్గం భావిస్తున్నది. ప్రజాస్వామ్య దేశాలలో పత్రికలసేవ అత్యంతావశ్యకమనే వాస్తవాన్ని అక్కడి ప్రభుత్వాలు గుర్తించినందువల్లనే పైన పేర్కొన్న విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఈలాంటి విధానాన్నే ఇండియా ప్రభుత్వంకూడా, పత్రికలకు తంతి, తపాలా, రవాణా యేర్పాట్ల విషయంలో కూడా మాపుతున్నది.

"వయోజన నియోజనాధికార సార్థక్యం కోసం, ప్రజాసామాన్య విద్యాప్రచారానికి కోసం సర్వతోముఖ కృషి జరుగవలసిన ఈ పరిస్థితిలో ప్రకటనలపై పన్ను విధించడం, ప్రజాసామాన్య ప్రబోధానికి ముఖ్యమైన పత్రికల అభివృద్ధికి హానికరమని ఈ కార్యనిర్వాహకవర్గం అభిప్రాయపడుతున్నది. ఈ కారణాలనుబట్టి పత్రికలలో ప్రకటనలపై పన్నును, పత్రికల అమ్మకం పన్నును మానివేయవలసిందని, జాతి సంక్షేమం దృష్ట్యా, పత్రికల సక్రమ స్వాతంత్ర్యాభివృద్ధి దృష్ట్యా; ఇండియా ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాయిచ్చే పక్షంలో ఎంతో సహాయం కాగలదు.

"ఇంతేకాక పత్రికల నిర్వహణ వ్యయం కూడా ఇప్పుడు మితిమీరి పోవడమూ, ప్రధానమైన రాబడిని కల్పించే ప్రకటనలు క్రమంగా తగ్గిపోవడమూ కనిపిస్తున్నది. ఇలాంటప్పుడు ప్రకటనలపై పన్ను వేయడంవల్ల కొన్ని పత్రికల అస్తిత్వానికే భంగం కలుగగలదు.

"ఈ కారణం దృష్ట్యా బొంబాయిలో ఆమోదించిన చట్టాన్ని అమలు జరపరాదని, మద్రాసులో తలపెట్టిన బిల్లును ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాలను ఈ కార్య నిర్వాహకవర్గం కోరుతున్నది. పత్రికలు జాతి శ్రేయస్సుకు—తగినంత త్యాగంతో—సేవచేశాయని ప్రభుత్వం గుర్తించాలని కూడా ఈ కార్యనిర్వాహకవర్గం కోరుతున్నది.

"ఇండియా ప్రభుత్వం ఈ విషయంలో తగు సహాయం చేయగలదనే ఆశతో, పరిస్థితిని సింహావలోకనంచేసి, పత్రికల ప్రయోజనాల సంరక్షణకు తీసుకోవలసిన తగు చర్యలనుగురించి ఆలోచించడానికి, ప్రపంచంలో ఏ మూలా లేని ఈలాటి పన్నును విధించడంవల్ల పత్రికలకు ఎంతటి అన్యాయం జరిగిందీ పత్రికల స్వాతంత్ర్యానికి ఎంతటి భంగం కలిగిందీ ప్రభుత్వానికి నచ్చచెప్పడంకోసం ఇండియన్, ఈస్టర్న్ న్యూస్‌పేపర్స్ సొసైటీవారు అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ స్థాయి సంఘ సభ్యులూ, వచ్చే ఆగస్టునెలలో ఢిల్లీలో సంయుక్త సమావేశం జరపాలని ఈ కార్యనిర్వాహకవర్గం అభిప్రాయపడుతున్నది."

ఈ తీర్మానాన్ని శ్రీ తుషారకాంతిఘోష ప్రతిపాదించగా, శ్రీ ఎ. డి. మణి బలపరిచాడు.

మద్రాసు అసెంబ్లీ

మోటారు బండ్లపై పన్ను హెచ్చింపు: బిల్లును సెలక్టు కమిటీకి పంపించడానికి నిర్ణయం

మద్రాసు, జూన్ 16— మద్రాసు అసెంబ్లీ నేటి మధ్యాహ్నం స్పీకర్ శ్రీ జె. శివషణ్ముగం పిళ్ళె అధ్యక్షతను సమావేశమైనప్పుడు మోటారు బండ్లపై పన్నుచట్టం సవరణ బిల్లుపై తిరిగి చర్చ జరిగింది.

నిన్న అసెంబ్లీ సమావేశం ముగిసేసరికి ప్రసంగం పూర్తికాని మహమ్మద్ రఫీవుద్దీన్ అన్సారీ తిరిగి ప్రసంగిస్తూ చిన్న చిన్న యజమానులు, ఈ క్రొత్త బరువును భరించలేక రంగంనుంచి వైదొలగవలసి వస్తుందని, అందువల్ల మొత్తం పరిశ్రమ అంతా ధనవంతులైన వారి చేతిక్కగలదని, అందువల్ల బస్సు యజమానులు ఆశపైన కావా అడిగినందవరకు రేట్లు పెంచడానికి అనుమతించవలసిందని సూచించాడు.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డిగారు ప్రసంగిస్తూ క్రొత్తపన్నులను బలపరచారు. అయితే ఇందువల్ల వచ్చే ఆదనపు ఆదాయాన్ని రోడ్ల రవాణా సౌకర్యాలను అభివృద్ధి చెయ్యడానికి ఉపయోగించాలని సూచించారు. స్వంత కార్లపైకూడా పన్ను విధించవలసిందని ఆయన సూచించారు.

మిస్టర్ మాహిన్ స్కాండ్ క్రొత్త పన్నులను వ్యతిరేకిస్తూ ప్రసంగించాడు.

శ్రీ ఆర్. వి. స్వామినాధన్ ప్రసంగిస్తూ క్రొత్తగా ఇండియన్ యూనియన్‌లోచేరిన పుదుక్కోటలో బస్ యజమానులకు ప్రత్యేకంగా సౌకర్యాలు కలిగించవలసిందని కోరాడు. ఈ సూచననుగురించి సెలెక్టు కమిటీ జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నదనికూడా ఆయన సూచించాడు.

శ్రీ యం. పట్టాభి రామయ్యగారు ప్రసంగిస్తూ ఈ ప్రతిపాదనలను విరమించుకోవలసిందని విజ్ఞప్తిచేశారు.

మిస్టర్ మహమ్మద్ ఇబ్రహీం ప్రసంగిస్తూ ఇందువల్ల వచ్చే ఆదాయాన్ని రోడ్ల మరమ్మతుకు ఉపయోగించడం మంచిదని సూచించాడు.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రసంగిస్తూ నెల్లూరులోను, ఇతర ప్రాంతాలలోను బస్సు ప్రయాణీకులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ విధంగా పన్ను విధించబోయే ముందు ప్రభుత్వం యజమానుల ఆదాయవ్యయాలనుకూడా బాగా పరిశీలించవలసిందని ఆయన అన్నారు. ఇంక ఈవిధంగా పరోక్షపు పన్నులకు స్వస్తిచెప్పి ధనికులపై ప్రత్యక్షంగా పన్నులు విధించవలసిన తరుణంవచ్చిందని ఆయన సూచించారు.

శ్రీ ఎ. కామేశ్వరరావుగారు ప్రసంగిస్తూ క్రొత్త పన్నుల ప్రతిపాదనలను ఉపసంహరించుకోవలసిందని, కాంగ్రెసు పేరిట ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ కామేశ్వరరావుగారు ప్రసంగిస్తూ వుండగా శ్రీ పి. కందస్వామిపిళ్లై లేచి తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి సభ్యులకు హక్కులేదని అడ్డు తగిలాడు.

శ్రీ కందస్వామిపిళ్లై ఈ క్రొత్త పన్నుల ప్రతిపాదనలను బలపరచాడు.

శ్రీ కె. లింగరాజుగారు ఈ ప్రతిపాదనలను విమర్శిస్తూ, బస్సులలో నిలబడి ప్రయాణం చేయడాన్ని, కనీసం జిల్లాలలో అయిన రద్దు చేయాలని వాదించారు.

శ్రీ కోటిరెడ్డిగారు క్రొత్త పన్నుల ప్రతిపాదనలను బలపరిచారు.

చర్చకు జవాబు

చర్చకు ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానం చెబుతూ ఈ సవరణబిల్లుపై జరిగిన చర్చలో ఇరవైఇద్దరు సభ్యులు పాల్గొన్నారని, మామూలుగా ఈ మాత్రంపనికి సెలెక్టుకమిటీదాకా పోనవసరం లేదని అన్నారు.

ఈ ప్రతిపాదనలను గురించి సభ్యులలో అభిప్రాయభేదాలు ప్రబలడం చాలా చిత్రంగా వున్నదని గోపాలరెడ్డిగారు అన్నారు.

ఆయన ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నారు:

"ఈ సమస్యనంతను సెలెక్టు కమిటీ జాగ్రత్తగా పరిశీలించి నిజ పరిస్థితిని తెలుసుకోవలసి వున్నది. కార్పొరేషన్, పాఠశాలలు, ఆస్పత్రులవంటి ప్రజాహితకాలు నిర్వహించే బస్సులు, లారీలు వీటన్నింటిపైన కూడా పన్ను విధించాలో అక్కరలేదో సెలెక్టు కమిటీ నిర్ణయించవలసివున్నది.

పుదుక్కోట సంస్థానం సమస్య ప్రత్యేకమైనది. అది మామూలుగా మన రాష్ట్రంలో లీనమై ఉంటుంది. అయితే అక్కడ ప్రస్తుతం 148 బస్సులువున్నాయి. ఇదివరలో ఆ సంస్థానంలో పన్నులు తక్కువగా వుండడంచేతకాబోలు అక్కడ వీటి వాడకం ఎక్కువైంది. ఇప్పుడు మద్రాసులో కలిపివేసిన తరువాత సగానికి పన్నులు పెంచడంతో ఆ యజమానులు బస్సు నడిపెట్టుకోలేక కొంత ఇబ్బందిపడుతూవున్నారు. ఈ పన్ను కూడా విధిస్తే అక్కడ చాలమంది గిట్టీగా దెబ్బతినక తప్పదనిపిస్తున్నది. కాగా ఈ సంగతిని కూడా సెలెక్టుకమిటీ పరిష్కరించవలసివున్నది:

అలాగే మలబారులో బస్‌యజమానులు ఇటు మద్రాసు ప్రభుత్వానికి అటు కొచ్చిన్ ప్రభుత్వానికీ కూడా పన్నులు చెల్లించవలసివస్తున్నది. ఇప్పుడు ఈ ఆసనం పన్నునుకూడా వీరు చెల్లించగలరా? అన్న సంగతినికూడా సెలెక్టు కమిటీ ఆలోచించాలి.

ఇప్పటి పరిస్థితులలో ఆసనం ఆదాయంకోసం క్రొత్తపన్ను ఏది విధించినా, పేదవారి పేరుతో సభ్యులు దానిని ప్రతిఘటించడం మామూలైపోతున్నది. అసలు ఏ పన్నులను అయినా విధించడం రాష్ట్ర ప్రభుత్వానికి సాధ్యమేనా అని ఆశ్చర్యం కలుగుతున్నది.

ఇంతవరకు నేను ప్రతిపాదించిన సినిమాలపై పన్ను, హోటల్సుపైన, వ్యాపారపు పంటలపైన అమ్మకంపన్ను, మోటారుబండ్లపై హెచ్చుపన్ను, వార్తాపత్రికలలో అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను వగైరా క్రొత్తపన్నులు ఏవీ సామాన్య మానవుని ఏవిధంగానూ బాధించవనే నావిశ్వాసం..

అసలు ధనికులపై మాత్రమే పన్ను వేయాలని నా అభిమతం. దీనికి అనుగుణంగా, నాలుగైదు లక్షలుపెట్టి సినిమా ప్రదర్శన శాలల నిర్మించిన ధనికులపై పన్ను విధించదలచుకున్నప్పుడు, "పేదవాడి" పేరుతో సభ్యులు దీనిని ప్రతిఘటించడం ప్రారంభించారు. అలాగే కాఫీ హోటళ్ళుపైన, వ్యాపారపు పంటలపైన పన్ను విధించదలచుకున్నప్పుడుకూడ "పేదవారి" పేరుతో సభ్యులు ప్రతిఘటిస్తున్నారు. మోటారు బండ్లపై పన్ను విధించడానికి ఇదే అభ్యంతరం. నిజానికి నిరుపేదలని చెప్పదగిన మారుమూల గ్రామాలలో వ్యవసాయకూలీలకు మోటారుబండ్లపై పన్ను విధించడంవల్ల కలగబోయే నష్టం ఏమిటి?

నిజానికి ఇందువల్ల దెబ్బతగిలేది పేదలకు కాదు. మధ్యతరగతివారికి మాత్రమే.

అసలు మోటారుబండ్లపై బస్సులపై హెచ్చు పన్ను విధించే ప్రతిపాదనలు చాలా కాలం క్రితమే ప్రజలకు తెలియపరచబడ్డాయి.

ఈ పన్నువల్ల మోటారు రవాణా పరిశ్రమ ధ్వంసమైపోదు సరికదా, ఎక్కువబస్సులు నడపడానికి ప్రజలకు ఇతోధిక ప్రోత్సాహం లభించగలదుకూడా.

జిల్లాలలో బస్సు రేట్లను హెచ్చించడాన్ని గురించి ట్రాన్స్‌పోర్టు సలహాసంఘం జాగ్రత్తగా దర్శించింది. ప్రభుత్వం ఆర్థిక సలహాదారుకూడా పరిస్థితులన్నింటిని స్వయంగా పరిశీలించి, తన సలహాలను అందచేశాడు.

పెట్రోలు సరఫరా పరిస్థితి కొంతవరకు చక్కబడినదని చెప్పడానికి నాకు సంతోషంగా వున్నది. కాని రేషనింగ్‌ను వెంటనే రద్దుచెయ్యడానికిలేదు. లారీలు వగైరా మోటార్లకు సైతం పెట్రోలు విరివిగా లభించే ఏర్పాటును ప్రభుత్వం చేయగలదు. మొదట్లో టాక్సీల దగ్గరనుంచే ఎక్కువపన్ను వసూలు చేయాలని భావించడంతో వ్యక్తులు ఉపయోగించే వాటిపై పన్ను విధించకూడదని ప్రభుత్వం భావించింది. ఇప్పుడు వీటిపైకూడా పన్ను విధించాలని, సెలెక్టు కమిటీ భావించేటట్లయితే అందుకు నాకు అభ్యంతరంలేదు.

ఆయా రహదారుల వెంట బస్సులను నడపడానికి ఇష్టంలేకపోతే ఆ పర్మిట్లను ప్రభుత్వానికి వాపసుచేస్తూ మరొకరికి ఇవ్వబడగలవని, వ్యక్తులు తమలో తాము చేసుకునే ఏర్పాట్లు చెల్లనేరవని ప్రభుత్వం రీజినల్ ట్రాన్స్‌పోర్టు అధికారులకు ఉత్తరువులుజారీచేసింది.

"మోనాపలీ" పద్ధతికి ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకం. ఏ ప్రాంతంలోనూ ఏ ఒక్కరికి, "మోనాపలీ" ఇవ్వడం ప్రభుత్వం అభిమతం కాదు.

ఇకముందునుంచి లైసెన్సులు ఇచ్చే పద్ధతిని పూర్తిగా అదుపు చెయ్యదలచుకున్నాము. ఇప్పుడు రీజినల్ ట్రాన్స్‌పోర్టు అధికారులే లైసెన్సులు ఇస్తూవుండేవారు. ఇందుకు సంబంధించిన అన్ని అధికారాలూ వారికే ఉండేవి. వారి ఉత్తరువులపై కేంద్ర రోడ్ ట్రాఫిక్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవాలి. ఇకముందునుంచి ఇష్టం వచ్చినట్టుగా లారీలు, బస్సులకు పర్మిట్లు ఇవ్వకుండా చూడదలచుకున్నాము. ఇకనుంచి ఈ పద్ధతిలో మార్పులు ప్రవేశపెట్టనున్నాము. ముందుగా అన్ని దరఖాస్తులు సెంట్రల్ రోడ్డు ట్రాఫిక్ బోర్డుకే వస్తాయి. వారు ఆమోదించిన తరువాతనే ఆర్. టి. ఎ. లకు అవి పంపబడుతాయి, అంటే ఇకముందునుంచి లైసెన్సులు, వగైరాలు ఇచ్చేటప్పుడు కేంద్ర సంస్థ యాజమాన్యం వుండగలదన్నమాట.

ప్రస్తుతం మన రాజధానిలో 9000 లారీలు వున్నాయి. వీటి సంఖ్య ఇంకా పెరగకుండ మనం తగు జాగ్రత్త తీసుకోవాలి."

అంతట ఈబిల్లును సెలక్టు కమిటీ పరిశీలనకు పంపాలన్న ఆర్థికమంత్రి ప్రతిపాదనకు అసెంబ్లీ ఆమోదించింది.

ఈ సెలక్టు కమిటీకి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షులు. శ్రీ యన్. యస్. వరదాచారి, జి. కుమారస్వామి, కె. కోటిరెడ్డి, కె. రాజారామ్ నాయుడు, శ్రీమతి అమ్మన్న రాజా, ఈశ్వర, శ్రీ వి. యస్. శంకర సుబ్రహ్మణ్య మొదలియార్, పి. ఆర్. కందస్వామి గౌండర్, అబ్దుల్ హమీద్ ఖాన్, హెచ్. ఐ కార్మాక్, యం ఎ. ఈశ్వరన్, కె. బ్రహ్మానందరెడ్డి, అబ్దుల్‌ఖాదర్ జమాలీ, యం. ఎ. ఇబ్రహీం ఇందులో సభ్యులు.

అంతట అసెంబ్లీ సమావేశాన్ని సోమవారం (జూన్ 20) ఉదయం 11 గంటలకు స్పీకర్ వేశాడు.

ప్రధాని అట్లీతో మాక్డొనాల్డ్ చర్చలు

ఆగ్నేయ ఆసియా సందర్భంగా అతిముఖ్యమైనవి జరిగాయట

లండన్, జూన్ 16— ఆగ్నేయ ఆసియాలో బ్రిటిష్ కమిషనర్ జనరల్ నేటి వుదయం లండన్‌నుంచి విమానంలో సింగపూరుకు బయలు దేరాడు.

విమానం ఎక్కడానికి ముందు మాక్డొనాల్డ్ యిలా అన్నాడు.

ఆగ్నేయ ఆసియా వ్యవహారాలపై నాలుగు వారాలపాటు అతిముఖ్యమైన చర్చలను జరిపాను.

"నేను తుదిపక్షంలో ప్రధాని అట్లీతో ఈ మధ్యనే దూర ప్రాచ్యంనుంచి వచ్చిన రక్షణశాఖ మంత్రి అలెగ్జాండరుతో సంప్రతించాను. ప్రస్తుతం ఆగ్నేయ ఆసియా వ్యవహారాలపై ఇంకేమీ చెప్పజాలను."

చైనీస్ కమ్యూనిస్టులచే వాంగ్ప్యానదీ బంధన

ప్రభుత్వం యుద్ధనౌకలు సమీపంలోవున్నవనే వారంనాటి వార్తల ఫలితం

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 16— చైనా ప్రభుత్వం యుద్ధనౌకలు యాంగ్సీనదీ ముఖద్వారందగ్గర తిరుగుతున్నట్లు వారంరోజుల నాడు వార్తలు వచ్చినందున వాంగ్పూనదిలోకి ఎవరినౌకలు రాకుండా మూసి వెయ్యబడింది. షాంగ్‌హైవద్ద దక్షిణ భాగం సముద్రంలో ముందుగుండు గనులు వెయ్యబడ్డ వని కూడా పైవార్తలు తెల్పుతున్నవి.

ఉత్తర, మధ్య ప్రాంతాలనుంచి షాంగ్‌హైకు బొగ్గు, ఉప్పు, వంటనూనె విశేషంగా వస్తున్నదట.

కమ్యూనిస్టు ఆక్రమణలోని చైనానుంచి విరాటంగా బియ్యం సరఫరా అవుతున్నందున షాంగ్‌హై నగరంలో విపరీతంగా నిలవచెయ్యబడుతున్నవని పీపింగ్ రేడియో బ్రాడ్‌కాస్టును బట్టి తెల్పుతున్నది.

గత పదిరోజులలో షాంగ్‌హైలో 12000 టన్నుల బియ్యం మగ్రత్త చెయ్యబడ్డాయనీ, జూన్ నెలాఖరులోగా ఇంకా 40,000 టన్నుల బియ్యం రాగలవనీ పీపింగ్ బ్రాడ్‌కాస్ట్‌లో పేర్కొనబడింది.

హైనాన్‌లో కమ్యూనిస్టు సంచలనం

చైనా దక్షిణ కొసభాగంలోని దీవి

హాంగ్‌కాంగ్, జూన్ 15— జపానీస్, అమెరికన్ ఆయుధ సన్నద్ధులైన చైనీస్ కమ్యూనిస్టులు తమ బలుకుబడిని చైనా దక్షిణాగ్ర భాగంలోని హైనాన్ దీవిలో వ్యాప్తం చేస్తున్నట్లు తెలియవస్తున్నది.

చాలకాలంనుంచి చిన్న ఎత్తున చెదురుగా అంతర్యుద్ధం కొనసాగుతున్న ఈ 14,000 చతురపు మైళ్ళదీవిలో ఇటీవల సంఘర్షణలు జోరైనవట.

హాంగ్‌కాంగ్‌కు నైరుతి దిశను 300 మైళ్ళ దూరంలోగల ఈ హైనాన్ దీవిజనాభా 25,00,000.

ఫార్మోజాకు వచ్చే విదేశనౌకలు

కోమింటాంగ్ నిర్ణయంపై బ్రిటన్ ఆందోళన

లండన్, జూన్ 15— కమ్యూనిస్టు చైనాకు వెళుతూ మార్గంలో ఫార్మోజాలో ఆగే విదేశవాణిజ్య నౌకలకు "క్లియరెన్స్" ఇవ్వరాదోమని చైనీస్ ప్రభుత్వాధికారులు చేసిన ప్రకటనను బ్రిటన్ పరిశీలిస్తున్నదని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రతినిధి అన్నాడు.

దక్షిణాఫ్రికాలో బ్రిటిష్ పౌరస్వత్వం బిల్లు

పార్లమెంటులో మలి ఆమోదం

కేప్‌టౌన్, జూన్ 16— రెండురోజులపైనా చర్చ జరగకుండా దక్షిణాఫ్రికా పౌరస్వత్వం బిల్లు నిన్నరాత్రి పార్లమెంటులో మలి ఆమోదాన్ని పొందింది.

బిల్లుకు అనుకూలంగా 77 మంది, ప్రతికూలంగా 68 మంది వోటుచేశారు.

ఈ బిల్లు బ్రిటిష్ పౌరులకు పౌరస్వత్వాన్ని రద్దుచేస్తున్న కారణంచేత దేశమంతటా తీవ్రంగా అసమ్మతి తెల్పబడింది. వలసవచ్చే బ్రిటిష్ పౌరులు అయిదు సంవత్సరాలు దక్షిణాఫ్రికాలో వుంటేగాని దీనిప్రకారం పౌరస్వత్వం యివ్వబడదు.

కమ్యూనిస్టు నాయకునిపై మరికొన్ని నిర్బంధాలు

ప్రముఖ కమ్యూనిస్టునాయకుడు, ఆఫ్రికన్‌లకు పార్లమెంటులో ప్రాతినిధ్యంవహిస్తున్న ముగ్గురు యూనియన్ ప్రతినిధులలో ఒకడు అయిన శామ్ కహన్, మరికొన్ని ప్రాంతాలలో బహిరంగ సభలలో పాల్గొనరాదని న్యాయశాఖామంత్రి సి. ఆర్. స్వార్ట్ నిర్బంధాలు ప్రయోగించాడు.

వీటి ప్రకారం ఇకడు జోహాన్స్‌బర్గ్, రాండ్ ఫౌంటేన్, ప్రిటోరియా మున్నగు నగరాలలో ఉపన్యాసాలు చెయ్యరాదు.

కలకత్తాలో 50 మంది అరెస్టు

కలకత్తా, జూన్ 16— మధ్య కలకత్తాలోని ఎంటల్లీ, ధరంటోలా ప్రాంతాలలో పౌరులను హింసా చర్యలు జరపడానికి ప్రోత్సహించారనే కారణంగా నేడు 50 మంది అరెస్టు చేయబడ్డారు.

70 మంది కమ్యూనిస్టులు ఎంటల్లీలో సమావేశమై, పశ్చిమ బెంగాలు మంత్రులపై దౌర్జన్యం జరపాలని, సమీపంలోవున్న రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయాన్ని దగ్ధం చేయాలని ప్రోత్సహించారట.

అప్పుడే ప్రజలలో సంక్షోభణ అనివార్యంకాగా పోలీసులు 45 మందిని వెంటనే అరెస్టుచేశారనీ, తర్వాత ఐదుగురిని రాష్ట్రకాంగ్రెస్‌కమిటీ కార్యాలయం ఎదుట అరెస్టుచేశారని తెలుస్తున్నది. వీరు కూడా ప్రజలను రెచ్చగొట్టారట.

అలహాబాద్, జూన్ 16— యు. పి. లో ప్రాథమిక పాఠశాలల భవనాల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం 22,00,000 రూపాయలు మంజూరుచేసింది.

ప్రాథమిక విద్యాప్రచార సందర్భంగా వచ్చే జూలై నెలనాటికి రాష్ట్రమంతటా 12 000 ప్రాథమిక పాఠశాలలు నెలకొల్ప బడుతాయని తెలుస్తున్నది.

ఎన్నికల కమిషన్

పార్లమెంట్ చెయ్యగల శాసనం ప్రకారమే అధ్యక్షుని నియామకం

భారత రాజ్యాంగ పరిషత్తు తీర్మానం

న్యూఢిల్లీ, జూన్ 16—

రాజ్యాంగ పరిషత్తు నేటి సాయంత్రం తిరిగి సమావేశమైనప్పుడు ఎన్నికల కమిషన్‌ను గురించిన 289 వ సూత్రంపై ఉపయం నిలిపివుంచిన చర్చను తిరిగి కొనసాగించి, డాక్టర్ అంబేడ్కర్ సవరణలతో తీర్మానాన్ని ఆమోదించింది.

కొత్త సవరణ ప్రకారం చీఫ్ ఎన్నికల కమిషనర్‌ను, ఇతర కమిషనర్లను పార్లమెంటు చట్టానికి లోబడే ఇండియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నియమించాలి.

ఈ ఎన్నికల కమిషన్‌కు రాష్ట్ర, కేంద్ర శాసనసభల ఎన్నికలు యాపత్తు జరిపించడానికి సర్వాధికారాలు వుంటాయి. ఈ తీర్మానంపై చర్చ ముగించాలని నేటి ఉదయం సమావేశంలో అంగీకరింపబడినప్పటికీ సభ్యుల విన్నపాల దృష్ట్యా డాక్టర్ అంబేడ్కర్ కొత్త సవరణలు పెట్టదానిపై చర్చ సాయంత్రానికి వాయిదావేశారు. తర్వాత ఆంగ్లో-ఇండియనులకు, వెనుకబడిన జాతులకు సంబంధించిన కొన్ని సూత్రాలు ఆమోదింపబడినాయి.

శాసనసభల నిర్మాణం, ఎన్నికలు, నియోజకవర్గాల విభజనకు సంబంధించి పార్లమెంటుకు అధికారాలిస్తూ 290 వ సూత్రానికి డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణ ఆమోదింపబడినది.

రాష్ట్ర శాసనసభల ఎన్నిక విధులను పార్లమెంటు శాసించవచ్చుననే 291 వ సూత్రంకూడా ఎక్కువ చర్చలేకుండా ఆమోదించారు.

291 ఎ అనే కొత్తసూత్రాన్ని చేర్చాలన్న ప్రతిపాదనకూడా అంగీకరింపబడినది. దీనిప్రకారం నియోజకవర్గాల విభజనపై ఏ కోర్టులోను దావాచేయడానికి వీలుండదు. న్యాయంగా దాఖలు చేయబడిన ఎన్నికల పిటిషన్ లేకుండా ఎన్నిక సక్రమం కాదని ప్రశ్నించడానికి కూడా వీలులేదు.

అల్ప సంఖ్యాకులకు సంబంధించిన కొన్ని ప్రత్యేక విధులుగల 292, 293, 294, 295, 296 సూత్రాలపై చర్చ శ్రీ టి. టి. కృష్ణమాచారి సూచనపై నిలిపివుంచారు.

ఆంగ్లో-ఇండియన్‌లకు ప్రత్యేక సౌకర్యాలు

నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చిన పదేళ్ళవరకు లోగడమాదిరిగానే ఆంగ్లో-ఇండియన్‌లకు రైల్వే, కస్టమ్సు, పోస్టల్, టెలిగ్రాఫ్ శాఖలలో ఉద్యోగాలుయిస్తూవుండాలని పేర్కొన్న 297 వ సూత్రం ఆమోదింపబడినది. ఆంగ్లో-ఇండియన్ బాలురకు పదేళ్ళ విద్యావిషయంలో ప్రత్యేకసౌకర్యాలు కలిగించే 298 వ సూత్రం సవరణలు లేకుండానే ఆమోదింపబడినది.

క్రమంగా రెండేళ్ళ కొకసారి ఆంగ్లో-ఇండియనులకు ఇవ్వవలసిన ఉద్యోగాల శాతం తగ్గించబడుతూ వుంటుంది విద్యావిషయక విరాళాలు కూడా మూడేళ్ళ కొకసారి క్రమంగా తగ్గిస్తూ 10 ఏండ్ల నాటికి రద్దుచేస్తారు.

అల్ప సంఖ్యాకులకు సౌకర్యాలు కలిగించడానికి ప్రత్యేక ఉద్యోగులను నియమించాలనే 299 వ సూత్రంపై చర్చ అపుచేయబడినది.

వెనుకబడిన జాతుల అభివృద్ధి

రాజ్యాంగ విధానం అమలులోకి వచ్చిన పదేళ్ళలోగా షెడ్యూల్డు ప్రాంతాలు రాష్ట్రాలలో షెడ్యూల్డు కొండజాతుల పరిస్థితులను గురించి విచారించడానికి అధ్యక్షుడు ఒక కమిషన్‌ను నియమించాలని పేర్కొనే 300 వ సూత్రంసంస్థానాలకు కూడా వర్తించాలనే సవరణతో ఆమోదింపబడింది.

వెనుకబడిన జాతుల పరిస్థితులను అభివృద్ధి చేయడానికి కూడా కమిషన్‌కు అధికారం యివ్వాలని శ్రీ విబ్బన్‌లాల్ సక్సేనా కోరారు.

వెనుకబడిన జాతుల పరిస్థితులను విచారించడానికి ఒక సంఘాన్ని నియమించాలనే 301 ఎ సూత్రం కూడా డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన కొద్దిపాటి సవరణతో ఆమోదింపబడినది.

ఈ సంఘం విచారణ తర్వాత వెనుకబడిన జాతుల అభివృద్ధికి ఏయే చర్యలు తీసుకోవాలో సూచిస్తూ ఒక నివేదిక పంపాలి. సంఘం సూచనలపై తాను తీసుకున్న చర్యలను వివరిస్తూ అధ్యక్షుడు ఆ నివేదికను పార్లమెంటుకు సమర్పించాలి.

తర్వాత సమావేశం సాయంత్రం అయిదు గంటలకు వాయిదా పడినది.

నేటి సాయంత్రం రాజ్యాంగపరిషత్తు సమావేశంకాగానే ఎన్నికల కమిషన్‌ను గురించిన 289 వ సూత్రానికి డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించిన సవరణలపై వుదయం నిలిపివేసిన చర్చను తిరిగి కొనసాగించారు.

శ్రీ జస్వంత్‌రాయ్‌కపూర్ ప్రసంగిస్తూ ఉపాధ్యక్షుడ్ని ఎన్నుకునేది శాసనసభ్యులే కనక అతని ఎన్నికకైనాకూడా కమిషన్‌కు అధికారం వుండనక్కరలేదన్నారు.

అల్పసంఖ్యాకుల మతం, భాష, సంస్కృతులకు రక్షణలు కల్పించే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ ఏర్పరచడం బాగున్నదని సర్దార్ హుకుం సింగ్ అన్నారు. కాని అధికారమంతా కేంద్ర ప్రభుత్వంచేతిలో వున్నంత మాత్రాన ఈ రక్షణ లభిస్తుందా? అని ప్రశ్నించారు.

ముందు ముందు కేంద్రవ్యవహారాలుకూడా యిప్పటి మాదిరి సార్వత్రికలిగిన పెద్ద మనుషుల చేతిలో వుండకపోవచ్చునన్నారు. అందుచేత అన్ని అధికారాలు కేంద్రప్రభుత్వం చేతిలో పెట్టి రాష్ట్ర శాసనసభలను మున్సిపల్ కమిటీలుగా మార్చడం మంచిదికాదనే తన అభిప్రాయంగా చెప్పారు. ఏమైనా ఈ సూత్రాన్ని తాను ఆమోదిస్తున్నానని, ఎన్నికల కమిషన్‌లో అన్నిపార్టీలకు ప్రాతినిధ్యం వుండేలా చూడాలని ఆయన కోరారు.

శ్రీమతి అమ్మూస్వామినాథన్ తీర్మానాన్ని ప్రతిఘటించింది. ప్రజాస్వామిక సిద్ధాంతాలు ఆచరణలో పెట్టబడాలని కోరితే ఈ సూత్రం రద్దుకావాలని ఆమె చెప్పింది.

రాష్ట్రాలలోని ఎన్నికల కమిషనర్లను గవర్నర్ ఎందుకు నియమించకూడదో తనకు బోధపడటం లేదని శ్రీ హెచ్. వి. కామత్ అన్నారు. చీఫ్ కమిషనర్ దయా దాక్షిణ్యాలపై కమిషనర్ల ఉద్యోగ కాల పరిమితి ఆధారపడి వున్నందున వారు ఎల్లప్పుడు చీఫ్ కమిషనర్‌ను సంతోషపెట్టడానికే ప్రయత్నిస్తారని ఆయన పేర్కొన్నారు.

తుదపరి ఈ సూత్రంపై చర్చ ముగించాలని అంగీకరించబడి డాక్టర్ అంబేడ్కర్ సవరణలతో 289 వ సూత్రం ఆమోదింపబడినది, మిగతా సవరణలను త్రోసి వేశారు.

సమావేశం వాయిదా

రాజ్యాంగ పరిషత్తు సమావేశం ఇంతటితో విరమించి తిరిగి జూలై నెలలో అధ్యక్షుడు నిర్ణయించే తేదీన సమావేశం కావాలని శ్రీ సత్యనారాయణసిన్హా ప్రతిపాదించిన తీర్మానం సమ్మతితో ఆమోదింపబడినది.

జూలై 15 వ తేదీకి ముందుగా సమావేశం సాధ్యంకాదని డాక్టర్ రాజేంద్రప్రసాద్ వివరించారు. ఇంగ్లండుకు వెళ్ళనున్న ఇండియా ఆర్థిక మంత్రి జూలై మొదటివారంలో ఎప్పుడో తిరిగి వస్తారని, అందుచేత జూలై 15 వ తేదీలోగా ఆర్థిక వ్యవహారాలపై రాష్ట్రమంత్రుల సమావేశం పూర్తికావడం జరగదని చెప్పారు. మునుపటి సంఘంలను, ప్రభుత్వంతోను సంప్రతించి తేదీ నిర్ణయిస్తామన్నారు.

ఆగను 15 వ తేదీకి రాజ్యాంగ చట్టం రెండవ ప్రతివాదన పూర్తికావాలని, తర్వాత మూడవప్రతిపాదనకు కొంత వ్యవధి యివ్వాలని అన్నారు. ఏమైనా సెప్టెంబరు సమావేశంలో చర్చ పూర్తి అయి గాంధీజీ జన్మదినమైన అక్టోబరు 2 వ తేదీకి మూడవ ప్రతిపాదనకూడా పూర్తిగా ఆమోదింపబడుతుందనే డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆశించారు.

కార్యక్రమ సమీక్ష

నేటితో పూర్తిఅయిన రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో రెండు చరిత్ర ప్రాముఖ్యంగల తీర్మానాలు ఆమోదింపబడినాయి. అందులో ఒకటి కామన్‌వెల్తు ఒడంబడికను అంగీకరించడం; రెండవది, ప్రత్యేక నియోజకవర్గాలను రద్దు చేయడం.

ఈనాటి రాజ్యాంగ సూత్రాలపై చర్చకూడా చాలా త్వరితగతిని జరిగింది. మొత్తం 315 సూత్రాలు, మూడు షెడ్యూళ్లు ఆమోదింపబడవలసి వుండగా యిప్పటికి 229 సూత్రాలు ఆమోదింపబడినాయి. శాసనసభల నిర్మాణం, సుప్రీం కోర్టు, హైకోర్టుల అధికారాలు, ఆడిటర్ జనరల్ విధులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సంబంధాలు, ఆర్థికబిల్లులు, కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్మాణం వీటికి సంబంధించిన సూత్రాలు ఈ సమావేశంలో ఆమోదింపబడిన వాటిలో ప్రధానమైనవి.

వివాదాస్పదమై చర్చకు మిగిలివున్న విషయాలలో పౌరస్వత్వాలు, జాతీయభాష, యూనియన్ నామకరణం కేంద్ర-రాష్ట్రప్రభుత్వాలమధ్య ఆర్థిక సంబంధాలు, శాసనసభలకుచెందిన విషయాలపై తయారుచేయబడిన మూడుజాబితాలు, అధ్యక్షుడు, గవర్నర్లు తమవిధుల నిర్వహణలో పాటించవలసిన సలహాలు ముఖ్యమైనవి. ఆగస్టు 15 నాటికి వాటన్నిటిపైన చర్చ తప్పక పూర్తికాగలదనే యిప్పట భావిస్తున్నారు.

డచ్ ఎన్నికలలో కమ్యూనిస్టుల ఓటమి

హేగ్, జూన్ 17—

నేడు ప్రకటించబడిన మునిసిపల్ ఎన్నికల ఫలితాలనుబట్టి, కమ్యూనిస్టులు ఘోర పరాజయం పొందినట్లు తెలుస్తున్నది. నిన్న 23 పెద్ద పట్టణాలలో ఈ ఎన్నికలు జరిగాయి.

మొత్తం 657 స్థానాలలో కమ్యూనిస్టులకు గత ఎన్నికలలో 88 స్థానాలురాగా, ఈనాటి 56 స్థానాలు మాత్రం లభించాయి.

ఆమ్‌స్టర్‌డామ్, రాటర్‌డాం, హేగ్ మున్నగు 50 నగరాలలో ఎన్నికలు వచ్చే నోము, నవంబరులో జరుగగలవు.

రాజపుతానా కాంగ్రెస్ కార్యవర్గం

న్యూఢిల్లీ, జూన్ 17—

రాజపుతానా రాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ జయనారాయణవ్యాస్ నేడు 10 మంది కార్యవర్గ సభ్యుల పేర్లు ప్రకటించారు. మరి ముగ్గురి పేర్లు త్వరలో ప్రకటిస్తారు.

శ్రీ టీకారాం పాలివాల్ కార్యదర్శిగా నియమించబడ్డారు.

ఆస్ట్రియా, జర్మనీ సమస్యలపై విదేశాంగ మంత్రుల చర్చలు

ఒడంబడికలు కుదరగలవని, సోమవారంనాడు బహిరంగం చెయ్యబడగలవని పారిస్‌లో సూచన

పారిస్, జూన్ 17—

నిన్న సాయంత్రం మూడున్నరనుంచి, రాత్రి పన్నెండున్నరవరకు అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచి, రష్యన్ విదేశాంగమంత్రులు జర్మనీ, ఆస్ట్రియాల భావిపై ఒడంబడిక కుదుర్చుకోడానికి రహస్య సమావేశంలో ప్రయత్నించారు.

విదేశాంగ మంత్రులు విన్నరాత్రి భోజనాలకు లేచినప్పుడు తప్ప, సాయంత్రంనుంచి అర్ధరాత్రి వరకు చర్చలు సాగించారు. ఆస్ట్రియా ఒడంబడిక గురించి, జర్మనీ పట్ల అనుసరించదగు విధానం గురించి చర్చిస్తున్నామని అవమ్మతు ప్రకటించారు.

"ఆదివారంనాడు ఈ రహస్య చర్చలను సాగించి, సోమవారంనాడు బహిరంగ సమావేశం జరప గలము" అని దానిలో పేర్కొనబడింది.

సోమవారం నాటి బహిరంగ సమావేశంతో పారిస్ చర్చలు సమాప్తం కాగలవని ఒక అమెరికన్ ప్రతినిధి అన్నాడు.

"జర్మన్ సమస్య పూర్తిగా పరిష్కారమైనట్లే ఆస్ట్రియా శాంతి సంధిగురించి ప్రస్తుతం చర్చలు జరుగు తున్నాయి" అని ఒక ఫ్రెంచి ప్రతినిధి అన్నాడు.

ఆస్ట్రియాలోని జర్మన్ ఆస్తిపాస్తులకు తన నష్టపరిహారం మింజావలె సోవియట్ రష్యా కోరుతున్నది. ఇదే ఆస్ట్రియా శాంతి సంధిలోని కీలక విషయం. అందుచేత, ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయనే సూచనబట్టి అయితేనేమి. సోమవారం నాటితో సమావేశం పూర్తికామండడం చేతనేమి, ఆస్ట్రియా శాంతిసంధికి సంబంధించిన మిగిలిన రెండు సమస్యలు పరిష్కారమైనట్లు సూచనగా తెలుస్తున్నది. అవి, ఆస్ట్రియాపై యూగోస్లావియా ప్రాదేశిక వాంఛ; నష్ట పరిహారాలు.

పశ్చిమ యూనియన్ విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరు కావడానికై బెవిన్, షూమన్‌లు నేటివుదయం రైలులో లగ్జెంబర్గ్‌కు బయలుదేరారు.

ఏడు గంటల రహస్య చర్చల పిమ్మట వెలువడిన విదేశాంగ మంత్రుల ప్రకటనబట్టి ఈ క్రింది అంశాలను ఊహించవచ్చునని వుంటున్నారు:

ఒకటి-విన్నరాత్రి సమాధానం కుదరక మిగిలిన అంశాలపై తుది ఒడంబడికకు రావడానికి ఆదివారంనాటి రహస్య సమావేశం ఉద్దేశించబడింది.

రెండు-ఆస్ట్రియన్, జర్మన్ ఒడంబడికలను బహిరంగ పరచడానికి సోమవారం నాటి తుది సమావేశం ఏర్పాటు చెయ్యబడింది.

మూడు—రెండు సమస్యల మీదను సమాధానం కుదరగలదని విదేశాంగ మంత్రులు మొత్తం మీద ఆశిస్తున్నారన్నమాట.

నాలుగు—అంగీకారం కుదరని కొన్ని అంశాలపై తలవని తలంపుగా సుదీర్ఘ చర్చలు జరిగి వుంటాయి. అందుచేతనే, ఆదిలో అనుకున్న ప్రకారం షూమన్, బెవిన్‌లు లగ్జెంబర్గుకు వెళ్ళడానికి పూర్వమే సమావేశం పూర్తికాలేదు.

ఇండో-చైనా-మంత్రులకుబదులు కమిటీ

ద్వారానే ప్రభుత్వనిర్వహణకు బావోడై నిర్ణయం?

సైగాన్, జూన్ 16—

కొత్త వియత్‌నామ్ రాజ్యానికి నాయకుడైన బావోడై నేడు ఇక్కడనుంచి డలాట్‌కువెళ్ళిపోయారు. వియత్‌నాం నూతన ప్రభుత్వ నిర్మాణానికి సంబంధించిన సంప్రతింపులను డలాట్ నుంచే కొనసాగిస్తారు.

బావోడై తక్షణ కార్యక్రమాన్ని గురించి నిర్దిష్టంగా వివరాలు ఏమీ తెలియకపోయినప్పటికీ ప్రధాని ఎన్నికగాని, మంత్రుల ఎన్నికగాని అత్యంత విస్మయం కలిగించగలదని పెక్కుమంది విశ్వసిస్తున్నారు.

లాంఛన ప్రాయంగా ఒక మంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యడానికిబదులు బావోడై ప్రజాసేవా తత్పరులైన నాయకులతో ఒక కమిటీని ఎన్నుకొని తాను ఆ కమిటీకి నాయకత్వం వహిస్తే, వచ్చునని విశ్వసనీయులైన అభిజ్ఞవర్గాలవారు అధికార పూర్వకంగా తెలుపుతున్నారు.

వేర్వేరు రాజకీయపక్షాలను సమీకరించగలిగే పక్షంలో ఈ కమిటీ ఎన్నికైయుక్తం కాగలదని ఫ్రెంచి రాజకీయవర్గాలవారు సుముఖత్వం వెలిబుచ్చుతున్నారు.

ప్రధాన జాతీయపక్షాలమధ్య ఒడంబడిక కుదరడమే బావోడైకి ఇప్పుడు ముఖ్యావసరం.

బావోడై మార్గంలోని ప్రధానావరోధాలు ప్రముఖ నియత్‌నామ్ రోమన్ కేథలిక్ నాయకుడు ఎగోడిన్ విన్న చేసిన ప్రకటనలో వె సూచనగా కనిపించాయి.

ప్రధాని పదవిని తాను నిరాకరించిన కారణాన్నిబట్టి వివరిస్తూ ఇండియా, పాకిస్థాన్‌లు నేడు ఎంత స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నవో అట్టి స్వాతంత్ర్యం లభించే పక్షంలోగాని వియత్‌నామ్ ప్రజలు సంతృప్తిపొందరనే విశ్వాసంతోనే నేను నిరాకరించా"నని ఎగోడిన్ అన్నాడు.

ఉత్తర, మధ్య దక్షిణ వియత్‌నామ్‌లలోని సర్వపక్షాలవారిలోను ఈయనకుగల ప్రతిష్ఠను బట్టి, బావోడై ప్రధానమంత్రి పదవిని స్వీకరించవలసిందని కోరారు.

1,000 మంది రాజకీయ నిర్బంధితుల విడుదల

పారిస్, జూన్ 16—

దక్షిణ వియత్‌నామ్ గవర్నర్ ట్రాన్‌వాన్ హ్యూ సలహాపై దక్షిణ ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ జనరల్ డిలాటో 1,000 మంది రాజకీయ నిర్బంధితులను విడుదల చేశారు.

నూతన వియత్‌నామ్ తాత్కాలిక ప్రభుత్వ నాయకుడు బావోడై సైగాన్‌కు వచ్చిన సందర్భంలో ఆయనపట్ల గౌరవ చిహ్నంగానే ఈ విడుదల జరిగింది.

ప్రతి పక్షాన్ని రూపు మాపడానికి సాధనం

పోర్చుగల్ ప్రభుత్వ చర్య

లిస్బన్, జూన్ 15—

బహిరంగ సభలను చెదరగొట్టడానికి, దేశ శాంతి, భద్రతలకు ప్రమాదకరంగావున్న వ్యవస్థలను రూపుమాపి, వాటికి చెందినవారిని అరెస్టు చేయడానికి తగు అధికారాలతో శాంతిరక్షణ సంఘం నేడు పోర్చుగల్‌లో ఏర్పాటు చేయబడింది.

ఈ సంఘానికి అధ్యక్షుడు దేశీయ శాఖామంత్రి సభ్యులు సెక్యూరిటీ పోలీసులు.

కొన్ని చట్టాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ సంఘం నియమించబడినట్లు ప్రభుత్వ ప్రకటనలో వివరించబడింది.

జెరూసలెం నగరంలో అంతర్జాతీయ పరిపాలన

మిత్రరాజ్యసమితికి మధ్యవర్తిసంఘం సూచన

వాషింగ్టన్, జూన్ 16—

పాలస్తీనా వివాద పరిష్కారానికి నియుక్తమైన మధ్యవర్తిసంఘం జెరూసలెం పుణ్యక్షేత్రంపై అంతర్జాతీయాధికారం ఏర్పాటుచేసే సందర్భంలో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ నెలలో సమావేశమైనపుడు ఒక కొత్త పథకాన్ని అందజేయగలదని మధ్యవర్తి సంఘం లోని అమెరికన్ సభ్యుడు మిస్టర్ మార్క్ ఎథ్రిడ్జ్ నేడు ఇక్కడ పేర్కొన్నాడు.

ఇజ్రాయిలు, అరబ్ రాజ్యాలమధ్య లాసేన్‌లో గత అయిదుమాసాలనుంచి కొనసాగిన సంప్రతింపులలో ఈయన పాల్గొన్నాడు.

మధ్యవర్తి సంఘంలో మిస్టర్ ఎథ్రిడ్జిగాక ఇంకా ఇరువురు సభ్యులు కలరు. ఒకరిది ఫ్రాన్సు, ఒకరిది టర్కీ.

జెరూసలెం రంగంనుంచి ఉభయ సైన్యాల నిష్క్రమణ

మధ్యవర్తి సంఘంవారి ఉత్తరువుల ననుసరించి జెరూసలెం దక్షిణ ప్రాంతాలనుంచి సిరియన్, ఇజ్రాయిలీ సైన్యాలు నేడు విరమించాయి.

లాసేన్ సంభాషణల వైఫల్యం

లాసేన్, జూన్ 14—

ఇజ్రాయిల్, ఈజిప్టు లెబనాన్, సిరియా, హాషిమైట్ సామ్రాజ్యం (ట్రాన్స్‌జోర్డాన్) మధ్య ఏడువారాలు జరిగిన శాంతి సంభాషణలు విఫలమైనవని మధ్యవర్తిత్వ సంఘంవారు నేడు ట్రిగ్విలీకి తెలిసవేదికను పంపించారు.

శాంతి సాధనకు మిత్రరాజ్యసమితి కృషి

మిస్టర్ ట్రిగ్వీలీ వివరణ

న్యూయార్క్, జూన్ 14—

ఇండియా, ఇండోనేసియా, పాలస్తీనాలలో మిత్రరాజ్యసమితి తీసుకొన్న చర్యలు శాంతి రక్షణకై అది సాగిస్తున్న కృషికి దృష్టాంతరాలని అంతర్జాతీయ రోటరీ మహాసభ 40 వ వార్షిక సమావేశంలో ఉపన్యసిస్తూ మిత్రరాజ్యసమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వీలీ అన్నాడు.

మిత్రరాజ్యసమితి అక్కడ విరుద్ధంగా లేనంతవరకు ఏ ప్రాంతానికి సంబంధించిన విషయాన్ని ఆ ప్రాంతమే పరిష్కరించుకోడానికి అవకాశం చేకూర్చడంవల్ల వివిధశక్తుల మధ్య సమానత్వాన్ని సాధించడం సులభమని వివరిస్తూ ప్రపంచంలోగల అన్ని రాజ్యాలను మిత్రరాజ్యసమితిలో చేర్చుకొని, విశ్వమానవ కళ్యాణమే ప్రధానాశయంగా మిత్రరాజ్యసమితి కృషి చేయగలిగినట్టు చూడ్డమే తృతీయ ప్రపంచ సంగ్రామ నివారణకు ఏకైకమార్గమనికూడా అన్నాడు.

మిత్రరాజ్య సమితి కృషిని సమర్థచేస్తూ ప్రాచ్య పాశ్చాత్య రాజ్యాల స్పర్ధలు ఒక్కటే నిరాశాజనకమని అన్నారు.

ఇప్పటికింకా నిర్బంధంగా శాంతిని రక్షించగల స్థితికి మిత్రరాజ్యసమితి రాలేదు. అయితే శాంతిరక్షణకై వివిధ రాజ్యాలను అది ప్రోత్సహించ గలిగిందని, మిత్రరాజ్యసమితి సాధించిన మహత్తర విజయ మిదేనని కూడా ట్రిగ్వీలీ అన్నాడు.

ప్రజాస్వామ్య రక్షణకై ఇండియా దీక్షాకంకణం

శ్రీమతి విజయలక్ష్మి వివరణ

వాషింగ్టన్, జూన్ 14—

అమెరికా మహిళామండలిలో ఇండియా రాయబారిణి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విన్న ఉపన్యసిస్తూ, అటు రష్యా కూటమిలోగాని, ఇటు అమెరికా కూటమిలోగాని చేరడానికి ఇండియా యిష్టపడకపోయినప్పటికీ, ప్రజాస్వామికరాజ్యాల పట్ల దానికి సంపూర్ణ సానుభూతి కలదని అన్నది.

ప్రాచ్య, పాశ్చాత్యరాజ్యాల మధ్య శాంతి దూతగా వ్యవహరించాలన్న లక్ష్యంతోనే ఏ రాజ్య కూటమితోను ఇండియాచేరదని, ప్రజాస్వామికత్వ పురోభివృద్ధికి సాధ్యమైనంతవరకు కృషి చేయాలన్నదే ఇండియా ఆశయమని కూడా ఈ సందర్భంలో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వివరించింది.

బ్రిటిష్‌వారు రాకపూర్వం ఇండియాలో అమలులోగల గ్రామ స్వరాజ్య వ్యవస్థల వివరిస్తూ ఇండియా తిరిగి ఆ స్థితిని పొందడం అనివార్యమనీ, ప్రజాస్వామిక రాజ్యాలన్నింటికి ఇదే అంతిమ లక్ష్యమని కూడా అన్నది.

జపాన్ కార్మికుల సమ్మె తీవ్రత

రెండుసార్లు కార్మికులకు, పోలీసులకు సంఘర్షణ

టోకియో, జూన్ 16—

హిరోషిమా ఉక్కుఫ్యాక్టరీవద్ద సమ్మెచేస్తున్న జాపనీస్ కార్మికులు, గత 48 గంటలలో జాపనీస్ పోలీసులతో సంఘర్షించిన ఫలితంగా విన్నరాత్రి పొద్దుపోయిన తరువాత రెండు ఆస్ట్రేలియన్ సైనికదళాలు రావించబడ్డాయి.

కార్మికులు దౌర్జన్యాలకు పూనుకోగలరేమో ననేభయంతో సైనికులు ఇదివరకే సిద్ధంగా వుంచబడినారు.

ఆస్ట్రేలియన్ సైనికులు ఫ్యాక్టరీని పరిశీలించి వెళ్ళిపోయారు.

మంగళవారంరాత్రి, విన్న వుదయం 2000 మంది జాపనీస్ పోలీసులతో 5000 మంది కార్మికులు సంఘర్షించగా, కార్మికులు, పోలీసులుకలిపి 100 మందికిపైగా గాయపడ్డారు.

జపాన్‌లో ట్రేడ్ యూనియన్ ఉద్యమ వికాసం

మిస్టర్ హెప్లర్ వివరణ

జినీవా, జూన్ 16—

జపాన్‌లోని మిత్రరాజ్యాల సర్వసైన్యాధ్యక్షుడైన జనరల్ మెకార్థర్ ప్రతినిధి మిస్టర్ చెస్టర్ హెప్లర్ నేడిక్కడ అంతర్జాతీయ కార్మిక మహాసభలో ప్రసంగిస్తూ, జాపనీస్ ట్రేడ్ యూనియన్ వుద్యమం నేడు సవ్యమైన పద్ధతిలో సాగుతున్నదనీ, క్రమేపి ఇది విశేషాభివృద్ధిని పొందగలదనీ, సహనం ప్రదర్శించినకొలది, కాలక్రమేణ ఇప్పటిలో లొసుగులు తీరిపోగలవనీ పేర్కొన్నాడు.

యుద్ధం ముగిసినతర్వాత జపాన్ పరిశీలకులు అంతర్జాతీయ కార్మిక మహాసభలో పాల్గొనడం ఇది రెండవసారి మిస్టర్ హెప్లర్ ఇంకా క్రింది విధంగా అన్నాడు:

కార్మిక సంస్థలో సభ్యత్వం వహించివున్నప్పటికీ, యుద్ధాపూర్వం జపాన్ ఆకర్షణీయమయిన కృషినేమీ నిర్వర్తించలేదు. 14 ఒడంబడికలను మాత్రం జపాన్ ఆమోదించింది కాని, వాటిని అమలు జరపడానికిగిగినన్ని చర్యలను ఎన్నడు గైకొనలేదు. అసలు ఆ ఒడంబడికలు కూడా అంత ప్రాముఖ్యమేమీ లేనివే.

యుద్ధాపూర్వం, 1936 వ సంవత్సరంలో ఎక్కువమంది కార్మికులు ట్రేడ్‌యూనియన్‌లలో సభ్యత్వం వహించారు. మొత్తం దేశంలో కల కోటిమంది కార్మికులలోను 42,589 మంది ఆ సంవత్సరం ట్రేడ్‌యూనియన్‌లలో సభ్యత్వం వహించారు.

"మిత్రరాజ్యాల ఆక్రమణకింద జాపనీస్ ట్రేడ్‌యూనియన్ పుద్యమం సవ్యమైన రీతిని శీఘ్రమే అభివృద్ధి చెందింది.

గడచిన మార్చిలో నాటికి 89,10,000 మంది కార్మికులు 36,000 ట్రేడ్ యూనియన్‌ల ద్వారా సంఘటితులయ్యారు. అంటే, జపాన్‌లోని పారిశ్రామిక కార్మికులలో నూటికి 38 వంతుల మంది అన్నమాట.

"యుద్ధా పూర్వం పూర్తిగా అణచి పెయ్యబడ్డాయని చెప్పవలసి వస్తుంది. ఇప్పుడు 15 లక్షల మంది మహిళలు ట్రేడ్ యూనియన్ లలో సభ్యత్వం వహించివున్నారు.

యుద్ధా పూర్వం జపాన్‌లోని పరిస్థితులను మరిగిన వారు ఈ మూడుసంవత్సరాల స్వల్ప కాలంలో ఇట్టి అద్భుతఫలితాలు సాధించబడడం చూచి విస్మయం చెందక మానరు."

మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వసంఘం

రోజర్‌గారో కొత్త అధ్యక్షుడు

లేక్‌సక్సెస్, జూన్ 16—

మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘం తన అయిదవ సమావేశానికి మూస్యూర్ రోజర్‌గారోను (ఫ్రాన్సు) అధ్యక్షునిగాను, డాక్టర్ లూయీ పడిల్లా నెవెరోను (మెక్సికో) ఉపాధ్యక్షుడుగాను ఎన్నుకొంది.

పాకిస్థాన్ ప్రభుత్వం శరణార్థులశాఖ డిప్యూటీ మంత్రి డాక్టర్ ఇష్తాక్ హుస్సేన్ ఖురేషీ మంగళవారంనాడు పత్రికా విలేఖరితో మాట్లాడుతూ హిందూ ఉద్యోగులు చాలామంది ఇండియాకు వెళ్ళిపోయినందున అనుభవం కలిగివున్న ఉద్యోగులు తక్కువైనారని అన్నాడు.

"శ్వేత ఆస్ట్రేలియా" విధానంపట్ల సింగపూరు ప్రజల ఆగ్రహోద్రేకాలు

సింగపూర్, జూన్ 16—

యుద్ధకాలపు శరణార్థులను వెళ్ళగొట్టడానికి బిల్లు చేస్తున్నదని ఆస్ట్రేలియా పట్ల సింగపూరులో ఆగ్రహోద్రేకాలు ప్రజ్వరిల్లినందుకు స్థానిక ప్రభుత్వం అత్యంత ఆందోళన పడుతున్నదని ఒక ప్రభుత్వోన్నతోద్యోగి నేడన్నాడు.

(యుద్ధకాలపు శరణార్థులబిల్లు ప్రస్తుతం ఆస్ట్రేలియన్ పార్లమెంటువారిముందు కలదు. దానిప్రకారం యుద్ధకాలంలో ఆస్ట్రేలియాకు వచ్చిన విదేశీయులు దేశంనుంచి పంపివెయ్యబడగలరు.)

సింగపూరు ప్రభుత్వోద్యోగి ఇంకా క్రింది విధంగా అన్నాడు.

"ఆస్ట్రేలియా ప్రభుత్వం చేస్తున్న శరణార్థుల బిల్లు మూలంగా పరిస్థితి అంతకంతకు విషమిస్తున్నది, ఎందుకంటే, ఇక్కడిప్రజలు అనుకున్నది చెప్తారుగాని, వాగాడంబరులు కారు. ఇది ఇంతతో పోయే రాజకీయ సమస్యకాదని ఆస్ట్రేలియా ప్రభుత్వం గుర్తించగలదని ఆశిస్తున్నాను."

ఆస్ట్రేలియన్ బిల్లుకు ప్రతీకారంగా, మలయా నుంచి ఆ దేశస్థులను గెంటివెయ్యడానికి బిలు తయారుచేస్తున్నామని బలీయమైన ప్రోగ్రెసివ్ పార్టీవారు ప్రకటించారు.

ఆస్ట్రేలియా వలస శాఖామంత్రి తన విధానం ద్వారా సింగపూరు ప్రభుత్వాన్ని ఉద్రేక పరుస్తున్నాడని ఇక్కడి విషయజ్ఞులైన పరిశీలకులు వెడన్నారు.

మలయాలో ఆస్ట్రేలియన్ వ్యతిరేక చట్టాన్ని గవర్నరు సర్ ఫ్రాంక్లిన్ గిమ్సన్ వీటో చేసినట్లయితే, ప్రస్తుత పరిస్థితులలో అత్యమూల్యమైన బ్రిటిష్ సరసతికి పెద్దనష్టం కలగగలదు.

శ్వేత ఆస్ట్రేలియా విధానం గురించి కాల్‌వెల్ చేసిన వ్యాఖ్యానంపట్ల ఇక్కడ ముందెన్నడూ లేనంత ఆగ్రహం బయలుదేరింది. ఆస్ట్రేలియా పట్ల స్థానిక నాయకులకు ఆగ్రహం కలగడంలో న్యాయమున్నదని యూరపియన్‌లలో అధిక సంఖ్యాకులంటున్నారు.

రాఫిల్స్ కాలేజి ప్రొఫెసరు ఇ. హెచ్. జి. డోబీ ఆస్ట్రేలియా ప్రభుత్వంపట్ల తన అసమ్మతిని తెలుపుతూ యిలా అన్నాడు:

"ఆసియావాసులంటే రిక్షావాలాగే వారు. కూలీలు అని కాల్వెల్ తలపోస్తున్నట్టున్నాడు. మా విద్యార్థులతో కలిసి విందారగించడంలోనైనా వారితో సమానంగా ఆచారాల్ని పాటించగలడేమో చూడ్డానికి కాల్వెల్‌ను సగౌరవంగా ఆహ్వానిస్తున్నాను."

వారివలెనే ప్రతిపక్షాలవారు కూడా గట్టిగా బలపరుస్తున్నారు.

"ఎట్టివ్యక్తుల సందర్భంలో నైనాసరే ఈ బిల్లులు నిర్దాక్షిణ్యంగా అమలు జరప బడగలవని కాల్వెల్ ప్రకటించాడు. అతడు చేస్తున్న తప్పు ఇక్కడే వుంది.

"యుద్ధకాలపు శరణార్థుల బిల్లు అని దానికి పేరు పెట్టడం కంటె ప్రపంచ రాజ్యాలకు ఆగ్రహం కలిగించ గలది మరొకటి లేదు.

"ఇండొనేసియన్ వనిత ఓకీఫ్ హైకోర్టులో నెగ్గింది. అందుచేత, శరణార్థుల బిల్లు ద్వారా ఆమెపై పగసాధించడానికి కాల్వెల్ అతి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు దేశమంతటా అభిప్రాయం ఏర్పడగలదు."

ఆస్ట్రేలియా ప్రభుత్వం వలస విధానం

ప్రతిపక్షనాయకుని సమర్థన

కాన్‌బెర్రా, జూన్ 17—

ఆస్ట్రేలియా పార్లమెంటులో విన్నరాత్రి ప్రతిపక్షనాయకుడు రాబర్ట్‌గార్డన్ మెంజీస్ మాట్లాడుతూ, ఆస్ట్రేలియా వలస విధానం, శరణార్థుల బిల్లు విన్నందేహంగా న్యాయసమ్మతమైనవనీ, జాతి విద్వేషపూరితమైనవికావనీ, ఏజాతి కాజాతి అభివృద్ధికావడానికి వీలుకలిగించగలవనీ అన్నాడు.

ఇంకా క్రిందివిధంగా సమర్థించాడు:

"పరస్పర విరుద్ధ జాతివారు ఒకే ప్రాంతంలో నివసించడంవల్ల విషమ సమస్యలు ఉత్పన్నం కాగలవని ఇతర దేశాల అనుభవాన్నిబట్టి మనకు తెలుస్తున్నది. ఇందుకు దక్షిణాఫ్రికా ఉదాహరణ దక్షిణాఫ్రికా సమస్య సూక్ష్మంగా పరిశీలించతగింది.

"ఆస్ట్రేలియా వలస విధానాన్ని కార్మిక పక్షం

వెనుకబడ్డ దేశాలలో పాదుపరితనం

ప్రభుత్వాలు ప్రోత్సాహించాలని ట్రిగ్వీలీ నివేదిక

లేక్‌సక్సెస్, జూన్ 16—

అభివృద్ధికాని దేశాలలో ప్రజలు తమంతట తామే ఎక్కువగా అదాచేసుకోడాన్ని ప్రోత్సహించే నిమిత్తం ఆయా ప్రభుత్వాలు చర్య తీసుకోవాలని మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ నేడొక నివేదికలో పేర్కొన్నాడు.

అభివృద్ధికాని దేశాలకు సహాయపడడానికై మిత్రరాజ్య సమితి తయారుచేసిన టెక్నికల్ ప్రణాళికకు అనుబంధంగా ఇది ప్రకటించబడింది.

ప్రజలు స్వచ్ఛందంగా అదా చేసుకోవలసిన అవసరంవున్నదనీ, అయితే ఈ దేశాలలోప్రజల ఆదాయం స్వల్పం కనుక అదా చేసుకోనడంలో చిక్కులు వున్నాయనీ కూడా దీనిలో పేర్కొనబడింది.

ఇన్‌ఫ్లేషన్ నివారణకై ఖర్చు తగ్గించుకుని, ఎంతోకొంత మిగుల్చుకోనడం అవసరమంటూ ప్రజలను ప్రభుత్వాలు ప్రోత్సాహపరచి, వారి అదాకు రక్షణ కల్పించాలని ట్రిగ్వీలీ దీనిలో అన్నాడు.

ఆస్ట్రేలియా గనుల కార్మికుల సమ్మె

జూన్ 27 వ తేదీన వోటింగులో నిర్ణయం

సిడ్నీ, జూన్ 16—

ఆస్ట్రేలియా అంతటా గనులలో కార్మికుల సమ్మె చెయ్యాలని నేడు వోట్లు వేశారు.

పదవవంతు కార్మికులు సమ్మె చెయ్యరాదని వోటు వేశారు.

సౌరాష్ట్రంలోని కుంద్రాతాలూకాలోని కొన్ని గ్రామాలలో గత 15 రోజులలోగా 30 మంది గ్రామీణుల ముక్కులను బందిపోటులు కోసివేసినారని, వారిదారిపడినవారిలో స్త్రీలుకూడా కలరని, దోపిడీలో వారవ లంబిస్తున్న విధానాలలో ఇది ఒకటని తెలుస్తున్నది.

GOVERNMENT OF INDIA

DISPOSALS

సుమారు 300 సర్‌ప్లస్ మోటారు బండ్ల వేలం అమ్మకం

బండ్ల వివరాలు: ట్రక్కులు ఫోర్డ్, షెవ్రొలెట్, డాడ్జి, హంబర్, ఆల్బియన్, స్టుడిబేకర్ 8 హండ్రడ్ వెయిట్లు, 15 హండ్రడ్ వెయిట్లు, 30 హండ్రడ్ వెయిట్లు, 2.5 టన్నులు, 3 టన్నులు, 5 టన్నులు, 10 టన్నులు కలవి. షెవ్రొలెట్, ఫోర్డ్, హంబర్ అంబ్యులెన్స్ కార్లు; 5 హండ్రడ్ వెయిట్లు బరువు కలవి. ఫోర్డ్ అంఫిబియన్‌లు, షెవ్రొలెట్ పాసెంజర్ బస్సు మొదలయినవి.
మోటార్ సైకిళ్లు బి. ఎస్. ఏ. నార్టన్ ఇండియన్, ఏరియల్, అలో సైకిల్ మొదలయినవి.
ట్రెయిలరు 10 హండ్రడ్ వెయిట్లు, 15 హండ్రడ్ వెయిట్లు, 30 హండ్రడ్ వెయిట్లు, 2, 5, 7 టన్నులు బరువు కలవి.

తేదీ, వేళ: 29-6-49; 30-6-49 ఉదయం 10-30 గంటలకు.

వేలం పాటదారులు: మెసర్స్ గుర్‌దిత్ సింగ్ కీంత్ సింగ్, గవర్నమెంట్ ఆక్షనీర్లు, 251/1, నానాపేట, పూనా.

స్థలం: వెహికిల్ డిపో, దేహూ రోడ్డు.

బండ్లకు సంబంధించిన పూర్తి వివరాలుగల కేటలాగు వేలం పాటదారులనుంచిగాని, ఈ ఆఫీసునుంచిగాని ఉచితంగా పొందవచ్చు. బండ్లను తనిఖీ చెయ్యడానికి కేటలాగు ఒక అనుమతిపత్రంగా కూడా ఉపయోగిస్తుంది.

జూన్ 24 వ తేదీనుంచి ఉదయం 9-30 నుంచి 12-30 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంకాలము 4 గంటలవరకు.

జారీ చేసినది

ది రీజినల్ కమీషనర్ (డిస్పోజల్స్)

మెర్కంటైల్ ఛాంబర్స్ – గ్రాహం రోడ్ – బాలర్డ్ ఎస్టేట్ బొంబాయి. ఫోన్ నెం. 30041.

JGP

ACBCD-B.58

కమ్యూనిస్టు చైనాలో విప్లవాలు తథ్యం

క్యోమింగ్‌టాంగ్ మంత్రుల కొత్త నమ్మకం

కాంటన్, జూన్ 18—

కమ్యూనిస్టులు కొత్తగా వశపరచుకొన్న ప్రాంతాలలో ప్రజా విప్లవాలు తప్పక వచ్చి మాతీ ఉన్నవదాని, ప్రస్తుత ప్రభుత్వంలోని పోర్ట్‌ఫోలియోలేని మంత్రి జనరల్ ఉపెంన్ నేడు అన్నారు.

కమ్యూనిస్టులతో రాజీకి యత్నించడమే చైనా జాతీయవాదులు చేసిన గొప్పతప్పు అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టులకు విమానబలం

చైనీస్ కమ్యూనిస్టులను రష్యా దాని ఉపగ్రహరాజ్యాలు గుర్తించే పక్షంలో కమ్యూనిస్టు చైనాకు విమానబలం త్వరలోనే సమకూడగలదని ఒక కోమింటాంగ్ మిలిటరీవర్గంవారు అన్నారు.

బ్రిటిష్‌నౌక కమ్యూనిస్టుల వశం

రవాణా నిబంధనలకు వ్యతిరేకంగా పెన్సిలిన్, స్ట్రెప్టోమైసిన్‌లను కొనిపోతున్న "షెంకింగ్" అనే బ్రిటిష్ నౌకను చైనీస్ కమ్యూనిస్టులు నేడు స్వాధీనం చేసుకున్నారని ఒక శిప్పింగ్ ఉద్యోగి నేడు వెల్లడించారు.

యునైటెడ్‌స్టేట్స్ ఆర్థిక పరిస్థితి

విషమించలేదని ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 16—

అమెరికాలోని 30 లక్షలమంది నిరుద్యోగులను గురించి పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ అమెరికాలో ఉద్యోగాల విషయమైగాని, వ్యాపారం విషయమైగాని విషమ పరిస్థితి ఏర్పడి వుండలేదని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు అన్నారు.

అమెరికా ఆర్థికపరిస్థితి విషమ స్వరూపం దాల్చకుండా తీవ్రచర్యలు గైకొనబడుతున్నవని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నారు.

మంచానపడి తీసుకోలేక ఆత్మహత్య

బెంగుళూరు, జూన్ 16—

దీర్ఘ వ్యాధిపీడితులై, విసిగి వేసారిపోయిన ఇరువురు స్త్రీలు నిన్న ఆత్మహత్య చేసుకున్నారు. విచిత్రమేమంటే ఇందుకు ఇరువురూ అవలంబించినమార్గం ఒక్కటే.

ఇందులో ఒకరు 18 ఏండ్ల యువతి. ఫుట్‌బాల్ ఆటచూచి సాయంత్రం తిరిగి యింటికి వచ్చేలోగా గది తలుపులు వేసుకొని కిరసనాయిల్ పోసుకొని ఈమె నిప్పంటించుకొన్నది. రెండవ ఆమె వయస్సు 40 సంవత్సరాలు. ఈయ వ్యాధితో తీసుకుంటున్నది. అర్ధరాత్రివేళ ఆమె కూడా కిరసనాయిల్ పోసుకొని నిప్పంటించుకొని కాలలేక బజారునపడింది. తదనంతరం ఆమెను

జైపూర్‌లో గాంధీజీ స్మారక చిహ్నం

జైపూర్, జూన్ 17—

జూన్ 20 వ తేదీ ప్రాంతంలో మౌంట్ అబూ "గాంధీఘాట్‌"కు రాజస్తాన్ ప్రధాని పండిట్ హీరాలాల్‌శాస్త్రి శంకుస్థాపనోత్సవం జరుపుతారు.

నాకీ సరస్సులో గాంధీజీ అస్తి నిమజ్జనం జరిగినందుకు సంస్మరణ చిహ్నంగా ఈ ఘాట్ నిర్మించబడుతుంది.

రేడియో

(శనివారం, జూన్ 19)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 విజయవాడ ఆర్కెస్ట్రా 7-30 విమలేది; 8-15 శ్రోతలు కోరినరికార్డులు

సాయంత్రం 5-30 వీణ: ఎస్. వెంకటశాస్త్రి; 6-10 స్థానిక వార్తలు: 6-20 రికార్డులు: 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 వీణ: ఎస్. వెంకటశాస్త్రి; 7-45 రికార్డులు 8-0 గంటలకు పాట; డాక్టర్ శ్రీ రామాయణ కీర్తన 9-15 నాగస్వరం (రికార్డులు) 9-30 రికార్డులు

మద్రాసు

211.3.31.28. మీటర్లలో ఉదయం 7-0 గంటలకు స్వాగతం. 7-30 రికార్డులు.

211.3,41.32 మీటర్లలో మధ్యాహ్నం 1 గంటకు రేడియో ఆర్కెస్ట్రా. 1-40 రికార్డులు; సాయంత్రం 5-30 (పాట) ఎం. ఎస్. వరద శేఖరయ్య, 6-15 పాట. వి. శాంతకుమారి. 6-45 పాట: వి. ఎన్. కృష్ణమూర్తి; 7-30 రికార్డులు 8-0 గంటలకుపాట: ఏ. పద్మినీ వి. హేమమాలిని.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు 7-15 రికార్డులు 8-15 రికార్డులు 9 గంటలకు రికార్డులు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 1-50 తెలుగులో వార్తలు. 2 గంటలకు వీణ 2-15 బాలానందం. 3 గంటలకు పాట: కొత్తమంగళం.

60.98 మీటర్లలో సాయంత్రం 6-15 రికార్డులు, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7గంటలకు తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-45 "సౌందర్యానుభూతి" తెలుగులో ప్రసంగం: వి. నరసింహమూర్తి 8-30 వీణ: సి. వి. దక్షిణామూర్తి 9-15 పాట: ఎ. పి. నారాయణప్ప 9-45 రికార్డులు.

ఇరాక్, సిరియాల మధ్య సంఘర్షణ సంభవమా?

సరిహద్దులో సేనలను నిలిపి, అక్రమంగా జోక్యం పెట్టుకొంటున్నదని సిరియన్ ప్రధాని ఆరోపణ

లండన్, జూన్ 18—

సిరియా ఈశాన్య సరిహద్దులో ఇరాక్ 5,000 మంది సైనికులను కేంద్రీకరించడమేగాక, అధ్యక్షుని ఎన్నిక విషయమై ఈ నెల 25 వ తేదీని జరగనున్న రిఫరెండం సందర్భంలో అనవసర జోక్యం కలిగించుకుంటున్నదని సిరియన్ ప్రధాని కర్నల్ హుస్నీ జయిమ్ నేడు ఆరోపించడంతో మధ్య ప్రాచ్యమంతట ఉద్రిక్త పరిస్థితి ఏర్పడ్డది.

మూడు మాసాలక్రితం షుక్రి బే ఎల్ కౌట్లిని పదభ్రష్టునిజేసి అధికారం స్వీకరించిన కర్నల్ జెయిమ్ ఈ సందర్భంలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ "సిరియా సరిహద్దుల రక్షణకు తగు బందోబస్తు చర్యలు గైకొనబడిన" వన్నారు.

ఇరాక్ జోక్యాన్ని గురించి వివరించడానికి డమాస్కస్‌లోని బ్రిటిష్, అమెరికన్, సౌదీ ఆరేబియాల రాయబారులను ఆహ్వానించానన్నారు.

అధ్యక్షుని ఎన్నిక విషయమై జరగనున్న రిఫరెండమును పరిశీలించడానికి పరిశీలకులను పంపవలసినదిగా బ్రిటన్, అమెరికాలను తాను కోరానని చెప్పి కర్నల్ జెయిమ్ ఇలా అన్నారు:

"ఈ రిఫరెండమును గుర్తించవలదని ఇరాక్ ప్రధాని జనరల్ నూరి ఎస్ సయ్యద్ బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలను కోరారు.

"సిరియా అంతరంగిక వ్యవహారాలలో అక్రమంగా జోక్యం కలిగించుకొనడమేగాని ఇది వేరుకాదు.

"సిరియా, ఇరాక్‌లమధ్య ప్రస్తుతం అత్యంత ఉద్రిక్తమైన పరిస్థితి ఏర్పడివున్నదని నిశ్చయంగా చెప్పవచ్చు.

"ఈ పరిస్థితి మధ్యప్రాచ్యంలోని అరబ్ రాజ్యాలమధ్య సంఘర్షణకు దారితీయవచ్చు. ఈ సంఘర్షణను చూస్తూ అగ్రరాజ్యాలు ఊరుకోలేవు కనక ఇది తుదకు ప్రపంచయుద్ధంగా కూడా పరిణమించవచ్చు.

"సిరియా మైత్రిగోరే రాజ్యాలన్నింటితప స్నేహసంబంధాన్ని పెంపొందించుకొనడమే నా విధానం. సిరియావిషయంలో ముఖ్యంగా బ్రిటన్ నిష్పక్షపాతమైన విధానాన్ని అనుసరించగలదనే నేను ఆశిస్తున్నాను.

"సిరియా ఇప్పుడు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిలో బ్రిటన్ అనుసరించదగు విధానమే మధ్యప్రాచ్యంలో శాంతికిగాని, యుద్ధానికిగాని దోహదం చెయ్యగలదు.

"ఇరాక్‌తో యుద్ధమే తనకు సంకల్పించే పక్షంలో నైతికంగానే గాక అవసరమైన సాధన సంపత్తినిచ్చి కూడా తోడ్పడుతామని ఈజిప్టు, సౌదీ అరేబియాలు వాగ్దానం చేసినవి.

"గత 20 సంవత్సరాలుగా ట్రాన్స్‌జోర్డాన్ లక్ష్యాలను బ్రిటన్ సమర్థిస్తూవుంది. ఈ విధానం ఇంతవరకు సత్ఫలితాలు నివ్వలేదు, ఇకముందు ఇస్తుందనే నమ్మకంకూడా లేదు.

"బ్రిటన్‌తోను, అమెరికా, ఫ్రాన్సులతోను మైత్రి కలిగివుండడమే మా లక్ష్యం. అయితే ఈ స్నేహభావాన్ని ఇంతవరకు ప్రత్యక్షంగా నిరూపించుకొన్నది. ఒక ఫ్రాన్సు మాత్రమే. మేము అత్యవసర పరిస్థితిలో కోరిన ఆయుధాలను సరఫరాచేసి, ఫ్రాన్సు తోడ్పడ్డది.

"మాకు ఇంకా నైతికసహాయం కావాలి. సాధన సంపత్తికావాలి. విదేశాల సైనిక విషయాలలో నిపుణులైన వారినిగాని, సైనిక సాధనాలనుగాని పంపి సాయపడితే సిరియా కృతజ్ఞురాలై వుండగలదు."

"ఇంక సరిహద్దులో సేనలను కేంద్రీకరణ విషయం, ఈ సందర్భంలో ఇరాక్ ప్రధాని ఉద్దేశమేమో నాకు బోధపడలేదు. ఇది ఆయన యజమానులు చేసిన ఆజ్ఞ అయి వుండవచ్చు. ఆ యజమానులలో [illegible] కూడా వుండివచ్చు.

"అయితే ఇరాక్ దురుద్దేశాన్ని భగ్నం చెయ్యడానికి సిరియన్ సైన్యం తగు సన్నాహాలను చేసుకొంది. సిరియన్ సైన్యం దేశస్వాతంత్ర్య పరిరక్షణకు స్థిరంగా సంకల్పించుకొంది. ఏమైనప్పటికీ పరిస్థితి మిక్కిలి విషమంగా వుందని చెప్పకతీరదు."

ఆరబ్‌వర్గాల విభ్రాంతి

ఇరాక్ రాజ్యవిస్తరణ విధానంపట్ల విభ్రాంతి పొందిన కెయిరో ఆరబ్‌వర్గాలు "ఈ చర్యలవల్ల అరబ్ లీగ్‌లో సభ్యత్వంగల ఒకరాజ్యం స్వాతంత్ర్యానికి ముప్పు ఏర్పడుతున్న" దన్నారు.

బ్రిటన్ వైఖరి

సిరియా అధ్యక్షుని ఎన్నికపై రిఫరెండమును గుర్తించవలదని ఇరాక్ కోరినప్పటికీ బ్రిటన్ సమ్మతించకపోవచ్చునని, కర్నల్ జెయిమ్ ప్రభుత్వాన్ని బ్రిటన్ ఇదివరకే గుర్తించిందని ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నారు.

ఈజిప్టు సూచన

కెయిరో, జూన్ 15—

ఇరాక్‌లో పరిస్థితులను సమగ్రంగా గ్రహించగలిగే మంత్రివర్గం ఏర్పడితే తప్ప ఇరాక్‌కు, ఆరబ్‌రాజ్యాలకు - ముఖ్యంగా ఈజిప్టుకు మధ్య ఏర్పడివున్న విభేదాలు తొలగడానికి అవకాశం లేదని ఈజిప్షియన్ ప్రభుత్వం ఇరాక్ రాయబారి ముజాహిం ఎల్ పచాచ్చీకి తెలియజేసింది.

సిరియా, ట్రాన్స్‌జోర్డాన్, ఇరాక్‌లను సమైక్యంచేసే పథకానికి తాము అంగీకరించబోమనికూడా ఈజిప్టు తెలియజేసింది.

ముజాహిం పచాచ్చీ నిన్ననే బాగ్దాద్‌కు తిరిగి వెళ్ళిపోయారు.

సింధు రాష్ట్రంలో అవసరంగా మిగిలిన ఆహార ధాన్యాలవల్ల ఈ ఏడు ఎనిమిదికోట్ల రూపాయల ఆదాయం లభించిందట. పాకిస్తాన్ నెలకొన్నప్పటి నుంచి, సింధు రాష్ట్రం తక్కిన పాకిస్తాన్ రాష్ట్రాలను పోషిస్తున్నదట.

ఇజ్రాయల్, సిరియాల శాంతి చర్చలు

హైఫా, జూన్ 18—

సుమారు ఒకనెల క్రితం నిలిచిపోయిన యుద్ధ విరమణ సంధిసంభాషణలను పునఃప్రారంభించడంకోసం గెలిలీకి ఉత్తరంగా తటస్థరాజ్యాల సరిహద్దులమధ్య ఇజ్రాయల్ సిరియాల ప్రతినిధులు నేడు ఒక గుడారంలో సమావేశమైనారు.

ఉత్తర పాలస్తీనాలోని వివాదగ్రస్త ప్రాంతాల విషయమై ఇదివరలో పాలస్తీనా వివాద పరిష్కారానికి మధ్యవర్తిగా వుంటూవచ్చిన డాక్టర్ రాల్ఫ్ బంచ్ పంపిన కొత్త ప్రతిపాదనలను గురించి వీరు చర్చించారు.

ఈ ప్రతిపాదనల ప్రకారం సిరియా తన సైన్యాలను ఈ ప్రాంతంనుంచి ఉపసంహరించుకోవాలి.

ఇజ్రాయల్ భూభాగంపై సిరియన్ దళాలు వున్నంతకాలం ఏ ఒడంబడికపైన సంతకాలు జరగనేరవని ఇజ్రాయల్ విదేశాంగ మంత్రి నిన్న చేసిన సూచననే యుద్ధప్రతినిధులు నేటి సమావేశంలో పేర్కొన్నారు.

ఇజ్రాయలీ సిరియన్ ప్రతినిధివర్గాలు తిరిగి జూన్ 21 వ తేదీని సమావేశమౌతాయి.

1వ పేజి తరువాయి

నిజాం ఆహార పరిస్థితి

రావు (పాతెక్కు రీహాబిలిటేషన్) పర్యవేక్షణక్రింద జరుగుతున్నవి.

తుంగభద్ర ప్రాజెక్టు కార్యక్రమంలో ఇంతవరకు 10 మైళ్ళ పొడుగుకాలువ త్రవ్వబడిందని, కాలువత్రవ్వటం 1958 కు పూర్తి కాగలదని, ఈ ప్రణాళిక పూర్తికావడానికి 75 కోట్ల రూపాయలు, 20 ఏండ్లు పడుతాయని ఆ ప్రతినిధి అన్నారు.

నిజాం రైతు ప్రజాకోటి అభ్యున్నతి

అమెరికా పద్ధతిపై సహకార సంస్థ స్థాపన

హైదరాబాద్, జూన్ 17—

రైతు ప్రజాకోటికి అనుకూలంగా ఉపయోగించే సహకార సంస్థ హైదరాబాద్‌లో నెలకొల్పబడింది. వ్యవసాయ సహకార సంఘంగా యిది వ్యవహరించబడుతుంది. ఇది అమెరికాలోని వ్యవసాయ సహకార సంస్థలను పోలినది. నవాబ్ జయిన్‌యార్ జంగ్ బహదూర్ రేపటిరోజున (జూన్ 18 వ తేదీ) ఈ సంస్థకు ప్రారంభోత్సవం చేస్తారు.

నిజాంలోని జిల్లాలలో తాలూకాలలో ఈ సంస్థకు అనుబంధంగా 18 సంఘాలు పనిచేస్తవి. ఋణాలు మంజూరు చెయ్యడం, పంటల క్రయవిక్రయాదులకు సౌకర్యాలు కలుగచెయ్యడం మున్నగు సమస్త సహకార కార్యక్రమాలను ఈ సంఘాలు నిర్వహిస్తవి.

రైతుల ప్రయోజనాలను సంరక్షించి, అవసరమైన ప్రాంతాలలో సహకార సంఘాలను నెలకొల్పి మధ్య దళారులు లేకుండా ఆహార ధాన్యాల రవాణాకు ఏర్పాట్లు కూడా చేస్తవి.

నిజాం, మద్రాసు పోలీసు అధికారులు

మునగాలలో ప్రత్యేక సమావేశం

హైదరాబాద్, జూన్ 15—

కమ్యూనిస్టు పుపద్రవాన్ని అణచివేయడానికి తగు చర్యలు తీసుకొనే నిమిత్తం మద్రాసు, హైదరాబాద్ పోలీసు అధికారులు మునగాలలో ఈనెల 13 వ తేదీన సమావేశమైనట్లు తెలుస్తున్నది.

నల్లగొండ వరంగల్ జిల్లాలలో కమ్యూనిస్టు ద్రోహకృత్యం మరల ఇటీవల ఎక్కువయింది.

ఈ సమావేశంలో హైదరాబాద్ పక్షాన పోలీసు డిప్యూటీ డైరెక్టర్-జనరల్ శ్రీ ఎం. కృష్ణమీనన్, ఇండియా సైనికాధికారి బ్రిగేడియర్ డగోల్‌కర్, మద్రాసుపక్షాన పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పార్థసారథి అయ్యంగార్ పాల్గొన్నారు.

నల్లగొండ వరంగల్, కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్లు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

తుపాకి కాల్పుకు మరణం

హైదరాబాద్, జూన్ 18—

నల్లగొండజిల్లా భువనగిరితాలూకా, బ్రాహ్మణపల్లి, కమ్యూనిస్టు కార్యకర్త కె. కోదండరామరెడ్డిని ఈ నెల 8 వ తేదీరాత్రి హైదరాబాద్ సైనికులు కాల్చిచంపివేశారని ఇక్కడికి వార్తలు వచ్చాయి.

నల్లగొండజిల్లా చెరుకు మెట్టి గ్రామ పట్వారీ హత్యకు కారకుడనే కారణంగా పరిశోధకులు మిరి

చక్కెర పరిశ్రమకు మరొక యేడాదిపాటు రక్షణ

న్యూఢిల్లీ, జూన్ 18—

మరొకసంవత్సరంపాటు 1950వ సంవత్సరం మార్చి 31 వ తేదీవరకు చక్కెర పరిశ్రమకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. టారిఫ్ బోర్డు ఈ విషయమై దర్యాప్తు కొనసాగుతుంటుందనీ ఇండియాప్రభుత్వం వాణిజ్యశాఖ నేడొక ప్రకటన చేసింది.

అసలు ఈ విషయమై పరిశీలన జరిపిన టారిఫ్‌బోర్డు మరి రెండు సంవత్సరాలపాటు రక్షణ కల్పించాలని సిఫారసు చేసింది. 1949 మార్చి 31 వ తేదీతో వెనుకటి రక్షణ యేర్పాట్లు రద్దయిపోతవి.

చెరకు ఉత్పత్తికి ప్రస్తుత పొందుతున్న ధరను, చెరకు విషయంలో జరిగిన పరిశోధనను పరిశీలించి ఎకరా నేలలో మరింత ఎక్కువ చెరుకు పండించడానికి సాధనోపాయములను సూచించు నిమిత్తం ప్రవీణులసంఘం మొకదానిని ప్రభుత్వం నియమిస్తున్నదట.

శ్రీ నళినీరంజన్ సర్కార్

పశ్చిమబెంగాల్ తాత్కాలిక ప్రధాని

కలకత్తా, జూన్ 17—

అనారోగ్య కారణాలవల్ల పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ జూన్ 23 వ తేదీన బయలుదేరి స్విట్జర్లెండ్ వెళుతున్నారు. అక్కడ ఆయన రెండు మాసాలు వుండవచ్చు. ఆయన తిరిగి వచ్చేవరకు శ్రీ నళినీ రంజన్ సర్కార్ తాత్కాలిక ప్రధానమంత్రి పదవిని నిర్వహించగలరని అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

మద్రాస్ హార్బర్ కార్మికుల సమ్మె విరమణ

మద్రాసు, జూన్ 18—

నిన్న అకస్మాత్తుగా సమ్మెచేసిన మద్రాసు హార్బర్ కార్మికులు నేటి ఉదయం మామూలుగా పనిలోనికి వచ్చారు.

మద్యనిషేధ కార్యక్రమం

పోలీసు శాఖకే పూర్తిగా అప్పగింత సంభవమట

మద్రాసు, జూన్ 17—

ప్రస్తుతం చెన్నరాష్ట్రంలోని నగం జిల్లాలలో పోలీసులూ, నగం జిల్లాలలో మద్యనిషేధశాఖ మద్యనిషేధాన్ని అమలుజరుపుతూ వుండడంచేత, రాష్ట్రమంతా ఏదోఒక విధానాన్నిమాత్రమే అనుసరించే విషయమై చర్చించడానికి జూలైలో మద్యనిషేధ శాఖోద్యోగుల సమావేశం జరగగలదని తెలుస్తున్నది.

ఇంతవరకు కానవస్తున్న సూచనలనుబట్టి రాష్ట్రమంతటా మద్యనిషేధం పోలీసుశాఖకు అప్పగించడానికి నిర్ణయం జరగగలదని చెప్పవచ్చు.

ఈవిధంగానే నిర్ణయం జరిగినట్లు మద్యనిషేధ శాఖోద్యోగులను కొనసాగించవలెనా లేక రద్దు చేయవలెనా అన్నసమస్య కూడా ఒకటి కలదు.

అయితే తుదకు ప్రొహిబిషన్ స్టాఫ్‌కాలేజీని ఎత్తివేయడానికి నిర్ణయం జరుగవచ్చు.

పోలీసు శాఖకే పూర్తిగా మద్యనిషేధ కార్యక్రమాన్ని అప్పగించడానికి నిర్ణయించినట్లు ప్రస్తుతం మద్యనిషేధశాఖలో ఉద్యోగాలు చేస్తున్నవారిని పోలీసుశాఖలో చేర్చుకొనడం కూడా సంభవం.

నేటి సాయంత్రం పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, మద్యనిషేధశాఖ కమిషనర్ కలసి మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారితో సమాలోచనలు జరిపారు.

యాలగూడెం తాలూకా మైసూరుపోలీసులు అరెస్టు చేశారు.

మామిడిపండ్ల ప్రదర్శనం

హైదరాబాద్, జూన్ 16—

మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదరీ, ఆయన సతీమణి శ్రీమతి అరుణా చౌదరీ, తల పతితలంపుగా మామిడి పండ్ల ప్రదర్శనానికి వెళ్ళారు. వారివెంట వ్యవసాయశాఖ మంత్రి నవాబ్ జయిన్‌యార్‌జంగ్ కూడా వెళ్ళారు. మామిడి మొక్కలను అంటుకట్టడాన్ని గవర్నర్ చౌధరీ ఉత్సాహంతో పరిశీలించారు.

శ్రీ డి. వి. రేగే

హైదరాబాద్ లేబర్ కమిటీ అధ్యక్షులుగా నియామకం

కటక్, జూన్ 17—

ఒరిస్సా సంస్థానాల విషయంలో ఒరిస్సా ప్రభుత్వానికి సలహాదారులుగావున్న శ్రీ డి. వి. రేగే హైదరాబాద్ లేబర్ కమిటీ అధ్యక్షులుగా నియమించబడ్డారు.

హైదరాబాద్ సంస్థానంలోని కార్మికుల పరిస్థితిని పరిశీలించి, ఇతరరాష్ట్రాలతో సమానంగా శాసనాలు మున్నగునవి చేయవలసిన అవసరాన్ని గురించి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది.

శ్రీ రేగే ఈ నెల 20 వ తేదీని ఒరిస్సా విడిచి హైదరాబాదుకు బయలుదేరుతారు.

ఒరిస్సా సంస్థానాధీశుల స్వంత ఆస్తిపాస్తులను గురించి ఈయన నిర్వహించవలసిన కార్యకలాపం ఈ నెల మొదట్లో శ్రీ వి. పి. మీనన్ ఒరిస్సాకు వచ్చినప్పుడు సమాప్తమైంది.

శ్రీ కోటీశ్వరన్

సికింద్రాబాద్, జూన్ 16—

అమెరికా విద్యావిధానాన్ని, సమస్యలను పరిశీలించడంకోసం మహబూబ్ కాలేజి హెడ్మాస్టర్ శ్రీ ఎం. ఎస్. కోటీశ్వరన్ (అఖిలభారత విద్యాసంఘాల సమాఖ్య కార్యదర్శి) అమెరికా జాతీయ విద్యాసంఘం ఆహ్వానంపై అమెరికా వెళ్ళనున్నారు.

చంద్రనగర్ భవితవ్యం

ఇండియన్ యూనియన్‌లో తప్పక చేరిపోగలదనే ఫ్రెంచి ప్రభుత్వం విశ్వసిస్తున్నదట

పారిస్, జూన్ 18—

ఇండియాలోని తక్కిన ఫ్రెంచి స్థావరాలకు, చంద్రనగర్‌కు భేదంకలదనీ, ఇండియన్ యూనియన్‌లో తక్షణమే చేరిపోవాలని చంద్రనగర్ మునిసిపల్ కౌన్సిల్ 1948 మార్చినెలనుంచీ ఇంతవరకు నాలుగుసార్లు తీర్మానించిందనీ ఫ్రెంచి ప్రభుత్వం విదేశాంగశాఖ నేడొక ప్రకటనచేసింది.

ఇండియన్ యూనియన్‌లో చేరిపోవడానికే చంద్రనగర్ నిశ్చయించగలదని ఫ్రెంచి ప్రజలకు సూచన ప్రాయంగా తెలియజెప్పడానికే ఈ ప్రకటన జరిగినట్లు రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఎట్టిపరిస్థితులలో వచ్చే ఆదివారంనాడు రెఫరెండం జరుగనున్నదో వివరిస్తూ, ఈ ప్రకటన ఇలా పేర్కొన్నది.

"ఇండియాలో తక్కిన ఫ్రెంచిస్థావరాలకంటె చంద్రనగర్ పరిస్థితి భిన్నమైనది. తక్కిన ఫ్రెంచిస్థావరాలు ఫ్రెంచియూనియన్‌లో నిలిచిపోవడానికే కృతనిశ్చయమైనట్లు కనబడుతున్నది. పెక్కు సందర్భాలలో అట్టి అభీష్టాన్ని అవి ప్రకటించినవి కూడా. కాని, చంద్రనగర్ పరిస్థితి మాత్రం భౌగోళికంగానేమి, ఆర్థికంగా నేమి, నైతికసూత్రాల దృష్ట్యానేమి పూర్తిగా భిన్నమైనదని చెప్పక తప్పదు.

"ఫ్రాన్సుతో మూడు శతాబ్దాలనుంచీ గల సంబంధానికి చిహ్నంగా మిగిలివున్న ఈ పట్టణం పరిసర ప్రాంతమై విశేషాభివృద్ధి చెందిన కలకత్తా నగరంనుంచి విడగొట్టబడినట్లుగా వున్నది."

కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి

"ఇండియాలోని విదేశీయ స్థావరాలలో నివసిస్తున్న భారత సంతానంపై పరాయి పాలకుల పైపెత్తనం విధించడం. వారి జన్మహక్కును భంగించడమే. ఇండియన్ యూనియన్‌లో చేరిపోవాలనే తమ ఆభికాంక్షను చంద్రనగర్ ప్రజలు, వారిప్రతినిధులు పునః ప్రకటించగలరనే ఫ్రెంచి ఇండియా జాతీయ కాంగ్రెస్ విశ్వసిస్తున్నది." అని ఫ్రెంచి ఇండియా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యస్. పురుషోత్తమన్ రెడ్డియార్ రెఫరెండంలో పాల్గొననున్న చంద్రనగర్ ప్రజలకు ఒక సందేశం పంపించారు.

రెఫరెండంలో, ఇండియన్ యూనియన్‌లో చేరిపోవడానికే వోటు చెయ్యవలసిందని వివిధ పక్షీయులతో యేర్పడిన సంయుక్త కార్యాచరణ సంఘం ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ నేడొక ప్రకటన చేసింది.

చంద్రనగర్‌లోని ఆ యా వార్డులలో జరిగే రెఫరెండం ఫలితాలను, మొత్తంపై పరిశీలించి రెఫరెండం సర్వజనసామాన్య నిర్ణయించే నిమిత్తం ఒక ప్రత్యేకసంఘం నియమించబడినట్లు ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం "జర్నల్ అఫీషియల్" లో ప్రకటించింది. శ్రీ మన్‌దాను, ([illegible]) శ్రీ కృష్ణలాల్ దాస్, శ్రీ పతీంద్రనాథ్ ఘోష్‌లు ఈ సంఘంలో నియమించబడ్డారు.

దక్షిణ భారతంలోని ఫ్రెంచి స్థావరాలలో రెఫరెండం

సవ్యంగా జరిగేటట్లు ఇండియా ప్రభుత్వం బాధ్యత వహించాలని శ్రీ రామానుజం హెచ్చరిక

పుదుచ్చేరి, జూన్ 16—

కారైక్కాల్ జాతీయ కాంగ్రెస్ కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ కలత్ రామానుజం నేడొక ప్రకటనచేస్తూ ఫ్రెంచి ఇండియా ప్రజల ఆశయాలకు విరుద్ధంగా నిర్బంధంతో రెఫరెండం జరుపుతున్నారని, ఫ్రెంచి ఇండియా ప్రజలను ఇందుమూలంగా తీవ్రమైన పరీక్షకు పాల్పడ జేయుచున్నారనీ వక్కాణించారు. ఆయన ఇంకా కింది విధంగా అన్నారు:

"ఫ్రెంచి ఇండియాలో రెఫరెండం అనేది కపటనాటకం. ఫ్రెంచి వలస పరిపాలనను ఇంకా కొనసాగించే నిమిత్తం ప్రభుత్వంవేసిన ఎత్తుమాత్రమే. దీనిని మొదటినుంచి మేము ప్రతిఘటిస్తూనే వున్నాము.

"ఫ్రెంచి అధికారుల న్యాయబుద్ధిపట్ల మాకు విశ్వాసం లోపించి చాలారోజులయింది. దక్షిణ భారతంలోని ఫ్రెంచి స్థావరాలలో రెఫరెండం జరిగేటట్లయితే ఇండియాప్రభుత్వం కిందివిషయాలను పరిశీలించి బాధ్యత వహించాలి. (1) రెఫరెండం విషయంలో ఇండియన్ పరిశీలకులను కూడా నియమించాలి. (2) వోటర్ల జాబితాలను తిరిగి కొత్తగా తయారుచేయించాలి. (3) బాలట్ పత్రాలు వేర్వేరు రంగులలో సిద్ధపరచబడాలి. (4) వోటర్లకు ప్రత్యామ్నాయ నిర్ణయాత ప్రతిపాదనను ఇండియా, ఫ్రెంచి ప్రభుత్వాలు రెండూ కూడా ఆమోదించాలి. (5) ఆ నెలలోను పోలింగ్ బూతుల నిర్వహణాధికారులను ఇండియా, ఫ్రెంచి ప్రభుత్వాలు నియమించాలి. (6) వోటింగ్ రహస్యంగా జరిగేటట్లు ఇండియా ప్రభుత్వం హామీ ఇవ్వాలి."

క్రికెట్ ఆటగాడు దిలీప్‌సింగ్

కెనడాలో ఇండియా హైకమిషనర్‌గా నియామకం సంభవం

న్యూఢిల్లీ, జూన్ 17—

క్రికెట్ ఆటగాడుగా పేరుపొందిన కుమార్ దిలీప్‌సింహ్‌జీ కెనడాలో ఇండియా హైకమిషనర్‌గా నియమించబడవచ్చునని తెలుస్తున్నది. కెనడాలో లోగడ హైకమిషనరుగావున్న సర్దార్ ఎచ్. ఎస్. మాలిక్ ఫ్రాన్సులో ఇండియా రాయబారిగా నియమించబడుతారట.

పాకిస్తాన్ రక్షణశాఖ కార్యదర్శి మిస్టర్ ఇస్కందర్‌మీర్జా నాయకత్వాన ఈనెల 10 వ తేదీన వాషింగ్టన్ చేరిన మిలిటరీ మిషన్ ఆనాటి నుంచి అక్కడి సైనికస్థావరాల పరిశీలన ప్రారంభించినది.

1వ పేజి తరువాయి

షేక్ అబ్దుల్లా ప్రకటన

చరిత్రాత్మకమైన ఈమహత్కార్య నిర్వహణలో మనం చేసేందల్లా మన ఆదర్శాలను పాటించడమే. నిజానికి గాంధిమహాత్మునిబోధలే మన విశ్వాసాన్ని అవలంబనచేసినవి. అగష్టు రోజులలో మనలను కార్యాచరణకు పురికొల్పినవి.

"స్వభావతః మనం శాంతి ప్రియులం. శాంతి సామరస్యాలు వాసగినప్పుడే జీవిత పరమార్థం ఈడేరగలదని మన విశ్వాసం. మానవునికీ, మానవునికీ మధ్య అడ్డుగోడలనునిర్మించడమేమి విభక్షణను పాటించడమేమి తలపునకు వస్తేనే మనకు భీతికలుగుతుంది. మతాన్నిబట్టిగానీ, తెగనుబట్టిగానీ "జాతి" "జాతీయత" యేర్పడుతవనే భావన మనకు గిట్టదు. కష్టసుఖాలలో సమంగా పాలుపంచుకొంటూ ఒకే ఆదర్శాలను విశ్వసిస్తూ, ఒకేజీవిత విధానాన్ని అవలంబించే ప్రజాసమష్టే వసే—జాతి.

"ఇండియా ప్రజలు అంతవారాలుగా నిర్బంధంగా తోడ్పడకపోతే, కాశ్మీర్‌లో ఇన్ని విజయాలను మేము సాధించి వుండేవాళ్ళము కాదు. ఇండియా ప్రభుత్వంతోడ్పాటువల్ల మాకు అద్భుత బలసంపద కలిగింది. సమయానికి భారత సైన్యం రాకపోయినట్లయితే ఏమి జరిగి వుండేదో నేను వూహించలేను.

కాశ్మీర్ ప్రజలు, ఇండియన్ సైన్యము కూడా దుండగులతో పోరు సల్పారంటే—కొంత భూభాగం నిమిత్తం మాత్రమే కాదు. ఏ జీవిత దృక్పథము కొరకు భారత జనులు ఆత్మబలి దానం చేశారో, ఆ జీవిత దృక్పథానికి హాని కలుగకుండా వుండడానికే, ఈ పోరు జరిగింది.

"భారత సైనికులు మా పోరాటాన్ని తమ పోరాటంగానే భావించి మాపై ప్రేమాభిమానాలను వర్షించారు. మేమెన్నటికీ ఆ ఋణజాలము వారిఋణం పూర్తిగా తీర్చుకోలేము."

"అనేకమంది అనేక విధాలుగా మాకుసహాయపడినందువల్లనే మాకు విజయం కలిగింది. ఈ సందర్భంలో నెహ్రూ, సర్దార్ పటేల్, శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగారల సలహాలు, సహకారం మాకు చాలా మేలు చేసినవి."

కాశ్మీర్ యువరాజా

జూన్ 20 వ తేదీన సంస్థాన పరిపాలనాధికార స్వీకారం

శ్రీనగర్, జూన్ 17—

తన తండ్రి స్థానంలో తాత్కాలికంగా కాశ్మీర్ సంస్థానాధిపతి పదవిని స్వీకరించడానికై కాశ్మీర్ యువరాజా కరణ్‌సింగ్ జూన్ 20 వ తేదీన యిక్కడికి రాగలడని తెలుస్తున్నది.

కాశ్మీర్ మహారాజా హరిసింగ్ కొంతకాలం తన అధికారాన్ని కుమారునికి అప్పగించి దేశాంతరాలకు వెళ్ళగలడన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

హిస్సార్ సత్యాగ్రహం

షేఖుపురంలో నలుగురు రైతులకు శిక్ష

అమృత్‌సర్‌లో సోషలిస్టులచే ప్రదర్శనాలు

అమృతసర్, జూన్ 17—

సోషలిస్టు కార్యకర్తలు నిన్న ఇక్కడ "హిస్సార్ దినోత్సవం" జరిపారు. ఇద్దరిద్దరుగాను ముగ్గురు ముగ్గురుగాను కూడి నగరప్రధాన వీధులలో ప్రదర్శనాలు జరిపారు.

సోషలిస్టు కార్యకర్తలు నినాదాలు వ్రాసిన అట్టలతో ఊరేగింపు జరిపారు. హిస్సార్ జిల్లా రైతుల బాధలను తీర్చాలని, ఎజెంట్లగురించి వారిని తొలగించి పేదలను అవనేయాలని ఆ నినాదాలలో స్పష్టం చేయబడింది. కాకపోతే పోలీసులకు ఇబ్బంది కలిగించినందువల్ల ఒక సోషలిస్టు అరెస్టు చేయబడ్డారు.

హిస్సార్‌లో శిక్షలు

హిస్సార్‌జిల్లా "షేఖుపురా" సత్యాగ్రహం చేసిన నలుగురు రైతులకు ఒక సంవత్సరం కఠినశిక్ష విధించబడింది.

వ్యవసాయపు భూములనుంచి రైతులను తొలగించివేయడాన్ని ప్రతిఘటించడానికి మే 16 వ తేదీన సోషలిస్టులు ఈ సత్యాగ్రహం ప్రారంభించారు.

మాలిఖార్ విధానాన్ని రద్దు చేయాలని, రైతులను ఎస్టేటునుంచి వెళ్ళగొట్టడాన్ని ఆపివేయాలని ఈ సత్యాగ్రహులు కోరారు.

టోకియో, జూన్ 17—

పదిలక్షల డాలర్ల విలువగల వార్తా ప్రచార సాధనాలను జపానునుంచి కొనడానికి త్వరలోనే యిప్పటి బర్మా పత్రిక ప్రతినిధి యు. వాంగ్ టిన్ రాయబారాలు ప్రారంభిస్తాడని తెలుస్తున్నది. ఈ పరికరాలలో రేడియో ట్రాన్స్‌మిటర్లు, రిసీవింగుసెట్లు, టెలిఫోను సాధనాలు ముఖ్యంగా వుంటాయి.

నళిని ఏజెన్సీస్ (ఇండియా)
117, ఆర్మీనియన్ స్ట్రీట్
పి. బి. 1568 మద్రాసు ఫోన్: 3402
మీకు కావలసిన
కెమికల్స్:
కాస్టిక్ సోడా, సోడాయాష్, బ్లీచింగ్ పౌడర్, సోడియమ్ సల్ఫైడ్, హైడ్రోస్, హైపో, ఆగ్జాలిక్ యాసిడ్, స్టియరిక్, మటన్‌టాల్లో, ఇతర కెమికల్స్.
యంత్రాలు:
యార్నొర్, తదితర ఆయిల్ ఇంజనులు స్టాక్ చేసివున్నవి. వెంటనే డెలివరీ చేయగలం.

కాబోవు రాజధాని
విజయవాడ (గవర్నరుపేట)లో 300 చ.గ.ల స్థలం (2 గదులు, వరహాలతో) అమ్మబడును. పోస్టాఫీసు, బస్‌స్టాండుసమీపం. చ. గ. 1-8 రూ. 25/-లకు దగ్గరగా కొనదలచువారు వెంటనే వ్రాయండి. వెంటనే స్వాధీనం చేయబడును.
ఇంకా చిన్న మేడ, సినిమాహాలు, షోరూము లకు అనుకూలం అమ్మకమునకు కలవు.
పోస్టుబాక్సు 82. విజయవాడ

గుంటూరుజిల్లా కోర్టులో
O. P. 49 of 1949
1. గొల్లపూడి సీతారామశాస్త్రి ఎంపు సీతారామ్,
2. కోట వెంకటేశ్వర్లు నాయుడు వగైరా వి. కోట—పిటీషనర్లు.
and
వాసిరెడ్డి వెంకటప్పయ్య వగైరా—రెస్పాండెంట్లు.
శ్రీ కోట లక్ష్మయ్య నాయుడుగారు వివస్థా శ్రమములో వున్న Free Hospital కుగాను ధర్మముగా యివ్వబడిన గుంటూరు తాలూకా శేకూరు గ్రామములోని యీ 20.37 సెంట్లు. శేకి మొత్తం భూమిని పిటీషనర్లు శేకూరు కాపురస్తుడు వాసిరెడ్డి వెంకటప్పయ్యగారికి రు. 12,000 లకు విక్రయించి కల్యాణ కాపులోని సుబ్బారావు వెంకటప్పయ్య నగరాలవద్ద యీ. 12-18 సెంట్ల మాగాణి భూమిని ఖరీదు చేయుటకు పర్మిషన్ యివ్వవలెనని పిటీషనర్లు పిటీషన్ దాఖలుచేయగా 2-7-1949 తేదీకి నోటీసు విచారణ తొను వాయిదా వేసినారు గనుక అభ్యంతరమున్నవారు నాయుడు రోజున స్వయముగా హాజరై తెలియపరుచుకోవలెను. తరువాత మొత్తం పరిశీలనకు తీర్మానించబడును.
ఎన్. వి. యస్. నరసింహారావుగారు,
పి. టి. బారిష్టరు.

గుత్తి డి. మునసబు కోర్టు
O.S. 52/49
వాది—కె. రామారావు, తిమ్మనచర్ల,
ప్రతివాదులు—1. కె. బ్రహ్మానాచారి,
2. గోరి ఎరకప్ప, తిమ్మనచర్ల,
పై నంబరు వాది ప్రతివాదులపైన ప్రామిసరీ నోటు దావాకు రు. 544-0-0 లకు దావా దాఖలు చేసివుంటున్నారు. 1 వ ప్రతివాదికి ఆక్షేపణ వున్నయెడల 24—6—49 తేదీన 11 గంటలకు కోర్టువారి యెదుట హాజరై జవాబు చేసుకోవలెను. లేనియెడల యెక్స్‌పార్టీ చేయబడునని తెలిపినది.
కే. శ్రీపతిరావు,
వాదివరం వకీలు.

ది పీపుల్స్ ఇన్స్యూరెన్స్ కంపెనీ, లిమిటెడ్
(స్థాపితం: 1926)
ప్రధాన కార్యాలయం:
పీపుల్స్ బిల్డింగ్ - ఫోర్ట్ - బొంబాయి.
రాయలసీమ జిల్లాలలో మంచి జీతము, అలవెన్సుపై ఏజెన్సీస్ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేయ గలవారు కావలెను. బిజినెస్ గ్యారంటీ అవసరం.
చిరునామా: ది పీపుల్స్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్, 30, మూర్ స్ట్రీట్, మద్రాసు 1.

"ఆంధ్రప్రభ"

రచయితలకు మనవి

మాకు డబ్బు పంపేటప్పుడు, ఎందునిమిత్తమై పంపుతున్నదీ, పంపుతున్నవారి పూర్తి చిరునామా సహా వివరంగా తెలియజేయవలసిందని మనవి. ఈ విధంగా స్పష్టంగా ఆ వివరాలు తెలియజేయని పక్షంలో ఎందునిమిత్తమై పైకం మాకు చేరిందో తెలియదు. కనుక, అందువల్ల మాకు, మీకు చాలా ఇబ్బంది కలుగటమేగాక, ఆ లెక్క తేలేవరకు చాలా ఆలస్యం జరుగవచ్చు. అందుచేత ఎందు నిమిత్తమైనా సరే డబ్బు పంపేటప్పుడు పూర్తి వివరాలతో "మేనేజర్" "ఆంధ్రప్రభ" మౌంట్‌రోడ్, మద్రాసు అని స్పష్టంగా మా చిరునామా వ్రాయాలని కూడా వినతి. అలా కాక మా కార్యాలయంలోని ఉద్యోగుల పేర్లతో పంపరాదని మరొక మనవి.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ప్రకటన

నరసపూర్‌లో (పశ్చిమ గోదావరిజిల్లా) మా దిన పత్రికలు అమ్మకానికి ఏజెంటుగా 16-6-49 తేదీనుంచి శ్రీ స. కేశవరావుగారు నియమించబడినారు.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థిత్వ దరఖాస్తు రుసుము

అపోహలకు రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి సమాధానం

విజయవాడ, జూన్ 13—

జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచెయ్యగోరువారు నూతనముగా తిరిగి దరఖాస్తులు పెట్టుకోవాలన్న రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గం నిర్ణయంపై బయలుదేరిన అపోహలను తొలగిస్తూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచెయ్యగోరువారు లోగడ 1946 లో దరఖాస్తురుసుము చెల్లించి, దరఖాస్తు చేసికొన్నప్పటికీ క్రొత్తగా రుసుముచెల్లించి దరఖాస్తు పెట్టుకోవాలన్న నిర్ణయంపై పత్రికలలో విమర్శలు బయలుదేరుతున్నందున ఈ ప్రకటన చెయ్యవలసి వచ్చింది.

"లోగడ 1946 లో వచ్చిన దరఖాస్తురుసుములో నాల్గవవంతు మాత్రమే రాష్ట్రకాంగ్రెసు సంఘానికి ముట్టినది. మిగిలిన రుసుమంతా ఆయా జిల్లా సంఘాలకే చెందినది. రాష్ట్ర సంఘమునకు చెందిన నాల్గవవంతు రుసుము కోటా, అపీలు రుసుము గూడ అపీళ్ళవిచారణ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం చేసిన పర్యటనలలో ఖర్చు అయింది.

"ఇదే విధంగా జిల్లా సంఘాలు కూడా అభ్యర్థుల నిర్ణయ సందర్భంలో చేసిన పర్యటనల క్రింద దరఖాస్తు రుసుములోనుండి ఖర్చుచేశారు.

"ఇట్లు వచ్చిన దరఖాస్తు రుసుములో చాలా భాగము ఖర్చు అయిపోయి అభ్యర్థుల నిర్ణయ కార్యక్రమ మంతయు దాదాపు పూర్తి అయిన పిమ్మట ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేయటం జరిగింది.

"అప్పట్లో అమలులోవున్న అభ్యర్థుల నిర్ణయ విధానమునకు సంబంధించిన నియమావళిలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గమువారు 1946 ఆగస్టు 20 వ తేది సమావేశంలో 22 వ తీర్మానం ద్వారా చేసిన సవరణలో దరఖాస్తు రుసుము పెంచడమేగాక, అట్లు పెంచబడిన దరఖాస్తు రుసుము మొత్తంగాని, కొంతభాగంగాని ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదని, దరఖాస్తులు తీసికొనుటకు ముందుగనే స్పష్టపరచింది.

"అయినప్పటికీ వసూలైన దరఖాస్తు రుసుము అభ్యర్థుల నిర్ణయ సందర్భంగా వివిధ కాంగ్రెసు సంఘాలకు అయిన ఖర్చును గమనిస్తూ అప్పట్లో జిల్లాబోర్డు ఎన్నికలు జరుగవని తేలినమీదట దరఖాస్తుదారులకు రుసుములో సగభాగం వాపసు చేయవలసిందిగా జిల్లా కాంగ్రెసు సంఘాలను ఆదేశించింది.

"జిల్లాసంఘాలు తమకు సగం రుసుము వాపసు చేయలేదని, ఏకొద్దిమందో మాత్రమే రాష్ట్రకాంగ్రెస్ సంఘమునకు ఫిర్యాదుచేసుకొన్నారు. అట్లు మాకు వచ్చిన పిటీషన్లు అన్నింటిని అవసర చర్య నిమిత్తం ఆయా జిల్లా సంఘాలకు అప్పుడే పంపించాము."

"కావున దరఖాస్తు రుసుము వాపసు చేయుటలో రాష్ట్ర కాంగ్రెసు సంఘం ఎవ్వరికీ ఏవిధమైన అన్యాయం చేయలేదని, కాగా ఔదార్యంతోనే ప్రవర్తించిందని తెలియగోరెదను.

"ఇట్టి పరిస్థితులలో తిరిగి ఎన్నికలు వస్తున్నాయి. అభ్యర్థుల నిర్ణయ విధానమునకు సంబంధించిన యావత్తు కార్యక్రమాన్ని తిరిగి మొదటి నుండి ప్రారంభించవలసివున్నది. లోగడ దరఖాస్తులు తీసుకొన్న పిమ్మట మూడేండ్లు గడచి, పరిస్థితులు ఎంతగానో మారినాయి.

"కావున మార్పు చెందిన ప్రస్తుత పరిస్థితులు తిరిగి క్రొత్తగా జరుగనున్న ఎన్నికలకు క్రొత్తగా దరఖాస్తులు తీసికొని అభ్యర్థుల నిర్ణయమునకు గడంగవలసిన అవసరం ఏర్పడింది. కావున పాతదరఖాస్తులను, పాతదరఖాస్తు రుసుంతో నిమిత్తంలేకుండా తిరిగి క్రొత్తదరఖాస్తులను నిర్ణీత రుసుముతో, అభ్యర్థులుగా పోటీ చెయ్యగోరు వారందరు పంపుకోవాలని రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గమువారు నిర్ణయించారు. ఈ విషయమై యిక ఎవ్వరు ఏవిధమైన అపోహలకు తావీయకుందురుగాక అని ఆశిస్తున్నాను."

గుంటూరు, నెల్లూరు కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తులకు గడువు

విజయవాడ, జూన్ 14—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"గుంటూరు, నెల్లూరు జిల్లాబోర్డుల ఎన్నికలలో పోటీ చెయ్యదలచుకున్న కాంగ్రెస్ అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారాలను, నిర్ణీతమైన రుసుముతో సహా ఈ నెల 18-వ తేదీలోగా విజయవాడలోని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయానికి పంపవలసిందిగా కోరుతున్నాను."

బాపట్లలోని విద్యాశాఖ కార్యాలయం

ఒంగోలుకు మార్చవలసిందని విజ్ఞప్తి

ఒంగోలు, జూన్ 14—

ఒంగోలు పట్టణ కాంగ్రెసు కార్యవర్గంవారు ఇటీవల సమావేశమై జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని బాపట్ల నుంచి ఒంగోలుకు మార్చవలసినదిగా కోరుతూ తీర్మానించి మద్రాసు ప్రభుత్వం వారికిని, విద్యాశాఖ డైరెక్టరుకు తీర్మానం నకళ్ళను పంపారు. ఒంగోలు తాలూకా కాంగ్రెసు సంఘంవారుకూడా జిల్లా విద్యాశాఖకార్యాలయాన్ని ఒంగోలుకు మార్చవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు

అనకాపల్లి కొలగార్ల సంఘ తృతీయ వార్షికోత్సవం జూన్ 19 వ తేదీ సాయంత్రం 4 గంటలకు గాంధీ మార్కెట్టులో డాక్టర్ లంక సుందరంగారి అధ్యక్షతను జరుగుతుంది. [illegible] చేయుటకు వెంకట నరసింహం పంతులు అన్నా ప్రగడ కామేశ్వరరావు, కొవ్వలి గోపాలరావుగార్లు వక్తలు.

జూపూడి పోలీసు స్టేషన్‌పై దాడి

ఒంగోలు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఒకని అరెస్టు

ఒంగోలు, జూన్ 15—

ఇటీవల జూపూడి పోలీసు స్టేషన్ మీద జరిగిన దాడిలో, పాల్గొన్నట్లు అనుమానింపబడ్డ గోళ్ళమూడి అంకులు ఎలియాస్ ప్రకాశం అనే అతనిని పొన్నూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. సీతారామయ్యగారు 13 వ తేదీన ఒంగోలు అమెరికన్ ఆసుపత్రిలో అరెస్టుచేశారు. ఇతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నేటి ప్యాసింజర్‌లో ఇతనిని గుంటూరు జనరల్ ఆసుపత్రికి తీసుకొనిపోతున్నారు.

"అరాజకాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం సందేహించదు"

కమ్యూనిస్టులకు గుంటూరు జిల్లాకలెక్టర్ హెచ్చరిక

గుంటూరు, జూన్ 14—

జూపూడి గ్రామస్థులకు ధైర్యం కలగడానికి కావలసిన ఏర్పాట్లుచేసి గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ టి. ప్రభాకరరావు నాయుడుగారు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ బి. ఎన్. కళ్యాణరావుగారు నేటి వుదయం యిక్కడికి తిరిగి వచ్చారు.

కమ్యూనిస్టులకు హెచ్చరికచేస్తూ అరాజక చర్యలను పూర్తిగా అణచి వెయ్యడానికి ప్రభుత్వం ఎట్టి కఠిన చర్యలను తీసుకోడానికైనా సందేహించదని కలెక్టర్ చెప్పారు.

హరిజనసేవా కార్యక్రమం

సహకారానికి శ్రీ మాగంటి బాపినీడుగారి విజ్ఞప్తి

ఏలూరు, జూన్ 15—

ఆంధ్రరాష్ట్ర హరిజనసేవక సంఘాధ్యక్షుడుగా నియమింపబడ్డ శ్రీ మాగంటి బాపినీడు (ఎం. ఎల్. ఎ) గారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"ఆంధ్ర హరిజన సేవకసంఘం అధ్యక్షపదవిని నన్ను స్వీకరించ వలసిందిగా చాలాకాలం నుంచి అఖిలభారత హరిజన్ సేవక సంఘాధ్యక్షులు శ్రీ టక్కర్ బాపాగారు కోరుతూవచ్చారు. ఇంతవరకు ఎలాగో అంగీకరించకుండానే జరుపగలిగాను. మహాత్మునికి ప్రీతికరమైన నిర్మాణ కార్యక్రమాన్ని ఆచరించడానికి ఎక్కువ ప్రాధాన్య మివ్వడం మనవిధి అన్న తలంపుతో ఇటీవల తిరిగి శ్రీ టక్కర్‌బాపాగారు తెలియజేయడం చేత కాదనలేకపోయాను. హరిజన సేవకసంఘం 1932 లో స్థాపించిననాటి నుంచి 1942 లో నన్ను అరెస్టు చేసేవరకు ఈ సంఘానికి కార్యదర్శిగా పనిచేసేభాగ్యం నాకు కలిగింది. పెక్కుమంది హరిజన సేవకులు నాతో సహకరించారు. అన్యోన్య సహకారంతో ఆంధ్రదేశంలోని అన్నిజిల్లాలలోను ఈ శాఖను స్థాపింపగలిగాము. చాలాచోట్ల వసతిగృహాలు, ఇతర సంస్థలు స్థాపింప గలిగాము. వీటి ఫలితంగా నేడు అనేకమంది పట్టభద్రులు, ఉద్యోగులు తయారవుతున్నారు.

"హరిజనులలో నూతన చైతన్యం కనబడుచున్నది. ప్రభుత్వ సహాయం పొందుతూ నడపబడుతున్న వసతిగృహాలు ఆంధ్ర దేశంలో 150 ఉన్నవని వింటున్నాను. హరిజనాభివృద్ధికి గాను దశవర్ష ప్రణాళిక ఒకటి సిద్ధపరచబడింది. ప్రభుత్వంకూడా దూరి విరాళాన్ని ఈ పనికై ప్రత్యేకించింది. రాజ్యాంగ పరిషత్తు ప్రత్యేకకుల ప్రాతినిధ్యాన్ని రద్దు చేసినప్పటికీ, శాసనసభలలో హరిజనులకు ఇక పదేండ్లవరకు ప్రాతినిధ్యం ఉండగలదని నిర్ణయించింది. వీటి నన్నిటి బట్టి చూస్తే మనం చెయ్యవలసినపని ముందు చాలా ఉన్నదని స్పష్టపడుతున్నది.

"నేను త్వరలోనే వర్కర్ల నందరిని సమావేశపరచి, రాష్ట్ర, జిల్లా సంఘాలు చెయ్యవలసిన పనులను గూర్చి చర్చించి భావి కార్యక్రమాన్ని నిర్ణయించ దలచాను. కావున ఈ పవిత్ర హరిజనాభివృద్ధి కార్యక్రమానికి వర్కర్లు అంతా సమావేశానికి హాజరై నాకు తమ సహకారం సంపూర్ణంగా ఇస్తారని నమ్ముతున్నాను."

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశం

చెన్నపురిలో జూన్ 24 వ తేదీని

గుంటూరు, జూన్ 14—

ఆంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"ఆంధ్ర మహాసభ స్థాయిసంఘ సమావేశం ఈ నెల 24 వ తేదీని చెన్నపురిలో జరుగుతుంది. సరిగా ఏవేళకు ఏచోట జరిగేదీ సంయుక్త కార్యదర్శి శ్రీ తట్టా రాఘవాచారిగారు తరువాత తెలియజేస్తారు.

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై నాయకత్రయం నివేదికపై ఆంధ్ర మహాసభ కార్యవర్గం లోగడచేసిన తీర్మానం విషయమై స్థాయిసంఘ సమావేశంలో చర్చజరుగుతుంది. ఆంధ్రమహాసభ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్, ఆంధ్రరాష్ట్ర సిద్ధికోసం పనిచేస్తున్న ఆంధ్రదేశంలోని యితర సంస్థల ప్రతినిధులతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి నాయకత్రయ నివేదికపై ఏకగ్రీవంగా తీర్మానం చెయ్యాలని కార్యవర్గాధ్యక్షుడు శ్రీ హరిసర్వోత్తమరావుగారు చేసిన సూచన విషయమైనాడా సమావేశంలో ఆలోచింపబడుతుంది.

తెలుగునాడు

గొల్లల మామిడాడ

కాకినాడ తాలూకా గొల్లల మామిడాడలో భిషగాచార్య శ్రీ గొట్టుముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి 12 వ తేదీని సన్మానం జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. సెంట్రల్ బోర్డును గూర్చి, ఆయుర్వేద అభివృద్ధికి గల సాధక బాధకాలనుగూర్చి పలువురు ఉపన్యసించారు. శ్రీ శాస్త్రిగారు, సమాధానం చెబుతూ వైద్యులందరు స్నేహ సుహృద్భావాలతో పనిచెయ్యవలసిన ఆవశ్యకతను గురించి, విజ్ఞానాభివృద్ధిని గురించి చెప్పారు. గొల్లల మామిడాడ ప్రాంతీయ సంఘం స్థాపించబడింది.

పలివెల

ఈ గ్రామంలోని శ్రీ ఆంధ్రకేసరీ గ్రంథాలయ ద్వితీయ వార్షికోత్సవం శ్రీ నారాయణమూర్తి ఉన్నత పాఠశాలలో శ్రీ భమిడిపాటి వెంకటకృష్ణయ్యగారి అధ్యక్షతను 13 వ తేదీని జరిగింది. గ్రంథాలయ ప్రయోజనాలను గురించి వాటిని నిర్వహించ వలసిన విధానాన్నిగురించి వక్తలు మాట్లాడిన తర్వాత తేనీటివిందు జరిగింది.

కాటూరు

14 వ తేదీ సాయంకాలం కాటూరు గ్రామంలో మిస్టర్ అర్పికట్ల జోసెఫ్, శ్రీ వెల్లంకి వెంకట కుటుంబయ్యగారు కలిసి హరిజనుల చేత గ్రామంలోని ఎనిమిది బావులలోను నీరుతోడించారు. ఆనీటిని సవర్ణులు కూడా కొందరు పుచ్చుకున్నారు. స్థానిక కాంగ్రెసువారు కె. నరసయ్యగారు సబ్ ఇన్‌స్పెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాళహస్తి

కాళహస్తి హరిజన సేవకసంఘ కార్యవర్గ సమావేశం శ్రీ తలిశెట్టి వెంకటాచలపతిగారి అధ్యక్షతను జరిగింది. ఆంధ్రనాయకులు శ్రీ ప్రకాశంపంతులుగారు, రాష్ట్రపతి డాక్టర్ బి. పట్టాభి సీతారామయ్యగారు, శ్రీ బులుసు సాంబమూర్తిగారు యన్. జి. రంగాగారు ఆంధ్రప్రజల పురోభివృద్ధికై తమ వ్యక్తిగతపార్టీ భేదాభిప్రాయాలను విడనాడి నూతన రాజ్యాంగం అమలులోకి రాకముందే చెన్నపట్నంతోసహా ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం జరిగేటట్లు కృషి చెయ్యవలసిందిగా కోరుతూ తీర్మానించారు. కాళహస్తి హరిజన హాస్టల్ స్థాపించడానికి ఒక కమిటీని నియమించారు. కాళహస్తి లెదర్ వర్కర్సు కో-ఆపరేటివ్ సొసైటీని ఒక ఉపసంఘంచే నడిపించుటకు ఏర్పాటు చేశారు.

రేబాల

ఆజాద్ హింద్ గ్రంథాలయ సంఘం కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. శ్రీ బెజవాడ సత్యనారాయణగారు అధ్యక్షులు శ్రీ కాళహస్తి లక్ష్మీకాంతశర్మగారు కార్యదర్శి.

ఇక్కడి ఆజాద్‌హింద్ గ్రంథాలయం స్థాపకులలో ఒకరైన శ్రీ కనుపూరు వేంకటరమణారెడ్డిగారు తన వివాహసందర్భంలో గ్రంథాలయానికి 25 రూపాయలు విరాళమిచ్చారు.

నర్సాపురం

అఖిల భారత తంతుక గృహపరిశ్రమల కాంగ్రెస్ సభ కార్యకర్తలు ఈ పట్టణానికి 8 వ తేదీని వచ్చి యిక్కడ ఒక శాఖను నెలకొల్పారు. జూలై నెలలో కాకినాడలో జరుగనున్న మహాసభకు ప్రతినిధుల ఎన్నికలు జరిపారు.

ఈ పట్టణంలోని మెయిన్‌రోడ్డు పైనున్న ఆక్రమణలను విమ్మ తాలూకా తహశీల్దారు పోలీసుల సహాయంతో కూలీలచే తీసి వేయించారు.

రాజోలు

రాజోలు పట్టణ మహిళాసంఘ వార్షికోత్సవం శ్రీమతి చెంగల్వల సీతా మహాలక్ష్మమ్మగారి అధ్యక్షతను జరిగింది. కార్యదర్శిని శ్రీ యర్రమల్లి శేషగిరమ్మగారు వార్షిక నివేదికను చదివారు జమా-ఖర్చులు ఆమోదింపబడిన పిమ్మట నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. స్త్రీ అభ్యుదయం విషయమై, శ్రీమతి మాణిక్యాంబదేవి, సూర్య కాంతమ్మగార్లు ఉపన్యసించారు. సంఘం యాజమాన్యమున నడుపబడుచున్న "గాంధీ స్మారక హిందీ పాఠశాల విద్యార్థినులు "లోభి" అనే నాటకాన్ని ప్రదర్శించారు.

బుదరాయవల్స

ఇక్కడి పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ జనాబ్ ఇబ్రహీం సాహెబ్ బహద్దూరు బదిలీచెయ్యబడిన సందర్భంలో పి. వి. ఆర్. బ్రదర్సు కంపెనీ మాంగనీస్‌గని ప్రొప్రయిటర్లు, మాంగనీసు వర్తకులు 10 వ తేదీని తేనీటివిందు చేశారు. శ్రీ నందగిరి రామారావుగారి అధ్యక్షతను సభ జరిగింది.

వసంతవాడ

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరుతాలూకా వసంతవాడ గ్రామంలో 5 వ తేదీ ఉదయం 7 గంటలకు సదరు గ్రామ కాపురస్థులు అనుమోలు బాలకృష్ణయ్యగారిచే శ్రీ రామలింగేశ్వరస్వామివారి ఆలయంలో ధ్వజప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ, శ్రీ స్వామివారి కల్యాణం జరుపబడినవి. పేదలకు అన్నదానం చెయ్యబడింది.

సోంపేట

సోంపేట తాలూకా కాంగ్రెసు సెలెక్షన్‌కమిటీ వారు జిల్లాబోర్డు ఎన్నికలకు మందసానియోజకవర్గానికి శ్రీ భువనేశ్వరనాయుకో సంతోషరాయిగారిని సోంపేట బారువ నియోజకవర్గానికి శ్రీ దున్న బోసాహు గారిని కాంగ్రెసు అభ్యర్థులుగా నిలబెట్టవలసిందిగా జిల్లాకాంగ్రెసు సంఘానికి సూచిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఒంగోలు

"కవితా పండితమండలి" ఆధ్వర్యాన శ్రీ వంగాస్కుల ఆదినారాయణశాస్త్రిగారు "ప్రాచీన విజ్ఞానం" అనేవిషయాన్ని గురించి స్థానిక, పి. వి. ఆర్, హిందూపాఠశాలలో జరిగిన సభలో ఉపన్యసించారు. శ్రీ మైసంపాటి శ్రీనివాసరావు (హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణ సంఘం కార్యదర్శి) గారు సభకు అధ్యక్షత వహించారు.

బాపట్ల

15 వ తేదీని బాపట్లలో క్రొత్తగా ఆంధ్రాబ్యాంకి బ్రాంచి స్థాపించబడింది. ప్రారంభోత్సవ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కోన వెంకటరావు పంతులుగారు అధ్యక్షత వహించారు. బ్యాంకులవల్ల కలిగే ఉపయోగాలనుగూర్చి ఆయన ముచ్చటించారు. ఆంధ్రాబ్యాంకు అసిస్టెంటు మేనేజర్ శ్రీ ఇ. రామచంద్రమూర్తిగారు ఆంధ్రాబ్యాంకు చేసిన సేవను తెలియజేశారు. బాపట్ల ఆంధ్రా బ్యాంకు బ్రాంచి మేనేజర్ శ్రీ బి. కృష్ణమూర్తిగారి వందనాలతో సభ ముగిసింది.

నెల్లూరు

నెల్లూరుజిల్లా సోషలిస్టు పార్టీ ఆధ్వర్యాన 15 వ తేదీ సాయంత్రం తిప్పరాజు వారి సత్రం వద్ద శ్రీ ముండి జగన్నాథంగారి అధ్యక్షత బహిరంగ సభ జరిగింది. కాంగ్రెస్ పట్ల ప్రజల విశ్వాసం తగ్గడానికి గల కారణాలను ఆయన వివరించారు. తర్వాత లంకనుంచి వచ్చిన శ్రీ అభివర్ధని మాట్లాడుతూ, కమ్యూనిస్టులు దేశానికి శత్రువులన్నారు. శ్రీ ఎ. చక్రదారుగారు దేశంలోని సామాన్య ప్రజలసేవ చేయగలిగింది ఒక్క సోషలిస్టు పార్టీయే అన్నారు.

కాళహస్తి హైస్కూలులో అడ్మిషన్ల నిరాకరణ

వసతిసౌకర్యాలులేని కారణంగా

కాళహస్తి, జూన్ 14—

కాళహస్తిబోర్డు హైస్కూలులోని క్రింది తరగతులలో విద్యార్థులను చేర్చుకోవద్దని జిల్లా బోర్డువారు, ఉత్తరవులు జారీచేశారని, హెడ్మాస్టరు తెలియజేశారు. ఇందుకు కారణం, స్కూలుకు భవన సౌకర్యం లేక పోవడమేనట. ప్రతి సంవత్సరం యిట్టి యిబ్బంది కలుగుతునే వున్నది. తాత్కాలికంగా నైనా పాకలు వేసి కట్టించి యివ్వరాదు. విద్యార్థులు చేర్చుకోబడరని ఆయన ఖండితంగా చెప్పారు.

ఈసందర్భంలో శ్రీ పి. ధర్మారావుగారు జరిపిన పోరాటంలో జిల్లాబోర్డువారు పాకలు షెడ్లు కట్టించి యివ్వనిదే హైస్కూలులోని విద్యార్థులను తీసుకోరాదని చేసిన వుత్తరువు వుపసంహరించుకొనవలసిందని, పాఠశాలకు పట్టణంలోని ఇండ్లను అద్దెకుతీసుకోవలసిందనీకోరుతూ తీర్మానం చేశారు.

ఈవిషయమై అధికారవర్గంతో సంప్రతింపులు జరుపడానికి శ్రీ ఎ. బలరామరెడ్డిగారికి అధికారమిస్తూ తీర్మానించారు.

యెంపేడులో ఆరుగురు అరెస్టు

కాళహస్తి సమీపంలోని యెంపేడు గ్రామ రైతులు టి. చెంచురెడ్డి, శా. నల్లప్పరెడ్డి, పుల్లూరు పర్చారెడ్డి, టి. కాళప్పరెడ్డి కుమారుడు చెంచురెడ్డి, వల్లం చిన్నవాడు, జంగాలపల్లె నారాయణరెడ్డిలను పల్లం సబ్‌ఇన్‌స్పెక్టర్ తాటిచెట్లను పర్మిట్ లేకుండా నరికి తీసికొని పోయినారన్న నేరానికి అరెస్టుచేసి కాళహస్తి సబ్‌జైలుకు పంపారు. వారు జామీనుపై విడుదల చేయబడ్డారు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

వెంకటాపురంలో ఒకని అరెస్టు

మార్చి నెలలో గొల్లపల్లె అనే బహదూరు వెంకటాపురం గ్రామస్థుడు మహమ్మద్ రహంతుల్లా సాహెబు పర్మిట్ లేకుండా నెల్లూరు జిల్లా వెంకటగిరికి 8 మూటలు వడ్లు తోలుకొని పోయినందుకుగాను చిత్తూరు అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు 1 వారం శిక్ష 100 రూపాయలు జరిమానా విధించారు.

మడనూరులో 82 బస్తాల వడ్లు జప్తు

ఒంగోలు, జూన్ 14—

ఒంగోలుతాలూకా మడనూరు గ్రామంలో రహస్యంగా దాచిపుంచబడిన 82 బస్తాల వడ్లను ఒంగోలు ఫిర్కా సప్లయి ఆఫీసర్ శ్రీ యఫ్ బుజ్జయ్యగారు 13 వ తేదీని స్వాధీనం చేసుకొని ఒంగోలుతోని ప్రొక్యూరింగ్ ఏజెంటుకు అప్పగించారు.

కొవ్వూరులో కలరా

కొవ్వూరు, జూన్ 14—

ఈ గ్రామంలో నలుగురికి కలరా సోకింది. వారిలో ఇద్దరు మరణించారు.

కొవ్వూరు పంచాయితీబోర్డువారు వ్యాధి నివారణకు కృషిచేస్తున్నారు. గోదావరి నీటిని ఎవ్వరు ఉపయోగించకుండా ఏర్పాటు చేశారు.

డాక్టర్ ఖండ్రిక సాంబయ్యగారి షష్టిపూర్తి మహోత్సవం

తెనాలి, జూన్ 15—

హోమియోవైద్య పితామహులు డాక్టర్ ఖండ్రిక సాంబయ్యగారి షష్టిపూర్తి మహోత్సవం ఈ నెల 19 వ తేదీని తెనాలి స్వరాజ్ టాకీస్‌లో మధ్యాహ్నం 1 గంట లగాయతు శ్రీ మాదవపెద్ది కాశీదాసు పంతులు (బాపట్ల)గారి అధ్యక్షతను జరుపబడుతుంది.

పరిణయ మహోత్సవం

తాడిపత్రి, జూన్ 15—

శ్రీ యన్. నరసింగరావుగారి ద్వితీయపుత్రుడు చిరంజీవి ప్రభాకరరావుగారికి ఈ పట్టణం శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీ యం. ఫాదేశ్వరరావుగారి ద్వితీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి కమలకు ఈనెల 13 వ తేదీ మధ్యాహ్నం 11 గంటలకు శ్రీ సీతారామభవనంలో వివాహ మహోత్సవం జరిగింది. మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎ. శంకరయ్యగారు మున్నగు పెద్దలువచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

శాంతిరక్షణ, నిర్మాణ కార్యక్రమ నిర్వహణలో సేవాదళాల కర్తవ్యం

శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావుగారి సూచన

అవనిగడ్డ, జూన్ 12—

ఇటీవల అవనిగడ్డలో జిల్లాకాంగ్రెస్ సేవాదళ బోర్డు ఆధ్వర్యాన శ్రీ కోసూరు రత్తయ్యగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో ప్రస్తుత ప్రపంచపరిస్థితులను సమీక్షచేస్తూ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు (ఎం. ఎల్. ఎ.) గారు క్రింది విధంగా తెలియజేశారు:

"రెండు ప్రపంచయుద్ధాలు జరిగాయి. మూడవ యుద్ధంకొరకు తయారవుతున్నారు. కమ్యూనిస్టు, కేపిటలిస్టు సామ్రాజ్యశక్తులు ఎదురు దూసుకొంటున్నాయి. ప్రపంచ మంతటినీ రష్యా మింగివెయ్యాలని చూస్తున్నది. ప్రతిదేశంలో కమ్యూనిస్టులు రష్యా సి. ఐ. డీలుగా పనిచేస్తున్నారు. రష్యా ఒక దుష్టశక్తిగా పనిచేస్తున్నది. రష్యాలో వాక్సభా పత్రికా స్వాతంత్ర్యాలులేవు. ఇతరపార్టీలకు తావులేదు. రష్యాలో వుండి పరిస్థితులను చూచి వ్రాసిన ప్రపంచ ప్రఖ్యాత రచయితలు లూయి ఫిషర్, సెబ్ మున్నగువారి పుస్తకాలు చదివిన మనకు బోధ పడగలదు.

"వారికి మూడు సూత్రాలు ముఖ్యం. దేవుడు, ధర్మం, నీతిలేకపోవడం; కట్టుబాట్లులేని వివాహం; రాజకీయ ప్రతిపక్షులను క్రూరంగా హింసించడం రాజకీయ ఖైదీలకు యిచ్చే ఆహారంలో క్షయ పురుగులను వెయ్యడం. స్టాలిన్‌కు ఎవ్వరు వ్యతిరేకంగా మాట్లాడరాదు. నిరంకుశమైన పాలనచేస్తున్నారు. చైనాలో 40 సంవత్సరాల దారుణంగా అంతర్యుద్ధం జరుగుచున్నది. రష్యా కమ్యూనిస్టులకు సహాయము చేస్తున్నది.

"అమెరికా పెట్టుబడిదేశం, అచట నీగ్రోలకు ఓట్లులేవు. ఇండియాలో వయోజన వోటింగు విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. క్రూర మృగాలవలె ప్రవర్తిస్తున్న కమ్యూనిస్ట్ పార్టీని కూడా ఇంతవరకు నిషేధించలేదు.

"అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ సేవాదళాలను స్థాపిస్తున్నది. రాష్ట్ర సేవాదళంవారు చాలా సేవాదళములను స్థాపించారు. ప్రతి గ్రామాలలో సేవాదళాలను స్థాపించాలి. శాంతిరక్షణ, నిర్మాణ కార్యక్రమం సేవాదళాలు చెయ్యవలసిన ముఖ్యమైన పనులు."

ఆంధ్రా యూనివర్సిటీ బి. యస్. సి. (ఆనర్స్) పరీక్షాఫలితాలు

వాల్తేర్, జూన్ 14—

ఆంధ్రా యూనివర్సిటీవారు 1949 మార్చి-ఏప్రిల్ నెలలో జరిపిన బి. యస్. సి. (ఆనర్స్) పరీక్షలలో దిగువ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు రిజిస్ట్రార్ ప్రకటన చేస్తున్నారు:

1 వ భాగం

కెమికల్ టెక్నాలజీ మెయిన్ ఫిజిక్స్

ఫస్టుక్లాసు 300 307

సెకండ్‌క్లాసు 298 299 302 304 312.

థర్డ్‌క్లాసు 301 309.

జనరల్ ఇంజినీరింగ్

ఫస్టుక్లాసు 300 302 303 304 306 307.

సెకండ్‌క్లాసు 298 301 305 308 309 310 311 312.

ఫార్మకూటికల్ బాటనీ

సెకండ్‌క్లాసు 298 299 301 302 307.

2 వ భాగం-కెమికల్ టెక్నాలజీ మెయిన్

ఫస్టుక్లాసు 313 314 315 316 318 319 320 321.

సెకండ్‌క్లాసు 317 322.

జూన్ నెలాఖరులోగా రాజకీయ బాధితులకు భూములు

నెల్లూరు సలహాసంఘం విజ్ఞప్తి

నెల్లూరు, జూన్ 16—

నెల్లూరు జిల్లా రాజకీయ బాధితుల సలహా సంఘ సమావేశం 13,14 తేదీలలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. యస్. మలయప్పన్ అధ్యక్షతను జరిగింది. సాగుచేసే అర్హత సమీపించి నందున మంజూరు చెయ్యబడ్డ భూములను ఆయా రాజకీయ బాధితులకు జూన్ నెలాఖరుకోపుగా వారి అధీనం చెయ్యవలసిందనీ, అందుకు ఆవసరమైన చర్యలన్నింటి వెంటనే తీసుకోవలసిందనీ ఆయా ఫిర్కాల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లకు ఉత్తరువులు పంప వలసిందిగా కలెక్టరును కోరుతూ తీర్మానించారు.

కోవూరు తాలూకాలో చౌటదిన్న, వావిళ్ళ, వరణి చెరువులను జాబితా నుంచి తొలగించి రాజకీయ బాధితుల కివ్వవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

నిడదవోలులో కలరా

నిడదవోలు, జూన్ 15—

ఈ గ్రామంలో సుమారు వారంరోజుల నుంచి కలరా వ్యాపిస్తున్నది. ఇంతవరకు ఎనిమిది మందికిఈ వ్యాధి సోకింది. వారిలో నలుగురు మరణించారు. స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. బి. ఎల్. నరసింహంగారు ఇంతవరకు సుమారు 16 వందల మందికి కలరా ఇంజక్షన్లు ఇచ్చారని తెలుస్తున్నది.

యడ్లపల్లి, జూన్ 15—

జూలై నెలనుంచి తెనాలితాలూకా యడ్లపల్లి హైస్కూలులో స్కూలుఫైనల్ తరగతిని అన్ని గ్రూపులలోను ప్రారంభించడానికి విద్యాశాఖ డైరెక్టర్ అనుమతి యిచ్చారు.

మార్కెట్ పరిస్థితి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 17—

అమ్మకం వన్ను	రు. అ. పై.	
నవరం చిల్లరధర	76- 0-0	
పొట్లా బంగారం	118- 8-0	
మూసా బంగారం	116- 8-0	
వెండి వందతులాలు	189. 0-0	
వెండి తులం	1-14 6	

ఆముదం

"తిరుపసూరు"		
(500 పౌన్లు) బారువ	320-0-0	330- 0-0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గల డబ్బా 1	31-6-9	31-01-9

వేరుశెనగ గింజలు

(631 పౌనులు) మెసిన్ నరకు		
బజారు ధర	178-0-0	180- 0-0
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటీ)	367-0-0	368-0-0

పంచదార

కాన్పూర్ (2 అందరు)	91-8-0	93-8-0
హోస్పేట (2 అందరు)	స్టాకులేదు	
చిల్లర ధర) వీసె 1-3		1- 5-0
బోరా (25 పౌనులు)	10-0-0	12-0-0
సుగర్ (క్యాండీకి	..	18- 0-0
ఫ్లవర్ సుగర్ (క్యాడీ)	..	13- 8-0
ఉయ్యూరు (2 అందరు)		92-8-0

న్యూయార్క్ ప్రత్తి [జులై]

న్యూయార్క్, జూన్ 17—

నేటి ఓపెనింగు	32.00
నేటి క్లోజింగు	32.93

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ అష్టమి శనివారం జూన్ 18-వ తేదీ

అష్టమి పూర్తి

పూర్వాభాద్ర నక్షత్రం సా॥ 4-50 గంటలవరకు

వర్జ్యం: ఉ॥ 3-41 నుంచి 5-29 గంటలవరకు

మద్రాసు అసెంబ్లీ

వివిధసంఘాలకు సభ్యుల నామినేషన్

మద్రాసు, జూన్ 16—

నేటి సాయంత్రం స్పీకర్ శ్రీ జె. శివషణ్ముగం పిళ్లై అధ్యక్షతన మద్రాసు అసెంబ్లీ సమావేశమైంది.

నేడు గురువారం కావడంచేత అనధికార తీర్మానాలకు కేటాయించబడిన కాలాన్ని ఆర్థిక ప్రతిపాదనలపై చర్చకు అసెంబ్లీ సమ్మతించాలని కోరుతూ సభప్రారంభంకాగానే ఒక తీర్మానాన్ని సభానాయకుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రతిపాదించారు.

ప్రభుత్వ కార్యక్రమానికి అణుమాత్రమైనా అభ్యంతరం గలిగించడం తన కిష్టంలేదనిచెబుతూ అసెంబ్లీ సమావేశంలో అతిముఖ్యమయినదీ, ప్రశ్నోత్తరాల సమయమూ కావడంచేత, దానిని సమయము రద్దుచేయడం మంచిదికాదని రాజాసర్ యం. ఎ. ముత్తయ్యచెట్టియార్ అన్నారు. ఇకముందైనా తిరిగి ఇలాంటివి జరగకుండా చూడవలసిందని స్పీకర్‌ను అర్థించారు.

అసెంబ్లీ ఆమోదంతోనే ప్రశ్నోత్తరాల సమయం నేడు రద్దుచేయబడిందని స్పీకర్ సూచించారు.

అసెంబ్లీ ఈ తుది సమావేశానికి పంపించబడిన ప్రశ్నలన్నింటికి సమావేశం పూర్తి అయ్యేలోగా సమాధానా లివ్వబడగలవని తదనంతరం సభానాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు హామీ యిచ్చారు.

తదనంతరం పబ్లిక్ అకౌంట్స్‌కమిటీకి శ్రీ వి. యమ్. రామస్వామి మొదలియార్, పి. కందస్వామిపిళ్లై, ఎస్. ఎస్. వరదాచారి, బి. వెంకటరత్నం, టి. జె. టి. యస్. ఆర్. తాతాచారి, యస్. యమ్. సుబ్రహ్మణ్యం, కే. బి. యస్. హుస్సేన్, బేగం సుల్తాన్ అమీరుద్దీన్, యమ్. మహమ్మద్ ఇస్మాయిల్ ప్రభృతులు ఎన్నుకొనబడినట్లు స్పీకర్ ప్రకటించారు.

హౌస్ కమిటీకి పిఠాపురం యువరాజ్, ఆర్. వి. స్వామినాథన్, ఎ. ఆర్. కందస్వామి గౌండర్, ఆర్. రాఘవన్, నటేశన్, మహినమండ్, డబ్లియు. జె. ఫెర్నాండెజ్, పి. పెరియస్వామిగారలు నామినేట్ చేయబడినట్లుకూడా స్పీకర్ ప్రకటించారు.

సౌత్ఇండియన్ రైల్వే సలహాసంఘం సభ్యుడుగా శ్రీ యల్. యస్. కరయలాల్ ఎన్నుకోబడినారు.

తదనంతరం మోటారుబండ్ల పన్నుల సవరణ బిల్లుపై చర్చ ప్రారంభమైంది.

దేశ ఆహార పరిస్థితి

సమీక్షకై ఢిల్లీలో జులైలో సమావేశం

మద్రాసు, జూన్ 16—

దేశ ఆహార పరిస్థితిని సమీక్షచేసే నిమిత్తమై జూలైలో ఢిల్లీలో రాష్ట్రీయ ఆహార శాఖామంత్రుల సమావేశం జరగగలదని తెలుస్తున్నది. ఈ సమావేశానికి ముందుగా ఈ నెలాఖరుకు బొంబాయిలో వివిధ రాష్ట్రీయ ఆహార శాఖోద్యోగుల సమావేశం జరుగుతుంది.

గుజరాత్‌లో పశుగ్రాసం కరవు ఏర్పడినందున పశువుల మేత రవాణాను సాగించే నిమిత్తమై లోగడ రద్దుచేయబడిన రెండు ప్యాసింజర్ రైళ్ల బుధవారంనుంచి పునరుద్ధరించబడినందున గుజరాత్ శాటక ప్రమాదం కొంతవరకు తొలగినట్లే చెప్పవచ్చు.

6 H.P. యాన్మార్ హారిజాంటల్, క్రూడ్ ఆయిల్ యింజన్లు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి.

వివరములకు వ్రాయండి:

దీ నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్, విజయవాడ

రు. 500/- బహుమానం

అద్భుతమైన సృష్టి

మాజిక్ ఉంగరం

ఇంద్రజాలం, మెస్మరిజం శక్తుల ప్రభావంతో ఉంగరం తయారైనది. ఇది దుష్టగ్రహ బాధలనుంచీ మిమ్ము రక్షిస్తుంది. దీనిని ధరించినవారికి అత్యద్భుతశక్తి చేకూరుతుంది. ప్రేమ, లాటరీలు, ఆరోగ్యం, ఐశ్వర్యాభివృద్ధుల విషయంలో విజయం చేకూరుతుంది. ఒక్క రాత్రి దీనిని ధరించి చూచినచో ఈ ఉంగరానికి గల అద్భుత మహిమను గురించి మీకే నమ్మకం కలుగుతుంది.

ఉంగరం ఒకటికి ధర రు. 2-0-0

మూడు ఉంగరాల ధర రు. 5-0-0

ప్రతి విషయంలోను ప్యాకింగ్ పోస్టేజి అదనం.

MAHAKALI ASHRAM,
No. 247, KANPUR.

ఉచితం

ఈ కెమేరా చక్కని ఆకారంతో, సుళువుగా, అతి సూక్ష్మంగా 120 కట్ ఫిలిం సైజు $2\frac{1}{4}'' \times 3\frac{1}{4}''$ లపైన ఫోటోలు తియ్యడానికి తయారు చెయ్యబడ్డది. బాక్స్ కెమెరా ధర రు. 7-15/- ఫోల్డింగ్ నెం. 1000 ధర రు. 15/-. సుళువుగా ఫోటోలు తియ్యడానికి సలహాలు ఉచితం. పోస్టేజి రు. 1/8 అదనం. ఆమోదం కాకపోతే ధర వాపసు శాగలదు. ఒకేసారి రెండు కెమేరాలు కొనేవారికి పోస్టేజి ఉచితం.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపండి.

Indo British Commercial Co.,
(Camera Depot) Halka 22, (A.P.) Amritsar

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ఓరియంటల్ గవర్నమెంట్ సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

కాళహస్తి తాలూకా బహదూర్‌పేట కాపురస్థులు శ్రీ టి. చెంగలరాయ నాయుడుగారి తాలూకు నెం. 498323 పాలసీ పోయినందున, నేటినుంచి నెలరోజులలోగా ఎలాంటి అభ్యంతరాలు మా కార్యాలయానికి చేరకపోయినట్టయితే డూప్లికేట్ పాలసీ జారీ చేయబడగలదని ఇందుమూలంగా అందరికి తెలియజేస్తున్నాము.

బొంబాయి, (సం) యల్. యస్. వైద్యనాథన్.
17-6-49. మేనేజర్

24 గంటలలో పునర్యౌవనప్రాప్తి

శక్తిహీనత, శరీర, బుద్ధిమాంద్యం, నరాల దౌర్బల్యం, నిద్రలేమి, పాలిపోయిన శరీరం మున్నగు వాటిమూలంగా ఇక బాధపడ నవసరం లేదు. ఈ బాధల సత్వర నివారణకు సులభోపాయాన్ని ఒక అమెరికన్ వైద్యుడు కనిపెట్టాడు. ఈ నూతన ఔషధం బహు రహస్యమైనది. టేబ్లెట్ల రూపంలో వున్నందున సులభంగా సేవించవచ్చు, ఇది సంపూర్ణంగా నిరపాయమైనది. దీనిని వాడితే ఇక గ్రంధుల ఆపరేషన్ అనవసరం. దీని మూలంగా వేలకొలది ప్రజలకు నూతన శక్త్యుత్సాహాలు చేకూరినవి. ఇవి సూటిగా నరాలమీద, గ్రంధులమీద పనిచేసి, పరిశుభ్రమైన క్రొత్త రక్తాన్ని పట్టిస్తుంది. మీ కెంతో శక్తి చేకూరుతుంది. 24 గంటలలోపున మీలో ఎంతటి మార్పు వస్తున్నదో మీరే స్వయంగా గుర్తించుకోవచ్చు. మీ నేత్రాలు ప్రకాశవంతంగా వుంటాయి. మీలో నూతన చైతన్యం ప్రవేశించినట్లు మీరు శక్త్యుత్సాహ భరితులైనట్లు స్పష్టంగా స్ఫురిస్తుంది.

గ్రంధులను చురుకుపరచి నూతన శక్త్యుత్సాహాలు కలిగించే ఈ వైటాబ్స్ (VI-TABS) అనే అద్భుతమైన ఔషధం. గ్యారంటీ కలది. అమెరికాలో అనేకవేలమంది దీని మహిమను పరీక్షించి రుజువు చేసివున్నారు. సంతృప్తికలుగడం, లేకపోతే సొమ్ము వాపసు చేయడమనే గ్యారంటీపై ప్రస్తుతం ఈ మందు ఇండియాకు సరఫరా చేయబడుతున్నది. వైటాబ్స్ (VI-TABS) ను మీరు సేవిస్తే, మీకు సంపూర్ణంగా శక్త్యుత్సాహాలు చేకూరినట్లు మీకు అసలు వైసుకన్నా 10 సం॥ తక్కువ వయస్సులో వున్నట్లు మీకు భావం కలగాలి, లేనిచో ఖాళీప్యాకేజిని పంపితే, మీరు చెల్లించిన సొమ్ము వాపసుచేయబడుతుంది. ద్విగుణీకృత శక్త్యుత్సాహాలొసగే 48 వైటాబ్స్ (VI-TABS) సీసా వెల కొంచెం అధికంగా వుంటుంది. ఈ గ్యారంటీ మీకు సంరక్షణ నొసగుతుంది.

Vi-Tabs వైటాబ్స్

శక్త్యుత్సాహాలను తిరిగి చేకూర్చుతుంది.

అక్టోబర్‌లో స్కూల్ ఫైనల్ పరీక్ష

ప్రయివేటు విద్యార్థులకు కావలసిన యోగ్యతల వివరణ

మద్రాసు, జూన్ 15—

గత మార్చిలోను, అంతకుముందు జరిగిన స్కూల్‌ఫైనల్ పబ్లిక్ పరీక్షలలోను తప్పిపోయిన విద్యార్థుల సౌకర్యార్థం వచ్చే అక్టోబర్ 6 వ తేదీని పబ్లిక్ పరీక్షలు జరుగగలవి.

మద్రాసు ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలకు ఒకసారికూర్చున్నవారు తరువాత పరీక్షలకు "ప్రయివేటు" విద్యార్థులుగా హాజరుకావచ్చు. మద్రాసు యూరపియన్ స్కూలు లీవింగ్ సర్టిఫికేట్ పరీక్షలకు ఒకసారి కూర్చున్నవారుకూడా పరీక్షకు హాజరైన ఒక సంవత్సరం తర్వాత మద్రాసు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు "ప్రయివేటు" విద్యార్థులుగా హాజరుకావచ్చు.

మొత్తంమీద పబ్లిక్‌పరీక్షలకు నాలుగుసార్లు కూర్చోడానికి విద్యార్థులకు అవకాశ మివ్వబడుతుంది. హరిజనులకుమాత్రం ఐదుసార్లు కూర్చునే అవకాశమివ్వబడుతుంది. మతాంతరులైన హరిజనులకు కూడా ఈ సదుపాయం వుంటుంది.

1941—50 సంవత్సరం, స్కూలు విద్యార్థుల పట్టీలో పేరున్న ఏ విద్యార్థిగాని సంవత్సరంలో ఒక్కరోజు స్కూలుకు హాజరైనాసరే పరీక్షకు ప్రయివేటు విద్యార్థిగా కూర్చోనే అర్హత లేదు.

మద్రాసు విద్యాశాఖ డైరెక్టర్ ఆధిపత్యానికి లోబడి పనిచేస్తున్న రికగ్నైజ్‌డ్ స్కూళ్ళలోగాని, బెంగుళూరులోని సివిల్ స్టేషన్‌లోగాని, కూర్గురాష్ట్రంలో గాని మూడు సంవత్సరాలనుంచి పనిచేస్తూ, హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ ట్రెయినింగ్ సర్టిఫికేట్లు కలిగి, యింతకు ముందెన్నడు స్కూల్ ఫైనల్ పబ్లిక్‌పరీక్షకు హాజరుకాని ఉపాధ్యాయులు, పండితులు, మున్షీలు, వీవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, చేతిపనులలో శిక్షణగరిపేవారు, ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, డ్రాయింగ్ మాస్టర్లు, సంగీతోపాధ్యాయులు, మాన్యుయల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, కమర్షియల్ ఇన్‌స్ట్రక్టర్లుకూడా ఎస్. ఎస్. ఎల్. సి పబ్లిక్ పరీక్షకు ప్రయివేటు విద్యార్థులుగా కూర్చోడానికి అనుమతివ్వబడుతుంది. అట్టివారికి స్కూలు రికార్డు, స్కూలు అటెండెన్స్ అక్కరలేదు.

"స్త్రీ విద్యలో చెన్న రాష్ట్రానిదే ముందంజ"

గవర్నర్ ప్రశంస

మద్రాసు, జూన్ 16—

"అనేక విషయాలలోవలె స్త్రీ విద్యలో కూడా మద్రాసుదే ముందంజ" అని తిరువళ్ళిక్కేణి బాలికల నేషనల్ హైస్కూల్ నూతన భవనానికి నిన్న ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో సభకు అధ్యక్షత వహించిన మద్రాసు గవర్నర్ శ్రీ భావనగర్ మహారాజా ప్రశంసించారు.

గవర్నర్ సతీమణి భావనగర్ మహారాణి రంలోని ప్రముఖులనేకులు ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ భవనం నిర్మించడానికి సుమారు రెండులక్షల రూపాయలు ఖర్చుఅయింది. ఇందులో 4,5,6 పారాలు ఏర్పాటు చెయ్యబడుతవి. ఇది డాక్టర్ బిసెంటురోడ్డువద్ద ఉన్నది.

మంత్రులు శ్రీ కె. మాధవమీనన్, మిస్టర్ జె. ఎల్. పి. రోచ్ విక్టోరియా, మేయర్ శ్రీ ఎస్. రామస్వామి నాయుడుగారు, న్యాయమూర్తి శ్రీ ఎం. పతంజలిశాస్త్రి మున్నగు అధికార, అనధికార ప్రముఖులు పెక్కుమంది సభకు హాజరైనారు.

గవర్నర్ దంపతులకు పూర్ణకుంభాలతో స్వాగతమిచ్చారు.

శ్రీమతి ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి ప్రార్థనానంతరం డాక్టర్ టి. ఎస్. తిరుమూర్తిగారు సదస్యులకు స్వాగతం చెప్పారు.

స్కూలు వ్యవస్థాపకుడు, కార్యదర్శి అయిన శ్రీ ఎస్. కె. తిరుమలాచారిగారు స్థాపించబడినప్పటినుంచి నేటివరకు జరిగిన స్కూలు అభివృద్ధిని గురించి, స్కూలు నిర్వహణలో మేనేజిమెంటు వారికికలిగిన సాధకబాధకాలను గురించిచెప్పారు. స్కూలు భవన నిర్మాణానికి భూరి విరాళాలిచ్చి సహాయపడ్డదాతలకు, పత్రికా ప్రతినిధులకు, పౌరులకు కృతజ్ఞతను తెలియజేశారు.

శారదాపూజ జరిగినతర్వాత గవర్నర్‌సతీమణి స్కూలుభవనానికి ప్రారంభోత్సవం చేసింది.

ఉత్సవ కార్యక్రమం జయప్రదంగా జరగాలని కోరుతూ గవర్నర్-జనరల్ శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారిగారు, మద్రాస్ ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా, మంత్రులు శ్రీ ఎం. భక్తవత్సలం, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, సర్ ఎం. ఎ. ముత్తయచెట్టియార్, శ్రీ టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్ పంపిన సందేశాలు చదువబడినవి.

మంత్రి శ్రీ కె. మాధవ మీనన్ ఉపన్యసిస్తూ ఈ స్కూలులో చదివిన బాలికలు విద్యవల్ల కలుగవలసిన సంపూర్ణ ప్రయోజనాన్ని పొందగలుగుతారని తాను ఆశిస్తున్నానన్నారు. సమగ్రమైన సంఘాభివృద్ధికి స్త్రీవిద్య అత్యవసరమని చెప్పారు. ప్రాచీన సాంప్రదాయాలను గౌరవించడం స్త్రీల ముఖ్య ధర్మమన్నారు.

శ్రీయుతులు ఆర్. కృష్ణమూర్తి (కల్కి), ఎస్. నటరాజన్ (సౌత్ ఇండియన్ టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు), మిస్టర్ డి. తంబుస్వామి (క్లైవ్ హైస్కూల్ ప్రిన్సిపాల్) గూడా ప్రసంగించారు.

డాక్టర్ తిరుమూర్తిగారి కోరికపై స్కూలుకు శ్రీ ఎస్. ఎస్. వాసన్ (ఆనంద వికటన్) తన తల్లి శ్రీమతి వాలమ్మాళ్ జ్ఞాపకార్థమిచ్చిన 25,000 రూపాయల విరాళాన్ని గవర్నర్ తెలియ జేశారు. శ్రీ కె. ఎస్. నారాయణ అయ్యంగార్ 25,000 రూపాయలు, శ్రీ లాల్‌చంద్‌దాదా 5,000 రూపాయలు విరాళ మిచ్చారు.

గవర్నర్ దంపతులు 2,500 రూపాయలు, "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" ఎడిటర్ శ్రీ రామనాథ్ గోయెంకా 1,000 రూపాయలు భవన నిర్మాణానికి విరాళమిచ్చినందుకు డాక్టర్ తిరుమూర్తిగారు కృతజ్ఞతను తెలియ జేశారు.

స్కూలు వ్యవస్థాపక సంఘాదు [illegible] దానికి ఒసగిన కృషిని గవర్నర్ ప్రశంసిస్తూ క్రింది విధంగా చెప్పారు:

"స్త్రీవిద్యావ్యాప్తిలోచెన్నరాష్ట్రానిదేముందంజ, గత రెండు సంవత్సరాలలో భారతదేశ స్త్రీలలో నూతన చైతన్యం కలిగింది, సంఘ సేవచేస్తున్నగు పనుల చెయ్యడమే కాక వారు రాజకీయ రంగంలో కూడా ప్రవేశిస్తున్నారు.

ఎప్పుడు అన్నిరంగాలలో స్త్రీలే నాయకత్వం వహించి, దేశాన్ని నడిపిస్తారో అని ఎదురుచూస్తున్నాను."

"నెహ్రూ భవనం": నిర్వాసుల ఆశ్రయం

ట్రినిడాడ్, జూన్ 15—

బ్రిటిష్ వెస్టిండీస్, బ్రిటిష్ గయానాలలోని ఇండియా కమీషనర్ ప్రొఫెసర్ సత్యచరణ్ ఇక్కడికి సమీపంలోగల పెనాల్ గ్రామంలో నిర్వాసులైన భారతీయులకోసం నిర్మించబడిన "నెహ్రూ భవనానికి" నేడు ప్రారంభోత్సవం జరిపారు. వెస్ట్ ఇండియా దీవుల మొత్తంమీద ఇట్టి భవనాలలో ఇదే మొదటిది.

కలకత్తాలో 144 వ సెక్షన్ తిరిగి అమలు: దౌర్జన్యాల నిరోధానికి కృత నిశ్చయం

కలకత్తా, జూన్ 16—

కలకత్తాలో పదిహేను రోజులపాటు బహిరంగ సభలు, ఊరేగింపులు, ప్రదర్శనాలు మున్నగునవి జరుపకూడదని క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్‌లోని 144 వ సెక్షన్ కింద సిటీ పోలీసు కమిషనర్ నేడు ఉత్తరువులు జారీ చేశారు.

ఈ విషయమై ప్రభుత్వంచేసిన ప్రకటన క్రింది విధంగా ఉన్నది:

"కలకత్తా పరిస్థితి జటిలంగా పరిణమిస్తూ అతి శీఘ్రంగా కల్లోలితమౌతున్నది నేడది ఒకానొక రాజకీయ పక్షానికి విరుద్ధంగా తలపెట్టబడిన కార్యక్రమంకావచ్చు. కాని, వారే రేపు శాసనవిధేయులైన పౌరులపైకూడా దౌర్జన్య కృత్యాలను సాగించ పూనుకొనవచ్చు. అట్టి పరిస్థితిలో కల్లోలాలు చెలరేగి, దౌర్జన్యవాదుందే రాజ్యమౌతుంది.

"ఈ పరిస్థితిని ప్రభుత్వం బహు జాగరూకతతో పరిశీలించింది. శాసన విధేయులైన పౌరులకు భద్రత కలిగించే నిమిత్తం తక్షణం చర్యలు గైకొనాలని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. ఈ విషయమై పెక్కుమంది ప్రభుత్వానికి తమ ఆందోళనను తెలియజేశారు కూడా.

అందువల్ల, కలకత్తాలోని ఊరేగింపులపైన, బహిరంగసభలపైన నిషేధాజ్ఞలను జారీచేయడం ప్రభుత్వానికి అనివార్యమయింది. విధ్వంసక చర్యలకు పూనుకొన్న దౌర్జన్యవాదులకు ఇది కంటగింపుగా వుండ గలదని ప్రభుత్వానికి తెలుసు: అట్టి నిషేధాలవల్ల తమ ఆటలు సాగవని వారికిబాగా తెలుసు; విద్వేషాలను రెచ్చగొడుతూ, నగరంలో హత్యలను, గృహదహనాలను సాగించడానికి తమకు అవకాశం చిక్కదని వారికి తెలుసు, కాని ప్రభుత్వం శాంతి భద్రతలను పరిరక్షించి తీరవలసిందే. ఈ విషయంలో కమ్యూనిస్టులుకానీ, ఇతరులుకాని ప్రభుత్వాన్ని సవాల్ చెయ్యకోరితే, వారి విషయమై అది కఠినంగా వ్యవహరించక తప్పదు."

అప్పుడప్పుడు కొన్ని సమయాలలో తప్ప, ఈ సంవత్సరారంభంనుంచీ 144వ సెక్షన్ కలకత్తాలో అమలులో నున్నది. నేతాజీ జన్మదినోత్సవం శాంతియుతంగా జరుపబడినప్పుడు, ఫిబ్రవరి 24 వ తేదీన ఈ నిషేధాజ్ఞ ఉపసంహరించబడింది. కాని, డండం విమానాశ్రయంలో జరిగిన దారుణకృత్యాల దృష్ట్యా, ఫిబ్రవరి 27 వ తేదీని తిరిగి 144 వ సెక్షన్ అమలు జరుపబడింది. దక్షిణ కలకత్తా నియోజకవర్గం నుంచి పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి బై—ఎలక్షన్ జరుగ మున్నందున మే 19 వ తేదీన తిరిగి ఈ నిషేధాజ్ఞ ఉపసంహరింపబడింది.

తిరిగి కమ్యూనిస్టు డిటెన్యూల నిరశనవ్రతం

ఉద్రిక్త పరిస్థితి చల్లారకుండా చేయడమే లక్ష్యమని ప్రభుత్వ ప్రకటన

కలకత్తా, జూన్ 15—

పశ్చిమ బెంగాల్‌లోని పెక్కు జెయిళ్ళలో మొత్తం 356 మంది ఖైదీలు దాదాపు వారం రోజులనుంచి అన్నం ముట్టడం లేదని రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది. కొందరు కేవలం గ్లూకోజుమాత్రం స్వీకరిస్తున్నారట. జైళ్లలో ఉద్రిక్త పరిస్థితి ఎంతమాత్రం చల్లారకుండా చేయడమే ప్రధానలక్ష్యంగా ముందుగానే తయారుచేసుకొనబడిన ప్లాను ప్రకారం ఈ దీక్ష సాగించబడుతున్నదని, అందుచేతనే, ఎన్నిసౌకర్యాలు చేసినప్పటికీ, తిరిగి మరికొన్ని వసతులుకోరుతూ నిరాహారదీక్షను సాగిస్తున్నారని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

గత ఏప్రిల్‌లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని అన్ని జెయిళ్ళలోను సెక్యూరిటీ ఖైదీలు నిరశనవ్రతం ప్రారంభించినపుడు వారి స్థితిగతులన్నింటిని సమీక్షచేసి వారిని మర్యాదగా చూచేవిషయంలో నేమి, ఇంటర్వ్యూల విషయంలోనేమి, అలవెన్సుల విషయంలోనేమి అనేక సౌకర్యాలను ప్రభుత్వం కలుగజేసింది. అంతేకాక, విచారించబడవలసిన, శిక్షల ననుభవిస్తున్న రాజకీయ ఖైదీల విషయంలో ఉత్తమతరగతి ఏర్పాటు చేయబడగలదని కూడా అప్పుడు ప్రభుత్వం హామీనిచ్చింది. ఈ హామీల ఫలితంగా అప్పుడు నిరాహారదీక్ష విరమించబడింది

సెక్యూరిటీ ఖైదీల కివ్వబడిన సౌకర్యాలను వివరిస్తూ రాజకీయవాలకుసంబంధించిన అన్నిరకాల పుస్తకాలు, వార్తాపత్రికలు కూడా చదువుకోడానికి (సెన్సార్ చేయబడినవి) అవకాశం కల్పించబడిందని, వారి కుటుంబాలకు ఇవ్వబడుతున్న అలవెన్సులుకూడా బాగా పెంచబడినవని ఈ ప్రకటనలో ఉదహరించబడింది.

సెక్యూరిటీ ఖైదీకి ముందు 210 రూపాయలు, తరువాత నెలకు 40 రూపాయల చొప్పున అలవెన్సు యిచ్చి కావలసిన అన్నివస్తువులు కొనుక్కోడానికి వసతి కల్పించబడిందని రోజువారీ భత్యం రెండురూపాయలనుంచి 2-8-0 వరకు పెంచబడిందని కూడా వివరించబడింది.

రాజస్థాన్ కాంగ్రెస్ వారికి పటేల్ పిలుపు

న్యూఢిల్లీ, జూన్ 16—

రాజపుతానా రాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడైన తనను తన సహచరులు ఈ నెల 17 వ తేదీన తనను కలుసుకొని రాజస్థాన్ స్థితిగతులు పర్యాలోచించవలసిందని సర్దార్ వల్లభాయ్‌పటేల్ డేరాడూన్‌కు ఆహ్వానించాడని, తన సహచరులందరికి ఈ ఆహ్వానాన్ని అందజేయడానికి తగు వ్యవధి లేనందున ఆతర్వాత ఒక తేదీని నిర్ణయించవలసిందని తాను పటేల్‌ను కోరానని శ్రీ జయనారాయణ్‌వ్యాస్ నేడొక ప్రకటనచేశారు.

రాజస్థాన్ ప్రధాని శ్రీ హీరాలాల్ శాస్త్రి లోగడ చేసిన ప్రకటనకు జవాబుగా శ్రీ వ్యాస్ క్రింది విధంగా నేడొక ప్రకటనచేశారు.

"పండిట్ హీరాలాల్‌శాస్త్రి ప్రకటన చూచి నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. ఈ ప్రకటనకు ముందుగానే ఆయన నాకూ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు తంతిమూలంగా జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలనుకూడా ప్రకటనార్థం పంపవుంటాడని తోస్తున్నది. ఆ తంతులను బట్టికూడా పరిస్థితి స్పష్టం. ఆయన స్టేట్స్‌శాఖ ప్రతినిధేకాని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధికాడనికదా ఇప్పటివాదం, అలాంటప్పుడు రాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ వోట్లతో ఎన్నుకోబడ్డ ఆయన తన పదవికి రాజీనామాయిచ్చి తాను ప్రాతినిధ్యం వహించే ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖచే మరల నియమించబడడం ఉచితం.

"తను రాజస్థాన్ అంతటా తిరిగి తనకు ప్రజాబలంవున్నట్టు గ్రహించానని శ్రీ శాస్త్రిగారు వీరాలు పలికారు. అదే నిజమైతే, రాజస్థాన్ రాష్ట్ర కాంగ్రెస్ సభ్యుల-తుదకు జయపూర్ కాంగ్రెస్ ప్రతినిధుల-వోట్లయినను పొందలేక పోవడం ఆశ్చర్యకరం. శాస్త్రిగారికి వున్న ప్రజాబలం ఎలాంటిదో ఎరిగినవారికి వెనుకటి బ్రిటిష్ సామ్రాజ్య వాదులకున్న ప్రజాబలం జ్ఞాపకంవస్తుంది. శ్రీ శాస్త్రిగారికి ప్రజలు జరిపిన సన్మానాలను గురించి కొంచెం ప్రస్తావిస్తాను. జోథ్‌పూర్ మునిసిపాలిటీ వారు ఈయనకు సన్మానంచేయాలని నిశ్చయించారు. మునిసిపాలిటీ సభ్యులలో 13 మంది అనుకూలంగాను, 11 మంది ప్రతికూలంగాను వోటు చేశారు. ప్రతికూలంగా వోటుచేసిన 11 మంది ఎన్నుకోబడ్డ సభ్యులు అనుకూలంగా వోటుచేసిన వారిలో ఐదుగురు మాత్రమే ఎన్నుకోబడినవారు. తక్కిన ఎనమండుగురు నామినేట్ చేయబడినవారు. వీరిలో ప్రభుత్వోద్యోగులుకూడా కలరు. బికనీర్‌లో పరిస్థితి మరింత అధ్వాన్నం.

"ఇంత జరిగినా, తనకు ప్రజాబలం మున్నదని రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ప్రజా ప్రాతినిధ్యం కల సంస్థ కాదని వాదించ దలచుకుంటే మరేం చేయగలం." దేవుడు ఆయనకుమేలు చేయుగాక: అంతే"

బెరీలియం ముడిలోహం

దేశంలోగల సరుకుసంతా కొనడానికి ఇండియా ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 16—

ప్రస్తుతం గనుల యజమానులవద్దగానీ, ఇతర వ్యాపారస్థులవద్దగానీ, గల "బెరీలియం ముడిలోహం" సరుకును యావత్తు కొనివెయ్యడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించిందని శాస్త్ర పరిశోధనశాఖ నేడొక ప్రకటన చేసింది.

పరమాణుశక్తి చట్టం ప్రకారం, ఈ లోహాన్ని ప్రభుత్వం నిర్బంధ పూర్వకంగా స్వాధీనం చేసుకొనవచ్చు. అందువల్ల ఈ లోహం గలవారంతా తమసరకును వెంటనే ఇండియా ప్రభుత్వానికి విక్రయించడం శ్రేయస్కరమని ఈ ప్రకటన పేర్కొంటున్నది.

శరణార్థులపై పోలీసు కాల్పులు

నలుగురి మరణం: 40 మందికి గాయాలు

దుర్గాపూర్‌లో దుస్సంఘటన

జైపూర్, జూన్ 16—

నిన్న దుర్గాపూర్ రైల్వే స్టేషన్ వద్ద శరణార్థులు అరాజక చర్యలకు పూనుకోవడంవల్ల పోలీసులు కాల్పులు సాగించవలసి వచ్చిందని, ఈ సంఘటనలో నలుగురు మరణించడం, 41 మందికి గాయాలు తగలడం జరిగిందని వివరిస్తూ నేడు రాజస్థాన్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

మే 26 వ తేదీన దుర్గాపూర్ శరణార్థుల శిబిరంలో పోలీసు కాల్పులు జరిగిన పిమ్మట వెయ్యి కుటుంబాలకు ఆళ్వార్‌లో స్థిరనివాసం కల్పించడానికి ఏర్పాటులుచేసి, అక్కడికి జూన్ 10 వ తేదీనుంచి స్పెషల్ ట్రెయిన్‌లలో శరణార్థులను ప్రభుత్వం చేరవేస్తున్నది.

జూన్ 13 వ తేదీన దుర్గాపూర్‌నుంచి 700 మంది శరణార్థులతో బయలుదేరి ఆల్వార్ వెళ్ళిన స్పెషల్ ట్రెయిన్‌నుంచి దిగడానికి నిరాకరించారు. ఒక్కొక్క కుటుంబానికి కట్టినయిల్లు, 1,700 రూపాయలు యివ్వగలమని ప్రభుత్వం వాగ్దానం చేసిందని, అది అబద్ధమని తేలింది కనుక రైలునుంచి తాము దిగబోమని వారు పట్టుబట్టారు.

అంతట ఆ రైలును జైపూర్‌కు తీసికొనిరాగా అక్కడకూడా వారు రైలునుంచి దిగలేదు. ఆ పిమ్మట దానిని దుర్గాపూర్ స్టేషన్‌కు తీసికొనివెళ్ళగా, తమ కోర్కెలన్నీ నెరవేర్చబడేవరకు రైలునుంచి సనేమిరా దిగబోమని పట్టుబట్టారు. రాజస్థాన్ ప్రభుత్వం శరణార్థుల శాఖామంత్రి కూడా చాలాసేపు ప్రతిమాలినప్పటికీ కూడా వారు దిగలేదు. ఇంతలోనే ఇరువైపులనుంచి రైళ్ళువచ్చి, అక్కడ నిలిచిపోయినవి. అప్పటికీ కూడా శరణార్థులు దిగలేదు. ఇక అప్పుడు మరొక మార్గంలేక పోలీసులు బలవంతాన రైళ్ళనుంచివారిని దింపివేయడం ప్రారంభించారు. ఇంతలోనే పోలీసులపై శరణార్థులు రాళ్ళు రువ్వడానికి పూనుకున్నారు. పరిస్థితి మించిపోగా పోలీసులు కాల్పులు చేయక తప్పిందికాదు.

ఈ కాల్పుల ఫలితంగా ఇద్దరు అక్కడే మరణించారు, గాయాలు తగిలినవారిని ఆసుపత్రికి చేర్చినపిమ్మట వారిలో మరొక యిద్దరు మరణించారు.

ఇందుకు తన విచారాన్ని తెలుపుతూ ప్రస్తుతం పరిస్థితి అదుపులోనికి వచ్చిందని, తిరిగి శరణార్థులు ఆళ్వార్‌కు పంపబడుతున్నారని నేటి ప్రకటనలో రాజస్థాన్ ప్రభుత్వం వివరించింది.

ప్రపంచ వ్యాయామ ప్రదర్శనం

హనుమాన్ వ్యాయామ మండలికి ఇండియా ప్రభుత్వ విరాళం

నాగపూర్, జూన్ 16—

వచ్చే జూలైలో స్టాక్‌హోం నగరంలో జరిగే ప్రపంచ వ్యాయామ ప్రదర్శనంలో పాల్గొనే భారతీయ జట్టు ఖర్చులకోసం ఇండియా ప్రభుత్వం అమ్రోతి హనుమాన్ వ్యాయామ మండలికి 10 వేల రూపాయిలను విరాళంగా మంజూరుచేసింది. ఈ విషయం ఇండియా ప్రభుత్వం విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ తారాచంద్ అమ్రోతిలో మండలి 30 మంది భారతీయ వ్యాయామ నిపుణులను స్టాక్‌హోం పంపడానికి ఏర్పాట్లు చేసింది.

ఈ డబ్బు వెంటనే చెల్లించాలని అకౌంటెంట్ జనరల్‌కు ఉత్తరువులు కూడా చేయబడినాయి.

బొంబాయి గవర్నర్ మహారాజసింగ్ రు. 100/-లు; పుదుచ్చేరిలోని అరవిందాశ్రమంవారు రు 50/. మండలికి విరాళంగా యిచ్చారు.

వార్తాపత్రికలలో ప్రకటనలపై పన్ను

విధించడం అవసరమేనని డాక్టర్ జీవరాజ్ మెహతా సూచన

బరోడా, జూన్ 16—

నిన్నటిరోజున బరోడా పత్రికారచయితల సంఘం తరఫున యివ్వబడిన సన్మానం సందర్భంలో ప్రసంగిస్తూ మాజీ బరోడా ప్రధాని డాక్టర్ జీవరాజ్ మెహతా వార్తాపత్రికలలోని ప్రకటనలపై పన్నువిధించడం అవసరమేనని చెప్పారు.

బరోడా పత్రికలవారు లోగడ తనకు పూర్తి సహకారం యిచ్చినందుకు వారిని అభినందిస్తూ, ప్రస్తుత ప్రభుత్వంపట్లకూడా అదేవైఖరిని అవలంబించాలని కోరారు.

పత్రికా ప్రచురణకు సంబంధించి ఆర్డినెన్సు ఒక విధంగా మేలే చేసిందని, దాని పుణ్యమా అంటూ పత్రికారచయితల సంఘాలను స్థాపించి, వాటిలో సభ్యులుగా చేరడం జరిగిందని చెప్పుతూ అన్నారు.

ఆర్. ఎస్. ఎస్. పత్రికపై మద్రాసు ప్రభుత్వ చర్య

మద్రాసు, జూన్ 16—

మద్రాసునుంచి ప్రచురించబడుతున్న తమిళ వార పత్రిక "సన్నేరి" ప్రచురణ కర్తను వెయ్యి రూపాయలు దరావతు చెల్లించవలసిందిగా మద్రాసు ప్రభుత్వం నేడు ఉత్తరువుచేసింది.

ఈ పత్రిక రాష్ట్రీయ స్వయం సేవక సంఘం తరఫున ప్రచారం సాగిస్తున్నది.

[illegible] పేసీంగ్, మానసలపై [illegible] ప్రాథమిక పరిశీలన పూర్తి అయింది.

"కాంగ్రెసువారు ఆత్మపరీక్ష చేసుకోవలసిన సమయం"

—కలకత్తా ఎన్నికలపై రాష్ట్రపతి వ్యాఖ్య

మద్రాసు జూన్ 16—

దక్షిణ కలకత్తా నియోజకవర్గంలో శరత్‌బోస్ ఎన్నికను గురించి వ్యాఖ్యానిస్తూ ఇంతమాత్రాన కాంగ్రెసు భయపడవలసిన పనిలేదని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు, ఇండియా ప్రెస్‌ట్రస్ట్ విలేఖరితో ఒక ఇంటర్వ్యూలో వివరించారు.

ఈ సందర్భంలో డాక్టర్‌గారు ఇంకా క్రింది విధంగా అన్నారు:

"శ్రీ శరత్‌చంద్రబోస్ సైతం ఒకప్పుడు తీవ్రమైన కాంగ్రెస్‌వాదే, 1946 సెప్టెంబర్‌లో ఏర్పడ్డ తాత్కాలిక ప్రభుత్వంలో సభ్యుడుగా వున్నాడనే సంగతిని ప్రజలు మరచిపోకూడదు, 1946 నవంబర్‌లో లీగ్ ప్రవేశించబోయే ముందు గాంధీజీ సలహాపై మరొక లీగ్ సభ్యునిక్ స్థానం ఇవ్వడంకోసం ఆయన రాజీనామా ఇవ్వవలసి వచ్చింది. అప్పటినుంచి శ్రీ శరత్‌చంద్రబోస్ వైఖరిలో ఒక మార్పు రావటాన్ని ప్రజలు గమనించే వుంటారు. లండన్‌లో ఇండియా హాయికమీషనర్ కార్యాలయ నిర్వహణను గురించి కాశ్మీర్ సమస్య, కామన్‌వెల్తు సమస్యలపై ఇండియా ప్రభుత్వం విధానాన్ని గురించి ఆయన చేసిన విమర్శలు కొంత కటువుగావున్నా, భారతదేశంలో ఆంగ్ల విద్యాపారంగతుల అభిమానాన్ని చూరగొన్నాయి. కాంగ్రెసు ప్రభుత్వాలు తమ్ము అలక్ష్యం చేశాయని వీరికి కోపం. పైగా దక్షిణ కలకత్తా నియోజకవర్గంలో ఆంగ్లవిద్య బాగా అభ్యసించినమధ్యతరగతిప్రజలు అధికంగా వున్నారు.

అందువల్ల 1946 లో కేంద్ర ప్రభుత్వంనుంచి శరత్‌బోస్‌ను తొలగించడంవల్ల, బెంగాల్ ప్రభుత్వం చేసిన పొరపాట్లు, కేంద్ర ప్రభుత్వ విధానాలు, వాటికితోడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెచ్చు పెరిగిపోయిన లంచగొండితనం, బ్లాక్ మార్కెటింగ్, వీటన్నింటిని చూచి ప్రజలలో కాంగ్రెసుపట్ల క్రోధభావం ప్రబలడం సహజం. వీటన్నిటికి పైగా స్థానిక కాంగ్రెసువాదులలో కలతలు అంతఃకలహాలు కూడా ఇందుకుకారణం. ఈ సందర్భంలో మే 31 వ తేదీని పశ్చిమ బెంగాలు రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానం చర్చకు రావడం. దానిపై చర్చను జూన్ 14 వ తేదీకి వాయిదా వేయబడిందన్న సంగతి కూడా మనం గమనించవలసి వున్నది. ఇవన్నీకూడా ఈ ఎన్నికల ఫలితాన్ని నిర్ణయించడంలో ప్రధానాంశాలుగా పరిణమించాయి."

ఇలాంటి పరిస్థితులలో ఉద్రిక్తులైన ప్రజలు బై-ఎలక్షన్ వంటి పెద్ద సమస్యను ఎదుర్కోవలసి వచ్చినప్పుడు అందుకు అవసరమైన పట్టుదలను ప్రదర్శింప జాలరు.

మామూలు పరిస్థితులలో అయితే విజయ సాధనకు ఇవే పెద్ద ఆటంకాలుగా పరిణమించి వుండవచ్చు. కాని ఇప్పుడు అసాధారణ పరిస్థితి ఏర్పడింది ఆసియాదేశాలు అన్నింటిలోను కమ్యూనిస్టు విప్లవాన్ని ప్రారంభించాలన్న నిర్ణయం 1948 ఏప్రిల్‌లో కలకత్తా నగరంలోనే నిర్ణయించబడింది. కలకత్తా నగరంలో సైతం చేజిక్కిన మొదటి అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవలసివున్నదని కూడా ఆ సమావేశంలో నిర్ణయించబడింది.

ఆ ప్రకారం ఎన్నికలకు బాగా ముందుగానే అల్లరులు అరాజకచర్యలు ప్రారంభమయ్యాయి అందువల్ల నూటికి 40 వంతులనుండి ఓటర్లు మాత్రమే పోలింగు స్టేషన్లకు హాజరయ్యారు. ఈ ఎన్నికల ఫలితాలు ఎట్లుండగలవో ముందుగానే తెలుసు. అయితే కేవలం లొంగిపోవడంకంటె పోటీచేసి ఓడిపోవడమే మంచిదనే సిద్ధాంతం మీద కాంగ్రెసు ఈ ఎన్నికలలో పోటీ చెయ్యడానికి నిశ్చయించింది. ఈ వైఖరి సరియైనదేనని ఈ ఎన్నిక వల్ల విశదం అయింది.

ఇవి అంతా గతానికి సంబంధించినది. ఇందువల్ల కలకత్తాలోను, బొంబాయిలోను ప్రస్తుతం ఏం జరుగుతున్నదో తెలుసుకోవడానికి ఇది ఉపకరిస్తుంది. భవిష్యత్తును గురించి తీవ్రంగా ఆలోచించ వలసివున్నది.

ప్రభుత్వం కార్యకలాపాలను సక్రమంగా నిర్వహిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం దగ్గరనుంచి అధికారాన్ని యథాతథంగా చేజిక్కించుకునే అదృష్టం ఇండియాకు లభించింది. శాంతియుతమైన పద్ధతులద్వారా స్వరాజ్యాన్ని సాధించడం ఒకమాదిరిగాచూస్తే ఇండియా ప్రభుత్వం బలహీనంగా కనబడడానికి ఒక కారణమని చెప్పవచ్చు. రక్తపాతంతో బాటు తిరుగుబాటు జరిగినట్టయితే సైనిక శాసనాన్ని అనుసరించే మిలిటరీ ప్రభుత్వమే ఏర్పడేది. లాక్ మెల్లి అన్నట్టు అప్పుడు మిగిలిన గొడవ ఏమీ ఉండేదికాదు. అప్పుడు కొంతమంది బ్లాక్‌మార్కెట్లను పట్టుకొని ప్రభుత్వం బహిరంగంగా కాల్చిపారవేసేది. అన్న వస్త్రాలకు సంబంధించినంతవరకు అందరూ పుచ్చుకునే దుష్కార్యానికి చెల్లుచీటి ఉరితీసేది. స్వల్పకాలంపాటు ప్రజలందరూ గడగడలాడినా దేశంలో శాంతిభద్రతలు సక్రమంగా నెలకొనేవి. మంచి ప్రభుత్వం ఏర్పడేది కాని నేటి పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలిస్తే మన స్వపరిపాలన అంతా ప్రజాస్వామ్యమూల్యాలపై ఆధారపడివున్నది. చట్టబద్ధంగా పరిపాలన సాగించడం మన స్వరాజ్యానికి ప్రాతిపదిక. హైకోర్టులలో, సుప్రీంకోర్టులలో హెబియస్ కార్పస్ వగైరా సౌకర్యాలతో న్యాయ నిర్వహణం జరుగుతువుండడం కూడా ఒక ప్రధానాంశమే. అందువల్ల పౌరసత్వాలకు ప్రాధాన్యం ఇవ్వవలసివచ్చింది. ఆ తరువాతనే నేరాలను అణచివెయ్యడం సంగతి ఆలోచించవలసివచ్చింది. అనేక లక్షలమంది ప్రజలకు హానికలిగించే దోషులను ప్రజాస్వామిక పద్ధతుల ప్రకారం శిక్షించడానికి చేసిన విపులమైన సన్నాహాలవల్ల దోషులందరికి, వెంటనే పట్టుబడుతామనే భయంలేకుండా, ఇష్టం వచ్చినట్టు చరించడానికి అవకాశం లభించింది.

కంట్రోలువల్ల గ్రామీణ ప్రజలకు [illegible] కుండాపంటికి కొడవలి లేకపోయింది. భూమిని దున్నుకోడానికి నాగలి కర్రులు లభ్యంకావడం లేదు. సామాన్య జనులు సామాన్య ప్రమాణాలను బట్టి కాంగ్రెసును గురించి తమ అభిప్రాయాలను ఏర్పరచుకుంటూ వుండగా, విద్యాధికులు, కాంగ్రెసువాదులు చెప్పినమాటలను ఎంతవరకు ఆచరణలో పెట్టారు: లేదా కాంగ్రెసు ప్రభుత్వాలు ఎన్నికల ప్రణాళికలను ఎంతవరకు అమలు జరిపారు అన్న ప్రమాణాలను బట్టి కాంగ్రెసువాదులను గురించి, కాంగ్రెసు సంస్థను గురించి తమ అభిప్రాయాలను ఏర్పరచుకుంటూ వుంటారు.

దేశవిభజన అయినవెంటనే పదిలక్షలమంది ప్రజలు దారుణంగా చిత్రవధలకు గురికావడం. మరి పదిలక్షలమంది ఇతర ప్రాంతాలకు వలసపోవడంవల్ల మనదేశంలో జీవిత పరిస్థితులు ఎంత తారుమారైపోయినవో, ముఖ్య పరిశ్రమలను జాతీయం చెయ్యడంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులను నిర్మించడానికి, జమీందారీలను రద్దు చేయడానికి తుదకు గృహపరిశ్రమలను ప్రోత్సహించడానికి సైతం ఇన్‌ఫ్లేషన్ ఏ విధంగా అడ్డువచ్చిందో వీరికి అక్కరలేదు. ఇండియా చరిత్రలో ప్రప్రథమంగా విదేశాంగశాఖను స్థాపించి నిర్వహించవలసి వచ్చినప్పుడు అది సాధించిన ఫలితాలు అందరికీనచ్చకపోవచ్చు. ఈ సంస్కరణలన్నీ అమలుజరుగుతూ వుండగా గ్రామసీమలలో అంతఃకలహాలు ఆధారంగా కమ్యూనిజం వర్ధిల్లుతున్నది.

కాంగ్రెసు తన కార్యక్రమమేమిటో ప్రజలకు తేటతెల్లం చేయగలదు. ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలను గురించి వారిలో ప్రబోధం కలిగించి ఎన్నికలలో పాల్గొనగలదు. ఆ తరువాత ఏం జరిగితే అది జరుగుతుంది. ప్రజలే తమ భాగ్యాన్ని, తమ భవిష్యత్తును నిర్ణయించుకునేవారు.

అహింసా పద్ధతులను అవలంబించి సంస్కరణలను అమలు జరపడం ద్వారా సక్రమమైన అభివృద్ధిని సాధించడంకావాలా, లేక పెద్ద పెద్ద వాగ్దానాలుచేసి, హింసాయుత పద్ధతులతో వాటిని కొంతవరకు అమలు జరపడం కావాలో ప్రజలే నిర్ణయించుకోవలసివున్నది. నేడు నిజానికి స్వతంత్రమైన ప్రజాస్వామికప్రభుత్వానికి, అరాజక, పశుబల పరిపాలనకు మధ్య పెద్ద సంఘర్షణ జరుగుతున్నది.

ఎన్నికలంటే, రాజకీయ పక్షాల మధ్యనే కాకుండా, వ్యక్తుల బలాబలాలమధ్యకూడా పోటీ జరుగుతుంది. అనేకమందితో అనేకవిధాల సంబంధంకల వ్యక్తికి లభించినవిజయం, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీకి విజయమని చెప్పడానికిలేదు.

ఒరిస్సాలో ఒకటి, యు. పి. లో ఒకటి, బొంబాయిలో మూడు, స్థానాలను, కేవలం నిర్లక్ష్యంవల్లనే కాంగ్రెసు కోలుపోయిన మాట నిజమే. అయితే ఒక్క బిహారులోనే అది బై-ఎలెక్షన్లను గెలుచుకొన్నది. ఇక దేశమంతటా లభించిన ఇతర విజయాల సంగతి చెప్పనే అక్కరలేదు. అయితే, కాంగ్రెసు ఇవన్నీచూస్తూ ఆత్మసంతృప్తితో ఊరుకోవడానికిలేదు. ప్రతికూల శక్తులు సర్వత్రా సంఘటితమవుతున్నాయి. నిరంతర జాగరూకత కావలసింది, కేవలం స్వాతంత్ర్య రక్షణకు మాత్రమేకాదు. ఆత్మరక్షణకు, మనుగడకు కూడా అది అవసరమే. ఆత్మపరిశోధనకు పూనుకొని, మన సర్వశక్తులను సమీకరించి, చెల్లాచెదరైపోతున్న మన బలగాలను కూడగట్టుకొని, గాంధీజీ బ్రతికి వున్నప్పుడు ఈ జాతీయ సంస్థ ఎంత సౌష్ఠవంగా, పటిష్టంగా శక్తిసామర్థ్యాలతో తులతూగుతూ వుండేదో, ఇప్పుడు కూడా అట్టి సౌష్ఠవం, పటుత్వం వగైరా సమకూర్చడానికి మనందరం పాటుపడవలసి వున్నది".

బొంబాయి రాష్ట్రంలో గ్రామ పంచాయితీల నిర్మాణం

బొంబాయి, జూన్ 16—

బొంబాయి రాష్ట్రంలో వెయ్యిమంది, అంతకు మించిన జనాభాగల ప్రతిగ్రామానికి ఒక పంచాయితీ స్థాపించబడుతుందని నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడినది. వెయ్యికంటె తక్కువ జనాభా వున్నప్పటికీ గ్రామంలో 50 మంది పెద్దవారుకలిసి దరఖాస్తు పెడితేకూడా పంచాయితీ ఏర్పరుస్తారు.

ఈ ప్రకారం రెండు, మూడేళ్ళలో బొంబాయి రాష్ట్రంలోని పంచాయితీల సంఖ్య 5000 కు పెరుగుతుంది. ఈ సంవత్సరాంతానికి కనీసం వెయ్యి పంచాయితీలను స్థాపించి, దరిమిలా 2000 కు పెంచడానికి ప్రభుత్వం నిశ్చయించిందని బొంబాయి స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ జి. డి. వార్తక్ ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియజేశారు.

రాష్ట్రంలోని 22 వేల గ్రామాలకు ప్రస్తుతం 1400 పంచాయితీలుమాత్రం పేరుకు వున్నాయి. 1948-49 బడ్జెటులో గ్రామ పంచాయితీలకోసం రు 1,424,800 లు ప్రత్యేకించబడినాయి. పంచాయితీ కార్యదర్శికి యిచ్చే వేతనంలో నూటికి 75 వంతులు రాష్ట్రప్రభుత్వమే భరిస్తుంది, అయినా కార్యదర్శి పంచాయితీ క్రింది ఉద్యోగిగానే పరిగణింపబడతాడు.

గ్రామంలో న్యాయనిర్వాహణాధికారం కూడా పంచాయితీకి వుంటుంది, ఇది సక్రమంగా జరగడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తారు. పంచాయితీల స్థాపనను ప్రోత్సాహించడానికి, పంచాయితీ తన విధులను సక్రమంగా నిర్వహిస్తున్నదో లేదో పరిశీలించడానికి ప్రత్యేకాధికారులు నియమింపబడతారు.

నాగపూర్, జూన్ 16—

దేశ విభజన నాటినుంచి దేశంలో జనపనార కొరత ఏర్పడింది, దీనిని తీర్చడానికి ఇండియా ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళిక ననుసరించి సి. పి. లో జనుము పండించడానికి సాగు ప్రారంభం కాగలదని తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని దాదార సబ్ డివిజన్‌లో వరదల మూలంగా 100 గ్రామాలు నష్టపడినవని బర్ద్వాన్‌వార్త.

శరత్‌బోస్ విజయంపై

కళా వెంకటరావుగారి వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 16—

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు శ్రీ శరత్‌చంద్రబోస్ విజయాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ స్థానిక కాంగ్రెసువాదులలో అంతఃకలహాలవల్లనే ఆ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయాడని అన్నారు.

ఆయన ఇంకా క్రింది విధంగా అన్నారు.

"మనం ఓడిపోయింది ఒక చిన్న పోట్లాటలో కాని, ఒక సంగ్రామంలో కాదు దక్షిణ కలకత్తా నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలలో మనం ఓడిపోవడానికి అనేక కారణాలు చెప్పవచ్చు. స్థానిక కాంగ్రెసు వాదులలో అంతఃకలహాలే మనం ఆ ఎన్నికలలో ఓడిపోవడానికి ముఖ్యకారణం అని నానమ్మకం అక్కడ కాంగ్రెసు సంస్థ అంత సంఘటితంగా, పటిష్ఠంగా లేదు, పైగా ఇందుకోసం కాంగ్రెసు వాదులెవ్వరూ పూర్తిగా కృషిచేసినట్టులేదు. బెంగాల్‌లో కాంగ్రెసు సంస్థ నిర్మాణాన్ని చక్కబరచడానికి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ తగు చర్య తీసుకోగల నిమిత్తం ఈ సందర్భంలో నేను స్వయంగా గమనించినది, విన్నది, కన్నది అంతా కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీకి ఒక నివేదికగా అందచేయ

ఈ అబ్బాయిని చూపించినవారికి రు. 100

బహుమతి



నా కుమారుడైన ఎస్. జనార్దనరెడ్డి (12) సంవత్సరాలు, గుండ్రటి ముఖము, యెర్రనిచాయ, స్థూలమైన శరీరము గలవాడు, కేసరీ మెమోరియల్ హైస్కూలు, నారాయణగూడ హైద్రాబాదులో (6) వ తరగతిలో విద్యాభ్యాసము చేయుచుండెను. దాదాపు నాలుగు మాసముల క్రితము చిక్కడుపల్లినుంచి భయభీరాహములవలన వెళ్ళినాడు. ఈ దిగువ పత్తాపైన పిల్లవాన్ని అందచేసిన వారికి (100) రూపాయల బహుమతి యివ్వబడును.

హైద్రాబాదు పత్తా॥
A 46 చిక్కడుపల్లి.

గ్రామము పత్తా॥
తిరుగళ్లపల్లి గ్రామము
తా॥ దేవరకొండ, జిల్లా నల్లగొండ.
ఇట్లు,
శీలం రాజిరెడ్డి.



పిల్లలవంటికి చల్లదనమిస్తుంది
దురదను నివారిస్తుంది:
పెద్దలు కూడా వాడతారు!
సువాసనతో, అతి మెత్తగా వుండే టాల్కమ్ పౌడర్ Talcum Powder శరీరాన్ని అతి మృదువుగా, అందంగా, పరిశుభ్రంగా వుంచుతుంది. అందంగావుండాలని కోరే స్త్రీలుకూడా వాడతారు.
558
కుటికూరా టాల్కమ్ పౌడర్
CUTICURA TALCUM POWDER

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

BY AIR MAIL ఆదివారం ★ Morning Edition

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సత్రఫుటి సంచిక 11 24
12 పేజీలు వెల :: :: రెండణాలు
మద్రాసు ఆదివారం
19-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

"కాగితం బాంబులు"

కేప్‌టౌన్, జూన్ 18—

దక్షిణాఫ్రికా ప్రభుత్వం తలపెట్టిన పౌరసత్వ బిల్లుకు అసమ్మతి తెలియచేస్తూ ఒక విమానం నిన్న "కేప్‌టౌన్" నగరం అంతటా కాగితం బాంబులు విరజిమ్మింది.

ఈ పౌరసత్వ శాసనాన్ని సెలక్టుకమిటీకి పంపాలన్న నినాదాలతో నిండివున్న కరపత్రాలే ఈ 'కాగితం బాంబులు.'

డాక్టర్ లోజానో

ఆదివారంనాడు శ్రీనగర్‌కు పయనం

ఢిల్లీ సంప్రతింపుల ఫలితాన్ని కాశ్మీర్ కమిషన్‌కు నివేదిస్తాడట

న్యూఢిల్లీ, జూన్ 18—

ఇండియా ప్రభుత్వంతో సంభాషణలు పూర్తి చేసుకొన్న కాశ్మీర్ కమిషన్ సభ్యులు డాక్టర్ ఆల్ఫ్రెడ్ లోజానో, మిస్టర్. హెచ్. సాంబర్ రేపటిరోజున (ఆదివారంనాడు) శ్రీనగర్‌కు తిరిగి వెడుతున్నారు.

డాక్టర్ లోజానో శ్రీనగర్ తిరిగి చేరుకొన్న పిమ్మట పాకిస్తాన్‌కు ఇట్టినాయబారమే పంపడమా లేదా అనే విషయాన్ని కాశ్మీర్ కమిషన్‌వారు పరిశీలిస్తారని తెలుస్తున్నది. అయితే కమిషన్ ఉద్దేశం యింకా సూచితం కాలేదు

కమిషన్ చేసిన 'యుద్ధవిరమణ తుది ప్రతిపాదనలకు" ఇండియా ప్రభుత్వం యిచ్చిన సమాధానంలో కొన్ని విషయాలను సుస్పష్టం చేసుకొనే నిమిత్తం డాక్టర్ లోజానో సర్ గిరిజాశంకర బాజపాయ్‌తో (ఇండియా ప్రభుత్వం విదేశ వ్యవహారాల శాఖ సెక్రటరీ) గత వారంలో పెక్కు పర్యాయాలు సంభాషణలు సాగించిన విషయం ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే.

కాశ్మీర్ సమస్య పరిష్కృతం కావాలనే తాము ప్రధానంగా వాంఛిస్తున్నామని ఇండియా ప్రభుత్వం డాక్టర్ లోజానోకు మరొకమారు నొక్కి చెప్పింది. అయితే కమిషన్ షరతుల లోని ప్రధాన సమస్యలపట్ల తమ వైఖరిలో మార్పు వుండబోదని ఖచ్చితంగా చెప్పివేసింది కూడా.

ఇక ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధుల సమష్టి సమావేశం జరిపే అవకాశాలు పూర్తిగా సన్నగిల్లినవని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

డాక్టర్ లోజానో సర్ బాజపాయ్‌ను నేటి సాయంకాలం కూడా కలుసుకున్నారు.

చంద్రనగర్ భవితవ్య నిర్ణయానికి నేడే రెఫరెండం

స్వతంత్ర భారతంలో చేరిపోవడానికే ప్రజలు వోటుచెయ్యడం తథ్యమేనట

జూన్ 21వ తేదీన ఫలితం ప్రకటన

చంద్రనగర్, జూన్ 18—

256 సంవత్సరాలనుంచి ఫ్రెంచి స్థావరమైన చంద్రనగర్ ఇక ముందు కూడా ఫ్రెంచి యూనియన్‌లో అంతర్భాగంగా వుండి పోవడమా లేక స్వతంత్ర భారతంలో విలీనం కావడమా అనే ప్రధాన సమస్యపై రెఫరెండం ద్వారా తన అభీష్టాన్ని వెల్లడిస్తుంది.

చంద్రనగర్ ప్రజలు రేపు (జూన్ 19 వ తేదీ ఆదివారం) ఉదయం ఏడుగంటలు మొదలు రాత్రి తొమ్మిది గంటలవరకు ఓట్లు వెయ్యడానికి సర్వ సన్నాహాలు చెయ్యబడినవి.

చంద్రనగర్ ప్రజానీకంలో అత్యధిక సంఖ్యాకులు ఇండియన్ యూనియన్‌లోనే చేరిపోవడానికి నిర్ణయిస్తూ గులాబీరంగు వోట్లు వెయ్యగలరనే దృఢవిశ్వాసాన్ని ఎస్. రాజకుమార్ (భారత కాంగ్రెస్ ప్రతినిధి) శ్రీ దేవేంద్రనాథ్ దాస్ (చంద్రనగర్ పరిపాలక సంఘం అధ్యక్షుడు) నేడు యిక్కడ ప్రకటించారు.

చంద్రనగర్ జనాభా 50,000 వీరిలో వోటర్లు 12,000 మందికిపైగా వున్నారు. వీరిలో స్త్రీలు 3,000 మంది.

పట్టణంలో మొత్తం 15 పోలింగ్ బూత్‌లు ఏర్పాటుచేసినవి.

పోలింగ్ ఆఫీసర్లను ఆసెసర్లనుకూడా చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీయే ఎన్నుకొన్నది. పోలింగ్ ఉదయం. ఏడుగంటల నుంచి రాత్రి ఆరుగంటలవరకు జరుగుతుంది.

రెఫరెండం ఫలితం జూన్ 21 వతేదీ (మంగళవారం) సాయంకాలం ప్రకటించ బడుతుంది. స్థానిక న్యాయమూర్తి మిస్టర్ ఎం. మరియ దాసుర్. అధ్యక్షుడుగాకల ఒక స్పెషల్ కమిషన్ ఫలితాలను ప్రకటిస్తుంది.

ప్రపంచ న్యాయస్థానం పంపిన ఇద్దరు తటస్థ పరిశీలకులు పోలింగ్ వీక్షిస్తారు. భారత జాతీయ కాంగ్రెస్ తరఫున డాక్టర్ రాజకుమార్ ఇప్పుడు చంద్రనగర్‌లోనే వున్నాడు.

చంద్రనగర్ చరిత్ర

చంద్రనగర్, జూన్ 18—

256 సంవత్సరాలనుంచి ఫ్రెంచి పరిపాలనకింద వున్న చంద్రనగర్ కలకత్తాకు పశ్చిమంగా 21 మైళ్ళ దూరంలో హుగ్లీనదీ తీరాన వున్నది.

1693 లో ఫ్రెంచి ఈస్ట్ ఇండియా కంపెనీవారు యిక్కడ స్థావరం ఏర్పరచుకొన్నారు. వాణిజ్య వ్యాపారాలకోసం, వలస దేశాలకోసం బ్రిటిష్, ఫ్రెంచి, డచ్ ఇంపీరియలిస్టులు తగువులాడుకొన్న ఫలితంగా వివిధ విదేశీయుల అధీనంకింద కొన్నాళ్ళు వున్నది. అయితే చివరకు అది ఫ్రెంచి స్థావరమే అయినది. ఇప్పటివరకు ఫ్రెంచి వారే ఆ పట్టణాన్ని పాలిస్తున్నారు.

ఫ్రెంచి యూనియన్‌లో చేరడం కల్ల

—పుదుచ్చేరి పౌరుల స్పష్ట ప్రకటన

పుదుచ్చేరి, జూన్ 18—

దక్షిణ భారతంలోని నాలుగు ఫ్రెంచి స్థావరాలు ఫ్రెంచి యూనియన్‌లో అంతర్భాగాలుగా నిలిచిపోవడానికే నిశ్చయించినట్లు తోస్తున్నదనీ, అట్టి అభీష్టాన్ని లోగడ అవి పెక్కుమారులు ప్రకటించినవనీ ఫ్రెంచిప్రభుత్వం విదేశాంగశాఖ చేసిన అధికార ప్రకటన పుదుచ్చేరి ప్రజలలోను, మాహె, పుదుచ్చేరి. నాయకులలోను విస్మయా గ్రహాలను కలిగించింది.

ఇక్కడి అధికార, అనధికార వర్గాలలో దరియాప్తుచెయ్యగా, పైజెప్పిన ప్రకటనను ఎప్పుడు ఎవరుచేశారో చెప్పినవారు లేకపోయారు.

అంతేకాక, విశ్వసనీయవర్గాలవారు మరొక అంశాన్ని కూడా తెలియజేస్తున్నారు. ఇండియాలోని విదేశీయ స్థావరాలన్నీ ఇండియన్ యూనియన్‌లో లీనం కావలసిందేనని జయపూర్ కాంగ్రెస్ మహాసభలో ప్రకటించిన ఏమ్మట. ఫ్రెంచి ఇండియా శాసనసభ 1948 డిసెంబర్ 19 వ తేదీన చేసిన తీర్మానాన్ని ఈ సందర్భములో జ్ఞప్తికి తెచ్చుకోవాలని వారు సూచిస్తున్నారు.

ఆ తీర్మానంలో ఇలా వున్నది:

ఇండియాలోని విదేశీయ స్థావరాల విషయమై, జయపూర్ కాంగ్రెస్ మహాసభలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ చేసిన ప్రకటన తృప్తికరంగావున్నది. ఇండియా ప్రధానిపట్ల ఈ శాసనసభ విశ్వాసం ప్రకటిస్తూ, ఇండియాలోని ఫ్రెంచి స్థావరాల భవితవ్యాన్ని ఫ్రెంచి ఇండియా శాసనసభాసభ్యులతో సంప్రతించినమీదట ఉభయ ప్రభుత్వాల ఆమోదంతో సర్వజన శ్రేయోదాయకంగా నిర్ణయించాలని అపేక్షిస్తున్నది."

తెలుపు, గులాబీ బాలెట్ పేపర్లు

చంద్రనగర్, జూన్ 17—

చంద్రనగర్ రెఫరెండానికి సంబంధించిన బాలెట్ పేపర్లపై (ఓటింగ్ పత్రాలు) "ఫ్రెంచి యూనియన్‌లో చంద్రనగర్ అంతర్భాగంగా వుండి పోవాలని వాంఛిస్తున్నారా?" అనే ప్రశ్నమాత్రం ఫ్రెంచి, బెంగాలీ భాషలలో ముద్రించబడి వుంటుంది. ప్రతి ఓటర్‌కు రెండేసి బాలెట్ పేపర్లు ఇవ్వబడుతవి. వాటిలో ఒకటి తెలుపురంగులోను, మరొకటి గులాబీ రంగులోను వుంటుంది.

ఓటర్ "అవును" అనే సమాధానం కల తెల్లఓటు వేసినట్లయితే ఫ్రెంచి యూనియన్‌లో వుండిపోవడానికే తాను సమ్మతించినట్లవుతుంది. "లేదు" అనే సమాధానం కల గులాబీ ఓటు వేసినట్లయితే చంద్రనగర్ ఇండియన్ యూనియన్‌లో విలీనం కావడమే తన ప్రగాఢ వాంఛయని ప్రకటిస్తున్నాడన్న మాట.

రాజపుతానా కాంగ్రెస్ కార్యవర్గ అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 18—

రాజపుతానా రాష్ట్రీయ కాంగ్రెస్ కార్యవర్గం ఢిల్లీలో రాజపుతానా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జయనారాయణ్ వ్యాస్ ఇంటిలో ఆదివారం నాడు అత్యవసర సమావేశం జరుపుతున్నది.

నల్లమందు ఉత్పత్తిని తగ్గించడం విషయమై చర్చించడానికి రాష్ట్రీ ప్రభుత్వ ప్రతినిధులను ఇండియా ప్రభుత్వం త్వరలో సమావేశపరచనున్నట్టు తెలుస్తున్నది.

పౌరులకు ప్రముఖుల సందేశాలు

ఇండియాలో విలీనంకావడ మేతమ అభీష్టమని ప్రకటిస్తూ ఫ్రెంచి ఇంపీరియలిస్టుల పన్నాగాలు పటాపంచెలౌనేరవని, రెఫరెండంలో నిరూపించవలసిందని చంద్రనగర్ ప్రజలను ఉద్బోధిస్తూ కార్వెకార్ జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎన్. నాగరాజన్ అలిండియా కాంగ్రెస్ కమిటీ విదేశ వ్యవహారాలశాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్. వి. రాజకుమార్, చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ దేవేంద్రనాథ్‌దాస్ "కర్మ వరిషత్" కాంగ్రెస్‌ప్రముఖ నాయకుడు శ్రీ హరినాథ్ పేర్ నేడు ప్రకటనలు చేశారు.

"తుది ఘడియలోనైనా తమ పక్షం తప్పుకోదానికి ఫ్రెంచి ప్రభుత్వం పన్నిన కుట్రలు మోసపోవద్దని చంద్రనగర్ ప్రజలను ఉద్బోధిస్తూ చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ దేవేంద్రనాథ్‌దాస్‌కు జాతీయ పక్షం అధ్యక్షుడు మిస్టర్ ఎ. లాహోచే నేడు ఒక టెలిగ్రాం పంపాడు.

శాంతిభద్రతల సంరక్షణకు తగు చర్యలు తీసుకొనబడలేదా?

రెఫరెండం పరిశీలనకు భారత జాతీయ కాంగ్రెస్ తరఫున పంపబడిన డాక్టర్ ఎన్. వి. రాజకుమార్ నేడు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రెఫరెండం సందర్భంలో తీసుకోబడిన రక్షణ చర్యలు తనకు తృప్తికరంగాలేవని నొక్కి వక్కాణించాడు. రెఫరెండంకు చెయ్యబడిన ఏర్పాట్లుచూస్తే న్యాయంగా ఓటింగ్ జరగగలదని తాను విశ్వసించడంలేదని అన్నాడు.

చంద్రనగర్, అడ్మినిస్ట్రేటర్ మిస్టర్ ఏమ్ బలియర్ వేరొక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ శాంతి భద్రతల సంరక్షణకు తగిన ఏర్పాటు చెయ్యబడినవని ప్రశాంతంగా వోటింగ్ జరగగలదని పేర్కొన్నాడు.

అవాజకం ప్రబలకుండా ప్రజలు తమ అభీష్ట ప్రకారం వోటువెయ్యడానికి వీలుగా పోలింగ్ బూత్‌లవద్ద కాపలా వుండేనిమిత్తం పశ్చిమ బెంగాల్ పోలీసు దళం తెప్పించవలసిందని కోరుతూ పుదుచ్చేరి రిపబ్లిక్ కమిషనర్‌కు శ్రీ దేవేంద్రనాథ్‌దాస్ ఒక తంతి పంపాడు.

రెఫరెండంను బహిష్కరించవలసిందని లేకపోయినట్లయితే ప్రజాభీష్టాన్ని బెదిరిస్తూ "స్వాతంత్ర ప్రధాన సైన్యం" అనే ఒక వర్గం వారు కరపత్రాలు పంచిపెడుతున్నట్టు తెలుస్తున్నది.

పుదుచ్చేరినుంచి నేడు 40 ఫ్రెంచి ఇండియన్ పోలీసులు వచ్చారు.

పోలింగ్‌బూత్ దగ్ధపటలం

చంద్రనగర్, జూన్ 18—

చంద్రనగర్ భవితవ్య నిర్ణయానికై, ఇక 24 గంటలలో రెఫరెండం జరుగనున్నదనగా నగరంలో దౌర్జన్యాలు ప్రారంభమయ్యాయి. నిన్న రాత్రి ఎవరో ఒక పోలింగ్ బూత్‌ను తగులబెట్టారు. అనంతరం అగ్నిమాపక దళం వారు,స్థానికప్రజలుకలిసి మంటలను చల్లార్చారు.

చంద్రనగర్ పరిపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ దేవేంద్రనాథ్‌దాస్ ఈ విషయమై ప్రసంగిస్తూ, దీనినిబట్టే రేపు జరుగగల సంఘటనలను వూహించుకొన వచ్చుననీ, ఇండియన్ యూనియన్‌లో చేరిపోవడానికి చంద్రనగర్ ప్రజలు కృతనిశ్చయులైనట్టు గ్రహించి రెఫరెండంను ధ్వంసం చెయ్యడానికి ఫ్రెంచి ఇంపీరియలిస్టులు సర్వ యత్నాలు చేస్తున్నారనీ వక్కాణించాడు.

ఇటలీలో కొత్త సోషలిస్టు పార్టీ

రోమ్, జూన్ 19—

"ఇటాలియన్ సోషల్ డెమొక్రాటిక్ పొలిటికల్ పార్టీ" అనేపేర కొత్తపార్టీని నెలకొల్పడానికి నేడు యిక్కడ నిర్ణయంజరిగింది,

కమ్యూనిజంను వ్యతిరేకిస్తున్న అందరు సోషలిస్టు నాయకులు సమావేశమై కేంద్ర సంఘాన్ని నెలకొల్పడానికి కొత్త పార్టీ కార్యక్రమాన్ని నిర్ణయించడం నిమిత్తం అగస్టు 25 వ తేదీని ప్రత్యేక సమావేశం జరపడానికిని నిర్ణయించారు.

కమ్యూనిస్టు భావాలకల పియేట్రో నెన్ని నాయకత్వానకల "ఇటాలియన్ సోషలిస్టుపార్టీ"ని వ్యతిరేకిస్తున్న అందరు ఇటాలియన్ సోషలిస్టులను కొత్త పార్టీ సమైక్యం చేస్తుందట.

కచ్ చీఫ్ కమిషనర్‌కు సలహా దారుల నియామకం

న్యూఢిల్లీ, జూన్ 18—

కచ్ పరిపాలనా నిర్వహణలో చీఫ్ కమిషనర్‌కు తోడ్పడే నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నియమించింది.

ఈ సంఘానికి చీఫ్ కమిషనరే అధ్యక్షుడుగా వ్యవహరిస్తాడు.

మిలటరీ గవర్నర్‌తో స్వామి రామానందతీర్థ ప్రభృతుల సమావేశం

హైదరాబాద్, జూన్ 18—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ, స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులలో కొందరు నేడు మిలటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురిని బొలారాం రెసిడెన్సీలో కలుసుకొన్నారు. దాదాపు అర్ధ గంట సేపు ఆయనతో సంభాషించారు.

గడచిన మే 21 వ తేదీని మేజర్ జనరల్ చౌధురి తమను సదర్శించిన కారణంగా మర్యాద కోసం తాము తిరిగి ఆయనను కలుసుకొన్నామని కార్యవర్గ సభ్యులలో ఒకరు తెలియజేశారు.

"ఇట్టి సమావేశాలు స్టేట్ కాంగ్రెస్‌కు ప్రభుత్వానికి సన్నిహిత సంబంధాలు,పరస్పర సంప్రతింపులు వృద్ధిచెయ్యడానికి ఉద్దేశింపబడినవని కూడా ఆయనపేర్కొన్నారు.

సంస్థానంలో కమ్యూనిస్టు చర్యలను అణచివేసే నిమిత్తం నిన్న జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో చేసిన నిర్ణయాలను సమర్పించే నిమిత్తం నలుగురు కాంగ్రెస్ వాదులు రేపటి రోజున (ఆదివారం) మిలిటరీ గవర్నర్ వద్దకు రాయబారం వెళ్ళగలరని భావించబడుతున్నది.

నిజాం స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి పోటీ

1650 వోట్లలో తెలంగాణాలోనే 800 వున్నవట

(మన విలేఖరి)

సికిందరాబాద్, జూన్ 17—

"ఎవరు హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు?" ఇదే నేడు సంస్థాన మంతటా, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో స్టేట్ కాంగ్రెస్ వర్గాలలో మారుమోగుతున్న ప్రశ్న.

తెలంగాణా కాంగ్రెస్‌కు మాత్రమే 800 వోట్లు వున్నవి. తక్కిన మూడు ప్రాంతాలలో—హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో 75 (దీనినితెలంగాణ "బి" అని వ్యవహరిస్తారు). కర్ణాటక కాంగ్రెస్‌కు 325, మహారాష్ట్రా కాంగ్రెసుకు 450 వోట్లు కలవు. వీటన్నిటిని కూడినా మొత్తం 850 కంటె ఎక్కువకావు.

స్టేట్‌కాంగ్రెస్‌లోని రెండుపక్షాలవారు,-స్వామీ రామానంద తీర్థపక్షం, శ్రీ బూర్గుల రామకృష్ణరావుపక్షం. తమతమ బలాలను కూడగట్టుకోడంలో నిమగ్నులైవున్నారు. శ్రీ బూర్గుల రామకృష్ణ రావు గారిని తెలంగాణా, కర్ణాటక కాంగ్రెస్‌లలో అధిక సంఖ్యాకులు బలపరుస్తున్నట్టు తెలుస్తున్నది, తెలంగాణా కాంగ్రెస్‌కు వున్న 800 వోట్లలోను, శ్రీ తెలంగాణా కాంగ్రెస్ అధ్యక్షుడు సర్దార్ జమలాపురం కేశవరావుగారి పలుకుబడిచే 350 వోట్లు వున్నట్లు తెలుస్తున్నది

హైదరాబాద్, జూన్ 15—

హైదరాబాద్ స్టేటు కిసాన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీయుత వరదాచారి గోపాలరెడ్డిగారు ఇట్లు ప్రకటిస్తున్నారు.

"ఈ నెల 21 వ తేదీ ఉదయం, 10 గంటలకు కిసాన్ కాంగ్రెస్ కార్యాలయంలో హైదరాబాద్ స్టేటు కిసాన్ కాంగ్రెసు కార్యవర్గ సభ సమావేశం కాగలదు పిదప 22 వ తేదీన పత్రికా ప్రతినిధుల గోష్ఠి కూడా జరుగగలదు.

ఫ్రెంచి ప్రభుత్వం విదేశాంగ శాఖ ప్రకటనపై నాయకుల నిశిత విమర్శ

కాలికట్, జూన్ 18—

మాహే మహాజనసభ ప్రధానకార్యదర్శి శ్రీ కె. వి. భారతన్ నేడు యిక్కడ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరితో మాట్లాడుతూ ఇండియాలోని తక్కిన ఫ్రెంచి స్థావరాలకు, చంద్రనగర్‌కు భేదం కలదని ఫ్రెంచి ప్రభుత్వం చేసిన ప్రకటనను గురించి ప్రస్తావించాడు.

ఇండియాతో స్నేహ సంబంధాలు పెంపొందించుకోడానికి ఆతృత పడుతున్న ఫ్రెంచి ప్రజానీకాన్ని తప్పుత్రోవలో పెట్టడానికి, సాధ్యమైతే డిసెంబర్ రెఫరెండంను రద్దు చెయ్యడానికి ఈ ప్రకటన ఉద్దేశించబడిందని వక్కాణించాడు.

నాలుగు ఫ్రెంచి స్థావరాలలో ఒక్కటికూడా ఫ్రెంచి యూనియన్‌లో అంతర్భాగంగా వుండి పోవడమే తమ అభీష్టమని ప్రకటించలేదని నొక్కి వక్కాణిస్తూ యిలా అన్నాడు:

"1949 ఏప్రిల్‌లో మాత్రం ఒక్కసారి ఫ్రెంచి స్థావరాల మునిసిపల్ కౌన్సిల్స్ సభ్యులు పుదుచ్చేరిలో సమావేశమై ప్రజాభిప్రాయం తెలుసుకొనే నిమిత్తం రెఫరెండం తీసుకోవాలని తీర్మానించారు. ఈ మహనీయులు ఫ్రెంచి ఇండియా ప్రజాసామాన్యానికి ప్రాతినిధ్యం వహించదనీ, ప్రభుత్వ ప్రోత్సాహంవల్లనే ఎన్నో కుట్రలుపై వారు కౌన్సిల్ సభ్యులు అయినారనే నగ్న సత్యం ప్రతి ఒక్కరికి విదితమే.

రెఫరెండం తీసుకోవాలనేకాని, ఫ్రెంచి యూనియన్‌లో అంతర్భాగంగా నిలచిపోవాలని వారు తీర్మానించలేదన్న విషయం ముఖ్యంగా గమనించాలి.

కొద్ది మంది ఫ్రెంచి ఏజెంట్లు, క్విజ్లింగ్‌లు మాత్రమే ఫ్రెంచియూనియన్‌లో వుండి పోవలని కలలు కంటున్నారు. రెఫరెండం లేకుండానే ఇండియన్ యూనియన్‌లో విలీనం కావాలని ఫ్రెంచి ప్రజానీకంలో అత్యధిక సంఖ్యాకులు అభిలషిస్తున్నారు.

విభజించి పాలించాలనే మాత్రం ప్రాతిపదికగా ఫ్రెంచిప్రభుత్వం ఇండియా నితమ స్థావరాలలో భేదాలు చూపుతూ ప్రకటన చేసింది

ఇ-పీరియలిజం, కలనియలిజం రోజులు గతించినవి. జాతీయ వాదుల అభీష్టమే సిద్ధిస్తుంది, ఫ్రెంచి ఇ-పీరియలిస్టుల విష ప్రచారానికి మోసపోవద్దని ఫ్రెంచి ఇండియా ప్రజానీకంలోని అభ్యుదయ కాముకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఫ్రెంచి యూనియన్‌లో వుండడానికే నిర్ణయించగలవనడం అత్యంత శోచనీయం, అక్కడ కూడా ఫ్రెంచివారికి స్వపరభావం తప్పదని నా దృఢవిశ్వాసం."

అసత్య ప్రచారం

శ్రీ పురుషోత్తమ్ ఖండన

పుదుచ్చేరి, జూన్ 18—

ఫ్రెంచి ప్రభుత్వం విదేశాంగశాఖ ఎట్టి అసత్య ప్రచారానికి దొరకొన్నదో, విదితమైనదని ఫ్రెంచి ఇండియా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎల్. పురుషోత్తమ నేడొక ప్రకటన చేశాడు.

నిరసన ప్రకటిస్తూ ఫ్రెంచి ప్రభుత్వానికి కేబిల్

పుదుచ్చేరి, జూన్ 18—

ఫ్రెంచి ప్రభుత్వ విదేశాంగశాఖ చేసిన ప్రకటనపట్ల తీవ్రమైన అసమ్మతిని తెల్పుతూ,జాతీయపక్షం అధ్యక్షుడు మిస్టర్ ఎ. లాహోచే నేడు ఫ్రెంచి ప్రభుత్వం విదేశాంగశాఖకు, ఫ్రాంసు ప్రధాన మంత్రికి వెర్వేరుగా రెండు కేబుల్స్ పంపించాడు.

ఫ్రెంచి ఇండియా ప్రజలు ఇండియన్ యూనియన్‌లో చేరడానికే సుముఖులుగా వున్నారని ఈ వరకే అనేక ప్రదర్శనల ద్వారానేమి, పూరేగింపులద్వారా నేమి, బహిరంగసభలలో నేమి, తీర్మానాల రూపంలోనేమి ప్రకటించబడినట్టు ఈ కేబుల్సులో తెలుపబడింది.

ఇదే విషయాన్ని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు న్యూఢిల్లీలోని ఫ్రెంచి రాయబారికి కూడా తెలియజేస్తూ ఆయన టెలిగ్రాములు పంపాడు.

'ఫ్రెంచివారికి మతిపోయింది'

డాక్టర్ రాజకుమార్ విమర్శ

చంద్రనగర్‌కు తక్కిన ఫ్రెంచి స్థావరాలకు వ్యత్యాసం వున్నదని ఫ్రెంచి ప్రభుత్వం చేసిన ప్రకటనను విమర్శిస్తూ రెఫరెండం పరిశీలనార్థం యిక్కడకు వచ్చిన ఆలిండియా కాంగ్రెస్ ప్రతినిధి డాక్టర్ ఎన్. వి. రాజకుమార్ యిలా అన్నాడు:

"ఫ్రెంచివారికి మతిపోయిందనడం నిర్వివాదం తమ బూటకపు అసత్య ప్రకటనలను ఫ్రెంచి ప్రభుత్వం చెయ్యడం నాకు చాలా ఆశ్చర్యంగా వుంది. చంద్రనగర్ ఇండియన్ యూనియన్‌లోనే చేరిపోవాలని మన సారా తలపోస్తున్నట్లు ఫ్రెంచివారు గ్రహించేది యిప్పుడా?

చంద్రనగర్ పక్షి స్థానాన్ని నిజంగా గురించి నట్లయితే రెఫరెండం లేకుండానే ఇండియాకు అప్పగించి వెయ్యరా? తక్కిన స్థావరాలు

కేంద్ర కాంగ్రెస్ పార్టీలో "విజ్ఞాన సంఘం"

పార్టీసభ్యులకు అన్ని సమస్యలపై సమస్త వివరాలు తెల్పుతూ వుండడానికి 50 మందితో స్థాపన

న్యూఢిల్లీ, జూన్ 18—

ఇండియన్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీలోని సుమారు 50 మంది ప్రముఖసభ్యులు "విజ్ఞాన సంఘం" కింద ఏర్పడ్డారు. కాంగ్రెస్ శాసనసభ్యులకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యలపై కావలసిన సమాచారాలను అందజేస్తూ వుండడం, వాటిని గురించిన యథార్థ విషయాలను తెలియపరుస్తూ, ఇతరదేశాలు ఏమే విషయ సమస్యలను ఏవిధంగా పరిష్కరించుకుంటున్నవో తెల్పడం మున్నగు పనులను ఈ సంఘంవారు నిర్వహించగలరు.

కేంద్రంలో నేమి, రాష్ట్రాలలో నేమి అన్నింటి కంటె పెద్దరాజకీయ పక్షానికి చెందిన వారు గనుక కాంగ్రెస్ శాసనసభ్యులు కూలంకష విజ్ఞానం కలిగి వుండడం అవసరమని పలువురు పెద్దలు గుర్తించి ఈ సంఘం స్థాపించారు.

కేంద్ర కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీలో ఏర్పడిన ఈ సంఘాన్ని రాష్ట్రాలలోని కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీలు కూడా అనుసరించగలవని ఆశించబడుతున్నది.

మంత్రులపై జరిగిన ఆరోపణలవిచారణముగింపు

"ప్రకాశం మంత్రివర్గ" సభ్యులపై చేయబడిన ప్రత్యారోపణల పరిశీలన కూడా జరిగిందట

మద్రాసు, జూన్ 18—

కొందరు మంత్రులపైన, కాంగ్రెస్ వాదులపైన జరిగిన ఆరోపణలను గురించి కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ జరుపుతున్న "ప్రాథమిక విచారణ" నేడు పూర్తిఅయింది.

తన శిఫార్సులతోసహా ఈ విచారణ గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి శ్రీ దేవ్ వారంరోజులలోగా నివేదిక సమర్పిస్తాడు. జులై నెలలో వర్కింగ్‌కమిటీ సమావేశమై ఈ నివేదికను చర్చించగలదని తెలుస్తున్నది.

విచారణ కార్యక్రమమంతా పూర్తి అయిన పిమ్మట 'ఆంధ్రప్రభ' ప్రత్యేక ప్రతినిధి ఇంటర్వ్యూ చేయగా "నాకు సంబంధించినంత వరకు విచారణకు సంబంధించినంతవరకు చెన్నపురిలో నాపనిపూర్తి చేసుకున్నాను. అయితే, అంతమాత్రాన ఇతరులు తమంతతాముగా నావద్దకు రావడానికి ఆక్షేపణ వున్నదనిగాని, అది అసంభవమనిగాని దీని అర్థంకాదు అని" శ్రీశంకరరావు దేవ్ అన్నాడు.

నేటి ఉదయం మద్రాసు ఆహారశాఖ మంత్రి డాక్టర్ రాజన్‌తోను, అర్థమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారితోను కాంగ్రెసు కార్యదర్శి సంభాషించారు. వీరిరువురు ఒకరి తరువాత మరొకరు దాదాపు అరగంట చొప్పున శ్రీ దేవ్‌తో సంభాషించారు.

కాంగ్రెసు కార్యదర్శితో సంభాషించి బయటికి రాగానే శ్రీ గోపాలరెడ్డిగారిని పలుకరించగా, ప్రత్యర్థులు తనను గురించి చేసిన ఆరోపణలను గురించి మాత్రమే తాను కాంగ్రెసు కార్యదర్శితో సంభాషించినానని అన్నాడు.

విచారణ పూర్తిఅయిన పిమ్మటశ్రీ శంకరరావుదేవ్‌ను ఇంటర్వ్యూ చేసిన సందర్భంలో "ఆంధ్రప్రభ" విలేఖరితో తనపనిముగిసిందని శ్రీ శంకరరావుదేవ్ అన్నాడు.

"మీ తీర్పు కొంతవరకు న్యాయవిచారణలో తీర్పువలె వుండగలదా?" అని ప్రశ్నించగా, ఆ ప్రశ్న తనకిప్పుడు కాలేదని, తాను వర్కింగ్ కమిటీకి సమర్పించగల నివేదికలో ఆరోపణలను గురించి స్పష్టంగా తన అభిప్రాయాన్ని వివరించగలనని శ్రీ దేవ్ అన్నాడు.

ఆయన అభిప్రాయాన్ని వివరించవలసిందని కోరగా, అంతకుమించి మరొక్కమాట చెప్పడానికికూడా ఆయన నిరాకరించాడు.

"ప్రకాశం మంత్రివర్గ సభ్యులపై చేయబడిన ప్రత్యారోపణలను గురించి విచారించారా?" అని ప్రశ్నించగా తన కందజేయబడిన ఆరోపణలన్నింటిని గురించి తాను విచారించినానని అన్నాడు.

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ నేటి ఉదయం శ్రీ టంగుటూరి ప్రకాశంగారికి సీలు వేసిన కవరు ఒకటి పంపించారు. "ప్రకాశం

(మిగతా 11వ పేజీలో)

స్వతంత్ర బ్లాక్ మేకింగ్ కంపెని

(స్వతంత్ర డైలీ ఫ్రండీవారి ఆఫీసు ప్రక్కన)

20/390, ఏలూరు రోడ్, బకింగ్‌హామ్ పేట (పోస్టు), విజయవాడ

ఈ నెల 15 వ తేదీనుండి ఆధునిక పరికరములతో ప్రారంభించబడెను. హాఫ్‌టోన్ అండ్ లైన్ బ్లాక్సు, సినిమా స్లయిడ్సు, బ్రాస్ లైన్‌బోర్డ్సు, రబ్బరు స్టాంపు, కలరు బ్లాక్సు వగైరాలు సకాలంలో తయారుచేసి యివ్వగలము.

మా ప్రత్యేకతను ఒకసారి పరీక్షించండి

వివరములకు పై అడ్రసుకు వ్రాయండి

Publicity Arts.

వెలువడింది. "నవకళ" చదవండి.
సం॥ చందా (సచిత్రమాసపత్రిక) విడిసంచిక
3-0-0. 0-4-0.
లేనిచోట్ల ఏడిటర్: చక్కని
ఏజంట్లు కావాలి. బి.వి.కృష్ణారావు, కథలు.
కృష్ణలంక - విజయవాడ.



ఏజంటు: వై. సత్యనారాయణ, గవిరిదేవిపేట.

పదిహేను రోజులవరకే ఈ తగ్గింపు సౌకర్యం

జ్యువెల్స్ అమర్చిన లివర్ గడియారాలు. గడియారాలన్నీ స్విట్జర్లాండ్‌లో తయారైనవి. గట్టియంత్రాలు. మన్నికగలవి. అందమైన ఆకారం. ప్రతీదీ అయిదు సంవత్సరాలు గ్యారంటీ చేయబడింది. మూడు జ్యువెల్స్ ఫ్లాట్‌షేప్ క్రోమియం రు. 11/-, సుపీరియర్ రు. 13/-, అయిదు జ్యువెల్స్ క్రోమ్ రు. 18/-, గోల్డ్ ప్లేటెడ్ రు. 20/-, 15 జ్యువెల్స్ రు. 30/-, 5 జ్యువెల్స్ రెక్టాంగ్యులర్ కర్వ్. టోన్యూ ఆఫ్ క్రోమియం షేపు రు. 27/-, అయిదు జ్యువెల్స్ రోల్డ్‌గోల్డు 10 సంవత్సరాలు గ్యారంటీ రు. 33/-, ఏడు జ్యువెల్స్ రు. 38/-, 17 జ్యువెల్స్ రు. 60/-, టైంపీస్ రు. 13/-, పాకెట్‌వాచ్ రు. 12/- లు. పోస్టేజి అదనం. ప్రతి ఆర్డరుతోను ఒక ఫౌంటెన్‌పెన్ ఉచితం. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి.

CALCUTTA WATCH CO., (Sec. 220 V)
Post Box No. 12203, CALCUTTA-5.

ఎంబ్రాయిడరీ స్వయంగా నేర్చుకో

దానికి వీలైన ఇన్‌స్ట్రక్టర్, బాక్సుసెట్టు, రంగుల ఎంబ్రాయిడరీ దారాలు, డిజైన్‌గుడ్డ, 5 రకాల డిజైన్లు తెలిపే పుస్తకం అంతా కలసి రు. 8-8-0 మాత్రమే పోస్టేజి ప్రత్యేకం. వలయువారు:

Embroidery School,
30, 19th Cross, Cubbonpet, Bangalore City.

పంటలు నూర్చుడు మిషను

డెన్మార్కు దేశములో తయారుచేయబడిన మిషను. వరి, రాగి, జొన్న మొదలగు ధాన్యములను అతి త్వరలో శుభ్రముగా నూర్చును. గంటకు 10 బస్తాల ధాన్యం వేరుచేయును. ఒక బస్తాకు రెండు అణాలు మాత్రమే ఖర్చు అగును.

పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు
సబ్ డిస్ట్రిబ్యూటరు:
ఎస్. వి. ఎల్. అగ్రికల్చరల్ అండ్ ఆటోమోబైల్ స్టోర్సు, ఏలూరు.

బాపూజీ హరిజన హాస్టలు
(మునిపల్లె బాపట్ల తాలూకా)

4 మొదలు 8 తరగతులవరకును, 1 మొదలు 3 ఫారములవరకును, చదువు హరిజన విద్యార్థుల నిమిత్తమై యీ హాస్టలు 1-1-48 తేదీ నుండి క్రమముగా నడుపబడుచున్నది. సదరు తరగతులు చదువగోరు విద్యార్థులు యీ దిగువ వివరములతో దరఖాస్తులను 1-7-49 లోపుగా పంపుకొనవలయును. పిమ్మట చేరిన దరఖాస్తు లంగీకరింపబడవు.

(1) విద్యార్థి పూర్తిపేరు (2) చదువనున్న తరగతి (3) జననతేది (4) మతము, కులము. ప్రతి విద్యార్థియు తాను హరిజనుడైనట్లు గ్రామాధికారినుండి ధ్రువపత్రమును పొంది దరఖాస్తుతో కలిపి పంపవలయును.

మునిపల్లె 17-6-49 } పి. మూర్తి, మేనేజరు.

నోటీసు

హరిజన వెల్ఫేర్ శాఖ (మద్రాసు ప్రభుత్వం) యివ్వనున్న ఉచిత వేతనాలు

హరిజనులు, ఆదివాసులు, కొండజాతులు, వెనుకబడినజాతులకు చెందిన విద్యార్థులు చెన్నరాష్ట్రంలోని వివిధ విద్యాలయాలలోను 1949-50 సంవత్సరానికి ఉచితవేతనా లివ్వబడును.

ఉచితవేతనా లివ్వడానికి అవసరమైన వివరాలు, తదితర వివరాలను నెం. 27, హాల్స్ రోడ్, ఎగ్మూర్, మద్రాసులోని హరిజన వెల్ఫేర్ డైరెక్టర్ కార్యాలయంలో తెలుసుకోవచ్చు. ఉచితవేతనాలకు ప్రత్యేకించబడిన ఫారాలపైనే 15-8-1949 వ తేదీలోగా దరఖాస్తులు కార్యాలయానికి చేరాలి.

టెండరు నోటీసు

ఈ ఆఫీసుకు 300 కాండ్లు ఏవరుగల 12 పెట్టె మాన్యువల్లు సప్లయి చేయుటకై, ఈ క్రింది ఆఫీసరుచే 30-6-49 వ తేది వరకు; సీల్డు టెండర్లు పుచ్చుకొనబడును. రేట్లు కరీదు తగ్గలి (ఆర్. ఎస్.) చేర తెలుపవలయును.

యం. ఆర్. రెడ్డి,
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు, పంచాయితీబోర్డు,
పత్తికొండ (కర్నూలు జిల్లా)

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జూన్ 19, ఆదివారం

పాకిస్థాన్ ఆక్రోశం

మగడు కొట్టినందుకు కాక, తోడి కోడలు దెప్పినందుకు ఒక భాగ్యశాలిని ఎక్కువ దుగ్ధపడిందట.

పాకిస్థాన్ ఇంతకంటె కూడా విడ్డూరమైన వైఖరి అవలంబిస్తున్నది.

పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య కలతలు రాజుతున్నాయి. ఒక దానిపై మరొకటి ఆరోపణలు, ప్రత్యారోపణలు జరుపుతున్నాయి. ఇందుకు సంబంధించిన వార్తలను అన్ని దేశాల పత్రికలు ప్రకటిస్తున్నట్టే ఇండియా పత్రికలు కూడా ప్రచురిస్తున్నాయి, పైగా, ఏదో ఒక పక్షం వార్తలనే ప్రచురించి, రెండవపక్షం వాటిని మధ్యపరచడం సయితం లేదు. అయినప్పటికీ, ఇండియా పత్రికలు తనకు వ్యతిరేకంగా ప్రచారం సాగిస్తున్నాయని రెండు, మూడు రోజులనాడు పాకిస్థాన్ ప్రభుత్వం ఆక్షేపణ తెలిపిందట:

పరస్పర ప్రతికూల ప్రచారం సాగరాదని ఉభయదేశాలమధ్య జరిగిన ఒడంబడికను పురస్కరించుకొని తనకు గిట్టనివార్తల ప్రచురణ సయితం ఇండియా పత్రికలలో జరగకుండా పాకిస్థాన్ చేయగోరితే, దాన్ని మనం తీవ్రంగా ఖండించక తప్పదు.

పాకిస్థాన్‌వలె ఆఫ్ఘనిస్థాన్‌కూడా మనకు ఇరుగు పొరుగు రాజ్యమే. దానితో చెలిమి మనకు ఎంత అవసరమో, దానితో మైత్రి సయితం అంత అభిలషణీయం. అందువల్ల ఈ రెండింటి వివాదంలో మనం దేని పక్షాన్నీ వహించబోము. ఇదే సమయంలో దీనికి సంబంధించిన వార్తల్ని మధ్యపరచబోముకూడా.

ఇంతకీ "మీరు ఒడంబడికలను ఉల్లంఘిస్తున్నారు" అని ఫిర్యాదులు చేయడం పాకిస్థాన్‌కు పరిపాటి అయిపోయింది. పరస్పర ప్రతికూల ప్రచారం సాగరాదన్న ఒడంబడికను నిజంగా ఎవరైనా భగ్నపరుస్తుంటే, అది పాకిస్థానే. కొన్ని నెలలుగా ఇండియాపై, దాని నాయకులపై పాకిస్థాన్ పత్రికలలో కొనసాగుచున్న దుష్ప్రచారం ఇంతంత కాదు.

కరాచీలో త్వరలోనే సమావేశం కానున్న ఇండో—పాకిస్థాన్ సమావేశంలో ఈ విషయం చర్చకు రాగలదనే విశ్వసిస్తున్నాము.

డాక్టర్ లోహియా కేసులో నెహ్రూ సాక్ష్యం
సోషలిస్టు నాయకుని దరఖాస్తు త్రోసివేత

న్యూఢిల్లీ, జూన్ 18—

తనపై జరుగుతున్న విచారణలో ప్రాసిక్యూషన్ తరఫున సాక్షులుగా పండిట్ జవాహర్లాల్ నెహ్రూను, తదితర ఉన్నతోద్యోగులను పిలిపించాలని డాక్టర్ మనోహర లోహియా పెట్టుకున్న దరఖాస్తును నేడు ఢిల్లీ మేజిస్ట్రేటు త్రోసిపుచ్చారు.

పంచదార ధరలు
తగ్గించడానికి టారిఫ్‌బోర్డు సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 17—

దేశంలో పంచదార ఉత్పత్తిని ఖర్చులు తగ్గించి, పరిశ్రమను పెంపొందింప చేయడానికి ఇండియా టారిఫ్ బోర్డు కేంద్రప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసింది. యు. పి. లోను, బీహార్‌లోను కల పంచదార ఫ్యాక్టరీలను అనుకూలమైన ఇతర ప్రాంతాలకు మార్చడం, ఇండియా కేంద్ర చెరుకు పరిశోధక సంఘానికి, వారి పంచవర్ష ప్రణాళికను అమలు జరపడానికి తగినంత డబ్బును ప్రత్యేకించడం, పంచదార ధరలను సరసంగా నిర్ణయించడం, టారిఫ్ బోర్డు సూచనలలో ముఖ్యమైనవి. ఈ సూచన లన్నింటిని తాము ఆమోదించామని ఇండియా ప్రభుత్వం నిన్న ఒక ప్రకటన చేసింది.

వాటిని అమలు జరపడానికి ఇండియా ప్రభుత్వం అప్పుడే తగు చర్యలు తీసుకుంటున్నట్టు తెలుస్తున్నది.

అమెరికాలో కమ్యూనిస్టులపై కొత్తనిగా

వాషింగ్టన్, జూన్ 15—

అమెరికాలోని కమ్యూనిస్టు ఉద్యోగులుపోస్టులో ఏమిపంపినా దానిపై తమ పేరు విలాసం పూర్తిగా వ్రాయవలెనని ఆదేశించే ఒకబిలుకు ప్రతినిధుల సభకు చెందిన పోస్టాఫీస్ కమిటీ ఆమోదించింది.

ఈ ఉత్తరువును అతిక్రమించే వారికి 5000 డాలర్లుజరిమానాగాని, అయిదేళ్ళ జైలుగాని విధించబడుతుందట.

మిస్టర్ థామస్ ఫిన్‌లెట్టర్ రాజీనామా
మార్షల్ ప్రణాళిక కమిషన్ సభ్యుడు

వాషింగ్టన్, జూన్ 17—

బ్రిటన్‌లోవున్న మార్షల్ ప్రణాళికా సంఘ సభ్యుడు మిస్టర్ థామస్ కె. ఫిన్‌లెటర్ తన సభ్యత్వానికి రాజీనామాయిచ్చినట్లు ఆర్థిక సహకార నిర్వహణ శాఖ ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

ఆరునెలలవరకు మాత్రమే తను బ్రిటన్‌లో వుండడానికి ఈయన మొదట అంగీకరించాడట. కాని, ఒక సంవత్సరం వరకు వుండవలసి వచ్చింది.

ఫిన్‌లెటర్ అమెరికా [illegible] సంస్థనుంచి విరమిస్తానని కూడా అన్నాడు.

ప్రపంచ సంగ్రామం నేటికీ జరుగుతున్నదట
బ్రాజీల్‌లోని జాపనీస్ మౌఢ్యం

టోకియో, జూన్ 17—

ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో జపాన్ గెలిచిందనో, లేదా ఇంకా యుద్ధం కొనసాగుతూనేవున్నదనో బ్రాజీల్‌లోని 3,00,000 మంది జాపనీస్ ప్రజలు భావిస్తున్నారని, ఓటమి సంగతివారికి తెలియనే తెలియదని బ్రాజీల్ నుంచి తొలిసారిగా నేడు ఇక్కడకువచ్చిన జపాన్ చక్రవర్తి సోదరుడు తక మాట్సు పేర్కొన్నాడు.

పారిస్ విమోచన దినోత్సవంలో పోలీస్ బందోబస్తు
కమ్యూనిస్టు డీగోల్ పక్షాలమధ్య సంఘర్షణ వారించే సందర్భంలో

పారిస్, జూన్ 18—

పారిస్ నగరవిమోచన దినోత్సవం సందర్భాన కమ్యూనిస్టులకు డీగోల్ పక్షంవారికి మధ్య సంభవించదగు సంఘర్షణను వారించడానికి 25,000 మంది పారిస్ పోలీసులు నేడు సిద్ధంగా వున్నారని తెలుస్తున్నది.

ఈ ఉత్సవంలో జనరల్ డీగోల్ ప్రసంగిస్తాడని అనుకుంటున్నారు.

పారిస్ మునిసిపాలిటీ అధ్యక్షుడు జనరల్ డీగోల్ సోదరుడు మిస్యూర్ పియరీ డీగోల్ జరిపిన్న ఈ ఉత్సవానికి ప్రెసిడెంట్ ఆరియోల్ ఆహ్వానించబడనందున ఫ్రెంచి ప్రభుత్వం ఉత్సవంలో పాల్గొనడంలేదు.

లాసేన్ చర్చలలో ప్రతిష్టంభన
కొన్నాళ్లపాటు చర్చలు నిలిపివేయసగునని ఎథ్రిడ్జ్ సూచన

వాషింగ్టన్, జూన్ 17—

పాలస్తీనా సమ్మతి సంఘంలోని తన సభ్యత్వానికి నిన్న రాజీనామా ఇచ్చిన అమెరికన్ సభ్యుడు మిస్టర్ మార్క్ ఎథ్రిడ్జ్ నేడు ఒక ప్రకటన చేస్తూ పాలస్తీనా సమస్యపై యూదు అరబ్ ప్రతినిధివర్గాల మధ్య ఏర్పడ్డ ప్రతిష్టంభన తొలగడానికి కొన్నాళ్ళపాటు ఆ చర్చలను నిలిపివేయడమే యుక్తం కాగలదని అన్నాడు.

ఈ వారాంతంలోనే ఇతడు లాసేన్‌నుంచి ఇక్కడకు తిరిగివచ్చాడు.

కాశ్మీర్ - భూస్వామ్య సంస్కరణలు
రైతుల ఋణబాధా నివారణ
భూమి తనఖాల రద్దు; దున్నేవారికే భూమి

న్యూఢిల్లీ, జూన్ 18—

"ఈ సంవత్సరాంతానికి మా కాశ్మీర్ సీమలో వ్యవసాయ సంస్కరణలు సమాప్తమౌతవి. ఈ సంస్కరణలవల్ల దున్నేవారికే భూమి వుంటుంది. రైతుల ఋణబాధ తీరిపోతుంది. భూమి తనఖాలు రద్దయిపోతవి."

అని కాశ్మీర్ ప్రధాని షేక్‌మహమ్మద్ అబ్దుల్లా తమ ప్రభుత్వం తలపెట్టిన ఆర్థికాభివృద్ధి ప్రణాళికలను గురించీ, భూమి సంస్కరణలను గురించీ, ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరికి వివరించాడు.

ఆయన ఇంకా కింది విషయాలను తెలిపాడు:

"రవాణా, సరఫరా పంపకం పద్ధతులను కాశ్మీర్ ప్రభుత్వం సవ్యమైనరీతిని రూపొందిస్తున్నది. ముఖ్యంగా, జీవితావసర వస్తువుల సరఫరాకు బహుళ ప్రయోజన సాధక సహకార సంఘాలను సంస్థానమంతటా నెలకొల్పుతున్నాము రైతులకు కావలసిన అవసరవస్తువులను ఈ సంఘాల ద్వారా సరఫరాచేస్తూ, వాటికి మారుగా రైతులవద్ద గల సరకును క్రయంచేసి కొంటూ మాట వరుసకు వదిరూపాయలు తిండిగింజలను కొనుక్కోవాలనే రైతుపుంబాడనుకోండి ప్రభుత్వపు ధాన్యాగారాలలోనే ఆ సరకు నిల్వచెయ్యబడుతుంది. అది రైతుకు సరఫరా చెయ్యబడుతుందన్నమాట. ఈ విధంగా దళారీలు తొలగించబడుతాయి."

బ్రిటన్‌ను అమెరికా మోసగించిన వైనం
పరమాణుశక్తి రహస్యాల్ని చెబుతానని చెప్పనేలేదట

వాషింగ్టన్, జూన్ 17—

పరమాణుశక్తి గురించిన రహస్యాన్ని బ్రిటన్ అమెరికాలు పరస్పరం తెల్పుకోవాలని చర్చిల్ రూజ్వెల్ట్ ఒడంబడిక జరిగి నప్పటికీ అమెరికా వాటిని తెల్పకుండా వుండడాన్ని గురించి పరమాణుశక్తికి సంబంధించిన అమెరికన్ కాంగ్రెస్ ఉపసంఘంవారు రహస్యంగా చర్చించ గలరు.

యాటంబాంబులను నిర్మించడం గురించి, పరమాణు శక్తిని పరిశ్రమలకు వినియోగించుకొనడం గురించి రహస్యాన్ని తెల్పవలసిందని బ్రిటన్ ఎన్నిసార్లు కోరినప్పటికీ అమెరికా బుట్ట దాఖలాచేసింది.

యాటంబాంబు నేలపై పడినప్పుడు ప్రేలేపద్ధతిని, ప్రేలే సైనును ఏర్పాటుచేసే పద్ధతిని బ్రిటిష్, కెనెడియన్, ఆస్ట్రేలియన్ శాస్త్రజ్ఞులు కనిపెట్టినప్పటికీ, అసలు బాంబును చేసేపద్ధతి వారికి తెల్పనే తెలపదని కాంగ్రెస్ ఉపసంఘం వారికి తెల్పబడగలదు.

హంగరీలో 20 మంది ఉన్నతోద్యోగుల అరెస్టు
బెల్‌గ్రేడ్ పత్రిక ఆరోపణ

బెల్‌గ్రేడ్, జూన్ 18—

మాజీ హంగరియన్ విదేశాంగమంత్రి లాస్లో రజక్‌పట్ల సానుభూతి కలవారనే ఆరోపణపై 20 మంది హంగరియన్ ఉన్నతోద్యోగులు అరెస్టు చెయ్యబడ్డారని బెల్‌గ్రేడ్ వార్తా పత్రిక "గ్లాస్" ప్రకటించింది.

రజక్ ఈ వారంలోనే హంగరియన్ వర్కర్స్ పార్టీనుంచి "విదేశ ఇంపీరియలిస్టు రాజ్యాల గూఢచారి" అనే నాకుపై తొలగించబడ్డాడు.

మాజీ విదేశాంగ మంత్రిని అరెస్టుచెయ్యడం వర్కర్స్‌పార్టీలో అనేకమందిం ఆగ్రహం కలిగింది. మాజీ అల్బేనియన్ ఉపప్రధానిని ఈమధ్యనే ఉరితీశారు. వీటి అన్నింటినిబట్టి కోమిన్‌ఫారం రాజ్యాలలో ప్రతిఘటన శక్తులు వృద్ధిఅవుతున్నవని సూచించబడుతున్నదని కూడా ఈ పత్రిక పేర్కొన్నది.

నీగ్రో విద్యార్థులపై నిషేధం తొలగింపు
కెంటకీ విశ్వవిద్యాలయం ప్రెసిడెంటు ప్రకటన

లెక్సింగ్టన్, (కెంటకీ) జూన్ 18—

ఫెడరల్ కోర్టు ఉత్తరువు ననుసరించి నీగ్రో విద్యార్థులకు దక్షిణ అమెరికన్‌రాష్ట్రం కెంటకీ విశ్వవిద్యాలయంలో సీట్లు యివ్వబడగలవని విశ్వవిద్యాలయం ప్రెసిడెంటు ప్రకటించాడు. ఇంతకు ముందు నీగ్రోలపై విధించబడిన నిషేధం రద్దు చెయ్యబడింది.

షాంగ్‌హై కార్మికుల విచిత్ర ధోరణి
వేతనాలు పెంచని యజమానులను వారి ఆఫీసులలోనే బందిఖానా

షాంగ్‌హై, జూన్ 17—

తమ వేతనాలను హెచ్చించవలసినదిగా చేసిన ప్రతిపాదనలను అంగీకరించని యజమానులను బ్రిటిష్ కార్మికులు వారి ఆఫీసులలోనే "లాకం" చేసి విషమపరిస్థితి కల్పిస్తున్నారని తెలుస్తున్నది.

వేతన ప్రమాణాన్ని విర్ణయించి అమలు జరపవలసిందని బ్రిటిష్ యాజమాన్యంలోని నార్త్‌చైనా డెయిలీ న్యూస్ కమ్యూనిస్టు అధికారులనుకోరుతూ ఒక సంపాదకీయం వ్రాసింది.

పాప ఫలం

లండన్, జూన్ 17—

"దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాతి విద్వేష విధానం ద్వారా భారతీయులను హింసించడాన్ని ప్రోత్సహపరచిన బ్రిటన్ ఇప్పుడు తగినశాస్తి అనుభవిస్తున్నది."

పౌరస్వత్వం బిల్లుద్వారా బ్రిటిష్ పౌరులకు వోటింగు హక్కును రద్దుచేస్తున్న దక్షిణాఫ్రికా ప్రభుత్వ చర్య గురించి బ్రిటిష్ ప్రజలు పైవిధంగా వ్యాఖ్యానిస్తున్నారు.

భారతీయులపట్ల దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతివిద్వేషవిధానాన్ని బ్రిటన్ ప్రయివేటుగాగాని, బహిరంగంగాగాని ప్రతిఘటించడానికి వేలైనా ఎత్తలేదు. జాతి విద్వేషవిధానం కేవలం దక్షిణాఫ్రికా అంతరంగిక సమస్య అని మాత్రమే బ్రిటన్ సదా తలపోసింది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేస్తున్న బిల్లుపట్ల బ్రిటన్‌లో అన్నివర్గాలు, వార్తాపత్రికలు అమిత ఆగ్రహం వెలుబుచ్చుతున్నాయి. బాధ్యతాయుతులైన ఇక్కడి భారతీయులు బ్రిటిష్‌వారిపట్ల సానుభూతి చూపుతున్నారు.

"న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్" పత్రిక ఈ క్రిందివిధంగా వ్రాసింది:

"దారుణమైన జాతి విద్వేష విధానాన్ని అనుసరించడంలో దక్షిణాఫ్రికాతో బ్రిటిష్‌వారు లాలూచీ చేశారు. శ్వేతజాత్యహంకారంలో డచ్ వారితో బ్రిటిష్‌వారు భాగస్వాములయారు....జాతి విద్వేష విధానం నిరంకుశ పరిపాలకుల తత్వమని ఇప్పుడు బ్రిటిష్‌వారికి కనువిప్పు అయింది. ఈ నిరంకుశత్వాన్ని అనుసరించినవారందరు నాశనమయారు."

"మాంచెస్టర్ గార్డియన్" పత్రిక క్రిందివిధంగా వ్రాసింది:

"దక్షిణాఫ్రికా పౌరస్వత్వం బిల్లు ఫలితంగా, ఇతర కామన్వెల్తు రాజ్యాలలోని బ్రిటిష్ పౌరులు విదేశీయులై పోగల ప్రమాదం కలదు."

బర్మాలో ఎర్రజెండా కమ్యూనిస్టుల ప్రచారం
పీపుల్స్ వలంటీర్లలో తీవ్రవిభేదాలు

రంగూన్, జూన్ 18—

బర్మాలోని ఎర్రజెండా కమ్యూనిస్టులు తాము ఆక్రమించుకొన్న ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారనీ, వీరి నాయకుడు థాకిన్‌సో తమ ఆక్రమణ ప్రాంతాలలో ఎర్రజెండా కమ్యూనిస్టుల సిద్ధాంతాలను గురించి ప్రచారం చేస్తున్నాడని తెలుస్తున్నది.

తాహాపాడీ ప్రాంతంలో పీపుల్స్ వలంటీర్ దళానికి చెందిన వెల్‌బాండ్ సభ్యులకు, కమ్యూనిస్టులకుమధ్య పోటుకు ఏర్పడ్డదని మరొక వర్తమానం.

వీరిలో వీరు బర్మా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవం సాగిస్తున్న కరెన్‌లను సమర్థించడమూ, మానడమూ అనేవిషయంలోనే ఈ విభేదాలుఏర్పడ్డవని తెలుస్తున్నది.

ఆరకాన్‌లో విప్లవం

ఇటీవల ఆరకాన్‌లో విప్లవం నడిపించినది. బర్మీస్ ప్రభుత్వంలోని మైనారిటీల శాఖ మంత్రి యునియోటున్ మేనల్లుడు బోసాన్‌థాగ్యా అని నేడు వెల్లడించబడినది.

ఆరకాన్ విప్లవకారులు శాండోవే, క్యాక్ప్యూ స్టేషనులను వశపరుచుకొన్నారు.

"మాకు విమాన బలం కూడా కావాలి"
అమెరికాకు దక్షిణకొరియా విజ్ఞాపన

సియోల్, జూన్ 17—

సోవియట్ ప్రాబల్యం గల ఉత్తర కొరియా ఒక "విదేశం" నుంచి విమానాలు సేకరించుకొంటున్నదని ఆరోపిస్తూ, దక్షిణ కొరియాకు విమానబలాన్ని సమకూర్చవలసినదిగా డాక్టర్ సింగ్మన్‌రీ (దక్షిణ కొరియా అధ్యక్షుడు) యునైటెడ్ ప్రెస్‌కు నేడు విజ్ఞాపన చేశాడు.

"విమానబలం లేకుండా బలిష్ఠమైన సైన్యం వుండి ప్రయోజనం శూన్యమే కాగలదు. అమెరికా సహాయంతో గాని, మాయంతట మము స్వయంగాగాని ఒక విమాన బలాన్ని తప్పక నిర్మించుకొంటాము" అని డాక్టర్ నేడు జరిపిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నాడు.

ఉత్తరకొరియారకరకాల సోవియట్ విమానాలను ఉపయోగించుకొంటున్నదని నిరూపించడానికి తన కడతగు నిదర్శనలు కలవని దక్షిణ కొరియా వైమానికదళ ఉద్యోగి లెఫ్టినెంట్ నాక్ ద్యాంగ్ జిన్ అన్నాడు.

లేక్‌సక్సెస్, జూన్ 18—

"జాతి విద్వేషాలు, వర్ణవిద్వేషాలు యుద్ధానికి దారితీయగల విధానాలకు దోహదమివ్వగలవు" అని ఐక్యరాజ్యసమితి కార్యాలయంవారు ఒక నివేదికలో పేర్కొన్నారు. జాతి విద్వేష నిర్మూలనకై ప్రస్తుతం చర్చలు జరుపుతున్న ఉపసంఘానికి ఈ నివేదిక పంపబడగలదు. 600 మంది శాస్త్రవేత్తల అభిప్రాయాలు దానిలో క్రోడీకరింపబడ్డాయి.

ధాన్యం ధరల నిర్ణయం
ప్రభుత్వ విధానం మిల్లర్లకే లాభకరమని విమర్శ

మద్రాసు, జూన్ 15—

ఆంధ్రరాష్ట్ర ధాన్యంఉత్పత్తిదార్ల సంఘ కార్యదర్శి శ్రీ రావిపాటి మహానందగారు క్రిందిప్రకటన చేస్తున్నారు:

"రైతులు ఎంతో ఆందోళన చేసిన మీదట చెన్నరాష్ట్రంలో ముఖ్యపంట అయినవడ్లకు ప్రభుత్వం ధరను పెంచింది. కాని, ప్రభుత్వం పెట్టుబడిదార్లను, మిల్లుదార్లను సమర్థించడం చేత పెంచినధర రైతులకు ముట్టడంలేదు. రైతాంగం తమ మిగులు ధాన్యాన్ని యిష్టానుసారం కొన్నిచోట్ల తీసుకునే దిక్కుకూడా లేకుండాపోయింది.

"మెట్ట ధాన్యాల ధరలను రైతులు ఆశించినంతగా పెంచలేదు. అసలు మెట్ట పంటలు పండించుట కెంత ప్రయాస, వ్యయమగునో ప్రభుత్వానికి తెలిసినట్టులేదు. బ్లాక్‌మార్కెటులో అమ్మే ధరలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు సగానికి సగంకూడాలేవు. ధాన్యసేకరణకు, పంపకానికి ప్రభుత్వం అప్పటప్పట డీలర్లను ఏర్పరచింది. పండినా యెండినా బలవంతంగా ప్రతి రైతువద్దనుంచి గ్రామంనుంచి కోటా నిర్ణయించి వసూలు చేస్తున్నారు. ఈ పద్ధతివల్ల కొన్నిచోట్ల భాగ్యవంతులు, పలుకుబడిగలవారు తప్పించుకోగలుగుతున్నారు. కూలిచేసుకునే వారికికూడా ధాన్యం వసూలు వంపకం పడుతున్నది.

"ధాన్యం వుత్పత్తిచేసే రైతునుంచి డీలరుకు యిచ్చే ధరలో బస్తా ఒకటికి 4 రూపాయలు లాభం చూపించారు. ఆ లాభంలో బస్తాకు లాభం రు 0-12-0, వరిఛార్జి రు 1-6-0, వేబ్రిడ్జిటాక్సు రు 0-6-0, చిల్లర ఖర్చులు రు 0-3-0, ఖాళీగోనెము రు 1-4-0 మొత్తం రు. 3-15-0.

"ఈవిధంగా రాగుల బస్తా రు. 23-4-0 రైతుకు యిస్తే డీలరుకు రు. 27-3-0 వస్తున్నది. కాలు కదలకుండా కూర్చొనే వ్యాపారికి ప్రభుత్వం తానె వసూలుచేసి బస్తాకు రు. 4/- లాభం వసూలుచేసి యిస్తున్నది. వర్తకులపై యింత అవ్యాజానురాగమెందుకో? వర్తకుల కిచ్చే లాభం యుద్ధానికి ముందు రేషన్ కంట్రోల్ లేనప్పుడు బస్తాకు అణా, లేక రెండు అణాలు వుంటే తృప్తిపడితే యిప్పుడు ప్రభుత్వం 32 రెట్లు యిస్తున్నది. కాని, యుద్ధానికి ముందున్న రాగుల ధరకు యిప్పటి సరకుచూస్తే మూడురెట్లే వ్యత్యాసం. ఈవిధంగావున్నది ప్రజాప్రభుత్వధోరణి. రైతాంగంపై ఇంతే విధంగా అధికోత్పత్తి జరుగుతుందో తెలియడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పొరబాటును గమనించి ధాన్యంధరలను సవరించవలసిందిగాకోరుతున్నాను. వ్యవసాయ తరుణానికి ముందుగానే సవరణ జరిగితే పుష్కలంగా రైతులు ఆహారపంటలను అధికంగా వేయడానికి పూనుకుంటారు. క్రొత్త ఆహారశాఖమంత్రి అయినా ఈ లోటును సరిదిద్దవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

మోటారు బండ్లపై అదనపు పన్ను ప్రతిపాదనలకు మోటారు వర్తకుల అసమ్మతి
మద్రాసు ప్రభుత్వానికి రాష్ట్ర సంఘం వినతి

మద్రాసు, జూన్ 18—

ఈ ఏడాది బడ్జెటు, లోటును పూర్తిచెయ్యడం కోసం ఆర్థికమంత్రి ప్రతిపాదించిన కొత్త పన్నులలో మోటారుబండ్లపై పన్నును ఎక్కువ చెయ్యడంకూడా ఒకటి. ఈ విధంగా మోటారు బండ్లపై అదనపుపన్ను విధించడానికి తమ అసమ్మతిని తెలియచేస్తూ మద్రాసు మోటారు వర్తక సంఘం వారు మద్రాసు ప్రభుత్వంలో మోటారు రవాణా శాఖామంత్రికి ఒక నివేదికను అందచేశారు.

మోటారు బండ్లపై అదనపు పన్నులు విధించడానికి మద్రాసు ప్రభుత్వం అవలంబించవలచిన విధానం తమకు ఎంతో ఆందోళన కలిగిస్తున్నదని వీరు ఈ విజ్ఞాపనలో స్పష్టంచేశారు.

ఇప్పుడు ఈ కొత్తపన్నును విధించడంవల్ల చెన్నరాష్ట్రంలో మోటారు రవాణా పరిశ్రమ ధ్వంసమైపోగలదని వివరిస్తూ, ఈ ప్రతిపాదనను విరమించుకోవలసిందని వారు ఈ సందర్భంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సౌభాగ్య విద్యాపురంలో అగ్నిప్రమాదం
(మన విలేఖరి)

తిరుపతి, జూన్ 17—

గత శనివారంనాడు కాళహస్తి తాలూకాలోని సరస్వతి కండ్రిగ అనే సౌభాగ్య విద్యాపురంలో అగ్నిప్రమాదం సంభవించింది. 96 ఇండ్లు ఆ గ్రామంలో 9 గుడిసెలు తప్ప తక్కిన ఇండ్లన్నీ పూర్తిగా కాలిపోయినవని, కాళహస్తి తాలూకా రైతుకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మా. వెంకటసుబ్బయ్యగారు తెలుపుతున్నారు. ఇళ్ళతోపాటు గడ్డివాములు, ధాన్యం వగైరా దగ్ధమైపోయినవి. నష్టమైన ఆస్తి విలువ ఒక లక్ష రూపాయలు ఉంటుందని అంచనా వెయ్యబడింది. ...మారు 540 మంది గ్రామస్థులు నిలవ నీడలేక తిండిలేక అల్లాడి పోతున్నారు. శ్రీ నారాయణ రెడ్డిగారు సహాయంకోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తణుకులో హరిజన బాలికల వసతి గృహం

తణుకు, జూన్ 18—

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు గ్రామంలో గాంధీజిపేర ఈ నెల 24 వ తేదీ నుంచి బాలికల వసతిగృహం నిర్వహింపబడుతుంది. ఈ వసతి గృహంలో హరిజనులకు, వెనుకబడిన యితర కులస్థులకు చెందిన పేద విద్యార్థినులకు ఉచిత భోజన, విద్యా వసతులు చెయ్యబడుతవి. ఈ వసతి గృహంలో చేరదలచుకొన్న విద్యార్థినులు వివరములకు సర్వశ్రీ పెద్దిరెడ్డిగారికి దరఖాస్తులను పంపుకోవాలని అవసరమైతే కార్యదర్శి శ్రీ ... రావుగారు తెలియ జేస్తున్నారు.

జిల్లాబోర్డులకు కాంగ్రెసు అభ్యర్థుల నియామకం
రాష్ట్ర కాంగ్రెసు కార్యక్రమంలో మార్పు

విజయవాడ, జూన్ 18—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 16 వ తేదీని ఆంధ్రరత్న భవనంలో ఉపాధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. సమావేశానికి 13 మంది సభ్యులు హాజరైనారు.

జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేసే సందర్భంలో దరఖాస్తులను పంపడానికి గడువును పొడగించ వలసిందని కాంగ్రెస్ వాదులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పలువురు చేసినవిజ్ఞప్తి దృష్ట్యా సభ్యులను నిర్ణయించే కార్యక్రమాన్ని క్రింది విధంగా మార్పుచేయడానికి తీర్మానించారు.

కాంగ్రెస్ అభ్యర్థులు దరఖాస్తులను పెట్టుకోడానికి ఆఖరురోజు జూన్ 23 వ తేదీ. చైర్మన్‌ను ఎన్నుకోడానికి సెలక్షన్ కమిటీ ప్రథమ సమావేశం జరగవలసిన తేదీ జూన్ 28.

సెలక్షన్ కమిటీ పర్యటన జూన్ 24 వ తేదీ నుంచి 30 వ తేదీవరకు సెలక్షన్ కమిటీ నిర్ణయాలను ప్రకటించవలసిన తేదీ జూలై 3.

రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి అప్పీళ్ళు చేసుకోడానికి ఆఖరు తేదీ జూలై 8.

అప్పీళ్ళ సందర్భంలో పర్యటన జూలై 10 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు.

రాష్ట్రకాంగ్రెస్ సంఘం తుదిసారిగా చేసే అభ్యర్థులను నిర్ణయంచేసే తేదీ జూలై 17.

ఏలూరు పోలీసు స్టేషన్‌లో చోరీ
రివాల్వర్, కొంత నగదు అపహరణ

ఏలూరు, జూన్ 17—

ఏలూరు తాలూకా పోలీసు స్టేషన్‌లో 16 వ తేదీ అర్ధరాత్రి ఒక రివాల్వర్ 25 రూపాయల నగదు అపహరింపబడ్డట్లు తెలుస్తున్నది.

స్టేషన్‌లోని తైలుకొట్టు వెనుకవున్న ప్పెట్టెకాళం పగలగొట్టారట.

పోలీసులు చురుకుగా దర్యాప్తు చేస్తున్నారు.

కడపనుంచి మైసూరుకు రైల్వేలైను
మద్రాసు ప్రభుత్వ [illegible] పరిశీలన

మదనపల్లి,

రాయచోటి, మదనపల్లి, శ్రీనివాసపూర్ కోలార్ పట్టణాల మీదుగా కడపనుంచి మైసూరు సంస్థానానికి రైల్వేలైన్‌ను నిర్మించవలసిందిగా మదనపల్లి తాలూకా కాంగ్రెస్ కమిటీవారు చేసిన విజ్ఞప్తికి ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖవారు సమాధానమిస్తూ, మద్రాసు ప్రభుత్వంద్వారా తిరిగి విజ్ఞప్తి చెయ్యవలసిందిగా కోరారు.

మద్రాసు ప్రభుత్వంవారు మదనపల్లి తాలూకా కాంగ్రెస్ కమిటీవారు చేసిన సూచన ఎంతవరకు సాధ్యం కాగలదో రవాణాశాఖకు చెందిన బోర్డువారు పరిశీలన చేస్తున్నారనీ, రైల్వే లైన్‌ను బెంగళూరువరకు విస్తరింపచెయ్యడం మైసూరు సంస్థానం ప్రభుత్వం బాధ్యత అని తెలియజేశారు.

రజక విద్యార్థులకు వసతి గృహం
శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య చౌదరిగారి భూరివిరాళం

విజయవాడ, జూన్ 15—

విజయవాడలో ఆంధ్రరాష్ట్ర దీక్ష రజక విద్యార్థి వసతిగృహ నిర్మాణానికి 10 వ తేదీని శంకుస్థాపన జరిగింది.

ఈ సందర్భంలో నాటి వుదయం శ్రీ గోగినేని వెంకట సుబ్బయ్య చౌదరిగారిని వ్యాండు వాయిద్యాలతో ఊరేగించి వసతి నిర్మాణానికి ప్రభుత్వ మిచ్చిన స్థలంవద్ద ప్రత్యేక నిర్మించింగాన పందిరి వద్దకు తీసుకువచ్చారు. వసతిగృహ సంస్థాపకులు శ్రీ సురవి సుబ్బారావుగారు శ్రీ చౌదరిగారిని పుష్పహారాలం అలంకృతుని చేశారు. శ్రీ చినవెంకయ్యగారు సభాధ్యక్షత వహించారు. తరువాత శ్రీ వెంకటసుబ్బయ్య గారు వసతి గృహానికి శంకుస్థాపన చేశారు. విజయవాడ మునిసిపల్ కమిషనర్ సుబ్బన్న గారు ప్రముఖులు ఉన్నవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రజకుల అభ్యున్నతిని గురించి పలువురు ప్రసంగించారు.

శ్రీ సుబ్బయ్య చౌదరిగారు భవన నిర్మాణానికి 2,500 రూపాయలు విరాళం చేశారు.

సాయంత్రం ఆంధ్రరాష్ట్ర రజక సంఘం సర్వసభ్యసమావేశం జరిగింది. వివిధ ప్రాంతాలనుంచి 500 మంది ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. సభలో 140 రూపాయలు విరాళం వసూలు అయినవి. మరి కొన్ని రూపాయలు వాగ్దానము చెయ్యబడినవి.

ప్రకటన

నరసాపూర్‌లో (పశ్చిమ గోదావరిజిల్లా) మా దిన పత్రికలు అమ్మకానికి ఏజెంటుగా 16-6-49 తేదీనుంచి శ్రీ సి. కేశవరావుగారు నియమింపబడినారు.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

ఆంధ్ర ప్రభ వివిధవ్యాసానుబంధం

చైనా ప్రాచీన చిత్రలేఖనం - దాని ప్రత్యేకత, విశిష్టత



బోధివృక్షం వద్దకు వెడుతున్న గౌతమబుద్ధుడు. లింగ్ టాయ్ (కీ. శ. 1200) ప్రారంభదశలో లిఖించిన చిత్రం.

ఈనాటి కృత్రిమ ప్రవృత్తుల నొక్క క్షణమాత్రపు కాలంపాటు విస్మరించి, చైనాగత చరిత్రను తొలుచుకొనిపోయి ఆ ప్రాచీనకాలపు సొంగసులను చూచి ఆనందిద్దాము.

ప్రపంచంలో ప్రాచీన నాగరికత విలసిల్లిన దేశాలలో చైనా అగ్రగణ్యమైనది. మానవ వికాసానికి గీటు రాళ్ళనదగు కళలు, విద్యలు సర్వతోముఖ వికాసం చెందిన ఈ పురాతన దేశంలో హృదయానికి హత్తుకునే — యిటువంటి నిలరించే ఋషులు, దృశ్యాలు కొల్లలుగా కనపిస్తున్నవంటే ఆశ్చర్యమేమున్నది?

అది బహుసుందరంగా అలంకృతమైన సుందర మందిరం. విలాసజీవనానికి పుయుక్తమయ్యే సామగ్రి ఆ మందిరానికి ఒక వింత శోభను కూరుస్తున్నది. దానిలో నివసించేవారు విలాసులని మనకు ఇట్టే స్ఫురిస్తుంది వారి వేషభాషలు. వారి ఆహారవిహారాలు, వారి నడవడి ఈ అంశాన్ని ధృవపరుస్తున్నాయి. వారు ధరించిన పుడుపులు శరీరంపై అలా తేలిపోతున్నట్లు వుంటవి. వారిది బహుసుందరమనం. అడుగులు పెట్టడం వడివడిగా నడవడం వారికి అలవాటు లేదు. ఇక వారి మాట తీయకూడా అంతే. సాగతీసి నాగతీసి మాట్లాడుతారు. వీరు నిమ్మళంగా ప్రసంగిస్తారన్నమాట అదికూడా వారు కావాలని చేసుకొన్న అలవాటే

వసంతాగమంలో యాంగ్ ట్సీ నదివలె వారి జీవనవాహిని మందం మందంగా సాగిపోతూ వుంటుంది భీషణ పూత్కారాలతో తరంగితమై ఉల్లోల కల్లోలమై, కూలములను సయితం తెగ గొసుకొని ప్రవహించే మహానది కాదది. దానిలో విజృంభణలేదు. ప్రాగల్భ్యంలేదు. కాని, ప్రకృతి రహస్యాలను పరిశీలన చేసుకొంటూ, నిదానంగా, శ్రద్ధగా అది సాగిపోతూ వుంటుంది.

అదిచూస్తే, చాలా ఆశ్చర్యమౌతుంది. హేతువాదం, మేధ, నమ్మకాలు—వీటిని దూరంగా వుంచి, సునిశితమైన అంగప్రత్యంగ పరిశీలన ఇక్కడ అనవసరం. మన భావన, కార్యాచరణ కొంతసేపు ఒలిచిపోవాలి, మన వ్యక్తిగతములైన అభిప్రాయాలను కట్టిపెట్టుకోవాలి. అలా కట్టిపెట్టి ప్రకృతి సౌందర్య రసాస్వాదనంలో మనం నిమగ్నులం కావాలి. అప్పుడిక మనం, స్వీయతనువు అనుమరచి, విశ్వక్రీడలో కలిసిపోతాము.

ఆ మందిర కుడ్యములు అనేక విధములగు చిత్తరువులచే అలంకృతములైనవి. ప్రకృతి రామణీయకాన్ని పలుతెరగుల, చిత్రవిచిత్ర రీతులలో ప్రదర్శించి, నేత్రోత్సవంచేసే చిత్తరువులవి.



"నిర్మల మందాకినీ వీచికల తూగు రాయంచ...." హూయిసుంగ్ చక్రవర్తి (క్రీ.శ. 1082-1135) రచించినచిత్తరువు.

శీతకాలం వచ్చిందనుకొండి. మంచు తెరలచే కప్పబడిన కొండలు, నదులు, వాడలు మున్నగు వాటిని ప్రదర్శించే అచిత్రం మనలను విస్మయచకితులనొనరుస్తుంది. సౌందర్యం ఒక్కసారి వెల్లివిరిసినట్టుగా ఆనంద పడతాము. ప్రతిఒక చిత్తరువు మన చక్షురింద్రియానికి ఇలానే తర్పణం చేస్తుంది. పత్రికా సౌకుమార్యం, శైలిసౌలభ్యం, పరిణామాభ్యుదయాలతో సుదీర్ఘంగా కానవచ్చే చైనా జాతీయ జీవనవాహిని. మానవునిదౌర్బల్యం, నిర్మలమై నిస్తరంగమై ప్రవహించేనది పై తేలియాడే ఒకే ఒక నౌక, ఉత్తుంగశృంగాలు, ఏకాంత విహారం చేస్తున్న కవీంద్రుడు తాను సృష్టించుకొనే లోకాలలో విహరిస్తూ, తన్మయత్వం చెందడం— మున్నగునవి ఆ చిత్తరువులలో మనకు కనబడే దృశ్యాలు.

ఈ దృశ్యాలను తిలకిస్తూ, రసాస్వాదనం చేస్తుండగా గంటలు గంటలు గడచిపోతవి. అలా చాలాసేపు గడచిన తర్వాత కాని, ఆ తన్మయత్వమంతా ఒక స్వప్నమాత్రంగా మనకు తెలిసిరాదు. ఇక అప్పుడు బయలుదేరుతుంది. మనలో జిజ్ఞాస. తర్జనభర్జనలు ప్రారంభమౌతవి. అల్పజ్ఞుడైన మానవుడు తన పిచ్చికుంచె చాలతో తన కొలతబద్దలలో, తన కూకాలలో ప్రకృతి సౌందర్యాన్ని ప్రకృతిపౌష్కల్యాన్ని కొలవడానికి. తూనడానికి ప్రయత్నిస్తాడు; ఆ ప్రయత్నంలోనే వింతైన సిద్ధాంతాలను అల్లుతాడు. అయినప్పటికీ, ఏలా సృష్టికి హేతు వివర్శతో సమన్వయం అవ్వ మననిచ్చరు.

ఇంతలో అక్కడ మనకు చైనా ప్రాచీన

వేట! చేపలవేట!! చడీ, చప్పుడు లేకుండా, నదిలో నావపై ఒక జపంచేస్తూ చేపలు పట్టడానికి ఎర వదిలాడు. సుంగ్ రాజవంశీకుల హయాంలో (క్రీ. శ. 960—1279) రచింపబడిన చిత్తరువు

హేతు తొలకడు సాక్షాత్కరిస్తాడు. కూర్చున్నవాడు మెల్లమెల్లన లేచి, నిదానంగా, ఠీవిగా, అడుగు పై అడుగువేసుకొంటూ ఆ చిత్తరువుల వద్దకు వెళ్తాడు. అతని పెదవులపై చిరునవ్వు నాట్యం చేస్తూవుంటుంది మనలను చూసి అతడు జాలి పడుతున్నట్లుగా—మనలను ఏదిగిందుకొంటున్నట్టుగా తోచింపజేసే మందహాస మది.

అతడు మనకు చెబుతాడు — "ఈ చిత్తరువుల బాగోగులను గురించి ఇప్పుడు ఘనం సిద్ధాంత రాద్ధాంతాలు చెయ్యవద్దు; మనం ఈ నిర్ణయాలు చేసే ముందు హేతువాదానికి పూనుకోవద్దు; కళ విన్యాతను మన హేతువాద వాకాలతో బంధింప జూడవద్దు. మనకు తెలిసిన అల్పజ్ఞానంతో ప్రకృతిని పుష్కలంచేద్దామనే భ్రమను వీడండి."

వెయ్యి చెవులతో మనం వింటూవుండగా అతడు ఇంక ఇలా చెబుతాడు:

"దూరపుకొండలు నునుపు దూరాన కనబడే మనుష్యులకు కళ్ళువున్నట్టుగ మనకు కనబడదు. దూరానవున్న చెట్లకు కొమ్మలు లేవేమో ననిపిస్తుంది. వర్షం కురిసినప్పుడు ఆకాశము, భూమి కలిసిపోయినట్టు గోచరిస్తుంది. వర్షపు చుక్కలేకుండా, కేవలం ప్రభంజన ప్రతాపమే ప్రదర్శితమైనపుడు చెట్లకొమ్మలు మాత్రమే విరిగి ఎగురుతవి. గాలిలేకుండా, కేవలం కుంభవృష్టి మాత్రమే కురిసినప్పుడు వృక్షాగ్రములు మాత్రం నేలపైకి వంగుతవి. వర్షం నిలిచిన తర్వాత, మేఘాలు చెదరిపోయి క్రమంగా అదృశ్యమౌతవి. ఆకాశం తిరిగి స్వచ్ఛమైన నీలాంబరంవలె భాసిస్తుంది."

కొద్దిగాదగ్గి అతడు మరల చెప్పడం ప్రారంభిస్తాడు.

"చైనీస్ చిత్రకారుడు ప్రకృతిని యథాతథంగా చిత్రించాడు. ఆ చిత్తరువులను మనం అవగాహన చేసుకోవాలంటే, వాటి బాగోగులను నిర్ణయించుకోవాలంటే—మన మేధను, మన హేతువాదాన్ని నమ్ముకొని ప్రయోజనం లేదు. మన కళ్ళను మాత్రమే, మనం నమ్ముకోవాలి. మన విమర్శాత్మక బుద్ధిని కొంతసేపు అవతల పెట్టుకోవాలి. కళలను గురించి చెయ్యబడే సిద్ధాంతరాద్ధాంతాలను, వాదోపవాదాలను, చర్చలను విస్మరించాలి. కేవలం మీ కళ్ళతో మీరు చూచుకొని నిర్ణయం చేసుకొనండి."

ఇంతలో రెక్కలు పటపట కొట్టుకొన్న నిస్వనం వినబడి మనం అదిరిపడుతాము. అది ప్రతిధ్వనించి, శత సహస్ర ధ్వనులుగా మనకు వినబడుతుంది. "ఏమిటా ఇది!" అని దిగ్భ్రాంతి చెందుతూ, ఇటు నటు, పరికించి చూస్తాము.

కొమ్మలమీదున్న గోరువంక. వెదురుతో చెయ్యబడిన రావ్వాపునై సిరాతో రచించిన చిత్రం. ఇటువంటి చిత్తరువులను లిఖించడంలో ప్రసిద్ధుడైన సుషీ పుత్రుడు సూచ (క్రీ. శ. 1072—1123) దీనిని రచించాడు.

ఋజువాహనమైన వస్తువులు. వనిపాటలన్నిటికీ—చివరకు స్వారీకికూడా గాడిదలనే వుపయోగించడం చైనా దేశీయాచారం. (క్రీ. శ. 1368—1644 మధ్యకాలంనాటి ఒక అజ్ఞాత చిత్రకారుని రచన.

జ్యోత్స్నావీచికలలో క్రీడిస్తున్న ప్రకృతి లలన వయ్యారం. మా యు వాన్ (క్రీ. శ. 1190-1224) ఈ చిత్రాన్ని లిఖించాడని అంటారు. పట్టుపై సిరాతోను కొన్ని రంగులతోను రచించిన చిత్రమిది.

"మందిరగవాక్షంనుంచి ఒకపక్షి లోనకువచ్చి, ఆ చిత్తరువులచుట్టూ తిరుగాడుతూ వుంటుంది. మనలో ఎవరో ఒకరం దానిని తరుముకొట్టడానికి ఉద్యుక్తులమౌతాము. కాని, ఇంతవరకు మనతో ప్రసంగిస్తున్న ఆ ప్రాచీనుడు, తద్దిశగా చూచి మనలను వారిస్తాడు.

"మనలనుగురించికూడా ఆపక్షినే నిర్ణయం చెయ్యనివ్వండి" అని అతడు అంటాడు.

విస్మయచకితులమై మనం అలాగే నిలబడి చూస్తూ మిన్నకుంటాము.

అరరే! ఆపక్షి అలా అలా తిరిగి తిరిగి ఒక చిత్తరువునందు వ్రాలుతుంది: ఆ చిత్తరువులో చిత్రితమైన వెదురును చూచి, దానిని ముక్కుతో పొడుస్తుంది.

ఎంత తెలివితక్కువ పక్షి! అవి నిజమైన వని, ఏమున్నానా? వాటిని పొడుస్తుందేమిటి?— అని మనం అనుకొంటాము.

ఆహ్హా!—ఆ చైనీయుని అట్టహాసం మనలను తిరిగి జాగరితులను చేస్తుంది. అతడు అంటాడు. "ఆ కేవలం బొమ్మలో చిత్రితమైన ఆకుల మాత్రమేనని మనకు—కృత్రిమమైన ప్రవృత్తులకలిగి, సిద్ధాంత మనస్కులమైన మనకు—తెలుసునుగదా? కాని, మేధలేని, కేవలం కళ్ళతో మాత్రమే చూచే ఆపక్షికి అవి నిజమైన ఫలములే."

మన తెలివితేటలకు మనమే సిగ్గుపడి, అలా అతని మాటలను వింటూ వుంటాము.

మనం తిరిగి ప్రస్తుతంలో పడేసరికి—వర్తమానకాలంలో అడుగిడేసరికి, ఆ చైనీయుడు పలికిన తుదిపలుకులు మనకర్ణపుటములలో ప్రతిధ్వనిస్తూ వుంటవి.—

"మానవుని మనోగతులకు, అనుభూతులకు భిన్నమైన ప్రకృతిలోవలెనే, చైనాచిత్రలేఖనంలో కూడా మనకు కేవలం బాహ్యవస్తు వివరణమే, తద్వర్ణనమే కనిపిస్తుంది.)

('యునైటెడ్ ఏషియా' లోని వ్యాసానికి స్వేచ్ఛానువాదం)

మీ బిడ్డ ఆరోగ్యజీవనకు దారితీస్తుంది!

మీ బిడ్డ ఆరోగ్యవంతంగా గుమ్మడిపండువలె వుండడానికి తల్లిపాలే సర్వోత్తమమైన ఆహారం. అందువలన మీ బిడ్డకు పుష్కలంగా పసుపాలు లభించడానికై ప్రసవానికిపూర్వం, ప్రసవానంతరం మీరు 'ఓవల్టిన్'ను సేవించాలి.

"ఓవల్టిన్" శక్తిప్రదమైన బార్లీ, మీగడపాలు, కోకో, ప్రకృతిసిద్ధమైన ఫాస్ఫేట్స్, విటమిన్లతో, తయారైనది.

"ఓవల్టిన్"ను సేవిస్తే మీబిడ్డ ఆరోగ్యమేగాక! మీకు కూడా శక్త్యుత్సాహ బలాలు చేకూరుతాయి. ఇతర అనుకరణలను ఎన్నడూ వాడకండి.

'OVALTINE'

జబ్బుపడి లేచినవారికి ఉత్తమ ఆరోగ్య పానీయం

డిస్ట్రిబ్యూటర్లు: గ్రాహమ్స్ ట్రేడింగ్ కో. (ఇండియా) లిమిటెడ్. పోస్టుబాక్స్ 1205, మద్రాసు, బొంబాయి, కరాచీ, కలకత్తాలలో కూడా. మరియు ది ఇంగ్లీష్ అండ్ స్కాటిష్ జాయింట్ కో-ఆపరేటివ్ హోల్ సేల్ సొసైటీ లిమిటెడ్, కాలికట్ (మలబారు కోస్తాను)



OV.286



నీవు మూడు క్షౌరములకే వారమునకు ఆరు అణాలవరకు మంగలికి ఇస్తూగూడా నాలుగు రోజులు యీవిధంగా పెరిగిన మొరటైన గడ్డముతో కనుపించుచున్నావు.



నీవు ప్రతిదినము "సెవెనోక్లాక్" బ్లేడ్లతో క్షౌరము చేసుకున్నయెడల విజయమునకు సాధనభూతమగు చక్కని రూపమును కలిగియుందువు. మీకు ఖర్చు గూడా తగ్గుతుంది — ఒక బ్లేడ్ల ప్యాకెటు వారముల పర్యంతము సరిపోతుంది.

బజారులో దొరుకు వాటిలో "సెవెనోక్లాక్" బ్లేడ్లు మిక్కిలి ప్రశస్తమైనవి. ఇవి మేలైన ఉక్కుతో తయారుచేయబడి ఎక్కువ పదునుగా నుండుటకు మూడుసార్లు పదును చేయబడినవి.

మీరు ప్రతిదినము "సెవెనోక్లాక్" బ్లేడుతో క్షౌరముచేసుకొనుడు



ఈ బ్లేడ్లతో ఎక్కువసార్లు క్షౌరము చేసుకొనవచ్చును మరియు వీటికి ఎక్కువ ...

5 బ్లేడ్ల ప్యాకెటు 7 అణాలు

నాటకరంగం

అభినయం ★★

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

నేను మన నాటక రంగంలోగాని, నాట్యాలలో గాని అభినయం శూన్యమైపోయింది. నేర్చుకున్నది నేర్చుకున్నట్లు నృత్యం చేయటం తప్పితే తాను చేస్తున్న నృత్యంయొక్క ఘట్టపూర్వోత్తరాలు, అభినయ ప్రాముఖ్యం, రసానుభూతి మొదలైన విషయాలు ఏ మాత్రం గమనించడంలేదు. ప్రతినటుడూ గమనించవలసిన విషయమేమంటే ముఖ్యంగా కొంతవరకైనా నాటక రంగానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు గమనించాలి.

ప్రతి నటునియొక్క భావాలు మాటల ద్వారానే కాక ముఖంలోకూడ ప్రతిబింబిస్తాయి. ప్రతి పదంలోవున్న భావాన్ని గొంతుకలో చూపించవచ్చు. కాని కావలసినంత పుష్టి కనబడదు. మాటలతోపాటు ముఖకవళికలు మారడమంటే నటుడు తను ధరించిన పాత్ర ఔచిత్యాన్ని గ్రహించాడని చెప్పవచ్చు. ఒక భావాన్ని భాషలో పెడతాము దానినియితరులకు వినిపించి హృదయంగమంగా చిత్రించటానికి మాటలద్వారా వెల్లడిస్తాము. దానితోపాటు అందులోవున్న రస, భావాలనుకండ్లతోను ముఖకవళికలతోను చూపించడమే అభినయం.

భావాల కదలికలు

ఒక భావానికి ముఖం కండిపోతుంది. ఒకదానికి ఈర్ష్య కనబడుతుంది. ఒకటి శృంగారంతో తొణికిసలాడుతుంది. ఇంకొకదానిలో పెనువులు పణికి విచారమైన భావాన్ని చూపిస్తూ కండ్లవెంట నీరుకారుతాయి. మాటల ద్వారా ఏ విధంగా లోపలవున్న మహాభావాలను వెలిబుచ్చగలమో ఆ విధంగానే ముఖం ఇతర అంగాలు భంగిమాలద్వారా వెల్లడిస్తాయి. ప్రతి మానవుడికి ప్రకృతిలో ఒక ఆనందంవుంది ఆ ఆనందంతోపాటు కష్టాలుకూడా వున్నాయి. ఒక దృశ్యాన్ని చూచినప్పుడు ముగ్ధులైపోతాము. ఆనంద పడతాము. ఉల్లాసంతో ఎగిరి గంతులు వేస్తాడు. మరొకదృశ్యాన్ని చూచినప్పుడు ఏడుస్తాడు. తాను జూచినదృశ్యాలను ఇతరులకు తెలియజేయకుండా వుండలేడు. తనుచూచిన యధార్థదృశ్యాన్ని కళ్ళకు కట్టినట్లు చెప్పగలుగుతాడు. ఉదాహరణకు దేశంలో మత కలహాలలో ఎంతో రక్తపాతం జరిగింది. అనేక పత్రికలలో చదివాము కాని యథార్థదృశ్యాలను చూచివచ్చిన మిత్రుడు కళ్ళకు కట్టినట్లు మన బుర్రల్లో ఎక్కించటానికి ప్రయత్నించడంలో వున్న గొప్పతనమే అభినయం.

దృశ్యభాష, శ్రవ్యభాష

మాటలను చెవుల ద్వారా వింటాం. ఆటలను వివిధ ప్రకృతి దృశ్యాలను కండ్లతో చూస్తాం. ఈ విధంగా చూచునప్పుడు మన మనస్సెంతో వికాసాన్ని చెంది ముఖం విప్పారుతుంది పాటను వినడం, ఆటలను జూడటంకూడ ఒకనాడే. యీ రెంటినీ దృశ్యభాష అని శ్రవ్యభాష అనీ అంటారు. అందుకే మన ఆలంకారికులు ప్రబంధాలను శ్రవ్య కావ్యాలని నాటకాలను దృశ్య కావ్యాలని పేర్లు పెట్టారు. మన అభిప్రాయాలను ఇతరులకు చెప్పాలనుకున్నప్పుడు, వారిని నమ్మించాలన్నప్పుడు, మనకో చెప్పనో సన్నివేశాలనుబట్టి అనేక రసాలు పుడ్తవిస్తాయి. అది రసమని, అభినయమని మనకు తెలియదు అది ప్రతి మానవునిలో కనబడుతుంది. ఆ విధంగానే అభినయమనేది పుట్టింది. ఇక్కడ ఒక సందేహం లేకపోదు. ప్రతి వ్యక్తిలోనూ ఆ భావాలు వున్నప్పుడు, అభినయానికున్న ప్రత్యేకతేముంది? అది కాని, ప్రతినటుని తను అనుకున్నప్పుడల్లా ఆ భావాలను చూపించలేడు. తాను ఆయా దృశ్యాలనుచూచి పుద్రేకాన్ని పొందినప్పుడే చూపించగలడు. కాని నటుడనేవాడు అటువంటి భావాలను ఆ మూలాగ్రంగా ఎప్పుడు అవసరమైతే అప్పుడు అన్ని రసాలను చూపించగలుగుతాడు, ఇదే నటునిలో వున్న విశిష్ట గొప్పదనము.

రకరకాల అభినయం

మనం ప్రతిదినం వివిధప్రజలను చూస్తూ వుంటాం. వివిధ అభినయాలు చూస్తూ వుంటాం, కొన్ని అభినయాలు చాలా మోటుగా వుంటాయి. శృంగారాన్నే తీసుకుందాం జమిందారు ఇంట్లో శృంగారం ఒకవిధంగావుంటే మధ్యరకం ప్రజల ఇంట్లో ఇంకోమాదిరిగా వుంటుంది. ఇక పేదవాని శృంగారం తీరే అనుభవించే అవకాశమేలేదు ఇక విద్యావంతుల్లో పాశ్చాత్య నాగరికత తొణికిసలాడుతూ వుంటుంది. ఇక పల్లెటూరి అభినయాలు బహుమోటుగా వుంటాయి. వాటినన్నిటిని మనం మెరుగుపెట్టి అన్నితరగతుల ప్రజలను రంజింపజేయగలిగితే చక్కటి అభినయం అవుతుంది:—

పాత్రలలో లీనమవడం

అభినయాన్ని గురించి భిన్నభిన్న దృక్పథాలున్నాయి. నటుడు వేషంవేసుకొని రంగం మీద వున్నప్పుడు, ఇతివృత్తంలో కల్పింపబడ్డ పాత్రను వున్నది వున్నట్లు నటించవలెనా? లేక ఆ పాత్రను చిత్రించుకొని తనే ఆ పాత్ర అనుభూతిని మననం చేసుకొని అభినయించాలా? లేక తను ధరించబోయే పాత్రలో లీనమైపోవాలా? అనే అనుమానాలున్నాయి. మొదటి విధంగా నటించటం నటనకాదు పాఠం వల్లించటమే అని యితరులు కాదనలేరు, రెండవది ఆ పాత్రను అర్థం చేసుకొని పాత్ర ఔచిత్యానికి భంగం కలిగించకుండా అభినయించితే ప్రమాదంలేదు. ఇదే సరియైనపంథా. మూడవది పాత్రల్లో లీనమవడం. లీనమవడం అనేది పాత్ర హద్దుల్ని మించి తప్పుమార్గాలు పట్టించడం, ఇది హాస్యాస్పదంగా మారుతుంది. తను ఏభావాన్ని చూపించవలెననుకుంటాడో ఆరసాన్ని ఒప్పించి, వెంటనే పూర్వభావంలోకి రాగలిగితే సరియైన అభినయం. అట్లుకాదు మరపులోపడి పాత్రలో లీనమైతే తన విధ్యుక్తధర్మాన్ని గుర్తించలేడు. రంగంమీద సంక్షోభాన్ని కలుగజేస్తాడు. ఉదాహరణకు చిత్తూరు జిల్లాలో యక్షగాన ప్రదర్శనంలో నృసింహమూర్తి వేషధారి, హిరణ్యకశిపుని వేషధారుని చావ బాదాడంటారు ఇది యదార్థమైన విషయం. తన్మయత్వం పొందటం వల్ల వచ్చేనష్టాలు. యిలాంటివే, నేటి మననాటకరంగం మీదకూడ యీ విధంగా ఒళ్లు మరచి నటించే నటులు వున్నారు. నటుడు తన్మయత్వం పొందితే గాని అభినయాన్ని చేయలేడు. ఇది పెద్ద నటులైనవారికి అభినయ కళ తెలుసుకున్నవారికి ఉచితమే.

నాటకం ద్వారా భావాన్ని వెల్లడిస్తున్నప్పుడు, అంగిక అభినయాన్ని చూపించవలసిన అవసరం వున్నదా అనే అభిప్రాయం వుంది. నాటకంలోవున్న భావం తోపాటు ముఖకవళికలు దానికి తగినట్లే అవయవాలతో కూడా ఆడే అభినయం చేసినప్పుడు ఆ అభినయం ఎంతో రసవంతంగానూ హృద్యంగానూ వుంటుంది. మానవుడు చేసే ప్రతిపనికి, చెప్పే ప్రతిమాటకు అవయవాలను ఉపయోగిస్తాడు. పుణాహారణ మన యింటికి అతిథి వచ్చినప్పుడు కూర్చోండి అని మాట మాత్రం అనిఊరుకోము. చేయితో చూపిస్తాం. అలాగే ఒకరిమీద కోపం వచ్చినప్పుడు శరీరాన్ని పెంచుకొని "జాగ్రత్త నీ బ్రతుకు ఏమౌతుందో" నంటూ చేతులు ఆడిస్తాము. ఇది సహజం. మనస్సులో వున్న అభిప్రాయాన్ని మరింత స్ఫుటంగా చెప్పటానికి ప్రయత్నించటమే అంగికాభినయంలో వున్న ప్రత్యేకత. అందుకే ముఖ్యంగా నాటకంలో చతుర్విధ అభినయాలను మేళవించి నప్పుడే సరియైన నాటకం ప్రదర్శింపబడుతుంది. మానవుని జీవితంలోని వివిధ అవస్థలకు సరియైన రూపం యిచ్చి కవిరచిస్తాడు.

అట్టి నాటకాలను ప్రదర్శించవలసినప్పుడే అది ఒక నాటకంగా తయారవుతుంది. ఆంగికాభినయం ప్రత్యేక విశిష్టత ఆర్జిస్తుంది. రంగస్థలం మీదవున్న పాత్రధారి ఎంతసేపూ వాచికాభి

(మిగతా 6 వ పేజీలో)

★ చిన్నారి పొన్నారి చిట్టిపాపల చిత్రలేఖనం



(1) "గ్రామసీమ"—కొక్కి మదనమోహన్ (10 సంవత్సరాలు). (2) "నేస్తం"—యస్. సూర్యనారాయణరావు (11 సంవత్సరాలు). (3) "తాటిచాయలకోసం"—కోకా రాజారావు (4) "సేద్యం"—పి. సురేంద్ర (5) "కోడిపుంజు" (6) "వికలాంగుడు"—వి. కె. రాము (7). "భావజగతిలో ఊయల"—ప్రానియా. (8 సంవత్సరాలు). (8) "నా కాయుష్యం, నా కారోగ్యం"—ఆదమ్ (9) "నాటుబండి"—హెడ్సె (10) "ఒక్క ముక్క వినుకో"—శేఖర్ (పది సంవత్సరాలు). (11) "ప్రకృతిశోభ"—మాధవరావు. (12) "నౌకాయానం"—నోమాన్

PUT YOUR TRUST in

Nirmal GLASSES

NIRMAL GLASS WORKS LTD. OLAVAKKOT MALABAR

నిర్మల్ గాజుపాత్రలు ఈ దేశ పరిశ్రమలో ఉత్పత్తి అయే వాటిలో అగ్రగణ్యమైనవి. అందరి అవసరాలు తీరునట్లు మేము సరకు సరఫరా చేస్తాము. మద్రాసు ఆఫీసు: 36/37, అరగప్పనాయక్ వీధి, జి. టి. మద్రాసు

కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు. 1-8-0. పోష్టుఖర్చులు అ. 6. రు. 1-14-0 ముందుగాయార్డరు చేయవలెను. వి. పి. లేదు. జై హింద్ బుక్ డిపో. అరుణాచల మొదలివీధి, 29 బీటు, మద్రాసు.

అద్భుత జ్యోతిష ఫలితములు

మీ జననకాల వివరములుగాని, పుష్పము పేరుగాని తెలుపుడు. సంవత్సర ఫలితము రు. 2. 3 సం॥లకు రు. 4-8-0. పూర్తి జాతకము రు. 20. (అడ్వాన్సుతో) 3 ప్రశ్నలకు రు. 2. 5-కి రు. 3. జాతకరత్నము రు. 1. పోస్టేజి వేరు. జగత్ప్రఖ్యాతి గాంచిన ప్రైషోనర్: సంజీవరావు జి.ఐ ఎ హెచ్ పోష్టు ఖాసింకోట, విశాఖపట్టణం జిల్లా.

పరిణామశూలలకు
GASTRIC AND DUODENAL ULCERS
దివ్యఔషధము



యీ వ్యాధి ఆహారము తీసుకొనునప్పుడు ఎర్పడును. కడుపునొప్పులు ఎన్ని సంవత్సరములనుండి యుండినను, ఎంత సోడా వుప్పు సేవించియుండినను, పి. యున్నులో యుండినను గ్యారంటీగా 100 కి నూరు శుద్ధిగా బాగు చేయబడును. 15 రోజులకు సరిపడు ఔషధం రు. 20-0-0 లు. రు. 5 లు అడ్వాన్సుగా పంపవలెను. అనేక వేల మందికి బాగుచేసియున్నాము శాస్త్రుల పి. సుబ్రహ్మణ్యం, లక్ష్మీపురం, నెల్లూరు. (పరిణామశూలలకు స్పెషలిస్టు)

అమృతాంజనం

నారసింహ లేహ్యము (బంగారు చేరినది)

మేహములు, నిస్త్రాణ, నిస్సత్తువ, క్షీణత్వము, అతిమూత్రము, వాయుశూలిక మొదలగువాని నివారించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డప్పీలు వాలును. 20 తులములు డప్పీ రు. 3-4-0. వి. పి. చార్జి ప్రత్యేకం. పి. సి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

గనోక్వేల్ అన్నిసెగలకు గంటలలోగుణము ఈశ్వర ఫార్మసి, రాజమండ్రి

నెరిసిన వెంట్రుకలకు స్వస్తి

రంగులేవీ ఉపయోగించవద్దు. ఆయుర్వేద శాస్త్రరీత్యా సిద్ధపరచిన మా సుగంధ తైలాన్ని వాడండి. నెరసిన వెంట్రుకలు నల్లబడతాయి ఇక నెరిసిపోవు. ఈ సుగంధ తైలం మెదడుకు శక్తినిస్తుంది. మైకాన్ని, తలనొప్పిని పోగొడుతుంది. చూపుకు బలాన్నిస్తుంది. కొంచెం నెరసివుంటే రు. 2-8-0 వెలగల సీసాను వాడండి. అంతకంటె ఎక్కువగా నెరిసివుంటె రు. 3-8-0 సీసా. పూర్తిగా నెరిసివుంటే రు. 5-0-0 ల సీసా. గుణం ఇవ్వకపోతే డబ్బు వాపస్. వివరాలకు: VISHWAKALYAN AUSHADHALOY (2) Post Box No. 7895, Calcutta-12

రోమ నిర్మూలనకు వాడండి రిజిష్టర్డ్ నెం.790 రాజారాణి సబ్బు వెసబ్బులుగల పెట్టె వెల ఒక రూపాయి టి. వి. లాల్ & కో, బొంబాయి. 2

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, నిరపాయమైన ఋతుప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యధాప్రకారము మొదలు పెట్టును. రు. 5-0-0 సంతాన నిరోధమునకు వర్తి, శాశ్వతికము రూ. ..., ఎల్లకాలము రూ. 6-0-0. వి. పి. అణాలు 14.

(ఒరుబీజము) పిచ్చికాయవాపు, బూరకాలు ఒరుబీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 3. లోనికి మందు రూ. 2; వి. పి. అణాలు 0-14-0.

KAVIRAJ R. N. CHAKRAVARTY (A.P.), Bhowanipore : : CALCUTTA 25. Stockists: APPAH & CO., 286 Netaji Subash Ch. Bose Road or Esplanade, MADRAS.

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.

హెచ్చరిక:—అశాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజో-నియోమోని" తీసికొనుడు. నిరపాయమైనది. ఎటువంటి పరిస్థితులలోను, 4, 5 మాసములుగా నిలిచిపోయినను, 24 గంటలలో తిరిగి క్రమస్రావము ప్రారంభమగును. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు. 3—8—0. వి. పి. అ. 0—13—0 లు. రోధక్: సంతాననిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు. ఒక మారె కడుపులోనికి తీసికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును. వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు శాశ్వతమునకు రు. 5/- తాత్కాలికము రు. 2-8. వి. పి. అ. 13. జాబులు యింగ్లీషులో వ్రాయుడు. KAVIRAJ—M. BHATTACHARYA (A.M.) KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA, 120|1|1, Upper Circular Road, Calcutta. 9.

రక్తమును వృద్ధిచేయుటకు అమోఘమైన

రసాయనము

బొంబాయి జండు ఫార్మసీవారి

హెపోఫెరమ్

జండు లివర్ యక్స్‌ట్రాక్టు, ఐయర్న్, కాల్షియం గ్లిసరొఫాస్పేట్సు, మాల్టు గలది. దీని సేవచే పాండురోగములనుండి తప్పించుకొని నూతన రక్తమును, బలమును, శక్తిని బడయగలరు.

జండు ఫార్మసీ ఏజెంట్లందరివద్దను దొరకును. లేనిచోటల క్రింది వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. ధర 2 ఔన్సు బుడ్డీ రూ 2/-.

దామోదర్ అండు కంపెని 113, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3 బ్రాంచి: ఆఫీసర్ షాప్ బిల్డింగ్సు, బెజవాడ.

ZANDU

ఏనుగు - మానవ మేధకు లొంగిపోయిన మహాకాయం

శ్రీ వి. పాల్ ప్రసాదరావు, యం. యస్ సి.
శ్రీమతి వి. హేమలత జాన్, యం. యస్ సి. (ఆనర్స్)



పాలో మెస్టోడన్ (4-6 ఎత్తు) క్రింది పెదవీ ముక్కు కలిసి ఇలా సాగిపోయాయట

మనదేశంలో ఏనుగను చూడని వారు అతి అరుదు. సాధారణంగా మనం చూచే ప్రాణికోటి అంతలోకీ ఏనుగా బరువైనది. తొండాన్ని కలిగి వుండడం దీని ప్రత్యేకత. ఇలాంటి తొండం సాధారణంగా మరేజంతువుకు లేదు. దీనిముక్కూ పైపెదవీ కలసి ఈ తొండం అయిందని ప్రతీతి. ఈ తొండంలో ఇరవైవేల కండరాలున్నాయి. వాసనచూడడానికి పనిపట్టడానికి కూడా ఇది ఉపకరిస్తుంది. పెదవులవలె స్పర్శకు సైతం ఇదే దానికి ఆలంబం. మనుష్యులకు చేయివల్లో దానికి తొండము అట్లు. అన్ని పనులకూ ఇది దానిని ఉపయోగిస్తుంది. అనేక కోట్ల సంవత్సరాలకు పూర్వం ఏనుగులు చాలా చిన్నవిగావుండేవని జనవాక్యం. ఇలాగ అభిప్రాయపడడానికి ఆధారం నైలస్, మాల్టా, క్రీట్ ద్వీపాలలో దొరికిన శిలాజాతిలు ("పాసిల్స్") ఆధారంగా తయారు చేయబడ్డ నమోనాలే. అప్పుడు మామూలుగా చిన్నవిగావుండే ఈ ఏనుగులు కాల్క్రమేణ ఇంత పెద్దవిగా పరిణమించాయని విజ్ఞానులు భావిస్తున్నారు. ఇప్పటి ఏనుగుల వంశ వృక్షాన్ని పరికిస్తే "మోయిరీ తెరియం" అనే ఒక జంతు సంతతికి ఇది చెంది వుండవచ్చునని తెలుస్తున్నది. ఈ జంతువుకు దంతాలు పొడవుగా క్రింది దవుడకు చేరివుండేవి. దీనిఎత్తు మూడు అడుగులు మాత్రమే. ముక్కు పొడవు. దీని అంత పొడుగుగా పైపెదవి కూడా సాగిందట. దీని సంతతే ఇప్పటి ఏనుగ అని ఆధునిక విజ్ఞానుల భావన. ఈ పరిణామపరంపరలో మూడు నాలుగు ఘట్టాలు గడిచాయి. మొదటి దశలో దీని ముక్కూ, పెదవీ బాగా పెరిగాయి, మేత పుష్కలంగా లభించడంతో ఒడ్డూపొడుగూ, లావు పెరిగింది దేహం. గడ్డి అందుకోవడానికి పై పదవీ, వాసన చూడడానికి ముక్కూ రెండు పొడుగు అయ్యాయట. దీనిని వైజ్ఞానిక పరిభాషలో పాలో మెస్టోడన్ అంటారు.

ఇక మూడవదశలో ఇది "టెట్రాబిలోడీన్" గా మారింది. ముక్కూ, పెదవి పెరిగి బరువెక్కడంతో, వీటిని మోయలేక మెడ పొట్టిదైపోయింది కింది దవుడలో రెండూ పైదవుడలో రెండు పెరిగి నాలుగుదంతాలు ఏర్పడ్డాయి. రానురాను పండ్లు కూడా ఎక్కువయ్యాయి. ఎముకల చట్టం పెరిగి పెద్దదైంది. తల విస్తీర్ణం చూస్తుండగా పెరిగిపోయింది.

ఈ ఏనుగల పరిణామంలో నాలుగవ దశ "మేమత్" అనే బొచ్చుఏనుగు. వీటిని గురించి దేశదేశాలలో పరిశోధన జరిగింది. 13-16 శతాబ్దాలలో సైబీరియా వగైరా ఆర్కిటిక్ ప్రాంతలనుంచి చైనాకు 'పాతదంతం' అని విరివిగా దీని దంతాలను ఎగుమతి చేస్తూ వుండేవారు, ఆఫ్రికా ఏనుగుల దంతాలకీ వీటికీ కొంత తేడాకలదు. ఆదంతీలకన్న ఇవి వంకర ఎక్కువ. ఎక్కువ సన్నంగా వుండేవి కూడా. అసలు వీటిని చూచే ఆఫ్రికాలో ఏనుగుల వేట ప్రారంభమైందని ప్రతీతి, దానిని గురించిన జిజ్ఞాస పరిశోధన ఎక్కువకావడంతో చరిత్రపుటలలో దాని ప్రస్తావన కానవచ్చింది.

పందొమ్మిదవ శతాబ్దంలో శాతియుగం మానవుడు ఉపయోగించిన ఇతర ఆయుధాలతోపాటు మెమత్‌దంతాల ఆయుధాలు కూడా కనుపించినట్లు చరిత్రకారులు చెబుతారు. ఇట్లు లభ్యమైన అనాటి దంతంమీద "బొచ్చు ఏనుగు" బొమ్మ కనపడిందట. లోకంలో గుహలన్నీ వెదికితే వీటి నమూనా రేఖాచిత్రాలు ఎక్కడో ఒకచోట కనపడక పోవు. వీటిపై పేరుకొన్న మట్టినిబట్టి, వాటిలో దొరకిన పువ్వుల పుప్పొడిని బట్టి, ఎముకలగూటినిబట్టి, ఆయుధాలను బట్టి వేర్వేరు అంచనాలువేసి ఆ కాలపు వయస్సును నిర్ధరించ గలిగారు.

ఆధునిక శతాబ్దంలో రష్యాలో విజ్ఞానం అనేక విధాల వికసించింది. పురాతన వస్తువులపై గణనీయమైన పరిశోధనా కృషి జరిగింది. అక్కడి విజ్ఞానులు యీ మేమత్‌లు నివసించిన ప్రాంతాలను గాలించవేశారు. అప్పుడు అక్కడక్కడ ఊబీ ప్రాంతాలలో కూరుకుపోగా చలికి బిగిసిపోయిన ఈ జాతి జంతువుల శరీరావశేషాలు కొన్ని దొరికాయి. దానివల్లు అమితంగా వృద్ధిచెందివున్నవని వారు కనుగొన్నారు. ఇవి మనవే, వాటి శరీరంలో మిగతా మెత్తటి భాగాలన్నీ కాలగర్భంలో హరించిపోయాయి. కొలదికాలం క్రిందట మాత్రం గడ్డకట్టిన మంచు క్రింద ఊబిలోకూరుకు పోయిన దీని శరీరభాగం ఒకటి కానవచ్చిందట. దానిని త్రవ్వి పరిశోధించగా అడుగున ఎన్నో "మేమత్" ల శరీరాలు కానవచ్చాయి. వీటిలో ఎక్కడా చెక్కు చెదరకుండా తాజాగా వున్న కళేబరాలు కూడా వారికి కానవచ్చాయి. కొన్ని జంతువులు అనేక వేల సంవత్సరాల క్రితం ఉన్న మేత చెక్కుచెదరకుండా అలాగేవున్న సంగతిని కూడా వారు గమనించారు.

దీనికి వారు ఒక కారణం చెప్పారు. ఇవి తిన్నతిండి అరిగి వంటబట్టేలోగా పెద్ద ప్రళయం వచ్చిందని ఇవి ఊబిలో ఇరుక్కుపోయాయని ఆతరువాత పెద్దమంచు తుఫాను కురవడంతో వీటి కళేబరాలపై అనేక అడుగుల మందాన మంచుఘనీభవించుకు పోయిందని వివరణం. ఇందువల్లనే ఇవి నేటికి ఇంత తాజాగా ఉన్నాయని ఏరు తలపోస్తున్నారు.



మచ్చిక చేసుకోడానికి పూర్వం మారాం చేస్తున్న కొత్త ఏనుగకు శిక్షణ యివ్వడానికై తొండంపట్టుతో పెంపుడు ఏనుగచేత కొయ్యలను చేరవేయిస్తున్న దృశ్యం

ఇంక ఆ కళేబరంలో ఏమివున్నదో కూడా వారు పరిశీలించారు. చూడగా, దానిపొట్టలో గడ్డి, జమ్ము, రాగి ఆకులవంటి ఆకులు, గసగసాల ఆకులవంటి ఆకులు, కాకికాళ్ళ చీలికలు కల ఇతర ఆకూ అల మూక నుపించాయట. ఇది మొదట ఐరోపా, చైనా, ఉత్తర అమెరికా ప్రాంతాలలో వుండేవని, ఏ కారణం చేతనో ఆ ప్రాంతాల వాతావరణ పరిస్థితి మారడంతో, అక్కడ మానవులు నివసించడం ప్రారంభించడంతో సైబీరియా ఆర్కిటిక్ ప్రాంతాలకు వలసపోయినవని అక్కడ కూడా కాల్క్రమేణా ఆజాతి క్రమంగా అంతరించి పోయిందని ఆధునిక శాస్త్రజ్ఞుల విశ్వాసం.

ఈ విధంగానే అమెరికలో "మెస్టోడిన్" అనే ఏనుగ అస్థిపంజరాల శిలాజాతలు దొరికాయి దీనిఎత్తు 14 అడుగులు.

అసలు ఈ మేమత్ జాతినుండే ఇటు ఇండియాలోను, అటు ఆఫ్రికాలోను వున్న ఏనుగులు ఆవిర్భవించి వుండవచ్చు. హిమాలయ పర్వతాలు ఏర్పడడంతో శీతోష్ణ పరిస్థితిలో పెద్ద మార్పు వచ్చింది.



'మేమత్' వళ్ళంతా బొచ్చే! ఇప్పడీ జాతి అదృశ్యమై పోయింది:

అందువల్ల క్రమేణా రోమములను కోల్పోయి అలవాటులు మారిపోవడంతో అది నేడు మనం చూచే ఏనుగగా పరిణమించివుండవచ్చుననడానికి అనేక ఆధారాలుకలవు. మనదేశంలో ఏనుగలన్నీ మొదట హిమాలయ ప్రాంతం అడవులలో పుట్టినవే అవి ఇక్కడినుంచి అటు దక్షిణ ప్రాంతాన వున్న ఒరిస్సా తిరువాన్కూరు కొచిన్ అడవి ప్రాంతాలకు. లంకలోనికి, ఇటు తూర్పుగా అస్సాం మీదుగా బర్మా. చైనా, ఇండో-చైనా మలయా ప్రాంతాలకు సుమత్రాకు వ్యాపించినవి.

లంకలో ఏనుగులకు దంతాలువుండవు. సుమత్రాలోవి ఏనుగులు పొట్టివి. కాని తొండం మాత్రం పెద్దది.

మన ఏనుగులు 10.11 అడుగుల ఎత్తువరకు పెరుగుతాయి. వాటి వీపు ఎత్తుగావుంటుంది. దంతాలకు వంకర తక్కువ. ఆడదాని దంతాలు మగవాటికన్నా చాలా చిన్నవి. నీరు పుష్కలంగా లభించే అడివి ప్రాంతాలలో తిరుగుతాయి. శాఖాహారులే, గడ్డి, ఆకులు, ఇరుగులు, కాయలు వెదురులూ తింటాయి వీటికి వెలుతురూ వేడీ అంటే అంతగా కిట్టవు. ఎండాకాలంలో కారడవులలో తలదాచుకుంటాయి. వస్తుతః వీటికి సిగ్గు చాలా ఎక్కువ. మనస్సు అతి సున్నితమైనది. కొత్త సంగతులు నేర్చుకోవడానికి, నేర్చుకొన్నది జ్ఞాపకముంచుకోవడానికి సహజమైన తెలివితేటలు ఎక్కువ.

జాని దంతం ఒక్కొక్కటి తొమ్మిది అడుగుల పొడవు. వంద పౌనులు తూనికా వుండవచ్చు. ఇవి నేలను త్రవ్వడానికి, పోట్లాడ్డానికి కూడా ఉపకరిస్తాయి. వాటిని పట్టుకున్న ఆరు నెలలలోగా పని శుభ్రంగా నేర్పవచ్చు. సర్వసాధారణంగా ఆడవాటికి మాత్రమే పని నేర్పించి, మగవాటిని మఠాలకు, దేవాలయాలకు, జమీందార్లకు, సర్కసులకు మహారాజాలకు అమ్ముతారు. ఇందుకు కారణం. ఆడఏనుగలకు శాంతం ఎక్కువ. ఓపిక ఎక్కువ. ఇంక మగ ఏనుగ అంటే చపలత్వం ఎక్కువ. చెట్లను కూల్ద్రోయడానికి, అడవులను చదును చెయ్యడానికి రోడ్లు వేయించడానికి, దూలములను నీటినుంచి తీయించి పేర్పించడానికి ఏనుగలకు తర్ఫీదు ఇస్తూ వుంటారు.

మన దేశంలో యుద్ధతంత్రంలోని చతురంగ బలాలలో ఏనుగలకు ఎప్పుడూ ప్రముఖస్థానం వుండనే వున్నది

ఆఫ్రికా ఏనుగులు మన వాటికన్న ఒక అడుగు ఎత్తు ఎక్కువ. వులు చెవులూ లావూ పెద్దవి. దంతాల పొడుగూ వంకరకూడా ఎక్కువే. వీపు మాత్రం పల్లం, చాలా చురుకుగా వుంటాయి. వస్తుతః ఎండా, వెలుతురు అంటే లక్ష్యపెట్టవు. అయితే ఇవి మనదేశపు ఏనుగలంతగా మచ్చిక కాలేవు.

రెండు వేల సంవత్సరాల క్రితం కార్తేజ్ ప్రజలు వాటిని పొలం దున్నడానికి ఉపయోగించేవారని చెప్పడానికి చరిత్రలో కొన్ని నిదర్శనాలు

'మోయిరీ తెరియం' ఏనుగు పూర్వీకులలో ఒకటి

కలవు. ఇవి సర్వసాధారణంగా రోజుకు మూడు ఎకరాలు దున్నేవట.

హానిబాల్ అనే ఆయన స్పెయిన్ ప్రాన్సుల ద్వారా ఆల్ప్స్ పర్వతాలుదాటి ఇటలీలో ప్రవేశించి ఈ ఏనుగల తోడ్పాటుతో యుద్ధాలలో విజయలక్ష్మిని చేబట్టేవాడని. అప్పటినుంచి వారు ఈ ఏనుగల తర్ఫీదు ఇవ్వడం మానివేశారని ప్రతీతి.

బెల్జియందేశస్థులు ఏనుగులను గున్నలప్పుడే పట్టి తర్ఫీదుచేయడం మొదలుపెట్టారు. ఆ దేశంలోమాత్రం ఆడఏనుగలకే మగవాటికన్న దంతాలు చాలా పెద్దవని ప్రతీతి.

ఇక ఏనుగలలో అన్నిరకాల వాటి అవయవ నిర్మాణాన్ని పరిశీలించుదాము.

సాధారణంగా ఏనుగకు మెడచిన్నది. తల ఎక్కువగా త్రిప్పలేదు. కండ్లుచిన్నవి. కాగా చూపు అనేదూరం చాలా తక్కువ. తలచిప్ప విస్తీర్ణం ఎక్కువ. వెనుకనున్న ఆర్చీలవల్ల, గాలిగదుల అండవల్ల నొసలు గట్టిగా ఉంటుంది. దానితో మోది అది ఒక్క దెబ్బని చెట్టను పడగొట్టగలదు. మనం ఏనుగ దంతాలని సర్వసాధారణంగా వ్యవహరించేవి రెండూ పైదవుడలోని ప్రక్క పండ్లుమాత్రమే. "డెంటైన్" అని మన పండ్లలో వుండే పదార్థమే వాటిలోనూ హెచ్చుగా వుంటుంది. ఎనామెల్ కూడా చివర ఉంటుంది. ఇవి దుంపలు త్రవ్వి తియ్యడానికి శత్రువులను పొడవడానికి వీటికి ఎంతో ఉపకరిస్తాయి.



నీటి ఏనుగులు

దంతానికి, తొండానికి మధ్యను బిగించి ఇది ఎంతెంత బరువులను అయినా అవలీలగా మోసేస్తాయి. తొండం దీని విశిష్టత. ఇది పొడుగ్గా, సూటిగా, చక్రాలతో నిర్మింపబడినట్లు కనపడే గొట్టం కాని దానిచివర వ్రేలివంటి బుడిపెలు మన దేశపు ఏనుగలకు ఒకటి, ఆఫ్రికా ఏనుగలకు రెండూ వుంటాయి. ఇవి చాలా సున్నితమైన ప్రదేశాలు.

ఇక్కడ నాడులు విశేషంగా కేంద్రీకరింపబడ్డాయి. దీనితో ఇది వాసనచూస్తుంది. తడిమి వస్తువుల స్వరూపాన్ని గ్రహిస్తుంది. కొమ్మలు అందుకుంటుంది. విరిచి నోట్లో పెట్టుకుంటుంది. కొమ్మలను విసనకర్రపట్టుకొని విసరుకొంటుంది. తొండంలో అడుగుదాకా నీళ్లునింపి నోట్లో పోసుకుంటుంది. వీపుమీద జల్లుకుంటుంది. దీనితోనే కొబ్బరికాయలు అందుకుంటుంది, వెలక్కాయలను పట్టుకొని పలహారం చేస్తుంది. ఏనుగ కష్టస్తంభాలలో వుంటాయి. మోకాలి క్రింది భాగం కొద్ది పాదం పెడల్పు, వ్రేళ్ళను కదలించలేదు. పెద్ద పులిని సైతం కాళ్ళతో అదిమిపెట్టి ఎముకలు విరగకొడుతుంది, అడవులలో మందలు మందలుగా నివసిస్తాయి. సాధారణంగా దంతాలు తిరిగిన మగ ఏనుగే ఈ మందకు నాయకత్వం వహిస్తుంది. మంద అంతకే ఇది ఎంత చెబితే అంత. ఏదైనా మగ ఏనుగు తిరగబడితే ఈ రెండింటికి ఘోరమైన పోరు జరుగుతుంది. ఆ



టెట్రాబిలోడన్ ఏనుగంత ఎత్తువుంటుంది కాని దంతాలు మాత్రం నాలుగు

పోరాటంలో ఓడిపోయింది, పారిపోతుంది. అంతటితో దానిపని ఆఖరు. ఏమందా దానిని దరికి చేరనీయదు. ఇక ఒంటరిగా మోసపు బ్రతుకు బ్రతకవలసి వస్తుందట. ఈ మందలలో వంద వరకు ఏనుగలుంటాయి. పిల్ల ఏనుగులు, పెద్ద ఏనుగులు, ఆడవీ, మగవీ ఇలాగ జట్టులు జట్టులుగా తిరుగతూనే వుంటాయి. ఇక ఈ ఏనుగల గుంపుచేసేరొద చిత్రవిచిత్రంగా వుంటుంది. పటపటా కొమ్మలు విరగదీసినశబ్దం, కరకరా నమిలే శబ్దం, టపటపా చెవులతో వంటినికొట్టి ఈగలను పార్దోలే శబ్దం మనకు వినబడతాయి. అయితే ఇవన్నీ బాహ్యశబ్దాలు. కడుపునిండా మేతమేసిన ఏనుగలు సంతృప్తి సూచకంగా కీచుగొంతుకతో కొద్ది శబ్దాలు చేస్తాయి. ప్రణయ కాలంలో మగ ఏనుగచేసే గురక, గర్జన ఒకరకం. భయం వలన, అసంతృప్తితో వేసే కొద్దిపాటి కేకలు మరొక రకం. ఆగ్రహంతో, ఆతురతతో చేసేది ఘీంకారం. పట్టలేనికోపంతో వేసేరంకెకు, అమితభయంతోవేసే కేకకూ కల తేడాను తేలికగాగుర్తు పట్టవచ్చు. ఆ సమానం పాలకు ఎగబడే పిల్లలను బెదిరించడానికి ఇవి బొబ్బరిస్తూ వుంటాయి. దగ్గుతున్నట్టుండే కిచకిచలు గున్నఏనుగుల శబ్దాలు. అన్నింటికన్న భయంకరమైనది మంద అంతా కలిసిచేసే ఘీంకారము. అపాయ సమయంలోఅవి చేసే ఘీంకారం పెద్ద ఉరుమువలె భయం గొలుపుతూ వుంటుంది. అదివిని పిల్లలు తల్లులకాళ్లమధ్య నక్కితే పెద్దవి యుద్ధానికి సిద్ధంగా అవుతాయి. కొన్నిసార్లు అకారణంగా బెసిరి, మోరలెత్తుకొని పరుగెత్తుకు పోయిన సమయాలుకూడా వున్నాయి. కొంతమంది ధీరులు అసమయంలో వీటి ఛాయా చిత్రాలు తీశారుకూడా. మందని కాపలా కాయడానికి కొన్ని ఏనుగలు వుంటాయి. మంద అంతా వేగంగానడిస్తే గంటకు పదిమైళ్ళు పోగలదు. ఇవి ఒక్క రాత్రిలో సులభంగా వందమైళ్లు నడుస్తాయట.

మేతకోసం, నీటివసతికోసం, ఉప్పునాకడం కోసం ఇవి ఇలాగ వలసపోతూ వుంటాయి. ఈ సమయాలలో మంద అంతా ముందు ఉంటే పెద్ద ఏనుగు మాత్రం వెనుకఉంటుంది.

వీటలో సాంఘిక స్నేహం చాలా ఎక్కువ. తల్లిఏనుగులు ఏపిల్లకైనా పాలు ఇస్తాయి. ఇక పిల్లలు సంవత్సరం మున్నవరకూ తల్లికడుపులోనే వుండి వంటినిండా బొచ్చుతోపుట్టి, పుట్టిన మూడు గంటలకే మందతోపాటుగానే నడుస్తాయట. మొదట్లో తల్లి తొండంతో కొంచెం నడక నేర్పుతుంది. నీటి ప్రాంతాలలో ఈత నేర్పుతుంది. మందలోవున్న ఏనుగలన్నిటికీ ఈ పిల్లలంటే ప్రేమ మెండు.

మనదేశంలో పిల్ల ఏనుగలను పెంచాలంటే ఇరవై సంవత్సరాలకు కాని అది వుంజుకోదు అందుచేత అడవులలో వాటినే పట్టుకొని పెంపుడు ఏనుగల తోడ్పాటుతో, అర్ధ సంవత్సరంలోనే మచ్చిక చేస్తారు. పెంపుడు ఏనుగలు పిల్లలను పెట్టవు.

ఏనుగ నూరేళ్ల బ్రతుకుతుందని జనవాక్యం. సయాం దేశంలో అక్కడక్కడ తెల్ల ఏనుగలు దొరుకుతాయి వాటిని రాజులు, చక్రవర్తులూ, మినహా మరెవ్వరూ వాడకూడదట.

పిల్లలు ఎదిగిన కొలదీ పాలపండ్లు వూడి మంచిపండ్లు వస్తాయి. దేహాన్ని అంటివున్న రోమాలూ ఊడిపోతాయి అసలు ఈ పళ్లనుంచే దంతాలు పెరుగుతాయి.

ఏనుగకు మొదటి శత్రువు నిజానికి మానవుడే అని చెప్పవచ్చు. ఆదిలో దంతాల కోసం వేటాడేవారు. అయితే తక్కిన శత్రువుల నుంచి ఏనుగు ఆత్మరక్షణ ఎలా చేసుకుంటున్నదంటేది మంచి ప్రశ్న. ఏనుగ శరీర నిర్మాణం అది నివసించే ప్రాంతాలకు అనుగుణ్యంగా వుంటుంది. వస్తుతః ఇది ఎంతో శాంతంగా వుంటుంది. రెండవది వీటిలో సంఘీభావం ఎక్కువ. మందలు మందలుగా కూడి ఆత్మరక్షణ చేసుకుంటాయి. అంతకీ తప్పిపస్తే అన్యమృగము ప్రవేశించజాలని కారణ్యాలలోకి పోయి తలదాచుకుంటుంది దాని పంచేంద్రియాలు అతి సున్నితంగా పనిచేస్తాయి. అది గాలివాటును బట్టి రెండుమైళ్ళ దూరంలోవున్న మానవుని ఉనికి గుర్తింపగలదని ప్రతీతి, రాత్రివేళల, తనకుగల స్పర్శజ్ఞానంతో కొండలను సైతం ఎక్కిపోగలదు. చీమ చిటుక్కుమంటే గ్రహించగల తెలివితేటలు దీనికి వున్నాయి. దీని తెలివితేటలు నిజంగా అమోఘం.

ఒకసారి ఆఫ్రికాఖండంలో కొందరు ఆదుగున్నర దంతాలు కల చిన్న ఏనుగును పట్టుకుని పడవలో ఎక్కించడానికి ప్రయత్నం చేశారు అది ఒక కాలు పడవమీద మోపేసరికి దాని బరువుకి అది ఒక ప్రక్కకి ఒరిగిపోయింది దాంతో భయంవేసి వెనక్కు తగ్గి, ఎంత నెట్టినా అదరించినా, బెదరించినా ముందుకు కదలనేలేదు మరీ గట్టిగానెట్టేసరికి మోకాళ్ళమీదపడి నేలలోకి దంతాలు గుచ్చి మొండికేసింది చివరకు ఏదోవిధంగా దానిని గ్రామాంతరంలో వున్న జంతు ప్రదర్శనశాలకు చేరవేసి తిరిగి తీసుకు వచ్చేటప్పుడు మళ్లీ పూర్వపద్ధతిలో మొండికేసిందట.

సాధారణంగా పెద్ద ఏనుగులనే పట్టుకొని నేర్పుతూవుంటారు. అప్పుడు నేర్పిస్తే ఎలాంటి క్లిష్ట విషయాన్నైనా అది తేలికగా నేర్చుకోవడమే కాకుండా మావటివానిపట్ల ఎంతో కృతజ్ఞతగా వుంటుంది. వానిమాటను ఎల్లప్పుడూ శిరసావహిస్తుంది. యజమానుని గుర్తించి ప్రేమించగలగడమేకాకుండా ఎంతకాలమైనా జ్ఞాపకంపెట్టుకొనే శక్తి దీనికి వుంది. అలాగే ఎవరైనా హాని చేసినా పగపట్టి ఎంతకాలమైనా కసి తీర్చుకుంటుంది. వయస్సు వచ్చినతరువాత ఈ విధంగా చెప్పినదానిని నేర్చుకోగల జంతువు మరిఒకటి లేదు. నేర్పినకొలదీ దాని తెలివితేటలు దిన దినాభివృద్ధి పొందుతాయి. మానవునివలె ఇతర అడవి ఏనుగులను పట్టుకోడానికి ప్రయత్నిస్తూవుంటుంది.

చెప్పకుండానే ఒక్కొక్కసారి సమయం కనిపెట్టి అడవిఏనుగుల మందలను ఆవరణలోకి తోలుకువస్తుంది, దోవలో అడ్డుగాని అపాయం కాని ఏమైనా వుంటే వెంటనే తెలుసుకుంటుంది.

స్వాభావికంగానే ఈ ప్రమాదాలను తప్పించడానికి తోడ్పడుతుంది. ఒకసారి ఒక అడవి ఏనుగ ఎంత ప్రయత్నించినా కాలికి ఉచ్చు తగిలించనివ్వకపోతే పెంపుడుఏనుగు దాని దగ్గరకు వెళ్ళి, దానికాలును ఎత్తనిచ్చి దానిక్రింద తనకాలు పెట్టిందట. దాంతో ఆ ఉచ్చు తగిలించడం తేలికైంది. అంతటితో ఊరుకోకుండా ఆ ఉచ్చు బిగిసిందాకా ఇది తనకాలును కదపనేలేదట.

వన్యమృగమైతేమాత్రమేమి మచ్చికైతే మానవులకు ఎంతగా ఉపకరిస్తున్నది!

సమీక్షలు

శ్రీ గాంధీ భారతము

రచయిత డాక్టర్ మరంగంటి శేషాచార్యులు గారు. స్వాతంత్ర్య కుసుమమాలలో ద్వితీయ ప్రచురణగా వెలువడిన శ్రీ గాంధీ భారత కావ్యం ఎనిమిది భాగాలలోను మొదటిభాగమిది. దీనిలో ప్రథమాశ్వాసం మాత్రమే కలదు.

గాంధీజీ హత్య జరిగినట్లు తెలిసినది మొదలు అంత్యక్రియల పరిసమాప్తివరకు నడిచిన సంఘటనలను, ప్రముఖుల, నాయకుల సంతాపాన్ని గురించి, సందేశాలను గురించి ఈ ఆశ్వాసంలో వ్రాయబడింది. పద్యాల శైలి సరళంగావుంది.

కాంగ్రెస్ వాదులైన శ్రీ శేషాచార్యులుగారికి గాంధీజీమీద గల భక్తిప్రపత్తే ఈ కావ్యరచనకు కారణమైనట్లు శ్రీ నాదెళ్ళ మేధా దక్షిణామూర్తిగారు తమ తొలిపలుకులో సూచించారు. శ్రీ పింగళి లక్ష్మీకాంత కవిగారు కూడా శ్రీ ఆచార్యులుగారి ప్రయత్నాన్ని శ్లాఘిస్తూ గ్రంథప్రాశస్త్యాన్ని ఉగ్గడించారు. డెమ్మీ సైజు 80 పుటలు చేతి కాగితంపై ముద్రణ. వెల. రు 2-8-0.

స్వతంత్ర యుద్ధం

డాక్టర్ ఎం. శేషాచార్యులుగారు రచించిన నాటకమిది. భారత స్వాతంత్ర్య సమరమే ఈ నాటకంలోని కథావస్తువు. ఆగస్టు 15 వ తేదీని స్వాతంత్ర్య దినోత్సవం ఊరేగింపు చూచి ఇది ఏమని చెల్లెలు ప్రశ్నించగా అక్క స్వాతంత్ర్య సమరంలోని వేర్వేరు ఘట్టాలను వర్ణించి, నటించి చూపినట్లుగా నిరూపించబడినది. పెక్కు పాటలున్నవి. క్రౌన్ సైజు. 44 పుటలు వెల ఒక రూపాయి. ఈ రెండింటినీ ప్రచురించినది శ్రీ స్వాతంత్ర్య కుసుమమాల, మచిలీపట్నం.

మహాత్మాజీ విజయయాత్ర

శ్రీ మల్యాల జయరామయ్యగారు రచించిన పద్యకావ్యం, బాపూజీ జీవితంలోని శాంతియాత్ర ఘట్టాలను మధురమైన శైలిలో, సుప్రభాతము, పరితాపము, శితగాత్రము మొదలైన వేర్వేరు శీర్షికల క్రింద రచించి, రచయిత ధన్యుడైనాడని చెప్పవచ్చు. క్రౌన్ సైజు 48 పుటలు. వెల రూపాయి. ప్రచురణ. శ్రీ మల్యాల జయరామయ్య, సాహితీసభ, పెద్దాపురం, తూర్పు గోదావరిజిల్లా.

—రాధాకృష్ణ.

కొత్త పత్రికలు, ప్రత్యేక సంచికలు

నవకళ:—సచిత్ర మాస పత్రిక. ఎడిటర్: బి. ఎ. కృష్ణారావు. విడిసంచిక వెల రు. 0-4-0 విజయవాడనుంచి ప్రచురణ.

ములుకోల: గౌతమ బుద్ధుడు, ఏసునాథుడు, గాంధి మహాత్ముడు—లోకానికి శాంతి సందేశం వినిపించిన ఈ మూర్తిత్రయం ముఖచిత్రంగా, ములుకోల జన్మదిన సంచిక ప్రకటితమయింది. పెక్కు వ్యాసాలు, కథలు, నాటకాలు వున్నవి. వెల రు. 1-0-0.

తెలుగుదేశం: శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవిగారి సంపాదకత్వాన విజయవాడ నుంచి ప్రకటించబడుతున్న ఈ వారపత్రిక వార్షిక సంచిక మా కార్యాలయం చేరింది. శ్రీ అడివి బాపిరాజు, శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగార్ల ఆశీస్సులు, శ్రీ కొడవటిగంటి కుటుంబరావు, శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి ప్రభృతుల రచనలు ఈ సంచికను అలంకరించాయి. వెల రు. 0-4-0.

కుదురుగా కూర్చుండి పనిచేసేవారికి అంతఃపరిశుభ్రత చేకూరడానికి ఆండ్రూస్ లివర్‌సాల్ట్ అత్యవసరం. నిత్యం ఆండ్రూస్‌ను సేవిస్తే, మీరు అత్యుల్లాసంగా పనిచేయవచ్చు.

ఆండ్రూస్ లివర్‌సాల్ట్ ఇలా మీకు అంతఃపరిశుభ్రత చేకూర్చుతుంది. మొదట అది నోటిని శుభ్రపరుస్తుంది. పిదప జీర్ణకోశాన్ని శుభ్రపరిచి, యకృత్తును బలపరుస్తుంది. తుదకు శుభవిరేచనం కలిగిస్తుంది.

ఉత్సాహానికై చెంచాడు ఆండ్రూస్‌ను గ్లాసుడు నీళ్లలోకలిపి సేవించండి.

ఆండ్రూస్ ANDREWS LIVER SALT
అదర్శప్రాయమైన విరేచన సాధనం
K.127

కలరు కుంకుమ
నూతనమైన రకములు తయారు చేయబడును
మొత్తముగాను, చిల్లరగాను విక్రయించబడును
టి. గురుస్వామి శెట్టి
నెం. 144, ఆదియప్పనాయక్ వీధి --- జి. టి. మద్రాసు-1.



తగ్గింపుధరలు
యినుప పెట్టెలు - బీరువాలు వగైరా
సుదర్శన్ కంపెనీ
హెడ్డాఫీసు: హైదరాబాదు
బ్రాంచీలు: ఏలూరు రోడ్డు, విజయవాడ. గుంటూరు



షౌయిర్ ఆయిల్
నిపుణ వైద్య సమ్మతముగా ప్రసిద్ధ వనమూలికలు పరిశుద్ధ కొబ్బరినూనెలతో తయారైన పరిమళతైలము
అరుణకాంతి జగములకు వృద్ధి. అరుణజాసమి కురులకువృద్ధి కురులసౌందర్యమును పెంచును. అరుణజాసమి కురులను పెంచును
అరుణ ప్రాడక్ట్సు (తెనాలి) చీరాల.

నేషనల్ ఇండియన్

లైఫ్ ఇన్సురెన్సు కంపెనీ, లిమిటెడ్
కీ॥ శే॥ సర్ రాజేంద్రనాథ్ ముఖర్జీ. కె.సి.ఐ.ఇ., కె.సి.వి.ఓ., వారివల్ల స్థాపించినది.
ప్రోస్‌పెక్టస్, లేక ఏజన్సీ కావలెన, యీ దిగువ అడ్రస్సుకు వ్రాయుడు:
మేనేజరు,
9 లాల్‌బజారు, మర్కంటైల్ బిల్డింగ్స్, కలకత్తా.

బెజవాడ ఆఫీసు: బిసెంట్ రోడ్, బెజవాడ. మద్రాసు ఫీసు: 34, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు
టుటికొరిన్ ఆఫీసు: 233, గ్రేట్ కాటన్ రోడ్, టుటికొరిన్.
హైదరాబాదు ఆఫీసు: 1101, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్కన్)
మధుర ఆఫీసు: వెస్ట్ టవర్ వీధి, మధుర.
మెసర్సు ఇ. రామసన్ అండ్ కో., (1916) 326, పూనమల్లి హైరోడ్డు, పి. టి. మద్రాసు.



ఇండియా నౌకాదళ సేనాని వైస్ అడ్మిరల్ డబ్లియు. ఇ. పారీ ఇటీవల విశాఖపట్నం వచ్చినపుడు "సర్కార్" నౌకకు చెందిన నౌకాదళ సైనికులు వందనం సమర్పించినప్పటి చిత్రం

రష్యన్ నవల, కథానిక

సాహిత్య ప్రపంచంలో వాటి స్థానం

శ్రీ — "నండూరి బాబు"

సంస్కృత సాహిత్యంలో ఛందోబద్ధమయిన కావ్యానికి ఎంతటి స్థానముందో రష్యన్ సాహిత్యంలో నవలకు, కథానికకు అంతటి స్థానం కలదు. సాహితీ లోకంలో రష్యన్ సాహిత్యం ప్రముఖస్థానాన్ని వహిస్తున్నది. దీనికి కారణం ముఖ్యంగా రష్యనులు సాహితీ లోకంలో కాలిడిన తర్వాత రచించిన ఉత్తమ రచనలే.

ప్రాచీన రష్యన్ నవల, రష్యన్‌ల సాహిత్య చరిత్రలో ఒక ప్రత్యేకాధ్యాయాన్ని తియగ వేస్తుంది. రష్యన్ నవలలు రెండు విధాలు. ప్రాచీన పద్ధతి అనుకరణ మొదటిది. అర్వాచీన పద్ధతి అనుకరణ రెండవది. ప్రాచీన రష్యన్ నవలా రచయిత మానవ జీవితాన్ని వివిధ దృక్పథాలతో చూస్తూ ఉండేవాడు. కాని, రష్యాలో నవయుగారంభమైన తర్వాత అప్పటి జీవిత పరిస్థితులు మార్పు చెందినవి. ఇప్పుడు రష్యన్ రచయిత జీవితంలో మరొక దృక్పథాన్ని అవలంబిస్తున్నాడు, అదే దృక్పథంతో ఇప్పుడు తన రచనకు కథావస్తువును సేకరించుకుంటున్నాడు. అంతే పాత పద్ధతికి స్వస్తివాచకంచెప్పి కొత్త పద్ధతిని అనుసరిస్తున్నా డన్నమాట.

గణుతికెక్కిన రష్యన్ నవలల్లో "కరంజిన్స్ పూర్ లిజా" మొదటిది. ఇది లక్ష్మీ సంపన్నుడైన శ్రీయునిచే మోసగింపబడిన ఒక రైతుబిడ్డకు సంబంధించిన గాథ. ఇది చదువుతూంటే హృదయం ద్రవిస్తుంది. థామస్ హార్డింజ్ రచించిన విఖ్యాత నవల "ది మేయర్ ఆఫ్ కాస్టర్‌బ్రిడ్జ్" స్ఫురణకు తెచ్చే సన్నివేశమేదో ఇందులో ఉంది.

పుష్కిన్ వ్రాసిన "ఓన్‌గిన్"లో ఒక విచిత్రమైన ప్రేమకలాపం వివరిస్తుంది. అది ఒక ప్రత్యేక తరగతికి చెందినట్లగుపడుతుంది. ఇది సుఖాంతమూ కాదు, విషాదాంతమూ కాదు.

ఓన్‌గిన్‌కు తన స్నేహితుడు లెన్‌స్కీ ద్వారా లేరిన్ కుటుంబంతో పరిచయం కలుగుతుంది. అక్కడ ఓల్గా అతనికి దబ్బు పెట్టబడి పెడుతూ వుంటాడు. అతని చిన్నచెల్లెలు తాతియానా ఓన్‌గిన్‌ను ప్రేమిస్తుంది. కాని, ఓన్‌గిన్ జవాబివ్వడు. అతను ఆగ్రహాన్ని ఆపుకోలేక ఓల్గాను పరిహసిస్తాడు. సరసం విరసమై ద్వంద్వయుద్ధంలోకి దిగుతుంది. లెన్‌స్కీ చంపబడతాడు. సంవత్సరాల తరబడి ఓన్‌గిన్ దేశద్రిమ్మరిగా తిరిగి, ఇంటికి చేరుకునే సరికి మళ్లీ తాతియానా కలుస్తుంది. కాని, ఇప్పుడామె వివాహిత. ఓన్‌గిన్‌కు ఆమెపై ప్రేమ జనిస్తుంది. కాని, తాతియానా అతని జాబులకు సమాధాన మివ్వదు. ఓన్‌గిన్ ఒకరోజు నిస్పృహచెంది. తాతియానా గదిలోకి ప్రవేశిస్తాడు. అక్కడ తను వ్రాసిన ఉత్తరం కనిపిస్తుంది. అందాలభరిణి తాతియానా ఇంకా తనను ప్రేమిస్తున్నట్లు వెల్లడిస్తుంది. కాని, భర్తపట్ల అచంచల విశ్వాసాన్ని విడవకూడదన్న దృఢ సంకల్పాన్ని కూడా ప్రకటిస్తుంది. ఓన్‌గిన్ ఆమెను త్యజించవలసి వస్తుంది. కాదంబరిలో పత్రలేఖవలె రచయిత అన్యాయంగా మనల్ని ఓన్‌గిన్‌పట్ల సానుభూతిని ప్రేరేపిస్తున్నప్పటికీ ఓన్‌గిన్‌ను మరచిపోయేటట్లు చేస్తాడు.

ఇతర విఖ్యాత రచయితలు గొగోల్, బెలిన్స్కీ, గెర్జెటన్, టర్గనీవ్, గోన్‌చారోవ్, పుసెన్‌స్కీ, న్యాకోవ్, స్నెడ్రిన్, ఇస్పెన్స్కీ మొదలైనవారు.

వీరంతా కూడా, వాస్తవిక యుగంలో జీవించారు. అవి ప్రయత్నించారు. ఈ నవలా రచయితలు తమ వాదాల కేంద్రమైన భూప్రపంచపు బంధాలను వేయి కళ్ళతోచూస్తూ, అత్యంత రమణీయమైన స్వర్గసీమలనుంచి ప్రసారితమయ్యే విద్యుచ్ఛక్తికి దాసోహమంటూ అంబరవీధిలో మిణుకు మిణుకు లాడే తారామండలంపైపు తమ దృష్టిని కేంద్రీకరించేవారు. టర్గనేవ్ నవీన భావనాతరంగాలలో మునిగి తేలినా, ఆయన ఆత్మమాత్రం ప్రాచీన రష్యన్ సంప్రదాయంలో సంచరిస్తూ ఉండేది. గోంచారోవ్ తలతిరుగుడులేని విజ్ఞాన రచయిత. తరువాయి దశాబ్దాలలో రష్యన్ నవల బ్రహ్మాండంగా విస్తరించుకొనిపోయింది.

వారల అనంతరం ఉద్భవించిన విఖ్యాత రచయితలు దోస్తొవిస్కీ, టాల్‌స్టాయి, వీరలయియూ కూడా రష్యన్ వాస్తవికత్వాన్ని కాపాడడానికి గొనిపోయారు. దోస్తొవిస్కీ దుర్భర నాగరిక జీవితపు చిక్కులను విడదీయాలని ఆతురతచెందారు. దానికి తెన్నూ లేని అతని కాన్య జీవితాన్ని శోధించి తెలుసుకున్నాడు. మానవుని సహజమైన జీవిత రహస్యాల్ని సేకరించాలని ఆయనసల్పిన ప్రయత్నాలు ప్రామాణికాలు కాకపోయినా, విఖ్యాత ఫ్రెంచి రచయిత మోపాసాయికే డిటగ్గే అతన్ని పిచ్చి ప్రపంచంలో నివసించే అపర షేక్‌స్పియర్ అని పేర్కొన్నాడు. ఆ ఫ్రెంచి రచయిత గోరంతలను కొండంతలుగా చేసినప్పటికీ, కొన్ని యథార్థ విషయాలు లెక్కపోలేదు. ఏది ఎలా ఐనా, దోస్తొవిస్కీ రచనలలో గంభీరమైన వేదాంతం అత్యంత విషాదకరమైన భావనాపరంపర లేకపోలేదు. ఆయన రచించిన నవలల్లో "క్రైం అండ్ పనిష్‌మెంట్" అనేది ఉత్తమమైనది.

ఈ నవలలో కథానాయకుడు రాస్కోలినికోవ్ దేవుణ్ణి పదవీచ్యుతిని చేసి బూజుపట్టిన నీతి నియమాలను తొలగించడానికి పూనుకుంటాడు. పాత నియమాలను తుడిచిపెట్టడానికి తనకు తగిన బలమున్నదని నిరూపించడానికై, నీచమైన ఒక తమలపాకు దుకాణపు స్త్రీని ఉద్దేశపూర్వకంగా ఖూనీ చేస్తాడు. ఉత్తర క్షణంలో అతనిలో ఇమిడివున్న రెండవ వ్యక్తిత్వం బలంగా పైకి ఉబికి, అతనిచేత చేసిన నేరాన్ని ఒప్పిస్తుంది. అప్పటికీకూడా అతడు నేరం చేశానన్న సంగతి గుర్తించకుండా, అధికారులదగ్గర తన ఘనకార్యాన్ని వర్ణిస్తుంటాడు. ఏది ఎలాగైనా అతనికి వ్యతిరేకంగామాత్రం సాక్ష్యం లభించదు.

దోస్తొవిస్కీ వ్రాసిన రెండవ ముఖ్యమైన నవల "ఇడియట్" ఈ కథ కూడా దోస్యంగానే ఉంటుంది. అతను వ్రాసిన మరొక నవలం "డ్రీం ఆఫ్ ది క్వీర్ ఫెలో" బాగా ప్రచారంలోకి రాలేదు. అందులో కథ నాయకుడు ఎంత వింతగా ఉంటాడో కథ కూడా అంత వింతగానే ఉంటుంది. ఒక వింతమనిషి ఆత్మహత్య చేసుకుంటే, బ్రహ్మానందభరితమైన తారామండలంలో ఒక తారగా మారిపోవచ్చునని కలలుకంటూఉంటాడు. ఈ కొత్త వ్యక్తి ఒక చీడపురుగులాగా భూతల స్వర్గాన్ని క్రమంగా అపవిత్రం చేస్తాడు. అపవిత్రమైన కార్యాన్ని చేస్తున్నానని గుర్తించేసరికి, అతను విశ్వేషపోతాడు. తడకు తాను తెలుసుకున్న విషయాన్ని ప్రబోధించడానికి ఉపక్రమిస్తాడు. ఈ నగ్నసత్యాన్ని దోస్తొవిస్కీ కూడా వాపభీతిగాని, వివాదంగాని, బాధగాని లేకుండా ప్రజలకు అందజేయాలని ఆశిస్తాడు. అది ఎంత బాధాకరమైన విషయాలైనప్పటికీ, మానవజాతి మాత్రం పరిపక్వం కాలేదు.

మరొక ప్రముఖ నవలారచయిత టాల్‌స్టాయ్, రష్యన్ రచయితల్లో బ్రహ్మాండమైన విఖ్యాతిని గడించుకున్నాడు. మనదేశంలో అతని రచనలు చాలాభాగం వివిధ భాషాల్లోకి తర్జుమాచేయబడినవి. భారతీయులు రష్యన్ రచయితల్లో మహాత్మ టాల్‌స్టాయ్‌నే ఎక్కువగా మెచ్చుకుంటారు. కారణం అతని భావనా పరంపరల్లో కొన్ని ప్రాచ్య ఖండపుపోకడలు కన్పిస్తుండడమే. విఖ్యాత హిందీ రచయిత ప్రేమచంద్‌వలె, టాల్‌స్టాయ్‌కూడా సాహిత్య, కళావేత్త, తన రచనలకు చదివే ప్రజలకు ఒక సందేశాన్ని అందించి, పవిత్రమైన తన విధ్యుక్తధర్మాన్ని నిర్వహించవలసి ఉంటుందని గాఢంగా విశ్వసిస్తాడు. టాల్‌స్టాయ్ జీవితంలో ఆనందాన్ని ఆరాధిస్తాడు. జీవితపు అర్థాన్ని గ్రహించాలని ప్రయత్నిస్తాడు. జీవితంలో ఏర్పడే సంఘర్షణల ద్వారా ప్రజా సామాన్యాన్ని ఉద్బుద్ధిని తేవాలన్నదే అతని స్వాభావికలక్షణం.

మానవజాతిని తిరిగి నాగరిక యుగానికి ముందున్న "యుతోపియన్ స్వర్ణయుగంలో"కి గొంపోవాలని ఆశించాడు. ఆ యుగంలో మానవునకుమానవునకు మధ్య ఏ భేదమైనభేదంగాని, సంఘర్షణగాని వుండేదికాదు. కాని ఆదిమ వ్యవసాయ పద్ధతి మాత్రం అమలులోవుండేది. అదే విశ్వమానవ ప్రేమ యనిఆయనసంబోధించేవాడు. "సంఘశ్రేయస్సు స్వార్థంలేని త్యాగం" అన్నదే ఆయన శుభసందేశం. ఆయన రచించిన గ్రంథాలలో "వార్ అండ్ పీస్" అన్నది. ఉత్కృష్టమైనది. ఈ నవలకు మె 1812 లో జరిగిన నెపోలియన్ దండయాత్రకు ముందున్న రష్యన్ జీవితాన్ని పూర్వరంగం కాని పాత్రలు మాత్రం ప్రతియుగానికి సమకాలీనంగా వుంటాయి.

అది ముఖ్యంగా ఒక సాంఘికగాథ. పియురీ, నతాషాలు ఎన్నడూకూడా సంకుచిత సంఘం నుంచి బయటపడి, సూర్యోదయం, సూర్యాస్తమయాలతో ఎగిరి పడుతూవుండే ప్రకాశవంతమైన ప్రపంచంలోకి ప్రవేశించలేదు. ఈ నవల్లో టాల్‌స్టాయ్ "ప్రజాఘోషయే" చరిత్రకారులకు ముఖ్యరచనా వస్తువుగా చేయాలని ప్రయత్నించాడు. గ్రంథకర్త మనస్సులో ఏర్పడిన సంఘర్షణకు ఈ నవల చక్కటి తార్కాణం.

చెకోవ్ కాలం పూర్తిగా రష్యా దేశీయ సమస్యలను స్పష్టంగా వ్యక్తమౌతుంది. అతని కథానికలను ఒక విచిత్రమైన విప్లవయోజన భావనా పరంపర వెంటాడుతూవుంటుంది. "ది టీచర్ ఆఫ్ లిటరేచర్" "వార్డ్ నంబర్ సిక్స్" "ది బ్లాక్ మాంక్" బ్యాధ్యాన్ని కలిగించేపేరాల పడుతూవుండే వస్తూకూడా వుంటాయి. కాని, అవి అంతా ఎవరికైతే నాశనవుతుందనే వేదాంతాన్ని ప్రేరేపిస్తాయి, గోర్కీ చెకోవ్‌ను 'వాస్తవికతను ఖూనీ చేస్తున్నావని' నిందించాడు.

ప్రపంచ ఖ్యాతిని గడించుకున్న మరొక నవలా రచయిత గోర్కీ. టాల్‌స్టాయ్ పిదప ఇండియాలో ఎక్కువ ఖ్యాతిని గడించుకున్న రష్యన్ రచయిత గోర్కీయే. జీవితంలో అతను పాఠశాలకు పోలేదు. ప్రపంచమే అతనికి పాఠశాల. రష్యన్ జీవితానుభవాన్ని ఆపగత మొనర్చుకున్న వారిలో గోర్కీ అగ్రగణ్యుడు. అతను చకోవ్ అభిప్రాయంతో ఎంతమాత్రం ఏకీభవించలేదు. కాగా ధైర్యంతో పనిచెయ్యాలని శంఖాన్ని పూరించాడు. మానవత్వంకల మానవులు, కుతుకంతోవున్న పెద్దమనుష్యుల కూటమినుంచి బైటపడిన ప్రజలు ఇవే అతని నవలలకు పాత్రలను సేకరించి పెట్టేవి. గోర్కీ కనుబొమ్మలు తరచు తిరస్కృతిని తెలియజేస్తూ వుంటాయి. "గోర్కీ" రచించిన "అమ్మ" రష్యన్ జీవిత సమస్యలకు ఒక చక్కని మార్గం చూపించినది. అతని తర్వాత కొత్త ఆదర్శాలను ఉద్దేశాలను తీర్చిదిద్ది పెటాడు గోర్కీ. ఆయన రచించిన "ట్వెంటీసిక్స్ మెన్ అండ్ గర్ల్" ఇన్ ది పర్సన్" అనే గ్రంథాలు, తర్వాతతరాలవారికి ఆతనికథానాయకుడుగా చేసినవి. అతను చివరకు వ్రాసిన "ది ఆర్టమనీ బిజినెస్" అనే నవల అతని ఆదర్శాల భావాల స్వాభావికతపై ఒక ముద్ర వేసింది. గోర్కీ నవ్యరష్యా కవాటంలో నిలుచున్నాడు. అందువల్ల అతను వెనుకకు తిరిగి గతాన్ని తొంగిచూచి భవిష్యత్తును కూడా తిలకించ గలిగాడు.

ఈ నవలా రచయితల్లో గోర్కీ కడపటివాడు. అతనితో రష్యన్ నవలాచరిత్రలో ప్రాచీన నవలారచన అంతమొందింది. కొత్త పంథా ఏర్పడింది.

సాహిత్యగోష్ఠి

చిన్న కథ - దాని స్వరూపం, లక్ష్యం

శ్రీ — కనకమేడల వెంకటేశ్వర్లు

సాహిత్య ప్రపంచంలో నేడు కథానిక విశిష్టస్థానాన్ని ఆక్రమిస్తున్నది. ఇప్పుడు వెలువడుతున్న ప్రతిపత్రికలోను కథానికలు పడకగుడుతున్నాయి. ప్రత్యేకం కథలకోసం వెలువడే పత్రికలు కూడా కొన్ని ఉన్నాయి.

కథానికలు ప్రపంచంలోని అన్నిభాషలలోను అధికంగా వ్యాపించిపోయాయి. ఆర్థిక సమస్యలు అధికమైపోయిన ఈ రోజుల్లో మానవుని దృష్టి సాహిత్యాన్నివదలి ధనార్జన మీదికి పోతున్నది. ప్రతివానికి డబ్బు సంపాదించాలనే ఆతురత పెరిగిపోతున్నది. అందుకోసం అహోరాత్రాలు కృషిచేస్తున్నారు. ఇతర విషయాలలో జోక్యం కలిగించుకోడానికి అతని కొక్క నిమిషం కూడా తీరుబడి ఉండదు. అందువల్లనే పెద్దపెద్ద గ్రంథాలను చదివేవారు నేడువాలతక్కువ. కాలంతోపాటు ప్రపంచంకూడా ఈ విధంగా మారిపోతుంటే వాటి ననుసరించి సాహిత్యంకూడా మారుతున్నది. మహాకావ్యాలు చదవడానికి అవకాశం లేకపోబట్టే ఖండకావ్యాలవతరించాయి. నాటకాలకు బదులు ఏకాంకనాటికలు వస్తున్నాయి. అదేవిధంగా పెద్ద కథలకు బదులు చిన్న కథలుకూడా ప్రచారంలోకి వస్తున్నాయి. ఈ చిన్న కథలతో ప్రజాసేవ, సాహిత్యసేవ చేయగల అవకాశం రచయితలకు చాలా కలదు.

మనదేశంలో హిందీ, బెంగాలీ భాషలలో కథానికలు అభివృద్ధి చెందినట్లుగా మరేభాషలోను అభివృద్ధి చెందలేదు. హిందీలో ప్రేమచంద్, బెంగాలీలో శరత్‌చంద్ర ఛటర్జీ కథక చక్రవర్తులుగా ప్రసిద్ధిచెందారు. మన తెలుగుభాషలో శ్రీ కొడవటిగంటి, శ్రీ గోపీచంద్, శ్రీమునిమాణిక్యం మున్నగు కథా రచయితలు ఉన్నా వారికథలు ప్రజల కంత అందుబాటులో ఉన్నట్లు కనిపించవు. అందువల్ల పత్రికలు, రచయితలు కథానికలపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించవలసిన సమయమిది.

అతిప్రాచీన కాలంలోని కథలు మతానికి సంబంధించి ఉండేవి. వాటిద్వారా మతప్రచారం విరివిగా జరుగుతూ వుండేది. క్రమంగా ఉపదేశాలు, నీతులుగల కథలు పుట్టాయి. కాని నేటి కథానికలు అలాఉండవు, ఇవి ప్రజాజీవితాలను చిత్రించేవిగాను, మన సత్య రహస్యాలను బయల్పరచేవిగాను ఉంటున్నాయి.

శ్రీ ప్రేమచంద్ నేటికథలను గురించి క్రింది విధంగా నిర్వచించాడు. "చిన్నకథ మనజీవితానికి సన్నిహితమైంది. దానిలో అనేకరసాలకు, అనేకపాత్రలకు, అనేకసంఘటనలకు తావులేదు. ఇప్పుడది కేవల మొక్కప్రసంగంపలె మనోభావ గాన్ని సజీవంగా చిత్రిస్తున్నది. సత్యకథనందానిని ప్రభావోద్వేగ పూరితంగా చేస్తున్నది. ఇప్పుడు దానిలో వర్ణనాంశాలు తక్కువగా, జ్ఞానాన్నిచ్చే అంశాలు ఎక్కువ ఉంటున్నాయి. తాను చెప్పదలచిన విషయాలనుచాల తక్కువవాక్యాలలో చెప్పడం రచయిత ఉద్దేశం. అతను తనకథలోని పాత్రల మనోభావాలను వర్ణించక కేవలం వాటి వైపుదృష్టి మాత్రమే విసురుతున్నాడు."

కథానికలు ఎలావుండాలో ఆలోచిద్దాం. కథ వీలైనంత చిన్నదిగా ఉంటేమంచిది. పాఠకునికి విసుగు కలిగించదు ఎక్కువమంది, తక్కువసమయంలో చదవడానికి వీలుగా ఉంటుంది. తర్వాత కథ పాఠకుని ఆకర్షించేదిగా ఉండాలి. అందుకు కథపేరు, కథాప్రారంభం, కథాగమనం, భాష, కథావస్తువు కొంతవరకు దోహదం చేస్తాయి.

కథావస్తువు ఎలా ఉండాలి? రచయిత ప్రజలలో వ్యక్తి. ప్రజలలోనే పుట్టిపెరిగాడు. ప్రజలకోసమే వ్రాస్తున్నాడు. ప్రజల మేలునే కోరుతున్నాడు. రచయిత ప్రజలకు సన్నిహితుడుగా ఉన్నవాడే వారి జీవితాన్ని సక్రమంగా చిత్రించగలుగుతాడు. అలా మానవ జీవితాన్ని చిత్రించే కథానికలే ప్రస్తుతం కావాలి. మానవ జీవితం అంటే అతని బాహ్య విషయాలనే కాకుండా, అతని కష్టసుఖాలను, విచారానందాలను, అతని మనోభావాలను, ఆశలను, ఆశయాలను కూడా రచయిత చిత్రించాలి. ఈ విధముగా రచయిత సాధారణ మానవునిలో నిగూఢమైవున్న మన సత్య రహస్యాలను కూడా బయటపెట్టాలి.

ఇంకా నేటి సంఘం ఏ స్థితిలో ఉన్నదీ మనకు కనిపిస్తూనే ఉంది. సంఘంలో పతితులై ఉన్నవారిని గురించి వ్రాయడానికి రచయిత పూనుకోవాలి. సంఘ జీవితంలోని ఆర్థిక నైతిక పతనాలను గురించి సంఘంలో ప్రబలిపోయిన మోసాలను, అన్యాయాలను, అక్రమపద్ధతులను గురించి చిత్రించాలి. ఈ విధంగా సంఘం రచయితల కొక కథావస్తువౌతున్నది. సంఘ పరిశీలకులు మాత్రమే ఈ విషయాలను సక్రమంగా చిత్రించగలుగుతారు. వారే రచయితలుగా పేరు పొందగలుగుతారు.

యథార్థ చిత్రణ తేలికైనపని కానంటారు కొందరు, నిజమే. యథార్థాన్ని చిత్రించడం కష్టమే. దానిని సక్రమంగా ఆనందకరంగా చిత్రించడంలోనే ఉంటినేర్పు. ఇక యథార్థ విషయాల చిత్రణ అసంభావ్యమాయను కలిగించ వలసిన విషయంకాదు. మనం వ్రాసేది ఏ కొందరికోసమోకాదు. ఏ కొంతమందిని ఆనందపరచడానికోకాదు. అందరికోసం, ప్రతిఒక్కరికోసం. అందులో అమాయకపు ప్రజలు అధికం. కనుకవారి జీవితాల్లో ఉండే అమాయక ప్రేమలను, ఆశలను, తియ్యని స్వప్నాలను రచయిత వర్ణిస్తుంటే వారి కానందం కలగదా? వారు పడే కష్టాలను, దుఃఖాలను, సుఖాలను ఆనందాలను చిత్రిస్తుంటే మైమరచి చదివి వారు ఆనందించరా? వారు జీవితంలో నిత్యం జరుగుతూ ఉండే భౌతిక విషయాలను, వారు విహరించే స్థలాలను, వారి ఆచార వ్యవహారాలను, చదివి ఆనందించరా? రచయిత నటిసందించరా? ఈ విధంగా ప్రజాజీవితాలను చూపే కథలు ప్రజల కానందాన్ని కలిగించవా? ఇక వీటే సంఘాన్ని మార్చా, సాంఘిక విషయాలు యథార్థాలే ఐనా చదవడానికి కుతూహల జనకంగానే ఉంటాయి. ఆనందాన్ని కలిగిస్తుంటాయి.

ఇక రచన ఎలా వుండాలో ఆలోచిద్దాం. శైలి సులభంగాను, భాష వాడుకభాషగాను ఉండే ప్రతి వ్యక్తికి అర్థమయ్యేటట్టు వుండాలి. పదాలను, వాక్యాలను ఏర్పాటు వ్రాయడం సులభమైన విషయంకాదు. గ్రామీణుల కూడా కథ నచ్చిందేతుకోకలిగినప్పుడే రచయిత సఫలతపొందడం. కథలోని పాత్రలు ప్రజలే కావడంచేత సంభాషణ కూడా వారినిబట్టే ఉండాలి ఆ పాత్రలను చిత్రించడంలో స్వాభావికత మనకు కనిపించాలి. ఈ విధంగా రచయిత కథావస్తువును, పాత్రలను, కథలోని సంఘటనలను. అందుకు కావలసిన వాతావరణాన్ని సమగ్రంగా ఆలోచించుకుని కథ రచనకు పూనుకోవాలి. ఇవన్నీ ఉన్నా కథా ప్రారంభం సరిగా లేకపోతే ఆకర్షణీయంగా ఉండదు. కథను మొదలుపెట్టడంలోను, ముగించడంలోను, కథకు పేరు పెట్టడంలోను మనకు రచయిత నేర్పు కనిపిస్తుంది. ఇవన్నీ సరిగా ఉన్నప్పుడే కథ సాఫల్యం. రచయిత కృతార్థుడు కావడం, పాఠకులు ఆనందాన్ని అనుభవించడం.

4వ పేజి తరువాయి

అభినయం

నయానికే పూనుకుంటే ఒక పాఠం అప్పజెప్పినట్లే వుంటుంది. ఒకవేళ అవయవాల కదలికలను చూపించాడనుకోండి. చూపించడంలో వున్న భావాన్ని మరచి అభినయిస్తే అసహ్యంగా తయారై ఒక కసరతు కిందికి దిగుతుంది. అప్పుడు నటుడు రెండు విధాల అపహాస్యం పాలౌతాడు. తనునటించబోవు పాత్రను పూర్తిగా జీర్ణం చేసుకుని తదుపరి తానే ప్రేక్షకులోవున్న అవస్థను అన్వయింప చేసుకోవాలి. అందుకే ఎక్కువ కృషి చేయాలి. ఇందుకు ఎంతో సంస్కారం, విజ్ఞానం కావాలి.

రసాలకు తగిన రంగులు

మానవ జీవితంలో సుఖదుఃఖాలకు సాను భూతివుంటేగాని, ఒక భావం పుట్టదు. పూర్వంఆలంకారికులు తొమ్మిది రసాలను నిర్వచించారు. అవి అద్భుత, హాస్య, శృంగార, వీర, రౌద్ర, కరుణ, భయానక, బీభత్స, శాంతరసాలు. ఈ రసాలకు తగినట్లే వేషధారణ వుండాలి. ఈ సూచించిన రసాలకు రసం సన్నివేశానికి చిహ్నాలుగా రంగులు ఏర్పాటైనవి. శృంగారానికి గులాబి, గులాబి ఎంత శృంగారంగా శోభగావుంటుందో దానికి తగినట్లే ఇక, వీర, రౌద్ర, బీభత్స రసాలకు ఎరుపు రంగాయ. మనం రక్తాన్ని చూచినప్పుడు ఎంతగానో భీభత్సం. అట్లాగే శోకానికి, భయానికి, నలుపు, ఇక కరుణ శాంత రసాలకు తెలుపు. స్వచ్ఛం, ఏమీకల్మషం లేనట్లు విశాలవంతంగావుంటుంది. ఇట్లా రసాలకు తగినట్లు రంగులను సృష్టించారు. రంగంమీద ఈ రసాలకు తగిన రంగులతో తెరలు ఏర్పాటుచేసి, పైన వివరించిన అభినయ విశేషాలను దృష్టిలో పెట్టుకుని ప్రదర్శనకు పూనుకుంటె మన నాటకరంగం, మన నటులు, బాగుపడటానికి ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ నెల 20 వ తేదీన కరాచీలో ఉరుదు డిగ్రీ కాలేజీ అంజుమన్ తరక్కీ-ఉరుదువారు ప్రారంభిస్తారు. ఈ కాలేజీలో అన్ని విషయాలు ఉరుదూలో బోధిస్తారు. ఇది సింధ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వుంటుంది.



నేపాలుకు వెళ్ళిన భారతీయ సుహృద్భావ రాయబారవర్గానికి నేపాల్ మహారాజా స్వాగతమిచ్చినప్పటి చిత్రం. నిలుచున్నది నేపాల్‌లో ఇండియా రాయబారి సర్ సి. పి. యన్. సింగ్, ఆయన ఎడమవైపున మహారాజా, ఆయన సోదరుడు కలరు



అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆర్గనైజర్ శ్రీ ఎస్. వి. ఈనాందార్ అవనిగడ్డ కాంగ్రెస్ సేవాదళ్ కేంద్ర శిక్షణశిబిరం సందర్శించినప్పటి చిత్రం ఎడమనుంచి నాల్గవవారు శ్రీ ఈనాందార్



విజయవాడలో నిర్మింపబడుతున్న ఆంధ్రరాష్ట్ర బీద రజక విద్యార్థి వసతిగృహానికి శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారు గత వారంలో శంకుస్థాపనచేసినప్పటి చిత్రం. వసతిగృహం సంస్థాపకులు శ్రీ సుంకటి దుర్గారావుకూడా చిత్రంలో కలరు

Ford

63%

దక్షిణ ఇండియాలో పనిచేయు లారీలు బస్సుల లెక్కెమొత్తగా 100 టికి 63 చొప్పున

Ford

బండ్లు పనిచేయు చున్నవి

*బెంగళూరుసిటీలోను, సేలంస్టేషను లోను పనిచేయు (Ford) బండ్లు పైసంఖ్యలో చేర్చలేదు.

జార్జి ఓక్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మద్రాసు

బ్రాంచీలు: బెంగుళూరు - బెజవాడ - కోయంబత్తూరు - మదురై ఉదకమండలం

సబ్ డీలర్లు: * కాలికట్, తలచ్చేరి: సి. సి. ఆటోమొబైల్స్ లిమిటెడ్ * గుంటూరు: బెజవాడ మోటార్ స్టోర్స్ * మంగుళూరు, మెర్కారా: పి. వి. సాయ్ అండ్ కో * నెల్లూరు: డి. ఎస్. ఆటోమొబైల్స్ * త్రివేండ్రం, కొట్టాయం, తిరుచూర్: ఆర్. ఎస్. ఎ. రామకృష్ణ చెట్టియార్ * తిరునెల్వేలి: అరసన్ అండ్ కో, * తిరుచినాపల్లి, కుంబకోణం, పుదుక్కోట: బొరి అండ్ డార్జీ.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:—విజయవాడ

బ్రాంచీలు:—గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.

సీజన్ డిపాజిట్లు

మూడు మాసములనుంచి ఆరు మాసములవరకు సీజన్ డిపాజిట్లు వందరూపాయలకుపైన అంగీకరించబడును.

సం॥ నూటికి రు. 4-0-0 చొప్పున వడ్డీ యివ్వబడును.

సదరు డిపాజిట్లు 31-10-1949 తారీఖు దాటకుండా యుండవలెను.

రు. 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేటులు యివ్వబడును.

యం. సూర్యనారాయణ, మేనేజింగు డైరెక్టరు.

ఇండియా గవర్నమెంటు

డిస్పోజల్స్

1. రెండు టానాక్ టగ్స్ } బొంబాయిలో షిప్‌హూర్, కారెజ్ సాండ్స్
2. ఒక స్టీమర్, పి. యస్. సావిత్రి } దగ్గర వున్నవి.
3. ఒక బూసా టగ్ - బొంబాయి కొలాబాలో సామాన్ డాక్‌లో వున్నది.
4. లాండింగ్ క్రాఫ్ట్ పెరసనల్ "చెంకరా" కొచ్చిన్ నేవల్ బేస్, కొచ్చిన్‌లో నేవల్ ఆఫీసర్-ఇన్-ఛార్జి దగ్గర వున్నది.
5. రెండు రాంగర్ బోట్లు నెం. 10, సి. ఒ. డి. జబ్బల్‌పూర్‌లో వున్నవి.
6. 10", 12" డిక్స్ాన్ ఆల్ మెటల్ ఫ్లెక్సిబుల్ మెరైన్ హోస్, మద్రాసులో మెసర్స్ బర్మా షెల్ ఆయిల్ స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా దగ్గర వున్నవి
7. 10" డిక్స్ాన్ ఆల్ మెటల్ ఫ్లెక్సిబుల్ మెరైన్ హోస్, కలకత్తాలో మెసర్స్ బర్మాషెల్ ఆయిల్ స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా దగ్గర వున్నది.

6, 7 నెంబర్లలో పేర్కొనబడ్డ (మెటల్ ఫ్లెక్సిబుల్ మెరైన్ హోస్)

టెండరు ఎసమితి చెయ్యడానికి ఈ ఆఫీసు సిఫారసు చెయ్యడానికి అవకాశం కలదు.

టెండర్లన్నీ నిర్ణీతమైన ఫారాలలో దాఖలు చెయ్యాలి. ఈ ఫారాలను ప్రతి ఒకటి రు. 1 లు నగదుగాకాని, మనియార్డరుద్వారాకాని చెల్లించి న్యూఢిల్లీ, బొంబాయి, కలకత్తా, కాన్పూరు, మద్రాసు లలోవున్న డిస్పోజల్స్ ఆఫీసులనుంచి పొందవచ్చును. పైన పేర్కొన్న వాటన్నింటి కొలతలు, టెండరు షరతులు, అమ్మకం షరతులు, వాటిని పరిశీలించడానికి ఎక్కిట్ వగైరా వివరాలన్నీ ఈ టెండర్ ఫారంతో సరఫరా చేయబడతగలవు.

ఇందుకు సంబంధించిన టెండర్లు అన్నింటిని డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్స్, మిసిలేనియస్ మెటల్ అండ్ హార్డ్‌వేర్ డైరెక్టరేట్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ అనే చిరునామాకు 18-7-1949 తేదీనాటికి చేరేలాగున పంపించాలి.

జారీచేసినది

డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్స్, న్యూఢిల్లీ

శ్రీ అరవిందుని పూర్ణయోగం

మానవాభ్యున్నతికి మహోత్తమ సాధనం

భారతీయ యోగులలో శ్రీ అరవిందుడు లోకోత్తరుడు. ప్రాచ్యపశ్చిమ ఖండాలు నేడు వానికి నివాళు లెత్తుతున్నవి.

సత్యాన్ని అవగాహన చేసికొనడంలో, సత్య స్వరూపాన్ని వివరించడంలో అరవిందుని దొక విశిష్టమైన ప్రతిభ. ఆత్మ సాక్షాత్కారం కావించుకొన్నవారిలో నేమి, ప్రజ్ఞాధురీణులలో నేమి అతడు అసాధారణుడు.

తన అనుభూతు లన్నింటినీ అరవిందుడు కవనంలో గానం చేశాడు. తత్వరచనల రూపంలో వెలువరించాడు. అతడు కవి శిరోమణి, తత్త్వవేత్త, రాజనీతిజ్ఞుడు, ప్రవక్తకూడా.

మానవుడు తన పరిణామదశలో మనస్సు నుంచి (మైండ్) అతిమనస్సును(సూపర్ మైండ్) సమీపిస్తున్నట్లు అరవిందుడు కనుగొన్నాడు. ఆత్మ సంస్కారాన్ని కలిగించడంద్వారా మానవాభ్యున్నతిని సాధించాలని అతని స్థిరసంకల్పం.

రెండు భీకరసంగ్రామాల ధాటికి అతలాకుతలమై ప్రపంచం నేడు విరాళతో, నిస్పృహతో కుమిలిపోతున్నది. శాస్త్రజ్ఞాన వికాసం, యంత్రాభివృద్ధి నేడు అపూర్వరీతిని మానవునికి సాహాయ్యం చేస్తున్నప్పటికీ శాంతి సౌఖ్యాలకు లోకం దూరమైపోయింది.

దీనికి అరవిందుడు తెలిపే నివారణోపాయ మొక్కటే—మానవునిలో దివ్యచేతనను అవతరింపజెయ్యడంద్వారా మానవ ప్రకృతిని పరిణతి చెందించడం ద్వారా లోకకళ్యాణం కలుగుతుందని వాని దృఢ విశ్వాసం. ఆ పరమ లక్ష్యసాధనకు పుష్టిమైనదే అతని "పూర్ణయోగం."

శాస్త్ర విజ్ఞానంతో సాధింపబడిన క్రియా సిద్ధులతో సంతృప్తంకాక, నేటికి సంశయిష్టమైవున్న లోకానికి భారతభూమి సందేశాన్ని కొంగ్రొత్త వ్యాఖ్యానంతో వినిపిస్తున్న ఋషిపుంగవుడు— శ్రీ అరవిందుడు. మానవకోటికి ఆ చంద్ర తారార్కం భారతవని చాటి చెప్పగల సనాతన దివ్య సందేశ మది.

(జబ్బల్‌పూర్‌లో, రోటరీ క్లబ్‌లో ప్రసిద్ధ తత్త్వవేత్త శ్రీ వి. ఆర్. పేన్ ఈ నెల 16 వ తేదీన చేసిన ప్రసంగ సారాంశం.)

ఒరిస్సా రాష్ట్ర పురోభివృద్ధి ప్రణాళికలను గురించి ఇండియా ప్రభుత్వంతో చర్చలు జరిపే నిమిత్తమై ప్రధాని హరికృష్ణమెహతాబ్ శనివారం నాడు ఢిల్లీ వెళ్ళారు.

చైనా చిత్రాలు

[వ్యాసం 3 వ పేజీలో]

"దేవదారు వృక్షచ్ఛాయలో—" చిత్రకారుడు షేన్ చౌ (క్రీ. శ. 1427-1509) చిత్రలేఖనం ఇతడు నమిలి ఉమిసిన ఉచ్ఛిష్టం. రామణీయకాన్ని చిత్రించడంలో ఈతడిది అందెవేసిన చెయ్యి

పరిణయ మహోత్సవం

మద్రాసు, జూన్ 17—

మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ శ్రీ సి. నరసింహంగారు తన కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి లక్ష్మీదేవిని శ్రీ సి. రామచంద్రనాయుడు (స్వర్గీయ శ్రీ వెంకట్రామా నాయుడుగారి కుమారుడు, చిత్తూరుజిల్లా) గారి కిచ్చి చెట్‌పట్ లోని స్వగృహంలో నేడు వివాహంచేశారు. ప్రముఖులనేకులు వధూవరులను ఆశీర్వదిస్తూ కానుకలు, సందేశాలు పంపారు.

నాలుగేళ్ళు "భామాకలాపం"

సైన్యంనుంచి పారిపోయిన అమెరికన్ ఆడిన కపటనాటకం

నాలుగు సంవత్సరాలపాటు బ్రిటన్ కన్నుకప్పి, చౌ చౌ నాటక ప్రదర్శనాలలో తాంగా నటించిన ప్రైవేట్ డెల్బర్ట్‌యూజీన్ హిల్‌కు విన్నర్గాతి మిలిటరీ కోర్టులో రెండు సంవత్సరాల కఠినశిక్ష విధించారు.

యూజీన్‌హిల్ వయస్సు 35 సంవత్సరాలు. బొద్దుగా వుంటాడు. సుస్ఫురద్రూపి. బ్రిటన్‌లోని అమెరికన్ సైన్యంనుంచి పారిపోయిన వాడు.

యూజీన్ తన రహస్యాన్ని ముగ్గురు స్త్రీలకు బహిరంగపరచిన తెలివితక్కువపనికి చిక్కులో పడ్డాడు.

ఇతడు స్త్రీవేషంలోవున్న పురుషుడనే సంగతి ఓంప్రథమంగా తెలిసిన వనిత ఇతడి గుట్టును బయటపెట్టకుండా దాచింది.

రెండవవనిత మిస్సెస్ బెట్టీ ఆర్డోనియా (ఇస్లింగన్ నివాసి) ఇతడిని అనుమానంగాగోతిలో దింపింది. ఇతడు ఈమెతో వున్నప్పుడే వుండి, న్యూకాసిల్-అన్-టైన్‌లో మరొక స్త్రీని ప్రేమించడం ఆమె కనిపెట్టి, తిన్నగా పోలీసు స్టేషనుకు వెళ్ళి ఇతడిగుట్టు బయటపెట్టింది.

పోలీసువారితో ఆర్డోనియా క్రింది విధంగా చెప్పింది.

"నేను హిల్‌ను 1948 లో కలుసుకున్నాను. అతడు స్త్రీ అనే భావించి మిస్సెస్ ఎన్నపుస్ అనే ఆమెతో అతడికి ఇస్లింగ్టన్‌లోని పార్క్‌ఫీల్డ్‌లో బస ఏర్పాటు చేశాను."

"ఆతరువాత అతడి రహస్యం నాకు తెలిసింది, అందుచేత అతడు నన్ను దగాచెయ్యకుండా వున్నంతకాలం రహస్యాన్ని దాస్తానని వాగ్దానమిచ్చాను, ఎందుకంటే, అతడిని ప్రేమించాను. కాని, అతడి మనస్సు ఇంకొకామెపై పడింది."

బెట్టీ ఆర్డోనియా పైవిషయాలను బహిరంగపరచిన కొలది గంటలలో ఒక న్యూకాసిల్ డిటెక్టివ్ వెళ్ళి "అమెరికన్ గారడీ విద్యా విదుషీమణి డోనా డెల్బర్ట్" ను అరెస్టుచేశాడు. యూజీన్ హిల్ ఈ పేరుతో వ్యవహరిస్తున్నాడు. పన్నెండు నెలలక్రిందట ఇదే డిటెక్టివ్ స్త్రీ వేషంలో వున్న హిల్ ప్రదర్శనాల్ని చూచి హర్షధ్వానాలు చేసిన ప్రేక్షకుడు.

లాంక్‌షైర్ బర్డన్‌వుడ్‌లో విన్న రాత్రితో 'డోనా' భామా కలాపానికి తెరపడింది. అమెరికన్ వైమానిక దళానికి చెందిన మిలిటరీ కోర్టువారు హిల్ దుష్ప్రవర్తన కలవాడనే ఆరోపణపై శిక్షవిధించి, రెండు సంవత్సరాలు నిర్బంధంలో వుండాలనికూడా తీర్పు చెప్పారు.

అయితే, శిక్షకు హిల్ నవురు చెదురులేకుండా వున్నాడు. కోర్టువారు ఇతడిని "నటకావతంసుడు" అన్నారు.

తీర్పు చెప్పబడిన కొలది నిమిషాలకే కోర్టు బయట ఇతడు నాతో యిలా అన్నాడు:

"స్త్రీ వేషంలో నాలుగు సంవత్సరాలు—అనే పుస్తకాన్ని రచించా లనుకుంటున్నాను. అందుకిప్పుడు బోలెడు వ్యవధి లభించింది.

"నేను 1945 వేసవిలో స్త్రీవేషంతో వ్యవహరిస్తున్నప్పటినుంచి ప్రతివారు నన్ను అతివాలా స్త్రీ ననుకున్నారు, నాటక ప్రదర్శనాలు మున్నగువాటిలో వారానికి 30 పౌనులనుంచి 50 పౌనుల వరకు సంపాదించేవాడిని. వీటిలో ఎక్కువ సంపాదనలో నేను రెండవవాణ్ణి.

"1947 లో చలికాలం అతి దారుణంగా వున్నప్పుడు ప్రదర్శనాలకు ఆటంకం వచ్చింది. అప్పుడు లండన్ ట్రురీలేన్‌లోని లాంబర్ట్ అండ్ బట్లర్స్ ఫ్యాక్టరీలో కార్మికురాలుగా డబ్బాలలో పొగాకు దట్టించడం పని చేశాను.

"ఫ్యాక్టరీలో నాకు ముఖ్య స్నేహితురాలు గ్లాడీస్ అనే యువతి. నేను పురుషుడ ననేసంగతి ఆమెకు తెలియదు. నేను అరెస్టు చెయ్యబడ్డ పిదప ఆమె నాకొక లేఖలో నా సంగతివిని నమ్మలేక పోయిందనీ, స్త్రీ వేషాన్ని అతి చాకచక్యంగా నిర్వహించాననీ వ్రాసింది."

"ముఖానికి పౌడరు కొట్టుకోవడానికి, రంగు పులుముకోవడానికి ప్రతిరోజు ఉదయం అతి జాగ్రత్తగా గడ్డం గీయకొనేవాణ్ణి.

"నేను ధరించిన గౌనులను, ఇతర దుస్తులను స్త్రీలషాపులలోనే కొనేవాణ్ణి. షాపులలోనివారికి నన్నుగురించి ఎన్నడు అనుమానమైనా కలగలేదు.

"నాటకాలలో గ్రీన్‌రూమ్‌ను జాగ్రత్తగా వుంచుకొని దుస్తులు మార్చుకొనేవాణ్ణి.

"అనేకమంది యువకులు నాతో శృంగారానికి తయారై, సినీమాలకు, హోటళ్ళకు వెడదామనేవారు. అందరిని తప్పించేవాణ్ణి. వాళ్ళతో తిరిగేవాణ్ణికాదు.

"స్త్రీలతో మామూలుగా స్నేహంతో మెలగ లనుకునేవాణ్ణి. నాతో పరిచయమైన ముగురి స్త్రీలకు నా గుట్టు తెలిసిపోయింది.

"వారిలో ఒకామె నామీద అసూయకొలదీ పోలీసువారి కప్పగించింది."

అరెస్టు

యూజీన్‌హిల్ "డోనా" అనే పేరుతో చివరిసారి స్టేజిమీద డెట్ షెడ్‌లో "ది రొంపిప్" (అరెస్టు) అనే నాటకంలో కనిపించాడు.

మిలిటరీకోర్టులో యూజీన్‌హిల్ 2000 పదాలుగల ప్రకటనచేస్తూ, సైనికులకు వినోద కాలక్షేపానికై తను యిచ్చిన ప్రదర్శనాలలో తన కర్తవ్యతం కలిగించిన సంఘటన, 1944 లో మేరీ రాణి సమక్షంలో జరిగిన ప్రదర్శన అన్నాడు.

"ప్రదర్శన పిమ్మట నన్ను మేరీరాణికి పరిచయం చేశారు. నటీనటు లందరిలోను నేనొక్కణ్ణే ఆమెకు పరిచయం చెయ్యడం నా భాగ్యం, ఓటంగా నాకు అమిత గౌరవం.

"సైనికులకు వినోదకాలక్షేపంచేసే పనినుంచి నన్ను తొలగించి, బసలు తుడవడం మొదలైన పనులకు నన్ను నియోగించడం చేత సైన్యంనుంచి పారిపోయాను.

"యుద్ధం ముగియగానే నా యూనిఫారండుస్తులను, ఇతర సామగ్రిని మూటకట్టి వారింగ్టన్‌లో ఒక స్నేహితుడింట దాచాను.

"తరువాత బ్రిటన్‌లో స్త్రీ వేషంతో వుండి నాటకాలలో పాల్గొనాలని ప్రయత్నించాను. కాని, అంతగా ఫలితం కలగలేదు. పిమ్మట, తిరిగి వారింగ్టన్ చేరుకొని పురుషవేషం ధరించాను.

"కాని, కొలది కాలం తరువాతనే తిరిగి స్త్రీ స్వరూపంలో లండన్‌కు తిరిగివచ్చాను. విగ్ పెట్టుకుంటే తెలిసిపోవచ్చునని, భుజాలవరకు జుట్టు పెంచాను.

ఇతడిని అరెస్టుచేసిన ఇన్‌స్పెక్టర్ జాన్‌హాల్ కోర్టు విచారణలో ఇతడిని స్త్రీ అని పిలవాలో, పురుషుడని పిలవాలో తెలియక మాటలు తడబడుతూ ఒకసారి " అతడు " అని మరొకసారి "ఆమె" అనీ అంటూ వచ్చారు.

సాక్ష్యంలో క్రిందివిధంగా అన్నాడు:

"నేను అరెస్టు చెయ్యడానికి వెళ్ళినప్పుడు డోనా డెల్బర్ట్ (మారుపేరు) గోధుమ వర్ణం గౌను ధరించివుంది. ఆమె ముఖానికి కోటావేసుకొని, పెదిమెలకు, గోళ్ళకు ఎర్ర రంగు వేసుకుంది.

"ఆమెయింటిలో పురుషుల దుస్తులకు సంబంధించిన ఒక్క పీలికయినా కనిపించలేదు. అతడి గదిలో అన్నీ స్త్రీల దుస్తులు, స్త్రీల సంచులు మాత్రం కనిపించాయి."

యూజీన్ హిల్ నటనా చాతుర్యాన్ని చూపుతూ పత్రికలు ప్రకటించిన ఫోటోలను, ప్రశంసలను అతడు అట్టే పెట్టిన ఒక పుస్తకాన్ని ఎక్జిబిట్‌గా కోర్టువారిముందు పెట్టాడు.

వీటిలో ఒకదానిలో క్రిందివిధంగా వుంది:

"బ్రిటిష్ టాంకుదళానికి చెందిన ఒక సార్జెంటు భార్య. ఈమె అమెరికాలో జన్మించింది."

కోర్టువరకుకూడా యూజీన్‌హిల్‌ను స్త్రీ మూర్తిగానే అనుకున్నారు. న్యూ కాసిల్‌నుంచి బర్డన్ వుడ్‌కు వస్తుండగా దారిలో ఒక హోటలువద్ద

ఇతడిని తీసుకువస్తున్న డిటెక్టివ్‌లతో హోటలువాడు "ఈమె మీతో వచ్చినదేనా?" అని అన్నాడు.

అప్పుడుకూడా "డోనా" స్త్రీ దుస్తులతోనే వుంది. కాని, గడ్డంమాత్రం రెండురోజులు పెరిగింది. నిన్నరాత్రి కోర్టునుంచి వెడుతూ యూజీన్‌హిల్ "తిరిగివస్తా లెండి" అన్నాడు.

"ఉగ్రమూర్తి"—శ్రీ వి. రామకృష్ణగారు తీసిన ఫోటో

రష్యాలో యూదుల, ముస్లింల హింస:

మిత్రరాజ్యసమితి ఉపసంఘ సభలో ఇండియా ప్రతినిధి మసానీ ఆరోపణ

లేక్‌సక్సెస్, జూన్ 17—

జాతి విద్వేషంతో యూదీయులపైన, ముస్లిములపైన తాను కఠిన చర్యలు తీసుకొంటున్నట్లు జరిగినఆరోపణ నిరాధారమైనదని జాతి విభేద నివారణకు, మైనారిటీల రక్షణకు మిత్రరాజ్యసమితి నియమించిన ఉప సంఘ సమావేశంలో సోవియట్ యూనియన్ నేడు ప్రకటించింది.

ముస్లిములను యూదీయులను రష్యానుంచి తరిమివేయడానికి సోవియట్ ప్రభుత్వం పెక్కు చర్యలను తీసుకొంటున్నట్లు నిరూపించే వార్తలు తనకు అనేకంగా తెలియవచ్చినవని ఇండియా ప్రతినిధి ఎం. ఆర్. మసానీ ఆరోపించిన సందర్భంలోనే ఈ ప్రకటన జరిగింది.

మాస్కో పత్రికలు ఈ ముస్లిములను, యూదీయులను "ఇల్లు వాకిలి లేని నిర్భాగ్యులు"గా పేర్కొన్నవని మిస్టర్ మసానీ అన్నాడు.

జాతి విద్వేషాన్ని రెచ్చగొట్టడం తమ విధానం కానేకాదని ముక్తకంఠంతో ప్రకటిస్తున్న రష్యానుంచి ఇట్టి వర్తమానాలు రావడం విరుద్ధముగా వున్నదని మిస్టర్ మసానీ అన్నాడు.

సోవియట్ ప్రతినిధులు ఇట్టి వివక్షత తమ దేశంలో లేదని నోటి మాటగా చెప్పడం చాలదని, ఒకవేళ ఉత్తరోత్తర ఇట్టి ఫిర్యాదులే కనక వస్తే వాటినిగురించి విచారణ చెయ్యదగు ఒక ఉపసంఘాన్ని మిత్రరాజ్యసమితి నియమించడం అవసరమని కూడా ఇండియా ప్రతినిధి అన్నాడు.

12 గురు సభ్యులుగల ఈ ఉపసంఘాలలోని సోవియట్ ప్రతినిధి ముష్యార్ ఏ. పి. బోరిసోవ్ ప్రసంగిస్తూ ఈ ఆరోపణలన్నీ అమెరికన్ పత్రికల దుష్ప్రచారంకాని అన్యం కాదన్నాడు. మరొక ప్రపంచ యుద్ధానికి సన్నాహాలు చెయ్యడమే యునైటెడ్‌స్టేట్స్ లక్ష్యమని కూడా ముష్యార్ బోరిసోవ్ ఆరోపించాడు.

ఇండియా ప్రతినిధిని ఉద్దేశించి ముష్యార్ బోరిసోవ్ అన్నదిది:

"మీరు అన్నదంతా అబద్ధాల పుట్ట. మిత్రరాజ్యసమితిలో యూదీయులను సమర్థిస్తూ ముందుగా వాదించినది రష్యా అని మీకు తెలుసు. తెలిసివుండే ఎందుకు అబద్ధం ఆడతారు? మీకు అన్ని సంగతులు తెలుసు. మైనారిటీల విషయంలో రష్యా ఎట్టి నైతిని నవలంబించిందీ మీకు తెలుసు. దక్షిణాఫ్రికా భారతీయులను గురించి పట్టించుకుంది రష్యాకాదా. రష్యాలో మైనారిటీల పట్ల జాతి విభేదం లేనేలేదు."

తాముచేసిన ఆరోపణలకు అమెరికన్ పత్రికలు కారణం కావని, ఒక ముస్లిం మత నాయకుని భోగట్టాయే కారణమని మిస్టర్ మసానీ అన్నాడు. జాతి వివక్షణపై ముమ్మందు ఏ దేశంపై ఎట్టి ఫిర్యాదులు వచ్చినా, వాటి విషయమై విచారణ చెయ్యడానికి మిత్రరాజ్య సమితి ఒక ఉపసంఘాన్ని నియమించాలన్న అమెరికన్ ప్రతినిధి జోనాథన్ డేనియల్స్ ప్రతిపాదనను బలపరచిన సందర్భంలోనే మిస్టర్ మసానీ పైవిధంగా ప్రకటన చేశారు.

ASTHMA నివారణ
ఉబ్బసం
ప్రతి మాత్రలోను గుణం కనిపిస్తుంది

ఇఫాజోన్ మాత్ర అత్యద్భుతంగా ఉబ్బసాన్ని సత్వరం నివారిస్తుంది. ఇది కడుపులో పడిన తక్షణం గుణం కనిపిస్తుంది. దీనిమూలంగా శ్వాసనాళాలను అడ్డుకునే క్రిమిదరిత పదార్థాలు వెడలగొట్టబడుతాయి. బాధ ఎంత తీవ్రమైనా ఇఫాజోన్‌ను వాడవచ్చు. ఇంజక్షన్‌గాని, పీల్చడంగాని అనవసరం. ఉబ్బసం, బ్రాంకైటిస్, బ్రాంకియల్ కటారం విషయంలో సత్వరం శాశ్వతమనం కలిగించడంలో ఇఫాజోన్ సాటిలేనిది. ఈ దివ్యౌషధాన్ని ఒకసారి వాడిచూడండి.

రిజిస్టర్డ్ కెమిస్టులవద్ద దొరకును. ఎక్కడా దొరకనిచో ఈక్రింది విలాసానికి దేనికైనా వ్రాయుండి:- జె. ఎల్. మారిసన్ సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్. బొంబాయి-పి. ఒ. బాక్స్ 259, కలకత్తా-పి. ఒ. బాక్స్ 387, మద్రాసు-పి. ఒ. బాక్స్ 1370.

EPHAZONE



నిజమైన పట్టపగటి వెలుగు
ఎకోతో

ఫ్యాక్టరీలలో, ఆఫీసులలో, బ్యాంకులలో, షాపులలో లేక రెస్టారెంట్లలో నవీన దీపాలంకరణకు ఉత్తమమైన కోల్డ్‌కాతోడ్స్ ట్యూబింగ్ పద్ధతికి "ఎకో" దే పెట్టింది పేరు. నిర్మాణ విధానంలో డిజైనులు, అత్యుత్తమ విధానాన్నిబట్టి ఎల్లప్పుడు ఉల్లసి ప్రశాంతమైన వెన్నెలకాంతి నిస్తుంది. ఎక్కడ అమర్చినా విశిష్టమైన కాంతి విరజిమ్మగలగడానికి వీలుగా అయిదు ట్విన్‌లాంప్ ఫిట్టింగ్ కలది.

RA
జనరల్ రేడియో & అప్లయన్సెస్ లి||
1/18, మౌంట్‌రోడ్డు, మద్రాసు.
(కలకత్తా 8671)



ఇప్పుడే బుక్ చేయండి

బాంగ్‌కాక్‌నకు–కలకత్తానుండి ఒక్క రోజులో, వారానికి రెండుసార్లు, ఛార్జీ: పోవుటకు రూ. 400 లు; పోనురాను రూ. 720 లు.
సింగపూర్‌నకు–కలకత్తానుండి ఒక్క రోజులో, వారానికి నాల్గుసార్లు, ఛార్జీ: పోవుటకు రూ. 720 లు; పోనురాను రూ. 1296 లు.
సంగపూర్‌నకు–బొంబాయినుండి, 1½ రోజుల్లో, వారానికి ఒక్కసారి, ఛార్జీ: పోవుటకు రూ. 934 లు; పోనురాను రూ. 1680 లు.
బటేవియాకు–కలకత్తానుండి 1½ రోజుల్లో, వారానికి రెండుసార్లు, ఛార్జీ: పోవుటకు రూ. 867 లు; పోనురాను రూ. 1560 లు.
సిడ్నీకి–కలకత్తానుండి రెండు రోజుల్లో, వారానికి నాల్గుసార్లు, ఛార్జీ: పోవుటకు రూ. 2067 లు; పోనురాను రూ. 3720 లు.

మీ సామానులను కూడా తీసుకు వెళ్లండి

FLY BY B·O·A·C AND Q·E·A
బి.ఓ.ఏ.సి. మరియు క్యు.ఇ.ఏ. విమానాలద్వారా సంచరించండి,

వివరములకు, బుక్కింగుకు: న్యూఢిల్లీ—బి. ఓ. ఏ. సి. ఏర్ బుక్కింగ్ సెంటర్, ఇంపీరియల్ హోటల్, సూట్ నెం. 27, గ్రాండ్ ఫ్లోర్, నార్త్ ఎండ్, టెలిఫోన్: 7856. కలకత్తా—బి. ఓ. ఏ. సి. ఏర్ బుక్కింగ్ సెంటర్, 41, చౌరంఘీ (మిడిల్‌టన్ స్ట్రీటుకు ప్రవేశమార్గం), టెలిఫోన్: పి. కె. 3670/5. బొంబాయి—బి. ఓ. ఏ. సి. ఏర్ బుక్కింగ్ సెంటర్, తాజ్ మహల్ హోటల్, టెలిఫోన్: 35815. శేష ప్రధాన నగరాలన్నిటిలోగల బుక్కింగ్ ఏజెంట్లనుండి.

బ్రిటిష్ ఓవర్సీస్ ఏర్వేస్ కార్పొరేషన్‌తో చేరిన కాంటాస్ ఎంపైర్ ఏర్వేస్ లిమిటెడ్.

RSI/2V-TEL

వసంత కుసుమాకరం.
అతిమూత్రము, మధుమేహము(DIABETES) మొదలగు వ్యాధులను పోగొట్టి బలము నిచ్చును
వేంకటేశ్వరఆయుర్వేదనిలయం.
చింతలూరు. ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా.

తల నొప్పులచే దిగ్భ్రమ చెందిన అకౌంటెంటు



క్రుషెన్ మూలహేతువును పారద్రోసి నంతవరకు.

శర్మ ఒక యోగ్యమైన అకౌంటెంటు. తలనొప్పులబాధచే తన పనియందు అశక్తుడాయెను. తన పని విషయమై పెద్ద ఆక్షేపించినందుకు, నిజకారణమును అతనికి తెలియజేసెను. "ప్రతి ఉదయము క్రుషెన్ వాడి చూడు" మని అతని పెద్ద మంచి సలహా యిచ్చెను. అట్లు వాడుట కారంభించిన రెండు వారములలోనే శర్మ ఒక నవవ్యక్తి ఆయెను—ఆతురత చురుకుదనము తిరిగివచ్చి తన పనియందు నిపుణుడాయెను. ఆరునెలలలోనే తలనొప్పులు పాత కథయిలై అతడు ఉన్నత స్థితిని సంపాదించి హెచ్చు జీతమును పొందెను.

తలనొప్పులకు కారణం సామాన్యముగా క్రమ తప్పిన కడుపు; అట్టి కడుపులోని మలము మొదలైన మలినములు బద్ధకమై బయటపడక మనకు తెలియకనే విషముగామారి రక్తమును పాడుజేయును. ఈ విషమును నివారించుటకు మళ్ళీ ఏర్పడనట్లు ఆపుకొమ్ము—అనంతరము ఎట్టి తొందర పడనక్కరలేదు. ఈ రీతినే క్రుషెన్ త్వరగాను, నమ్మకంగాను తలనొప్పులను నివారించును. దేహమందలి హానికరమైన రసములను-వాతరోగములు మొదలైన వ్యాధులను కలుగజేయు రసములను—పారద్రోసి. ఆరోగ్యకరమైన ప్రకృతికి క్రుషెన్ తోడ్పడును. ఈనాడే క్రుషెన్ తెచ్చుకొండి. మందుల షాపువారు అందరివద్దను పరిపడ సంగు కొర్నులలో అమ్మబడుచున్నది.
వెల రూ. 1-10.



మీరు కూడ ఆ క్రుషెన్ సేవనానుభవము పొందుడు

Ad. No. KSID. 1.

ఆయిల్
ఇంజన్లకు
ఈ క్రిందివారిని కలుసుకొనుడు
ది నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ,
పోస్టుబాక్సు నెం. 1616 - - - మద్రాసు 1.
టెలిఫోన్ - 55188.

స్వదేశీ గోల్డు కవరింగు నగలు
10 సం॥ గ్యారంటీ
లోహముపై బంగారు రేకు అంటించి తయారు కాబడినవి. అట్లుకాదని రుజువు చేసినవారికి రు. 500/- ల బహుమానము


600 ఆభరణముల కేటలాగు ఉచితము
పార్సిలు ఛార్జీ 0-14-0 ప్రత్యేకం.
స్వదేశీ గోల్డు కవరింగు వర్క్సు
పోస్టుబాక్సు నెం. 1
చిలకలపూడి పోస్టు :: మచిలీపట్టణం

మహాలక్ష్మి మెటల్ వర్క్సు
విజయవాడ
"లక్ష్మి బ్రాండ్"
అల్యూమినియం పాత్ర సామానులు అన్ని రకములు దొరికే చోటు.
వివరాలకు వ్రాయుడు:

టెప్పర్
క్యూర్
వాడండి॥ సర్వ చర్మ వ్యాధులు, బొల్లి, స్త్రీరోగాలు సాంతంనశిస్తాయ్
రిజిష్టర్డు
లక్ష్మిఅండ్కో
హెడ్డాఫీసు:- వాస్తేరు. ఆర్. యస్. పోస్టు.

కాండిల్ సబ్బు బకెట్ | ఏజెన్సీ
ఏజెన్సీ వివరాలకు
క్రింది చిరునామాకు వ్రాయండి
మాన్యుఫాక్చరర్లు
JHAJHARIA & CO.,
160, CROSS STREET,
CALCUTTA (7).



ఆనందజీవనము
శోకమునకు
బ్లడ్-టోన్
దివ్యరసాయనము
రక్త వృద్ధికి,
నరముల పటుత్వమునకు
కండరపుష్టికి
స్త్రీ పురుషు లెల్లరు సేవించు టానిక్.
అన్ని మందుల షాపుల లోను దొరుకును.
మోడర్న్ ఫార్మశి
బెజవాడ

6 H.P. యాన్మార్ హారిజాంటల్. క్రూడ్ ఆయిల్ యింజన్లు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి.
వివరములకు వ్రాయండి:
ది నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్,
విజయవాడ

గ్రామ వైద్య శిక్షణ
-కొన్ని ముఖ్య సూచనలు

డాక్టర్
నారాయణం కేశవాచార్యులు

"చోప్రా కమిటీ" సిఫార్సులనిబట్టి ప్రకృతం గ్రామవైద్యుల శిక్షణ కేంద్రాలు మదరాసు, మంగుళూరు, తంజావూరు, ఏలూరు పట్టణాలలో రానున్న జులై మాసంనుంచి ప్రారంభించ బడుతవని ప్రభుత్వం ప్రకటించింది.

ఈ నాలుగు కేంద్రాలలో శిక్షణ పొందువారిని ఎన్నుకోవడంలో ఒక్కొక్క కేంద్రానికి సుమారు 125 మంది వైద్యవిద్యార్థులకు అవకాశం ఇవ్వబడుతుందని తెలుస్తున్నది. ఈ ప్రత్యేక శిక్షణ ఆరుమాసాలకాలం పొందవలసివుంటుంది. తరువాత అన్ని కేంద్రాలలోను ఒకే విధమైన పరీక్ష జరుపబడుతుంది.

ఈ శిక్షణకు కావలసిన పాఠ్యనియమావళి "చోప్రాకమిటీ"రిపోర్టును అనుసరించి వుంటుంది ఈశిక్షణ పొందగోరే వైద్యులు స్వంతఖర్చులతో ఆరునెలలకు 30/ రూపాయలు చెల్లించవలసి వుంటుంది. అయితే యీ సందర్భంలో మద్రాసు ప్రభుత్వంవారీ విధంగా నిర్ణయించడం "చోప్రా కమిటీ" సిఫార్సులను పుల్లంఘించడమే కాగల దనుకుంటాను.

ఆరుమాసాల తరువాత ప్రభుత్వంవారు జరిపే పరీక్షలలో కృతార్థులైన వైద్యులకు, యోగ్యతా పత్రాలు మాత్రం ఇవ్వబడుతవి. డిగ్రీలుగాని, డిప్లొమాలుగాని ఇవ్వరు. ఇక వీరికి, ఉద్యోగాలిచ్చే బాధ్యత ప్రభుత్వం వారికి ఎంతవరకు గలదో, వారొక ప్రకటన మూలంగా తెలపడం ఉచితం. పై విధంగా పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి గ్యారంటీగాఉద్యోగాలుఇవ్వడానికివీలుకాదనే ప్రభుత్వంతెలిపింది. అయితే ప్రభుత్వంవారు నెలకొల్పనున్న గ్రామపునర్నిర్మాణ కార్యక్రమపు గ్రామ వైద్యశాలలో ఈ శిక్షణశిబిరాలలో ఉత్తీర్ణులైన వారినే నియమించి ఆ గ్రామపారిశుధ్య వైద్యారోగ్యసంబంధమైన పనులన్నీ వారి అధీనం క్రింద జరుపేటట్లు తెలుస్తున్నది.

ఇక వీరి జీతం భత్యముల విషయంలో నెలకు రు. 80-5-150, రూపాయల స్కేలు, ఇవ్వడానికి చోప్రాకమిటీ సిఫారసుచేసి వున్నది. ఈ శిఫార్సును గురించి, మన మద్రాసు ప్రభుత్వమువారు ఎంతవరకు అమలులో పెడుతారో చూడవలసి వున్నది.

గ్రామ వైద్య శిక్షణకు ప్రవేశార్హత

ఇంతవరకు ఈ శిక్షణకు 500 మంది వైద్యులు క్రిందివిధంగా ఎన్నుకోబడినట్లు తెలుస్తున్నది. మాజీ ప్రధాని శ్రీ ప్రకాశంగారి గ్రామపునర్నిర్మాణ ప్రణాళిక అమలు జరుపడానికిముందు గ్రామ వైద్యశాలలలో పనిజేయడానికి జిల్లా కలెక్టర్ల ద్వారా, ప్రభుత్వానికి పంపబడిన, ఆయుర్వేద, యూనాని, సిద్ధ వైద్యుల రిజిస్ట్రేషన్ దరఖాస్తులు సుమారు నాలుగువేలకు పైగా పున్నవి. నాటినుంచి ఈ శిక్షణకోసం 500 మంది దరఖాస్తుదారులు యెన్నుకోబడ్డారట. ఈ ఎన్నికలో, కేవలము రిజిష్టర్డైన వైద్యులను మాత్రమే ఈ శిక్షణకు తీసుకోవలెనన్న నియమాలున్నా రిజిష్టరుకాని వైద్యులనుకూడా యెన్నుకొనె పక్షంలో క్రమపద్ధతి కాజాలదు. అయితే దీనికి విరుద్ధంగా యవ్వరైన యెన్నుకోబడే టట్లయితే వారు కేవలము ప్రముఖ వైద్యులన్న కారణమైనా చూపెట్ట వలసివుంటుంది.

ఇంకా, ఏ జిల్లాల శిక్షణ కేంద్రాలకు.ఆజిల్లాల దరఖాస్తుదారులనే ఎన్నుకోవాలి గాని, ఒక జిల్లా వైద్యులను, మరొకజిల్లా కేంద్రంలో శిక్షణనివ్వడం అంత మంచిది గాకపోగా, శిక్షణపొందే వైద్యుల ఖర్చులు కూడా మితిమీరి పోగలవనుటలో, సందేహంలేదు. కాగా, ఈ ఎన్నికలలో మగ్రత్త తీసుకొని. ఆయాజిల్లాల వైద్యులను మాత్రమే యెన్నుకొనడం మంచిది.

ఉపాధ్యాయుల యోగ్యతలు

ఈ శిక్షణ కేంద్రాలలో శిక్షణ పొందే వైద్యులకు, బోధించే ఉపాధ్యాయులలో కనీసం యల్. ఐ. యం. బిరుదులకు తక్కువ యోగ్యతలు గలవారు, వుండగూడదు. అనగా, ఎనాటమి, ఫిజియాలజి, కెమిస్ట్రి, మిడ్‌వైఫరీ, మున్నగు విషయాలు బోధించ సమర్థులగువారు వుండాలి ఎల్.ఐ.యం. లకంటె మిన్నగాబోధించేడిగ్రీలు గలవారలైతే ఇంకా మంచిది. అట్టివారు ప్రైవేటు ఆయుర్వేదకళాశాలలవారైనాలోటులేదు.వీరి ఎన్నిక

(మిగతా 10వ పేజీలో)

గోమతేశ్వర్

మైసూరు సంస్థానంలోని శ్రవణ బెళగొళవద్ద ఒక పర్వత శిఖరాగ్రంపై వెలసిన జినదేవుడైన గోమతేశ్వరుని మహోన్నత విగ్రహం, భారతీయ శిల్పనిధానంతో అమూల్యమైన రత్నం. దీని ఎత్తు 57 అడుగులు. ఇది పర్వత శిఖరంపై ఒకే రాతిని మలచింప బడినట్టిది.

క్రీస్తుశకం 10 వశాబ్దంలో మహిష దేశాన్ని పాలించిన రాజమల్లుని మంత్రి చాముండరాయని ఆనతిని అనుసరించి దీనిని ఒక అజ్ఞాత మహాశిల్పి తీర్చాడట. గోమతేశ్వరుని విగ్రహం క్రీస్తుశకం 980 లోనిర్మింపబడి, ప్రతిష్ఠింపబడింది.

ఈ విగ్రహం,—పాదాల విషయంలో తప్ప-తక్కిన అంగప్రత్యంగాల విషయంలో పూర్తిగా పరిమాణాను సారంగా నిర్మితమైవున్నది. దీని ముఖంలో అందాలు ఒలుకుతుంటవి, దీని ఒద్దూ పొడుగుతో పోల్చిచూస్తే ఈ సుందర తమ ముఖం శిల్ప నైపుణ్యానికే అద్భుత నిదర్శనంగా కానవస్తున్నది.

అప్పుడప్పుడు ఈ విగ్రహానికి మహామస్తకాభిషేకం జరుగుతుంది. ఆ సమయంలో జైనులకిది మహోత్సవకేంద్రం వేలకొలది యాత్రికులు ఈ పుత్సవంలో పాల్గొనడానికి దూరప్రాంతాలనుంచి వస్తారు. అభిషేక దినోత్సవంనాడు అర్చకులు జైనమత గ్రంథాల సూక్తులు పఠిస్తూ పాటలు పాడుతూ, అభిషేకంకోసం ప్రత్యేకంగా కట్టిన నిచ్చెనలనుఎక్కి బంగారు, వెండి, నవరత్నాలు 16 అమూల్య ఫలమూలికలు కలిపిన క్షీరంతో ఆ మహాకాయుడైన గోమతేశ్వరుని అభిషేకిస్తారు.

చైనాలో కమ్యూనిస్టుల స్వాధీనం కాని ప్రాంతాలకు, ఆ ప్రాంతీయ భాషలలోను, ఇపాను భాషలోను రేడియోద్వారా వార్తాప్రచారం ప్రారంభించబడుతుందని ఇప్పుడు వినబడిన పీపింగ్ రేడియో ప్రసారం ద్వారా తెలిసింది.

తారాబలం-చంద్రబలం

[జూన్ 19 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 25 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి :

మేషంలో రాహువు; వృషభంలో శుక్ర, బుధులు; మిథునంలో సూర్యశుక్రులు, సింహములో శని, తులలో కేతువు; మకరంలో గురువు, మీన, మేష, వృషభాలలో చంద్రుడు.

• • •

ఈ వారం 21, 22, 23 లలో యెక్కువ తేజీ చూడవచ్చును 24, 25, లలో ఒకసారి మందీ సూచన.

• • •

వేరుసెనగపప్పు, మూనెధర యీ వారం కూడా గతవారం మాదిరిగానే ఉంటుంది. 23, 24, 25, లలో యెక్కువగా తేజీరావచ్చు. పసుపుధర వారం చివర పెరిగే సూచన లున్నవి.

• • •

మేషం [అశ్వని, భరణి, కృత్తిక 1 వ పాదం.]

గత వారంకన్నా కొంతమేలుగానే ఉంటుంది, మీఆలోచనలు కార్యరూపం పొందగలవనేధైర్యం వస్తుంది. ఇందుకు తగినట్టుగా తగు మనుష్యుల సహాయంకూడా లభిస్తుంది. అయితే, ఈవారంలో ప్రతిరోజూ ఏదో ఒక హడావిడితో తీరిక, మనస్సుకు శాంతిలేకుండా నడుస్తుంది. ప్రయాణాలు యెక్కువ, డబ్బుకూడా యెక్కువగానే ఖర్చవుతుంది. ఇతరుల పనులను పైనవేసుకొని తావ త్రయపడటంవల్ల మీముఖ్యమైన పనులకు కొన్నిటికి అత్యంతరం యేర్పడకుండా చూచుకొనండి, కుటుంబంలో డబ్బు ఖర్చుఅయినా వినోదాలు, అసంతుష్టి యేర్పడుతవి. దూరబంధువులు విరోధాలు రేపుతారు. మీ వ్యాపార వృత్తులను వృద్ధిచేసి, సక్రమ పద్ధతిలో పెట్టటానికి ఇతరులవద్ద అప్పులు తేవలసిన అవసరం వస్తుంది. కొంత శమపడినమీదట ఆ ప్రయత్నం కూడివస్తుంది. పెండ్లిపేరంటం మొదలయిన శుభ కార్యాలకు అత్యంతరాలు యెక్కువ. 23, 24 లలో అప్పులతో వివాదాలు. అనారోగ్యం, పెద్ద మొత్తంగా ధనలాభం;

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి మృగశిర 1 2 పాదాలు]

సంపద ఇంటికి వస్తానంటే కాలు అడ్డంపెట్టే వారెవరూ ఉండరు. కాని, కొన్ని సమయాలలో బుద్ధిబలం సరిగాలేక, ఏవేవో ఊహలుచేసి చేతికి రానున్న మంచిఫలితాన్ని ప్రక్కకు త్రోసివేస్తారు కొందరు. ఈ వారంలో యిటువంటి విషమ పరీక్షలు కొన్ని మిమ్ముల నెదుర్కొంటవి. మీవృత్తి ఉద్యోగ ప్రయత్నాలకు మీ మిత్రులు ఒకరిద్దరు విశేషంగా సహాయం చేస్తారు. ఆ అవకాశాన్ని తిన్నగా ఉపయోగించుకొంటే గౌరవమూ, డబ్బూ రెండూ పెరుగుతవి. కోటీదారుల బాధ చాలావరకు తొలగిపోతుంది. ఇతర ఊళ్ళనుంచి పెద్దమొత్తాలుగా డబ్బువస్తుంది. ఆభరణాలు. అలంకారాలు కొనుక్కొంటారు, స్థిరాస్తి సంబంధమయిన వ్యవహారాలు సులభంగా ఒక పరిష్కారానికి వస్తవి. పిల్లల శుభసంతోష కార్యాలు అనుకొన్న దానికన్నా బాగా నెరవేరుతవి, అప్పులు, యిరుగు పొరుగువారు మీకు సాయపడతారు. 21, 22 లలో దూర ప్రయాణాలు, ధనం. గౌరవం. సత్పురుషుల మైత్రి.

మిథునం [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

దేహారోగ్యం జాగ్రత్తగా చూచుకొంటే యీ కాలం మీకు చాలా అనుకూలమయినదనే చెప్పవచ్చు. మీరు తలపెట్టే ప్రతి పనీ మిత్రుల సహాయంతో గౌరవప్రదంగా నెరవేరుతవి. కొందరు ఒప్పులేని మనుష్యులు మీ శత్రువులతో చేరి తప్పు చిక్కులు కలిగించడానికి యత్నిస్తారు. అందువల్ల మీరు మీ ఖర్చుల విషయములో చాలా జాగ్రత్తగా ఉండాలి: ఇతరులవద్ద విచక్షణలేకుండా అప్పులు చేయవద్దు. ఆడంబర వ్యవహారాలకు గౌరవాలకు ప్రాకులాడవద్దు. ప్రయాణాలు మీరనుకొన్నంత చురుకుగా సాగవు; ఒకవేళ బలవంతాన జరిగినా వెళ్ళిన పనులు నెరవేరవు; అయితే స్వస్థానంలో ప్రతికూలత ఉండదు. మీ పైన కొందరు లేనిపోని నిందలు మోపటానికి యత్నిస్తారు. క్రొత్త వృత్తులు, పెద్ద డబ్బుపెట్టి సాగించటానికి యిది అనుకూలమయిన కాలంగా కనబడదు. ఉద్యోగంలో శ్రమగా ఉంటుంది. అయినా మార్పులకు యత్నించవద్దు. 19,20 లో ఆదాయం తక్కువ; సభా గౌరవం; పుణ్యకార్యాలు నెరవేరును.

కర్కాటకం [పునర్వసు 4 పా, పుష్యమి ఆశ్లేష.]

ఏ పరిస్థితిలోనూ యితరులను కఠినంగా మాట్లాడవద్దు. సౌమ్యంగా పనులు సాధించుకోటానికి యత్నించండి. మీ ఉద్యోగం, వ్యాపారం మొదలయినవాటి సందర్భంలో ఈ వారం అభివృద్ధికి చాలా అవకాశాలు వాటంతట అవిగా యేర్పడుతవి; మీరు వాటిని వక్రమంగా వినియోగించుకొనటం ముఖ్యం. కుటుంబంలో శాంతి ఉండదు; కొన్ని సమయాలలో వ్యవహారాలు బెడిసిపోతవి. అయినా మీరు ఓర్పు వహించటం అవసరం, దూరప్రయాణాలు చేస్తారు; ప్రయాణాలలో పనులు అనుకూలమవుతవి. ఇండ్లుకట్టటం, కొనటం, తోటలు మొదలయినవి వేయటం—ఈ పనులు నెరవేరుతవి. కుటుంబంలో శుభకార్యాలు నెరవేరుతవి. విద్య, శిల్పం—వీటిలో గౌరవం, ధనం లభిస్తవి. మీరు ఆపురతతో ఎదురు చూస్తున్న అప్తులు హఠాత్తుగా మిమ్ములను కలుసుకొంటారు. 21,22 లలో గౌరవ, వివాదాలలో గెలుపు. పుణ్య కార్యాలు నెరవేరును.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

మీ ఆలోచనలలో పనులలో గడచినవారంలో కన్నా యీవారం మరికొంత పురోగమనం కనబడుతుంది. వృత్తి, ఉద్యోగాలలో యింతకుముందు చేసిన ప్రయత్నాలు ఎప్పటికప్పుడు మిగిలిపోయినట్లే కనబడుతవి; కాని, అట్టే పెద్ద ప్రయత్నం పనిలేకుండా, ఒక మిత్రుని సహాయంతో లాభకరంగా పరిణమించే సంఘటన ఒకటి జరుగుతుంది. లాభదాయకములయిన దూర ప్రయాణాలు రెండుమూడు నెరవేరుతవి, స్వజనంతో విరోధాలు. వారిమూలంగా ధనహాని, అప్పులను గురించి మనశ్చింత-ఇవి కలిగే సూచనలు చాలా దృఢంగా కనబడుతున్నవి. అందువల్ల కొంత జాగ్రత్తగా ఉండటం అవసరం. అధికారులవల్ల అనుకూలత కనబడుతుంది. క్రొత్త ధనాదాయ ప్రయత్నాలు ధైర్యంతో సాగించండి తప్పక లాభిస్తవి. పిల్లల ఆరోగ్యంగురించి శ్రద్ధ చూపండి. 20,21 లలో అనారోగ్యం; అంది వచ్చిన పనులకు ఆటంకాలు.

కన్య (ఉత్తర 2, 3, 4, పా. హస్త చిత్త 1, 2 పా)

ఈ వారం మీ మనస్సును చికాకు యెక్కువ అవుతుంది. ఉద్యోగ, వ్యాపార ప్రయత్నాలలో అంతలో అనుకూల భావనలు. అంతలో ప్రతికూల లక్షణాలు కనబడుతూ, చాలా విధాలుగా వెనుక ముందులాడు ఊగుతవి. అందువల్ల మీరు మీమనస్సును దృఢంగా ఉంచుకోవలసిన అవసరం కాలను చేత చిక్కించుకొని, శ్రమకు ఓర్చి కాలం గడుపుతూ, క్రొత్త అభివృద్ధికై ప్రయత్నాలు చేయటం మంచిది. విలువగల నగలుకొనే విషయంలో జాగ్రత్త, విధానం అవసరం, ఈ వారం ఆరంభంలో డబ్బుచిక్కు కనబడుతుంది. అయినా, క్రమంగా ఆయిబ్బంది తీరిపోతుంది. శుభ కార్యపు ఆలోచనలలో, కొందరి స్వజనంమూలంగా మర్యాదకు లోపం వస్తుందనే భయానికి అవకాశాలు కనబడుతవి. స్థిరాస్తి కొనడం ఈ వారం అనుకూలంగా పూర్తికాదు. మీ మంచిదనం పెకిరాదు. 23, 24 లలో కొద్ది ధనలాభం, పిల్లలకు అనారోగ్యం. పాడి పశువులమూలంగా శ్రమ నష్టం.

తుల (చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ, 1, 2, 3 పా.)

ఇది అనుకూలమయినకాలం, ధనాదాయం వృద్ధికరంగా ఉంటుంది. వృత్తిలో శ్రమ యెక్కువగా కనబడుతుంది. అయినా గౌరవం హోదా పెరుగుతవి, బంధుమిత్రులతో విరోధాలు పెరగకుండా చూచుకొనండి. దేహారోగ్యం జాగ్రత్తగా కాపాడుకొనటం చాలా మంచిది, ఈ వారం ఆరంభంలో వ్యవసాయసంచారం, ఉపయోగంలేని డబ్బుఖర్చు యెక్కువ, దూరప్రయాణాలు ఈసమయంలో విరమపుడలచేయటం మంచిదని కనబడుతుంది. ఇతరులమాటలువిని, రేసు, లాటరీ, చట్టా వ్యాపారం యీ మొదలయిన పనులలో దిగవద్దు. శుభకార్య ప్రయత్నాలు శ్రమమీద కూడివస్తవి, స్థిరాస్తి కొనటం, వృద్ధిచేయటం. ఈ పనులకు యిది అనుకూలమయినకాలం, ఈ సమయంలో మోసగాండ్రు దగ్గర చేరకుండా చూచుకొనండి. కుటుంబసౌఖ్యం తక్కువ. 19, 20, 21, లలో గౌరవం, బంధుభోజనాలు, ధాన్య, వస్త్రలాభం.

వృశ్చికం (విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ.)

ఈ కాలంలో మీ వ్యవహారాలు చాలా శ్రమపెట్టిన తరువాతగాని కొంత అనుకూలంగా కనబడవు. మీలోపాలు ఉండేవారే మీ గౌరవానికి యిబ్బంది వచ్చేటట్లుగా నడుస్తారు. కుటుంబంలో కలతలు, అనారోగ్యాలు యెక్కువ. ధనాదాయం ఏమీ బాగుండదు, రావలసినప్న డబ్బుకూడా సరిగా చేతికి అందదు, ముఖ్యమయిన దూరప్రయాణాలు సాగవు, బంధు, మిత్రుల నిమిత్తం స్వంత పనులను, లాభాన్ని భంగంచేసుకొని యెక్కువగా శ్రమపడతారు. అయినా, చివరకు మంచి పేరుదక్కదు, పుణ్యకార్యాలు కొన్ని నెరవేరుతవి, వృత్తి, ఉద్యోగాలలో చిక్కు పరిస్థితులు యేర్పడుతవి, స్పెక్యులేషన్‌వంటి వ్యాపారాలలో అనుకూలం ఉండదు. కొత్త వ్యవహారాలలో అనుకూలంతక్కువ. నగలు మొదలయిన విలువగల వస్తువులు కొంటారు. పోగడ చేసిన అప్పుల వల్ల చిక్కులు, 19, 20 లలో పుణ్యకార్యాలు,శుభవార్తలు; వృత్తిపనులలో అలస్యం.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం మీ ఉద్యోగ, వృత్తులలో మంచి మార్పులు వచ్చే అవకాశాలు కనబడుతున్నవి. సాటివారిలో గౌరవం పెరుగుతుంది. ధనాదాయం తృప్తికరంగా ఉంటుంది. అంతేగాకుండా యితరుల చేతులలో చిక్కుకొని చాలాకాలంనుంచి రావలసిన ధనం సులభంగా చిక్కుతుంది. పిల్లల శుభకార్యాలు వైభవంగా జరిగిపోతవి. నగలు, విలువగల వస్తువులు కొంటారు, భూములు కొనటం, యిండ్లు కట్టటం మొదలయిన స్థిరాస్తి వృద్ధిపనులు నెరవేరుతవి. క్రొత్త మనుష్యుల సహాయంతో ఏ ధనాదాయ ప్రయత్నం ప్రారంభించినా సుఖంగా నెరవేరుతుంది. విశేషంగా లాభిస్తుంది. అధికారులు మొదలగు హోదాగల పెద్ద మనుష్యుల అభిమానంకలిగి, అనేక వ్యవహారాలలో అనుకూలత యేర్పడుతుంది అనేకమంది మనుష్యులతో నడిచే శాస్త్రాలు వగైరా ప్రారంభించవచ్చు. 20, 21 లలో బంధుమిత్రులకై విశేషంగా ధనవ్యయం. చిన్న ప్రయాణాలు; సంఘంలో గౌరవం; వ్యవహారాలలో గెలుపు.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణ, ధనిష్ఠ, 1, 2 పా.]

ఈ వారం లౌకిక వ్యవహారాలలో అంత అనుకూలంగా ఉండదు. మిత్రులతోనూ హోదాగల పెద్దమనుష్యులతోనూ వివాదాలు రాగల సూచనలు కనబడుతున్నవి. కుటుంబంలో అశాంతిగా ఉంటుంది, డబ్బు చిక్కుకూడా ఈ వారం యెక్కువగానే ఉంటుంది. వృత్తి, ఉద్యోగాలలో శ్రమయెక్కువ, ఫలితం శూన్యం; అంతేగాకుండా ఎదుటివారినుంచి అసంతృప్తికరమయినమాటలు. ప్రయాణాలు సాగుతవి, వాటివల్ల కొంత అనుకూలం ఉంటుంది. దక్షిణదిశనుంచి శుభవార్తవినగలుగుతారు. కొందరు మీ శ్రమను గురించి ఆలోచించకుండా తమ ప్రయోజనాన్ని సాధించుకొనటానికి యత్నిస్తారు. కంఠమునొప్పి, ముఖంమీద కురుపులు మొదలయిన బాధలు కలుగుతవి;గనుక ఆహార విహారాలలో జాగ్రత్త అవసరం. 19, 20 లలో ప్రయాణాలు, ధనలాభం, శుభవార్త; నరాల బాధ.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం) పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ప్రస్తుతం పెద్ద మొత్తాలుగా ధనం చేతికి వస్తుంది. అంత యెక్కువగానూ ఖర్చవుతుంది అలంకారాలు, ఆభరణాలువంటి విలువయిన సామానులు, స్థిరాస్తులు కొనటానికి అనుకూలంగా ఉంటుంది. ఇతరులను చేర్చుకొని వృత్తి వ్యాపారాలు ఆరంభించటానికికూడా యిది తగిన కాలమే. అధికారులు మొదలయిన వారివల్ల కావలసిన సహాయం లభించి వ్యవహారాలలో జయప్రదంగా ఉంటుంది. శుభ సంతోష కార్యాలు నిరాటంకంగా నెరవేరుతవి. కుటుంబంలో అవకతవక ఖర్చులు యెక్కువగావచ్చి పడుతవి. నగలు కాని, డబ్బుకాని, పోయి దొరుకుతుంది. అయినా మీరు అశ్రద్ధగా ఉండవద్దు. ఇతరుల కార్యభారం పైనవేసుకొని శ్రమపడతారు, 19,20 లలో వ్యవహారాలలో పొరపాట్లుచేయటం, శ్రమగల సంచారం. అనారోగ్యం.

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి.]

అనాయాసంగా మించిన ఖర్చులు వెంటాడుతూ ఉండడంవల్ల డబ్బు విషయాలలో అంత మనశ్శాంతి ఉండదు. వృత్తి వ్యాపారాలలో కూడ పున్నవారివల్ల తగినంత సహాయం లభించదు. ఉద్యోగంలో హోదా పెరిగే అవకాశాలున్నవి. అయితే, దానివల్ల కలిగే శ్రమకు తగినంత ప్రతిఫలం ఉండదు. వివాహాదిశుభ కార్యాలకు ఆటంకాలు యేర్పడుతవి. ఇంతకుముందు మీ విషయంలో కోపభావంతో ఉన్న అధికారులు, పెద్ద మనుష్యులు యీ సమయంలో మీపట్ల అవసరంచూపుతారు. ఆస్తి, నగలు కొనే ప్రయత్నాలు ప్రస్తుతం మానటం మంచిది. బంధువులలో కొందరు మీపట్ల అలక్ష్య భావంగా ఉన్నట్లు కనబడుతుంది.

21,22 లలో పుణ్యకార్యాలు నెరవేరును. పెద్ద మొత్తంగా డబ్బు వస్తుంది. అడంబరాలకు విలాసాలకు ఖర్చులు.

—వాఝూరి సుబ్బరాయశాస్త్రి.

వైద్యుల విభ్రమ!

శ్రీ దన్నాప్రెగడ శ్రీనివాసరావుగారు, సుప్రసిద్ధ వైద్యులు, పీలేశ్వరం ది 8-6-49 ని వ్రాస్తున్నారు:

మీ ఏజెంటు వెనక యీ గ్రామం వచ్చినప్పుడు 3 శాంపిలు పాకెట్లు వాడి చూడమని నాకు యిచ్చినారు. నా వైద్యానుభవంలోకూడ కొన్ని ప్రక్రియలు ఇదివరలో వున్నవి. కాని నా చికిత్సలకన్న మీ మందు ఇంత అమోఘముగా పనిచేయునని మొదట్లో నాకు నమ్మకము లేకపోయినది. కాని నేటికి నాకు ఆ సందేహము తీరి మీ మందు అతి సంభ్రమాశ్చర్యముంతు కలిగించిన దనుటలో అతిశయోక్తిలేదు. అదీ గాక మీ మందు అన్ని తత్వములవారికి అన్ని రకముల తేళ్ళకు అద్భుతముగా పనిచేయునని తెలియపరచుటకు మిక్కిలి సంతోషించుచున్నాను. మీ మందు యిదివరలో మామూలు తేళ్ల సట్టినవారికి వాడినాను. వెంటనే 5 నిమిషములలో బాధ తగ్గినందున మిక్కిలిగా సంతోషించి నన్ను పొగడినారు. మీ మందువలన పొగడలు నాకు లభ్యమగుచున్నవి. ఇంతలో నిన్న ఒక సిద్ధాంతిగారికి పెద్ద కొండతేలు కుట్టి స్పృహతప్పి పోయేటంత బాధ పడుతుండగా నేను మీ మందు వాడితిని. అంత బాధతో కదలలేని స్థితిలోవున్న ఆయన మరుక్షణంలోనే నవ్వుతూ ఈ మందు ప్రభావం కొనియాడుతూ మిమ్ములను ఎంతయో కీర్తించుచు ఎన్నియో కృతజ్ఞతలను మీకు తెలియజేరచమన్నారు. ఇట్టి మందు కనిపెట్టినందుకూ, ఇట్టివి ఇంకనూ కనిపెట్టగలందులకూ భగవంతుడు మీకు ఆయురారోగ్యైశ్వర్యము లిచ్చి తోడ్పడుగాక యని ప్రార్థించుచున్నాను.

ఈలా వ్రాశేవా రెంతమందో!



6 బిళ్ళల ప్యాకెట్టు	0—2—6.	36 బిళ్ళల సీసా	0—14—0.
12 ప్యాకెట్లు (డజను)	1—8—0.	12 సీసాలు	9—0—0.
12 డజన్లు (గ్రోసు)	16—8—0.	24 „	17—0—0.

గమనిక

1. 6 సీసాలకుగాని, 6 డజను పెట్టెలకుగాని పోస్టేజి పది అణాలే; ప్యాకింగు వేరు.
2. డజను సీసాలుగాని, గ్రోసు ప్యాకెట్లుగాని అన్ని ఖర్చులూ మేమే భరించి పంపుతాం.
3. డజనులోపు ప్యాకెట్లు వి. పి. లేదు. 0-2-0 స్టాంపులు పంపితే శాంపిలు పంపుతాం.

అన్ని పెద్ద పట్టణాలలోనూ స్టాకిస్టులు కావాలి

ఆంధ్రదేశం అంతటనూ సరుకు సప్లయిచేశాం. అన్ని మంచి షాపులలోనూ [illegible] తుంది. మీకు దగ్గర షాపులో అడగండి. తేలంటే ఇంత మంచి మందులేని షాపువల్ల ప్రజలకేం ఉపయోగమో ఖచ్చితంగా అడిగి వెంటనే మాకు వ్రాయండి.

స్టాకిస్టులు:—1. శ్రీ దేవరపల్లి సూరన్న, రామచంద్రపురం, 2. శ్రీగోపాలకృష్ణ మెడికల్ స్టోర్సు, రాయవరం, 3. ది భారత్ మెడికల్ స్టోర్సు, ఏలూరు.

తేలుమందుడిపో, పిఠాపురం
N.P.R

ఏషియన్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
హెడ్డాఫీసు : బొంబాయి స్థాపితము : 1910.
25 సం॥ ముల క్రితమునుండి ఆంధ్రదేశమునగూడా వ్యాపారము చేయుచు, ఆంధ్రుల ఆదరాభిమానములను పొందుచున్న భీమా సంస్థ, హిందూదేశమునందలి మిక్కిలి పెద్ద భీమా సంస్థలలో నొకటి.
జీతముమీదగాని కమీషనుమీదగాని ఒకఆర్గనైజరు ఉద్యోగమునకు ఖాళీ యున్నది. వివరములకు వెంటనే యీ క్రింది చిరునామాకు వ్రాయండి.
పెమ్మరాజు సత్యనారాయణ,
బి. ఏ., బి. యిడి., బ్రాంచి మేనేజరు,
ఏషియన్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, గాంధీనగర్; బెజవాడ.

గవర్నమెంటు రిజిస్టర్డ్ నెం. 2097
అతి నమ్మకమైన వ్యవహారానికి పూచీ కాంపిటీషన్ నెం. 12
గెలవండి రు. 8000
(పూర్తి మొత్తానికి గ్యారంటీ)
ఆల్‌కరెక్ట్ సొల్యూషన్ పంపిన ప్రతివారికి మొదటి బహుమతి కాక 60 రూపాయల చొప్పున అదనంగా మరొక బహుమతి యివ్వబడును
మొదటి బహుమతి: ఆల్‌కరెక్టు ఎంట్రీకి రు. 5,000
రెండవ బహుమతి: ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి రు. 2,000 గ్యారంటీడ్
పోస్టుచేయుటకు కడపటితేదీ 2-7-1949 :: ఫలితములు 14-7-1949
ప్రవేశరుసుము: ఎంట్రీ ఒకటికి 2 రూపాయి
14
| | | |
ఇక్కడి నాలుగు గళ్లు వున్నవి, 2 మొదలు 5 వరకు గల అంకెలను కూడితే 14 మొత్తం వచ్చేరీతిగా ఈ గళ్ళలో వేయాలి. కరెక్ట్ సొల్యూషన్ వీరచన్ జౌహార్‌మల్ బ్యాంక్ లిమిటెడ్, మద్రాసుకో డిపోజిట్ చేయబడివున్నది. మామూలు కాగితంమీద పేరు, మీ పేరు, చిరునామా స్పష్టంగా విడివిడి అక్షరాలతో వ్రాసి ఎన్ని ఎంట్రీలనైనా పంపించవచ్చును. ఎం. ఓ. రశీదులనుగాని ఐ. పి. ఓ. లనుగాని మీ ఎంట్రీలతో చేర్చి పంపాలి. అన్నివిషయాలలోను మేనేజర్ నిర్ణయమే ఖాయమైనది; చట్టబద్ధమైనది. మూడణాల తపాలా బిళ్ళలు పంపితే బహుమతుల పట్టిక పంపబడుతుంది. మీ పేరు, చిరునామా, ఎంట్రీ అంతెలను ఇంగ్లీషులోనే వ్రాయుడు. మీ ఎంట్రీలను ఫీజును ఈ క్రింది విలాసానికి పంపండి.
COMPETITION No. 12
SPORTS POOLS (A) - 11, Mclean St., Madras-1.

ఆంధ్రప్రభ "సీరియల్"

మోహన్, లీల అమ్మదగ్గరకువచ్చి కూర్చున్నారు. మోహన్ అమ్మకు యుద్ధంపేరు చెప్పి తను తిరిగివచ్చిన దేశాల సంగతులు చెప్పుకు వచ్చాడు. ఇద్దరికీ టీ ఇచ్చాను. మరునాడు బొంబాయిలో రాత్రి సినిమాకు తమతోకూడా రావలసిందని నన్ను ఆహ్వానించారు.

మరునాడు శనివారమేకదా. స్కూలుకు వెళ్ళ నగత్యంలేదు. మా అమ్మకేసి చూశాను. అలాగే వెళ్ళమ్మా అంది. లీల, మోహన్ 10 గంటలకు తమ ఇంటికి బయలుదేరి వెళ్ళిపోయారు.

ఆ రాత్రంతా నేను సుఖ స్వప్నాలతోనే గడిపాను. ఆ సాయంకాలం నా హృదయం పొందిన ఆవేదన అంతా. ఆనందం మూర్తీభవించిన లీలా మోహన్‌లను చూడడంతోనే మాయమైంది. 20,22 ఏళ్ళయినా నిండలేదు. ప్రపంచంలోని ఎన్నో దేశాలు చుట్టివచ్చాడు మోహన్. ఆ మాటలలో ఆ నడవడిలో ఆ చూపులో ఎంత మాధుర్యంవుంది? ఆ రూపంలో - ముఖ్యంగా ఆ కళ్ళలో ఎంత ఆకర్షణవుంది?

మరునాడు ఉదయం పెందలాడేలేచి ఇంటి పనులన్నీ చేశాను. వంట, పిల్లలకి భోజనాలు. అమ్మకు సపర్య అంతా పూర్తి చేసుకొన్నాను. సరిగా ఒంటిగంటకు లీలా మోహన్ లిద్దరూ వచ్చారు. ముగ్గురం బొంబాయికి ఎక్కాగోయాం.

టాకీస్‌లో ఆ వేళ బొంబాయి టాకీస్ వారి 'కిస్మత్' ప్రదర్శించబడుతూవుంది. ముగ్గురం హాల్లోకి వెళ్ళామోలేదో-కాంత కనిపించింది.

నావంక ఒకసారి, మోహన్‌వంక ఒకసారి ... గా చూసింది. ఆ సమయంలో ఆమె ముఖంలో తోచిన బొమ ముడిపాటును నేను చూడకపోలేదు.

"నాతో ముందు చెబితే నేనుకూడా మీ తోనే వచ్చి వుండేదాన్నిగా. మా అమ్మ నాయన కూడా వచ్చారు" అంది కాంత.

"అసలు ముందు అనుకోకుండానే జరిగిందిలే ఈ ప్రయాణం" అంది లీల.

కాంత కూడా మాదగ్గరనే కూర్చుంది. ఇంటర్వెల్‌లో మోహన్ "డ్రింక్స్" తెప్పించి ఇచ్చాడు. అప్పుడు కూడా కాంత అదోమాదిరిగానే చూసింది.

"ఎందుకో అలా చూస్తుంది, అసూయా, మోహన్‌తో నేను సినిమాకు వచ్చాననా?" అనుకొన్నాను. అలా అనుకున్నప్పుడు ఎందుకోగాని నాలో నాకే నవ్వు వచ్చింది.

ప్రదర్శన ముగిసింది. కాంత తల్లి "అంతా కలిసి కారులో పోదాం రండి" అన్నది.

లీల నాకేసి సందేహంగా చూసింది.

"ఇంకా బజారుకువెళ్ళి,అవీ ఇవీ కొనుక్కొని వస్తాం" అన్నాను.

ముగ్గురం తిన్నగా రెస్టారెంటుకు వెళ్ళాం ఫలాహారాలు ఆరగించాం. తర్వాత కాస్సేపు విక్టోరియా పార్కులో షికారు చేశాం. తిరిగి ఏడు గంటలకు బస్సు ఎక్కాం.

లీల ఇంటికి చేరువగా బస్సుదిగిపోయాం.

"నేను మా ఇంటికి వెళ్ళిపోతా" నన్నాను.

"అన్నయ్య సాయంవచ్చి దిగబెడుతాడు" అంది లీల.

నేను అక్కరలేదనలేక పోయాను.

ఇద్దరం ఏవో కబుర్లు చెప్పుకుంటూ వెళ్లాం.

"పరీక్ష ప్యాసైతే కాలేజీలో చదువుకొంటావా? ఇక్కడితో సరిపెడతావా?" అని మోహన్ అడిగాడు.

"ఇంక చదువు సాగదు ఏదో ఉద్యోగం చూసుకోంటున్నా"నన్నాను నేను.

"ఏం? మీ నాయన తెస్తున్నది చాలదా? నీకూడా ఉద్యోగంబాధ ఎందుకు?"

నాయన సంపాద్యంమాట అతడు తలపెట్టే సరికి హృదయంలో తుపాను రేగింది నేను జవాబు చెప్పలేదు.

"మా లీల చెప్పింది నీ సంగతి అంతేలే తండ్రి కొరవడిన వాడైనప్పుడు ఇలాగే వుంటుంది. పోనీ—ఎవరినో పెళ్లిచేసుకొని కాపరానికిపోతే ఈ తాపత్రయం అంతా తప్పివుండేదిగా" అన్నాడు.

నేను మాట్లాడలేదు. ఒకటి రెండు నిమిషాలు ఇద్దరం మౌనంగా నడిచాము. మా ఇంటిని సమీపించగానే "నేను వెళ్ళవస్తాను, నమస్తే" అన్నాను.

"పునర్దర్శనం—?"

నేను ప్రశ్నార్థకంగా చూశాను.

"రేపు ఆదివారమేగా. రేపు సాయంకాలం వస్తాను. కాస్సేపు ఎక్కడికైనా షికారు వెళ్ళవచ్చు. నేను ఇంక పదిపదిహేను రోజులకంటె ఇక్కడ ఎక్కువగా వుండను."

"మరి లీల రాదూ?"

"వస్తే తీసుకువస్తాను. అది రాకపోతే మనం వెళ్ళకూడదా?" అన్నాడు మోహన్.

నేను జవాబు చెప్పలేదు.

"తప్పా?" అని రెట్టించాడు.

"తప్పు కాదుకాని...." అని నేను ఇంకా వాక్యం పూర్తిచెయ్యకుండానే "సరిగా ఆయిదు గంటలకు వస్తాను. వీధిలో టాక్సీహారన్ వినిపించేసరికి బయటపడాలి." "గుడ్‌నైట్" అని నేను వస్తాను. రాను అని ఏ సమాధానం చెప్పకుండానే—నా జవాబుకి నిరీక్షించకుండానే గిరుక్కున వెనుదిరిగి చక్కాపోయాడు.

ఇంటి గుమ్మంలో నిలబడి వెనుదిరిగి చూశాను. మోహన్ చకచక నడిచివెళుతున్నాడు.

"ఏమిటో ఈ అర్థం కాని చనవు. లీల రాకుండా నేను తనతో కారుమీద షికారు వెళ్ళడమా? మళ్ళీ కాంత కంటబడితే — ఇప్పటికే అది ఏమో విడ్డూరంగా చూస్తావుంది.

ఇంట్లో అడుగు పెట్టింది మొదలు రాత్రి పదకొండు గంటల దాకా చాకిరితో నె సరిపోయింది.

మరునాడు ఉదయం ఇంటి పనులతో వూపిరాడిందేకాదు.

సోమవారంనుంచి పనిలోకి రావలసిందని సురేష్ మెహతా చెప్పివెళ్ళాడు. ఇంట్లో చూస్తే అమ్మ లేవలేని స్థితిలోవుంది. ఉహుం! ఉద్యోగం చెయ్యడం వదిలి. వార్షికోత్సవం నాటికి కొత్త చీర కొనడమూ వదలు. సరే ఆ నాటికి స్కూలుకు వెళ్ళక ఇంట్లో కూర్చోవడమే ఉత్తమం.

హెడ్మాష్టారు పిలిచి అడిగితే ఏంచెప్పను? ఏమీ పాలుపోలేదు. ఉత్సాహం అంతా దిగజారిపోయింది. మనస్సులో ఏదో తీరని వెత. అనంతమైన ఆవేదన-తీవ్రమైన ఆందోళన. నా నిస్సహాయస్థితికి, దురదృష్టానికి గదిలో పడుకొని ఎంతసేపు ఏడ్చానో చెప్పలేను.

ఎటుతెగని ఆ ఆలోచనలోనే ఏదో మగతగా నిద్రపట్టింది. ఇంతలోనే బార్‌బార్‌మని రెండు సార్లు కారుహారన్‌ధ్వని వినిపించింది. ఉలిక్కిపడిలేచి వీధిలోకివెళ్ళి చూశాను. 20 గజాల దూరంలో టాక్సీలోనుంచి మోహన్ తొంగిచూస్తున్నాడు.

రానని చెబుదామా అనుకొన్నాను. కాని బాగుంటుందా? పనికట్టుకుని టాక్సీ తీసుకువచ్చాడు. కాస్సేపైనా ఈ ఆందోళన తగ్గుతుంది అనుకుని వెంటనే ముఖం కడుగుకొని,ఉంచిచీర కట్టుకుని అమ్మతో ఇప్పుడేవస్తానని చెప్పివెళ్లాను.

"లీలరాలేదా?" అని అడిగాను.

"లేదు. వెలుగువుండగానే వచ్చేద్దాం. నీకు మాలీల,కాంత ఎంతో నేనుఅంతే. ఏమీ భయపడ నక్కరలేదు" అని ఏమోజాలిగా చూస్తూ అన్నాడు.

కారులో ఎక్కాను. తిన్నగా జుహూబీచ్‌కి దారి తీసింది కారు, అంతవరకు ఏమీ మాట్లాడుకోలేదు. నేను ఏదో యోచిస్తున్నాననే అతడు కనిపెట్టి వుండవచ్చు.

ఇద్దరం సముద్రంవార ఇసుకలో కూచున్నాం.

"ఏం? ఇవాళ తమ ముఖారవిందం ముకుళించుకు పోయిందే?" అని అడిగాడు మోహన్.

"ఏమీలేదు. నిద్రపోయి లేచాను. కారు హారన్ వినిపించేవరకు నిద్రపోతూనే వున్నాను."

అక్కడనుంచి ఏవేవో తన యుద్ధకాలపు పర్యటన విశేషాలను చెప్పుకు వచ్చాడు. అన్నీ వింటున్నానే కాని నామనస్సు మనస్సులో లేదు.

"ఏం నళినీ! అలా వున్నావు. నీ మనస్సేమీ బాగాలేదా?" అన్నాడు.

"లేదు" అన్నాను. "అయితే పోదాం పద" అన్నాడు.

లేచాను, తిరిగి మరోటాక్సీని పిలిచాడు. తిన్నగా మాహింలో మా ఇంటికిదగ్గరగా ఆగింది.

"రేపటినుంచి స్కూలు పదిహేనురోజుల్లో పరీక్షలు" అన్నాను.

"అంటే పదిహేనురోజులలోను ఈ ఇంటి సరిహద్దుల దగ్గరకుకూడా రావద్దని హెచ్చరించడమా?" అన్నాడు.

"అబ్బే! రావద్దనలేదు చదువు- చాకిరీలతోనే పని చెల్లిపోతుంది. ఇంక షికార్లకు-కబుర్లకుతీరిక వుండదే అని- నేనంటా" అన్నాను.

"అమ్మ దొంగా! మార్చేస్తున్నావు — నాకు బోధపడింది. నీ గడుస్తనం.చదువుదారి చదువుది- చాకిరీవారి ఛాకిరీది- కబుర్లదారి కబుర్లదీనీ—సరే నేను రేపు బొంబాయిపోతాను. మళ్ళీ శుక్రవారం నాటిసాయంకాలం రాణీగారి దర్శనానికి వస్తాను. సెలవా?" అన్నాడు.

సోమవారం ఉదయం స్కూలుకు వెళ్ళాను సాయంకాలం నాలుగుగంటలకు హెడ్మాష్టరుగారు కబురంపారు.

"ఏం నళినీ; ఏందిక్కయిందావు? ఇవాళనుంచి వెడతావా?" అన్నారు.

నేను ఇంటిలో పరిస్థితి అంతా వివరించి చెప్పాను.

"మీరు నామెడల చూపిన దయకు కృతజ్ఞురాలిని. అయితే నాదురదృష్టం. మా నాయన అసలు ఇల్లు మొగమే చూడ్డంలేదు, మా అమ్మకు పురుడువచ్చేరోజులు, పిల్లలకు వంట, సంరక్షణ వీటితోనే నాకాలం,నాఓపిక జీర్ణించిపోతున్నాయి. పరీక్ష ప్యాసైతే పదివేలు. ఇంతకీ నా ఆశలన్నీ ఆడియాసలే అయినాయి మేష్టారూ? ఆయన దగ్గరపనిలో చేరాలని, వార్షికోత్సవంనాటికి రెండు మంచి చీరలు కొనుక్కోవాలనీ ఎంతో ఆశించాను. కాని నాకు ఆశాభంగమే కలిగింది.ఇంతకీ ఆవేళ ఆ ఉత్సవాన్లో పాల్గొనే యోగం నాకు లేదు" అన్నాను.

అలా అంటూవుండగా నా కళ్ళనుంచి అశ్రువులు కారసాగాయి.

అది ఆయన చూడనట్లుగా ముఖం క్రిందకు వంచుకొని "సరె పోనీలె. పరిస్థితులు వీలివ్వనపుడు నువ్వేం చేస్తావు. కనుక, కాని వార్షికోత్సవానికి రాక తీరదు. ఆ వేళ వక్తృత్వపు పోటీలో నువ్వు తప్పక మాట్లాడాలి. చీరల సంగతి చాలా స్వల్ప విషయం వాటికోసం నువ్వేం తాపత్రయపడకు వెళ్లు" అన్నారాయన.

ఆ సాయంత్రం లీల నేను మాత్రమే ఇంటికి బస్సులో వెళ్లాం. కాంత రాలేదు.

మరునాడు చెప్పింది. సురేష్ మెహతా దగ్గర టైపిస్టు సెక్రటరీగా తాను చేరానని.

"డబ్బుకోసంకాదు నళినీ కాని సరదా,

(మిగతా 10 వ పేజీలో)

ఇంతవరకు నడిచిన కథ: వార్షికోత్సవంనాటికి కొత్త ఉడుపులు కొనుక్కోవడానికి, ఇంటి ఖర్చుకు సాయపడడానికి ఎలాగైనా సురేష్ మెహతా దగ్గర సెక్రటరీ పనికి ఉవ్విళ్లూరిన నళినికి తల్లి అనారోగ్య పరిస్థితి అవాంతరంగా ఏర్పడుతుంది. కుటుంబ పరిస్థితిని గురించి ఆవేదనతో పొగిలిపోతున్న సమయంలోనే లీల, ఆమె అన్న మోహన్ వస్తారు. అంతకుముందు కాంత ముఖతా మోహన్‌ను గురించి విన్న నళిని మోహన్‌ను చూడగానే తన విచారం మరిచిపోతుంది. ఆ తర్వాత జరిగిన కథా క్రమమే ఈ ఘట్టం.

—ఎడిటర్



చెన్నపురిలోని అడయార్‌లో ఇటీవల "గాంధీనగర్"కు రాష్ట్రపతి భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో తీయబడిన ఫోటో. మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ కె. వెంకటస్వామి నాయుడు, కార్పొరేషన్ కమిషనర్ శ్రీ సి. నరసింహంగారలను చిత్రంలో చూడవచ్చు

స్కూల్ ఫైనల్ అక్టోబర్ పరీక్షలు

వెంటనే సవరించవలసిన కొన్ని ముఖ్యలోపాలు

శ్రీ
గుమ్మిడిదల
వెంకట సుబ్బారావు

ఈ యేడు స్కూల్ ఫైనల్ పరీక్ష ఫలితాలు జిల్లాల వారీగా క్రింది విధంగా వున్నాయి.

జిల్లా	పరీక్ష యిచ్చిన విద్యార్థులు	ఉత్తీర్ణులైనవారు	నూటికి వంతు (1949)	1947 %
1. విశాఖపట్టంజిల్లా	1674	757	45.2	48
2. తూర్పుగోదావరి	1852	948	51.2	52
3. పశ్చిమ గోదావరి	1506	734	48.8	44
4. కృష్ణాజిల్లా	2032	802	39.5	38
5. గుంటూరుజిల్లా	2727	1286	47.1	42
6. నెల్లూరుజిల్లా	1133	522	46.	52
మొత్తం	109 4	5049	46.2	46.2

ఇంకా 328 మంది విద్యార్థుల ఫలితములు ప్రచురించబడవలసి యున్నది. గతసాలు రాష్ట్రం సగటు ఫలితాలు 54%.

దీనినిబట్టి అన్ని జిల్లాలలోను యీ చదువులో వెనుకబడి యున్నది. కృష్ణాజిల్లాఅనీ, కొంతవరకు కృష్ణా నీరు ప్రవహించే గుంటూరుసీమఅనీ, తేలుచున్నది. 1947లో కూడ యిట్టి ఫలితాలే వుండుట గమనించి, యిందుకు కారణము. "ఈజిల్లా విద్యార్థులు తోడి జిల్లాలవారికంటె హెచ్చుగ రాజకీయములు చిత్తగించుట యిందుకొక కారణమగునేమో విచారింపవలెనని నేను వ్రాసియుంటిని. ఆ ప్రశ్నకు సమాధానము నేడు మనము కనుగొనవలసియే యున్నది.

విజయవాడబస్తీ

ఇందు మా విజయవాడ విద్యాలయాలస్థితి బహు దుస్థితిలో నున్నదనడం నిస్సంశయం.

పట్టణ (గాంధీజీ) మునిసిపల్ హైస్కూలు ఫలితము లెట్లున్నవో యీ దిగువ పట్టీవల్ల మనకు తెలుస్తుంది.

1943 లో	42%
1944 లో	32%
1945 లో	29%
1946 లో	28%
1947 లో	23%
1948 లో	29%
1949 లో	20%

ఈ దుస్థితిని తొలగించుటకు గత 5,6 ఏండ్లుగా నేను కొంత ప్రయత్నించాను. గత సాలున చెన్నపురి ప్రభుత్వం మునిసిపల్ కౌన్సిలును, కమిషనరును తీవ్రముగు దర్యాప్తు తీసుకొని, పరిస్థితులు మార్చవలెనని ఉత్తరువు చేసింది. అందుపై కౌన్సిల్‌గాని, కమిషనరుగాని యేమి చర్య తీసుకొన్నారో తెలపదు. ఫలితంమాత్రం ఇంత అధ్వాన్నంగా వుంది.

గవర్నర్‌పేట మునిసిపల్ హైస్కూలులో గత సాలు నూటికి 67 మంది ఉత్తీర్ణులయారు. కాని యీ ఏడు 36% కి తగ్గిపోయింది.

ఇక ప్రైవేటు విద్యార్థుల అవస్థ వర్ణనాతీతం కావున్నది.

గత సాలున మద్రాసు ప్రభుత్వం అపాక మహామ్యాపీగా అక్టోబర్ పరీక్షలు ప్రసాదించింది. ఆ పరీక్షలలో మొత్తం రాజధానిలో 14901 మంది అభ్యర్థులలో 3233 అనగా 21.7% మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. మిగిలిన 11,670 మంది గతి ఘోరాతిఘోరం. వీరి ఫలితములు యీ జనవరిలో గాని తేలలేదు. మార్చి 18 న క్రొత్త పరీక్షలు ప్రారంభం. మొదట వీరికి మార్చి పరీక్షలకు దరఖాస్తు చేయుటకే అవకాశం ఇవ్వలేదు. కొంత ఆందోళనపైన ప్రసాదించారు. కాని ఇంగ్లీషు, తెలుగు, చరిత్ర మున్నగు పాఠ్య విషయాలు క్రొత్తవైనందున వీరిలో 10 వేల మందికి పైగా యేమిరోదక పరీక్షలకు దరఖాస్తు చేయుడమే మానివేశారు. పాత పుస్తకములతో పరీక్షయిచ్చుటకు అవకాశమివ్వాలని కొంత ఆందోళన జరిగినది. కాని, ప్రభుత్వాధికారులు అంగీకరించలేదు. అక్టోబర్ పరీక్షలపేరట ప్రభుత్వం రెండు లక్షలకుపైనా పరీక్ష రుసుములు సంపాదించింది. కాని 10 వేలకు మించిన విద్యార్థులకు వారి జీవితంలో ఒక సంవత్సరం వృధా చేసవేసింది: ఇట్టి భస్మాసురవరం లేకపోతే ఈ 10 వేలలో పెక్కుమంది మార్చి పరీక్షకే దరఖాస్తు చేసుకొని మరింత చదువుకొనేవారు.

1949 మార్చిలో మన ఆంధ్ర జిల్లాలలో స్కూల్ ఫైనల్ పరీక్షకు దరఖాస్తుచేసిన ప్రయివేటు విద్యార్థులు మొత్తం 2175 మంది. వీరిలో 222 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. అంటే నూటికి పది మంది. ఇందు రాయలసీమ జిల్లాలలో 525 మందిలో 12 గురు మాత్రమే ఉత్తీర్ణులైనారు. అనగా నూటికి యిద్దరు!

తిరిగి అక్టోబర్‌లో కూడ యీ విద్యార్థులకు పరీక్షలుంటాయట. ఈ విధంగా యీ ప్రయివేటు విద్యార్థులు రెండు సంవత్సరాలు కాలక్షేపముచేస్తే ప్రభుత్వం పుణ్యమూఅంటూ జీవితాలు వృధాపరచుకొన్నవా రవుతారు. కాబట్టి అక్టోబరు పరీక్ష విధానంలో ఎట్టి లోపాలున్నవో ప్రభుత్వ, ప్రజానాయకులు వెంటనే యోచించి, సవరించాలి. ఈయేటి ప్రైవేటు విద్యార్థులకొరకు సప్లిమెంటరీ క్లాసు ప్రకటించడంకూడా అవసరమే.

ఇంకొక చిత్రం: ఆంధ్ర యూనివర్సిటీ తమ మెట్రిక్ పరీక్ష స్కూల్‌ఫైనల్‌తో సరిసమానమని అంటుంది. కాని ఒకసారి స్కూల్‌ఫైనల్ తప్పినవారు మెట్రిక్ పరీక్షకు ప్రైవేటుగా పోకూడదు: ఆ అర్హతకోసం విద్యార్థి స్కూల్‌ఫైనల్ పరీక్షలో రెండునాళ్లు తప్పాలట! స్కూల్‌ఫైనల్ పరీక్షకు సెప్టెంబరు పరీక్షలున్నవి. సెప్టెంబరులో ఉత్తీర్ణులైన విద్యార్థులకు వెంటనే ప్రవేశమిచ్చే కళాశాలలు మన ప్రాంతంలో ఏర్పటాలేవు. ఈ యిబ్బందులన్నీ ప్రభుత్వం, విద్యాభిమానులు వెంటనే యోచించి తగు ప్రక్రియలను నిర్ణయించటం అత్యవసరం.

మిడిల్ స్కూల్స్‌లో హిందీ బోధ

జూన్ 22 తేదీన మంత్రివర్గ సమావేశంలో చర్చ

మద్రాస్, జూన్ 17—

ఉన్నత పాఠశాలలో మొదటి ఫారంనుంచి విద్యార్థులకు మాతృభాష, ఇంగ్లీషుతో పాటు హిందీ కూడా నేర్పాలా? అనే విషయంపై జూన్ 22 వ తేదీన జరగనున్న మద్రాస్ మంత్రివర్గ సమావేశంలో చర్చింపబడుతుందని తెలుస్తున్నది.

ఇప్పటికి తెలుస్తున్న దానినిబట్టి మొదటిఫారం నుంచి కూడా హిందీభాష బోధించాలనే మంత్రివర్గం నిశ్చయించవచ్చు.

ఈ మధ్యనే ఈ సమస్యను పరిశీలించ డానికి నియమింపబడిన మంత్రి వర్గ ఉపసంఘంవారు మొదటి ఫారంనుంచి విద్యార్థులకు ఇంగ్లీషు నేర్పాలని, రెండవ ఫారంలో హిందీ నేర్పే విషయం స్కూళ్ళ నిర్వాహకుల విచక్షణకు వదలివేయాలని సిఫార్సుచేశారు.

హిందీభాషకు సంబంధించినంత వరకు ప్రస్తుత విధానం మార్పుచేయబడదనే తాను భావిస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి శ్రీ మాధవమీనన్ నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు. ఇక, మాతృభాషలోనే విద్యాభ్యాసం చేయడానికి అవకాశాలు కల్పించాలనే విషయంపై మాట్లాడుతూ విద్యాశాఖ డైరెక్టరుకు యిప్పుడుకూడా ఏ తరగతిలోనైనా ఆయిదుగురు విద్యార్థులున్నప్పటికి వారికి మాతృభాషలోనే విద్యగరపాలని స్కూళ్ళ నిర్వాహకులను ప్రోత్సాహించడానికి అధికారం వున్నదని శ్రీ మాధవమీనన్ పేర్కొన్నారు.

అవసరమైతే ఈ అధికారాన్ని ఎక్కువగా వుపయోగించాలని విద్యాశాఖ డైరెక్టరుకు ఆదేశించబడుతుందని చెప్పారు.

మొదటిఫారంలోనే విద్యార్థులు మాతృభాషను నేర్చుకోవడానికి అంతగా కష్టం వుండదని నగరంలోని హెడ్‌మాష్టర్లు కొందరు ప్రభుత్వానికి తెలియజేశారట.

గడచిన మే నెల 17 వ తేదీన గల్ఫ్‌రేవులో రుమేనియా కావలివాని తుపాకీగుండుకు గురి అయిన పాకిస్థాన్ నావికుని విషయమై దర్యాప్తు జరపాలని పాకిస్థాన్ ప్రభుత్వం జూన్ 17 వ తేదీన కోరింది.

భవిష్యద్వాణి

నీ విషయమై 1949 సంవత్సరంలో ఏమి జరుగబోవును?

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదియు, నీ సరియైన దశ గురించియు నీవు తెలుసుకొనగోరినయెడల, ఒక పోస్టుకార్డుపైన ఏదేని ఒక పుష్పము పేరువ్రాసి, నీవు వ్రాయు తేదీ వేళ వివరములతో, నీ సరియైన చిరునామాతో వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేది లగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును, నీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము మొదలగునావిని గురించి స్పష్టముగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. చార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేమైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుట చేయబడును. వివరములు మా పూర్తిపైన పంపబడును. మేము పంపిన ఫలితము నీకు తృప్తిగా నుండనిచో, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిత్ దేవదత్తశాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తార్‌పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A.P.M.) KARTARPUR, (E.P)

మోటార్ భీమా



మీ మోటార్ బండ్లను పక్షీకాదిన మోటార భీమాకు మిక్కిలి పెద్దదియు అభివృద్ధికరమైనదియు. సరసమైన ప్రీమియము రేట్లకును, ఆలస్యము లేకుండ క్లెయిములు పరిష్కరించుటకును పేరుపొందినట్టియు మోటార్ భీమా సంస్థవద్ద భీమా చెయ్యండి.

The VANGUARD FIRE & GENERAL INSURANCE Co., Ltd., Head office: MADRAS.1 N.201

ఆంధ్ర బ్రాంచి: ప్రకాశంరోడ్డు - గవర్నరుపేట బెజవాడ

రవి టాయిలెట్టు వారు

రవి గ్లిసరిన్ సోపు

అందమునకు, వర్చస్సుకు రవి గ్లిసరిన్ సబ్బు అన్ని కాలములలోను వాడతగినది.

వ్యాపార వివరాలకై వ్రాయవచ్చును.

డిస్ట్రిబ్యూటర్లు:- THE NEW STAR & CO., (No. 6, Bus Terminus), Tondiarpet, Madras



పనులను స్వయముగా శీఘ్రముగాను చురుకుగాను యాత్రోత్త విధముగా నెరవేర్చుకొనుటకు హిందూదేశములోని గొప్ప ఉద్యోగస్థులందరు వైమానిక ప్రయాణములుచేస్తున్నారు. సీట్లు రిజర్వు చేసుకొనుటకు తొందరగాయున్న వ్యాపారస్థులు కుక్స్ ఆఫీసుకు వెళ్లచున్నారు. వేగమునకు, ఖర్చుతక్కువకు మద్రాసునుంచి ఢిల్లీ వెళ్ల మార్గము అందరికి తెలిసియేయున్నది. 10 ½ గంటలలో దాను పోను చార్జి రు. 503/8/-.

విమానప్రయాణమా? కుక్స్

బ్రాంచీలు: బొంబాయి-కలకత్తా-కొలంబో-కరాచి లాహోరు - మద్రాసు - న్యూఢిల్లీ రంగూను - సిమ్లా - సింగపూరు.

ప్రయాణసౌకర్యములకు వెళ్లండి థామస్‌కుక్ అండ్‌సన్ (కాంటినెంటల్ అండ్ ఓవర్‌సీస్) లిమిటెడ్.

Latest IRP Radio



మోడల్ 476 యు/వి

మిత్రీ-ఇన్-సన్ సెటు ఏసి/డిసి/బ్యాటరి. మీ రెక్కడున్నను ప్రపంచంతో సంబంధం కలిగి యుండవచ్చును. ఖరీదు రు. 310 (బ్యాటరీతో)

AGENTS: KAR & CO., NO: 2, THAMBU CHETTY ST., MADRAS.1

కృష్ణా అండ్ ప. గో. జిల్లాలకు ఏజంట్లు: బి. ఆర్. బి. అండ్ కంపెనీ, గుడివాడ.

గుంటూరు జిల్లాకు ఏజంట్లు: ది ఆంధ్రా ఎలక్ట్రికల్ హౌస్, గాంధీచౌకు - తెనాలి.

రూపవాణి

మెక్సికోలో ఫిల్ము పరిశ్రమ ★★

మెక్సికో-ప్రకృతి సౌందర్య గరిమకు మహా ప్రసిద్ధి పొందినది. ఆ వాతావరణంలోని సొంపు-అక్కడి శిల్పంలోని వైభవోన్నతి. గడ్డి టోపీ లతో చిత్రంగా కనిపించే ఆ ప్రజల వేషాలు-మెక్సికన్ ప్రజల నాగరికతా ప్రాదుర్భావాన్ని ఆ మూలాగ్రంగా ప్రతిఫలించే రాతి కట్టడాలు, శిథిల గోపురాలు, పురాతన మత దేవళాలు, రకరకాల వృక్షాలు-నదులు-మైదానాలు-ఇవి చూస్తే ఏ చిత్ర నిర్మాత అయినా "ఓహో! ఇంక స్టూడియోలు ఎందుకు! ఈ మనోజ్ఞ ప్రకృతిరంగంలో ఎంత అద్భుతమైన చలన చిత్రాలను తయారు చెయవచ్చు!" అని ఆశ్చర్యపడక మానడు.

వీటికి మెక్సికో హాలీవుడ్‌కు దగ్గరనే వుండి హాలీవుడ్ నిర్మాతల దృష్టి మెక్సికోపై ప్రసరించక పోలేదుకూడా.

అయితే మెక్సికో రమణీయకతనుచూసి, ఆశ్చర్యంతో విభ్రాంతి పొందే అవకాశం మటుకే హాలీవుడ్‌కు మిగిలింది.

"మీరు ఇక్కడికి వచ్చి చిత్రాలు తయారు చేసుకొనడానికి మేము సమ్మతించం. బాగున్నా-ఓగున్నా మేము ప్రత్యేకంగా చలన చిత్రాలను నిర్మించుకొంటాం" అని మెక్సికో ప్రభుత్వం హాలీవుడ్ కోటీశ్వరులకు కచ్చితంగా చెప్పింది.

అయితే దేశం పెద్దది నిర్మాతలకు—నటీనటులకు ఉత్సాహమైతే వుందికాని సాధనసంపత్తి ప్రకృతి సౌందర్యాన్ని ఉన్నదున్నట్లుగా చూపించడానికి దూరాభారం రవాణాకు అయ్యే మితిమీరిన వ్యయభారం వీటివల్ల మెక్సికో నిర్మాతలకు — ఆ వైభవాన్ని వినియోగించుకొనె అవకాశం లేకపోయింది.

దీనివల్ల ఉన్న పరిమితావకాశాలతోనే — జానపద చిత్రాలను తయారు చేసుకోడానికే మెక్సికన్ చలనచిత్ర నిర్మాతలకు వీలిచ్చింది.

గ్రామీణం పాడుకొనే పాటలతో — మెక్సికోలో తయారైన తొలిచిత్రం "ఓవర్ దేర్ ఆన్ ది బిగ్ రాంచ్" అన్నది అమెరికా అంతట పేరు పొందింది. దీనిలో టిటో గ్వ్యాజార్ ప్రధాన భూమిక నిర్వహించాడు.

అయితే కాలక్రమేణ హాలీవుడ్ చిత్రాలు, బ్రిటిష్ చిత్రాలు మెక్సికోలో ప్రవేశించడంతో ఈ జానపదచిత్రాలపట్ల ప్రజల ఆసక్తి తగ్గింది.

దీనితో ప్రజలదైనందిన సమస్యలతో—తమ ఆదారాలు, సంప్రదాయాలు, నాగరికత ఉట్టిపడే ట్లు కొత్త పంథాలోనవల చిత్రాలు తయారు చెయ్యకపోతే పరిశ్రమ నిలబడనేరదని మెక్సికాన్ నటీనటులు, దర్శకులు మెక్సీషియనులు గ్రహించారు. విదేశాలనుంచి వచ్చే చిత్రాలతో పోల్చి చూడుకొనడంతో తమ చిత్రాలలో వుండే లోటుపాట్లను గ్రహించారు.

మెక్సికలీగా తమ చిత్రాలు నిర్దుష్టంగా వుండడానికి అవసరమైన యంత్రపరికరాలను తెప్పించుకొన్నారు.

ఆ తర్వాత చలనచిత్రాల నిర్మాణాన్ని ఒక క్రమ విధానంలో 1938 నుంచి ప్రారంభించారు.

పాంచో కాబ్రెరాదర్శకత్వాన "ది నైట్ ఆఫ్ ది మయాస్" చిత్రం తయారయింది.

అర్టురో వా డికార్డువా నటించిన ఈ చిత్రం అద్భుతంగా వుందన్నారు.

ఆ తర్వాత డైరెక్టర్ జులియా బ్రాకో "డన్‌క్" అనే చిత్రం తయారు చేశాడు.

డైరెక్టర్ ఎమిలియో ఫిర్నాండెజ్ "బూగన్ విల్లి" "ఎనాస్ డన్ డవన్స్"; వైల్డ్‌ఫ్లవర్ "మెరియా కాండెలేరియా" అనే నాలుగు చిత్రాలను తయారు చేశారు.

ఈ సాలుగింటిలోను డో లొరెస్ డెల్ రియో నాయికగా నటించింది.

డైరెక్టర్ రాబరోగెవాల్డన్ "ది అదర్‌వన్" అనే చిత్రం నిర్మించాడు.

ఇతడే "లాకారిటా" (ది చారియట్) అనే చిత్రం తయారుచేశాడు.

అయితే వీటితోపాటు జర్రి నెగ్రెటీతో జానపద చిత్రాలు కూడా తయారౌతూనే వచ్చాయి.

ఈమె నటించే చిత్రాలను ప్రజలు విరగబడి చూసేవారు.

చార్లిచాప్లిన్ వలెనే మెక్సికోకు ప్రసిద్ధ హాస్య నటుడు కాంటిన్ ఫ్లాస్ (అసలు పేరు మారియో మూరెనో) వున్నాడు.

"త్రీ మస్కెటీర్స్." "దట్ ఈజ్ ది డిటెయిల్," "ది అన్‌నోన్ సోల్జర్." "వన్ డే ఇన్ హెల్." "ది సర్కస్" "ఐ యామ్ ప్యూజిటివ్" మొదలైన పెక్కు చిత్రాలలో అత్యద్భుతంగా నటించాడు.

మెక్సికో సిటీ శివార్లలో వున్న చురుబుస్కో స్టుడియోలో ఇతని చిత్రాలు తయారౌతాయి. ఈ స్టుడియోలో సగంవాటా ఎమిలియో కారెగాడి - సగం ఆర్. కె. ఒ. రేడియో పిక్చర్స్ (హాలీవుడ్) వారిది.

మెక్సికోలో సాలీనా మొత్తం 60 చిత్రాలు—(అంటే హాలీవుడ్‌లోని ఒక స్టుడియోసాలుకు తయారుచేసే అన్నిచిత్రాలు) నిర్మించబడతాయి.

ఇవి మూడుతరహాలు. ఏ క్లాస్ చిత్రానికి 10 లక్షల మెక్సికన్ పెసోలు. బీ క్లాస్ చిత్రానికి 6,00,000 పెసోలు, సిక్లాస్ చిత్రానికి 3,00,000 పెసోలు ఖర్చు అవుతుంది.

అయితే ప్రతిచిత్రం ఎంతో బాగుంటుంది.

మెక్సికో, అర్జెంటినాలలోని స్టుడియోలో నటీనటులను ఎరువు తీసుకు వెళుతూవుంటారు. ఉచ్చారణలో తేడావున్నా. స్పానిష్‌భాషలో తయారైతే చాలు ప్రజలు బ్రహ్మానందంతో చూస్తారు.

మెక్సికోలో తయారైన మూడుచిత్రాలు ఎమిలియో ఫెర్నాండెజ్ డైరెక్టు చేసినవి, దక్షిణ అమెరికాదాటి కొన్నివిదేశాలలోకూడా ప్రదర్శించబడినవి.

ఫ్లోర్‌సిల్వెస్ట్రీ (వైల్డుఫ్లవర్); "మారియా కాండెలేరియా" "ఎనమరోడా" అన్నవి ఈమూడు.

మెక్సికోలో ఏ చిత్రం తయారైనా మెక్సికన్ ప్రజల విజ్ఞానం, సంస్కృతి, వారి శరీరంలోని

చిత్రజగతి

బొంబాయి ఫేమస్ పిక్చర్స్‌వారు "హమారీ మంజిల్" చిత్రం పూర్తికాగానే శ్రీ స్వామిరామ తీర్థ జీవిత చరిత్రను చలనచిత్రంగా నిర్మించ దానికి పూనుకొంటారు.

* * *

గోయెల్ సినీ కార్పొరేషన్‌వారు నళినీ జయవంత్, శేఖర్‌లతో "అనఖేన్" అనే చిత్రం తయారు చేస్తున్నారు.

* * *

డైరెక్టర్ శాంతారాం "శకుంతల" చిత్రం ప్రారంభించారు. జయశ్రీ, పృథ్వీరాజులు ప్రధాన భూమికలు నిర్వహిస్తారు.

రష్యాలో రోబ్సన్‌కు అత్యంత ఘన స్వాగతం

అమెరికన్ నీగ్రోగాయకుడు

రష్యాలో అత్యంత గౌరవాదరణలు పొందిన నీగ్రోగాయకుడు పాల్‌రోబ్సన్ గత 16 వ తేదీన మాస్కోనుంచి అమెరికాకుబయలు దేరాడు.

మాస్కో, స్టాలిన్ గ్రాడ్‌లలో రోబ్సన్ ప్రదర్శనాలకు వేలాది వేల ప్రజలు టికట్లకై విరగబడ్డారు. ఇక రేడియోల ద్వారా లక్షలాది రష్యనులు ఆయన సంగీత మాధుర్యాన్ని ఆస్వాదించారు.

రచయితల సంఘాలలోను, కళావేత్తల సంఘాలలోను. ఇతర సంఘాలలోను కూడా రోబ్సన్ గాన కళాప్రదర్శనలిచ్చాడు. రోబ్సన్‌కు మిక్కిలి ప్రియమైన రెండు పాటలు పదిహేను రోజులలో రష్యాఅంతటా పాడడం మొదలు పెట్టారు.

శనివారం రాత్రి మాస్కోలోని గోర్కీ పార్కులో రోబ్సన్ సంగీతకచేరి చేసినప్పుడు 12,000 మంది హాజరయారు. ప్రజలు ఆనంద పరవశులై మిన్నుముట్టేటట్లు హర్షధ్వానాలు చేశారు. ఇరవై సంవత్సరాలలోపు పిల్లలు వేదిక వద్దకు గెంటుకువచ్చి రోబ్సన్‌పై పూలవర్షం కురిపించారు.

"ప్రావ్దా"లో తన పర్యటనగురించి రోబ్సన్ వ్యాసం వ్రాస్తూ, క్రిందివిధంగా పేర్కొన్నాడు.

"శ్వేతజాతివారి బాలబాలికలు నన్ను ముద్దు పెట్టుకున్నారు, ప్రత్యేకంగా కోసితెచ్చిన పువ్వులను నాకు సమర్పించారు, ఇక నాస్వదేశం అమెరికాలో, కేవలం నీగ్రోలుమాత్రమే ఎక్కవలసిన ట్రాముకారులలో నేను ఎక్కాలి. నేను నీగ్రోను గనుక అక్కడ సదా అవమానమే జరుగుతూ వుంటుంది."

"మాస్కో బోల్షివిక్" పత్రికా విలేఖరితో రోబ్సన్ యిలా అన్నాడు:

"ఆధ్యాత్మికంగా మిక్కిలి ఉత్తేజితుడనై రష్యానుంచి వెళుతున్నాను. శాంతిస్థాపనకై తీవ్ర యుద్ధంలో పాల్గొనడానికి ఎగిరి వెళ్ళడానికి నాకు రెక్కలు మొలిచినంత ఉత్సాహం కలిగింది."

ప్రభాత్ స్టుడియోస్ మూసివేత

బొంబాయి, జూన్ 18—

తుకారాం, ఆద్మీ, జ్ఞానేశ్వర్, రామశాస్త్రివంటి మహాద్భుత చిత్రాలను తయారుచేసి సుప్రసిద్ధిపొందిన పూనా ప్రభాత్ ఫిలింస్టుడియోస్ జూన్ మొదటి తేదీని మూసివేయబడినవని తెలుస్తున్నది.

కరాచీ జూన్ 16—

కెనడాలో పాకిస్థాన్ రాయబారిగా నియమింపబడ్డ మిస్టర్ మహమ్మదాలీ(ఈయన బర్మాలోకూడా పాకిస్థాన్ రాయబారిగా పనిచేశాడు) పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ బహుశా వచ్చే ఆరు మాసాలలో బర్మా గండం గడచి గట్టెక్కగలదనే ఆశాభావాన్ని ప్రకటించాడు.



ప్రెసిడెంట్ ట్రూమన్‌తో సంభాషించడానికి వెళ్లేముందు వాషింగ్‌టన్‌లోని ఇండియా రాయబారి కార్యదర్శి శ్రీ పి. ఆర్. సేన్‌తో ముచ్చటిస్తున్న బొంబాయి మేయర్ శ్రీ యస్. కె. పాటిల్, జి. డి. బిర్లా.

9 వ పేజీ తరువాయి

రాగరేఖ- సీరియల్ నవల

మా నాయనతో చెబితే — పోనీలే పని నేర్చుకొన్నట్లయినా వుంటుంది.కనుక వెళ్లి చేరమన్నాడు. ఎంత మర్యాద? ఎంత ఆదరణ చాలా పొరపాటు చేశావు నళినీ, తిరస్కరించి. నీకైతే — ఎంతో ఉపయోగంగావుండేది."

ఆ తర్వాత మూడువారాలు గడిచినై. స్కూల్లో ఇంటి చిక్కులు ఏమీ జ్ఞాపకానికి వచ్చేవికావు. కాని బయటకువచ్చి బస్సులో కూర్చోగానే మనస్సు ఏమో క్రుంగిపోయేది.

అయితే ఇంటికి రాగానే అమ్మ కళ్ళల్లో కనిపించే అదైన్యం—ఆ అదైర్యం నాగుండెల్లో ప్రళయాన్ని రేపేవి.

రాత్రి తొమ్మిది గంటలకు నాయనవచ్చేవాడు, భోజనం చేసేవాడు, ముసుగుపెట్టి పడుకొనేవాడు.

"పగలంతా పనిచేసి, వచ్చి వచ్చే మగాడికి కాస్త విశ్రాంతి- కాస్త కులాసా లేకపోతే ఎలా? ఏ స్నేహితుడిదగ్గరనో, క్లబ్బులోనో, ఓ గంట రెండుగంటలు గడిపితే ఆశ్రమ కనబడదు" అనే వాడు.

ఇక అర్ధరాత్రికి తిరిగి వస్తేనా?

ఎవరోగాని ఆ చంద్రాబాయి ఇంటికి నాయన వెళుతున్నట్లు వదంతులు చివరకు స్కూలుదగ్గర కూడా వినిపించసాగాయి. నాకు ఆయన పరువు పోతుందని గుండె దడ. ఇంటికి వస్తూనే ఒకటే మండుకుపచ్చేది కోపంతో, అమ్మకు ఆయనంటే పూర్తిగా విరక్తి కలిగింది.

రోజులు గడిచిపోతున్నాయి. పరీక్షలు పూర్తి అయ్యాయి. ఆ వేళ వార్షికోత్సవం.

మధ్యాహ్నం మూడుగంటలకే స్కూలుకు వెళ్లాలి. ఓ నారి చీలను, కాంతను చూసినవారుని బయలుదేరాను. తిరిగి పది గంటలకు ఇంటికి వచ్చేసరికి మా అమ్మ "నళినీ! ఫోన్లో ఏదో బంగీ వచ్చిందమ్మా!" అంది.

ఆ బంగీ విప్పిచూశాను. రెండు సిల్కు చీరలు. ఒకటి ఊదారంగుది. మరొకటి తెల్లది. వాటికి సరిపోయేటట్లు రెండు సిల్కు జాకెట్లు. వాటిమధ్య ఒక చిన్న చీటీవుంది.

అందులో ఇలా వుంది:

"చెల్లీ! నళినీ! మాకు పిల్లలులేరు. నువ్వే మా పిల్లవనుకొన్నాం. నీకు రెండు చీరలు పంపాం. ఇవి నువ్వు నేటి వార్షికోత్సవానికి ఉపయోగించుకొంటే మేము ఎంతో సంతోషిస్తాం. నీకోసం ఎదురుచూస్తూ వుంటాం.

దమయంతీదేవి, మణిమోహన్ వ్యాస్."

మా హెడ్మాస్టరుగారు పంపిన చీర లివి. మా అమ్మకు చూపించాను. కుటుంబంవున్న దుస్థితికి మా అమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకుంది. నామాట చెప్పనే అక్కర లేదు.

ఆనాటి మధ్యాహ్నం రెండు గంటలకే స్కూలుకు వెళ్లి వాయాను మా హెడ్మాస్టర్ గారి భార్య నన్ను దగ్గరకి దీరదీసి "మా తల్లే" అని ముద్దుపెట్టుకుంది.

వార్షికోత్సవం దిగ్విజయంగా జరిగింది. వక్తృత్వంలోను, సంగీతంలోను నాకు మొదటి బహుమతులు వచ్చాయి.

కార్యక్రమం ముగిసేసరికి పదిన్నర అయింది. నేను బయటకురాగానే మోహన్ కనిపించాడు.

"కారు తీసుకువచ్చాను నీకోసం" అన్నాడు. నాకు ఆరోజున ఎంత సంతోషంగా వుందో చెప్పలేను.

కారులో ఇంటికి వెళుతుండగా "మీ దర్శనమే దుర్లభమైంది. ఏదైనా ఉద్యోగంలో చేరావా" అన్నాను.

"ఉద్యోగం ఎంతసేపు మూడుగంటలలో అవుతుంది. నేనే తిరుగుతూన్నాను. అప్పుడే ఏదో ఒక పనిలో స్థిరపడ్డామా, ఇంకా కొన్నాళ్ళపాటు స్వేచ్ఛగా మనసు పుట్టిన చోటుకు పోయి తిరగడమా అని. మా అమ్మ అప్పుడే పెళ్ళి చేసుకోరా అంటుంది ఎందుకు ఇప్పట్నుంచి గుదిబండను మెడకి తగిలించుకొని బాధపడ్డం- అని నేనే వెనుతీస్తున్నాను"

"ఆయితే భార్య గుదిబండ అన్న మాట" అన్నాను నవ్వుతూ.

"కాదులే."

"పోనీ పెళ్ళి చేసుకోవడమే మానేస్తేసరి—ఏబంతా వుండదు."

"అయితే నేను ఇక్కడికి అడ్డే తయమగా బాకుంగా వుండాలని అనుకొనే ఆడడంమానే శాను తెలుసా?"

"మీకు మాహీంచేసిన అపకారం ఏమిటి?"

"మనస్సును ముళ్ళు గ్రొంది. లేనిపోని కోరికలు పుట్టిస్తోంది లేనిపోని బాధలు బంది ఇప్పట్నుంచి ఎందుకు?"

కారు ఇల్లు చేరింది.

"ఇంత సెలవిప్పిస్తారా? మీరు మీ బాధర ఇందీలో సహా ఇంటికి పోవచ్చు" అన్నాను.

మోహన్ నవ్వాడు.

మరునాటినుంచి సెలవలు. ఉదయం లేచింది మొదలు రాత్రి యెనిమిదింటివరకు ఇంట్లో పని పాటులతో చెల్లిపోయేది.

ఎనిమిదింటికి మోహన్ వచ్చేవాడు. ఇద్దరం కాసేపు మా ఇంటి వెనకనే వున్న తోటలో కబుర్లు చెప్పుకుంటూ గడిపే వాళ్ళం.

ఇద్దరిమధ్య ఆ రోజుకారోజు చనువు హెచ్చ సాగింది, ఒకనాడు "ఇంక ఇక్కడ వుండలేను, బొంబాయి పోదాంరా" అన్నాడు.

"నేనుకూడా ఎందుకు?"

"ఏదో ఉద్యోగం చేస్తానన్నావుగా? నేను నవ్వు కూడా ఉద్యోగం చేసుకొనవచ్చు. ఇద్దరం సంపాదించింది హాయిగా ఖర్చు పెట్టుకోవచ్చు."

"నాకేం బోధపడలేదీ మాట." అన్నాను.

"అవును బోధపడదు. మీ అమ్మను అడుగు తాను ఇవాళో రేపో. ఆవిడ అభిప్రాయం తెలుసుకొని, మంచిరోజు చూపిస్తాను. మా అమ్మ-మా చెల్లికూడా ఊఁ అన్నారు."

"దేనికి ఊఁ అన్నారు?"

"అమ్మదొంగా? నాచేత చెప్పిద్దామని. నేను చెప్పను. నీ అంతట నువ్వే ఆమాట అనాలి, లేదా ఊహించుకోవాలి."

ఇంతలో తమ్ముడు కేశవ్ కేకవేశాడు. మోహన్ వెళ్ళిపోయాడు.

"ఇప్పుడింది మెడకు గుదిబండ ఎందుకన్న మోహన్ మనస్సు ఇంతలో మారిపోడానికి నేను ఆశ్చర్యపడ్డాను.

నాలో నాకు తెలియకుండానే అతనిమీద ప్రేమ కలిగిన మాట వాస్తవం. అయితే జీవిత నౌక ఏ దారినిపోయేదీ స్థిరపడకుండానే ఓపెంక అమ్మ ఆరోగ్యం తిన్నపడకుండానే ఈ ప్రస్తావన దేనికీ అనుకున్నాను.

ఆ రాత్రి భోజనాలు చేస్తుంటే అనంత్ "అక్కా! నువ్వు మోహన్‌ను పెళ్ళి చేసుకొంటావా?" అని అడిగాడు.

"ఏం అలా అడుగుతున్నావు?"

"వద్దు అక్కా! మేమంతె అతనికి బొత్తిగా ఇష్టంలేదు. ఎప్పుడువచ్చినా కసురు కుంటాడు."

"అయినా నళినీ! ఇప్పట్నుంచి ఎందుకమ్మా! అందులో ముక్కుపచ్చలారని రకం. ఇప్పుడున్న మాట మరో గంటపోతే వుండదు. పోనీ వాళ్ళ వాళ్ళు మీ నాయన అయినా ఇంకా మాటా మంతి అడుకోలేదయ్యె. అతగాడి ఆస్తి ఎంతో - తెలియదయ్యె."

"ఏమోగాని, వేదింపుగ తింటున్నాడమ్మా ఇద్దరం ఉద్యోగం చేసుకోవచ్చని...."

ఆ తరవాత ఆదివారం నాడు మళ్ళీ నేను మోహన్ ఎగ్జిబిషన్ చూడ్డానికి బొంబాయి వెళ్ళాం అక్కడ కొంత తానపడ్డది.

"మోహన్‌లాల్ జీ! నళిని మిమ్మల్ని కష్టేసిందా? అసలే అయామమైపోయిందా?" అంది.

"నన్నేం కష్టపెట్టలేదు. స్నేహితురాలవు కనక నిన్నే కష్టపెట్టుంటాడే" అన్నాడు మోహన్.

"అమ్మకు ఒంట్లో బాగా లేదు. పోదాం ఇంక" అన్నాను. రాత్రి ఇంటికి వచ్చే సరికి ఎనిమిది దాటింది అమ్మ ఆయాసపడుతూవుంది.

"తల్లీ! డాక్టర్‌కు ఫోన్ చెయ్యి" అంది.

వెంటనే కాంత ఇంటికి పరిగెత్తాను.

అరగంటలో డాక్టరు ఊర్మిళాబాయి వస్తానంది.

ఈ లోపుగా అమ్మ చెప్పిన ఏర్పాట్లన్నీ చేశాను.

డాక్టర్ వచ్చింది. అమ్మను పరీక్షించింది. రాము, కేశవ్ పడుకున్నారు. నేను అనంత్ మేలుకొనేవున్నాం. డాక్టరమ్మకేది కావాలంటే అది అందిస్తున్నాం.

సరిగా 12-30కు ఫోన్ కారు కూత వినిపించింది. ఉర్మిళాబాయి సిస్టరు తెచ్చి నాకు అందించింది.

తొట్టిలో పడుకోబెట్టాను. అనంత్ అదినిగ్రన్నను ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

అమె నన్ను పిలిచి "మీ అమ్మ చాలా నీరసంగావుంది, గుండెకు చాలా ఒత్తిడి కలిగింది. ఒకసారి వచ్చి చూడు" అంది. నాకు గుండెలు ఆగిపోయినంత పనయింది.

మా అమ్మపాపని తీసుకురమ్మంది. తీసుకవెళ్లాను.

అమ్మ చాలా నీరసంగా పాలిపోయినట్లు వుంది ముఖంలో దిగులుతోచింది. మెల్లగా ఆగి ఆగి ఆయాసపడుతూ ఇలా అంది.

"నాయన రాలేదూ?"

"లేదమ్మా!"

"కర్మం. అమ్మా.... నాయని.... తిరింది.... పాప.... నాది.... కాదు. పీదే.... మన.... ఇలవే.... దుర్గ.... పేరు.... పిల్లలు.... జాగ్రత.... ఆస్.... అప్పా!"........

అంతే! కన్ను మూసింది నేను, అనంత్ వెక్కి-వెక్కి ఏడుస్తూ రాగానే రాము కేశవ్‌లు కూడా లేచివచ్చారు. మమ్మల్ని చూసి వాళ్లుకూడా బోయిన ఏడవ సాగారు.

(సశేషం)

1950 ఏప్రిల్‌కు బొంబాయి రాష్ట్రంలో పూర్తిగా మద్యనిషేధం

బొంబాయి, జూన్ 16—

1950 ఏప్రిల్‌కు బొంబాయి రాష్ట్రమంతటా మద్యనిషేధం అమలు పరచబడుతుందని అబ్కారీశాఖమంత్రి శ్రీ ఎల్. ఎం పాటిల్ నేడు అన్నాడు.

బొంబాయి రాష్ట్రంలో ఏడాదికి 40 కోట్లరూపాయల విలువగల సారాయి వాడబడుతుందని, దీనివల్ల ప్రభుత్వానికి పన్నుమూలంగా 10 కోట రూపాయల రాబడివుండేదని, ఒక్క బొంబాయి నగరంలోమాత్రమే 13 కోట మాదకపదార్ధాలు ఖర్చవుతున్నవనీ దీనివల్ల నాలుగుకోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదా కలుగుతున్నదని ఆయన అన్నాడు.

మద్యనిషేధంవల్ల 20,000 మంది నిరుద్యోగు లవుతారని ఆయన తెలిపాడు.

అసెంబ్లీ సమావేశానికి అనాయకులైన ఇరువు అగంతుకుల రాక

మద్రాసు, జూన్ 16—

ఎవరో ఇద్దరు చెన్నపురికి కొత్తవారువలె వున్నారు. నేటి మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశమవుతుండగా, తాము పాటించవలసిన నియమాలేమీలేనట్లు నిస్సంకోచంగా అసెంబ్లీహాలులోకి చొరబడ్డారు. వీరిద్దరూ వస్తూవుండగా స్పీకర్ శ్రీ శివషణ్ముఖంపిళ్లై గమనించాడు. అసెంబ్లీని చూడడానికి వచ్చిన ఇద్దరూ ఇంకా బాగాముందుకు పోకుండానే అసెంబ్లీ వార్డెంటు బయటికి లాక్కువచ్చాడు.

అనంతరం మీరు ఎవరు? ఎందుకువచ్చారు? అని పోలీసులు ప్రశ్నించారు.

"విజిటర్స్‌పాస్, ఫారంమీద ఒక ఫస్యుపిచే సంతకం పెట్టించుకోవాలనుకున్నాం మమ్మల్ని తెలిసిన ఆయన ఏదో సంజ్ఞచేశాడు. లోపలికి రమ్మన్నాడు కామోను అనుకున్నాం చొరవచేసి లోపలికివెళ్ళాం అంతే" అని "యాత్రికులు" జవాబు చెప్పారు.

పాసిపాస్పోలాలను పరిశీలించిన తరువాత పోలీసులు వారిని హెచ్చరించి వదిలివేశారు.

జూపూడి సంఘటన

నిడుబ్రోలులో సోదాలు, మరికొంతరి అరెస్టు

నిడుబ్రోలు, జూన్ 16—

ఈనెల 11వ తేదీన జూపూడి గోపాలిసుస్టేషన్‌పై కమ్యూనిస్టులు దాడిజరిపిన సందర్భంలో పోలీసులు చేసినకాల్పుల ఫలితంగా తొడకుగుండుదెబ్బ తగిలి దాడి చేసిన వారిచే ఎత్తుకు పోబడి ఒంగోలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోళ్ళమూడి అంకులును పోలీసు సర్కిల్ యిన్స్పెక్టరు శ్రీనివాసరాజు సీతారామయ్యగారు అరెస్టుచేశారు.

అంకులుకు ఆసుపత్రిలో ఉపచారం చేస్తున్న అతని సోదరుడు గోళ్ళమూడి వర్ధయ్యను కూడా అరెస్టుచేసి స్థానిక సబ్‌జైలుకు తీసుకు వచ్చారు.

ఈ పుస్యమానికి సంబంధం వున్నదని చెప్పబడే పెంట్యాలలోని సాధం పొన్నారులో అరెస్టు చేయబడ్డారు మిన్నవ ప్రాంతంలో యింకా పలుగురు అరెస్టు చేయబడ్డారు.

ఇంత వరకు మొత్తం అరెస్టులు 61 వారిలో 54 మంది రేపల్లె సబ్‌జైలుకు పంపబడ్డారు.

స్థానిక గవర్నమెంటు ఆసుపత్రి మంత్రిసాని శ్రీమతి మోముగుల దుర్గమ్మ యింటిని, మేకా మల్లారెడ్డి అనుకొనే వారి ఇంటిని సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామయ్య గారు సోదాచేశారు.

డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఏ. బి. వేణుగోపాల మొదలియారు జూపూడిలో యింతవరకు మకాం చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్ టి ప్రభాకరరావు నాయుడు గారు జిల్లా మాజిస్ట్రేటు శ్రీ బి. కల్యాణరావు గారు 14 వ తేదీన జూపూడికి పరిస్థితులు పునః పరిశీలన నిమిత్తం వెళ్ళివచ్చారు దర్యాప్తు చురుకుగా జరుగు తున్నది.

8వ పెజీ తరువాయి

గ్రామ వైద్యులు

కమిటీలో, ఆయా జిల్లాల మెడికల్ ఆఫీసరు, హెల్తుఆఫీసరు, జిల్లావైద్య సంఘాధ్యక్షులు, కేంద్రాధ్యక్షులు, సభ్యులుగావుంటారు వీరు ఆ ఉపాధ్యాయులను ఎన్నుకొంటారు. కాని ఈ విధంగా ఎన్నుకోబడిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనంగా, నెలకు 25 రూపాయలు మాత్రమే యివ్వబూనినట్లు తెలుస్తున్నది. 25/- రూపాయల గౌరవ వేతనానికి ఎంతటి ప్రముఖ వైద్యోపాధ్యాయులు లభించగలరో బోధపడడంలేదు కాని ఈ శిక్షణ కేంద్రములలోని ఆయుర్వేదాల శిక్షణ వాత్యవియమావళి ప్రకారం చక్కగా బోధించాలంటే గౌరవవేతనం నెలకు కనీసం 50/- రూపాయలన్నా నిర్ణయించాలి.

ఈ నాల్గుకేంద్రాలు మాత్రమేగాక గుంటూరు, కృష్ణాజిల్లాలలో సుమారు 50 మందికి తక్కువగాకుండా గ్రామవైద్యులకు శిక్షణ కేంద్రప్రభుత్వం యాజమాన్యాన జరిగేటట్లు కనిపిస్తున్నది.

ఇది వాస్తవమైతే గుంటూరు, కృష్ణాజిల్లాల గ్రామవైద్యులగు మరికొందరికిమంచిఅవకాశము లభించగలదని నా విశ్వాసం.

అయా కేంద్రాధ్యక్షులు ఈ మహదవకాశాన్ని పురస్కరించుకొని, వారికొసగబడిన అధికారాలను దుర్వినియోగంచేయక మంచి యోగ్యతలుగల ప్రశస్తాయుర్వేద వైద్యులకే అవకాశమిచ్చి "దోప్రాకమిటీ" సిఫార్సులకు వన్నెతెచ్చెదరని ఆశిస్తున్నాను.

ప్రతిరక్తాణువులోనుదిండే జాతీయత పూర్తిగా వెల్లివిరుస్తూ వుంటాయి. కనుకనేవాటిలో అంతశక్తిత. అంత కళా పిస్ఫూర్తి, అంత మనోజ్ఞతాను. (మేరియా రోజాఅలివర్ వ్యాసం ఆధారంగా)

అపూర్వ సన్నివేశాలతో, కడుపుబ్బ నవ్వు పుట్టించే హాస్యంతో, మృదుమధుర సంగీతంతో, ప్రేక్షకుల అభిమాన తారలతో, ఉరూత యూగించగల చిత్రం

ఆల్ ఇండియా పిక్చర్స్‌వారి
విజయవంతమయిన
పశ్రీ
నటీనటులు:
కామినీ కౌశల్ - వాస్తి - శశికళ - దీక్షిత్ - గోప్
18-6-49 నుంచి రెండవవారం
ప్రభాత్ - మదరాసులో
17-6-49 శుక్రవారం నుంచి
చింతామణి - మధుర
త్వరలో: మారుతీ — బెజవాడ లక్ష్మణ్ — ఎర్నాకులం
పూర్ణా — రాజమండ్రి ఆనంద్ — కర్నూల్
వసంత — దేవనగరి
డిస్ట్రిబ్యూటరు:
ఫేమస్ పిక్చర్స్, బెంగుళూరు - 2.
టెలిగ్రామ్స్: 'FAMOUSFILM' ఫోన్ నెం. 2663.

మీ గాథే!
మీ యింటి సంగతే !!
పూర్తిగా మీ చరిత్రే !!!
ఇంతచక్కగా ముందెన్నడూ చిత్రనిర్మాణం జరుగలేదు
★★గృహస్థి★★
యాకూబ్ - సులోచనా ఛటర్జీ - మీర్జాముషరాఫ్‌లతో
ప్రస్తుతం:
రెండవ వారం: సాగర్ - మద్రాసు
అండ్
మూడవ వారం: సాగర్ - బెంగుళూరు సిటీ
వివరాలకు:
డ్రీమ్‌లాండ్ పిక్చర్స్ కార్పొరేషన్,
46, గాంధినగర్ :: బెంగుళూరు సిటీ

వైబ్రా
గర్భాశయ రోగ నివారిణి
స్త్రీలకు వరప్రసాదము
సర్వగర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టును అన్ని షాపులలో దొరకును.
వెల రు. 2/8. తపాలాఖర్చు రు. 1/- అదనం.
కృష్ణాలేబరేటరీ, బెజవాడ

కుష్టు ★ బొల్లి
మొదలగు సమస్త మేహ చర్మవ్యాధులకు చికిత్స గ్యారంటీ
రు. 1,000 బహుమానం
మా "ఆరోగ్య కుష్టురోగ సంహారిణి" గుణము లేదని ఋజువుచేయువారికి
వివరములకు తెల్గుగు ఉచితము
జయరామ్ అండ్ కో.,
(రిజిష్టర్డు)
పసలపూడి, రామచంద్రపురం తాలూకా తూర్పు గోదావరిజిల్లా

GROWS LOVELY HAIR!
PRESIDENT VEGETABLE HAIR OIL
RATHOD TRADING CO
SOWCARPET, MADRAS.

కన్నికా బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్: కోదండాకం, మద్రాసు - 24
స్థాపితం: 1930 లో
ఆథరైజ్డ్ కేపిటల్ రు. 20,00,000
వసూలైన మూలధనం రు. 45 00,00
రిజర్వు అండ్ అదర్ ఫండ్ రు. 20,55,00
అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహింపబడుతాయి.
ఈ బ్యాంకు తాలూకు అన్నిశాఖలలోను ఈ క్రింది వడ్డీ రేట్లప్రకారం ఫిక్సెడ్ డిపోజిట్లు స్వీకరించబడుతాయి:
6 నెలలకుపైన 1 సంవత్సరానికి 3½%
1 సంవత్సరానికి 2 సంవత్సరాలకు 4%.
2 సంవత్సరాలకుపైన 3 సంవత్సరాలకు 4¼%
3 సంవత్సరాలకు పైబడిన 4½%.
రు 5,000/-కు అంతకుమించిన మొత్తాలకు ½% అధిక వడ్డీ యివ్వబడును
M. S. శామన్న. కె. వి. ముత్తుకృష్ణచెట్టియార్,
(బి కామ్) మేనేజింగ్ డైరెక్టర్.
సహాయ కార్యదర్శి.

సంజీవి బారు సబ్బు



SANJEEVI SOAP CO.,
(SANJEEVI HOUSE)
Telegrams: "IMMORTAL" Post Box No. 37
KAKINADA (East Godavari District.)

నెల తప్పిందా? ఆందోళన వలదు!
బహిష్టు యిబ్బందియని వుప్పుకుంటే యిబ్బందిలేని నవుతుంది. నాలుగు నెలలవరకు ఆగిపోయినా—అతి క్లిష్టమైన కేసులైనా, 24 గంటలలో గ్యారంటీ చికిత్స రు. 4/ వి. పి. 14 అణాలు. శక్తివంతమైనది రు. 15/- వి. పి. రు. 1/6/- ఉదయిని వివరాయుక్తమైనది. శాశ్వతంగా గుణమునిచ్చేది రు. 5/- శాశ్వతికంగా గుణమునిచ్చేది రు. 2/8/- వి. పి 14 అణాలు.
Kaviraj, S. K. CHAKRAVARTY (A. M.), 126/2, Hazra Road, CALCUTTA-26.
Stockist:—MILTON & MILLER, 157, Broadway......MADRAS.

ధరించండి
SAMSONS DRESSES

జపాన్‌లో చట్టసమ్మతం

టోకియో, జూన్ 18—
...ర్భస్రావం చట్టసమ్మతం చెయ్య ...ంత్రివర్గం ప్రకటించింది.
...పరిస్థితిలోను, పెద్ద కుటుంబాలు ...సు గర్భస్రావం అనుమతించ...

...ద్రవాన్ని ...కి నిజాం ...న్నాహాలు

హైదరాబాద్, జూన్ 18—
...ధాని పండిట్ జవాహర్‌లాల్ ...ను...పేట్లోను, సంస్థాన శాఖ ...మిలిటరీ గవర్నర్ మేజర్

శ్రీ రామస్వామి ...యార్‌పై ఆరోపణలు

...లతత్వ విధానం గురించి ...డగా మాజీ ప్రధాని సమాధానం

మద్రాసు, జూన్ 18—
...మాజీ ప్రధాని శ్రీ ఓమండూర్ పెద ...రెడ్డియార్ విన్న కాంగ్రెస్ కార్య ...శంకరరావ్ దేవ్‌ను కలుసుకొన్నప్పుడు ...మంత్రివర్గం కులతత్వాలను రెచ్చ ...చెయ్యబడిన ఆరోపణలను వివరించి ...లో తాము అనుసరించిన విధానాన్ని ...నాడని "ఆంధ్రప్రభ" విలేఖరికి తెలియ...

...ప్రత్యారోపణ ...ఈ కవరులో ...పంపించినట్టు తెలు...

రాష్ట్రపతి వట్టాభి సీతా... కొంచెంసేపు కాంగ్రెసు ... శంకరరావు దేవ్‌తో సంభాషించి ... తదనంతరం శ్రీ దేవ్ వెళ్ళి రాష్ట్రపతి ...గిరింట్లో భోజనం చేశారు.

జూన్ 14 వ తేదీన శ్రీ దేవ్ ఆరోపణలపై విచారణ ప్రారంభించారు.

నేటితో విచారణ పూర్తిఅయింది.

రేపు ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి కాంగ్రెసు కార్యదర్శి పూనా వెళుతున్నారు.

మంత్రుల సందర్శన

మద్రాసుమంత్రులు శ్రీ భక్తవత్సలం, శ్రీ హెచ్. సీతారామరెడ్డి, శ్రీ కె. చంద్రమౌళి, శ్రీ గోపాల రెడ్డి, డాక్టరు టి. ఎస్. ఎస్. రాజన్, శ్రీ కె. మాధవమీనన్, శ్రీ కె. సంజీవరెడ్డిగారలు, శ్రీ ఓమండూరు రామస్వామిరెడ్డియార్, శ్రీ వి. కూర్మయ్య, శ్రీ టి. ప్రకాశం, శ్రీ ఎ. కాళేశ్వర రావు, శ్రీ కె. ఆర్. కరంత్, శ్రీ వి. రాఘవయ్య, శ్రీ టి. విశ్వనాథం, శ్రీ కె. కామరాజనాడార్, శ్రీ బి. బ్రహ్మయ్య, శ్రీ ఎన్. వీరరాఘవయ్య, శ్రీ ఎం. వెంకటరాజు, శ్రీ వి. భీమరావు, ప్రభృతులు నేడు శ్రీశంకరరావ్ దేవ్‌తో చర్చలుజరిపారు.

విదేశాంగ మంత్రుల చర్చలు విఫలమైతే....

అమెరికాలో రక్షణ సన్నాహాలు ఇతోధికం కాగలవట

వాషింగ్టన్, జూన్ 18—
పారిస్‌లో విదేశాంగ మంత్రుల చర్చలు విఫలమైన పక్షంలో, రష్యా బెదిరింపుల యుద్ధాన్ని తీవ్రతరం చేసినట్లయితే, అందుకు తగిన సన్నాహాలు చేసుకొని వుండాలని ఇక్కడ యోచిస్తున్నారు.

అమెరికా రక్షణలను, మార్షల్ ప్రణాళిక కింద పశ్చిమ యూరోప్ రాజ్యాల రక్షణను దృఢతరం చెయ్యాలనే ప్లానులను ఈ సందర్భంగా యోచిస్తున్నారు.

పారిస్ చర్చలు విఫలం కానందానికి అమెరికన్ నౌకాధ్యక్షులు ఎదురు చూస్తున్నారు.

ఆ విధంగా జరిగితే, మరోక మూడు విమాన వాహక నౌకలను మరమ్మత్తు చేయడానికి, వాటిని సమాయత్తం చెయ్యడానికి కాదు అమెరికన్ కాంగ్రెస్‌వారిని ధనం కేటాయించాలని కోర గలరు.

దూరప్రాచ్యానికి లాభం?

లండన్‌వర్గాల ఊహలు

లండన్, జూన్ 18—
పారిస్‌లో విదేశాంగ మంత్రుల విరామజనకమైన చర్చలనుబట్టి, దూరప్రాచ్యం సందర్భంగా ఒక ముఖ్యమైన ఫలితం కానవస్తున్నది.

దూరప్రాచ్యాన్ని కమ్యూనిజంనుంచి కాపాడడానికై పశ్చిమ యూరప్ రాజ్యాల మధ్య ఇతోధిక సన్నిహితత్వం ఏర్పడనుండడమే ఈ ఫలితం.

అయితే, వెనుకబడ్డ దేశాల ఆర్థికాభివృద్ధికై ప్రెసిడెంటు ట్రూమన్ నూతన ఆర్థిక పథకాన్ని ప్రకటించేవరకు పశ్చిమ యూరప్ రాజ్యాల ప్రణాళిక వివరాలు బహిరంగపడబోవని అంటున్నారు.

ఏమైనా, కమ్యూనిజం నుంచి మలయా, ఇండో-చైనా, బర్మా, ఇండోనేసియాలను కాపాడడానికై బ్రిటన్, ఫ్రాన్సు, హాలెండ్, అమెరికాల మధ్య ఇతోధిక సహకారం పొసగగలదని, దూరప్రాచ్య దేశాల ఆర్థిక ప్రాభవ కాభివృద్ధికై ఇవి సహాయపడగలవని భావించబడుతున్నది.

అమ్మకం పన్ను విషయమై మద్రాస్ ప్రభుత్వ ప్రతిపాదనలు

—సెలెక్ట్‌కమిటీలో విశేషంగా మార్పులు

మద్రాసు, జూన్ 17—
అమ్మకాల పన్ను సవరణ చట్టంలో పేర్కొనబడిన పది వ్యాపారపు పంటలపై అమ్మకాల పన్నును హెచ్చించరాదని, ఈ బిల్లును పరిశీలించడానికి మద్రాసు అసెంబ్లీ నియమించిన సెలక్టు కమిటీ నేటి సాయంత్రం చేసిన సిఫారసును అనుసరించి వీటిపై అమ్మకాల పన్ను హెచ్చింపబడదని తెలుస్తున్నది. ఈ బిల్లుపై సెలక్టు కమిటీ పరిశీలన నేడు ముగిసింది.

ఏడాదికి ఇరవై అయిదువేల రూపాయలుమించి వ్యాపారం చేసే హోటల్సులో మాత్రమే అమ్మబడే ఫలహారాలు, పానీయాలపై అమ్మకం పన్నును హెచ్చు చేయాలని ఈ సెలక్టుకమిటీ సిఫారసు చేసింది.

పత్తిమీద అమ్మకాల పన్నును ఒక పాయింటు దగ్గర రూపాయికి ఒక దమ్మిడీ మాత్రమే విధించవలెనని, ఈ రాష్ట్రంలో తేయాకు పంట దారులు తాము పండించి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే తేయాకును అమ్మకాల పన్ను నుంచి యథాపూర్వంగా మినహాయించాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.

ఈ బిల్లులో రెండవక్లాజును వదలివెయ్యాలని ఈ కమిటీ సిఫారసుచేసింది.

అసలు బిల్లులో రెండవక్లాజు క్రిందివిధంగా వున్నది.

"క్రింద పేర్కొనబడిన వస్తువులకు సంబంధించినంతవరకు వ్యాపారం మొత్తం ఈ చట్టంలో పేర్కొనబడినంత వున్నట్టయితే వాటిపై పన్నును ఇప్పటివలె రూపాయికి మూడుపైసల వంతున కాకుండా, రూపాయికి నాలుగున్నర పైసలవంతున లెక్కకట్టవలసి వున్నది.

(1) హోటళ్ళలోను, వసతి గృహాలు లేక రెస్టారెంటులలో అమ్మబడే ఫలహారాలు పానీయాలు (2) జీడిపప్పు (3) ఎండుమిర్చి (4) కొబ్బరి, ఎండుకొబ్బరి (5) కాఫీ (6) వేరుసెనగలతోసహా అన్ని నూనెవిత్తనాలు: (7) మిరియం (8) వడుగులు మినహా బంగాళాదుంపలు (9) రబ్బరు కాని రబ్బరుతో చేయబడిన వస్తువులు ఇందులో చేరవు, (10) చెరుకు (11) పసుపు.

పైన పేర్కొన్న పట్టీలో 2-11 అంశాలపై అదనంగా అమ్మకాల పన్నును విధించకుండా మామూలు రేట్ల ప్రకారమే పన్ను వసూలుచెయ్యాలని సెలక్టుకమిటీ సిఫారసుచేసింది.

ఈవిధంగా సిఫారసు చేయడంవల్ల, మిరపకాయలు, కొబ్బరికాయలపై పన్నును హెచ్చించరాదని లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం తీర్మానాన్ని ఆమోదించడమే కాకుండా సెలక్టు కమిటీ కొంచెం ముందుకు వెళ్లి ఈ బిల్లులో పేర్కొనబడిన మొత్తం వ్యాపారపు పంటలన్నింటిపై ప్రస్తుతంలో అమలులో వున్న రేట్ల ప్రకారమే పన్ను వసూలు చేయాలని సిఫారసు చేసింది.

ఇక మొదటి అంశానికి సంబంధించినంత వరకు అంటే వసతిగృహాలు రెస్టారెంటుల వద్దగల హోటళ్ళలో అమ్మబడే ఫలహారాలు, పానీయాలకు సంబంధించినంత వరకు, ఏటి మొత్తంమీద రు 25000/-పైబడి వ్యాపారం చేసే హోటళ్లలో అమ్మబడే వాటిపై మాత్రమే పన్నును రూపాయికి 3 పైసల నుంచి 4½ పైసలవరకు పెంచవలసిందని, ఇరవై అయిదువేల కన్న తక్కువవ్యాపారంచేసే హోటళ్లలో పన్నును యథాపూర్వంగా మాత్రమే వసూలుచేయవలెనని ఈ కమిటీ సిఫారసుచేసింది.

ప్రత్తి: టీ

ప్రత్తికి సంబంధించినంతవరకు ఒకపాయింటు దగ్గర రూపాయికి ఒక దమ్మిడీవంతున అమ్మకాల పన్ను విధించవలెనని ఈ కమిటీ సిఫారసు చేసింది. ప్రస్తుతానికి అమలులోవున్న చట్టం సెక్షన్ 5 (1) ప్రకారం ప్రత్తి ఈ పన్నునుంచి మినహాయించబడింది. ఈ బిల్లులో ఆ మినహాయింపును రద్దుచేసి ప్రత్తి అమ్మకంపై ఒక్క పాయింటుదగ్గర రూపాయికి మూడు దమ్మిడీలు పన్ను విధించాలని ప్రతిపాదించబడింది టీకి సంబంధించినంతవరకు సెక్షన్ 5 (2) క్రింద, పంటదారు రాష్ట్రేతర ప్రాంతాలలో వెలుపలి ఇచ్చే ఏర్పాటుతో అమ్మినా, లేక సరుకును ఆప్రకారం అందచేసినా అమ్మకాలపన్ను విధించకుండా ఇదివరకువలెనే మినహాయింపు సౌకర్యం ఇకముందు కూడా అమలుజరుగవలెనని సిఫారసుచేసింది. ఈ మినహాయింపు సౌకర్యాన్ని రద్దుచెయ్యాలని ఈ బిల్లులో ప్రతిపాదింపబడిందికాని సెలక్టు కమిటీ ఈ మినహాయింపు సౌకర్యం యథాపూర్వంగా అమలు జరగాలని సెలక్టుకమిటీ అభిప్రాయపడింది. (పంటదారే అమ్మినా రాష్ట్రంలో అయితే పన్ను తప్పక విధించబడుతుంది.)

సెలక్టుకమిటీ సిఫారసులవల్ల ఈ బిల్లువల్ల ప్రభుత్వానికి చేకూరగలదని ఆశిస్తున్న ఆదాయంలో చాలాభాగం తగ్గిపోతున్నది.

లెజిస్లేచర్‌పార్టీ ఆమోదం

ఈ ఏడాది బడ్జెట్టులో రాగల లోటును పూడ్చుకోవడంకోసం, ఆర్థికమంత్రి ప్రతిపాదించిన కొత్త పన్నులను గురించి విన్న సాయంత్రం రాజాజీ హాలులో జరిగిన ఇష్టాగోష్ఠి పార్టీసభలో సభ్యులందరూ చర్చించారు.

70 మంది సభ్యులు హాజరైన ఈ ఇష్టాగోష్ఠి సమావేశానికి ప్రధాని శ్రీ కుమారస్వామి రాజా అధ్యక్షతవహించారు.

మొదట్లో ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సెలక్టుకమిటీ సిఫారసులను వివరించారు. ఆ తరువాత జరిగిన చర్చలో శ్రీ యస్. యస్. వరదాచారి, గుంటూరు నరసింహారావు, కె. రాఘవరాం నాయుడు, శ్రీ ఎ. కాశేశ్వరరావుగార్లు పాల్గొన్నారు.

సెలక్టుకమిటీ ప్రతిపాదించిన మార్పుల తరువాత పన్నులవల్ల వచ్చే ఆదాయ చాలా స్వల్పమైనా ఇందువల్ల ప్రజలలో అసంతృప్తి పెరగగలదని ఈ పన్నులను వ్యతిరేకిస్తున్నవారంతరూ వాదించినట్లు తెలుస్తున్నది.

చర్చానంతరం సెలక్టు కమిటీ నిర్ణయాలను వారందరూ ఆమోదించారు.

మోటారు బండ్లపై పన్ను

మోటారు బండ్లపై అదనపు పన్ను విధించే ప్రతిపాదనలకు సంబంధించినంత వరకు ఈ సభవారు పార్టీ కార్యవర్గం తీర్మానాన్ని ఆమోదించారు.

ఈ సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రతిపాదించి సెలక్టు కమిటీ పరిశీలనకు పంపవలెనని ప్రైవేటు కార్లపైకూడా పన్నును నూటికి ఇరవై వంతులు హెచ్చించవలసిందని పార్టీ కార్యవర్గం ఇదివరలో తీర్మానించిన సంగతి పాఠకులకు విదితమే. వార్తాపత్రికలలో అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధించే బిల్లును గురించి పార్టీ కార్యవర్గం ఇంకా చర్చించలేదు కనుక, దానిపై చర్చను ఈ సమావేశం వారు వాయిదా వేశారు.

ఈ బిల్లును గురించి పార్టీ కార్యవర్గం జూన్ 19 వ తేదీన చర్చించ గలదని తెలుస్తున్నది.

ప్రభుత్వం ప్రతిపాదించ వలసిన బిల్లులలో ముఖ్యంగాలన్నింటిని ముందుగా పార్టీలో చర్చకు పెట్టవలెనని, వాటిని పార్టీ ఆమోదించిన తరువాతనే బిల్లులు తయారుచేసి అసెంబ్లీలో ప్రతిపాదించవలెనని ఒక తీర్మానాన్ని ప్రతిపాదించ గలమని డాక్టర్ డి. యస్. రామచంద్రరావు, శ్రీ కె. లింగరాజుగార్లు తెలియపరచారు.

జూన్ 22 తేదీ సాయంత్రం 6-15 నిముషాలకు రాజాజీ హాలులో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశం ఎజెండాలో ఇదికూడా చేర్చబడివున్నది.

పార్టీ సభ్యత్వ రుసుమును 50 రూపాయల నుంచి ఇరవై అయిదు రూపాయలకు తగ్గించవలసిందని శ్రీ కె. ఆర్. కరంత్ ప్రభృతులు ప్రతిపాదించదలచిన తీర్మానం కూడా ఈ సమావేశం ఎజెండాలో చేర్చబడింది. ఈ రెండు తీర్మానాలతో పాటు, వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం ప్రతిపాదించ తలపెట్టిన బిల్లులను గురించి కూడా ఈ సమావేశంలో చర్చ జరుగగలదని తెలుస్తున్నది.

బస్సులపై, లారీలపై పన్నుల హెచ్చింపు

సెలెక్టు కమిటీ నిర్ణయాలు

మద్రాసు, జూన్ 18—
"మద్రాసు మోటారుబండ్ల చట్టం" సవరణ సందర్భంగా ఆర్థికశాఖ మంత్రి ప్రతిపాదించిన పన్నుల గురించి యోచించడానికి నియమించబడిన సెలెక్టు కమిటీవారు నేటి సాయంత్రం క్రింది విధంగా నిర్ణయించారు:

బస్సుల విషయంలో మూడు నెలలకు సీటు ఒక్కటికి పన్నును ప్రస్తుతంగల 17 రూపాయల నుంచి 30 రూపాయలకు పెంచడం. (ఆర్థికశాఖ మంత్రి ప్రతిపాదించినది 34 రూపాయల పన్ను.)

లారీలపై పన్నును మంత్రిగారు ప్రతిపాదించినట్లు నూటికి 50 వంతులు కాక, మూడవ వంతును పెంచడం.

బొంబాయిలో ఘర్షణ

బొంబాయి, జూన్ 18—
సౌరాష్ట్రంలోని బాట్వా గ్రామంలో గుజరాతీ రక్షకులు సంధీ కరణాముల మధ్య ఈ వారంలో జరిగిన సంఘర్షణ ఫలితంగా ఇద్దరు మరణించారని, పదముగ్గురు గాయపడ్డారని ఇక్కడ చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

పోలీసులు వెంటనే వచ్చి పరిస్థితిని అదుపు చెయ్యడమే కాకుండా, ఆప్రాంతంలో కర్ఫ్యూను అమలు జరిపారనికూడా తెలుస్తున్నది

సోషలిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం

పాట్నా, జూన్ 17—
అఖిలిండియా సోషలిస్టుపార్టీ సర్వ సభ్య సమావేశం ఆగస్టు 19, 20 తేదీలలోగా జరుగుతుంది. సర్వసభ్య సమావేశానికి ఒకరోజు ముందుగా కార్య నిర్వాహకవర్గ సమావేశం జాగగలదు.

ఇండియాకు బియ్యం కోటా

ప్రపంచ ఆహార సంస్థ ఈ ఏడాది 790,000 టన్నులు ప్రత్యేకించినదట

లేక్‌సక్సెస్, జూన్ 18—
ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థకు చెందిన అంతర్జాతీయ ఆహార సంఘం 1949 లో ఏ దేశానికి ఎంతెంత బియ్యం ఎగుమతి కావలసింది నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అనుసరించి ఇండియాకు ఈ ఏడాది ఏడు లక్షల తొంభై వేల టన్నులు-అంటే ముప్పైఏడు లక్షల ముప్పైనాలుగువేల మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించబడిందని, మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యస్థానంలోని ఇండియా ప్రెస్‌ట్రస్ట్ విలేఖరి మిస్టర్ వాగ్లే వ్రాస్తున్నాడు.

ఈ ఏడాది, అంతర్జాతీయంగా ఎగుమతి చేయడానికి నిరుటికన్న 4 79,000 టన్నుల బియ్యం ఎక్కువగా లభించగలదని ప్రకటించబడింది.

ఈ మొత్తంలోనుంచి ఇండియాకు 7,90,000 టన్నులు, మలయాకు 4,80,000, సింహళానికి 4 00,000 ఇండొనీసియాకు డచ్‌వారి బాధ్యతంపై 3,85,00 చైనా 2,01,000 క్యూబా 2,30,000, జపాన్, ఐయుక్తో దీవులలో వినియోగంకోసం అమెరికా సైనికాధికారులకు 1,90,000 టన్నులు కేటాయించబడినవి. సమీప ప్రాచ్యంలోని అరబ్ రాజ్యకూటమికి, ఇండొనేసియా రిపబ్లిక్‌కు పాకిస్థాన్, పాలస్తీనా పోర్చుగీస్ ఇండియా, మధ్య ప్రాచ్యదేశాలలో బ్రిటన్ బాధ్యతవహించే ప్రాంతాలకు చిన్న చిన్న మొత్తాలు ప్రత్యేకింపబడినవి.

యూరోపు దేశాలకు కేవలం ప్రజల అవసరాలకోసం పంపడానికి 4,02,000 మెట్రిక్ టన్నులు ప్రత్యేకించేటట్లుగా సిఫారసు చేయబడింది. ఇందులో ఫ్రాన్సుకు 10000 టన్నులకన్న మించి ముట్టబోవడంలేదు. ఈ ఏడాదిలో అమలుజరపడానికి నిర్ణయించబడ్డ ప్రణాళికలో 1949 మొదటి అర్థ సంవత్సరానికి చేయబడ్డ సిఫారసులుకూడా పొందుపరచబడివున్నాయి.

ఈ ఏడాది మొత్తంమీద 37,34,000 టన్నుల బియ్యం ఇతర దేశాలకు ఎగుమతిచేయడానికి వీలు కాగలదని అంచనా వేయబడింది. ఇందులో బర్మానుంచి 12,70,000 థాయ్‌లాండ్ నుంచి 11,70,000 టన్నులు అమెరికా నుంచి 4,25,000 ఈజిప్టు నుంచి 320,000 ఇండోచైనా నుంచి 175,000 ఇటలీ నుంచి 148,000 బ్రెజిల్‌నుంచి 1,00,000 టన్నులు ఎగుమతి కాగలవని అంచనా వేయబడింది.

...మన్నారు. ...టన్నుల... రాబడి, కంట్రాక్టరుకు వచ్చే లాభం పూర్తిగా స్తంభించిపోయాయి.

కమ్యూనిస్టులు గీతకాంగ్రెస్ నుంచి తమ పార్టీ నిధికి చందాలు కూడా వసూలు చేస్తున్నారని తెలుస్తున్నది.

కలకత్తాలో కాంగ్రెస్ సేవాదళ్ కార్యాలయంపై దుండగుల ముట్టడి

కలకత్తా, జూన్ 18—
కిద్దర్‌పూర్‌పేటలోని కాంగ్రెసు సేవాదళ్ కార్యాలయంపై నిన్నరాత్రి ఎవరో ముట్టడి జరిపారు. ఒక సేవాదళ్ ప్రచారకుని కొట్టారు. కాంగ్రెస్ పతాకాన్ని పీకి పారవేసి, సైన్ బోర్డులను విరగగొట్టారు. ఆఫీసు రికార్డులను చింపివేశారు. సేవాదళ్ ప్రచారకుడు కేకలు వెయ్యగా దుండగులు జీప్‌కారులో ఎక్కి పారిపోయారు కొంతసేపటికి పోలీసువారు వచ్చారుగాని, దుండగుల జాడ తెలియలేదు.

గత యుద్ధంలో దెబ్బతిన్న 48,000 టన్నుల జపాన్ యుద్ధనావ "ముట్సు"ను జూలై నెలలో మరల సముద్రయానం ప్రారంభిస్తుంది.

రేడియో

(సోమవారం, జూన్ 20)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 7.30 పాటః టి. జి. యస్. వీరరాఘవాచారి; 8.15 పాట నదింపల్లి శారదాకుమారి 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 పాటః టి. జి. ఎస్. వీరరాఘవాచారి; 6.10 స్థానిక వార్తలు; 6.20 పాటః నదింపల్లి శారదాకుమారి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే); 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; (మద్రాసునుంచి రిలే); 7.30 రికార్డులు; 7.45 "ప్రస్తుత విశేషము" తెలుగులో ప్రసంగం; 8.0 గంటలకు వీణః ప్రొద్దుటూరు ఎస్. వి. జవలప్ప 8.30: పాట: ఎస్. జనార్దనరావు; 9.30 వీణః ప్రొద్దుటూరు ఎస్. వి. జవలప్ప; 10.0 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3,31.28, మీటర్లలో ఉదయం 7.0 గంటలకు స్వాగతం, 7.30 పాటః కె. లక్ష్మి; 8.15 రికార్డులు.

211.3,41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; సాయంత్రం 5.30 పాటః సరస్వతీదేవి; 6.20 వీణః ఎం. కె. కనకమ్మాళ్; 7.30 రికార్డులు; 7.45 ఆంధ్ర వమ్మేళనం.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 పాటః డి. నటరాజన్.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 12.30 గంటలకు వేణుగానంః ఎన్. గోపాలకృష్ణన్; 1.50 తెలుగులో వార్తలు, 2 గంటలకు క్లారనెట్; 2.15 పాటః కె. ఎస్. కృష్ణన్; 2.45 రికార్డులు; సాయంత్రం 4.0 గంటలకు వీణః కె. కౌలంది.

60.98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు, 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7 గంటలకు తెలుగులో వార్తలు: 8 గంటలకు పాటః దమయంతి నటరాజన్; 8.15 "ఖడ్గభేది" నాటిక; 9.30 వీణః వి. గోవిందస్వామి నాయకర్; 10 గంటలకు రికార్డులు; 10.30 ముగింపు.



రేనార్ ఫౌంటెన్ పెన్ను 14 CT

వ్రాతలోను, మన్నికలోను నాణ్యమైనది.

అన్నిరకముల ఫౌంటెన్ పెన్నులు గ్యారంటీగా రిపేరు చేయబడును

రేనార్ పెన్ వర్క్సు
హిందూకాలేజీవద్ద: గుంటూరు.



"బంటె మార్కు"
ఐస్ కేండీ ఫ్లాస్కు—
ఆరు పైంటులు

ఇదివరకటికన్న అభివృద్ధి చేయబడింది. ఎక్స్ట్రా స్ట్రాంగ్ గ్యారంటీడ్ క్వాలిటీ. ... క్రోమ్ ప్లేటెడ్ ఎవర్ బ్రైట్ బాడీ. డజను రు. 360/-రీఫిల్సు డజను రు.240/-...
డైరెక్టు ఇంపోర్టర్స్:
Jamal's Corner Shop,
Evening Bazaar, P.T. Madras.

ఇంజనులు

6 H.P. లిస్టర్ క్రూడ్ ఆయిల్ ఇంజన్ కొత్తది. 650 ఆర్. పి. యమ్. కోల్డ్ స్టార్టింగ్ డెలివరీకి సిద్ధంగా వున్నది.

వలయువారు:
మెసర్స్ ఏషియాటిక్ ఏజెన్సీస్,
198, గోవిందప్పనాయక్ స్ట్రీట్, మద్రాసు-1 క ప్రాయాలి. ఫోన్ నెం: 55002.

నివికు

ఆంధ్ర మెట్రిక్ పరీక్షకు కొత్తసిలబసు ప్రకారం వ్రాసిన తెలుగు పుస్తకం వెల పోస్టేజితో రు. 3-7-0 ముందుగా పంపవలెను.

ప్రిన్సిపాల్,
శశోదయ - బ్రాడీపేట - గుంటూరు

కావాలి

ఆంధ్రదేశంలోని ప్రతి పట్టణంలోను, గ్రామంలోను మేనేజర్లు, సబ్‌మేనేజర్లు, స్టోర్సుఏజంట్లు, సబ్ ఏజంట్లు కావాలి.

Hindustan Commercial Service Ltd.,
Auranabad (Deccan)

కాసర్ రేడియోలు

(క్రొత్త మోడర్సులో)

గుంటూరు, కృష్ణా, నూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు మేము హోల్ డిస్ట్రిబ్యూటర్సుగా నియమింపబడితిమని తెలియపర్చుటకు సంతసించుచున్నాము.

వ్యాపారవివరములకు:
రేడియో ఎలక్ట్రికల్ కార్పొరేషన్ లిమిటెడ్,
ప్రకాశం రోడ్డు :: విజయవాడ

శ్రీ వెంకటేశ్వర బాడీ బిల్డింగ్ వర్క్స్, మద్రాసు

పూనే తయారు కాంబి 194 W B. బస్సుల బాడీలు, శ్రీ గోపాలకృష్ణా మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ, నేషనల్ మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ, మద్రాసు - నెల్లూరు యున్ ... పక్కను గాకుండా వాడబడుచున్నవి. మైగా తులతో, మంచి పనివాన్సుతో ఆర్డరిచ్చిన 10 రోజులలో తయారుచేసి యివ్వబడును.

విచారించుడు, 363, కాసిల్, తండియార్‌పేట, మద్రాసు

ఆగ్నేయాసియా బ్రిటిష్ కమిషనర్ జనరల్ నంగనాచితనం

గణపతి ఉరితీత, శ్రీ సాంబశివం ఉరిశిక్ష సంగతే తనకు తెలీదట

కలకత్తా, జూన్ 18—

మలయా ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ గణపతి ఉరితీతను గురించి కాని, శ్రీ సాంబశివం ఉరిశిక్షను గురించి కాని తనకేమీ తెలీదని కలకత్తా మీదుగా సింగపూర్ వెళ్ళుతున్న ఆగ్నేయాసియా బ్రిటిష్ కమిషనర్ జనరల్ మిస్టర్ మాక్డనాల్డ్ ఒక ఇంటర్వ్యూలో అన్నాడు.

మలయాలోను, ఆగ్నేయాసియాలోను వున్న పరిస్థితిని గురించి బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతించడంకోసం నెలరోజులపాటు మిస్టర్ మాక్డనాల్డ్ లండన్‌లో వుండడం ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే.

బ్రిటిష్ కమీషనర్ జనరల్ ఇంకా యిలా అన్నాడు:—

"చైనా కమ్యూనిస్టు విజయాలవల్ల ఆగ్నేయాసియాలో ఏర్పడిన పరిస్థితిని గురించి కూడా నేనేమీ చెప్పలేను. నెల రోజులుగా లండన్‌లో వున్నాను. మలయాలో ఏమి జరుగుతున్నదో కూడా నాకు తెలియదు. అక్కడికి చేరినతర్వాత నా నివేదికను పైవారికి పంపుతాను. నూతన విధానాన్ని ప్రకటించవలసివుంటే, అది పార్లమెంటులోనే జరుగుతుంది."

దక్షిణ చైనాపై కమ్యూనిస్టుల ముట్టడి — బహుశా సెప్టెంబర్‌వరకు విలంబన

హాంగ్‌కాంగ్, జూన్ 17—

చైనా అంతర్యుద్ధంలో బహుశా ఇంతవరకు గెలుచుకొన్న ప్రాంతాలలో కమ్యూనిస్టులు తమ పరిస్థితిని బలపరుచుకొని, సేనలను పునరాయత్తం చేసుకొనడంలోని విలంబనమూలంగా తాత్కాలిక విరామం ఏర్పడినప్పటికీ. దక్షిణ చైనాలో కమ్యూనిస్టుల ప్రధాన లక్ష్యం కాంటన్ రాజధాని నగరంగా గల క్వాంటుంగ్ రాష్ట్రమే కాగలదో పశ్చిమంగావున్న క్వాంగ్సీరాష్ట్రమే కాగలదో ఇప్పటికీ అనిశ్చితంగానే వున్నదని తెలియ వస్తున్నది.

బహుశా ఫ్రెంచి ఇండోచైనాలోని కమ్యూనిస్టు అభిమానులైన వియత్‌నమీస్‌తో మిలాఖత్ కావడానికి వీలుగా చైనీస్ కమూనిస్టుబలాలు క్వాంగ్సీ రాష్ట్రంగుండా చొరబడడం సంభవమని పెక్కుమంది తలపోస్తున్నారు. ఇదే నిజమైతే దక్షిణ చైనాలో ఇంకా మిగిలివున్న బలిష్ఠములైన ప్రభుత్వ సైన్యాలతో కమ్యూనిస్టులు సంఘర్షణకు తలపడవలసి వుంటుంది.

వియత్ నమీస్ చైనీస్‌కమ్యూనిస్టుల ప్రత్యక్ష జోక్యానికి సమ్మతించడం సందేహాస్పదమని కొందరు విదేశవర్గాలవారుఅంటున్నప్పటికీ ఈ పరిణామంపట్ల ఫ్రెంచి అధికారులు తీవ్రంగా ఆందోళన పడుతున్నారు.

ఏమైనప్పటికీ దక్షిణ చైనాలో కమ్యూనిస్టు విజృంభణ సెప్టెంబర్ నెలవరకు విలంబన కావచ్చునని ఇక్కడి సైనిక పరిశీలకులు భావిస్తున్నారు.

ఉత్తర చైనా యుద్ధంలో పాల్గొన్న ప్రభుత్వ సైనికులు దక్షిణ చైనా అగ్రభాగంలోని హైనాన్ దీవికి పంపబడుతున్నారు. కమ్యూనిస్టు గెరిల్లాలు ఇటీవల చురుకుగా చర్యలు జరుపుతున్నది హైనాన్‌దీవిలోనే హైనాన్‌దీవి నైరుతిభాగంలో సుమారు 10,000 మంది కమ్యూనిస్టులుకలరని కాంటన్‌లోని ఒక విదేశవర్గంవారు అన్నారు.

షెన్సీ రాజధాని సియాన్‌కు ఆగ్నేయదిశను 60 మైళ్ళ దూరంలోని విహీన్ దగ్గర కమ్యూనిస్టులు 10,000 మంది ప్రభుత్వ సైనికులను హతమార్చారని కమ్యూనిస్టు న్యూ చైనా న్యూస్ ఏజన్సీ తెలుపుతున్నది.

సియాన్‌కు వాయవ్యంగా 14 మైళ్ళ దూరంలో జరిగిన ఒక సంఘర్షణలో 2,000 మంది ప్రభుత్వ సైనికులు విహతులుగాని గాయపడిగాని వుండవచ్చుననికూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ప్రచారానికి కమ్యూనిస్ట్ నాయకుల సంసిద్ధత

శాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 17—

ఇంతవరకు తమ అధీనంకాని చైనా నుద్దేశించి చైనీస్ కమ్యూనిస్టులు రేడియోలో ప్రచారాన్ని ప్రారంభించనున్నారని నేడు ఇక్కడ వినిపించిన పీపింగ్ రేడియో ప్రకటన తెలుపుతున్నది.

షాంగ్‌హైలో బియ్యపు నిల్వలు

షాంగ్‌హై ప్రజలకోసం చైనాలోని వేర్వేరు ప్రాంతాలనుంచి రవాణా చెయ్యబడిన బియ్యం నిల్వ చెయ్యబడుతున్నదనీ, బొగ్గు, ఉప్పు, నూనె కూడా ఉత్తర మధ్య చైనాలనుంచి షాంగ్‌హైకు చేర్చబడుతున్నవనీ కూడా పీపింగ్ రేడియో పేర్కొన్నది.

ఆస్ట్రేలియాపై ప్రతీకారం

మలయాలో చట్టంచెయ్యాలనే తలంపు లేదట

సింగపూర్, జూన్ 17—

ఆస్ట్రేలియా వలస చట్టాల్ని చేస్తున్నందుకు ప్రతీకారంగా మలయాలో చట్టాలు చెయ్యబడగలవనే సంగతి తమకేమీ తెలియదని నేడు కౌలాలంపూర్‌లోని ఫెడరల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యు లన్నారు.

ఒక మలయన్ సభ్యుడు క్రింది సంగతి చెప్పాడు.

"ఆస్ట్రేలియా వలసశాఖామంత్రి కాల్వెల్ ఆసియానంతను అవమాన పరుస్తున్నాడు. కాని, మలయానుంచి ఆస్ట్రేలియనులను గెంటి వెయ్యాలనడం అర్థంలేనిది అనుకుంటున్నాను. అయితే వారి విషయంలో దాక్షిణ్యం చూపవలసిందని మనము ఆస్ట్రేలియాను కోరాలి."

హిరోషిమాలో శాంతినికేతనం

యాటంబాంబుపడ్డ జాపనీస్ నగరం

హిరోషిమా, జూన్ 17—

1945 లో యునైటెడ్ స్టేట్స్ సాగించిన యాటంబాంబు దాడినుంచి బయటపడిన హిరోషిమా పౌరులు నగరంలో పాతకోటవున్న ప్రాంతంలో శాంతి స్థాపనకై కృషి చెయ్యదగు విశ్వ విద్యాలయాన్ని నెలకొల్పడానికి నిర్ణయించారు.

యాటంబాంబు పడినరోజు అరెసు అన వీరు ప్రతివేళ శాంతిదినంగా పరిగణిస్తు, తమ కార్యకలాపాలను శాంతిస్థాపనపట్లనే కేంద్రీకరిస్తున్నారు.

అమెరికా పశ్చిమ కోస్తాలో శ్రీమతి విజయలక్ష్మి పర్యటన

వాషింగ్‌టన్, జూన్ 17—

అమెరికా పశ్చిమతీర ప్రాంతాలలో పర్యటన సాగించడానికి ఇండియా రాయబారిణి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నది.

ఈ పర్యటనలో లాస్ ఏంజిల్స్, శాన్‌ఫ్రాన్సిస్కోలలో వాణిజ్య సంస్థలలోను, మహిళా మండలులలోను ఆమె ఉపన్యసిస్తుంది.

ఐన్‌స్టయిన్‌తో సమావేశం వాయిదా

ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఐన్‌స్టయిన్‌తో నేడు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సంభాషించడానికి లోగడ ఏర్పాటులు జరిగినప్పటికీ. ఆమె కొంచెం సుస్తీగా వున్నందున నేటికి ఆ కార్యక్రమం రద్దుచేసుకొన్నది.

ఇరాక్ సిరియా విభేదాలు

బ్రిటన్ సంతాపం

లండన్, జూన్ 17—

సిరియా సరిహద్దు దగ్గర ఇరాకీ సైన్యాలు కేంద్రీకరించబడడం మూలంగా ఉభయ రాజ్యాల మధ్య తీవ్రవిభేదాలు పొడమడం అత్యంత విచారకరమని బ్రిటిష విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

మధ్యవర్తిత్వం నెరపడానికి వీలులేని విపరీత పరిస్థితి ఏర్పడ్డదనికూడా బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం అన్నది.

ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ కమీషనర్ జనరల్ మిస్టర్ మాల్కమ్ మాక్డొనాల్డ్ లండన్ నుంచి సింగపూర్ వెళుతూ శనివారంనాడు కలకత్తా వచ్చాడు.

పారిస్‌లో విదేశ మంత్రుల చర్చలు

ఆదివారం సమావేశానికై సలహాదారుల సంప్రతింపులు

పారిస్, జూన్ 17—

పారిస్‌లో చర్చలు జరుపుతున్న బ్రిటిష్ అమెరికన్, ఫ్రెంచి విదేశ మంత్రుల సలహాదార్లు, నిపుణులు నేడు రహస్య సమాశం జరిపి, విదేశాంగ మంత్రులు ఆదివారం జరపవలసిన రహస్య సమావేశానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆస్ట్రియా శాంతి సంధిపై వీరు చర్చలు జరుపుతున్నారు. ఆదివారం నాటిదే విదేశాంగ మంత్రుల సమావేశం తుది సమావేశం కాబోదని కూడా తెలుస్తున్నది.

పారిస్ చర్చలనుబట్టి పశ్చిమ యూనియన్ విధానాన్ని మార్చుకోవలసిన అవసరంలేదని లగ్జెంబర్గ్ సమాశంలో బెవిన్ ప్రకటించగలడని ఇక్కడ భావిస్తున్నారు.

అమెరికాపై చెక్ ప్రతినిధి ఆరోపణ

"రాజకీయాలతో ప్రపంచ ప్రజల ఆరోగ్యరక్షణను ముడిపెడుతున్నది"

రోమ్, జూన్ 16—

ప్రజారోగ్య సమస్యలను, రాజకీయ సమస్యలను అమెరికా కలగాపులగంచేసి "రెండు నాలికలతో" వ్యవహరిస్తున్నదని నేడు చెకోస్లోవక్ ఆరోగ్యశాఖామంత్రి జే. ప్లోషర్ ఆరోపించాడు.

ప్రపంచ ప్రజారోగ్య సమాఖ్య సమావేశంలో ఉపన్యసిస్తూ, "ప్రపంచ ఆరోగ్యసంస్థపట్ల అమెరికా వైఖరి చికాకు కలిగిస్తున్నది" అని అన్నాడు.

ఇంకా క్రింది ఆరోపణలు చేశాడు:

"మందులను ఎగుమతిచేసే లైసెన్సులను అమెరికా నిరాకరిస్తున్నది. ప్రపంచ ప్రజారోగ్యాన్ని కాపాడాలంటూ ఒక అగ్రరాజ్యం ప్రగల్భాలు పలుకుతూ, ఆరోగ్యరక్షణకు మందులను ఎగుమతి చెయ్యడానికి నిరాకరిస్తున్నది. అందుకు మేమే సాక్ష్యం."

నిన్నటి సమావేశంలో ఫిలిప్పీన్స్ ప్రతినిధి డాక్టర్ ఆంటోనియో విల్లారమా ఉపన్యసిస్తూ సార్వజనిక వ్యాధులనివారణకు వెంటనే సహాయపడాలని ఉద్బోధించాడు.

ఫిలిప్పీన్స్‌లో ప్రతి 16 నిమిషాలకు ఒకడు క్షయరోగంవలన మరణిస్తున్నాడనీ, ప్రతి 16 నిమిషాలలో 80 మంది మలేరియావ్యాధి పీడితులవుతున్నారనీ అన్నాడు.

అమెరికన్ ప్రతినిధి సమాధానం

ప్రజారోగ్య పరిరక్షకములైన మందులను, ముఖ్యంగా స్ట్రెప్టోమిసిన్, పెన్సిలిన్‌లను తయారుచేసే యంత్రాలను పంపడానికి అమెరికా నిరాకరించిందన్న ఆరోపణలను అమెరికా సర్జన్ జనరల్ డాక్టర్ లియోనార్డ్ స్కీలీ ఖండిస్తూ, ఈ మందులను తయారు చెయ్యడానికి ఏ యంత్రాలు కోరబడినవో, ఆ యంత్రాలు లేకుండానే వాటిని తయారు చేసుకోవచ్చునని అన్నాడు.

పఠానిస్థాన్ సమస్యపై వార్తల ప్రకటన

పాకిస్థాన్ ఆక్షేపణకు ఇండియాప్రభుత్వం సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 17—

పఠానిస్థాన్ సమస్యపై పాకిస్థాన్‌కు, ఆఫ్ఘనిస్థానుకు మధ్య జరుగుతున్న ప్రస్తుత సంఘర్షణలో ఇండియా పత్రికలు తనకుప్రతికూలంగా ప్రచారం చేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వం రెండురోజుల క్రితం చేసిన ఆరోపణకు ఇండియా ప్రభుత్వం జవాబుపంపినట్లు తెలుస్తున్నది.

పాకిస్థాన్, ఆఫ్ఘన్‌స్థాన్‌ల మధ్య మైత్రి కొనసాగడమే ఇండియా ప్రభుత్వం అభిమానమని. ప్రపంచంలోని తక్కిన పత్రికలు ప్రకటించిన వార్తలతోపాటు ఇండియా పత్రిక వార్తలను కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే వున్నదని, ఇంతకూ ఇండియా పత్రికలు పాకిస్థాన్ దృక్పథాన్ని కూడా తగురీతిగా ప్రచురిస్తూనే వున్నవని ఆ జవాబులో వివరించబడిందట.

ఇండియా పత్రికలు ఇండో-పాకిస్థాన్ ఒడంబడికను వుల్లంఘిస్తున్నవని పాకిస్థాన్ చేసిన ఆరోపణను ప్రస్తావించి లోగడ, ఇండియాను, ఇండియా నాయకులను పాకిస్థాన్ పత్రికలు తూర్పారబట్టినప్పుడు ఇండియా ప్రభుత్వం ఆక్షేపించగా ఇంటర్ పాకిస్థాన్ సమావేశంలో దానిని పరిష్కరించవచ్చునని పాకిస్థాన్ ప్రభుత్వం సమాధానమిచ్చిందని ఇప్పుడు పాకిస్థాన్‌కు ఇండియా సమాధానం కూడా అదేనని ఈ జవాబులో స్పష్టపరచబడింది.

ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ దురాక్రమణ

రుజువైనదని సర్దార్ అహమ్మద్ వివరణ

బొంబాయి, జూన్ 17—

పాకిస్థాన్ విమానాలు ఈనెల 12వ తేదీన ఆఫ్ఘనిస్థాన్ ప్రాంతంపై ఐదు బాంబులువేసి వెళ్ళిన తర్వాత అక్కడి రెండు ప్రేలని బాంబులు కనుగొనబడ్డాయని కాబూల్‌నుంచి తనకు వార్త వచ్చినట్లు ఇక్కడ ఉన్న ఆఫ్ఘనిస్థాన్ కౌన్సల్ సర్దార్ ఫజల్ అహమ్మద్ నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధికి తెలిపాడు.

ప్రేలిపోని బాంబులూ, ప్రేలిన బాంబులకు చెందిన భాగాలూ, అంతర్జాతీయ శాంతిభద్రతలకు భంగకరంగా పాకిస్థాన్ ప్రభుత్వం ఆఫ్ఘనిస్థాన్‌పై దురాక్రమణ జరుపుతున్నట్లు రుజువవుతున్నదని ఆయన అన్నాడు.

విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 18—

	అమ్మకం పన్ను	రు. అ.
సవరం చిల్లరధర		76-0
పాట్లా బంగారం		118 4
మూసా బంగారం		117-12
వెండి వందతులాలు		189-(
వెండి తులం		1-14

ఆముదం

"తిరుపత్తూరు" (500 పౌన్లు) బాడవ	325-0-0	330-(

కొబ్బరినూనె

(37 పౌన్లు) గల డబ్బా 1	31-4-9	31-(

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెసిన్ సరకు బజారు ధర	177-4-0	17(
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	365-0-0	366

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	91-0-0	9
చిల్లర ధర) ఏసె 1-3		
బోరా (25 పౌనులు)	10-0-0	
సుగర్ (క్యాండికి	..	1
ఫ్లవర్ సుగర్ (క్యాడీ)	..	1(

న్యూయార్క్ ప్రత్తి [జులై

న్యూయార్క్, జూన్ 1

నేటి ఓపెనింగు

నేటి క్లోజింగు

1949 విరోధినామ సంవత్స(రం)

జ్యేష్ఠ బహుళ అష్టమి

ఆదివారం జూన్ 19-వ తేదీ

అష్టమి ఉదయం 6-46 గంటలవరకు

ఉత్తరాభాద్ర నక్షత్రం రా॥ 7-52 గంటల

వర్జ్యం: లేదు.

మిత్రరాజ్య సమితి సభ్యత్వం

భద్రతాసంఘంలో చర్చ

లేక్‌సక్సెస్, జూన్ 16—

"మిత్రరాజ్య సమితిలో సభ్యులుగా కొత్తగ చేరదలచిన దేశాల దరఖాస్తుల విచారణ సందర్భంలో అగ్రరాజ్యాలు ఇంకా వీటో అధికారాన్ని వుపయోగించ కోరుతున్నావా?" అని భద్రతా సంఘం నార్వేజియన్ అధ్యక్షుడు మిస్టర్ ఆర్నీ ఐండె నేడు ప్రశ్నించాడు.

ఆల్బేనియా, మంగోలియా, ట్రాన్స్‌జోర్డాన్ ఐర్, పోర్చుగల్, హంగరీ, ఇటలీ, రుమేనియా, బల్గేరియా, ఫిన్లాండ్, ఆస్ట్రియా, లంకదేశాల సభ్యత్వ దరఖాస్తుల పునర్విచారణ కోసం రేపు భద్రతా సంఘం సమావేశమవుతుంది.

ఏరాజ్యానికైనా మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం ప్రసాదించడానికి అదే సమయంలో ఇతర రాజ్యాలకుకూడా సభ్యత్వం యివ్వబడాలని షరతు పెట్టకూడదని ఈ నడుమనే అంతర్జాతీయ న్యాయస్థానం వారిచ్చిన తీర్పును అధ్యక్షుడు సభ్యులకు వివరించాడు.

సభ్యత్వ దరఖాస్తులను పునర్విచారణ చేయగోరితే ఆయాదేశాల పేర్లనుబట్టి అకారాది వరుసను ప్రారంభించాలని సోవియట్ ప్రతినిధి సమియాన్ సరాపిన్ వాదించాడు.

సభ్యత్వ దరఖాస్తులపై అంతిమ పరిష్కారాధికారం మిత్రరాజ్య సమితి అసెంబ్లీదే కాబట్టి భద్రతా సంఘంలో ఈ తీర్మానాలపై వీటో ప్రయోగించరాదని అర్జెంటైనా ప్రతినిధి చెప్పాడు. ఐర్, పోర్చుగల్, ట్రాన్స్‌జోర్డాన్, ఇటలీ, ఫిన్లాండ్, ఆస్ట్రియా, సిలోన్ దేశాలకు సభ్యత్వం ప్రసాదించాలని అతడు తీర్మానాలుకూడా ప్రతిపాదించాడు.

అంతటిలో వచ్చే మంగళవారంనాటికి భద్రతా సంఘ సమావేశం వాయిదా పడింది.

ప్రభుత్వం సిద్ధంచేసే లెక్కల వివరాలలో పరస్పర వైరుధ్యాలు

శ్రీ ఆర్. కె. సిధ్వా వివరణ

న్యూఢిల్లీ, జూన్ 16—

జనాభాకు సంబంధించికూడా ప్రభుత్వం తయారుచేసిన లెక్కల వివరాలు పరస్పర విరుద్ధంగా వుంటున్నాయని రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు శ్రీ ఆర్. కె. సిధ్వా నేడొక పత్రికా విలేఖరికి తెలియజేశాడు.

ఉదాహరణకు 1947-48 లో వ్యవసాయ శాఖవారి అంచనా ప్రకారం ఇండియా జనాభా 34,70,00,000 కాని జనాభా లెక్కల కమిషనర్ అంచనా ప్రకారం 337,000,000 మాత్రమే. ఈ రెండు శాఖల అంచనాల మధ్య ఒక కోటి తేడా వున్నది.

అలాగే ఆహార శాఖవారి అంచనాలు కూడా పరస్పర వైరుధ్యంగావున్నాయి. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆహారశాఖమంత్రిగావున్నపుడు దేశంలో నూటికి 75 మంది వయస్సువచ్చినవారు కలరని చెప్పారు. కాని క్రిందటి పార్లమెంటు సమావేశంలో ప్రస్తుత ఆహారమంత్రి జనాభాలో నూటికి 86 మంది పెద్దవారు కలరని పేర్కొన్నారు. దేనిమీద ఆధారపడి ఈ లెక్కలు వేస్తున్నారో తెలవడంలేదని శ్రీ సిధ్వా అన్నారు.

ఆహారం, వ్యవసాయశాఖవారు తెలియజేసే వంటధాన్యం లెక్కలనుబట్టి జనాభాలో నూటికి 75 మంది మాత్రమే పెద్దవారువుంటె 243 టన్నుల ఆహారధాన్యం దేశంలో మిగులువుండాలి. నూటికి 80 మంది పెద్దవారు వున్నారనుకుంటె 3326 టన్నులధాన్యం మాత్రం కొరత ఏర్పడుతుంది.

నూటికి 80 మంది పెద్దవారు వున్నారనే అనుకున్న ప్రభుత్వం దిగుమతి చేసుకోవాలని కోరుతున్న 40 లక్షల టన్నుల ధాన్యంలో 10 లక్షలకు మించి మనకు అవసరం వుండదని శ్రీ సిధ్వా పేర్కొన్నారు.

పాకిస్థాన్‌లోనే ముస్లింలీగ్ కడగండ్లు

సంస్థానాధిపతులు అణిచివేస్తున్నారట

లాహోర్, జూన్ 17—

పాకిస్థాన్‌లోని సంస్థానాలలో ముస్లింలీగ్‌ను అణిచి వేయడానికై సంస్థానాధిపతులు తమ శక్తి కొలదీ కృషి చేస్తున్నారని వెల్లడిస్తూ సరిహద్దు రాష్ట్ర సంస్థానాల ముస్లింలీగ్ కార్యదర్శి నేడొక ప్రకటన చేశాడు.

అంబవార్, చిత్రాల్ సంస్థానాల అధిపతులు తమ సంస్థానాలలో ముస్లింలీగ్‌ను రూపుమాపడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నారని, అతి ముఖ్యమైన జాతీయ నాయకు లందరిని వారు నిర్బంధించినారని కూడా ఈ ప్రకటనలో ఆయన పేర్కొన్నాడు.

సంస్థానాలలో అరాజకత్వాన్ని రూపుమాపవలసిందిగా పాకిస్థాన్ కేంద్రప్రభుత్వానికి విన్నపత్రంలో పంపుకొన్నా ఇంతవరకు వాటిని అది సరకు చేయనేలేదనికూడా వివరించాడు.

ఇండియానుంచి బట్టల ఎగుమతి

స్వేచ్ఛగా జరగడానికి ఏర్పాట్లు

బొంబాయి, జూన్ 17—

ఏదేశానికి, ఎంత ఎగుమతి చేస్తారు. అనే విధి నిషేధాలు ఏమీ లేకుండా ఇండియానుంచి బట్టలను స్వేచ్ఛగా ఎగుమతి చేయడానికి ఇండియా ప్రభుత్వంఅంగీకరించ గలదని తెలుస్తున్నది.

బొంబాయిలో టెక్స్‌టైల్ కమిషనర్ కార్యాలయంలో ఇండియా ప్రభుత్వ ప్రతినిధులు, బట్టల మిల్లులు, బట్టల ఎగుమతి వ్యాపారంచేసే వర్తక ప్రతినిధుల సమావేశంలో ఈ సంగతి ఏకగ్రీవంగా నిర్ణయించబడింది.

సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం

పాట్నా, జూన్ 15—

ఆలిండియా సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహకవర్గం ద్వితీయ సమావేశం నేటి మధ్యాహ్నం శ్రీ అచ్యుత్ పట్వర్ధన్ అధ్యక్షతను జరిగింది,

గత మార్చినెలలో పాట్నాలో జరిగిన సమావేశంలో ఆమోదించబడిన నూతన నియమావళి దృష్ట్యా సోషలిస్టు పార్టీ సంస్థకు సంబంధించిన విషయాలనుగురించి కార్యనిర్వాహకవర్గం నాలుగు గంటలసేపు చర్చించింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ సంయుక్త కార్యదర్శి శ్రీ సురేష్ దేశాయి, ఆచార్య నరేంద్రదేవు (యు. పి.) శ్రీ పురుషోత్తమదాస్ త్రికందాస్ (బొంబాయి), శ్రీ చోటూభాయి పురాణిక్ (గుజరాత్) శ్రీ బి. పి. ఎన్. పాల్ దాస్ (అస్సాం) శ్రీ నరేంద్రదాస్ (బెంగాల్) శ్రీ మానస్‌వాజ్‌పేయి (సి. పి.) డాక్టర్ కె. బి. మీనన్(మద్రాసు) శ్రీ పి. ఎం. నంబియార్ (కేరళ) శ్రీరామనందన్ మిశ్ర (బీహార్) మిస్టర్ మున్షీ అహమద్‌దీన్ మున్నగువారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అనారోగ్య కారణంగా శ్రీమతి అరుణా అసఫాలీ, శ్రీ అశోక మెహతా సమావేశానికి హాజరు కాలేకపోయారు.

ఢిల్లీలో నిర్బంధితులుగా వున్నందున డాక్టర్ రామమనోహర లోహియా, శ్రీ ప్రేం బసీన్‌లు కూడా రాలేకపోయారు.

సమావేశం రేపుకూడా జరుగుతుంది.

లోహియా దినోత్సవం

జూన్ 20 వ తేదీన జరపాలని సోషలిస్టుపార్టీ తీర్మానం

పాట్నా, జూన్ 16—

జూన్ 20 వ తేదీన "లోహియా దినోత్సవం" జరుపవలసిందిగా ఆల్ ఇండియా సోషలిస్టు పార్టీ కార్యవర్గం తీర్మానించింది.

ఢిల్లీలో డాక్టర్ రామమనోహర లోహియా అరెస్టుకు నిరసన తెలుపుతూ మరొక తీర్మానం కూడా చేయబడింది.

పాకిస్థాన్-రష్యా వర్తక సంధి

కరాచీ, జూన్ 18—

రష్యా, పాకిస్థాన్ వర్తక సంధికిగాను జూలై నెలలో రష్యన్ రాయబారవర్గం యిక్కడికి వచ్చిన పిమ్మట రాయబారాలు ప్రారంభంకాగలవని తెలుస్తున్నది.

పాకిస్థాన్‌కు వస్త్రాలు, తోలు వస్తువులు, పాదరక్షలు, చిన్న యంత్రాలు, బొగ్గు, కొన్ని రకాల ధాన్యాదులు రష్యా పంపగలదని జనపనార, ప్రత్తి, చర్మాలు మున్నగువాటిని రష్యాకు పాకిస్థాన్ పంపగలదని తెలుస్తున్నది.

పత్తిని కొంతవరకు పాకిస్థాన్‌లో రష్యా అప్పుడే ఖరీదుచేసింది.

శ్రీ దేవదాస్‌గాంధి కృషి ప్రశంస

లేక్‌సక్సెస్, జూన్ 16—

సమాచార స్వాతంత్ర్య పరిశీలకుల సంఘం అధ్యక్షుడు మిస్టర్ సెల్వడార్ లోపెజ్ శ్రీ దేవదాస్ గాంధి వుపసంఘంచేసిన సేవ నుగ్గడిస్తూ ఇలా అన్నారు:

ఈ ఉపసంఘంలో శ్రీ దేవదాస్ గాంధి సభ్యత్వం వహించడం నిజంగా నా అదృష్టమని భావిస్తున్నాను. పెక్కు క్లిష్ట పరిస్థితులలో ఆయన జర్నలిజంను వృత్తిగా చేపట్టి, దానిలో పరిణతులైనవాడు. ఆయన సేవవల్ల ఉపసంఘానికి యుక్తాయుక్త విచక్షణజ్ఞానం, నిష్పాక్షికమైన పరిశీలనాశక్తి కలిగినవి."

బెర్లిన్ మసీదులో తిరిగి ప్రార్థనలు

బెర్లిన్, జూన్ 18—

బెర్లిన్‌లోని బ్రిటిష మండలంలోగల ఒక్క మసీదు ద్వితీయ ప్రపంచ యుద్ధం ముగిసిన నాటినుంచి మూసివేయబడినది, నేడు తిరిగి తెరవబడింది.

మసీదులోని మతగురువు ఇమామ్ హోవోమె ప్రార్థనలు జరిపించాడు.

మూఢీ బర్తరఫ్ సమస్య

20 వ తేదీనీ ముస్లింలీగ్ ప్రత్యేక సమావేశం

లాహోర్, జూన్ 17—

గవర్నర్ మూడీని తొలగించి, ఆయన స్థానే పాకిస్థాన్ గవర్నర్‌ను నియమించాలనే ఆందోళనను గురించి చర్చించడంకోసం పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ అధ్యక్షుడు మియా అబ్దుల్ బారీ ఈనెల 20 వ తేదీ సాయంకాలం రావల్పిండీలో రాష్ట్ర ముస్లింలీగ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశాడు.

ఆ సమావేశానికి ముందుగా నేటి సాయంకాలమో, రేపో రావల్పిండిలో ఆయన ప్రధాని లియాకత్ అలీఖాన్‌తో సంప్రదిస్తాడు.

బ్రిటిష్ రెడ్‌క్రాస్ సొసైటీ

లండన్, జూన్ 17—

ఇండో-పాకిస్థాన్ నిర్వాసితుల సహాయం కోసం నెలకొల్పబడిన బ్రిటిష్ రెడ్‌క్రాస్ సొసైటీ సంఘం తన సహాయ కార్యకలాపాన్ని నిలిపివేసిందని, డబ్బు లేకపోవడమే దీనికి కారణమని, లెఫ్టినెంట్ జనరల్ సర్ ట్రెవ్రీ థాంప్సన్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో అన్నాడు.

ఈ సంఘం ఇండియా పాకిస్థాన్ కాందిశీకుల కోసం 1,82,650 పౌనులు ఖర్చుపెట్టిందనీ, దీనిలో 1,00,000 పౌనులు సొసైటీకి చెందిన డబ్బేననీ, తక్కినవి బ్రిటిష పౌరులు విరాళమిచ్చిందని కౌంటిస్ బ్రైంరిచ్ అన్నది.

మీ సొంత సబ్బునే వాడు

మీది మీరు వాడుకోవడం ఆనందదాం.

కేరళ సబ్బులు

మీ ఫ్యాక్టరీలో తయారు చేయబడినవే!

ఎక్కడబడితే అక్కడే సునాయాసంగా దొరుకుతవి కూడా

కేరళ సబ్బులు

మాత్రమే కోరండి

శాండల్‌వుడ్ - వేప - రోజ్ మున్నగునవి. బట్టల సబ్బులుకూడా కలవు

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్,

గవర్నమెంట్ ఆఫ్ మద్రాసు.





సరసమైన ధరలో నాణ్యమైన సరకు

ఉక్కు బీరువాలు

ఫైర్ ప్రూఫ్: బర్గలర్ ప్రూఫ్

ఇనుప పెట్టెలు - క్యాష్ బాక్సులు

లభించే స్థలము

లఖ్రారాం అండ్ కో

స్థాపితం 1928

విజయవాడ

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

BY AIR MAIL ★ Morning Edition

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 143
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
20-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

బిచ్చగాని వారసత్వం

కాన్పూర్, జూన్ 18—

తానేమో బిచ్చమెత్తి వృద్ధ పితృమిత్రుడినే పోషించుకోవాలి. పైగా ఎంతకీ తెగని దీర్ఘవ్యాధి పట్టుకు పీడిస్తున్నది. ఇలాంటి స్థితిలో ఇక్కడ ముస్సావర్ ఘట్టంలో నివసిస్తున్న ఆ వృద్ధ బిక్షుకుడు నిన్న తనువు చాలించాడు. ఒక్కడే కొడుకు. అతడుకూడా ఆయోధ్యలో "బిచ్చమెత్తు"కుంటున్నాడు. కొడుకుమీది మమతకొద్దీ, పొట్టకట్టుకొని దీమా నెత్తుకు కూడబెట్టినట్లు అయిదువందల రూపాయలు, రెండు వెండి పళ్లేలూ దాచిపెట్టాడు.

తండ్రికి అంత్యక్రియలు నిర్వర్తించి ఆ కొడుకు నేడు అయోధ్యకు తిరుగుదేరి వెళ్లాడు.

రిపబ్లికన్ ఇండియా అవతరణ

1950 జనవరి 26 వ తేదీన

ప్రధాని పండిట్ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 19—

ఈ ఏడాది అక్టోబరులో నూతన రాజ్యాంగం ఆమోదించబడిన తరువాత 1950 జనవరి 26 వ తేదీన ఇండియన్ యూనియన్‌ను "రిపబ్లిక్"గా ప్రకటించాలని నిర్ణయం జరిగిందని పండిట్ నెహ్రూ నేడు యిక్కడ ప్రకటించాడు. నూతన ఎన్నికలకు ఏర్పాట్లు జరుగుతున్నా, వాటికి కొంతకాలం పట్టగలదని, బహుశా మరి 15 నెలలో నూతన ఎన్నికలు జరగవచ్చునని అన్నాడు. ఏమైనప్పటికీ ఈ లోగా, కాంగ్రెసు, కాంగ్రెసు ప్రభుత్వాలు, వాటివిధానాల విషయంలో ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసు కోవాలని తాను ఆశిస్తున్నానని కూడా తెలియజేశాడు.

ఫ్రెంచి ఇంపీరియలిజానికి చంద్రనగర్ చెంపపెట్టు

ఇండియన్ యూనియన్‌లో చేరడానికే నూటికి నూరు మంది సుముఖత్వం

రెఫరెండం ఫలితాలపై భారత ప్రధాని హర్షాతిరేకం

చంద్రనగర్, జూన్ 19—

చంద్రనగర్ భవితవ్యం నిర్ణయానికి నేడు జరిగిన రెఫరెండంలో పాల్గొన్న వోటర్లలో నూటికి 98 మంది ఇండియన్ యూనియన్‌లో చేరడానికే అనుకూలంగా వోటుచేశారు. ఫ్రెంచి యూనియన్‌లో అంతర్భాగంగా వుండటానికి వోటుచేసినవారు నూటికి ఒక్కరుమాత్రమే.

నేటిరాత్రి ప్రాథమికంగా జరిగిన వోట్ల లెక్కింపు ప్రకారం ఈ కింది ఫలితాలు తెలియవచ్చినవి. రెఫరెండంలో పాల్గొన్న వోటర్లు 7,611. ఇండియాకు అనుకూలంగా వోటుచేసినవారు 7,477. ఫ్రాన్సుకు అనుకూలంగా వోటుచేసినవారు. 113. అసలు మొత్తంవోటర్లు 12,194.

చంద్రనగర్‌లో రెఫరెండం సందర్భంలో కాంగ్రెసు పరిశీలకుడుగావచ్చిన డాక్టర్ రాజకుమార్ పై ఫలితాలను టెలిఫోన్ ద్వారా ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు తెలియజేయగా, పండిట్‌జీ తన సంతోషాన్ని తెలియజేశాడు.

సాయంకాలానికి పోలింగ్ పూర్తికాగానే సరిగా ఆరుగంటలకు వివిధ పోలింగ్ బూతులవద్ద వాటి ఆఫీసర్లు వోట్లను లెక్కించడం ప్రారంభించారు. పోలింగ్ రిపోర్టును, బాలెట్ కాగితాలను వారు, ఫ్రెంచి అధికారులు నియమించిన రెఫరెండం ట్రిబ్యునల్‌కు పంపిస్తారు. ఆ తరువాత 24 గంటలలోగా ఎవరైనా అభ్యంతరాలు తెలియజేయదలచినచో, ట్రిబ్యునల్ విచారించి, చివరకు రెఫరెండం ఫలితాలను. అధికార పూర్వకంగా ప్రకటిస్తుంది (యు. పి. ఐ)

తెలంగాణాలో కమ్యూనిస్టుల హత్యాకాండ

హైదరాబాదు, జూన్ 19—

నిజాంపై పోలీసు చర్యలు సమాప్తంకాగానే నల్లగొండజిల్లాలో కమ్యూనిస్టులు చేసిన హత్యల వివరాల్ని మిలిటరీగవర్నరు నేటి పత్రికా విలేఖరుల సమావేశంలో అధికారుల రికార్డులనుంచి చదివి వినిపిస్తూ, గత సెప్టెంబరులో 40 మంది, అక్టోబరులో 67 మంది, నవంబరులో 40 మంది, డిశంబరులో 16 మంది, ఈ ఏడాది జనవరిలో 12 మంది, ఫిబ్రవరిలో పదిమంది, మార్చిలో ముగ్గురు, ఏప్రిల్‌లో ఏడుగురు, మేలో 11 మంది హత్యచేయబడ్డారని తెలియజేశాడు. ఇదేరీతిగా వరంగల్లుజిల్లాలోకూడా జరిగినవని వివరించాడు.

జులైనాటికి జాగీర్లు రద్దు

మిలిటరీ గవర్నర్ ప్రకటన

హైదరాబాదు, జూన్ 13—

జులై నెల రెండవవారంనాటికిగాని లేదా ఆ నెలాఖరుకు గానితప్పక నిజాంలో జాగీర్ల రద్దుకు సంబంధించిన శాసనం. అమలుపరచడం జరుగుతుందని హైదరాబాదు మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌధురి నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించాడు.

నిజాం నవాబు స్వంత కమతాలను (సర్ఫెఖాస్) ప్రభుత్వం ఆజమాయిషీ కిందికి తీసుకోవడం వలన సత్ఫలితాలు కలిగినవని అంటూ జాగీర్ల సంస్కరణ ప్రణాళిక అమలుపరచకుండా కొంతకాలం ఆపివుంచడం చాలా దురదృష్టకరమని చెప్పాడు. వచ్చేనెల రెండవవారంలో లేదా నెలాఖరుకో జాగీర్దారీ రెగ్యులేషన్లు తప్పక అమలులోకి రాగలవని వివరించాడు.

రైతుల కష్టాలను తీర్చడానికి, భూస్వామ్య పద్ధతులలోని చిక్కులను పరిష్కరించడానికిగాను హైదరాబాదు వ్యవసాయక సమస్యల పరిశీలక సంఘాన్ని ప్రభుత్వం నియమించిందని, ఈ సంఘం పరిశీలించవలసిన సమస్యలు చాలా విస్తృతములని కూడా పేర్కొన్నాడు.

హైదరాబాదు సంస్థానంలో శాంతి పరిస్థితులు నెలకొనగలవని కూడా తాను ఆశిస్తున్నానని చెప్పాడు.

కమ్యూనిస్టుల బెడద

సంస్థానంలో కమ్యూనిస్టుల అరాచక చర్యలను గురించి సమాలోచనచేస్తూ, తన ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక లొటుపాట్లను ఎదుర్కొనవలసివచ్చిందని మిస్టర్ చౌధురి చెప్పాడు. నిజాం ప్రభుత్వం సి. ఐ. డి. శాఖవారు ఇది వరకు తయారుచేసిన రికార్డులు తప్పకుండా లభించలేదని, చివరకు గూండాలు, రౌడీలకు సంబంధించిన పేర్ల జాబితాలు కూడా తమ చేతికి చిక్కలేదని అన్నాడు.

పోలీసు బలాలు కూడా తగిన కట్టుబాట్లలో లేవని, అవి ధోరణిలో వున్నందునే సైన్యాలు కూడా అయిదు రోజులలో లొంగిపోయినవని, కనక కమ్యూనిస్టు సమస్యా పరిష్కారానికి తాము ప్రతి చిన్నపని దగ్గరనుంచి నూతన ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఏర్పడిందని అన్నాడు. ఆయన ఇలా అన్నాడు కూడా:—

"కమ్యూనిస్టుల బెడదను గురించి ఎవరికి తోచినట్లు వారు మాటాడటం కేవలం బాధ్యతా రహితంగా వుంది. ఎందువల్లనంటే ప్రతి ప్రాంతంలోను కలుగుతున్న ప్రతి చిన్న అలజడిని అణచివేయడం సాధ్యంకానిపని. అసలు ఈ అలజడులను కమ్యూనిస్టుల అలజడులుగా నేను పేర్కొనదలచలేదు. వాటికి కారకులు సమాజ వ్యతిరేక గూండాలు. ఈ గూండాలు ఎన్ని అరాచక చర్యలకు పూనుకున్నా ప్రభుత్వం తన కార్యక్రమాన్ని సాగిస్తూనే వున్నది. రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలకుగాను వివిధ ప్రాంతాలలో ఇండ్ల లెక్కలు తయారు చేయబడినవి. కమ్యూనిస్టు దళాలను చిన్నాభిన్నంచేశాం. ఆయుధాలు, మందుగుండు స్వాధీనం చేసుకున్నాం. పరిస్థితులు యథాస్థితికి ఏమేరకు వచ్చినవో తెలుసుకొనడానికి వరంగల్లు జిల్లా ఉదాహరణచూస్తే తెలుస్తున్నది. అక్కడ భూమిశిస్తు అంతా వసూలు చేయబడింది. ధాన్యం లెవీ సేకరణ పూర్తిగా జరిగింది. అనుకున్న తేదీకి వోటర్ల జాబితాలు సిద్ధం అవుతున్నవి"

తెలంగాణాలో బందోబస్తు

తెలంగాణాలో తన పార్టీ కార్యక్రమం మరింత చురుకుగా అమలు జరపాలని కమ్యూనిస్టుపార్టీ ఉత్తరువులు జారీచేసిన సంగతి ప్రభుత్వానికి తెలుసునని, ఇలాంటి చర్యలను అరికట్టడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నదని యిలా అన్నాడు:—

"కమ్యూనిస్టుల వలన, సమాజ వ్యతిరేక గూండాలవలన కలగనున్న ప్రమాదాలను గురించి ప్రజలలో విరివిగా ప్రచారం చేయడానికి ఈ ప్రాంతాలలో 30 సివిల్ కేంద్రాలు నెలకొల్పబడినవి. ఎక్కువగా పోలీసుదళాలు నియమించబడినవి. కమ్యూనిస్టుల నణచివేయడంలో ఒకే విధానం అమలు జరగడానికిగాను, కమ్యూనిస్టు వ్యతిరేకచర్యల వ్యాపి యావత్తు ఒక బ్రిగేడియర్‌కు అప్పగించబడింది. ఈ బ్రిగేడియర్ సరాసరి మిలిటరీ గవర్నరుకు బాధ్యతవహిస్తాడు. ఈ ఏర్పాట్లవలన ఇంతవరకు కలిగిన ఫలితాలు ప్రశంసనాపాత్రంగా వున్నవి.

"సమాజ వ్యతిరేకుల చర్యలను అణచివేయడంలో మిలిటరీ ప్రభుత్వానికి, ఇరుగుపొరుగు రాష్ట్రాలవారు పూర్తి సహకారం యిస్తున్నారు."

రానున్న వర్షాకాలాన్ని గురించి ప్రస్తావిస్తూ, పంటలు పెరుగుతున్న కొలదీ, కొందరు అజ్ఞాతంగా తిరగడానికి ఎక్కువ అవకాశాలు ఏర్పడగల ప్రమాదం [illegible] జాగ్రత్తగా వుండాలని, ఈ [illegible] గనక తగిన సమయంలో [illegible] కమ్యూనిస్టుల దళ [illegible] అణచివేసే [illegible] పూర్తిగా దానిని తొలగించగలమని తాను విశ్వసిస్తున్నానని కూడా అన్నాడు.

"కాంగ్రెసు సంస్థ బలహీన పడితే అశాంతి తప్పదు"

—పండిట్ నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 19—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేడు యిచ్చట ఉపన్యసిస్తూ ప్రజలతో మరింత సన్నిహిత సంబంధం కలిగివుండటం అత్యవసరమని తాను భావిస్తున్నట్టు ప్రకటించాడు.

"ఇక్కడగాని మరెక్కడైనాగాని, దేశంలోని ప్రతిచోట చిన్న పెద్ద సమావేశాలలో ఉపన్యసించడానికి ఎక్కువ అవకాశాలు కలిగించుకొని ప్రజల కష్టాలు ఏమిటో తెలుసుకొని, నేను చెప్పదలచింది వారికి స్పష్టపరచదలచాను" అని కూడా అన్నాడు:

ఢిల్లీ రాజకీయ మహాసభలో ఉపన్యసిస్తూ ఆయన పై అభిప్రాయాన్ని తెలియజేశాడు.

కలకత్తా బై-ఎలక్షన్ ఫలితాలనుగురించివ్యాఖ్యానిస్తూ, ఆ ఎన్నిక ఫలితాన్ని అపార్థం చేయడం తప్పిదమని అన్నాడు. ఆ నియోజకవర్గం లోని ప్రజల కష్టాలేమిటో తెలుసుకోవాలని, ఇవే అభిప్రాయాలు బెంగాలులోని ఇతర ప్రాంతాలవారు కూడా కలిగివున్నారేమో గ్రహించాలని హెచ్చరించాడు.

ప్రస్తుత పరిస్థితులను పర్యాలోకన చేసుకొని, కాంగ్రెసుసంస్థకు పునర్జీవం కలిగించడానికి పూనికతో కృషిచేయాలని అంటూ కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు వాదులలో ఉత్సాహంలేకుండా పోవడమేగాకుండా, కొందరు చిల్లరతగాదాలతో కాలం వెళ్ళబుచ్చుతున్నారని విమర్శించాడు. క్రమశిక్షణకు భంగంగాను, విధ్యుక్త ధర్మానికి వ్యతిరేకంగాను వ్యవహరించేవారిని కాంగ్రెసునుంచి గెంటివేయాలనే ధోరణి చాలా విచారకరమని, గాంధీజీ అనుసరించిన విధానాలప్రకారం, అలాంటి వారిని మన పక్షానికి త్రిప్పుకొనడానికి కృషిజరగాలని సూచించాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:—

"కాంగ్రెసును మనం బలపరచలేనిచో క్రమక్రమంగా అది విచ్ఛిత్తిఅగునట్లు చేయడంకంటే, ఒకేదఫా ఆ సంస్థను రద్దుచేయడం మంచిది. కాంగ్రెసు స్థానాన్ని ఆక్రమించ గలిగిన పార్టీ లేక బలకూడి గలిగిన సంస్థ మరేదీ లేదని నా అభిప్రాయం కాంగ్రెసు బలహీనమైన పక్షంలో దేశంలో అశాంతి, అంతఃకలహాలు తప్పవు."

కాంగ్రెసుకు వ్యతిరేకంగా జరుగుతున్న విమర్శనలకు సమాధానం చెబుతూ, విమర్శనలను తాను అంగీకరించగలనని, కాగా అవి క్రమబద్ధంగా వుండాలని అన్నాడు.

ప్రజాప్రతినిధులుగా తాము ప్రభుత్వంలో వున్నామని ప్రజలలో తమకు బలముడిలేదని తోచినవెంటనే రాజీనామా చేయగలమని అన్నాడు. తమ కష్టాల నివారణకోసమే ప్రభుత్వం వంక చూడకుండా ప్రజలంతా సర్వవిధాలా ప్రభుత్వంతో సహకరించాలని అన్నాడు.

సంస్థానాలకు రాజ్యాంగం

రాష్ట్రాలతో సమాన ప్రతిపత్తి కలిగించడానికి రావు కమిటీ సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 18—

రిపబ్లికన్ ఇండియా రాజ్యాంగం ముసాయిదా నిబంధనలను ఆమోదించడానికి ఇంక రెండు నెలలు మాత్రమే కాలవ్యవధి వుండటం అలా వుండగా, ఇండియా నూతన రాజ్యాంగంలో, సంస్థానాల వ్యవహారాలనుకూడా చేర్చడానికి సంబంధించిన సమస్యలను గురించి కేంద్ర ప్రభుత్వం సంస్థానాల శాఖవారు శీఘ్రంగా ఆలోచనలు చేస్తున్నారని తెలుస్తున్నది

సంస్థానాలకు నమూనా రాజ్యాంగం తయారు చేయడానికిగాను ఇండియా రాజ్యాంగ పరిషత్తు నియమించిన "రావు కమిటీ" తన రిపోర్టును కేంద్ర ప్రభుత్వం సంస్థానాల శాఖవారికి అందజేసింది.

యూనియన్ రాష్ట్రాలవలెనే సంస్థానాలుకూడా, కేంద్రానికి తమ అధికారాలలో నిర్దిష్టమైన వాటిని అప్పగించ పెట్టాలనవనే ప్రాతిపదికపైనే కమిటీ వారు తమ రిపోర్టును తయారు చేశారని, కనకనే ఇండియా రాజ్యాంగం ముసాయిదాలో రాష్ట్రాలకు వర్తించే క్లాజులనే, కొంతవరకు తప్ప, తప్పకుండా సంస్థానాలకు వర్తింపచేస్తే తమ రిపోర్టును తయారుచేశారు.

రావు కమిటీ తయారుచేసిన సంస్థానాల నమూనా రాజ్యాంగంలో 107 క్లాజులు, నాలుగు షెడ్యూలులు వుంటవని తెలుస్తున్నది.

సంస్థానాల పరిపాలకులు, అసన అధికారాలు, వాటి నిర్వహణ. సంస్థానాల శాసనసభలు, వాటి నిర్మాణం, సంస్థానాలలో న్యాయ విచారణశాఖలు, వాటి స్వతంత్ర ప్రతిపత్తి; మొదలగు వానిని గురించి వివరంగా రావు కమిటీ రిపోర్టులో వివరణ జరిగింది.

కేంద్ర రాజ్యాంగరీత్యా సంస్థానాలకు సంబంధించిన సమస్యలపై వచ్చేనెల నాటికి అంతిమ నిర్ణయాలు జరగగలవని తెలుస్తున్నది.

రాజపుటానా కాంగ్రెస్ వ్యవహారాలు

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునికి సర్దార్ పటేల్ వర్తమానం

న్యూఢిల్లీ, జూన్ 19—

ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్, రాజపుటానాకాంగ్రెస్ నూతన అధ్యక్షుడు శ్రీ జైనారాయణవ్యాస్‌ను జూన్ 23 వ తేదీన డెహరాడూన్‌రారమ్మని కబురంపాడు. రాజస్థాన్ ప్రధాని శ్రీ హీరాలాల్ శాస్త్రీమీద రాష్ట్ర కమిటీ విశ్వాస రాహిత్య తీర్మానం చేయడంవలన ఏర్పడిన పరిస్థితులను గురించి చర్చించడానికి రావలసినదని వర్తమానం పంపాడని తెలుస్తున్నది.

శ్రీ వ్యాస్ నాయకత్వంకింద సర్దార్ పటేల్ ఎదుట ఒక రాయబారవర్గాన్ని పంపాలని రాష్ట్ర కమిటీ నేటి అత్యవసర సమావేశంలో తీర్మానం చేసింది వీరు 21 వ తేదీన బయలుదేరి డెహరాడూను వెళతారు.

కేరళ యూనియన్ ప్రధాని

శ్రీ టి. కె. నారాయణపిళ్లై కాగలరా ?

త్రివేండ్రం, జూన్ 19—

కేరళ యూనియన్ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి, తిరువాన్కూరు ప్రధాని శ్రీ టి. కె నారాయణపిళ్లై నాయకుడుగా వుంటాడని, ఇక్కడ విశ్వసించబడుతున్నది.

కొచ్చిన్ ప్రధాని శ్రీ గోవిందమీనన్ ఎన్నాకులంనుంచి బయలుదేరి, మద్రాసుమీదుగా న్యూఢిల్లీ వెళుతూ పార్టీ నాయకత్వానికి పోటీ వుండదనే అభిప్రాయాన్ని తెలియజేశాడు.

కాశ్మీర్ కమిషన్

ఢిల్లీ - కరాచీలను సమాధానపరచడానికి తిరిగి సంప్రతింపులా ?

శ్రీనగరు, జూన్ 19—

డాక్టర్ లోజానో శ్రీనగర్ చేరగానే, నేటి మధ్యాహ్నం కాశ్మీర్ కమిషన్ సభ్యులు సమావేశమై 90 నిముషాలసేపు సంప్రతింపులు జరిపారు. న్యూఢిల్లీలో సర్ గిరిజాశంకర బాజ్‌పాయ్ తోనూ, పండిట్ నెహ్రూతోనూ తాను జరిపిన సంభాషణలను గురించి డాక్టర్ లోజానో ఈ సమావేశంలో వివరించాడు.

కాశ్మీర్ సమస్యను భద్రతాసంఘం పునఃపరిశీలనకు పంపించవలసిన అవసరంలేదని, కమిషన్ సభ్యులు, ఇండియా,పాకిస్థాన్‌లమధ్య ఇంకా అభిప్రాయ భేదానికి అవకాశాలు కలిగిస్తున్న సమస్యలపై సమాధానం కుదర్చడానికి, తిరిగి సంభాషణలను ప్రారంభించ గలరని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కాశ్మీర్ కమిషన్ సభ్యులు డాక్టర్ లోజానో, మిస్టర్ హెడ్డార్డుతో నాంపల్ ఢిల్లీనుంచి నేటి వుదయం ఇక్కడికి వచ్చారు.

యుద్ధవిరమణ సంధి అంతిమ ప్రతిపాదనలపై ఇండియా ప్రభుత్వం పంపిన జవాబులోని కొన్ని విషయాలను సుస్పష్టంగా తెలుసుకొన్న మీదట వీరు ఢిల్లీనుంచి ఇక్కడికి తిరిగి వచ్చారు. బహుశా ఈరోజు సాయంత్రం కాశ్మీర్ కమిషన్ సమావేశం జరుగగలదు. దీనిలో కమిషన్ సభ్యులందరూ పాల్గొంటారు.

గాడ్సే అప్పీలుపై తీర్పు నేడే

సిమ్లా, జూన్ 19—

గాంధీజీ హత్యావిభాగంలో ముద్దాయిలు నథూరామ్ గోడ్సే ప్రభృతుల అప్పీళ్ళపై రేపు [illegible] తీర్పు యివ్వబడుతుందట.

రెడ్ చైనా

మిశ్రమ ప్రభుత్వస్థాపనకు కమ్యూనిస్టుల ఏర్పాట్లు

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 19—

చైనాలో ప్రజాస్వామిక మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు "చైనీస్ కమ్యూనిస్టులు ప్రథమ చర్యలను తీసుకున్నారని పీపింగ్ రేడియో నేటి రాత్రి ప్రకటించింది.

ఈ ప్రభుత్వ స్థాపన చేయవలసిన "నూతన రాజకీయ మహాసభ"ను త్వరలో సమావేశపరచడానికి ప్రాథమిక ఏర్పాట్లు జరిగినవనికూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది:

ఈ సమావేశంలో 510 మంది ప్రతినిధులు పాల్గొంటారు. చైనాలోని 14 డెమోక్రాటిక్‌పార్టీల నుంచి, తొమ్మిది ప్రాంతీయ కమిటీలనుంచి, ఆరు సైనిక కేంద్రాలనుంచి ఈ ప్రతినిధులు వస్తారని ప్రకటించబడింది.

రైతులు, పారిశ్రామికులు, యువజనులు, స్త్రీలు వగైరా జాతులు, విదేశాలలోని చైనీయులకు కూడా దీనిలో ప్రాతినిధ్యం వుంటుంది.

చాంగ్షా కమ్యూనిస్టుల కైవసం

షాంగ్‌హై జూన్ 19—

దక్షిణ చైనాలో పురోగమిస్తున్న కమ్యూనిస్టు సైన్యాలు, కాంటన్‌కు ఉత్తరంగా 350 మైళ్ళ దూరంలో వున్న చాంగ్షా నగరాన్ని ఎట్టి పోరాటం లేకుండా వశపరచుకొన్నవని ధృవపడని వార్తలవలన తెలుస్తున్నది. కాంటన్‌కు ముఖ్యద్వారమని చెప్పదగిన, చాంగ్షాకు దక్షిణంగా మూడుమైళ్ళ దూరంలో వున్న హెంగ్యాంగ్ రక్షణకు జాతీయ సైన్యాలు విపరీతంగా ఏర్పాట్లు చేస్తున్నవట. చాంగ్షా నగరం హునాన్ రాష్ట్రానికి రాజధానికూడా.

కమ్యూనిస్టు నగరాలపై చైనా జాతీయసైన్యాలు బాంబులు వేస్తారా

కాంటన్, జూన్ 19—

చైనా జాతీయ ప్రభుత్వం సైన్యాలు కమ్యూనిస్టుల అధీనంలో వున్న నగరాలన్నింటిమీద బాంబులు వేస్తారని అధికారపూర్వకంగా రేడియో ప్రకటన జరిగిందని సెంట్రల్ న్యూస్ ఏజన్సీద్వారా తెలుస్తున్నది. ఈ నగరాలలో షాంగ్‌హై, నాన్‌కింగ్, టిన్‌సిన్, సింగ్‌టావ్, హాంకో మొదలగునవి వున్నవట.

61 దేశాలు పాల్గొంటున్న అంతర్జాతీయ కార్మిక మహాసభలో ఇండియన్ యజమానుల ప్రతినిధి మిస్టర్ ఎస్. ఎ. [illegible] ప్రసంగిస్తూ. వెనుకబడివున్న దేశాల సమస్యలకు ప్రాధాన్యమివ్వాలని విజ్ఞప్తిచేశాడు.

నిజాంలో నాలుగంచుల కొత్త రోడ్లు: 44 కోట్ల వ్యయంతో 20 ఏండ్ల ప్రణాళిక

హైదరాబాద్‌నుంచి షోలాపూర్, నాగపూర్, బందరు, కిర్నూలు పట్టణాలకు సిమెంట్ బాటలు

హైదరాబాద్, జూన్ 18—

హైదరాబాద్ సంస్థానంలో కొత్తరోడ్లను నిర్మించడానికి. సంస్థానపురోడ్లను ఇండియన్ యూనియన్‌లోని రోడ్లతో లంకెలు కలపడానికి హైదరాబాద్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇండియారోడ్లతో లంకెలు కలపడము సంస్థాన చరిత్రలో ఇది తొలిసారి

ఈ రోడ్ల నిర్మాణ ప్రణాళిక 20 ఏండ్లలో నాలుగు అంచెలలో పూర్తిచేయబడుతుందట. దీనికి 44 కోట్ల రూపాయల వ్యయంకావచ్చునని అంచనా వేయబడింది

ఈ రోడ్ల నిర్మాణ ప్రణాళిక ప్రకారం సంస్థాన సరిహద్దులలో ఉన్న నదులపై వంతెనలు వేయడానికి మాత్రమే రెండుకోట్ల రూపాయలు ఖర్చవుతుందట.

ముఖ్యమైనవి రోడ్లను. హైదరాబాద్‌నుంచి షోలాపూర్, నాగపూర్, కర్నూల్, మచిలీపట్టణం. ఈ నాలుగు ప్రాంతాలకు సిమెంట్‌రోడ్లను నిర్మించే కార్యక్రమం మరామతులు సవ్యంగా కొనసాగుతున్నవి.

సర్ఫెఖాస్ ఉద్యోగ నిబంధనలో వైపరీత్యం

హైదరాబాద్, జూన్ 19—

హైదరాబాద్ సంస్థానంలో దాదాపు రెండు జిల్లాల విస్తీర్ణంగల నిజాం నవాబు స్వంత ఆస్తి (సర్ఫెఖాస్) హైదరాబాద్ ప్రభుత్వం స్వాధీనపరచుకొనే సందర్భంలో అక్కడి పరిపాలనకు సంబంధించిన పెక్కు విపరీతవిషయాలు ప్రస్తుతం తెలియవస్తున్నవి.

1847 ఎనుకు సర్ఫెఖాస్ ఉద్యోగుల జీతాలలో అంతకుముందు 50 సంవత్సరాలనుంచి వున్న రీతిగా మార్పు చెందకుండావుండినదని, 1947 తర్వాతనే సర్ఫెఖాస్ ప్రభుత్వోద్యోగాలకు సమానంగా సర్వీస్ ఏర్పాటు చెయ్యబడినవని కాగా సివిల్ [illegible] సర్ఫెఖాస్ ఉద్యోగుల [illegible] అందజేసిన మెమోరాండంలో పేర్కొనబడింది.

సర్ఫెఖాస్ ఉద్యోగాలలో [illegible] వారియందు [illegible] పెద్దవారయినపిదప ఆ వుద్యోగాలను నిర్వహిస్తారనీ, వీరి సర్వీసు చిన్నప్పటి తర్ఫీదు సమయం నుంచే లెక్కగడుతారని. అలాంటప్పుడు సివిల్ సర్వీస్ నిబంధనల ప్రకారం 25 ఏండ్ల సర్వీసు కలవారు రిటైర్ కావాలనే నిబంధన నమలుపరిచే పక్షంలో చాలానష్టం కలుగుతుందని వారు వివరించారు.

రాయచూర్ రజాకార్ నాయకుని అరెస్టు

కొన్ని నెలలుగా పరారీ అయిన వ్యక్తి

హైదరాబాద్, జూన్ 18—

రాయచూరు జిల్లా ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు కాజీ అబ్దుల్ రవూఫ్ నేడు అరెస్టు చేయబడ్డాడు. అబ్దుల్ రవూఫ్ కొన్ని నెలలుగా పోలీసుల కనుగప్పి తిరుగుతున్నాడు

తాజావార్తలు

లండన్, జూన్ 19—

ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సంబంధాలు నానాటికి విషమిస్తున్నందున పర్షియన్ సింధు శాఖ [illegible] కీలక ప్రాంతాలకు రానున్న ప్రమాదాన్ని గురించి బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ఆలోచన చెందుతున్నదట.

పారిస్, జూన్ 19—

విదేశాంగ మంత్రుల ఎనిమిదవ రహస్య సమావేశం సమావేశం ఫలితంగా ఒక్క విషయంమీద కూడా సమాధానం కుదరలేదని అమెరికా ప్రతినిధి ఒకరు తెలియజేశాడు.

హైదరాబాద్ నగరంలో వ్యాపించడానికి కమ్యూనిస్టుల దుగ్ధ

హైదరాబాద్, జూన్ 18—

హైదరాబాద్ నగరంలో అల్లరుపోవడానికి కమ్యూనిస్టులు చేస్తున్న కొన్ని కుట్రలు. నేడు లాలాగూడెంలో అరెస్టయిన ముగ్గురు యువకుల వల్ల బైట పడింది. తమపార్టీ సభ్యుల తెలిపిడి కోసం వారు ఉపయోగించిన సంకేతాలు కల కొంత సాహిత్యంకూడా వీరివద్ద పట్టుబడింది.

ఖమ్మం మెట్టులోని కమ్యూనిస్టు జెయిలు మూసివేత

హైదరాబాద్, జూన్ 18—

కమ్యూనిస్టులను నిర్బంధించడం కోసం ఖమ్మంమెట్టులో ప్రత్యేకంగా నెలకొల్పిన జెయిలును మూసివేసి ఖైదీలను మరొకచోటికి తరలించడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని తెలుస్తున్నది.

వర్షాకాలంలో ఈ శిబిరం నిర్వహణలో చిక్కులు కలుగగలవనే కారణంగా ఈ బదిలీ జరుగుతున్నదట. కమ్యూనిస్టు ఖైదీలను పని చేయించడంకోసం వెలుపలికి తీసుకొనిపోయినప్పుడు గ్రామీణులు వారికి తినుబండారాల పొట్లాలు సిగరెట్లు మున్నగువాటిని దొంగతనంగా ఇవ్వడంగూడా తరచుగా జరుగుతున్నదని తెలుస్తున్నది.

కమ్యూనిస్టు ఉపద్రవ నివారణ

దాఫల్‌కర్ నియామకానికి స్థానిక నాయకుల సంతోషం

హైదరాబాద్, జూన్ 18—

హైదరాబాద్ సంస్థానంలోని తూర్పుజిల్లాలలో మరల తలఎత్తిన కమ్యూనిస్టు చర్యలను అణచివేయడానికి మిలిటరీ ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకుంటున్నది. ఈ సందర్భంలో సైనికులకు, పోలీసులకూ మధ్య సహకారం నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

నల్లగొండ, వరంగల్ జిల్లాలలో కమ్యూనిస్టు ప్రతిఘాత చర్యలకు బ్రిగేడియర్ దాఫల్‌కర్ ప్రధానాధికారిగా నియమించబడడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే సివిల్ పోలీసులకు ఈయన యాజమాన్యాన పనిచేస్తుంది. స్థానిక ప్రజానాయకులు దాఫల్‌కర్ నియామకానికి చాల సంతోషిస్తున్నారని తెలుస్తున్నది.

చెన్నరాష్ట్రంలో అడ్వర్‌టైజ్‌మెంట్లుపై పన్ను

లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీదే అంతిమ నిర్ణయం

కార్యనిర్వాహకవర్గం తీర్మానం

మద్రాసు, జూన్ 18—

అడ్వర్‌టైజ్‌మెంటు పన్నుల బిల్లును పరిశీలించడానికి నేటి మధ్యాహ్నం సమావేశమైన మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ కార్యనిర్వాహకవర్గం, ఆ బిల్లును పార్టీ సర్వసభ్య సమావేశంలో అంతిమ నిర్ణయానికి ప్రతిపాదించాలని తీర్మానించారు. కార్య నిర్వాహకవర్గం సభ్యులలో చాలామంది ఈ బిల్లుకు తమ తీవ్ర వ్యతిరేకతను తెలియజేస్తూ, నిశితంగా విమర్శించారట.

పంచాయతీల బిల్లు ప్రాథమిక సూత్రాన్ని ఈ కమిటీవారు ఆమోదించి, వెంటనే ఈ బిల్లును శాసనసభలో ప్రతిపాదించి, జాయింటు సెలక్టు కమిటీ నిర్ణయానికి పంపించాలని కూడా నిర్ణయం చేశారు.

అమ్మకానికి

సరికొత్త కారు - 1949 మోడల్ స్టుడిబేకర్ కమాండర్ డిలక్స్, ఇంకా రిజిష్టర్ కాలేదు. ఉపయోగించి చూడలేదు.

చిరునామా:

ది ఆంధ్రా ఆటో మొబైల్స్ లిమిటెడ్

గవర్నర్ పేట :: విజయవాడ-2.

నోటీసు

మద్రాసు హైకోర్టులో

అడ్డిషనల్ ఒరిజనల్ సివిల్ జ్యూరిస్ డిక్షన్

ఓ. పి. 164/49, అప్లికేషన్ 1804/49.

మైనరు సుంకర బాలయ్య విషయంలో

వేములపల్లి బసవయ్య — అప్లికెంటు

మెదిరి

సుంకర తిరుపులరావు — రెస్పాండెంటు

హైకోర్టువారు పై అప్లికేషన్‌లో 14-6-49 తేదీన చేసిన ఉత్తర్వుల ననుసరించి దిగువ కనబరచిన చరాస్తిని 26-6-49 వ తేదీన గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా అళ్ళమూడి గ్రామంలో రెస్పాండెంటు పొలములోయున్న పెంకుటి ఎడ్లపుల చావడివద్ద నేను బహిరంగముగా వేలము వేసెదను. అట్టి పాటదారు వెంటనే సొమ్ము పూర్తిగా నాకు చెల్లించి ఆస్తిని స్వాధీనము చేసుకోవలెను. తతిమ్మా వేలముషరతులు పాటకాలమందు తెలుపబడును. ముందు తెలుసుకొనగోరువారు నాకు వ్రాసిన పంపెదను. అళ్ళమూడి గ్రామం రేపల్లె - తెనాలి రైలుమార్గంలో పల్లెకోన స్టేషన్‌కు షుమారు రెండు ఫర్లాంగుల దూరములో కలదు.

వేలం కావలసిన చరాస్తి వివరం

(1) మేలురకం పెద్దసైజు లేతఎద్దు 5 జతలు
(2) మేలురకం మధ్య సైజు లేత మైసూరు ఎద్దు ఒక జత.
(3) మేలురకం కోడెదూడలు-4
(4) మేలురకం ఆవు పెయ్యలు-3.
(5) మేలురకం ఆవులు-5
(6) షుమారు అరువది యకరములలోని ఎండుగడ్డి. జనపకట్టె వాములు-4.

పై పశువులన్నియు బలిష్టముగా యున్నవి.

తెనాలి. దేవభక్తుని రత్నయ్య,
17-6-49. అడ్వకేటు అండ్ ఇంటెరిమ్ రిసీవరు

తగ్గింపు ధర

రు. 2-0-0 మాత్రమే

"హిందూవేశము పేటెంటు మందులు" అను పుస్తకపు ధర తగ్గింపబడినది. రు. 2-8-0 పంపినచో పుస్తకమును Regd-Post ద్వారా పంపెదము. V. P. పద్ధతిలేదు. కొలది ప్రతులు మాత్రమే గలవు.

సాతులూరు పోస్టు, మేనేజర్,
గుంటూరు జిల్లా. సాహిత్య సదనము

నోటీసు

క్రింద పేర్కొనబడ్డ పనులు చేయుటకి సీలు వేసిన టెండర్లు 29-6-49 తేదీ సాయంత్రం నాలుగు గంటలవరకు గుడివాడ మునిసిపాలిటీ కమిషనర్ చే టెండర్లు స్వీకరించబడును. ఏరోజైనా ఆఫీసు పనిచేసేటప్పుడు, టెండర్ ఫారాలు వగైరా వివరాలు అడిగి తెలుసుకోవచ్చు.

పని వివరాలు — డిపాజిట్ మొత్తం

మట్టిపని, గౌరీశంకరపురం వగైరా నెం. 1 రు నందురా మట్టిరోడ్డు వెయ్యడం. (డాక్టర్ శేషగిరిరావు గారి ఆస్పత్రి పక్కనుండి సహాకుడ్ కేసి వెళ్ళే వీధి) ఖర్చు అందాజా—రు. 6,800/- లు డిపాజిట్టు— రు. 200/- లు

(సం) టి. బసవప్ప,
కమిషనర్.

"ఆంధ్రప్రభ"

చందాదారులకు మనవి

మాకు డబ్బు పంపేటప్పుడు, ఎందునిమిత్తమై పంపుతున్నదీ, పంపుతున్నవారి పూర్తి చిరునామాతో సహా వివరంగా తెలియజేయవలసిందని మనవి. ఈ విధంగా స్పష్టంగా ఆ వివరాలు తెలియజేయని పక్షంలో ఎందునిమిత్తమై పైకం మాకు చేరిందో తెలియదు. కనుక, అందువల్ల మాకు, మీకూ చాలా ఇబ్బంది కలుగడమేగాక ఆ లెఖ్ఖ తేలేసరికి చాలా ఆలంబన జరుగవచ్చు. అందుచేత ఎందు నిమిత్తమైనారే డబ్బు పంపేటప్పుడు పూర్తి వివరాలతో "మేనేజర్" "ఆంధ్రప్రభ" మౌంట్‌రోడ్, మద్రాసు అని స్పష్టంగా మా చిరునామా వ్రాయాలనికూడా వినతి. అలాకాక మా కార్యాలయంలోని ఉద్యోగుల పేరకూడా పంపరాదని మరొక మా మనవి.

మేనేజర్,
"ఆంధ్రప్రభ

ప్రకటన

నరసపూర్‌లో (పశ్చిమగోదావరిజిల్లా) మా దిన పత్రికలు అమ్మకానికి ఏజెంటుగా 16-6-49 తేదీనుంచి శ్రీ సి. శేషావధాని గారు నియమింపబడినారు.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

నెలాఖరులోగా జోగ్జకర్తలో సోకర్నో, హట్టాల ప్రభుత్వం

హేగ్‌లో సమావేశానికి పూర్వం రిపబ్లికన్ ఫెడరలిస్టుల చర్చలు

డచ్ ప్రతినిధి వర్గనాయకుడు వాన్‌రోయెన్ ప్రకటన

బటేవియా, జూన్ 18 —

ప్రెసిడెంట్ సోకర్నో డాక్టర్ హట్టాల రిపబ్లికన్ ప్రభుత్వం జూన్ మాసాంతంలోపుగానే జోగ్జకార్తాలో పునస్థాపన కాగలదని తాను భావిస్తున్నట్లు ఇండొనీసియన్ రిపబ్లికన్ నాయకులతో సంప్రతింపులు సాగిస్తున్న నెదర్లెండ్స్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ వాన్‌రోయెన్ నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరితో పేర్కొన్నాడు.

జూన్ మాసం మధ్యలోనే రిపబ్లికన్ నాయకులు జోగ్జకార్తాకు తిరిగి రాగలరని ఇదివరలో అనుకున్న ప్రకారం జరగక ఎప్పుడైతే విలంబన జరిగిందో అప్పుడే ఇక్కడి అంతర్జాతీయ పరిశీలకులకేమి, రిపబ్లికనులకేమి అపోహలు కలిగాయి.

ప్రస్తుతపు యోచనలనుబట్టి డాక్టర్ సోకర్నో, డాక్టర్ హట్టాలు ఈనెలాఖరుకే జోగ్జకార్తాకు తిరిగి రాగలరని డాక్టర్ వాన్‌రోయెన్ అన్నాడు.

జోగ్జకార్తాలో రిపబ్లికన్ ప్రభుత్వ పునఃస్థాపనకు పూర్వం జరగవలసిన డచ్ సేనల ఉపసంహరణకు, రిపబ్లిక్ తరఫున జోగ్జకార్తా సుల్తాన్‌కు పరిపాలనాధికారం వప్పగింతకు సంబంధించిన వివరాలు ఇప్పుడు సిద్ధం చెయ్యబడుతున్నవని డాక్టర్ రోయెన్ అన్నాడు.

జోగ్జకార్తాకు తిరిగిరాగానే డాక్టర్ సోకర్నో, డాక్టర్ హట్టాలు తమదళాలకు యుద్ధం విరమించవలసినదిగా ఉత్తరువుచేస్తారనే తాను తలపోస్తున్నానని ఈయన అన్నాడు.

యుద్ధ విరమణ ఉత్తరువును చెయ్యడానికి ముందు జోగ్జకార్తాలో రిపబ్లికన్ ప్రభుత్వస్థాపన అవసరమని, సోకర్నో ప్రభృతులు సేనానులతో సంప్రతించినపిమ్మటనేగాని అట్టి ఉత్తరువు చేసినప్పటికీ ప్రయోజనం వుండబోదనీ రిపబ్లికనులు వక్కాణిస్తారు.

సోకర్నో, హట్టాల అరెస్టుజరిగినపుడు మాజీ ప్రధాని షరీఫుద్దీన్ నాయకత్వాన సుమత్రాలో ఏర్పడ్డ ఆపద్ధర్మ ప్రభుత్వంతోకూడ సంప్రతింపులు అవసరమని వీరు సూచించారు.

ఈ సంగతిని చర్చిస్తూ సోకర్నో హట్టాలు జోగ్జకార్తాకు తిరిగిరావడంతో ఈ ఆపద్ధర్మ ప్రభుత్వంకూడా తిరిగి రానవ్వునని డాక్టర్ రోయెన్ అన్నారు.

రిపబ్లికన్ ఫెడలిస్టు సమాలోచనలు

యుద్ధవిరమణ ఉత్తరువుకు పిమ్మట రిపబ్లికన్ నాయకులకు, ఫెడలిస్టు ప్రతినిధులకు మధ్య సమావేశం జరగవచ్చునని డాక్టర్ రోయెన్ సూచించాడు.

సుమత్రా, బోర్నియో, జావా మధుర దీవులలో గల 14 చిన్న రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించి, రెండేళ్ళనుంచి పరిపాలన నెరపుతున్న ఇండొనీసియన్ ఫెడరలిస్టులు ప్రత్యేకంగా "ఫెడరల్ కన్‌సల్టేషన్స్ అసెంబ్లీని" ఏర్పాటు చేసికొన్నారని, రిపబ్లికనులు, ఫెడరలిస్టులు ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ అవతరణకు పిమ్మటనైనా కలిసి మెలిసి వ్యవహరించడం ఎలాగా అవసరమే కనక ఇప్పుడే పరసామరస్యంతో ఏకీభవించి హేగ్ రౌండ్ టేబుల్ సభకు సంయుక్తంగాగాని, విడిగాగాని ప్రతినిధులను పంపడం యుక్తం కాగలదని డాక్టర్ రోయెన్ అన్నాడు.

ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్‌లో రిపబ్లికనులు ప్రధాన భాగస్వాములుగా వుండగలరని, హేగ్ రౌండ్ టేబుల్ సభ ఆగస్టు మొదటి తేదీన ప్రారంభమై ఆరు లేక ఎనిమిది వారాలపాటు కొనసాగగలదని ఈయన అన్నాడు.

నెదర్లెండ్స్ యూనియన్‌లో హాలెండ్‌తోపాటు సమానభాగస్వామిత్వం కలిగివుండదగు ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్‌కు రాజ్యాధికారం అప్పగింత పెట్టడమే రౌండ్ టేబుల్ సభ లక్ష్యమన్నాడు.

రౌండ్ టేబుల్ సభకు ఒక డచ్ మంత్రి అధ్యక్షత వహించగలడని, మిత్రరాజ్య సమితి నియమించిన మధ్యవర్తులుకూడా పాల్గొని ఉభయ ప్రతినిధి వర్గాలమధ్య పరిష్కారం కుదరడంలో సాయపడగలరనీ డాక్టర్ రోయెన్ అన్నాడు.

ఇండొనీసియా స్వాతంత్ర్యసిద్ధి విషయమై పండిట్ నెహ్రూ శ్రద్ధాసక్తులు కలిగివున్న సంగతి తనకు తెలుసునని ఇండొనీసియా సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందబోతున్నదని ఈయన అన్నాడు.

సోకర్నో, హట్టాలు మితవాదులనీ వారి పలుకుబడిని ఇండొనీసియా అభ్యున్నతికి సమగ్రంగా వినియోగించుకోవడం అవసరమనికూడా డాక్టర్ రోయెన్ అన్నాడు.

మంచూరియాలో అమెరికన్ గూఢచారులు

విపరీతంగా పనిచేస్తున్నారని పీపింగ్ రేడియో ఆరోపణ

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 18 —

మంచూరియాలో "పెద్ద అమెరికన్ గూఢచారుల దళం" పనిచేస్తున్నట్లు బహిరంగపడిందని నేటి రాత్రి కమ్యూనిస్టు పీపింగ్ రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది. జాపనీస్, మంగోలియన్, చైనీస్ ఏజంట్లు ముగ్గురు అరెస్టు చెయ్యబడ్డారనికూడా పీపింగ్ రేడియో ప్రకటించింది.

దానిలో ఇంకా క్రింది విధంగా తెల్పబడింది.

"అరెస్టు చెయ్యబడిన ముగ్గురివద్ద అమెరికన్ రేడియో రిసీవర్లు, ట్రాన్స్‌మిటర్లు, రహస్య సాంకేతిక పుస్తకాలు, ఇతర అమెరికన్ పత్రాలు, మిలిటరీ మ్యాప్‌లు మున్నగునవి కనిపించాయి.

ముక్డెన్‌లోగల అమెరికన్ కన్సల్, మిలిటరీ లయజాన్ ఆఫీసర్లు గూఢచారులుగా పనిచేస్తున్నారని నిదర్శనాలు కానవస్తున్నాయి.

"కమ్యూనిస్టుల ఆక్రమణలోగల ఈశాన్య చైనాలోను, ఇన్నర్ మంగోలియాలోను, సైనిక ఆర్థిక రాజకీయ రహస్యాల్ని సేకరించడం తనకు నిర్దేశించబడ్డదని అని అరెస్టు అయినవారిలో ఒకడన్నాడు.

"మాజీ జపాన్ గూఢచారులను, మంగోలియన్ దేశద్రోహులనుకూడా అమెరికన్‌లు వినియోగిస్తున్నారు."

బర్మా భారతీయులపై అత్యాచారాలు

ధనమివ్వకపోతే అపహరిస్తామని ధనికులకు ఆకాశరామన్న లేఖలు

రంగూన్, జూన్ 18 —

కొన్నిరోజులక్రితం అపహరించబడిన రైస్ మిల్లు యజమానిజాడ తెలియలేదు, పోలీసు వారికి ఇంతవరకు హంతకుల ఆచోకీ తెలియలేదు.

కాలాలో నివసిస్తున్న ధనికులైన భారతీయులను బెదిరిస్తూ ఆకాశరామన్న ఉత్తరాలు వస్తున్నాయి. పలానాసమయంలోపుగా తమకు కొంతధనం యివ్వకపోతే హత్య చెయ్యగలమని ఈ ఉత్తరాలలో వ్రాయబడుతున్నది. కాలాలోని భారతీయులలో కొందరు భయభ్రాంతులై, దుండగీడులు తమరిని అపహరించుకుపోకుండా రక్షణకొరకు రంగూన్ చేరుకున్నారు.

విప్లవకారుల ప్రాంతాలనుంచి రంగూన్‌కు మొత్తం 20,000 మంది శరణార్థులు పారిపోయి వచ్చారు. వీరందరు 42 శిబిరాలలో తలదాచుకుంటున్నారు. భారతీయులలో అధిక సంఖ్యాకులు అప్పుడే స్వదేశానికి తరలించబడ్డారు. 300 మంది మంగళవారంనాడు ఇండియాకు బయలుదేరారు.

తమ ఆక్రమణలోని భాగంలో, ముఖ్యంగా కరెన్ ప్రజలలో, ఎర్రజెండా కమ్యూనిస్టులు తీవ్ర ప్రచారం సాగిస్తున్నారని తెలుస్తున్నది.

పాకిస్థాన్ కాంగ్రెస్ సమావేశంపై నిషేధం

ఖుల్నా మాజిస్ట్రేటు ఉత్తరువు

ఖుల్నా (తూర్పు బెంగాల్), జూన్ 17 —

జూన్ 25, 26 తేదీలలో ఇక్కడ సమావేశం కావలసిన పాకిస్థాన్ జాతీయ కాంగ్రెస్ సమావేశం వాయిదా వెయ్యబడింది.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు గోవిందలాల్ బెనర్జీ (ఎం. ఎల్. ఏ.) పైవిషయాన్ని ప్రకటించాడు. ఇంకా క్రిందివివరాల్ని పేర్కొన్నాడు:

"ఖుల్నాజిల్లా అధికారుల అభిప్రాయం ప్రకారం ఇక్కడ విపరీత విపత్కర పరిస్థితి యేర్పడింది. జిల్లాలో ఏటి సమావేశం జరుగరాదని మాజిస్ట్రేటు ఉత్తరువుచేశాడు."

కొన్నిదినాల పిమ్మట సమావేశాన్ని జరపగలమని కాంగ్రెస్ కార్యకర్తలు ఆశిస్తున్నారు.

లండన్, జూన్ 18 —

ఇండియా రిజర్వుబ్యాంకి గవర్నర్ సర్ చింతామణి దేశముఖ్, స్టర్లింగ్ నిల్వలు సమావేశంలో పాల్గొనడానికి మరొక ప్రతినిధివర్గ [illegible] నేడు విమానంలో లండను చేరుకున్నారు.

డాక్టర్ బి. సి. రాయ్

కంటి చికిత్సకు యూరోపుకు ప్రయాణం

కలకత్తా, జూన్ 18 —

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ కంటి చికిత్సకోసం జూన్ 23 వ తేదీని స్విట్జర్లాండ్‌కు ప్రయాణమై వెళుతున్నారు. స్వంత పనిమీద ఎలాగూ యూరోపు వెళుతున్నారు. కనుక పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి ప్రణాళికల సంబంధంలో జర్మనీ, డెన్మార్కు, ఫ్రాన్సు, ఇంగ్లండు దేశాలుకూడా తన మంత్రివర్గం కోరికపై సందర్శించి ఎనిమిది వారాలు గడిచినతర్వాత స్వదేశానికి తిరిగి రాగలనని ఆయన పత్రికా విలేఖరుల గోష్ఠిలో వివరించాడు.

ప్రభుత్వాలపై వ్యక్తులఫిర్యాదులు

చెయ్యవచ్చునని మానవస్వత్వాల సంఘం నిర్ణయం

లేక్‌సక్సెస్, జూన్ 18 —

మిత్రరాజ్యసమితి మానవ స్వత్వాల సంఘం వారు అయిదు వారాలపాటు చర్చలు జరిపిన ఫలితంగా, మానవస్వత్వాల చట్టాన్ని ఉల్లంఘించే ప్రభుత్వాలపై వ్యక్తులు, ప్రయివేటు సంస్థలు ఫిర్యాదుచెయ్యవచ్చునని నిర్ణయించారు.

పై తీర్మానాన్ని పది మంది బలపరచగా, నలుగురు ప్రతిఘటించారు. తీర్మానాన్ని ఇండియా, గాటిమాలా, ఫిలిప్పీన్స్ సంయుక్తంగా ప్రతిపాదించాయి.

మిత్రరాజ్యసమితిచే వైద్య పాఠశాలలు

36 కేంద్రాలలో స్థాపించాలని ఆరోగ్య సంఘంలో ప్రతిపాదన

రోమ్, జూన్ 18 —

ప్రపంచంలోని 36 ఆరోగ్య కేంద్రాలలో మిత్రరాజ్యసమితి తరఫున వైద్యపాఠశాలలను స్థాపించాలనే ప్రతిపాదనను నేడు ఏడురాజ్యాలు బలపరిచాయి.

ఇక్కడ జరుగుతున్న మిత్రరాజ్యసమితి ఆరోగ్య సంఘం సమావేశంలో మొదటివారం చర్చలు ముగిసిన పిమ్మట డెన్మార్కు ప్రతినిధి డాక్టర జోహాన్స్ హోము పైప్రతిపాదన చేశాడు.

డెన్మార్కు ప్రతిపాదనను ఇండియా, బ్రిటన్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, బల్గేరియా, హంగేరీలు బలపరిచాయి.

పై ప్రతిపాదన గురించి ఒక ఉపసంఘం ముందువారంలో నివేదికను పంపగలదు.

పశ్చిమ బెంగాలులో ఆర్త రక్షణ కేంద్రాలు

అక్టోబర్ నెలాఖరులోగా మూసివేయాలని ఢిల్లీ ఆదేశం

కలకత్తా, జూన్ 18 —

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ నేడు ఒక ప్రకటనచేస్తూ పశ్చిమ బెంగాలులోని ఆర్త రక్షణ కేంద్రాలన్నింటిని అక్టోబరు నెలాఖరు నాటికి మూసివేయవలసిందిగా ఇండియా ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తాఖీదు పంపిందని పేర్కొన్నాడు.

ప్రస్తుతానికి పశ్చిమ బెంగాలులో 60 వేలమంది శరణార్థులున్నారని, వీరిలో 13.14 వేలమంది పిల్లలని తెలుస్తున్నది. వీరందరిని ఒక ధర్మసంస్థక్రింద వుంచి పోషించడానికి ఒక ప్రణాళికను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది మిగతా 45 వేల మందికి అక్టోబరు నెలాఖరులోగా బ్రతుకుతెరువు చూపడం సాధ్యమే అని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

కచ్ సంస్థానానికి సలహా సంఘం

ఇండియా ప్రభుత్వంచే నియామకం

న్యూఢిల్లీ, జూన్ 18 —

కేంద్ర పరిపాలన కింద గల కచ్ కమిషనర్‌కు సహాయపడడానికై ఇండియా ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నియమించింది. చీఫ్ కమిషనర్ ఈ సలహా సంఘాధ్యక్షుడుగా వుండగలరు.

కొచ్చిన్ - తిరువాన్కూర్ సమ్మేళన సంఘం

సంస్థానశాఖకు నివేదిక సమర్పణ

(మన విలేఖరి)

తిరువేంద్రం, జూన్ 19 —

కొచ్చిన్ — తిరువాన్కూర్ సమ్మేళన సంఘం తన నివేదికను ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖకు అందజేసింది.

సమ్మేళన సంఘాధ్యక్షుడు మిస్టర్ ఎస్. ఎమ్. [illegible] పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, తమనివేదిక ఏకగ్రీవంగా సిద్ధపరచబడిందని దీనికంతకంటే ఎక్కువ ఏమీ చెప్పలేనని అన్నాడు.

కేరళయూనియన్ హైకోర్టు జూలై 8 వ తేదీన ఎర్నాకుళంలో నెలకొల్పబడుతుందని తెలుస్తున్నది.

మియా అబ్దుల్ బారీతో లియాకత్ సంప్రతింపులు

రావల్పిండి, జూన్ 18 —

పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ అధ్యక్షుడు మియా అబ్దుల్ బారీ [illegible] పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ [illegible] కలిసికొని గంట [illegible] విషయాలను [illegible] జరిపారని తెలి[illegible] పశ్చిమ పంజాబ్ గవర్నర్ [illegible] సంబంధిస్తున్న [illegible] పశ్చిమ పంజాబ్ [illegible] గురించి వీరు [illegible] వ్వచ్చునని [illegible] వస్తున్నది.

ఆసియా కార్మిక సమాఖ్య స్థాపనకు సంకల్పం

జెనీవా, జూన్ 18 —

"ఆసియా కార్మిక సమాఖ్య"పేరట ఒక నూతన వ్యవస్థను నెలకొల్పేనిమిత్తం 11 ఆసియా దేశాల ప్రతినిధులు రేపిక్కడ సమావేశం కానున్నారు.

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ బెంగాల్‌శాఖ కార్యదర్శి శ్రీ డి. సేన్, ఈ సమావేశాన్ని యేర్పాటుచేశారు. ఆయనే, నూతనసంస్థకు నియమ నిబంధనావళి పాఠాన్ని రూపొందించాడు.

ఇండియా, పాకిస్థాన్, చైనా, జపాన్, టర్కీ, ఫిలిప్పీన్స్, ఇజ్రాయల్, ఇరాన్, సింహళం, ఇండొనీసియాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనవచ్చు.

సిరియన్ ట్రేడ్ యూనియనుల తరఫున వ్యవహరించడానికి పాకిస్థాన్ ప్రతినిధులకు అధికారమివ్వబడింది.

ఫెడరేషన్ రాజ్యాంగ పరిషత్తు 1950 జనవరిలో సింహళంలో సమావేశం కాగలదని శ్రీ సేన్ పేర్కొన్నాడు.

అన్నపానీయాలపై పన్ను

మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన బిల్లుకు నిరసనగా జూలై 1 వ తేదీ నుంచి మూడురోజులపాటు రాష్ట్రం మొత్తంపై హోటల్స్ మూసివేత

మద్రాస్, జూన్ 17 —

మద్రాసు ప్రభుత్వం హోటల్స్‌పై పన్ను విధింపతలపెట్టినందుకు అసమ్మతి సూచకంగా జూలై 1 వ తేదీనుంచి రాష్ట్రంలో హోటల్స్ అన్నింటిని మూడురోజులపాటు మూసివేయడానికి మద్రాసు రాష్ట్ర హోటల్స్ యజమానులసంఘం అత్యవసర సమావేశంలో తీర్మానించబడింది.

వివిధప్రాంతాలలో నుండి అనేకమంది ప్రతినిధులు హాజరైన ఈ సమావేశానికి సంఘాధ్యక్షుడు మిస్టర్ జటాలాల్ మాణిక్‌జీ అధ్యక్షత వహించాడు.

మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన కొత్త పన్నులకు అసమ్మతి సూచకంగా జూలై 1 వ తేదీ నుంచి మద్రాసు రాష్ట్రంలో హోటల్స్ అన్నింటిని మూడు రోజులపాటు మూసివేయవలెనని మద్రాసు హోటల్స్ అసోసియేషన్ జూన్ 12 వ తేదీని ఆమోదించిన తీర్మానాన్ని చర్చించడంకోసం ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

అధ్యక్షుడు శ్రీ మాణిక్‌జీ ప్రసంగిస్తూ సెలక్టు కమిటీచేసిన మార్పులవల్ల పరిస్థితి కొంతవరకు చక్కబడ్డా, చాలాహోటల్సు ఇంకా హెచ్చురేట్ల ప్రకారం పన్ను చెల్లించవలసి రావడం శోచనీయం అని అన్నాడు.

అనంతరం మాట్లాడినవారిలోచాలమంది అమ్మకాల పన్నును ఎక్కువ చేయడానికి అసమ్మతి సూచకంగా మూడురోజులపాటు హోటల్సును మూసివేయాలనే నిర్ణయాన్ని బలపరుస్తూ ప్రసంగించారు.

సెలక్టుకమిటీ నిర్ణయాలపట్ల తమ అసంతృప్తిని ప్రకటిస్తూ, హోటల్సుపై అదనపు పన్నులు విధిస్తే పరిశ్రమ ధ్వంసమైపోగలదని ప్రభుత్వానికి విన్నవించడానికి, కొత్త పన్నులకు అసమ్మతి సూచకంగా జూలై 1 వ తేదీనుంచి మూడురోజులపాటు రాష్ట్రంలో హోటల్సు అన్నింటిని మూసివేయవలసిందని హోటలు యజమానులందరికీ విజ్ఞప్తిచేస్తూ కొన్ని తీర్మానాలను ఆమోదించారు.

ఈ తీర్మానాలను అమలు జరపడానికి తగుచర్యలు తీసుకోవలసిందని హోటలు యజమానులకు విజ్ఞప్తిచేస్తూ, ఈ సందర్భంలో హోటలు యజమానుల ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియపరచడానికి అధ్యక్షునకు అధికారం ఇచ్చారు. ఈ తీర్మానాలను అమలు జరపడానికి, తగుచర్యలు తీసుకోవడానికికూడా అధ్యక్షునకు అధికారం ఇచ్చారు.

ఈ సంఘం మద్రాసు శాఖలో 380 మంది హోటలు యజమానులు సభ్యులుగా వున్నారని, 6000 మంది సభ్యులతో ఈ సంఘానికి రాష్ట్రమంతటా 53 శాఖలు వున్నవని తెలుస్తున్నది.

శంకరరావ్ దేవ్ పూనా ప్రయాణం

మద్రాస్, జూన్ 19 —

కొందరు మద్రాస్ మంత్రులుపై జరిగిన ఆరోపణల సందర్భంగా అయిదురోజులపాటు విచారణ జరిపిన పిమ్మట కాంగ్రెస్ కార్యదర్శి శంకరరావ్ దేవ్ నేటిపుదయం విమానంలో పూనాకు బయలుదేరాడు.

విమానాశ్రయంవద్ద ఆయనను సాగనంపిన వారిలో ఆరోగ్య శాఖామంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్, డాక్టర్ సుబ్బరాయన్ మున్నగు ప్రముఖులు గలరు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

22 వ తేదీని న్యూయార్కుకు రాక

న్యూయార్కు, జూన్ 18 —

అమెరికాలోని ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ నెల 22 వ తేదీని న్యూయార్కువచ్చి అయిదురోజులు వుంటుందని తెలుస్తున్నది.

ఆనాడే ఓవర్సీస్ ప్రెస్ క్లబ్‌వారు ఇచ్చే విందు సందర్భంలో ఒక ముఖ్యమైన ఉపన్యాసం ఇస్తుంది.

"గాంధీజీ నిర్యాణానంతరం ఇండియా పరిస్థితి" అనే విషయంపై ఒక ప్రసంగాన్నికూడా బ్రాడ్‌కాస్ట్ చేస్తుంది.

మద్రాసు, జూన్ 17 —

మద్రాసు విశ్వవిద్యాలయం అధ్వర్యాన జరిగిన మెట్రిక్యులేషన్ బి. ఏ. (ఆనర్సు) పరీక్షలో, ప్రముఖ్య శాఖలకు సంబంధించి సంతవరకు చాలా తక్కువయింది మార్కులు ఎందుచేత ఉత్తీర్ణులయ్యారో విచారణ జరపవలసిందని ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టరును ఆదేశించినట్లు తెలుస్తున్నది.

ఏ [illegible] కూడా ఈ సంగతిని గురించి విచారణ [illegible] తెలుస్తున్నది.

"క్విట్ కాశ్మీర్" ఉద్యమం అంతర్యం

ఆర్థిక స్వాతంత్ర్య సాధనమేనని షేక్ అబ్దుల్లా వివరణ

న్యూఢిల్లీ, జూన్ 18 —

కాశ్మీర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లోనే విలీనమై వుండగలదనే విశ్వాసాన్ని కాశ్మీర్ కేసరి షేక్ మహమ్మద్ అబ్దుల్లా నేడిక్కడ ప్రకటించాడు. ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారు యేర్పాటు చేసిన రాజకీయ మహాసభలో ప్రసంగిస్తూ కాశ్మీర్ ప్రధాని ఇంకా క్రింది విధంగా అన్నాడు.

"సత్యం, న్యాయం అనే పునాదుల మీదనే కాశ్మీర్ సమస్యకి మూలం ఆదివ్య సూత్రాలకు చివరకు విజయం తప్పదు.

"ఈ ఉదాత్త తత్వ మూలసిద్ధమైన విధానాలను అనుసరించి, కాశ్మీరును చేజిక్కించుకోవాలని పాకిస్థాన్ చాలాప్రయత్నించింది. కాని, రాజకీయ రంగంలో కుల, మత విద్వేషాలకు తావులేకుండా చెయ్యడానికి కాశ్మీర్ ప్రజలు కృతనిశ్చయులైనారు.

"కాశ్మీర్ ప్రజలు గడచిన 18 సంవత్సరాలనుంచి నియంతృత్వంకోసం, భూస్వాములతోను పోరుతూనే వున్నారు.

ఆర్థిక న్యాయం లేనిదే, రాజకీయ స్వాతంత్ర్యంవల్ల ప్రయోజనం లేదని కాశ్మీర్ జాతీయ మహాసభ విశ్వసించింది.

"క్విట్ కాశ్మీర్" ఉద్యమానికి ఈ భావమే ప్రాతిపదిక. ఉన్నత తత్వాల ప్రమేయమేమీ అందులేదు. ఈ విషయంలో సంశయాత్ములైవున్నవారు సంస్థానానికివచ్చి స్వయంగా పరిస్థితులను పరిశీలించవచ్చు.

"దేశవిభజన పర్యవసానంగా దేశంలో మతకల్లోలాలు ప్రకోపించిన రోజులలోకూడా కాశ్మీర్ సంస్థాన రక్షణార్థం హిందువులు ముస్లిములు, సిక్కులుకలిసి పోరుసల్పారు.

"కాశ్మీర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరింది ఇతరుల నిర్బంధాలకు తలఒగ్గికాదు. అది నిజంగా నిర్బంధ పూర్వక ప్రవేశమైతే, తిరిగి ప్లెబిసైట్ జరపాలని ఇండియా ప్రభుత్వం పట్టుపట్టేదేకాదు.

"ప్లెబిసైట్‌కు నేను ప్రతికూలుణ్ణికాను. కాని, సవ్యమైన ప్లెబిసైట్ జరగాలంటే, ముందుకొన్ని షరతులు నెరవేరవలసివున్నది. సంస్థానాన్ని విడిచి వెళ్ళిన కాశ్మీర్‌వాసులందరు తిరిగి స్వస్థలాలకు చేరుకొనడం అవసరం. సంస్థానంలో శాంతిభద్రతలు పరిరక్షించబడినపుడు కాని, ప్లెబిసైట్ జరగడానికి వీలులేదు.

అత్యంత విషమ సమయంలో కాశ్మీర్ సంస్థానానికి తోడ్పడిన ఇండియన్ సాయుధ బలాలకు నా జోహార్లు."

డాక్టర్ రాజేంద్రప్రసాద్ మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ దేశంలోని ఇతర ప్రాంతాలలో గల పరిస్థితుల దృష్ట్యా మాత్రమే ఢిల్లీపౌరులు తమ స్థానిక సమస్యలను పరిశీలించుకోవాలని ఉద్బోధించాడు.

ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నాడు:

"ద్వితీయ ప్రపంచ సంగ్రామంవల్లనేమి, దేశవిభజన వల్లనేమి ఇండియాను నేడు మూడు సమస్యలు యెదుర్కొంటున్నవి. మొదటిది ఆహార పదార్థాల కొరత. మనకు కావలసిన ఆహార పదార్థాలలో నూటికి పదిపంతులు మాత్రమే కొరత. ప్రజలు రైతులుకూడా కృతనిశ్చయులైనచో ఈ కొరత అతి త్వరలోనే తీరిపోగలదు.

రెండవది: ప్రజల నైతికపతనం. బ్లాక్ మార్కెట్ వ్యాపారం పెరిగిపోవడానికి ఇదే కారణం.

మూడవది: శరణార్థుల సమస్య. ప్రభుత్వం కొన్ని సౌకర్యాలను కల్పించినప్పటికీ శరణార్థులు అసంతృప్తులై వున్నారు. దేశ విభజనవల్లనే కాశ్మీర్ సమస్యకూడా పుట్టుకొచ్చియుంది.

మహాసభకు అధ్యక్షతవహించిన డాక్టర్ సయిపుద్దీన్ కిచ్లూ (పంజాబ్ కాంగ్రెస్ నాయకుడు) అనంతరం ప్రసంగిస్తూ, అనేక సామ్రాజ్యాలు వర్ధిల్లి, అంతరించిపోయిన ఢిల్లీలో నేడు మొట్టమొదటిసారిగా ప్రజాస్వామిక ప్రభుత్వం స్థాపన చేస్తున్నదని ప్రకటించాడు.

దేశానికి ప్రాతినిధ్యం వహించగల సంస్థ కాంగ్రెస్ ఒక్కటేనని, కాంగ్రెస్ కార్యకర్తల త్యాగ కృషి ఫలించినపుడే, [illegible] హోగలదని. స్వాతంత్ర్యం సిద్ధించింది కనుక కాంగ్రెస్ అనవసరమని భావించడం [illegible] ఆయన అన్నాడు.

అమెరికాలో దారుణమైన ఆర్థిక ఉపద్రవం

కమ్యూనిస్టులతో వాణిజ్యం నెరపకపోతే సంభవిస్తుందని హెన్రీ వాలెస్ హెచ్చరిక

న్యూయార్కు, జూన్ 18 —

రష్యా, తూర్పు యూరప్, కమ్యూనిస్టు చైనాలతో అమెరికా వాణిజ్యం చెయ్యకపోతే అమెరికాలో ఆర్థిక మాంద్యం వచ్చి తీరగలదని ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడు హెన్రీవాలెస్ హెచ్చరించాడు.

ప్రోగ్రెసివ్ పార్టీ కార్యవర్గంవారు ఒక ప్రకటనచేస్తూ, దానిలో క్రిందివిధంగా పేర్కొన్నారు.

"అమెరికాలో ఆర్థిక విషమస్థితి ఏర్పడకుండా వుండాలంటే ఏకప్రపంచ వాణిజ్యాన్ని ఏర్పాటు చెయ్యాలి. ఇందుకై అందరికీ ఉద్యోగాలను చూపించడం, జీవన ప్రమాణాన్ని హెచ్చించడం, శాంతిని స్థాపించడం అవసరం.

"అమెరికన్ వాణిజ్యాన్ని డచ్ ఈస్టిండీస్‌కు, ఆఫ్రికాకు, ఆరేబియన్ సముద్ర రాజ్యాలకు కూడా విస్తరించచేసినట్లయితే, రానున్న 50 సంవత్సరాలకు అమెరికాలో పని పూర్తిగా వుండగలదు. ప్రపంచరాజ్యాల జీవన ప్రమాణాన్ని వృద్ధి చెయ్యగలము."

రష్యా తూర్పు యూరప్ చైనాలతో అమెరికా వాణిజ్యాన్ని చెయ్యకపోతే 1930 ప్రాంతంలో వచ్చినదానికంటె ఘోరమైన ఆర్థికోపద్రవం సంభవించవచ్చునని కూడా దీనిలో హెచ్చరించబడింది.

ఫ్రాన్సుకు నూతన ప్రమాదం

డీగోల్ హెచ్చరిక

పారిస్, జూన్ 18 —

పారిస్ విమోచన దినోత్సవం సందర్భాన నగరం దక్షిణ భాగంలో పెద్ద ప్రదర్శన జరిపిన 40,000మంది డీగోల్ అభిమానులకు వేరొకచోట ప్రదర్శన జరిపిన 18,000 మంది కమ్యూనిస్టు అభిమానులకు మధ్య సంఘర్షణ జరగకుండా 25,000 మంది పోలీసులు, రిపబ్లికన్ సెక్యూరిటీ దళానికి చెందిన దళాలు అడ్డగా నిలిచినవని తెలుస్తున్నది.

ఈ ఉభయ ప్రదర్శకులమధ్య తీవ్రమైన సంఘర్షణ జరగవచ్చునని అనేకులు భయపడ్డారు.

నేటి ప్రదర్శనల సందర్భంలో ఒకచోట డీగోల్‌పక్షంవారికి, పోలీసులమధ్య పదినిమిషాలపాటు స్వల్పసంఘర్షణ జరిగింది.

ఎవెన్యూ డి అర్లిమెర్స్‌ను లెకలెర్క్ స్క్వేర్ పేరు మార్చడంకోసం జనరల్ డీగోల్ రాగానే ప్రజల హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

ఫ్రెంచి రిపబ్లిక్‌పట్ల ఇది అవమానకర ప్రదర్శన అని ఆక్షేపిస్తూ [illegible] కమ్యూనిస్టులు అసమ్మతి ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

పారిస్‌ను జర్మనీ నుంచి విముక్తి పొందించినపుడు ఫ్రెంచి టాంక్ దళాలకు నాయకత్వం వహించిన యోధుడే జనరల్ లెక్లెర్క్.

కమ్యూనిస్టు ప్రదర్శనలో ట్రేడ్ యూనియన్ నాయకుడు యూజీన్ హెనాఫ్ ప్రసంగిస్తూ ద్వితీయ ప్రపంచయుద్ధంలో ఫ్రెంచి సైనికులు ప్రాణాలిస్తున్నప్పుడు జనరల్ డీగోల్ లండన్ నుంచి రేడియోలో ప్రసంగిస్తూవుండేవాడు అని ఆక్షేపించాడు.

జనరల్ డీగోల్ ఫ్రాన్సుకు నూతన ప్రమాదం సన్నిహితమై వున్నదన్నాడు.

మధ్యాహ్నం కొంతమంది ప్రదర్శకులు అరెస్టయినారు.

మిత్రరాజ్యసమితి సాంఘికార్థికసంఘం

రానున్న సమావేశానికి నలుగురు ఇండియాప్రతినిధులు

న్యూఢిల్లీ, జూన్ 18 —

మిత్రరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక సంఘ సమావేశంలో యూరోప్‌లో ఇండియా హైకమిషనర్ జనరల్ శ్రీ ఎన్. ఆర్. పిళ్లే నాయకత్వాన ఇండియాప్రతినిధివర్గం పాల్గొంటుంది. ఈ ప్రతినిధివర్గంలో శ్రీమతి అమ్ముస్వామినాధన్, శ్రీ ఎం. జె. దేశాయి (లండన్‌లో ఇండియా డిప్యూటీ హైకమిషనర్) శ్రీ అధర్కార్ (ఇండియా ప్రభుత్వం విదేశాంగ శాఖ ఆర్థిక విభాగ ప్రధానాధికారి) సభ్యులు. వీరుకాక ఇద్దరు సలహాదార్లు ఒక కార్యదర్శి వెళ్లుతారు.

పరిణయ మహోత్సవం

తిరుపతి, జూన్ 18 —

ఇక్కడి డాక్టర్ శ్రీ యస్. వి. రామకృష్ణయ్యగారి తమ్ముడు కేప్టన్ యస్. వి. నాగభూషణం గారికి స్వర్గీయ మంగరాజు గారి కుమార్తె సౌభాగ్యవతి పద్మావతికి నిన్న ఇండియాలో వివాహం జరిగింది. వధూవరులను ఆశీర్వదిస్తూ అనేకులు సందేశాలు పంపారు.

1949 విరోధినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ నవమి
సోమవారం జూన్ 20 వ తేదీ
నవమి ఉదయం 9.9 గంటలవరకు
రేవతి నక్షత్రం రా|| 10.47 గంటలవరకు
పగలు 8.25 మొదలు 11.13 వరకు

దక్షిణచైనాపై పెద్దపెట్టున ముట్టడికి కమ్యూనిస్టుసైన్యాల సన్నాహాలు

పశ్చిమ హూపేనుంచి ఫుకీన్ వరకు 550 మైళ్ల నిడివిని సేనల చేరిక

కొమింటాంగ్ సైన్య రక్షణల నిర్మూలనకు అప్పుడే కమ్యూనిస్టు గెరిల్లాల తీవ్రచర్యలు

షాంగ్‌హై, జూన్ 18—

దక్షిణ చైనాలోని కోమింటాంగ్ ప్రభుత్వ సైన్యాల రక్షణలను నుగ్గునూచం చేసే సంకల్పంతో మూడు కమ్యూనిస్టు సైనిక దళాలు ముట్టడి చర్యలను తీవ్రంచేసినవని ఒక అధికార కమ్యూనిస్టువర్గం నేడు పేర్కొన్నది. ఈ దళాల లోనివారు చాలమంది ఇదివరకు గెరిల్లాలుగా వ్యవహరించినవారేనట.

కమ్యూనిస్టు ప్రధాన సైనిక దళాలుకూడా దక్షిణదిశగా కొత్త ముట్టడి సాగించేయత్నం చేస్తున్నవని ఈ వర్గం అన్నది.

ఫుకీన్ - క్వాంగ్‌టుంగ్ - కియాంగ్సీ సరిహద్దులోనిదళం క్వాంగ్‌టుంగ్ - కియాంగ్సీ - హ్యూనాన్ సరిహద్దులోని దళం— క్వాంగ్సీ - యునాన్ - క్వీచే సరిహద్దులోని దళం— ఈ మూడు దళాలను కూడా ఈ సంవత్సరం జనవరి మొదటి తేదీని అధికారపూర్వకంగా ఏర్పాటుచేసి కమ్యూనిస్టులు తమసైన్యంలో చేర్చివేసుకొన్నారని ఈ వర్గం తెలుపుతున్నది.

ఈ మూడు దళాలలోను ఎంతమంది సైనికు లున్నారో తెలియనప్పటికీ, గత ఆరునెలలలోను ఈ మూడు దళాలు తమ చర్యలను గ్రామసీమల నుంచి యునాన్, ఫుకీన్‌ల ధ్యగల ఏడురాష్ట్రాలకు విస్తరించారని ఈ వర్గం అన్నది.

ఈలోపుగా ప్రధాన కమ్యూనిస్టు సైన్యం పశ్చిమ హూపేలోని యాంగ్సీనది ఎగువభాగం నుంచి ఫుకీన్‌వరకు 550 మైళ్ళరంగంలో దక్షిణ చైనా సరిహద్దుపై విజృంభణకు సమాయత్తం చెయ్యబడుతున్నది.

ఈ దక్షిణ చైనా ముట్టడిలో పంపూరియా విజేత జనరల్ లిన్‌పియావో సైన్యాలు, జనరల్ చెన్‌కింగ్ సైన్యాలు, వాంగ్ హై తైవనం చేసు కొన్న జనరల్ చెన్‌యీ దళాలు పాల్గొంటవని తెలుస్తున్నది.

బలిష్ఠమైన చైనీస్ ప్రభుత్వసైన్యాలు హాంకో-కాంటన్ రైలుమార్గంలోని చాంగ్‌షా ప్రాంతంలో కేంద్రీకరించబడినవనీ, రెండు కమ్యూనిస్టుదళాలు కాంటన్ హాంకో రైలుమార్గం మీదుగాను, నాన్ చంగ్ చు-చౌ రైలుమార్గంమీదుగాను మెల్లగా పురోగమిస్తున్నవని విశదమౌతున్నది.

మరొక సైన్యం అగ్రగామిదళం దక్షిణ కియాంగ్సీ రాష్ట్రంలోని కెన్‌చేనుంచి క్వాంగ్ టుంగ్ సరిహద్దుగా విజృంభిస్తున్నది.

కాంటన్‌కు తూర్పు, పశ్చిమ దిశలలో 20 మైళ్ళ దూరంలోవునవే కమ్యూనిస్టుల చర్యలు జరుపుతున్నారని ఒక అభిజ్ఞవర్గంవారు అన్నారు.

హాంగ్‌కాంగ్ రక్షణ

బ్రిటన్ ఎట్టి తోడ్పాటును కోరలేదని అమెరికా స్పష్టీకరణ

వాషింగ్టన్, జూన్ 17—

హాంగ్‌కాంగ్‌పై చైనీస్ కమ్యూనిస్టులు ముట్టడి జరిపే పక్షంలో అనుసరించవలసిన పైఖరిని వివరించవలసినదిగా అమెరికాను బ్రిటన్ కోరి నట్లు వెలువడిన వార్తలు నిజంకాదని ఒక యునైటెడ్‌స్టేట్స్ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు అన్నారు.

మొత్తంమీద దూరప్రాచ్యంలోని పరిస్థితిని గురించి అమెరికా బ్రిటన్‌లమధ్య, ఇంకా ఇతర రాజ్యాలమధ్య చర్చలు నాగుతున్నవని ఇతడు అన్నాడు.

న్యూఢిల్లీ, జూన్ 18—

ఇండియా పార్లమెంటు గత సమావేశంలో ఆమోదించిన సినిమాటోగ్రాఫ్ బిల్లును గవర్నర్ జనరల్ ఆమోదించినట్టు నేడు ప్రకటించబడింది.

తుంకూరులో మైసూరు కాంగ్రెస్‌కమిటీ సమావేశం ప్రారంభం

(మన విలేఖరి)

తుంకూరు, జూన్ 18—

అఖిల మైసూరు కాంగ్రెస్‌కమిటీ సమావేశం నేడు తుంకూరులో ప్రారంభమైంది.

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సిద్దలింగయ్య జాతీయపతాక ప్రతిష్ఠాపనోత్సవం జరిపాడు ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ వి. సి. నంజుండయ్య మైసూరు సంస్థాన పతాకాన్ని ప్రతిష్ఠించాడు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సిద్దలింగయ్య ప్రసంగిస్తూ నెహ్రూ జెండా ప్రదర్శించడం అత్యవసరమని, జాతీయపతాక ప్రతిష్ఠాపనోత్సవంలో ఎంతమాత్రమూ విలంబన తగదని అన్నాడు. తను రావడం ఆలస్యమైనందున పతాకోత్సవంలో అరగంట విలంబన జరిగినందుకు మన్నించగోరాడు.

శరణార్థుల ఆస్తిపాస్తులు

కరాచీ సమావేశంలో ఇండియా ప్రతినిధివర్గానికి గోపాలస్వామయ్యంగారినాయకత్వం

న్యూఢిల్లీ, జూన్ 17—

పాకిస్థాన్ నుంచి ఇండియాకు తరలివచ్చిన శరణార్థులు 1400 కోట్ల రూపాయల ఆస్తులను వదలిపెట్టివస్తే ఇండియానుంచి పాకిస్థాన్‌కు వలస వెళ్ళిన ముస్లిం శరణార్థులు 20 కోట్ల రూపాయల మాత్రమే వదలుకొని వెళ్ళారు.

ఈ అంచనాల ప్రాతిపదికగా జూన్ 25, 26 తేదీలలో కరాచీలో జరుగబోయే ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో చర్చలు జరగ గలవని తెలుస్తున్నది. శరణార్థుల ఆస్తిపాస్తులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై జరుగు తున్న ఈ సమావేశంలో ఇండియా ప్రతినిధి వర్గానికి సర్ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ నాయకత్వం వహించగలరు. ఈ ప్రతినిధివర్గం జూన్ 24వ తేదీని కరాచీకి బయలుదేరుతున్నది.

నేపాల్ సత్యాగ్రహం విరమణ

కార్యవర్గ నిశ్చయం

పాట్నా, జూన్ 18—

నేపాల్ కాంగ్రెస్ కార్యవర్గసంఘం రెండు రోజుల సమావేశం నేటిరాత్రిలో సమాప్తమైంది.

నేపాల్ కాంగ్రెస్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. పి. కోయిరాలా నేపాల్ ప్రవాసంలో జరిపిన సంభాషణల దృష్ట్యా సత్యాగ్రహోద్యమాన్ని తాత్కాలికంగా ఆపివేయడం ఉచితమని కార్యవర్గం తీర్మానించింది.

ప్రభుత్వ ప్రతికూల చర్యలను కట్టిపెట్టి నిర్మాణ కార్యక్రమంలో దృష్టిని కేంద్రీకరించడం ద్వారా, నేపాల్ ప్రభుత్వానికి ప్రజలవాంఛను పూరించేఅవకాశం ఇవ్వాలనికూడా తీర్మానించ బడింది. ప్రస్తుతం 400 మంది సత్యాగ్రహులు నేపాల్ జైళ్ళలో నిర్బంధించబడి వున్నాడు. శ్రీ ఎమ్. పి. కోయిరాలా అధ్యక్షత వహించాడు.

సింకియాంగ్‌లో పాకిస్థాన్ కాన్సలేట్

కరాచీ, జూన్ 18—

చైనాలోని సింకియాంగ్ రాష్ట్రంలో కాష్గర్ నగరాన పాకిస్థాన్ ఒక కాన్సలేట్ జనరల్ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు నేడు ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

కాశింరజ్వీ విచారణ

జూలై నెలలో ప్రారంభం

పత్రికా ప్రతినిధుల సభలో మిలిటరీ గవర్నర్ ప్రకటన

హైదరాబాద్, జూన్ 18—

సయ్యద్ కాశింరజ్వీని విచారించే నిమిత్తం ముగ్గురు న్యాయమూర్తులతో ఒక ప్రత్యేక విచారణ సంఘం నియమించబడుతుందనీ, దానిలో నియమితులు కాగలవారిపేర్లు త్వరలోనే ప్రకటించబడగలవనీ మిలిటరీ గవర్నర్ మేజర్-జనరల్ చౌధురి నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు. జూలై రెండవ వారంలో విచారణ ప్రారంభంకావచ్చునని కూడా ఆయన అన్నారు.

మేజర్-జనరల్ చౌధురి ఇంకా కింది విధంగా అన్నారు:

"కాశింరజ్వీపై ఇప్పుడు ముఖ్యంగా నిర్దిష్టములైన రెండు కేసులున్నవి. "ఇమ్రోజ్" పత్రికా సంపాదకుడు షోయెబుల్లాఖాన్ హత్యాభియోగం లోను, "అలంద్ కేసులోను" రజ్వీ విచారించబడుతాడు. పోలీసు చర్య సమయంలో గుల్బర్గా జిల్లాలోని అలంద్ వద్ద తొమ్మిది మందిని హత్య చెయ్యడానికి ఆయన ప్రోత్సహించినట్లు ఆరోపణ వున్నది.

ఈ రెండు కేసులు కాక, ఇంకా ఇతరములైన ఆరోపణలుకూడా వుండవచ్చు.

"ఎక్కువ చిక్కులేమీ లేనిపక్షంలో, విచారణ చూడడానికి పత్రికా ప్రతినిధులకు, ప్రజలకు అనుమతి యివ్వబడగలదు. ఏమైనాసరే, పత్రికా ప్రతినిధులకు మాత్రం తప్పక ప్రవేశమివ్వబడు తుంది. అయితే, విచారణ హైదరాబాద్‌లో జరుగు తుందో సికిందరాబాద్‌లో జరుగుతుందో ఇప్పుడే చెప్పజాలను.

కాశింరజ్వీ డిఫెన్సుకై ఏర్పాట్లు చేస్తామని ఎవ్వరు కోరలేదు. అయితే ఆయన డిఫెన్సుకు అన్ని విధములైన సౌకర్యాలు కల్పించబడుతవి."

హంగరీ విదేశమంత్రి అరెస్టు

గూఢచారిగా వ్యవహరించాడట

బుడాపెస్ట్, జూన్ 18—

ఇటీవలివరకు హంగరీ విదేశాంగ మంత్రిగా వున్న లాచ్‌లోరజ్‌క్, డాక్టర్ టిబోక్ సెట్ ఒక విదేశం తరఫున గూఢచారులుగా వ్యవహరించిన నేరానికి అరెస్టు చెయ్యబడినారని హంగరియన్ దేశీయశాఖ ప్రకటించింది.

వీరు ఇద్దరుకూడా ఇటీవలనే కమ్యూనిస్టుపార్టీ నుంచి వెళ్ళగొట్టబడినారు.

గూఢచారులుగా వ్యవహరించిన వీరికి తోడ్పడ్డ మరి 15 మంది కూడా అరెస్టు చెయ్యబడ్డారు.

"పారిస్ సంభాషణలలో కొంత అనుకూల ఫలితం"

బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ ప్రకటన

అయితే అంతిమనిర్ణయాలు ఇంకా జరగలేదట

పెక్‌ఫీల్డ్ (యార్క్‌షైర్) జూన్ 18—

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ నేడు ఇక్కడ జరిగిన ఒక కార్మిక ప్రదర్శన సందర్భంలో ప్రసంగిస్తూ "పారిస్‌లో విదేశాంగ మంత్రుల చర్చలు కొంతవరకు ఫలించినవని, అయితే అంతిమ నిర్ణయాలవరకు ఇంకా రాలే"దని పేర్కొన్నాడు.

లగ్జెంబర్గ్ నుంచి టెలిఫోన్ ద్వారా ప్రసారం చెయ్యబడిన ఈ ఉపన్యాసంలో మిస్టర్ బెవిన్ ఇలా అన్నారు:

"సోవియెట్ ప్రభుత్వంతో ఒక సమాధానానికి వచ్చి, సౌమనస్యంతో వివాదగ్రస్త సమస్యల నన్నింటినీ పరిష్కరించుకొనడంద్వారా అంతర్జాతీయంగా ఏర్పడివున్న ఉద్రిక్త పరిస్థితిని తొలగించడానికే మేము మనఃపూర్వకంగా కృషి చేస్తువచ్చాము. చర్చలను ఇంకా కొనసాగించడానికే నేను ఆదివారంనాడు పారిస్‌కు తిరిగి వెళుతున్నాను."

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు ఆస్ట్రియా శాంతి ఒడంబడిక విషయంలో ఇంకా మిగిలివున్న విభేదాలను పరిష్కరించుకొనడానికేమి, జర్మనీలో "మనం బ్రతికి ఇతరులను బ్రతకనిద్దామనే పద్ధతిని" నిర్ణయించడానికేమి రేపు మధ్యాహ్నం తుదిసారిగా రహస్య సమావేశం జరుపుతారని, సోమవారం ఉదయం బహిరంగ సమావేశం జరిపి నాలుగు వారాలుగా సాగిన చర్చలపై ఒక ప్రకటనచేస్తారని తెలుస్తున్నది.

నాలుగువారాలపాటు చర్చలు సాగించికూడా వీరు జర్మనీ సమైక్యాన్నిగాని, బెర్లిన్ సమైక్యాన్నిగాని, జర్మనీ శాంతి ఒడంబడికనుగాని సాధించలేకపోయారు.

అయితే జర్మనీ, ఆస్ట్రియాల విషయంలో ఏదో ఒకవిధానాన్ని నిర్ణయించితీరాలనే స్థిర సంకల్పంతోనే రేపు సమావేశాన్ని ప్రారంభిస్తారట.

ఈ రెండు విషయాలలోను వీరు సాధించే విజయమే-యూరప్‌లో పరివ్యాప్తమైవున్న ఉద్రిక్త పరిస్థితిని చాలమటుకు తగ్గించివేయగలదని, సంవత్సరాంతంలోపుగా మరొక విదేశాంగ మంత్రుల సమావేశానికి దారితీయగలదని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

ఒడంబడిక కుదిరిన సమస్యలు

సమావేశ పరిస్థితి నేటికి ఈ విధంగా కనిపిస్తుంది:

ఆస్ట్రియా: 1938 నాటి ఆస్ట్రియా సరిహద్దుల పునస్థాపన అంటే యూగోస్లావియా కోరుతున్న భూభాగాల విషయమై రష్యా తన వాదాన్ని విరమిస్తుంది.

ఆస్ట్రియాలోని జర్మనీ ఆస్తుల విషయమై రష్యా చేస్తున్న ప్రతిపాదనల పరిష్కారం మేరకు ఆరు సంవత్సరాలలో 15 కోట్ల డాలర్లు చెల్లుబడిక పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు సమ్మతించినట్లు కనిపిస్తుంది.

జర్మనీలో నాలుగు అగ్రరాజ్యాల సంబంధ [illegible] ... సంబంధాల పునస్థాపనకై నియమాలను విదేశాంగ మంత్రులు ఒడంబడినట్లు వ్యక్తమౌతున్నది.

ఆగ్నేయ ఆసియాలో ... [illegible]

సిరియా అధ్యక్షుని ఎన్నికలు

జెయిమ్ ఒక్కడే అభ్యర్థి అట

డమాస్కస్, జూన్ 18—

వచ్చేవారంనాడు జరగనున్న అధ్యక్ష ఎన్నికలకు సిరియన్ ప్రధాని కర్నల్ జెయిమ్ ఒక్కడే అభ్యర్థికావచ్చునని తెలుస్తున్నది.

అధ్యక్షుని ఎన్నికకు నామినేషనులు దాఖలు చెయ్యడానికి ఇక 24 గంటల వ్యవధి మాత్రమే వుంది.

నామినేషనులు దాఖలుచేసే గడువు ఇక పావుగంటకు ముగిస్తుందనగానే కర్నల్ జెయిమ్ తన దరఖాస్తును పంపుతాడని ఇక ఎన్నిక జరిగే లోపుగా రాజకీయ కార్య కలాపాలలో పాల్గొనడని తెలుస్తున్నది.

పశ్చిమ గెలీలీని సిరియన్ రాష్ట్రంగా ప్రకటించి ఒక గవర్నర్‌ను నియమించవలసిందని సిరియా, లెబనాన్, పశ్చిమ గెలీలీలోని అరబ్ శరణార్థులు కర్నల్ జెయిమ్‌కు ఒక విజ్ఞాపన చేశారు. సిరియన్ సైన్యంలో చేరతామని కూడా వీరు అన్నారు.

స్వస్థానాలకు పోవాల్లని అరబ్ శరణార్థులు

స్వస్థానాలకు తిరిగి పోవాల్లని అరబ్ శరణార్థులకు తగు పరిహారం చెల్లించే ఏర్పాటును మిత్రరాజ్యసమితి చెయ్యనిపక్షంలో అరబ్‌రాజ్యాలలోని యూదీయుల ఆస్తిని కైవసం చేసుకోవాలని సిరియన్ దేశాంగ మంత్రి నేటిరాత్రి అన్నారు.

... జూన్ 18—

ఆగ్నేయ ఆసియా ... [illegible]

పశ్చిమ యూనియన్ రక్షణ

అట్లాంటిక్ ఒడంబడికపై లగ్జెంబర్గ్‌లో అయిదు రాజ్యాల విదేశమంత్రుల చర్చలు

లగ్జెంబర్గ్, జూన్ 18—

అట్లాంటిక్ ఒడంబడికలో పేర్కొనబడిన రక్షణ చర్యలతో సమన్వయంగా యూరప్ రక్షణ పథకాన్ని రెండురోజులపాటు చర్చించిన పశ్చిమ యూనియన్ విదేశాంగ మంత్రుల సమావేశం నేడు సమాప్తమైంది.

పశ్చిమ యూనియన్ రక్షణ సందర్భంగా ఆదిలో తయారుచెయ్యబడిన ప్లానులకు, అట్లాంటిక్ ఒడంబడికలోని రక్షణ చర్యలకు సమన్వయం కుదురుస్తూ మిలిటరీ కమిటీవారు పంపిన నివేదికను యోచించారు.

చర్చలలో పాల్గొంటున్న బ్రిటిష్, ఫ్రెంచి, బెల్జియం, హాలెండ్, లగ్జెంబర్గ్ విదేశాంగ మంత్రులు కొన్ని నిర్ణయాలు చేశారు. వీటిని అమలుజరపడానికి మిలిటరీ కమిటీకి పంపగలరని ఒక ప్రతినిధి అన్నాడు.

అట్లాంటిక్ ఒడంబడికలోని నిర్ణయాలు అమలులోకి రాగలవనే తలంపుతో మిలిటరీ కమిటీవారు తమ సూచనలను చేసినట్లు తెలుస్తున్నది.

అట్లాంటిక్ ఒడంబడికలలోని మిలిటరీ నిర్ణయాలు ఆచరణలో పెట్టబడడానికి పూర్వం అమెరికన్ కాంగ్రెస్ దీనిని ధ్రువపరచడం, సైనిక సహాయానికి అది ధనాన్ని మంజూరు చెయ్యడం జరగాలి.

పశ్చిమ యూనియన్ మిలిటరీ నిపుణులు కొంతకాలంనుంచి లండన్‌లో జరుపుతున్న సమావేశాలకు అమెరికన్, కెనెడియన్ నిపుణులు హాజరవుతూవచ్చారు.

మిలిటరీ కమిటీవారి నివేదికనుబట్టి పశ్చిమ యూనియన్ రాజ్యాల బడ్జెట్లు మార్చబడవలసి వుంటుంది. అందుచేత వీటిని ఆర్థికశాఖ మంత్రులు పరిశీలించవలసి వుందని తెలుస్తున్నది.

స్వల్పవ్యయంతో పశ్చిమ యూనియన్‌రక్షణ చర్యలు తీసుకొనడం ఎలాగ? ఈ వ్యయాన్ని పశ్చిమ యూనియన్ రాజ్యాలు పంచుకొనడం ఎలాగ? ఈ రెండు విషయాలను ఆర్థికశాఖ మంత్రులు పరిశీలించవలసివుంది.

ఫ్రెంచివారి తరఫున ఇండో-చైనాలో జర్మన్‌ల పోరాటం

నిజం బయటపెట్టిన బెర్లిన్ పత్రిక స్వాధీనం

లండన్, జూన్ 18—

బ్రిటిష్ లైసెన్సుగల బెర్లిన్ వారపత్రిక "టెలిగ్రాఫ్"ను నిన్న పశ్చిమ రాజ్యాల మిలిటరీ అధికారులు వశపరుచుకోడానికి ప్రధాన కారణం, జర్మనులను ఇండో-చైనాలో పోరాటానికి ఫ్రెంచివారు సైనికులుగా చేరుస్తున్నారనే వివాదం. దీనిపై పశ్చిమ రాజ్యాలలో పేచీలు కలవు.

ఇండో-చైనాలో పోరాటాన్ని సాగించడానికై ఫ్రెంచి అధికారులు అంతకంతకు ఎక్కువగా జర్మనులను సైనికులుగా చేర్చి పంపుతున్నారని రష్యన్ బెర్లిన్‌లోని పత్రికలు ఆరోపణలు చేస్తున్న సంగతిని బ్రిటిష్, అమెరికన్ అధికారులు ఫ్రెంచి అధికారులకు కొంతకాలంగా తెల్పుతున్నారు.

ఫ్రెంచి అధికారులు ఈ మైత్రి పూర్వక సలహాలను పెడచెవిని పెట్టగా, "టెలిగ్రాఫ్" పత్రిక ఫోటోలతో సహా ఒక వారుణమైన వ్యాసాన్ని ప్రకటించింది.

ఈ వ్యాసం ఫ్రెంచి అధికారులను నయితం ఆగ్రహం కలిగించగా, ఆ సంచికలను వశపరుచుకోవలసిందని బ్రిటిష్, అమెరికన్ అధికారులను కోరారు. అందుపై చర్య తీసుకోబడింది.

"పాకిస్థాన్ చెప్పినవి పచ్చి అబద్ధాలు"

కాబూల్ పత్రిక విమర్శ

కాబూల్, జూన్ 18—

మొగల్‌గాయిపై బాంబులు విసిరిన విషయమై పాకిస్థాన్ రేడియో నిరూపించిన విషయాలు సత్య దూరములని కాబూల్ దినపత్రిక "అనిస్" నేడు వ్యాఖ్యానించింది. ఈ పత్రిక ఇలా వ్రాసింది.

"ద్వాగర్ వద్దగల జనసమూహంపై తుపాకులు కాల్చినట్లు, పాకిస్థాన్ ఒప్పుకొంటున్నది అయితే మొగల్‌గాయిపై బాంబులు పడడం ఎలా సంభవించింది? పైన బాంబులు పడిన సమయంలో ఆఫ్ఘన్ సైనికులు అక్కడ వున్నారన్నమాట కూడా నిజంకాదు.

"పాకిస్థాన్ సైనిక, వైమానికబలాల కేంద్రమైన మిరాన్ షాకు అతి సమీపంలోకల ద్వాగర్‌లో ఇపీఫకీర్, ఆయన అనుచరులు వుండడంకూడా నిజానికి అసంభవమే. అందులోను ఇపీఫకీర్ అనుచరులు ఆయనను వదిలిపెట్టారని పాకిస్థాన్ ప్రభుత్వం బ్రాడ్‌కాస్ట్ చేసిందికూడా అన్నీ పరిస్థితులు అని మరింత అసంభవంకాదా?

"పాకిస్థాన్ ప్రభుత్వం అబద్ధాలతో తన దురాక్రమణను కప్పిపుచ్చుకొనజాలదు."

శ్రీ మోహన్‌లాల్ సక్సేనా

చెన్నపురి సందర్శనం విరమణ

మద్రాసు, జూన్ 18—

ఇండియా ప్రభుత్వం పునర్నిర్మాణశాఖ ఉపమంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనా చెన్నపురి సందర్శన కార్యక్రమాన్ని విరమించుకొన్నాడు.

జూన్ 19వ తేదీని ఆయన చెన్నపురి సందర్శించవలసిన విషయం పాఠకులకు విదితమే.

యుగోస్లావియాతో హంగరీ వాణిజ్య సంధి

రద్దుచేసినట్లుగా హంగరీ ప్రకటన

బుడాపెస్ట్, జూన్ 18—

యుగోస్లావియా, హంగరీలమధ్య 1947 లో జరిగిన వాణిజ్యపు ఒడంబడికను రద్దుచేసినట్లు హంగరీ ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది. అయిదుసంవత్సరాలపాటు అమలున వుండవలసిన ఒడంబడికను యుగోస్లావియా మాటిమాటికీ అతిక్రమించినట్లు హంగరీ ఆరోపించింది.

రూర్ ఫ్యాక్టరీలలో యంత్రాల ముగింపు

అడ్డుపడుతున్న జర్మన్ కార్మికులకు ప్రశంసలు

డొసెల్‌డార్ఫ్, జూన్ 18—

రూర్ ఫ్యాక్టరీలలోని యంత్రాలనుతొలగించకుండా బ్రిటిష్ అధికారులను వ్యతిరేకిస్తున్న జర్మన్ కార్మికులకు సోవియెట్ జర్మన్ మండలంలోని పెక్కు తావులనుంచి ప్రశంసాపూర్వక సందేశాలు అందుతున్నవని తెలుస్తున్నది.

ఈ సందేశాలలో ప్రతిఘటన కొనసాగించవలసినదిగా జర్మన్ కార్మికులు ప్రోత్సహించబడ్డారట.

... [illegible]

కావాలి

మదరాసు కార్పొరేషన్

పల్లావరం క్వారీడిస్పెన్సరీకి రు. 150-10-250 స్కేలు ప్రభుత్వపు రేట్ల ప్రకారం కరువు భత్యములతో మెడికల్ ఆఫీసర్‌గా పనిచెయ్యడానికి వైద్య పరీక్షలలో పట్టభద్రులైనవారినుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. మెడికల్ ఆఫీసర్ కాపరానికి ఉచిత వసతి సౌకర్యాలు కలిగించబడుతుంది. ఆ వసతిలోనే మెడికల్ ఆఫీసర్ వుండాలి. కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలలోగాని, ఇతర సంస్థలలోగాని ఇదివరకు వైద్యులుగా పనిచేసినవారి దరఖాస్తులకు ప్రాధాన్య మివ్వబడుతుంది.

వయస్సు, కులం, అర్హతలు, పూర్వానుభవ వివరాలు పేర్కొంటూ, 29-6-1949 లోనగాని, అంతకుముందుగాని చేరేటట్లుగా కార్పొరేషన్ కమీషనర్‌కు పంపాలి. దరఖాస్తుదారు హెల్త్ ఆఫీసరుతో ఇంటర్వ్యూకోసం తమ స్వంత ఖర్చుపై రావడానికి సిద్ధపడాలి.

రిప్పన్ బిల్డింగ్స్, 17-6-1949. — ఎన్. శంకరన్, కమీషనర్ తరఫున.

చిత్రకోట కొండల మూలికలు

ఆస్తమా నివారణకు

ప్రపంచ ప్రసిద్ధిపొందిన శక్తివంతమైన ఉత్తమ ఔషధం. ఒక్క మోతాదుతో ఆస్తమా నివారిస్తుంది. 10-7-49 తేదీ పూర్ణిమనాడు తీసుకోవలసివున్నది. ఇంగ్లీషులోకాని, హిందీలోకాని వెంటనే వ్రాయండి.

SRI SEWA MANDAL,
P. O., Chitrakot (Banda), U. P.

ఆస్తమావ్యాధి నివారణకు ప్రపంచ

ప్రసిద్ధికన్న శక్తివంతమైన ఉత్తమ ఔషధం. "ఆస్తమా నివారణకు చిత్రకోట కామద్‌గిరి మూలికలు" ది 10-7-49 పూర్ణిమనాడు ఒక్క మోతాదు వాడిన వెంటనే ఆస్తమా పూర్తిగా నివారణ అయిపోతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి.

MAHATMA TAPSIBABA,
Ramgufa, P.O., Chitrakot (Banda), U. P.



GOVERNMENT OF INDIA

DISPOSALS

సుమారు 300 సర్‌ప్లస్ మోటారు బండ్లు వేలం అమ్మకం

బండ్ల వివరాలు: ట్రక్కులు ఫోర్డ్, చెవ్రొలెట్, డాడ్జి, హంబర్, ఆర్బియన్, స్టుడిబేకర్ 8 హండ్రెడ్ వెయిట్లు, 15 హండ్రెడ్ వెయిట్లు, 30 హండ్రెడ్ వెయిట్లు, 1½ టన్నులు, 3 టన్నులు, 5 టన్నులు, 10 టన్నులు కలవి. చెవ్రొలెట్, ఫోర్డ్, హంబర్ అంబ్యులెన్స్ కార్లు: 5 హండ్రెడ్ వెయిట్ల బస్సు కలవి. ఫోర్డ్ ఆంఫిబియన్‌లు, చెవ్రొలెట్ పాసెంజర్ బస్సు మొదలయినవి.

మోటార్ సైకిళ్ళు బి. ఎస్. ఎ. నార్టన్ ఇండియన్, ఏరియల్, ఆటో సైకిల్ మొదలయినవి.

ట్రెయిలర్లు 10 హండ్రెడ్ వెయిట్లు, 15 హండ్రెడ్ వెయిట్లు, 30 హండ్రెడ్ వెయిట్లు, 2, 3, 7 టన్నులు బరువు కలవి.

తేదీ, వేళ: 29-6-49; 30-6-49 ఉదయం 10.30 గంటలకు.

వేలం పాటదారులు: మెసర్స్ గురుదేవ్ సింగ్ బింత్ సింగ్, గవర్నమెంట్ ఆక్షనీర్లు, 251/1, నానా పేట, పూనా.

స్థలం: వెహికల్ డిపో, దేహూ రోడ్డు.

బండ్లకు సంబంధించిన పూర్తి వివరాలుగల కేటలాగు వేలం పాటదారులనుండిగాని, ఈ ఆఫీసునుండిగాని ఉచితంగా పొందవచ్చు. బండ్లను తనిఖీ చెయ్యడానికి కేటలాగు ఒక అనుమతిపత్రంగా కూడా ఉపయోగిస్తుంది.

జూన్ 24వ తేదీనుంచి ఉదయం 9-30 నుంచి 12-30 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంకాలము 4 గంటలవరకు.

జారీ చేసినది

ది రీజినల్ కమీషనర్ (డిస్పోజల్స్)

మెర్కంటైల్ ఛాంబర్స్ - గ్రాహం రోడ్ - బాలర్డ్ ఎస్టేట్ బొంబాయి. ఫోన్ నెం. 30041.

AC RCD—B 38



ఆభరణాలు - రిస్టువాచీలు

రు. 1000/- లు విలువగలవి.

ఉచితంగా ఇచ్చివేయబడుతున్నవి.

[illegible] ... నల్లబడడమే కాకుండా తెల్లవెంట్రుకలు పెరగకుండా శాశ్వతంగా నిరోధించగలదు. తలవెంట్రుకలు ఉంగరాలు తిరిగిన నల్లగా నిగనిగలాడుతూ ఉండడమే కాకుండా ... రాలిపోకుండా చేస్తుంది. ... అస్తమానం బుర్రతో పనిచేయవలసివచ్చే వారికి ... ఒక సీసా వెల రు. 2-8-0 లు మూడు సీసాలతో పూర్తి ... రు. 6-8-0 లు. ఈ తైలాన్ని ప్రజలలో బాగా ప్రచారం చెయ్యడానికిగాను, ఒక సీసా వెలం కొన్నవారికి ఒక ఫ్యాన్సీ ... ఒక వేలిఉంగరం, ఒక మనవర్ణానుకూలమైన ... ఉచితంగా ఇవ్వడానికి ... ఆలస్యం కాకుండా నేడే వ్రాయండి.

THE HILSON WATCH IMPORT CO. BARA. KOTHI MEM (A.P.M.) DELHI.

గ్రైపీజ్
పిల్లల జీర్ణకోశ వ్యాధులకు
స్టానిస్ట్రీట్ తయారీ
SSX 163 A Tel.

సెకండరీ పాఠశాలలకు, ఎలిమెంటరీ పాఠశాలలకు

కొత్త సిలబస్‌ప్రకారం తయారైన అత్యుత్తమ వాచకపుస్తకాలు

పాప్యులర్ ఇంగ్లీష్ రీడర్లు. ఒకటవ పుస్తకం: I & II & VI & VII తరగతులకు. పి. డి. కృష్ణా ఎం. ఏ. రచించినవి.

మిస్. జె. ఎఫ్. ... ఎం. ఏ., ఎ. హెచ్. డి. చే సవరణచేసి సంపాదించబడినవి. పాఠశాలల అధికారులకు, విద్యార్థులకు కోరినవెంటనే నమూనాప్రతులు పంపబడును.

ప్రకాశకులు: పళనియప్ప బ్రదర్స్,

తిరుచిరాపల్లి - మదరాసు — 4, ... మదరాసు-6

శ్రీ చిలకమర్తి వర్ధంతి

ఆలమూరులో ప్రశంసలు

ఆలమూరు, జూన్ 18—

ఆలమూరులో తిమ్మరాజుగారి సమీపమున "గోష్ఠి" మైదానంలో 17 వ తేదీని కళా ప్రపూర్ణ శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి వర్ధంతి జరుపబడెను.

సభకు హాజరైన ప్రముఖులు శ్రీ ఏ. యస్. వి. దీక్షితులుగారు సభాధ్యక్షతవహించి వందన సమర్పణతో అధ్యక్షస్థాన మలంకరించిరి.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావుగారు, సి. హెచ్ రామనారాయణ, శ్రీ సుబ్రహ్మణ్యంగార్లు శ్రీ చిలకమర్తివారి భాషాసేవను గూర్చి మాట్లాడిరి. ఆయన సమీపులు, ప్రహసనాలు కంటె నాటకాలే ఎక్కువ వ్యాప్తమైనాయని, సామాన్య జనత నోట ఆ నాటకాలు యింకా పునరావృతమౌతున్నాయని ఉపన్యసించారు.

అధ్యక్షులు దీక్షితులుగారు మాట్లాడుతూ యిలా అన్నారు:

"వీరేశలింగంగారి అనుయాయులలో ముఖ్యులైనప్పటికీ, ఆయన అడుగుజాడలలోనే అనుగమించినప్పటికీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు స్వయం వ్యక్తిత్వాన్ని మరుగుపరచుకో లేదు. చిలకమర్తి వీరేశలింగం అంతటివాడుగా కూడా భాసించారు. వీరేశలింగంతో సమస్థాయి సాహితీపరుడు కూడా."

తరువాత రాజమహేంద్రవరంలోని శ్రీ పి. వి. [illegible] గారి ఆంధ్ర ప్రజానీకం ప్రయత్నించవలెను. [illegible] కార్యదర్శి శ్రీ సత్యనారాయణగారి అభివాదంతో సభ సమాప్తమైంది.

జిల్లా బోర్డు ఎన్నికలకు తూర్పు కృష్ణాలో సెలక్షన్ కమిటీ నియామకం

బందరు, జూన్ 18—

నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశంలో జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నుకొనే సెలక్షన్ కమిటీకి శ్రీయుతులు మాగంటి అంకయ్య, తుమ్మల కృష్ణారావు, వల్లూరు [illegible], ఎరంబేటి కృష్ణారావు, [illegible] లింగయ్యగార్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

సమావేశానికి శ్రీ మాగంటి అంకినీడుగారు అధ్యక్షత వహించారు.

జమీందారీ విలుపు అమలు జరిపే సందర్భములో ప్రత్యేకంగా మద్రాసు ప్రభుత్వంవారు కృష్ణాజిల్లాలోని చల్లపల్లి, మునగాల ఎస్టేటులను స్వాధీనం చేసుకోడానికి నిర్ణయించినందుకు అభినందిస్తూ సాధ్యమైనంత త్వరలో జిల్లాలోని తక్కిన జమీలను కూడా స్వాధీనం చేసుకోవలసిందని కోరుతూ తీర్మానించారు.

పాకాలలో కమ్యూనిస్టు అరెస్టు

తిరుపతి, జూన్ 18—

తిరుపతిలో గత ఏప్రిల్‌లో గొల్లపాటి జరిగిన సందర్భంలో పోలీసు వారు దాఖలు చేసిన కేసులో [illegible] కమ్యూనిస్టు మొన్న పోలీసు వారు పాకాలలో అరెస్టు చేసి తిరుపతి సబ్‌జైలుకు తీసుకు వచ్చారు. అతను ఇంతకాలం పోలీసువారికి చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్నాడట.

"భారత రాజకీయాలనుంచి కాంగ్రెసు వైదొలగితే, కలిగేది కల్లోలమే": ప్రజానీకానికి శ్రీ దేవ్ హెచ్చరిక

మద్రాసు, జూన్ 18—

"స్వాతంత్ర్యానంతర దేశంలో కాంగ్రెసు ఒక్కటే ప్రజాస్వామిక రాజకీయ సంస్థ. కాంగ్రెసుపట్ల ప్రజలలో విశ్వాసం తగ్గుతున్నదని [illegible] కాదు. భారత రాజకీయ రంగంనుంచి కాంగ్రెసు వైదొలగితే 'కల్లోలం తప్పదు'" అంటూ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ నిన్న సాయంత్రం రాజాజీ హాలులో జరిగిన ఒక బహిరంగ సమావేశంలో ఉపన్యసించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

అందరికీ సమానావకాశాలు కల్పించడమే కాంగ్రెసు ఆశయం. ఆర్థిక, సాంఘిక న్యాయం స్థాపించడం, ఒక వ్యక్తిని మరొకరు దోచుకోవడానికి అవకాశం ఇవ్వకుండా చేసే ప్రయత్నంలో కాంగ్రెసు వారు వ్యక్తుల ఆశయాలు [illegible] కాంగ్రెసు వాదులు [illegible].

కాంగ్రెసువాదులు ఒకరిపై ఒకరు చేసుకొన్న ఆరోపణలను న్యాయమూర్తుల విచారణకు పంపవలెనని పట్టుపట్టడాన్ని నిరసిస్తూ, ఆ కాంగ్రెస్ వాదులు తమలో తాము సర్దుకుపోలేక పోవడాన్ని ఇది సూచిస్తుందని శ్రీ శంకరరావు దేవ్ అన్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. వెంగళ్వరాయర్ శంకరరావు దేవ్‌కు స్వాగతమిచ్చారు. సభకు శ్రీ కామరాజనాడార్ అధ్యక్షత వహించారు.

శ్రీ శంకర్‌రావ్ దేవ్ ఇంకా ఇలా అన్నారు:

"అధికారంలోవున్న కాంగ్రెసువారు అధికార నిర్వహణకు కొత్తవారు కనుక వారు కొన్ని పొరపాట్లు చేశారంటే అందులో ఆశ్చర్యంలేదు. అయితే ఎక్కడైనా పొరపాటు జరిగితే, కాలం మారింది. కనుక, పరిపాలన సాగించేది ప్రజలే కనుక, ప్రతివారూ ఈ దోషానికి మూలం ఎక్కడ అని ఆత్మపరిశోధన చేసుకోవాలి.

ఒకప్పుడు పరిపాలనను సాగిస్తున్నవారు పూర్వకాలపు రాజులతో తుల్యంగాకాని, ఇతర దేశాలలో పరిపాలనతో తుల్యంగాగాని పరిపాలన సాగించలేకపోతే, ప్రజలు, తమపై కూడా ఎక్కడో తప్పుకలదనే సంగతిని గుర్తించవలసి వున్నది.

ప్రజలు విమర్శించవలసింది సంస్థనుకాని, అందుకు సంబంధించిన వ్యక్తులనుకాని ఏదైనా ఉపకారం జరగకపోయితే ప్రజలకు విమర్శించే హక్కును ఎవ్వరూ కాదనలేరు. కాని నాపోదర కాంగ్రెసువాదిని గురించి నేనుఏదైనా విమర్శించదలచుకుంటే అందుకు తగిన తావు పార్టీ సమావేశం కాని బహిరంగసభకాదు, పత్రికలూకావు.

కాంగ్రెసు వాదులలో విభేదాలు, అంతఃకలహాలు, ముఠాలు వున్న సంగతి నాకు తెలుసు. కాని ఈ విభేదాల కారణంగా కొందరు కాంగ్రెసు వాదులు న్యాయమూర్తుల విచారణ జరగాలని కోరుతున్నారు. ఈ మైఖరి నాకు అర్థం కావడంలేదు. తుదకు ఇద్దరు వ్యక్తులమధ్య కలహించినప్పుడు కూడా ప్రభుత్వంగుమ్మాకమే కోర్టుకు వెళ్తారు.

అసలు ఏ సంగతి అయినా కోర్టుదాకా వెళ్ళం అంటే ఇంకా స్నేహపూర్వకంగా దానిని పరిష్కరించగల అన్ని అవకాశాలు, స్నేహ సంబంధాలు ఎప్పుడు ఎరుగుకొనే అవకాశాలు పూర్తిగానివసమై పోయాయన్న మాట.

కొన్ని కాంగ్రెసు సంఘాలు, కొందరు కాంగ్రెసువాదులూ ఏదో తప్పు చేశారు కనుక న్యాయమూర్తుల విచారణ సంఘం నెలకొల్పాలని కొందరు వాదిస్తున్నారు.

ఈ రోజులలో ప్రజలు చాలా చిత్రమైన ప్రశ్నలు అడుగుతున్నారు. "కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా వున్నందుకు మీరు చింతించడం లేదా?" అని ఒక కాంగ్రెసు వాది అడిగాడు. ఆయనపై కోపగించుకోకుండా "అప్పుడు మీరన్నది నిజమే. కాంగ్రెసు వాదులే ఇలాంటి ప్రశ్నలు అడిగేవారు ఉన్నప్పుడు" అన్నాను. ఆ తరువాత "ఇంకా మీరు సంతోషంగా వున్నారా?" అని ఆయన ప్రశ్నవేశారు. లేదని ఆయన అన్నాను. అంతటి ఇష్టంగా కలిసి కొంచెం సేపు ఒకరినొకరం ఓదార్చుకుందామని చెప్పాను. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే ఇప్పుడు కాంగ్రెసు స్తంభిస్తే స్తంభించేది దేశమే. భారత రాజకీయరంగంనుంచి కాంగ్రెసు వైదొలగితే పరిస్థితి అంతా అల్లకల్లోలం కాక తప్పదు.

దేశంలో మేధావులు ఏమీ పని చెయ్యకుండా, అవకాశం లభించినప్పుడల్లా, కాంగ్రెసు ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నదన్న సంగతిని గుర్తించకుండా గట్టిగా విమర్శిస్తున్నారు.

కాంగ్రెసు విమర్శకుల విమర్శలకు జవాబిస్తూ, ప్రస్తుతంలో అసాధారణ పరిస్థితి ఎర్పడిందనే సంగతిని అందరూ గుర్తించాలని ఆయన అన్నారు.

మంత్రులను, మంత్రివర్గాలను మార్చబోయే ముందు ప్రజలు ముందు వెనుకలు బాగా ఆలోచించడం మంచిదని శ్రీ శంకరరావుదేవ్ సలహా చేశారు.

నిన్న సాయంత్రం రిజర్వేషన్ హాలులో ఆఫీసులో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఉపన్యసిస్తూ కాంగ్రెసు సభలూ, ప్రభుత్వం దృష్టి తోనే కాక ప్రజలతో సంబంధం ఏర్పరచుకుంటూ నిర్మాణాత్మక కార్యక్రమంపై తమ దృష్టి కేంద్రీకరించి పాటుపడవలసివున్నదని శ్రీ శంకరరావ్‌దేవ్ ఉద్బోధించారు. కామరాజనాడార్ అధ్యక్షత వహించారు. ఈ సభలో ప్రసంగిస్తూ శ్రీ శంకరరావుదేవ్ కాంగ్రెసు నూతన నియమావళిని వివరించారు.

శ్రీ కామరాజనాడార్ వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీ ప్రకాశంగారి విమర్శ

శ్రీ ప్రకాశంపంతులుగారు నేడు ఒక ప్రకటన చేస్తూ శ్రీ శంకరరావుదేవు ఒక పక్షంవారి దగ్గర నుంచి మాత్రమే సాక్ష్యాన్ని సేకరించారని, "పర్యాటించున్నారు. తమ ఫిర్యాదులకు మంత్రులు ఇచ్చిన సమాధానం నకళ్ళను అందచేయకుండా వుంచడానికి శ్రీ శంకరరావ్‌దేవ్ చేసుకున్న నిర్ణయం అనుచితమైనది, అక్రమమైనది అనికూడా శ్రీ ప్రకాశంగారు విమర్శించారు.

తనపై చేయబడిన ప్రత్యారోపణలను గురించి ప్రస్తావించి శ్రీ ప్రకాశంగారు ఇలా అన్నారు: "జూన్ 14 వ తేదీని నేను శ్రీ శంకరరావుదేవ్‌ను కలుసుకున్నప్పుడు ఈ ఆరోపణలు నిరాధారములని బుజువు చేయగల సాక్ష్యాలను పరిశీలించమని అభ్యర్థించాను.

ఆ రోజుననే తంతిసంపుతానని దేవ్ వాగ్దానం చేశారు. కాని, ఇంతవరకు నాకేమీ కబురు పంపలేదు. తాను చేసుకొన్న తప్పునిర్ణయం కారణంగా శ్రీ శంకరరావు దేవ్ పరిశీలించ నిరాకరించిన ప్రతి ఆరోపణను గురించి సాకల్యంగా విచారించవలసిన కర్తవ్యం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీదే.

ఈ సందర్భంలో ఏ విధమైన మొహమాటం లేకుండా నిష్పాక్షికంగా విచారణ చేయగల ఒక ప్రత్యేక ట్రిబ్యునల్‌ను నియమించి పూర్తి విచారణ చేయించవలసి వున్నది."

బికనీర్-పాకిస్తాన్ సరిహద్దులో సంఘర్షణ

పాకిస్తాన్ వాయిల దుండగాయి

జైపూర్, జూన్ 18—

బికనీర్ సంస్థానం సరిహద్దులోవున్న రేణుకా పోలీసుస్టేషన్ సమీపంలో పోలీసులకు దొంగ వ్యాపారులకు జరిపిన సంఘర్షణ జరిగింది.

పశు సంపదను దొంగతనంగా దేశం పై[illegible] పోలీసులు దాడి జరిపారు. [illegible] అందుచేత ముఠాల దొంగ వ్యాపారులు మరణించిన్నట్లు తెలుస్తున్నది. ఒకతమారి, కొన్ని తూటాలూ పట్టుబడ్డాయి.

ఈ నెల 7 వ తేదీ పుడమిన 45 మంది పాకిస్తాన్ దుండగులు బికనీర్ సంస్థానానికి చెందిన గ్రామంపై దాడిచేశారు. ఈ దుండగులకూ బికనీర్ సైనికులకూ తుపాకులతో యుద్ధం జరిగింది. ఒక దుండగుడు మరణించాడని, మరొకడు గాయపడ్డాడని తెలుస్తున్నది.

దుండగులు పాకిస్తాన్‌లోకి పారిపోతూ 65 పశువులను తోలుకొనిపోయారట.

భోపాల్ కాలేజిలెక్చరర్ అరెస్టు

భోపాల్, జూన్ 18—

[illegible] ఆరోపణపై భోపాల్ కాలేజీలో లెక్చరర్ మున్ని అహసన్ ఆలీఖాన్‌ను పోలీసులు నిన్న విక్టోరియా ప్రజారక్షణ శాసనం క్రింద అరెస్టుచేశారు.

మోటార్ సైకిళ్ళపై స్వంతకార్లు, పన్ను హెచ్చింపడానికి సెలక్టుకమిటీ సిఫారసు

మద్రాసు, జూన్ 18

మోటారు బండ్లపై హెచ్చు పన్నులను విధించడానికి మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన ప్రతిపాదనలను పరిశీలించి, ప్రయివేట్ మోటారుకార్లపై, మోటారు సైకిళ్ళపై సుంకాలను నూటికి ఇరవై వంతులు హెచ్చు చేయవలసిందని సెలక్టుకమిటీ సిఫారసుచేసినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతానికి అసెంబ్లీలో ప్రతిపాదించబడిన బిల్లులో స్వంతకారులు, మోటారుసైకిళ్లు ఈ అదనం పన్ను నుంచి మినహాయింపబడినవి.

జిల్లాలో నడుస్తున్న బస్సులకు సంబంధించి వంతవరకు, బిల్లులో ప్రతిపాదించబడ్డ 31 రూపాయలకు బదులు, సీటు 1 కి ప్రతి మూడవ మాసానికి రూ. 30/-లు పన్నును చెల్లించవలసిందిగా యజమానులను కోరవలెనని సెలక్టు కమిటీ సిఫారసు చేసింది.

అయితే బస్సుల రేట్లను సీటు 1 కి మైలుకు అర పైసా వంతున హెచ్చించడానికి అనుమతించవలెనని, ఎందుకంటే ప్రయాణీకులకు సంబంధించి నంతవరకు అసలు బిల్లులో ప్రతిపాదించబడ్డ రూ. 11-6-0 కాక పది రూపాయలు మాత్రమే పన్నులు చెల్లించవలసి ఉంటుందని సెలక్టు కమిటీ సిఫారసు చేసింది.

ఇతర ప్రాంతాలలో బస్సులను నడిపే యజమానులు అసలు బిల్లులో సూచించబడ్డట్లు 20 రూపాయలు కాక సీటు 1 కి 23 రూపాయలు మాత్రమే చెల్లించవలెనని, అయితేవారు బస్సురేటును హెచ్చించడానికి వీలుగా సెలక్టు కమిటీ సిఫారసు చేసింది.

ప్రస్తుతంలో బస్సులలో బస్సుల యజమానులు నిరంతరం ప్రయాణీకులకు పన్ను ఏమి చెల్లించడం లేదు. ఇప్పుడు వారికి కూడా పన్ను విధించడానికి సంబంధించిన ప్రతిపాదనను గురించి ప్రత్యేకంగా ఆలోచించవలెనని సెలక్టు కమిటీ అభిప్రాయపడింది.

పన్ను విధించడానికి సంబంధించినంతవరకు తిరునల్వేలి, పాలంకోట మునిసిపల్ పరిధులలోను, తిరుచునాపల్లి, శ్రీరంగం మునిసిపల్ ప్రాంతాలలోను తిరిగే బస్సులను ఒక్కటిగా పరిగణించవలెనని సెలక్టు కమిటీ నిర్ణయించింది.

లారీలు టాక్సీలు

లారీలకు సంబంధించినంతవరకు అసలు బిల్లులో సూచించబడ్డట్లు నూటికి 50 వంతులు కాక నూటికి 33 1/3 వంతులు మాత్రమే అదనంగా వసూలు చేయాలని సెలక్టుకమిటీ నిర్ణయించింది.

నగరంలోను ఇతర ప్రాంతాలలోను టాక్సీలు, మొదట్లో ప్రతిపాదించబడ్డట్లు నూటికి 50 వంతులు కాక 25 వంతులు మాత్రమే అదనపుపన్ను చెల్లించవలెనని నిర్ణయించబడింది.

షణ్ముకోట్టై ప్రాంతంలో తిరిగే బస్సులు ఈ అదనపురేట్లను రెండు సంవత్సరాలవరకు చెల్లించనవసరం లేదని, ఇప్పుడు అమలులో వున్న బస్సులకే ఈ మినహాయింపు సౌకర్యం వర్తించ గలదని, పాతబస్సుల స్థానే నడపబడే కొత్తబస్సులన్నీ ఈ హెచ్చురేట్ల ప్రకారమే పన్ను చెల్లించవలెను. ఈ రాష్ట్రంలో కొంతభాగం, పరిసరాలలో వున్న మైసూరు, తిరువాన్కూరు, కొచ్చిన్, ఒరిస్సా, పుదుచ్చేరి ప్రాంతాలలో కొంతభాగం బస్సులు నడుపుతున్న యజమానులు ప్రస్తుతం కన్న నూటికి 33 వంతులు అదనంగా చెల్లించవలసి వున్నదని సెలక్టుకమిటీ నిర్ణయించింది.

ఒక బస్సు రోజుకు 50 మైళ్ళుగాని, అంతకు లోపుగాని ప్రయాణం చేసేటట్లయితే ఈ అదనపు రేట్లు అని పన్ను చెల్లించనవసరంలేదు. ఆ బస్సుల యజమానులు ఈ సౌకర్యంకోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలి.

మునిసిపల్ కన్స్ర్వెన్సీ లారీలు ప్రస్తుతం రేట్లకే పన్ను చెల్లించాలి. అంటే ఈ అదనపురేట్లు వాటికి వర్తించవన్నమాట. సెలక్టుకమిటీ కార్యకలాపం నేడు ముగిసింది. మోటారు రవాణా శాఖామంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

సెలక్టు కమిటీ సిఫారసులు వచ్చేవారం అసెంబ్లీలో ప్రతిపాదించబడగలవని తెలుస్తున్నది.

ఆ తరువాత సెలక్టు కమిటీ బస్సు యజమానులసంఘం, వివిధ మోటారు యజమానుల సంఘాల ప్రతినిధుల సాక్ష్యం విన్నది. ఈ సందర్భంలో ఆ-ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు డెవలప్‌మెంటు అసోసియేషన్ తరఫున మిస్టర్ కె. యం. కన్నడి, షణ్ముకోట్టై ప్రతినిధుల తరఫున శ్రీ యం. కె. మూర్తి, ఎ. గోవిందరాజులు నాయుడు, టి. వి. యస్. సదరన్ రోడ్‌వేస్ తరఫున శ్రీ టి. యస్. కృష్ణ, ప్రొప్రైటర్ ఓనర్స్ అసోసియేషన్ తరఫున శ్రీ టి. చెంగల్వరాయన్, శ్రీ యస్. సుందరం అయ్యర్ కమిటీ ఎదుట సాక్ష్యం ఇచ్చారు.

విస్తృత రవాణా విమానాల నిర్మాణానికి ఢిల్లీ యోచన

రోమ్, జూన్ 18—

ఇండియాలో వినియోగానికి [illegible] రవాణా విమానాలను నిర్మించేవిషయమై ఇండియా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఇండియాతరఫున రక్షణమంత్రి శ్రీ బల్దేవ్‌సింగ్ వెల్లడించారు.

లండన్‌లో నాజర్‌పెట్టి దేశాల సహకారంతో [illegible] వెళ్ళడానికి శ్రీ బల్దేవ్‌సింగ్ ఇండియాను తిరిగివెళ్తున్నారు. బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీలలో నిర్మించబడుతున్న విమానాలను ఇండియా అవసరాలను ఆ దృష్టితో ఆయన పరిశీలించారు.

బెల్జియంలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

ఇండియానుంచి కూడా చిత్రాలు పంపినవట

నోకేలెసోట్, బెల్జియం, జూన్ 18—

బెల్జియం నిర్వహిస్తున్న రెండవ ప్రపంచ చలనచిత్రోత్సవం నేటిరాత్రి ఇక్కడ ప్రారంభమౌతున్నది.

ప్రథమ బహుమానం పొందే ఉత్తమ చిత్రానికి సెయింట్ మైకేల్ రాగివిగ్రహం చిహ్నంగా బహూకరించబడుతుంది.

ఈ ప్రదర్శనలో తొలిసారిగా ఇజ్రాయల్ పాల్గొంటున్నది.

ఇండియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బెల్జియం, బ్రిటన్, ఫ్రాన్సు, కెనడా, డెన్మార్కు, అమెరికా ఆస్ట్రియా, గ్రీసు, ఇటలీ, మెక్సికో, నార్వే, హాలెండ్, పోర్చుగల్, స్వీడన్, పోలెండ్, స్విట్జర్లెండ్ చెకొస్లోవేకియా, దక్షిణాఫ్రికా, యూగోస్లావియాలు తమ చిత్రాలను పంపుతున్నవి.

ఇటలీ రైతు కూలీల సమ్మె

సమ్మెదారులచే ఒకనిహత్య: మరొకనికి తీవ్రగాయాలు

రోమ్, జూన్ 18—

ఒక నెలరోజులుగా సమ్మెచేస్తున్న 15 లక్షల మంది కార్మికులలోను కొందరు సమ్మెలో చేరని వారిపై ముట్టడి జరిపి ఒకవని చంపి, మరొకని తీవ్రంగా గాయపరచడంతో సెక్యూరిటీ పోలీసులు హుటాహుటిగా వారికి పంపబడినారని తెలుస్తున్నది.

దీనితో ఈ సమ్మెసందర్భాన మరణించిన వారిసంఖ్య ఏడుకు పెరిగింది.

గ్రిండి సీకి చేయవచున్న ఒక పట్టణంలో సమ్మెచేస్తున్న కార్మికుల మేయర్ భవనాన్ని ఆక్రమించుకున్నారని, పోలీసులవచ్చి వారిని బయటకు నెట్టవలసి వచ్చిందని తెలుస్తున్నది.

కొన్నిచోటలనుంచి ఓడ కార్మికులు కూడా సమ్మె సాగిస్తున్నారు.

జర్మన్ ఫ్యాక్టరీలనుంచి యంత్రాల తొలగింపు

అక్రమమని డాక్టర్ షుమేకర్ ప్రకటన

గెర్సెన్ హాసెన్, జూన్ 18...

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల జర్మన్ ఫ్యాక్టరీలలోని యంత్రాలను తొలగించడం కంటె అక్రమ కార్యమింకొకటి లేదని జర్మన్ సోషల్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు డాక్టర్ షుమేకర్ నేడు అన్నట్లు జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

జర్మనీ యుద్ధ నష్టపరిహారాలను ఇవ్వవలయునన్నదని, అయితే అవి ప్రాణాధారమైన ఫ్యాక్టరీ యంత్రాలు మాత్రం కారాదని, బ్రిటన్ అనారోగ్య చెల్లింపు గాలన్నాళికి జర్మన్ ప్రజలను బలియివ్వరాదనికూడా ఆయన అన్నారు.

పోలీసులతో లక్నో విద్యార్థుల ఘర్షణ

లక్నో, జూన్ 18—

నేటిరాత్రి యిక్కడ విశ్వవిద్యాలయ వినోదోత్సవాన్ని జరుపడానికి ప్రయత్నించినవారిని అడ్డగించబోయిన పోలీసులతో జరిగిన ఘర్షణలో కొందరు విద్యార్థులు గాయపడ్డారు.

లక్నో విద్యార్థి ఫెడరేషన్‌వారు యిక్కడ ఒక బహిరంగసభను ఏర్పాటు చేశారు. ప్రజాభద్రతాచట్టాలనురద్దుచేయవలెనని కోరడానికి ఏర్పాటైంది. పత్రికలు ప్రభుత్వాన్ని నిరసించారు.

సమావేశం సమాప్తమైన పిమ్మట ఒక పోలీసు వున్నాదని ఒక విద్యార్థిని కస్టడీకి తీసుకొన్నారు. దీనితో ఘర్షణ ఆరంభమైంది. పోలీసులు లాఠీచార్జి చెయ్యడం, కొందరు విద్యార్థులు గాయపడడం సంభవించింది. 12 మంది విద్యార్థులు అరెస్టు చెయ్యబడ్డారు.

విశాల జాతీయోద్యమం [illegible] నయాప్రయోగ పథకంలో మూడు సంవత్సరాలలోగా 30,00,000 ఎకరాల సాగుబడికి వచ్చుగలదని తెలుస్తున్నది.

పశ్చిమ గోదావరి కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

సెలక్షన్ కమిటీ ఎన్నికలపై అభిప్రాయభేదాలు: ఒక వర్గంవారిచే పోటీసభ

తాడేపల్లిగూడెం, జూన్ 18—

నిన్న సాయంకాలం ప్రభాత్‌టాకీస్ హాలులో పశ్చిమ గోదావరి జిల్లా సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారి అధ్యక్షతను జరిగింది. సభకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం తరఫున శ్రీ కె. వెంకన్నరెడ్డి గారు కూడా హాజరైనారు.

జిల్లా సంఘానికి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారిని అధ్యక్షులుగా, శ్రీ నల్లపట్ల గంగరాజుగారిని ప్రధాన కార్యదర్శిగా, శ్రీయుతులు శీర్ల బ్రహ్మయ్య, నడింపల్లి తిరుపతిరాజుగార్లు సంయుక్త కార్యదర్శులుగాను ఎన్నుకోబడ్డారు మరి 11 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ఎన్నికల విచారణ సంఘం సభ్యులుగా శ్రీయుతులు అల్లూరి బాపినీడు, తల్లా ప్రగడ నృసింహశర్మ, చింతలపాటి నరసింహమూర్తిగార్లు ఎన్నుకోబడ్డారు.

ప్రకటనల కమిటీకి శ్రీయుతులు కొమ్మారెడ్డి సత్యయ్య, గిడా రఘురామయ్య, జోస్యుల అప్పారావుమయ్య, తోగరాజు బుచ్చిరామయ్య గార్లు ఎన్నుకోబడ్డారు.

తరువాత జిల్లాబోర్డు ఎన్నికలకు అభ్యర్థులనునిర్ణయించే నిమిత్తం సెలక్టుకమిటీసభ్యులను ఎన్నుకోవడంతో, శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారు, కమిటీ ఎన్నికలు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసువారి, సూచనల ప్రకారం జరుగురని జనరల్‌బాడీనుంచి, ఇద్దరిని జిల్లా కార్యవర్గంనుంచి ఎన్నుకోవలెనని పాయింట్ ఆఫ్ ఆర్డరు తెచ్చారు. అందుపై చాలాసేపు చర్చ జరిగింది. అంతట శ్రీ నల్లపట్ల గంగరాజుగారు ప్రస్తుత మీ సెలక్షన్ కమిటీ ఎన్నికలను వాయిదా వెయ్యవలసిందిగా ప్రతిపాదించారు. అందుకు శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజుగారు అభ్యంతరం తెలుపుతూ మాట్లాడబోగా అధ్యక్షులు అవకాశమివ్వలేదట. అందుపై ఆయన సభనుండి వెళ్ళిపోయినారు. తరువాత వాయిదా వెయ్యవలెనని తీర్మానానికి అనుకూలంగా 81 మంది, వ్యతిరేకంగా 52 మంది ఓటుచేశారు.

రెండవ సభ

వెంటనే 88 మంది సభ్యులతో శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారి అధ్యక్షతను ఆ హాలులోనే వేరొకసభచేశారు. అందు సెలక్టు కమిటీకి శ్రీయుతులు భూపతిరాజు సుబ్బరాజు, మాగంటి జగన్నకాపు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, ముద్దం వాలాజీరావు, మూర్పూరి రంగయ్య (యం. యల్. ఎ.) గార్లు ఎన్నుకోబడ్డారు.

శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజుగారి పట్ల శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు చూపిన ప్రవర్తనను గర్హిస్తూ తీర్మానం చేశారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుతరఫున వచ్చిన శ్రీ కె. వెంకన్నరెడ్డిగారు రెండవ సభకు కూడా హాజరైనారు. జిల్లాకమిటీవారు సెలక్షన్‌కమిటీ ఎన్నికలను వాయిదా వెయ్యడానికి వీలులేదని చెప్పారు.

జిల్లాకాంగ్రెసు సభ్యులందరకు శ్రీ పసల సూర్యచంద్రరావుగారు తేనీటివిందు చేశారు.

రేపల్లెలో కమ్యూనిస్టుల అరెస్టులు

రేపల్లె, జూన్ 18—

రేపల్లె తాలూకా ప్రముఖ కమ్యూనిస్టులు 18 నెలలనుంచి అజ్ఞాతవాసంలో ఉంటున్న పర్వంనేని సుబ్బారావు, ఒక సంవత్సరం నుంచి అజ్ఞాతవాసంలో వుంటున్న కంతంనేని వెంకటరత్నం ఈ పూటిలో శ్రీ వి. బాపయ్యగారి ఇంట్లో వున్నారని తెలిసి, రాత్రి 2 గంటలవేళ రేపల్లె పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. కోదండరామయ్యగారు హెడ్‌కానిస్టేబిల్ శ్రీ కె. సూరయ్య వారుకూడా తగు బందోబస్తుతో వెళ్ళి వారిని అరెస్టు చేశారు. ఇంటి యజమాని శ్రీ వి. బాపయ్యను శ్రీ యర్లగడ్డ కోటీశ్వరరావును కూడా అరెస్టు చేశారు. వారందరిని స్థానికసబ్‌జైలులో వుంచారు.

పశ్చిమ గోదావరిజిల్లా ఆహార సంఘానికి మరి ముగ్గురు సభ్యుల నియామకం

ఏలూరు, జూన్ 18—

పశ్చిమ గోదావరిజిల్లా ఆహార సంఘానికి పశ్చిమ గోదావరిజిల్లా సహకార సంఘాల స్పెషల్ ఆఫీసరు శ్రీ బాపయ్యం [illegible] అధికార సభ్యునిగాను జనాబ్ మహమ్మద్ హానిఫ్‌సాహెబ్, పి. ఫౌలెస్‌లను అనధికార సభ్యులుగాను కోఆప్టు చేసుకొన్నట్లు జిల్లా కలెక్టరు, జిల్లా ఆహార సంఘాధ్యక్షులు జనాబ్ షేక్ అహమ్మద్‌సాహెబ్ బహదూర్ ఉత్తర్వు జారీచేశారు.

వివాహ మహోత్సవం

ఏలూరు, జూన్ 15—

ఏలూరు శ్రీ కృష్ణా జూట్ మిల్సు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మోతే వెంకటనారాయణగారి చిరంజీవి కుమార్తె [illegible] సౌభాగ్యవతి లక్ష్మీ కుమారిని విజయవాడ కాపురస్థులు, పత్రికాధిపతులు శ్రీ కంచెర్ల సుబ్రహ్మణ్యం గారి కుమారునికి [illegible] వివాహం చేశారు. పెక్కుమంది ఆహూతులు, ఆప్తులు, ఆనదికారులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

వరల్డ్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్

[illegible], జూన్ 18—

వరల్డ్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ నుంచి వైదొలగడానికి [illegible] ట్రేడ్ యూనియన్ సభ నిర్ణయించిందని తెలుస్తున్నది.

LEARN HINDI

by "The Self Hindi Teacher"

నవయుగంలో [illegible] నిమిత్తం దేశంలో అతివ్యక్తి వ్యవహారంలో హిందీ నేర్చుకొని, రాష్ట్రభాషలో వ్యవహార పరిజ్ఞానం సంపాదించండి. పుస్తకం ఖరీదు రు. 3/- పోస్టేజి 7 అణాలు. ఇంగ్లీషులోనే అర్డరు పంపాలి.

DEEN BROTHERS, Aligarh 17

ఆంధ్రా ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, మచిలీపట్టణం.

మచిలీపట్టణం ఆంధ్రా ఇన్స్యూరెన్సు కంపెనీ వారి 19-6-1949 న జరిగిన కంపెనీ వాటాదారుల సమావేశంలో డైరెక్టర్ల బోర్డు చైర్మన్ శ్రీ అల్లూరి సుబ్బారావుగారు, బి. ఏ.; బి. ఎల్. చేసిన ఉపన్యాస సారాంశము:—

అయ్యలారా!

31-12-1948 తో పూర్తి అయిన సంవత్సరం డైరెక్టర్ల నివేదిక, ఆ సంవత్సరం పద్దులు సంబంధించిన లెక్కలు మీకు అందజేశాము. వాటిని కొంత సేపటినుంచి పరిశీలిస్తూనే ఉన్నారు. వాటిని చదివినట్లే మీకు భావించ వలసిందిగా కోరుతూ ఆమోదించినట్లుగా నేను గ్రహిస్తాను. గత సంవత్సరం కొన్ని పెద్ద ఇన్స్యూరెన్సు కంపెనీల వ్యాపారం పడిపోయిన సంగతి ఈ సందర్భంలో మనం గమనించాలి కావాలి. మన కంపెనీ వ్యాపారం అంతకు ముందునంవత్సరంతో సమానంగా వ్యాపారం చెయ్యగలగడం సంతోషించవలసిన విషయం. జీవితబీమానిధి 17 లక్షల రూపాయలు పెరిగింది. వ్యాపారం వృద్ధిఅవుతున్నా, ఎక్కువమంది ప్రీమియంలు కట్టలేని పరిస్థితులు ఉంటున్నవి. 1947 వ సంవత్సరంలో కంటె 1948 వ సంవత్సరంలో బాగా తక్కువగా ఉన్నది. వైద్యుల జాగ్రత్తగా పరిశీలించి అవసరమైనవానినే స్వీకారించడం వల్లనే ఇది సంభవించినది. ప్రీమియంల ద్వారా వచ్చే ఆదాయం మాత్రం తగినంతగా లేదు.

సంవత్సరాంతరంలో ఏజంట్లు ప్రజలను ఉంచదగిన ఇన్స్యూరెన్సు చెయ్యలేనివారిచేత ఇన్స్యూరు చేయించడం, తరువాత వారు క్రమంగా చెల్లించలేక పోవడమే యిందుకు కారణమని తోస్తున్నది. వ్యాపారం క్రమంగా దినదినాభివృద్ధి పొందుతుంటాలంటే కంపెనీ ఏజంట్లను విధులైన నేర్పుతోనూ, వ్యాపారులకు సహాయ పడేవారిగా శిక్షణ యివ్వడం అవసరమని నిర్ణయించారు. మీ డైరెక్టర్లు ఈ విషయాన్ని గుర్తించారు. ఈ సంవత్సరం ఆగస్టు 10 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఏజంట్లు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి అవసరమైన శిక్షణ, తగు సూచనలు చెయ్యాలని ఆలోచిస్తున్నాం.

ఈ విధంగా సమావేశాన్ని ఏర్పాటు చెయ్యడంవల్ల, ఏజంట్లకు, కార్యనిర్వాహకులకు, మేనేజి మెంటువారికి పరస్పరం సంబంధం బలపడగలదు. అందువల్ల సులభంగా, త్వరగా వ్యాపారం వృద్ధిపొందడానికి అవకాశం కలుగుతుంది.

1948 వ సంవత్సరంలో స్టేట్ జనరల్ ఇన్స్యూరెన్సుల వ్యాపారం తెలుగుల విషయంలో సంతృప్తకరంగా సాగింది. [illegible] 1948 వ సంవత్సరంలోనే ఈ డిపార్టుమెంటు పూర్తి పనిచెయ్యడం ప్రారంభించింది. మొదట కొన్ని సంవత్సరాలపాటు "షేర్ల విక్రయం" నష్టం కలగడం సహజం. ఈ డిపార్టుమెంటులో ప్రీమియం [illegible] 1948 వ సంవత్సరాంతానికి కంపెనీ ఆస్తి మొత్తం, రు 1,36,69,217-1-6 లు. ఓంనరంలో సేవ మొదలుపెట్టి 1950 వ సంవత్సరానికి 20 సంవత్సరాలు పూర్తవుతుంది.

మన ఏజంట్లు, ఫీల్డు ఆఫీసర్లు, సిబ్బంది అందరు 1949 వ సంవత్సరంలో ఎక్కువగా కృషి చేస్తున్నారు. [illegible] ఈ కంపెనీ పనితనాన్ని [illegible] కోరుతున్నాను.

ఈ అవకాశం తీసుకొని మన ఫీల్డు ఆఫీసర్లు, [illegible] ఏజంట్లు, సిబ్బందికి [illegible] వారిని అభినందిస్తున్నాను.

నివేదికను ఆమోదించమని సభ్యులను కోరుతున్నాను.

నోటీసు

హానికర వెనకపడినజాతులు (మద్రాసు ప్రభుత్వం) ఉద్యోగిస్తున్న ఉదయపేటవారు హరిజనులు, ఆదివాసులు, కొండజాతులు, ఘోషాకులకు చెందిన విద్యార్థులకు చెన్నరాష్ట్రంలోని వివిధ విద్యాలయాలలోను 1949-50 సంవత్సరానికి ఉపకారవేతనాలు ఇవ్వబడును.

ఉపకారవేతనాల దరఖాస్తులు నెం. 27 హార్బర్ రోడ్, మద్రాసు, [illegible] కార్యాలయంలో తీసుకొని ప్రత్యేకించబడిన వారాల వరకు 1-8-1949 వ తేదీలోగా దరఖాస్తులు కార్యాలయానికి చేరాలి.

GOVERNMENT OF INDIA

DISPOSALS

వేలం అమ్మకాలు

వేలం జరిగే స్థలం: మెకానికల్ డిపో, ఢిల్లీ కంటోన్మెంట్.

తేదీలు: 27-6-49 (సోమవారం), 28-6-49 (మంగళవారం) ఉదయం 9 గంటలకు.

వస్తువులు: సుమారు 200 సర్ప్లస్ వాహనాలు; స్టేషన్ వాగన్, [illegible] క్రాస్ కంట్రీ, ట్రక్కులు; వించ్ మౌంటెడ్ వాహనాలు; ఇంజనులు, రాయల్ ఎన్‌ఫీల్డ్, నార్టన్, ఏరియల్, బి. యస్. ఎ. మోటారు సైకిళ్లు ఆధికారికముగా ఇతర వస్తువులు.

28-6-49 (మంగళవారం) సాయంకాలం 4 గంటలకు [illegible] ఎం. ఇ. [illegible] ఒక సిమెంట్ కాంక్రీటు మిక్సర్ — ఫిట్టర్స్ ఆఫీస్, [illegible] వేలంద్వారా అమ్మబడును.

వేలం పాటదారు: [illegible] అండ్ కో., క్యాంప్ నెం. ఢిల్లీ.

వేలం స్థలం: [illegible] డిపో, [illegible].

తేదీ: 29-6-49 (బుధవారం) 30-6-1949 (గురువారం) ఉదయం 9 గంటలకు.

వస్తువులు: [illegible] — ట్రాక్టర్లు [illegible] 2416 పౌనులు, [illegible] 0910 టన్నులు, [illegible] 1976 పౌనులు, [illegible] 49.869 [illegible]; [illegible] 8295 [illegible] — 0337060 [illegible] 33781 పౌనులు; [illegible] 30-6000 [illegible] 613 [illegible] 700000 [illegible] 20 లక్షల రూపాయల [illegible], [illegible] 30"×18"×1/4" మందం. ([illegible]) 12000 [illegible] 48"×22" ([illegible]) 1000 [illegible] 47000 [illegible].

వేలం పాటదారు: మెసర్స్ మురాదాస్ [illegible], [illegible] బిల్డింగ్, [illegible], కాన్పూర్.

షరతులు: (1) అమ్మకం షరతులు వేలంపాటసమయంలోనే ప్రకటించబడుతాయి.

(2) వేలంముందు ఏ సరుకునైనా పాటను పెట్టకుండా నిలిపివేయవచ్చు.

(3) అక్ట్రాయ్ / టెర్మినల్ పన్నువున్న సందర్భాలలో కొనుగోలుదారులు దానిని కూడా చెల్లించాలి.

(4) వేలానికి రెండు రోజులముందు, ఆయా డిపోలవద్ద సరుకులను తనిఖీ చేసుకోవచ్చు.

డిప్యూటీ కమీషనర్ (డిస్పోజల్స్)

18/260 సివిల్ లైన్స్,

కాన్పూర్.

AC ECDK 46

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

BY AIR MAIL ★ Morning Edition

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 16 సంచిక 144
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు మంగళవారం
21-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

అవినీతి చేసుకున్న "పుణ్యం"

(మన విలేఖరి)

ఇండోర్, జూన్ 19—

అవినీతి నిర్మూలన నిమిత్తం తీసుకొనదగు చర్యలను గురించి చర్చించడానికి నిన్న ఇక్కడ సమావేశపరచిన సిటీ కాంగ్రెస్ సభకు 122 మంది సభ్యులలో ముగ్గురుమాత్రమే హాజరైనారు. మునిసిపల్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు, ఒక కాంగ్రెస్ ప్రచారకురాలు, ఒక పాలవర్తకుడు— ఈ ముగ్గురు మాత్రమే సభకు వచ్చారు. సమావేశాన్ని ఏర్పాటు చేసిన సిటీ కాంగ్రెస్ కార్యవర్గ అధికసమాప్తమైన చాలాసేపటికి తలచూపించారట.

ఫ్రెంచి-ఇండియా ప్రజాభీష్టాన్ని ఇకనైనా గుర్తించరా?

"రహస్యసభలు అనర్థకరం"-నెహ్రూ

న్యూఢిల్లీ, జూన్ 19—

అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ జరుపుతున్న అనాంతిక సమావేశం ప్రసక్తితెచ్చి నేడిక్కడ జరిగిన ఢిల్లీ రాజకీయ మహాసభలో పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"ఈ సమావేశాలలో జరిగిన చర్చలను గురించి కొందరుసభ్యులు చేస్తున్న ప్రకటనలు ప్రజలలో అపోహలు రేకెత్తడానికి కారణ మౌతున్నవి.

ఇది మిక్కిలి శోచనీయం. రాజ్యాంగ పరిషత్తు వాయిదా వేయబడిన నాటి ముందురోజున జరిగిన అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో కలకత్తా బై-ఎలెక్షన్ గురించి నేను చెప్పిన మాటలకు ఏవిధంగా అపార్థం కల్పించి ప్రకటించారో చూడండి నేను చెప్పినది ఒకటి. ప్రకటనలో వున్నది మరొకటి ఆ ప్రకటన పాఠాన్ని ఆధారంగా చేసుకొని అనేక పత్రికలు సంపాదకీయాలు కూడా వ్రాశాయి.

కనుక, ఇట్టి సమావేశాలకు పత్రికా విలేఖరులను రానీయడమే మంచిదని నాఅభిప్రాయం, అప్పుడు ఈ విధమైన తప్పుడు ప్రకటనలు పత్రికలలో పడడానికి తావు వుండదు.

"అయితే, లోగడ దేరాడూన్‌లో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం కూడా అనాంతికంగానే జరపబడింది. ఈ సమావేశాన్ని రహస్యంగా జరపడంలో ఉద్దేశం ప్రజలకు తెలియకూడదవిషయాలను గురించి చర్చించడంకాదు. స్వీయాధిక్యప్రచార విమర్శలో, లేక ఉపన్యాస విన్యాసంపైగల మక్కువ చేతనో సభ్యులు సుదీర్ఘోపన్యాసాలు చేయకుండా నివారించే నిమిత్తం ఆవిధంగా ఏర్పాటు చేయబడింది. సభ్యులు తమకు సంబంధించిన సమస్యలను గురించి స్వేచ్ఛగా సవిపులంగా చర్చించడానికి ఇట్టి అనాంతిక సమావేశాలు జరగడం అవసరం."

కాశ్మీర్ సంస్థాన పరిపాలన

యువరాజునే అధికార స్వీకారం

శ్రీనగర్, జూన్ 20—

అనారోగ్య కారణాలవల్ల కాశ్మీర్ మహారాజా కొంతకాలం విదేశాలలో వుండదలచడం వలన, కాశ్మీర్ పరిపాలనా భాద్యతను స్వీకరించడానికి గాను యువరాజు కరన్‌సింగ్ బహదూర్ నేడు ప్రత్యేక విమానంమీద యిక్కడకు వచ్చాడు.

నేడు జారీచేయబడిన ఒక ప్రకటన ప్రకారం కాశ్మీర్ మహారాజా హరిసింగ్, తాను సంస్థానములో వుండని, కొద్ది కాలంపాటు కాశ్మీర్ ప్రభుత్వాధికారాలకు సంబంధించిన తాను నిర్వహించవలసిన విధులన్నీ తన కుమారుడు నిర్వహించగలడని ఉత్తరువులు జారీచేశాడు.

కాశ్మీర్ యువరాజు శ్రీనగర్‌కు రాగానే, ప్రధాని షేక్ అబ్దుల్లా, తదితర మంత్రులు, మిలిటరీ ఉద్యోగులు ఆయనను కలుసుకున్నారు కాశ్మీర్ సైన్యాలు ఆయనకు సైనిక వందనం సమర్పించినపిదప, ఆయనను కలుసుకొనడానికి వచ్చిన సివిల్, మిలిటరీ ఉద్యోగులలో ఆయన పరిచయం చేయబడింది.

కాశ్మీర్ కమిషన్

శ్రీనగర్, జూన్ 20—

కాశ్మీర్ కమిషన్ ప్రతిపాదనలకు ఇదివరలో తాను పంపించిన సమాధానాన్ని స్పష్టపరుస్తూ, యిప్పుడే ఇండియా ప్రభుత్వం పంపించిన మరొక లేఖను నేటి ఉదయం కాశ్మీర్ కమిషన్ సభ్యులు సమావేశమై పరిశీలించి, చర్చలు జరిపారు.

కమిషన్‌వారు ఇండియా ప్రభుత్వాన్ని కొన్ని ప్రశ్నలు అడుగుతూ రెండు పేజీల లేఖను డాక్టర్ లోజానోద్వారా ఇదివరలో ఢిల్లీకి అందజేశారు. నేటి ఉదయం కమిషన్ సభ్యులు రెండున్నర గంటలసేపు సమావేశమైనారు.

సర్దార్ బలదేవ్‌సింగ్

బొంబాయి, జూన్ 20—

ఇండియా రక్షణశాఖామంత్రి సర్దార్ బలదేవ్ సింగ్, ఇండియా సర్వసేనాని జనరల్ కరియప్ప రక్షణశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్‌తో కలిసి పూనామీదుగా అమరనాథ్‌కు బయలుదేరి వెళ్ళారు.

అమరనాథ్‌లో ఆయన అర్డినెన్సు ఫ్యాక్టరీ పరిశీలించి, అనంతరం పూనా వెళ్ళి ఖాండ క్వాస్లాలో నేషనల్ వార్ అకాడమీ స్థలాన్ని పరిశీలించగలడని తెలుస్తున్నది. మెహ్‌రోహ్తను సందర్శించి, నేషనల్ వార్ అకాడమీ యొక్క మిలిటరీ ఫ్యాక్టరీ సమావేశాన్ని హాజరై ఏర్పాటు ఆయుధ గారాన్ని పరిశీలించగలడని తెలుస్తున్నది.

ఫ్రెంచి ప్రభుత్వానికి, ప్రజలకు భారతప్రధాని పండిట్ నెహ్రూ సూటిప్రశ్న

యూనియన్‌లో చేరమని చంద్రనగర్‌కు స్వాగతం

న్యూఢిల్లీ, జూన్ 20—

చంద్రనగర్ ప్రజలకు పండిట్ నెహ్రూ నేడు ఒక సందేశం పంపిస్తూ ఫ్రెంచి-ఇండియా ప్రజలు తమ మాతృదేశంలో చేరడానికి ఎంతటి కుతూహలంతో వున్నారో చంద్రనగర్ రెఫరెండం ఫలితాలను చూచిఅయినా ఫ్రెంచి ప్రభుత్వం, ప్రజలు, వెంటనే గుర్తించాలని హెచ్చరించాడు.

చంద్రనగర్ పరిపాలక సంఘాధ్యక్షుడు శ్రీ దేవేంద్రనాథదాస్‌కు పండిట్ నెహ్రూ ఈ సందేశాన్ని పంపించాడు.

చంద్రనగర్ ప్రజలకు పండిట్‌జీ తన అభివందనాలు తెలియజేస్తూ "చంద్రనగర్ ఏ విధముగా ఇండియన్ యూనియన్‌లో చేరాలి, అనేక విషయం, దానికి సంబంధించిన పరిస్థితుల నన్నింటినీ పూర్తిగా పరిశీలించిన మీదట అందులోను ప్రజల అభిప్రాయాలను పూర్తిగా తెలుసుకున్న పిమ్మట నిర్ణయించడం జరుగుతుందని" అన్నాడు.

పండిట్ నెహ్రూ సందేశం పూర్తి పాఠం:—

"ప్రజాస్వామిక పద్ధతిలో, రెఫరెండం ద్వారా, చంద్రనగర్ ప్రజలు స్వేచ్ఛగా, అధిక సంఖ్యాకులుగా ఇండియన్ యూనియన్‌లో చేరాలనే నిర్ణయానికి వచ్చారనేవార్త, నాకు, నా సహచరులకు ఎంతో సంతోషాన్ని సంతృప్తిని కలిగించింది. భారత ప్రజానీకం అంతాకూడా దీనిలో ఎంతో సంతోషిస్తున్నదని నాకు తెలుసు. చంద్రనగర్‌కు దాని పౌరులకు ఇదే మా సుస్వాగతం. ఇండియన్ రిపబ్లిక్‌లో, సర్వ క్రమశిక్షణ కలిగి, స్వేచ్ఛను అనుభవిస్తూ, మనకు ఎదుర్కొన్న సమస్యలను ఎదుర్కొనడంలో భాగస్వాములు అవుదాము."

"రెఫరెండం శాంతియుతంగా జరగడం నాకు ఎంతో సంతోషాన్ని కలుగజేసింది. ఇండియా ప్రభుత్వం ఫ్రెంచి ఎంతో సుహృద్భావాన్ని స్నేహాన్ని కలపవలెనన్న చూపుతున్నామో, ఆ ఫ్రెంచి ప్రభుత్వం, ప్రజలు, చంద్రనగర్ రెఫరెండం ఫలితాలనుచూసి, అయినా, ఫ్రెంచి—ఇండియా ప్రజానీకం తమ మాతృదేశంలో చేరడానికి ఎంతటి కుతూహలంతో వున్నారో ఇకనైనా గుర్తించగలరని ఇలాంటి మార్పు, చారిత్రిక, సాంస్కృతిక, భౌగోళిక రీత్యా తప్పనిసరి కాగల పరిస్థితులలో, ఆ మార్పు స్వేచ్ఛగాను, శాంతియుతంగాను జరిగి, ఇండియా—ఫ్రాంసుల మధ్య స్నేహభావం మరింతగా పెంపొందాలనే ఇండియా ఆశయాన్ని కూడా తప్పక గ్రహించగలరని ఆశిస్తున్నాను."

"చంద్రనగర్ పౌరులకు ఇవే నా అభినందనాలు వారి నావి అభ్యుదయానికి యివే నా శుభాశిస్సులు."

"కార్మికుల పట్ల ప్రభుత్వ విధానం మారాలి"

శ్రీ ఎన్. ఎమ్. జోషి ప్రకటన

నాగపూర్, జూన్ 20—

కార్మిక నాయకుడు శ్రీ ఎన్. ఎమ్. జోషి నేడిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కార్మికులపట్ల ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాన్ని మార్చుకోవలని వినతి చేశాడు. హింద్ మజ్దూర్ సభ అధ్యక్ష్యాన జరిగిన ఈ సమావేశానికి శ్రీ ఆర్. ఎస్. రూయికర్ అధ్యక్షత వహించాడు.

శ్రీ ఎన్. ఎమ్. జోషి తన ప్రసంగంలో ఇంకా క్రింది విషయాలను తెలిపాడు:

"ఇతర దేశాలలోని కార్మికుల స్థితిగతులను పరిశీలించిచూస్తే, మన దేశంలో, కార్మికులస్థితి ఎంత అధ్వాన్నంగా వున్నదో తెలిసివస్తుంది. ప్రస్తుతం మన కార్మికులలో ఎంత అసంతృప్తి ప్రబలి వున్నదో దీనినిబట్టి వూహించుకోవచ్చు. సక్రమమైన పద్ధతులలో ట్రేడ్ యూనియన్ వుద్యమాన్ని అభివృద్ధిపరచవలసిన ఆవశ్యకతకూడా దీనినిబట్టి తెల్లమౌతుంది.

"ఈ నాటికీ మన దేశంలో కార్మికులవేతనాలు చాలా తక్కువగావున్నవి. కరువుభత్యాన్ని ఇతర విషయమైన అలవెన్సులను కొంతవరకు హెచ్చించడం జరిగినా, రూపాయి విలువ తగ్గిపోయినందున కార్మికులస్థితి కనాకష్టంగానే వుండి పోయింది. అందువల్ల ఈ స్థితి గతులను దక్కదిద్దవలసిందని కార్మికులు ఆందోళన చెయ్యడం ఆత్యావశ్యకం.

"ఎప్పుడో కార్మికులకు ఏదో వొరగబెడతామని వాగ్దానాలు చెయ్యకుండా, తక్షణమే కార్మిక శ్రేయస్సునకై సమగ్ర ప్రణాళికల అమలు జరపవలసిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నా విజ్ఞప్తి.

"స్వరాజ్యం సిద్ధించి రెండు సంవత్సరాలైనప్పటికీ కార్మికులకు కనీసపు సౌకర్యాలను కల్పించడానికై ప్రభుత్వం ఎట్టి చర్యలను గైకొనలేదు. ఇంగ్లండ్‌లో గడచిన మూడు సంవత్సరాలలోను ఏడున్నర లక్షల గృహాలు కార్మికులకై నిర్మించబడినవి. కాని, మన దేశంలో 30,000 గృహాలైనా నిర్మించబడలేదు

చంద్రనగర్ రెఫరెండం ఫలితం

ఫ్రెంచి అధికారులకు విస్మయం కలగలేదట

పారిస్, జూన్ 20—

చంద్రనగర్ రెఫరెండంలో, నూటికి 90 మంది ఇండియన్ యూనియన్‌లో చేరడానికి వోటు చేశారని అనధికారరీత్యా తెలిసిన వర్తమానం తమకు విస్మయం కలిగించలేదని ఫ్రెంచి ప్రభుత్వోద్యోగులు నేడిక్కడ తెలియజేశారు.

ఫలితం ఇలానే తేలుతుందని తాముముందే వూహించినట్లు ఫ్రెంచిప్రభుత్వ విదేశాంగశాఖకు చెందిన ఒక వుద్యోగి పేర్కొన్నాడు.

అధికారరీత్యా ఫలితం ప్రకటించబడిన పిమ్మట, చంద్రనగర్‌ను ఇండియన్ యూనియన్‌లో చేర్చే విషయమై సంధికి ఫ్రెంచి ప్రభుత్వం ఇండియా ప్రభుత్వంతో రాయబారులు జరుపుతుంది. ఈ ఒడంబడిక అనంతరం, ఫ్రెంచి పార్లమెంట్ ఆమోదానికి ప్రతిపాదించబడుతుంది.

భరతన్ హర్షాతిరేకం

కాలికట్, జూన్ 20—

"చంద్రనగర్ రెఫరెండం ఫలితాన్ని విని నేను సంతోషం పట్టలేక పోయాను; అయితే, అది నాకు విస్మయం కలిగించలేదు, దేశభక్తిపూరిత సంగతులు తిరిగి మరొకసారి దాస్య శృంఖలాలు అదృశ్యప్రాయం అయ్యాయి" అని మాహే మహాజనసభ కార్యదర్శి శ్రీ సి. ఇ. భరతన్ నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి తెలియజేశాడు. చంద్రనగర్ ప్రజలు సాధించిన ఘన విజయం ఫ్రెంచి ఇంపీరియలిస్టులకు కనువిప్పు కాగలదని కూడా ఆయన అన్నాడు.

(మిగతా 4 వ పేజీలో)

కేంద్ర మంత్రివర్గంనుంచి సర్దార్ పటేల్ రాజీనామా చేస్తాడా?

మద్రాసు, జూన్ 21—

సర్దార్ పటేల్ అనారోగ్య కారణాలవల్ల కేంద్ర మంత్రివర్గంనుంచి రాజీనామా చేస్తాడని పుకారుగావున్నట్లు న్యూఢిల్లీనుంచి వచ్చినవార్తను పత్రికా విలేఖరులు శ్రీ కళా వెంకటరావుగారికి చెప్పగా ఆయన ఇలా అన్నారు:—

"నాకు తెలిసినంతవరకు ఈ వార్త సత్యం కాదు. సర్దార్ పటేల్ జూన్ మొదటివారంలో నేను కలుసుకున్నాను. అప్పటికి ఆయన ఆరోగ్యం బాగానేవుంది."

తూర్పు పాకిస్తాన్ ముస్లింలీగులో ముసలం

కౌన్సిల్ సమావేశంలో ముష్టియుద్ధం

ఢాకా, జూన్ 19—

మొన్నను యిక్కడ సమావేశమైన తూర్పు పాకిస్తాన్ ముస్లింలీగు కౌన్సిల్ సమావేశంలో జరిగిన అల్లరిపలన కొంతమందిపై దురుసుగా వ్యవహరించడం జరిగింది. మౌల్వీ, నిర్దగౌటదినని. ఈ సమావేశానికి కౌన్సిల్ ఉపాధ్యక్షుడు మౌలానా అబ్దుల్లా అధ్యక్షత వహించాడు. చివరకు కల్లోలంతో సమావేశం ముగిసింది. కౌన్సిల్ సభ్యులలో రెండువర్గాలకు చెందినవారు ముష్టియుద్ధం చేసుకోవడం వరకు వచ్చారు.

అఖిల పాకిస్తాన్ ముస్లిం లీగు అధ్యక్షుడు ఖలీక్ జమాన్‌కూడా ఈసమావేశంలో వున్నారు. ఆయన ఉపన్యాసం ప్రారంభించేసరికి, అసలు రాష్ట్ర అధ్యక్షుని రాజీనామా విషయం ముందు చర్చించాలని అభ్యంతరం కొందరు చెప్పడంతో అల్లరి ప్రారంభమైంది. అనేకమంది వేదికమీదకు వెళ్ళి మైక్రోఫోన్స్ పీకివేశారు. ఈ హడావిడిలోనే కొందరిని అవమానపరచడం కూడా జరిగింది.

తూర్పు పాకిస్తాన్ ముస్లిం లీగు అధ్యక్షుడు మౌలానా అక్రంఖాన్ రాజీనామాను గురించిన చర్చ ఒక నెలవరకు వాయిదావేయాలని ఖలీకుజ్జమాన్ విజ్ఞప్తి చేశాడట.

ఆహార విషయక సమావేశం

బొంబాయిలో ఈ నెలాఖరుకు

న్యూఢిల్లీ, జూన్ 20—

కేంద్ర రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాల ప్రతినిధులతో జూన్ 30, జులై ఒకటవ తేదీలలో బొంబాయిలో ఆహార విషయక సమావేశం జరుగుతుందని తెలుస్తున్నది. ఆహార స్వయం పోషక ప్రణాళికలు, తదితర అధికాహారోత్పత్తికి ప్రణాళికలను గురించి చర్చలు జరగగలవట.

మద్రాసు జూన్ 20—

అమ్మకాలపన్ను (సవరణ) బిల్లును మద్రాసు అసెంబ్లి నేటిమధ్యాహ్నం ఆమోదించింది.

"ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సంసిద్ధికి మన నిర్ణయమే తరువాయి"

—శ్రీ కళా వెంకటరావుగారి ప్రకటన

మద్రాసు, జూన్ 21—

"అగ్రనాయకత్రయసంఘం సూచించినవిధంగా చెన్నపురితో సంబంధం లేకుండా సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఆంధ్రులు—అంగీకరించాలి లేదా ఈ సమస్య పరిశీలనకు సరిహద్దు నిర్ణాయకసంఘం నియమింపబడే వరకు వేచివుండాలి. ఇది మినహా మరి మూడవమార్గం అంటూ ఏదీలేదు" అని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నిన్న సాయంకాలం పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

న్యూఢిల్లీనుంచి శ్రీ వెంకటరావుగారు నిన్న సాయంకాలం మద్రాసువచ్చారు. మౌంటురోడ్డులోని గవర్నమెంటు గెస్టుహౌస్‌లో వుంటున్నారు. మూడురోజులవరకు చెన్నపురిలోనే వుంటారు.

ఆయన ఇంకా యిలా చెప్పారు:—

"అగ్రనాయకత్రయం సంఘం ప్రజాస్వామిక సూత్రాలమీద సంపూర్ణవిశ్వాసం కలిగిన వ్యక్తులు వున్నారు. ఆంధ్రులకు కొన్ని షరతులతో ఒక సూచనచేశారు. దానిని ఆంధ్ర ప్రజానీకం విముఖత్వం చూపుతున్నప్పుడు, ఆ అగ్రనాయకత్రయ సంఘం కాని, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ కాని, అసంతృప్తితో వున్న ఆంధ్రులకై ప్రత్యేక రాష్ట్రాన్ని కట్టబెట్టాలని చూడరు, ఏదోఒకటి మనమే నిర్ణయించుకోవాలి. ఏ ఒక్కరిమీద దెబ్బను ఆరోపించినా ప్రయోజనం కాస్సం."

నల్లగొండ జిల్లాలో స్వామి రామానంద్ పర్యటన

కమ్యూనిస్టుల చర్యలను స్వయంగా పరిశీలించాలని నిశ్చయం

హైదరాబాదు, జూన్ 20—

కమ్యూనిస్టుల అరాచక చర్యలకు మూలకేంద్రంగా వున్న నల్లగొండ జిల్లాలోని పరిస్థితులను స్వయంగా పరిశీలించ డానికిగాను కొంతమంది స్టేట్ కాంగ్రెస్ నాయకులతో కలిసి, స్వామి రామానందతీర్థ బయలుదేరి వెడుతున్నాడు.

కమ్యూనిస్టు దుండగీండ్రు చేసిన బీభత్స చర్యలను స్వయంగా చూడడానికిగాను, నల్లగొండ జిల్లాలోని మారుమూల ప్రాంతాలలోకూడా పర్యటన చేయడానికి స్వామీజీ కార్యక్రమాన్ని తయారు చేసుకుంటున్నారు.

ఈ ప్రాంతాలలోని కాంగ్రెస్ వర్కర్లనుకూడా స్వామీజీ కలుసుకుని, కమ్యూనిస్టు ప్రమాద నివారణలో అధికారులతో సహకరించవలసిన ఆవశ్యకతను గురించి నచ్చచెప్ప దలచాడు.

పర్యటనను ముగించుకొని జూన్ 25 నాటికి స్వామీజీ హైదరాబాదు వస్తారు.

ప్రవసంవల్ల కలిగిన ప్రమాదమేనని పత్రికా ప్రతినిధులు ఆకలి మరణాలనుగురించిన వార్తలను ప్రచురించేటప్పుడు బాగా ఆలోచించాలని ఆయన కోరాడు.

రజాకార్ ఉద్యమంతో ఏమీ సంబంధంలేదని నిజాం నవాబును మినహాయించినట్లైనా అని ప్రశ్నించగా గవర్నర్ చౌధురి, సివిల్ పరిపాలకుడు శ్రీ బాఖ్లే-ఇద్దరూ నవ్వి ఊరకేవున్నారు.

నిజాంలో కమ్యూనిజం వ్యాప్తి నివారణ

మిలిటరీ గవర్నరుతో స్టేట్ కాంగ్రెస్ నాయకుల సమాలోచనలు

హైదరాబాదు, జూన్ 20—

నిజాం స్టేట్‌కాంగ్రెస్ ప్రతినిధులు నలుగురు నేటి ఉదయం బొలారం రెసిడెన్సీలో మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌధరిని కలుసుకున్నప్పుడు, హైదరాబాదులో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి తీసుకొనవలసిన చర్యలనుగురించి వివరంగా చర్చ జరిగిందని తెలుస్తున్నది.

కమ్యూనిజాన్ని అణచి వేయడానికి, దాని ప్రధాన కారణాలనే సత్వరంగా పరిష్కరించాలని స్టేట్‌కాంగ్రెస్ రాయబార వర్గంవారు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది. సంస్థానంలో కమ్యూనిజం వ్యాప్తి కాటానికి గల కారణాలను పూర్తిగా పర్యాలోకన చేయాలేగాని, ఏవో కొన్ని చర్యలు తీసుకున్నంత మాత్రంతో పరిపోదనికూడా తెలియజేశారు.

కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా, పోలీసు-మిలిటరీతో సమిష్టిగా తీవ్రమైన చర్యలు తీసుకొనడమే గాకుండా వ్యవసాయ సంస్కరణలను అమలు పరచడానికిగాను తామువాలా త్వరగా ఏర్పాట్లు చేస్తున్నానని. వీటివలన రైతుల కష్టకష్టాలు నివారణ కాగలవని తాను ఆశిస్తున్నానని. మిలిటరీ గవర్నరు వీరికి నచ్చచెప్పినట్లు తెలుస్తున్నది.

స్టేట్ కాంగ్రెస్ రాయబారవర్గంలో శ్రీ డి జి బిందూ, శ్రీ బూర్గుల రామకృష్ణారావు, శ్రీ జమలాపురం కేశవరావు ప్రభృతులు వున్నారు. వారు మిలిటరీ గవర్నరుకు ఒక నివేదికనుకూడా అందచేశారు.

మధిర తాలూకాలో కాంగ్రెసువాది అపహరణ

హైదరాబాద్, జూన్ 19—

మధిర తాలూకా కొత్తూరు గ్రామ వాస్తవ్యుడు శ్రీ లాలయ్య అనే కాంగ్రెస్ కార్యకర్తను కమ్యూనిస్టులు-తమ ఆచోకిని పోలీసులకు అందజేశాడనే కారణంగా—అపహరించారని వార్తలు వస్తున్నవి.

పోల్కంపల్లిలో కమ్యూనిస్టుపార్టీతోసంబంధం వుందనే కారణంగా భుజంగరావనే వ్యక్తి అరెస్టు చేయబడ్డాడు.

నిజాంలో ఆకలి మరణాలు లేవట

శ్రీ బాఖ్లే ప్రకటన

హైదరాబాద్, జూన్ 19—

హైదరాబాద్‌లో ఇంతవరకు ఆకలివల్ల ఎవరూ మరణించలేదని ప్రధాని సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఎస్. బాఖ్లే నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నాడు.

గవర్నర్ చౌధరి ప్రసంగించిన పత్రికా విలేఖరుల సమావేశంలోనే శ్రీ బాఖ్లే కూడా ప్రసంగించాడు.

ఆకలితో మరణించినట్లు ఇటీవల పత్రికలలో ప్రకటించబడిన వార్త సరికాదని, నిజానికి అది

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ వ్యవహారాలు

శ్రీ కె. ఎం. మున్షీతో స్వామీజీ, శ్రీ బూర్గుల చర్చ

హైదరాబాద్, జూన్ 19—

హైదరాబాద్ లోని ఇండియన్ యూనియన్ ఏజంట్ జనరల్ శ్రీ కె. ఎం. మున్షీ శ్రీమతి మున్షీతో సహా విమానంలో బెంగుళూరువెళ్లారు హకీంపేట విమానాశ్రయంలో దిగారు.

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ, శ్రీ బూర్గుల రామకృష్ణారావు, డాక్టర్ మేల్‌కోటేగారలు శ్రీ మున్షీతో స్టేట్ కాంగ్రెస్ వ్యవహారాలను గురించి సంభాషించారు.

శ్రీ మున్షీ బెంగుళూరు నుంచి తిరువేంద్రానికి వెళ్ళుతాడని తెలుస్తున్నది.

నాందేడ్ జిల్లాలో హిందీ మిడిల్‌స్కూల్ స్థాపన

హైదరాబాద్, జూన్ 19—

నాందేడ్‌జిల్లా మందత్ పట్టణంలో నేడు హిందీ మిడిల్ స్కూలుకు ఆర్యసమాజ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త ప్రారంభోత్సవం జరిపారు. హిందీ ప్రచారంలో ప్రముఖులైన శ్రీ వినాయకరావు విద్యాలంకార్‌వంటి ప్రముఖులు ఈ వుత్సవంలో పాల్గొన్నారు.

హిందీ మాతృభాషగా కలవారు సంస్థానంలో దాదాపు ఐదులక్షలమంది కలరని, దానిని ద్వితీయభాషగా చదివేవారు కొన్నిలక్షలమంది కలరని, వారి సహాయం కోసం హిందీ మాధ్యమిక పాఠశాలలను స్థాపించడం ప్రశంసనీయమనీ శ్రీ గుప్త అన్నాడు.

జనరల్ కరియప్ప

నేడే హైదరాబాదు ఆగమనం

హైదరాబాదు, జూన్ 20—

ఇండియా సర్వసైన్యాధిపతి జనరల్ కె. ఎమ్. కరియప్ప జూన్ 21వ తేదీన యిక్కడకు వస్తున్నాడు.

దక్షిణ భారతసైన్యాధిపతితో కలిసి, నిజాంలోని సైనికములను కలుసుకొని, మిలిటరీ ఏర్పాట్లను వారు పరిశీలిస్తారు.

దక్షిణ భారత సైన్యాధిపతి

నిజాంలో మూడు రోజులు పర్యటన

హైదరాబాద్, జూన్ 20—

దక్షిణ భారత సర్వసైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్ర సింహజీ, మూడు రోజులపాటు హైదరాబాదులో పర్యటన చేయడానికిగాను నేటి మధ్యాహ్నం యిక్కడకు వచ్చాడు. ఆయన మిలిటరీ గవర్నరు అతిథిగా బొలారం రెసిడెన్సీ భవనంలో వుంటున్నారు.

బరోడా, జూన్ 19—

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట సెక్యులరంగాలలో సంస్థల చెలరేగిందంటే, ప్రజాస్వామ్యవ్యవస్థలో అవి అనివార్యంగా కలిగే చిక్కులన్ని క్రమేణా ఇవన్నీ పరిష్కృతం కాగలవనే తాను అనుకుంటున్నానని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిన్న నిక్కడ ప్రకటించాడు.

యునాన్ రాష్ట్రం జాతీయ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తుందా?

చైనా కమ్యూనిస్టుల పలుకు నానాటి హెచ్చుతున్నదట

కాంటన్, జూన్ 20—

చైనాలోని యునాన్ రాష్ట్రం నానాటికి జాతీయ ప్రభుత్వం కంట్రోల్ నుంచి జారిపోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాధికారులు, రోజులు గడిచిన కొలదీ, సర్వస్వతంత్రంగా వ్యవహరిస్తున్నారు.

కమ్యూనిస్టుల ముఠాలు, బలపడుతున్నవి. దుండగీండ్రు హెచ్చుపెరుగుతున్నారు.

కాంటన్‌కు చేరుతున్న వార్తలనుబట్టి, యునానులో జాతీయవాదులకు "ప్రమాదకరమైన పరిస్థితి" ఏర్పడుతున్నదని తెలుస్తున్నది.

యునాన్ రాష్ట్రం సరిహద్దులలో బర్మా, ఇండో—చైనాలు వున్నవి.

కమ్యూనిస్టులను, దుండగీండ్రను అణచివేయడానికి జాతీయ ప్రభుత్వం సైన్యాలను పంపించే సందర్భంలో స్థానికాధికారులు తమ నిరసన తెలియజేయడమే గాకుండా వ్యతిరేకించగలరని కూడా విశ్వసించబడుతున్నది.

ఫార్మోజా దీవి

అమెరికాకు కుదవబెడతారా?

న్యూయార్కు, జూన్ 19—

వాషింగ్టన్‌లోని చైనా రాయబారి, ఫార్మోజా దీవిని శాశ్వత నౌకాకేంద్రంగా అమెరికాకు అప్పగించ పెట్టడానికి తాము సంసిద్ధంగా వున్నట్లు తెలియజేశాడని ప్రముఖ అమెరికన్ జర్నలిస్టు, రేడియో వ్యాఖ్యాత డ్ర్యూ పియర్సన్ నేడు ప్రకటించాడు. దానికిగాను అమెరికా చైనాకు 1,500,000,000 డాలర్లు చెల్లించాలని కూడా షరతు పెట్టాడట.

వియత్‌నామ్‌లో ఒక రాష్ట్రపాలకుని హత్య

సైగాన్, జూన్ 19—

వియత్‌నామ్‌లోని గియాదిన్ రాష్ట్రం పరిపాలకుడు ట్రాన్‌వాన్ ఖాన్ నేడు టెన్నిస్ ఆడుతూ వుండగా ఎవరో తుపాకితో కాల్చి హత్యచేశారు.

తన మోటారుకారు పార్కింగ్ ప్రదేశంలో వున్నదో లేదో చూడడానికై ట్రాన్ టెన్నిస్‌కోర్టు నుంచి పైకిరాగానే హంతకుడు అతడి తలమీద రెండుసార్లు కాల్చాడు. హంతకుని పోలీసువారు అరెస్టుచేశారు.

మలయాలో కార్మికవర్గాల పరిస్థితి

భారతీయులు క్రమంగా తగ్గి మలయన్‌లసంఖ్య హెచ్చుతున్నదట

సింగపూర్, జూన్ 20—

మలయాలోని రబ్బర్ ఎస్టేట్లలో పనిచేసే భారతీయ కార్మికుల స్థానాలలో క్రమంగా మలయన్ కార్మికులు విశేషసంఖ్యలలో వచ్చి చేరుతున్నారు. మలయాలో ప్రస్తుతం భారతీయ కార్మికులు సాలుకు కనీసం 6,000 మంది చొప్పున అయినా తగ్గిపోతున్నారు. కాగా, మలయాలో యుద్ధానికి పూర్వం మలయన్, జావనీస్ కార్మికులు 25,000 మంది పనిచేస్తూవుండగా వారి సంఖ్య ప్రస్తుతం 70,000 వరకు పెరిగింది.

మలయన్ రబ్బరుతోట పరిశ్రమల యజమానుల సంఘకార్యదర్శి మిస్టర్ సి. డి. అహిర్నే ఈ సందర్భంలో ఇలా అన్నాడు:

"రబ్బరుతోటకార్మికులచే పెద్దపెద్ద మొత్తాలలో ధనం చైనాకు, ఇండియాకు పంపివేయబడుతున్నది. ఈ మొత్తాలలో కొంతభాగం పరదేశాలకు మారుగా మలయాలోని గ్రామీణప్రాంతాలకు పంపబడినప్పటికీ అది మలయా అభివృద్ధికి సహాయకారిగా పనిచేసి వుండేది. మలయా గ్రామీణప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల జీవనప్రమాణం బొత్తిగా హీనంగావుంటున్నది. అందుచేత వీరు రబ్బరు తోటలలోనో, పోలీసుశాఖలలోనో ఉద్యోగాలను సంపాదించుకొనడం తమ పేదరికాన్ని బాపుకొనడానికి అత్యంత అవసరమని ఇప్పుడు గ్రహిస్తున్నారు." (యు. పి. ఐ)

నజరెత్‌కు అరబ్ శరణార్థుల రాక

వారిని పట్టుకోడానికి ఇజ్రాయల్ సైనికుల యత్నం

హైఫా, జూన్ 19—

లెబనాన్ నుంచి నజరెత్‌కువెళ్ళే రోడ్లనన్నింటినీ ఇజ్రాయల్ సైనికులు తీవ్రంగా గాలించి, ఇజ్రాయల్‌లోకి చాటుగావస్తున్న అరబ్‌ల కోసం వెతికారని నేడిక్కడ తెలుస్తున్నది.

నిన్నరాత్రి ఇజ్రాయల్ సైనికులు నజరెత్ తూర్పు ప్రాంతాన్ని బ్లాకేడ్‌చేసి సోదాలు చేశారు. ఇజ్రాయల్‌లో అరబ్‌లు అధికసంఖ్యలో గల పరగణానజరెత్.

సరిహద్దును రహస్యంగా దాటివస్తున్న అరబ్‌లు అందర్నీ తుంచినా, చట్టవిరుద్ధంగా స్వగ్రామాలకు పోవాలని యత్నిస్తున్నారనీ తెలుస్తున్నది.

కాంటన్, జూన్ 20—

కమ్యూనిస్టుల వశంలో గల నగరాలకు వెళ్ళే విదేశాల విమానాల తమ సొంత బాధ్యతమీదనే వెళ్ళాలనీ, వాటికేవి ప్రమాదం కలిగినా తమకు బాధ్యతలేదనీ నేడు చైనా విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

నూర్జహాన్ సెంటు
తులం రు. 6-0-0
5 రోజులు పరిమళము గ్యారంటీ
డల్లర్సు: దేవరపల్లి సత్యనారాయణరావు అండ్ కో
పిఠాపురం తూ. గో. జిల్లా

వైద్యులు కావలెను

ప్రతి జిల్లాకు నెలకు రు. 150/- లు జీతముతో పనిచేయుటకు ఆయుర్వేద వైద్యులు కావలెను. వివరములుగల ప్రాస్పెక్టసుకు 8 అణాల బిళ్లలతోటి వ్రాయుడు. ఒక లేడీ ఎల్. ఐ. ఎం. డాక్టరు, కంపౌండరు, మంత్రసాని, హోమియోపతి లేడీడాక్టరు, ఒక తెనుగు లేడీ విద్వాన్, ఒక బ్రాహ్మణ వంటమనిషి కావలెను. మంచి వేతనము యివ్వబడును.

Dr. SARMA, Registrar, A.I.A.D.S., PRODDATUR (Cuddapah Dt.)

గ్రామ పంచాయితీల బిల్లుకు సవరణలు

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెస్ సూచనలు

చిట్టివలస, జూన్ 18—

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం చిట్టివలస గ్రామంలో శ్రీ గౌతు లచ్చన్న (ఎం. ఎల్. ఏ) గారి అధ్యక్షతను నిన్న జరిగింది. సమావేశానికి 60 మంది సభ్యులు హాజరైనారు.

రానున్న జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించుటకు శ్రీయుతులు చల్ల నరసింహం, పార్వంది ఈశ్వరప్ప, బి. యం. రెడ్డి, గంటా చెంచయ్యరెడ్డి, గుడ్ల వెంకటరమణయ్యగార్లు సెలక్షన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

చెన్నపురి భవితవ్యమును సరిహద్దు నిర్ణాయక సంఘానికి వదలిపెట్టి రాష్ట్రంలోని ఆంధ్రుల హక్కులను రక్షించే ఏర్పాటుచేస్తూ తగవులేని 11 జిల్లాలతో వెంటనే రాష్ట్ర నిర్మాణము చెయ్యవలసిందిగా రాష్ట్రపతికి, ఇండియా ప్రధానికి, రాజ్యాంగ పరిషత్తధ్యక్షునికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

పంచాయితీ బిల్లు ప్రతిపాదనను ప్రశంసిస్తూ, ఈ బిల్లువల్ల కలిగే అధికారాలను, అజ్ఞానదశలో వున్న ప్రజలు దుర్వినియోగం చేయకుండా అందుగల మేళ్ళను మాత్రమే ప్రజలు పొందుటకు వీలుగా ప్రభుత్వంవారు కాంగ్రెసు సంఘాలను, స్థానికాధికారులను వినియోగించవలెననీ జిల్లాబోర్డులకు పంచాయితీలకు గల సంబంధములను స్పష్టంగా నిర్వచించవలెననీ వీలైనంతమంది అసిస్టెంటు, డిప్యూటీ పంచాయితీ ఆఫీసర్లను నియమించి పంచాయితీలను వారి పర్యవేక్షణక్రిందం నిర్వహింపబడేటట్టు చూడాలనీ కార్యనిర్వాహకోద్యోగిలేని పంచాయితులలో అధ్యక్షుడే తగినంతశ్రద్ధ, ఆసక్తి బాధ్యతతో పనిచేయుటకై గౌరవవేతనం ఏర్పాటు చెయ్యాలని చిన్న పంచాయితీలకు ప్రత్యక్ష పన్నులవల్ల అంతగా ఆదాయం రాదు. కనుక యిప్పటికంటె గ్రాంటులను ఎక్కువ చెయ్యాలనీ, చిన్న పంచాయితీలకు తగినంత ఆదాయం వచ్చువరకు ప్రభుత్వమే తగినంతగ గ్రాంటుయిస్తూ కనీసపు ప్రజాసౌకర్యం, రోడ్లు మొదలగు ఏర్పాట్లు చూడాలని సూచించారు.

తరుచు కరువు కాటకాలకు గురిఅయ్యే విశాఖ జిల్లాలో ధాన్య సేకరణను విరమింపజెయ్యవలసిందిగా కోరారు.

ప్రభుత్వోద్యోగుల నియామకంలో యోగ్యతగల బర్మా కాందిశీకులకు ప్రాధాన్య మివ్వాలనీ, కాందిశీకులలో ఇతరులకు పరిశ్రమలలోను, ఇతర విధాలా జీవనోపాధి కల్పించవలెనని సూచించారు

సత్తెనపల్లితాలూకాలో పంచాయితీబోర్డు అధ్యక్ష సభ్యుల మహాసభ

సత్తెనపల్లి, జూన్ 18—

సత్తెనపల్లి తాలూకాలోని 84 పంచాయితీబోర్డుల అధ్యక్షులు, సభ్యులతోసహా సమావేశమయారు. పంచాయితీబిల్లు మొదలగు విషయాలను చర్చించుటకు నిన్న మధ్యాహ్నం 2 గంటలకు డాక్టరు శ్రీ చతుర్వేదుల సీతారామశాస్త్రిగారి అధ్యక్షతక్రింద జరిగింది. ఈనెల 31 వ తేదీ సత్తెనపల్లిలో సభ జరుపుటకు ఆహ్వానసంఘము ఏర్పడినది. ఆహ్వానసంఘ అధ్యక్షులుగా స్థానిక పంచాయితీబోర్డు ప్రముఖులు, పంచాయితీబోర్డు ప్రెసిడెంటు శ్రీ అన్నం వెంకటనారాయణగారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీ దార్ల వెంకటేశ్వరరావుగారు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి. మహాసభను ప్రారంభించుటకుగాను మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారినిగాని, మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారినిగాని ఆహ్వానించుటకు తీర్మానించిరి. మహాసభకు ఏర్పాట్లు చేయుటకు పెద్దలతో సంప్రదించి ఆహ్వానించుటకు కార్యదర్శి శ్రీ దార్ల వెంకటేశ్వరరావుగారికి అధికార మివ్వడమైనది.

సరస్వతి కంద్రిగ దహనం

కాళహస్తి జూన్ 16—

కాళహస్తి సమీపంలోని సరస్వతి కంద్రిగ అనే గ్రామంలోని 96 యిండ్లకు 89 యిండ్లు పంచకావ్యప్రీతి అయినవట. సుమారు 50,000 రూపాయలు నష్టం యేర్పడినట్లు తెలియుచున్నది. ఒక గృహిణి వంట చేయునప్పుడు పొయ్యిలో నిప్పు పైకి ఎగసి వంటఇల్లుకు అంటుకొని పోయినదట. ఈ కప్పులు మండుకొని దగ్గర వున్న గడ్డి తగులుకోగా మంటలు గ్రామముపైకి ప్రాకిపోయెను. రెవిన్యూ అధికార్లు కూడా పోయి చూచివచ్చిరి.

ప్రెసిడెంట్ బెనిష్ ఆత్మకథపై నిషేధం

లండన్, జూన్ 20—

ప్రెసిడెంట్ బెనిష్ తన అనుభవాలను వ్రాస్తూ ప్రకటించిన గ్రంథం చెకోస్లోవాకియాలో నిషేధించబడినదని ప్రాగ్‌నుంచి వార్త వచ్చింది.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జూన్ 21, మంగళవారం

చంద్రనగర్

మందతప్పిన మేకపిల్ల తిరిగి మందలో కలిసింది; ఎడబాటు చెందిన బిడ్డ తిరిగి తల్లిఒడిని చేరింది; చంద్రనగర్ తిరిగి ఇండియాలో ఒక భాగమైంది.

"బ్రిటిష్" అనే విశేషణం ఇండియా పవిత్రనామాన్ని కలుషితం చేసినంతవరకు "ఫ్రెంచి ఇండియా" వెగటుదనాన్ని మనం సహించివుండవచ్చు, "పోర్చుగీస్ ఇండియా" కటికచేదును మనం దిగమ్రింగివుండవచ్చు. తల్లికే బానిస బ్రతుకు తప్పనప్పుడు బిడ్డల కష్టాలను ఆమె తీర్చలేదు గదా? వారి కన్నీటిని తుడిచి, అక్కున జేర్చుకోలేదు గదా?

కాని, ఇండియాకు "బ్రిటిష్" అనే విశేషణం విలుప్తమై పోయిన పిమ్మట, దానిలోని కొన్ని భాగాలకు "ఫ్రెంచి" "పోర్చుగీస్" అనే వికారపు తలకట్టులు మిగలడం దుస్సహం. అందువల్ల ఒక్క చంద్రనగర్ తిరిగి ఇండియా నడిగడ్డలో కలవడం చాలదు; "ఫ్రెంచి ఇండియా," "పోర్చుగీస్ ఇండియా" అనే పేర్లనే ఇండియా మ్యాప్‌నుంచి తుడిచి వెయ్యాలి.

చంద్రనగర్ విషయంలో జరిగినట్టు, ఇది సౌమ్యంగా జరిగితే సంతోషమే. కానిపక్షంలో అవసరమైన తీవ్రచర్యలకు మనం సంకోచించరాదు.

ఆకలి ఎక్కువకాగా, తెలివి తక్కువ కావడం ఇంపీరియలిస్టులలో ఒక పెద్దలోపం. కొంతవరకు పట్టువిడుపులు తెలిసిన బ్రిటిష్‌వారిలో సయితం ఈ లోపం కానవస్తుంది. ఇండియా, బర్మా, సింహళాలలో మరి నిలవలేమని తెలుసుకుని, వాటినుంచి తప్పుకొనికూడా, మలయాను పట్టుకుని వారు వ్రేలాడ్డంలేదా? హాంకాంగ్‌ను రక్షించుకు తీరగలమని బీరాలు పలకడంలేదా?

బ్రిటిష్‌వారి కున్నంతటి ఇంగితజ్ఞానమైనా ఫ్రెంచివారికి లేదు. ఫ్రెంచివారికంటె పోర్చుగీస్‌వారు మరింత అధ్వాన్నం. అందువల్ల తగవు పెట్టకుండావారు ఇండియానుంచి సర్దుకొనక పోవచ్చు.

ఫ్రెంచి విదేశ స్థావరాల మంత్రి వర్గంహారు చంద్రనగర్‌లో రెఫరెండం జరగడానికి కొంచెం ముందుగా ఒక ప్రకటన చేస్తూ, చంద్రనగర్ ఇండియాలో చేరిపోవడం తథ్యమైనా, దక్షిణాది ఫ్రెంచి స్థావరాలలోనివారు ఫ్రెంచి యూనియన్‌లోనే నిలవ గోరుతున్నారని పేర్కొన్నారు. ఇంతే కాదు. చంద్రనగర్‌నుంచి ఈ దక్షిణ భారత ఫ్రెంచి స్థావరాలు భౌగోళికంగా, ఆర్థికంగా, నైతికంగా భిన్నమైనవని కూడా పేర్కొన్నారు.

ఈ రెండు విషయాలు కూడా పూర్తిగా అసత్యమైనవే. పుదుచ్చేరి, మాహే, కారైక్కాల్, యానాం ప్రజలు ఇండియాలో చేరిపోవడానికి తహతహలాడుతున్నారు. చంద్రనగర్ పౌరులవలె వీరు కూడా స్వచ్ఛమైన భారతీయులే. వారుకూడా చంద్రనగర్ పౌరులవలె రేపు ఫ్రెంచివారికి "మరి దయచెయ్యండయ్యా!" అని తెగవేసి చెప్పగలరు. ఆ ప్రకారం దయచెయ్యడానికి ఫ్రెంచివారు సన్నద్ధపడకపోతే, ఆ మొండిపట్టుదల ఫలితాల బాధ్యత పూర్తిగా వారిదే కాగలదు.

కాలం మారిందని, పరిస్థితులు మారినవని ఫ్రెంచివారు కొంతవరకైనా గుర్తిస్తున్నారుగాని, పోర్చుగీస్‌వారు కేవలం పుట్టంధులవలె వర్తిస్తున్నారు. "బుడతకీచు"లని ఒకనాడు తెలుగువారు వారికి పెట్టిన పేరు తగినట్టుగానే వ్యవహరిస్తున్నారని చెప్పవచ్చు. అటుసూర్యుడు ఇటు పొడిచినా, వారు గోవా ప్రాంతంనుంచి కదలరట. ఆ హరిబ్రహ్మాదులే ఎత్తి వచ్చినా, దాన్ని తమ బలవర్గాలతో సంరక్షించుకోగలరట. ఇట్టివారితో వీరికి తగినట్టుగానే మెలగి, వీరి పస ఏ పాటిదో తెలుసుకొనడానికి మన మిక తీర్మానించుకొనక తప్పదు.

ఫ్రెంచివారికేమి, పోర్చుగీస్ వారికేమి చంద్రనగర్ రెఫరెండం ఫలితం ఒక హెచ్చరిక. దీన్ని పెడచెవిని పెట్టడం వారికే కీడు. స్వతంత్ర భారతవర్షం తన గడ్డపై విజాతీయ పతాకాలను మరి ఎగర నివ్వడం కలలోని వార్త.

భారతదేశానికి ఏక సంస్కృతి

కొత్తగా వికసింప జెయ్యాలని శ్రీ టాండన్ అభ్యర్థన

ఢిల్లీ, జూన్ 19—

యు. పి. లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ పురుషోత్తమదాస్ టాండన్, నేడు ఢిల్లీ రాజకీయ మహాసభలో ప్రసంగిస్తూ, భారతదేశానికి ఏక సంస్కృతిని కొత్తగా వికసింపజెయ్యాలని అభ్యర్థించారు.

రెండుజాతుల సిద్ధాంతం, రెండు సంస్కృతుల సిద్ధాంతం దేశానికి చేటు తెచ్చినవనీ, అందువల్ల వాటికి పూర్తిగా స్వస్తి చెప్పాలనీ చెబుతూ శ్రీ టాండన్ ఇంకా కింది విషయాలకు తెలిపారు.

"సాంఘిక విషయాలను గురించిగానీ, సాంస్కృతికాంశములను చెప్పేటప్పుడుగాని ప్రతివారు ఏదో ప్రమాణ వాక్యాలను వుల్లేఖించడం నేడు పరిపాటి అయిపోయింది కాని, ఇది చాలాతప్పు. మతంపేరట జరుగుతున్న విరక్తికమైన ఆచారాలకు స్వస్తిచెప్పాలి. ఈ సూత్రం అన్ని మతాలకు వర్తిస్తుంది."

కాంగ్రెసువాదులు సేవాధర్మాన్ని విస్మరించకూడదని హితవుచెబుతూ, ప్రభుత్వాన్ని నిర్వహించడమే కాక, ప్రజలను సంఘటితులనుచేసే బాధ్యతనుకూడా కాంగ్రెస్ వహించవలసి వుంటుందని ఆయన అన్నాడు.

గోడ్సే అప్పీలుపై తీర్పు నేడే

సిమ్లా, జూన్ 20—

గాంధీజీ హత్యాభియోగంలో ముద్దాయిలైన నాథూరామ్ గోడ్సే ప్రభృతుల అప్పీళ్ళపై రేపు మధ్యాహ్నం తీర్పు యివ్వబడుతుంది.

ఈ తీర్పు నేడే ప్రకటించబడగలదని ఆదిలో తెలియజేశారు.

గాంధీజీ హత్యాభియోగంపై ఢిల్లీ, లాల్ ఖిల్లాలో జరిగిన విచారణ సందర్భంలో బిర్లా భవనంలో 1948, జనవరి 30 వ తేదీని గాంధీజీని హత్యగావించిన నేరానికి నాథూరామ్ గోడ్సేకు, నారాయణ ఆప్టేకు మరణదండన విధిస్తూ గత ఫిబ్రవరి 10 వ తేదీని స్పెషల్‌జడ్జి ఆత్మచరణ్ తీర్పుచెప్పినమీదట ఈ అప్పీలు చేయబడింది.

ఈ అభియోగంలోనే మరొక అయిదుగురు ముద్దాయిలకు—విష్ణు ఆర్. కార్కరే, మదన్‌లాల్ కె. పహ్వా, శంకర కిష్టయ్య, గోపాల్ గోడ్సే, దత్తాత్రేయ ఎస్. పర్చూరేలకు—యావజ్జీవ కారాగార శిక్ష విధించబడింది అయితే, శంకర కిష్టయ్య విషయంలో మాత్రం అతనికి ఏడేళ్ల కఠినశిక్షకు తగ్గించబడాలని సిఫార్సు చేయబడింది.

లాల్ ఖిల్లాలో విచారణకు నిలిచిన తొమ్మిదిమంది ముద్దాయిలుగాక మరొక ముగ్గురు ముద్దాయిలు—గంగాధర్ ఎస్. దండ్వటే, గంగాధర యాదవ్, సూర్యదేవ శర్మలు—నేటికికూడా పట్టుబడకుండా ఇంకా పరారీలోనే వున్నారు.

రాష్ట్రాలలో అధికాహారోత్పత్తి సమస్య

బొంబాయిలో ఆహారశాఖ కార్యదర్శులు సమావేశంలో చర్చించగలరట

న్యూఢిల్లీ, జూన్ 18—

వ్యవసాయశాఖ కార్యదర్శుల సమావేశం బొంబాయిలో జూన్ 30 వ తేదీని ప్రారంభం కానున్నది.

ఈసమావేశంలో, 1949-50 సంవత్సరంలో ప్రతి రాష్ట్రంలో పండించవలసిన టార్గెట్ రాది, పంటల మొత్తాన్ని నిర్ణయించడాన్ని గురించి చర్చలు జరుగగలవని తెలుస్తున్నది.

రాష్ట్రాలలో ఇతోధికంగా పంటలు పండించడాన్ని గురించి, ఎక్కువ ప్రాంతాన్ని సాగులోకి తీసుకురావడాన్నిగురించి ఇందుకు సంబంధించిన ఇతర సమస్యలను గురించి చర్చ జరుగగలదని తెలుస్తున్నది.

1950 సంవత్సరానికి ఆహారధాన్యాల పంపకానికి సంబంధించినంతవరకు కేంద్ర ప్రభుత్వం అనుసరించవలసిన ప్రణాళికను తయారుచేయడం కోసం జూలైలో జరుగనున్న ఆహారమంత్రుల సమావేశానికి కావలసిన సమాచారాన్ని సేకరించడంకోసమె ఈ సమావేశం ముఖ్యంగా జరుగుతున్నది.

అసెంబ్లీ సభ్యుల పట్ల మంత్రులు పాటించవలసిన మర్యాద

మిస్టర్ హమీద్‌ఖాన్ సూచనపై స్పీకర్ నిర్ణయం

మద్రాసు, జూన్ 20—

"అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఎవరైనా అనుబంధ ప్రశ్నలు అడిగితే జవాబు చెప్పకుండా మంత్రులు మౌనంగా కూర్చోవచ్చునా? అందువల్ల సభవారిపట్ల అగౌరవించినట్లుకాదా?" అని మిస్టర్ అమీద్‌ఖాన్ నేటి సమావేశంలో "ముందు జాగ్రత్త"కోసం అధ్యక్షుని అభిప్రాయాన్ని తెలియపంచవలసిందని కోరాడు.

నేటి ఉదయం అసెంబ్లీ సమావేశమైనప్పుడు రాజకీయ బాధితులకు భూముల మంజూరును గురించి ఒకరు ఒక అనుబంధ ప్రశ్న అడిగారు దానికి రెవిన్యూమంత్రి సీతారామరెడ్డిగారు ఏమీ జవాబు చెప్పకుండా కూర్చున్నారు.

బహుశా ఈ సంగతే మనస్సులో పెట్టుకొని మిస్టర్ హమీద్‌ఖాన్ పూర్వోక్తమైన ప్రశ్న వేసి అధ్యక్షుని రూలింగ్‌ను కోరివుండవచ్చు. మిస్టర్ హమీద్‌ఖాన్ ఇలాఅన్నాడు.

"కొన్ని అనుబంధ ప్రశ్నలకు సంబంధించినంతవరకు మంత్రులు జవాబు చెప్పకుండా అనేకసార్లు మౌనంగా కూర్చోవడం పరిపాటి అయిపోయింది. ఇదివరకు చెప్పిన జవాబునుమించి అదనంగా చెప్పేదేమీ లేకపోతే అందుకు సంబంధించిన మంత్రులు లేచినిలబడి ఇకచెప్పవలసిందేమీలేదని చెప్పడం సముచితం. అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పకుండా మౌనంగా ఊరుకోవడం, నా దృష్టిలో సభ్యులను అవమానించడమేకాని అన్యంకాదు."

స్పీకర్: "కేవలం మాట్లాడక ఊరుకోవడం కంటె మంత్రులు తాము కూర్చున్నచోటు నుంచి లేచి ఇంతకుముందు చెప్పినదానికన్న అదనంగా చెప్పవలసింది ఏమీలేదని చెప్పడం మంచిది. అసలు ఏమీ చెప్పకుండా ఊరికే కూర్చోవడం కన్న ఇలాంటి సాంప్రదాయాన్ని అనుసరించినట్టయితే మరింత మర్యాదగా వుండగలదు."

సభా నాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు: "అయితే. అనేక అనుబంధ ప్రశ్నలకు అప్పటికే చాలా సమాధానాలు చెప్పానని, అవసరమైన వాటన్నింటికి ఇదివరకే జవాబు ఇచ్చానని తను భావించినపక్షంలో ఏదోఒక ప్రశ్నకు జవాబు చెప్పకుండా, ఒక మంత్రి తన చోటులో తాను ఊరికే కూర్చునేందుకు లేదా?"

స్పీకర్: "ఏ మంత్రి అయినా లేచి ఇక తాను చెప్పేదేమీ లేదని చెప్పడం మరింత మర్యాదగా వుంటుంది.

శ్రీ గోపాలరెడ్డి: "అసలు ప్రశ్నకూ అనుబంధ ప్రశ్నకూ ఏమీ సంబంధం లేనప్పుడు ఏ మంత్రి అయినా సమాధానం చెప్పకుండా ఊరుకోకూడదా?"

అంతట స్పీకర్ తన సలహాను పునరుద్ఘాటించారు.

శ్రీ సీతారామరెడ్డిగారు: "కావాలంటే స్పీకర్ మేయో పార్లమెంటరీ సాంప్రదాయాలు పుస్తకం తిరగవేసి, ఇప్పుడు అనుసరిస్తున్న పద్ధతి సభ్య సంప్రదాయం అవునో కాదో తేల్చుకోవచ్చు."

శ్రీ గోపాలరెడ్డిగారు: "కామన్స్‌సభలో కూడా ఈ సంప్రదాయం వున్నది."

స్పీకర్: "అందుకు నాకు అభ్యంతరమేమీ లేదు....కాని ఇలా కూర్చోవడం, సభ్యులపట్ల అమర్యాద చూపడమేనని మిస్టర్ హమీద్‌ఖాన్ భావిస్తున్నాడు. అందువల్ల ప్రతి మంత్రి లేచి, చెప్పడం........

శ్రీ గోపాలరెడ్డిగారు: "ఒకవేళ ఒక ప్రశ్నకు నేను జవాబు చెప్పదలచుకోలేదనుకోండి. అప్పుడు నేనులేచి ఎందుకుచెప్పాలి?" డాక్టర్ సుబ్బరాయన్ "నేను కామన్స్‌సభకు అనేకసార్లు వెళ్ళాను. ఇప్పుడు మంత్రులు ట్రెజరీ బెంచీమీద కూర్చోవడానికి మిస్టర్ హమీద్‌ఖాన్ అభ్యంతర పెడుతున్నాడు కాని అక్కడ మంత్రులందరికీ ఇది పరిపాటే. ఒక మంత్రి అలా కూర్చున్నాడంటే దానికి అర్థము తాను అదనంగా చెప్పవలసింది ఏమీలేదని మాత్రమే. కాని, మంత్రులు అస్తమానం లేచినిలబడడంతో విసుగెత్తిపోయి వుండవచ్చు. అలాంటప్పుడు నిలబడనవసరంలేదని జవాబుచెప్ప నవసరంలేదని ఆయన అనుకోవచ్చు. సభ్యులకు ఉపకరించగలిగినది అదనంగా చెప్పవలసింది ఏమీలేనప్పుడు మంత్రులు మాట్లాడకుండా కూర్చోవడం సర్వసామాన్యం.

స్పీకర్: "ఏమైనా మంత్రులు లేచినిలబడి తాము అదనంగా చెప్పవలసింది ఏమీలేదని చెప్పడం మరింత మర్యాదగా వుండగలదు."

మద్రాసు అసెంబ్లీలో బహుభాషల కలగాపులగం!

మద్రాసు, జూన్ 20—

మద్రాసు అసెంబ్లీ నేటి సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులందరూ ఏయే భాషలలో మాట్లాడగలరో చక్కగా తెలిసింది.

ప్రశ్నోత్తరాల సమయంలో తెలుగు, తమిళం, హిందూస్థానీ, ఇంగ్లీషు అన్నిభాషల ప్రస్తావన వచ్చింది.

శ్రీ యన్. గోవిందస్వామి నాయుడు నేటి సమావేశంలో అనేక ప్రశ్నలు అడగవలసి వున్నది, ఆయన అడిగిన ఒక ప్రశ్నకు రెవిన్యూ మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు మామూలుగా ఇంగ్లీషులో జవాబుచెప్పారు. అంతట నాయుడుగారు లేచి మంత్రి సీతారామరెడ్డిగారు చెప్పినజవాబు తనకేమీ అర్థంకాలేదన్నారు. అప్పుడు మంత్రి భక్తవత్సలంగారు సీతారామరెడ్డిగారి జవాబును నాయుడుగారికి తెలియడంకోసం తమిళంలోనికి అనువదించారు

ఆ తరువాత శ్రీ కాశేశ్వరరావుగారు లేచి ఛలోక్తిగా తెలుగులో ఒక అనుబంధప్రశ్నను అడిగారు.

ఈ అడగడాన్ని ఛలోక్తిగా భావించడం చేతనే కాబోలు. ఆసమయంతో శ్రీ కాశేశ్వరరావుగారు నవ్వుతున్నారు. కాని స్పీకర్‌మాత్రం వెంటనే ఆప్రశ్నను ఇంగ్లీషులో అడగవలసిందని శ్రీ కాశేశ్వర రావుగారిని కోరారు. అంతట కాశేశ్వరరావుగారు ఇంగ్లీషులో ప్రశ్నించారు.

మరికొంచెంసేపు అయినతరువాత, ఇందాకటి సంగతి జ్ఞాపకంవచ్చి, అనువాదంకోసం మంత్రి భక్తవత్సలాన్ని బాధపెట్టడం ఎందుకనుకున్నారో యేమో శ్రీ సీతారామరెడ్డిగారు, శ్రీ గోవిందస్వామినాయుడు అడిగిన ఒకానొక ప్రశ్నకు తమిళంలో జవాబు చెప్పారు.

అంతట మిస్టర్ యం. కొఠారీ వెంటనే లేచి నిలబడి, ఇప్పుడు మంత్రి చెప్పినది తనకు అర్థం కాలేదు. కనుక ఇంగ్లీషులో కాని, హిందూస్థానీలో కాని చెప్పవలసిందని కోరారు. అంతట శ్రీ సీతారామరెడ్డిగారు ఇంగ్లీషులో జవాబు చెప్పారు. ఈ బహుభాషల సమస్య మరింత క్లిష్టంకాక మునుపే ప్రశ్నోత్తరాల సమయం ముగిసింది.

ఉరవకొండ సోషలిస్టు పార్టీ సమావేశం

ఉరవకొండ, జూన్ 19—

మొన్నరాత్రి 8 గంటలకు ఉరవకొండ పట్టణ సోషలిస్టుపార్టీ కార్యవర్గసభ్యులు, సానుభూతిపరులు జిల్లా సోషలిస్టుపార్టీ కార్యాలయంలో సంయుక్త సమావేశం జరిపారు. సభకు శ్రీ బండారు నారాయణప్పగారు అధ్యక్షత వహించారు. ప్రస్తుత దేశపరిస్థితులలో సోషలిస్టుల కర్తవ్యాన్ని గురించి, జిల్లా సోషలిస్టుపార్టీ [illegible] బుక్కిట్ల బసప్పగారు ఉపన్యసించారు. పట్టణ సోషలిస్టుపార్టీ కార్యదర్శి బంకా చిన్నరామన్నగారు, మరి పెక్కుమంది ప్రముఖులు ఉపన్యసించారు. శ్రీ రామమనోహర లోహియాను విడుదలచేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ, జిల్లాబోర్డు ఎన్నికలలో సోషలిస్టు అభ్యర్థులకే ఓటుచేయండని ప్రజలను కోరుతూ, భాషారాష్ట్ర నిర్మాణావశ్యకత, హరిజనుల సాంఘిక, ఆర్థిక స్థితిగతులు మున్నగు విషయాలను గురించి మొత్తం 13 తీర్మానములను సభవారు ఆమోదించారు. అధ్యక్షుని వందనాలతో సభ ముగిసింది.

తిరుమల తిరుపతి దేవస్థానం విద్యుచ్ఛక్తి శాఖ

మన (విలేఖరి)

తిరుపతి, జూన్ 19—

మద్రాసు ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంగారు శ్రీ. టి. కె. టి. యస్. ఆర్. తాతాచారి (ఎం. ఎల్. ఎ) గారితో కలిసి నిన్నసాయంత్రం మద్రాస్‌నుంచి తిరుపతికి వచ్చారు. తిరుపతి మునిసిపల్ చైర్మన్ శ్రీ సి. యస్. రామయ్యగారు, తిరుమల తిరుపతి దేవస్థానం పేష్కార్ శ్రీ సి. అన్నారావుగారు, మరికొందరు ఉద్యోగులు మంత్రికి స్వాగతమిచ్చారు.

వారు తిరుపతి దేవస్థానం క్రొత్తసత్రంలో కొంతసేపు విశ్రాంతి తీసుకొని తిరుమలకు వెంటనే ప్రయాణమైనారు

తిరుమల తిరుపతి దేవస్థానం విద్యుచ్ఛక్తి శాఖను ప్రభుత్వంవారు తమ షరతులకు దేవస్థానంవారు ఒప్పుకొన్నయెడల వశపరచుకోడానికి ఆలోచిస్తున్నారని మంత్రి పేష్కార్లతో అన్నారు.

వెలివోలు సంఘటన: 90 మందిపై చార్జిషీటు

(మన విలేఖరి)

బందరు, జూన్ 18—

వెలివోలు సంఘటనకు సంబంధించిన కేసు సందర్భంలో స్పెషల్ డ్యూటీలో పని చేస్తున్న పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ నిన్న ఇక్కడ స్పెషల్ ఫస్టుక్లాసు మెజిస్ట్రేటు కోర్టులో సదరు కేసు తాలూకు చార్జిషీటు దాఖలు చేశారు. ముద్దాయిలు 90 మంది వారిలో ఇంకా దాదాపు 25 మంది దొరకలేదట పెట్టిన చార్జీలు ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్లు 120 బి, 302, 307, 324, 326, 460, 148.

శానిటరి ఇన్‌స్పెక్టర్‌పై అత్యాచారం

(మన విలేఖరి)

బందరు, 18—

బందరు మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. హెచ్. చంద్రశేఖరరావుగారు 8 వ సర్కిల్‌లోని తమ కార్యాలయములో నిన్న సాయంకాలం మరుపనిలో వుండగా కన్సర్వెన్సీ శాఖకు చెందిన కొందరు ఆయనపై దౌర్జన్యంగా ప్రవర్తించారు. ఆయన ఆసుపత్రిలో చేర్చబడ్డారు. మునిసిపల్ కమిషనర్, హెల్త్ ఆఫీసర్ దర్యాప్తు చేస్తున్నారు.

రాయదుర్గంలో హరిజన బాలురకు వసతిగృహం

రాయదుర్గం, జూన్ 18—

రాయదుర్గంలో నెలకొల్పబడ్డ హరిజనబాలుర వసతిగృహానికి 1949-50 సంవత్సరంలో అదనంగా 20 మంది విద్యార్థులకువసతి ఏర్పాటుచేయబడుతుంది. కాన దరఖాస్తు పెట్టుకొను విద్యార్థులు నాలుగవ తరగతికి తక్కువ కాకుండ చదువుకొ, వుండాలి. దరఖాస్తులు జూన్ 30 వ తేదీలోగా దిగువ చిరునామాకు పంపవచ్చునట. ఏ. తిప్పయ్య కార్యదర్శి హరిజనబాలుర హాస్టల్, రాయదుర్గం.

ఆర్ట్సు కాలేజీగా బందరు జాతీయ కళాశాల పరివర్తన

ప్రారంభోత్సవ సందర్భంలో ప్రముఖుల ప్రసంగాలు

బందరు, జూన్ 18—

స్వర్గీయులు శ్రీ కోపల్లె హనుమంతరావుగారిచే 1907 వ సంవత్సరంలో సంస్థాపితమై ఆంధ్ర యువకులకు జాతీయ విద్యలలోను, కళలలోను శిక్షణ గరపుతూ, మహోత్తమ విద్యాసంస్థగా వర్ధిల్లిన ఆంధ్ర జాతీయ కళాశాల, ఈ సంవత్సరం ఆర్ట్సుకాలేజీగా పరివర్తనం చెంది, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అఫిలియేటు అయిందన్న విషయం ఈ పరకే ప్రకటితమయింది. ఈ సందర్భంలో నెలకొల్పబడిన నూతన తరగతులకు, కళాశాల ఆవరణలో నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం జరిగింది.

బందరు పౌరవృద్ధులైన రావుసాహెబ్ తోట పేరయ్యనాయుడుగారు ఈ సభకు అధ్యక్షత వహిస్తూ ఇలాఅన్నారు:

"ఈ సంస్థ ఎలా పుట్టిందో, ఎలా వర్ధిల్లిందో, దాని ఆదర్శాలేట్టివో మీ కందరకు తెలుసు. మన యువకులకు జాతీయ విద్యను గరపాలనే ఆసక్తితో స్వర్గీయుడయిన మిత్రుడు శ్రీ కోపల్లె హనుమంతరావుగారు ఈ కళాశాలను సంస్థాపించారు కళలు, చేతిపనులు, యంత్రశిక్షణ, వ్యవసాయం, ప్రకృతి శాస్త్రం మున్నగు విషయాలలో ఈ కళాశాలా విద్యార్థులకు శిక్షణ మివ్వబడేది.

"జాతీయ విద్యావికాసానికి విశేషంగా తోడ్పడిన ఈసంస్థ, హనుమంతరావుగారి అకాలమరణంతో కొంత దెబ్బతిన్నది. నాటి నుంచి డాక్టర్ పట్టాభి సీతారామయ్యపంతులుగారు ఈ సంస్థ విషయంలో శ్రద్ధవహించి, దానికి చెందిన ధనాదికమును భద్రపరచి సంస్థ మూలపడిపోకుండా కాపాడారు.

"ఈ కళాశాలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అఫిలియేటుచెయ్యాలని తుదకు నిర్ణయం జరిగింది ఈ సందర్భంలో తెలిగేటు కార్యదర్శి శ్రీ ఎస్. టి. జి. వరదాచారిగారు చేసిన సేవ ప్రశంసనీయం. ఈ తరుణంలోనే, "హనుమ నిలయం" అనే పేరుతో ఒక నూతన మందిరాన్ని నిర్మించడానికి ఆయన 5000 రూపాయలు విరాళమివ్వడంకూడా అభినందనీయ విషయం.

"ఈ క్రొత్త కాలేజీ సాంకేతిక శిక్షణకు అధిక ప్రాముఖ్యమిచ్చి విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి దోహదమిస్తూ, అభ్యుదయం పొందగలదని ఆశిస్తున్నాను."

అనంతరం తెలిగేటు కార్యదర్శి శ్రీ ఎస్. టి. జి వరదాచారిగారు కళాశాల చరిత్రను సమీక్షిస్తూ నివేదికను అందజేశారు.

అనంతరం ఆయన ప్రసంగిస్తూ, గడచిన ఫిబ్రవరి 2 వ తేదీని శ్రీ హనుమంతరావుగారి సమాధివద్ద రామందరం సమావేశమైనప్పుడు శ్రీ కోట సుబ్బారావుగారిచే వర్ణించబడిన హనుమంతరావుగారి జీవిత చరిత్ర తమకు మర్మచ్ఛేదకమై తామానాడే ఏదో విధముగా కళాశాలను పునరుజ్జీవన పరచ ప్రతిన పూనితిమనీ సాక్షాత్తు హనుమంతరావుగారే తమ్మావేశించినట్లయి, నెల రోజులు తిరుగకముందే కార్యసాఫల్యం కలిగిందనీ, విద్యావంతులు, బద్ధప్రతిష్ఠులు అయిన ఉపాధ్యాయుల సహాయముతో కళాశాల అభివృద్ధి చెందగలదని విశ్వసిస్తున్నామనీ తెలియజేశారు.

నూతన స్వరూపం శ్రేయస్కరమే

శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"1910 వ సంవత్సరంలో పూజ్యులు శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారీ కళాశాలకు ప్రారంభోత్సవం జరిపారు. నాటినుండి నేటివరకూ కలిగిన పరిణామాలను సమీక్షచేసి చూచుకుంటే ఎన్ని అంతరాలు గడిచాయా అనిపిస్తుంది. 1922 లో శ్రీ హనుమంతరావుగారు స్వర్గస్థులైన తరువాత నేటివరకూ చెప్పదగినవనేమీ ఇక్కడ జరుగనట్లు సూచించబడింది, అది సరికాదు ఆయన జీవితకాలంలో నెరవేరని గాఢ వాంఛను, డాక్టర్ పట్టాభి, ముట్నూరి కృష్ణారావుగార్లు నెరవేర్చారు. అది భారతీయ చిత్రకళాశిక్షణ. సుప్రసిద్ధ వంగ చిత్రకారులు శ్రీ ప్రమోదకుమార చటోపాధ్యాయ చిత్రకళాధ్యాపకులుగా నాల్గు సంవత్సరాలు పనిచేశారు. వారు స్వదేశానికి తిరిగి వెళ్ళిన తర్వాత, వారి స్థానమున శ్రీ రమేంద్రనాథ్ చక్రవర్తి అలంకరించారు. ఈ కాలముననే ఆంధ్రదేశమునకు కీర్తి తెచ్చిన ఆంధ్రచిత్రకారులు కౌతాసోదరులు రామమోహన్, ఆనందమోహనులు, అడవి బాపిరాజు, గుఱ్ఱం మల్లయ్య గార్లు వర్ధిల్లారు. ఆరోజులలోనే రాజకీయ విజ్ఞానం మున్నగు అన్ని విషయములూ దేశభాషలోనే గరపాము. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి వంటి రాజకీయ వేత్తలు ఇక్కడనే విద్య దిద్దుకున్నారు. మెరుగులు దిద్దటానికి శాంతినికేతనం వగైరా ఉన్నత సంస్థలకు వెళ్ళారు. శ్రీ కౌతా శ్రీరామశాస్త్రిగారి శారదలో ఇక్కడి విద్యార్థులు లిఖించిన చిత్రాలు, వ్యాసాలు ప్రచురితమైనాయి. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి ప్రథమగ్రంథాలు నర్తనశాల- అంతరాత్మ మున్నగునవి ఇక్కడనే వ్రాయబడ్డవి. దరిమిలా శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి సౌందరనందము ఇక్కడనే రచింపబడ్డది, దానికి మూలము ఇక్కడ భద్రపరచబడిన అమరావతీ శిల్పమే. కళాశాలవదిలి వెళ్ళినప్పుడు అంధకార మయమయిందనా జీవితం. ఈ బాధ పోగొట్టుకోడానికి, జీవితాన్ని అర్థవంతం చేసుకోడానికి "త్రివేణి" పత్రిక స్థాపించాను. 1938 లో తిరిగి ఒక ఏడాది ఇక్కడ గడిపాను—ఈ మధ్య యిక్కడకువచ్చి యీ కళాశాల స్థితిగూర్చి విలపించాను. కాని అచిరకాలంలో ఆ చింతను నా మిత్రుడు వరదాచారిని వారించాడు ప్రస్తుత పంథాకాలం మార్పుకు అనుగుణంగానే వున్నది కాని హనుమంతరావుగారికి అత్యంత ప్రియతమమైన తివాచీనేత-శిల్పలేఖనములకుకూడా స్థానముండునని ఆశిస్తున్నాను."

నరసన్నపేట తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఈ నెల 22 వ తేదీని జరుగుతుంది.

మద్రాస్ అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

మద్రాసు, జూన్ 20—

నేటి మద్రాసు అసెంబ్లీ సమావేశంలోని ప్రశ్నోత్తరాలను సంగ్రహంగా ఈ కింద ప్రచురిస్తున్నాము:—

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

శ్రీ సీతారామరెడ్డిగారు: "రాజకీయ బాధితులకు భూములు మంజూరు చేయడంలో విలంబన జరగడానికి అనేక కారణాలున్నాయి. రాజకీయ బాధితులకు ప్రభుత్వం మంజూరు చేయదలచిన భూములలో అనేక రకాలున్నాయి. (1) ప్రభుత్వం మంజూరు చెయ్యడానికి సంసిద్ధంగావున్న భూముల కోసంవారు దరఖాస్తు పెట్టకపోవడం, లేక ఇతరుల స్వాధీనంలోవున్న భూములకోసం దరఖాస్తు చెయ్యడం. (2) వారివారి శీల. పరిమితుల వగైరాలకు సంబంధించిన వివరాలను ఇతర సర్టిఫికేట్లను పంపడంలో కాంగ్రెస్‌సు సంఘాల ఆలస్యం చెయ్యడమూ ప్రధాన కారణాలు. కేవలం ఆయా ఉద్యమాలలో జైళ్ళకు వెళ్ళినవారు మాత్రమే రాజకీయ బాధితులు కారు. ఇతర తరగతులవారుకూడా వున్నారు. అయితే సహాయ నిరాకరణోద్యమం రోజులలో తమ పదవులకు రాజీనామా ఇచ్చిన ప్రభుత్వోద్యోగులు కేవలం ఆకారణంచేతనే "రాజకీయఖైదీ"గా పరిగణింపబడరు.

దేశంలో రాజకీయ బాధితులు ఎందరున్నారో ఎంతెంత భూమి మంజూరు చేయడానికి సిద్ధంగా వున్నారో ఒక జాబితా ప్రకటించడంవల్ల లాభం లేదు. ప్రతి జిల్లాలోను ఈ కార్యకలాపం చాలవరకు పూర్తికావచ్చినదనే నా విశ్వాసం. అందుచేత ఇంక అట్టే విలంబన జరగబోదనే నా నమ్మకం.

ధాన్య సేకరణ

మిస్టర్ రోషే విక్టోరియా: "కేవలం పేదవారి దగ్గరనుంచి కూడా ధాన్యాన్ని సేకరించమని కలెక్టర్లకు ఎన్నడూ ఉత్తరువులు జారీ చేయలేదు. కేవలం రైతుల దగ్గరవున్న అదనపు ధాన్యం మాత్రమే సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది.

రేషన్‌షాపులలో బియ్యం నిలవలు

మిస్టర్ రోషే విక్టోరియా, "ఒక వారానికి కావలసినంత బియ్యానికి మాత్రమే ఏకకాలంలో ఇండెంటు చెయ్యాలని ప్రభుత్వం రేషన్ దుకాణదారులను ఆదేశించింది. అయితే చిల్లర దుకాణదారులు ఇచ్చే మొదటి ఇండెంటు రెండువారాలకు సరిపోయేటంతగా వుండవచ్చు. కాని, ఇందులో ఒకవారం బియ్యం నిలవ వుంచుకోవాలి. రేషన్ కార్డులు కలవారికి రెండువారాలకు సరిపడు బియ్యం ఒకేసారి అమ్మడానికి ప్రభుత్వం [illegible] మతించలేదు. ప్రస్తుత నియమావళిని అనుసరించి రేషన్ కార్డులు కలవారందరికి ఒక్కవారం బియ్యం మాత్రమే ఏకకాలంలో సరఫరా చేయబడగలవు. ఈ పద్ధతి రేషన్ దుకాణదారులకు, రేషన్ కార్డులుకలవారికికూడా ఉపకరించ గలదని ప్రభుత్వం భావించింది. కనుక రేషనింగ్ ప్రవేశపెట్టిన నాటినుంచి అనుసరించబడుతున్నది.

కృష్ణా, గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలు

వాయిదాపడవని మద్రాసు ప్రధాని వివరణ

మద్రాసు, జూన్ 19—

కృష్ణా. గుంటూరు జిల్లాబోర్డుల ఎన్నికలు ఎట్టి పరిస్థితులలోను వాయిదా వెయ్యబడవని మద్రాసు ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజాగారు నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

కృష్ణా. గుంటూరుజిల్లా బోర్డుల ఎన్నికల గురించి వార్తలు పరస్పర విరుద్ధంగా ప్రకటింపబడ్డందేత ఆ విషయమై స్పష్టంగా తెలియజెయ్యవలసిందని కోరగా ప్రధాని ఆ విధంగా తెలియజేశారు.

"ప్రొద్దుటూరు ఎలెక్ట్రిక్ కంపెనీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి"

పురప్రముఖుల అభ్యర్థన

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, జూన్ 16—

నిన్న సాయంకాలం ప్రొద్దుటూరు ఆయిల్ అండ్ రిఫైనరీస్ లిమిటెడ్ కంపెనీ భవనంలో శ్రీ జూటూరు వేమయ్యగారి అధ్యక్షతను స్థానిక పౌరులు సమావేశమైనారు. ప్రస్తుతం మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన కొత్త అమ్మకం పన్నును గురించి పన్నుల హెచ్చింపును గురించి చర్చించారు.

శ్రీయుతులు నగళా సుబ్రాయుడు, కల్లం పుల్లన్నగుప్త డి. మోహన్ కుమార్‌గార్లు ప్రసంగిస్తూ క్రొత్త పన్నులవల్ల వ్యాపారస్థులు రైతులు మరింత క్రుంగిపోగలరన్నారు.

ప్రభుత్వము తలపెట్టిన క్రొత్త పన్నులను విరమించవలెననీ కడప, అనంతపురం జిల్లాలు మొదలగు ప్రదేశములందు ప్రభుత్వమువారు విద్యుచ్ఛక్తి సరఫరాను వశపరచుకొన్నట్లు స్థానిక ప్రొద్దుటూరు పవర్ అండ్ లైట్ కంపెనీ మేనేజిమెంటును స్వాధీనపరచుకొని ప్రజలకు, వ్యవసాయానికి పరిశ్రమలకును విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలెననీ స్థానిక మునిసిపల్ ఉద్యోగులు వాటర్‌వర్క్సులోని ఇంజన్లను త్వరితంగా [illegible] చేయించి ప్రజలకు మంచి నీరును సరఫరా చేయునట్లు ప్రభుత్వమువారు తగు చర్య తీసుకొనవలెనని కోరుతూ తీర్మానాలు చేశారు.

"వెనుకబడిన దేశాల సమస్యలకు ప్రాముఖ్యమివ్వాలి"

అంతర్జాతీయ కార్మిక మహాసభలో మిస్టర్ ఎమ్. ఎ. మాస్టర్ అభ్యర్థన

జెనీవా, జూన్ 18—

అంతర్జాతీయ కార్మిక మహాసభ ఇండియన్ యజమానుల ప్రతినిధి మిస్టర్ ఎమ్. ఎ. మాస్టర్ నేడు ప్రసంగిస్తూ, వెనుకబడివున్న దేశాల సమస్యలకే ముందు ప్రాధాన్య మివ్వాలని వక్కాణించారు.

యూరప్, అమెరికాలకేకాక, తదితర ప్రాంతాల విషయంలో అంతర్జాతీయ కార్మిక మహాసభ ఎక్కువ శ్రద్ధచూపాలని నొక్కి వక్కాణించారు. ఆయన ఇంకా కింది విషయాలను తెలిపారు.

"పారిశ్రామికాభివృద్ధిని సాధించిన దేశాల నిర్వాహకులు మిక సూత్రాలపై ఆర్థిక సౌభాగ్యం పెంపొందించడో నిశితంగా పరిశీలించాలని, భవిష్యత్తులో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం యేర్పడకుండా రాజనీతిజ్ఞులు ఇక జాగరూకతతో మెలగాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ డైరెక్టర్ జనరల్ తన వార్షిక నివేదికలో హెచ్చరించారు. ఇది చూచి నేను హర్షించాను. సాధ్యమైనంత త్వరలో మన ఆశయాలను నెరవేర్చుకోవాలని మనం ఎంత సముత్సాహంగా వున్నప్పటికీ, వాస్తవిక విషయాలను కూడా మనం గమనించవలసి వుంటుంది.

"యుద్ధానంతరం ప్రపంచమంతటా ప్రధానమైన ఆర్థిక పరిణామాలు కలిగినవి. ఆసియా—ముఖ్యంగా ఆగ్నేయాసియా—నేడు పొందిన ప్రాముఖ్యాన్ని విస్మరించడానికి వీలులేదు.

"పలస దేశాలను దోపిడీ చెయ్యాలనే తలపు నేడు అంతరించిపోయినది. ప్రపంచ శాంతికి ముప్పులేకుండా వుండాలంటే ప్రపంచంలోని అన్ని దేశాలు అభివృద్ధి చెందవలసిందేనన్న అంశాన్ని అందరు గుర్తిస్తున్నారు.

"వెనుకబడివున్న దేశాలలోని ఆర్థిక స్థితిగతులను పరిశీలించి, వాటి విషయమై శ్రద్ధ వహించకపోతే, అంతర్జాతీయ కార్మిక మహాసభ తన ఆశయాన్ని సఫలం చేసుకోజాలదు.

"అధికోత్పత్తి, అధిక పారిశ్రామికాభివృద్ధి జరుగవలసిన ఆవశ్యకం నేడు గల దేశాలు ఎంతైనా కలవు. ఈ దేశాలన్నీ కూడా అంతర్జాతీయ కార్మిక మహాసభలో సభ్యత్వం వహిస్తూ ఆ సంస్థ ఆదర్శాలనే ఆరాధిస్తున్నవి.

"పై తెల్పిన విధంగా వెనుకబడివున్న దేశాలుకూడా అన్ని విధాల అభ్యుదయం పొంది, తగినంత ఆర్థికస్తోమతను పొందకపోతే, అభివృద్ధి చెందిన దేశాలతో అవి పోటీ చెయ్యలేవు. ఆదేశాలలోవుండే ప్రజల జీవన ప్రమాణాన్ని అభివృద్ధి చెయ్యజాలవు.

"ఇక మాదేశం సంగతి చెప్పాలంటే, ఆర్థికంగా పెక్కు చిక్కులను యెదుర్కొన్నప్పటికీ, సాంఘిక న్యాయం, సాంఘికభద్రత కలుగజేయడానికి అనేక శాసనాలను ఇండియా ప్రభుత్వం నిర్మించింది.

"స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట, ప్రభుత్వం శ్రామికాభివృద్ధికే పాటుపడుతుందనే చరిత్రాత్మక వక్తవ్యాన్ని ఇండియాప్రభుత్వం మరొకసారి వినిపించింది.

"అంతర్జాతీయ కార్మిక మహాసభ సిద్ధపరచే ప్రణాళిక లన్నిటికీ, అభివృద్ధిపొందిన దేశాల ఆమోదమే లభిస్తున్నదని చెప్పాలి. వెనుకబడిన దేశాలకు వోట్లు తక్కువ కనుక, వాటి మాట చెల్లడం లేదు.

"అందువల్ల, సభ్యత్వం వహించిన అన్ని దేశాల ఆమోదంతోను, ప్రణాళికలు సిద్ధపరచబడేట్లు అంతర్జాతీయ కార్మిక మహాసభ తగు చర్యలు తీసికోవాలి.

"వెనుకబడిన దేశాలలోని యజమానులు మాత్రం, తమ బాధ్యతలను త్రోసిపుచ్చాలని ఎన్నడూ భావించలేదు. కాని, ప్రపంచంలోని ఇతర దేశాలతో పోటీని యెదుర్కోవాలనే అంశాన్ని మాత్రం వారు విస్మరించజాలరు."

"స్వతంత్రమైన ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్" ప్రతినిధులుకూడా త్వరలోనే అంతర్జాతీయ కార్మిక మహాసభలో సభ్యత్వం వహించగలరని డచ్ సాంఘిక వ్యవహారాల శాఖా మంత్రి మిస్టర్ ఎ. ఎ. జోన్స్ అన్నారు.

గోవా ప్రజల స్వాతంత్ర్యదీక్ష

మిస్టర్ డి. సిల్వా ప్రకటన

బొంబాయి, జూన్ 18—

గోవా జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు మిస్టర్ యస్. బి. డి. సిల్వా నేడు ఒక ప్రకటనచేస్తూ, గోవాకు స్వాతంత్ర్యం సిద్ధించేవరకు విశ్రాంతి వుండరాదని గోవాలోను, తదితర ప్రాంతాలలోను వున్న గోవా ప్రజలందరిని హెచ్చరిస్తూ నేడు ఒక ప్రకటన చేశారు.

1946 జూన్ 18 వ తేదీని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా పౌరస్వాతంత్ర్య హక్కులకోసం సత్యాగ్రహాన్ని ప్రారంభించిన అంశాన్ని ప్రస్తావించి, నాటినుంచి ప్రారంభమైన స్వాతంత్ర్య సమరంలో గోవా ప్రజలు అనేక త్యాగాలుచేసి ఎన్నోబాధలకు గురి అయ్యారని ఆయన అన్నారు.

పోర్చుగీసు ప్రభుత్వ దౌర్జన్యంవల్లనే గోవా ప్రజలు విశ్ర సంక్షోభాలయ్యారని ఇప్పుడు గోవా ప్రజలు పౌరస్వత్వాలతోపాటు సంపూర్ణ స్వాతంత్ర్యాన్నికూడా కోరుతున్నారని ఆయన ఉద్ఘాటించారు.

గోవా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల పేర్లను మిస్టర్ డి సిల్వా ప్రకటించారు. [illegible] గోవా జాతీయ కాంగ్రెసుకు శ్రీ వామనరావు [illegible] కార్యదర్శి.

కమ్యూనిస్టు నగరాలపై విమానదాడికి చైనీస్ ప్రభుత్వ సంకల్పం—బ్లాకేడ్ చెయ్యడానికి కూడా నిర్ణయం

కాంటన్, జూన్ 19—

చైనీస్ కమ్యూనిస్టుల వశంలోని తీరాన్ని బ్లాకేడ్ చెయ్యగలమనీ, కమ్యూనిస్టుల వశంలోని నగరాలను—షాంగ్‌హై, నాన్‌కింగ్, టీన్‌సిన్ మున్నగు వాటిని సయితం—బాంబు చెయ్యగలమనీ నేడు చైనా ప్రభుత్వం ప్రకటించింది.

కమ్యూనిస్టులపై నౌకా, వైమానిక దళాలతో ప్రభుత్వం వెంటనే ఎదురు ముట్టడి ప్రారంభించగలదని పైప్రకటననుబట్టి పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రధాని యెన్ షి-షాన్ తన మంత్రులతో సంప్రతించిన పిదప పై ప్రకటన వెలువడింది.

కమ్యూనిస్టుల ఆక్రమణలో గల నగరాలు బాంబు చెయ్యబడగలవని నేడు ఇంతకుముందే ప్రభుత్వ వార్తాసంస్థ సెంట్రల్ న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

కమ్యూనిస్టు పాలనకు బ్రిటిష్ కాన్సల్ ప్రశంస

షాంగ్‌హై, జూన్ 19—

బ్రిటిష్ వాణిజ్యమండలి వార్షిక సమావేశంలో బ్రిటిష్ కాన్సల్ జనరల్ ఆర్. డబ్ల్యు. యుర్క్యూహార్ట్ ఉపన్యసిస్తూ, కమ్యూనిస్టు మిలిటరీ అధికారుల ఏర్పాటులను ప్రశంసించారు.

స్వల్పకాలంలో షాంగ్‌హైనగరం యథాస్థితికి రావడం మున్నగు వాటిని బట్టి షాంగ్‌హై భవితవ్యం ఆశాపూరితంగా వుండగలదనే విశ్వాసం యథార్థమైనదన్నారు.

అంతర్యుద్ధం ఇంకా ముగియలేదనీ, షాంగ్‌హై నగరం ఎన్నో చిక్కులను ఎదుర్కొంటున్నదనీ, అందుచేత మితిమీరిన ఆశకు పోకూడదనీ కూడా హెచ్చరించారు.

పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ పేచీ తనకు ప్రమాదభరితమని బ్రిటన్ ఆందోళన

లండన్, జూన్ 19—

ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన సంబంధబాంధవ్యాలు అంతకంతకు విషమిస్తున్నవనే ప్రచారంపై బ్రిటిష్ అధికారులు వ్యక్తపరుస్తున్న దానికంటెకూడా నిజానికి విదేశాంగ కార్యాలయంవారు అధికాందోళన పడుతున్నారు. పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ వివాదంవల్ల పర్షియన్ సింధు శాఖవద్దగల తమ పెట్రోలుగనులకు ప్రమాదం కలగవచ్చునని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం భావిస్తున్నది.

"సర్వ ప్రపంచ భద్రతకై ఏయేదేశాల భద్రత అవసరమో ఆదేశాలన్నింటికీ పర్షియన్ సింధుశాఖ ప్రాంతాలు ప్రాణప్రదమైనవి" అని విషయజ్ఞులు దాని ప్రాధాన్యాన్ని వర్ణిస్తున్నారు.

దక్షిణ ఆసియాకు ఇరాన్, దాని సరసనుగల బలూచిస్థాన్ "మహద్వారం" వంటివనీ, పశ్చిమోత్తరరాష్ట్రం "దొడ్డిగుమ్మం" వంటిదనీ బ్రిటిష్ అధికార వర్గాలవారు తలపోస్తున్నారు.

బలూచిస్థాన్, పశ్చిమోత్తరరాష్ట్రాలు పాకిస్థాన్‌లోనివి. వీటిని గురించే అది ఆఫ్ఘనిస్థాన్‌తో వివాదపడుతున్నది.

పర్షియన్ సింధుశాఖ మూడు ప్రధాన రంగాలకు కీలకమైనట్టిది. అవి మధ్యధరాసముద్ర రంగం, రష్యాకు ప్రాదేశిక వాంఛగల మధ్యప్రాచ్య రంగం, హిందూ మహాసముద్రరంగం. వీటికి బలూచిస్థాన్, పశ్చిమోత్తరరాష్ట్రం పెట్రోలు గనులుగల పర్షియన్ సింధుశాఖకు పరిగానెత్తి మీద వున్నాయి.

రష్యా పలుకుబడిలో గల ప్రాంతానికి, హిందూ మహాసముద్రదేశాలు గల రంగానికి ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్, పఠానులు కల్లోలం కలిగిస్తున్న పశ్చిమోత్తర రాష్ట్రం రాజధాని పెషావర్ సమీపాన గలవు.

"వైజ్ఞానికంగా పఠానులు సోవియెట్ రష్యాకు చెందవలసినవారు" అంటూ రష్యనులు పఠానుల ప్రాచీన చరిత్రను సాకుగా తీసుకోగల అవకాశం కలదని బ్రిటిష్ అధికారుల అభిప్రాయం. "పఠానులు తమ తోటివారే" అని రష్యనులు అనడం వారి నాయకులను పంచమాంగదళం సభ్యులుగాచెయ్యడంతో తుల్యం అనికూడా అంటున్నారు.

అందుచేత, పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ మాస్కోకు వెళ్ళనుండడంపై బ్రిటిష్ అధికారవర్గాలవారు కొన్ని ఊహాలు వెలిబుచ్చుతున్నారు.

మాస్కోలో చర్చల అవకాశాన్ని తీసుకొని ఆఫ్ఘనిస్థాన్ నుంచి పొత్తికిని తప్పించుకోడానికి లియాకత్ అలీ ప్రయత్నించవచ్చునని అంటున్నారు.

పాకిస్థాన్‌కు ఆఫ్ఘనిస్థాన్ అసమ్మతి

కాబూల్, జూన్ 1—

పాకిస్థాన్ విమానం సరిహద్దులను దాటి జూన్ 15 వ తేదీన ఆఫ్ఘన్ సాన్‌పై బాంబులను వెయ్యడం పట్ల ఇక్కడి పాకిస్థాన్ రాయబారికి ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అసమ్మతి తెల్పాడని నేడు ఆఫ్ఘన్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఆఫ్ఘన్ గ్రామాలదిశగా ఈ విమానం ఎగురుతున్నప్పుడు దానిపై కాల్పులు చెయ్యబడ్డాయని కూడా ఈ వార్తాసంస్థ పేర్కొన్నది.

కాబూల్‌కు నోవికోవ్ ప్రయాణం

ఇండియాలోని రష్యన్ రాయబారి

పెషావర్, జూన్ 21—

నిన్న పెషావర్ వచ్చిన ఇండియాలోని రష్యన్ రాయబారి నోవికోవ్ నేడు ఆఫ్ఘనిస్థాన్ రాజధాని నగరం కాబూలుకు వెళ్ళారు. ఆఫ్ఘనిస్థాన్ మీదుగా మాస్కోకు వెళ్ళగలరు.

త్వరలోనే ఇండియాకు రాగలనని నోవికోవ్ అన్నారు.

తెనాలి, జూన్ 19—

రేపల్లె కాపురస్తుడు [illegible] సుబ్బరాజు (28) అనే అతను [illegible] గోడ కూలిపోయి సంభవించిన ప్రమాదంలో మరణించాడు.

అమెరికా, రష్యాలమధ్య సుహృద్భావానికి నూతన యత్నాలు

న్యూయార్క్, జూన్ 20—

అమెరికా, రష్యాలమధ్య సంబంధ బాంధవ్యాలను అభివృద్ధి పరచడానికి నూతన యత్నాలు జరపబడుతున్నాయి.

అమెరికన్ "మిత్ర సంఘం" సభ్యులు సోవియెట్ ఉప విదేశాంగ మంత్రి గ్రోమికోను, ఇతర రష్యన్ అధికారులను కలుసుకొని, అమెరికన్-రష్యన్ సంభాషణలను అభివృద్ధి చెయ్యడం గురించి సంభాషణలు జరిపినట్లు నేడు బహిరంగ పరచబడింది.

ఈ సంభాషణలు చల్లగా జరుగుతున్నాయని న్యూయార్క్ "టైమ్స్" పత్రిక ప్రకటించింది.

సోవియెట్, రష్యన్ రాజ్యాంగ విధానాలు యుద్ధాన్ని తప్పించు కొంటూ మన గలవనీ ఉభయ దేశాలనుంచి పరస్పరం సుహృద్భావ సంఘాలను పంపుకో వాలనీ అమెరికన్ మిత్ర సంఘంవారు గ్రోమికోకు తెలియ పరిచారట.

అమెరికన్ మిత్ర సంఘంవారి చిత్తశుద్ధిపట్ల గ్రోమికో విశ్వాసం తెల్పినారట.

త్వరలో ఈ సంభాషణలపై ఒక నివేదిక వెలువడగలదని భావించబడుతున్నది.

వియోగ దుఃఖం

ప్రేయసిని బాసిన కపోతం విషాదగాథ

మార్గరీటా (అస్సాం), జూన్ 18—

అస్సాంలోని డిబ్రుగర్-లెడో రైలుమార్గంలో ప్యాసెంజరు రైళ్ళకు ముందుభాగంలో ఎగురుతున్న పావురం తన ప్రియురాలికొరకు అన్వేషిస్తున్నట్టుదని, ఈపావురాన్ని పెంచుతూవుండిన ఇంజనుడ్రయివరు అన్నాడు. ఇది మూడు వారాలనుంచి రైలు ఇంజన్లకుముందువుండి ఎగురుతూవుంది.

పావురం జంటను పెంచిన డ్రయివరు ఇంకా ఇలా అన్నాడు.

"ఆడపావురం సుమారు ఆరువారాల క్రింద మరణించింది. మొగపావురం అత్యంతవిషాదంతో అన్నపానీయాలులేకుండా పంజరంలోనే వుండి. నేను తిరుగుతూవుంటాను గనుక ఈ సంగతి చూడలేదు. ఒకరోజున ఇంటికి పోయి మొగపావురం వియోగదుఃఖాన్నిచూచి జాలిపడ్డాను.

"దానికి ఎన్నోసపర్యలుచేసి, దువ్వి, బుజ్జగించి తుదకు ఓదార్చి నాతో కూడా తీసుకువెళ్ళాను.

"ఈ విధంగా కొన్ని రోజులు చేశాను. ఆతరువాత ఒకరోజున దానంతట అది ఇంటినుంచి రైలు ఇంజను వద్దకు ఎగిరివచ్చింది. రైలు కొంతదూరం వెళ్ళినతర్వాత అదివెళ్ళి ఇంజనుకు ముందుగా ఎగరడం ప్రారంభించింది. ఇంజను వేగం హెచ్చితే ఇదికూడా వేగంహెచ్చించేది.

"కొన్నాళ్ళ తరువాత ఇది నేను వుండే ఇంజను ఏదో మరచిపోయి, వేర్వేరు రైళ్ళకు ముందువుండి ఎగరడం మొదలుపెట్టింది."

"ప్రజకు కూడు, గుడ్డ లివ్వలేని స్వరాజ్యం నిరర్థకంకాగలదు"

—శ్రీ అనంతశయనం అయ్యంగార్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 18—

భారత రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు, కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ కార్యదర్శి అయిన శ్రీ అనంతశయనం అయ్యంగార్ పార్టీ సభ్యుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, దేశంలోని ప్రస్తుత ఆర్థికస్థితి ఎంత విషమంగా వున్నదో వివరించారు.

ఆయన ఇలా అన్నారు:

"రాజకీయ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించాలి. ప్రజలందరికీ అన్న వస్త్రాలు లభించేటట్లు చూడాలి. మన విదేశీయ వాణిజ్యం పడిపోతున్నది.

"పూర్వంవలెనే కేవలం ముడిపదార్థాలను ఎగుమతిచేసికొంటూ మనం గడపలేము. జనుము వుత్పత్తి అయ్యే ప్రాంతాలన్నీ పాకిస్థాన్ లో చేరిపోయినాయి. తయారీవస్తువుల విషయంలో కూడా మన మిల్లులు, విశేషాభివృద్ధిని పొందిన అమెరికా, బ్రిటన్ లతో పోటీ చెయ్యవలసి వుంటుంది.

"కేవలం స్టర్లింగ్ నిల్వలపై ఆధారపడినంత మాత్రంచేత, మన వాణిజ్యం సమస్థితిలో నాగదు. ఈ సంవత్సరం అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి మనకు అయిదుకోట్ల డాలర్లు మాత్రమే అప్పు ఇవ్వబడింది. ఇంకా వేరే ఋణమివ్వమని నిరాకరించారు.

"వాణిజ్యంలో మనకు కలుగుతున్న లోటును భర్తీ చెయ్యాలంటే, కేవలం ఆహారధాన్యాలను, యంత్రసామగ్రిని మాత్రమే దిగుమతి చేసికొంటూ, కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవాలి.

"ఏమైనా జీవితావసర వస్తువులన్నింటినీ మన దేశంలోనే వుత్పత్తి చేసుకోడానికి ప్రయత్నించకపోతే, తీవ్రమైన సంక్షోభాన్ని యెదుర్కొనక తప్పదు."

డచ్-రిపబ్లికన్ సంభాషణలు

త్వరలో వివాదగ్రస్త సమస్యలు పరిష్కారం కాగలవట

బటేవియా, జూన్ 18—

ఇండొనేసియన్ రిపబ్లికన్ అధికారులు జోగ్జకార్తాకు రాకుండా ఆటంకం కలిగిస్తూ ఇంకా పరిష్కారం కాని సమస్యలు, డచ్ వలస స్థావరాల శాఖామంత్రి డాక్టర్ జోహాన్స్ మార్సెవీన్ బటేవియాకు రావడంతోనే పరిష్కారం కాగలవని నేడు విశ్వసనీయమైన ఒక ఇండొనేసియన్ వర్గం ద్వారా తెలిసింది.

డచ్ వలస స్థావరాల శాఖామంత్రి వచ్చేసోమవారంనాడు రాగలడని భావించబడుతున్నది.

జోగ్జకార్తాలో రిపబ్లికన్ ప్రభుత్వం ఏర్పరచడంలో జాప్యం ఫలితంగా రిపబ్లికన్ అభిమానులలో విపరీతమైన అశాంతి బయలుదేరుతున్నదని కూడా వీరన్నారు.

ఒక రిపబ్లికన్ ప్రతినిధి క్రిందివిధంగా అన్నాడు:

"రంజాన్ పండుగల నాటికి (జూన్ 28 వ తేదీ) జోగ్జకార్తాకు రావాలని డాక్టర్ సోకర్నో వాంఛిస్తున్నాడు. అయితే, ఇది సాధ్యపడుతుందో లేదో చెప్పలేను."

తనకు, వాన్‌రోయన్‌కు ఇష్టాగోష్ఠిసంభాషణలు ఆదివారంకూడా సాగగలవని రిపబ్లికన్ ప్రతినిధివర్గ నాయకుడు రోయెమ్ అన్నాడు.

స్టర్లింగ్ నిలవల సంభాషణలు

మరొకవారందాక కొనసాగగలవట

న్యూఢిల్లీ, జూన్ 20—

స్టర్లింగ్ నిల్వలవిషయమై ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖ ప్రతినిధులకూ, బ్రిటిష్ ఖజానా శాఖాధికారులకూమధ్య ఈ నెల మూడవ వారంలో లండన్‌లో ప్రారంభమైన సంప్రతింపులు మరొక వారంవరకు కొనసాగగలవని తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖకు చెందిన శ్రీ బి. కె. నెహ్రూ, మిస్టర్ కిత్‌రాయ్ ఇదివరకే లండన్‌లో వున్నారు. ఇండియా ఆర్థికమంత్రి డాక్టర్ జాన్‌మత్తయ్ జులై మొదటివారంలో వారిని కలుసుకుంటారు.

మాస్కోలో ట్రేడ్‌యూనియన్ మహాసభ

స్టాక్‌హోమ్, జూన్ 20—

మాస్కోలో జరుగనున్న కమ్యూనిస్టు ట్రేడ్ యూనియన్ మహాసభకు యూరోపులోని వివిధ ప్రాంతాలనుంచి ప్రతినిధులు వెళ్ళుతున్నారు. యుద్ధానంతరం ఇంతటి సమావేశం జరగడం ఇదే ప్రథమమని అంటున్నారు.

ఈ సంవత్సరం మాస్కోలో గొప్ప కమ్యూనిస్టు పార్టీ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ మహాసభను ఏర్పాటుచేయడానికి మూడు నెలలుగా ఏర్పాటులు జరుగుతున్నవని తెలుస్తున్నది.

వినోదాల పన్ను సవరణ బిల్లుపై సెలక్టు కమిటీ నివేదిక

ఆర్థిక మంత్రిచే అసెంబ్లీలో ప్రతిపాదన

మద్రాసు, జూన్ 20—

వినోదాల పన్ను సవరణ బిల్లుపై సెలక్టు కమిటీ నివేదికను నేటి ఉదయం అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయం తరువాత ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రతిపాదించారు.

ఈ ప్రతిపాదనకు పూర్వం మద్రాసు గ్రామపంచాయితీల బిల్లును అసెంబ్లీలో ప్రతిపాదించడానికి ఆమోదిస్తూ గవర్నర్ వ్రాసిపంపిన లేఖను స్పీకర్ శివషణ్ముఖం పిళ్ళె సభవారికి చదివి వినిపించారు.

సెలక్టుకమిటీ నివేదికను ప్రతిపాదిస్తూ, రెండు రోజుల పాటు సమావేశమై సినిమా పరిశ్రమల ప్రతినిధులు అనేకమందిని విచారించి సెలక్టుకమిటీ ఈ నివేదికను తయారు చేసిందని మంత్రి గోపాలరెడ్డిగారు అన్నారు. ఈ నివేదికపై జరిగిన చర్చలో శ్రీ పి. నటేశన్, యస్. యస్. వరదాచారి, మిస్టర్ కొఠారి, మిస్టర్ రజాఖాన్ శ్రీ కె. భాష్యం, శ్రీ వి. రాఘవయ్య, మిస్టర్ మహమ్మద్ ఇబ్రహిం ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ బిల్లులో నాలుగో క్లాజుకు శ్రీ వెన్నేటి విశ్వనాథంగారు ఒక సవరణను ప్రతిపాదించారు. ఈ సవరణను మిస్టర్ మహమ్మద్ ఇబ్రాహిం బలపరచారు. మంత్రి గోపాలరెడ్డిగారు సవరణను ప్రతిఘటిస్తూ "వినోదాల పన్ను" చరిత్రనంతా వివరించారు.

అంతట సభవారి అనుమతితో శ్రీ విశ్వనాథంగారు తన సవరణను ఉపసంహరించుకోగా అంశం ప్రతిపాదన ఆమోదించబడింది.

ఈ బిల్లు మూడవ ప్రతిపాదనకూడా ఆమోదించబడిన తరువాత, ఆదనపు ఆదాయాన్ని సంపాదించడానికి కొత్తమార్గం కనిపెట్టినందుకు మిస్టర్ హాస్సేన్ ఆర్థిక మంత్రిని అభినందించారు.

అమ్మకాల పన్ను బిల్లుపై సెలక్టుకమిటీ నివేదిక ప్రతిపాదన

మరికొన్ని నిమిషాలకు అసెంబ్లీ ఫలాహారాలకు లేస్తూండగా ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు అమ్మకం పన్ను సవరణ బిల్లుపై సెలక్టుకమిటీ నివేదికను ప్రతిపాదించారు.

"గాంధీజీ అసువులుబాసిన బిర్లాభవనం దేశాధీనం కావాలి"—ఢిల్లీ రాజకీయసభలో తీర్మానం

న్యూఢిల్లీ, జూన్ 19—

ప్రపంచ ప్రజలకు యాత్రాస్థలంగా మార్చేనిమిత్తం, భారత జనకుని హత్యజరిగిన బిర్లాభవన యాజమాన్యాన్ని సంపాదించవలసిందని రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారిని, గాంధి స్మారకనిధి సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను కోరుతూ ఢిల్లీ రాజకీయ మహాసభ నేడొక తీర్మానంచేసింది.

రాజ్యాంగపరిషత్తు నియమించిన ఆడ్‌హాక్ కమిటీ సూచించిన ప్రకారం, ఢిల్లీలో ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని నెలకొల్పవలసిందని కోరుతూ, మరొక తీర్మానం చేసింది.

కేంద్ర ప్రభుత్వ పాలన కిందగల ప్రాంతాల విషయంలో రాజ్యాంగరీత్యా కొన్ని మార్పులు చెయ్యాలని ఆడ్‌హాక్ కమిటీ సిఫారసుచేసింది. ఢిల్లీ రాష్ట్రానికి ఒక లెఫ్టినెంట్—గవర్నర్ పాలకుడుగా వుండాలనీ, మంత్రుల సలహాతో అతడు పరిపాలన సాగిస్తూవుండాలనీ, అయితే ఢిల్లీకి గల ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా కొన్ని పరిమితులకు లోబడే ఈ చర్యలను తీసికోవచ్చుననీ అసలు ఆడ్‌హాక్ కమిటీ సిఫారసు చేసింది. అయితే, రాజ్యాంగ పరిషత్తు నియమించిన రాజ్యాంగ రచనా సంఘం ఈ సిఫారసులను ఆమోదించలేదు.

ఢిల్లీలో తక్షణమే మునిసిపల్ కార్పొరేషన్ను నెలకొల్పాలని మరొక తీర్మానం చెయ్యబడింది.

ఢిల్లీలో పూర్తిగా, మద్యనిషేధాన్ని అమలు పరచాలనీ, అవినీతికి పాల్పడి, బ్లాక్‌మార్కెట్ వ్యాపారంలో పాల్గొంటున్న వారిని కఠినంగా శిక్షించి, దురాచారాలను నిర్మూలించాలనీ కూడా రాజకీయ మహాసభ తీర్మానించింది.

అంతకుముందు జరిగిన మహాసభకు రాజ్యాంగపరిషత్తు సభ్యురాలు శ్రీమతి పూర్ణిమా బెనర్జీ వుపన్యసిస్తూ స్వాతంత్ర్య సమరకాలంలో విశేషంగా పాటుపడిన స్త్రీలు, ఈనాడు దేశోద్ధరణలో తమపైగల బాధ్యతలను విడనాడరాదని వుద్బోధించింది.

శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ అనంతరం ప్రసంగిస్తూ "ప్రస్తుతం నిర్జీవమై పడివున్న భారత జాతిని చైతన్యపూరితం చేసే" బాధ్యతను మహిళలే నిర్వహించాలని వుద్బోధించింది.

కపుర్థలా మహారాజా కాలధర్మం

బొంబాయి, జూన్ 20—

కపుర్థలా మహారాజా నిన్న రాత్రి 8-20 నిమిషాలకు తాజ్‌మహల్ హోటల్‌లో మరణించారు.

మేజర్ జనరల్ మహారాజా జగజిత్ సింగ్ 1872 నవంబరు 23 వ తేదీన జన్మించారు. తన అయిదవ యేటనే తండ్రిని కోల్పోయారు. యు. పి.లో గల కపుర్థలా సంస్థానం విస్తీర్ణం 700 చదరపు మైళ్లు, జనాభా 45,00,000 మంది.

ప్రస్తుతం బొంబాయిలో వున్న గ్వాలియర్ మహారాజా (మధ్యభారత్ రాజప్రముఖ్) రాంపూర్ నవాబు, ఆయన భార్య నిన్న రాత్రి తాజ్‌మహల్ హోటలుకు వచ్చి ఆయన తుది దర్శనం చేశారు.

కపుర్థలా మహారాజా గత నాలుగు నెలలనుంచి అస్వస్థతతో బాధపడుతున్నారు.

మహారాణి, ముగ్గురు కుమారులు, ఏడుగురు మనుమలు, మనుమరాళ్లు బొంబాయిలోనే వున్నారు.

నేటిపుదయం మహారాజా కళేబరాన్ని విమానంలో కపుర్థలాకు తీసుకువెళ్లారు.

ముష్తాక్ అహమద్

హైదరాబాద్, జూన్ 18—

నిజాం స్టేట్ రైల్వే చీఫ్ కమర్షియల్ మానేజరు, కరాచీలో మాజీ హైదరాబాద్ ఏజంట్ జనరల్ మిస్టర్ ముష్తాక్ అహమద్‌ఖాన్ 1948 సెప్టెంబర్ 7 వ తేదీనుంచి బరతరఫ్ చేయబడ్డారని హైదరాబాద్ ప్రభుత్వం ప్రకటించింది.



[illegible]
రెవిన్యూమంత్రి మీర్జా మహమ్మద్ అఫ్జల్ బేగ్; పండిట్ మోతీరామ్;
మౌలానా మహమ్మద్ సయ్యద్ మసూదీ

చిన్న పాఠశాల

పిల్లలు తొలుత తమపాఠశాలలో అభ్యసించుగుణగణములు, కలిగే ఆవేశాలే ముఖ్యముగా వారి భావిజీవితములకు హేతువులౌను. కనుక పాఠశాల భవనములు, వాటి ఆవరణలు, పిల్లలయొక్క అధిక శారీర సౌఖ్యమునకు తోడ్పడునట్లుగను, మరియూ మిక్కిలి అందముగను వారియొక్కచక్కని అభిరుచులను పెంపొందించుటకు ఆదర్శప్రాయముగానూ యుండవలెను.

బలియమైన కాంక్రీటుతప్ప మరి ఏ యితర కట్టడపుపదార్థము అటువంటి ఆరోగ్యకరమైన, సంతోషాస్పదమైన వాతావరణను కలుగజేయలేదు. కాంక్రీటు కట్టడములు మన్నికగలిగి, పోడిమియై, అగ్నికిఅభేద్యమై, ప్రతిధ్వనించవు. కనుక కాంక్రీటు ముఖ్యముగా పాఠశాలలలోగదులనుదగ్గరగా, ఒక దానిప్రక్కనొకటి, మీదనూ, క్రిందనూ, కట్టవలసి వచ్చినప్పుడు అత్యుపయోగకరమైన కట్టడపుపదార్థము.

మిగతవివరములకు ఈ క్రిందివారికి వ్రాయుడు. దీ కాంక్రీటు ఎసోసియేషన్ ఆఫ్ యిండియా 9, మౌంట్ రోడ్, మద్రాసు.

దీ సిమెంటు మార్కెటింగు కంపెనీ ఆఫ్ ఇండియా లి.
ఏ.సి.సి. లిమిటెడ్ సెల్సు మేనేజర్లు

పూవు మీ అదృష్టము చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదినీ, మీ సరియైన చర్యగురించినీ మీరు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుమీద మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగును, ఏ ఉద్యోగము విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ. ఆకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం). దుష్టగ్రహము లపైన వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపుడు చేయబడును. వివరములు మా పూర్ణమైన పంపబడును. మేము పంపిన ఫలగా మీకు తృప్తిగా నుండని యెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.

Shree Swami Satyanarain Jyotish Ashram (A.P.M.), Hoshiarpur.

ఆర్థిక స్వాతంత్ర్యం

రాజకీయ స్వాతంత్ర్యానికి ముప్పు లేనప్పుడే సిద్ధిస్తుందని పండిట్ నెహ్రూ అభిభాషణ

న్యూఢిల్లీ, జూన్ 20—

ప్రతి జాతికీ రాజకీయ స్వాతంత్ర్యంతోపాటు ఆర్థిక స్వాతంత్ర్యంకూడా అత్యంత అవసరం అన్నమాట నిజమే. అయితే రాజకీయ స్వాతంత్ర్యానికి ఏవైపు నుంచి శత్రుభయంలేకుండా ముందు తగు కట్టుదిట్టాలు చేసుకుంటే తప్ప ఆర్థిక స్వాతంత్ర సాధనకు పూనుకొనడం అసాధ్యమని పండిట్ నెహ్రూ నిన్న యిక్కడ ఉపన్యసిస్తూ ఉద్ఘాటించాడు.

ఢిల్లీ రాజకీయ మహాసభలో ప్రధాని పండిట్ నెహ్రూ ఉపన్యాసాన్ని అందినంతవరకు ఆంధ్రప్రభ నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే. మిగతా వివరాలను నేడు ప్రచురిస్తున్నాం. —ఎడిటర్.

స్వాతంత్ర్య రక్షణ ముఖ్యం

ఇండియాలో కమ్యూనిస్టు చర్యల ప్రసక్తితెచ్చి పండిట్ నెహ్రూ యిలా అన్నాడు:

"కమ్యూనిస్టు సిద్ధాంతానికి సంబంధించిన అనేక సూత్రాలను నేనే ఆమోదిస్తాను. అయితే, ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ అనుసరిస్తున్న విధానంమాత్రం ఈ సూత్రాలకు ఏ విధంగానూ అనుగుణమైనదికాదు. దేశంలో అరాజక పరిస్థితులను, సంక్షోభాన్ని కల్పించి ప్రభుత్వాన్ని కూలద్రోయడమే ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన లక్ష్యం. అపార కష్టనష్టాలను భరించి, అనేక విధాలైన త్యాగాలనుచేసి ఇటీవలనే మనం సముపార్జించుకున్న స్వాతంత్ర్యాన్ని నాశనం చేయడానికి నడుంకట్టిన ఈ కమ్యూనిస్టులు దేశద్రోహులనడానికి కెట్టి సందేహంలేదు.

"ప్రతిజాతికీ రాజకీయ స్వాతంత్ర్యంతోపాటు ఆర్థిక స్వాతంత్ర్యంకూడా అత్యంత అవసరమన్నమాట నిజమే. అయితే, రాజకీయ స్వాతంత్ర్యానికి ఏవైపునుంచి శత్రుభయంలేకుండా ముందు తగు కట్టుదిట్టం చేసుకుంటేే తప్ప మనం ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు పూనుకొనజాలము

ఆర్థిక విధానం

"ఇండియాలో ఇటీవల అనేక విధములైన మహత్తర పరిణామాలు వచ్చినవి, ఇంకా వస్తున్నవి. సంస్థానాలు అంతరిస్తున్నవి.

"ఇండియా దేశపటం పాతస్వరూపం పూర్తిగా మారిపోయింది; అనేక విపరీతమైన మార్పులు వచ్చాయి. ఇంక ఆర్థిక రంగంలో ప్రభుత్వం ఒక్కసారిగా ప్రస్తుత వ్యవస్థ తారుమారైపోయే విధంగా విపరీతమైన మార్పులను తీసుకురావడానికి ప్రయత్నించకుండా తన నూతన అభ్యుదయకర ఆర్థిక విధానాలను నెమ్మదిగా ఒకదానివెనుక ఒకటిగా కార్యరూపం పొందిస్తున్నది. ధనాన్ని కూడబెట్టుకొనడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని దానిని దేశంలో వస్తూత్పత్తి అభివృద్ధికై వినియోగించడానికి నిరాకరిస్తున్న కేపిటలిస్టుల కేవలం ఆత్మవంచన గావించుకుంటున్నారని చెప్పవలసివున్నది. ఇట్టివైఖరి దేశ శ్రేయస్సుకు పూర్తిగా అరిష్టదాయకం. ఇండియా భవితవ్యంపైనే దాని కేపిటలిస్టుల భవితవ్యం

వున్నది. ఇండియా అభ్యుదయం పొందిననాడే తమకు కూడా ఇంత అభివృద్ధి కలదని వారు గ్రహించ వలసి వున్నది. అట్లు కానినాడు ఇతర కష్టంధి పైచేయి కాక తప్పదు.

ఢిల్లీ భవితవ్యసమస్య

"ఢిల్లీని స్వపరిపాలనాధికార యుక్తమైన ప్రత్యేక రాష్ట్రంగా నిర్మించాలని కొందరు కోరుతున్నారు. అయితే, ఢిల్లీ ఇండియాకు రాజధాని, అందుచేత దానిని స్వపరిపాలనాధికార రాష్ట్రంగా నిర్మించడంలో కొన్ని చిక్కులు వున్నవి.

ఈ నగరంలో 30 దేశాలకు చెందిన రాయబారుల కార్యాలయాలు వున్నవి. ఈ కార్యాలయాలు గల ప్రదేశాలన్నీ అంతర్జాతీయ న్యాయశాస్త్రంచృష్ట్యా విదేశీయ భూభాగాలుగా పరిగణింప బడతాయి. ఈ సందర్భంలో ఢిల్లీ పౌరులకు దాని పురపాలక సంఘాలకు సంబంధించని మరికొన్ని యితరబాధ్యతలు కూడా కేంద్ర ప్రభుత్వంపై వున్నవి. ఇతర దేశాలలో కూడా వాటి రాజధానీ నగరాలు స్వపరిపాలనా యుక్తమైన ప్రత్యేక రాష్ట్రాలుగా లేవు.

"కాందిశీకుల సమస్య మరొక ముఖ్యసమస్య ఇది ప్రభుత్వం యిచ్చే బుణాలద్వారాను, ఉచితంగా రేషన్లను సప్లయిచేయడంద్వారాను పరిష్కారమయే సమస్యకాదు. లక్షలాది శరణార్థులకు శాశ్వత పునరావాసాలను కల్పించి, వారు దేశాభ్యుదయకరకృషిలో పాల్గొన గలిగేట్లు చేయవలసి వున్నది. ఈ బాధ్యతనంతను కేవలంప్రభుత్వమే నిర్వహించాలంటే అది జరిగే పనికాదు. ప్రభుత్వం శక్తివంచనలేకుండా శరణార్థులకు సహాయం చేయడానికి కృషిచేస్తుంది. ఏమైనా, వారికి పూర్తిన హాయం అందజేసే భారం ప్రజలందే. కాందిశీకుల ఆస్తిపాస్తుల విషయమై చర్చించే నిమిత్తం త్వరలోనే ఇండియా, పాకిస్తానుల ప్రతినిధుల మధ్య జరగనున్న సమావేశంలో ఉభయపక్షాలవారికి సంతృప్తికరమైన నిర్ణయాలు జరిగిననాడు ఈ శరణార్థుల సమస్యాపరిష్కారం కొంత వరకు సులభతరం కాగలదు."

డాక్టర్ రాజేంద్రప్రసాద్ హెచ్చరిక

నిన్న ఢిల్లీ రాజకీయ సభను ప్రారంభిస్తూ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రజలలో నైతిక దృక్పథం క్రమంగా సన్నగిలుతున్నదని హెచ్చరించి, బ్లాక్ మార్కెటింగ్, అవినీతి, లంచగొండితనం మున్నగు దుర్వ్యాపారాల నిర్మూలన కృషిలో ప్రభుత్వంతో ఇతోధికంగా సహకరించవలసిందిగా ప్రజలను ఉద్బోధించాడు.

మహత్తరములైన మొత్తం దేశసమస్యల దృష్ట్యా తమ సొంత సమస్యలను గురించి ఆలోచించుకొనడం ఆలవరచుకొని వాటి పరిష్కారానికై కృషి చేయవలసిందిగా ఆయన వారికి సలహా యిచ్చాడు కూడా.

కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఉపన్యసిస్తూ పురుషోత్తముడైన గాంధీ మహాత్ముడు ఏ సత్యస్థాపనకొరకు తన ప్రాణాలను సయితం ధారపోశాడో ఆ సత్యంకొరకే ఇండియా కాశ్మీర ప్రజలు ప్రస్తుతం పోరాడుతున్నారని, కనుక కాశ్మీరులో సత్యవిజయం తప్పదని ఉద్ఘాటించాడు.

కాశ్మీర్ప్రజల పైన్యం విషయంలో ఎట్టి వందేహాలకు తావీయవలదని ఆయన ఇండియా ప్రజలకు హెచ్చరించెను. మహాసభకు పంజాబ్ నాయకుడు డాక్టర్ సైఫ్ ఉద్దీన్ కిచ్లూ అధ్యక్షత వహించాడు.

సమావేశం ప్రారంభంలో గాంధిమహాత్ముని నిర్యాణంపట్ల గౌరవ సూచకంగా సభ్యులెల్లరు రెండు నిముషాలపాటు మౌనంవహించి. ఢిల్లీలో ఆయన దుర్మరణానికి గురిఅయినందుకు తమ లజ్జా సంతాపాలను ప్రకటించారు.

శ్రీమతి సరోజినీనాయుడు, డాక్టర్ తేజ్‌బహదూర్ సప్రూ, మిస్టర్ వి. జి. హార్నిమన్, మిస్టర్ కె. ఎఫ్. నారిమన్, డాక్టర్ వయ్యాద్ హుసేన్, మరికొందరు కాంగ్రెసు నాయకులు మృతిచెందినందుకు వారు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు.

ఇండియా ప్రస్తుతం ఎదుర్కొనవలసిన గురుతర సమస్యలలో ఆహార సమస్య మిక్కిలి క్లిష్టమైనదని పేర్కొంటూ, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆహారధాన్యాల విషయంలో ఇండియా స్వయంసమృద్ధం కావాలని, ప్రతివ్యక్తి నెలకు రెండురోజుల చొప్పున ఉపవాసం చేసినట్టయితే ఇండియా దిగుమతి చేసుకోవలసిన ఆహారధాన్యాల మొత్తం నూటికి 15 వంతులవరకు తగ్గగలదని, దేశంలో ప్రతి పౌరుడు కూడా తన విద్యుక్తధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించిననాడే ఇండియా భవిష్యత్తు ఉజ్జ్వలంతం కాగలదని స్పష్టంచేశారు.

మహాసభకు అధ్యక్షత వహించిన డాక్టర్ కిచ్లూ ప్రజలు తాత్కాలి...

గింపు హాస్యకుండా కాంగ్రెస్ ప్రచారం చేస్తున్న నిర్మాణ కార్యక్రమాన్ని కార్యరూపం పొందించడానికి విశేషంగా దోహదం చేయవలసిందని యువజనులను ఉద్బోధించాడు.

పశ్చిమ పంజాబులో త్వరలో ఎన్నికలు

వయోజన నియోజనాధికారంతో జరగడం సంభవమట

లాహోరు, జూన్ 18—

వయోజన నియోజనాధికారం ప్రాతిపదికగా పశ్చిమ పంజాబు రాష్ట్రంలో జనరల్ ఎన్నికలను వెంటనే జరపడానికి పశ్చిమ పంజాబు ఎన్నికల విచారణసంఘం నిర్ణయించినట్టు తెలుస్తున్నది. పాకిస్తాన్ ప్రధాని లియాకతలీఖాన్ మొన్న రావల్పిండి వచ్చినప్పుడు ఈ ఎన్నికల విచారణ సంఘం ఆయనను కలుసుకొని ఈ సంగతిని ఆయనతో చర్చించినట్టు తెలుస్తున్నది.

కేంద్రమంత్రివర్గం ఈ ప్రతిపాదనను ఆమోదించేటట్టయితే, వయోజన నియోజకాధికారం ప్రాతిపదికగా ఎన్నికలు జరపడానికి, వీలుగా పాకిస్తాన్ రాజ్యాంగాన్ని సవరించడానికి, రాజ్యాంగ పరిషత్తు అత్యవసర సమావేశం త్వరలో జరుగవలసివున్నది.

జమీందారులవగైరా ప్రత్యేకవర్గాలకు స్థానాల ప్రత్యేకించే పద్ధతికి వ్యతిరేకిస్తున్నప్పటికి వారి జనాభా, విస్తృతికొలది కొన్ని స్థానాలను ప్రత్యేకించవలసివచ్చే అవకాశంవుంటే మహిళలకు సైతం అయిదుస్థానాలు ప్రత్యేకించ వలసిందని ఈ కమిటీ పాకిస్తాన్ ప్రధానికి సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది.

బొంబాయి, జూన్ 18—

1948 మార్చి 30 వ తేదీని బొంబాయి ప్రభుత్వం జప్తుచేసిన నూలుబట్టలను రాష్ట్రమంతా స్వేచ్ఛగా అమ్మవచ్చునని బొంబాయి ప్రభుత్వం ప్రకటించింది. ఈబట్ట అమ్మకానికి టెక్స్‌మార్కు, ధరల నిర్ణయం వగైరా నియమాలు వర్తించదనికూడా బొంబాయి ప్రభుత్వం ప్రకటించింది.

ఆర్సినో టైఫాయిడ్

బోదకాలు (ఫైలేరియా)కు మందు

బోదకాలు ఏ స్థితిలో వున్నప్పటికీ గుణమిస్తుందని స్పష్టపడింది.

కలకత్తా కెమికల్ రిసెర్చి అసోసియేషన్. లిమిటెడ్

6, చౌరంగీ రోడ్డు — కలకత్తా.

CR/A1

మేజర్ జనరల్ ఎడ్రూస్

సెప్టెంబరు ఆఖరుకు ఉద్యోగ విరమణ

మిలిటరీ గవర్నరు ప్రకటన

హైదరాబాద్, జూన్ 19—

నేడు జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో, అడగబడిన కొన్ని ప్రశ్నలకు సమాధానంగా మిలిటరీ గవర్నర్ మేజర్-జనరల్ చౌదరి కింది విషయాలను తెలిపాడు:

లాయిక్ ఆలీ విచారణసంగతి ఏమైందని ప్రశ్నించగా, ఆ విషయమై దర్యాప్తు జరుగుతున్నదని చౌధరీ అన్నాడు.

నిజాం సేనాని మేజర్ జనరల్ ఎల్. ఎడ్రూస్ ప్రస్తుత ప్రతిపత్తి ఏమిటని మరొకరు ప్రశ్నించగా, ఆయన ఈ సంవత్సరం సెప్టెంబర్ వరకు తన ఉద్యోగాన్ని నిర్వహిస్తాడని, పిదప ఉద్యోగంనుంచి విరమిస్తాడని గవర్నర్ అన్నాడు.

"కొంతమంది ప్రముఖులు సంస్థానంనుంచి పారిపోయినమాట వాస్తవమే. కాశింరజ్వీ భార్య ఎలా తప్పించుకొని పోయిందీ చెప్పలేను.

"రజాకార్లందరిని శిక్షలు లేకుండా మొత్తంగా వదిలిపెట్టే ప్రశ్నలేదు. కాని, అత్యధిక సంఖ్యకులు ఇంకా జెయిళ్ళలోవున్నారనడంమాత్రం సత్యంకాదు. గత అక్టోబర్‌లో 5,506 మంది డిటెయిన్ చేయబడ్డారు. 8,804 మంది అనుమానంతో అరెస్టు చేయబడ్డారు. విరిని పెన్వెంటనే విచారించి విడుదలచేయగా ఈ సంవత్సరం మే నెలలో 1,535 మంది విచారించదగినవారు, 562 డిటెన్యూలు మిగిలారు. స్పెషల్ ట్రిబ్యునల్ వీరి విచారణ జరుపుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఎవరూ ఆక్షేపించే అవకాశంలేదు నేనుగాని; ప్రధాన సివిల్ పరిపాలనాధికారి బాక్లేగాని, తక్కిన ఇండియన్ యూనియన్ అధికారులుగాని ఏ మాత్రం పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపణ చేయలేదు.

"కమ్యూనిస్టులతో చేయికలిపిన రాజాకార్లు బహు కొద్దిమంది. రజాకార్లు చాలావరకు తమ మామూలు వ్యవహారాలలో పడ్డారు"

నిజాంసేనలో హిందూ విద్వేషంకల పాత ఆఫీసర్లే వున్నారనే ప్రశ్నకు సమాధానంగా చౌధరీ యిలా అన్నాడు:

"అనుభవం కల ఇండియన్ యూనియన్ సైనికోద్యోగి మేజర్ రణవీర్ సింగ్ ప్రస్తుతం హైదరాబాద్ సేనల భక్తి విషయం చూస్తున్నాడు. ప్రతి రిక్రూటుమెంట్ జట్టులోను హిందూ వుద్యోగులు వున్నారు.

అరబ్బులను పంపించివేయడంలో విలంబనకు కారణం

"అరబ్బులను స్వదేశానికి పంపించివేయడంలో విలంబనకు కారణమిది. ఏడెన్‌లో తాను పరిస్థితులు ~~వేర్వేరవని గనుక~~ అరబ్బులను పంపించివేయడం తగ్గించవలసిందని అక్కడి అధికారులు కోరారు. కాగా వారిని స్వదేశానికి పంపించివేసే వరకు, ప్రత్యేకమైన శిబిరంలో పెట్టాము. స్వదేశానికి వెళ్ళిపోవాలనే ఆతురత కనపరచడంతప్ప వారివల్ల మరే ఉపద్రవము లేదు.

"కమ్యూనిస్టులను అణచివేయడంలో సాయుధదళాలు ఎంతో సాహసాన్ని చూపించాయి. తెలంగాణాలో ప్రతివారి ప్రశంసకు పాత్రమయాయి. అంటూ ఇలా అన్నాడు.

"రజాకార్లను ఐదురోజులలో అణచివేయడం సాధ్యమైంది కాని, కమ్యూనిస్టులను అణచడం ఇంతవరకూ సాధ్యంకాలేదని కొందరు విమర్శిస్తున్నారు నిజమే. దానికి దీనికి కొండంత అంతరం వుంది. రజాకార్ నాయకులు పడిపోగానే వారి అనుయాయులుకూడా విపరీత పరిస్థితులను చూచి నిరుత్సాహులైపోయారు. వారికి సరైన నాయకత్వం కూడా లేదు. కమ్యూనిస్టుల సంగతి వేరు. వారి నాయకులు—ఇక్కడివారు కానిండి, వెలుపలివారు కానీండి. మాస్కోవారు కానీండి—మహావిపులులు వీరుగెరిల్లా పద్ధతులను అవలంబిస్తున్నారు. ఇంతకుముందున్న పరిస్థితులవల్ల కూడా పల్లెలలో కమ్యూనిస్టులు బలపడ్డారు.

"కమ్యూనిస్టు ప్రతికూలచర్యలు జరపడానికి మరొక పెద్దఇబ్బంది సంస్థానంలో సరైనరోడ్లు లేకపోవడమే. రహదారులు మాత్రమే సరిగా వున్నాయి. గ్రామాలకు రోడ్లు సరిగాలేవు. వాటిలో జీపుకారులుకూడా సరిగాపోలేవు. వానకాలంలో బురదవల్ల మరింత అధ్వాన్నపరిస్థితి ఏర్పడుతుంది.

ఎనిమిదిమంది ఉరిశిక్ష

"ఇటీవల ఎనిమిదిమంది కమ్యూనిస్టులకు విధించిన శిక్షను గురించి కూడా తెలుపవలసి వుంది. ఈ ఎనమండుగురికి మరణశిక్ష విధించబడలేదు. వీరిపై హత్యానేరం ఆరోపించబడడం మాత్రమే జరిగింది. వీరిపై హత్యానేరం రుజువయింది. స్పెషల్ ట్రిబ్యునల్ విధించిన శిక్షపై హైకోర్టుకూ, ఆమీద మిలిటరీ గవర్నరుకూ అప్పీలు చేసుకొనే అవకాశం కూడా కలదు"

తెలంగాణాలో తన పార్టీ కార్యక్రమం మరింత చురుకుగా అమలు జరపాలని కమ్యూనిస్టుపార్టీ ఉత్తరువులు జారీచేసిన సంగతి ప్రభుత్వానికి తెలుసునని. ఇలాంటి చర్యలను అరికట్టడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నదని యిలా అన్నాడు:—

"కమ్యూనిస్టుల వలన, సమాజ వ్యతిరేకులైన గూండాలవలన కలగనున్న ప్రమాదాలను గురించి ప్రజలలో విరివిగా ప్రచారం చేయడానికి ఈ ప్రాంతాలలో 30 సివిల్ కేంద్రాలు నెలకొల్పబడినవి. ఎక్కువగా పోలీసుదళాలు నియమింపబడినవి. కమ్యూనిస్టుల నణచివేయుడంలో ఒకే విధానం అమలు జరగడానికిగాను, కమ్యూనిస్టు వ్యతిరేకచర్యల పూర్తి యావత్తు ఒక బ్రిగేడియర్‌కు అప్పగింత పెట్టబడింది. ఈ బ్రిగేడియర్ నరాసరి మిలిటరీ గవర్నరుకు బాధ్యతవహిస్తాడు. ఈ ఏర్పాట్లవలన ఇంతవరకు కలిగిన ఫలితాలు ప్రశంసనాత్మకంగా వున్నవి.

"సమాజ వ్యతిరేకుల చర్యలను అణచివేయడంలో మిలిటరీ ప్రభుత్వానికి, ఇరుగుపొరుగు రాష్ట్రాలవారు పూర్తి సహకారం యిస్తున్నారు."

రానున్న వర్షాకాలాన్ని గురించి ప్రస్తావిస్తూ, వరదలు పెరుగుతున్న కొలదీ, కొందరు అజ్ఞాతంగా తిరిగడానికి ఎక్కువ అవకాశాలు ఏర్పడగల ప్రమాదం రావచ్చు కనక యిప్పుడే జాగ్రత్తగా వుండాలని, ఈ సమయంలో గనక తగిన విధంగా వ్యవహరిస్తే, కమ్యూనిస్టుల బెడదను అణచివేసినట్టుగా చెప్పవచ్చునని, కాని పూర్తిగా దానిని తొలగింపని... లాలు చెప్పననని కూడా అన్నాడు.

జపాను పిల్లలకు ఏనుగులు

—పంపించడానికి పండిట్ నెహ్రూ ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 18—

"ఎన్నడు ఏనుగునిచూచి యెరుగని జపాన్ స్కూల్‌పిల్లలు నాకు పంపినలేఖచూచి ఎంతోజాలిపడ్డాను. సాధ్యమైనంతత్వరలో టోకియోకు రెండుఏనుగులను పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నాను" అని ప్రధాని పండిట్ నెహ్రూ నేడన్నాడు.

టోకియో జంతుప్రదర్శనశాలలోని ఏనుగులన్నీ యుద్ధకాలంలో మరణించాయి. టోకియో బాలబాలికలలో అధికసంఖ్యాకులు బ్రతికివున్న ఏనుగును చూచిఎరుగరు.

నెహ్రూకు అందచెయ్యవలసిందని అనేకమంది జపనీస్ బాలబాలికలు యిచ్చిన లేఖల కట్టలను కలకత్తా వణిక్ప్రముఖుడు హెచ్. కే. నియోగి తీసుకువచ్చాడు.

నెహ్రూ ఇంకా యిలాఅన్నాడు:—

"ఇండియాలో ఏనుగులు దొరకడం ఒక సమస్యకాదు. వాటిని జపానుకు పంపడం ఎలాగనేది ఆలోచించవలసిన విషయం. ఏమైనా మా శక్తికొలది ప్రయత్నిస్తాము."

1 వ పేజీ తరువాయి

చంద్రనగర్-తిరిగి కన్నతల్లి అక్కునచేరిన బిడ్డ

"అమ్మయ్యా! ఇప్పటికి నానంకల్పం నెరవేరింది" అని నేటిరాత్రి వోట్ల తొలి లెక్కింపు పూర్తికాగానే, చంద్రనగర్ పరిపాలక సంఘాధ్యక్షుడు శ్రీ దేబన్‌దాస్ అన్నాడు. రెఫరెండం పూర్తి ఫలితాలను ప్రకటించడానికి రెండురోజులు పడుతుందని, కాని చంద్రనగర్ ప్రజానీకం వీరోచితంగా పోరాడి తన అన్నహక్కును సంపాదించుకున్నదనీ ఆయన సంతోషం ప్రకటించాడు.

మరల తన తల్లి ఒడిలో చేరింది

"చంద్రనగర్ నేడు మరల తన తల్లిఒడిలో చేరింది" అని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ విదేశాంగశాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్. వి. రామకుమార్ వ్యాఖ్య చేశాడు.

అంతర్జాతీయ న్యాయస్థానోపాధ్యక్షుడు పంపిన ఇద్దరు తటస్థ పరిశీలకులలో ఒక్కడు ముష్యూర్ కాస్టర్ చంద్రనగర ఓటింగ్ పద్ధతివల్ల సంతృప్తి ప్రకటించాడు ఓటింగ్ చాలా ప్రశాంతంగా జరిగిందని, ఎలాటి ఫిర్యాదు తనకు అందలేదని ఆయన అన్నాడు.

ఉదయం 7 గంటలకు ప్రారంభమైన వోటింగ్ 11 గంటలపాటు సాయంకాలం 6 గంటల వరకు జరిగింది.

వోటింగ్ పూర్తికాగానే లెక్కించడం ప్రారంభమైనది.

రెఫరెండం సవ్యంగా జరిగినందుకు చంద్రనగర్ పరిపాలకుడు ముష్యూర్ లెలం సంతృప్తి ప్రకటించాడు.

నిన్న సాయంకాలం తన భవనం ముందు కొందరుచేసిన ఫ్రెంచి ప్రతికూల ప్రదర్శనం కారణంగా వోటింగ్ సమయంలో అల్లకల్లోలం జరుగుతుందేమోనని తను కొంచం ఆందోళన వడ్డాడని, కాని పోలింగుస్టేషనులను పరిశీలించిన పిదప ఆ ఆందోళన తొలగిపోయిందని ఆయన అన్నాడు. ఇండియాలో చేరివుండడానికే చంద్రనగర్ వోటుచేస్తే మీకు ఆశ్చర్యమా, అని ప్రశ్నించగా, "అలా ఎప్పటికీ కాదు. చంద్రనగర్ ఇండియాలోవుండడం నాకెంతో సంతోషదాయకం భారతీయులంటే నాకెంతోగౌరవంకలదు. వారు ఈ సమస్యను పరిష్కరించే విధానం నాకు సంతృప్తికరమే" అని లైలర్ అన్నాడు.

రాజేన్‌బాబు సంతోషం

న్యూఢిల్లీ, జూన్ 20—

చంద్రనగర్ ఎన్నికల ఫలితానికి రాజ్యాంగ పరిషద్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ సంతోషం ప్రకటించాడు.

"చంద్రనగర్ ఇండియాలో చేరిపోవడానికే వోటుచేయుగలదన్న విషయం ఇదివరకే నిష్పయింది. ఈ నిర్ణయాన్ని రెఫరెండ-ద్వారా నేడు అత్యధికసంఖ్యతో లాంఛనంగా బలపరచడం మాత్రమే జరిగింది. వారికి నా అభినందనలు. ఎంతమాత్రం పొరపాటులేకుండా ప్రకటించిన ఫ్రెంచి ఇండియా పౌరుల అభిప్రాయాన్ని ఫ్రెంచి అధికారులు వెంటనే అమలు జరుపుతారని ఆశిస్తున్నాను" అని ఆయన యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నాడు.

ఈ అంతరంగ నిర్ణయంవల్ల అంతర్జాతీయంగా కొన్ని పరిణామాలు జరగగలవని చంద్రనగర్ పరిపాలకుడు ముష్యూర్ లైలర్ "అనంతర కర్తవ్యం ఏమిటి?" అన్న ప్రశ్నకు సమాధానంగా అన్నాడు. ఆయన ఇంకా క్రింది విధంగా అన్నాడు:—

"రెఫరెండం కేవలం అంతరంగిక విషయం. ఈ ప్రాంతాన్ని ఇండియాకు అప్పగించడానికి రాజ్యాంగరీత్యా జరిగే లాంఛనమిది. ఈ విషయాన్ని కొందరు భారతీయులు గ్రహించకపోవడం విచారకరం.

"చంద్రనగర్ నిర్ణయాన్ని ఫ్రాన్సు ఆగౌరవపరచే అవకాశం నాకు కనిపించదు. ఫ్రాన్సు ప్రజాస్వామిక పరిష్కారాన్ని గౌరవించే దేశం. అయినప్పుడు ప్రజాస్వామిక నిర్ణయాన్ని ధిక్కరిస్తుందనితలంచడం అవివేకం."

"ఇక ఇప్పుడు చేయవలసిన పనిఏమిటి? అని ప్రశ్నించగా చంద్రనగర్ ప్రజలనిర్ణయాన్ని వెంటనే పారిస్‌కు తెలియపరుస్తానని, చంద్రనగర్‌ను ఇండియాకుఅప్పగించే విషయమై సంప్రదింపులు జరపవలసిందని న్యూఢిల్లీలోవున్న ఫ్రెంచి రాయబారిని ఫ్రాన్సు ప్రభుత్వం ఆదేశించడంలో విలంబన జరగబోదని ముష్యూర్ లైలర్ అన్నాడు.

ఫ్రాన్సు కుట్ర

చంద్రనగర్ భావి నిర్ణయానికి రెఫరెండం జరగాలని నిర్ణయించబడినప్పుడు వోట్లను మూడు ప్రశ్నలపై—(1) ఇండియన్ యూనియన్‌లో చేరిపోవడమా (2) ఫ్రెంచియూనియన్‌లోనే వుండడమా (3) స్వతంత్ర నగరంగా వుండడమా అనే మూడు ప్రశ్నలపై— వోటర్లను చీలదీయడానికి ప్రయత్నించిందని చంద్రనగర్ మాజీ పరిపాలకుడు ముష్యూర్ బౌజాన్ తన రహస్య నివేదికలో తెలిపాడు. ఈ ప్రకాశిక త్రోసివేయబడింది.

అనంతర కర్తవ్యం?

ఫ్రెంచి ఇండియా అధికారుల సందిగ్ధావస్థ

చంద్రనగర్, జూన్ 19—

చంద్రనగర్ ఇండియన్ యూనియన్‌లో చేరిపోవడానికే చాలావరకు ఏకగ్రీవంగా వోటు చేసినందున, ఈ ప్రాంతాన్ని ఇండియా ప్రభుత్వానికి ఫ్రాన్సు అప్పగించివేయడం సమంజసం కాదా? అని ఇక్కడి రాజకీయవర్గాలలో నూతన ప్రశ్న పుడయించింది.

ఇండియాకు బర్మా బియ్యం

మద్రాసు, జూన్ 20—

బర్మానుంచి 8,193 టన్నుల బియ్యాన్ని తీసికొని బయలుదేరిన "బర్మారా" నౌక 1949 జూన్ 15 వ తేదీన కొచ్చిన్ రేవుకు చేరుకొన్నది. ఈ సరకులో 4,000 టన్నులు తిరువాన్కూరుకు. 690 టన్నులు కొచ్చిన్‌కు, 3,503 టన్నులు కొచ్చిన్‌లోని "సెంట్రల్ స్టోరేజ్ డిపో"కు కేటాయించబడినవి.

వరకు లోపైనప్పుడు తన "రిజగ్నేషన్"ను ఉపసంహరించుకునే అధికారం అధ్యక్షునికి ఉంటుంది.

శాసనసభ

సంస్థానాలలో శాసనసభలు సైతం రాష్ట్ర శాసనసభల నమూనాలో నిర్మించబడవలెనని ఈ నివేదికలో సిఫారసు చేయబడింది. అయితే కౌన్సిలు, అసెంబ్లీ అని రెండు శాసనసభలు నిర్మించడానికి అవకాశం కల్పించబడింది. అందువల్ల రెండు శాసనసభలు కావాలని కోరుకునే సంస్థానాలకు రెండు. ఒక్కటే చాలుననే వారికి ఒకే శాసనసభ ఏర్పరచుకోడానికి కూడా ఇందులో అవకాశం కల్పించబడింది. ఇక కౌన్సిల్ (అప్పర్‌హౌస్) నిర్మాణానికి సంబంధించినంతవరకు పార్లమెంట్ నిర్ణయించవలసి వున్నది. దేశమంతటా ఒకే విధానం అమలులో వుండేటట్టు చేయడం కోసమే ఈ సంగతిని వీరు పార్లమెంటు నిర్ణయానికి వదలివేసినట్టు తెలుస్తున్నది. ఒకవేళ పరిపాలకుడు శాసనసభలో తాను స్వయముగా ప్రసంగించలేకపోతే ఆయన ఉపన్యాసాన్ని ప్రధానమంత్రి చదవవచ్చు.

న్యాయశాఖ

న్యాయనిర్వహణ అంతా పూర్తిగా స్వతంత్రంగా వుండవలసిందేనని ఈ కమిటీ సిఫారసు చేసింది. హైకోర్టు జడ్జీలు, ఉద్యోగవిధులు, పదవీకాలపరిమితి వగైరా అన్ని రాష్ట్రాలలోవలెనే వుంటుండి వీరిని అధ్యక్షుడు నియమించాలి సబార్డినేట్ జడ్జీలందరిని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహా ననుసరించి పరిపాలకుడు నియమించవచ్చు. రాష్ట్రాలలో హైకోర్టులవలెనే సంస్థాన హైకోర్టులపైకూడా అప్పీలు ఆధికారం ఇండియా సుప్రీం కోర్టుకు కలదు.

రాజ్యాంగాన్ని సవరించే అధికారం

రాజ్యాంగంలో మార్పులకు సంబంధించినంతవరకు కొన్ని సవరణలను సూచించడానికి సంస్థాన శాసనసభలకు అధికారం కలదని, అయితే ఇండియన్ స్టేట్స్ రాజ్యాంగాలకు సాధారణంగా వాటి రాజ్యాంగపరిషత్తులే సవరణలను చేయవచ్చునని ఈ కమిటీ అభిప్రాయపడింది.

ఇండియా రాజ్యాంగంలో, గవర్నర్ల నియామక పద్ధతి, రాష్ట్ర శాసనసభలు ఎన్నివుండాలనే అంశానికి సంబంధించినంతవరకుమాత్రమే సవరణలను సూచించడానికి రాష్ట్ర శాసనసభకు అధికారంకలదని పేర్కొనబడింది.

అయితే ఒక్కొక్కసమయంలో రాజ్యాంగం రచన బాధ్యతను ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పరచిన రాజ్యాంగ పరిషత్తుకు కాక సాధారణ రాష్ట్ర శాసనసభకుకూడా అప్పగించే అవకాశం కల్పిస్తూ ఈ కమిటీ సిఫారసుచేసినట్టు తెలుస్తున్నది.

పరిపాలకుల విధుల బాధ్యతలను నిర్వచించడంలో ఉపయోగించవలసిన పదజాలాన్నిగురించి ఈ కమిటీ సభ్యులతో అనేక అభిప్రాయభేదాలు వచ్చినట్టు తెలుస్తున్నది. రాష్ట్ర గవర్నర్ల విధులను, బాధ్యతలను పేర్కొనే సందర్భంలో ఎట్టి పదజాలం ఉపయోగింపబడిందో అదే పదజాలాన్ని ఈ సందర్భంలోనైతం ఉపయోగించవలెనని కొందరు సభ్యులు అభిప్రాయ పడ్డట్టు తెలుస్తున్నది. అంటే పరిపాలకుడు సంస్థాన పరిపాలనకు లోబడిన అన్ని అంశాలలోను తనవిధులను, బాధ్యతలను నిర్వర్తిస్తూ తన అధికారాన్ని మంత్రుల సలహాను అనుసరించి చలాయించవలసి వున్నదని వీరు సూచించారన్నమాట.

"ఈ రాజ్యాంగాన్ని అనుసరించి తనకు సంక్రమిస్తున్న అన్ని అధికారాలను చలాయించడంలో పరిపాలకుడు తన మంత్రిసలహాను పాటించాలి అని మరొకవర్గంవారు సూచించినట్టు తెలుస్తున్నది.

ఇండియన్ స్టేట్స్ ఈ ప్రతిపాదనలను అంగీకరించిన పక్షంలో వాటిని అమలుజరపడానికి మంచిపద్ధతి ఇండియన్ స్టేట్ రాజ్యాంగ సమస్యలతో వ్యవహరించడానికి వీలుగా ఇండియా రాజ్యాంగంలో ఒక భాగాన్ని చేర్చడమే మంచిదని ఈ కమిటీ సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది. రాష్ట్రాలకు వర్తించే అంశాలే సంస్థానాలకుకూడా వర్తింపచేయడానికిఇందులో అవకాశంవుండవలెనని, రాష్ట్ర రాజ్యాంగానికి, సంస్థాన రాజ్యానికి పూర్తి కలతేడాలను విడిగా పేర్కొంటూ ఒక ప్రత్యేకమైన షెడ్యూలు వుండాలని వీరు సూచించారు.

తమకు సైతం కొత్త రాజ్యాంగాన్ని తయారుచేయవలసిందని ఇండియా రాజ్యాంగ పరిషత్తుకు అధికారం ఇవ్వ అన్నింటికన్న ముందుగా సౌరాష్ట్రప్రభుత్వం తీర్మానించింది. ఇతర సంస్థానాల యూనియన్లుకూడా ఈ విధంగా కోరగలవని ఇక్కడి రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

రాజప్రముఖులను "నరేంద్రులని" 'రూలర్స్' అని ఈ నివేదికలో పేర్కొనడం, ఇండియా రాజ్యాంగరచన సంఘసభ్యులలో కొంతమంది పెద్దలకుఅంతగా నచ్చలేదని, మరొక పర్యాయ పదంకోసం వారు వెదకుతున్నారని తెలుస్తున్నది.

సంస్థానాలకు కొత్త రాజ్యాంగం

రావు కమిటీ సిఫారసుల వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 19—

రాష్ట్రాల నమూనా ప్రకారం సంస్థానాలకు కొత్త రాజ్యాంగాన్ని రావు కమిటీవారు రాజ్యాంగ పరిషత్తుకు సిఫారసుచేసిన వార్తను ఆంధ్రప్రభ నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

వివరాలను నేడు ప్రచురిస్తున్నాం. —ఎడిటర్

సంస్థానాల పరిపాలకుడు

సంస్థానాల పరిపాలకుని విధులు, బాధ్యతలను గురించి ఆ నివేదికలో ఇంకా ఇలా పేర్కొనబడింది:

సంస్థానాలలో యావత్తు అధికారాలు ప్రజలకే. ఈ ప్రజల అభీష్టాన్ని అనుసరించే పరిపాలకునకు ఆ పదవి సంక్రమిస్తుంది.

ఈ పరిపాలకుడే సంస్థాన ప్రభుత్వానికి అధిపతి అని ఈ నివేదికలో నిర్వచింపబడింది. సంస్థానంలో కార్యనిర్వాహకాధికారం యావత్తూ పరిపాలకునిదే. నవభారతంలో రాష్ట్రాలకుగవర్నర్లను అధ్యక్షుడే నియమిస్తాడు. అలాగే సంస్థానాలకు పరిపాలకులను, లేదా రాజ్యప్రముఖులను సైతం యూనియన్ అధ్యక్షుడు గుర్తించవలసివున్నది ఈ పరిపాలకుడు సంస్థాన పరిపాలనకు సంబంధించిన తనకార్యనిర్వాహకాధికారాన్ని స్వయంగాగాని, తన క్రింది ఉద్యోగులద్వారాగాని చలాయించ వచ్చునని ఈ నివేదికలో సూచింపబడింది సంస్థానంలో యావత్తు కార్యనిర్వాహకాధికారాన్ని పరిపాలకుడే స్వయంగా చలాయించాలనేటట్టయితే సంస్థాన పరిపాలనలో అనేక చిక్కులు ఏర్పడడానికి కారణభూతం కావచ్చునని వీరు అభిప్రాయపడ్డారు.

సంస్థాన పరిపాలకుని చర్యలను విచారించే అధికారం శాసనసభకు ఉండనవసరంలేదని ఈ కమిటీ అభిప్రాయ పడినట్టు తెలుస్తున్నది పేరు ఫాలించిన ఏర్పాటుప్రకారం ఈ పరిపాలకుని యూనియన్ అధ్యక్షుడు గుర్తించవలసి వున్నది. ఒకవేళ ఈ పరిపాలకుడు మున్ను

మీకు నచ్చిన

సాతీస్ మిల్క్ చాకొలెట్

సాతీ బిస్కట్ & చాకొలెట్ కంపెనీ, లిమిటెడ్

పూనా-2

దగ్గు : ఆయాసం

ధాత్రీ ప్రభ

క్షయ, దగ్గు, ఆయాసము, దమ్ము, ఎగశ్వాస, ఊపిరితిత్తుల విగపట్టుట, గుండె దడ హరించును. 20 దినములకు సీసా రు. 6/- ఖర్చు 0-12-0 వేరు.

చరకాశ్రమం - పోస్టుబాక్సు 93

42, టౌన్ పోలీసుస్టేషన్‌వద్ద - బెజవాడ 1

బ్రాంచీలు:—గుంటూరు, బళ్ళారి, నరసరావుపేట

అద్భుత నిదర్శన జ్యోతిషం

మీ జన్మతేదీ సమయము పంపిన, భృగుగ్రంథ నిదర్శన ప్రమాణములతో మీ సంపూర్ణ ఫలితం వ్రాసిపంపెదము. చార్జీ రు. 5-0-0, వి.పి. చార్జీవేరు.

భృగు జ్యో. నిలయం, కోట పోస్టు, కోటిపల్లి, తూ. గో. జిల్లా.

ఆయుర్వేద

THE SEAL OF QUALITY

ఈ మార్కునే కోరండి

నమ్మకమైన, నాణ్యమైన మందులకు, చక్కని పుష్టి నివ్వగల లేహ్యాలకు ఇది చిహ్నం.

నిపుణుల పర్యవేక్షణ, ప్రధాన వైద్యుడు: ఆయుర్వేదరత్న శ్రీ సూరియల్ నారాయణన్ నంబిసాన్

ఉచితంగా పోస్టల్ సర్వీసు ద్వారా పంపే మా సలహాలను వినియోగించుకొండి

(ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ పూర్తిగా రహస్యంగా వుంచబడగలవు)

ముఖ్యమైన నగరాలలోను, ఇతర ప్రాంతాలలోను ఏజంట్లు కావాలి.

ది కొచ్చిన్ ఆయుర్వేదిక్ లేబొరేటరీస్ లిమిటెడ్

తిరుమూర్ . . . సౌత్ ఇండియా.

ప్రకటన

"నా వద్దనుంచి" గ్రామకరణము, మునసబ్, సర్వేపరీక్ష పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను. నా పేర గుంటూరుకు వ్రాయకూడదు.

బాలేమర్తి నాగభూషణరావు. (S/o. Late Lakshminarasimham) బాలేమ్రు పోస్టు, గుంటూరు జిల్లా.

కొత్త సరుకు వచ్చినది, విశేషమైన తగ్గింపు ధరలు. అందము, మన్నిక కలది. స్విస్‌మేడ్



3 ఏళ్ల గ్యారంటీ. రౌండ్ షేప్ (బొమ్మలోవలె)

క్రోమ్‌కేస్ సెంటర్ సెకండ్	రు. 19	రోల్డ్‌గోల్డ్	రు. 23
7 జ్యువెల్స్	,, ,,	రు. 29	,, ,,	రు. 39
15	,, ,,	రు. 45	,, ,,	రు. 55

రెక్టాంగ్యులర్ కర్వ్‌డ్ బ్యాక్ టోన్నూ (బొమ్మలోవలె)

7 జ్యువెల్స్ క్రోమ్ కేస్	రు. 36	రోల్డ్‌గోల్డ్	రు. 40
15 జ్యువెల్స్ ,, ,,	రు. 52	,, ,,	రు. 55
పాకెట్ వాచీ	రు. 12	హైక్లాస్	రు. 21
అలారం టైమ్‌పీసు	రు. 16	హైక్లాస్	రు. 22

పోస్టేజి అదనం. ప్యాకింగు ఉచితం.

UNITED WATCH CO.
16 B, MADAN CHATTERJI LANE, CALCUTTA

లేఖలు

"సత్యమేవ జయంతి"

అర్యా!

భారత ప్రభుత్వ చిహ్నంలోని "సత్యమేవ జయతే" అను ఆశయ వాక్యములో "జయతే" అనుపద మసాధువని, "జయతి" అని దానిని సవరించాలని మేము భారత ప్రధానికిని, రాష్ట్రపతికిని విజ్ఞప్తిని పంపితిమన్న వార్తను పత్రికలలో చూచి, కొవ్వూరు సంస్కృత కళాశాల ప్రధానాచార్యులు శ్రీ కె. వి. ఎస్. అప్పారావుగారు ఈ సవరణకు తమ అభ్యంతరము తెల్పుచు మీ పత్రికలో ఒక లేఖ వ్రాశారు.

లౌకిక వ్యాకరణానుసారం అది అసాధువే నని అంగీకరించినప్పటికీ ముండకోపనిషత్తులో "సత్యమేవ జయతే, నానృతం...." అని వున్నదని, కావున దానిని అలాగే వుంచడం ఉచితమని వారు వ్రాశారు. కాని, అనేక వేదాంత గ్రంథములను విద్వాంసులచే పరిష్కరింపజేసి, ప్రకటించిన గోరక్‌పూరు గీతాప్రెస్ వారి దేవనాగరి ప్రతిలో "సత్యమేవ జయతి, నానృతం...." అనే కలదు. అందు శంకరాచార్య భాష్యంలోకూడా "జయతి" అనే పదమే వ్యాఖ్యాతమైనది. ఇక్షే పూనా ఆనందాశ్రమ ముద్రణాలయం ప్రచురించిన దేవనాగరీ ప్రతిలో మంత్రంలోను రంగ రామానుజవ్యాఖ్యలోనుకూడా "జయతి" అనుపదమే కానవస్తున్నది. శ్రీ అప్పారావుగారు మరికొన్ని ప్రతులలో, బహుశః తెలుగు లిపిలో ముద్రితములైన వానిలో "జయతే" అను రూపాన్ని వారు జూచివుండవచ్చును. కాని ఈ ప్రతులు సరైనవనే నమ్మకంలేదు. చాల జాగరూకతతో ముద్రితమైన ప్రతులందుమాత్రము "జయతి" యను రూపమే కనిపిస్తున్నది.

ఒకవేళ "జయతే" అను పాఠాంతరం వున్నదని అంగీకరించినా, లౌకిక వ్యాకరణముచేత సాధువుకాని "జయతి" అను పాఠము తప్పి వుండగా సంశయాస్పదమైన ఈ "జయతే"అను పాఠమే ప్రభుత్వాశయ వాక్యంలో వుండాలనే వాదం అనుచితంకదా!

వైదిక వ్యాకరణం ప్రకారము "జయతే"అనే రూపాన్ని సాధించడానికి శ్రీ అప్పారావుగారు "వ్యత్యయోబహులం"అనే పాణిని సూత్రం నుపహరించారు. ఈ సూత్రాన్ని "షష్ఠీయుక్తశ్ఛందసివా" అను సూత్రమును భాష్యకారుడు యోగవిభాగము చేసి,వైదిక ప్రయోగాలవల్ల సర్వవిధులు వికల్పాలని వివరణం చేయడం ఈ అనన్య శరణ్యమైన వైదిక ప్రయోగాలను సాధించటానికి మాత్రమే! ఏ పాఠము సరియైనదనే సందేహం కలిగినప్పుడు సంస్కృత వ్యాకరణ విరుద్ధమైనదే సరియైనదై యుండవలెనని ఈ సూత్రము చెప్పడం లేదుగదా! అసందిగ్ధ ప్రయోగము గానిపించినప్పుడే కదా ఈ సామాన్య పరిభాషల ప్రయోజనము! లౌకికంగాను, వైదికంగానుకూడా సాధువైన "జయతి" అను పాఠమును వీడి వైదికముగ మాత్రమే సాధుత్వము నతి ప్రయత్నముమీద సాధించవలసిన "జయతే" అను పాఠమునే గ్రహింపవలెననడంలో సామంజస్యం లేదు.

మాపిన ప్రభుత్వాశయ వాక్యంలో "జయతే" అనే పదాన్ని "జయతి" అని సవరింపవలసే వున్నది. కనుక భారత ప్రభుత్వమువారు వెంటనే ఈ సవరణ చేయించగలరని ఆశిస్తున్నాము.

ఏలూరు, 8-6-4 — బుద్ధిరాజు రాజభూషణరావు, అధ్యక్షుడు, సాహిత్యమండలి.

యువజన కాంగ్రెసు కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు

విస్సర, జూన్ 16—

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"జూన్ 27, 28, 29 తేదీలలో ఆంధ్రరాష్ట్ర యువజన విద్యార్థి కాంగ్రెసు సంఘాల కార్యకర్తల నిమిత్తం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహింపబడుతవి. ఆచార్య రంగా, శ్రీయుతులు తిమ్మారెడ్డి, బాలిరెడ్డి, బలరామకృష్ణయ్యగారు ఉపన్యసిస్తారు

"కార్యకర్తల ప్రత్యేక సమావేశాలుజరిపి, రాజకీయ సమస్యలు చర్చించి, వారివారి స్థానిక పరిస్థితుల కనుగుణమైన కార్యాచరణ విధానాలు నిర్ణయింపబడుతవి.

"ఆంధ్రరాష్ట్ర యువజన విద్యార్థి కాంగ్రెసు సంఘాల కార్యకర్తలు, అగ్నికులు శిక్షణ తరగతులకు హాజరుకాగోరుతున్నాను. వారు జూన్ 24 లోగా రాష్ట్రకార్యాలయాలకు తెలియజేస్తూ జూన్ 26 రాత్రిలోగా విజయవాడ చేరాలి. దూరభారమునిగాని, తొలకరి అదునులో ఈ ప్రయత్నం తలపెట్టబడిందనిగాని నిరుత్సాహపడక యువజన విద్యార్థి సోదరులు తప్పక హాజరుకా గోరుచున్నాను.

"కాఫీ, భోజన సౌకర్యాలు అభ్యర్థులే చూచుకోవాలి. రు 5/- లకు మించని ప్రవేశ రుసుము నిర్ణయింపబడినచో అభ్యర్థులు చెల్లించవలసి యుండును."

హిందీపరీక్షలు

విజయవాడ, జూన్ 18—

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచార సంఘపరీక్షా విభాగ వ్యవస్థాపకులు శ్రీ వేమూరి ఆంజనేయ శర్మగారిట్లు వ్రాయుచున్నారు:

"1949 సంవత్సరం ఆగస్టు మాసమునుంచి దక్షిణ భారత హిందూస్తానీ ప్రచారసభవారి ప్రారంభిక పరీక్షలను ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘం తరఫున నడుపుటకు నిర్ణయించడమైనది. కావున ఆంధ్రదేశములోని ప్రచారకులు, విద్యార్థులు అందరు పరీక్షా దరఖాస్తు ఫారములను రుసుముతోసహా జూలై 4 వ తేదీలోపల పరీక్షా విభాగము, ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘము, విజయవాడ చిరునామాకు పంపవలెను."

దివాన్‌బహదూర్ శ్రీ బొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడు (వాకిరాజు) గారి అర్థశతాబ్దపూర్తి మహోత్సవం ఈ నెల 23 24 వ తేదీలలో జరుపబడుచుంది.

జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల నియామకం

రాష్ట్ర కాంగ్రెస్ విధానానికి అనంతపురంజిల్లా కాంగ్రెసు సంఘం అసంతృప్తి

అనంతపురం, జూన్ 18—

15 వ తేదీని ఈపట్టణంలో జరిగిన అనంతపురం జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిలపడం విషయమై క్రిందితీర్మానాలు చేశారు,

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ నియమావళిలో స్థానిక సంస్థల అభ్యర్థుల నియామకం లోని ఒకటవ సూత్రం "అ" లో 66 జిల్లాబోర్డు ఎన్నికలకు అభ్యర్థుల నిలుపునపుడు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయసంఘంగాను, రాష్ట్ర కాంగ్రెసు సంఘం పరిష్కార సంఘంగాను వ్యవహరించునని వున్నది. కాని, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంవారు అందుకు విరుద్ధంగా స్థానిక సంస్థల కాంగ్రెసు ప్యానల నియమావళి నొకదానిని నేర్పాటుచేశారు. స్థానిక సంస్థలకు కాంగ్రెసు అభ్యర్థులను నిలుపు విషయమై ఇంతవరకు అమలులోఉన్న నియమావళిని సవరించుటకు రాష్ట్రసంఘ సర్వసభ్య సమావేశంలో కార్యవర్గానికి మివ్వబడిన అధికారాన్ని పురస్కరించుకొని నూతన స్థానిక సంస్థల నియమావళిని జారీచేశారు కాని, ఇంతముఖ్యమైన మార్పుచేయు విషయము సర్వసభ్యసమావేశం ఎజెండాలో చేర్చబడలేదు. కార్యవర్గం సూచ్చుచేసిన తరువాత సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టిదాని ఆమోదం పొందలేదు. అట్టి అమోదం పొందేవరకు రాష్ట్రకార్యసంఘంవారు ప్రస్తుతం జారీచేసిన స్థానిక సంస్థల కాంగ్రెసుపార్టీ నియమావళి జాతీయ కాంగ్రెసు అనుసరిస్తూ వచ్చిన ప్రజాస్వామ్య సిద్ధాంతములకు విరుద్ధమని రాష్ట్ర నియమావళికి వ్యతిరేకమని ఈ సంఘమువారు అభిప్రాయపడుచున్నారు.

ఈ పరిస్థితులను గమనించి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు వెనుకటి నియమావళిలో జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిలిపే విషయమై జిల్లా కాంగ్రెసు కార్యవర్గానికి ఇవ్వబడిన అధికారాలున్ను పునస్కరించుకొని జిల్లా కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయ సంఘంగాను, రాష్ట్రసంఘం పరిష్కార సంఘంగాను వ్యవహరించవలసిందని కోరుతూ తీర్మానించారు.

తీర్మానమునకు అనుకూలంగా 62మంది, ప్రతికూలంగా 32 మంది వోటుచేశారు.

దక్షిణ విశాఖజిల్లాలో కాంగ్రెస్ సెలక్షన్ కమిటీ ఎన్నిక

విజయనగరం, జూన్ 16—

దక్షిణ విశాఖ జిల్లాబోర్డు కాంగ్రెస్ ఎన్నిక 15 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బోర్డు పెదన్నగారి సత్రంలో శ్రీ వసుమర్తి వీరభద్రస్వామి (యం. యల్. ఏ.) గారి అధ్యక్షతను జరిగింది. 150 మంది సభ్యులు హాజరయారు జిల్లాబోర్డు సెలక్షను కమిటీ ఎన్నికకు 24 గురు అభ్యర్థుల దరఖాస్తులు పెట్టారు. అందులో 19 మంది వారి అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నారు. మిగిలిన 5 గురు శ్రీ పాలవలస సంగం నాయుడుగారు, శ్రీ చీకటి పరసురాం నాయుడుగారు, శ్రీ పిసపాటి పుండరీకాక్ష చారిగారు, శ్రీ కోటగిరి సీతారామస్వామి గారు, శ్రీ గొర్లెబోటు బుచ్చి అప్పారావు గారు, ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ వసుమర్తి వీరభద్రస్వామిగారి ప్రకటన

విశాఖపట్నం, జూన్ 18—

దక్షిణ విశాఖజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వసుమర్తి వీరభద్రస్వామి (ఎం. ఎల్. ఏ.) గారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"జిల్లాబోర్డు ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థుల దక్షిణ విశాఖ సెలెక్షన్ కమిటీసభ్యులు ఈ నెల 21 వ తేదీన పార్వతీపురం రహదారి బంగళానూ, 23 వ తేదీని విజయనగరం కాంగ్రెసు కార్యాలయంలోనూ, 25 వ తేదీన విశాఖపట్నం టర్నర్ సత్రంలోనూ, 27 వ తేదీన నర్సీపట్నం రహదారీ బంగళాలోనూ విచారణ జరుపుతారు. కాబట్టి జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు తరఫున దరఖాస్తు చేసినవారు తమ తమ సాక్ష్యంతో సహా ఆయా రెవిన్యూ డివిజనులకు సంబంధించిన తాలూకాలవారు హాజరు కావలెనని కోరుచున్నారు. 30 వ తేదీన సెలెక్షన్ కమిటీవారు జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో సెలెక్టుకాబడిన దరఖాస్తుదార్ల పేర్లు ప్రచురించబడుతవి.

తూర్పుకృష్ణా జిల్లాబోర్డు కాంగ్రెస్ అభ్యర్థుల సెలక్షన్‌కమిటీ పర్యటన కార్యక్రమం

బందరు, జూన్ 16—

తూర్పు కృష్ణాజిల్లాబోర్డు ఎన్నికలలో పాల్గొనదలచిన కాంగ్రెసు అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించే సందర్భంలో సెలక్షన్ కమిటీవారు దిగువ కార్యక్రమం ప్రకారం పర్యటన చేస్తారు:

జూన్ 20 వ తేదీ ఉదయం 8 గంటలకు పామర్రు, 12 గంటలకు గుడివాడ, సాయంత్రం 5 గంటలకు వందివాడ.

21 వ తేదీ ఉదయం 8 గంటలకు గుడ్లవల్లేరు, మధ్యాహ్నం 12 గంటలకు ముదినేపల్లి, సాయంత్రం 5 గంటలకు పకలి.

22 వ తేదీ వుదయం 8 గంటలకు కానుకొల్లు, మధ్యాహ్నం 12 గంటలకు మండవల్లి, సాయంత్రం 5 గంటలకు కైకలూరు

23 వ తేదీ ఉదయం 8 గంటలకు కలిదిండి మధ్యాహ్నం 12 గంటలకు ఉల్లేశ్వరం సాయంత్రం 5 గంటలకు నందమూరు

24 వ తేదీ ఉదయం 8 గంటలకు పెడన, మధ్యాహ్నం 12 గంటలకు గూడూరు సాయంత్రం 5 గంటలకు బాదిపూడి కేంద్రం.

25 వ తేదీ వుదయం 8 గంటలకు చల్లపల్లి, మధ్యాహ్నం 12 గంటలకు అవనిగడ్డ సాయంత్రం 5 గంటలకు నాగాయలంక.

26 వ తేదీ వుదయం 8 గంటలకు కోడూరు.

తెలుగునాడు

ఏలూరు

14 వ తేదీ సాయంకాలం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ జనాబ్ షేక్ అహమ్మద్ సాహెబ్ అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో, ఏలూరు వాస్తవ్యులు, ఏడుతరాలనుంచి మిలిటరీ సర్వీసు సేవలో ప్రఖ్యాతిచెందిన కుటుంబానికి చేరిన ఆనరరీ కెప్టెన్ శ్రీ వి. వెంకటరత్నంగారికి మొదటి, రెండవ, ప్రపంచ యుద్ధాలలో చేసిన అపార సేవకుగాను, ఎం. బి. ఇ. పతకాన్ని బహూకరించారు.

• • •

జూన్ 13 వ తేదీన సాయంకాలం శ్రీ గారపాటి చన కనకయ్యగారి అధ్యక్షతను జరిగిన పెదపాడు ఉత్పత్తి కొనుగోలు సహకార సంఘ సమావేశంలో సంఘము సాముదాయక నిధినుంచి రూ 3250 లు. పెదపాడు హైస్కూలుకును, రూ. 152 లు. ఏలూరు శ్రీ సాహిత్య మండలికిని ఇవ్వడానికి తీర్మానించారు.

తాడేపల్లిగూడెం

ఇక్కడి ప్రభాత్‌టాకీసు భవనంలో తాడేపల్లిగూడెం తాలూకా తెలగ మహాసభ శ్రీ మాకాని గోపాలస్వామినాయుడుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ కూనపరెడ్డి ప్రసాదరావునాయుడుగారు సభను ప్రారంభించారు. సభకు అధ్యక్షత వహించవలసిన శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారు రాజాలనందున, వారు పంపిన ఆశీస్సులు చదువబడినవి. తదుపరి ప్రముఖులు సంఘ నిర్మాణాశయాలను గురించి వుపన్యసించారు. తాలూకా సంఘం కార్యవర్గ ఎన్నికలు జరిగినవి.

గుంటూరు

గుంటూరు పట్టణ హోంగార్డులు తమ కమాండర్ అధ్వర్యాన ఆంధ్ర క్రైస్తవ కళాశాల హాలులో శ్రీ మందపాటి రామలింగేశ్వరరావుగారు రచించిన "రాజ్యకాంతి".అను నాటకాన్ని ప్రదర్శించారు. అనేకమంది పుర ప్రముఖులు, ఆఫీసర్లు ప్రదర్శనానికి హాజరైనారు.

ఒంగోలు

సబ్ కలెక్టర్ శ్రీ ఎ. కృష్ణస్వామిగారు 19 వ తేదీ వుదయం ఇక్కడి "శ్యాంప్రసాద్ టాకీస్"కు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ముత్తంశెట్టి జాలయ్యగారు ప్రొప్రయిటర్ స్వామిగారికి, ప్రేక్షకులకు స్వాగతం చెప్పారు. పార్వతీ కల్యాణం సినిమాలో కొన్ని సీనులు ప్రదర్శింపబడినవి.

గండ్రాయి

ఇటీవల నందిగామ తాలూకా గండ్రాయి గ్రామంలో శ్రీ ముత్తినేని నాగయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నంగారు గాంధీ శిలావిగ్రహాన్ని ఆవిష్కరించారు. కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ అక్కినేని భాస్కరరావుగారు పతాకోత్సవం చేశారు. శ్రీయుతులు అక్కినేని భాస్కరరావు, రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిగార్లు జాతీయ ప్రభుత్వమును బలపరచవలసిందిగా హెచ్చరిస్తూ మాట్లాడారు. సభానంతరం పబ్లిక్ బావిని హరిజనులచే తాకించారు. సవర్ణ, అవర్ణ, భేదములేక హరిజనులు తెచ్చిన నీరు అందరును పుచ్చుకున్నారు గాంధీపేర వృక్షారోపణం గావించి బీదలకు అన్నదానం చేశారు. సమావేశంలో నందిగామ తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ దమ్మాలపాటి వెంకటప్పయ్యగారు, సహాయ కార్యదర్శి శ్రీ మద్దినేని సూర్యనారాయణగారు మక్కపేట ఫిర్కా కాంగ్రెసు సేవకులు కూడా పాల్గొన్నారు.

ఐలవరం

ఐలవరం గ్రామంలోని వి.ఎం. వర్మనీ గ్రంథ నిలయంవద్ద 15 వ తేదీని శ్రీమాన్ పండిత వేదాల రంగాచార్యులవారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీమాన్ బిట్టా ఆంజనేయ కవి చే రచింపబడిన "ఆత్మభారత" గ్రంథాన్నిగురించి ప్రశంసోపన్యాసములు జరిగినవి. గ్రంథకర్తను ఆత్మభారత రచనకు ప్రేరేపించిన కారణాలను వివరించారు. అధ్యక్షులు యింతవరకు ఇట్టి రచనకు ఎవ్వరు పూనుకోలేదన్నారు. శ్రీ బుడ్డు వెంకటరామయ్య పంతులుగారు, తదితరులు గ్రంథ ప్రాశస్త్యాన్నిగూర్చి మాట్లాడారు.

పోలాకి

ఈ నెల 14 వ తేదీని నరసన్నపేట దరి నున్న పోలాకిలో శ్రీ డోల ఎర్రంనాయుడుగారి బాలికా పాఠశాలకు శ్రీ నారం నాయుడుగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ సుందర నారాయణగారు అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు కరిమి నారాయణప్పలనాయుడు, యల్. యల్. దాసుగార్లు "గ్రామీణ విద్య, బాలికా పాఠశాలల ఆవశ్యకత"లను గూర్చి ప్రసంగించారు. శ్రీ దాసుగారు ఎర్రన్నాయుడుగారి తైలచిత్రాన్ని ఆవిష్కరించారు.

బనగానపల్లె రైతుల మొర

యూనియన్ గ్రామాలలోని రేటు ప్రకారం భూమిశిస్తును నిర్ణయించాలని, మలేరియాను రూపుమాపాలని ప్రభుత్వానికి అభ్యర్థన

(మన విలేఖరి)

పత్తికొండ, జూన్ 18—

"రాయలసీమ జిల్లాల నేటి దీనపరిస్థితి ప్రభుత్వ పరిపాలనకే మాయని మచ్చ. అన్ని విధాల వెనుకబడిన రాయలసీమ సర్వతోముఖాభివృద్ధే నా లక్ష్యం" అని బనగానపల్లె తాలూకా రెండవ రైతు మహాసభను ప్రారంభిస్తూ మద్రాసు ప్రభుత్వ అటవీ శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఉద్ఘాటించారు.

బనగానపల్లె ద్వితీయ రైతు మహాసభ నంజాముల గ్రామంలో "కళానగర్"లో గత గురువారం జరిగింది. మహాసభకు తాలూకాలోని వివిధ గ్రామాలనుంచి పెక్కుమందిరైతులు, ప్రతినిధులు వచ్చారు. మహాసభకు శ్రీ వివర్తి వెంకటసుబ్బయ్య (యమ్. యల్. ఏ)గారు అధ్యక్షత వహించారు. మంత్రి సంజీవరెడ్డిగారిని, మహాసభాధ్యక్షులు శ్రీ వివర్తి వెంకటసుబ్బయ్యగారిని, శాసనసభ్యులు శ్రీ జి వెంకటరెడ్డిగారిని చక్కగా అలంకరించబడిన 36 జతల యెద్దుల బండిపై వూరేగింపుతో సభా ప్రాంగణము దగ్గరకు తీసుకొని వచ్చారు. శ్రీ జి వెంకటరెడ్డి (యం యల్. ఎ.)గారు కాంగ్రెసు పతాకను ఎగురవేశారు.

ఆహ్వానసంఘాధ్యక్షుని విజ్ఞప్తి

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు సభికులను, ప్రతినిధులను ఆహ్వానిస్తూ క్రిందివిధంగా అన్నారు—"తెల్లకొరతనము అడుగులకు మడుగులొత్తే నవాబుల నిరంకుశపాలనలో సంస్థానప్రజలు అన్నివిధాల నలిగిపోయారు. ఈ సంస్థానము మద్రాసు రాష్ట్రంలో లీనం కావడంవల్ల బనగానపల్లె ప్రజాజీవితంలో మహత్తరమైన మార్పు కలుగనున్నది. ఆర్థికదుస్థితికి లోనైన బనగానపల్లె అభివృద్ధికి ప్రభుత్వం సత్వరచర్య తీసికోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

"గత సంవత్సరం సంస్థాన కాంగ్రెసు అధ్వర్యాన జరిగినభూమిపన్ను తగ్గింపు వుద్యమంవల్ల కల్గినఫలితము దాదాపు 10 గ్రామాల రైతులే పొందారు. మొత్తం అన్ని గ్రామాల పన్నును సరిహద్దు యూనియన్ గ్రామాల భూమి పన్నును ఆధారంచేసుకుని నిర్ణయించాలి. గిద్దలూరు, దద్దనాల చెరువుల నిర్మాణం వెన్వెంటనే జరిపించాలి వ్యవసాయాభివృద్ధికై నంద్యాల, తాడిపత్రి, ధర్మల్ స్టేషనుకు నుధ్య తీసుకురాబడే విద్యుచ్ఛక్తిని బనగానపల్లె గ్రామాలకు కూడా లభింపజేయాలి తాలూకాలో చాలాగ్రామాలు వైద్యసహాయము లేక మలేరియాతో క్రమేపీ క్షీణిస్తున్నది కనుక వెంటనే మలేరియా నివారణకు తగు శ్రద్ధతీసుకోవాలని అభ్యర్థిస్తున్నాను.''

మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి ప్రసంగం

మహాసభను ప్రారంభిస్తూ మంత్రి సంజీవరెడ్డిగారు క్రింది విధంగా వుపన్యసించారు:

"రాయలసీమ కరువుకాటకాలకు పుట్టినిల్లు క్షామనివారణకు పూర్వమున్న తెల్లదొరతనము అమిత వ్యయంతో భోస్లు మున్నగు పథకాలు పనులను ప్రారంభించిందే కాని శాశ్వత క్షామనిర్మూలనకు, జలాధార నిర్మాణములకు పూనుకోలేదు.

"రాయలసీమ వాసిగా నేను నా జిల్లాల దైన్యస్థితిని గురించి యెంతైనా చెప్పగలను. భూగర్భంలో మిక్కిలి అమూల్యమైన ఖనిజ సంపత్తున్నప్పటికీ జనము నేడు గర్భదరిద్రులుగా నున్నాము. పరపరపాలనా ఫలితమే మన దారిద్ర్యానికి మూల కారణం, నేడు కాంగ్రెసు ప్రభుత్వము అధికారములోనున్నది. ప్రజలు ఎన్నుకున్న రాయలసీమ ప్రతినిధులు నేడు శాసనసభలో తగిన ఆందోళన చేస్తున్నారు. తప్పక రాయలసీమ ఆర్థికాభివృద్ధికి తక్షణచర్య తీసికో బడగలదని హామీయిస్తున్నాను.

"నేటి ఈ దైన్యం ప్రభుత్వ పాలనకు ఒక మాయని మచ్చ. అన్నివిధాల వెనుకబడిన నా సీమ— రాయలసీమ—సర్వతోముఖాభివృద్ధే నా లక్ష్యం."

అధ్యక్షుని ప్రసంగం

మహాసభాధ్యక్షులు శ్రీ వివర్తి వెంకటసుబ్బయ్య (యమ్. యల్. ఎ) గారు ప్రసంగిస్తూ, నేడు బాధ్యతవహించిన ప్రభుత్వం అధికారంలో వున్నప్పటికీ మునుపటిలాగే ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణలో అనవసరంగా కాలహరణం జరుగుతున్నందుకు నిరసన తెలియజేశారు.

రక్షా ఆర్థికాభివృద్ధికై వందవర్ష ప్రణాళికల ద్వారా దేశ వ్యవసాయక, పారిశ్రామికాభివృద్ధిని చేసింపనీ, నిరంతరము క్షామానికి నిలయమై, దుర్భరదారిద్ర్యంతోవున్న రాయలసీమ ఆర్థికాభివృద్ధికై జలవనరులను ఎక్కువచేసి సస్యశ్యామలం చేయడానికి నిర్దిష్ట పథకాన్ని తయారుచేసి, వెనుకబడిన ఈ జిల్లాల సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేయాలని, అప్పుడే రాయలసీమ "రత్నాలసీమ" కాగలదని అన్నారు.

మహాసభ జయప్రదంగా జరగాలని ఆశీర్వదిస్తూ డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు, మాజీమద్రాసు రెవిన్యూమంత్రి, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు, మంత్రులు శ్రీ భక్తవత్సలం, గోపాలరెడ్డిగార్లు పంపిన శుభసందేశాలు పఠించబడ్డవి.

(1) అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి, అప్పటి మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారిని, శాసనసభా సభ్యులు శ్రీ వివర్తి వెంకటసుబ్బయ్యగారిని వెంటనే సంస్థానమునందలి 10 గ్రామాలలో భూమిశిస్తు తగ్గింపుకై సహాయం చేసినందుకు అభినందిస్తూ, మిగిలిన గ్రామాలకు పైరుము సరిహద్దు యూనియన్ గ్రామాల భూమి పన్నురేటు ఆధారంగా ప్రభుత్వంవారు, ఈ సభ పన్ను నిర్ణయించాలని, (2) బనగానపల్లె తాలూకా సీటిపారుదల అభివృద్ధికై దద్దనాల, గిద్దలూరు చెర్వులను మరమ్మత్తు చేయాలని (3) తీవ్రమైన మలేరియాతో సంస్థానమందలి కొన్నిగ్రామాలలో జనక్షయమవుతున్నది, గనుక వెంటనే మలేరియా నివారణకు కృషిచేస్తూ, బనగానపల్లె గ్రామాలకో వైద్యసహాయమునెక్కువ చేయాలని కోరుతూ తీర్మానించబడింది.

"చెన్నపురిపై హక్కు వదలుకోవాలని ముందే చెప్పడం తగదు"

భాషారాష్ట్ర సమితి ఆంధ్రకార్యదర్శి వివరణ

విజయవాడ, జూన్ 17—

భాషా రాష్ట్రసమితి ఆంధ్రశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ పొనుగుపాటి వెంకట నాగభూషణంగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు ఇటీవల మద్రాసులో పత్రికా విలేఖరుల ఇంటర్వ్యూలో తెలియజేసిన అభిప్రాయములు ఆశ్చర్యం కలిగిస్తున్నవి. ఆంధ్రరాష్ట్ర సమస్యను గూర్చి తామిదివరకే చెయ్యదగినంతయు చేసినట్లును, ఇకమీదట బాధ్యతయావత్తు ఆంధ్రనాయకులదే నన్నట్లు వక్కాణించారు. మద్రాస్‌పై గల హక్కును వదలుకొనువారెవరు? మద్రాసుపై ఆంధ్రులకు హక్కులేదని ముందుగానే తీర్పు చెప్పి పిమ్మట ఆంధ్రులు తమ హక్కును వదలుకొనిననేగాని రాష్ట్ర నిర్మాణ విషయం ఆలోచింపబడదని సెలవిచ్చుట వింతగా నున్నది.

"హక్కులను వదలుకొని నష్టపరిహారం కోరవచ్చునట! హక్కులేనివారికి హక్కు వదులుకొను అధికార మెక్కడిది? పరిహారమెటుల కోరదగునో? హక్కు విలువ ఎంత కట్టెదరో రాష్ట్రపతే సెలవిచ్చియుండిన చాల సంతోషించుటకు అవకాశము గలుగజేసినట్లయ్యేదిది. ఇట్టి ప్రకటనలతో ఆంధ్రుల హక్కు భంగపరుపజూచుట సహింపరానిది. మద్రాసుపై ఏ ఒక వ్యక్తికిగాని, ఏ ఒక సంస్థకుగాని అధికారంలేదు. ముక్కోటి ఆంధ్రులకు జెందిన మద్రాసునుగూర్చి ప్రశ్నించుటకుగాని, హక్కు వదలుకోమనుటకుగాని, వదలుకొంటిమని జెప్పుటకుగాని ఎవరికి అధికారంలేదు. మద్రాసు విషయమును అనవసరముగ అల్లకల్లోలములకు దింపి రచ్చకీడ్చారు. ఇందులకు రాష్ట్రపతియే బాధ్యులనక తప్పదు మద్రాసుపైగల హక్కును ఆంధ్రులు వదలుకోవలసిన దుస్థితి యేర్పడినప్పుడు బొంబాయిపైగల హక్కును గుజరాతీయులు వదలుకొనిపోవలసిన స్థితిరాగదు. బొంబాయిని సంయుక్త రాష్ట్రముగ నుండదలచినప్పుడు మదరాసునుగూడా సంయుక్తముగనుంచవలసినదే.

"ముందుగానే చెన్నపురిని వదులుకోమని చెప్పడంచేత ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు ఆంధ్రులకు, తమిళులకు కలహాలు కలుగగలవు.

"ప్రస్తుతం వెంటనే 11 జిల్లాలతో రాష్ట్రం నిర్మించడం సమంజసం. ఇటులగాక ముందుగనే మదరాసు విషయము తేల్చవలయునని రాష్ట్రపతి పట్టుబట్టిన యెడల మదరాసునందు నివసించుచున్న ఆంధ్రప్రజనుండియేగాక యావదాంధ్రుల హక్కుగా పరిగణించవలసియున్న సమస్య గావున ముక్కోటి ఆంధ్ర ప్రజానీకము సమ్మతి గైకొనవలసియుండును. ఇది సాధ్యంగాని యెడల మద్రాసు మిశ్రమ శాసనసభనుండి ఆంధ్రసభ్యులను వేరుపరచి. శాసనసభల నిర్మాణము గావించి, వారి సమ్మతి గైకొనవలెను."

విశాఖజిల్లాలో ఇరిగేషన్ పనులు

వెంటనే ప్రారంభించవలసిందిగా జిల్లాకాంగ్రెస్ సభల అభ్యర్థన

విజయనగరం, జూన్ 18—

దక్షిణవిశాఖజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో 14 వతేదీని శ్రీ వసుమర్తి వీరభద్రస్వామిగారి అధ్యక్షతను జరిగింది.

విశాఖజిల్లా తరుగుప్రాంతమగుటచేత జిల్లాలో పండినధాన్యం చాలక, ప్రభుత్వంయితరస్థలముల నుంచి తెప్పించిన బియ్యం. రేషన్ షాపుల ద్వారా అమ్మించడం జరుగుతున్నది. ఈ బియ్యం తినుటకు పనికి మాలినదగుటచేత ప్రజలు చాలా యిబ్బంది పడుచున్నారు. సప్లయిఅగుచున్న బియ్యంలో మన్ను. చిట్టు, పూకధాన్యం అధికంగా ఉన్నందున శుభ్రంచేసే సరికి నాల్గవ వంతువరకు తరిగిపోవుచున్నవి. వారమునకు యిచ్చిన బియ్యం మూడురోజులకు సరిపడలేదు. వెంటనే మంచి రకం బియ్యం 12 అవున్సులు, 2 అవున్సులు యితరధాన్యం సప్లయి చేసేటట్లు ప్రభుత్వాన్ని జిల్లాలోని శాసన సభ్యులను బదిలి చెయ్యవలసిందిగాను పశ్చిమ గోదావరిజిల్లాలో ప్రభుత్వం సేకరిస్తున్న మంచిరకంబియ్యం ఎగుమతికాక నిలిచిపోయినవి. ఈ జిల్లాకు దిగుమతి చేసుకొనడానికి ప్రభుత్వం అవకాశం యియ్యవలసిందనీ, జిల్లాలో ధాన్య సేకరణ యించుమించు పూర్తి అయినది గనుక, రేషన్ షాపులకుబదులు రిలీఫ్‌షాపులు, స్థాపించవలసిందని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

ఈ జిల్లాలో చాలా చెరువుల, ఏటికాలువల, మరమత్తు వెంటనే చేయించిన యెడల చాలా భూములలో ధాన్యం, పండించుటకు అవకాశముండును, గావున, ప్రభుత్వం వెంటనే ఒక ఇంజనీర్‌ను, కొందరు సూపరువైజర్లనూ, నియమించి, ఎస్టిమేట్లు తయారుచేయించి, వర్షాకాలము వెళ్ళిన వెంటనే పనులు ప్రారంభించిన, వచ్చేసంవత్సరమునకైనా, ఆ చెర్వులలోను. పంటలకు వుపయోగించును. గనుక అధమం యిరువదిలక్షల రూపాయలు ఖర్చుచేసి, జిల్లాకు కేటాయించి, తగుచర్య తీసుకోవలసినదని ప్రభుత్వమును కోరారు. పాలకొండ తాలూకాలో, కుడి మరమ్మత్తులు, ప్రభుత్వం వెంటనే చేయించిన యెడల. రెండుపంటలు పండుటకు అవకాశమున్నందున, వెంటనే పనులు ప్రభుత్వంప్రారంభించవలసినదిగా కోరారు.

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసుసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం ఏలూరులో పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు కార్యాలయంలో ఈనెల 24 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది.

భవిష్యద్వాణి

మీ విషయమై 1949 సంIIలో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్య గురించిన్నీ మీవు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీవు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును. మీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డల మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుడు చేయవలసి సిస్సన్ను. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవదత్‌శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తర్‌పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A.P.M.) KARTARPUR. (E.P)



పురుగులను క్షణంలో నాశనం చేస్తుంది



కాని

ప్రజలకు నిరపాయకరమయినది

ఇండియాలోనే తయారుచేయబడింది

బాంబే కెమికల్స్ లిమిటెడ్

120, మహాత్మాగాంధీ రోడ్ - బొంబాయి 1 - ఫోన్: 31670.

ఏజెంట్స్:

కె. యస్. అండ్ సన్స్

సలేహ్ మాన్షన్ - - టక్కర్స్ లేన్ - - బ్రాడ్వే - - మద్రాసు 1.



కృష్ణా అండ్ ప. గో. జిల్లాలకు యేజంట్లు:

బి. ఆర్. బి. అండ్ కంపెనీ, గుడివాడ.

గుంటూరు జిల్లాకు యేజంట్లు:

ది ఆంధ్రా ఎలక్ట్రికల్ హౌస్, గాంధీచౌకు - తెనాలి.

కేరళ యూనియన్‌లో మద్రాసు అధికారుల నియామకం

తిరువాన్కూర్ రాజకీయ వర్గాల అసంతృప్తి

తిరువేంద్రం, జూన్ 19—

కేరళ యూనియన్ ప్రభుత్వం ప్రముఖ పదవులలో మద్రాస్ ప్రభుత్వాధికారులను నియమించవచ్చునని ఇటీవల మద్రాసు ప్రధాని ఒక చోట ప్రసంగించిన సంగతిని గురించి తిరువాన్కూరు మంత్రివర్గానికి తెలియనే తెలియదని విచారించగా తెలుస్తున్నది.

ఈ విషయమై వివరించవలసిందని తిరువాన్కూరు ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి తంతి పంపినట్టుకూడా తెలుస్తున్నది.

సంస్థాన యూనియన్‌లోని పదవుల విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యాన్నిగురించి తిరువాన్కూర్ ప్రభుత్వం విరసన కూడా తెలియపరచవచ్చునట.

కేరళ యూనియన్ ఒడంబడికప్రకారం రాజప్రముఖ్ ఆయన మంత్రివర్గము కేంద్రప్రభుత్వం సూచనలను అమలుపెట్టడం ఆగత్యమే అయినా, మద్రాసు ప్రభుత్వోద్యోగులను నియమించడంపట్ల మాత్రం ఇక్కడి పార్లమెంటరీ వర్గాలు అభ్యంతరాన్ని, అసంతృప్తిని ప్రకటించాయి.

ఇండియన్ రైల్వేల ఆదాయం

పంపకం సమస్యలపై నిపుణుల సలహాలు

కోరడానికి కన్వెన్షన్ కమిటీ నిర్ణయం

న్యూఢిల్లి, జూన్ 18—

రైల్వే కన్వెన్షన్ కమిటీ తొలి సమావేశం నేడు ఇండియా రైల్వే శాఖామంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్ అధ్యక్షతను జరిగింది.

ఈ సమావేశానికి డాక్టర్ జాన్ మత్తయ్ శ్రీ కె. సంతానం, శ్రీ అనంతశయనం అయ్యంగార్, పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవా, శ్రీ మహావీర్ త్యాగి, శ్రీ ఆర్. కె. సిధ్వా, శ్రీ మోహన లాల్ గౌతమ్, శ్రీ ఖండూ భాయ్ దేశాయ్ శ్రీ తిరుమల రావుగార్లు హాజరయ్యారు.

రైల్వేల ఆదాయంనుంచి ఏ మేటా, తరుగుదలనిధి, క్షేమనిధి వగైరా విధులకోసం ఎంతెంత మొత్తం ప్రత్యేకించాలి. ఇండియన్ రైల్వేలనిర్వహణలో ఎలాంటి మార్పులు ప్రవేశపెట్టాలివగైరా అనేకముఖ్య సమస్యలను గురించి ప్రముఖులైన నిపుణుల అభిప్రాయాలను తెలుసుకోవాలని ఈ సమావేశంవారు నిర్ణయించారు.

రాజ్యాంగ పరిషత్తు వచ్చే సమావేశం ముగిసేలోగా తిరిగి సమావేశంకావాలని, అప్పటికి నిపుణుల అభిప్రాయాలను తెలుసుకోవాలని వీరు తీర్మానించుకున్నట్టు తెలుస్తున్నది.

బొంబాయిలో కొత్త ఓటర్లు

దాదాపు 13 లక్షలమంది కలరట

బొంబాయి, జూన్ 18—

బొంబాయినగరంలోను, పరిసర ప్రాంతాలలోని జిల్లాలలోను 13 లక్షల మందికి పైగా వయోజన నియోజనాధికారం ప్రాతిపదికగా ఓటర్లుగా చేరారని తెలుస్తున్నది.

అంతే బొంబాయి జనాభా మొత్తం 28 లక్షలమందిలో నూటికి 46 మందికి వచ్చేఎన్నికలలో

ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు

ఒంగోలు, జూన్ 19—

నిన్న యిక్కడ గవర్నమెంటు ఆసుపత్రిలో ఒక స్త్రీ ముగ్గురు ఆడపిల్లలను ప్రసవించింది. ఒక శిశువును మధ్యాహ్నం, రెండవ శిశువును రాత్రి 10 గంటలకు, మూడవపిల్లను రాత్రి 10-15 గంటలకు ప్రసవించినది. బిడ్డలు 4, 3½, 3¼. పౌనులు బరువు ఉన్నారు.

సత్తెనపల్లి తాలూకాలో వ్యవసాయ కూలీల కొట్లాట

ఇద్దరి మరణం: ఆరుగురికి గాయాలు

సత్తెనపల్లి, జూన్ 19—

సత్తెనపల్లితాలూకా అత్తలూరు, హుసేన్ నగరం గ్రామాల మాల, మాదిగలు 17 వ తేదీని పొలంలో పనిచేస్తున్న సమయంలో ఒక పార్టీకి చెందిన ఒకరు మాటవరుసకు "తగ్గు బాలయ్య" అని మరొక పార్టీకిచెందినవానిని అన్నందుకుగాను ఇరుపార్టీలవారికి కొట్లాట జరిగింది. గండ్ర గొడ్డళ్ళు, కత్తులు కూడా కొట్లాటలో ఉపయోగింపబడినవి. చేకూరి యల్లమంద, బసవయ అను ఇరువురు అన్నదమ్ములు గండ్ర గొడ్డళ్ళ దెబ్బలు తగిలి వెంటనే మరణించారు. బంకా పేతురు, బంకా సిమోన్-రత్నం అనువారికి బలమైన గాయాలు తగిలినవి. వారు ప్రమాదావస్థలో నున్నారు. మరి ముగ్గురికి స్వల్పగాయాలు తగిలినవి. ఈరోజు శవాలను, గాయపడ్డవారిని ఇచ్చటి జనరల్ ఆస్పత్రి తీసికొనివచ్చారు. పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముసుగుదొంగ ముష్కరకృత్యం!

(మన విలేఖరి)

కుంభకోణం, జూన్ 18—

జయలక్ష్మి వయస్సు 16 సంవత్సరాలు. కాలకృత్యాలు తీర్చుకోవడంకోసం, పొద్దున్నే ఇంట్లోంచి బయటకు వచ్చింది. ఇంతలో ఎవడో దుర్మార్గుడు, నల్లటిగొను ముసుగువేసుకువచ్చాడు. వచ్చి ఈ అమ్మాయిని బలవంతంగా ఈడ్చుకుపోయాడు. పాపం, జయలక్ష్మి గొంతెత్తి అరుద్దామనుకున్నది. కాని కత్తిచూపి బెదిరించడంతో నోరెత్తలేకపోయింది. అంతట ఆదొంగ ఆమెను ప్రక్కసందులోకి ఈడ్చుకుపోయాడు. అక్కడ మత్తుమందు వాసన చూపించాడో ఏమో జయలక్ష్మికి స్పృహ తప్పిపోయింది. పిమ్మట ఆ దొంగ ఈమెవంటిమీదవున్న నాలుగువేలరూపాయల ఆభ్యరణాలు ఒలుచుకు పారిపోయాడు.

బాగా బారెడు ప్రొద్దెక్కి తొమ్మిది గంటలయ్యేసరికి ఆపిల్లకు తెలివివచ్చింది. పారిపోయిన దొంగకోసం పోలీసులు చురుకుగా దర్యాప్తు చేస్తున్నారు.

ఇది అంతా కుంభకోణం నగరంలో నాగేశ్వరన్ ఉత్తరవీధిలో నెటిఉదయం జరిగిన దుస్సంఘటన.

పాల్గొనడానికి ఓటింగ్ హక్కు లభించినదన్నమాట. ఇందులో నూటికి 65 వంతులమంది పురుషులు. మిగతావారు స్త్రీలు.

పారిస్ చర్చలు ముగింపు

ఆస్ట్రియా శాంతి సంధిపై ఒడంబడిక

పారిస్, జూన్ 20—

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు నేటిరాత్రి ఒక ప్రకటనచేస్తూ ఆస్ట్రియా శాంతిసంధి విషయంలోనూ, జర్మనీ పరిపాలన వ్యవహారాలకు సంబంధించిన సమస్యపైన ఒక సమాధానానికి వచ్చామని తెలియజేశారు.

ఆస్ట్రియా శాంతిసంధి విషయంలో 1949 సెప్టెంబరు ఒకటవ తేదీనాటికి సంధి ముసాయిదా తయారు చేయడానికి పూనిక వహించవలసిందని తమ డిప్యూటీలను ఆదేశించాలనే నిర్ణయానికి వచ్చారు.

ఆస్ట్రియా సరిహద్దులు 1938 జనవరి ఒకటవ తేదీనాటికి వుండగలవని ఆస్ట్రియా ఏ విధమైన నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం లేదని సోవియట్ యూనియన్‌కు మాత్రం 150,000,000 డాలర్లను విదేశ కరెన్సీ మారకానికి వీలుగా ఆరు సంవత్సరాలలోగా చెల్లించవలసి వుంటుందని కూడా వీరు ప్రకటించారు.

జర్మనీ ఆర్థిక, రాజకీయ ఐక్యత విషయంలో ఒడంబడికకు రాలేకపోయినా, పరిపాలన రీత్యా విభాగాలుగా వున్న జర్మనీ కష్టనష్టాల నివారణకు కృషి జరగాలనే నిర్ణయానికి వచ్చారు.

ఇంక జపాన్‌తో శాంతి సంధి ఒడంబడిక విషయములో వివిధ రాజ్యాల రాజకీయ ప్రతినిధుల ద్వారా సంప్రతింపులు కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చారు.

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రుల పారిస్ సమావేశం నేటిరాత్రితో ముగిసింది.

తూర్పు పంజాబ్ లోహపు కర్మాగారాల అసమ్మతి

వర్కుషాపులను మూసివేసి, తాళంచెవులను ప్రధానికి పంపించారు

జలంధర్, జూన్ 20—

గురుదాస్‌పూర్ జిల్లాలోని బటాలాలోని చిన్న చిన్న లోహపు కర్మాగారాల యజమానులు సుమారు 200 మంది తమ కర్మాగారాలకు తాళాలువేసి, తాళం చెవులను ప్రధాని శ్రీ భీమసేన్ సచార్‌కు పంపించారు.

రాష్ట్రంలో ఇనుము, ఉక్కు కోటాల పంపిణీ అన్యాయంగా వున్నందుకు తమ అసమ్మతి తెల్పడానికి ఈ విధంగా చేశామని వారు ఆ పిదప పత్రికా ప్రకటన చేశారు.

ఈ యజమానులు ఎన్నిసార్లు అసమ్మతి తెల్పినప్పటికీ తమకు అవసరంలేని రకం ఉక్కునే ప్రభుత్వం సప్లయి చేస్తున్నదని వీరన్నారు.

పాకిస్థాన్ ప్రధాని మాస్కో ప్రయాణం

జూలై రెండువ వారంలో

కరాచీ, జూన్ 20—

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్, బేగం లియాకత్, జూలై రెండవ వారంలో మాస్కో వెళ్ళగలరని తెలుస్తున్నది. దీనికి సంబంధించిన అధికార పూర్వక ప్రకటన త్వరలో జరుగుతుందని కూడా విశ్వసించబడుతున్నది.

మద్రాసు పంచాయతీల బిల్లు

అసెంబ్లీ ప్రస్తుత సమావేశాలలోనే ప్రతిపాదన

(ఈ వార్తను సంగ్రహంగా "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. మిగతా వివరాలు నేడు ప్రకటిస్తున్నాం—ఎడిటర్)

మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ కార్యనిర్వాహకవర్గం వారు నిన్న మధ్యాహ్నం సమావేశమై అడ్వొకేట్ జెనరల్ మెంట్లపై ఎన్నుకు తయారుచేసిన బిల్లుపై అంతిమ నిర్ణయ బాధ్యత లెజిస్లేచర్ పార్టీదేనని, గ్రామ పంచాయతీల బిల్లును అసెంబ్లీ ప్రస్తుత సమావేశాలలోనే ప్రతిపాదించాలని తీర్మానాలు చేశారు.

ఈ సమావేశం మౌంటురోడ్డు గవర్నమెంటు హౌస్‌లో పార్టీ కార్యాలయంలో జరిగింది. మొత్తం 22 మంది కార్యనిర్వాహకవర్గ సభ్యులలోను 13 మంది మాత్రమే హాజరైన ఈ సమావేశానికి పార్టీనాయకుడు శ్రీ కుమారస్వామి రాజా అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి ప్రత్యేకాహ్వానంపై ఆర్థిక మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు, స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ చంద్రమౌళిగారు కూడా వచ్చారు.

మొట్టమొదట పంచాయితీ బిల్లును గురించి సభవారు చర్చించారు. కొంతసేపు చర్చించిన తరువాత కొత్త పంచాయితీల నిర్మాణం, ఈ శాసనానికి సంబంధించిన కొన్ని ముఖ్యాంశాలను సభవారు ఆమోదించారు.

అనంతరం బిల్లును అసెంబ్లీ ప్రస్తుత సమావేశంలో ప్రతిపాదించవలెనని, ఆ తరువాతనే మరికొన్ని కొత్త సూచనలు చేయవచ్చునని వీరు అభిప్రాయపడ్డారు.

ఆ తరువాత వార్తా పత్రికలలో అడ్వొకేట్ జెనరల్ మెంట్లపై పన్ను విధించే బిల్లును గురించి చర్చించారు. దానిపై జరిగిన చర్చలో పాల్గొన్న కొందరు దానిని తీవ్రంగా విమర్శించి ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సూచించినట్లు తెలుస్తున్నది. అంత ఇబ్బంది కలుగకుండా దానిని తగువిధంగా సవరించడం మంచిదని ఒక సభ్యుడు సూచించగా మరికొందరు ఇంకా ఎటూ నిర్ణయించుకోకుండా తటపటాయిస్తున్నారని తెలుస్తున్నది. సభ్యులలో అభిప్రాయబేధాలు చాలా హెచ్చుగా నున్నందున బిల్లును అసెంబ్లీలో ప్రతిపాదించడానికి ముందుగా పార్టీ సమావేశంలో చర్చించాలని తీర్మానించారు.

అంతట "దేవదాసి చట్టాని"కి శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు ప్రతిపాదించదలచిన అనధికార సవరణబిల్లును కమిటీ ఆమోదించడమే కాకుండా దానిని అసెంబ్లీలో ప్రతిపాదించడానికికూడా అనుమతించారు.

వరకట్నాల నిషేధపు బిల్లును, వ్యభిచార నిరోధక శాసనానికి ఒక సవరణను ప్రతిపాదించగలనని శ్రీ విశ్వనాధంగారు తెలియజేశారు కాని వీటిని తరువాత చర్చించవచ్చునని పార్టీ కార్యవర్గం అభిప్రాయపడింది.

ప్రభుత్వోద్యోగులకు సంబంధించినంతవరకు కమ్యూనల్ జీవోను సవరించడానికి, కుల మతతత్వాలు ప్రాతిపదికగా విద్యా సంస్థలలో విద్యార్థులను చేర్చుకోవడం, వారికి కొన్ని స్థానాలను ప్రత్యేకించడానికి సంబంధించిన ఉత్తరువులను రద్దుచేయడానికి తాను కొన్ని తీర్మానాలను ప్రతిపాదించగలనని శ్రీ విశ్వనాధంగారు తెలియపరచారు. కాని సభవారు వాటిని ప్రతిపాదించడానికి ఆయనకు అనుమతి ఈయలేదు.

కమ్యూనల్ జీవోను పునర్విచారించవలసిందని శ్రీ ఎ. సుబ్రహ్మణ్యంగారు నోటీసు ఇచ్చిన తీర్మానాన్ని పరిశీలించి ఒక నివేదికను అందజేయవలసిందిగా ప్రభుత్వాన్ని పార్టీ కార్యవర్గం అభ్యర్థించింది.

ప్రభుత్వోద్యోగుల నియామకం సందర్భంలో ప్రస్తుతం అనుసరింపబడుతున్న పద్ధతికి పదేళ్ళపాటు స్వస్తి చెప్పాలని; వివిధకులాలు, మతాలవారిని క్రింద పేర్కొన్నవిధంగా తిరిగి వర్గీకరించాలని శ్రీ సుబ్రహ్మణ్యంగారి తీర్మానంలో ప్రభుత్వానికి సూచింపబడింది.

(1) ప్రాతినిధ్యంకల వర్గాలు (బ్రాహ్మణులు, ముస్లిములు, క్రైస్తవులు, మొదలియార్లు, నాయుళ్ళు, నాయర్‌లు, మీనన్లు వగైరా అభివృద్ధిచెందిన బ్రాహ్మణేతర కులాలవారు.)

(2) ప్రాతినిధ్యంలేని కులాలు.

(3) హరిజనులు ఇందులో ప్రాతినిధ్యం కల కులాలవారికి నూటికి 35 వంతులు, ప్రాతినిధ్యం లేనివారికి నూటికి 50 వంతులు, హరిజనులకు నూటికి 15 వంతులు ప్రభుత్వోద్యోగాలలో ప్రాతినిధ్యం లభించే ఏర్పాటు చెయవలసిందని ఈ తీర్మానంలో ప్రభుత్వానికి సిఫారసు చేయబడింది.

జూన్ 22 న పార్టీ సమావేశం

లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ సమావేశమెప్పుడు ప్రభుత్వ బిల్లు లన్నింటిని ముందుగా పార్టీలో చర్చించవలెనని డాక్టర్ డి. యస్. రామచంద్రరావు, శ్రీ కె లింగరాజుగార్లు ప్రతిపాదించదలచిన తీర్మానాన్ని, పార్టీ సభ్యత్వ రుసుమును 50 రూపాయలనుంచి ఇరవై అయిదు రూపాయలకు తగ్గించవలెనని ప్రతిపాదించబడ్డ తీర్మానాన్నిగురించి చర్చించగలరని తెలుస్తున్నది.

మద్రాసు అసెంబ్లీ ప్రస్తుత సమావేశం ఈ నెలాఖరువరకు జరుగగలదని తెలుస్తున్నది. జూన్ 20 వ తేదీ లగాయతు 22 వ తేదీ వరకు కొత్త పన్నుల ప్రతిపాదనలపై సెలక్టు కమిటీల సిఫారసులను గురించి అసెంబ్లీ చర్చించగలదని తెలుస్తున్నది. జూన్ 23 వ తేదీ అనధికార తీర్మానాలకోసం ప్రత్యేకింపబడింది.

జూన్ 24, 25 వ తేదీలలో కౌన్సిల్ సమావేశం జరుగుతున్నది.

జూన్ 27 వ తేదీ సోమవారంనాడు అసెంబ్లీ సమావేశమైనప్పుడు పంచాయతీ బిల్లు ప్రతిపాదించబడగలదని తెలుస్తున్నది.

కేరళ యూనియన్ సెక్రటేరియేట్

జూలై 1 వ తేది నుంచి ప్రారంభం

శ్రీ టి. కె. నారాయణపిళ్లై ప్రధాని కాగలడా ?

ఎర్నాకుళం, జూన్ 19—

కేరళయూనియన్ కేంద్ర ప్రభుత్వ కార్యాలయం జూలై 1 వ తేదీ నుంచి తన పనిని ప్రారంభిస్తుంది. కొచ్చిన్ ప్రధాని శ్రీ గోవిందమీనన్ నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ అన్నాడు.

వచ్చేవారంలో కొచ్చిన్ సెక్రెటేరియట్‌ను తిరువేంద్రానికి మార్చడం ప్రారంభంకాగలదని, కేరళ యూనియన్ ప్రారంభోత్సవంలో ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ ప్రతినిధికూడా పాల్గొంటాడని ఆయన అన్నాడు.

కొచ్చిన్, తిరువాన్కూరు సంస్థానాల సమ్మేళన కార్యక్రమం జూలై 1 వ తేదీ నుంచే ప్రారంభం కాగలదని, అది పూర్తియేవరకు ఉభయసంస్థానాల శాఖలూ ఇప్పటిలాగానే కొనసాగగలవని అన్నాడు.

కొచ్చిన్-తిరువాన్కూర్ సంస్థానాల మధ్యగల సుంకాల విధానం, సంస్థానాల్ల నాణేములు మున్నగువాటిని గురించి సంస్థాన శాఖతో చర్చింపడంకోసం శ్రీ గోవిందమీనన్ మద్రాసు మీదుగా నేడు ఢిల్లీకి విమానంలో బయలుదేరాడు.

కేరళ యూనియన్ ప్రధాని సమస్య

కేరళ యూనియన్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి అభ్యర్థులను ఎన్నుకొనడంకోసం ఇక రెండురోజులలో కొచ్చిన్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం కాగలదని, ఎన్నికలు తను న్యూఢిల్లీనుంచి మరలి వచ్చినతరువాత జరుగుతాయని, పార్టీ నాయకత్వానికి బహుళా పోటీ వుండదని ఆయన అన్నాడు.

జూలై 1 వ తేదీనుంచి రెండు సంస్థానాలూ ఒకే ప్రాంతంగా వ్యవహరిస్తాయి గనుక, శాసన సభలో విస్తృతిగల ప్రాతినిధ్యంవుండదని, అన్నాడు ఇంకా క్రింది విధంగా అన్నాడు.

"కొచ్చిన్ - తిరువాన్కూరు సంస్థానాల 36 తాలూకాలు (30 తిరువాన్కూరువి — ఆరు కొచ్చిన్‌వి) నాలుగైదు జిల్లాలుగా ఏర్పాటు చేయబడుతాయి. కేరళ యూనియన్ మొత్తం విస్తీర్ణం దాదాపు 9,000 చదరపు మైళ్ళు రాబడి 15 కోట్లు.

"తిరువాన్కూర్ ప్రధాని శ్రీ టి. కె. నారాయణపిళ్లై కేరళ యూనియన్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా ఎన్నుకోబడగలడు.

అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ సభకు మజ్దూర్‌సభ ప్రతినిధులు

నాగపూర్, జూన్ 19—

జెనీవాలో ఈ నెల 25, 26 తేదీలలో జరుగనున్న అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ల ప్రారంభ మహాసభకు ప్రతినిధులను పంపడానికి హింద్ మజ్దూర్ సభకార్యవర్గం తీర్మానించింది.

మజ్దూర్ సంఘ్ కార్యదర్శి శ్రీ జి. జి మెహతా, శ్రీ రోహిత్ దవే, శ్రీమతి విమలా మెహతా వీరు ముగ్గురు ప్రతినిధులుగా వెళ్ళుతారు.

గ్వాలియర్‌లో టాంగావాలాల సమ్మె

గ్వాలియర్, జూన్ 20—

మునిసిపల్ పన్నును తగ్గించాలనీ, పోలీసులు తమపట్ల మరింత సభ్యతతో వ్యవహరించాలనీ కోరుతూ దాదాపు 600 మంది టాంగావాలాలు నేడు సమ్మె చేశారు.

రాష్ట్రపతి అభినందన

మద్రాసు, జూన్ 20—

"రక్తసంబంధమైన బాంధవ్యం దృఢతరమైందని, ఉత్తమ భారతీయ రక్తమే చంద్రనగరవారు దేహంలో ప్రవహిస్తున్నదని రెఫరెండం రుజువు చేసింది. అని రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారు నేడు ఉద్ఘాటించారు. చంద్రనగర్ నిర్ణయం పుదుచ్చేరి గోవాలకు వెలుగుబాట కాగలదు." అని కూడా ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, జూన్ 19—

ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్, రాజపుటానాకాంగ్రెస్ నూతన అధ్యక్షుడు శ్రీ జైనారాయణవ్యాస్‌ను జూన్ 23 వ తేదీని డెహరాడూన్‌లో తనను కలుసుకొని రాజస్థాన్ ప్రధాని శ్రీ హీరాలాల్ శాస్త్రిమీద రాష్ట్ర కమిటీ విశ్వాస రాహిత్య తీర్మానం చేయడంవలన ఏర్పడిన పరిస్థితులను గురించి చర్చించడానికి రావలసినదని వర్తమానం పంపాడని తెలుస్తున్నది.

ఈసారి బ్రిటన్ అంతటా జరగగల జనరల్ ఎన్నికలకు బ్రిటిష్ కాన్సర్వేటివ్‌పార్టీ విశేషంగా సన్నాహాలను చేసుకొంటున్నది. ఎన్నికల తేదీ నైతే సోషలిస్టు నాయకులు నిర్ణయించవలసి వున్నప్పటికీ, ఆ తేదీ ఎంత దగ్గరగా, అవ్యవధిగా ఏర్పాటుచేసినా తమకు యిబ్బందిలేకుండా కాన్సర్వేటివ్‌లు ఇప్పటినుంచీ తమ ప్రయత్నంపై తాము వుండదల్చుకున్నారు.

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 20 —

అమ్మకం వస్తు	రు. అ. పై.	
నవరం చిల్లరధర	76- 0-0	
పాట్లా బంగారం	118 12-0	
మూసా బంగారం	117- 4-0	
వెండి వందతులాలు	186- 0-0	
వెండి తులం	1-15-0	

ఆముదం

"తిరువస్సూరు"		
500 పౌన్లు) బారువ	30- 0-0	

కొబ్బరినూనె

(37 పౌన్లు) గల డబ్బా 1	31-4-9	

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెసిన్ వరకు		
బజారు ధర	177-4-0	17 - 8-0
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటీ)	365-0-0	366-0-0

పంచదార

కియ్యారు (2 అందరు)	స్టాకులేదు	
హాస్పేట (2 అందరు)	స్టాకులేదు	
చిల్లర ధర) విసె 1-కి	1- 5-0	
బోరా (25 పౌనులు)	10-0-0	12-0-0
సుగర్ (క్యాండీకి	,, 13- 0-0	
ఫ్లవర్ సుగర్ (క్యాడీ)	,, 13- 8-0	
కాన్పూర్ (2 అందరు)	91-0-0	92-8-0

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ దశమి మంగళవారం జూన్ 21-వ తేదీ

దశమి పగలు 11-4 గంటలవరకు అశ్విని నక్షత్రం రా॥ 1-29 గంటలవరకు వర్జ్యం: రా॥ 9-5 మొదలు 10-51 వరకు

రేడియో

(బుధవారం, జూన్ 22)

విజయవాడ

357.1 మీటర్లలో తెలుగులో వార్తలు: 7-15 గీతావళి: పి. దుర్గాంబ 7-30 ఫిడేలు: తిరుపతి పొన్నారావు 8-15 పాట: హేమాద్రి వెంకటేశ్వర శాస్త్రి 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 ఫిడేలు: తిరుపతి పొన్నారావు 6-10 స్థానిక వార్తలు; 6-20 పాట: పి. దుర్గాంబ 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే); 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 రికార్డులు; 7-45 "జాతీయ వికాసానికి" తెలుగులో ప్రసంగం; సి. వి. రెడ్డి 8-0 గంటలకు వీణ: కె. పి. నారాయణరావు 8-30 పాట: హేమాద్రి వెంకటేశ్వరశాస్త్రి 9-15 రికార్డులు; 9-30 వీణ: కె. పి. నారాయణరావు 10-0 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3,31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-30 వీణ; పి. విశ్వనాథం 8-15 రికార్డులు.

211.3,41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-40 రికార్డులు; సాయంత్రం 5-30 పాట: ఎం. ఎస్. రామచంద్రరావు; 6-20 పాట: తిరుపతి చెల్లమ్మాళ్; 7 గంటలకు పాట; ఎల్. కృష్ణమూర్తి; 7-30 సితార: ఎ. ఆర్. దౌవూద్, 8-30 పాట: టి. కె. రామస్వామి.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు; 8-30 పాట: టి. ఆర్. సావిత్రి.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 12-30 ఫిడేలు; ఎం. ఎస్. సుబ్రహ్మణ్యం తెలుగులో వార్తలు. 2 గంటలకు గోటువాద్యం; 2-15 పాట ఆర్. నారాయణస్వామి; 2-45 రికార్డులు;

60.98 మీటర్లలో సాయంత్రం 6-20 రికార్డులు, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 గంటలకు తెలుగులో వార్తలు: 7-15 గ్రామస్థుల కార్యక్రమం 8 గంటలకు "కాలప్రవాహము" నాటిక; 9-30 వేణుగానం: ఎం. గోవిందస్వామినాయుడు 10 గంటలకు రికార్డులు;

బేసిక్ ట్రెయినింగ్ స్కూలు

విజయనగరం, జూన్ 13—

శ్రీ గాంధీ గ్రామారోగ్య ఆశ్రమస్థాపకులు శ్రీ పసుమర్తి వీరభద్రస్వామి (యం. యల్. సి.) గారు విజయనగరంనుంచి క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"ప్రభుత్వం ఆశ్రమంలో బేసిక్ ట్రెయినింగ్ స్కూలు (హయ్యర్‌గ్రేడు) జూలై నెలలో ప్రారంభించడానికి అనుమతియిచ్చారు. 35 గురు విద్యార్థులను చేర్చుకోడానికి వీలవుతుంది. రెండు సంవత్సరాలు కోర్సు. స్కూలులో ప్రవేశించగోరువారి వయస్సు 15 సంవత్సరములకు పైన 25 సంవత్సరాలకు లోపున ఉండాలి. మూడవ ఫారంగాని, ఎనిమిదవ తరగతిగాని ప్యాసయి ఉండవలెను. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి నెలకు రు 18/-లు సహాయము యిస్తుంది. దరఖాస్తులు త్వరలో నాకు పంపవలెను."

రైలు ప్రమాదంవల్ల ఆరుగురి మరణం

(మధుబాన్ బీహార్), జూన్ 19—

మహినాతొలకు సమీపాన సన్న రైలు ప్రమాదం జరుగగా ఆరుగురు ప్రయాణీకులు చనిపోవడం, 50 మంది గాయపడడం జరిగింది.

జీర్ణకోశం, లివర్ సంబంధమైన వ్యాధుల నివారణకు

బైల్ బీన్సును సేవించండి

జగత్ప్రసిద్ధమైన టానిక్ విరేచన సాధనం

ఎల్లచోట్లా మెడికల్ స్టోర్సులో లభిస్తుంది.

నాయకుల ఫోటోలు

మహాత్మాగాంధి, నెహ్రూ, సుభాష్, పటేల్, రాజాజీ, పట్టాభి, ప్రకాశం, రంగా, బుద్ధుడు, కస్తూరిమాత, సరోజినీదేవి, రామకృష్ణ పరమహంస, వివేకానంద, టాగూరు, భారతి, లక్ష్మీ, సరస్వతి, శివ, ఏసుక్రీస్తు మొదలైన లైవు సైజు బస్టులు 20"×14" సైజు ఆర్టుపేపరుపైన గోల్డు బేక్ గ్రౌండుతో. ఏవైనా 3 కాపీలు రు. 5/- 25 కాపీలు రు. 13/- మా ఫోటోలన్నియు ఒకేమాదిరి, ఒకేరకము, ఒకేసైజులో ఉండును కావున్న యిండ్లయందు, షాపులయందు, ఆఫీసులలోను అలంకరించిన చాలా అందముగా కనబడును. ఇండియాలో నాయకులపైపు సైజు బస్టులు ప్రచురణ యిదే ప్రథమం. గోల్డెన్ పిక్చర్ కంపెనీ, 127, సింగన్నచెట్టి వీధి, చింతాద్రిపేట, మద్రాసు.

సుకుమార రసాయనం

విరేచనమూచేయును

శాంపిల్ ప్యాకెట్టు 0-2-6.

మార్తాండఆయుర్వేదపర్మశి రాజమండ్రి.

బహిష్టు

ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా, "చుంబకి రేవని"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పనిచేస్తుంది. కాంట్రాక్టుగ్యారంటీ. గవర్నమెంటు రిజిస్టర్డ్, గ్యారంటీకి రు. 5-0-0.

"దంపతీ-సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పనిచేస్తుంది. నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు. 4-4-0. తాత్కాలిక గుణమిచ్చేది రు. 2-0-0.

వి. పి. ఖర్చు 14 అణాలు ప్రత్యేకం.

శక్తి "మదన విలాస్ రసాయన్" వీర్య క్షయం, నరాల దౌర్బల్యం, శక్తిహీనత, మందగొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పారద్రోలుతుంది. 7 రోజులు ఉపయోగిస్తే చాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు. 2-8-0.

KAVIRAJ M. KABYATIRTHA, 70, Cornwalis Street, Calcutta 6.

ఇంజనులు

6 H.P. పెట్రోల్ స్టార్ట్ ఆయిల్ ఇంజన్ కొత్తది. 650 ఆర్. పి. యమ్. కోల్డ్ స్టార్టింగ్ డెలివరీకి సిద్ధంగా వున్నది.

వలయు వారు:

మెసర్స్ ఏషియాటిక్ ఏజెన్సీస్, 197, గోవిందప్పనాయక్ స్ట్రీట్, మద్రాసు. 1 ప్రొప్రయిటర్. ఫోన్ నెం: 65002.

విల్స్ సిజర్సు

ఎంతో హాయిగొలిపే సిగరెట్లు

10 సిగరెట్ల ప్యాకెట్ 1-కి 5¼ అణాలు స్థానికపన్నుల సవరణలకు పాత్రమగును

W. D. & H. O. WILLS, BRISTOL & LONDON

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

BY AIR MAIL

..hra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938 ★ Morning Edition

సంపుటి 12 సంచిక 145
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
22-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

8000 26

స్టాలిన్‌కు తిరిగి గుండెజబ్బు

న్యూయార్క్, జూన్ 19—
జనరలిజ్మో స్టాలిన్ హృద్రోగంతో తిరిగి బాధపడినాడని మాస్కో-లోని అమెరికా రాయబారి అమెరికా స్టేట్ శాఖకు తెలియజేసినట్లు రేడియో వ్యాఖ్యాత డ్రు పియర్సన్ నేటి రాత్రి రేడియోలో బ్రాడ్‌కాస్ట్ చేశాడు.

గడచిన రెండేళ్ళలో జనరలిజ్మో స్టాలిన్ మూడుసార్లు గుండె జబ్బుకు గురైనాడు.

బర్మా అంతర్యుద్ధం:

మోన్ విప్లవకారుల స్థావరంపై ప్రభుత్వ విమానాలదాడి

రంగూన్, జూన్ 2—
బర్మా దక్షిణ కోస్తాలోని అహమరిస్ట్ జిల్లాలో మోన్ విప్లవకారుల స్థావరంపై ఐర్విన్ ప్రభుత్వ విమానాలు నేడు బాంబుబాడేసినవని బర్మా అఫీ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

గాంధీజీ హత్యకేసు అప్పీల్‌లో తూర్పు పంజాబ్ హైకోర్టు తీర్పు

డాక్టర్ పర్చూరే, శంకర కిష్టయ్యల విడుదల: మిగిలినవారి శిక్షలు ఖాయం

కోరితే గోపాలగోడ్సేను దయతలచవచ్చునని సిఫార్సు

సిమ్లా, జూన్ 21—
తూర్పు పంజాబు హైకోర్టు ఫుల్‌బెంచి నేడు డాక్టర్ సదాశివ్ పర్చూరే, శంకరకిష్టయ్యల అప్పీళ్ళను ఆమోదించి, వారిపై మోపబడిన నేరాల నన్నిటినీ కొట్టివేశారు.

మిగిలిన ముద్దాయిల అప్పీళ్ళు డిస్మిస్ చెయ్యబడ్డాయి.

ప్రభుత్వం దాక్షిణ్యం చూపవలసిందని గోపాల్‌గోడ్సే కేసుపై సిఫారసు చెయ్యబడింది.

జస్టిస్ అచ్ఛూరాం ప్రత్యేకంగా తీర్పుచెబుతూ, మదన్‌లాల్ పహ్వాకు విధించబడిన యావజ్జీవ శిక్షను తగ్గించవలసిందని సిఫారసు చేశారు. ఆయన సిఫారసుతో ఇతర జస్టిస్‌లు భండారీ, కోస్లాలు అంగీకరించలేదు.

బిర్లా భవనంలో 1948 జనవరి 30 వ తేదీన గాంధీజీని నథూరాం గోడ్సే హత్య చెయ్యగా, ఢిల్లీ లాల్‌ఖిల్లాలో జరిగిన విచారణలో స్పెషల్ జడ్జి ఆత్మచరణ్ గోడ్సేకు, నారాయణ దత్తాత్రేయ ఆప్టేకు గత ఫిబ్రవరి 10 వ తేదీన ఉరిశిక్ష విధించిన మీదట తూర్పు పంజాబు హైకోర్టుకు ముద్దాయిలు అప్పీలు చెయ్యడం జరిగింది.

గాంధీజీని హత్య చేశారనీ, హత్య చెయ్యడానికి కుట్రచేశారనీ ముద్దాయిలపై నేరాలు మోపబడ్డాయి.

ముద్దాయిలలో విష్ణురామచంద్ర కార్కరే, మదన్‌లాల్ కాశ్మీరిలాల్ పహ్వా, శంకర కిష్టయ్య, గోపాల్ వినాయక్ గోడ్సే (ప్రధాన ముద్దాయి నాథూరాం గోడ్సే సోదరుడు), దత్తాత్రేయ సదాశివ్ పర్చూరే— వీరు ఐదుగురకు లాల్‌ఖిల్లా విచారణలో యావజ్జీవ శిక్షలు విధించబడ్డాయి. శంకర కిష్టయ్యపై శిక్షను ఏడు సంవత్సరాల కఠినశిక్షకు తగ్గించ వచ్చునని కూడా జస్టిస్ ఆత్మచరణ్ సిఫారసు చేశారు.

లాల్‌ఖిల్లాలో విచారణ చెయ్యబడిన ఎనమండుగురు ముద్దాయిలు కాక, ఇంకో ముగ్గురు ముద్దాయిలు ఇంతవరకు పట్టుబడలేదు. వారిపేర్లు గంగాధర్, దండ్వాటే, శర్మ.

వీరందరు గాంధీజీని హత్యచెయ్యడానికి కుట్ర చేశారనీ, హత్య చేసినవాడు నాథూరాం గోడ్సే అనీ, బుద్ధిపూర్వకంగా, కుట్రప్రకారం గోడ్సే హత్యచేశాడని జడ్జి ఆత్మచరణ్ తీర్పులో పేర్కొన్నాడు.

లాల్‌ఖిల్లాలో విచారణ 1948 మే 27 వ తేదీన ప్రారంభమై హత్య జరిగిన పదకొండునెలల తరువాత డిసెంబరు 30 వ తేదీన సమాప్తమైంది.

ముద్దాయిలు ఏడుగురుకూడా తూర్పు పంజాబు హైకోర్టుకు అప్పీలు చేశారు. గాంధీజీని హత్య చేశానని అంగీకరించిన నాథూరాం గోడ్సే, హత్యకు కుట్రజరిగినదనే నేరాన్ని మోపడంపై అప్పీలుచేశాడు.

అప్పీళ్ళ విచారణను మే 2 వ తేదీన తూర్పు పంజాబు హైకోర్టు ఫుల్‌బెంచివారు ప్రారంభించి 26 రోజులు విచారణచేసి, జూన్ 6 వ తేదీ ముగించారు.

వైస్రాయిలకు ఇదివరలో వేసంగి మకాముకు ఉపయోగపడుతున్న భవనంలో, ఇండియా విభజన పిమ్మట తూర్పుపంజాబు హైకోర్టు స్థాపించబడింది. జడ్జీల స్థానాలకు కుడిప్రక్కన నాథూరాం గోడ్సేకు ప్రత్యేకంగా కఠరబోను నిర్మించబడింది దీనినుంచి అతడు స్వయంగా వాదించుకున్నాడు.

మిగిలిన ముద్దాయిల తరఫున వారివారి ప్లీడర్లు వాదించారు.

బొంబాయి అడ్వొకేట్ జనరల్ సి. కె. దఫ్తరీ ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు.

పాకిస్థాన్ దురాక్రమణను అరికట్టడానికి హజర జాతి సంసిద్ధంగా వున్నదట?

కాబూల్, జూన్ 21—
పాకిస్థాన్ దురాక్రమణకు పూనుకొనే సందర్భంలో తగు చర్యలు తీసుకొనడానికి తాము సిద్ధంగావున్నామని, వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో నివసిస్తున్న హజరాకొండజాతి నాయకులు ఆఫ్ఘన్‌స్థాన్‌రాజు మహ్మద్ జహీర్ షాకు హామీయిచ్చారని, ఆఫ్ఘన్‌న్యూస్ ఏజన్సీద్వారా తెలియవచ్చింది.

"ఆఫ్ఘన్ సరిహద్దులలోని సోదరుల"కు స్వతంత్రం సిద్ధింపజేయడానికి తగు చర్యలు తీసుకొనబడినవని ఆఫ్ఘన్‌స్థాన్ రాజు హజరాజాతి నాయకులకు చెప్పినట్లు తెలుస్తున్నదని ఆ న్యూస్ ఏజన్సీ ప్రకటించింది కూడా.

ఆఫ్ఘన్ ప్రభుత్వాన్ని సమర్థించే పత్రిక అనీస్, ఆఫ్ఘనిస్తాన్ మాజీ—రాజు అమానుల్లా సోదరుడు మహమ్మద్ అమీన్‌జాన్ చర్యలను అరికట్టడానికి పాకిస్థాన్ కృషిచేసిందని కరాచీ రేడియోచేసిన ప్రకటనను విశదంగా విమర్శించింది.

పాకిస్థాన్ అధికారుల సహాయం లేకుండా మహ్మద్ అమీన్ సరిహద్దులలోకి నేడు లేడని, ఆ పత్రిక ఆరోపించింది. మహ్మద్ అమీన్ కుట్ర విఫలంకావడానికి సరిహద్దు కొండజాతుల వ్యతిరేకమే కారణంగాని, కరాచీ అధికారుల కృషిమాత్రంకాదని, పైగా వారు అమీన్‌తో షరీక్ అయినారనికూడా ఆరోపించింది.

వాయువ్య సరిహద్దు రాష్ట్రంనుంచి మహూద్ కొండజాతి సైన్యాన్ని తీసుకొని మహమ్మద్ [illegible] సింహాసనాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించాడని కరాచీనుంచి ఈ నెలలో ఒక వార్త వచ్చింది. ఈ ప్రయత్నం విఫలం కావడానికి కారణం, కొండజాతుల మీద అక్కడ పాకిస్థాన్ ప్రతినిధులు వొత్తి వేయడమేనని కూడా ఆ ప్రకటనలో వుంది.

కాశ్మీరీయులకు పాకిస్థాన్ ఎర

ఉచితంగా ఆహారం సప్లయి చేస్తుందట

తాంఖల్, జూన్ 20—
నిన్న జరిగిన ఆజాద్ కాశ్మీర్ సైనికుల సమావేశంలో పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ ప్రసంగిస్తూ, ప్రపంచ శాంతి, కాశ్మీర్ సమస్య అన్యోన్యాశ్రయమైనవని, స్వతంత్రమైన, నిష్పక్షపాతమైన వోటింగ్‌ద్వారా కాశ్మీర్ ప్రజలు తమ న్యాయమైన హక్కును చాటడానికి ప్రపంచ జాతులు పాటు పడాలని అన్నాడు.

కాశ్మీర్ సమస్య న్యాయంగా, పరిష్కరింపబడేవరకు, కాశ్మీరీ ప్రజల స్వయం నిర్ణయాధికారం గుర్తించబడేవరకు పాకిస్థాన్ ప్రభుత్వాలూ ప్రజలూ విశ్రాంతి తీసుకోరని ఆయన అన్నాడు.

ఇండియాలో చేరడానికే కాశ్మీర్ వడ్రంగుల వోటు

శ్రీనగర్, జూన్ 20—
ఇండియా అభ్యుదయమార్గంలో అభివృద్ధిపొందుతున్న దేశంగనుక, దానితో వుండడానికే కాశ్మీర్ సంస్థానం వాంఛిస్తుందని, నూతన కాశ్మీర్ వడ్రంగుల మహాసభ అధ్యక్షుడు మహమ్మద్ సుల్తాన్ నజీర్ గతవారం తుదిని జరిగిన మహాసభ వార్షిక సమావేశంలో స్పష్టపరిచాడు.

ఈ మహాసభకు దాదాపు 40,000 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీనగర్, జూన్ 21—
కాశ్మీర్ కమిషన్ సభ్యులు నేటి ఉదయం 60 నిముషాల సేపు సమావేశమై కాశ్మీర్ యుద్ధ విరమణ ఒడంబడికను గురించి తాము ఇక అవలంబించవలసిన పద్ధతులను గురించి సంప్రతింపులు జరుపుకున్నారు.

ఇండియా ప్రభుత్వం రహదారీ శాఖ ఉపమంత్రి మిస్టర్ ఖుర్షీద్‌లాల్ మేరా లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ రాజ్యాల రహదారుల సమస్యా పరిశీలనసంఘ సమావేశమునకు హాజరై సోమవారంనాడు విమానంలో బొంబాయికి తిరిగి వచ్చాడు. లండన్ సమావేశంలో ఏటి నిర్ణయాలు జరగలేదని పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఆయన చెప్పినాడు.

షాంగ్‌హైపై విమానదాడి

హాంగ్‌కాంగ్ అధికారి ప్రకటన

హాంకాంగ్, జూన్ 21—
షాంగ్‌హై నగరంమీద విమాన దాడి జరిగిందని తమకు వార్త వచ్చిందని హాంకాంగ్ ప్రభుత్వం ఉన్నత అధికారవర్గానికి చెందిన ఒకరు నేడు తెలియజేశారు కాని వివరాలు మాత్రం చెప్పలేనని పేర్కొన్నాడు.

దక్షిణ కొరియాలో అమెరికన్ సైనిక సలహా సంఘం

అసెంబ్లీ సభ్యుల ప్రకటన

సియోల్, (దక్షిణ కొరియా) జూన్ 20—
దక్షిణ కొరియా నేషనల్ అసెంబ్లీ సభ్యులు 141 మంది నేడు మిత్రరాజ్యసమితికి చెందిన విచారణ సంఘం ముందు ఒక ప్రకటనచేస్తూ దక్షిణ కొరియా ప్రజలు అమెరికన్ సైనిక సలహాసంఘం ఉపసంహరణను అభిలషించారన్న వర్తమానం నిజంకాదని అన్నారు.

జూన్ 17 వ తేదీని అసెంబ్లీలోని ఒక మైనారిటీ ఉపసంహరణకు ప్రతిపాదన చెయ్యడమే వీరు నేడు ఈ విధంగా ఆ ప్రతిపాదనను ఖండిస్తూ ప్రకటన చెయ్యవలసివచ్చింది.

అమెరికన్ సైనికులు ఈ మాసాంతాన ఉపసంహరించుకోబడినపుడు సైనిక సలహా సంఘానికి చెందినవారిని 500 మందిని అట్టేపెట్టడానికి ఏర్పాట్లు జరిగాయి.

చంద్రనగర్ రెఫరెండం ఫలితాలు

అధికార ప్రకటన

చందనగరం, జూన్ 21—
చంద్రనగర్ రెఫరెండం ఫలితాలు నేటిరాత్రి అధికార పూర్వకంగా స్పెషల్ కమిషన్‌వారు ప్రకటించారు.

రెఫరెండం ఫలితాలు యిలావున్నవి.

ఇండియన్‌లో చేరడానికి అనుకూలురు 7,473.

ఫ్రెంచి - యూనియన్‌లో చేరడానికి అనుకూలురు 114.

రెఫరెండం జరపడానికి ఫ్రెంచి ప్రభుత్వం ముగ్గురు సభ్యులలో నియమించిన స్పెషల్ కమిషన్‌పై ఫలితాలను ప్రకటించింది. స్థానిక కోర్టు జడ్జి మిస్టర్ మోలియాదస్సోల్ ఈ కమిషన్ అధ్యక్షుడు, కృష్ణలాల్‌దాస్, ఫణీంద్రనాథ్ ఘోష్ అనే స్థానిక ప్రముఖులు సభ్యులు.

రెఫరెండంలో అవకతవకలు జరిగినవని కాని మరేవిధమైన ఫిర్యాదులు కాని తమకు రాలేదని శ్రీ ఘోష్ పత్రికా విలేఖరులకు చెప్పాడు. కాని రెండు అభ్యంతరాలు కమిటీవారికి దాఖలు చేయగా అవి త్రోసివేయబడినవి. కమిషన్ నివేదిక ఏకగ్రీవంగా తయారుచేయబడినదని, దీని కాపీఒకటి పుదుచ్చేరిలోని, ఫ్రెంచి-ఇండియా కమిషనర్‌కు పంపించామనికూడా ఆయన అన్నాడు.

చంద్రనగర్ పరిపాలకుడు మిస్టర్ టిల్లియార్ కలకత్తాలోని ఫ్రెంచి ప్రతినిధి [illegible] నేడు పశ్చిమ బెంగాలు ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్‌ని, సెక్రటేరియట్‌లో కలుసుకొని, కొన్ని [illegible] సంప్రతింపులు జరిపారు.

కేరళ యూనియన్ అవతరణ

జూలై ఒకటవ తేదీ సెలవు దినంగా ప్రకటన

(మన విలేఖరి)

తిరువాన్కూర్, జూన్ 1—
కొచ్చిన్ - తిరువాన్కూర్ యూనియన్ అవతరణ సందర్భంలో జూన్ 30 వ తేదీన తిరువెండ్రంలో ప్రభుత్వం సెలవు దినంగాను, జూలై ఒకటవ తేదీ సంస్థానం అంతటా సెలవు దినంగాను ప్రకటిస్తూ తిరువాన్కూరు ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

కేరళ యూనియన్ అవతరణ దినోత్సవం జూలై ఒకటవ తేదీన చాలా నిరాడంబరంగా జరుగుతుంది. ఆనాడు మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు, సాయంకాలం నాలుగున్నర గంటలకు దర్బారు మహలులో ప్రధాన ఉత్సవం జరుగుతుంది. అప్పుడు సంస్థాన ప్రధాన న్యాయమూర్తి, ఇండియా రాజ్యాంగంపట్ల భక్తిశ్రద్ధలు కలిగివుంటామని యూనియన్ రాజప్రముఖ్ వ్రాసినలేఖను, ఆయన ఎదుటనే చదివి వినిపిస్తారు.

షాంగ్‌హైకు సమీపంలో బ్రిటిష్ నౌకపై విమానదాడి

హాంగ్‌కాంగ్, జూన్ 21—
ఎవరిదో గుర్తు తెలియని విమానం ఒకటి నేటి ప్రాతఃకాలం షాంగ్‌హైకు ఉత్తరంగా వాంగ్‌పూనది ముఖద్వారందగ్గర "అంచిసెస్" అనే బ్రిటిష్ నౌకపై బాంబులువేసి, కాల్పులు జరిపినట్లు షాంగ్‌హైలోని ఒక అధికారవర్గం నుంచి ఇక్కడకుచేరిన వర్తమానం తెలుపుతున్నది.

ఈ నౌక ఊసుంగ్ ప్రవేశమార్గందగ్గర వుండగానే ఈ దాడి జరిగింది.

జూన్ 26 వ తేదీకి పిమ్మట కమ్యూనిస్టుల ఆధీనంలోని రేవులను ఉపయోగించే విదేశనౌకలను ఆటకాయిస్తామని బెదరిస్తూ కోమిన్‌టాంగ్ ప్రభుత్వం నేటి ఉదయమే కాంటన్‌నుంచి ఒక ప్రకటనచేసింది.

8,287 టన్నుల అంచిసెస్"నౌక" అమెరికన్ ప్రెసిడెంట్ లైన్స్‌వారి ఓడ "జనరల్ గార్డన్" నేడు షాంగ్‌హై రేవులో ప్రవేశిస్తాయని అనుకొన్నారు.

వాతావరణము [illegible] షాంగ్‌హై రేవులో ప్రవేశించేనిమిత్తం మరి మూడు విదేశపు ఓడలు త్వరలోనే ఊసుంగ్‌కు రాగలవనుకొంటున్నారు.

ఈ బాంబుల దాడిలోను, కాల్పులలోను "అంచిసెస్" పొందినసష్టం వివరాలు తెలియలేదు.

షాంగ్‌హై ప్రవేశమార్గాలలో జైనీస్ ప్రభుత్వం విమానాలద్వారా వేసిన మందుగుండు మాటలకోసం ఇటీవలనే సోదా జరిగింది.

"అంచిసెస్" నౌక జపాన్ నుంచి ప్రయాణీకులతోను, సరకుతోను షాంగ్‌హై మీదుగా లివర్పూల్‌కు వెళుతున్నదనీ, ఇది లివర్పూల్‌లోని హోల్ట్ కంపెనీవారిదనీ హాంగ్‌కాంగ్‌లోని లాయడ్స్ షిప్పింగ్ ఏజంట్లు అన్నారు.

విమానదాడికి, కాల్పులకు పిమ్మట ఈ నౌక ఊసుంగ్ వెలుపల గపేవీ ప్రాంతంలో ఒడ్డెక్కిందట.

హాంగ్‌కాంగ్ ప్రభుత్వానికి చెందిన నౌకాశాఖ రేడియోద్వారా ఈ ఓడతో వార్తలు పంపిస్తున్నది.

హాంకాంగ్‌నుంచి షాంగ్‌హైకు బయలుదేరిన విదేశ నౌకలను తిరిగి హాంగ్‌కాంగ్‌కు వచ్చివేయవలసినదిగా రేడియోద్వారా ఆదేశించబడింది.

హాంగ్‌కాంగ్‌నుంచి నేడు బయలుదేరవలసిన ఓడలుకూడా తమ ప్రయాణాలను నిలిపివేసినవి.

ఈవిధంగా షాంగ్‌హైలో 60,00,000 మంది ప్రజలకు సరఫరా చిక్కు ఏర్పడ్డవి.

ఈ దాడి ఫలితంగా గపేవీలోని షెల్ కంపెనీవారి ప్రోలు గిడ్డంగి అగ్నిదగ్ధమయిందని ఒక అధికారవర్గంవారు అన్నారు.

షాంగ్‌హైపై నేటి ఉదయం నాలుగు విమానాలు దాడి జరిపినవని, అంచిసస్ నౌకపై కురిపించిన అగ్నివర్షం ఫలితంగా నౌకలు కొందరు నష్టపడ్డారని షాంగ్‌హైనుంచి వచ్చిన మరొక వార్త సూచిస్తున్నది.

కోమిన్‌టాంగ్ ప్రభుత్వంచేసిన బ్లాకేడ్ బెదరింపును విదేశనౌకలు ఖాతర్ చెయ్యకనే ప్రయాణాలు సాగించ నిశ్చయించుకున్నట్లు కనిపిస్తున్నదని షాంగ్‌హైనుంచి ఇక్కడకు చేరిన మరొక వార్త తెలుపుతున్నది.

ఈజిప్ట్‌లో ఇండియా రాయబారి

మిస్టర్ అస్గర్ ఫైజీ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 21—
ఈజిప్టులో ఇండియా రాయబారిగా మిస్టర్ ఆసఫ్ ఆలీ అస్గర్ ఫైజీ, బొంబాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు, నియమింపబడినట్లు కేంద్ర ప్రభుత్వం విదేశాంగ వ్యవహారాలశాఖవారు నేడు ప్రకటించారు.

సికిందరాబాదు జూన్ 21—
నిజాం నవాబు స్వంతకమతాలు, సర్ఫెఖాస్ దివాని పరిపాలన ప్రాంతంలో విలీనం చేయబడినట్లు హైదరాబాదు ప్రభుత్వం గెజెట్‌లో ప్రకటన జరిగింది.

ఆసియా, దూరప్రాచ్య దేశాల సర్వతోముఖాభివృద్ధి

1948లో పరిస్థితిపై ఆసియా ఆర్థికసంఘం నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 20—
ఆసియాలోను, దూరప్రాచ్య దేశాలలోను 1948 వ సంవత్సరంలోగల ఆర్థిక పరిస్థితిని పరిశీలించి ఆసియా ఆర్థిక వ్యవహారాల సంఘం తయారుచేసిన ద్వితీయ వార్షిక నివేదిక ఈ సంవత్సరంలో ఆయా దేశాల ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని చెప్పడానికి వీలులేకపోయినప్పటికీ మొత్తంమీద సర్వతోముఖాభివృద్ధి కానవస్తున్నదని విశదంచేస్తున్నది.

ఆర్థికసంఘ నిర్వహణ కార్యదర్శి డాక్టర్ పి. ఎస్. లోకనాథన్ నివేదిక పీఠికలో ఇలాపేర్కొన్నారు:—

"యుద్ధం ముగిసి మూడు సంవత్సరాలకుపైగా గడిచిపోయినప్పటికీ ఆసియా- దూరప్రాచ్యాలలోని దేశాలలో ఒక్కటికూడా ఇంతవరకు పారిశ్రామిక రంగంలో ఏ శాఖలోను యుద్ధానికి పూర్వపు ప్రమాణాలను చేరలేదు. 1948 లో ఈ దేశాల ఆర్థిక పరిస్థితిలో కానవచ్చే అభివృద్ధి మంద గమనంతో సాగిందని చెప్పవలసి వున్నది.

"ఉత్పత్తికి సంబంధించినంతవరకు ఒక్క రబ్బరు ఉత్పత్తికి మాత్రమే యుద్ధానికి పూర్వపు ప్రమాణాన్ని దాటగలిగింది. ఇతర వ్యవసాయిక పారిశ్రామిక ఉత్పత్తుల విషయంలో అంతగా సంతృప్తికరమైన అభివృద్ధి కానరాదు.

"అంతర్జాతీయ వాణిజ్యం దృష్ట్యా ఈ దేశాలలో పరిస్థితి 1947 లో కంటె 1948 చాలవరకు చక్కబడిందనే చెప్పవచ్చు.

"అనేక విధములైన ప్రతిబంధకాలను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికి ఈ దేశాలలో ఆర్థికాభివృద్ధి మొత్తం మీద సర్వతోముఖంగా నడిచిందనడానికేమీ సందేహంలేదు." (యు. పి. ఐ.)

గాంధీజీ జాతీయ స్మారకనిధి

ఇప్పటికి రు 9,28,00,000

న్యూఢిల్లీ, జూన్ 21—
గాంధీజీ జాతీయ స్మారకనిధికి వసూలు అయిన మొత్తం కేంద్రానికి ఇంతవరకు తొమ్మిదికోట్ల 28 లక్షలు చేరింది. ఈ మొత్తంలో రాష్ట్రాలలోను, ఇతర బ్యాంకిలలోను, కొన్ని గవర్న్మెంటు ట్రెజరీలలోనూవున్న సొమ్ము చేర్చబడలేదు.

సర్ బి. నరసింగ్‌రావు

లేక్‌సక్సెస్, జూన్ 21—
సర్ బి. నరసింగరావ్, నేడు మిత్రరాజ్య సమితిలో ఇండియా శాశ్వత ప్రతినిధిగా, అధికార పత్రాలను, మిత్రరాజ్య సమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వేలీకి అందజేశాడు. సర్ బి. నరసింగరావు రాయబారి ప్రతిపత్తి కలిగి మిత్రరాజ్య సమితిలో ఇండియా తరఫున వ్యవహరిస్తాడు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక విద్యావ్యాప్తికి సప్తవర్ష ప్రణాళిక

—నిజాం ప్రభుత్వం ఏర్పాట్లు

సికిందరాబాదు, జూన్ 21—
నిజాం సంస్థానంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక విద్యావ్యాప్తికిగాను హైదరాబాదు మిలిటరీ ప్రభుత్వం సప్తవర్ష ప్రణాళికను తయారుచేసిందని తెలుస్తున్నది.

ఈ ఏడు సంవత్సరాలలో సంస్థానంలోని వివిధ ప్రాంతాలలో 8000 ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పాలని ఈ ప్రణాళిక ఉద్దేశింపబడింది. ప్రథమంగా 200 పాఠశాలలో ఇద్దరు చొప్పున, 600 పాఠశాలలో ఒకరు చొప్పున ఉపాధ్యాయులను నియమిస్తారు. ఈ పాఠశాలలను రూపాయలు 9,00,000 వెచ్చించి, వెంటనే ప్రారంభించడం జరుగుతుంది.

దానితోపాటు ప్రయమరీ ఉపాధ్యాయుల తర్ఫీదుకుగాను దశవర్ష ప్రణాళికకూడా తయారుచేశారు. దానికింద రు 8,5000 ఖర్చు జరుగుతుందని తెలుస్తున్నది.

నిజాం సంస్థానంలో అసలు ప్రాథమిక పాఠశాల కూడా లేని గ్రామాలు 20,000 వున్నవి. (యు.పి.ఐ)

నిజాంలో కార్మికుల అభ్యుదయం

తగు సంస్కరణలకు ప్రభుత్వం ఆలోచనలు

బొంబాయి, జూన్ 21—
హైదరాబాదు చీఫ్ సివిల్ అడ్మినిస్ట్రేటర్ మిస్టర్ బాక్లే నేడు యిక్కడ మాట్లాడుతూ నిజాంలో కార్మిక సంస్కరణలు అమలు జరిపి ఇండియన్ యూనియన్ కార్మికులతో సమాన ప్రతిపత్తిని నిజాంలో కార్మికులకు కలిగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించాడు.

హైదరాబాదు ప్రభుత్వం కార్మిక శాఖ సభ్యుడు శ్రీ పి. ఆర్. కృష్ణరావుగారితో కలిసి, మిస్టర్ బాక్లే నేటి మధ్యాహ్నం యిక్కడకువచ్చి బొంబాయి కార్మిక శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాతోకలిసి, కార్మిక సమస్యలపై చర్చలు జరిపారు.

నిజాంలో కార్మిక సంస్కరణలు అమలు జరపడానికిగాను ప్రథమంగా మిస్టర్ లీగ్ ఐ. సి. ఎస్. అధ్యక్షతకింద ఒక స్పెషల్ కమిటీ నియమింపబడిందని ఈ కమిటీవారు నిజాం కార్మిక సమస్యలను పరిశీలించి, వారి అభ్యుదయానికిగాను తగు సూచనలు చేయగలరని కూడా మిస్టర్ బాక్లే తెలియజేశారు.

హైదరాబాదు సంస్థానానికి సంబంధించినంతవరకు, అన్ని విషయాలలోను బొంబాయి ప్రభుత్వం సన్నిహితంగా సహకారం నెలకొల్పడమే నిజాం ప్రభుత్వం అవలంబిస్తున్న విధానమని కూడా వివరించాడు.

హైదరాబాదు కార్మికోద్ధరణకు ప్రభుత్వం చేయవలసిన కృషి చాలావున్నదని, కార్మిక సంఘాలను నెలకొల్పి, తగు రక్షణలు కలిగించవలసివుంటుందనికూడా వివరించాడు.

హైదరాబాద్ ప్రధాన సివిల్ పరిపాలకుడు శ్రీ డి. యస్. బాక్లే, విమానంలో నేడు బొంబాయికి బయలుదేరాడు.

నిజాంలో న్యాయ విచారణ

తీవ్ర సంస్కరణలకు ఏర్పాట్లు

హైదరాబాదు, జూన్ 21—
హైదరాబాదు హైకోర్టు అక్టు సవరణకుగాను తగిన సూచనలతో ఒక నివేదికను తయారుచేయడానికి నిజాం ప్రభుత్వం హైకోర్టు జడ్జీలతోనూ, ప్రముఖ న్యాయవాదులతోను ఒక ప్రత్యేక కమిటీని నియమించింది.

అలహాబాదు హైకోర్టు పద్ధతిలో "లెటర్స్ పేటెంట్"ను తయారుచేయడం జరుగుతున్నదట.

సివిల్‌కోర్టు ఆక్టులోకూడా తీవ్రమైన సంస్కరణలు చేయాలని ప్రభుత్వం తలపోస్తున్నది.

నవాబ్ జయిన్ యార్ జంగ్‌కు సన్మానం

హైదరాబాద్, జూన్ 20—
ఉస్మానియా ఇంజనీరింగ్ సంఘం నేడు పబ్లిక్‌వర్క్స్ శాఖ మంత్రి నవాబ్ జయిన్‌యార్ జంగ్‌కు సన్మాన పత్రం సమర్పించారు. భారత దేశంలో ఇంజనీర్లుగాను, రాజనీతిజ్ఞులుగాను ప్రఖ్యాతిపొందిన ఇద్దరు వ్యక్తులలో సర్ విశ్వేశ్వరయ్య తర్వాత నవాబ్ జెయిన్‌యార్ జంగ్ పేర్కొనదగినవాడని వక్తలు ప్రసంగించారు. సంస్థానానికి ఆయనచేసిన సేవను కొనియాడారు.

"క్రాస్‌రోడ్స్" పత్రికపై నిజాం ప్రభుత్వం నిషేధం

హైదరాబాద్, జూన్ 21—
బొంబాయినుంచి ప్రచురించబడుతున్న "క్రాస్‌రోడ్స్" వారపత్రికను మిలిటరీ ప్రభుత్వం నిషేధించింది.

దేవరకొండ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అరెస్టు

హైదరాబాదు, జూన్ 20—
లూటీలు, గృహదహనాలు చేయడానికి బాధ్యుడని చెప్పబడుతున్న దేవరకొండ తాలూకా మాజీ గిర్దావర్ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్) అహమద్ హుస్సేన్ అరెస్టు చేయబడ్డాడు.

ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం

ఇనుము, బొగ్గు, పత్తి జనపనార మార్పిడిపై చర్చలు

కరాచీ, జూన్ 21—
ఇండియా - పాకిస్థాన్‌లమధ్య నిత్య జీవితావసరవస్తుల మార్పిడికి సంబంధించిన సమస్యలపై సంప్రతింపులు జరపడానికిగాను రెండు ప్రతినిధుల సమావేశం నేటిఉదయం యిక్కడ ప్రారంభమైంది.

నేడు వీరు ఒక్కదఫా మాత్రమే సమావేశమైరి. దాదాపు రెండుగంటలసేపు చాలా సుహృద్భావ పూర్వకంగా చర్చలు జరిగినవని తెలుస్తున్నది.

వచ్చే ఏడాది పాకిస్థాన్‌నుంచి తమకు ఎక్కువగా ముడిపత్తి జనపనార కావాలని ఇండియా ప్రతినిధులు కోరారని, ఇండియానుంచి అధికంగా బొగ్గు, ఇనుము, కావాలని పాకిస్థాన్ ప్రతినిధివర్గం కోరిందని తెలుస్తున్నది.

నేటి ఉదయం సమావేశంలో జరిగిన చర్చలను బట్టి, రెండు ప్రభుత్వాల ప్రతినిధులు తిరిగి మధ్యాహ్నము సమావేశమై యిష్టాగోష్ఠి సంప్రతింపులు జరుపుకున్నారు. తిరిగి బుధవారంనాడు వీరుసమావేశం అవుతారు.

"పయాం పత్రికపై నిషేధాజ్ఞలు"

హైదరాబాద్ జాతీయ దినపత్రిక

హైదరాబాద్, జూన్ 20—
సంస్థాన ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వార్తలను, వ్యాసాలను ప్రకటిస్తున్నదనే కారణంగా "పయాం" అనే స్థానిక ఉరుదూ దినపత్రికను రెండు నెలల పర్యంతం హైదరాబాద్ మిలిటరీ ప్రభుత్వం నిషేధించింది.

హైదరాబాద్‌లో చిరకాలం నుంచి ప్రచురించబడుతున్న ఉరుదూ జాతీయ దిన పత్రికలలో "పయాం" ఒకటి.

ఇటలీలో ఇండియా రాయబారి

దివాన్ రామ్‌లాల్ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 21—
ఇటలీలో ఇండియా రాయబారిగా దివాన్ రామ్‌లాల్, తూర్పు పంజాబు హైకోర్టు రిటైర్డు చీఫ్ జస్టిస్, నియమింపబడినట్లు కేంద్ర ప్రభుత్వం విదేశాంగశాఖవారు నేడు ప్రకటించారు.

నూర్జహాన్ సెంటు
తులం.రు.6-0-0
5 రోజులుపరిమళముగ్యారంటీ★
డీలర్సు: దేవరపల్లి సత్యనారాయణరావు అండ్ కో
మండపేట తూ.గో.జిల్లా

మీకు ఆయిలు ఇంజన్లు కావాలంటే

రస్టన్, లిస్టర్, పెట్టర్, నేషనల్ వగైరా రకరకాల హార్స్ పవర్ గలవి డెలివరీకి సిద్ధంగా వున్నవి. ఎలక్ట్రిక్ మోటార్లు, పంపు సెట్స్, బాల్ బేరింగ్సు, పట్టీలు, అన్నిరకాల మిల్లు స్టోర్సుకూడా ఎరసమైన ధరలకు దొరుకుతాయి. ఇతర వివరములకు:
ఆనంద మిల్లు స్టోర్స్,
58, తంబుచెట్టి వీధి - - - మద్రాసు 1

మోటారు కార్లు వేలం అమ్మకం

ఫోర్డు, షెవ్రొలెట్, డాడ్జి, హంబరు, వగైరా వగైరా 8 హండ్రెడ్ వెయిట్, 30 హండ్రెడ్ వెయిట్, 2-1/2 టన్నులు, 3 టన్నులు, 5 టన్నులు. ఎది టన్నులు ట్రక్కులు: షెవ్రొలెట్, ఫోర్డు అంబ్యులెన్సులు వగైరా, మోటారు సైకిళ్లు. వి. యస్. ఎ నార్టన్ ఏరియల్ వగైరా వగైరా. ట్రెయిలర్లు 10 హండ్రెడ్ వెయిట్స్. 2, 5, 7 టన్నులు వగైరా, వగైరా.

1949 జూన్ 29 వ తేదీ బుధవారం 30 వ తేదీ గురువారం. ఉదయం 10-30 గంటల లగాయితు సాయంత్రం 5 గంటలవరకు దెహూ వెహికల్ డిపో, దెహూ రోడ్డు (దక్కన్) హెడ్ క్వార్టర్స్ దగ్గర వేలం వేయ్యబడును.

అన్ని వివరాలుకల కేటలాగు క్రింది చిరునామాకుకాని రీజినల్ కమీషనర్ డిస్పోజల్స్, బల్లార్డ్స్ ఎస్టేట్, బొంబాయి అనే చిరునామాకు కాని వ్రాసి ఉచితంగా తెలుసుకోవచ్చును.

వేలం షరతులు: నూటికి 25 వంతులు తక్షణం నగదు చెల్లించాలి. మిగిలిన మొత్తం 7-7-49 లోగా చెల్లించాలి. సరుకు అంతటినీ 26-7-49 తేదీలోగా తీసుకుపోవాలి.

మెసర్సు గురుదత్ సింగ్ బ్యాంట్ సింగ్,
గవర్నమెంట్ ఆక్షనర్స్,
251/1, నానాపేట, పూనా.

కనపడలేదు

తిననాటి చెంగారెడ్డి - వయస్సు 80. పొడవు 5 1/2". చామనఛాయగలవాడు - ఈ మనుష్యుని తెలియపరచినవారికి రు. 25/- బహుమతి యివ్వబడును.

అడ్రసు: టి. ముత్యాలరెడ్డి,
పటాల వ్యాపారం,
బజారువీధి, తిరుపతి.

ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా మండపేట కాపురస్తులు శ్రీ ఇంద్రగంటి భీమశంకరం భార్య రత్నావతి యిందుమూలంగా తెలియజేయడ మేమనగా— నా భర్త దున్నలహోలలోను, చెడునడతలలోను వుంటూ, కుటుంబాస్తులను అన్యాక్రాంతంచేయు వుద్దేశంతో వున్నందున, సదరు అన్యాక్రాంతములు న్యాయమైనవిగా చెల్లబడవు. నాకు, నా భర్తకు యిద్దరుమైనర్లు ఆడ సంతానమున్ను, నేను గర్భవతిగా 5 వ మాసంతో వున్నాను. సదరు ఆడపిల్లలకు శుభకార్యములు, ముందు పుట్టబోయ్యే సంతానమునకు నాకువున్న యావత్తు హక్కులు భంగంచేయు వుద్దేశంతో, మండపేట కాపురస్తులు నందూరి గంగిరాజుగారి కుమారుడు పుల్లయ్యగారికి క్రయ అగ్రిమెంటు వ్రాయబడినట్లు తెలియవచ్చినది. అట్టి అగ్రిమెంట్లు చెల్లనేరవని, ముందు యేవిధమైన వ్రాతకోతలు వ్రాయించుకొన్నను అవి చెల్లబడవని, అట్లు జగ్గియ్యోనే యెడల, లా ప్రకారం చర్య తీసుకోబడునని యిందుమూలంగా తెలియపర్చడమైనది.

రాజమండ్రి.
17-6-1949. ఇంద్రగంటి రత్నావతి.

ప్రకటన

కృష్ణాజిల్లా కంచికచెర్ల గ్రామములోని బోర్డు మిడిల్ స్కూలును హైస్కూలుగా మార్చి, 4 వ ఫారము పెట్టుటకు అనుమతి యివ్వబడినది.

ఈ స్కూలు 20 వ తేదీన తెరువబడినది. 4 వ ఫారంలో చేరవలయు విద్యార్థులు యిప్పటినుంచి చేర్చుకొనబడుదురు. ప్రయివేటుగ చదివి యీ స్కూలులో 1. 2. 3 ఫారములకు చేరదలచువారు ప్రవేశ పరీక్ష యీనెల 27, 28, 29 తేదీలలో జరుగును (ప్రవేశ పరీక్ష రుసుము రు. 1-0-0. ఇట్లు,

కంచికచర్ల, దమ్మాలపాటి జానకిరామయ్య,
9-6-1949. మెంబరు, హైస్కూలు కమిటీ,
కంచికచర్ల.

"కమ్యూనల్ జి. ఓ. ను రద్దు చెయ్యాలి"

రాజమండ్రి విశ్వబ్రాహ్మణ సంఘం తీర్మానం

రాజమండ్రి జూన్ 20—

కమ్యూనల్ జి. ఓ. ను రద్దుచేయుటకుగాను శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రవేశపెట్టిన తీర్మానం అసెంబ్లీలో ఆమోదింప బడిజేమెనుక బడిన జాతులకేగాక బ్రాహ్మణేతర జాతులందరికి అందరికి ప్రభుత్వోద్యోగాలలోను, విద్యాలయాలలోను అన్యాయం జరుగగలదు కనుక ప్రస్తుతం సదరు తీర్మానము నిలిపివెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ రాజమండ్రి విశ్వబ్రాహ్మణ సంఘంవారు నిన్న యిచ్చట శ్రీ చాప్ల సూర్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమై తీర్మానించారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారంగల ఆంధ్రదినపత్రిక
1949 జూన్ 22, బుధవారం

శుభసూచన

తెగవు తెగడం ఉత్తమం; సడలడం మధ్యమం; ముదరడం అధమం.

జర్మనీకి సంబంధించినంతవరకు బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా, అమెరికాల విదేశాంగ మంత్రులు పారిస్ లో సాధించగలిగింది ఈ మధ్యమ ఫలితాన్ని మాత్రమే.

అయినప్పటికీ ఇది సంతోషించదగు విషయమే. ఇటీవల కొంత కాలంపాటు జర్మనీ సమస్య పొగలు క్రక్కుతున్న అగ్నిపర్వతంవలె పరిణమించింది. ఏ క్షణమైనా ఆ అగ్నిపర్వతం బ్రద్దలు కావచ్చునేమోనని ఆందోళన చెందవలసివచ్చింది. తిరిగి యుద్ధాగ్నిజ్వాలలు ప్రపంచాన్ని గ్రసించగల వేమోనని భయపడవలసివచ్చింది. ఈ భయాందోళనల కారణాలు సంపూర్తిగానేమి, శాశ్వతంగానేమి ఈనాటికైనా తొలగి వుండకపోవచ్చు. కాని, తక్షణ ప్రమాదం తొలగడం మాత్రమైనా సామాన్య విషయమా?

ఏ విషయమై ఎంతగా తీవ్ర విభేదాలున్నా, మరొక యుద్ధ ప్రజ్వలనకు ప్రపంచ ప్రజలు విముఖులని అగ్రరాజ్య చతుష్టయ ప్రభుత్వ నిర్వాహకులకు తెలుసు. తిరిగి యుద్ధమే సంభవిస్తే, మానవజాతి స్వరూపనాశనమై పోగల ప్రమాదం కలదన్న సంగతికూడా వారికి తెలుసు. అందువల్లనే జర్మనీ సమస్యపైన పదేపదే రాయబారాలు విఫలమైనా, తిరిగి తిరిగి సమావేశాలు జరిగాయి. అందువల్లనే వ్యవహారం ముడిపడకపోయినా, దాన్ని బెడిసిపోనివ్వరాదన్న నిర్ణయం జరిగింది.

జర్మనీని ఏకప్రభుత్వం కింద ఏక రాజ్యంగా నిలపడం విషయమై ఒడంబడిక కుదరలేదు. పరిశ్రమలు, వాణిజ్యం, కరెన్సీ మొదలైన విషయాలలో దాని ఏకత్వాన్ని సాధించడం విషయమైకూడా ఒడంబడిక కుదరలేదు. రెండు ప్రభుత్వాలతో, రెండు కరెన్సీలతో జర్మనీ ప్రాక్పశ్చిమ భాగాలుగా విభాజితమైపోయింది.

ఈ పరిస్థితిలో ఇప్పటి ఏర్పాటులను—అవి మంచివైనా, చెడ్డవైనా— ఇప్పటి విధంగానే కొనసాగనిస్తూ, వీలైనంత సహకారం నెరపడగునని పారిస్ సమావేశంలో నిర్ణయించబడింది.

ప్రస్తుతానికి ఇది హర్షించదగు నిర్ణయం. ఇంతే కాక, భవిష్యత్తుకు ఇది శుభసూచకం కూడా.

ఇటు బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలకు, అటు సోవియెట్ రష్యాకు ఆర్థిక, సాంఘిక, రాజకీయాది సమస్త విషయాలపట్లగల విభిన్న దృక్పథాలే వాటి మధ్య ఒక్క జర్మనీని గురించి మాత్రమేకాక, దాదాపు ప్రతి సమస్యను గురించి వివాదా లుత్పన్నం కావడానికి మూలం. ఈ వివాదాలు అనివార్యమైనా, వీటిని విషమించనివ్వక, ఎవరిదారిని వారు వీలైనంత సరసంగా నడవాలన్నదే పారిస్ లో జరిగిన తీర్మానం. ఇట్టి తీర్మానమే అన్ని వివాదగ్రస్త సమస్యలకు వర్తింప జేయ బడిననాడు మరొక ప్రపంచ యుద్ధ ప్రమాదం దాదాపు పూర్తిగా తొలగిపోదా?

దారులు వేరైనా, ఎవరిదారిని వారు వీలైనంత సౌమనస్యంతో పోవడమే తటస్థించినప్పుడు, అపరిష్కృతంగా నిలిచిన సమస్యలు పరిష్కృతం కావడం సంభవమే. ఆస్ట్రియా విషయంలో ఇది అప్పుడే నిజమైంది కూడా.

ఆస్ట్రియాలో జరగదగు శాంతి సంధికి ప్రధాన ప్రాతిపదికలను పారిస్ సమావేశం నిర్ణయించింది. ఈ ప్రాతిపదికల ప్రకారం 1949 సెప్టెంబర్ 1 వ తేదీలోగా ఒక సంధి పాఠాన్ని సిద్ధపరచాలన్న తీర్మానాన్ని సయితం అది చేసింది.

ఇంతేకాదు. జపాన్ తో జరగదగు శాంతి సంధి విషయమై అగ్ర రాజ్యాలు తమ రాయబారులద్వారా ప్రయత్నం కొనసాగించాలన్న నిర్ణయం సయితం పారిస్ లో జరిగింది.

ఇవన్నీ భవిష్యత్తును గురించి ఆశాభావానికి మరింత ప్రోదిచేయడం లేదా?

లూజాన్ చర్చలు

అరబ్, యూదు ప్రతినిధివర్గాలకు మధ్యవర్తుల వినతి

లూజాన్, జూన్ 20—

పాలస్తీనా సమస్యపై ఇజ్రాయల్ అరబ్ రాజ్యాలమధ్య సాగిస్తున్న చర్చలను నిలిపివేయ నిర్ణయించడానికి పూర్వం ఉభయ ప్రతినిధి వర్గాలకు తుదిసారిగా పరిష్కారయత్నం చెయ్యవలి విజ్ఞాపన చెయ్యడానికి త్రైరాజ్య మధ్యవర్తి సంఘంవారు సంకల్పించుకొన్నారని తెలియవస్తున్నది.

మధ్యవర్తి సంఘసభ్యులు ముగ్గురు నేడు రహస్యంగా సమావేశమై రేపు ఇజ్రాయల్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ వాల్టర్ ఐటాన్ ను కలుసుకొనడానికి, మధ్యవర్తి సంఘాధ్యక్షుడు, టర్కీ ప్రతినిధి అయిన జహిద్ యాల్సిన్ నాలుగు అరబ్ రాజ్య ప్రతినిధి వర్గాలతోటి సంభాషణలు జరపడానికి నిశ్చయించుకొన్నారని తెలుస్తున్నది.

ఉభయపక్షాల ప్రతినిధులను పరస్పర సమ్మతం కాగల ప్రతిపాదనలను చెయ్యవలసినదిగా మధ్యవర్తులు కోరుతారట. ఈ ప్రయత్నం నెరవేరని పక్షంలో ప్రస్తుతానికి లూజాన్ చర్చలను నిలిపివేసి సంభాషణలను పునఃప్రారంభించడానికి ఎప్పుడు అవకాశం కలిగితే అప్పుడు ఆ అవకాశాన్ని వినియోగించుకొనడానికి వీలుగా ఉభయ ప్రతినిధి వర్గాలతోను కూడా అప్పుడప్పుడు సంప్రతింపులు సాగిస్తూ వుంటాం.

నేటి సాయకాలం ముగ్గురు మధ్యవర్తులు అరబ్ ప్రతినిధులను కలుసుకొని జెరూసలేం భావిని గురించి చర్చిస్తారు. జెరూసలేం విషయంలో ఏకగ్రీవ నిర్ణయానికి రాగలరని అనుకొంటున్నారు.

అరబ్ శరణార్థుల సమస్య, జెరూసలేం భావి— ఈ రెండింటి పరిష్కారానికే తీవ్రమైన కృషి చెయ్యవలసినదిగా మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మధ్యవర్తి సంఘానికి ఆదేశించింది.

9,40,000 మందికి పైగావున్న ఈ శరణార్థుల విషయంగాని, ఇజ్రాయల్ భావి సరిహద్దుల విషయంగాని ఇంతవరకు ఏమీ తేలలేదు.

ఇప్పుడు లూజాన్ చర్చలు నిలిచిపోయే పక్షంలో తమ నివేదికను తయారుచేసి జనరల్ అసెంబ్లీకి అందజేయడంకోసం మధ్యవర్తులు ముగ్గురు బహుశా ఆగస్టులో పునస్సమావేశం కాగలరని తెలుస్తున్నది.

అరబ్ రాజ్యాలకు ఇజ్రాయల్ హెచ్చరిక

న్యూయార్క్, జూన్ 20—

తన రక్షణకోసం యుద్ధానికి దిగక తీరని పరిస్థితిని అరబ్ రాజ్యాలు కల్పిస్తే, ఈ సారి ఇజ్రాయిల్ బలాలు గెలుసుకొనే ప్రాంతాలలో తమ అడుగులో తప్పకా పెట్టుకొని తీరగలవని ఇజ్రాయిల్ పార్లమెంటు స్పీకర్ డిప్యూటీ అసిస్టెంట్ నేడు హెచ్చరించారు.

హైదరాబాద్ అటవీ సంపద

సర్వతోముఖాభివృద్ధికి మిలిటరీ ప్రభుత్వం ప్రణాళిక

(మన విలేఖరి)

హైదరాబాద్, జూన్ 19—

హైదరాబాద్ సంస్థానంలో పెద్ద ఎత్తున అడవులను పెంచడానికి ప్రభుత్వం కొన్ని ప్రణాళికలను ఆలోచిస్తున్నది. తుంగభద్ర, గోదావరి నిజాంసాగర్ పథకాలవల్ల విశాలమైనప్రాంతం సాగుక్రిందికి రావడం మాత్రమేకాక, ప్రజలకు వంటచెరకు, కలప, పశువులమేతకు వచ్చిక బయలు మున్నగు వాటిని అభివృద్ధిపరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

ఇటీవల మైసూరులో జరిగిన ఆసియా, పసిఫిక్ అటవీరక్షణ మహాసభ చేసిన నిర్ణయాల ప్రకారం భూమిని తడి ఆరకుండా చేయడానికి, వరదలను నివారించడానికి, ఎడారులను వంటచెరకు సరఫరాకోసమూ ముఖ్యంగా అడవుల అభివృద్ధి ప్రణాళికలు ఏర్పాటుచేయబడుతున్నవి.

నూతన ప్రణాళికప్రకారం సంస్థానంలో 22,000 గ్రామాలను, వానిసరిహద్దులలో కనీసం ఏది, ఏదిహేనువంతుల ప్రాంతంలో చెట్లుచేమలను అడవివున్న విధంగా నాటడం జరుగుతుంది.

ఈ ప్రస్తుతపు అడవుల విస్తీర్ణం అత్యధిక

(మిగతా 6 వ కాలంలో)

ప్రభుత్వోద్యోగుల కష్టనిష్ఠురాలు

శాసనసభ్యులద్వారా విన్నవించుకోరాదన్న సర్క్యులర్ పై అసెంబ్లీలో ప్రశ్నల పరంపర

మద్రాసు, జూన్ 21—

ప్రభుత్వోద్యోగులు శాసనసభ్యులద్వారా ప్రమోషన్లకోసం ప్రయత్నించరాదని హెచ్చరిస్తూ మద్రాసు ప్రభుత్వం తన క్రింది ఉద్యోగులందరికి ఇటీవల ఒక లాఖీను పంపింది. మద్రాసు అసెంబ్లీ నేటి సమావేశంలో, ప్రశ్నోత్తరాల సమయంలో ఈ సర్క్యులర్ ను గురించి రసవంతమైన చర్చ జరిగింది.

ప్రధాని నుద్దేశించి మిస్టర్ రజాఖాన్ అసలు ఈ ప్రశ్న అడిగాడు." ప్రభుత్వోద్యోగులు తమ ప్రమోషన్లకోసంగాని, తమ ఇబ్బందుల నివారణకోసంగాని అసెంబ్లీ సభ్యులద్వారాకాని, కౌన్సిలు సభ్యుల ద్వారాకాని ప్రయత్నించినట్లైతే వారి ప్రమోషన్లు, తాత్కాలికంగాకాని, శాశ్వతంగా కాని నిలిపివేయబడగలవని ప్రభుత్వాధికారులను క్రింది ఉద్యోగులను హెచ్చరిస్తూ ప్రభుత్వం ఇటీవల ఒకసర్క్యులర్ జారీచేసిందేమో ప్రధాని దయచేసి వివరించగలరా."

ఈ ప్రశ్నకు ప్రధాని తరఫున సభా నాయకులు శ్రీ గోపాలరెడ్డిగారు "అవును" అని జవాబు చెప్పారు.

"అయితే ఇలాంటి సర్క్యులర్ ను జారీచేయవలసిన అవసరం ఇప్పుడేమి వచ్చింది?"

శ్రీ గోపాలరెడ్డిగారు: "ఇది కొత్త సంగతేమీ కాదు. ప్రభుత్వోద్యోగుల ప్రవర్తననియమావళిలో 26 వ సూత్రానికి వివరణతప్ప మరేమీ కాదు.

ఇందుపై అనేకమంది సభ్యులు అనుబంధ ప్రశ్నలు అడిగారు.

వాటికి జవాబు చెబుతూ శ్రీ గోపాల రెడ్డిగారు ఇలా అన్నారు:" అసెంబ్లీలో అడుగబడిన ఒక ప్రశ్నకు ఒక ప్రత్యేకోద్యోగి బాధ్యుడని భావింపబడినప్పుడు, దానికి ఆయనే బాధ్యుడుగా పరిగణింపబడుతాడు, లేకపోతే ఆ ఉద్యోగి తన కేమీ తెలియదనే సంగతిని ఋజువు చేసుకోవాలి."

ఇంతలో మిస్టర్ అబ్దుల్ హమీద్ ఖాన్ లేచి, తాను చెప్పబోయే సంగతిని గురించి ఆలోచించి, ఇప్పుడు కాకపోతే తరవాత అయినాసరే ఒక రూలింగ్ ఇవ్వవలసిందని స్పీకరును అర్థించాడు.

మిస్టర్ హమీద్ ఖాన్ "ఇంతకీ ఇలాంటి సర్క్యులర్ వల్ల ఉభయ శాసనసభలలో సభ్యుల హక్కులకు భంగం వాటిల్లుతున్నదా? లేదా? ఈ సర్క్యులర్ ను నేను అర్థం చేసుకున్నంతవరకు, ఇది ఆఫీసర్ల ప్రవర్తనను అనుశాసించడమే కాకుండా శాసనసభల సభ్యుల ప్రవర్తనకు కూడా కొన్ని నియమాలను నిబంధనలను సూచిస్తున్నది. ఇక్కడ మేము అందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్నాము. దీనికి మినహాయింపు ఏమీ లేదు. ప్రభుత్వోద్యోగులకు సైతం మనం ప్రతినిధులమే. అన్నివర్గాల ప్రజల ఇబ్బందులను తీర్చడానికి పాటుపడడం మన విద్యుక్త ధర్మం. ఇటీవల జారీచేయబడిన ఈ సర్క్యులర్ వల్ల తమ కష్టసుఖాలను మన ద్వారా ప్రభుత్వానికి తెలియపరచుకునే హక్కు ప్రభుత్వోద్యోగులకు లేకుండా పోయింది. అంటే ప్రభుత్వోద్యోగుల కష్టసుఖాలను విన్నవించడానికి శాసనసభాసభ్యులు అనర్హులని పేర్కొనబడ్డట్టు కాదా?"

స్పీకర్: "తన ఉద్యోగుల ప్రవర్తనాదికములు విషయమిస్తూ ఉత్తరువులు జారీ చేయడానికి ప్రభుత్వానికి అధికారంకలదు. శ్రీ గోపాలరెడ్డిగారు: "ప్రభుత్వోద్యోగుల ఉద్యోగ నియమాలు, విధులు, ప్రవర్తన వీటన్నింటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి శాసనసభ్యులు, ప్రజాహిత చింతగల రాజకీయవేత్తలు పూనుకోవచ్చు.

కాని, ఆయా వ్యక్తులు ప్రత్యేకంగా తమ ఇబ్బందులను తొలగించుకోవడానికి శాసనసభ్యుల ద్వారా ప్రయత్నించడం తగదు. 26 వ రూలులో ఈ సంగతి స్పష్టంగా పేర్కొనబడివున్నది.

చిరకాలంనుంచి అమలులో వున్న ఈ రూలును వివరించడం తప్ప ఆ సర్క్యులర్ లో అదనంగా పేర్కొన్న దేమీ లేదు.

ఇంతలో మిస్టర్ హమీద్ ఖాన్ స్పీకరుకు తిరిగి విజ్ఞప్తి చేశారు.

స్పీకర్: ప్రతిదేశంలోను, ఆఖరుకు ఇంగ్లండులోసైతం ప్రభుత్వోద్యోగులు తమ ఇబ్బందులను శాసనసభ్యులకు విన్నవించుకోకూడదు. వాటిని పరిహరించుకోడానికి సక్రమ విధానాలు ఎన్నో వున్నాయి"

మహమ్మద్ ఇస్మాయిల్: "ఈ సభాసభ్యులను ఎన్నుకోవడలో ప్రభుత్వోద్యోగులకుకూడా ప్రమేయం కలదుకదా?"

స్పీకర్: "సభ్యులు, కావాలంటే, సాధారణంగా అందరి ఇబ్బందులను గురించి చర్చించవచ్చు."

మహమ్మద్ ఇస్మాయిల్: ఈ 26 వ సూత్రం ఎంతవరకు సరియైందా? అని నా అనుమానం. విధానికి శాసన సభ్యుల హక్కులకు ఇందువల్ల భంగం ఏర్పడుతున్నది."

ఇంతలో శ్రీ యస్. వరదాచారి మిస్టర్ అబ్దుల్ హమీద్ ఖాన్, ఏదో మాట్లాడ్డానికి ఏకకాలంలో నిలబడ్డారు.

స్పీకర్: సభ్యులు అసలు ప్రధాన సమస్యకు సంబంధించి మాత్రమే అనుబంధ ప్రశ్నలు అడగాలి. సభ్యులందరూ కోరేటట్టయితే ఏదో ఒక రోజున దీనిపై ఒక గంటసేపు చర్చకు అనుమతించడానికి నాకు అభ్యంతరంలేదు"

శ్రీ యస్. యస్. వరదాచారి: "ఎవరైనా ప్రభుత్వోద్యోగి ఉద్యోగం నుంచి తొలగింపబడ్డాడనుకోండి. అతనికి అన్యాయం జరిగిందని ఎవరైనా శాసనసభ్యులకు నమ్మకం కలిగితే, ఒక కేసు తయారుచేసి, తగు కారణాలు సేకరించి, న్యాయవ్యవస్థ యావత్ విషయాన్ని పునరాలోచించవలసిందని ప్రభుత్వాన్ని కోరవచ్చునా?"

మంత్రి: "ఒకసారి పదవినుంచి తొలగింపబడ్డాడంటే ఆ వ్యక్తి 26 వ సూత్రం ప్రకారం ఇక ఎంతమాత్రం ప్రభుత్వోద్యోగిగా పరిగణింపబడాలు. అప్పుడుతన సంగతిని యమ్.ఎల్.ఏల ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకోవచ్చును."

తమకు సంబంధించిన మంత్రికి ప్రభుత్వోద్యోగులు, ఇతర మంత్రులద్వారా విజ్ఞప్తి చేసుకోవచ్చునాఅని ప్రశ్నించగా దానికి జవాబు రాలేదు.

మంత్రి: ఏమైనా వ్యక్తుల ఇబ్బందులను గురించి అసెంబ్లీలో ప్రశ్నలు వేయడం అంత వాంఛనీయం కాదు.

యం. కన్నియప్పన్ "కార్మిక ప్రతినిధులైన శాసన సభ్యులు ఉద్యోగుల కష్టసుఖాలను తెలుపవచ్చునా?"

మంత్రి: "శాసన సభ్యుల హోదాలో లేదా ఏమీ లేదు. కార్మికులకు ప్రతినిధి అయినా, జమీందారుల ప్రతినిధి అయినా వారి హోదా ఒకటే."

శ్రీ యం. పట్టాభిరామయ్యగారు అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ మంత్రి ఇలా అన్నాడు: "ప్రభుత్వోద్యోగులలో క్రమశిక్షణ నెలకొల్పడమే ఈ సూత్ర ప్రధానోద్దేశ్యం. ఏదో ఒక సమయంలో అమాను ఇలిపెట్టి ప్రభుత్వం మీదకాని ప్రభుత్వ శాఖల అధిపతుల పైకాని రాజకీయంగా ఒత్తిడి తీసుకు రాకూడదు"

యం. ఎ. సలాం: "ప్రభుత్వోద్యోగులలో వ్యక్తులతరఫున ప్రభుత్వానికి విజ్ఞాపన చేయరాదని శాసన సభ్యులకు విజ్ఞప్తి చెయ్యడం మంచిది కాదా?

ఆర్థికమంత్రి: "యం. యల్. ఏల ప్రవర్తనను మనం అదుపుచెయ్యలేము. వారి సంగతేదో వారు చూచుకోగలరు. ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన సంగతే మనం ప్రధానంగా పట్టించుకోవలసి వున్నది.

మిస్టర్ హమీద్ ఖాన్: "రాజకీయమైన ఒత్తిడి అంటే ఏమిటి?

మంత్రి: "అంటే కాంగ్రెసు, హిందూమహాసభ, ముస్లింలీగు వగైరా కమిటీల నాయకుల నగ్గరనుంచి ఒత్తిడి అన్నమాట. ఏ రాజకీయపక్షమైనా ప్రభుత్వోద్యోగులను బదిలీచెయ్యడంపట్ల అనుమతి తీర్మానాలను ఆమోదిస్తే అది "రాజకీయంగా ఒత్తిడి అవుతుంది.

మిస్టర్ అబ్దుల్ హమీద్ ఖాన్: "అయితే అలాంటివారి ప్రభావం ఫలితంగా తననిర్ణయాలను మార్చుకునేటంత బలహీనుడా మంత్రి?"

ఆర్థికమంత్రి: "మిస్టర్ హమీద్ ఖాన్ వంటి మంచిమిత్రులు అడను కనిపెట్టి ఏదైనా సిఫారసు చేస్తే మొగమాటపడకుండా వుండడం చాలా కష్టం (నవ్వు)

శ్రీ విశ్వనాథంగారు: "అయితే ప్రభుత్వోద్యోగులకు వ్యతిరేకంగా శాసనసభ సభ్యులు ఫిర్యాదు చేయవచ్చునా?"

మంత్రి: "తప్పకుండా ప్రభుత్వోద్యోగుల చలచిత్తాలను గురించి తప్పక ఫిర్యాదు చేయవచ్చు."

శ్రీ విశ్వనాథం: "వ్యక్తులమీద ఫిర్యాదు చేయడానికి మాకు హక్కున్నప్పుడు, వారి తరఫున [illegible] ఎందుకు హక్కులేదు?"

జవాబులేదు.

శ్రీ జి. రాజన్నార్: "ఈ నియమం కార్మిక నియోజకవర్గమునుంచి వచ్చిన సభ్యులకు వర్తించకుండా ప్రభుత్వం మినహాయించగలదా?"

మంత్రి: "కార్మికులకోసం వాదించడానికి వారి పరిస్థితిని చక్కబెట్టడానికి ప్రతిసభ్యునికీ హక్కువుంది."

మిస్టర్ రజాఖాన్: "మంత్రులతో ప్రత్యక్ష సంబంధం వుండే ఉన్నతోద్యోగులు తమ విషయాలను విన్నవించుకోడానికికూడా ఇదివర్తిస్తుందా?"

డిపార్టుమెంటల్ అధిపతులందరికీ మంత్రులతో ప్రత్యక్ష సంబంధం వుంటుంది."

శ్రీ టి. విశ్వనాథం:—"యం. యల్. ఏలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయరాదని నిషేధించినప్పుడు, శాసనసభ్యుల అన్న, బావలేక మరే దగ్గరచుట్టమైన శాసనసభ్యులకు విజ్ఞప్తి చేసుకోకుండా ప్రభుత్వం నిషేధిస్తుందా?"

మంత్రి:—"ఏవిధంగానైనా రాజకీయంగా ఒత్తిడి తీసుకురావడం అంత వాంఛనీయంకాదు."

మరొక ప్రశ్నకు జవాబు చెబుతూ ఎం. ఎల్. ఏ. లు ఒక వర్గం తరఫున వాదించడంలో తప్పులేదని ఆర్థిక మంత్రి వివరించారు.

మిస్టర్ హెచ్. యస్. హుస్సేన్ అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ ప్రభుత్వోద్యోగులు తమకు జరిగిన అన్యాయాలను డిపార్టుమెంటల్ అధిపతులద్వారా మంత్రులకు తెలియపరచుకోవచ్చునని, మంత్రులతో ఇంటర్వ్యూలు సైతం డిపార్టుమెంటల్ గా ఏర్పాటు చేసుకోవచ్చునని అన్నారు.

(3 వ కాలం తరువాయి)

పోతుంది. గోదావరి ప్రాజెక్టుకింద రెండులక్షల ఎకరాలు, తుంగభద్ర ప్రాజెక్టు క్రింద 1,50,000 ఎకరాలు నిజాం సాగర్, పెన్ గంగా ప్రాజెక్టుల క్రింద చెరి 20 వేల ఎకరాలు, బీదర్, రాయిచూర్, ఉస్మానాబాద్, బీడ్ జిల్లాలలో లక్ష ఎకరాలు, హైదరాబాద్ నగరంచుట్టూ 80 వేల ఎకరాలు అడవి వుంటుంది.

ప్రస్తుతం సంస్థానంలో అన్ని ప్రాంతాలలోను సమంగా అడవులు లేవు. మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాలు వట్టి ఎడారుల్లాగా కనిపిస్తవి. వీనిలోని తూర్పుభాగాల మట్టి కొట్టుకుపోతున్న సూచనలు కనిపిస్తున్నవి సంస్థానంలో ప్రస్తుతం 4,567 చదరపుమైళ్ళ రిజర్వు అడవి, 4,192 చదరపుమైళ్ళ రక్షితమైన అడవి, 687 చదరపుమైళ్ళ ఏ తరగతికి చెందని అడవి.— మొత్తం 9,547 చదరపుమైళ్ళ అడవికలదు. అటవీశాఖ 1890 నుంచి అటవీ అభివృద్ధికోసం కృషిచేస్తున్నది. కాని సుదీర్ఘ సమగ్రమైన ప్రణాళిక ఇంతవరకు అనుసరించబడలేదు తెలంగాణా ప్రాంతంలో మాత్రమే ఎక్కువ అడవులున్నవి. ఈ కారణంవల్లనే కమ్యూనిస్టులు ఇక్కడ "రాజకీయపు దాగుడుమూతలు" ఆడుతుంటారు.

టూవ్యాపారులు తమ అధీనంలో వున్న చెట్లను నిర్లక్ష్యంగా,—కొంత వంటచెరకుకు, కొంత కలపకు—ఉపయోగించడంవల్ల పెద్ద పెద్ద మొదళ్ళు కల్పవృక్షాలు సంస్థానంలో కరవైపోయాయి టేకు, వేగిస, నల్లమద్ది, సీసం, ఇప్పచెట్లు సంస్థానంలో ముఖ్యంగావున్న పెద్దరకం చెట్లు.

'పంచాయితీ రాజ్యమే వాస్తవమైన ప్రజారాజ్యం'

గుంటూరుజిల్లా మహాసభలో ప్రముఖుల అభిభాషణ

తెనాలి, జూన్ 20—

గుంటూరుజిల్లా పంచాయితీ మహాసభ తెనాలిలో శ్రీ వెంకటేశ్వర టాకీసులో జూన్ 20 వ తేదీ సాయంత్రం 3 గంటలకు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి (ఎం. ఎల్. ఎ) గారి అధ్యక్షతను జరిగింది. సభకు మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. త్వరలో మద్రాసు ప్రభుత్వంచే ప్రవేశపెట్టబడనున్న పంచాయితీ బిల్లు గ్రామాభివృద్ధికి మిక్కిలి తోడ్పడగలదనీ, పంచాయితీ రాజ్యం వర్ధిల్ల చెయ్యవలసిన బాధ్యత ప్రజలదేననీ ఆయన చెప్పారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు తమ స్వాగతోపన్యాసంలో క్రిందివిధంగా తెలియజేశారు:

"పంచాయితీబిల్లు ప్రకటింపబడినది. చాలా తర్జనభర్జనలు జరుగుచున్నవి. గ్రామాలకు పంచాయితీలకు సంబంధించిన అనేకమంది సూచనలు చేయుచున్నారు.

"మనము యిచట సమావేశమై మన అనుభవములను గమనించుచూ, ప్రస్తుతపు బిల్లులో ఏమి మార్పులు కావలెనో, యిచ్చిన హక్కులుగాక యింకా యేహక్కులు మనకు గావలెనో మన మాందోళన జేయవలసియున్నది. బ్రిటిష్ గవర్నమెంటు పోయినదిగాని, ఇంగ్లీషుభాష పోలేదు. పంచాయితీ బిల్లుకూడా ఇంగ్లీషుగానే వున్నది. అందువల్ల మనలో అనేకమంది అనుభవజ్ఞులు దానిని చదువుటకు వీలులేకుండా పోతున్నది. పత్రికలలో ప్రకటించినదాని విషయములు మాత్రమే మనకు తెలిసియున్నవి. అందుచే ప్రభుత్వమువారు ప్రభుత్వము వెంటనే ఈ బిల్లు తెలుగులో అచ్చువేయించి ప్రకటించవలెను.

"గ్రామ పంచాయితీలకు విరివిగా హక్కులీచ్చుచున్నారని, గ్రామాలలో తగాదాలు ఎక్కువగా వున్నవని అందువల్ల యిన్ని హక్కులు యిచ్చినవారు నిర్వర్తించలేరని కొంతమంది ఆక్షేపణలు జెప్పుచున్నారు. మరికొందరు అధ్యక్షుని, వోటర్లు అందరు కలసి ఎన్నుకొనవలెననే నిబంధనకు ఆక్షేపణ జెప్పుచున్నారు అందులో ముఖ్యముగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుకూడా యిందుకు ఆక్షేపణ జెప్పుట శోచనీయం.

"ఈ ఎన్నిక విధానము చాలా మంచిది. వోటర్లందరి ఆదరణకు పాత్రుడైన అధ్యక్షుడున్నప్పుడే నిర్మొగమాటంగా పరిపాలన జేయగలడు.

"అసలు సంగతులు మధ్యపెట్టి, లేనిపోని అపోహలు కల్పించి, యేదోవిధముగా ఈ బిల్లును రాకుండాజేయ చాలామంది కృషి జేయుచున్నారు. మనము విరివిగా ఆందోళనజేసి, కాంగ్రెసు అసెంబ్లీపై ఒత్తిడితెచ్చి బిల్లు ఆమోదించబడేటట్టు చెయ్యాలి.

"మొత్తంమీద గ్రామ పంచాయితీ బిల్లు చాలా సంతృప్తిగా వున్నది. దానిని మనము అసెంబ్లీలో ఆమోదింపబడేటట్లు ఆందోళన జేయవలెను తమందరు నావిజ్ఞప్తి నాలించి యిచటికి వచ్చినందుకు సంతోషము అధ్యక్షులుగా అంగీకరించిన బ్రహ్మానందరెడ్డిగారికి, ప్రారంభకులుగా అంగీకరించిన శ్రీ మంత్రివర్యులు సంజీవరెడ్డిగారికి నావందనములు. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిని అధ్యక్షత వహించవలసినదిగా మీ అందరి తరఫున కోరుచున్నాను."

అధ్యక్షోపన్యాసం

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో క్రింది విధంగా చెప్పారు:

"పూర్వము గ్రామాలలో వున్న ఐకమత్య బలాన్ని, సహకారాన్ని, ఐక్యతను తిరిగి వాటికి చేకూర్చవలె. అదే గాంధీజీ రామరాజ్యంలోని రహస్యము అదే వికేంద్రీకరణ సిద్ధాంతము. ఎక్కడో ఒకచోట కూర్చునివున్న ప్రభుత్వంచేతిలో గ్రామ నిత్యజీవిత అవసరాల అధికారములు గూడా కేంద్రీకరించి మన అవసరములు నెరవేర్చుకొనుటకు నిత్యము ప్రభుత్వం దయకొరకై నిరీక్షించుట సరికాదు.

"మన అవసరాలు దీర్ఘవాయిదాలు పడడంతో ప్రభుత్వాలపట్ల అసంతృప్తి. అపనమ్మకము ప్రబలముయింది. నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది గ్రామపంచాయితీ కాంగ్రెస్ ప్రభుత్వముగాని, మరియే యితర ప్రభుత్వముగాని అధికారం యావత్తు తనచేతులలో వుంచుకుంటే కార్యనిర్వహణకు ఆటంకము. కేంద్రీకరించబడివున్న అధికారము పల్లెటూర్లకు పంచి పెట్టవలె, సహకారము, నిర్మాణ స్వభావం గ్రామములో నశించకముందే మనము త్వరపడవలెను

"ఒక్కమాటలో చెప్పాలంటే, గ్రామ నిత్యజీవిత వసరాలను నెరవేర్చుకొనుటకు సంపూర్ణాధికారము పంచాయితీలకు కలదు.

"పంచాయితీ బిల్లును గురించి పెద్దలు, అనుభవశాలులు సమగ్రంగా ఆలోచించి చర్చించి, బిల్లును సమర్థించి, తిరిగి గ్రామములకు జీవకళ తీసుకొనిరావలయునని నా ప్రార్థన. మన కర్తవ్య మెరిగి మనము ప్రవర్తిస్తే అతిశీఘ్రకాలంలో ఈమార్గాన మన దేశము ఔన్నత్యాన్ని పొందగలదు,

శ్రీ ముక్తేవి రంగాచార్యులు, శ్రీ ఆగుఱు రామిరెడ్డి, శ్రీమంతెన వెంకట్రాజు, శ్రీ పసుపులేటి కృష్ణమూర్తిగార్లు (ఎం. ఎల్. ఎ.) మరి కొందరు ప్రసంగించిన పిమ్మట సభ ముగిసింది.

యూరప్ పార్లమెంటు

లండన్, జూన్ 20—

యూరోపియన్ రాజ్యాల కౌన్సిల్ తొలిసారిగా ఆగస్టు 11 వ తేదీన స్ట్రాస్ బర్గ్ లో సమావేశం కాగలదని తెలుస్తున్నది. ఈ సమావేశం మూడు వారాలపాటు జరుగగలదనికూడా తెలుస్తున్నది.

క్రొత్తగా ఎన్నుకొనబడిన పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జూన్ నెల 24 వ తేదీన ఏలూరులో జిల్లా కాంగ్రెసు ఆఫీసులో జరుగుతుందని తెలుస్తున్నది.

చెన్నపురి

తిరువళ్ళిక్కేణిలోని (అక్బర్ సాహెబ్ స్ట్రీట్ 21 వ నెంబరు భవనం) హిందీ ప్రచారసభ విద్యాలయంలో ప్రవేశిక హిందీ తరగతులు జూలై 20 వ తేదీనుంచి ప్రారంభింపబడుతవి.

• • •

400 రూపాయల విలువచేసే గోవును అపహరించిన నేరానికి చంద్రశేఖరన్ అనే మైలాపూర్ నివాసి సోమసుందరంనాడు అరెస్టు చేయబడ్డాడు.

తిరుమల క్షేత్రం

యాత్రికులకు ఆకర్షణీయంగా చెయ్యడానికి ఇంజనీర్ల సమాలోచనలు

తిరుపతి, జూన్ 20—

తిరుమల క్షేత్రాన్ని యాత్రికులకు నవన వాకర్షణీయంగా చెయ్యడం నిమిత్తం తీసుకోదగు చర్యలను గురించి చర్చించడం నిమిత్తం నిన్న యిక్కడ ఇంజనీర్లు మద్రాస్ ప్రభుత్వ అడిషనల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం. ఎస్. తిరుమల అయ్యంగారి అధ్యక్షతను సమావేశమైనారు.

తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ అధ్యక్షుడు శ్రీ కె వెంకటస్వామి నాయుడుగారు సదస్యులకు స్వాగతం చెప్పారు. దక్షిణ భారతంలోని దేవాలయాల వైభవాన్ని గురించి ఆయన చెబుతూ వ్యయ ప్రయాసలకు ఓర్చి ఇట్టి ప్రాచీన నిర్మాణాలను ఎప్పటి కప్పుడు మరమ్మత్తు చేయిస్తూ భద్రపరచడం మన ధర్మమన్నారు. తిరుమల క్షేత్రం అభివృద్ధి చేయవలసిన పనులలో అత్యంత ముఖ్యమైనది, ప్రప్రథమంగా జరగవలసినదీ నీటి వసతి ఏర్పాటు అని చెప్పారు. ఘాట్ రోడ్డును సాధ్యమైనంత చక్కగా నిర్మించి యాత్రికులకు, దేవస్థానం వారికి అనవసరమైనఖర్చు, శ్రమ లేకుండా చెయ్యడం కూడా చాలా అవసరమని ఆయన తెలియజేశారు.

సమావేశాన్ని మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంగారు ప్రారంభించారు. ఇట్టి సమావేశం జరగడం మన ప్రాంతంలో యిదే మొదటిసారి అనీ, ఇటువంటి సభలు జరగడం చాలా అవసరమనీ, యాత్రికులకు సర్వసౌకర్యాలు కలుగజెయ్యాలనీ ఆయన చెప్పారు. యాత్రికుల సంఖ్య పెరిగి పోతున్నందున బస్సులు యిప్పుడున్న వాటికంటె రెట్టింపు నడిపించడం అవసరమని దేవస్థానం వారిని కోరారు.

శ్రీ ఎం ఎస్. తిరుమల అయ్యంగార్ తిరుమల క్షేత్రాన్ని అభివృద్ధిపరచడం భగవత్సేవగా భావించి శక్తికొలది కృషిచెయ్యవలసిందిగా ఇంజనీర్లకు హెచ్చరికచేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానంకమిటీ సభ్యులు శ్రీ వి. భాష్యం అయ్యంగార్ వందన సమర్పణ చేస్తూ భగవత్సేవనతై నెలకొల్పబడ్డ సంస్థలకు ప్రభుత్వం తగు సహాయం చెయ్యవలసిందని కోరారు.

తూర్పు పంజాబ్ సంస్థానాల విలీనీకరణోద్యమం

ప్రమాదకరమని పాటియాలా మహారాజా హెచ్చరిక

అంబాలా, జూన్ 20—

కపుర్తలాజిల్లా బేగోవాల్ పట్టణంలో నిన్న జరిగిన అకాలీ శిఖ్ఖుల సభలో పాటియాలా యూనియన్ రాజప్రముఖ్ పాటియాలా మహారాజా ప్రసంగిస్తూ, కొందరు స్వార్థపరులు తన సంస్థానాల యూనియన్ లో కల్లోలం వ్యాపింపజేస్తున్న సంఘ విరోధులను, కమ్యూనిష్టులను నమ్మింపబోమని హెచ్చరించారు.

తూర్పు పంజాబు రాష్ట్రంలో పాటియాలా సంస్థానాల యూనియన్ ను లీనం చేయాలని జరుగుతున్న ఆందోళనను ప్రస్తావించి, ఈ సంస్థానాల ఇప్పటి సమైక్యాన్ని రక్షించుకొనడమో, విచ్ఛిన్నంచేయడమో ప్రజల చేతిలోని పని అని, తూర్పు పంజాబులోని వివిధసంస్థానాల సమైక్యం దేశానికి పంజాబుకు లాభకరమని మహారాజా అన్నాడు.

జాతీయ సిఖ్ఖునాయకుని ప్రతిఘటన

సిమ్లా, జూన్ 21—

తూర్పు పంజాబ్ రాష్ట్రంలో పాటియాలా యూనియన్ ను లీనంచేయడం జాతీయ సిఖ్ఖుల అభివృద్ధికి భంగకరమని అఖిలభారత జాతీయ సిఖ్ఖు పక్షం కార్యదర్శి సర్దార్ సంతోష్ సింగ్ విద్యార్థి నేడొక ప్రకటన చేశారు.

పాటియాలా సంస్థానాల యూనియన్ ను తూర్పు పంజాబ్ లో లీనంచేయాలనేఉద్యమాన్ని వ్యక్తిగత విద్వేషాలతో జ్ఞాని కర్తార్ సింగ్ మున్నగువారు ప్రారంభించారనీ. దీనికి విరోధించినంతమాత్రాన తాము ప్రజాస్వామిక విధానాలకు ప్రతికూలురని భావించరాదని, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్ లో కూడా క్రమంగా బాధ్యతాయుత ప్రభుత్వం నెలకొల్పబడుతుందని ఆయన అన్నాడు. ఇంతకూ తూర్పు పంజాబ్ రాష్ట్రపరిస్థితే ఇంకా కుదురుకొనవప్పుడు, సంస్థానాలను దానిలో లీనంచేయడం వివేకవంతమైన కార్యం కాదని, దీనివల్ల లాభంకంటె కల్లోలమే ఎక్కువగా కలుగగలదని ఆయన అన్నాడు.

అధికారాన్ని చేజిక్కించుకొనడంకోసం జ్ఞాని కర్తార్ సింగ్, ఆయన పక్షంవారు ప్రారంభించిన దుందుడుకుతనాన్ని ఎదుర్కొనడానికి, తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్ ప్రజలు, ముఖ్యంగా పంథిక్ సిఖ్ఖులు పూనుకోవాలని సంతోష్ సింగ్ హెచ్చరించాడు.

జోగ్జకర్తలో తిరిగి రిపబ్లికన్ ప్రభుత్వ స్థాపనకు మార్గం పూర్తిగా నిష్కంటకం

—అన్ని సమస్యలపై ఒడంబడిక కుదిరినట్టే

బటేవియా, జూన్ 20—

ఇండోనేసియన్ రిపబ్లికన్ ప్రభుత్వం తమ పూర్వపు రాజధానీనగరం జోగ్జకార్తాకు తిరిగి రాగలగడానికి పూర్వం ఇంకా పరిష్కారం కావలసి వున్న సమస్యలపై ఒడంబడిక కుదిరే సూచనలు ఇప్పుడు నిశ్చయంగా కనిపిస్తున్నవని డచ్ వారితో రాయబారాలు కొనసాగిస్తున్న రిపబ్లికన్ ప్రతినిధి వర్గం నాయకుడు మహమ్మద్ రోయెం నేటి రాత్రి ఇక్కడ ప్రకటించాడు.

ఈ పరిష్కారంపై లాంఛనంగా ఒక ప్రకటన ఈ వారంలోనే జరగగలదని తాను భావిస్తున్నానని కూడా మిస్టర్ రోయెం అన్నాడు.

పదిరోజులపాటు పర్యటనకోసం నేడు ఇక్కడకువచ్చిన నెదర్లెండ్స్ విదేశ వ్యవహారాల శాఖ మంత్రి మిస్టర్ జె. హెచ్. వాన్ మార్సెవీన్ తాను డచ్ రిపబ్లికన్ ప్రతినిధులమధ్య ఇప్పుడు జరుగుతున్న సంభాషణలలో పాల్గొనననీ, అయితే రిపబ్లికన్ ప్రభుత్వం జోగ్జకార్తాకు తిరిగి వెళ్ళడానికి పూర్వం యుద్ధ విరమణ విషయమై ఒడంబడిక కుదరాలని అన్నాడు.

జోగ్జకార్తా గత డిసెంబర్ నెలనుంచీ డచ్ వారి ఆక్రమణ క్రిందవుంది.

డచ్‌వారితో సంభాషణలు సాగిస్తున్న ఇతర రిపబ్లికన్ ప్రతినిధులతో పాటు బంకాదీవికి వెళ్ళి రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో, ప్రధాని డాక్టర్ హట్టాలతో సంభాషించి వచ్చిన పిమ్మటనే మిస్టర్ రోయెం ఈ ప్రకటనచేశాడు.

"ఈ సందర్భంలో తుది ఏర్పాట్లను నిర్ణయించుకొనడానికే మేము బంకాదీవికి వెళ్ళాము." అని మిస్టర్ రోయెం అన్నాడు.

"యుద్ధవిరమణ ఉత్తరువు విషయంలో ఇంతవరకు ఏర్పడివున్న ప్రతిష్టంభన తొలగే అవకాశం ఇప్పుడు కనిపిస్తున్నది. హేగ్‌లో జరగనున్న రౌండ్ టేబిల్ సమావేశం విషయమై తన సందేహాలనన్నిటిని ప్రెసిడెంట్ సోకర్నో తీర్చుకొన్నాడు."

"యుద్ధవిరమణ ఉత్తరువు విషయంలో రిపబ్లికన్ నాయకులు సందేహించినది. తాము జోగ్జకార్తాకు వెళ్ళి, సేనానులతో సంప్రతించకుండా ఉత్తరువు వివరాలను నిర్ణయించడం సంభవంకాదనే" అని ఒక అధికార రిపబ్లికన్ వర్గంవారు అన్నారు.

ఆసియాపై బ్రిటన్, అమెరికాల కన్ను

ఈడెన్ పథకంపై కమ్యూనిస్టుల ఆరోపణ

షాంగ్‌హై, జూన్ 20—

ఆసియారాజ్యాలలో విశృంఖలంగా పొంగి పొరలుతున్న ప్రజాస్వామిక జాతీయ చైతన్యాన్ని క్రుంగదీయడానికై బ్రిటన్, అమెరికాలు ఎత్తులు వేస్తున్నాయని కమ్యూనిస్టు న్యూ చైనా న్యూస్ ఏజన్సీ తెలుపుతున్నది.

బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ ఉపనాయకుడు మిస్టర్ ఆంథోనీ ఈడెన్ ఇటీవల దూర ప్రాచ్యంలో పర్యటన సాగించినపుడు కామన్వెల్తు రాజ్యాలలోని హైకమీషనర్లకు, ఆగ్నేయ ఆసియాలోని ఉన్నతోద్యోగులకు ఒక నవ స్వతంత్ర ప్రణాళికను అందజేయడమేగాక న్యూఢిల్లిలో దూర ప్రాచ్య దేశాలలోని బ్రిటిష్ ప్రభుత్వ ప్రధానోద్యోగులతో ఒక రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేశాడనీ ఈ సమావేశానికి అమెరికన్ విదేశాంగశాఖలోని ఆసియా వ్యవహారాలశాఖాధిపతి పాల్గొనడమే, బ్రిటిష్ లేబర్ ప్రభుత్వంకూడా దీనికి సమ్మతించిందనీ కమ్యూనిస్టు న్యూచైనా న్యూస్ ఏజన్సీ పేర్కొన్నది.

భారత ప్రభుత్వం

డిస్పోజల్స్

ఏరో ఇంజనుల అమ్మకం

ఈ క్రింద వివరించబడిన ఏరో ఇంజన్లను ఆయా చోట్లనుంచి కొనుక్కొని తీసుకొని పోయే పద్ధతిలో టెండరు ఆహ్వానించబడుతున్నవి.

సీరియల్ నెం.	వివరాలు	మొత్తం	స్థలం.
1.	స్క్రాప్	36	బెంగుళూరు 7, కాన్పూరు 4, ఆవడి 25.
2.	రేంజర్ 440-7	56	జోధ్‌పూర్ 7, ఆవడి 49.
3.	మెర్లిన్ టి-24 2	16	
4.	హెర్క్యులెస్ XVI & XVII	164	
5.	చీటా	47	
6.	ప్రాట్ అండ్ విట్నీ	161	
7.	బ్రిస్టల్ హెర్క్యులెస్	70	ఆవడి
8.	మెర్క్యురీ	1	
9.	రైట్ సైక్లోన్	102	
10.	మెరిన్ రోల్స్ రాయిస్	31	

ఈ ఇంజన్ల విషయంలో ఎక్స్‌పోర్టు పెర్మిట్లకు పూచీ యివ్వలేము. కాని, అవి ఇచ్చే అధికారం కలవారికి సిఫారసు చెయ్యబడుతుంది.

న్యూఢిల్లీ, కలకత్తా, కాన్పూర్, బొంబాయి, మదరాసులోని డిస్పోజల్స్ కార్యాలయానికి కోర్కెంగాగాని, మనియార్డరుగాగాని సెట్టు 1కి 5/- రూపాయలు పంపి, దీనికి నిర్దేశించబడిన టెండర్ ఫారం పొందవచ్చు. టెండర్ ఫారాలు, ఏరో ఇంజన్ల కొలతలు, వివరాలు, టెండరుదారులు గమనించే విధులు, అమ్మకం షరతులు, తనిఖీ పర్మిట్ వుంటాయి.

టెండరు డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్స్, మినరలేరియన్ మెటల్స్ అండ్ హార్డ్‌వేర్ డైరెక్టరేట్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ పేర 24—7—49 తేదీ, సాయంకాలం 4 గంటల లోపున చేరేటట్లుగా పంపాలి.

ఇట్లు చేసినది

డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్స్, న్యూఢిల్లీ.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

30 వ చంద్రగ్రహం

చికాగో, జూన్ 20—

సూర్యకుటుంబంలో ఇంతవరకు కనిపెట్టబడిన 28 చంద్రగ్రహాలుకాక, 30వ గ్రహంకూడా కలదని చికాగో యూనివర్సిటీ ఖగోళ శాస్త్రజ్ఞుడు డాక్టర్ గెరాల్డ్ పి. కూయిపర్ కనిపెట్టాడు.

వరుణగ్రహానికి (నెప్ట్యూన్) సమీపంగా ఇది వున్నదనీ, కనిపించీ కనిపించకుండా వున్నదనీ ఆయన అంటున్నాడు. ఈ చంద్రగ్రహాన్ని గురించి ఆయన క్రింది వివరాలు తెల్పుతున్నాడు:

"మే 1 వ తేదీన ఈ చంద్రగ్రహం జాడ ఒక ఫోటోగ్రాఫిక్ ప్లేటుమీద కనిపించగా, ఇది చంద్రగ్రహం అవునో, కాదో నాకు నమ్మకంగా తెలవలేదు. టెక్సాస్‌లోని మెక్డొనాల్డ్ టెలిస్కోప్‌ద్వారా మే 29 వ తేదీన మరికొన్ని ఫోటోలు తీశాను. వీటివల్ల ఇది చంద్రగ్రహమేనని ఋజువయింది.

"నక్షత్రాలలో అన్నింటికంటె తక్కువగా కనిపిస్తున్నదానికంటె ఇది 25 000 రెట్లు తక్కువగా కనిపిస్తున్నది. దీని వ్యాసం సుమారు 200 మైళ్ళు. వరుణగ్రహానికి గల మరొక చంద్రగ్రహం "ట్రిటన్" కంటె ఇది చాలా చిన్నది. ట్రిటన్ చంద్రగ్రహం 1846లో కనిపెటబడింది. భూమిచుట్టు మన చంద్రగ్రహం ప్రదక్షిణకు నెలరోజులు పడుతూవుంటే ఈ నూతన చంద్రగ్రహం వరుణగ్రహాన్ని ప్రదక్షిణ చెయ్యడానికి సుమారు రెండు సంవత్సరాలు పట్టగలదు"

నూతన చంద్రగ్రహానికి ఇంకను నామకరణం జరగలేదు.

డాక్టర్ కూయిపర్ గత సంవత్సరం 29 వ చంద్రగ్రహాన్ని కనిపెట్టాడు. ఇది ఇంద్రగ్రహం (యురేనస్)చుట్టు తిరుగుతూవుంది. దీనికి "మిరాండా" అని పేరు పెట్టారు.

ఆదాయపు పన్ను ఎగవేత

“అపూర్వవర్ల” తోడ్పాటుతో దోపుల వేటకు విచారణ సంఘానికి విస్తృతాధికారాలు

న్యూ ఢిల్లీ, జూన్ 20—

ఆదాయపు పన్నును ఎగవేసే వారి విషయమై దరియాప్తు చెయ్యడానికి నియమించబడిన సంఘం మరింత కట్టుదిట్టాలతో వ్యవహరించడానికి వీలుగా ఇండియా ప్రభుత్వం దాని జూరిస్ డిక్షన్‌ను విస్తృతపరుస్తూ, మరికొన్ని అధికారాలను కల్పించింది.

1947 వ సంవత్సరపు ఆదాయపు పన్ను (దరియాప్తు) చట్టానికి ముఖ్యమైన ఒక సవరణ చెయ్యడంవల్ల ఆదాయపు పన్ను విచారణ సంఘానికి కొన్ని విశేషాధికారాలు సంక్రమిస్తున్నవి. ఆదాయపు పన్నును తాము ఎగవేసికాని, లేదా అలా ఎగవేసినవారి కేసులలో బాధ్యతకలిగివున్నవారు, అసలు విషయాలను తెలియజేసినట్టయితే, వారిని శిక్షించకుండా, విడిచిపుచ్చడానికి అధికార మివ్వబడుతుందన్న మాట.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 337 వ సెక్షన్ వలెనే ఈ సెక్షన్‌కూడా వుంటుందన్న మాట. శిక్షలేకుండా చేసినతర్వాత, చట్టంలోని నిబంధనల ప్రకారం వ్యవహరించకపోతే, అటువంటి తిరిగి శిక్షించడానికికూడా వీలుంటుంది అట్టి వారిని తిరిగి ప్రాసిక్యూట్ చెయ్యవచ్చన్న మాట.

ఇటి నిబంధనవల్ల, అసలు విషయాలను బయట పెట్టడానికి యిచ్చగిస్తూకూడా, శిక్షింపబడుదుమేమో అనే వెరపుతో వెనక్కుతగ్గుతున్న వారివద్దనుంచి భోగట్టా సేకరించడానికి వీలుకలుగుతుందని ఆశించబడింది.

ఇండియన్ యూనియన్‌లో లీనమైన సంస్థానాలలో నివసిస్తున్న—లేదా వ్యాపారం సాగిస్తున్న వ్యక్తులవద్దనుంచీ, లేదా బ్యాంకింగ్ కంపెనీలనుంచీ అవసరమైన భోగట్టాను సేకరించడానికి సంఘానికి అధికారమిస్తూ, ఇండియా ప్రభుత్వం ఇటీవలనే వుత్తరువు చేసింది.

ఇండియన్ యూనియన్‌లో చేరిన పెక్కు సంస్థానాలలోకూడా ఈసంఘానికి ఇట్టి అధికారమే కల్పించబడింది.

లాభాలుగా నిల్వచేసిన మొత్తం చాలా భాగం సంస్థానాలకు పంపబడిందట. ఆ మొత్తాన్ని అక్కడనే వినియోగించడానికో, లేక మరొక మార్గంలో ఇతర ప్రాంతాలకు తిరిగి తెప్పించడానికో యేర్పాట్లు జరుగుతున్న వన్నమాట కాని, ఇండియన్ పార్లమెంటుచే నియమించబడిన ఈ సంఘం, సంస్థాన ప్రభుత్వాల వద్దనుంచి అవసరమైన భోగట్టాను ఆదేశ పూర్వకంగా సేకరించడానికి వలను పడడంలేదు. సంస్థాన ప్రభుత్వాలు అందజేసే అందజేసినట్టు, లేకపోతే లేనట్టు.

సంస్థానాలలోని బ్యాంకులకు కూడా ఇదే ఏకరుగా వున్నది.

1947 ఆదాయపు పన్ను చట్టాన్ని సవరణ చేస్తూ, ఆర్డినెన్సును జారీచెయ్యడం వల్లకమిషన్‌కు దరియాప్తుచేసే అధికారాలు అధికమయ్యాయి. కేవలం ఖాతాలను గురించీ, డాక్యుమెంట్లను గురించి మాత్రమేకాక, విచారణకు సంబంధించిన ఇతర వస్తువులనుగురించికూడా దరియాప్తుచెయ్యవలసిందని ఆయా వుద్యోగులకు ఆదేశించడానికి సంఘానికి అధికారమివ్వబడింది."

యు. పి. లో ప్రాథమిక విద్యాబోధ

18 జిల్లాలలో స్కూల్స్ నెలకొల్పడానికి ఏర్పాట్లు

లక్నో, జూన్ 19—

యు. పి. లోని 40 జిల్లాలలో—ఒకటిన్నర మైళ్ళ దూరంలో వుండే ప్రతిగ్రామంలోను ప్రాథమిక పాఠశాల నెలకొల్పడానికై (రాష్ట్ర) ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళిక మొత్తం 18 జిల్లాలలో అమలు జరపడానికి పర్యవసన్నాహాలు చేయబడినవి.

మద్రాసు, జూన్ 20—

వ్యక్తుల యాజమాన్యంకిందవున్న సెకండరీ స్కూల్సువలె స్థానిక సంస్థలకిందవున్న రికగ్నైజ్‌డ్ సెకండరీస్కూల్స్ కూడా స్కూలు సామగ్రి ఖరీదుచెయ్యడానికైన వ్యయానికిగాను సబ్సిడీలు చెల్లించాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది. 1930 కిపూర్వం ఆరంభించిన తర్వాత నెలకొల్పబడిన స్కూల్స్‌కు ఈ సబ్సిడీలు [illegible] ప్రభుత్వం నిర్ణయించింది.

జపాన్‌తో శాంతి సంధి

తమ రాయబారుల ద్వారా చర్చలు కొనసాగించడానికి విదేశాంగమంత్రుల నిర్ణయం

పారిస్, జూన్ 20—

జపాన్‌తో శాంతి సంధినిగురించి సంప్రదింపులు జరపాలని సోవియెట్ విదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్‌స్కీ ఆదిలో చేసిన ప్రతిపాదనపై నేడు తమ కడపటి సమావేశంలో, అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు చర్చ జరిపారు.

కొంత సేపు చర్చ జరిగిన పిమ్మట జపాన్ శాంతి సంధి సమస్యపై ఇకముందు తమ రాయబార కార్యాలయాలద్వారా సంప్రతింపులను కొనసాగించడానికి విదేశాంగ మంత్రులు నిశ్చయించారు.

ఆస్ట్రియా, జర్మనీ సమస్యలపై ఒడంబడిక కుదిరిన పిమ్మట, జపాన్‌తో శాంతి సంధిని రూపొందించడానికి అవసరమైన చర్చలను గురించి చర్చించాలని సోవియెట్ విదేశాంగమంత్రి తిరిగి ప్రతిపాదించాడు అసలు ఈ సమస్యపై చర్చ జరగాలని విదేశాంగమంత్రుల సమావేశాలు ప్రారంభమైననాడే ముష్యూర్ విషిన్‌స్కీ ప్రతిపాదించినసంగతి పాఠకులకు విదితమే.

జపాన్‌తో శాంతి సంధిపై చర్చ జరగాలనీ, సంధి పాఠాన్ని రూపొందించడంలో చైనా కూడా పాల్గొనాలని తాను మే 23 వ తేదీనే ప్రతిపాదించిన సంగతి జ్ఞప్తికి తెస్తూ ముష్యూర్ విషిన్‌స్కీ తన ప్రతిపాదన సంగతి ఏమి చేశారని పశ్చిమ రాజ్యాల విదేశ మంత్రులను ప్రశ్నించాడు.

అంతట ఈ సమస్యకు సంబంధించిన న్యాయశాస్త్ర సూత్రాలపై కొంతసేపు చర్చ జరిగింది. ఈ విషయమై ఒక నిర్ణయం చేయడానికి విదేశాంగ మంత్రులకు అధికారం కలదని ముష్యూర్ విషిన్‌స్కీ వాదించాడు. అమెరికా విదేశాంగ మంత్రి అట్టి అధికారం తమకు లేదన్నాడు.

తుదకు, ఈ సమస్యపై తమ రాయబార కార్యాలయాల ద్వారా సంప్రతింపులను కొనసాగించడానికి నాలుగు రాజ్యాల విదేశాంగ మంత్రులు నిశ్చయించారు.

నాలుగు వారాలుగా జరుపుతున్న అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశాలు నేటి సాయంకాలంతో సుహృద్భావపూర్వకంగా పరిసమాప్తమైనాయి.

ప్రపంచ వ్యవహారాలలో కామన్‌వెల్త్ పాత్ర

ఒంటారియోలో సెప్టెంబర్‌లో ప్రతినిధుల సభ జరగగలదట

లండన్, జూన్ 20—

ప్రపంచ ఆర్థిక, రాజకీయ, వ్యూహారచనా వ్యవహారాలలో కామన్‌వెల్త్ నిర్వహించవలసిన పాత్రను గురించి చర్చించే నిమిత్తం మస్కోకా ఒంటారియోలో వచ్చే సెప్టెంబర్ 8 నుంచి 18 వ తేదీవరకు జరగగల కామన్‌వెల్త్ ప్రతినిధుల సమావేశానికి ఇండియా ప్రపంచ వ్యవహారాల సంఘ ప్రతినిధులు, పాకిస్తాన్ అంతర్జాతీయ వ్యవహారాల సంఘ ప్రతినిధులుకూడా హాజరు కాగలరని తెలుస్తున్నది. ఈ సమావేశం కామన్‌వెల్త్ దేశాల ప్రభుత్వాల ప్రమేయమేమీలేకుండా ఆయాదేశాలలో గల జాతీయ సంస్థల ప్రతినిధులు జరుపుతున్నారు.

ఈ సమావేశానికి బ్రిటిష్ అంతర్జాతీయ వ్యవహారాల సంఘం (రాయల్ ఇన్‌స్టిట్యూట్) కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలెండ్, దక్షిణాఫ్రికాలలోని అంతర్జాతీయ వ్యవహారాల సంఘాల ప్రతినిధులుకూడా పంపబడుతున్నారు.

అమెరికా సంఘంకూడా ఒక ప్రతినిధులను పంపవచ్చునని తెలుస్తున్నది.

జాపనీస్ యుద్ధఖైదీల విడుదలకు రష్యా నిర్ణయం

టోకియో, జూన్ 20—

సైబీరియాలో నిర్బంధించబడివున్న 95,000 మంది జాపనీస్ యుద్ధఖైదీలను జూన్ 25 వ తేదీనుంచి జపాన్‌కు తిరిగి పంపివేయడానికి రష్యా వాగ్దానం చేసిందని జాపనీస్ ప్రజాక్షేమశాఖ మంత్రివర్గం నేడు ప్రకటించింది.

ఈ యుద్ధ ఖైదీలను 32 జాపనీస్ నౌకలు స్వదేశానికి గొనివస్తాయి.

యుద్ధ ఖైదీల విషయంలో రష్యా జపాన్‌కు అధికార పూర్వకంగా సందేశం పంపడానికి ఇదే తొలిసారి. అయితే తమకడ ఇంకా వుండిపోయిన జాపనీస్ యుద్ధఖైదీలను త్వరలోనే పంపివేస్తామని రష్యా ఒక నెలరోజులకు పూర్వమే ప్రకటించింది.

ఒక వారం క్రితం మెక్ఆర్థర్ సేనాని రష్యాను తీవ్రంగా విమర్శిస్తూ యుద్ధ ఖైదీల సమస్యను పరిష్కరించడంలో సోవియెట్ యూనియన్ మానవ సహజమైన సత్యతను దాదా గమనించకపోవడం శోచనీయమని అన్నాడు.

ఆ తర్వాత రష్యా చేసిన ప్రకటనను పేర్కొంటూ సోవియెట్ యూనియన్‌లో ఇంకా 4,00,000 మంది యుద్ధ ఖైదీలు కలరన్న జపాన్ ప్రకటనలో అతిశయోక్తి వుండవచ్చునని కూడా మెకార్థర్ సేనాని అన్నాడు.

పోలీస్ బలనిర్మాణానికి జపాన్ ప్రయత్నం

మరతుపాకులు, స్వయంచలిత శకటాలు గల 1,50,000 మంది పోలీసులబలం నిర్మించుకొనడానికి అనుమతించవలసినదిగా మిత్రరాజ్యాలను జాపనీస్ ప్రధాని షిగెరుయోషిదా త్వరలోనే కోరవచ్చునని "యోమియురి షింబున్" పత్రిక నేడు వ్రాసింది.

సైన్యానికి అవకాశం లేనప్పుడు దేశంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుబలమైనా వుండడం అవసరమని ప్రధాని తనతో అన్నట్టు "యోమియురి షింబున్" పత్రిక టోకియో విలేఖరి అన్నాడు.

ఈ వార్త నిజంకాదని జపాన్ మంత్రివర్గం ప్రధాన కార్యదర్శి నిషిఓ అమ్మోవా నేడు అన్నాడు.

పశ్చిమ ఆఫ్రికాలో బ్రిటిష్, ఫ్రెంచి కాలనీల పరిస్థితులు

ధర్మకర్తృత్వ సంఘంవారిచే పరిశీలక సంఘం నియామకం

లేక్‌సక్సెస్, జూన్ 20—

పశ్చిమ ఆఫ్రికాలోని బ్రిటిష్, ఫ్రెంచి కామెరూన్స్‌కు, టోగోలాండ్స్‌కు వెళ్ళి మూడు నెలలు పర్యటన చేసిరాగల నాలుగు రాజ్యాల సంఘం నిర్మాణానికై నేడు మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘం ఏర్పాట్లను పూర్తిచేసింది.

ఈ సంఘంవారు పశ్చిమ ఆఫ్రికాలో క్రింది అంశాలను పరిశీలించగలరు:

ఒకటి—రాజకీయ, ఆర్థిక, సాంఘిక, విద్యావిషయక పరిస్థితులు.

రెండు—స్వపరిపాలనాధికారాన్ని పొందడానికి ఈ రాజ్యాలు చెందిన అభివృద్ధి.

మూడు—స్థానిక పరిస్థితులను గురించి మిత్రరాజ్యసమితికి పంపబడిన ఫిర్యాదులను పరిశీలించి, అక్కడ తమకు సమర్పించబడగల దరఖాస్తులను యోచించి, మిత్రరాజ్యసమితికి సిఫారసులను చెయ్యడం.

కామెరూన్స్, టోగోల్యాండ్స్ ప్రజలకు ఎంతవరకు రాజకీయాధికారాలు కలవోలేవో అప్పటికప్పుడు ఈ సంఘంవారు చేసేపరిశీలన పట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలనే ఒక రష్యన్ ప్రతిపాదనను ధర్మకర్తృత్వ సంఘంవారు త్రోసివేశారు, ఈ దేశాల ప్రజల విద్యా, వైజ్ఞానికాభివృద్ధికి బ్రిటన్, ఫ్రాన్సులు ఇతోధికంగా ధనం కేటాయించాలనే రష్యన్ ప్రతిపాదనకూడా నిరాకరించబడింది.

ఈ సంఘంలో బెల్జియం, ఇరాక్, మెక్సికో, అమెరికా ప్రతినిధులు వుండగలరు.

మతగురువుపై చెక్ ప్రభుత్వ ఆరోపణ

ప్రార్థనా సమావేశాలను దుర్వినియోగం చేస్తున్నాడట

ప్రాగ్, జూన్ 20—

ప్రాగ్ ఆర్చిబిషప్ మ్యూర్ జోసెఫ్ బెరాన్ తన ప్రార్థనా సమావేశాలను ప్రభుత్వాన్ని విమర్శించడానికి వినియోగిస్తున్నాడని ఆరోపిస్తూ నేటి రాత్రి జెకొస్లోవాకియా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ముష్యూర్ బెరాన్ నివసించే భవనంపై పోలీసు పర్యవేక్షణ ఏర్పాటు చేయబడింది.

విజయలక్ష్మి పండిట్ న్యూయార్క్ ప్రయాణం

వాషింగ్టన్, జూన్ 20—

అమెరికాలో ఇండియా రాయబారిణి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ రేపు ఇక్కడ నుంచి న్యూయార్క్‌కు బయలుదేరి వెడుతున్నది. అక్కడ బుధవారం నాడు ఆమె విదేశీయ రచయితలసంఘంలో ఇండియాలో "ప్రజాస్వామ్యం" అనే విషయంపై ఉపన్యసిస్తుంది.

శ్రీమతి విజయలక్ష్మి న్యూయార్క్‌లో ఆ మూడు రోజులు గడుపుతుంది, అక్కడ గల వార్తాపత్రికా ప్రముఖులను, మిత్రులను కలుసుకుంటుంది. రేడియోలో కూడా ఉపన్యసిస్తుంది.

అంతర్జాతీయ సైనికదళం

300 మందితో నిర్మాణం కావాలని ట్రిగ్వేలీ ప్రతిపాదన

లేక్‌సక్సెస్, జూన్ 20—

శాశ్వతంగా ఒక అంతర్జాతీయ సైనికదళాన్ని 300 మందితో స్థాపించాలని మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీ నేడొక ప్రతిపాదన చేశాడు.

వెయ్యిమందితో ఈ సైనికదళాన్ని స్థాపించాలని తను ఇదివరలో చేసిన ప్రతిపాదననే సవరించి దీనిని చేశాడు.

మూడువందలమందితో సైనికదళాన్ని నిర్మించినట్లయితే మొదటి సంవత్సరానికి 10,88,500 డాలర్ల వ్యయం కాగలదని ట్రిగ్వేలీఅంచనా వేశాడు.

రెండువేలమంది గల ఒక రిజర్వుదళాన్ని కూడా నిర్మించాలనీ, పరిశీలకులుగా, యుద్ధ విరమణ నిర్వహణ కర్తలుగా, పోలింగ్ పర్యవేక్షకులుగా ప్రపంచంలో పనిచెయ్యడానికి వీరు అవసరమనీ కూడా ట్రిగ్వేలీ ప్రతిపాదించాడు.

అదిలో ట్రిగ్వేలీ ఈ సైనికదళం నిర్మాణనిమిత్తే చేసిన ప్రతిపాదనను పరిశీలించే నిమిత్తం నియమించబడిన 14 రాజ్యాల ప్రతినిధుల సంఘంవారు శుక్రవారంనాడు ప్రథమ పర్యాయం సమావేశమై, పై ప్రతిపాదనను యోచించగలరు.

కొత్త అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్

ఆసియా రాజ్యాలను కూడా చేర్చడానికి యత్నాలు

లండన్, జూన్ 20—

కమ్యూనిస్టుల ప్రాబల్యంలో గల ప్రపంచ ట్రేడ్ యూనియన్ల ఫెడరేషన్‌కు పోటీగా ఈ వారాంతంలో అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ల మండలి సమావేశాన్ని జరపడానికై బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ అధికారులు నేడు ప్లానులను పూర్తిచేస్తున్నారు.

ఆసియా కార్మిక సమాఖ్య స్థాపనగురించి నిన్న జెనీవా నుంచి వెలువడిన వార్తలను చూచిన పరిశీలకులు, ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, మధ్యప్రాచ్యం మున్నగు దేశాలలో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా జరియమైన ఉద్యమాలను ఈ అంతర్జాతీయ మండలివారు ప్రచారం చెయ్యగలరని తలపోస్తున్నారు.

అమెరికా, బ్రిటన్, స్కాండినేవియన్ దేశాలు, బెల్జియం, లగ్జెంబర్గ్, నెదర్లెండ్స్‌లలోని ట్రేడ్ యూనియన్లు దీనిలో చేరడం తథ్యమనుకోవచ్చునంటున్నారు.

బ్రిటన్ - పాకిస్తాన్ టారిఫ్ ఒడంబడిక

ఉభయ ప్రభుత్వాల సంభాషణలు

లండన్, జూన్ 19—

ప్రస్తుతం వాణిజ్య సంభాషణలు జరుపుతున్న బ్రిటిష్ వాణిజ్య శాఖామంత్రి హెరాల్డ్ విల్సన్, పాకిస్తాన్ పారిశ్రామిక శాఖామంత్రి ఫజ్లూర్ రహమాన్‌లు ఉభయదేశాలమధ్య సుంకాల ఒడంబడిక చేసుకొనడానికి గల సాధ్యాసాధ్యాలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

సుంకాల ఒడంబడికను, వస్తువుల వినిమయాన్ని ప్రాతిపదికగా తీసుకొని 1939 లో ఇండియాతో బ్రిటన్ చేసుకొన్న ఒడంబడికను పాకిస్తాన్‌కు అన్వయించేటట్లు సవరించుకోడానికి రహమాన్ సమ్మతించాడని తెలుస్తున్నది.

ఆఫ్రికన్ ఒడంబడిక

దక్షిణాఫ్రికా ప్రత్యేక రాయబారి సూచన

లండన్, జూన్ 20—

దక్షిణాఫ్రికా ప్రత్యేక రాయబారి మిస్టర్ చార్లెస్ టీవాటర్ లిస్బన్‌నుంచి విమానంలో నేడిక్కడకు రాగానే అట్లాంటిక్ ఒడంబడికను పోలినదే ఒక ఆఫ్రికన్ ఒడంబడిక కూడా రూపొందించవలెనని సూచించాడు.

ఆఫ్రికా ఖండంలో స్థావరాలు గల యూరోపియన్ దేశాల భవితవ్యాన్ని గురించి బ్రిటిష్ కాలనీల శాఖా కార్యాలయాధికారులతో చర్చించే నిమిత్తం తాను లండన్ వచ్చానని మిస్టర్ టీవాటర్ విశదం చేశాడు కూడా.

హాంగ్‌కాంగ్‌లోని బ్యాంక్ ఆఫ్ చైనా లండన్, న్యూయార్క్, సింగపూర్, టోకియో, హాంగ్‌కాంగ్, కలకత్తాలలోను తదితర నగరాలలోను గల తమ శాఖలను [illegible] "కోమింటాంగ్" [illegible] ఉత్తరువు చేసింది.

కిన్నెర

(సచిత్ర మాస పత్రిక)

జూలై నెల సంచిక తయారవుతూ వుంది

చక్కని కథలూ, సుప్రసిద్ధ రచయితల వ్యాసాలతోను, త్రివర్ణ ముఖచిత్రంతోను వెలువడగలదు.

మీ కాపీలకు త్వరపడుడు

ఏజంట్లు తమకు కావలసిన కాపీలకు సొమ్ముతోసహా వెంటనే ఆర్డర్లు పంపాలి. ఏజన్సీలు లేనిచోట్ల ఏజంట్లు కావాలి.

కిన్నెర - 16, జోన్సు వీధి - మద్రాసు 1

LEARN HINDI

మా "The Self Hindi Teacher" సహాయంతో ఉపాధ్యాయునితో నిమిత్తం లేకుండా అతిస్వల్ప వ్యవధిలో హిందీ నేర్చుకొని, భావిభారత జాతీయభాషలో వ్యవహార పరిజ్ఞానం సంపాదించండి. పుస్తకం ఖరీదు రు. 3/- పోస్టేజి 7 అణాలు. ఇంగ్లీషులోనే ఆర్డర్లు పంపాలి.

DEEN BROTHERS, Aligarh 17

గనోక్వెల్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

నెరసిన కురులులేకుండా చేసికొనండి

రంగులను వాడకండి: ఆయుర్వేదరీత్యా శాస్త్రీయంగా తయారుచేసిన మా సువాసనా నూనెను ఉపయోగించండి. మీ నెరసిన కురులను అరవై ఏళ్ళ పర్యంతం నల్లగా నిగనిగలాడుతూ వుండేటట్టు చేసుకొనండి. మీ దృష్టి చక్కబడుతుంది. మీ తలనొప్పి తగ్గుతుంది. కొంచెంగా మాత్రమే నెరిస్తే రు. 2-8-0లు విలువచేసే సీసాను కొనండి. అంతకంటే ఎక్కువ నెరిస్తే రు. 3-8-0 సీసా కొనండి. తల చాలాభాగం నరిస్తే అయిదు రూపాయల సీసా కొనండి. మందు పనిచెయ్యకపోతే రెట్టింపు ఖరీదు వాపసు.

SHRI INDRA PHARMACY
(109) P O. Begusarai (Monghyr.)

మీ ప్రాణ విత్తమానాలను బందిపోట్లు, క్రూరమృగాల బారినుంచి రక్షించుకొండి.

ఇళ్ళలోవున్నప్పుడు, విందుల సమయంలో, లేక ప్రయాణ సమయంలో రమ్యమైన ఈ రివాల్వర్ మీకు చేదోడు వాదోడుగా వుండగలదు. 6 షాట్ల ఆటోమాటిక్ రివాల్వింగ్ డిస్క్ అమర్చు గల ఈ రివాల్వర్ అసలైన అమెరికన్ పిస్టల్‌తో అన్నివిధాలా తులతూగుతుంది. దీనితూపిక దాదాపు 15 పౌన్నులు 9" పొడవు, అతి భయంకరమైనధ్వని పుట్టిస్తుంది. కళ్ళు మిరిమిట్లు గొల్పే అగ్నికణాలను వెదజల్లుతుంది. నేడే ఒక రివాల్వర్‌కు ఆర్డర్ ఇవ్వండి. స్వల్పమూల్యంగల ఈ అంగరక్షకుని ఎల్లప్పుడూ మీతో వుంచుకోవాలి.

షాట్స్‌తో సహా ధర

క్వాలిటీ నం.	222	333	444
ఒక్కొక్కటి రు.	6/8	7/8	8/8

అదనంగా 4 డజనుల షాట్లు రు. 4/8. పిస్టల్ కేసుతో లెదర్ బెల్టు ఒకటికి రు. 5/- ల్యూబ్రికేటింగ్ ఆయిల్ ఒక సీసా రు. 1/-

WILSON TRADING CORPORATION
P. B 247, CAWNPORE (U. P.)

గుంటూరు జిల్లా కోర్టులో

గుంటూరు సబ్‌కోర్టు ఫయిల్

O. S. 37|1914 I.A. 427|49

వేజళ్ల రాఘవయ్య చౌదరి — పిటీషనరు.

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా మున్నవ గ్రామములో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవస్థానమునకు ట్రస్టీగా నియమించవలెనని పిటీషనరు పిటీషనును దాఖలు చేసుకోగా యింతరం ట్రస్టీగా పిటీషనరును నియమించుటకు, ఆక్షేపణలున్నవారు వారి ఆక్షేపణలను తెలుపుకొనుటకు 25—6—49 తేదీకి వాయిదా వేసినారు. గనుక ప్రకటన చేయడమయినది.

ఇట్లు,

(సం.) కొమ్మారెడ్డి వెంకటరెడ్డి,
అడ్వకేటు.

బాలుడు తప్పిపోయినాడు

పేరు: ఉమామహేశ్వర శాస్త్రయ్యగుప్త. వైశ్యకులం. వయస్సు 12 సం॥ములు ఎర్రని ఛాయ, కావురం, సన్నని దేహం, కోలముఖము, గిరజలు, తెల్లని చొక్కా తొడుగుకొనివున్నాడు. 22-5-49 ని స్వగ్రామం చెరుకుపల్లినుండి బయలుదేరి వెళ్లినాడు. ఈతని ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది అడ్రసుకు తెలుపప్రార్థన. అడ్రసు: గుగ్గిలం పూర్ణచంద్రరావు, గ్రామ మునసబు, చెరుకుపల్లి పోస్టు, రేపల్లె తాలూకా, గుంటూరు జిల్లా.

జర్మనీ సమైక్య సాధన కృషి వైఫల్యం

పారిస్‌లో విదేశ మంత్రుల నిర్ణయాల వివరాలు

పారిస్, జూన్ 21—

ఆస్ట్రియా శాంతిసంధి విషయంలోను జర్మనీ పరిపాలన వ్యవహారాలకు సంబంధించిన సమస్యపైన అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు నిన్నరాత్రి ఒక నిర్ణయానికి వచ్చిన సంగతి ఆంధ్రపత్రిక పాఠకులకు విదితమే.

[ఈ నిర్ణయానికి సంబంధించిన అధికార ప్రకటనను ఆంధ్రపత్రిక అందినంతవరకు నిన్ననే ప్రకటించింది. మిగతా వివరాలు నేడు ప్రకటిస్తున్నాం—ఎడిటర్]

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు గతరాత్రి చేసిన సంయుక్త ప్రకటన యిలావుంది:—

"జర్మనీలోను, బర్లిన్‌నగరంలోను కూడా నాలుగు మిత్రరాజ్యాల ఆక్రమితమండలాల మధ్య వాణిజ్య వ్యాపారసౌకర్యాలను విస్తృతం గావించడానికి కృషిజరుగుతుంది: జర్మనీలోని ప్రాక్పశ్చిమ మండలాలమధ్య రాకపోకలకు, సరుకు రవాణాకు సదుపాయాలు ఇతోధికం గావించబడి, బెర్లిన్ నగరంలో ప్రజా జీవనాన్ని సాధ్యమైనంతవరకు యథా పూర్వస్థితికి గొనితావడానికి ప్రయత్నం జరుగగలదు.

"బెర్లిన్ బ్లాకేడ్ విరమణకు సంబంధించి లోగడ న్యూయార్క్‌లో జరిగిన ఒడంబడిక పూర్తిగా పాటించ బడుతుంది.

"జర్మనీలోని నాలుగు ఆక్రమిత మండలాలలోను గల ప్రముఖ జర్మన్ ఆర్థిక సంస్థలు ఇతోధిక సమన్వయ పూర్వక సామరస్యాలు కలిగి వర్తించేలాగ శాసించబడగలవు.

ఆస్ట్రియాపై ఒడంబడిక

"ఆస్ట్రియా ఆక్రమణకు పూర్వం, అనగా 1938 జనవరి 1 వ తేదీనాటికి దానికి గల సరిహద్దులనే ఇంతటినుంచి ఆస్ట్రియాకు సరిహద్దులుగా పరిగణించడానికి, ఆస్ట్రియాతో శాంతి సంధిలో క్రోట్. స్లోవీన్ మైనారిటీ జాతుల హక్కుల రక్షణకు తగు ఏర్పాట్లను పొందుపరచడానికి నాలుగు రాజ్యాల మధ్య అంగీకారం కుదిరింది.

"ఆస్ట్రియా ఆరు సంవత్సరాలలోగా రష్యాకు మారకపు సౌలభ్యంగల కరెన్సీ రూపంలో 15 కోట్ల డాలర్లను చెల్లించాలి. ఇంతకు తక్క ఆస్ట్రియావద్దనుంచి మరేవిధమైన యుద్ధనష్ట పరిహారాలు వసూలు చేయబడవు. అయితే, తన సరిహద్దులలో గల ఆస్ట్రియన్ ఆస్తి పాస్తులను స్వాధీనం చేసుకోడానికి గాని, వాటిని అమ్మివేయడానికి గాని యూగోస్లావియాకు సంపూర్ణమైన అధికారం వున్నది.

"జర్మనీ తన యుద్ధ ఆస్తుల క్రింద ప్రకటించుకొన్న ఆస్తిపాస్తులపైనేమి, మిత్రరాజ్యాలు కొల్లగొట్టుకొన్న సొత్తుగా ప్రకటించుకొన్న స్థిరాస్తులపైనేమి, ఆస్ట్రియాకు సంపూర్ణమైన ఆస్తి హక్కులు కలవు. యుద్ధంలో కొల్లగొట్టుకోబడిన ఆస్తులంటే ఏమిటో స్పష్టంగా నిర్వచించవలసిందిగా డిప్యూటి విదేశాంగమంత్రులు ఆదేశించబడ్డారు.

"పెట్రోల్ గనుల రూపంలో వున్న ఆస్తిపాస్తులు, డాన్యూబ్ నౌకా వాణిజ్యసంస్థకు చెందిన ఆస్తిపాస్తులు, ఇంకా నాలుగు రాజ్యాలమధ్య సంప్రతింపులు కొనసాగే షరతుపై నిర్నిబంధంగా రష్యాకు స్వాధీనం గావించబడవలసివున్నది. ఈ ఆస్తులపై అన్యులకు అధికారం సంక్రమింపజేయడానికి ముందు మాస్కో అనుమతిని పొందవలసివుంటుంది.

"ఆస్ట్రియాతో శాంతి సంధిపాఠాన్ని రూపొందించి, దానిని వచ్చే సెప్టెంబర్ 1 వ తేదీలోగా ఆమోదించవలసిందిగా డిప్యూటి విదేశాంగ మంత్రులు ఆదేశించబడుతున్నారు."

తుదిక్షణాలలో జాగు

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులమధ్య కుదిరిన ఒడంబడికల వివరాలు ప్రకటనకు నిర్ణయించ బడిన సమయానికి 15 నిమిషాలు ముందుగా సోవియట్ విదేశాంగ మంత్రి విషిన్‌స్కీ ఒడంబడికల వివరాలను ఇంకా అప్పుడే ప్రకటనకు విడుదల చేయరాదని కోరాడు.

ఆస్ట్రియాకు సంబంధించి జరిగిన ఒడంబడిక పాఠాల భాషాంతరీకరణంలో కొన్ని పొరపాట్లు కనిపించినందున వాటిని సవరించే నిమిత్తం, అధికార ప్రకటన జరగడానికి ముందు మరి కొంత వ్యవధి కోరబడిందని, నేటిరాత్రి మరొక సారి అగ్రరాజ్య చతుష్టయ సమావేశం జరగాలని కూడా రష్యన్ ప్రతినిధులు ప్రతిపాదించారనీ రష్యన్ విశ్వసనీయవర్గాలవారు వివరించారు.

అంతట మిస్టర్ అచిసన్ తన అమెరికా ప్రయాణం వాయిదా వేసుకోడానికి నిశ్చయించి, ఫ్రెంచి విదేశాంగ కార్యాలయానికి తిరిగి వెళ్ళిపోయాడు.

ఆ పిమ్మట విదేశాంగ కార్యాలయంలో విదేశాంగ మంత్రుల సమావేశం జరిగినట్లు ప్రకటించబడింది.

విదేశాంగమంత్రులు పరస్పరం సెలవు పుచ్చుకొనడం లాంఛనం జరిగిన కొద్దిసేపటికే ఈ విధంగా మరొకసారి సమావేశం కావలసివచ్చిందన్న మాట.

విదేశాంగమంత్రుల సమావేశాలు పరిసమాప్తి చెందినవని ప్రకటించబడిన పిమ్మట మరొక సారి సమావేశం జరగాలని సోవియట్ ప్రతినిధి వర్గం ప్రతిపాదించడం పశ్చిమరాజ్యాల ప్రతినిధివర్గాలకు విశేష సంభ్రమాశ్చర్యాలను కలిగించింది. అయితే, ఇందువల్ల తుదకు అసలు ఒడంబడికకు ఎట్టి అంతరాయం కలగలేదు.

కమ్యూనిస్టు చైనాపట్ల బర్మా వైఖరి

రంగూన్, జూన్ 20—

బర్మీస్ విదేశాంగమంత్రి ఇ. మాంగ్ నేడు పార్లమెంటులో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ కమ్యూనిస్టు చైనా విషయంలో బర్మా ప్రభుత్వ వైఖరి మారలేదనీ, స్థిరంగా ఏర్పాటైన ప్రభుత్వాలన్నిటితోను మైత్రిని పెంపొందించుకొనడమే తమ అభిమతమని అన్నాడు.

స్టర్లింగ్ నిల్వలను బ్రిటన్ బిగబట్టినందునే మనకు ఆర్థికంగా విపత్స్థితి

న్యూఢిల్లీ, జూన్ 20—

భారతదేశాన్ని ప్రస్తుతం అనేక విధాల చీకాకుపరుస్తూ, మరికొంతకాలంవరకు చక్కబడవేమోననిపిస్తున్న ఆర్థిక తీవ్రపరిస్థితులకు కారణం, ఇండియా స్టర్లింగ్‌లను బ్రిటన్ కూడబెట్టి, వాటిని విడుదలచెయ్యకుండా బిగపట్టడమేనని న్యూఢిల్లీలోని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

బహుశా ఈ అభిప్రాయాన్ని దృష్టిలోవుంచుకొనే క్రిప్స్, మత్తయిలు జూలై నెలలో లండన్‌లో సంప్రతింపులు ప్రారంభించవచ్చునట.

భారత ప్రజలందరు కడుపుకట్టుకొని బ్రిటన్‌కు సరకులను సరఫరా చెయ్యడంవల్ల, ఇతర విధాల చేసినసేవవల్ల ఈ స్టర్లింగ్ నిల్వలు యేర్పడినవని సూచించబడుతున్నది.

ప్రస్తుతం బ్రిటన్ ఆర్థిక పరిస్థితి తృప్తికరంగా వున్నది. కనుక, ఈ సంప్రతింపులు కామన్ వెల్తు దేశాలమధ్య జరిగినట్లుగా సహకారపూర్వకబుద్ధితో జరగాలని సూచించబడుతున్నది.

జూలై నెల ప్రారంభంలో లండన్‌లో స్టర్లింగ్ నిల్వల విషయమై క్రిప్స్, మత్తయిలు జరుపగల సంభాషణలలో నాలుగు ముఖ్యాంశములు చర్చించబడవచ్చునని న్యూఢిల్లీలోని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు. ప్రస్తుతం లండన్‌లో అధికారరీత్యా ఉభయపక్షాలమధ్య జరుగుతున్న సంప్రతింపుల ఫలితంపైనే ఈ అంశముల పరిశీలన ఆధారపడుతూ వుంటుంది. అసలు ఈ సంభాషణలు అదిగో అనుకొన్నదానికంటె ఎక్కువ కాలమే సాగుతున్నది.

ముందుగా, ఎక్కువ స్టర్లింగ్ నిల్వలను విడుదల చెయ్యవలసిందని ఇండియా కోరుతుందట.

మారకపు సౌలభ్యంలేని ప్రాంతాలలో వినియోగించుకొనే నిమిత్తం 1948-49 లో బ్రిటన్ 150 లక్షల పౌండ్ల స్టర్లింగ్‌ను ఇండియాకు విడుదలచేసింది. ఈ మొత్తం ఇండియా అవసరాలకు ఏమాత్రం సరిపోదు. అందువల్ల సాధ్యమైనంత ఎక్కువగా డాలర్లను పొందడానికి ఇండియా కృషి చేస్తుంది.

ఇక రెండవ కోర్కె—స్టర్లింగ్ ప్రాంతాలలో మాత్రమే వినియోగించడానికి ఎక్కువ స్టర్లింగ్‌ను విడుదల చెయ్యాలని ఇండియా కోరవచ్చునట. 1948 జూన్‌లో జరిగిన ఇండో-బ్రిటిష్ స్టర్లింగ్ ఒడంబడిక ప్రకారం బ్రిటన్ మూడు సంవత్సరాలకు 8 కోట్ల స్టర్లింగ్‌ను విడుదల చెయ్యవలసి వుంటుంది. అదికాక, లోగడ విడుదల చెయ్యబడి, వినియుక్తం కాకుండా నిలిచిపోయిన 8 కోట్ల స్టర్లింగ్‌నుకూడా ఇండియా వాడుకోవచ్చు. అంటే మొత్తం 16 కోట్ల స్టర్లింగ్‌ను మూడు సంవత్సరాల కాలంలో ఇండియా వాడుకోవచ్చునన్న మాట.

ఇక, మూడవ విషయం — ఇన్‌ఫ్లేషన్ను తగ్గించే నిమిత్తం యేర్పాటు చెయ్యబడిన "ఓపెన్ జనరల్ లైసెన్స్" పద్ధతి ప్రకారం బ్రిటన్‌నుంచి ఇండియాకు దిగుమతులు ఎక్కువకావడం తత్పర్యవసానంగా ఇండియా ఎక్కువ స్టర్లింగ్‌ను వినియోగించుకొనడం సంభవించింది. ఒక్క సంవత్సరంలోపల, లోగడ వినియోగించుకోకుండా మిగిల్చిన 8 కోట్ల స్టర్లింగ్ కాకుండా 4 కోట్ల 20 లక్షల స్టర్లింగ్‌ను అదనంగా ఇండియా వాడుకొన్నది.

"ఈతూరి స్టర్లింగ్ నిల్వలను విడుదలచేసేటప్పుడు ఈ మొత్తాన్ని గణనకు తీసికోకూడదని ఇండియాకోరడం బేసబబుకాదని భావించబడుతున్నది.

అయితే, బ్రిటన్ ఇండియాకు యంత్రసామగ్రిని ఎక్కువగా సరఫరాచేసి, తోడ్పడవచ్చుననీ, ఏమైనా కామన్‌వెల్తు దేశాలమధ్య అవసరమైన సహకారభావం ఉభయపక్షాలవారిని ప్రేరేపించాలనీ భావించబడుతున్నది.

ఆదిలో శ్రీ షణ్ముఖంచెట్టి స్టర్లింగ్ ఒడంబడిక చేసుకొన్ననాటికి 116 కోట్ల పౌండ్ల స్టర్లింగ్ నిల్వలువున్నవి. అనంతరం, మిలిటరీ స్టోర్స్ పెన్షన్స్ మున్నగువాటి నిమిత్తం కొంతవాడుకోగా, ఇప్పుడు దాదాపు 80 కోట్ల స్టర్లింగ్ మిగిలింది.

ఇన్‌ఫ్లేషన్ — ప్రత్యక్ష ఫలితమే

ఇండియాను నేడు చీకాకుపరుస్తున్న ఆర్థిక విషమపరిస్థితికి కారణం, స్టర్లింగ్ నిల్వలను బ్రిటన్ కూడబెట్టిన విధానమే వాటిని అది బిగపట్టడమే కారణం. ఇప్పటి ఇన్‌ఫ్లేషన్ కూడా తత్పర్యవసానమే.

ఈ విషమ ఆర్థిక పరిస్థితులనుంచి మరికొంతకాలానికిగాని దేశం బయటపడజాలదు. జీవితవ్యయంమూడున్నరరెట్లు పెరిగిపోయింది, అన్నవస్త్రాలవంటి జీవితావసరవస్తువుల కొరత ఏర్పడింది, వాణిజ్యంలో కూడా ఇండియాకు ప్రతికూల పరిస్థితులు యేర్పడినవి.

ఇట్టి పరిస్థితులలో బ్రిటన్ సహకారపూర్వకంగా వ్యవహరించాలని అభిజ్ఞులు సూచిస్తున్నారు.

విదేశ నౌకలకు కాంటన్ బెదరింపు

కమ్యూనిస్టు చైనాకు వెళ్లే ఓడలను అటకాయిస్తారట

కాంటన్, జూన్ 21—

కమ్యూనిస్టుల ఆధీనంలో గల ఏ రేవునైనా ఉపయోగించే విదేశ నౌకలను జూన్ 26 వ తేదీకి పిమ్మట అటకాయిస్తామని కొమిన్‌టాంగ్ ప్రభుత్వం నేడు ఒక హెచ్చరిక చేసింది. ఈ తేదీకి పిమ్మట తమ ఉత్తరువును ధిక్కరించి ప్రయాణాలుచేసే విదేశ నౌకలకు సంభవించదగు నష్టప్రమాదాలకు తాము ఎంతమాత్రం జవాబుదారీకామని కూడా నిష్కర్షగా చెప్పింది.

కమ్యూనిస్టుల ఆధీనంలోగల రేవులన్నీ విదేశాల ఓడలకు బంద్ చెయ్యబడినవనీ, అన్ని దేశాల నౌకలు నిర్నిబంధంగా ప్రవేశించడానికి వీలైన రేవులు ఏవైతే కాంటన్ ప్రభుత్వం అదుపులో లేవో, అవికూడా మూసివేయబడినట్లే లెక్క అని ఈ ప్రకటన చేసిన ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నాడు.

ఈ కొత్త ఉత్తరువు క్రింద వెన్‌చౌ, నింగ్‌పో షాంగ్‌హై, టిన్‌సిన్, షిన్‌వాంగ్‌టావో రేవులు మూసివేయబడినట్లుగా పరిగణిస్తున్నామని కూడా ఇతడు అన్నాడు.

విదేశ విమానసంస్థలకు కూడా హెచ్చరిక

షాంగ్‌హైతోగాని, కమ్యూనిస్టుల ఆధిపత్యంలో గల ఏ నగరంతోగాని విదేశ వైమానిక సర్వీసును పునఃప్రారంభించే పక్షంలో—వాటికి సంభవించదగు నష్టప్రమాదాలకు తాము బాధ్యత వహింపజాలమని చైనీస్ ప్రభుత్వ విదేశాంగ శాఖ నేడు విదేశ విమానాల సంస్థలకు తెలియజేసింది.

డచ్ కె. ఎల్. ఎం. విమానాలు బాంగ్‌కాక్ నుంచి సింగపూర్ మీదుగా కాంటన్‌కు విమానాల సర్వీస్‌ను నడుపుతున్నవి.

"ఇది లాభంలేని బెదరింపే"

"నార్త్‌చైనా డైలీన్యూస్" పత్రిక వ్యాఖ్య

షాంగ్‌హై జూన్ 21—

బ్రిటిష్ యాజమాన్యంలోగల "నార్త్‌చైనా డెయిలీన్యూస్" పత్రిక నేడు ఈ ఉత్తరువులపై వ్యాఖ్యానిస్తూ ఈ "బ్లాకేడ్" న్యాయసమ్మతం కాజాలదని అన్నది. ఈ పత్రిక ఇంకా ఇలా అన్నది:

"చైనాలో ప్రస్తుతం ఏర్పడివున్న పరిస్థితులు ప్రయోజనం సాధింపజాలని బ్లాకేడ్ యత్నించడం కొమిన్‌టాంగ్ ప్రభుత్వం నైరాశ్య నైచ్యస్థితిని వెల్లడిస్తుంది.

"ఈ విధమైన బ్లాకేడ్‌గాని, విమాన దాడులు గాని కొంతవరకు కల్లోలం చెయ్యగలవేగాని కమ్యూనిస్టులను లొంగదీయటకు గొనిరాలేవు.

ఇది కేవలం బెదరింపు మాత్రమే కాగలదని మేము ఆశిస్తున్నాము."

వెనుకబడ దేశాల అభివృద్ధి

దాదాపు 5 కోట్లడాలర్లు మంజూరు చేయమని ప్రెసిడెంటు ట్రూమన్ కాంగ్రెస్‌ను కోరగలడట

వాషింగ్టన్, జూన్ 20—

ప్రపంచంలో వెనకబడి వున్న ప్రాంతాల అభివృద్ధికై తన "సాహసోపేతమైన నూతన కార్యక్రమాన్ని" అమలు జరిపే నిమిత్తం నాలుగు కోట్ల 88 లక్షల డాలర్లను మంజూరు చేయవలసిందిగా ప్రెసిడెంట్ ట్రూమన్ అమెరికా కాంగ్రెస్‌ను కోరబోతున్నాడని నేడిక్కడ ప్రభుత్వాధికార్లు బహిర్గతం చేశారు.

ఈ వారాంతంలోగా ప్రెసిడెంట్ ట్రూమన్ తన నూతన కార్యక్రమాన్ని ఒక ప్రత్యేక ప్రకటనద్వారా కాంగ్రెసుకు వివరించవచ్చు.

ఈ ప్రాంతాలలో తమ ధనాన్ని పెట్టుబడి పెట్టుకోవచ్చునని అమెరికన్ పెట్టుబడిదారులకు, కొంత నష్టంవచ్చినప్పటికి లక్ష్యపెట్టకుండా ప్రభుత్వంచే "హామీ" నిప్పించడానికి తనకు అధికారమీయవలసిందిగా ప్రెసిడెంట్ ట్రూమన్ కోరవచ్చునట కూడా.

ట్రూమన్ ప్రణాళికలో ఈ "హామీ" సూత్రం అత్యంత ప్రధానమైనదనీ, దీని ఫలితంగా అనేక ప్రయివేటు సంస్థలు వెనుకబడ్డ ప్రాంతాలలో కోట్లాది డాలర్లను పెట్టుబడి పెట్టడానికి అవకాశం ఏర్పడ గలదని ఇక్కడ భావించ బడుతున్నది.

అమెరికా ప్రభుత్వం తాత్కాలికంగా రూపొందించిన ప్రణాళికను బట్టి అమెరికా మిత్రరాజ్యసమితి కలిసి వెనుకబడ్డ దేశాల అభివృద్ధికై తొలి సంవత్సరంలో 10 కోట్ల 20 లక్షల డాలర్లు ఖర్చుపెట్టవలసి వున్నది. ఈ మొత్తంలో మూడుకోట్ల 40 లక్షల డాలర్లు వెనుకబడ్డ దేశాలనుంచి, తక్కిన సొమ్మును మిత్రరాజ్యసమితిలోని భాగ్యవంత దేశాలనుంచి విరాళాలుగా స్వీకరించబడగలవు.

ఈ పదికోట్ల 20 లక్షల డాలర్లు ఆయాదేశాలకు ఈ క్రిందివిధంగా పంచిపెట్టబడగలవని ప్రభుత్వాధికారులు తెల్పుతున్నారు; లాటిన్ అమెరికాకు మూడు కోట్ల 36 లక్షల డాలర్లు; ఆసియా, దూరప్రాచ్యాలకు మూడుకోట్ల డాలర్లు; ఆఫ్రికా, సమీప ప్రాచ్యాలకు రెండుకోట్ల 65 లక్షల డాలర్లు; యూరోపియన్ దేశాలకు, వాటి కాలనీలకు ఒకకోటి 24 లక్షల డాలర్లు.

రోగనిర్మూలన కార్యక్రమాలకు అధికతర ప్రాధాన్య మీయబడుతుంది. ఆ పిమ్మట వ్యవసాయాభివృద్ధి ఆహార పదార్థాల కంట్రోల్, విద్యుచ్ఛక్తి పారిశ్రామికాభివృద్ధి మత్స్య పరిశ్రమ మున్నగు వాటికి ప్రాధాన్యం కలగ గలదని తెలుస్తున్నది.

"చందనగర్ ప్రజల యోగక్షేమాలు పదిలం"

డాక్టర్ రాజకుమార్ హామీ

చందనగర్, జూన్ 20—

ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగమైన చందనగర్ భవిష్యత్తును గురించి దాని ప్రజలు ఆందోళన పడవలసిన పనిలేదని అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ విదేశాంగ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్. వి. రాజకుమార్ నేడొక ప్రకటన చేశాడు.

డాక్టర్ రాజకుమార్ తన ప్రకటనలో ఇంకా క్రిందివిధంగా అన్నాడు:—

"చందనగర్ ప్రజలను ఏవిధంగానూ నష్టం కలిగించడం ఇండియా అభిమతం కాదు, మీదు మిక్కిలి ఇండియన్ రిపబ్లిక్ పౌరులుగా వున్నందుకు ఇతోధిక సౌకర్యాలను కలిగించడమే దాని వాంఛ.

"ఇండియాలోని విదేశ స్థావరాలు మరల ఇండియా చేరేపక్షంలో దాని ప్రతిపత్తి ప్రజల సలహాపైనే నిర్ణయించబడుతుందని ఇండియన్ నేషనల్ కాంగ్రెస జయపూర్ మహాసభలో హామీ యిచ్చింది ఇదే భారత ప్రభుత్వ విధానమని కూడా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇటీవల పార్లమెంటులో ప్రకటించారు. చందనగర్ భవిష్యత్తును తీర్చగలవారు పరిమార్చగలవారు ప్రజలే.

"చందనగర్ ప్రజానాయకులు తమ విభేదాలను తొలగించుకొని, ఉదారహృదయంతో ప్రజాసామాన్య ఆర్థిక, సాంఘికాభివృద్ధికి పాటుపడాలని కోరుతున్నాను."

చందనగర్ పరిపాలక సంఘం విదేశాంగ ప్రచారశాఖ ప్రతినిధి శ్రీ అరుణ్‌చంద్రదత్త, ఎన్నికల తర్వాత ఒక ప్రకటనచేస్తూ, ఫ్రెంచి ప్రభుత్వమూ ఫ్రెంచి ప్రజలూ చందనగర్ పౌరులకు తాము లోగడ చేసిన వాగ్దానాల ప్రకారం, చందనగర్‌ను ఇండియన్ యూనియన్‌లో లీనంచేయడంలో విలంబన చేయకూడదని, ఈ విషయమై పారిస్‌నుంచి త్వరలో ప్రకటన వెలువడడం హర్షించదగిందని ఆయన అన్నాడు.

న్యూయార్క్ టైమ్సు విపరీత వ్యాఖ్య

న్యూయార్క్, జూన్ 20—

చందనగర్ రెఫరెండం వార్తలను న్యూయార్క్ "టైమ్సు" అతి ప్రధానంగా ప్రకటించింది. 400 ఏండ్లలో రెఫరెండం వివరాలు పత్రించింది ఐదు ఫ్రెంచి స్థావరాలు సూచించే ఇండియా మ్యాపుకూడా ప్రకటించింది.

ఇండియన్ యూనియన్‌లో లీనం కావడానికే అందరూ ఏకగ్రీవంగా వోటు చేశారని ఆ వార్తలలో వివరించబడింది.

"తక్కిన ఫ్రెంచిస్థావరాలలో వచ్చే డిసెంబర్ నెలలో జరగనున్న రెఫరెండానికి ఇది ఒరవడి కాగలదని ఇక్కడ (చందనగర్‌లో) అనుకుంటున్నారు. చందనగర్ ఇండియన్ యూనియన్ మధ్యన లంకగావున్నది. తక్కిన నాలుగు స్థావరాలు రేవుప్రదేశాలు చందనగర్‌లోవున్న రాజకీయపక్షం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ వలుకుబడిగలది. తక్కిన స్థావరాలలోవున్న సోషలిస్టుపక్షం ఫ్రాన్సుతో ఎక్కువ సంబంధం కలది."

రెఫరెండం పరిశీలకసంఘం సమావేశం

చందనగర్, జూన్ 20—

రెఫరెండం సమయంలో అవకతవకలుజరిగిన పక్షంలో వాటిని గురించిన ఫిర్యాదులను విచారించడానికి రెఫరెండం పరిశీలక సంఘం నేటి వుదయం సమావేశమైంది. అలాంటి ఫిర్యాదులకోసం పెట్టిన గడువు నేటి సాయంకాలం 6.0 గంటలతో ముగిసింది.

పరిశీలకసంఘం రేపు ఉదయం మరల సమావేశమై వోట్ల లెక్కలను. ఫిర్యాదులేవైనా వున్న పక్షంలో వాటిని పరీక్షిస్తుంది.

"పుదుచ్చేరి కూడా ఈ జవాబే చెబుతుంది"

ఒక కాంగ్రెస్ ప్రముఖుని వ్యాఖ్య

పుదుచ్చేరి, జూన్ 20—

చందనగర్ మరల తన తల్లివొడిలో చేరడానికి నిర్ణయించినందుకు ఇక్కడి ప్రజలు నేటి ఉదయంనుంచి ఆనందోత్సవాలు జరుపుతున్నారు.

ఇప్పుడు తెలియవచ్చిన రెఫరెండం ఫలితం ప్రాథమికమే అయినా, తుది ప్రకటనను గురించి సందేహం ఏమాత్రం లేదని కూడా వీరు విశ్వసిస్తున్నారు. నిన్నటినుంచి, నేటిఉదయం వరకూ కూడా పౌరులు తాజావార్తలకోసం బహిరంగ ప్రదేశాలలోని రేడియోలచుట్టూ తండోపతండాలుగా మూగసాగారు.

గడచిన మూడువారాలుగా రెఫరెండం, రెఫరెండం అని పుదుచ్చేరికో మారుమోగిపోయింది. చందనగర్‌లో రెఫరెండం జరగకతప్పదని ఫ్రెంచి అధికారులు చూపిన పట్టుదలకు అక్కడి వారు తగిన జవాబిచ్చారని ఇక్కడివారందరూ సంతోషిస్తున్నారు.

చందనగర్ చిన్న ప్రాంతమైనప్పటికీ, ఇది ప్రపంచదృష్టినే ఆకర్షించింది. రెఫరెండం ఫలితాలను జాతీయవర్గాలవారందరు చాలా సంతోషంతో విన్నారు అధికారరీత్యా ఫలితాల ప్రకటన జరిగేవరకూ ఎవరూ వ్యాఖ్యానించడంలేదు.

దక్షిణ భారతంలోని ఫ్రెంచి స్థావరాల రెఫరెండం సమయంలోకూడా ఇలాంటి జవాబే వుంటుందని ఒక ప్రముఖ కాంగ్రెస్‌వాది చందనగర్ రెఫరెండంపై వ్యాఖ్య చేశాడు.

పాకిస్తాన్-ఇరాన్ వాణిజ్యం ఒడంబడిక?

కరాచీ, జూన్ 20—

పాకిస్తాన్. ఇరాన్ దేశాలమధ్య వాణిజ్య, స్నేహ ఒడంబడికలు త్వరలో కుదుర్చుకోబడగలవని తెలుస్తున్నది.

"భాషారాష్ట్రాల నిర్మాణమే చెన్నరాష్ట్ర శాసనసభ వివాదాల పరిష్కారానికి సాధనోపాయం"

—శ్రీ కళా వెంకటరావుగారి సూచన

మద్రాసు, జూన్ 21

చెన్నరాష్ట్ర శాసనసభలో కలుగుతున్న చిక్కుల నివారణకు భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణమే తగిన సాధనోపాయమని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నిన్న సాయంకాలం పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

చెన్నరాష్ట్రంలోగల నాలుగు రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలలోను, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి ఆంధ్ర శాసనసభ్యులకు మాత్రం బద్ధవైరంగా వుంటున్నదని చెబుతూ, శ్రీ కళా వెంకటరావుగారు ఇంకా క్రిందివిధంగా అన్నారు:

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌తో ఆంధ్రశాసనసభ్యుల వైరుధ్యం

"చెన్నరాష్ట్రం శాసనసభలో కలుగుతున్న చిక్కుల నివారణకు, భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణమే తగిన సాధనోపాయం.

"పశ్చిమ బెంగాల్ బై-ఎలక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి కలగడానికి కారణం—భిన్న వర్గాలకు చెందిన కాంగ్రెస్ వాదులలో సంఘభావం తీవ్రంగా లేకపోవడమే; నియమనిబంధనలను కు. చ. తప్పకుండా అమలు పరచకపోవడమే వారందరు కలిసిమెలిసి, లక్ష్యసంసిద్ధికై పని చెయ్యడంలేదు.

పశ్చిమ బెంగాల్‌కు చెన్నరాష్ట్రానికి కల భేదమేమిటని ప్రశ్నించగా శ్రీ కళా వెంకటరావుగారు ఇలా అన్నారు:

"భేదమున్నది—చెన్నరాష్ట్రంలో నాలుగు రాష్ట్ర కాంగ్రెసు సంఘాలువున్నవి. అందులో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌కు ఆంధ్రశాసన సభ్యులకు మాత్రం బద్ధవైరంగా వున్నది. ఇటువంటి పరిస్థితి మనకు మరెక్కడా కనబడదు. అందువల్ల భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ మొక్కటే దీనికి నివారణోపాయం."

"విభేదాల పరిష్కారానికి—ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో—"విస్తృత" మంత్రివర్గ నిర్మాణానికి పూనుకోకూడదా?" అని ప్రశ్నించగా, కాంగ్రెస్ మంత్రివర్గాలలో "విస్తృత మంత్రివర్గం" అంటూ వేరేవుండదు. అది ఒకే పార్టీకి చెందిన మంత్రివర్గం. అందువల్ల "విస్తృతమంత్రివర్గం" అన్న ప్రయోగమే యిక్కడ పనికిరాదు"

"రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు, రాష్ట్ర మంత్రివర్గాలకు వుండగల సంబంధ బాంధవ్యాలను గురించి రాష్ట్రపతి కొంతకాలం క్రిందట చేసిన వుత్తరువులదృష్ట్యా, వర్కింగ్ కమిటీ ఏమైనా చర్యతీసికొన్నదా?" అన్న ప్రశ్నకు కాంగ్రెస్ కార్యదర్శి ఇలా బదులు చెప్పారు.

"విభేదాలను సమసింప జెయ్యడానికి రాష్ట్రపతి ఈ వరకే వుత్తరువులు జారీచేశారు. ఏదేశంలోను కూడా, పార్లమెంటరీ పార్టీలను వాటి మాతృసంస్థలు అజమాయిషీ చెయ్యవు. అలాగే కాంగ్రెస్ సంస్థకూడా కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యకలాపాలను కంట్రోలు చేస్తూ వుండజాలదు. విధానాలను నిర్ణయించడం, అభ్యర్థులను ఎన్నుకొనడం, ప్రజాప్రభుత్వాల పరిపాలనపై పరోక్షంగా అజమాయిషీ చెయ్యడం—ఇవే కాంగ్రెస్‌సంస్థ విధులు. ఇంగ్లండ్‌లో కూడా కార్మికపక్ష వార్షిక సమావేశం ఎన్నికల ప్రణాళికను మాత్రం రూపొందిస్తుంది. వార్షిక విధానాలు అమలుపరచబడుతున్నవో లేదో కార్యవర్గం పరిశీలిస్తూ వుంటుంది, కాని, పార్లమెంటరీ కార్యకలాపాలను మాత్రం, అది ఎన్నడూ కంట్రోల్ చెయ్యదు కాని, క్రమశిక్షణ విషయంలో మాత్రం కాంగ్రెస్ సంఘాలకు పూర్తి అధికారమున్నది."

"నామటుకు నాకు అగ్రనాయక నివేదికను ఆమోదించడమే యిష్టం. కాని, నేను ప్రజాస్వామికవాదిని కనుక, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయానికి బద్ధుడను కాగలను."

అగ్రనాయకత్రయ సంఘం నియమించబడే వరకు జరిగిన ఆంధ్రరాష్ట్రోద్యమ చరిత్రను వివరించి శ్రీ కళా వెంకటరావుగారు ఇంకా క్రింది విధంగా అన్నారు.

"అగ్రనాయకత్రయ నివేదికలో కొంత భాగాన్ని మటుకు ఆమోదించడం, కొంతభాగాన్ని త్రోసిపుచ్చడం వలనుపడదు. నివేదికను ఆంధ్రులు పూర్తిగా ఆమోదించేటట్టయితే, చెన్నపురి విషయమై, తర్వాత ప్రశ్నించడానికి వీలుండదు అయితే అంతమాత్రంచేత, చెన్నపురి వాసులైన ఆంధ్రులు చెన్నపురి భవితవ్యం గురించి తమ అభిప్రాయాలను ప్రకటించుకొనడానికి అభ్యంతరముండదని భావించుకోకూడదు.

"ఏమైనా, ఈ విషయమై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ చెయ్యగల నిర్ణయాన్ని శిరసావహించడానికి సంసిద్ధుడనే. తెలుగుప్రజలకు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహిస్తున్నదనే విషయమై నాకెట్టి సందేహంలేదు. సమర్థులు, ప్రజ్ఞావంతులు అయిన నాయకులు రాష్ట్ర కాంగ్రెస్‌లో వున్నారు. తుది నిర్ణయం చేసేబాధ్యత వారిదే. మాలో కొంతమంది శాసనసభ్యులు కావచ్చు; కొంతమంది కాంగ్రెస్‌సంఘాలలో సభ్యులు కావచ్చు. కాని, ఈ విషయమై మాత్రం మా 'మేము' విభేదాలు పెంచుకొనడం నాకు గిట్టదు. ఆంధ్రరాష్ట్రనిర్మాణం విషయమై ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అభిప్రాయమే ఆంధ్రప్రజల అభిప్రాయం.

చెన్నపురికి రాక

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నేటి సాయంత్రం విమానంలో ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో మద్రాసుప్రభుత్వ మంత్రులు శ్రీ కె. చంద్రమౌళి శ్రీ సీతారామరెడ్డిగారు, శ్రీ మాగంటి బాపినీడు (యం. యల్. ఎ.) గారు స్వాగతమిచ్చారు.

శ్రీ కళా వెంకటరావుగారు చెన్నపురిలో మూడు, నాలుగు రోజులు వుండగలరని తెలుస్తున్నది.

జిల్లాబోర్డు ఎన్నికలు

తమిళనాడు కాంగ్రెస్ సన్నాహాలు

మద్రాసు, జూన్ 21—

జిల్లా కాంగ్రెస్ ఆడ్‌హాక్ కమిటీలు వచ్చే జిల్లాబోర్డు ఎన్నికలలోపాల్గొనే కాంగ్రెస్‌అభ్యర్థుల పేర్ల పట్టికను జూలై 12 వ తేదీకి సిద్ధంచేయాలని నేడిక్కడ సమావేశమైన తమిళనాడు కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది. జూలై 15 వ తేదీని వర్కింగ్ కమిటీ సేలంలో సమావేశమై అభ్యర్థులను తుదిసారిగా ఎన్నుకొంటుంది.

మద్రాసు, జూన్ 21—

మద్రాసు విద్యాశాఖామంత్రి శ్రీ కె. మాధవ మీనన్ తిరుచిరపల్లినుంచి నేడు చెన్నపురి తిరిగి వచ్చారు.

"భారత ప్రజలు వివేకులు"

వయోజన వోటింగ్ హక్కును సవ్యంగానే వినియోగించుకొనగలరని రాజేన్‌బాబు అభిభాషణ

న్యూఢిల్లీ, జూన్ 21—

రెండవపఠనంలో భారతరాజ్యాంగ విధాన పాఠపరిశీలన ఇంతవరకు సవ్యంగానే సాగిందని రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు సంతృప్తిని ప్రకటించాడు.

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరితో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నాడు:

"ఆగస్ట్ 15 వ తేదీనాటికి రాజ్యాంగపాఠం పరిసమాప్తిని పొందడం సంభవమని ఆశిస్తున్నాను. ఈలోపల జరుగనున్న రాష్ట్ర మంత్రుల సమావేశ సాఫల్యంపైనే ఇది ఆధారపడుతుంది. ఈ సమావేశంలో ఒడంబడిక కుదిరినట్టయితే, పరిషత్తులో చర్చలు తగ్గే అవకాశాలువుంటవి.

"అయితే, తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవాలని కొందరు సభ్యులు తలపోస్తున్నారు. దీనివల్ల కొంత విలంబన జరగవచ్చు."

వయోజనులకు వోటింగ్ అధికారమిచ్చినట్టయితే, రాజకీయ పరిస్థితులు ఎట్టి పరిణామాలకు దారి తియ్యగలవని ప్రశ్నించగా, ఆయన ఇలా అన్నారు:

"ఇప్పుడే జోస్యం చెప్పడం కష్టం. ఏమైనా మన ప్రజలకు సదసద్వివేకమున్నదనీ, విస్పష్టమైన విషయాలను గురించివారికి తెలియజెయ్యబడినపుడు వారు సముచితనిర్ణయం చెయ్యగలరనీ నా విశ్వాసం.

"అయితే, ఆర్థిక సమస్యల విషయంలో వోటు చెయ్యడం అలవాటులేనందువల్లనేమి, వివిధ పక్షాలవారు చేసే పరస్పరవిరుద్ధమైన ప్రచారాలవల్లనేమి ఎవరిని ఎన్నుకోవాలో ప్రజలు కొంత తికమక పడవచ్చు. ఏమైనా, కేవలం ప్రచారానికి అధికసంఖ్యాకులు మోసపోరనే నా విశ్వాసం."

అస్పృశ్యతనునివారిస్తూ, దానికి సంబంధించిన ప్రాథమిక స్వత్వాలను ఎలా అమలుపరుస్తారని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నాడు:

"ప్రాథమిక స్వత్వాలకు విరుద్ధమైన శాసనాలన్నీ రాజ్యాంగం అమలులోకి వచ్చిన మరుక్షణమే రద్దయిపోతవి. అందువల్ల, రాజ్యాంగం అమలులోకివచ్చే ముందు, ఇప్పుడున్న శాసనాలన్నింటినీ పరిశీలించి, తగు రీతిని వాటిని సంస్కరించడం జరుగుతుంది. ప్రారంభంలో మన శాసనసభ్యులకు చేతినిండా పనివుంటుంది 1935 వ ప్రభుత్వచట్టాన్ని అమలుపరచే ముందు కూడా ఇలాగే జరిగింది."

వ్యాపారస్థులు పాకిస్తానుకు నమూనాలు తీసుకొని వెళ్లవచ్చు

కలకత్తా, జూన్ 20—

ఇండియానుంచి పాకిస్తాన్‌కు వ్యాపారరీత్యా ప్రయాణాలు సాగిస్తున్నవారు ఇండియా వస్తువుల నిజమైన నమూనాలను సుంకాలు లేకుండా తీసుకొని వెళ్ళడానికి ఇండియా ప్రభుత్వం సమ్మతించింది.

ఈ సమ్మతి వెంటనే అమలు జరుపబడుతుంది సుంకాల అధికారులకు ఈ మేరకు వుత్తరువులు పంపబడ్డవి.

ఇప్పటి నిబంధనల ప్రకారం పాకిస్తాన్‌కు వెళ్తున్నవారు—సాధారణ ప్రయాణీకులైనా, వ్యాపారస్థులైనా—పర్మిట్ లేకుండా వస్తువుల నమూనాను తీసుకొనివెళ్ళడానికి అవకాశం లేదు

జలంధర్, జూన్ 20—

గురుదాస్‌పూర్ జిల్లా బటాలాలోని చిన్న చిన్న లోహపు కర్మాగారాల యజమానులు సుమారు 200 మంది తమ కర్మాగారాలకు తాళాలు వేసి, తాళంచెవులను ప్రధాని భీమ్‌సేన్ సచార్‌కు పంపించారు.

రాష్ట్రంలో ఇనుము, ఉక్కు కోటాల పంపిణీ అన్యాయంగా వున్నందుకు తమ అసమ్మతి తెల్పడానికి ఈవిధంగా చేశామని వారు ఆ విషయ పత్రికా ప్రకటన చేశారు.

వాషింగ్టన్‌లో గాంధి స్మారక చిహ్నం

ఎమ్మాన్యుయెల్ సెల్లర్ తీర్మానం పరిశీలన ప్రారంభం

వాషింగ్టన్, జూన్ 21—

వాషింగ్టన్‌లో గాంధీమహాత్ముని స్మారక చిహ్నాన్ని నిర్మించడానికి అధికారమివ్వవలసినదని కోరుతూ లోగడ ఎమ్మాన్యుయెల్ సెల్లర్ ప్రతిపాదించిన తీర్మానంపై ప్రజలు ప్రకటించగల అభిప్రాయాలను అమెరికన్ కాంగ్రెసు ఉపసంఘం రేపటినుంచీ పరిశీలించడం ప్రారంభిస్తుందని నిన్న ఇక్కడ ప్రకటించబడింది.

ఈ తీర్మానాన్ని ఎమ్మాన్యుయెల్ సెల్లర్ ప్రతిపాదిస్తూ, వాషింగ్టన్‌లో నిర్మించబడగల గాంధీ స్మారకచిహ్నం ప్రతిప్రాంతంలోని ప్రజలలో స్వాతంత్ర్య పిపాసను ప్రేరేపిస్తుంది ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నాడు.

అమెరికాలోని ఇండియా లీగ్ అధ్యక్షుడు సర్దార్ జె. జె. సింగ్ సెల్లర్ తీర్మానాన్ని సమర్థిస్తూ రేపు ప్రసంగించగలడట.

ఈ తీర్మానానికి ఇంతవరకు ప్రతిఘటన లేదని సెల్లర్ కార్యదర్శి మిస్ బెర్తాశ్ పేర్కొన్నది.

చాంగ్‌షా కమ్యూనిస్టుల కైవసంకాలేదు

కాంటన్‌కు ఉత్తరంగా 350 మైళ్ళ దూరంలోని కీలక రైల్వే జంక్షన్ చాంగ్‌షాను కమ్యూనిస్టులు ఆక్రమించుకొన్నట్లు వెలువడిన వార్త నిజంకాదని అక్కడినుంచి ఒక విదేశీయ వ్యక్తి టెలిఫోన్‌లో చెప్పాడు.

చాంగ్‌షాలో పరిస్థితి మామూలుగానే వుందని కూడా ఇతడు అన్నాడు.

ప్రభుత్వం ఫైల్సు

శంకరరావ్‌దేవ్‌కు చూపినందుకు అసెంబ్లీలో అడ్జర్నమెంటు ప్రతిపాదన

సలాం తీర్మానానికి అనుమతి నిరాకరణ

మద్రాసు జూన్ 21—

రాష్ట్ర ప్రభుత్వంతో ఏవిధంగాను సంబంధంలేని శ్రీ శంకరరావుదేవ్‌కు రహస్య ఫైల్సు సహా ప్రభుత్వ ఫైల్సు అన్నింటిని చూపించి ప్రభుత్వ రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించిన ప్రభుత్వ చర్యను గురించి చర్చించడానికి మిస్టర్ అబ్దుల్‌సలాం ప్రతిపాదింపదలచిన అడ్జర్నమెంటు తీర్మానానికి మద్రాసు అసెంబ్లీ నేడు ఉదయం అనుమతి నిరాకరించింది.

ప్రశ్నోత్తరాల సమయం అయినతరువాత మిస్టర్ సలాం ప్రతిపాదించదలచిన అడ్జర్నమెంటు తీర్మానం సక్రమంగానే వున్నదని స్పీకర్ శ్రీ శివషణ్ముగంపిళ్లె సభవారికి తెలియపరచాడు సభానాయకుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ తీర్మాన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ రహస్యమైనదిగా పరిగణింపబడే ఫైల్సు ఏమీ శ్రీ శంకరరావుదేవ్‌కు చూపలేదని అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: "రకరకాల ఫైల్సు వున్నాయి. యిందులో ఏవి చూపించవచ్చు? ఏమి చూపించకూడదు? అన్న సంగతిని నిర్ణయించుకోవలసింది మేము. ఫైల్సు తోడ్పాటుతో శ్రీ శంకరరావ్‌దేవ్‌తో కొన్ని సంగతులను చర్చించవలసివచ్చింది. అంతమాత్రాన అన్నిఫైల్సు ఆయనకు చూపించినట్టు కాదు.

శ్రీ పి. నటేశన్ ఏదో మాట్లాడడానికి లేవబోగా, సభవారి అభిప్రాయం తెలుసుకోకుండా దానిపై చర్చను జరపడానికి కాదని స్పీకర్ వారించాడు.

అంతట, ఈ తీర్మానంనుంచి పెద్దలను గురించి చర్చించడానికి తాను పూనుకోవడంలేదని, ప్రతిపక్ష సభ్యులు అల్పసంఖ్యాకులుగా వుండడంచేత ప్రభుత్వానికి వ్యతిరేకంగావుండే ఏతీర్మానానికైనా సభవారి అనుమతి లభించడం కష్టమని మాత్రమే మనవి చేయదలచినానని శ్రీ పి. నటేశన్ అన్నాడు.

ఈ తీర్మానాన్ని చర్చించడానికి అనుకూలమైన వారు లేచి నిలబడవలసిందని స్పీకర్ కోరగా, సి. యు. కొఠారీ, పి. నటేశన్‌లతో సహా హాజరైన ముస్లింలీగ్ సభ్యులందరూ లేచి నిలబడ్డారు. వీరి సంఖ్య 19 మాత్రమే వున్నందున కావలసినంత మంది సభను అనుమతి లభించలేదని స్పీకర్ ప్రకటించాడు.

మోదుకూరు, జూన్ 21—

తెనాలి తాలూకా మోదుకూరులో జూలై 10 వ తేదీ నుంచి హరిజన బీదవిద్యార్థులకు వుచిత భోజన వసతిగృహం ఏర్పాటు చెయ్యబడుతుంది. ఐదవ తరగతి మొదలు స్కూల్‌ఫైనల్ వరకు చదువుకొను బీదవిద్యార్థులకు ఈ వసతిగృహంలో భోజన సౌకర్యాలు కలుగజేయ బడుతవి. మొత్తంలో 25 మంది మాత్రమే యిందులో చేర్చుకోబడుతారు, కాన బీద హరిజన షెడ్యూల్డు జాతి విద్యార్థులు కార్యదర్శి వద్దనుంచి దరఖాస్తు ఫారాలను పొంది ఫారములు జూలై ఐదవ తేదీలోగా పూర్తిచేసి ఆయనకు అందజేసినచో సీటు రిజర్వు చెయ్యబడుతవి. చిరునామా: సెక్రటరీ పులిపాటి వెంకటేశ్వరరావు ఆంధ్రరత్న మెమోరియల్ హరిజనహాస్టల్ మోదుకూరు (పోస్టు), తెనాలి తాలూకా.

లేఖలు

గంగోలు చెరువుక్రింద రైతుల యిక్కట్లు

ఏటికి సుమారు మైలుదూరంలోవున్న గంగోలు చెరువుకు 1947 సెప్టెంబర్ 27 వ తేదీన కురి వర్షానికి గండ్లుపడ్డవి. దీని ఆయకట్టు, 160 యకరాలు, ఆదివరలో ఏటా ఈ చెరువు క్రింద రెండువేలబస్తాల ధాన్యం పండేదేది. రెండు సంవత్సరాలనుంచి, ఈ ప్రాంతపు రైతులు యిద్దరి ఉద్యోగులకు, పై అధికార్లకు చెరువు మరమ్మత్తు విషయమై ఎన్నో ఆర్జీలు పంపుకున్నారు. కాని, నేటివరకు ఆ గండ్లు పూడ్చడానికి రెట్టి ప్రయత్నం చెయ్యలేదు. అందుచేత ఈ రెండు సంవత్సరాలలోను, సుమారు నాలుగు వేల బస్తాల ధాన్యం పంట, నిష్కారణంగా నష్టమైనది. ఈ సంవత్సరం పంటకూడా, నష్టంకావలసివచ్చేటట్టు తోస్తున్నది. ఉద్యోగుల అశ్రద్ధవల్ల, ఈ కరువు రోజులలో ఎంతో విలువగల ధాన్యం పంట ఈ విధంగా నష్టంకావడం శోచనీయం. ఈ విషయమై 1948 వ సంవత్సరం నవంబర్ 22 వ తేదీన మంత్రి శ్రీ భక్తవత్సలంగారు ఏజెన్సీకి వచ్చినప్పుడు మనవి చేశాము, కాని, యింతవరకు ఫలితం కలగలేదు.

ఆహార సమస్య క్లిష్టంగా ఉన్నదనీ రైతులు అవిరామంగా కృషిచెయ్యాలనీ ఒక వైపున ఉపన్యాసములుచేస్తూ వేరొకవైపు యిట్టి అశ్రద్ధకనబరచుచు చేతులారా పంటలను పాడు కావివ్వడం ఏమి సబబు? ఇకనైనా ప్రభుత్వం మా క్షేత్రం గ్రహించి చెరువు గండ్లను పూడ్చి రైతులకు సహాయం చెయ్యవలసిందిగా కోరుచున్నాను. ఈ విషయమై వెనువెంటనే మన రాష్ట్ర ప్రధానికి, రెవిన్యూ మంత్రికి, పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రికి వ్యవసాయ శాఖా మంత్రికి ఏజెన్సీ మంత్రికి టెలిగ్రాములు పంపించాము.

ఏజెన్సీ దుమ్ముగూడెం 14-6-49 } కోరాడ నారాయణఅప్పలస్వామి, అధ్యక్షుడు, దుమ్ముగూడెం, రైతు కాంగ్రెస్ సంఘం.

పాండవోద్యోగ పోటీ ప్రదర్శనాలు

అయ్యా!

బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి సన్మాన సందర్భంలో ఏర్పాటు చెయ్యబడుతున్న పాండవోద్యోగ పోటీ ప్రదర్శనాలను గురించి నేను చేసిన పత్రికా ప్రకటనను చూచి పెద్దలు కొందరు అపోహపడుతున్నట్లు తెలిసింది.

పోటీ ప్రదర్శనాలలో ఎవ్వరు పాల్గొనకుండా చెయ్యాలన్న ఉద్దేశం ఎంతమాత్రంలేదు. ధనార్జన చెద్దామన్న ఆశతో నేను ఆ విధంగా ప్రకటనచెయ్యలేదు. సన్మానసంఘం యాజమాన్యాన విరాట నాటకాలు ప్రదర్శింపబడ్డం చాలా సంతోషకరమైనదని, ఆవిధంగావచ్చే రాబడికూడా సద్వినియోగమవుతుందని నా అభిప్రాయం.

నా సందేహమంతా "పోటీ" ఎందుకు అని మాత్రమే. పెద్దలు నన్ను అన్యథా తలంచవద్దని ప్రార్థన. పోటీలలో పాల్గొనదలచినవారందరు నిరభ్యంతరంగా సన్మాన సంఘంవారికి తోడ్పడవచ్చు.

తెనాలి 15-6-49 } పులిపాటి వెంకటేశ్వర్లు

గ్రామపంచాయతీ బిల్లు

అయ్యా!

"గ్రామ పంచాయతీలకు ఎక్కువ అధికారాలు యిస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటనలో అధ్యక్షుని వోటర్లే సరాసరి ఎన్నుకోవడం, ప్రత్యేక స్థానాలు ఎత్తివేయడం, ఇదివరకున్న అధికారాలతోపాటు సివిల్ క్రిమినల్ హక్కులు, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, ధర్మాదాయ నిర్వహణకూడా యివ్వబడినవి. ఆర్థికంగా రెవిన్యూలో ఎంత యిచ్చేది చెప్పలేదుగాని, ఖర్చునుబట్టి నూటికి 12½ వంతు యిస్తామన్నారు. పంచాయతీలపై అజమాయిషీ జిల్లాబోర్డులనుంచి మద్రాసు ప్రభుత్వం తీసికోవడమనేది అతి ముఖ్యం.

అయితే అధ్యక్షుని ఎన్నుకొనేహక్కు ప్రజలకిచ్చినపుడు, అతనిని తొలగించే హక్కు ప్రభుత్వం తీసికొనేబదులు వోటరులకే యివ్వడం అవసరం.

ప్రత్యేక స్థానాలు ఎత్తివేయడం, కుల మత ప్రాతినిధ్యాలు తీసివెయడం మంచిదే. కాని, గ్రామ కక్షల కారణంగా అణగిపోకుండా మైనారిటీలకు తమ ప్రతినిధులుకూడా వుండడానికి అవకాశం కల్పించడానికి ఈనాడు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం, జిల్లా సిబ్‌బోర్డుల ఎన్నికలలో అమలు జరుపుతున్న సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటు పద్ధతి అమలు జరపడం మంచిది.

అదనంగాయిచ్చిన అధికారాలు సూక్ష్మంగా, మాత్రప్రాయంగా అంగీకారయోగ్యమే అయినా ఆచరణలోవుండే యిబ్బందులను గురించి పూర్తి వివరాలు చర్చచేసి నిర్ధారణ చేయవలసివున్నది. బిల్లు పూర్తిరూపం ప్రభుత్వవిమర్శ తేలితేగాని ఈ సంగతి యిదమిత్థమని తేల్చలేము.

ఆర్థికంగా గ్రామ ఖర్చులనుబట్టి నూటికి 12½ వంతులు యిస్తామంటే చాలదు. భూమిపన్ను అభివృద్ధి క్రమానుగతంగాచేసి అందులో కనీసం నాల్గవవంతైనా గ్రామ ఖర్చుల కివ్వాలి.

అజమాయిషీ జిల్లాబోర్డులనుంచి ప్రభుత్వం తీసికొన్నందువల్ల ఈ విధానయుగంలో పెద్ద తేడా కనుపించదు. ఆచరణలో ప్రయోజనం లభించితే సంతోషింపదగిందే. ఈ బిల్లులోని సూత్రాలు ప్రజాస్వామ్యాభివృద్ధికి అనుగుణంగా శాసనమయ్యేటట్లు అదంతా కూడా ప్రజాస్వామ్యాభివృద్ధి జరిగేటట్లు చూడడానికి ప్రజలు పూనుకోవాలి.

సత్తెనపల్లి 15-6-49 } ఇట్లు వావిలాల గోపాలకృష్ణయ్య.

ఆంధ్రులకు చెన్నపురి 'అద్దంలోనిచందమామ'

"రాష్ట్రనిర్మాణానికి పట్టాభిగారి సలహాను ఆమోదించండి"

శ్రీ న్యాయపతి నారాయణ మూర్తిగారి వినతి

మద్రాసు జూన్ 20—

శ్రీ న్యాయపతి నారాయణమూర్తిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రరాష్ట్ర సమస్య ఒక విషావగాధగా పరిణమించింది.

"రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి నాయకత్రయ నివేదికలో సంతకంచేసినందుకు ఆయనను నానా విధాలుగా దూషించడము తప్పితే వెంటనే ఎంతవరకూ వస్తే, అంతవరకు పరిగ్రహించి మిగతా హక్కులకోసం, యితరవివరములకోసం యింకా ఎటుతరంగా ఆందోళన చేసే సదవకాశాన్ని ఆంధ్రదేశం కోలుపోతున్నది.

"పట్టాభిగారి పంథాను అధిక్షేపించేవారు యింకేదైనా విధానం సూచిస్తున్నారా? లేదే! 'ఈ లోపల తవణమే మించిపోగలదు.' "మద్రాసు మనకు వస్తేనే—అది వచ్చిననాడే ఆంధ్రరాష్ట్రం"—అనే వినాదం, యిన్నాళ్లూ "ఆంధ్రరాష్ట్రం వద్దన్న" వారికీ, "రాకపోతే నేమి" అంటూ వున్నవారికీ, మంచి ఊతం, ఉపాయం యిచ్చింది.

"మాకూ ఆంధ్రరాష్ట్రం కావాలి. కాని, అది మద్రాసు పటణంతో సహా రావాలి. ఇప్పుడు రాష్ట్రం తక్షణం రాకపోతే నేమి?" అనే యుక్తివాదం ఒకటి బయలుదేరింది. దూరదృష్టి గల వారందరూ ఈ వితండవాదంలోని అంతర్యార్థం ముఖ్యంగా తెలుసుకోవాలి.

"అది తెలుసుకొనే డాక్టరు పట్టాభిగారు యీ పట్టు తప్పి పోకూడదనే, నాయకత్రయ నివేదికలో సంతకంచేసి, ఆంధ్రరాష్ట్ర సమస్యకు జీవంపోసి యీ మాత్రం నిలబెట్టారు. ఆయన సంతకం చెయ్యకపోతే, ఆ నివేదికే ఉండదు, ఆంధ్రరాష్ట్ర సమస్యేలేదు, భాషారాష్ట్ర నిర్మాణ సిద్ధాంతమేలేదు. ధార్ కమిటీ సూచనలే ఈ విషయమును గూర్చిన అంతిమ వచనంగా యింకొక పురుషాంతరం వరకూ మన పీకకు చుట్టుకొని వుండేది.

"ఇప్పటికైనా మనం వాస్తవిక రాజకీయ దృష్టితో విషయాన్ని అవగాహన చేసుకోవాలి. అద్దంలోని చందమామకోసం బుట్టలోని మామిడి పండు మాట మరచిపోకూడదు. కాబట్టి ఆంధ్రులంతా నాయకత్రయ నివేదికను తక్షణపుక్రియగా పరిగ్రహించి ప్రకటించాలి.

"మున్ముందు బొంబాయితోపాటే, బొంబాయికి వలెనే, అదేపద్ధతిని మదరాసు పట్టణపు భవిష్యత్తును నిర్ణయించాలని కోరవచ్చును. అట్టి కోరికను తెలియచెయ్యడం అవసరంగాని, అన్యాయంగాని ఏమీ ఉండదు.

"డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు రాష్ట్రపతిగా తాము యివ్వటిలో ఏది, ఎంతవరకూ ఎలాగు చేయుటకు అవకాశమున్నదో అదిచేశారు అంతకంటే ఎక్కువ చేయలేదనీ, మరొకవిధంగా చెయలేదనీ అధిక్షేపించడం ఒక వితండవాదం; [illegible].

"తక్షణం ఆంధ్రరాష్ట్రమంతటా జిల్లా సభలను, తాలూకా సభలను జరిపిగాని, ఆంధ్ర శాసన సభ్యులను మునిసిపల్ చైర్మన్‌లను, ఆంధ్ర విశ్వకళా పరిషత్సభ్యులను, ఆంధ్రరాష్ట్ర, కాంగ్రెస్ సభ్యులను, ఎ. ఐ. సి. సి. ఆంధ్ర మహాజనసభ, రాయలసీమ మహాజనసభల స్థాయిసంఘ సభ్యులను సమావేశపరచి ఒక కన్వెన్షన్ జరిపి, నాయకత్రయ సూచనను అంగీకరిస్తూ తీర్మానించాలి.

"తిరిగి రాజ్యాంగపరిషత్తు సమావేశమయ్యే జూలై 25వ తేదీకి, నేటికి మధ్య కావలసినంత వ్యవధి ఉన్నది. ఈ కాస్త వ్యవధికూడా మనం జారవిడచితే, వరదలోని బురద ప్రాయంగా మన ఆంధ్రరాష్ట్ర సమస్యకూడా కాలప్రవాహంలో కొట్టుకుపోతుంది. ఇది ముమ్మాటికీ నిశ్చయం."

జప్తుచేసిన ఆస్తిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నందుకు అరెస్టు

(మన విలేఖరి)

కాళహస్తి, జూన్ 18—

కాళహస్తి సమీపంలోని కొనతనేరి గ్రామంలో సంఘ పుల్లమనాయుడు ఆస్తిని జప్తుచేసి గ్రామమునసబు స్వాధీనం చేసుకున్న సందర్భంలో నాయుడుగారు దౌర్జన్యంచేసి పశువులను మునసబు స్వాధీనంలోనుంచి తోలుకొని తన యింటికి పోయినాడట. పోలీసులకు ఈ విషయం రిపోర్టుచేయగా ఇండియన్ పీనల్‌కోడ్ 379 వ సెక్షన్ ప్రకారం ఆయనను 16 వ తేదీని అరెస్టు చేశారు.

రాజంపేట వర్తకుని అరెస్టు

రాజంపేట, జూన్ 18—

దొంగ పర్మిట్లతో 11 బస్తాల వడ్లను మిల్లులో ఆడించడానికి ప్రయత్నించాడన్న ఆరోపణపై రాజంపేట వ్యాపారస్తుడు యలకంటి గురవయ్యను 17 వ తేదీన రాజంపేట పోలీసువారు నిర్బంధించి వడ్లను స్వాధీనపరచుకొన్నారు. 1946 వ సంవత్సరం ఎసెన్షియల్ సప్లైయిస్ ఆక్ట్ ప్రకారం అతనిపై చర్య తీసుకున్నారు.

మద్యనిషేధ చట్టంకింద శిక్ష

రాజంపేట, జూన్ 18—

4 డ్రాముల దొంగ సారాయము యింటిలో ఉంచుకున్న నేరానికిగాను రాజంపేట పోలీసువారు 17 వ తేదీరాత్రి ఈ గ్రామంలో ఒకనిని అరెస్టు చేశారు. రాజంపేట "స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు శ్రీ యస్. వెంకటాచార్యులుగారు మద్యనిషేధ చట్టం క్రింద ఆయనకు నెల పదిహేను రోజులు కఠిన కారాగార శిక్ష విధించారు.

తెలుగునాడు

విజయవాడ

19 వ తేదీని విజయవాడ పట్టణ శిబిర కేంద్ర కాంగ్రెస్ వర్కర్ల సంఘం ఆధ్వర్యాన శ్రీ సాయిబాబా దేవాలయం ఆవరణలో విజయవాడ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారి అధ్యక్షతను జరిగిన సభలో గాంధీ శిలా విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు విగ్రహాన్ని ఆవిష్కరించారు. గాంధీజీ సూత్రాలను ఆచరణలో పెట్టడం తప్ప, దేశంలో శాంతి స్థాపనకు మార్గాంతరం లేదని వుపన్యాసకులు ఉద్ఘాటించారు. దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. రాత్రి కరుణశ్రీ నాట్య మండలివారు నాటకాన్ని ప్రదర్శించారు.

చీరాల

ఈపూరి గవర్నమెంటు ఆసుపత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ శ్రీ సి వి. యతిరాజులుగారిని కూనూరుకు జిల్లా సర్జన్‌గా బదిలీచేశారు. ఈ సందర్భంలో ఆయన గౌరవార్థం స్థానిక వైద్యుల సంఘమువారు తదితర మిత్రులు విందులు, తేనీటి విందులు చేశారు. డాక్టర్ యతిరాజులుగారు యిక్కడి ఆడ డాక్టర్ సాగబేగ్‌ంపతికి చార్జి అప్పచెప్పి వెళ్ళారు.

• • •

హిందూపూర్ మునిసిపల్ కమిషనర్ శ్రీ వి. చంద్రారెడ్డిగారిని ఈ ఊరి మునిసిపల్ కమిషనర్‌గాను, ఆయన స్థానే ఈ ఊరి మునిసిపల్ కమిషనర్ అండ్ స్పెషల్ శ్రీ ఆర్. గణపతిరావుగారిని నియమిస్తూ ప్రభుత్వంవద్దనుంచి ఉత్తరువులు జారీచేసింది.

చక్రధరపురం

ఈ నెల 17 వ తేదీని శ్రీ పొన్నగడ్డల సత్యనారాయణగారు సతీసమేతంగా చక్రధరపురం వచ్చినసందర్భంలో ఆంధ్రజనసంఘం యాజమాన్యమున యిచ్చట తాణాకాంగ్రెసు అధ్యక్షులు, సంఘాధ్యక్షులు అయిన శ్రీ కె. ఆంజనేయులుగారి అధ్యక్షతనుసభ ఏర్పాటు చెయ్యబడింది. ఆంధ్రభాష ఆంధ్రసంస్కృతిని గురించి శ్రీ సత్యనారాయణగారు ఉపన్యసించారు. ఆంధ్రులు, ఆంధ్రేతరులు పలువురు సభకు హాజరైనారు. ఆయన యిక్కడనుండి "ఆంధ్రా" బయలుదేరివెళ్లారు.

ఉయ్యూరు

శ్రీ యన్. రామస్వామిగారి అధ్యక్షతను ఈ గ్రామంలో 16 వ తేదీని బహిరంగసభ జరిగింది. జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కాకాని వెంకటరత్నంగారు పతాకోత్సవం చేశారు. జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి తమ ఉపన్యాసంలో విద్యార్థులకు రాష్ట్రభాషా ఆవశ్యకతను గురించి తెలియజేశారు. తరువాత విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సి. విద్యాలంకార్ రాష్ట్రభాషా ఆవశ్యకతను గురించి ప్రసంగించి సంస్థకు ప్రజల సహాయాన్ని అర్థించారు. ఈ విద్యాలయం భవిష్యత్తులో రాష్ట్రభాషా ఉచ్ఛశిక్షకు ఆశయమవుతుందని ఆశించారు.

తణుకు

పెనుకొండ సబ్ ఇన్‌స్పెక్టర్ మిస్టర్ యమ్ హెసాముద్దీన్ అసిరిపల్లి గవరమ్మ అనేఆమెను అరెస్టుచేసి దొంగలించబడ్డ బంగారంపు తిస్తువాదిని ఆమెవద్ద పట్టుకున్నారు.

బారువ

ఈనెల 15 వ తేదీని బారువ పట్టణకాంగ్రెసు కార్యాలయంలో జాతీయ కార్మిక కాంగ్రెస్ ఆధ్వర్యాన బర్మా భారతీయ కాందిశీకుల సమావేశం జరిగింది. బారువ పంచాయితీబోర్డు ఏరియాలో నివసించే గ్రామములలో అధిక సంఖ్యాకులైన బర్మా భారతీయులకు సర్వవిధాల సహాయం చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. వారి యిండ్లకు పన్నులు హెచ్చించడం ప్రస్తుతానికి నిలిపి వెయ్యవలసిం దని కోరుతూ తీర్మానించారు.

కశింకోట

ఉత్తర విశాఖజిల్లా అనకాపల్లితాలూకా కశింకోట సెంటర్ ఉపాధ్యాయ సంఘమువారిచే ప్రారంభింపబడిన వృత్తివిద్యా శిక్షణ కేంద్రానికి 15వ తేదీని ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంలో అనకాపల్లి రేంజి సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. వి. తిరుమలరావు పంతులుగారు సభకు అధ్యక్షత వహించారు. సదరు రేంజి జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. చిన్నపంతులుగారు, ఆ రెండెస్సు ఆఫీసర్ శ్రీ సి. ఎస్. రామచంద్రమూర్తిగారు, వృత్తివిద్యా వేత్త శ్రీ కంఠారక్కశాస్త్రిగారు ఉపన్యసించారు. శ్రీమతి టి. జోగులమ్మగారు ఉపాధ్యాయులకు శిక్షణ యిచ్చుటకు దయతో అంగీకరించారు.

"జాతీయ విధానాన్ని అనుసరించడమే ఉపాధ్యాయుల విధి"

రాష్ట్రకాంగ్రెసు ఉపాధ్యక్షుని హెచ్చరిక

విజయవాడ, జూన్ 17—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ వి. తిమ్మారెడ్డిగారు క్రిందిప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రదేశంలో ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి రెండుసంవత్సరములు పైబడుతున్నది. ఈ సంస్థను ప్రారంభించినవారు ఒక రాజకీయతత్వానికి సంబంధించినవారని ప్రారంభంలోనే ఆందరికి అనుమానం కలిగింది.

"1948 ఫిబ్రవరిలో విజయవాడలో రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ మహాసభ జరిగినప్పుడు శ్రీ హరిసర్వోత్తమరావుగారు ఆ సభలో పాల్గొన్నారు.

"ఆ దినమే రాష్ట్రకాంగ్రెస్ ఆఫీసులో ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్‌లోని సభ్యులు కొందరు సమావేశమై ఫెడరేషన్ కమ్యూనిస్టుల నాయకత్వాన నడుస్తున్నది. కాబట్టి జాతీయదృక్పథం కలిగిన ఉపాధ్యాయులందరు ప్రత్యేక సంస్థను స్థాపించుకోవలెనని ఆలోచించిరి. కాని యింతవరకు ఆ వుద్దేశం కార్యరూపం దాల్చలేదు; ఇప్పుడు శ్రీ డి. సనత్కుమార్ శర్మ (కృష్ణా), వి. వి. సుబ్బయ్య (గుంటూరు), ఎ. రామమూర్తి, పి లక్ష్మీపతిరాజు (పశ్చిమగోదావరి) మొదలగు ఉపాధ్యాయ సోదరులు ప్రత్యేక సంఘాన్ని ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ పరిషత్తు అనే పేరుతో స్థాపించారు. ప్రథమ రాష్ట్ర సమావేశం జులైలో భీమవరంలో జరుపనున్నారు.

"జాతీయవిధానం అవలంబించే ఉపాధ్యాయ సంస్థ లేకపోవడంవల్లనే ఉపాధ్యాయులందరు కమ్యూనిస్టుల నాయకత్వం వహించిన ఫెడరేషన్‌లో చేరారు. ఫెడరేషన్ కమ్యూనిస్టుల నాయకత్వాన నడచుచున్నదని ఉపాధ్యాయ సోదరులు గమనించాలి. ఫెడరేషనే కమ్యూనిస్టు నాయకత్వాన నడచుచున్నదని శ్రీ హరిసర్వోత్తమరావుగారు, శ్రీ పాతూరి నాగభూషణంగారు, శ్రీమతి ఈడ్పుగంటి రత్నమాంబగారు మొదలగు ప్రముఖులు రుజువుచెయ్యగలరు. పిందిన మాత్రాన పూర్వాపరములు తెలిసికొనక కాంగ్రెసు నాయకులు కొందరు ఫెడరేషన్ సమావేశాలలో వేదిక లెక్కుచున్నారు. ఇకమీదట కాంగ్రెసు నాయకులు ఈ విషయమై జాగ్రత్త వహించవలసిందని కోరుతున్నాను.

ఉపాధ్యాయులు కమ్యూనిస్టు ప్రచారానికి తోడ్పడకుండా జాగ్రత్తపడవలసిందిగా ప్రార్థపూర్వకంగా ప్రభుత్వాన్ని కోరాను. ఇదైనా ప్రభుత్వం ఈ విషయమై, ఖోగట్టా తీసి ప్రభుత్వపు డబ్బుతో జరిగే కమ్యూనిస్టు ప్రచారాన్ని నిరోధించాలని కోరుతున్నాను.

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యాయపరిషత్తు అభివృద్ధిని కోరుచున్నది. ఉపాధ్యాయసోదరులు, జాతీయనాయకులు పరిషత్తును బలపరచవలెనని కోరుతున్నాను."

జయంతి గ్రామంలో పోస్టాఫీసు

జయంతి, జూన్ 17—

కృష్ణాజిల్లా నందిగామతాలూకా జయంతి గ్రామంలో [illegible] వ తేదీని బ్రాంచి పోస్టాఫీసు స్థాపించబడింది.

బర్మా కాందిశీకుల యిక్కట్లు

ప్రధానివద్దకు రాయబారం

మద్రాసు, జూన్ 19—

నేటి ఉదయం శ్రీ గౌతు లచ్చన్న (ఎం. ఎల్. ఎ.) గారు, శ్రీ భూపతి సత్యనారాయణరాజు (ఎం. ఎల్. ఏ.) గారు, శ్రీ కొత్తపల్లి పున్నయ్యగారు కలిసి ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా వద్దకు రాయబారం వెళ్ళి రాష్ట్రంలో నివసించే బర్మా కాందిశీకుల కష్టనష్టాలను, దైన్యస్థితిని తెలియజేస్తూ ఒక మెమొరాండంను సమర్పించారు.

రాజకీయ బాధితులకు భూములు మంజూరు చెయ్యడంలో, ఎస్టేట్లు స్వాధీనం చేసుకోడంలో ధాన్య సేకరణ విధానంలో, గంట్యాడ కాల్పుల విషయంలో ప్రభుత్వం తీసుకోదగు చర్యలను గూర్చి వారు క్రింది విధంగా సూచించారు.

భూములను మంజూరుచెయ్యడంలో రాజకీయ బాధితులే "సర్వే" నెంబరులను వెతుక్కోనవలెనని అధికారు తెలియజేశారు. అష్టకష్టాలు పడి "సర్వే" నెంబర్లు సంపాదించుకొన్నను పి. డబ్ల్యు. శాఖాధికార్లు తరచు ఏవో అభ్యంతరాలు పెడుతుంటారు. అందుచేత కాలవిలంబనకు, అనవసరపు రగవులకు రాజకీయబాధితులు గురిఅవుతున్నారు. కావున ప్రభుత్వ ఆక్షేపణలకు అవకాశం లేని భూముల పట్టికను ప్రభుత్వాధికారులే తయారు చేసి, భూములను మంజూరీ చెయ్యడంలో ఆ యా తాలూకాలలోని బాధితులకు మొదట, తరువాత యితర తాలూకాల వారికి యిచ్చే ఏర్పాటుచెయ్యాలి. "జమీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నపుడు పరిమితినిబట్టిగాక, రైతులను కోర్టుల కెక్కిస్తూ, అప్పులు, డిక్రీలు మొదలగు అల్లరులకు, దౌర్జన్యాలకు గురిచేస్తున్న జమీలను వెంటనే స్వాధీనం చేసుకోవాలి. అట్టి జమీలపట్టికను వెంటనే తయారుచేయించాలి. తరువాత ప్రాంతాలలో ధాన్య సేకరణను నిలుపుదలచెయ్యాలి.

గంట్యాడ కాల్పులగూర్చి ఎట్టి దర్యాప్తు తీసుకొంటున్నదో యింతవరకు తెలియకపోవడంచేత రైతులలో ప్రభుత్వ వైఖరిగూర్చి అనుమానాలు పెరిగిపోతున్నవి."

ప్రధాని అన్నివిషయములు సావకాశంగావిని రాయబారంవారు చేసిన సూచనలవిషయమై శ్రద్ధవహిస్తానన్నారు. రాజకీయ బాధితులవిషయమై రెవెన్యూమంత్రినికూడా చూడవలసిందిగా ఆయన సూచించారు.

వేలివెన్నులో తొమ్మిదిమంది కమ్యూనిస్టుల అరెస్టు

తణుకు, జూన్ 19—

కొవ్వూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఎస్. ఆర్. స్వామినాయుడుగారు తణుకు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. వీరన్నగారు పెనుగొండ. సబ్ ఇన్‌స్పెక్టర్ యమ్ హిసాముద్దీన్, నిడదవోలు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వి. సుబ్బారావుగారు, అత్తిలి సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్ మున్నగువారితోను, రిజర్వు పోలీసు సిబ్బందితోను తణుకు తాలూకాలో కమ్యూనిస్టు కేంద్రమైన వెలివెన్ను గ్రామంపై 18వ తేదీని దాడిచేసి పోలీసులకుదొరకకుండా తప్పించుకుతిరుగుతున్న తాడేపల్లిగూడెం తాలూకా కమ్యూనిస్టు యాళ్ళబండి తాతాలు, చిట్టూరి రామచంద్రరావు, బూరుగుపల్లి సూరన్న, రాచర్ల పాపయ్య. శీలి మహంకాళి మరి కొందరు మొత్తం తొమ్మిదిమందిని క్రిమినల్ ప్రొసీజర్ చట్టం 51 వ సెక్షన్‌కింద అరెస్టుచేసి రిమాండులో ఉంచారు.

జిల్లాబోర్డు ఎన్నికల అభ్యర్థిత్వ రుసుం

రాష్ట్రకాంగ్రెస్ అధికారాలను గురించి శ్రీ బొమ్మా శేషురెడ్డిగారి విమర్శ

నెల్లూరు, జూన్ 20—

శ్రీ బొమ్మా శేషురెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"18 వ తేదీని "ఆంధ్రపత్రిక"లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు చేసిన ప్రకటన చాలా ఆశ్చర్యం కలిగించింది. 1946 వ సంవత్సరమున జిల్లాబోర్డు దరఖాస్తులు దాఖలైన తర్వాతనే దరఖాస్తు రుసుము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదను నియమము కార్యవర్గము వారు గావించిరను విషయము గమనింపవలెను. కార్యవర్గమునకు నియమముల మార్పు చేయు అధికారమే లేదను విషయముటుండగా దరఖాస్తులు దాఖలు అయిన తర్వాత కొంతకాలము గడువు పొడిగించి, ఆ కాలమధ్యమున కార్యవర్గం వెనుకటి నిబంధనను మార్పు చేశారు. మార్పు ప్రకటన చేయకముందు దాఖలైన దరఖాస్తుదారుల రుసుము ప్రాతనియమావళి ననుసరించి వాపసు చేయకుంటుట న్యాయమా?

"ప్రచారనిధికిగాను వసూలు చెయ్యబడిన అభ్యర్థిత్వ రుసుము 50 రూపాయలు. ఎన్నికలు ఆపబడి ప్రచారమే అవసరము లేకపోయినను ఆ రుసుము అంతా రాష్ట్ర. జిల్లా సంఘాలు విచారణకై ఖర్చు పెట్టబడినదనుట రాష్ట్ర సంఘమునకు అప్పీలు రుసుము మాత్రమే చెందవలసి వుండగా ప్రచారనిధిలోని 4 వ భాగము కూడా విచారణకే ఖర్చు అయినదని చెప్పుట సమంజసము కాదు.

"రాష్ట్ర అప్పీలు రుసుం ఏయే జిల్లాలలోయెంత వసూలైనది? వారి విచారణకు జిల్లాలలో ఎంత ఖర్చు అయినది? ఏ జిల్లాలలో యెంత ప్రచారనిధి నుండి వసూలు చేశారో రాష్ట్ర సంఘమువారు పత్రికా ముఖమున ప్రచురించుచూ సభ్యులకు తెలుపగోరెదను.

"జిల్లా సంఘాలు కూడా ఆయాజిల్లా సంఘములకు వసూలైన రుసుము, వారి విచారణకైన ఖర్చులు ఆయాజిల్లా కాంగ్రెస్ సభ్యులకు అందజేయునటుల ఉత్తరువులు గావింపగోరుచున్నాను.

"కాంగ్రెస్ వీరిలో కలిగిన అపోహలను తొలగించుటకై ఈ ప్రకటన చేయుట అత్యవసరమని భావించి రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శిగారిని కోరుచున్నాను."

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయ కార్యదర్శి స్థానిక సంస్థల నియమావళిని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంవారు మార్పు చెయ్యటం చట్టసమ్మతమని సమర్థించడం సరిగాదు.

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గానికి మే 10 వ తేదీని అధికార మొసగిన సర్వసభ్య సమావేశం ఏతీర్మానంలో "నియమముల మార్పు అధికారము కార్యవర్గమునకు నొసగుట" అనే సత్యము ఉన్నదని కార్యదర్శి చెప్పగలరా?

"నియమావళిని మార్పుచేసే అధికారం ఏ పరిస్థితులలోను కార్యవర్గానికి లేదనే విషయం కార్యదర్శి గమనించలేదు. మరే యితర సంఘంలో అయినా నియమము మార్పుచేయు అధికారం ఆ కార్యవర్గానికి కలదని చూపగలరా? కార్యవర్గం మార్పు పాఠాన్ని తయారు చేయవచ్చు. అది జనరల్‌బాడీచే ఆమోదింపబడ్డ మీదటనే మార్పు చెల్లనగును.

"సర్వసభ్య సమావేశంలో చేసిన మార్పులను సహితం ఆలిండియా కాంగ్రెస్ సంఘమువారు ఆమోదించినగాని మార్పులు చట్టసమ్మతం కాజాలవు.

"నియమావళి మార్పులు ఎట్టివైనా క్రమ పద్ధతులపై చేసినచో ఆక్షేపణ ఉండదు. ఆయా రాష్ట్ర పరిస్థితులను అనుసరించి ఆలిండియా కాంగ్రెస్ నియమావళికి లోబడి నియమావళి మార్పుచేసుకొనుట సమంజసమే. సక్రమంగా ప్రవర్తించదనియెడల రాష్ట్ర కాంగ్రెస్ సంఘ విషయమునసైనను, పొరపాటులను సరిదిద్దుట ఆలిండియా కాంగ్రెసువారి విధి. ఇది [illegible] భావముపై తీర్పుగావించవలసిన విషయముకాదని మనవిచేయుచు, ఆలసించక వెంటనే ఆలిండియా కాంగ్రెస్‌వారిని తీర్పు గావింపగోరుచున్నాను."

పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు కాంగ్రెసు అభ్యర్థుల దరఖాస్తులు

గడువు పొడిగింపు

ఏలూరు, జూన్ 19—

పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు ఎన్నికలకు కాంగ్రెసు తరపున పోటీచేసే అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపడానికి గడువు జూన్ 23 వ తేదీవరకు పొడిగిస్తూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీవారు ఉత్తర్వులను జారీచేసినట్లు రూఢిగా తెలియవచ్చినది.

జిల్లా కాంగ్రెసు ఆఫీసులో దర్యాప్తు చెయ్యగా, పశ్చిమ గోదావరిజిల్లా బోర్డుకు నిర్ణయింపబడిన 43 మంది సభ్యుల స్థానాలకు గాను, ఇంతవరకు 90 మంది సభ్యులు కాంగ్రెసు టిక్కెట్టుమీద ఎన్నికలలో పోటీ చేయడానికి కాంగ్రెసుకు దరఖాస్తులు పెట్టినట్లు తెలుస్తున్నది.

హిందూమత స్వీకారం

(మన విలేఖరి)

గూడూరు, జూన్ 15—

నేటిదినం పుదయం శ్రీ కోదండ రామాంజనేయ స్వాములవారి దేవాలయంలో, గోరీల ఆరోగ్యస్వామి అనే క్రైస్తవయువకుడు, వైదిక ధర్మప్రకారం, హోమ యజ్ఞోపవీత ధారణలతో హిందూమతాన్ని స్వీకారంచేశాడు. పండిత కామేశ్వరరావుగారు ఆచార్యత్వం వహించారు. ఆరోగ్యస్వామిగారికి, జి. రామచంద్రయ్య అని నామకరణంచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

గంజాం-కోరాపుట్టి ఆంధ్ర మహాసభ తృతీయ సమావేశం ఈ నెల 26,27 తేదీలలో బరంపురంలో జరుగుతుంది.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, జూన్ 21—

అమ్మకం వస్తు	రూ. అ. పై.
సవరం చిల్లరధర	76- 0-0
పొత్తా బంగారం	118 10-0
మూసా బంగారం	117- 4-0
వెండి వందతులాలు	186- 0-0
వెండి తులం	1-14-6

ఆముదం

"తిరుపత్తూరు" (500 పౌన్లు) బారువ	3[illegible]0- 0-0	

కొబ్బరినూనె

(37 పౌన్లు) గల డబ్బా 1 కి	31-4-9	31-12-9

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) కెండీ వరకు బజారు ధర	176-0-0	181- 0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	364-0-0	365-0-0

పంచదార

చిల్లర ధర) వీసె 1-3		1- 5-0
బోరా (25 వీసులు)	10-0-0	12-0-0
సుగర్ (క్యాండీకి	..	13- 0-0
ఫ్లవర్ సుగర్ (క్యాడీ)	..	13- 8-0
కాన్పూర్ (2 అందరు)	91-0-0	92-8-0

న్యూయార్క్ ప్రత్తి [జులై]

న్యూయార్క్, జూన్ 20—

నేటి ఓపెనింగు	33 03
నేటి క్లోజింగు	3[illegible].07

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ ఏకాదశి

బుధవారం జూన్ 22-వ తేదీ

ఏకాదశి పగలు 1-28 గంటలవరకు

భరణి నక్షత్రం తె॥ 3-41 గంటలవరకు

వర్జ్యం: ప॥ 1[illegible]-59 మొదలు 1-44 వరకు

రేడియో

(గురువారం, జూన్ 23)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 వేణుగానం; కారనెట్; 7-30 పాట: డి. సరోజిని; 8-15 పాట: అధికార్ల నరసింగరావు; 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 పాట: డి. సరోజిని; 6-10 స్థానిక వార్తలు; 6-20 పాట: అధికార్ల నరసింగరావు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే); 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 రికార్డులు; 7-45 సింహావలోకనం; తెలుగు సాహిత్యసమీక్ష; ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి; 8-0 గంటలకు "మమకారము" నాటిక—రచన: నార్ల చిరంజీవి; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8-30 రికార్డులు; 9-15 సారంగి; 9-30 రికార్డులు; 10-0 గంటలకు ముగింపు.

మద్రాసు

211.32,31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-30 పాట: ఎం. డి. పార్థసారధి; 8-15 రికార్డులు.

211.32,41.32 మీటర్లలో మధ్యాహ్నం 12-30 గోష్ఠిగానం; 1-40 రికార్డులు; సాయంత్రం 5-30 నాగస్వరం; వి. మాణిక్యం; 6-20 పాట: కె. వి. అఖిల. 7 గంటలకు ఆంధ్రసమ్మేళనం; 7-30 రికార్డులు.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు; 8-30 వీణ: టి. కె. రామమూర్తి.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం: 1-50 తెలుగులో వార్తలు; 2 గంటలకు దిల్‌రుబా; 2-15 వీణ, పాట: పి. శకుంతలమ్మ; 2-45 రికార్డులు; 4 గంటలకు కె. గోపాలస్వామిచెట్టి.

60.98 మీటర్లలో సాయంత్రం 6-20 రికార్డులు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం: 7-45 సాహిత్య సమీక్ష: కొండవటిగంటి కుటుంబరావు; 8 గంటలకు జానపదగేయాలు; 9-30 పాట: శ్రీ నూరు సూర్యనారాయణ; 10 గంటలకు రికార్డులు.

మంత్రుల పర్యటనలో పత్రికా విలేఖరులకు సదుపాయాలు

కర్నూలుజిల్లా సంఘం సూచన

కర్నూలు, జూన్ 19—

కర్నూలు జిల్లా పత్రికా రచయితలసంఘ కార్యవర్గ సమావేశం నిన్న "జ్వాల" పత్రిక కార్యాలయంలో సంఘాధ్యక్షుడు శ్రీ టి. కె. ఆర్. శర్మగారికి అధ్యక్షతను జరిగింది. పత్రికల ప్రకటనపై పన్ను విధించే తలంపును విరమించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

కర్నూలుజిల్లా కలెక్టర్ తన అధ్యక్షాన జరిగే ప్రజాహిత కార్యకలాపంలోగాని తమకు సంబంధించిన సంస్థల సమావేశాల సందర్భంలో మంత్రుల పర్యటనలలోగాని పత్రికా విలేఖరులకు అవసరమైన సదుపాయాలు చెయ్యవలసిందిగా కోరుతూ మరొక తీర్మానంచేశారు.

నరసన్నపేట తాలూకా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం లోగడ తెలియజేయ్యబడ్డట్టు ఈనెల 22 వ తేదీనగాక 28 వ తేదీని జరుగబోతుందట.

సహజ సౌందర్యం

వేలకొలది స్త్రీలు ప్రతిదినం. కామినియా ఆయిల్ ఉపయోగించి వారి కేశసౌందర్యాన్ని పెంపొందింపచేసుకుంటున్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చలవనిస్తుంది. బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్
రిజిస్టర్డ్

ఉచిత సాంపిల్‌సీసాకు ఒక అణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్
రిజిస్టర్డ్

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్‌సీసాకు 4 అణాల స్టాంపు పంపండి. అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.

సోల్ ఏజెంట్లు:
ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహపుచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

"స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు"

[1949 మే 1 నుంచి ధరల తగ్గింపు]

గ్యారంటీయైన మేలురకం ఎల్లప్పుడూ తళతళలాడుతూ వుంటవి

ఆకర్షణీయమైన అనేకరకములు. పాత్రకు తగ్గ తూకం, సరసమైన ధర.

మాన్యుఫాక్చరర్స్ షో రూముకు ఒకసారి రండి: ఇండియన్ మెటల్ & మెటలర్జికల్ కార్పొరేషన్

(1) 498, మింట్ స్ట్రీట్, మద్రాసు-3.
(2) 22/522, బిగ్‌బజార్‌స్ట్రీట్, కోయంబత్తూరు.
(3) నెం. 169/1429-30, మెయిన్‌రోడ్ రథం వద్ద, శివపేట, సేలం.
(4) (శ్రీ అగస్త్య ఏజెన్సీస్). 67, సౌత్ కార్ స్ట్రీట్, చిదంబరం.
(5) ఇండస్ట్రియల్ సర్వీసెస్, 12-ఎ, మీనాక్షి కోయిల్‌స్ట్రీట్, (ఈస్ట్ చిత్రా స్ట్రీట్, సౌత్ ఎక్స్‌టెన్షన్) మధుర.
(6) ది కన్నడ కమ్మర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్, 61, టాంక్ బండ్ రోడ్, రామకృష్ణపురం, బెంగుళూరు సిటీ.

మా సరకులు అమ్మేవా రందరివద్ద తగ్గింపు ధరలకు దొరకును.

కాళ్ళపై కురుపులు 3 రోజులలో నివారణ

మీకు ఒక్కక్షణం కూడా తోచకుండా వెర్రెక్కించే రీతిగా, కాళ్లపై కురుపులు దురదపెట్టడం, మండడం ఎప్పుడైనా వుంటుందా? మీ చర్మం బీటలువేయడం, లేక పొరలు ఊడిపోవడం, లేక, నెత్తురుకారడం ఎప్పుడైనా సంభవిస్తుందా? ఇటి బాధలకు కారణభూతమైన క్రిములు ప్రపంచం అంతటా వ్యాపించివున్నాయి. వాటికి అత్లెటెట్ ఫుట్, సింగపూర్ ఇచ్, ధోబీ ఇచ్, అని అనేక పేర్లు వున్నవి. ఇట్టి బాధలను, వాటికి మూలకారణమైన క్రిములను సంహరించినమీదట గాని, నివారించడానికి వీలుపడదు. నిక్సోడెర్మ్ (NIXODERM) అనే నూతన సృష్టివిశేషం దురదను 7 నిమిషాలలో పోగొట్టుతుంది. 24 గంటలలో క్రిములను సంహరిస్తుంది. మూడు రోజులలో చర్మాన్ని, మృదువుగా, పరిశుభ్రంగా అద్దంలాగ చేస్తుంది. ఈ నిక్సోడెర్మ్ (NIXODERM) కాళ్ళమీద కురుపులనే కాక, ముఖంమీదగాని, శరీరంమీదగాని తీట, మొటిమలు, కురుపులు, రణాలు, తామర మొదలగునవి ఎంత బాధిస్తున్నా, వాటిని కూడా జయప్రదంగా నివారించగలదని గ్యారంటీ చేయబడినది. అలాగజరగనిచో, ఖాళీప్యాకేజిని తిప్పి పంపితే, సొమ్ము వాపసుచేయబడుతుంది. నేడే మీ కెమిస్టును కోరి నిక్సోడెర్మ్ (NIXODERM) సంపాదించండి. ఈసంరక్షణ మీకు హామీ నొసగగలదు.

Nixoderm చర్మవ్యాధులకు నిక్సోడెర్మ్

BD. 24/2.

ఆహార, వ్యవసాయ శాఖల సమ్మేళనం — మద్రాసు ప్రభుత్వం నిర్ణయం

అధికాహారోత్పత్తి కార్యక్రమ ఫలితాల పరిశీలనకు మంత్రుల ఉపసంఘ నిర్మాణానికి కూడా తీర్మానం

మద్రాసు, జూన్ 19—

1951 నాటికి ఆహారం విషయంలో చెన్నరాష్ట్రం స్వయం సమృద్ధి కావడానికి వీలుగా శీఘ్రగతిని ఆహారోత్పత్తి ఇతోధికం చేసే లక్ష్యంతో ఆహారశాఖ కమిషనర్ కార్యాలయాన్ని పునర్నిర్మించడానికి నేడిక్కడ సమావేశమైన మంత్రులు, ప్రధాన ప్రభుత్వోద్యోగులు నిర్ణయించారు.

వ్యవసాయశాఖ, ఆహారశాఖలను ఒకే సెక్రటరీ ఆధిపత్యం దకింపుంచడానికి కూడా నిర్ణయించబడింది.

1951 వ సంవత్సరంనాటికి విదేశాలనుంచి ఆహారధాన్యాల దిగుమతి నిలిపివేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వం అనుసరించదలచిన పథకాన్ని అమలులో పెట్టే సందర్భంలో ఈ మార్పులు చెయ్యబడినవి.

అధికాహారోత్పత్తికి ప్రభుత్వ శాఖలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆహారశాఖ కమిషనర్ సమన్వయం చేయడానికి వీలుగా కూడా ఈ చర్య తీసుకొనబడింది.

వ్యవసాయశాఖను, ఆహారశాఖను చేర్చి ఒకే సెక్రటరీ ఆధ్వర్యంకింద వుంచడమే ప్రభుత్వం తలపెట్టిన మార్పులలో ముఖ్యాంశం. ఈవిధంగా రూపొందే కొత్తశాఖ "ఆహారశాఖ"గా వ్యవహరించబడుతుంది ఇప్పటివరకు "అభివృద్ధిశాఖ"లో భాగంగావున్న వ్యవసాయ శాఖ యిప్పుడు ఆహారశాఖగా మార్చబడుతుంది.

వ్యవసాయ, ఆహారశాఖలు ఒకే సెక్రటరీ యాజమాన్యం కిందకు తేబడినా, రెండుశాఖలకు ఇప్పటివలెనె విడివిడిగా ఇద్దరు మంత్రులుంటారు

ఎప్పటికప్పుడు అధికాహారోత్పత్తి కార్యక్రమాలను సమీక్షించి తగు సూచనలు చేసే నిమిత్తం కొందరు మంత్రులతో ఒక ఉపసంఘాన్ని నియమించడానికికూడా నిర్ణయించబడింది.

ఇప్పుడు ఆహారశాఖ కమిషనర్‌గా శ్రీ సి. కె. విజయరాఘవన్ పనిచేస్తున్నాడు. కొద్ది వారాల నుంచి సివిల్ సప్లయిస్ కమిషనర్ విధులనుకూడా ఆయన నిర్వహిస్తున్నాడు. ఆహార శాఖ కమిషనర్ విధి ఆహారోత్పత్తికి సంబంధించిన కార్యకలాపాలను సమన్వయం చేయడం. సివిల్ సప్లయిస్, ఆహారశాఖలను ఒకే కమిషనర్ చూచుకొనడం చాలాకష్టమని అనుభవంపై తెలియవచ్చింది. అందుచేత కమిషనర్‌కు తోడ్పడేనిమిత్తం ఒక డైరెక్టరును నియమించడానికి నిర్ణయించబడింది. సివిల్ సప్లయిస్ శాఖలో కమిషనర్ మామూలుగా నిర్వహించే కార్యకలాపాలన్ని ఈకొత్త ఉద్యోగిచూచుకొంటాడు. సివిల్ సప్లయిస్ శాఖకు చెందిన రీజియనల్ డిప్యూటీ కమిషనర్‌లలో ఒకరు డైరెక్టర్ పదవికి నియమించబడుతారని తెలుస్తున్నది.

కార్యకలాపాలకుగాను ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేయబడుతుంది. ఒక సూపరింటెండింగ్ ఇంజినీర్ ఆహారశాఖ కమిషనర్ కింద కొందరు ఉద్యోగులు నియమించబడుతారు. చెరువుల మరమ్మత్తు మున్నగు కార్యకలాపాలు వీరి యాజమాన్యంకింద వుంటవి.

కొత్త ఏర్పాట్ల ప్రకారం ఆహారోత్పత్తికి సంబంధించిన స్వల్పకాల ప్రణాళికలు మున్నగునవి ఆహారశాఖ కమిషనర్ ఆధ్వర్యం కింద నిర్వహించబడుతవి. అధికాహారోత్పత్తి కృషిలో రెవిన్యూ, పబ్లిక్‌వర్క్సు, ఆహారశాఖల (వ్యవసాయశాఖతో సహా) కార్యక్రమాలను సమన్వయం చెయ్యడంకూడా కమిషనర్ కర్తవ్యమే.

మద్రాసు ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజా అధ్యక్షతను జరిగిన ఈ సమావేశానికి రెవిన్యూ, వ్యవసాయ, ఆహారశాఖల మంత్రులు, రెవిన్యూ, హోమ్, ఆహార, అభివృద్ధిశాఖల కార్యదర్శులు, ఆహారశాఖ కమిషనర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ హాజరైనారు. పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలంగారు, వేరొక సభకు వెళ్ళవలసివచ్చిన కారణంచేత ఈ సమావేశానికి హాజరుకాలేదు.

కాబూల్‌లో బ్రిటిష్ రాయబారి

అల్‌ఫ్రెడ్‌జాన్ గార్డెనెర్ నియామకం

లండన్, జూన్ 20—

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంలో సలహాదారుడు అల్‌ఫ్రెడ్‌జాన్ గార్డెనెర్ కాబూల్‌లో సర్ గైల్స్ స్క్వయిర్ స్థానే బ్రిటిష్ రాయబారిగా నియమించబడ్డాడు.

సర్‌గైల్స్ స్క్వయిర్ 1940 లో బ్రిటిష్ మంత్రిగా ఆఫ్ఘనిస్థాన్‌లో నియమించబడ్డాడు. 1948 లో ఇతడి పదవి రాయబారి హోదాకు హెచ్చించబడింది.

అల్‌ఫ్రెడ్‌గార్డెనెర్ 1930 లో బ్రిటిష్ ప్రభుత్వం ఉద్యోగంలోచేరి, దక్షిణ వర్షా, మొరాకో, సిరియా, యునైటెడ్ స్టేట్సులలో పని చేశాడు.

మద్రాసు, జూన్ 21—

మామూలు దినాలలో రోజుకు 5000 మంది, పర్వదినాలలో దాదాపు లక్షమంది తిరుపతి సందర్శిస్తారని దేవస్థానం అధికారులద్వారా తెలియవచ్చింది.

ఏడు కొండలవాని సందర్శనార్థం వచ్చే యాత్రికుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదనికూడా వారు తెలియజేస్తున్నారు.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:—విజయవాడ

బ్రాంచీలు:—గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.

సీజన్ డిపాజిట్లు

మూడు మాసములనుంచి ఆరు మాసములవరకు సీజన్ డిపాజిట్లు వందరూపాయలకుపైన అంగీకరించబడును.

నం॥ నూటికి రు. 4—0—0 చొప్పున వడ్డీ యివ్వబడును.

సదరు డిపాజిట్లు 31—10—1949 తారీఖు దాటకుండా యుండవలెను.

రు. 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేటులు యివ్వబడును.

యం. సూర్యనారాయణ, మేనేజింగ డైరెక్టరు.

బి.ఎస్.ఏ. మోటారుసైకల్ చాల కాలము పని చేయును.



బి. ఎస్. ఏ. మోటారుసైకల్లు చిరకాలము నమ్మకముగాపనిచేయుటకు ప్రపంచమంతటనూ ప్రసిద్ధికెక్కినవి. ఈ బి. ఎస్. ఏ. మోటారు సైకల్లు అనేక పందెములలో గెలుపొందినవి దీనికిముఖ్యకారణము వీటియొక్క అత్యధిక శక్తి, మన్నిక, గొప్ప చక్కని యింజనులే!

మీకు ఒక బి ఎస్ ఏ. మోటారుసైకలువుండి, దానిమీద మీరుప్రయాణముచేయునప్పుడు మీ స్నేహితులు దానియొక్క చక్కదనమును, చతురతను [illegible]

బి.ఎస్.ఏ. మోటారు సైకల్ కొనుటకు ఇది సమయము

AGTS B.S.A. 541 Telug.

కరాచికి ప్రతినిధులను పంపడానికి కాశ్మీర్ కమిషన్ నిర్ణయం

శ్రీనగరం, జూన్ 20—

నేడిక్కడ రెండుగంటలపాటు సమావేశం జరిపిన కాశ్మీర్ కమిషన్, కొన్ని అంశాలపై పాకిస్థాన్ అభిప్రాయాన్ని వివరంగా తెలుసుకోడానికి కరాచీకి ఒక ప్రతినిధివర్గాన్ని పంపడం ఉచితమని నిర్ణయించారు.

కాశ్మీర్ కమిషన్ ప్రతినిధివర్గంవారు ఒకటి రెండురోజులలో కరాచీకి బయలుదేరగలరు.

కాశ్మీర్ కమిషన్ తిరిగి రేపు సమావేశం కాగలదు.

కమిషన్ ప్రతిపాదనలకు తన సమాధానాన్ని వివరిస్తూ ఇండియా ప్రభుత్వం పంపిన తాజా వివరణలను గురించి నేటి ఉదయం చర్చించారు.

రెండు పేజీలుగల ఇండియా ప్రభుత్వం సమాధానం డాక్టర్ లొజానోకు అందచెయ్యబడింది. కొన్ని అంశాలను విపులీకరించవలసిందని కమిషన్ తరపున లొజానోకోరగా ఇండియా ప్రభుత్వం దానిని పంపింది.

చంద్రనగర్‌లో భారత జాతీయ పతాక స్థాపన

చందనగర్, జూన్ 21—

చంద్రనగర్ మునిసిపల్ భవనంలో ఈ నెల 26 వ తేదీ ఆదివారం ఉదయం జరగనున్న బహిరంగ సమావేశంలో భారత జాతీయపతాక ప్రతిష్ఠించబడుతుందని చంద్రనగర్ పరిపాలకసంఘాధ్యక్షుడు శ్రీ దేబన్‌దాస్ నిన్నరాత్రి ఇక్కడ కౌన్సిల్ సమావేశంలో ప్రకటించాడు.

పండిట్ నెహ్రూ పంపిన అభినందుల సందేశాన్ని కూడా వినిపించాడు.

నెహ్రూ సందేశానికి శ్రీ దేబన్‌దాస్ కృతజ్ఞత

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ పంపిన సందేశానికి చంద్రనగర్ పరిపాలక సంఘాధ్యక్షుడు శ్రీ దేబేంద్రనాథ్‌దాస్ క్రిందివిధంగా జవాబు పంపాడు:—

"మీరు పంపిన అభినందనలు, చంద్రనగర్ పౌరులను గురించి మీ ఉత్సాహభరితమైన సందేశమూ. కౌన్సిల్ భవనంలో జరిగిన బహిరంగ సభలో ప్రజలు విన్నారు. మీ అభినందనలకు చంద్రనగర్ ప్రజల ధన్యవాదాలు.

"మీ నాయకత్వాన చంద్రనగర్ అభ్యుదయ మార్గంలో పురోగమించగలదు."

శ్రీ దెబన్‌దాస్‌కు మిస్టర్ లహాచే అభినందన

పుదుచ్చేరి, జూన్ 20—

దక్షిణ భారతంలోవున్న ఫ్రెంచి స్థావరాలు చంద్రనగర్ అడుగుజాడల్లో నడవగలదని నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ అధ్యక్షుడు మిస్టర్ ఎ. లహాచే చంద్రనగర్ మునిసిపల్ కౌన్సిల్, పరిపాలక సంఘాల అధ్యక్షుడు శ్రీ దేబన్‌దాస్‌కు తంతి పంపాడు.

వరిపంట వృద్ధి

ఎలక్ట్రోకల్చర్ విధానం ఫలప్రదమౌతున్నదట

మద్రాసు, జూన్ 20—

చెన్నపురి శివార్లలో, ఎలక్ట్రో-కల్చర్ విధానాల ద్వారా వరిపంటను వృద్ధిచేయడానికై జరపబడుతున్న పరిశోధనలు ఫలప్రదమౌతున్నవని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

ఇట్టి అధునాతనపద్ధతులద్వారా ఆహారోత్పత్తిని నూటికి 35 వంతులు లేదా కనీసం దిగుమతుల అవసరంలేనంతగా, వృద్ధిచేయవచ్చునని తెలుస్తున్నది.

చెన్నపురికి 70 మైళ్ళదూరంలో తిరూర్‌కుప్పంలోవున్న పరిశోధక కేంద్రంలో స్పెషల్ ఎలక్ట్రోకల్చర్ ఆఫీసర్ శ్రీ ఏ. ఆర్ శ్రీనివాసరావుగారు ఈ పరిశోధనలు జరుపుతున్నారు. ఆ కేంద్రంలో 15 సెంటుభూమిలో ఎలక్ట్రోకల్చర్ పద్ధతిపై వరి పండించబడుతున్నది.

ఆసమీపంలోనే మరొక ప్రాంతంలో మామూలు పద్ధతిపై వరి పండించబడుతున్నది. ఈ రెండు ప్రాంతాల వరి నారును పోల్చిచూసినట్లయితే ఎలక్ట్రోకల్చర్ పద్ధతిపై పండించబడిన నారు బలంగా పిగపిగ లాడుతూ వున్నది. ఇది ఎక్కువ ధాన్యాన్ని తప్పకుండా యిస్తుందని శ్రీ శ్రీనివాసరావుగారు ఘంటాపథంగా చెబుతున్నారు.

ఎలక్ట్రోకల్చర్ విధానం తేలికైన పనియని విపరీత వ్యయమయ్యే యంత్రసామగ్రి అవసరం కూడా లేదని తెలుస్తున్నది. ఈ విధానం గురించి యిలా తెలుస్తున్నది:

విత్తనంకోసం వుంచిన ధాన్యాన్ని విద్యుచ్ఛక్తి ప్రసారితమైన నీళ్ళలో 36 గంటలసేపు నానబెడతారు. ఆ పిమ్మట నారునునాటి నీరు పెడతారు. ఆ తర్వాత అర్ధనిమిషానికి ఒకసారి విద్యుచ్ఛక్తిని తిరిగి ప్రసరింపజేస్తారు. ఈ పథంగా పండే వరికి తెగుళ్ళుపట్టవు.

తిరూర్‌కుప్పంలో జరుగుతున్న పరిశోధనలు పూర్తిగా ఫలప్రదమైనట్టయితే మద్రాసు ప్రభుత్వం కొన్ని వ్యవసాయ కేంద్రాలను ఎన్నుకొని ఈ పథకాన్ని అమలుపరచడానికి త్రివర్ష ప్రణాళికను సిద్ధపరచగలదని అధికారరీత్యా తెలుస్తున్నది.

ఢిల్లీకి మధ్యభారత్ ప్రభుత్వ రాయబారవర్గం పయనం

ఇండోర్, జూన్ 20—

మధ్యభారత్ ప్రధాని శ్రీ గోపీకృష్ణ విజయవర్గీయ నాయకత్వాన ఆరుగురు సభ్యులతో మధ్యభారత్ ప్రభుత్వ రాయబారవర్గం నేటి ఉదయం ఆర్థిక సంఘాన్ని కలుసుకొని యూనియన్ ఆర్థిక స్థితిగతులను గురించి చర్చించడానికి విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరింది.

సెలక్టుకమిటీ సవరణలతో అమ్మకాల పన్ను హెచ్చింపు

—మద్రాసు అసెంబ్లీ సమ్మతి

మద్రాసు, జూన్ 20—

అమ్మకాల పన్ను సవరణ బిల్లును సెలక్టుకమిటీ సిఫారసులతోసహా మద్రాసు అసెంబ్లీ నేటి మధ్యాహ్నం శాసనంగా ఆమోదించింది.

ఈ బిల్లుపై సెలక్టు కమిటీ నివేదికను ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు అసెంబ్లీలో ప్రతిపాదించారన్న వార్తను "ఆంధ్రప్రభ" నిన్ననే సంగ్రహంగా ప్రకటించింది. దీనిపై అసెంబ్లీలో జరిగిన చర్చ వివరాలను ఇప్పుడు ప్రకటిస్తున్నాము. (ఎడిటర్ "ఆంధ్రప్రభ")

ఈ బిల్లుపై సెలక్టు కమిటీ నివేదికను ప్రతిపాదిస్తూ మంత్రి గోపాలరెడ్డిగారు ఇలా అన్నారు:

"అమ్మకాల పన్ను సవరణబిల్లు ప్రతిపాదింపబడగానే ప్రజలూ, పత్రికలూకూడా ఎంతో తీవ్రంగా విమర్శించారు.

కొంతమంది సభ్యులు అవసరమైతే మిరప కాయల "సత్యాగ్రహం" చెయ్యడానికికూడా సిద్ధమయ్యారు. టీ, కాఫీ, పొగాకు, మిరపకాయలు వగైరా వ్యాపారపు పంటలకు ఇందులో చేర్చడంపట్ల అనేకమంది తమ అభ్యంతరాలను తెలియచేశారు. వీటన్నింటిమీద అదనంగా పన్ను విధించడంవల్ల పేదవారిపంట ఇంధిపై పన్ను విధించినట్లని అనేకమంది విమర్శించారు. ఈ అంశాలన్నింటిని ఒకదాని తరువాత ఒకటిగా దానిని జాగ్రత్తగా పరిశీలించిన తరువాత వ్యాపారపు పంటలపై అదనపుపన్ను విధించే ప్రతిపాదనను ఉపసంహరించుకోవడానికే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రజలకు, పత్రికలకు హర్షాన్ని కలిగించిందనే నా విశ్వాసం.

తేయాకును సైతం ఈ బిల్లు వర్తింపకుండా చెయ్యాలని తాము ఎందుకు నిర్ణయించిందీ వివరిస్తూ శ్రీ గోపాలరెడ్డిగారు ఇలా అన్నారు: యునైటెడ్ ప్లాంటర్స్ అసోసియేషన్ వారి సాక్ష్యాన్ని విన్న తరువాత, రాష్ట్రంలో తేయాకు ఎగుమతి పరిశ్రమ క్షీణిస్తున్నదనీ, ఇక ఏ మాత్రం, కొత్త పన్ను విధించినా దానిని ఈ పరిశ్రమ భరింపజాలదని ప్రభుత్వం గుర్తించింది. విదేశాలలో యీ పరిశ్రమలో పోటీఎక్కువ. అమెరికా, ఆస్ట్రేలియాలలో ఇదివరలో దక్షిణ ఇండియా టీకి ఎక్కువ మార్కెట్లు వుండేది ఇప్పుడు ఆ మార్కెట్టులలో చాలా భాగం మనం కోలుపోయాము.

సింహళదేశంతో మనం ఎక్కువగా పోటీ చేయవలసి వస్తున్నది. మనకు నష్టంరావడమల్లా లంకకు లాభించింది.

ఈ అన్ని సంగతులతోపాటు విదేశాలలో ఇండియా, లంకల మధ్యగల పోటీదృష్ట్యా కూడా తేయాకు పరిశ్రమపై అదనంగా పన్నులు విధించరాదని ప్రభుత్వం నిశ్చయించింది. మద్రాసు రాష్ట్రంలో తేయాకు పంటదారులు, డార్జిలింగ్, బెంగాల్, అస్సాం రాష్ట్రాలవారితో పోటీకి తట్టుకోవలసివున్నది. అందుకనే ఇతర ఈ రాష్ట్రం నుంచి ఎగుమతి అయ్యే తేయాకుపై ప్రభుత్వం అదనంగా పన్ను విధించదలచుకోలేదు.

సెలక్టు కమిటీ నిర్ణయాన్ని అనుసరించి మద్రాసు ప్రభుత్వం ప్రప్రథమంగా ప్రత్తిపై పన్ను విధించదలచుకున్నది. మిల్లు దగ్గర జరిగిన మొత్తం వ్యాపారంలో రూపాయికి మూడు పైసలు పన్ను విధించాలని ప్రభుత్వం మొదట్లో భావించింది. అయితే ఇక్కడ కూడా అనేక చిక్కులను ఎదుర్కొనవలసివచ్చింది. కొన్ని రకాల నూలుకు బట్టలకు మిల్లు దగ్గర ధరలను ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. అందువల్ల ప్రత్తిపై అదనపుపన్ను విధించరాదని సెలక్టు కమిటీముందు కొందరు సాక్ష్యం ఇచ్చారు. వీరి సాక్ష్యం అంతా విన్నతరువాత మిల్లుదగ్గర మొత్తం వ్యాపారంలో నూటికి అర్ధరూపాయి మాత్రమే పన్ను విధించాలని సెలక్టు కమిటీ నిర్ణయించింది. అంటే మొదట్లో ప్రతిపాదింపబడ్డట్లు నూటికి, రూపాయి తొమ్మిదిఅణాలుకాక అర్థరూపాయిమాత్రమే ప్రత్తి పంటదారులు పన్ను చెల్లించవలసివస్తుం దన్నమాట.

కాఫీహోటల్సులో జరిగినవ్యాపారంమొత్తంపై పన్నువిధించడాన్నిగురించి ప్రస్తావించి శ్రీగోపాలరెడ్డిగారు ఇలా అన్నారు.

"వారు రూపాయికి 4½ పైసలు చెల్లించాలని నిర్ణయించబడింది, వ్యాపారపు పంటలపై తాము ఇదివరకే అదనంగా అమ్మకపుపన్ను చెల్లించవలసి వస్తుందనే కారణాన హోటలు యజమానులు ఈ ప్రతిపాదన చూచి ఎంతో ఆందోళన చెందారు. ఇప్పుడు వాటన్నింటిపై అదనపు పన్నును రద్దుచేశారు. కనుక హోటలు యజమానులు దానిని చెల్లించడానికి వెనుదీయరని ఆశిస్తున్నాము ఇక చిన్నచిన్న హోటళ్ళవారి సంగతిని పూర్తిగా గమనించి ఏటాదికి ఇరవై అయిదువేల రూపాయలకుమించిన వ్యాపారం చేసేవారు మాత్రమే ఈ అదనపు పన్ను చెల్లించాలని సెలక్టుకమిటీ నిర్ణయించింది 10,25 వేలమధ్య వ్యాపారం గల హోటల్సు వారందరూ రూపాయికి మూడు పైసలు మాత్రమే పన్ను యథాపూర్వకంగా చెల్లిస్తూ వుంటారు. అందువల్ల పెద్ద పెద్ద హోటల్సు, రెస్టారెంటులు, వసతి గృహాలు మాత్రమే అదనంగా రూపాయికి 1 1/2 పైసలు పన్ను చెల్లించవలసి వస్తున్నది.

మొదటి ప్రతిపాదన ప్రకారం: హోటల్సుపై విధించిన పన్నువల్ల 22 లక్షల రూపాయల ఆదాయం రాగలదని ప్రభుత్వం భావించింది. కాని ఈ సవరణలవల్ల ఇది 10 లక్షలకు తగ్గిపోయింది.

మద్యనిషేధ విధానంపై విమర్శ

శ్రీ ఫి. నటేశన్ చర్చను ప్రారంభిస్తూ ఈ ఏడాది అమ్మకాలపన్నును హెచ్చు చెయ్యడానికి తాను వ్యతిరేకుడనని పేర్కొంటూ: తేయాకుపై పన్నును రద్దుచేసినందుకు ఆర్థికమంత్రిని అభినందించాడు.

ప్రభుత్వం ఇకముందైనా తేయాకు పరిశ్రమపై పన్ను విధించరాదనే ఆశాభావాన్ని ప్రకటించాడు. ఇప్పటికే ప్రజలు కొత్త పన్నుల భారానికి తట్టుకోలేకుండావున్నారని ఆయన విమర్శించాడు.

మద్యనిషేధ కార్యక్రమాన్ని అమలు జరపడానికి ఏటా రెండు కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నా ప్రతిచోటా ఇంకా నిషిద్ధవస్తువులు దొంగతనంగా తయారు అవుతున్నవనే తన విశ్వాసమని, ప్రభుత్వం ఈ బాధ్యతనంతా నిజాయితీగల కాంగ్రెసువాదులకు, పోలీసులకు అప్పగించితే చాలా డబ్బు మిగలగలదని అన్నాడు. జిల్లాలలో "హరికథా కాలక్షేపా"లకోసం డబ్బు ఖర్చుపెట్టడం తనకు ఇష్టంలేదని ఆయన అన్నాడు. ప్రభుత్వం ఒకవైపున డబ్బును ఇలా దుబారాచేస్తూ, మరొకవైపున కొత్తపన్నులు విధింపతలపెట్టినందుకు ఎంతో విచారాన్ని వెలిబుచ్చాడు.

శ్రీ సి. యం. కొరాలీ ప్రసంగిస్తూ యునైటెడ్ ప్లాంటర్సు అసోసియేషన్ తరపున ప్రజాభిప్రాయాన్ని మన్నించినందుకు ఆర్థికమంత్రిని అభినందించాడు. టీ, కాఫీ పరిశ్రమల ఆర్థిక స్తోమతును గురించి తాను సెలక్టుకమిటీకి వివరించానని, ఇప్పటికైనా పేదవారికి కొంతబరువు తగ్గినందుకు తాను ఎంతో సంతోషిస్తున్నానని ఆయనఅన్నాడు.

ప్రత్తిపై విధించదలచిన పన్నును ఇప్పటికైనా వదులుకోవడం మంచిదని ఆయన సూచించాడు. రాష్ట్రంలో శైశవదశలోవున్న ప్రత్తి పరిశ్రమకు ప్రభుత్వం రక్షణ కల్పించవలసివున్నది. కనుక ఏటి చివర అయినా ఆర్థికమంత్రి అసలు పరిస్థితిని పూర్తిగా పునర్విచారించగలడని ఆశిస్తున్నానని ఆయన అన్నాడు.

హోటల్సుపై విధించిన పన్నును చివరకు హోటల్సుకు వెళ్ళేవారే చెల్లించవలసి వస్తుందని ఆయన సూచించాడు.

మిస్టర్ అబ్దుల్ హమీద్‌ఖాన్ ప్రసంగిస్తూ ఆహార పదార్థాలపై ఎలాంటిపన్నులు విధించరాదని అన్నారు.

25 వేల రూపాయలు తక్కువ వ్యాపారంచేసే హోటల్సుకు ఇచ్చిన మినహాయింపు సౌకర్యం వల్ల యజమానులకు లాభం వుండవచ్చుకాని హోటల్సుకు వెళ్ళేవారికి ఏమీలేదని ఆయన అన్నాడు.

ఈ స్థితిలో సభవారు ఫలహారాలకు లేచారు ఫలహారానంతరం అసెంబ్లీ తిరిగి సమావేశమైనప్పుడు వి. ఐ. మునిస్వామిపిళ్ళెగారు ప్రసంగిస్తూ సెలక్టుకమిటీ నిర్ణయాలపట్ల తమ హర్షాన్ని తెలియచేశారు.

మిస్టర్ చిన్న కాజీర్ ప్రసంగిస్తూ ఈ పన్నులన్నీ చివరకు పేదవారినెత్తినే పడతాయి కనుక తాను ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నానని అన్నాడు.

శ్రీ యస్. యస్. వరదాచారిగారు ప్రసంగిస్తూ మిల్లుదగ్గర ప్రత్తిపైపన్ను విధించదలచుకున్నందువల్ల మొత్తం ప్రత్తివ్యాపారానికి దెబ్బతగులవచ్చునని విమర్శించారు. మామూలుగా వ్యాపారం మందగించినప్పుడు అమ్మకాల పన్ను హెచ్చుచేయడానికి ప్రయత్నించకూడదని, ప్రభుత్వం పరిస్థితులను గమనించకుండా అకాలంలో ఈ పన్ను విధించడానికి పూనుకొన్నదని ఆయన విమర్శించారు.

కాఫీ హోటల్సులో ఫలహారాలు పానీయాలపై పన్ను విధించడానికి ఆర్థికమంత్రి ప్రతిపాదనలను విమర్శిస్తూ కాఫీ హోటల్సు పెట్టడంవల్ల యజమానులు ఏవో పెద్దలాభాలు పొందుకుంటున్నారని ఆర్థిక మంత్రి భావించరాదని ఆయన అన్నారు.

కొత్తపన్నులు విధించి జీవన వ్యయప్రమాణాన్ని పెంచడానికి ప్రయత్నించరాదని ఆయన అన్నారు.

ఈ కొత్తపన్నులవల్ల అనుకున్న ఆదాయం రాకపోగా ప్రజలలో అసంతృప్తిమాత్రం విశేషంగా రేకెత్తగలదని ఆయన అన్నారు. శ్రీ ఆర్. రాఘవమీనన్ ప్రసంగిస్తూ సెలక్టుకమిటీ సవరణలను బలపరిచారు.

చర్చకు జవాబు

చర్చకు జవాబు చెబుతూ శ్రీ గోపాలరెడ్డిగారు ఇలా అన్నారు.

"కార్మికులకు జీతాలు వగైరాలు హెచ్చుగా వున్నా మనరాష్ట్రంలో వస్త్రపరిశ్రమబాగానే అభివృద్ధి చెందుతున్నది యుద్ధకాలంలో ఈ మిల్లుల యజమానులు బాగా డబ్బుగడించారు. అందువల్ల మిల్లుల దగ్గర విధించిన అమ్మకాలపన్నును వారు తప్పక చెల్లించగలరు."

శ్రీ వరదాచారిగారి విమర్శలకు జవాబు చెబుతూ అనేక చోట్ల అమ్మకాలపన్ను వసూలుచేయడానికి ఏర్పాట్లు జరగలేదు కనుక, కొన్ని వస్తువులకు అమ్మకాలపన్ను విధింపునుంచి మినహాయించవలసిన ప్రశ్నే రాదని అన్నారు.

ఇక హోటల్సుకు సంబంధించి నంతవరకు ఇప్పుడు విధిస్తున్న స్వల్పమొత్తం పన్నువల్ల ఆ వ్యాపారానికి అంతగా నష్టం రాబోదు.

అమ్మకాలపన్ను ఉద్యోగులు హోటల్సు ఆదాయం ఎంతో సక్రమంగా నిర్ణయించడానికి తమకు సాధ్యమైనదంతా తప్పక చేయగలరు కాని పన్ను ఎగవేసేవాళ్ళపట్ల ప్రభుత్వం సానుభూతిని చూపజాలదు.

అంతట ఈ బిల్లు మొదటి ప్రతిపాదనకు అసెంబ్లి ఆమోదించింది.

హోటల్సు, వసతిగృహాలు, రెస్టారెంటులు వీటికి సంబంధించినంతవరకు మొత్తం ఏడాదిలో జరగవలసిన వ్యాపారపు పరిమితిని 25 వేల నుంచి 50 వేల రూపాయలవరకు పెంచవలసిందని అభ్యర్థిస్తూ శ్రీ యస్. యస్. వరదాచారిగారు ఒక సవరణను ప్రతిపాదించారు.

శ్రీ యస్ జి. నటేశ చెట్టియార్ ఈ సవరణను బలపరుస్తూ కొన్ని కొన్ని టీ, కాఫీ దుకాణాలు, తమ వ్యాపారం మొత్తాన్ని నిర్ణయించుకోవడంకోసం లెక్కల పుస్తకాలు వ్రాయడం వారికి ఎంత కష్టమో వివరించారు.

శ్రీ ఆర్. వి. స్వామినాథన్ ప్రసంగిస్తూ ఈ సవరణను ప్రతిఘటించారు.

శ్రీ గోపాలరెడ్డిగారు తమ సవరణను ఉపసంహరించుకోవలసిందని శ్రీ వరదాచారిగారిని అభ్యర్థిస్తూ ఈ సవరణను ఆమోదించినట్టయితే అసలు బిల్లు ఆశయమే విఫలమైపోతుందని సూచించారు.

శ్రీ వరదాచారిగారు తమ సవరణను ఉపసంహరించుకోవడానికి అంగీకరిస్తూ తాను ఆర్థిక మంత్రి వాదాన్ని అంగీకరించజాలనని తన సవరణను ఉపసంహరించుకున్నంత మాత్రాన తన వాదం తప్పు అనితాను భావిస్తున్నట్టుకాదని స్పష్టం చేశారు.

అంతట తన సవరణను ఉపసంహరించుకోవడానికి సభవారు శ్రీ వరదాచారిగారికి అనుమతి ఇచ్చారు

మిస్టర్ ఎ సలాం ప్రసంగిస్తూ, హోటల్సుపై పన్ను విధించడం అన్యాయమని తాను భావించడం లేదని అన్నారు.

శ్రీ కె. టి కోసలరాం ప్రసంగిస్తూ ఈబిల్లును పూర్తిగా బలపరిచారు.

శ్రీ విశ్వనాథంగారు ప్రసంగిస్తూ అన్నపానీయాలపై మాత్రమేకాకుండా హోటల్సులో అమ్మబడే అన్ని వస్తువులపై పన్ను విధించడం మంచిదని సూచించారు.

ఆర్థికమంత్రి చర్చకు జవాబు ఇచ్చినతరువాత ఈ బిల్లు శాసనంగా ఆమోదింపబడింది.

సాగుబడి చెరువుల అభివృద్ధి బిల్లును గత సమావేశంలో వదిలివేసిన నాటినుంచి నేడు తిరిగి చర్చింపవలెనని ఆర్థిక మంత్రి గోపాలరెడ్డిగారు ప్రతిపాదించగా మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ యస్. యస్. వరదాచారి, మిస్టర్ రజాఖాన్ ప్రభృతులు తాము అందుకు సంసిద్ధమై రాలేదనగా గోపాలరెడ్డిగారు తమ ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నారు.

పంచాయితీ బిల్లు జూన్ 27వ తేదీని అడ్వర్టైజ్‌మెంట్లపై పన్ను బిల్లు బ్లాక్‌మార్కెటింగ్ వ్యతిరేక చట్టం ఆ తరువాతిరోజులలో ప్రతిపాదించబడగలవని శ్రీ గోపాలరెడ్డిగారు వివరించారు

అసెంబ్లీ జూన్ 21, 22, 23 తేదీలలోను తిరిగి జూన్ 27, 28, 29 తేదీలలోను సమావేశం కాగలదని, జూన్ 24, 25 తేదీలలో కౌన్సిలు సమావేశం కాగలదని గోపాలరెడ్డిగారు ప్రకటించారు.

అంతట అసెంబ్లీ సమావేశాన్ని మర్నాడు ఉదయం 11 గంటలకు స్పీకర్ వాయిదా వేశాడు.

మద్రాస్ కాంగ్రెసు వాదులపై చెయబడిన ఆరోపణల విచారణ

శ్రీ కళా వెంకట్రావుగారి వ్యాఖ్య

మద్రాసు, జూన్ 21—

"క్రమశిక్షణగల కాంగ్రెస్ వాదిగా, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయానికి నేను బద్ధుడైవుంటాను" అని శ్రీ కళా వెంకట్రావుగారు నేడు ఒక ఇంటర్వ్యూలో ఉద్ఘాటించారు కొందరు మద్రాసు మంత్రులపైన, కాంగ్రెస్ సభ్యులపైన చేసిన ఆరోపణలను శ్రీ శంకరరావ్‌దేవ్ విచారించడం గురించి ప్రశ్నించగా శ్రీ వెంకట్రావుగారు పై సమాధానం చెప్పారు.

"ఈ విచారణ సందర్భంగా మరొక్కసారైనా శ్రీ దేవ్‌ను కలుసుకొన్నారా?" అని ప్రశ్నించగా ఆ సందర్భంగా ఆయనను కలుసుకొనవలసిందని తాను ఆదేశించబడలేదని పేర్కొన్నారు. రాజేన్ బాబుకు సమాధానం పంపుకొన్న పిమ్మట శ్రీ దేవ్‌ను కలుసుకొనవలసిందిగా తనకు వర్తమానం రాలేదని వెల్లడించారు.

శ్రీ శంకరరావ్ దేవ్‌తోపాటు తననుకూడా విచారణ జరపవలసిందని కోరినట్లుగా వెలువడిన వార్త సత్యదూరమని పక్కాణించారు.

జులైలో సమావేశం కానున్న కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ శ్రీ దేవ్ అందచేసే నివేదికను పరిశీలిస్తుందా? అని ప్రశ్నించగా శ్రీ వెంకట్రావుగారు క్రిందివిధంగా అన్నారు.

దేశ పరిస్థితిగురించి పశ్చిమ బెంగాల్ బైఎలక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమిగురించి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ చర్చ జరుపుతుంది

శ్రీ శంకరరావుదేవ్ జరిపిన విచారణ కాంగ్రెసు అభ్యర్థి ఓటమికి సంబంధించినది కాదు అది ఈ తరగతి కిందకురాదు.

ఒక వ్యక్తికాని లేక కొందరు వ్యక్తులుకాని క్రమశిక్షణతో ప్రవర్తించని కారణంగా కాంగ్రెస్ అభ్యర్థి పరాజయం పొందినట్లు నిర్ణయించబడినట్లయితే వారందరు క్రమశిక్షణ చర్యకు గురికాగలరు."

యు. పి. బ్యాంకీల ఉద్యోగుల సమ్మె వాయిదా

కాన్పూరు, జూన్ 19—

జూన్ 21వ తేదీ నుంచి ప్రారంభంకావలసిన యు. పి. బ్యాంకీల ఉద్యోగుల సమ్మె ప్రస్తుతానికి వాయిదా వేయబడ్డదని, ప్రధానకార్యదర్శి కే.ఇ. మెహ్రోత్రా ప్రకటించాడు.

జఫ్రుల్లాఖాన్

ఇండోపాకిస్థాన్ కరాచీ సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధి వర్గానికి నాయకుడు

కరాచీ, జూన్ 20—

శరణార్థుల ఆస్తిపాస్తులకు సంబంధించిన సమస్యలను గురించి చర్చించడం కోసం జూన్ 25 26 తేదీలలో కరాచీలో జరుగబోయే, ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధి వర్గానికి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ నాయకత్వం వహించగలడని ప్రకటించబడింది.

ఈ సమావేశంలో పాల్గొనే ఇండియాప్రతినిధి వర్గానికి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ నాయకత్వం వహిస్తున్న సంగతి పాఠకులకు విదితమే

ఎం. అండ్ ఎస్. ఎం. ఎస్. ఐ. అండ్ బి. ఎన్. రైల్వే

గ్రెయిన్ షాపులకు సరకులు సప్లయి చెయ్యడానికి టెండర్లు

గ్రెయిన్‌షాపుల నిమిత్తం ఈ క్రింద పేర్కొన్న సరకులు ఆయా రైల్వేలకు విడివిడిగా టెండర్లు చైర్మన్, జాయింట్ పర్చేజింగ్ బోర్డ్, సదరన్ గ్రూప్ కేరాఫ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (గ్రెయిన్ షాప్స్) యం. అండ్ యస్. యం. రైల్వే, పార్కు టౌన్, మదరాసువారిచే 1949 జులై 6 వ తేది మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరించబడును.

2. యం. అండ్ యస్ యం రైల్వే గ్రెయిన్ షాపులకు కావలసిన సరకులు.
   (i) నువ్వుల నూనె.
3. యస్. ఐ. రైల్వే గ్రెయిన్ షాపులకు కావలసిన సరుకులు.
   (i) కూరపప్పు.
   (ii) మినపప్పు.
   (iii) నువ్వుల నూనె.
   (iv) కొబ్బరి నూనె.
   (v) ఉప్పు.
4. బి యన్. రైల్వే గ్రెయిన్ షాపులకు కావలసిన సరుకులు.
   (i) ఉప్పు.
5. టెండర్లు పంపగోరేవారు ఇందుకు నిర్ణీతమైన టెండర్ ఫారంపైనే పంపాలి. ఈ ఫారాలు షెడ్యూలు, వివరాలతోసహా. (ఒక్కొక రైల్వేకు ఒక్కొక సరుకు) దాని ఖరీదు ముందుగనే ఒక రూపాయిపంపుతున పే మాస్టర్ అండ్ కాషియర్, యం. అండ్ యస్. యం. రైల్వే, పార్కు టవున్, మదరాసుకు చెల్లించి, ఈ క్రింద సంతకం చేసినవారి ఆఫీసునుంచి పొందవచ్చును. టెండర్ ఫారం ట్రాన్స్‌ఫర్ చెయ్యడానికి వీలులేదు. దీని ధర వాపస్ చెయ్యబడదు కూడా.

గమనిక: యం. అండ్ యస్. యం. రైల్వే, యస్. ఐ బి. యన్. రైల్వేల ప్రాతినిధ్యం వహించే జాయింట్ పర్చేజింగ్ బోర్డు తరపున యం. అండ్ యస్. యం. రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ చే (గ్రెయిన్ షాపులు) ఈ టెండర్లు కోరబడుతున్నవి. ఏ టెండరయినా అంగీకరించబడిన పిమ్మట ఆ టెండర్‌దారు ఆ రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ (గ్రెయిన్ షాప్స్) తో ప్రత్యేకంగా కాంట్రాక్టు చేసుకోవలసి వుంటుందని టెండరుదార్లు స్పష్టంగా గ్రహించాలి.

ఎం అండ్ ఎస్. ఎం. రైల్వే, పార్కు టౌన్, మద్రాసు, 20-6-1949.

చైర్మెన్, జాయింట్ పర్చేజింగ్ బోర్డు, (ఎం. అండ్ ఎస్. ఎం., ఎస్. ఐ, బి. ఎన్. రైల్వేలు)

స్థాపితం 1944. రిజిస్టర్డు 520, 2689, 10

Firm Regd 2283/48 H O. [illegible] Tel:—KRIS

మా వద్ద

మినుములు, కందులు, అనుములు, పచ్చ పెసలు, సెనగలు, పప్పులదినుసులకును, సెనగకాయల సాంగిల్ పెట్టె 5"×4" సైజు మరియు తదితర సైజులలోను వడ్లు - అటుకులు. టాంగ్ జల్లెడీలును లభించును.

వివరములకు తెలుగులో వ్రాయండి:

శ్రీరామకృష్ణా అండ్ కో

జల్లెడ కర్మాగారము

గుంతకల్లు

బిషప్ అజరయ్యా

బాలికల హైస్కూల్, విజయవాడ.

సెలవుదినమునుంచి చదువుతున్న వారికి, టి. సి. లు వున్నవారికి జూన్ 21 వ తేదీని తిరిగి తెరవబడును. టి సి లు లేని క్రొత్త విద్యార్థులకు ఎంట్రెన్సు పరీక్షలు జూన్ 25 వ తేదీ శనివారం ఉదయం తొమ్మిది గంటలకు జరుగుతాయి.

— ప్రిన్సిపాల్.

WANTED

WANTED special Agents and Agents on liberal terms in all unrepresented areas in East and West Godavari Districts to represent The Premier Life and General Insurance Co. Ltd, Madras, the largest Motor Insurance Company of South India For particulars apply to'—Mr. R. RANGA RAO. Chief Agent, Peddapuram.

ఏజెంట్లు కావలెను

24 7-49 తేదీని విజయనగర అదృష్టపు బహుమతులు ఇవ్వబడును. అందువల్ల టిక్కెట్లు అమ్మకాన్ని ఎక్కువచేసి, కౌంటర్ ఫాయిల్స్, డబ్బు సాధ్యమైనంత త్వరలో మాకు పంపించవలసిందని మా ఏజెంట్లు అందరినీ కోరడమైనది. మా లక్కీ ప్రయిజ్ టిక్కెట్లు అమ్మడానికి మాకు ప్రతిచోట ఏజెంటు కావలెను. టిక్కెట్టు విలువ 0-8-0 అణాలు మాత్రమే. విజయనగర బహుమతులు 25 వున్నవి. వీటిని అమ్మేవారికి మంచి కమీషన్, బోనస్‌కూడా ఇవ్వబడును. వివరములకు:

SAI BABA CONCERNS (A)

LUCKY PRIZE Pudukkottai (S I.Ry.)

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 146
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
23-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806812

భారత చరిత్ర, సంస్కృతి
—బోధనకు అమెరికాలో ఏర్పాటు

ఫిలడల్ఫియా జూన్ 21—

పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలోని కళాశాల తరగతులలో ఈ వేసవిలో హిందూదేశచరిత్ర, భూగోళం, సంస్కృతం, హిందూస్థానీ మున్నగు భాషలను బోధించడానికి ఏర్పాటుచేయబడింది. హిందూదేశ విషయాల అధ్యాపకులకు సంస్కృత పండితుడు ప్రొఫెసర్ డబ్ల్యు. నార్మన్ బ్రౌన్ నాయకత్వం వహిస్తారు.

(యు. పి. ఐ)

స్టాలిన్ వ్యాధిగ్రస్తా అసత్యమట
అమెరికా విదేశాంగ కార్యాలయం ప్రకటన

వాషింగ్టన్, జూన్ 20—

మార్షల్ స్టాలిన్ హృద్రోగంతో బాధపడుతున్నాడని మాస్కోలోని అమెరికా రాయబారి కార్యాలయంనుంచి తమకు వార్త వచ్చినట్లు చేయబడిన ప్రకటనను నేడు అమెరికా విదేశాంగశాఖ అసత్యమని ఖండించింది.

పారిస్ సమావేశంలో రష్యా వైఖరి-ట్రూమన్ విమర్శ

"సైతాన్" బడిపంతులు

గౌహతి, జూన్ 20—

సిబ్‌సాగర్ జిల్లాలోని (అస్సాం) ఒక ప్రయిమరీ స్కూలు మాస్టరు ఆడపిల్లలను నిర్దాక్షిణ్యంగా చావమోదిన కారణంగా ఆ పిల్లల తలిదండ్రులు అతనిపై కేసుపెట్టారు. కిందికివంగి, రెండు చేతులతో చెవులుపట్టుకొని నడవలసిందిగా అతడు పిల్లలను ఆదేశించేవాడట. వారు నడుస్తున్నప్పుడు వెనుకనుంచి బెత్తంతో చావమోదేవాడట. దెబ్బలకు పుళ్లుపడితే, ఇంత సిరాపూసి ఇంటికి పంపించేవాడట.

"ఆస్ట్రియానుంచి నాకు కొన్ని భాగాలు రావలసిందే"

యూగోస్లావియా పట్టుదల

పారిస్ సమావేశ నిర్ణయాలకు తాను సమ్మతించదట

బెల్‌గ్రేడ్, జూన్ 21—

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు ప్రకటించిన ఆస్ట్రియా శాంతిసంధి షరతులను నేడు యూగోస్లావియా ప్రభుత్వం త్రోసిపుచ్చిందని యూగోస్లావ్ అధికార వార్తాసంస్థ "టాన్‌జుగ్" ప్రకటించింది.

విదేశాంగమంత్రుల నూచనలవల్ల తన ఆగ్రహావేశాన్ని వ్యక్తపరుస్తూ యూగోస్లావియా ప్రభుత్వం ఈ క్రిందివిధంగా ప్రకటించింది.

"స్లోవీన్ కరిన్‌థియాపై తనకుగల న్యాయమైన స్వాతంత్ర్య హక్కులను యూగోస్లావియా ఎన్నటూ వదులుకోబోదు. యుద్ధ నష్టపరిహారాలను, యుద్ధంలో నష్టపడిన యూగోస్లావ్ ఆస్తిపాస్తుల మూల్యాన్ని యూగోస్లావ్ రిపబ్లిక్‌కు ఆస్ట్రియా చెల్లించితీరవలసిందే. తనహక్కులకు అంతరాయం కలగడానికి యూగోస్లావియా ఎంత మాత్రం సహించబోదు."

పారిస్ ఒడంబడికపై ప్రముఖరాజ్యాల వైఖరి

లండన్, జూన్ 21—

నిన్న పారిస్‌లో ప్రకటింపబడిన అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల ఒడంబడికతో తమ తలపైగల ఒక పెద్ద బరువు దింపివేయబడినట్లు జర్మనీ భావిస్తున్నది. ఇటలీ ఈ ఒడంబడికను హర్షించింది. అమెరికా మాత్రం ఒడంబడికపై వ్యాఖ్యానాలను జాగ్రత్తగా కొంచెం వెనుకముందులు ఆలోచించుకొని మరీ చేస్తున్నది. పరిస్థితి అభివృద్ధి పొందినట్లు ఈ ఒడంబడికే స్పష్టం చేస్తున్నదని మాస్కో ప్రకటించినది.

బెర్లిన్ బ్లాకేడ్ తిరిగి విధించబడబోదని ఒడంబడిక స్పష్టం చేస్తున్నందున ఇది జర్మనీకి హర్షదాయకమైంది. ఆస్ట్రియాపై యూగోస్లావియాకు చిరకాలంగా గల హక్కులను ఈ ఒడంబడిక ద్వారా రష్యా త్రోసిపుచ్చినందున, టిటో విషయంలో కూడా మాస్కో వైఖరిలో ఈ విధమైన మార్పే రాగలదనే నమ్మకంతో ఇటలీ సంతసిస్తున్నది.

ఒడంబడిక పట్ల తమ వైఖరిని వ్యక్తంచేస్తూ ప్రపంచ రాజ్యాల ముఖ్యపట్టణాల నుంచి వచ్చిన వార్తలు ఈక్రిందివిధంగా వున్నవి.—

బెర్లిన్: నగరంలో పౌరజీవనం యథాపూర్వ ప్రకారం యెట్టి ఆటంకము లేకుండా కొనసాగడానికి ఈ ఒడంబడిక అవకాశం కల్పిస్తున్నదని బెర్లిన్ లార్డ్ మేయర్ తెలియజేశారు.

"ప్రాశ్చాత్య మండలాలమధ్య వాణిజ్యం విస్తృతం కావడానికి కల్పించబడిన ఈ అవకాశాన్ని అందరూ హర్షిస్తారనడానికెట్టి సందేహం లేద"ని సోవియెట్ అధికార వార్తాపత్రిక "టాగ్లికె రుండ్‌స్కా" ప్రకటించింది.

"ప్రాశ్చాత్య మండలాలమధ్య సంబంధ బాంధవ్యాలు అభివృద్ధి చెందినవ"ని అమెరికన్ అధికార వార్తాపత్రిక "న్యూస్‌జీటుంగ్" వ్రాసింది.

"జర్మనీ అభ్యుదయాన్ని కోరేవారు ఈ ఒడంబడికను ప్రశంసించగలరని గట్టిగా చెప్పవచ్చు"నని బ్రిటిష్ అధ్వర్యంక్రింద నడుపబడుతున్న "డీ వెయిట్" స్పష్టం చేసింది.

మాస్కో: సోవియెట్ అధికార వార్తాసంస్థ ఒడంబడికకు సంబంధించి పారిస్ నుంచి వెలువడిన అధికార ప్రకటన మాత్రం ప్రకటించింది. ఆస్ట్రియాలోని సోవియెట్ కంపెనీల బాకీల విషయం ఒడంబడిక వాకంలో ఉదాహరించవలసి వుంటుంది. ఇది జూనులో మొలొటోవ్ వీషిన్‌స్కీ చేసిన ప్రతిపాదన పంగతిని ఇది పేర్కొనలేదు.

జర్మనీకి సంబంధించినంతవరకు ప్రాథమిక సూత్రాలపై అంగీకారం కుదరకపోయినప్పటికీ అంతర్జాతీయ వ్యవహారాల విషయంలో అభివృద్ధి పెంపొందినట్లు ఈ ఒడంబడిక స్పష్టపరుస్తున్నదని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా" ఓకడం చేసింది.

న్యూయార్క్: ఆస్ట్రియా శాంతి సంధివిషయంలో నిశ్చితాభివృద్ధి కానవస్తున్నదనీ, అయితే జర్మనీ సమస్యా పరిష్కారానికి జరిగిన యత్నం మాత్రం కొంచెంకూడా ఫలించలేదని అందరు భావిస్తున్నట్లు "న్యూయార్క్ టైమ్సు" పత్రికా విలేఖరి వ్రాస్తున్నారు.

లండన్: "లండన్ టైమ్సు" పత్రిక ఇలా వ్రాసింది:

"తూర్పు యూరోపియన్ రాజ్యాలపై కోమిన్ ఫారం తన అచ్చును బిగించడానికి వ్యవధికోసం రష్యా ఈ ఒడంబడికను ఆమోదించడం జరిగిందా, లేదా అనే విషయం ఇకముందు అది తీసుకోగల చర్యలే నిర్ణయించవలసి వున్నది."

పారిస్ సమావేశం ఫలితంగా ఆస్ట్రియా శాంతి సంధి సమస్య ఒక్కటే కచ్చితంగా నిర్ణయించబడిందని "మాంచెస్టర్ గార్డియన్" వ్యాఖ్యానించింది.

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్ట్ బెవిన్, "ఒడంబడికకు వ్యాఖ్యానం చెప్పుకొనడం పైన దానిని ఆదరణలోకి గొనిరావడానికితీసుకోబడగల చర్యం పైన దీని విజయం ఆధారపడి వున్న"దని తెలియజేశారు.

న్యాయమైన మారకపు రేటు కొరకు బెర్లినర్ల ఆందోళన

బెర్లిన్, జూన్ 20—

తమకు తూర్పుమండలపు మార్కు నాణెముల రూపములో వచ్చే ఆదాయానికి న్యాయమైన మారకపు రేటును నిర్ణయించవలసిందిగా కోరుతూ పశ్చిమ నగరపాలక సంఘ కార్యాలయాన్ని నేడు చుట్టుముట్టిన బెర్లిన్ దాక్టర్లు, లాయర్లు మున్నగు వారి గుంపును నాయకులైన పశ్చిమ మండలపు జర్మన్ పోలీసులు చెదరగొట్టారు.

"పోట్స్‌డమ్ ఒడంబడిక ప్రసక్తి ఇక అనవసరం"

నాటికీ, నేటికీ పరిస్థితులు చాలా మారిపోయినవి

వాషింగ్టన్ జూన్ 21—

పారిస్‌లో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు జరిపిన సమావేశ ఫలితాలవల్ల, ప్రస్తుతం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్నే అమెరికా ఇకముందుకూడా అనుసరించవలసిన ఆవశ్యకత నిరూపితమయిందని ప్రెసిడెంట్ ట్రూమన్ నేటిరాత్రి యిక్కడ వక్కాణించాడు.

విదేశాంగమంత్రి డీన్ అచిసన్‌తో సంభాషించిన పిమ్మట ఆయన నేడొక ప్రకటనచేస్తూ పోట్స్‌డమ్ ఒడంబడిక జరిగిన నాటినుంచీ జరిగిన అభివృద్ధిని రష్యా గ్రహించదు. ఇప్పుడు కూడా వెనుకటి పోట్స్‌డమ్ ఒడంబడిక ప్రకారమే వ్యవహరించాలని పట్టుబడుతూ, జర్మనీ సమస్య పరిష్కారం కాకుండా చేసిందని విమర్శించాడు.

ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నాడు:

"మూడు పశ్చిమ రాజ్యాల సన్నిహిత సహకారంతో మెలగినందుకు నాకు చాలా సంతృప్తి కలిగింది. అట్లాంటిక్ ప్రాంత ప్రజల అదర్శాలు, ఆశయాలు ఒకటే అయినందున ఇది సాధ్యమయింది.

"ఆస్ట్రియా విషయంలో పారిస్ సమావేశం చేసిన నిర్ణయాన్ని అమెరికా హృదయపూర్వకంగా ఆమోదిస్తుంది. కాని, జర్మనీ విషయంలో మాత్రం తగినంత అభివృద్ధి కనబడలేదని ఒప్పుకొనక తప్పదు.

"ఈ సమావేశ ఫలితాలవల్ల అమెరికా అనుసరిస్తున్న విదేశాంగ విధానం ఎంత సవ్యమైనదో విశదమైనదనే విశ్వాసం నాకు కలిగింది. ఈ విధానాన్నే ఇకముందుకూడా అనుసరించవలసిన ఆవశ్యకత నిరూపితమయింది. ప్రపంచంలో శాంతి, స్వాతంత్ర్యాలు సుస్థిరం కావడానికి అడొక్కటే సాధనోపాయం.

"జర్మనీ విషయమై అమెరికన్ ప్రతినిధి అభిప్రాయాలను జర్మన్ ప్రజలు బలపరుస్తారనడం నిస్సందేహం.

"జర్మనీ అవసరాలన్నిటినీ తీర్చగల-జర్మనీ ఐక్యతను పునరుద్ధరించడమే అగ్రరాజ్య చతుష్టయాశయం ఈదేరగల—విర్మాణ కార్యక్రమమే లక్ష్యంగా అమెరికన్ ప్రతినిధి పారిస్ సభలో పాల్గొన్నాడు.

"జర్మనీ సమైక్యానికి అవసరమైన ప్రజాస్వామిక సూత్రాల విషయంలో మెట్టు దిగకూడదనీ, నామమాత్రమైన రాజకీయ సమైక్యంకొరకు పశ్చిమ జర్మనీ పౌరుల ప్రాథమిక స్వాతంత్ర్యాలకు భంగం కలిగించకూడదని పశ్చిమ రాజ్యాలు తీర్మానించుకొన్నాయి.

"సోవియెట్ యూనియన్ మాత్రం తిరిగి పోట్స్‌డమ్ ఒడంబడిక ప్రకారమే వ్యవహరించాలని కోరుతూవచ్చింది. నిజానికి తనకుగల వీటో అధికారాన్ని దుర్వినియోగపరుస్తూ సోవియెట్ రష్యాయే ఆ ఒడంబడిక తీవ్రంగా అమలుజరగకుండా ఆటంకపరచింది. 1945 నుంచీ పశ్చిమ జర్మనీలో జరిగిన అభివృద్ధిని సోవియెట్ రష్యా గుర్తించడంలేదు.

(మిగతా 2 వ కాలంలో)

మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధి

ట్రిగ్వేలీకి బి. ఎన్. రావు అర్హతల సమర్పణ

లేక్‌సక్సెస్, జూన్ 21—

సర్ బి. నరసింగరావ్ నేడు మిత్రరాజ్య సమితిలో ఇండియా శాశ్వతప్రతినిధిగా తన నియామకపత్రాలను మిత్రరాజ్య సమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వేలీకి అందజేశారు. సర్ బి. నరసింగరావు రాయబారి ప్రతిపత్తి కలిగి మిత్రరాజ్య సమితిలో ఇండియా తరపున వ్యవహరిస్తారు.

సర్. బి ఎన్. రావు రాయబారి హోదాలో వ్యవహరిస్తారు. ఈయన ప్రసిద్ధ న్యాయవాది. ఇండియా ప్రభుత్వ రాజ్యాంగ పరిషత్తు సలహాదారు.

ఆరకాన్ రంగంలో బర్మీస్ ప్రభుత్వసేనల పెద్ద ముట్టడి

—యుద్ధరంగంలో ప్రధాని థాకిన్ నూ పర్యటన

రంగూన్, జూన్ 21—

ఆరకాన్ పశ్చిమకోస్తాలోని అక్యాబ్ జిల్లాలో ఇటీవల మరింత తీవ్రస్వరూపం ధరించిన విప్లవాన్ని నిర్మూలించడంకోసం బర్మీస్ ప్రభుత్వ సేనలు భూతల నౌకా విమానదళాల సహాయంతో పెద్దపెట్టున ముట్టడులను ప్రారంభించాయి. ఈ చర్యల పర్యవేక్షణకే ప్రధాని థాకిన్‌నూ నేడు ఇక్కడనుంచి బయలుదేరి వెళ్ళారు.

ఆరకాన్‌లో విప్లవకారులు వశపరుచుకొన్న గ్రామాలను, క్యాప్యూలను పునరాక్రమించుకొనడానికి ప్రభుత్వబలాలు యత్నిస్తున్నవని నేటి రాత్రి వెలువడిన అధికార ప్రకటన తెలియజేస్తున్నది.

బర్మీస్ ప్రభుత్వానికి చెందిన ఫ్రిగేట్ నౌక ఒకటి విప్లవకారుల స్థావరాలపై కాల్పులు సాగిస్తూవుండగా, భూతల సైన్యాలు మరొకవంక విప్లవకారులపై ముట్టడులు జరుపుతున్నవని ఈ ప్రకటన సూచిస్తున్నది.

మాండలేకు ఉత్తరంగా స్వెబోరంగంలో కూడా ప్రభుత్వసేనలకు, కమ్యూనిస్టు వైట్ బాండ్ దళాలకు మధ్య జరిగిన ముట్టడులలో 100 మంది విప్లవకారులు మరణించారనీ అనేకులు గాయపడ్డారనీకూడా ప్రభుత్వ ప్రకటన తెలియజేస్తున్నది.

ఎగువ బర్మాలోని కచిన్ రాష్ట్ర రాజధాని నగరం మిట్కినాపై 200 మంది విప్లవకారులు జరిపిన ముట్టడినికూడా ప్రభుత్వబలాలు చెదరగొట్టాయి.

రంగూన్‌కు ఉత్తరంగా పెగు జిల్లాలోని పెక్కు గ్రామాలలో ప్రభుత్వసైనికులు విప్లవకారులను ఏరి పారవేస్తున్నారు.

"ఏ విదేశవర్గంతో ను బర్మా కలియబోదు"

పార్లమెంటులో ప్రధాని ప్రకటన

రంగూన్, జూన్ 21—

పార్లమెంటు అనుమతి లేకుండా బర్మా ప్రభుత్వం పశ్చిమ యూరోపియన్ రాజ్యాలతో గాని, రష్యాతోగాని గుడ్డితనంగా సంబంధం పెట్టుకొనబోదని ప్రధాని థాకిన్‌నూ నేడు పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు.

రంగూన్ శివార్లలో బందిపోటుల ముట్టడి

రంగూన్, జూన్ 12—

రంగూన శివార్లలో సాయుధులైన బందిపోటు దొంగలు నిన్న రాత్రి పోలీసులపై కాల్పులు జరిపిన సందర్భంలో ఇద్దరు పోలీసులు, ఒక కారు తోలేయుడు, ఒక బర్మన్ మరణించారనీ, ఇద్దరు బందిపోటులు అరెస్టుచెయ్యబడ్డారనీ తెలుస్తున్నది.

బర్మాకు టెలిగ్రాఫ్ మనియార్డర్లు

కలకత్తా, జూన్ 22—

అక్యాబ్, బాస్సీన్, బామో, గంగా, హోమాలిన్, కలేవా, కాథా, క్యాప్యూ, మాండలే, మాలిక్‌లకు టెలిగ్రాఫ్ మనియార్డర్లు అంగీకరించబడగలవని ఇక్కడి పోస్టల్ అధికారులు ఒక ప్రకటన చేశారు.

హిందూమజ్లూర్ సభ పతాకం ఎర్రరంగులో వుండాలని, పతాకం మధ్యన, పతపేరు చిత్రించబడి వుండాలని శ్రీ ఆర్. ఎస్. రూయికర్ అధ్యక్షతను జరిగిన సర్వసభ్య సమావేశంలో నిశ్చయించబడింది.

తన నౌకపై దాడిచేసినందుకు చైనా జాతీయ ప్రభుత్వానికి బ్రిటన్ అధిక్షేపణ

హాంగ్‌కాంగ్, జూన్ 21—

అంచిసెస్ నౌకపై క్రిందుగా ఎగురుతూ కాల్పులు జరిపి బాంబులు వేసిన సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వం కాంటన్‌లోని చైనీస్ జాతీయప్రభుత్వానికి నేడు ఆక్షేపణ తెలిపింది.

అంచిసెస్ ఇప్పుడు కమ్యూనిస్టుల ఆక్రమణలో వున్న షాంగ్‌హైకు సమీపాన ఒడ్డు పట్టివున్నది. నౌకలోని ఇంజన్‌గది నీటితో నిండిపోయింది.

ఓడపై నేటి ప్రాతఃకాలం జరిగిన ఈ దాడి ఫలితంగా నలుగురు నావికులు గాయపడ్డారు. వీరిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.

షాంగ్‌హైకు దక్షిణంగా సుమారు 500 మైళ్ళ దూరంలోని తైవాన్ (ఫార్మోజాదీవి) నుంచి ఈ నెల 19 వ తేదీని అధికారంగా ప్రకటించబడిన ఒక వర్తమానాన్ని బట్టి షాంగ్‌హైపైన, కమ్యూనిస్టుల ఆక్రమణలోని ఇతర నగరాలపైన బాంబులు వెయ్యడానికి చైనీస్ ప్రభుత్వ విమానదళాలు సన్నాహాలు చేసుకొంటున్నవని తెలుస్తున్నది.

దాడి జరపదగు స్థావరాలు-రేవులు, ఫ్యాక్టరీలు సైనిక స్థావరాలుకల ప్రాంతాలనుంచి ప్రజలు వైదొలగాలని ప్రభుత్వపు రేడియో కేంద్రాలు ప్రజలను హెచ్చరించినవని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

హాంగ్‌కాంగ్‌లోని అభిజ్ఞవర్గాలు చెబుతున్న దానినిబట్టి, కోమిన్‌టాంగ్ ప్రభుత్వపు విమానాశ్రయాలలో మరింట 90 ఫార్మోజాలోనే కలవని విదితమౌతున్నది.

అంతర్జాతీయ శాసనాతిక్రమణ

అంచిసెస్ ఓడపై జరిగిన దాడిసందర్భంలో కాంటన్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయ ప్రతినిధి మిస్టర్ ఎ. సి. కోఫిల్ చైనీస్ ప్రభుత్వ విదేశాంగ శాఖకు ఆక్షేపణ తెలుపుతూ నష్టపరిహారం కోరే అధికారాన్ని బ్రిటన్ వినియోగించుకోవచ్చునని అన్నారు.

నేటి ఉదయం విమానదాడి జరిగిన పిమ్మట గాని కమ్యూనిస్టు చైనాపై దిగ్బంధన ప్రయోగించనున్నట్లు చైనా ప్రభుత్వంనుంచి బ్రిటిష్ కాన్సల్ జనరల్‌కు అధికారపూర్వకంగా ఎట్టి సలహాగాని, సూచనగాని అందనేలేదట.

అంచిసెస్ నౌకపై దాడి జరిపినది చైనీస్ ప్రభుత్వానికి చెందిన విమానమే అయినట్లైతే అంతర్జాతీయ న్యాయ నిబంధనలను అది అతిక్రమించినట్లే కాగలదని హాంగ్‌కాంగ్‌లోని ఒక అధికారవర్గంవారు అన్నారు.

అంతర్జాతీయ న్యాయసూత్రాలనుబట్టి దిగ్బంధన ప్రయోగానికి ముందు తటస్థ రాజ్యాలనేకులు సురక్షిత ప్రాంతాలను చేరుకొనడానికి వీలుగా ముందు హెచ్చరించడం సంప్రదాయమని ఈ వర్గం వారు అన్నారు.

ఒకవేళ నిన్నరాత్రే బ్రిటిష్ రాయబార కార్యాలయానికి ఈ హెచ్చరిక చెయ్యబడినప్పటికీ అంతర్జాతీయ న్యాయసూత్రాలనుబట్టి ఈ వాటిన్యవధి చాలదనికూడా ఈ వర్గంవారు పేర్కొన్నారు.

బ్రిటిష్ నౌక అంచిసెస్‌పై తిరిగి విమాన దాడి

హాంగ్‌కాంగ్, జూన్ 22—

చైనీస్ ప్రభుత్వ విమానాలు నిన్న ఉదయం దాడిజరిపిన బ్రిటిష్‌నౌక "అంచిసెస్"పై నేడు తిరిగి బాంబులు వెయ్యబడినవని హాంగ్‌కాంగ్‌లోని ఈ ఓడ ఏజంట్లకు చేరిన వర్తమానాలు తెలుపుతున్నాయి.

ఒకరు నేడు తెలియజేశారు కాని వివరాలు మాత్రం చెప్పలేదని పేర్కొన్నారు.

ఈ దాడిలో నాలుగు విమానాలు పాల్గొన్నవని మరొక వార్త.

రెండవ దాడిలో జననష్టం ఏమీ సంభవించలేదు. ఈ నౌక గప్ దీవికి ఎదురుగా వాంగ్‌పూ నదిలో నిర్ధుపటింది. గప్ దీవిలోని నిన్న ప్రభుత్వ విమానాలు "అంచిసెస్"పై జరిపిన దాడి ఫలితంగా ఒక పెట్రోల్ గిడ్డంగి అగ్నిదగ్ధమయింది.

ఈ దాడి విషయంలో ఒక అధికార ప్రకటన వెలువడగలదని చైనీస్ ప్రభుత్వ వైమానికశాఖకు చెందిన ఒక ప్రతినిధి నేడు అన్నాడు.

షాంగ్‌హైపై విమానదాడి

హాంగ్‌కాంగ్ అధికారి ప్రకటన

హాంకాంగ్, జూన్ 21—

షాంగ్‌హై నగరంమీద విమాన దాడి జరిగిందని తమకు వార్త వచ్చిందని హాంకాంగ్ ప్రభుత్వం ఉన్నత అధికారవర్గానికి చెందిన

హైకోర్టు విడుదల చేసిన డాక్టర్ పర్చూరే డిటెన్షన్

అంబాలా, జూన్ 22—

గాంధీజీ హత్యాభియోగంలో తూర్పుపంజాబ్ హైకోర్టుచే నిర్దోషిగా పరిగణించబడి విడుదల చేయవలసిందని ఆదేశించబడిన డాక్టర్ దత్తాత్రేయ సదాశివ్ పర్చూరేకు తూర్పుపంజాబ్ ప్రజారక్షణచట్టం మూడవసెక్షన్ ప్రకారం అంబాలా జిల్లాపోలీసు సూపరింటెండెంట్‌చే అంబాలా సెంట్రల్ జెయిలులోనే డిటెన్షన్ ఉత్తరువులు అందజేయబడినవి.

కాశ్మీరీలకు పాకిస్థాన్ ప్రధాని ఎర - ఉచితంగా ధాన్యాదులను పంపిస్తారట

కరాచీ, జూన్ 20—

నిన్న జరిగిన ఆజాద్ కాశ్మీర్ సైనికుల సమావేశంలో పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రసంగిస్తూ, ప్రపంచ శాంతి కాశ్మీర్ సమస్య, అన్యోన్యాశ్రయమైనవని. స్వతంత్రమైన, నిష్పక్షపాతమైన వోటింగ్ ద్వారా కాశ్మీర్ ప్రజలు తమ న్యాయమైన హక్కును చాటడానికి ప్రపంచ శాంతులు పాటుపడాలని అన్నారు.

కాశ్మీర్ సమస్య న్యాయంగా, పరిష్కరించబడేవరకు, కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారం గుర్తించబడే వరకు పాకిస్థాన్ ప్రభుత్వమేమి ప్రజలేమి విశ్రాంతి తీసుకొనబోరని ఆయన అన్నారు.

భారతసేనల ఆక్రమణలో వున్న కాశ్మీర్ ప్రాంతాలలో కష్టపీడితులైవున్న ప్రజల సేవకోసం జీవకారుణ్య దృష్టితో ఆహారాన్ని ఉచితంగా సరఫరా చేయడానికి పాకిస్థాన్ సంసిద్ధంగా వుందనీ, ఈ విషయంలో ఇండియా ప్రభుత్వం సందేహించే పక్షంలో అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ఆహారపదార్థాలను పంపే ఏర్పాటు చేస్తామనికూడా లియాకత్ అలీఖాన్ అన్నాడు.

ఆకలితో నకనకలాడి పోతున్న కాశ్మీర్ పౌరులకు ఆహారం సరఫరాచేసే ఏర్పాట్లను కాశ్మీర్ కమిషన్ చేయగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నాడు.

నాగపూర్, జూన్ 20—

అధికాహారోత్పత్తి ప్రణాళికల నిమిత్తం సి. పి. ప్రభుత్వం 44,89,000 రూపాయలను అదనంగా మంజూరుచేసింది. ఈ మొత్తాన్ని రైతులకు అప్పులుగాను, సబ్సిడీలుగాను ఇవ్వడం జరుగుతుంది.

భావికర్తవ్యం

కాశ్మీర్ కమిషన్ చర్చ

శ్రీనగర్, జూన్ 21—

కాశ్మీర్ కమిషన్ సభ్యులు నేటి ఉదయం 60 నిముషాల సేపు సమావేశమై కాశ్మీర్ యుద్ధ విరమణ ఒడంబడికను గురించి తాము ఇక అవలంబించవలసిన పద్ధతులను గురించి సంప్రదింపులు జరుపుకున్నారు.

ఇండియాలో చేరడానికే కాశ్మీర్ వర్తకంగుల వోటు

శ్రీనగర్, జూన్ 20—

ఇండియా అభ్యుదయమార్గంలో అభివృద్ధి పొందుతున్న దేశంగనుక, దానితో వుండడానికే కాశ్మీర్ సంస్థానం వాంఛిస్తుందని, మూతన కాశ్మీర్ వర్తకంగుల మహాసభ అధ్యక్షుడు మహమ్మద్ సుల్తాన్ నజీర్ గతవారం తుదిని జరిగిన వైమహాసభ వార్షిక సమావేశంలో స్పష్టపరిచారు.

ఈ మహాసభకు దాదాపు 40,000 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

కొరియన్ రిపబ్లిక్

న్యూజీలెండ్ ప్రభుత్వం గుర్తింపు

సిమ్లా, జూన్ 22—

కొరియన్ రిపబ్లిక్‌ను న్యూజీలెండ్ ప్రభుత్వం గుర్తించినదని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

రైతు సోదరులారా!

స్పారీ కంపెనీ

రసాయనిక ఎరువులు

చాలా కాలమునుంచి ఉపయోగించి ఫలితమును పొంది అనేకమంది సంతసించుచున్నారు.

మంచి తరుణము! త్వరపడుడు!

వెలసరసము - ఫలమధికము

మెట్ట, మాగాణి వగైరా అన్ని పరిచేలకు - చేరుకనగ, కొన్న వగైరా మెట్ట పైరులకు, మిరప, పసుపు, చెరుకు తోటలకు, వర్జీనియా (ధార) పొగాకు, నాటుపొగాకు తోటలకు ప్రత్యేకముగా తయారుచేయబడిన ఎరువులు విరివిగాకొని ఉపయోగించి లాభమును పొందుడు.

రైతుల సౌకర్యార్థము ఏర్పాటు చేయబడిన:

కంపెనీ ధరలకు దొరకు డిపోలు

కృష్ణాజిల్లా: విజయవాడ, మాచిపేడు, గుడివాడ, మచిలీపట్నం, చల్లపల్లి, అవనిగడ్డ ఉయ్యూరు, నందిగామ.

గుంటూరు జిల్లా :- పెద్దపరిమి, మంగళగిరి, తుళ్లూరు.

విజయవాడ. పచ్చవ పాపయ్య, ముప్పా నారాయణరావు,
15-6-49. స్పారీ కంపెనీ ఎరువులకు కృష్ణా, గుంటూరు జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్లు.

మావద్ద వర్జీనియా పొగాకు క్యూరింగు బారనులకు కావలసిన కర్రలు, వెట్లు, వాటి విడిసామానులు, థర్మామీటర్లుకూడ దొరకును.

ఆయిల్ ఇంజన్లకు

ఈ క్రిందివారిని కలుసుకొనుడు

ది నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ,
పోష్టుబాక్సు నెం. 1616 . . . మద్రాసు 1.
టెలిఫోన్ - 55168.

సూర్యహాస్ సెంటు
5 రోజులు పరిమళము గ్యారంటీ
డీలరు: దేవరపల్లి సత్యనారాయణరావు & కో
సీతాపురం తూ.గో.జిల్లా

అమ్మకము

పేతుబెండు లేతు మిషనులు 3, 3½, 4, 4½ అంగుళముల నిడివిగల నైజాలలో సరిక్రొత్తవి అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.

వివరములకు:
ప్రతిభ జనరలు ట్రేడింగు కో., ఏలూరు.

రాజ్ బిలాస్ (బొండ్లు)
సువాసనగల
పాన్ మసాల్
మరియు ఏలా చీ దానా (కార్డమం)
ముఖ్యమైన స్టోర్సు లన్నింటిలోను లభిస్తాయి.
వివరములకు:
LILASHANTRAJ CORPORATION
No 1, Lake Terrace, Calcutta 29.

లిష్టరు 6 H.P. క్రూడాయిలు ఇంజను వర్కింగు, కోల్డు స్టార్టింగు, 650 ఆర్. పి. ఎమ్. ఇంగాండు హోం ప్యాకింగులో వున్నది అమ్మబడును. రైమండు పిక్చర్సు, రంగరేజుపేట. రాజమండ్రి.

కావలయును

కాకినాడ జగన్నాధపురం M. S. N MURTY'S AIDED HIGHER ELE SCHOOL లో పిల్లలకు ప్రతిరం నేర్పుటకు వృత్తి విద్యలో గవర్నమెంటు సర్టిఫికెట్టు గలవారికి నె 1 కి 25/- జీతమున్ను, సర్కారువారిచ్చు ఎలవెన్సు యివ్వబడును. సర్టిఫికేట్టులేని అనుభవజ్ఞులకు 1 పూట పనిచేయుటకు నె 1 కి 10/- జీతం మాత్రం యివ్వబడును. ది 5-7-49 తేదీలోగా దరఖాస్తులు పంపవలెను.

కూచి కృష్ణమూర్తి, కరస్పాండెంటు.

డిపార్టుమెంట్ అఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, మదరాసు

(మదరాస్ స్కూల్ అఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సులో 1949 జూలైనుంచి ప్రారంభమయ్యే ఈ క్రిందిసిరామిక్స్ కోర్సులలో చేరడానికి దరఖాస్తులు కోరబడుతున్నవి.)

(1) డిప్లోమాకోర్సు. రెండుసంవత్సరాలు కనీస విద్యార్హత. కాలేజీకోర్సుకు అర్హత సంపాదించిన ఎస్. ఎస్. ఎల్. సీలు, వయస్సు 16 పైన—20 సంవత్సరాలకు లోపు. 12 గురు దరఖాస్తుదారులు మాత్రం చేర్చుకోబడుతారు. వీరిలో 8 మందికి నెలకు రు. 30/- వంతున స్టయిపండ్ ఇవ్వబడుతుంది. సిరామిక్సు ఫ్యాక్టరీలమంచి వచ్చే వారికి ప్రిఫరెన్సు ఇవ్వబడుతుంది.

(2) ఆర్టిజాన్సు కోర్సు. ఒక సంవత్సరం. దరఖాస్తుదారులు కుమ్మరివృత్తిలో వున్నవారై పొరెకెదు కనీసం అయిదు సంవత్సరాల అనుభవమైనా కలిగి వుండాలి. స్టయిపండ్ నెలకు రు 20/-. 8 మంది విద్యార్థులు మాత్రమే ఎన్నుకొనబడుతారు.

దరఖాస్తులు గ్లాస్ టెక్నాలజిస్టు ఆఫీస్ డైరెక్టర్ అఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు పి. బి. 432 చేపాక్, మదరాసుకు 30-6-1949 నగాని, అంతకుముందుగాని చేరునట్లు పంపాలి దరఖాస్తు ఫారాలు తపాలాబిళ్ళ అంటించి చిరునామావ్రాసిన కవరునుపంపి గ్లాస్ టెక్నాలజిస్టునుంచి పొందవచ్చు.

జాయింట్ డైరెక్టర్ అఫ్
ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, మదరాసు.

కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1-8-0. పోస్టేజిఖర్చులు అ. 6 రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి లేదు. జై హింద్ బుక్ డిపో. అరుణాచల మొదలివీధి, 28 బీటు. మద్రాసు.

జపాన్‌లో నిరుద్యోగ సమస్య తీవ్రరూపం

టోకియో, జూన్ 21—

జపాన్‌లో ప్రస్తుతం ప్రభుత్వపు సివిల్ సర్వీసులలోను, పరిశ్రమలలోనుగల సిబ్బంది తగ్గించి వేయబడుతున్నందున అక్కడ నిరుద్యోగ సమస్య మరీ తీవ్రరూపం ధరించగలదని కార్మిక మంత్రి మిస్టర్ సుజుకి విలేఖరులకు తెలియజేశారు. ప్రస్తుతం జపాన్‌లో ఆరులక్షలమంది నిరుద్యోగులున్నారు. ఈ సంఖ్య త్వరలోనే 18 లక్షలవరకు పెరిగిపోవచ్చునట.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారంగల ఆంధ్రదినపత్రిక

1949 జూన్ 23, గురువారం

న్యాయసూత్రం

"నేరం చేసిన వా రెవరైనా, వారు నేరస్థులే"—ఈ సూత్రం నిరాక్షేపణీయమైనట్టిది; సర్వజనామోదమైనట్టిది.

అయినా, కాంగ్రెసువారు నేరం చేసిన పక్షంలో వారిని మన్నించి విడిచిపుచ్చవలసిందిగా సి. పి. లో కోరబడింది కాబోలు. లేకపోతే, మొన్నను ఆ రాష్ట్రం హోం శాఖ మంత్రి పండిట్ ద్వారకా ప్రసాద్ మిశ్రా "నేరం చేసిన వా రెవరైనా, వారు నేరస్థులే" అని పునరుద్ఘాటించవలసిన అవసరం కలిగేదా ?

కాంగ్రెసువారు దేశసేవ చేసినవారే కావచ్చు; దేశంకోసం త్యాగంచేసిన వారే కావచ్చు; ఇప్పటికీ వారిలో కొందరు ఆ సేవను చేస్తున్నవారే కావచ్చు. ఆ త్యాగానికి వెనుదీయని వారే కావచ్చు. అయినప్పటికీ, నేరం చేసినప్పుడు తక్కినవారినుంచి తమను భిన్నంగా చూడమనడం దేశ చట్టాలను అపహాస్యం చేయడమే; ధర్మదేవత గొంతును నులిమివేయడమే; దీన్నిమించి దేశసేవ, స్వార్థ త్యాగ లక్ష్యాలను కలుషితం చేయడమే.

న్యాయానికి ఇతరులు నేరం చేసినప్పటికంటె కాంగ్రెసువాదులు నేరం చేసినప్పుడే ఎక్కువ శిక్ష విధించాలి. ఒకప్పుడు మన దేశంలో ఇదే ధర్మ సూత్రం అవలంబించబడేది కూడా. ఒకే నేరానికి చండాలునికంటె శూద్రునికి, శూద్రునికంటె వైశ్యునికి, వైశ్యునికంటె క్షత్రియునికి, క్షత్రియునికంటె బ్రాహ్మణునికి అధిక శిక్ష విధించబడేది.

ఎక్కువ విద్యకలవారు, ఎక్కువ వివేకం కలవారు, సంఘంలో ఎక్కువ గౌరవ మర్యాదలు కలవారు, సాటివారికి మార్గదర్శకుడు కావలసినవారు ఎక్కువ బాధ్యతతో వర్తించాలి. చండాలుడు చేసినప్పుడు క్షంతవ్యం కాగల దోషం భూసురుని విషయంలో క్షంతవ్యం కానేరదు సరిగదా, కఠిన శిక్షాపాత్రమౌతుంది.

ఒకనాడు మన దేశంలో పాలించబడిన ఈ న్యాయసూత్రాన్ని ఈనాడు కాంగ్రెసువారికి వర్తింప జేయడం అత్యంత సమంజసం కాగలదు.

రేపటిమాట ఏమైనా, ఈనాడు కాంగ్రెసువాదులే నిస్సంశయంగా సంఘ నాయకులు. సంఘనాయకులు పొందదగు మన్నన మర్యాదలను వారు పొందుతున్నారు కూడా. ఇట్టి కాంగ్రెసువాదులే నీతి తప్పినప్పుడు—ధర్మాన్ని అతిక్రమించినప్పుడు—చట్టాలను ఉల్లంఘించినప్పుడు—తక్కినవారు అసలే హద్దు మీరి పోవడం సహజం. అందువల్ల ఒకే నేరానికి తక్కినవారికంటె కాంగ్రెసువారికి విధిగా కఠినతర శిక్ష విధించి తీరాలి.

కాని, ప్రస్తుతం కాంగ్రెసువారు తప్పు చేసినప్పుడు చూచీ చూడనట్టు నటించడమే తరచు సంభవిస్తున్నది. సిఫార్సులు, మొగమోటాలు, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం మొదలైన వెన్నో దోషిని శిక్షించడానికి అడ్డు వస్తున్నాయి. కాంగ్రెసు ప్రతిష్ఠ కొంత సన్నగిలడానికి ఇదికూడా ఒక ముఖ్య కారణమే.

కళలు తగ్గిన కాంగ్రెస్ ప్రతిష్ఠ తిరిగి హెచ్చడం ఇతరులు చేసినప్పుడు క్షంతవ్యమైన దోషం సయితం కాంగ్రెసువారి విషయంలో కఠిన శిక్షార్హం కాగలదన్న న్యాయసూత్రం అనుసరించబడినప్పుడే.

బావోడైకి అమెరికా మద్దతు

వియత్‌నాం ప్రజల జాతీయ వాంఛ సిద్ధిస్తుందట

వాషింగ్టన్, జూన్ 21—

ఇండో-చైనాలో వియత్‌నామ్ ప్రభుత్వస్థాపనకు, మాజీచక్రవర్తి బావోడై రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వాన్ని స్థాపించడానికి అమెరికన్ విదేశాంగశాఖవారు నేడు ఆమోదించారు.

అమెరికన్ విదేశాంగశాఖ చేసిన ప్రకటనలో క్రింది విధంగా పేర్కొనబడింది:

"వియత్‌నాం ప్రభుత్వాన్ని స్థాపించడం, వియత్‌నామ్ ప్రజలే తాని రాజ్యాంగాన్ని నిర్ణయించుకోగలరని ఇటీవల బావోడై ప్రకటించడం ఆమోదకరంగా వున్నవి. వీటి ఫలితంగా వియత్‌నాంలో పత్యరమే శాంతి నెలకొని, అది ప్రపంచ రాజ్యాలలో తన ఉచిత స్థానాన్ని పొందగలదు.

మార్చి 8 వ తేదీన బావోడై, ఫ్రెంచి ప్రెసిడెంటు ఆరియాల్‌ల మధ్య జరిగిన ఒడంబడిక ఫలితంగా, వియత్‌నామ్ ప్రజలు క్రమంగా తమ జాతీయవాంఛను సాధించుకోగలరని అమెరికన్ ప్రభుత్వం ఆశిస్తున్నదని దీనిలో పేర్కొనబడింది.

ఇండియా-బ్రిటన్ స్టర్లింగ్ సంభాషణలు

తనకు రావలసిన మొత్తాలుకలవని బ్రిటన్ వాదించబోదట

లండన్, జూన్ 21—

స్టర్లింగ్ నిల్వలను విడుదల చెయ్యాలని ఇండియా ప్రభుత్వం కోరుతున్నందున, ఇండియా నుంచి బ్రిటన్‌కు రావలసిన మొత్తాలున్నవనీ, వాటిని ఇండియా ప్రభుత్వం అంగీకరించేవరకు ఇకమీద స్టర్లింగ్ నిల్వలను విడుదల చెయ్యబోమని బ్రిటిష్ ప్రభుత్వం హామీయివ్వాలని కోరగా, బ్రిటిష్ కోశాంగ శాఖ మంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్సు నిరాకరించారు.

నేడు కామన్సు సభలో కన్సర్వేటివ్ సభ్యుడు ఆలివర్ క్రాస్ట్‌వెయిట్ పై విధంగా హామీ కోరినప్పుడు సర్ క్రిప్సు "ఎంతమాత్రం హామీ యివ్వను" అని అన్నాడు.

క్రాస్ట్‌వెయిట్ ఇంకా క్రిందివిధంగా అడిగాడు: "ఇండియాను ఎదురుకోరికలను బ్రిటిష్ ప్రభుత్వం కోరగలదని స్పష్టం చెయ్యగలరా? గత మూడు సంవత్సరాలలో బ్రిటన్‌కు ఎన్నో పర్యాయాలు ఇట్టి సదవకాశాలు లభించాయి ప్రభుత్వానికి అవకాశం లభించినప్పుడు అట్టి ఎదురు ప్రతిపాదనలను చెయ్యగలమని చెప్పగలరా?"

చెప్పజాలనని సర్ క్రాప్ఫర్డ్ అన్నాడు. ఇంకా క్రిందివిధంగా అన్నాడు:

"ఇండియా స్టర్లింగ్ ప్రాంతంలోనిది గనుక, దానికి రానున్న 12 నెలలలో ఎన్ని డాలర్లు అవసరమో, అందుచేత ఎంతవరకు స్టర్లింగ్ నిల్వలను విడుదల చెయ్యడమో గురించి మాత్రమే ప్రస్తుతం స్టర్లింగ్ నిల్వలపై సంభాషణలు జరుగుతున్నాయి."

ఇండియాకు ఎదురు ప్రతిపాదనలు చెయ్యజాలమని చెప్పగలరా అని క్రాస్ట్‌వెయిట్ ప్రశ్నించగా, దానికి కూడా క్రిప్సు "చెప్పను" అని సమాధానమిచ్చాడు.

"ఆంగ్లో-ఇండియన్ ఆర్థిక సంబంధాలను గురించి త్వరలో ప్రకటన చెయ్యగలనని ఆశిస్తున్నాను" అని క్రిప్సు అన్నాడు.

జూన్ 30 వ తేదీన సినిమాహాల్సు మూసివేత

వినోదపు పన్ను హెచ్చింపుకు నిరసనగా నిజాంలో చర్య

సికిందరాబాద్, జూన్ 22—

ఇండియన్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాలు వినోదపు పన్నును హెచ్చించినందుకు నిరసన తెలపాలని లిగడ ఇండియా సినిమా పారిశ్రామికులు చేసిన నిర్ణయం మేరకు హైదరాబాద్ సంస్థానమంతటా ఈ నెల 30 వ తేదీన సినిమా హాల్సు మూసివేయడానికి నిర్ణయించబడింది.

చెక్ జనరల్ ఉరితీత

ప్రాగ్, జూన్ 21—

యుద్ధకాలంలో రష్యాలో చెక్ సైనిక ప్రతినిధి వర్గ నాయకుడుగా పనిచేసిన జనరల్ హెచ్ పికా నేడిక్కడ ఉరితీయబడ్డాడు. తన అధికారాన్ని దుర్వినియోగపరచి, సైన్యానికి ద్రోహం చేశాడనే నేరాలు గత జనవరి 28 వ తేదీని సైనిక న్యాయస్థానం ఇతనికి మరణశిక్ష విధించింది ఈ తీర్పుపై ఇతడు చేసుకున్న అప్పీలు కొట్టివేయబడింది.

"షాంగ్‌హైలో ఇప్పటికీ మాపై కుట్రలు": విదేశవార్తాసంస్థలపైన, పత్రికలపైన కమ్యూనిస్టు సేనాని ఆరోపణ

షాంగ్‌హై, జూన్ 22—

షాంగ్‌హై మిలిటరీ కంట్రోల్ కమీషన్ ఉపాధ్యక్షుడు జనరల్ సుయూ నిన్న ఒక ప్రకటనచేస్తూ ఇప్పటికీ షాంగ్‌హై నగరంలో వుంటూ కుట్రలు సాగిస్తున్న అభివృద్ధి నిరోధక వర్గాలను తీవ్రంగా నిరసించడమేగాక, వారిని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టి తీరాలి అని నొక్కి చెప్పాడు.

దక్షిణ చైనా నదిగడ్డపైకి ప్రారంభించనున్న దండయాత్రలో పాల్గొనడానికి ఉద్యుక్తులైవచ్చిన 1,600 మంది షాంగ్‌హై విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ, షాంగ్‌హై నగరంలోని అభివృద్ధి నిరోధకుల కుట్రలకు తాజాగా యాంగ్సీనది ముఖద్వారంలో కోమిన్‌టాంగ్‌వారు మందుగనులు నాటినట్లు ప్రబలిన వదంతులను జనరల్ సుయూ పేర్కొన్నాడు.

ప్రజలను భయపెట్టడానికి ఇటి వదంతులు వ్యాప్తంచేస్తున్న అభివృద్ధి నిరోధకులను పోరు రాసె బూవుమాపాలి ఇకడు అన్నాడు.

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామానంతరం నూతన ప్రజాస్వామిక సిద్ధాంతంపై ఆధారపడి పెక్కురాజ్యాలు తూర్పుయూరప్‌లో అవతరించినవన్నారు.

షాంగ్‌హై విమోచనకు విద్యార్థుల సహకారమే కారణమనీ దక్షిణ చైనా నదిగడ్డపై కమ్యూనిస్టు బలాల దండయాత్రకూడా విద్యార్థుల దైర్య విశ్వాస సహకారాలవల్లనే పొంగగలవనీ చెప్పి జనరల్ సూసూ విద్యార్థుల హర్షధ్వానాలమధ్య జనరల్ సుయూ ఇలా అన్నాడు:

"ఈ సంవత్సరాంతానికి చైనా విమోచనం పూర్తి కాగలదు అప్పటికి కమ్యూనిస్టు వ్యతిరేకులైన అభివృద్ధి నిరోధకుల నిర్మూలనకూడా పూర్తి కాగలదు"

వదంతులకు విదేశ పత్రికలే కారణం

కమ్యూనిస్టు అధికారపత్రిక, "లిబరేషన్ డెయిలీ" నేడు షాంగ్‌హైలోని విదేశీయుల యాజమాన్యంలోగల రెండు వార్తా పత్రికలను, రెండు అమెరికన్ న్యూస్ ఏజన్సీలనువిమర్శిస్తూ యాంగ్సీ ముఖద్వారంలో కోమిన్‌టాంగ్ యుద్ధనౌకలు మందుగనులు నాటినట్లు వదంతులు వ్యాపకం చెయ్యడానికి ఇవే కారకులని అన్నది

బ్రిటిష్, అమెరికన్ ఇంపీరియలిస్టులైతే ఈ వదంతులకు బొమ్మలైనట్లు తోస్తుందనీ, కోమిన్‌టాంగ్ అభివృద్ధి నిరోధకులతోకలసి చైనా ప్రజల యోగక్షేమాలకు వ్యతిరేకంగా రవాణా రాకపోకల సౌకర్యాల విచ్ఛేదనకు జరిగే ప్రయత్నాలకైనా తగు ప్రతిక్రియ జరిగితీరుతుందనీ కూడా ఈ పత్రిక హెచ్చరించింది.

హిందూస్థానీయే ఇండియా జాతీయ భాష: రాజేంద్రబాబు

న్యూఢిల్లీ, జూన్ 22—

రాజ్యాంగ పరిషదధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రెస్‌ట్రస్ట్ అఫ్ ఇండియా విలేఖరితో మాటాడుతూ హిందీకి, హిందూస్థానీకి విజంగా పెద్ద తేడాలేదనీ వినడమంతా పేరుపట్టింపుకోసమే జరుగుతున్నదనీ చెప్పారు.

హిందీకి, ఉర్దూకూకూడా వ్యాకరణ విషయమై చెప్పదగ్గ వ్యత్యాసం లేదన్నారు. లేకమొత్త వ్యవహరించే శబ్దజాలంలోనే కలదని హిందీలో సంస్కృత శబ్దాలు ఎక్కువగా ఉపయోగ పడుతుంటవనీ, ఉర్దూలో పర్షియన్, అరబిక్ పదాలు ఎక్కువగా వాడబడు తుంటవనీ ఆయన వివరించారు. హిందూస్థానీ విశేషంగా సంస్కృత పదాలనుగాని పర్షియన్, అరబిక్ పదాలనుగాని ఉపయోగించక రెంటికి మధ్యను మార్గాన్ని అనుసరిస్తుందని చెప్పారు. ఇప్పుడెక్కువగా వ్యవహారంలో ఉన్న సంస్కృత, పర్షియన్ అరబిక్ శబ్దాలు హిందూస్థానీలో చేర్చబడ్డందేత హిందూస్థానీ సులభమైన హిందీఅని, సులభమైన ఉర్దూ అని చెప్పవచ్చు నన్నారు.

ఆయన యింకా క్రిందివిధంగా తెలియజేశారు: "పారిభాషికపదాలను ఉపయోగించవలసి వచ్చినప్పుడు దేన్ని ఆధారం చేసుకొని ఈ పదాలను ఎలా ఉపయోగించారో ఆలోచించవలసి ఉంటుంది అవసరమైతే క్రొత్త శబ్దాలను సృష్టించుకొని యావద్భారతదేశంలో అనేక ప్రాంతాలలోనివారికి, అత్యధిక సంఖ్యాకులకు అర్థమయ్యేది అని నా అభిప్రాయం. అందుచేత అన్ని ప్రాంతీయభాషలలోను సర్వసాధారణంగా వాడబడే పదాలనుగాని, లేక ప్రాంతీయభాషలకు దగ్గరగా ఉన్న పదాలనుగాని ఏరుకోవాలి. అందుచేత పారిభాషిక పదాలను సంస్కృతంలో మంచే తీసుకోవలసివస్తుంది ఇప్పుడు వ్యవహారంలో ఉన్న మాటలను మినహాయించడం మాత్రం తగదు. ఈదృష్టితో చూస్తే భాషాశైలి, రీతులనుగురించి ప్రచారంచేస్తున్న వివిధ పక్షాలవారిలో చెప్పదగ్గ భేదమేమీ కనుపించదు. అభిమానాన్నిబట్టి ఆ భాషను ఎవరే పేరుతో వ్యవహరించినా సరే."

రాజ్యాంగవిధాన్ని సాధారణ జాతీయ భాషలోకి తర్జుమా చేయించడం విషయమై ప్రశ్నించగా ఆయన ఈ విధంగా చెప్పారు.

"నేను రెండు కమిటీలను నియమించి హిందీలోను, ఉర్దూలోను నూతన రాజ్యాంగ విధానాన్ని తర్జుమాచేయించాను. మరికొందరు కలిసి హిందూస్థానీలోకి తర్జుమా చేశారు. పరిషత్సభ్యులనుమూడు భాషలలోని అను వాదాలు అందజేయబడినవి. హిందీసాహిత్య సమ్మేళన్ మాజీ అధ్యక్షుడు శ్రీ రాహుల్ సాంకృత్యాయన మరొక అనువాదం తయారు చేశారు."

గత సంవత్సరం శీతకాలంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఢిల్లీలో లేని సమయంలో జరిగిన పరిషత్సమావేశంలో పారర్శ సంఘంవారు "విద్యుసంగాను సాధారణంగా అందరికీ తెలిసి నేపేటట్లు" రాజ్యాంగవిధాన పాఠాన్ని అనువదింప చెయ్యవలసిందని రాజేంద్రప్రసాద్‌ను కోరుతూ ఒక తీర్మానం చేశారు. ఆ ఒకారమే ఆయన ప్రవీణుల సంఘాన్ని నియమించారు. మరినమ్మతిత్తే ప్రతిపాదించబడ్డప్పుడు పరిషత్సభ్యులు ఆమోదించిన రాజ్యాంగ విధానంలోని సూత్రాలను ఈ సంఘంవారు అనుమతించారు

తర్జుమా చెయ్యడంలో గల చిక్కులనుబట్టి యింతవరకు తయారు చెయ్యబడిన అనువాదాలు సంతృప్తికరంగా లేకపోయినవని, డాక్టర్ రాజేంద్రప్రసాద్ చెప్పారు. అనేకమందికి తెలిసేటట్లు వ్రాస్తే నిర్దుష్టంగా ఉండడంలేదనీ, నిర్దుష్టంగా అనువదిస్తే సుబోధకం కావడం లేదనీ ఆయన అన్నారు.

ప్రవీణుల సంఘంలో ఒక భాషాతత్త్వవేత్త ఒక చరిత్ర కారుడు, ఒక విద్యాంసుడు, రాష్ట్ర శాసనసభ స్పీకర్, దక్షిణ భారతంలోని భాషలలో ప్రవేశం కలిగి హిందీ హిందూస్థానీలలో ప్రావీణ్యం కలిగిన దక్షిణ భారతీయుడు ఉన్నారట ఈ ప్రవీణుల సంఘంలవారు తయారుచేసే అనువాదం మొత్తంమీద సభ్యులకు సంతృప్తికరంగా ఉండవచ్చునని ఆశిస్తున్నానన్నారు. చేసిన అనువాదాన్ని పరిశీలించడం నిమిత్తం ఒక ఉపసంఘాన్ని నియమించాలని ఒక సూచన చెయ్యబడ్డదని ఆయన చెప్పారు. ఇంగ్లీషుభాషను రద్దుచేసి దాని స్థానే ఇండియా అంతటికి వర్తించగల భాషనుగురించి రాజ్యాంగ పరిషత్తు ఎట్టి నిర్ణయం చెయ్యలేదన్నాడు.

డాక్టర్ సోకర్నో హెచ్చరిక

"డచ్-రిపబ్లికన్ ఒడంబడిక కుదరకపోతే ఇండొనీసియాలో కమ్యూనిజం బలపడకతప్పదు"

జంకా, జూన్ 22—

డచ్‌వారితో ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు ఒడంబడిక కుదరగం అవకాశం పూర్తిగా అడుగంటినట్లయితే, ఇండొనీసియాలోని కమ్యూనిస్టు ఉద్యమం శక్తివంతం కాకతప్పదని ప్రెసిడెంట్ సోకర్నో నేడు విలేఖరులతో అన్నాడు.

జోగ్జకార్తాలో రిపబ్లికన్ ప్రభుత్వంపునస్థాపన జరగడానికి ఆటంకపడుతున్న సమస్యలు సత్వరమే పరిష్కారం కాగలవని ఇక్కడి, ఇండొనీసియన్, డచ్, మిత్రరాజ్య సమితివర్గాలవారు ఆశిస్తున్నారు. రిపబ్లికన్ ప్రెసిడెంటు అవిధంగా తలపోయడంలేదు.

డాక్టర్ సోకర్నో ఇంకా క్రిందివిధంగా అన్నాడు:

"ఒడంబడిక కుదరగల ఆశ గతించినట్లయితే, డచ్ బ్లాకేడ్ ఫలితంగా, వివాదం తెగకుండావున్న ఫలితంగా ఇండొనీసియాకు ఆర్థిక దుస్థితి సంభవించగలదు

"ఇండొనీసియన్ జాతీయ వాంఛకు రిపబ్లిక్ నిదర్శనం. దీనిని అణచినట్లయితే, కమ్యూనిజం వేళ్ళు పాతుకోగలదు. అందుచేత, డచ్‌వారు దీనిని కాలరాచినా, తమసైన్యాలను అట్టేపెట్టినట్లయితే, ఇండొనీసియా కమ్యూనిజాన్ని ప్రోత్సహించినవారు మాత్రమే కాగలరు.

"గత నెలలో వాన్‌రోయెన్‌తో ఒడంబడిక జరిగిన పిమ్మట జోగ్జకార్తాలో రిపబ్లికన్ ప్రభుత్వాన్ని పునస్థాపించక పోవడం మిక్కిలి శోచనీయం.

"నేను నిరాశ చెందడంలేదు ఆదేశమయంలో ఆశాపూరితంగా కూడాలేను. వివాదం సత్వర పరిష్కారంకాకుండా ఆటంకపడుతున్న విషయాలనుబట్టి చూడగా నాకు ఈవిధంగా అనిపిస్తున్నది.

"స్థితి, ఎంత అలక్ష్యమైతే పరిస్థితి అంత విషమిస్తూ వుంటుంది. తత్ఫలితంగా క్రొత్త చిక్కులు కలుగుతూ వుండగలవు."

ట్రూమన్ చతుస్సూత్ర పథకంలోనే ఆసియా రాజ్యాలకు ముక్తి

అస్సాం కార్మికమంత్రి ప్రకటన

జెనీవా, జూన్ 21—

వెనుకబడిన దేశాల అభివృద్ధి విషయంలో ప్రెసిడెంట్ ట్రూమన్ సూచించిన చతుస్సూత్ర ప్రణాళికకు ఇండియా, ఇతర ఆసియా రాజ్యాలు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నవని అస్సాం కార్మిక మంత్రి శ్రీ ఓమియో కుమార్‌దాస్ నేడు ఇక్కడ జరిగిన 61 రాజ్యాల అంతర్జాతీయ కార్మిక సమ్మేళన సమావేశంలో పేర్కొన్నాడు.

"ప్రాచ్యరాజ్యాలకు ఇప్పుడు ఇట్టి సహాయం ఎంతైనా అవసరం. ఆసియా రాజ్యాలలో నేడు వ్యాపించివున్న దారిద్ర్యాన్ని, మౌఢ్యాన్ని, అనారోగ్యాన్ని తొలగించడానికి ఇటువంటి దేదో జరిగితీరాలి" అని కూడా శ్రీ దాస్ అన్నాడు.

వాటికన్‌సిటీ, జూన్ 20—

చెకోస్లోవాకియా ప్రభుత్వ ఆధ్వర్యంక్రింద పనిచేస్తున్న "క్రైస్తవ కేథలిక్ కార్యాచరణ సంఘాన్ని చట్టవిరుద్ధ సంస్థగా నిరసిస్తూ, దానిలో ఉద్దేశపూర్వకంగా సభ్యులుగా చేరినవారినందరను నేడు వాటికన్ వెలివేసింది.

"కాంగ్రెస్‌వారి నోష్ట ప్రాద్దుపాడవలేదు"

న్యాయదృష్టికి అందరూ సమానులేనని సి. పి. హోంశాఖామంత్రి ప్రకటన

నాగ్‌పూర్, జూన్ 22—

చట్టాన్ని ఉల్లంఘించేవారు కాంగ్రెసువారైనా, మరెవరైనా సమానంగా శిక్షించబడుతారని సి. పి. ప్రభుత్వం హోంశాఖామంత్రి పండిట్ డి. పి. మిశ్ర నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నాడు.

న్యాయపాలన వక్రమంగా నిర్వహించబడు తుందని అపరాధులు కాంగ్రెస్ వారైనా, మరెవరైనా, న్యాయదృష్ట్యా విచిత్రమైన ఫేకరాత్యము లేదని ఇదే ప్రభుత్వ విధానమని కూడా పండిట్ మిశ్రా పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంలో అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావించి, విచారించబడ్డ ప్రతినేరంలోను ప్రభుత్వోద్యోగులు ఆయాశాఖలపై అధికారుల చేతనె తేవేమి, న్యాయస్థానాలలో నైతేనేమి శిక్షింపబడ్డారని ఆయన అన్నారు.

ప్రజాస్వామిక ప్రభుత్వవిధానంలో అవినీతి నేరాలు త్వరిగా రుజువుకావు గనుక, వాటిపై చర్య తీసుకోడంలోకూడా విలంబన అనివార్యమని ఆయన అన్నాడు.

అవినీతి చర్యలు జరుపుకున్నవారు పోలీసు ఉద్యోగులకంటేకూడా కడునమర్థులనే సంగతి సుప్రసిద్ధమని, డిక్టేటర్ అధికారాలున్నప్పుడే ఇలాటి నేరాలలో ఫలితాన్ని త్వరగా సాధించవచ్చునని ఆయన అన్నాడు.

రేషన్‌లో బియ్యం కోటా

ఇంతలో హెచ్చింపబడదట

మద్రాస్, జూన్ 22—

"ఇప్పుడిస్తున్న మొత్తం రేషన్‌లో బియ్యం పాలును హెచ్చించడం విషయమై యింతలో ఆలోచింపబడదు. ఇప్పటికీ బియ్యం తిన్నగా దొరకక ఈ రాష్ట్రంలో కొన్నిప్రాంతాలవారు యిబ్బందిపడుతున్నారు" అని మద్రాసు ప్రభుత్వ ఆహార శాఖామంత్రి మిస్టర్ రోచ్ విక్టోరియా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

జూలై మాసాంతంలో ఢిల్లీలో ఆహారశాఖ మంత్రుల సమావేశం జరుగుతుందని కూడా ఆయన చెప్పారు.

మద్రాస్ అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

మద్రాసు, జూన్ 22—

నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ సమావేశంలో వివిధవిషయాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రులు తెల్పిన విషయాలను క్రింద సంగ్రహంగా ప్రకటిస్తున్నాము.

రాష్ట్రంలో బస్సు రవాణాలు

శ్రీ గోపాలరెడ్డిగారు: ప్రాంతీయ ట్రాన్సుపోర్టు పెట్రోల్ రేషనింగ్ అమలుపరచడం, మోటారు వాహన కంట్రోల్ పద్ధతి మున్నగునవన్నీ రద్దు అయితేనే ఈ విషయం ప్రభుత్వం యోచనకు అనోధిస్తున్నది. కొన్ని జిల్లాలో బస్సురూట్లను తగు అధికారంలేకుండా అమ్ముకుంటున్న బస్సు ఆపరేటర్లపై క్రమశిక్షణ చర్య తీసుకొనడం గురించికూడా ఆలోచన జరుగుతున్నది. కొత్త రూట్లను మంజూరు చేసేముందు సెంట్రల్ రోడ్ ట్రాన్స్‌పోర్టు బోర్డు అనుమతి పొందవలసిందిగా రీజియనల్ ట్రాన్స్‌పోర్టు అధికారులకు ఆదేశాలు యివ్వబడుతున్నవి.

విద్యాశాఖ ఇన్‌స్పెక్టర్లు

శ్రీ కె. మాధవమీనన్: విద్యాశాఖలో ప్రస్తుతం వున్న "డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ అఫ్ స్కూల్సు" ఉద్యోగాలను "డిప్యూటీ ఇన్‌స్పెక్టరెస్ స్కూల్సు"గా మార్చాలని ప్రభుత్వంతలంపు లేదు. అయితే ఆకమీషను వారు పనిచేసే వారి పదవి ప్రక్క ఉదహరించబడుతుంది.

మోటారు బండ్లపై పన్ను విధింపు చట్టం సవరణ

మద్రాస్ అసెంబ్లీలో సెలక్టు కమిటీ నివేదిక ప్రతిపాదన

మద్రాసు, జూన్ 22—

మోటారు బండ్లపై పన్నువిధింపుచట్టం సెంట్రల్ షెడ్యూల్ సవరణను పరిశీలించి సెలెక్టుకమిటీ అందజేసిన నివేదికను నేటి ఉదయం జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీసమావేశంలో ఆర్థికశాఖ మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రతిపాదించారు.

సెలెక్టుకమిటీ చేసిన సూచనలను మంత్రి రించిన పిమ్మట వాటిపై చర్చసాగింది. బీగం అమ్మద్దీన్, మిస్టర్ అబ్దుల్ హమీద్‌ఖాన్ శ్రీ అమ్మన్నరాజా, మిస్టర్ రహమాన్, శ్రీ ఎమ్. పళనీచెట్టియార్, మిస్టర్ కె. ఎస్. సీతారామ శ్రీ పి కక్కన్, శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య శ్రీ ఎస్. ఎన్. వరదాచారి, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ మునగాల వట్టాభిరామయ్య శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ నాగప్పగార్లు ఈ చర్చలో పాల్గొన్నారు.

జోధ్‌పూర్ సంస్థానంలో నాగులకి విద్యుత్ భూగర్భమార్గంలో నీటిని సరఫరా చేసే విధానమును పరిశీలించడానికి జూన్ 23వ తేదీని కాంగ్రెసు విభాగము ఢిల్లీనుంచి బయలుదేరివెళ్లారు.

చెరువులకింద సాగుబడి

మద్రాసు ప్రభుత్వంవారి ప్రణాళికకు అసెంబ్లీ సభ్యుల ఆమోదం

మద్రాసు, జూన్ 21—

నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం ప్రతిపాదించిన కొన్ని సవరణలతో సహా పంటచెరువుల అభివృద్ధి బిల్లు ఆమోదించబడింది.

ఈ బిల్లును పరిశీలించడం యిది రెండవసారి. చెరువుల "స్వంతదారు", "చెరువు" అన్న పదాలను నిర్వచిస్తూ, చెరువుల మరమ్మతుకు ప్రభుత్వానికే సర్వాధికారం సంక్రమింపజేస్తూ ఒకటవ రెండవక్లాజులకు పబ్లిక్‌వర్క్సు శాఖ మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలంగారు చిన్న సవరణలు ప్రతిపాదించారు. సభ్యులు చేసిన సూచనల దృష్ట్యా ఈ సవరణలు ప్రతిపాదించబడినవని మంత్రి వెల్లడించారు.

చెరువులను మరమ్మతుచేసినప్పుడు స్వంతదారుల వద్దనుంచి ఖర్చులు వసూలుచేయడానికి సంబంధించిన సవరణపై కొందరు సభ్యులు విమర్శలు చేశారు.

చెరువులను మంచిస్థితిలో వుంచేబాధ్యత ప్రభుత్వానిదని, అందుచేత రైతులవద్ద చెరువు మరమ్మతు వ్యయం స్వీకరించరాదని శ్రీ ఎన్. ఎన్. వరదాచారిగారు సూచించారు.

ఈ సవరణలను ప్రతిపాదించడం వ్యక్తుల హక్కులను భగ్నం చెయ్యడమేనని శ్రీ ఎమ్. ఎ. సహా చెట్టియార్ అన్నారు

పంటచెరువు లన్నింటిని ప్రభుత్వం తమ ఆధీనం కిందకు తెచ్చుకోవాలని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు సూచించారు.

రైతులవద్ద డబ్బు తీసుకొనేపక్షంలో దఫాపద్ధతిపై రైతులకు యిబ్బంది కలుగకుండా ప్రభుత్వం జాగ్రత్తవహించాలని మిస్టర్ హమీద్ ఖాన్ పేర్కొన్నారు.

జమీందారీ ప్రాంతాల సమస్యను పరికించారా అని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రశ్నించారు

పంట చెరువులకు నీటి సౌకర్యాలు వృద్ధిచేసే నిమిత్తం అమలుపరచబడే సమగ్రపథకంలో భాగంగా ప్రస్తుతానికి ఈ బిల్లు ప్రతిపాదించబడింది అని మంత్రి వివరణ చేశారు.

అంతట రైత్వారీ, జమీందారీ, ఈనాందారీ, మరే యితర ప్రాంతంలోని చెరువునైనా మరమ్మతు చెయ్యడానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే రెండవ క్లాజుకు మంత్రి ప్రతిపాదించిన సవరణ ఆమోదించబడింది.

మరమ్మతుల మూలంగా ఏ పొలానికి నా యిచ్చే నీటి సౌకర్యం తగ్గరాదని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రతిపాదించిన సవరణ త్రోసివెయ్యబడింది.

నీటి వసతులు తగ్గిన పొలాల రైతులకి నష్టపరిహారం చెల్లించడంగురించి నాలుగవక్లాజుకు మంత్రి ప్రతిపాదించిన సవరణ తదనంతరం ఆమోదించబడింది.

అంతట బిల్లును శాసనంగా అమలుపరచవలసిందని మంత్రి ప్రతిపాదించారు.

1951 నాటికి ఆహారం విషయంలో చెన్నరాష్ట్రం స్వయంసమృద్ధి కావడానికై ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు మిస్టర్ రహమాన్, మిస్టర్ ఇబ్రహీం ప్రభుత్వమును అభినందించారు.

చర్చకు మంత్రి సమాధానమిస్తూ చెరువుల మరమ్మతుకు, అభివృద్ధికి ఈ బిల్లు ప్రతిపాదించబడిందని సుడివారు. ఉటకొయునందు ఈ బిల్లు వర్తించదని సుడివారు

చెరువులలో పూడికతీయాలని కొందరు సభ్యులు చేసిన విమర్శలను ప్రస్తావిస్తూ యిందుమూలంగా మితిమీరిన వ్యయం కాగలదని వివరించేశారు. అయినా ఇది సాధ్యం కాగలదేమో సమగ్రంగా పరిశీలిస్తామని హామీ యిచ్చారు.

అంతట బిల్లు శాసనంగా ఆమోదించబడింది.

ఎసెక్‌ంచు ప్రభుత్వం తను ఆధీనంకిందకు తెచ్చుకొనక పూర్వమే ఆ ప్రాంతాలలోని పంట చెరువులను సక్రమస్థితిలో వుంచడానికై తీసుకొనవలసిన చర్యలు గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు జరిగిన మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారి ప్రశ్నకు రెవిన్యూ మంత్రి శ్రీ కాలాహస్తి సీతారామ రెడ్డిగారు సమాధానం చెప్పారు

"గాంధీజీ హత్యకు కుట్ర సాగినదనడం నిస్సంశయం"

గోడ్సే, ఆప్టే వగైరాల అప్పీలులో తూర్పు పంజాబ్ హైకోర్టు తీర్పు వివరాలు

సిమ్లా, జూన్ 21—

గాంధీజీ హత్యకేసు అప్పీళ్ళ విచారణ జరిపిన తూర్పు పంజాబ్ హైకోర్టు ఫుల్‌బెంచి అధ్యక్షుడు జస్టిస్ భండారీ ఇతర జడ్జీల ఆమోదంతో నేడు తీర్పు ఇచ్చిన సందర్భంలో డాక్టర్ పర్చూరే శంకరకిష్టయ్యల విడుదలకు కారణభూతమైన పరిస్థితులను ఈ విధంగా వివరించారు:

"డాక్టర్ పర్చూరేపై చేసిన ఆరోపణలను ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాదులు సరిగా రుజువు చెయ్యలేకపోయారని నేను అభిప్రాయపడుతున్నాను. డాక్టర్ పర్చూరే అప్పీలును ఆమోదిస్తున్నాను. స్పెషల్ జడ్జి తీర్పుకు భిన్నంగా అతనిని వదిలి వేయాలనే ఉత్తరువు చేస్తున్నాను."

శంకర కిష్టయ్యపై ఆరోపించబడిన కేసును గురించి చర్చిస్తూ జస్టిస్ భండారి ఈ విధంగా అన్నారు.

"శంకర్‌పై జరిగిన ఆరోపణలుకూడా సందేహానుమానాలకు తావిస్తున్నవి. గాంధీజీని హత్య చేయడానికి జరిగిన కుట్రలో ఇతడు పాల్గొనలేదనే నేను నిశ్చయంగా అభిప్రాయపడుతున్నాను. గాంధీజీ హత్యకై జరిగిన కుట్రలో ఇతడుకూడా ఒక సభ్యుడనే గాక ఆయుధాల, ప్రేలుడు పదార్థాలకు సంబంధించిన చట్టాలకు భిన్నంగా వ్యవహరించాడనే నేరంపైనకూడా శిక్ష విధించబడింది.

"ఇతని యజమానివలెనే ఆయుధాల వ్యాపారం చేసేవాడు కనుక ఈరెండు చట్టాలప్రకారం ఇతడు నేరస్థుడైవుండవచ్చు. ఆరమ్స్ అండ్ ఎక్స్‌ప్లోజివ్స్ ఆక్టుల క్రింద ఇతడు నేరం చేసినట్లేనని బాడ్గే చెప్పింది తప్ప, దీనిని బలపరచగల నిదర్శనమేదీ నిరూపించబడలేదు.

"కాగా ఈ చట్టాలను శంకర్ అతిక్రమించాడనే అనుమానం ప్రబలంగా వున్నప్పటికీ ఎట్టి చర్యనైనా తీసుకొనడానికి వీలులేదనే నేను తలపోస్తున్నాను. ఇతని అప్పీలును కూడా ఆమోదించి, ఇతనిపై జరిగిన ఆరోపణలన్నింటిని కొట్టివేసి విడుదల చెయ్యవలసినదనే ఉత్తరువు చేస్తున్నాను."

ఇక మిగిలిన ముద్దాయిల విషయంలో జస్టిస్ భండారీ అన్నదిది:

"మిగిలిన ఖైదీలపై బనాయించబడినకేసులలో ఎట్టి సందేహానికి అవకాశంలేదు. నాథూరాం, ఆప్టేలు గాంధీజీ విధానంపట్ల పూర్తిగా అసంతృప్తి పొందడంవల్లనే ఆ సిద్ధాంతాన్ని వ్యతిరేకించడం కోసం ఒక పత్రికను నడిపారు. గాంధీజీ అనుసరిస్తున్న విధానం తమ దృష్టిలో దేశం యొక్క క్షేమానికి అపకరమైనదని, ఆ విధానాన్ని విరమింపమని ఆయనకు నచ్చచెప్పడంకోసం శాంతియుతంగా అనేకమైన ప్రదర్శనలు జరిపారు. తమ నోటిమాటలుగాని, వ్రాతపూర్వకమైన ప్రకటనలుగాని ఆశించిన ప్రభావాన్ని కలుగచేయక ఆయన అనుసరించదలచుకొన్న మార్గం నుంచి గాంధీజీ మరల్చలేక విఫలమై పోయినవని గ్రహించగానే వీరు అహింసాయుతమూర్తిని దౌర్జన్యచర్యలద్వారా హతమార్చడానికి నిర్ణయించుకొన్నారు. విద్రోహంగా గాంధీజీ ప్రాణాలను తీయడానికి వీరుసంకల్పించుకొని అతిదారుణంగా, క్రూరంగా హత్య చేశారు. అతి హీనమైన ఈ దుష్కృత్యానికి వీరికి విధించబడగల శిక్ష మరణదండనయే.

"కార్కరే, మదన్‌లాల్ లిరువురుకూడా ఇండియన్ పీనల్‌కోడ్ 120 బి, 302 వ సెక్షనుల క్రిందనేమి మరికొన్ని ఇతర సెక్షనుల క్రిందనేమి నేరం చేశారనే వ్యక్తమౌతుంది కనక వీరికి యావజ్జీవ ఖైదు శిక్ష విధించబడింది.

మదన్‌లాల్ కీలుబొమ్మ

"గాంధీజీ హత్యకు కుట్ర చెయ్యడానికి నాథూరాం ఆప్టేలను ఎట్టి భావాలు ప్రోత్సహించినవో అలాంటి భావాలే కార్కరేకు కూడా వున్నాయి. అయితే తనకంటె విశేషానుభవం, స్థిరసంకల్పం గల సహచరులకంటె కుట్ర విషయంలో కార్కరే అంత ఎక్కువ శ్రద్ధచూపలేదు. వీరందరికీ మదన్‌లాల్ కీలుబొమ్మ మాదిరిగా ఉపకరించాడు. జనవరి 20 వ తేదీన బిర్లా భవనంలో జరగదగు సంఘటనలలో ప్రముఖ పాత్రను నిర్వహించడంకోసమే వీరు మదన్‌లాల్‌ను చేరదీశారు. బిర్లా భవనంలో ప్రేలుడు సంభవింపజేసే ఉద్దేశంతో ఇతడు గన్‌కాటన్‌ను వెలిగించాడు. మిగిలిన కుట్రదారులు కూడా తమకు నిర్దేశించబడిన పనులను చేసివుంటే జనవరి 20 వ తేదీనే గాంధీజీ విగతాసువై వుండేవారు.

"నాథూరాం, ఆప్టే, కార్కరేల దుశ్చింతలను అమలులో పెట్టడంలో ఇతడు [illegible] నేపనట్లుగా కనిపించినప్పటికీ అత్యంత శ్రద్ధాసక్తులతో వ్యవహరించాడని చెప్పక తీరదు. అయితే గన్‌కాటన్‌కు స్వయంగా నిప్పు పెట్టడం కార్కరే చేసినదేనానికి ఇతని నేరం కూడా ఎంతమాత్రం తీసిపోదనే రుజువు చేస్తున్నది. 20 సంవత్సరాలైనా నిండని ఈ యువకుడు తప్పుదారిని పట్టాడు. నిండు ప్రాణాన్ని తీయడం ఘోరమని అమానుషమనే భావంకూడా ఇతనికి లేనట్లుకనిపిస్తుంది. ఇతనిమీదల కనికరం చూపవలసినదని కోరదగు కారణం కనిపించదు."

గోపాల్ గోడ్సేపై
దాక్షిణ్యం చూపవచ్చు

గోపాల్‌గోడ్సే విషయమై జస్టిస్ భండారీ ఈ విధంగా అన్నారు:

"నిజానికి గోపాల్ గోడ్సే విషయం నాకు కొంత ఆందోళన కలిగించింది. ఇతని ప్రాయం 27 ఏళ్ళు. [illegible] ఉద్యోగం చేస్తూ [illegible] ఇతనికి స్వతంత్రాభిప్రాయాలు [illegible] అవకాశంలేదు. అంతా తన అన్న నాథూరాం ఎట్ల చెప్తే, అట్ల [illegible] స్నేహం [illegible] బాల్యంనుంచి ఈ కుట్రలో ఇతడు పాల్గొని నాకు తోస్తుంది. వీరిపట్ల [illegible] దృష్టి చెప్పవలెను. దీనికి తోడు నాథూరాం తన 3,000 రూపాయల జీవిత భీమా పట్టాను తన భార్యపేర (గోపాల్ భార్య) దాఖలు పరచడంకూడా ఈ ప్రేమాభిమానాలను ప్రతిబింబించి వుండవచ్చు.

"కుట్రదారులకు ఆయుధాలను సమకూర్చడంలోగాని, జనవరి 20, 30 తేదీలలో కుట్రదారులు సాగించిన కార్యకలాపాలలోగాని గోపాల్‌గోడ్సే ఎట్టి ఆసక్తిని చూపివుండలేదు. తాను చేస్తున్న పనులపరిణామాన్ని ఊహించకుండా ఏ పరిస్థితిలోనైనా తన అన్నప్రక్కవిడిచి వేయరాదన్న సంకల్పం తప్పితే మరో ఉద్దేశం ఏమీ ఈ అనుభవ [illegible] లేనట్టే కనిపిస్తుంది.

"సరిగా పనిచెయ్యని ఒక రివాల్వర్ తీసుకొని ఇతడు ఢిల్లీ వెళ్ళినమాటనిజం. మెరీనాహోటల్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నమాటనిజం. ఇతనికి ఒక చేతిబాంబు ఇవ్వబడింది కూడా. అయితే రివాల్వరును గాని, చేతిబాంబును గాని హత్య జరిగిన చోటుకు గోపాల్ తీసుకుని వెళ్ళనే లేదు.

"ఇతడు రివాల్వరును శంకరకిష్టయ్యకిచ్చాడు. చేతిబాంబును హిందూమహాసభ ఆఫీసులో వదిలివేశాడు. కుట్రసాగిన పరిస్థితులను, పరిణామాలను పరిశీలిస్తే ఇతడు ఉద్దేశపూర్వకంగా గాని, ఉత్సాహంతోగాని కుట్రలో పాల్గొన్నట్లు నిరూపించే సంఘటనలు ఏవీ కనబడవు. బిర్లాభవనానికి వెళ్ళారు. అప్పటికి తన సోదరుని ప్రక్కనుండాలన్నదే ఇతని కోరిక. ఈ దుస్సంఘటనను చూసి ఇతడు నిశ్చేష్టుడైనాడు. బిర్లాభవనంలో ఇతడు ఏమీ చెయ్యలేదు. ఇతనిపట్ల దాక్షిణ్యంచూపడం అవసరమనే నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను."

పర్చూరే వాఙ్మూలం
బుద్ధిపూర్వకమైనది కాదు

తాను తప్పిదంచేసినట్లు డాక్టర్ పర్చూరే ఇచ్చిన వాఙ్మూలాన్ని ప్రస్తావించి న్యాయమూర్తి భండారీ క్రిందివిధంగా అన్నారు.

"డాక్టర్ పర్చూరే వాఙ్మూలం అతనిచే [illegible] నిర్బంధపూర్వకంగా తీసుకున్నట్లు కనిపిస్తున్నదని నా అభిప్రాయం కాగా, దీనిని పర్చూరేకు ప్రతికూలమైన సాక్ష్యంగా గ్రహించడానికి అవకాశంలేదు. పర్చూరే వాఙ్మూలానికి తక్కిన విషయాలకూ ఏ మూలా పొత్తు కనిపించదు. గ్వాలియర్ [illegible] కాళే మున్నగువారి సాక్ష్యం "పూర్తిగా విలువలేనిది." ప్రాసిక్యూషన్‌వారి వాదాన్ని ఆమూలాగ్రం పరిశీలించినమీదట డాక్టర్ పర్చూరే వాఙ్మూలం స్వయంగా ఇచ్చింది కాదేమోనని అనుమానం కలిగింది. పర్చూరే కింది కోర్టులో తెలిపిన విషయాలు నిజమైనవైతే, ఆయన, ఆయన పరివారం వారుకూడా ఎన్నో బాధలకు గురిఅయివుండేవారు కదా అని నాకు తోచింది. ఆయన వాఙ్మూలంలోని విషయాలు నిజమైతే, పోలీసు ఉద్యోగులుకూడా ఈ దేశంలోని చట్టానికి మించిన ఒత్తిడి ఆయనను గురిచేసేవారు. పర్చూరేను అంతకాలం డిటెన్షన్‌లో వుంచడం, డిటెయిన్ చేసిన స్థలమూ, ఆయనను ప్రశ్నించిన విధానము నాకు ఆయన వాఙ్మూలం హృదయపూర్వకమైనది కాదేమోనని అనుమానం కలిగించాయి.

"ఒక వ్యక్తి స్వప్రయోజనాలకు ప్రతికూలంగా ఇచ్చిన వాఙ్మూలాన్ని ఆ వ్యక్తికి విరుద్ధమైన సాక్ష్యంగా సాధారణంగా గ్రహించవచ్చు. కాని, కొన్నిపరిస్థితులలో ఒక వ్యక్తి స్వప్రయోజనాన్ని [illegible] కానిదాన్నికూడా న్యాయస్థానంలో చెప్పడం కద్దని న్యాయశాస్త్రానుభవంవల్ల స్పష్టమైంది. అయినప్పుడు, హత్యానేరం ఆరోపించి అరెస్టు చేయబడ్డ వ్యక్తి, తనకు తప్పకుండా శిక్షపడే అవకాశముంటుందనే భావము వున్నప్పుడు, తానెప్పుడూ చేయని హత్యను గురించి కూడా నిర్బంధంవల్ల అబద్ధాలు చెప్పవచ్చు. ఈ విధంగానే, దౌర్జన్యాలకు, లెక్కలేని అమానుష చర్యలకు గురిఅయినవారు, తమ శారీరిక కష్టాలు తొలగించుకొనే అవకాశంకోసం అబద్ధపు వాఙ్మూలాలు ఇవ్వడం సహజం. అందుకనే నిర్బంధంవల్లనో వాగ్దానాలవల్లనో తప్పు ఒప్పుకుంటూ చేసిన వాఙ్మూలాలు నిర్హేతుకమైనవా కావా పరిశీలించాలని చట్టంలో పేర్కొనబడివున్నది. ఈ ఒప్పుదల [illegible] జరిగిందనిగాని, రహస్యంగా జరిగిందనికాని చట్టవిరుద్ధంగాను, నిర్బంధంగానూ జరిగిందని గాని త్రోసిపుచ్చడానికి అవకాశంలేదు.

"డాక్టర్ పర్చూరే తన ఒప్పుదలను ఉపసంహరించుకున్నదానికి శ్రీ ఈనాందార్ తగు సంజాయిషీ ఇచ్చారు. ఒప్పుదలను ఉపసంహరించుకోవడం అనేది (ప్రపంచమంతటా) క్రిమినల్ కోర్టులలో ఆందోళన కలిగించే సంగతి. అందులోను ముఖ్యంగా పోలీసు అధికారుల మోసపుపద్ధతులవల్ల ప్రతిష్ఠ కోల్పోయిన మనదేశంలోని క్రిమినల్ కోర్టులలో ఈ ఆందోళన మరీ ఎక్కువ.

"ఒప్పుదల ఉపసంహరించుకోబడినప్పటికీ, దాని అభియోగంపై తక్కిన సాక్ష్యం వాఙ్మూలంతో పోల్చిచూసి, నిజమా కాదా నిర్ణయించవలసింది న్యాయస్థానం పని. మా ఎదుట [illegible] న్యాయవాదులు జరిపిన వాదప్రతివాదాలను తరచిచూచిన మీదట డాక్టర్ పర్చూరే ఒప్పుదల స్వచ్ఛందపూర్వకమని నిర్ణయించడానికి సందేహిస్తున్నాను.

ఇక గ్వాలియర్ సాక్ష్యం సంగతి. నాథూరాం గోడ్సే, ఆప్టేలు జనవరి 27 వ తేదీ రాత్రి 11-30 కు [illegible] టాంగాలను కుదుర్చుకున్నారని, టాంగా వాలాలు జమ్మా, గరీబా, ఇద్దరూ ఒకేవిధంగా సాక్ష్యమిచ్చి [illegible] సాక్ష్యాన్ని అంగీకరిస్తున్నాను. నాథూరాం గోడ్సే, ఆప్టేలు జనవరి 28 వ తేదీన గ్వాలియర్‌లో వున్నట్లు స్పష్టంగా అంగీకరించారు. ఈ కారణంవల్ల పోలీసులు తమ ఆరోపణలో ఒక రోజు ముందుగా వచ్చినట్లు సూచించడంలో అభ్యంతరమేమీ లేదు. జనవరి 28 వ తేదీ వుదయమే వారిద్దరూ గ్వాలియర్‌కు వచ్చివుంటే అప్పుడే వచ్చినట్లు సాక్ష్యం చూపేవారే. [illegible] కూడా. గనుక టాంగావాలాలు ప్రయాణీకులను గుర్తు పట్టడానికి కావలసినంత అవకాశంవుంది.

"జనవరి 28 వ తేదీన, ఆ తర్వాతనూ గ్వాలియర్‌లో జరిగిన సంఘటనలనుగురించి ఎం. ఎం. కాళే వివరించారు. బ్యాంకినుంచి డబ్బు తీసుకొనడంకోసం తను వెళ్తూ, దారిలో డాక్టర్ పర్చూరే ఇంటికి వెళ్లానని. ఆయన ఇంటి హాలులో ఈజీచెయిర్‌లో కూర్చుని మరి ముగ్గురితో —నాథూరాం గోడ్సే, ఆప్టే, దండ్వతేలతో సంభాషిస్తూ వుండినారని, గోడ్సే, ఆప్టేలు తమ చేతుల్లో వున్న రివాల్వర్ల గుర్రాలను నొక్కినొక్కి చూస్తూవుండినారని, వాటిని నొక్కలేకపోతున్నందున తమకు పిస్టోలు ఇవ్వవలసిందని దండ్వతేను వారిద్దరూ కోరగా, దండ్వతే వారిద్దరినీ ఇంటి ఆవరణలోనికి తీసుకురాగా, తాను వారివెంట వచ్చానని, పిదప దండ్వతే వారిద్దరిలో ఒకరి నుంచి ఒక తూటాను తీసుకొని, రివాల్వర్ల వాతకంలో వున్నవేసి, వాటిని ఉపయోగించేపద్ధతి చెబుతానంటూ, ముందు తీసుకొన్న తూటాను రివాల్వర్‌లో లోడుచేసి గాలిలో కాల్చాడని తన వాఙ్మూలంలో తెలిపాడు. నాథూరాం గోడ్సే ఆప్టేలు ఆ మీదట రివాల్వర్‌లను [illegible] లోడుచేసి కాల్చడానికి ప్రయత్నించారని, కాని గుర్రం నొక్కుడు పడలేదని కాళే అన్నాడు.

"సాధ్యమైనంత త్వరలో మరొక రివాల్వర్‌ను తీసుకొని రమ్మని వారు దండ్వతేను కోరగా, సాయంకాలానికి తెచ్చిఇస్తానని, రాత్రి బండికి వారు తరలిపోవచ్చునని దండ్వతే అన్నాడని కాళే వాఙ్మూలం.

"గాంధీజీ హత్య జనవరి 30 వ తేదీ సాయంకాలం 5-8 గంటలకు జరిగింది. ఈ దారుణకృత్యం జరిగిన కొంత సేపటికే ప్రపంచానికి ఈ వార్త రేడియో ద్వారా ప్రసారం చేయబడింది. ఈ వార్తను వెంటనే డాక్టర్ పర్చూరే ప్రశంసించిన విధానం, ఎం. కె. కాళే, ఎం. వి. భిడే, రాందయాళ్ సింగ్, జగన్నాథ్ సింగ్, మున్నగువారికి అనుమానాస్పదమైంది. ఎం. కె. కాళే వాఙ్మూలం కొంతవరకు, కె. పి. గోయల్, ఎం. వి. భిడేల వాఙ్మూలాలను పోలివున్నది.

"కాళే జనవరి 28 వ తేదీన డాక్టర్ పర్చూరే ఇంటికి వెళ్ళడం - అందులోను ఆయన [illegible] వెళ్ళవద్దని తీవ్రంగా [illegible] వున్న వ్వడు, డాక్టర్ పర్చూరే తనే తన ఇంటికి వెళ్ళవచ్చాడు. కాళే వెళ్ళినాననడం పూర్తి అసంభవంగా నాకు తోస్తున్నది. బ్యాంకినుంచి డబ్బు తీసుకొనడం కోసమనే సాకుతో, ఒకవ్యక్తి మధ్యాహ్నం 12 గంటలనుంచి ఆఫీసుకు గైరుహాజర్ కావడం కూడా నమ్మతగింది కాదు. నాథూరాం గోడ్సే, ఆప్టేలు గ్వాలియర్‌కు వచ్చిననాడే, కాళే బ్యాంకినుంచి డబ్బు తీసుకోవలసిన అవసరమేమిటో ఆయన వాఙ్మూలంలో తెలుపలేదు.

"మహాత్మా గాంధీ హత్యవంటి తీవ్రమైన పనికోసం పిస్టోలునో, రివాల్వర్‌నో సంగ్రహించుకొంటున్న సమయంలో డాక్టర్ పర్చూరే తన ఇంటిలో కాళేను రానివ్వడంకూడా అసంభవంగా తోస్తున్నది.

"తమ కార్యభారాన్ని గుర్తించిన నాథూరాం గోడ్సే, ఆప్టేలు ఒక అపరిచితుని సమక్షంలో గాంధీజీ హత్యవంటి తీవ్రవిషయాలను గురించి సంభాషించడమూ, ఇంటిముంగిలిలోనే రివాల్వరును పరీక్షించడమూ కూడా దాదాపు [illegible] గానే తోస్తున్నది. కాళే తాను పర్చూరేఇంటికి వెళ్ళవలసిన సమయాన్ని నిమిషాలతో సహా వివరించడమే, అది "కల్పితగాథ" అని రుజువుచేస్తున్నది. బ్యాంకినుంచి డబ్బుతీసుకొనడంకోసమే వెలుపలికిపోయిన కాళే డాక్టర్ పర్చూరే ఇంటిలో గంట 10 నిమిషాలపాటు గడిపివుంటే బ్యాంకి మూతపడి ఆరోజు డబ్బుఅందేది కాదు కదా అనే వాదాన్ని నమ్మడంకూడా కష్టమే."

"కాళే వాఙ్మూలం
ఆమోదయోగ్యం కాదు"

"కాళే ప్రభుత్వోద్యోగి. అతని తల్లి, సోదరి ప్రభుత్వంవద్దనుంచి భరణంస్వీకరిస్తున్నారు. కాళే, డాక్టర్ పర్చూరేల మధ్యగల ఎంతటి బాంధవ్యాలనుబట్టి కాళే, డాక్టర్ పర్చూరేఇంటికి వెళ్ళడం అసంభవం. కాళే ఫిబ్రవరి 3 వ తేదీన అరెస్టు చేయబడి మార్చి 11 వరకు డిటెన్షన్‌లో వుంచబడ్డాడు. నేరాన్ని చేసినట్లు అంగీకరిస్తూ డాక్టర్ పర్చూరేవద్దనుంచి పోలీసులు బలవంతంగావాఙ్మూలాన్ని తీసుకున్నారు. ఇవన్నీ సత్యమని నిరూపించబడ్డాయి. వీటి అన్నింటిదృష్ట్యా సాక్షి నిజం చెప్పాడని నమ్మడానికి వీలు లేకుండా వున్నది. ఇతని సాక్ష్యాన్ని దూరంగా వుంచినట్టయితే, జనవరి 28 వ తేదీ నాటి సంఘటనకు సంబంధించినంతవరకు నేరాన్ని చేసినట్లు ఒప్పుకుంటూ ఇచ్చిన వాఙ్మూలాన్ని బలపరిచే విషయం పేర్కొనటకూడా కానరావడంలేదు.

"బొంబాయిలో అధికారుల సమక్షంలో కాళే నాథూరామ్ గోడ్సేను, ఆప్టేను గుర్తుపట్టిన మాట నిజమే. అంత మాత్రంచేత వీరిద్దర్ని అతను తాను పేర్కొన్న పరిస్థితులలో డాక్టర్ పర్చూరే గృహంలో చూశాడని నిర్ధారణ చేయలేము. నాథూరామ్ గోడ్సే, ఆప్టేలు తాము గ్వాలియర్ వెళ్ళినట్లు ఒప్పుకున్నారు కనుక వారిని కాళే అక్కడ చూసి వుండవచ్చు. ఈ ముఖ్యమైన ఇద్దరు ముద్దాయిలను గుర్తుపట్టినంత మాత్రంచేత తన నేరాన్ని అంగీకరిస్తూ అతను చేసిన వాఙ్మూలం న్యాయయుక్తమైనదని స్వీకరించడానికి వీలులేదు."

ఒప్పుదల వాఙ్మూలంలోని విషయాలను నిరూపించేనిమిత్తం గ్వాలియర్‌నుంచి వచ్చినవారిచ్చిన సాక్ష్యాలను గురించి ప్రస్తావిస్తూ మిస్టర్ జస్టిస్ భండారీ ఇలా అన్నారు:

"కె. పి. గోయాల్ వద్దనుంచి ఒక పిస్టల్‌ను తీసుకొని అందుకు ప్రతిఫలంగా దండ్వతే అతనికి ఒక రివాల్వర్‌ను, 200 రూపాయలను యిచ్చాడని చెప్పబడింది. ఆ రివాల్వర్ కోర్టులో ప్రదర్శించబడలేదు. పిస్టల్‌నుయిచ్చి దానికిబదులుగా రివాల్వర్‌ను, రూపాయలను స్వీకరించడానికి గోయాల్ నిరాకరించడమే అందుకు కారణమని తెల్పబడింది. తర్వాత పోలీసులు తీసుకున్న వస్తువులను, దర్యాప్తునుబట్టి మొత్తమీద గాంధి మహాత్ముని హత్యగావించడానికి వినియోగించబడిన పిస్టల్ దండ్వతేదే అని తేలుతున్నది. దీనినిబట్టి ఒక మారణాయుధాన్ని సంపాదించే నిమిత్తం నాథూరాం గోడ్సే, ఆప్టేలు గ్వాలియర్ వెళ్ళారని రుజువౌతున్నదే కాని, వారు తమ రహస్యాన్ని డాక్టర్ పర్చూరేకు తెల్పినట్లు నిరూపితం కావడంలేదు. ఇంతకు ఆ పిస్టల్ గోయాల్‌దేనని గట్టిగా చెప్పడానికి తగినంత సాక్ష్యమేమీ లభ్యం కాలేదు. అతడు తన పిస్టల్‌ను గుర్తుపట్టడానికి ఎట్టి ఆనవాళ్ళను చెప్పి వుండలేదు. అతనిపై 302 వ సెక్షన్ క్రింద హత్యానేరం మోపబడింది. ఆ భయంతో అతడు ఎన్ని అబద్ధాలనైనా చెప్పడానికి అవకాశం లేకపోలేదు.

"డాక్టర్ పర్చూరే అధికారుల ఒత్తిడి, బెదిరింపులకు జడిసి ఒప్పుదల వాఙ్మూలం యిచ్చాడని, కాళేసాక్ష్యం అబద్ధాలతో నిండివున్నదని నిరూపితమైన పిమ్మట ఇంక భిడే, రాందయాళ్ సింగ్, జగన్నాథసింగ్ లిచ్చిన వాఙ్మూలాలను సవివరంగా పరిశీలించవలసిన అగత్యమే లేదు.

"భిడేపై పోలీసు ఒత్తిడి కలదని స్పష్టమౌతూనే వున్నది. అతడు కాళేను అరెస్టు చేయడానికి సహాయపడిన పట్వర్ధన్ నివసిస్తున్న గృహంలోనే నివసిస్తున్నాడు. ఒకవేళ పైన పేర్కొన్న ముగ్గురి సాక్ష్యాన్నికూడా ఆమోదించినప్పటికీ అది డాక్టర్ పర్చూరే దోషి అని నిరూపించడానికి సరిపోదని నా అభిప్రాయం.

"డాక్టర్ పర్చూరే నేరాన్ని అంగీకరించడానికి అతన్ని అక్రమంగా ప్రోత్సహపరచడం కారణమని నా అభిప్రాయం. అతనికి వ్యతిరేకంగా యివ్వబడిన సాక్ష్యంలో అవల వివరాలు రుజువుకాలేదు. వాటినిబట్టి అతనిపై నేరంకలదని చర్య తీసుకోడానికి వీలుకాదు. గ్వాలియర్‌నుంచి వచ్చిన కాళే మున్నగువారి సాక్ష్యంకు ఎంతమాత్రం విలువలేదు."

మహాత్మాగాంధీని హత్యచెయ్యడానికి కుట్ర జరిగిందనే ముద్దాయిలతరఫు వాదంగురించి క్రింది విధంగా తీర్పు చెప్పబడింది:

"ఈ కేసులో ఇవ్వబడిన సాక్ష్యం నన్నింటిని బట్టిమాత్రగా, నాథూరాం, ఆప్టే, కార్కరే, మదన్‌లాల్, బాడ్గేలు గాంధీజీని హత్యచెయ్యాలని తలపోశారని, దాదాజీ మహరాజ్‌నుంచి రివాల్వర్లను సంపాదించడానికి ఆప్టే, కార్కరేలు విశ్వప్రయత్నాలు చేశారని, బాడ్గే, దీక్షిత్ మహరాజ్, గోపాల్‌లనుంచి రివాల్వర్లను సంపాదించ దలచి నాథూరాం, ఆప్టేలు ఆదేవిధంగా ప్రయత్నం చేశారని, జనవరి 18 వ తేదీన నాథూరాం తన పేరగల పాలసీలను ఆప్టే భార్యపేరను, గోపాల్ భార్యపేరను నమోదు చేశారని, జనవరి 20 వ తేదీ ప్రాంతంలో కార్కరేను మదన్‌లాల్ డాక్టర్ జైయిన్ యింటికి కొనిపోయి, అహమ్మద్ నగర్‌లోని సేట్ అని పరిచయం చేశారని, మహాత్మా గాంధిని హత్యచెయ్యాలని కాని, [illegible] కల్పించుకున్నట్లు డాక్టర్ జైయిన్‌తో మదన్‌లాల్ జనవరి 12 వ తేదీ ప్రాంతంలో చెప్పాడని రుజువయింది.

"హిందూమహాసభ కార్యాలయం సమీపాన గల రోడ్డుపై జనవరి 14 వ తేదీన బాడ్గేను ఆప్టే కలుసుకొని, "నువ్వు రావడం మంచిదయింది, మన పనికి ఏర్పాట్లు జరగవలసివుంది" అని చెప్పాడు.

జనవరి 15 వ తేదీన బాడ్గేతో ఆప్టే క్రింది విధంగా చెప్పారు:

"గాంధీజీ, పండిట్ నెహ్రూ సుహ్రావర్దీలను హతమార్చివేయాలని తాత్యారావ్ సావర్కార్ నిశ్చయించుకున్నారు. అందుచేత నువ్వు మాతో ఢిల్లీకి రాగలవా? ఈ పనిని సావర్కార్ నాకు, నాథూరాంకు అప్పగించారు."

ఆప్టే మున్నగువారు జనవరి 17 వ తేదీన టాక్సీలో వుండగా ఆప్టే క్రిందివిధంగా అన్నారు:

"గాంధీజీకి నూరేళ్ళు నిండినవని తాత్యారావ్ సావర్కార్ స్వయం చెప్పారు. అందుచేత మన పని నిర్విఘ్నంగా సాగగలదనడంలో సందేహం లేదని కూడా అన్నారు."

జనవరి 20 వ తేదీన బాడ్గేను, శంకర్‌ను బిర్లా భవనానికి ఆప్టే తీసుకువెళ్ళి ఆప్టే క్రింది విధంగా అన్నారు:-

"సాధ్యమైనంతవరకు గాంధీ, సుహ్రావర్దీలను హతమార్చివేయాలి. లేకపోతే ఒకరినైనా కావించాలి."

ఈ సంగతిచెప్పిన రోజునే ఆ పిమ్మట బాడ్గేతో మెరీనాహోటల్‌లో నాథూరాం యిలా అన్నాడు:

"ఇదే మన తుదియత్నం, ఈ పని పూర్తి కావాలి. అందుచేత అన్ని యేర్పాట్లు సరిగా జరిగేటట్లు చూడు."

మరొకవిషయంకూడా నిస్సంశయం. ఈ కేసులోని ఖైదీలందరికీ ఒకరితో ఒకరికి సంబంధం కలదు.

బాడ్గేను కార్కరే 1947 జూన్ ప్రాంతంనుంచి ఎరుగు[illegible] ఒకరికొకరు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకుంటున్నారు. బాడ్గేనుంచి కార్కరే ఆయుధ సామగ్రి కొంటున్నారు. 1947 ఆగస్టు నుంచి డిసెంబరువరకు 3,000 నుంచి 4,000 [illegible] సరుకులు కొన్నారు. నాథూరాం, ఆప్టేలు ఒకే ఆఫీసులో పనిచేస్తున్నవారు గనుక నాథూరాంకు కూడా బాడ్గేతో పరిచయం వుంది. కార్కరేను ఆప్టేకు నిస్సందేహంగా తెలుసు.

అంతేకాక, ఆప్టే, కార్కరేలకు సంబంధం కలదు. దాదామహరాజ్ ప్రమాణం స్వీకరించి యిలా అన్నారు:

"నేను 1947 లో పండరిపురం వెళ్ళినప్పుడు కార్కరేను ఆప్టే నావద్దకు పంపించాడు. రెండు రివాల్వర్లు యివ్వవలసిందని కార్కరేద్వారా నన్ను కోరాడు. పండరిపురంనుంచి పూనావరకు కార్కరే స్టేషను వాగన్‌లో ప్రయాణం చేశాడు."

నాథూరాం, ఆప్టేలకు సంబంధంవున్నట్లు అంగీకరించబడిందే. ఎందుకంటే నాథూరాం ఒక దినపత్రిక ఎడిటర్. ఆప్టే ఆదేపత్రిక మేనేజరు.

వీరిద్దరికి కొన్ని సంవత్సరాలనుంచి పరిచయం వుంది. వీరిద్దరు జనవరి 30 వ తేదీకి పూర్వం, అటుపిమ్మటకూడా మారు పేర్లతో వ్యవహరించారు.

ఇదేవిధంగా, కార్కరే మదన్‌లాల్‌లకు మైత్రిగలదని విచారణ అయింది. వీరిద్దరుకూడా అహమ్మద్ నగర్‌లో వ్యాపారం చేస్తున్నారు.

జనవరి 12 వ తేదీన, లేదా ఆ ప్రాంతంలో వీరిద్దరు డాక్టర్ జైయిన్‌ను కలుసుకోడానికి ఢిల్లీలో వున్నారు. 15 వ తేదీ ఉదయాన వీరిద్దరు దీక్షిత్‌జీ మహరాజ్ యింటవున్నారు.

వీరిద్దరు జనవరి 15 వ తేదీ సాయంత్రం బొంబాయినుంచి బయలుదేరి, ఒకే రైలుపెట్టెలో ప్రయాణంచేసి, 17 వ తేదీకి ఢిల్లీ చేరారు. చేరి ఒకే హోటల్‌లో ఒకేగదిలోవున్నారు. 20 వ తేదీన వీరు మెరీనా హోటల్‌లో వుండి, అదే రోజున గాంధీజీ ప్రార్థన సభకు హాజరయారు.

బాడ్గే, శంకర్‌లమధ్య యజమానికి, నౌకరుకు గల సంబంధం లేదనడానికి వీలులేదు. బాడ్గేవద్ద శంకర్ 1936 లో పనికి కుదిరాడు. అప్పటినుంచి బాడ్గే ఎక్కడికివెడితే అక్కడకు శంకర్ వెంట వున్నాడు.

నాథూరాం, గోపాల్‌లకు సంబంధంవున్నమాట నిజం. నాథూరాంకు గోపాల్ తమ్ముడు.

నాథూరాం, ఆప్టేలు, బాడ్గేకు కొన్నిపార్ల ధనం ఋణపడ్డారు. కుట్రలో చేరవలసిందని వారు అతడినికోరి, తమతో ఢిల్లీ రమ్మని అడిగినట్లు వీటినిబట్టి తెలుస్తున్నది.

జనవరి 14 వ తేదీన నాథూరాం తనకు ఆప్టేకు చెందిన ధనంనుంచి బాడ్గేకు 60 రూపాయలిచ్చాడు. ఈ సంగతిని తన డైరీలో పేర్కొన్నాడు. బొంబాయి, ఢిల్లీలమధ్య రాకపోకల ఖర్చుకై జనవరి 15 వ తేదీన ఆప్టే బాడ్గేకు 350 రూపాయలిచ్చాడు.

ఆప్టే, కార్కరే, మదన్‌లాల్, బాడ్గేలు కూడబలుక్కొని వ్యవహరిస్తున్నారనే ఆరోపణ, తమ కుట్రకు [illegible] చేకూర్చడానికే తలంపుతో జనవరి 17 వ తేదీన ఆప్టే, బాడ్గే, శంకర్‌లు ఒకే కారులో [illegible] తిరిగినారనే విషయంవల్ల రుజువవుతున్నది.

వీరు వసూలు చేసిన చందాలు ఎందుకనిమిత్తం ఉపయోగించబడగలవో దాతలకు తెల్పలేదు. వారు తమ తలంపును చెప్పగలరని కూడా ఎవరూ అనుకోరు.

మహాత్మాగాంధిని హత్యచెయ్యడానికి వీరందరు కుట్రచేశారనడానికి కారణభూతమవుతున్న మరొక సంఘటన, ముద్దాయిలలో పర్చూరేతప్ప మిగిలిన వారందరు జనవరి 17, 19 తేదీలమధ్య బొంబాయినుంచి ఢిల్లీకి బయలుదేరడం. గాంధీజీని హత్యచెయ్యడానికిగల అవకాశంకోసమై వీరందరు ఈ విధంగా చేశారని ప్రాసిక్యూషన్ తరఫున ఆరోపించబడింది.

వీరందరు బొంబాయినుంచి ఢిల్లీకి వేర్వేరు రైళ్ళలో బయలుదేరి 17 వ తేదీ మధ్యాహ్నం ప్రాంతానికి ఢిల్లీ చేరారు. వీరందరు షరీఫ్ హోటల్‌లో బసచేశారు.

నాథూరాం, ఆప్టేలు బొంబాయి నుంచి విమానంలో 17 వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి, ఆవేళ సాయంత్రానికి ఢిల్లీచేరారు. వీరిద్దరు మెరీనా హోటల్‌లో ఒకేగదిలో వున్నారు.

బాడ్గే, శంకర్‌లు జనవరి 18 వ తేదీన బొంబాయి నుంచి రైలులో బయలుదేరి, మరునాడు రాత్రి 8 గంటలకో, 8.30 నిమిషాలకో ఢిల్లీ చేరారు, వీరు హిందూమహాసభ కార్యాలయానికి వెళ్ళి, జనవరి 19 వ తేదీరాత్రి అక్కడే వున్నారు.

ఢిల్లీనుండి గోపాల్ ఢిల్లీకి ఎప్పుడు వెళ్ళాడో, లేదా అతడు రైలుమీద వెళ్ళాడో, కారులో వెళ్ళాడో, విమానంలో వెళ్ళాడోకూడా తెలియదు. కాని, జనవరి 19, 20 తేదీలలో అతడు ఢిల్లీలో వున్నట్లు మాత్రం తెలుస్తున్నది.

ఈ కేసులో గమనించ తగిన మరొకవిషయం డాక్టర్ పర్చూరే తప్ప మిగిలిన వారందరు తమ అసలు పేర్లను దాచడానికి ప్రయత్నం చెయ్యడం.

కార్కరే, మదన్‌లాల్‌లు జనవరి 17 వ తేదీ మధ్యాహ్నం 12-30 నిమిషాల ప్రాంతంలో ఢిల్లీ చేరారు. చేరి, సరాసరి షరీఫ్ హోటల్‌కు వెళ్లారు. హోటల్‌లో తన పేరు "బి. ఎం. బియాస్" అని కార్కరే సంతకం చేశాడు. మదన్‌లాల్ తన అసలు పేరును చెప్పినట్లే కావవచ్చును. కాని, అతడి సంగతి బయటపడే ప్రమాదం అతక్కువ, లేదా, అసలు లేదు. ఢిల్లీ, [illegible] లో మదన్‌లాల్ అనే పేరు సర్వసాధారణంగా ఉపయోగించబడుతూనే వుంటుంది. మదన్‌లాల్ తన నిజమైన చిరునామాను హోటల్ రిజిష్టరులో వ్రాయక, "ధులేశ్వర్ పరివాలా" అని మాత్రం పేర్కొన్నాడు (ధులేశ్వర్ వీధులలో తిరిగి వస్తువు లమ్ముకొనేవాడని ఈ మాటలకు అర్థం)

మదన్‌లాల్ ధులేశ్వర్‌లో ఎన్నడు వీధులలో తిరిగి వస్తువులను అమ్మకంచేసిన వాడు కాదు. అందుచేత, హోటలువారికి అతడిచ్చిన చిరునామా మోసగించడానికి ఉద్దేశించినదే అని భావించాలి.

బొంబాయినుంచి ఢిల్లీకి జనవరి 15 వ తేదీ ఉదయం బయలుదేరడానికి పూర్వమే మదన్‌లాల్ ధులేశ్వర్‌లో దీక్షిత్‌జీ మహరాజ్ యింటికి వెళ్ళాడని బాడ్గే, దీక్షిత్‌జీలు చెప్పారు. హోటల్లో ధులేశ్వర్ పేరును మదన్‌లాల్ పేర్కొనడం కాకతాళీయన్యాయంగా [illegible].

"బొంబాయిలో తన నివాసస్థానం తెల్పవలసిందని కార్కరేను, జనవరి 18 వ తేదీన [illegible] అన్నేకర్ సాక్ష్యమిచ్చారు. తన అడ్రసు తెల్ప నవసరంలేదని కార్కరే సమాధానమిచ్చారు.

నాథూరామ్, ఆప్టేలు
జంటగాచేసిన ప్రయాణం

అది అలా వుండగా, నాథూరామ్, ఆప్టేలు జనవరి 17 వ తేదీ మధ్యాహ్నం ఢిల్లీనుంచి బొంబాయికి వెళ్ళినప్పుడు ఎస్. దేశ్‌పాండే, ఎమ్. దేశ్‌పాండే అనే మారు పేర్లతో ప్రయాణం చేశారని తెల్పబడింది. వీరు సంతకాలు చేసిన టిక్కెట్లపై ఈ పేర్లతో [illegible] చేశారు. హోటలునుంచి వెళ్ళేటప్పుడు వారికి యివ్వబడిన బిల్లులు కూడా ఈ పేర్లతోనే యివ్వబడ్డాయి.

నాథూరాం, ఆప్టేలు జనవరి 23 వ తేదీన బొంబాయిచేరి, ఆర్యపథిక్ ఆశ్రమంలో మకాం చెయ్యడానికి బుక్ చేసుకున్నారు. ఇద్దరు వుండడానికి సరిపడే గది కావాలని ఆప్టే అడిగారు. డి. నారాయణ్ అనే పేరుతో ఇది అడిగారు, తన అడ్రసును ఒకసారి పూనాఅని, మరొకసారి నాసిక్ అని యిచ్చారు.

నాథూరాం నిజమైన అడ్రసు ఎడిటర్, హిందూ రాష్ట్రియ, సదాశివ్ బిల్డింగ్స్, 12, బుధ్వార్ పేట్ పూనా.

నాథూరాం, ఆప్టేలు ఆర్యపథిక్ ఆశ్రమం నుంచి బయలుదేరి, బొంబాయి ఎల్ఫిన్‌స్టన్ హోటల్‌లో 6 వ నెంబరు గదిని తీసుకున్నారు. హోటలు యజమానికి వీరు తమ పేర్లను ఎన్. వినాయక్‌రావు, అతని మిత్రుడు అని యిచ్చారు.

జనవరి 29 వ తేదీన నాథూరాం ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో వున్నారు. ఎన్. వినాయక్‌రావు అనే పేరుతో రైల్వేస్టేషన్‌లో తనకుమాత్రమే ఒక గదిని బుక్ చేసుకున్నారు.

డాక్టర్ పర్చూరేతప్ప మిగిలిన ఖైదీలందరు మెరీనాహోటల్‌లో బసచేసినట్లు రుజువయింది. మెరీనా హోటల్‌నుంచి నిష్క్రమణానికి కూడా బట్టలు బయలుదేరి వెళ్ళారనికూడా నిర్ధారణ అయింది. కార్కరే, మదన్‌లాల్ ఒకటచ్చాగాను,

(మిగతా 4 వ పేజీలో)



అన్ని ఋతువులకు
ఉపయోగించే
సుప్రసిద్ధమైన
గుడ్ ఇయర్
సమానా
వెండి చారలుగల
సైకిల్ టైరు ఇవే

మోటార్ భీమా



మీ మోటార్ బండ్లను దక్షిణాదిన మోటార్ భీమాకు మిక్కిలి పెద్దదియు అభివృద్ధికరమైనదియు, సరసమైన ప్రీమియము రేట్లకును, ఆలస్యము లేకుండ క్లెయిములు పరిష్కరించుటకును పేరుపొందినట్టియు మోటార్ భీమా సంస్థవద్ద భీమా చెయ్యండి.

The VANGUARD FIRE & GENERAL INSURANCE Co., Ltd.,
Head office: MADRAS.1

ఆంధ్ర బ్రాంచి:
ప్రకాశంరోడ్డు - గవర్నరుపేట - బెజవాడ

ఇటలీ, ఈజిప్టులలో ఇండియా రాయబారుల నియామకం

కేంద్ర ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 21—

ఈజిప్టులో ఇండియా రాయబారిగా మిస్టర్ అసఫ్ అలీ అజ్గర్ ఫైజీ, బొంబాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు. నియమింపబడినట్లు కేంద్ర ప్రభుత్వం విదేశాంగ వ్యవహారాలశాఖవారు నేడు ప్రకటించారు.

ఇటలీలో ఇండియా రాయబారిగా పంజాబు హైకోర్టు రిటైర్డు చీఫ్ జస్టిస్ దివాన్ రామ్‌లాల్ నియమింపబడినట్లు కేంద్ర ప్రభుత్వం విదేశాంగశాఖవారు నేడు ప్రకటించారు.

"అమీన్ జా దుష్ట యత్నానికి పాకిస్థాన్ ప్రోత్సాహం"

—ఆఫ్ఘనిస్థాన్ ఆరోపణ

కాబూల్, జూన్ 21—

ఆఫ్ఘన్ ప్రభుత్వాన్ని సమర్థించే పత్రిక అనిస్, అఫ్ఘనిస్థాన్ మాజీ—రాజు అమానుల్లా సోదరుడు మహమ్మద్ అమీన్‌జాన్ చర్యలను అరికట్టడానికి పాకిస్థాన్ కృషి చేసిందని కరాచీ రేడియోచేసిన ప్రకటనను నిశితంగా విమర్శించింది.

పాకిస్థాన్ అధికారుల సహాయం లేకుండా మహ్మద్ అమీన్ అఫ్ఘనిస్థాన్ సరిహద్దులలోకి పోలేదని ఆ పత్రిక ఆరోపించింది. మహ్మద్ అమీన్ కుట్ర విఫలం కావడానికి సరిహద్దు కొండ జాతుల వ్యతిరేకమే కారణంగాని, కరాచీ అధికారుల కృషిమాత్రం కాదని, పైగా వారు అమీన్‌తో షరీక్ అయినారనికూడా ఆరోపించింది.

వాయవ్య సరిహద్దు రాష్ట్రంనుంచి మహూద్ కొండజాతి సైన్యాన్ని తీసుకొని మహమ్మద్ అమీన్ తన సోదరుని పూర్వపు సింహాసనాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించాడని కరాచీనుంచి ఈ మధ్యనే ఒక వార్త వచ్చింది. ఈ ప్రయత్నం విఫలం కావడానికి కారణం, కొండజాతుల మీద అక్కడ పాకిస్థాన్ ప్రతినిధులు వొత్తిడి చేయడమేనని కూడా కరాచీ ప్రకటనలో వుంది.

చంద్రనగర్ రెఫరెండం ఫలితాలు: అధికారరీత్యా ప్రకటన

పశ్చిమ బెంగాల్ ప్రధానితో ఫ్రెంచి రాయబారి చర్చలు

చంద్రనగర, జూన్ 21—

చంద్రనగర్ రెఫరెండం ఫలితాలు నేటిరాత్రి అధికారపూర్వకంగా స్పెషల్ కమిషన్‌వారు ప్రకటించారు.

ఫలితాల వివరా లివి:

ఇండియన్ యూనియన్‌లో చేరడానికి అనుకూలురు 7,473 మంది.

ఫ్రెంచి-యూనియన్‌లో చేరడానికి అనుకూలురు 114 మంది.

రెఫరెండం జరపడానికి ఫ్రెంచి ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో నియమించిన స్పెషల్ కమిషన్‌పై ఫలితాలను ప్రకటించింది. స్థానిక కోర్టు జడ్జి మున్స్యూర్ మెరియాదస్సోర్ ఈ కమిషన్ అధ్యక్షుడు. కృష్ణలాల్‌దాస్, ఫణీంద్రనాథ్ ఘోష్ అనే స్థానిక ప్రముఖులు సభ్యులు.

రెఫరెండంలో అవకతవకలు జరిగినవని కాని మరేవిధమైన ఫిర్యాదులు కాని తమకు రాలేదని శ్రీ ఘోష్ పత్రికా విలేఖరులకు చెప్పారు. కాని రెండు అభ్యంతరాలు కమిటీకి దాఖలు చేయగా అవి త్రోసివేయబడినవి. కమిషన్ నివేదిక ఏకగ్రీవంగా తయారుచేయబడినదని, దీని నకలు ఒకటి పుదుచ్చేరిలోని ఫ్రెంచి-ఇండియా కమిషనర్‌కు పంపిందామనికూడా ఆయన అన్నారు.

చంద్రనగర్ పరిపాలకుడు మున్స్యూర్ పైలర్ కలకత్తాలోని ఫ్రెంచి ప్రతినిధి మున్స్యూర్ ఎమ్మెరోర్ నేడు పశ్చిమ బెంగాలు ప్రధాని డాక్టర్ బి. సి. రాయిని, సెక్రటేరియట్‌లో కలుసుకొని, కొద్ది సేపు సంప్రతింపులు జరిపారు.

"ఎండుటాకు రాలిపోయింది"

చంద్రనగర్ ఫలితంపై పారిస్ పత్రిక వ్యాఖ్య

పారిస్, జూన్ 21—

భారతదేశంలో ఫ్రెంచివారి గౌరవ ప్రతిష్ఠలు అంతరించి పోవడానికి చంద్రనగర్ రెఫరెండం ఫలితం మూద్యార్థసూచన కాగలదని ఫ్రెంచిదక్షిణ పక్ష వార్తాపత్రిక "లాపోర్," వ్యాఖ్యచేసింది. ఆ పత్రిక ఇంకా ఈ విధంగా వ్రాసింది:—

"చంద్రనగర్ ఎంతో కాలంక్రిందే మనచేయి జారిపోయింది, దాన్ని లేదని అనివార్యత అనుకున్నాము. గత వైభవానికి అది మనకు మనకగా కనిపించే చిహ్నంగా మాత్రమే మిగిలివుండినది.

"అయినా ఈ ఎండుటాకు ఫ్రెంచి ప్రాభవ వృక్షంనుంచి రాలిపోవడం విచారకరంగానే వున్నది."

ఇతర ఫ్రెంచి స్థావరాలలో రెఫరెండం అవసరమా!

కారైకాల్ నాయకుని ప్రశ్న

కారైకాల్, జూన్ 21—

ఇండియన్ యూనియన్‌లో చేరిపోవడానికి చంద్రనగర్ ప్రజలు వోటుచేసినందుకు కారైకాల్ ప్రజలు మహా సంతోషం ప్రకటించారు.

ఈ వార్త వినగానే వీరులు తమ ఇండ్లపై భారత జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించారు.

కారైకాల్ నేషనల్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎం. నాగరాజన్ చంద్రనగర్ రెఫరెండం ఫలితాలపై వ్యాఖ్యచేస్తూ, ఇప్పటికైనా ఫ్రాన్సు కాలగతిని గుర్తించి తన్ను విస్మాలని హెచ్చరించారు. ఇతర ప్రాంతాలలో రెఫరెండం ప్రసక్తి లేకుండా, స్నేహభావంతో ఫ్రెంచివారు ఇండియా నుంచి వైదొలగడానికి చంద్రనగర్ దృష్టాంతం చాలదా అని ఆయన ప్రశ్నించారు.

వాషింగ్టన్‌లో గాంధి స్మారక చిహ్నం

ఎమ్మాన్యుయెల్ సెల్లర్ తీర్మానం పరిశీలన ప్రారంభం

వాషింగ్టన్, జూన్ 21—

వాషింగ్టన్‌లో గాంధి మహాత్ముని స్మారక చిహ్నాన్ని నిర్మించడానికి అధికారయుక్తంగా అనుమతించవలసిందని కోరుతూ లోగడ ఎమ్మాన్యుయెల్ సెల్లర్ ప్రతిపాదించిన తీర్మానంపై ప్రజల ప్రకటించగల అభిప్రాయాలను అమెరికన్ కాంగ్రెస్ ఉపసంఘం రేపటినుంచి పరిశీలించడం ప్రారంభిస్తుందని నిన్న ఇక్కడ ప్రకటించబడింది.

ఈ తీర్మానాన్ని ఎమ్మాన్యుయెల్ సెల్లర్ ప్రతిపాదిస్తూ, వాషింగ్టన్‌లో నిర్మించబడగల గాంధి స్మారకచిహ్నం ప్రపంచంలోని ప్రజలలోను స్వాతంత్ర్య పిపాసను ప్రేరేపిస్తుందని, ఐక్యభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

అమెరికాలోని ఇండియా లీగ్ అధ్యక్షుడు సర్దార్ జె. జె. సింగ్ సెల్లర్ తీర్మానాన్ని సమర్థిస్తూ రేపు ప్రసంగించగలరు.

ఈ తీర్మానానికి ఇంతవరకు ప్రతిఘటన ఏమీ లేదని సెల్లర్ కార్యదర్శి మిస్ బెర్తాకార్లో పేర్కొన్నారు.

గాంధీజీ జాతీయ స్మారకనిధి

ఇప్పటికి 9,28,00,000 రూపాయలు వసూలు

న్యూఢిల్లీ, జూన్ 21—

గాంధీజీ జాతీయ స్మారకనిధికి వసూలు అయిన మొత్తం కేంద్రానికి ఇంతవరకు తొమ్మిదికోట్ల 28 లక్షలు చేరింది. ఈ మొత్తంలో రాష్ట్రాలలోనూ, ఇతర బ్యాంకీలలోనూ, కొన్ని గవర్నమెంటు ట్రెజరీలలోనూ వున్న సొమ్ము చేర్చబడలేదు.

1948 లో ప్రాచ్యదేశాల సర్వతోముఖాభివృద్ధి

ఆసియా ఆర్థికసంఘం నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 20—

ఆసియాలోను, దూరప్రాచ్య దేశాలలోను 1948 వ సంవత్సరంలోగల ఆర్థిక పరిస్థితిని పరిశీలించి ఆసియా ఆర్థిక వ్యవహారాల సంఘం తయారుచేసిన ద్వితీయ వార్షిక నివేదిక ఈ సంవత్సరంలో ఆ యా దేశాల ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని చెప్పడానికి వీలులేకపోయినప్పటికీ మొత్తంమీద సర్వతోముఖాభివృద్ధి కానవస్తున్నదని వివరించేస్తున్నది.

ఆర్థికసంఘ నిర్వహణ కార్యదర్శి డాక్టర్ పి. ఎస్. లోకనాథన్ నివేదిక పీఠికలో ఇలాపేర్కొన్నారు:—

"యుద్ధం ముగిసి మూడు సంవత్సరాలు దాటిపోయినప్పటికీ ఆసియా, దూరప్రాచ్యాలలోని దేశాలలో ఒక్కటికూడా ఇంతవరకు పారిశ్రామిక రంగంలో ఏ కాలంలోను యుద్ధానికి పూర్వపు ప్రమాణాన్ని చేరలేదు. 1948 లో ఈ దేశాల ఆర్థిక పరిస్థితిలో కానవచ్చే అభివృద్ధి మందగమనంలో సాగిందనే చెప్పవలసి వున్నది.

"ఉత్పత్తికి సంబంధించినంతవరకు ఒక్క రబ్బరు ఉత్పత్తి మాత్రమే యుద్ధానికి పూర్వపు ప్రమాణాన్ని దాటగలిగింది. ఇతర వ్యవసాయిక పారిశ్రామిక ఉత్పత్తుల విషయంలో అంతగా సంతృప్తికరమైన అభివృద్ధి కానరాదు.

"అంతర్జాతీయ వాణిజ్యం దృష్ట్యా ఈ దేశాల పరిస్థితి 1947 లో కంటె 1948 లో ఎంతో చక్కబడిందనే చెప్పవచ్చు.

"అనేక విధములైన ప్రతిబంధకాలను ఎదుర్కొనవలసివచ్చినప్పటికీ, ఈ దేశాలలో ఆర్థికాభివృద్ధి మొత్తంమీద సర్వతోముఖంగా సాధించగలవనడానికేమీ సందేహంలేదు." (యు. పి. ఐ.)

పాకిస్థాన్‌కు హజారా జాతివారి హెచ్చరిక

"దురాక్రమణ యత్నం సహించబోము"

కాబూల్, జూన్ 21—

పాకిస్థాన్ దురాక్రమణకు పూనుకునే పక్షంలో తగు చర్యలు తీసుకొనడానికి తాము సిద్ధంగావున్నామని వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో నివసిస్తున్న హజారా కొండజాతి నాయకులు అఫ్ఘనిస్థాన్ రాజు మహమ్మద్ జహీర్ షాకు పూచీ యిచ్చారని, అఫ్ఘన్ న్యూస్ ఏజన్సీద్వారా, తెలియవచ్చింది.

"అఫ్ఘన్ సరిహద్దులలోని సోదరుల" స్వతంత్రం సిద్ధింపచేయడానికి తగు చర్యలు తీసుకొనబడినవని అఫ్ఘనిస్థాన్ రాజు హజారా జాతి నాయకులకు చెప్పినట్లు తెలుస్తున్నదని ఆ న్యూస్ ఏజన్సీ ప్రకటించింది కూడా.

ఇండియా-పాకిస్తాన్ ప్రతినిధుల సమావేశం

ఇనుము, బొగ్గు, పత్తి, జనపనార ఎగుమతి, దిగుమతులపై చర్చలు

కరాచీ, జూన్ 21—

ఇండియా - పాకిస్థాన్‌లమధ్య నిత్య జీవితావసర వస్తువుల ఎగుమతి దిగుమతులకు సంబంధించిన సమస్యలపై మూర్పిరికి సంప్రతింపులు జరపనికిగాను ఉభయదేశాల ప్రతినిధుల సమావేశం నేటి ఉదయం యిక్కడ ప్రారంభమైంది.

నేడు వీరు ఒక్కదఫా మాత్రమే సమావేశమయారు, దాదాపు రెండుగంటలసేపు చాలాసుహృద్భావ పూర్వకంగా చర్చలు జరిగినవని తెలుస్తున్నది.

వచ్చే ఏడాది పాకిస్థాన్‌నుండి తమకు ఎక్కువగా ముడిపత్తి, జనపనార కావాలని ఇండియా ప్రతినిధులు కోరారనీ, ఇండియానుంచి అధికంగా బొగ్గు, ఇనుము, కావాలనీ పాకిస్థాన్ ప్రతినిధివర్గం కోరిందనీ తెలుస్తున్నది.

నేటి ఉదయం సమావేశంలో జరిగిన చర్చలను బట్టి, రెండు ప్రభుత్వాల ప్రతినిధులు తిరిగి మధ్యాహ్నము సమావేశమై యథాశోషి సంప్రతింపులు జరుపుకున్నారు. తిరిగి బుధవారంనాడు వీరు సమావేశం అవుతారు.

కేరళ యూనియన్ అవతరణ

జూలై ఒకటవ తేదీ సెలవు దినం

(మన విలేఖరి)

తిరువాన్కూర్, జూన్ 1—

కొచ్చిన్ - తిరువాన్కూర్ యూనియన్ అవతరణ సందర్భంలో జూన్ 30 వ తేదీన తిరువెండ్రంలో ప్రభుత్వం సెలవు దినంగాను, జూలై ఒకటవ తేదీ సంస్థానం అంతటా సెలవు దినంగాను ప్రకటిస్తూ తిరువాన్కూరు ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

కేరళ యూనియన్ అవతరణ దినోత్సవం జూలై ఒకటవ తేదీన చాలా వైభవంగా జరుగుతుంది. ఆనాడు మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు, సాయంకాలం నాలుగున్నరకు, గంటలకు దర్బారు మహాలులో ప్రధాన ఉత్సవం జరుగుతుంది. అప్పుడు సంస్థాన ప్రధాన న్యాయమూర్తి, ఇండియా రాజ్యాంగపట్ల భక్తిశ్రద్ధలు కలిగివుంటాననీ యూనియన్ రాజప్రముఖ్ వ్రాసినలేఖను, ఆయన ఎదుటనే చదివి వినిపిస్తారు.

"భారత ప్రజలు వివేకులు"

వయోజన వోటింగ్ హక్కును సవ్యంగానే వినియోగించుకొనగలరని రాజెన్‌బాబు అభిభాషణ

న్యూఢిల్లీ, జూన్ 21—

రెండవపట్టంలో భారతరాజ్యాంగ విధాన పాఠపరిశీలన ఇంతవరకు సవ్యంగానే సాగిందని రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడు సంతృప్తి ప్రకటించారు.

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరితో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు:

"ఆగస్ట్ 15 వ తేదీనాటికి రాజ్యాంగపాఠం పరిసమాప్తిపొందడంసంభవమని ఆశిస్తున్నాను. ఈలోపల జరుగనున్న రాష్ట్రీ మంత్రుల సమావేశ సాఫల్యంపైనే ఇది ఆధారపడుతుంది. ఈ సమావేశంలో ఒడంబడిక కుదిరినట్లయితే, పరిషత్తులో చర్చలు తగ్గే అవకాశాలువుంటవి.

"అయితే, తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవాలని కొందరు సభ్యులు తలపోస్తున్నారు. దీనివల్ల కొంత విలంబన జరగవచ్చు."

వయోజనులకు వోటింగ్ అధికారమిచ్చినట్లయితే, రాజకీయ పరిస్థితులు ఎట్టి పరిణామాలకు దారి తియ్యగలవని ప్రశ్నించగా, ఆయన ఇలా అన్నారు:

"ఇప్పుడే జోస్యం చెప్పడం కష్టం. ఏమైనా మన ప్రజలకు సదసద్వివేకమున్నదనీ, విస్పష్టమైన విషయాలను గుర్తించడానికి తెలివితేటలు కలిగినప్పుడు వారు సముచితనిర్ణయం చెయ్యగలరనీ నా విశ్వాసం.

"అయితే, అట్టి సమస్యల విషయంలో వోటు చెయ్యడం అలవాటులేనందువల్లనేమి, వివిధ పక్షాల వారు చేసే పరస్పరవిరుద్ధమైన ప్రచారాలవల్లనేమి ఎవరిని ఎన్నుకోవాలో ప్రజలు కొంత తికమక పడవచ్చు. ఏమైనా, కేవలం ప్రచారానికి అధికసంఖ్యాకులు మోసపోరనే నా విశ్వాసం."

అస్పృశ్యతానివారణ. దానికి సంబంధించిన ప్రాథమిక స్వత్వాలను ఎలా అమలు పరుస్తారని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు:

"ప్రాథమిక స్వత్వాలకు విరుద్ధమైన శాసనాలన్నీ రాజ్యాంగం అమలులోకి వచ్చిన మరుక్షణమే రద్దయిపోతవి. అందువల్ల, రాజ్యాంగం అమలులోకివచ్చే ముందు, ఇప్పుడున్న శాసనాలన్నింటినీ పరిశీలించి, తగు రీతిని వాటిని సంస్కరించడం జరుగుతుంది. ప్రారంభంలో మన శాసనసభ్యులకు చేతినిండా పనివుంటుంది 1935 వ ప్రభుత్వపుచట్టాన్ని అమలుపరచే ముందు కూడా ఇలాగే జరిగింది."

కొరియానుంచి అమెరికన్ సేనల ఉపసంహరణ

జూన్ 29 న ప్రారంభం

సియోల్, జూన్ 21—

దక్షిణ కొరియాలోగల అమెరికన్ సైన్యంలో మూడవవంతు అంటే 900 మంది సైనికులు ఇంచోన్ రేవునుంచి నేడు ఓడలపై బయలుదేరి యునైటెడ్ స్టేట్స్‌కు తిరిగి వెళుతారని ఒక విశ్వసనీయవర్గంవారు నేడు అన్నారు.

దక్షిణ కొరియాలో కమారు 3 000 మంది అమెరికన్ సైనికులున్నారు.

వీరిలో 500 మంది సైనిక సలహా సంఘంలో ఒకభాగంగా వుంటారు.

సైనిక సలహా సంఘంలో వారుగాక వుండేవారు తప్ప మిగిలిన సైనికులందరూ జూన్ 29 వ తేదీనాటికి ఉపసంహరించబడగలరని కొరియన్ పత్రికలు నేడు ప్రకటించినవి.

అమెరికన్ సైనిక సలహా సంఘం

వైదొలగ నగత్యంలేదు

సియోల్, (దక్షిణ కొరియా) జూన్ 20—

దక్షిణ కొరియా నేషనల్ అసెంబ్లీ సభ్యులు 141 మంది నేడు మిత్రరాజ్యసమితికి చెందిన విచారణ సంఘం ముందు ఒక ప్రకటనచేస్తూ దక్షిణ కొరియా ప్రజలు అమెరికన్ సైనిక సలహాసంఘం ఉపసంహరణను అభిలషించిన వర్తమానం నిజంకాదని అన్నారు.

జూన్ 17 వ తేదీని అసెంబ్లీలోని ఒక మైనారిటీ ఉపసంహరణకు ప్రతిపాదన చెయ్యడమే వీరు నేడు ఈ విధంగా ఆ ప్రతిపాదనను ఖండిస్తూ ప్రకటన చెయ్యవలసివచ్చింది.

అమెరికన్ సైనికులు ఈ మాసాంతాన ఉపసంహరించుకోబడినపుడు సైనిక సలహా సంఘానికి చెందినవారిని 500 మందిని అట్టేపెట్టడానికి ఏర్పాట్లు జరిగాయి.

లండన్, జూన్ 19—

లండన్-ఎడిన్‌బరోలమధ్య ఐదు ఆదివారాలపాటు కొనసాగిన రైల్వే పనివారల సమ్మెపై నేడు తిరిగి యథాప్రకారంగా రైళ్ళు రాకపోకలు కొనసాగినవి.

రైల్వేపనివారి వేతనాలను హెచ్చుచేసే విషయమై రేపటినుంచి సంప్రతింపులు ప్రారంభించగలమని అధికారులు ప్రకటించారు.

జూన్ 28 వ తేదీలోగా తమ వాంఛితాలను నెరవేర్చకపోతే, తిరిగి విరమణ ప్రకటించగలమని రైల్వే పనివారు హెచ్చరించారు.

సిమ్లాకు రాజాజీ రాక

సిమ్లా, జూన్ 21—

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారిగారు నేడు సిమ్లాకు వచ్చారు. ఆయన యిక్కడ పదిరోజులు ఉంటారని తెలుస్తున్నది. ఆయన ప్రయివేటు హోదాలోనే వచ్చారట.

తూర్పుపంజాబు గవర్నర్ సర్ చందూలాల్ త్రివేది, ప్రధాని, మంత్రులు, చీఫ్ కమిషనర్ గవర్నర్-జనరల్‌కు స్వాగతమిచ్చారు.

సి. పి. లో సభలపై నిషేధం రద్దు

నాగపూర్, జూన్ 20—

సి. పి. లోని అన్ని పట్టణాలలోను సభలు, ఊరేగింపులపై గల నిషేధాజ్ఞను రద్దుచెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించింది. సభలు, ఊరేగింపులు నిషేధిస్తూ 1948 ఫిబ్రవరిలో 144 వ సెక్షన్‌కింద ఉత్తరువులు జారీచెయ్యబడిన సంగతి పాఠకులకు విదితమే.

సి. పి. హోమ్‌శాఖా మంత్రి శ్రీ డి. పి. మిశ్రా నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, హింసాయుత చర్యలకు పూనుకొంటున్న కమ్యూనిస్టులను అణచివెయ్యడానికి అవసరం వస్తే ప్రభుత్వం వెనుదీయబోదని హెచ్చరించారు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక విద్యావ్యాప్తి- నిజాం సప్తవర్ష ప్రణాళిక

సికిందరాబాదు, జూన్ 21—

నిజాం సంస్థానంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక విద్యావ్యాప్తికిగాను హైదరాబాదు మిలిటరీ ప్రభుత్వం సప్తవర్ష ప్రణాళికను తయారుచేసిందని తెలుస్తున్నది.

ఈ ఏడు సంవత్సరాలలో సంస్థానంలోని వివిధ ప్రాంతాలలో 8000 ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పాలని ఈ ప్రణాళిక ఉద్దేశింపబడింది. ప్రథమంగా 200 పాఠశాలలో ఇద్దరు చొప్పున, 600 పాఠశాలలో ఒకరు చొప్పున ఉపాధ్యాయులను నియమిస్తారు, ఈ పాఠశాలలను రూపాయలు 9,00,000 వెచ్చించి. వెంటనే ప్రారంభించడం జరుగుతుంది.

దానితోపాటు ప్రాథమికోపాధ్యాయుల తర్ఫీదుకుగాను దశవర్ష ప్రణాళికకూడా తయారు చేశారు. దానికింద రు 8,5000 ఖర్చు జరుగుతుందని తెలుస్తున్నది.

నిజాం సంస్థానంలో అసలు ప్రాథమిక పాఠశాల కూడా లేని గ్రామాలు 20,000 వున్నవి. (యు పి ఐ)

నిజాంలో కార్మికుల అభ్యుదయం

తగు సంస్కరణలకు ప్రభుత్వం ఆలోచనలు

బొంబాయి, జూన్ 21—

హైదరాబాదు చీఫ్ సివిల్ అడ్మినిస్ట్రేటర్ మిస్టర్ బాక్లే నేడు యిక్కడ మాట్లాడుతూ నిజాంలో కార్మిక సంస్కరణలు అమలు జరిపి ఇండియన్ యూనియన్ కార్మికులతో సమాన ప్రతిపత్తి నిజాంలో కార్మికులకు కలిగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించారు.

హైదరాబాదు ప్రభుత్వం కార్మిక శాఖ సభ్యుడు శ్రీ సి. ఆర్. కృష్ణస్వామిగారితో కలిసి, మిస్టర్ బాక్లే నేటి మధ్యాహ్నం యిక్కడకువచ్చి బొంబాయి కార్మిక శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాతో కలిసి, కార్మిక సమస్యలపై చర్చలు జరిపారు.

నిజాంలో కార్మిక సంస్కరణలు అమలు జరపడానికిగాను ప్రథమంగా మిస్టర్ టిగ్ (ఐ. సి. ఎస్) అధ్యక్షతకింద ఒక స్పెషల్ కమిటీ నియమింపబడిందని ఈ కమిటీవారు నిజాం కార్మిక సమస్యలను పరిశీలించి, వారి అభ్యుదయానికిగాను తగు సాధనలు చేయగలరని కూడా మిస్టర్ బాక్లే తెలియజేశారు.

హైదరాబాదు సంస్థానానికి సంబంధించినంతవరకు, అన్ని విషయాలలోను బొంబాయి ప్రభుత్వంతో సన్నిహితంగా సహకారం నెలకొల్పడమే నిజాం ప్రభుత్వం అవలంబిస్తున్న విధానమని కూడా వివరించారు.

హైదరాబాదు కార్మికోద్ధరణకు ప్రభుత్వం చేయవలసిన కృషి చాలావున్నదని, కార్మిక సంఘాలను నెలకొల్పి, తగు రక్షణలు కలిగించవలసివుంటుందనికూడా వివరించారు.

హైదరాబాద్ ప్రధాన సివిల్ పరిపాలకుడు శ్రీ డి. యస్. బాక్లే, విమానంలో నేడు బొంబాయికి బయలుదేరారు.

నిజాంలో న్యాయ విచారణ

సంస్కరణలకు ఏర్పాట్లు

హైదరాబాదు, జూన్ 21—

హైదరాబాదు హైకోర్టు అను పవరణకుగాను తగిన సూచనలతో ఒక నివేదికను తయారుచేయడానికి నిజాం ప్రభుత్వం హైకోర్టు జడ్జీలతోనూ, ప్రముఖ న్యాయవాదులతోను ఒక ప్రత్యేక కమిటీని నియమించింది.

అలహాబాదు హైకోర్టు పద్ధతిలో "లెటర్స్ పేటెంట్"ను తయారుచేయడం జరుగుతున్నదట.

సివిల్‌కోర్టు శాసనాలలోకూడా తీవ్రమైనసంస్కరణలు చేయాలని ప్రభుత్వం తలపోస్తున్నది.

నిజాం నవాబు స్వంత కమతాలు

సికిందరాబాదు జూన్ 21—

నిజాం నవాబు స్వంతకమతాలు, (సర్ఫెఖాస్) వివాని పరిపాలన ప్రాంతాలతో విలీనం చేయబడినట్లు నేడు హైదరాబాదు ప్రభుత్వం గెజెట్‌లో ప్రకటించింది.

లాయక్ అలీ విధించిన సమిష్టి జరిమానాలు

రద్దు చేయడానికి, వసూలుచేసిన వాటి వాపస్ చేయడానికి ఉత్తరువు

హైదరాబాద్, జూన్ 21—

లాయక్ అలీ మంత్రివర్గం రాజకీయ కారణాలతో గ్రామాలపైన, పట్టణాలపైన విధించిన జరిమానాలను రద్దుచేయవలసినదిగా సివిల్ పరిపాలనాధికారులకు మిలిటరీ ప్రభుత్వం ఉత్తరువులు పంపింది అలాంటి కేసులన్నింటిని విచారించి, లోగడ విధించిన జరిమానాను వాపస్ చేయాలనికూడా తెలుపబడింది.

లాయక్ అలీ ప్రభుత్వం స్వాధీనపరచుకున్న ఆస్తిపాస్తులను వాటి యజమానులకు తిరిగి ఇచ్చివేయాలని జారీచేసిన ఉద్యోగులను మరల నియమించాలనికూడా ఉత్తరువు చేయబడింది.

హమీరుద్దీన్ అహ్మద్ బర్తరఫ్

హైదరాబాద్, జూన్ 21—

హైదరాబాద్ సివిల్ సర్వీస్ సభ్యుడు, ప్రచార శాఖ మాజీ కార్యదర్శి మిస్టర్ హమీదుద్దీన్ అహ్మద్ బర్తరఫ్ చేయబడ్డాడని అధికార రీత్యా తెలుస్తున్నది.

ప్రభుత్వం ఫైల్సు

శంకరరావ్‌దేవ్‌కు చూపినందుకు అసెంబ్లీలో అడ్జర్నమెంటు ప్రతిపాదన

సలారతీర్మానానికి అనుమతి నిరాకరణ

మద్రాసు జూన్ 21—

రాష్ట్రీ ప్రభుత్వంతో ఏవిధంగాను సంబంధంలేని శ్రీ శంకరరావుదేవ్‌కు రహస్య ఫైల్సుతో సహా ప్రభుత్వ ఫైల్సు అన్నింటిని చూపించి. ప్రభుత్వ రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించిన ప్రభుత్వ చర్యను గురించి చర్చించడానికి మిస్టర్ అబ్దుల్ సలాం ప్రతిపాదించదలచిన అడ్జర్నమెంటు తీర్మానానికి మద్రాసు అసెంబ్లీ నేటి ఉదయం అనుమతి నిరాకరించింది.

ప్రశ్నోత్తరాల సమయం అయినతరువాత, మిస్టర్ సలాం ప్రతిపాదించదలచిన అడ్జర్నమెంటు తీర్మానం సక్రమంగానే వున్నదని స్పీకర్ శ్రీ శివషణ్ముగంపిళ్లై సభవారికి తెలియపరచారు. సభానాయకుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ తీర్మాన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ, రహస్యమైనదిగా పరిగణింపబడే ఫైల్సు ఏమీ శ్రీ శంకరరావుదేవ్‌కు చూపలేదని అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: "రకరకాల ఫైల్సు వున్నాయి. యందులో ఏవి చూపించవచ్చు! ఏవి చూపించకూడదు! అన్న సంగతిని నిర్ణయించుకోవలసింది మేము. ఫైల్సు తోడ్పాటుకో శ్రీ శంకరరావుదేవ్‌తో కొన్ని సంగతులను చర్చించవలసి వచ్చింది. అంతమాత్రాన అన్ని ఫైల్సు ఆయనకు చూపించినట్లు కాదు.

శ్రీ సి. పరమేశన్ ఏదో మాట్లాడనానికి లేచారు కాని, సభవారి అభిప్రాయం తెలుసుకోకుండా దానిపై చర్చను జరపడానికి వీలుకాదని స్పీకర్ వాదించారు.

అంతట, ఈ తీర్మానంనుంచి చెట్లను గురించి చర్చించడానికి తాను పూనుకోవడంలేదని, ప్రతిపక్ష సభ్యులు అల్పసంఖ్యాకులుగా వుండడంచేత, ప్రభుత్వానికి వ్యతిరేకంగావుండే ఏతీర్మానానికైనా సభవారి అనుమతి లభించడం కష్టమని మాత్రమే సూచించ చేయదలచినానని శ్రీ సి. పరమేశన్ అన్నారు.

ఈ తీర్మానాన్ని చర్చించడానికి అనుకూలురైన వారు లేచి నిలబడవలసిందని స్పీకర్ కోరగా, సి.యం. కొఠారి, సి. పరమేశన్‌లతో సహా హాజరైన ముస్లింలీగ్ సభ్యులందరూ లేచి నిలబడ్డారు. వీరి సంఖ్య 19 మాత్రమే వున్నందున కావలసినంత మంది సభను అనుమతి లభించలేదని స్పీకర్ ప్రకటించారు.

వ్యాపారస్థులు పాకిస్థాన్‌కు నమూనాలు తీసుకొని వెళ్లవచ్చు

కలకత్తా, జూన్ 20—

ఇండియానుంచి పాకిస్థాన్‌కు వ్యాపారరీత్యా ప్రయాణాలు సాగిస్తున్నవారు ఇండియా వస్తువుల నిజమైన నమూనాలను సుంకాలు లేకుండా తీసుకొని వెళ్ళడానికి ఇండియా ప్రభుత్వం సమ్మతించింది.

ఈ సమ్మతి వెంటనే అమలు జరుపబడుతుంది. సుంకాల అధికారులకు ఈ మేరకు వుత్తరువులు పంపబడ్డవి.

ఇప్పటి నిబంధనల ప్రకారం పాకిస్థాన్‌కు వెళ్లుతున్నవారు—సాధారణ ప్రయాణీకులైనా, వ్యాపారస్థులైనా—పర్మిట్ లేకుండా వస్తువుల నమూనాను తీసుకొనివెళ్ళడానికి అవకాశం లేదు

సాయుధబలాల దినోత్సవాలు

న్యూఢిల్లీ, జూన్ 20—

ఇండియా సాయుధబలాలను గురించి సమస్త ప్రజానీకం తెలుసుకొనే నిమిత్తం సైనిక, నౌకా, వైమానిక దినోత్సవాలు జరపడానికి నిర్ణయించబడింది. ప్రతిఏటా డిసెంబర్ 15 వ తేదీని నౌకా దినోత్సవం, జనవరి 15 వ తేదీని సైనిక దినోత్సవం, ఏప్రిల్ ఒకటవ తేదీని వైమానిక దినోత్సవం జరుపబడుతవి.

ఏప్రిల్ ఒకటవ తేదీని రాయల్ భారత వైమానికదళం నెలకొల్పబడింది జనవరి 15 వ తేదీని ఇండియా సర్వసేనాని పదవిని తొలిసారిగా దారితియ్యు (జనరల్ కె ఎమ్ కరియప్ప) స్వీకరించారు.

3 వ పేజి తరువాయి

ఆప్టే, కార్కరే, గోపాల్‌లు రెండవ బటుగాను, నాథూరామ్ ఒంటరిగాను బయలుదేరివెళ్ళారు.

జనవరి 20 వ తేదీ మధ్యాహ్నం వీరు ఆరుగురు మెరీనా హోటల్‌లో వున్నారు. బాడ్గేకు హోటల్‌లో జనసందర్శనానికి కార్కరే స్వయంగా ప్రయత్నం చేశాడు.

మదన్‌లాల్ గన్‌కాటన్‌ను అంటించగా, ప్రార్థన సమావేశంలోనే అరెస్టు చెయ్యబడ్డాడు. అతడిపర్ద ప్రయోగార్హమైన చేతిబాంబుకూడా దొరికింది

ఈ కేసులో ముఖ్యమైన పోలీసు సాక్ష్యాలను బట్టి, డాక్టర్ పర్చూరే, శంకర్‌లు తప్ప మిగిలిన ప్రతివాదులు మహాత్మాగాంధీని హత్య చెయ్యడానికి కుట్ర చేశారనడంలో నాకెట్టి సందేహం లేదు.

రాబర్ట్స్
ఇంగ్లాండులో తయారైనది
ఆల్ వేవ్ డ్రై బ్యాటరీ
రేడియో
అన్నింటికంటె శ్రేష్ఠతమమైనది



మోడల్ p4D
ఆల్ వేవ్ 3 బ్యాండ్సు మల్టర్డ్ వాల్వ్సు. 90+1½ వోల్ట్సు డ్రైబ్యాటరీపై పనిచేస్తుంది.
క్యాటలాగ్ ధర రు. 395
(బ్యాటరీ అదనం)
సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
జె - ఓ - ఫోన్ కంపెనీ
129 రామప్పచెట్టి స్ట్రీట్ - - పి. టి. మద్రాసు.
Tele 4660
ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు డీలర్లు:
మాధవ అండ్ కంపెనీ, పార్క్‌రోడ్, బెజవాడ.

NEW CONSIGNMENT
All watches of high class swiss craftmanship, and fitted with plastic band EACH GUARANTEED-3 Years.

No 1 Size 7⅞" ape
5 Jewels Chrome 32/- Rolled gold 40/-
7 ,, ,, Sup 35/- Rolled gold 45/-
15 ,, ,, 52/- Rolled gold 62/-



No 2 Size 6⅞"
5 Jewels Chrome 36/- Rolled gold 42/-
7 ,, ,, Sup. 38/- Rolled gold 48/-
15 ,, ,, 55/- Rolled gold 65/-



No. 3 Size 10½"
5 Jewels Chrome 24/- Rolled gold 30/-
7 ,, ,, Sup 48/- Rolled gold 60/-
15 ,, ,, 70/- Rolled gold 85/-



No. 4 Size 11½"
Chrome case 16/- with second 18/-
Centre second 20/- Superior 32/-
15 Jewels Chrome 30/- Superior 35/-
ALARM TIME PIECE 16/-
Superior 20/-, Best 25/- Postage extra.
12½% discount on order for any 3 watches at a time.
H.DAVID&CO
POST BOX NO 11424 CALCUTTA

నెరిసిన వెంట్రుకల ఔషధము
రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెల్లపు కొంచమై యుండిన రు. 3-0-0. మధ్యరకమై యుండిన రు. 3-8-0. పూర్తిగా యుండిన రు. 5.
గమనింపు:— ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము
GUPTHA LABORATORIES (F)
4 Commercial Bldgs.
Netaji Subhas Road, Calcutta

"ఆంధ్రప్రభ"

చందాదారులకు మనవి

మాకు డబ్బు పంపేప్పుడు, ఎందునిమిత్తమై పంపుతున్నదీ, పంపుతున్నవారి పూర్తి చిరునామాతో సహా విపులంగా తెలియజేయవలసిందని మనవి. ఈ విధంగా స్పష్టంగా ఆ వివరాలు తెలియజేయని ఎడల ఏ నిమిత్తమై పైకం మాకు చేరిందో తెలియదు కనుక, అందువల్ల మాకు, మీకూ చాలా ఇబ్బంది కలుగడమేగాక, ఆ లెక్కా తేలేవరకి చాలా విలంబన జరుగవచ్చు. అందుచేత ఎందు నిమిత్తమైనాసరే డబ్బు పంపేటప్పుడు పూర్తి వివరాలతో "మేనేజర్" "ఆంధ్రప్రభ" పేరట, మద్రాసు అని స్పష్టంగా మా చిరునామా వ్రాయాలనికూడా మనవి. ఆలాకాక మా కార్యాలయంలోని ఉద్యోగుల పేరట కూడా పంపరాదని మరొక మనవి.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

"ఆంధ్రరత్న" రచనల ప్రచురణ

సహాయానికి శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారి విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 20—

శ్రీ గుమ్మిడిదల సుబ్బారావుగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"గత మాసంలో ఢిల్లీలోను, విజయవాడలోను, తదితర ప్రాంతాలలోను జరిగిన ఆంధ్రరత్న శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణుని షష్టిపూర్తి ఉత్సవ సందర్భమున ఆయన రచనలు అన్నింటిని ప్రచురించవలెనని పలువురు ఉపన్యాసకులు సూచించారు. కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకటావుగారి అధ్యక్షతను ఢిల్లీలో కూడిన బహిరంగ సభవారు, స్థానికగోష్టి కార్యవర్గంవారు కూడా తదనుగుణంగా తీర్మానాలుచేశారు. ఈ విషయమై పలువురు మిత్రులను నాకు వ్రాస్తున్నారు. ఈ సందర్భంలో పత్రికా ముఖంగా ఆంధ్ర మహాజనులకు దిగువ విజ్ఞప్తి చేస్తున్నాను:

"ఇంతవరకు "ఆంధ్రరత్న" వాఙ్మయమం దీ దిగువ పుస్తకములు ప్రచురించబడినవి: (1) ఆంధ్రరత్న "చాటువులు"; (2) పురుషార్థములు; (3) "శ్రీరామ దండు"; (4) "ఆంధ్రరత్న ప్రకంప" అను ఉపన్యాసము; (5) ఆంగ్లమున యూరప్ రేఖలు; (6) ఆంగ్లమున దాని "జీవిత కథ, సందేశము" అను సిద్ధ పుస్తకం. వీనిలో (4),(6) నావే రచింపబడినవి. ఇందు "చాటువులు" "ఆంధ్రరత్న ప్రకంప" అను పుస్తకములు మాత్రమే కొంచెం ప్రతులు మిగిలినవి. తక్కిన గ్రంథములన్నియు విక్రయించబడినవి.

"ఇక నావద్ద నూతనముగ ప్రచురణకు సిద్ధముగ నున్న గ్రంథములు: "ఆంధ్రరత్న స్మృతి" యను ఆంధ్రరత్న ప్రశంసాపద్యములు; (2) తెలుగున ఆతని ఉపన్యాసములు, రచనలు; (3) ఆంగ్లమున ఉపన్యాసములు, రచనలు; (4) తెలుగున నావే రచింపబడిన ఆతని పూర్తి చరిత్ర; (5) ఆతని జీవితమందలి కొన్ని రసఘట్టములు రచింపబడ్డ చిన్నిపొత్తము. వీనిలో మొదటి పొత్తము విజయవాడ స్థానికగోష్టి సంఘమువారు "మన గోపాలకృష్ణుడు"అను పేరిట ఆంధ్రరత్న షష్టిపూర్తి ఉత్సవకానుకగా యిప్పుడు ప్రచురించుచున్నారు. ఈనెలాఖరులోగా పూర్తి కావచ్చును.

"ఆంధ్రరత్న" మిత్రులు, పుస్తకప్రియులు, గ్రంథాలయోద్ధారకులు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య పంతులుగారు షష్టిపూర్తి సందర్భంలో అప్రచురిత గ్రంథములకేగాక ప్రచురితమైన గ్రంథములకు కూడాచేర్చి, "షష్టిపూర్తి సంపుటముల"క్రింద ప్రచురించుట అవసరమని తలచిరి. వీని అన్నింటిని కలిపి బొత్తముగ ముద్రించినచో సుమారు వెయ్యి పుటలలో ఆరు గ్రంథములగును. ఇందుగూర్చి తగు ప్రచారణ లభించుచో నా వద్దనున్న వాఙ్మయము సరిర కాలమునందే మహాజనులకందింప వంపేద్దుమనని మనవిచేస్తూ అభిమానులగుదురు తమ విలువగల సహాయం, సలహా, తెలుగులందరు కోరుతున్నారు."

కర్నూలు జిల్లాబోర్డు ఎన్నికలకు అభ్యర్థుల నియామకం

నంద్యాల, జూన్ 18—

కర్నూలు జిల్లా కాంగ్రెస్ సంఘంవారు, జిల్లా బోర్డు ఎన్నికలకు, అభ్యర్థులను నియమించడంలో జిల్లాలోని గ్రామాలలో పర్యటనచేసి, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని, ప్రజామోదంపొందిన అభ్యర్థులకే ప్రాధాన్యమివ్వవలసిందిగా కోరుతూ కోలవారు గ్రామకాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఆ తిమ్మారెడ్డిగారు ఒక ప్రకటన చేస్తున్నారు.

ఆ రో గ్య మం ది ర ము

తర్కము పైదానము, గవర్నరుపేట, బెజవాడ

శ్రీ డాక్టరు అచంట లక్ష్మీపతి, బి. ఏ. ఎం. బి. సి. యం. భిషగ్రత్నగారు మద్రాసునుండి ఈనెల 26 వ తేదీ ఆదివారము ఉదయమునకు బెజవాడ వచ్చి 30 వ తేదీ గురువారమువరకు ఆరోగ్యమందిరమునందు రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు.

గవర్నరుపేట, మేనేజర్,
బెజవాడ, 20-6-49. ఆరోగ్యమందిరము.

మొటిమల నివారణ

3 రోజులలో క్రిమి వినాశనం

దగ్గు, గురక, ఉపిరితిత్తులతో కూడు ఉన్నట్టి ఉబ్బసం, శ్వాసకాశ మీ శరీరానికి విషప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి. ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 3 నిమిషాలలో రక్తంద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణచివేస్తుంది. ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాళాన్ని అణచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును. రాత్రుళ్లు హాయిగా నిద్రపట్టుతుంది, పొడులను కాల్చి పొగపీల్చడంగాని, ఇంజక్షనులుగాని అవసరంలేదు. రుచించునప్పుడు రుచిరహితమైనట్టి, మనోహరమైనట్టి మెండాకో (MENDACO) టేబ్లెట్లు సేవిస్తే, ఇదివరలో ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, మీరు శ్వాసకాశతో బాధపడుతున్నప్పటికి, క్షణంలో ఆ బాధ నివారణ కాగలదు. మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలు పడేలాగ చేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని హామీ. గుణం కనిపించనిచో, ఖాళీప్యాకేజీనిసంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీకెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు హామీ ఇస్తుంది. ఉబ్బసాన్ని, శ్వాస కాసను, జ్వరాన్ని నివారిస్తుంది.

Mendaco
మెండాకో

తెలుగునాడు

విజయవాడ

అరింబారత సోషలిస్టు నాయకుడు రామమనోహర్ లోహియా అరెస్టుకు నిరసన తెలుపుటకు గాను స్థానిక సోషలిస్టుపార్టీ యాజమాన్యాన ఈ పట్టణంలో 19 వ తేదీని బహిరంగసభ చెయ్యబడింది. శ్రీ భూపతి కోటేశ్వరరావుగారు సభకు అధ్యక్షతవహించారు. కమ్యూనిస్టులు ఆయుధాలతో ప్రజలను హింసిస్తూంటే కాంగ్రెస్ మంత్రివర్గాలు ప్రజలకు రక్షణ కల్పించలేకపోతున్నాయని వక్తలు విమర్శించారు. సోషలిస్టులు తమ ఉద్యమం నిర్వహించటంలో మార్గాన్నే నడుపవలయునని తెలియజేశారు. ఎన్నికలద్వారానే రాజ్యాధికారం ప్రజాపరం కావాలని శ్రీ కోటేశ్వరరావుగారన్నారు. శ్రీ గుత్తా రామారావుగారు ఉపన్యసిస్తూ కమ్యూనిస్టులతో సోషలిస్టులు చేతులు కలుపుతున్నారనే అపోహను ఖండించారు.

తెనాలి

18 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు తెనాలి స్వరాజ్ టాకీస్లో శ్రీ యం. వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతక్రింద నిఖిల ఆంధ్ర హోమియో వైద్య సమ్మేళన కార్యవర్గ సమావేశం జరిగింది. సమ్మేళనము నియమావళి తయారు చేయుటకు శ్రీ ముక్తేవి రంగాచార్యులు, యం. వెంకటసుబ్బయ్య, ప్రభల చంద్రశేఖరం, ఆర్. వి. రంగనాయకులు, నాగలింగం వెంకటేశ్వరశాస్త్రి గార్లతో ఉపసంఘం నియమించబడింది. ఉపసంఘం కన్వీనరుగా శ్రీ ముక్తేవి శ్రీ రంగాచార్యులుగారిని నియమిస్తూ తీర్మానించారు. ఇంత వరకు అగ్నేయాలగాని బళ్లారి, మద్రాసు జిల్లాలలో హోమియో వైద్యులకు ఇంతులో చేరవలసిందిగాను, ఇతర జిల్లాలలోకూడా ఇంకా చేరనివారుంటే వారిపేర్లను రిజిస్టరు చేయించుకోవలసిందిగా హోమియో వైద్యులందరిని కోరుతూ తీర్మానించారు.

మదనపల్లి

మదనపల్లిలో శ్రీ ప్రసన్న వేంకట రమణస్వామి బ్రహ్మోత్సవ రథోత్సవం ఘనంగా భక్త బృందంవారు యథావిధిగా జరిపించారు. వేనవేల ప్రజలు ఉత్సవంలో పాల్గొన్నారు.

రాజమండ్రి

తూర్పు గోదావరి జిల్లా జడ్జి మిస్టర్ పింటో యిచ్చటనుంచి హైదరాబాద్కు ఉన్నత పదవిలో ప్రవేశించుటకు వెళ్ళు సందర్భంలో యిచ్చట బార్ అసోసియేషన్ క్లబ్బుసభ్యులు ఆయన గౌరవార్థం క్లబ్బు ఆవరణలో 19 వ తేదీ సాయంకాలం తేనీటివిందు చేశారు. ఇన్కమ్టాక్సు ఆఫీసర్ జనాబ్ కబీర్షా ప్రసంగిస్తూ మిస్టర్ పింటో గుణగణాలను ప్రశంసించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ప్సాపారథిగారు, శ్రీ వి. రామలింగంగారు, ఆవసరాల రామారావుగారుకూడా జడ్జిగారి గుణవిశేషములను గూర్చి ప్రశంసించారు. తరువాత శ్రీ ఆర్. కె. రావుగారు మర్చెంట్ ఆఫ్ వెనిస్ "ఒథెల్లో"లోని రెండు సీనులు ప్రదర్శించారు.

రాజంపేట

20 వ తేదీన రాజంపేట తాలూకా స్వతంత్ర పార్టీ కార్యవర్గ సమావేశం శ్రీ కామిశెట్టి వరదయ్యశెట్టిగారి ధర్మసత్రంలో శ్రీ గాలి పిచ్చిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. జిల్లాబోర్డు ఎన్నికలకు "స్వతంత్రపక్షం" తరఫున అభ్యర్థులను నిలుపుటకు తీర్మానించారు. రాజంపేటలో జూలై 2 వ తేదీన జరుగనున్న పార్టీ కార్యవర్గ సమావేశంలో అభ్యర్థులను నిర్ణయించడానికి తీర్మానించారు. స్వతంత్రపార్టీ తరఫున బోర్డుఎన్నికలకు ఈ తాలూకానుండి నిలబడదగినవారు దరఖాస్తులను రాజంపేటకు పంపవలసినదని కోరుతూ తీర్మానం చేశారు.

వణుదుర్రు

వణుదుర్రు విద్యార్థులు వేసవి సెలవులకు ఇంటికి వచ్చి ఆంధ్రరాష్ట్ర విద్యార్థుల సమాఖ్య ఆవశ్యకతను గురించి ప్రజలలో నాటక ప్రదర్శనం ద్వారా ప్రచారం చేయుటకుగాను ఆంధ్ర అభ్యుదయ నాట్యమండలినెలకొల్పారు.వారు"ఆంధ్రవనిత" మను నాటకమును 18 వ తేదీని ప్రదర్శించారు. ప్రచారసమీపంలోని పది గ్రామాలనుంచి సుమారు 15 వందల మంది ప్రేక్షకులు వచ్చారు. రాష్ట్ర విద్యార్థుల సమాఖ్య ఆవశ్యకతనుగూర్చి ముందుగా శ్రీ అప్పారావుగారు ప్రసంగించారు. నాటకానంతరము తమ పుర పెద్దలు ఇట్టి నాటక ప్రదర్శనాలు ఈ నాడెంతయో అవసరమని చెప్పారు.

ప్రజలతో ఇతోధిక సంపర్కం ఆవశ్యకత

పండిట్ నెహ్రూ ప్రకటనపై శ్రీ టంగుటూరి ప్రకాశంగారి వ్యాఖ్య

మద్రాస్, జూన్ 21—

ప్రజాసామాన్యంతో ఇతోధిక సంపర్కం పెట్టుకోవాలని తాను భావిస్తున్నట్లు ఇటీవల ఢిల్లీ రాజకీయ మహాసభలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ, "ఇది భారత ప్రజానీకానికి ఆనందదాయకమైన విషయ"మని శ్రీ టంగుటూరి ప్రకాశంగారు నేడు ఒక ప్రకటనలో అన్నారు. చిన్న, పెద్ద సమావేశాలలో ఉపన్యసించడానికి ఎక్కువ అవకాశాలిచ్చుకొని ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకొనడానికి నిర్ణయించడం ప్రజలకు చాలా సంతృప్తి కలిగిస్తుందని ఈ సందర్భంలో పేర్కొన్నారు.

పండిట్ నెహ్రూ ఈ వరిని నిర్ణయించి వెళ్లుటకే దక్షిణకలకత్తా బై-ఎలెక్షన్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఘోరపరాజయం కలగడానికి విచారణ చేమిటో ఆయనకే సుబోధకం కాగలదని పేర్కొంటూ యిలా అన్నారు:

పార్టీ సమావేశాలకు పత్రికాప్రతినిధులను ప్రవేశించనివ్వడంలేదనడం హర్షనీయం,దురభిప్రాయాలకు అవకాశంలేకుండా చెయ్యడానికిది ఉపయోగపడ. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకూడా ఈ పద్ధతినే అనుసరించవచ్చు. ఈవిధంగా ఎప్పుడూ విమర్శలకు కడంగే వ్యక్తులకు, ప్రజలకు, మనకు ఇక వ్యాఖ్యానాలు చేసే అవకాశంకూడా వుండక పోవచ్చు."

ఆత్మకూరు తాలూకాలో 48 మంది అరెస్టు

రైతుల భూముల దురాక్రమణ ఆరోపణపై

నెల్లూరు, జూన్ 21—

రైతుల భూములను ఆక్రమించుకొన్నారనే ఆరోపణపై ఆత్మకూరు తాలూకా భోగసముద్రంలో 44 మంది కూలీలను, వారిని ప్రోత్సహించినట్లు అనుమానింపబడ్డ సదరుగ్రామ కమ్యూనిస్టు నాయకులగావారిని (నాగూరు) అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

నెల్లూరులో 144 వ సెక్షన్ రద్దు

నెల్లూరు, జూన్ 21—

ఈనెల 18 వ తేదీన నెల్లూరు స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు నెల్లూరు జరుగోకమ్మ జాతరను పురస్కరించు, 144 వ సెక్షన్క్రింద ప్రకటించిన ఉత్తరువును జాతర కార్యక్రమం జాతర సందర్భంలో శాంతిభద్రత జరిగినందున దుకాణానికి పూచీపడిన దందున, జిల్లా మేజిస్ట్రేటు రద్దు చేశారు.

టికెట్టులేని ప్రయాణీకులకు జరిమానా

తెనాలి, జూన్ 20—

నేడు మద్రాసు నుంచి 8 వ డౌన్ ట్రెయిన్లో టికెట్టులేకుండా ప్రయాణం చేస్తున్న 18 మందిని ట్రావెలింగ్ టిక్కెట్టు కలెక్టర్లు రిజర్వుపోలీసు సిబ్బంది సహాయంతో పట్టుకొని, తెనాలి స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పెట్టారు. మేజిస్ట్రేటు ఒక్కొక్కరికి 40 రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించనివారు ఆరువారాలు శిక్ష అనుభవించవలె నన్నారు.

కమ్యూనిస్టులచే చేనేత కాంగ్రెస్ నాయకుని దారుణహత్య

(మన విలేఖరి)

ఏలూరు, జూన్ 21—

దర్భాపురం తాలూకా అచంట వేమవరం గ్రామకాపురస్తుడు చేనేత కాంగ్రెస్ సర్కారు శ్రీ దల్లాసుబ్బారాయుడు(35)జూన్ 18వ తేదీ ఉదయం పట్టపగలు నిడదవోలు-నరసాపురం రోడ్డుమీద దారుణంగా కమ్యూనిస్టులచే హత్య చెయ్యబడ్డట్లు ఇక్కడికి వార్త చేరింది.

వెంటనే జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. రామచంద్రారెడ్డిగారు హత్య జరిగిన చోటికి దర్యాప్తు నిమిత్తం వెళ్ళినట్లు తెలుస్తున్నది.

హత్య వివరాలనుగూర్చి క్రింది విధంగా తెలుస్తున్నది.

అచంట వేమవరంలో కొంతకాలంనుంచి చేనేత పారిశ్రామికులలో రెండుపార్టీలు ఉన్నవట. ఒక పార్టీకి కమ్యూనిస్టులు నాయకత్వం వహించారు. రెండవదానికి కాంగ్రెసు తరఫున శ్రీ దల్లా సుబ్బారాయుడుగారు నాయకత్వం వహించారు. జూన్ 18 వ తేదీని దల్లా సుబ్బారాయుడుగారు మరి ముగ్గురితో కలిసి ఎద్దుబండిలో పాలకొల్లుకు పోతుండగా పాలకొల్లు పరిసరాలలో సుమారు పదిమంది కమ్యూనిస్టులు కర్రలు, కత్తులు ధరించి సుబ్బారాయుడు బండిని అటకాయించి, ఆయనను బండిలోనుంచి లాగి కర్రలతోను, కత్తులతోను తీవ్రంగా గాయపరచారట.

తరువాత సుబ్బారాయుడుగారిని నరసాపురం గవర్నమెంటు ఆసుపత్రిలో చేర్చగా అప్పటికే చనిపోయినట్లును వార్త వచ్చింది.

జిల్లాబోర్డు ఎన్నికలకు రజక ప్రతినిధుల పోటీ

ఆంధ్రరాష్ట్ర రజకజనసేవాసంఘ కార్యవర్గ తీర్మానం

తెనాలి, జూన్ 21—

ఆంధ్రరాష్ట్ర రజకజన సేవా సంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 10 వ తేదీన తెనాలిలో సంఘ కార్యాలయంలో జరిగింది. ప్రత్యేక ఆహ్వానంపై ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల సంఘం అధ్యక్షులు శ్రీ తులాబందుల నాగేశ్వర రావుగారు, కార్యదర్శి శ్రీ పురిటి రామయ్యగారు, శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తిగారు, శ్రీ నన్నపనేని వెంకట్రావుగార్లు హాజరైనారు.

జిల్లా బోర్డు ఎన్నికలలో పాల్గొనడం విషయమై చర్చ జరిగిన తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ వారు రజకజన సేవాసంఘ ప్రతినిధులను కాంగ్రెస్ అభ్యర్థులుగా గుర్తించనియెడల సంఘం తరఫున స్వతంత్రంగా అన్ని జిల్లాలలోను అభ్యర్థులను జనరల్ స్థానాలకు పోటీచెయ్యడానికి నిర్ణయిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు.

ఇంతవరకు రాష్ట్రసంఘం సభ్యత్వ రుసుము చెల్లించుటకు గడువు ఒకనెల పొడిగింపబడింది. ఆలోగా రుసుము చెల్లించనివారు సభ్యత్వం కోల్పోగలరని సూచించారు. ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల సంఘానికి, ఈ సంఘాన్ని అనుబంధంగా నడుపుటకు, సంఘం అకౌంట్లు ఆడిట్ చేయుటకు, శ్రీ కందర్ల రామకోటిగారిని నియమించడానికి ఆమోదించారు. రాత్రికి సంఘం తరఫున అన్నిసంఘాల ప్రతినిధులకు విందు చేశారు.

బాపట్ల నాయి బ్రాహ్మణ సంఘ సమావేశం ఈ నెల 26 వ తేదీని బాపట్లలో జరుగుతుంది.

డాక్టర్ ఖండ్రిక సాంబయ్యగారి వైద్యసేవ

షష్టిపూర్తి ఉత్సవసందర్భంలో ప్రముఖుల ప్రశంస

తెనాలి, జూన్ 19—

నేటి మధ్యాహ్నం 2 గంటలకు తెనాలి స్వరాజ్ టాకీస్ హాలులో డాక్టర్ ఖండ్రిక సాంబయ్యగారి షష్టిపూర్తి మహోత్సవం జరిగింది. అహ్వాన సంఘ కార్యదర్శి,శ్రీ ముక్తేవి శ్రీ రంగాచార్యులుగారు షష్టిపూర్తి కార్యక్రమాన్ని గూర్చి ప్రసంగించారు. వివిధప్రాంతాలనుంచి పెక్కుమంది ఆయుర్వేద, హోమియో వైద్యులు సభకు వచ్చారు.

సభకు అధ్యక్షత వహించవలసిన శ్రీ మాదల వీరభద్రరావుగారు సభాకాలానికి రాజాలకపోయినందున ఆయన స్థానే శ్రీ వి. సత్యనారాయణ (కవన నర్సింహ రెడ్డి) గారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ మాయకుట్ల వజీరశాస్త్రిగారి దైవప్రార్థనతో సభ ప్రారంభమైంది. అహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ నాగలింగం వెంకటేశ్వర శాస్త్రిగారు డాక్టర్ ఖండ్రిక సాంబయ్యగారి గూర్చి మాట్లాడుతూ, సాంబయ్యగారు అగమెరిగిన హోమియో వైద్యులని దైవదీనకలిగి, నిరాడంబరంగా వైద్యసేవ చేస్తున్నారని, ఆయన కృషి వేద ప్రభావల్ల హోమియోవైద్యవిధానానికి తెలుగుసీమలో విశేష ప్రచారం కలిగిందని చెప్పారు.

షష్టిపూర్తి ఉత్సవము అయ్యాక్రమంగా జరుగుటనుగు కోరుతూ డాక్టర్ యన్. యమ్. చౌదరి (కలకత్తా), డాక్టర్ కె. వి. రమణరావు, డాక్టర్ వి. సోమయ్య, డాక్టర్ ముదునూరు గుర్రాజు ప్రభృతుల సందేశాలు పంపారు. కార్యదర్శి శ్రీ ముక్తేవి, రంగాచార్యులుగారు తమ నివేదికను సమర్పించారు. తదుపరి షష్టి అహ్వాన సంఘం తరఫున వెయ్యిరూపాయల డాక్టర్గారికి సమర్పించారు.

పిమ్మట శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణగారు సభను ప్రారంభించారు. తదుపరి శ్రీ టి. శేషగిరిరావు (దాగంటిపాడు)గారు డాక్టర్గారికి ఆయన తెలుగు చిత్రపటాన్ని సమర్పించారు. డాక్టర్ గారిని గురించి అధ్యక్షులు ప్రసంగించిన పిమ్మట ముక్కాముల వెంకటశాస్త్రి, వావిలాల్ల మురహరిరావు, కన్నెగంటి సూర్యనారాయణమూర్తి చౌదరి, అమ్మంచుకర సూర్యప్రకాశరావు, తే. బ్రహ్మయ్యగార్లు ప్రసంగించారు.

దేశీయ వైద్యుల రిజిస్ట్రేషన్ ఆవశ్యకత

శ్రీ అల్లెన దామోదరరావుగారి విజ్ఞప్తి

పాలకొండ, జూన్ 18—

వైద్య విద్వాన్ శ్రీ అల్లెన దామోదరరావు (వైద్యవిద్వాన్ పట్టభద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, పాలకొండ) గారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"మద్రాసు కేంద్ర దేశీయ వైద్య సంఘం ఎన్నికలు జరిగినవి. సమర్థులైనవారు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. చెన్నరాజధానిలో రిజిస్టర్ కాదగిన దేశీయ వైద్యుల సంఖ్య రిజిస్టరు అయినవారి సంఖ్యకంటె అనేకరెట్లు హెచ్చు. దీనికి ముఖ్య కారణం "ఏ", "బి" తరగతుల భేదాన్ని గురించి జరిగిన ప్రచారమే. కేంద్ర దేశీయ వైద్యసంఘంవారు రాజధానియందలి అర్హులగు వైద్యుల నెల్లరిని ముందుగా రిజిస్టరు చేయించడం అవసరం.

"చిరకాలంనుంచి ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ అనేదు సంస్థ వైద్య విజ్ఞానవ్యాప్తికై అనేక వ్యయప్రయాసలకు లోనై పరీక్షలో వనిచేస్తున్నది. దీని అనుబంధ సంస్థ ఆయన ఆంధ్ర ఆయుర్వేద విద్యాపీఠమునరీక్షంపు నడుపుతున్నది. ఇందు వైద్యవిద్వాన్ పట్టభద్రులు సుమారు వేయిమంది ఉత్తీర్ణులైనారు. వీరినెల్లరిని యితర పట్టభద్రులకిచ్చిన సహకారము నివ్వింపవలెనని కోరుచున్నాను. దేశీయవైద్యుల రిజిస్ట్రేషన్ కొరకు ఆంధ్రరాష్ట్రములోని రిజిస్టర్ కాని దేశీయవైద్యుల సమావేశం తెనాలిలో జరిగినది. ఇందుకు అనుబంధంగా విశాఖ జిల్లాలో రిజిస్టర్ కాని దేశీయ వైద్య సంఘం పాలకొండలో స్థాపించబడింది. విశాఖజిల్లాలో ప్రతి తాలూకాయందలి ఆయుర్వేద వైద్యులు ఒక సంఘాన్ని నెలకొల్పి రిజిస్టర్ కాని దేశీయ వైద్యులను రిజిస్టరు చేయించవలసినదిగా ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానములు పంపవలసినదిగా ఆయుర్వేద వైద్యులందరిని కోరుచున్నాను."

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశం వాయిదా

గుంటూరు, జూన్ 21—

జూన్ 26 వ తేదీని బరంపురంలో గంజాం, కోరాపుట్ జిల్లాల ఆంధ్రుల సమావేశం జరుగనున్న కారణంచేత, ఈ నెల 24 వ తేదీని చెన్నపురిలో జరుగుతుందని లోగడ ప్రకటించబడ్డ ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశం వాయిదా వెయ్యబడిందని, ఎప్పుడు, ఎక్కడ జరిగేదీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులతో సంప్రతించి త్వరలో తెలియజేస్తానని కార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్యగారు తెలియజేస్తున్నారు.

సవరణ

ఈ నెల 22 వ తేదీ "ఆంధ్రపత్రిక" 2 వ పేజీ 1.వ కాలంలో కమ్యూనల్ జి. ఓ. విషయమై ప్రచురింపబడ్డవార్త శీర్షిక "రద్దుచెయ్యరాదు"అని వుండడానికి బదులు "రద్దుచెయ్యాలి"అని పొరబాటుగా ముద్రింపబడ్డందుకు చింతిస్తున్నాము.

కొండపల్లి, జూన్ 20—

శ్రీ కొండపీటి చంద్రమౌళిగారికి స్వర్గీయ శ్రీ లంకా కోటయ్యగారి పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి బుచ్చి రామమ్మకు ఈ నెల 11 వ తేదీని నిడమానూరులో వధువు మేనమామ శ్రీ గూడూరు లక్ష్మీపతిగారి స్వగృహంలో వివాహం జరిగింది. బంధుమిత్రులు పెక్కుమంది వధూవరులను ఆశీర్వదించారు.

చిట్వేలునుంచి రాపూరుకు రోడ్డు

వెంటనే వేయవలసిందని రాజంపేట డివిజనల్ డెవలప్మెంటు కమిటీ అభ్యర్థన

రాజంపేట, జూన్ 21—

19 వ తేదీన రాజంపేట డిప్యూటీ కలెక్టర్ ఆఫీసులో రాజంపేట డివిజనల్ డెవలప్మెంటు కమిటీ సాధారణ సమావేశం డిప్యూటీ కలెక్టర్ శ్రీ పి. డి. సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ యస్. రామాచార్యులుగారు (తహసీల్దార్), మిస్టర్ సామ్యూల్ (సబ్ డిప్యూటీ రిజిస్ట్రార్) కూడా సమావేశంలో పాల్గొన్నారు.

"చిట్వేలు-రాపూరురోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదించి డబ్బు మంజూరుచేసినా ఇంతవరకు పని ప్రారంభించనందుకు విచారిస్తూ వెంటనే తెలియజేస్తూ తక్షణం పని ప్రారంభించవలసిందిగా కోరారు.

ట్రెయినింగ్ పొందిన ఉపాధ్యాయులు ఎయిడెడ్ స్కూళ్ళలో పనిచెయ్యడానికి రావడంలేదని తెలుస్తున్నదని, ఈ మాట నిజమేఅయితే ప్రస్తుతానికి ఎయిడెడ్ స్కూళ్ళలోని ఖాళీ స్థానాలను ట్రెయినింగ్ కాని ఉపాధ్యాయులతో భర్తీ చెయ్యవలసిందిగా విద్యాశాఖ డైరెక్టరును కోరారు.

రైతులకు వ్యవసాయ పనిముట్లు సరఫరా చెయ్యవలసినదిగా అర్థించారు. శ్రీ వై. రామరాజుగారు తీర్మానాలను ప్రతిపాదించారు. కమిటీవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

చిట్వేలులోని "గుండ్లకమ్మ రోడ్" వెయ్యవలసినదని, వెల్గ్రాన్ ఆఫీసు పునస్థాపన చెయ్యవలసినదని నగరిపాడులో బ్రాంచి పోస్టాఫీసు కొత్తగా స్థాపించ వలసినదని అభ్యర్థించారు. ప్రకవనాయునిపేట, టిట్వేలు, బొమ్మవరం,ఎల్లంపేట గ్రంథాలయాలకు, ఒక్కొక్క దానికి 50 రూపాయల వినాళం యివ్వడానికి తీర్మానించారు.

శ్రీ ద్విభాష్యం వెంకటేశ్వర్లుగారి మృతి

ప్రముఖుల సంతాప ప్రకటన

అంబూరు, జూన్ 16—

సుప్రసిద్ధ వైద్యులు శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద నిలయం ప్రొప్రయిటర్ వింజమూరు వాస్తవ్యులు శ్రీ ద్విభాష్యం వెంకటేశ్వర్లుగారు 15 వ తేదీ రాత్రి 67 వ ఏట స్వర్గస్థులయినారు.

శ్రీ ద్విభాష్యం వెంకటేశ్వర్లుగారు స్వర్గస్థులైన సందర్భంలో వింజమూరు గ్రామంలో వెంకటేశ్వర్లుగారిచే ప్రతిష్ఠింపబడిన వేంకటేశ్వర వేదశాస్త్ర పాఠశాలలో సభ ఏర్పాటుచేయబడింది. వింజమూరు గ్రామస్థులే కాక సమీప గ్రామజనులు పెక్కుమంది హాజరైనారు. సభకు బ్రహ్మశ్రీ వావిలికొలను వెంకట సుబ్బారాయశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వర వేదశాస్త్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్వత్కవిశేఖర, వ్యాకరణాచార్య, ఓరేటి సూర్యనారాయణ శాస్త్రిగారు వెంకటేశ్వర్లుగారి జీవిత విశేషాలను, ఆయన గుణగణాలను గురించి ప్రసంగించారు. కొన్ని పద్యాలుకూడా రచించి వినిపించారు. బ్రహ్మశ్రీ విద్వాన్ కాకరపర్తి వీరవేంకట సత్యనారాయణమూర్తిగారు, బ్రహ్మశ్రీ శిష్టా శంకర శాస్త్రిగారు వేంకటేశ్వర్లుగారి దాతృత్వాన్ని ఉగ్గడించారు. తరువాత సంతాప తీర్మానంచేశారు. ఆయన ఆత్మశాంతికి ప్రార్థనచేసి కుటుంబానికి సానుభూతిని అందజేశారు. శ్రీ వేంకటేశ్వర్లుగారు నిర్యాణమందిన శ్వేష్ఠ బహుళ పంచమి పాఠశాలకు సెలవుదినంగా నిర్ణయించినారు ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి జరుపుటకు తీర్మానించారు. బ్రహ్మశ్రీ వేంకటేశ్వర్లుగారి శిలా ప్రతిమ చేయించి పాఠశాలా భవనమున ప్రతిష్ఠించుటకు తీర్మానించబడింది.

పరిణయ మహోత్సవాలు

మదనపల్లి, జూన్ 20—

మదనపల్లిలో అడ్వొకేట్ శ్రీ కానాల, కృష్ణశర్మగారు తనకుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి మీనాక్షమ్మను, ఈ తాలూకా బడికాయలపల్లి వాస్తవ్యులు శ్రీ కోటికె రాగవ్వగారి కుమారుడు శ్రీ పట్టాభిరామయ్యగారికి యిచ్చి తమ స్వగ్రామంలో రంగసముద్రంలో 20 వ తేదీన వివాహం చేశారు. వివాహానికి మదనపల్లి జిల్లాకోర్టు మునసబు కోర్టు గుమాస్తాలు,న్యాయవాదులు కూడా వచ్చారు.

రంగసముద్రంలో శ్రీ కానాల. జగన్నాధరావుగారు, తన పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి సావిత్రమ్మను కోలారు జిల్లా నెర్నిపల్లి వాస్తవ్యులు శ్రీ కె. వెంకటాచలమయ్యగారి పుత్రుడు శ్రీ గోవిందరావుగారికి యిచ్చి 20 వ తేదీని వివాహం చేశారు.

• • •

రాజమండ్రి, జూన్ 18—

రాజమండ్రి పట్టణ సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పోతాబత్తుల వెంకట్రావు గారికిని, సినిమా నటులు ఏ. వి. సుబ్బారావు గారి జ్యేష్ఠ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి భవానికిని ఈ నెల 16 వ తేదీని వివాహం జరిగింది. పురప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.

• • •

విజయవాడ, జూన్ 19—

శ్రీ వినపాముల సీతారామయ్యగారు తమ ద్వితీయపుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి అనసూయ రాజ్యలక్ష్మి వివాహం వైభవోపేతంగా గుంటూరులో తమ స్వగృహంలో జరిపారు. వరుడు శ్రీ బ్రహ్మజోస్యుల సీతారామయ్యగారి ద్వితీయ పుత్రుడు, చిరంజీవి వీరరాఘవదాసు.

• • •

టెక్కలి, జూన్ 18—

ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ వేదనభట్ల నరసింహంగారు చిటిపలసలోని తమస్వగృహంలో తన సోదరుని కుమారి చిరంజీవి సౌభాగ్యవతి బంగారమ్మను శ్రీ రామావతుల గోపాల కృష్ణమూర్తిగారి కిచ్చి 15 వ తేదీని వివాహం చేశారు. సోదరుని కుమారుడు సత్యనందానికి ఉపనయనం కూడా చేశారు.

భవిష్యద్వాణి

మీ విషయమై 1949 సం॥లో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదియు, మీ సరియైన కర్మ గురించియు మీకు తెలుసు కొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరును, మీ వ్రాయు తేదీ వేళ వివరములున్నా, మీ సరియైన చిరునామాయున్నా వెంటనే వ్రాసివంపుము.

జ్యోతిష శాస్త్రమూలాని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీవు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, మీ వ్యవహారములలో మీకు జయము కలుగును. మీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విద్యవిశేషములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మావారిగా వ్రాసి రు. 1-4-0 ఇక మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. చార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్నయెడల శాంతిచేసు విధానము కూడా తెలుపుదు చేయగలుగుదు. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన లోగట్టా మీకు తృప్తిగా నుండకపోయెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తార్ పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A.P.M.) KARTARPUR. (E.P)



ఆమ్లపిత్తమును నివారించును

అజీర్ణమువల్ల కలిగే అశాంతిచే మీరు బాధపడుతుంటే మెక్లీన్ బ్రాండ్ స్టామక్ పౌడరును ఒక్క డోసు వాడుడు. ఈ పౌడరు ఆమ్లపిత్తముపై పని చేయుచున్నప్పుడు ఉపశాంతి కలిగి జీవితము సుఖముగాను, భోజన సమయము ఆనందకరముగాను ఉండును. ఈ పౌడరుయొక్క యోగము పరిపూర్ణమగు సరిపాళ్లలో నుండుటచే శీఘ్రసౌఖ్యము త్వరలో కల్గును. "ఎలెక్స్ సి. మెక్లీన్" అనుసంతకము కలదానిని కొనండి. అదే అసలైనది.

అంత్రశూలను, హృదయపు మంటను, కడుపు నొప్పి, ఆమ్లపిత్తము, వికారము, వంటియు ఇతర అజీర్ణ చిహ్నములను నివారించును.



Alex. C. Maclean

Latest IRP Radio

మాడల్ 476 యు/బి

టి.టి.ఇన్-వన్ సెట్టు ఎసి/డిసి/డ్రై బ్యాటరి. మీ రెక్కడున్నను ప్రపంచంతో సంబంధం కలిగి యుండవచ్చును. ఖరీదు రు. 330 (బ్యాటరీతో)

AGENTS: KAR & CO.
NO. 2, THAMBU CHETTY ST. MADRAS. 1

కృష్ణా అండ్ ప. గో. జిల్లాలకు యేజంట్లు:
బి. ఎల్. బి. అండ్ కంపెనీ, గుడివాడ.

గుంటూరు జిల్లాకు యేజంట్లు:
ది ఆంధ్రా ఎలెక్ట్రికల్ హౌస్, గాంధీచౌక - తెనాలి.

ప్లాస్టిక్ అండ్ జపాన్ రబ్బరు గాజులు

ప్లాస్టిక్ ముత్తు మందం	1 డజను జతలు	2.4.0	కాంగ్రెస్ వంకి	1 గ్రోసు జతలు	8.8.0
ప్లాస్టిక్ ముత్తు మధ్యమం	,,	2.4.0	పాదా వట్టి	,,	7.4.0
ప్లాస్టిక్ ముత్తు సన్నం	,,	2.2.0	ఫోరరింగ్ బిందు	1 డజను జతలు	1.8.0
జపాన్ పొట్లా	,,	2.8.0	ఫోరరింగ్ మందం	,,	1.8.0
బేబీ పొట్లా	,,	1.8.0	ఫోరరింగ్ సన్నం.	,,	1.4.0
బేబీ వట్టి	1 గ్రోసు జతలు	8.8.0	విక్స్రింగ్	,,	2.8.0
కాంగ్రెస్ వట్టి	,,	8.0.0	ఫాన్సీ బ్రాష్ పొట్లా	,,	3.8.0
కాంగ్రెస్ పొట్లా	1 డజను జతలు	1.0.0	ఒక శాంపిల్ పెట్టె అన్నిరకాలు చేర్చినది		7-12.0

బేబీ జువెలర్స్.

53, చైనా బజార్, పోస్టుబాక్సు నెం. 1238, మద్రాసు.

సంపూర్ణ సంతృప్తి కావాలంటే

"వరుణ" సెంట్రిఫూగల్ పంపులపై ఆధారపడండి

ఎఫ్. బి. టైప్
సెంట్రిఫూగల్
పంప్



ధరలకు, క్యాటలాగ్కు క్రింది చిరునామాకు వ్రాయండి:

ఫోర్జ్ & బ్లోయర్ కంపెనీ — బోక్సైడ్ సారంగపూర్ గేట్.

Phone: 5570

వస్ బాయ్ కాంపౌండు - అహమ్మదాబాదు - (ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే.

మరికొన్ని ఉద్యోగాలలో స్త్రీలకు ప్రవేశం- మద్రాసు ప్రభుత్వం కృషి వివరణ

మద్రాసు, జూన్ 21—

"కొన్ని ఉద్యోగాలకు స్త్రీలను నియమించడంపై చట్టరీత్యా గల నిషేధాన్ని మద్రాసుప్రభుత్వం ఇదివరలోనే రద్దుచేసింది. మరికొన్ని ఉద్యోగాల విషయంలో వున్న నిర్బంధాలను తొలగించేవిషయమై ప్రభుత్వం ప్రస్తుతం యోచిస్తున్నది" అని మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో ప్రకటించారు.

కొన్ని ప్రభుత్వోద్యోగాలకు స్త్రీలను నియమించడంపై చట్టరీత్యా వున్న విధినిషేధాలను తొలగించడానికి ప్రభుత్వం ఏటి చర్య తీసుకొన్నదని బీగం అమీరుద్దీన్ ప్రధానిని ప్రశ్నించింది.

ప్రధాని తరఫున సభా నాయకుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఇలా సమాధానం చెప్పారు.

"రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలలో వేటికి స్త్రీలను నియమించరాదో తెలియజేసే పట్టిక యిదివరలో సభ్యులకు అందజేయబడింది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుకు ఇండియన్ పోలీసు సర్వీసుకు స్త్రీలు అనర్హులు కారని ఇండియా ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఆ జాబితా-వి తక్కిన ఉద్యోగాలకు స్త్రీలను నియమించడంపై వున్న నిర్బంధాలను తొలగించడం గురించి మద్రాసు ప్రభుత్వం పునః పరిశీలన జరిపి క్రిందతెల్పబడిన ఉద్యోగాలపై వున్నవిధి నిషేధాలను రద్దుచేసింది.

మద్రాసు జుడీషియల్ మినిస్టీరియల్ సర్వీసుకు (చెన్నపురికి అవల) చెందిన గుమాస్తాలు, టైపిస్టులు, స్టెనోటైపిస్టులు. మద్రాసు ఫ్యాక్టరీస్ సర్వీసుకు చెందిన ఇన్‌స్పెక్టర్లు. రిజిస్ట్రేషన్, ఎక్సయిజ్ శాఖలకు (రెవిన్యూబోర్డుపని) చెందిన గుమాస్తాలు, టైపిస్టులు, స్టెనో టైపిస్టులు; రెవిన్యూ డిపార్టుమెంటులో (రెవిన్యూబోర్డు సహితం) గుమాస్తాలు.

మరికొన్ని ఉద్యోగాలపై వున్న విధి నిషేధాలను తొలగించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది."

శ్రీమతి రుక్మిణీ లక్ష్మీపతిగారు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగా స్త్రీలను నియమించేవిషయమై సర్జన్ జనరల్‌తో ప్రభుత్వం సంప్రదించిందనీ. ఆయన తన అభిప్రాయాలను వెల్లడించగా ప్రభుత్వం వాటిని పరిశీలిస్తున్నదని శ్రీ గోపాలరెడ్డిగారు నుడివారు.

బీగం అమీరుద్దీన్: ప్రభుత్వోద్యోగాలకు స్త్రీలను నియమించడంపైవున్న నిర్బంధాలను తొలగిస్తూ, భారత రాజ్యాంగ పరిషత్తు ఒక సూత్రాన్ని ఆమోదించలేదా? రాష్ట్ర ప్రభుత్వం అట్టి నిషేధాన్ని రద్దు చెయ్యకపోవడం రాజ్యాంగ విధానాన్ని ధిక్కరించడమంకాదా?

శ్రీ గోపాలరెడ్డిగారు: ధిక్కరించే ఉద్దేశం లేదు. ఆ సూత్రం అమలులోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వం దానిని పరిశీలించి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటుంది.

బీగం అమీరుద్దీన్: రాజ్యాంగ పరిషత్తు ఒక సూత్రాన్ని ఆమోదించినట్లయితే అది వెంటనే అమలులోకి వచ్చినట్లుగానే భావించబడుతుందని న్యాయశాస్త్రకోవిదుల అభిప్రాయం. అట్టి సందర్భంలో నిషేధాలను తొలగించడం రాష్ట్ర ప్రభుత్వ విధ్యుక్తధర్మం కదా?

సమాధానం: రాజ్యాంగ పరిషత్తు ఒక సూత్రాన్ని ఆమోదించినంతమాత్రంచేత అది వెంటనే అమలులోకి వచ్చినట్టుకాదు. మూడవ తూరి అది ప్రతిపాదించబడాలి గవర్నర్ జనరల్ లేదా ప్రెసిడెంట్ దానిని ఆమోదించాలి. అంతే కాక చట్టం అమలులోకి రావడానికి ఒక తేదీ నిర్ణయించబడాలి. బహుశా జనవరి 26 వ తేదీ ఇందుకు నిర్ణయించబడవచ్చు. అప్పటి వరకు పాత విధానమే అమలులో వుంటుంది.

ప్రశ్న: కొన్ని ఉద్యోగాల విషయంలో నిర్బంధాలు వుండటమే న్యాయమైతే ప్రభుత్వం వాటిని అమలులోవుంచదా?

సమాధానం: తప్పకుండాను: కొన్ని శాఖల అధికారులుకూడా ఆ విధంగానే భావిస్తున్నారు. పురుషుల ఖైదీలుగా వుండే జెయిళ్ళకు స్త్రీలు సూపరింటెండెంటులుగా పని చెయలేరు.

స్త్రీల యోగక్షేమాలంకై ప్రత్యేకంగా శ్రద్ధ చూపేనిమిత్తం ఒక స్త్రీని మంత్రిగా నియమిస్తారా? అట్టి నియామకం మంత్రివర్గాన్ని విస్తరింప చెయ్యడంకాదా? అని మిస్టర్ సలాం ప్రశ్నించారు.

ఈ ప్రశ్నకు జవాబు చెప్పడం చాలాకష్టమని, అసలు ఈ విషయమేవేరని మంత్రి అన్నారు.

ఆడ పోలీసుల నియామకం

ప్రస్తుతానికి విరమణ

మద్రాసు, జూన్ 21—

ఆడ పోలీసులను నియమించడం ప్రస్తుతానికి వాయిదా వెయ్యాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించిందని నేడు జరిగిన లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో బీగం అమీరుద్దీన్ ప్రశ్నకు సమాధానం చెప్పిన సందర్భంలో మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు పేర్కొన్నారు.

ఆడ పోలీసులు తగినరీతిని తమ విధులను నిర్వహించలేరని అధికారుల విశ్వాసాభిప్రాయమని అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా అన్నారు.

పాలలో విషం

ఇద్దరు పిల్లల మరణం

అహమ్మదాబాద్‌లో దుస్సంఘటన

అహమ్మదాబాద్, జూన్ 21—

ఇక్కడ నిన్నరాత్రి ఇద్దరు పిల్లలు మరణించగా,పాలలో విషం కలపబడినట్లు అనుమానించబడుతున్నది. ఈ పాలుత్రాగిన మరి 46 మంది పిల్లలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

కొన్ని రోజులక్రిందట మరణించిన ఒక శిశువు తండ్రి, తన శిశువు జ్ఞాపకార్థం చుట్టుప్రక్కల పిల్లలకు పాలు పంచిపెట్టాడు. పాలుత్రాగిన కొంత సేపటికి పిల్లలకు దోకులు వచ్చాయి. వెంటనే వారిని ఆస్పత్రిలో చేర్చారు.

ఈ తండ్రి పాలుకొనితెచ్చినషాపును పోలీసు వారు సీలువేశారు. డాక్టర్ల పరీక్షకు కొన్నిపాలు బొంబాయి పంపబడ్డాయి.

డాక్టర్ లోహియా కేసులో పండిట్ నెహ్రూ సాక్ష్యం ప్రసక్తి

మేజిస్ట్రేటుచే దరఖాస్తు త్రోసివేత

న్యూఢిల్లీ, జూన్ 21—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను,మరి ఏడుమంది ప్రముఖులను ముద్దాయి తరఫు సాక్షులుగా విచారించాలని డాక్టర్ రామమనోహర్ లోహియా మున్నగు 4 మంది నిన్న పెట్టుకున్న దరఖాస్తును న్యూఢిల్లీ రెసిడెంట్ మేజిస్ట్రేటు నేడు త్రోసివేశాడు.

ఇదేవిధంగా లోగడ డాక్టర్ రామమనోహర్ లోహియా స్వయంగా పెట్టుకొన్న దరఖాస్తుకూడా త్రోసివేయబడింది.

డాక్టర్ లోహియా తన దరఖాస్తుపై వాదిస్తూ, ప్రజల పౌరస్వత్వాల పరిరక్షణకు ప్రతిరాష్ట్రంలోను ప్రజా ప్రతినిధుల ప్రత్యేక విచారణ సంఘాలు నెలకొల్పబడాలని సూచించాడు. ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నాడు:—

"బహుశా తుదిసారిగా కోర్టువారికి నేను మనవి చేయదలచాను. భారతీయులకు కడుపునిండా తిండీ, ఒంటినిండా గుడ్డా లేనంతవరకూ దేశంలో అసంతృప్తి వుంటనే వుంటుంది. దానిని పోక్కకుండా చేయడానికి ప్రభుత్వానికి ఎన్ని సాకులైనా దొరుకుతవి.

"కాగా, స్వీడన్ దేశంలో వున్న విధంగా ప్రజల పౌరస్వత్వాల రక్షణకు ప్రతి రాష్ట్రంలోను ప్రజా నియోజనాధికార విధానంపై ప్రత్యేక సంఘాలు నెలకొల్పబడాలి. రెండవది: ఇప్పటి లేనిపోని శాసనాల కారణంగా కొట్టివేసి నూతన శాసనాలు నిర్మించడానికి మరొక సంఘాన్ని నెలకొల్పాలి."

మద్రాస్ మేయర్ పదవీ కాలం

ఏడాదిమాత్రమే వుండాలని సిటీ కౌన్సిలర్ల తీర్మానం

మద్రాసు, జూన్ 20—

మద్రాసు మేయర్ పదవీకాలం మూడేండ్లకు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రతిపాదనపట్ల తమ అసమ్మతిని తెల్పుతూ, మేయర్ పదవీ కాలం ఒక్క ఏడాదిమాత్రమే వుండాలని నొక్కివక్కాణిస్తూ నిన్న సాయంకాలం ప్రత్యేక సమావేశం జరిపిన సిటీకౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఆంధ్ర ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షా ఫలితాలు

వాల్తేర్, జూన్ 13—

ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"గతమార్చినెలలో జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలకు హాజరైన 12 884 మంది విద్యార్థులు మోడరేషన్ లేకుండా ఉత్తీర్ణులైనారు, మోడరేషన్‌తో మరి 2 445 మంది ఉత్తీర్ణులైనారు. మొత్తంమీద ఉత్తీర్ణులైనవారు నూటికి 43.8 మంది.

మహారాష్ట్ర కాంగ్రెస్ సంఘం

పూనా, జూన్ 20—

సంయుక్త మహారాష్ట్ర నిర్మాణం వెంటనే నిర్మించాలని గత ఏప్రిల్ నెలలో కార్యవర్గం చేసిన నిర్ణయాన్ని బలపరుస్తూ మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నేడు తీర్మానించింది. అత్యధిక సంఖ్యలో సభ్యులనుచేర్చి. చందాలు విశేషంగా పోగుచేయాలని తీర్మానించబడింది.

స్థానిక సంస్థల ఎన్నికల విషయమై నియమ నిబంధనలు నిర్ణయించబడ్డవి.

గాంధీజీ హత్యకేసు అప్పీలులో తీర్పు:

జస్టిస్ అచ్రూరామ్ విడి తీర్పు

"ముద్దాయిల నేరం బుజువైంది"

మదన్‌లాల్ పట్ల దాక్షిణ్యంచూపవచ్చునని సిఫార్సు

సిమ్లా, జూన్ 21—

డాక్టర్ దత్తాత్రేయ ఎస్. పర్చూరే, శంకర కిష్టయ్యలుచేసిన అప్పీళ్ళను మిస్టర్ జస్టిస్ అచ్రూరామ్ ఆమోదించి, వారిపై మోపబడిన ఆరోపణలను త్రోసిపుచ్చి, వారిని విడుదలచెయ్యాలని తీర్పు చెప్పాడు. 406 పేజీలు పట్టిన ఈ తీర్పులో ఆయన ఇలా పేర్కొన్నాడు.

"తక్కిన ముద్దాయిల అప్పీళ్ళన్నిటినీ త్రోసిపుచ్చి, వారిపై విధించబడిన శిక్షలన్నింటినీఖాయం చెస్తున్నాను.

"అయితే గోపాల్ గోడ్సే, మదన్‌లాల్, క. వహ్యం విషయంలో మాత్రం, వారిపై విధించబడిన శిక్షలను తగ్గించడం గురించి పరిశీలించవలసిందని ప్రభుత్వానికి నా సిఫారసు. వీరువురు కూడా యువకులు. ఇంకా చిన్నవారు. తమకంటె పెద్దలైనవారి ప్రభావానికి వీరు లొంగిపోయినట్లు కనబడుతుంది. ముఖ్యంగా గోపాల్ గోడ్సే విషయంలో ఇట్టి పరిశీలన అవసరం. జనవరి 20 వ తేదీన బిర్లాభవనానికి వెళ్ళేముందు, అతడు తనకివ్వబడిన చేతిబాంబును హిందూ మహాసభ కార్యాలయంలోనే విడిచి వెళ్ళాడు. దీనిని బట్టి చూస్తే, ఆనాటికి పన్నబడిన వ్యూహంలో తాను ఎక్కువగా పాల్గొనకూడదని ఢిల్లీకి రాకపూర్వమే అతడు నిశ్చయించుకొన్నట్టు కనబడుతుంది. చేతి బాంబును విసరకూడదనికూడా అతడు నిశ్చయించుకొన్నట్లు తోస్తుంది."

జనవరి 13 నుంచి 20 వ తేదీవరకు జరిగిన సంఘటనల వివరాలను పేర్కొంటూ, ఆయన ఇలా అన్నాడు:

"ఈ అన్ని విషయాలను దృష్టిలోపెట్టుకొని పరిశీలించినట్టయితే, గాంధి మహాత్ముని హత్యకు కుట్రజరిగిందన్న నిర్ణయాన్ని చేసుకొనకతప్పదు. అందరుకలిసి ఏకలక్ష్యంతో కుట్రపన్నినట్లు నిరూపించే నిమిత్తం యిక్కడ చూపబడిన సాక్ష్యాధారం, మరే క్రిమినల్ కేసులోను (కుట్రలకు సంబంధించిన కేసులలో)నేను చూడలేదని చెప్పక తప్పదు.

"వివిధ సమయాలలో వివిధ వ్యక్తులు చేసిన కృత్యాలను విడివిడిగా పరిశీలించినట్టయితే అవన్ని అమాయకంగానే కనబడవచ్చు. మాట వరుసకు నాథూరామ్ గోడ్సే తన ఇన్సూరెన్సు పాలసీల వారసులుగా తన తమ్ముని,ఆప్టే భార్యలను నియమించాడు. కాని, ఈ విషయా లన్నింటినీ కూడా దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే, ఒక వుద్దేశంతో, ఒకలక్ష్యసిద్ధికై పనులు చేసినట్టు తెలిసిపోతుంది.

బిర్లాభవనంలో ముద్దాయిలు

"పరిస్థితుల వొత్తిడి వల్లనేమి, ప్రాసిక్యూషన్ తెలిపిన సాక్ష్యాధారాన్ని కాదనడానికి వీలులేనందు వల్లనేమి, ప్రాసిక్యూషన్ తెల్పినవాటిలో కొన్ని విషయాలను ముద్దాయిలు అంగీకరించక తీరలేదు. గోపాల్ గోడ్సే, పర్చూరేలుతప్ప తక్కిన ముద్దాయిలందరు జనవరి 20 వ తేదీన ఢిల్లీలోనే వున్నారని వారు ఒప్పుకోక తప్పిందికాదు. ఆ సమయానికి తమలో చాలామంది బిర్లా భవనంలోనే వున్న విషయాన్నికూడా వారు కాదనలేకపోయారు. వారిలో కొందరు మారుపేర్లతో తిరిగిన విషయాన్నికూడా అంగీకరించారు.

"అయితే, ఇలా ఎందుకు చెయ్యవలసి వచ్చిందో వారు అనేకవిధాలుగా వివరించారు. మదన్‌లాల్ కార్కరే, ఆప్టే, నాథూరామ్ గోడ్సే, బాడ్గే, శంకర కిష్టయ్యలు ఎవరికి వారే స్వతంత్రంగా ఢిల్లీకి వెళ్ళినట్టు తెలుపబడింది.

గాంధిమహాత్ముడు పాకిస్థాన్‌కు, ముస్లిములకు అనుకూలంగా ప్రవర్తిస్తున్నందున ఆ విషయమై ప్రార్థన సమావేశంలో అసమ్మతి తెలుపడానికి మదన్‌లాల్, కార్కరేలు విడిగాను, తక్కిన నలుగురు విడిగాను ఢిల్లీకివచ్చినట్టు ముద్దాయిల తరఫున తెలుపబడింది. ఈ రెండు వర్గాలవారుకూడా విడివిడిగా శరణార్థుల శిబిరాలలో ప్రచారం చేస్తున్నారట. తమ ప్రదర్శనాలలో పాల్గొనడానికి కొందరు శరణార్థులు ఆమోదించారట కూడా. ఆప్టే, నాథూరామ్ గోడ్సేలు గ్వాలియర్‌కు వెళ్ళింది, వాలంటీర్లను కొనిరావడానికట. మదన్‌లాల్, కార్కరేలు హఠాత్తుగా షరీఫ్ హోటల్ నుంచి అంతర్థానమై పోయినారేమి ప్రశ్నిస్తే, మదన్‌లాల్ వివాహం విషయమై సంప్రదింపులు జరపడానికి ఆరాత్రి, ఆ మరునాడు కూడా అక్కడ యింటివద్దనే వారు గడిపినట్టు తెలిపారు. అయితే, ఈ విషయాన్ని రుజువుపరచడానికి వారు తగినంత సాక్ష్యాధారాన్ని చూపించలేదు.

"మదన్‌లాల్ మేనమామను సాక్షిగా తీసికొనిరాలేదు. శాంతియుతంగా ప్రదర్శనాలు జరిపే నిమిత్తం శరణార్థుల సహాయాన్ని ముద్దాయిలు కోరినట్టు నిరూపించడానికి, శరణార్థులను కూడా సాక్షులుగా తీసికొనిరాలేదు. విచారణ జరుగుతుండగా, ఈ విషయమై ఎప్పుడు ప్రస్తావించినా ముద్దాయిలతరఫు ప్లీడర్లు ఒకే సమాధానం చెబుతూ వచ్చారు—"తమ ఆరోపణలను బలపరచుకోడానికి ప్రాసిక్యూషన్ వారే సాక్షులను పిలిపించుకోవాలి. ముద్దాయిలు సాక్ష్యాలను తెప్పించుకొన్నా లేకపోయినా ముద్దాయిలు తెలిపే అంశాలనుకూడా నిరాధారములని నిరూపించడానికి ప్రాసిక్యూషన్‌వారే సాక్షులను పిలిపించుకోవలసి వుంటుంది. అంతేగాని ముద్దాయిలకు ఇది అనవసరం" ఇదే ముద్దాయిలతరఫు ప్లీడర్లు తెల్పిన వాదం.

"ఇదంతా నిజమే కాని ప్రాసిక్యూషన్ తెల్పినదంతా నిజం కాదని రుజువు పరచేటప్పుడు ముద్దాయిలు కూడా అందుకు అవసరమైన సాక్ష్యాధారాన్ని చూపించలేదు. కేవలం ఏవో కొన్ని విషయాలను మాత్రం తెలిపినందువల్ల ప్రయోజన మేముంటుంది? నిజంగా అవి సాక్ష్యాధారాపూర్వకములైనప్పుడు, ప్రాసిక్యూషన్ వాదమంతా తుప్పుకూలిపోతుందే.

"నాథూరామ్‌గోడ్సే ఆప్టేలు జనవరి [illegible] తేదీకి పూర్వమే, తీవ్రమైన, ముఖ్యమైన నిర్ణయాలు చేశారన్న విషయంలో నాకేమీ సందేహం లేదు. నాథూరామ్ గోడ్సే అతి శీఘ్రంగా, తన బీమాపత్రాలను బదిలీ చెయ్యడానికి పూనుకొన్నాడంటే, అదిఎట్టి తీవ్రమైన నిర్ణయమో వూహించుకోవచ్చు. అందుచే పాలసీలకు వారసులుగా నియమించడానికి వారు ఎన్నుకొన్నవారిని చూస్తే అదికూడ ముఖ్యమైన నిర్ణయంగానే కన్పిస్తుంది. తర్వాతి సంఘటనలను బట్టిచూస్తే, ఈ విషయంలో ముందుగా ఆప్టే, గోపాల్ గోడ్సేల అభిప్రాయాలను నథూరామ్ తెలిసికొన్నట్టుగా భావించవచ్చు. ఒకవేళ, వారికి ఎట్టి వుపద్రవమైనా సంభవించిన పక్షంలో, వారి భార్యలభరణానికి ఆ సొమ్ము వుపయోగపడగలదని భావించివుంటారు.

"బొంబాయికి వెళ్ళిన రోజున తనవద్ద గల మందుగుండు సామానులో బాడ్గే కొన్ని చేతిబాంబులను మాత్రమే తీసికొన్నాడు. తనకు చేరిన వుత్తరువులనుబట్టి అతడు ఈ విధంగా వాటిని తీసికొని వుంటాడని వూహించుకోవచ్చు. జనవరి 15 వ తేదీన దీక్షిత్ మహారాజ్ యింట్లో జరిగిన సంఘటనలనుబట్టి చూస్తే ఈవిషయం నిరూపితమౌతుంది. నాథూరామ్ గోడ్సే, ఆప్టేలు బొంబాయినుంచి ఢిల్లీకి వెళ్ళేముందు 2,000 రూపాయలను సేకరించారన్న విషయంబట్టి చూచినా వారి మనస్సులలో ఏదో ముఖ్యమైన వూహ వున్నట్టు తోస్తుంది. బాడ్గే, శంకరకిష్టయ్య, నాథూరాముగోడ్సే, ఆప్టే, మదన్‌లాల్, కార్కరే, గోపాల్‌గోడ్సేలు విడివిడిగానే ప్రయాణించారు కాని, వీరందరు ఢిల్లీలో కలిసికొన్నారు. జనవరి 20 వ తేదీన అందరు బిర్లాభవనానికి వెళ్ళారు.

కుట్ర జరిగినమాట వాస్తవమే

"వారిలో ఒకడుచేతిబాంబును విసిరాడు. మరొక చేతిబాంబు అతని జేబులో సిద్ధంగా వున్నదికూడా. అసలు నాటి ప్రార్థన సమావేశంలో వుపయోగించడానికి మరికొన్ని చేతిబాంబులను కూడా తీసికొనివచ్చారు కాని. వాటిని వుపయోగించడం మాత్రం జరగలేదు. జనవరి 20 వ తేదీన ఆదిలో తలపెట్టబడిన కుట్ర విఫలమైన వెంటనే ఆప్టే, గోడ్సేలు తమ ఆశయాన్ని మరింత సులభంగా ఈడేర్చుకోవచ్చునని భావించారు.

"ఆప్రకారమే వారొక పిస్తోలును సంపాదించారు. ఉభయులలోను దృఢనిశ్చయం కలవాడైన గోడ్సే—కనీసం ఇంటి విషయాలనుబట్టి చూస్తే, అతనికి వేరే ఏమీ బంధనాలులేవు— ఆ తుది కృత్యానికి పూనుకొన్నాడు.

నేను యిదివరకే పేర్కొన్న కారణాలవల్ల, స్పెషల్ జడ్జి ఆత్మాచరణ్ చెప్పినట్లు. కుట్రజరిగిన మాట వాస్తవమేనని నొక్కి వక్కాణిస్తున్నాను."

స్పెషల్‌జడ్జి ఆత్మాచరణ్ తనతీర్పులో లోగడ ఇలా పేర్కొన్నాడు:

"గాంధిమహాత్ముని హత్య చెయ్యడానికి కుట్ర జరిగిందనీ, ఆ కుట్రను సాగించే వుద్దేశంతోనే జనవరి 20 వ తేదీన బిర్లాభవనంలో బాంబు ప్రయోగం చెయ్యడం, జనవరి 30 వ తేదీన గాంధీజీపై పిస్తోలు కాల్చడం జరిగిందనీ తేల్చుకొన్నందున, నాథూరామ్‌గోడ్సే, ఆప్టేలు ఈ కుట్రలో పాల్గొన్నారనీ,—నిజానికి వారే ఈ కుట్రకు మూలమనీ—నిర్ధారించడంలో నాకేమీ కష్టం అనిపించలేదు"

కార్మికులపై దుండగుల తుపాకి కాల్పులు

ఒకనిమరణం, నలుగురికి గాయాలు

అహమ్మదాబాద్, జూన్ 21—

నిన్నరాత్రి ఒక మిల్లు నుంచి 25 మంది కార్మికులు యిళ్ళకు పోతుండగా ఖాకీ దుస్తులు ధరించిన కొందరు సాయుధులు వారిపై తుపాకులు కాల్చగా, ఒక కార్మికుడు మరణించడం. నలుగురు బలంగా గాయ పడడం జరిగింది.

ఈ సంఘటన ఇక్కడకు 15 మైళ్ళ దూరంలో గల కలోల్‌లోని ఒక మిల్లువద్ద జరిగింది.

గ్రామస్థులకు తుపాకికాల్పులు వినిపించగానే కొడవళ్ళతో, కర్రలతో వెళ్ళారు. కాని, దుండగులు చీకటిమాటున పారిపోయారు.

మోటారు బండ్లపై పన్ను హెచ్చింపు

స్కూలుబస్సులు ప్రయివేటు కార్లుగా పరిగణించబడుతవట

మద్రాసు, జూన్ 21—

మోటారుబండ్లపై పన్నువిధింపుచట్టం (1931) రెండవ షెడ్యూలు సవరణను పరిశీలించేనిమిత్తం నియమించబడిన సెలెక్టుకమిటీ తన నివేదికను అందజేసింది.

సెలెక్టుకమిటీ నిర్ణయాలలో మరికొన్నిముఖ్యాంశాలు గురించి యిలా తెలుస్తున్నది:

విద్యా సంస్థలకు చెందిన బస్సులు ప్రయివేట్ మోటారుకార్లుగా పరిగణించబడుతవి. ప్రయివేట్ మోటారుకార్లకు విధించే పన్నే వాటికి కూడా విధించబడుతుంది. వ్యవసాయపనులకు ఉపయోగించే లారీలకుకూడా మామూలు లారీలకు అవసరంగా విధించే పన్ను వర్తిస్తుంది. ఆ లారీలకు అదనపు పన్ను మినహాయించబడదు.

రేపటిరోజు (బుధవారం జూన్ 22 వ తేదీ)న జరిగే మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో సెలెక్ట్ కమిటీ నివేదికను మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రతిపాదిస్తారు.

బ్రిటిష్‌వారి శిలావిగ్రహాలు

ఇప్పటిపుడు తొలగించకపోవడంలో తప్పేమీలేదని మద్రాసు మంత్రి సమర్థన

మద్రాస్, జూన్ 22—

"బ్రిటిష్‌పాలనను జ్ఞప్తికితెచ్చే శిలావిగ్రహాలను, చిత్రపటాలను, శిలాశాసనములైనవాటిని తొలగించే విషయమై ప్రభుత్వం ఆలోచించిందా? ఇప్పటివరకు ఆలోచించక పోయినట్లయితే అందుకు కారణమే"మని నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో మిస్టర్ పి. కె. మొహిద్దీన్‌కుట్టి ప్రశ్నించారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ వాటిని తొలగించేవిషయమై ప్రభుత్వం ఆలోచించలేదని, ఆలోచించవలసిన సందర్భంకూడా రాలేదని విదితం చేశారు.

అనుబంధ ప్రశ్నలకు జవాబుచెబుతూ అవి యథాస్థానంలోనే వుండడంవల్ల వచ్చిన తప్పేమీ లేదని వక్కాణించారు.

భారతదేశం దాస్యశృంఖలాలను తెగత్రెంచుకున్నట్లు అవి జ్ఞప్తికి తెస్తవని పేర్కొన్నారు.

శ్రీ వి. రాఘవయ్యగారు: మన స్వాతంత్ర్యంకన్న దాసత్వాన్నే అవి ఎక్కువగా నిరూపించడం లేదా?

సమాధానం లేదు

మిస్టర్ మొహిద్దీన్‌కుట్టి. పీల్ శిలావిగ్రహాన్ని మౌంట్‌రోడ్డునుంచి తరలించింది ప్రభుత్వమే ననడం వాస్తవం కాదా?

సమాధానం: ఇతర కారణాలవల్ల ఆ చర్య తీసుకొనబడింది.

శ్రీ నాగప్ప: గతంపై మంత్రికి అంత మక్కువ వున్నట్లయితే అన్ని శిలా విగ్రహాలను మ్యూజియంకు చేర్చడం మంచిది కాదా?

సమాధానం: ప్రభుత్వం వేరొక నిర్ణయం చేసే వరకు అవి యథాస్థానంలోనే వుండవచ్చు.

మిస్టర్ మజీద్: అయితే పట్టణాలపేర్లు మార్చడం దేనికి?

సమాధానం: అది వేరే విషయం. "బెజవాడ" పౌరులు తమ పట్టణాన్ని "విజయవాడ"గా వ్యవహరించదలచుకొంటే ప్రభుత్వం అందుకు అడ్డుపడదు.

అంతట, కృష్ణాజిల్లాలో కాంగ్రెస్‌వాదుల హత్య గురించి తాను ప్రశ్నించదలచుకోలేదని శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రకటించారు. ఈ విషయంపై ప్రశ్నించడానికి శ్రీ రాఘవయ్యగారు యిదివరలో కొద్ది గడువు యిచ్చిన విషయం పాఠకులకు విదితమే.

జమీలాల సర్వే

డైరక్టర్‌గా శ్రీ సి. ఏ. రామకృష్ణన్ నియామకం

మద్రాస్, జూన్ 22—

ఎస్టేట్ల సర్వే, సెటిల్‌మెంట్ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ఏర్పరచబడిన డైరెక్టర్ ఆఫ్ సెటిల్‌మెంట్స్ పదవికి శ్రీ సి. ఏ. రామకృష్ణన్‌ను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన సెలవులో వున్నాడు. సెలవునుంచి తిరిగి రాగానే క్రొత్తపదవిని స్వీకరిస్తారు.

జమీందారీల రద్దుచట్టం నాలుగవ సెక్షన్ అనుసరించి ఈ నియామకం జరిగింది. డైరెక్టర్‌కు తోడ్పడే నిమిత్తం కొందరు సెటిల్‌మెంట్ ఆఫీసర్లను నియమించడానికి అవకాశం కల్పిస్తూ, చట్టంలో ఒక నిబంధన పొందుపరచబడిన విషయం పాఠకులకు విదితమే.

పిడుగు పడి ముగ్గురి దుర్మరణం

చెన్నపురి శివార్లలో దుర్ఘటన

మద్రాసు, జూన్ 22—

చెన్నపురి శివార్లలోని కడకుడి గ్రామంలో (తాంబరానికి చాలా సమీపంలోవున్నది.) నిన్నరాత్రి పిడుగుపడి కొత్తగా అత్తవారింటికివచ్చిన మన్నార్ అనే ఒక యువకుడు, మరి యిద్దరు స్త్రీలు మరణించారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ తూర్పుబెంగాల్ గవర్నర్ ఆహ్వానంపై ఈ నెల 25 వ తేదీన ఢాకా వెళుతున్నాడు. ఉభయ రాష్ట్రాల మధ్య మైత్రిని పెంపొందించడం నిమిత్తం డాక్టర్ కట్జూ వెళ్ళుతున్నాడని తెలుస్తున్నది.

మార్కెట్ వీథి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 22—

అమ్మకం పన్ను	రు. అ. పై.
నవరం చిల్లరధర	76. 0.0
పౌల్లా బంగారం	118 8.0
మూపా బంగారం	117. 0.0
వెండి వందతులాలు	186. 0.0
వెండి తులం	1.14 6

ఆముదం

"తిరుపత్తూరు" (500 పౌన్లు) బారుకు	3. 0. 0.0

కొబ్బరినూనె

(37 పౌన్లు) గల డబ్బా 1 కి	31.4.0	31.12.0

వేరుశెనగ గింజలు

(561 పౌనులు) మెషిన్ వరకు బజారు ధర	178.0.0	180. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	384.0.0	385.0.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	స్టాకులేదు	
చోడవరం (2 అందరు)	స్టాకులేదు	
చిల్లర ధర వీసె 1.3		1. 5.0
బోరా (25 పౌనులు)	10.0.0	12.0.0
షుగర్ (క్యాండీ)	..	13. 0.0
ఫ్లవర్ షుగర్ (క్యాడీ)	..	13. 8.0
కాన్పూర్ (2 అందరు)	91.0.0	91.0.0

న్యూయార్కు ప్రత్తి [జులై]

న్యూయార్కు, జూన్ 21—

నేటి ఓపెనింగు	29.58
నేటి క్లోజింగు	29 48

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ ద్వాదశి గురువారం జూన్ 23-వ తేదీ

ద్వాదశి పగలు 2-37 గంటలవరకు

కృత్తిక నక్షత్రం తె. 5-1 గంటలవరకు

వర్జ్యం: సా. 4-23 మొదలు 6.9 గంటలవరకు

రేడియో

(శుక్రవారం, జూన్ 24)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 గంటలు తెలుగులో వార్తలు; 7-15 గీతాలు: ఎం. దుర్గ ప్రసాద్‌రావు; 7.30 వీణ: అయ్యగారి సోమేశ్వరరావు; 8-15 పాట: డి. శ్యామల; 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 పేరంటము: 6-15 స్థానిక వార్తలు; 6.20 పాట: ఎం. ప్రసాద్‌రావు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుంచి రిలే); 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు; 7-45 గ్రంథ విమర్శ: దేవులపల్లి కృష్ణశర్మ 8.0 గంటలకు వీణ: అయ్యగారి సోమేశ్వరరావు; 8-30 పాట: డి. శ్యామల; 9.15 హరికథా కాలక్షేపం: డి. వి. అలిమేలుమంగమ్మ; 10.0 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3,31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-30 పాట: ఎస్. సరోజిని; 8-15 రికార్డులు.

211.3,41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; సాయంత్రం 5.30 పాట: రజని; 6-20 పాట: ఆర్. సాంబశివన్.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు; 8.30 క్లారనెట్: ఆర్. ఎన్. లోకయ్య.

31 28 మీటర్లలో మధ్యాహ్నం పాట: చెల్లం వేణుగోపాలన్; 1-50 తెలుగులో వార్తలు; 2 గంటలకు వేణుగానం; 2.15 పిడేలు: ఎ. సుబ్బయ్య; 2-45 రికార్డులు; 4 గంటలకు పాట: ఎస్. రామస్వామి.

60 98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-30 రికార్డులు; 10 గంటలకు ఎంకిపాటలు: కె. మల్లికార్జునరావు



ది గ్రామఫోన్ కంపెనీ లిమిటెడ్ — డమ్ డమ్ - బొంబాయి - మద్రాసు - ఢిల్లీ.

"పేదపిల్ల" ను అనేకచోట్ల ప్రదర్శించి మీ ఆదరాభిమానాలతో అలరారుచున్న పాలకొల్లు సంస్కార కళాసమితివారి ద్వితీయ సాంఘిక నాటకం

రచన అండ్ డైరెక్షన్:
శ్రీ మల్లాది సత్యనారాయణగారు

తారాగణం:
మల్లాది, బుర్రా సీతారామయ్య, యజ్ఞనారాయణ, ద్రోణంరాజు శ్రీరామమూర్తి, యం. వి. శాస్త్రి, సూరి, మల్లేశ్వరరావు, పాపారావు సుగుణ - జ్యోతి



24-6-49 పెద్దాపురం శ్రీ సోమరాజు టాకీస్‌లోను
★
27-6-49 తుని - శ్రీ సోమరాజు టాకీస్‌లోను
★
29-6-49 అమలాపురంలోను
ప్రదర్శింపబడును

-: త్వరలో :-
రాజమండ్రి
విశాఖపట్నం
కాకినాడ

★ ★ చెల్లాయి ★ ★

డాక్టర్
ఆచంట కేశవరావుగారు,
వైస్ ప్రెసిడెంటు.

ఆంస్ట్రాంగ్ సిడ్లీ

క్రూడ్ ఆయిల్ ఇంజన్లు

6 & 8 H. P.

క్రూడ్ ఆయిల్‌తో విశిష్టంగా మితవ్యయంతో పనిచేస్తాయి

స్టాకులో సిద్ధంగావున్న వాటినుంచి



ఓడలో దిగుమతి కానున్న సరకునుంచి ఇంజన్లు ఏర్పాటుచేసి, వాటికి సర్వీస్ సౌకర్యాన్నిస్తూ, ఎల్లప్పుడు స్పేర్‌పార్ట్లు సప్లయి చెయ్యగలము. అవసరమైన అడ్వాన్సుతో మీ ఆర్డర్లను వెన్వెంటనే పంపండి. కోరినవారికి పూర్తి వివరాలు తెలుపబడుతవి.

సోల్ ఏజెంట్లు. కె. ఎస్. శివ్‌జీ అండ్ కో - బ్రాడ్వే మద్రాసు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

BY AIR MAIL

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

Morning Edition

సంపుటి 12 సంచిక 147
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
24-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800027

కొండ చిలువ పొట్టలో కోతి

కాశీ, జూన్ 22— బస్తీ జిల్లాలోని గ్రామస్థులు ఒక కొండ చిలువను చంపి, దానిపొట్ట చీల్చిచూడగా దానిలో ఒక కోతి కనిపించింది. కొండ చిలువ 12 అడుగుల పొడవు, రెండు అడుగుల కైవారం కలిగి వుంది.

"పఠాన్‌జాతి స్వాతంత్ర్యాన్ని పాకిస్థాన్ గుర్తించాలి"

లండన్‌లోని ఆఫ్గన్ రాయబారి సర్దార్ మహ్మద్ ప్రకటన

కరాచీ అవ్యక్తంగా వ్యవహరిస్తే విప్లవం తథ్యమని హెచ్చరిక

లండన్, జూన్ 23— వాయువ్య సరిహద్దురాష్ట్రం పాకిస్థాన్‌లో ఒకభాగమని మేము గుర్తించము. ఇతర కొండజాతుల ప్రాంతంకూడా తమదేనని పాకిస్థాన్ వాదిస్తున్నది. దానికికూడా మేము ఎన్నడూ అంగీకరించము. ఈ ప్రాంతానికి "పఠానీస్థాన్" అనిగాని లేదా "పుస్తూనీస్థాన్" అని పేరుపెట్టాలి. అని బ్రిటన్‌లోని ఆఫ్గన్ రాయబారి సర్దార్ షైగ్ మహ్మద్‌ఖాన్ నేడు ఒక ప్రకటన చేశాడు.

పుస్తూనీస్థాన్‌ను పాకిస్థాన్ ప్రాంతంగా పరిగణించక పఠాన్‌జాతిని స్వతంత్రజాతిగా గుర్తించమని తాము పాకిస్థాన్‌ను కోరుతున్నామనికూడా ఆయన తెలియజేశాడు.

సర్దార్ మహ్మద్ యిప్పుడే కాబూల్‌నుంచి యిక్కడకు తిరిగివచ్చాడు. పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆయన యిలా అన్నాడు.—

"ఆఫ్గనిస్థాన్‌కి ఇది జీవన్మరణ సమస్య. లక్షలకొలదీగావున్న మా అనుంగు సోదరులను పాకిస్థాన్‌లో మేము ఎన్నటికీ చేరనీయము."

"ఈ వివాదంలో బ్రిటన్ సహాయం కావాలని ఆఫ్గనిస్థాన్ కోరతున్నది."

"కొండజాతుల ప్రాంతాన్ని ఆక్రమించి వాయువ్య సరిహద్దురాష్ట్రంలో ఇదివరలో అధికారం చెలాయించిన బ్రిటన్, వాయువ్య సరిహద్దురాష్ట్రం చాలాకాలంగా ఆఫ్గన్ ప్రాంతానికి చెందినదైనప్పటికీ, పాకిస్థాన్‌కు కట్టబెట్టింది గనుకనే ఆఫ్గన్-పాకిస్థాన్ వివాద పరిష్కారం బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ సహాయాన్ని పొందదలచాను.

"ఏవిధమైన యుద్ధం, రక్తపాతంలేకుండా ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కావాలని మేము కోరుతున్నాము."

"వాయువ్య సరిహద్దు రాష్ట్రంలోని పఠాన్‌లు, కొండజాతుల ప్రాంతాలు ఆఫ్గనిస్థాన్‌కు ఒక రక్షణ శ్రేణివంటివి, తూర్పువైపుగా, ఆఫ్గన్ దక్షిణ ప్రాంతాలమీద మా శత్రువులు ఎవరూ దండెత్తిరాకుండా వీరురక్షణనే కూర్చగలరు."

"ఆఫ్గన్ జాతికి చెందిన 70 లక్షల మంది పఠాన్‌లను పాకిస్థాన్‌లో చేర్చడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తే, యుద్ధం తథ్యమని, విపరీతమైన నష్టం జరగగలదని మేము ఆందోళన చెందుతున్నాం. పాకిస్థాన్ పునః పరిశీలన చేసుకొనని సందర్భంలో విప్లవంకూడా ప్రజ్వరిల్లగల సూచనలు వున్నవి."

కొండజాతుల ప్రాంతాలు

కొండజాతుల ప్రాంతాలపట్ల ఆఫ్గనిస్థాన్ వైఖరిని వివరిస్తూ ఆయన ఇలా అన్నాడు:—

"డ్యురండ్ శ్రేణినుంచి సింధువరకుగల ప్రాంతాలమీదకూడా మాకు ఆశలేదు, ఆ ప్రాంతం స్వత్వం కలిగివుంది. సర్వతంత్ర స్వతంత్ర ప్రతిపత్తి కలిగి వుండాలని మా ఉద్దేశ్యం. అది ఆఫ్గన్ భూభాగం. అలెగ్జాండర్ రోజులలోకూడా అక్కడ ఆఫ్గన్‌లు వున్నారు."

కొండజాతుల ప్రాంతాలంటే వజీర్లు, అఫ్రిదీగ్, తదితర జాతులు నివసించే ప్రాంతాలు ఎన్నడు బ్రిటిష్ ప్రాంతంకాదని దీనిస్వతంత్రత ఇదివరలో గుర్తింపబడిందని కూడా అన్నాడు.

"ఆఫ్గన్‌లు, పాకిస్థానీలవలెనే పఠాన్‌లు కూడా ముస్లిమ్‌లే. అయితే రెండుతెగల ప్రజలు ఒకే మతస్థులైనంతమాత్రాన ఒకరిమీద మరొక పెత్తనం చేయాలని అర్థమా? నిజంగా- మా సరిహద్దుల ఆవలవున్న ఆఫ్గన్‌లు పాకిస్థాన్ పరిపాలన ఎన్నడూ అంగీకరించరు."

అడ్మిరల్ నిమిట్జ్

లేక్‌సక్సెస్, జూన్ 23— కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వాహకుడుగా మిత్రరాజ్యసమితిచేత నియమింపబడిన అడ్మిరల్ నిమిట్జ్ నేడు యిక్కడ మాట్లాడుతూ, కాశ్మీర్ విషయమై, మిత్రరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వేలీ ఉత్తరువులకోసం తాను ఎదురుచూస్తున్నానని చెప్పాడు.

కాశ్మీర్ యుద్ధవిరమణ ఒడంబడికపై ఇండియా-పాకిస్థాన్‌లమధ్య ప్రతిష్టంభన ఏర్పడింది. గనక తాను రాజీనామా చేస్తానని బెదిరించినట్లుగా ప్రకటింపబడిన వార్తలలో ఏవిధమైన సత్యంలేదనికూడా వివరించాడు. "మిత్రరాజ్యసమితి ఎలాచెబితే నేను అలా చేస్తాను" అనికూడా అన్నాడు.

ఏదోఒక విధంగా పాకిస్థాన్ ఇండియాలమధ్య ఆజాద్ కాశ్మీర్ సైన్యాలను గురించి సమాధానం కుదరగలదనే వార్తలు ఇండియానుంచి వస్తున్నవని యిక్కడి అధికార వర్గాలు తెలియజేస్తున్నవి.

ఇండొనీసియాలో డచ్‌వారి కుతంత్రాలు

రిపబ్లికన్ ప్రాంత విస్తీర్ణాన్ని తగ్గించడానికి దాని రక్షణ స్థావరాలపై దాడులు

న్యూ ఢిల్లీ, జూన్ 22— రెన్‌విల్ ఒడంబడిక అమలులోనికి కావడానికి ముందుగా రిపబ్లికన్‌ల ఆధిపత్యంక్రిందవున్న ప్రాంతాల విస్తీర్ణాన్ని తగ్గించే వుద్దేశంతో అనేక రిపబ్లికన్ సరిహద్దురక్షణ స్థావరాలపై డచ్‌వారు దాడులను జరుపుతున్నారని జావాలోని రిపబ్లికన్ సైనిక ప్రధాన కార్యాలయంనుంచి వార్తలు వస్తున్నవని న్యూఢిల్లీలోని రిపబ్లికన్ ప్రచురణశాఖ ప్రకటించింది.

ఆ ప్రకటనలో ఇలా వున్నది:

"జూన్ మొదటివారంలో గెరిల్లా దళాలు మాడియంపైన, హిపోస్పతి విమానాశ్రయంపైన దాడులనుజరిపి వాటికి విశేషంగా నష్టం కలిగించాయి. రెండవ వారంలో గాని పై దాడులు చేసిన డచ్ ఆక్రమణసైనిక దళాలు తూర్పుజావాలోని పలికుకుం వైపు తరిమివేయబడ్డాయి.

"తూర్పుజావా దక్షిణతీరంలోని టాంగుల్‌రొరాక్, తాలూకన్ గ్రామాలపై డచ్‌దళాలు దాడులు జరిపాయి. వీరిని రిపబ్లికన్‌లు తరిమివేశారు.

"సుమత్రాలో డచ్ సైనికదళాలు కుప్రచర్యలను సాగిస్తూనేవున్నవి. అవి మధ్యసుమత్రాలోని ఒక చిన్నపట్టణాన్ని ఆక్రమించుకున్నవికూడా."

డచ్-ఇండొనీసియన్ విభేదాలు

న్యూఢిల్లీ, జూన్ 23— డచ్-ఇండొనీసియన్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడానికి ముందు అసలు విభేదాలపై ముందుగా సమాధానం కుదరవలసి వుందని ఇండొనీసియన్ రిపబ్లికన్ కార్యాలయంవారు నేడు ప్రకటించారు.

డచ్-ఇండొనీసియన్ విభేదాలను గురించి ఆ ప్రకటనలో యిలా వివరణ జరిగింది:—

"ఒక విభేదం ఏమంటే, 1948 డిశంబరు 19 కి పూర్వం రిపబ్లికన్ అధికారం కింద వున్న ప్రాంతాలలో అనేక నూతన ప్రభుత్వాల స్థాపనకు డచ్ అధికారులు ప్రయత్నాలు చేయడం, దానికి ఉదాహరణం, తపానూలి ప్రతినిధుల కౌన్సిల్ అనేదాన్ని డచ్ అధికారులు గుర్తించడం. ఇది వాన్‌రాయన్-రోయమ్ ఒడంబడికలోని నాల్గవ క్లాజును ఉల్లంఘించడమే కాగలదు."

"భద్రతాసమితి జనవరి 28 వ తేదీన చేసిన తీర్మానం ప్రకారం రిపబ్లికన్ ప్రాంతాలనుంచి సైన్యాలను క్రమక్రమంగా ఉపసంహరించడం జరగలి వాని ఈనాటి ఇండొనీసియా కమిషను చేసిన ప్రకటనలో ఈ విషయం ఎక్కడా సూచితము కాలేదు."

డాక్టర్ లోహియా ప్రభృతులకు రెండేసి నెలలు శిక్ష

న్యూఢిల్లీ, జూన్ 23— సోషలిస్ట్ నాయకుడు డాక్టర్ రామ్‌మనోహర లోహియాకు, మరి 42 మంది సోషలిస్టులకు న్యూఢిల్లీ మాజిస్ట్రేటు తలొక రెండుమాసాల విడి ఖైదు, ఒక్కొక్కరికి పదేసి రూపాయల జరిమానా విధించాడు.

జరిమానా చెల్లించని పక్షంలో మరి రెండు వారాలు ఖైదు శిక్ష ననుభవించాలనికూడా తీర్పుచెప్పాడు.

ఆ మధ్య నేపాల్ కాంగ్రెస్ నాయకుని నిరశన వ్రతం సందర్భాన చట్ట విరుద్ధంగా ఊరేగింపు జరిపినందుకు లోహియా, మరి నలభైమంది సోషలిస్టులు అరెస్టయిన వార్త "ఆంధ్రప్రభ" పాఠకులకు పరిచితమే.

తాము నిరపరాధులమని చెప్పుకొన్న ముగ్గురు ముద్దాయిలు విడుదలచేయబడ్డారు. శిక్షితు లందరినీ ఉత్తమ తరగతి ఖైదీలుగా పరిగణించవలసిందని మేజిస్ట్రేటు సిఫారసు చేశాడు.

మే 25 వ తేదీన ఊరేగింపును బయలుదేరదియ్యడానికి తనదే పూర్తి బాధ్యతయని డాక్టర్ లోహియా ఒప్పుకొనడం నిస్సంశయంగా శాసన ధిక్కారమేనని మేజిస్ట్రేట్ తీర్పు యిచ్చాడు.

జయపూర్ సమీపంలో పోలీసు కాల్పులు- 15 మంది రైతులు మరణం

జయపూర్, జూన్ 23— ఇక్కడకు పదిమైళ్ళ దూరంలో వున్న ఫీల్వారా సమీపంలోని సువానా దగ్గర గతరాత్రి కిసాన్ గుంపులమీద పోలీసులు కాల్పులు జరపడంవలన 15 మంది చనిపోయారు చాలామందికి గాయాలు తగిలినవనిగాని ఎంతమందికి తగిలిందీ వివరాలు తెలియడం లేదు.

రాజస్థాన్ ప్రభుత్వం, లెవీగా ధాన్యసేకరణకు ఉత్తరువులు జారీచేయగా ప్రభుత్వాధికారులు ఆ గ్రామానికి వెళ్ళినప్పుడు రైతులు వారిని ఎదిరించి ధాన్యం విడుదల చేయలేదట. వెంటనే పోలీసులను రప్పించగా వారినికూడా ఎదుర్కొనగా కాల్పులు జరిగినవి.

రాజస్థాన్ పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్‌కు తీవ్రంగా గాయాలు తగిలినవి.

పరిస్థితులు ప్రస్తుతం అదుపులోకి వచ్చినవని వార్త వచ్చింది.

యు. పి. లో 35 వేల పంచాయితీల నిర్మాణం

ముస్సోరీ, జూన్ 22— సంయుక్తపరగణాలలో ఇప్పటికి 35 వేల గ్రామ పంచాయితీలు స్థాపింపబడగలవని తెలుస్తున్నది.

అయిదేళ్ళలో రాష్ట్రమంతటా 22 వేల కొత్త పాఠశాలలను నెలకొల్పుతారు. 22 జిల్లాలలో ఈ ఏడే నిర్బంధ విద్యావిధానం అమలుజరుగుతుంది.

నిజాం వ్యవసాయ సమస్యల

పరిశీలక సంఘ సమావేశం

సికిందరాబాదు, జూన్ 23— మైసూరు మాజీదివాను శ్రీ మాధవరావుగారి అధ్యక్షతకింద హైదరాబాదు ప్రభుత్వం నియమించిన వ్యవసాయ సమస్యల పరిశీలకసంఘం ప్రథమ సమావేశం నేటిసాయంకాలం రెండున్నర గంటలసేపు జరిగింది. మూడు నెలలలోగా నివేదికను తయారుచేయవలసిన ఈ కమిటీవారు తమ ప్రశ్నావళిని అన్ని రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు, ప్రజాసంస్థలకు పంపించాలని తీర్మానించారు. రేపు తిరిగి ఏరి సమావేశం జరుగుతుంది.

ఇండియాలో రష్యా రాయబారి

మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 23— ఇండియాలోని రష్యా రాయబారి మిస్టర్ ఎమ్ నోవికోవ్ జూన్ 18 వ తేదీన మాస్కో బయలుదేరి వెళ్ళాడు. ఆయనలేని సమయంలో మిస్టర్ వాసిలీవ్ ఇండియాలో రష్యా రాయబారిగా వ్యవహరిస్తాడు.

పంజాబ్ రాష్ట్ర హిందూ మహాసభవారు జూన్ 26 వ తేదీని అమృతసర్‌లో తూర్పు పంజాబ్ హిందువులను సమావేశ పరుస్తున్నారు. రాష్ట్ర భాష, లిపి మున్నగు విషయాలు ఆ సమావేశంలో చర్చింపబడుతవి.

కమ్యూనిస్టులకు హాంగ్‌కాంగ్ "సరఫరా కేంద్రం"

బ్రిటన్ వైఖరిపై కోమింటాంగ్ నిందారోపణ

కాంటన్, జూన్ 21— కమ్యూనిస్టులకు హాంగ్‌కాంగ్ రాజకీయ కేంద్రం మట్టుకేగాక ఇటీవల సరఫరా కేంద్రంగాకూడా పరిణమించిందని ఇక్కడి కోమింటాంగ్ ప్రభుత్వపు ఉన్నతోద్యోగి ఒకరు నేడు ఆరోపించాడు.

కమ్యూనిస్టులకు అవసరమైన వస్తుసామగ్రులు హాంగ్‌కాంగ్‌నుంచి ఓడలలో ఉత్తరమైనాకు నిత్యం వెళుతూ వున్నవని ఇతడు అన్నాడు.

చైనాలో తన వాణిజ్య ప్రయోజనాలను పురస్కరించుకొని బ్రిటన్ అనుసరిస్తున్న ఈ విధానం వల్ల చివరకు హాంగ్‌కాంగ్ వాణిజ్య వ్యాపారానికే దెబ్బతగలగలదని, ఇది బ్రిటన్ హ్రస్వదృష్టినే సూచిస్తున్నదని ఇతడు అన్నాడు.

కమ్యూనిస్టులు హాంగ్‌కాంగ్‌ను యుద్ధంచేసి వశపరుచుకొనగత్యంలేదని రహస్యంగా చొరబడడం మూలంగానే కైవసంచేసుకోగలరనీకూడా ఈ ఉద్యోగి హెచ్చరించాడు

హాంగ్‌కాంగ్‌లో బ్రిటిష్ విధానం

కమ్యూనిస్టుల నిరసన

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 22— హాంగ్‌కాంగ్‌లోని బ్రిటిష్ ప్రభుత్వం అక్కడి చైనీస్ ప్రజల హక్కులను తొలగించడంలో అనుసరిస్తున్న అక్రమ విధానాన్ని కమ్యూనిస్టువర్గాలు శ్రద్ధగా పరిశీలిస్తున్నవని పీకింగ్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

"ఫిబ్రవరి మాసాంతంలో బ్రిటిష్ ప్రభుత్వం ఒక కళాశాలను మూసివేసింది మే 25 వ తేదీన సంస్థల రిజిస్ట్రేషన్ విషయంలో ఒక ఆర్డినెన్స్‌ను ప్రకటించింది. ఈ మధ్యనే ఒక కమ్యూనిస్టు ప్రముఖుని ఇల్లును సోదాచేసింది. ఈ విధంగా ప్రజల స్వాతంత్ర్యాన్ని భంగపుచ్చి నగరంలో భీతావహం వ్యాపకంచెయ్యడంలో బ్రిటిష్ ప్రభుత్వం ఉద్దేశమేమో బోధపడడంలేదు" అని పీకింగ్ రేడియో అన్నది.

గత ఆరు మాసాలలోను హాంగ్‌కాంగ్ జనాభాలో నూరింట 99 వంతువున్న చైనీస్ ప్రజల స్వాతంత్ర్యాన్ని నిరోధించుచు చర్యలెన్నో జరిగిందనికూడా పీకింగ్ రేడియో నిందించింది.

హాంకాంగ్‌ను చేపట్టడానికి కమ్యూనిస్టుల ఆలోచనలు

హాంకాంగ్, జూన్ 23— చైనా నూతన ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించే సందర్భంలో, హాంకాంగ్‌ను, దనిహార్బరుకు ఎదురుగావున్న క్వలూన్ ప్రాంతాన్ని తమ స్వాధీనం చేయాలని చైనీస్ కమ్యూనిస్టులు కోరవచ్చునని, కమ్యూనిస్టులలో సన్నిహిత సంబంధం వున్న వర్గాలద్వారా తెలియవచ్చింది.

నూతన ప్రభుత్వాలను గుర్తించే సందర్భంలో మామూలుగా అనుసరించబడు విధానాలకు మారుగా చైనీస్ కమ్యూనిస్టులు వ్యవహరిస్తారని, తమ ప్రభుత్వాన్ని గుర్తించినందుకు కొన్ని విదేశాలకు "అవకాశాలు" కలిగించకపోగా, అదనంగా "షరతులు" పెట్టగలరని తెలుస్తున్నది.

చైనాలో విదేశ వాణిజ్యాలు కొనసాగించాలని పశ్చిమ రాజ్యాలు తహతహలాడుతున్నవని, కమ్యూనిస్టు ప్రభుత్వంతో రాజకీయ సంబంధాలు ఏర్పరచుకోవాలని చూస్తున్నవని, వారు విశ్వసిస్తున్నారటకూడా.

చైనీస్ కమ్యూనిస్టులు ఇంకా ఈ కింది షరతులు కూడా పెట్టవచ్చునట.

"యుద్ధనేరస్థులుగా" వీరు ప్రకటించినవారిని పట్టి యివ్వడం, వారి తాలూకు విదేశాలలోని ఆస్తులను తమ ప్రభుత్వం స్వాధీనం చేయడం వగైరా.

తమ షరతులు అంగీకరించని పక్షంలో పశ్చిమ రాజ్యాలతో వర్తక సంబంధాలు తెగిపోవడంవలన సిద్ధించే ఫలితాలను కూడా భరించడానికి చైనీస్ కమ్యూనిస్టులు సిద్ధంగా వున్నారు.

మెకావో దీవి రక్షణ

ఇది ఇలా వుండగా హాంగ్‌కాంగ్ సమీపంలో వున్న పోర్చుగీసు వలసైన వున్న మెకావో దీవి రక్షణను గురించి బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్‌తో పోర్చుగల్ ప్రతినిధిగా ట్యూన్ వాళ్ళకా సంభాషణలు జరిపాడని తెలుస్తున్నది.

బ్రిటన్‌కు చైనా జాతీయ ప్రభుత్వం క్షమాపణ

—అంచిసెస్ నౌకపై దాడి ఫలితం

కాంటన్, జూన్ 23— షాంగ్‌హైకి సమీపంలో ఆంఛిసెస్ నౌకపై కాల్పులు జరిపి బాంబులు వేసినందుకు చైనా జాతీయ ప్రభుత్వం తన విచారాన్ని బ్రిటన్‌కు తెలియజేయడం జరిగిందని చైనా ప్రభుత్వం ప్రతినిధి ఒకరు నేడు యిక్కడ తెలియజేశాడు.

ఫార్మోజాదీవిలోని చైనా వైమానిక కేంద్ర కార్యాలయంనుంచి వివరాలు తెలియకముందే చైనీజాతీయ ప్రభుత్వం తమవిచారాన్ని కాంటన్‌లో బ్రిటిష్‌ప్రభుత్వ ప్రతినిధికి తెలియజేసిందట.

"కొన్ని రేవులను మూసివేయవలసిందని జారీచేసిన ఉత్తరువుల ఫలితంగా ఈ సంఘటన జరగలేదనికూడా ఆ ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశాడు.

అయితే అంచిసెస్ నౌకపై జరిగిన రెండవ దాడిని గురించి చైనా ప్రభుత్వం విదేశాంగశాఖవారికి ఏ విధమైన వర్తమానం అందలేదనికూడా అన్నాడు.

హకీంపేట విమానాశ్రయం

కేవలం సైనికావసరాలకు వినియోగించ బడుతుందట

హైదరాబాద్, జూన్ 29— ప్రయాణీకుల అవసరాలకై ప్రస్తుతం వినియోగించబడుతున్న హకీంపేట విమానాశ్రయం హకీంపేట విమానాశ్రయ పునర్నిర్మాణం పూర్తికాగానే సైనికావసరాలకు వినియోగించబడుతుందని నేడు తెలియవచ్చింది.

సైనికావసరాలకు పనికివచ్చేటట్లుగా హకీంపేట విమానాశ్రయం అభివృద్ధి పరచబడుతుందట.

నిజాం ఆరోగ్యశాఖాధికారుల సమావేశం

హైదరాబాదు, జూన్ 23— హైదరాబాదు సంస్థానంలోని జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు, సివిల్ సర్జనులు నేడు సమావేశమై, జిల్లా కేంద్రాలలోని అన్ని ఆసుపత్రులకు ఆధునిక వైద్య పరికరాలు సప్లయి చేయాలని లూటీచేయబడిన వానిలో తిరిగి తగిన ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు.

కొత్తగూడెం బొగ్గుగనుల కార్మికులు

హైదరాబాదు, జూన్ 23— కొత్తగూడెం, తండూరు బొగ్గుగనులలోని కార్మికుల కష్టనష్టాలను పరిశీలించడానికి నిజాం ప్రభుత్వంచే నియమింపబడిన కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందజేసిందని, దీనిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నెడొక ప్రకటన జరిగింది. ఈ నివేదికపై ప్రభుత్వం త్వరలోనే తన నిర్ణయాలను ప్రకటించగలదట.

సర్ మీర్జా యిస్మాయిల్

బెంగుళూరు, జూన్ 23— బ్రిటన్, యూరపులలో పర్యటనను ముగించుకొని సర్ మీర్జా యిస్మాయిల్ నేడు బెంగుళూరు తిరిగివచ్చాడు.

పోర్చుగీస్ ఇండియా భవితవ్యం

ఫ్రెంచి-ఇండియా సమస్యా పరిష్కారం తరువాతే

న్యూ ఢిల్లీ, జూన్ 22— ఫ్రెంచి-ఇండియా భవితవ్యం నిర్ణయం అగువరకు పోర్చుగీస్-ఇండియాను గురించి ఇండియా ప్రభుత్వం ఏ విధమైన రాయబారాలు జరపదని తెలుస్తున్నది.

పోర్చుగీస్ ఇండియా ప్రజలు స్వాతంత్ర్యాభిలాషను గురించి గత ఏడాది ఇండియా ప్రభుత్వం అనధికారరీత్యా పోర్చుగీస్ ప్రభుత్వానికి తెలియజేసింది.

ఇండియాలోని పోర్చుగీసు స్థావరాలు పోర్చుగల్‌లో ఒక భాగమని అప్పట్లో అనధికార రీత్యా ఆ ప్రభుత్వం సమాధానం పంపింది. కనక ఫ్రెంచి ఇండియా భవితవ్యం నిర్ణయింపబడిన తరువాత పోర్చుగీస్ ఇండియా సమస్యను గురించి అధికారరీత్యా సంప్రతింపులు ప్రారంభం కాగలవట.

రాజస్థాన్ మంత్రివర్గ వ్యవహారాలు

సర్దార్ పటేల్ ధోరణిపై రాష్ట్రీ కాంగ్రెసు విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 23— ప్రజలలో రాజస్థాన్‌లో పలుకుబడి కోల్పోయిన ప్రస్తుత మంత్రివర్గాన్ని రద్దుచేసి వెంటనే ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పాలని కోరుతూ రాజపుటానా రాష్ట్రీ కాంగ్రెసు కమిటీ నేడు ఒక తీర్మానం చేసింది.

రాజస్థాన్ ప్రధాని ప్రజాస్వామిక పద్ధతులకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని రాష్ట్రీ కాంగ్రెసు కమిటీ విశ్వాసరాహిత్య తీర్మానంచేసిన ఇండియా ప్రభుత్వం సంస్థానాల శాఖవారు దానిపట్ల అలక్ష్యభావం కనపరుస్తున్నందుకు తమ నిరసన కూడా తెలియజేశారు.

సర్దార్ పటేల్ యెడల తమకుగల భక్తి ప్రపత్తులను పునరుద్ఘాటిస్తూ జూన్ 13 వ తేదీన సర్దార్ పటేల్ రాజపుటానా కాంగ్రెసు అధ్యక్షునికి పంపిన టెలిగ్రాం ధోరణికి తమ ఆక్షేపణ తెలియజేశారు కూడా.

హైదరాబాద్ రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు

నియోజకవర్గాలు నిర్ణయించబడుతున్నవట

సికిందరాబాద్, జూన్ 22— హైదరాబాద్ రాజ్యాంగ పరిషత్తు ఎన్నికల సందర్భంగా నియోజకవర్గాలను నిర్ణయించడం చురుకుగా సాగుతున్నదని తెలుస్తున్నది.

రజ్వీపై మరొక నేరం

రజాకార్ ముఠాతో ఒక గ్రామాన్నే దోచుకొన్నాడట

సికిందరాబాద్, జూన్ 22— రజాకార్ నాయకుడు సయ్యద్ కాశిం రజ్వీపై మరొక నేరం ఆరోపించబడింది.

షోయెబుల్లా హత్యకు, అలంబ్ హత్య కేసు సందర్భంలోను ఇతడు విచారింపబడుతాడని లోగడ ప్రకటించబడింది. బీబీనగర్ గ్రామాన్ని లూటీ చేసినందుకు కూడా ఇతడు విచారింపబడుతాడని యిప్పుడు తెలియవచ్చింది.

కాశింరజ్వీ క్రిందటిసంవత్సరం జనవరి 10 వ తేదీన మూడు లారీలలో రజాకార్లను గొనిపోయి బీబీ నగర్ గ్రామాన్ని రైల్వే స్టేషన్‌ను లూటీ చేశాడట. గ్రామంలోని యిండ్లను, హోటళ్ళను దోచుకొని పోవడమేకాక స్త్రీలను కూడా అపహరించుకు పోయినారట. ఈ కారణంచేతనే శ్రీ బి రామాచారిగారు తన మంత్రి పదవికి రాజీనామా యిచ్చినారట.

రజ్వీపై మరికొన్ని నేరాలు మోపబడగలవని కూడా తెలుస్తున్నది.

షోయబుల్లా హత్యాభియోగం

హైదరాబాద్, జూన్ 23— ప్రస్తుతం ఇండియా సైనికుల ఆధీనంలోవున్న సయ్యద్ కాశింరజ్వీ ఇమరోజ్ పత్రికా సంపాదకుడు షోయబుల్లా హత్యాభియోగంకింద అధికారరీత్యా నిజాం పోలీసులు అరెస్టు చేశారు.

షోయబుల్లా హత్యాభియోగంలో రజ్వీ విచారణ ముగ్గురు సభ్యులతోకూడి స్పెషల్ ట్రిబ్యునల్ చేస్తుందని, గత ఆదివారంనాడు మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌధురి పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించాడు.

షోయబుల్లా హత్యాభియోగానికి సంబంధించిన చార్జిషీటును దాఖలుచేయడానికి మరికొంత గడువు యిస్తూ హైదరాబాదు సిటీమేజిస్ట్రేటు నేడు ఉత్తరువులు జారీచేశాడు. జులై 2వ తేదీకి కేసు విచారణ వాయిదా పడింది.

హైదరాబాద్ సిటీ మేజిస్ట్రేట్ కోర్టులో షోయబుల్లా హత్యకేసు విచారణ నేడు ప్రారంభమైంది. పోలీసులు ఛార్జిషీటు సిద్ధపరచేనిమిత్తం విచారణ జులై 13 వ తేదీకి వాయిదా వెయ్యబడింది.

రజాకార్ నాయకుడు కాశింరజ్వీ ఈ కేసులో ఒక ముద్దాయి అయిన కారణంచేత సిటీ మేజిస్ట్రేట్ కోర్టునుంచి స్పెషల్ ట్రిబ్యూనల్‌కు ఈ కేసు మార్పు చెయ్యబడవచ్చునని తెలుస్తున్నది.

అఖిల హైదరాబాద్ కాంగ్రెస్ సంఘ సమావేశం

సికిందరాబాద్, జూన్ 22— అఖిల హైదరాబాద్ కాంగ్రెస్ సంఘం జూన్ 29, 30 తేదీలలో సికిందరాబాద్‌లో సమావేశమౌతున్నది. కాంగ్రెస్ ఎన్నిక ప్రచారం మున్నగు విషయాలుగురించి ఈ సమావేశంలో చర్చించబడుతుంది.

దక్కన్ విమానాల సర్వీసు కంపెనీ ఉద్యోగులు

హైదరాబాదు, జూన్ 23— దక్కన్ ఏర్‌వేస్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు నేడు నిజాం లేబర్ కమిషనర్‌ను కలుసుకొని, జూన్ 28 వ తేదీకి తమ యూనియన్ ఉద్యోగులు సమ్మెచేయాలని తీసుకోవడానికి సంబంధించిన విషయాలపై సంప్రతింపులు జరిపాడు, వెంటనే ప్రభుత్వం కలగజేస్తూ, ఉద్యోగుల కోర్కెలనుతీర్చి, సమ్మె జరగకుండా చూడాలని విజ్ఞప్తిచేశాడు. నెలకు 45 రూపాయలనుంచి రు 450 వరకు జీతం తీసుకొనే వారందరికి మొత్తంమీద పదేసిరూపాయలు హెచ్చించాలని వీరు కోరుతున్నారు.

శ్రీ కాశీనాధ కులకర్ణి అరెస్టు

హైదరాబాదు, జూన్ 23— స్టేట్ కాంగ్రెస్ కార్మిక ప్రచారకుడు శ్రీ కాశీనాధ కులకర్ణి, నిజాం ప్రభుత్వం మోటారు రవాణా శాఖ ఉద్యోగుల హరియుగ్గురు నేడు అరెస్టు చేయబడ్డారు. కమ్యూనిస్టు ప్రచారం సందర్భంలో వీరి అరెస్టు జరిగిందని తెలుస్తున్నది.

మీ ముద్దుల తార రెహానా



రెహానా - ముంతాజ్ ఆలీ - వి. హెచ్. దేశాయి నటించిన

'ఖిడ్కీ' (కిటికీ)

మధురమయ సంగీత చిత్రం

24-6-49 న విడుదల

గుంటూరు - శ్రీ సరస్వతిలో
విశాఖపట్నం - శ్రీ సరస్వతిలో
రాజమండ్రి - శ్రీరామాలో
కాకినాడ - మెజెస్టిక్‌లో
బెజవాడ సరస్వతిలో తరువాత వారం

ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు: బాలదేవి ఫిలిమ్స్, రాజమండ్రి

మా "పతిసేవ" విడుదలకై త్వరలో నిరీక్షించండి

పిల్లవాడు కనపడుటలేదు

నా కుమారుడు రామరాజారెడ్డి 5 వ ఫారం పరీక్ష తప్పుటవలన నిరుత్సాహముచెంది మతిసిమితములేక ఎనిమిది రోజులనుండి తిరుగుచున్నాడు. 20 వ తేదీ మధ్యాహ్నము నుండి మాకు కనబడుటలేదు. నిక్కరు, పొట్టిచేతుల చారలచొక్కా తొడుక్కొన్నాడు. చామనచాయ రంగు, వయస్సు 20 సంవత్సరములు, సుమారు 5 అడుగుల యెత్తు. వీనిజాడ తెలియపరచి దిగువ అడ్రసుకు అప్పగించిన యెడల రు. 25/- రూపాయలు బహుమానము ఇవ్వగలవారము.

ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి, కవిటము, (వయా) పాలకొల్లు, పశ్చిమ గోదావరిజిల్లా.

సీతారామగానసభ తెనాలి

26—6—49 తాలూకా హైస్కూలు

అరియకుడి రామానుజ అయ్యంగారు గాత్రం
వి. సేతురామయ్యా ఫిడేలు
కూచిభొట్ల వెంకటేశ్వర్లు మృదంగం
రు. 5 and 3.

నూర్జహాన్ సెంటు
తులం రు. 6-0-0
5 రోజులుపరిమళముగ్యారంటీ
డీలర్లు: దేవరపల్లి సత్యనారాయణరావు&కో
పిఠాపురం తూ.గో.జిల్లా

ఆడపిల్లలకు కొత్త హైస్కూలు

మూంగీబాయ్ గోయెంకా గరల్స్ హైస్కూల్, 1. రామానుజయ్యర్ వీధి, సౌకార్పేట, మదరాసు. జులై 4 వ తేదీ నుంచి ప్రారంభమౌతుంది 27-6-49 నుంచే విద్యార్థినులను చేర్చుకొనడం మొదలవుతుంది, తలితండ్రులు, సంరక్షకులు ఆదివారాలు మినహా ఇతరరోజులలో ఉదయం 9 గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంటలోపుగా హెడ్‌మిస్ట్రెస్‌తో సంప్రతించవలసినదిగా కోరబడుతున్నారు.

పాతగుంటూరు యాదవకమిటి మిడిల్‌స్కూలుకు యీ క్రింద ఉదహరించిన టీచర్లు కావలెను:

(1) హెడ్మాష్టరుగా పనిచేయుటకు బి. ఎ. బి. యిడి.
(2) సెకండరీ గ్రేడ్ ట్రైన్ అయిన టీచర్లు 4.
(3) యిన్‌స్ట్రక్టర్లు 2.
(4) ఒక తెలుగు పండితుడు.
(5) ఒక హిందీ టీచరు.

గవర్నమెంటు స్కేలుప్రకారము వారి వారి యోగ్యతల ననుసరించి జీతములు యివ్వబడును. దరఖాస్తుపారములు ది 30-6-49 తేదీలోగా ఈ దిగువ చిరునామాకు పంపుకొనవలెను.

K. R. KOTAIAH,
Consulting Engineer, Brodiepet, GUNTUR

హిందీ మహావిద్యాలయము — బళ్ళారి

(మదరాసు గవర్నమెంటుచే సమ్మతింపబడినది)

"రాష్ట్రభాష"లోను, iii ఫారములోను ఉత్తీర్ణులు "విశారద" తరగతిలో చేరవచ్చును. హిందీ పండితుడగుటకు "విశారద" అవసరము. హాస్టలు లేదు. యోగ్యతగల బీదవారికి జీతములేదు. వివరములకు 2 అణాల స్టాంపుతో ప్రిన్సిపాలునకు వ్రాయునది.

టి. వి. కేశవరావ్, ప్రిన్సిపాల్.

విశాఖపట్టణం జిల్లా, శ్రీరామపురం గ్రామ కాపురస్థులు, బ్రాహ్మణులు, మహామహోపాధ్యాయ, సంగీత, గణితావధాని అగు శ్రీ దుడ్డు సీతారామయ్యశాస్త్రిగారు, ముగ్గురు కుమారులను, ఆరుగురు కుమార్తెలను, భార్యను విడిచి తమ 66 సంవత్సరమున ది 29-5-49 ఆదివారము యధేచ్ఛగా స్వర్గమలంకరించినారు (సం) కె. ఎస్. రామలింగశాస్త్రి.

"ఆంధ్రప్రభ"

చందాదారులకు మనవి

మాకు డబ్బు పంపేటప్పుడు. ఎందునిమిత్తమై పంపుతున్నదీ, పంపుతున్నవారి పూర్తి చిరునామాతో సహా వివరంగా తెలియజేయవలసిందని మనవి. ఈ విధంగా స్పష్టంగా ఆ వివరాలు తెలియజేయని పక్షంలో ఎందునిమిత్తమై పైకం మాకు చేరిందో తెలియదు. కనుక, అందువల్ల మాకు, మీకూ చాలా ఇబ్బంది కలుగడమేగాక, ఆ లెక్క తేలేసరికి చాలా ఆలస్యం జరుగవచ్చు. అందుచేత ఎందు నిమిత్తమైనాసరే డబ్బు పంపేటప్పుడు పూర్తి వివరాలతో "మేనేజర్" "ఆంధ్రప్రభ" మౌంట్‌రోడ్, మద్రాసు అని స్పష్టంగా మా చిరునామా వ్రాయాలనికూడా వినతి. అలాకాక మా కార్యాలయంలోని ఉద్యోగులపేరకూడా పంపరాదని మరొక మా మనవి.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

మద్యనిషేధ ప్రచారానికి మరొక ప్రణాళిక

మద్రాసు జూన్ 23—

మద్యనిషేధ ప్రచారానికి అభ్యర్థులను ఎన్నుకొనే నిమిత్తం జిల్లాలలో పర్యటించడానికి ఒక సంఘాన్ని నియమించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

అభ్యర్థులకు శిక్షణ యిచ్చే విషయంకూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదట.

జైసల్మీర్, బికనీర్, జోధ్‌పూర్ సంస్థానాలలోని పంటపొలాలకు మిడతలు ఎక్కువ ప్రమాదం కలదని తెలుస్తున్నది. పర్షియన్ అఖాతంనుంచి ఈ మిడతల దండు రావచ్చునట.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జూన్ 24, శుక్రవారం

ఇండొనీసియా

ఇటీవలి డచ్—ఇండొనీసియన్ చరిత్ర భగ్న వాగ్దానాల భరితం; తృణీకృత సంధుల పరిపూరితం.

చెరిబాన్, లింగాడ్జటీ, రెన్‌విల్లీ—ముఖ్యమైన ఈ మూడు ఒడంబడికలను గడచిన మూడు, నాలుగు సంవత్సరాలలో ఇండొనీసియాతో డచ్‌వారు చేసుకున్నారు; ముఖ్యమైన ఈ మూడు ఒడంబడికలలో ప్రతిదాన్నీ గడచిన మూడు, నాలుగు సంవత్సరాలలో డచ్‌వారు నిస్సంకోచంగా భగ్న పరిచారు.

ఒక్కొక్క ఒడంబడికను చేసుకొనడానికి, దాన్ని భగ్నపరచడానికి మధ్యకాలంలో డచ్‌వారు ఆడిన అబద్ధాలిన్నన్ని కావు. చేసినమోసాలిన్నన్ని కావు. జరిపిన బూటకమింతంత కాదు. పెదవి కదిపితే అబద్ధం, అడుగువేస్తే మోసం, అసలు బ్రతుకే బూటకం.

ఇంత నీచంగాను, ఇంత నికృష్టంగాను గడచిన మూడు, నాలుగు సంవత్సరాలనుంచి డచ్‌వారు ప్రవర్తిస్తున్నందువల్లనే పోయిన మార్చిలో ఇండొనీసియా రిపబ్లికన్ నాయకులతో వారు ఒక ప్రాథమిక ఒడంబడికను చేసుకొన్నప్పటికీ, అది ఒక దారికీ, ఒక తెన్నుకూ రాగలదని గట్టిగా నమ్మడం కష్టమైపోయింది. ఎన్నడో కాదు, నిన్ననే ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్, డాక్టర్ సోకర్నో డచ్ వారితో ఒడంబడిక కుదరగలదన్న ఆశ తనకు అంతగా లేదని ప్రకటించడం సయితం తటస్థించింది.

సమస్యాపరిష్కారం విషయమై ఇండొనీసియా ప్రెసిడెంట్ నిన్న ఇంత సంశయాత్ముడై వుండగా, నేటికే అన్ని వివాదాంశాలను గురించి డచ్‌వారు ఒక ఒడంబడికకు వచ్చినారన్న వార్త రావడం ఆశ్చర్యకరమే.

తలవని తలంపుగా డచ్‌వారి వైఖరి ఈ విధంగా మారడానికి పశుబల ప్రయోగంద్వారా ఇండొనీసియన్ స్వాతంత్ర్యోద్యమాన్ని నిరోధించడం తమ తరం కాదన్న సంగతి రూఢి కావడమే కావచ్చు, డాక్టర్ సోకర్నో, డాక్టర్ హట్టాలతో వెంటనే ఒక ఒడంబడికకు రాలేని పక్షంలో ఇండొనీసియన్ జాతీయవాదులలో అతివాద వర్గాలవారేమి, కమ్యూనిస్ట్ పార్టీవారేమి ప్రాబల్యం వహించగలరన్న భయంకూడా ఇందుకు కారణం కావచ్చు. చైనాలోని శీఘ్రపరిణామాలు ఇందుకు వేరొక కారణం కావచ్చు.

కారణాలేమైనా, డచ్‌వారు ఇండొనీసియా జాతీయవాంఛలను మన్నించడానికి సమ్మతించడమే ఎన్నదగిన విశేషం.

జోగ్జకార్తానుంచి డచ్ సేనల ఉపసంహారణ, అక్కడ జులై 1 వ తేదీనాడు రిపబ్లికన్ ప్రభుత్వ పునఃస్థాపన, ఆగస్టు 1 వ తేదీలోగా హేగ్‌లో రౌండ్ టేబుల్ సమావేశ ప్రారంభం, రెండు నెలలలోగా దాని ముగింపు, 1949 డిసెంబర్ 31 వ తేదీలోగా రెన్‌విల్లీ ఒడంబడికలోని సూత్రాల ప్రాతిపదికపై "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీసియా" తాత్కాలిక ప్రభుత్వస్థాపన, సైనిక, విదేశ వ్యవహారాలలో స్వాతంత్ర్యం సమేతంగా ఆ తాత్కాలిక ప్రభుత్వానికి సమస్త రాజ్యాధికారాల అప్పగింత, ఒకదానికంటె మరొకదానికి అధిక్యత లేకుండా, ఒకదాన్ని మించి మరొకటి అధికంగా అధికారాలను రెండవ దానికివ్వవలసిన నిమిత్తంలేకుండా హాలెండ్, ఇండొనీసియాల యూనియన్ నిర్మాణం, ఈ రెండింటి మధ్య సన్నిహిత సహకారసాధన—ఇవే బటేవియాతో జరిగిన కొత్త ఒడంబడికలోని ముఖ్యాంశాలు.

వీటిలో హాలెండ్‌తో యూనియన్ షరతుతప్ప తక్కినవన్నీ పూర్తిగా నిరాక్షేపణీయమైనట్టివే. అయితే, డచ్‌వారు ఈ ఒడంబడికనైనా తుదివరకు పాలించగలరా? వారి గతవర్తనను బట్టి ఈ విషయం ఇప్పటికీ—ఎప్పటికీకూడా—సందేహాస్పదమే.

ఇండియాకు అమెరికా తోడ్పాటు

ప్రపంచ శ్రేయస్సు దృష్ట్యా తక్షణమే జరగాలని అమెరికా ప్రజలకు శ్రీమతి విజయలక్ష్మిపండిట్ వినతి

న్యూయార్క్, జూన్ 23—

అమెరికాలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, అమెరికా ఓవర్ సేస్ ప్రెస్ క్లబ్‌లో ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య దేశంగా ఇండియా హోదాను గురించి, ఆసియాలో ప్రజాస్వామిక రాజ్యాలకు పట్టుకొమ్మగా ఇండియాను బలపరచవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణించింది,

అమెరికా ఓవర్‌సీస్ ప్రెస్‌క్లబ్ సభ్యులు ఈమె గౌరవార్థం వాల్డార్ఫ్ అస్టోరియా హోటలులో విందుచేశారు. ఆ సభలో ప్రసంగిస్తూ శ్రీమతి విజయలక్ష్మి ఇండియా ప్రస్తుతావసరాలను అమెరికా ప్రజలకు వివరించడంకోసం తాను త్వరలో అమెరికా అంతటా పర్యటించగలనని అన్నది.

ఆమె ఇంకా ఇలా అన్నది.

"మీలో చాలామంది ఇండియా పరిస్థితులు ఎలా వున్నవో స్వయంగా చూచినవారు. అందువల్ల ఇండియా ప్రజల జీవనప్రమాణాన్ని తక్షణమే అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతను గురించి మీకు నొక్కివక్కాణించవలసిన అవసరం లేదనుకుంటాను. ఇంతకీ విలంబన జరిగడంవల్ల ఎంతటి ఘోర ప్రమాదం కలుగగలదో నాకంటె మీకే బాగా తెలుసు."

"నేడు ఇండియాచుట్టుప్రక్కల అంతా అరాజకంగా, అల్లకల్లోలంగా వున్నది. ఆసియా ప్రజల బ్రతుకు నిర్భాగ్యపు బ్రతుకు. దానికితోడు ప్రజలను ఎల్లప్పుడు పీడిస్తు, ప్రపంచంలో పెద్దపెద్ద భూభాగలన్నీ పారిశ్రామికంగా తమ ఆధిక్యతను విలువకోడనిక తగిన ఆహారపదార్థాలను, ముడిపస్తువులను పండించే ప్రాంతాలుగా పరిగణించే ప్రభుత్వ విధానాలు చిరకాలంగా ఇక్కడ అమలులో వున్నాయి. ఇవే ఇప్పుడు ఇండియా చుట్టుప్రక్కల తలసూపిన అల్లకల్లోలపరిస్థితి విషమించడానికి ప్రధానకారణాలు.

ఆసియాఖండం నేడు నలుమూలల అగ్నిస్ఫులింగాలను వెదజల్లుతున్నది. ఇందుతో కొన్ని విప్లవాగ్ని జ్వాలలను రేకెత్తించగలవుకూడా.

ఇట్లు నలుమూలల చెదిరిపోతున్న ఈ అగ్నిస్ఫులింగాల మరినుండి రక్షించుకోవాలంటె అందుకు ఒకేఒక మార్గం కలదు. ఈ మహాగ్ని ఈవిధంగా ప్రజ్వలిల్లడానికి కారణభూతమైన పరిస్థితులను సమూలంగా మార్చివేయడానికి ధైర్యసన్నద్ధులం కావడమే ఆ మార్గం, అంటె ప్రజలందరి ఆర్థికాభివృద్ధిద్వారా ప్రజాస్వామిక శక్తులు బలపడడానికి తోడ్పడమేకాని అన్యం కాదు."

ఆసియాలో ప్రజాస్వామికశక్తులు బలపడడానికి ఇండియా పట్టుకొమ్మ కాగలదని వివరిస్తూ ఆమె ఇంకా ఇలా అన్నది. ఇండియా అమెరికాలకు పరస్పర సహాయం ఎంతో అవసరం. ఇండియాకు సహాయం చేయడానికి అమెరికాకు ఇది మంచి అదను. ఉభయులకూ లాభసాటిగా వుండే షరతులమీద ఆసియాలోని కోటానుకోట్ల ప్రజలకు కొత్త ఆశలు కలిగించగల రీతిగా అమెరికా తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోడానికి ఇండియా అంత విశాలమైనదేశం అమెరికాకు ఇకముందు ఎన్నడూ లభ్యంకాబోదు.

ప్రపంచ శ్రేయస్సును కాంక్షించి, మీరు వివేకంతో ప్రవర్తించి సత్వరమే తగుచర్యలు తీసుకోగలరని ఆసియాఖండానికి చెందిన మేమందరం ఆతృతో ఎదురుచూస్తున్నాం."

ఇండో-పాకిస్థాన్ ఒడంబడిక

జీవితావసరవస్తువులను ఇచ్చి పుచ్చుకొనే విషయమై

కరాచీ, జూన్ 22—

జీవితావసర వస్తువులను ఇచ్చి పుచ్చుకోడానికి సంబంధించిన ముఖ్యాంశములన్నిటిపైన ఇండియా పాకిస్థాన్ ప్రతినిధివర్గాల మధ్య తాత్కాలికమైన ఒడంబడిక కుదిరినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నదని పాకిస్థాన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

ఇండియా పాకిస్థాన్ ప్రతినిధివర్గాలు నేడు ఉదయం, మధ్యాహ్నం కూడా రెండుసార్లు మొత్తం అయిదు గంటలపాటు సమావేశమైనవి రేపు పుదయం పది గంటలకు తిరిగి చర్చలు ప్రారంభం కాగలవని తెలుస్తున్నది.

సిమెంటు, గ్లాసు, రసాయనిక వస్తువులు, రాతినార, జనపనారతో తయారు చెయ్యబడిన వస్తువులు—వీటి విషయమై ఇంతవరకు ఒడంబడిక కుదిరింది.

ఇండియా ప్రతినిధివర్గం రేపు న్యూఢిల్లీకి వెళ్ళ

సోషలిస్టు నాయకులపై కేసు

ప్రతివాదాన్ని వదలుకోడానికి ముద్దాయిల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 22—

సోషలిస్టునాయకులు డాక్టర్ రామ మనోహర్ లోహియా మున్నగు వారిపైన పెట్టబడిన కేసులో ప్రతివాదం విరమిస్తున్నామని సోషలిస్టుపార్టీ తాత్కాలిక ప్రధానకార్యదర్శి శ్రీ ప్రేమ్ భసిన్ నేడు కోర్టులో వ్రాతమూలకంగా తెలియజేశారు.

నిషేధాజ్ఞల నుల్లంఘించి సభ జరిపినందుకుగాను మే 25 వ తేదీన అరెస్టు చేయబడిన 47 గురు సోషలిస్టు నాయకులలో శ్రీ ప్రేమ్ భసీన్ కూడా ఒకరు.

భారత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూను, తదితరులను ముద్దాయిల తరపు సాక్షులుగా పిలిపించడానికి కోర్టు నిరాకరించినందున తాము ప్రతివాదం విరమించుకొంటున్నామని స్టేట్‌మెంటులో శ్రీప్రేమ్ భసీన్ తెలియజేశారు.

"ప్రతివాదం పెట్టుకోడానికి అన్నిసౌకర్యాలు ఈ కోర్టు కలుగజేయలేకపోవడం చాలా అన్యాయం. ఇందువలన న్యాయం పొందడానికి ముద్దాయిలకు కల హక్కులకు భంగం కలిగింది. ఇక విచారణలో పాల్గొన్నందువలన మాకు కలిగే ప్రయోజనం ఏమిలేదు." అని స్టేట్‌మెంటులో పేర్కొన్నారు.

న్యాయశాస్త్రరీత్యా సంబంధించి ముద్దాయిల అభిప్రాయం సరియైనా, కాకపోయినా ముద్దాయిల హక్కులను త్రోసిపుచ్చడం వుచితం కాదని, తమ వాదాన్ని బలపరచుకోడానికి తాము కోరిన సాక్షులను విచారించడం ముఖ్యమని, వారిని సాక్షులుగా వేసుకునేహక్కు తమకు కలదని వివరించబడినది.

ఈ కేసుకు గల న్యాయశాస్త్ర సమస్యలపై పూర్తివాదం వినకుండా తీర్పు చెప్పబూనడం సరికాదనికూడా స్టేట్‌మెంటులో పేర్కొన్నారు.

ఈ కేసులో తీర్పు రేపు చెప్పబడుతుంది.

జామీనుబాండ్ల రద్దుపై రివిజన్ పిటిషన్ త్రోసివేత

సిమ్లా, జూన్ 22—

డాక్టర్ రామ మనోహరలోహియా, తదితర సోషలిస్టు నాయకులపై గల కేసులో ఢిల్లీ మేజిస్ట్రేటు జామీనుబాండ్లను రద్దుచేయగా హైకోర్టులో రివిజన్ పిటిషన్ పెట్టబడినది. ఈ రివిజన్ పిటిషన్‌ను నేడు తూర్పు పంజాబు హైకోర్టులో మిస్టర్ జస్టిస్ భండారి త్రోసివేశారు.

వాషింగ్టన్‌లో గాంధీజీ స్మారక చిహ్న స్థాపన

ఇండియా, అమెరికాల మైత్రిని ఇనుమడింప జేయగలదని జె. జె. సింగ్ అభిభాషణ

వాషింగ్టన్, జూన్ 22—

ఇండియా, అమెరికాల మధ్య ప్రస్తుతం నెలకొనివున్న స్నేహపూర్వక సంబంధబాంధవ్యాలు వాషింగ్‌టన్‌లో గాంధిమహాత్ముని స్మారక చిహ్న స్థాపనతో మరింతగా దృఢతరం కాగలవని అమెరికాలోని ఇండియా లీగ్ అధ్యక్షుడు సర్దార్ జె. జె సింగ్ అమెరికా ప్రతినిధులసభ ఉపసంఘంలో నేడు స్పష్టం గావించాడు.

బర్మా అంతర్యుద్ధం:

విప్లవకారులలో ముసలం

కరెన్, వైట్‌బాండ్ దళాలమధ్య సంఘర్షణ

రంగూన్, జూన్ 22—

కరెన్ విప్లవకారులకు, బర్మా ప్రభుత్వ వ్యతిరేకులైన వైట్‌బాండ్ సభ్యులకు (పీపుల్స్ వలంటీర్ దళానికి చెందినవారు) మధ్యబాస్సీన్ జిల్లాలో రెండురోజులపాటు సాగిన సంఘర్షణల ఫలితంగా 100 గురు కరెన్‌లకుపైగా హతులైనారని బర్మా ప్రభుత్వం నేటి రాత్రి అధికారపూర్వకంగా ప్రకటించింది.

ముందుగానే ఈ ఒడంబడిక పాఠంపై సంతకాలు జరుగవచ్చునని తెలుస్తున్నది.

విమానయానంపై మరొక ఒడంబడిక

కరాచీ, జూన్ 22—

ఇండియా, పాకిస్థాన్‌లకు చెందిన విమానాలు, పూర్వ నిర్ణీతప్రకారం కాకపోయినా, తమ ప్రాంతాలలో దిగడానికేమి, తమ ప్రాంతాల మీదుగా ప్రయాణించడానికేమి సమ్మతిస్తూ, పరస్పరం ఒక ఒడంబడికను చేసుకొన్నట్లుకూడా పాకిస్థాన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలియజేశాడు.

విదేశాలనుంచి ఇండియాకు రాగల విమానాల విషయంలో ఇండియాకు, తూర్పు బెంగాల్, పశ్చిమ పాకిస్థాన్‌ల మధ్య ప్రయాణించగల విమానాల విషయంలో పాకిస్థాన్‌కు ఈ ఒడంబడిక శ్రేయోదాయకం కాగలదని భావించబడుతున్నది.

ఇండియా ఇవ్వతేలిన మొత్తాలపై ఒడంబడిక

కరాచీ, జూన్ 22—

ఇండియా ఇవ్వతేలిన మొత్తాలపై ఒడంబడికను కుదుర్చుకొనే విషయమై ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులు నేడు సమావేశమై చర్చలు ప్రారంభించారు. పాకిస్థాన్ ప్రభుత్వం సెక్రటరీ జనరల్ మిస్టర్ మహమ్మద్ అలీ పాకిస్థాన్ ప్రతినిధి వర్గానికి, కె. బి. అంబేద్‌గావ్‌కర్ ఇండియా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

పశ్చిమ పంజాబ్‌లో అడ్వయిజర్ల నియామకం

రాష్ట్ర ముస్లింలీగ్‌కు అభీప్సిత సిద్ధి

రావల్పిండి, జూన్ 21—

అడ్వయిజర్ల నియామకం ద్వారా పశ్చిమపంజాబ్ ప్రభుత్వ పాలనను నిర్వహించవలసిందని పాకిస్థాన్ ప్రధాని పంపిన ఆహ్వానాన్ని తాము ఆమోదించినట్లు, పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ కార్యవర్గం నేడొక ప్రకటన చేసింది.

92 (ఎ) సెక్షన్‌కింద సాగుతున్న పాలనలో, రాష్ట్రంలో యేర్పడిన రాజకీయ ప్రతిష్టంభనను తొలగించే నిమిత్తమేమి, పరాసరి ముస్లింలీగ్ ప్రతినిధులతో ప్రభుత్వాన్ని నెలకొల్పేనిమిత్తమేమి పాకిస్థాన్ ప్రధాని తెల్పిన సూత్రాన్ని కార్యవర్గం ఆమోదించినట్లు ఈ ప్రకటనలో తెలుపబడింది.

పాకిస్థాన్ ప్రధాని తెల్పిన సూత్రమిది:

(1) పాకిస్థాన్ ప్రధాని అయిదుగురు అడ్వయిజర్లను నియమిస్తారు. వీరి పేర్లను పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ అధ్యక్షుడు ప్రతిపాదిస్తాడు.

(2) 1935 వ సంవత్సరపు ఇండియా ప్రభుత్వ చట్టం ప్రకారం మంత్రులకు వుండగల అధికారాలన్నీ ఈ అడ్వయిజర్లకు వుంటవి. గవర్నరుకు, అడ్వయిజర్లకు అభిప్రాయభేదాలు కలిగినపుడు ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వపు తుది నిర్ణయానికి వదిలివెయ్య వలసివుంటుంది.

ఒకరినిగానీ, అంతకంటె ఎక్కువ మందినిగాని అడ్వయిజర్లను తొలగించి, వారిస్థానే పై చెప్పిన విధంగా కొత్తవారిని నియమించడానికి రాష్ట్రముస్లింలీగ్‌కు అధికారముంటుంది.

వీలైన వెంటనే ప్రభుత్వోద్యోగా లన్నిటిలోను పాకిస్థానీయులను నియమించడమే ప్రభుత్వ విధానమని రాష్ట్ర ముస్లింలీగ్‌కు హామీ యివ్వబడినట్లు ఈ ప్రకటనలో తెలుపబడింది.

అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను బిల్లు

పత్రికల యజమానులు ప్రధాన సూత్రాన్ని ఆమోదిస్తే ప్రభుత్వం కొంతమార్పు చేయగలదట

మద్రాసు, జూన్ 23—

వార్తాపత్రికలలో అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధించే బిల్లు ప్రధాన సూత్రాన్ని వార్తాపత్రికలవారు ఆమోదిస్తేచాలు, ఆ తరువాత ఈ పన్ను విధించడంవల్ల వారికి కలుగగల ఇబ్బందులను గురించి ప్రభుత్వం వార్తాపత్రికలవారికోరికను చాలవరకు మన్నించడానికి కృషిచేయగలదు "అని ఇక్కడి అధికారవర్గాలవారుభావిస్తున్నారు ఈ సందర్భంలో వార్తాపత్రికలవారు సూచించిన ఇబ్బందులను తొలగించడానికి వారి అభ్యర్థనలను గురించి ప్రభుత్వం ఆలోచించగలదని తెలుస్తుంది.

అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధించేటట్లయితే ప్రభుత్వం వార్తాపత్రికలపై అమ్మకాల పన్నును రద్దుచేసే సంగతిని గురించికూడా ఆలోచించగలరని ఆర్థికమంత్రి అప్పుడే సూచించారు.

బహుశా చిన్నపత్రికలవారందరూ ఈ పన్నునుంచి మినహాయించబడడం సంభవమేనని తెలుస్తున్నది. బహుశా ఎంత పన్ను విధించాలన్న సంగతి గురించి ఉభయులూ చర్చించి నిర్ణయించడం కూడా సంభవమేనని ఇక్కడి అధికారవర్గాలవారు సూచిస్తున్నారు.

తెలుగు జిల్లాలలో కమ్యూనిస్టు ఉపద్రవం

శ్రీ రాఘవయ్యగారిచే అడ్జర్న్‌మెంటు ప్రతిపాదన

మద్రాసు, జూన్ 23—

మద్రాసు అసెంబ్లీ నేటి ఉదయం సమావేశమైనప్పుడు ప్రశ్నోత్తరాల సమయం తరువాత స్పీకర్ శ్రీ శివషణ్ముగంపిళ్ళె ఒక ప్రకటనచేస్తూ కృష్ణా జిల్లాలోను, రాష్ట్రంలో ఇతరజిల్లాలలోను కమ్యూనిస్టు ఉపద్రవాన్ని గురించి, కాంగ్రెసువాదులు, ఇతర ప్రజల ఆస్తిపాస్తులకు, ప్రాణమానములకు నష్టం కలిగించే ఆగడాల చర్యలనుగురించి, అందువల్ల ప్రజలలో వ్యాపించిన భీతావహాన్నిగురించి చర్చించడానికి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ఒక అడ్జర్న్‌మెంటు తీర్మానానికి నోటీసు ఇచ్చారని తెలియపరిచారు. ఈ సందర్భంలో ప్రభుత్వం అభిప్రాయం తెలుపవలసిందని కోరగా దానినిగురించి చర్చించడానికి తనకేమీ అభ్యంతరం లేదని సభానాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు ప్రకటించారు.

దీనిని గురించి ఈరోజు కార్యక్రమం అయిపోయిన తరువాత చర్చించగలమని స్పీకర్ ప్రకటించగా సభాకార్యక్రమం అయిదుగంటలలోగా ముగిస్తే అంతకు ముందే చర్చించవచ్చునని గోపాలరెడ్డిగారు సూచించారు. స్పీకర్ ఇందుకు అంగీకరించారు,

ఈ రోజున నిర్ణయించబడ్డ అధికార అనధికార కార్యక్రమం అంతా మధ్యాహ్నం 12-15 గంటలకే ముగిసినందున మూడు గంటలనుంచి దీనిపై చర్చ ప్రారంభమై 5 గంటలకు ముగియగలదని స్పీకర్ ప్రకటించారు.

నేటి సమావేశంలో మద్రాసు దేవాదాయ చట్టానికి సవరణ బిల్లును ప్రతిపాదించగలనని నోటీసు ఇచ్చిన శ్రీ విశ్వనాధంగారు, ఈ బిల్లును మరొక రోజున ప్రతిపాదించవచ్చునని సభానాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారి సూచనను మన్నించి నేడు ప్రతిపాదించకుండా తమ సవరణబిల్లును ఉపసంహరించుకున్నారు.

ఫలహారానంతరం అసెంబ్లీ తిరిగి సమావేశమైనప్పుడు రాష్ట్రంలో కమ్యూనిస్టుల ఉపద్రవాన్ని గురించి చర్చించడంకోసం శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు తన అడ్జర్న్‌మెంటు తీర్మానాన్ని ప్రతిపాదించారు.

6 వ పేజీ తరువాయి

మోటారు బండ్లపై పన్ను హెచ్చింపు

ఆదాయం వచ్చినప్పటికీ, ప్రభుత్వం స్థానిక సంస్థలకు పూర్తిపరిహారం యిచ్చింది. మోటారు బండ్ల పన్నువలన లభించే ఆదాయం పెరిగితే పరిహారంకూడా పెంచుతామని ప్రభుత్వం ఎన్నడు హామీ యివ్వలేదు. అంతగా ఏ స్థానికసంస్థ అయినా పరిహారం పెంచాలని కోరితే ఆ విషయంలో వేరే సంభాషణలు కొనసాగించాలి.

రవాణాశాఖ

రవాణాశాఖను పునర్నిర్మించాలనే విషయం ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నది. ఆయాప్రాంతాలలో కల పెట్రోలు రేషనింగు అధికారి, రవాణాశాఖాధికారి, ఇద్దరు చేసే పనులు ఒకరే చేయవచ్చు. వీరికి బదులుగా రవాణా వ్యవహారాలన్నీ నిర్వహించగల ఒక జిల్లా అధికారిని నియమిస్తే లాభసంగావుంటుంది. పెట్రోలు రేషనింగు బాధ్యత కేంద్రప్రభుత్వానిది. అందుచేత ఈ విషయంలో సూచనలగురించి కేంద్రప్రభుత్వానికి వ్రాశాము.

పర్మిట్లులేని బస్సులు

పర్మిట్లులేక వృధాగా పడివున్న బస్సులు, లారీల విషయంలో రవాణా సలహాసంఘంతో సంప్రదింపులు పూర్తి అయినవి. తాత్కాలిక పర్మిట్ల ఆధారంతో బస్సులు నడిపే నిమిత్తం పెట్టుబడి పెట్టడానికి యజమానులు వెనకాడుతున్నారు. ప్రభుత్వం విధానం ఎప్పుడు ఎలా మారుతుందో తెలియక వారికి ఆందోళనగా వున్నది.

తిరిగి మూడేళ్ల అమలులో వుండే పర్మిట్లు యివ్వడం మంచిదేమోనని నేనుఆలోచిస్తున్నాను. బస్సులను ప్రభుత్వమే నిర్వహించదలచితే 6 మాసాలు ముందుగా నోటీసు యివ్వవచ్చు. ఇలా చేస్తే బస్సులు నడిపేవారికి విశ్వాసం కలుగుతుంది. ఎంతసేపూ పాతబండ్లనే నడపకుండా వాటిని మరమ్మతు చేయించి మంచిస్థితిలో వుంచుతారు. కొత్తవి కూడా తెప్పించడానికి ఆర్డర్లు యిస్తారు.

మనరాష్ట్రానికి పెట్రోలు కోటా హెచ్చించబడినందున బస్సులకు, లారీలకు మరికొంతఎక్కువ పెట్రోలు సప్లయిచేయగలమనే ఆశిస్తున్నాము.

అవసరం కోసం అదనంగా వుంచే బస్సుల (స్పేర్‌బస్సులు) పై అనవసరంగా పన్ను విధింపబడుతుంది.

ప్రజోపయోగంకోసం పనిచేసే లారీలపై పన్ను మినహాయింపు

ప్రజోపయోగకరమైన పనులకోసం ఉపయోగించే లారీలను పన్నునుండి మినహాయించాలని కొందరు సభ్యులు కోరడం చాలాబాగుంది. కార్పొరేషన్, మున్సిపాలిటీలు, జిల్లాబోర్డులు ఉపయోగించే లారీలు అదనపుపన్నునుంచి తప్పకుండా మినహాయించబడతాయి.

వ్యవసాయపు పనులకు ఉపయోగించే లారీలను కూడా పన్నునుండి మినహాయించాలని కొందరు సూచించారు. వాటిపైన యిప్పుడు పన్నులేదు కాని, వాటిని సరకులను మార్కెట్లకు చేరవేసే పనులకు కూడా వుపయోగిస్తే పన్ను విధించడం తప్పదు.

స్వంతానికి కార్లు వుంచుకునేవారు మూడుమాసాలకు చిన్నకార్లకు రు 3-8-0 లు, పెద్దకార్లకు రు 5 లు మాత్రం అదనంగా చెల్లించవలసి వస్తుంది. దీనిని తగ్గించ వలసిన అవసరం ఎంతమాత్రం లేదు.

ప్రయాణీకుల టిక్కెట్లరేటు ప్రతి 6 పైసలకు ¼ పైస చొప్పున హెచ్చింపబడినది. ఈ హెచ్చింపు కేవలం సీటుకు రూ. 18 లచొప్పున కొత్తగా విధించబడుతున్న అదనపుపన్ను వలన యజమానులకు నష్టం రాకుండా వుండడానికే వుద్దేశింపబడినది."

తర్వాత సెలెక్టు కమిటీ సిఫార్సులతో బిల్లు ఆమోదింపబడినది.

భూసార అభివృద్ధి చట్టం

పిమ్మట వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కె. మాధవమీనన్ భూసార అభివృద్ధిబిల్లుపై సెలక్టు కమిటీ నివేదికను చర్చించాలని ప్రతిపాదించారు భూసారాన్ని అభివృద్ధిచేయడానికి ముఖ్యంగా కొన్ని ప్రాంతాలలో భూముల ఎత్తు పల్లాలనుబట్టి గట్లు, బోదెలు నిర్మించడానికి అనువైన ప్రణాళికలను అమలులో పెట్టవలసినదిగా రివిన్యూబోర్డును కోరడానికి ఈ బిల్లు వుద్దేశింపబడినదని శ్రీ మాధవమీనన్ వివరించారు.

శ్రీ కల్లూరి సుబ్బారావుగారు బిల్లును బలపరిచారు.

భూమి అభివృద్ధికి సంబంధించిన అధికారి చర్యలను గురించి కోర్టులో ప్రశ్నించరాదన్న భాగం వదలివేయబడాలని శ్రీ టి. విశ్వనాథం కోరారు.

కాని ఈ సూచనను మంత్రిగారు అంగీకరించలేదు. తదుపరి బిల్లు క్లాజువారిగా చర్చించబడి ఆమోదింపబడినది.

సభా కార్యక్రమాన్ని గురించిన ఒక ప్రశ్నకు సమాధానంగా 27,28 తేదీలలో పంచాయతీబిల్లు ప్రతిపాదింపబడుతుందని, 29 న కౌన్సిలు సమావేశం వుంటుందని, అసెంబ్లీ తిరిగి 30 వ తేదీన సమావేశమై బ్లాక్‌మార్కెట్ నిరోధంబిల్లు అడ్వర్టైజ్‌మెంట్ల బిల్లు మున్నగువాటిపై చర్చలు కొనసాగిస్తుందని శ్రీ బి. గోపాలరెడ్డిగారు చెప్పారు. జులై 1 వ తేదీకూడా అసెంబ్లీ సమావేశం జరగవచ్చునని, తిరిగి సెప్టెంబర్ 10,11 తేదీలలో సమావేశమవుతుందని చెప్పారు. తర్వాత సమావేశం మరునాటికి వాయిదాపడింది.

కాందిశీకుల ఆస్తిపాస్తులు

మద్రాసు రాష్ట్రంనుంచి పాకిస్థాన్‌కు వలసపోయినవారు, అక్కడినుంచి వలసవచ్చిన కాందిశీకుల ఆస్తిపాస్తులరక్షణ, పరిపాలన మున్నగు విషయాలను గురించి ఒక చట్టం చేయవలసినదిగా పార్లమెంటును కోరుతూ, మద్రాసు అసెంబ్లీలో మంత్రి శ్రీ మాధవమీనన్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

స్టేట్ బస్సులపై దాదాపు 16 లక్షల లాభాలు

మద్రాస్ అసెంబ్లీలో మంత్రివివరణ

మద్రాసు, జూన్ 23—

1948-49 సంవత్సరంగవర్నమెంట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అకౌంట్స్ ఆడిట్ చెయ్యబడలేదని నేడు జరిగిన మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి ప్రశ్నకు రవాణా శాఖామంత్రి శ్రీ బెజవాడగోపాలరెడ్డిగారు సమాధానం చెప్పారు.

స్టేట్ బస్సుల ఆయవ్యయాల అంచనాలు మాత్రం సిద్ధంగావున్నవని పేర్కొన్నారు. వారం రోజులలో ఆడిట్ పూర్తి కావచ్చునని వెల్లడించారు.

చెన్నపురిలో బస్సురవాణాను జాతీయం చేసినప్పటినుంచి 1949 మార్చి 31 వ తేదీ వరకు వచ్చిన లాభాలు 15,83,835 రూపాయలని ప్రస్తుతానికి వేసిన అంచనాలవల్ల విదితమైనట్లు వెల్లడించారు.

లోపాల సవరణకు ప్రత్యేక సంఘం

స్టేట్ బస్సులకు గ్యాలన్ పెట్రోల్ తొమ్మిది మైళ్ళ మాత్రమే వస్తున్నదటకదా? అని ఒక సభ్యుడు ప్రశ్నించాడు.

తనకా వివరం తెలియదని, అయినా ఈ విషయాన్ని పరిశీలించగలమని మంత్రి గోపాలరెడ్డిగారు సమాధానం చెప్పారు.

గవర్నమెంట్ ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన ప్రతి చిన్న విషయాన్ని సమగ్రంగా పరిశీలించి, ఏమయినా లోపాలు కనపడినట్లయితే వాటిని సవరించడానికి తగు సూచనలు చేసే నిమిత్తం ముగ్గురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించదలచామని వెల్లడించారు.

ఈ సంఘంలో క్రింది సభ్యులు వుంటారట:

మిస్టర్ డబ్ల్యు. డబ్ల్యు. లాడెన్ (సింప్సన్ కంపెనీ), శ్రీ టి. వి. సుందరం అయ్యంగార్ (టి. వి. ఎస్. కంపెనీ), రవాణాశాఖా డిప్యూటీ కమిషనర్,

చెన్నపురిలో స్టేట్‌బస్సులపై రోజుకు 21,400 రూపాయల ఆదాయం వస్తున్నదని మరొక ప్రశ్నకు బదులుచెప్పారు. ప్రతినెలా ఈ సంఖ్య మారుతూవుంటుందని నుడివారు. రోజూ స్టేట్ బస్సులు 3160 గాలన్‌ల పెట్రోల్ వినియోగిస్తవట.

టెంపరరీ ప్రభుత్వోద్యోగులు

మూడేండ్ల సర్వీసువుండి టెంపరరీ ఉద్యోగులుగా పరిగణించబడుతున్నవారికి ఉద్యోగాలు ఖాయం చేసేవిషయమై ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలను పరిశీలిస్తున్నదన్నవార్త సత్య విదూరమని శ్రీ కె. రాజయన్నార్ అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు సమాధానం చెప్పారు.

తూర్పు గోదావరి జిల్లాలో రేషనింగ్

శ్రీ కె. తిరగరాజుగారు అడిగిన ఒక ప్రశ్నకు ఆహారశాఖామంత్రి మిస్టర్ రోషి విక్టోరియా సమాధానం చెబుతూ తూర్పుగోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో తటస్థ్య రేషనింగ్ అమలు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని చెప్పారు ఈ విషయంలో జిల్లాఆహార సలహాసంఘం సంప్రతించబడలేదని అన్నారు. ఇండియా ప్రభుత్వం ఆదేశంపైనే ఈ నిర్ణయం చెయ్యబడిందట.

జిల్లాబోర్డు ఎన్నికల సెలక్షన్ కమిటీలు

రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధులు

విజయవాడ, జూన్ 21—

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం ఈ నెల 16, 17 తేదీలలో విజయవాడలో శ్రీ ఎ. తిమ్మారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై కింది సభ్యులను జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే సెలక్షన్ కమిటీలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధులుగా నియమించారు:

ఉత్తరవిశాఖ: శ్రీ బల్లిక అప్పలస్వామి తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు, పగడ పుటుగు, కనిర (పోను) ఇచ్చాపురం తాలూకా; శ్రీ వేదన భల్ల నరసింహం, చిట్టివలస (పోస్టు)

దక్షిణవిశాఖ: శ్రీ వి. వి. రమణ (రాష్ట్ర కాంగ్రెస్ సభ్యుడు, అనకాపల్లి); శ్రీ సి. బంగారరాజు, రాష్ట్ర కాంగ్రెస్ సభ్యుడు, మహారాణిపేట, విశాఖపట్టణం.

తూర్పుగోదావరి: శ్రీ రావు అద్భయ్యారావు, కొత్తపల్లి, పిఠాపురం పోస్టు; శ్రీ కురగా పురుషోత్తం, పలివెల కొత్తపేట.

తూర్పుకృష్ణా: శ్రీ సామిరెడ్డి వెంకట సుబ్బారావురెడ్డి, శ్రీ యలమంచిలి బలపతిరావు, పరవు వెంకటేశ్వరరావుగార్లు.

పశ్చిమకృష్ణా: శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, విజయవాడ, శ్రీ వాసిరెడ్డి దుర్గాంబాశివప్రసాద్, నందిగామ.

కర్నూలు: శ్రీ కె. నారాయణరెడ్డి, (కేరాఫ్) ఆర్. రామిరెడ్డి, కంభం; శ్రీ బి. పి. శాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, కర్నూలు.

బళ్ళారి: శ్రీ యం. వెంకటరమణప్ప, రాకట్ల, (వయా) గుంతకల్లు; శ్రీ యస్. సీతారామరెడ్డి నేమకల్, (వయా) గుంతకల్లు.

కడప: శ్రీ రావుల మునిరెడ్డి, పెంపలి (పోస్టు) ప్రొద్దుటూరు తాలూకా; శ్రీ నర్రెడ్డి శంభురెడ్డి, "అజాద్‌హింద్" కడప.

చిత్తూరు: కె. నరసింహారెడ్డి మదనపల్లి, వి. గురుస్వామినాయుడు, కొడిపల్లె.

జమీలసర్వేకు పదేళ్ళు పట్టవచ్చునట

మద్రాసు, జూన్ —23

జమీలన్నింటిని గొలుసుతో సర్వేచెయ్యడం పదేండ్లలోగా పూర్తికావచ్చునని తెలుస్తున్నది.

విద్యాన్ పరదర మూలంగా చాలా కొంపలు కాలిపోయినవని, ప్రాణనష్టంమాత్రం కలుగలేదని కలకత్తా వార్త.

చైనాకు నూతన రాజ్యాంగం

మావో సెటుంగ్ ఆధ్వర్యాన 21 మంది సభ్యులతో కమిటీ నియామకం

హాంగ్‌కాంగ్, జూన్ 22—

కమ్యూనిస్టు నాయకుడు మో సె-టుంగ్ నాయకత్వంలో 21 మంది చైనీస్ నాయకులతో ఏర్పడిన ఒక కమిటీ పీపుల్స్ డెమొక్రాటిక్ రిపబ్లికన్ ప్రభుత్వ రాజ్యాంగ విధానం చిత్తును సిద్ధం చెయ్యనారంభించింది.

పీపింగ్‌లో జూన్ 15 వ తేదీని ఒక సారథ్య సంఘంచే ఎన్నుకోబడిన ఈ కమిటీ మంచూ చక్రవర్తులు ఇదివరలో తమ న్యాయస్థానాలుగా ఉపయోగించుకొన్న ఒక భవనంలో అప్పుడే తొలి సమావేశం జరిపినట్లు కమ్యూనిస్టు న్యూ చైనా న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

కోమిన్‌టాంగ్ అభివృద్ధి నిరోధకులతో సంబంధాలు పూర్తిగా త్రెంచివేసుకొన్న విదేశప్రభుత్వాలతో రాజకీయ సంబంధ బాంధవ్యాల సంస్థాపన విషయమై రాయబారాలు జరపడానికి తాముసిద్ధంగావున్నామని మోసె-టుంగ్ పేర్కొన్నాడు.

21 మంది చైనీస్ నాయకులతోను ఏర్పడ్డ కమిటీకిచెందిన స్థాయీసంఘం ప్రజాస్వామిక మిశ్రమప్రభుత్వాన్ని ఎన్నుకోగల నూతన రాజకీయ సలహాసంఘ కార్యక్రమాన్ని నిర్ణయించవలసివుంది.

ఈ రాజకీయ సలహాసంఘంలో (అసెంబ్లి) 45 నియోజకవర్గాలకు చెందిన 510 మంది ప్రతినిధులు పాల్గొంటారు.

21 మంది సభ్యుల కమిటీయే పీపుల్స్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని, జాతీయ చిహ్నాన్ని నిర్ణయిస్తుంది.

పీపింగ్‌లో జూన్ 15 వ తేదీని జరిగిన సారథ్య సంఘసమావేశంలో మోసె-టుంగ్ ప్రసంగిస్తూ క్రొత్త మిశ్రమప్రభుత్వం దేశంలో ఇంకా అక్కడక్కడ మిగిలివున్న కోమిన్‌టాంగ్ అభివృద్ధి నిరోధకులను అతిశీఘ్రంగా ఏరిపారవెయ్యడంలో ప్రజలకు తోడ్పడడమే గాక రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక, జాతీయ రక్షణ రంగాలలో పునర్నిర్మాణాన్ని క్రమ పద్ధతిలో కొనసాగించగలదని అన్నాడు.

మోసె-టుంగ్ ఈ సందర్భంలో ఇంకా ఈ విధంగా అన్నాడు:

"అటువంటి ప్రభుత్వం వల్లనే మన మాతృభూమి ప్రేల్ల పాతు కొనిపోయిన భూస్వామి విధానంనుంచి వలస రాజ్య వ్యాయలనుంచి విముక్తమై శాంతి, స్వాతంత్ర్య, సౌభాగ్య సంపద్విలసితమైన నవపథంలో పురోగమించగలదు.

"ఇంకా మిగిలివున్న శత్రువులను పూర్తిగా నిర్మూలించడానికి కొంతకాలంపట్టవచ్చు. కాని దీని విషయమై మనం సందేహించవలసిన పని లేదు.

"చైనా ప్రజలపై యుద్ధం చెయ్యవలసినదిగా అభివృద్ధి నిరోధకులను ఆదిలో ప్రోత్సహించినది ఇంపీరియలిస్టులే. అయితే చైనీస్ ప్రజలు జయప్రదంగా విప్లవసంగ్రామాన్ని సాగించి ఈ అభివృద్ధి నిరోధకులకు ఘోర పరాజయం సంఘటించారు.

"ఇంపీరియలిస్టులు ఈ అభివృద్ధి నిరోధకులతో ఇంకా కుట్రలు సాగించవచ్చు. లేదా తమ బలాలనే గొనివచ్చి చైనా రేవులపై దిగ్బంధనకు యత్నించవచ్చు.

కానొక సందర్భంలో "వీరు ఒకచైనా సరిహద్దులపైకే తమ బలాలలో కొంతభాగాన్ని నడిపించడంకూడా అసంభవంకాదు.

మేము ఇంపీరియలిస్టు విధానాన్నే ప్రతిఘటిస్తాము, చైనీస్‌ప్రజల యోగక్షేమాలకు వ్యతిరేకంగా సాగే కుట్రలనే వ్యతిరేకిస్తాము.

"సమత్వం, పరస్పరలాభం, స్వాతంత్ర్యం విషయంలోనైనా, ప్రాదేశిక పరిరక్షణలోనైనా పరస్పర గౌరవం ప్రాతిపదికగా కోమిన్‌టాంగ్ అభివృద్ధి నిరోధకులతో పూర్తిగా తమ సంబంధాలను త్రెంచివేసుకొనే ఏ విదేశ ప్రభుత్వంతోనైనా రాజకీయ సంబంధ బాంధవ్యాల సంస్థాపన విషయమై రాయబారాలు జరపడానికి సిద్ధంగా వున్నాము.

"ఉత్పత్తులు హెచ్చి, ఆర్థిక సౌష్ఠవం పెంపొందడానికి దోహదమిచ్చే అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను ప్రపంచంలోని సమస్త దేశాలతోను పునస్థాపించుకొన గోరుతున్నాము కూడా.

"తమభావిని చైనీస్‌ప్రజలు ఎప్పుడైతే నిర్ణయించుకో గలుగుతారో అప్పుడే ప్రాగ్రసరముదయించి లోకాన్ని దివ్యతేజోవిభాసిత మొనరించే అద్భుతనిపలెనె చైనా మహోజ్వలమైన అభివృద్ధి పొందగలదు."

అమెరికా వైమానిక శాఖలో జాతి విచక్షణకు స్వస్తి

వాషింగ్టన్ జూన్ 21—

తన సర్వీసులో పనిచేసే నీగ్రోజాతి సైనికులకు శ్వేతజాతి సైనికులతో సమానమైన ఆదరణను లభింపజేసే ఉద్దేశంతో రూపొందించిన నూతన విధానాన్ని ఆచరణలోనికి గొనిరావడానికి అమెరికా వైమానికశాఖ నేడు ఉపక్రమించింది.

ఇందుకు తొలి చర్యగా ఓహియోష్టేట్‌లోని లాక్‌బోర్న్ వైమానిక స్థావరంలో నిలపబడి వున్న సర్వ నీగ్రో వైమానికదళాన్ని అమెరికా వైమానిక శాఖ రద్దుగావించింది.

ఈ దళానికి చెందిన 66 గురు నీగ్రో సైనికాధికారులు శ్వేతజాతి సైనికులు గల కొత్త స్థావరాలకు బదిలీ చేయబడ్డారు.

అంబాలా సమీపంలోని సటిండి గ్రామంవద్ద మంగళవారంనాడు ఒక లారీబోల్తా పడిన కారణంగా దీనిలో ప్రయాణం చేస్తున్న పెండ్లి బృందంలో ఇద్దరు మరణించారు; 12 మంది గాయపడ్డారు. వీరికి బలమైన గాయాలు తగిలినవి.

చంద్రనగర్‌పై ఢిల్లీ అధికారస్వీకరణ

మరిరెండు నెలలలో

న్యూఢిల్లీ, జూన్ 22—

చంద్రనగర్ అధికారాన్ని ఇండియా ప్రభుత్వానికి అప్పగింతపెట్టటానికి ఇంకా రెండు నెలలు పడుతుందని తెలుస్తున్నది.

రాజ్యాంగరీత్యా చంద్రనగర్ రెఫరెండం ఫలితాలను ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ ఆమోదించాలి. అంతవరకు చంద్రనగర్ మీద సర్వాధికారం ఫ్రెంచిప్రభుత్వానిదే కాగలదు.

రంగూన్, జూన్ 22—

బర్మా ప్రధాని థాకిన్ నూ పశ్చిమ కోస్తాలోని ఆక్యాబ్ ప్రాంతాలలో రెండురోజులపాటు పర్యటన చేసి, అక్కడ ఉన్నత మిలిటరీ, నౌకా ఉద్యోగులతో సంభాషణలు జరిపి నేడు యిక్కడికి తిరిగి వచ్చారు.

రొడీషియాలో ఆఫ్రికనర్ల ఆర్భాటంతో బ్రిటిష్‌వారికే వెన్ను పుడుతున్నదట

("ఆంధ్ర పత్రిక" ప్రత్యేక విలేఖరి)

జోహాన్స్‌బర్గ్ (విమాన తపాద్వారా)

రొడీషియాకు ఆఫ్రికనర్లు హెచ్చుగా చేరుకొంటున్నందువల్ల, యూరోపియన్లకు, భారతీయులకు మధ్యమాత్రమే కాక, భారతీయులకు ఆదివాసులకు మధ్యకూడా వైషమ్యాలు పెరిగిపోతున్నవన్న విషయం నేడు సర్వజన విదితమే. గనులలో పనిచేసే ఆదివాసులను ఆఫ్రికనర్లు భారతీయులపైకి రెచ్చగొట్టినందునే ఉత్తర రొడీషియాలో బహిష్కరణోద్యమం ప్రారంభమయింది. దక్షిణాఫ్రికలో పాటింపబడుతున్న జాతి విచక్షణ పర్యవసానంగానే, ఆ కార్యక్రమంలోని భాగంగానే, ఉత్తర దక్షిణ రొడీషియాలోకూడా జాతి విచక్షణ వ్యాప్తి చెందుతున్నది.

కాని, ఇప్పుడు మరొక విస్మయకరవార్త కూడా చేరింది. రొడీషియాలో ఆఫ్రికనర్ల జాతీయతా ప్రచారం—ఆఫ్రికనర్లు మాత్రమే జాతీయులని చెయ్యబడుతున్న ఈ ప్రచారంవల్ల—ఇంగ్లండు నుంచివచ్చి ఇక్కడ నివాసమేర్పరచుకొన్న వారికి ఇది చాలా ఆందోళన కలిగిస్తున్నది. యూరోపియన్ల జనాభాలో ఆఫ్రికనర్లు కేవలం నాల్గవవంతు మైనారిటీ మాత్రమే అయినప్పటికీ రొడీషియా స్కూల్స్‌లో ఆఫ్రికన్లకు ఎక్కువ శిక్షణ సౌకర్యాలను కలిగింపాలని వారు ప్రచారం చేస్తున్నారు. ఉత్తరా నగల బ్రిటిష్ ప్రాంతంతో కలిపి ఫెడరేషన్ను నిర్మించడానికి మారుగా దక్షిణ రొడీషియాను దక్షిణాఫ్రికా యూనియన్‌లో చేర్చాలని జరుగుతున్న ప్రచారం మరింత ఆందోళన కలిగిస్తున్నది.

మాతృభాషలో విద్య గరపాలనే విషయంపైకూడా, పత్రికలలో కొంత రగడ జరిగింది. ఆఫ్రికనర్ల పిల్లలకు వారి మాతృభాషలో విద్యగరపకపోతే, దక్షిణ రొడీషియాను దక్షిణాఫ్రికా యూనియన్‌లో చేర్చాలని పట్టుబట్టే ఏ రాజకీయ పక్షాన్ని అయినా వారు సమర్థించ గలరని ఒక ఆఫ్రికనర్ పత్రిక హెచ్చరించింది.

దక్షిణాఫ్రికలో బ్రిటిష్ వారి రక్షణకింద గల బసూటోలాండ్ మాత్రం, దక్షిణాఫ్రికన్ యూనియన్‌లో చేర్చడానికి జరిగే ప్రయత్నాన్ని తీవ్రంగా ప్రతిఘటించడానికి కృతనిశ్చయమయింది. దక్షిణాఫ్రికాతో స్నేహాన్ని కాపాడుకొనే నిమిత్తం తమను అమ్మివెయ్యడానికి బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధపడే పట్టయితే తాము కొత్త మిత్రులను కూర్చుకోవచ్చునని వారి నాయకులు హెచ్చరిస్తున్నారు. ప్రాణాలనైనా పణంగా పెట్టి బ్రిటిష్ వారి ప్రయత్నాలను ప్రతిఘటించగలమని బసూటోలాండ్ ప్రజల ప్రతినిధులు నలుగురు తెలియజేశారు.

దక్షిణాఫ్రికా యూనియన్‌లో చేరకపూర్వంచే వాక్స్వాతంత్ర్యాన్ని, సంచార స్వాతంత్ర్యాన్ని కోల్పోవడమేగాక, పరిపాలనా వ్యవహారాలలో తమ గోడు వినేవారు ఉండరని బసూటోలు భయపడుతున్నారు. జాతి విచక్షణవిధానం కేవలం 'తేనె పూసిన కత్తివంటిదని వారి విశ్వాసం.

డాక్టర్ బి జి ఎమ్ సంచ్‌క్లర్ అనే స్వీడిష్ మతాచార్యుడు ఆఫ్రికన్ ప్రజల మతోద్యమాన్ని సమీక్షిస్తూ ముద్రించిన ఒక గ్రంథాన్ని వ్రాశాడు. దక్షిణాఫ్రికాలో స్వతంత్రములైన "బంటూ" (నీగ్రోలలో ఒక తెగ) చర్చిలు 800 వున్నవి. ప్రతిచర్చికీ ప్రత్యేకమైన సిద్ధాంతాలు వున్నవి. భిన్నమైన రెండు చర్చిలనుగురించి డాక్టర్ సంచ్‌క్లర్ చేసిన పరిశీలనవల్ల, రాజకీయ భావన ఎలా జరుగుతున్నదో, జాతి విచక్షణవల్ల దక్షిణాఫ్రికాలోని పీడితులలో, విరక్తరాస్యులలో, ఎట్టి అభిప్రాయాలు కలుగుతున్నవో విస్పష్టమౌతున్నది. ఎథియోపియన్లను గురించి, జియోనిస్టులను గురించి ఆయన పరిశీలన జరిపినన్నారు.

ఎథియోపియన్ల వివాదాలలో "ఆఫ్రికా ఆఫ్రికన్లకే" అనేదికూడా వున్నది: వీరి భావాలలో స్వర్గం మరొక విధంగావుంటుంది. భూలోకంలోని జాతి విచక్షణ అక్కడ తారుమారవుతున్నదన్న మాట. ధనాఢ్యులవలె, యూరోపియన్లు కూడా ఐహిక జీవితంలో సుఖం అనుభవించారు కనుక, వారికి స్వర్గద్వార కవాటాలు తెరవబడవని ఈ ఆఫ్రికన్ల విశ్వాసం.

ఇక కొన్ని తరగతుల జియోనిస్టులను యూనియన్ ప్రభుత్వం గుర్తించలేదు. అయితే వారు మాత్రం దీనికి అంతగా కాతరు చెయ్యరు. "ప్రిటోరియాలో మాపేరు నమోదుచెయ్యబడకపోతే, లేదా అని కాక స్వర్గంలో మాపేర్లున్నవా, లేదా అనేదే మాకు ప్రధానమైంది." అని వారి మతాచార్యుడొకడు వక్కాణించాడు.

"స్టేట్స్‌మన్" పత్రిక సమీక్షకుడైన మిస్టర్ బాలియస్ తయర్ మాత్రం తెల్లతోలు వున్నంత మాత్రంచేతనే మానవునికి అధికారం సంక్రమించే రోజులు గతించినవని విశ్వసిస్తున్నాడు.

అంతర్జాతీయ శరణార్థి సంఘం అధ్యక్షుని రాజీనామా

జెనీవా, జూన్ 20—

అంతర్జాతీయ శరణార్థి సంఘం అమెరికన్ డైరెక్టర్ జనరల్ మిస్టర్ విలియమ్ హాల్లాంటిక్ తన పదవికి నేడు రాజీనామా యిచ్చారు.

ఈ సంస్థ ఏర్పడిన పిమ్మట గత రెండున్నర సంవత్సరాలలోను 5,00,000 మంది శరణార్థులకు ఆశ్రయాలు కల్పించింది. ఇంకా పునరావాస కల్పన జరగవలసినవారు 7,00,000 మంది వున్నారు.

శరణార్థులకు ఆశ్రయం ఇవ్వడంలో అగ్రస్థానం ఇశ్రాయెల్‌ది. ఆ తర్వాతది బ్రిటన్. బ్రిటన్ 80,000 మంది శరణార్థులకు ఆశ్రయమిచ్చింది.

పూర్వపు చర్యలవల్ల దృక్పథం పరిమితం కానివారు అధ్యక్షులుగా వుండడం ఎక్కువ ప్రయోజనకరం కాగలదని మిస్టర్ హాల్లాంటిక్ అన్నారు.

జపాను తీరంలో తుపాను

ఒక నౌక మునిగిపోగా 131 మంది మరణం

మరొక 1300 చిన్ననౌకలుకూడా సముద్రంలో మునిగిపోయినవట

టోకియో, జూన్ 22—

జపాన్‌కు దక్షిణంగావున్న దీవుల మధ్య రేవులను దాటించే ఒక నాటునౌక నిన్న తుపానులో చిక్కుకుని మునిగి పోయిన ఫలితంగా దానిలో ప్రయాణిస్తున్న 131 మంది మరణించినట్లు తెలుస్తున్నది.

ఒకినావానుంచి బయలుదేరి జపాన్ గడ్డను సమీపిస్తుండగా ఈ నౌక తుపాన్ దెబ్బతిని మునిగిపోగా మరొక 87 గురు మరణించారని, యిందని, 1400 మంది ప్రయాణీకులు కనిపించడం లేదని జాపనీస్ పోలీసు రిపోర్టులు తెలుపుతున్నవి.

సముద్రంలో లంగరువేసివున్న మరొక 1300 చిన్నతరగతి నౌకలుకూడా తుపాను ఫలితంగా మునిగిపోయినవి.

తమ సిబ్బందికి చెందినవారిలో ఎవరూ ఈ సందర్భంలో మునిగిపోలేదని జపాన్‌లోని అమెరికన్, కామన్‌వెల్తు ఆక్రమణాధికారుల కార్యాలయాలు ప్రకటించాయి.

జర్మనీలో నాజీ ఉద్యమ పునరుజ్జీవనం

డాక్టర్ ఇవాట్ వివరణ

కాన్‌బెర్రా, జూన్ 21—

జర్మనీలో నాజీ ఉద్యమం పునరుజ్జీవించే లక్షణాలు కానవస్తున్నవని ఆస్ట్రేలియా విదేశ వ్యవహారాల శాఖామంత్రి డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ నేడిక్కడ వెల్లడించాడు.

గత యుద్ధానికి పూర్వం జర్మన్ స్కూళ్లలో బాలబాలికలకు బోధింపబడిన పాఠ్య పుస్తకాలకు, నేటి పాఠ్య పుస్తకాలకు అట్టే వ్యత్యాసంలేదని కూడా ఆయన వివరించాడు.

సోమాలిలాండ్‌లో సంఘర్షణలు

బ్రిటిష్ సైనికుల పయనం

రోమ్, జూన్ 20—

సోమాలిలాండ్ మధ్యభాగంలో ఇటీవల అక్కడి ఆదిమ జాతులకు, పోలీసులకుమధ్య జరిగిన తుపాకి సంఘర్షణలో 12 గురు మరణించిన పిమ్మట పోలీసుల సహాయానికి బ్రిటిష్ సైనికులు పంపబడ్డారని "గియోర్నెల్ డి ఇటాలియా" పత్రిక నైరోబీ విలేఖరి తెలుపుతున్నారు.

దక్షిణ చైనాలో ప్రతిఘటనకు కాంటన్ కొత్త ఎత్తు

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు కోమిన్‌టాంగ్ ప్రభుత్వప్రతినిధి వివరణ

వాషింగ్టన్, జూన్ 22—

చైనీస్ జాతీయ ప్రభుత్వం అధ్యక్షుడు ప్రెసిడెంట్ లీ సుంగ్ జెన్ తరపున ఇక్కడ ప్రత్యేక ప్రతినిధిగా వున్న డాక్టర్ కాన్‌చీ-హౌ నేడు ప్రెసిడెంట్ ట్రూమన్‌ను కలుసుకొని కమ్యూనిస్టులను ప్రతిఘటించే సందర్భంలో కోమిన్‌టాంగ్ ప్రభుత్వం సిద్ధంచేసుకొన్న కొత్త పథకాన్ని వివరించాడు.

ఈయన తనతో అమెరికాలో చైనారాయబారిగావున్న డాక్టర్ వెల్లింగ్టన్ కూను కూడా తీసుకువెళ్లాడు.

సమావేశానంతరం కలుసుకున్న పత్రికా ప్రతినిధులకు పథకం వివరాలనుగాని, ప్రెసిడెంట్ ట్రూమన్ సమాధానాన్నిగాని వెల్లడించ నిరాకరించాడు.

తాము చెప్పిన దానిని ప్రెసిడెంట్ ట్రూమన్ శ్రద్ధగా, ఆసక్తితో విన్నాడని మాత్రం ఆయన అన్నాడు.

పశ్చిమ యూరప్‌కు ఇవాట్ హెచ్చరిక

"చైనా కమ్యూనిస్టులను అలక్ష్యం చెయ్యవద్దు"

కాన్‌బెర్రా, జూన్ 21—

ఆస్ట్రేలియన్ విదేశాంగ మంత్రి డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ నేడు పార్లమెంటులో ప్రసంగిస్తూ చైనా ప్రభుత్వం కమ్యూనిస్టు అధికార ప్రాబల్య విస్తరణను వచ్చే ఏడాదిలోనైనా ఏ విధంగా అరికట్టగలదో తనకు బోధపడడం లేదన్నాడు.

"చైనా విశేష భాగం ఇప్పుడు కమ్యూనిస్టుల వశమైనందున అది తన ఆర్థిక వ్యవస్థను సోవియెట్ యూనియన్ ఆర్థిక వ్యవస్థతో మేళవించుకోగలదనే స్పష్టపడుతున్నదని డాక్టర్ ఇవాట్ అన్నాడు.

ప్రపంచ పరిస్థితిని సమీక్షిస్తూ డాక్టర్ ఇవాట్ ఇంకా ఇలా అన్నాడు:

"ప్రజాస్వామిక రాజ్యాల ప్రయత్నాలలో చైనా పాశ్చాత్య రాజ్యాలతో సంబంధాన్ని కార్యశూన్యంగా నడుచుకోవడమే గనక సంభవించే పక్షంలో, అది బహుదూరదృష్టాత్మక పరిణామంగానే భావింపవలసివుంటుంది.

"ప్రజాస్వామిక రాజ్యాలతో సంబంధాలపై మనం ఆశపెట్టుకోరాదనే భావం చైనీస్ కమ్యూనిస్టులకు కలగడానికి మనం ఏమాత్రం అవకాశమివ్వరాదు. చైనాలో ఏ పక్షం అధికారంలో వున్నప్పటికీ దానితో లావాదేవీలు పెట్టుకొనడంవల్లనే మనకు ఆర్థిక ప్రయోజనాలు సమకూడగలవు.

"బ్రిటన్ - అమెరికాలు చైనాలో స్థిరపడగలిగితే ప్రస్తుత పరిస్థితులలో అది అపార దైర్యవిశ్వాస పరివ్యాప్తికి దోహదమివ్వగలదు.

"రక్షణ సమస్య దృష్ట్యా జపాన్‌లో సాగిన యుద్ధాన్ని ఒక సర్వసామాన్యమైన సంఘటనగా భావించడం పొరబాటే కాగలదు. మరొక యుద్ధానికి వేసుకోదగు సన్నాహాలకు ఆర్కపీఠి పాత్రనంగా వినుకొనే పరిస్థితి ఆసన్నమయింది. అలాగే జపాన్ విషయంలో కూడా, ఒక వేళ జపాన్‌లో అట్టి ప్రమాదకర పరిస్థితిఏర్పడడానికే కనక ఆస్ట్రేలియా ఏవిధంగానైనా సహాయంచేసే వుంటే తత్ఫలితాన్ని ఆస్ట్రేలియా అనుభవించ గలదు."

రాయబారులను తిరిగి పిలిపించుకోవచ్చు

కాన్‌బెర్రా, జూన్ 21—

కమ్యూనిస్టుల ఆధీనంలోని నాన్‌కింగ్‌నుంచి తన రాయబారులను పిలిపించి వేసుకొనడానికి ఆస్ట్రేలియా యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

నాన్‌కింగ్‌లోని కమ్యూనిస్ట్ ప్రతినిధులతో సంబంధం పెట్టుకొనడానికి, సంప్రతించడానికి అవకాశం లేకపోవడంవల్ల అక్కడి ప్రతినిధులను పిలిపించి వేసుకొనజూస్తున్నామని ప్రధాని మిస్టర్ జోసెఫ్ చీఫ్లీ నేడు అన్నాడు.

జపాన్‌లో అమెరికన్ ప్రభుత్వ విధానం

కమ్యూనిస్టుల నిరసన

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్—

జపాన్ శాంతిసంధి పరిష్కారం సాధ్యమైనంతత్వరలో సాధించవలసినదిగా హెచ్చరిస్తూ అమెరికా, జపాన్‌లోని దురాక్రమణ శక్తులను ప్రోత్సహిస్తున్నదని కమ్యూనిస్టు న్యూచైనా న్యూస్ ఏజన్సీ పేర్కొంటూ పీపింగ్ రేడియో నేడు ఒక ప్రకటన చేసింది.

అమెరికన్ ఇంపీరియలిస్టులు దూరప్రాచ్యంలో జరపదలచుకున్న దురాక్రమణ చర్యలకు జపాన్ స్థావరంకాగల ప్రమాదమేర్పడుతున్నదని కూడా కమ్యూనిస్టు న్యూచైనా న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

బెంగాల్‌లో కలరా నివారణకు కృషి

అంతర్జాతీయ ఆరోగ్యసంస్థ నిర్ణయం

రోమ్, జూన్ 20—

కలరాను సమూలంగా నాశనం చెయ్యడానికై రెండు అంతర్జాతీయ ఆరోగ్యదళాలు ముందు సంవత్సరం బెంగాలులో పని ప్రారంభించాలని నేడు అంతర్జాతీయ ఆరోగ్యవిధి సంస్థవారు నిర్ణయించారు.

అడ్వర్‌టైజ్‌మెంట్లపై పన్ను విధింపు: బిల్లుకు మద్రాస్ కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమ్మతి

మద్రాసు, జూన్ 23—

అడ్వర్టయిజ్‌మెంట్ పన్నుల బిల్లును మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదించడానికి, ఆ పిమ్మట సెలెక్ట్‌కమిటీ పరిశీలనకు పంపించడానికి నిన్న సాయంకాలం రాజాజీహాల్‌లో సమావేశమైన మద్రాసు కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నిర్ణయించింది.

ఈ నిర్ణయానికి అనుకూలంగా 65 మంది సభ్యులు, ప్రతికూలంగా 18 మంది వోటువేశారు.

బిల్లుపై ప్రసంగించినవారిలో అత్యధిక సంఖ్యాకులు పన్ను విధింపు నిర్ణయాన్ని వ్యతిరేకించారు. సభ్యుల ఉపన్యాసానంతరం ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా మాట్లాడుతూ, బిల్లుమూలంగా యిబ్బందులు కలిగినట్లయితే వాటినిగురించి సెలెక్ట్ కమిటీ విచారించవచ్చునని పేర్కొన్నారు.

గవర్నమెంట్ హౌస్‌లోని (చెన్నపురి) రాజాజీహాల్‌లో జరిగిన ఈ సమావేశానికి 125 మంది సభ్యులు హాజరైనారు.

సభ ప్రారంభంలో ఆర్థిక శాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు బిల్లు ఉద్దేశాలను వివరిస్తూ ప్రసంగించారు. అనంతరం ప్రభుత్వ నిర్ణయంపై చర్చ కొనసాగింది.

అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధించడం తగదని శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ విమర్శించారు. బిల్లును అమలుపరచటానికే పార్టీవారు నిర్ణయించేపక్షంలో తాను కొన్ని సూచనలు చెయ్య దలచినానని వెల్లడించారు.

శ్రీ కాశీశ్వరరావుగారు కూడా బిల్లును ప్రతిఘటించారు. అనవసరంగా ప్రజలకు అసంతృప్తికరమౌతుందని హెచ్చరించారు. కొద్దిపాటి ఆదాయంమాత్రమే యివ్వగల ఈ పన్ను విధింపు ప్రయత్నం విరమించుకొనడం ఉత్తమమని సలహా యిచ్చారు.

"విజ్ఞానంపై పన్ను"

డాక్టర్ పి. సుబ్బరాయన్ సయితం బిల్లును వ్యతిరేకించారు. పత్రికలపై పన్ను విధించడం, విజ్ఞానంపై పన్ను వెయ్యడ"మని లార్డ్‌రోదేర్మర్ ప్రవచనాన్ని ఈ సందర్భంలో జ్ఞాపకం చేశారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ పన్ను విధించడం తగదని హెచ్చరిస్తూ ఇటువంటి చర్యమూలంగా పత్రికల ప్రచారం పడిపోవడమేకాక చదువరుల సంఖ్యకూడా తగ్గిపోతుందని వక్కాణించారు. విద్య కొరవడివున్న ఈదేశంలో ప్రజాసామాన్యానికి విద్యాభివృద్ధికి పత్రికలకు పన్ను భారం కల్గించడం అభివృద్ధి నిరోధక చర్యయని వాదించారు.

పత్రికలు కొనగా అందరికీ అందుబాటులో వుండాలంటే అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్ను విధించరాదని శ్రీ ఎన్. ఎస్. వరదాచారి హెచ్చరించారు. చిన్న పత్రికలను మినహాయించినా ప్రయోజనకరమైనదని పేర్కొంటూ అడ్వర్టయిజ్‌మెంట్లు ఇచ్చేవారు అసలు పత్రికలకు తమ ప్రకటనలిచ్చే పద్ధతినే మానివేస్తారని విదితం చేశారు.

సమాచారశాఖా మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం అనంతరం ప్రసంగిస్తూ పత్రికలపై అమ్మకం పన్ను బదులు అడ్వర్టయిజ్‌మెంట్ల పన్ను విధించడం తమకు సమ్మతమేనని శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్ (పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షుడు) చేసిన ఒక ప్రకటనను సభ్యులకు జ్ఞాపకం చేశారు.

శ్రీ కె. లింగరాజుగారు, శ్రీ పి. సుబ్రహ్మణ్యం, శ్రీ గోవిందమీనన్ బిల్లును వ్యతిరేకించారు.

మద్రాసు ఆర్థికశాఖా మంత్రి ప్రతిపాదించిన అన్ని పన్నులలోకి యిదే ఉత్తమోత్తమమైనదని శ్రీ టి. కోసలరామ్ నుడివారు. పత్రికా సంపాదకులు చేసిన "సవాలు"ను ఎదుర్కోవాలని వక్కాణించారు.

బిల్లును మొత్తంమీద బలపరుస్తూ చిన్నపత్రికలను మాత్రం పన్నునుంచి మినహాయించాలని శ్రీ ఏ. కామేశ్వరరావుగారు సూచించారు.

శ్రీ ఎల్. ఎన్. గోపాలస్వామిగారు బిల్లుకు ప్రతికూలంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

ప్రధాని సమర్థన

అనంతరం ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామి రాజా మాట్లాడుతూ దేశపరిస్థితిని సింహావలోకనం చేశారు. ప్రకాశం మంత్రివర్గం ఒకటి రెండు జిల్లాలలోనుమద్యనిషేధం అమలు పరచదలచుకొంటే అన్ని జిల్లాలలోను త్వరితంగా అమలు పరచాలని సభ్యులు ఒత్తిడిచేసి మూడేండ్లలో మద్య నిషేధ కార్యక్రమాన్ని పూర్తిచేసారని నుడివారు. ఇందుమూలంగా ప్రభుత్వానికి 17 కోట్లరూపాయల ఆదాయం తగ్గిందని నాడుఅంతగా ఆందోళన చేసిన సభ్యులు నేడుకొరత తీర్చెయ్యడానికి ఒక్క సూచనైనా చెయ్యడంలేదని విమర్శించారు. అమ్మకంపన్ను హెచ్చింపువల్ల 13 కోట్ల ఆదాయం మాత్రమే వుండగలదని పేర్కొంటూ పెక్కుప్రణాళికలమలుకు ధనం ఎంతయినా అవసరమై వుంటుందనే విషయం వేరే చెప్పనవసరంలేదని అన్నారు.

పత్రికలపై పన్ను విధించడం న్యాయమేనని సమర్థించారు. ఒకటి, రెండు పత్రికలు వినా తక్కినవన్ని ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నవని తెలియపరిచారు. ఆదాయం వృద్ధి కావడానికి సూచనలు చేసేదిపోయి పన్నులను విమర్శిస్తూ కూర్చున్నారని వాపోయారు. పన్ను త్రోసిపడచి పత్రికల పొగడ్తలు అందుకొనడం కంటె సవ్యపథం అనుసరించి వాటి అసంతృప్తికి పాల్పడడమే ఉత్తమమని పేర్కొన్నారు. బాగా లాభాలు గడిస్తున్న పత్రికలపైనే ఈ భారం వెయ్యాలని తాను తలపోస్తున్నట్లుగా వెల్లడించారు.

ఈ చర్య మూలంగా పత్రికా నిర్వహణలో యిబ్బందులు కలిగేటట్లయితే సెలెక్ట్‌కమిటీ వాటిని విచారింపవచ్చునని వాక్రుచ్చారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలుకు దాదాపు 20 కోట్ల రూపాయలు అవసరమై వున్నకారణం చేత మరికొన్ని పన్నులు విధించవలసిన అవసరం కలదని తెలియపరిచారు.

అంతట బిల్లును అసెంబ్లీలో ప్రతిపాదించడంపై ఓటింగ్ తీసుకోబడింది. అసెంబ్లీలో ప్రతిపాదించాలని 65 మంది; ప్రతిపాదించరాదని 18 మంది వోటు వేశారు.

పంచాయతీ బిల్లు

ఇంతకుపూర్వం సభ్యులు పంచాయతీ బిల్లు ఉద్దేశాలను పరిశీలించి వాటిని ఆమోదించారు.

మద్రాస్ లెజిస్లేచర్ ప్రస్తుత సమావేశంలోనే పంచాయతీబిల్లును ప్రవేశపెట్టాలని, అసెంబ్లీ కౌన్సిల్ సభ్యులతో జాయింట్ సెలెక్టుకమిటీ పరిశీలనకుకూడా బిల్లును పంపాలని సభ్యులు నిర్ణయించారు.

అంతట సమావేశం జూన్ 24 వ తేదీ (శుక్రవారం) సాయంకాలం 5-15 గంటలకు వాయిదా వెయ్యబడింది.

ఫస్ట్‌ఫారంనుంచి హిందూస్థానీ బోధన

మద్రాసు మంత్రివర్గం నిర్ణయం

మద్రాసు, జూన్ 23—

స్కూళ్ళలో ఇక ముందుకూడా ఫస్ట్‌ఫారంనుంచి హిందూస్థానీ గరపబడాలని నిన్న సమావేశమైన మద్రాసు మంత్రివర్గం నిర్ణయించింది. ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా ఆసమావేశానికి అధ్యక్షత వహించారు.

స్కూళ్ళలో హిందూస్థానీ బోధన సమస్యను పరిశీలించేనిమిత్తం నియమించబడిన మంత్రివర్గ ఉపసంఘం, హిందూస్థానీ బోధన ఫస్ట్‌ఫారంనుంచి, ప్రారంభించాలా లేక సెకండ్‌ఫారంనుంచి ప్రారంభించాలా అనేవిషయం స్కూల్స్ మేనేజిమెంటువారే నిర్ణయించుకో వచ్చునని తీర్మానించింది. అయితే నిన్న సాయంకాలం మంత్రివర్గం సమావేశమై ఫస్ట్‌ఫారంనుంచిహిందూస్థానీబోధించడానికి ప్రస్తుతంవున్న ఏర్పాట్లు ఇక ముందుకూడా వుండాలని నిర్ణయించింది.

ఇంగ్లీషు కూడా ఫస్ట్‌ఫారంనుంచే బోధించబడాలని ప్రభుత్వం లోగడ ఉత్తరువు చేసిన విషయం "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

హైదరాబాదుకు శ్రీ బాఖ్లే తిరుగు ప్రయాణం

బొంబాయి, జూన్ 22—

కార్మికసంఘవిషయమై ఇక్కడి ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడానికినిగాను నిన్నవచ్చిన హైదరాబాద్ ప్రధాన సివిల్ పరిపాలకుడు శ్రీ డి. ఎస్. బాఖ్లే విమానంలో నేటి పుదయం మరల హైదరాబాదుకు బయలుదేరారు.

బొంబాయి హోం శాఖామంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, కార్మికశాఖామంత్రి గుల్జారి లాల్‌నందా, బొంబాయి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. డి. భట్ ముఖ్యులతో శ్రీ బాఖ్లే సంభాషించారు.

తగ్గింపు ధరలు

ఆధునిక స్విస్ గడియారాలు — ప్రతి ఒక్కటీ మూడు సంవత్సరాలు నిర్దుష్టంగా పని చెయ్యగలదని హామీ—సరుకు స్వల్పంగానే ఉన్నందున త్వరపడి ఆర్డర్లను పంపండి.

నెం. 2. రౌండ్ (సైజు 10½)



2 జ్యూ క్రోమియం 19-8 రోల్డుగోల్డు 22
15 .. .. 34 .. 44-8
నెం. 8. సెంటర్ సెకండ్ (సైజు 10½)



5 జ్యూ క్రోమియం 21-8 రోల్డుగోల్డు 26-8
15 .. .. 40 .. 54
నెం. 5. రెక్టాంగ్యులర్ ఆకృతి (సైజు 7¾)

5 జ్యూ క్రోమియం 38 రోల్డుగోల్డు 40
15 .. .. 50-8 .. 60-8
17 జ్యూయల్స్ రోల్డుగోల్డు స్పెషల్ 65-8
నెం. 6. టొన్యూ (సైజు 6¾)



5 జ్యూ క్రోమియం 36 రోల్డుగోల్డు 40
15 .. .. 50-8 .. 60-8
నెం. 8. లేడీస్ (సైజు 5¼)



6 జ్యూ క్రోమియం 38 రోల్డుగోల్డు 44
15 జ్యూయల్స్ రోల్డుగోల్డు స్పెషల్ 61-8
15 .. 18 కారెట్ సాలిడ్ గోల్డు 108
అలారమ్ గడియారం

స్విస్ 18 ఇంగ్లీషు 20 సెంటర్ సెకండ్ 20

ఉచితం



ఉచితం: అమెరికన్ నాన్ ఫిల్లింగ్ ఫౌంటెన్ పెన్ కలం (ఒక సంవత్సరం గ్యారంటీ) రెండు గడియారాలకు ఒక్కసారిగా ఆర్డరు ఇచ్చినవారికి బహుమానం ఇవ్వబడుతుంది. ప్యాకింగ్ పోస్టేజి ఉచితం

EASTERN SALES (Watches),
Depot No. 3, 23, Sadashiv Lane,
Post Box No. 3607, BOMBAY 4.

బట్టలను కాపాడుడు

బట్టలు నేడు చాలా విలువైనవి. కావున 501 సబ్బుతో వాటిని జాగ్రత్తగా ఉతికితే అవి చాలాకాలము మన్నును. ఈ సబ్బులు ఎక్కువకాలము మన్నుటయేగాక వీటితో బట్టలు ఎక్కువ తెలుపుగావస్తాయి. అందుచే ఈ సబ్బులనువాడుట చాలా పొదుపైన పద్ధతి.



501 సబ్బులు

అన్నిచోట్ల తగ్గింపు ధరలకే దొరకును.

మీ అభిమానపాత్రమగు 501 బార్ సబ్బు నగము సైజులో కూడ నగము ధరకే దొరకును.

★ 501 సబ్బులవల్ల ఖర్చు తగ్గును
★ బట్టలు కాపాడబడును
★ శ్రమ తగ్గును

ది టాటా ఆయిల్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్.

ది ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్ _ మద్రాసు

ఆమోదించబడిన మూలధనం	రు.	1,00,00,000
జారీచేయబడిన మూలధనం	రు.	72,00,000
జారీచేయబడి, వసూలైన మూలధనం	రు.	53,00,000
రిజర్వు నిధి	రు.	62,00,000

సీజన్ డిపాజిట్టులు

దక్షిణరాష్ట్రంలోని బ్రాంచీలు, హెడ్ ఆఫీసు ఇకనుంచి రు. 10,000 లు. అంతకు మించి సీజన్ డిపాజిట్లు మూడు నెలలవరకు, ఏడాదికి నూటికి రు. 2-4-0 లు వడ్డీ చొప్పున ఆమోదింపగలరు.

యస్. గోపాలఅయ్యర్,
సెక్రెటరీ.

కార్యనిర్వాహక, న్యాయ విచారణ శాఖల విభజనకు మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, జూన్ 22 —

న్యాయ విచారణ, కార్యనిర్వాహక శాఖల విభజనకై సిద్ధపరచబడిన ప్రణాళికను అమలుపరచడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఈ ప్రణాళిక బహుశా నాలుగు నెలలలోపలనే అమలులోకి రాగలదనికూడా తెలియవచ్చింది.

క్రిందటి ఏడాది ఈ ప్రణాళిక అవసరమైన మార్పులన్నీ చేయబడి అమలుకు సిద్ధంగావున్నది. గిరీ నియమించిన బ ద దం చే శ న్యాయ విచారణ. కార్యనిర్వాహక శాఖలను

“కాశ్మీర్ ఆహారపరిస్థితి తృప్తికరం”

పాకిస్థాన్ ప్రకటన సత్య విదూరమని అధికారవర్గాల నిరసన

శ్రీనగర్, జూన్ 23 —

ఇండియన్ సేనల అధీనంలోగల కాశ్మీరు ప్రాంతంలో పరిస్థితులు చాలా ఘోరంగా వున్నవనీ, ప్రజలు కరువు కాటకాలతో చనిపోతున్నారనీ పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ (టాంకేశీలో) చేసిన ప్రసంగంపట్ల కాశ్మీర్ అధికార, అనధికారవర్గాలవారు విస్మయాన్ని, నిరసనను ప్రకటించారు.

క్రిందటి సంవత్సరం వరదలు వచ్చినందువల్లనేమి, పాకిస్థాన్ దుండగీండ్లు దాడులు జరిపినందువల్లనేమి, ఆహారపరిస్థితి తీవ్రమైన మాట వాస్తవమే. ...

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీసియా రాజ్యస్థాపన - 1949 సంవత్సరాంతానికి తథ్యమంట

బటేవియా, జూన్ 23 —

ఇండొనీసియా సమస్యా పరిష్కారానికి ఆగస్టు ఒకటవతేదీన హేగ్‌లో సమావేశం కానున్న రౌండ్‌టేబిల్ సభ దిగ్విజయంగా ముగింపుకాగల పక్షంలో 1949 సంవత్సరాంతానికి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీసియా అవతరణ తథ్యం కాగలదు.

గత నెలరోజులుగ జరుగుతున్న వాన్‌రోయన్ రోయెను సంభాషణల ఫలితంగా జోగ్జకార్తానుంచి డచ్ సైన్యాల ఉపసంహారణ, హేగ్ సభవిషయమై ఒడంబడిక కుదిరినప్పుడు ప్రచురించబడిన మెమొరాండంలో ఈ విషయం సూచితమైవుంది.

(ఈ వార్తను సంగ్రహంగా అందినంతవరకు ...

తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వం చేతులలోనే వుంటుంది.

ఇండొనీసియన్ ప్రజలు తమ స్వయం నిర్ణయాధికార స్వత్వాన్ని ఉపయోగించుకోడానికి, రాజ్యాంగపరిషత్తుకు యథేచ్ఛగా, రహస్యంగా ఎన్నికలను జరుపుకొనడానికి అనువు కానే తాత్కాలిక రాజ్యాంగ విధానం రూపొందించబడుతుంది ...

రేడియో

(శనివారం, జూన్ 25)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గీతావళి: బొల్లాం రామస్వామి; 7.30 ఫిడేలు: వి. రామారావు; 8.15 ఫిడేలు: వి. రామారావు; 8.30 ముగింపు

సాయంత్రం 5.30 బొమ్మరిల్లు; 6.10 స్థానిక వార్తలు; 6.20 పాటలు: బొల్లాం రామస్వామి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 ఉదయశంకర్‌లోపలి; 7.45 గోటు వాద్యం: బుడలూర్ ఎస్. కృష్ణమూర్తిశాస్త్రిగళ్ (మద్రాసునుంచి రిలే); 9.15 ఆంధ్ర జానపద గేయాలు; 9.30 ...

నమ్మడానికి వీలు లేనంత అందమైన జుట్టు

మీ అందమును అతిశయింపచేసేది ... యుక్తమైన జుట్టుకన్నను వేరొకటేది లేదు. "... ఆమ్లా హెయిర్ ఆయిల్" ...

తణుకు, తాడేపల్లి గ్రామాలవద్ద బస్సుల ప్రమాదం

ఒకని మరణం:

పలువురికి తీవ్రమైన గాయాలు

తణుకు, జూన్ 22 —

తణుకునుంచి ఏలూరు ప్రయాణంచేసే శ్రీ వెంకటేశ్వర మోటారు సర్వీసు వారి బస్సుకు తణుకునుంచి ఆచీవీడు ప్రయాణంచేసే శ్రీ కృష్ణ మోటారు సర్వీసువారి బస్సుకు ప్రమాదం సంభవించిన సదర్భంలో ఒకరు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

తణుకు-ఏలూరు బస్సు తాడేపల్లి గూడెం వద్ద ముందుపోతున్న మరొకబస్సును దాటించడానికి ప్రయత్నించిన సందర్భంలో బోల్తాపడ్డట్టు తెలుస్తున్నది. వెంటనే డ్రైవర్ మరణించారు. అనేకమంది ప్రయాణీకులకు ప్రమాదకరమైన గాయాలు తగిలినవి.

తణుకు ఆచీవీడు బస్సుకు తణుకువద్ద ప్రమాదం జరిగిన సందర్భంలో పెక్కుమందికి ప్రమాదకరమైన గాయాలు తగిలినవి. గాయపడ్డవారు ఆసుపత్రులలో చేర్చబడ్డారు.

తరచు ఈ ప్రాంతంలో బస్సు ప్రమాదాలు జరుగుతున్నందుకు ప్రజలు భయవిస్మయాలకు లోనైనారు. ప్రభుత్వం ఈ విషయమై ఉపేక్ష వహిస్తున్నందుకు నిరుత్సాహపడుతున్నారు.

కృష్ణాజిల్లాలో ఆకుమళ్లకు ఎలుకల పీడ

నివారణకు వ్యవసాయశాఖ కృషి

బందరు, జూన్ 21—

ఆకుమళ్లను నాశనంచేస్తున్న ఎలుకల దండును దండడానికి వ్యవసాయ శాఖకు చెందిన సంత మొక్కల తెగుళ్ల నివారణ సంఘంవారు జింక్, ఫాస్‌ఫైడ్‌ను అన్నంలో కలిపి పొలాలలో చల్లడం వల్ల అద్భుతంగా ఫలితం కనబడుతున్నదని తెలుస్తున్నది.

ఈ రాష్ట్రంలో వరిపంటకు ప్రముఖ కేంద్రమైన కృష్ణా జిల్లాలోని గన్నవరం, గుడివాడ తాలూకాలలోని మాగాణి భూములలో ఆకుమళ్లకు ఎలుకలవల్ల విపరీతంగా నష్టం కలుగుతున్నదట.

వ్యవసాయశాఖవారు రైతులకు 300 పౌనుల జింక్ ఫాస్‌ఫైడ్‌ను ఒక్కొక్కటి నాలుగు తులాలచొప్పున 3,000 పొట్లాలు కట్టించి రైతులకు పంచిపెట్టారు. జింక్‌ఫాస్‌ఫైడ్‌ను అన్నంలో కలిపి పొలాలలో చల్లాలి.

ఈవిధంగా చెయ్యడంవల్ల వేలకొలది ఎలుకలు చచ్చిపోతున్నవనీ, దాదాపు ఒకటిన్నర లక్షల యకరాల పంట రక్షింపబడ్డదని చెబుతున్నారు. ఒక యకరం ఆకుమడిని కాపాడడం అంటే రైతులకు 800 రూపాయలు ఆదా చెయ్యడమన్న మాట.

యలమంచిలి తాలూకా భూములకు నీటివసతి

ఇరిగేషన్ కమిటీ సూచనలు

యలమంచిలి, జూన్ 21—

యలమంచిలి తాలూకా ఇరిగేషన్ కమిటీ కార్యవర్గ సభ 18 వ తేదీన నక్కపల్లిలో శ్రీ వద్దుల వాసుదేవయుడుగారి అధ్యక్షతను జరిగింది.

తాలూకాలో వెంటవెంటనే ఇరిగేషన్ కమిటీని ఏర్పాటుచేసి, సదరు కమిటీలను తాలూకా కమిటీలకు అనుబంధసంస్థలుగా చేయడానికి తీర్మానించారు. సదరు కమిటీలను ఏర్పాటుచేయుటకు అధ్యక్ష కార్యదర్శులకు అధికారమిచ్చారు.

జమీందారుల ఇరిగేషన్ వనరులు గత రెండు, మూడు సంవత్సరములనుంచి చేయించుటలేదు. గాన, వెంటనే ప్రభుత్వమువారు చర్యతీసుకుని మరమ్మత్తులు చేయించవలసినదిగా అర్థించారు.

యలమంచిలి, దివి ఫిర్కాలు 1930 సంవత్సరమునాటినుంచి అతివృష్టి, అనావృష్టి దోషములకు గురిఅగుచున్నను ప్రభుత్వమువారు రెమిషన్ యిచ్చుటయేగాని, సదరు దోషములకు తగినచర్య తీసుకోనందున ఈ కమిటీవారు నిరుత్సాహాన్ని తెలుపుతున్నారు.

1936-37 సంవత్సరంలో కాంగ్రెసు మంత్రివర్గములలో జరిగిన వరాహ, శారదానదుల రిజర్వాయర్ ప్రతిపాదనలను వెంటనే అమలుపరచవలసినదిగా కోరుచున్నారు.

1946-47 సంవత్సరాలలో వరాహ, శారదా నదుల తాలూకు ప్రతిపాదనలు మద్యలో ఆపుచేసినారు. కాన, సదరు పనిని వెంటనే పూర్తి చేయవలసినదిగా కోరారు.

చెరువులు, కాలవలు మరమ్మత్తులు, సదరు ఆయకట్టుక్రిందనున్న రైతులకే కంట్రాక్టులు యివ్వవలసినదిగా ఈ కమిటీవారు కోరుచున్నారు.

శారదానదికి ప్రభుత్వంవారు కట్టించిన విమ్మకట్టుక్రింద తుని ఎస్టేటువారికి పారేరేవు 6 కాలువలు చిరకాలమునుంచి ఏటిలో కంచ, కట్టు కట్టుకొని, పారించడం రివాజుఅయివుండగా యిప్పుడు రాతికట్టలు కట్టి నీరును పారించుకొనుచున్నారు. గాన దిగువ కాలువలకు ఏమియు నీరు పారుటలేదు. సదరు రాతికట్టలు తీయించివేసి దిగువ కాలువలకు నీరు పారించేటట్లు చేయవలసినదిగా ఈ కమిటీవారు విజ్ఞప్తి చేశారు.

ఇదివరకు పైకట్టల విషయమై తుని ఎస్టేటువారు, చెరుకు ఎస్టేటువారు కాకినాడ సబ్ కోర్టులో దావాలుపడి రాతికట్టలు తీసివేయుటకు తీర్పులుకూడా అయినవి. కాని అమలుజరగలేదు గాన వెంటనే ప్రభుత్వమువారు సదరు తీర్పును అమలుజరిపించవలసినదిగా కోరుచున్నారు.

మద్యనిషేధ చట్టంక్రింద శిక్ష

కాళహస్తి, జూన్ 20 —

ఈ పట్టణంలో బలిజ పేటవాస్తవ్యుడు యానాది సుబ్బడు అనేవాడు తయారుచేసిన సారాయి పుచ్చుకున్న నేరానికి కాళహస్తి సబ్‌మేజిస్ట్రేటు వారికి వెరసి 6 మాసములు కఠినశిక్ష విధించారు.

తెలుగునాడు

విజయవాడ

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ కార్యవర్గ సమావేశం 19వ తేదీ సాయంత్రం 3-30 గంటలకు విజయవాడలో ఆంధ్ర పార్లమెంటుహౌసులో జరిగింది. శ్రీ వంద్రంగి కేశవరావుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభకు చిరకాలం సేవజేసిన స్థానిక వకీలు శ్రీ దల్లవల్లి సూర్యనారాయణ రావుగారి మృతికి సానుభూతి తెలియజేశారు. తగాదాలేని "తెలుగుజిల్లాలతో వెంటనే ఆంధ్రరాష్ట్రమును ఏర్పాటుజేసి వివాదాస్పదమైన ప్రాంతాలను ఐదు సంవత్సరాలలో నియమింపబడే సరిహద్దు కమీషన్ నిర్ణయానికి వదిలిపెట్టుట సమంజసమని. ఆ ప్రకారము జరిపించుటకు పట్టాభిగారికి అధికారమిప్పించుటకును తీర్మానించారు. జిల్లాబోర్డుల ఎన్నికలకు పోటీచేయదలచుకున్నవారు వారి దరఖాస్తులను 15 రోజులలోగా పంపుటకు కోరడమైనది, రాష్ట్ర హిందూమహాసభ సాధారణ సభ్యుల సమావేశము విజయవాడలో జూలై 3 వ తేదీన ఆదివారం జరుపుటకు నిశ్చయించారు.

బళ్లారి

బళ్లారిజిల్లా ఆంధ్రకాంగ్రెస్ కమిటీసమావేశం యిక్కడి కమిటీ కార్యాలయంలో శ్రీ టి. జి. తిమ్మయ్యగారి అధ్యక్షతను జరిగింది. జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే సెలక్షన్ కమిటీ ఎన్నికలు జరిగినవి. 32 మంది సభ్యులకు 25 మంది సమావేశానికి హాజరైనారు, శ్రీయుతులు వి. శంకరరెడ్డి, వెంకటేశ్వరరావు, టి. జి. తిమ్మయ్య, భీమప్రసాదుగార్లు సెలక్షన్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఆంధ్రరాష్ట్రంలో బళ్లారి జిల్లాలోని బళ్లారి, సిరిగుప్ప, హోస్పేట తాలూకాలను కూడా చేర్చవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

కొండిపర్రు

ఇటీవల కొండిపర్రు ఆశ్రమంలోని విద్యాపవంలో తూర్పు కృష్ణా జిల్లాకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం శ్రీ మాగంటి అంకినీడుగారి అధ్యక్షతను జరిగింది. జిల్లాబోర్డుకు పోటీలేకుండా ఎన్నుకోబడే అభ్యర్థులు పోటీచేస్తున్న సాటి అభ్యర్థుల విజయాన్ని సాధించడంకోసం ఖర్చు పెయ్యడానికి ఒక్కొక్కరు కనీసం 250 రూపాయలు విరాళ మివ్వవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు. దివితాలూకాలోని కల్లపల్లి ఫిర్కా జనాభా 80 వేల కంటె హెచ్చుగనుక శ్రీకాకుళం ఫిర్కాను వేరుచేసి, జిల్లాబోర్డుకు మరొక జనరల్ స్థానాన్ని ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు. తాలూకా, పట్టణకాంగ్రెస్ కమిటీల కార్యవర్గం ఎన్నికలు జరపడానికి కార్యదర్శి శ్రీ వై. కృష్ణమూర్తిగారికి అధికారమిస్తూ తీర్మానించారు.

కొండపేట

17 వ తేదీని కొండపేట గ్రామంలో నందిగామతాలూకా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠిగారిచే గాంధీ ప్రతిమ ఆవిష్కరింప బడింది, ఆయన గాంధీజీ ప్రతాపాన్ని గురించి అహింసా విధానాన్నిగురించి ప్రసంగించారు. శ్రీ కోరాడ వెంకటేశ్వర్లు (పశ్చిమ కృష్ణా రైతుకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి)గారు దేశంలోని వివిధ రాజకీయ పార్టీల ఆశయాలనుగురించి ఉపన్యసించారు. సాయంత్రం కొడవటికల్లుగ్రామం హరిజన పల్లెలో తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుల గౌరవార్థం హరిజనులు విందు చేశారు. త్వరలో ఆర్థిక స్వాతంత్ర్యమును పొందుటకు సూచనలు కనుపడుచున్నవి. గాన, ఓర్పు వహించి ప్రభుత్వమునకు తోడ్పడవలసినదిగ అధ్యక్షుడు చెప్పారు.

ఆదోని

ఇటీవల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు యిక్కడికివచ్చినప్పుడు కృష్ణదేవరాయ సహకార గృహ నిర్మాణసంఘం కాలనీకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో బళ్లారిజిల్లా కలెక్టర్ మిస్టర్ ఇ. సి. ఆల్లార్డిస్ అధ్యక్షతను పెద్దబహిరంగసభ జరిగింది. అధ్యక్షుడు ప్రసంగించిన తర్వాత, సంఘం డైరెక్టర్ శ్రీ హెచ్. సత్యనారాయణరావుగారు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. మంత్రి సంఘం చేసిన కృషికి సభ్యులను, అధ్యక్షుడు శ్రీ దక్షిణామూర్తిగారిని అభినందించారు. తరువాత మద్యనిషేధ కార్యక్రమంలో ప్రజలు ప్రభుత్వోద్యోగులకు సహాయపడవలసిందిగా ఆయన హెచ్చరించారు.

కాకినాడ

19 వ తేదీని కాకినాడ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో కోసలీయమహాజనసభ శ్రీ పొదిలి సీతారామయ్యగారి అధ్యక్షతను జరిగింది, సభకు విశాఖపట్నం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరైనారు. సభకు శ్రీ ముత్య సుబ్బారావుగారు అధ్యక్షుడుగా, శ్రీ శిష్టు వెంకటరమణమూర్తిగారు ఉపాధ్యాయుడుగా, శ్రీపసుమర్తి వెంకటజగన్నాథరావుగారు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడ్డారు. కోసలీయశాఖలో వివాహాలు కావలసిన బాలబాలికల వివరాలు గోత్రం, పేర్లు కోసలీయ మహాసభ కార్యాలయానికి తెలియపరచవలసిందిగా కోరారు. వివాహాలు ఒసంగువారు అధ్యక్షునిపేర పంపించవచ్చునని మరొక తీర్మానంచేశారు.

జమీగొల్వేపల్లి

జమీగొల్వేపల్లి శ్రీ వేణుగోపాల గ్రంథాలయ వార్షికోత్సవం 19 వ తేదీని గ్రంథాలయ భవనమున శ్రీ రావెళ్ళ హనుమంతరావుగారి అధ్యక్షతను జరిగింది. గ్రంథాలయం తరపున గత సంవత్సరం జరుపబడిన కార్యక్రమాన్ని తెలియజేస్తూ ప్రధాన కార్యదర్శి శ్రీ పొట్లూరి వెంకటాచలపతి రావుగారు రిపోర్టు సభ్యులకు చదివి వినిపించారు. నూతన సంవత్సరానికి శ్రీ రావెళ్ళ హనుమంతరావుగారిని అధ్యక్షుడుగా, శ్రీ పొట్లూరి వెంకటాచలపతిరావుగారిని ప్రధానకార్యదర్శిగా, శ్రీ వల్లూరు వల్లి బాపయ్యగారిని సహాయక కార్యదర్శిగా ఎన్నుకొనడంతో సభ ముగిసింది.

నిడదవోలు

నిడదవోలు పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 19 వ తేదీ సాయంత్రం గౌరీశంకరవిలాస సభలో శ్రీ గ్రంధి సూరరాజుగారి అధ్యక్షతను జరిగింది. మద్యనిషేధ కార్యక్రమంలో కాంగ్రెసువారు ప్రభుత్వ సిబ్బందికి తోడ్పడాలనీ. అట్లు సహాయం—చేయునప్పుడు కాంగ్రెసు సభ్యులకు గూండాల వల్ల ప్రమాదం సంభవించకుండా పోలీసువారు తగు రక్షణనివ్వవలసినదనీ, ఈ గ్రామంలో బియ్యం సప్లై సరిగాలేనందున వర్తకులు సరకుతెచ్చి మరుసటిదినమే సరకు అయిపోయినదని కొట్లుమూసివేస్తున్నారు. గనుక అట్లు జరుగకుండా ప్రతిరోజు కొట్లుతెరచి వుంచి, బియ్యం ప్రతిరోజు అమ్మించుచు ప్రభుత్వం ప్రజలకు సహాయపడవలసిందనీ కోరుతూతీర్మానించారు. సి. సి. సి. సొసైటీలకు బియ్యపు వ్యాపార మివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానము చేశారు.

న్యాయమూర్తిపై ముద్దాయి కసి

రాజమండ్రి సంఘటన

రాజమండ్రి, జూన్ 22 —

"ఇదే మీకు తగిన బహుమతి" అంటూ ఐదు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించబడ్డ ముద్దాయి గోవర్ధన్ అనే అతను నేడు బహిరంగంగా కోర్టులో పదిమంది ఎదుట సబ్ జడ్జి వైపుకు చెప్పు విసిరాడు. అతనికి ఇట్టి శిక్ష కొత్త కాదు. ఇదివరలో 12 సార్లు శిక్ష అనుభవించిన పాతకాపు గోదావరిరైల్వేస్టేషన్‌లో రైలుఎక్కబోతున్న ఒక ప్రయాణీకురాలి మెడలోనుంచి హారం దొంగిలించినందుకు ఇప్పు డీ శిక్ష విధించబడింది.

అతను విసిరిన జోడు గురితప్పి బెంచి గుమాస్తా బల్లమీద పడింది.

నిడదవోలు, జూన్ 20—

ఇప్పటికి రెండు మైళ్ళదూరంలో వున్న దారవరం గ్రామంలో కలరా వ్యాపించినది. ఇంతవరకు ఐదుగురికి ఈ వ్యాధి సోకింది. వారిలో ఇద్దరు మరణించారు.

సర్వస్వతంత్ర రిపబ్లిక్‌గా ఇండియా వర్ధిల్లడానికి పంచాయితీ రాజ్యమే సాధనం

—మంత్రి శ్రీ చంద్రమౌళిగారి వివరణ

రాజమండ్రి, జూన్ 22—

"మన దేశంలో సుస్థిరమైన శాంతి సౌఖ్యం, నెలకొనాలంటే, ప్రాచీన భారతీయ గ్రామ జీవనాన్ని పునరుజ్జీవింపజేయుటకన్న గత్యంతరం లేదు. గ్రామం సంఘానికి ఆత్మవంటిది. కులకక్షలుగాని, మతావేశాలుగాని లేకుండా, సహకార సంఘ ప్రచార సూత్రాలపై గ్రామంలోని నిత్య జీవితం ఆధారపడాలి. అట్టి గ్రామజీవితమే ప్రజాజీవితం. ఆ ప్రజా జీవితమే హిందూదేశ జీవితం." అంటూ నిన్న ఇక్కడ జయా టాకీసు హాలులో ఆంధ్రరాష్ట్ర పంచాయతీ ద్వితీయ మహాసభను ప్రారంభిస్తూ స్థానిక స్వపరిపాలనాశాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ఉద్ఘాటించారు.

మంత్రిజయాటాకీసుహాలులోనికి ప్రవేశించగానే, హాలు మేనేజర్ శ్రీ సి. హెచ్. సత్యనారాయణగారు ఆయనకు స్వాగతమిచ్చి పుష్పమాలాలంకృతుని చేశారు.

సభకు అధ్యక్షత వహించవలసిన శ్రీ కళా వెంకట్రావుగారు రానందున ఆ పీఠాన్ని శ్రీ చెరుకువాడ వెంకటనరసింహంగారు అలంకరించారు. తరువాత ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు ప్రతినిధులకు, మంత్రికి స్వాగతం చెబుతూ క్రిందివిధంగా తెలియజేశారు:

"పంచాయతీలకు స్వయం వ్యక్తిత్వం ఉండాలంటే నిర్మాణ నిర్వహణ స్వాతంత్ర్య మేకాకుండా తగినంత స్వంత ఆదాయంకూడా అవసరం. లేకపోతే మళ్ళీ ప్రభుత్వంమీద ఆధారపడవలసివస్తుంది. ఆర్థిక స్వాతంత్ర్యం కలిగించడానికి పరాధీనత పోగొట్టడానికి పరిపాలనా విధానంలో స్వంత ఆదాయంవిషయమై ప్రభుత్వం వారికి పంచాయతీలు తమ స్వాభిప్రాయాన్ని సూచించాలి: ఇందుకు రాష్ట్రంలోని వివిధప్రాంతాలలోని పంచాయతీ ప్రతినిధులు ఒకచోట సమావేశమై నిర్మాణాత్మకంగా బిల్లును విమర్శించి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచాలి. బిల్లు వివరాలలోకి వెళ్ళితే వెనుకటి పంచాయతీ చట్టాలకంటె చాలా ప్రశస్తంగా ఉన్నదని ఒప్పుకోతప్పదు.

"రాజులు మారినా, సామ్రాజ్యాలు ధ్వంసమైనా, గ్రామసీమలు పంచాయతీ పరిపాలన క్రింద శాంతి సుఖ సంపదలను అనుభవించినవి. గ్రామపరిపాలనా సౌష్ఠవం మహమ్మదీయుల కాలంలో కూడా చెక్కుచెదరలేదు. కౌటిల్యుని అర్థశాస్త్రంలోను, భారత రామాయణాది గ్రంథములలోను, జనపదములు ఎట్టి సుఖసంపదలను కలిగి ఎట్టి అధికారమునుబడసి మన్ననలను పొందెనివో ద్యోతకం కాగలదు.

"నేడు తిరిగి గ్రామసీమలు స్వయంపోషకత్వంలో వెలయవలెనంటే ప్రతి పల్లెటూరు ఒక రిపబ్లిక్‌గా ప్రజాస్వామిక పరిపాలనా సౌష్ఠవం స్వాతంత్ర్యం కలిగి విరాజిల్లాలి. గాంధీమహాత్ముడు పరదేశ ప్రభుత్వవిధానంనుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్ర్యమును సంపాదించుటయేగాక పరిపాలనా విధానం గ్రామ పంచాయతీల పునాదిపై నిర్మాణం కావలెనని అభిలషించారు. మూలంలోని పూర్వపలవలె పంచాయతీలలో అన్యోన్య అనుబంధం ఏర్పాటు చేస్తే బాగుండేది. అట్లుకాకుండా ఎవరికివారే యమునా తీరే అన్నట్లు ఏ పూరికాపూరా పంచాయతీ నిర్బంధంగా పెట్టుచున్నారు. పంచాయతీలు ఫిర్కాలో, తాలూకాలో, జిల్లాలో, రాష్ట్రంలో సంఘాలక్రింద ప్రవర్ధమానం కావాలి. ఈ పరస్పర అనుబంధం లేకపోవడం వల్లనే ప్రాచీనకాలంలో పంచాయతీలు విచ్ఛిన్నమై పోయాయి. పంచాయతీ ప్రతినిధులతో గూడిన జిల్లాసంఘం, తాలూకా ప్రతినిధులతో గూడిన మండలసంఘం, మండల ప్రతినిధులతో గూడిన రాష్ట్రపంచాయతీ సంఘం ఏర్పడాలి. ఈ సంఘాలు దక్షతతో పనిచేయడానికి పంచాయతీకి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎట్లాగో తాలూకా పంచాయతీ ఆఫీసర్, జిల్లాపంచాయతీ ఆఫీసర్, రాష్ట్ర పంచాయతీ ఆఫీసర్ ప్రత్యేకంగా నియోగింపబడాలి,

"దేశంలో పునర్నిర్మాణం జరగాలంటే, గ్రామాలు వాసయోగ్యంగా ఉండాలంటే, ప్రజలకు కడుపునిండా తిండి, బట్ట, నివసించడానికి యిల్లు వుండాలంటే పంచాయతీలకు స్వయంపోషకత్వం కల్పించి నడిపించే దక్షతగల స్వతంత్ర గ్రామ సేవావిభాగం పల్లెటూరునుంచి రాష్ట్రంవరకు ఉత్తమమైన సేవాసంస్థలు నియమింపబడాలి మునిసిపాలిటీలు జిల్లా బోర్డులతోపాటు వీటిని స్థానికసంస్థల ఇన్‌స్పెక్టరు తగిలించుట అసంగతం. నిరుపయోగం. స్థానిక పరిపాలనాశాఖామాత్యుని యాజమాన్యంక్రిందనే ప్రత్యేకంగా పంచాయతీల రిజిస్ట్రార్ జనరల్ రాష్ట్రం మొత్తానికి నియోగింపబడాలి. గ్రామోద్ధరణ పునర్నిర్మాణం ఆ ఉద్యోగికి ఏకైక లక్ష్యం కావాలి.

"ఇదివరకు శాసనంలో యిక్కనన్ను నిర్బంధం లేదు. ఇప్పుడు నిర్బంధం అయింది. గ్రామాలలో ప్రజాపీకం నివసిస్తున్నది పూరి గుడిసెలలోనే. పీటపై పన్ను వేస్తే పంచాయతీలకు వచ్చేది రవ్వ రొష్టమేగాని వచ్చే ద్రవ్యం అంతగా వుండదు. ఇండ్ల పన్నుతోపాటు బండ్లపన్ను, వృత్తిపన్ను విషయం కూడా అంతే.

"పల్లెటూళ్ళలో రోడ్లులేవు. మోకాలు బురదలో వెళ్లాలి. వేసంగిలో మంచినీళ్ళకు ఎన్నో పూళ్ళలో ప్రజలు తహతహ పడతారు. పారిశుద్ధ్యమా గ్రామపరిసరాలన్నీ దుర్గంధయుతమే. మరుగుదొడ్లులేవు. మందులు మాకులు లేవు. చదువు సంధ్యలు లేవు. ఇట్టి పరిస్థితులలో గ్రామాలు తక్కువరాలంటే ప్రభుత్వంవారు గ్రామాలలో వసూలుచేసే భూమి పన్ను అయినా కనీసం ఏగ్రామానికి ఆ గ్రామానికి యివ్వాలి. ప్రస్తుతం అట్లా యివ్వలేకపోతే ఏ గ్రామానికి ఆ గ్రామం వసూలుచేసే భూమిపన్నులో రూపాయకు పావలా ముందుగా యిచ్చి ప్రభుత్వంవారు యితర రాష్ట్రాలకు మార్గదర్శకులు కావాలి.

"తిరిగి గ్రామాలు స్వయంపోషకం కావాలంటే, కుటీర పరిశ్రమ పెంపొందాలంటే గ్రామ వృత్తులవారిని పంచాయతీలు పోషించి, వీరియానాముల పక్రమంగా జరిపించి వీరిచే పనిచేయించాలి. గ్రామంలో రక్షకభటులను ఏర్పాటుచేయాలి. మాన్యాలు అనుభవిస్తున్న గ్రామనౌకర్లు పంచాయతీ నౌకర్లు కావాలి. ఈ విధముగా జరిగిననాడే భారత సీమ స్వతంత్ర రక్షణకు అర్థమౌతుంది.

"ప్రభుత్వంవారు వయోజన వోటింగు హక్కు కలుగజేసి జిల్లాబోర్డుల అంతమునుంచి పంచాయతీలను తప్పించి స్వాతంత్ర్య వాతావరణమును స్వయంపోషకత్వం కలిగి దేశ సౌభాగ్యమునకు తోడ్పడునట్లు సర్వవిధముల గ్రామాభివృద్ధికనుగుణంగా వ్యవహరించుటకు తగిన సావకాశాలను అర్హతలను ఈ నూతన బిల్లులో కలుగజేసినందుకు స్థానిక పరిపాలనాశాఖా మాత్యులను అభినందించుచున్నాను."

తదుపరి తన ప్రారంభోపన్యాసంలో మంత్రి క్రింది విధంగా చెప్పారు:

"పంచాయతీ రాజ్యం స్వార్థరహితమైన శాంతిని, సంతృప్తిని నెలకొల్పి, నిరాడంబర జీవితానికి ఒక నాగరికతా చిహ్నంగా వెలయగలదు. ఇప్పటికి పెక్కు గ్రామాలలో ఆహారపదార్థాలు మొదలైన నిత్యజీవితావసరాలను వినిమయం చేయుటలో రూపాయంతో ముడిపెట్టకుండా ప్రత్యేక విలక్షణంతో గ్రామజీవనం ప్రశాంతంగా నడుస్తున్నది. మన పట్టణాల జీవితమంతా నేడు వ్యాపార జీవితంగా మారినందువల్ల గ్రామజీవితంలోని కట్టుబాట్లు రూపుమాసినవి. మన సంఘ జీవితంలో ఆర్థిక నైతికరాజకీయ వాతావరణాలకు సుస్థిరమైన పునాది గ్రామమే. గ్రామమే ఒక వ్యక్తి. వ్యక్తికి స్వాతంత్ర్యంవుండవచ్చును కాని, అది దుర్వినియోగింప బడ్డప్పుడు అనర్థదాయకమవుతుంది. స్వలాభం కన్నా ఇతరుల లాభంకొరకు మనం పాటుపడినప్పుడు సర్వమానవ భ్రాతృత్వం కలుగగలదు.

పంచాయతీ బిల్లులోని ముఖ్యవాక్యాలపై వచ్చిన కొన్ని విమర్శలకు సమాధానంగా ఆయన క్రిందివిధంగా చెప్పారు:

"500 జనాభా గలిగిన గ్రామంలో పంచాయతీ పాలన ప్రారంభించాలని నా అభిమతం. 10, 15 వేల జనాభా కలిగిన గ్రామాలకే వర్తింపచెయ్యాలని కొందరు మిత్రులు చేసిన సూచనను నేను అంగీకరించజాలను. అట్లు చేసినచో పెద్ద గ్రామాలు చిన్నగ్రామాలను మ్రింగివేయగలవు.

"అధ్యక్షుడు ప్రజలందరిచేత ఎన్నుకోబడ్డవాడే నిజమైన ప్రజాపరిపాలన గ్రామంలో ఏర్పడుతుంది. స్విట్జర్లండులో ఈ పద్ధతే ఆ సంవత్సరాలనుండి అమలుపోతున్నది. అమెరికాలో న్యాయమూర్తులనుగూడా ప్రజలచే ఎన్నుకొంటున్నారు.

"ఏ పంచాయతీకి ఆ పంచాయతీ స్వయంపోషకమై పరిపాలనా నిర్వహణ సాగించాలి. అట్లు చేయకోలేనినాడు అది ప్రాణంలేని సుందర విగ్రహంగా మాత్రమే పరిణమించగలదు. రాబోవు పంచాయతీరాజ్యం ఒక సర్వ స్వతంత్రమైన రిపబ్లిక్‌గా మారగలదు.

"ఎనిమిది నెలల క్రితమే యీ బిల్లు తయారైనప్పటికీ ఇంతవరకు శాసనసభలో ప్రవేశపెట్టబడకుండుటకు కారణమేమని కొందరికి సందేహం కలగవచ్చు. ప్రజలయొక్క అభిప్రాయాన్ని తెలుసుకొనకుండా బిల్లును ఆమోదింపచేసిననాడు అది ప్రజా ప్రభుత్వం అనిపించుకోదు. బిల్లులో పొరపాటులేవని నేను చెప్పుటలేదు. వాటిని మీ అమూల్య సలహాలవల్ల దిద్దుకొనుటకు సిద్ధంగా వున్నాము. గ్రామాలలో వైషమ్యం తగాదాలు ఈ బిల్లువల్ల ఏర్పడవచ్చునని చాలా మాటలు నాకు వుత్తరాలుకూడా వచ్చినవి.

అనుభవజ్ఞులైన యిద్దరు లేక ముగ్గురితో కూడిన ఒక కమిటీ మద్రాసుకు వచ్చినయెడల అన్ని విషయాలు సావకాశంగా చర్చించుకోవచ్చు.

"గాంధీజీ బోధించిన సూత్రాలను అనుసరించి ఈ బిల్లు ప్రకాశ్యుదయంకొరకు అంకురార్పణ చేశాము. దేశంలో మానవజీవితం దుర్భరంకాకుండా సామాన్యప్రజలకు సుఖజీవనం యేర్పడాలనే ఆదర్శంతోనే ఈ బిల్లును ప్రవేశపెడుతున్నాము —

"ఈనెల 27 వ తేదీని శాసనసభలో ఈబిల్లులోని అంశాలు చర్చించబడి సెలక్టు కమిటీకి అప్పగించినతరువాత రెండు నెలలు అన్ని విషయాలు తీక్షణంగావిచారించుటకు అవకాశంవున్నది. ఈలోపుగా మీ అభిప్రాయాలను గమనించి అవసరమైతే సవరణలుజరిపి. ఒక సమగ్ర రూపానికి ఈబిల్లును తీసుకొనివచ్చినమీదటనే ప్రవేశపెట్టడమవుతుంది, ఈ లోపుగా బిల్లు శాసన మౌతుందనే వార్త పత్రికల్లు"

మహాసభ జయప్రదంగా జరగాలని కోరుతూ రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు, మద్రాసు ప్రధాని శ్రీ కుమారస్వామిరాజాగారు, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు, మంత్రులు, శ్రీయుతులు భక్తవత్సలం, నీలం సంజీవరెడ్డి, డాక్టరు రాజన్‌వద్దనుంచి వచ్చిన సందేశాలను, శ్రీముప్పూరి శివరామ కృష్ణయ్యగారు చదివారు.

శ్రీ చెరుకువాడ నరసింహంగారు తమ అధ్యక్షోపన్యాసంలో క్రింది విధంగా తెలియజేశారు.

"స్వార్థరహితులై, ఉత్తమ సంస్కారానికి చెందిన వ్యక్తులు పంచాయతీరాజ్యపాలన సాగించినప్పుడే [illegible] రామరాజ్యం సుస్థిరంగా నెలకొనగలదు. ఈ బిల్లువల్ల అపకారం జరుగుతుందనే భయం, ఉపకారం జరగదేమోననే సందేహం చాలామందికి ఉన్నది. ధనానికి నిర్మాత ప్రాధాన్య మిచ్చినచాలు అనర్థం తప్పదు. పంచాయతీ న్యాయ విచారణ సందర్భంలో ఏ గ్రామానికి ఆ గ్రామంలోకంటే, కొన్ని గ్రామాల సముదాయానికి 50 మేలు, లేక లక్ష జనాభాకు ఒకచోట ఒక ఫిర్కాకోర్టు నెలకొల్పి విచారణ సలిపే పద్ధతి సమంజసంగా వుంటుందని నా అభిప్రాయం. ఆ విచారణమీద హైకోర్టుకు మాత్రమే అప్పీలు చేసుకునేటట్లు ఏర్పాటుచేయాలి."

పిమ్మట, మంత్రికి ఆంధ్రదేశ కోఆపరేటివ్ యూనియన్ పట్టణ విద్యార్థికాంగ్రెస్, జిల్లా విద్యార్థికాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్, మోటారు కార్మికుల సంఘం, గాంధీ పురగృహ సహకారసంఘం, ఇన్నీస్‌పేట కోఆపరేటివ్ అర్బన్‌బ్యాంకి కృష్ణా కోఆపరేటివ్ స్టోర్సు, రజకసంఘం, కోటిలింగాల వ్యవసాయ పనివార్ల సంఘం చేనేత కోఆపరేటివ్ సొసైటీ పీసర్సు గృహనిర్మాణసంఘం మొదలగు సంస్థలవారు సన్మాన పత్రాలు సమర్పించారు.

మధ్యాహ్నం మంత్రి శానిటోరియం, చూచుటకు వెళ్లినప్పుడు మార్గమధ్యంలో చేనేత పారిశ్రామికుల గృహ నిర్మాణ సంఘంవారి గృహనిర్మాణ స్థలాన్ని చూపించారు.

ప్రభుత్వ వైద్యశాలను శానిటోరియాన్నిమంత్రి సందర్శించారు. పట్టణంలో కొన్ని కొన్ని వీధులలోని పారిశుద్ధ్య పరిస్థితిని గమనించారు. సాయంకాలం గోదావరి సెంట్రల్ కో-ఆపరేటివ్ స్టోర్సువారు మంత్రికి ఆల్పాహారవిందు చేశారు. అప్పుడు జరిగిన సన్మాన పత్రానికి కృతజ్ఞత తెలుపుతూ కో-ఆపరేటివ్ సంస్థల అభివృద్ధికై ప్రభుత్వంమీద ఆధారపడ్డంకంటె ఉత్పత్తివిధానంలో యెక్కువ కృషిసలిపి స్వయంపోషకత్వంమీద ఆధారపడుట శ్రేయస్కరమని సలహాయిచ్చారు.

ఉదయం గోదావరిస్టేషన్‌లో మంత్రి దిగగానే శ్రీయుతులు చిక్కాల వెంకటరత్నం (ఎం.ఎల్.ఏ) అప్పాప్రగడ కామేశ్వరరావు (ఎం. ఎల్. ఏ) మునిసిపల్ చైర్మన్ ఏ. బి. నాగేశ్వరరావు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు కె. యస్. నరసింహరావు, కార్యదర్శి మూలపేరాస్వామి రెడ్డి, మూర్తి నరసన్న, పిసుపాటి రామారావు, జిల్లాకలెక్టరు శ్రీ బాల సుబ్రహ్మణ్యం పిళ్లేగార్లు పోలీసుసూపరింటెండెంటు శంకరనారాయణ్ ప్రభృతులు పురప్రముఖులు ఆయనకు ఘనస్వాగత మిచ్చారు.

జాపూడి సంఘటన

166 మంది అరెస్టు

(మన విలేఖరి)

[illegible], జూన్ 21—

జాపూడి గ్రామం పోలీసు స్టేషన్‌పై ఈ నెల 11 వ తేదీన కమ్యూనిస్టులు దాడి చేసిన సందర్భంలో పోలీసులు కాల్పులు జరిపినప్పుడు గుండుదెబ్బవలన మరణించిన వ్యక్తి మాదవరం కాపురస్తుడు శెట్టి సుబ్బయ్య (35) అనే హరిజన కమ్యూనిస్టు అని తెలినది. ఈ సందర్భంలోనే జాపూడి, మున్నవ, పచ్చల తాడిపర్రు, ముప్పాళ, బ్రాహ్మణ కోడూరు, మాదవరం వగైరా గ్రామాలలో 105 మంది అరెస్టు చెయ్యబడినారు. వారిలో బ్రాహ్మణ కోడూరు గ్రామ మునసబ్ రామినేని దశరథరామయ్యగారు వున్నారు.

ఇప్పటికి అరెస్టు చేయబడినవారు మొత్తం 166 మంది. వీరందరూ రిమాండునందుంచబడినారు—

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు కార్యవర్గ అత్యవసర సమావేశం జూన్ 26 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ ఆంధ్ర రత్న భవనంలో జరుగుతుంది.

స్టేన్సు కంపెనీవారి తేయాకులయొక్క

ఆహ్లాదకరమైన పరిమళమే వాటిని అన్నిచోట్లనూ అభిమాన పాత్రములుగా చేయుచున్నది

Stanes TEAS



స్టేన్సు కంపెనీవారు పైన ఉదహరింపబడినవియే గాక ఎత్తయిన నీలగిరి శిఖరములలో పెంచిన తేయాకున్నూ, జి. ఓ. పి. యున్నూ, పెకో సౌషాంగ్ తేయాకుయున్నూ, తేయాకు పొడియున్నూ చిల్లరగా 20, 40, 50 పౌనుల పొట్లములలో సప్లయిచేయగలరు.

పూర్తి వివరములకై దయచేసి యీ క్రిందివారికి వ్రాయుడు:

ది యునైటెడ్ కాఫీ సప్లయ్ కంపెనీ లిమిటెడ్

(మేనేజింగ్ ఏజెంట్లు — టి. స్టేన్సు అండ్ కో లిమిటెడ్ — కోయంబత్తూరు)

1. శ్రీ కరణం హనుమంతరావుగారు, వర్తకులు, కాకినాడ.
2. ఎన్. సి. హెచ్. మల్లప్పరాజుగారు, మున్సిపాల్సరర్సు రిప్రెజెంటేటివ్, బెజవాడ.

లూకాస్ బ్యాటరీలు



దీర్ఘకాలం మన్నిక గలవి

బొంబాయి
15, న్యూ క్వీన్స్ రోడ్.
ఫోన్ : 28301

కలకత్తా
46, వెల్లెస్లీ స్ట్రీట్.
ఫోన్ : CAL. PK. 2576—7

మద్రాసు
పాటుల్లాస్ రోడ్, మౌంట్ రోడ్.
ఫోన్ : 86941

పరిమళభరితమైన పరిశుభ్రత



SELWEL CHEMICAL INDUSTRIES,

Salem Depot, P. B. 46, Mattencheri, Cochin.

కొత్త పన్నులు విధించినా మద్రాసు ప్రభుత్వం బడ్జెట్టులో మిగిలిన లోటు దాదాపు మూడు కోట్లు

కొత్త పన్నులు ప్రస్తుతానికి మరి విధించబడవని ఆర్థిక మంత్రి హామీ

మోటారుబండ్లపై అదనపు పన్ను ప్రతిపాదనలకు అసెంబ్లీ ఆమోదం

మద్రాసు జూన్ 22—

“మోటారుబండ్లపై అదనంగా పన్ను విధించడంవల్ల దాదాపు నూరు లక్షల రూపాయలవరకు హెచ్చు ఆదాయం రాగలదని ప్రభుత్వం భావించింది. కాని, సెలక్ట్ కమిటీ చేసిన సవరణలవల్ల ఈ మొత్తం 70 లక్షలకు తగ్గిపోయింది,” అంటూ, ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, మోటారుబండ్లపై అదనపు పన్ను విధింపు బిల్లుపై సెలక్టు కమిటీ నివేదికను అసెంబ్లీ నేటి సమావేశంలో ప్రతిపాదించారు.

బడ్జెట్టు లోటును పూడ్చడానికి ప్రభుత్వం తలపెట్టిన కొత్త పన్నులన్నింటిలోకి దీనివల్లనే ఎక్కువ ఆదాయం రాగలదని, మిగతా పన్నులవల్ల దాదాపు 40 లక్షలవరకు ఆదాయం రాగలదని అంచనా వేయబడిందని ఆయన ఈ సందర్భంలో వివరించారు,

ఈ కొత్త పన్నులవల్ల బడ్జెటు లోటు నాలుగు కోట్ల రూపాయలలోను దాదాపు ఒక కోటి రూపాయలు మాత్రమే కలిసివస్తున్నవని, ప్రస్తుతానికి ఈ ప్రతిపాదనలతోనే సంతృప్తిపడవలసి వున్నదనికూడా ఆయన పేర్కొన్నారు.

చర్చానంతరం, ఈ సెలక్టుకమిటీ ప్రతిపాదనలను అసెంబ్లీ ఆమోదించింది.

మంత్రి గోపాలరెడ్డిగారు ఇంకా ఇలా ప్రసంగించారు:

“బడ్జెట్టులోటును పూర్తిగా కూడదియ్యడానికి మనం తగు ఉపాయాలను అన్వేషించవలసి వున్నది,

కాని ఈలోగా రాజ్యాంగ చటం ఆమోదించబడగలదు. అప్పుడు కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య ఆదాయం పంపకం ఏ రీతిలో జరుగగలదో నిర్దిష్టంగా తెలుస్తుంది. ఈ సందర్భంలో ఇంతవరకు అపరిష్కృతంగా నిలిచివున్న సమస్యలన్నింటినిగురించి చర్చించడంకోసం ఇండియా ఆర్థికమంత్రి, త్వరలో రాష్ట్రాల ఆర్థిక మంత్రులందరిని ఆహ్వానించి ఒక సమావేశం జరుగనివున్నదని తెలుస్తున్నది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతానికి ఈ ప్రతిపాదనలతో సంతృప్తిపడి వుండవలసి వున్నది.”

సెలక్టు కమిటీ చేసిన సవరణలను వివరిస్తూ ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఇలా అన్నారు: [illegible] నడుస్తున్న బస్సులలో ప్రయాణీకునికి ప్రతి మూడేసి మాసాలకు, ప్రస్తుతం చెల్లించబడుతున్న 1[illegible] రూపాయలతో సహా, 30 రూపాయలు మాత్రమే పన్ను వసూలు చెయ్యాలని సెలక్టు కమిటీ నిర్ణయించింది:—

ఈ సందర్భంలో మైలుకు మరొక అరపైస (అంటే మొత్తం అరున్నర పైస అన్నమాట) అదనం చార్జీ యజమానులు వసూలు చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పుడు సెలక్టు కమిటీ సవరణ ననుసరించి ప్రతిబస్సు రోజు 1కి ప్రతి ప్రయాణీకునకు ఏ కొంచెమో తక్కువగా రెండు అణాలు నాలుగు పైసలు చెల్లించవలసి వస్తున్నది.

ఇక బస్సులలో తిరిగే బస్సుల దగ్గరనుంచి ప్రతి మూడేసి మాసాలకు ప్రతి ప్రయాణీకునికి 23 రూపాయలు పన్ను వసూలు చేయవలసి వున్నది. అయితే ఇక్కడ బస్సు యజమానులు ప్రయాణం ఛార్జీలు పెంచడానికిలేదు. వాటిలో నిలబడి ప్రయాణం చేసే ప్రయాణీకులపై పన్ను ఏమీ విధించబడదు.

ఇంక ప్రయివేట్, పబ్లిక్ బస్సులన్నీ ప్రస్తుతంలో చెల్లిస్తున్న పన్నులో నూటికి 33 1/3 వంతులు అదనంగా చెల్లించవలసి వస్తుంది, (ఈ సందర్భంలో అర్ధరూపాయి గాని, అంతకు మించిగాని వుంటే ఒక రూపాయగా పరిగణించబడగలదు) ఇవి మొదట్లో నూటికి 50 వంతులు పన్ను అదనంగా చెల్లించాలని నిర్ణయించబడింది. కాని సెలక్టు కమిటీ ఈ మొత్తాన్ని మూడవ వంతుకు తగ్గించింది.

మద్రాసునగరంలోను, ఇతర ప్రాంతాలలోను తిరుగుతున్న టాక్సీలపై మొదట అనుకున్నట్లు నూటికి 50 వంతులు కాక నూటికి 25 వంతులు మాత్రమే అదనంగా పన్ను విధించాలని సెలక్టు కమిటీ నిర్ణయించింది.

ఇక ప్రైవేటుకారులు, మోటారు సైకిళ్ళపై నూటికి 20 వంతులు అదనంగా పన్నువిధించాలని సెలక్టు కమిటీ నిర్ణయించింది.

పుదుక్కోట సరిహద్దులలో తిరిగే బస్సులన్నీ ఈ అదనపు పన్నులనుంచి మినహాయించబడినవి. అయితే ఈ మినహాయింపు సౌకర్యం కొత్త బస్సులకు పాత బస్సుల స్థానే ఉపయోగించబడే కొత్త బస్సులకు వర్తించదు. కొంత భాగం ఈ రాష్ట్రంలోను మరి కొంత భాగం ఇతర రాష్ట్రంలోను, నడిచే బస్సుల దగ్గరనుంచి నూటికి 33 1/3 వంతులు అదనంగా పన్ను వసూలు చేయడానికి సెలక్టుకమిటీ నిర్ణయించింది.

రోజుకు 50 మైళ్ళకు మించకుండా ప్రయాణం చేసేబస్సులు ఈ అదనపు పన్నులు చెల్లించ నవసరంలేదని సెలక్టుకమిటీ నిర్ణయించింది.

కార్పొరేషన్, మునిసిపాలిటీలు నిర్వహించే కన్సర్వెన్సీలారీలు సైతం ఈ పన్నునుంచి మినహాయించబడగలవు.

విద్యాసంస్థలు నిర్వహించే బస్సులు స్వంతకార్లవలె పరిగణించబడతాయి. అందువల్ల వాటికి వర్తించే నిర్ణయమే వీటికి వర్తిస్తుంది. వ్యవసాయ లారీలకు ఈ అదనపు పన్నుల మినహాయింపు ఏమీ వుండదు.”

ఇండియాలో అన్ని రాష్ట్రాలలోకన్నా మద్రాసు రాష్ట్రంలోనే మోటార్లపై పన్ను ఎక్కువ అన్న విమర్శను ప్రస్తావించి శ్రీ గోపాలరెడ్డిగారు ఇలా అన్నారు: “ఇండియాలో అన్ని రాష్ట్రాలలో కన్న ఎక్కువరోడ్లు ఈ రాష్ట్రంలోనే వున్నాయి. వీటిని అభివృద్ధి చేయడానికి సైతం ఈ రాష్ట్రంలోనే ఎక్కువగా డబ్బు ఖర్చు పెట్టబడుతున్నది. విశేషించి గ్రామసీమలలో కూడా రోడ్ల అభివృద్ధికి డబ్బు ఖర్చు పెట్టబడుతున్నది.

అసెంబ్లీలో చర్చ

సెలక్టు కమిటీ నివేదికపై చర్చను బేగం అమీరుద్దీన్ ప్రారంభించింది. ఈ ప్రతిపాదనలు ఆమోదించబడిననాడు అనేకమంది చిన్న యజమానులు తమ వ్యాపారానికి స్వస్తి చెప్పవలసి వస్తుందని ఆమె అన్నది.

పల్లెటూళ్ళలో, జిల్లాలలో రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నవని ఆమె విమర్శించింది.

ప్రయివేట్ కార్లపై పన్నులు విధించడం అన్యాయమని విమర్శిస్తూ కారు వున్న వారందరూ ధనవంతులుగా భావించరాదని అన్నది. పెద్ద కారులపై పన్ను పయ్యడం న్యాయంకాని చిన్న కారులపై పన్ను విధించడం న్యాయంకాదని, సర్జన్స్ వగైరా వైద్యవృత్తికి చెందినవారికి కారు ఒక అవసరమని ఆమె అన్నది.

ప్రజలపై కొత్త పన్నులు విధించడానికి ఇది అదను కాదు కనుక ఒక ఏడాదివరకు ఈ ప్రతిపాదనలను నిలిపి వుంచడం మంచిదని ఆమె ఆర్థిక మంత్రికి సలహా ఇచ్చింది

మిస్టర్ హమీద్‌ఖాన్ ప్రసంగిస్తూ మోటారు బండ్లపై హెచ్చుపన్నులు విధించడంవల్ల వచ్చే అదనం ఆదాయంనుంచి కార్పొరేషన్‌కు, మునిసిపాలిటీలకు హెచ్చు మొత్తం ఇవ్వవలసిందని విజ్ఞప్తి చేశారు. ఈ మొత్తంలోనుంచి కొంత భాగాన్ని రోడ్లమరమ్మతుకు ఖర్చు పెట్టగలమని ఇదివరలో చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోనందుకు ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.

శ్రీమతి అమ్మన్నరాజా ప్రసంగిస్తూ ఈ ప్రతిపాదనలను బలపరచింది. కొత్త బస్సులు నడపడానికి పర్మిట్లకోసం విపరీతంగా దరఖాస్తులు రావడం ఒక్కటే ఈ వ్యాపారం ఎంతలాభకరమైనదో చెప్పడానికి మంచినిదర్శనమని ఆమె అన్నది. ప్రాంతాలలో బస్సులను నడుపుకునే హక్కును ప్రభుత్వం వేలంవేసేటట్టయితే ప్రభుత్వానికి విపరీతమైన సొమ్ము రాగలదని ఆమె సూచించింది.

స్వంతకార్లపై పన్ను విధించరాదని, జిల్లాలలో టాక్సీలపై పన్నువిధించడం కూడా అంత వాంఛనీయం కాదని ఆమె సూచించింది,

మిస్టర్ రజా ఖాన్ ప్రసంగిస్తూ, మోటారు బండ్లపై పన్ను విధించడం సహేతుకం కాదని చివరకు ఇందువల్ల మధ్యతరగతివారికే ఎక్కువ దెబ్బ తగులగలదని అన్నాడు.

శ్రీ యం. కె. నటేశచెట్టియార్ ప్రసంగిస్తూ వ్యవసాయపుపనులకోసం ఉపయోగించే లారీలపై అదనంగా పన్ను విధించరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మోటారుబండ్లపై అదనంగా పన్ను విధించడం దేశ కాలపరిస్థితులకు అనుగుణ్యంకాదని ఆయన విమర్శించారు. మిస్టర్ కె యం. సీతీ సాహెబ్ ప్రసంగిస్తూ, కొత్త పన్నుల ప్రతిపాదనలు సామాన్యులందరికీ అతిభారం కావడమేకాకుండా, రవాణా పరిశ్రమను నిర్వహిస్తున్నవారికి సైతం ఇందువల్ల దెబ్బ తగులగలదని విమర్శించారు.

మద్యనిషేధం వంటి ప్రజోపయోగకరములైన సంస్కరణలను అమలు జరపడంవల్ల బడ్జెట్‌లో కలిగిన లోటును పూర్తిచేయడానికి కొత్త పన్నులు విధించవలసివచ్చినా, అందుకు ఇది తరుణంకాదని, పరిస్థితులు చక్కబడేవరకు బడ్జెట్టు నిధినుంచి డబ్బుతీసి లోటు పూడ్చుకోవడం మంచిదని సూచించారు.

ఈ కొత్తపన్నులపట్ల ప్రజలందరూ ఎంతో అసంతృప్తి చెందివున్నారని ఆయన అన్నాడు.

మిస్టర్ పి. కక్కన్ ప్రసంగిస్తూ ఈ కొత్త పన్నుల ప్రతిపాదనలను బలపరిచాడు.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారుకూడా కొత్త పన్నులను బలపరిచినా జిల్లాలలో బస్సులరేట్లు హెచ్చింపదలపెట్టినందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ విధంగా రేట్లు హెచ్చించడానికి అనుమతించడంకంటె బస్సుల నిర్వహణ ఖర్చును తగ్గించడానికి ప్రయత్నించడం మంచిదని ఆయన సూచించారు. ఏవో రెండు మూడు బస్సులు పెట్టుకొని పొట్ట పోసుకుంటున్న చిన్నచిన్న యజమానులను ఈ పన్నునుంచి మినహాయించడం మంచిదని ఆయన సూచించారు.

శ్రీ టి. విశ్వనాథంగారు ప్రసంగిస్తూ కార్పొరేషన్, మునిసిపల్ లారీలను, ఆహార పదార్థాలను చేరవేసే లారీలను కొత్త పన్నునుంచి మినహాయించడం మంచిదని సూచించారు.

శ్రీ యస్. యస్. వరదాచారిగారు ప్రసంగిస్తూ ప్రయివేట్ కార్లపై పన్ను విధించడాన్ని బలపరచారు. కాని కొత్త, పన్నులు విధించడంవల్ల యజమానులకు వ్యాపారం దెబ్బతిని అనేకమంది బస్సు యజమానులు వ్యాపారం వదిలిపోగలరని, అనేక బస్సులను నడుపుతున్న పెద్ద యజమానులుసైతం లాభం లేకుండా నడుపుకున్న ప్రాంతాలలో దెబ్బతినవచ్చునని ఆయన సూచించారు.

జిల్లాలలో బస్సులు ఏ పరిస్థితిలో వున్నవో వివరిస్తూ ఈ పన్నులవల్ల రాష్ట్రంలో ప్రయాణాలు చౌకగా, భద్రంగా జరిగే ఏర్పాట్లను ప్రభుత్వం చేయజాలదని ఆయన అన్నారు.

“మద్రాసునగరంలో 300 ప్రభుత్వం బస్సులు తిరుగుతున్నాయి. వీటివల్ల సాలీనా తొమ్మిది లక్షల రూపాయలు లాభంవస్తున్నదని భావించబడుతున్నది. అయినా ప్రజలకు మనం తగు సౌకర్యాలు చెయ్యలేకపోయాం, అలాంటప్పుడు ఇంతకన్న చాలా తక్కువమంది ఎక్కువదూరం ప్రయాణంచేసే పల్లెటిప్రాంతాలలో పన్ను హెచ్చు చేయడం భావ్యమేనా?” అని ఆయనప్రశ్నించారు

ఒకవేళ పన్ను హెచ్చుకావడంతో చిన్న యజమానులు వ్యాపారంనుంచి వైదొలగేపక్షంలో ప్రభుత్వం ఆ ప్రాంతాలలో బస్సులను నడపడానికి వెంకోచించరాదని ఈయన అన్నారు.

ప్రయివేటు బస్సుల యాజమానులు ప్రయాణికులకు చేస్తున్న సౌకర్యాలు ఏమీ లెక్కలోనికి రాదగినవికావు లేవు. బస్సులకోసం ప్రజలు అలాగ ఎండ, వానలకు తడుస్తూ నిలిచివుండవలసివస్తున్నది. వీటన్నింటిని సరిచేయగల సామర్థ్యం ఒక్క ప్రభుత్వానికేకలదు.

ఇక ఈ బస్సుల నడిపే సిబ్బందికి సంబంధించినంతవరకు ప్రభుత్వమే తాను నిర్వహించే బస్సుల సిబ్బందిని సక్రమంగా చూడలేనప్పుడు ప్రయివేటు యజమానులు వీరికి అన్నిసౌకర్యాలు కలుగ చేయగలరనే విశ్వసనీయంకాదు, రైల్వేలలోవలెనే ప్రభుత్వంసైతం తన క్రింద పనిచేసే మోటారు కార్మికులకు అన్ని సౌకర్యాలు కలిగించాలని ఆయన సూచించారు.

శ్రీ యం. పట్టాభిరామయ్యగారు ప్రసంగిస్తూ కొత్తపన్నులవల్ల శైశవస్థలో వున్న ఈ పరిశ్రమ ధ్వంసమై పోగలదని వాదించారు

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ప్రసంగిస్తూ స్వంతకార్లపై పన్ను విధించడాన్ని సమర్థించారు. కొత్తపన్నుల ప్రతిపాదనలనుకూడా బలపరిచారు.

శ్రీ నాగప్ప ప్రసంగిస్తూ స్వంతకార్లపై పన్నును బలపరిచారు. బస్సులపై పన్ను విధించడంవల్ల చివరకు బస్సులలో ప్రయాణంచేసే వారు ఇబ్బంది పడగలరని ఆయన అన్నారు.

ఈ మంత్రివర్గం హయాంలో రాష్ట్రంలో బస్సు సర్వీసులన్నింటిని జాతీయం చేయవలసిందని విజ్ఞప్తి చేశారు. అంతట సభవారు ఫలహారాలకు లేచారు.

ఫలహారా నంతరం అసెంబ్లీ తిరిగి సమావేశమైనప్పుడు ప్రసంగిస్తూ రాయలసీమ జిల్లాలలో బస్సు సర్వీసులను నడుపుతున్న సహకార సంఘాలకు ఆర్థికసహాయం చేయవలసిందని విజ్ఞప్తిచేశారు.

మిస్టర్ చిన్న కాశిక్ ప్రసంగిస్తూ మోటారు బండ్లపై అదనపుపన్ను విధించడాన్ని బలపరిచారు. అయితే బస్సురేట్లను పెంచడం ప్రజలకు ఇబ్బంది కాగలదని వాదించారు.

మిస్టర్ యల్. సి పయస్ ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితులలో అదనంపన్నులు విధించడానికి తాను వ్యతిరేకినని, బడ్జెటు లోటును పూర్తిచేయడానికిగాను మద్యనిషేధ కార్యక్రమంలో కొన్ని మార్పులు చేయడం మంచిదని సూచించారు.

మిస్టర్ సలాం ప్రసంగిస్తూ ఈ కొత్త పన్నుల సమస్యపై ఎన్నికలలు పలువవలసిందని ఆర్థికమంత్రిని సవాలుచేశారు. పెట్రోల్ కారణవల్ల బస్సు యజమానులు బస్సులను ఎక్కువగా నడిపించడం లేదని, “స్పేర్ బస్సు”లపై పన్ను విధించడం అన్యాయమని ఆయన వాదించారు.

శ్రీ కామేశ్వరరావుగారు ప్రసంగిస్తూ కొత్త పన్నుల ప్రతిపాదనలను బలపరిచారు

మిస్టర్ అటావుల్లా ప్రసంగిస్తూ ముందుముందు ప్రభుత్వం ఆయా ప్రాంతాలలో బస్సులను నడుపుకునే హక్కును వేలంవెయ్యడం మంచిదని సూచించారు.

శ్రీ పి. గోవిందమీనన్ ప్రసంగిస్తూ ప్రజామోదం పొందని ఇలాంటి ప్రతిపాదనలను వదలుకొని, అవసరమైతే రిజర్వునిధినుంచి కొంత సొమ్ముతీసి బడ్జెటులోటును పూడ్చడం మంచిదని సూచించారు.

ఆర్థికమంత్రి సమాధానం

మోటారుబండ్లపై పన్ను ఎక్కువ చేయాలనే ఈబిల్లుపై సభ్యుల అభిప్రాయాలు ఒకేమాదిరిగా లేవని చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు చెప్పారు, చిన్న ఖాజియర్ మొదలగు సభ్యులు పన్నులను సమర్థించగా, మరికొందరు ఈ పన్నులమూలంగా మోటారు యజమానులకు చాలా దెబ్బతగులుతుందని, వారు వ్యాపారం మానివేస్తారనీచెప్పారు. ఈ పన్ను మూలంగా యజమానులు బస్సులనునడపడం నిలిపివేస్తే ప్రభుత్వం ఆబస్సు మార్గాలను స్వయంగా నడపాలని కూడా కొందరు హామీకోరారు. రాష్ట్రంలో బస్సుల నిర్వహణను గురించి ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలియవనిమాట నిజమే, అయినా ఈపన్నులు మాత్రం ఏమీ ఆధారంలేకుండా వేయడంలేదని శ్రీ గోపాలరెడ్డిగారు పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆర్థిక సలహాదారు కొన్ని బస్సు కంపెనీల రికార్డులు పరిశీలించి తెలియజేసిన వివరాలు తమవద్ద కలవని ఆయన వివరించారు

బస్సుల నిర్వహణకు సంబంధించిన వివరాలను రోజూ జిల్లా రవాణా అధికారికిగాని, పురాతరికిగాని తెలియజేయాలని యజమానులకు ఆదేశించే విషయమై ఆలోచిస్తున్నామని, యిందువలన సరియైన లెక్కలు తెలుస్తాయని భావిస్తున్నామని ఆర్థిక మంత్రి తెలియజేశారు.

1931లో టోలుగేట్లు రద్దుచేసినపుడు మొదటిసారిగా మోటారు బండ్లపై పన్ను విధించబడినది. అప్పటినుంచి ఎన్ని పన్నులు పెరిగినా, ఈ పన్ను ఒకేమాదిరిగా వున్నదని ఆయన చెప్పారు. మూడుమాసాల కొకసారి సీటుకు రు 13 లు అదనంగా చెల్లించడంవలన యజమానులకు పెద్ద నష్టం సంభవిస్తున్నట్లు రుజువైతే ఈ పన్నును తగ్గించవలసినదిగా తిరిగి కోరడానికి తనకు అభ్యంతరం లేదన్నారు. అలాగే మైలుకు అరపైస చొప్పున రేట్లలో అదనంగా అంగీకరించబడిన పెంపుదల చాలదని రుజువుచేస్తూ ఎక్కువ కోరడానికి యజమానులకు హక్కుకలదని ఆయన స్పష్టపరిచారు. ఈ విషయాలన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చర్య తీసుకోడానికి వీలైనవేనని ఆయన చెప్పారు, ఈ పన్నువలన ఎవరికినష్టం కలిగించడం తమ వుద్దేశం కాదని, గ్రామప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించి మోటారు యజమానులు ఎటా ఎక్కువ డబ్బు సంపాదించుకోవాలనే తమ కోరిక అని శ్రీ గోపాలరెడ్డిగారు పేర్కొన్నారు.

స్థానిక సంస్థలకు పరిహారం

శ్రీ గోపాలరెడ్డిగారు ఇంకా యిలా చెప్పారు: “టోలుగేటు పన్ను కంటె మోటారుబండ్ల పన్నువలన నాలుగురెట్లు ఆదాయం వస్తున్నదని, అందుచేత కార్పొరేషన్‌కు యిచ్చే పరిహారం ఎక్కువ చేయాలని మిస్టర్ అబ్దుల్ హమీద్ ఖాన్ అన్నారు. టోలుగేట్లు రద్దువలన స్థానిక సంస్థల ఆదాయానికికలిగే నష్టం భర్తీ చేస్తామని మాత్రం అప్పుడు ప్రభుత్వం వాగ్దానం చేసింది. ఆ ప్రకారం మొదట్లో మోటారు బండ్ల పన్ను వలన చాలా తక్కువ

(మిగతా 2 వ పేజీలో)

దేవదాస్ గాంధి ఇండియా ప్రయాణం

లండన్, జూన్ 22—

హిందూస్థాన్ టైమ్స్ పత్రిక ఎడిటర్ దేవదాస్ గాంధి రేపు ఉదయం ఇండియాకు బయలుదేరుతున్నారు.

లేక్‌సక్సెస్‌లో వార్తా సేకరణ స్వాతంత్ర్యంపై జరిగిన సమావేశానికి హాజరై దేవదాస్‌గాంధి ఇండియాకు వెళుతున్నారు.

[illegible]

సవరను రేటు

మద్రాసు, జూన్ 23

అమ్మకం పన్ను	రు. అ. పై.	
సవరం చిల్లరధర	76. 0.0	
పాళ్ళా బంగారం	118. 0.0	
మూసా బంగారం	11[illegible]- 4.0	
వెండి పందతులాలు	1 6 0.0	
వెండి తులం	1-14 6	
ఆముదం		
"తిరువణ్ణూరు"		
(500 పౌన్లు) బారువ	3.0- 0.0	
కొబ్బరినూనె		
(37 పౌన్లు) గం డబ్బా 1 కి	31.4.9	
వేరుశెనగ గింజలు		
(531 పౌనులు) మెసిన్ వరకు బజారు ధర	181- 0.0	
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	364-0.0	365-0.0
పంచదార		
చిల్లర ధర) వీసె 1.3	1. 5.0	
బోరా (25 పౌనులు)	12-12.0	
షుగర్ (క్యాండీకి ..)	13- 0.0	
ఫ్లవర్ షుగర్ (క్యాండీ) ..	13. 8.0	
కర్పూరం (4 అందరు)	91-0.0	92.0.0

న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్క్, జూన్ 22—

నేటి ఓపెనింగు	29 43
నేటి [illegible] జింగు	29 40

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ త్రయోదశి శుక్రవారం జూన్ 24-వ తేదీ

త్రయోదశి పగలు 3-33 గంటలవరకు
రోహిణి నక్షత్రం పూర్తిగా
వర్జ్యం: రా॥ 9-53మొదలు 11-33గంటలవరకు



ఇంటిలోగాని, క్లబ్బులోగాని, నౌకలోని గదులలోగాని ఏనుగ మార్కు జనపనార తివాసిలు, మెట్ల వరుసలమీద పరుచుటకు, అలంకారముకొరకు వేయు తెలుపు వాడినయెడల చావడులకు, మెట్ల వరుసలకు వన్నె తెచ్చుటేగాక సుఖమును, ఆనందమును, గౌరవమును ఒసగును. ఇందు రంగులలోగాని, మాదిరిలోగాని ఎన్నికకు అనేక రకములు గలవు. అవి ఆశ్చర్యముగా బహుకాలము మన్నును.

బిర్లా జ్యూట్ మాన్యుఫాక్చరింగ్ కో లిమిటెడ్

మేనేజింగు ఏజంట్లు: బిర్లా బ్రదర్సు లిమిటెడ్, 8 రాయల్ ఎక్స్ఛేంజి ప్లేస్, కలకత్తా.
డిస్ట్రిబ్యూటర్లు: మదరాసు నగరం: వి. ఎం. రత్నం, 98, నైనియప్ప నాయక్ స్ట్రీట్, మదరాసు 3.
విశాఖపట్నం, గోదావరి, గంజాం జిల్లాలకు: శ్రీపాద రామయ్య, కాకినాడ.
మిగిలిన మదరాసు రాజధాని: మాడరన్ ట్రేడ్ ప్రొమోటర్స్, గాంధి నగర్, విజయవాడ.
సికిందరాబాద్ (దక్కన్): పెనిన్సులార్ ప్రొడ్యూస్ కంపెనీ, ఆంధ్రా ఇన్స్యూరెన్సు బిల్డింగ్, కింగ్స్‌వే, సికిందరాబాదు.

పండు మీ జీవితం ఆఖరివరకు ఫలితం చెప్పును



పితురార్జితం, స్వార్జితం, యితర ప్రావర్తి సంప్రాప్తయోగం, కాయిలా గండములు, యెన్ని వివాహాల వివరం, సంతాన సంప్రాప్తం, బంధుమిత్ర శత్రు కారణములు, భూములు, గృహయోగ లక్షణములు, విద్య వుద్యోగ వివరం, బిజినెస్ లేక యితర వృత్తులు, ధనజాతకమా ఋణ జాతకమా, భక్తి స్థానకయోగ, దేశాంతరప్రఖ్యాతి, స్థానం మార్పు వివరములతో తిరుమానం అంత్యం పైసరకు భూత భవిష్యత్ వర్తమానంలో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీకు యిష్టమగు ఒకపండు పేరున్ను, మీ యింటిపేరు, తండ్రిపేరు, మీ పేరు షుమారు వయస్సువేసి, కార్డువ్రాసే టైంవ్రాస్తూ మీ సరియగు అడ్రసుతో పంపితే 3 రోజులలో మీ జాతకము వ్రాసి పంపుతాము. యిందుకు చార్జీ వీ పి తో సహా రు. 3-8-0 లు మేము పంపిన ఫోగట్టా సరిలేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించి చూడుడు.

మరియు నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం

కొందరికి దుష్టనవగ్రహములవల్ల దశమధ్యంకలిగి పట్టేపనులు యిష్టప్రకారం జరగక, విద్య భిన్నం, ఉద్యోగ చిక్కులు, బిజినెస్ నష్టములు, జాయింట్ అపకారం, లావాదేవీ ఋణ కారణం, సర్కార్ వ్యవహార చిక్కులు, ఆటంకములు, వృత్తులు చెడిపోవడం, బంధువులలో యితరులలో చేసే పనులలో శత్రువులు, స్త్రీ సమంధ కుచితఘాతక వ్యతిరేకములు, అనవసర ఖర్చులు, త్రిప్పట, తనకున్న యింట్లోవారికి శరీరదోషములు, సుఖంపోషణ తగ్గి, విచారములు, యితర్లతో అనవసర ఆలోచనలు, గృహవృద్ధితగ్గి అన్ని పీడింపులు కలిగివుండును. యిలాంటి ఖర్మదోషములు గలవారికి యీ మళయాళసమందం అమరియాత్‌వల్ల 41 రోజులు సాధనతో తయారు చేయబడిన బీజ అక్షరములుగల నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం పై దోషములుక్కాను 3 సంవత్సరములు గ్యారంటీగా శాంతిపర్చి మంత్రకారణం చేతబడి ప్రయోగం సాగక పై దోషములకు పనిచేయును యిందుకు ఛార్జి తాయిత్తు వి. పీ. తో సహా రు. 7-10-0 లు. ఆడవారికి గ్రహ రక్షకా చేరి దోషంకు పన్ను మొగపిల్లవారికి, ఆడపిల్లలకు మోహిని దోషంకు, సంటిబిడ్డలకు, బాలగ్రహాకు గ్యారంటీ తావీజులు వున్నవి. కోరేవారికి వివరములు తెల్పుతాము.

20 సం॥ నుంచి గుంటూరులో ప్రఖ్యాతిగాంచిన— ఇట్లు,

M. IBRAHIM KHAN
Astrologer, Pothurivari Thota, Guntur (M & S. M. Ry.)



నూటికి నూరుపాళ్లు!

తాజా వెన్నను రసాయన శాస్త్రరీత్యా పరీక్షించి అతి శుభ్రము, ఆరోగ్యకరమైన పద్ధతులపై కాచిన “స్వాన్ బ్రాండ్” నెయ్యి ...
—మీ అభిమాన పాత్రముకైన

“స్వాన్ బ్రాండ్” | ఫ్రూటాల్ - స్క్వాషులు
పరబత్‌లు - జాములు
మామిడి గుజ్జు

తయారుచేయుచున్నవారే మీ కందచేయుచున్నారు గనుక—

..... నమ్మకంగా వాడండి!!

ది ఇండియా క్యానింగ్ యిండస్ట్రీస్ లిమిటెడ్, బెజవాడ

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the “Indian Express” Press, Old Madras Club Compound “CLUB HOUSE”, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 148
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
25-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

పరీక్ష — నెగ్గినట్టా? నెగ్గనట్టా?

సూరత్, జూన్ 23—
మొన్న మార్చిలో జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఒక విద్యార్థి ఉత్తీర్ణుడు కావడం అస్పష్టంగానూ సంభవించింది.

దామూభాయ్ పటేల్ (నవసారి విద్యార్థి) జూన్ 6 వ తేదీన ప్రకటించబడిన పరీక్ష ఫలితాలలో తన నంబరు కనబడకపోగా, మార్కులకోసం వ్రాసుకొన్నాడట. అతనికి రెండు మార్కుల లిస్టులు వచ్చినవట. ఒక లిస్టు ప్రకారం అతడు ప్యాసుకాలేదు మరొకలిస్టుప్రకారమైతే, ప్యాసైనాడు. ఈ రెండింటిలో ఏదినిజమో తెలియక ఆవిద్యార్థి సతమతమౌతున్నాడు.

కొమింటాంగ్ సుప్రీం కౌన్సిల్

నాయకత్వానికి చాంగ్ కై-షేక్ సమ్మతి

కాంటన్, జూన్ 22—
కొమింటాంగ్ కొత్త సుప్రీం కౌన్సిల్ నాయకత్వం వహించడానికి జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ సమ్మతించినట్లు చైనీస్ ప్రభుత్వ ప్రధాని మార్షల్ ఎన్. సి. షాన్ నేడు ప్రకటించాడు.

జనరలిస్సిమో చాంగ్-కై-షేక్ ప్రభుత్వంలో ఏ పదవినీ స్వీకరించడని, కొమింటాంగ్ పార్టీ విధాన నిర్ణయంలోనే పాల్గొంటూ వుంటాడనికూడా ప్రధాని అన్నాడు.

జూన్ 26 వ తేదీన "రోషియా దినోత్సవం" జరపవలసిందని తూర్పుపంజాబు సోషలిస్టుపార్టీ వారు ఒక సర్క్యులర్‌లో రాష్ట్రంలోని అన్ని సోషలిస్టు సంస్థలకు తెలియచేశారు.

"పఠానులపై పాకిస్థాన్ ప్రభుత్వాన్ని సహించము"

బ్రిటన్‌లోని ఆఫ్ఘనిస్థాన్ రాయబారి విస్పష్ట ప్రకటన

వివాద పరిష్కారానికి బ్రిటన్ మధ్యవర్తిత్వాన్ని కోరనున్నారట

లండన్, జూన్ 23—
వాయవ్య రాష్ట్రంలోను, తన సరిహద్దును చేరివున్న పర్వత ప్రాంతంలోను నివసిస్తున్న 70 లక్షల మంది పఠాన్‌ల భవితవ్యానికి సంబంధించి తనకు, పాకిస్థాన్‌కు మధ్య ఏర్పడిన వివాదం పరిష్కారం సందర్భంలో తోడ్పడవలసిందిగా ఆఫ్ఘనిస్థాన్ బ్రిటన్‌ను కోరబోతున్నదని బ్రిటన్‌లోని ఆఫ్ఘన్ రాయబారి సర్దార్ ఫైజ్ మహమ్మద్‌ఖాన్ నేడిక్కడ విశదం చేశాడు.

"ఇది ఆఫ్ఘనిస్థాన్‌కు చావు బ్రతుకుల సమస్యవంటిది. లక్షలాదిమా జాతీయులను తన రాజ్యంలో కలిపి వేసుకోడానికి పాకిస్థాన్ చేస్తున్న కుత్సిత యత్నాన్ని పూర్తిగా విఫలం గావించే వరకు మేము నిద్ర పోబో"మనికూడా ఆయన ఉద్ఘాటించాడు.

సర్దార్ మహమ్మద్ ఇప్పుడే కాబూల్‌నుంచి ఇక్కడికి తిరిగివచ్చాడు. పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆయన ఈ క్రింది విషయాలను కూడా చెప్పాడు—

"ఆఫ్ఘనిస్థాన్‌కు ఇది జీవన్మరణ సమస్య. అఖండకొలదిగావున్న మా అనుంగు సోదరులను పాకిస్థాన్‌లో మేము ఎన్నటికి చేరనీయము.

"ఈ వివాదంలో బ్రిటన్ తోడ్పాటు కావాలని ఆఫ్ఘనిస్థాన్ కోరుతున్నది.

"కొండజాతుల ప్రాంతాన్ని ఆక్రమించి, వాయవ్యరాష్ట్రంలో ఇదివరలో అధికారం చెలాయించిన బ్రిటన్, ఈ రాష్ట్రం చాలాకాలంగా ఆఫ్ఘన్ ప్రాంతానికి చెందినదైనప్పటికీ, పాకిస్థాన్‌కు కట్టబెట్టింది గనుకనే ఆఫ్ఘన్-పాకిస్థాన్ వివాద పరిష్కారం సందర్భంలో బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ సహాయాన్ని పొందదలిచాము.

"విపరీతమైన యుద్ధం, రక్తపాతంలేకుండా ఈసమస్య పూర్తిగా పరిష్కారం కావాలని మేము కోరుతున్నాము.

"వాయవ్య రాష్ట్రంలోని పఠానులు, కొండ జాతుల ప్రాంతాలు ఆఫ్ఘనిస్థాన్‌కు ఒక రక్షణ శ్రేణివంటివి. తూర్పుదిక్కునుంచి ఆఫ్ఘనిస్థాన్ దక్షిణ ప్రాంతాలమీద దండయాత్రను నిరోధించడానికి ఈ ప్రాంతాలు మాకు పెట్టనికోటలు.

"ఆఫ్ఘన్ జాతికి చెందిన 70 లక్షల మంది పఠాన్‌లను పాకిస్థాన్‌లో చేర్చడానికి పాకిస్థాన్ ప్రభుత్వం ప్రయత్నిస్తే, విప్లవం తథ్యమని, విపరీతమైన నష్టం జరగగలదని మేము ఆందోళన చెందుతున్నాము. పాకిస్థాన్ పునః పరిశీలన చేసుకొనని సందర్భంలో విప్లవంకూడా ప్రజ్వరిల్లగల సూచనలు వున్నవి."

కొండజాతుల ప్రాంతాలవల్ల ఆఫ్ఘనిస్థాన్ వైఖరిని వివరిస్తూ ఆయన ఇలా అన్నాడు:—

"డ్యురాండ్ శ్రేణినుంచి, సింధునదవరకుగల ఏ ప్రాంతాలనుకూడా ఆక్రమించుకోవాలనే వుద్దేశం మాకు లేదు. ఆ ప్రాంతం స్వతంత్ర ప్రతిపత్తి కలిగి వుండాలని మాత్రమే మా ఉద్దేశ్యం. అసలు అది ఆఫ్ఘన్ భూభాగమే. అలెగ్జాండర్ రోజులలోకూడా అక్కడ ఆఫ్ఘనులున్నారు.

"కొండజాతుల ప్రాంతాలు—వజీర్లు ఆఫ్రిదీలు, తదితర జాతులు నివసించే ప్రాంతాలు—ఏనాడు బ్రిటిష్ ప్రాంతంకాదు, దీని స్వాతంత్ర్యం ఇదివరలో గుర్తించబడింది.

"అసలు వాయవ్య రాష్ట్రాన్ని పాకిస్థాన్‌లో అంతర్భాగంగా మేము గుర్తించబోము. పైగా సరిహద్దు పర్వత ప్రాంతంకూడా తనకే చెందుతుందని పాకిస్థాన్ వాదిస్తున్నది. దీనికేమి చెప్పడు సమ్మతించజాలము. ఈ ప్రాంతాని కంతటికీ "పఠానిస్థాన్" అని, "పుస్తూనిస్థాన్" అని పేరు. ఇంతకు మేము కోరేదల్లా ఒక్కటే పఠానులను స్వతంత్ర పౌరులుగా గుర్తిస్తు ఈ పుష్తూనిస్థాన్‌ను తన రాజ్యంలోని భాగంగా పాకిస్థాన్ ప్రభుత్వం పరిగణించకుండా వుండాలి మాత్రమే.

"మావలెనే, పాకిస్థానీల వలెనే, పఠానులు కూడా ముస్లిములే. అయితే, రెండు తెగలవారు ఒకే మతానికి చెందిన వారైనంత మాత్రంచేత వారిలో ఒక తెగ మరొక తెగచేత పరిపాలింపబడడానికి అంగీకరించాలని ఎక్కడా లేదు.

"మా సరిహద్దును ఆనుకొనివున్న ప్రాంతంలోని ఆఫ్ఘనులు పాకిస్థాన్‌చే పరిపాలింపబడడానికి ఎన్నడూ సమ్మతించ బోరన్నది మాత్రం నగ్న సత్యం."

పర్షియా, ఇరాక్‌ల విజ్ఞప్తి

టెహరాన్, జూన్ 23—
సరిహద్దు ప్రాంతం విషయంలో తలయెత్తిన వివాదాన్ని సుహృద్భావంతో శాంతియుతంగా పరిష్కరించుకోవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌లకు పర్షియా, ఇరాక్‌లు కలిసి వేర్వేరు సంయుక్త సందేశం పంపించాయి.

"మీ దయాధర్మభిక్షం మాకు అక్కరలేదు": లియాకత్ ఆలీకి కాశ్మీర్ జవాబు

"మీరు మీ ఆకలి తీర్చుకోగలిగితే, అదే పదివేలు"

శ్రీనగర్, జూన్ 23—
"కాశ్మీరువల్ల పాకిస్థాన్ ప్రభుత్వం దయ, దాక్షిణ్యాలు చూపదలచుకోవడం వచ్చిమోవనమని పాకిస్థాన్ పరిపాలనను భరిస్తున్న "ఆజాద్ కాశ్మీర్" ప్రజలందరికి సువిదితమే" అంటూ జమ్ము-కాశ్మీర్ ప్రభుత్వ ప్రతినిధి ఒకడు, కాశ్మీర్ సంస్థానంలో తిండికొరత ఏర్పడిందని పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్‌ఆలీఖాన్ ఆరోపించటం సత్యదూరమని వ్యాఖ్యానించాడు.

"పాకిస్థాన్ దయా ధర్మభిక్షం కాశ్మీర్ ప్రజలకేమీ అక్కరలేదు. వారు దానికోసం పడిగాపులు పడి కూర్చొనలేదు" అని ఆయన ఈసడించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"తమ సహాయం ఏమీ అక్కరలేదని మాకు ఏదో త్యాగం కలిగిస్తు తాననకపోతే పాకిస్థాన్ ప్రధాని తన దేశంలోనే తిండిలేక మలమల మాడుతున్న తూర్పు బెంగాల్ ప్రజలకు ఏదో కొంత ఉపకారంచేస్తే బాగుంటుంది. కాశ్మీర్ ప్రజల ప్రధానాహారం బియ్యం. ఈ బియ్యం కాశ్మీర్ లోయలో మణుగు 14 రూపాయలకు అమ్ముతున్నది. కాని పశ్చిమ పంజాబులో ఇదే బియ్యం మణుగు 16, 17 రూపాయలకు, తూర్పు బెంగాలులో మణుగు 50 రూపాయలకు అమ్ముతున్నది.

జమ్ము-కాశ్మీర్ సంస్థానానికి 10,00,000 మణుగుల బియ్యం, గోధుమ, మొక్కజొన్న ప్రత్యేకించబడినవి. ఇందులో ఆరులక్షల మణుగులు పరుకు సంస్థానానికి చేరింది. ఇందులో మూడు లక్షల మణుగులు గత ఎనిమిది వారాలలో కాశ్మీర్ లోయకు పంపించబడింది. వచ్చే మూడు వారాలలో మరొక లక్ష మణుగులు అక్కడికి పంపుతున్నాము ప్రజలకు, కావలసినవన్ని ఆహార ధాన్యాలను చౌకగా సరఫరా చెయ్యడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది."

ఆజాద్-కాశ్మీర్‌లో ప్రజల అవస్థ దుర్భరంగావుంది, వీటానికి వారు ఎంతో దురదృష్టవంతులు.

ఆజాద్ కాశ్మీర్ ప్రాంతాలలో తిండిలేక మలమల మాడిపోతున్న ప్రజలపై దయతలచి ఉదితంగా ఆహారపు పార్సెళ్ళు పంపవలసిందని నవాబ్ గుర్మనీ కటికరాళ్ళు సైతం కరిగేటట్లు కరుణాజనకంగా విజ్ఞప్తిచేసి ఇంకా ఎన్నోరోజులు కాలేదు. ఇంతలోనే, ఇప్పుడు పాకిస్థాన్‌లో పుష్కలంగా దొరుకుతుంది అయితేనేమి? బికనీర్ ఎదురుగా, పాకిస్థాన్ పాలనలో వున్న ప్రాంతంలో సేరు ఒక రూపాయి ధరకు అమ్మబడుతున్నది. ఇక ఇండియా ప్రాంతంలో సేరు ఆరు అణాలు. మహా ఎక్కువైతే ఆరున్నర అణాలు. అంతే.

నిజంగా కాశ్మీర్ లోయలో ఆహారపరిస్థితి అంత అధ్వాన్నంగావుంటే ప్రభుత్వం అంతమంది యాత్రికులను అలా రానిస్తుందా? రోజు రోజుకూ వారి సంఖ్య మితిమీరిపోతున్నది.

కాశ్మీర్ కమిషన్ వైఖరి

కాశ్మీర్ లోయలో ఆహారపదార్థాలను ప్రజలకు పంచిపెట్టడానికి తగు ఏర్పాట్లుచేసి పెట్టవలసిందని పాకిస్థాన్ ప్రధాని కాశ్మీర్ కమిషన్‌కు ఒక లేఖ వ్రాశాడు.

కాశ్మీర్ కమిషన్ దానికి జవాబు వ్రాస్తూ, ఆహార పదార్థాలను పంచిపెట్టే సంగతి ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు తమలో తాము తేల్చుకోవాలని స్పష్టంచేసినట్లు తెలుస్తున్నది.

లండన్, జూన్ 23—
రాయల్ విమానదళంలో ఉపయోగించబడుతున్న జెట్ ఫైటర్ విమానాల ఇంజనులను తన ఉపయోగానికి తయారుచేసి సప్లయి చెయ్యవలసిందని యూగోస్లావియా కోరగా బ్రిటన్ నిరాకరించింది.

పెద్ద పరిశ్రమలను హఠాత్తుగ ఆపరాదని ఢిల్లీ ఉత్తరువు

—నెలరోజుల నోటీసు కావాలని హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 23
ఇండియా ప్రభుత్వానికి నెలరోజులు ముందుగా నోటీసు యివ్వకుండా ఏ పెద్ద ఫ్యాక్టరీనిగాని మూసివేయడానికి వీలులేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం తగు నిర్బంధాలు ఏర్పరచిందని నేడు ప్రకటించబడింది. ఈ చర్య వలన సత్ఫలితం కలగనిచో, అత్యవసర పరిస్థితులలో ఆయా పరిశ్రమలను స్వాధీనం చేసుకోవడమో లేక ఏవిధంగా నడపవలసిందీ నిర్ణయిస్తూ ప్రభుత్వమే ఉత్తరువులు జారీచేస్తుంది.

గతవారంలో కొన్ని పరిశ్రమలను మూసివేయడంవల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించడం కోసం పరిశ్రమల, కార్మికుల ప్రతినిధులతో ఇండియా ప్రభుత్వం ఒక స్థాయీ సంఘాన్ని త్వరలో నెలకొల్పనున్నది.

పరిశ్రమలు మూసివేయబడినందున ఏర్పడిన పరిస్థితిని ప్రతి సందర్భంలో పూర్తిగా పరిశీలించి, ఆయా సందర్భాలలో తీసుకోదగిన చర్యలను గురించి ఈ కమిటీ ఇండియా ప్రభుత్వానికి సిఫారసు చేయగలదని నేడు ఒక పత్రికా ప్రకటన వెలువడింది.

ఈ సందర్భంలో ప్రభుత్వం చేసిన ప్రకటన పూర్తిపాఠం ఇది: కొన్ని బట్టలమిల్లులు, ఒకటి రెండు పారిశ్రామిక సంస్థలు, గత కొలదివారాలలో అనేక కారణాలచేత, మూసివేసినసంగతి ఇండియా ప్రభుత్వానికి తెలియవచ్చింది ప్రభుత్వం ఈవిషయాన్ని పూర్తిగా పరిశీలించి పరిస్థితి అంత విషమంగా లేదని, మామూలుగా జరిగే ఒక పారిశ్రామిక సంస్థను మూసివేయడం అసాధారణంకాదని భావించింది అయినా దేశంలో పెద్ద పారిశ్రామిక సంస్థ ఏదీకూడా ఒక నెలరోజులు ముందుగా ప్రభుత్వానికి తెలియపరచకుండా మూసివేయబడకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోదలచింది.

ఈసందర్భంలో కార్మికుల, పరిశ్రమల ప్రతినిధులతో ఇండియా ప్రభుత్వం ఒక ఈ స్థాయీ సంఘాన్ని నియమించదలచుకున్నది. పరిస్థితులను పరిశీలించి ప్రతి సందర్భాన్ని జాగ్రత్తగా పరిశీలించి, ఆయాసమయాలలో ఇండియా ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను గురించి ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సలహాచెబుతూవుండడం స్థాయీ సంఘం విధి.

తమతమ ప్రాంతాలలో ఇటీవల మూసివేయబడిన, లేదా త్వరలో మూసివేయనున్న పారిశ్రామిక సంస్థల వివరాలను తెలుపవలసిందని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలను కోరింది. ఈ విధమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తూ పారిశ్రామికవేత్తలు రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలతో సహకరించగలరని ఇండియా ప్రభుత్వం భావిస్తున్నది. ప్రతి సందర్భంలోను జాతి శ్రేయస్సుదృష్ట్యా ఒక పరిశ్రమలో ఉత్పత్తి నిరంతరం యథాప్రకారం జరుగుతుండవలెనా? అట్లయిన పక్షంలో ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకోవలసివున్నది? అనే విషయాలనుగురించి ప్రభుత్వం ఆలోచించగలదు. అసాధారణ పరిస్థితులలో ఆయా పరిశ్రమలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొనివ్యయంగా నిర్వహించడానికిగాని, ఫలానావ్యక్తిచే నిర్వహింపవలసిందనిగాని ప్రభుత్వమే ఉత్తరువులు జారీచేయగలదు.

అట్లాంటిక్ సంధిని వెంటనే ధ్రువపరచవలసిన ఆవశ్యకత

ఆచిసన్ హెచ్చరిక

వాషింగ్టన్, జూన్ 22—
అమెరికన్ విదేశాంగ మంత్రి డీన్ ఆచిసన్ నేడు క్రింది ప్రకటన చేశాడు:

"జర్మనీ పట్ల అగ్రరాజ్య ఒప్పందం సంతృప్తికరంగా ఒడంబడిక కుదరకపోవడమే, ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికను ధ్రువ పరచడానికి సైనికసహాయ ప్రణాళికను అమెరికన్ కాంగ్రెస్ ప్రస్తుత సమావేశంలోనే ఆమోదించడానికి బలమైన కారణం."

రెండు గంటలసేపు చర్చలు జరిపిన అమెరికన్ సెనేటు విదేశ వ్యవహారాల సంఘంలో పాల్గొని వచ్చిన పిదప ఆచిసన్ ఈ ప్రకటన చేశాడు.

ఇండొనీసియా సమస్యా పరిష్కారం

ఇంకను అనేక ప్రతిబంధకాలు కలవట

న్యూఢిల్లీ, జూన్ 23—
డచ్-ఇండొనీసియన్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడానికి ముందు అనేక విభేదాలపై ముందుగా సమాధానం కుదరవలసి వుందని ఇండొనీసియన్ రిపబ్లికన్ కార్యాలయంవారు నేడు ప్రకటించారు.

డచ్-ఇండొనీసియన్ విభేదాలను గురించి ఆ ప్రకటనలో యిలా వివరణ జరిగింది.—

"ఒక విభేదం ఏమంటే, 1948 డిసెంబర్ 19 కి పూర్వం రిపబ్లికన్ అధికారం కింద వున్న ప్రాంతాలలో అనేక నూతన ప్రభుత్వాల స్థాపనకు డచ్ అధికారులు ప్రయత్నాలు చేయడం, దానికి ఉదాహరణం, తపానూర్ ప్రతినిధుల కౌన్సిల్ అనేదాన్ని డచ్ అధికారులు గుర్తించడం. ఇది రోయెన్-రోయెమ్‌ల ఒడంబడికలోని షరతుల క్లాజును ఉల్లంఘించడమే కాగలదు."

"భద్రతాసమితి జనవరి 28 వ తేదీన చేసిన తీర్మానం ప్రకారం రిపబ్లికన్ ప్రాంతాలనుంచి సైన్యాలను క్రమక్రమంగా ఉపసంహరించడం జరగాలి కాని ఈనాడు ఇండొనీసియా కమిషన్ చేసిన ప్రకటనలో ఈ విషయం ఎక్కడా సూచితము కాలేదు"

అడ్మిరల్ నిమిట్జ్

తన రాజీనామా వార్త అసత్యమని ప్రకటన

లేక్‌సక్సెస్, జూన్ 23—
కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వాహకుడుగా మిత్రరాజ్యసమితిచేత నియమించబడిన అడ్మిరల్ నిమిట్జ్ నేడిక్కడ మాట్లాడుతూ, కాశ్మీర్ విషయమై మిత్రరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వీలీ ఉత్తరువుల కోసం తాను ఎదురుచూస్తున్నానని చెప్పాడు.

కాశ్మీర్ యుద్ధవిరమణ ఒడంబడిక పై ఇండియా, పాకిస్థాన్‌లమధ్య ప్రతిష్టంభన ఏర్పడింది గనుక, తాను రాజీనామా చేస్తానని బెదిరించినట్లుగా ప్రకటించబడిన వార్తలలో ఏవిధమైన సత్యంలేదనికూడా వివరించాడు "మిత్రరాజ్య సమితి ఎలాచెబితే నేను అలాగే చేస్తాను" అనికూడా ఆయన అన్నాడు.

ఏదో ఒకవిధంగా పాకిస్థాన్, ఇండియాలమధ్య ఆజాద్ కాశ్మీర్ సైన్యాలను గురించి సమాధానం కుదరగలదనే వార్తలు ఇండియానుంచి వస్తున్నవి అక్కడి అధికార వర్గాలు తెలియచేస్తున్నవి.

కమ్యూనిస్టులకు బ్రిటన్ తోడ్పాటు

అమెరికన్ సెనేటర్ నిందారోపణ

మార్షల్ పథకంక్రింద సాయం విరమించాలని సూచన

వాషింగ్టన్, జూన్ 21—
ఒకవంక బ్రిటన్ కమ్యూనిస్టులకు తోడ్పడుతూ వుండగా మరొకవంక కమ్యూనిజం విధ్వంసంకోసం అమెరికా బ్రిటన్‌కు మార్షల్ ప్రణాళిక క్రింద సహాయంచేసే విధానాన్ని అనుసరించడంలోని ఔచిత్యం బోధపడడంలేదని సెనేటర్ బ్రిడ్జెస్ (రిపబ్లికన్) నేడు విమర్శించాడు.

యాంగ్జీనది ముఖద్వారంలోని మందుగనులను తుడిచివేయడంకోసం బ్రిటిష్ కాన్సల్ జనరల్‌కు ఎరువుగా ఇచ్చిన ఒక మందుగనులను తుడిచే నౌకపై బ్రిటిష్ పతాకం తొలగించబడి ఎర్రజెండా ప్రతిష్ఠించబడినట్లు జూన్ 17 వ తేదీన న్యూయార్క్ టైమ్స్ పత్రిక ప్రకటించిన వార్తనాధారంచేసుకొని ఇతడు ఈ ఆరోపణచేశాడు.

"ప్రపంచంలోని పెక్కు ప్రాంతాలలో కమ్యూనిజం నిర్మూలనకోసం మనం బ్రహ్మాండమైన కృషి చేస్తున్న సందర్భంలో చైనీస్ కమ్యూనిస్టులు జరిపిన ఈ సైనికచర్యను ఏవిధంగా ఉపేక్షించగలమని ఇతడు సెనేట్‌లో ప్రశ్నించాడు.

"ఈ చర్యలను బట్టి బ్రిటన్ కమ్యూనిస్టులతో కలిసి పనిచేస్తున్నదని, కమ్యూనిస్టు చైనాను గుర్తించడానికే సిద్ధపడుతున్నదని దీని అర్థంగా మనం గ్రహించవచ్చునా?" అనికూడా సెనేటర్ బ్రిడ్జెస్ ప్రశ్నించాడు.

"ఈవెనింగ్ పోస్ట్" ప్రచురణ విరమణ

షాంగ్‌హై, జూన్ 23—
తన అధికారాన్ని పనివారు ధిక్కరించినందున ఈమాసాంతంనుంచి "ఈవెనింగ్‌పోస్ట్" పత్రిక ప్రచురణను విరమించేస్తున్నానని ఆ పత్రిక సంపాదకుడు మిస్టర్ రాండల్ గౌల్డ్ నేడు ప్రకటించాడు.

ఇక బ్రిటిష్ యాజమాన్యంలోని "నార్త్ చైనా డెయిలీ న్యూస్" ఒక్కటే షాంగ్‌హై నగరంలోని విదేశ పత్రికగా మిగులుతుంది

పోర్చుగల్‌లో ఇండియా రాయబారి

శ్రీ పి. ఎ. మీనన్ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 23—
ఇండియా ప్రభుత్వంలో విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పరకత్ అచ్యుత మీనన్ (ఐ. సి. యస్.) పోర్చుగల్‌లో ఇండియా రాయబారిగా నియమించబడ్డాడని నేడు ఇక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

శ్రీ మీనన్ వయస్సు 41 సంవత్సరాలు. ఈయన ఇటీవల ఇండియాప్రభుత్వం తరఫున పుదుచ్చేరిలో ఫ్రెంచి కమిషనర్‌తో రాయబారాలు జరిపిన సంగతి పాఠకులకు విదితమే. ఈయన మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలోను, ఆక్స్‌ఫర్డ్ న్యూ కళాశాలలోను చదువుకున్నాడు. 1929 లో ఇండియన్ సివిల్ సర్వీసులో మద్రాసు ప్రభుత్వంలో చేరాడు. 1938 లో ఆయన ఇండియా ప్రభుత్వం హోంశాఖ అండర్ సెక్రటరీగా నియమించబడ్డాడు. 1941 వరకు అదే ఉద్యోగాన్ని నిర్వహించాడు. 1941 లో గుంటూరు జిల్లా కలెక్టర్‌గా నియమించబడ్డాడు. తిరిగి 1943 లో వాషింగ్టన్‌లో డిప్యూటీ సెక్రటరీగా నియమించబడ్డాడు. ఆతరువాత ఇండియా సప్లయి మిషన్ కార్యదర్శి అయ్యాడు. వాషింగ్టన్‌లో వున్నప్పుడు అనేక అంతర్జాతీయ సమావేశాలలో ఇండియా ప్రతినిధివర్గాలలో సభ్యుడుగా పనిచేశాడు. 1947 లో ఇండియాకు తిరిగివచ్చిన తరువాత ఇండియా విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శిగా నియమించబడ్డాడు. శ్రీ మీనన్ సర్ ఎం. కృష్ణన్ నాయర్‌గారి కుమారుడు శ్రీ కృష్ణన్ నాయర్ మద్రాసు ప్రభుత్వంలో కొంతకాలంపాటు న్యాయశాఖామంత్రిగా, ఆ తరువాత తిరువాన్కూరు దివాన్‌గా పనిచేశారు.

వడదెబ్బకు లక్నోలో ఆరుగురి మరణం

లక్నో, జూన్ 23—
లక్నోనగరం ఇటీవలి సంవత్సరాలలో ఎన్నడు ఎరగని వడదెబ్బ మూలంగా నేడు వరుసగా ఆరుగురు మరణించారు నిన్న ఇద్దరు మరణించారు.

నేడు మరణించిన వారుగురిలో ఒకడు పది సంవత్సరాల బాలుడు. వైద్య చికిత్స జరగడానికైనా వ్యవధిలేకుండా, వడదెబ్బ తగులగానే రోడ్డు ప్రక్కనపడి మరణించాడు.

"మన ఆర్థికవ్యవస్థ సౌష్ఠవం చెడలేదు" — శ్రీ కె. సి. నియోగి

ఎగుమతులకంటె దిగుమతులు అధికమౌతున్నవని ఆందోళన చెందవలసిన పనిలేదని వివరణ

"ఇప్పటి చిక్కులనుంచి తప్పక గట్టెక్కగలము"

న్యూఢిల్లీ, జూన్ 23—
"ఇండియా ఆర్థిక వ్యవస్థలో లోప మేమీ లేదు, ఏదో పెద్ద క్లిష్ట పరిస్థితి ఏర్పడిందని నిరూపించడానికి కొన్ని వర్గాలవారు యత్నిస్తున్నారు గాని అట్టి ఆందోళన కెట్టి అగత్యంలే"దని ఇండియా వాణిజ్య శాఖామంత్రి శ్రీ కె. సి. నియోగి నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి కిచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టపరిచాడు.

"ఇండియా ఎక్కువ దిగుమతులు చేసుకొంటూ, తక్కువ ఎగుమతులు చేస్తున్నమాట నిజమే. దేశీయ పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం యంత్రసామగ్రిని, ఇతర ముఖ్య వస్తువులను మాత్రమే మనం ప్రస్తుతం ఎక్కువగా దిగుమతి చేసుకొంటున్నాము. ఇది భావికి శ్రేయస్కరమే కాగలద"ని ఆయన వివరించాడుకూడా.

వాణిజ్యశాఖామంత్రి ఇంకా ఇలా అన్నాడు:

"ఆహార పదార్థాల కొరత, దిగుమతుల పెరుగుదల, డాలర్ల కొరత, మార్కెట్‌లో పెట్టుబడిదార్లు ధైర్యంగా ముందుకు రాకపోవడం, ఇవన్నీకూడా కొన్ని. వీటిని ఊతదీసుకొనగలిగేవరకు ఇండియా ఎదుర్కొనవలసిన సమస్యలే. వీటిన్నిటిని కూడా గడిచి గట్టెక్కగల స్తోమత మన దేశానికి వున్నదనడాని కెట్టి సందేహంలేదు

"ఎగుమతుల విషయంలో ప్రస్తుతం ఇండియా అనుసరిస్తున్న ప్రధాన విధానం ఎగుమతులను కంట్రోలు చెయ్యడంకాదు, ఎగుమతులు వృద్ధికావడానికి తగుచర్యలను తీసుకోవడం. ఇందునిమిత్తం ఇండియాప్రభుత్వం తీసుకుంటున్న చర్యల సత్ఫలితాలు అప్పుడే కనిపిస్తున్నవికూడా. వస్తువులధరలు పెరిగినప్పటికీ గత రెండుసంవత్సరాలలోను మన దేశానికి ఎగుమతులద్వారా వచ్చేఆదాయం నూటికి 39 పాళ్లు హెచ్చింది.

"దిగుమతుల కంట్రోల్ విషయంలోకూడా ఇండియాప్రభుత్వం మిక్కిలి శ్రద్ధతో పనిచేస్తున్నది. అయితే, నిత్యజీవితావసర వస్తువులు, భారీ యంత్రసామగ్రి మున్నగువాటి దిగుమతులపై కూడా విశేషంగా నిర్బంధాలను విధించటం అనుచితం, అవివేకంకూడా.

"అనేకవిధములైన ఆర్థిక సమస్యలను ఇండియా నేడు ఎదుర్కొనవలసి వస్తున్నమాట నిజమే అయితే, ఇవి అసాధారణ సమస్యలుగాని, అంత క్లిష్ట సమస్యలుగాని కావు. కనుక ఇండియాకు ప్రస్తుతం ఆర్థిక విషమపరిస్థితి దాపురించిందని పేర్కొంటూ ఆందోళన జరపడం తగదు. యుద్ధానంతరం, దేశ విభజన జరిగిన పిమ్మట ఇట్టి సమస్యలు ఏ దేశానికీ తప్పవు

"అది ఆహార పదార్థాలకొరతే అయినా, దిగుమతుల పెరుగుదలే అయినా, డాలర్ల కొరతే అయినప్పటికి, ఇవన్నీ కూడా తాత్కాలిక సమస్యలే.

"మన ఆర్థిక వ్యవస్థకు సుస్థిరత చేకూరేందుకు పరిస్థితిని మనం ఎదుర్కొనకతీరదు ఇది చక్కబడడానికి కొద్ది సంవత్సరాలు పట్టవచ్చునుకూడా. అయితే ఇండియాకుగల అపార వస్తుసంపద దృష్ట్యానేమి, దానిని అభివృద్ధిపరచడానికి ఇండియా అవలంబిస్తున్న అభ్యుదయకర ప్రణాళికల దృష్ట్యానేమి ఈ పరిస్థితిని త్వరలోనే గడిచి గట్టెక్కగల స్తోమత ఇండియాకు వున్నదనడానికి మాత్రం ఎట్టి సందేహంలేదు.

"ప్రపంచ ఆహారపరిస్థితి శరవేగంతో అభివృద్ధిచెందుతున్నది. నదుల అభివృద్ధి ప్రణాళికలు, ప్రాజెక్టుల నిర్మాణం కార్యరూపం పొందడం ప్రారంభం కావడంతోనే ఇండియాలో ఆహార పరిస్థితికూడా శరవేగంతో అభివృద్ధిచెందితీరుతుంది. యూరప్‌లోను, తదితర ప్రాంతాలలోను ఉత్పత్తి క్షీణదశలో వున్నందున డాలర్ల కొరత సంప్రాప్తమైంది ఇదైనా తాత్కాలికమే. యూరప్ మున్నగుప్రాంతాలలో ఉత్పత్తుల స్థితి అభివృద్ధి చెందడంతోనే ఇదికూడా సమసిపోగలదు.

"ఇండియాకు అప్పు పుట్టే అవకాశాలకు కూడా ఏమీ లోటులేదు దేశవిభజన కారణంగా అనేక మహత్తర క్లిష్టసమస్యలను ఎదుర్కోవలసి వచ్చినప్పటికి ఇండియా ఆదాయవ్యయాల పరిపుష్టిబడిన బడ్జెట్‌ను తయారుచేయ గలిగింది.

"మరొక ముఖ్యవిషయం దేశ విభజన జరిగినప్పటికి విభజనకు పూర్వం మొత్తంభారతదేశంలో గల పారిశ్రామిక వస్తు ఉత్పత్తిలో అత్యధికభాగం ఇప్పుడు ఇండియన్ యూనియన్‌లోనే వున్నది. నానాటికి జనాభా వృద్ధిపొందుతున్న కారణంగా ఆహారసమస్య క్లిష్టరూపం ధరిస్తున్నందున తదనుగుణంగా మన దిగుమతుల సంఖ్య కూడా తాత్కాలికంగా పెరిగినప్పటికీ వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ఇండియాకు విశేషంగా గల స్తోమతనుబట్టి దాని భవిష్యత్తు తప్పక ఉజ్జ్వలవంతం కాగలదని మనం గట్టిగా నమ్మవచ్చు.

"భారీ పరిశ్రమలేమి, నిత్యజీవితావసర వస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమలేమి ఇండియాకు అత్యధికంగా గలవు. ఈ విషయంలో ప్రాచ్యఖండమంతటిలోను ఇండియాయే ఇప్పటికి అగ్రస్థానమలంకరిస్తుంది అన్నిటికంటె ముఖ్యం, దేశంలో శాంతి భద్రతలను సమర్థంగా రక్షించగల సమర్థమైన సుస్థిర ప్రభుత్వాన్ని సంతరించుకొనగల భాగ్యం నేడు ఆసియా ఖండ దేశాలన్నింటిలోను ఒక్క ఇండియాకే అబ్బినందుకు మనం గర్వించవచ్చు.

దిగుమతుల పెరుగుదల

"1948-49 సంవత్సరంలో ఇండియాకు ఎగుమతులవల్ల లభ్యమైన ఆదాయంకంటె దిగుమతులకై చెల్లించవలసిన మొత్తం 95 కోట్ల రూపాయలు మించివున్న మాట నిజమే, ఈ పరిస్థితిని అనేకమంది తీవ్రంగా విమర్శించారు కూడా. అయితే, ఈ దిగుమతుల పెరుగుదలకు కారణం ఆహారపదార్థాలు, ముడివస్తువులు, పారిశ్రామిక భారీయంత్రసామగ్రిని ఇండియా విశేషంగా దిగుమతిచేసుకొనవలసిరావడమే. ఇదికాక, ఇన్‌ఫ్లేషన్‌ను నిర్మూలించే నిమిత్తం 1948-49 లో దిగుమతుల కంట్రోల్ విధానం కొంతవరకు సడలించబడినందున కూడా దిగుమతుల సంఖ్య కొద్దిగా పెరిగింది. ఇప్పుడు దిగుమతుల విధానం తిరిగి సంస్కరించబడింది. యథేచ్ఛగా దిగుమతులను చేసుకోడానికి గత సంవత్సరం జారీచేయబడిన లైసెన్సులు ఉపసంహరించుకోబడ్డాయి. వీటికి బదులుగా కొన్ని షరతులను విధిస్తూ ఇప్పుడు లైసెన్సులు యివ్వబడుతున్నవి.

"ఆహారపదార్థాల దిగుమతులకు మనదేశపు జనాభా నానాటికి విపరీతంగా వృద్ధిపొందడమే ఒక ప్రధాన కారణం. అయితే, దేశ విభజన ఫలితంగా ఆహారపదార్థాలను, ముడివస్తువులను ఉత్పత్తిచేసే కొన్ని ప్రాంతాలను మనం కోల్పోయిన సంగతిని విస్మరించకూడదు. దిగుమతుల పెరుగుదలకు ఇది మరొక ముఖ్య కారణం. ఇండియా ఎగుమతులకు మూలాధారమైన పత్తి, జనపనార మున్నగు ముడి వస్తువులు ఉత్పత్తియే ప్రాంతాలు చాలావరకు పాకిస్థాన్‌లో కలిసిపోయినవి. కనుక, ఇండియా ఇప్పుడు వీటినికూడా దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అందుచేతనే ఒక వైపున ఇండియా దిగుమతుల సంఖ్య పెరగగా, మరొక వైపున దాని ఎగుమతులు సన్నగిలక తప్పలేదు. ఈ పరిస్థితులన్నిటిని సమగ్రంగా సమీక్షించినపిదప ఎగుమతులను వృద్ధిగావించడానికి ఒక విధానాన్ని ఇండియా రూపొందించి, దాని నిప్పుడు అమలుపరుస్తున్నది. దాని సత్ఫలితాలు అప్పుడే కానవస్తున్నవికూడా.

ఎగుమతుల అభివృద్ధివిధానం

"ఇండియా ఎగుమతి వాణిజ్యాన్ని అభివృద్ధిపరచడానికి తీసుకోవలసిన చర్యలను సూచించే నిమిత్తం ఒక సలహాసంఘాన్ని కూడా నియమిస్తున్నది.

"కరెన్సీ మారకపు సౌలభ్యంలేని దేశాలకు జనపనారను, దానితో తయారుచేయబడిన వస్తువులను విరివిగా ఎగుమతిచేయడానికి యథేచ్ఛగా లైసెన్సులు ఇవ్వబడుతున్నవి. నూలుఉత్పత్తి ఎగుమతిపై ఇంతవరకు విధించబడుతూ వచ్చిన నిర్బంధాలు ఇప్పుడు రద్దు గావించబడ్డాయి.

"అమెరికాకు పంపబడే తేయాకు ఎగుమతులు పడిపోవడానికి గల కారణాలను పరిశీలించి, వాటిని తొలగించడానికి తగు విధానాలను సూచించే నిమిత్తం ఒక విచారణ సంఘం నియమించబడింది అనేకవిధములైన వస్తువుల ఎగుమతులపై గల కంట్రోళ్ళను వీలైనంతవరకు సడలించడానికి ఇంకా కృషి జరుగుతున్నది.

(మిగతా 6 వ పేజీలో)



వ్యాపారధరకు అడగండి

ప్రకటన
అశోకా
నెం. 10
దర్బార్ కుట్టుదారం!!!
జూన్ వెంట కొత్త అర్ధం సంవత్సరానికి తగిన కంపెనీవారు తమ ఖాతాదారులందరిని సంతోషంతో కోరుతున్నారు.
ది అశోకా శెన్
మ్యాచింగ్స్ మాన్యుఫేక్చరింగ్ కో.,
ఓద్దూరుజిల్లా, దక్షిణ ఇండియా.

గవర్నర్ జనరల్‌కు ఆశ్చర్యం కలిగించిన
హిజ్ హోలీనెస్
డాక్టర్ గోస్వామిజీ

మద్రాసు, మే 14— డాక్టర్ యోగాచార్య గోస్వామిజీ (విదేశాలలో పర్యటనజరిపి వచ్చినవారు) తమ యోగ మహిమచే గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారిని, గవర్నర్లను, మంత్రులను, సివిల్ సర్జనులను, ప్రపంచమంతటా పెక్కు పెద్ద మనుష్యులను దిగ్భ్రమింపులను చేసినారు. స్వామీజీ, చెవుడు, మూగ, నత్తి, మూర్ఛరోగాలు, క్షయోన్మాద, పక్షవాత రోగాలను పోగొట్టడంలో నిపుణులు. మద్రాసు రాష్ట్రంలో వీ రున్న వారుగు నెలలలోను, వేలకొలది రోగులకు లాభం కలిగించారు. (పరాల కష్టాలనుకూడా ఆ స్వామీజీ పోగొట్టగలరు.
పూర్తి వివరాలకు: జుబిలి ప్రైవేట్ సెక్రటరీ, మంజుశ్రీపాలెస్, చక్రధర్‌పూర్, బి. ఎన్. ఆర్. అని ఇంగ్లీషులో వ్రాయండి. 0-2-0 స్టాంపులు పంపడం మరువవద్దు.

డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, మదరాసు

(మదరాస్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్)లో 1949 జులైనుంచి ప్రారంభమయ్యే ఈ క్రిందిసిరా మిక్సోర్సులలో చేరడానికి దరఖాస్తులు కోరబడుతున్నవి.)

(1) డిప్లొమాకోర్సు. రెండుసంవత్సరాలు కనీస అర్హత. కాలేజికోర్సుకు అర్హత సంపాదించిన ఎస్. ఎస్. ఎల్. సీ., వయస్సు 15 పైన—20 సంవత్సరాలకు లోపు. 12 గురు దరఖాస్తుదారులు మాత్రం చేర్చుకోబడుతారు. వీరిలో 6 మందికి నెలకు రు. 30/- వంతున స్టయిపెండ్ ఇవ్వబడుతుంది. సిరామిక్స్ ఫ్యాక్టరీలనుండి వచ్చే వారికి ప్రిఫరెన్స్ ఇవ్వబడుతుంది.

(2) ఆర్టిజాన్స్ కోర్సు. ఒక సంవత్సరం. దరఖాస్తుదారులు కుమ్మరివృత్తిలో వున్నవారై సాలకిత కనీసం అయిదు సంవత్సరాల అనుభవమైనా కలిగి వుండాలి. స్టయిపెండ్ నెలకు రు. 20/-. 8 మంది విద్యార్థులు మాత్రమే ఎన్నుకొనబడుతారు.

దరఖాస్తులు గ్లాస్ టెక్నాలజిస్టు ఆఫీస్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ పి. బి. 432 చేపాక్, మదరాసుకు 30-6-1949 నగాని, అంతకుముందుగాని చేరునట్లు పంపాలి దరఖాస్తు ఫారాలు తపాలబిళ్ళ అంటించి చిరునామావ్రాసిన కవరుపంపి గ్లాస్ టెక్నాలజిస్టునుండి పొందవచ్చు.

జాయింట్ డైరెక్టర్ ఆఫ్
ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, మదరాసు

ఐసుతయారుచేయు HOWE మాడలు
C. 24 అమోనియా కండెన్సింగ్ యూనిట్ AC మోటారు రెఫ్రిజిరేషన్ కపాసిటి 2 4 టన్నులు వివరములకు. బాక్సు నెం. 378 c/o 'ఆంధ్రప్రభ', మద్రాసు.

సవరణ

జూన్ 20 వ తేదీ "ఆంధ్రప్రభ"లో 2 వ పేజీ మొదటి కాలంలో ప్రచురించబడ్డ ఆంధ్రా ఆటోమోబైల్స్ అడ్వర్టయిజ్‌మెంటులో ఈవిధంగా వుండవలసి వున్నది.
1. 1947 వ మోడలు, 2. నుడిరేకరు కమాండరు రీగలు దీంట్సు 3. ఉపయోగించబడవని అవి అచ్చు పడవలసివుండగా, పొరపాటున క్రింది సమాచారం అచ్చుపడినది.
1. 1949 వ మోడలు, 2 నుడిరేకరు కమాండరు డీలూర్సు, 3. ఉపయోగించి చూడలేదు.
పాఠకులు ఈ సవరణను గమనింతురుగాక.

ప్రకటన
మా పత్రికల అమ్మకానికి ఈ దిగువచోట్ల ఏజట్లు కావాలి
1 వారాపురం (కర్నూలు జిల్లా)
2 ఆకివీడు (పశ్చిమ గోదావరి)
3 రాజానగరం (తూర్పుగోదావరిజిల్లా.)
4 నరసపట్నం (విశాఖపట్టణంజిల్లా)
5 ఉప్పుగుండూరు (గుంటూరుజిల్లా.)
మేనేజర్
"ఆంధ్రప్రభ"

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జూన్ 25, శనివారం

కాబూల్ : కరాచీ

కాబూల్, కరాచీల వివాదం అంతకంతకు ముదురుపాకాన పడుతున్నది.

"మా సరిహద్దులలోని ఆఫ్ఘనులు మా రక్త సంబంధీకులు. ఆరు నూరైనా, నూరు ఆరైనా, వారిపై పాకిస్థాన్ ప్రభుత్వాన్ని సహించబోము" అని లండన్‌లోని ఆఫ్ఘన్ రాయబారి విన్న స్పష్టంగా ప్రకటించాడు.

ఈ ప్రకటనకు ఒక ప్రత్యేక ప్రాధాన్యమున్నది కూడా. కాబూల్‌కు వెళ్ళివచ్చిన వెంటనే ఆయన దీన్ని చేశాడు. అందువల్ల ఆఫ్ఘన్ ప్రభుత్వం అనుమతిపైనే—లేదా, దాని ఆదేశం పైనే—ఈ ప్రకటన జరిగిందని ఊహించవచ్చు.

ఆఫ్ఘనులపై పాకిస్థాన్ ప్రభుత్వ స్థాపన తమకు దుస్సహమని చెప్పడమే కాక, ఆ ప్రయత్నం యుద్ధానికి, విధ్వంసనకూ దారి తియ్యగలదని కూడా కాబూల్ రాయబారి లండన్ నుంచి చేసిన ప్రకటన హెచ్చరిస్తున్నది.

ఇండియా (ఈనాటి ఇండియా కాదు; 1947 ఆగస్టు 15 వ తేదీకి పూర్వపు అవిభక్తపు ఇండియా), ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య ఎన్నడు స్పష్టమైన సరిహద్దులేదు. దానికీ, దీనికీ మధ్య స్వతంత్రులైన కొండజాతి తెగలవా రుండేవారు. వీరిలో కొన్ని తెగలవారు బ్రిటిష్‌వారినుంచి పింఛనులు పుచ్చుకుంటూ, వారి పలుకుబడిలో వుంటే, మరికొందరు ఆఫ్ఘనిస్థాన్ పింఛనులు తింటూ, దాని పలుకుబడిలో వుండేవారు. కొందరు ఉభయులనుంచీకూడా దాబుట్టగలిగిన దాన్ని రాబడుతుండేవారు; అప్పుడప్పుడు ఉభయులపై తిరగబడి, దోపిడీ చేస్తుండేవారు.

చీటికి మాటికి కల్లోలం చెలరేగుతుండే ఈ ప్రాంతంలో ఇండియాకు, ఆఫ్ఘనిస్థాన్‌కు "డ్యూరెండ్ లైన్" అనేది సరిహద్దుగా పరిగణించబడేది. ఈ "లైన్" (హద్దు) బ్రిటిష్‌వారు తమ మ్యాప్‌పై గీసుకున్నట్టిదే. దీన్ని ఆఫ్ఘనిస్థాన్ ఏనాడు మనస్ఫూర్తిగా ఆమోదించలేదు. ఈ హద్దుకు ఇవతలి కొండజాతులవారికి అది దాటుగా అంచమిస్తుండేది; ఇతర విధాలకూడా వారితో రహస్యసంబంధం పెట్టుకునేది.

బ్రిటిష్‌వారి హయాంలో వారికి తరచు తలనొప్పి కలిగిస్తూవచ్చిన ఈ సరిహద్దు సమస్య యథాతథంగా పాకిస్థాన్‌కు సంక్రమించింది.

బ్రిటిష్ వారికున్న బలదర్పాలు తనకు లేకపోయినా, వారి పద్ధతులపైనే ఈ సమస్యను పరిష్కరించడానికి పాకిస్థాన్ పూనుకొన్నది. దీని ఫలితమే ఆఫ్ఘనిస్థాన్‌తో ఇప్పటి వివాదం.

సరిహద్దులోని కొండజాతుల వారేమి, వాయవ్యరాష్ట్రం వారేమి, బెలూచిస్థాన్ వారేమి ఆఫ్ఘనులవలె పఠానులు, వీరిభాష ఒక్కటే; ఆచార వ్యవహారా లొక్కటే; సంస్కృతీ సంప్రదాయాలొక్కటే. లండన్‌లోని కాబూల్ రాయబారి చెప్పినట్టు వీరందరు రక్త సంబంధీకులు.

ఈ విషయాన్ని పాకిస్థాన్ గుర్తించవలసింది. ఇందుకు అనుగుణంగా వర్తించవలసింది. ఇందుకు మారుగా వాయవ్య రాష్ట్రంలోను, బెలూచిస్థాన్‌లోను ప్లెబిసైట్ తతంగాన్ని జరిపింది; వాటిని తన సరిహద్దులలో కలిపివేసుకున్నది. ఇంటితో ఆగక, సరిహద్దు కొండజాతులవారితో తగవు పెట్టుకుని, వారిపై పగ సాధించడానికి ఉపక్రమించింది.

ఈ హ్రస్వదృష్టిని ప్రదర్శించక రక్షణ, రహదారులు, విదేశ వ్యవహారాలకు సంబంధించినంతవరకు కరాచీ ఆధిపత్యాన్ని ఆమోదించగల పద్ధతిన్ని స్వతంత్ర పఠానిస్థాన్ స్థాపనను జరపవలసిందిగా సరిహద్దు గాంధి, ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్, చేసిన సూచనకు సమ్మతించివుంటే, ఇప్పటి చిక్కే వచ్చేదికాదు.

ఇప్పటికైనా పాకిస్థాన్ కోరితే, ఈ సమస్య మరింత విషమించ నక్కరలేదు. బ్రిటన్ మధ్యవర్తిత్వానికి తాను సమ్మతించగలనని ఆఫ్ఘనిస్థాన్ చెబుతున్నది. ఇంతే కాదు. ఒక్క అంగుళం మేరనైనా తన సరిహద్దులకు కలుపుకోవాలన్న దురుద్దేశం తనకు లేదనికూడా అది చెబుతున్నది.

ఈ పరిస్థితిలో మధ్యవర్తిత్వానికి సమ్మతించడమే పాకిస్థాన్‌కు క్షేమం.

ఏమైనా, మనకు కావలసింది మాత్రం మనకు ఇరుగు పొరుగు దేశాలు రెండింటి మధ్య అనవసర కలహం పెరగకపోవడ మొక్కటే.

బరంపురంలో పోలీసు కాల్పులు
ఆంధ్ర దినోత్సవ సందర్భంలో

కటక్, జూన్ 24— బరంపురంలో నిన్న మధ్యాహ్నం "ఆంధ్ర దినోత్సవం" సందర్భంలో పోలీసువారు కాల్పులు చేశారని ఇక్కడికి చేరిన వార్తలు తెల్పుతున్నవి.

పోలీసువారి కాల్పుల ఫలితంగా నలుగురు గాయపడ్డారనీ, వారిని ఆస్పత్రిలో చేర్పారనీకూడా తెలుస్తున్నది.

"ఆంధ్ర దినోత్సవం" సందర్భంగా మధ్యాహ్నం విద్యార్థులు ఊరేగింపు జరుపుతూ వుండగా రెండు వర్గాలవారు సంఘర్షించారు. అందుపై కాల్పులు జరిగినవి.

లార్డ్సు సభలో ప్రభుత్వ పక్షానికి ఓటమి
ఉక్కు పరిశ్రమల బిల్లు సవరణకు ఆమోదం

లండన్, జూన్ 23— బ్రిటన్‌లోని ఇనుము, ఉక్కు పరిశ్రమలను జాతీయం గావించే వుద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు లార్డ్సు సభలో నేడు వీగిపోయింది. బిల్లుపై వోటింగు జరగడానికి ముందు గొప్ప చర్చ జరిగింది. లార్డ్సు సభలో కన్సర్వేటివ్ పార్టీ సభ్యులదే మెజారిటీ అన్న సంగతి పాఠకులకు విదితమే.

ఇనుము, ఉక్కు పరిశ్రమలలో మంచి అనుభవజ్ఞులైన నిపుణులను కనీసం ముగ్గురినైనా ఉక్కుపరిశ్రమ కంట్రోల్ సంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలని సూచిస్తూ లిబరల్ పక్షసభ్యుడు లార్డ్ రెన్నెల్ ప్రతిపాదించిన సవరణ మెజారిటీ వోట్లతో ఆమోదించబడింది.

ఈ ప్రధాన పరిశ్రమను జాతీయం గావించడానికి తలపెట్టిన కార్యక్రమాన్ని 1950 అక్టోబరువరకు, అనగా బ్రిటన్‌లో జనరల్ ఎన్నికలు జరిగేవరకు వాయిదా వేయవలసిందిగా కోరుతూ ఒక ముఖ్యసవరణను ప్రతికూలపక్షం ప్రతిపాదించబోతున్నది.

"అంథిసెస్" నౌకపై మూడవ విమానదాడి
వాంగ్‌పూ నదిలో రాకపోకల స్తంభనకు చైనీస్ ప్రభుత్వం ఎత్తు

హాంగ్‌కాంగ్, జూన్ 23— షాంగ్‌హైకు దిగువగా వాంగ్‌పూ నదిలో ఒడ్డుపట్టిన బ్రిటన్‌నౌక "అంథిసెస్"పై నేటిఉదయం మూడవసారిగా విమానదాడి జరిగింది.

ఈ ఓడను ముంచివేసి, వాంగ్‌పూ నదిలో ఓడల రాకపోకలకు అడ్డుకల్పించే ఉద్దేశంతోనే చైనీస్ ప్రభుత్వ విమానాలు ఈ ముట్టడులు జరుపుతున్నవని తెలుస్తున్నది.

సైగాన్, జూన్ 23— ఒక బలిష్ఠమైన వియట్‌మిన్ గెరిల్లాదళం హానోయ్‌కి ఉత్తరంగా 125 మైళ్ళ దూరంలోని కావుబాంగ్‌కు వెడుతున్న ఒక ఫ్రెంచి కాన్వాయిపై జూన్ 18 వ తేదీన ముట్టడి జరిపిందని ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

హానోయ్‌కి వాయవ్యంగా 62 మైళ్ళదూరంలోని దాలొ దగ్గరనే ఈ ముట్టడి జరిగిందనీ గెరిల్లాలు అధికంగా నష్టపడ్డారనీ ఈ ప్రకటన తెలుపుతున్నది.

కాన్వాయి ఏమీ దెబ్బతినలేదట.

"కమ్యూనిస్టుల ఆట దాదాపు కట్టినట్టే"
వారిపై ఇతోధిక తీవ్రచర్యలనుకూడా తీసుకొనగలమని మద్రాసు అసెంబ్లీలో మంత్రుల హామీ

మద్రాసు, జూన్ 28— రాష్ట్రంలో కమ్యూనిస్టు ప్రమాదాన్ని నివారించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నదని, పరిస్థితులు అదుపులోనే వున్నాయని కృష్ణా జిల్లాలోని కమ్యూనిస్టు ఉపద్రవాన్ని గురించి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రతిపాదించిన అడ్జర్నమెంటు తీర్మానానికి సమాధానంగా నేటి సాయంత్రం అసెంబ్లీలో సభానాయకుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు చెప్పారు. కల్లోల ప్రాంతాలలో పోలీసు సిబ్బందిని ఎక్కువచేసే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడా వివరించారు.

కమ్యూనిస్టు డిటెన్యూలు "హెబియస్ కార్పస్" పిటిషన్ పెట్టుకునే హక్కును రద్దుచేయాలని ఒక సభ్యుడు సూచించగా, న్యాయశాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్ దానికి తాము సమ్మతించలేమన్నారు.

కమ్యూనిస్టుల దుష్కృత్యాలను గురించి పలువురు సభ్యులు విపులంగా ప్రసంగించారు. కాంగ్రెసు వేషంలో వుండే కమ్యూనిస్టుల విషయమై జాగ్రత్తగా వుండాలని కొందరు సభ్యులు కోరారు. పోలీసుశాఖలో కమ్యూనిస్టులకు సాయం చేస్తున్నవారందరినీ వెంటనే బర్తరఫ్ చేయాలని మరికొందరు సూచించారు.

అసలు కమ్యూనిజం వ్యాప్తికి గల మూలకారణాలను తెలిసికొని పేద, మధ్యతరగతి ప్రజల స్థితిగతులను బాగుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నించాలనే భావం సభలో ప్రబలంగా కన్పడింది.

హోంశాఖ కార్యదర్శి శ్రీ యస్. ఏ. అయ్యంగార్, పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ మిస్టర్ జె. దేవసహాయంగార్లు అధికారుల స్థానంలో కూర్చుండి చర్చ వివరాలను స్వయంగా తెలుసుకున్నారు.

సాయంత్రం మూడు గంటలకు విరామానంతరం అసెంబ్లీ తిరిగి సమావేశం కాగానే శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు అడ్జర్నమెంటు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రభుత్వాన్ని విమర్శించడానికే ఈ తీర్మానం ప్రతిపాదించబడుతున్నదని తమనెవ్వరు అపార్థం చేసుకోరాదని కోరారు.

రాష్ట్రంలో ప్రజలు, ముఖ్యంగా కృష్ణా, ఉభయ గోదావరులు, గుంటూరు, తంజావూరు జిల్లాలలోని ప్రజలు కమ్యూనిస్టు దౌర్జన్యాలకు గురిఅవుతున్నారని ఆయన వివరించారు. ఈ బెడదను నివారించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించినమాట నిజమే అయితే, కేవలం పోలీసు దళాలను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకున్నంత మాత్రాన ప్రయోజనం వుండదనే సంగతి ప్రభుత్వం గమనించాలని శ్రీ రాఘవయ్యగారు స్పష్టపరిచారు.

స్వాతంత్ర్యాన్ని రక్షించడం కాంగ్రెస్ ప్రభుత్వ విధి. లేకపోతే, చాంగ్ కై-షేక్ గతే వాటికి పట్టవచ్చు. ప్రస్తుతం బెంగాల్‌లో జరుగుతున్న ఘటనలు పరిశీలిస్తే, ముందేమి జరుగనున్నదీ ఇప్పటికే కాంగ్రెసు ప్రభుత్వాలు గమనించివుండాలని ఆయన అన్నారు.

పరిస్థితులు ఎంత తీవ్రమో గమనించి, ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చేయదలచుకొన్నదీ ప్రజలకు వివరించడమే తమ తీర్మానం ఉద్దేశమని శ్రీ రాఘవయ్యగారు పేర్కొన్నారు.

కృష్ణాజిల్లాలోని కమ్యూనిస్టు బెడద స్థానికమైనదికాదని, దాని కేంద్రం నిజాం సంస్థానంలోని తెలంగాణా ప్రాంతమని వెనక శ్రీ రామస్వామి రెడ్డియార్ తెలియజేశారు కాని, ఒక్క హైదరాబాదు సంస్థానాన్ని మాత్రమేకాక, రష్యా లాంటి ఇరుగుపొరుగు దేశాలనుకూడా దృష్టిలో వుంచుకొని ఈ విషయమై చర్యలు తీసుకోవాలని శ్రీ రాఘవయ్యగారు కోరారు.

ఈపద్య (?) కమ్యూనిస్టులు చేసిన హత్యలను గురించి హైదరాబాదు మిలిటరీ-గవర్నర్ తెలియజేసిన వివరాలను పేర్కొని, కమ్యూనిస్టుల మాటలను నమ్మరాదని ఆయన అన్నారు. ఆస్తులను దోచుకోవడం, కాంగ్రెసువాదులను చంపడమే కమ్యూనిస్టుల సంకల్పం. వారు ఏ కారణంచేతనైనా కాంగ్రెసువాదులుగా మారదలిస్తే, సమయం వచ్చినప్పుడు కమ్యూనిస్టు దురాక్రమణదారులతో తిరిగి చేరడానికే నన్న విషయం గుర్తుంచుకోవాలని ఆయన హెచ్చరించారు.

తమకు చిక్కిన ఒక కానిస్టేబిల్‌ను చెంపపెట్టి ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడలేదని అధికారులతో చెప్పుకోమన్న సంఘటనను ఆయన వివరించారు. కమ్యూనిస్టు ప్రమాదాన్ని నివారించడానికి తోడ్పడని రాజకీయ పక్షాలన్నిటినీ నిషేధించాలని ఆయన కోరారు. శ్రీ కుమారస్వామిరాజాగారి ప్రభుత్వం తప్ప మరొక ప్రభుత్వం రాష్ట్రంలో లేదనే విషయం ప్రజలకు తెలిసేటట్లు చెయ్యాలని హెచ్చరించారు.

కాంగ్రెసువాదుల కర్తవ్యం

ఈ విషయంలో కాంగ్రెసువాదులు, కాంగ్రెసు సంఘాలుకూడా సరిగా తోడ్పడటం లేదని వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఆ ప్రాంతాలలో, అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెసువాదులమనే పేరుతో కమ్యూనిస్టులు కూడా కాంగ్రెసు సంఘాలలోకి ప్రవేశించే ప్రమాదం వున్నది. కమ్యూనిస్టులను అణచడానికి అడ్డువచ్చే రాజకీయపక్షాలను, సోషలిస్టు, కమ్యూనిస్టు, ముస్లింలీగ్, చివరకు కాంగ్రెసు కమిటీలు కూడా అవి ఏవైనాసరే కనీసం ఆరుమాసాలవరకు నిషేధించబడటానికి సిద్ధంకావాలని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్‌వాదులు ముఠాలుగా విడిపోయి ఒక పక్షంవారు ఎవరినైనా కమ్యూనిస్టు అని చెప్పి అరెస్టుచేయిస్తే రెండవపక్షంవారు ఆ వ్యక్తి నిజమైన కాంగ్రెస్‌వాది అని చెప్పడం జరుగుతున్నదని, ఇది చాలా శోచనీయమైన పరిస్థితి అంటూ ఆయన విచారం తెలియజేశారు. పోలీసులు తమ విధులను నిర్వహించకుండా ఒక కాంగ్రెసు వాదికాని, శాసన సభ్యుడుకాని ఎందుకు అడ్డుపడాలని ఆయన ప్రశ్నించారు. పెదనోలు ఘటనను వివరించి శాంతిని కోరే ప్రభుత్వం యిలాంటి దౌర్జన్య చర్యలను సహించరాదని చెప్పారు.

కృష్ణాజిల్లాను హైదరాబాదులో కలిపివెయ్యాలని సూచన

ఈ పరిస్థితులలో మామూలు న్యాయశాసనాలు చాలవని, హైదరాబాదు సంస్థానానికి అంటివున్నందున కృష్ణాజిల్లాను పరిపాలనా వ్యవహారాలకు సంబంధించినంతవరకు హైదరాబాదుతో కలిపివేయడమే మంచిదని రాఘవయ్యగారు అన్నారు. మద్రాసుప్రభుత్వం ఈ బాధ్యతను అంగీకరించలేకపోతే ఇంతకంటె చేయదగినది మరేమీలేదని తాము భావిస్తున్నట్లు చెప్పారు.

నెల్లూరుజిల్లాలో కూడా కఠినచర్యలు తీసుకోవలసి వున్నదన్నారు. అల్లరులు జరిగే ప్రాంతానికి ఒక మంత్రిని పంపించి అక్కడి శాంతిభద్రతల బాధ్యత యావత్తు అతనిపైన పెట్టాలని ఆయన సూచించారు. ఎక్కడికైనా సరే త్వరితంగా వెళ్ళగల పోలీసుదళాన్ని శాంతిని కాపాడే నిమిత్తం సిద్ధంగా వుంచాలని ఆయన కోరారు.

అన్నిటికంటె ముఖ్యంగా ఆ ప్రాంతాలలో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఒక ప్రజోద్యమాన్ని నిర్మించాలని చెప్పుతూ అప్పుడు ఎక్కువ రేషన్ షాపులు నెలకొల్పాలని సూచించారు.

"పోలీసుశాఖనుంచి కొందరిని ఏరివెయ్యాలి"

కమ్యూనిస్టు బెడదను అణచివేయడంలో కాంగ్రెస్‌వాదులంతా ఏకగ్రీవంగా సహకరిస్తారని శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు ప్రభుత్వానికి హామీ యిచ్చారు. కమ్యూనిస్టులకు సంబంధించినంతవరకు కాంగ్రెసు వాదులలో భేదాభిప్రాయాలు లేవని ఆయన స్పష్టంచేశారు. తమ స్వంతజిల్లాయిన పశ్చిమ గోదావరిలో కాంగ్రెసువాదుల ఆస్తి, ప్రాణాలకు రక్షణలేకుండా వున్నదని ఆయన అన్నారు. అచ్చటి కమ్యూనిస్టు దౌర్జన్యాలను వివరంగా పేర్కొని, కమ్యూనిస్టులు దాగివున్న యింటిని పోలీసులకు చూపించినందుకుగాను ఒక కాంగ్రెసువాది కత్తిపోట్లకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనాన్ని శ్రీ సత్యనారాయణరాజుగారు తెలియజేశారు. తన యింటిమీద జాతీయ పతాకాన్ని ఎగురవేసినందుకు మరొక కాంగ్రెసువాదిని కమ్యూనిస్టులు చచ్చేవరకు తన్నారని ఆయన చెప్పారు.

పోలీసుశాఖలో కమ్యూనిస్టుల సానుభూతిపరులైన వారినందరిని వెంటనే తొలగించాలని ఆయన హెచ్చరించారు. కమ్యూనిస్టులను అరెస్టు చేయడానికి పోలీసు అధికారులు ప్రయాణమైనప్పుడు, వాలంటీర్లు వారికంటె ముందుగానే కమ్యూనిస్టులకు తెలిసిపోతున్నది. ఇలా కమ్యూనిస్టులకు తోడ్పడుతున్న పోలీసు ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో జాతీయభావాలు కల వారిని నియమించాలని శ్రీ సత్యనారాయణరాజుగారు సూచించారు.

కల్లోల ప్రాంతాలలో ప్రధాని, ఇతర మంత్రులు సంచారంచేసి ప్రజలలో ప్రచారంచేయాలని, కాంగ్రెసువాదులు, ఇతర శాసనసభ్యులు వివాదాలను మరచి ఐక్యంగా కమ్యూనిస్టు దుశ్చర్యలను ఎదుర్కొనవలసిన అవసరం చాలాకలదని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెసు వాదులలో కల చీలికలే కమ్యూనిస్టు చర్యలకు ప్రోత్సాహమిస్తున్నాయని మిస్టర్ అబ్దుల్ హమీద్‌ఖాన్ అన్నారు.

కమ్యూనిజం అభివృద్ధిచెందడానికి పేదరికం, ఆకలిబాధ ముఖ్యమైన మూలం కనుక, వాటిని తొలగించడానికి ప్రభుత్వం పూనుకోవాలని శ్రీ పిఠాపురం యువరాజా చెప్పారు.

"హోంగార్డు"లను రద్దుచెయ్యాలని శ్రీ కూర్మయ్యగారి సలహా

కమ్యూనిస్టులనే మిషతో పోలీసులు హరిజనులను హింసిస్తున్నారని లోగడ హరిజనమంత్రిగా పనిచేసిన శ్రీ వేముల కూర్మయ్యగారన్నారు. కాంగ్రెసులోని వ్యతిరేక వర్గాలవారు, కాంగ్రెసు సేవాదళ సభ్యులు, హోంగార్డులు హరిజనులపై కమ్యూనిస్టులని ప్రోత్సహిస్తున్నారని, పోలీసులకు చాడీలు చెప్పుతున్నారని ఆయన వివరించారు. "హోంగార్డు"లను రద్దుచెయ్యాలని కోరారు. స్వప్రయోజనపరుల రిపోర్టులపై ఆధారపడకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు ప్రధాని, ఇన్‌స్పెక్టర్ జనరల్ స్వయంగా ఆదేశించాలని ఆయన కోరారు.

తర్వాత శ్రీమతి ఎల్లవవేని సీతామహాలక్ష్మమ్మగారు తెలుగులో ప్రసంగించింది. రైతుల మేలుకోసం ప్రభుత్వం చేసిన చట్టాలవల్ల దెబ్బతిన్న జమీందారులు కృష్ణాజిల్లాలో రైతులను కమ్యూనిస్టులుగా చిత్రించి, వారిపై చర్య తీసుకోవాలని పోలీసులను రెచ్చగొడుతున్నారని ఆమె చెప్పింది.

కమ్యూనిస్టు సమస్య ప్రపంచంలోని మేధావులందరిని కలవరపెడుతున్నదని, అది అంతర్జాతీయ సమస్యగా పరిణమించిందని శ్రీ గోవిందమీనన్ అన్నారు కాని, ఈ రాష్ట్రంలో మాత్రం ప్రభుత్వం బలంగా పనిచేయుటంలేదని పేర్కొన్నారు. ప్రజల సహాయం లభించినప్పటికీ పోలీసులు కమ్యూనిస్టులను అరెస్టు చేయలేకపోతున్నారంటే ప్రభుత్వ బలహీనత స్పష్టమవుతున్నదని ఆయన పేర్కొన్నారు. పోలీసు కావలా మంచి కూడా కమ్యూనిస్టులు తప్పించుకు పారిపోగలగడానికి పోలీసులలో ఏదో లోపం వుండివుండాలని ఆయన ఆరోపించారు. కన్ననూరు జైలునుంచి పారిపోయిన కమ్యూనిస్టుల విషయంలో ప్రభుత్వం ఏమి చర్యతీసుకొన్నదని ప్రశ్నించారు.

మలబారులో కమ్యూనిస్టు బెడద పూర్తిగా అంతరించలేదని, పొరుగుననున్న కొచ్చిన్ సంస్థానంనుంచి రెండువిషవస్తువులు మలబారులోకి దిగుమతి అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అందులో ఒకటి దొంగసారాయి, రెండవది కమ్యూనిస్టు సారస్వతం అని ఆయన చెప్పారు.

కేవలం నిర్బంధచర్యలవలన ప్రయోజనం లేదని, కమ్యూనిజం వ్యాప్తి నిరోధించాలంటే ప్రజలకష్టాలు తీర్చడానికిపూనుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం సమ్మెలనిషేధం కమ్యూనిజాన్ని అరికట్టజాలదని పేర్కొన్నారు. మలబారు [illegible] పరిశీలించవలసినదిగా ప్రజలు ఎంత ఆందోళన చేసినా ప్రభుత్వం యింతవరకు ఏమీ చర్యతీసుకోలేదని వివరించారు. ఇటువంటి సంస్కరణలు అమలు జరపడమే తమ వుద్దేశమని చెబుతూ కమ్యూనిస్టులు ప్రజలలో పలుకుబడి సంపాదిస్తున్నారని ఆయన అన్నారు.

శ్రీ వేదరత్నంపిళ్లె ప్రసంగిస్తూ తంజావూరు జిల్లాలో కమ్యూనిస్టు దౌర్జన్యాలను వివరించారు. దౌర్జన్య చర్యలద్వారా రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి కమ్యూనిస్టులు పూనుకున్నారని, వారు ఒక ప్లానుప్రకారం తమ చర్యలను కొనసాగిస్తున్నారని ఆయన చెప్పారు. తంజావూరుజిల్లాలో ఒకే సమయాన అయిదు గ్రామాలపై కమ్యూనిస్టులు దాడిచేశారని ఆయన పేర్కొన్నారు.

జమీందారులు, జాగీర్దారులు, మిరాశీదారులు మున్నగు పెద్దభూస్వాములు కమ్యూనిస్టులకంటె ప్రమాదకారులని, శ్రీ అన్నాప్రగడ కామేశ్వరరావుగారు ఉపన్యసించారు. వీరు ఎక్కువగా వున్న ప్రాంతాలలోనే కమ్యూనిజం అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. జమీందారులు మిరాశీదారులు ఒకప్పుడు కాంగ్రెసులోను, నేడు కాంగ్రెసులోను సభ్యులుగా చేరిపోగలగడంవల్లనే ఈ చిక్కులన్నీ ఏర్పాటవుతున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ సంస్థను ఆక్రమించుకోగానే ఈ జమీందారులు, జాగీర్దారులు ఇతరుల నందరిని కమ్యూనిస్టులుగా చిత్రిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

కమ్యూనిజాన్ని నిరోధించాలంటే దున్నేవారికే భూములు చెందాలని పేదలను సేవాదళ సభ్యులుగా చేర్చుకోవాలని ఆయన సూచించారు.

కాంగ్రెసు ప్రభుత్వాలు దౌర్జన్య చర్యలను ఎంతమాత్రం సహించరాదని, కమ్యూనిస్టుపార్టీని నిషేధించాలని శ్రీ కె. టి. కోసల్‌రాం అన్నారు. ప్రభుత్వం చేసేచట్టాలు ధనికులకోసం కాక పేదలకు ఉపకరించేవిగా వుండాలని కోరారు.

కాంగ్రెసు కమిటీలు అక్రమంగా ప్రవర్తిస్తున్నాయనడం కాని, కృష్ణాజిల్లాను నైజాంలో కలపాలనడంగాని తాను ఎంతమాత్రం అంగీకరించనని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారన్నారు.

జమీందారీలు లేనిచోటకూడా కమ్యూనిస్టులు చురుకుగా పనిచేస్తున్నారని, ఇది అంతర్జాతీయ సమస్య అని, రష్యా వీరిని నడుపుతున్నదని ఆయన చెప్పారు. ఒకసారి అరెస్టుచేసిన తర్వాత ఏ కమ్యూనిస్టును విడుదల చేయరాదని కోరారు.

శ్రీ కె. లింగరాజుగారు ప్రసంగిస్తూ, తన సహచరుడు శ్రీ చిక్కాల వెంకటరత్నం(ఎం.ఎల్.ఎ.) గారిని 25 ఎకరాలు మాత్రం వుంచుకొని మిగతా భూమి పంచిపెట్టాలని కమ్యూనిస్టులు హెచ్చరించినట్లు చెప్పారు. ఇదేవిధంగా హెచ్చరించబడిన మరొక భూస్వామిని చంపివేశారని కూడా తెలియజేశారు. పోలీసు అధికారులను, మేజిస్ట్రేటులను చీటికి మాటికి బదిలీ చేయడం మానవన్నారు.

కలవరపాటు చెందనవసరంలేదని మంత్రి మాధవమీనన్ హామీ

సభ్యుల చర్చలకు న్యాయశాఖామంత్రి మాధవమీనన్‌గారు సమాధానమిస్తూ యిలా అన్నారు.

"కమ్యూనిస్టు ప్రమాదం సభ్యులు ఊహించుకుంటున్నంత ఉపద్రవకరంగాలేదు. అందుచేత దానిపై సుదీర్ఘచర్చ జరపడంవలన కమ్యూనిస్టుచర్యలకు అనవసరంగా ప్రాధాన్యంయిచ్చినవారు కాగలరు.

"సుతీవ్ర చర్చలు జరపడంవలన కలిగే ఫలితం, రహస్యంగా వుంటున్న కమ్యూనిస్టులు తమ చర్యలకు ప్రభుత్వం కలవరపడుతున్నట్లు భావించుకొనేటట్లు చెయ్యడంమాత్రమేకాగలదు."

అయితే చర్చను ఎందుకనుమతించారని కళ్లూరు సుబ్బారావుగారు ప్రశ్నించారు.

"చర్చను అనుమతించకపోతే, కమ్యూనిస్టులవల్ల ఏదో పెద్ద ఉపద్రవం ఉన్నదనీ, ప్రభుత్వం భయపడి దానిని దాస్తున్నదనీ అనుకోవచ్చు" అని మంత్రి మాధవమీనన్‌గారు సమాధానమిచ్చారు. ఇంకా క్రిందివిధంగా అన్నారు:

"కమ్యూనిస్టులను అణచడానికి ప్రభుత్వానికి ప్రజలకు సన్నిహిత సహకారం వుండాలని ఈ సభద్వారా ప్రభుత్వం వ్యక్తపరచదలచింది.

"కమ్యూనిస్టులను అణచడానికి ఇంకా తీవ్రచర్యలు తీసుకోవాలని సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలకు ప్రభుత్వం సంతృప్తి చెందింది.

"తీర్మానాన్ని ప్రతిపాదించిన సభ్యుని అభిప్రాయంలో ఒక్కదానితో తప్ప మిగిలినవాటితో ఏకీభవిస్తున్నాము.

"ఈ రోజులలో కమ్యూనిజాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వానికి సాహసం వుండాలన్న అభిప్రాయంతో ఏకీభవించను.

"కాంగ్రెస్ ప్రచారకులు జెయిళ్ళలో వున్నప్పుడు, శాసన సభలలో వారిని విడుదల చెయ్యాలని కోరుతూ వచ్చారు. తాము విడుదల కాగల అవకాశం వున్నదని జెయిళ్ళలోని కాంగ్రెస్ వారు కలలో [illegible] కాంగ్రెస్ సభ్యులకు స్వానుభవమే. కమ్యూనిస్టులను విడుదల చెయ్యగల అవకాశంలేదు. ఎందుకంటే శాసనసభలోని అన్ని వర్గాలవారుకూడా కమ్యూనిస్టులపై మరింత తీవ్రచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

"కొందరు కమ్యూనిస్టులు ఈ మధ్య విడుదల చెయ్యబడ్డారనీ, అందుచేతనే ఇటీవల కమ్యూనిస్టు చర్యలు తీవ్రమవుతున్నాయనీ సభ్యులు ఫిర్యాదు చేస్తున్నారు.

"ఇది సరియైన అభిప్రాయంకాదు. ఎందుకంటే, ప్రభుత్వం ఎవరినిపడితే వారిని విడుదల చెయ్యడంలేదు.

"ప్రస్తుతం జెయిళ్ళలో 1000 మందికి పైగా వున్నారు. విడుదల చెయ్యబడ్డవారు కొలదిమంది మాత్రమే. వీరు నయితం, సలహా సంఘంవారి సిఫారసులను బట్టి విడుదలచెయ్యబడ్డారు.

"హెబియస్ కార్పస్ దరఖాస్తులు పెట్టిన 100 మందిలో పది మందిని మాత్రమే హైకోర్టువారు విడుదల చేశారు.

"సలహా సంఘంవారు విడుదల చెయ్యవచ్చునని సిఫారసు చేసిన కమ్యూనిస్టుల విషయంలో కూడా ప్రభుత్వం చాలా ఆలోచించిన మీదటగాని వారిని విడుదల చెయ్యడంలేదు."

"కొందరిని మొదట పెరోల్‌మీద విడుదలచేసి వారి ప్రవర్తనను గమనించి, పిమ్మట విడుదల చెయ్యడం జరుగుతున్నది.

"ఇప్పుడు కమ్యూనిస్టులను విడుదల చేసిన ఫలితంగా కొన్ని జిల్లాలలో కమ్యూనిస్టు చర్యలు విజృంభించాయని రాఘవయ్యగారు ఆరోపించారు. ఆయన పేర్కొన్న కమ్యూనిస్టులను అరెస్టు చెయ్యడమంటూ జరగనేలేదు.

"కమ్యూనిస్టులకు సంబంధించి నంతవరకు హెబియస్ కార్పస్‌ను రద్దుచెయ్యాలని కాళేశ్వరరావుగారన్నారు. ఇందుకు నేను సమ్మతించను. ప్రజారక్షణ చట్టంకింద నయితం ఎవరినైనా డిటెన్షన్‌లో వుంచడానికి ప్రభుత్వానికి తగినన్ని కారణాలు వుండడం అవసరం. ఒకానొక వ్యక్తిని నిర్బంధంలో వుంచాలని ఒక శాసనసభ్యుడు చెప్పినంత మాత్రాన ప్రభుత్వం అట్టి ఉత్తర్వు చెయ్యజాలదు.

కన్ననూరు జెయిలునుంచి కొందరు డిటెన్యూలు పలాయనం చెయ్యడం గురించి గోవిందమీనన్‌గారు ఉదహరించారు. ఈ విషయంలో కోర్టులలో కేసులు మోపబడ్డాయి.

"అందుచేత, ఆ విషయమై మిగతా వివరాలను చెప్పదల్చుకోలేదు.

"కొందరు పలాయనం చేసిన ఫలితంగా, కమ్యూనిస్టు డిటెన్యూలను రాత్రులందు గదులలో పెట్టి తాళాలు వెయ్యాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

"కమ్యూనిస్టులపై తీవ్రచర్యలు తీసుకొనడం వాంఛనీయమే. ప్రజలకు ఉపయుక్తంకాగల సంస్కరణలు చెయ్యాలని కొందరు సభ్యులు సూచించారు.

"ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకొనకుండా వుండలేదు. మనం జమీందారీలరద్దు చేశాము. దానిని సత్వరమే అమలు జరుపుతున్నాము కూడా. ప్రజలకు లాభదాయకమైన మద్యనిషేధ చట్టాన్ని కూడా చేశాము.

"మలబారు భూమి సంస్కరణల చట్టాన్ని రైతుల ఉపయుక్తంగా సవరించడానికి ఎట్టి చర్యలు తీసుకోలేదని గోవిందమీనన్‌గారు అంటున్నారు. మలబారు భూస్వామ్య చట్టానికి తగు సంస్కరణలు చెయ్యడానికి ఎట్టిచర్యలు తీసుకోబడ్డవో ఆయనకుతెలుసు. రైతులను భూములనుంచి వెళ్ళగొట్టకుండా త్వరలో చర్యలు తీసుకోబడగలవని ఆశిస్తున్నాము."

మలబారులో ప్రజల సహకారంతో [illegible] కమ్యూనిస్టుల దాడులచర్యలు అణచబడ్డాయని ఆయన వివరించి ముగించారు.

మంత్రి గోపాలరెడ్డిగారి సమాధానం

చర్చకు సమాధానమిస్తూ సభానాయకుడు గోపాలరెడ్డిగారు క్రిందివిధంగా అన్నారు:

"కమ్యూనిస్టు చర్యలకు ఈ చర్చలు అనుచిత ప్రాధాన్యం యిస్తున్నప్పటికీ, ప్రభుత్వమేమి, ప్రభుత్వోద్యోగులేమి ఇంతకు పూర్వంకంటె కూడా కట్టుదిట్టంగా వ్యవహరించడానికి ఇది ఉపకరించగలదు.

"ఈ చర్చలను విన్న హోంశాఖ కార్యదర్శి, ఇన్‌స్పెక్టర్ జనరల్, సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను గమనించి ఇంకా దృఢతరంగా చర్యలు తీసుకోగలరు.

"గత 17 నెలల్లో జరిగిన కమ్యూనిస్టు సంఘటనల, వాటిపై తీసుకొనబడిన చర్యల వివరాలన్ని నాదగ్గర కలవు. ఈ సంఘటనలు కృష్ణా, మలబారు, తంజావూరు జిల్లాలలో జరిగినవే. (కమ్యూనిస్టులు తంజావూరు జిల్లాలో మరింతముందుగా [illegible] ఆరోపించడం జరిగింది) ఇవి కలవరపాటు చెందవలసినంత తీవ్రమైనవి కావు.

"కమ్యూనిస్టు ఉద్యమం గతచరిత్రేమి ఇతర ప్రాంతాలనుంచి వీరికి వ్యక్తమవుతున్న ప్రోత్సాహము [illegible] ఇది ఉపద్రవకరంగా [illegible].

"కమ్యూనిస్టులచర్యలు సంపూర్ణంగా కంట్రోలు [illegible]

(మిగతా 6 వ పేజీలో)

మధ్య, దక్షిణ బర్మాలలో తీవ్ర సమరం —దన్యుబిన్ కరెన్ల కైవసం

రంగూన్, జూన్ 23 —

రంగూన్‌కు వాయవ్యంగా 60 మైళ్ళ దూరంలోని ముఖ్యమైన రేవు పట్టణం దన్యుబిన్‌ను కరెన్ విప్లవకారులు ఆక్రమించుకొన్నారని "బర్మా ఆర్మీ రేడియో" నేటిరాత్రి ప్రకటించింది. బర్మాలో పుగాకు వ్యాపారానికి దన్యుబిన్ పేరుపడ్డ కేంద్రం.

దక్షిణ, మధ్య బర్మాలలో పోరు ముమ్మరంగా సాగుతున్నదని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

కరెన్ విప్లవకారులు ఈ పట్టణాన్ని ఆక్రమించుకొనడానికి పూర్వం పట్టణంలోని ప్రజలు పెక్కుమంది మోటారు లాంచీలలో పారిపోయారు.

ఈ పట్టణాన్ని ఇంతకుముందు ఆక్రమించుకొన్న వైట్‌బాండ్ విప్లవకారులకు, కరెన్లకు మధ్య రెండు రోజులపాటు జరిగిన సంఘర్షణలోనే 100 గురికిపైగా కరెన్లు నష్టపడ్డారు.

వైట్‌బాండ్ విప్లవకారులుకూడా ఈ సంఘర్షణలో అధికంగా నష్టపడకపోలేదు. వీరు దక్షిణ దిశగా పలాయనం చిత్తగించారు.

దక్షిణ బర్మాలోని మేరియాబిన్ - థాటన్ రోడ్డులో బర్మీస్ ప్రభుత్వ సైనికులు కరెన్ల ఆక్రమణలోని నాలుగు స్థావరాలను వశపరచుకొన్నారని నేటి రాత్రి వెలువడిన అధికార ప్రకటన తెలుపుతున్నది.

థాటన్ పునరాక్రమణ కోసం ప్రభుత్వ సైన్యాలు తీవ్రమైన ఎదురుముట్టడి ప్రారంభించడంతో ఈ ప్రాంతంలో పోరు భీషణంగా చెలరేగుతున్నది.

థాటన్ ఇంతకుముందు కరెన్ల అధీనంలో వుంది.

బర్మా వాయవ్య భాగంలో వైట్‌బాండ్ విప్లవకారుల ప్రధాన కార్యాలయంగల పాక్కోకును ప్రభుత్వ సైనికదళాలు సమీపిస్తున్నవని కూడా ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

బర్మా భారతీయులు

తమ సేనలలో చేరాలని కరెన్‌లు బాధ పెడుతున్నారట

రంగూన్, జూన్ 23 —

కరెన్ విప్లవకారులు తమవశంలో గల భారతీయులను బలవంతంగా తమ సైన్యాలలో చేర్చుకుంటున్నారని, వారికి ఇష్టంలేని పనులను చేయిస్తున్నారని నిన్నరాత్రి రంగూన్ రేడియోనుంచి ఇండియా రాయబారి కార్యాలయంవారు ఆరోపణ చేశారు. భారతీయులను వెంటనే విడుదల చేయవలసిందని వీరు తమ అధీనంలోగల కరెన్లను కోరారుకూడా.

ప్రస్తుత లంకదుర్గంలో భారతీయులు కటకటంగా ఉంటున్నారని, అందుచేతవారిని నిర్బంధంలో వుండడం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధమనీ కూడా ఈ ట్రాన్స్ కాన్సల్ కరెన్లకు తెల్పబడింది.

భారతీయులు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళడానికి కరెన్లు అనుమతించవలసిందని కూడా వీరు కరెన్లకు వినతి చేశారు.

భారతీయ సంపన్నుని పునరాగమనం

రంగూన్, జూన్ 2—

జూన్ ఎనిమిదవ తేదీని రంగూన్ శివార్లలో బందిపోటులుతొంగలచే అపహరింపబడిన భారతీయ లక్షాధికారి నిన్నరాత్రి తన ఇంటికి తిరిగివచ్చాడు.

దొంగలు తన్ను విరాదరించ లేదన్నాడు తన విడుదల నిమిత్తము వారికి ఎంత మొత్తం చెల్లించినదీ వెల్లడించ నిరాకరించాడు.

3,00,000 రూపాయలిస్తేనే వదలిపెడతామని బందిపోటులు ఆదిలో కబురుచేశారు.

బారీ సమీపంలో డచ్ విమానానికి ప్రమాదం

గాలిలో ఎగురుతూవుండగానే ప్రేలిపోయిందట

బారీ, జూన్ 23—

ఇటలీలోని బారీ రేవుకు దగ్గరగా ఒక డచ్ విమానం ఆకాశంమధ్య ప్రేలిపోయి అగ్నిజ్వాలాదగ్ధమై సముద్రంలో కూలిపోవడంతో 32 మంది ప్రయాణికులు మరణించారని, వీరిలో నలుగురు పిల్లలుకూడా వున్నారని తెలుస్తున్నది.

మంటలలో కాలిపోయి స్వరూపాలు వికృతమైపోయినవారు 26 మంది ఒడ్డుకు కొట్టుకొచ్చారని, వీరిని గుర్తుపట్టడానికి యత్నాలు జరుగుతున్నవని కూడా వ్యక్తమౌతున్నది.

ఈ విమానం బటేవియానుంచి ఆమ్‌స్టర్‌డాంకు ప్రయాణం చేస్తున్నది.

ఇండియాలో చెక్ రాయబారిగా నియమించబడిన డాక్టర్ బొహుస్లావ్ క్రటోచ్విల్ ఆగస్టులో కాని, సెప్టెంబర్ మాసారంభంలో కాని తన పదవి స్వీకరించగలడని తెలుస్తున్నది.

శరణార్థుల ఆస్తిపాస్తుల సమస్య

"ఇకనైనా స్పష్టమైన నిర్ణయాలు చేయండి"

ఇండియా ప్రతినిధివర్గానికి శరణార్థినాయకుల వినతి

న్యూఢిల్లీ, జూన్ 23—

శరణార్థుల ఆస్తిపాస్తుల సమస్యలను పరిష్కరించడానికి ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధుల సమావేశం కరాచీలో జరుగనున్నది.

ఈ సమావేశంలో పాల్గొనడానికి ఇండియా ప్రతినిధివర్గం రేపు కరాచీకి బయలుదేరనున్నది. ఈ ప్రతినిధివర్గం నేటి ఉదయం ఇక్కడ సమావేశమై కరాచీ సభలో జరుగనున్న చర్చలకు సంబంధించిన సమస్యలను గురించి పూర్తిగా చర్చించి స్పష్టమైన నిర్ణయాలకు వచ్చారని తెలుస్తున్నది.

శరణార్థి నాయకులు కొందరు ఈ సమావేశానికి హాజరై, కరాచీ సభలో ఇండియా ప్రభుత్వ ప్రతినిధివర్గం అనుసరించవలసిన కార్యక్రమంపై తమ అభిప్రాయాలను తెలియపరిచారు.

ఇంతవరకు ఈ సమస్యపై ఎన్నిసార్లు రాయబారాలు జరిగినా ఫలితం లేకపోయినవని, కరాచీ ఒడంబడిక విఫలమైపోవడంతో ఇండియాలో శరణార్థుల ఓరిమి తగ్గిపోతున్నదని, వీరు వివరించారు. ఈ సమావేశంలో అయినా ఏదో ఒక నిశ్చితమైన నిర్ణయానికి రావలసిందని వీరు అభ్యర్థించారు.

నేటిఉదయం సమావేశానికి ఇండియా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ అధ్యక్షత వహించారు.

ఇండియా ప్రతినిధివర్గం నాయకుడు కాకుండా మొత్తం మరి 27 మంది రేపు ఉదయం కరాచీ బయలుదేరుతున్నారు.

ఆర్థికశాఖ రాష్ట్రమంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనా, తూర్పు పంజాబు ప్రధాని లాలా భీమసేన్ సచార్, తూర్పు పంజాబు మంత్రి సర్దార్ ఉజ్జల్‌సింగ్, విదేశాంగ శాఖ ఎడిషనల్ కార్యదర్శి మిస్టర్ యన్. దత్తు, పాటియాలా, తూర్పు పంజాబు సంస్థానాల యూనియన్ ప్రతినిధి సర్దార్ హరచరణ్‌సింగ్, ఆర్థికశాఖ కార్యదర్శి సి. యన్. చంద్రా, సంయుక్త కార్యదర్శి వి. డి. దంత్యాగి, శ్రీ రామగోపాల్, పాకిస్థాన్‌లో ఇండియా డిప్యూటీ హైకమిషనర్ మిస్టర్ పై కె.పూరి, మిస్టర్ అమీర్‌చంద్ వీరందరూ రేపు కరాచీకి బయలుదేరుతున్నారు.

ప్రస్తుతం బొంబాయిలోవున్న రక్షణశాఖ కార్యదర్శి మిస్టర్ హెచ్. యం. పటేల్ ఇక్కడనుంచే నేరుగా కరాచీవెళ్లి, ఇండియా ప్రతినిధివర్గాన్ని కలుసుకోగలడని తెలుస్తున్నది. అర్థరక్షణశాఖ సహాయ కార్యదర్శి మిస్టర్ పూరి ఈ ప్రతినిధివర్గానికి కార్యదర్శిగా వ్యవహరించగలరని తెలుస్తున్నది.

పాలస్తీనా: తుది పరిష్కారానికి మధ్యవర్తుల యత్నం

లూజాన్ చర్చలలో తీరని విభేదాల విషయమై అరబ్‌లకు టర్కీ ప్రతినిధి కొత్త సూచనలు

లూజాన్, జూన్ 23—

పాలస్తీనా వివాదంలో అంతిమ పరిష్కారాన్ని సాధించడానికి మధ్యవర్తి సంఘం ప్రయత్నించడం అత్యంత ముదావహమని ఒక ఇజ్రాయిల్ ప్రతినిధి నేడు అన్నాడు.

లూజాన్ చర్చలపై మధ్యవర్తి సంఘం మిత్రరాజ్య సమితికి అందజేసిన మూడవ నివేదికపై వ్యాఖ్యానించిన సందర్భంలోనే ఇతడు పై విధంగా అన్నాడు.

వివేదిక ప్రతిని ఇజ్రాయిల్, అరబ్ ప్రతినిధివర్గాలు రెండుకూడా ప్రశంసించినవి.

అరబ్‌రాజ్య ప్రతినిధులతో మధ్యవర్తుల సంఘంలోని టర్కీ ప్రతినిధి కహిట్ యాల్సిన్ లూజాన్ చర్చలలో ఇంకా మిగిలివున్న విభేదాల పరిష్కారానికి కొత్త ప్రతిపాదనలను సూచించినట్లు తెలుస్తున్నది.

సంప్రతింపులలో విరుద్ధ వైఖరులు

మిత్రరాజ్య సమితికి మధ్యవర్తుల నివేదిక

లూజాన్, జూన్ 23—

పాలస్తీనా మధ్యవర్తి సంఘంవారు లూజాన్ సంభాషణల పరిణామంపై నేడు మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్‌కు ఒక నివేదికను పంపిస్తూ ఇజ్రాయల్ సరిహద్దుల సమస్యపై గాని, అరబ్ శరణార్థుల సమస్యపైగాని ఒడంబడిక సంభవం కానేరని విరుద్ధవైఖరులనే ప్రతినిధివర్గాలు అవలంబించినవని పేర్కొన్నారు.

జూన్ ఎనిమిదవతేదీతో ముగిసిన రెండుమాసాల చర్చల పర్యవసానాన్ని వివరిస్తూ అరబ్ శరణార్థుల సమస్యను, ప్రాదేశిక సమస్యను కలిపి ఇప్పటికి సమాలోచనలు సాగించడానికి తాము కృషిచేస్తున్నామనికూడా వీరు అన్నారు.

"యుద్ధంవల్లనే పరిష్కారం సాధ్యం"

అజ్జాంపాషా హెచ్చరిక

కెయిరో, జూన్ 23—

పాలస్తీనా వివాద పరిష్కారం యుద్ధంవల్లనే సాధ్యపడగలదని అరబ్‌లీగ్ కార్యదర్శి అబ్దుల్ రహమాన్ అజ్జాంపాషా నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

శరణార్థుల సమస్యకంటె ముందుగా తమ సరిహద్దుల సమస్య పరిష్కారం కావాలని ఇజ్రాయిల్ పట్టుపట్టడంపై వ్యాఖ్యానించిన సందర్భంలోనే అజ్జాంపాషా ఈవిధంగా హెచ్చరించారు.

"అరబ్ రాజ్యాలు తమ బలాన్ని పెంపొందించుకొని వ్యవహరించడంవల్ల అన్ని సమస్యలు పరిష్కారం కాగలవనికూడా ఇతడు అన్నాడు.

పసిఫిక్ రక్షణసంధి

దక్షిణ కొరియా అధ్యక్షుని సూచనలు

సియోల్, జూన్ 23—

ఉత్తర, దక్షిణ కొరియాల సమైక్యాన్ని సాధించడంద్వారా తాను తలపెట్టిన కార్యభారాన్ని పూర్తిచెయ్యవలసినదని దక్షిణ కొరియా రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సింగ్మన్ రీ యునైటెడ్ స్టేట్స్‌కు నేడు ఒక విజ్ఞాపన చేశారు.

రష్యనులనుండి శిక్షణపొందిన సమగ్ర ఆయుధసన్నద్ధులైన సైనికులు ఉత్తర కొరియాకు 2,50,000 లేక 3,60,000 మంది వుండవచ్చునని డాక్టర్ రీ అన్నాడు.

ఈ బలంఅంతా ఉత్తర కొరియా రక్షణకేనా? లేక దక్షిణకొరియాపై దండయాత్రకా? అని ఇతడు ప్రశ్నించాడు.

డాక్టర్ రీ ఇంకా ఇలా అన్నాడు:-

"మాకు ఇప్పుడు పోలీసుబలం వుంది రక్షణబలమూవుంది అయితే ఈబలంకొన్నిభాగాలకు ఇంకా ఆయుధాలు లేవు వానికి ఆయుధాలు కావలి

"మాకు విమానాలు కూడా కావాలి కనీసం ఉత్తర కొరియాకు ఎంత విమానబలం వుందో అంతబలమైనా వుండాలి"

"పసిఫిక్ రాజ్యాలన్ని ఏకమై పసిఫిక్ రక్షణ ఒడంబడిక చేసుకోవాలి"

"పసిఫిక్ రక్షణ సంధి విషయమై చర్చలకు ఆస్ట్రేలియా పూనుకొని ఆహ్వానాలు పంపేటందుకు నా దేశంమీదాను పెద్దరాజ్యాలు నాస్తాంటాయని నేను నిశ్చయంగా చెప్పగలను మధ్యదక్షిణ అమెరికా రాజ్యాలు కూడా పాల్గొంటాయి."

జాపనీస్ నౌకా ప్రమాదం

ఇంతవరకు 45 మంది శవాలు దొరికినవట

టోకియో, జూన్ 23—

గత సోమవారంనాడు దక్షిణ జపాన్ తీరంలో తుపాను చెలరేగి ఒక నౌక మునిగిపోయిన [illegible] 131 మంది ప్రయాణికులలోనుంచి ఇప్పటి [illegible] 45 మంది శవాలు దొరికినవి [illegible].

న్యూఢిల్లీ, జూన్ 23—

ఇండియాయందలి చైనాకు [illegible] శాశ్వతంగా [illegible] నేడు ఒక ప్రకటన చేశారు.

బోనస్ బదులుగా సేవింగ్స్ సర్టిఫికేట్స్

ఆర్డినెన్సుకు సవరణ

న్యూఢిల్లీ, జూన్ 23—

తమకు రావలసిన బోనస్‌లో కొంతభాగాన్ని నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ రూపంలో "పారిశ్రామికకార్మికులు తీసుకోవాలని అనుసరించి పుచ్చుకునే కార్మికులు ఇకముందు తమకు అయిదుఏళ్ళ సర్టిఫికేట్లు కావలెనో 7 ఏళ్ళ సర్టిఫికేట్లు కావలెనో ముందుగా దరఖాస్తు చేసుకోవచ్చునని ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రివర్గం నేడు ఒక ప్రకటన చేసింది.

ఇందుకు సంబంధించి జూన్ 11 వ తేదీని ఇండియా ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్‌లో వారు 12 సంవత్సరాల సర్టిఫికేట్ మాత్రమే తీసుకోవాలని నిర్ణయించబడివున్నది. ఇప్పుడు ఈ ఆర్డినెన్సు ఈ నిర్ణయానికి వీలుగా సవరించబడింది.

పావోషాన్ తిరిగి చైనా ప్రభుత్వసేనల కైవసం

బర్మారోడ్డు చేరువనున్న ముఖ్యపట్టణం

వంతి, జూన్ 23—

చైనా, బర్మా సరిహద్దులలో బర్మా రోడ్డు రక్షణ కేంద్రమైన వంతికి నాలుగు మైళ్ళ దూరములో వున్న పావోషాన్ పట్టణాన్ని చైనాజాతీయ ప్రభుత్వం సైన్యాలు తిరిగి వశపరచుకొన్నవని యునాన్ రాష్ట్రం అధికారవర్గం ద్వారా తెలుస్తున్నది.

అదుపేలు చైనీస్ జాతీయ ప్రభుత్వంపై సైన్యాలు, ఈ నగరంమీద దాడిచేసి, ఈ మధ్యను తిరుగుబాటుచేసి నగరాన్ని వశపరచుకొన్న పోలీసు సైనికులలో 80 మందిని చంపివేసి, మరి 40 మందిని పట్టుకున్నారని తెలుస్తున్నది.

ఏప్రిల్ 12 వ తేదీన ఈ నగరం చైనీస్ ప్రభుత్వం అధికారంనుంచి స్థానిక సైనిక తిరుగుబాటుదారులు వశపరచుకున్నారు. బర్మారోడ్డు వెంటవున్న కొన్ని వంతెనలను, వీరు పేల్చి వేయడంవలన ఈ నగరాన్ని తిరిగి వశంచేసుకోవడం ఆలస్యమయిందట.

బొంబాయి, జూన్ 23—

స్వీడన్‌లో ఇండియా రాయబారి ఆర్. కె. నెహ్రూ నేడు విమానంలో ఢిల్లీనుంచి బొంబాయి చేరారు. ఈయన రేపు స్వీడన్‌కు బయలుదేరగలరు.

లంకలోని భారతీయులపై అక్రమ విధి నిషేధాలు

—ఇండియా ప్రభుత్వం అధిక్షేపణ

న్యూఢిల్లీ, జూన్ 23 —

లంక భారతీయులు ఇండియాలో తమపై ఆధారపడి వున్న బంధువులకు డబ్బు పంపడంపై తీవ్రమైన విధినిషేధాలను అమలుపరచినందుకు సింహళ ప్రభుత్వానికి తమ ఆందోళన తెలియపరచవలసిందిగా ఇండియా ప్రభుత్వం లంకలోని తమ హైకమిషనర్‌ను ఆదేశించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

తోటకార్మికులకు, ఇతర కార్మికులకు వేతనం చాలదని, లంకభారతీయులందరు ఇండియాలో తినడానికి తమపై ఆధారపడినవారికి డబ్బుపంపే అవకాశం కల్పిస్తూ ప్రస్తుతపు నిబంధనలను చాలావరకు సడలించాలని సింహళ ప్రభుత్వానికి సూచించబడినట్లు తెలుస్తున్నది.

స్టెర్లింగ్ దేశాలవారికి, భారతీయులకు చూపబడిన భేదం గురించికూడా లంక ప్రభుత్వానికి ఇండియన్ హైకమిషనర్ తెలియజేశాడట. లంకలో నివసిస్తున్న స్టెర్లింగ్ దేశాలవారు ఎట్టి విధినిషేధాలు లేకుండా నెలకు 50 పౌనులవరకు పంపవచ్చునట.

చిన్న చిన్న మొత్తాలు పంపడమనే నెపంతో పెద్ద మొత్తాలే చేరవేసే ప్రమాదం కలదనే కారణంపై నిర్బంధాలు విధించడం సమ్మతమేనని ఇండియాప్రభుత్వం కూడా ఒప్పుకొన్నది. అయితే, లంకనుంచి భారతీయులను తరిమివెయ్యాలనే సంకల్పంతో ఈ నిర్బంధాలు విధించడం మాత్రం తగదని సింహళప్రభుత్వానికి స్పష్టంగా చెప్పివేసిందట.

ఇదివరలో తోట కార్మికులు వినా తక్కిన భారతీయులు ప్రతినెలా ఇండియాకు 50 రూపాయలవరకు పంపవచ్చు. ఇటీవల ఈ మొత్తం 25 రూపాయలకు తగ్గించబడింది. ఇప్పుడు ఈ మొత్తంకూడా స్వేచ్ఛగా పంపుకోడానికి వీలులేకుండా లంక ప్రభుత్వం ఎన్నో కట్టుదిట్టాలు చేసింది. ఇండియాకు డబ్బు పంపదలచినవారు నిర్ణీతమైన ఫారమ్ పూర్తిచేసి ఎక్స్‌చేంజి కంట్రోలర్‌ను ఎంపుకోవాలి. ఇక ఈ ఫారమ్‌లో పేర్కొనబడిన నిబంధనలు అగాధాలమైనవి వీటిని పాటించడం సాధ్యం కానేకాదు కూడా.

అన్నింటికన్న కష్టతరమైనది ఇండియాలోని జిల్లా మేజిస్ట్రేట్లనుంచి కొన్ని సర్టిఫికేటును తీసుకొనడం. తాము పంపేసొమ్ము అర్హత తీసుకొనేవారు నిజంగా తమపైనే ఆధారపడివున్నారని జిల్లా మేజిస్ట్రేట్లనుంచి సర్టిఫికేట్ తీసుకోవలెనట. ఇండియాలో అనాయాసంగా ఎన్ను చెల్లించేవారు ఎసెస్‌మెంట్ నోటీసు చెల్లించినవారు అనిషయాన్ని ధృవపరుస్తూ అధికార పూర్వకమైన ఒక సర్టిఫికేటు దాఖలు చెయ్యవలెనట.

ఇంతటి తీవ్రమైన నిర్బంధాలు లంక భారతీయ కార్మికులకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నవని, వీటిని పాటించడం దుస్సాధ్యమని కూడా తెలుస్తున్నది.

తోటకార్మికులకు వేరొక పద్ధతి నిర్ణయించబడింది. తోటల సూపరింటెండెంట్ల ద్వారా మూడేసి నెలలకు 60 రూపాయలు వంతున పంపుకొనడానికి ప్రభుత్వం సదుపాయం చూపింది.

పొరుగురాజ్యాలపై గ్రీస్ ఆరోపణ

గెరిల్లాలపక్షంలో చేరమని పౌరులను నిర్బంధిస్తున్నదా?

ఏథెన్సు, జూన్ 23—

అల్బేనియా, బల్గేరియా, యూగోస్లావియా ప్రభుత్వాలు తమ దేశాలలోగల గ్రీక్ పౌరులను గెరిల్లాలతో చేరి ప్రభుత్వ సైన్యాలకు వ్యతిరేకంగా యుద్ధం చెయ్యవలసినదిగా నిర్బంధిస్తున్నట్లు గ్రీక్ ప్రభుత్వం ఆరోపించిందని మిత్రరాజ్యసమితి నియమించిన బాల్కన్ సంఘం ఒక పత్రిక ప్రకటించింది.

ఆయుధాలు [illegible] కూడా గెరిల్లాలు బలవంతంగా గొనిపోయి యుద్ధరంగాలకు పంపుతున్నారని కూడా ఈ ప్రకటన [illegible] ప్రభుత్వం [illegible] పిర్యాదు చేశారు.

జపాన్‌లోని ఆస్ట్రేలియా సైన్యం

హాంగ్‌కాంగ్‌కు తరలించబడదని ప్రధాని చీఫ్లీ ప్రకటన

కాన్‌బెరా, జూన్ 24 —

జపాన్‌లోని ఆస్ట్రేలియన్ సైన్యాన్ని హాంగ్‌కాంగ్‌కు పంపించాలనే ప్రతిపాదనలు జరగలేదని ఆస్ట్రేలియన్ ప్రధాని మిస్టర్ జోసెఫ్ చీఫ్లీ నేడు పార్లమెంటులో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా తెలియజేశాడు.

"ఆక్రమణ కార్యకలాపాలలో ఆస్ట్రేలియా ఇంకా కొంతకాలం పాల్గొనడం తన అభిమతమని సెక్రటరీ సేనాని మాకు తెలియజేశాడు. కనీసం శాంతి ఒడంబడిక జరిగేవరకైనా ఆక్రమణ కార్యకలాపాలలో పాల్గొనాలనే మా అభిమతం కూడా" అని మిస్టర్ చీఫ్లీ అన్నాడు.

ప్రపంచ కార్మిక సంస్థకు ఇండియా ప్రతినిధివర్గం

సభ్యత్వ నిర్ణాయక సంఘంచే ఆక్షేపణల త్రోసివేత

జెనీవా, జూన్ 22—

ఇండియన్ కార్మిక ప్రతినిధివర్గ సభ్యుల నియామకం ఎట్ల అయిదు ఇండియన్ ట్రేడ్ యూనియన్లు తెల్పిన ఆక్షేపణలను అంతర్జాతీయ కార్మికసంస్థకుచెందిన సభ్యత్వ నిర్ణాయక సంఘం నేడు ఏకగ్రీవంగా త్రోసిపుచ్చింది.

ఆక్షేపణలను తెల్పిన అయిదు ఇండియన్ ట్రేడ్ యూనియన్లు ఇవి: హింద్ మజ్దూర్ సభ, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఈస్ట్ ఇండియన్ రైల్వే పనివారి యూనియన్, ఆల్ ఇండియా ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, ఇండియన్ రేవు పనివారి సంఘం.

అంతర్జాతీయ కార్మిక సంస్థకు ఇండియన్ కార్మిక ప్రతినిధిగా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ బెంగాల్ శాఖ అధ్యక్షుడు సురేశచంద్ర బెనర్జీ పంపబడ్డాడు.

ఐర్లెండ్, అర్జెంటీనా, పెనామా, వెనిజులాలకు కార్మిక ప్రతినిధులుగా ఎన్నుకోబడిన వారికి వ్యతిరేకంగా తెల్పబడిన అభ్యంతరాలను కూడా సభ్యత్వ నిర్ణాయక సంఘం త్రోసిపుచ్చింది.

మలయానుంచి సెలవుపై వచ్చిన భారత కార్మికులపై నిషేధం

బ్రిటిష్ పార్లమెంటులో ప్రశ్నలు

లండన్, జూన్ 22—

మలయానుంచి సెలవుమీద ఇండియా వచ్చిన భారత కార్మికులు తిరిగి మలయాకు వెళ్ళకుండా ఇండియా ప్రభుత్వం నిషేధించిన విషయమై ఏమి జరుగు చర్చించినది? తోటి కామన్‌వెల్త్ రాజ్యంపట్ల ఇండియా ఇలాంటి సహకార రహితమైన వైఖరి ఎందుకు అవలంబించిందని కన్సర్వేటివ్ సభ్యుడు మిస్టర్ గామన్స్ నేడు పార్లమెంటులో ప్రశ్నించాడు.

ఈ విషయం యింకా ఆలోచిస్తున్నారని, కొత్తగా యిబ్బందికరమైన పరిస్థితిలో కొందరు కార్మికులు తిరిగి మలయా వెళ్ళేందుకు అనుమతించడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించిందని వలసశాఖ మంత్రి మిస్టర్ క్రీచ్‌జోన్స్ సమాధానం యిచ్చారు.

ప్యాకింగ్ సూచనలు

1. సామానులను గట్టి పెట్టెలలో, వీలైతే కొత్తపెట్టెలలో ప్యాక్ చెయ్యండి. మేకులు కొట్టటంలో శ్రద్ధతీసికొనండి.

2. సామాన్లకు దెబ్బలు తగలకుండ కాపుదలకొరకు పెట్టె లోపల అన్నితట్టులా ఊరియాలుగా వుండే కాగితపు అట్టలు, కొయ్యచిత్రిక పీచు మొదలైనవి దట్టించండి.

3. నీళ్లు తగలటంవల్ల చెడిపోయే సామాన్లయితే పెట్టె లోపల అన్నితట్టులా వాటర్ ప్రూఫ్ (నీరుచొరనివ్వని) వస్తువులతో బందోబస్తు చెయ్యండి.

4. సామాన్లు చేరవలసిన వారి పేరు, అడ్రసుగల చీటీ ఒకటి పెట్టెలోపల కూడా వుంచండి.

5. పెట్టెలమీద నిలిచి ఉండే పాత గుర్తులూ, చీటీలూ పూర్తిగా తొలగించండి.

6. చక్కగా, స్ఫుటంగా, చెరిపివెయ్యడానికి వీలు లేకుండా వ్రాసిన కొత్త లేబిల్సు అంటించండి.

7. పెట్టెమీద అది చేరవలసిన అడ్రసు, స్టేషనుపేరు మార్కు (స్టెన్సిల్) చెయ్యండి.

8. పెట్టెను సరిగా ఎటు చేర వెయ్యవలసినదీ తెలిసేందుకు పెట్టె పైతట్టున "ఇది పైతట్టు" అని మార్కు చెయ్యండి.

9. పెట్టెలో ఉన్న సామానులు వైనం "గాజు" "నగులబడునవి" "పెళుసుని" మొదలైన మాటలవలన తెల్పండి.

మీ సామాన్లకు ప్యాక్ లేబిల్ వేయ్యు శ్రద్ధ ఇవ్వండి

[illegible]

RJ 48F



దేశాయ్‌గారి
వనితాజీవక్
స్త్రీలగర్భాశయరోగనివారిణి
దేశాయ్‌బ్రదర్సుమద్రాస్-3

(పె. బుడ్డి రు 1-12-0. ఎక్కడను దొరకును
ఏజంట్లు
దామోదర్ అండ్ కో.,
నైనియప్పనాయకన్ వీధి, మదరాసు-3.

ఆరోగ్య మందిరము

[illegible] గవర్నరుపేట, బెజవాడ

శ్రీ డాక్టరు అనంతలక్ష్మి, బి. ఏ. ఎం. బి. బి. యస్. [illegible] ఈనెల 26 వ తేది ఆదివారం ఉదయమునుండి బెజవాడ వచ్చి 30 వ తేది గురువారమువరకు ఆరోగ్యమందిరములో రోగులను పరీక్షించి చికిత్స చేయుదురు.

గవర్నరుపేట, [illegible]
తేది 25-6-49 [illegible]

హాంగ్‌కాంగ్ - తమ కిచ్చితీరాలని చైనీస్ కమ్యూనిస్టులు పట్టుపట్టవచ్చునట

హాంగ్‌కాంగ్, జూన్ 23—

చైనా నూతన ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించే సందర్భంలో హాంగ్‌కాంగ్‌ను, హాంగ్‌కాంగ్ రేవుకు అభిముఖంగా గల కౌలూన్ ప్రాంతాన్ని తమకు వశపరచవలసినదిగా కమ్యూనిస్టులు కోరవచ్చునని వారితో సన్నిహితసంబంధంగల ఒక అభిజ్ఞవర్గంవారు తెలుపుతున్నారు.

నూతన ప్రభుత్వాన్ని గుర్తించే సందర్భంలో కూడా అనుసరించవలసిన విధానాలను గూర్చి చైనీస్ కమ్యూనిస్టులు వ్యవహరిస్తారని, తమ ప్రభుత్వాన్ని గుర్తించినందుకు కొన్ని విదేశాలకు "ఆశకొరాలు" విధిగింతకపోగా, అదనంగా "షరతులు" పెట్టగలరని తెలుస్తున్నది.

చైనాతో వర్తక వాణిజ్యాలు కొనసాగించాలని పశ్చిమ రాజ్యాలు తహతహలాడుతున్నవని, కమ్యూనిస్టు ప్రభుత్వంతో రాజకీయ సంబంధాలు ఏర్పరుచుకోవాలనుకుంటున్నవని, వారు విశ్వసిస్తున్నారు కూడా.

చైనీస్ కమ్యూనిస్టులు ఇంకా ఈ కింది షరతులు కూడా పెట్టవచ్చునట.

"యుద్ధనేరస్థులుగా" ప్రకటించినవారిని వశం చెయ్యడం, వారి ఆస్తులను విదేశాలలోని ఆస్తులను తమ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం తగ్గిస్తారు.

ఈ షరతులకు అంగీకరించని పక్షంలో పశ్చిమ రాజ్యాలతో వర్తక సంబంధాలు పెట్టుకోవడానికి వీలులేదని భావిస్తూ కూడా కొనసాగించడానికి చైనీస్ కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారు.

మకావో దీవి రక్షణ

ఇది ఇలా వుండగా హాంగ్‌కాంగ్ సమీపంలో ఉన్న పోర్చుగీసు కాలనీ అయిన మకావో దీవి రక్షణను గురించి బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్‌తో పోర్చుగల్ ప్రతినిధిగా డ్యూక్ పాల్మెలా సంప్రదింపులు జరిపారని తెలుస్తున్నది.

హాంగ్‌కాంగ్‌కు కైలాన్ బొగ్గు

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 23—

ఉత్తర చైనాలోని చైనా-బ్రిటిష్ కైలాన్ బొగ్గు గనులు హాంగ్‌కాంగ్ నగరానికి ఈ నెలలో

పూర్ణిమా సెంటు

మదరాస్ అండు సదర్న్ మహారాటా రైల్వే

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేకు ఈ క్రింద పేర్కొన్న బొగ్గు 1-8-1949 నుంచి 31-3-1951 వరకు బొగ్గు రవాణా జరిపే నిమిత్తం టెండర్లు కోరబడుతున్నవి. విటగుంట రన్నింగ్ షెడ్: 128/7 మైలు దగ్గర స్టేషన్ వరకు; ఓంగోలు; కిరవది; మాచెర్లపేట, రవాణాలో జరపబడిన బొగ్గు మొత్తం పాటిలా సుమారుగా 1,35,000 టన్నులుంటుంది. టెండర్ ఫారాలు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంట్ (పవర్) ఎం. అండ్ ఎస్.ఎం. రైల్వే, బెజవాడ వారికి పోస్టు 1-8 రు 3/- లు చెల్లించి పొందవచ్చు (ఈ సొమ్ము తిరిగి చెల్లించబడదు) టెండర్లు 18-7-49 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోగా పంపాలి. పూర్వానుభవం అవసరం.

పి. ఏ. ఎస్. కోరీ,
చీఫ్ ఆపరేటింగ్
మదరాసు, 22-6-49. సూపరింటెండెంట్.

బహిష్టు: "ఋతూదయానిని"

వాడిచూడండి ఋతుస్రావం యధాతధ పద్ధతిలో జరుగుతుంది 4/5 మాసాలపాటు బహిష్టు ఆగిపోయిన కేసులైనా, ఇంకా ఏ ఇతర చిక్కులైనా 24 గంటలలోగా అద్భుతంగా నివృత్తి పొందగలరు గ్యారంటీ రు. 4/- వి. పి. ఛార్జి 0-14-0, (స్ట్రాంగ్) రు. 15/- వి. పి. ఛార్జి రు. 1-6-0.

పరిబీజము శ్రీపాదను, గిలక, అర్పిటిస్ "విషాతిర తైలాస్ని" పైపూతకు ఉపయోగించడం వల్లను, లోపలకు పెరెబొషదాన్ని సేవించడంవల్లను శాశ్వతంగా ఉపశమనం పొందగలరు. గ్యారంటీ వెల రు. 5/- వి. పి. ఛార్జి 0-14-0

Kaviraj S K Chakravorty (A P) 126,2, Hazra Road Calcutta—26
Stockist — Milton and Miller, 157, Broadway, Madras

3,60,000 టన్నుల బొగ్గును రవాణా చెయ్యడానికి కమ్యూనిస్టు ప్రభుత్వం సమ్మతించినట్లు పేటార్టాతి ఇక్కడ వసంచిన పీకింగ్ రేడియో వార్త తెలుపుతున్నది.

బ్రిటన్‌కు కాంటన్ ప్రభుత్వం క్షమాపణ

ఆంఛిసెన్ నౌకపై దాడి సందర్భంలో

కాంటన్, జూన్ 23—

షాంగ్‌హైకు సమీపంలో ఆంచిసెన్ నౌకపై కాల్పులు జరిపి బాంబులు వేసినందుకు చైనా జాతీయ ప్రభుత్వం బ్రిటన్‌కు తన విచారాన్ని తెలియజేసిందని ఒక చైనీస్ ప్రభుత్వ ప్రతినిధి నేడు యిక్కడ ప్రకటించారు.

ఫార్మోజాదీవిలోని చైనా వైమానిక కేంద్ర కార్యాలయంనుంచి ఈ దాడికి సంబంధించిన వివరాలు పూర్తిగా తెలియకముందే చైనా జాతీయ ప్రభుత్వం తమ విచారాన్ని కాంటన్‌లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధికి తెలియజేసింది.

"కొన్ని రేవులను మూసివేయవలసిందని జారీచేసిన ఉత్తరువుల ఫలితంగా ఈ సంఘటన జరగలేదనికూడా ఆ ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

అయితే ఆంచిసెన్ నౌకపై జరిగిన రెండవ దాడిని గురించి చైనా ప్రభుత్వం విదేశాంగశాఖ వారికి ఏ విధమైన వర్తమానం అందలేదనికూడా అన్నాడు.

షాంగ్‌హైకు బ్రిటిష్ రాయబారి పయనం

షాంగ్‌హై, జూన్ 24—

నాన్‌కింగ్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవెన్సన్ వచ్చే నెలలో సముద్రమార్గం షాంగ్‌హై నగరాన్ని దర్శిస్తారని తెలుస్తున్నది.

విదేశ నౌకలకు చైనా ప్రభుత్వం కొత్త ఉత్తరువు

అమెరికా విదేశాంగశాఖ పరిశీలన

వాషింగ్టన్, జూన్ 22—

కమ్యూనిస్టు చైనా రేవులకువెళ్ళే విదేశ నౌకలను గురించి చైనీస్ ప్రభుత్వంచేసిన హెచ్చరికను అమెరికన్ విదేశాంగశాఖకు చెందిన నిపుణులు పరిశీలిస్తున్నారని, ఈ పరిశీలన పూర్తి కాగానే ఒక ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

ఈ హెచ్చరికను దిగ్బంధన ప్రయోగంగా భావించడానికి అవకాశంలేదని విదేశాంగశాఖ అభిప్రాయపడుతున్నదట.

షాంగ్‌హై రేవులో మకాం విరమణ

దూరప్రాచ్య రవాణా నౌకాసంఘ నిర్ణయం

ఓస్లో, జూన్ 22—

దూర ప్రాచ్య సరకురవాణా నౌకాసంఘం వారికి చెందిన ఓడలు ప్రస్తుతం చైనాలో ఏర్పడి వున్న పరిస్థితినిబట్టి షాంగ్‌హై రేవుకు వెళ్ళకుండా మరొక మార్గంలో ప్రయాణం చెయ్యడానికి నిశ్చయించాయి.

యు. పి. లో 35 వేల పంచాయితీల నిర్మాణం

ముస్సోరీ, జూన్ 22—

సంయుక్తపరగణాలలో ఇప్పటికి 35 వేల గ్రామ పంచాయితీలు స్థాపించబడగలవని తెలుస్తున్నది.

అయిదేళ్ళలో రాష్ట్రమంతటా 22 వేల కొత్త పాఠశాలలను నెలకొల్పుతారు. 22 జిల్లాలలో ఈ ఏడే నిర్బంధ విద్యావిధానం అమలుజరుగుతుంది.

జయపూర్ సమీపంలో పోలీసు కాల్పులు- 15 మంది రైతులు మరణం

ధాన్య సేకరణకై రైతుల ప్రతిఘటన ఫలితం

జయపూర్, జూన్ 23—

ఇక్కడకు పదిమైళ్ళ దూరంలో గల శీల్వారా సమీపంలోని సువానా దగ్గర గతరాత్రి కిసాన్ గుంపులమీద పోలీసులు కాల్పులు జరపిన సందర్భంలో 15 మంది చనిపోయారు. చాలా మందికి గాయాలు తగిలినవటగాని, ఎంతమందికి తగిలిందీ వివరాలు తెలియడం లేదు.

రాజస్థాన్ ప్రభుత్వం, విధిగా ధాన్య సేకరణకు ఉత్తరువులు జారీచేయగా ప్రభుత్వాధికారులు ఆ గ్రామానికి వెళ్ళినప్పుడు రైతులు వారిని ఎదిరించి ధాన్యం విడుదల చేయలేదట. వెంటనే పోలీసులను రప్పించగా వారినికూడా ఎదుర్కొనగా, కాల్పులు జరిగినవట.

రాజస్థాన్ పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ కాంతిచంద్ర ముల్లిక్‌కి తీవ్రంగా గాయాలు తగిలినవి.

పరిస్థితులు ప్రస్తుతం అదుపులోకి వచ్చినవని వార్త వచ్చింది.

నిజాం సంస్థాన వ్యవసాయ సమస్యలు

పరిశీలక సంఘ సమావేశం

సికిందరాబాదు, జూన్ 23—

మైసూరు మాజీదివాను శ్రీ మాధవరావుగారి అధ్యక్షతక్రింద హైదరాబాదు ప్రభుత్వం నియమించిన వ్యవసాయ సమస్యల పరిశీలకసంఘం ప్రథమ సమావేశం నేటి సాయంకాలం రెండున్నర గంటలసేపు జరిగింది. మూడు నెలలలోగా నివేదికను తయారుచేయవలసిన ఈ కమిటీవారు తమ ప్రశ్నావళిని అన్ని రాజకీయ పక్షాలకు, వ్యక్తులకు, ప్రజాసంస్థలకు పంపించాలని తీర్మానించారు. రేపు తిరిగి వీరి సమావేశం జరుగుతుంది.

కాశిం రజ్వీ అరెస్టు లాంఛనం

షోయబుల్లా హత్యాభియోగ సందర్భంలో

హైదరాబాద్, జూన్ 23—

ప్రస్తుతం ఇండియా సైనికుల ఆధీనంలో వున్న సయ్యద్ కాశింరజ్వీ ఇమ్‌రోజ్ పత్రికా సంపాదకుడు షోయబుల్లా హత్యాభియోగంకింద అధికారరీత్యా నిజాం పోలీసులు అరెస్టు చేశారు.

షోయబుల్లా హత్యాభియోగంలో రజ్వీ విచారణ ముగ్గురు సభ్యులతోకూడిన స్పెషల్ ట్రిబ్యునల్ చేస్తుందని గత ఆదివారంనాడు మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌదరి పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

హైదరాబాద్ సిటీ మేజిస్ట్రేట్ కోర్టులో షోయబుల్లా హత్యకేసు విచారణ నేడు ప్రారంభమైంది. పోలీసుల సాక్ష్యాలు సిద్ధపరచేనిమిత్తం విచారణ జూలై 13 వ తేదీకి వాయిదా వెయ్యబడింది.

రజాకార్ నాయకుడు కాశింరజ్వీ ఈ కేసులో ఒక ముద్దాయి అయిన కారణంచేత సిటీ మేజిస్ట్రేట్ కోర్టునుంచి స్పెషల్ ట్రిబ్యూనల్‌కు ఈ కేసు మార్పు చెయ్యబడవచ్చునని తెలుస్తున్నది.

లేబర్ కమిషనర్‌తో శ్రీ వి. బి. రాజుగారి సమావేశం

దక్కన్ ఎయిర్‌వేస్ ఉద్యోగుల జీతం హెచ్చింపుగురించి చర్చ

హైదరాబాదు, జూన్ 23—

దక్కన్ ఏర్‌వేస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు నేడు నిజాం లేబర్ కమిషనర్‌ను కలుసుకొని, జూన్ 28 వ తేదీకి తమ యూనియన్ ఉద్యోగులు సమ్మెకట్టాలని తీసుకోవడానికి సంబంధించిన విషయాలపై సంప్రతింపులు జరిపారు. వెంటనే ప్రభుత్వం జోక్యం కలగజేసుకొని, ఉద్యోగుల కోర్కెలను తీర్చి, సమ్మె జరగకుండా చూడాలని విజ్ఞప్తిచేశారు. నెలకు 45 రూపాయలనుంచి రు 450 వరకు జీతం తీసుకొనే వారందరికి మొత్తంమీద పదేసిరూపాయలు హెచ్చించాలని వీరు కోరుతున్నారు.

హకీంపేట విమానాశ్రయం

కేవలం సైనికావసరాలకు వినియోగించబడుతుందట

హైదరాబాద్, జూన్ 23—

ప్రయాణీకుల అవసరాలకై ప్రస్తుతం వినియోగించబడుతున్న హకీంపేట విమానాశ్రయం, బీగంపేట విమానాశ్రయ పునర్నిర్మాణం పూర్తికాగానే సైనికావసరాలకు వినియోగించబడుతుందని నేడు తెలియవచ్చింది.

సైనికావసరాలకు పనికివచ్చేటట్లుగా హకీంపేట విమానాశ్రయం అభివృద్ధి పరచబడుతుందట.

హైదరాబాద్‌లో ఆరుగురు కమ్యూనిస్టు ముఖ్యుల అరెస్టు

సికిందరాబాద్, జూన్ 23—

గడచిన రెండు రోజులలోను హైదరాబాద్ నగర పోలీసులు ఆరుగురు కమ్యూనిస్టు ముఖ్యులను అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది. వీరిలో శ్రీ కాశీనాధ కులకర్ణి, నిజాం స్టేట్ బస్సు వర్కర్ల వారలు ఇద్దరు కలరని తెలుస్తున్నది.

నిజాం ఆరోగ్యశాఖాధికారుల సమావేశం

హైదరాబాదు, జూన్ 23—

హైదరాబాదు సంస్థానంలోని జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు, సివిల్ సర్జనులు నేడు సమావేశమై, జిల్లా కేంద్రాలలోని అన్ని ఆసుపత్రులకు ఆధునిక వైద్య పరికరాలు సప్లయి చేయాలని, లూటీచేయబడిన వానిలో తిరిగి తగిన ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు.

ఆరుగురు బేరార్ ముస్లిముల అరెస్టు

రజాకార్ రాజ్యంలో లూటీలు సాగించినారట

సికిందరాబాద్, జూన్ 23—

రజాకార్ల పాలనలో బేరార్‌నుంచి హైదరాబాద్‌కు తరలివచ్చి దోపిడీలు సాగించిన ఆరుగురు ముస్లింలు అరెస్టు చేయబడినారు. లూటీ చేసిన వస్తుసామగ్రి, విశేషంగా మందుగుండు సామగ్రి ఆయుధాలు వారివద్ద దొరికినవట.

అనాధ విద్యార్థులకు స్టయిపెండ్లు

నిజాంప్రభుత్వంచే 50 వేలు మంజూరు

హైదరాబాద్, జూన్ 23—

పోలీసుచర్యకు పూర్వం, అపిమ్మట జరిగిన ఘర్షణలలో తమ సంరక్షకులను కోల్పోయిన విద్యార్థులకు స్టయిపెండ్లు మంజూరుచేసే నిమిత్తం నిజాం ప్రభుత్వం పదివేల రూపాయలను ప్రత్యేకించింది.

ఒక్కొక్క విద్యార్థికి నెలకు పదిరూపాయల వంతున, పుస్తకాలకుగాను 30 రూపాయల స్టయిపెండ్ కింద యివ్వబడుతుంది. హైదరాబాద్, సికిందరాబాద్ విద్యార్థులకుగాను 50 స్టయిపెండ్లు ప్రత్యేకించబడినవి.

కొత్తగూడెం బొగ్గుగని కార్మికుల స్థితిగతులు

ప్రభుత్వానికి నివేదిక సమర్పణ

హైదరాబాదు, జూన్ 23—

కొత్తగూడెం, తండూరు బొగ్గుగనులలోని కార్మికుల కష్టనష్టాలను పరిశీలించడానికి నిజాం ప్రభుత్వంచే నియమింపబడిన కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందజేసిందని, దీనిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడొక ప్రకటన వెలువడింది. ఈ నివేదికపై ప్రభుత్వం త్వరలోనే తన నిర్ణయాలను ప్రకటింపగలదట.

రాజస్థాన్ మంత్రివర్గ వ్యవహారాలు

సర్దార్ పటేల్ ధోరణిపై రాష్ట్రీ కాంగ్రెసు విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 23—

రాజస్థాన్ ప్రజలలో పలుకుబడి కోల్పోయిన ప్రస్తుత మంత్రివర్గాన్ని రద్దుచేసి, వెంటనే ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పాలని కోరుతూ రాజపుటానా రాష్ట్రీ కాంగ్రెసు కమిటీ నేడు ఒక తీర్మానం చేసింది.

రాజస్థాన్ ప్రధాని ప్రజాస్వామిక పద్ధతులకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని రాష్ట్రీ కాంగ్రెసు కమిటీ విశ్వాసరాహిత్య తీర్మానంచేసినా, ఇండియా ప్రభుత్వం సంస్థానాల శాఖవారు దానిపట్ల అలక్ష్యం వహిస్తున్నందుకు తమ నిరసన కూడా తెలియజేశారు.

సర్దార్ పటేల్ పట్ల తమకుగల భక్తిప్రపత్తులను పునరుద్ఘాటిస్తూ, జూన్ 13వ తేదీన సర్దార్ పటేల్ రాజపుటానా కాంగ్రెసు అధ్యక్షునికి పంపించిన ఉత్తరంలో ధోరణికి తమ ఆక్షేపణ తెలియజేశారు కూడా.

బొంబాయి నిరుద్యోగ సమస్య తీవ్రత

బొంబాయి, జూన్ 23—

బొంబాయిలో నిరుద్యోగ సమస్య తీవ్రతరమౌతున్నట్లు ఎంప్లాయిమెంట్ ఆఫ్ ఎక్స్చేంజి వారి లెక్కలవల్ల తెలియవచ్చింది. ప్రతిరోజూ దాదాపు అయిదారువందలమంది తమ పేర్లను రిజిస్టరు చేయించుకొనడానికి ఈ కార్యాలయానికి వస్తున్నారట.

1949 ఫిబ్రవరిలో 7,201 మంది అభ్యర్థులు తమ పేర్లను నమోదుచేయించుకొంటే 1949 మేలో 11,179 మంది రిజిస్టర్ చేయించుకొన్నారని వివరించబడింది.

పారిశ్రామిక వాణిజ్య సంస్థలలో నుంచి పెక్కుమంది ఇటీవల తొలగించబడినందునేమి, శరణార్థులు హెచ్చుగా వస్తున్నందువల్లనేమి ఇట్టి పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తున్నది.

డాక్టర్ బి. సి. రాయ్

బొంబాయి, జూన్ 23—

పశ్చిమ బెంగాల్ ప్రధాన మంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నేటి మధ్యాహ్నం విమానంలో కలకత్తానుంచి బొంబాయి చేరారు.

ఇండియాలో రష్యా రాయబారి మిస్టర్ ఎస్. నోవికోవ్ జూన్ 18 వ తేదీన మాస్కో బయలుదేరివెళ్ళారు. ఆయన లేనిసమయంలో ముస్యూర్ వాసిలేవ్ ఇ.డి.మూరో రష్యా రాయబారిగా వ్యవహరిస్తారు.

"పికెటింగ్ చట్టవిరుద్ధం"

డాక్టర్ లోహియా కేసులో తీర్పు వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 23—

సోషలిస్ట్ నాయకుడు డాక్టర్ రామమనోహర లోహియాకు, మరి 41 మంది సోషలిస్టులకు న్యూఢిల్లీ మాజిస్ట్రేట్ రెండేసి నెలల శిక్షవిధించారు, పదేసి రూపాయల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో మరి రెండు వారాలు శిక్షను అనుభవించాలని తీర్పుచెప్పిన సందర్భంలో తాము నిరపరాధులమని చెప్పుకొన్న ముగ్గురు ముద్దాయిలు విడుదలచేయబడ్డారు. శిక్షితులందరిని "ఉత్తమ"తరగతి ఖైదీలుగా పరిగణించవలసిందని మేజిస్ట్రేటు సిఫారసు చేశారు.

మే 25 వ తేదీన ఊరేగింపును జయిలుదేర దిమ్మాడానికి తనదే పూర్తి బాధ్యతని డాక్టర్ లోహియా ఒప్పుకొన్నాడని ఆయనచర్య నిస్సంశయంగా శాసనధిక్కారమేనని మేజిస్ట్రేట్ తీర్పు యిచ్చారు.

మేజిస్ట్రేటు తన తీర్పులో ఇంకా ఇలా వ్రాశారు. "ఎంతటి వివక్షం ఆర్థికలో తాత్కాలికంగా అమలు జరుపబడ్డ పంజాబు శాంతిరక్షణ శాసనం ఇప్పుడు చెల్లదని, అది అసలు అనవసరమని, దురుద్దేశంతో ప్రభుత్వం దానిని పునరుద్ధరించిందని ముద్దాయిల తరఫున వాదించబడింది. ఈవాదంతో నేను ఏకీభవించజాలను."

ఈ చట్టం చెల్లనేరదని వాదించిన డిఫెన్సు న్యాయవాది, తన వాదానికి అనుకూలంగా, ఈ శాంతిరక్షణ చట్టంక్రింద విధించబడిన శిక్షను రద్దుచేస్తూ కాని, మార్పుచేస్తూ కాని పంజాబు హైకోర్టు నిర్ణయాన్ని ఒక్కటైనా చూపించలేకపోయారు. అందువల్ల ఉన్నత న్యాయస్థానం వారి పరిశీలన ఇది నిలిచినప్పుడు క్రింది కోర్టులో దీనిని సవాలు చేయడానికి అవకాశంలేదని నేను భావిస్తున్నాను.

అయితే ఇక శాంతిరక్షణచట్టం ప్రయోజనం తీరిపోయిందన్నవాదం ఎంతవరకు సరియైనదో కేంద్ర, రాష్ట్రీ ప్రభుత్వాలు నిర్ణయించవలసివుంది.

పికెటింగ్ సమస్య

శాంతియుతంగా పికెటింగ్ చెయ్యడం, సత్యాగ్రహంజరపడం మొదలైనవి ప్రజలు తమహక్కుగా వాదకాలను, తెలుపుకోడానికి చట్టబద్ధంగా ఉపయోగించదగిన విధానాలని గాంధీ-ఇర్విన్ ఒడంబడికలో అంగీకరించబడిందని డాక్టర్ రామమనోహర్ లోహియా వాదించారు. కాని, అసలు సంగతి చెప్పాలంటే ఈ విషయం ప్రస్తుత సమస్యకు అంతగా సంబంధించినది కాదు. మాటవరసకు గాంధీ ఇర్విన్ ఒడంబడికతో ఈ సూత్రం అంగీకరించబడిందనుకున్నా, ఆ సమయంలో కాని, ఇప్పుడు కాని అమలులో గల చట్టాలు ఈ సూత్రాన్ని గుర్తించడంలేదు ఈసంగతిని విస్మరిస్తూ ప్రత్యేకంగా పార్లమెంటు ఒక శాసనాన్ని ఆమోదించేవరకు ప్రస్తుతం అమలులో వున్న చట్టాన్ని తోసిరాజనడానికి అవకాశం లేదు."

"గుంపులను చెదరగొట్టడానికి అవసరాన్ని మించినబలప్రయోగం జరిగిందని డాక్టర్ లోహియా వాదిస్తున్నారు. అయితే, పోలీసులుకాని, అప్పుడు డ్యూటీలో వున్న రెసిడెంటు మెజిస్ట్రేటుకాని, అవసరమైన దానికంటె ఎక్కువ బలప్రయోగం చేశారా? వారు చేసిన చర్య సమర్థనీయమేనా? అనే సంగతులను గురించి నేను విచారణ జరపదలచుకోవడం లేదు. తమ ఆరోపణను ఋజువు చేయడానికి ముద్దాయిలు తగు సాక్ష్యాధారాన్ని చూపడానికి ప్రయత్నించలేదు.

"ఆ సమయంలో ఆరో, ఏడో బాష్పవాయువు బాంబులను ప్రేల్చిన మాట నిజం. కాని, గుంపులను చెదరగొట్టడానికి ఈ వాయువును ఉపయోగించడం ప్రమాదకరమని ముద్దాయి తరఫున ఎవ్వరు ఋజువు చెయ్యలేదు. అందువల్ల ఈ బాష్పవాయువు ఉపయోగాన్ని గురించి నేను ముద్దాయి వాదంతో ఏకీభవించలేను."

సోషలిస్టుపార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి మిస్టర్ ప్రేమభాసిన్, తూర్పుపంజాబు ప్రధాని భీమసేన సచార్ కుమారుడు రాజేంద్ర సచార్, యస్. కె. సక్సేనా,గార్లకుకూడా శిక్షలు విధించబడ్డాయి. పంజాబు ప్రజాశాంతి రక్షణచట్టం 19 సెక్షన్ క్రింద ఈ శిక్షలు విధింపబడ్డాయి.

పోర్చుగీస్ ఇండియా సమస్యా పరిష్కారం

ఫ్రెంచి ఇండియా విషయం తేలిన పిదపనే

న్యూఢిల్లీ, జూన్ 22—

ఫ్రెంచి-ఇండియా భవితవ్యం నిర్ణయం కాగలవరకు పోర్చుగీస్-ఇండియాను గురించి ఇండియా ప్రభుత్వం ఏ విధమైన చర్యలూ జరపదని తెలుస్తున్నది.

పోర్చుగీస్ ఇండియా ప్రజల స్వాతంత్ర్యాభిలాషను గురించి పోయినఏడాది ఇండియాప్రభుత్వం అనధికారరీత్యా పోర్చుగీస్ ప్రభుత్వానికి తెలియజేసింది.

ఇండియాలోని పోర్చుగీసు స్థావరాలు పోర్చుగల్‌లో ఒక భాగమని అప్పటిలో అనధికారరీత్యా ఆ ప్రభుత్వం సమాధానం పంపింది.

సర్ మీర్జా యిస్మాయిల్

బెంగుళూరు, జూన్ 23—

బ్రిటన్, యూరపులలో పర్యటనను ముగించుకొని సర్ మీర్జా యిస్మాయిల్ నేడు బెంగుళూరు తిరిగివచ్చారు.

పంజాబ్‌రాష్ట్రీ హిందూ మహాసభవారు జూన్ 23 వ తేదీని అమృతసర్‌లో తూర్పు పంజాబ్ హిందువులదినం పరుగా జరుపుతున్నారు. రాష్ట్రీసభ, వివిధ మన్నగు విషయాలు ఆ సమావేశంలో చర్చించబడతవి.



"ఎనాసిన్"_బాధకు శత్రువు

అనవసరముగా బాధ పడుచున్నారా? బాధ నరికట్టు ద్రవ్యములు కలిసిన ఆశ్చర్యకరమగు బిళ్ళ ప్రతి కెమిస్టువద్దను, స్టోరులోను, దుకాణదారులవద్దను దొరుకును.

ఈ ప్రఖ్యాతిచెందిన ఔషధముయొక్క "సహకార గుణము" వలన "ఎనాసిన్" ఆసుపత్రుల లోను, శస్త్రాలయములలోను, దంత వైద్యుల వద్దను పేరుగాంచినది.

ఫెనాసిటిన్, కెఫీన్, క్వినైన్, ఆస్పిరిన్—యీ నాలుగు మందులు శాస్త్రీయమగు పరిమాణములో సమ్మేళనము చేయబడుటవలన, ఒకే సారి 'సహకారగుణము'తో మీ నరములమీద పనిచేసి, ఉద్రేకమును తగ్గించి, ఆరోగ్యానుభవము కలుగజేయును.

ఈ ఆశ్చర్యకరమైన బిళ్ళలు కర్తులకు బాధ ఎదిరించజాలదు తలనొప్పి అయినను, పంటినొప్పి అయినను లేక జలుబు జ్వరము, కీళ్ళనొప్పులవలన కలుగు బాధలు గాని అన్నియు "ఎనాసిన్" వలన తగ్గిపోవును. "ఎనాసిన్" కొన్ని సెకండ్లలోనే మీ కడుపులో కరిగి, మీ శరీరమంతటా బాధ నివారణ ద్రవ్యములను వ్యాపింపజేయును. ఇది చిర పాయకరమైనది. తప్పక గుణమిచ్చును. దుర్లక్షణము లేమియు కలుగవు. పెద్దలకు, పిన్నలకు ఆదర్శకరమయిన మందు.

ప్రతిచోటను 2 బిళ్ళల పొట్లములుగా గాని, 12 గల ట్యూబులుగా గాని, లేక 50 బిళ్ళలుగల సీసాలలోగాని దొరకును.

మీ దుకాణదారుని చూడండి. "ఎనాసిన్" నాడే అడుగండి. యీ రోజే తప్పక కొనండి.

ఇండియాలో తయారు చేయువారు:
జియోఫ్రీ మేనర్స్ అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ.

పూర్ణిమా సిల్కు హౌస్

వేడపీద షాపు - చిక్‌పేట - బెంగుళూరు సిటీ

★

మైసూరు ప్రభుత్వం క్రేప్ చీరలు
ఇతర రకాలైన బెంగుళూరు సిల్కు చీరలకు
సుప్రసిద్ధమైన షాపు



భారత ప్రభుత్వం

డిస్పోజల్స్

ఏరో ఇంజనుల అమ్మకం

ఈ క్రింద వివరించబడిన ఏరో ఇంజన్లను ఆయా చోట్లనుంచి కొనుక్కొని తీసుకొనిపోయే సందర్భంలో టెండరు ఆహ్వానించబడుతున్నవి.

సీరియల్ నెం.	వివరాలు.	మొత్తం.	స్థలం.
1.	ఎక్లాట్	36	బెంగుళూరు 7, కాన్పూర్ 4, ఆవడి 25.
2.	రేంజర్ 440-7	56	జోధ్‌పూర్ 7, ఆవడి 49.
3.	మెర్లిన్ టి-24 2	16	
4.	హెర్క్యులెస్ XVI & XVII	164	
5.	చీటా	47	
6.	ప్రాట్ అండ్ విట్నీ	161	
7.	బ్రిస్టల్ హెర్క్యులెస్	70	ఆవడి
8.	మెర్క్యురీ	1	
9.	రైట్ సైక్లోన్	102	
10.	మెర్లిన్ రోల్స్ రాయిస్	31	

ఈ ఇంజన్ల విషయంలో ఎక్స్‌పోర్టు పెర్మిట్లు ఏమి యివ్వబడవు. కాని, అవి ఇచ్చే అధికారం కలవారికి సిఫారసు చెయ్యబడుతుంది.

న్యూఢిల్లీ, కలకత్తా, కాన్పూర్, బొంబాయి, మదరాసులలోని డిస్పోజల్స్ కార్యాలయానికి రొక్కంగాగాని, మనియార్డర్‌గాగాని వెల 1కి 5/- రూపాయలు పంపి, దీనికి నిర్దేశించబడిన టెండర్ ఫారం పొందవచ్చు. టెండర్ ఫారాలు, ఏరో ఇంజన్ల కొలతలు, వివరాలు, టెండరుదారులు గమనించే విధులు, అమ్మకం షరతులు, తనిఖీ పర్మిట్ వుంటాయి.

టెండరు డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్స్, మినరల్స్ మెటల్స్ అండ్ హార్డ్‌వేర్ డైరెక్టొరేట్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ కు 24—7—49 తేదీ, సాయంకాలం 4 గంటలలోపున చేరేటట్లుగా పంపాలి.

ఇష్యూ చేసినది
డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్స్, న్యూఢిల్లీ.



- గవో - శాండల్ సోప్

నిర్దుష్టంగా తయారుచేయబడినది; మేలైన ఇంగ్లీషు సబ్బులకంటె కూడా చక్కని పరిమళం కలది. గవో సోప్‌ను వాడినప్పుడు వచ్చే చక్కని వాసన ఆహ్లాదకరంగా వుండడమే గాక, సాటిలేనిది కూడా.

సోప్ పెర్ఫ్యూమరీ అండ్ కాస్మెటిక్ డెపో, లండన్

"మునిసిపాలిటీల పరిపాలన అధ్వాన్నం, చతుర్మృధ్యం"

చైర్మన్, కమిషనర్లమధ్య సహకారమవసరమని

మంత్రి శ్రీ చంద్రమౌళిగారి హెచ్చరిక

రాజమండ్రి, జూన్ 22—

"ఏ మునిసిపాలిటీకి వెళ్ళినా అచ్చట ప్రజలు మంచినీరు దొరకక నానా పాట్లుపడుతున్న సంగతి గమనిస్తున్నాను. మంచినీటి ఎద్దడినికూడా తీర్చలేని ప్రభుత్వం నిజానికి ప్రభుత్వమనిపించుకోదు. మీ ప్రక్కన గోదావరి మహానది ప్రవహిస్తుండగా మీరుగూడా మంచి నీటికి అల్లాడవలసి వస్తున్నదంటే అందుకు బాధ్యత వహించవలసిన సంస్థలు వుండటంకంటె లేకపోవడమే మంచిది" అంటూ విన్న మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు తనకు పురపాలక సంఘంవారు ఇచ్చిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ తెలియజేశారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా క్రింది విధంగా చెప్పారు:

"స్థానికసంస్థలు మనదేశంలో ఒక నిర్దుష్టమైన పద్ధతిమీద సుస్థిరమైన సూత్రాలతో స్థాపింపబడలేదు. ఉన్నతమైన ఆదర్శాలు స్థానికసంస్థలు నెరవేర్చవలసియున్నా వాటిని ఆచరణయోగ్యంగా చేయుటకు తగిన సాధన సంపత్తి మాత్రం లేదు. ఆ కారణంచేత అనుకున్న అభివృద్ధిలేదుగదా నిరుత్సాహమైన వాతావరణం ఏర్పడింది. ప్రజలచే ఎన్నుకొనబడ్డవారు మునిసిపల్ చైర్మన్. ప్రభుత్వంచే నియమించబడినవారు కమిషనర్. పరిపాలనా విధానంలోనే వీరిద్దరికి వైరుధ్యం కలుగుతున్నది. ఒకరు చేయునదానికి రెండవవారు ఆటంకపరచడంవల్లనే కార్యం జయప్రదంగా జరగడంలేదు. కమిషనర్లు లేకపోతే మునిసిపాలిటీలు సక్రమంగా జరుగవని చాలామంది అభిప్రాయం, మునిసిపల్ పరిపాలన సక్రమంగా జరగాలంటే ప్రజలచే ఎన్నుకోబడిన అధ్యక్షుడు సర్వాధికారిగా వుండాలిగాని వారిమీద ఐ. ఏ. ఎస్. మాదిరిగా కమిషనర్ ఉండటం తగని పద్ధతి.

ప్రస్తుత పాలనా విధానంలో మార్పులావశ్యకం. పరస్పర సహకారం, సాన్నిహిత్యం గలిగి పని చెయ్యాలి. ఎక్కువ ధన సహాయం అధికారం లేకుండా జరిగే పరిపాలనవల్ల ప్రయోజనం గలుగదు."

రాజమండ్రి మునిసిపాలిటీకి శక్తివంచన లేకుండా సహాయం చేయుటకు ప్రయత్నించెదనని వాగ్దానం చేశారు.

సన్మానపత్రం చైర్మన్ శ్రీ జగేశ్వరరావుగారు చదివారు. సభ్యులను ఆయన మంత్రికి పరిచయ పరచారు.

పత్రికా విలేఖరులకు సదుపాయాలు

మంత్రి శ్రీ చంద్రమౌళిగారికి విజ్ఞప్తి

రాజమండ్రి, జూన్ 22—

మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు పత్రికా విలేఖరులతో ఇంటర్వ్యూ జరిపిన సందర్భంలో మంత్రులు మొదలైనవారి పర్యటన సందర్భంలో పత్రికా విలేఖరులకు చెయ్యవలసిన ఏర్పాట్లను గురించి, రవాణాల అభివృద్ధికి మ. ఏ. ప్రాంతంలోవలె ఇక్కడ కూడా ప్రభుత్వం తీసికొనవలసిన చర్యను గురించి కొందరు ప్రస్తావించగా ఈ విషయమై శ్రద్ధ వహిస్తానని మంత్రి వాగ్దానం చేశారు.

పంచాయితీల పురోభివృద్ధి

రాష్ట్రీ మహాసభ సూచనలు

రాజమండ్రి, జూన్ 22—

ఇచ్చట జయరాతికు హాలులో యీ నెల 21 వ తేదీన శ్రీ పెనుమత్స నరసింహం పంతులుగారి అధ్యక్షతను జరిగిన ఆంధ్రరాష్ట్ర ద్వితీయ పంచాయితీ మహాసభలో దిగువ తీర్మానాలు ఆమోదింపబడినవి:

పంచాయితీలకు ప్రత్యేక వ్యక్తిత్వ మొసగి ప్రత్యేక శాసనసంబంధా వీటి పరిపాలన సాగించుటకు ప్రభుత్వం సంకల్పించినందున, వీటి సక్రమ పురోభివృద్ధికి, పరిపాలనాధ్యక్షతకు ప్రత్యేకంగా చెన్నరాష్ట్రం అంతకి ఒక ఉద్యోగిని "పంచాయితీ రిజిస్ట్రార్ జనరల్" అనే పేరుతో అవసరమైన సిబ్బందితో ప్రత్యేకంగా నియమించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

పంచాయితీ పనులు సత్వరంగా నిర్వర్తించ చేయుటకు పంచాయితీ ఎస్టిమేట్లు తయారు చేసి వాటిని అనుమతులకు లోకల్ బోర్డు, పి. డబ్ల్యు. డి. హైవేస్ ఇంజనీరింగ్ సిబ్బందితో సంబంధం లేకుండా పంచాయితీ రిజిస్ట్రార్ జనరల్ కంట్రోల్ క్రింద ప్రత్యేక ఇంజనీరింగ్ సిబ్బంది కొంతమందిని తక్షణం నియమించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

పంచాయితీల ఆదాయం అభివృద్ధికి పంచాయితీ బిల్లులో 13 వ సెక్షన్‌లో 2 వ క్లాజు పంచాయితీలకు మాత్రం వర్తించుటకు భూమి పన్నులో నూటికి 12½% వంతున జనాభానుబట్టి వినియోగమునకు వగలకు ప్రత్యేక రాష్ట్రీ పంచాయితీ నిధిని ఏర్పరచుటకు ప్రభుత్వంవారు ప్రకటించారు. ఇట్లు కాకుండా ఇదివరలో రాష్ట్రీయ పంచాయితీ సభలో తీర్మానించినట్లు అన్ని పంచాయితీలకు ఆయా పంచాయితీ విస్తీర్ణప్రదేశములో వసూలు చేసే భూమిపన్నునుంచి ఏటేటా తీరువతో సహా రూపాయకు నాలుగణాలచొప్పున ఆయా పంచాయితీలకు సంక్రమించునటుల శాసనం చెయ్యవలసిందిగా సూచించారు.

పంచాయితీ బిల్లులో పంచాయితీలు ప్రాథమిక పాఠశాలలు లేనిచోట మాత్రము పెట్టుకొనుటకు అనుమతించారు. కాని, ప్రాథమిక విద్య సక్రమవ్యాప్తి అగుటకు తగు ప్రోత్సాహము నొసగుటకు గ్రామములోని ప్రాథమిక పాఠశాల సక్రమ నిర్వహణకు పంచాయితీలకు హక్కులిచ్చి తనిఖీ అధికారం మివ్వవలసినదని అర్థించారు.

గ్రామంలోని పుంతలు, పోరంబోకులు, గ్రామ సాముదాయిక ప్రదేశాలు పంచాయితీలకు హక్కుల్లా సంక్రమించ చేయవలెనని. వీటిని పంచాయితీ అనుమతిలేనిదే ప్రభుత్వంవారు యితరుల అన్యాక్రాంతము చేయకుండునట్లు హక్కులు అధికారం కలుగజేయవలసినదిగా అర్థించారు.

గ్రామాధికారి పంచాయితీ బోర్డులో 8 వ సెక్షన్ ప్రకారం ఎక్స్ అఫిసియో సభ్యుడుగా ఉండకూడదని హెచ్చరించారు.

పంచాయితీల విస్తీర్ణ ప్రదేశంలో ఉన్న సంతలు, రేవులు, తిర్నాలు, బండ్లదొడ్లవల్ల వచ్చే ఆదాయములో వాటా యివ్వవలసిందనీ, వీటి నిర్వహణలో పాల్గొనుటకు పంచాయితీలకు అధికారమివ్వవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

పంచాయితీబోర్డు అధ్యక్షులుగ ఉన్నవారు అక్షరాస్యులు మాత్రమే వుండుటకు అర్హతను చట్టరీత్యా కలుగజేయవలెనని సూచించారు.

పంచాయితీల నిరంతర పురోభివృద్ధికి తోడ్పడదగు సహాయోపాయాలను ప్రచార ప్రణాళికలను చేయుటకు పత్రికను నిర్వహిస్తూ సభలు జరపడానికిగాను పంచాయితీ ప్రతినిధులతో కూడిన ఫిర్కా, తాలూకా, జిల్లా, రాష్ట్రీయ, పంచాయితీ యూనియన్లు స్థాపించుటకు చట్టరీత్యా అవకాశము కలుగజేయవలసినదని ఈ సభవారు అర్థించారు.



మద్రాసు స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారికి రాజమండ్రి పురపాలక సంఘంవారు సన్మానం యిచ్చిన సందర్భంలో తీయబడిన ఫోటో

కృష్ణాజిల్లాలో తిరిగి రేషనింగ్

జులై 24 వ తేదీనుంచి

విజయవాడ, జూన్ 22—

ఇండియాప్రభుత్వం అవలంబిస్తున్న ఆహార విధానాన్ని అనుసరించి విజయవాడలోను, కృష్ణాజిల్లాలోని మెట్ట ప్రాంతాలలోను తిరిగి రేషనింగును ప్రవేశపెట్టడానికి మద్రాసు ప్రభుత్వంవారు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఇందుకు అవసరమైన చర్యలు చురుకుగా తీసుకోబడుతున్నవట.

కృష్ణాజిల్లా కలెక్టరు మిస్టర్ పి. క్రోంబీ జులై 24 వ తేదీనుంచి ఈ జిల్లాలోని గ్రామాలలో ఇన్ ఫార్మల్ రేషనింగ్ అమలుపరచడానికి అవసరమైన ఉత్తరువులు జారీచేశారు. జగ్గయ్యపేట, తిరువూరు, నూజివీడు సబ్ తాలూకాలలో, నందిగామ తాలూకాలో కొండపల్లి, మైలవరం, విజయవాడ ఫిర్కాలలో, గన్నవరం ఫిర్కాలో ఇన్ ఫార్మల్ రేషనింగ్ ప్రవేశపెట్టబడుతుంది.

ఆగస్టు 14 వ తేదీనుంచి విజయవాడ పట్టణంలో స్టాట్యుటరీ రేషనింగ్ అమలుపరచడానికి ఉంది. రేషనింగ్ తిరిగి అమలు పరచడంలో జరగవలసిన ప్రాథమిక సన్నాహాలన్నీ పూర్తి అయినవనీ, సిబ్బంది నియామకానికి అనుమతి కూడా ఇవ్వబడిందనీ జిల్లా సప్లయి ఆఫీసర్ తెలియజేశారు.

నెల ఒకటికి విజయవాడ పట్టణానికి 1,500 టన్నుల బియ్యం అవసరముగాగలదని అంచనా వెయ్యబడింది.

మిగులు జిల్లాలలో రేషనింగ్‌ను అమలుపరచడానికి జిల్లా అధికారులుగాని, ప్రజాసంస్థలవారుగాని రేషనింగ్‌ను అమలుపరచడానికి తమ విముఖత్వాన్ని తెలియజేశారు. విజయవాడ మునిసిపల్ కౌన్సిల్‌వారు, కృష్ణాజిల్లా ఆహారసంఘంవారు కూడా రేషనింగ్‌ను అమలు పరచడానికి తమ ప్రాతికూల్యాన్ని తెలియజేశారు.

కృష్ణాజిల్లానుంచి ఇతర ప్రాంతాలకు ఈ యాభై వేల టన్నులధాన్యం ఎగుమతి చెయ్యడానికి అవకాశమున్నదనీ, ఇంతవరకు లక్షటన్నులధాన్యం ఎగుమతి చెయ్యబడిందనీ తెలుస్తున్నది.

మోటారు బండ్లపై అదనపుపన్ను చట్టం

జులై 1 నుంచి అమలుజరుగ గలదట

మద్రాస్, జూన్ 23—

నిన్న మద్రాసు అసెంబ్లీ ఆమోదించిన మోటారుబండ్లపై పన్ను విధింపు సవరణ చట్టం జులై 1 వ తేదీనుంచి అమలులోకి రాగలదని తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఈ చట్టాన్ని కౌన్సిల్ కూడా ఆమోదించవలసిన అవసరంలేదని తెలుస్తున్నది.

మద్రాసు అమ్మకాల పన్ను సవరణ చట్టం మద్రాసు వినోదాల పన్ను సవరణ చట్టం రెండూ రేపు కౌన్సిలు సమావేశంలో ప్రతిపాదించబడగలవని తెలుస్తున్నది. వీటిని గురించి గెజట్‌లో ప్రకటన జరిగిన వెంటనే ఆగస్టు 1వ తేదీ నుంచి ఇవి అమలులోనికి రాగలవని తెలుస్తున్నది.

మలయానుంచి చెట్టియారుల రాక

మద్రాసు, జూన్ 22—

ఇండియా ప్రభుత్వం తోడ్పాటుతో మలయా నుంచి తరలివచ్చిన భారతీయుల ఆఖరుబట్టు నిన్న "రాజులా" స్టీమరులో మద్రాసు చేరింది. వీరిలో ఎక్కువమంది చెట్టియారులు వున్నారు. వీరందరికి డాక్టర్ ఆర్. యం. అలగప్ప చెట్టియార్ తన గృహంలో వసతి కల్పించారు.

వీరు నేటిపుదయం మంత్రి భక్తవత్సలంగారిని కలుసుకొని తను వీరుపులకు తోడ్పడినందుకు అభినందనాలు తెలియజేశారు. సాయంత్రం మద్రాసు మేయరు వీరిని కలుసుకున్నారు. నేటి రాత్రి వీరంతా స్వస్థానాలకు మరలిపోతున్నారు.

జిల్లాబోర్డు ఎన్నికలు

నెల్లూరుజిల్లాలో కాంగ్రెసు అభ్యర్థుల దరఖాస్తులకు గడువు

నెల్లూరు, జూన్ 22—

నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు తరపున పోటీచెయ్యదలచుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 29 వ తేదీలోపుగా జిల్లా కాంగ్రెసు కార్యాలయానికి పంపుకోవలెనని. దరఖాస్తు రుసుము జనరల్ స్థానానికి రు 60/-లనీ, రిజర్వు స్థానానికి రు 10/-లనీ, జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు తెలుపుచున్నారు.

ఏలూరు జాతీయ ప్రెస్ వర్కర్సు యూనియన్ ద్వితీయ వార్షికోత్సవం జూన్ 28 వ తేదీన ఏలూరు హిందూ యువజనసంఘం హాలులో జరుగుతుంది

బొంబాయిలో ఆహారవిషయక సమావేశం

మద్రాసు ప్రభుత్వం ప్రణాళికలు చర్చించబడగలవట

మద్రాసు, జూన్ 23—

1951 నాటికి ఆహారం విషయంలో చెన్న రాష్ట్రం స్వయం సమృద్ధికావడానికై ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికలపై బొంబాయిలో జరుగనున్న ఆహార విషయక సమావేశంలో చర్చ జరగగలదని తెలుస్తున్నది. మద్రాసుప్రభుత్వం తరపున శ్రీ సి. కె. విజయరాఘవన్ ఈసమావేశానికి హాజరౌతారు. అధికార వర్గాలలో విచారించగా పై తెల్పబడిన ప్రణాళికలు తుది సారిగా నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది. వీటి అమలుకు అవసరమైన సాధనసామాగ్రిని తెప్పించుకొనడానికి ప్రవీణులను పిలిపించడానికి కృషి జరుగగలదని కూడా తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం ప్రతినిధి డాక్టర్ ఫ్లాండ్ బొంబాయినుంచి నేడే చెన్నపురి వచ్చారు. రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి ప్రణాళికలు గురించి ఆయన ప్రభుత్వాధికారులతో సమాలోచనలు జరపగలరని తెలుస్తున్నది.

ఆహార వ్యవసాయశాఖల సమ్మేళనంవల్ల అధికాహారోత్పత్తి కృషి మరింత చురుకుగా కొనసాగగలదని తెలుస్తున్నది. జులై ఒకటవ తేదీకి వ్యవసాయశాఖ ఆహారశాఖలో చేర్చివెయ్యబడగలదు.

గుంటూరు జిల్లాలోని తాలూకా పట్టణ కాంగ్రెస్ సంఘాల ఎన్నికలు

నిలుపుదలచేస్తూ రాష్ట్రీ కాంగ్రెస్ ఉత్తరువు

విజయవాడ, జూన్ 21—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

"గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నికలు వివాదగ్రస్తమైనందున వాటి విషయమై పరిష్కారం జరిగేవరకు 1948 సంవత్సరం ఆగస్టు 30 వ తేదిని జారీచెయ్యబడ్డ రాష్ట్రీ కాంగ్రెసు వుత్తరువు ననుసరించి; గుంటూరుజిల్లాలోని తాలూకా, పట్టణ. పట్టణకేంద్ర కాంగ్రెస్ సంఘాల కార్యవర్గ ఎన్నికలు అన్నింటిని నిలుపుదల చేయడమైనది.

"కావున జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ ఎన్నికల తగాదా పరిష్కారమై, కొత్త ఎన్నికలు జరుగు వరకు యిపుడు అమలులోవున్న తాలూకా, పట్టణ, పట్టణకేంద్ర కాంగ్రెస్ సంఘాలే పనిచేయుచుండవలెను. ఈనెల 8 వ తేదిని జాగర్లమూడిలో జరిగిన గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యవర సమావేశంలో తాలూకా, పట్టణ సంఘాల ఎన్నికల విషయమై చేసిన తీర్మానం నెం 1, 3 జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ యెన్నికల తగాదా పరిష్కారమగువరకు అమలులోనికి వచ్చుటకు వీలులేదు."

నిజాం సంపదతో రామపాద సాగర్ నిర్మాణం

ప్రభుత్వానికి ఏలూరు మునిసిపల్ కౌన్సిల్ సూచన

ఏలూరు, జూన్ 22—

ఏలూరు పురపాలక సంఘ సాధారణ సమావేశం నేటి సాయంకాలం సంఘ భవనంలో చైర్మన్ శ్రీ శిస్ల బ్రహ్మయ్యగారి అధ్యక్షతను జరిగింది.

సుమారు 20 ఏండ్లకుపైగా మునిసిపల్ కౌన్సిలర్‌గా, పురపాలక సంఘం ఉపాధ్యక్షులుగా పని చేసిన శ్రీ కొప్రపాటి వెంకట లక్ష్మీనారాయణ పంతులుగారి మరణానికి సంతాప సూచకంగా సభ్యులందరు లేచి నిలుపబడి, సానుతాప తీర్మానం చేశారు.

గాంధీజీ జన్మదినోత్సవంనాడు, వర్ధంత్యుత్సవంనాడు మునిసిపల్ జంతువుల వధశాలలలో జంతువులను చంపకూడదని మధుర మునిసిపాలిటీ వారు చేసిన తీర్మానానికి ఆమోదం తెలియజేశారు.

రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణము వగైరా పనులకు కావలసిన ధనాన్ని నిజాం నిధి నిక్షేపాలనుంచి ఉపయోగించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ, వాలాజాపేట పురపాలక సంఘమువారు చేసిన తీర్మానమును ఆమోదించారు.

శ్రీ భర్కుర్‌బాబా విద్యాలయానికి, ఏలూరు జిల్లా ఇండస్ట్రీసు మ్యూజియంకు చెరి రూ. 100లు విరాళమిచ్చారు.

హైస్కూళ్ళ సలహా సంఘానికి దిగువ సభ్యులను నామినేటు చేశారు. (శ్రీయుతులు ఈదర వెంకయ్యపంతులు, శిస్ల బ్రహ్మయ్య (మునిసిపల్ హైస్కూలుకు) సామ్నిల్ల హనుమంతరావు, కోరె పుట్టయ్యగారు (మిడిల్ స్కూలుకు), డాక్టర్ దుగ్గిరాల రాజశేఖరరావు, శ్రీ కేలం అప్పలస్వామిగారు (శ్రీమతి ఈదర సుబ్బమ్మదేవి హైస్కూలుకు).

విపణి వీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 24—

అమ్మకం సరుకు		రు. అ. పై.
సవరం బిల్లరదర		76- 4.0
పాట్లా బంగారం		117 4.0
మూపా బంగారం		115- 8.0
వెండి వందతులాలు		188. 0.0
వెండి తులం		1-14.0
ఆముదం		
"తిరువత్తూరు" (500 బస్తాలు) జాతున	320.0.0	325-.0
కొబ్బరినూనె		
(37 వీశెలు) గల డబ్బా 1 కి		81-4.0
వేరుశెనగ గింజలు		
(581 వీశెలు) మెషీన్ నరకు బజారు ధర	181-0.0	183-0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	363.0.0	364-0.0
పంచదార		
ఢిల్లీ ధర) వీశె 1-1		1- 5.0
ఢోరా (25 వీశెలు)		12-12.0
సుగర్ (క్యాండీ) ..		13- 0.0
ఫ్లవర్ సుగర్ (క్యాడి) ..		18- 8.0
కాన్పూర్ (2 అంచరు)	91-0.0	92-0.0

న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్క్, జూన్ 23—

నేటి ఓపెనింగు	29 40
నేటి క్లోజింగు	29.34

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ చతుర్దశి

శనివారం జూన్ 25-వ తేదీ

చతుర్దశి సా॥ 3-40 గంటలవరకు

రోహిణి నక్షత్రం ఉదయం 6.10 గంటలవరకు

వర్జ్యం: రా॥ 11-52 మొదలు 1-29గంటలవరకు

రేడియో

(ఆదివారం, జూన్ 26)

విజయవాడ

257.1 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 7.30 వినువీధి; 8.15 రికార్డులు; 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 వీణ: టి. ఎన్. సి. వెంకటనారాయణదాసు; 6.15 స్థానిక వార్తలు; 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; మద్రాసునుంచి రిలే) 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 వీణ: టి. ఎన్. సి. వెంకటనారాయణదాసు; 7.45 రికార్డులు; 8.0 గంటలకు పాట: మంగళంపల్లి బాల మురళీకృష్ణ. 9.15 రికార్డులు; 9.30 రికార్డులు. 10.0 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3,31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం: 7-30 రికార్డులు.

211.3,41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.0 పాట: టి. ఆర్. బాలసుబ్రహ్మణ్యం. 1.40 రికార్డులు; సాయంత్రం 5-30 పాట: వి. ఎన్. శ్యామరావు 6.15 పాట: లలిత లక్ష్మి రతన్. 6.45 పాట: ఎస్. వి. కృష్ణమూర్తి; 7.30 రికార్డులు; 8.0 గంటలకు పాట: చూడామణి.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.15 రికార్డులు 9.0 గంటలకు మృదంగం: కల్పతి రామనాథన్.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 1.50 తెలుగులో వార్తలు; 2.0 వీణ: 2.15 ఆట విడుపు. 4.0 రికార్డులు.

60 98 మీటర్లలో సాయంత్రం 5-10 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7-5 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7-45 తెలుగులో ప్రసంగం: కె రామకృష్ణయ్య. 8.30 ఫిడేలు. వి. కె. వెంకటరామానుజం. 9.15 పాట: ఎన్. చెన్నకేశవయ్య. 9.45 రికార్డులు; 10-30 ముగింపు

ఒకరాష్ట్రంనుంచి మరొకరాష్ట్రానికి ఎగుమతులు

అమ్మకంపన్ను మినహాయించే విషయమై ఢిల్లీ యోచన

మద్రాసు, జూన్ 23—

ఇండియాలో ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి చేసే ఎగుమతులపై అమ్మకంపన్ను మినహాయించే విషయమై ఇండియా ప్రభుత్వం యిప్పుడు ఆలోచిస్తున్నదని నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో ఒక ప్రశ్నకు ఆర్థికశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సమాధానం చెప్పారు.

ఇట్టి మినహాయింపుకు అవకాశం కల్పిస్తూ ఇండియాప్రభుత్వ చట్టంలో ఒకనిబంధన పొందుపరచ బడవచ్చునట.

కవుతరం, జూన్ 23—

ఈ గ్రామం పోలీసుస్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ పెదమాలపల్లెకు వెళ్ళి సోదాచెయ్యగా, కొన్ని కరపత్రాలు దొరికినవట. ఈ సందర్భంలో ఒకనిని అరెస్టుచెయ్యబడ్డాడు. అతనిని గుడివాడ సబ్-జైలులో రిమాండులో వుంచారు.



ఫేవర్ లూబా అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి - కలకత్తా

పాదరక్షలు నమ్మకంగా కొనేమార్గం

పాదరక్షల నాణ్యంతంగా మీరేమీ తెలియకపోతే, మంచివి కొనుక్కోడానికి ఒక్కటేమార్గం. అదేమంటే పేరుపడ్డ మంచి కంపెనీ సరుకు కొనడమే. ఫ్లెక్స్ పాదరక్షలన్నీ మంచివే. ఫ్లెక్స్ పేరు ప్రతిష్ఠలు కాపాడగలిగినవే. అడుగున ఫ్లెక్స్ పేరు వుంటుంది. అవి చాలాకాలం మన్నగలవు కనుక చాలా చౌకఅయినవి కూడా. ఇప్పుడు మీ వూళ్లోని ఫ్లెక్స్ వ్యాపారి వద్దకు వెళ్లిచూడండి. రకరకాల పాదరక్షలు మీకు అందులోనే కనుపించగలవు. ఇండియా అంతటా ఫ్లెక్స్ వ్యాపారులు కలరు.

ఫ్లెక్స్ పేరు ఒక్కటి తెలిస్తేచాలు



PRICES TO SUIT ALL

బ్రోగాన్	రు. 19/8/-
సెమీబ్రోగాన్	.. 19/8/-
స్కీ-మూన్	.. 19/8/-
డెర్బీషూస్	.. 16/8/-
ఆక్స్‌ఫర్డ్స్	.. 15/4/-
ఫుల్‌స్లిప్పర్స్	.. 16/4/-
(గిబిన్స్)	.. 16/4/-
పకిమ్‌షూస్	.. 15/4/-
ఫుట్‌బాల్‌షూస్	.. 12/4/-
సమ్మర్‌సాండిల్స్	.. 15/12/-
రాయిన్‌షూస్	.. 14/8/-
పిల్లల బోట్లు	.. 13/8/-
	.. 5/10/-

మంచివికొనాలంటే అవి ఫ్లెక్స్

FLEX Reliable Shoes FOR MEN, BOYS & CHILDREN

రీజ్ హెక్స్ ఏజెంట్లు: ది భలా మా కంపెనీ, మిస్టన్ రోడ్, కాన్పూర్, యు. పి.

తయారుచేసేవారు: ది నార్త్ వెస్ట్ టానరీ కంపెనీ, కాన్పూర్, యు. పి. ఒక్కటే.

F. 109

స్థానిక ఫ్లెక్స్ వ్యాపారులు: కరీమ్ షూ మార్కెట్ (బ్రాడ్వే బస్సుస్టాండ్‌కు ఎదురుగా) మద్రాసు

Kills GERMS



NEVER HARMS CLOTHES

జబ్బుతోవున్నవారి పక్కలను పిల్లలుగాని, పెద్దలుగాని అంటుకోవడం మంచిదికాదు అందులో లక్షలాది అతిసూక్ష్మ క్రిములు వుండవచ్చు. ముందు జాగ్రత్త పడండి. పూర్తిగా, పరిశుభ్రంగా ఆ గుడ్డలు వుతకండి. అందుకు కల్పక కార్బాలిక్ సోప్ ఒక్కటే మంచిది. అది క్రిములను, అనుమానాన్ని ఒక దెబ్బతో సంహరించగలిగింది అది వక్కటే.

Kalpaka CARBOLIC SOAP

KALPAKA OIL MILLS, LTD. EDACOCHI P.O. FAS-357

ఆంధ్రదేశమున ఏజంట్లు శ్రీపాద రామయ్య, B A మాన్యుఫాక్చరర్సు రిప్రజెంటేటివ్. పో. బా. నెం. 4. కాకినాడ.

Latest IRP Radio



మాడల్ 476 యు/బి

ద్వి(త్రి)-ఇన్-వన్ పెట్టు ఏసి/డిసి/బ్యాటరీ. మీ రెక్కడున్నను ప్రపంచంతో సంబంధం కలిగియుండవచ్చును ఖరీదు రు 310 (బ్యాటరీతో)

AGENTS: KAR & CO., NO. 2, THAMBU CHETTY ST., MADRAS. 1

కృష్ణా జిల్లా ఏజంట్లు: ది ఎస్. వి. అండ్ కంపెనీ, గుడివాడ.

గుంటూరు జిల్లాకు ఏజంట్లు: ది ఆంధ్రా ఎలెక్ట్రికల్ హౌస్, గాంధీచౌకు - తెనాలి

స్వర్ణోత్సవ వికాసము
నర్తనశోభ


పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతము
ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
(స్థాపితము 1898)
మద్రాసు. 17

కుష్ఠు ★ బొల్లి
దగ్గిరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

కృష్ణాజిల్లాలో త్వరలోనే మరింతగా పోలీసు బందోబస్తు

(2 వ పేజీ తరువాయి)

మనం అవసరమైనన్నివిధాల జాగ్రత్త పడుతున్నాము.

"ప్రస్తుత పరిస్థితిపట్ల ప్రభుత్వం అలక్ష్యంగా లేదు. కొన్నాళ్ల క్రిందట మలబారులో కమ్యూనిస్టుల ప్రమాదం హెచ్చింది. దానిని అణచివెయ్యాలని పోలీసువారికి ప్రత్యేకంగా ఉత్తరువులివ్వబడ్డాయి.

"మలబారులో ఇప్పటికీ కమ్యూనిస్టుపార్టీ వున్నప్పటికీ, కొందరు కమ్యూనిస్టులు రహస్యంగా వున్నప్పటికీ పై ఉత్తరువులు జరిగిన పిమ్మట ఎట్టి సంఘటన జరుగలేదు."

ప్రస్తుతం సర్కారు జిల్లాలలో కమ్యూనిస్టులు కొద్దిగా తలయెత్తుతున్నారు. కాని, కొలదివారాలలో, లేదా కొలదినెలలలో ఈ జిల్లాలలో వారు పూర్తిగా అణచివెయ్యబడగలరని హామీ యిస్తున్నాను."

"కొన్ని నెలలంటే ఎన్నాళ్ళు?" అని ఒక విలేకరి ప్రశ్నించగా గోపాలరెడ్డిగారు యిలా అన్నారు:

"కమ్యూనిస్టులు రహస్యంగా చర్యలు జరుపుతున్నారు. గనుక వారిని అణచడానికి కొన్నాళ్ళు పట్టగలదు."

ప్రభుత్వం తీసుకున్న చర్యలు

పిమ్మట ప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించి క్రిందివిధంగా అన్నారు:

"ప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించి కూడా వివరించ వలసి వున్నది. దురదృష్టవశాత్తు కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టుచర్యలుతీవ్రంగా వున్నాయి. ఇది హైదరాబాదు సరిహద్దునవుంది.

"పోలీసు చర్యకు పూర్వం, ఆ పిమ్మట కూడా కృష్ణా జిల్లా సరిహద్దు సమీపానగల హైదరాబాదు ప్రాంతాలలో కొంత గలభా ఏర్పడింది. హైదరాబాదు నగరానికి చాలాదూరంలో వుండడంచేతనేమో, నల్లగొండ, వరంగల్ జిల్లాలలోని కమ్యూనిస్టులను అణచడంలో హైదరాబాదు ప్రభుత్వం కొంత చిక్కు పడుతున్నది.

"కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టులను అణచడానికై మద్రాసు ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక పోలీసు డిప్యూటీ సూపరెంటును నియమించింది. జాడ కనిపించని కమ్యూనిస్టులకై సోదాలు జరుపబడ్డాయి.

"కమ్యూనిస్టుల ప్రమాదం హెచ్చినట్లు తెలిసిన మునగాల, లింగగిరి లంకలు మున్నగు తావులలో పోలీసు స్టేషన్లు బలీయం చెయ్యబడ్డాయి. వాటికి ప్రత్యేక సాయుధదళాలు, మూడు మలబార్ స్పెషల్ పోలీసుదళాలు, ఏడు జిల్లా రిజర్వు పోలీసుదళాలు కృష్ణా జిల్లాలో వుంచబడాయి

"కమ్యూనిస్టులను పట్టుకోడానికి అవసరమైతే మద్రాసు పోలీసులు సంస్థానం సరిహద్దులను దాటి రావచ్చునని హైదరాబాదు ప్రభుత్వం అనుమతించింది.

"అవసరమైన చర్యలన్నీ ఇదివరకే తీసుకోబడ్డాయి. పైన పేర్కొన్న ప్రాంతాలలో పోలీసుల సంఖ్యను హెచ్చించడానికి యోచించబడుతున్నది ప్రభుత్వం త్వరలోనే ఉత్తరువులు చెయ్యగలదు.

"నార్దరన్ రేంజి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రధానకార్యాలయం ప్రస్తుతం విశాఖపట్టణంలోవుంది. కృష్ణాజిల్లాకు ఇది కొంచెం దూరం. ప్రధాన కార్యాలయాన్ని బెజవాడకో ఆ సమీపానికో మార్చాలని యోచించబడుతున్నది.

సలహాదారుల ప్రభుత్వం
దిగవిడిచిన ముప్పు

"కమ్యూనిస్టులు ప్రత్యేక పంథా అనుసరించగలవారు. యుద్ధకాలపు ప్రభుత్వం వారిని ప్రోత్సహించింది. ఆ రోజులలో కమ్యూనిస్టులు "ప్రజా యుద్ధం" అని నినాదాలు చేశారు, నాజీ వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రంగా సాగించారు. బ్రిటిష్‌వారు స్వప్రయోజనానికై వీరిని ప్రోత్సహించారు. ఒక్కొక్క సమయంలో వీరికి ధన సహాయం కూడా చేశారని ఆరోపించబడింది.

"ఇట్టి పరిస్థితులు ఏర్పడిన సలహాదారుల ప్రభుత్వం రోజులలో కమ్యూనిస్టులు బలపడ్డారు ఒక విధంగా ఇది మనకు యుద్ధంమూలంగా సంభవించిన ప్రమాదం.

"యుద్ధానంతరం వస్తువుల ధరలు పెరిగిపోవడంచేతనేమి, పరిస్థితులు స్థిరపడక పోవడంచేతనేమి, కమ్యూనిస్టుల ప్రచారం బలపడింది, జీవన ప్రమాణం హెచ్చిపోవడం మున్నగునవి వారికి అనుకూలం కలిగించినవి. యుద్ధానంతరపు ఆయోమయ పరిస్థితులను వారు విశేషంగా స్వప్రయోజనానికి వినియోగించుకున్నారు. ఈ కల్లోలం ఎంతోకాలం వుండజాలదు గనుక మనం ఆందోళన చెందవలసిన పనిలేదు

"జీవన ప్రమాణం తగ్గినకొలది కమ్యూనిస్టుల బలమూడి తగ్గగలదు.

"అధికాహారోత్పత్తి ఉద్యమం కూడా కమ్యూనిస్టులకు కొంతబలం కలిగించింది. ఈ ఉద్యమం పేరుతో ప్రతివారు భూములను ఆక్రమించుకొనడం ప్రారంభించారు. వాటినుంచి తప్పుకోవలసిందని ప్రభుత్వం ఎంత చెప్పినా వినకుండా వున్నారు.

"కొన్ని ఇతర ప్రాంతాలలో కూడా చట్ట విరుద్ధంగా చెరువులకింద ఆయకట్టులను ఆక్రమించుకున్న వారికి, యజమానులకు స్వల్పంగా సంఘర్షణలు జరుగుతున్నవి.

"రైతులకు, యజమానులకు మధ్య జరుగుతున్న పేచీల నన్నింటినీ కమ్యూనిస్టులు వినియోగించుకుంటున్నారు.

"ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితికూడా కమ్యూనిస్టులకు తోడ్పడుతున్నది. దూరప్రాచ్య పరిస్థితి వారికి ప్రోత్సాహకరంగా వుంది. షాంగ్‌హై పతన దినోత్సవాన్ని కృష్ణాజిల్లా కమ్యూనిస్టులు జరిపినట్లునాకు తెలియ వచ్చింది.

"చైనాలో వ్యాపించినట్లే బర్మా, మలయా, ఇండోనీషియాలలో కమ్యూనిజం వ్యాపిస్తున్నదని, ఇండియాకూడా వాటితోపాటు నడవకతప్పదని కమ్యూనిస్టులు కరపత్రాలు పంచిపెడుతున్నారు.

"అందుచేత, ఆర్థిక పరిస్థితులేమి, అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులేమి కమ్యూనిస్టులకు తోడ్పడుతున్నవి.

"చిన్న భూస్వాములు, భూములులేని కార్మికులు, గ్రామీణులు పూర్తిగా కమ్యూనిస్టు అభిమానులుకారని మనం ఎలబుంగా గ్రహించగలము. దేవుడు లేడనే ఈ కమ్యూనిస్టుల చర్యలను వారు నిరసిస్తున్నారు. కమ్యూనిస్టు ఉద్యమం పెచ్చు పెరగకుండా మన ఐక్యతే, మన విజ్ఞానమే పెట్టనికోటలుగా వుండగలవు.

దెబ్బకొట్టి ఉడాయించడం
కమ్యూనిస్టుల తంత్రం

"ఇంత అయినప్పటికీ, కమ్యూనిస్టులు అనుసరిస్తున్న తంత్రం, దెబ్బకొట్టి పారిపోవడం మాత్రమే. వారు బహిరంగంగా ఎదుర్కోలేరు పోలీసుస్టేషన్ లేనిచోట కమ్యూనిస్టులకు ఏ పోలీసు వాడైనా చిక్కినట్లయితే, వానికి కమ్యూనిజంపై ఉపన్యాసం చేస్తారు.

"ఈ మధ్యనే కమ్యూనిస్టులు ఒక పోలీసు వానిని తమ దళం నాయకునివద్దకు తీసుకొనిపోగా, పేదప్రజలకోసం కమ్యూనిస్టులు పాటుపడుతున్నారని అతడు బోధించాడట

"కమ్యూనిస్టుల ప్రచారం పేదవారికి, తక్కువ జీతగాళ్ళకు కొంత నచ్చుబాటు అవుతుంది.

"పోలీసువారి చర్యలలో లోపం వున్నదని ఆరోపించడం తగదని స్పష్టంచేస్తున్నాను. పరిస్థితులు కొంతవరకు కమ్యూనిస్టులకు అనుకూలంగా వున్నవి.

"కమ్యూనిస్టులపై ప్రభుత్వం తీవ్రంగా చర్యలు తీసుకోగలదు.

పోలీసు దౌర్జన్యాలు?

"కమ్యూనిస్టులను తిరిగి తలెత్తకుండా అణచివెయ్యవలసిందని మా ఆఫీసర్లను ఆదేశిస్తాము.

పోలీసులు తమ విధులను నిర్వహించడంలో ఎన్నో కష్టనష్టాలకు గురిఔతున్నారు. తగు రీతిని చర్యతీసుకొంటే పత్రికలు, ప్రజలుకూడా పోలీసులు మితిమీరిన దౌర్జన్యాలు సాగిస్తున్నారని ఏకరువు పెడుతున్నారు. తాము న్యాయంగా ప్రవర్తించినా, లేదా పరిస్థితినిబట్టి కొద్దిగా దురుసుగా ప్రవర్తించినా అసెంబ్లీలో, పత్రికలలో, సభలలో తమను ఆడిపోసుకున్నారనే భావం పోలీసులలో ప్రబలింది.

కొన్నాళ్ళక్రితం కృష్ణాజిల్లాలో ఒకప్రమాదకర పరిస్థితిని మలబారు స్పెషల్ పోలీసులు ఎదుర్కోవలసివచ్చింది. ఆ సంఘటన జరిగిన వెన్వెంటనే దిక్కదిక్కలనుంచి నిరసనలు బయలుదేరినవి. ఒక విధమైన ఆందోళనకూడా కొనసాగేటప్పటికి స్పెషల్ పోలీసులను అక్కడనుంచి తరలించవలసివచ్చింది.

"కొన్ని పరిస్థితులను ఎదుర్కొనడం పోలీసులకు చాలా కష్టమైనవని. వారిపట్ల, ముఖ్యంగా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనవలసివచ్చినప్పుడు, కొంత సానుభూతి చూపాలి. పోలీసు ఉద్యోగులు తమ అధికారాలను మించ ప్రవర్తించాలని నేననడంలేదు. కొన్ని సందర్భాలలో, ప్రజలకు దౌర్జన్యచర్యగా కనిపించే కార్యక్రమాన్ని వారు నిర్వర్తించవలసి వుంటుంది. రాత్రిపూట తమపై దాడిచేసి దాడు తీసేవారుంటారు. అట్టి చర్యలను ఎదుర్కొనేటప్పుడు పోలీసులపట్ల మనం సానుభూతి చూపాలి. వారిని నిందించి ప్రయోజనం లేదు.

బ్రిటిష్ వారిక్రింద పనిచేశారని, కాంగ్రెస్ ప్రభుత్వాలకు వారు పనికిరారని విమర్శించరాదు శాంతి భద్రతల సంరక్షణకు ప్రభుత్వం పోలీసు దళాలను నమ్ముకోవాలి ప్రతి చిన్న విషయానికి దర్యాప్తు చేయడం, విచారణ సాగించడం ప్రారంభిస్తే పోలీసువారిలో చిత్తస్థైర్యం సడలిపోతుంది

పోలీసులు తీసుకొనే ప్రతి చర్య గురించి విచారణ జరపడం చాలా తప్పు. అంతస్సుయాలలో వారిని వినియోగించుకొంటున్న కారణంచేత వారిపట్ల సానుభూతి చూపాలనే నా వాదన వారిని మనం విశ్వసించాలి. క్షమించాలి అనివార్యమై మితిమీరి ప్రవర్తించినా సర్దుకుపోవాలి తమ సామర్థ్యాన్నంతా ప్రదర్శించి, అందరి మెప్పు బడసేరితని వారు ప్రవర్తించగలరని నా దృఢ విశ్వాసం.

ఏపార్టీకి చెందినా, సభ్యులందరూ కమ్యూనిస్టులను అణచి వెయ్యాలని ముక్తకంఠంతో ఉద్ఘోషించడం నాకు చాలా ఆనందం కలిగిస్తున్నది. పోలీసుల చర్యనుకూడా వీరు బలపరచగలరని విశ్వసిస్తున్నాను. ఇందుకు హామీ ఇచ్చినట్లయితే రెండు మూడు నెలలలోనే పోలీసు ఆఫీసర్లు కమ్యూనిస్టు చర్యలను సమూలంగా అణచివెయ్యగలరని భావిస్తున్నాను. ఇక అప్పుడు కమ్యూనిస్టు దురంతాలగురించి ఒక్కమాటైనా వినం.

కొద్దిపాటి కాల్పులు జరిగినా లాఠీలు ప్రయోగించబడినా విచారణసాగిస్తూ వుండరాదు పరిస్థితిని ప్రత్యక్షంగా ఎదుర్కొనేది పోలీసులు. వారినీ మేజిస్ట్రేట్లను మనం విశ్వసించాలి.

1937 లో రాజాజీ పోలీసుశాఖను నిర్వహిస్తున్నప్పుడు జరిగిన ఒక సంఘటన ఈ సందర్భంలో జ్ఞాపకం వస్తున్నది. చీరాలలో ఒక సంఘటన జరిగింది. ఆ విషయమై దర్యాప్తు జరపడానికి వెంటనే ఒక హైకోర్టు జడ్జి నియమించబడినారు. ఆ తర్వాత కొద్దిరోజులకే పాడిమంగలంలో అటువంటి సంఘటనే జరిగింది. తగు చర్య తీసుకొనడానికి పోలీసులు సందేహించారు. అంతటా నేను చెప్పదలచింది ఒక్కటే. పరిస్థితిని బట్టి ప్రవర్తించడానికి పోలీసులకు తగినంత అవకాశమివ్వాలి.

కమ్యూనిస్టులను నిర్మూలించడంలో ప్రభుత్వం వారు పోలీసులకు చేతనైనంత సహాయం చేస్తున్నారు. మలబారులో కొత్తగా రోడ్లను నిర్మించారు. అనేక గ్రామాలకు బాటలు వేశారు. జీపు మున్నగునవి వెళ్ళడానికి ఏర్పాట్లు చేశారు. తంతితపాలా సౌకర్యాలు వృద్ధిచేశారు. మలబారులోపరిస్థితి పూర్తిగా అదుపులో పెట్టబడిందనే నానమ్మకం తక్కినజిల్లాలలోకూడా పరిస్థితిని చక్కబరుస్తాము. బర్మా తదితరదేశాలలో ఏర్పడినంతటి ప్రమాదం యిక్కడ లేదు ఏవిధమైన పరిస్థితినైనా మేము తప్పకుండా ఎదుర్కొంటాము

ఎంతగానో ఉపకరించే చర్చలను మనమింత వరకూ కొనసాగించాము అంచేత ఈ తీర్మానం విషయమై పట్టుదల వహించవద్దని శ్రీ రాఘవయ్యగారిని కోరుతున్నాను.'

అంతట శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు, ప్రభుత్వం ఈ విషయంలో యిచ్చిన హామీకి సంతసం ప్రకటించారు. అడ్జర్నమెంట్ ప్రతిపాదనను ఉపసంహరించుకోడానికి తన సమ్మతిని తెల్పారు.

అయితే, అప్పటికే స్పీకర్ పెట్టినగడువు (సాయంకాలం ఐదుగంటలు) పూర్తికావడంవల్ల తీర్మానాన్ని ఉపసంహరించుకోడానికి ఎమ్మెల్యేల అనుమతి యిచ్చేవ్యవధి లేకపోయింది. అందుచేత ఓటింగ్ లేకుండానే చర్చ సమాప్తమైనది.

అంతట స్పీకర్ అసెంబ్లీ సమావేశాన్ని జూన్ 27 వ తేదీ సోమవారానికి వాయిదా వేశారు.

జయపూర్ సంస్థానంలో శరణార్థుల నిరశనదీక్ష

దుర్గాపురం పోలీసు కాల్పులపై విచారణ జరిపించవలసిందని కోరిక

జయపూర్, జూన్ 23—

సింధు కాంగ్రెసు నాయకుడు మహారాజా ద్వారకా ప్రసాద్‌శర్మ రేపు రాజస్థాన్ సెక్రటేరియట్ ముందు "ప్రభుత్వాన్ని దక్కదిద్దడానికి" ఆమరణ నిరశనదీక్ష ప్రారంభించనున్నారు ఈ సందర్భంలో ఇక్కడ నెలకొన్న అయిదు ఆర్త రక్షణ కేంద్రాలలో తలదాచుకుంటున్న ఎనిమిదివేలమంది శరణార్థులు కూడా సానుభూతిగా ఒకరోజు నిరశన దీక్ష పూనగలరని రాజస్థాన్ శరణార్థి కాంగ్రెస్ కార్యదర్శి నేడు ఒక ప్రకటన చేశారు.

జూన్ 15 వ తేదీని దుర్గాపురంలో పోలీసులు జరిపిన కాల్పుల ఫలితంగా కొంతమంది శరణార్థులు మరణించారు. ఈ సందర్భంలో పోలీసుల కాల్పులు జరపడాన్ని గురించి ఒక అనధికార విచారణను ఏర్పాటుచేయవలసిందని మహారాజా ద్వారకా ప్రసాద్‌శర్మ కోరారు కాని ప్రభుత్వం ఆయన అభ్యర్థనను మన్నించలేదు.

ఈ సందర్భంలో శ్రీ మహారాజా శర్మ క్రింది ప్రకటన చేశారు. నేను ఆమరణ నిరాహారదీక్ష వహించదలచాను, జాతిపిత బాపూజీ చూపిన దోవ ఇది. గత 27 సంవత్సరాలుగా నేను ఆయన అడుగుజాడలలో నడుస్తున్నాను. మా మొదల ప్రభుత్వానికి సుహృద్భావం కలదని నమ్మకంకలిగించవలసిందని మేము కోరితే, మా కోర్కె నెరవేర్చకపోగా ఆ మాయకులైన వారిని అరెస్టుచేసి నిర్దాక్షిణ్యంగా శిక్షిస్తున్నది. దీనిని బట్టిచూస్తే తన చర్యలను సమర్థించుకోవడమే ప్రభుత్వం ముఖ్యోద్దేశమైనట్టు కనబడుతున్నది."

ప్రభుత్వాన్ని చక్కదిద్ది, గట్టిపునాదులపై అది నిలబడేటట్టు చూడడమే తన ప్రయోజనవ్రతదీక్షకు ప్రధాన కారణమని ఆయన వివరించారు

బట్టల మిల్లులలో మూడవ షిఫ్ట్ ఆపుదల

బొంబాయి కార్మిక సలహాసంఘం విచారణ

బొంబాయి, జూన్ 23—

బొంబాయి రాష్ట్రంలో అనేక బట్టల మిల్లులలో మూడవ షిప్ రద్దుచేయబడింది. ఇందువల్ల ఏర్పడిన పరిస్థితిని చక్కదిద్దడంకోసం వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందని, రాష్ట్ర కార్మిక సలహాసంఘం బొంబాయి ప్రభుత్వానికి సలహా ఇచ్చింది ఈ సలహాసంఘ సమావేశాలు ఇప్పుడు రోజు రోజూ జరుగుతున్నాయి.

ఈవిధంగా మూడవ షిఫ్టులను రద్దుచేసిన, లేదా, త్వరలో రద్దుచేయదలచిన మిల్లుల ప్రతినిధులందరూ ఈ సంఘ సమావేశాలకు హాజరై అట్లు చేయడానికి తగు కారణాలేమిటో వివరించవలసిందని ఈ సంఘం ఆహ్వానించింది.

తమకు మంచి రకం నూలు రావడంలేదని, ప్రతి వారినంతగా మార్కెట్టులో లభ్యం కావడం లేదని ఈ మిల్లుల ప్రతినిధులు ఈ సంఘంవారికి విన్నవించారని తెలుస్తున్నది.

ఇంతవరకు 16 మిల్లులు ఈ మూడవ షిప్టును లేదా కొన్ని డిపార్టుమెంటులను మూసివేసినవి ఇందువల్ల 1,500 మంది కార్మికులు నిరుద్యోగులైపోయారు.

ఈ సమస్యను గురించి రాష్ట్రప్రభుత్వం ఇదివరకే కేంద్రప్రభుత్వంతో సమాలోచనలు జరుపుతున్నది. ఈ కార్మిక సలహాసంఘం ఈ సమస్యాపరిష్కారానికి తగు సూచనలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయగలదని తెలుస్తున్నది

నీటికోసం కొట్లాటలో ఇద్దరిమరణం

అంబాలా, జూన్ 23—

ఇక్కడి బెంగాలీపేటలో నిన్నరాత్రి నీటికుళాయి వద్ద కొట్లాటజరిగిన ఫలితంగా ఇద్దరు మరణించారు. కుళాయినుంచి ముందుగా నీళ్ళుపట్టుకోడానికి వీరు ఘర్షణపడి చివరికి కత్తులతో పొడుచుకున్నారు ఒకరు వెంటనే మరణించారు, 'మరొకరు బలమైనగాయాలుతగిలి ఆ పిమ్మట ఆస్పత్రిలో మరణించారు.

1వ పేజి తరువాయి

ఇండియా ఆర్థిక సౌష్ఠవం

"ఈ విధంగానే దిగుమతుల విధానంలో నిర్బంధం కొంతవరకు సడలించబడినప్పటికీ అప్రధానమైన విలాసవస్తువులు మున్నగు వాటి దిగుమతుల విషయంలో నిర్బంధాలు విధించబడుతూనే వున్నవి. ఇప్పుడు మన దేశానికి వస్తున్న విలాసవస్తువుల దిగుమతుల మొత్తం దిగుమతులలో నూటికి ఏపాతికో, రెండు పాళ్లో మాత్రమే వుంటున్నవి.

వాణిజ్యపు ఒడంబడికలు

"యూరోపియన్ దేశాలతోను, తదితర దేశాలతోను ఇండియా ఇటీవల చేసుకొన్న వాణిజ్యపు ఒడంబడికల ఫలితంగా మన ఎగుమతులు వృద్ధి చెందాయని ఘంటాపథంగా చెప్పగలను. పైగా, ఇండియాకు అత్యంత అవసరమైన వస్తువులను, భారీ యంత్రాలను దిగుమతి చేసుకోడానికికూడా ఈ ఒడంబడికల ఫలితంగా సాధ్యమౌతున్నది ఇండియాకు అవసరమయే దిగుమతులను ఇంతవరకు జరుగుతున్నట్లుకాక కరెన్సీ మారకపు సౌలభ్యంగల దేశాలనుంచి తెప్పించుకోడానికి అవకాశం కల్పించడం. ఏలైనంతవరకు మారకపు సౌలభ్యంలేని ప్రాంతాలకు ఇండియా ఎగుమతులను వృద్ధిచేయడం, అత్యవసరమైన భారీ యంత్రసామగ్రిని ముడివస్తువులను సంపాదించడం. వివిధ దేశాలతో ప్రత్యక్షంగా వాణిజ్య సంబంధాలను ఏర్పాటుచేసుకోవడం, ఇవివిదేశాలతో వాణిజ్యపు ఒడంబడికలను చేసుకొనడంలో ఇండియా అనుసరించిన ప్రధాన సూత్రాలు.

"వాణిజ్యం విషయంలో రష్యా ప్రత్యేకమైన విధానాలను అవలంబిస్తున్నందున వస్తువుల మార్పిడికి సంబంధించి ఇండియా సోవియెట్ యూనియన్‌తో ప్రత్యేకంగా ఒడంబడికలను చేసుకోవలసివచ్చింది. రష్యాకు కావలసిన వస్తువులను సప్లయిచేసే పద్ధతిపైనే ఇండియాకు ఆహారధాన్యాలు, ఎరువులు మున్నగువాటిని సప్లయి చేయడానికి సోవియెట్ యూనియన్ సమ్మతించింది.

"డాలర్లను సంపాదించే ఉద్దేశంతో అమెరికాతోగాని, కెనడాతోగాని ఒడంబడికలను చేసుకోవాలని ఇండియా యోచించడంలేదు. అయితే, ఇండియా అంతర్జాతీయ ద్రవ్యనిధిద్వారా లభించగల అవకాశాలను వినియోగించుకోదల్చింది. తన ప్రాజెక్టుల నిర్మాణం మున్నగు అభివృద్ధి కార్యక్రమాలను కార్యరూపం పొందించే నిమిత్తం ఇండియా అప్పుకొరకు ప్రపంచ బ్యాంకికి దరఖాస్తుచేసింది కూడా.

"ఇంకా, ఇండియా మధ్యప్రాచ్య దేశాలతోను, ఆగ్నేయ ఆసియాదేశాలతోను తన వాణిజ్య వ్యాపారాన్ని అధికం గావించుకోవలసివున్నది. పాకిస్థాన్, బర్మా, సయాం, షాంగ్‌హై, పర్షియా, ఈజిప్టు దేశాలలో అప్పుడే ఇండియా ప్రభుత్వం తన వాణిజ్య ప్రతినిధులను నియమించింది. త్వరలోనే సింగపూర్‌లోను, ఫిలిప్పీన్స్‌లోను కూడా వాణిజ్య ప్రతినిధులను నియమించబోతున్నది."

శ్రీ బి. ఎస్. వెంకట్రావు గారి అరెస్టు

లాయిక్ ఆలీ పాలనలో మంత్రి

హైదరాబాద్, జూన్ 23—

మీర్‌లాయిక్ ఆలీ మంత్రివర్గంలో సభ్యుడు శ్రీ బి. ఎస్. వెంకట్రావుగారు ప్రజారక్షణ నిబంధనలకింద నేడు అరెస్టుచేయబడినారు. సెంట్రల్ జెయిలుకు వీరు కొనిపోబడినట్లు తెలుస్తున్నది.

పోలీసు చర్య సమాప్తమైన నాటినుంచి ఇంటి నుంచి కదలరాదని శ్రీ వెంకట్రావుగారిపై నిర్బంధం విధించబడిన సంగతి పాఠకులకు విదితమే.

బొంబాయిలో బట్టల మిల్లు కార్మికుల సమ్మె

బోనస్ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా జూన్ 25 న జరుగగలదట

బొంబాయి, జూన్ 23—

బట్టల మిల్లులలో పనిచేసే కార్మికులకు ఇచ్చే బోనస్‌లో కొంతభాగం సేవింగ్సు సర్టిఫికేట్ల రూపంలో ఇవ్వవచ్చునని ఇండియా ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు పట్ల అసమ్మతి సూచకంగా జూన్ 25 వ తేదీన సమ్మెచేయాలని కమ్యూనిస్టు కార్మికులందరికి విజ్ఞప్తి చేశారు. ఆరోజున అల్లరులు జరిగి శాంతిభద్రతలకు భంగంరాకుండా ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేసింది, నగరంలో బట్టలమిల్లుల గేటులవద్ద సాయుధులైన పోలీసులు కాపలా పెట్టబడ్డారు. అత్యవసర పరిస్థితులలో పనిచేయడంకోసం ప్రత్యేకదళాలు సంసిద్ధం చేయబడినవి.

సినిమా ప్రదర్శనాలపై పన్ను

ఆగస్టు ఒకటవ తేదీనుంచి అమలు

మద్రాసు, జూన్ 23—

సినిమా ప్రదర్శనాలపై పన్ను, అమ్మకం పన్ను సవరణ బిల్లు లోగడ అనుకొన్నట్లుగా జులై ఒకటవ తేదీ నుంచి కాక ఆగస్టు ఒకటవ తేదీ నుంచి అమలులోకి రాగలదని తెలుస్తున్నది

రేపటి రోజున జరిగే మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ఈ పన్నులను గురించి ప్రస్తావించబడగలదనికూడా తెలియవచ్చింది.

RP 52-206 TL

వెల రు. 5

అది అందమైనది.... అది నవీనమైనది. అదే న్యూ గోల్డెన్ ప్లాటిగ్నం— దక్కని స్ట్రీమ్ లైన్ గొట్టం. వన్నెవరకు మూతగల నిబ్; ఇంజన్ లో చిత్రణీపట్టె తయారుచేసిన నికెల్ సిల్వర్ పుష్ ఆన్ కాప్, బిల్టిన్ క్లిప్ కలది. నీలిరంగు, పావురం రంగు, ఆకుపచ్చ, నలుపు, గోధుమ రంగులలో లభిస్తుంది. ప్రసిద్ధమయిన ఈ ఫౌంటెన్ కలాలు ఇప్పుడు తక్కువగా వస్తున్నవి. త్వరలోనే క్రొత్తవి విశేషంగా రావచ్చు. అంతవరకు దయవుంచి ఓర్చుకోండి. సాధ్యమైనంత త్వరలోనే దీనిని తిరిగి మార్కెట్‌లో పెట్టడానికి మా శక్తికొలది యత్నిస్తాము.
'THE NEW GOLDEN'
Platignum
MADE IN ENGLAND
వ్యాపార వివరాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ముల్లర్ అండ్ ఫిప్స్ (ఇండియా) లిమిటెడ్
బొంబాయి, కలకత్తా, మదరాసు, న్యూ ఢిల్లీ, కరాచీ, లాహోర్, రంగూన్, కొలంబో

24 గంటలలో శక్త్యుత్సాహాలొసగే దివ్యౌషధ సృష్టి
శక్తిహీనత, నరదౌర్బల్యం, శరీర దౌర్బల్యం జబ్బురక్తం, బుద్ధి మాంద్యంమూలంగా బాధపడుతూ కృశించినవారు ఒక అమెరికన్ వైద్యుడు కనిపెట్టిన నూతన గ్రంథి సంబంధమైన ఔషధం గురించిన వార్తను విని మిక్కిలి ఆనందిస్తారు.
ఈ నూతన సృష్టిమూలంగా మీ శరీరానికి, అందలి గ్రంథులకు అతి సులభంగా నూతనశక్తి చేకూర్చడానికి, శుభ్రమైన రక్తం పట్టడానికి, మెదడుకు బలం కలగడానికి, జ్ఞాపకశక్తి హెచ్చడానికి వీలుపడుతుంది. 8 రోజులలోనే మీ శరీర తత్వం పూర్తిగా మారిపోవును. మీరు నూతన జీవితానందాన్ని అనుభవించగలుగుతారు. ప్రతి ఇంట్లో వుండవలసిన ఈ నూతనౌషధం రుచ్యమైన సులభంగా సేవించదగిన టేబ్లెట్ల రూపంలో వున్నది. ఇక గ్రంథుల ఆపరేషన్ అవసరం లేకుండానే, ఇవి 24 గంటలలోపున నూతన శక్త్యుత్సాహాలను ప్రభవింపచేస్తాయి. ఇది నిరపాయమై ప్రకృతి సిద్ధపద్ధతులతో పనిచేస్తుంది.
ఈ వైటాబ్స్ (VI—T A B S) అనే నూతనౌషధం అమెరికాలో అత్యంత జయప్రదంగా అద్భుతఫలితాలను కనపరిచివున్నది గనుక అది ప్రస్తుతం ఈ దేశంలో సంపూర్ణంగా సంతృప్తి కలగనివ్వకుంటే మూల్యం వాపస్ చేయబడేశర్తుతో అందరు తెలిసికొంటే ఆమ్మజడుతున్నది. మరొక విధంగా చెప్పాలంటే ఈ వైటాబ్స్ (VI—T A B S) మూలంగా మీకు తక్షణ సంపూర్ణంగా నూతన శక్త్యుత్సాహాలు చేకూరాలి. అనలు వయసుకన్న ఎన్నో సంవత్సరాలు తక్కువ వయసులో వున్నామనే భావం మీకు కలగాలి. లేనిచో మీరు ఖాళీ ప్యాకేజిని తిప్పి పంపండి. అప్పుడు దానికి మీరు చెల్లించిన మూల్యం వాపస్ చేయబడుతుంది. మీకు ద్విగుణీకృత బలం కలిగించే స్పెషల్ సీసా 48 వైటాబ్స్ (VI—T A B S) గల దానివెల కొంచెంఅధికంగా వుంటుంది. ఈ గ్యారంటీ మీకు సంరక్షణ నొసగగలదు. నూతన శక్త్యుత్సాహాలు కలిగిస్తుంది.
Vi-Tabs
వై-టాబ్స్

రు. 500/- బహుమానం
అద్భుతమైన సృష్టి
మాజిక్ ఉంగరం
ఇంద్రజాలం, మెస్మరిజం శక్తుల ప్రభావంతో ఉంగరం తయారైనది. ఇది దుష్ట్రగ్రహ బాధలనుంచి మిమ్ము రక్షిస్తుంది. దీనిని ధరించినవారికి అత్యద్భుతశక్తి చేకూరుతుంది. ప్రేమ, లాటరీలు, ఆరోగ్యం, విద్యావ్యాపారాభివృద్ధుల విషయంలో విజయం చేకూరుతుంది. ఒక్కరాత్రి దీనిని ధరించి చూచినచో ఈ ఉంగరానికి గల అద్భుత మహిమను గురించి మీకే నమ్మకం కలుగుతుంది.
ఉంగరం ఒకటికి వెల రు. 2-0-0
మూడు ఉంగరాల వెల రు. 5-0-0
ప్రతి విషయంలోను ప్యాకింగ్ పోస్టేజి అదనం
MAHAKALI ASHRAM,
No. 247, KANPUR.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 11 సంచిక 25
12 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
26-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806814

చుట్ట, బీడీ, సిగరెట్టు
—వాడేవాడు కమ్యూనిస్ట్ కాడట

లండన్, జూన్ 24—

ధూమపానం కేపిటలిస్టు దురభ్యాసం గనక దానిని రష్యన్ యువజనం దగ్గరకు రానీయకూడదని ఒక సోవియెట్ యువజన సంఘపత్రిక ప్రకటిస్తున్నది. రష్యన్ యువకులలో ధూమపానం నానాటికి హెచ్చిపోతున్నది. కేపిటలిస్టు దేశాలలో ఈ దురభ్యాసం అధికంగా వున్నదంటే ఇంకా అర్థం చేసుకోవచ్చు. కాని, రష్యన్ కమ్యూనిస్టులకు దీని అవసరం ఎంతమాత్రం లేదట.

జోగ్జకార్తాలోని డచ్ సైన్యాలు
సెమరాంగ్ రేవుకు ఉపసంహారణ

బటేవియా, జూన్ 24—

ఈ నెలాఖరులోగా జోగ్జకార్తాను పూర్తిగా ఖాళీ చేయడానికి సిద్ధంగా వుండడానికిగాను మధ్య జావాలోని జోగ్జకార్తా సమీప ప్రాంతాలలోని డచ్ సైన్యాలన్నీ నగరంలోనికి కేంద్రీకరింపబడుతున్నవని డచ్ మిలిటరీ ప్రతినిధి నేడు ప్రకటించాడు.

జోగ్జకార్తాలోని డచ్ సైన్యాలను జావా ఉత్తర కోస్తాలోని సెమరాంగ్ రేవుకు ఉపసంహరించడము జరుగుతుందని కూడా ఈ ప్రతినిధి తెలియజేశాడు.

డచ్ వార్తా సంస్థ "ఆనీ టా" ద్వారా వచ్చిన వార్తలను బట్టి, కొన్ని డచ్ సైన్యాలు, జోగ్జకార్తా నగరానికి తూర్పుగా 20 మైళ్ళ దూరంలో వున్న అమాసారి అనే గ్రామంలోకి ఉపసంహరించబడగలవని కూడా తెలుస్తున్నది.

ప్రపంచం సర్వతోముఖాభివృద్ధికి ట్రూమన్ ప్రణాళిక

వెనుకబడ్డదేశాల సహాయార్థం నాలుగున్నర కోట్ల డాలర్లు మంజూరు చేయవలసిందిగా అమెరికన్ కాంగ్రెసుకు సందేశం

నేరుగానో, మిత్రరాజ్యసమితిద్వారానో సాంకేతిక విషయాలలో తోడ్పాటు

పరిశ్రమలు లేనిచోట్ల వాటిని పెట్టడంలో అమెరికన్ పెట్టుబడిదారులకు తగు ప్రోత్సాహం

వాషింగ్టన్, జూన్ 24—

ప్రపంచంలోని వెనుకబడ్డ దేశాల ఆర్థిక పునర్నిర్మాణ కృషి సహాయార్థం తాను రూపొందించిన ప్రణాళికను అమలుపరచే నిమిత్తం 4 కోట్ల 50 లక్షల డాలర్లను (15 కోట్ల రూపాయలు) మంజూరు చేయవలసిందిగా ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు అమెరికా కాంగ్రెసును కోరాడు.

మిత్రరాజ్య సమితి ఆధ్వర్యం క్రిందగాని లేక, అమెరికా ప్రభుత్వం స్వయంగానేగాని బడుగు దేశాలకు టెక్నికల్ సహాయం అందజేయాలని, తమ పెట్టుబడులకు భంగం రానివ్వబోమని, కరెన్సీ మారకంలో చిక్కులు లేకుండా చూడగలమని హామీలు ఈయడంద్వారా ఈ దేశాలలో పెట్టుబడులు పెట్టడానికి ప్రయివేటు సంస్థలను ప్రోత్సహించాలని ఆయన తన ప్రణాళికలో ప్రతిపాదించాడు.

ఈ సందర్భంలో ఒక ప్రత్యేక సందేశం ప్రకటిస్తూ ఆయన ఇలా వివరించేశాడు:

"నేనిప్పుడు కాంగ్రెస్‌కు ప్రతిపాదిస్తున్న విషయాలు నా ప్రణాళికలో తొలిదశగా మాత్రమే.

"నే నిప్పుడు కోరుతున్న మొత్తంలో ఒక కోటి డాలర్లు 1950 వ సంవత్సరపు బడ్జెటులో ఇదివరకే చేర్చబడివున్నవి. వెనుకబడ్డ దేశాల అభివృద్ధి విషయంలో అంతర్జాతీయ సంస్థలు తలపెట్టిన కార్యక్రమాలకు విరాళాలుగా యివ్వడానికి, అమెరికా ప్రభుత్వం నేటిగా చేయదల్చుకొన్న సహాయానికికూడా ఈ మొత్తం సరిపోతుంది.

"ఈ ప్రణాళిక పారిశ్రామికాభివృద్ధి మున్నగు సాంఘికాభివృద్ధి కార్యక్రమాల ద్వారా బడుగు దేశాలలోని ప్రజల జీవనవ్యయ ప్రమాణాన్ని హెచ్చింపజేయడానికి, ఆయా దేశాలకు ఉత్పత్తుల అభివృద్ధికై సాంకేతిక విషయాలలోనేమి, పెట్టుబడుల రూపంలోనేమి తగు సహాయం అందజేయడానికి ఉద్దేశించబడింది.

"భవిష్యత్తులో అనేక తరాలవరకు రాగల పరిణామాలను దృష్టిలో వుంచుకొని-సాహసోపేతమైన ఈ ప్రణాళికను అమలుపరచబోతున్నాము.

వ్యక్తుల శ్రేయస్సుకు, ప్రభుత్వాల సుస్థిరత్వానికి, అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా అనేక సంవత్సరాల వరకు ఆచరణలో వుండగల మహత్తర కార్యక్రమానికి మనమిప్పుడు ఉపక్రమిస్తున్నాము. కనుక, దీనిని మనం సక్రమపద్ధతులలో ఎంత శీఘ్రంగా ప్రారంభిస్తే అంత మంచిది.

"విశ్వదారిద్ర్య పీడితములై, చిరకాలంగా ఎట్టి ఆర్థికాభివృద్ధిని యెరుగక ప్రపంచంలో వెనుకబడివున్న ఆఫ్రికా ఖండ భాగాలు, సమీప దూర ప్రాచ్య దేశాలు, దక్షిణ, మధ్య అమెరికాలలోని కొన్ని కొన్ని ప్రాంతాలు నేడు నాగరిక ప్రపంచానికి కళంకప్రాయములై నిలిచివున్నవి.

"తమ భవిష్యం విషయమై యీ ప్రాంతాల ప్రజలలో నిరాశ, నిస్పృహ లేకెత్తినవాడు వారు కృత్రిమ సిద్ధాంతాలకు దాసులైపోగల ప్రమాదం ఎంతైనావున్నది. కరకితనా నరాయణులలోనే అభ్యుదయం యిమిడివున్నదనే ఆశోహకు వారు గురి కావలసివస్తుంది.

"కనుక, ఈ ప్రాంతాల ప్రజలలో నూతన చైతన్యం పెల్లుబికిపోట్లు చేయగలిగినవాడు అది అమెరికా అభ్యుదయానికి కెంతైనా దోహదకరం కాగలదు.

టెక్నికల్ సహాయం; పెట్టుబడులు

"నేను రూపొందించిన ఈ ప్రణాళికలో రెండు ప్రధానాంశాలు వున్నవి. ఒకటి, వెనుకబడ్డ దేశాలకు, మిత్రరాజ్య సమితిద్వారాగాని, లేక అమెరికా స్వయంగానే గాని టెక్నికల్ సహాయాన్ని అందజేయడం; రెండు: మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం గలిగేటంగా ఈ వెనుకబడ్డ దేశాలలో ఉత్పత్తుల అభివృద్ధికై ప్రయివేటు సంస్థలచే పెట్టుబడులు పెట్టించడం.

"ఈ అభివృద్ధి సహాయ కార్యక్రమం మిత్రరాజ్యసమితి ద్వారాగాని, మరొక అంతర్జాతీయ సంస్థద్వారాగాని జరిగినప్పటికి, లేక దీనిపై స్వయంగా అమెరికాయే ఆధ్వర్యం వహించినప్పటికి దీనివల్ల సహాయంపొందే ప్రతిదేశంకూడా తన అభివృద్ధి కార్యక్రమాల కయే వ్యయంలో అధికభాగం తామే భరించవలసివుంటుంది.

"ఇంక, పెట్టుబడులకు సంబంధించినంతవరకు, బడుగు ప్రాంతాలకు కొంతవరకు ప్రపంచ బ్యాంకి, ఎగుమతి దిగుమతుల బ్యాంకి కూడా అప్పుడే ఋణాలను మంజూరుచేయడం ప్రారంభించాయికూడా. ఈ ప్రాంతాలు అభివృద్ధిచెందిన కొద్దీ ఈ సంస్థలు తమ పెట్టుబడులను ఇతోధికం గావించవచ్చు.

"ఈ ప్రాంతాలలో విశేషంగా పెట్టుబడులు పెట్టవలసిందిగా ప్రయివేటు సంస్థలను ఇంకా ప్రోత్సహించవలసివున్నది.

"అమెరికా విదేశాంగవిధానంలో బడుగుదేశాల అభివృద్ధి కార్యక్రమం అత్యంత ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. గనుక పెట్టుబడులకు, ప్రయివేటు సంస్థలకు తగుప్రోత్సాహం చేకూర్చే నిమిత్తం ప్రభుత్వంకూడా ముందుకువచ్చి అందుకు తన సాధనసంపత్తిని వినియోగించడం చాలా అవసరం.

"ఈ సందర్భంలో, బడుగుదేశాలలో పెట్టుబడిపెట్టేసంస్థలకు ఆదేశాల కరెన్సీలో వాటికి వచ్చే ఆదాయం డాలర్లలోనికి మార్చుకోడానికి కష్టం వుండబోదని ప్రభుత్వం హామీ ఈయడంకూడా అవసరమే.

"ప్రయివేటు సంస్థల పెట్టుబడులకు "ఏవిధమైన నష్టం కలగకుండా హామీఈయడానికి ఎగుమతి దిగుమతుల బ్యాంకికి అనుమతి యివ్వబడింది దీని ఫలితం ఏవిధంగా వుండగలదో మునుముందు వేచి చూడవలసి వున్నది.

(మిగతా 4 వ కాలంలో)

హాంగ్‌కాంగ్‌కు పదిమైళ్ల దూరంలోనే యుద్ధ ప్రజ్వలన

వేర్వేరు రంగాలలో తమ సేనలు ఘనవిజయాలు సాధించినట్లు కమ్యూనిస్టుల ప్రకటన

హాంగ్‌కాంగ్, జూన్ 24—

చైనీస్ కోమిన్‌టాంగ్, కమ్యూనిస్ట్ బలాల మధ్య హాంగ్‌కాంగ్ సరిహద్దుకు పదిమైళ్ళదూరంలోపుగానే నేడు పోరాటం జరుగుతున్నదని తెలుస్తున్నది.

కమ్యూనిస్ట్ గెరిల్లాలు అంతర్జాతీయ సరిహద్దులలో పడమటి హద్దుగా ఏర్పడుతున్న షంచూనదికి ఉత్తరదిశనుగల కొండప్రాంతాన్ని చేరుకొన్నారు.

ఇక్కడ కోమిన్‌టాంగ్ సైనికులు 2,000 మంది మాత్రమేవున్నారనిఅంచనా వెయ్యబడుతూవుంది. కమ్యూనిస్టు బలం వివరాలు మాత్రం తెలియడంలేదు.

ఈ ప్రాంతంలోని తకులింగ్ దగ్గరవున్న బ్రిటిష్ పోలీసులు సరిహద్దుకు అయిదుమైళ్ళ దూరంలోవలనే కమ్యూనిస్టు ప్రభుత్వ సైన్యాలు ఇంతకుముందు సంఘర్షణకు తలపడినవని అన్నారు.

ఉభయబలాలుకూడా ఆయుధాలను విరివిగా ప్రయోగిస్తున్నవట.

కమ్యూనిస్ట్ గెరిల్లాలు ఈ ప్రాంతంలో సెక్కు రోజులనుంచి దర్శనం ఇస్తున్నవి. కమ్యూనిస్టు ప్రధాన బలాలు దక్షిణ చైనాపై దండయాత్ర జరిపిన సందర్భంలో ఇక్కడికు రాగల సవే గెరిల్లాలు ఆకస్మా యుద్ధదర్శనం సాగిస్తున్నారు.

పూచౌకు 85 మైళ్లలో కమ్యూనిస్టు సేనలు

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 24—

షాంగ్‌హైకి దక్షిణంగా చికియాంగ్, ఫ్యూకిన్ రాష్ట్రాలలో యుద్ధంచేస్తున్న కమ్యూనిస్టు బలాలు తైవాన్‌దీవి (ఫార్మోజా)కి చాలాదగ్గరగా వున్న పెద్దరేవుపట్టణమగు పూచౌకు 85 మైళ్ళ చేరువకు వచ్చినవని, అక్కడ జాతీయప్రభుత్వం సైన్యాలు కొన్ని కేంద్రీకరింపబడి వున్నవని పీకింగ్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

షాన్సీ రాజధాని సియాన్‌కు తూర్పు ప్రాంతంలో చెల్లాచెదురుగావున్న జాతీయ ప్రభుత్వం సైన్యాలన్నీ తుడిచిపెట్టబడినవని, 4,400 మంది తమకు లొంగిపోయారని, 900 మరణించారని కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఇంగ్‌పావో పతనం

హోనాన్‌రాష్ట్రి వాయవ్యభాగంలోని 800 మైళ్ళ నిడివిగల లూంహాయ్‌రైలుమార్గంలోను 700మైళ్ళ మేర ఇంగ్‌పావో, పెన్సియాంగ్‌ల పతనంతో ఇప్పుడు కమ్యూనిస్టుల ఆధీనమయిందని కమ్యూనిస్టు న్యూ చైనా న్యూస్‌ఏజన్సీ ప్రకటించింది.

సియాన్‌కు వాయవ్యంగా నాలుగుమైళ్ళ దూరంలోని యువ్వాదగ్గర కమ్యూనిస్టులు ఒక ప్రభుత్వ ఆశ్వికదళం ముట్టడినికూడా చెదరగొట్టారని ఈ ప్రకటన తెలుపుతున్నది.

షాంగ్‌హై పత్రిక క్షమార్పణ

షాంగ్‌హై, జూన్ 24—

వాంగ్‌పూనదిలో చైనీస్ ప్రభుత్వ బలాలు మందుగానులు పాతినట్లు ప్రకటించిన వార్తలు నిజంకానందుకు విచారం తెలుపుతూ షాంగ్‌హైలోని బ్రిటిష్ పత్రిక "నార్త్ చైనా డెయిలీ న్యూస్" నేడు మొదటి పుటలో కమ్యూనిస్టు అధికారులకు క్షమార్పణ ప్రకటించింది.

తొలితప్పిదంగా భావించి తీవ్రచర్యను తీసుకొనదలచడంలేదని కమ్యూనిస్టు మిలిటరీకంట్రోల్ సంఘంచేసిన హెచ్చరికకూడా ప్రకటించబడింది

విదేశ నౌకలకు చైనా ప్రభుత్వం కొత్త ఉత్తరువు

అమెరికా విదేశాంగశాఖ పరిశీలన

వాషింగ్టన్, జూన్ 22—

కమ్యూనిస్టు చైనా రేవులకువెళ్ళే విదేశ నౌకలను గురించి చైనీస్ ప్రభుత్వంపంపిన హెచ్చరికను అమెరికన్ విదేశాంగశాఖకు చెందిన నిపుణులు పరిశీలిస్తున్నారని. ఈ పరిశీలన పూర్తి కాగానే ఒక ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

ఈ హెచ్చరికను దిగ్బంధన ప్రయోగంగా భావించడానికి అవకాశంలేదని విదేశాంగశాఖ అభిప్రాయపడుతున్నదట.

హాంగ్‌కాంగ్‌కు కైలాన్ బొగ్గు

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 23—

ఉత్తర చైనాలోని చైనా-బ్రిటిష్ కైలాన్ బొగ్గు గనులు హాంగ్‌కాంగ్ నగరానికి ఈ నెలలో 3,60,000 టన్నుల బొగ్గును రవాణా చెయ్యడానికి కమ్యూనిస్టు ప్రభుత్వం సమ్మతించినట్లు నేటిరాత్రి ఇక్కడ వినిపించిన పీకింగ్ రేడియో వార్త తెలుపుతున్నది.

షాంగ్‌హైకు బ్రిటిష్ రాయబారి పయనం

షాంగ్‌హై, జూన్ 24—

నాన్‌కింగ్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవెన్సన్ వచ్చే నెలలో సతీసమేతంగా షాంగ్‌హై నగరాన్ని దర్శిస్తాడని తెలుస్తున్నది.

ఈజిప్ట్ నౌకపై తుపాకి కాల్పులు

షాంగ్‌హై, జూన్ 24—

ఈజిప్టు మోటారునౌక "స్టార్ ఆఫ్ సూయజ్" గత రాత్రి షాంగ్‌హై రేవుకు బయట ఎవరివో గుర్తు తెలియని యుద్ధనౌకలపై కాల్పులు జరిపింది. అందువల్ల తప్పనిసరిగా ఆ నౌక ఆగిపోయి అక్కడే లంగరు వేసుకోవలసి వచ్చింది.

నేటి ఉదయం చైనా జాతీయ ప్రభుత్వం వారి కోర్యోగుల నౌకలో ప్రవేశించిన పైలెట్‌ను తీసుకొని వెళ్ళి ఏన్మల నౌకను తీసుకొని వెళ్ళవలసిందిగా ఉత్తరువులుజారీచేశారని కాన్టన్‌నుంచి వచ్చిన రేడియో వార్తనుబట్టి తెలుస్తున్నది ఈ నౌక మొన్ననే షాంగ్‌హైనుంచి జపాన్‌కు బయలుదేరింది.

పావోషాన్ విప్లవ నాయకుని మరణం

చైనీస్‌ప్రభుత్వ సేనలు జరిపిన ముట్టడి ఫలితంగా

వాంటింగ్, జూన్ 24—

బర్మా—చైనా సరిహద్దులోని వాంటింగ్‌కు 43 మైళ్ళ దూరంలోని పావోషాన్ నగరాన్ని చైనీస్ ప్రభుత్వసేనలు వశపరచుకొనడమేగాక అక్కడ రేగిన విప్లవాన్ని అణచివేసినవనీ విప్లవం రేపిన నాయకుని పరిమార్చినవనీ యూనాన్ రాష్ట్రి ప్రభుత్వాధికారులు ప్రకటించినట్లు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి తెలుపుతున్నాడు.

ఈ విప్లవనాయకుడు "కమ్యూనిస్టు"నని చెప్పుకొంటున్నాడట

(2 వ కాలం తరువాయి)

"వెనుకబడ్డ దేశాలలో పెట్టుబడుల ఫలితంగా వచ్చేఆదాయాన్ని ఆయాదేశాల కరెన్సీ రూపంలో వుంటుంది గనక, అట్టి ఆదాయపు మొత్తాలకు ఎట్టి చిక్కులు లేకుండా డాలర్లలోనికి మారకపు సౌకర్యం కలిగిస్తామని కొన్ని సందర్భాలలో ప్రయివేటు సంస్థలకు ప్రభుత్వం హామీఇస్తే సరిపోతుంది, మరికొన్ని సందర్భాలలో ప్రయివేటు సంస్థలు స్థాపించిన పరిశ్రమలను వెనుకబడ్డ దేశాలు స్వపరిపాలనలో ... స్వాధీనం గావించుకొనకుండా కూడా హామీఇవ్వవలసి వుంటుంది.

"అయితే, ఈహామీ ఏరూపంలో వుండాలో ఇప్పుడే నిర్ణయించడానికి వలనుపడదు."

గ్రీక్‌ప్రధాని మరణం

హృద్రోగం కారణంగా

కొత్త ప్రభుత్వ నిర్మాణానికి సాల్డిరాస్‌కు పాల్ రాజు ఆదేశం

ఏథెన్సు, జూన్ 24—

80 సంవత్సరాల ప్రాయంగల గ్రీక్ ప్రధాని థెమిస్టాక్లిస్ సోఫోలిస్ నేడు హృద్రోగం కారణంగా మరణించాడు.

గత నవంబరులో ఆఫీసులో పని చేసుకొంటూవుండగానే మిస్టర్ సోఫోలిస్ రెండుసార్లు హృద్రోగం పాలైనాడు.

మాజీప్రధాని, ప్రస్తుత ప్రభుత్వంలో విదేశాంగ మంత్రి అయిన మిస్టర్ కాన్‌స్టాంటిన్ సాల్డిరాస్‌కు కొత్త ప్రభుత్వం ఏర్పాటు చెయ్యవలసినదిగా పాల్‌రాజు నేటిరాత్రి ఆదేశించాడు.

మితవాద ప్రభుత్వం స్థాపించే ఉద్దేశంతో లిబరల్ పక్షంనుంచి విడిపోయిన సోఫోలిస్ సెప్టెంబరులో సాల్డిరాస్ అప్పుడే సంభాషణలు ప్రారంభించాడు.

ఇప్పటికీ కాశ్మీర్ వివాద పరిష్కారం సంభవమే

—మిత్రరాజ్యసమితి కార్యదర్శి ఆశాభావం

లేక్‌సక్సెస్, జూన్ 24—

కాశ్మీర్ వివాదంలో ఇప్పుడు ఏర్పడివున్న ప్రతిష్టంభన తొలగిపోగలదనే తాను విశ్వసిస్తున్నానని మిత్రరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వీలీ నేడు పేర్కొన్నాడు.

ఇండియా-పాకిస్థాన్ ప్రభుత్వాలతో సంప్రతించిన కాశ్మీర్ కమిషన్ సభ్యులనుంచి చేరిన భోగట్టాయే తన ఆశాభావానికి కారణమని ఆయన అన్నాడు.

ఈ ప్రకటనను మించి ఇతర వివరాలను తెలియజేయజాలనని మిస్టర్‌లీ అన్నాడు.

అయితే దీనివిషయి త్వరలోనే నూతన పరిణామాలు సంభవించనున్నవని పరిశీలకులు గ్రహించారు.

కొత్తగా మరి 24 గంటల్లో సైనిక పరిశీలకులను పంపవలసినదిగా కాశ్మీర్ కమిషన్ కోరిందని మిస్టర్ లీ ఈ సందర్భంలోనే వెల్లడించాడు.

మిత్రరాజ్యసమితికి ప్రత్యేక సైన్యం ఏర్పాటు చెయ్యాలని ఈ విషయమైపరిశీలన సాగిస్తున్న ఉపసంఘ సమావేశంలో ప్రసంగించినప్పుడే మిస్టర్ ట్రిగ్వీలీ పైవిధంగా అన్నాడుట.

బ్రిటన్, అమెరికాలతో రక్షణ ఒడంబడికలకు బర్మా యత్నం

వచ్చే మాసారంభంలో లండన్, వాషింగ్టన్‌లకు బర్మా రక్షణ మంత్రి జనరల్ నీలిన్ పయనం

రంగూన్, జూన్ 24—

బర్మా ప్రభుత్వం రక్షణశాఖ మంత్రి, బర్మా సాయుధ బలాల సర్వసైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ నీలిన్ వచ్చేనెల ప్రారంభంలో లండన్ వాషింగ్టన్‌లకు వెళ్ళనున్నాడని నేడు అధికారికంగా ప్రకటించబడింది.

గత వారంలో బర్మాప్రధాని థాకిన్‌నూ, బర్మా విదేశాంగ విధానాన్ని గురించి ప్రకటన చేస్తూ మిత్రరాజ్యాలతో రక్షణ ఒడంబడికలు చేసుకొనడాన్ని గురించి చేసిన వివరణ దృష్ట్యా, ప్రెసిడెంట్ జనరల్ నీలిన్ లండన్, వాషింగ్టన్‌ల ప్రయాణం, నిర్ణయించబడిందని విశ్వసనీయ వర్గాలు భావిస్తున్నవి.

తమతో సంప్రతింపులు జరపడానికిగాను వచ్చే జులైలో లండన్‌కు రావలసిందిగా, బ్రిటిష్ ప్రభుత్వం బర్మారక్షణశాఖ మంత్రికి ఆహ్వానం పంపిందని నేటిరాత్రి విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రతినిధి తెలియజేశాడు. అయితే ఈ ఆహ్వానానికి బ్రిటన్ సమాధానం పొందనప్పటికి జులై నెల ప్రారంభానికి బర్మా రక్షణ శాఖామంత్రి లండన్ చేరగలడని రంగూన్‌నుంచి వచ్చే వార్తలవలన తెలుస్తున్నది: ప్రస్తుతం సెలవుపై వున్న రంగూన్‌లోని బ్రిటిష్ రాయబారి మిస్టర్ బేకర్ ఇక్కడ చేరునప్పటికి, జనరల్ నూవిన్‌కూడా రాగలడని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు

బర్మాకు ఆర్థిక మిలిటరీ సహాయంచేయడాన్ని గురించి మిస్టర్ బేకర్ తగినపథకం తయారు చేస్తున్నాడట

బర్మా అంతర్యుద్ధం:

థాటన్‌పై ప్రభుత్వసేనల ముప్పేట ముట్టడి

పాంగ్ ఆక్రమణ

రంగూన్, జూన్ 24—

బర్మీస్ ప్రభుత్వ సైన్యాలు దక్షిణ బర్మాలోని థాటన్, మర్తబన్ రోడ్డుమీదుగా పురోగమిస్తూ పాంగ్ రైల్వే పట్టణాన్ని వశపరచుకొన్నవని బర్మా అధికార రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

పాంగ్ మర్తబన్‌కు ఈశాన్యంగావుంది

ప్రభుత్వ సైన్యాలు థాటన్‌పై ముప్పేట ముట్టడి ప్రారంభించడంతో అక్కడ తీవ్రపోరాటం చెలరేగుతున్నదని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

ఎగువబర్మాలో మాండలేకు ఉత్తరంగా 12 మైళ్ళదూరంలోని తిగ్యామైకోను ప్రభుత్వసైనికులు ఆక్రమించుకొన్నారనీ ప్రభుత్వ వ్యతిరేకులైన వైట్‌బాండ్ సభ్యులు పోలీస్ స్టేషన్‌ను, మరి కొన్ని భవనాలను అగ్నిదగ్ధంచేసి పారిపోయారని కూడా ఈ రేడియో ప్రకటన సూచిస్తున్నది.

జులై ఒకటవ తేదినుంచి కేరళ యూనియనలో ఇండియన్ యూనియన్ నాణెములు చెల్లుబడి కాగలవని కొచ్చిన్ ఆర్థిక శాఖామంత్రి శ్రీ గోవిందమీనన్ గురువారం సాయంకాలం ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు.

శంకర కిష్టయ్య

అంబాలా జైలునుంచి విడుదల

అంబాలా, జూన్ 24—

గాంధీజీ హత్యాభియోగం అప్పీలు విచారణలో నిర్దోషిగా పంజాబు హైకోర్టుచే విడుదలచేయబడిన శంకర కిష్టయ్య నేటిసాయంకాలం అంబాలాజైలు నుంచి విడుదల చేయబడ్డాడు. విడుదలైన వెంటనే పోలీసు బందోబస్తుతో అతడు షోలాపూర్ బయలుదేరి వెళ్ళాడు.

అత్యావశ్యక వస్తువుల సరఫరా—ఇండో-పాకిస్థాన్ ఒడంబడిక

ఉభయ దేశాలమధ్య ఎగుమతి, దిగుమతులు త్వరలో సరిసమానం కావడానికి వీలుగా ప్రయత్నం

న్యూఢిల్లీ, జూన్ 24—

నిత్యజీవితావసర వస్తువులు యిచ్చి పుచ్చుకొనడాన్ని గురించి ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలకు ఒడంబడిక కుదిరిందనీ, కరాచీలో నేడు దానిపై సంతకాలు చేయబడినవనీ ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ నేడు ప్రకటించింది

ఉక్కు, రాకాసిబొగ్గు, పత్తి, జనపనార, బట్టలు రసాయనద్రవ్యాలు, ఆవనూనె, వేరుసెనగనూనె, వనస్పతి, సముద్రలవణం మున్నగునవి భారత దేశంనుంచి పాకిస్థాన్‌కు, జనుము, పత్తి, సైంధవ లవణం (రాతిఉప్పు) మామూళ్ళతోళ్ళు, చదును చేసినతోళ్ళు మున్నగునవి పాకిస్థాన్‌నుంచి భారత దేశానికి ఎగుమతి చేసుకొనడానికి ఈ ఒడంబడిక వల్ల అవకాశం ఏర్పడుతుంది.

ఉభయదేశాలు పరస్పరం తమకు కావలసిన వస్తువులను అరమరికలేకుండా సరఫరా చేయాలని, ఎగుమతి, దిగుమతి వ్యాపారాలకు సామరస్యం కూర్చడానికి వీలుగా వాస్తవిక దృష్టితో ఒడంబడిక జరగాలని ఉభయ దేశాల ప్రతినిధులూ అంగీకరించారని ప్రకటన తెలుపుతున్నది.

ఒడంబడికను ఉభయ ప్రభుత్వాలు లాంఛనంగా ఆమోదించినమీదట దీనిపూర్తిపాఠం ప్రకటించబడుతుందట.

జీవితావసర వస్తువులను పరస్పరం సరఫరా చేసుకొనడానికి 1948 మే నెల 26 వ తేదీన కరాచీలో చేసుకున్న ఒడంబడిక ముగిసింది. పత్తి బట్టలు, ఆహారపదార్థాలు—ఈ మూడింటికి తప్ప తక్కినవాటివిషయంలో ఈ నెలతో ఆఖరై పోతున్నది. పై మూడింటివిషయంలోమాత్రం 194 ఆగస్టు 31 వరకు పాత ఒడంబడిక కొనసాగుతుంది. గడచిన మూడు రోజులుగ కొత్త ఒడంబడికకోసం కరాచీలో ఉభయప్రభుత్వాల ప్రతినిధుల సమావేశాలు జరుగుతు వచ్చాయి. "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ఇండియా ప్రతినిధివర్గానికి వాణిజ్యశాఖకార్యదర్శి శ్రీ సి సి దేశాయి, పాకిస్థాన్ ప్రతినిధివర్గానికి ... జనరల్ మిస్టర్ మహమ్మదాలీ నాయకత్వం వహించారు

చెల్లింపుల ఒడంబడిక

ఉభయప్రభుత్వాలూ చెల్లించవలసిన బాకీలను గురించి లోగడ చేసుకొన్న ఒడంబడికనుగురించి కూడా ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఈ చర్చలలో శ్రీ కె జి అంబేగావ్‌కర్ భారత ప్రతినిధివర్గ నాయకునిగాను పాకిస్థాన్ప్రతినిధి వర్గనాయకునిగా మిస్టర్ మహమ్మదాలీ వ్యవహరించారు.

అత్యవసర వస్తువుల సరఫరా విషయమై ఇప్పుడే చేసుకున్న ఒడంబడిక ఫలితాలను గుర్తించికూడా నేడు చర్చలు జరిగాయి. మరికొన్ని తాత్కాలికపు ఒడంబడికలను గురించికూడా చర్చలు జరిగాయి. వీటిపై త్వరలో నిర్ణయం జరుగగలదు.

హెయిర్ - వీటా
మీరుకూడా మీ శిరోజాలను పెంచుకోవచ్చు
సొంపైన కురులకు హెయిర్ - వీటా
మైసూరు గవర్నమెంట్
పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంటువారు నిరపాయకరమైనదని, ఇంపైన సువాసన పదార్థాలు కలవని సర్టిఫికేట్ ఇచ్చారు
సోల్ ఏజెంట్స్
MIGA.
పోస్టుబాక్స్ 32 బెంగుళూరు

స్త్రీ సుధ, స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు

డాక్టర్
శ్రీపాద
కృష్ణమూర్తి
శాస్త్రి అండ్
సన్సు,
రాజమండ్రి

వేదము వేంకటరాయశాస్త్రి
అండ్ బ్రదర్స్
4, మల్లికేశ్వర గుడివీధి, లింగిచెట్టి వీధి. మద్రాసు 1.

ఆముక్తమాల్యద - శాస్త్రిగారి సంజీవనీ వ్యాఖ్యతో	రు.	12-0-0
విజయవిలాసము - శాస్త్రిగారి వ్యాఖ్యతో	రు.	3-0-0
జ్ఞానవాసిష్ఠ రామాయణము - మూలము	రు.	1-8-0
ఆంధ్ర విజ్ఞానీయము	అ.	0-8-0
పారిజాతాపహరణము	అ.	0-8-0
సారంగధర, ద్విపద. (కవి - విశ్వకర్మ మతస్థుడు)	అ.	0-8-0
హరిశ్చంద్ర, ద్విపద గౌరన మంత్రిది	రు.	1-0-0
ప్రతాపరుద్రీయ నాటకము	రు.	2-0-0
బొబ్బిలి యుద్ధనాటకము	రు.	1-8-0
ఉషా నాటకము	రు.	1-8-0
శాకుంతలము	రు.	1-0-0
విక్రమోర్వశీయము	రు.	2-0-0
మాళవికాగ్నిమిత్రము	రు.	0-12-0
రత్నావళి నాటిక	రు.	1-4-0
ప్రియదర్శికా నాటిక	రు.	0-8-0
ఉత్తర రామచరిత్ర నాటకము	రు.	1-8-0
శ్రీకృష్ణదేవరాయ విజయ నాటకము	అ.	0-8-0
భేతాళ పంచవింశతిక కథలు.	అ.	0-12-0
విక్రమార్కుని యద్భుతకథలు	అ.	0-12-0
కథాసరిత్సాగరము 6 భాగములు	రు.	12-0-0
భోజ కాళిదాస కథలు	అ.	0-12-0
అక్కన్న మాదన్నల చరిత్రము (కథ)	రు.	2-0-0
ఉదయన చరితము (కథ)	అ.	0-12-0

హిందూదేశము!
పేటెంటు మందులు!!

421 శతముల పేటెంటు మందుల రహస్యమును తెలియజేయగల అమూల్యమగు పుస్తకము. తగ్గింపు ధర 2-0-0 మాత్రమే:

పాతులూరు పోస్టు. మేనేజర్,
గుంటూరు జిల్లా. సాహిత్య సదనము.

త్రికాలవేది, జ్యోతిశ్చక్రవర్తి
ప్రొఫెసర్ K. ఆంజి
750, త్రిప్లికేన్ హైరోడ్డు, మద్రాసు 5.
7, ప్రశ్నలు రు. 3. వర్షాలు: రు. 3,5,10
ఫోను. 84404.

ఆస్తమా (దామా)

ఉబ్బసమా నివారణకు ప్రఖ్యాతమైన పేరు "అద్భుత దాటా" ఒక్క మోతాదుతో ఉబ్బసమును పూర్తిగా నివారిస్తుంది. 10-7-49 పూర్ణిమనాటి రాత్రి తీసుకోవాలి.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపవలెను.

Mahatma, Shri Janki Sewa Asram,
P O Chitrakot, U P

ప్రకటన

ఇందువల్ల సర్వజనులకు తెలియచేయడమేమనగా, మునియమ్మ (w/o రంగస్వామినాయుడు, పోర్టరు, రైల్వేస్టేషను, ధర్మవరము) అను యామె ధర్మవరము మ్యూచువల్ బెనిఫిట్ పర్మనెంట్ ఫండు లిమిటెడ్ కంపెనీయందు టెంపరరీ లోన్ హెడ్డుక్రింద నెం. 478/46 3-10-46 తేదీన తన బంగారుకాసులు 25 (తూకము సుమారు 2 1/2 తులముల వాటి) ఖాతాపైన 100-0-0 రూ॥ అప్పు తీసుకొనియుండి తాను తీసుకొన్న వాయిదా ప్రకారము అప్పున్నూ, వడ్డీన్నీ తీర్చక యుంటూ యున్నందున మేము ఆమెకు 5-11-47 యున్నూ యింకా చాలా తూర్లనూ నోటీసులు పంపియుంటిమి. సదరు నోటీసులు ఆమెకు జారీకాకుండా మాకు వాపసు వచ్చినవి. ఆమెపై ముందుకు ఏలాటి చర్య తీసుకొనుటకు ఆమె యెక్కడ యుండునది సమాచారము తెలియలేదు. ఆమె వ్రాయించియుండిన ప్రామిసరీనోటుకు వాయిదా మీరిపోతూయుండు కారణమువల్ల, ఆమె మాయొద్ద ఖాతాగాయుంచిన తన బంగారు 25 కాసులను 29-6-49 తేది ఫండు రిజిస్ట్రరు ఆఫీసునందు బహిరంగముగా యాలము వేయుచున్నాము అని యిందువల్ల సర్వజనులకు తెలియజేయడమైనది

(బోర్డువారి అనుమతివిబొంది).

(సం.) పత్రపాల వెంకట నారాయణప్ప.
సెక్రటరీ.

ప్రకటన

ఆముదాలవలస (విశాఖజిల్లా) లో మా పత్రికలను విక్రయించడానికి ఏజెంటు కావాలి.

మా పత్రికల అమ్మకానికి ఈ దిగువచోట్ల ఏజంట్లు కావాలి

1 మారాపురం (కర్నూల్ జిల్లా)
2 ఆకివీడు (పశ్చిమ గోదావరి)
3. ద్రాక్షారామ (తూర్పుగోదావరిజిల్లా.)
4 నరసాపట్నం (విశాఖపట్నంజిల్లా)
5 తిప్పగుండూరు (గుంటూరుజిల్లా.)

మేనేజర్
"ఆంధ్రప్రభ"

వివాహమహోత్సవం

పెక్కురి, జూన్ 20—

శ్రీ లక్ష్మణాచార్యగారు తన కుమార్తె చి. నా వినోదినిని శ్రీ శ్యామసుందరం పాణిగ్రహీ చిన్న యిచట వివాహం జేశారు. స్థానిక ప్రముఖులు అనేకులు వివాహానికి హాజరైనారు.

ఆంధ్రప్రభ
అధిక ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 జూన్ 26, ఆదివారం

నిరశనవ్రతాలు

తపశ్శాలి దూషిస్తే, అది తిరుగులేని శాపం; తదితరు లెవరైనా ఆ పని చేస్తే అది నోరు పారవేసుకోవడం. ఇదేవిధంగా మహామహు డెవడైనా అన్నపానీయాలను ముట్టక పోతే, అది నిరశనవ్రతం; తదితరు లెవరైనా ఆ పని చేస్తే, అది అలక కొద్దీ డొక్క ఎండగట్టుకోవడం.

మహత్కార్యసాధనకు మహాత్ముడైన గాంధీజీ నిరశన వ్రతాలను చేస్తుండేవారు. ఆయనను అన్యవిధాల అనుసరించడం చేతకాక పోయినా, ఆయనవలె నిరాహారదీక్షకు పూనుకొనడం రానురాను ఎక్కువైపోతున్నది.

పుస్తకం చేతబట్టకుండా సంవత్సరం పొడుగునా తిరిగి, సెలెక్షన్ పరీక్షలో డిటెయిన్ చేస్తే, పొట్ట మార్చుకునే విద్యార్థులు కొందరు.

సోమరిగానో, బాధ్యతారహితంగా వర్తించినందుకు కొలువు నుంచి తప్పిస్తే, తిండితినమనే ఉద్యోగులు కొందరు.

ఆశించిన పదవి అర్హత లేనందున లభించక పోయినప్పటికీ అన్నంపై అలిగేవారు మరి కొందరు.

గాంధీజీ పయితం నిరశనవ్రతం పూనడానికి పూర్వం ఎంతో మదన పడేవారు. ఒక్కొక్కప్పుడు వరసగా కొన్ని నెలలే ఆత్మ సంశోధన చేసుకునేవారు. అంతర్వాణి ప్రబోధిస్తేనే తప్ప ఆ తీవ్ర చర్యకు గడంగేవారు కాదు. ఇంతచేసికూడా, తన నిరశన వ్రతాలలో కొన్ని తొందరపాటుతో కూడినవని ఆయన ఒప్పుకోవలసి వచ్చింది.

నిరశన వ్రతాల విషయంలో ఆయనను అనుసరిస్తున్నామని భ్రమిస్తున్నవారు నిజానికి ఆయన పవిత్ర స్మృతికి అపచారం చేస్తున్నారు.

ఉదాహరణకు కింది బొంబాయి సంఘటననే చూడండి: అక్కడ ఒక బడినుంచి ఇద్దరు పంతుళ్లను తీసివేశారట. వారిపట్ల సానుభూతిగా వారితోటి ఉపాధ్యాయులు ఆరుగురు నిరశనవ్రతం పూనారట. ఈ చర్య విరమించదగినదని వారికి నచ్చ జెప్పడానికి వీరిసాటి ఉపాధ్యాయులు మరొక పద్నాలుగుమందికూడా నిరాహారవ్రతం ప్రారంభించారట.

ఈ తంతు నిరశనదీక్షను కేవలం నగుబాట్లపాలు చేయడమే కాదా?

కొందరు నిరశనదీక్షవలంబన మాత్రమే చాలదని అమరణ నిరాహారవ్రతాన్నే ప్రారంభిస్తున్నారు కూడా.

చిత్రమేమంటే, ఈ అమరణ నిరాహార వ్రతావలంబులలో మరణాన్ని పొందేవారు కోటికొకరైనా కానరారు.

వీరిలో కొందరు అమరణ నిరశనవ్రతాన్ని ప్రారంభించడమేమి, దాన్ని విరమించడమేమి ఒక్కపూటలోనే జరిగిపోవడం సయితం కద్దు.

నిన్న జయపూర్‌లో సరిగా ఇంతే జరిగింది కూడా.

రాజస్థాన్ ప్రభుత్వంనుంచి అవినీతిని తొలగించి, దాన్ని పునీతం చేయడానికి మహరాజ్ ద్వారకా ప్రసాద్ ప్రభుత్వ ప్రధాన కార్యాలయం సమ్ముఖంలో నిన్న మధ్యాహ్నమే అమరణ నిరశనవ్రతాన్ని ప్రారంభించాడు. నిన్న సాయంత్రానికే రాజస్థాన్ హోంశాఖా మంత్రి జోక్యం కలిగించు కునేసరికి ఆయన తన అమరణ దీక్షను విరమించాడు.

మహరాజ్ ద్వారకా ప్రసాద్ చిత్తశుద్ధిని మేము శంకించడంలేదు ఆయన విశిష్ట లక్ష్య ప్రేరితుడయ్యే అమరణ నిరశనదీక్షను ప్రారంభించి వుండవచ్చు. తన లక్ష్యం ఇక సంపూర్ణం కాగలదన్న విశ్వాసంతోనే దాన్ని విరమించివుండవచ్చు. కాని, ఆయన చర్యవల్ల నిరశనవ్రతం మరి కాస్త చౌక కాలేదా అన్నదే మా ప్రశ్న.

నిజానికి "ఉపవాసం"—భగవత్సమీపంలో వాసం—చేయగలవారే నిరశనవ్రతదీక్షకు తగినవారు. అన్యులు దానికి పూనుకొనడం కొన్ని సందర్భాలలో గర్హనీయం; అన్ని సందర్భాలలోను శోచనీయం.

శాసన సభ్యులకు మంత్రుల సమాధానాలు

మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుని రూలింగ్

మద్రాసు, జూన్ 25—

ఏమంత్రి అయినా యితర మంత్రుల తరపున ఏ ప్రశ్నకయినా సమాధానం యివ్వవచ్చునని నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో సభానాయకుడు డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ చేసిన వాదనతో కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి రామకృష్ణ రాజుగారు సమ్మతించలేదు

కోలయార్ సంఘటనలు గురించి డాక్టర్ కుమరప్ప చేసిన ఆరోపణలను విచారించేనిమిత్తం ప్రభుత్వం నియమించిన అనధికార సంఘం గురించి ప్రధాని మిస్టర్ పకుక్రిశ్నంవారు ప్రధానిశ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా సభకు హాజరయి వున్నప్పటికీ సభానాయకుడు డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ ఆ ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ప్రధాని వుండగా ఆయనను అడిగిన ప్రశ్నకు సభానాయకుడు సమాధానమివ్వడం సక్రమమేనా అని డాక్టర్ జాన్ (అతిపక్షనాయకుడు) ప్రశ్నించారు.

సభానాయకుడు కావడంచేత ఆ ప్రశ్నకుసమాధానమిచ్చే హక్కు తనకు కలదని డాక్టర్ రాజన్ వాదించారు. ప్రధాని సభకు హాజరుకాకపోయినప్పుడు అట్టి సందర్భంలోనైనా సమాధానమివ్వవలసింది తానేనని అన్నారు.

అంతట డాక్టర్ జాన్ మాట్లాడుతూ ఒక మంత్రి హాజరుకానప్పుడు అతని తరపున మరొక మంత్రి సమాధానమివ్వడం సబబుకావచ్చునని ఇప్పుడు ప్రధాని సభకు హాజరైనందున ఆయనే సమాధానమివ్వడం సభ్యులకు ముఖ్యమని వారు వక్కాణించారు.

న్యాయశాఖా మంత్రి శ్రీ కె. మాధవమీనన్ జోక్యం కలుగజేసుకొని వెనుకొక పర్యాయం శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ ప్రధానిగా వున్నప్పుడు ప్రధానిని అడిగిన ప్రశ్నకు ఆయనే సమాధానం చెప్పడం మంచిదే అయినా విధిగా ఆయనే బదులు చెప్పవలసిన అగత్యం లేదని కౌన్సిల్ అధ్యక్షుడు రూలింగ్ యిచ్చారని సుడివారు.

అంతట అధ్యక్షుడు శ్రీ రామకృష్ణరాజుగారు జోక్యం కలుగజేసుకొని శ్రీ మాధవ మీనన్ చెప్పినది సత్యదూరమని సూచించారు. అప్పటి ప్రధాని ఆరవంలో మాట్లాడుతూ వుండగా ఇంగ్లీషు తెలుసు కాబట్టి అభాసలో ప్రసంగించవలసిందిగా తాను కోరానని తర్వాత శ్రీరెడ్డియార్ ఆంగ్లంలోనే మాట్లాడినారని శ్రీ రామకృష్ణరాజుగారు నుడివారు. మరొకపర్యాయం శ్రీ రామస్వామిరెడ్డియార్ తమిళంలో మాత్రమే ప్రసంగిస్తానని తనకు తెలియపరచినట్లుగా శ్రీ రామకృష్ణరాజుగారు వెల్లడించారు.

ఏ మంత్రి అయినా, ముఖ్యంగా సభానాయకుడు ఏ ప్రశ్నకయిన సమాధానమివ్వవచ్చునని డాక్టర్ రాజన్ చెప్పారు.

అధ్యక్షుడు: ఈ వాదన నాకు రుచించడంలేదు అందరు మంత్రులు సభకు హాజరైనా ఒకరి తరపున మరొకరు ప్రశ్నలకు సమాధాన మివ్వవచ్చుననే అర్థమవుతున్నది. ప్రధాని హాజరుకాకపోయినా, లేదా ఒక ప్రశ్నకు సమాధానం చెప్పలేనిస్థితిలో వున్నా ఆయనకు బదులు మరొకరు సమాధాన మివ్వారంటే అర్థంవుంది. డాక్టర్ జాన్ ప్రశ్నకు సమాధాన మివ్వలేని స్థితిలో ప్రధాని వున్నారేమో నాకు తెలియదు.

డాక్టర్ రాజన్: నేనే ఆ ప్రశ్నకు సమాధానమివ్వదలిచాను.

అధ్యక్షుడు మీరే జవాబు చెప్పడానికి అనుమతి యివ్వడంలో నాకెట్టి అభ్యంతరంలేదు సభ్యుని ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ప్రధాని సంసిద్ధంగా లేనట్లు తోస్తున్నది అయినా మంత్రులు అందరూ వుండగా ఏ ప్రశ్నకయినా ఎవరయినా సమాధానం చెప్పవచ్చునంటే మాత్రం నేను అంగీకరించను.

పిమ్మట ప్రధాని తరపున సభానాయకుడు సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ, అనధికార సంఘం విచారణను డాక్టర్ జె సి కుమరప్పకు ప్రభుత్వం పంపిందని, ఇంతకుమించి ప్రభుత్వం ఏమీ చెయ్యదలచలేదని వెల్లడించారు.

జావా చర్చల పరిణామం

లండన్, జూన్ 24—

డచ్‌వారి సముద్రాన పైబడి మిత్రరాజ్య సమితి నియమించిన మధ్యవర్తుల సంఘం కృషి—ఈ రెండింటిమూలంగా ఇండోనేషియనులకు ఇదివరకు ప్రతిబంధన్న సందేహం పూర్తిగా లేకుండా చాలామట్టుకు నివృత్తిఅయినదని లండన్ 'టైమ్స్' పత్రిక నేడు వ్యాఖ్యానించింది.

కామన్‌వెల్త్ రాజ్యాలతో ఇతోధికంగా సహకారం

—తిరిగి పదవికి వస్తే బ్రిటిష్ టోరీల లక్ష్యం

లండన్, జూన్ 24—

కామన్‌వెల్త్‌లో సభ్యదేశాల మధ్యగల వివాదాలను పరిష్కరించుకోవడం కోసం కొత్తగా కామన్‌వెల్త్ సుప్రీం కోర్టును స్థాపించాలని, బ్రిటిష్ కామన్‌వెల్త్ పట్ల తమ విధానాన్ని వివరిస్తూ కన్సర్వేటివ్ పార్టీ చేసిన సూచనపట్ల లండన్ వర్గాలవారు కొంత ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు.

అయితే ఈ కొత్త కామన్‌వెల్తు ట్రిబ్యునల్ ఏర్పడే సందర్భంగా చిరకాలంనుంచి వున్న ప్రీవీ కౌన్సిల్ సంస్థకు స్వస్తిచెప్పడం సంభవమే నని ఇక్కడి పరిశీలకులు మొదట్లో అనుకున్నారు. కాని, ఈ కొత్త ట్రిబ్యునల్ ప్రీవీ కౌన్సిల్‌కు సహాయ-సంస్థగా వుండగలదని, విన్‌స్టన్ చర్చిల్, ఆయన అనుచరులుకూడా సిఫారసు చేసినట్లు నిన్న రాత్రి వివరించబడింది.

కన్సర్వేటివ్ పార్టీ కొత్త సూచనను వివరిస్తూ, పార్టీ ప్రముఖుడు మిస్టర్ ఆర్. ఎ. బట్లర్ నిన్న రాత్రి ఇలా అన్నాడు.

"ప్రీవీ కౌన్సిల్ స్థానే దీనిని మేము స్థాపించదలచామని భావించడం తప్పు. వాస్తవానికి ఈ ట్రిబ్యునల్ ప్రీవీ కౌన్సిల్‌కు సహాయకారిగా వుండగలదు."

కన్సర్వేటివ్ పార్టీ విధానాన్ని వివరించే ప్రకటనలో ఇందుకు సంబంధించిన క్రింది సంగతి పేర్కొనబడింది.

"ప్రీవీకౌన్సిల్ జ్యుడిషియల్ కమిటీకి పంపే అప్పీళ్లను రద్దుచేయడానికి, లేదా పరిమితం చెయ్యడానికి గల కొందరి సంకల్పాలను గౌరవిస్తూ, ప్రస్తుతం జరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో, కామన్‌వెల్తులో సభ్యత్వంకల దేశాల ప్రభుత్వాలు తమ దేశపు కోర్టులకన్న పైకోర్టులో అప్పీలు చేసుకోవడానికి అనుమతించే అన్ని దేశాలకోసం కామన్‌వెల్తు అధినేత న్యాయనిర్వహణకు అవసర్యం పరిశీలించవలసిన అవసరం ఎంతైనా కలదు.

అన్ని దేశాలకు సంపూర్ణ ప్రాతినిధ్యంతో కామన్‌వెల్తు ట్రిబ్యునల్ కొత్తగా ఏర్పరచవలసి వున్నదని మా విశ్వాసం. ఈ కోర్టు పంతులు ప్రకారం ప్రతి ఆతిథేయ రాజ్యం రాజధాని నగరంలోను సమావేశమవుతూ వుండాలి.

ఈ సంస్కరణలన్నీ అమలు జరిగినదానికి కామన్‌వెల్తు సమైక్యతను రక్షించడానికి, ఈ కామన్‌వెల్తు సుప్రీంకోర్టు ఒక ప్రబలసాధనంగా పరిణమించగలదు. దీనికో సభ్యత్వ నియమ పరిధి తగు విధంగా నవరించినవారు, కామన్‌వెల్తు సభ్యుల మధ్య కలిగిన వివాదాలు, ఇతరత్రా పరిష్కారం కాకపోతే, వాటిని పరిష్కరించడానికి ఇది వంటి చెప్పగలదని నమ్మదగినదని పరిగణించవచ్చును"

బ్రిటిష్ సామ్రాజ్యం పట్ల కన్సర్వేటివ్ పార్టీ వైఖరి

నూతన విధాన వివరణ

లండన్, జూన్ 24—

బ్రిటిష్‌సామ్రాజ్యానికి సంబంధించినంతవరకు తమ విధానాన్ని వివరిస్తూ బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ నెలరోజులక్రితం ఒక ప్రకటనచేసింది. ఆ ప్రకటనలో కామన్‌వెల్తు రాజ్యాలమధ్య ఇతోధిక సన్నిహిత సహకారం నెలకొనవలసి వున్నదని, ఇందుకోసం కామన్‌వెల్తు ప్రధానుల సమావేశాలు తరచుగా జరుగుతూ వుండాలని బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ ఆ ప్రకటనలో వాదించింది.

సమష్టి నిర్ణయానికి కామన్‌వెల్త్ రక్షణ సంఘం, యూరోపు ఆర్థిక పునరుద్ధరణ సహకార సంఘాన్ని పోలిన సంస్థ ఒకటి కామన్‌వెల్తు రాజ్యాలకు ప్రత్యేకం ఏర్పాటు చేయవలసి వుందని, ఈ సంస్థ ఇంపీరియల్ ప్రిఫరెన్స్ ప్రాతిపదికగా కృషి చేయవలసి వున్నదనికూడా ఆ ప్రకటనలో వాదించబడింది.

వచ్చే సంవత్సరం జరుగనున్న జనరల్ ఎన్నికలకు కన్సర్వేటివ్ పార్టీ ఇప్పటినుంచీ సన్నద్ధమవుతున్నది. ఆ సందర్భంలో కన్సర్వేటివ్ పార్టీ చేసిన అనేక ప్రకటనలలో ఇది ఒకటి. ఈ ప్రకటనలో ఇంకా ఇలా వున్నది: బ్రిటిష్ సామ్రాజ్యం తప్పనిసరిగా పోయినట్లయితే బ్రిటన్ మూడవ తరగతి రాజ్యంగా దిగజారిపోతుంది, అప్పుడు బ్రిటన్ తన్నుతాను రక్షించుకోజాలదు తనకు కావలసిన ఆహారాన్ని సంపాదించుకోలేదు. క్రమంగా కామన్‌వెల్తు కుటుంబంలో చేరిన ప్రతిదేశానికి ఇదే గతి పడుతుంది అందువల్ల ప్రపంచంలో ప్రజాస్వామ్యరాజ్యాలకు మృత్యుఘంటిక అయిన ఈ మహాసంస్థ విచ్ఛిన్నం సర్వనాశనం కాగలదు."

"అయితే విరుద్ధమైన మార్పులు జరుగుతూ వుండడంలోనే కామన్‌వెల్త్ మనుగడ కలదు. ప్రతివర్గం శ్రేయస్సు దృష్ట్యా, యావత్తు కామన్‌వెల్తు శ్రేయస్సు దృష్ట్యా రాజకీయంగా ప్రజలందరి అభివృద్ధికి దోహదం చేయడమే కన్సర్వేటివ్ పార్టీ లక్ష్యం

ఆయా దేశాల ప్రధాన మంత్రులు అనుసరించవలసిన కార్యక్రమాన్ని గురించి సిఫారసు చేయగల కామన్‌వెల్తు సమష్టి సన్నివేశం నియమించడంలో మనతో సహకరించవలసిందని డామినియనులను కోరవలసివున్నది.

దమ్ము పెట్టుబడి కావలసినంత సామగ్రి పరిస్థితులు, వాణిజ్యం ఏటవిస్తరించని సంబంధించినంతవరకు సామ్రాజ్య దేశాలకు ప్రత్యేక గౌరవాలు సమకూర్చడం మన సమష్టి ఆర్థిక వ్యవస్థను పెంపొందింపచేయడానికి అవసరం.

యూరోపు ఆర్థిక పునర్నిర్మాణ సహకార సంస్థను పోలిన సంస్థను సామ్రాజ్య దేశాల మధ్య ఆర్థిక సంప్రదింపులకు ఏర్పాటుచేయాలి. ఇందుకు ఏర్పరచగల అవకాశాలను బట్టి కన్సర్వేటివ్ ప్రభుత్వం వెంటనే సామ్రాజ్య దేశాలతోను, డామినియనులతోను సంప్రదించగలదు."

ఒకవేళ తాము తిరిగి అధికారంలోకి వస్తే పాశ్చాత్య రాజ్యాల యూనియన్‌వంటి ప్రాంతీయ ఒప్పందాలవల్ల కామన్‌వెల్తు ఏర్పాట్ల ప్రాధాన్యం తగ్గిపోకుండా కాపాడగలమని బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ ఆ ప్రకటనలో పేర్కొన్నది.

రక్త వర్షం

(మన విలేఖరి)

ఎర్నాకుళం, జూన్ 24—

అల్లెప్పే నగరంలో గత బుధవారం ఉదయం 8-0 నుంచి 11-0 గంటల వరకు రక్తంలాంటి ఎర్రటివాన కురిసినకారణంగా వెల్లవేసిన గోడలన్నీ ఎర్రగా అయ్యాయని స్వకీయ విలేఖరి తెలుపుతున్నట్టు క్విలన్‌లోని "త్రిభాతం" దినపత్రిక ప్రకటించింది.

ఈ నీటిని సూక్ష్మదర్శిని (మైక్రాస్కోప్)తో పరిశీలించగా ఎర్రటి రక్తకణాలను పోలిన కణాలు ఈ నీటిలో కనిపించాయట. కొన్ని గంటల తర్వాత ఈ నీరు తెల్లబారి పోయిందట.

డాక్టర్ మలాన్ ఫాసిజాన్ని అరికట్టడానికి సమష్టి కృషి

దక్షిణాఫ్రికాలో నూతన పరిణామం

దర్బన్, జూన్ 24—

దక్షిణాఫ్రికాలో నానాటికి బలపడుతున్న "ఫాసిజాన్ని" అరికట్టడానికి తక్షణమే తగు చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకతను గురించి, భారతీయులు, ఆఫ్రికనులు, రంగు జాతి ప్రజలు, యూరోపియనులు ఏక వేదిక నుంచి ఉద్ఘోషించారు.

నేటాల్ భారతీయ కాంగ్రెసు వార్షిక సమావేశంలో వీరంతా ప్రసంగించారు.

ఈ సమావేశానికి నేటాల్ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు తరఫున కొందరుసౌహార్ద్రప్రతినిధులు యూరోపియనుల తరఫున డాక్టర్ ఎడ్గార్ బ్రూక్స్ రంగుజాతుల తరఫున ఆఫ్రికన్ ప్రజాసంస్థ ప్రతినిధి హాజరయ్యారు.

ఈ సమావేశానికి ఇండియా హైకమిషనర్ కార్యదర్శి శ్రీ ఆర్. టి. చారికూడా వచ్చారు ఈయన ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికా భారతీయ సమస్యపట్ల ఇండియాకు ఎంతో శ్రద్ధ కలదని వివరించారు.

ఈ సభలో ప్రసంగిస్తూ డాక్టర్ బ్రూక్స్ ఇలా అన్నారు:

ప్రజలు ఏజాతికి చెందినవారైనా వర్గమత భేదం లేకుండా అందరికి ఆశ్రయం ఇవ్వలేకపోయినా, అందరి అవసరాలను గురించి దేశసేవ చెయ్యడంలో అందరిశక్తి సామర్థ్యాలను సక్రమంగా గుర్తించలేకపోతే దక్షిణాఫ్రికా ఎన్నటికీ తన గమ్యాన్ని చేరుకోజాలదు

దక్షిణాఫ్రికా పౌరులైన భారతీయులందరిపట్ల మన ప్రవర్తనపైననే అంతర్జాతీయంగా మన పేరు ప్రతిష్ఠలు హెచ్చుగా ఆధారపడి వున్నందున దక్షిణాఫ్రికా పౌరులైన నేను గుర్తించాను"

నేటాల్ భారతీయ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ జి యం నాయకర్ ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికాలో ప్రజాస్వామిక శక్తులన్నీ సమైక్యంగా వ్యవహరించవలసి వున్నదని విజ్ఞప్తి చేశారు.

నేటాల్ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసుకరఫున మిస్ హెచ్. సెల్బీ మిసిమాంగ్ ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికా భారతీయులకు మాతృదేశం దక్షిణాఫ్రికా యూనియనేననీ అపక్రమంగా పరిగణిస్తున్నారని అన్నారు.

పరస్పర గౌరవం, పరస్పర సహకారం, పరస్పరవేదన, పరస్పరా పేక్షవల్ల కలిగిన సహకారభావంతో ఆఫ్రికనులు, భారతీయులు చేతులు కలిపి తాము గమ్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నించవచ్చునని ఈయన ఉద్బోధించారు.

రంగుజాతుల ప్రతినిధి మిస్ స్వాలేన్ ప్రసంగిస్తూ మానవులు ఏకంపైకో వున్నారు అన్నప్రశ్న అప్రస్తుతమని, ఆవసరమని అంటూ, అన్నిజాతులవారి మధ్య సమైక్యతకు, సహకారానికి విజ్ఞప్తిచేయాలని అన్నారు.

శ్రీ చారి ప్రసంగిస్తూ కామన్‌వెల్త్ సభ్యత్వంగల మరొకదేశ ప్రతినిధిగా తాను ఈ సమావేశంలో ప్రస్తుత పరిస్థితులను గురించి ఏమీ వ్యాఖ్యానించలేనని అన్నారు.

దక్షిణాఫ్రికా యూనియన్‌లో భారతీయులు యూరోపియనులు కాని ఇతర జాతులవారి స్థితిగతులను గురించి ఇండియా ప్రభుత్వము, ప్రజలూ ప్రదర్శిస్తున్న ఆసక్తిని ఇక్కడి వారందరూ ఇంక శ్రద్ధతో గమనిస్తూ వుండడం తనకు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించిందని శ్రీ చారి అన్నారు

ఈ ప్రజలందరూ యూనియన్ పౌరులు. అయితే ఈ సమస్యలో ఇండియా ప్రమేయం ఎందుకు వచ్చింది: ఇలా భావించే వారందరూ ఇండియా ప్రభుత్వ విధానాన్ని పూర్తిగా అపార్థం చేసుకున్నారన్నమాట. ఈ దేశంలో వున్న భారతీయులందరూ ఆనేక సంవత్సరాలనుండి మేము కాదనలేము వారు మాకు దూరమైనందువల్ల మంచి ఇక్కడ వున్నవారే మిగతా వారైనా సహజంగా సమస్య మనదేశంలో చాలాకాలంగా పాతుకు పోయినవారే

దక్షిణాఫ్రికాలో సర్వత్రా ప్రేమను పంచాలని పరిస్థితులు అనాలన్నప్పుడు, "విన్నవల్లలు" వెలిగించడం కాబట్టి విన్నవించేను కోరుకున్న కష్టంగా విరిసిపెట్టడం జరిగితే పాటు ఉన్న వారికి ప్రవర్తనల సమయంలో కుదిర్చి పరిస్థితులు చూస్తున్నారు. అయితే శాంతియుతంగా వీటిని అన్నింటిని సాధించవచ్చునని విశ్వసించే ప్రేమమయమైన దృష్టితో దక్షిణాఫ్రికాకు సంబంధించినంతవరకు ఇండియా ప్రభుత్వం విధానం ఇదే.

కలకత్తా సమీపంలో మరొక సంఘర్షణ

ఇరుపక్షాల కాల్పులలో పోలీసులకు కూడా గాయాలు

కలకత్తా, జూన్ 25—

ఇక్కడికి దక్షిణంగా 15 మైళ్లలో వున్న దేహరియా గ్రామాలలో చిన్న గ్రామీణులకు, పోలీసులకూ జరిగిన సంఘర్షణలో కాల్పులవల్ల పలువురికి గాయాలు తగిలాయని వార్తలు వస్తున్నవి.

గ్రామీణులను శాంతికి భంగకరమైన చర్యలకు ప్రోత్సహిస్తున్న కొందరిని నిర్బంధించడంకోసం సాయుధ పోలీసులు దేహరియాకు వెళ్లగా గ్రామీణులు వారిని ముట్టడించి కాల్పులు సాగించారని దీనికి జవాబుగా పోలీసులుకూడా కాల్పులు సాగించగా, అనేకులు పోలీసులు గుంపుగా మరి కొందరికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది. సంఘర్షణ జరిగే ముందు పోలీసులు వచ్చుకున్న ఒక వ్యక్తికూడా తప్పించుకుని పారిపోయాడట.

గురువారంనాడు రెడెరియా నుంచి కాల్పులు రేకు చేరిన ఒక ఉపాహారంలో రెండు పిస్టల్స్, పెక్కుతూటాలు, మొహరీలు కనుగొనబడి నట్లు కామ్సూర్ వార్త.

పాకిస్థాన్‌లో వుండడమే పఠానుల అభీష్టమట

మిత్రరాజ్య సమితిలో పాకిస్థాన్ రాయబారి మొండివాదం

లేక్‌సక్సెస్, జూన్ 24—

పఠానులను గురించి లండన్‌లోవున్న ఆఫ్ఘనిస్తాన్ రాయబారి సర్దార్ షైక్ మహమ్మద్‌ఖాన్ చేసిన ప్రకటనను చూచి మిత్రరాజ్యసమితిలో పాకిస్థాన్ శాశ్వతసభ్యుడు కర్నల్ అబ్దుర్‌రహీం ఆక్బర స్వదానిస్ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధి శ్రీ డి. ఎస్. వాగ్లే కెదిటద్వారా తెలుపుతున్నారు.

మా కండలో కండగా, మా రక్తంలో రక్తంగా వున్న 70 లక్షల పఠానులను పాకిస్థాన్ తనలో కలుపుకోవడాన్ని తాము సహించమని సర్దార్ షైక్ మహమ్మద్ ప్రకటనచేయడం "అంధ ప్రతి" పాతకులకు విదితమే.

తనుకూడా యూసుఫ్ జాయి కొండజాతివాడినేనని పాకిస్థాన్ ప్రతినిధి కర్నల్ రహీం అంటూ ఆఫ్ఘన్ రాయబారి ప్రకటనను క్రిందివిధంగా విమర్శించారు:

"పాకిస్థాన్‌లోవున్న కొండజాతి ప్రాంతాలను స్వతంత్రంగానన్నా చేయాలి. లేదా, వాటికి ప్రస్తుతం పాకిస్థాన్‌తోవున్న సంబంధమన్నా తొలగించవలెను. ఈ రెండూ ఆఫ్ఘన్ రాయబారి ప్రకటనలో కొనవచ్చే ప్రధాన సోపానం వాయువ్య రాష్ట్రంలోను, అమ్ముకావున్న పర్వత ప్రాంతాలలోను వున్న ప్రజలందరూ తాము పూర్తిగా పాకిస్థాన్ ప్రజలుగా వుండడానికే నిశ్చయించుకున్నట్లు ఎన్నోసార్లు స్పష్టపరచారు.

అయినప్పుడు, కొండజాతివారిని పాకిస్థాన్‌లో వుండనీయమని ఆఫ్ఘనిస్థాన్ వాదించడం హాస్యాస్పదం. వంజాబ్, సింధ్ మున్నగు తక్కినరాష్ట్రాల ప్రజలలాగే పఠానులుకూడా పాకిస్థాన్ ప్రజలే.

"పాకిస్థాన్‌తో సంపూర్ణంగా వాళ్ళు మా దేశ స్వాతంత్ర్యాలకులు. పఠానులు పుష్టుక లోనే మోదులు, పాకిస్థాన్‌తో భాగంగా వుండడం వారికి నచ్చకపోయుంటే, వారి తిరస్కారోద్రేకాలు ఎప్పుడో ప్రదర్శించడానికి ప్రకటితమై వుండేవి"

పాకిస్థాన్ దురాక్రమణను అరికట్టాలి

ఆఫ్ఘన్ గవర్నర్ వద్దకు పర్వత జాతివారి రాయబారం

జలాలాబాద్, జూన్ 24—

పాకిస్థాన్ దురాక్రమణవాంఛలను అరికట్టడానికి తీవ్ర ప్రతిక్రియలకు పూనుకోవాలని వాయువ్యరాష్ట్రం పరిహద్దులోవున్న 19 కొండ జాతుల ప్రతినిధులు ఆఫ్ఘనిస్థాన్ తూర్పు రాష్ట్రంగవర్నరువద్దకు రాయబారం వేళ్ళారని ఆఫ్ఘన్‌వార్తా సంస్థ "భకార్" వేళ తెలుపుతున్నది.

రాయబారి కార్యాలయాలద్వారా తగు చర్యలు తీసుకొనడానికి సంప్రదింపులు జరుగుతున్నవని, అనంప్రదింపుల పరిణామం తెలిపేవరకు వేచివుండవలసిందని గవర్నర్ కోరారట.

ఇటలీలో రైతుకూలీలసమ్మె విరమణ

రోమ్, జూన్ 23—

ఇటలీలో అయిదు వారాలపాటు సాగిన వ్యవసాయ కార్మికుల సమ్మె నేటి అర్ధరాత్రితో ముగిసింది.

ఇటలీ పార్లమెంటు నాయకులు నేటి ఉదయం ప్రతిపాదించిన ఒక కొత్తపథకమే ఈ సమ్మె విరమణకు తోడ్పడింది.

స్వతంత్రభారతవర్ష పటుత్వాం

ఎన్నో కష్టాలను గడిచిందని అమెరికా సంస్థ ప్రశంస

వాషింగ్టన్, జూన్ 24—

"తపను తటస్థించిన అనేక విధములైన గురుతర విషమపరిస్థితులను ఘనంగాగడిచి గట్టెక్కి ఇండియా, పాకిస్థాన్‌లు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకొన్నవి. ఒకమాత్రపు దేశాలైతే ఇట్టి దారుణఘట్టాలకు తట్టుకొనలేక సర్వనాశనం తెచ్చిపెట్టుకొని వుండేవే" అని అమెరికా విదేశాంగవిధాన నిర్ణాయకసంఘం భారతదేశ పరిస్థితిపై నేడు ప్రకటించిన తన నివేదికలో స్పష్టంచేసింది.

ఈ నివేదికలో ఇంకా యిలా వున్నది:

"ఈ మధ్య ఎన్నడు కనివిని యెరుగనంతటి అవిరళోత్పాతాన్ని, అమోఘ శక్తి సామర్థ్యాలను ఈ రెండు కొత్త డొమినియన్లు నేడు ప్రదర్శిస్తున్నవి.

"స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట ఇండియా పాకిస్థాన్‌ల ఆర్థిక పరిస్థితి క్షీణించింది: "విషమ పరిస్థితి" ఏర్పడిందని చెప్పవచ్చు కూడా.

'ఇండియాకు ఆహార పదార్థాల కొరత అనాదిసిద్ధమైనదే. దీనికి తోడు దాని జనాభా నానాటికి విపరీతంగా వృద్ధి కావడం తత్ఫలితంగా ఏర్పడిన ఇన్‌ఫ్లేషన్, వ్యవసాయ కార్మికవర్గాలలో అశాంతి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎదిరిస్తున్న వివిధ రాజకీయ పక్షాలు ఈ పరిస్థితిని మరింత క్లిష్టతరంగా విస్తున్నవి.

"ఇంక, పాకిస్థాన్‌కు పారిశ్రామిక ప్రాథమిక వస్తు సంపద, ముడిపదార్థాలు, వ్యాపార సౌకర్యాలు ఎప్పుడూ కొరతగానే వుంటున్నవి. అందుచేత అది పారిశ్రామికంగా ఇంకా ఏంతో వెనుకలో పడివున్నది

"ఆక్రమణల అభివృద్ధి విషయంలో పాకిస్థాన్ తన సామర్థ్యాన్ని ఇంకా ప్రత్యక్షంగా ప్రదర్శించలేకుండా వున్నది జనసామాన్య అమ్మకం పడిపోయిపకంచే దాన్ని ముగురు విదేశీయ కరెన్సీ సంపాదన దానికి దుష్కరమైపోతుంది.

'దారిద్ర్యం, నిరక్షరాస్యతమున్నగు గడ్డు సమస్యలను రెండు దేశాలు కూడా సమానంగానే ఎదుర్కొనవలసివున్నది. పైగా అర్థికంగా, రాజకీయంగా, యుద్ధతంత్రరీత్యా ఒకదానిపై ఒకటి ఆధారపడి వుండవలసినవి.

"అయితే, ఇండియాకు అపారమైన వైజ్ఞానిక వస్తు సంపదకలదు పారిశ్రామికరంగంలో దానికి ప్రస్తుతం లాభసాటిగానే వున్నది. అయినా, 1948—49 వ సంవత్సరంలో తనకు సంభవించిన అరిష్టాలను ఇండియా పూర్తిగా నివ్వారించలేక పోయిందనె చెప్పాలి.

"ఏమైనా యుద్ధానికి పూర్వం బ్రిటిష్ వారి పరిపాలన క్రింద వున్న భారతదేశంలోనూ స్వాతంత్ర్య సిద్ధినందిన ఇండియా పాకిస్థాన్‌లు అంతర్జాతీయ వ్యవహారాలలో అత్యంత ప్రముఖమైన పాత్రలను నిర్వహించి ప్రపంచ రాజ్యాల గౌరవాదరాలను చూరగొన్నవనటానికి కెట్టి సందేహంలేదు పూర్వం ఇండియా, పాకిస్థాన్ల వ్యవహారాలపై బ్రిటన్‌కు వుండే ఆధిపత్యం పూర్తిగా నశ్నగిరించి. నేడు అమెరికాలో ఇండియన్, పాకిస్థానీ వర్తకప్రముఖులు ఉద్యోగ రీత్యా వచ్చినవారు, విద్యార్థులు అధిక సంఖ్యలో కానరావడమే దీనికి తార్కాణం.

"అన్యోన్యంగా సన్నిహిత సంబంధ బాంధవ్యాలు కలిగి మనవలసిన ఇండియా, పాకిస్థాన్‌లు స్నేహపరత్వం, అరాజక పరిస్థితులలోను, చిక్కుకొన్నాయి మునిగి తేలుతున్న ఆసియా ఖండ భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమైనదని వేరే చెప్ప నవసరం లేదు.

'ఆసియా ఖండంపై పాశ్చాత్యరాజ్యాల ఆధిపత్యానికి అవసానదశ సమీపించగానే "ఆసియా వ్యవహారాలు ఆసియాసే స్వయంగా నిర్వహించు కోవలసిన తరుణం ఆసన్నమైనద"నే నినాదంతో ఆసియా ఖండమంతా ప్రతిధ్వనించేలాగ భారతదేశమే తొలిసారిగా శంఖారావం చేసింది."

ఆంధ్ర ప్రభ వివిధవ్యాసానుబంధం

ఇండొనేసియా చిత్ర, శిల్పకళలు - నానాజాతి రత్నాలు చేరిన దివ్యహారాలు

ఈనాటి ఇండొనేసియా సంస్కృతిని పరిశీలిస్తే, ఇండొనేసియా గత చరిత్ర యావత్తు దీనిలో ప్రతిబింబితమైనట్లు మనకు బోధపడుతుంది. ఆర్థిక వ్యవస్థ, సమాజ పరిణామం, మత ప్రభావాలు మున్నగు వానితో పాటు, కళలుకూడా చరిత్రగతిని నిరూపించడానికి ప్రధాన సాధనాలే. ఈనాడు ప్రపంచంలో మరే దేశంలోను కానరానంత సాంస్కృతిక వైవిధ్యంకల ఇండొనేసియాలో, చరిత్ర స్థిరపడని కాలంనుంచీ వర్తమాన కాలంవరకు కళావికాసం ఎలా జరిగిందో, ఎన్నెన్ని ప్రభావాల మూలాన ఎట్టివినూ తన రీతులు వెలసి ఇంత వైవిధ్యాన్ని సాధించాయో ప్రతిభా పూర్వకంగా వివరిస్తూ, రాబర్ట్ వాన్ హైన్-గెల్డర్న్ యునైటెడ్ ఏషియా"లో వ్రాసిన వ్యాసాన్ని ఇక్కడ ప్రకటిస్తున్నాము. —ఎడిటర్

ఎనిమిదవ శతాబ్దినాటి జావా శిల్పం

ఇండొనేసియా ద్వీపసముదాయంలో విభిన్న సంస్కృతులు వికసించినాయి. ప్రపంచంలోని మరి ఏ యితర ప్రాంతంలోను ఈ వైవిధ్యం మనకు కన్పించదు. బోర్నియో, సుమత్రాలలోని కీకారణ్యాలలో తిరుగుతూ, కేవలం వేటయే వృత్తిగా జీవించిన ఆసియాయుల అతి ప్రాచీన కాలం మొదలుకొని, సమగ్రవికాసం పొందిన జావనీస్, బాలినీస్, సుండానీస్ ప్రాచీన నాగరికతలు వ్యాప్తిచెందిన కాలంవరకు— ఈ భిన్న సంస్కృతులు వర్ధిల్లినాయి. ఈమధ్య కాలంలో మానవ సమాజం అనేక విధాలుగా పరిణతి చెందింది.

ఈనాడు మనకు కానవస్తున్న ఇండొనేసియా సంస్కృతిలో ఇండొనేసియా చరిత్ర యావత్తు మనకు బోధపడుతుంది. మొట్ట మొదటగా— చరిత్ర స్థిరపడని పూర్వపు దినాలలో— తూర్పు ఆసియానుంచి మలయా ద్వీపకల్పం మీదుగా, ఫిలిప్పీన్స్ మీదుగా అనేకమంది తండోపతండాలుగా ఇండొనేసియాకు వలసవచ్చి పడ్డారు. అనంతరం, భారతదేశం నుంచి సముద్రమార్గానకూడా వలసలు ప్రారంభమైనాయి. ఇలా వలసవచ్చినవారందరూ కూడా ఈ ద్వీప సముదాయంలో తమ సంస్కృతులను వ్యాపింపజేసుకొని, నూతన పరిసరాలకు అనుగుణంగా వాటికి కొంగ్రొత్త వ్యాఖ్యానాలు తీర్చి దిద్దుకొంటూ ఉండేవారు. అయితే ప్రధాన లక్షణాలు మటుకు, అంతం కలిగేవి కావు.

కొన్నికొన్ని ద్వీపాలలో మాత్రం, కొత్తగా వలసవచ్చినవారి ప్రభావానికి అంతకు పూర్వం అక్కడ పాదుకొనివున్న నాగరికతలు మూలమట్టంగా మారిపోయి, మనకు పరిచయమైనప్పటికీ సుమత్రా, బోర్నియో, సెలెబెస్ ద్వీపులలోని కొన్ని భాగాలలో ఇప్పటికీ ఆ అతి ప్రాచీన సభ్యత, నాగరికతలు నేటికీ అక్కడక్కడ కన్పిస్తూ, విస్మృతి గర్భానపడిపోతున్న ఆ గత కాలాన్ని స్మృతింపజేస్తవి.

ఇండొనేసియా ప్రజల చరిత్ర సంఘంలోను, ఆర్థిక వ్యవస్థలలోను, మతంలోను ఎలా ప్రతిబింబితమౌతుందో, కళలలో కూడా అలాగే ప్రతిఫలిస్తుందని చెప్పాలి. వేలకొలది సంవత్సరాల క్రిందట ఆయా దీవులకు వచ్చిన కళారీతులు, విధానాలు నేటికీ సజీవముగా భాసిస్తున్నాయి. హైందవ దేవాలయాలు బౌద్ధారామాలు, జావా, బాలి ద్వీపములలోని శిల్ప సంపద మున్నగునాటి శోభను తిలకించి ఆనందపరవశులమై జావనీస్ కళల ప్రభావాన్ని చాటి నృత్యకళ శక్తి నిరక్ష్యం చెయ్యరాదు. వెయ్యి సంవత్సరాల క్రిందట నిర్మితమైన దేవాలయాల కంటె ఆరామాలకంటె అతి ప్రాచీనమైన కళాసంపదలున్నాయి. రీతులు ఈ కళలకు మూలమైన అన్ని విషయాల్ని విస్మరించకూడదు.

భారతదేశం నుంచి బ్రాహ్మణులు బౌద్ధభిక్షువులు అక్కడకు వలస వెళ్ళి, భారతీయ సంస్కృతి బీజాలను నాటేనాటికి, ఇండొనేసియా భూమి కేవలం అనాగరికత్వంతో లేదు. వీరికంటె పూర్వమే అక్కడికి దేశీయ ప్రజలలో కలిసిపోయారు. బ్రాహ్మణులలో ఈ వలస వెళ్ళిన వారికంటె వారే అత్యధికులు. ఈ సంయోగంతో ఒకవిధమైన నూతన నాగరికత వెలిసింది. ఇది కేవలం భారతీయమైనదీకాదు, దేశీయమైనదీకాదు. మిశ్రితమైన ఈ రెండు సంస్కృతుల ప్రధాన లక్షణాలను అంతర్భూతం చేసికొని, ఒక నూతన స్వరూపంతో వికసించిన విశిష్ట నాగరికత, ఇది.

జావనీస్, బాలినీస్ మలయా సంస్కృతులలో మనం దేనినైనా పరిశీలించవచ్చు—వారి దైనందిన జీవిత విధానాలు, వ్యవసాయిక పద్ధతులు, గృహనిర్మాణరీతులు, సాంఘిక రాజకీయ వ్యవస్థలు, మతభావాలు, సాహిత్యాలు మున్నగువాటిలో పేనిని గురించి పరిశీలించినా—పైకి సమగ్రవికాసం తో కన్పడే నాగరికతకు ప్రాతిపదికగా ఆ అతి ప్రాచీనమైన దేశీయ సంస్కృతి అడుగున పొరగనుకూనే వుంటుంది. చరిత్ర స్థిరపడని అత్యంత ప్రాచీన కాలానికి, ఈ నాగరికత వ్యాప్తి కాంచిన కాలానికి అవి వంతెన వంటివి.

సిలరంబుని శిరస్సు—ప్రంబనామ్ (జావా) శిల్పం

ఇండొనేసియాలోని హైందవ, బౌద్ధ కళలవిషయంలో కూడా ఇంతే, అతి ప్రాచీనకాలపు ఆదివాసులు సృష్టించిన శిల్పాలకు అనంతరకాలపు శిలాకాంస్య శిల్పాలకు మధ్య అంతరించిన పరిశీలనకు తోడవచ్చు. కాని దేశీయమైన ప్రాచీన సిద్ధాంతభావాలను ప్రకటించే నిమిత్తం సాధనంగానే హిందూ-జావనీస్ కళలు వినియోగించబడినవి. ప్రారంభంలో ఈ శిల్పకళలు భారతీయ లక్షణాలను పుణికిపుచ్చుకొన్నప్పటికీ కాలం గడచినకొలదీ స్థానిక ప్రజల సౌందర్యాభిరుచిని అనుసరించి వారి కళావ్యాప్తి ప్రకారం ఇవి పరిణతిచెందక తప్పిందికాదు. ఈ పరిణామం ఎలా జరిగిందో తెలిసికోవాలంటే జావనీస్ కళలోని భారతీయ ప్రధాన లక్షణాలు మాత్రమేకాక అత్యంత ప్రాచీనకాలంనుంచీ ఇండొనేసియా ద్వీపసముదాయంలో విలసిల్లిన కళారీతులనుకూడా మనం పరిశీలించవలసి వుంటుంది.

బృహత్ప్రమాణంకల శిల్పాలను నిర్మించే శైలిపీఠం ప్రాచీనమైనది ప్రాచీన పురుషులయొక్క రేఖలను శిలలో—ఎక్కువగా దారువులోనని కూడా చెప్పవచ్చు—చిత్రించడం ఈ శైలి లక్షణం. ఈరూపకల్పన సాధారణంగా వాస్తవికతకు దూరంగానే వుంటుంది వీరరస ప్రధానమైన చిత్రములను దృశ్యములను కానీ, యజ్ఞయాగాది క్రతువులను కాని పెక్కుచిహ్నములయందులో చిత్రించడం కూడా కద్దు. ప్రాచీన కాలం నాటి స్మారకచిహ్నాల నిర్మాణంకూడా ఈ శైలికి సన్నిహితమే. నిర్మాతల ప్రఖ్యాతికాని, ఎవరిని వుద్దేశించి అవి నిర్మితమయ్యాయో వారి ప్రఖ్యాతి కాని చిరస్థాయికావడానికి ఈ స్మారక చిహ్నాలను నిర్మించడం పరిపాటి.

క్రీస్తు పూర్వం 2500—1000 శతాబ్దాలమధ్య అజ్ఞాతకాలంలో ఉత్తర ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజలే (రాతియుగపు సంస్కృతిని వీరు విశేషంగా వికసింపజేసుకొన్నట్లు చెబుతారు) ఈ స్మారక చిహ్ననిర్మాణ విధానాన్ని, ఇండొనేసియాలో ప్రవేశపెట్టారని విశ్వసించడానికి కారణమున్నది.

ఆగ్నేయాసియాలోని కొండజాతి ప్రజలు కూడా ఈ పద్ధతిని అనుకరించేవారు. ఇండొనేసియాలోని యాస్ దీవిపై, ఈ విధానం మరింత ఎక్కువైనదని చెప్పాలి. అయితే, ఇతర ప్రదేశాలకు లోనై కొంత మార్పుచెందినప్పటికీ ఇది ఇక్కడ చాలా వున్నతస్థాయిని అందుకొన్నది. ఈ పద్ధతికి మూలాధారమైన సంప్రదాయములు చాలా ద్వీపములలో ఇప్పటికీ నిలిచి వున్నవి. ఈ సంప్రదాయాలకు ప్రాతిపదికలనదగు భావాల ప్రభావం జావనీస్ సంస్కృతిపై నాగా కన్పిస్తూ వుంటుంది.

ఇండొనేసియాలోని ప్రాచీన స్మారకచిహ్న విధానాలకు ఇప్పటి కళా విధానాలకు అంతరమున్నదని చెప్పలేము. అలంకార రచనా విన్యాసాలు ఆనాటి మూలశైలి ప్రాతిపదికమీదనే ఏర్పడ్డాయని చెప్పాలి. ఇప్పటికాలపు కళావైచిత్ర్యమంతా విన్యాసరచనా చాతుర్యమే ఈ నూతన శైలి దేశమంతటా వ్యాపించిన తర్వాత కూడా ఆ మూలమైన ఇండొనేసియా శైలి "అతి ప్రముఖత్వం" ప్రతిఫలిస్తూ తన ప్రాధాన్యాన్ని సంపాదించింది. కాని, ఇది చాలాకాలం గడచిన తర్వాతకాని అసలు ఇండొనేసియాలో ప్రవేశించలేదనే విషయాన్ని మనం గమనించాలి.

క్రీస్తుపూర్వం 8వ శతాబ్దంలో వసంతంలో పెక్కు ప్రాంతాలలో అశాంతి రేకెత్తింది ప్రాచీనమైన ఆసియా యూరప్ ఖండాలలో తీవ్రమైన సంచలనం బయలుదేరింది. వివిధజాతులవారు అనేకమంది పెద్దపెద్ద తండాలుగా తమ స్వస్థలాలను వీడి, ప్రపంచం నాలుగుమూలలకు వలసపోయారు. ఆకాలంలోనే, కకేషియన్ ప్రాంతం నుంచీ, దక్షిణ రష్యానుంచీ, డాన్యూబియన్ ప్రాంతంనుంచీ కొన్నిజాతులవారు తూర్పుదిశగా ప్రయాణం చెయ్యారు. వారిలో కొంతమంది మధ్య ఆసియాలో స్థిరపడిపోయారు. కొందరు చైనాలో ప్రవేశించారు. మరికొందరు దక్షిణ దిశగా వెళ్ళి, ఇండొచైనాకు చేరుకొన్నారు. చైనా, ఇండొచైనాలోను కూడా వారు సత్వరమే అక్కడి ప్రజలలో కలిసిపోయారు. అయితే వారక్కడకు వెళ్ళిన పిమ్మట, నూతన విధముతైన తమ ఆయుధాలను, పనిముట్లను, ఆభరణాలను, తమ కళారీతులను అక్కడ ప్రవేశపెట్టారు. వారికళా సంవిధానం మైసేనియన్ శైలికి కొంతవరకు దగ్గరదని చెప్పవచ్చు. గ్రీస్ లో కూడా ఇది అంతరించిపోయినప్పటికీ, వీరి ప్రాంతాలలో ఇది నిలిచిపోయింది. అలంకార విశేషరచనా విన్యాసం ఈ శైలిలో విశదీకృతం.

చైనాలో ఇట్టి కళావిధానమే దాదాపు వెయ్యి సంవత్సరాలపాటు వర్ధిల్లింది. పాశ్చాత్య కళా సంప్రదాయాల లక్షణాలు ఛైనీయుల కళావర్గాలకు అనుగుణంగా మారిపోయి, దేశీయ కళా సంప్రదాయములలో అంతర్భూతములైనవి దీనినే "చౌ" లేదా "హుయ్యాయి" శైలి అంటారు. ఇండొచైనాలో అలంకార రచనా రీతులు పూర్వం తెలియబోయినప్పటికీ, పాశ్చాత్యదేశాల ద్వారా తెలియవచ్చిన రీతులను మార్పులేకుండనే స్వీకరించడం జరిగింది.

అక్కడ ఒక నూతన నాగరికత విలసిల్లింది. దీనినే సాధారణంగా "డాంగ్‌సన్ సంస్కృతి" అంటారు.

కంచు ఆయుధాలను వుపకరణాలను వినియోగించడం ఈ నాగరికత ప్రధాన లక్షణం. ఇది ఎప్పటినుంచి వర్ధిల్లిందో తెలియదు. బహుశా, క్రీ.పూ. ఏడవ శతాబ్దంనుంచి. ఉత్తరఅన్నాం, టాంకిన్‌లు చైనా రాష్ట్రాలుగా మారిపోయేంతవరకు ఇదివర్ధిల్లి వుండవచ్చు. కంచుగొడ్డళ్లు, చక్కగా అలంకరించబడిన కత్తులు, యుద్ధంలో ప్రయోగించే గొడ్డళ్ళు, ప్రాచీనమైన కాంస్య విగ్రహాలు, కంచుకోళ్ళు మున్నగునవన్నీ ఆ కాలంలో తయారుచెయ్యబడేవి. ఈ డాంగ్‌సన్ సంస్కృతి పై తెచ్చిన "చౌ" సంస్కృతికి కొంత సామ్య మున్నప్పటికీ— ఈ రెండున్నూ కొంత వరకు పరస్పర సంబంధంకలవే అయినప్పటికీ డాంగ్‌సన్ సంస్కృతిలో అలంకార వైచిత్ర్యం తక్కువ.

అయితే ఈ రెండు విధాల ప్రభావంకూడా ఇండొనేసియా కళలపై కనబడుతూనే వుంటుంది క్రీస్తుపూర్వం అయిదు శతాబ్దాలలో ఈ విధానాలు ఇండొనేసియాలో ప్రవేశపెట్టబడినాయి. ఉపకరణాలను, ఆయుధాలను, పోళ్ళను పోతపోసే పద్ధతికూడా ఈ కాలంలోనే యిక్కడ అనుభవంలోకి వచ్చింది. ప్రస్తుతం మనకు తెలిసినంతవరకు—మనకు తెలిసింది చాలా తక్కువఅని మాత్రం ఒప్పుకొనకతీరదు—ఈ వస్తువులన్నీ, అప్పుడప్పుడు తండోపతండాలుగా ఇతరప్రాంతాలనుంచి వలసవచ్చిన వివిధజాతులవారు కాక, ఇండో-చైనా, దక్షిణచైనా తీరాలనుంచి వచ్చిన వర్తకులు, కర్మకారులు, అక్కడనుంచి వలసవచ్చిన చిన్నచిన్న వర్గాలవారు మాత్రమే ఈ వస్తువులను ప్రవేశపెట్టివుంటారని నిర్ధరించుకోవలసివుంటుంది. ఈ వర్గాల సంస్కృతి వున్నతమై, దేశీయ ప్రజలను ఆకర్షించివుంటుంది. అయితే, ఇలా వచ్చినవారు అధిక సంఖ్యాకులు కానందున, తమ భాషలను కూడా విదేశీయులపై వేసి రుద్దలేకపోయారు. అందువల్ల తదుపరి ఎప్పుడో హైందవులువచ్చి, తమ ప్రభావాన్ని ప్రసరింపజేసిన ఫలితంగా ఎట్టి వరిణామాలు కలిగినాయో ఈ పరిణామం కూడా అలాగే జరిగిందని చెప్పవలసివుంటుంది.

ప్రాచీనమైన కళారీతులతో పోల్చిచూస్తే, స్మారకచిహ్న నిర్మాణవిధానం కానీ, ఇప్పటి అలంకార రచనావిధానంకానీ కొంతవరకు "శిశకారకతే" అన్నట్లుగావుంటుంది. అంటే, మత సంబంధమైన అభిప్రాయాలకు, ఇంద్రజాల సంబంధమైన అభిప్రాయాలకు "ఇండొనేసియా కళలో ప్రాధాన్యంలేదనికాదు.



బేసాకీవద్దగల దేవాలయం

డాంగ్‌సన్ సంస్కృతినుంచి ప్రభవించిన స్థానిక కళారీతులు నేటికీ పెక్కు ప్రాంతాలలో వర్ధిల్లుతున్నాయి, ముఖ్యంగా అలార్, తానింబార్ దీవులలో ఈ రీతులు విస్పష్టంగా కనబడతవి. సుమత్రాలోని "నాటక్" "సెంబేప్" "వాది హడంగ్" బోర్నియో—ఈ రెండు వీటిలో ముఖ్యమైనవి. డాంగ్‌సన్ సంస్కృతిమంచి ప్రభవించిన మతి కొన్ని కళారీతులు న్యూగినియా తీరప్రాంతాలలో కనిపిస్తూ వుంటవి. డాంగ్‌సన్ సంస్కృతి ప్రభావం ఇండొనేసియాలో సర్వగతమై ప్రసరించింది. సుమత్రా తీరానికి పశ్చిమానగల దీవులలోకూడా డాంగ్‌సన్ రీతులు వ్యాపించినాయి. (శేషం)

"ఏను గిప్పించండి, బాబూ! ఏనుగు"

పండిట్ నెహ్రూను అడిగి టోకియో జంతు ప్రదర్శనశాల కొరకు ఏనుగును తెప్పించిపెట్టమని కోరుతూ కలకత్తా వణిక్ప్రముఖుడు హిమాంశు నియోగి చుట్టూ మూగిన జాపనీస్ బాలబాలికలు





కమలాపండ్లు రక్తమునకు మంచివా?

కమలాపండ్లు నిజముగా శ్రేష్ఠమైనవేను. వాటిలో విటమిను "సి" మరియు లోహాదులు యున్నవి. శరీరము ఆరోగ్యముతో పనిచేసేటందుకు ఈ రెండు అవశ్యకము. కమలాపండ్లు రక్తమును అభివృద్ధిపరచును; మరియు శుభ్రపరచును. పాండురోగమును (తక్కువ రక్తము) కుదిర్చే గుణములుకూడ ఇందులోనున్నవి. అయినప్పటికీ మనము కమలాపండ్లను మాత్రమే తిని జీవింపలేము. ఎందుచేతనంటే మన శరీరమునకు ఇతర ఆహార పదార్థములుకూడ అవసరము. అంటే పూర్తి ఆరోగ్యమునకును మరియు బలమునకును మనకు సరియైన ఆహారము అవసరము. ఈ సరియైన ఆహారములో అన్ని ఆహారపదార్థములు— అనగా ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమినులు, లోహాదులు (ఇవి పండ్లు, పచ్చికాకములు, పాలు, పప్పులు, గ్రుడ్లు, చేపలు, మాంసము, గింజలు, ధాన్యాదులలో లభించును) మరియు క్రొవ్వుపదార్థములు — యుండవలెను. అత్యుత్తమమైన క్రొవ్వుపదార్థములలో దాల్డా ఒకటి. అది మిక్కిలి పరిశుద్ధ శాకనూనెలనుండి మాత్రమే తయారు చేయబడి మీరు ప్రతిదినము వాడే శక్తిని తిరిగి తెచ్చుటకు ఎహాయపడుటకు సీలుచేయబడిన డబ్బాలలో సంరక్షితముగా మిమ్ములను చేరును.

ఆఫీసులో పనిచేసేవారు ఏమి తినవలెను? ఉచిత సలహాకొరకు ఇవ్వాళే— లేక ఏరోజైనను వ్రాయండి:

డిడాల్డా అడ్వైసరీ సర్వీస్

పోస్ట్ బాక్స్ నంబరు 353, బొంబాయి 1

HVM. 94-196 TL

వ్యాసపీఠం

మానవసంఘ వికాసం

వోల్గానుంచి గంగాతీరం. రచన: శ్రీ రాహుల సాంకృత్యాయన్. అనువాదం: శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు. (ఎమ్. ఎల్. ఏ.) పబ్లిషర్స్: రవీంద్ర పబ్లిషింగ్ హౌస్. తణుకు వెల 6.8.0

ప్రతి రచయితా తన గ్రంథాన్ని తన దృక్పథంతోనే రచిస్తాడు. ఎంత తటస్థుడుగా వుండామన్నా గ్రంథకర్త దృక్పథం రచనలో తొంగి చూడక పోదు. వేదకాలంనుంచి ఇది గతానుగతికం. దేశచరిత్ర రచనకూడా ఈ విధంగానే జరిగింది. దేశచరిత్ర అంటే, మహారాజుల యుద్ధాలు, వారి భోగ విలాసాలు. వారి తరతరాలజాబితా, అంతేగా మనకు తెలిసింది? కృష్ణరాయని రాయచూరు విజయ గాథను వర్ణించిన కవులు, ఆయన ఎక్కిన గుర్రం వెంటే ఆయనకు ఎంత సోకమీకుండా వృత్తులిప్పిటుకుని దాపికంటె వేగంగా పురకలు వేసిన సిద్దప్ప పేర్కొనలేదు. ప్రజల స్వాతంత్ర్య సమరంలో పాల్గొని దక్షిణాపథానికే కీర్తితెచ్చిన మునుగోడు (గుంటూరుజిల్లా) తెలుగు బోయవాళ్ళను, కాడిమర్రి (అనంతపురం జిల్లా) తంబ్లాపాడీకృషులను ఎంతమంది తెలుగు చరిత్రకారులు గుర్తించారు? మనం స్వర్ణయుగంగా భావించి చెప్పుకొనే ప్రబంధకాలపు సామాన్య మానవుని మనుగడను గురించి ఎంత వరకు తెలుసుకున్నాము? ప్రజాసామాన్య చరిత్రే సమగ్ర దేశచరిత్ర.

అయినప్పుడు, ఈ రచయిత ఈ గ్రంథాన్ని మార్క్సిస్టు దృక్పథంతో వ్రాశాడని చెప్పవచ్చు. మార్క్సిజం అంటే కేవలం ఏ కొన్నాళ్ళా కార్మికుల చేతనో నమ్మి, చేయించే అర్థానికి పూనుకొనే శాశ్వతం, తంత్రాదు సాంఖ్యం, అద్వైతం, ద్వైతం, విశిష్టాద్వైతం మున్నగు వానివలె అది కూడా ఒక భావన — జీవితాన్ని ప్రపంచాన్ని అవగాహన చేసుకొనడానికి వాస్తవికతావాదులు అనిసరించే శాస్త్రీయమైన దృక్పథం. బ్రహ్మాలు నిర్వచించిన అద్వైతాన్ని, తథాగతుడు తలపోసిన సర్వసమత్వాన్ని ఆచరణలో పెట్టడానికి — వాటికికూడా మకుటాయమానంగావుండే దాని మార్గమిది. సకల భోగాలూ అనుభవిస్తూ "నా దృష్టి అంతా బ్రహ్మమీదనే లగ్నమైవుందనే" అనుకుని దొంగ ఎత్తుకాదది. తాము సర్వసంగ పరిత్యాగులమంటూ (అవసరం వచ్చినప్పుడు రాజులంగాలను అభివృద్ధిచేస్తూ) తన సన్నిహితుల ప్రాభవం .. హ్మాస్తానపరులా కరిలని తీసుగా పాపిష్ఠపు పనులు చేసిన విశ్వామిత్ర, వశిష్ఠ, మున్నాది "మహా స్తల"ట్రిప్పునకాదు మార్క్సిజం.

ఈ దృక్పథంతో వ్రాసిన ఈ గ్రంథం, పాఠకుల అప్పులమైన అవరంత ఆశీ కలుగవే కొందరి మనస్సుకు చిపుక్కుమనిపించవచ్చు అల్లకల్లోలంగా అనేకాలాన్ని కలిగించవచ్చు కాని. ఇది కాలానుసారంగా పరిణతిపొందిన మానవజాతి సమగ్ర "కథ" అప్పటి పాత్రలను యథాతథంగా చిత్రించిన అపూర్వ "నాటకం. ప్రతికృతిలో కాదంబరి వివిధ దశలు దుగువేసే నా సైనాల దేలి పే "వచం"యిది ప్రతి వన్నెలేకమూ సంపూర్ణ ప్రామాణికంగావున్న "చరిత్ర" యిది మానవజాతికాలాన్ని ఇంతిమతుని విరూపించే "శాస్త్ర" మిది. ఇకొక మహాస్వప్నం.

ఈ స్వప్నకర్త — రాహుల సాంకృత్యాయనుడు ఎంతటి విరాట్స్వరూపుడో తెలుసుకోవడం అవసరం ప్రపంచ విజ్ఞానాన్నే మథించినవాడు ఆయన పర్యాటకచరిత్రకారుడు, రాజనీతి శాస్త్రవేత్త. (1) రాహులుడు అధునాతన పాశ్చాత్యపద్ధతిని చదువు నేర్చినవాడుకాడు గురుకులంలో పాఠకాలపు పండితులవద్ద చదువులు ప్రారంభించి. వయసు మళ్ళిన తర్వాత ఇంగ్లీషు నేర్చాడు. షడ్దర్శనాలు అవలోడించిన మహాపండితుడు సంస్కృత పాలీ, సింహళ, టిబెట్, రష్యా భాషలలో విద్వాంసుడు. బౌద్ధ ఆకరాలను టిబెట్టు భాషనుంచి అనువదించినవాడు. (2) ఆర్యమంజు శ్రీ మూలకల్పం ఆధారంగా బౌద్ధయుగపు సమగ్రచరిత్రను రచించిన శ్రీ కే. పి. జయస్వాల్‌కు (బీహార్ హైకోర్టు మాజీ జడ్జి)కు చరిత్రరచనలో ఆయన గురుతుల్యుడు. ఆయన రచించిన సింహ సేనాపతి మున్నగునవి నవలలరూపంలోవున్న ప్రామాణిక చరిత్ర గ్రంథాలు. ప్రపంచం నాలుగంచులా తిరిగిన ఆయన ఇతర దేశాల సంస్కృతిని కూడా పూర్తిగా ఆకళించుకొన్నవాడు. (3) తాను సమయంలో వాస్తవడం మాత్రమేకాక రాజనీతి శాస్త్రాన్ని దర్శనాలలాగ చదివినదిట్టు. "సోవియెట్ భూమి" "ఇరాన్ యాత్ర" "సామ్యవాద హీ క్యో" మున్నగు గ్రంథాలు ఆయన రాజనీతి శాస్త్రపాండిత్యానికి మచ్చుతునకలు. ఏ దృష్టితో చూచినా త్రివిక్రములుగా కనిపించే రాహులుని ఈగ్రంథాన్ని చదవడానికి పై మాటలు ప్రవేశిక మాత్రమే.

ఇలాంటి పుత్తమగ్రంథాన్ని తెలుగుచేయడం హర్షించదగిన విషయం. దీనిలోని మొదటి కొన్ని కథలను విద్వాన్ విశ్వం అనువదించి కొన్ని పత్రికలలో ప్రచురించాడు.

అనువాదంకూడా మూలరచనవంటి పుత్తమకళ. ఆ మూలంకాదని స్థాయిని అందుకున్నప్పుడే అనువాదం ప్రమాణికంగా వుంటుంది. దీనికి "గీతాంజలి", ఆంగ్లానువాదం, టాల్‌స్టాయ్ గ్రంథాల ఆంగ్లానువాదం, ఆర్గినేవ్ గ్రంథాల ఆంగ్లానువాదం మున్నగునవి దృష్టాంతాలు. అనువాదంలో తరతరాలనుంచి మనమారు సిద్ధహస్తులు. కాని ఈ అనువాదం ఎందుచేతనో లోపభూయిష్ఠంగా వుంది. భాష, అటు వ్యావహారికమూ కాక ఇటు గ్రాంధికమూ కాక విపరీతంగా వుంది. అనర్థాలు, అపార్థాలు తప్పుటు తిప్పటు. అనువాదకునికి తెలుగు సంప్రదాయం ఏమాత్రమూ తెలియకనకానికి ఇప్పుడు కొన్నింటా ఉదహరించవచ్చు మన్నకు.

(1) దినా, దుహితా, ఉషా, అసాలా, లోపా, ప్రావస్తి, మున్నగునవని హిందీలో ఉచ్చారణాలు కాని, తెలుగులో గ్రాహ్యమైపోలేదు. ఇది తెలుగు సంప్రదాయం.

(2) అనవసరమైన దుష్టసమాసాలు, అలోచనా వెలువలు, పశుపోషిణి, అంతిమగోట, పహ్లుసదరపురుగులు, అనేకదింట్లు, మహోన్నత పాలరాతిస్తంభం, సాకేత ఉతబోటీ, ఇంకా ఎన్నో.

(3) శ్రీ కొన్నంగరి సత్యనారాయణగారు మనకు రాష్ట్రంతాకయూలు ధూమాధామం మున్నగు వణిలిస్తారు. ఈ అనువాదకులు కీలిదివాజులు, యూపకమాపోవాంధ, నక్షత్రం, వక్షకవచాలు, అయఃకాంతం, వాజసాదిని, శాక్యాణి మున్నగు హిందీ పదాల అంటగట్టారు.

(4) సంస్కృతం అందరికీ ఉమ్మడి సొత్తయినా మనఅర్థాలు వేరు. హిందీ, బెంగాలీల సంప్రదాయార్థాలు వేరు మనకుపన్యాసంనాటిక సభ. వారి వ్యాఖ్యానం మనకు ఉపన్యాసంకాదు కనుక కర్మవారి. (ఉద్యోగి) ఆవిష్కారం (కనిపెట్టడం) లోకవ్రతం, (లోకాన్ని దవ్రతం) మున్నగునవి అర్థంకావు.

(5) అనవసరంగా తప్పు సంస్కృత పదాల అనుఎంటనీయం, అదరణీయం సహచరిని. విండ్యావాసిని, వామ్రగి, వాయిన్యాలు నూతన పంథా ఉక్షానుసారం గాళగవదెప్ప మున్నగునవి.

(6) ఈ మున హిందీపదాలను కూడా సరిగా అర్థం చేసుకోలేదని. ఇటాగా ఇంగ్లీషు అనువాదం ముందు పెట్టుకొని అనువదించారా అని సందేహించే వట్టుకూడా వున్నది. ముంహార పురుగు (దీపపురుగు) పిపాల్‌చెట్టు (పిప్పలవృక్షం, రావి చెట్టు) పామీచెట్టు (శమి, జమ్మిచెట్టు) ఒక్కసారి శ్రీ శివన్నశాస్త్రిగారి హిందీ తెలుగుకోశం చూచి వుంటే బాగుండేది.

(7) తప్పు అనువాదం: 195, 196 పుటలో వేదాల బ్రాహ్మణాల ప్రవక్తి కాని, బ్రాహ్మణుల ప్రవక్తకాదు పొందని బ్రాహ్మణుల అనువాదం చేయడంవల్ల అపార్థం కలుగుతున్నది. 212వ పుటలో ఇది లోగార్థన మార్గం అని వుండవలసింది. లోగార్థమని మార్గమని అనువదించడం వల్ల అపార్థాన్ని ఇస్తున్నది. కాల్యారాం (313) అనడానికి మారుగా కాలకారాము అనవలసింది దిఙ్నాగ కవి సుప్రసిద్ధుడు కదా. దింగ్నాంగ్ (363) అని వ్రాయడమెందుకు? భౌంకరనందం తెలుగులో 20 ఏండ్ల క్రితం అనువదించబడింది



శ్రీ యలమంచిలి రామారావుగారు. న్యూఢిల్లీ ఆంధ్రాశ్లబ్బు (రోడిరోడ్డు) నూతనాధ్యక్షులు

కదా: దానిని కూడా సౌందరానందం (347) అని తప్పు వ్రాయాలా!

ఇక కైలి ఆరిపేలవంగా వుండని అనవలసివుంది. భాష అటు వ్యావహారికమూ కాక, గ్రాంధికము కాక "రెంటికి చెడినరేవడా" వుండని ముందే వారాను. రాహుల సాంకృత్యాయనుని గ్రంథం అనువాదంద్వారా అని ఇంతగా తర చూతవలసి వచ్చిందే కాని మరేమీ కాదు.

ఇలాంటప్పుడు "రచన శిష్టమైన వ్యావహారిక భాషలోవుండి" అని, "ఆంధ్రీకరణ స్వతంత్రంగా సర్వదా పుత్కృష్టంగా పుండినిపించింది" అని తీరదేళా కాదుల వ్రాసి పాఠకులను పెడదారి తొక్కించారనవలసి వస్తున్నది.

పునర్ముద్రణంలో వీటిని సవర్కరించడానికి శ్రీ రాజుగారు పూనుకోవాలని కోరుకున్నాను.

రచయిత పాఠకులకు పరిచయం చేసే టప్పుడు రచయిత విషయాలు పూర్తిగా తెలియకపోయినా తెలిసినవిషయాలు తప్పులేకుండా చెప్పాలి. రాహులుడు "త్రిపిటకాచార్యుడే" కాని "త్రిపాఠకాచార్యుడు" కాదు. ఈ విషయాన్ని ప్రచురణకర్తయి గుర్తించివుండవలసింది.

—రామచంద్ర.

ఆడ పోలీసులు

కేవలం అలంకారార్థమేనా?

కాదని బహుజనాభిప్రాయం

"స్వాంతంత్ర్యదశలకు దంగం కలుగకుండా ప్రజల ప్రాణవిత్తాలకు ప్రమాదం సంభవించకుండా చెయ్యడంకృతో వ్యవహరించవలసిన పోలీసు శాఖలో స్త్రీలను నియమించడం ఎంతవరకు సబబు?"

పై ప్రశ్నకు కొంతమంది ప్రముఖులు — మన దేశంలో పరిపాలనా భారాన్ని నిర్వహిస్తున్న వారు — విభిన్నాభిప్రాయాలను ప్రకటించారు.

"స్త్రీలను పోలీసుశాఖలో నియమించడం కేవలం అలంకారార్థమే. మా పోలీసుశాఖలో మహిళలకు కూడా స్థానమున్నదని గొప్ప చెప్పుకోడానికి తప్ప, అందువల్ల కలుగగల ప్రయోజనం మన్న, పోలీసు విధులను నిర్వర్తించడంవారికి అసాధ్యం" అంటారు మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు. మద్రాసు పోలీసుశాఖలో ఇంతవరకు మహిళల నియామకం జరగనేలేదు

"పోలీసు శాఖలలో నియమించబడిన స్త్రీలు బహుళ శక్తిసామర్థ్యాలతో పనిచేస్తున్నారు. కొన్ని కొన్ని సందర్భాలలో వారు చేస్తున్న సేవ అత్యద్భుతం" అని ప్రశంసలు కురిపిస్తున్నారు. కలకత్తా, బొంబాయి, ఢిల్లి, నాగపూర్, లక్నోలోని పోలీసు అధికారులు. ఆడ పోలీసుల నియామకం జరిగిన రాష్ట్రాలు ఇవన్నీ.

బొంబాయిలోని ఒక పోలీసు వున్నతోద్యోగి ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరితో ప్రసంగిస్తూ, సాంఘికమైన దురాచారాలను నిర్మూలించడానికి, అనుమానంగా వున్న ఆడవారిని సోదాచెయ్యడానికి, ఆత్మ హైదీలకు కావలా కాయడానికి, స్త్రీలు జరిపే ప్రదర్శనలను దగ్గరపరచడానికి వీరు బాగా వుపయోగపడుతున్నారని పక్కాణించారు. వీరికి పోలీసు శిక్షణ గరపబడుతున్నదట. క్రిమినల్ ప్రొసీజర్ లోను, సి. ఐ. డి. శాఖలోను ఆయుధ ప్రయోగం లోను కూడా శిక్షణ గరపబడుతున్నది.

ఇన్‌స్పెక్టర్లుగా మూడురెండేండేండ్లుగా కూడా ప్రమోషన్ పొందడానికి వీరికి అర్హత వున్నది.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆర్మ్‌డ్ పోలీసు శాఖామంత్రి మాట్లాడుతూ, పోలీసుశాఖలోనవరైన స్త్రీలను రిక్రూట్‌చేస్తే వారు తమ విధులను చక్కగా నిర్వహించగలరనడంలో తనకేమీ సందేహం లేదని అన్నారు.

ఆడ పోలీసులకు అర్హమైన శిక్షణ గరపబడుతుందనీ, స్త్రీలు, పిల్లలు చేసే నేరాల విషయంలో వ్యవహరిస్తారనీ, ఈ యత్నం సఫలమయ్యేటట్లు తమకు చేతనైనదంతా చేస్తామని శ్రీ ఎస్. ఎన్. చటర్జీ (కలకత్తా పోలీసు కమీషనర్) అన్నారు.

ఢిల్లీ పోలీసుశాఖ ప్రతినిధి, మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ఆడ పోలీసులు నియమించబడడం అత్యావశ్యకం. నేరస్థులైన ఆడవారి విషయంలోను పిల్లల విషయంలోను వ్యవహరించడానికి, సమావేశాలు, ప్రదర్శనాలలోను స్త్రీలపై అజమాయిషీ చెయ్యడానికి వీరు బాగా ఉపయోగిస్తారు. ఢిల్లీలో ఆడపోలీసుల శాఖను నెలకొల్పి, సంవత్సరం అయింది. ఈ శాఖ ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, 17 గురు హెడ్ కానిస్టేబుళ్ళు వున్నారు.

నాగపూర్‌లో ఒక పోలీసు వుద్యోగి ఇలా అన్నారు:

"ఇక్కడ రిక్రూట్ చెయ్యబడిన ఆడపోలీసులు చాలా ప్రశంసనీయమైన సేవచేస్తున్నారు. పోలీసుశాఖలో పనిచేస్తున్న పురుషులవలెనే వీరు కూడా తమ విధులను చక్కగా నిర్వహిస్తున్నారు మద్యనిషేధ శాసనాన్ని వుల్లంఘించేవారిని పట్టుకొనడానికి నియమించబడిన ఆడపోలీసులు గడచిన రెండునెలలలోను 70 దుర్ల దొంగసారాను పట్టుకొన్నారు"

యు. పి. పోలీసు శాఖామంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మాట్లాడుతూ, దుర్నీతిదుర్గమైన కుకర్మ... వుంటు అగ్రగాములై వుండే స్త్రీలను చెదరగొట్టడానికి ఆడపోలీసులను ఎక్కువగా వుపయోగిస్తారని అన్నారు

హరి లక్ష్మీనరసింహం

లోకయాత్ర ★ ★

వేకువ కలపులిచ్చారు. ఐదిమూయడంతో పిల్లలంతా అతీరు తపూరు చెళ్ళారు. సాయంకాలమయ్యేసరికి పెళ్ళివారిల్లలాగ కళకళలాడే తాతయ్యయిల్లు మూగనోముపట్టినట్లు నిశ్శబ్దంగా వున్నది. స్నేహితులెవ్వరు రానందున మనుమడు వేణుకు ఏమీ తోచలేదు పూలతోటలోని మంచం దగ్గరకు చేరాడు.

ఆకాశం నిర్మలంగా, గంభీరంగా మహాయోగి హృదయంలాగ ప్రకాశిస్తోంది. చీకటులుపోయి వెన్నెలరావడంతో వేణు మనస్సులోని ఆలోచనలన్నీ మటుమాయమైపోయినాయి ఆకాశంలోవేణు మనస్సు లీనమైపోయింది. అక్కడనుండి మెల్లిగ ప్రకృతివరిశీలనలోకి దిగింది. ఈ ఆకాశమేమిటి? ఈ భూమేమిటి? ఈ ప్రపంచమంతా ఎక్కడినుంచి వస్తోంది. ఎక్కడకుపోతోంది? ఇట్లా ఎంతకాలముంటుంది? అని ఈవిధంగా ప్రశ్నమీద ప్రశ్న బయలుదేరింది. ఇవంతా ఏమిటో తెలుసుకుందామని తాతయ్యదగ్గరకు వచ్చాడు. సందేహాలన్ని అడిగాడు. మనుమ డిటువంటి ప్రశ్నలడుగుతుంటే తాతయ్యకు ఆనందం కలిగింది. చెబుతా విను మంటూ తాతయ్య ప్రారంభించాడు.

ఈ ప్రపంచమొక ప్రవాహంవంటిది దీని మొదలు చివరకనుక్కున్న వాడు ఇంతవరకు నెవ్వరు లేరు ఉండరుగూడా. ఇట్లా ఎప్పుడూ సాగిపోతూ ఉంటుంది. కాబట్టే దీనిని జగత్తు (గచ్ఛతీతి ఎప్పుడు సాగిపోతూ ఉంటుంది) అని అంటారు. ఎప్పుడు పంచభూతాల రూపంలో ఉంటుంది. కాబట్టి ప్రపంచం (ప్రకృష్టమైన అయిదు రూపాలుగలది. నేల నీరు. నిప్పు, గాలి, ఆకాశం) అనిగూడా అంటారు. యుగాంతంలో ప్రళయం వచ్చినప్పు డీ జగత్ప్రవాహం పరమేశ్వరునిలో లీనమైపోతూ ఉంటుంది. మళ్ళీ పరమేశ్వరునకు ప్రపంచం సృష్టించాలనే కోరిక గలుగుతుంది.

అసలు పరమేశ్వరు డున్నాడాలేడా అంటే, ఆది వేదేవర్ప. సకలశక్తి సమన్వితుడు, విశ్వ జగత్స్రష్ట ఒకడున్నా డనుకుని మాట్లాడుకుందాము అతనికి కోరికలు గలుగనంతవరకు నిర్వికారంగాను, నిరామయంగాను ఉంటాడట. వికారం లేనిచోట వికారమేర్పడ్డమే సృష్టి జగత్తును సృష్టించాలని కోరికగలగడంతో అతడు ఒక్కసారిగా కోటిసూర్య ప్రభలతో వెలిగిపోతాడు. అప్పటివరకు అంతటా కప్పుకొని ఉన్న చిమ్మచీకటులు పటాపంచలై పోతాయి కటిక చీకటి విరిగి పొవడంతో మహాసాగరం వలె ఆకాశం ఏర్పడుతుంది. శబ్దముదేగుణం ఆకాశమంతా నిండిపోతుంది. ఆకాశంనుంచి క్రమంగా గాలి, గాలినుంచి నిప్పు, నిప్పునుంచి నీరు, నీటినుంచి భూమి పుట్టుకువస్తాయి ఇందులో, అగ్నివాయువునుంచి పుట్టుతోంది కాబటి వాయుపుత్రుడు కావలి కావి. కష్టదశలోనున్న స్నేహితుని ఆపన్మిత్రుడు ఆదుకొని వృద్ధికి తెచ్చినట్లు అగ్నినిగూడా స్నేహితునివలె వాయువు వృద్ధి పొందిస్తోంది కాబట్టి అగ్నికి వాయుసఖుడని సంస్కృతభాష పేరు పెట్టింది ఇట్లా ఒక దానినుంచి మరొకటి పుడుతు వచ్చేటప్పుడు ఒక్కొక్కటి ఒక్కొక్క ప్రత్యేక గుణం కలిగివుంటుంది ఆకాశంలో శబ్దంవుంటే, వాయువులో స్పర్శ, అగ్నిలో రూపం, జలంలో రసం, భూమిలో గంధం, ప్రత్యేక గుణాలు ఆకాశం నుంచి ఒకదానికంటే మరియొక దానిలో ఒక్కొక్కటి ఎక్కువ చొప్పున. చివరకు భూమిలో అయిదు (శబ్దస్పర్శ రూపం, రసం, గంధము) గుణాలు ఉంటవి.

పాలమీద మీగడవలె, నీటిపైన తరకగా భూమి. ఏర్పడటంతోటే చేపలు మొదలైన జీవకోటి పుట్టుక ప్రారంభమైంది. తరువాత జలజంతువులేగాక, స్వేదజాలు, అండజాలు, చెట్లు చేమలు పశువులు. పక్షులు. ఒకటేమిటి 84 లక్షల విధాల ప్రాణికోటి పుట్టుకు వస్తుందట.

భూమి తన చుట్టు తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడంతో రాత్రి, పగలు ఆనేభేదంతో కాలమేర్పడుతోంది. పగటిపేళ కష్టించి ఆహార సంపాదించుకుని రాత్రివేళ విశ్రాంతి తీసుకొంటుంది ప్రాణికోటి. రాత్రింబవళ్ళ సంఖ్య పెరిగిన కొలది, ఏళ్ళు, మాసాలు, ఆయనాలు, సంవత్సరాలు, యుగాలు గూడా తిరిగిపోతూ ఉంటాయి

ఇలా జరిగిపోవడంతో ప్రాణికోటికి జీవయాత్ర ఏర్పడుతుంది నిమిషం మొదలు ఒక వంద రెండువందల సంవత్సరాలు గూడా జీవించే ప్రాణులున్నాయి స్వేదజాలు (నల్లులు దోమలు) ఇంతలో పుటి అంతలో నశించడం మనం చూస్తూనే వున్నాము. అంతకన్న పశువులు అంతకంటెను మానవులు, వారికంటెను మహాపురుషులు, మానవుని తీరు లంటుంది. ఇవి యదార్థమే. మానవుని దేహం చలికి వణుకదు ...

ప్రాణికోటి పుట్టడం అంటే పంచభూతాలతో రూపొందిన కృత్రిమ దేహానికి చైతన్యం కలడమే. ఎలాగంటే తేజస్సు రూపుడైన జీవుడు వాననీటిద్వారా ఆహారంలో ప్రవేశిస్తాడు. ప్రతకడంకోసం మానవుడు ఆహారాన్ని తీసుకుంటాడు. బాహ్య ప్రపంచంలో ప్రవేశిస్తాడు. అంటే పంచభూతములే జగన్నాటకంలో నటించుట కదియొక వేషము వెలుకవస్తాయని తేలుతోంది.

పుట్టిన తరువాత జీవుడు కర్మాన్ని మాత్రం గ్రహించ గలిగివుంటాడు. తల్లి పాలలోని ఆనందించ గలుగుతాడు. తరువాత ఎత్తుకుని ఆడించినగాని ఊరుకొనడు. క్రొంత కాలానికి చూచి గుర్తుపట్టుతాడు. అటుపై రుచించినదే గ్రహించడం రుచిలేని దానిని వదలి వేయడం జరుగుతూ ఉంటుంది. చివరకు దుర్వాసనను అసహ్యించుకుంటూ సుగంధంకోసం ప్రాకులాడుతాడు. ఈవిధంగా పంచభూతాల గుణగణమంతా అతనిలో క్రమక్రమంగా ప్రతిబింబిస్తుంది. ఈ భూతాలలో యేభూతభాగమధికముగనున్న నాదేహమునకాపేరు వస్తుంది. పార్థివభాగమధికంగా ఉన్నందువల్ల మన దేహాలు పార్థివములని పిలుచుకుంటున్నవి అట్టే జలదేహాలు యితరాలు.

ఈవిధంగా పుట్టిన జీవరాసులలో మానవుని దొక విలక్షణమైన జన్మ. ఇతని విజ్ఞానసంపదే ఇతని ఉత్కృష్ట స్థితికి కారణం. శాస్త్రకోవిదులే తెలుసుకున్న మనం పైన చెప్పుకున్న పరమేశ్వరునకిత డు ప్రతిబింబమే. తన దీ ప్రాగల్భ్యమున ప్రకృతి రహస్యాలను అనేకం కనిపెట్టి సృష్టికి ప్రతిసృష్టి చేస్తాడు. తన అనుభవంతో మంచి చెడుగుల విచ్ఛేదించుకొని జీవితశేషం గడుపుతుంటాడు. తాను గడించిన అనుభవాన్ని గ్రంథరూపంగా జగదుపకారమునకై శాశ్వతంగా నుంచిపోతాడు కష్టాముసుఖముల ననుభవిస్తూ జీవితాంతమున కన్ను మూస్తాడు.

పక్షి యథాప్రకారం ఏదూరతీరంలో కలసి పోతుంది జీవాఖిల జీవయాత్రలో సృష్టి స్థితిలయము లీవిధంగావున్నట్లు జగద్యాత్రలోకూడా యిలాగే ఉంటుంది దేహరూపమైన చిన్న ప్రపంచం నశించినట్లే అగ్రరూపమైన ప్రపంచమును గూడ అట్లాగే వూహిస్తామన్నమాట. కోటసంఖ్యలతో జీవరాసులు పుట్టుతూ నశిస్తుంటవి. ఈవిధంగా యుగాలు గడిచిపోతాయి యుగాంతంలో ప్రళయం వస్తుంది. మళ్ళీ కలియుగాంతాన మటుకు మహాప్రళయం వస్తుందని మిగిలిన యుగాంతాలలో అవాంతర ప్రళయం వస్తుందని మనవాళ్ళు చెబుతారు. అవాంతర ప్రళయమంటే ప్రపంచమంతా ధ్వంసమై జలమయమై పోతుంటట మహాప్రళయమంటే ఏమీలేకుండా ఒక దానిలో ఒకటి లీనమై పోయి చివరకంతా నిర్వికారం నిరామయమై పోతుంది. ఎట్లాగంటే, భూమిలోని గంధగుణాన్ని జలం లాక్కుంటుంటట భూమి అంతాగూడా నీటిలో గలిసి పోతుంది అలాగే నీరు నిప్పులో, నిప్పు గాలిలో గాలి ఆకాశంలో ఆకాశం పరమాత్మలోను లీనమైపోతవి, వికారాలేని లేకపోవడంతో అతడు నిర్వికారుడై పోతాడట సృష్టించాలని కోరిక (వికారం) కలిగితే మళ్ళీ మామూలుగానే అయితే ఈవిధంగా ఎందుకు జరుగుతూ ఉంటుంది? అంతా ఎవరూదానం చెప్పటం తప్పు. చెప్పినవాళ్లింతమటుకు లేరు.



రమ్యమైన శిరోజాల ముఖచర్చ్యను జనుమడించ జేస్తాయి ఇందుకు

కేశవర్ధనిని

ఉపయోగించి శిరోజ సౌందర్యాన్ని పెంపొందించుకొండి.

కేశవర్ధని ఔ 14, షాంపూ ఔ 14 అందరు డీలర్ల వద్ద లభిస్తాయి ఏక సోల్ ఇండియా కెమికల్స్, క్రాస్ కట్ రోడ్, కోయంబుత్తూరుకు వ్రాయండి.

ఏషియన్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్డాఫీసు : బొంబాయి స్థాపితము : 1910.

25 సంవత్సరముల క్రితమునుండి ఆంధ్రదేశమునగూడా వ్యాపారముచేయుచు, ఆంధ్రుల ఆదరాభిమానములను పొందుచున్న భీమా సంస్థ. హిందూ దేశమునందలి మిక్కిలి పెద్ద భీమా సంస్థలలో నొకటి.

జీతముమీదగాని కమీషనుమీదగాని ఒకఆర్గనైజరు ఉద్యోగమునకు ఖాళీ యున్నది. వివరములకు వెంటనే యీ క్రింది చిరునామాకు వ్రాయండి.

పెమ్మరాజు సత్యనారాయణ,

బి. ఏ. బి. యల్., బ్రాంచి మేనేజరు,

ఏషియన్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, గాంధీనగర్ : బెజవాడ

ఆయురారోగ్యాలు

15. ఏది ఉత్తమ ఆహారం?

"డాక్టర్"

విటమిన్‌కి పేరుకు విటమిన్ "డి" అన్నందుకు చాలాకాలాలు వున్నవి ఇదీ ఒక సాముదాయిక నామమే. తైలద్రవ్యములలోవుండే ఎర్గాస్టిరాల్ వంటి వస్తువులు సూర్యరశ్మిలోవుండే అల్ట్రావైలెట్ కిరణములు తాకినప్పుడు విటమిన్ "డి" తయారైంది.

ఈ విటమిన్ శరీరంలో సమగ్రంగా వున్నప్పుడు కేల్షియం, ఫాస్ఫరస్ తయారైన లవణములు ప్రేగులలో బాగా ఆహారంఎఖుకుతవి. శరీరానికి అత్యంతావసరములయిన కేల్షియము లవణములను ఇది బయటికి పోకుండా నిరోధిస్తుందని కొందరి భావం. కేల్షియము. భాస్వరం, ప్రాణవాయువు వీటితో చేరగా తయారయిన లవణములు తయారుకావడానికి చాలా అవసరము. ఈ లవణములు ఎముకలలోను పుండుస్వరంగా వున్నవి

విటమిన్ "డి" లోటు

శైశవంలో పళ్లు గట్టిపడడానికి, రోగక్రిములదాటికి తట్టుకోడానికి విటమిన్ డి అవసరం. ఆహారంలో విటమిన్ డి పుష్కలంగా వున్నప్పుడు విప్పినమ్మ రావడానికి వీలుండదు.

విటమిన్‌కి డి లోపంవల్ల కలిగే వ్యాధుల్లో ముఖ్యమయింది "రికెట్సు" అనేవ్యాధి ఈవ్యాధిని గురించిన వివరాలు ప్రతి తల్లికి తెలిసివుండడం చాలా అవసరం. ఈ వ్యాధి 6 నెలలనుంచి 18 నెలలవరకు పిల్లలలో వస్తుంది. ప్రధాన కారణం పాలలోను, ఆహారంలోను విటమిన్ డి లేకపోవడం. ఆహారంలో ధాన్యాదులు అధికమై కొవ్వులు లోపించడం, సూర్యరశ్మి సమగ్రంగా శరీరంమీద ప్రసరించకపోవడం అద్దంలో నుంచి పోయే సూర్యకిరణంలో అల్ట్రావైలెట్ కిరణాలు వుండవు గర్భకాలంలో ఆజాగ్రత్త.

రికెట్సు ముఖ్యంగా ఎముకలకు వచ్చే వ్యాధి శైశవంలో ఎముకలు క్రింది అంతం దగ్గరనుంచి పెరుగుతవి. ఎముక గట్టిపడడానికి కారణమైన కాల్షియం ఫాస్ఫేట్ అనేలవణం విటమిన్ లోపించినప్పుడు ఎముకలలో చేరదు అందుచేత ఎముకలు మెత్తబడి వంగిపోతవి. శిశువులో పటుత్వం లేకపోవడం, చిరాకు, అర్థంలేని ఏడుపు, రాత్రిపూట తలలో విపరీతంగా చెమటపొయ్యడం, ప్రాంతీయ జబ్బులు, విరేచనములు ఊపిరితిత్తుల వ్యాధులు, ఒక్కొక్కప్పుడు చిన్నబిడ్డ నొప్పికూడా రావచ్చును బాగా ముదిరిన తరువాత ఎముకలు మైనంలాగా వంగిపోతవి. అస్థికి రాకముందే మేలుకోవడం మంచిది. ప్రక్క ఎముకలు వంగి రొమ్ము పావురాయి రొమ్ములాగా ముందుకు పొడుచుకువస్తుంది. తలమీదవుండే గుంటలు పూడవు. పెన్నెపూస వంగి గూని వస్తుంది, ఎముకల తేలికగా విరిగిపోతవి. ఒక్కొక్కప్పుడు ఈ లోపములు దుర్నివారమై శాశ్వతంగా వుండిపోవచ్చును

విటమిన్ డి లేని పిల్లలలో రికెట్సు కలిగించినట్లే పెద్దవారిలో అస్టియో మెలేషియా అనే వ్యాధిని కలిగిస్తవి ఇక శల్యములలో కేల్షియం లవణములు లోపించి, కాస్త దెబ్బకే ఎముకలు విరిగిపోతవి స్త్రీలలో సంతానోత్పత్తికి కారణములయిన రజఃకణముల వుత్పత్తి జరగదు రజఃకోశముల స్పందనము సమగ్రంగా లేక ఇతర అనారోగ్యాలు ప్రకోపించి అనేకవ్యాధులు కలుగుతవి. విటమిన్ డి పుష్కలంగావుండే గుడ్లు, చేపలు మొదలయినవి తినని శాకాహారులలో ఈ వ్యాధి తరుచు కనిపిస్తూ వుంటుంది క్రమంగా వెన్నులోను, నడుములోను నొప్పి ఆరంభించి, తుంటె యెముకలు విరిగిపోతవి.

రోజూ శిశువులకు 500 యూనిట్ల విటమిన్ డి అవసరం వయస్సులలో ఎంత కావాలో అంచనా వేయలేదు.

సరఫరా

చర్మం పైభాగంలో వుండే పొరలో ఎర్గాస్టిరాల్ అనే వస్తువు సూర్యరశ్మి తగిలినప్పుడు విటమిన్‌డిగా మారుతుంది. అందు సూర్యరశ్మి సమగ్రంగా వుండడం యెంత అవసరమో అర్థమవుతుంది. పాలలో విటమిన్ డి విరివిగా వుండదు. అందుచేత కేవలం జంతుజములకు పాలమీదనే ఆధారపడే శాకాహారులు ఈ లోపంతో ఎక్కువ బాధపడతారు విటమిన్ డి పుష్కలంగా లభించే పదార్థములు అందులో విటమిన్ డి యూనిట్ల సంఖ్య క్రింద పట్టీలో యిచ్చాము:

హేలిబట్ చేపనూనె	గ్రాముకు	4,000 యూనిట్లు
కాడ్‌లివర్ ఆయిల్	"	60 నుంచి 300 వరకు
చేపలు	3½ ఔన్సులకు	500 నుంచి 1,000 యూనిట్ల వరకు
పాలు	పైంటులో	0 నుంచి 57 యూనిట్ల వరకు.
వెన్న	ఔన్సుకు	34 యూనిట్లు.
గ్రుడ్లు	ఒకటింటికి	60 యూనిట్లు వగైరా

ఈ విషయం శాకాహారులు ముఖ్యంగా గమనించవలసినది.

ఆహార శిక్షా శైలద్రావణములయిన విటమిన్ ఎ.డిలు ముఖ్యమయినవి తరువాత విటమిన్ ఇ. విటమిన్ కెలు ముఖ్యములు. విటమిన్ "ఇ" సంతానోత్పత్తికి చాలా అవసరం. ఇది లేనప్పుడు రజోవీర్యములు ఉంటవు ఉన్నా వాటి కలయిక సంతోత్పత్తికాదు అయినా సంతానవృద్ధి కలిగి సజీవముగా శిశువు లభించదు. మొలకెత్తే గింజలలో యిదివిరివిగావున్నది శ్రావణమాసంలో నానబోసిన శనగలు, పెసలు మనవాళ్లు పంచిపెట్టడంలో అర్థం ఇదే అయివుంటుంది అన్నింటిలోకి మొక్కమొలిచే గోధుమల్లో ఇది అత్యధికము.

విటమిన్ కె చెయ్యతెగినప్పుడు రక్తంతోనేరుగ్గట్టడం మనకు తెలుసును ఇందుకు విటమిన్ కె అవసరం. ఇది లోపించినప్పుడు ప్రమాదకాలంలో దెబ్బ తగిలినప్పుడు. రక్తస్రావం ఆగక ప్రాణాపాయం ఏర్పడుతుంది. ఇవ ఆకు కూరల్లో అధికంగా వున్నది.

తగ్గింపు ధరలకు అమ్మకం

నవీనమైన స్విస్ తయారీ గడియారాలు ప్రతిదీ మూడు సంవత్సరాలు నమ్మకంగా ఎడ్జస్టు గలదని గ్యారంటీ చేయబడింది సరుకు పరిమితంగానే వున్నందున వెంటనే ఆర్డర్ బుక్ చెయ్యండి

నెం 1 రౌండు (సైజు 8¾)

5 జ్యు క్రోమియం 22 రోల్డుగోల్డు 25
15 " " 55/8 " 61/8

నెం 2 రౌండు (సైజు 10½)



5 జ్యు క్రోమియం 19/8 రోల్డుగోల్డు 28
15 " " 34 " 44/8

నెం. 3 సెంటర్ సెకండ్ (సైజు 10½)



5 జ్యు క్రోమియం 21/8 రోల్డుగోల్డు 25/8
15 " " 40 " 54

నెం. 4 వాటర్‌ప్రూఫ్ సెంటర్ సెకండ్ (సైజు 10½)



15 జ్యు క్రోమియం రేడియం డయల్ 58/8
15 జ్యువెల్సు క్రోమియం కేసు రేడియం డయల్ స్పెషల్ 65
15 జ్యువెల్సు రోల్డుగోల్డు షాక్‌ప్రూఫ్ స్పెషల్ 71
17 జ్యువెల్సు క్రోమియం కేస్, షాక్ అండ్ డస్ట్‌ప్రూఫ్ 81
17 జ్యువెల్సు క్రోమియం కేస్, షాక్ అండ్ డస్ట్‌ప్రూఫ్ (సైజు 8¾) 90

నెం. 5. రెక్టాంగ్యులర్ షేప్ (సైజు 7¾)



5 జ్యు క్రోమియం 36 రోల్డుగోల్డు 40
15 " " 50/8 " 60/8
17 జ్యువెల్సు రోల్డుగోల్డు స్పెషల్ 85/8

నెం 6 బోమ్బే షేప్ (సైజు 8¾)



5 జ్యు క్రోమియం 36 రోల్డుగోల్డు 40
15 జ్యు క్రోమియం 50/8 రోల్డుగోల్డు 60/8

నెం. 7 స్క్వేర్ షేపు (సైజు 8¾)



15 జ్యు క్రోమియం 44/8 రోల్డుగోల్డు 58/

నెం 8 లేడీస్ (సైజు 5¼)



5 జ్యు క్రోమియం 38/ రోల్డుగోల్డు 44/
15 " రోల్డుగోల్డు బ్యూటిఫుల్ 61/8
15 " 18 కేరట్ సాలిడ్ గోల్డు కేస్ 108/

నెం 9 లేడీస్ (సైజు 5¼)



5 జ్యు క్రోమి కేసు 39/ రోల్డుగోల్డు 44/8
15 " రోల్డుగోల్డు 65/
17 " రోల్డుగోల్డు 85/8

అలారం టైంపీస్ (సైజు 4¾)

బేస్ మోడల్ అలారం టేబిల్ క్లాక్ 22/
బేస్ మోడల్ సెంటర్ సెకండ్‌తో 20/
ఇంగ్లీషు అలారం క్లాక్ 20/
స్విస్ అలారం క్లాక్ 18/

ఉచితము



ఉచితము. అమెరికన్ సెల్ఫ్ ఫిల్లింగ్ ఫౌంటెన్ పెన్ (ఒక సంవత్సరం గ్యారంటీ చేయబడింది) ఏకకాలంలో రెండు గడియారాలకు ఆర్డరు ఇచ్చేవారికి ఉచిత బహుమానంగా ఇవ్వబడును

EASTERN SALES (Watches),
Depot No 3, 23, Sadashiv Lane,
Post Box No 3607, BOMBAY 4.

ఆకాడ్ బాలికా పాఠశాల (బందరు)

ఇందు ఆంధ్ర విశ్వవిద్యాలయ మెట్రిక్యులేషన్ పరీక్షలకు బాలికలకు విద్యాశిక్ష నొసంగబడును. 1949 జూన్ 16వ తేదీనుండి తరగతులు ప్రారంభించబడును హాస్టల్ వసతిగలదు జూన్ 5వ తేదీనాటికి హాస్టలు ఎనుదవలెను. వివరములకు కార్యదర్శికి వ్రాయుండి ఇవ్వ.

కిలాను గోపినయ్య, కార్యదర్శి.

పిచ్చుకల నిండు బ్రతుకు-దాంపత్య ప్రేమ, కుటుంబబాధ్యత, బంధుప్రీతి

శ్రీ వి. పాల్ ప్రసాదరావు, యం. యస్ సి.
శ్రీమతి వి. హేమలత జాన్, యం. యస్ సి. (ఆనర్స్)

ప్రొద్దునే లేచి పొలం వెళ్లేసరికి పిచ్చుకలు సర్వసాధారణంగా కనబడుతూ వుంటాయి అసలు ఆసియా, ఆఫ్రికా, ఐరోపాలలో అనాది నుండి కన్పించే అందమైన పిట్టలలో పిచ్చుక ఒకటి. మనదేశంలో తిరువాన్కూరు కొండ ప్రాంతాలలో మాత్రం పిచ్చుకలు కన్పించవు ఇందుకు కారణం తెలవడుకావి. ఇలాంటి కొన్ని స్వల్పప్రదేశాలలో తప్ప ప్రపంచంలో ఎక్కడ చూచినా పిచ్చుకలు కన్పరతాయి.

ఇంటి పిచ్చుకలను చూడనివారు వుండరు. ఇవి సాధారణంగా యిండ్లలోనో, చుట్టు ప్రక్కలనో నివసిస్తాయి మానవులు కొరడవులలోకి వలసపోయినా ఇవికూడా అక్కడ ప్రత్యక్షమవుతాయి ఇంటిపిచ్చుకలలో ఆడదానికి కొద్ది గోధుమరంగుకలిగి మామూలు చారలు వుంటాయి. మగపిచ్చుక కొంచెం ముదురురంగు కలిగి వుంటుంది ఉపసర్పణకాలంలో మగది ట్వీ—ట్వీ,చిర్ చిర్ మంటూ పది నిముషాలపాటు అరుస్తుంది. అంత ఆడది ఈకలువిప్పి. పీపు పైకెత్తి. రెక్కలు క్రిందికి వదలి, తోక చకచక లాడిస్తూ గర్వంగా నవారు చేస్తుంది. ఎంతో ప్రేమతో రెండూ కాలం గడుపుతాయి.

పిచ్చుకల ప్రణయం

ఒక చిన్నకథ నిజంగా జరిగినదే. ఒకసారి రెండు పిచ్చుకదంపతులు ఉపసర్పణ సమయంలో గూటికావు వెదక సాగాయి. వీటికి ఇంటి పెంకుల మధ్య కొంత ఖాళీ కన్పించింది, మగ పిట్ట వెంటనే ధైర్యంచేసి ఆఖాళీలో దూరింది. అదూరదంలో పెంకులు దగరకు జరిగి పిచ్చుక బయటకు రావడానికి వీలులేకుండా పెంకుల మధ్య యిరుక్కుపోయింది.తన ప్రియుని దురవస్థ చూచే వరికి ఆడపిచ్చుకకు చెప్పరానంత పంతాపం కలిగింది. రెండు మూడు సార్లు బాధతో ఏడుస్తూ చుట్టూ తిరిగింది. చివరకు తెగించి మగపిట్ట ముక్కువట్టి బయటకు లాగడానికి ప్రయత్నించింది. సాధ్యం కాలేదు, మరికొన్ని పిచ్చుకలూ చుట్టూ చేరాయి. కాని, వాటినన్నిటినీ ఆ ఆడ పిచ్చుక తోలివేసింది. పతి ప్రాణాలను రక్షించడానికి తానొక్కతే పూనుకున్నది, మగ పిచ్చుక శిరోభాగాన్ని తన ముక్కుతో కరచి పట్టి బలంగా లాగేవరికి అదివచ్చి పూరుకుంది. ఇంతలో యజమాని వచ్చేసరికి ఆడది ఎగిరిపోయింది. యజమాని పెంకులు తీసి చూచే సరికి మగ పిచ్చుక తలచితికి వుంది. మరో అరగంటకు ఆడపిచ్చుక తిరిగివచ్చింది. అది దుఃఖావేశంలో ఈకలన్నీ విగిడించి, బంతిలాగ చుట్టుకుపోయి బాధపడుతున్నట్లు కన్పించింది.

పిల్లలపై ప్రేమ

వీటికి పిల్లలమీద చాలా ప్రేమ. ఒకసారి ఒక పూరింటి చూరులో రెండు పిచ్చుకలు గూడు కట్టుకున్నాయి. పిల్లలను చేశాయి. కాని పంవత్సరం పొడుగునా గూటిలోకి మేత తెస్తూనే వున్నాయి. ఇది చిత్రంగా కన్పించి యజమాని గూడు పరిశీలించిచూచాడు. అప్పుడు ఒక పెద్ద పిచ్చుకే కదలకుండావుండటం చూచి దానిని బయటకు తీయబోయేసరికి దాని కాలికి గూటికి కలిపి ఒక దారం చుట్టుకుపోయివుంది, ఆ దారం తప్పించేసరికి పిచ్చుక ఎగిరిపోయింది.

పిల్లగా వుండగానే ఈ దారం కాలికి చుట్టుకుపోయేసరికి రెక్కలురాగానే ఆ పిచ్చుక గూటి నుంచి ఎగిరిపోలేకపోయింది, అందుచేతనే దానివి తల్లిదండ్రులు పంవత్సరం పొడుగునా మేపవలసి వచ్చినట్లు విదితమయింది.

పిచ్చుకలలో బంధు ప్రేమకూడా చూడటానికి ముచ్చటగా వుంటుంది. చాలాకాలంనాటి మాట ఒకావిడ బంగారు పిచ్చుక నొకదానివి పంజరంలో పెట్టి పెంచింది పంజరంలో ఒంటరిగా వుండడం ఆ పిచ్చుకకు చాలా కష్టమనిపించి పెద్దగా అరవ సాగింది. రొద వినలేక ఆవిడ పంజరాన్ని దల్లగా ప్రక్కనే వున్న తోటలోకి దింపింది

కొంచెంసేపటికి మరొక పిచ్చుక తోటలోకి వచ్చింది. పంజరంచుట్టూ తిరిగిచూచింది. దల్లగా పంజరంమీద వాలి, లోని పిచ్చుకతో కిచకిచ లాడింది. వెంటనే ఎగిరిపోయి ఒక పచ్చని పురుగును ముక్కుతో కరచితెచ్చి పంజరంలోకి వదలింది మరు క్షణంలో సిగురులో ఎగురిపోయింది.

రోజూ ఇలాగే పంజరంలోని పిచ్చుకకు బయటి పిచ్చుక ఆహారం తెచ్చిపెట్టుతూవుండేది పరిచయం నానాటికి ఎక్కువైనది. క్రమంగా పంజరంలో బంగారు పిచ్చుకనోటిలో తనముక్కు పెట్టి మేత అందించడం సాగించింది.

ఈ చోద్యం చుట్టుప్రక్కల అమ్మలక్కలంతా ముచ్చటగా చూస్తూ వుండేవారు వారుకూడా తమ పిచ్చుకల పంజరాలను బయటపెట్టి, ఈ వింతను


పొలం పిచ్చుక


భారద్వాజం

చూడటం మొదలుపెట్టారు కాని, మనుష్యులుంతే మాత్రం పిచ్చుక పంజరాల దరిదాపుకు కూడా వచ్చేదికాదట. ఎవరూ లేకపోతే యితర పంజరాల లోని పిచ్చుకలకు కూడా మేత యిచ్చేదట. ఏమైనా మొదటి బంగారు పిచ్చుక అదృష్టం మిగతా వాటికి లేదు. బయటి పిచ్చుక ముందుగా మేత దానికే పెట్టేది. ఎక్కువకాలం దానిదగ్గరే గడపేది.

పసుపుకంటి పిచ్చుకఅని మరొకరకం వుంది. వీటిలో మగదాని మెడక్రింద పసుపువార వుంటుంది. ఆడది మామూలుగానే వుంటుంది. ఇవి సాధారణంగా మందలు మందలుగా నివసిస్తాయి. ప్రతిమందకు ముప్పైదాకా వుంటాయి. ధాన్యం, గడ్డిగింజలు, తంగేడుకాయలు, పురుగులు, పువ్వులలో మధువు తింటాయి మధ్యాహ్నం అయ్యే సరికి ఒకగుబురుచెట్టుమీదచేరి బాతాఖానీ కొడుతూ వుంటాయి,

వీటినే పొలంపిచ్చుకలనికూడా అంటారు ఇవి ఏప్రిల్ నుండి జూన్ వరకు గూళ్ళుకట్టుకొని అందులో నాలుగేసి గ్రుడ్లు పెడుతాయి. ఈగ్రుడ్లు కొంచెం పసుపుదాలుగా ఎరమచ్చలు కలిగి వుంటాయి పిల్లలను పోషించడంలోను గృహనిర్మాణంలో ఆడ, మగ పిచ్చుకలు రెండూకలిసి శ్రమపడతాయి ఇవి చైనాదేశంలో చాలా ఎక్కువగావున్నాయట అక్కడ ఇంటి పిచ్చుకస్థానాన్ని కూడా యిదే ఆక్రమించిందట

ఇక మంద పిచ్చుక అని మరొకరకం వుంది.

దీనిపై భాగమంతా ఒకేరంగులో వుండి క్రింది భాగమంతా తెల్లగా వుంటుంది. తోక కొంచెం పొడుగు, క్రిందికి, పైకి ఆడిస్తూ వుంటుంది. గడ్డి బీళ్ళలో మందలు మందలుగా తిరుగుతాయి కొన్నిటికన్ను తీరు నల్లగాను, మరి కొన్నిటిది తెల్లగానువుంటుంది. ఏప్రిల్ నెలలో ఇవి కాశ్మీర్ ప్రాంతాలకు వలసపోయి. అక్కడే గూళ్లుకట్టుకొని గ్రుడ్లు పెడతాయి తిరిగి సెప్టెంబరు వచ్చేసరికి మన ప్రాంతాలకు తిరిగివస్తాయి ఆ రోజులలో మందలు మందలుగా దున్నిన పొలాలలోను, పచ్చిక బయళ్ళలోను. చెరువుగట్ల మీద తోకలాడిస్తూ, పురుగులను వేటాడుతూ మనకు దర్శనమిస్తాయి విటి వంచలలో తుంగ, రెల్లుదుబ్బులలో రాత్రిళ్ల నిద్రిస్తాయి.

పొదపిచ్చుక అని మరొకటివుంది దీని ఒళ్ళంతా తెల్లటి పొడవుంటుంది. ఇది ఇండ్ల దగ్గర కూడా కన్పిస్తుంది ఉపసర్పణకాలంలో ఇండ్లకప్పులమీద చేరి కూనరాగాలు తీస్తూవుంటుంది. ఇండ్ల సందులలోనే వెంట్రుకలు, నారు. ఏసు. ముళ్ళగుపాటితో చక్కని గిన్నెలాంటి గూడుకట్టుకుంటుంది. మూడు, నాలుగు గ్రుడ్లు పెడుతుంది. ఇవి యాదిన, గోధుమ, లేక పచ్చని రంగు కలిగివుంటాయి.

ఇంకోరకం మంగపిచ్చుక కూడావుంది. వీటిలో ఆడవి, మగవి కూడా పైభాగం నీలం, బూడిదరంగు కలిగివుంటాయి. వీపువెనుక, తోక దగ్గర పసుపు మచ్చలు, క్రిందిభాగం లేతపసుపు ఛాయ వుంటుంది. ఇవి మనదేశంలో ఒంటరిగా కూడా కన్పించుతాయి వాగులదరిని, రాత్రిదేశాల లోని వీటి గుంపులవద్ద, అడవిదారుల ప్రక్కన ఇవి తరుచు కన్పిస్తాయి.

ఏప్రిల్ నెల వచ్చేసరికి ఇవి తిన్నగా రష్యాకు వలసవెళతాయి. అక్కడే ఉరల్ పర్వత

మందపిచ్చుక

ప్రాంతాలమొదలుకొని కామ్చట్కా భూభాగంవరకు గూళ్ళు కట్టుకొని గ్రుడ్లు పెడతాయి. సెప్టెంబరు వాటికి పిల్లలనుకూడా వెంటపెట్టుకుని తిరిగి మన దేశానికి తయారవుతాయి అప్పుడవి చాలా హుషారుగా వుంటాయి గిర్రు గిర్రున, మెలికలు మెలికలుగా తిరుగుతూ. టపటప రెక్కలు కొట్టుకుంటూ కీటకాల వేటలో మునిగివుంటాయి కొన్నిసార్లు ఏటిమధ్య రాతిమీద విశ్రాంతిగా ఫొంచివుంది. ఏదైనా పురుగు కన్పించేసరికి ఎగిరివట్టి తిరిగి స్వస్థానానికి చేరుతూవుంటాయి. ఇది గాలిలో ఎగిరేటప్పుడు ఎంతో అందంగా వుంటుంది. ఎగురుతూ ఎగురుతూ రెక్కలు తప తప కొట్టి, చి-చీప్. చి-చీప్ అని అరచి మెల్లగా క్రిందికి దిగుతుంది. ఏప్రిల్ లో రష్యాకు తరలిపోయేనాటికి పీటిరంగు, స్వరముకూడా మారుతుంది.

నల్లతల పిచ్చుకలు, ఎర్రతల పిచ్చుకలు రెండూ ఒకదానికొకటి చాలాదగ్గర చుట్టాలు. మామూలు పిచ్చుక కన్న కొంచెం పెద్దవి తోక చివర రెండు పాయలుగా వుంటుంది క్రింది భాగం కొంచెం పసుపురంగులో వుంటుంది, ఈ రెండింటికి ఎర్ర తలపిచ్చుకలలో ఆడవాటికి పైభాగం కొంచెం బూడిద కలిసినట్టు వుంటుంది.

నల్లతలవాటికి ఈ ప్రాంతం మామూలుగా గోధుమరంగులో వుంటుంది.

ఇంకొక రకానికి కొద్దిగా జుట్టుఉంటుంది మగదినలువు ఒక ప్రక్కనుంచి చూస్తే జుముడు కాకివలెవుంటుంది. ఆడుదానికి కూడా జుట్టుఉన్నా రెక్కమీద మాత్రం దాల్చిన చెక్కరంగు వుంటుంది. ఈ జాతి పిచ్చుకలు ఇండియా అంతటా సర్వసాధారణంగా కానవస్తాయి ఎర్రతల పిచ్చుకలు తూర్పు కోస్తాలో కనుపిస్తే, నల్లతల పిచ్చుకలు పడమటి కోస్తాలో వుంటాయి అవి సెప్టెంబరులోవచ్చి మందలు మందలుగా పొలాలలోదిగి జొన్న, వరిగ పంటపండే సమయంలో వాటిని నాశనం చేస్తూ ట్వీట్—ట్వీట్ అని అరుస్తూ కాలం గడుపుతూ వుంటాయి.ఇంక ఏప్రిల్ నెల వచ్చేసరికి ఇవి దక్కని కూత మొదలుపెట్టి వలసపోతాయి. ఈ రకం పిచ్చుకలలో పొరపిచ్చుకల సంగతి చాలా మనోహరంగా వుంటుంది వాటిని గురించి ఇలియట్ అనే ఆయన ఇలా వ్రాశాడు.

వసంతకాలం వచ్చే సరికి వాటి జీవితంలో పరంం ప్రారంభ మవుతుంది. మగపిట్టలు గుంపు నుంచి వేరైపోతాయి అంతేకాదు. మంచి ముఖ్యమైన ప్రాంతాన్ని చూచుకొని, చెట్టుకొకటి, గుట్ట కొకటి ఆక్రమించుకు కూర్చుంటాయి. ఏ పిట్ట ఆక్రమించిన ప్రాంతం ఆ పిట్టదే. ఆ చోటులో దానిదే రాజ్యం. తన చోటులో తాను మొతం వేసుకొని కూర్చొని, వచ్చీ రానట్లు కూనరాగాలు తీస్తుంది. మధ్యమధ్య ఎక్కడికో ఎగిరిపోతుంది. తిరిగివచ్చి తక్కిన జతగాళ్ళతో కలిసిమెస్తుంది. మళ్లీ ఇంతలో ఏదోకొంప మునిగినట్లు పరుగెత్తుకువచ్చి, దానిస్థానం చేరుకుంటుంది. మరికొత్తపక్షి ఏదైనావస్తే తన హక్కులకు భంగం వచ్చినట్లు దానిని తోలేస్తుంది. తోడి మగవటిలతో దెబ్బలాటలు పెంచుకుంటుంది. రాను రాను తన రాజ్యంలోకి ఏ మగపిట్ట వచ్చినా తరిమివేస్తుంది. ఆడపిట్ట మాత్రం వచ్చిందంటే ఏమీ పట్టించుకోవడే వుంటుంది. అదీ దాని సంగతి అంతగా పట్టించుకున్నట్టు కనపడదు.

ఇక్కడితో కథ రెండోఘట్టంలో పడుతుంది. పరిస్థితులు మారతాయి. లోపలి దేహతత్వమూ మారుతుంది, ఏదైనా ఆడది ఆ ప్రాంతానికి వస్తే దాంతో మెల్లిగా కత్తుకలవడానికి ప్రయత్నిస్తుంది.

తోకఎత్తి, మెడవిగిద్చి, జుట్టురేపుకొని ఆడ దానిచుట్టూ ప్రదక్షిణ చేస్తుంది, మొదట్లోవుండే అతివాగుడు వదిలిపోతుంది. క్రమేణ దగ్గరచేరి, ఆడదానివి తరుముడానికి ప్రయత్నిస్తుంది. ఈ ఆడ పులుగు పారిపోవడానికి చూస్తూవుంటుంది. ఇలాగ ఈ రెండూ కల్పించుకొని అప్పుడప్పుడు ఒక దాని కొకటి దగ్గరగా రాసుకుంటాయి. తపతపా రెక్కలు కొట్టుకోవడంకూడావుంది. ఇలాకొట్టుకుంటూ వుండడం, నేలమీదపడడం, కీచులాడుకుంటూ వుండడంకూడా కద్దు. నిజానికి అప్పుడు మరొక నెలదాకా కలవవు. ఆడది ఇంకోచోటికి ఎగిరిపోతుంది. ఈ సమయంలో మగది తోడి మగవాటిమీదికి పోట్లాటకు వెళ్ళి. ఇంతలో ఏమి జ్ఞాపకానికి వస్తుందో ఏమో. పరుగెత్తి పూర్వస్థానానికి మరలివస్తుంది ఇలావుండగా ఆడదాని మనస్సులోనూ మార్పువస్తుంది. ప్రతిరోజు తిండి

ఊర పిచ్చుక

కనో, బాణాకాసీకనో, ఎందుకనో అందుకు ఇతర ప్రాంతాలలో చక్కర్ కొట్టే ఈ ఆడపక్షి కాస్త తిరుగుడు తగ్గింది సాయంత్రం అయ్యేసరికి ఇంటికి చేరుకుంటుంది. పొద్దున్నే రెండు పిట్టలు చెరోమార్గం పట్టినా సాయంత్రానికి మాత్రం ఏక మార్గానే తిరిగివస్తాయి. ఇలాగ కొంతకాలం గడిచేసరికి ఆడదానిలో మూడవఘట్టం ప్రారంభమవుతుంది. రెండూ కలిసి ఒక చెట్టుమీదకి చేరతాయి. మగపిట్ట రోజంతా తిరిగి తిరిగి సాయంకాలానికి గూడు చేరేసరికి ఎంతో ప్రేమతో అనురాగంతో, ఆదరంతో ఎదురునవ్వాహం చేస్తుంది తాను ఇంకొకచోటికి పోవడం పూర్తిగా మానుకుంటుంది.

ఆడపక్షులు ఏవైనా ఆ ప్రాంతానికివస్తే అదే తరిమివేస్తుంది. ఈ పోట్లాటలో "వరుడు" కూడా "వధువు"కుసాయం చేస్తూ వుండడంకద్దు క్రమేపీ ఈ ఆడది. మగపిట్ట అలవాట్లను నేర్చుకుంటుంది. దాని విధానాలను అనుకరిస్తుంది, స్థితి వైపరీత్యం అనుకరణ విశేషంవల్ల ఇది దానికి అలవాటు అవుతుంది ఇతర ఆడవాటి పొందు లేకపోవడంకూడా ఇందుకు కొంత కారణం కావచ్చు దేహతత్వంలో మార్పుకూడా దీనికి కొంత సాయం అవుతుంది ఈ కథంతా జరిగేసరికి రెండు నెలలు పడుతుంది. ఆ తరువాత వీటి బ్రతుకులో ఇంకొక రసవత్తర ఘట్టం ప్రారంభం అవుతుంది.

ఏదో పొదలోకివెళ్ళి ఆడది చిన్న చిదురు ఏరుకువచ్చి ఉపేక్షతో చెట్టుమీదినుంచి క్రిందికి జారవిడుస్తుంది. రెండవరోజున చెట్ల బెరళ్ళు ఎండుగడ్డి లాగుతూ ఉండగా మనకళ్ళబడుతుంది, అంటే గూడు కట్టడానికి ప్రయత్నాలు ప్రారంభంఅయాయన్న మాట,గూడు కట్టడం పూర్తిఅయ్యేసరికి వీటి ప్రణయం కూడా పైమెట్టుకువస్తుంది మొదటి చిరుకెత్తినవారంలో గూటిలో మొదటిగుడ్డు పెడుతుంది ఏవైనా మగ పక్షులు ఆనాపుకు వస్తే ఆడే స్వయంగా తరిమి వేస్తుంది. ఇదంతా నెమ్మదిగా అలవడిన క్రమ పరిణామంగానే కనపడుతుంది. తుది ఘట్టంలో ఆడది పొదగడం ప్రారంభిస్తుంది మగది దానివిషక్కన ఉండి వాడా షా రు కలిగించడంకోసం కూనరాగాలు తీస్తుంది. మేత తెచ్చిపెడుతుంది చుట్టుప్రక్కల వాటితో తగ్యాలు పెంచుకుంటుంది.• ఆడదికూడా అప్పుడప్పుడు ఆహారం వెదకడానికి వెళ్లతుంది ఈ కలసు పరిశుభ్రపరుచుకుంటుంది. కాని దానికి ప్రధాన కర్తవ్యం గుడ్లను పొదగడమే. పిల్లలు పుట్టిన తరువాత ఆడది మేతకు వెళ్ళేటప్పుడు మగది కూడా దానితోపాటే వెళ్లుతూ, దానిప్రక్కనేవుండి ఏదో అర్భాటం చేస్తుంది. మేతముట్టుకు వట్టుకు రాదు.

రెండుమూడు రోజులందాకా ఆడదాని మనస్సు ఎటుతేలిపున్నదీ అంతగా గ్రహించనట్టు వుంటుంది. ఆ తరువాత మేతను అంతనీ తానే పోగు చేసి గూటికితెచ్చి పిల్లలను మేపుతుంది. పిల్లలు ఎదిగేవరకు క్రమబద్ధంగా వాటిని రోజూ ఇలా మేపుతూనే వుంటుంది.

మామూలు పిచ్చుకకన్నా గులాబిరంగుజీను వాయి పెద్దది ఆమది మామూలు పిచ్చుకవలెనే వుంటుంది. సెప్టెంబర్ నుంచిమేమాసంవరకు మన దగ్గరేవుండి పువ్వులు, కాయలు, పెరుమనియ్యం ఎర్రెగిపెరిస్తుంది తింటుంది. తేనె త్రాగుతుంది. హిమాలయ ప్రాంతాలకు వలసపోయి. గులాబి పావరించి గూడుకట్టి గుడ్లు పెడుతుంది

చిన్నతిరునాయిపిటలు నాటిపిచ్చుకలు. ఇంటి పిచ్చుక కన్న కొంచెంగా చిన్నవి ప్రీపితోక కూరా నాటిగా వుంటుంది ఆడవానికి మామూలు పిచ్చుక రంగులోనే వుంటుంది కాని మగవానికి మాత్రం క్రిందిభాగం నల్లగా వుంటుంది తలమీద బూడిదరంగూ ముగ్గల ప్రాంతంలో తెల్లమచ్చలూ దేహం పైభాగంలో గోధుమవర్ణం నర్వసామాన్యం కొద్దిగారంగు తక్కువ పిచ్చుకలు ఉత్తరాన్ని

ఎర్రతల పిచ్చుక
పేరు పిచ్చుకేగాని, ముక్కు, తోక
అసలు పిచ్చుకజాతివే కాదు

పొట్టి పిచ్చుక

ఉంటే, ఎక్కువ రంగుఉండేవి మధ్య భారతంలో కానవస్తాయి లంకలో వుండేవాటికి ముక్కు కొద్దిగా లావు బుతువులనుబట్టి తావు మారుస్తూ వుంటాయి. జతలు కట్టి, మందలు మందలుగా ప్రయాణిస్తూ వుంటాయి సంకరటింకరగా నడుస్తూ మేతకోసం అటూఇటూ వెదుకుతూ వుంటాయి. అవసరమైతే రెక్కకొట్టి నెమ్మదిగాఎగురుతాయి ఆడవి చూడాలని మగ పక్షులు సాధారణంగా ఈ ప్రగల్భాలకు పోతూవుంటాయి. ఒక్కొక్కసారి మగపులుగు వంద అడుగులు పైకి ఎగిరి అక్కడ నుంచి అమాంతంగా క్రిందికివడ్డట్లు అభినయించి ఆ ఊపులో ముక్కుపైకెత్తి, తిరిగి పైకివచ్చి, మళ్ళీ క్రిందకువచ్చి ఈ విధంగా తరంగక్రమంలోలేస్తూ "అరె! పాపం భూమికి కొట్టుకొని తల చెక్కలై వచ్చిపోతుందని, చూచరులలో జాలిని కలిగించి, చూస్తూవుండగా,తప్పున ఆగి, ఏ రాతిమీదికో సురక్షితంగా దిగుతుంది.

ఈ సందర్భంలో ఇది చూపించే సౌఖ్యత. సౌఖ్యము ప్రదర్శనాన్ని చూడడానికి వ్యామోహం కనిపిస్తుంది. ఏ గొడ్ల అడుగుజాడలలోనో, ఏ మట్టి గడ్డ చాటుననో గూడుకట్టి పసుపుగుడ్లను పెడుతుంది.

వియాల పిచ్చుకలు చిన్నజట్టు వుంటుంది. మామూలు పిచ్చుకకన్నా కొద్దిగా పెద్దది. ఆడదీ, మగదీ ఒకటే రంగు కొద్దిగా చిన్న రకాలు రెండు వున్నాయి. ఈ పిచ్చుకలు, ఐరోపా, ఆసియా, ఉత్తర ఆఫ్రికాలలో అమితంగానే వున్నాయి. వర్షపాతం తక్కువగా వున్న బయలుప్రాంతాలలో ఇసుకప్రాంతాలలో, రాళ్లరప్పలతో నిండినసగం—ఎడారిప్రాంతాలలో కనుపిస్తాయి. చెమ్మ అంటే వీటికి అంత ఇష్టం లేదు. జతలుజతలుగా, మందలుమందలుగా నేల మీద వెతుకుతూ వుంటాయి. ఉండుండి మట్టి గడ్డలమీదనో, రాతిమీదనో కూర్చొని స్వచ్ఛంగా ఈలవేస్తాయి, గింజలనీ, పేడపురుగులనూ ఇతర కీటకాలను తింటాయి.

ప్రణయంచూపేటప్పుడు మగ పిట్ట కొంచెం దూరం ఎగిరి కొద్దిసాటి పాటలో కూనరాగం తీస్తుంది. కొంచెందూరం చుట్టూ ఎగిరి, రెక్కలు విప్పి, వాటిని వణికిస్తూ రాతిమీదకో, రప్పమీదకో మెల్లిగా దిగుతుంది. మార్చి నుంచి జూన్ లోపల గూడు కట్టుకొని, మూడు నాలుగు పసుపు గుడ్లు పెట్టుతుందివీటిని చాలా మంది పంజరంలో పెట్టి సరదాగాపెంచుతారు.

ఇక భారద్వాజము మామూలు అడు పిచ్చుక అంత పరిమాణం కలది, అదు పిచ్చుక రంగులోనేఉంది నెత్తిమీద కొద్ది జుట్టు కలిగి మెడ మీద చారలూ మచ్చలతో వుంటుంది,

ఆడవీ, మగవీ ఒకే రంగులో వుంటాయి.


వియాల పిచ్చుక

జతలు జతలుగాగాని మందలు మందలుగా తిరుగుతాయి. మన దేశంలో మూడురకాలభరద్వాజాలు వున్నాయి.

తంజావూరుకం, మధ్యభారత్ రకం. నీలగిరి రకం, ఈ మూడింటికి మధ్యకల ప్రధాన భేదం కొంచెంగా ముదురు, లేత రంగులేనా మాత్రమే గడ్డిబీడులలో, పొలాలలో, వనుతలంలో, కొండ ప్రాంతాలలో చెమ్మ నేలలో, చెరువు ప్రాంతాలలో తిరిగేదేకాకలో ముఖ్యంగా కనిపిస్తాయి. చూపు అన్నీ మామూలుగానే వున్నా పాటమాత్రం లోకమోహన దరమైనది. ఉపసర్పణ బుతువు సమీపిస్తున్న కనేసరికి మగవి హఠాత్తుగా నిలువుగా ఎగరడం పాటపాడడం ప్రారంభిస్తాయి. ఇక ఆ సమానం వీటికి ఇదేపని, పొద్దున్న. లేక సాయంత్రం (తక్కిన సమయాలలో అరుదుగా) ఈ విధంగా ఎగురుతూ పాటపాడడంలోనే ఇవి కాలంగడిపి వేస్తూవుంటాయి. హఠాత్తుగా, ఉన్నట్టుండి కూర్చున్న చోటినుంచి దూకి సరాసరిగా పైకి ఎగురుతూవుంటుంది అప్పుడు దీని కాళ్ళు వ్రేలాడుతూ వుంటాయి రెక్కలు దబదబ కొడుతూ పాటపాడుతూ పైకి ఎగిరిపోతుంది. అలాగ ఎగిరి ఎగిరి కంటికి కనబడ నంత పైకి పోతుంది. అక్కడ రెక్కలుకొడుతూ ఆగి, స్వచ్ఛమైన గంభీరమైన గొంతుతో, శ్రవణానందకరంగా, అత్యుల్లాసంగా, వీర్యవంతంగా వుండే మధుర గానాన్ని ఈ పృథ్విమీదికి వర్షిస్తుంది. అయిదు నిముషాలలో పాట ముగించి, రెక్కలు ముడిచి, రాయిలాగ, విసురంగా కొంతదూరంపడి, రెక్కలు విప్పి, రెక్కకొట్టి, వకనవేగాన్ని ఆపుకొని మరల నిలువుగా క్రిందపడి భూమికి కొద్ది దూరంలో వున్నప్పుడు తిరిగి ఆగి, బయలుదేరిన స్థలానికివచ్చి చేరుకుంటుంది. ఈవిధంగా వందలు వేసినట్టు, పొలాలలో అనేకపిట్టలు ఒక్కసారిగా ఈ ప్రదర్శనాలు జరుపుతూవుండే ఆ దృశ్యం నిజంగా అతి లోక మనోహరం.

లేఖలు

"సత్యమేవ జయతే"

ఆర్యా!

అనావశ్యకమైన వాద ప్రతివాదములతో అమూల్యమైన తమ పత్రికకాలముల నింపుట నాకు సమ్మతము కాకపోయినను ఎరిగినది చెప్పకుండుట అధర్మమని ఈ క్రింది సంక్షుల వ్రాసినందులకు మన్నింపుడుగాక.

శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావుగారు ముండకోపనిషత్తునందుగూడ "జయతి" అనియే రూపమున్నట్లు కొన్ని ప్రామాణిక ముద్రణములందు తాము చూచినట్లు తెలుపుతూ నేను జూచిన ముద్రణము అంత ప్రామాణికములు కావేమో యను సంశయమును వెలిబుచ్చిరి. నేను వారు చూచిన ముద్రణములేగాక సంస్కృత వాఙ్మయ మంతకును పరమ ప్రామాణిక ముద్రణాలయముగా నెన్నబడుచున్న "నిర్ణయ సాగరము" వారి ముద్రణముకూడ జూచితిననియు, ఏ ఒంట రెంటనో తక్క సర్వత్ర "జయతే" అనియే యున్నదనియు సవినయముగా దెల్పుకొనుచున్నాను. వారు వెలవిచ్చిన ఆనందాశ్రమ ముద్రణమునందుగూడ "జయతే" అను రూపు మొక అవశ్యప్రతిగా నున్నట్లు పుట అడుగున వ్రాయబడియున్నది.

ఇక వీనికి "జయతి" అను పాఠమును 'జయతే' అని దిద్దినారని. అసలు పాఠము "జయతి"యే అనియు వారి వాదము అట్లయిన వ్యాకరణశాస్త్రప్రకారము సాధువైన "జయతి" అను ప్రయోగమును "జయతే" అను అపప్రయోగముగా దిద్దునంతటి అవివేకి యుండునా? అట్లు గాక 'జయతే' అనుపాఠమును జూచి ఇది వ్యాకరణ సాధ్యముకాదని తలచి "జయతి"గా దిద్దినారనుటయే ఎక్కువ సంభావ్యము గదా, కావున ఉపనిషత్కారుని మతము 'జయతే'అనియే చెప్పవలయును. ఇందుల కితరాధారము లేవైన గలవా యన్న వింకొక నాలుగు మంత్రములు ముందుకు వెళ్ళిచూచిన తిరిగి ఈ "జయతే" ప్రయోగమె, ఎవిధమైన పాఠాంతరములు లేకుండ—ఆనందాశ్రమ ముద్రణమునందుగూడ- ఈ క్రింది మంత్రములో ప్రత్యక్షము కాగలదు:

"యం యం లోకం మనసా సంవిభాతి విశుద్ధ సత్త్వః కామయతే యాంశ్చకామాన్. తంతం లోకం జయతే తాంశ్చ కామాం స్తస్మాదాత్మజ్ఞం హ్యర్చయేద్భూతి కామః". (ముండకోపనిషత్తు 3-1-10). ఇంతేకాక పరస్మై పదమునైన యా క్రింది ధాతువు లీ యుపనిషత్తున ఆత్మనే పదములగ ప్రయోగింపబడి పై వాదమును బలపర్చుచున్నవి. "సృజతే, చరతే, భవతే, ఎక్కతే విశతే."

కావున నిటి అంతరంగిక పరీక్షవలనే తేలిన 'జయతే' అను పాఠమే సరియైనది కాని లౌకిక వ్యాకరణానుసారులై కొందఱు పరిష్కర్తలు దిద్దినంత మాత్రమున "జయతి" అను పాఠము సరికాదని మరవి ఉపనిషద్వాక్యము మన శాశ్య వాక్యముగా నుండవక్కఱలేదన్న దిక్కుచిందెట్టి మార్పును జేయవలసిన పనిలేదు

కొవ్వూరు. శ్రీ వెం. నృ అప్పారావు. 22-6-49.

[ఈ విషయమై వాదోపవాదాలను 'ఆంధ్రప్రభ' మరి ప్రకటించలేదు. —ఎడిటర్]

అంబాలా గృహిణుల అసమ్మతి ప్రదర్శనం

మంచినీరైనా సప్లయిచేయలేని మునిసిపాలిటీపట్ల నిరసన

అంబాలా, జూన్ 23— నగరంలో చాలినంత మంచినీరు సప్లయి కానందుకు అసమ్మతిగా అంబాలా నారీమణులు ఉత్త కడవలు నెత్తినిపెట్టుకొని నేను ముందు రెంతలో నగరవీధులలో ఊరేగారు పౌరులకు మంచినీరుకూడా సరిగా సప్లయిచేయలేని కంటోన్మెంటు బోర్డును రద్దుచేయాలని వారు కోరారు

వేసవిలో అంబాలాలో మంచినీరు దొరకడం చాలా కష్టం. కొన్ని సమయాలలో ఒక గ్లాసు మంచినీరు ఒకటి, రెండణాల ఖరీదుగా వుంటుంది.



రెండూ అచ్చంగా బటాణీ గింజలకి మల్లేనే వున్నాయి....

అయితే ఒకదానికి పేరులేదు!

పై పటాటోపం అత్యధిక వంచనకరం రెండు గడియారాలు ఒకే మాదిరిగా కనిపించవచ్చు. కాని పనిచెయ్యడం మాటకువస్తే పేరుగల గడియారమే ఎప్పుడూ గెలుపొందుతుంది. విన్నాణానికి, నమ్మకానికి, చిరకాలం పని చెయ్యడానికి, ఆకర్షణీయమైన రూపానికి వెస్టెండ్ వాచ్ కంపెనీ 75 ఏళ్ళకు పైబడిన ప్రసిద్ధిని పొందింది. మీరు చెల్లించే ధర—మీరు ఎన్నుకునే నమూనాల మాట ఎలా వున్నప్పటికీ "మీ వెస్టెండ్" గడియారానికి ఈ విశిష్టత కద్దు. స్టాకు ఇప్పటికీ దారిలంతగా లేదు. అయినప్పటికీ సాధ్యమైనంతవరకు గిరాకీ తీర్చడానికి మేము శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నాము.

వెస్టెండ్ వాచ్ కో., బొంబాయి - కలకత్తా

West End Watch Co.
BOMBAY CALCUTTA
జెంటిల్ జేబు గడియారం
నికెల్ రు. 60
రోల్డ్ గోల్డ్ రు 112



గవర్నమెంటు రిజిస్టర్డ్ నెం. 375

అతి నమ్మకమైన వ్యవహారానికి పూచీ — కాంపిటీషన్ నెం. 6

గెలవండి రు. 10,000

(పూర్తి మొత్తానికి గ్యారంటీ)

ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపిన ప్రతివారికి మొదటి బహుమతి కాక 100 రూపాయల చొప్పున అదనంగా మరొక బహుమతి యివ్వబడును

మొదటి బహుమతి: ఆల్ కరెక్టు ఎంట్రీకి రు. 5,000 గ్యారంటీడ్
రెండవ బహుమతి: మొదటి మూడు నంబర్లు కరెక్టుగా పంపినవారికి రు. 3000 గ్యారంటీడ్
మూడవ బహుమతి: ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి రు. 2,000 గ్యారంటీడ్

పోస్టుచేయుటకు కడపటితేదీ 9-7-1949 :: ఫలితములు 21-7-1949

ప్రవేశరుసుము: ఎంట్రీ ఒకటికి 8 అణాలు — 12 ఎంట్రీలకు 5 రూపాయి

15

ఇక్కడ ఐదు గళ్లు వున్నవి. 1 మొదలు 5 వరకు గల అంకెలను కూడితే 15 మొత్తం వచ్చేరీతిగా ఈ గళ్ళలో వేయాలి. కరెక్ట్ సొల్యూషన్ పీకడన్ జూహర్ మల్ బ్యాంక్ లిమిటెడ్, మద్రాసులో డిపోజిట్ చేయబడివున్నది. మామూలు కాగితంమీద వేసి, మీ పేరు, చిరునామా స్పష్టంగా విడివిడి అక్షరాలతో వ్రాసి ఎన్ని ఎంట్రీలనైనా పంపించవచ్చును. ఎం. ఓ. రశీదులనుగాని ఐ. పి ఓ లనుగాని మీ ఎంట్రీలతో చేర్చివంపాలి అన్ని విషయాలలోను మేనేజర్ నిర్ణయమే ఖాయమైనది; చట్టబద్ధమైనవి. మూడణాల తపాలా బిళ్ళలు పంపితే బహుమతుల పట్టిక పంపబడుతుంది. మీ పేరు, చిరునామా, ఎంట్రీ అంకెలను ఇంగ్లీషులోనే వ్రాయుము. మీ ఎంట్రీలను పీజుతో ఈ క్రింది విలాసానికి పంపండి.

Competition No. 6

GOLD DIGGER (A) 9, Sembudoss St., Madras-1.



పంచాయతీ అధ్యక్షుడు

సరాసరి ప్రజలే ఎన్నుకోవడంవల్ల సంభవించగల మహారిష్టాలు

మద్రాస్ ప్రభుత్వం ప్రకటించిన బిల్లు పరిశీలన

శ్రీ రావెళ్ళ హనుమంతరావు

ప్రభుత్వం ప్రకటించిన పంచాయితీ బిల్లును లోతుగా పరిశీలించేటట్లయితే మన కెన్నో లోపాలు కనుపించుతాయి. పల్లె ప్రజల ప్రశాంత జీవితాన్ని కల్లోలంగావించే హంగామాలెన్నో ఇందులో వున్నాయి. గనుక ఈ బిల్లును ప్రజలంతా శ్రద్ధగా పరిశీలించి వున్న లోటు పాటులను తొలగించి, ఈ బిల్లులో ఇప్పుడు లేని అవసరమైనటువంటి వాటిని చేర్పించి ప్రజల కనుకూలంగా వుండేటట్లు తగు మార్పు చేయించుకో గలిగితేనే ప్రజలకు సుఖముంటుంది. గ్రామాలు బాగుపడతాయి.

పంచాయితీలపై పూర్తిఅధికారాన్ని ప్రభుత్వం తన గుప్పిటలో వుంచుకోవటం, లేదా తనచే యేర్పరచబడిన కమీషనరు-ఇన్‌స్పెక్టర్లు మున్నగువారి చేతుల్లో వుంచటంవలన పంచాయితీలు సరిగా పనిచేయలేవు. ప్రజల సుఖ, సౌఖ్యాలకోసం పనిచేయటమనే ముఖ్య సూత్రాన్ని వదిలేసి, వీటికి ప్రభుత్వం, లేక ప్రభుత్వోద్యోగుల ఆజ్ఞలకొరకు ఎదురుచూడవలసి పట్టుతుంది.

ముఖ్యమైన లోపాలు

పంచాయితీ అధ్యక్షుని ఎన్నిక తరువాత పంచాయితీ దారులు చేసే తీర్మానాలపై అధ్యక్షుడవలంబించవలసిన వైఖరి.

ఇంతకు పూర్వం పంచాయితీ బోర్డులున్న గ్రామాలలో ప్రజలు ముందుగా పంచాయితీదార్లనెన్నుకునేవారు. తరువాత పంచాయితీ మెంబరులంతా కలసి ప్రెసిడెంటును, వైస్ ప్రెసిడెంటును యెన్నుకునేవారు. ఈనాడు రాబోయే పద్ధతి ప్రకారం అధ్యక్షుని ఎన్నుకోవటంలో పంచాయితీ మెంబర్ల ఇష్టాయిష్టము లేమీ లెఖ్ఖచేయబడవు. పంచాయితీ అధ్యక్షుడు సరాసరి ప్రజలనుండే ఎన్నుకోబడుతాడు. ఇదే క్రొత్తపద్ధతి.

దీనివలన పంచాయితీ అధ్యక్షుడు, పంచాయితీ మెంబర్లు ఒకరికొకరు దూరంగా వుండిపోతారు. పంచాయితీ అధ్యక్షుడుకూడా పైనుండి ప్రభుత్వంచే యేర్పాటు చేయబడే మామూలు ఉద్యోగులలాగా తయారైపోతాడు. అతను ఆ పంచాయితీ దార్లకంటె అధికుడననే అహంకారంతో చాలావరకు అతని ప్రవర్తనంతా అలాగే వుంటుంది. ఇందువలన అధ్యక్షునికి - పంచాయితీదార్ల మధ్య తగాదాలు రావడానికి ఎన్నో అవకాశాలు కల్గుతాయి.

అధ్యక్షుని అధికారాలు

ఇలాంటి చెడు ఫలితాలను గలిగించే హంగం ఇందులోనే మరొకటుంది. 'పంచాయితీచే ఆమోదింపబడిన ఏ తీర్మానము పైనా అమలు జరపడానికి వీలులేదని అధ్యక్షుడుభావించే పక్షంలో అట్టి తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపి దాన్ని అమలు జరపడమా? మానడమా అనే విషయమై ప్రభుత్వమునుంచి ఉత్తరువు పొందాలి' అని 7వ సూత్రంలో వుంది.

ఈ సూత్రం ప్రకారం పంచాయితీ దారులంతా ఏకగ్రీవంగా గాని, లేక పంచాయితీదార్లలో మెజారిటీ మెంబర్లుగాని ఆమోదించిన తీర్మానాన్ని తన కిష్టం లేదనే నెపంతో అధ్యక్షుడు అడ్డుపెట్టవచ్చు. దాని అమలులోకి రాకుండా సరిపెట్టవచ్చు. ఇది ఏ ప్రజాసంస్థలోనూ లేని కఠిన నిబంధన. అధ్యక్షుని యెన్నిక విధానం, తీర్మానాలు అమలు పరచడంలో అతని కున్న అధికారం, రెంటిని కలిపి చూస్తే ఆ పంచాయితీ యెలా వుండేది ఇప్పుడు సులువుగా అర్థమౌతుంది. ఈ విధంగా అధ్యక్షునకు నిరంకుశాధికారాలు గలుగజేయటం ప్రజాస్వామిక సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధం.

పంచాయితీదార్లలో మెజారిటీ అంగీకరించిన తీర్మానాన్ని వెంటనే అమలులోకి తేవాలి. ఈ విషయంలో మైనారిటీల కోర్కెలుకూడా చెల్లించడానికి ప్రయత్నించాలి. ఏదో ఒక పార్టీకి మెజారిటీ వున్నదిగదా యని ఆ పంచాయితీవారు చేసే తీర్మానాలన్నీ తమ కనుకూలంగానే చేసుకొని ఎవరూ కూడా వారికిష్టమైన వాటినేచేసుకోరాదు. మైనారిటీ పార్టీవారు చెప్పే వాదనలు కూడా విని వారికికూడా ఎలాంటి కష్టనష్టాలు రాకుండగా చూడాలి.

ఏదైనా పెద్ద వివాదగ్రస్తమైన తీర్మాన మున్నపుడు అంతిమ నిర్ణయంజేసే అధికారం ప్రజలకుండాలి. వీరి తీర్పే ఆఖరు తీర్పుగావాలి. అంతేగాని అధ్యక్షునకుగాని, ప్రభుత్వాధికారులకు గాని అంతిమ నిర్ణయాధికార మివ్వటం ఏ విధంగానూ మంచిదిగాదు.

ఆదాయం

రెండవ తరగతి పంచాయితీలకు గ్రాంటుల నిచ్చే నిమిత్తం ల్యాండ్ రెవిన్యూ మూలంగా వచ్చే రెవెన్యూ మొత్తంనుంచి రూపాకి 12½ పైసలు తక్కువగాకుండగా వుండే ధనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి వుంచుతుందని బిల్లు పేర్కొనబడింది.

మనగ్రామాలలో యేర్పరచబోయే పంచాయితీలలో చాలా భాగం రెండవ తరగతికే చెందుతాయి.

రోడ్లు నిర్మాణం, మరమ్మతు, మురుగు నీటి పారుదల కాల్వలు, దీపాలు, గ్రామ పారిశుద్ధ్యం, మంచినీటి సప్లయి, ప్రాథమిక పాఠశాల గ్రంథాలయం, రేడియోలు, మార్కెట్టు, పశువులనిలచే స్థలం, ఇటీవల ఆయుర్వేద వైద్యాలయం, ఆటస్థలము, తాలింఖానా మున్నగు సౌకర్యాలెన్నిటినో పంచాయితీలు ప్రజలకు చేయవలసి వుంది. ఇవన్నీ చేయాలంటే పంచాయితీల ఆదాయాన్ని పెంపు చేయాలి. ప్రభుత్వాదాయమునుండి 100కి 20 వంతులైనా తప్పనిసరిగా రెండో తరగతికి చెందిన పంచాయితీల కివ్వాలి.

ప్రభుత్వోద్యోగుల పెత్తనం

కంట్రోలు అనే శీర్షిక క్రింద బిల్లులో ఈ విధంగా వుంది. "ఇన్‌స్పెక్టరుగాని, ఆఫీసరుగాని, ప్రభుత్వమున్నా లేక ఇన్‌స్పెక్టరున్నా నియమించిన వ్యక్తిగాని ప్రజాహిత కార్యవిషయంలో పంచాయితీకి ఉత్తరవు లివ్వవచ్చు."

"పంచాయితీ నిర్ణయాన్ని ఆపివేయడానికి, జారీచేసిన ఉత్తరవునుగాని, లైసెన్సునుగాని, అనుమతినిగాని రద్దు చేయడానికి, చేయనున్న పనినిగాని, చేస్తున్న పనినిగాని, నిలిపివేయడానికికూడా ఆయన ఉత్తరవు లివ్వవచ్చు."

దీనివలన పంచాయితీలు పూర్తిగా ప్రభుత్వంచే యేర్పరచబడే సామాన్యపు ఉద్యోగుల చెప్పు చేతులలోనికే పోతున్నాయి. వారిష్టానుసారంగా ఈ పంచాయితీలను ఆడించవచ్చు.

కనుక పంచాయితీల కాళ్ళూ—చేతులు బంధించి ప్రభుత్వోద్యోగుల ముందుంచే ఈ దెబ్బమార్గాన్ని విడనాడాలి. ప్రజల ఓట్లతో ఎన్నుకోబడే పంచాయితీదారు ప్రజలకొరకు పని జేయడానికి సంపూర్ణావకాశాలు గలుగజేయాలి.

అధ్యక్షుడుగాని-ఉపాధ్యక్షుడుగాని యేకారణం చేతనన్నా ఈ చట్టం ప్రకారం నిర్దేశింపబడిన తమ విధులను నిర్వహించ లేకపోతున్నారనో అధికారాలు చెలాయించ లేకపోతున్నారనో, ఇన్‌స్పెక్టరునకు తోచిన పక్షంలో ఆయన యీ చట్టంతోగాని, నియమ, నిబంధనలతో గాని, నిమిత్తం లేకుండగా అధ్యక్ష, ఉపాధ్యక్షులకు భిన్నులైన సభ్యులను నిర్దిష్టకాలంవరకు అధ్యక్ష, ఉపాధ్యక్షుల విధులను నిర్వహించవలసిందని వ్రాతమూలకమైన ఉత్తరవు జారీ చేయవచ్చు.

అసలుకు మోసం తెచ్చే హంగం ఇందులోనే వుంది. గ్రామాన్ని అభివృద్ధిలోకి తెచ్చేందుకు, ప్రజల కవసరమైన పనులు జేసేందుకు సరైన వ్యక్తియని నిర్ణయించుకొని ఆ గ్రామంలో వున్న వేలాది "ఓటరు" తమ అధ్యక్షుడుగా ఎన్నుకున్న పెద్దను ప్రభుత్వంచే యేర్పరచబడే సామాన్యపు ఉద్యోగి ఒక్క కలంపోటుతో తొలగించవచ్చు ననటం ఎంతో దారుణం.

దురుద్దేశ్యాలతో తయారు చేద్దామనుకొన్న పంచాయితీ బిల్లులో ఈ హంగం వుండటంవలన వీటికికూడా "ప్రకాశంగారి గ్రామ కమిటీ"లకు పట్టిన దుర్గతే పట్టితీరవచ్చు.

గ్రామంలో నుండే ఒక పార్టీవారు ఈ పదవి కోసం కాంగ్రెసులోనున్న ఒక గ్రూపు నాయకుని దగ్గర కెళ్ళటం, ఆయన్ని వెంటబెట్టుకొని ఆఫీసర్ దగ్గరికివెళ్ళి తమకాపదవి వచ్చేట్లు యేర్పాటు చేసుకొనిరావటం. వెంటనే రెండో పార్టీవారు మరొక కాంగ్రెసు నాయకుని వెంటబెట్టుకొనివెళ్ళి మొదటవాన్ని రద్దు చేయించి తమ కనుకూలంగావని చేయించుకొని రావటం మొదటపార్టీవారికి సారి మరొక పైఆఫీసరు దగ్గరకు వెళ్ళటం. ఇంకోపార్టీవారు సరాసరి మంత్రులదగ్గరకేవెళ్ళి అర్జీలుపెట్టుకోవటం.— ఈ విధంగా పల్లెగ్రామాలు తగాదాలకు నిలయం, పార్టీలు పెరిగిపోవటం ద్వేషాలు పెచ్చు పెరిగి దెబ్బలాటలు

(మిగతా 10 వ పేజీలో)



రాష్ట్రపతి (ఇటీవలి చిత్రం) డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు తమ మనుమలతో

పంచాయితీ రిపబ్లిక్ - ప్రాచీన భారతీయసంప్రదాయానుగుణంగా స్థాపనేతగు

శ్రీ గుమ్మిడిదల వెంకట సుబ్బారావు

స్వతంత్రభారతంలో స్వరాజ్యం పంచాయితీ రాజ్యంగా ఉండాలని స్వరాజ్యపార్టీ స్థాపకుడు స్వర్గీయ శ్రీ చిత్తరంజన్‌దాసు కలలుకన్నారు. ఈ భావమును గాంధీ మహాత్ముడు కూడా కొంతవరకు ఆమోదించాడు. మంత్రి శ్రీ కల్లూరు చంద్రమౌళిగారి అధ్యక్షమున ప్రచురించబడిన గ్రామ పంచాయితీ బిల్లులోని మంచి చెడ్డలను పరిశీలించడం ప్రతి పౌరుని ధర్మం.

శ్రీ చిత్తరంజనదాసు తరువాత మనరాష్ట్రంలో ఆంధ్రరత్న గోపాలకృష్ణుడు, అల్లూరి సీతారామరాజు గ్రామ పంచాయితీలకు విశేష ప్రాధాన్యమిచ్చారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారికి కూడా పంచాయితీ రాజ్యమందు అభిమానమెంతో. ఆయన ప్రధానిగనున్నప్పుడు నూతన పంచాయితీ చట్టంలోని మూల సూత్రముల నంగీకరించారు. కొన్ని విషయాలలో యిప్పటి బిల్లుకంటె శ్రీ ప్రకాశంగారి సూత్రములే ప్రజలకు ఎక్కువగా ఉపయోగ పడవు. అందుచేత ఆ నివేదికనుకూడా ప్రచురించడం అవసరం.

ముఖ్య సూత్రాలు

పంచాయితీ పరిపాలనకు మూలసూత్రాలుగ రెండు అంశాలను మనం గమనించడం అవసరం.

"లోగడ దేశబంధుదాసు చెప్పినటుల పంచాయితీలు స్వతంత్రసంప్రదాయయుక్తమై, మన రాజ్యాంగ సౌధమునకు పునాదులుగ నుండవలెను. సాధ్యమైనంతలో వీనికి సంపూర్ణ స్వపరిపాలనాధికారమేర్పడవలెను. వీనిపై ఏర్పాటు చెయ్యబడే తాలూకా, జిల్లా, రాష్ట్రం, అఖిలభారత పంచాయితీలకు ప్రత్యేక ఉన్నతాధికారములున్నను గ్రామములకు సంబంధించినంతవరకు వాటిపై అధికారము సలహారూపముగ మాత్రమే ఉండవలెను.

(2) రెండవది; ఈ పంచాయితీలకు గ్రామమందలి అన్నిశాఖల పరిపాలన అప్పజెప్పబడి, గ్రామదొరల వసూలు వ్యయపు హక్కులన్ని దఖలు పడనిచో పంచాయితీలకు ప్రజారాజ్య స్వరూప మేర్పడుట కెట్టి అవకాశము కలుగదు.

గ్రామాల ప్రస్తుతస్థితి

ఇందు రెండవసూత్రం ప్రాముఖ్యాన్ని గ్రహించుటకు నేటి మన గ్రామముల స్థితి యెట్లున్నదో యొకింత జ్ఞాపకం చేసుకొనుట అవసరం.

గ్రామమునకు దామాషా జనాభా 500 ప్రజలేక 100 కుటుంబములనుకొనుచో, ఈ రోజులలో ఒకే గ్రామమందు సాధారణముగ పంచాయితీబోర్డు, కోర్టు, సహకారసంఘము, లేబర్ యూనియన్, దేవాదాయ సంఘం, విద్యాసమితి, కాంగ్రెసు పంచాయితీలు ఆహా సభ మున్నగు సంఘములన్నీ ఎన్నిక పద్ధతిపై యేర్పడుటచే గ్రామ జీవితమున కెట్టి సౌష్ఠవమును కలుగజేయజాలవు. అదిగాక ఎన్నికపద్ధతియే కలహకారిణి, అందు నూరు కుటుంబములలో అరడజనుకు ఎన్నిక సంఘములందుట అవశ్యకమే అగును. ఇంతియకాక, గ్రామాధికారులు ఈ సంఘములలో చేటికిని చెందరు. వీని నన్నిటిని ఒక్క త్రాటిపైకి దెచ్చుటయే ప్రస్తుత పరిస్థితిని బాగుపరచుటకు మూలకీలకం.

ఎన్నిక విధానం

ఇక పంచాయితీలలో ఎన్నిక విధానమెట్లుండవలెనునది ఒక ముఖ్య ప్రశ్న. ఇందు విషయమై ఐరోపా పద్ధతి ననుసరించే మన రాజకీయవేత్తల కొక్కటే పద్ధతి తెలియును. అది ప్రాంతీయ "వార్డు" పద్ధతి. ప్రతివార్డు, లేక పేటనుండి ఒకరు, లేక ఇద్దరు ప్రతినిధుల నెన్నుకొనుట కాని. ఈ పద్ధతికి మాదేశమందు సాంప్రదాయముకాని, బలముకాని లేదని నిస్సంశయముగ చెప్పవచ్చును. పూర్వకాలమందు ప్రసిద్ధిచెందిన చోళ పంచాయితీలలో "పెద్ద"ల కంటె వృత్తులకే హెచ్చు ప్రాధాన్యమివ్వబడింది. ప్రజల వృత్తులందు వృద్ధిగాం దవలెనన్నచో దీనికంటె వేరే మార్గం లేదు. 1882 లో భారత వైస్రాయి రిప్పన్ ప్రభువు ఐరోపా ఎన్నిక పద్ధతులు ఇండియా అనుసరింపక పోవచ్చునని, ఇక్కటి ప్రజాపీకము భావములకును, అలవాటులకును, అనుగుణమగు కులములేక వృత్తి ఎన్నిక పద్ధతులు మున్నగువానిని అమలువరచుట అవసరమని రాష్ట్ర ప్రభుత్వములకు వ్రాసెను. రిపన్ ప్రభువు లోగడ చెప్పిన అంశములను మనమిప్పుడైనను గ్రహింపకుండుట శోచనీయం.

ఈ సూత్రములను మనమున నిడుకొని ప్రస్తుత బిల్లును పరిశీలించుట అవసరం.

బిల్లులోని సూత్రాలు

500 జనాభాగల గ్రామములో లేక పల్లెలకన్న టికిని పంచాయితీలుండవలెనని బిల్లు సూచించుచున్నది. ప్రస్తుతము 5000 జనాభాగల గ్రామం, లేక గ్రామసముదాయమున కొక పంచాయితీ చాలును. ఉత్తరోత్తరాభివృద్ధిననుసరించి అభివృద్ధి చేసుకొనవచ్చును.

(2) ఎన్నిక విషయమై వృత్తిసూత్రమనుట లోనికి రానిదే. మనవృత్తు లభివృద్ధిపొందనేరవు. వృత్తులలో బాగుపడనిదే, దేశమైశ్వర్యవంతము కానేరదు.

(3) గ్రామమునకును మాత్రమే పంచాయితీలో అధికారకర్త్య నెద్దుదగునుండునని బిల్లు సూచించుచున్నది. కాని, మునసబు కరణము పెరిసదుపురు గ్రామ జీవితమునకు మూల విరాములు. వీరుభయులో విచక్షణచేయుట గ్రామజీవితము నభివృద్ధి పరచుటకుగాని, పంచాయితీలను సౌష్ఠవపరచుటకుగాని, సహాయకారి కానేరదు. లోగడ శ్రీ ప్రకాశం సూచించిన విధానంలోవలె వీరుభయులను పంచాయితీకి శాశ్వత కార్యవర్గ సభ్యులను చేయుట సమంజసమని తోచును.

గ్రామమందు పరిపాలనకు సంబంధించిన అన్ని పనులను ఈ పంచాయితీ విధులుగ నుండవలెను అవసరముననుట వీని ప్రత్యేకపాలనకై లోగడ బోర్డు పరిపాలనలోవలె, లేక ప్రస్తుత మునిసిపాలిటీలలోవలె ప్రత్యేక కమిటీలు ఉండవచ్చును.

(5) ప్రస్తుత గ్రామనిర్మాణ మందలి ఆరాధకస్థితి సంతమొందించుటకై మునిసిపాలిటీలలోని పట్టణ ప్లానింగువలెనే, గ్రామప్లానింగుకు ప్రత్యేక పద్ధతి ఏర్పరచవలెను.

(6) ఆర్థికముగ గ్రామమందలి భూమికను అంతయు పంచాయితీయే వసూలుచేసుకొని, వ్యయపరచుకొనుటకు అధికారము ండవలెను. పంచాయితీలకు యితరగ్రాంటులకును, పన్నులకును అర్హతయుండును.

(7) గ్రామపంచాయితీలపై సరాసరి ప్రభుత్వాధికారముండుట నిద్ముకపై బ్రహ్మాస్త్రమువలె నుండును. ఈ పంచాయితీల అజమాయిషీకి ప్రత్యేక తాలూకా పంచాయితీలుండవలెను.

(8) అధ్యక్షుని సరాసరి ఎన్నిక ప్రస్తుత పరిస్థితిలో మంచిదికాదు.

ప్రజలను నమ్మడం మంచిది

ఈ బిల్లులోని ముఖ్యలోపము మన ప్రజలలో ప్రభుత్వమునకు తగు విశ్వాసము లేకపోవడమే కానిచో బిల్లునందు పంచాయితీల అధికారం పరిమితం చేస్తూ, ధనబలం చాలినంతగా లేకుండా చేసి, సర్వాధికారం ప్రభుత్వమే వహించి ప్రస్తుత రూపమును ధరింపకుండెడిదే. ప్రస్తుత మన పల్లె సీమలు అంతఃకలహములతో నిండివున్నమాట నిజమే. కాని, కలతలతో నిండిన ఇండియాలో బ్రిటిషువారు మనలను నమ్మి మనకు అధికారముల నొసంగి పోయిరే! అట్టితరి మన ప్రజను మనమే నమ్మలేమా!

కాని, రెండేళ్ళలో పంచాయితీలనిర్మాణమంతా పూర్తికావలెనని ఈ బిల్లు సూచించుచున్నది. ఇంతముఖ్య విషయమై ఇట్టి తొందరపాటును అనుచితమైనది తోచును. అవసరముగుతో ఇరు సంవత్సరములు, లేక పదియేళ్ళస్థాను నొకటొదిని చేసుకొని, వెంటనేవున్నపంచాయితులు, ఉన్నవాటింగు ఏర్పాట్లతోనైనను ప్రారంభించి, వాని అధికారములు, వృద్ధిపరచి, వానిపై ఆజమాయిషీకి తాలూకా పంచాయితులను గూడ నిర్మించి, క్రమముగా ఐదేళ్ళలోనో, పదేళ్ళలోనో ఈ పనినంతను పూర్తిచేయజాలుట మంచిది. సామాన్యముగ ఒక గొప్పభవనముకట్టుటకైనను ఎదేళ్ళ ఎట్టును. అట్టితరి తరతరములవారి జీవిత సౌష్ఠవమునకును, ఎటుత్వమునకును మహైశ్వర్యమునకును ఆధారములగు ఈ గ్రామ పంచాయితీలు తొందరపాటుతో ఏర్పడినచో కుక్కగొడుగులంతరి బయలుదేరుటయు, వెన్వెంటనే అంతరించుటయు జరుగును. కావున యిట్టి క్రమాభివృద్ధి కనువగు సౌకర్యమునకును ఈ బిల్లునందు తావుండవలెను.

కలకత్తాలో ప్రశాంతి

జైలుపై దాడిచేసినందుకు 30 మంది అరెస్టు

కలకత్తా, జూన్ 23—

హుగ్లీ జిల్లాలో సీరాంపూర్ సబ్‌జెయిలుపైన, మహేశ్‌లో ఒక పోలీసుఠాణాపైన, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థగా వున్న ఒక బట్టలమిల్లు కార్మికుల యూనియన్ కార్యాలయంపైన నిన్న జరిగిన దాడుల సందర్భంలో పోలీసులు దాదాపు 30 మందిని అరెస్టుచేసినట్లు ఇక్కడికి చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

చిన్సురాయ్‌లోని జిల్లా ప్రధాన కార్యస్థానం నుంచి అదనపు పోలీసు బలాలు ఆ ప్రాంతానికి పంపబడినవి అక్కడ నేడు ప్రశాంతి నెలకొన్నదని తెలుస్తున్నది దోషులందరినీపట్టి బంధించడం కోసం పోలీసులు తీవ్రంగా సోదాచేస్తున్నారు

గతరాత్రి దాడులుజరిగిన ప్రాంతాలన్నింటిని హోం మంత్రి కాళీపాద ముఖర్జీ నేటి సాయంత్రం సందర్శించాడు.

దౌర్జన్య చర్యలపై డాక్టర్ రాయ్ నిరసన

బొంబాయి, జూన్ 23—

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ నేటి మధ్యాహ్నం కలకత్తానుంచి బయలుదేరి స్విట్జర్లెండ్‌కు వెళుతూ, విమానంలో ఇక్కడికి వచ్చారు.

ఇటీవల కలకత్తాలో కాంగ్రెసు అభ్యర్థి అపజయాన్ని గురించి అడుగగా, ఈ ప్రపంచంలో ఎల్లప్పుడు ఒక్కరే నెగ్గుతారని అనుకోడానికి వీలులేదని ఆయన అన్నారు.

ఇటీవల కలకత్తాలో జరిగిన సంఘటనలను గురించి ప్రస్తావించి, ప్రభుత్వాన్ని మార్చడం కోసం ప్రజలలో ఒకవర్గంవారు అవలంబిస్తున్న దౌర్జన్య చర్యలను డాక్టర్ రాయ్ తీవ్రంగా నిరసించారు.

కలకత్తాలో వాతావరణం మేఘావృతమై వున్నదని చెప్పితే, కలకత్తా సంఘటనలపై ఇతరత్ర వ్యాఖ్యచేయడానికి ఆయన నిరాకరించారు.

వెటర్నరి కాలేజిలో సీట్లు తగ్గింపు

మద్రాసు, జూన్ 24—

1949-50 సంవత్సరానికి మద్రాసు వెటర్నరీ కాలేజిలో 80 మంది విద్యార్థులను మాత్రమే చేర్చుకోవలసిందిగా మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఇదివరలో ప్రతిఏటా 100 మంది విద్యార్థులు చేర్చుకొనబడేవారు

ఈ యేడాదినుంచే హోసూరులో వెటర్నరీ, లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టర్‌లకోర్సు ప్రారంభింపబడుతుండటం.

ఆయిల్ ఇంజన్లకు
ఈ క్రిందివారిని కలుసుకొనుడు
ది నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ,
పోస్టుబాక్సు నెం. 1616 - - - మద్రాసు 1.
టెలిఫోన్ - 65188.

కుష్ఠు ★ బొల్లి
మొదలగు సమస్త మేహ చర్మవ్యాధులకు
చికిత్స గ్యారంటీ
రు. 1,000 లుబహుమానం
మా "ఆరోగ్య కుష్ఠరోగ సంహారిణి" గుణము లేదని ఋజువుచేయువారికి
వివరములకు కేటలాగు ఉచితము
జయరామ్ అండ్ కో.
(రిజిష్టర్డు)
వనలపూడి, రామచంద్రపురం తాలూకా
తూర్పు గోదావరిజిల్లా

వైద్య గ్రంథములు (హోమియో)
1. ధాతుపుష్టి— 1—8—0
2. సవామేహము— 0—12—0
3. సెగవ్యాధి— 0—8—0
4 Homeo Home—Doctor 0—8—0
గ్రంథకర్త: డా. యస్ కోదండరామయ్య,
ఓలేరు పోస్టు, రేపల్లె తాలూకా

ఈ చిహ్నము
ప్రఖ్యాతిచెందిన లారీని
సూచించును
జార్జి ఓక్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: మద్రాసు
బ్రాంచిలు: బెంగుళూరు - బెజవాడ - కోయంబత్తూరు - మధుర - ఉదకమండలం
సబ్ డీలర్లు: • కాలికట్, తలచ్చేరి: సి. సి. ఆటోమోబైల్స్ లిమిటెడ్ • గుంటూరు: బెజవాడ మోటార్ స్టోర్సు • మంగుళూరు, మెర్కారా: పి. వి. పాయ్ అండ్ కో • నెల్లూరు: టి. ఎస్. ఆటోమోబైల్సు • త్రివేంద్రం, కొట్టాయం, తిరుచూర్: ఆర్. ఎస్. ఎ. రామకృష్ణ చెట్టియార్ • తిరునెల్వేలి: అరసన్ అండు కో. • తిరుచినాపల్లి, కుంబకోణం, పుదుక్కోట: లారి అండ్ డార్బీ.

వసంత కుసుమాకరం.
వెంకటేశ్వరఆయుర్వేదనిలయం.
చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా

ప్రకటన


ఇప్పుడు అన్నిచోట్ల దొరకుచున్నది
తయారుచేయువారు:
ది ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
మద్రాసు
EAZ 1416

లుకోనా
స్త్రీల తెల్లకుసుమ వ్యాధికి దివ్యౌషధము
రెండు రోజులలో గుణమిచ్చును
మోడల్ ఫార్మసి
విజయవాడ


ఆంధ్రప్రభ "సీరియల్"

రాగరేఖ

3

మా అమ్మ మరణించి నాలుగువారాలు ఇంకా గడిచివచో లేదో ఒకనాటిరాత్రి మోహన్ రావడం తనతో వివాహం విషయం అలో ముక్కోతేల్చివెయ్యకపోతే ఇక తన ఆశ వదులుకోమని నిష్కర్షగా చెప్పి వెళ్ళిపోవడం జరిగింది.

మోహన్ తలుపు గబాలువేసి అలా వెళ్ళిపోగానే నేను దుఃఖం ఆపుకోలేకపోయాను. అది చూసే అనంత్ నాదగ్గరకువచ్చి ఏడవకు అక్కా ఏడవకు అని ఓదార్చేడు.

ఆ తర్వాత తమ్ముళ్ళతో కలిసి భోజనంచేసి, పాపకు పాలుపట్టి నిద్రపుచ్చి, నాయన రాకకోసం ఎదిరిచూస్తూ, వీధి అరుగుమీదకూర్చుని వాళ్ళకు ఏవో కథలు చెప్పసాగాను.

నాయన ఒక్కొక్కనాడు భోజనానికి వచ్చేవాడు. ఒక్కొక్కనాడు ఏ హోటల్లోనో, స్నేహితుల ఇళ్ళల్లోనో భోజనం చేశానని చెప్పేవాడు.

వచ్చినది. వచ్చి ఇంటిలో వున్నది తక్కువసేపే అయినప్పటికీ, ఆ కాస్సేపు ఆదరణగా మాట్లాడేవాడు. ఇంటి ఖర్చుకోసం కావలసిన డబ్బు ఇస్తూవుండేవాడు.

ఆరంభంలో పాప సంరక్షణ కొంచెం కష్టంగానే వుండిగాని, ఆ తర్వాత అలవాటైపోయింది. వంట, తమ్ముళ్ళకు చదువులు, పాపసంరక్షణ—అన్నిపనులు ఒక క్రమపద్ధతిలో హైరాన లేకుండా నిర్వహించడానికి అలవాటు చేసుకొన్నాను.

మోహన్ తిరిగి రాలేదు. ఒక్కొక్కసారి అతన్ని గురించి తలుచుకొన్న కొలదీ హృదయంలో పెద్ద తుపానురేగి, సంక్షోభం సంభవించేది. అయితే ఉదయంనుంచి రాత్రివరకు తెమలని ఇంటి చాకిరీలో మోహన్ విషయం ఎప్పుడోగాని జ్ఞాపకానికి వచ్చేదికాదు.

ఇలాంటి వడిలో కాస్త తెరిపికలిగిందంటే పాప కోనే నా కాలక్షేపం. పాపను చూస్తూవుంటే — అది కుంయ్‌కుంయ్‌మని ఏదోమాటాలు పెడుతూవుంటే — చిరునవ్వుల దొంతరలు దాని లేత పెదిమలపైన చిందులాడుతూవుంటే — చూసి ఎంత సంతోషం పొందేదాన్నో చెప్పలేను.

ఒకసారి మోహన్ కాంత కలిసి కారులో పోతూవుండగా చూడానని ఒక స్నేహితురాలు చెప్పింది.

వెళ్ళినా పర్వాలేదు ఏదో కోపంమీద రావడం మానేశాడు. కాని నన్ను తప్పక ప్రేమిస్తున్నాడు. రాకపోడు. ఆకారణంగా కలిగించడు అనే ఆశపోస్తూ వుండేదాన్ని.

అయితే రోజులు, వారాలు, నెలలు గడిచినకొలదీ మోహన్ రాకపోవడంతో అతణ్ణిగురించిన నా కలలుకూడా కల్లలు కాసాగినవి.

అక్టోబర్ నెలలో కాబోలు ఒకనాటి ఉదయం ఇంకా ఎనిమిదిగంటలయినా కాలేదు. పాపకు నీళ్ళుపోసి, పౌడర్ అద్ది—ఉయ్యాల్లో పడుకోపెడుతూవుండగా "నళినీ" అన్న పిలుపు వినిపించింది.

మోహన్! ఒక్క ఉరుకున వెళ్ళి తలుపు తెరిచాను. కారులో నుంచి క్రిందకు దిగి, గుమ్మందాకా వచ్చాడు.

"ఏంచేస్తున్నావు నళినీ" అని అడిగాడు.

"ఇప్పుడే పాపకు నీళ్ళు పోశాను."

"ఇంకాపాప—పిల్లలు తప్పదు. ఛీ! బ్రతుక్కు ఇంక మోక్షంలేదు.

"కంపెనీవాళ్ళ కారిది, బొంబాయి తీసుకువెళదామని వచ్చాను."

"ఇదా సమయం, అందులోను పిల్లల భోజనాలుచేసి స్కూలుకు పంపేవేళ - ఇలాంటప్పుడు ఎలా రాగలను చెప్పు."

"ఇంక ఎలాంటప్పుడు రాగలవు? ఎప్పుడూ నీకీ జంజాటం తప్పదే. ఈ చాదరబండి వదిలించుకొనే వచ్చాను. అవసరంగా నా పని పాడుచేసుకొన్నాను. నిన్ను పూర్తిగా మరచిపోవడానికి - నా మనస్సులో నుంచి నీ స్వరూపాన్ని తొలగించుకోవడానికి ఎంతో ప్రయత్నించాను. అవ్వ కూనలని ఆదివేసురాలిని ప్రేమించి అశాంతి తెచ్చిపెట్టుకొన్నాను. నాగాబుద్ధి చెప్పావు. ఇంక ఇక్కడకు వస్తేఒట్టు" అని దరదర వెళ్లి కారులో కూర్చుని నావైపు చూడకుండానే వెళ్ళిపోయాడు.

> ఇంతవరకు జరిగిన కథ: నళినీ, మోహన్‌ల పరిచయం స్నేహంగా, అనురాగంగా పరిణమించింది. తల్లి అనారోగ్యస్థితినిబట్టి నళిని సురేష్ మెహతాదగ్గర ఉద్యోగంమాట వదులుకొంది. ఒకనాడు నళిని మోహన్‌తో కలిసి బొంబాయిలో ఎగ్జిబిషన్ చూడ్డానికి వెళ్ళి తిరిగివచ్చేసరికి నెలలు నిండిన తల్లి డాక్టరుకు కబురుచెయ్యమంది. డాక్టరు వచ్చింది. తల్లికి ఆయాసం హెచ్చింది. ఆడపిల్లను కని, కుమార్తె చేతిలోపెట్టి కళ్లు మూసింది. ఆతర్వాత సంఘటనలనే ఈ ఘట్టం వివరిస్తుంది—ఎడిటర్.

కొన్నిమాసాలపాటు హృదయంలో అణగిన తుపాను ఈ సారి ప్రళయ భయంకరంగా వీచింది.

అయ్యో! ఎంత దురదృష్టవతిని, భగవంతుడు మా అమ్మని తీసుకుపోయాడు. నన్నైనా తీసుకుపోయాడుకాడు. ఈ ఆవేదన తప్పివుండేదని గుండెపగిలేటట్లు విలపించాను.

ఊరటకోసం పాపదగ్గరికివెళ్ళి ఆ ఉయ్యాల ఎంతోసేపు ఊపాను.

అనంత్ రామూ బడికివెళ్లారు. శేఖర్ దొడ్డిలోని తోటలో ఆడుకొంటున్నారు.

పాపలేచింది. పాలకు వేళయింది. పాలు పడుతూవుండగానే మళ్ళీ ఎవరో తలుపుతట్టారు.

"తలుపు గడియవెయ్యలేదు. లోపలకు రావచ్చు ఎవరోగాని." అన్నాను.

ఆమె ఎవరో లోపలకు వచ్చింది. వయస్సు 30 లేక 35 ఏళ్ళుంటాయేమో అందంగా, ఆకర్షణీయంగావుంది.

వచ్చి దగ్గరగా నిలబడింది, "అలా కూర్చోండి" అని ఒక కుర్చీ చూపాను.

"ఒకవేళ చంద్రాబాయి ఈవిడే కాదు కదా" అని నాకు తోచింది.

"కుర్చీ అక్కరలేదు" అంటూ—నాకు దగ్గరగానే గోడకు చేరవేసివున్న ఒక పీటను వాల్చుకొని కూర్చుంది.

"నాపేరు చంద్రాబాయి" అంది.

"ఆ" అన్నాను.

నాయన్ను వల్లో వేసుకొని అమ్మకు కష్టం కల్గించిన దుర్మార్గురాలు, అమ్మ మనలేని ఇంట్లో అడుగు పెట్టడమా? ఏమిటి ఈ సాహసం ఏమిటి ఈ ధైర్యం అనుకొన్నాను.

ఆపాదమస్తకం నాకు తేళ్లు జెర్రులు పాకినట్లయింది.

"ఇక్కడికి ఎందుకు వచ్చారు? మా నాయన ఇంట్లోలేరు". అన్నాను తీవ్రంగా.

"మీ నాయనకోసంరాలేదు. నీకోసమేవచ్చాను. ఒక్క రెండు నిముషాలు మాట్లాడిపోతాను. నీకు నేనేమీ అపకారం చెయ్యను. అసలు ఎందుకు వచ్చానో తెలుసుకోకుండానే కసరి పొమ్మనడం చదువుకొన్నపిల్లవి నీకుతగునా."

"సరే ఆ పనేమో చెప్పండి" అన్నాను.

"నేను మీ నాయన్ను వల్లోవేసుకోలేదు నన్ను గురించి ఊళ్లోవాళ్లు ఎన్నో చెప్పుతుంటారు. అందులో నూటికి 75 వంతులు అబద్ధం. నేను పెద్దఇంటిదాన్నే. అయితే గ్రహచారం బాగుండక ఎన్నో కష్టాలు వచ్చిపడ్డాయి. బతుకుతెరువుకోసం బడి పంతులమ్మను కావలసి వచ్చింది. ఏవో చిక్కులు వచ్చాయనుకో, ఆచిక్కులు నాతోనేగాని తెల్లారవు. ఇంతకీ మీ నాయనే నాచుట్టూ తిరగ నారంభించారు. ఇప్పుడు ఆయన నన్ను పెళ్ళి చేసుకొంటా నంటున్నారు. దిక్కుమొక్కూ లేనిదాన్ని వదం— వెనక ఏమగదిక్కూ అవసరాలేక— ఏ రోగంవచ్చినా, రొష్టువచ్చినా చాకడవలేక నేను పెళ్ళికి ఒప్పుకొన్నమాటకూడా నిజం. అయితే నలుగురు పిల్లలున్న ఆయన్ను కట్టుకొని ఏం సుఖ పడతా అనే భయం పట్టుకొందనుకూడా — అయితే పసిపాపకోసమనే ఈ చాదరబండి అంతా నెత్తిన పెట్టుకోడానికి సమ్మతించాను."

"పాప నెవరిస్తారు మీకు? పాపకాదు, పిల్లలు నా పిల్లలు, కావలిస్తే మా నాయనను మీరు పెళ్ళి చేసుకొన్నా సరే ఏ చంద్రభాగలో నైనా బ్రహ్మ ముక్కు కట్టుకు దిగినాసరే. పిల్లలమీద మీకేమి అధికారం?"

"ఎందుకు చిటపటల్లి ఆవేశంపాటు శాంతంగా చెప్పేది కడకంటు విను. ఈ పిల్లలు నీపిల్లలు కారు. మీ నాయన పిల్లలు. కోర్టుకువెళ్ళినా పిల్లల పోషణభారం మీ నాయనే వహించాలంటారు. కాని, నువ్వు వహించాలని అనరు. ఎందుకు లేనిపోని వాదంచేస్తావు. ఒక్కసారి ఆ బిడ్డవిమాడవే పిల్లల మనసు తీరకనే జీవితంలో సగంభాగం గడిచిపోయింది. నేను జాగ్రతగా పెంచుతాను. నీ తమ్ముళ్ళని కూడా నిరాదరణ చెయ్యను. నువ్వు వయస్సులో వున్నదానవు. చదువుకొన్నావు. ఏమేమో పరీక్షలు ప్యాసైనావని — ఏ ఉద్యోగమైనా చేసుకోగలవని మీనాయన నాతో చెప్పారు. చక్కగా ఏదో ఉద్యోగం చూసుకో, ఎవరినైనా పెళ్ళిచేసుకో, జీవితంలోని సౌఖ్యాన్ని, యౌవనంలోని ఆనందాన్ని అనుభవించు నీకెందుకీ చెరకు!"

సీసాలో పాలు అయిపోయాయి పాప ఇంకా ఏడుస్తోంది. మరికొన్ని పాలు తీసుకురావడానికి నేను లేవబోగా పాపను నా చేతినుంచి ఆమె అందుకొంది.

నేను పాలు తీసుకురాగానే తనే పట్టింది. కాస్సేపు ఎత్తుకొని హాలులోనే త్రిప్పింది. ఆమె ముఖంలో ఆనందం వెల్లివిరిసింది.

"ఆమెను గురించి విన్న వదంతులన్నీ కింవదంతులే కావచ్చు. లేనీ పాపను తీసుకువెళ్ళి

(మిగతా 9 వ పేజీలో)



రోటరీ కన్వెన్షన్—రోటరీ సంస్థ 40వ వార్షిక సమావేశం ఈమధ్య న్యూయార్క్‌లో జరిగినప్పుడు 50 దేశాల ప్రతినిధులు దానిలో పాల్గొన్నారు. (1) మిస్టర్ విల్లీ సి. కె. హాన్సన్ (కోపెన్‌హాగన్, డెన్మార్క్) (2) మిస్టర్ జోసే ట్రుజిల్లో (హవానా, క్యూబా) (3) శ్రీమతి పి. కె. కోటక్ (ఇండియా) (4) మిస్టర్ లాంగ్స్‌డ్రాఫ్ (లక్జెంబర్గ్) (5) డాకర్ షీన్‌వెన్‌హూ (చైనా) ప్రతినిధులను (ఎడమనుంచి కుడివైపుకు) పై చిత్రంలో చూడవచ్చు.

(1) శ్రీ దయానంద్ కొఠారీ (ఇండియా) (2) మిస్టర్ ఫిబిలో దాస్బిం (కొలంబియా), (3) మిస్టర్ జోసె యుబుడి (కొలంబియా), (4) శ్రీమతి ఇందిరా కొఠారీ (ఇండియా), (5) జోయానావెల్ష్ (మార్షల్ టౌన్, అయోవా), శ్రీ వి. కె. మన్‌నేటా (ఇండియా)లు (కుడినుంచి ఎడమకు) జూన్ 12 తేదీన న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్స్‌లో జరిగిన అంతర్జాతీయ రోటరీ కన్వెన్షన్ 40 వ వార్షిక సమావేశసందర్భంలో పాల్గొన్న దృశ్యం

అన్ని పనులకు ఉపయోగించే క్రూడ్ ఆయిల్ ఇంజన్ నిర్దుష్టంగా పనిచేస్తుందని ప్రఖ్యాతిగాంచినవి

RN "రస్సెల్ అండ్ న్యూబెరీ" క్రూడ్ ఆయిల్ ఇంజన్

రెడీ స్టాక్‌లో నుంచి. రెండు సైజులు: 7 - 10 హార్స్ పవర్, 10 - 12 హార్స్ పవర్ లలో లభిస్తాయి.



వీనితో ఈ క్రింది యంత్రాలను నడపవచ్చు
1. వాటర్ పంప్స్, 4"×4" సైజు.
2. సినిమా జనరేటర్స్.
3. షుగర్ కేన్ క్రషర్స్.
4. రోటరీ ఆయిల్ మిల్స్.
5. రైస్ హల్లర్స్.

7|10 H.P. and 10|12 H.P. క్రూడ్ ఆయిల్ ఇంజన్

మెకానిజమ్ అతి సూక్ష్మం. దీనిని నడపడానికి అయ్యే ఖర్చు కూడా బహు స్వల్పం.

ఇతర వివరాలకై క్రింది విలాసానికి వ్రాయండి; లేక స్వయంగా వచ్చి సంప్రతించండి

జయమ్స్ ఇంజనీరింగ్ కో

41, లింగిచెట్టి వీధి, మద్రాసు 1, ఫోన్: 86363, GRAMS: "JENCOM
37/38, సిల్వర్ జూబిలీ పార్క్ రోడ్, బెంగుళూరు సిటి, GRAMS: "JAYEMS"
14/246, ఒప్పనకారా స్ట్రీట్, కోయంబత్తూరు, GRAMS: "JAYEMS"
8588, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాదు, GRAMS: "JENCOM

CHITRAKALA

గ్యారంటీ! బహుమతులు! గ్యారంటీ!

రూ. 26,000 గెలవండి!

గవర్నమెంటు రిజిష్టర్డు నెం. 642 · పోటీ నెం. 33

దీనియొక్క సీలు అన్సరు మద్రాసు ప్రీమియరు బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారివద్ద సీలుచేసి వుంచడమైనది. సీలు అన్సరుతో అంతా రైటుగా పంపినవారికి రు. 16,000 లు మొదటి బహుమతి. మొదటి రెండు వరుసలు రైటుగా పంపినవారికి రు 6,000 లు రెండవ బహుమతి. మొదటి ఒక వరుస రైటుగా పంపినవారికి రు 2,500 లు మూడవ బహుమతి. మొదటి రెండు సంఖ్యలు రైటుగా పంపినవారికి రు. 1,000 నాలుగవ బహుమతి. హెచ్చుచతురములు పంపినవారికి రు. 500 లు ఐదవ బహుమతిన్నీ యివ్వబడును.

58

పోస్టుచేయుటకు ఆఖరు దినము 9-7-49 · ఫలితములు 19-7-49

ప్రవేశరుసుము 1 చతురముకు రు. 1-0-0

6 చతురములకు రు. 5-0-0

ఈ చతురములో 7 మొదలు 22 వరకు గల సంఖ్యలు వాటి అడ్డము, నిలువు, మూలగాగాని వేసి కూడినచో 58 మొత్తం రావలెను. ప్రతి చతురములోను ఒకసంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను. ప్రవేశరుసుము మనియార్డరుద్వారా గాని, పోస్టల్ ఆర్డర్ద్వారాగాని పంపి, తెల్ల కాగితంపైని యెన్నిచతురములైనా వేసి 6 చతురములకు రు. 5/- లు చొప్పున పంపవలెను. మనియార్డరు కట్టిన రసీదు చతురములతోపాటు పంపవలెను. ఫలితములకు 0-2-0 కవరుపై మీ అడ్రసు వ్రాసి పంపవలెను. ప్రవేశ రుసుములనుబట్టి పై బహుమతుల సొమ్ము మార్చబడును. ఈ పోటీ విషయములో మేనేజరుగారి తీర్పు ఖాయముగా నుండును. మద్రాసులో వున్నవారు మా ఆఫీసుకు 9-7-49 తేదీ సాయంకాలం 5 గంటలవరకు వచ్చి చతురములు సొమ్ము కట్టవచ్చును.

నెం. 31 సీలు అన్సరు 50 మొత్తం

19	5	10	16
12	14	17	7
18	11	8	13
6	20	15	9

మనియార్డర్లు, చతురములు యీ క్రింది అడ్రసుకు పంపవలెను:

THE PRABHAT TRADING CO., (A.P.)
16, Sunkurama Chetty St., Madras.

ఉల్లాసానికి, చర్మం నిగనిగ లాడడానికి మలబార్ లిండా అత్యుత్తమమైనది.

ఇది పరిశుద్ధమైన, అప్పుడే తీసిన వేపనూనె కలిగివుంటుంది.

FAS-461

VEGETABLE SOAP WORKS, CALICUT.
PROPRIETORS: SAIT N.P.& Co., LTD.
CALICUT-BOMBAY. 2. MADRAS-1

పదిహేను రోజులవరకే ఈ తగ్గింపు సౌకర్యం



జ్యువెల్స్ అమర్చిన లివర్ గడియారాలు. గడియారాలన్నీ స్విట్జర్లాండ్‌లో తయారైనవి. గట్టియంత్రాలు. మన్నికగలవి. అందమైన ఆకారం. ప్రతిదీ అయిదు సంవత్సరాలు గ్యారంటీ చేయబడింది. మూడు జ్యువెల్స్ ఫ్లాట్‌షేప్ క్రోమియం రు. 11/-, సుపీరియర్ రు. 13/-, అయిదు జ్యువెల్స్ క్రోమ్ రు. 18/-, గోల్డ్ ప్లేటెడ్ రు. 20/-, 15 జ్యువెల్స్ రు. 30/-, 5 జ్యువెల్స్ రెక్టాంగ్యులర్ కర్వ్. డోమ్యు అప్ క్రోమియం కేసు రు. 27/-. అయిదు జ్యువెల్స్ రోల్డ్‌గోల్డు 10 సంవత్సరాలు గ్యారంటీ రు. 33/-. ఏడు జ్యువెల్స్ రు. 38/-. 17 జ్యువెల్స్ రు. 60/-. పెండెంట్ రు. 13/-, పాకెట్‌వాచ్ రు. 12/- లు. పోస్టేజి అదనం. ప్రతి ఆర్డరుతోను ఒక ఫౌంటెన్ పెన్ ఉచితం. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి.

CALCUTTA WATCH CO., (Sec 220 V) Post Box No. 12203, CALCUTTA-5.

మహాలక్ష్మి మెటల్ వర్క్సు
విజయవాడ



"లక్ష్మి బ్రాండ్"
అల్యూమినియం పాత్ర సామానులు అన్ని రకములు దొరికేచోటు.
వివరాలకు వ్రాయుడు.

పంటలు నూర్చుడు మిషను

డెన్మార్కు దేశములో తయారుచేయబడిన మిషను. వరి, రాగి, జొన్న మొదలగు ధాన్యములను అతి త్వరలో శుభ్రముగా నూర్చును. గంటకు 10 బస్తాల ధాన్యం వేరుచేయును. ఒక బస్తాకు రెండు అణాలు మాత్రమే ఖర్చు అగును.

పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

ఎస్. వి. ఎల్. అగ్రికల్చరల్ అండ్ ఆటోమొబైల్ స్టోర్సు, ఏలూరు.



"బంటి మార్కు"
ఐస్ కేండీ ప్లాస్కు
అరు పైంటులు

ఇదివరకటికన్న అభివృద్ధి చేయబడింది. ఎక్స్‌ట్రా స్ప్రింగ్ గ్యారంటీడ్ క్వాలిటీ. ఫుల్ క్రోమ్ ప్లేటెడ్ ఎవర్ బ్రైట్

డాం. డజను రు. 360/- రిటెయిల్ డజన్ రు. 240/- లు

JAMAL'S CORNER SHOP,
Evening Bazaar, P.T., Madras.

అమృతాంజనం

రోమ నిర్మూలనకు వాడండి
రిజిష్టర్డ్ నం.790
రాజారాణి స్నో
వెసబ్బులుగల పెట్టె వెల ఒక రూపాయి
టి. వి. లాల్ & క్లో, బొంబాయి. 2

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.
హెచ్చరిక:—అశాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజో-విమోచని" తీసికొనుడు. నిరపాయమైనది. ఎటువంటి పరిస్థితులలోను, 4, 5 మాసములుగా నిలిచిపోయినను. 24 గంటలలో తిరిగి ఋతుస్రావము ప్రారంభమగును గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు. 3—8—0. వి. పి. అ 0—13—0 లు. రోధకి : సంతాన నిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు. ఒక మారు కడుపులోనికి తీసికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును ఖరీదు శాశ్వతమునకు రు. 5/- తాత్కాలికము రు. 2-8. వి. పి. అ. 13 జాబు యింగ్లీషులో వ్రాయుడు.
KAVIRAJ—M. BHATTACHARYA
(A.M.) KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA,
120|1|L. Upper Circular Road, Calcutta, 9

గనోక్యూర్
ఉబ్బసెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

నారసింహ లేహ్యము
(బంగారు చేరినది)

మేహములు, నిక్కాశ, నిస్సత్తువ, క్షయవ్యాధులు, అతిమూత్రము, పాండురోగము మొదలగువాని నివారించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది 2 డబ్బీలు వాడుడు. 20 తులముల డబ్బీ రు. 3-4-0. వి. పి. చార్జి ప్రత్యేకం
పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద వనమూలం, పెరిడేపి, నెల్లూరు జిల్లా.

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, నిరపాయమైన ఋతుప్రవర్తిని (గవర్నమెంటు రిజిష్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యథాప్రకారము మొదలు పెట్టును. రు. 5-0-0 సంతాన నిరోధమునకు వర్తిని తాత్కాలికము రూ 3. ఎల్లకాలము రూ. 6-0-0. వి. పి. అణాలు 14.
(బలబీజము) నిస్సత్తువవాని, బాలకాలు ఒదుకి బలము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 2. తోడికి మందు రూ. 2. వి. పి. అణాలు 0-14-0.
KAVIRAJ R. N CHAKRAVARTY (A.P.),
Bhowanipore : CALCUTTA 25
Stockists: APPAR & CO., 286 Netaji Subash Ch. Bose Road or Esplanade, MADRAS.

నరిసిన వెంట్రుకలకు స్వస్తి
రంగులేవీ ఉపయోగించవద్దు. ఆయుర్వేద శాస్త్రరీత్యా సిద్ధపరచిన మా సుగంధ తైలాన్ని వాడండి. నరసిన వెంట్రుకలు నల్లబడతాయి ఇక నరిసిపోవు. ఈ సుగంధ తైలం మెదడుకు శక్తి నిస్తుంది. మైకాన్ని, తలనొప్పిని పోగొడుతుంది చూపుకు బలాన్నిస్తుంది. కొంచెం నెరసివుంటే రు. 2-8-0 వెలగల సీసాను వాడండి. అంతకంటె ఎక్కువగా నెరిసివుంటె రు. 3-8-0 సీసా. తల పూర్తిగా నెరిసివుంటే రు. 5-0-0 ల సీసా గుణం ఇవ్వకపోతే డబ్బు వాపస్. వివరాలకు.
VISHWAKALYAN AUSHADHALOY (2)
Post Box No 7895 Calcutta-12

రక్తమును వృద్ధిచేయుటకు
అమోఘమైన
రసాయనము
బొంబాయి జండు ఫార్మసీవారి
హెమో ఫెరమ్
ఇందు లివర్ యక్స్‌ట్రాక్టు, ఆయం, కాల్షియం గ్లిసరో ఫాస్ఫేట్సు, మొదలగునవి గలవు
దీని సేవచే పాండురోగమునుండి తప్పించుకొని నూతన రక్తమును, బలమును, శక్తిని బడయగలరు
జండు ఫార్మసీ ఏజంట్లందరివద్దను దొరకును. లేనిచో దిగువ వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును ఒక 2 ఔన్సు బుడ్డీ ర్పా 2/-.
దామోదర్ అండు కంపెని
113, నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-3
బ్రాంచి: ఆఫ్రికన్ షాప్ బిల్డింగ్సు, బెజవాడ
ZANDU

ఆఫ్రికా ఖండంలో శ్వేతజాతుల కుతంత్రాలు — ఆచార్య రంగా విమర్శ

జాతి విద్వేషం ఫలితంగా ఇటీవల దక్షిణాఫ్రికాలో ఆదివాసులకు, భారతీయులకు మధ్య జరిగిన సంఘర్షణలే తూర్పు, పశ్చిమ ఆఫ్రికాలలో సంభవించే ప్రమాదంకూడా లేకపోలేదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ ఎన్. జి. రంగాగారు జూన్ 23 వ తేదీని లండన్‌లో ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరితో అన్నారు.

కెనడాలో జరిగిన వ్యవసాయోత్పత్తిదారుల మహాసభలో పాల్గొన్న పిమ్మట స్వదేశానికి బయలుదేరుతూ ఆసియాలోని వలసరాజ్య ప్రజల కోసం ఇండియాలో కాంగ్రెసు పార్టీ ఏవిధంగా కృషిచేస్తున్నదో, అదేవిధంగా బ్రిటన్ కూడా కృషిచెయ్యవలెనని లేబర్ పార్టీ నాయకులతో తాను చెప్పానని శ్రీ రంగాగారు అన్నారు.

ప్రజాస్వామిక సిద్ధాంతాలను అమలు జరపడంవల్లనే ఆసియాలో కమ్యూనిజం ప్రాబల్యాన్ని నిరోధించవచ్చు సాధ్యమవుతుందని చెప్పి, రంగాగారు ఈ విధంగా అన్నారు:

"తూర్పు, పశ్చిమ ఆఫ్రికా ప్రజలకు ఒక నిర్దిష్టమైన గడువులోపుగా, అంటే ఏ 20 లేక 30 ఏళ్ళకైనా స్వపరిపాలనాధికారాన్ని ఇస్తామని బ్రిటన్ ప్రకటించాలి ఈ విషయాన్నే నేను బ్రిటిష్ ప్రతినిధులకుకూడా విశదీకరించాను "

లండన్‌లో వున్నప్పుడే ఇంపీరియలిజం వ్యతిరేకమైన పీపుల్స్ కాంగ్రెస్‌లోని తన సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొని ఆ సంస్థలోని ఆఫ్రికన్ కాలనీల ప్రతినిధులతో శ్రీ రంగాగారు ముచ్చటించి కొంత భోగట్టా సేకరించారు

ఇటీవల దక్షిణాఫ్రికాలో సంభవించినట్టి అల్లరులు ఉగాండా కెన్యాలలో వ్యాపించవచ్చునని, ముఖ్యంగా గోల్డ్‌కోస్ట్ ప్రాంతంలోనే కల్లోలం రేగవచ్చునని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ రంగాగారు ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నారు:

"ఈ కాలనీలలోని యూరోపియనులు తమ స్వదేశాలలోని వారికంటె ఎక్కువ ఇంపీరియలిస్టులన్నట్లు కనబడతారు. ఈ కాలనీలలో భారతీయులు ఆదివాసులకు, యూరోపియనులకు మధ్య 'దళారీ'లు మాత్రమే. భారతీయులలో అనేకులు ఎక్కువగా వర్తకంకోసం వచ్చినవారు ఇక వాణిజ్యాన్నే వృత్తిగా ఎన్నుకొనగోరేవారి కెలిసి లేదు ఉన్న ఆదివాసులకు తాము ఒక్క భారతీయులతో మాత్రమే పోటీపడగలమని గ్రహిస్తారు. ఈ అవకాశాన్ని శ్వేతజాతీయులు తమ స్వలాభానికి వినియోగించుకొంటారు ఆదివాసుల భారతీయులపైకి పురికొల్పుతారు దీనితో విదేశాధిపత్యం మాట అడుగున పడిపోతుంది

"ఇంపీరియలిజం వ్యతిరేకమైన పీపుల్స్ కాంగ్రెస్‌లో ఆదివాసులు, భారతీయులు కూడా సభ్యులు. ఈ కాలనీలలో ఆదివాసులు, భారతీయులు కలిసి మెలసి నివసించడానికి వీలుగా ఉభయ జాతుల వారి మధ్య సౌహార్ద్ర సామరస్యాలను పెంపొందించడానికి ఇండియా ప్రభుత్వంగాని, ఇండియన్ కాంగ్రెస్ గాని పూనుకోవాలన్న నా యాచనను వీరు నాయకులు ఆమోదించారు.

ఈ కాలనీలలో పరిస్థితులను చక్కబరచదగు మార్గాల అన్వేషణకు మార్గాలను యోచించి, నిర్ణయించడానికి రాజకీయాలతో నిమిత్తంలేని ఒక ఉపసంఘం - భారతీయ నాయకులతోను, ఆఫ్రికన్ నాయకులతోను ఏర్పడి, అక్కడకు వెళ్ళాలని మేము యోచిస్తున్నాము.

ఆఫ్రికాలోని బ్రిటిష్ కాలనీలలో ఫెడరల్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచెయ్యడం భారతీయులకు ఎలాగే ఆదివాసులకు కూడా అయిష్టమైనదని దక్షిణాఫ్రికాలో శ్వేతజాతీయులు పెట్టిపెట్టిన కల్లోలమే ఇక్కడకూడా పునరావృతం కాగలదని ఉభయుల భయం కూడా.

'ఆఫ్రికాలోని ఇతర ప్రాంతాలలో ఆదివాసులకు, భారతీయులకు మధ్య విరోధ విద్వేషాలు కల్పించడమనేది బ్రిటిష్ వారికిగాని, మరే ఇంపీరియలిస్టులకైనాగాని అనర్థకరమే కాగలదు "

రంగుజాతి ప్రజలమధ్య సహకారం

డర్బన్, జూన్ 23—

దక్షిణాఫ్రికాలోని రంగుజాతి ప్రజల మధ్య సహకారం పెంపొందించడానికి దోహదమిచ్చే తీర్మానాలను గురించి చర్చించడానికి నెటాల్ భారతీయ కాంగ్రెస్ రేపు ఇక్కడ సమావేశమౌతున్నది

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానానికి అనుగుణంగా రౌండ్ టేబుల్ సభను శీఘ్రంగా జరపాలన్న మరొక తీర్మానాన్ని గురించికూడా ఈ కాంగ్రెస్ చర్చిస్తుంది

టోకియో, జూన్ 24—

జపాన్ దక్షిణ తీరంలో మంగళవారంనాడు తుపాను దెబ్బకు మొత్తం 150 మంది మరణించారనీ, 178 మంది కానరావడంలేదనీ జపాన్ పోలీసువారు ప్రకటించారు.



గస్టావ్ రాజు జన్మదినోత్సవం సందర్భంలో జూన్ 16 వ తేదీని న్యూఢిల్లీలో తాను చేసిన విందులో స్వీడిష్ రాయబారి ప్రధాని నెహ్రూకు స్వాగతమిస్తున్న దృశ్యం

పట్టు పరిశ్రమ పరిశోధనాలయం

మిల్లు యజమానులనుంచి కోటిన్నర రూపాయల విరాళం

న్యూఢిల్లీ, జూన్ 22—

సిల్కు, కృత్రిమపు సిల్కు పరిశ్రమాభివృద్ధికి ఒక పరిశోధనాలయాన్ని స్థాపించడానికై బొంబాయి సిల్కు పారిశ్రామికుల సంఘంవారు కోటిన్నర రూపాయల విరాళమిస్తారని నేడొక ప్రకటనలో పేర్కొనబడింది.

సిల్కు, రేయన్ వస్త్రాల నేత, వాటికి అవసరమైన కాలు మున్నగు విషయాలలో పరిశోధనలను జరిపించడానికి ఇండియా ప్రభుత్వానికి ఈ విరాళమివ్వబడింది.

రాత్రివేళ విమానటపా సర్వీసు

తిరిగి అక్టోబర్ 1 వ తేదీనుంచి ప్రారంభం కాగలదట

నైరోబీ, జూన్ 23—

రాత్రివేళ విమానటపా సర్వీసు తిరిగి అక్టోబర్ 1 వ తేదీనుంచి ప్రారంభించబడగలదని, ఈ సర్వీసు ప్రయాణికులకుకూడా వినియోగపడగలదని ఇండియా రవాణా శాఖామంత్రి మిస్టర్ కిద్వాయ్ నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ఇండియా మత్స్య పరిశ్రమాభివృద్ధి

ఆటంకాలపై మిత్రరాజ్యసమితి ఉపసంఘానికి నివేదిక

లేక్‌సక్సెస్, జూన్ 23—

ప్రపంచదేశ సంపదల సమస్యలపై పరిశీలన జరిపే మిత్రరాజ్య సమితి ఉపసంఘం వారికి సమర్పించడానికి, మద్రాసు మత్స్య పరిశోధనాలయానికి చెందిన హెచ్. శ్రీనివాసరావు గారు ఒక నివేదికను తయారుచేసి, దానిని క్రింది విధంగా పేర్కొన్నారు:

'ఇండియా మత్స్య పరిశ్రమను ఆధునిక పద్ధతులపై అభివృద్ధి చెయ్యడానికి ఇండియన్ ప్రభుత్వానికి ఆర్థిక, సాంఘికదుస్థితి ఆటంకపడుతున్నది వారికి పెద్దదైన ఒక పెద్ద సమస్య.

"రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల సహాయంతో దేశ సముద్రతీరాలలో చేపలను వృద్ధిచెయ్యగల చెరువులను ఏర్పాటు చేసుకొనడం సాధ్యపడగలదు "

టోకియో, జూన్ 24—

యోవడెంలో రసాయన పరిశ్రమాగారంలో ఒక టాంకు ప్రేలగా 11 మంది మరణించడం, 53 మంది గాయపడడం జరిగింది. ఈ ఫ్యాక్టరీ యోకహామా, టోకియోలమధ్య వుంది.

పదపద పింత!
ది 11-6-49 తేదీన శ్రీ జంధ్యాల ప్రేపా రావుగారు నెల్లూరునుంచి వ్రాస్తారు:
"... ఎంత మందినో ఆది నిమిషములమీద ... మా దన్నకవాదము ... విశ్వసించుచున్నాము ... దయచేసి మరి రెండు సీసాలు పంపవలెను ప్రార్థన.


తేళ్లుపిల్లల్నిపెడుతూన్నాయి
6 బిళ్ళల ప్యాకెట్టు	0—2—6.	36 బిళ్ళల సీసా	0—14—0.
12 ప్యాకెట్లు (డజను)	1—8—0.	12 సీసాలు	9—0—0.
12 డజన్లు (గ్రోసు)	16—8—0.	24 ,,	17—0—0
గమనిక
1. 6 సీసాలకుగాని, 6 డజను పెట్టెలకుగాని పోస్టేజి పది అణాలే; ప్యాకింగు వేరు.
2. డజను సీసాలుగాని, గ్రోసు ప్యాకెట్లుగాని అన్ని ఖర్చులూ మేమే భరించి పంపుతాం.
3. డజనులోపు ప్యాకెట్లు వి. పి. లేదు. 0—3—0 స్టాంపులు పంపితే శాంపిలు పంపుతాం.
అన్ని పెద్ద పట్టణాలలోనూ స్టాకిస్టులు కావాలి
ఆంధ్రదేశం అంతటనూ సరుకు సప్లయిచేశాం, అన్ని మంచి షాపులలోనూ దొరుకుతుంది. మీకు దగ్గర షాపులో అడగండి లేదంటే ఇంత మంచి మందులేని షాపువల్ల ప్రజలకేం ఉపయోగమో ఆశ్చర్యంగా అడిగి వెంటనే మాకు వ్రాయండి.
స్టాకిస్టులు.—1. శ్రీ దేవరపల్లి సూరన్న, రామచంద్రపురం, 2. శ్రీగోపాలకృష్ణ మెడికల్ స్టోర్సు, రాయవరం, 3 ది భారత్ మెడికల్ స్టోర్స్, ఏలూరు.
తేలుమందుడిపో, పిఠాపురం

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు : మచిలీపట్టణము స్థాపితము : 1923
రజతోత్సవ సర్టిఫికేట్ల విడుదల
బ్యాంకుయొక్క రజతోత్సవ సందర్భమున బ్యాంకువారు మూడు సంవత్సరముల సర్టిఫికేట్లను యీ క్రింది రెండు తరగతులవారిగా 20-11-48 తేదీనుండి 30-6-49 వరకు జారీ చేయుటకు నిశ్చయించినారు
ప్రస్తుతము చెల్లించవలసిన మొత్తము	మూడు సంవత్సరముల అనంతరం తీసుకొను మొత్తము
రు 450/— లు.	రు 500/— లు
రు 900/— లు.	రు. 1000/— లు.
తదితర వివరము లే ఆఫీసునందైననూ తెలుసుకొనవచ్చును.
త్యాగరాయనగర్ ఆఫీసు. 81-82, పాండీ బజార్ | మద్రాసు బ్రాంచి: 378, ఎస్ప్లనేడ్ | మైలాపూరు ఆఫీసు: 49, కచేరీ రోడ్డు
ఉత్తర సర్కారులందంతటనూ, ఒరిస్సా రాష్ట్రములోను మా ఆఫీసులు కలవు.
వారణాశి కృష్ణమూర్తి,
యం ఏ బి. కాం., యల్. యల్ బి., సి. ఎ. ఐ. ఐ. బి., జనరల్ మేనేజర్.

కలరు కుంకుమ
నూతనమైన రకములు తయారు చేయబడును
మొత్తముగాను, చిల్లరగాను విక్రయించబడును
టి. గురుస్వామి శెట్టి
నెం. 111, అదియప్పనాయక్ వీధి — — — జి. టి. మద్రాసు-1.

మోటార్ భీమా

మీ మోటారు బండ్లను వాన్‌గార్డ్ మోటార్ భీమాకు మిక్కిలి పెద్దదియు ఆభివృద్ధికరమైనది యు, సరియైన ప్రీమియము రేట్లును, ఆలస్యము లేకుండ క్లెయిములు పరిష్కరించుటయు పేరుగాంచి నట్టియు మోటార్ భీమా సంస్థవద్ద భీమా చెయ్యండి.
The VANGUARD FIRE & GENERAL INSURANCE Co., Ltd., Head office: MADRAS.1
ఆంధ్ర బ్రాంచి:
ప్రకాశంరోడ్డు - గవర్నరుపేట - బెజవాడ

తారాబలం-చంద్రబలం

[జూన్ 26 వ తేది ఆదివారంనుంచి జులై 2 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి :

వృషభంలో కుజ, బుధ ; మిధునంలో సూర్యుడు, కర్కాటకంలో శుక్రుడు, సింహంలో శని, కన్యలో కేతువు, మకరం గురువు; మీనంలో రాహువు; మిధున, కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు.

ఈ వారం బంగారు ధర మొత్తంమీద తేజీగానే ఉంటుంది అయితే 27 30 తేదీలలో మందీ కనబడే అవకాశాలున్నవి.

వేరుసెనగ పప్పు, నూనె ధరలు యీ వారం తేజీ అవుతవి

వనువు ధర లోగడకన్నా కొంత మందీగా ఉంటుంది.

మేషం [అశ్వని, భరణి, కృత్తిక 1 వ పాదం.]

ఇంటి పరిస్థితులు మీకు అంత శాంతియుతంగా కనబడవు ఆత్మీయులు అనుకొన్నవారితో అనేక మందితో ఎందుకో ఒకందుకు కలతపడవలసి వస్తుంది కుజ, బుధులు చాలా సన్నిహితంగా సంచారం చేయటం ప్రస్తుతం మీ కుటుంబ విషయాలలో అనుకూలం కాదు. పిల్లల ఆరోగ్యం బాగుండదు బయటి వ్యవహారాలలో గత వారం కన్నా మరికొంత బాగుంటుంది; మిత్రులవల్ల ధైర్యం కలుగుతుంది నగలు, వస్త్రాలు మొదలైన వాటికై డబ్బు ఖర్చు ఎక్కువగా జరుగుతుంది స్త్రీ-మూలంగా చిన్న వ్యాజ్యాలు కొన్ని ఏర్పడుతవి. వృత్తి, ఉద్యోగాలలోని చిక్కులు యింకా కొంతకాలందాకా అలాగే ఉంటవి. ఇతరుల చేతులలో చిక్కుపున్న డబ్బుకోసం వ్యవహారాలు సాగించవలసివస్తుంది, రేసు స్పెక్యులేషన్‌వంటి వాటిలో లాభంకన్నా నష్టమే యెక్కువ 30 1 లలో శ్రమ, గౌరవం, పెద్దవారివల్ల ఆదరం, ఆభిమానం, మిత్రులవల్ల కార్యసిద్ధి.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి మృగశిర 1 2 పాదాలు]

ఈ రాశిలో కృత్తికా నక్షత్రం వారికి ప్రస్తుతం వృత్తి వ్యాపారాదులలో లోగడకన్నా అనుకూలంగానే ఉంటుంది అయినా ప్రారంభంలో అంత సుఖవంతంగా, స్పష్టంగా కనబడదు స్థలం మార్పులు రాగల అవకాశాలున్నవి. మీ గతవారపు వృత్తి ఉద్యోగాలను గురించి, ముఖ్య వ్యవహారాలను గురించి ఒక నిర్ణయం చేసుకొనలేకుండా ఉంటారు అకస్మాత్తుగా ఒక మిత్రుని మాట సహాయంవల వ్యవహారపు చిక్కులు తీరే సూచన తెలుస్తుంది. పెండ్లి మొదలయిన శుభకార్యాలు నెరవేరే అవకాశాలున్నవి; అయితే, ఆ సందర్భంలో డబ్బుకు కొంత యిబ్బందిగా ఉండవచ్చు. అన్నదమ్ములవంటివారి మూలంగా ధననష్టం, తనవారితో కలహాలు వస్తవి. జూదంవంటి వ్యవహారాలలో దిగరాదు పైత్యప్రకోపంవల్ల వ్యాధియ భాగంలోను, జీర్ణకోశంలోను అనారోగ్య బాధ ఏర్పడుతుంది దేవీస్తోత్ర పారాయణం మంచిది

మిథునం [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

ఇది మీ మాటకు విలువ కలకాలం, మీమాట విలువతోనే పదిమందిలో మర్యాద పొందగలుగుతారు. డబ్బు రాబడికన్నా ఖర్చు యెక్కువగా ఉంటుంది. అయితే కుటుంబ ఆనందానికి, ఆపుల

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి ఆశ్లేష.]

ఈ వారం కొంత విచిత్రంగా వేకనబడుతుంది మీరు చాలాకాలంనుంచి నమ్మి సహాయంకోసం ఎదురుచూస్తున్న పెద్దమనిషివలన ఏ మీ ప్రయోజనం ఉండదనేసంగతి యీ వారం తెలుస్తుంది. అయితే, దైవికంగా మరొక క్రొత్త మిత్రుని సహాయం దొరుకుతుంది. దానితో మీరు మీ వృత్తి, ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు వేసి, స్థిమితం కలిగించుకొంటారు, ఎన్నికల వంటి పోటీవ్యవహారాలలో దిగవద్దు మీ ప్రయాణ కార్యక్రమం తలక్రిందు లవుతుంది మీరు పెద్ద మొత్తాలుగా ధనం వస్తుందని ఎదురుచూడవద్దు. కాని, అంతగా ప్రయోజనం ఉండదు. కోర్టు కచేరీ వ్యవహారాలలో ప్రస్తుతం అనుకూలం ఉండదు 26, 27 లలో అనారోగ్యం, ధనవ్యయం, 28 29 లలో వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం

సింహం [మఖ. పుబ్బ. ఉత్తర 1 పా.]

మీ వృత్తి, ధనాదాయ మార్గాలలో క్రొత్త మార్పులు రాగలకాలం. ప్రాతవి వదులుకొని క్రొత్త పుంతలు పడుతవి, ఈ సందర్భంలో హెచ్చుతగ్గులు, ఈ మార్పులకూడా సంకటమే. ఈ వారం మధ్యకాలంలో ఆ మార్పుల యాచనలు తెలుస్తవి. తిరిగి అవి కుదురుకొనటానికి కొద్దిరోజులు పట్టవచ్చు. కుటుంబ పరిస్థితులు తృప్తికరంగా ఉండవు. డబ్బు చిక్కులు యెక్కువ, కొన్ని సమయాలలో డబ్బుఉండీన్నీ ఉపయోగానికిరాదు. కుటుంబంలో స్త్రీల ఆరోగ్యం బాగుండదు ఈ వారంలో మొదటి 3, 4 రోజులలో ప్రయాణాలు, విశేషంగా డబ్బుఖర్చు. మీ మాట నెగ్గుటవల గౌరవం, వ్యవహారంలో జయం సంపాదిస్తారు ఆప్తులవద్దనుంచి శుభవార్తలు వింటారు ... 28, 29 లలో ... ఆధిక్యం ... చిన్నమాట

కన్య [ఉత్తర 2, 3, 4, పా. హస్త చిత్త 1, 2 పా.]

మీ కిది ఒక పరీక్షకాలం కొన్ని యిబ్బందుల వల్లనూ, పెద్ద ఆశలవల్లనూ ప్రస్తుతం మీరు నడుపుకొంటూ ఉన్న జీవన ధనాదాయ మార్గాలను భంగం చేసుకోవద్దు కొద్దికాలం ఓర్పుతో ఉంటే మీ చిక్కులు తొలగుతవి, ఆదాయం పెరుగుతుంది శుభకార్యాలు అనుకొన్నంత తొందరగా ఒక నిర్ణయానికి రావు. పిల్లల ఆరోగ్యం విషయంలో విశేషం జాగ్రత్త అవసరం క్రొత్త మనుష్యులతో చేరి యే వృత్తి ఆరంభించవద్దు కుటుంబసహితంగా సంతోషదాయకమయిన ప్రయాణాలు చేస్తారు. గురువు సందేశాలు, లాటరీవంటి వాటిలో దిగితే డబ్బు పోతుంది నగలు కొనే సూచనలున్నవి 30,1 లలో మనస్సుకు అశాంతి, అనారోగ్యం; పెట్టుబాకిరి

తుల (చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

వృత్తి, ఉద్యోగాలలో అభివృద్ధికై ప్రయత్నం చేయదగిన కాలమిది ధనాదాయం పెరిగే సూచనలున్నవి; అయితే, అందుకు తగినంత శ్రమకూడా ఉండకపోదు. సాటివారిలో గౌరవం యెక్కువ అవుతుంది ఆత్మీయులలో కొందరు మీతో విరోధభావంతో ఉంటారు. ఈ పరిస్థితి మీ ఆచరణకు, ముందు అడుగుకు చేసే ప్రయత్నాలకు కొంత ఆటంకంగా ఉంటుంది. అయినా, స్వశక్తిపైన ఆధారపడి మీ కృషి సాగించటం చాలా ముఖ్యం దేహారోగ్యం జాగ్రత్తగా కాపాడుకొనటం అవసరం విలువగల వస్త్రాలు, నూతన కొనగలుగుతారు పోటీ ఎండేయులు, వాదోపవాదములలో విజయప్రదంగా ఉంటుంది శుభకార్య ప్రయత్నాలు చురుకుగా ఒక నిర్ణయానికి రావు సుఖం కొంత తక్కువ. భార్యకు అనారోగ్యం. 28, 29, 30 లు శుభకాలం. వ్యవహార జయం, సంఘగౌరవం, 1, 2 లలో కలహాలు, తెలిసు కుంటా ధనహాని.

వృశ్చికం [విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ.]

అనావశ్యమయిన ఆలోచనలు పని సఫలం కాలేదని అనవసరంగా బీకారుకావద్దు డబ్బును గురించి చాలా చిక్కుగా కనబడుతుంది ఇన్నారని నమ్మినవారివల్ల ఏమి ఉపయోగించకుండా పోయినా, అకస్మాత్తుగా క్రొత్త వ్యక్తులవల్ల సహాయం లభించి, సముచితంగా గౌరవం దక్కుతుంది. వృత్తి ఉద్యోగాలలో కొద్దికాలంలో రాబోయే ముఖ్యమయిన మార్పులు యీ వారం లోనే తెలుస్తవి అయితే, స్థలం మార్పుల విషయం నిరంతరం ఒక నిర్ణయానికిరాదు లాటరీ, రేసు స్పెక్యులేషన్ వంటి పనులలో అనుకూల సూచన తక్కువ, అందువల్ల జాగ్రత్తగా వ్యవహరించటం మంచిది. సంతోషకార్యాలు మిత్రుల సహాయంతో నెరవేరుతవి, 26 27 లలో భార్యవల్ల ప్రయాణం, విరోధాలు, అనారోగ్యం.

ధనుస్సు [మూల, పూర్వాషాడ, ఉత్తరాషాఢ 1 పా.]

ప్రతి పనిలోనూ ఏవో ఆటంకాలు ఎదురుగా నిలబడినట్లు కనబడి భయంవేస్తుంది. నిరాశ ఏర్పడుతుంది. కాని, కాలం మిరనుకొనేటంత వ్యతిరేకంగా లేదు మనస్సును దిటవపరచుకొని, మీ రహస్యాలు బయటికి తెలియనీయక గంభీరంగా నిలబడటం అవసరం. డబ్బు విషయంలో ఇంతకుముందు ఉన్నంత యిబ్బంది ఉండదు, ఉద్యోగ, గౌరవాలకు చిక్కులు కలిగించటానికి విరోధులు ప్రయత్నిస్తారు. అయితే, మీకు ప్రాణమిచ్చే ఆప్తులు సహాయపడటం వల్ల విరోధుల ప్రయత్నాలను భంగంచేసి జయం పొందగలుగుతారు వృత్తిలో క్రొత్త మార్పులకు యత్నించవద్దు. పిల్లల ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకొనండి కుటుంబంలోనివారు కొందరు మిమ్ములను రెచ్చగొట్టి మిమ్ములను కలహాలకు లాగవచ్చు. కాని, మీరు ఓర్పు వదలితే యిబ్బందులలో పడతారు. 28, 29 లలో ఏకోత్క్యమూ లేకుండా చల్లగా కాలంగడపండి; 1, 2 లలో పుణ్యకార్యాలు, డబ్బుకు కొద్దిశ్రమ

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణ ధనిష్ఠ, 1, 2 పా.]

మీ బాధ్యతలపైన వేసుకొని, మీకు శ్రమ లేకుండా మీ పనుల నన్నింటినీ చక్కబెట్టగల మంచి మిత్రులు దొరకటం మీ అదృష్టమే అనాలి ఈ సమయంలో మీరు మీ ఆరోగ్యం గురించి చాలా జాగ్రత్తగా చూచుకొనండి శనివారం, శిరసుకు తైలాభిషేకం చేయించుకొనండి ఈ వారం చివర ఒక దూరప్రయాణం చేస్తారు కాని, దానివల్ల మీకు తగినంత ప్రయోజనం కనబడుతుందని ఆశపడవద్దు మనస్సుకు అశాంతి కలిగించే వ్యవహారాలు యీ వారం యింకా ఎక్కువ అవుతవి. డబ్బు ఇబ్బంది ఉంటుంది. అయితే, మిత్రుల సహాయంవల్ల కొంతవరకు ఆ యిబ్బంది తగ్గుతుంది, వృత్తి, ఉద్యోగాలలో యిష్టంలేని మార్పులు వస్తవి. 30, 1 లలో అనారోగ్యం, ఆప్తుల ఎడబాటు, వ్యవహారాలలో ప్రతికూలం.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

డబ్బు ఖర్చు గతవారంకన్నా యీవారం యెక్కువ అవుతుంది ఆదాయంచాలక అప్పులు కూడా చేయవలసిన అవసరం ఏర్పడవచ్చు కాని ఆలోచనలేకుండా అప్పులు చేయవద్దు ఈవారం రెండవనాగంలో అనారోగ్యంచేసే సూచనలు బాగా కనబడుతున్నవి అందువల్ల ముందునుంచే ఆహార విహారాలలో తగినంత జాగ్రత్తగా ఉండండి మీకు అపకారంచెయ్యటానికై సమయంకోసం చూస్తూ ఉన్న మీ విరోధుల విషయంలో హెచ్చరికతో ఉండండి. విలాస, వినోద, ఆనందాలను తగ్గించుకొనండి. నగలు, స్థిరాస్తి కొనే ప్రయత్నాలు కొంతకాలంపాటు ఆపండి. వ్యాపార ఉద్యోగాలలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడండి. స్త్రీలతో వివాదాలు వస్తవి 28, 29 లల నాటి పెద్దమనుష్యునితో మనస్తాపం. అధికంగా డబ్బుఖర్చు.

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి]

ముందుముందు మీకు సహాయంకాగల గొప్పవారితో క్రొత్తగా మైత్రి ఏర్పడుతుంది గౌరవం, హోదాలలో వృద్ధి కనబడుతుంది, వృత్తి, ఉద్యోగాలలో, ధనలాభంలో పెద్ద పెరుగుదలకు అవకాశాలు లేవు అయితే ఇప్పుడున్న ఆదాయానికి భంగం ఏమీ ఉండదు పెద్ద ఆశలు కల్పించుకొని అనవసరంగా ఋణబాధపడకుండా పెదుకోవద్దు భార్య ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకొనండి నౌకర్లవంటి వారితో కలహాలు వస్తవి. నిర్ణయించుకొన్న దూరప్రయాణం నిలిచిపోతుంది అనుకోకుండగనే మీ పురోగమనానికి, ఆలోచనలకూ అనవసరంగా అడ్డంతగిలే మనుష్యులు కొందరు దగ్గర చేరుతారు. వ్యవహారాలలో గెలుపు వుంటుంది 30, 1 లలో మనస్సుకు అస్థిమితం, వస్తువు పోగొట్టుకొనటం

—పాతూరి సుబ్బరాయశాస్త్రి.

స్త్రీ ముఖం ఒక కావ్యం
సౌందర్య, కళా సంశోభితం
ప్రజాదరణ పొందిన కాశ్మీర్ స్నో ను క్రమం తప్పకుండా వాడితే, మీకే ఈ సంగతి తెలుస్తుంది.

ఆంధ్ర, హైదరాబాదు జిల్లాలకు ఏజంట్లు:
కె. వి. నారాయణరావు అండ్ బ్రదర్స్
బెజవాడ

"సుధ" పరిమళ వక్కపొడి

అమ్మటకు ప్రతి పట్టణములో ఏజంట్లు కావలెను
వివరములకు టి. వి. మధుసూదనరావు, జలాల పేట, మచిలీపట్నం.

కోరింత దగ్గుకు

గుర్తును మరచిపోకండి.
(అన్ని మందుల దుకాణాలలోను దొరుకుతుంది.)
మాన్యుఫ్యాక్చరర్సు:
జి. యస్. స్టీర్స్ అండ్ కంపెనీ
మద్రాసు - 1.

గోష్ఠి విద్యాలయము
(GOSHTI CULTURAL COLLEGE)
ఆంధ్రా మెట్రిక్, ఎస్. ఎస్. ఎల్. సి. (స్పెషల్), జూనియర్, సబ్ జూనియర్, ప్రిలిమినరీ, ఎనిమిదవ తరగతులకు విద్యాబోధన గర్పబడును.

వివరములకు:
గుమ్మిడిదల వెంకట సుబ్బారావు,
ప్రిన్సిపల్, విజయవాడ.

కాల్ గేట్
టూత్ పౌడర్



తెల్లగా, అతి పరిశుభ్రముగా పండ్లను శుభ్రపరచును పెద్ద సైజు కొని ఆదా చేసుకోండి.

మదరాస్ అండు సదర్న్ మహరాటా రైల్వే

ఎం అండ్ ఎస్ ఎం. రైల్వేలో ఈ క్రింద పేర్కొన్న చోట్ల 1-8-1949 నుంచి 31-3-1951 వరకు బొగ్గు రవాణా జరిపే సందర్భంలో టెండర్లు కోరబడుతున్నవి బిట్రగుంట రన్నింగ్ షెడ్, 128/7 మైలుదగ్గర స్టీమ్ పంపులు; ఉలవపాడు; కరవది, సూళూరుపేట, రవాణాలో జరగవలసిన బొగ్గు మొత్తం సాలీనా సుమారుగా 1,35,000 టన్నులుంటుంది టెండర్ ఫారాలు డిస్ట్రిక్టు ట్రాన్స్పోర్టేషన్ సూపరింటెండెంట్ (పవర్) ఎం అండ్ ఎస్ ఎం రైల్వే, బెజవాడ వారికి ఫెటు 1-3 రు 3/ లు చెల్లించిపొందవచ్చు (ఈ మొత్తం రీఫండ్ చెయ్యబడదు) టెండర్లు 18-7-49 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలు దాటకుండా పంపాలి పూర్వ్వామలవం అవసరం

వి. ఏ. ఎస్ కోరీ,
మదరాసు, చీఫ్ ఆపరేటింగ్.
22-6-49. సూపరింటెండెంట్.

ప్రకటన

గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా పెద్దవరం అగ్రహారం కాపు స్త్రీదు పుల్లకొండ వరసింహాచార్యులు కుమారుడు నరసింహాచార్యులు తెలియపరచునది.

[illegible] పాలెం, తోటపల్లి, ముత్తుపల్లి, చల్లపల్లి అగ్రహారం అల్లూరు గ్రామములలో నా పేరట యున్న ఆస్తియావత్తు నా స్వార్జితపు ఆస్తియై నా స్వాధీనములో యున్నది ఆ ఆస్తియందు నా కుమారుడు పుల్లకొండ వెంకటేశ్వర నరసింహాచార్యులకు ఎట్టి సంబంధమైన హక్కు యుండుటలేదు. నా కుమారుడు దుర్వ్యసనపరుడై ఆస్తినిదుబారా చేయుచు ఋణములు చేయుచున్నటుల తెలియుచున్నది. అట్టి ఋణములు ఏవియు నాకాస్తికి బాధించ నేరవని తెలియపర్చడమైనది

18-6-49 పుల్లకొండ నరసింహాచార్యులు వ్రాలు

ఒరిస్సాకు తొలిసారిగా ఇండియా సర్వసేనాని ఆగమనం: భువనేశ్వర్ విమానాశ్రయంవద్ద జూన్ 12 తేదీని సైనిక వందన సమర్పించిన ఒకటవ ఒరిస్సా రక్షణ పటాలాన్ని జనరల్ కరియప్ప పరీక్షిస్తున్న దృశ్యం

వార్తావాహిని

శుక్రవారంనాడు కలకత్తాలో జరిగిన ఉన్నత పోలీసు అధికారుల సమావేశంలో పశ్చిమ బెంగాల్ తాత్కాలిక ప్రధాని శ్రీ నళినీరంజన్ సర్కార్ మాట్లాడుతూ పోలీసుల మరింత అప్రమత్తతతో మెలగవల'సి ఆవశ్యకతను వివరించారు

* * *

ఇండియాప్రభుత్వం సెవిల్ సర్వీసు ఉద్యోగులు పస్కో జరపడంపై జుడైౖ జదవ తేదీని బొంబాయి, న్యూఢిల్లీ, మద్రాసు, కలకత్తాలలో బాలట్ తీసుకొనడానికి నిర్ణయించారని బొంబాయి వార్త.

* * *

అండమాన్ లలోని శరణార్థులకు ఇండియా ప్రభుత్వం ప్రస్తుతానికి 41,000 రూపాయలను మంజూరుచేసింది ఇంకాను పెర్కొందుకోడానికిగాను ఈ మొత్తం శరణార్థులకు వంచిపెట్టబడుతుంది

నాటకరంగం

ఆంధ్ర నాటక రంగ స్థితి

—మద్రాసు ప్రభుత్వం కమిటీ ప్రశ్నావళి

నాటకకళను పురుజ్జీవింపజేసే వుద్దేశంతో ఈ క్రింది విషయాలను పరిశీలించి ఒక నివేదికను సమర్పించే నిమిత్తం మద్రాసు ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది.

ఆ విషయా లివి:—

(1) నాటకరంగం ప్రస్తుత పరిస్థితి:రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో రంగస్థలాలను (థియేటర్లు) స్థాపించడానికి తీసుకోవలసిన చర్యలు

(2) వయోజన విద్య, గ్రామ పునరాభివృద్ధి మున్నగువాటి ప్రచారానికై రంగస్థలాన్ని వినియోగించుకోడానికిగల అవకాశాలు

(3) నటీ నటులకు శిక్షణనిచ్చే నిమిత్తం ఒక జాతీయరంగస్థలాన్ని స్థాపించవలసిన ఆగత్యం; అట్టి జాతీయనాటక సంస్థను నడిపించడంలో అనుసరించవలసిన సూత్రాలు.

(4) నాటకరచన అభివృద్ధికి, నాటక ప్రదర్శనాల అభివృద్ధికిప్రభుత్వం చేయగలిగిన దోహదం.

పై అంశాలపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునే వుద్దేశంతో ప్రభుత్వం నియమించిన నాటకకళా పునరుజ్జీవన సంఘంవారు ఈ క్రింది ప్రశ్నావళిని ప్రకటిస్తూ, దానికి తమ సమాధానాలను మద్రాసు సెయింట్‌జార్జి కోటలోని సెక్రటేరియెట్‌లో గల నాటక కళా పునరుజ్జీవన సంఘ కార్యదర్శి పేర 1949 జులై 15 వ తేదీలోగా పంపవలసిందిగా కోరుతున్నారు. ప్రశ్నావళి ప్రతులు కావాలంటే కార్యదర్శి పేర వ్రాసి తెప్పించుకోవచ్చు

ప్రశ్నావళి

ఒకటవ భాగం

(1) ప్రాచీన కాలంలో మన దేశంలో నాటక కళాపరిస్థితి ఏ విధంగా వుండేది?

(2) అది ప్రస్తుతం ఏ పరిస్థితిలో వున్నది? మీ అనుభవాన్నిబట్టి నేటి ప్రేక్షకజనంలో అధికసంఖ్యాకులు ఏయే తరగతులను చెందినవారై వుంటున్నారు?

(3) ఇంతవరకు రంగస్థలం ఎట్టి ప్రయోజనాలను సాధిస్తున్నది?—"లోకోత్తర విరామమే నాటక ప్రదర్శనానికి పరమప్రయోజనమ"నే అభిప్రాయాన్ని అది బలపరుస్తున్నదా? లేక వ్యాపార దృష్ట్యాకాక వేరెటి ప్రయోజనాలనైనా అది సాధిస్తున్నదా? అయితే, అది సాధిస్తున్న యితర ప్రయోజనాలేవి?

(4) ఆధునిక నాటకాలు కేవలం ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా మాత్రమే వుంటున్నవా? లేక, ప్రేక్షకజనంలో ఉత్తమాభిరుచులను రేకెత్తించడానికి అవి దోహదకరంగా వుంటున్నవా?

(5) నాటకాల సహాయం లేకపోతే వయోజన విద్య సంపూర్ణం కాగలదా? లేదా వయోజన విద్యాప్రచారం సంపూర్ణంగా సఫలప్రదం కావడానికి నాటకాలు ఎంతవరకు వినియోగపడగలవు?

(6) గ్రామ పునరాభివృద్ధి మున్నగు వాటి విషయంలో నాటకం ఎంతవరకు సహాయకారిగా వుండగలదు?

(7) పైన పేర్కొనబడిన ప్రయోజనాలను సాధించే నిమిత్తం నాటకాలను వినియోగించుకోడానికి ప్రత్యేకమైన ఏర్పాటులేమైనాఅవసరమా?

(8) పైప్రయోజనాలను సాధించడానికి ఎట్టి నాటకాలు ఎక్కువపనికివస్తాయి? ఎట్టి ఇతి వృత్తాలు వాటికి దోహదకరంగా వుండగలవు?

రెండవభాగం

(9) ఇప్పుడు మనకు లభ్యంకాగల నాటకాలు ఎన్ని వుంటాయి?

(10) వీటిలో (ఎ) పురాణేతిహాసాలు ఇతివృత్తాలుగాగల నాటకాలెన్ని? (బి) చరిత్రాత్మకమైనవెన్ని? (సి) పద్యనాటకాలు, సాంఘిక నాటకాలు ఎన్నెన్ని వున్నవి?

(11) సాధారణంగా ఎట్టి ఇతివృత్తాలు నాటక రచనలో వినియోగించబడుతున్నవి?

(12) తగు సౌకర్యాలు, ప్రోత్సాహంలేని కారణంగా నాటకాలు రచించబడినప్పటికీ అచ్చుపడకుండాగాని, ప్రదర్శింపబడటానికి రాకుండాగాని నిలిచిపోతున్నవా?

(13) ప్రస్తుతం ప్రదర్శించబడుతున్న నాటకాలలో ఎట్టిభాష వినియోగింపబడుతున్నది? ఆ భాషలో మార్పు రావాలని మీరు కోరుతున్నారా? అయితే, అది ఏ పంథాలో వుండాలని మీ అభిప్రాయం?

(14) ప్రశ్నావళి ప్రథమ భాగంలో పేర్కొనబడిన ప్రయోజనాలను సాధించడానికి ఎటువంటి నాటకాలు ఎక్కువగా ఉపయోగపడగలవు?

(15) నాటక రచనను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా తీసుకోవలసినచర్య లేమైనా వున్నవా?

(16) మీ జిల్లాలో ఎన్ని నాటకసంఘాలు పనిచేస్తున్నవి? వానిలో నాటక ప్రదర్శనమేవృత్తిగాగల సంఘాలెన్ని ఎమెచ్యూర్ సంఘాలెన్ని?

(17) ఈనాటక సంఘాలకు ప్రజలవద్దనుంచి తగు ప్రోత్సాహం లభిస్తున్నదా?

(18) ఏ నాటక సంఘాలకైనా సొంత ప్రదర్శనశాలలు వున్నవా? ఉన్నట్టయితే, ఆ సంఘాలు తమ శాలలను ప్రదర్శనాలకు ఇతరులకు అద్దెకిస్తున్నారా?

(19) మీకు తెలిసినంతవరకు మీ జిల్లాలో అనుభవజ్ఞులు, ప్రతిభావంతులు అయిన నటీ నటులెంతమంది వున్నారు? నాటక ప్రదర్శన వ్యూహక నిపుణు లెంతమంది వున్నారు? వారి పేర్లను, చిరునామాలను పేర్కొనండి

(20) నటీ నటులకు, ప్రదర్శన నిర్వాహకులకు శిక్షణ నిచ్చే నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటులను చేయవలసిన ఆగత్యం కలదంటారా? ఉన్నదని భావించే పక్షంలో వారికి (ఎ) ప్రత్యేకంగా ఒక శిక్షణ పాఠశాలను స్థాపించడం మంచిదా? (బి) లేక, స్కూళ్ళలోను కాలేజీలలోను బోధించే పాఠ్య విషయాలలో ఈ శిక్షణను ఒక భాగంగా చేర్చడం మంచిదా? (సి) లేక, విశ్వవిద్యాలయాలలో దానికి ఒక డిప్లొమా కోర్సును ఏర్పాటు చేయించడం మంచిదా?

(21) స్కూళ్ళలోను, కాలేజీలలోను నాటకాలు ప్రదర్శింపబడుతున్నవా? అట్టి ప్రదర్శనాలవల్ల ఎట్టి ప్రయోజనాలు సాధింపబడుతున్నవి?

(22) సంస్కృతి వికాసానికి నాటకం ప్రబలంగా దోహదం చేస్తుందంటారు; ఇది ఎంతవరకు నిజం? విద్యావ్యాప్తిల విషయంలో ఇది ఎంతవరకు అమలవుతుంది?

(23) ప్రతియూనివర్సిటీకి, కాలేజీకి ఒక్కొక్క సొంత నాటకశాల వుండడం అవసరమా?

మూడవ భాగం

(24) రంగస్థలానికి అవసరమైన సీనులు (కర్టెన్లు), సెట్టింగులు, విద్యుద్దీపాలు, గ్రీన్‌రూము మున్నగు సమస్త సౌకర్యాలు కలిగిన స్వయం సమృద్ధమైన నాటకశాలలు ఎక్కడైనా వున్నవా?

(25) ఉన్నచో, అట్టి నాటకశాలలు సరసమైన రేటుకు అద్దెకు యివ్వబడుతున్నవా?

(26) ఈ నాటకశాలలు గ్రామీణ ప్రజలందరకు అందుబాటులో వుంటున్నవా?

(27) ప్రతి గ్రామానికిగాని, లేక ప్రతి ఫిర్కాకుగాని ఒక్కొక్క నాటకశాల వుండడం అవసరమా? ఈ నాటకశాలలు నాలుగువైపుల గోడలు, పైకప్పు మున్నగువాటితో పక్కాకట్టడాలుగా వుండాలా? లేక, ఒక్క రంగస్థలం మాత్రం నిర్మించి, ప్రేక్షకులు కూర్చోడానికి తాత్కాలిక ఏర్పాటు వుంటే చాలా?

(28) నాటక శాలలను ప్రభుత్వమే నిర్మించి జమీయడం గాని, అందునిమిత్తం సబ్సిడీలను మంజూరు చేయడంగాని అవసరమా?

(29) ఉత్తమమైన నాటకశాల ఏ రూపంలో వుండాలి?

(30) దీపాలు సెట్టింగులు సీనులు, ప్రేక్షకులు కూర్చునే స్థానాలు మున్నగు సౌకర్యాల విషయంలో నాటక శాలలో పేటికి శాశ్వతమైన ఏర్పాటులు చేయబడాలి?

నాలుగవభాగం

(31) జైలులో వుండే ఖైదీలకు నాటకప్రదర్శనాలవల్ల ఏమైనా ఉపయోగంవుంటుందా? ఉన్నచో జైళ్ళలో ఎట్టి నాటకాలు ప్రదర్శింపబడాలి?

(32) ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు నాటక ప్రదర్శనాలు అవసరమా? అయితే, వారి కొరకు ఎట్టి నాటకాలు ప్రదర్శింపబడాలి?

ఈదులాటవద్ద నీగ్రోపై దౌర్జన్యం

యంగ్స్ టౌన్ (ఓహియో), జూన్ 23—

ఈదులాడే ఒక మునిసిపల్ చెరువులో స్నానం చేస్తున్న ఒక నీగ్రోను బయటకు గెంటడానికి 1000 మంది అమెరికన్లు చేరారు. ఈ నీగ్రో నాథనియల్ లీ అనే ముగ్గురుపిల్లలతోవచ్చాడు. చెరువునుంచి వెళ్ళిపోకపోతే ఆముగ్గురుపిల్లల్ని ముంచి వేస్తామని వారు బెదిరించారు ఇంతలో పోలీసు వారువచ్చి, అందరినీపంపివేసి, చెరువు ప్రాకారంలోపలవుంచి తాళం వేశారు.

ఎక్సైజ్ లేకుండా మూడున్నర సీసాల బ్రాందీ తీసుకొని పోతున్న రంగస్వామి అనే గంగిరెద్దులవాని వెంట తాలుకా పెద్ద గుదురువారంనాడు అరెస్టు చేయబడినాడు.

7 వ పేజీ తరువాయి

నాగరేఖ: "ఆంధ్రప్రభ" సీరియల్

పెంచుకొంటుంది. పావను ప్రేమతో చూస్తుంది కాని, తమ్ముళ్ళమాట—? నే నేం కాను? నేను ఒక్కర్తినీ ఈ ఇంట్లో ఎలా వుండగలను?" అని ఏమేమో ఆలోచనలు నా మనస్సులో పరుగెత్తాయి. వెంటనే మోహన్ జ్ఞప్తికి వచ్చాడు.

"ఇంకా పావ-పిల్లలు అని వినుకున్నారు పీళ్ళందరు చంద్రాబాయితో వుంటే—నేను ఏ ఉద్యోగమైనా చేసుకోవచ్చు బొంబాయి పోవచ్చు. అప్పుడప్పుడువచ్చి పిల్లలను చూస్తూ వుండవచ్చునుకదా.

"చంద్రాబాయిని పెళ్ళిచేసుకోకుండా నాయనను వారించడానికి నాకు అధికారంలేదు. పావనుగాని, తమ్ముళ్ళనుగాని తీసుకొని వెళ్ళడానికి నాకు హక్కు లేదు.

"ఇదే భగవన్నిర్ణయమేమో" అని ఏవో స్వప్నాలు కంటూవుండగానే పావ కళ్ళు ఉంది. చంద్రాబాయి పావను నాచేతికి అందించి, వెళ్ళిపోతూ మీనాయన బహుశా ఇవాళో, రేపో మీకు సంగతి చెబుతారు. నేను మోహన్‌ను వదిలి పెడుతున్నాను బొంబాయిలోనే కాపురంవుంటాను మీ నాయన ఇలు చూశానని చెప్పారు అక్కడవుండేనే రోజు ఒకరిద్దరు పిల్లలకు మా యింటివద్దే సంగీతం చెప్పిఅయినా ఓ డెబ్భై రూపాయలు సంపాదించుకోవచ్చు." అంది.

ఆమె వెళ్ళిపోయాక ఇంట్లో పిల్లలకి భోజనాలుపెట్టి స్కూళ్ళకుపంపివేసి నేను స్నానంచేసి, జడలు ఉతుక్కొని—స్థిమితంగా హాలులోకివచ్చి కూర్చునేసరికి పన్నెండు గంటలయింది.

ఆవేళే మధ్యాహ్నం మూడుగంటలకు కాంత వరిచారికవచ్చి ఒక కవరు ఇచ్చి వెళ్ళింది దానిలో చిన్న చీటీ వుంది

"నళినీ మా ఇంట్లో రాత్రి పేరంటంలో విందు. నువ్వు తప్పకుండా వస్తావుకదూ!
నీ ప్రియస్నేహితురాలు కాంత."

వరే అక్కడకు మోహన్ ఎలాగా వస్తాడు అతనికి ఈ కొత్త పరిణామాలను వివరించి చెప్పవచ్చు. విందు పూర్తికాగానే ఇంటికిరావడానికి ఇద్దరం కూర్చొని భావినిగురించి అన్ని సంగతులు మాట్లాడుకోవచ్చు.

పిల్లలు ఇంటికిరాగానే, వాళ్ళకి పీటలేసి, ఆదుగంటలకే భోజనాలుపెట్టి-పావను జాగ్రత్తగా చూస్తూవుండమని అనంత్‌తోచెప్పి, కాంత ఇంటికి వెళ్ళాను.

ద్వారానికి తోరణాలు—ఏమిటీ చిత్రం—వీధిలోను లోపల రంగు రంగుల విద్యుద్దీపాలు, ఎన్నో కార్లు—ఏమిటి ఇంత హడావిడి.

లోపలకు వెళ్ళాను కాంత సరికొత్త పూనా పిట్టుచీర కట్టుకొంది. వాయిల్ జాకెట్ తొడిగింది. మెడలో నెక్లెస్—ఆవిద్యుద్దీపాల కాంతిలో తళతళ మెరుస్తూవుంది.

"నళినీ వచ్చావా" అంది, మోహన్ ఆమె వెనకాలనే వున్నాడు.

"మోహన్," అని నానోటినుంచి అప్రయత్నంగానే వెలువడింది. అతడు నావంక ఆదోమాదిరిగా చూశాడు. మందహాసమైనా చెయ్యలేదు.

"క్షేమంగా వున్నావా? అని మట్టుకే అడిగాడు. లీల వచ్చి ఓసారి పలకరించి చక్కాపోయింది.

ఇంతలో ఎవరో స్నేహితులు—బంధువులు వచ్చారు. కాంతవి వాళ్ళన్ను పిలిచింది.అప్పుడైనా మోహన్‌తో మాటాడే అవకాశం కలుగుతుందని ఆశించాను అతడుకూడా ఆమెవెంబడినే వెళ్లాడు.

విందు వడ్డనలు ప్రారంభమైనాయి. పూర్తికాగానే కాంత తండ్రి కాంతను, మోహన్‌ను అక్కడున్న వచ్చినవారందరికి పరిచయంచేస్తూ, ఎదో తారీఖున ఎంజరీపురం పాండురంగనిఆలయంలో వివాహమనీ 12 వ తేదీని "రిసెప్షన్" అని చెబుతున్నాడు.

ఆ మాటలు వినగానే నాకు తలతిరిగిపోయి పడిపోతానేమో అనిపించింది. నా హృదయంలో ఎవరో ఒక్కసారే వెయ్యి శూలాలు పెట్టి పొడిచినట్లయింది. నాకలలన్నీ కల్లలైనాయి. నేను అంతకుముందు అరగట క్రితం కట్టుకొన్న మేడలన్నీ గాలిమేడలే అయినాయి.

హృదయం బరువెక్కిపోయింది కంటనీరైనా రాలేదు హృదయం బాధాతిరేకాన కదుము కట్టుకుపోతే ఇక కన్నీటికి అవకాశ మేది?

ఇంటికి వచ్చాను.

ఆ మరునాటి రాత్రే మా నాయన ఒక టాక్సీని తీసుకు వచ్చాడు:

"అమ్మా! సంగతి సందర్భాలన్నీ నీకు చంద్రాబాయి చెప్పేవుంటుంది. పయస్సు వచ్చినదానివైనా ఈ నాకిరితో నా అవసరాలు తీర్చే సన్నద్ధుకీ సక్రమం కాదని మరొకటేదు దారి చెయ్యడానికి—పోషించడానికి ఎవరున్నారు చెప్పు పిల్లలున్నా గానీ పెళ్ళికి ఈ వయస్సులో ఎవరు ఒప్పుకొంటారు? విరోధియా తెల్లిన్ దగ్గరనే నాకు మొదటి తేదీనుంచి పని నేను బొంబాయిలోనే వుంటాను. మరి నువ్వు ఒకరైతు ఇక్కడ వుండడం కష్టం నాతో తీసుకు వెళ్ళడంకూడా ఎటు లేదనే. నాకు గెదు రోజులలో నువ్వుకూడా ఎట్లాంటి వే ఏవో పని చూసుకో'. అంతవరకు ఏమీ నాయంగా తోలు బ్రిడ్జిభార్యను ఇంటిలో పడుకోమను. ఇంద ఈ పైకం తీసుకో" అన్నాడు.

ఏదో కొంతనామాను టాక్సీలో పెట్టాడు, తమ్ముళ్ళు వెళ్ళి కారులో కూర్చున్నారు.

"పోవీ పిల్లలనైనా నా దగ్గర ఉండే పెట్టు నాయనా!"

"ఇద్దు వాళ్ళకుట్టుకు వాళ్ల ఓ పదిరూపాయలు తెచ్చుకొనే ఏర్పాటు చేస్తానంది చంద్రాబాయి, నయం, ఇంకా మంచిది కనక కాని అసలు వీళ్ళని నెత్తినెట్టుకోడానికి ఎవరుఒప్పుకుంటారు?"

పావని వదల్లేక వదల్లక వదిలాను దుఃఖోద్వేగంతో నా హృదయం కుమిలిపోయింది.

నాయన రెండు పదిరూపాయలనోట్లుఇచ్చాడు అవి తమ్ముళ్ళకే ఇచ్చివేశాను

"అక్కా! నా తావు" అన్నాడు కేశవ్.

"రానమ్మా వెళ్ళండి. ఎప్పుడైనా వచ్చిచూస్తుంటాను"

నాయన తను కావలంవుండే ఇంటి అడ్రస్ ఓ చిన్న కాగితంమీద రాసియిచ్చాడు.

తమ్ముళ్ళకి కారులో వక్కుం వెళ్ళవుండడం ఆంతే ఎంతో సంతోషంగావుంది. కారు కదిలిపోయింది ఇంటిలోకి తిరిగి వచ్చాను.

నా హృదయమే కాదు, ఇల్లుకూడా శూన్యమైపోయిం దిప్పుడు.

పిల్లలను వదలలేక మోహన్‌ను తిరస్కరించాను. పిల్లలు తమ మానాన వెళ్ళిపోయారు మోహన్, కాంతను పెళ్ళి చేసుకోబుతున్నాడు.

ఆ వాగ్దానాలన్నీ ఏమైనాయో! ఆ ప్రియవచనాలన్నీ ఏమైనాయో!

ఇక ఒంటరిగా ఈ ఇంటిలో వుండడమూ కష్టమే ఇకనాన్న ఇచ్చేదేమీవుండదు. ఎట్లో పని చూసుకోకపోతే జీవితమే గడవదు.

ఏమిటి కర్తవ్యం? ఏదిదారి?

కష్టాలవస్తే ఒక్కొక్కటిగారావు అంటారు. ఎవరి మాట ఎలావున్నా నావిషయంలో అది నిజమైంది.

తల్లిలేనిదాన్నవడం తండ్రిమళ్లీ పెళ్లిచేసుకొనబూనడం పిల్లలైనా చూసుకొనికాలంగడపడానికి వీలులేకుండాపోవడం వలచినట్లు నమ్మించి మనస్సును అపహరించిన మోహన్ వంచించడం బ్రతుకు జీవంతంగడిచే మార్గాన్ని అన్వేషించుకోవలసిరావడం ఇదంతా ఏమిటి?

ఈ కష్టాలనుంచి ముక్తి ఎప్పటికి? ఈ ఆపేద నకుశిష్కృతి లేనేలేదా? అని ఏమేమో తలచుకొంటూవుండగానే మగత నిద్ర పట్టింది ఆ మగత నిద్రలోనే ఏకాంతం. ఆకలిలో దైన్య వదనంతో మా అమ్మ నాప్రక్కనే కూర్చొని ఏదైనా పనిచేసుకో తల్లి, బెంగపెట్టుకోకు అని చెప్పినట్లయింది.

ఉలిక్కిపడి లేచాను. ఎవరూ లేరు.

తొలుసూరి భాస్కరన్ని పాతులో ఒక ప్రక్క పడుతుంది.

ఏదైనా పని ఎక్కడ చూసేను అని యోచిస్తుండగానే మా హెడ్మాస్టర్‌గారు ఆపేసి సహారను చేసిన సురేష్ మెహతా స్ఫురించాడు.

పెడతాను అదృష్టం వుంటే అక్కడ ఉద్యోగం దొరక్కపోదు.

తెల్లవారగానే కాలకృత్యాలు తీర్చుకొని సరిగ తొమ్మిది గంటలకు బొంబాయిలో సురేష్ మెహతా ఇంటి దగ్గరకు వెళ్లాను

ఆవేళ ఆయన నాచేతికిచ్చిన విజిటింగ్ కార్డు ఇప్పుడు ఉపయోగించింది.

"ఆయన హాలులో టేబుల్‌దగ్గర కూర్చొని ఏవుగ్గా ఏవో కాగితాలు చూచుకుంటున్నారు.

కాంత అన్నట్లు 'ఆఫీసు ఎంతో బాగుంది అయితే కాంత ఇంకా పనిచేస్తూనే వుందేమో' ఆ మాట తెలుసుకోకుండా ఇంతదూరం ఎందుకు వచ్చానా అనుకొన్నాను.

సురేష్ మెహతానావంకచూసి "ఎవరు? ఓహో! నువ్వా! ఏమమ్మా: రాలోపలికి" అన్నాడు.

"ఆపేళ మీరు......"

"ఆ! అవును జ్ఞాపకంవుంది. ఇప్పుడు పని చెయ్యడానికే వచ్చావా?"

"అవునండి"

"నా! కూర్చో నాపాలిటి దేవతలా వచ్చావు ఆ అమ్మాయి కాంత మొన్న సాయంత్రం మానివేసింది పెళ్ళటకాదూ అప్పట్నుంచీ ఇక్కడ ఈ కాగితాలు ఎలా పెరిగిపోయాయో. ఏ రోజు కారోజు వీటిని చూడకపోతే మహాచిక్కు ఎప్పటినుంచి చేరతావు?'

"ఆక్షణంతరం లేకపోతే ఇప్పుడే చేరతానండి"

"రైటరా కూర్చో" అన్నారాయన. నా ఎన్నువిడవలేరిడించినచేట పున్న నాశా—ఉత్సు తేమ కొనిమార్గంలభించింది. (సశేషం)

రహదారి నిబంధనలను ఉల్లంఘించేవారిని విదారించే నిమిత్తంకలకత్తా వీధులలో ఒక పోలీసున్యాయస్థానం తిరుగాడుతుంది. ఈ న్యాయస్థానం ఒక వానుపై ఏర్పాటు చేయబడి వుంటుంది. ఒక ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కేసులను విచారిస్తాడు.

భవిష్యద్వాణి

మీ విషయమై 1949 సం॥లో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదియు, మీ సరియైన భవ్య ఫలితమును నిజము తెలుసుకొన గోరినయెడల, ఒక పోస్టుకార్డుపై మీ కిష్టమగు ఒక పుష్పము పేరును, మీ వ్రాయు తేదీ వేళ వివరములును, మీ సరియైన చిరునామాయును వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీకు కార్డు వ్రాసిన తేది లగాయతు 12 మాసములోను మీ మొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిక మార్గము, మీ వ్యవహారములో మీకు జయము కలుగును. మీ ఉద్యోగము విషయము మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, ఎరవేగరములు, స్త్రీ స్నేహములు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విదివిశేషములు, లాటరీ, అకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మూడవారికి వ్రాసి రు. 1-4-0 లకు వ్యాకము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జిలు ప్రత్యేకము) దుష్టగ్రహము లేమైన ఉన్నచో వారి శాంతిచేయు విధానము కూడా తెలుపుటకు చేయబడును వివరములు మా పూర్తివివరము పంపబడును. మేము పంపిన జోస్యము మీకు తృప్తిగా నుండనిచో, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవ్‌దత్ శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తార్‌పూర్ (ఇ. పి.)
Pt DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI (A P M) KARTARPUR (E P)

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:—విజయవాడ

బ్రాంచీలు:—గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.

మూడు మాసముల సేవింగ్స్ డిపాజిట్లు

వందరూపాయలకుపైన అంగీకరించబడును.
సం॥ నూటికి రు. 4-0-0 చొప్పున వడ్డి యివ్వబడును
సదరు డిపాజిట్లు 31-10-1949 తారీఖు దాటకుండా యుండవలెను.
రు 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేటులు యివ్వబడును.

యం. సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టరు.

రంజాన్ స్పెషల్ ఆఫర్!

రు. 50,000 గెలుచుకోండి.

గెలుచుకోడం సులభం పోటీ నం. W

ఆల్ కరెక్ట్ ఆన్సర్లకు మొదటి బహుమతి రు. 30,000.
మొదటి మూడు స్థానాలు కరెక్ట్ ఆన్సర్లకు రెండవ బహుమతి రు. 15,000.
హెచ్చు కూపన్లు పంపువారికి రు. 5,000.

ముగింపు తేదీ 9-7-49 ఫలితం ప్రకటన 20-7-49

ప్రవేశరుసుము — ఒక కూపన్‌కు రు. 0-8-0. పన్నెండు కూపన్లకు రు. 5-0-0

దీనిలో ఇదు చదరపు గళ్లు కలవు వాటిలో 5 మొదలు 9 వరకుగల సంఖ్యలను ఉపయోగించి కూడితే మొత్తం 35 వచ్చేలాగ చూడండి ప్రతి అంకె ఒకసారి మాత్రమే వాడాలి 35 కరెక్ట్ సొల్యూషన్ పుదుక్కోట యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారివద్ద డిపోజిట్ చేయబడివున్నది. పోటీ నిబంధనల ననుసరించి మామూలు కాగితంమీద వ్రాసి పేరుతోసహా ఎన్ని కూపన్లనైనా పంపవచ్చును ప్రవేశ రుసుమును మనియార్డర్‌ద్వారా, లేక పోస్టల్ ఆర్డర్‌ద్వారా పంపాలి మనియార్డర్ పంపితే మనియార్డర్ రసీదును కూడా కూపన్లతోసహా పంపాలి. ఈ మనియార్డర్ రసీదు లేకుండా పంపే కూపన్లు స్వీకరించబడవు. నిబంధనల ప్రకారం బహుమతుల విషయంలో మేనేజర్ నిర్ణయమే ఖాయం పోటీ విషయమై ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు. సమానమైన మొత్తాన్నిబట్టి బహుమతి మొత్తం పంపబడుతుంది కరెక్ట్ ఆన్సరు, బహుమతుల పట్టిక కోరువారు కూపన్లతోకూడా 0-2-0 తపాలా బిళ్ళ పంపాలి. ఇతర నిబంధనలు మామూలే. కూపన్‌లో మీ విలాసాన్ని ఇంగ్లీషులోనే వ్రాయాలి

SAIBABA CONCERNS (A.M.)
SANTHANAPURAM, PUDUKKOTTAI, S. I.

పెరుగుచుండు పసిబిడ్డలకు
విటోఫెర్రిన్
అత్యవసరం

పసిపాపలకు విటోఫెర్రిన్ యిచ్చి వారి పెరుగుదలను గమనించండి. పెరుగుచుండు పాపాయిలకును, వ్యాధులనుండి తేరుకొనుచుండువారికిని, శరీరాభివృద్ధికి అత్యవసరమగు వస్తువిశేషాలు ఇందులో ఉన్నవి.



తయారించువారు:
ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్,
మల్లేశ్వరం, బెంగుళూరు.

విక్రయ ప్రతినిధులు బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్,
పోస్ట్ బాక్స్ నెం. 68, మదరాసు.

గ్రైప్ వాటర్ (భారత్ డ్రగ్‌హౌస్—మధుర)

శిశువ్యాధులకు, ఆరోగ్యానికి దివ్యౌషధము

బిడ్డల కోమలదేహాన్ని, ఆరోగ్యాన్ని కాపాడటానికి, పసితనంలోవచ్చే వ్యాధుల అప్పటికప్పుడే అరికట్టి నిర్మూలించాలి. తిరిగి రాకుండా బలం చేకూర్చాలి. కడుపుబ్బరం, నొప్పి, మలబద్ధం, విరేచనాలు, వాంతి, త్రేపులు, తరచు జలుబుచేయుటం, దగ్గు, కోరింత దగ్గు, మొదలైన శిశువ్యాధులకు సాటిలేని మేటిమందు. రెండు మూడు మోతాదులలో తప్పక గుణమగుపించును గ్రైప్‌వాటర్ అనుదినము బిడ్డలకిచ్చిన పై వ్యాధుల నిరోధించడమేకాక, మంచిబలము చేకూర్చగల చక్కని రుచికరమైన టానిక్‌గాను పనిచేయగలదు సీసా 1 కి రు. 1-4-0.

డిస్ట్రిబ్యూటరు:
టి ఎస్ సి నాగలింగం పిళ్లై అండ్ సన్సు, కెమిస్టు
11-18 ఉత్తర చిత్తిరై వీధి, మదురై

గాంధీజీ అమృతవాణి

ఆల్ ఇండియా రేడియో భద్రపరచిన ఎలెక్ట్రికల్ రికార్డింగ్‌లు

న్యూఢిల్లీ, జూన్ 22 —

ఆల్ ఇండియా రేడియో సేకరించి భద్రపరచిన అమూల్య వస్తు సముదాయంలో గాంధి మహాత్ముని ఉపన్యాసాల ఎలెక్ట్రికల్ రికార్డింగ్‌లు అత్యంత ముఖ్యమైనవి. ఇట్టివి 150 రికార్డింగ్‌లు నేడు న్యూఢిల్లీలోని బ్రాడ్‌కాస్టింగ్ హౌస్‌లో వున్నవి. వాటిని ఒకదానివెనుక ఒకటిగా ఆగకుండా వినిపించినట్లయితే 60 గంటలసేపు వినవచ్చు.

కడసారి కలకత్తాలోని సోదేపూర్ ఆశ్రమంలోను, ఢిల్లీలోను గాంధిమహాత్ముడు ప్రార్థన సమావేశాలలో యిచ్చిన ఉపన్యాసాలను ఆల్ ఇండియా రేడియో రికార్డుచేయించి జాగ్రత్తపెట్టింది. ఇవి, లోగడ దపదఫాలు అనేకసార్లు బ్రాడ్‌కాస్టు చేయబడుతూ వచ్చాయి కూడా. ఈ రికార్డింగులను అరిగిపోకుండా చిరస్థాయిగా వుండే విధంగా విదేశాలకు పంపించి ఇత్తడి ప్లేటులపైకి ఎక్కించజేయడానికి ఆల్ ఇండియా రేడియో వారు యత్నిస్తున్నారని తెలుస్తున్నది.

ఏథెన్సు, జూన్ 23 —

మేనెల మొదటితేదీనుండి జూన్ 22 లోపుగా గ్రీక్ అంతర్యుద్ధంలో 759 మంది గెరిల్లాలు నిహతులైనారనీ, 885 మంది ఖైదీలుగా పట్టుబడ్డారనీ, 1031 మంది లొంగిపోయారనీ గ్రీక్ ప్రభుత్వ సైనిక ప్రధానకార్యాలయం నేడు ప్రకటించింది.

రూపవాణి

ఫిల్ము కథల ఎన్నికలో హాలీవుడ్ నిర్మాతల విధానం

హాలీవుడ్ ఫిలిం పరిశ్రమ—గుర్రాలు—ఉక్కు—మోటారుకార్లు, పెట్రోలు మొదలయిన ఇతర పరిశ్రమలవలెనే "విశిష్ట" ప్రధాన లక్ష్యంగా నడపబడుతుందని నిర్మాతలుసగర్వంగా చెబుతూవుంటారు. ఛాయాశబ్దగృహాలలో నటీనటుల ఎన్నికలో శిక్షకల ప్రయోగంలో ఎంత "విశిష్టత" వ్యవహరిస్తారో అలాగే రచయితల విషయంలోకూడా ఒక విశిష్ట విధానాన్ని అక్కడి నిర్మాతలు అనుసరిస్తారు.

నిజానికి ఆ విధానం విశిష్టమైనదైనా, కాకున్నా నిర్మాతల నమ్మకం మట్టుకు అదే.

మనదేశంలో ఆ పద్ధతి లేదు. కొన్ని స్టుడియోలు రచనలో స్వల్పానుభవం గలవారిని పెట్టుకుని, డైరెక్టర్ సహాయంతోనే "స్క్రిప్టు" తయారుచేసికొంటాయి.

కొన్ని స్టుడియోలు పేరుపొందిన రచయితలను నియమించుకొంటాయి.

మనదేశంలో చలనచిత్రాలకు కథలుగాని, సినేరియోలుగాని వ్రాసే రచయితల సంఖ్య చాలా తక్కువ.

ఉన్న కొందిమందిలోనే నిర్మాతలు సరిపెట్టుకొంటారు. కాని, కొత్త నటీనటులకోసం మాదిరిగా కొత్తరచయితల కోసం తాపత్రయపడరు.

హాలివుడ్ ఫిలిం కంపెనీల కాస్టింగ్ డైరెక్టర్ దగ్గర పెద్దఫైల్సువుంటాయి. అందులో నటీనటుల ఫోటోలు వారి వృత్తాంతాలు, వారునటించిన చిత్రాలకు సంబంధించిన వివరాలు - ఎన్నోవుంటాయి. వాటినిచూచే ఆ డైరెక్టర్ ఏ చిత్రంలోనైనా ఏ పాత్రకు, ఏ వేషానికి సరిపోతారో వారిని ఎన్నుకొంటారు.

అయితే రచయితల విషయంలో అటువంటి ఫైల్సు ఏమీ వుండవు కాని, వారి ఏజంట్లుమాత్రం "కేన్వాసింగ్" చేస్తూవుంటారు.

మనదేశంలో వ్యంగ్యచిత్రాలకు సుఖాంతాలకు, విషాదాంతాలకు — అన్నింటికీ ఒక్కరే రచనలు సాగిస్తారు. కాని, అక్కడ అలాకాదు.

ఒక పద్ధతి. రచయితలు ఏ పద్ధతి కథారచనలో అభిరుచివుందో చూచి వారిని ఆహ్వానించి వారిచేత అటువంటి కథలే వ్రాయిస్తారు.

రెండవది: కథలకు అనుగుణంగా సినేరియో వ్రాసేవారిని నియమించుకొంటారు.

అలాన్ లిమే హాలివుడ్‌కు రావడానికి ముందు "గన్ ఫైట్ (బయిరి" — "స్మోకీ ఇమర్స్" "ఎంపైర్ ఫర్ ఏ లేడీ" వంటి నవలలను వ్రాస్తూ వచ్చారు.

"వెస్టర్న్ (థిల్లర్స్" లోపమేకానే ఈ రచనలు వున్నందున ఇతనిచేత వ్రాయించిన కథలతో నార్త్ వెస్ట్ మౌంటెడ్ పోలీస్; కాన్ అంటోనియో" వెయిన్ని మొదలైన చిత్రాలు తయారు చేశారు.

వేలంత్రైన్ డేవిస్ ఒకప్పుడు తనే గొంటా క్లాక్ నని నమ్మిన ఒక వ్యక్తినిగురించి అద్భుతమైన నవల వ్రాశారు. అదే 'మిరకిల్ ఆన్ ది థర్టీ ఫోర్త్ స్ట్రీట్' పేరట చలన చిత్రంగా రూపొంది అసాధారణమైన విజయాన్ని పొందింది.

ఆతర్వాత డైరెక్టర్ ఫ్రాంక్ కేప్రా అటువంటిదే. "ది ఫ్లయింగ్‌యాంకీ సైక్‌మాన్" నవలను ఎరిక్ నైట్ నుంచి కొన్నపుడు దాని సినేరియో రచనకోసం లేవిన్‌నే ఎన్నుకొన్నారు.

మిల్లెన్ బ్రాండ్ "అవ్వర్‌రూమ్" అనే నవల వ్రాయగా దానిని మెట్రోగోల్డ్విన్ మేయర్‌వారు కొనుక్కొని చిత్రంగా తయారు చేసుకొన్నారు ఆ తర్వాత అతని రచనలేమీ చిత్రాలుగా తయారు కాలేదు.

క్రిందటి సంవత్సరం ట్వెంటియెత్ సెంచరీ ఫాక్సుపిక్చర్స్ కార్పొరేషన్‌వారు "స్నేక్‌పిట్" అనే నవలను మేరీ జాన్‌వర్డ్ నుంచి కొన్నపుడు పిచ్చి ఆసుపత్రిలోని ఒక పిల్లకు సంబంధించిన ఈ కథ సినేరియో రచనకోసం పెన్సిల్వేనియా నుంచి మిల్లెన్ బ్రాండ్ రప్పించబడ్డారు.

అవ్వర్డురూమ్ కథకూడా ఇటువంటిదే. కనక—అతడే దీనికి తగు విధంగా వన్నె తేగలడని నిర్మాతల నమ్మిక.

ఇలాగే "డెస్టినేషన్ టోకియో" 'ప్రయిడ్ ఆఫ్ ది మెరైన్స్' వంటినవలలో రచయిత అల్బర్ట్ మాల్జ్ వెలిబుచ్చిన మహోత్కృష్ట ఆధ్యాత్మిక భావాలను బట్టి ఏసుక్రీస్తుకాలానికి సంబంధించిన "రోబ్" అనే కథను చిత్రంగా తయారు చెయ్యనెంచిన కంపెనీ సినేరియో రచనకు మాల్జునే ఎన్నుకొంది.

ఇక రెండవపద్ధతి—నిర్మాతలే ఎన్నుకొన్న కథను చిత్రానికి అనుగుణంగా మార్చడం.

ఏదైనా ఒకనవలనుగాని నాటకాన్నిగాని నిర్మాతలు కొనుక్కొంటే దాని అంతు వ్యరూపానికి 'ట్రీట్‌మెంట్' ఇస్తారు. మూడుసార్లు స్క్రీన్ ప్లే వ్రాసిన తర్వాతనే తుది 'షూటింగ్ స్క్రిప్టు' తయారౌతుంది.

ఈ ట్రీట్‌మెంట్ ఇచ్చేవారిని "ఎడాపర్స్" అంటారు వీరికి ఎక్కువ వేతనం ఇస్తారు. ఎంతో గౌరవంగా చూస్తారు.

వీరిలో కొందరు ఎంత పెద్ద కథయినా-నరే అవసరంలేని పాత్రలను తీసివేసి తెంకు తగినట్లు మార్చడంలో అద్భుతమైన ప్రజ్ఞ ప్రదర్శిస్తారు.

ఈ పద్ధతివల్ల "స్టరియో టైప్" చిత్రాలు తయారౌతాయి అని కొందరు రచయితలు విమర్శిస్తారు కాని నిర్మాతలుమాత్రం "విశిష్టతకు ఇదే లక్షణం" అని సమాధానం చెబుతారు.

నిర్మాతలమాట లెక్కచేస్తారుగాని రచయితల విమర్శ 'అరణ్యరోదనమే' గా!

(మార్టిన్ ఫీల్డ్ వ్యాసం ఆధారంగా)

—రాధాకృష్ణ

రాష్ట్ర ప్రభుత్వాల ప్రచురణ శాఖ డైరెక్టర్ల సమావేశం

మద్రాస్, జూన్ 24 —

వివిధ రాష్ట్రాల సమాచార, ప్రచురణ శాఖల డైరెక్టర్లు జూలై 18 వ తేదీనుంచి 20 వ తేదీ వరకు కలకత్తా సమావేశం జరుపగలరని తెలుస్తున్నది. మూడునెలలకొకసారి డైరెక్టర్లు సమాలోచనలు జరపాలని లోగడ నిర్ణయించబడిన విషయం పాఠకులకు విదితమే. ఈ నిర్ణయం అనుసరించి తొలిసారిగా వచ్చే నెలలో కలకత్తాలో సమావేశమౌతారట.

తనకు నాలుగునెలల జీతప్ మంజూరు చెయ్యవలసిందిగా కోరుతూ మజగాఁవ్ డాక్ లిమిటెడ్ (బొంబాయి)కు చెందిన 3,500 కార్మికులు శుక్రవారం ఉదయం సమ్మెచేశారు కేవలం అనుమతి సూచకంగానే ఈ సమ్మె చెయ్యబడినట్లు బొంబాయి వార్త.

చిత్రజగతి

కస్తూర్ ప్రొడక్షన్ వారి "దిల్‌లగీ" చిత్రం బొంబాయిలో త్వరలోనే విడుదల కానుంది.

• •

రంజిత్ వారి "నజారే" చిత్రం పూర్తి కావచ్చింది ఈ చిత్రంలో శకీలా, అగాజాన్, ఎతీష్ కాంత వధూక్‌లు నటిస్తున్నారు. ప్రహ్లాద్ దత్తు దర్శకుడు.

• •

బొంబాయి తల్వార్ పిలింస్ వారు సురేశ్ అశోకకుమార్‌లతో "ఖిలాడి" అనే చిత్రం తయారుచేస్తున్నారు.

చెన్నరాష్ట్రంలో సినిమాలపై కొత్త పన్ను: బిల్లుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమ్మతి

మద్రాసు, జూన్ 21 —

నేడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు వినోదాలపై అదనంగా పన్నువిధించే బిల్లును ప్రతిపాదించారు ఈ బిల్లును అసెంబ్లీ లోగడే అంగీకరించింది

బడ్జెటుకొరతను పూడ్చడానికి కొన్ని కొత్త పన్నులు విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే వినోదాలపై పన్ను విధించడానికి ప్రభుత్వం ప్రస్తుతబిల్లును ప్రతిపాదించినదని ఆర్థికమంత్రి ఎత్తిచెప్పారు. నాలుగురకాల కొత్త పన్నులు విధించడానికి అంతకు పూర్వం నిర్ణయం జరిగింది. వీటిని మూడింటిని లెజిస్లేటివ్ కౌన్సిల్‌కూడా అంగీకరించవలసి వున్నది ఆయన పీఠదం చేశారు మొత్తంమీద కొత్త పన్నులు కౌన్సిల్ ఆమోదించవలసిన అవసరం లేదన్నారు బడ్జెటులో కొరత 4 కోట్లు కలదని, ఈ పన్నుల వలన ఒకకోటి మాత్రం ఆదాయం లభిస్తుందని ఆయన అన్నారు.

త్వరలో అన్ని రాష్ట్రాల ప్రధానులు, ఆర్థిక మంత్రులు ఢిల్లీలో సమావేశమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవహారాలను గురించి చర్చించనున్నట్లు తెలుస్తున్నదని, ఏదో ఒక చర్య తీసుకొనకపోతే రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఖర్చులను నిర్వహించడం సాధ్యంకాదని ఆయన వివరించారు

ప్రస్తుతపు పన్ను ఒక సంవత్సరంవరకే అమలులో వుంటుందని ఆయన పేర్కొన్నారు సమాచార ఫిల్ముల నిర్మాతలకోసం కేంద్ర ప్రభుత్వమే సినిమా ప్రదర్శనాలపై పన్ను విధించాలని ఆలోచిస్తున్నదని చెప్పారు.

వ్యయకర్తలైన సంఘంవారి సిఫార్సులను ప్రభుత్వం అమలు జరపలేదని, అందుచేత శ్రీమతి కొత్తపన్నులను వ్యతిరేకిస్తున్నామని శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు అన్నారు

స్థానిక సంస్థల ఆదాయంకోసం మొట్టమొదట వినోదాల పన్ను ప్రవేశపెట్టారని, కాని యిప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే ఈ ఆదాయాన్ని తీసుకుంటున్నదని ఆయన చెప్పారు. ఈ పన్నుల భారం సినిమాలు చూచేవారిపైనే పడుతుందని ఆయన స్పష్టీకరించారు.

పేదల వినోదాలకు అడ్డుపడుతుందనే వుద్దేశంతో శ్రీమతి యం. యస్. క్లబ్‌వాలా బిల్లును ప్రతిఘటించింది

ప్రభుత్వం ఆదాయపు అంచనాలు చాలా తక్కువగా వేస్తున్నదని, సరియైన అంచనాలు వేస్తే అసలు బడ్జెటులో కొరతవుండేది కాదని ప్రతిపక్షనాయకుడు డాక్టర్ పి. వి. జాన్ అన్నారు. ప్రభుత్వ వ్యాపార ప్రణాళికలలో నష్టం లేకుండా చూస్తే కొత్త పన్నుల అవసరమే వుండదన్నారు. కొత్త ఆదాయాలకు అవకాశాలు కల్పించాలని కేంద్రప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని కోరారు.

ఏ విషయందూచినా పన్నులు తప్పడంలేదని దినదినం ప్రజాసేవచేస్తున్న పత్రికలమీదనూడా పన్ను విధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు పీల్చితే ప్రజలు గాలి పీల్చుకుంటున్నందుకుకూడా ఆర్థికమంత్రి పన్ను విధిస్తాడేమోనన్న సందేహం కలుగుతున్నదని చెప్పారు

వినోదాల పన్ను స్థానిక సంస్థలదేనని, వ్యక్తులపైన విధించే పన్నులు దాలా స్థానిక సంస్థల ఆదాయాన్ని కూడా లాగివేసుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నందుకే పత్రికల మీద పన్ను విధించబడుతున్నదని ఆరోపించారు.

శ్రీ యస్. వి. ఆదిత్యన్ బిల్లును బలపరిచారు

శ్రీమతి మోనాహెన్స్‌మన్ బిల్లును ప్రతిఘటించింది చిన్నపిల్లల మొత్తాలకోసం ప్రజలు కవసరమైన వినోదాలపైపన్ను విధించేకంటె, ఆపీసులకు యిండ్లను అద్దెకిచ్చే ధనికులపై ఈ పన్ను విధించడం వుచితంగా వుంటుందని ఆమెచెప్పింది అంతగా డబ్బుకావాలంటే మంత్రివర్గ సమావేశాలకు ప్రజలను రానిచ్చి టిక్కెట్లుపెడితే ఎక్కువ డబ్బు వస్తుందని ఆమె ఎరిహాసంగా అన్నది ఏమైనా ధనికులమీదే పన్నులభారం పడాలని ఆమె పేర్కొన్నది

శ్రీ వెంకటచలమాజీ వినోదాలు అన్నిటిపైన పన్నులు విధించడం సబబేనని అన్నారు

ప్రభుత్వానికి మేకష్టంగా వున్న రోజులలో కొత్త పన్నులు విధించడం సరికాదని మిస్టర్ తాజుద్దీన్ చెప్పారు

సినిమా ప్రదర్శకులపైన మాత్రమే ఈ పన్ను విధించబడుతున్నదని విద్యాశాఖమంత్రి శ్రీ మాధవమేనన్ వివరించారు సినిమాలు చూచేవారి నుంచి ఈ పన్ను వసూలు చేయడం జరగదని ఆయన చెప్పారు సినిమా యజమానులు గడించే లాభాలపైనే ఈ పన్ను విధించబడుతున్నది కాని, ప్రదర్శనాలపైన కాదని స్పష్టపరిచారు

ఎటింగాలాయింది చేసుకుంటే కొకుంటా మాట లో పేదలకు కొత్త దాలు

ఇండో-జర్మన్ వాణిజ్యపు ఒడంబడిక

మరొక సంవత్సరంపాటు పొడిగింపు

ఫ్రాంక్‌ఫర్ట్, జూన్ 23 —

జర్మనీలోని ఆంగ్లో-అమెరికన్ ఆక్రమణ మండలంతో ఇండియా చేసుకొన్న వాణిజ్యపు ఒడంబడిక అమలులో వుండే కాలపరిమితి మరొక సంవత్సరం వరకు పొడిగించబడిందని, ఈ సారి ఒడంబడికలో ఫ్రెంచి ఆక్రమిత మండలం కూడా చేర్చబడిందని ఇచ్చటి సంయుక్త ఎగుమతి, దిగుమతుల సంఘం నేడు ప్రకటించింది.

గత ఎనిమిది రోజులుగా జరిగిన సంప్రదింపులఫలితంగా ఆమోదించబడిన ఈ కొత్త ఒడంబడిక 1949, జూలై 1 వ తేదీనుంచి 1950, జూన్ 30 వ తేదీవరకు అమలులో వుంటుంది.

ఇండియాలోని విదేశీయులు

మూడు షరతులకు లోబడి వోటింగు హక్కు

బొంబాయి, జూన్ 22 —

గోవానులు, పఠానులు, ఇరానీలు, అరబ్బులు మున్నగు విదేశీయులు ఇండియాలో నివసిస్తున్నప్పటికీ ప్రస్తుతం తయారుచేయబడుతున్న అసెంబ్లీ ఓటర్ల పట్టికలలో వారి పేర్లు చేర్చబడవని అధికారపూర్వకంగా ప్రకటింపబడినది.

పాత లిస్టులలో వారి పేరు నమోదుకాబడి నప్పటికీ తిరిగి వారు క్రింది అంశాలను రుజువు పరచవలసి వుంటుంది: (1) 1935 ఇండియా చట్టం ప్రకారం ఒక వ్యక్తి లేక అతని తల్లిదండ్రులు, తాతముత్తాతలు ఇండియా, సిలోన్, బర్మా, మలయాలలో జన్మించివుండాలి. (2) కొత్త రాజ్యాంగ చట్టంలోని నిర్వచన ప్రకారం అతడు "ఇండియా పౌరుడై" కావాలి (3) మరే విదేశ రాజ్యపు పౌరసత్వం అతనికి లేకుండా వుండాలి

1935 నాటి చట్టం ననుసరించి ఇండియాలోనే నివసిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, పైన పేర్కొనబడిన అంశం రుజువు కాకపోతే ఏ విదేశస్తునికి ఇండియా పౌరసత్వం లభించదు

ఓటర్ల పట్టికలో తమ పేరు నమోదు కావాలని కోరే విదేశీయులు పై విషయాలను రుజువుచేస్తూ నగరాలలోను, జిల్లాలలోను ఆ పనికోసం నియమితులైన అధికారులకు దరఖాస్తులు పెట్టుకోవాలని కూడా సూచింపబడింది.

భాగల్పూరువద్ద కమ్యూనిస్టులచే దోపిడి

సొగచియా జమిందారు ఇంటిపై

భాగల్పూర్, జూన్ 24 —

సొగచియా జమిందారు భవనంపై జూన్ 22 వ తేదీన 500 మంది కమ్యూనిస్టులు దాడిచేశారనీ, 500 మణుగుల ధాన్యాన్ని, ఇతర వస్తువులను దోచుకున్నారనీ తెలుస్తున్నది

రహస్యంగా వుంటున్న కమ్యూనిస్టులు ఈ ప్రాంతాన్ని తమ కేంద్రంగా చేసుకొని, దాడులు జరుపుతున్నట్లుకూడా తెలుస్తున్నది.

6 వ పేజీ తరువాయి

పంచాయితీ అధ్యక్షుడు

వేలకొలది రూపాయలు ఖర్చుచేయటం మున్నగు పెద్దపనులెన్నో లోగడ జరిగిపోవచ్చు.

ఇప్పటి పంచాయితీ బిల్లులో ఈ అంశం చేర్చడంవల్ల తిరిగి ఇవన్నీ జరిగే అవకాశం వున్నది. ప్రజలచే ఎన్నుకోబడిన అధ్యక్షుని అధికారాలను తొలగించి గ్రామప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ప్రభుత్వాధికారంలో వున్నవారు తమ కిష్టంవచ్చిన అనామకులను అధ్యక్షస్థానంలో కూర్చోబెట్ట కలుగుతారు. దుష్పరిణామాలకు దారితీసే ఈ పాలకాన్ని పూర్తిగా బిల్లునుండి తొలగించాలి.

విరాళాలు

"గ్రామ పంచాయితీ ఏదైనా ఒక పనిచేయదలచుకున్నప్పుడు దానికి అవసరమైనవిరాళాలు సేకరించడానికిగాను ఒకసారి భూమిపన్నును విధించడానికి పంచాయితీ నిర్ణయించుకునే పక్షంలో ఆ పన్ను అన్నిరకాల భూములపైన విధించబడవలసివుంది 1920 మద్రాసు జిల్లాబోర్డుల చట్టం ప్రకారం ఆగ్రామంలో ఇదివరలో విధించబడిన భూమిపన్నుకు అదనంగా దీన్ని భావించవలసివుంది" అని బిల్లులో వుంది.

దీనికికూడా ఇంకా చెప్పవలసిన విషయం వుంది. నేను మన దేశంలో మన్న శిస్తు విధానం చాలా లోపభూయిష్టంగా వుందని భావిస్తాను. వివిధపేర్లతో ఇప్పటికీ రైతులు చెల్లింపుతున్నారు. జమీందార్లు, ఇనాందార్లు చెల్లించవలసిన శిస్తు ఇంకా తక్కువగానే వుంటుంది వడ్డీ వ్యాపారస్తులు, పెట్టుబడిదారులు అసలు శిస్తు చెల్లించే పనివుండనే వుండదు దీన్ని సంస్కరించాలని గొప్ప ఆందోళన జరుగుతున్నది. గనుక మన రాష్ట్రంలో ముందుగా గ్రామపంచాయితీల ద్వారా ఈ విధానం అమలులోకి వచ్చేట్లు చూడాలి. అంటే గ్రామ పంచాయితీ విరాళాలు వసూలు చేయవలసివచ్చినప్పుడు అందరి భూములపైనా సమానంగా పన్ను వసూలు చేయడం గాక ఆదాయాన్నిబట్టి పన్ను వసూలు చేయాలి ధనం నిలువవుంచుకొని వడ్డీ వ్యాపారం చేసేవారి నుండికూడా పన్నులు వసూలు చేయాలి.

గౌరవ వేతనాలు

జిల్లా ప్రెసిడెంటు, పంచాయితీ మెంబర్లు కేవలం "ఆనరరీ" ప్రజాసేవ చేయటం తప్ప వారికి ప్రతిఫలమేమీలేదు. ఎం. ఎల్. ఏ లకు మంత్రులకు జీత భత్యాలు ఇస్తున్నారు. అదేవిధంగా నెలవేర్యే ప్రెసిడెంటుకు, మెంబర్లకు కూడా గౌరవవేతనము లివ్వడం మవసరం పంచాయితీలకు ఎక్కువ అధికారాలు. బాధ్యతలు యిస్తూ వీటన్నిటిని అధ్యక్షులైనవారు కేవలం నిష్కామ కర్మతోనే దేశాభిమానం పొరబాటు గనుక పంచాయితీ అధ్యక్షులకు మెంబర్లకు కొంతవరకైనా గౌరవ వేతన మివ్వటం అవసరం, దీనినికూడా నిర్ణయించి ఈ బిల్లులో చేర్చాలి.

జననమరణాల లెక్కలు తయారుచేసే బాధ్యత గూడా గ్రామపంచాయితీలకే వప్పచెప్పుతున్నారు. శిస్తువసూలుచేసే బాధ్యతకూడా పంచాయితీలకే యిస్తే గ్రామ మునసబులతో పనివుండదు.

ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే సిబ్బందికి వసతిగృహాలు

సెప్టెంబర్ నాటికి 600 సిద్ధంకాగలవట

మద్రాస్, జూన్ 23 —

ఎమ్. ఎస్. ఎమ్ రైల్వే అధికారులు తమ సిబ్బంది సౌకర్యార్థం పదికోట్ల రూపాయలకుపైగా వ్యయపరచి 13 608 యూనిట్ క్వార్టర్సును నిర్మించడానికి తలపెట్టారు. 1946-49 1949-50 లో 2,000 క్వార్టర్సును నిర్మించడానికి ప్లానుకొన్నారు. 1949 సెప్టెంబర్‌కు 60 క్వార్టర్సుకుపైగా సిద్ధం కాగలవట.

ఎమ్ ఎస్ ఎమ్. ఎస్ ఐ రైల్వేల పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్ శ్రీ ఎస్. ఎం. శర్మపై విషయాలను నేడు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

రైల్వే ఉద్యోగులపై ప్రజలు చేసిన ఫిర్యాదులను గురించి ప్రస్తావిస్తూ 1948 సంవత్సరంలో రైల్వే అధికారులకు దాదాపు 940 ఫిర్యాదులు చేరినవని. వాటిని విచారించి 200 మంది ఉద్యోగులపై క్రమశిక్షణచర్య తీసుకొన్నారని వెల్లడించారు

కలకత్తా కార్పొరేషన్ భావి ఎన్నికలవిధానం

విచారణసంఘం సిఫార్సులు

కలకత్తా, జూన్ 22 —

ఇకముందు కలకత్తా కార్పొరేషన్ ఎన్నికలలో, అనుసరించడానికి కలకత్తా కార్పొరేషన్ విచారణ సంఘం కొన్ని సూచనలు చేయబడిన పమోజనుల వోటింగు హక్కు-పద్ధతిని సిఫార్సు చేసింది కలకత్తా మునిసిపల్ చట్టం సక్రమంగా పనిచేస్తున్నది. లేనిదీ విచారించి ఒక నివేదికను సమర్పించే నిమిత్తం పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఈ విచారణసంఘాన్ని గత సంవత్సరం నియమించింది.

వోటర్లుగా నమోదు చేయబడడానికి పూర్వం ఒక సంవత్సరంపాటు కలకత్తాలో ఏకో ఒక గృహంలో నివసిస్తున్న వారికీ 21 సంవత్సరాలు, అంతకు పైబడినవయస్సు గలవారందరికీ, పన్నుపుల్ని చెల్లించేవారికి వోటింగ్ హక్కువుండాలని ఈ సంఘం సిఫార్సు చేసింది

మతప్ర ప్రాతిపదికపైగాని మరే కారణంగాని ప్రత్యేక నియోజకవర్గాలు ఉండవని సంఘం నాదని కూడా స్పష్టంచేయబడింది.

తుదిక్షణంవరకు మీలో ఉత్తేజాన్ని, ఔత్సుక్యాన్ని రేకెత్తించే అద్భుత చిత్రం

మీ దేశగాథే ఇది

డైరెక్టర్: వి. శాంతారామ్స్

సహనాడు (తమిళం)

★

అప్నాదేశ్ (హిందీ)

తెలుగు పాటలతో

★

అప్నాదేశ్ (హిందీ)

★

పుష్పహన్స్ (క్రొత్త తార) ఉమేశ్ శర్మ - మన్ మోహన్ - కె. దాతే

రాష్ట్రమంతటా జులైలో విడుదల

డిస్ట్రిబ్యూటర్లు: అలంకార చిత్ర లిమిటెడ్

7, కెంపెగౌడ రోడ్ - - బెంగుళూరు 2

Telegrams "ALANKAR" PHONE 2663

కేరళకు:- పారమౌంట్ పిక్చర్స్ - - - ఎర్నాకులం

రోజుకు రెండు ఆటలు సా. 6-15; రా. 9-30 ★ శయాని టాకీసు ★ ఫోను - 55033 శని, ఆదివారాలు మ్యాటినీ 3-15

శుక్రవారము 24-6-49 మొదలు

పి. హనుమంతరావు - సి. ఎస్. ఆర్. ఆంజనేయులు నటించిన

గృహప్రవేశము (తెలుగు)

జ్ఞాపకముంచుకోండి

శుక్రవారము 1-7-1949 నుండి విడుదల

ఉత్సాహకరమయిన ఉజ్వల పౌరాణిక చిత్రము

వాసవదత్త

26 6 49 ఆదివారం ఉదయం REAP THE WILD WIND (Technicolor)

భారతీయ సంస్కృతీ జ్యోతిని పర్వదా ప్రదీప్తం చేస్తున్న మహిళలు ధన్యులు.

ఇట్టి నారీమణిని

ఐనా పిక్చర్స్‌వారి "గృహస్థి" లో చూడండి

సులోచనా ఛటర్జీ, యాకూబ్, పలదీప్, ప్రాణ్, మసూద్, మీర్జా ముషరాఫ్.

యస్. యమ్. యూసఫ్ డైరెక్టు చేసినది.

ఇంట్లో అందరికీ ఆనందదాయకం కాగల ఏకైక చిత్రం.

ప్రస్తుతం: ముఖ్యమైన మహాదవ వారం: సాగర్ - మద్రాసు

నాలుగవవారం: సాగర్ - బెంగుళూరు సిటీ

వివరాలు

డ్రీమ్‌లాండ్ పిక్చర్స్ కార్పొరేషన్,

46, గాంధినగర్ :: బెంగుళూరు సిటీ.

మోహిని

జులైనెల పత్రిక వెలువడింది

వెల 0-8-0 మీ కాపీ మీ ఏజంటువద్దను, హిగిన్‌బాతమ్స్ స్టాల్సులోను తీసుకోండి. ఏజంట్లు లేనిచోట ఏజన్సీకి వ్రాయండి.

మేనేజర్: మోహిని

18, సుంకురామ శెట్టి వీధి - మద్రాసు-1

స్వదేశీ గోల్డు కవరింగు నగలు

10 సం॥ గ్యారంటీ

లోహముపై బంగారు రేకు అంటించి తయారు కాబడినవి అని కావని రుజువు చేసినవారికి రు 500/- లు బహుమానము



600 అధిక నమూనల కేటలాగు ఉచితము పార్సిలు ఛార్జీ 0-14-0 ప్రత్యేకం.

స్వదేశీ గోల్డు కవరింగు వర్క్సు

పోస్టుబాక్సు నెం. 1

చిలకలపూడి పోస్టు :: మచిలీపట్టణం

ఆరోగ్యము మలబద్ధకమును హరించి గులాబ్ ప్రభ

కాలకరిచేసము సాఫ్ చేయును

చరకాశ్రమం. పోస్టుబాక్సు నెం. 93. విజయవాడ

నరిసిన వెంట్రుకలకు స్వస్తి

రంగులేవి ఉపయోగించవద్దు ఆయుర్వేద శాస్త్రరీత్యా సిద్ధపరచిన మా సుగంధ తైలాన్ని వాడండి. నరసిన వెంట్రుకలు నల్లబడతాయి. ఇక నరిసిపోవు ఈ సుగంధ తైలం మెదడుకు శక్తి నిస్తుంది. పైకాన్ని, తలనొప్పిని పోగొడుతుంది. చూపుకు బలాన్నిస్తుంది కొంచెం నెరిసివుంటే రు. 2-8-0 వెలగల సీసాను వాడండి అంత కంటె ఎక్కువగా నెరిసివుంటే రు 3-8-0 సీసా. తల పూర్తిగా నెరిసివుంటే రు 5-0-0 సీసా. గుణం ఇవ్వకపోతే డబ్బు వాపసు. వివరాలకు:

VISHWAKALYAN AUSHADHALOY (3), Post Box No 7895, Calcutta-12

కాండిల్ సబ్బు బకెట్

ఏజెన్సీ

ఏజెన్సీ వివరాలకు క్రింది చిరునామాకు వ్రాయండి

మా స్వప్రాచ్యకర్తలు

JHAJHARIA & CO

160, CROSS STREET,

CALCUTTA (7).

టెప్పర్ క్యూర్

వాడండి!! సర్వ చర్మ వ్యాధులు, దొబ్బ, గ్రేరో గాయ సాంకరంచకి తప్పు

రిజిస్టర్డు

లక్ష్మీఅండ్‌కో

హెడ్డాఫీసు - వాల్తేరు ఆర్ యస్ పోస్టు.

నివికస్తు

ఆంధ్ర మెట్రిక్ పరీక్షకు క్రొత్తసిలబసు ప్రకారం వ్రాసిన తెలుగు పుస్తకం వెల పోస్టేజితో రు. 3-7-0 ముందుగా పంపవలెను.

ప్రిన్సిపాల్.

శకోదయ - బ్రాడీపేట - గుంటూరు

ధరించు

SAMSONS DRESSES

సంజీవి బారు సబ్బు



SANJEEVI SOAP CO,

(SANJEEVI HOUSE)

Telegrams IMMORTAL Post Box No

KAKINADA (East Godavari District)

WANTED

WANTED special Agents and Agents on liberal terms in all unrepresented areas in East and West Godavari Districts to represent The Premier Life and General Insurance Co Ltd Madras the largest Motor Insurance Company of South India For particulars apply to Mr. B. RANGA RAO Chief Agent Peddapuram

బరంపురంలో ఆంధ్రుల ఊరేగింపుపై ఒడ్రుల దాడి

లాయరుతోసహా పలువురకు గాయాలు

"ఆంధ్ర దినోత్సవ" సంఘటన వివరాలు

బరంపురం, జూన్ 24—

బరంపురంలో ఆంధ్రుల ఊరేగింపుపై ఒడ్రులు చేసినదాడి ఫలితంగా ఒక అడ్వకేటుతో సహా ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సభాభవనంలో తలుపులు బిగించుకొని తలదాచుకున్న ఆంధ్రులపై కిటికీలగుండా ఒరియా మూకలు నాటుబాంబులు కూడా ప్రయోగించినట్లు తెలుస్తున్నది.

ఒరిస్సాలోని అన్నిస్కూళ్ళు, కాలేజీలలో ఒడ్రభాష ద్వారానే విద్య గరపాలని, ఒరిస్సాలో శాశ్వతనివాసంగల ప్రతివారు ఒడ్రభాషలో కొంతవరకు ఉత్తీర్ణులు కావాలని ఒరిస్సా ప్రభుత్వం ఆజ్ఞాపించింది. ఉభయభాషలు మాట్లాడే గంజాం, కోరాపుట్టి జిల్లాలలో కూడా వోటర్ల లిస్టులు ఒడ్రంలోనే ముద్రించబడాలని నిర్ణయించారు. ఈ ఆజ్ఞలు విధానంవల్ల నిరసన తెల్పడానికిగాను బరంపురంలోని ఆంధ్రులు ముందుగా అనుమతి పొంది ఊరేగింపు, బహిరంగసభ ఏర్పాటుచేశారు. ఊరేగింపుకుముందు ఆంధ్ర విద్యార్థులు హరతాళ్ చేశారు. ఆంధ్రుల షాపులన్నీ మూసివేశారు.

ఊరేగింపు బయలుదేరిన వెంటనే సాయుధులైన ఒడ్రులు నలువైపులనుండి ఊరేగింపుపైన దాడి చేశారు. ఊరేగింపు వెంటవున్న కొద్దిమంది పోలీసులు దాడిమూకలను ఆపలేకపోయారు. మూకలు ఊరేగింపులోని వారిని కర్రలతో తీవ్రంగా మోదారు. శ్రీ వామనమూర్తి అనే లాయరు తీవ్రంగా గాయపడి అక్కడే పడిపోయారు. మరి యిరువురకుకూడా తీవ్రమైన గాయలు తగిలాయి. వీరుముగురిని అనుచరులలో వేర్పాటు గంటసేపటివరకు ఆ దాడిని ఆపేవారే లేకపోయారు. ఊరేగింపు చెల్లాచెదరైపోయింది. ఎలాగో కొందరు సభ జరపడానికి నిర్దేశించిన హోటలుకి చేరారు. అంతకుముందు జరిగిన సంఘటనల దృష్ట్యా సభను విరమించుకోవాలని వారు నిశ్చయించారు.

ఇంతలో మరొక పెద్ద గుంపు హోటలుమీద పడింది. గుంపులోని ఒరియాలు తలుపులు త్రోసివేసి హోటలో ప్రవేశించడానికి ప్రయత్నించగా ఆంధ్రులు కష్టంమీద వారిని త్రోయటానికి వెట్టి తలుపులు వేసుకున్నారు. కాని తెరచివున్న ఒక కిటికీ గుండా మూకలు హోటలులోపలికి రాళ్ళు, నాటుబాంబులను విసిరారు. లోపలమందికి దెబ్బలు తగిలాయి. హోటలు బయట ఒక సిటీమేజిస్ట్రేటు, సాయుధులైన పోలీసులు వున్నారు. కాని వారు గుంపులను అదుపులోకి తేలేకపోయారు.

రాత్రి ఎనిమిది గంటలకు అదనంగా రిజర్వు పోలీసుదళంవచ్చి లాఠీచార్జి చేసి మూకలను చెదర గొట్టింది. పోలీసు రక్షణతో హోటలులోని వారు యిండ్లకు పంపబడినారు.

బస్సుబజారులోని ఒక ఆంధ్రవర్తకుని యింటి పైన్నకూడా ఒడ్రులు దాడిచేసినట్లు తెలుస్తున్నది. రాత్రి పొద్దుపోయేవరకు అక్కడక్కడ ఆంధ్రులపై దాడులు జరుగుతునే వున్నాయని తెలిసింది. గుంపులపై పోలీసులు తుపాకులు కాల్చినట్లు విన్న ప్రకటించబడినవార్త రూఢికాదనే తెలుస్తున్నది.

బరంపురంలో 144 వ సెక్షన్ అమలు

బరంపురం, జూన్ 25—

పైనున్న సాయంత్రం ఆంధ్ర దినోత్సవం సందర్భంలో జరిగిన అల్లరుల ఫలితంగా రెండు మాసాలవరకు సభలు, ఊరేగింపులు జరపరాదని జిల్లా మేజిస్ట్రేటు 144 సెక్షన్ అమలు పరుస్తూ ఉత్తరువు జారీచేశారు.

ఈ అల్లరుల సందర్భంలో ఇప్పటికి 22 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. వీరిలో కొందరిని విన్న వదలివేశారు. అల్లర్లు జరిగిన ప్రాంతాలలో యింకా పోలీసులు గస్తీ తిరుగుతూనే వున్నారు. ఈ రోజున పరిస్థితులు మామూలుగానే వున్నాయి.

వడదెబ్బ తగిలి యు. పి. లో 11 మంది విషాద మరణం

లక్నో, జూన్ 24—

గడచిన మూడు రోజులలోను లక్నో, అలహాబాదు నగరాలలో వడదెబ్బ తగిలి 11 మంది వ్యక్తులు మరణించారు. వడదెబ్బతో కోపల్లిన మరొక 18 మంది ఈ రెండు నగరాలలోను ఆసుపత్రులలో చికిత్స పొందుచున్నారు. సంయుక్త రాష్ట్రాలలో ఈ వారం ఎండలు చాలా తీవ్రంగా వున్నాయి.

ఉదయం కొద్దిగా చినుకులు పడినా నేడు మధ్యాహ్నమయ్యేసరికి లక్నోలో ఎండవేడి 110 డిగ్రీలకు పెరిగిపోయింది. గోమ్టీ బ్రిడ్జి ప్రక్కన నడచిపోతున్న ఒక మధ్యవయస్కుడైన వ్యక్తి ఎండ భరించలేక పడిపోయి చనిపోయాడు. సన్నాటి రోజున ఒక 10 ఏళ్ళ బాలుడు రోడ్డు ప్రక్కన పడిపోయాడు. వైద్యసహాయం లభించేలోగానే మరణించాడు. దళసకొంది పక్షులు చనిపోయి రోడ్లప్రక్క పడివున్నాయని గ్రామాలనుంచి వచ్చే ప్రయాణీకులు చెప్పుతున్నారు.

పశ్చిమ జిల్లాలలో ఈ ఎండ తీవ్రత చాలాదారుణంగా వున్నదని వాతావరణ శాస్త్రజ్ఞులు చెప్పారు. నిన్న అర్ధరాత్రి వరకు వడగాలి తీవ్రంగా వీచి ఈనాటి ఉదయమే పన్నెండుగంటలకు కొంత పోయినప్పటికిని మధ్యాహ్న మయ్యేసరికి ఎండ వేడిమి 111 డిగ్రీలకు పెరిగిపోయింది. ఇది విస్తృతపడి కలకత్తావరకు మూడు డిగ్రీలు మాత్రం తక్కువ. తొలకరి వర్షాలు పడేమాటవేమీ ఇంకా కనపడలేదు.

తనవారిపేర నిజాంనవాబుచే కోట్లకొలది రూపాయలతో ప్రత్యేక ట్రస్టుల ఏర్పాటు

హైదరాబాదు, జూన్ 24—

భవిష్యత్తులో తన కుటుంబీకుల స్థితి ఏమైనప్పటికీ, ప్రస్తుతానికి వారికి ఏ విధమైన లోటు లేకుండా చేయడానికి గాను నిజాం నవాబు కోట్లకొలది రూపాయిలతో అనేక "ట్రస్టులను" ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

పాట్నాలోని ప్రముఖ న్యాయవాది సర్. సుల్తాన్ అహ్మద్ ఈ విషయంలో నియమితుడైనాడని. నిజాం నవాబు ఏర్పరచు "ట్రస్టులను" దిట్టబద్దంచేయడానికి కృషిచేస్తున్నాడని తెలుస్తున్నది.

బొంబాయిలో నూ తదితర చోట్ల నిజాంనవాబు విపరీతంగా ఆస్తులను కొంటున్నాడని కూడా వార్తలు వస్తున్నవి.

నిజాం నవాబు ఏర్పరచనున్న ట్రస్టులను గురించి ఈ కింది వివరాలుకూడా తెలుస్తున్నవి.

బేరార్ యువరాజుకుగాను ప్రత్యేకంగా ఆరు కోట్ల రూపాయల నిధి.

నిజాం నవాబు రెండవ కుమారుడు మొజర్జింజా, ఆతని భార్యకుగాను అయిదుకోట్ల రూపాయలు, ఇంక బేరార్ యువరాణి ఆమె ఇద్దరుకుమారులకు ప్రత్యేకంగా మూడవ నిధి.

నిజాంనవాబు చిన్న తమ్ముడు బసాలత్ యూకు కనీసం నెలకు అయిదువేల రూపాయల ఆదాయం అయినా వచ్చేటట్లు మరొక ట్రస్టు.

ఇంక తన భార్యలు, కుమారులు, కుమార్తెల విషయంలో కూడా, నెలకు కనీసం అయిదువందలు మొదలు అయిదువేల రూపాయల ఆదాయంవచ్చేటట్టుగా విడివిడిగా ఏర్పాట్లు.

అన్నింటికంటె ఎక్కువ మొత్తం నవాబు రాజకుటుంబ పోషణకుగాను కేటాయించడం జరుగుతున్నది. దీనికిగాను తొమ్మిదికోట్ల రూపాయలు ప్రత్యేకించ బడినవి. ఆసఫ్ జాహీవంశానికి చెందిన వారంతా తమకు ఎక్కువ పెన్షన్లు కావాలని చాలాకాలంగా ఆందోళన చేస్తున్నారు. ఈ సందర్భంలో ఈ విషయం కూడా గమనించడం జరుగుతుందట.

ఇండియా మిలిటరీ అధికారులు

సికిందరాబాదు సమావేశం ముగింపు

సికిందరాబాదు, జూన్ 24—

సికిందరాబాదులో గత నాలుగు రోజులుగా ప్రారంభింప బడిన సైనికోద్యోగుల కోర్సులో ఇండియా వివిధ ప్రాంతాలలోని కర్నల్ హోదాగల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కోర్సు నేటితో సమాప్తమైనది. దీనిలో ఇండియా సర్వ సైన్యాధిపతి జనరల్ కరియప్ప దక్షిణ భారత సర్వ సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్ర సింహ్‌జీ, మధ్యభు ప్రాంతీయ సైన్యాధిపతి మేజర్ జనరల్ రుద్రా హైదరాబాదు మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌదరి పాల్గొన్నారు.

నిజాం వ్యవసాయ సమస్యల పరిశీలక సంఘం

మూడు జిల్లాలలో పర్యటనకు నిర్ణయం

హైదరాబాదు, జూన్ 24—

నిజాం వ్యవసాయ సమస్యల పరిశీలక సంఘం నేడు అధ్యక్షుడు శ్రీ ఎన్. మాధవరావుగారి అధ్యక్షతకింద సమావేశమై కరీంనగర్, మెదక్, నిజామాబాదు జిల్లాలలో పర్యటనచేసి, వ్యవసాయ కార్మికుల స్థితిగతులను తెలుసుకోవాలని తీర్మానించింది.

నిజాం కమ్యూనిస్టుల ఉరిశిక్ష

రద్దుకుగాను పండిట్ నెహ్రూకు విజ్ఞప్తి

లండన్‌లో సంతకాలకు విపరీత ప్రచారం

లండన్, జూన్ 24—

హైదరాబాదు ట్రేడ్‌యూనియన్ నాయకుల ఎనిమిదిమందికి ఈ మధ్య విధింపబడిన ఉరిశిక్షను రద్దుచేయాలని ఇండియా ప్రధానికి పెట్టుతున్న అభ్యర్థనమీద సంతకాలకు ఇక్కడ విరివిగా ప్రచారం జరుగుతున్నది. ముద్దాయిలకు న్యాయశాస్త్రరీత్యా తమ వాదనను తెలియజేసుకొనడానికి అవకాశం కలిగించకుండా మిలిటరీ ట్రిబ్యునల్ వీరికి మరణశిక్ష విధించడం ఘోరంగా వున్నదని ఈ అభ్యర్థనలో పేర్కొనబడింది. కనుక పై శిక్షను రద్దుచేసి, న్యాయస్థానాలలో సక్రమ విచారణకు, హైదరాబాదు పరిపాలనా బాధ్యతవహిస్తున్న ఇండియా ప్రభుత్వం ఉత్తరువు జారీచేయాలని కోరడంజరిగింది.

నిజాం కార్మికుల స్థితిగతుల విచారణ సంఘ నియామకం

హైదరాబాదు, జూన్ 24—

నిజాంలోని ఫ్యాక్టరీ కార్మికుల స్థితిగతుల పరిశీలనకుగాను హైదరాబాదు ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీకి మిస్టర్ డి. వి రేగ్ అధ్యక్షుడు. శ్రీ ఎమ్. కృష్ణస్వామి అయ్యర్ (మద్రాసు) సభ్యుడుగాను హైదరాబాదు లేబర్ కమిషనర్ మిస్టర్ లతీఫ్ సయీద్ కార్యదర్శిగాను వుంటారని నేడొక ప్రకటన జరిగింది. వీరికి కార్మికుల ప్రతినిధి, యజమానుల ప్రతినిధి, సహాయంగా వుంటారు. మూడునెలలోగా ఈ కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందజేయనుం జరుగుతుంది.

తాన్‌మలక్కా ఉరితీత నిజమేనట

ఇండొనీసియా కమ్యూనిస్టు నాయకుడు

బటేవియా, జూన్ 24—

ఇండొనీసియాలోని ట్రాట్స్కీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు తాన్‌మలక్కాను రెండునెలల కిందట తూర్పు సెంట్రల్ జావాలో రిపబ్లికన్లు ఉరితీసిన మాట నిజమేనని, అనధికారరీత్యా ప్రచురించబడిన వార్తలను నేడు ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రతినిధి ఒకరు ధృవపరిచారు.

కాశ్మీర్ కమిషన్‌నుంచి డాక్టర్ లోజానో రాజీనామా

—స్వదేశ రాజకీయ పరిణామాల ఫలితం

శ్రీనగర్, జూన్ 24—

కాశ్మీర్ కమిషన్‌లో కొలంబియా సభ్యుడు డాక్టర్ ఆల్ఫ్రెడ్ లోజానో కమిషన్ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు నేడు ప్రకటించాడు. దీనికి వ్యక్తిగతమైన, రాజకీయవిషయాలే కారణమని పేర్కొన్నాడు.

కొలంబియాలోని మిశ్రమ మంత్రివర్గంనుంచి లిబరల్‌పార్టీ ఉపసంహరణ జరగడంతో డాక్టర్ లోజానో తన రాజీనామాను గత నెల రెండవవారంలోనే కమిషన్ సభ్యులకు అందజేశారు. కాని, కమిషన్‌సభ్యులకోరికపై న్యూఢిల్లీ అధికారులతో సంప్రతింపులు జరపడానికిగాను ఆయన తన ప్రయాణాన్ని వాయిదా వేసుకొన్నారు. నేడు న్యూఢిల్లీలో తాను జరిపిన సంభాషణల నివేదికను కమిషన్‌కు అందజేసిన పిమ్మట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ జూన్ 26 వ తేదీన తాను బగోటా (కొలంబియా)కు ప్రయాణమై వెళుతున్నానని ఆయన ప్రకటించాడు.

డాక్టర్ లోజానో రాజీనామా వార్తను కాశ్మీర్ కమిషన్ అధికారరీత్యా ధృవపరుస్తూ నేడొక ప్రకటనచేసింది.

లోజానో ప్రకటన

క్రిందటి సంవత్సరం జూన్ నెలనుంచి కాశ్మీర్ వివాదపరిష్కారం సందర్భాన ఇండియా, పాకిస్థాన్‌లమధ్య సాగిన రాయబారాలలో ప్రముఖ బాధ్యతను నిర్వర్తించిన డాక్టర్ లోజానో తన ప్రయాణానికిముందు ఈవిధంగా ఒక ప్రకటన చేశారు:

"ఇండియాను, కాశ్మీర్ కమిషన్‌లోని నా పనిని వదలి వెళ్ళడం నాకు అధిక సంతాపాన్నే కలిగిస్తున్నది.

"ఇండియా, పాకిస్థాన్‌లలో నాకు ఎందరితోనో స్నేహభాగ్యం లభించిన సంగతిని నేను మరువలేను. అంతరంగిక, రాజకీయ కారణాలను పురస్కరించుకొని ప్రస్తుత పరిస్థితిలో స్వదేశానికి వెళ్ళవలసి రావడం నాకు ఎంతఖేదాన్ని కలిగిస్తున్నదో వారితో చెప్పగోరుతున్నాను.

"కాశ్మీర్ వివాదంలో పాల్గొంటున్న పక్షాలు ఇంకా క్లిష్ట స్థితినే ఎదుర్కొంటున్నవి. అయితే, ఇండియా పాకిస్థాన్‌లు రెండుకూడా రాజీ ఒడంబడికను అంగీకరించగలవనే నేను విశ్వసిస్తున్నాను.

"కాశ్మీర్ వివాదాన్ని శాశ్వతంగా పరిష్కరించుకోవాలనే ఉభయరాజ్యాలుకూడా మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నవనికూడ నేను నిశ్చయంగా చెప్పగలను. నేను ప్రస్తుతం స్వదేశానికి వెళ్ళిపోవడం విధివిహితమే అయినప్పటికీ క్రిందటి సంవత్సరం ప్రారంభమై ఈపరాది జనవరి మొదటితేదీనాటికి ఒక కొలిక్కి వచ్చిన రాయబారాలు ఉభయ రాజ్యాలమైత్రిని పెంపొందించి, అంతిమ శాంతిపరిష్కారానికి దోహదమివ్వగలవనే నేను నా సహచరులుకూడా భావిస్తున్నాము."

ఇంక కాశ్మీర్ కమిషన్‌లో కొలంబియా సభ్యుడుగా మిస్టర్ శాంపర్ వ్యవహరిస్తాడు.

కరాచీకి కాశ్మీర్ కమిషన్ ప్రతినిధుల ఆగమనం

కరాచీ జూన్ 23—

కాశ్మీర్ కమిషన్ ప్రతినిధులు మిస్టర్ రాబర్ట్ సుకాటీ, మిస్టర్ ఎరిక్ కోల్బన్ ఇద్దరూ నేడు శ్రీనగర్‌నుంచి ఇక్కడికి వచ్చారు.

వారు కరాచీలో వున్న కొద్దికాలంలో కాశ్మీర్ కమిషన్ యుద్ధవిరమణ ప్రతిపాదనలకు పాకిస్థాన్ ప్రభుత్వం సమాధానాన్ని వివరించవలసిందిగా కోరగలరని తెలుస్తున్నది.

విమానాశ్రయంలో వీరికి పాకిస్థాన్ ప్రతినిధి స్వాగతం ఇచ్చారు.

"మా పని ప్రస్తుతానికి అతి సున్నితమైన ఘట్టంలో పడినందున మీ ప్రశ్నలకు ఏమీజవాబు చెప్పలేకపోవడంలేదు" అని వీరికోసం కాచుకు కూర్చున్న పత్రికా ప్రతినిధులకు ఆశాభంగం కలిగించారు.

ఏమైనా కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కరింపబడగలదనే ఆశాభావం మాకు ఇంకా పోలేదని వీరు అన్నారు.

కాశ్మీర్ యువరాజుకు జనరల్ తిమ్మయ్య విందు

శ్రీనగర్, జూన్ 24—

తన తండ్రి మహారాజా హరిసింగ్ స్థానంలో వ్యవహరించడంకోసం కాశ్మీర్ యువరాజు కరణ్‌సింగ్ నేడు ఇక్కడకు వచ్చిన సందర్భంలో ఆయన గౌరవార్థం కాశ్మీర్ లోయలోని ఇండియన్ సేనల నాయకుడు మేజర్-జనరల్ కె. ఎస్. తిమ్మయ్య నేడు ఒక తేనీటివిందు చేశారు.

ఈ విందులో కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్, ఇతర మంత్రులు, మిలిటరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

చంద్రనగర్‌లో ఇండియా అధికార స్వీకరణ

జులై 14 వ తేదీనాటికి జరగాలని శ్రీ దేబెన్‌దాస్ సూచన

చంద్రనగర్, జూన్ 24—

చంద్రనగర్‌లో ఇండియన్ యూనియన్ అధికార స్వీకరణోత్సవం జులై 14 వ తేదీన జరగాలని సూచిస్తూ చంద్రనగర్ పరిపాలక సంఘాధ్యక్షుడు శ్రీ దేబెన్‌దాస్ పుదుచ్చేరిలోని ఫ్రెంచి-ఇండియా కమీషనర్‌కు ఒక టెలిగ్రాం పంపించాడు.

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించవలసిందిగా ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను ఆహ్వానం పంపాలని కూడా శ్రీ దాస్ నిశ్చయించారు.

ప్రస్తుతం ఫ్రెంచి-పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నవి. గనక, చంద్రనగర్ పరిపాలనా బాధ్యత ఢిల్లీకి అప్పగింత పెట్టడానికి తగిన ఉత్తరువులు జులై 14 వ తేదీ లోగానే చంద్రనగర్‌కు చేరేటట్లు చూడవలసిందని కూడా శ్రీ దాస్ ఫ్రెంచి-ఇండియా కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

తాత్కాలికంగా ఏర్పాట్లు

ఈ లోగా నగరంలో ఏ విధమైన అరాచక దర్యాలు జరగకుండా చూడడానికిగాను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సహాయంతో తగు పోలీసు బందోబస్తు చేయాలని కూడా మరొక టెలిగ్రాం ద్వారా హెచ్చరిక చేశారు.

చంద్రనగర్ అధికారరీత్యా ఇండియన్ యూనియన్‌కు అప్పగింత పెట్టబడేలోగా నగరంలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి తాము బాధ్యత వహిస్తున్నామని, ఇండియా, ఫ్రాన్సులు సమిష్టిగా ఒక ప్రకటనచేయాలని, డాక్టర్ ఎన్. సి. రాజకుమార్ తన నివేదికలో ఇండియా ప్రభుత్వానికి సూచించగలడని తెలుస్తున్నది.

ఇండియా నేషనల్ కాంగ్రెసు అంతర్జాతీయ వ్యవహారాలశాఖ కార్యదర్శి డాక్టర్ రాజకుమార్ చంద్రనగర్‌లో రెఫరెండం సందర్భంలో అక్కడ పరిశీలకుడుగా వున్నాడు.

ఢిల్లీ అధికారం స్వీకరించేలోగా చంద్రనగర్‌లో శాంతిభద్రతలను కాపాడానికి తగిన అధికారాలులేని సందర్భంలో దుండగీండ్రు, స్వార్థపరులు కల్లోలం రేకెత్తించగలప్రమాదంవున్నదని కూడా ఆయన హెచ్చరిక చేశాడని తెలుస్తున్నది.

ముందుగా తగిన కట్టుదిట్టాలు చేయాలనే అభిప్రాయంతో పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ అంగీకరించాడని తెలుస్తున్నది.

డాక్టర్ రాజకుమార్ నేటి మధ్యాహ్నం ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను, డిప్యూటీ విదేశాంగ మంత్రి డాక్టర్ కేస్కర్‌ను, సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్, శ్రీ పి. ఎ. మీనన్ ప్రభృతులను కలుసుకొని చంద్రనగర్ రెఫరెండం విశేషాలను తెలియజేశారు.

చంద్రనగర్‌లో ఇండియా అధికార స్వీకరణ జరిగే సందర్భంలో పండిట్ నెహ్రూ అక్కడకు రావాలని ప్రజలు కోరుతున్నారనే విషయాన్ని డాక్టర్ రాజకుమార్ పండిట్ నెహ్రూకు తెలియజేయగా, ఆ విషయాన్ని ఆలోచించగలనని పండిట్‌జీ తెలియజేశాడని తెలుస్తున్నది.

"లోహియా దినోత్సవం"

బహిరంగసభ జరపడానికి అనుమతి నిరాకరణ

జలంధర్, జూన్ 24—

"లోహియా దినోత్సవం" సందర్భంగా సోషలిస్టులు ఇక్కడ బహిరంగసభ జరపడానికి జిల్లా మాజిస్ట్రేటు అనుమతిని నిరాకరించాడని సోషలిస్టుపార్టీ కార్యదర్శి తెలియజేశారు.

శ్రీ దేవదాస్‌గాంధీ

బొంబాయి, జూన్ 24—

"అంతర్జాతీయ పత్రికా స్వాతంత్ర్యం, వార్తా సేకరణ స్వాతంత్ర్యం సంపర్కంగా మిత్రరాజ్యసమితి ఉపసంఘంలో ఇండియా ప్రతినిధిగా హాజరైన దేవదాస్‌గాంధీ ("హిందుస్థాన్ టైమ్స్" మానేజింగ్ ఎడిటర్) నేటి మధ్యాహ్నం విమానంలో బొంబాయి చేరారు.

గడచిన రెండు రోజులలోను హైదరాబాద్ నగర పోలీసులు ఆరుగురు కమ్యూనిస్టు ముఖ్యులను అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది. వీరిలో శ్రీ కాశీనాథ కులకర్ణి, నిజాం స్టేట్ బస్సు సర్వీసు వారలు ఇద్దరు కలరని తెలుస్తున్నది.

మద్రాసు మంత్రులపై ఆరోపణలు

వర్కింగ్‌కమిటీ సమావేశానికి శ్రీ ప్రకాశంగారు స్వయంగా హాజరౌతారట

విజయవాడ, జూన్ 24—

కొందరు మద్రాసు మంత్రులపై చెయ్యబడ్డ ఆరోపణలు ఈసారి జరిగే ఆలిండియా కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశంలో చర్చకు రాగలవని, తాను ఆ సమావేశానికి స్వయంగా హాజరై శ్రీ శంకరరావుదేవ్ చేసిన తమాషాను బయట పెట్ట దలచుకున్నానని శ్రీ టంగుటూరి ప్రకాశంగారు మద్రాసు నుంచి విశాఖపట్నంవెళుతూ యిక్కడ దిగినసందర్భంలో "ఆంధ్రపత్రిక" విలేఖరి ఇంటర్వ్యూ చెయ్యగా అన్నారు.

విశాఖపట్నంనుంచి శ్రీ ప్రకాశంగారు మూడు రోజులలో విజయవాడకు తిరిగి వస్తారు.

శంకరరావు, కరంత్ లేఖల ప్రకటన

కాంగ్రెస్ క్రమశిక్షణకు విరుద్ధమని శ్రీ కళా వెంకట్రావుగారు విమర్శ

విజయవాడ, జూన్ 24—

మద్రాసు మంత్రులపై చెయ్యబడ్డ ఆరోపణలను గురించి శ్రీ శంకరరావ్ దేవ్ జరిపిన విచారణకు సంబంధించినంతవరకు తనకు, శంకరరావు దేవ్‌కు మధ్య జరిగిన లేఖావళిని శ్రీ కె. ఆర్. కరంత్ ప్రకటించారు. శంకరరావుదేవ్ అనుమతి లేకుండానే ఆయన ఈ ప్రకటన చేశారని, ఇది కాంగ్రెస్ క్రమశిక్షణకు విరుద్ధమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కళా వెంకట్రావుగారు "ఆంధ్రపత్రిక" విలేఖరితో అన్నారు. ఆయన నేటి ఉదయం కలకత్తా మెయిలులో మద్రాస్ నుంచి రాజమండ్రి వెళుతున్న సందర్భంలో "ఆంధ్రపత్రిక" విలేఖరి ఇంటర్వ్యూ చేశారు. శ్రీ కరంత్ చేసిన ప్రకటనవిషయం రాష్ట్రపతికి తెలియజేయ బడలేదని కూడా శ్రీ వెంకట్రావుగారు చెప్పారు.

ఆయన ఈ సందర్భంలో యింకా క్రింది విధంగా తెలియజేశారు:

"శ్రీ శంకరరావుదేవ్ తయారుచేసిన నివేదిక ఈ సారిజరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చించ బడగలదు. తరువాత కర్తవ్యాన్ని గురించి కూడా అప్పుడే నిర్ణయం చెయ్యబడుతుంది."

"జిల్లాబోర్డు ఎన్నికలకు సంబంధించినంతవరకు సర్వాధికారం రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలవారి విషయంలో ఏ. ఐ. సి. సి. ప్రమేయమేమీ లేదు."

జిల్లాబోర్డు ఎన్నికలకు సెలక్షన్ కమిటీలను నియమించు దానికి నాలుగు జిల్లాల కాంగ్రెస్ సంఘాలు నిరాకరిస్తూ ఈ విషయమై రాష్ట్ర కాంగ్రెస్ అధికారాన్ని సవాలు చేసిన సంగతి "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే. ఈ విషయమై ఆ జిల్లా కాంగ్రెస్ సంఘాలపై ఏవిధమైన చర్యగాని తీసుకోబడగలదా అని ప్రశ్నించగా శ్రీ వెంకట్రావుగారు పైవిధంగా తెలియజేశారు.

ఏ. ఐ. సి. సి. కి ఫిర్యాదులు చేసే సందర్భంలో రాష్ట్రకాంగ్రెస్ సంఘాలసభ్యులనుంచి సంతకాలు తీసుకొన్నతర్వాత ఉచితమని తోచిన చర్య తీసుకోబడగలదని కూడా ఆయన తెలియజేశారు.

శ్రీ వెంకట్రావుగారు ఈ నెల 29 వ తేదీని మద్రాసువచ్చి ప్రభుత్వాధికారుల సమావేశంలో పాల్గొని, శిస్తు కంట్రోలు, జమిందారీ రద్దుచట్టాలను అమలుపరచడానికి తీసుకోదగు చర్యలను గురించి చర్చిస్తారు.

మాస్కోలో పాకిస్థాన్ ప్రధాని కార్యక్రమం

కరాచీ జూన్ 24—

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్, బేగం లియాకత్ రష్యా వెళ్ళినప్పుడు అక్కడ ఆరేడురోజులు వుంటారని, ఎక్కువ రోజులు మాస్కోలోనే వుండవచ్చునని విశ్వసనీయ వర్గాలద్వారా నేడు తెలియవచ్చింది.

పాకిస్థాన్ ప్రధాని మాస్కోలో వుండగానే రెండుదఫాలు క్రెమ్లిన్ భవనానికి వెళతారని, మార్షల్ స్టాలిన్‌ను కూడా కలుసుకుంటాడని తెలుస్తున్నది. కొంతమంది రష్యన్ ముస్లింలు కూడా ఈయనను కలుసుకుంటారట.

రష్యా, పాకిస్థాన్ నాయకులు మాస్కో సమావేశంలో రెండుదేశాల మధ్య రాజకీయ సంబంధాలు, వర్తక, వాణిజ్య వ్యవహారాలు, వైమానిక నౌకా, భూమార్గాలద్వారా ప్రయాణపు ఏర్పాట్లను గురించి సంప్రతింపులు జరుపుతారని తెలుస్తున్నది.

సోవియట్ పంచవర్ష ప్రణాళికలు, తదితరపునర్నిర్మాణ కార్యక్రమాలను పాకిస్థాన్ ప్రధాని పరిశీలించగలడని, కొన్ని పెద్ద కర్మాగారాలను, వర్కుషాపులను కూడా సందర్శించగలడని తెలుస్తున్నది. బేగంలియాకత—సోవియట్ అనువర్తులను, మహిళాసంస్థలను సందర్శించ గలదట.

కెనెడియన్ నావికుల సమ్మె పరిష్కారం

లండన్, జూన్ 24—

ప్రపంచంలోని నౌకాశ్రయాలలో కెనడా నౌకలు నిలిచిపోడానికి కారణభూతమైన కెనడియన్ నావికుల సమ్మె పరిష్కారమైనదని నేడిక్కడ ప్రకటించబడింది.

డమాస్కస్, జూన్ 24—

సిరియన్ అధ్యక్షపదవికి రేపు జరగనున్న ఎన్నికలలో పోటీచేస్తున్న ఒకే ఒక అభ్యర్థి, ప్రస్తుతం ప్రధానమంత్రి అయిన కర్నల్ హుస్నీ జయిమ్, అధ్యక్షుడిదే సర్వసైన్యాధ్యక్షుడుగాకూడా వ్యవహరించడానికి చెయ్యబడిన నూతన చట్టాన్ని ఆమోదించాడు.

కర్నల్ జయిమ్ గత మార్చినెలలో ప్రభుత్వంపై అకస్మాత్తుగా తిరుగుబాటుజరిపి దానిని వశపరుచుకున్నాడు.

రేడియో

(సోమవారం, జూన్ 27)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 7-30 పాట: పూర్ణం పురుషోత్తమశాస్త్రి 8-15 పాట: కె. రాజరాజేశ్వరమ్మ; 8-30 ముగింపు.

సాయంత్రం 5-30 పాట: పూర్ణం పురుషోత్తమశాస్త్రి; 6-10 స్థానిక వార్తలు. 6-20 పాట: కె. రాజరాజేశ్వరమ్మ; 6-30 గ్రామస్థుల కార్యక్రమం;(మద్రాసునుంచి రిలే) 7-0 గంటలకు వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 రికార్డులు; 7-45 "మంత్రశాస్త్రం" — తెలుగులో ప్రసంగం: ముదిగొండ అఘోరయ్య 8-0 గంటలకు ఫిడేలుద్వయం: హరిహనుమంతశాస్త్రి; హరి అచ్యుతశాస్త్రి 7-30 పాట: 9-30 ఫిడేలుద్వయం 10-0 గంటలకు ముగింపు.

మద్రాసు

211.3,31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7-30 పాటా; కమల 8-15 రికార్డులు

211.3,41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; సాయంత్రం 5.30 పాట; రాజం వైద్యనాథన్; 6.20 వీణ లక్ష్మీ లోక సుబ్రహ్మణ్యం; 7.30 రికార్డులు; 7.45 జంత్రసమ్మేళనం.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 పాట: కాటాకుడి అయ్యాస్వామి.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 12-30 క్లారనెట్: ఎల్లోర్ రాయన్న; 1-50 తెలుగులోవార్తలు; 2-0 గంటలకు పారంగి; 2-15 పాట: పి. రామచంద్రమూర్తి 2-45 రికార్డులు; 4-0 గంటలకు ఫిడేలు: కె. వి. రాజఅయ్యంగార్.

60 98 మీటర్లలో సాయంత్రం 6-20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం;8 గంటలకు పాట: టి. ఎస్. విజయలక్ష్మి; 8-30 పాట: ఎస్. బాలసుబ్రహ్మణ్యం. 9-15 "కౌశికి" తెలుగునాటిక రచన: ప్రయాగ నరసింహశాస్త్రి; 9-30 పాట: వైశం సరస్వతి 10-0 గంటలకు రికార్డులు.

హైదరాబాద్‌నుంచి అరబ్బుల తరలింపు

ఏర్పాట్ల నిమిత్తం ఏడెన్ ప్రభుత్వ ప్రతినిధి ఆగమనం

(మన విలేఖరి)

సికిందరాబాద్, జూన్ 24—

హైదరాబాద్ సంస్థానంలోవున్న అరబ్బులను స్వదేశానికి పంపివేయడంలో మిలిటరీప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం ఏడెన్ అసిస్టెంట్ పొలిటికల్ ఆఫీసర్ మిస్టర్ ఉమరమహాతాఖాన్ ఏడెన్ ప్రభుత్వ ప్రతినిధిగా ఇక్కడికి వచ్చారు. ఏడెన్ తూర్పు రాష్ట్రంలో క్షామపరిస్థితులు ఏర్పడినందున, వచ్చే ఆగస్టు లోగా అరబ్బులందరిని ఏడెన్‌కు పంపించి వేయడం సాధ్యం కాదని ఆయనతో నేను ఇంటర్వ్యూచేయగా అన్నారు. ఏడెన్ ప్రభుత్వం వీరందరికి నివాసాలు కట్టిస్తున్నదని ఆయన అన్నారు.

మొత్తంమీద పంపవలసిన 500 మంది అరబ్బులు ఏడెన్‌కు పంపించబడ్డారని, ఇలాటి లోపాలు లేకుండా మిలిటరీ ప్రభుత్వం తోడ్పడం కోసమే తానుఇక్కడికివచ్చానని ఆయనఅన్నారు.

హైదరాబాద్‌లో సి. ఐ. డి. శాఖ అభివృద్ధి ఏర్పాట్లు

(మన విలేఖరి)

హైదరాబాద్, జూన్ 24—

హైదరాబాద్‌లో గూఢచారుల కార్యక్రమం ఎక్కువైనందున సి ఐ డి శాఖను పునర్నిర్మాణంచేసే ప్రయత్నాలు జరుగుతున్నవి. ఈ సందర్భంగా ఈ వారంలోజరిగిన ప్రత్యేక సమావేశంలో సిటీ పోలీసుకమిషనర్ శ్రీ ఎస్. ఎన్. రెడ్డి, స్పెషల్ పోలీసుశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె. ఎ. నాయర్ మున్నగు ప్రధానోద్యోగులు పాల్గొన్నారు. మరొక అసిస్టెంట్ పోలీసుకమిషనరును నియమించే అవకాశం గలదనికూడా తెలుస్తున్నది.

కల్యాణి జాగీరు సమ్మె సమాప్తి

(మన విలేఖరి)

సికిందరాబాద్, జూన్ 24—

గడచిన ఐదువారాలుగా కల్యాణి జాగీరులో జరుగుతున్న ఉద్యోగుల సమ్మె పండిట్ నరేంద్రజీ మధ్యవర్తిత్వం కారణంగా జూన్ 22 వ తేదీన సమాప్తమైంది. కల్యాణి నవాబు ఉద్యోగులకు జీతాలు హెచ్చించి, కరువు భత్యం ఇవ్వడానికి అంగీకరించారు.

నిజాంలో వేరుసెనగ కరువు

(మన విలేఖరి)

సికిందరాబాద్, జూన్ 24—

నిజాం సంస్థానంలో వేరుసెనగ కరవైపోతున్నదని ఇక్కడ నూనెమిల్లుల యజమానుల సంఘంవారు అంటున్నారు. వేరుసెనగను సంస్థానంనుంచి ఎగుమతి చేయరాదని ప్రభుత్వం వుత్తర్వు చేయాలని వారంటున్నారు.

నిజాం గెజిటెడ్ ఉద్యోగులు

సికిందరాబాదు, జూన్ 23—

నిజాం ప్రభుత్వం ఉద్యోగులుగా వున్న గెజిటెడ్ ఆఫీసర్లలో ఎంతమంది తమ కుటుంబాలను పాకిస్థాన్‌కు పంపించిందీ ప్రస్తుతం ఆరాతీయడం జరుగుతున్నది. రాజ్యాంగ పరిషత్తు ఎన్నికల తయారు చేస్తున్న ఓటర్ల పట్టికల సందర్భంలో ఈ సమాచారం అవసరమైనది.

సూర్యహాన్‌సెంటు
5 రోజులుపరిమళముగ్యారంటీ
డీలర్లు: దేవరపల్లి సత్యనారాయణరావ్ అండ్ కో. పిఠాపురం తూ. గో. జిల్లా

శ్రీ కృష్ణాశ్రమం
హరిజన ఇండస్ట్రియల్ స్కూలు
గుంటూరు
స్కూలు తిరిగి తెరువబడినది. హరిజన బాలురకు ఉచిత భోజనమిచ్చి, వడ్రంగం—మెటల్ కాస్టింగు, సిమెంటు పరిశ్రమలు నేర్పబడును. అర్థులు చేరగోరెదము.
మద్ది సుదర్శనం,
మేనేజింగ్ ట్రస్టీ.

సర్వమూలికా యోగమంజరి
ఈ గ్రంథరాజమునందు వ్యాధిని ముందుచెప్పి, ఆ వ్యాధి జనించుటకు కారణములున్నూ, వ్యాధి లక్షణములున్నూ, చికిత్సలున్నూ చెప్పబడియున్నవి. ఈ గ్రంథమునందు 850 వ్యాధుల వరకు పేర్కొనబడినవి. ఇందు 200 ఔషధ యోగములు వ్రాయబడియున్నవి. వెల రు. 8-0-0
కందుల వెంకట్రామయ్య, రాజమండ్రి.

ఆధునికమైన ఉత్తమ స్విస్ గడియారాలు
ఐదేండ్లు గ్యారంటీ గలవి
ఇప్పుడే వచ్చినవి

ఏ ఆకృతిగలవైనా ఒకేవెల. ఆర్ ఎవర్ లాస్ట్ రోల్డ్‌గోల్డ్: ష్యాక్సీప్రేస్ రు. 29/- 7 జ్యూయల్సు రు. 45/- 15 జ్యూయల్సు రు 59/- ఎవర్‌బ్రైట్ నికెల్ గల ఏ గడియారమైనా రు. 6/- తక్కువ. రేడియం డయల్ రు 2/- హెచ్చు. వాటర్ ప్రూఫ్ రు. 10/- ఎక్కువ
STORES SUPPLY AGENCY, Post Bag 6715, CALCUTTA 7 (A M)

మూర్ఛ, అపస్మారకం శాశ్వత నివారణ
మూర్ఛ వచ్చినప్పుడు ఈ అద్భుత ఔషధాన్ని వాసన పీల్చితే, రోగి తుమ్మినప్పుడు ముక్కులోనుంచి 1½ పొడుగుగల ఒక పల్లని క్రిమి బైటపడుతుంది. అంతట వ్యాధి అత్యద్భుతంగా, శాశ్వతంగా నివారణ ఔతుంది.
ఇంగ్లీషులోనే వ్రాయండి:
SRI 108, MAHATMA AMBAR DAS
P O. Chitrakot, U P.

ఐసు తయారుచేయు HOWE మాడలు
0. 24 అమోనియా కండెన్సింగ్ యూనిట్ AC మోటారు రెఫ్రిజిరేషన్ కపాసిటి 2.4 టన్నులు వివరములకు: బాక్సు నెం. 378 c/o "ఆంధ్రపత్రిక", మద్రాసు.

పబ్లికేషన్

గుంటూరు తాల్యూకా గొట్టిపాటి గ్రామ కాపురస్తుడు మన్నవ రామలింగయ్య తెలియచేయునదేమనగా:

గొట్టిపాటి గ్రామ కాపురస్తుడున్నూ, నా మామ మహాలున్నూ అయిన లేటు గుంటపల్లి బాపయ్య ఆయన అల్లుడు చిమట రంగయ్యపేర వసూలు నిమిత్తం అర్పణవేసిన ప్రోనోట్లున్నూ, బాపయ్య యిచ్చిన రొక్కముకున్నూ, బాపయ్య బాకీకు భూములకోని అయివేజీ వగయిరాల్కి యావత్తూ చిమట రంగయ్యనే మేనేజిమెంటు చేసియున్నందున లెక్క చెప్పవలశినదిగా గుంటూరు సబుకోర్టులో వేసిన ఓ. ఎస్. 1/48 దు దావా తీర్పుమీద నేను హైకోర్టులో అప్పీలు వేయుచున్నాను. నేను అప్పీలులో గెలిచేవరకున్నూ నాకు తన బాకీకు ఆస్తిమీద వసూలు వచ్చుకొనుటకు వీలులేకుండా యుంపులాగువ తన బాకీకు యావత్తు ఆస్తిని యితరులకు లాబూనీ, ప్రతిపలమున్నమైన అన్యాక్రాంతములు జరిగించ ప్రయత్నములు జరుపుచున్నట్లు తెలియుచున్నది. గనుక అట్టి విక్రయము మొదలయిన అన్యాక్రాంతములు ఏమియు చెల్లవనిన్ని, అందువల్ల నాకు కలిగే యావత్తు నష్టమున్నూ భరించవలసియుండునవినిన్ని యిందుమూలమున తెలపడమయినది.

పెదగొట్టిపాడు, మన్నవ రామలింగయ్య.
21-6-49. వ్రాలు.

నోటీసు

పుంగనూరు సంస్థానములకు బాధ్యపడిన ఆవులపల్లె, నంజంపేట యీ రెండుబీట్లకు చేరిన అడవులలోని అన్నిజాతుల వెదుళ్లు కత్తిరించి తీసుకొనిపోవు హక్కును పుంగనూరు సంస్థానం జమీందార్లవారివద్ద రెండు సంవత్సరములకు అనగా 16-7-49 మొదలు 15-7-51 వరకు నేను యిజారాకు తీసుకొన్నాను అనే సంగతి అందరికి ఇందువల్ల తెలియజేయడమైనది.

పట్నాల అబ్దుల్ ఖాదరుసాబు, పుంగనూరు.

“చెన్నపురిని వదులుకొంటే, చిటికెలలో ఆంధ్రరాష్ట్రం”

వాస్తవికతా దృక్పథం లేకపోతే, ఆంధ్రుల వాంఛితం ఈడేరదని కళా వెంకటరావుగారి ప్రకటన

రాజమండ్రి, జూన్ 24—

చెన్నపురిపై తమ హక్కులను వదులుకొనడానికి ఆంధ్రులు అంగీకరించగల పక్షంలో తక్షణమే ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగగలదనీ, ఈ విషయమై పీసమంతయినా సంశయ మక్కరలేదనీ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వక్కాణించారు.

చెన్నపురికి తిలోదకా లివ్వడానికి డాక్టర్ పట్టాభిగారే కారకులని చెయ్యబడుతున్న ఆరోపణలను ఖండిస్తూ ఆయన ఇంకా క్రింది విధంగా అన్నారు.

“చెన్నపురిపై తమకు గల హక్కులను ఆంధ్రులు వదులుకొనకపోతే, రక్తపాతం జరుగగలదని 1941 వ సంవత్సరంలో తమిళ నాయక ప్రముఖులొకరు పత్రికా ప్రకటనలో బెదరించినప్పుడు, డాక్టర్ పట్టాభిగారే దీనికి సమాధానమిచ్చారు. బెదరింపులకు ఆంధ్రులు లొంగిపోరనీ, చెన్నపురిపై తమకు గల హక్కులను స్థిరపరచుకోవడానికి ఆంధ్రులు ఏమి చెయ్యడానికైనా సిద్ధమేననీ ఆయన బదులుచెప్పారు.

ప్రత్యేకమైన ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగవలసిందని ఎన్నిసార్లు కోరినా, చెన్నపురి భవితవ్యంగురించి ఆంధ్ర తమిళ నాయకులకు ఏకాభిప్రాయం లేకపోయింది. ఏప్రెలులో తొలగిపోయిన రెడ్డియార్ మంత్రివర్గం మాత్రం ఈ విషయాన్ని పరిష్కారు సంఘానికి వదిలి పెట్టాలనే సిఫారసుచేసింది.

వివాదగ్రస్తమైవున్న చెన్నపురిపై ఆంధ్రులు తమకుగల హక్కులను వదులుకొంటేగాని ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సంభావ్యంకాదని అగ్రనాయకత్రయ సంఘం గ్రహించింది. ఆ వూహతోనే ఆంధ్రులు తమ హక్కులు వదులుకోవాలని సిఫారసుచేసింది.

“నవభారత రాజ్యాంగం అమలులోకి రావడంతోపాటు, ఆంధ్రరాష్ట్రంకూడా అవతరించాలని ఆంధ్రులు వాంఛించేటట్టయితే, వారు మరింత వాస్తవికతా దృక్పథాన్ని అవలంబించాలి.”

శ్రీ వెంకటరావుగారు మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, చెన్నపురిని ఆంధ్ర తమిళరాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా చెయ్యడానికి చెన్నపురిలోని తమిళులు తప్పక సమ్మతించగలరనే అన్నారు.

ఢిల్లీవలె, చెన్నపురిని కూడా చీఫ్ కమిషనర్ రాష్ట్రంగా నిర్మించాలని, చెన్నపురిలో శాశ్వత నివాసం చేస్తున్నవారి వాంఛితాన్ని అగ్రనాయకత్రయసంఘం త్రోసిపుచ్చిందన్న ఆరోపణను శ్రీ వెంకటరావుగారు ఖండించారు.

ఉదయం శ్రీ కళా వెంకట్రావుగారు కలకత్తా మెయిల్ దిగగానే పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ కె. యల్. నరసింహారావు, కార్యదర్శి శ్రీ దూడ వీరాస్వామిరెడ్డిగారు శ్రీయుతులు వీరు కొండవామారావు మూర్తి నరసన్నగారు మున్నగు ప్రముఖులు, వారికి ఘనమైన స్వాగత మిచ్చారు.

మధ్యాహ్నం శ్రీ వెంకట్రావుగారికి పొతా వీరభద్రరావుగారి కుమారుడు తన స్వగృహంలో విందుచేశారు.

24 పరగణాజిల్లాలో పోలీసులకు, రైతులకు సంఘర్షణ

శాంతిరక్షణ చేయలేక పోలీసుదళం తిరోగమించిందట

కలకత్తా, జూన్ 24—

24 పరగణాజిల్లాలో ధాన్యసేకరణంలో ప్రభుత్వోద్యోగులకు తోడ్పడటం నిమిత్తం వెళ్ళిన పోలీసుదళం గ్రామీణుల ఆక్రమణకు ఆగలేక వెనుదిరిగి రావలసి వచ్చిందని ఇక్కడికి వార్తలు వచ్చాయి.

అజ్ఞాతవాసంలో వున్న కొందరు కమ్యూనిస్టులు భంగోర్ పోలీసుస్టేషన్ క్రింద వున్న ఒక గ్రామంలో దాక్కొని ప్రభుత్వం కొనసాగిస్తున్న ధాన్యసేకరణ కార్యక్రమాన్ని ప్రతిఘటించవలసిందని, రైతులను ప్రభుత్వంపైకి పురికొల్పుతున్నారని తెలుస్తున్నది. భంగోర్ పోలీసు ఇన్‌స్పెక్టర్ ఏడుమంది పోలీసులతో ఆగ్రామానికివెళ్ళి ధాన్యసేకరణ జరుపుతున్న సర్కార్ సిబ్బందికి తోడ్పడ ప్రయత్నించారు. వందలకొంది గ్రామీణులు కమ్యూనిస్టుల నాయకత్వాన ఈ పోలీసు దళాన్ని చుట్టుముట్టివేశారని తెలుస్తున్నది. ఉభయులకూ జరిగిన సంఘర్షణలో నిలువలేక పోలీసులు కాళ్లకు వెనుదిరిగి వచ్చారు.

ఈ వార్త చేరగానే జిల్లాపోలీసు ప్రధాన కార్యాలయంనుంచి నేటిమధ్యాహ్నం పెక్కుమంది పోలీసుల దళం గ్రామానికి హుటా హుటిగా వెళ్ళింది. వివరాలు తెలియడంలేదు.

జాతీయ సైనిక శిక్షణ కేంద్ర నిర్మాణం

తొలి సంవత్సరంలో 60 లక్షలు వ్యయం కాగలదట

పూనా, జూన్ 21—

ఖడక్‌వాస్లాలో జాతీయ సైనికశిక్షణ కేంద్ర నిర్మాణం సందర్భంలో తొలి సంవత్సరంలో 60 లక్షల రూపాయలు వ్యయపరచ బడగలవని ఇండియా రక్షణ శాఖ మంత్రి సర్దార్ బలదేవ్ సింగ్ నేడిక్కడ వివరించేశారు. ఈ కేంద్ర నిర్మాణం పూర్తికావడానికి అయిదు సంవత్సరాలు పడుతుంది ఖడక్ వాస్లా పూనాకు 11 మైళ్ళ దూరంలోవున్నది.

ఈ సైనిక శిక్షణ కేంద్రం ఆధ్వర్య సంఘం తొలి సమావేశం సర్దార్ బలదేవ్ సింగ్ అధ్యక్షత క్రింద నేడిక్కడ జరిగింది. సమావేశానికి ఇండియా సర్వసేనాని జనరల్ కరియప్ప, రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ హెచ్. యం. పటేల్ కూడా హాజరైనారు

లండన్, జూన్ 23—

టన్నుకు అయిదువందల పౌనుల ధరవంతున మలయాలో ఉత్పత్తి అయ్యే తగరం అంతటినీ రెండేళ్ళవరకు కొనివేయడానికి అమెరికా సంసిద్ధమైనదని మలయాలో తగరం వాణిజ్య వర్గంలో ప్రచారమైనవార్త పూర్తిగా నిరాధారమని వలస రాజ్య శాఖోద్యోగి ఒకడు నేడు ప్రకటించారు.

గతవారంలో కలరావల్ల 35 మంది మరణం

మద్రాసు, జూన్ 22—

జూన్ 18 వ తేదీతో అంతమైనవారంలో కలరావ్యాధికి గురైన 52 మందిలో 35 మంది, మసూచికంపడిన 217 మందిలో 33 మంది, మరణించారని రాష్ట్ర ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తు ప్రభుత్వంచేసిన ఒక ప్రకటనలో పేర్కొనబడింది.

నెల్లూరు, కర్నూలు, తూర్పు గోదావరిజిల్లాలలో అక్కడక్కడ కలరా ప్రబలింది కృష్ణా, అనంతపురం, గుంటూరు, చెంగల్పట్టు, బళ్ళారి, నెల్లూరుజిల్లాలలో మశూచి ప్రబలివున్నదట

అమ్మకం పన్ను బిల్లుకు మద్రాసు కౌన్సిల్ ఆమోదం

సమ్మె చేయవలదని హోటల్ యజమానులకు ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారి సలహా

మద్రాసు, జూన్ 24—

మద్రాసు అసెంబ్లీ ఆమోదించిన అమ్మకం పన్ను సవరణ బిల్లును నేడు కౌన్సిల్ కూడా ఆమోదించింది. చట్టం పట్ల నిరసనగా జులై 15 తేదీ నుంచి మూడురోజులవరకు హోటల్స్ మూసివేస్తే హోటల్ యజమానులే నష్టపడతారని, ప్రజలను యిబ్బందిపెట్టినవారుకూడా అవుతారని ఈ సందర్భంలో ఆర్థికమంత్రి హెచ్చరించారు.

హోటల్ యజమానులు సమ్మె చేయడానికి నిశ్చయించు కొన్నందున ప్రభుత్వ వైఖరి మారబోవడం లేదని, అందువలన ప్రభుత్వానికి కలిగే నష్టంకూడా ఏమీలేదని, వారు సమ్మె చేయాలనే సంకల్పాన్ని విడనాడాలని శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు విజ్ఞప్తి చేశారు.

పత్తి, దూదిమీద నూటికి అర్ధరూపాయ వంతున మాత్రం మిల్లు గేట్లవద్ద పన్ను విధించ బడుతుందని, ఇది ఒక రకంగా కొనుగోలు పన్ను అని దీనిని మిల్లుయజమానులు మాత్రమే చెల్లిస్తారని ఆర్థిక మంత్రి వివరించారు ఈ విషయం ప్రభుత్వ ప్రకటనలో స్పష్టంగా పేర్కొనబడుతుందని చెప్పారు.

కాఫీ హోటల్స్‌మీద విధించబడే అమ్మకం పన్ను హోటళ్ళకువెళ్ళే పేద, మధ్యతరగతి ప్రజలే చెల్లించుకోవలసి వస్తుదని, ప్రస్తుతానికి ఈ బిల్లు ఒక సంవత్సరంవరకు మాత్రం అమలులో పెట్టడం వుచితమని శ్రీ భీమారావు అన్నారు. ప్రత్తి, దూది మీద పన్నుకూడా ఉత్పత్తిదారుల నెత్తిమీద పడకతప్పదని ఆయన చెప్పారు.

ప్రజలు ప్రొద్దస్తమానం ఏ వస్తువు కొనబోయినా ప్రభుత్వం పన్నులు వసూలు చేస్తున్నదని, ఇది పట్టపగలు దోపిడీలాగున్నదని డాక్టర్ వి. కె. జాన్ విమర్శించారు. ఏ వస్తువుమీదనైనా అమ్మకంపన్ను అనేది ఒకసారి మాత్రమే విధించబడాలని ఆయన కోరారు.

శ్రీ యస్. బి. ఆదిత్యన్ బిల్లును బలపరచారు. 25,000 వేల రూపాయలకు మించి వ్యాపారం చేసే హోటళ్ళపైన మాత్రమే ఈ పన్ను విధింపబడుతుందని పేదలైనవారు ఇంతపెద్ద హోటళ్ళకు వెళ్ళరని ఆయన పేర్కొన్నారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు బిల్లును ప్రతిఘటించారు. మన రాష్ట్రంలో దూదిధర ఆసరే తక్కువగావున్నదని వస్త్ర పరిశ్రమకూడా బాల్యదశలోనే వున్నందున ఈ పన్ను విధించడం న్యాయంకాదని చెప్పారు. పన్ను కారణంగా హోటళ్లలో తినుబండారాల ధరలు పెరగవని ప్రభుత్వం హామీ యిస్తుందా అని ఆయన ప్రశ్నించారు.

ఇలా పన్ను వేసేదానికంటె బడ్జెటు కొరత పూడ్చడానికి మద్యనిషేధం రద్దుచేయడం వుచితమని శ్రీ బి. నారాయణస్వామినాయుడు అన్నారు. వసులు, మిర్చి మున్నగు పంట సామగ్రిపై పన్ను మినహాయించింది. వచ్చే ఎన్నికలలో ఓటర్లను మోసం చేయడానికేనని పేర్కొన్నారు. వర్తక వంటలపై పన్ను తీసివేస్తే బడ్జెటు కొరత ఎలా తీరుతుందని ప్రశ్నించారు.

మిస్టర్ అహమ్మద్ ఇబ్రహీం వర్తకవంతులను పన్నునుంచి మినహాయించినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

శ్రీ వెంకటచలమాటీ కూడా మాట్లాడినపిమ్మట ఆర్థిక మంత్రి చర్చకు సమాధానమిస్తూ శ్రీ నారాయణ స్వామినాయుడుగారిని అభినందించారు. బడ్జెటుకొరత పూడ్చడానికి ఇకముందు విధించబడే పన్నులను ఆయన బలపరచాలని కోరారు.

1951-52 సంవత్సరాలలో కాని ఎన్నికలు జరుగవని, ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొన్ని వస్తువులను పన్నునుంచి మినహాయించ మనడం సరికాదని ఆయన వివరించారు. ఎన్నికలలో ఓడిపోతా మనేభయం తన కెంతమాత్రం లేదనీ చెప్పారు. సాధ్యమయినంతవరకు పేదలపైన పన్నులభారం హెచ్చకుండా చూడటమే ప్రభుత్వ సంకల్పమని విశదం చేశారు.

“హోటల్ యజమానులు సమ్మెచేసే వారే నష్టపోతారు. ప్రభుత్వానికి కలిగే బాధేమీలేదు. ప్రజలను మాత్రం యిబ్బంది పెట్టినవారవుతారు హోటల్ యజమానులు తమ నిర్ణయం మార్చుకోవాలి” అని ఆర్థికమంత్రి కోరారు.

మన రాష్ట్రంలో దూదిధర తక్కువగానే వుంది కాబట్టి నూటికి అర్ధరూపాయపన్ను చెల్లించడం మిల్లు యజమానులకు కష్టంకాదని చెప్పారు. రూపాయికి ఒక కాని వరకు పన్ను విధించవచ్చని పరిశ్రమల డైరెక్టర్, వ్యవసాయడైరెక్టరు సలహా ఇచ్చారని. అయినా ఒక పైసమాత్రం విధించబడుతున్నదని ఆయన అన్నారు. కొత్త పన్నుల వలన ఒక కోటి రూపాయలు మాత్రం ఆదాయం వస్తున్నదని మిగతా కొరతలో కొంత కేంద్ర ప్రభుత్వం నుంచి పొందడానికి ప్రయత్నిస్తామని చెప్పారు, ప్రభుత్వ శాఖల వ్యయం ఇంకా తగ్గించడానికి వీలున్నదేమో చూస్తామన్నారు. అవసరమైతే గత్యంతరం లేనప్పుడు మాత్రం “రిజర్వు ఫండు” నుంచి కొరత సొమ్ము తీసుకోబడుతుందని ఆర్థికమంత్రి విశదీకరించారు

తర్వాత బిల్లు చట్టంగా అంగీకరించ బడింది.

హిందీలో సాంకేతిక పదాలకొరకు అన్వేషణ

యు. పి. లో భాషావేత్తల కృషి

లక్నో, జూన్ 24—

యు. పి. ప్రభుత్వం హిందీభాషలో 20,000 కొత్తపదాలకోసం అన్వేషణ ప్రారంభించింది. వచ్చే సెప్టెంబర్‌నుంచి అధికారుల ఉత్తరప్రత్యుత్తరాలన్నీ హిందీ భాషలోనే జరగాలని యు. పి. ప్రభుత్వం చేసిన ఉత్తరువు ఫలితంగా ఈ కర్తవ్యం కావలసివచ్చాయి. రెండేండ్ల క్రితమే యు. పి. ప్రభుత్వం హిందీని రాజభాషగా ప్రకటించింది.

పరిపాలన, న్యాయశాస్త్రం, ఇతర సాంకేతిక విషయాలకు సంబంధించి 20,000 కొత్త మాటలు కావాలని వివిధ ప్రభుత్వశాఖల అధికారులు నిఘంటు రచనా శాఖ ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ ధర్మవీర్‌కు తెలియజేశారు. ఇప్పటికి ప్రజలందరికి తెలిసే 5,000 మాటలు కనుగొన్నారు ఇందుకు 12 గురు హిందీభాషావేత్తలు కృషి చేశారు.

కొత్త హిందీశబ్దాలను కల్పించడానికి తోడ్పడే 50,000 మాటలు గల సంస్కృతం ఇంగ్లీషు, ఇంగ్లీషు సంస్కృతం నిఘంటువులను రెండింటిని ఈ నిఘంటు రచనా శాఖ తయారుచేసింది. ప్రాచీనకాలపు భారత దేశంలో పరిపాలనా వ్యవహారాలకు సంబంధించి వాడుకలోకల 6,000 శబ్దాల పట్టిక నొకదానిని కూడా తయారుచేశారు. ఇందుకు కౌటిల్యుని అర్థశాస్త్రం, మనుస్మృతి, యాజ్ఞవల్క్యస్మృతి ఆధారంగా తీసుకోబడినాయి.

20 000 పదాలు పూర్తికాగానే హిందీభాషా ప్రవీణులైన యు. పి. విద్యాశాఖమంత్రి శ్రీ సంపూర్ణానంద్ నాయకత్వాన ఏడుగురు సభ్యులు గల కమిటీ ఆ పదాల నన్నిటిని తిరిగి పరిశీలిస్తుంది.

నూలు బట్టల ధరల తగ్గింపు

బొంబాయి, జూన్ 24—

జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు నూలు బట్టల ధరలను ఇండియా ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ సందర్భంలో త్వరలో ఒక ప్రకటన వెలువడగలదని నేడిక్కడ తెలియవచ్చింది.

ముతక, మధ్యమ, నాణ్యం, అతినాణ్యమైన నూలుబట్టలకు మొత్తంమీద నూటికి రెండువాళ్ళు ధర ఇప్పుడు తగ్గవచ్చునని భావించబడుతున్నది. అతినాణ్యమైన బట్టలకు మాత్రం నూటికి ఐదు రూపాయలవరకు ధరతగ్గవచ్చునని తెలుస్తున్నది

నిగిలిపోయిన బట్ట, నూలు పంపిణీ

ఆదివారంనాడు చర్చ

మద్రాసు, జూన్ 24—

చెన్నరాష్ట్రంలో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన బట్టలు, నూలును పంపిణీ చెయ్యడం గురించి జూన్ 26 వ తేదీ ఆదివారంనాడు కోయంబత్తూర్‌లో ప్రముఖుల చర్చలు సాగిస్తారు. బొంబాయి, మద్రాసు టెక్స్‌టైల్ కమిషనరు, మిల్లు యజమానుల సంఘ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

మిల్లునుంచి తీసుకుపోబడని వస్త్రాలు

మద్రాసు, జూన్ 24—

రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలకు సూచించబడిన ఏర్పాటుల ప్రకారం తమతమ కోటాలను తీసుకోనిని కారణంచేత మిల్లులలోపడి వున్న కోటాలను ఏ యితరవర్తకులైనా సేకరించుకొంటే వారి పేర్లను తెల్పవలసిందిగా టెక్స్‌టైల్ మిల్లు యజమానులను బొంబాయి టెక్స్‌టైల్ కమిషనర్ ఆదేశించారు ఇట్టి వర్తకులకు జులై ఒకటవ తేదీనుంచి చెల్లగల పర్మిట్లు మంజూరు చెయ్యబడుతవి

డిటెన్షన్లలో లోపాలు

హైకోర్టు సూచనల ఆధారంగా తగు ఉత్తరువులు జారీచెయ్యబడినవని మద్రాస్ మంత్రి వివరణ

మద్రాసు, జూన్ 24—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ నేటి ఉదయం శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారి (కౌన్సిల్ అధ్యక్షులు) అధ్యక్షతన సమావేశమైంది.

ప్రశ్నోత్తర సమయంలో శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు అడిగిన ఒక ప్రశ్నకు న్యాయశాఖ మంత్రి శ్రీ కె. మాధవమీనన్ సమాధానం చెబుతూ, ప్రజా శాంతిరక్షణ చట్టంకింద డిటెన్షన్‌లో వుంచబడిన 21 మంది విషయమై హైకోర్టు గడచిన మార్చి 21 వ తేదీన యిచ్చిన తీర్పును ప్రభుత్వం పరిశీలించిందని అన్నారు

21 మందిలోను 11 మందిని విడుదల చెయ్యవలసిందిగా హైకోర్టు ఉత్తరువు చేసిందని తెలియచేస్తూ, అందరి విషయంలో డిటెన్షన్ కారణాలు స్పష్టంగా లేవని మరికొందరి విషయంలో ప్రజాశాంతి రక్షణచట్టం నిబంధనలు తు చ, తప్పకుండా అనుసరించబడలేదని జడ్జీలు ప్రకటించారని వెల్లడించారు.

ఇంకా క్రిందివిధంగా అన్నారు:

“అక్రమవల్లకాని, తప్పు ఉత్తరువుల జారీ చేసిన ఫలితంగాకాని డిటెన్యూలను విడుదలచేశామని భావించరాదు. టెక్నికల్ లోపాలవల్ల నేమి చట్టం నిబంధనలను అక్షరాలా అనుసరించకపోవడంవల్లనేమి వారి విడుదల జరిగింది. వీరి విడుదలకు ప్రత్యేకంగా ఏ అధికారి బాధ్యుడు కాడు.

ఒక్కరి విషయంలో మాత్రం ప్రభుత్వం సలహా సంఘం జాగుచేసిందని హైకోర్టు పేర్కొన్నది. అయితే కేవలం ఈ జాగువల్లనే అతనిని విడుదల చెయ్యవలసిందిగా హైకోర్టు నిర్ణయించలేదు. విలంబన అనివార్యమని ప్రభుత్వం పూర్తిగా విశ్వసించింది. ప్రభుత్వం పెడత్రోవ త్రొక్కినట్టు తాము భావించడం లేదని హైకోర్టు పేర్కొనడం గమనార్హం.

జడ్జీలు చూపిన కొన్ని అంశాల ఆధారంగా తీసుకొని తగు ఉత్తరువులు జారీ చెయ్యబడినవి వారు పేర్కొన్న అన్ని విషయాలను ఆధారంగా తీసుకొని సమగ్రమైన సూచనలు చెయ్యాలని ప్రభుత్వం తలపోస్తున్నది.”

శ్రీ వి భీమారావుగారు అడిగిన ఒక ప్రశ్నకు బదులుపలుకుతూ హైకోర్టు సూచించిన లోపాల దృష్ట్యా ఇతర డిటెన్యూల కేసులను పునఃపరిశీలిస్తామని మంత్రి తెలియజేశారు. అటువంటి లోపాలు కనపడినట్టయితే డిటెన్యూల విడుదలకు ఉత్తరువులు జారీ చెయ్యబడుతున్నవని వెల్లడించారు.

శ్రీ సూర్యనారాయణరావు అడిగిన ఒకప్రశ్నకు బదులు పలుకుతూ, ప్రస్తుతం 700 మొదలు వేయి మందివరకు యిప్పుడు డిటెన్షన్‌లో వున్నారని తెలియపరిచారు సలహాసంఘం పరిశీలనలోవున్న కేసులు 300 మొదలు 400 వరకు వుండవచ్చునని పేర్కొన్నారు.

డిటెన్షన్ కారణాలను డిటెన్యూలకు పంపడంలో అనవసరమైన విలంబన జరగడం లేదని వక్కాణించారు. ఎప్పుడైనా ఆలస్యం జరిగితే అందుకుతగిన కారణాలు వుంటవని నుడివారు ఒక్కొక్కప్పుడు ప్రభుత్వానికి, ఆఫీసర్లకు జరిగే వుత్తర ప్రత్యుత్తరాల మూలంగా కొంత విలంబన జరుగుతూవుంటుందని పేర్కొన్నారు

సలహా సంఘం సూచనలపైనే డిటెన్యూల విడుదల జరుగుతుందా? అని ప్రశ్నించగా కొన్ని సందర్భాలలో సలహాసంఘం సిఫార్సుపైన, మరి కొన్ని సందర్భాలలో జిల్లా అధికారుల సూచనపైన డిటెన్యూలు విడుదల చేయబడుతారని వెల్లడించారు.

టెంపరరి ప్రభుత్వోద్యోగులు

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు అడిగిన ఒక ప్రశ్నకు ప్రధాని తరఫున డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ సమాధానంచెబుతూ టెంపరరీ ఉద్యోగుల విషయమై వ్యయకర్తన సంఘం సిఫార్సుపై ప్రభుత్వం తగు నిర్ణయం చేసిందని వెల్లడించారు నూటికి 12 మందికి పైగా సిబ్బందిని తగ్గించరాదంటూ ఉత్తరువులు జారీచేసిన పిమ్మట టెంపరరీ ఉద్యోగులను శాశ్వతంగా వుంచే విషయమై ఆలోచిస్తామని నుడివారు.

జాతీయ యువజన దళాలు

శ్రీ ఆ.., సూర్యనారాయణరావుగారు అడిగిన ఒక ప్రశ్నకు విద్యాశాఖా మంత్రి శ్రీ కె మాధవమీనన్ బదులు పలుకుతూ జాతీయ యువజన దళంలో మరి రెండు (సీనియర్ జూనియర్) డివిజన్‌లకు నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు సీనియర్ డివిజన్‌లో 2000 మందిని జూనియర్ డివిజన్‌లో 4000 మందిని చేర్చుకోవాలని తలపెట్టబడిందని వ్రాసుచ్చారు. 1948 లో నెలకొల్పబడిన మూడు యూనిట్లు ఇప్పుడు పని చేస్తున్నవని తెలియజేశారు ఈ యేడాదిలో సీనియర్ డివిజన్‌కు మూడు స్పెషలిస్ట్ యూనిట్లు, ఒక ఇన్‌ఫాంట్రి యూనిట్, జూనియర్ డివిజన్‌కు 35 ట్రూప్స్, రెండు ఎయిర్ యూనిట్స్ నెలకొల్పాలని సంకల్పించబడిందని నుడివారు. ఈ యేడాదిలోనే 22 మంది ఆఫీసర్లకు శిక్షణ యివ్వడానికి ఏర్పాటన్నా చెయ్యబడినవని వెల్లడించారు.

లంచగొండి ప్రభుత్వోద్యోగులు

గడచిన జనవరి నాలుగవ తేదీకి లంచగొండితన నేరం ఆరోపించబడి సస్పెన్షన్‌లో వున్న ప్రభుత్వోద్యోగులు, 58 మంది అని ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానం యివ్వబడింది వీరి కేసులను త్వరితంగా పరిష్కారం చెయ్యడానికి కృషి జరుగుతున్నదని వెల్లడించబడింది.

ఢిల్లీ భవిష్యత్తు గురించి సర్దార్ పటేలుతో చర్చలు జరిపే నిమిత్తం ఢిల్లీలోని ప్రముఖ కాంగ్రెస్‌వాదులు శుక్రవారంనాడు డేరాడూన్‌కు ఎయిర్‌లో వెళ్ళారు.

యు. పి. లో మరి నాలుగు జిల్లాలో (ఆగ్రా, మెయిన్‌పురి, ఏటా, ఫరూకాబాద్) వచ్చే ఏడాది మద్యనిషేధం అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వం తలపోస్తున్నది.

అసెంబ్లీలో ప్రభుత్వం ప్రతిపాదించే బిల్లులు

సాధ్యమైనంతవరకు ముందుగా కాంగ్రెసుపార్టీ సమావేశంలో ఆమోదింపబడాలని నిర్ణయం

మద్రాసు, జూన్ 25—

అసెంబ్లీలో ప్రభుత్వం ప్రతిపాదించే బిల్లుల ముఖ్యసూత్రాలు “సాధ్యమయినంతవరకు” ముందుగా లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ సమావేశంలో చర్చించబడి ఆమోదింపబడాలని నిన్న సాయంత్రం జరిగిన పార్టీ సమావేశంలో తీర్మానించారు. సమావేశానికి 72 మంది సభ్యులు హాజరైనారు. శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం ప్రకటించే బిల్లులలోని ప్రధాన సిద్ధాంతాలు ముందుగా కాంగ్రెసు శాసన సభ్యుల సమావేశంలో చర్చించబడి ఆమోదించిన పిమ్మట అసెంబ్లీలో ప్రతిపాదించాలని డాక్టర్ టి. యస్. రామచంద్రరావు తీర్మానం ప్రతిపాదించారు.

“సాధ్యమయినంతవరకు” ప్రభుత్వం ఈ విధానాన్ని అవలంబించాలని తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదింపబడినది. కొంత చర్చ జరిగిన తర్వాత సవరణతోసహా తీర్మానం ఆమోదించబడినది.

అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ సభ్యత్వ రుసుం సంవత్సరానికి రు 50 లనుంచి రు 25 లకు తగ్గించాలని శ్రీ కె. ఆర్. కరంత్ ప్రతిపాదించిన తీర్మానాన్ని పార్టీ కార్యాలయం పునర్నిర్మించడం పూర్తి అయ్యేవరకు నిలిపివుంచాలని నిర్ణయించబడినది.

శాసనసభ సమావేశమయ్యే తేదీలను స్పీకరు, ప్రెసిడెంటు ఉభయ శాసనసభల నాయకులు, ప్రతిపక్ష నాయకుడు కలిసిన సమావేశంలో ముందుగా నిర్ణయించాలని పార్టీ కార్యదర్శి కోరారు. ఈ విషయం తప్పకుండా ఆలోచించ బడుతుందని శ్రీ గోపాలరెడ్డిగారు సభ్యులకు హామీ యిచ్చారు. ప్రస్తుత సమావేశం జులై మొదటివారం వరకు జరుగుతుందని సభ్యులకు తెలియజేయబడినది.

ఫ్రెంచి ఇండియాతో సుంకాల ఒడంబడిక

ఇండియా ప్రభుత్వం ప్రతిసూచనలను చేయగలదట

న్యూఢిల్లీ, జూన్ 23—

దక్షిణ ఇండియాలోని ఫ్రెంచి ప్రాంతాలకు, ఇండియన్ యూనియన్‌కు మధ్య జరగవలసిన కస్టమ్స్ ఒడంబడికకు సంబంధించి ఫ్రెంచి ప్రభుత్వం చేసిన సూచనలను ఇండియా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఫ్రెంచి అధికారులకు ఇండియా ప్రభుత్వం ఈవారాంతంలోగా ప్రతిసూచనలను చేయవచ్చునని తెలుస్తున్నది.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, జూన్ 25—

అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర	76- 8.0
పాళ్లా బంగారం	117 0.0
మూసా బంగారం	115- 4.0
వెండి వందతులాలు	182. 8.0
వెండి తులం	1-13.0

ఆముదం

“తిరుపత్తూరు” (500 పౌన్లు) బారుకు	8.0. 0.0	323.0.0

కొబ్బరినూనె

(87 పౌన్లు) గల డబ్బా 1 కి	81.4.0

వేరుశెనగ గింజలు

(561 పౌనులు) మెసిన్ వరకు బజారు ధర	181-0.0	182.0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	363.0.0	364.0.0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	స్టాకు లేదు	
హాస్పేట (2 అందరు)	స్టాకులేదు	
కామ్నూర్ (2 అందరు)	90.8.0	92.8.0
చిల్లర ధర) వీసె 1-3		1. 5.0
బోరా (25 పౌనులు)		18.0.0

న్యూయార్క్ ప్రత్తి [అక్టోబర్]

న్యూయార్క్, జూన్ 25—

నేటి ఓపెనింగు	29.35
నేటి క్లోజింగు	29.38

1949 విరోధినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ అమావాస్య
ఆదివారం జూన్ 26-వ తేదీ

అమావాస్య పగ 3.8 గంటలవరకు
మృగశిర నక్షత్రం ఉదయం 6-30 గంటలవరకు
వర్జ్యం: పగ 2.47 నుండి 4.28 గంటలవరకు

లేబర్‌పార్టీనుంచి లార్డ్ మిల్వర్టన్ రాజీనామా

లండన్, జూన్ 25—

బ్రిటన్‌లోని ఉక్కు పరిశ్రమను జాతీయం గావించడానికి ప్రభుత్వం సంకల్పించినందుకు అసమ్మతి సూచకంగా లార్డ్స్ సభలో లేబర్ పార్టీ సభ్యుడు లార్డ్ మిల్వర్టన్ నేడు లేబర్ పార్టీలో తన సభ్యత్వానికి రాజీనామానిచ్చాడు.

ఇదివరలో ఇతడు ఆఫ్రికాలోను, దూరప్రాచ్య దేశాలలోను, పశ్చిమఇండియా దీవులలోను గవర్నర్ పదవిని నిర్వహించాడు.

న్యూ ఇండియా హోటల్

TEL “COMFORTS” గాంధీనగర్ (తాలూకా ఆఫీసువద్ద) విజయవాడ.

మా భోజన పదార్థములను గూర్చి



విశ్రాంతి వసతి గదులను గూర్చి

ప్రజలు సమ్మెందులకు ప్రశంసిస్తున్నారో ఒక్కసారి దయచేసి చూడ గోరుచున్నాము.

టీ, డిన్నరు పార్టీలు మా ప్రత్యేకత

Publicity Arts

LATEST MASTER OF THE AIR

Hind Radio



మోడల్—40 బి. 4 వాల్వ్ ఆల్‌వేవ్ సూపర్ హెట్. వెల రు 218/- బేటరీ రు 30/- బేటరీ కనీసం 700 గంటలు పేవ రాగలదని మా అంచనా.



మోడల్—55 బి. 5 వాల్వ్ - ఆల్‌వేవ్ సూపర్ హెట్. వెల రు. 292/- బేటరీ రు. 18/- బేటరీ కనీసం 350 గంటలు రాగలదని మా అంచనా

ప్రత్యేక లక్షణాలు: అందమైనపెట్టె. ... ధరకు విలువకు నిజంగా తగినట్టిది.

ప్రాంతీయంగా డిస్ట్రిబ్యూటర్ షరతులకోసం క్రింది చిరునామాకు వ్రాయండి:

Manufacturers:
HIND RADIO MANUFACTURING CO.
51, CHITTARANJAN AVENUE, CALCUTTA-12

సర్కారు రాయలసీమ జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర ఎలక్ట్రికల్ హౌస్: ఏలూరు: మద్రాసు.



తగ్గింపు ధరలు

ఇనుప పెట్టెలు - బీరువాలు వగైరా

సుదర్శన్ కంపెనీ

హెడ్డాఫీసు: హైదరాబాదు

బ్రాంచీలు: ఏలూరు రోడ్డు, విజయవాడ. గుంటూరు

“సిరిపూర్” తెల్లకాగితము

డి. ఎస్. సి., డబుల్ క్రౌన్ సైజులలో 18, 20 పౌనుల, 21 పౌనుల కాగితము, స్కూళ్ళకు, కాలేజీలకు, బైండింగు వ్యాపారస్తులకు, భారీ సప్లయికి సిద్ధముగా ఉన్నది.

గోడవును డెలివరి { తెనాలి : మారీసుపేట. / గుంటూరు : రైలుపేట. / బెజవాడ : ఏలూరురోడ్డు.

వినపాముల సీతారామయ్య అండ్ కంపెనీ

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE" Mount Road, Madras.

Andhra Prabha, Madras

★ ★ ★

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938

సంపటి 12 సంచిక 149

4 పేజీలు వెల :: ఒక అణా

మద్రాసు సోమవారం 27-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806815

చందనగర్‌లో భారతపతాక

చందనగర్, జూన్ 26—

చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీకి, పరిపాలక సంఘానికి అధ్యక్షుడైన శ్రీ దేవేన్‌దాస్ నేటి ఉదయం యిక్కడ భారతీయ పతాకాన్ని ప్రతిష్ఠించాడు. మునిసిపల్ అసెంబ్లీ భవనంలో జరిగిన ఈ వుత్సవానికి దాదాపు వెయ్యిమంది హాజరైనారు.

బెల్జియంలో ఎన్నికలు

బ్రసెల్స్, జూన్ 25—

కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం కోసం బెల్జియంలోని అయిదున్నర లక్షల మంది ప్రజలు రేపు వోటింగ్ జరుపుతారని తెలుస్తున్నది. ఈ వోటర్లలో సగంమంది స్త్రీలు.

స్త్రీలు వోటింగ్‌లో పాల్గొనడానికి ఇదే తొలిసారి. ప్రవాసంలో వున్న లియోపాల్డ్ రాజు తిరిగి రావడమో ఈ ఎన్నికలలో తేలిపోతుంది.

లేబరిస్టులు రాజు రాకను మరుమంగా వున్నారు. కమ్యూనిస్టులు 18 ఏళ్ళ కుమారునికి సింహాసనం దాలులు వరదాళలుంటున్నారు.

పాకిస్థాన్‌నుంచి తిరిగి ఇండియాకు వలస

కొద్దిరోజులనుంచి ఎన్నో ముస్లింకుటుంబాలు తరలివస్తున్నవట

పాతిక వేలరూపాయలు తుదకు చెదలపాలు

అహమ్మదాబాదు జూన్ 26—

కాంబేలో ఒక రైల్వే తూముదగ్గర మూడు సంచులు పడివున్నాయి. ఏమిటో అని దగ్గరకుపోయిచూస్తే వాటినిండుగా అన్నీ చెదలు పూర్తిగా తినివేసిన పాతికవేల కరెన్సీనోట్లు కనపడ్డాయి. చాలాకాలం కట్టకట్టి దాచడం చేతనే వీటిగతి ఇలా అయిందని, ఎందుకు పనికిరాకపోవడంచేతనే యజమాని వీటిని పారవేసివుంటాడనీ అనుకుంటున్నారు.

నిరుద్యోగం, ఆహారపదార్థాల కొరత, మండిపోతున్న ధరలు కారణాలట

రాజాహాట్, జూన్ 25—

ఇటీవల కొలది రోజులలోను తూర్పు పాకిస్థాన్ నుంచి అనేకమంది ముస్లిములు పెద్ద పెద్ద జట్లుగా బయలుదేరి తమ ఆస్తిపాస్తులను వెంటతీసుకొని, కుటుంబాలతో సహా ఇండియన్ యూనియన్‌కు తరలివస్తున్నారట.

తూర్పు పాకిస్థాన్‌లోని ఉద్యోగ సమస్య తీవ్రమైపోతున్నందువల్లనేమి, ఆహారపదార్థాల కొరత ఎక్కువైపోతున్నందువల్లనేమి, తదితర కారణాలవల్లనేమి వీరిలా తరలివస్తున్నారని దరియాప్తు చెయ్యగా తెలియవచ్చింది.

ఇండియా స్టర్లింగ్ నిలవలు

లండన్ రాయబారాలలో ప్రతిష్టంభన సత్యదూరమట

లండన్, జూన్ 25—

లండన్‌లో జరుగుతున్న ఇండో-బ్రిటిష్ రాయబారాలలో ప్రతిష్టంభన ఏర్పడిందన్న వార్త సత్యదూరమని బ్రిటిష్ కామన్‌వెల్తు ప్రతినిధి ప్రకటించాడు. ఉభయదేశాలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా ఈ సంప్రతింపులు సంతృప్తికరంగా జరుగుతున్నవని, ఈ వారాంతం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయబడలేదని ఆయన అన్నారు.

అమెరికా మార్షల్ ప్రణాళికా నిపుణులతో, బ్రిటన్‌తోసహా పాశ్చాత్య యూనియన్ రాజ్యాలవారు స్టర్లింగ్ నిలవలను గురించి జరుపుతున్న దర్యాప్తు ఫలితం తేలేవరకు ఇండో-బ్రిటిష్ రాయబారాలలో ఎట్టి నిర్ణయాలు జరుగవని తెలుస్తున్నది.

'ప్రజాస్వామ్యం ఇండియాకు కొత్తకాదు'—శ్రీమతి విజయలక్ష్మి

న్యూయార్క్, జూన్ 26—

అమెరికాలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రపంచ పర్యటనోత్సుకులైన అమెరికన్ యువకులు ఏర్పాటుచేసిన దర్బారులో పాల్గొన్నది. వీరందరూ త్వరలోనే న్యూఢిల్లీ, కరాచీలతో సహా 12 దేశాల రాజధాని నగరాలను సందర్శించడానికి రేపు అమెరికానుంచి ప్రయాణం కానున్నారు. ఈ దర్బారులో మొత్తం 310 లక్షల విద్యార్థులు 26 అమెరికన్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో అనేకమంది స్త్రీలు కూడా కలరు.

ఈ దర్బారులో పాల్గొంటూ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా ప్రసంగించింది:

"ప్రపంచ పర్యటనోత్సుకులైన మీరు మీ పర్యటన క్రమంలో ఇండియాను సందర్శించనున్నారు. ఆదేశంలో ప్రజాస్వామ్యం అనేక శతాబ్దాలకు పూర్వమే వేళ్లుకొన్ని బలపడిందన్న సంగతిని మీరు గ్రహించగలరు.

ఈ పర్యటన ప్రారంభంకావడం నిజంగా దర్శితాత్మకమైన వచ్చినవేళం. ముందు ఇలాంటి పర్యటనలకు ఇది నాందికావడమేకాకుండా ఆయా దేశాలనుంచి అమెరికాకు సైతం ఇలాంటి యాత్రలకు ఇది ప్రోత్సాహకరం కాగలదనే నా విశ్వాసం. ఇండియాలో వున్నప్పుడు కేవలం నాయకులనేకాకుండా ఆక్కడి సామాన్యులైన స్త్రీ పురుషులందరినీకూడా మీరు కలుసుకొని వారి ఆశలు, వారి వాంఛలు తెలుసుకోవడం మంచిది.

వర్తమాన కల్లోలపరిస్థితులలో ఇండియా ప్రశాంతంగా ఉన్నది. అయితే ఆరవయ్యేళ్ళ కిందటే ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నిర్మించుకోవడానికి ఇండియా ప్రయత్నిస్తున్నది. ఈ పురోగమన యాత్రలో అమెరికా వంటి గొప్ప దేశపు తోడ్పాటును ఇండియా వాంఛిస్తున్నది. సహకారంతో రాజ్యాంగ నిర్మాణ కృషిలో ఇండియా అమెరికన్ రాజ్యాంగంలో నుంచి, ఇతర ప్రజాస్వామిక రాజ్యాల రాజ్యాంగాల నుంచి, ఎన్నో విషయాలు తీసుకొన్నది.

ఇండియాలో ప్రజల జీవిత ప్రమాణాన్ని అభివృద్ధి చెయ్యడంకోసం ఇండియా ప్రభుత్వం తీసుకుంటున్న వివిధచర్యలను వివరించిన తరువాత శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇంకా ఇలా అన్నది: "ఒకరి పరిస్థితులను మరొకరు అర్థం చేసుకొని ప్రవర్తించవలసిన అవసరం ఎంతైనా కలదు. ఒక పదిసంవత్సరాల క్రిందట అమెరికా అంటే ప్రపంచంలో అందరికీ ఎంతో మోజుగా వుండేది. దురదృష్టవశాత్తూ ఇప్పుడు ఆ మోజు కొంచెంగా తగ్గింది. కొంచెం అగాధంగం కలిగింది. ప్రపంచ శాంతి స్థాపనకు లభించిన అవకాశాన్ని అమెరికా సరిగా ఉపయోగించుకోలేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు.

ఈ మాదిరిగా కొంత అగాధంగం కనబడుతూ వున్న మీరు ప్రతి చోటా హృదయ పూర్వకమైన స్వాగతం లభించగలదు. ఎందుకంటే అమెరికన్ ప్రజల ఆశయమేమిటో అందరికీ తెలుసు. ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడమే అమెరికన్ల ఆశయమని వారికి తెలుసు.

ఇండియా హిందూరాజ్యమన్నా మాటకి పూర్తిగా వ్యతిరేకంగా చెప్పవలసిందని కోరుతున్నాను. ఇప్పుడు ఇండియాలో నివసిస్తున్న ప్రతి పదిమందిలోనూ ఒకవ్యక్తి ముస్లిము. మతప్రమేయంలేని నవీన ప్రజాస్వామిక రాజ్యాన్ని నిర్మించుకోవాలని ఇండియా ప్రయత్నిస్తున్నది. ఇప్పుడే సంస్థ సంఘటితమైనటువంటి నవ్యాత సంఘమువల్ల ఎంతో మేలు చేకూరగలదు. ఇండియా సౌష్ఠవమైన, అంతర్గతమైన ప్రజాస్వామ్యంగా వర్ధిల్లడం ఆసియాలో శాంతి నెలకొనడానికి ఎంతో అవసరం.

ఆసియా శక్తి సంపన్నంగా వుండాలంటే ఇండియా శక్తివంతంగా వర్ధిల్లాలి. ఆసియాలో ఎంతవరకు కల్లోలంగావుంటే అంతవరకు ప్రపంచశాంతి సాధనకు అవకాశాలు తక్కువగల్గినట్టే. ఎందుకంటే ప్రపంచశాంతికి విఘాతమైన ప్రమాదం ఆసియానుండే ప్రారంభం కావచ్చు.

ఇందులో మహిళలను ఉద్దేశించి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా అన్నది:

"ఇండియా మహిళలంతా మీకు ఇష్టమే అనుకుంటాను.

శ్రీమతి విజయలక్ష్మి ప్రసంగానికి పూర్వం ఈ సంఘం ప్రతినిధులు ప్రసంగిస్తూ మహాత్మాగాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభృతి ఇండియా నాయకులపట్ల అమెరికన్ ప్రజలకు ఎంతటి గౌరవమున్నదీ వివరించారు.

పూచౌనుంచి చైనీస్ ప్రభుత్వ సైన్యాల ఉపసంహరణ

కాంటన్‌కు 400 మైళ్లలోని పెద్ద ఓడరేవు

హాంగ్‌కాంగ్, జూన్ 25—

చైనీస్ ప్రభుత్వ సైన్యాలు ఫ్యూకిన్ రాష్ట్ర రాజధానీనగరం పూచౌను విన్న ఖాళీచేసి ఫ్యూకిన్ కోస్తాకు నైరుతిదిశను 130 మైళ్ళదూరంలోని అమోయ్ వైపుగా తిరోగమిస్తున్నవని తెలుస్తున్నది.

పూచౌ జనరలిస్మో చాంగ్ కై-షేక్ బలాలకు ప్రస్తుతం స్థావరంగావున్న ఫార్మోజా దీనికి అభిముఖంగా కలదు.

పూచౌనగరం పెద్ద వ్యాపారకేంద్రం మాత్రమేగాక ముఖ్యమైన రేవు పట్టణంకూడా. చైనీస్ ప్రభుత్వ ఉన్నత కార్యాలయంగా వున్న కాంటన్ నగరానికి ఇది ఈశాన్యంగా 400 మైళ్ళదూరంలో వుంది.

షాంగ్‌హై రక్షణలో ప్రభుత్వ సైన్య నష్టం

షాంగ్‌హైనగర రక్షణకోసం యుద్ధం చేసిన సందర్భంలో 1,3,0 మంది చైనీస్ ప్రభుత్వ సైనికులు పట్టుపడ్డారని కమ్యూనిస్టులకు అత్యధికంగా ఆయుధ సామగ్రి దొరికిందనీ షాంగ్‌హైలోని కమ్యూనిస్టు సేనాని జనరల్ చెన్ యీ ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

కోమిన్‌టాంగ్ ప్రభుత్వ నౌకాబలం దుర్బలంగా వున్నప్పటికీ విమానబలం ఇప్పటికి బలిష్ఠంగా కలదనీ వారు అంటున్నారు.

ఫార్మోజాలోని ప్రభుత్వ విమానాలకు షాంగ్‌హైపై తీవ్రంగా దాడులు జరిపే అవకాశంకలదనీ అయితే ఆశ్రయ సౌలభ్యంలేని కారణాన టీన్‌సిన్‌పైన, ఇతర రేవులపైన దాడి జరపడానికి వీటికి వీలుండదనీ కూడా వీరు సూచిస్తున్నారు.

మూడుసార్లు బాంబువరద బ్రిటిష్ నౌక "అంచిసెన్" పేరు తాను గొనివచ్చిన యంత్ర సామగ్రిని దింపడానికై వాంగ్‌పూ ఎగువకు పయనమై వెళుతున్నది.

కోమిన్‌టాంగ్ బ్లాకేడ్

కాంటన్‌లో చర్చలు

కాంటన్, జూన్ 25—

కోమిన్‌టాంగ్ ప్రభుత్వం కమ్యూనిస్టు చైనాపై బ్లాకేడ్ అమలుజరప నిర్ణయించడంతో కమ్యూనిస్టు చైనా రేవులనుంచి విదేశ నౌకా సంస్థలు తమ ఓడలను తాత్కాలికంగా ఉపసంహరించుకొంటున్నవని తెలుస్తున్నది.

కాంటన్‌లోని చైనీస్ ప్రభుత్వాధికారులతో ఈ విషయమై బ్రిటిష్, అమెరికన్ రాయబారులు, అట్లాంటిక్ యూనియన్‌లో సభ్యత్వంగల ఇతర రాజ్యాల రాయబారులు తుదిసారిగా చర్చలుజరుపుతున్నారు.

ఈ బ్లాకేడ్‌కు వ్యతిరేకంగా నౌకలను పడవడం చైనా అంతర్యుద్ధంలో విదేశాలు జోక్యం కలిగించుకోవడమే కాగలదని పరిశీలకులు తలపోస్తున్నారు.

దక్షిణ చైనా తరంగ అనంతవమని బ్రిటన్, అమెరికాలు భావిస్తున్నవి.

ఈ బ్లాకేడ్‌ను బ్రిటన్, అమెరికాలు గుర్తిస్తే కమ్యూనిస్టు చైనాను శత్రురాజ్యంగా పరిగణించే అవకాశం ఏర్పడుతుందని తద్వారా కమ్యూనిస్టు చైనా ఆమోదం జరగవచ్చునని లండన్‌లోని వ్యాఖ్యాతృ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కమ్యూనిస్టులను చైనా, రష్యాల దక్షిణ సరిహద్దులలో నిలిపివేయడమే దూర ప్రాచ్యంలో బ్రిటన్, అమెరికాలు అనుసరించదలచుకొన్న వైఖరి అంతర్యమని తెలుస్తున్నది.

ఈ బ్లాకేడ్‌వల్ల బ్రిటన్ వైఖరి ఏమో ఇంకా వరకు స్పష్టంకాలేదు.

ఇటీవల షాంగ్‌హై మీదుగా ప్రయాణం చెయ్యరాదని విజ్ఞప్తిచేయబడినా వరికంగా ఇప్పుడు కమ్యూనిస్టు చైనా రేవులలోవున్న విదేశ నౌకల సంఖ్య తక్కువ. ఏమైనప్పటికీ షాంగ్‌హై టీన్‌సిన్ రేవులలోని బ్రిటిష్ వాణిజ్య నౌకలు తిరిగి పిలిపించివేయబడుతున్నవి.

అంభ్రెసెన్‌పై చైనీస్ ప్రభుత్వ విమానాలు దాడిజరిపిన పిదప విదేశనౌకలు ప్రయాణం తగ్గించివేసినవి.

ఈ బ్లాకేడ్ విజయప్రదం కానేరదని హాంగ్‌కాంగ్‌లోని బ్రిటిష్ అధికారవర్గాలవారు భావిస్తున్నారు.

తమ హక్కుల రక్షణకుగాను సంస్థానాధిపతుల ఆలోచన

—కేంద్ర సంస్థ సంస్థాపన సంభవమట

బొంబాయి, జూన్ 25—

సౌరాష్ట్రంలోని కొంతమంది సంస్థానాధిపతులు వాంకర్ మహారాజా భవనంలో నేడు యిక్కడ సమావేశమైనారు. గోండల్‌రాజా సాహెబ్ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ఈ సంస్థానాధిపతులు తమ వ్యక్తిత అస్తులను గురించి, హక్కులను గురించి సంప్రతింపులు జరుపుకున్నారని తెలుస్తున్నది.

ఇండియన్ యూనియన్ ప్రభుత్వానికి, సంస్థానాధిపతులకుమధ్య సన్నిహిత సంబంధాన్ని కలిగజేయడానికిగాను సంస్థానాధిపతులందరికీ ఒక కేంద్రసంస్థను నిర్మాణం చేయాలన్నిగురించి కూడా ఆలోచనలు చేశారు. సమావేశానంతరం, వీరంతా కలిసి, ప్రస్తుతం బొంబాయిలోనే వున్న నవానగర్ జాంసాహెబ్‌ను కలుసుకున్నారు.

ఇండొనీసియా: డచ్ సైన్యాల ఉపసంహరణ

శాంతియుతంగా కొనసాగుతున్నదట

బటేవియా, జూన్ 25—

ఇండొనీసియన్ రిపబ్లికన్ భూభాగంనుంచి డచ్ సైన్యాల ఉపసంహరణ ఇంతవరకు సాఫీగానే కొనసాగుతున్నదని ఒక డచ్ ప్రతినిధి నేడు ఇక్కడ పేర్కొన్నాడు.

జోగ్జకార్తాకు ఆగ్నేయంగా 20 మైళ్ళ దూరంలోని ఆనోవారి ప్రాంతంనుంచి డచ్ సైన్యాలు ఉపసంహరించుకొనడంతో రిపబ్లికన్ సైన్యాలు ఆ పట్టణాన్ని ఆక్రమించుకొన్నవని డచ్ ప్రతినిధి అన్నాడు.

ఇతర స్థానాలనుంచి డచ్ సైన్యాల ఉపసంహరణ అనుకున్న ప్రకారం కొనసాగుతున్నదీ లేనిదీ తెలిపే వర్తమానాలు ఏమీ తనకు చేరలేదని కూడా ఇతడు అన్నాడు.

ఇంతకుముందు ఈ సంవత్సరంలో జరిగిన నిర్ణయం ప్రకారం జోగ్జకార్తాకు దక్షిణంగా వున్న ప్రాంతంనుంచి జూన్ 28వ తేదీని, మార్కీ విమానాశ్రయ ప్రాంతంనుంచి జూలై మొదటి తేదీని డచ్ సేనలు ఉపసంహరించబడవలసివుంది.

పాత అధికారాల పొడిగింపు

హేగ్, జూన్ 24—

ఇండొనీసియా తాత్కాలిక ప్రభుత్వ సాధనకై యిస్తుంచే అధికారాన్ని డచ్ ప్రభుత్వానికిస్తూ గత సంవత్సరం అక్టోబర్ 28వ తేదీని జరిగిన ఉత్తరువు కాలపరిమితిని 1950 మేనెల మొదటి తేదీవరకు పొడిగించవలసినదిగా కోరే ఒక బిల్లుని నేడు డచ్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడింది.

ఈ ఉత్తరువు గడువు 1949 జూలై మొదటి తేదీకే ముగియవలసివుంది.

క్రిందటి సంవత్సరం రిపబ్లికన్ నాయకులతో సంప్రతింపులు జరుపుతూ వారు కలిసివచ్చినా, రాకపోయినా తాత్కాలిక ప్రభుత్వస్థాపన ప్రయత్నాలు కొనసాగించడానికి డచ్ ప్రభుత్వానికి అధికారమివ్వడానికే ఈ ఉత్తరువు ఇదివరలో నిర్దేశించబడింది.

ఈ ఉత్తరువుకు అప్పట్లో కారణభూతమైన అత్యవసర అసాధారణ పరిస్థితులు ఎప్పుడు ముగిసేదీ నిర్ణయించడం అసంభవమనీ, బిల్లు కాలపరిమితిని దీనికి నాటికి పొడిగించవలసినదిగా పార్లమెంట్ సెక్రటేరియట్‌ను కోరే కానవయాన్ని పాలించడంకొనమే 1950 మే నెల మొదటి తేదీ ప్రతిపాదించబడిందని ఈ బిల్లు పేర్కొన్నది.

మద్రాసు, జూన్ 24—

రిజిష్టరు ఎల్ ఐ ఎమ్ డాక్టర్లు తాము చికిత్స చేసే రోగులవిషయమై ఎరు ఏ వ్యాధికి చికిత్స చేయుచున్నారు తెలిపే సర్టిఫికేట్ యివ్వవచ్చునని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

కమ్యూనిస్టులకు అగ్నిపరీక్ష

దక్షిణ చైనాపై ముట్టడి సందర్భంలో

హాంగ్‌కాంగ్, జూన్ 25—

దక్షిణ చైనాలోని పర్వేరు ప్రాంతాలలో వరదలు విస్తారంగా సంభవించి వరిపంటలు నూరింట 80 వంతులపాలు ధ్వంసం చేసినందున దక్షిణ చైనాపై ఆధిపత్యం కమ్యూనిస్టులకు అగ్నిపరీక్షగా పరిణమించిందని తెలుస్తున్నది.

హ్యూనాన్‌లో వరదలవల్ల పెక్కుమంది రైతులు నిరాశ్రయులై భయంకర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

ఈ వరదలమూలంగా క్వాంగ్‌టుంగ్, ఫుకీన్, కియాంగ్సీ, హ్యూనాన్ రాష్ట్రాలు ముఖ్యంగా దెబ్బతిన్నందున కమ్యూనిస్టులతాలు దక్షిణ చైనా ముట్టడిని బహుశా సెప్టెంబర్ నెలవరకు విరమించవలసివున్నవని పరిశీలకులు భావిస్తున్నారు.

పారాఫిన్ నూనె దోపిడి

ఒక సెల్ కంపెనీ నావపై పారాఫిన్ నూనెతో కౌంగ్‌మూన్‌కు వెళుతుండగా చైనీస్ బందిపోటులు ముట్టడిజరిపి ఆ నూనెను స్వాధీనపరచుకున్నారని తెలుస్తున్నది.

"కమ్యూనిస్టు చైనాను గుర్తించవలదు"

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు సెనేటర్ల వినతి

వాషింగ్టన్, జూన్ 24—

చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించవలదని కోరుతూ 21 మంది సెనేటర్లు ప్రెసిడెంట్ ట్రూమన్‌కు ఒక లేఖను అందజేశారు.

కమ్యూనిస్టు చైనాను గుర్తించడానికి ప్రభుత్వం యోచించడంపట్ల వీరు అత్యధికమైన ఆందోళన వెలిబుచ్చారు.

కమ్యూనిజంతో విముక్తంలేని ఎన్నికల ప్రభుత్వాన్ని గుర్తించాలనియని అమెరికా స్పష్టీకరించాలని వీరు అన్నారు.

ఈ లేఖపై సంతకాలు చేసినవారిలో 16 గురు రిపబ్లికనులు అయినవారు డెమొక్రాట్లు

"నేతాజీ విమాన ప్రమాదంలో మరణించలేదు"

డాక్టర్ బి. ఆర్. పాల్ ప్రకటన

నాగపూర్, జూన్ 26—

డాక్టర్ రాధావినోదపాల్ నాగపూర్ కార్మిక నాయకుడు శ్రీ ఆర్. ఎస్. నాయకర్‌కు ఈ విధంగా చెప్పాడని తెలుస్తున్నది —

"నేతాజీ సుభాస్‌చంద్రబోస్ విమానప్రమాదంలో మరణించాడని నేను అంగీకరించను."

ఇదే అభిప్రాయాన్ని బ్రిటిష్, అమెరికన్ రహస్య సమాచార సేకరణ శాఖలవారు కూడా కలిగి వున్నారట. అంతకుమించి తాను ఇంకేమీ చెప్పలేననికూడా డాక్టర్ పాల్ అన్నాడట.

టోకియోలో యుద్ధ నేరస్థుల విచారణకు నియమించబడిన అంతర్జాతీయ ట్రిబ్యునల్ డాక్టర్ పాల్ జడ్జీగా వున్నాడు. ఆలిండియా లాయర్ల సభకు అధ్యక్షత వహించడానికిగాను ఈయన నాగపూర్‌కు వచ్చాడు.

పంచాయితీ బిల్లుకు గ్రామీణ కార్యకర్తల ఆమోదం

మద్రాస్, జూన్ 26—

తిరువన్నమలైలో జరుగుతున్న గ్రామీణ కార్యకర్తల మహాసభలో మద్రాసు గ్రామపంచాయితీల బిల్లును బలపరుస్తూ తీర్మానించారు.

తమిళనాడు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ మహాసభకు అధ్యక్షత వహించారు. డాక్టర్ శ్రీమతి ముత్తులక్ష్మి రెడ్డి సభను ప్రారంభించారు. మద్రాసు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి చెంగల్‌రాయన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గ్రామాలలో ఆహారోత్పత్తిని అధికంచేయడానికి నిరంతరం కృషిచేయాలని శ్రీ కామరాజనాడార్ తమ అధ్యక్షోపన్యాసంలో కార్యకర్తలను కోరారు.

గ్రామాల పత్రికలద్వారా గ్రామాల ఆర్థిక పరిస్థితులను అభివృద్ధిచేయడానికి ప్రాముఖ్యాన్ని చెప్పారు. కుటీర పరిశ్రమలద్వారా కోవాలని కోరారు.

ఉపన్యాసాల అనంతరం మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన పంచాయితీల బిల్లును, పండిట్ నెహ్రూ ప్రభుత్వాన్ని బలపరుస్తూ ఎన్నో తీర్మానించారు. గ్రామీణ కార్యకర్తలకు ప్రభుత్వం సహాయం చేయాలని, కల్లుగీతగాండ్రకు వేరే వృత్తి చూపించాలని కోరుతూ తీర్మానాలు చేయబడినవి.

గ్రీస్‌లో నూతన ప్రభుత్వ నిర్మాణంపై ప్రతిష్టంభన

సాల్దరిస్‌తో సహకారానికి మితవాదుల తిరస్కృతి

ఏథెన్స్, జూన్ 25—

గ్రీస్‌లో నూతన ప్రభుత్వ నిర్మాణం విషయమై కొత్తప్రధాని పాపులిస్ట్ పార్టీ నాయకుడు అయిన మిస్టర్ కాన్‌స్టాంటిన్ సాల్దరిస్‌కు, లిబరల్ పార్టీ నాయకులకు మధ్య సాగిన రాయబారాల ఫలితంగా ప్రతిష్టంభన ఏర్పడ్డదని తెలుస్తున్నది.

దివంగత థెమిస్టోక్లిస్ సోఫోలిస్ (మరణించినప్రధాని), నాయకత్వంలోని మితవాదులు, లిబరల్ పార్టీనుంచి విడిపోయిన వెనిజెలోస్ సోఫోలిస్ నాయకత్వంలోని మితవాదులు ఏకమై సాల్దరిస్ ప్రధాని ఏర్పరచదగు మిశ్రమ ప్రభుత్వంలో తాము చేరదలచుకొనలేదని చెప్పివేశారు.

ఏ పార్టీకి చెందని అలెగ్జాండర్ డియోమెడెస్ (మాజీ ఉపప్రధాని) నాయకత్వంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడగలదని వీరు అన్నారు.

అయితే సాల్దరిస్ ప్రధానిగా ఏ ప్రభుత్వమైనా ఏర్పడితే దానిని పార్లమెంటులో సమర్థించడానికి తమకు అభ్యంతరం లేదనికూడా వీరు తెలియజేశారు.

దక్షిణ కొరియన్ నాయకుని దారుణహత్య

సియోల్, (కొరియా) జూన్ 26—

దక్షిణ కొరియా రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సింగ్మన్‌రీకి రాజకీయ రంగంలో ప్రబల ప్రత్యర్థి అయిన కిమ్‌కూ సైనికోద్యోగి ఉడుపులలో వచ్చిన ఒక వ్యక్తిచే కాల్చి చంపివేయబడినాడని తెలుస్తున్నది.

మిలిటరీ పోలీసులు హంతకుని అరెస్టు చేశారు. అతని పేరును వెల్లడించడానికి కొరియన్ ప్రభుత్వాధికారులు నిరాకరించారు. అతడు కొరియన్ సైన్యానికి ఉద్యోగియో, కాదో చెప్పడానికికూడా వీరు తిరస్కరించారు.

హంతకుడు కిమ్‌కూను ఇంతకు ముందు రెండుసార్లు కలుసుకొన్నాడట.

సియోల్ పశ్చిమ ద్వారం కడ గల తన దివ్య భవనం రెండవ అంతస్తులో నేటి ఉదయం కిమ్‌కూ కూర్చొనివున్న సమయంలోనే హంతకుడు ఆయనను కలుసుకొనడానికి వచ్చాడు.

మేడమీదికి అతడు వెళ్ళిన అయిదు నిమిషాలకే నాలుగుసార్లు కాల్పులు వినిపించినవని ఆయన కార్యదర్శులు అంటున్నారు.

హంతకుడు ప్రేల్చిన నాలుగుతోటాలు కిమ్ శరీరంలో దూసుకుపోయాయి. ఒకటి ఆయన ముఖంలోనికి, మరొకటి ఆయన కంఠంలోనికి, ఇంకొకటి గుండె కుడిభాగంలోనికి, నాలుగవది పొత్తికడుపు కుడిభాగంలోకి చొరబడ్డాయి.

1940 సంవత్సరారంభాన కొరియన్ ప్రభుత్వం చుంగ్‌కింగ్‌లో ప్రవాసాన వున్నప్పుడు కిమ్ దానికి అధ్యక్షుడుగా వుండేవాడు.

కొరియా సమైక్య సాధనకు ఉత్తర కొరియా నాయకులతో సమావేశం జరపాలని వాదిస్తూ వుండేవాడు. దీనికి డాక్టర్ రీ సమ్మతించేవాడు కాదు.

కిమ్‌కు 27 ఏళ్ళ ప్రాయంగల ఒక కుమారుడు కలడు. అతడు మేజర్ కిమ్‌షిన్, కొరియన్ వైమానికోద్యోగి.

కొరియన్ మిలిటరీ పోలీసులు పెక్కుమంది కిమ్‌కూ భవనంచుట్టూ ఇప్పుడు కావలి వున్నారు.

ప్రపంచ బ్యాంకినుంచి ఇండియాకు ఋణం

లభించగలదని ఆచార్య రంగా ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 26—

"ప్రపంచ బ్యాంకినుంచి ఇండియాకు చాలా మొత్తం ఋణంగా లభించవచ్చునని నేను ఆశిస్తున్నాను. బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులు ఉభయులుకూడా మన పక్షాన్ని సమర్థిస్తారు" అని కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యుడు, రాజ్యాంగ పరిషత్తుసభ్యుడు ఆచార్య రంగాగారు నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. అమెరికా పర్యటనం ముగించుకొని ఆయన నేడే ఢిల్లీకి తిరిగి వచ్చారు.

వచ్చినవెంటనే ఆయన ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను కలిసికొని, అమెరికన్ ఉన్నత ప్రభుత్వోద్యోగులతో తాను జరిపిన సంప్రతింపులను గురించి వివరించారు. ఆర్థిక శాఖామంత్రి డాక్టర్ మత్తయ్‌ను ఆయన ఒకటి, రెండు రోజులలో కలిసికొనవచ్చు.

ఆచార్య రంగా ఇంకా కింది విధంగా అన్నారు:

"పారిశ్రామికాభివృద్ధి ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, వరదల కంట్రోల్, గ్రామాలకో విద్యుచ్ఛక్తి అభివృద్ధి—మున్నగువాని నిమిత్తం ఇండియాకు అవసరమైన మొత్తాన్నంతను ప్రపంచ బ్యాంకి యివ్వలేదనే విషయాన్ని నేను అమెరికన్, బ్రిటిష్ అధికారులకు స్పష్టపరచాను."

"అమెరికన్ పెట్టుబడిదారులను ఇండియాకు ఆహ్వానించడం అభిలషణీయమేనా" అని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు.

"వారు ఇండియాకువచ్చి ఇక్కడి పారిశ్రామిక యజమానులతోను, ఇండియా ప్రభుత్వంతోను సహకార పూర్వకంగా పనిచేసేటట్టయితే మనకేమీ నష్టంవుండదు. ఇండియాకు శ్రేయోదాయకమయ్యేరీతిని వారు వ్యవహరించాలన్నదే ముఖ్యం. అందుకోసం ప్రపంచశాంతికి ఇండియా చేయాల్సిన అవసరం కూడా."

ఎరువులు

జాతీయసంపదను అభివృద్ధిచేయుటకు భూములకు విరివిగా ఎరువులను ఉపయోగించి పంటలను అభివృద్ధి పరచండి. వరిచేలకు కావలసిన పేరుకనగపిండి, ఆముదపు పిండి, పొగాకు పిండి, బోనుమీలు, మెట్టపెళ్లకు జనరల్ ఫెర్టిలైజరు, చెరుకు, ఎర్రనేల పొగాకు పంటలకు ప్రత్యేకపు ఎరువులు అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి

వివరములకు:

కాట్రగడ్డ బ్రదర్సు – విజయవాడ



మెంథాల్ బిళ్లలు

(జపాన్, బెల్జియంలలో తయారైనది)
1 ఔన్సునుండి, 22 పౌనుల ప్యాకెట్లలో

పచ్చకర్పూరము బిళ్లలు

యుద్ధానంతరము మొదటిసారిగా జపానునుండి అసలు ప్యాకింగులో దిగుమతి కాబడినది.

కర్పూరవు పొడి

అసలు జర్మన్ మరియు అమెరికన్ ఉత్పత్తి. పైసరుకులన్నీ సరసమైన పోటీ ధరలకు, టోకుగాను, చిల్లరగానులభించును.

గోపాల్జీ చాంప్షీ అండ్ కంపెనీ

పోస్టు బాక్సు నెం. 1732
30, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు
ఫోను: 2170

సపత్ అండ్ కో
DEPT. MSMS—3. బొంబాయి - 2.

సరికొత్త ఇంజన్లు

18/20, 20/22 హెచ్. పి. బ్లాక్‌స్టోన్, 10/11, 13/14 అండ్ 17/19 హెచ్. పి. రస్టన్, 8/9 అండ్ 10/11 హెచ్. పి. కూపర్, 12/16 1/2 పిట్లీ, 4, 6, 10, 16 అండ్ 20 హెచ్. పి. యమ్మార్. రెడీ స్టాక్సునుంచి సరఫరా చేయగలము.

వివరాలకు:
సూర్యా ట్రేడింగ్ కంపెని
20, లింగిచెట్టి వీధి, మద్రాసు 1.

కనపడుటలేదు

నా కుమారుడు గజపా పుల్లన్న అను 9 సం॥ పిల్లవాడు మేనెల 31 వ తేదీనుండి కనపడుట లేదు. ఎత్తు 3 అ; చక్కని ఎరుపుగా యుంటాడు. మెడకు వెండిబిళ్ళపైన హనుమంతుని విగ్రహము. వెనుక కీకాశీరాయి ఉండును. తిక్కవానివలె నవ్వును. మూర్ఛవచ్చి అప్పుడప్పుడు క్రింద పడును. బోడితలపైన దెబ్బలు తగిలి మచ్చలు వున్నవి. తల్లిమైన పిచ్చక్కా, దిన్నమ్మా అని యనుచుండును. ఆచోకి తెలిసి, పట్టియిచ్చిన వారికి రు. 25/- బహుమతి.

తిమ్మాపురం పోస్టు.
సంఖ్యాల తాలూకా. } గజపా వెంగన్న.

ప్రకటన

అముదాలవలస (విశాఖజిల్లా) లో మా పత్రిక అమ్మి విక్రయించుటకు ఏజెంటు కావాలి.

మా పత్రికను అమ్మటానికి ఈ దిగువచోట్ల ఏజంట్లు కావాలి.
1. నూర్పాపురం (కర్నూలుజిల్లా)
2. ఆకివీడు (పశ్చిమ గోదావరి)
3. ద్రాక్షారామ (తూర్పుగోదావరిజిల్లా)
4. నరసపట్నం (విశాఖపట్నంజిల్లా)
5. ఉప్పుగుండూరు (గుంటూరుజిల్లా)

మేనేజర్
ఆంధ్రపత్రిక

వేపగుంటలో పోస్టాఫీసు

వేపగుంట, జూన్ 22— విశాఖజిల్లా, పెందుర్తి తాలూకా వేపగుంట గ్రామంలో ఈ నెల 6 వ తేదీని పోస్టాఫీసు స్థాపించబడింది.

నిజాంలో హరిజనోద్ధరణ

సాంఘిక అసమానత్వాల తొలగింపుకు ప్రభుత్వ శాసనాలు

దేవాలయ ప్రవేశార్హతకు హిందూ ధర్మాదాయాలను అనుభవించడానికి వీలుగా ఉత్తరువులు

హైదరాబాదు, జూన్ 25— నిజాం హరిజనులకు దేవాలయ ప్రవేశార్హత కలగజేస్తూ, సాంఘికంగా వారికిగల బాధక బాధకాలను తొలగించడానికిగాను హైదరాబాదు ప్రభుత్వం నేడు రెండు ఉత్తరువులు జారీచేసింది.

"హరిజన దేవాలయ ప్రవేశ నిబంధన," అనే పేరుతో జారీచేయబడిన ఉత్తరువువలన నిజాం సంస్థానంలో ప్రతి దేవాలయంలోనూ, హిందువులైన వారందరు ఎంతవరకు ఏ విధంగా ప్రవేశించి, పూజలు చేయవచ్చునో అలాగే హరిజనులు కూడా దైవారాధన చేసుకొనడానికి అవకాశం కలిగించబడింది

ఈ నిబంధనను ఉల్లంఘించి, ఈ విషయంలో హరిజనులకుగల హక్కును కాదన్నవారికి ఆరు నెలలు కఠినశిక్ష లేక జుల్మానా లేక రెండూ విధించడం జరుగుతుంది.

"హరిజనుల సాంఘిక అసమానత్వం తొలగింపు" అనే పేరుతో ప్రకటించబడిన రెండవ ఉత్తరువు ప్రకారం నిజాం హరిజనులు సంస్థానంలోని హోటళ్ళలోనూ, షాపులలోనూ, వినోద ప్రాంతాలలోను ప్రవేశార్హత కలిగించబడింది. ప్రజాసౌకర్యార్థం ప్రభుత్వంచేసే ఏర్పాట్లు అన్నీ హరిజనులుకూడా అనుభవించడానికి హక్కును కలిగివుంటారు. హిందూ దేవాదాయ ధర్మములవలన కలిగే ఫలితాలను పొందడానికి ఈ నిబంధన ప్రకారం అర్హులుకూడా.

ఈ ఉత్తరువును ధిక్కరించినవారికి ప్రథమ దఫా మూడునెలల కఠినశిక్ష లేక రు 200/ జుల్మానా లేక రెండు విధించడం జరుగుతుంది రెండవదఫా ఆరునెలల శిక్ష లేక రు 500/ జుల్మానా, లేక రెండు విధించడం జరుగుతుంది

చిన్నకాలం క్రిందట పది ద్వారా నిజాం హరిజనులు ప్రభుత్వంనుంచి అధిక సహాయాన్ని పొందగలగడమే గాకుండా. ఈ నూతన ఉత్తరువులవలన, సాంఘికంగా వారికిగల చిక్కులన్నీ తొలగించబడినవి

రజ్వీ విచారణ

స్పెషల్ ట్రిబ్యూనల్ సభ్యుల పేర్లు

హైదరాబాదు, జూన్ 25— రజాకార్ నాయకుడు సయ్యద్ కాశింరజ్వీపై నేరాలను విచారించడానికి, సికిందరాబాదుజిల్లా రిటైర్డు సెషన్సు జడ్జి శ్రీ జగన్నాథరావు, మద్రాసు లాయరు మిస్టర్ సింటో, మెదక్ జిల్లాజడ్జి మిస్టర్ మహమ్మద్ అలీఖాన్ సభ్యులుగా స్పెషల్ ట్రిబ్యూనల్ నియామకం జరుగుతుందని తెలుస్తున్నది.

కాశింరజ్వీపై మూడు నేరారోపణలు, (ఒకటి షోయబుల్లా హత్యకు ప్రోద్బలం, రెండు గుల్బర్గా జిల్లాలో హత్యలు, మూడు బీబీనగర్‌లో దోపిడీ) జరుగగలవని తెలుస్తున్నది.

ఈ విషయంలో అధికార ప్రకటన త్వరలో వెలువడగలదట.

నిజాంలో వేరుసెనగ కరువు

సికిందరాబాద్ జూన్ 24— నిజాం సంస్థానంలో వేరుసెనగ కరవై పోతున్నదని ఇక్కడ నూనెమిల్లుల యజమానుల సంఘంవారు అంటున్నారు. వేరుసెనగను సంస్థానంనుంచి ఎగుమతి చేయరాదని ప్రభుత్వం ఉత్తర్వు చేయాలని వారంటున్నారు.

నిజాం సైనికోద్యోగుల తగ్గింపు

ఇప్పటికి 8,124 మంది మాత్రమే

సికిందరాబాదు, జూన్ 25— నిజాం ప్రభుత్వం సైనికుల విడుదలకుగాను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన డైరెక్టరేట్ ఇప్పటికి 8,124 మందిని విడుదల చేసిందని నేడు ప్రకటించబడింది ముందుగా పాకిస్థానీయులను, పఠానులను, అరబ్బులను విడుదల చేయడం జరుగుతున్నది.

నిజాంపై పోలీసుచర్య సందర్భంలో 18,000 మంది సైనికులు వుండగా, ప్రస్తుతం, 10,000 మంది మాత్రమే వున్నారని తెలుస్తున్నది తదితరబలాలను కూడా చాలావరకు తగ్గించడం జరుగుతున్నది.

నిజాం సైనిక వ్యయం ఆరు కోట్ల రూపాయల నుంచి మూడు కోట్ల రూపాయలకు తగ్గించబడింది. మాజీ సైనికుల సముద్ధరణకు హైదరాబాదు ప్రభుత్వం పది లక్షల రూపాయలు కేటాయించింది కూడా.

కేరళ యూనియన్ కాంగ్రెస్ పార్టీనాయకుడు

శ్రీ టి. కె. నారాయణపిళ్లై ఎన్నిక

అలెప్పీ, జూన్ 25— కొచ్చిన్—తిరువాన్కూరు యూనియన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా తిరువాన్కూరు ప్రధాని శ్రీ టి. కె నారాయణపిళ్లై నేడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కొచ్చిన్—తిరువాన్కూర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీల సమ్మిళిత సమావేశం నేటి మధ్యాహ్నం యిక్కడ జరిగింది.

కిరసనాయులు కొరత తీర్చడానికి నిజాంలో ప్రయత్నాలు

సికిందరాబాదు, జూన్ 25— కిరసనాయిలుకు బదులుగా ఉపయోగించడానికి వీలైన "గాస్" వేరుసెనగ నూనెనుంచి తయారు చేసే పద్ధతిని హైదరాబాదు ప్రభుత్వం పారిశ్రామిక పరిశోధన కార్యాలయంవారు కనిపెట్టారు.

నిజాంసంస్థానానికి నెలసరికోటాగా వస్తున్న 46,000 టన్నుల కిరసనాయిలు చాలకపోవడంలో దీనినే ఇంక ఉపయోగించడానికి ఏర్పాటు జరుగుతుంది.

డీసెల్ నూనెకు బదులుగా వేరుసెనగనూనెతో, ఆల్కహాల్ (సారా) మిశ్రితంచేసే మరొకరకమైన నూనెనుకూడా కనిపెట్టారు దీనిని నిజాం ప్రభుత్వం రోడ్డురవాణాకై ఉపయోగించి చూసి, చాలా సంతృప్తికరంగా వున్నదని నిర్ధారించడం జరిగిందట కూడా.

"నవభారత రాజ్యాంగం జటిలాతి జటిలం"

సర్ విలియమ్ జెన్నింగ్స్ వ్యాఖ్య

బొంబాయి, జూన్ 25— నవభారత రాజ్యాంగ విధానపాఠం జటిలాతి జటిలంగావున్నదని సింహళం యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ సర్ విలియమ్ ఐవర్ జెన్నింగ్స్ నేడిక్కడ వక్కాణించారు.

బ్రిటన్‌నుండి ఆయన సింహళానికి ప్రయాణమై వెళ్తూ నేడిక్కడకు వచ్చారు. ముఖ్యంగా ప్రాథమిక స్వత్వాల అధ్యాయం సూక్ష్మాతి సూక్ష్మమైన వివరాలతో కూడి రాజ్య తంత్రాన్ని జటిలం చేస్తున్నదని, ఇందువల్ల రాజ్యతంత్ర నిష్ణాతులైన న్యాయవాదులకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందనికూడా ఆయన అన్నారు.

14 కోట్ల ఖర్చుతో రైలు ఇంజన్లు నిర్మించే ప్రణాళిక

రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ సంతానంచే స్థల పరిశీలన

చిత్తరంజన్, జూన్ 23— 14 కోట్ల రూపాయల ఖర్చుతో ఇప్పట నిర్మించ బడనున్న "ఫ్యాక్టరీస్థలాన్ని పరిశీలించడానికి రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ సంతానం నేడు యిక్కడకు వచ్చారు ఈ ఫ్యాక్టరీలో రైలుఇంజన్లు బాయిలర్లు తయారవుతాయి

ఈ స్థలం ప్రక్కనేకల మిహిజాం కొండపైకి ఎక్కి 3,000 ఎకరాల స్థలాన్ని, ఫ్యాక్టరీ ప్లానులను పరిశీలించారు. ఈ నిర్మాణం త్వరగా పూర్తికావాలని అక్కటి అధికారులను హెచ్చరించారు.

మూడు మాసాల కొకసారి జరిగే వివిధరాష్ట్రాల ప్రచారశాఖ డైరెక్టర్ల మొదటి సమావేశం జూలై 18 నుంచి 20 వ తేదీ వరకు కలకత్తాలో జరుగుతుందని తెలుస్తున్నది.

ప్రపంచ అటవీ మహాసభ

భారత ప్రతినిధిగా శ్రీ సి. ఆర్. రంగనాథన్ నియామకం

కోయంబత్తూరు, జూన్ 25— డెహ్రాడూన్‌లోని అడవుల పరిశోధన సంస్థ అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. రంగనాథన్‌ను హెల్సింకి (ఫిన్లెండు)లో జరగనున్న మూడవ ప్రపంచ అటవీ మహాసభకు భారతదేశం తరఫున ప్రతినిధిగా ఎంచుకున్నట్లు యిచ్చట తెలిసింది.

శ్రీ రంగనాథన్ అటవీ కళాశాల వజ్రోత్సవ మహోత్సవ సందర్భంలో ప్రస్తుతం కోయంబత్తూరులోనే వున్నారు. ఆయన 27 వ తేదీన బొంబాయికి పయనమై వెళ్ళి, అక్కడ నుండి 30 వ తేదీన విమానంలో లండన్ మీదుగా అక్కడనుంచి హెల్సింకికి వెళ్తారు.

పటేల్‌తో చర్చలకై డేరాడూన్‌కు నెహ్రూ పయనం

న్యూఢిల్లి, జూన్ 25— ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో సంప్రదింపులు జరిపే నిమిత్తం ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేటిసాయంత్రం డేరాడూన్ వెళ్ళారు. సోమవారంనాటికి ఆయన తిరిగి ఢిల్లీ రావచ్చునని తెలుస్తున్నది.

కాశ్మీర్ రాజవంశ భవితవ్యం

కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తుదే తుది నిర్ణయమని షేక్ అబ్దుల్లా ఉద్ఘాటన

శ్రీనగర్, జూన్ 24— తమను బానిసత్వంలోకి వదలాగే ఏ పెత్తనాన్ని కాశ్మీర్ ప్రజలు సమ్మతించబోరన్న విషయాన్ని కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా నేడిక్కడ హజరత్‌బాల్ మసీదులో జరిగిన ముస్లిముల సమావేశంలో నొక్కి వక్కాణించారు.

ఆయన ఇంకా క్రింది విధంగా అన్నారు: ఇప్పటి పరిస్థితులలో కాశ్మీర్ సంస్థానం ఎవరితోను పొత్తులేక, వేరుపడివుండజాలదు ఈ రోజులలో బయటివారి దురాక్రమణనుంచి స్వతంత్రంగా రక్షించుకోడం ఏ దేశానికి సాధ్యం కాదు.

"ఇండియన్ యూనియన్‌లో కాని, పాకిస్థాన్‌లోకాని, చేరిపోవడం తప్ప, కాశ్మీర్‌కు మార్గాంతరంలేదు. కాని, గడచిన 18 సంవత్సరాలనుండి మేము పొందిన అనుభవాన్ని బట్టిగాని, పాకిస్థాన్‌లోని ప్రస్తుత స్థితిగతులనుబట్టిగాని ఎటి లన జరిపితే, పాకిస్థాన్‌లో చేరటం కలగదంలేదు."

కాశ్మీర్ ఇండియా ప్రభుత్వాలమధ్య జరిగిన సంప్రదింపులను గురించి ప్రస్తావిస్తూ కాశ్మీర్ నేత ఇలా అన్నారు: "దేశరక్షణ, విదేశ వ్యవహారాలు, రవాణా— ఈ మూడు శాఖల విషయంలోను తప్ప తక్కిన సర్వవిషయాలలోను, త్వరలోనే సమావేశం కానున్న కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తుకే సర్వస్వతంత్రాధికారాలుంటవి."

కాశ్మీరుకు అదనంగా తటస్థ పరిశీలకులు

శ్రీనగర్, జూన్ 25— కాశ్మీర్‌కు త్వరలోనే అదనంగా రానున్న 24 మంది తటస్థ పరిశీలకులు తిత్వాల్, కార్గిల్ ప్రాంతంలో నియమించబడగలరని తెలుస్తున్నది ఈ ప్రాంతంలోనే పెక్కుమారు యుద్ధవిరమణ సంధిని ఉల్లంఘించడం జరిగింది. ఈవిషయాన్ని ఇండియన్ సైనికాధికారులు కాశ్మీర్ కమిషన్‌కు తెలియజేస్తూ, మరి కొంతమంది పరిశీలకులను పంపవలసిందని మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్‌ను అది కోరింది.

ప్రస్తుతం కాశ్మీర్‌లో— ఇండియన్, పాకిస్థాన్ సైనికాధికారులు, అజమాయిషీగల ప్రాంతాలలో—36 మంది తటస్థ పరిశీలకులున్నారు.

"ఇది మరొక రాజకీయపుటెత్తు"

పాకిస్థాన్ ప్రధాని ప్రకటనపై ఢిల్లీ అభిజ్ఞవర్గాల ఆక్షేపణ

న్యూఢిల్లి, జూన్ 24— "కాశ్మీర్‌లో ఆకలితో తలకిందులౌతున్నవారికి పుష్కలంగా ఆహారపదార్థాలు పంపుతాను," అని ఇటీవల పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ చేసిన ప్రకటన, కాశ్మీర్ సమాచారాలు ఇతర ప్రాంతాలకు తెలియకుండా ఉక్కుకోటలు కట్టారని, కాశ్మీర్‌లో లుకలుకలు పుట్టించాలని అదివారిని లోగడ పాకిస్థాన్ చేసిన దుష్ప్రచారానికి అనుగుణమైన రాజకీయపు ఎత్తని ఇక్కడి విశ్వసనీయ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

భారతసేనల వశంలో వున్న ప్రాంతాలకు నిజంగా తోడ్పడడమే పాకిస్థాన్ ప్రధాని ఆశయమైతే, క్రమపద్ధతిలో ఇండియా ప్రభుత్వాన్నే కోరాలి; కాశ్మీర్ కమిషన్‌ను ఆజాద్‌కాశ్మీర్ సైనిక ప్రదర్శనాల సందర్భంలో బహిరంగంగా కోరడం ఎందుకని అభిజ్ఞవర్గాల ప్రశ్న. ఇంతకూ పాకిస్థాన్‌నుంచి పుష్కలంగా ఏ వస్తువులూ పుచ్చుకొనే వుద్దేశం భారత దేశానికి లేదు గనుక, పాకిస్థాన్ ప్రధాని అభ్యర్థనను అంగీకరించబోదని కూడా వారంటున్నారు

ఆహార పదార్థాల సరఫరా నిమిత్తం చేసుకున్న ఒడంబడిక ప్రకారం పాకిస్థాన్ 1949 ఆగస్టునాటికి 1 76,000 టన్నుల ఆహారపదార్థాలను ఇండియాకు సరఫరా చేయవలసివున్నా ఆ ఒడంబడికను పాటించకనే "జీవ కారుణ్య దృష్టితో" ఆహారాన్ని ఉచితంగా పంపుతానని మిస్టర్ లియాకత్ అనడం ఆశ్చర్యకరంగా వుందని వీరంటున్నారు

భారతసేనల వశంలో వున్న కాశ్మీర్ ప్రాంతాల ప్రజలను పస్తుపడవేయడం భారత దేశానికి భావ్యంకాదని, ఇంతకూ, కాశ్మీర్‌కు ఆహారపు కొరతలేదని, కాశ్మీరుకు కావలసిన ఆహారపదార్థాలు 31,503 టన్నులు మాత్రమేనని, వీటిని ఇండియా అతి సులభంగా 40 లక్షల కాశ్మీర్ ప్రజలకు సరఫరా చేయగలదని వీరు నొక్కి చెబుతున్నారు.

సింధు కాంగ్రెస్ నాయకుని నిరాహారదీక్ష విరమణ

జైపూరు జూన్ 24— సంస్థాన ప్రభుత్వంలోని అవినీతిని తొలగించడానికి రాజస్థాన్ సెక్రటేరియట్ ముందు ప్రాయోపవేశం ప్రారంభించిన సింధు కాంగ్రెసు నాయకుడు మహారాజ్ ద్వారకాప్రసాదశర్మ, హోం శాఖ కార్యదర్శి శ్రీ ప్రేంనారాయణ్ మాథుర్ సలహాపై నేటి సాయంకాలం ప్రాయోపవేశం మానివేశారు

న్యూఢిల్లి, జూన్ 25— పశ్చిమ గోదావరిజిల్లా ఏజెన్సీ ప్రాంతాల పరిపాలన జూలై ఒకటవ తేదీనుండి ఆయా జిల్లాల లోకి వస్తుందని నేడు ఇండియా ప్రభుత్వం గెజెట్ ప్రకటన చేసింది.

కలకత్తా సమీప గ్రామాలలో కమ్యూనిస్టుల దురంతాలు

భూస్వాముల ఇండ్లపై దాడి, పోలీసుల మీద తుపాకి కాల్పులు: ఇద్దరు మరణం

కలకత్తా, జూన్ 25— కలకత్తాకు 15 మైళ్ళ దూరంలోవున్న శిహరియా గ్రామంలో కమ్యూనిస్టుల దురంతంవలన ఎనిమిదిమందికి గాయాలు తగిలినవని నిన్న బెంగాలు ప్రభుత్వం ప్రకటించింది గాయపడిన వారిలో ఒక సబ్-ఇన్స్పెక్టరు, పలుగురు పోలీసులు కూడా వున్నారు ఇద్దరు కమ్యూనిస్టులు మరణించారని వార్త వచ్చింది.

ఆ గ్రామంలోని భూస్వాముల ఇండ్లమీద జూన్ 23 వ తేదీన కమ్యూనిస్టులు దాడి చేయాలని ప్రయత్నిస్తున్నట్లు వార్త రాగా సాయుధ పోలీసులు అక్కడకు వెళ్ళి స్థానిక కమ్యూనిస్టు నాయకుడు సుధీర్ భాస్కర్‌ను అరెస్టుచేశారు. ఆయనను విడిపించాలని కొంతమంది గుంపుగా చేరి, ఆయుధాలున్న తుపాకులతో పోలీసులమీద కాల్పులు చేశారు. ఆత్మ రక్షణకోసం పోలీసులు కూడా కాల్పులు జరిపారు. ఈ ఎదురుకాల్పులలో ఎనిమిది మందికి గాయాలు తగిలినవి. అరెస్టు చేయబడిన కమ్యూనిస్టును తప్పించుకొని పారిపోయారు.

మరొక దురంతం

ఇరవైనాలుగు పరగణాల జిల్లాలోని మర్రా గ్రామంలో జూన్ 21 వ తేదీన కమ్యూనిస్టులు 300 మంది ఆయుధాలు తీసుకొని స్థానిక డాక్టర్ నాయకత్వం క్రింద ఆగడి గ్రామంమీద దాడి చేశారు. భదేశ్వర్ పోలీసుస్టేషన్‌కు ఈ వార్త తెలిసి ఇన్స్పెక్టరు కొంతమంది పోలీసులతో అక్కడకు వెళ్లారు. కాని ఆ యింటివారి సందడిముందు నిలబెట్టి, వారివెనకాల కమ్యూనిస్టులు దాగొనివుండటంవలన ఏమీ చేయడానికి వీలు చిక్కలేదు వెంటనే అదనపు పోలీసు బలంకోసం ఆయన కబురుపంపినాడు మిగతా వివరాలు యింకా తెలియడంలేదు.

మథుర సమీపంలో దురంతం

మథుర, జూన్ 25— నేరాలు ఆరోపించబడి, విచారణ జరగవలసి వున్న కమ్యూనిస్టు ఖైదీలను నేటి ఉదయం దేవ గొంద్యునుంచి తిరుగుప్రయాణమున్నప్పుడు సాయుధ పోలీసులు తీసుకొని వెడుతుండగా 25 మంది సాయుధ కమ్యూనిస్టులు వారిని తప్పించారు

ఈ బస్సు ఒకచోట ఆగగా, పై 25 మంది ఆ బస్సులో ప్రయాణీకులవలె ఎక్కి, డ్రైవరు, ఇద్దరు పోలీసులను కత్తులతో కొట్టారు. తరువాత వారి పక్కనే పోలీసులను తీవ్రంగా గాయపరచారు ఖైదీలను, పోలీసుల దగ్గర వున్న తుపాకులను కూడా తీసుకొని పారిపోయారు

నిమ్మగడ్డవారిపాలెంలో పదిమంది కమ్యూనిస్టుల అరెస్టు

(మన విలేఖరి)

గుంటూరు, జూన్ 25— ఇక్కడికి సుమారు 12 మైళ్ళదూరంలో పత్తిపాడుకు చేరువలో ఉన్న నిమ్మగడ్డవారిపాలెంలో పదిమంది కమ్యూనిస్టులను పోలీసువారు అరెస్టుచేసి నిన్న సాయంత్రం ఇక్కడకు తీసుకువచ్చారు

23 వ తేదీని పత్తిపాడు పోలీసువారు నిమ్మగడ్డవారిపాలెంలో ప్రజా శాంతికి భంగంకలిగే యావనలు పొడకడా ఎన్. వెంకటేశ్వరరావు, డి. సుబ్బారావు, ఎన్. నాయుడమ్మ అనే కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. అంతట ఊరేగింపుగా నూరు మంది గ్రామస్థులు కమ్యూనిస్టు నినాదాలు చేసుకుంటూ పోలీసుస్టేషన్‌వద్దకు వెళ్ళి అరెస్టు చేసినవారిని విడిచిపెట్టవలసిందని కోరారు పోలీసువారు గ్రామంలోని కాంగ్రెస్‌వారి సహకారంతో వారిని వెనుకకు మళ్ళగొట్టారు.

ఈ వార్త తెలిసి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ జి పశుపతి అయ్యర్ రిజర్వు పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్ళి ఏడుగురు కమ్యూనిస్టులను అరెస్టుచేశారు

గ్రామస్థులు పెక్కుమంది ఇకనుండి తిన్నగా ప్రవర్తించగలరని వాగ్దానం చేశారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి కల్యాణరావు గారు కూడా గ్రామానికి వెళ్ళారు. పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగానే వున్నది.

ఇండియా రాజ్యాంగ పరిషత్తు సమావేశాలు

జూలై 30 వ తేదీ నుంచి తిరిగి ప్రారంభం

న్యూఢిల్లి, జూన్ 25— ఇండియా రాజ్యాంగ పరిషత్తు సమావేశాలు ఈ వచ్చే జూలై 30 వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి ప్రారంభం కాగలవని అధికారికంగా ప్రకటించబడింది.

ఢాకా, జూన్ 23— తూర్పు బెంగాల్ సెక్రటేరియట్‌లో నేడు ప్రారంభమైన ఉభయ రాష్ట్రప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల సమావేశంలో పాల్గొనడం నిమిత్తం పశ్చిమ బెంగాల్ ప్రధానకార్యదర్శి శ్రీ సుకుమార్ హోంశాఖ ఉపకార్యదర్శి శ్రీ డి ఎం గుప్తాగారలు విమానంలో నేడిక్కడికి వచ్చారు

తూర్పు బెంగాల్‌లో ఇండియా డిప్యూటీ హైకమిషనర్ శ్రీ సంతోష్‌కుమార్ బసుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇండో-పాకిస్థాన్ ఒడంబడికలను అమలు జరిపే విషయమై ఈ సమావేశంలో చర్చలు జరుగుతవట.

పశ్చిమ పంజాబ్ అడ్వయిజర్ల అధికారాలు

నిర్ణయించే విషయమై పాకిస్థాన్ ప్రభుత్వం యోచన

కరాచి, జూన్ 24— పశ్చిమ పంజాబ్ గవర్నర్‌కు నియమించ బడనున్న సలహాదారుల అధికారాలను, విధులను నిర్వచించే నిమిత్తం నిబంధనలను సిద్ధపరిచే విషయమై పాకిస్థాన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

గవర్నర్ తన సలహాదారులతో రాజ్యాంగ రీత్యా కేవలం అధినేతగానేకాక కేంద్రప్రభుత్వం ఏజెంట్‌గా కూడా వ్యవహరిస్తారని తెలుస్తున్నది కొత్తగా ఎన్నికలు జరిగి, ప్రజా మంత్రివర్గం నెలకొనేవరకు రాష్ట్ర పరిపాలనావ్యవస్థ కేంద్ర ప్రభుత్వాధీనమట

పశ్చిమ పంజాబ్ ప్రస్తుతపు గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ మూడీని పంపివేయనుంటారని.—లేదా ఆయన స్థానే మరొకరిని నియమించడం కాని జరగదని పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ పశ్చిమ పంజాబ్ ముస్లింలీగ్ అధ్యక్షునికి స్పష్టంగా చెప్పివేసినాడట

పశ్చిమ పంజాబ్ ఎన్నికలలో వయోజనులకు వోటింగ్ హక్కు

కరాచి, జూన్ 26— పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు ఆగస్టు నెలలో కొద్దిరోజులపాటు సమావేశం కాగలదని తెలుస్తున్నది. పశ్చిమ పంజాబ్‌లో వచ్చేసారి జరుగగల ఎన్నికలలో వయోజనులకు వోటింగ్ అధికారమిచ్చే నిమిత్తం ప్రస్తుత రాజ్యాంగవిధానాన్ని సవరించడానికి ఈ సమావేశం జరుగుతుందట. ఈ విషయంలో పశ్చిమ పంజాబ్ ఎన్నికల దరిమాపు సంఘంవారు చేసిన సిఫారసులను పాకిస్థాన్‌ప్రధాని ఆమోదించినట్లు తెలుస్తున్నది.

వస్త్ర పరిశ్రమలో నవీన పద్ధతులు

అవలంబించాలని మిల్లు యజమానులకు డాక్టర్ యస్. పి. ముఖర్జీ సలహా

కలకత్తా, జూన్ 24— రాష్ట్రంలో ప్రజలంతా ఏరకం వస్త్రాలు కావాలని కోరతారో, ఆరకాలనే ఎక్కువగా తయారు చేయాలని నేడు బెంగాల్‌మిల్లు యజమానుల సంఘం ప్రతినిధులకు ఇండియా ప్రభుత్వం పరిశ్రమల శాఖామంత్రి డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ సలహా యిచ్చారు.

ఈ మాదిరి నవీన పద్ధతులు అవలంబించడం వలన వారు తయారుచేసే సరుకంతా రాష్ట్రంలోనే చెల్లిపోవడం కాక, అనవసరమైన రవాణా ఇబ్బందులకు గురి కాకుండా వుంటారని ఆయన పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలకు కావలసిన సరుకులో నూటికి 75 వంతులు రాష్ట్రంలోనే తయారయ్యే విధంగా మిల్లు యజమానులు ఉత్పత్తిని కొనసాగించాలని ఆయన కోరారు.

పాకిస్థాన్, ఇతర విదేశాలనుంచి వచ్చేదూదిని ఎక్కువగా వాడాలని, విదేశం దూదితోటి తయారు చేసిన బట్టల ధరలు నిర్ణయించేటప్పుడు దూదిధరను బట్టి బట్టల ధరలను పెంచడానికి అవకాశం వుంటుందని ఆయన వివరించారు.

ఏరాష్ట్ర ప్రభుత్వమైనా తనసూలు, బట్టల కోటాను సకాలంలో తీసుకు వెళ్ళకపోతే ఆకోటా వరకును అనుమతిపొందిన వర్తకులద్వారా స్వేచ్ఛగా అమ్ముకోవచ్చునని ప్రభుత్వం ఆజ్ఞలు జారీచేసినట్లు డాక్టర్ ముఖర్జీ వివరించారు.

కాగితాల వ్యాపారం

భారత కాగితం వర్తకులసంఘంవారు డాక్టర్ ముఖర్జీని కలుసుకొని కాగితంపై కంట్రోలు రద్దు చేయాలని కోరగా ఆయన సమ్మతించలేదు సాయంత్రం డాక్టర్ ముఖర్జీగారు కంపెనీలవారు రేపు ... చర్చించారు

డాక్టర్ ముఖర్జీ నేడే యిప్పటకు పాట్నానుండి కలకత్తావచ్చి పశ్చిమబెంగాలు గవర్నర్ డాక్టర్ కట్జూను కలుసుకున్నారు. మరినాలుగు రోజుల వరకు ఆయన కలకత్తాలోనే వుంటారు

కలకత్తాలో కొత్తబట్టల మిల్లు

డాక్టర్ ముఖర్జీచే ప్రారంభోత్సవం

కలకత్తా, జూన్ 25— హౌరాజిల్లాలో దినసగర్‌లో కొత్త బట్టలమిల్లుకు ఇండియా పరిశ్రమల శాఖమంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ నేడు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో ప్రసంగిస్తూ జాతి శ్రేయస్సు ప్రధాన లక్ష్యంగా తక్కువ ఖర్చుతో నాణ్యమైన సరుకును ఉత్పత్తి చేయవలసిందని, అట్లు చేయలేకపోతే విదేశీయుల పోటీకి తట్టుకోనజాలరని వర్తకులందరికీ హెచ్చరిక చేశారు.

మద్రాసు, జూన్ 24— దేశీయవైద్యం అదనపు డైరెక్టరుగా డాక్టర్ ఎమ్. ఆర్. గురుస్వామి మొదలియార్‌ను ప్రభుత్వం నియమించింది ఆయన మూడేళ్ళపాటు ఆపదవిలో వుంటారు.

రీవా మాజీ మహారాజా హెబియస్ కార్పస్ దరఖాస్తు త్రోసివేత

ప్రభుత్వ నిర్బంధశాసనాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని జస్టిస్ సప్రూ విమర్శ

అల్లాహాబాద్, జూన్ 24— ఇండియాప్రభుత్వం స్టేట్‌ఖైదుగా వుత్తర్వులను అనుసరించి, 1818 వ సంవత్సరపు బెంగాల్ స్టేట్ రెగ్యులేషన్సు ప్రకారం తీకంగూర్‌లో డిటెయిన్ చెయ్యబడిన రీవా మాజీ మహారాజా సర్ గులాబ్‌సింగ్ పెట్టుకొన్న హెబియస్ కార్పస్ దరఖాస్తును అల్లాహాబాద్ హైకోర్టు నేడు త్రోసిపుచ్చింది.

మిస్టర్ జస్టిస్ వర్మ, మిస్టర్ జస్టిస్ సప్రూ మిస్టర్ జస్టిస్ బింద్‌బాసినీ ప్రసాద్లు విడివిడిగా ఈ దరఖాస్తునుగురించి విచారణ జరిపారు. తీర్పునుమాత్రం ఏకగ్రీవంగా యిచ్చారు.

మిస్టర్ జస్టిస్ సప్రూ తన తీర్పులో ఇలా అన్నారు:

"ఈ దరఖాస్తుదారుని నిర్బంధిస్తున్న శాసనం చాలా కఠినమైనది. వ్యక్తులపై నిర్బంధాలను విధించడానికి చాలా విస్తృత అధికారాలివ్వడం అత్యంత తీవ్రంగా వున్నది. వ్యక్తిగత స్వతంత్రత విషయమై గల ప్రజాస్వామిక భావనలకు ఈ శాసనాలు అనుగుణంగా లేవు అయితే ఇది అధిశాసనమైన శాసనమూ లేదా, అని శాక్ష. ఈ శాసనం ప్రకారం గవర్నర్-జనరల్ జారీ చేసిన వుత్తరువు క్రమమైనదా, లేదా అనేవిషయమైనమాత్రమే ప్రస్తుతం ఈ కోర్టు పరిశీలించవలసివున్నది. విచారణానంతరం అది క్రమమైనదని కోర్టు తీర్పు యిస్తున్నది

"మా తీర్పును, 'వ్యక్తి స్వాతంత్ర్య' చరిత్రకు ఈ కేసు ఒక ప్రత్యేకమైనదని విశదం. కాని, ఇప్పటి శాసనాలప్రతికూలంగా వున్నందున తక్కువాడినికి కోర్టు సహాయపడజాలకపోతున్నది."

నారూ దీవిలో ఆస్ట్రేలియా పాలన

పోలీస్ జులుంపై రష్యా విమర్శ

లేక్‌సక్సెస్, జూన్ 24— క్రిందటి సంవత్సరం జూన్ ఏడవ తేదీన నారూ దీవిలో ఫాస్పేట్ గనుల కార్మికులను తమ వారిని అధికారులు ఘోరాతిఘోరంగా కొట్టడంవలన ఆసంఘటనమే ఆస్ట్రేలియా వివరించాలని మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘంలోని రష్యన్ ప్రతినిధి మిస్టర్ ఎ. ఎ సొలటోవ్ ప్రతిపాదించారు

పసిఫిక్ సముద్రంలోని ఈ నారూ దీవి ఆస్ట్రేలియా ధర్మకర్తృత్వాధికారంక్రింద వుంది. 1947-48 లలో ఆస్ట్రేలియా ఈదీవి పాలనపై సమర్పించిన నివేదిక చర్చకు వచ్చిన సందర్భంలో సొలటోవ్ ప్రతిపాదన జరిగింది

నారూ ప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ జె. ఓ. హాలిగన్ సమాధానమిస్తూ ఇద్దరు చైనీస్ కార్మికుల మరణానికి కారణభూతులైన పోలీస్‌పై ఆరోపించబడిన రెండు నేరాలలోను ఒక నేరంపై విచారణ జరిగిందని, మరొకనేరంపై విచారణ జరగవలసివుందని అన్నారు.

అక్కడ జరిగిన తిరుగుబాటును అణచివేయడానికి 29 మంది ప్రత్యేక పోలీసులను ఉపయోగించవలసివచ్చిందని తిరుగుబాటుదారులు చైనీయులు కూడా వున్నారని, విప్లవకారులకు కూడా త్వరలోనే న్యాయస్థానంలో విచారణ చెయ్యబడగలదని ఇతడు అన్నారు.

విచారణ వివరాలను తమకు తెలపవలసినదిగా ధర్మకర్తృత్వాధికార సంఘం కోరాలని రష్యన్, చైనీస్ ప్రతినిధులు వాదించారు.

ఢాకాలో ముస్లింలీగ్ పోటీ సంస్థ

ఢాకా జూన్ 24— ముస్లింలీగ్‌కు పోటీగా "తూర్పు పాకిస్థాన్ అవామీ (ప్రజా) ముస్లింలీగ్ అనే పేర కొత్తగా ఒక సంస్థ నిన్న యిక్కడ నెలకొల్పబడింది. మిస్టర్ అతావుర్‌రహమాన్‌ఖాన్ అధ్యక్షతను సభ ప్రారంభకుల సమావేశమై ఆ తీర్మానం ఏకగ్రీవంగా చేశారు.

అస్సాం రాష్ట్ర ముస్లింలీగ్ మాజీ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ హమీద్‌ఖాన్ అధ్యక్షుడుగా ఒక ఆర్గనైజింగ్ కమిటీని కూడా నియమించారు. ఈ కమిటీలో అవిభక్త బెంగాల్ మాజీ ప్రధాని మిస్టర్ ఎ. కె ఫజ్లుల్ హక్‌తో సహా 31 మంది సభ్యులు వున్నారు.

తూర్పు బెంగాల్‌లోని వివిధ జిల్లాలనుంచి దాదాపు 400 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు

నష్టపరిహారం యివ్వకుండా జమీందారీలను రద్దుచెయ్యాలని, పరిశ్రమలను జాతీయం చెయ్యాలని, వయోజనుల వోటింగ్ పద్ధతిపై తూర్పు పాకిస్థాన్‌లో వెంటనే ఎన్నికలు జరపాలని సభలో తీర్మానించబడింది. అరెస్టులో వున్న విద్యార్థులను వెంటనే విడుదల చెయ్యవలసిందిగా కూడా తీర్మానించారు

కొత్తసంస్థ ఏర్పడటంవల్ల దాదాపు 40 మంది సభ్యులు ... ముస్లింలీగ్ నుండి బయటకు వెళ్ళిపోయినట్లు తెలుస్తున్నది.

లండన్, జూన్ 22— ఆఫ్ఘన్—పాకిస్థాన్ వివాదంలో బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ సహాయాన్ని పాకిస్థాన్ తీసుకొనబోతున్నట్లు అంతకుముందు ఆఫ్ఘన్ రాయబారి ప్రకటించిన విషయాన్ని గురించి చర్చించడానికిగాను లండన్‌లోని పాకిస్థాన్ హైకమీషనర్ మిస్టర్ రహమతుల్లా సోమవారంనాడు మిస్టర్ బెవిన్‌ను కలుసుకుంటాడని తెలుస్తున్నది

బర్మా అంతర్యుద్ధం:

బాస్సీన్‌రేవుదగ్గర ప్రభుత్వ శతఘ్ని నౌకల ముట్టడులు

కమ్యూనిస్టు విప్లవకారుల స్థావరాలపై

రంగూన్, జూన్ 25—

బర్మీస్ ప్రభుత్వ నౌకాశాఖకు చెందిన శతఘ్ని నౌకలు బాస్సీన్ కోస్తా ప్రాంతంలో దాగొంటున్న కమ్యూనిస్టు విప్లవకారులు ఏక పార వెస్తున్న ప్రభుత్వ సైన్యాలకు సహాయంగా కాల్పులు జరిపినవని నేటిరాత్రి వెలువడిన ప్రభుత్వప్రకటన తెలుపుతున్నది.

బాస్సీన్‌కు దక్షిణంగావున్న మ్యాంగోన్ జిల్లాలో ప్రభుత్వ సైనికులు కమ్యూనిస్టుల ఆధీనంలోగల ఒక గ్రామాన్ని వశపరచుకున్నారని ఈ ప్రకటన సూచిస్తున్నది.

బర్మా నైరుతి భాగంలోని కరెన్‌ల కేంద్రం బాటన్ పైపుగా పురోగమిస్తున్న ప్రభుత్వ సైనికులు కొన్నిటిని విజయాలు సాధించారని, ప్రభుత్వ విమానాలు కరెన్ కేంద్రాలపై దాడులు జరిపిన సంగతి కూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

అధికోత్పత్తికై ప్రధాని వినతి

బర్మీస్ ప్రధాని థాకిన్‌నూ నేడు ఇక్కడ జరిగిన "సైతు దినోత్సవ" సమావేశంలో ప్రసంగిస్తూ బర్మాలో పంటల అధికోత్పత్తి ప్రభుత్వము తీవ్రంగా కృషిచెయ్యవలెనని విజ్ఞప్తి చేశారు.

బెర్లిన్ రైలు కార్మికుల సమ్మె

కొనసాగించడం ఇక తగదని ఆక్రమణ సేనానుల సూచన

బెర్లిన్, జూన్ 25—

బెర్లిన్‌లోని బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి సేనానులు ముగ్గురు నేటిరాత్రి పశ్చిమ బెర్లిన్ మేయర్ ఎర్నెస్ట్ రూటర్‌తోను, సమ్మె చేస్తున్న బెర్లిన్ కార్మికుల నాయకులతోను అదేపనిగా సమ్మెను కొనసాగించడం అనుచితమనే తాము భావిస్తున్నామని తెలియజేశారు.

అయిదువారాలుగా కొనసాగుతున్న సమ్మె విరమణకు సాధించడానికి కార్మికుల వేతనం పూర్తిగా మార్కీ మారుపాళ్ళ పశ్చిమ బెర్లిన్ కరెన్సీలోనే చెల్లించే ఏర్పాటు చెయ్యవలసినదని కూడా వీరు మేయర్‌కు ఆదేశించారు.

ఈ వేతనంలో సూరింత 60 వంతులు పశ్చిమ బెర్లిన్ కరెన్సీలో ఇవ్వడానికే రష్యనులు వాగ్దానం

ఈ ఆదేశాన్నిబట్టి కార్మికుల వేతనంలో మిగిలిన 40 వంతులు మునిసిపాలిటీయే ఇవ్వవలసి వుంది.

ఇదే జరగకుంటే చెయ్యాలనే కార్మికులు అంటారు. కాని ముగ్గురు సేనానులు చేసిన ఈ కొత్త ఆదేశం దర్బకు తిరిగి ప్రాతిపదిక కాగలదని అనుకొంటున్నారు.

లూజాన్ చర్చలు

రెండు వారాలపాటు నిలుపుదల

లూజాన్, జూన్ 24—

అరబ్, ఇజ్రాయిల్ ప్రతినిధులమధ్య రెండు మాసాలుగా సాగుతున్న చర్చలను రెండు వారాలపాటు వాయిదా వెయ్యడానికి పాలస్తీనా మధ్యవర్తి సంఘ సభ్యులు రెండువారాలపాటు వాయిదా వేశారు.

ఈ వ్యవధిలో ఉభయపక్షాలు అన్ని విషయాలను యోచించుకొనడానికి వీలుంటుందని కూడా వీరు అన్నారు.

లూజాన్ చర్చలను వాయిదావేయడం యుక్తం కాగలదని అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్ చిన్న సూచనచేసిన తర్వాతనే ముగ్గురు సభ్యులు రహస్యంగా సమావేశమై చర్చలను కొన్నాళ్లపాటు నిలిపివేయడానికి నిర్ణయించారు.

గ్రీక్‌గెరిల్లాలకు తోడ్పాటు

ఆల్బేనియా, బల్గేరియాలపై బాల్కన్ సంఘం ఆరోపణ

ఏథెన్స్, జూన్ 24—

మిత్రరాజ్యసమితి నియమించిన బాల్కన్ విచారణసంఘంవారు నేడు ఒకప్రకటనచేస్తూ గ్రీక్ గెరిల్లాలకు బల్గేరియా ఆయుధ సహాయంచెయ్యగా ఆల్బేనియా తాను చర్యలకు తన భూభాగాన్ని వినియోగించుకొనచ్చిందని అన్నారు.

తమ పరిశీలనల నివేదికను ఆధారంగా గొనే బాల్కన్ విచారణ సంఘం ఈ ప్రకటనచేసినట్లు ఏథెన్స్ న్యూస్ ఏజన్సీ తెలుపుతున్నది.

బాల్కన్ విచారణ సంఘానికి చెందిన పరిశీలకులు నేటి ఉదయం సమావేశం జరిపారు.

గెరిల్లాలు బల్గేరియా సరిహద్దుగో సావాలు చిక్కించుకొని ప్రభుత్వ సైన్యాలపై కాల్పులు సాగించారని, ప్రభుత్వ విమానాలు, సైన్యాలు తిరుగుగా గెరిల్లాలు బల్గేరియన్ భూభాగంలోకే ఉపసంహరించుకొన్నారని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

ఆఫ్రికాకు వ్యవసాయశాస్త్ర నిపుణులు

వాషింగ్టన్ జూన్ 24—

అమెరికా ఆర్థిక సహకార సంస్థకు చెందిన సాంకేతిక సహాయ నిర్వాహక శాఖ పర్యవేక్షణలో ఆఫ్రికాలో వ్యవసాయాభివృద్ధికి ఎటువంటి సహాయం అవసరమో నిర్ణయించడానికి ముగ్గురు అమెరికన్ వ్యవసాయశాస్త్ర నిపుణులు జూలై మాసాంతంలో బయలుదేరి వెళుతున్నారని తెలుస్తున్నది.

"విశాల సిరియా" నిర్మాణానికి బ్రిటిష్ కుయత్నం—రష్యా పత్రిక విమర్శ

మాస్కో, జూన్ 25—

బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి సర్ విలియం స్ట్రాంగ్ ఇటీవల మధ్యప్రాచ్యంలో పర్యటన చేసినది ఇరాక్, సిరియా, లెబనాన్, అరబ్ పాలస్తీనా, ట్రాన్స్‌జోర్డాన్‌లతో విశాల సిరియా నిర్మాణానికి బ్రిటన్ చేస్తున్న ప్రయత్నాల సందర్భంలోనే అని సోవియట్ ఆర్మీ పత్రిక "రెడ్ స్టార్" నేడు ఆరోపించింది.

టాస్ ఏజన్సీ వార్తను పేర్కొంటూ ఈ రాజ్యాలన్నిగాని, ఇరాక్, సిరియా, ట్రాన్స్‌జోర్డాన్‌లుగాని బ్రిటిష్ ఆధ్వర్యంలో ఏకమై ఉంటే, సౌదీ అరేబియా, ఎమెన్‌లలో అమెరికా పలుకుబడిని అవరోధించడం—సిరియాను తన ఆధీనంచేసుకోవడం అమెరికాను వారించడం—ఇవే స్ట్రాంగ్ ప్రయాణ లక్ష్యాలని ఈ పత్రిక పేర్కొన్నది.

సర్ విలియం స్ట్రాంగ్‌చేసిన ప్రయత్నాలకు సద్యఃఫలితంగా అమెరికన్ విదేశాంగశాఖలోని సమీప మధ్య ప్రాచ్యవ్యవహారశాఖల డైరెక్టర్ వెంటనే సమీప ప్రాచ్య దేశాలకు వెళ్ళి, స్ట్రాంగ్ సాధించిన కొన్ని కార్యాలను భగ్నంచెయ్యగలిగాడని కూడా ఈ పత్రిక తెలుపుతున్నది.

సమీప మధ్య ప్రాచ్యంలోని పరిస్థితులను స్వయంగా తెలుసుకొనడంకోసమే సర్ విలియం స్ట్రాంగ్ వెళ్లాడని బ్రిటిష్ అధికార వర్గాలవారు అన్నారు.

సిరియా అధ్యక్ష పదవికి ఎన్నిక

డమాస్కస్, జూన్ 25—

సిరియా అధ్యక్ష పదవికి ఏకైక అభ్యర్థిగా నిలిచిన కర్నల్ జయిమ్ తప్పక విజయం పొందగలడని నేడు ప్రారంభమైన ఎన్నికలలో వోటింగ్ ధోరణి సూచిస్తున్నది

వోటర్లలో సూరింట 60 మంది అయినా వోట్లు వేస్తేనేగాని ఎన్నిక శాసనసమ్మతంగా చెల్లదు.

సిరియా వోటర్లు 7,60,000 మందిలోను 1,04,000 మంది డమాస్కస్‌లోనే నివసిస్తున్నారు.

లెబనాన్‌లోని సిరియన్‌లుకూడా నేటి ఎన్నికలలో పాల్గొనడానికి తండోపతండాలుగా వస్తున్నారు.

వీరికోసం డమాస్కస్‌లో ప్రత్యేకంగా ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చెయ్యబడింది.

అంతర్జాతీయ గోధుమ ఒడంబడిక రద్దుకాగలదా?

వాషింగ్టన్, జూన్ 25—

41 రాజ్యాల ప్రతినిధులు కలిసి చేసుకున్న అంతర్జాతీయ గోధుమల ఒడంబడిక, ఇంకా 32 దేశాలవారు ఈ ఒడంబడికను అమోదించినారుని లాంఛనానికైనా అమెరికాకు తెలియజరచకలని వున్నందున ఉక్రదాకారానకు రద్దుకాగలదనితెలుస్తున్నది.

గోధుమ వినియోగదారు అందరూ జూలై 1వ తేదీలోగా ఒడంబడికను ధృవపరచవలసివున్నది

అందరికన్నా హెచ్చుగా ఏడాదికి 177 మిలియన్ల బుషెలులు ఖరీదుచేసే బ్రిటన్ ఈ ఒడంబడికను ధృవపరచకపోతే ఇది రద్దయిపోతుంది. కాని బ్రిటన్ దీనిని ఆమోదించగలదని ఇక్కడి అధికారులు విశ్వసిస్తున్నారు.

బెల్జియం, డెన్మార్కు, లంక దేశాలు ఈ ఒడంబడికను ధృవపరిచాయి. దక్షిణాఫ్రికా, న్యూజిలెండ్, స్విట్జర్‌లెండ్, ఐర్లెండ్, గ్రీస్, ఇండియా, స్వీడన్ దేశాలు దీనిని ఆమోదించగలవని తెలియ వేశాయి.

మొత్తం ఒడంబడికలో మూటికి 70 వంతులు వరకు కొనడానికి అన్ని దేశాలు సిద్ధంగావున్నా, జూలై 1వ తేదీలోగా ఏ ఒకటి, రెండు దేశాలు ఈ ఒడంబడికను ధృవపరచలేకపోయినా ఇది రద్దయిపోగలదు.

ముస్లిం దేశాలన్నిటిని కలిపే రైలుమార్గం నిర్మించాలని యోచన

కరాచీ, జూన్ 23—

కరాచీనుండి బాగ్దాద్, కాన్‌స్టాంటినోపిల్ మీదుగా పారిస్, లండనులవరకు ఇస్లాంరాజ్యాలన్నింటిని కలుపుతూ ఒక రైలుమార్గం నిర్మించాలనే సూచనపై ఈ సంవత్సరాంతంలోగా యిక్కడ సమావేశమయ్యే వివిధదేశాల ముస్లిం వాణిజ్యవేత్తలు, ఆర్థికవేత్తలు చర్చిస్తారని తెలుస్తున్నది.

ప్రస్తుతం కరాచీనుండి పర్షియాలోని జాహిదన్ వరకు రైలుమార్గంవున్నది. అక్కడినుండి ఇస్ఫాహన్‌గాని, బాగ్దాద్‌గాని రైలుమార్గం వేస్తే అది కాన్‌స్టాంటినోపిల్‌నుంచి ఇస్లాంవరకు కలరైలు మార్గంలో కలుస్తుంది. కాన్‌స్టాంటినోపిల్ నుండి బాల్కన్ దేశాలు, ఇటలీలమీదుగా పారిస్‌కు ఓరియంట్ ఎక్స్‌ప్రెస్‌గా చేరవచ్చు.

ఇస్లాం రాజ్యాలమధ్య "వీసా" పద్ధతిని రద్దుచేయాలని కూడా ఒక సూచన ఈ సమావేశంలో చర్చకు వస్తుంది.

పాకిస్థాన్ సైన్యంలో అధికారుల నియామకం

జూన్ 21వ తేదీన రావల్పిండిలో జరిగిన పాకిస్థాన్ సైనికుల సభలో ఉపన్యసిస్తూ త్వరలోనే సైన్యాధికారులందరిని పాకిస్థానీయులనే నియమించాలని ప్రభుత్వం కోరుతున్నదని పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రకటించారు.

నార్వేతో విమాన రవాణా ఒడంబడిక

నార్వేతో పరస్పరం విమానాల రాకపోకలను గురించి చేసుకున్న ఒడంబడికపై పాకిస్థాన్ సంతకం చేసింది.

పచూం నగరంలో పిడుగు ప్రమాదం

పచూకా (మెక్సికో) జూన్ 25—

నిన్న ఇక్కడ పిడుగుపడడంవల్ల పదుగురు మనుష్యులు, ఎనమండుగురు పిల్లలు మరణించారు. పదుగురు తీవ్రంగా గాయపడ్డారు. అనేకమంది కనపడడంలేదని వార్తలు వస్తున్నాయి. ఈ పచూకానగరం మెక్సికోలోకల్లా ప్రధాన వెండి గనుల కేంద్రం

బాగల్పూర్, జూన్ 24—

కమ్యూనిస్టుల నాయకత్వాన 600 మంది ప్రజలు గుమిగూడి స్థానిక జమీందారు కార్యాలయంపై జూన్ 22వ తేదీని దాడిచేసి 500 మణుగుల ధాన్యాన్ని, ఇతర వస్తువులను తీసుకుపోయారని పోలీసులనుంచి ఇక్కడికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్య

రౌండ్‌టేబిల్ సమావేశానికి భారతీయ కాంగ్రెస్ తోడ్పాటు

డర్బన్, జూన్ 25—

"భారతీయ కాంగ్రెసు సంస్థ ఇదివరకటికంటె ఇతోధికంగా ఆఫ్రికన్లతో సహకరించవలసి వున్నది" అని నేటాల్ ఇండియన్ కాంగ్రెసు సంస్థ ప్రధాని కార్యదర్శి నేటి సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

"నేషనలిస్టుల పరిపాలన 13 మాసాలపాటు భరించిన తరువాత ఈ దేశంలో నివసిస్తున్న అధిక సంఖ్యాకులైన ప్రజలు యూరోపియనులలో అధిక సంఖ్యాకుల పాటు ముందు ముందు ఎట్లుండగలవు? అనే సమస్యపై ఎవ్వరికి సందేహం అక్కరలేదు. అని అయన తన నివేదికలో పేర్కొన్నారు.

మిత్రరాజ్యసమితి సూచించినట్లు ఇండియా, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా ప్రభుత్వాల మధ్య రౌండ్ టేబిల్ సమావేశం అవశ్యం జరగాలని దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెసు తీర్మానించింది. రౌండ్‌టేబుల్ మహాసభ సాధ్యమైనంత త్వరలో జరిగేట్లు చూడడానికి ఈ మహాసభ తన శక్తివంచనలేకుండా పాటుపడగలదనే ఆశాభావాన్ని అయన ప్రకటించారు.

ప్రకృతంలో అనిమాఖండంనుంచి కోత ముడుస్తున్న సామ్రాజ్యవాదులు, తమ డాలర్లతో, తమ తుపాకులతో ఆఫ్రికాఖండంలో కొత్త స్థావరాలు చూసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అయన అన్నారు.

ఆఫ్రికాలో భారతీయులవలె పీడితజాతులైన వారందరికీ, మానవస్వత్వాల ప్రణాళికను మిత్రరాజ్యసమితి ఆమోదించడం ఆశాపహంగా వున్నదని అయన అన్నారు.

యుద్ధానంతరం ప్రపంచంలో చాలా దేశాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడగా దక్షిణాఫ్రికాలో మాత్రం నేషనలిస్టు పార్టీ ఎన్నికలో కాలగతి వెనక్కు తిరిగినట్లయిందని ఆ నివేదికలో పేర్కొనబడింది.

తీర్మానాలు

డాక్టర్ మలాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న జాత్యహంకార విధానాన్ని నిరసిస్తూ ఈ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

భారతీయులకు ఓటింగుహక్కు లేకుండా చెయ్యడం, ఆఫ్రికనులకు, ఇతర రంగుజాతుల వారికి వున్న హక్కులను రద్దుచేయడానికి ప్రయత్నించడం వగైరా ప్రభుత్వ చర్యలవల్ల దక్షిణాఫ్రికా పౌరుల ప్రాథమిక పౌరస్వత్వాలకే భంగంవాటిల్లుతున్నదని అతీర్మానంలో విమర్శించబడింది.

ప్రభుత్వం చీటికి మాటికి ప్యాస్‌పోర్టులను రద్దుచెయ్యడం, నిలుపుచేయడాన్ని గురించికూడా విమర్శించడం జరిగింది.

ప్రభుత్వం తలపెట్టిన ఈ చర్యలను ఎదిరించడానికి అందరూ ఏకం కావాలని విజ్ఞప్తి చేయబడింది.

యూనియన్ ప్రభుత్వం మిత్రరాజ్యసమితిలో సభ్యురాలు కనుక మానవస్వత్వాల ప్రణాళికను ఆమోదించి అమలుజరపాలని ఈ సభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడింది.

మిత్రరాజ్యసమితి తీర్మానాన్ని అనుసరించి ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలను రౌండ్‌టేబిల్ సమావేశానికి ఆహ్వానించవలసిందని దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం ఆమోదించబడింది.

దక్షిణాఫ్రికా పౌరసత్వ శాసనం

సెనేట్ మలి సమ్మతి

కేప్‌టౌన్, జూన్ 24—

దక్షిణాఫ్రికా పౌరసత్వశాసనం రెండవసారి ప్రతిపాదించబడినప్పుడు సెనేట్ దీనిని 17-16 ఓట్లతో ఆమోదించింది

అంతరంగిక వ్యవహారాల శాఖామంత్రి మిస్టర్ డాంగెస్ చర్చకు సమాధానం చెబుతూ ఈ బిల్లు ఆమోదించబడడంవల్ల కామన్‌వెల్తుతో దక్షిణాఫ్రికా ప్రభుత్వ హోదాకు ఏమీ భంగంరాదని అన్నారు.

కామన్‌వెల్తు ప్రధానుల లండన్ సమావేశానికి పూర్వమే ఈ బిల్లు తయారు చేయబడింది. ఆ తరువాత ఆ సమావేశ నిర్ణయాల దృష్ట్యా దీనిని సవరించబడిందని అయన అన్నారు.

కలకత్తా జైలులో ఆడ డిటెన్యూల ప్రవర్తన

దుర్భరంగా వున్నదని జైలు సూపరింటెండెంటు ఫిర్యాదు

కలకత్తా, జూన్ 25—

కలకత్తా ప్రెసిడెన్సీ జైలులో డిటెన్‌చేయబడ్డ పన్నెండుమంది మహిళల ప్రవర్తన దుర్భరంగా వున్నదని, జైలు పరిపాలన సరిగా సాగడంలేదని ప్రెసిడెన్సీ జైలు సూపరింటెండెంటు మేజిస్ట్రేటు కోర్టులో ఫిర్యాదు చేశారు.

చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు వీ రందరికి కోర్టుకు హాజరు కావాలని సమనులు జారీచేశారు. కాని, ఈ డిటెన్యూలలో 11 మంది ప్రస్తుతంలో నిరశన దీక్ష అవలంబిస్తున్నారని తెలుస్తున్నది.

వీ రందరూ నిరశన దీక్ష సవలంబించి తమ వంతు ఆహారాన్ని పుచ్చుకోకుండా ఉండడమే కాకుండా, జైలు పరివారాన్ని అనవశ్యంగా తిడుతూ, చీపురుకట్టలు, గాజుపెంకులు, కాలిజోళ్ళు, బేడ్‌మింటన్ రేకెట్స్ ఈ విధంగా చేతికి ఏమిదొరికితే దానితో కొట్టుతున్నారని, వీరితో రోజా ఇదేవరస అని, వీరిలో ఒకామె జూన్ 13వ తేదీని నిరశనదీక్షను విరమించిందని, ఈ పన్నెండు మంది జూన్ 9వ తేదీని నిరశన దీక్ష ప్రారంభించారని జైలు సూపరింటెండెంట్ ఫిర్యాదు చేశారు. ఇందులో ఒకామె జూన్ 18వ తేదీని నిరశనదీక్ష ప్రారంభించినది.

కేసు విచారణను జూలై 9వ తేదీకి మేజిస్ట్రేటు వాయిదా వేశారు.

ప్రస్తుతంలో నిరశనదీక్ష సాగిస్తున్న మహిళలతోసహా 150 మంది సెక్యూరిటీ ఖైదీలు ప్రెసిడెన్సీ జైలులో వున్నట్లు తెలుస్తున్నది

144 డిటెన్యూల నిరశనదీక్ష

జూన్ 6వ తేదీ రాత్రి జరిగిన అల్లరుల సందర్భంలో శిక్షించబడిన 144 మంది సెక్యూరిటీ ఖైదీలు ఇప్పు నిరశనవ్రతం చేస్తున్నారని తెలుస్తున్నది. వీ రందరిమీద వున్న నేరాలను విచారించడంకోసం ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు జైలులోనే కోర్టుపెట్టి వీరందరిని జూలై 6వ తేదీవరకు రిమాండులో వుంచవలసిందని ఉత్తరువు జారీచేశారు. వీరందరూ నిరశనవ్రతంచేస్తూ జైలులో అన్నిగదులలోనూ వుంటుండేది. ఒక్కచోట హాజరుపరచడానికి అవకాశం లేకపోయింది. పైగా వీరిపై కేసుల దర్యాప్తు ఇంకా పూర్తికానందున మరికొంతకాలం రిమాండులో వుంచవలసిందని పోలీసులు మేజిస్ట్రేటును అభ్యర్థించారు

శరణార్థుల ఆస్తిపాస్తులు

ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం ప్రారంభం

కరాచీ, జూన్ 25—

శరణార్థుల ఆస్తిపాస్తుల సమస్యలను చర్చించడంకోసం ఇండియా పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం నేటి ఉదయం కరాచీలో ప్రారంభమైంది. ఈ సమస్యకు సంబంధించినంతవరకు కరాచీ ఒడంబడికను ఇండియా పాటించలేదని నేటి సమావేశంలో పాకిస్థాన్ ఆరోపించినట్లు తెలుస్తున్నది.

నేటి చర్చల దృష్ట్యా తమ విధానాన్ని నిర్ణయించుకోవడం కోసం సాయంకాలం పాకిస్థాన్ మంత్రివర్గ సమావేశం జరిగింది.

ఈ సమావేశం తిరిగి రేపు మధ్యాహ్నం జరగగలదని తెలుస్తున్నది.

నేడు రెండు గంటలసేపు జరిగిన ఈ సమావేశంలో ఎట్టి నిర్ణయాలూ జరగలేదనే తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ పరిపాలిత ప్రాంతంలో వున్న శరణార్థుల ఆస్తిపాస్తుల నిర్వహణకు సంబంధించి ఇండియా ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును ఇటీవల జారీచేయడం కరాచీ ఒడంబడికకు విరుద్ధమని పాకిస్థాన్ చేసిన ఆరోపణపై ప్రధానంగా ఈ చర్చ జరిగిందని తెలుస్తున్నది

ఈ సమావేశాన్ని గురించి ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధివర్గాలు ఉభయులు కలిసి క్రింది సంయుక్త ప్రకటన చేశారు:

"శరణార్థుల ఆస్తి సమస్యపై ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం రాజ్యాంగసరిపత్తు కమిటీ రూములో నేటి ఉదయం రెండుగంటలసేపు సమావేశమైంది. అతరువాత తమ ప్రభుత్వంతో సంప్రతించుటకు అవకాశమివ్వడానికి సమావేశాన్ని వాయిదా వెయ్యాలని పాకిస్థాన్ ప్రతినిధి వర్గం కోరినపై ఈ సమావేశం వాయిదా వేయబడింది."

అంతరంగిక పరిపాలనకు సంబంధించినంతవరకు రాష్ట్ర ప్రభుత్వపు వ్యవహారాలలో పోక్యం కలిగించుకోడానికి ఇండియా ప్రభుత్వానికి అధికారంలేదని ఇండియా ప్రతినిధివర్గం ఈ సమావేశంలో ఇతర విషయాలతోపాటు నొక్కి వక్కాణించినట్టు తెలుస్తున్నది.

మామూలు మర్యాదలైన తరువాత కాన్ఫరెన్సు కాపీ చర్చరిందడం మినహా లెక్కలోకి రాదగ్గది ఏమీ జరగలేదని ఒక ప్రతినిధి పత్రికా విలేఖరులతో అన్నారు.

ఇండియా ప్రతినిధివర్గం ఆగమనం

కరాచీ, జూన్ 25—

నిర్వాసితుల ఆస్తిపాస్తుల విషయమై చర్చించడానికి నేడు ప్రారంభంకానున్న ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొనడానికి ఇండియా రవాణాశాఖామంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ నాయకత్వాన ఇండియా ప్రతినిధి వర్గం వేదికక్కడికి వచ్చింది. పునరావాసశాఖ ఉపమంత్రి శ్రీ సక్సేనా కూడా ఈ ప్రతినిధులలో కలరు.

లండన్, జూన్ 26—

పాకిస్థాన్ విద్యాశాఖామంత్రి మిస్టర్ ఫజ్లుర్ రహమాన్ లండన్‌లో పాకిస్థాన్ విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ ఇస్లాంనాగరికతకు అగ్రగణ్యత లభించే సుదినం త్వరలో నే రానున్నదని అన్నారు.

ఒరిస్సా సంస్థానాధిపతుల స్వంత ఆస్తులు

పరిష్కారానికి సంబంధించిన ప్రధాన సూత్రాలు

కటక్, జూన్ 25—

ఇండియా ప్రభుత్వం సంస్థానాలశాఖ రాజ్యాంగ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ ఈ మధ్య ఒరిస్సా సంస్థానాధిపతుల స్వంత ఆస్తులకు సంబంధించిన జాబితాను, కొన్ని ప్రధాన సూత్రాలమీద ఆధారపడి తయారుచేయడం జరిగిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వంతో చేసుకొన్న ఒడంబడిక ప్రకారం ఈ సంస్థానాధిపతులు నిర్ణీతమైన తేదీ నాటికి తమ స్వంత ఆస్తులకు సంబంధించిన జాబితాను ఢిల్లీకి అందజేయవలసి వుంటుంది.

ఇంకా ఈ జాబితాలో వుండే ఆస్తులకు కేంద్రం ఆమోదించడాన్ని గురించి కొన్ని నిబంధనలు చేయడం జరిగింది.

ఇదివరలో సంస్థానాధిపతులు చేసిన ఒప్పందాలు వగైరాలు ఏవైనావుంది. అవి యథార్థాలు అయిన పక్షంలో వాటిని గురించి ప్రభుత్వం ఆలోచించగలదు సంస్థానాధిపతులకు, వారికుటుంబాలకు సేవచేసినందుకు మంజూరుచేయబడిన భాగీర్లమీద తిరిగి వారి హక్కు వుండదు, సంస్థానాల సమ్మేళన ఒడంబడికకు పూర్వం ప్రజోపయోగానికి వినియోగించబడుతున్న తమ వాటిపై హక్కును వదులుకోవలసిందే. తమ సంస్థానాలపై అధికారాన్ని కేంద్రానికి అప్పగింత పెట్టడానికిముందుగా ఇతరులకు ఆస్తులనుగురించి యిచ్చినపూచీలు, వాగ్దానాలు వగైరాల క్రోడీకరించబడతవి.

ఈ విధంగా సంస్థానాధిపతులు తమ హక్కు వున్నదని వాదిస్తున్న, మూడుకోట్ల రూపాయల విలువగల ఆస్తులపై హక్కులేకుండా చేయడం జరిగిందని తెలుస్తున్నది.

కుటీర పరిశ్రమలలో తయారయిన వస్తువులు

అమెరికాకు అధికంగా ఎగుమతిచెయ్యడానికి ఇండియా కృషి

బొంబాయి, జూన్ 24—

చేతిపనులద్వారా తయారైన వస్తువులను ఇతోధికంగా అమెరికాకు ఎగుమతి చెయ్యడానికి కృషిజరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ వస్తువుల వ్యాపారాన్ని అభివృద్ధిపరచే విషయమై అమెరికాలో కొందరు అభ్యంతరం తెలుపుతున్నారట.

ఇండియాలో చేతిపనుల ద్వారా తయారవుతున్న వస్తువులను గురించి అమెరికాలో ఎక్కువ తెలియదు. డిపార్టుమెంట్ స్టోర్సులో ప్రదర్శితమౌతున్న ఇండియన్ సరుకులుకూడా చాలా తక్కువ.

ఇండియన్ వస్తువుల వ్యాపారం చక్కగా అభివృద్ధిపొందక పోవడానికి వాణిజ్యవర్గాలవారు మూడుకారణాలను తెలుపుతున్నారు.

మొదటిది— ధరలు ఎక్కువ కావడంవల్ల వంపకం చిక్కులు మిక్కుటమౌతున్నవి.

రెండవది—అమెరికాలో ఎట్టి వస్తువులను ప్రజలు కోరుతుంటారో మన వుత్పత్తిదారులకు, కొత్తగా తెలియదు. అందువల్ల, అమెరికాకు అనవసరమైన వస్తువులే అక్కడకు అధికంగా పంపబడినవి

ఇక మూడవది— ఈ వ్యాపారానికి ప్రతిబంధకములుగా వున్న నిబంధనలు.

అమెరికన్ మార్కెట్టునుగురించి తెలిసిన ఒక ప్రవీణుని సలహాలవల్ల ఈ చిక్కులు తొలగిపోవచ్చునని భావించబడుతున్నది.

మారకపు సౌలభ్యంలేని ప్రాంతాలకు ఎగుమతులను హెచ్చించాలనే ఇండియా ప్రభుత్వం కూడా కాంక్షిస్తున్నది

జాపనీస్ యంత్రసామగ్రి

ఇండియా అవసరాల వివరణ

టోకియో, జూన్ 24—

జపానుతో ఇండియా వాణిజ్యం డాలరు మారకపు సౌలభ్యంపైన, స్టర్లింగ్ దేశాలకు తన ఎగుమతులను జపాన్ ఇతోధికంగాపెంచుకొనగల శ్రేమముపైన ఆధారపడివున్నదని వాణిజ్య విషయిక సలహాదారు డి. జి. ముల్ హెర్కార్ నేడిక్కడ వివరించారు.

అయన ఇంకా యిలా అన్నారు:

జపాన్‌నుంచి యంత్రసామగ్రిని, ఇతర వస్తువులను దిగుమతి చేసుకోవలసిన ఆగత్యం ఇండియాకు నేడు ఎంతైనావున్నది. అయితే, డాలర్ మారకపు సౌలభ్యానికి చిక్కులు రాకుండా స్టర్లింగ్ ప్రాంతాలు జపాన్‌కు తాము చేసే ఎగుమతులవల్ల రాగల ఆదాయానికి సరిపోయేటంతగా మాత్రమే జపాన్‌నుంచి దిగుమతులను చేసుకోవాలనే నిర్బంధంవున్నందునా ఇండియా దిగుమతి వ్యాపారం జాదాపు పూర్తిగా నిలిచిపోయింది

"ఇండియా మహత్తరమైన పునర్నిర్మాణ కార్యక్రమాలను తలపెట్టింది. వీటిని కార్యరూపం పొందించడానికి బ్రిటన్‌నుంచి, అమెరికానుంచి దిగుమతి చేసుకొనే యంత్రసామగ్రి సరిపోదు.

"కాగా, జాపనీస్ యంత్రసామగ్రి నిర్మాణ విధానాలు విశేషంగా అభివృద్ధిచెందాయి. కనుక, దామోదర్ లోయప్రాజెక్టు మున్నగు పెద్ద పెద్ద విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రణాళికలను అచరణలోనికి గొనిరావడంలో జపాన్ యంత్రాలను తెప్పించుకోవాలని ఇండియా ప్రయత్నిస్తున్నది.

"భూగర్భంలో వినియోగం నిమిత్తం అయిదు లక్షల టన్నుల విలువగల కేబుల్సును, ఒకలక్ష మరకదుళ్ళను, 1,000 మరమగ్గాలను ఇండియా ఇటీవలనే జపాన్‌లో ఖరీదు చేసింది."

బొంబాయిలో బట్టలమిల్లు కార్మికుల సమ్మె వైఫల్యం

అందరు మామూలుగా పనులకు హాజరయ్యారట

బొంబాయి, జూన్ 25—

బొంబాయి కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ బొంబాయి బట్టలమిల్లులలో ఒక రోజు సమ్మె చేయాలని కమ్యూనిస్టులు చేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమైపోయాయని అన్నారు.

కార్మికులకు బోనస్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ రూపంలోకూడా ఇవ్వవచ్చునన్న ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా ఒక రోజు సమ్మె చేయాలని కమ్యూనిస్టుల పలుకుబడిలో వున్న గిర్ని కాంగర్ యూనియన్ ఆదేశించిన సంగతి పాఠకులకు విదితమే.

బొంబాయిలోని 65 బట్టలమిల్లులలోను ఒక్క కార్మికుడైనా సమ్మెలో చేరలేదని, రోజంతా ప్రశాంతంగా గడచిపోయిందని పోలీసుశాఖప్రధాన కార్యాలయంనుంచి ప్రకటించబడింది.

మిల్లులలో కార్మికులందరూ మామూలుగా పనిలోకివచ్చారు. అసాధారణ సంఘటనలు ఏమీ జరగకుండా అన్ని మిల్లుల గేట్లదగ్గర పోలీసులు కావలా కాశారు.

గతరాత్రి పొద్దుపోయిన తరువాత గిర్ని కాంగర్ యూనియన్ కార్యాలయంపై పోలీసులు దాడిచేసి సోదా చేశారని, ఈ సందర్భంలో పోలీసులు పలువురిని అరెస్టుచేసి కొన్ని పత్రాలను తీసుకుపోయారని తెలుస్తున్నది.

బొంబాయిలోవున్న రెండు లక్షల ఏభైవేలమంది కార్మికులలోను 150 మంది మాత్రమే బోనస్ టిక్కెట్లను ఇంతవరకు పుచ్చుకున్నారని తెలుస్తున్నది.



వ్యాపారదరకు అడగండి

కుష్ఠు ★ బొల్లి

మా నూతన కేటలాగు ఉచితము

రెడ్డి అండ్ కో (రిజిస్టర్)

గోపాలపురం, తూ. గో. జిల్లా కలుసు పయా

LEARN HINDI

మా "The Self Hindi Teacher" సహాయంతో ఉపాధ్యాయునితో నిమిత్తం లేకుండా అతిస్వల్ప వ్యవధిలో హిందీ నేర్చుకొని, రాబిరిత జాతీయభాషలో వ్యవహార పరిజ్ఞానం సంపాదించండి. పుస్తకం ఖరీదు రు. 3/- పోస్టేజి 7 అణాలు. ఇంగ్లీషులోనే ఆర్డర్లు పంపాలి.

DEEN BROTHERS, Aligarh 17

ప్రకటన

మా దినపత్రికలను అమ్మడానికి తణిగొప్పల (కృష్ణాజిల్లా)లో ఏజెంటు కావలెను. మేనేజర్, "ఆంధ్రప్రభ"

CALCHEMICO TOILET Specialities

మార్గో సబ్బు

మనోజ్ఞ పరిమళముగలిగి, చ్మైన వేపనూనెతో చేయబడినది.

'నీమ్' టూత్ పేస్టు

ఇది ఆదర్శమైన దంత శుభకారిణి. వేపచెక్కయొక్క క్రియా కారక గుణములు కలిగియున్నది.

కాస్టరల్

విటమిన్ 'ఎఫ్'తో శుద్ధి చేయబడిన కాస్టర్ ఆయిల్. చక్కని సుగంధం కలది. శిరోజములను వికివిగా వృద్ధిపొందింపును.

CALCUTTA CHEMICAL

CC.I/48-49



కృష్ణా అండ్ ప. గో. జిల్లాలకు యేజంట్లు:

బి. ఆర్. బి. అండ్ కంపెనీ, గుడివాడ.

గుంటూరు జిల్లాకు యేజంట్లు:

ది ఆంధ్రా ఎలక్ట్రికల్ హౌస్, గాంధీచౌకు. తెనాలి.

శ్రీ కన్యకాపరమేశ్వరి ఫిలిమ్స్ లిమిటెడ్

H. O. నర్సరావుపేట

వైశ్య ప్రముఖులైన శ్రీ కొత్తమాసు వెంకటసుబ్బయ్య, విశ్వనాథుని వెంకటేశ్వర భాగవతార్, రెడ్డికోటి నారాయణ గార్లు నూతనముగా బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా నియమింపబడిరి. శ్రీ పర్వత రామిరెడ్డి, యమ్మడిశెట్టి కోటీశ్వరరావు గార్లను మా కంపెనీ షేర్ల క్యాన్వాస్ నిమిత్తమై కమీషన్ యేజంట్లుగా నియమించడమైనది.

నర్సరావుపేట. 20-6-49.

నాగసరపు నారాయణ,
మేనేజింగ్ డైరెక్టరు.

చెన్నపురి

త్యాగరాయనగర్‌లో తెలుగు ఎలిమెంటరీస్కూల్ నెలకొల్పాలని కేసరి హైస్కూల్ కమిటీవారు తలపెట్టుచున్నారు. డాక్టర్ కె. ఎన్. కేసరిగారు పిల్లలకి వెయ్యి రూపాయలు వంతున విరాళం ఇవ్వదలచినట్లు తెలుస్తున్నది. మరి కొన్ని విరాళాలు చేరే పక్షంలో పాఠశాలను త్వరలో ఈ స్కూలు ప్రారంభించవచ్చునని తెలుస్తున్నది.

• • •

దాదాపు 2,400 రూపాయల విలువచేసే రంగూన్ వజ్రాలు పోగొట్టుకున్న రాముస్వామి అనే వర్తకుని వివాహ గురువారంరాత్రి ఎగ్మూర్ స్టేషన్‌లో రైలు ఎక్కుతుండగా కష్టమ్స్ అధికారిణి అరెస్టు చేయబడినారు. రంగూన్ నుంచి అతడు ఓడలో గురువారం ఉదయమే వచ్చినారట.

• • •

జూన్ 18 వ తేదీన అన్నవరంలో 16.81 అంగుళం వర్షం పడ్డవర్షన్నది. ఈ కోటా చెన్నపురి పౌరులకు 48 రోజులకు సరిపోతుంది.

డాక్టర్ లోహియా కేసుపై సోషలిస్టు నాయకుల ఖండన

మద్రాసులో నిరసన సభ

మద్రాసు, జూన్ 26—

నేపాల్ ప్రజల స్వాతంత్ర్యోద్యమంపట్ల సానుభూతిగా ఊరేగింపు జరిపినందుకుగాను డాక్టర్ రామమనోహర్ లోహియాతోపాటు 42 మంది సోషలిస్టు నాయకులపై కేసు పెట్టినందుకు ప్రభుత్వ చర్యను ఖండిస్తూ నేటి ఉదయం ఇక్కడ రేనడే హాలులో జరిగిన బహిరంగసభలో తీర్మానించబడినది. ఈ సభను రాష్ట్ర సోషలిస్టు పార్టీ వారు ఏర్పాటుచేశారు.

లోహియా కేసు సందర్భంలో ప్రభుత్వ చర్యను ఏకకంఠంగా విమర్శిస్తూ పలువురు సోషలిస్టు నాయకులు ఉపన్యసించారు.

దేశంలో కాంగ్రెసు ప్రభుత్వాలు పరిపాలన గాంధీజీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నడుస్తున్నదని శ్రీ హెచ్. యస్. కపాడియా ఉపన్యసించారు.

సామ్రాజ్యతంత్రాలకు హామీ ఇచ్చే అంతర్జాతీయ సాంప్రదాయాలకు ఇండియా ప్రభుత్వ చర్య ప్రతికూలంగావున్నదని శ్రీ కె. ఎ. శివస్వామి పేర్కొన్నారు.

అధ్యక్షుడు డాక్టర్ కె వి. మీనన్ ఉపన్యసిస్తూ, పండిట్ నెహ్రూ ప్రధానిగా వుండగానె దేశంలో పౌర హక్కులకు భంగం కలుగుతున్నదని పేర్కొన్నారు ఎన్నికలద్వారా ప్రభుత్వాన్ని మార్చుటకు త్వరలో అవకాశం లభించకపోతే లాభనోల్లం ఘనాన కి పూనుకోవలసి వస్తుందని ఆయన అన్నారు.

1949 విరోధినామ సంవత్సర

జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి

సోమవారం జూన్ 27-వ తేదీ

పాడ్యమి పగ 2-3 గంటలవరకు

ఆర్ద్ర నక్షత్రం ఉదయం 6-16 గంటలవరకు

వర్జ్యం: పా 6.8 నుంచి 8.42 గంటలవరకు

"ప్రభుత్వం ఫైల్సును శ్రీ దేవ్‌కు చూపడంలో తప్పేమీ లేదు"

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో శ్రీ మాధవమీనన్ వాదం

మద్రాసు, జూన్ 25—

కొందరు మంత్రులపైగల ఆరోపణల విచారణ సందర్భంలో అలిండియా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్‌కు ప్రభుత్వ దస్త్రాలను చూపినందుకుగాను ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ వి. కె. జాన్ నేడు కౌన్సిల్‌లో ప్రతిపాదించిన అడ్జర్న్‌మెంటు తీర్మానంపై చర్చ ఓటుతీసుకోవలసిన అవసరం లేకుండానే ముగిసింది.

ప్రభుత్వ దస్త్రాలలోని సమాచారం అవసరమని భావించినపుడు యితరులకు చూపించే అధికారం ప్రభుత్వానికి కలదని, ఇతరులెవ్వరు అనధికారంగా ప్రభుత్వ రహస్యాలను వెల్లడించకుండా అరికట్టే నిమిత్తం మాత్రమే ప్రభుత్వ రహస్యాల రక్షణ చట్టం వుద్దేశించబడినదని న్యాయశాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్ వివరించారు.

ఇక ఉచితానుచితాలను గురించి చెప్పాలంటే ప్రజాసముదాయపు నీతిని పరిరక్షించడానికి, సువరిపాలన సాగడానికి ఈ ఆరోపణలు నిరాధారమని ప్రభుత్వ తీర్పుద్వారా రుజువుచేయగలిగితే మంచిదే కదా? అని ఆయన ప్రశ్నించారు. మంత్రుల నిరపరాధిత్వాన్ని రుజువుచేయడానికి ఏ ప్రయత్నము చేయక వదలిపెట్టడమే ఈ సందర్భంలో అనుచితంగా పరిగణించవలసినదని ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ జాన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఈ సందర్భంలో తాము మంత్రుల పక్షంగాని, వారిపై ఆరోపణలు చేసినవారి పక్షంగాని వహించినట్లు తలపరాదని కోరారు. ప్రభుత్వ ఫైల్సును యితరుల చేతి కివ్వ డం లో గల ఉచితానుచితాలను గురించి మాత్రమే తాము ప్రశ్నిస్తున్నామని చెప్పారు.

ప్రభుత్వ ఫైల్స్ ఆధారంతో శ్రీ శంకరరావు దేవ్‌తో కొన్నివిషయాలను గురించి చర్చించి నంతమాత్రాన ఫైల్సు ఆయన చేతికిచ్చినట్లు ఏమున్నదని అసెంబ్లీలో సభానాయకుడు సమాధానం చెప్పారు. ప్రభుత్వ రహస్యాల రక్షణ చట్టంక్రింద ఫైల్స్ యివ్వడమేకాక, అందులోని సమాచారం యితరులకు తెలియజేయడం కూడా తప్పేనని డాక్టర్ జాన్ చెప్పారు.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రకటించబడిన వార్తలను ఉదహరిస్తూ, అవసరమైతే ప్రభుత్వం ఫైల్సుకూడా చూపుతానని శ్రీ శంకరరావుదేవ్ అన్నారని, విచారణకు సంబంధించిన ప్రభుత్వ పత్రాలతో ఒక అధికారి శ్రీ దేవ్‌ను సందర్శించాడని, అవసరమైతే అధికార పత్రాలనుకూడా కాంగ్రెసు కార్యదర్శికి చూపిస్తానని ప్రధాని పత్రికా విలేఖరులతో అన్నారని ఆయన వివరించారు. శ్రీ శంకరరావుదేవ్ వెళ్ళిపోకముందే మాజీ ప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్ కూడా ఆయనను సందర్శించి విచారణకు సంబంధించిన కొన్ని కాగితాలను దాఖలుచేసినట్లుకూడా పత్రికలలో ప్రకటింపబడినది. ఇవి అసలు కాగితాలో, లేక కాపీలో తనకుతెలియదని ఆయన అన్నారు

మాజీ మంత్రి కరంతుడు, శ్రీ శంకరరావు దేవ్‌కు మధ్య ఈ సందర్భంలో నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రకటింపబడినాయని ఆయన పేర్కొన్నారు. అందులో ఒకదానిలో "ఈ విచారణ్యాలు జరుగుతున్నపుడు మీకు సహాయంగా వచ్చిన శ్రీ భార్గవా కొన్ని ప్రభుత్వ ఫైల్సును పరిశీలిస్తున్నారు" అని శ్రీ కరంత్ కాంగ్రెసు కార్యదర్శికి వ్రాశారు. ఇవన్నీ చూస్తే ప్రభుత్వ ఫైల్స్ శ్రీ శంకరరావుదేవ్‌కు యివ్వబడినాయని అనుకోక వీలుపడటం లేదని డాక్టర్ జాన్ అన్నారు. ఆ ఫైల్సును ఆయన తిరిగి యిచ్చారో, లేక వెంట తీసుకుపోయారోకూడా తెలవడం లేదని ఆయన చెప్పారు.

మంత్రులపై కల ఆరోపణలను ప్రధాని గురించివుంచే శాసనసభ నియమించిన కమిటీ ద్వారా ఈ విచారణ జరిపించి వుండవలసిందని ఆయన చెప్పారు. చట్టాన్ని అనుసరించి ప్రభుత్వ పత్రాలను యితరులకు చూపడం కూడదని ఆయన పేర్కొన్నారు.

అధ్యక్షుని కోరికపై ఆయన ప్రభుత్వ రహస్యాల రక్షణ చట్టంలోని 5వ సెక్షన్ చదివి వినిపించారు. దాని ప్రకారం ప్రస్తుత ప్రభుత్వ చర్య కొత్తగా అనుచితమైనదని, ప్రభుత్వం అంటే కాంగ్రెసు కాదని తాను స్పష్టపరచ కోరుతున్నానని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రధాని దురుద్దేశంతో ఈ పని చేశారని శాసనసభ లేదని, ఇకముందు ఇలాంటివి జరగకుండా వుండాలనే తన అభిమతమని చెప్పారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణగారు మాట్లాడుతూ ఏ గుమాస్తా అయినా ఇలాంటి పనిచేస్తే ప్రభుత్వం అతనిపై చర్య తీసుకొనివుండేదికాదా? అని ప్రశ్నించారు.

"ప్రభుత్వం కార్యకలాపాలు సహించే శాసనసభలేనా, లేక అయుటిసంస్థలా?" అని మిస్టర్ అహమ్మద్ ఇబ్రహీం ప్రశ్నించారు.

ఈ ఫైల్స్ ప్రభుత్వ వశంలో వున్నాయని మంత్రులపక్షంలో లేదని శ్రీ వి. నారాయణస్వామి నాయుడు అన్నారు. శాసనసభచే నియమింపబడిన కమిటీకిమాత్రమే ఫైల్సుచూచే అధికారం వుంటుందని, ఇతరులకు ఇవ్వడానికి మంత్రులకు అధికారంలేదని ఆయన పేర్కొన్నారు.

ఈ నాటికి చర్యవలన ప్రభుత్వం ప్రమాదకరమైన సాంప్రదాయాలను సృష్టిస్తున్నదని మిస్టర్ కె. ఉప్పీసాహెబ్ చెప్పారు.

శ్రీ యం. వి. నారాయణమీనన్ ప్రభుత్వ చర్యను సమర్థించారు.

తర్వాత న్యాయశాఖామంత్రి శ్రీ మాధవమీనన్ చర్చకు సమాధానంయిస్తూ ప్రభుత్వ రహస్యాల రక్షణచట్టం క్రింద కోర్టుకు ఫిర్యాదుచేసే అధికారం ప్రభుత్వానికి మాత్రమే కలదని పేర్కొంటూ వివరించారు. ప్రభుత్వంగాని ప్రభుత్వం నియమించిన అధికారిగాని అనుమతించినపుడు ప్రభుత్వ పత్రాలలోని సమాచారం యితరులకు తెలియచేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ చట్టంలోని 5వ సెక్షన్ ప్రభుత్వానికిగాని, ప్రధానికిగాని వర్తించదని చెప్పారు. లోకే సెక్షన్ 7, (2) లో ప్రభుత్వ భద్రతకు వ్యతిరేకంగా ఫైల్స్ యితరులకు యివ్వరాదని పేర్కొనబడినదని, ప్రభుత్వమే యిచ్చినపుడు ప్రభుత్వ భద్రతకు వ్యతిరేకమనే ప్రశ్న ఉదయించదని ఆయన వివరించారు.

న్యాయశాస్త్రరీత్యాగాని, ఉచితానుచితాల దృష్టితోగాని ప్రభుత్వచర్య సరిగాదని తీర్మాన ప్రతిపాదకులు ఋజువుచేయలేకపోయారని అన్నారు

డాక్టర్ జాన్ చర్చను ముగిస్తూ ప్రభుత్వసమాధానం సంతృప్తికరంగా లేదని, అంతా జరిగిన విషయం యావత్తు ప్రజలకు తెలియజేయడం ప్రభుత్వ విధి అని అన్నారు.

సమాధానం సంతృప్తికరంగా లేకపోతే తీర్మానంపై ఓటు తీసుకోవడం మంచిదని డాక్టర్ రాజన్ అన్నారు.

కాని ఇంతలో 6 గంటలైనందున ఓటు తీసుకోవడానికి అవకాశంలేదని తీర్మానం ఓటు తీసుకోవడం లేకుండానే వీగిపోయిందని అధ్యక్షుడు ప్రకటించారు.

చర్చకు అనుమతి

మద్రాసు ప్రభుత్వంతో ఏ విధంగాను సంబంధంలేని శ్రీ శంకరరావు దేవ్‌కు, ప్రభుత్వానికి సంబంధించిన ఫైల్సును, రహస్య ఫైల్సును చూపించి ప్రభుత్వం అధికార రహస్యాల రక్షణ చట్టాన్ని ఉల్లంఘించిన సంగతినిగురించి చర్చించడంకోసం, ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ వి. కె. జాన్ ఒక అడ్జర్న్‌మెంటు తీర్మానాన్ని ప్రతిపాదించడానికి మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిలు నేడు అంగీకరించింది.

ప్రభుత్వ నాయకుడు, ప్రతిపక్ష నాయకుడు తమతమ వాదాలను విన్నతరువాత సభాధ్యక్షులు శ్రీ రామకృష్ణారావుగారు ఈ తీర్మానం సక్రమంగానే వున్నదని చెప్పి, సభవారి అభిప్రాయం తెలుసుకోవలసిందని కోరారు. తొమ్మిది మంది సభ్యులు అనుకూలంగా ఓటు చెయ్యడంతో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి డాక్టర్ జాన్‌కు అనుమతి లభించింది.

ఈ తీర్మానం సాయంత్రం నాలుగు గంటలకు చర్చకు రాగలదని అధ్యక్షులు ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయం అనంతరం డాక్టర్ జాన్ అడ్జర్న్‌మెంటు తీర్మానాన్ని గురించి కౌన్సిల్ ప్రెసిడెంట్ సభవారికి తెలియజేశారు.

డాక్టర్ జాన్ ప్రసంగిస్తూ ఇలాంటి తీర్మానాన్నే అసెంబ్లీలో జూన్ 21 వ తేదీన ప్రతిపాదించగా అది సక్రమమైనదిగానే వున్నదని అసెం...

బ్లాక్ మార్కెటింగ్ నిర్మూలన బిల్లు

మద్రాస్ మంత్రివర్గం తిరిగి పరిశీలిస్తుందట

మద్రాస్, జూన్ 25—

బ్లాక్‌మార్కెటింగ్ నిర్మూలన బిల్లు ప్రస్తుతం జరుగుతున్న మద్రాస్ లెజిస్లేచర్ సమావేశంలో చర్చకు రాని కారణంచేత నిలు పరిశీలన వాయిదా వెయ్యడానికి నిన్న సాయంకాలం యిక్కడ సమావేశమైన మద్రాస్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.

బిల్లును మంత్రివర్గం తిరిగి పరిశీలించవలసి వుంటుందని, బిల్లుపై ఇప్పటివరకు తుది నిర్ణయం చెయ్యబడలేదని ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా విన్నటి సమావేశంలో ప్రకటించినట్లు తెలుస్తున్నది.

ప్రయత్నం విరమణే జరుగుతుందా?

బ్లాక్‌మార్కెటింగ్ నిర్మూలన బిల్లును మద్రాసు మంత్రివర్గం త్వరలో పునఃపరిశీలించగలదని తెలుస్తున్నది.

కంట్రోల్స్‌లో చాలాభాగం రద్దుచేయబడిన కారణంగా అసలు యిటువంటి బిల్లు అవసరమేనా అనే విషయాన్నికూడా మంత్రివర్గం పరిశీలిస్తుందట. ఏమయినా బిల్లులో అతి తీవ్రమైన నిబంధనలు వున్నవని, అందుచేత బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టకపూర్వం పెద్ద మార్పులు చెయ్యడం అవసరమని కొందరు మంత్రులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

అధ్యక్షుడు భావించారు. ఇప్పుడు కొందరు శాసనసభ్యులు మంత్రులపై, మాజీ మంత్రులపై కొన్ని ఆరోపణలు చేశారు. ఇది ప్రజా శ్రేయస్సుదృష్ట్యా అత్యవసరమైన విషయం.

డాక్టర్ రాజన్: "ప్రతిపక్షనాయకుడు ఈ తీర్మానంపై ప్రసంగిస్తున్నారేమో తెలుసుకోవాలని వున్నది."

అధ్యక్షుడు: ఈ తీర్మానం ఎందుచేత అతి జరూరైనదో మాత్రమే వివరించవలసిందని ప్రతిపక్ష నాయకుని కోరుతున్నాను.

న్యాయశాఖామంత్రి డాక్టర్ రాజన్ ప్రసంగిస్తూ ప్రభుత్వ ఫైల్స్ చూపినప్పుడు దేశరక్షణకు ప్రమాదం ఏర్పడిన జాడే ప్రభుత్వ రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించినట్లు అవుతుంది. అలా జరుగనప్పుడు ఈ తీర్మానం సక్రమంగా వున్నదని చెప్పడానికి వీలులేదు అని అన్నారు.

అధ్యక్షుడు: "ఆ చట్టాన్ని ఉల్లంఘించారా లేదా అన్న దాని ప్రమేయంలేదు. ఇప్పుడు కావలసినదల్లా ఇది ఏ విధంగా జరూరైనది అని మాత్రమే."

డాక్టర్ జాన్ ఇంకా ఇలా అన్నారు: "మొన్న ఈవిషయం అతిజరూరైనదిగా భావించి అసెంబ్లీలో చర్చించడానికి స్వీకరించారు. జూన్ 19 వ తేదీకి పూర్వమే కాంగ్రెసు కార్యదర్శి ప్రాథమిక విచారణ ప్రారంభించి ఈసందర్భంలో ప్రభుత్వం ఫైల్సు చూపించడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం గౌరవానికి సంబంధించిన ఒక చట్టం ఉల్లంఘింపబడ్డప్పుడు ఆ విషయాన్ని గురించి కౌన్సిల్ చర్చించవచ్చు. నాకు తెలిసినంతవరకు కార్యకర్తలు కొందరు శాసనసభ్యులు మంత్రులపై ఫిర్యాదు చేస్తున్నారు. మంత్రులు సైతం ఈ ఫిర్యాదులను ఎదుర్కొని ప్రజలను సంతృప్తిపరచాలని ఆతురతతో వున్నారు. మరొకసంగతి ఇక్కడ కాంగ్రెసుపార్టీ నిర్మాణం ఇంగ్లండులో లేబర్‌పార్టీ నిర్మాణం వంటి కాదు. ఇంగ్లండులో లేబర్ పార్టీనాయకుడే ప్రధానికూడా. కాని ఇక్కడ కాంగ్రెస్ నాయకుడు కాంగ్రెస్ అధ్యక్షుడు.

ప్రస్తుతంలో జరిగిన విచారణ రాష్ట్ర ప్రధాని లేక శాసనసభ వుత్తరువుల వల్ల కాక కాంగ్రెస్ నాయకుని ఆదేశాన్ని అనుసరించి జరిగింది. ఇంతకీ ఈ రాష్ట్రంలో చట్టబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వానికి కాంగ్రెస్ కార్యదర్శికి సంబంధం ఏమిటి? ఏవిధంగానూ ప్రభుత్వంతో సంబంధంలేని కాంగ్రెస్ కార్యదర్శికి ఈ ప్రభుత్వం ఫైల్సు అన్ని చూపిస్తునా? పైనుంచి వచ్చిన వారికి ఫైల్సు చూపించడం దాకా పొరపాటు, ముందు ముందు కూడా ఇలాంటివి జరుగవచ్చు.

తనగౌరవాన్ని ప్రభుత్వం గౌరవాన్ని కాపాడటానికి ఈ సభవారు ఇకముందు ఇలాంటివి జరుగకుండా ఈ సంగతిని గురించి జరూరుగా చర్చించవచ్చును

ఈ ప్రతిపాదనపై ప్రభుత్వం అభిప్రాయాన్ని తెలియజేస్తూ డాక్టర్ రాజన్ ఇలా అన్నారు: ఈ తీర్మానం ఏ విధంగా జరూరైనదో నాకు అర్థం కావడంలేదు. కొన్ని రోజులక్రితం జరిగిన సంగతిని తీసుకువచ్చి ఈ సభవారు సమావేశమైన రెండవరోజున దాని జరూరైన విషయం అంటూ ఇది ప్రతిపాదించబడింది.

కాంగ్రెసు కార్యదర్శి వారికి కొన్ని సంగతులు విచారించడానికి శ్రీ శంకరరావుదేవ్ మద్రాస్‌కు వచ్చారు. ఇప్పుడు ఆయన దగ్గర కొన్ని విషయాలను రుజువు చేసుకోవడంకోసం ప్రభుత్వం తన ఫైల్సును కాంగ్రెసు కార్యదర్శికి చూపిందని ప్రతిపక్షనాయకుడు ఆరోపణ చేస్తున్నారు. అందు ఆయనకు ఈ సమాచారం ఎలా తెలిసింది? వార్తా పత్రికలద్వారానే కాక ఆయన దగ్గర తన ఆరోపణను నిరూపించుకోవడానికి ఏదైనా పత్రాలు ఏమైనా కలవా?

ప్రభుత్వపు రికార్డులు, ఫైల్సు ఎప్పుడో ఆయన స్వాధీనం చెయ్యలేదని నేను ప్రభుత్వం తరఫున హామీ ఇస్తున్నాను. అయితే, ప్రభుత్వం ఫైల్సు తోడ్పాటుతో శ్రీ శంకరరావుదేవ్‌కు కొన్ని సంగతులు వివరించడం జరిగింది కాంగ్రెసు కార్యదర్శికి ఫైల్సు స్వాధీనం చేశారన్న దానికి, దీనికి ఎంతో తేడా వున్నది. ఒక్కసారి ఈ సంగతిని పూర్తిగా వివరించిన నాకు ఈ ఆరోపణ నిరాధారం కాగలదు.

అలా అప్పుడు ఈ తీర్మానం ప్రాధాన్యం ఏమిటో నాకు అర్థంకావడంలేదు శ్రీ శంకరరావు దేవ్‌కు మేము ప్రభుత్వం ఫైల్సు ఏమీ స్వాధీనం చెయ్యలేదని ప్రభుత్వం చెబుతున్నప్పుడు ఆ విషయాన్ని అంతటితో అపివెయ్యాలి. విజానికి ఇది ఎందుగా జరూరో నాకు అర్థంకావడం లేదు. ఏదైనా ఈ సంగతిని గురించి సభలో చర్చించడానికి అనేకమార్గాలు వున్నాయి అడ్జర్న్‌మెంటు ప్రతిపాదనను ప్రతిఘటించడం...

పంచదార మిల్లుల కంట్రోలు బిల్లు

మద్రాసు కౌన్సిల్ ఆమోదం

మద్రాసు, జూన్ 25—

నిన్న మద్రాసు కౌన్సిల్‌లో విద్యాశాఖా మంత్రి శ్రీ కె మాధవమీనన్ పంచదార మిల్లులకంట్రోలు బిల్లును ప్రతిపాదించారు. ఈ బిలువలన ఫ్యాక్టరీలకు చెరుకు సప్లయిని క్రమపరచడానికి వీలు ఏర్పడుతుందని మంత్రిగారు వివరీకరించారు.

నేటి కౌన్సిల్ సమావేశంలో చర్చను కొనసాగిస్తూ శ్రీ వి. శ్రీరామారావుగారు బిల్లును బలపరిచారు. చెరుకు సహకార సంఘంలో రైతులకు ఎక్కువ ప్రాతినిధ్యం వుండాలని ఆయన సూచించారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావు బిల్లును ప్రతిఘటించారు. ఇందువలన చెరుకు ఉత్పత్తి తగ్గిపోతుందని చెప్పారు. చెరుకుకోసరం ఒక కమిషనర్‌ను నియమించవలసిన అగత్యంలేదని, వ్యవసాయ శాఖ డైరెక్టరే అవని చూడవచ్చునని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో పంచదారమిల్లులు 9 మాత్రం కలవని, మరొక 9 మిల్లులు నిర్మించడానికి ఒక ప్రణాళిక తయారుచేయబడినవని ముందు వాటి నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని ఆయన సూచించారు

డాక్టర్ వి. కె. జాన్ బిల్లును ప్రతిఘటించారు ప్రభుత్వం ప్రస్తుతానికి బిల్లును ఉపసంహరించుకొని సహకార పద్ధతులపై కొన్ని పంచదార మిల్లులను నిర్మించడానికి పూనుకోవడం మంచిదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ మోతీ నారాయణరావుగారు బిల్లును బలపరిచారు. రాష్ట్రంలో పంచదార, బియ్యం మరలను ప్రభుత్వం ప్రోత్సహించరాదని చెప్పారు.

శ్రీ పి. వీరభద్రస్వామి బిల్లును బలపరిచి రైతులు పండించే చెరుకుకు యిందువలన మంచి ధర లభించే అవకాశం కలుగుతుందన్నారు.

శ్రీ వి. నారాయణస్వామి నాయుడు బిల్లును ప్రతిఘటించారు. మన రాష్ట్రంలో చాలినంత పంచదార తయారు కావడంలేదని, రైతుల మేలుకోసమైనా ఎక్కువ ఫ్యాక్టరీలను స్థాపించవలసిన అవసరం వుందని చెప్పారు.

మిస్టర్ అహమ్మద్ ఇబ్రహీం బిల్లును ప్రతిఘటించారు. మిసెస్ మోనా హెన్స్‌మన్ మాట్లాడుతూ ఈ బిల్లును న్యాయశాఖామంత్రి ఎందుకు ప్రతిపాదించారో బోధపడటంలేదని చెప్పింది బిల్లువలన పంచదార ధరలు పెరగకుండా చూడాలని కోరింది.

కాంగ్రెసు సభ్యులు మినహా మిగతావారంతా బిల్లు యథాతథంగా తరువాత చాలించడమునహజంగానే వున్నదని చర్చకు సమాధానం చెబుతూ శ్రీ మాధవమీనన్ అన్నారు. కావలసిన దానిలో మాటకి 20 వంతులు మాత్రం రాష్ట్రంలో తయారవుతున్నదని, మిల్లులు పెరిగి ఉత్పత్తి పెంచాలంటే తాను పండించే చెరుకుకు తగిన ధర వస్తుందనే హామీ రైతుకు వుండాలని ఆయన చెప్పారు. ఆహారోత్పత్తికి భంగం రాని విధంగా చెరుకు ఉత్పత్తిని ప్రోత్సహించడమే ప్రభుత్వ విధానమని ఆయన వివరించారు

బిల్లును చర్చించడానికి సభ్యులు అంగీకరించిన పిమ్మట ఫలహారాల అనంతరం తిరిగి సమావేశం కావడానికి సభ వాయిదా పడింది.

నేటి మధ్యాహ్నం మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో చక్కెర ఫ్యాక్టరీల కంట్రోల్ బిల్లు ఆమోదించబడింది.

శరణార్థుల ఆస్తిపాస్తుల సమస్య

మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ తీర్మానం

మద్రాసు, జూన్ 25—

శరణార్థుల ఆస్తిపాస్తులకు సంబంధించిన ఏ విషయాలలో శాసనమొనర్చడం చెయ్యడానికి చెన్నరాష్ట్ర శాసన సభలకు అధికారంలేదో ఆయా విషయాలు గురించి ఇండియా పార్లమెంటు చట్టం నిర్మాణం చెయ్యాలని మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు తీర్మానించింది

పట్టిగోడలఇళ్లకు పోతకప్పులు స్వీడన్‌నుంచి తెప్పించడానికి యత్నం

న్యూఢిల్లీ, జూన్ 23—

మట్టిగోడల ఇండ్లకోసం 6,000పోతకప్పులను తెప్పించడానికి ఇండియా ప్రభుత్వం ఒక స్వీడిష్ కంపెనీకి ఆర్డరిచ్చింది గట్టులకతో పోతపోయబడిన వాటికి అంతటా ఆదరణ యిచ్చినట్లు తెలుస్తున్నది ఇందుమూలమూ మార్గాలుగా ఇండియా చేరతాయని, శరణార్థుల సంయుక్తంగా పుల్లనిర్మించి అనుకుంటున్న ప్రాంతాలకు వాటిని పంపిస్తారని తెలుస్తున్నది.

కంతా ప్రభుత్వం తమ ఏర్పాటిని వివరించడంలో తప్పుకుంకాదా అని అధ్యక్షుడు ప్రశ్నించారు.

అవసరం వచ్చినప్పుడు తాను పరిస్థితి వివరించ గలనని, ప్రజా క్షేమందృష్ట్యా ఇది అత్యవసరమని వాదిస్తేమాత్రం అది అవశ్యమని నొక్కి వక్కాణిస్తానని డాక్టర్ టి. ఎన్. ఎస్. రాజన్ సూచనాను.

విచారణ పూర్తి అయినట్లుగా భావించానని వీలులేదని. రేపు తిరిగి మరికొన్ని ఫైళ్ళకోసం శ్రీ శంకరరావు దేవే రావచ్చునని లేదా మరొక విచారణ జరిగేదిమిత్తం రాష్ట్రపతే రావచ్చునని అప్పుడుకూడా వారికి ఫైల్సు యివ్వడం జరుగుతుందని. అందేత ప్రభుత్వానికి తమస్థితిని వివరించుకొనే అవకాశం యివ్వాలని పేర్కొంటూ డాక్టర్ జాన్ నోటీసు యిచ్చిన అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదన సక్రమంగానే వున్నదని అధ్యక్షుడు ప్రకటించారు.

డాక్టర్ జాన్ తీర్మానాన్ని చదివి దానిని చర్చకు తీసుకోవడానికి అనుకూలురు లేచి నిలబడవలసిందని పిలిచినమీదట తొమ్మిదిమంది సభ్యులు చప్పట్లతో లేచి నిలబడ్డారు.

అంతట నేటిసాయంకాలం నాలుగు గంటలకు తీర్మానంపై చర్చజరుగగలదని అధ్యక్షుడు ప్రకటించారు.

ప్రభుత్వోద్యోగినని రైతులను మోసగించినందుకు అరెస్టు

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, జూన్ 24—

ప్రొద్దుటూరుకు రెండుమైళ్ళ దూరంలోవున్న కొత్తపల్లె వాస్తవ్యుడు కె. పి. దేవదానం అనే అతనిపై ఇమ్మలమడుగు ఎక్‌స్టెన్షనల్ సేల్ స్టైప్ట్ శ్రీ వి. సుబ్రహ్మణ్యంగారి యెదుట నావికతాలూకా పోలీసు సబ్-యిన్‌స్పెక్టర్ శ్రీ యం. సుబ్రహ్మణ్యంగారు నేటిదినం ఛార్జిషీటును పైల్ చేశారు.

దేవదానం వ్యవసాయ శాఖోద్యోగి అని చెప్పుకుంటూ చుట్టుపట్ల గ్రామాలలో రైతులవద్దనుంచి అండినట్లాలకుగాను అర్జీలను తీసుకొంటూ వారికి దొంగ రశీదులిస్తూ, రైతులకు నమ్మకం గలిగించడంకోసం దొంగలెక్కలను వ్రాస్తున్నాడట. ఈ నెల 9 వ తేదీన పోలీసు సబ్-యిన్‌స్పెక్టర్ శ్రీ యం. సుబ్రహ్మణ్యంగారు వానిని అరెస్టుచేసి, వానివశమందున్న పుస్తకాలను స్వాధీనపరచుకొన్నారు. ఇంతవరకు పోలీసువారు దర్యాప్తు జరిపిన ఫలితముగా 15 చోట్ల అతడు మోసం చేసినట్లు తెలియవచ్చుచున్నది.

నిడుబ్రోలు ప్రాంతంలో వ్యవసాయిక వివాదాలు

ముగ్గురికి బరిసెపోట్లు: ఒకని అరెస్టు

(మన విలేఖరి)

నిడుబ్రోలు, జూన్ 23—

ఇటుకంపాడు గ్రామ మునసబ్ కనకమ్మ చిననరసింహంగారిని నిన్నరాత్రి పొలం తగాదాల సందర్భంలో కొంతమంది గాయపరచగా ఆయన ప్రమాదస్థితిలో నేటి వుదయం స్థానిక గవర్నమెంటు ఆసుపత్రికి గొనిరాబడ్డారు.

సబ్ మేజిస్ట్రేటు శ్రీ వి. వి. సుబ్బారావుగారు ఆయనవద్ద వాఙ్మూలం తీసుకొని రికార్డుచేశారు ఆయనస్థితి ప్రమాదంగా వున్నందున గుంటూరు ఆసుపత్రికి పంపించారు.

పద్దిముక్కల అగ్రహారం కాపు కన్నమ గూస్వామి గారి వీరరామయ్య అనే అతను కర్రలదెబ్బ బరిసెపోటు గాయాలతో స్థానిక గవర్నమెంటు ఆసుపత్రిలో నిన్న తెల్లవారుజామున చేర్చబడ్డారు.

మరికొంతసేపటికి వంతినింగా బరిసెపోటు గాయాలతో ప్రమాదస్థితిలో కట్టువల్లి సావిత్రి అనే ఆమె పద్దిముక్కలనుంచి ఆసుపత్రికి గొనిరాబడినది.

సబ్‌మేజిస్ట్రేటు శ్రీ వి వి. సుబ్బారావుగారు వీరిద్దరి వద్ద వాఙ్మూలాలు తీసుకొని రికార్డు చేశారు. ఇద్దరిపరిస్థితి ప్రమాదంగా వున్నందున వారిని గుంటూరు ఆసుపత్రికి పంపించారు.

వీరిని బరిసెలతో పొడిచినవారు పారిపోయినారు. ఒకతనిని పోలీసుస్టేషన్‌లో హాజరు చెయ్యబడినది.

ఈ సందర్భంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీ కె పున్నయ్యగారు పద్దిముక్కల కాపుకన్నమ దేవరపల్లి రామయ్య అనే అతనిని అరెస్టు చేశారు.

కొన్ని యిండ్లు సోదాచేసి రక్తపు మరకలున్న కర్రలు, ఒక బోటో, ఒక పెద్ద కత్తి స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు జరుగుతున్నది

కరివిరాల కరణంపై హత్యాప్రయత్నం

ముద్దాయిలను సెషన్స్‌కు పంపుతూ క్రిందికోర్టు తీర్పు

(మన విలేఖరి)

విజయవాడ, జూన్ 23—

మునగాల పరగణా కరివిరాలకరణం కొండపల్లి రామచంద్రరావును హత్యచెయ్యడానికి ప్రయత్నించారనే ఆరోపణపై గంటి సీతారామస్వామి దారపునేని లక్ష్మీనారాయణ ఉరఫ్ దండయ్య) నుంకర లక్ష్మీనరసయ్య అనేముగ్గురు కమ్యూనిస్టులను స్పెషల్ మేజిస్ట్రేట్ శ్రీ గంగిరాజు వెంకటేశ్వరరావుగారు విచారించి సెషన్సుకోర్టుకు పంపారు ఎరిలో చివరి యిద్దరు డిటెన్యూలుగా వుంటున్నారు.

ఈ ముగురు మరికొందరు కమ్యూనిస్టుల సహాయంతో 1947 వ సంవత్సరం జూలై 13 వ తేదీ రాత్రి కరివిరాల కరణం యింట్లో జొరబడి ఆయనను స్పృహతప్పేవరకు కొట్టి, చంపారని తలచి వదలిపోయారని ప్రాసిక్యూషన్ కథనం. కరణం చనిపోలేదుగాని, చేతులు ఎరిగి యి మరికొన్ని బలమైన గాయాలు తగిలాయి. ఇండియన్ పీనల్‌కోడ్ 307 149 450 సెక్షనల క్రింద ఎరిపై నేరం ఆరోపించారు.

ఈ కేసులోనే ముద్దాయిగా పరిగణించబడుతున్న కొల్లు చినకోటయ్య అనే కమ్యూనిస్టును యింతవరకు అరెస్టు చేయలేదు కనుకనుమున్నది

144 వ సెక్షన్ ఉల్లంఘించినందుకు శిక్ష

విజయవాడ, జూన్ 23—

స్పెషల్ మేజిస్ట్రేట్ శ్రీ గంగిరాజు వెంకటేశ్వరరావుగారు వేమూరి నాగేశ్వరరావు అనే కమ్యూనిస్టుకు 144 వ సెక్షన్ ఉల్లంఘించిన నేరంపై 188 వ సెక్షన్ క్రింద ఆరు వారాలు శిక్ష విధించారు

శ్రీ తొత్తడి కృష్ణమూర్తిగారి కాలధర్మం

విజయవాడ, జూన్ 23

ఆంధ్రదేశంలో శిల్పకళకు అశేషసేవ చేసి, "శిల్పకళానిధి", "శిల్పకళాచార్య" మున్నగు బిరుదులుపొందిన శ్రీ తొత్తడి కృష్ణమూర్తిగారు ఈ నెల 21 వ తేదీ తెల్లవారుజామున స్వర్గస్థులైనారు. ఆయనకు ఇద్దరు కుమారులు.





చెమటకాయలు, చర్మము రాపుకొనిపోవుట మంట—వీటినుండి, సున్నితమైన స్టానిస్ట్రీట్ టాల్కమ్ పౌడరు మీ స్నానమైన తరువాత అత్యధికమైన రక్షణను ఇస్తుంది స్టానిస్ట్రీట్ టాల్కమ్ పౌడరు యొక్క హాయిని, నాజూకు సువాసన ఆనందాన్ని మీరు అనుభవింపగలరు

స్టానిస్ట్రీట్ టాల్కం పౌడర్

SSX 150A TE

డ్రై బ్యాటరీ రేడియోలు

(అమెరికన్ తయారీ)

13—550 రూపాయలు

అన్ని కేంద్రాలనుండి ప్రసారములు వినవచ్చు

ఆంధ్ర జిల్లాలలోని రేడియో డీలర్లు వివరములకు యీ క్రింది అడ్రసుకు వ్రాయవలెను.

రేడియో ఎలెక్ట్రిక్ కార్పొరేషన్ లిమిటెడ్

ప్రకాశం రోడ్డు :: విజయవాడ

సూర్యహాస్ సెంటు

5 రోజులుపరిమళముగ్యారంటీ

డీలరు: దేవరపల్లి సత్యనారాయణరావు & కో. పిఠాపురం తూ. గో. జిల్లా

పెద్ద మొత్తాలుగా అమ్మకం

జూలై 15 వరకే ఈ తగ్గింపు ఆకర్షణంగా పొందుటకై మీ ఆర్డరు ఇప్పుడే పంపించండి. నాణ్యమైన స్విస్ తయారీ గడియారాలు. అవి నాణెమైన డిజైన్లు, గట్టి పనితనం, 3 అండ్ 5 సంవత్సరాల గ్యారంటీ సర్టిఫికెట్లు ప్రతి గడియారంతోను పంపబడును పేకింగ్, పోస్టేజి అదనం.

బోన్సు (సైజు 6¾")



445 క్రోమియం స్టెయిన్లెస్ 5 జ్యూవెల్స్ 35/
446 రోల్డుగోల్డు స్టెయిన్లెస్ 5 జ్యూవెల్స్ 48/
447 క్రోమియం స్టెయిన్లెస్ 15 జ్యూవెల్స్ 50/
448 రోల్డుగోల్డు స్టెయిన్లెస్ 15 జ్యూవెల్స్ 65/

రెక్టాంగులర్ షేప్ (సైజు 7¾)



450 క్రోమియం స్టెయిన్లెస్ 5 జ్యూవెల్స్ 35/
451 రోల్డుగోల్డు స్టెయిన్లెస్ 5 జ్యూవెల్స్ 40/
453 క్రోమియం స్టెయిన్లెస్ 15 జ్యూవెల్స్ 50/
454 రోల్డుగోల్డు స్టెయిన్లెస్ 15 జ్యూవెల్స్ 60/
456 రోల్డుగోల్డు కేసు 17 జ్యూవెల్స్ 80/

రవుండ్ షేప్ (సైజు 10 1/2)



408 బ్రైట్ క్రోమియం కేసు 18/
409 బ్రైట్ క్రోమియంకేసు 15 జ్యూవెల్స్ 38/
410 రోల్డుగోల్డు కేసు 15 జ్యూవెల్స్ 44/

సెంటర్ సెకండ్ (సైజు 10 1/2)

412 బ్రైట్ క్రోమియంకేసు 5 జ్యూవెల్స్ 21/
413 రోల్డుగోల్డు కేసు 5 జ్యూవెల్స్ 25/
414 క్రోమియం స్టెయిన్లెస్ 15 జ్యూవెల్స్ 40/
417 రోల్డుగోల్డు స్టెయిన్లెస్ 15 జ్యూవెల్స్ 55/
429 క్రోమియం వాటర్‌ప్రూఫ్ 15 జ్యూవెల్స్ 50/
430 క్రోమియం వాటర్ అండ్ షాక్‌ప్రూఫ్, రేడియం డయల్ 65/
431 రోల్డుగోల్డు వాటర్‌ప్రూఫ్, షాక్‌ప్రూఫ్, రేడియం డయల్ 68/
438 క్రోమియం వాటర్‌ప్రూఫ్, షాక్‌ప్రూఫ్ అండ్ డస్టుప్రూఫ్ (సైజు 8¾) 17 జ్యూవెల్స్ 85/

లేడీస్ రెక్టాంగులర్ (సైజు 5¼)



464 క్రోమియం కేసు 5 జ్యూవెల్స్ 35/
465 రోల్డుగోల్డు 5 జ్యూవెల్స్ 41/
466 రోల్డుగోల్డు 15 జ్యూవెల్స్ 60/
467 18 క్యారట్ సాలిడ్ గోల్డుకేసు 15 జ్యూవెల్స్ 105/

లేడీస్ ఫాన్సీ (సైజు 5¼)



470 క్రోమియం స్టెయిన్లెస్ 5 జ్యూవెల్స్ 36/
471 రోల్డుగోల్డు 5 జ్యూవెల్స్ 44/
472 రోల్డుగోల్డు 15 జ్యూవెల్స్ 65/

అలారం (సైజు 4" డయలు)



189 పిన్ మోడల్ 20/
481 స్విస్ మోడల్ 18/
ఇంగ్లీషు మోడల్ 18/

ఉచితం: అమెరికన్ నమూనా ఫౌంటెన్ పెన్, రెండు గడియారాలు ఒకేసారి కొనువారికి పంపబడును.

NATIONAL WATCH STORES,
Section No 3, Post Box No. 6013,
BOMBAY 12

THE NARSAPUR COLLEGE,
NARSAPUR (W G DIST)

College opens on 28-6-49 I Sc Part I-English Part II-Telugu or Sanskrit or Hindi Part III-(i) Maths Phy. & Chy (ii) Agriculture Phy & Chy Limited seats Apply Sharp

VANGURI SUBBA RAO, M Sc B Ed,
Principal

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha, Madras. ★ ★ ★ THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 150
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు మంగళవారం
28-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 806816

యోగశాస్త్ర పరిశోధన

బొంబాయి, జూన్ 26—
శాస్త్రీయమైన పద్ధతులలో యోగశాస్త్ర పరిశోధన చెయ్యడానికీ, విద్యార్థులకు యోగవిద్యాశిక్షణను గరపడానికీ "కైవల్యధామ సంస్థకు" 20,000 రూపాయలను ఇండియా ప్రభుత్వం మంజూరు చేసింది. బొంబాయికి సమీపాన గల లోనావాలాలో నెలకొల్పబడిన ఈ సంస్థలో ఇవరకే 200 మంది విద్యార్థులు యోగశిక్షణ పొందుతున్నారు.

ప్రపంచ బ్యాంకినుంచి ఇండియాకు అప్పు

త్వరలో 10 కోట్ల డాలర్లు మంజూరు కావచ్చునట

న్యూయార్కు, జూన్ 28—
ప్రపంచబ్యాంకి ఇండియాకు త్వరలో 10 కోట్ల డాలర్లఅప్పు మంజూరుచేస్తుందని ఇక్కడి "బిజినెస్‌వీక్ మ్యాగజెన్" వ్రాసింది.

కెనడా, అమెరికాలనుంచి ఇండియాప్రభుత్వం దిగుమతి చేసుకోనున్న రైల్వే ఇంజన్లకు ఈ డబ్బు చెల్లించబడుతుందని, "ఇదే తుది అప్పు కాదని ఢిల్లీ ఆశిస్తున్నదని" ఆ పత్రిక వ్రాసింది.

ఏథెన్సు, జూన్ 26—
హృద్రోగంవల్ల గడచిన శుక్రవారం మరణించిన గ్రీకు ప్రధాని థెమిస్టోక్లిస్ సొఫొలిస్ అంత్యక్రియలు నేడు ఏథెన్సు కెథిడ్రల్‌లో జరిగినవి.

ప్రత్యేక రాష్ట్ర నిర్మాణ సమస్యపై ఆంధ్రజాతి మహాసభ

జులై 24 వ తేదీని కడపలో జరపడానికి నిర్ణయం

ఇండియా ప్రభుత్వం వద్దకు రాయబారం పంపాలని సంకల్పం

చెన్నపురి ఆంధ్రరాష్ట్రం రాజధాని కాకతప్పదని సరిహద్దు సంఘసభలో ప్రముఖుల హెచ్చరిక

మద్రాస్, జూన్ 27—
చెన్నపురి రాజధానిగా ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించే విషయమై చర్చలు సాగించే నిమిత్తం జులై 24 వ తేదీని ఆంధ్రజాతి మహాసభను కడపలో జరపాలని ఆంధ్ర సరిహద్దు సంఘం ఆధ్వర్యాన నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగ సభలో తీర్మానించబడింది.

ఆంధ్ర ప్రజాకోటి వాంఛితాలను ఇండియా ప్రభుత్వానికి తెలియజేసే నిమిత్తం ఢిల్లీకి ఒక రాయబారం పంపాలనికూడా ఈ సందర్భంలో తలపెట్టబడింది.

మద్రాసు శాసన సభ్యులు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్, ఆంధ్రమహాసభ న్యాయసంఘ సభ్యులు, మున్ముందు ఎన్నుకోబడే గ్రామ, పట్టణ, నగర ప్రతినిధులు జులై 24 వ తేదీన జరిగే చర్చలలో పాల్గొంటారట.

విక్టోరియా పబ్లిక్‌హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్రానికి చెన్నపురే రాజధాని కావాలని నొక్కివక్కాణిస్తూ సర్ కొండి. వెంకటరామమూర్తి, శ్రీ సామి వెంకటాచలంచెట్టి ప్రభృతులు ఉపన్యసించారు.

జులై 24 వ తేదీని ఆంధ్రుల మహాసభ కడపలో జరిగే సాధ్యంకానిపక్షంలో చెన్నపురిలోనో జరపాలని శ్రీ బులుసు సాంబమూర్తిగారు తన ప్రసంగక్రమంలో పేర్కొన్నారు.

భాషాప్రయుక్తరాష్ట్రాలను నిర్మించక పోయినట్లయితే ప్రజాసాహిత్యంపై కాంగ్రెస్ ప్రాబల్యం క్షీణించగలదని హెచ్చరిస్తూ, కలకత్తా హైకోర్టు ఆస్థానంలో కాంగ్రెస్ అపజయానికి భాషాప్రయుక్తరాష్ట్రాల నిర్మాణం జరగక పోవడమేనని పేర్కొన్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో విలంబన జరిగినందుకు ఆంధ్ర ప్రజానీకం ఇప్పటికే అసంతృప్తి చెందివున్నదని. చెన్నపురిలేని రాష్ట్రానికి రాయలసీమవారు సమ్మతించరు. కాబట్టి ఆంధ్రులు చెన్నపురిని వదులుకోవడమనేది కలలోనిమాట అని నొక్కి వక్కాణించారు.

సర్ కొండి రామమూర్తిగారు ప్రస్తుత పరిస్థితిని సింహావలోకనం చేస్తూ, చెన్నపురిని ఉమ్మడిరాజధానిగా చెయ్యాలని, లేదా, ప్రత్యేకంగా ఆంధ్రులకు రాజధాని చెయ్యాలని, ఆదీకాకపోతే ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచాలనే అభిప్రాయం ప్రస్తుతం కలదని వారన్నారు.

చెన్నపురి ఆంధ్రరాష్ట్రంలో అంతర్భాగం కావాలని ఆంధ్రులు, తమిళనాడులో భాగంగా వుండాలని తమిళులు కోరుతున్నారని, ఈ సమస్యపై మధ్యవర్తి పరిష్కారానికి ఆంధ్రులు సమ్మతిస్తున్నారని ఏదో ఒకవిధంగా రాజీ పడవలసిందిగా కోరితే చెన్నపురిని ఉమ్మడి రాజధాని చేసుకోడానికి ఆంధ్రులు సిద్ధంగానే వున్నారని వాక్రుచ్చారు కాని, ఢిల్లీలోని పెద్దలు "మీలో మీరే మీ తగవులు తీర్చుకొనండి" అని సూచించడం, ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా స్థానిక నాయకులను కోరితే, వారు ఢిల్లీద్వారానే పని జరగాలనడం సంభవిస్తున్నదని. ఇది "పిచ్చి కుదిరితే పెళ్ళి, పెళ్ళి జరిగితే, పిచ్చి కుదరడం" తతంగాన్ని జ్ఞాపకం చేస్తున్నదని, ఈ స్థితిలో ఆంధ్రులకు రెండే మార్గాలున్నవని. సభలు, సమావేశాలు విరివిగా జరిపి, తమ వాంఛితాన్ని ప్రకటించి సత్వరమే రాష్ట్రాన్ని సాధించుకోవాలని. అట్టి ఆందోళన విఫలమైతే రాష్ట్రం వచ్చినప్పుడే వస్తుందని మిన్నకుండాలని. అయితే, ఏ సందర్భంలోను ఆంధ్రులని చెన్నపురిని వదులుకోవడం జరగబోదని నొక్కి వక్కాణించారు.

అనంతరం శ్రీ సామి వెంకటాచలం చెట్టిగారు మాటాడుతూ, చెన్నపురి వదులుకొంటే రాయలసీమవారు సనేమిరా సమ్మతించరు. కాబట్టి మదాసు లేనిదే ఆంధ్రరాష్ట్రమే లేదని, అంతేకాక కొత్తగా రాజధాని నిర్మించుకోవడం ఆర్థికంగా దుస్సాధ్యమని, ఆంధ్రరాష్ట్రానికి చెన్నపురే రాజధాని అయితీరాలని వక్కాణించారు.

అగ్రనాయకత్రయ సంఘం నివేదికను నిశితంగా విమర్శిస్తూ, చెన్నపురి సమేతంగా ఆంధ్రరాష్ట్రం వెంటనే నెలకొల్పాలని హెచ్చరిస్తూ శ్రీ ఉలగం సుబ్రహ్మణ్య నాయుడు, గద్దె రంగయ్య నాయుడు, కర్నల్ టి. ఎస్. నాయుడు, వి. ఎన్. శర్మ, ఎస్. వి. స్వామి శాస్త్రి వీరభద్రశాస్త్రిగారలు ఉపన్యసించారు.

డెప్యూటీ కర్నల్ టి ఎస్ శాస్త్రిగారు ప్రతిపాదించిన క్రింది తీర్మానం సభలో ఆమోదించబడింది:

"శాఖ కమిటీ నివేదిక, అగ్రనాయకత్రయ సంఘం నిర్ణయాలు భారత ప్రజానీకానికి ఆశాభంగం కలిగించినవి. కాబట్టి, ఇండియాలో ప్రజాస్వామ్యం వర్ధిల్లడం నిమిత్తం, దేశాన్ని భాషాప్రయుక్తంగా పునర్నిర్మించే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని త్వరలో నియమించాలని, అంతవరకు ఇండియా ప్రభుత్వచట్టం 290 వ సెక్షన్ అనుసరించి భాషారాష్ట్రాలను తాత్కాలికంగా ఏర్పాటు చెయ్యాలని ఈ సభవారు తీర్మానిస్తున్నారు. ప్రస్తుతం వున్న రాష్ట్ర కాంగ్రెస్-సంఘాల జూరిస్‌డిక్షన్ ఆధారంగా తీసుకొని ఈ రాష్ట్రాలను ఏర్పరచాలి.

"చెన్నపురి రాజధానిగా ఆంధ్ర రాష్ట్రాన్ని వెంటనే నిర్మించవలసిందిగా ఈ సభవారు ముఖ్యంగా కోరుతున్నారు.

"ఈ తీర్మానాన్ని, దార్‌కమిటీ, అగ్రనాయకత్రయసంఘం నివేదికలను పరిశీలించే నిమిత్తం సర్వపక్ష ఆంధ్ర ప్రతినిధుల జులై 24 వ తేదీని కడపలో సమావేశం కావాలనికూడా ఈ సభవారు భావిస్తున్నారు. ఆంధ్రుల వాంఛితాలను తెలియజేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వానికి ఒక రాయబారం పంపాలనికూడా తలపోస్తున్నారు."

రెండు తలల బిడ్డ

రాజకోట్, జూన్ 26—
రాజకోట్‌కు 40 మైళ్ళ దూరంలో వున్న గోపాలధర్ గ్రామంలో ఒక రాజపుత్ర వనిత రెండు తలలు; నాలుగు చేతులు వున్న ఒక శిశువును కన్నది. ఆ శిశువుకు రెండు కాళ్ళే వున్నవట.

భాషారాష్ట్రాల సరిహద్దుల సమస్య

రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధులు కలిసి పరిష్కరించాలనే సూచనకు రాష్ట్రపతి ఆమోదం

హుబ్లీ, జూన్ 28—
భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణానికి ప్రధానావరోధంగా పరిణమించిన సరిహద్దుల నిర్ణయానికి సంబంధించిన జటిల సమస్యను పరిష్కరించడానికి వివిధ రాష్ట్ర కాంగ్రెస్ సంఘాల ప్రతినిధుల సమావేశం జరగాలని హుబ్లీలోని ఐక్య కర్నాటక మహాసమితి కార్యదర్శి చేసిన సూచనకు రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు తమ ఆమోదం తెలియజేశారు.

"సమావేశానికి వచ్చే వారంతా సహేతుకంగా వుండి. ఆచరణ యోగ్యమైన అంగీకారానికి రాగలుగుతారో లేదో చూడవలసివుంది.

రాష్ట్రవిభజన పొరుగువారి అంగీకారంమీద ఆధారపడివున్నది. అందుచేత వివిధ భాషలు మాట్లాడే జాతులమధ్య సాధ్యమైనంత ఎక్కువ అంగీకార యోగ్యమైన విధానాన్ని సాధించాలని చేసే ప్రయత్నంలో ఎవరికి వారే యిదివరకు లేని హక్కులుకోరే అవకాశంవుంది. ఈ సూచన వల్ర్పదంకావడానికి అవరోధాలు చాలావున్నాయి. అయినా యిందువలన చివరకు ఒక ఒడంబడిక సాధించబడగలదనే నా విశ్వాసం" అని పై సూచనకు సమాధానంయిస్తూ రాష్ట్రపతి పేర్కొన్నారు.

మణిపూర్‌లో సత్యాగ్రహం

త్వరలోనే ప్రారంభం

గౌహతి, జూన్ 28—
మహారాజా నిరంకుశ పరిపాలనను ప్రతిఘటిస్తూ మణిపూర్ సంస్థానమంతటా త్వరలో సత్యాగ్రహం ప్రారంభించాలని స్టేట్ కాంగ్రెస్ నిర్ణయించింది.

మహారాజాను వెంటనే గద్దెనుంచి దింపివేసి, సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని నెలకొల్పాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ స్టేట్ కాంగ్రెస్ మరొక తీర్మానాన్ని ఆమోదించింది.

సత్యాగ్రహం ప్రారంభించే తేదీ త్వరలో ప్రకటించబడుతుందని తెలుస్తున్నది.

కమ్యూనిస్టు చైనా బ్లాకేడ్

చాంగ్‌కై-షేక్ స్వయంగా ఆదేశాలిస్తున్నాడట

తైవాన్, ఫార్మోజా, జూన్ 28—
కోమింటాంగ్ ప్రభుత్వం జనరలిజ్మో చాంగ్ కై-షేక్ స్వయంగా యిస్తున్న ఆదేశాల ననుసరించే, కమ్యూనిస్టు చైనాపై బ్లాకేడ్ అమలు పరుస్తున్నదని తెలుస్తున్నది.

చైనా ఆక్టింగ్ ప్రెసిడెంట్ జనరల్ లీ సుంగ్ జెన్ తైవాన్‌లో (ఫార్మోజా) జనరలిజ్మో చాంగ్‌కై‌షేక్‌ను త్వరలో కలుసుకొన నున్నాడని, ఉత్తర చైనా తీరంపై విధించిన బ్లాకేడ్‌నుగురించి, మరికొన్ని విషయాలను గురించి ఆయనతో చర్చించగలడని తెలుస్తున్నది.

యమై నిశ్చితవరకు పెట్టబడిన గడువు పొడిగించబడగలదను కొన్నారు గాని అదేమీ జరగలేదు.

షాంగ్‌హైలో విదేశ కరెన్సీ మారకం

షాంగ్‌హై, జూన్ 28—
షాంగ్‌హై విదేశపు కరెన్సీ మారకం విషయమై నిశ్చితవరకు...

దీనితో నేటినుంచి షాంగ్‌హైలో విదేశ కరెన్సీ చెలామణి శట్టవిరుద్ధం అయిందన్నమాట అయిదు, పది స్టర్లింగ్ నోట్లు, రూపాయినోట్ల మార్పుకు ఆమోదించబడవనికూడా నేడు ప్రకటించబడింది. ఈ విర్ణయం సందర్భాన ఎట్టి వినరాయితీకూడా ప్రకటించబడలేదు.

అమెరికన్ డాలర్ రేటుకంటె కెనెడియన్ డాలరు రేటు మూరింట 10 వంతులు తక్కువ అనికూడా ప్రకటించబడింది.

విదేశసంస్థలకు ఋణసహాయం

షాంగ్‌హై నగరంలో బస్సు, ట్రామ్ మొదలైన సర్వీసులను నడుపుతున్న విదేశ సంస్థలకు తాత్కాలికంగా ఋణాలు ఇవ్వవలసినదని కమ్యూనిస్టు కంట్రోల్ సంఘం పీపుల్స్‌బ్యాంకికి ఉత్తరువు చేసింది.

ఎల్లోనది వరదల కంట్రోల్

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 28—
ఎల్లోనది వరదలను తప్పించేటట్లు చేసి వ్యవసాయానికి వినియోగించడంకోసం చైనీస్ కమ్యూనిస్టులు ఒక దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధంచేసి అమలు జరుపుతున్నారని పీపింగ్ రేడియో నేడు ప్రకటించింది.

చైనా తీరంలో నౌకా వాణిజ్యం

అక్రమజోక్యాన్ని బ్రిటిష్ నౌకాదళం అరికట్టగలదని ప్రకటన

హాంకాంగ్, జూన్ 26—
కోమింటాంగ్ ప్రభుత్వం విధించిన బాకేడ్ విషయమై తాను అనుసరించుకొనదగు వైఖరిని బ్రిటన్ నిర్ణయించుకొనేలోపుగా చైనా కోస్తా పొడుగున సాగే వాణిజ్యంలో ఎవరు అక్రమంగా జోక్యం కలిగించుకొన్నప్పటికీ దానిని వారించడం నౌకాదళ కర్తవ్యం కాగలదని దూరప్రాచ్య బ్రిటిష్ నౌకాకేంద్రం అధికారి వైస్ అడ్మిరల్ ఏ. సి. జి మాడెన్ అన్నాడు.

దూరప్రాచ్యంలోని తమ నౌకాకేంద్రాన్ని బలపరచడానికై బ్రిటిష్ మంత్రి మిస్టర్ అలెగ్జాండర్ చేసిన ఆదేశాలకు అనుగుణంగా యాంగ్సీనది ముఖద్వారంలో ఇప్పుడున్న బ్లాక్‌స్వాన్ యుద్ధనౌకకు తోడుగా "అల్బెకిట్" అనే స్లూప్ నౌక, మరిరెండు చిన్ననౌకలు కూడా వెడుతున్నవని తాను వచ్చే మంగళవారం "జామైకా" అనే క్రూయిజర్ నౌకలో జపాన్ కోస్తా ప్రాంతంలో పర్యటనకు బయలుదేరి వెడుతున్నానని కూడా వైస్ అడ్మిరల్ మాడెన్ అన్నాడు.

"బ్లాక్‌స్వాన్" నౌక చైనీస్ ప్రభుత్వానికి చెందిన పడవలనుండి లేదనికూడా ఈయన అన్నాడు.

పాకిస్తాన్ ప్రభుత్వంతో కాశ్మీర్ కమిషన్ చర్చలు

కరాచీ, జూన్ 26—
కాశ్మీర్ కమిషన్ సభ్యులకు, పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధులకు అధికార పూర్వకంగా రేపటినుంచి కరాచీలో సంభాషణలు ప్రారంభం కాగలవని పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ చర్చలలో పాల్గొనే నిమిత్తం పాకిస్తాన్ మంత్రి ముస్తాక్ అహమ్మద్ గుర్మానీ రావల్పిండినుంచి నేటి సాయంకాలం ఇక్కడికి వచ్చాడు.

షాంగ్‌హై, జూన్ 28—
విదేశ కరెన్సీ, చెలామణి, మారకాల విషయంలో చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వం త్వరలోనే కొత్త నిబంధనలను ప్రవేశపెట్టగలదని ఇక్కడి పత్రికలు తెలుపుతున్నాయి.

డాక్టర్ జోసెఫ్ బరాజీ ప్రధానిగ సిరియాలో నూతన ప్రభుత్వం

—కొత్త అధ్యక్షుడుగా కర్నల్ జయిమ్ ఎన్నిక

డమాస్కస్, జూన్ 28—
సిరియా అధ్యక్షుడుగా కర్నల్ హుస్నేన్‌జయిమ్ ఎన్నికకు వెంబడినే ఇదివరలో ఈజిప్ట్, సౌదీ అరేబియాలలో సిరియన్ రాయబారిగా పనిచేసిన డాక్టర్ జోసెఫ్‌బరాజ్ ప్రధాన మంత్రిపదవిని స్వీకరించి, నేడు నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశాడు. డాక్టర్ బరాజ్ ప్రధాన మంత్రి పదవితోపాటు దేశీయ, విదేశాంగ శాఖలనుకూడా నిర్వహిస్తాడు.

ఇంతకుముందు సిరియాలో అధికారం నెరపిన మంత్రివర్గంలో డాక్టర్ బరాజ్ విదేశాంగ, దేశీయ శాఖలకు మంత్రిగా వ్యవహరించాడు.

కర్నల్ జయిమ్ సిరియాకు ఏడేళ్ళవరకు అధ్యక్షుడుగా వుంటాడు.

ప్రధాన మంత్రిపదవిని స్వీకరించవలసినదిగా కోరుతూ అధ్యక్షుడు పంపిన ఆహ్వానాన్ని ఆమోదించిన సందర్భంలో డాక్టర్ బరాజ్ కర్నల్ జయిమ్‌కు ఒక లేఖ వ్రాస్తూ రిపబ్లికమునకు లోబడి కొత్త రాజ్యాంగవిధానం చిత్తును తయారు చెయ్యడమే తన ప్రభుత్వపు ప్రధానలక్ష్యం కాగలదని అన్నాడు.

మార్చి మూడవ తేదీన ప్రెసిడెంట్ షుక్రీ కోవట్లీని పదభ్రష్టునిచేసి కర్నల్ జయిమ్ అధికారాన్ని కైవసం చేసుకొన్న సందర్భంలో కొత్త ప్రధాని డాక్టర్ బరాజ్‌కూడా అరెస్టు చెయ్యబడినాడు.

నిన్న జరిగిన ఎన్నికలో కర్నల్ జయిమ్‌కు నూతన రాజ్యాంగం చిత్తును నాలుగు మాసాలలో తయారుచేయించే అధికారం, అది పార్లమెంటులో ప్రవేశపెట్టేవరకు అవసరమైన శాసనాలను అమలుజరిపే అధికారం లభించింది.

కర్నల్ జయిమ్ ప్రధానమంత్రిగా ఇదివరకు పూర్వం అధికారం నెరపిన మంత్రివర్గంలోని నుగ్గురు సభ్యులు కొత్తమంత్రివర్గంలో వున్నారు. వీరు ఆర్థిక మంత్రి హుస్సేన్ జబ్బర్, జాతీయ ఆర్థికశాఖమంత్రి ఫతెహల్ సాపల్, వ్యవసాయ మంత్రి నురుద్దీన్ ఇబ్రిష్.

ఇదివరలో మంత్రిగా పనిచేసిన అమీర్ ముస్తఫా బెహాసీ అస్సాబ్‌కొరాస్‌నావే న్యాయశాఖ మంత్రిగా నియమించబడ్డాడు.

కర్నల్ జయిమ్ పాత మంత్రివర్గంలో ఉపప్రధానిగాను, విదేశాంగ మంత్రిగాను వ్యవహరించిన అమీర్ అబ్దుల్ అర్‌స్లాన్ స్పెయిన్‌లో సిరియన్ రాయబారిగా నియమించబడవచ్చునను కొంటున్నారు.

సెలవుపై జూలైలో నిర్బంధంలోవుండి ఆ తరువాత విడుదల చెయ్యబడిన మాజీ అధ్యక్షుడు షుక్రీ కోవట్లీ రేపు స్విట్జర్లండ్‌కు పయనమై వెడతాడని అనుకొంటున్నారు.

ఎల్ కోవట్లీ తన అధ్యక్షాధికారాలను మితిమీరి ఉపయోగించుకొన్నాడు. లేనిదీ కొత్త పార్లమెంటు నిర్ణయించగలదని కర్నల్ జయిమ్ గత ఏప్రిల్ ఎనిమిదవ తేదీని ప్రకటించాడు.

కర్నల్ జయిమ్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడినట్లు ప్రకటన జరగగానే ఓంప్రథమంగా వ్రాయు అధ్యక్షుడు విన్సెంట్ ఆరియోల్ అభినందన సందేశాన్ని అందజేశారు.

అధ్యక్షుని ఎన్నిక వివరాలు

నిన్న జరిగిన ఎన్నికలో మొత్తం వోటర్లు 8,10,000 మందిలో 7,30,000 మంది కర్నల్ జయిమ్‌కు వోటువేశారు. కర్నల్ జయిమ్ నెగ్గినట్లు ప్రకటించగానే 21 ఫిరంగులు ప్రేల్చబడ్డాయి.

తోకతో పుట్టిన బిడ్డ

చైబాసా, (బీహార్) జూన్ 26—
కాక్సికి సమీపానగల గ్రామంలో వారంరోజుల క్రిందట ఆదివాసి స్త్రీ తోకతో వున్న బిడ్డను ప్రసవించిందని తెలియవస్తున్నది. ఈ బిడ్డ నేటికీ కులాసాగానే వున్నదట.

డాక్టర్ సొకర్నో

జోగ్జకార్తాకు జులై 4 వ తేదీని రాక

బటేవియా, జూన్ 27—
ఇండొనీసియన్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సొకర్నో ఇతర రిపబ్లికన్ నాయకులతో జులై నాలుగవ తేదీన బంకాదీవినుంచి జోగ్జకార్తాకు తిరిగి రాగానే రిపబ్లికన్, ఫెడరలిస్ట్ నాయకుల మధ్య సమావేశం జరగగలదని తెలుస్తున్నది.

డాక్టర్ సొకర్నో ప్రభుత్వం జోగ్జకార్తాకు తిరిగి వచ్చిన వెంటనే ఇండొనీసియన్ ఫెడరలిస్టులకు, రిపబ్లికనులకుమధ్య ఒడంబడిక సాధించదగు సంప్రతింపులు ప్రారంభం కాగలవని రిపబ్లికన్ వర్గాలవారు నేడు అన్నారు.

ఇండొనీసియా భూభాగంలోను, జనాభాలోను మూడింట రెండు వంతులు కంట్రోలు చేస్తున్నామని వాదిస్తున్న ఫెడరలిస్టులకే ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వంలో మెజారిటీ వుండగలదని ప్రస్తుతపు సూచనలనుబట్టి ఊహించవొతున్నది.

రిపబ్లికన్, ఫెడరలిస్టు నాయకుల సమావేశానికి ఉభయ పక్షాలవారుకూడా సన్నాహాలు చేస్తున్నారు.

డచ్‌వారు హేగ్‌లో జరపనోతున్న రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చకు రాగల సమస్యలనుగురించి కూడా రిపబ్లికన్, ఫెడరలిస్టు నాయకులు చర్చిస్తారు.

హేగ్‌లో రౌండ్ టేబుల్ సమావేశానికి పిమ్మట సర్వాధికారం తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వానికి, పార్లమెంటుకు సంక్రమించబడుతుంది.

రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సొకర్నో ఇతర నాయకులతోపాటు బంకాదీవినుంచి జోగ్జకార్తాకు జులై 4 వ తేదీని విమానంలో వస్తారు. డచ్ సైన్యాలు జులై మొదటి తేదీనాటికే జోగ్జకార్తానుంచి ఉపసంహరించుకొంటాయి.

డచ్ ఉపసంహారణకు, సొకర్నో ప్రభృతుల రాకకుమధ్య జోగ్జకార్తా రెసిడెన్సీ పరిపాలనాభారాన్ని జోగ్జకార్తా సుల్తాను వహిస్తాడు.

బెంగాల్‌లో పోలీస్ స్టేషన్‌పై కమ్యూనిస్టుల కొత్తదాడి

కాల్పులవల్ల ఇద్దరు మరణం, పలువురికి గాయాలు

కలకత్తా సమీప గ్రామాలలో పోలీసులతో సంఘర్షణ

సురి, (పశ్చిమ బెంగాల్), జూన్ 26—
బీర్‌భూమ్ జిల్లాలోని మహమ్మద్ బజార్‌లో సాయుధులైన ఒక గుంపుకు, పోలీసులకు నిన్న జరిగిన ఘర్షణ ఫలితంగా ఇద్దరు మరణించారని, ఇద్దరు పోలీసు కానిస్టేబిల్స్‌తో సహా పెక్కుమంది గాయపడ్డారని తెలుస్తున్నది. కమ్యూనిస్టుల నాయకత్వం క్రిందనే ఈ గుంపు గ్రామంపై దాడి జరిపినట్లు తెలుస్తున్నది.

అరెస్టులోవున్న కొందరిని విడిపించే సంకల్పంతో దాదాపు 1000 మంది వీరిలో అనేకులు సంతాల్ జాతివారు బాణాలు, ఇటికలు మున్నగువాటితో స్థానిక పోలీసు కార్యాలయంపై నిన్న సాయంకాలం దాడి జరిపారు.

ఈ సమాచారం చేరగానే జిల్లా మేజిస్ట్రేట్ అక్కడకు సాయుధ పోలీసుదళాన్ని హుటాహుటిగా పంపించాడు. ఆ దళం అక్కడకు వెళ్ళేసరికి పోలీస్ స్టేషను దుండగీండ్రవశం అయిపోయినట్లుగా కనపడ్డది గుంపును చెదరగొట్టడం సాధ్యంకాకపోయేసరికి పోలీసులు తుపాకులు పేల్చారు. ఈ సందర్భంలో జరిగిన ఘర్షణలో పెక్కుమంది గాయపడ్డారు.

రెండు శవాలు తరువాతరం దొరికినవి. దుండగీండ్రే మరణించివుంటారని భావించబడుతున్నది.

కాల్పుల అనంతరం గుంపు చెదిరిపోయింది త్వరలో పరిస్థితి అదుపులో పెట్టబడింది. గ్రామమంతటా పోలీసు కావలా వుంచబడింది.

మహమ్మద్‌బజార్ గ్రామం బీర్‌భూమ్‌జిల్లా ముఖ్యపట్టణమైన సురికి 25 మైళ్ళ దూరంలో వుంది.

దోమ్రాలో కాల్పులు

ఇరువురికి గాయాలు

కలకత్తా, జూన్ 28—
బీర్‌భూమ్‌జిల్లా దోమ్రాలో మహమ్మద్ బజార్ పోలీసులు మొన్నను కాల్పులు చేయడంవలన ఇరువురు మరణించారు.

కొంతమంది దుండగీండ్రను అరెస్టు చేయడానికి పోలీసులు ఆ గ్రామానికి వెళ్ళగా, వారిని వెయ్యిమంది గుంపుగాచేరి ఆయుధాలు పట్టుకొని చుట్టుముట్టారు గుంపులను చెల్లాచెదరు చేయడానికి పోలీసులు కాల్పులు చేశారట. కొంతమంది పోలీసులకు కూడా గాయాలు తగిలినవి. (యు.పి.ఐ.)

హౌరాజిల్లాలో కాల్పులు

ఎనిమిదిమందికి గాయాలు

కలకత్తా, జూన్ 28—
గత కొన్ని రోజులుగా కలకత్తా సమీప గ్రామంలో మూడుచోట్ల కమ్యూనిస్టులకు, పోలీసులకు సంఘర్షణలు జరిగినట్లు వార్తలు వచ్చినవి. వీటికి కారకులు కమ్యూనిస్టులని తెలుస్తున్నది.

ఈ సంఘర్షణలలో కనీసం 17 మంది. వీరిలో 13 పోలీసులు గాయపడివుంటారని కూడా తెలుస్తున్నది.

రెండుచోట్ల పోలీసులు తుపాకులు కాల్చారు. ఒకచోట జరిగిన సంఘర్షణలో గుంపులు చెల్లాచెదరు అయిన తరువాత రెండు శవాలు పట్టుబడినవి.

కలకత్తాకు 25 మైళ్ళదూరంలో హౌరా జిల్లాలోని ఇస్లాంపూర్‌లో ఒక పోలీసుదళాన్ని కొందరు బల్లాలు, బాణాలు, లాఠీలు పుచ్చుకొని ఎదుర్కొన్నారు. పోలీసులు ఎనిమిదిదఫాలు తుపాకులుకాల్చారు కాని వెంటనే గుంపులు తిరిగి వచ్చి పోలీసులను ఎదుర్కొన్నవి. ఒక ఆఫీసరు, అయిదుగురు పోలీసులు, ఇద్దరు గ్రామస్థులు గాయపడ్డారు.

కొందరు కమ్యూనిస్టులు ఒక గ్రామస్తునియింటిమీద దాడిచేసి ఆయన ధాన్యాన్ని దోపిడిచేసే సందర్భంలో ఈ సంఘర్షణ జరిగిందని తెలుస్తున్నది. అదనపు పోలీసుదళాలు అక్కడకు పంపించబడినవి.

మిగతా రెండు సంఘటనలు ఒకటి జగత్‌పూరానాను, రెండు తెలాంగియాలోను (24 పరగణాల జిల్లా) జరిగినవి. వీటి వివరాలు ఇదివరకే ప్రకటించబడినవి.

కలకత్తాలో సెక్రటేరియట్ ముందు అల్లరి

పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

కలకత్తా, జూన్ 27—
పశ్చిమ బెంగాల్ సెక్రటేరియట్ ముందు నేటి మధ్యాహ్నం అల్లరి ప్రారంభంకాగా పోలీసులు బాష్పవాయుప్రయోగం చేశారు.

కలకత్తా అంతటా 144 వ సెక్షన్ అమలులో వున్నప్పటికీ దీనిని ధిక్కరించి డల్‌హౌసీ స్క్వేర్‌నుంచి 100 మందితో వీరిలో అనేకమంది స్త్రీలు ఊరేగింపుగా నేడు మధ్యాహ్నం బయలుదేరి ప్రభుత్వానికి మంత్రి వర్గానికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ బయలుదేరి సెక్రటేరియట్ సింహద్వారందగ్గర ప్రదర్శనాలుచేశారు. ముందుగా వీరిని పోలీసులు అడ్డగించగా ఇటుకలు రాళ్ళు రువ్వడం జరిగింది. వెంటనే పోలీసులు లాఠీచార్జీ చేసినా గుంపు చెల్లా చెదురుకాలేదు వెంటనే బాష్పవాయువును ప్రయోగించి గుంపులను చెదరగొట్టారు.

ఇదంతా జరిగేటప్పటికి 15 నిమిషాలపట్టింది. ట్రాఫిక్‌అంతా నిలిచిపోయింది కొంది సేపటికే మామూలుగా ట్రాఫిక్ సాగింది.

ఈ సంఘటన సందర్భంలో ఒక స్త్రీని అరెస్టు చేయడం జరిగింది. మరొక ఆమెకు లాఠీ దెబ్బలవలన గాయాలు తగిలినవి. ఒక పోలీసు ఆఫీసరుకుకూడా రాళ్ళదెబ్బలు తగిలినవి.

నేటి ఉదయం ఉత్తర కలకత్తాలో జరిగిన సంఘటనలో ఒక అసిస్టెంటు పోలీసు కమిషనర్, ఒక పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరుకు, మరి ఆరుగురు పోలీసులకు గాయాలు తగిలినవి.

కలకత్తాలో పోలీసులపై దౌర్జన్యం

అనేకమందికి గాయాలు

కలకత్తా, జూన్ 27—
కలకత్తాలోని కాశీపూర్‌లో నేషనల్ కార్బన్ ఫ్యాక్టరీ సమీపంలో నేటి ఉదయం గస్తీతిరుగుతున్న పోలీసులను కొన్ని గుంపులు ఎదుర్కొన్నవి. ద్రావకంబుడ్లు, నాటుబాంబుల వలన అనేకమంది పోలీసులకు గాయాలుతగిలినవి పోలీసులదగ్గరవున్న అనేక రైఫిల్సును గుంపులోనివారు ఎత్తుకొని పారిపోయారు కూడా.

పోలీసులకు నూతన అధికారాలు

పశ్చిమ బెంగాలు ప్రభుత్వం ప్రకటన

కలకత్తా, జూన్ 28—
చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్టు అనుమానం వున్నవారినందరిని వారంటు లేకుండా అరెస్టు చేయడానికి పరుశ్వాలను మేజిస్ట్రేట్లు. సబ్ ఇన్స్‌పెక్టర్ హోదా పై ఉద్యోగులకు అధికారంయిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడొక నోటిఫికేషన్ జారీచేసింది.

అశోకా స్పెషల్ పైపింగ్‌లేసులు

ఇప్పుడు అధిక ధరగల అమూల్యమయిన మేలిరకపుగుడ్డతో తయారుచేసి. అన్ని నగరములలోను విశేషంగా అమ్ముడగుచున్నది.

అశోకా స్పెషల్ పైపింగ్‌లేసులు అని అడిగి కొనండి.

తయారుచేయువారు. ASOKA INDUSTRIES, ERODE
Branches:—Bezwada & Kumbakonam.

తప్పిపోయినాడు

కవగాల శేషగిరిరావు యను పై ఫోటోలో యున్న బహూరాలగల 18 సంవత్సరముల కుర్రవాడు యింటినుండి సుమారు మాసము రోజుల క్రింద వెళ్ళిపోయినాడు. తల్లిదండ్రి పరితప్తి చెందుచున్నారు. వెదకిచ్చిన వారికిగాని, ఆచోకీ యిచ్చిన వారికి గాని 50 రూపాయల బహుమానము. పూర్తి అడ్రెస్:

కవగాల వెంకటేశ్వరరావు
అంగలకుదురు (పోస్టు) తెనాలి తాలూకా,
గుంటూరు జిల్లా

ప్రభుత్వం ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు
మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టమ్

టెండర్ నోటీసు

"బేసిన్‌బ్రిడ్జి మరియు విల్లివాకం పవర్ స్టేషన్‌లకు బొగ్గు చేరవేయుట, బొగ్గు పగుల గొట్టుట, మసిని తరలించుటకు కంట్రాక్టులు" దిగువ తెలియజేసిన పనులకు సీల్డు టెండర్లను క్రింద సంతకం జేసినవారు మద్రాసు మౌంట్ రోడ్ 157 భవనంలోని కార్యాలయంలో 11—7—49 తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారు.

(i) బేసిన్‌బ్రిడ్జి పవర్ స్టేషన్‌వద్ద బొగ్గును ఎత్తడం, దింపడం,
(ii) బేసిన్‌బ్రిడ్జి పవర్ స్టేషన్‌వద్ద బొగ్గును పగలగొట్టడం,
(iii) బేసిన్‌బ్రిడ్జి పవర్ స్టేషన్‌వద్ద మసిని తరలించుట,
(iv) విల్లివాకం పవర్ స్టేషన్‌వద్ద మసిని తరలించుట

షరతులు మొత్తం వగైరా వివరాలుగల కాగితాలు 1. క్రింద సంతకం జేసినవారివద్దనుండిగాని 157, మౌంట్‌రోడ్డు, మద్రాసు 2 వద్దగాని, 2. బేసిన్ బ్రిడ్జి పవర్ స్టేషన్‌వద్ద ఎగ్జిక్యూటివ్ సూపరింటెండెంటువద్దగాని అమ్మకం పన్నుతో సహా వెల 1 రు 2—0—0 చెల్లించి పొందవచ్చు.

టెండర్లలో కనిష్టమైన ధరలో టెండర్లను అంగీకరించవలెనని నిబంధన లేదు. కారణం చెప్పనక్కరలేకుండానే ఏ ఒక్క టెండర్‌ను గాని, అన్నిటినిగాని నిరాకరించే అధికారం క్రింద సంతకం చేసిన వారికి కలదు

ఓ. ఆర్. నారాయణరావు,
157, మౌంట్‌రోడ్, సూపరింటెండింగ్ ఇంజనీర్
మద్రాసు, 23-6-1949 మద్రాస్ ఎలెక్ట్రిసిటీ సిస్టమ్

THE NARSAPUR COLLEGE, NARSAPUR (W. G. DIST.)

College opens on 28-6-49 I.Sc Part I-English Part II-Telugu or Sanskrit or Hindi Part III-(i) Maths, Phy, & Chy (ii) Agriculture, Phy, & Cby Limited seats. Apply sharp

VANGURI SUBBA RAO, M.Sc, B.Ed,
Principal

ప్రకటన

మా దినపత్రికను అమ్మడానికి తరిగొప్పుల (కృష్ణాజిల్లా)లో ఏజెంటు కావలెను. మేనేజర్, "ఆంధ్రప్రభ"

తెలుగు ఆస్థానకవి సన్మాన సన్నాహాల సంరంభం

విజయవాడ, జూన్ 20—

మద్రాసు ప్రభుత్వ ఆస్థాన తెలుగు కవి బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి సన్మాన మహోత్సవ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం పూనికపై తెలుగుభాషా సమితి ఆధ్వర్యాన విజయవాడలో జూలై 23, 24, తేదీలలో సారస్వతోత్సవం, కళాప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడినవి.

ఈ సందర్భంలో జరిగే సభకు బీహార్ గవర్నర్ మి. ఎం. ఎస్. అణే అధ్యక్షత వహిస్తారు. మద్రాసు ప్రధాని శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా ఆస్థాన కవికి సనదును, నిధిని సమర్పిస్తారు.

ఈ సమయంలో తెలుగు జిల్లాలలోను తెలంగాణాలలోనుగల ప్రముఖ కవుల పేర్లు ఆయనకు ఎరుక పరుస్తారు.

కళా ప్రదర్శనానికి సర్ కొంతి వెంకటరామమూర్తిగారు అధ్యక్షత వహిస్తారు. మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు కళాప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు.

రాష్ట్రపతి, మద్రాసు ప్రధాని, ఆంధ్రకేసరి, శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్, ప్రముఖ కవులు, రాజనీతిజ్ఞులు ఉత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. తమిళ, కర్ణాటక, ఆస్థానకవులు కూడా హాజరవుతారని తెలుస్తున్నది.

ఆహ్వాన సంఘంవారు ఉత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1949 జూన్ 28, మంగళవారం

చీకు రామాయణం

రానీ, పోనీ వాన చికాకు కలిగిస్తుంది.

చావనీ, బ్రతకనీ రోగి విసుగెత్తిస్తాడు.

తెగనీ, ముడిపడనీ వ్యవహారం వెగటు పుట్టిస్తుంది.

ఈ స్థితే ఆంధ్రరాష్ట్ర సమస్యకు పట్టింది; లేదా, పట్టనున్నది.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాందోళన ప్రారంభమైంది ఈనాడా? నిన్నానా? దాదాపు మూడు పుష్కరాలు గడిచిపోయాయి. అయినా, రాష్ట్రనిర్మాణం నేటికీ సందిగ్ధసమస్యగానే మిగిలింది.

భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సూత్రం సర్వజనామోదం పొందనందునే మన కోర్కె ఈడేరలేదంటే, ఆ దారి వేరు. కాని, ఆ సూత్రం ఎప్పుడో ఆమోదించబడింది. ఆ సూత్రం ప్రకారమే కాంగ్రెస్ రాష్ట్రాల నిర్మాణం కొనసాగింది కూడా.

అనర్హతవల్లనే మన కోర్కె నెరవేరలేదంటే, విచారించవలసిన పనే లేదు. కాని, ఏనాడో ప్రత్యేక రాష్ట్రాలను పొందగలిగిన ఓఢ్రులకంటె, సింధీయులకంటె ఎన్నోరెట్లు ఎక్కువ అర్హత మనదే.

నిజానికి, భాషాప్రయుక్త రాష్ట్ర విభజనోద్యమాన్ని ప్రారంభించిన ఘనత మనది; దాన్ని నడిపించిన ఘనత మనది; దాన్ని ఒక ప్రబల శక్తిగా చేసిన ఘనత సయితం మనదే. అయితే, ఫలితం మాత్రం మనది కాదు.

ఏ దృష్టితో చూచినా, ఇది విడ్డూరమే. ఇందుకు ఎక్కడో ఒకచోట ఏదో ఒక లోపం వుండాలి గదా? ఆ లోపమేదో తెలుసుకోడానికి కనీసం ఇప్పుడైనా మనం గట్టి ప్రయత్నం చేయవలదా?

రాష్ట్ర సంసిద్ధికి ఇదివరలో మనకు రెండు సదవకాశాలు వచ్చాయి. మొదటిది,— 1935 నాటి ఇండియా రాజ్యాంగచట్టం సందర్భంలో; రెండవది,— 1937 లో కాంగ్రెసు రాష్ట్రాలను పరిపాలించిన సందర్భంలో.

ఈ రెండింటిలో మొదటి అవకాశం పోయినందుకు మనం చింతించ నక్కరలేదు. బానిస దేశంలో ఏర్పడగలిగింది బానిస రాష్ట్రమే. అందువల్ల మనం జాతీయ స్వాతంత్ర్యానికే ప్రాధాన్యమిచ్చాము. ఇది సహజంగా నాటి మన విదేశీయ ప్రభువులకు కోపకారణమైంది. వారి సైమన్ కమిషన్ ప్రత్యేకరాష్ట్రం కావడానికి తెలుగునాడుకే అధికార్హత కలదని నిరూపించి, "మాకు నల్లజెండాలు చూపినందుకు మీ కిది మా వాత" అన్నట్టు సింధు, ఓఢ్ర రాష్ట్రాల నిర్మాణాన్ని సిఫార్సు చేసింది.

జాతీయతకు తిలోదకాలిచ్చి, జాతీయ గౌరవం కుత్తుకను నులిమివేసి, సైమన్ కమిషన్ దలవద్వారా రాష్ట్రాన్ని సంపాదించుకొననందుకు మనం గర్వించవలసిందేకాని, అప్పుడైనా, ఒరిస్సాకు పర్లాకిమిడి రాజా వున్నట్టు, తెలుగుదేశానికి ఒక నాన్-కాంగ్రెస్ ప్రముఖుడుంటే, ఆ నాడే రాష్ట్రం సిద్ధించేదేమో!

పోతే:, 1937 లో రాష్ట్రాలను కాంగ్రెసు పరిపాలించినప్పుడు ఆంధ్రరాష్ట్రనిర్మాణానికి అడ్డుగా నిలిచినట్టిది ఈనాటివలెనే చెన్నపురిని గురించిన వివాదమే.

"ఏమైనాసరే చెన్నపురిని వదులుకోము" అని ఆనాడు మనం పట్టుదల చూపించాము. ఫలితం,—పది, పన్నెండేళ్ళతర్వాత అదే సమస్యపై అదే ప్రతిబంధకాన్ని తిరిగి ఎదుర్కొనవలసిరావడం.

ఈ పది, పన్నెండేండ్లలో ఒక ప్రపంచ మహాసంగ్రామం ప్రారంభమైంది; సమాప్తి చెందింది. దాని వల్ల మన దేశమేమి, ప్రపంచమేమి అనేక పరిణామాలను చెందింది. వీటిలో కొన్ని పురోభివృద్ధికర పరిణామాలైతే, మరికొన్ని తద్భిన్నమైనట్టివి. కాని, ఆంధ్రులకు సంబంధించినంతవరకు పురోభివృద్ధికర పరిణామాలకంటె తద్భిన్నమైనవే విశేషం. ఉదాహరణకు, యుద్ధం అవకాశంగా ఆంధ్రదేశంలో ప్రారంభమైన పెద్ద పరిశ్రమగా వేలు మడిచి చెప్పుకోడానికి ఒక్కటైనా కలదా?

యుద్ధ సమయంలో ప్రత్యేక రాష్ట్రం లేనందువల్ల మనం పొందిన నష్టాలేమో పొందాము; లేదా, పోగొట్టుకొన్న సదవకాశాలేమో పోగొట్టుకున్నాము. కాని, ఈనాటికైనా ప్రత్యేక రాష్ట్ర గమ్యాన్ని మనం సమీపించామా? లేదు. పాత చిక్కు మామూలుగానే మిగిలింది; పాత చర్చ మామూలుగానే సాగుతున్నది; పాత పట్టింపు పట్టింపుగానే నిలిచింది.

అయినప్పుడు "ఈ చీకు రామాయణానికి అంతం లేదా?" అని తోచడం సహజం కాదా?

ఆంగ్లో-ఇజ్రాయల్ ఆర్థిక చర్చలు

జులై మొదటి తేదీన ప్రారంభం

టెలవీవ్, జూన్ 26—

పాలస్తీనాలో బ్రిటిష్ ప్రభుత్వం మాండేట్ పరిసమాప్తి ఫలితంగా ఉత్పన్నమైన ఆర్థిక సమస్యలపై ఆంగ్లో-ఇజ్రాయలీ ఆర్థిక సంభాషణలు జులై మొదటి తేదీని ప్రారంభం కాగలవని నేను ఇక్కడ అధికార పూర్వకంగా తెలియవస్తున్నది.

ఇజ్రాయల్ ప్రభుత్వం నుంచి తనకు 2,80,00,000 పౌనులు రావాలని బ్రిటన్ వాదం. సుమారుగా అంతే మొత్తం బ్రిటన్ నుంచి తనకు రావాలని ఇజ్రాయల్ వాదం.

2,00,000 మంది యూదుల అస్థికల సంచయనం

యూరపులో నాజీ హింసకు బలి అయిన 2,00,000 మంది యూదీయుల అస్థికల పాత్రతో 10 000 మంది యూదీయులు నేడు టెలవీవ్ నుంచి జెరూసలెంకు ప్రధాన రహదారిమీదుగా బయలుదేరి వెళ్ళారు.

ఈ అస్థికం పాత్ర వియన్నానుంచి ఇక్కడకు విమానంలో గొనిరాబడింది.

ఆస్ట్రేలియాలో బొగ్గుగని కార్మికుల సమ్మె

అత్యవసర పరిస్థితిపై మంత్రివర్గం చర్చలు

సిడ్నీ, జూన్ 27—

నేల బొగ్గుగనులలో పనిచేసే కార్మికులు సుమారు 23,000 మంది సమ్మె ప్రారంభించడంతో నేడు ఆస్ట్రేలియాలోని బొగ్గుగనులన్నీ పనిలేకుండా వున్నవి.

సమ్మెకారణంగా బొగ్గురేషనింగ్ విధానం మిక్కిలి కఠినతరం గావించబడినందున ఇంకా అనేక వేలమంది కార్మికులకు ఇదివరకే పనిలేకుండా పోయింది.

కొంత కాలంగా బొగ్గుగనుల కార్మికులు సమ్మెచేయదల్చుకున్నామని బెదిరిస్తున్నారు. కాని ఇప్పుడు వారు నిజంగా సమ్మె ప్రారంభించడంతో ఇంతవరకు విద్యుచ్ఛక్తి రేషనింగు అమలులో లేని రాష్ట్రాలు దానిని రేషన్ చేయడానికి సన్నాహాలు చేసుకొన్నవి. రేషనింగ్ అమలులో వున్న రాష్ట్రాలు తమకు గల బొగ్గు నిల్వలు మరి కొంతకాలంపాటు సరిపోయే నిమిత్తం బొగ్గురేషనింగును మరింత కఠినతరం గావించుకొన్నవి.

తమ వేతనాలను హెచ్చించి, పనిగంటల నిబంధనలను సవరించాలని కార్మిక వర్గాలు చేసిన ప్రతిపాదనలకు గనుల యజమానులు నిరాకరించినందున కార్మికులు సమ్మె ప్రారంభించారు.

ఈ అత్యవసర పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం ప్రధాని మిస్టర్ ఛిప్లీ నేడు కాన్‌బెర్రాలో మంత్రివర్గ సమావేశం జరిపారు.

ఆస్ట్రియా సమస్యపై ఆంగ్లో-యుగోస్లావ రహస్య రాయబారాలు

"ప్రావ్దా" ఆరోపణ

లండన్, జూన్ 28—

పారిస్‌లో ఇటీవల అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు సాగించిన చర్చలనుబట్టి ప్రెసిడెంట్ ట్రూమన్ పాశ్చాత్య రాజ్యాలుకూడా జర్మనీని విచ్ఛిన్నం చెయ్యాలనే విధానాన్ని విరమించుకొన్నట్లు స్పష్టమయిందని "ప్రావ్దా" పత్రిక సంపాదకీయ వ్యాసాన్ని పేర్కొంటూ మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు మూడు కూడా పోట్స్‌డాం ఒడంబడికపట్ల తమకుగల ప్రాతికూల్య వైఖరిని వదులుకొన్నవని పత్రిక అన్నది.

క్రోట్, స్లోవిన్ మైనారిటీల రక్షణకు ఆస్ట్రియానుంచి హామీపొందడానికి, యుగోస్లావియాకు తన భూభాగంలోగల ఆస్ట్రియన్ ఆస్తులను వశపరచుకొనడానికి విదేశాంగమంత్రులు నిర్ణయించుకొన్నారని, యుగోస్లావియా, బ్రిటన్, అమెరికాలతో ఈ సందర్భాన రష్యాకు తెలియకుండా రహస్యంగా రాయబారాలు జరిపిందనీ కూడా "ప్రావ్దా" అన్నది.

బ్రిటన్, యుగోస్లావియాల మధ్య 1947 లో గోప్యంగా చర్చలు జరిగినవనికూడా ఈ పత్రిక ఆరోపించింది.

క్రోట్ కమ్యూనిస్టు పార్టీనుంచి 600 మంది బహిష్కృతి

బెల్‌గ్రేడ్, జూన్ 28—

క్రోషియన్ పొలిట్‌బ్యూరో సభ్యుడు అంటన్ బిల్లార్ వ్రాస్తున్నదానినిబట్టి కోమిన్‌ఫారముకు అనుకూలంగా వ్యవహరించినందుకు 84 000 మంది సభ్యులు గల క్రోషియన్ కమ్యూనిస్టు పార్టీనుంచి 600 మంది బహిష్కరించబడ్డారని తెలుస్తున్నది.

యూగోస్లావ్ కమ్యూనిస్టుపార్టీలో కోమిన్‌ఫారమ్ సంస్థకు అనుకూలంగా వున్నవారి తొలగింపు గత జనవరి మాసంనుంచీ జరుగుతున్నది.

రాజరికవాదులకు శిక్ష

బెల్‌గ్రేడ్, జూన్ 28—

దక్షిణ సెర్బియాలోని నిషోలో ఎనమండుగురు రాజరికవాదులకు ప్రస్తుతపు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికై కుట్ర చేసినందుకు ఒకటి మొదలు 12 సంవత్సరాల వరకు జైలుశిక్ష విధించబడింది

బెర్లిన్ రైలు కార్మికుల సమ్మె విరమణ నేడే

బెర్లిన్, జూన్ 28—

సమ్మెచేస్తున్న పశ్చిమబెర్లిన్ రైలు కార్మికుల ట్రేడ్ యూనియన్ నాయకులు మంగళవారం నాటితో అయిదు వారాల సమ్మెను ముగింప చేయడానికి నేడు ఏకగ్రీవంగా నిర్ణయించుకొన్నారు.

పశ్చిమ యూరోపియన్ రాజ్యత్రయం సేనానులు నిన్న చేసిన సూచనే యూనియన్ కార్యవర్గం ఈ విధంగా నిర్ణయించడానికి కారణమయింది.

మద్రాసు, జూన్ 27—

1921 వ సంవత్సరం తర్వాత స్థాపించబడిన ప్రాథమిక పాఠశాలల నిర్వహణలో మద్రాసు కార్పొరేషన్‌కు 1949-50 సంవత్సరానికి ప్రభుత్వం రు 42,933 లు గ్రాంటు మంజూరు చేసింది. దీనిలో రు 1,730 లు వృత్తి విద్యాబోధనక్రింద ఖర్చవుతుంది.

జర్మనీనుంచి యంత్రాల తొలగింపు

కాందిశీకుల బ్రతుకుతెరువుకు భంగకరమని హెచ్చరిక

ఓలెన్‌హాసెన్ (బ్రిటిష్ జర్మనీ మండలం), జూన్ 28—

"యుద్ధనష్ట పరిహారం పేరుతో పశ్చిమ మండలాల ప్రభుత్వం ఫ్యాక్టరీ యంత్రాలను తొలగిస్తున్న విధానం లక్షలాదిగావున్న తూర్పు జర్మన్ కాందిశీకుల బ్రతుకుతెరువుకు మిక్కిలి అరిష్టదాయకంగా పరిణమించగలద"ని ఇక్కడ సోషల్ డెమొక్రాట్ నాయకులు నేడిక్కడ జరిగిన కాందిశీకుల సమావేశంలో హెచ్చరించారు. సమావేశానికి నాలుగు వేలమంది హాజరైనారు.

జర్మనీ తూర్పు సరిహద్దు విషయమై ఏర్పడిన వివాదాన్ని తాము పారిస్‌లో జరిపిన సమావేశంలో అగ్రరాజ్య పశ్చిమ విదేశాంగ మంత్రులు పరిష్కరించజాలక పోయినందుకు ఈనాయకులు వారిని తీవ్రంగా విమర్శించారు కూడా.

ప్రజాస్వామ్య లక్ష్యప్రాప్తికి భారతదేశ పురోగమనం

శ్రీమతి విజయలక్ష్మి వివరణ

న్యూయార్క్, జూన్ 28—

అమెరికాలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మీపండిట్ నేడు న్యూయార్క్ రేడియోలో ప్రసంగిస్తూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించి, ప్రస్తుతం దానిని ప్రజాస్వామ్య లక్ష్యం వైపుకు కొనిపోతున్న నాయకశ్రేష్ఠులు భారతదేశానికి విధి నిక్షేపంవంటివారని, వీరి సారధ్యం క్రింద ఈ లక్ష్యసాధన జరగగలదనీ వక్కాణించింది.

"మహాత్ముని నిర్యాణానంతరపు భారతదేశం" అనే విషయంగురించి శ్రీమతి విజయలక్ష్మి ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నది:

"మా నాయకులకు నాయకుడు గాంధిమహాత్ముడు. ఆయనే భారతజనకుడు. ఆయననిర్యాణం చెందిన కొద్దికాలంలోనే అనేక విషమ సమస్యలు సమ్ముఖించినమాట నిజం. కాని, ఎదురాడన్నప్పటికి వున్నతాదర్శం విషయమై మాత్రం మేమెన్నడూ ఏమరలేదు.

"అందువల్ల, ప్రపంచ ప్రజలందరు భారతదేశంపట్ల యోగ్యులనిగుర్తించాలని నా అభ్యర్థన. అక్కడ సాగుతున్న మహోద్యమం ఒకరోజున ప్రపంచానికి ఆశాజ్యోతి కావచ్చు."

వాషింగ్టన్, జూన్ 25—

ఇక్కడి ఇండియా రాయబారి కార్యాలయంలో ఆహారశాఖ సలహాదారు శ్రీ ఎన్. శ్రీ అయ్యంకర్ అంతర్జాతీయ ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘంస్థాయి సంఘంలో సంబంధకర్తగా ఎన్నుకోబడ్డారు.

తెలుగు జిల్లాలలో రేషనింగ్

విజయవాడ, రాజమహేంద్రవరం, గుంటూరు, చీరాల, ఒంగోలు, పెద్దాపురం, నర్సారావుపేటలలో

మద్రాస్, జూన్ 27—

మద్రాసు ప్రభుత్వం ఆహార శాఖామంత్రి మిస్టర్ రోసివీనోరియా, నేటి అసెంబ్లీ సమావేశంలో మిస్టర్ ఎమ్. ఎ. సలాం ప్రశ్నకు సమాధానం చెబుతూ రాజమండ్రి పెద్దాపురం (తూర్పు గోదావరి జిల్లా) విజయవాడ (కృష్ణాజిల్లా) గుంటూరు, చీరాల, ఒంగోలు, నర్సారావుపేట (గుంటూరు జిల్లా) లలో రేషనింగ్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు

మిగులు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో కొన్ని నెలలో మాత్రమే ఏర్పడనున్న ఆహారం కొరతను తీర్చడానికి రేషనింగ్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వ నిశ్చయించిందని, అందుకిలాగు ఈ ప్రాంతాలు ఎన్నిక చెయ్యడం జరిగిందని కూడా చెప్పబడింది

మిస్టర్ సలాం:— ఈ విషయంలో కేంద్రం సూచనలను అంగీకరించడం మినహా రాష్ట్ర ప్రభుత్వం చేయతగినది ఏమీలేదని భావించవచ్చునా?

సమాధానం:— రాష్ట్ర - కేంద్ర ప్రభుత్వాలు ఆమోదించిన స్కీము ననుసరించే ఈ నిర్ణయం జరిగింది

మిస్టర్ హమీద్ ఖాన్:— రేషనింగ్ అంటే, తరుగు, మిగులు జిల్లాలు అనే భేదం పాటించకుండా అన్ని జిల్లాలలోనూ దీనిని అమలుపరచడం అని అర్థంకదూ?

సమాధానం:— ప్రస్తుతానికి మేము ఈ విధానాన్ని అనుసరిస్తున్నాం.

పంచాయతీల బిల్లు

జాయింటు సెలక్టుకమిటీ పరిశీలనకు పంపాలని మంత్రిశ్రీ చంద్రమౌళిగారిచే అసెంబ్లీలో ప్రతిపాదన

మద్రాసు, జూన్ 27—

పంచాయతీ బిల్లును జాయింటు సెలక్టుకమిటీ పరిశీలనకు పంపించాలని కోరుతూ మద్రాసు ప్రభుత్వం స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కె. చంద్రమౌళిగారు నేటి మద్రాసు అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదించారు.

జాయింటు సెలక్టు కమిటీలో 30 మంది సభ్యులు, వీరిలో 20 మంది అసెంబ్లీనుంచి 10 మంది లెజిస్లేటివ్ కౌన్సిల్ నుంచి నియమింపబడతారు.

తరువాత మిస్టర్ రజాఖాన్ లేచి, ఈ బిల్లుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనవలసి వుంటుందని ప్రతిపాదించగా దానిని మిస్టర్ ఎస్. పి. గులాం బలపరిచారు.

బిల్లును ప్రతిపాదిస్తూ మంత్రి శ్రీ చంద్రమౌళిగారు బిల్లులోని ప్రధాన సూత్రాలను, ముఖ్యవిషయాలను వివరంగా తెలియజేస్తూ, దేశంలో పరిపాలనా నిర్వహణకు కాలానుగుణ్యంగా జరిగిన పరిణామాలను పేర్కొన్నారు.

గ్రామీణ సంస్కృతిని పునరుద్ధరించడం అనేది జాతీయ కాంగ్రెసు కార్యక్రమంలో మొదటి విషయమని, దేశ పరిపాలనావ్యవస్థలో గ్రామం అనేది పరిపాలన దృష్ట్యా ఒక యూనిట్ వుండాలని అందరూ అంగీకరిస్తున్న విషయమేనని అంటూ చెన్నరాష్ట్రంలో 7,200 పంచాయతీలు వున్నవని, వానిలో 874 మాత్రమే మెజరు పంచాయతీలని తెలియజేశారు.

500 జనాభాకు పైగల ప్రతిగ్రామంలోనూ నిర్బంధంగా పంచాయితీనిర్మాణం జరుగుతుందని ఈ విషయంలో స్థానికప్రజల, అధికారుల అభీష్టానికి వదిలివేయడం జరగదని అన్నారు.

ఈ బిల్లు శాసనం అయిన రెండు సంవత్సరాలలో రాష్ట్రం అంతటా పంచాయతీలు నెలకొనగలవని తాము తలిస్తున్నామని తెలియజేశారు.

తరువాత బిల్లులోని ప్రధాన విషయాలను వివరించారు. పంచాయతీలకు గల అధికారాలను తెలియజేశారు. పంచాయతీల ఆర్థిక స్వాస్థ్యానికి ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను పేర్కొన్నారు.

బిల్లులోగల లోపాలను సవరించి, సౌష్ఠవమైన పంచాయతీల నిర్మాణానికి తోడ్పడవలసిన బాధ్యత సభ్యులమీద వున్నదని అన్నారు.

పిమ్మట మిస్టర్ సలాం మాట్లాడుతూ ఆహార సంఘాల నిర్మాణం జరిగినప్పటి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని అన్నారు. కోర్టుల్ బోర్డ్సు ఇన్స్పెక్టరుకు ఎక్కువ అధికారాలు యివ్వడం సమంజసం కాదని హెచ్చరిక చేశారు. కమ్యూనిస్టుల బెడద హెచ్చుగావున్న నేటి పరిస్థితులలో తమ అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు అప్పగింత పెట్టడం ఎంతవరకు మంచిదో ఆలోచించాలని కూడా అన్నారు.

తరువాత చెట్టినాడ్ రాజా మాట్లాడుతూ తాలూకా బోర్డులను తిరిగి పునర్నిర్మాణం చేయాలని యాచించారు. ఇదివరలో ఆ బోర్డులను రద్దుచేసినందుకే జస్టిస్ పార్టీ జనరల్ ఎన్నికలలో ఓడిపోవడం జరిగిందని అన్నారు. కనక పంచాయితీ బిల్లును గురించి ముందుగా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడం మంచిదని సూచించారు.

శ్రీ మునగాల పట్టాభి రామయ్యగారు మాట్లాడుతూ బిల్లును తప్పకుండా వెంటనే అమలు పరచాలని అంటూ రైత్వారీ పద్ధతిని కూడా రద్దుచేసి, వర్గరహిత సమాజ నిర్మాణానికి గ్రామ పంచాయతీలు సహాయకారి కాగలవని పేర్కొన్నారు.

శ్రీ జి. వెంకటనారాయణరెడ్డిగారు మాట్లాడుతూ బిల్లు ప్రధాన సూత్రాలకు తన ఆమోదాన్ని తెలియజేశారు. గ్రామీణులకు విద్య, విజ్ఞాన సౌకర్యాలు వెంటనే కలగజేయాలని సూచించారు

పిమ్మట సభ్యులు ఫలహారాలకు లేచారు.

ప్లైవుడ్ విమానంలో ప్రయాణం

డార్విన్, జూన్ 26—

ఇద్దరు స్విట్జర్లెండ్ దేశస్థులు నేడు ఒక ప్లైవుడ్ విమానంలో నేడిక్కడకు చేరుకున్నారు. 35 దేశాలమీదుగా వీరు సాగించిన ఈ ప్రయాణానికి మూడు నెలలు పట్టింది.

ఆ విమానం బరువు 925 పౌనులు మాత్రమే. గంటకు 150 మైళ్ళకంటె వేగంగా వెళ్ళలేదు. యూరప్ నుంచి ఆస్ట్రేలియాకు వచ్చిన విమానాలలో చాలా చిన్నది ఇదే.

దక్షిణాఫ్రికా పౌరసత్వపు బిల్లు

పార్లమెంటులో కంటె వెలుపలనే ప్రతిఘటన విశేషంగా వున్నదట

కేప్‌టౌన్, జూన్ 25—

దక్షిణాఫ్రికా పౌరసత్వపు బిల్లుకు వ్యతిరేకంగా బయలుదేరిన తీవ్రమైన ఆందోళన అనతికాలంలోనే గల్లంతయిపోయినప్పటికి మలాన్ ప్రభుత్వంపై ఏవిధంగా పరిణమించగలదో ఇంకా అప్పుడే చెప్పగలగడం కష్టమే.

గత శుక్రవారం రాత్రి ఈ బిల్లు ఒక్కవోటు మెజారిటీతో పార్లమెంటు సమ్మతిని పొందింది. సోమవారంనాడు కమిటీ పరిశీలనకు పంపడానికి సిద్ధంచేయబడవచ్చు.

పార్లమెంటులో బిల్లుపై వచ్చిన ప్రతిఘటనకు, దేశమంతటా జరిగిన ప్రతిఘటనకు చాలా వ్యత్యాసం వున్నది.

పార్లమెంటులో జనరల్ స్మట్స్ నాయకత్వం క్రింద పనిచేస్తున్న అధికార యుక్తమైన ప్రతిపక్షం యునైటెడ్ పార్టీ బిల్లులోని కొన్ని వివరాలపట్ల అభ్యంతరం తెల్పినప్పటికి బిల్లును సూత్రప్రాయంగా ఆమోదించింది.

ఇంక, దేశమంతటా ఈ బిల్లుకు వ్యతిరేకంగా జరిగిన నిరసనోద్యమంలో దక్షిణాఫ్రికా పౌరులకు దక్షిణాఫ్రికా పౌరసత్వం, బ్రిటిష్ పౌరసత్వం కూడా యథాప్రకారంగా వుండాలని ఉద్ఘాటించబడింది.

ఈ విషయమై ప్రజాభిప్రాయాన్ని రూఢిగా తెలుసుకోవాలంటే అది ఒక్క ఎన్నికలు జరపడంద్వారా మాత్రమే సాధ్యంకాగలదు.

వివిధ పక్షాలు బిల్లుపట్ల ప్రదర్శిస్తున్న వైఖరిని బట్టి అనిశ్చితపక్ష చర్యకు సుముఖంగానే వున్నట్టు స్పష్టమౌతున్నది.

ఏమైనా ఈ కొత్త బిల్లు పరీక్ష ఆరుమాసాలవరకు అమలు పరచబడక పోవచ్చు.

చంద్రనగర్ దినోత్సవం

పుదుచ్చేరి సభలో దుండగుల అల్లరి

పుదుచ్చేరి, జూన్ 27—

చంద్రనగర్ దినోత్సవం జరపడానికి నిన్న సాయంకాలం జరిగిన బహిరంగ సమావేశంలో దుండగులు జరిపిన అరాజక చర్యల కారణంగా ఏడుగురికి గాయాలు తగిలాయి.

ఈ సమావేశాన్ని నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ వారు ఏర్పాటుచేశారు

ఆకోలాలో మతకలహం

ఒకని మరణం: 9 గురికి గాయాలు

నాగపూర్, జూన్ 28—

నిన్న బేరార్‌లోని అకోలా పట్టణంలో మత కలహం వలన ఒకరు మరణించారని, తొమ్మండుగురు గాయపడినారని యిచ్చటకు చేరిన అధికార వార్తలద్వారా తెలుస్తున్నది.

శుక్రవారం సాయంత్రం కొందరు ఒక ఆవును చంపారనే వార్త వినగానే అల్లరులు ప్రారంభమై, అంగళ్ళుకూడా దోచుకోబడినాయి. అధికసంఖ్యాక వర్గంవారు హర్తాలు చేసి ఊరేగింపు జరిపారు. పోలీసు బందోబస్తు చేయబడినప్పటికి కొన్నిచోట్ల ఘర్షణలు జరిగాయి. పోలీసులు కొందరిని అరెస్టు చేశారు. ప్రస్తుతం పరిస్థితులు ప్రశాంతంగానే వున్నాయి.

ఒరిస్సా చేనేతవస్త్రాలకు స్వీడన్ మెప్పు

కటక్, జూన్ 25—

ఈ సంవత్సరం మొదట్లో స్వీడన్‌లో జరిగిన భారత వస్తు ప్రదర్శనలో ఒరిస్సా చేనేత వస్త్రాలను స్వీడన్ ప్రజలు చాలా మెచ్చుకున్నట్లు తెలిసినది. వీటి నమూనాలు స్టాక్‌హోంలోని నేషనల్ మ్యూజియంలో భద్రపరచబడినాయి.

అడ్వర్టైజ్‌మెంట్లపై పన్ను బిల్లు

ఉపసంహరించుకోవాలని పండిట్ నెహ్రూ మద్రాసు ప్రభుత్వాన్ని కోరారా?

మద్రాసు, జూన్ 27—

పత్రికల ప్రకటనలపై పన్ను బిల్లును ఉపసంహరించుకోవలసిందని ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మద్రాసు ప్రభుత్వానికి వార్తవచ్చినమాట వాస్తవమేనా అని నేటి ఉదయం మద్రాసు అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నల సమయం అయిన వెంటనే శ్రీ టి. నటేశన్ మద్రాసు ప్రధానిని ప్రశ్నించారు.

ఇంతలో స్పీకర్ శ్రీ శివషణ్ముగంపిళ్లే జోక్యం కలిగించుకొని ఇలాటి విషయాలలో ప్రశ్నించదలచిన సభ్యులు ప్రధానికి మొదటనే నోటీసు పంపాలని, ఆ నోటీసును తాను ప్రధానికి అందజేస్తానని అన్నారు. శ్రీ నటేశన్‌గారు లేచి నిలుచుకోగా, అడ్జర్నమెంట్ ప్రతిపాదనను చేశానేమోనని భ్రమపడ్డానని ఆయన వివరించారు. అయినా శ్రీ నటేశన్ ప్రశ్నకు ప్రధాని జవాబు ఇచ్చే పట్టయితే తనకు ఆక్షేపణ లేదని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ప్రధాని న్యాయశాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్‌తోను, ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీ భక్తవత్సలంతోను సంభాషిస్తున్నందున కొన్ని సెకండ్లవరకు ప్రభుత్వ పక్షం నుంచి జవాబు రాలేదు.

ఏదైనా సమాధానం చెబుతారా అని స్పీకర్ ప్రధాని ప్రశ్నించగా, వ్యక్తిగతంగా ఎన్నో జాబులు నాకు వస్తూవుంటవి. వాటిని గురించి సభ్యులకు వివరించలేను అని ప్రధాని అన్నారు.

ట్రిప్లికేన్ బీచ్‌లో కారు ప్రమాదం

రెండు చిన్నకార్లు ఢీ కొనగా ఆరుగురికి గాయాలు

మద్రాసు, జూన్ 26—

ట్రిప్లికేన్ బీచ్‌లో మెరీనా రోడ్డు, పైక్రాఫ్ట్స్ రోడ్డు జంక్షన్‌లో నేటి సాయంకాలం రెండు చిన్న కారులు ఢీకొనడంవలన ఒక యూరోపియన్ ఇంజనీరుకు తీవ్రంగా గాయాలు తగిలినవి. మరి అయిదుగురు స్వల్పమైన గాయాలతో తప్పించుకొనగలిగారు.

సరియస్ జాక్స్ అండ్ కంపెనీ ఇంజనీర్ మిస్టర్ వి బోయర్ తన కారులో మెరీనా రోడ్డు వెంట వెళుతున్నారు. పిలాసాం అండ్ కంపెనీకి చెందిన మరొక కారులో డ్రైవర్‌తోసహా అయిదుగురు పైకారుకు ముందుగా వెళుతున్నారట. ప్రెసిడెన్సీ కాలేజీముందు పిలాసాం కంపెనీ కారు పైక్రాఫ్ట్స్ రోడ్ ప్రవేశించబోతూవుండగా, యూరపియన్ ఇంజనీర్ కారు దానిని ఢీకొని, "బస్సు స్టాపు సైన్ బోర్డును" పడగొట్టి, బస్సు ప్రయాణీకుల షెల్టర్‌లోనికి దూసుకొని, ప్రెసిడెన్సీ కాలేజీగ్రౌండ్ గోడను కొట్టుకొన్నదని తెలుస్తున్నది. కారులోవున్న ఇంజనీరుకు తలమీద తీవ్రంగా గాయాలు తగిలినవి.

రెండవకారు బోల్తాపడింది. దీనిలోని డ్రైవరుకు, మిగిలిన ప్రయాణీకులకు గాయాలు తగిలినవి.

వెంటనే పోలీసులు, అంబ్యులెన్సు అక్కడకు వచ్చి గాయపడినవారిని జనరల్ ఆసుపత్రికి చేర్చారు. ట్రాఫిక్ పోలీసులు తగిన దర్యాప్తు చేస్తున్నారు.

మద్రాసులో నీటిసప్లై హెచ్చింపు

మద్రాస్, జూన్ 27—

మద్రాసు నగరంలో నిన్నటినుంచి మరొక 10 లక్షల గాలనుల నీటిసప్లై హెచ్చించబడినది. ఇదివరకంటె మరొక గంటసేపు అధికంగా నీరు సప్లయి చేయబడుతున్నది. ఈ మధ్య సప్లయి తగ్గించబడినప్పుడు 13.14 మిలియన్ల గాలనుల నీరుసరఫరాచేయబడింది. ఇప్పుడు 15.1 మిలియన్ల గాలనులు లభిస్తున్నది. ఈరోజు రెడ్‌హిల్స్ చెరువు నీటిమట్టం 35.28 అడుగులు వున్నది.

గోవా జైల్‌లో ఇండియన్ డిటెన్యూ మరణం

బొంబాయి, జూన్ 28—

గోవా జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వామన్ దేశాయ్ నేడొక ప్రకటనచేస్తూ, గోవాలో డిటెయిన్ చెయ్యబడిన భారతీయ పౌరుడు శ్రీ దేశపాండే మరణం గురించి ఇండియా ప్రభుత్వం తక్షణమే దర్యాప్తు చెయ్యాలని కోరారు. పాంజిమ్ జైలులో శ్రీ దేశపాండేను పోలీసులు నిర్దయగా కొట్టగా చనిపోయాడని శ్రీ దేశాయ్ ఆరోపించారు.

వ్యాపార పద్ధతులపై వ్యవసాయం

బొంబాయి వర్తకుని సలహా

నాగపూర్, జూన్ 25—

జమీందారీ భూములను చిన్నచిన్న వ్యవసాయదారులకు పంచే దానికంటె ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని వ్యాపార పద్ధతులపై పెద్దయెత్తున కృషి చేస్తే మన వ్యవసాయం బాగా అభివృద్ధి చెందగలదని బొంబాయి పారిశ్రామికవేత్త శ్రీ రతన్ హిరాచంద్ ఇక్కడ జరిగిన సభలో ఉపన్యసిస్తూ చెప్పారు. ఇలాచేస్తే ఎలక్ట్రిక్ మోటార్లు, పంపులు ఎక్కువగా వాడేందుకు వీలవుతుందని ఆయన పేర్కొన్నారు.

శరణార్థుల ఆస్తిపాస్తుల చర్చలలో ప్రతిష్టంభన

—కరాచీ రాయబారాల వైఫల్యం

కరాచీ, జూన్ 28—

శరణార్థుల ఆస్తిపాస్తులను గురించి ఇండో-పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధులు ఇక్కడ జరుపుతున్న సంప్రతింపులలో పూర్తిగా ప్రతిష్టంభన ఏర్పడింది. ఇండియా ప్రభుత్వప్రతినిధులు రేపు ఉదయం విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లిపోతున్నారు.

నేటి మధ్యాహ్నం కరాచీలో జరిగిన ఉభయ డొమినియన్ ప్రతినిధుల సమావేశంలో శరణార్థులకు సంబంధించిన భూముల విషయంలోను, పట్టణాలలోగల స్థిరాస్తుల విషయంలోను దీర్ఘకాలపు ఒడంబడికలు కుదరలేదని ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సంయుక్త ప్రకటన నేటిరాత్రి ఢిల్లీనుంచి వెలువడింది.

ఆ ప్రకటన వివరాలివి:—

"శరణార్థుల ఆస్తిపాస్తుల విషయమై కొంతకాలం చర్చలు జరిపినమీదట లోగడ వాయిదా వేయబడిన ఇండో—పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం నేటి సాయంత్రం 3.30 కు మరల ప్రారంభమైంది. దాదాపు రెండున్నర గంటలసేపు చర్చలు జరిగాయి. ఈ చర్చలకుముందు ఉభయ ప్రతినిధుల నాయకులు కలుసుకొని కొన్ని విషయాలను గురించి చర్చించుకున్నారు. శరణార్థుల భూముల విషయంలో నైతేనేమి, పట్టణాలలో వున్న స్థిరాస్తుల విషయంలో నైతేనేమి దీర్ఘకాల పరిష్కారం నిమిత్తం ఒడంబడికలు కుదరలేదు. జామిన్దారు జరిపిన సంభాషణలను గురించి వారు త్వరలో ఒక ప్రకటన చేయవచ్చు. జనవరినెలలో చేసుకున్న ఒడంబడికను అమలు జరపడంలో ఉభయత్రా కల చిక్కులను గురించి పరస్పరం తెలుసుకొనడం మాత్రమే సాయంకాల సమావేశంలో జరగాలని నిశ్చయించుకున్నారు. ఈ నిశ్చయం మేరకు ఈ సమావేశంలో ఉభయపక్షాల కష్టనిష్ఠూరాలను గురించి విచారణ జరిగింది.

సమావేశానంతరం ఉభయ ప్రతినిధులు ఒక సంయుక్త ప్రకటన చేశారు. దానిలో క్రింది విధంగా పేర్కొనబడింది:—

"లోగడ ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకున్న నిర్ణయాలను, అమలుపరచిన విధానాలను సవిస్తరంగా పరిశీలించబడినవి. తక్కిన నిర్ణయాలతోపాటు, ఉభయ రాష్ట్రాలకూ లాభకరమైన క్రింది నిర్ణయాలుకూడా అంగీకరించబడినవి —

(1) చేపలు, కూరగాయలు, వంటచెరకు, వెదుళ్ళు, మామిడికాయలు తూర్పు బెంగాల్ నుంచి పశ్చిమ బెంగాలుకు ఎగుమతి చేయడంలో ఏలాటి నిర్బంధాలు లేవని స్పష్టపరచబడినవి. తూర్పు బెంగాల్ నుంచి చేపలను ఎగుమతి చేయడంలో సుంకాల నిర్బంధం లేదనికూడా పునరుద్ఘాటన చేయడం అవసరమని నిశ్చయించబడింది తూర్పు బెంగాల్ నుంచి పశ్చిమ బెంగాలుకు ఎగుమతి చేయడంపై మాత్రం పాకిస్థాన్ ప్రభుత్వం పుత్తరువు ప్రకారం నిర్బంధం కలదు.

(2) ఉభయరాష్ట్రాల శైదీలను సాధ్యమైనంత త్వరలో బదిలీ చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు నెలకొల్పబడింది. ఈ విషయం రేపు నిబంధనకు ముందున్న శైదీల విషయంలో కూడా వర్తించగలదు. శైదీల కుటుంబాలు క్రమంగా పరస్పర రాష్ట్రాలకు వలసవచ్చేవుంటేమాత్రం ఈ బదిలీ జరగదు.

(3) రాంకానోటసులు తయారుచేయడాన్ని అరికట్టడానికి, వాటిని ఉభయ రాష్ట్రాలలోను చెలామణి చేయడం ఆపివేయడానికి ఒక నిర్బంధవిధి విధించాలని నిర్ణయించబడింది.

ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, పాకిస్థాన్ ప్రతినిధి వర్గ నాయకుడైన మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌తో నేటి పుదయం సంభాషించారు. పిదప ఉభయ ప్రతినిధివర్గాలు మధ్యాహ్నం 2.30 గంటలసేపు పవిస్తరంగా చర్చలు జరిపాయి.

ఢాకా ఒడంబడిక

ఢాకా, జూన్ 28—

తూర్పు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు ఈ నెల 13 వ తేదీనుంచి జరుపుతున్న సంప్రతింపుల విన్నటితో సమాప్తమైనవి

GOVERNMENT OF INDIA

DISPOSALS

వేలం అమ్మకాలు

1. వేలం జరిగే స్థలం: రాయపూర్ (సి. పి) ఆ. ఎస్. డి. తేదీ, వేళ: 1949 వ సంవత్సరం జూలై నెల 13 14,15 తేదీలలో (బుధ, గురు, శుక్రవారాలు) ఉదయం 8 గంటలకు.

స్టోర్సు: మిగిలిపోయిన పోడియమ్ సైక్లోపేల్; కల్టింగ్‌సాట్; కాన్వాస్; పైజులు వారీగా తేలుపామగ్రి; హాండిల్ చెస్ట్ 8"; డ్రిల్స్ డైమండ్ పాయింటెడ్ టావర్‌షాంక్; పైజువారీగా స్పేక్లర్లు; అగర్‌ఎర్త్ 16" ఎక్స్‌టెన్షన్ బ్లేడ్స్‌తోపహా బో లాంపులు, కమ్మరం పనిముట్లు ఎలెక్ట్రిక్ కేబిల్ వాల్వులు, ఎలెక్ట్రికల్ పనిముట్లు, టెలిఫోన్ భాగాలు, మేకులు; గొట్టెందాపు, పెల్లర్ల ఎకికరాలు; హింజస్, 18".2814 నెంబర్లు; రకరకాల వాటర్ హోస్‌పైప్ 1000 నెంబర్లు కౌంటింగ్ మిటలోట్లు, అస్‌బెస్టాస్; కాంపౌండ్ పికింగ్‌గ్లస్ నట్ట్యూబ్; కార్డేటు మనిల్లా హౌదిమ్ జాకెట్లు 7" × 6"10/3 × 24 × 30 బండిల్స్ వాట్సురిప్లెక్సు; వాట్సప్రమ పగైరా వాపర్ డైమండ్ కర్వ్డ్ గల్వనైజ్డ్ 5/16", బ్లాక్ కప్పేలకు ఉపయోగపడే తాళ్ళకట్టలు; రంగుల పెయింట్లు. బెటుమెన్లం హీజర్లు, వాటర్ డెవెరీ హౌస్ 1" ఒకటిన్నర అడుగుల పొడవునైగాకలవు. క్రాకెట్లు గల స్టాపులు 3 × 12½" పెట్లు 2922; గ్యాంగ్‌బోర్డులు 68 నెంబర్లు రిబ్బనులు 16 నెంబర్లు; టింబిరీహార్డ్ రకరకాల పైజులు 33505 వగైరా. వగైరా.

గమనిక: మిగతా సొమ్ము వేలం జరిగిన మూడురోజులలో చెల్లించాలి స్టోర్సు 1949 జూలై ఆఖరులోగా తీసుకువెళ్ళాలి

2 వేలం జరిగే స్థలం: కాన్పూరు, సెంట్రల్ ఆర్డినెన్సు డిపో. తేదీ. వేళ: 1949 జూలై 18,19 తేదీలు (సోమ, మంగళవారాలు) ఉదయం 9 గంటలకు.

స్టోర్సు: మిగిలిపోయిన బుష్ వలలు, ఓ. జి 19129 నెంబర్లు షేల్సు డెకరేటెడ్ 1100 నెంబర్లు; టాంకు కాన్వాస్ బోర్సులిలి అండ్ ఎస్. జైన్ బాడీలు: గూడ్సు ధరించే హ్యాట్ పీలు ఎస్ ఎస్. 3 హెవీ. తెప్పలపెన్ని మేకోట్లు, మ్యాజాలుష్ ఏరులు, యూనివర్సల్ దాగర్లు; స్ప్రెడర్సు పీల్డ్‌బాడీ స్ప్రెడర్; స్ప్రెడర్సు అవింగ్ పోల్సు కోవర్సు శిప్; బూట్ లక్సీకెర్; బూ. కు రబ్బర్ పీస్ 7265 జతలు, పైజావాన్ - 4574 జతలు; టాంక్ ప్యూజ్, జుక్కర్ల్ ఆయిల్ కాంపోనెంట్సు; చిన్న నపులు, రేటాలు, డిష్‌లు; కప్పులు, స్ప్రేయర్‌గన్ లివర్లు 12 అడుగులు, ఇత్తడి తూకపు రాళ్ళు పీట్లు కొలబద్దలు వగైరా. వగైరా.

3. వేలం జరిగే స్థలం: చోయిక్, వెహికల్సు డిపో తేదీ 20-7-49 (బుధవారం, ఉదయం 8 గంటలకు స్టోర్సు: మిగిలిపోయిన సుమారు 300 నెంబర్లు ఎం టి. 3. టన్నులు; 30 హంగ్రెడ్ వెయిట్లు 15 హంగ్రెడ్ వెయిట్లు; ట్రక్కులు, లారీలు; ట్రెయిలర్లు, మోటారు సైకిళ్ళు వగైరా.

4 వేలం జరిగేచోట: ఢిల్లీ కంటోన్‌మెంటు వెహికిల్సు డిపో తేదీ వేళ: 1949 జూలై 25 26 తేదీలు (సోమ, మంగళవారాలు) ఉదయం 9 గంటలకు స్టోర్సు: మిగిలిపోయిన వస్తువులు అదనంగా మిగిలివున్న సుమారు 300 వెహికిల్సు చవర్‌లెట్; ఫోర్డ్, స్టుడిబేకర్; డార్ట్‌క్రాఫ్ట్; ట్రాన్స్‌పోర్ట్ ట్రక్సు; వించ్‌మౌంటెడ్ వెహికిల్సు; ఇండియన్ వాయర్ ఎన్‌ఫీల్డ్; వ్యాన్; ఏరియల్; బి. ఎస్. ఏ మోటర్ సైకిల్సు. అనేక ట్రెయిలర్సు.

వేలం పాడేవారు: 1. మెసర్సు గోపీచంద్ అండ్ సన్సు, వారీ బజార్, కాశీ. 1 వ నెంబరు వేలం వేస్తారు.
2. మెసర్సు సోహన్‌లాల్ అండ్ సన్సు, ది మాల్; కాన్పూరు 2 వ నెంబరు వేలం వేస్తారు.
3 మెసర్సు బి ఎస్. రంజిదాస్ అండ్ కంపెనీ 278, ఎస్ప్లనేడ్, ఢిల్లీ. 3 వ నెంబరు వేలం జరుపుతారు
4 మెసర్సు ఉమా అండ్ కంపెనీ, సుఖానంద్ స్ట్రీట్, దరియాగంజ్, ఢిల్లీ.

ముఖ్యగమనిక: 1. వేలం షరతులు వేలం వేసేముందు తెలియజెయ్యబడుతవి.
2 ఏ వస్తువులనైనా వేలం వెయ్యడం మానివేసే అధికారం ఉన్నది.
3 అక్ట్రాయ్/టెర్మినల్ ట్యాక్సు అమలులో ఉన్నచోట క్రయదారులే చెల్లించాలి
4 డిపోలవద్ద వేలం వెయ్యడానికి రెండురోజులు ముందుగా స్టోర్సులను పరిశీలించవచ్చు

రీజినల్ కమీషనర్ (డిస్పోజల్సు)
15/240 సివిల్ లైన్సు,
కాన్పూరు.

AC/RCDK/ 32

బర్మా అంతర్యుద్ధం:

ప్రభుత్వసేనలచే థాటన్ పట్టణం పునరాక్రమణ

రంగూన్, జూన్ 28—

బర్మీస్ ప్రభుత్వ సైన్యాలు మోల్మీన్‌కు సమీపంలోగల మర్తబాన్ రేవుపట్టణం నుంచి విజృంభించి కరెన్‌ల కేంద్రం, ప్రధాన రైల్వే పట్టణం అయిన థాటన్‌ను పునరాక్రమించుకొన్నవని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

రెండుమాసాలక్రితం ఈ పట్టణాన్ని వశపరచుకొన్న కరెన్‌లు సాల్వీన్ నదిమీదుగా చిందరవందరలై పలాయనం చిత్తగించారట.

ఎగువ బర్మాలోని ప్రభుత్వ సేనలు మాండలేకు దక్షిణంగా 25 మైళ్ళదూరంలోని క్యాక్సేను వశపరచుకున్నవని, ఈ పట్టణాన్ని మైట్‌కాంగ్, కమ్యూనిస్టు దళాలు ఎదివారంపాటు తమ అదుపులో పెట్టుకొని ఇప్పుడు పారిపోయినవనికూడా ఇతడు అన్నారు.

బ్రిటన్‌లో త్వరలోనే ఎన్నికలు సంభవం

"ఈసారికూడా లెబర్ పార్టీ విజయం తథ్యం"

హ్యూడాల్టన్ జోస్యం

లండన్, జూన్ 26—

బ్రిటన్‌లో జనరల్ ఎన్నికలు అనతి కాలంలో ప్రారంభంకానవచ్చునని, అవి ఇంకా ఎప్పుడో జరుగుతాయని జాప్యం చేయడంకంటే త్వరలోనే జరగగలవని సర్వసన్నాహాలు చేసుకొనడం మంచిదని లంకాస్టర్ డచీ ఛాన్సెలర్ మిస్టర్ హ్యూడాల్టన్ నేడు తన నియోజకవర్గంలో ఒక పెన్నరిక చేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఎన్నికలలో ఈ సారికూడా లేబర్ పార్టీ అఖండ విజయాన్ని చూరగొనడం తథ్యం. ప్రస్తుత ప్రభుత్వం 1950, అగస్టువరకు అధికారంలో వుంటుంది."

బెల్జియం ప్రధాని రాజీనామా

కొత్త పార్లమెంటులో ఎన్నికల ఫలితంగా

క్రిస్టియన్ సోషలిస్ట్‌పార్టీ ఆధ్వర్యాన నూతన ప్రభుత్వ నిర్మాణం అత్యంత సంభవం

లండన్, జూన్ 27—

బెల్జియం ప్రధాని ముష్యూర్ పాల్ హెన్రీ స్పాక్ తన ప్రధాన మంత్రి పదవికి నేడు రాజీనామా యిస్తున్నానని ప్రకటించినట్లు బ్రస్సెల్స్ రేడియో ఒక వార్తను బ్రాడ్‌కాస్ట్ చేసింది.

క్రొత్త మంత్రివర్గ నిర్మాణానికి క్రిస్టియన్ సోషలిస్ట్ (కేథలిక్) పార్టీ నాయకుడు ఆహ్వానించబడగలడనికూడా బ్రస్సెల్స్ రేడియో పేర్కొన్నది.

క్రొత్త పార్లమెంటులో క్రిస్టియన్ సోషలిస్ట్ పార్టీకి అధికమైన మెజారిటీ అని కూడా బ్రస్సెల్ రేడియో అన్నది.

ఈ క్రొత్త పార్లమెంటుకే నిన్న ఎన్నికలు జరిగినవి.

ముష్యూర్ స్పాక్ మిశ్రమ ప్రభుత్వంలో సోషలిస్టులు, కేథలిక్కులు, ఏ పార్టీకి చెందని వ్యక్తులు వుండేవారు.

తన రాజీనామా విషయమై నేటి ఉదయం ముష్యూర్ స్పాక్ ప్రకటనచేస్తూ బుధవారంనాడు పారిస్‌లో జరగనున్న యూరప్ ఆర్థిక సహకార సంఘ సమావేశానికి తాను హాజరు కాగలనని ఆశిస్తున్నానన్నారు.

ఎన్నికల ఫలితంపై వ్యాఖ్యానిస్తూ ప్రభుత్వ విధానంపట్ల విశ్వాసం ప్రకటించడంగానే పరిగణించవచ్చునని ఆయన అన్నారు.

మిశ్రమ ప్రభుత్వంలో పాల్గొన్న రెండుపక్షాలు ఈఎన్నికలలో తమ ప్రాబల్యాన్ని నిలుపుకొనడమేగాక ప్రతిపక్షంయైన మితవాదుల పరిస్థితికూడా మార్పులేదని ముష్యూర్ స్పాక్ అన్నారు.

ప్రధానమంత్రి పదవి, విదేశాంగ మంత్రి పదవి రెండూకూడా నిర్వహించడం మిక్కిలి భారమైన పని అని, తాను విదేశాంగ మంత్రిగానే వుండగోరుతున్నానని ఆయన అన్నారు.

మూడు పక్షాల మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు తాను వ్యతిరేకినని, పార్లమెంటులో బలిష్ఠమైన ప్రతిపక్షం వుంటేగాని ప్రభుత్వం సమర్థంగా కొనసాగదని—మితవాదులు అందుకు అంగీకరించవని, వారిని ప్రభుత్వంలో చేర్చుకొంటే సమ్మెలలో నాల్గవవంతు తగ్గాలనే షరతులన్నీ వదులుకోవలసి వుంటుందని ఆయన అన్నారు.

దానికి వారు సమ్మతించరనే తాను భావిస్తున్నాననికూడా ఆయన అన్నారు.

ముష్యూర్ స్పాక్ తేయ మంత్రివర్గ రాజీనామా విషయంలో పత్రికా ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ తన మంత్రివర్గం నేటి ఉదయం సమావేశం జరిపిన పిమ్మట రీజెంట్ చార్లెస్ రాజకుమారునకు రాజీనామాను అందజేయగలదని అన్నాడు

లియోపాల్డ్ రాకకు అవకాశాలు తక్కువ

ఎన్నటి ఎన్నికలలో క్రిస్టియన్ సోషలిస్టులు 308 స్థానాలు గెలుచుకొన్నారు 1946 లో గెలిచిన స్థానాలకంటే అదనంగా 12 స్థానాలు సంపాదించుకొన్నారు, సోషలిస్టులు — (స్పాక్‌పక్షం) 24 స్థానాలు నష్టపడ్డారు. లిబరల్సు (మితవాదులు) 12 స్థానాలు (క్రొత్తగా నాలుగు స్థానాలు గెలుపు) సంపాదించారు, కమ్యూనిస్టులు 35 స్థానాలను సంపాదించారు. అంతే 1946 లో వున్న స్థానాలలో 23 టిని నష్టపడ్డారు.

లియోపాల్డ్‌రాజు అభిమానులైన క్రిస్టియన్ సోషలిస్టులకే మెజారిటీ లభించినప్పటికీ ఒకే ఒక పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే రివరెండం తంతు జరపవలసిన పూర్తి మెజారిటీ లభించలేదని పరిశీలకులు అన్నారు.

లిబరల్సు (మితవాదుల)కే మిక్కుటమైన గెలుపు అని కొందరన్నారు.

మార్షల్ పథకం

"కమ్యూనిజం పురోగమనాన్ని అరికట్టగలిగింది"

జనరల్ క్లే ప్రకటన

డెస్‌మొయిన్స్, (అయోవా) జూన్ 25—

"మార్షల్ పథకం కమ్యూనిజం పురోగతిని అరికట్టింది. రష్యా దురాక్రమణపరతపై జరిపి విరోధించి, స్వేయరక్షణకై శాంతిశక్రయపదేటట్లు చేసింది" అని ఇదివరకు జర్మనీలో అమెరికన్ మిలిటరీ గవర్నర్‌గా వున్న జనరల్ లూసియస్ డి. క్లే నిన్నరాత్రి ఇక్కడ అన్నారు.

తూర్పు పశ్చిమ యూరోపియన్ రాజ్యాల మధ్య జరుగుతున్నది సిద్ధాంతాల సంఘర్షణేకనక, పరిణామాన్నిగురించి భయపడవలసిన అగత్యం లేదని జనరల్ క్లే అన్నారు.

విమానాలద్వారా పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు సరఫరాలు అందించడంలో సాధించిన విజయం జర్మనులలో రష్యాపట్ల ప్రబలమైన మనస్తాపాన్ని వ్యాప్తం చేసిందనీ, ఈ భావాన్ని వారినుంచి తొలగించడం రష్యాకు అసంభవమనికూడా ఆయన అన్నారు.

ఇండియా పట్ల లాటిన్ అమెరికా శ్రద్ధాసక్తులు

రాయబార సంబంధాల స్థాపనకు గల అవకాశాలని గురించి మిస్టర్ మసానీ వివరణ

న్యూయార్క్, జూన్ 26—

లాటిన్ అమెరికా దేశాలలో ఇండియా తన రాయబారులను నియమించడగల అవకాశాలు నేడు విశేషంగా వున్నవని ఇటీవలివరకు బ్రెజిల్‌లో ఇండియారాయబారిగా పనిచేసిన మిస్టర్ ఎమ్. ఆర్. మసానీ వేదిక్కడొక ఇంటర్వ్యూలో ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరికి వివరం చేశారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"నేను బ్రెజిల్‌లో రాయబారిగా గడిపిన గత సంవత్సరం కాలంలోనేమి, చిలీ, పెరూ మున్నగు దక్షిణ అమెరికా దేశాలలో నేను చేసిన పర్యటనలో నేమి. అప్పటి ప్రజలు ఇండియా ప్రజల పట్ల నేమి, వారి సమస్యలపట్ల నేమి అమిత శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తు వచ్చారు

"దక్షిణ అమెరికా వాసులలో చాలామంది ఇండియాను "గాంధిదేశం" అంటారు. ఇండియా సంస్కృతి సంప్రదాయాలపట్ల దాని ఆధ్యాత్మిక సిద్ధాంతాల ఔన్నత్యంపట్ల దక్షిణ అమెరికా దేశాలలో మున్నెన్నడు కని విని యెరుగనంతటి శ్రద్ధాసక్తులను నేను ప్రదర్శిస్తున్నారు.

"ఈ శ్రద్ధాసక్తులను సక్రమంగా వినియోగించుకొని ఇండియాకు,ఆ యా దేశాలకు మధ్య మనం స్నేహ పూర్వక సంబంధబాంధవ్యాలను స్థాపించుకొనవలసివున్నది.

"బ్రెజిల్ సమస్యవర్గాలవారు నా యెడల అమితాదరాభిమానాలను, స్నేహభావాన్ని ప్రదర్శించినందుకు వారికి నా కృతజ్ఞత ను తెల్పుతున్నాను.

"ఇండియా బ్రెజిల్ దేశాలమధ్య సుస్థిరమైన స్నేహసహాయ సహకార భావాలు నెలకొనడానికి తగు పునాదులు వేయబడ్డాయి

'చిలీ, ఉరుగ్వేలు వలెనే దక్షిణ అమెరికా దేశాలలోని బ్రెజిలుకూడా స్థిర ప్రభుత్వం కలది, ప్రజాస్వామిక సూత్రాలను సమర్థంగా అవలంబించి గొనవచ్చిన దేశాలలో బ్రెజిల్ ఒకటి. అక్కడ పత్రికా స్వాతంత్ర్యానికి ఏవిధమైన అవరోధం లేదు.

"అయితే, బ్రెజిల్ ఆర్థిక వ్యవస్థ అంతగా పరిపుష్టమైనదని చెప్పడానికి ఇంకా వీలులేదు ఇన్‌ఫ్లేషన్ విశేషంగా వున్నది. దాని వైశాల్యం ఆ వివిధ భక్తతారకదేశానికి రెట్టింపు వుంటుంది. జనాభా 4 కోట్ల 70 లక్షలు మాత్రమే.

"బ్రెజిల్‌కు కూడా అపారమైన నైసర్గికం సంపద వున్నది. కాని, విశేషమైన పెట్టుబడులు సాంకేతిక శాస్త్రవిజ్ఞులు తోడ్పాటుతో దానింకా ఎంతనైనా అభివృద్ధిపరచవలసి వున్నది."

బ్రెజిల్‌లో తన రాయబారి పదవినుంచి విరమించి మిస్టర్ మసానీ ఇప్పుడే న్యూయార్క్ వచ్చారు.

బీహారు గవర్నర్ శ్రీ యం. ఎస్. అనే నేడు భాగల్పూర్ వచ్చారు. ఆయన స్థానిక అధికార అనధికార ప్రముఖులను, పత్రికా రచయితల సంఘ సభ్యులను కలుసుకొని సంభాషించారు. రేపు ఉదయం ఇక్కడ జిల్లాబోర్డు హాలులో ఆయన గాంధి మహాత్ముని చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

కమ్యూనిస్టులకు తావులేని కొత్త ప్రపంచ కార్మిక సంస్థ

—ఆరు నెలలలోపున ఏర్పడగలదట

జనీవా, జూన్ 28—

420 లక్షల కార్మికులకు ప్రాతినిధ్యం వహించే 38 దేశాల కార్మిక నాయకులు ఇచ్చట సమావేశమై, కమ్యూనిస్టులతో ఎంతమాత్రం సంబంధం లేని కొత్త అంతర్జాతీయ కార్మిక సంస్థను నెలకొల్పాలని తీర్మానించారు.

ఆరుమాసాలలోగానే స్థాపించబడనున్న ఈ కొత్త సంస్థ ప్రస్తుతం కమ్యూనిస్టుల నాయకత్వాన వ్యవహరిస్తున్న ప్రపంచ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్‌కు ప్రతిస్పర్థిగా పనిచేస్తుంది. ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై స్వేచ్ఛాయుతంగా వ్యవహరించే ప్రతి కార్మికసంఘానికి ఈ కొత్త సంస్థలో స్థానం వుంటుంది.

ఈ కొత్త అంతర్జాతీయ కార్మికసంస్థ నియమావళి తయారు చేయడానికిగాను 14 గురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటుచేయబడినది. భారత జాతీయ టెక్స్‌టైల్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ సోమనాథ్‌దవే ఈ కమిటీలో సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

ఈ సమావేశాన్ని బ్రిటిష్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి మిస్టర్ వి. ట్యూసన్ ఏర్పాటు చేశారు.

గతవారంలో కమ్యూనిస్టు నాయకత్వంలోగల ప్రపంచ కార్మిక సమాఖ్యనుంచి విడిపోయిన స్విస్ ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ అధ్యక్షుడు మిస్టర్ రాబర్ట్ బ్రాట్షీ ప్రతినిధులను ఆహ్వానించారు.

ప్రపంచంలోని వివిధ దేశాలనుంచి కమ్యూనిస్టులతో సంబంధంలేని కార్మిక సంఘాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు ఈ సభకు బెల్జియం కార్మిక నాయకుడు ముష్యూర్ పాల్ ఫినెట్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు.

అమెరికా సి. ఐ. ఓ. సంస్థ కోశాధికారి మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాలలోని కార్మిక సంఘాలేకాకుండా, క్రొత్తగా పరిశ్రమలను అభివృద్ధి చేసుకోడానికి ప్రయత్నిస్తున్న దేశాలలో నెలకొల్పబడుతున్న కార్మిక సంఘాలనుకూడా కొత్త అంతర్జాతీయ సంస్థలో చేర్చుకోవాలని చెప్పారు.

ఆధునిక ఉత్పత్తి సాధనాలకొరకే కాక, వీటిలో చాలా దేశాలకు స్వాతంత్ర్యంకూడా లేదని, తమకు స్వయం నిర్ణయాధికారం, స్వాతంత్ర్యం కావాలనే వారి మహత్తమైన కోర్కెను మనం బలపరచాలని ఆయన చెప్పారు. కమ్యూనిస్టుల ప్రాబల్యంలోగల కార్మిక సంఘాలకు మాత్రం ఇచ్చట తావులేదని ఆయన పేర్కొన్నారు.

కమ్యూనిస్టు సిద్ధాంతాలపట్ల మనకు గల వ్యతిరేక భావాలచేత వారిని వెలివేయడంలేదని, కమ్యూనిస్టు ప్రాబల్యంలోగల కార్మికసంఘాలకు నిజమైన స్వాతంత్ర్యంలేదని, అవి పార్టీ లాభం కోసం మాత్రమే ఉపయోగించుకొనబడుతున్నాయని ఆయన అన్నారు. రష్యాలో కార్మిక సంఘాలు పూర్తిగా ప్రభుత్వాధీనంలో వున్నాయని చెప్పారు.

ఎప్పుడైనాసరే నిర్బంధ శాసనాలను ప్రతిఘటించడంలోను, కార్మికుల కష్టాలకు బాధ్యులయినవారిని నిర్మూలించడంపైనే కమ్యూనిస్టు ప్రతి చర్యలకు విరుద్ధంగా ఆసక్తి లోగటప్పు జయాపజయాలు ఆధారపడివుంటాయని ఆయన నుడివారు.

అమెరికన్ ఎ. యఫ్. యల్ సంస్థ నాయకుడు మిస్టర్ జార్జిమీన్ మాట్లాడుతూ దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలలో అభివృద్ధిచెందుతున్న కార్మికోద్యమాలకు అండగా నిలవాలని చెప్పారు.

కమ్యూనిస్టులలో ప్రమేయంలేని కొత్త అంతర్జాతీయ సంస్థను బలపరచడానికి బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు మిస్టర్ ఆర్థర్ డీకిన్ క్రింది షరతులుపెట్టాడు: (1) ఈ కొత్త సంస్థ ప్రజా నిత్యజీవనంతో సన్నిహిత సంబంధంగల రాజకీయ చర్యలను నిర్వహించకుండా ఆర్థికరంగంలో పనిచేయగలిగివుండాలి. (2) ఇందులో చేరిన సంఘాలకు సాధ్యమైనంత ఎక్కువ స్వాతంత్ర్యం వుండి, ప్రపంచమంతటిలోను ఈ సంస్థ వ్యాపించాలి. (3) కార్మిక సంఘాల పునర్నిర్మాణానికి ఆధారాలు పూర్వకంగా తోడ్పడాలి (4) యుద్ధం కారణంగా కార్మిక సంఘాల కార్యకలాపాలు విలిదిపోయిన దేశాలలో వాటిని పునరుజ్జీవింపచేయాలి. (5) కార్మిక సంఘాల ప్రమేయంగు ర్తించని ప్రాంతాలలో ప్రజాస్వామిక పద్ధతులపై కార్మిక సంఘాలు స్థాపించబడటానికి సహాయం చేయాలి. (6) సాంఘిక భద్రతకు సంబంధించి అవశ్యప్రాయంగా వ్యవహరించాలి.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుడు డాక్టర్ సురేషచంద్ర బెనర్జీ ప్రసంగిస్తూ కార్మిక సమస్యల పరిష్కారంకోసం కొత్త సంస్థను స్థాపించాలనడంలో అంతా ఏకాభిప్రాయులుగానే వున్నారని చెప్పారు.

బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు పేర్కొన్న షరతులతో కమ్యూనిస్టులతో సంబంధంలేని ప్రపంచ కార్మికసంస్థ స్థాపింపబడాలని హిందు మజ్దూర్ సభ (సోషలిస్టు) నాయకుడు శ్రీ జి. జి. మెహతా అన్నారు.

జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అర్హతనుగురించి తిరిగి ఆక్షేపణ

భారతకార్మికుల తరపున అంతర్జాతీయ సభలలో ప్రాతినిధ్యం వహించడానికి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకుగల అర్హతను గురించి సోషలిస్టు నాయకుడు శ్రీ జి. జి. మెహతా నేటి సమావేశంలో తిరిగి ఆక్షేపించారు. గతవారంలో ఈ ఆక్షేపణను అంతర్జాతీయ కార్మికసంస్థ అర్హతా పరిశీలక సంఘం తోసిపేసింది.

భారత కార్మికుల తరపున ప్రాతినిధ్యం వహించడానికి రెండు సంస్థలకు హక్కుగలదని మహాసభల అర్హతా పరిశీలకసంఘం నిర్ణయించింది. కాని అంతమాత్రాన ఈ సంస్థలలో దేనికి ప్రత్యేక కొత్త ప్రపంచ కార్మికసంస్థలో వెంటనే చేరిపోడానికి హక్కు ప్రసాదించబడలేదని స్పష్టపరచబడినది.

కొత్త ప్రపంచ కార్మికసంస్థ నియమావళిని తయారుచేసే కమిటీ జూలై 25 వ తేదీన లండనులో సమావేశమవుతుంది.

రంగుజాతులపట్ల ఆస్ట్రేలియా వైఖరి

తమ దేశానికి శ్వేతజాతులవారు మాత్రమే వలసరావాలని విధించిన ఆస్ట్రేలియా వైఖరిపట్ల ఫిలిప్పీన్సు ప్రతినిధి ఆక్షేపణకు నిన్నటి అంతర్జాతీయ కార్మిక సంస్థ సభలో ఆస్ట్రేలియా ప్రతినిధి సమాధానంయిస్తూ తమ విధానం జాత్యహంకారానికి సంబంధించినదికాదని, ఆర్థిక విధానానికి సంబంధించినది మాత్రమేనని చెప్పారు

అమెరికాలో నిరుద్యోగ సమస్య

నిర్మూలనకై పారిశ్రామిక యూనియన్‌ల అధ్యక్షుని కృషి

వాషింగ్టన్, జూన్ 26—

దేశంలో నానాటికి పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి తక్షణం తగు చర్యను తీసుకోవలసిందిగా కోరుతూ అమెరికా కాంగ్రెస్‌లోని తమ ప్రతినిధులకు వెంటనే వ్రాయవలసిందని పారిశ్రామిక సంస్థల కాంగ్రెస్ అధ్యక్షుడు మిస్టర్ ఫిలిప్ ముర్రే నేడు తన యూనియన్ శాఖ కార్యాలయాలను కోరారు. ఈ కాంగ్రెసుకు 60 లక్షల మంది సభ్యులున్నారు.

మిస్టర్ ముర్రే తన సందేశంలో ఇలా వివరం చేశారు:

నిరుద్యోగ సమస్య నిర్మూలనం విషయంలో వెంటనే తగుచర్యను తీసుకొనకపోయినట్లయితే పరిస్థితి మరీ విషమిస్తుంది.

అనేక పరిశ్రమలలో చేతినిండా పని దొరకకుండావున్న కార్మికులు లక్షలాదిగా వున్నారు. నిరుద్యోగ సమస్య నానాటికి విపరీతంగా హెచ్చిపోతున్న దేగాని అది సన్నగిలే సూచన ఎక్కడా కనబడడంలేదు. ప్రజాయోగక్షేమాలను గురించి అంతకైనా యోచించకుండా పెద్దపెద్ద పరిశ్రమలు, వాణిజ్యసంస్థలుకూడా వీలైనంత అధికంగా లాభాలను సంపాదించుకోడానికి కృతనిశ్చయంతో, స్వార్థంతో కృషి చేస్తున్నవి.

ఇటలీ వలస రాజ్యాల భావి

అమెరికన్ రాయబారితో కౌంట్ స్ఫోర్జా చర్చ

రోమ్, జూన్ 28—

తన పూర్వపు వలసరాజ్యాల భావివిషయమై త్వరలో ప్రతిపాదించదగు కొత్త ప్రతిపాదనలకు పశ్చిమ యూరోపియన్ రాజ్యాల తోడ్పాటును సంపాదించుకొనే సంకల్పంతో ఇటలీ ప్రయత్నిస్తున్నది.

ఈ సందర్భంలోనే రోమ్‌లోని అమెరికన్ రాయబారి మిస్టర్ జేమ్సు డన్‌తో కౌంట్ కార్లో స్ఫోర్జా నేడు రెండుగంటలపాటు సంభాషించారు.

ఈ వారారంభాన వాషింగ్టన్‌లోని విదేశాంగ శాఖ ఉద్యోగులతో అక్కడి ఇటాలియన్ రాయబారి అల్బెర్టో తర్చియాని జరిపిన సంభాషణల పరిణామమే నేటి సమావేశం.

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ నెలలో సమావేశం కావడానికి పూర్వమే ఇటలీ తన కొత్త ప్రతిపాదనలకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సుల ఆమోదాన్ని సంపాదించాలని చూస్తున్నది.

బెవిన్, స్ఫోర్జాల ఒడంబడిక ప్రాతిపదికగా జరిగిన ప్రతిపాదనలను మిత్రరాజ్య సమితి అసెంబ్లీ మేనెలలో తిరస్కరించింది

ముందుగానే తమ పాశ్చాత్య రాజ్యాల పదవి ప్రాయాన్ని పొందితే అరబ్ రాజ్యాల ప్రాతినిధ్యాన్ని అధిగమించవచ్చునని ఇటలీ ఆశిస్తున్నది.

అమెరికాలో దక్షిణాఫ్రికా రాయబారి

మిస్టర్ పెట్రస్ జూస్టే నియామకం

కేప్‌టౌన్, జూన్ 28—

ప్రస్తుతం వాషింగ్టన్‌లో దక్షిణాఫ్రికా యూనియన్ రాయబారిగా పనిచేస్తున్న మిస్టర్ హారి అండ్రూస్ స్థానంలో దక్షిణాఫ్రికా విదేశవ్యవహారాల శాఖకు చెందిన మిస్టర్ పెట్రస్ జూస్టే రాయబారిగా నియమింపబడ్డారని, మిస్టర్ అండ్రూస్ పారిస్‌కు బదిలీ చేయబడ్డారని నేటి రాత్రి ఇక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

వాషింగ్టన్, జూన్ 24—

ఉత్తరకొరియాపై రష్యాకు ఆధిపత్యాన్ని ఇచ్చేరహస్యపు ఒడంబడిక ఏదీ యాల్టా సమావేశంలో జరగలేదని ఒక అమెరికన్ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు అన్నారు.

మీకు నచ్చినవి



సాతీస్ మిల్క్ చాకొలెట్

సాత్రీ

బిస్కట్ & చాకొలెట్

కంపెనీ, లిమిటెడ్

పూనా - 2

నాయకుల ఫొటోలు

మహాత్మాగాంధి, నెహ్రూ, సుభాష్, పటేల్, రాజాజీ, పట్టాభి, ప్రకాశం, రంగా, బుద్ధుడు, కస్తూరిమాత, సరోజినీదేవి, రామకృష్ణ పరమహంస, వివేకానంద, టాగూరు, భారతి, లక్ష్మి, సరస్వతి, శివ, ఏసుక్రీస్తు మొదలైన లైఫు సైజు బస్టులు 20" × 14" సైజు ఆర్టుపేపరుపైని గోల్డ్ బేక్ గ్రౌండులో, ఏవైనా 8 కాపీలు రు. 5/-.25 కాపీలు రు. 13/- మా ఫోటోలన్నియు ఒకేమాదిరి, ఒకేరకము, ఒకేసైజులో ఉండుట కాబట్టి యిండ్లయందు, షాపులయందు, ఆఫీసులలోను అలంకరించిన చాలా అందముగా కనబడును." ఇండియాలో నాయకులపైని సైజు బస్టులు ప్రచురణకు యిదే ప్రథమం. గోల్డెన్ పిక్చర్ కంపెనీ, 20, వెంకటేశగ్రామణి స్ట్రీటు, చింతాద్రిపేట, మద్రాసు.

సుకుమార రసాయనం

నుఖ ... 0-2-6.

మార్తాండ ఆయుర్వేదశాల
రాజమండ్రి.

సీపాతల నూనె

NEEPA HAIR OIL

సీపా తలనూనెలో వుండే అపూర్వమైన పరిమళం మీకు ఆహ్లాదాన్ని కలిగించగలదు.

GANGA WORKS ADYAR MADRAS 20

గంగావర్క్సు

అడయార్ :: మద్రాసు-20

రాజ్ బిలాస్ (పొడక్టు)

సువాసనగల

పాన్ మసాల్

మరియు ఎలాచీదానా (కార్డమం)

ముఖ్యమైన స్టోర్సు అన్నింటిలోను లభిస్తాయి.

వివరములకు:

LILASHANTRAJ CORPORATION
No 1, Lake Terrace, Calcutta 29

శ్రీకృష్ణాశ్రమం
హరిజన ఇండస్ట్రియల్ స్కూలు
గుంటూరు

స్కూలు తిరిగి తెరువబడినది. హరిజన బాలురకు ఉచిత భోజనమిచ్చి, వడ్రంగం—మెటల్ కాస్టింగు, సిమెంటు పరిశ్రమలు నేర్పబడును. అర్హులు చేరగోరెదను.

మద్ది సుదర్శనం,
మేనేజింగ్ ట్రస్టీ.

"కేపిటలిస్ట్ వర్గాలకు ఇండియా ప్రభుత్వం లొంగి పోయినదనడం నిజం కాదు"

—డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఉద్ఘాటన

కలకత్తా, జూన్ 26—

ఇండియా ప్రభుత్వం కేపిటలిస్టులకు పూర్తిగా లొంగిపోయిందని, కొన్ని అతివాద వర్గాలు చేస్తున్న ఆరోపణల ఖండించి అవి నిరాధారమైనవని కేంద్ర ప్రభుత్వం పరిశ్రమల, సప్లయిల శాఖామంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ నేడిక్కడ ప్రకటించాడు.

ఇండియా ప్రభుత్వం పారిశ్రామిక విధానాన్ని సమర్థిస్తూ పరిశ్రమల సప్లయిల శాఖామంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ నేడు యిక్కడ ఉపన్యసిస్తూ 35 ప్రధాన పరిశ్రమలనుంచి యిప్పటికి వచ్చిన రిపోర్టులను బట్టిచూడగా 1948 మొదటి ఆరు నెలలోకంటె 1949 మొదటి అర్ధసంవత్సరంలోనూ దేశంలో ఉత్పత్తి మొత్తం మీద నూటికి పది పంతులు హెచ్చినట్లు తెలుస్తున్నదని అన్నాడు.

మిగతా ఆరునెలలో కూడా ఇదే రకమైన అభివృద్ధి కనిపించినచో, 1947 నాటి అంకెలతో పోల్చి చూడగా, ఈ ఏడాది ఉత్పత్తి నూటికి 25 పంతులు హెచ్చుగా వుండగలదని కూడా ప్రకటించాడు.

ఇండియన్ జర్నలిస్టుల అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన సన్మానసభలో డాక్టర్ ముఖర్జీ ఉపన్యసిస్తూ కేంద్ర ప్రభుత్వం దైనందిన వ్యవహారాలలో సన్నిహిత సంబంధాన్ని కలిగి వున్న తాను అతివాదవర్గాలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని పూచీ యివ్వగలనని ఉద్ఘాటించాడు, ధనిక వర్గాలకు అసంతృప్తి కలిగించే కొన్ని చర్యలు తాము తీసుకున్నామని అంటూ ఇండియా పరిశ్రమల సక్రమాభివృద్ధికి కొన్ని విఘంఘనలు, కార్మికులకూడా విధించడం జరిగిందని అన్నాడు. ప్రయివేటుగా పరిశ్రమల అభివృద్ధికి అవకాశంలేకుండా ప్రభుత్వం తమకు అనేకఅడ్డంకులు కలిగిస్తున్నదని, కేపిటలిస్టులు ఒకవైపున దీనికి వ్యతిరేక దృక్పథంలో మితవాదులు రెండవ వైపున ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అంటూ ఇలాంటి సందర్భాలలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానమే జాతీయ శ్రేయస్సుదృష్ట్యా, శ్రేష్టమైనదని అభిలాషనీయమైనదని భావించక తప్పదని అన్నాడు.

ఇండియా ఆర్థిక వ్యవస్థలో ఒకేసారి విప్లవకరమైన మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం తలపోయడం లేదనికూడా తెలియజేశాడు.

లాభం తీయాలనేది ప్రధాన లక్ష్యంగాకుండా కార్మికులు కొనుగోలుదారుల శ్రేయస్సును ప్రధానంగా పరిగణించవలసి వుంటుందని తాము నానాటికీ గుర్తిస్తున్నామని, అయితే గత అర్థశతాబ్దంనుంచి దేశ పరిశ్రమాభివృద్ధికి కృషి చేసిన పారిశ్రామిక వేత్తలను ప్రక్క పెట్టజాలము. అనుభవం, నైపుణ్యం మనం వినియోగించుకొనకుండా వుండటం ఆత్మహత్యా సదృశ్యం కాగలదని కూడా హెచ్చరిక చేశాడు.

పారిశ్రామిక విధానానికి ప్రాతిపదిక

ఇండియాప్రభుత్వం నిర్ణయించిన పారిశ్రామిక విధానాన్ని గురించి రెండు తరహాలుగా విమర్శలు జరుగుతున్నవని అంటూ యిలా అన్నాడు:

"ఒకరు చెప్పేదేమంటే-వెంటనే కేపిటలిజానికి స్వస్తిచెప్పి, సాధ్యమైనంత వేగంగా పరిశ్రమలను జాతీయం చేయాలి అని. రెండవ వర్గం వారు కోరేదేమంటే వ్యక్తిగత వ్యాపారానికి స్వస్తి చెప్పరాదు కాగా దేశ ఆర్థిక విధాన నిర్ణయంలో ప్రభుత్వమే ప్రధాన పాత్ర వహించరాదు అని ఎవరు ఏవిమర్శ చేసినప్పటికి వ్యక్తిగత వ్యాపారాభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ యివ్వవలసి వుంది అలాంటప్పుడు మధ్యే మార్గమే శరణ్యం. సాధ్యమైనంత తక్కువ కాలంలో సత్వరం ఆర్థిక పురోభివృద్ధి అత్యవసరమని మేము నిర్ణయించాము.

కార్మికులను, కొనుగోలుదారులను కేపిటలిస్టులు దోపిడీచేయరాదని, దేశశ్రేయస్సుకు భంగం కలిగేటట్లుగా లాభాలు తీయరాదని పూచీ పొన్నంతవరకు వ్యక్తిగత వ్యాపారాభివృద్ధికి ఏవిధమైన అవరోధాలు వుండవని. ఇది ఇండియా ప్రభుత్వం అవలంబిస్తున్న పారిశ్రామిక విధానానికి ప్రాతిపదిక అని కూడా తెలియజేశాడు.

1948 నాటికంటె 1949 మొదటి అర్ధసంవత్సరంలోనూ దేశం మొత్తంమీద నూటికి పది పంతులు అధికోత్పత్తి కనిపిస్తున్నదని. అయితే ఈ విషయంలో కొన్నిలోటుపాటు లేకపోలేదని కూడా పేర్కొన్నాడు.

పరిశ్రమల అభివృద్ధికిగాను పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం సహాయం చేస్తున్నా ప్రభుత్వం అభివృద్ధికి సంబంధించి అభివృద్ధి చేయవలసిన కొన్ని పరిశ్రమలనుగురించి కేంద్రం ఒకప్రణాళిక తయారుచేసిందని అంటూ ఉక్కు పెద్ద ఫ్యాక్టరీలు, యంత్రాలు వగైరా పరిశ్రమలను నెలకొల్పడంలో దేశంలో వివిధ ప్రాంతాల వాటి ఆర్థిక అవసరాలనుకూడా దృష్టిలో పెట్టుకొని, వీటి స్థాపనకు కృషి జరుగుతున్నదని, దేశంలోని ఒక ప్రాంతంలో విపరీతంగా పరిశ్రమలు నెలకొనడం మంచిదికాదని సూచించాడు.

ఇండియా పారిశ్రామికాభివృద్ధికి గల అవరోధాలను వివరిస్తూ కొంతమంది ప్రజలు పెట్టుబడికి జంకడం, తటపటాయించడం జరుగుతున్నదని; యంత్రాలు. ముడిసరుకులు వగైరాలను సేకరించడంలో కొన్ని నష్టాలను ఎదుర్కొనవలసివస్తున్నదని, కొన్ని సందర్భాలలో పాతయంత్రాలను తీసివేసి కొత్తవాని ఏర్పాటు చేయడంలో అశక్తతకనిపిస్తున్నదని, కొన్ని పరిశ్రమలలో మేనేజిమెంటు లోపాలు వుంటున్నవని, ఇంక రవాణా సౌకర్యాలలో చిక్కులుకూడా లేకపోలేదని అంటూ, కార్మికులం. యజమానుల మధ్య స్పర్ధవలనకూడా పరిశ్రమాభివృద్ధి కుంటుపడటం జరుగుతున్నదని అన్నాడు

పరిశ్రమలకు కేంద్రం సహాయం చేయుటయేనా. ప్రభుత్వ ఆదాయాన్నికూడా గమనించవలసి వున్నదని అన్నాడు. అందువలనే పారిశ్రామిక.ఆర్థిక సహాయ కేంద్రసంస్థను నెలకొల్పడం జరిగిందని, యిప్పటికి యీసంస్థ మూడు కోట్ల రూపాయలను పరిశ్రమలకు ప్రభుత్వం యిచ్చిందనిఅన్నాడు ఇలాంటి సంస్థనే రాష్ట్రాలు కూడా నెలకొల్పాలని సలహా పంపామని అంటూ భారీ పరిశ్రమల విషయం ఎలావున్నా చిన్న పరిశ్రమలనైనా సత్వరం అభివృద్ధిచేయడానికి కృషి జరగాలని అన్నాడు.

దేశంలో మధ్య తరగతి ప్రజల నిరుద్యోగ సమస్యా పరిష్కారానికిగాను చిన్న పరిశ్రమలు కుటీర పరిశ్రమల సమష్టి అభివృద్ధి ప్రణాళిక ప్రకారం పరిశ్రమల వికేంద్రీకరణ జరగాలని కూడా తెలియజేశాడు.

నిరుద్యోగ సమస్యా నివారణకు ప్రభుత్వ ప్రణాళికలవైపు చూడకుండా పారిశ్రామికవేత్తలు, వర్తకులు ఎవరికివారు తగిన ప్లానులు తయారు చేసి అమలు జరుపుకోవలసి వుంటుందనిఅన్నాడు యజమానులకు, కార్మికులకు మధ్య సన్నిహిత సంబంధం నెలకొననిచో దేశంలో పారిశ్రామిక పురోభివృద్ధికి ఎక్కువ అవకాశాలు వుండవని అన్నాడు.

విదేశాల మార్కెట్లలో ఇండియా సరుకులు విరివిగా అమ్ముడుపోవాలంటే ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, సరుకు నాణ్యాన్ని పెంపొందచేయడానికి పారిశ్రామికవేత్తలు ప్రయత్నించాలనికూడా విజ్ఞప్తి చేశాడు.

డాక్టర్ చెరియన్

కాంగ్రెసు సంస్థలో చేరడానికి నిర్ణయం

మద్రాసు, జూన్ 26—

ఇండియన్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ సర్జన్ జనరల్ డాక్టర్ పి. వి. చెరియన్ నేడు కాంగ్రెస్ సభ్యుడుగా చేరాడు. రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారితో కలిసి ఆయన మొన్నను తమిళనాడు కాంగ్రెసు కమిటీ కార్యాలయాన్ని సందర్శించి, శ్రీకామరాజ నాడార్‌ను లాంఛన ప్రాయంగా కలుసుకున్నాడు.

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి డాక్టర్ చెరియన్‌ను ఇంటర్వ్యూ చేయగా తాను కాంగ్రెసులో స్వచ్ఛందంగా సేవ చేయదలచినట్లు గ్రామపునర్నిర్మాణ కార్యక్రమంలో తన సేవను వినియోగించదలచానని తెలియజేశాడు.

శ్రీ కుమారస్వామిరాజా

మద్రాసు, జూన్ 26—

మద్రాసు ప్రధాని శ్రీ పి. యస్. కుమారస్వామి రాజా నేటి పుదయం విమానంలో కోయంబత్తూరు వెళ్ళారు.

కేరళ యూనియన్ మంత్రులు

తిరువాన్కూర్‌నుంచి ఆరుగురు, కొచ్చిన్‌నుంచి ముగ్గురు ఎన్నుకొనబడగలరట

ఎర్నాకులం, జూన్ 26—

త్వరలో ఏర్పడనున్న కేరళ యూనియన్ మంత్రివర్గంలో మొత్తం తొమ్మిదిమంది సభ్యులు వుండగలరని, వీరిలో ఆరుగురు తిరువాన్కూర్ నుంచి, ముగ్గురు కొచ్చిన్‌నుంచి ఎన్నుకోబడగలరని తెలుస్తున్నది.

జూలై ఒకటవ తేదీన కేరళ యూనియన్ ప్రారంభోత్సవానికి ఇండియా ప్రభుత్వప్రతినిధిగా శ్రీ వి. పి. మీనన్ (కేంద్ర ప్రభుత్వం సంస్థాన శాఖ సలహాదారు) హాజరు కాగలడని తెలుస్తున్నది.

లెజిస్లేచర్ అధ్యక్షపదవి

మిస్టర్ టి. ఎమ్. వర్ఘీస్ ఎన్నిక

అలెప్పి, జూన్ 25—

కేరళ యూనియన్ అధ్యక్షపదవికి తిరువాన్కూర్ ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మిస్టర్ టి. ఎమ్ వర్ఘీస్‌ను తమ అభ్యర్థిగా కొచ్చిన్-తిరువాన్కూర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలు నేడు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నవి.

నేడు యిక్కడ జరిగిన కొచ్చిన్-తిరువాన్కూర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీల సమష్టి సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

కాంగ్రెసును పరిశుద్ధ సంస్థగా రూపొందించవలసిన ఆగత్యం

క్రమశిక్షణ లోపాన్నిగురించి సి. పి. మంత్రి హెచ్చరిక

జబ్బల్పూర్, జూన్ 26—

"కాంగ్రెస్ సంస్థ సభ్యులలో యోగ్యులే కాకుండా నేడు అనేకమంది అవినీతిపరులు కూడా వున్నారనడంలో కెట్టి సందేహంలేదు. ఇండియా వైభవాన్నర్థాంతె కాంగ్రెస్ కృషి చేయాలంటే దానికి కళంక మాపాదిస్తున్న వారిని తొలగించి పరిశుద్ధ సంస్థగా దానిని పునరుజ్జీవింపజేయవలసిన తరుణం మిప్పుడేతెంచినది" అని నేడిక్కడ పత్రికా విలేఖరుల ఇంటర్వ్యూలో హోంశాఖా మంత్రి శ్రీ డి. పి. మిశ్ర స్పష్టంచేశాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

"మనం ఎంతగా ఆశిస్తున్నప్పటికీ కాంగ్రెస్ నేడొక రాజకీయపక్షంమాత్రమే. అది యిప్పుడు సర్వసమగ్రమైన ఏకైక జాతీయపక్షంగా లేదు. కనుక, ఎంతశీఘ్రంగా మనం మేలుకొని కాంగ్రెస్‌ను సర్వసమగ్రమైన మేజర్‌పార్టీగా రూపొందించి క్రమశిక్షణతో, నియమబద్ధంగా వర్తించడానికి సుదృఢంగా సంకల్పించుకుంటే మనకు మనదేశప్రజలకు కూడా అంతమంచిది."

ప్రధాని రవిశంకర శుక్లాకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రచారం ప్రసక్తితెచ్చి శ్రీ మిశ్ర యిలా అన్నాడు:

"తమ కోరికలను నెరవేర్చకపోతే అపకారం చేస్తామని బెదిరించే వారి బెదిరింపులకు లొంగిపోయి, వారికి ప్రత్యేక సౌకర్యాల నొసగూర్చడానికి సమర్థమైన ఏ ప్రభుత్వం కూడా సమ్మతించబోదు.

"వచ్చేఎన్నికలలో మెజారిటీస్థానాలను గెల్చుకొని ప్రస్తుత మంత్రివర్గాన్ని అధికారంనుంచి తొలగించాలని కొందరు ఆశిస్తున్నారు. కాగా, ఏకుటిల ప్రయోగంద్వారా మంత్రివర్గ పతనాన్ని వాంఛించాలని కమ్యూనిస్టులు తాపత్రయ పడుతున్నారు. ఇంక స్పష్టమైన రాజకీయ సిద్ధాంతాలు గాని, ప్రజలలో ఏ విధమైన పలుకుబడిగాని లేని కొందరు అనామకులు మంత్రివర్గాన్నిగురించి వినరాని దుర్భాషలాడుతూ, దుష్ప్రచారంద్వారా దానిని అధికారంనుంచి తొలగించాలని వెంగీ యత్నాలను చేస్తున్నారు."

భారతీయ తత్త్వశాస్త్రం ఉత్కృష్టత

సర్ సి. పి. రామస్వామి అయ్యర్ వివరణ

హానోలులూ, జూన్ 23—

హవాయీ విశ్వ విద్యాలయంలో నిన్న పత్రికా విలేఖరుల గోష్టిలో మాట్లాడుతూ తిరువాన్కూర్ మాజీ దివాను సి. పి. రామస్వామి అయ్యర్ పరస్పర విరుద్ధంగా వున్న సిద్ధాంతాలను సమన్వయ పరచడమే ఇక్కడ జరుగుతున్న తత్వవేత్తల సమావేశం ముఖ్యోద్దేశమని వివరం చేశాడు. ఈ గోష్టిలో ఇరవైమంది తత్వవేత్తలు పాల్గొన్నారు.

ఇండియా చరిత్రలో దాని సంస్కృతి నాగరకతలు ఉచ్ఛస్థితిలో వున్న ఘట్టాలను వివరిస్తూ సర్ రామస్వామి అయ్యర్ తత్వవేత్తల సమావేశంలో ఒక వ్యాసాన్ని సమర్పించాడు.

భారతీయ తత్వశాస్త్రానికి స్వభావ సిద్ధమైన సర్వసమత్వ దక్షత్వం కలదని, సమస్త విధములైన సిద్ధాంతాలను, వాదాలను దక్కగా ఆకళించుకొని ఏకైకతత్వాన్ని అది సాక్షాత్కరింపజేసుకొన్నదని ఆయన స్పష్టంచేశాడు.

న్యూఢిల్లీ, జూన్ 27—

పశ్చిమ గోదావరిజిల్లా ఏజన్సీ ప్రాంతాల పరిపాలనా విధం జూలై ఒకటవ తేదీనుంచి అమలులోకి వస్తుందని నేడు ఇండియా ప్రభుత్వం గెజెటులో ప్రకటించబడింది.

దక్షిణాఫ్రికా పార్లమెంటు లేబర్‌పార్టీ ఉపనాయకుడు డాక్టర్ టి. డబ్ల్యు. బి. ఆస్బర్న్ నేడు మరణించాడు. ఇతడు సెనెట్ సభ్యుడుగా కూడా పనిచేశాడు.

ఖమ్మంమెట్టు తాలూకాలో కమ్యూనిస్టుల కిరాతకత్వం

గొల్లెనపాడు గ్రామంపై దాడిచేసి ఇద్దరిని దారుణంగా హత్యచేశారట

సికింద్రాబాద్, జూన్ 26—

గడచిన గురువారంనాడు ఖమ్మంమెట్టు తాలూకాలోని గొల్లెనపాడు గ్రామంపై సాయుధులైన కమ్యూనిస్టులు దాడిచేసి ఇద్దరిని దారుణంగా హత్యచేసినట్లు యిక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ కమ్యూనిస్టు ముఠా పేరుపడిన కమ్యూనిస్టు నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, వనం నరసింహారావుగార్ల నాయకత్వాన గొల్లెనపాడు గ్రామాన్ని ముట్టడించి వెంపాటి సీతారామయ్య అనే కిసాన్‌ను, కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలు త్రెంచుకున్న జనగాం భద్రయ్య అనే ఆయనను బలిగొన్నదట.

ఈ భీకరమైన దాడికి గురైన మరొకరు ప్రమాదకర స్థితిలో వున్నట్లు తెలుస్తున్నది.

నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్ట్ పలుకుబడి

చాలాభాగం తగ్గిందని స్వామీజీ ప్రకటన

హైదరాబాద్, జూన్ 26—

నల్లగొండజిల్లాలో కమ్యూనిస్టుల ప్రాబల్యం చాలావరకు తగ్గిపోయిందని తాను విశ్వసిస్తున్నానని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ నేడు యిక్కడ ప్రకటించాడు.

నల్లగొండలో పర్యటించి ఆయన నేడే హైదరాబాద్ తిరిగి వచ్చాడు.

గడచిన ఆరునెలలోను దాదాపు 500 మంది కాంగ్రెస్ ప్రచారకులు కమ్యూనిస్టులచే హత్య గావించబడినారని పర్యటన సందర్భంలో ఒక సభలో స్వామీజీ ప్రకటించాడు.

వరంగల్, నల్లగొండ జిల్లాలో ప్రజలకు తగు రక్షణలేదని, కమ్యూనిస్టులు జరుపుతున్న దారుణకృత్యాలకు ప్రజలు విసిగిపోయి, వారిపై విశ్వాసాన్ని క్రమంగా తగ్గించుకుంటున్నారని, స్టేట్ కాంగ్రెస్ నాయకత్వంకోసం ఎదురు చూస్తున్నారని స్వామీజీ అన్నాడు.

జాగీర్దారీల రద్దు, భూస్వామ్య చట్టాన్ని అమలుజరపడం మున్నగు చర్యలు రైతులను కమ్యూనిస్టుల వారి నుంచి తొలగింపగలవని అన్నాడు.

హైదరాబాద్ ప్రజలు రజాకార్ హయాములో ఎదిరించి పోరాడుతున్నప్పుడు కమ్యూనిస్టులు ఏమయ్యారని స్వామీజీ సవాల్ చేసి ఇప్పుడు వారు పెద్దపెద్ద కబుర్లు చెప్పడం పరిహాసాస్పదమని విమర్శించాడు.

తాము కమ్యూనిజాన్ని సిద్ధాంతరీత్యా అంగీకరిస్తున్నవారేనని, రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమానత్వాన్ని తాముకూడా కోరుతున్నవారమేనని, విధానాలలో మాత్రమే తమకూ, కమ్యూనిస్టులకూ భేదాభిప్రాయం కలదని స్వామీజీ అన్నాడు.

స్వామీజీతో ఆచార్య రంగా సమావేశం

సికిందరాబాద్, జూన్ 26—

అఖిలభారత కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి రంగగారు ఢిల్లీ నుంచి నేటి మధ్యాహ్నం యిక్కడకువచ్చారు.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థను కలుసుకొన్నారు.

నేటి సాయంకాలమే విజయవాడకు బయలుదేరి వెళ్ళారు.

వరంగల్లుజిల్లాలో సభలపై నిషేధం

సికిందరాబాద్, జూన్ 24—

వరంగల్లుజిల్లాలో ఎక్కడా తనవద్దనుంచి ముందుగా అనుమతి పొందనిదే సభలు జరపరాదని, ఊరేగింపులు చెప్పకూడదని వరంగల్లు సివిల్ అడ్మినిస్ట్రేటర్ నేడు ఉత్తరువు జారీచేశాడు

నాటక ప్రదర్శనాలపై కూడా యిట్టి నిషేధపు ఉత్తరువే జారీచెయ్యబడింది.

బొంబాయిలో మరాఠ్వాడా విలీకరణ

వెంటనే జరగాలని నిజాం మహారాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం

సికిందరాబాద్, జూన్ 27—

నిజాం మహారాష్ట్ర కాంగ్రెస్‌సంఘం నిన్న సమావేశమై హైదరాబాద్ సంస్థానంలోని మరాఠ్వాడా ప్రాంతాన్ని భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సూత్రంప్రకారం బొంబాయిరాష్ట్రంలో లీనం చేయాలని తీర్మానించింది.

స్టేట్‌కాంగ్రెస్ ప్రముఖ నాయకులు శ్రీ దిగంబరరావు బిందు, శ్రీ గోవిందదాసుషావ్ ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కార్మిక నాయకుని అరెస్టు

సికిందరాబాద్, జూన్ 27—

సింగరేణి బొగ్గుగని కార్మికుల యూనియన్ కార్యవర్గ సభ్యులు నలుగురిని నిన్న కొత్తగూడెంలో అరెస్టు చేయబడ్డారని హైదరాబాద్ స్టేట్ మజ్దూర్ సంఘానికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

జావన్ కమిటీ నిర్ణయాలు ప్రకటించడం ఆలస్యం జరిగిందనే నాటుతో సమ్మె చేయవలసిందని కార్మికులను వీరు రెచ్చగొడుతున్నారట.

బీహారు శాంతిరక్షణ ఆర్డినెన్సు

చెల్లనేరదని పాట్నా హైకోర్టు తీర్పు

పాట్నా, జూన్ 26—

బీహారు గవర్నరు జారీచేసిన శాంతిరక్షణ ఆర్డినెన్సు చెల్లనేరదని నేడు పాట్నా హైకోర్టులో మిస్టర్ జస్టిస్ రామస్వామి, మిస్టర్ జస్టిస్ నారాయణ్ తీర్పుచెప్పారు. ఈ ఆర్డినెన్సుక్రింద నిర్బంధించిన 58 గురు ఖైదీలను వెంటనే విడుదలచేయాలనికూడా ఉత్తరువు చేశారు.

(యు. పి. ఐ)

మద్రాసు హోటల్ యజమానుల సమ్మె

ఒక్కరోజే జరపాలని నిర్ణయం

మద్రాసు, జూన్ 26—

హోటల్ వ్యాపారం మీద అమ్మకంపన్ను ఎక్కువ చేసినందుకు నిరసనగా జూలై 1 వ తేదీ ఒక్క రోజునె సమ్మె చేయాలని నిన్న సాయంత్రం సెయింట్ మేరీస్ హాలులో జరిగిన మద్రాసు హోటల్స్ సంఘం 9 వ వార్షిక సమావేశంలో తీర్మానించారు. మూడు రోజులు సమ్మె చేయాలని లోగడ రాష్ట్రసంఘం చేసిన తీర్మానానికి బదులుగా ప్రస్తుత తీర్మానం చేయబడినది.

ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు యిబ్బంది కలగకుండా ఒక్కరోజు సమ్మెచేస్తే సరిపోతుందని అధ్యక్షుడు శ్రీ జేసూలాల్ మానిక్‌జీ వివరించారు. ఈ కొత్త తీర్మానాన్ని అనుసరించి ఒక్కరోజే సమ్మె చేయాలని రాష్ట్ర హోటల్స్ సంఘం సభ్యులందరికి టెలిగ్రాములు పంపబడినాయి.

శ్రీ జేసూలాల్ మానిక్‌జీ తిరిగి కొత్త సంవత్సరానికి కూడా అధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు శ్రీ సాధూరాం యం. దవే ఉపాధ్యక్షుడుగాను, మరి 13 గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

సాయంత్రం జరిగిన విందులో మద్రాసు ఆహారశాఖామంత్రి శ్రీ రోసే విక్టోరియాకూడా పాల్గొన్నారు. సమ్మెరోజున హోటల్ యజమానులంతా, వర్షంకోసం, ఆహారంకోసం ప్రార్థనలు జరపాలని ఆయన చెప్పారు.

సాగుచెరువుల అభివృద్ధి బిల్లు

మద్రాస్ కౌన్సిల్ ఆమోదం

మద్రాస్, జూన్ 25—

లోగడ అసెంబ్లీ ఆమోదించిన చెరువుల అభివృద్ధి బిల్లును నేడు మద్రాసు కౌన్సిల్ కూడా ఆమోదించింది.

రాష్ట్రంలో సాగవుతున్న 82 లక్షల ఎకరాల భూమిలో 31 లక్షల ఎకరాలు చెరువులక్రింద సాగవుతున్నదని, రాష్ట్రంలో గల 38 వేల చెరువులలో 24 వేలు ప్రభుత్వానికి చెందినవేనని బిల్లును వివరిస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ భక్తవత్సలంగారు కౌన్సిల్‌లో తెలియజేశారు. కాని ఏళ్ళతరబడి చెరువులు మరమ్మతులేని కారణం చేత సాగుసరిగా కావడంలేదని, అందుచేత 5-6 సంవత్సరాలలోపల 10-12 కోట్లరూపాయల ఖర్చుతో చెరువులన్నీ మరమ్మత్తు చేయడానికి ప్రభుత్వం పూనుకున్నదని వివరించారు. ఇలా మరమ్మత్తులు చేయడంలో పూడికతీయడం సాధ్యం కాదని నిపుణులు తెలియజేశారని అందుచేత గట్లు పెంచి చెరువులనీటిమట్టం అభివృద్ధి చేయడానికి నిశ్చయింపబడినదని పేర్కొన్నారు. ఇలా నీటి మట్టం పెంచినందువల్ల ఎవరికి భూములకైనా నష్టం కలిగితే కోర్టులో దావావేసే పనికి అభ్యంతరం కలిగించకుండా ఈ బిల్లు అవసరమైనదని చెప్పారు. ఇందువలన లాభం పొందే వారి నుంచి ఖర్చులు వసూలుచేయడానికికూడా బిల్లు అవకాశం యిస్తుందని అన్నారు.

ఈ ఆకార్యాల అభివృద్ధికికూడా ప్రభుత్వం పూనుకోవాలని డాక్టర్ శ్రీనివాసన్ కోరారు.

డాక్టర్ వి. కె జాన్, శ్రీ వి. నారాయణస్వామి నాయుడు బిల్లును బలపరిచారు.

భూముల పరిహారం తక్కువైనప్పుడు మునసబు కోర్టులోనే దావాచేసుకునే అవకాశం రైతులకు వుండాలని శ్రీ యన్. రంగారెడ్డి కోరారు.

రు. 3,000 కంటె తక్కువ మొత్తాలకు మున్సబు కోర్టులో దావాచేసుకునే హక్కు కలిగించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని శ్రీ మాధవ మీనన్ తెలియజేశారు.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలంగారి సమాధానం విన్నమీదట ఎట్టి చర్చ లేకుండానే బిల్లు చట్టంగా ఆమోదింపబడింది.

తర్వాత మద్రాసు దూదిశెక్కుల బిల్లు ఖైదీల బిల్లుకూడా సవరణలు లేకుండానే ఆమోదింపబడినాయి.

అడ్వర్‌టైజ్‌మెంట్లపై పన్ను విధించే బిల్లు

సెప్టెంబరు సమావేశంవరకు చర్చ ఆగిపోవచ్చు

మద్రాసు, జూన్ 25—

జూలై 1 వ తేదీన పత్రికల ప్రకటనలపై పన్ను విధించే బిల్లు అసెంబ్లీలో ప్రతిపాదింపబడి సెలక్టు కమిటీకి పంపబడుతుందని తెలుస్తున్నది. ప్రధాని శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా సెలక్టు కమిటీ అధ్యక్షులుగా వుండవచ్చు.

తిరిగి సెప్టెంబరు 15 వ తేదీన సమావేశమైనపుడు సెలెక్టు కమిటీ నివేదికపై చర్చ జరుగుతుంది. ఈలోగా పత్రికలవారి అభిప్రాయం వివరంగా సేకరించడానికి సెలక్టు కమిటీకి అవకాశం లభిస్తుంది.

బాటా పాదరక్షలలోమేటి
బాటా పాదరక్షలకవిమేవాటి!
బాటా షూస్ కంపెనీ

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. శ్రీ వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

నూర్జహాన్ సెంటు
5 రోజులుపరిమళముగ్యారంటీ

ది మదరాస్ హోమియోపతిక్ మెడికల్ కాలేజి అండ్ హాస్పిటల్
155, లాయిడ్స్ రోడ్, రాయపేట, మదరాసు 14
కలకత్తా వాస్తవ్యులు డాక్టర్ ఎన్. ఎం. చౌధురి ఎం. డి. గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో. ప్రిన్సిపల్‌గా ఆయనే వుంటారు. అన్ని వస్తువులలోను పూర్తికోర్సు, గౌరవప్రదమైన వృత్తి, ఉజ్వలభవిష్యత్తుకు మార్గం. సెషన్ 4-7-1949 న ప్రారంభం. కొలదిమంది మగ, ఆడ విద్యార్థులకు వసతి సౌకర్యం. కనీసపు విద్యార్హత ఎస్. ఎస్. ఎల్. సి 0-8-0 అణాల తపాలా బిళ్ళలతో ప్రాస్పెక్టస్‌కోసం రిజిస్ట్రారుకు వ్రాయండి.

ప్రకటన
"నా వద్దనుంచి" గ్రామకరణము, మునసబ్, పరీక్ష పుస్తకములు తెప్పించుకొనువారు ఈ క్రింది చిరునామాకే ఆర్డర్లు పంపవలెను. నా పేర గుంటూరుకు వ్రాయకూడదు. వాలెమర్తి నాగభూషణరావు. (S/o. Late Lakshminarasimham) నాదెండ్ల, గుంటూరు జిల్లా.

రైతులకు మంచి తరుణము
(1) వరి పొలములకు, చెరకు తోటలకు, అరటి తోటలకు ఉపయోగకరమగు శాస్త్రయుక్తమైన ఎరువులు బందరులో మా ఫ్యాక్టరీలో తయారగుచున్నవి. ఎముకల పొడి, అమ్మోనియం ఫాస్ఫేట్, అమ్మోనియం సల్ఫేట్ మొదలగు వాటితో పంటలకు సరియైన బలమునిచ్చు ఎరువు మిక్స్చర్లు మావద్ద సిద్ధముగా తయారు కాబడుచున్నవి. ఈ తరుణమందే మా ఎరువులనువాడి, మొక్కలకు తగిన బలమునిచ్చి, పుష్కలముగు పంట ఫలములు పొందండి.
(2) పొలములకు పంటనాశన హేతువులగు చీడపురుగు మొదలగు క్రిమిబాధలు నశింపచేయుటకు మావద్ద INSECTICIDES కూడ దొరుకును.
వివరములకు, ధరలకు యీ దిగువ ఎడ్రసుకు వ్రాసిన దొరుకును:
నేషనల్ కెమికల్స్ లిమిటెడ్,
రిజిష్టర్డు ఆఫీసు
ఫ్యాక్టరీ: మచిలీపట్టణం. 4, బ్లాకర్సు రోడ్డు, మౌంట్‌రోడ్డు - మద్రాసు.


కుటుంబంతో వచ్చి చూడండి



అందమైన రెండు క్రొత్త వాక్సాల్ కార్లు
వెలాక్స్ 6
వైవెర్న్ 4
దక్షిణ హిందూస్థాన్ డిస్ట్రిబ్యూటర్లు:
టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ లిమిటెడ్,
మధుర, తిరుచిరాపల్లి, తిరునల్వేలి, పుదుకోట.
సుందరమ్ మోటార్స్ లిమిటెడ్,
మౌంటురోడ్, మదరాస్.

వెఖలు

గ్రామోద్యోగుల పరీక్షలు

అర్యా!

గ్రామోద్యోగుల స్పెషల్ టెస్టు ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో జరుగుచున్నది. పరీక్ష ఫలితములు మరుసటి సంవత్సరం మార్చినెల జిల్లా గెజెటులో ప్రకటించబడుతున్నది. మార్చినెల గెజెటు ఏప్రిల్ లోగాని, మే నెలలో గాని తాలూకా ఆఫీసులకు చేరుచున్నది. అనగా పరీక్షలు జరిగిన సుమారు ఆరు మాసములవరకు పరీక్ష ఫలితములు తెలియడంలేదు అందువల్ల పర్మనెంటు రిజిస్టరు మైనర్ హోల్డర్లకు ఒకొక్కప్పుడు నష్టం వాటిల్లుతున్నది.

గెజెట్లలో ప్రకటించిన తేదీలగాయతు 3 నెలలలోగా సర్టిఫికేట్లు నిమిత్తం ప్యాసు అయినవారు దరఖాస్తు చేయవలసియున్నది. గెజెట్లు ప్రకటించిన రెండు నెలలవరకు తాలూకా ఆఫీసుకు గెజెటు చేరని కారణంచేతను సర్టిఫికేట్లు నిమిత్తం దరఖాస్తుపెట్టు గడువు కాలం మించిపోవుచున్నది. ఏ పరీక్షల ఫలితాలు కూడా యింత ఆలస్యముగా ప్రకటించడంలేదు.

1949 వ సంవత్సరం మార్చినెల 15 వ తేదీగల విశాఖపట్టణం జిల్లాగెజెటులో పరీక్షఫలితములు చూడగా నాదాల సుగంధరావు అనే అభ్యర్థి "కరణం పరీక్షఅధికారములు—"విధులు" అనే ఒక బ్రాంచి పరీక్షలోనే ప్యాసుఅయినట్లు రెండు సార్లు ప్రకటించబడియుండుటచూడ ఆశ్చర్యముగా వున్నది. ఈ విధముగా ఎన్ని పేర్లు తప్పుగా ప్రకటించబడినవో తెలియదు కాని ఇట్టి పొరపాట్లుచేతులేకుండా చూస్తూ పరీక్షలు జరిగిన రెండు మాసములలో ఫలితాలను ప్రకటించిన గెజెట్లు సకాలంలో తాలూకా ఆఫీసులకు చేరునట్లు పంపిస్తూ గ్రామోద్యోగులకు ఇదివరలో పరిశీలనమెంటల్ గెజెట్లు సప్లయి చేయిస్తూ ప్యాసు అయిన అభ్యర్థులకు దరఖాస్తు అవసరంలేకుండా సర్టిఫికెట్లు సంబంధిత అధికార్లు శ్రద్ధవహించెకొన గలందులకు ప్రార్థించుచున్నాను.

కురాం పొన్నెరి. } లోకర్ల సత్యనయ్య
28.6.49 } వర్ట్నాయక్, విలేజి హెడ్మన్

చీరాలలో తిరిగి రేషనింగ్

పౌరుల నిరసన

చీరాల, జూన్ 24—

చీరాలలో తిరిగి రేషనింగ్ అమలు జరపబడని, రేషనింగ్‌వల్ల చీరాల పౌరులు దుర్భరము కాగలదని తెలుపుతూ చీరాల పౌరులు ఒక పెద్ద మహజరు ఈ వారంలో ప్రభుత్వంవారికి పంపారు.

టెల్లిఫోను సౌకర్యాలు

చీరాలలో త్వరలో ట్రంకు టెలిఫోన్ పబ్లిక్ కాల్ ఆఫీసు ఏర్పాటు చేస్తారని, పల్లిగ్రాములు త్వరగా పంపుటకు చీరాలనుండి మద్రాసుకు డైరెక్టు లంకెవైను నిర్మిస్తారని అధికారరీత్యా తెలిసినది.

ప్రొద్దుటూరు ప్రాంతంలో కుంభవృష్టి

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, జూన్ 22—

20 వ తేదీ అర్ధరాత్రి ఈప్రాంతంలో విపరీతంగా జరిగిన వర్షంవల్ల శ్రీరాములపేట, వరదింటలపల్లి మొదలగు పల్లపు గ్రామాలలో మోకాటి యెత్తు నీరు ప్రవహించినది. ఈప్రదేశాలలో నివసిస్తున్న పేదల గుడిసెలు, ఆహారపదార్థములు, యితర సామానులు ప్రవాహంలోబడి కొట్టుకొని పోయినవి. అరు కొట్టములు నేల కూలినవి. మరునాటి ఉదయం ఎన్నెం రాకపోకలు ఆగిపోయినవి. స్థానిక పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సాంబ్యం ఎర్రమని రెడ్డిగారు, సూపర్వైజర్ శ్రీ రామచంద్ర శాస్త్రిగారు, టవున్ ప్లానింగ్ ఇన్స్పెక్టర్ శ్రీ యన్. యన్. సుబ్రాయుడు మొదలగువారు ప్రజల యిక్కట్లను స్వయంగా తెలుసుకొనుటకై వర్షం కలిగిన ప్రాంతాలకు వెళ్లి చూచారు.

ఘంటసాల హైస్కూలులో హరిజనులకు సౌకర్యం

ఘంటసాల, జూన్ 23—

"కృష్ణాజిల్లా దివితాలూకా ఘంటసాల గ్రామంలోని శ్రీ గాంధీ బోర్డు హైస్కూలులో ఈ సంవత్సరం స్కూల్ఫైనల్ తరగతి పెట్టారు. హరిజనసేవ గృహం జూలై 1 వ తేదీనుండి నడుపబడుతుంది. జూన్ 30 వ తేదీలోగా హరిజన విద్యార్థులు దరఖాస్తులను హరిజనసేవాగృహవ్యవహర్త శ్రీ తాళ్లూరి జియ్యరు దాసుగారి పేరను ఘంటసాలకు పంపగోరుచున్నాను" అని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు తెలియజేస్తున్నారు.

పరిణయ మహోత్సవం

(మన విలేఖరి)

రేపల్లె, జూన్ 20—

విజయవాడ వాస్తవ్యులు, పండితవరేణ్యులు బ్రహ్మశ్రీ అక్కావఝుల వెంకటకృష్ణశాస్త్రిగారి చతుర్థపుత్రుడు చిరంజీవి రామచంద్రరావుకు, రేపల్లె వాస్తవ్యులు బ్రహ్మశ్రీ చిట్టి పురుషోత్తమ సోమయాజులుగారి జ్యేష్ఠపుత్రిక చి॥ సౌ॥ వెంకటసుబ్బలక్ష్మికీ గత బుధవారం ఉదయం కన్యాదాత గృహంలో పరిణయమహోత్సవం వైభవంగా జరిగింది.

శ్రీ ద్విభాష్యం వెంకటేశ్వర్లుగారి మృతికి సంతాపం

ఆలమూరు, జూన్ 20—

18 వ తేదీని ఆలమూరు ఫిర్కా ఆయుర్వేద వైద్యమండలివారు శ్రీ పురాణపండ రామమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై ద్విభాష్యం శ్రీ వెంకటేశ్వర్లుగారి మృతికి సంతాపాన్ని తెలియజేశారు

సత్తెనపల్లి తాలూకా పంచాయితీబోర్డు అధ్యక్షుల, ఉద్యోగుల మహాసభ జూలై 1 వ తేదీని సత్తెనపల్లిలోనున్న టూరింగ్‌టాకీస్ హాలులో శ్రీ మంతెన వెంకటాజుగారి అధ్యక్షతను జరుగుతుంది. శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారు సభను ప్రారంభిస్తారు.

దేవదాసీ చట్టం సవరణ బిల్లు

బలపరచవలసిందిగా కళావంతుల సంఘ సంస్కరణసభ కార్యదర్శి విజ్ఞప్తి

అందరు, జూన్ 22—

ఆంధ్రరాష్ట్ర కళావంతుల సంఘ సంస్కరణసభ కార్యదర్శి శ్రీ కొవ్వూర్ల గోపాలకృష్ణమూర్తిగారు క్రిందిప్రకటన చేస్తున్నారు:

"కళావంతుల సంస్కరణసభ మున్నుదెందల్లినుంచి చేసిన కృషిఫలితంగా ఆంధ్రదేశమునందు గల భోగముసాని ఏగయిరా కులములలోని వ్యభిచార దురాచారములు చాలవరకు నిర్మూలింపబడి ఆ సంఘీయులు నలుగురిలో కలిసి తలయెత్తుకొని తిరుగుటకు అవకాశం లభించినది. శేషించిన దురాచారాలను పూర్తిగా తుడిచి పెట్టుటకు శాసన సహాయ మవసరమగుటచే సంస్కరణ సభ ఆందోళన, [illegible] ననుసరించి, మద్రాసు ప్రభుత్వము దేవదాసీ చట్టములో వ్యభిచార వృత్తికి దోహదమొనగుచున్న భోగము మేళములను 3 వ సెక్షనులో 8 వ క్లాజు ప్రకారము నిషేధించుచు, భోగముసాని నాగవాసులు, కూర్మాపులు మొదలగు వారిలో నెవ్వరైనను మేళములలో పాల్గొన్నచో 6 నెలల వరకు శిక్ష, రు. 500/- జరిమానాకు పాత్రులగుదురని శాసించియున్నారు.

"అనేక మంది సంఘీయులు ఈ ప్రచారము వల్లనైతేనేమి, శాసనమువల్లనైతేనేమి మేళములను పూర్తిగా మానివేసి తమ బాలికలకు వివాహములు జరుపుచున్నారు. ఇంకను కొందరు దుర్బోధలవలన శాసనము ధిక్కరించి మేళములకు పోవుచుండుటచే కూర్పు. పశ్చిమ గోదావరి జిల్లాలలో దేవదాసీ చట్టం ప్రకారము కొంత మందిపై చర్య తీసుకోబడినది. కాని, అన్ని కేసులు యిటి మేళములకు చట్టము వర్తింపదను నెపముపై కొట్టివేయబడుచున్నవి. దీని ఫలితంగా మరింత విచ్చలవిడిగా ఈ కులమువారు మేళములకు పోవుట కలుగుచున్నది.

"ఈ మేళములవలన కలుగు దుర్నీతి అందరకు తెలిసినదే. చిన్న బాలికలు లేనిదే మేళములు ఆకర్షణీయములు కావు. అందుచే పెద్ద సానులు చిన్న పిల్లలను తయారుచేసి మేళములకు తీసికొని పోవుదురు. వీరు పెద్దవారుకాగానే తిరిగి చిన్న పిల్లలు మేళములకు అవసరమగుచుందురు. వీరందరు అవివాహితులై వ్యభిచార వృత్తివల్లనే జీవించుచుందురు. ఈ మేళములు వీరి వృత్తికి ప్రకటనగా ఉపకరించి అనేకులను పెడమార్గములకు త్రిప్పుచున్నవి. అందుచే భోగము మేళములను పూర్తిగా నిషేధించినగాని ఈ దుర్వృత్తి నశించి ఈ కులమువారు బాగుపడుటకు అవకాశము కనుపించదు.

"దేవదాసీ చట్టములో వున్న లోటును సవరించుటకు శ్రీ తెన్నేటి విశ్వనాథముగారు సవరణ బిల్లును శాసనసభలో నుపపాదింపనున్నారు. దీనిని శాసనసభ్యులందరను బలపరచి, ఏ దురాచార నిర్మూలనకు గాంధీమహాత్ముడు, వీరేశలింగం, వెంకటరత్నం నాయుడు, రాష్ట్రపతి డాక్టరు పట్టాభిగార్లు పరిశ్రమించారో, అట్టి మేళములను నిశ్శేష మొనర్చి ఈ సంఘీయులను పునీతులనొనర్చుటకు తోడ్పడెదరుగాక యని ప్రార్థించుచున్నాను."

ఏలూరు మునిసిపాలిటి 22 వ వార్డు ఎన్నిక

ఏలూరు, జూన్ 24—

మద్రాసుడిస్ట్రిక్టు మునిసిపాలిటీ చట్టం సెక్షన్ 50 (1)(బి) క్రింద మునిసిపల్ కౌన్సిల్ సభ్యత్వాన్ని కోల్పోయిన శ్రీ టి. సీతారామయ్య(కాంగ్రెస్) గారి స్థానే ఖాళీ పద్యని 22 వ వార్డుకు ఎన్నుకొనుటకుగాను లోకల్ బోర్డుల డిప్యూటీ ఇన్స్పెక్టర్ క్రింద సుదహరించిన ఎన్నికల కార్యక్రమాన్ని ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీచేశారు:

అభ్యర్థుల నామినేషన్లు:- జూలై 2, 4 తేదీలలో మధ్యాహ్నం 2 గంటలనుండి 4 గంటల వరకు; జూలై 5 వ తేదీని 11 గంటలనుండి సాయంకాలం 5 గంటలవరకు.

నామినేషన్ల పరిశీలన:- జూలై 6 వ తేదీ.

విధిగమైన నామినేషన్ల జాబితా ప్రకటన:-

అపీళ్ళు లేనియెడల జూలై 11 వ తేదీ, ఉన్నయెడల జూలై 14 వ తేదీ; ఎన్నిక జూలై 28 వ తేదీ ఓట్లు లెక్కించుట జూలై 30 వ తేదీ ఏలూరు మునిసిపాలిటీల కమీషనర్ ఎన్నిక ఆఫీసరుగా నియమింపబడ్డారు.

తిమ్మసముద్రంలో హరిజన హాస్టల్

ఇరుపులపాడు, జూన్ 24—

ఒంగోలుతాలూకా తిమ్మసముద్రంలో బాలుర హరిజన హాస్టల్ నిర్మింపబడుచున్నదనీ హరిజన బీదవిద్యార్థులకుమాత్రం భోజనవసతి, విద్యాసౌకర్యాలు చేయబడుతవనీ, ఈ సంవత్సరం 1 వ ఫారంనుండి 4 వ ఫారంవరకు గల విద్యార్థులు చేర్చుకొనబడుతారని. చేరదలచుకున్నవారు తమ దరఖాస్తులను జూలై 5 వ తేదీ లోపల క్రింది చిరునామాకు పంపించవలెననీ అధికారులు తెలియజేస్తున్నారు. వరేంద్ర సుబ్బారావు, ఇరుపులపాడు పోస్టు (వయా) వేటపాలెం.

కోడూరు ఫిర్కా ప్రజలకు వైద్య సదుపాయం

రాజంపేట, జూన్ 22—

ఇటీవల కోడూరు గ్రామంలో ప్రభుత్వముంగా ఆస్పత్రి స్థాపింపబడింది ఈ సందర్భంలో శ్రీ పి. పార్థసారధిగారు ప్రసంగిస్తూ, 50 వేల జనాభాగల ఈ ఫిర్కాలో ఆసుపత్రిని స్థాపించడం ఇదే ప్రథమమన్నారు సబ్ జిల్లాబోర్డు ప్రెసిడెంటు శ్రీ అప్పిరెడ్డిగారు అధ్యక్షత వహించారు

చీరాల మునిసిపల్ కౌన్సిల్ సమావేశం జూలై 2 వ తేదీన జరుగుతుందనీ. అప్పుడు అధ్యక్షుని ఎన్నికకూడా జరుగుతుందనీ రూఢిగా తెలుస్తున్నది.

తెలుగునాడు

గోకపేట

ఈ గ్రామంలోని ఆకాస్ హరిజనబాలసమాజం మూడవ వార్షికోత్సవం 18 వ తేదీ సాయంకాలం శ్రీ ఏనుమర్తి వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది. వంటిపాడు, పొన్నగడ్డ, కంభోన్నెంటు గ్రామాలనుంచి అనేకమంది హరిజన బాలబాలికలు సభకు వచ్చారు. వార్షిక నివేదికను శ్రీ జి. యం. రావుగారు (బాలసమాజ స్థాపకులు) చదివారు. పిమ్మట గ్రామంలో గల "హరిజన యువజన సంఘాధ్యక్షులు శ్రీ గోకపెద్దగురువులుగారు ఉపాధ్యాయులు శ్రీ జి. ఎ. స్వామిగారు, శ్రీ జి. దాలయ్యగారు మరి కొందరు గ్రామం పెద్దలు ఉపన్యసించారు. సభవలకు చెందిన శ్రీ విజయరామమూర్తిగారు హరిజనాభివృద్ధినిగూర్చి ప్రసంగించారు. పిమ్మట బాలబాలికలచే వినోదకర విన్యాసాలు ప్రదర్శింపబడ్డవి అల్పాహారవిందుతో కార్యక్రమం సమాప్తమైనది.

పెదన

ఈ గ్రామంలో బందరు తాలూకా యువజన ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం 19 వ తేదీని శ్రీ ఇల్లూరి రాఘవయ్యగారి అధ్యక్షతను జరిగింది. వివిధ గ్రామాల నుండి కార్యకర్తలువచ్చి సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణాలో పురికితులు విధించబడిన ఎనిమిదిమంది యువక ప్రజావాదులను వెంటనే విడుదల చేయవలసినదిగా కోరుతూ తీర్మానించారు. భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం జరగవలసిందిగా కోరారు ప్రభుత్వపు నిర్బంధ చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవలసినదిగాను రాజకీయ ఖైదీలను ఎట్టి షరతులు లేకుండా విడుదల చేయవలసిందిగాను తీర్మానించారు. కలకత్తాలో రాజకీయ ఖైదీలపై కాల్పులు జరిపిన ప్రభుత్వ చర్యలను ఖండించారు. తెలంగాణా వీర రైతు పోరాటాలకు జేజేలు అందచేయడమైనది."

ప్రొద్దుటూరు

23 వ తేదీ మధ్యాహ్నం స్థానిక పోషకుడు సంఘంవారు శ్రీ సి. హెచ్. పద్మనాభశాస్త్రిగారి అధ్యక్షతను సమావేశమై ఈ పట్టణములో ప్రజలకు దీపాలసౌకర్యం, మంచినీటివసతి సౌకర్యం లేక బాధపడుతున్న యిబ్బందులనుగురించి చర్చించారు. స్థానిక ఎలక్ట్రిక్ కంపెనీ పనివారలకు యజమానులు గత ఏడు మాసములనుండి జీతము లివ్వనందులకు నిరసన తెలిపారు. ప్రజాక్షేమం దృష్ట్యా, ప్రభుత్వం స్థానిక ఎలక్ట్రిక్ కంపెనీని స్వాధీనపరచుకొనవలెననీ, నీటివసతిని కలిగించుటకు వెంటనే చర్యగైకొనవలెననీ ప్రభుత్వమును గోరుచు తీర్మానము చేశారు.

23 వ తేదీ మధ్యాహ్నం తాలూకాఫీసు భవనంలో తాలూకా ఆహారసంఘం సమావేశంలో జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ వి. సుబ్రహ్మణ్యంగారి జరిగింది. ప్రస్తుతము పట్టణంలో నిల్వవున్న 1800 బస్తాల వడ్లేలు ఈ తాలూకాలోని రైతులకు చాలనందున 1200 బస్తాలు అదనముగా యిప్పటికి పంపవలసినదిగా మద్రాసు వ్యవసాయ డైరెక్టర్‌ను కోరుతూ తీర్మానం చేశారు.

కంతంరాజు కొండూరు

గుంటూరుతాలూకా కంతంరాజు కొండూరు గ్రామంలో 18 వ తేదీ రాత్రి 8 గంటలకు గ్రామంలోని వెనుకబడిన జాతులవారు, ఆంధ్రరాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ పురిటి రామయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిపారు. సభకు సుమారు 500 మంది గ్రామస్థులు హాజరైనారు ఆంధ్రరాష్ట్ర రజక జన సేవాసంఘాధ్యక్షులు శ్రీ బగాదల లక్ష్మయ్యగారు సభను ప్రారంభించారు. గుంటూరుజిల్లా సాయి బ్రహ్మణ సంఘాధ్యక్షులగు శ్రీ పంకబూరు నారాయణగారు నూర్ ఖాన్ సంఘస్థులను జనాబ్ షేక్ మస్తాన్ వెనుకబడ్డ కులముల అభివృద్ధిని గురించి ప్రసంగించారు గ్రామంలో వెనుకబడిన జాతుల సంఘము స్థాపించారు. శ్రీ తోఅమూరు దుర్గయ్యగారిని అధ్యక్షులుగా, శ్రీ కత్తిక రాఘవయ్యగారిని ఉపాధ్యక్షులుగా, శ్రీ కొండూరు వెంకటసుబ్బయ్యగారిని కార్యదర్శిగా, మరి 8 మందిని కార్యవర్గ సంఘసభ్యులుగా ఎన్నుకున్నారు.

రాజంపేట

రాజంపేట తాలూకా ఆహార సంఘ సమావేశం 21 వ తేదీని రాజంపేట రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ డి. సుబ్బరావునాయుడుగారి అధ్యక్షతను జరిగింది. తహసీల్దార్ శ్రీ సీతారామయ్యగారు, తాలూకా సప్లయి ఆఫీసర్ శ్రీ వెంకటేశ్వర్లుగారు, చిత్వేలు డిప్యూటీ తహసీల్దార్ శ్రీ ఎల్. సుబ్బారావుగారు సమావేశంలో పాల్గొన్నారు. చెరువుల, కాల్వల మరమ్మత్తు వివరాలు సేకరించవలసిందిగా ప్రతి సభ్యుని కోరుతూ తీర్మానం చేశారు. వ్యవసాయాభివృద్ధికై చెన్నరాష్ట్రంలోని చెరువులను మరమ్మత్తు చెయ్యడానికి అంగీకరించిన ఇండియా ప్రభుత్వ వ్యవసాయ శాఖమంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం గారి నభినందిస్తూ తీర్మానం చేశారు. దీనిని శ్రీ పి. పార్థసారధిగారు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ పి. శివరామిరెడ్డిగారు దీనిని బలపరిచారు.

విస్సాకోడేరు

శ్రీ ఆంజనేయ ఆలయంలో విశ్వబ్రాహ్మణ సమితివారి యాజమాన్యమున శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి విగ్రహ ప్రతిష్ఠ బ్రహ్మశ్రీ ద్యాలిగోవిందముగారిచే జరుపబడినది 3 రోజులు భజనలు, హరికథలు, పురాణము, సంగీతము, పూజలు జరుపబడినవి మొదునంత వైభవోపేతంగా ఊరేగింపు, వ్యాయామ ప్రదర్శనాలు జరిగినవి.

నిడుబ్రోలు

ఒంగోలు రెవిన్యూ డివిజన్‌లోని అన్ని క్రిమినల్ కోర్టులలో ప్రస్తుతం నిల్వయున్న కేసులను త్వరగా పరిష్కరించుటకు చేయవలసిన ఏర్పాట్లను గురించి చర్చించుటకుగాను జాయింటు మెజిస్ట్రేటు శ్రీ కృష్ణస్వామిగారి అధ్యక్షతను నాదెండ్ల రహదారి బంగళాలో ఒక సమావేశం జరిగింది. ఒంగోలు డివిజన్‌లోని అందరు సబ్ మెజిస్ట్రేట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, అడిషనల్ ఫస్టుక్లాసు మెజిస్ట్రేట్లు హాజరైనారు.

విజయనగరం

పట్టణ హరిజన సంఘ కార్యవర్గంవారు 24 వ తేదీ సాయంత్రం శ్రీరామ ఆది ఆంధ్ర స్కూలులో శ్రీ ఏ. ఆర్. మూర్తి (ఆంధ్రరాష్ట్ర జాతీయ కార్మిక సంఘ కార్యదర్శి)గారి అధ్యక్షతను సమావేశమైనారు. మద్రాసు ప్రభుత్వంవారు విశాఖజిల్లాను విభజించడానికి నిర్ణయించినందుకు అభినందిస్తూ, ఉత్తర విశాఖజిల్లాకువలె శాసనసభలో దక్షిణవిశాఖజిల్లా హరిజనులకు గూడ ఒక ప్రత్యేక స్థానమును కేటాయించి, ప్రాతినిధ్యం కలుగజేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. విశాఖజిల్లా బోర్డునకు జరుగనున్న ఎన్నికలలో హరిజన అభ్యర్థులను రిజర్వ్డ్ స్థానములకేగాక సాధారణ నియోజకవర్గ స్థానాలకు గూడ నిలువబెట్టవలసిందని, విశాఖజిల్లా బోర్డుకు, విజయనగరం పొన్నవల్స నియోజకవర్గపు హరిజన స్థానానికి రాజకీయ బాధితుడైన శ్రీ గోవన్నయ్యగారిని నిర్ణయించవలసిందని, దక్షిణ విశాఖజిల్లా కాంగ్రెస్ అభ్యర్థి విద్యాతుక సంఘాన్ని కోరుతూ తీర్మానములుగూడ చేశారు.

విజయనగరం, తాలూకా హరిజన మహాసభ విజయనగరంలో, జూలై నెల ఆఖరువారంలో జరుపడానికి ఆహ్వానసంఘం, ఎన్నుకోబడింది. మహాసభ ప్రారంభకులుగా, మద్రాస్ ప్రభుత్వ హరిజన శాఖమంత్రి శ్రీ వి. పరమేశ్వరన్, అధ్యక్షులుగా శ్రీ పూసపాటి భక్తనరసింహరాజు (ఎం. ఎల్. ఏ.) గారిని ఆహ్వానించుటకు నిర్ణయించారు.

విజయవాడ

శ్రీ నాగేశ్వరరాయ భవనం (విజయవాడలో గల ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘ కార్యాలయం) పై అంతస్తు నిర్మాణము పూర్తి అయినందున అందు 21 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారిచే ప్రారంభోత్సవము చేయబడినది. మద్రాసులోని దక్షిణ భారత హిందూస్థానీ ప్రచారసభవారివలె ఈ సంఘమువారుకూడా సర్వతోముఖముగ వృద్ధి పొందుదురుగాక యని వారు ఆశీర్వదించిరి. పలువురు ప్రముఖులు ఉత్సవమునందు పాల్గొన్నారు.

పామిడి గ్రామంలో హైస్కూలు స్థాపన

పామిడి, జూన్ 22—

ఇటీవలం జరిగిన 8 వ తరగతి గవర్నమెంటు పరీక్షలో 22 మంది విద్యార్థులకు 11 మంది ఉత్తీర్ణులుకాగా పామిడిగ్రామం ప్రజలు ఉత్సాహపూరితులై ఈ గ్రామంలో ఉన్నత పాఠశాలను నెలకొల్పదలచి రు. 20,000/-లు విరాళం వసూలుచేసి జిల్లాబోర్డు దాఖలకం చేశారు. విద్యాశాఖ డైరెక్టర్ పామిడిగ్రామంలో ఉన్నత పాఠశాలను నెలకొల్పడానికి అనుమతించారు.

ఈ నెల 20 వ తేదీ నుండి ఉన్నత పాఠశాల నడుపబడుతున్నది. ప్రస్తుతం నాల్గవ ఫారమ్ ప్రారంభించబడినది.

పశ్చిమ కృష్ణా జిల్లాబోర్డు సెలక్షన్ కమిటీ సభ్యుల పర్యటన కార్యక్రమం

విజయవాడ, జూన్ 25—

"పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెసు జిల్లాబోర్డు సెలక్షన్ కమిటీవారు కృష్ణా జిల్లాబోర్డు అభ్యర్థుల నిర్ణయించుటకు దిగువ కార్యక్రమం ప్రకారం జిల్లాలో పర్యటన చేసి ఆ యా ఫిర్కాల అభ్యర్థులను గురించి విచారించెదరు. కాన జిల్లాబోర్డు అభ్యర్థులుగా, ఆ యా ఫిర్కాలకు, కాంగ్రెసు సంఘమునకు దరఖాస్తు చేసినవారు - సదరు ప్రదేశములకు హాజరయి, తమ అభ్యర్థిత్వములను బలపరచుకోవలసినదిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నంగారు తెలియజేస్తున్నారు:

జూన్ 30 వ తేదీ ఉదయం 9.30 గంటలకు విస్సన్నపేట; మధ్యాహ్నం 3.30 గంటలకు నూజివీడు.

జూలై 1 వ తేదీ ఉదయం 10 గంటలకు వల్లూరు, మధ్యాహ్నం 3 గంటలకు ఉయ్యూరు.

తెలుగు ఆస్థానకవికి, విద్యాశాఖామంత్రికి సన్మానం

ఏలూరు మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

ఏలూరు, జూన్ 25—

నేటి సాయంకాలం ఏలూరు మునిసిపల్ చైర్మన్ శ్రీ శిర్ల బ్రహ్మయ్యగారి అధ్యక్షతను జరిగిన పురపాలకసంఘ సమావేశంలో మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖమంత్రి శ్రీ కే. మాధవమీనన్ జూలై 8 వ తారీకున ఏలూరు వచ్చినప్పుడు పౌరసన్మానం చెయ్యడానికి, మద్రాసు ప్రభుత్వం తెలుగు ఆస్థానకవి బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారికి, విజయవాడలో జూలై 16, 17 వ తేదీలలో జరుగనున్న సన్మానసభల సందర్భంలో ఏలూరు మునిసిపాలిటీ తరపున సన్మానపత్రం యా 116/- లు సమర్పించుటకు తీర్మానించారు.

కమ్యూనిస్టుపార్టీనుంచి రాజీనామా

రేపల్లె, జూన్ 25—

దిగువ తెలియజేసిన రేపల్లెతాలూకావల్లె కొనగ్రామ వాస్తవ్యులు తమ కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వాలకు రాజీనామా యిచ్చినట్లు ఆపార్టీతో సర్వ సంబంధం వదలుకొన్నట్లు తెలియజేస్తున్నారు :

సుంకర దుర్గానాగేశ్వరరావు. పేజళ్ళ వెంకట నరసయ్య. వరదుమారి వెంకటసుబ్బయ్య. దేవరత్నపు బాపారావు. పేజళ్ళ బసవయ్య. దేవరకుని వెంకటసుబ్బయ్య. కాజ వెంకటేశ్వరరావు. కంతంనేని వెంకటసుబ్బయ్య పమిడి వాయిల రత్నం. దోనే అయ్యన్న. పురమా వెంకటేశ్వర్లు. పులివర్తి వెంకయ్య. పప్ రాజరత్నం. మండప బాలయ్య. పులివర్తి ఆనంద రావు. మొర్ల కొండయ్య వడమటి పెదవిచ్చయ్య ఫరమా శేషాద్రి. సుంకర నాగేంద్రరావు.

వయోజన విద్యావ్యాప్తికి నూతన కేంద్రాల స్థాపన

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి ప్రకటన

పటమట, జూన్ 25—

ఆంధ్రదేశ వయోజన విద్యా గౌరవ డైరెక్టర్ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"మంత్రివర్గములో మార్పులు, ప్రభుత్వ కార్యాలయాలలో మామూలుగా జరుగుతూండే అంతరాయాలు, అలసభావాలు కారణంగా వయోజన విద్యా కేంద్రాల సందర్భములో జరగవలసినంత కృషి సత్వరంగా జరగలేదు అయినా ఇటీవలనే ప్రభుత్వంవారు మద్రాసురాష్ట్రానికంతటికి 1949-50 సంవత్సరానికి 850 క్రొత్త కేంద్రాలను మంజూరు చేశారు అంటే ఇదివరలో అవకాశము కలిగిన 100 గురు ఉపాధ్యాయులకుగాక మరి 850 మందికి సక్కగా గ్రంటు అందటానికి వీలుచేసినారన్నమాట. ఇదిగాక జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు తమ స్వంత ఖర్చు పూనీలమీద వారి ఇష్టమువచ్చినన్ని కేంద్రాలను నడుపుకోడానికి అవకాశమున్నది అట్టిచోట్లకూడా ప్రభుత్వంవారు ఇచ్చిన తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు పనిచేయుటకు అవకాశాలు వుండును. ఇంతేకాక 1949-50 సంవత్సరంలోనే గ్రంథాలయలకోసం అకవదని ఉపాధ్యాయులు, ఇతర గ్రంథాలయాలు. ప్రజా సంస్థలు. ప్రజాహితులచేసే సహాయంతో కేంద్రాలు వీరు నడుపుకుంటే ఆక్షేపణ వుండదు.

ఇట్టి కేంద్రాలు నడవడం, అభివృద్ధికావడం వాదృష్టిలో ఎక్కువగా అభిలషింపదగినది. ప్రభుత్వంవారు మంజూరుచేసిన కేంద్రాలను గురించి డైరెక్టర్ కార్యాలయంనుంచి జిల్లా విద్యాధికారులకు తాకీదు పంపెళ్ళినవి. ట్రెయినింగ్ అయినటువంటి విద్యాబోధకులు సత్వరంగా కేంద్రాలు పెట్టుకొనేటట్లు చూడవలసిందని వీరిని కోరినారు. అంతేకాక జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు కామే కేంద్రాలు ఆరంభించి వయోజన విద్యాబోధక శిక్షణ పొందినవారికి అవకాశాలు చేయవలసిందనీ, అది కానిచోట వారికి అనుమతినిచ్చి వారు కేంద్రాలు నడుపుకోడానికి అవకాశమివ్వవలసినదని కోరినారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఈ విషయాలను గమనించవలెను

"గ్రాంటుకొరకు ఎదురుచూడేవారు మొదట దరఖాస్తులను స్కూళ్ళ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ద్వారా పంపించి, జిల్లా విద్యాధికారి అనుమతితో కేంద్ర మారంభించుకోవడం మంచిది. విద్యాశాఖవారు యిందుకుగాను ప్రత్యేక మొక దరఖాస్తు నమూనాను సిద్ధంచేశారు. గ్రాంటు విషయ మెట్లున్నా తాము కార్యక్రమం నడుపుకొంటూ వుంటామనీ, వీలైనప్పుడే గ్రాంటు యివ్వవచ్చుననీ అనుకోనేవారు ఆ విషయం స్పష్టంగా వివరిస్తూ విద్యాధికారులకు వ్రాయవలెను. అట్టివారు కేంద్ర మారంభించి గ్రాంటుకొన్నా నష్టముండదు. స్కూలు సహాయంతో నిమిత్తం లేకుండా ఇతరుల తోడ్పాటుతో పనిచేసుకొనేవారు విద్యాధికారుల అనుమతితో సంబంధం లేకుండానే చేసుకొనవచ్చును. కాని, వారికి విషయం తెలియజేయడం అనేకవిధాల ప్రయోజనకరం, ఇదివరలో ఎక్కడ కేంద్ర మారంభించినా, ఇకముందు ఆరంభించినా కేంద్రాలు ఆరంభించే వారందరూ ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం వయోజన విద్యాశాఖకు తెలియజేస్తూ తమ కేంద్ర అభివృద్ధి వివరాలు గ్రంథాలయ సర్వస్వము పత్రికకు వ్రాయుచుండవలెను.

"1949-50 సంవత్సరంలోజరుగవలసినశిక్షణ కేంద్రాలను గురించీ, ఇతర విషయాలను గురించీ యిదమిత్థమని యిదివర కేమియు తేలలేదు. ఇండియా ప్రభుత్వంవారు 3 సంవత్సరాలపాటు సంవత్సరమునకు 10 లక్షలరూపాయలు గ్రాంటు యిస్తామనీ, దానికి సమమైన మొత్తాన్ని మద్రాసు ప్రభుత్వమువారు మంజూరు చేసుకొని, కార్యక్రమం నడపవలసినది కోరిన సందర్భములో మద్రాసు ప్రభుత్వంవారిప్పటికింకా ఏ నిర్ణయానికి రాలేదు అంతేగాక కడచిన సంవత్సరం మద్రాసు ప్రభుత్వంవారు వయోజనవిద్యకై మంజూరుచేసిన సొమ్ములో సగమే ఈ సంవత్సరానికి మంజూరు చేయడంసంభవించింది. 1949-50 సంవత్సరంలో రమారమి 3 మాసాలు గడచిపోయినా ఇండియా ప్రభుత్వంవారు ఎదురుచూస్తూవుండే ప్రణాళిక మదరాసు ప్రభుత్వంవద్దనుంచే వారికింకా పోలేదు. ఇంతగా ఆలస్యాలు జరుగుతూవున్నా క్రొత్త మంత్రులు తమ స్థానంలో యిప్పుడే చేరుకొన్నారు. కాబట్టి వీరు తగిన చర్య తీసుకొందురేమో అనే ఆశ కలదు. ఎట్లయినా వయోజన విద్యాప్రచారము ఆగడానికి వీలులేదు ఇది సర్వకార్యాలకు పునాది కాబట్టి అవసరమైతే ప్రజాభిప్రాయం కూడా తోడ్పడి ఎదురు చేయించవలసి ఉంటుంది. ప్రజలు కూడా స్వతంత్రంగా ప్రవర్తించి ఈ ఉద్యమాన్ని సాగించవలసినదిగా కోరుతున్నాను."

సభలు : సమావేశాలు

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంఘ సర్వసభ్య సమావేశం జూలై 3 వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు పటమట ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యస్థానంలో జరుగుతుంది.

• • •

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసు కార్యవర్గ, జిల్లా, తాలూకా రైతుకాంగ్రెసు సంఘముల అధ్యక్ష కార్యదర్శుల సంయుక్తసమావేశం విజయవాడ ఆంధ్రరత్న భవనములో జూలై 5, 6 తేదీలలో జరుగుతుంది.

• • •

సింధియా షిప్ యార్డులేబర్ యూనియన్ ఆరవ వార్షికోత్సవం ఈ నెల 29, 30 తేదీలలో తూర్పుగోదావరిజిల్లా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ముట్నూరి సోమసుందరంగారి అధ్యక్షతను గాంధీగ్రాం (సింధియా కాలనీ) పహాలి పార్కులో జరుగుతుంది. ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ కొప్పుల సత్యనారాయణగారు సభను ప్రారంభోత్సవం చేస్తారు ఈ సందర్భంలోనే విశాఖజిల్లా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రథమ మహాసభలుకూడా జరుగుతవి.

పూర్వము - ఇప్పుడు



మన పూర్వీకులు వేప, తుమ్మ మొదలగు చెట్ల పుల్లలతో దంతములను శుభ్రపరచి శరీరము నారోగ్యముగ నుంచుకొనిరి.
మనకు ఇప్పుడు శాస్త్రజ్ఞానము సహాయముగా నుండుటచే బాగుగా నురుగువచ్చి పండ్ల సందుల కూడ శుభ్రపరచి నోటిని మంచి వాసనతో రుచిగావుంచి ఆనందమును కలుగచేయు కాలినస్ టూత్ పేస్టును వాడవచ్చును.

KOLYNOS



సోల్ కన్సెషనెయర్స్: జియోఫ్రీ మానర్స్ అండ్ కో. లిమిటెడ్.
బొంబాయి - కలకత్తా - మదరాసు - ఢిల్లీ.

ఆంస్ట్రాంగ్ సిడ్లి



క్రూడ్ ఆయిల్ ఇంజన్లు
6 & 8 H. P.
క్రూడ్ ఆయిల్‌తో విశిష్టంగా
మితవ్యయంతో పనిచేస్తాయి
స్టాకులో సిద్ధంగావున్న వాటినుంచి
ఓడలలో దిగుమతి కానున్న వరకునుంచి ఇంజన్లు ఏర్పాటుచేసి, వాటికి సర్వీస్ సౌకర్యాన్నిస్తూ, ఎల్లప్పుడు స్పేర్‌పార్టులు సప్లయి చెయ్యగలము. అవసరమైన అడ్వాన్సుతో మీ ఆర్డరులను వెన్వెంటనే పంపండి. కోరినవారికి పూర్తి వివరాలు తెలుపబడుతవి.
సోల్ ఏజెంట్లు: కె. ఎస్. శివాజీ అండ్ కో - బ్రాడ్వే మద్రాసు

పర్వత ప్రదేశపు బలమునిచ్చు చల్లదనము...



ఓరియంట్ పంఖాలు
• సీలింగ్ మరియూ టేబిల్ పంఖాలు ఎ.సి. మరియూ డి.సి.
• ఎలెక్ట్రిక్ మరియూ చేతి పంపులు
• ఎలెక్ట్రిక్ మోటార్లు
ది కలకత్తా ఎలెక్ట్రికల్ మాన్యుఫేక్చరింగ్ కంపెనీ లిమిటెడ్
4, స్ట్రింగర్ వీధి, మదరాసు.
ఆఫీసులు:—కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, కాన్పూరు, పాట్నా.

"ప్రాథమికస్వత్వాల నిరోధం శ్రేయస్కరం కాదు" —శ్రీ జయప్రకాశ్

ప్రభుత్వ నిషేధాజ్ఞలను ధిక్కరించి పెక్కుచోట్ల లోహియా నిర్బంధ నిరసన దినోత్సవ సభలు

పాట్నా, జూన్ 26—

"ఊరేగింపులు జరపడం, సమావేశాలు జరపడం వంటివి ప్రతి పౌరుని జన్మహక్కులు. ఈ ప్రాథమిక స్వత్వాలకు ఏ పరిస్థితులలోను భంగం వాటిల్లరాదు." అని ఆలిండియా సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ లోహియా నిర్బంధ నిరసన సందర్భంగా ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

యుద్ధంవంటి విపరీత విపత్కర సమయంలోకూడా ఈ ప్రాథమిక స్వత్వాలపై కొంత నిర్బంధం వుండేదేకాని, పూర్తిగా నిషేధం లేదని కూడా ఆయన ఆక్షేపించారు.

ప్రజల వాంఛలకు విరుద్ధంగా నిర్బంధ విధానాలను అనుసరించే పక్షంలో చైనా, బర్మా, తక్కిన ఆగ్నేయాసియా దేశాలలోను ప్రస్తుతంవున్నట్టే భారతదేశంలోకూడా అంతర్యుద్ధం రాకతప్పదని, ఈ దమన విధానం వల్ల కమ్యూనిస్టులు అవకాశాలను దుర్వినియోగపరచుకొని అరాజకాన్ని, అశాంతిని కలిగించగలరని ఆయన కాంగ్రెస్‌వారిని హెచ్చరించారు.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రజాస్వామ్య సిద్ధాంతోద్ధారకుడు కాగలడని ప్రజలు ఒకప్పుడు ఆశించారని, కాని ఇటీవల ఆయన "కాంగ్రెస్ ఫాసిజాన్ని" అంటిపెట్టుకొనడం చూడగా వారి ఆశలు అడుగంటి పోయాయని విచారిస్తూ ఆయన ఇంకా క్రింది విధంగా అన్నారు:

"ఈ కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని కొన్ని సందర్భాలలో నాకు ప్రజాస్వామ్య సిద్ధాంతాలమీదనే విశ్వాసం సన్నగిల్లే గతి పట్టింది. ఇప్పటి దేశపరిస్థితిలో ఎన్నికలు నిష్పాక్షికంగా జరుగుతాయా అనికూడా నాకు సందేహమే.

"ఇక డాక్టర్ లోహియా సంగతి. ఈయన తన ప్రాథమికపౌరస్వత్వాలను నిర్వర్తిస్తుండగా శిక్షింపబడ్డారు. నేపాల్ సంస్థానాధీశుని నిరంకుశ పరిపాలనకు నిరసనగా శాంతియుతంగా ఊరేగింపు జరపాలని మాత్రమే ఆయన కోరింది కాని, ఈ మాత్రం పనికూడా జరగకుండా వారిని నిర్బంధించి జైలులో త్రోశారు. డాక్టర్ లోహియా చేసినది న్యాయశాస్త్రరీత్యా మాత్రమే నేరం కనుక కోర్టువారు శిక్షవేసేవరకు జైలులో వుండాలనో, ఇంకా మహా అయితే జరిమానా విధిస్తారనో నేను అనుకున్నాను. కాని, తీరా చూస్తే ఆయనకు విధించిన శిక్ష నా మనస్సును చిన్నబుచ్చింది.

"పండిట్ నెహ్రూతో నాకెన్ని అభిప్రాయభేదాలున్నప్పటికీ ఆయన నాయకత్వంలో నాకెంతో విశ్వాసంకలదు. కాని, ఇటీవల జరిగిన పెక్కుసంఘటనలు ఆ విశ్వాసాన్ని కదిలిస్తున్నవి. ఆయన రాజ్యంలో బ్రిటిష్ రాజ్యంలోకన్న నిర్బంధాలు కఠినిస్తున్నవి."

నేపాల్ పరిస్థితిని ప్రస్తావించి శ్రీ జయప్రకాశ్ క్రిందివిధంగా అన్నారు:-

"నేపాల్ ప్రజలు నిరంకుశ పరిపాలన క్రింద కటకటపడుతున్నారు. రాజధాని అయిన ఖాట్మండూ నగరంలో ప్రతిరోజూ రాత్రి 9-0 నుండి సూర్యోదయంవరకు కర్ఫ్యూ అమలులో వుంటున్నది. మహారాజా నిరంకుశ పరిపాలనలో నలిగిపోతున్న ఈ ప్రజలపట్ల సానుభూతితోనే డాక్టర్ లోహియా ఢిల్లీ నగరవీధులలో ఊరేగింపు జరపాలని, సమావేశం జరపాలని వాంఛించారు.

"శాంతి, స్వాతంత్ర్యంవలెనే అనివార్యం. ప్రపంచంలో సగంమంది స్వాతంత్ర్యాన్ని అనుభవించడం, తక్కినసగంమంది నిరంకుశపరిపాలనకు గురికావడం సాధ్యంకాదు. ప్రపంచంలోని వివిధ జాతులు నానాటికీ సన్నిహితమౌతున్నవి. కాని కాంగ్రెస్ రాజ్యానికివచ్చి మూడేండ్లయినా పౌరస్వత్వాలలో అభివృద్ధి కొంచమైనా కనిపించదు. ప్రజల కష్టాలనుతొలగించడానికి ఏకైకఉపాయం ప్రస్తుత ప్రభుత్వాన్ని తొలగించి దాని స్థానంలో ప్రజాసామాన్య ప్రాతినిధ్యం వహించే మరొక ప్రభుత్వాన్ని ప్రతిష్ఠించడమే"

కలకత్తా మున్నగు ప్రాంతాలలో కమ్యూనిస్టులు చేస్తున్న అరాజక చర్యలను ప్రస్తావించి, దేశంలో అశాంతిని కలిగించి, దానివల్ల లాభాన్ని పొందాలని వారు పొందచూస్తున్నారని, ఇది ప్రస్తుత పరిపాలకులకు కనువిప్పు కాగలదని, ప్రస్తుత దేశపరిస్థితులనుండి కాంగ్రెస్‌వారు గుణపాఠాలు నేర్వకపోతే, తాము నష్టపడడమేగాక, దేశానికికూడా ప్రతిష్ఠ తీగలరని ఆయన హెచ్చరించారు.

ఢిల్లీలో సోషలిస్టులచే నిర్బంధాజ్ఞల ఉల్లంఘన

న్యూఢిల్లీ, జూన్ 26—

ఢిల్లీ సోషలిస్టుపార్టీవారు నేడు నెహ్రూ పార్కులో బహిరంగ సమావేశం జరిపి డాక్టర్ నిర్బంధ నిరసన దినోత్సవం చేశారు.

న్యూఢిల్లీ ప్రాంతంలో శాంతియుతంగా సమావేశం జరపడానికి మాత్రమే అధికారులు అనుమతించినా సోషలిస్టులు సమావేశ స్థలాన్ని మార్చడానికి అంగీకరించలేదు. అరెస్టు లేమీజరగలేదు.

స్థానికాధికారులు డాక్టర్ లోహియాను నిర్బంధించినందుకు, ఊరేగింపుపై బాష్పవాయువును ప్రయోగించినందుకు నిరసిస్తూ శ్రీమతి అరుణ అసఫాలీ ప్రసంగించింది.

బొంబాయిలో సభకు అనుమతి నిరాకరణ

బొంబాయి, జూన్ 26—

లోహియా నిర్బంధ నిరసన దినోత్సవం జరపడానికి బొంబాయి పోలీసు అధికారులు నేడు సోషలిస్టు పార్టీవారికి అనుమతి ఇవ్వలేదు.

కాని సోషలిస్టులు బొంబాయి నగరానికి 35 మైళ్ళలోవున్న కల్యాణ్ పట్టణంలో సమావేశం జరిపారు. శ్రీ అశోక్ మెహతా మున్నగువారు ప్రసంగించారు.

హౌరాలో అరెస్టులు

కలకత్తా, జూన్ 26—

లోహియా నిర్బంధ నిరసన సందర్భంగా నేడు హౌరాప్రాంతంలో జరిగిన సమావేశంలో పశ్చిమ బెంగాల్ సోషలిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ శశోనాథ్ బెనర్జీ (ఎం. ఎల్. ఎ.) పత్నీమణి శ్రీమతి ప్రభావతీ బెనర్జీ, మరి ఐదుమంది అరెస్టు చేయబడ్డారు.

ఈ సమావేశం 144 వ సెక్షను ధిక్కరించి జరపబడింది. అరెస్టు చేయబడిన వారిలో హౌరా జిల్లా సోషలిస్టుపార్టీ కార్యదర్శికూడా కలడు.

జలంధర్‌లో నిర్బంధాలు

జలంధర్, జూన్ 26—

లోహియా నిర్బంధానికి నిరసన సందర్భంగా ఇక్కడ ముగ్గురు అరెస్టు చేయబడ్డారు. ఆరుగురు సైకిళ్ళమీద నిరసనతెలిపే నినాదాలుకల అట్టలతో ఊరేగింపుగా వెళ్ళుతుండగా ముగ్గురు డిటెయిన్ చేయబడ్డారు.

అంబాలాలో

లోహియా నిర్బంధానికి నిరసనగా ఇక్కడ జరిగిన సభలో ఢిల్లీ అధికారుల చర్యలు నిరసిస్తూ తీర్మానించబడింది.

శ్రీ జయప్రకాశ్‌పై కేసు ఉపసంహరణ

సస్రాం (బీహార్), జూన్ 26—

బీహారు ప్రజారక్షణచట్టం ప్రకారం, సస్రాం సబ్ డివిజనల్ ఆఫీసుకోర్టులో ఇండియా సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌పై పెట్టబడిన కేసు నేడు బీహార్ ప్రభుత్వంచే ఉపసంహరించుకొనబడింది.

"వైయక్తిక స్వాతంత్ర్య సిద్ధాంతాలకే అఘాతం"

ఆచార్య నరేంద్రదేవ్ నిశితవిమర్శ

లక్నో, జూన్ 26—

"నేపాల్ దమనవిధాన నిరసన దినోత్సవ సందర్భంలో డాక్టర్ రామమనోహర లోహియాను, ఇతర సోషలిస్టులను నిర్బంధించడం వ్యక్తిగత స్వాతంత్ర్య సిద్ధాంతాలకే తీవ్రమైన దెబ్బ అని, గాంధీజీ ఉపదేశించిన విధంగా శాంతియుతమైన సత్యాగ్రహం మన జాతీయ జీవనంలో భాగమైపోగా ఈ దేశాన్ని పాలించే ప్రభుత్వముకూడా దానిని రద్దుచేయడానికి అవకాశంలేదని సోషలిస్టు నాయకుడు ఆచార్య నరేంద్రదేవ్ నేడిక్కడజరిగిన బహిరంగసభలో ప్రసంగించారు.

బర్మా, చైనాలలో శాంతికి కమ్యూనిజం భంగకరమైతే నేపాల్‌వంటి నిరంకుశ పరిపాలన గల దేశంలోకూడా అది ప్రమాదకరం కాగలదని, తద్వారా, భారతదేశంలోకూడా ఆ శాంతి దెబ్బతినగలదని ఆయన వివరించారు. భారతదేశంలో పౌరస్వత్వాలను ప్రభుత్వం నానాటికి అడుగంటచేస్తున్నందుకు ఆయన తీవ్రంగా నిరసించారు.

దేశంలో పౌరస్వత్వాలపై నిర్బంధాన్ని విధించే ఈ విధానమే కొనసాగితే అరాజకం ప్రబలి దేశం నాశమైపోగలదని హెచ్చరిస్తూ తీర్మానించబడింది

కాన్పూర్ సోషలిస్టుల దృఢసంకల్పం

నిషేధాజ్ఞల ధిక్కారణకు ఢిల్లీకి కిసాన్ దళాలను పంపుతారట

కాన్పూర్, జూన్ 26—

ఢిల్లీలో అమలులోవున్న నిషేధాజ్ఞలను ఉల్లంఘించడానికి కిసాన్ దళాలను పంపించాలని స్థానిక సోషలిస్టు పార్టీ కిసాన్ పంచాయతీ నిర్ణయించింది. జులై 1 వ తేదీన తొలి జట్టు ఢిల్లీకి బయలుదేరుతుంది.

సికిందరాబాదులో

సికిందరాబాద్ జిల్లా సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన ఇక్కడ లోహియా నిర్బంధ నిరసన దినోత్సవం జరిగింది.

శ్రీ ఎస్. బి. గిరి అధ్యక్షులు ప్రసంగించారు.

సూరత్ ప్రజల నిరసన

స్థానిక సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో కిసాన్ నాయకుడు శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ ప్రసంగిస్తూ, ప్రజలు తమస్వత్వాలకోసం పోరాడడానికి సిద్ధంగావుండాలని హెచ్చరించారు.

డాక్టర్ లోహియాపై బాష్పవాయువును ప్రయోగించి, ఆయనను నిర్బంధించడం సిగ్గుచేటని, ప్రజాప్రభుత్వం చేయదగిన పనికాదని ఆయన విమర్శించారు. కాంగ్రెసు తన పరిపాలన విధానాన్ని మార్చుకొని ప్రజాసామాన్యాన్ని అణచివేయాలనే భావాలను మానుకోకపోతే వచ్చే ఎన్నికలలో అది అపజయం పొందడం తథ్యమని ఆయన హెచ్చరించారు.

ఇండియా ఆర్థిక విధాన నిర్ణాయక సంఘం

నూరు సూత్రాలతో ప్రచురించిన ప్రశ్నావళి వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 25—

ఇండియా ప్రభుత్వంచే నియమింపబడిన ఆర్థిక విధాన నిర్ణాయక సంఘంవారు కేంద్ర ఆర్థికవిధానం, దానిని అమలు జరపడానికి సంబంధించిన అనేక సమస్యలపై నూరు సూత్రాల ప్రశ్నావళిని తయారుచేసి నేడు ప్రచురించారు.

ఈ ప్రశ్నావళి రెండు భాగాలుగా విభజింపబడివుంది. 1922 నాటినుంచి దేశంలోని ఆర్థిక పరిస్థితులు, రెండవ భాగంలో విదేశ వస్తుక వాణిజ్యాలు, సుంకాలు, కామన్‌వెల్తు రాజ్యాలలో ప్రత్యేక వాణిజ్య సౌకర్యాలకు సంబంధించిన సమస్యలపై ప్రశ్నలు వున్నవి.

ఒకటవ భాగంలోని ఎనిమిది అధ్యాయాలలోను, 1922 నుంచి దేశంలో వ్యావసాయక, పారిశ్రామిక వ్యవస్థలలో మార్పులు, భారీ పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు వాటి సంబంధాలు భవిష్యత్తులో వ్యవసాయ పరిశ్రమ ఎలా వుండాలి అనే విషయానికి సంబంధించిన ప్రశ్నలు వున్నవి.

రెండవభాగంలో జెనీవా సుంకాల ఒడంబడిక, హవానా వాణిజ్యసంధి, ఇండియా అభ్యుదయం—అందుకు నూ దేశీయ పెట్టుబడులు, వాణిజ్య విధానాలకు సంబంధించిన సమస్యలు—వగైరాలకు సంబంధించిన ప్రశ్నలు వున్నవి.

ఈ ప్రశ్నావళి రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలకు, దేశంలోని పారిశ్రామిక సంస్థలకు, వివిధ వాణిజ్య మండలులకు యూనివర్సిటీలలోని ఆర్థిక శాస్త్ర శాఖలకు, ఆర్థిక, వాణిజ్య విషయాలలో నిపుణులైనవారికి పంపిస్తారు.

ఈ ప్రశ్నావళికి కమిటీ కార్యదర్శి శ్రీ డి. ఇ. ముజుందార్ వ్రాసిన లేఖకూడా జతపరచబడింది. ప్రశ్నావళిలో గమనించిన ప్రధాన సూత్రాలు, కమిటీ పరిశీలించవలసిన సమస్యలను గురించి ఆయన ఆలేఖలో సూక్ష్మంగా వివరించారు. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు అందకపోయినా, కమిటీ గురించవలసిన ముఖ్య విషయములను గురించి ఎవరైనప్పటికి నివేదికలు, నోట్సు పంపవచ్చునని కూడా ఆయన తెలియజేశారు

"సెలెక్షన్ కమిటీలను రద్దుచెయ్యాలి"

రాష్ట్రకాంగ్రెస్ విధానం క్రమవిరుద్ధమని రాష్ట్రపతికి కొందరు ప్రముఖుల మెమోరాండం

విజయవాడ, జూన్ 25—

కొందరు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ సభ్యులు, పెక్కు జిల్లాకాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారికి చెన్నపురిలో ఒక మెమోరాండంను అందజేసినట్లు తెలుస్తున్నది.

జిల్లాబోర్డులకు జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను నియమించే నిమిత్తం, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం నియమించిన సెలెక్షన్ కమిటీలను రద్దు చెయ్యాలని, పూర్వం వలెనే జిల్లాకాంగ్రెస్ సంఘాలే అభ్యర్థులను నియమించాలని, రాష్ట్రకాంగ్రెస్ సంఘం ఆ నిర్ణయాలను తర్వాత ఆమోదించాలని, ఇప్పుడు రాష్ట్ర కాంగ్రెస్ సంఘం తలపెట్టిన విధానం కాంగ్రెస్ నియమావళికి విరుద్ధం కనుక, అది క్రమవిరుద్ధమని ఈ మెమోరాండంలో తెలుపబడిందట.

కస్తూరిబా నిధి

ధర్మకర్తృత్వ సంఘానికి తిరిగి అధ్యక్షుడుగా సర్దార్ పటేల్ ఎన్నిక

బొంబాయి, జూన్ 26—

నిన్న ఇక్కడ జరిగిన కస్తూరిబా నిధి ధర్మకర్తల వార్షిక సమావేశంలో తిరిగి మూడేండ్లవరకు ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. నిధికి ఉపాధ్యక్షులైన శ్రీ జి. వి. మావలంకర్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. వి. ఠక్కర్‌ను కూడా మూడేళ్ళవరకు తిరిగి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

శ్రీమతి ఆశాదేవి ఆర్యనాయకం, శ్రీ దేవదాస్ గాంధి, శ్రీ కృష్ణదాసు జాజూ, శ్రీ గోపీసున్ శ్రైన్, శ్రీమతి మృదులా సారాభాయి, సుశీలాపాయి, రామేశ్వరీ నెహ్రూ, లేడీ ప్రేమలీలా థాకర్సే, శ్రీ యస్. యన్. మొరార్జీలు 1949-50 వ సంవత్సరానికి కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకోబడినారు.

1948 డిసెంబరు 31 వ తేదీనాటికి గల లెక్కలను, వార్షిక నివేదికను సమావేశంలో అంగీకరించారు. ఈ కాలంలో గ్రామసేవా కేంద్రాలలో వివిధ ప్రణాళికలకు సంబంధించిన శిక్షణ తరగతులను నిర్వహించడానికి రు 6,21,008 లు ఈ నిధినుంచి వెచ్చింపబడినవి. 1949 వ సంవత్సరంలో గ్రామసేవా కేంద్రాల నిర్వహణ మున్నగు కార్యాలకు రు 15,72,190 ల బడ్జెటును ట్రస్టీలు ఆమోదించారు. న్యూఢిల్లీలోని సింధీ ట్రీలోకోలం 5 వారి భవనాలను, సింధీ బాలికల కోసం 5 బాలభవనాలను నెలకొల్పడానికి, పేద సింధీ బాలికల విద్యార్థి వేతనాల కొరకు రు 40,500 లను నిధినుంచి మంజూరుచేశారు.

మహారాష్ట్రలోను, తూర్పు వంగాలలోను శాశ్వత గ్రామసేవికా విద్యాలయాలను స్థాపించడానికి, మరికొన్ని గ్రామసేవా కేంద్రాలను నెలకొల్పడానికి రు 1,49,588 లు మొత్తంగల బడ్జెటును జూన్ 24, 25 తేదీలలో యిక్కడ సమావేశమైన ధర్మకర్తల కార్యనిర్వాహక సంఘం ఆమోదించింది.

వచ్చే అక్టోబర్‌లో వివిధ రాష్ట్రాలలో శిక్షణ విద్యాలయాలను నిర్వహిస్తున్న ఆడ డైరెక్టర్ల సమావేశం ఒకటి జరగాలని నిర్ణయించబడినది.

నిధి కార్యనిర్వాహకవర్గం, రాష్ట్ర ఏజంట్లు తిరిగి అక్టోబర్‌లోనో, నవంబర్‌లోనో సేవాగ్రాంలో సమావేశమౌతారు.

గ్రామ సేవికల శిక్షణ కేంద్రాలు 15 కలవని, వాటిలో 1948 లో 134 గురు స్త్రీలకు పూర్తి శిక్షణ యివ్వబడినదని, మరొక 295 గురు శిక్షణ పొందుతున్నారని నివేదికలో పేర్కొనబడినది.

94 గురు బేసిక్ విద్యాబోధకులు, 38 గురు మామూలు విద్యాబోధకులు, 37 గురు మంత్రసానులు 9 గురు వృత్తి విద్యాబోధకులు ఈ నిధి తరపున శిక్షణ పొందారు. ఈ విద్యలకు సంబంధించి సంవత్సరాంతానికి మరొక 87 గురు మహిళలు శిక్షణ పొందుతూ వున్నారు. వివిధ వృత్తులకు సంబంధించి మొత్తం 595 గురు యువతులు పనిచేసే గ్రామసేవికలు ఇప్పటికి ఈ నిధి సహాయంతో తరిఫీదు పొందారు.

శిశువిద్య, వయోజనవిద్య, గ్రామ పారిశుద్ధ్యం, మున్నగు విషయాలకు సంబంధించి 144 గ్రామ సేవాకేంద్రాలు, 33 చికిత్సాలయాలు ఈ నిధి ద్వారా నిర్వహింపబడుతున్నాయి.

ఈ గ్రామసేవా కేంద్రాలు, గ్రామసేవికా శిక్షణ కేంద్రాలు ఆంధ్రదేశంలో 11, అస్సాంలో 13 బెంగాల్ 25, బీహార్ 19, ఢిల్లీ 3, తూర్పు పంజాబు 2, గుజరాత్ 11, కర్నాటక 9, కేరళ 9, మహాకోసల్ 8, మహావిదర్భ 18, మహారాష్ట్ర 12, మైసూరు 20, ఒరిస్సా 4, తమిళనాడు 22, రాజపుత్రస్థానం 1, యు పి. 18, మొత్తము 200 వున్నాయి. ఒక కేంద్ర కుష్ఠురోగుల భవనం కూడా నిర్వహింపబడుతున్నది.

సౌత్ ఆర్కాట్ జిల్లాలో గల కుష్ఠురోగుల ఆసుపత్రిలో 30 మంచాలు వున్నాయి. ఇదికాక వార్ధాలోని మహారోగి సేవామండలికి నిధి నుంచి తగినంత మొత్తం విరాళంగా యివ్వబడుతున్నది

నిధి ద్వారా నిర్వహింపబడుతున్న వివిధ ప్రసూతి చికిత్స కేంద్రాలలో 1,05,640 మందికి తాత్కాలికంగా చికిత్స చేయబడినది. 5,191 ప్రసూతి వ్యాధులకు చికిత్స చేయబడినది 1763 గురు స్త్రీలు ఈ కేంద్రాలలో ప్రసవించారు, 123 యితర రోగులకుకూడా చికిత్స చేయబడినది.

గ్రామాలలోని స్త్రీలకు, బిడ్డలకు మాత్రమే ఈ నిధి సహాయంతో 390 మంది శిక్షణపొందిన గ్రామసేవికలు సేవ, సహాయాలు చేస్తున్నారు.

నేడిక్కడ జరిగిన తూర్పు వంగాల్ రాష్ట్రీయ హిందీ పరిషత్ సమావేశంలో సంస్కృత ప్రాధాన్యంగల హిందీ భాషనే ఇండియాకు రాష్ట్రభాషగా చేయాలని, ఈ భాష దేవనాగరిలిపిలో వ్రాయబడాలని తీర్మానించబడింది.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, జూన్ 27—

అమ్మకం వస్తు	రు. అ. పై.	
సవరం బిల్లకడ్డీ	76 10 0	
పొల్లా బంగారం	116 4.0	
మూపా బంగారం	115 8.0	
వెండి కడ్డీలు	181. 8.0	
వెండి తులం	1-14.0	
ఆముదం		
"తిరువత్తూరు"		
(500 తూములు) జాతర 3.0.0.0	325.0.0	
కొబ్బరినూనె		
(37 పౌన్లు) గల డబ్బా 1 కి	31.4.0	
వేరుశెనగ గింజలు		
(681 పౌనులు) మెషిన్ నరకు బజారు ధర	180.0.0	
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	363.0.0	364.0.0
పంచదార		
ఉయ్యూరు (2 అందరు)	స్టాకులేదు	
హాస్పేట (2 అందరు)	స్టాకులేదు	
కాన్పూర్ (2 అందరు)	90.8.0	92.8.0
చిల్లర ధర) వీసె 1-3	1-6.0	
బోరా (25 పౌనులు)	18.0.0	

1949 విరోధినామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ విదియ మంగళవారం జూన్ 28-వ తేదీ

విదియ పగలు 12.31 గంటలవరకు
పునర్వసు నక్షత్రం తెల్లవారు 4.48 గంటలవరకు
వర్జ్యం: పగలు 1.34 నుండి 3.8 గంటలవరకు

రేడియో

(బుధవారం, జూన్ 29)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గీతాలు: బి. రవీంద్రనాథ్; 7.30 పిడేలు: రాజ జగన్నాథదేవవర్మ; 8.15 పాట: ఇంగువ సీతారామయ్య; 8.30 ముగింపు.

సాయంత్రం 5.30 పిడేలు: రాజ జగన్నాథదేవవర్మ; 6.10 స్థానిక వార్తలు; 6.20 పాటలు: రవీంద్రనాథ్; 6.30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసు నుండి రిలే); 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు; 7.45 మన ఆహార స్వరూపము; 8 గంటలకు వీణ: పర్లాకిమిడి ఏ. రామశర్మ; 8.30 పాట: ఇంగువ సీతారామయ్య; 9.15 రికార్డులు; 9.30 వీణ: పర్లాకిమిడి ఏ. రామశర్మ; 10.30 ముగింపు.

మద్రాసు

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం; 7.30 వీణ: గానం: ఆర్. కృష్ణవేణి రాధాకృష్ణన్; 8.15 రికార్డులు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.40 రికార్డులు; 5.30 నినాదు: ఎ. అక్కినమ్మ; 4.20 పాట: శ్రీ ఆర్. అయ్యర్; 7.0 గంటలకు వేణుగానం: ఎం. ఆర్. దొరస్వామి; 7.30 వీణ: పాట: టి. ఎస్. రామలక్ష్మి; 8.30 పాట: ఎస్. మహాదేవన్.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 రికార్డులు; 8.30 పాట: అలమేలు పట్టాభిరామన్.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 12.30 పిడేలు: ఎ. వి. కృష్ణమాచారి; 1.50 తెలుగులో వార్తలు; 2.0 గంటలకు గోటువాద్యం 2.15 పాట: కె. అరవముదన్ 2.45 రికార్డులు

60.98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 గంటలకు తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 8.0 గంటలకు "వంశవైరము" నాటిక: రచన, జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి; 9.30 పాట: వై. దేవకి; 10.0 గంటలకు రికార్డులు.

రాజస్థాన్ బట్టల మిల్లులలో "లాకౌటు"

10 వేల కార్మికులకు నిరుద్యోగం

జయపూర్, జూన్ 26—

రాజస్థాన్ యూనియన్‌లో కోటా, బిల్వారా, కిషన్‌గఢ్ బట్టల మిల్లుల యజమానులు "లాకౌటు" ప్రకటించి మిల్లులు మూసివేసినందువల్ల 10 వేలమంది కార్మికులు నిరాధారులైనారని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు రాజస్థాన్ శాఖ అధికారి ఒకరు తెలియజేశారు.

తయారైన సరకు విడుదల కాకపోవడమే "లాకౌట్ల" కారణమని యజమానులు అంటున్నారు

కిషన్‌గఢ్ మిల్లులో నిన్ననే లాకౌటు ప్రకటించబడినది. అప్పుడు అధికారులు 144 వ సెక్షను అమలు పరిచారు. కిషన్‌గఢ్ మజ్దూర్ కాంగ్రెసు ప్రతినిధులు నిన్ననే రాజస్థాన్ యూనియన్ ప్రధానిని కలుసుకొని మిల్లులు వెంటనే తెరిపించకపోతే కార్మికులు కష్టాలపాలు కావలసి వస్తుందని విన్నవించారు.

గత నవంబరు నుండి కోమిన్‌ఫారమ్ చర్యలలో పాల్గొంటున్నారనే కారణంతో దాదాపు 60 మంది కమ్యూనిస్టులు క్రోటియన్ కమ్యూనిస్టుపార్టీనుంచి బహిష్కరించబడ్డారని తెలుస్తున్నది.

భవిష్యద్వాణి

మీ విషయమై 1949 సంవత్సరములో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన వర్క గురించిన్ని వివరాలు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైన మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీ వ్రాయు తేదీ వేళ వివరమున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసివేయుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీకు శాస్త్ర ప్రకారం వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, దారిద్ర్యము, మిత్రమార్గము, మీ వ్యవహారములో మీకు జయము కలుగును. మీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, స్త్రీ సుఖము, సంతానము, విదివిశేషములు, లాటరీ, ఆకస్మాత్తుగధనలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. చార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుదు చేయబడును. వివరములు మా పూర్తి సంపరముసు మేము పంపిన లోగటా మీకు తృప్తిగా నుండని యెడల, సైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవ్‌దత్ శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తార్‌పూర్ (ఈ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A P M) KARTARPUR. (E.P)



పాతదైనా కొత్తదైనా

మీ కారుకు

అతి ప్రశస్తమయినదే కావాలి

ఎల్లప్పుడూ వీటినే కొనండి

Firestone

ఫయర్‌స్టోన్ గమ్-డిప్డ్ టయర్లు

ఆర్సినో టైఫాయిడ్

బోదకాలు (ఫైలేరియా)కు మందు

బోదకాలు ఏ స్థితిలో వున్నప్పటికి గుణమిస్తుందని స్పష్టపడింది. | కలకత్తా కెమికల్ రిసెర్చ్ అసోసియేషన్ లిమిటెడ్ 6, వారంగి రోడ్డు — కలకత్తా.

"సిరిపూర్" తెల్లకాగితము

డి. ఎఫ్. సి., డబుల్ క్రౌన్ సైజులలో 18, 20 పౌనుల, 28 పౌనుల కాగితము. మ్యాగజీన్లకు, కాలేజీలకు, బైండింగు వ్యాపారస్థులకు, భారీ సప్లయికి రడీ స్టాకుతో ఉన్నది

గోడవును డెలివరి: తెనాలి : మారీస్‌పేట. గుంటూరు : రైలుపేట. బెజవాడ : పొద్దుర్రోడ్డు.

వినపాముల సీతారామయ్య అండ్ కంపెనీ



MYERS

ఎడతెగని నీటి సప్లయికి

మైయర్స్ పంపు సర్వవిధాల ఉపకరిస్తుంది. ఎప్పుడుకోరితే అప్పుడు నీటిని తోడడానికి తగినంత శక్తికలిగి మైయర్స్ పంపు నమ్మకంగా పనిచేస్తుంది.

వాటర్ సప్లయ్ స్పెషలిస్ట్స్ లిమిటెడ్, 23 24, సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు.

టెలిఫోన్ నెం 4836 : టెలిగ్రామ్ PUMPMEN

AUTOMATIC ELECTRIC PUMP SHALLOW WELL

పసిపిల్లల లివర్ ప్లీహము వ్యాధులకు



జమ్మివారి లివర్ క్యూరును మించినదేదీ లేదు.

లివర్ వ్యాధులందు సాధారణ కేసులలోనూ, ముదిరిన కేసులలోనూ గూడ నిశ్చయముగ గుణము నిచ్చి వ్యాధి నివారణ చేయుటలో 38 సంవత్సరాల నుండి కీర్తి గాంచినది.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

మైలాపూరు మద్రాసు, (ఫోన్ నెం॥ 8139)

కలకత్తా, బొంబాయి, లక్నో, బెంగుళూరు, తిరుచనాపల్లి, బెజవాడ, విజయనగరం.

J. 238 Telugu

కె. రంగప్పాగారి ప్రపంచ ప్రసిద్ధమైన మూడు అగరువత్తి రత్నములు

ఉత్సవాలకు, పూజలకు బాగా ఉపయోగించదగిన అత్యుత్తమరకానికి చెందినవి



వివరాలకు:

మైసూరు ప్రభాత్ పెర్ఫ్యూమరీ వర్క్సు పో.బా.నెం.47 • బెంగుళూరు సిటీ.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.

Andhra Prabha, Madras. ★ ★ ★ THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి 12 సంచిక 151
6 పేజీలు. వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం 29-6-1949

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 80817

ఆధునిక కవచం

వాషింగ్టన్, జూన్ 28—

రణరంగంలో సైనికులు ధరించడానికి అమెరికన్ సైన్యాధికారులు కొత్తరకం వుడుపులను తయారుచేస్తున్నారు. ఇవిమామూలు యూనిఫారమ్ కంటె కొంచెం బరువుగా వుంటవి. ఎటుపడితే అటు మడుచుకోడానికి వీలగు ఈ దుస్తులు కవచప్రాయములై, "ఎ 45" తుపాకి గుళ్లను కూడా శరీరానికి తగులకుండా నిలిపివేసి సైనికునికి అంగరక్ష పెడుతవట.

జపాన్ యుద్ధనేరస్థుల అప్పీళ్లు

వాషింగ్టన్, జూన్ 27—

యునైటెడ్ స్టేట్స్ సుప్రీం కోర్టు జస్టిస్ విలియం డగ్లాస్ నేడు ఒక ప్రకటన చేస్తూ, జపాను యుద్ధనేరస్థులను విచారించిన ట్రిబ్యునల్స్ అధికారం వ్యయం సంపూర్ణమైనదని, వానిపై కోర్టులలో శిక్షిత బద్ధవారు ప్రభుత్వం దయకోసం విజ్ఞప్తి చేసుకోవలసిందేకాని కోర్టులకు అప్పీలు చేసుకోవడానికి వీలని వివరించారు.

సంస్థానాధిపతుల స్వంత ఆస్తిపాస్తులకు పరిమితుల నిర్ణయం

వంశ పారంపర్యం కాని భూములను, ఏవో రెండు తప్ప మిగిలిన రాజభవనాలను వదులుకోవాలట

కలకత్తా సమీపంలో రైలు స్టేషన్‌పై రాత్రివేళ దాడి

—టిక్కెట్లు, రికార్డులు వగైరాల ధ్వంసం

కలకత్తా, జూన్ 28—

25 మంది యువకులు—వీరంతా కమ్యూనిస్టులని అనుకుంటున్నారు—గత రాత్రి హౌరాకు 11 మైళ్ళ దూరంలో వున్న రిష్రా రైల్వేస్టేషన్ మీద దాడిచేశారు.

స్టేషన్ మాస్టరు, బుక్కింగ్ క్లార్కు, తదితర ఉద్యోగులు ఆఫీసులో వుండగానే, రాత్రి పది గంటలు దాటిన తరువాత కొంతమంది యువకులు కమ్యూనిస్టు నినాదాలుచేస్తూ రైల్వేస్టేషన్ ఆవరణలో ప్రవేశించారు. స్టేషన్ ఉద్యోగులు అత్యధికంగా భీతిచెందారు. ఇంతలో ఊరేగింపులోని వారంతా ఆఫీసులో ప్రవేశించి డ్రాయరులను విని దారు. రికార్డులు ధ్వంసంచేశారు. టెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగలను తెగగొట్టారు. టిక్కెట్లను, డబ్బును, ఇతర కాగితాలను నేలమీద చిమ్మివేశారు.

ఒకపెద్దబెంచీని రైల్వేపట్టాలమీద అడ్డంగా పెట్టి రైళ్ళ రాకపోకలకు ఆటంకం కలగజేశారు. తరువాత ఎవరి దారినవారు వెళ్ళిపోయారు. స్టేషన్ ఉద్యోగులలో ఒక్కరికి కూడా గాయపడలేదు.

ఇదంతా జరగడానికి అయిదు నిముషాల మాత్రమే పట్టింది. వెంటనే పోలీసులకు, మేజిస్ట్రేటుకు కబురు పంపించడం జరిగింది.

హుగ్లీ జిల్లా మేజిస్ట్రేటు పోలీసు సూపరింటెండెంటు, ఎస్.డి.ఓ. ఆఫీసరు అక్కడకు వచ్చారు. కొంతమంది, పోలీసు రైల్వే పోలీసు సూపరింటెండెంటు కూడా వెంటనే అక్కడకు వచ్చారు.

స్టేషన్ ప్రాంతంలో తగు పోలీసు బందోబస్తు చేయబడింది. సమీపంలోని ఇతర స్టేషన్‌లలో కూడా తగు రక్షణ ఏర్పాట్లు జరిగినవి.

ఇంతవరకు ఎవరినీ అరెస్టుచేయలేదని తెలుస్తున్నది.

ఫ్యాక్టరీలో పమ్మెచేస్తున్న కొందరు ఉద్యోగులకు ఆ ఫ్యాక్టరీ కార్మికులకు సంఘర్షణ పడటంవలన ఈ సంఘటన జరిగింది. ఈ గలాటా సంగతి తెలిసి అక్కడకు వచ్చిన పోలీసులమీద రాళ్ళు రువ్వడం జరిగింది. వెంటనే పోలీసులు లాఠీచార్జి చేసి, గుంపులను చెల్లాచెదరుచేసి, ఏడుగురిని అరెస్టుచేశారు. పోలీసులమీద లాక్కొనబడిన మూడు రైఫిల్సుకూడా తిరిగి పట్టుబడినవి. కొద్దిసేపటికే పరిస్థితి అదుపులోకి వచ్చింది.

గలాటా సందర్భంలో గాయపడిన ఒక కార్మికుని ఆసుపత్రికి తీసుకొని వెళుతుండగా దోవలోనే మరణించాడు.

బెల్లూరియాలో సంఘటన

బెల్లూరియా ప్రాంతంలోని ఒక వస్త్ర షాపు కార్మికులు 200 మంది తైళ్ళలోని పెఠ్యాక్టరీ తెరిచిఅంట పామహూరిగా సమ్మెచేయాలని చెప్పారు అన్నది. వీరంతా ఊరేగింపుగా బయలుదేరి, మరొక వస్త్రషాపులోని కార్మికులనుకూడా సమ్మెచేయమని ప్రోత్సహించారట. వీరి ప్రయత్నం బలవంతం కాకపోవడంవలన, ఆ వస్త్రషాపుకు నష్టం కలుగజేయాలని ప్రయత్నం చేశారు. మరి రెండు ఫ్యాక్టరీలలోని కార్మికులనుకూడా తీసుకొని వానరాడికి కొందరు ప్రయత్నించారని, ఇంతలో పోలీసులు ముగ్గురిని అరెస్టుచేసి శాంతిని నెలకొల్పారని వార్త వచ్చింది.

ప్రభుత్వ ప్రకటన

పై సంఘటనలను గురించి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేటిరాత్రి ఈ క్రింది ప్రకటన జారీ చేసింది—

"ఇండియా కమ్యూనిస్టుపార్టీవారు కలకత్తా నగరంలో నేడు రెండుచోట్ల అల్లరిరేపుగొట్టారు. ఉదయం కాశీపూర్‌లోని నేషనల్ కార్బన్ ఫ్యాక్టరీ కమ్యూనిస్టుపార్టీ అనుయాయులైన కార్మికులకు, ఇతర కార్మికులకు మధ్య సంఘర్షణ జరిగింది. దానికి కారణం, దౌర్జన్యంగా పమ్మెచేయాలని కమ్యూనిస్టు అనుయాయులు ప్రయత్నించడమే. ఆ ఫ్యాక్టరీవద్దగ కావలా వుంచబడిన పోలీసులు లాఠీచార్జిచేసి, లోపలవున్న అరాచకవాదులను చెదరగొట్టారు. సమ్మెదారులు కొన్ని టపాకాయలు, బాంబులువేసి, ఆ ప్రాంతమంతా పొగ దట్టంగా వ్యాపించేటట్లు చేసి పోలీసులనుండి మూడు రైఫిల్సును గుంజుకున్నారు. కాని, ఆదనపు పోలీసుబలాలు అక్కడకు వచ్చిన వెంటనే జరిగిన సోదాల ఫలితంగా రైఫిల్సు తిరిగి పట్టుబడినవి."

బాంబులు ప్రేలడంవలన ఒక సార్జెంటుకు, ఆరుగురు పోలీసులకు గాయాలు తగిలినవి. పన్నెండుమంది ఫ్యాక్టరీ కార్మికులుకూడా గాయపడ్డారు. కమ్యూనిస్టుల లాఠీదెబ్బలవలన సైరేమిత్రా అనే ఒక కార్మికుడు ఉదయం తొమ్మిది పదిహేను నిముషాలకు మరణించాడు. 46 మందిని అక్కడే అరెస్టు చేయడం జరిగింది."

"మధ్యాహ్నం ఒంటిగంటకు కమ్యూనిస్టుపార్టీకి చెందిన 25 లేక 30 మంది స్త్రీలు రైటర్సు భవనానికి ఈశాన్యపువైపుగా చేరి, ద్వేషాన్ని రెచ్చగొట్టే కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంలో ఒక స్త్రీ అరెస్టుచేయబడింది. ఇంతలో అనేకమంది పురుషులు వారితో చేరి, ఊరేగింపుగా బయలుదేరి రైటర్సు భవనం ఎదురుగా వచ్చారు. చట్టవిరుద్ధంగా గుమిగూడిన వీరిని చెల్లాచెదరు చేయడానికి లాఠీచార్జి చేయడం జరిగింది. కాని, గుంపులోనివారు రాళ్ళు, టపాకాయలు పోలీసుల మీద విసిరారు. అంతట పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు. తిరిగి జనరల్ పోస్టాఫీసుకు ఎదురుగా గుమిగూడిన గుంపులను చెదరగొట్టడానికి రెండవసారి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు. పిమ్మట ఈ గుంపులోని వారందరూ కౌన్సిల్ హౌస్ బజారువైపుకు వెళుతూ, కోర్ట్ కమిషనర్సు ఆఫీసు పెట్రోలుపంపునుండి డ్రావకం ఉట్టి, ఒక బాంబు పోలీసులమీద విసిరారు. దీనివలన ఒక ప్రయివేటు కారు పూర్తిగా నష్టమయింది. ఈ సందర్భంలో ఇద్దరు స్త్రీలతోపాటు తొమ్మిది మంది అరెస్టు చేయబడ్డారు.

కలకత్తా సెక్రటేరియట్ ముందు అల్లరి

నిన్నటి సంఘటన వివరాలు

కలకత్తా, జూన్ 27—

పశ్చిమ బెంగాల్ సెక్రటేరియట్ ముందు నేటి మధ్యాహ్నం నిషేధాజ్ఞలను ధిక్కరించి ఊరేగింపు జరిపిన దాదాపు 40 మందిపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి వారినందరిని చెదరగొట్టారు.

ఆ పిమ్మట మరి రెండు ప్రాంతాలలో గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు బాంబులను విరివిగా వినియోగించవలసి వచ్చింది.

ఈవార్తను అందినంతవరకు "ఆంధ్రప్రభ" నిన్ననే సంగ్రహంగా ప్రకటించింది (ఎడిటర్)

సెక్రటేరియట్ సమ్ముఖంలో ఆ సంఘటన జరి(గిన పిదప) హేర్‌స్ట్రీటు, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్ కలిసేచోట కొందరు పెద్దగా వినాదాలు చెయ్యసాగారు. ప్రారంభించారట వెంటనే పోలీసులు అక్కడకు వచ్చి ఆ గుంపును చెదరగొట్టడానికి బాష్పవాయువులు ప్రయోగించారు.

ఈ వుద్యమంలో ఒక బాంబు దారిన పోతున్న ఒక చిన్న కారుపై విసరబడింది. కారులో వున్నవారు గాయపడలేదుకాని కారు పైభాగానికి మాత్రం కొంత నష్టం కలిగింది. ఈ సందర్భంలోనే ఎవరో రెండు ద్రావకం బుడ్లనుకూడా విసరివేశారట.

అక్కడనుంచి గుంపు జనరల్ పోస్టాఫీసుకు వరాలై అక్కడ తిరిగి వినాదాలు చెయ్యడం ప్రారంభించింది. తిరిగి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

ఈ ఘర్షణలలో పోలీసు కమిషనర్ మిస్టర్ ఎస్. ఎన్. చటర్జీ, కొందరు పోలీసు ఉద్యోగులు కొద్దిగా గాయపడ్డారు.

ఏడుగురి అరెస్టు

ఈ సంఘటనల సందర్భంగా ఇద్దరు స్త్రీలతో సహా మొత్తం ఏడుగురు అరెస్టు చెయ్యబడ్డారు.

పోలీసు అధికారులకు గాయాలు

నేటిఉదయం ఉత్తర కలకత్తాలో కాశీపూర్ ప్రాంతంలో ఒకచోట కలాలాన్ని ఆణిచివేయడం సందర్భంలో ఒక అసిస్టెంటు పోలీసు కమీషనర్, ఒక ఇన్‌స్పెక్టరుకు, మరి ఆరుగురు పోలీసులకు గాయాలు తగిలినవి. ఈ వార్త కూడా అందినంతవరకు సంగ్రహంగా నిన్ననే ప్రకటించినట్లు ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే.

ఒక అమెరికన్ కంపెనీకి సంబంధించిన

గత డిసెంబరులో చీనా నుంచి తరలివచ్చిన 6000 మంది శరణార్థులు ఆస్ట్రేలియా నేలాఖరు వరకు తమ దేశంలో నివసించవచ్చునని ఫిలిప్పీన్సు ప్రభుత్వం ప్రకటించింది. వీరిలో అధికాంశం బాల్టిక్ దేశాలవారు, శ్వేత రష్యనులు వున్నారు.

పూర్వపు సంపత్తిలో కేవలం నాల్గవ వంతు మాత్రమే వారికి దక్కగలదట

న్యూఢిల్లీ, జూన్ 27—

మైసూరు, నాలుగు సంస్థానాలలో వినా ఇండియాలోని తక్కిన సంస్థానాలన్నింటిలోను సంస్థానాధిపతులకు చెందదగు ఆస్తిపాస్తులను కేంద్ర ప్రభుత్వం సంస్థానశాఖ నిర్ణయించివేసినట్లు తెలుస్తున్నది.

ఇన్నాళ్ళు సంస్థానాధీశులు తమవిగా భావించిన ధన కనక వస్తువాహనాలలో నాలగవవంతు మాత్రమే వారికి ఈ నిర్ణయం ప్రకారం దక్కగలవని, తక్కిన భాగం సంస్థాన ప్రభుత్వాలపరం చెయ్యబడగలదని కూడా తెలుస్తున్నది.

ఇండియా పార్లమెంట్ పరిశీలనకు పంపే నిమిత్తం నరేంద్రులు, సంస్థాన ప్రభుత్వాల ఆస్తిపాస్తుల వివరాలను 'వైట్ పేపర్' రూపంలో త్వరలో సంస్థానశాఖ ప్రకటించగలదని తెలుస్తున్నది.

కొత్త నిర్ణయంప్రకారం సంస్థానాధిపతులకు దక్కగల ఆస్తిపాస్తులు విలువ మూడు కోట్ల రూపాయలకుపైగా వుండగలదని అంచనావెయ్యబడింది.

ఢిల్లీ నిర్ణయించిన ఆస్తిపాస్తులలో క్రింద ఉదహరించబడినవని తలపు.

రాజ ప్రాసాదాలు, విశ్రాంతి కేంద్రాలలోని భవనాలు, నగలు, పురాతన కళావస్తువులు, స్వామ్య భూములు, పాడి పశువులు, ఆశ్వశాలలు, ఏనుగులు, ఒంటెలు, మోటారుకార్లు, గవర్నమెంట్ స్టాకులు, షేర్లు.

ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ ఇటీవల పెక్కు సంస్థానాలను సందర్శించినప్పుడు, విలీనమైన సంస్థానాల ఆస్తిపాస్తులను గురించి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతోటి, యూనియన్లుగా అవతరించిన సంస్థానాల విషయమైతే రాజప్రముఖులతోటి సమాలోచనలు జరిపి, అక్కడి కక్కడే ఆస్తుల స్వంతదారులను నిర్ణయించగా సంస్థానాధిపతులు అందుకు సమ్మతించారని తెలుస్తున్నది.

ఇదివరలో నరేంద్రులు స్వంత ఆస్తులు, వారి ప్రభుత్వానికి చెందిన ఆస్తిపాస్తులంటూ కొన్ని సంస్థానాలలో వేర్వేరుగా లేకపోవడంవల్ల, ఇప్పుడు ఆస్తుల విభజన చెయ్యడంలో అన్ని సంస్థానాలకు ఒకే సూత్రాన్ని అనుసరించడం సాధ్యం కాకపోయింది. అటి సంస్థానాల విషయంలో మాత్రం ఒక పద్ధతి అనుసరించబడింది. సంస్థానాధీశులు, లేక ఆయన కుటుంబం మాత్రమే ఉపయోగించుకొంటున్న భవనాలు సంస్థానాధీశులకు, ప్రజాహిత కార్యక్రమాలకు వినియోగించబడుతున్న సంస్థాన ప్రభుత్వాలకు కేటాయించబడినవట.

ముఖ్యాంశాలు

సంస్థానశాఖ నిర్ణయాలలో ముఖ్యాంశాలు క్రింద పేర్కొనబడినవి.

నరేంద్రుడు తానువసిస్తున్న ప్రాసాదం తనదిగానే వుంచుకోవచ్చు. విశ్రాంతి కేంద్రాలలో తనకుగాను మరొక భవనంకూడా వుంచుకోవచ్చు. ఇంతకు మినా ఏ భవనా లున్నా, అవి సంస్థాన ప్రభుత్వపు ఆస్తులుగా పరిగణించబడుతవి.

ఇక భూముల విషయం: వంశ పారంపర్యంగా వస్తున్నదని నిరూపించబడితేనే తప్ప సంస్థానాధీశులు భూములను పొందలేరు. తరతరాలనుంచి వస్తున్న భూములకైనా మామూలు భూస్వాములవలె అన్ని పన్నులు విధిగా చెల్లించాలి.

నరేంద్రులకు, స్వంత ఖర్చులకు ప్రత్యేకించిన మొత్తం వినా అదనపు ఆదాయం వుండరాదనే సూత్రంపై ఈ నిర్ణయం చెయ్యబడింది. దీని ప్రకారం సంస్థానశాఖ అనేక వేల ఎకరాలు సంస్థాన ప్రభుత్వాల పరం చేసిందని, ఒక నరేంద్రుడు 154 పెద్దగ్రామాలకు తీరొదకాలు వదులుకోవలసివచ్చిందని తెలుస్తున్నది.

కొందరు నరేంద్రులు ప్రభుత్వపు సొమ్మును తమ ఆస్తికింద లెక్కకట్టుకున్నారు. అట్టి సందర్భంలో సమగ్రంగా దర్యాప్తు జరిపి ప్రభుత్వాలకు న్యాయమైన మొత్తం ఇప్పించబడిందట. ఈ విధంగా పెక్కు సంస్థాన ప్రభుత్వాలు ధనం పొందింది.

ఉదాహరణకు సౌరాష్ట్రకి 14 కోట్లు, మధ్యభారత్‌కు 25 కోట్లు, రాజస్థాన్‌కు దాదాపు తొమ్మిది కోట్లు, పాటియాలా యూనియన్‌కు ఐదు కోట్లు, వింధ్యప్రదేశ్‌కు మూడు కోట్ల రూపాయలు ఈ విధంగా వచ్చినవట. కొందరు బుద్ధిమంతులైన సంస్థానాధీశులు రగడలేకుండా తమకు న్యాయంగా చెందని మొత్తాలను ముందే ఇచ్చివేశారట.

నరేంద్రులు స్వయంగా ధరించుకొనే ఆభరణాలు, వజ్రవైడూర్యాలు రెండుతరగతులుగా చేర్చబడినవి. మామూలుగా ధరించేవి ఒక తరగతి కింద, ఉత్సవాలలో ప్రత్యేక సందర్భంలో ధరించేవి రెండవ తరగతికింద చేర్చబడినవి. ఈ రెండవ తరగతివి, నరేంద్రుడు తనవద్దే వుంచుకొన్నా, వాటిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసే అధి

తుదకు దక్కింది నాలగవ వంతు

నరేంద్రుల కార్లలో సగం ప్రభుత్వపరం చెయ్యబడినవి. వీటిని మంత్రులు, ఉన్నతాధికారులు ఉపయోగించుకొంటున్నారు.

ఈ కేటాయింపు అంతటినీ పరిశీలించినట్లయితే ఇన్నాళ్ళు తమదిగా భావించిన వీరి సంపదలలో సంస్థానాధీశులకు ఇక మిగిలివుండేది నాలుగవ వంతేనని తెలుస్తున్నది. తక్కినది ప్రభుత్వపరం చెయ్యబడుతుంది.

ఢిల్లీలో సంస్థానాధీశులకు గల 35 రాజభవనాలనుగురించి ఇంకా ఎట్టి నిర్ణయం జరగలేదు. అవి తమకు చెందుతవని నరేంద్రులు, తమకే చెందాలని సంస్థాన ప్రభుత్వాలు వాదిస్తున్నవి.

వయోవృద్ధులైన రాజ మాతలకు, దగ్గిర బంధువులకు — వారి పేర ఎట్టి ఆస్తులు లేని పక్షంలో—పెన్షన్‌లు మంజూరు చెయ్యబడగలవని తెలుస్తున్నది.

ఇండియాలో తమ సంస్థానం విలీనం చెయ్యబడుతున్న సమయంలో నరేంద్రులు తమ బంధువులకు భూములు మంజూరు చేసివుంటే అట్టిని రద్దుచేయాలని నిర్ణయించబడింది. విలీనీకరణకు పూర్వం మంజూరు చెయ్యబడిన భూములకు మాత్రం అన్ని పన్నులు చెల్లించుకోవలసివుంటుందట.

కారం రాష్ట్రం, లేక యూనియన్ ప్రభుత్వాలకు వుంటుందట.

"జయతే" సాధురూపం

ఇండియా ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 27—

ప్రభుత్వ చిహ్నంలో పొందుపరచబడిన "సత్యమేవ జయతే" అనే వాక్యంలో తప్పు ఏమీ లేదని నేడు ఇండియా ప్రభుత్వం హోంశాఖ మంత్రివర్గం ఒక ప్రకటన చేసింది.

"జయతి", "జయతే" శబ్దాలలో ఏది సరియైనది అనే విషయంపై దేశమంతటా సంస్కృత పండితులలో ప్రబలిన వాదవివాదాల పర్యవసానంగా ఈ ప్రకటన చేయబడింది.

పాణినీయం ప్రకారమూ, ప్రాచీన సంస్కృత వాఙ్మయంలోని ప్రయోగాల ప్రకారమూ "జయతి" అనేరూపమే సాధువని అంగీకరించినప్పటికీ, ఈ వాక్యానికి ఆకరమైన ముండకోపనిషత్తు ప్రాచీన వనుల్లో "జయతే" అనే రూపమే ప్రయుక్తమైందని, ఆ దేశాధువని సంస్కృత వాఙ్మయ విజ్ఞానులు ఎటువంటి నిర్ణాయం సందున ఇండియా ప్రభుత్వం సంతృప్తి చెందిందని. "జయతే" అన్నరూపమే సాధువనడానికి మరికొన్ని ప్రమాణాలు కలవని కూడా పై ప్రకటనలో తెలుపబడింది.

ఉపనిషత్వాక్యం రాజముద్రతో చేర్చబడింది గనుక దీనిని ప్రభుత్వంతప్ప మరెవరూ ప్రయోగించరాదని. ఈ ప్రభుత్వ ముద్రను ముద్రించడానికి అనుమతి వున్న సందర్భాలలో మాత్రమే దాన్నికింద ఈ సూక్తి ప్రయోగించ బడాలని కూడా నిర్దేశం చబడింది.

కలకత్తాలో బాంబు ప్రేలుడు

ఇద్దరికి గాయాలు

కలకత్తా, జూన్ 28—

ఉత్తర కలకత్తాలో మొన్నను గలాటా జరిగిన అమెరికన్ కంపెనీ శాఖకు ఫ్యాక్టరీలో నేటి ఉదయం బాంబు ప్రేలుడు జరగడం వలన ఇద్దరు గాయపడ్డారు.

బాంబు ప్రేలిన వెంటనే పోలీసులు ఫ్యాక్టరీని సోదాచేసి పేల్చడానికి సిద్ధ పరచబడిన ఆయుధాలను, ద్రావకం బుడ్లను, రైఫిల్ కామొనెటను పట్టుకున్నారు బాంబుప్రేలుడుకు బాధ్యులైన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారుకూడా.

నగల కుండ

(మన విలేఖరి)

ఆదోని, జూన్ 25—

ఇక్కడికి ఐదుమైళ్ళ దూరంలోవున్న కడివోళ్ల గ్రామంవద్ద ఇద్దరు పిల్లలకు బంగారునగలతో నిండివున్న మట్టికుండ దొరికింది. వీరు తుంగభద్రా ప్రాజెక్టులో పని చేస్తున్న కూలీల బిడ్డలు.

ఈ పాత్రలోని నగలు అనేకవేల రూపాయల ఖరీదుగలవట.

ఈ వార్త తెలిసి స్థానిక కాప్పు సబ్ ఇన్స్‌పెక్టర్ అక్కడికి వెళ్ళి 48 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక తహసీల్దార్ కూడా కొంత బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఈ నగలను చూడగా ఇవి రెండు వందల సంవత్సరాల నాటివని తోస్తున్నది.

అమెరికాలో గాంధీ మహాత్ముని స్మృతి చిహ్నాలు

నెలకొల్పాలని సెనేట్‌కు తీర్మానం

వాషింగ్టన్, జూన్ 27—

అమెరికాలో మహాత్మా గాంధీ స్మృతి చిహ్నాలను నెలకొల్పడానికి వీలయ్యే ఒక తీర్మానాన్ని మిన్నెసోటా డెమాక్రటిక్ సెనేటర్ హ్యూబర్టు సెనేట్ అధికారులకు నేడు అందజేశారు.

ఈ తీర్మానంవల్ల ఆ మహా యోగిపట్ల అమెరికన్ ప్రజల ప్రేమ గౌరవాలు వెల్లడవుతాయని ఇది కారణంగా అమెరికన్ ప్రజలకు భారత ప్రజల సద్భావం ఇతోధికంగా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. పరస్పర సద్భావ, సామరస్యాలు పెంపొందడానికి తీర్మానం తోడ్పడుతుందన్నారు.

అమెరికాలోని ఇండియా లీగుకాని, మరొక సంస్థగాని వాషింగ్టన్ నగరంలో ఒక గాంధీ స్మారక చిహ్నం నెలకొల్పి, దానిని అమెరికన్ ప్రజలకు బహూకరించడానికి ఈ తీర్మానం అధికారం యిస్తుంది.

కెనడాలో ఎన్నికలు

లిబరల్ పార్టీకే అఖండ విజయం

ఆట్టావా, జూన్ 28—

నిన్న కెనడాలో జరిగిన ఎన్నికలలో ఇంతవరకు చరిత్రలో ఎరుగని అంతటి మెజారిటీతో ప్రధాని లూయీ సెయింట్ లారెంట్ నాయకుడుగా వున్న లిబరల్ పార్టీకే అఖండవిజయం చేకూరింది.

తనకు అఖండ విజయం లభించగలదని ప్రోగ్రెసివ్ కన్సర్వేటివ్ పార్టీ ఆదినో చెప్పుకొన్నదిగాని వోటింగు ఫలితాలనుబట్టి, తన ఎన్నికల ప్రణాళికలోవున్నులను తిగ్గిస్తామని, యుద్ధకాలంలో విధించబడిన అనేక విధములైన నిర్బంధాలను తొలగిస్తామని వాగ్దానం చేసిన లిబరల్ పక్షానికే కెనడియన్లు అధిక సంఖ్యలో వోటు చేశారు.

తాజాగా ప్రకటించబడిన కట్టకడపటి వోటుంగు ఫలితాల ప్రకారం లిబరల్ పార్టీకి 191 స్థానాలు, ప్రోగ్రెసివ్ కన్సర్వేటివ్‌లకు 42 స్థానాలు, కో-ఆపరేటివ్ కామన్‌వెల్తు ఫెడరేషన్ (లేబర్) పార్టీకి 13 స్థానాలు, సోషల్ క్రెడిట్‌పార్టీకి 10 స్థానాలు, స్వతంత్ర పక్షానికి 5 స్థానాలు, స్వతంత్ర లిబరల్ పక్షానికి ఒకస్థానం వచ్చాయి.

ప్రధాని లూయీ సెయింట్ లారెంట్, రక్షణశాఖ మంత్రి మిస్టర్ బ్రూక్ క్లాక్స్టన్, ఆర్థిక మంత్రి మిస్టర్ డోగ్లస్ అబట్ ఈ సారి ఎన్నికలలో కూడా విజయం పొందారు.

ప్రోగ్రెసివ్ కన్సర్వేటివ్ పార్టీ నాయకుడు మిస్టర్ జార్జి డ్రూ కూడా తిరిగి ఎన్నుకోబడ్డారు.

రంగూన్, జూన్ 27—

స్పెషల్ కమిషనర్ యూ విన్ (మాజీ రాయబారి) సపరివారంగా యేనాంగ్‌యాంగ్‌కు వెళ్తుండగా మార్గమధ్యంలో విప్లవకారులు వారిపై దాడి చెయ్యడానికి పూనుకొన్నట్లు వార్త చేరింది. పునరాక్రమణ పిమ్మట ప్రభుత్వబలాలు స్థితిగతులు ఎలా వున్నాయో పరిశీలించే నిమిత్తం ఆయన ఎయనమై వెళ్తున్నాడట. వివిధములైన ఆయుధాలను ధరించిన విప్లవకారుల దళం ఆయనపై పడింది కాని ఇంతలో సమీపస్థ ప్రభుత్వ స్థావరాలనుంచి సైనికులు వచ్చి పడడంతో ప్రమాదం లేకుండాపోయింది.

ఫార్మోజాపై దండయాత్రకు కమ్యూనిస్టులకు ఆలంబనం చిక్కిందట: కూటిన్ నగరం కైవసమైన ఫలితం

షాంగ్‌హై, జూన్ 27—

ఫ్యూకిన్ రాష్ట్రానికి రాజధానీ నగరమైన పూచౌకు వాయవ్యంగా 45 మైళ్ళ దూరంలో కల కూటిన్ పట్టణం కమ్యూనిస్టుల కైవసమైనట్లు న్యూ చైనా వార్తాసంస్థ తెలుపుతున్నది.

ఈ పట్టణం చేజిక్కడంవల్ల, ఆధునాతన పద్ధతులలో నిర్మితమైన రెండు మార్గాలవెంట సరాసరి పురోగమించి పూచౌపై విజృంభించడానికి కమ్యూనిస్టులకు వీలుకలుగుతున్నది.

నేషనలిస్టు పక్షం తరపున లోగడ పీపింగ్‌కు వెళ్ళిన శాంతి రాయబార వర్గానికి నాయకుడు జనరల్ చాంగ్-చి-చాంగ్, అవివేకమైన ప్రతిఘటనను విరమించవలసిందని నేడు కోమింగ్‌టాంగ్ నాయకులకు వినతిచేసినట్టు హాంగ్‌కాంగ్ వార్త.

ఇక, కూటిన్ కైవసమైనందున, కమ్యూనిస్టులు రెండు మార్గాలవెంట పురోగమించడానికి వీలు కలుగుతున్నది. ఇందువల్ల, ఫార్మోజా దీవిపై దాడి చెయ్యడానికి ఒక విధమైన ఆలంబనం యేర్పడుతుందట కూడా.

కూటిన్‌వద్ద నేషనలిస్టు సైనికులు చెల్లాచెదరై పూచౌ దిశగా తిరోగమించారట.

పెద్దరేవు పట్టణము, వాణిజ్య కేంద్రము అయిన పూచౌను నేషనలిస్టులు ఖాళీచేస్తున్నట్టు గడచిన శుక్రవారంనాడే వార్తచేరింది.

హూనాన్ రాష్ట్రానికి రాజధానీ నగరమైన పూచౌకు వాయవ్యంగా 40 మైళ్ళదూరంలో గల చాంగ్‌షాకు వచ్చేకొలదివారలకు కమ్యూనిస్టుప్రమాదం యేర్పడే సూచనలేవని హూనాన్ రాష్ట్రంతో సంబంధంకల ఒక విదేశీవర్గంవల్ల తెలుస్తున్నది. చాంగ్‌షాలో పరిస్థితి ప్రస్తుతం ప్రశాంతంగానే వున్నదనీ అక్కడి ప్రజలకు ఆహారపదార్థాలు పుష్కలంగానే సరఫరా చెయ్యబడుతున్నవనీ, వారేమి ఆందోళన చెందడంలేదనీ తెలుస్తున్నది. అక్కడి విదేశీయులుకూడా చాలా చిత్తస్థైర్యం కలిగి అక్కడనే వుండిపోవడానికి కృతనిశ్చయులై వున్నారట.

నవచైనాకు సైనిక దళాన్ని నిర్మించే పవిత్రకార్యంలోపాల్గొనవలసిందని నాన్‌కింగ్‌లోని కమ్యూనిస్టు మిలిటరీ కంట్రోల్ కమిషన్ నేషనల్ సెంట్రల్ యూనివర్సిటీలో విమాన శిక్షణ పొందిన విద్యార్థులకు నేడు విజ్ఞప్తి చేసింది.

కమ్యూనిస్టులపై దిగ్బంధన: బ్రిటన్ వైఖరి

కమ్యూనిస్టుల ఆధీనంలోగల ప్రాంతంపై కోమిన్‌టాంగ్ విధిస్తున్న దిగ్బంధన విషయమై బ్రిటన్ తన వైఖరి ఇక 48 గంటలలో తెలియజేయగలదని లండన్‌లో నేటి వుదయం తెలియవచ్చింది. శనివారం నాడు అర్ధరాత్రినుంచి ఈ దిగ్బంధన అమలులోనికి వచ్చింది.

అమెరికాతోను, తక్కిన డొమినియన్‌లతోను తుది కిందటి సంప్రతింపులు జరుపుతున్నందునే, బ్రిటిష విధాన నిర్ణయంలో విలంబనకు కారణమట.

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంవారు ఈ పరిస్థితిని గురించి న్యాయశాస్త్రరీత్యా వివరించారు. న్యాయ సంస్థాపితమైన ఏ ప్రభుత్వమైనా దిగ్బంధనను ప్రయోగించవచ్చు. అయితే అది ఎంప్రదమయ్యేటట్లు వుండాలి. అయితే, ఇట్టి దిగ్బంధన ప్రయోగంవల్ల ప్రతికక్షికికూడా. ఈ సందర్భంలో చైనా కమ్యూనిస్టుపార్టీకి— కొన్ని హక్కులు సంక్రమిస్తవి.

అసలు దిగ్బంధనను తంత్రవర సమయ్యేట్టు చెయ్యడానికి తగు సామగ్రి కోమిన్‌టాంగ్ ప్రభుత్వానికి లేనేలేదని రాజకీయవర్గాలవారు అంటున్నారు.

చైనాపట్ల బ్రిటన్ ప్రతికూల విధానం అనుసరిస్తున్నదన్న ఆరోపణను విదేశాంగశాఖ అండర్ సెక్రటరీ నేడు ఖండించారు.

చైనా ప్రజలకు ప్రతికూలమైన విధానాన్ని బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఆరోపిస్తూ చైనీస్ కమ్యూనిస్టులు అధికారరీత్యా చేసిన బ్రాడ్‌కాస్ట్ విషయమై ఏమిచేశారని కామన్స్ సభలో (మిస్టర్ జాన్ లాంగ్‌ఫర్డ్—హోల్ట్ (కన్సర్వేటివ్) ప్రశ్నించగా, అండర్ సెక్రటరీ సమాధానమిస్తూ, చైనా ప్రజలతో సుహృద్భావం నెలకొనడమే తమ అభిమతమని చైనా ప్రజలకు తమ విధానం అనుకూలమేకాని ప్రతికూలం కాదని అన్నారు.

విదేశ మారకం వైన, కరెన్సీలవైన కొత్త కమ్యూనిస్టు ప్రభుత్వ నిబంధనలు త్వరలోనే ప్రకటించబడగలవని షాంగ్‌హై వార్తలవల్ల

మాందొత్ నవాబ్ దుష్కృత్యాలు

లాహోర్ హైకోర్టు విచారణ జరపాలని గవర్నర్ మోడీ ఉత్తరువు

లాహోర్, జూన్ 27—

పశ్చిమ పంజాబ్ మాజీప్రధాని మాందోత్ నవాబు ఇఫ్తికార్ హుస్సేన్‌ఖాన్ కొన్ని దుష్కృత్యాలు చేసినట్లు జరిగిన ఆరోపణల విచారణ జరగాలని పశ్చిమ పంజాబ్ గవర్నర్ సర్ ఫ్రాన్సిస్ మోడీ నేడు ఉత్తరువు జారీచేశారు.

లాహోర్ హైకోర్టు ఈ విచారణ జరపాలని గవర్నర్ ఆదేశించారు.

ప్రభుత్వం పక్షాన ఈ కేసును నడపడానికి మన్సూర్ అహమద్ బార-ఎట్-లా నియమించబడ్డారు.

మాందోత్ నవాబు విచారణజరపడానికి తగు ఆధారాలు కలవని పశ్చిమ పంజాబ్ప్రభుత్వం ప్రకటించింది.

మాందోత్ నవాబు 1947 ఆగస్టు 15 వ తేదీ నుంచి 1949 జనవరి 24 వరకు ప్రధానిగా వున్నారు.

మాందోత్ నవాబు అవినీతి ప్రోత్సహించారనే కారణంగా పాకిస్థాన్ గవర్నర్ జనరల్ ఖ్వాజా నజీముద్దీన్ ఈయనను 1949 జనవరి 24వ తేదీన సస్పెండ్ చేశారు.

పశ్చిమ పంజాబులో కొత్త ఎన్నికలు జరగాలని, అంతవరకు గవర్నరే పరిపాలనను నిర్వహించాలనికూడా గవర్నర్ జనరల్ ఆదేశించాడు. ఆ ఆదేశం ప్రకారమే ఇంతవరకు పశ్చిమ పంజాబ్ పరిపాలన కొనసాగుతున్నది.

బర్మా ప్రభుత్వానికి ఆయుధాల సరఫరా

బ్రిటన్‌లో ఏర్పాట్లు జరుగుతున్నవట

లండన్, జూన్ 27—

బర్మా ప్రభుత్వానికి ఆయుధాలను, మిలిటరీ సాధనసామగ్రిని సరఫరా చెయ్యడానికి యేర్పాట్లు జరుగుతున్నట్లు బ్రిటిష్ విదేశాంగశాఖ అండర్ సెక్రటరీ నేడు కామన్స్ సభలో ప్రకటించారు.

బర్మాకు సహాయంచేసే విషయమై ఇండియా, పాకిస్థాన్, సింహళం, బ్రిటిష్ ప్రభుత్వాలు జరిపిన సభల పర్యవసానమేమిటని కన్సర్వేటివ్ సభ్యుడు మిస్టర్ లియొనార్డ్ గామన్స్ ప్రశ్నించగా సహాయం చేసేవిషయమై ఆయాప్రభుత్వాల ప్రతినిధులు రంగూన్‌లో బర్మా ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నారని అండర్ సెక్రటరీ బదులు చెప్పారు.

ఈ విషయంలో బర్మా ప్రభుత్వం కృతజ్ఞతను ప్రకటిస్తూ, ఎంతో అవసరమైనప్పుడు తప్ప బయటినుంచి ధనాన్ని ఋణంతెచ్చుకొనడం తమకిష్టంలేనట్లు సూచించిందని, ఈ లోపలమాత్రం అవసరమైన ఆయుధాలను, మిలిటరీ సాధన సామగ్రిని పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని కూడా ఆయన తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కైలాస నాథ్ కట్జూ జూన్ 27 న తూర్పు పాకిస్థాన్‌లోని ఢాకానగరానికి వెళ్లారు. ఈయన ఇక్కడ నాల్గు రోజులు వుంటారు. తూర్పు, పశ్చిమ బంగాల్ ప్రభుత్వాలు రెండూ తమప్రజలపు క్షేమమే కాక వారిపట్ల న్యాయబుద్ధి కలిగి వుండాలని ఆయన అన్నారు.

తెలుస్తున్నది. తమవద్దగల ఎనిమిది... 5000 మంది శరణార్థులు... అందజేయ్యబడింది ఇలా మార్చుకోవడానికి ఆదే తుది తేదీ అన్నారు.

అమ్మకానికి సిద్ధంగా వున్నవి

స్కూలు ఎక్సర్‌సైజు నోటు పుస్తకాలు, డ్రాయింగ్ నోటు పుస్తకాలు, బైండు చేయబడిన మేథమేటిక్స్, డబుల్ ద్యూర్డ్, వన్ సైడ్ ద్యూర్డ్, అభ్యాసకాల నోటు పుస్తకాలు చౌకరేట్లకు అమ్మకానికి సిద్ధంగా వున్నవి

వివరములకు క్రింది చిరునామాకు వ్రాయండి:
శ్రీ. శ్రీనివాసన్. పోస్టుబాక్సు నెం 29. సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్సు, నెల్లూరు.

12 హెచ్. పి. విట్టి 8 కిలోవాట్ల, 110 వోల్టుల డి. సి. డైనమో, స్విచ్ బోర్డుతో సమగ్రమై టూరింగ్ థియేటర్లకు, వర్కు సెంటు థియేటర్లకు, ఎస్టేట్లకు మున్నగువాటికి అనుకూలమై వుంటేది. విడుదలకు సిద్ధంగా వున్నది ఇతర లిస్టెన్ రస్టన్, నేషనల్, క్రాస్లీ, పెట్టర్ ఇంజన్లుకూడా విడుదలకు సిద్ధంగా వున్నవి.

వివరములకు వ్రాయండి:
ఆనందా మిల్ స్టోర్సు,
58, తంబుచెట్టి స్ట్రీట్ - - - - మద్రాసు 1

టెండరు నోటీసు

బాపట్ల పంచాయతీబోర్డు ఎక్జిక్యూటివ్ ఆఫీసరు గారివద్ద ది 30-6-49 సాయంకాలము 3 గంటలలోపుగ "మార్కెటులకు షెడ్లు, గేట్లు అమర్చుటకు" సీల్డు టెండర్లు తీసుకొనబడును. టెండరు వరకులు వివరములు (వానిని తెలుసుకొనవచ్చును.
పంచాయతీబోర్డు ఆఫీసు } (సం) జె ఎలిషారావు
బాపట, 23-6 49 } ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

బందరు సమీపగ్రామంలో ముస్లిముల దౌర్జన్యం

దేవాలయంలో జొరబడి విగ్రహభంజనకు పూనుకొన్నారట

(మన విలేఖరి)

బందరు, జూన్ 28 —

కొందరు ముస్లింలు బందరుకు సమీపంలో గల గూడూరు గ్రామంలోని వరసింహస్వామి ఆలయం తలుపులు బద్దలుకొట్టి, లోపలికి జొరబడి విగ్రహాన్ని ముక్కలు ముక్కలు చేసి వీధిలో పారవేసినట్లు ఇక్కడికి వార్తవచ్చింది మరిరెండు ఆలయాలలో కూడా వీరు ప్రవేశించి విగ్రహాలను తలక్రిందుగా పెట్టారు.

17 వ తేదీని ఇక్కడికి చేరువలోఉన్న ఒక గ్రామంనుంచి గూడూరు గ్రామంగుండా ఒక ఊరేగింపు వెళ్ళింది. గ్రామంలోని మసీదువద్ద మేళం ఆపకుండా ఊరేగింపు జరిపారట. ఆ కారణంచేత ముస్లింలు ఆగ్రహించి ఈ విధం చేశారని అనుకుంటున్నారు.

ఈ వార్తతెలిసి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఎం. రామారావుగారు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. ఆమంటగారు గూడూరుకువెళ్లారు. దర్యాప్తు జరుగుతున్నది.

కృష్ణలంకలో కొట్లాట

ఇద్దరి మరణం: ముగ్గురికి గాయాలు

ముగ్గురి అరెస్టు

విజయవాడ, జూన్ 27 —

విజయవాడ పట్టణంలోని కృష్ణలంకలో ఇరుపక్షలవారికి కొట్లాట జరిగిన సందర్భంలో వంగ కొండయ్య (25), రావగంటి గోపయ్య (35) అనేవారు మరణించారు. మరి ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

కృష్ణలంకలో ప్రొహిబిషన్ సిబ్బంది దాడి చేసిన సందర్భంలో ఈ కొట్లాట జరిగిందని తెలుస్తున్నది.

విజయవాడ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వై. ఎస్. రామారావుగారు, జాయనప్పడుగారు శవ పంచాయితీ జరిపించారు.

రక్తసిక్తమైన ఆయుధాలతో ముగ్గురు అరెస్టు చెయ్యబడ్డారు. వీరి కట్టుబట్టలపై కూడా నెత్తురు మరకలు ఉన్నవి.

కొట్లాటలో పాల్గొన్నవారిలో అనేకమంది పారిపోయారట.

మద్రాస్ 'ట్రాం' కార్మికుల సమ్మె వైఫల్యం

మద్రాసు, జూన్ 28 —

బోనసుకు సంబంధించిన వివాదాన్ని పురస్కరించుకుని నిన్న కమ్యూనిస్టుల ఆధీనంలోఉన్న మద్రాసు ట్రాం కార్మికుల సంఘం సమ్మె చేసింది. ఈ సంఘంలో 80 మంది డ్రైవర్లు, 20 మంది కండెక్టర్లు, ఇతర కార్మికులు 10 మంది మొత్తం 80 మంది సభ్యులున్నట్లు తెలుస్తున్నది.

ఈ బోనసు వివాదం ఇదివరకే మధ్యవర్తిత్వ పరిష్కారానికి అప్పగించబడినది. కాంగ్రెసు ఆధీనంలోగల ట్రాం కార్మిక సంఘం మధ్యవర్తి తీర్పును అంగీకరించడానికి నిశ్చయించింది. అందుచేత కమ్యూనిస్టు కార్మికులు చేసిన ఒకరోజు సమ్మె విఫలమయింది. కార్మికులలో అధిక సంఖ్యాకులు పనిలోకి వెళ్ళారు.

ఈ సందర్భంలో ప్రయాణీకులను అభ్యంతర పరచినందుకు, రాళ్ళు వేసినందుకు పోలీసులు పలుగురు వ్యక్తులను అరెస్టుచేశారు. సమ్మె పోస్టర్లు ప్రకటించినందుకు మరొకయిద్దరు అరెస్టు చేయబడినారు

పాకిస్తాన్‌తో విమానయాన ఒడంబడికను కుదుర్చుకోడానికి వచ్చిన బ్రిటిష్ ప్రతినిధులు జూన్ 27 న పాకిస్తాన్ అధికారులను కలుసుకుని సంభాషించారు. గత సంవత్సరం ఈ విషయంలో జరిగిన ఆంగ్లో-పాకిస్తాన్ సంభాషణలు భగ్నమైన విషయం పాఠకులకు విదితమే.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1949 జూన్ 29, బుధవారం

చెన్నపురి

ఆంధ్రరాష్ట్ర సమస్య "పీకు రామాయణం"గా పరిణమించిందని నిన్నటి సంపాదకీయంలో వివరించాము. ఇప్పటికీ ఈ సమస్య సమస్యగానే మిగలడానికి చెన్నపురిని గురించినవివాదమే కారణమనికూడా సూచించాము.

మహా సంపత్తికి ఆకరమైననే కాని, మహానగరం కాదు. మహా సంపత్తి ఒకచోట కేంద్రీకృతం కావడం అది ఎన్నెన్నో వృత్తులకు, వ్యాపారాలకు, వ్యాసంగాలకు కేంద్రమైనప్పుడే. అందువల్ల ఏ మహానగరం భవిష్యత్తుకు సంబంధించిన సమస్యతోనైనా అనేకుల స్వార్థాలేమి, స్వప్రయోజనాలేమి సమ్మిశితం కాక తప్పదు. ఇది అనివార్యమైనప్పుడు ఉద్రేకాలు పెరగడం కూడా అనివార్యమే.

"ఆంధ్ర రక్తం" "ఆంధ్ర వీర్యం" అని కొందరు తెలుగువారు, "తమిళ రక్తం" "తమిళ వీర్యం" అని కొందరు అరవవారు చెన్నపురిని గురించిన వివాదసందర్భంలో ప్రసంగించడం అత్యంత సహజమే. కాని, ఇట్టి ఉద్రేక ప్రదర్శనవల్ల ఏ వ్యవహారం తెగదు; ఏ వివాదం పరిష్కారం కాదు.

విశ్వలంగాను, నిష్పాక్షికంగాను పర్యాలోకనచేస్తే, చెన్నపురి కేవలం తెలుగువారిదీ కాదు; కేవలం అరవవారిదీకాదు; అది వారుభయులదీ. "వారుభయులదీ" అన్నం తనే "ప్రధానంగా"అని ఒక సవరణ చెయ్యాలికూడా. చెన్నపురిలో తెలుగువారివలె, తమిళులవలె, హెచ్చుగా కాకపోయినా, కేరళ, కర్ణాటకులు కూడా కలరు.

దక్షిణ భారతానికి చెందిన నాలుగు ప్రధాన జాతులకు నివాసస్థానమైన చెన్నపురిని దక్షిణ భారతీయుల సమైక్యసాధన కేంద్రంగా నిలుపుకోడానికి తీర్మానించి, దాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేసుకోగలిగితే, అది మొత్తం దక్షిణాపథానికే శ్రేయస్కరం.

ఇందుకు తమిళులు సమ్మతించవి పక్షంలో వారి హ్రస్వదృష్టి కొవ నీయమనడం తప్ప, మనం చేయ గలిగింది ఏదీ లేదు.

చెన్నపురి భవితవ్య నిర్ణయానికి మూడే మార్గాలు కలవు. ఒకటి,— ప్లెబిసైట్; రెండు,—మధ్యవర్తిత్వ పరిష్కారం; మూడు:—సరిహద్దు నిర్ణాయక సంఘ నియామకం.

ఈ మూడు మార్గాలలో మొదటి దానివల్ల మనకు ప్రయోజనం శూన్యం. పోయిన పదేళ్లలో చెన్నపురి జనాభా అయిదారు లక్షలనుంచి పన్నెండు లక్షల ప్రాంతాలకు పెరిగింది. అంతకుమించి పెరిగిందేమో కూడా. పెరిగిన ఈ జనాభాలో నూటికి హీనపక్షం ఎనభై వంతులు అరవవారే. ఈ పరిస్థితిలో ప్లెబిసైట్ మనకు అనుకూలించగల దనుకొనడం అడియాస కాదా?

పోతే, మధ్యవర్తుల పరిష్కార విషయం: పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, డాక్టర్ పట్టాభిగార్ల కంటె మధ్యవర్తులుకాగల పెద్దలు దేశంలో ఎవరు కలరు? ఒకరు ఇండియా ప్రధాని; రెండవవారు ఉప ప్రధాని, మూడవవారు కాంగ్రెసు అధ్యక్షులు. వారు ముగ్గురు చెన్నపురి విషయమై తమ అభిప్రాయాన్ని చెప్పనేచెప్పారు. ఆ అభిప్రాయం మనకు రుచించకపోవచ్చు. అది అన్యాయమైనదని మనం విమర్శించవచ్చు. నిరంకుశమైనదని నిందించినా నిందించవచ్చు. కాని, ఒకసారి వీరు ముగ్గురు ఒక మాట చెప్పినమీదట వేరొక మధ్యవర్తిత్వ సంఘం కావాలనగలమా? అంటే, అది వీరిని త్రోసిపుచ్చడమే కాదా? "ఏమైనాసరే, ఈ విషయంలో వీరిని త్రోసిపుచ్చితీరా"లనడం సులభమే. కాని, ఈ విధంగా ఈనాడు పలుకుతున్నవారిలో ఎందరు వీరికి వ్యతిరేకంగా ఆంధ్రదేశంలో ప్రజోద్యమాన్ని నడపడానికి సంసిద్ధులు లెక్కకు కనీసం ఒక్కరైనా కలరా?

ఇక, మిగిలింది సరిహద్దు నిర్ణాయక సంఘం. ఇట్టి సంఘ నియామకానికి—నెహ్రూ, పటేల్ ప్రభృతుల ప్రాతికూల్యకారణంగా—సావకాశాలు లేవు. పోనీ, ఈ సంఘ నియామకాన్ని మనం సాధించినా, ఇది మనకు అనుకూలంగా తీర్పు నివ్వడం పూర్తిగా "సంశయాస్పదం."

అయినప్పుడు "ఏమైనా సరే చెన్నపురిని వదులుకోము" అని వీరంగం వెయ్యడంవల్ల ప్రయోజనమేమిటి? కొరగాని పట్టుదలతో ఆంధ్రరాష్ట్ర నిర్మాణావకాశాన్ని తిరిగి చేజేతుల జారవిడుచుకొన్న పక్షంలో ఎన్నో అనర్థకాలు కలగవా?

వినోదాల పన్ను హెచ్చింపుపట్ల ఫిలిం పరిశ్రమవేత్తల నిరసన

జూన్ 30 వ తేదీని దేశమంతటా థియేటర్ల మూసివేత

బొంబాయి, జూన్ 28 —

వివిధ రాష్ట్రాలలో వినోదం పన్ను హెచ్చు చేసినందుకు అసమ్మతి సూచకంగా దేశంలో 2200 సినిమాహాళ్ళు జూన్ 30 వ తేదీని మూసివేయబడగలవని ఇండియా ఫిలిం పరిశ్రమ ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు.

వినోదం పన్ను హెచ్చించడమే కాకుండా ఫిలిం పరిశ్రమ వికాసానికి అనేక విషమ పరిస్థితులను ఎదుర్కొవలసి వస్తున్నదని కూడా ఆయన అన్నారు.

ఇందుకు అనేక కారణాలున్నవని పేర్కొంటూ ఆయన ఇలా అన్నారు.

"(1) ఇండియాలో ఫిలిమ్ పరిశ్రమకు ఇప్పుడు కనీసం 5,000 థియేటర్లు కావలసివున్నది. కాని ఇప్పుడు 2,200 మాత్రమే వున్నది.

(2) దేశ విభజన తరువాత ఏర్పడ్డ కల్లోలం వల్ల అనేకకోట్ల రూపాయల ఆదాయం ఈ పరిశ్రమకు నష్టమయింది.

(3) దేశవిభజనవల్ల దేశంలో ఒక పెద్ద ప్రాంతం వీరి చేతినుంచి జారిపోయింది. పాకిస్తాన్‌నుంచి ఇప్పుడు ఆదాయం అతి తక్కువగా వస్తున్నది.

(4) మొత్తం ఆదాయంలో దాదాపు నూటికి 60 వంతుల వరకు పన్నులుగా పోతున్నది.

(5) విదేశీయులపోటీ,

(6) వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన సినీప్రబోధక కార్యక్రమం,

ముడిఫిలిము పుష్కలంగా దొరకుతున్నందున గత సంవత్సరం కంటె ఈ ఏడాది ఇండియాలో రెట్టింపు చిత్రాలు తయారవుతున్నవని ఆయన వివరించారు. అయితే ఈ తయారవుతున్న వాటిని ప్రదర్శించడానికి తగినన్ని థియేటర్లు లేకుండా వున్నాయని ఆయన అన్నారు.

థియేటర్ల సంఖ్య తక్కువగావున్నా అమెరికా తరువాత ఇండియాలోనే హెచ్చుగా కొత్తఫిలిములు తయారవుతున్నవని ఈయన వివరించారు.

దేశంలో కల్లోల పరిస్థితులు ఏర్పడడంవల్ల ఏ విధంగా పరిశ్రమకు నష్టం వచ్చినది వివరిస్తూ పాకిస్థాన్ ఇండియా జాతీయ భారత ప్రస్తావన లేని ఫిలుములను మాత్రమే పాకిస్తాన్ ప్రభుత్వం ప్రదర్శన యోగ్యములుగా అంగీకరిస్తున్నదని, ఇంతకీ పాకిస్తాన్‌లో 400 థియేటర్లు మాత్రమే వున్నవని ఆయన వివరించారు.

మధ్యప్రాచ్య దేశాలు దక్షిణాఫ్రికా, మలయా, సిలోన్, బర్మా దేశాలలో ఇండియాలో తయారైన చిత్రాలకు మంచి గిరాకీ వున్నదని ఆయన అన్నారు.

వినోదం పన్ను హెచ్చించడంవల్ల ఈ పరిశ్రమ గట్టిగా దెబ్బ తినగలదని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాలలో ఫిలిం సెన్సార్ బోర్డుల సభ్యుల ఇచ్చకు వదలిపెట్టకుండా ఫిలిములన్నింటిని సెన్సార్ చేయడానికి అఖిలభారత సెన్సార్ బోర్డును ఏర్పరచడం మంచిదని తాము ఇండియా ప్రభుత్వానికి చూపించామని పరిశ్రమదారుల సలహాలను పాటించి ఇండియా ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించిందని, ఈ సంఘం త్వరలోనే తన పనిని ప్రారంభించగలదని ఆయన వివరించారు.

ఫిలిముల ఉత్పత్తికి ప్రస్తుతంలో తొమ్మిది కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నదని వీటిమీద పన్నెండుకోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నదని, ఈ పరిశ్రమలో మొత్తం లక్షమంది పని చేస్తున్నారని ఈయన వివరించారు.

20 సంవత్సరాల నాటికి మనకు నాయకు లెవరు?

గాంధిమహాత్ముని సిద్ధాంతాలను విశ్వసించే స్వచ్ఛంద కాంగ్రెసువాదులుగా యువజనులకు శిక్షణ నివ్వాలని ఆచార్య రంగా ప్రబోధం

(మన విలేఖరి)

విజయవాడ, జూన్ 28 —

యువజనులకు చక్కని శిక్షణ యిచ్చి, గాంధీ సిద్ధాంతాలలో విశ్వాసం కలిగించి, స్వచ్ఛమైన కాంగ్రెసువాదులుగా వారిని తయారుచేయనిచో, మరి 20 సంవత్సరాలనాటికి కాంగ్రెసులో నేటి మన నాయకుల బాధ్యతలను వహించేవారు లేని లోపం ఏర్పడి, నియంతృత్వ శక్తులు ప్రబలి, దేశానికి తీరని హాని చేకూర్చగల ప్రమాదం కలదని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్యరంగా నేడిచ్చట ఉపన్యసిస్తూ హెచ్చరించారు.

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభ్యులు ఆచార్య రంగా నేటి వుదయం ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. ఆంధ్రరాష్ట్ర యువజన విద్యార్థి కాంగ్రెస్ ప్రచారకుల శిక్షణ తరగతుల సందర్భంలో ఇక్కడ జరిగిన సమావేశంలో ఆచార్య రంగా ఉపన్యసిస్తూ పైహెచ్చరిక చేశారు.

యువజనుల, విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించవలసిన ఆవశ్యకతను గురించి పేర్కొంటూ ఆయన ఇలా అన్నారు.

"స్వాతంత్ర్య సంసిద్ధికి మనం పోరుతున్న సందర్భంలో, కమ్యూనిస్టులు, రాయిస్టులు, మన యువకులను, విద్యార్థులను పెడత్రోవను పట్టించి కాంగ్రెసు ప్రయత్నాలకు అవరోధాలు కలిగించారు. అప్పుడు మన విద్యార్థులు, యువజనులు కమ్యూనిస్టుల వలకుబడి కందకు పోకుండాచేసి, స్వాతంత్ర్య సంసిద్ధికి కాంగ్రెస్ చేస్తున్న కృషికిబలం చేకూరేటుగా విద్యార్థి, యువజన బృందాలను సమీకరించవలసిన బాధ్యతను కాంగ్రెసుసంస్థ, కాంగ్రెసువాదులు స్వీకరించారు."

"స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఇంక విద్యార్థి, యువజన కాంగ్రెసుల అవసరం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు.

"అయితే విద్యార్థుల యువజనులు వాటికీయాలనుంచి వేరుపడి వుండేరుకదా? వారికి అఖిలభారత సంస్థ ఏర్పాటుకు అనేక కారణాలున్నవి. ప్రజాస్వామిక పద్ధతులలో వారికి చక్కని ప్రబోధాన్ని కలిగజేసి, కాంగ్రెసు అభిమానులుగా వారిని తయారుచేయవలసివుంది కనుకనే అఖిలభారత యువజన విద్యార్థి కాంగ్రెస్ సంస్థలు నేడుకూడా అవసరమౌతున్నవి."

"అధికారం మరి 20 సంవత్సరాలనాటికి మన నాయకులు లేని సందర్భంలో కాంగ్రెస్‌సంస్థ నిర్వహణకు పూనేదారులు ఎవరు? ఈనాడు గనక యువజనులకు విద్యార్థులపట్ల అలక్ష్య భావంతో వుంటూ, గాంధీ సిద్ధాంతాలమీద సంపూర్ణ విశ్వాసం కలిగించి, స్వచ్ఛంద కాంగ్రెస్‌వాదులుగా తయారు చేసి, కాంగ్రెసు సంస్థ నిర్వాహకులుగా రూపొందించకపోతే, దేశంలో నియంతృత్వ శక్తులు విచ్చలవిడిగా చెలరేగి తీరని హాని కలిగించగల ప్రమాదంకలదు."

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యం కింద శ్రీ మునిరెడ్డిగారు ఆంధ్రరాష్ట్ర యువజన విద్యార్థి కాంగ్రెసు ప్రచారకుల సభను ఇక్కడ ఏర్పాటు చేశారు.

ఉపన్యాసానంతరం ఆచార్యరంగా గారు తమ స్వగ్రామమైన నిడుబ్రోలుకు బయలుదేరి వెళ్ళారు. తిరిగి బుధవారం నాటికి విజయవాడ రాగలరని తలంచబడుతున్నది.

ఇంగ్లండు, అమెరికాలలో ఈ మధ్యను తాను చేసిన పర్యటనను పురస్కరించుకొని అంతర్జాతీయ పరిస్థితులను పర్యాలోకన చేస్తు ఆచార్యరంగా కింది విషయాలను చెప్పారు.

"అమెరికా సకాలంలో ఆర్థిక సహాయం చేయడంవలన, యుద్ధంవలన విచ్ఛిన్నమైనపశ్చిమ యూరోపియన్ రాజ్యాలు కొంతవరకు కోలుకొన గలిగి, పశ్చిమ యూరపుపై కమ్యూనిస్టు ఆక్రమణను నిరోధించగలిగినవి. అమెరికా ఆర్థిక సహాయం చేయకుంటే రాజకీయ సైన ఎత్తులేవీ. అధిపత్యం చెలాయించాలనే కోర్కెకూడాలేదు. తమ ఆర్థిక విధానాలను స్వేచ్ఛగా పశ్చిమ యూరపియన్ రాజ్యాలు నిర్ణయించుకొన గలుగుతున్నవి.

"తూర్పుయూరప్‌ను "స్వాహా" చేయుడానికి అవకాశాలు తక్కువగా వుండడం వలన రష్యా ప్రస్తుతంతనదృష్టిని ఆసియావైపు, దూరప్రాచ్యంవైపు మరలించింది. దీనిఫలితమే చైనాలో కమ్యూనిస్టుల దిగ్విజయాలు, కమ్యూనిస్టుల చేతులలో ఓటమి పొందకుండా చైనాను రక్షించడం ఎవరికీ సాధ్యంకాదు. దూరప్రాచ్యంలో చైనా తమ వైపునుంచి జారిపోవడంతో అమెరికా, పశ్చిమ యూరపియన్ రాజ్యాలు ఆసియాపట్ల దూరప్రాచ్యంపట్ల తమ వైఖరిని మార్చుకొంటున్నవి.

ఆసియాలో ఈ మధ్యను నెలకొన్న ప్రజాస్వామిక ప్రభుత్వాలకు సహాయం చేయవలసిన ఆవశ్యకతను అమెరికా, యూరపులు గుర్తిస్తున్నవి. ఇండియాలోమాత్రమే సొస్థిరం కలిగిన ప్రజాప్రభుత్వం అధికారంలో వున్నదని కూడా అమెరికా గుర్తించింది.

మార్షల్ ఆర్థిక ప్రణాళికనుగురించి ప్రస్తావిస్తూ, అది పోషలిస్టు సిద్ధాంతాలకు అనుగుణంగా వున్నదని ఆర్థిక సహాయం చేయడంలో అమెరికనులకు ఆర్థిక, రాజకీయ సూత్రాలలేకఎత్తులు అనేవి లేవని 1917 లో మార్షల్ ప్రణాళిక ప్రకారం అమెరికా సహాయం చేయగలనని ప్రకటించినప్పుడు బ్రిటన్‌లో అనేకమంది అనేక అపోహలుపడి, బ్రిటన్, పశ్చిమ యూరోపియన్ రాజ్యాలమీద అమెరికా ఆర్థికంగా పెత్తనం సంపాదించ ప్రయత్నిస్తున్నదని విమర్శించారని, మరి కొంతమంది, బ్రిటిష్ పరిశ్రమల పునరుద్ధరణకు, సోషలిస్టు ప్రభుత్వం ఎటువంటివిఘాతం కలుగకుండా వుండటానికి అమెరికా సహాయం అవసరమనికూడా వాదించారని అన్నారు. బ్రిటన్‌లో సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడాలనికూడా అమెరికా వాంఛించిందని, ఇలా జరగని సందర్భంలో కమ్యూనిస్టులు అధికారాన్ని తమ హస్తగతం చేసుకొనడం జరిగివుండేదని అన్నారు.

అమెరికా ఆర్థిక సహాయంవలన యూరపియన్ దేశాలు త్వరలో తమ ఆర్థికవ్యవస్థను చక్కబరచుకొనగలిగినవని, అయితే ప్రపంచంలో అభివృద్ధిచెందని అనేక ప్రాంతాలు వుండగా తాను మాత్రమే సకల ఐశ్వర్యాలను అనుభవించడం అసాధ్యమనే భావంతో వెనకబడ్డ ప్రాంతాల సముద్ధరణకుగాను మరొక ప్రణాళికను ప్రెసిడెంట్ ట్రూమన్ తయారుచేయించాడని అన్నారు.

"సోవియట్ రష్యా సహాయాన్ని ఇండియా ఎందువలన తీసుకొనరాదు" అనే ప్రశ్నకు సమాధానం చెబుతూ యాల్టా సమావేశం జరిగేవరకు రష్యా ఆర్థికంగా చాలా బలహీనస్థితిలో వున్నదని, యాల్టా సమావేశానంతరం కూడా అమెరికా సహాయంమీదనే ఆధారపడి వున్నదని అన్నారు. అమెరికా సహాయం ఆపుచేయడంతో తన అవసరాలను తీర్చుకొనడానికి యూరపును హరించి, తూర్పు యూరపియన్ రాజ్యాలనుంచి యుద్ధనష్టపరిహారాలను వసూలు చేసిందని, చివరకు కొన్ని చిన్న దేశాలను దోపిడిచేయడమే కాకుండా, తన ఫ్యాక్టరీలకు కావలసిన ప్రతి పనిముట్టును బలవంతంగా తీసుకొని వెళ్లిందని అన్నారు.

ఆసీగాక రష్యాచేసే ప్రతి సహాయానికి ఏదో ఒక విరమైన రాజకీయపు ఎత్తు వుంటుందని, తాను సహాయంచేసే దేశాల ప్రభుత్వాలను స్థానిక కమ్యూనిస్టు పార్టీలద్వారా కంట్రోలు చేయడానికి ప్రయత్నిస్తున్నదనే విషయం తూర్పు యూరపియన్ దేశాల అనుభవాన్నిబట్టి గ్రహించవచ్చునని అన్నారు. కనక మనం రష్యానుంచి సహాయం పొందడం అనేది లేదని. అందువల్లనే మన దేశంలో కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న ప్రచారంలో ఏ మాత్రం నిజంలేదని అన్నారు.

ఇండియాలో ప్రజాస్వామికం వర్ధిల్లాలంటే కాంగ్రెసును నానాటికీ బలపరచడం అత్యవసరమని హెచ్చరిస్తూ ఆచార్యరంగా తన ఉపన్యాసాన్ని ముగింపుచేశారు.

అలీపూర్ సెంట్రల్ జైలు ఖైదీ మరణం

నిరశనవ్రత కారణంగా

కలకత్తా, జూన్ 27 —

రెండు రోజులపాటు అలీపూర్ సెంట్రల్ జైలులో నిరశనవ్రతం సాగించిన శ్రీ ఎమ్ రంజన్‌దాస్ అనే రెండవతరగతి ఖైదీ నిన్న మధ్యాహ్నం జైలు ఆస్పత్రిలో మరణించాడు శ్రీ దాస్ జూన్ 22 వ తేదీనుంచి రెండు రోజులపాటు నిరశనవ్రతం చేశారు. అయితే అనారోగ్య కారణాలవల్ల అతను దీక్షను వెంటనే విరమించాడు.

పశ్చిమ బెంగాల్‌లోని పెక్కు జైళ్ళలో 16-19 రోజులనుంచి దాదాపు 350 మంది కమ్యూనిస్టు ఖైదీలు నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

వీరి "పరిస్థితి" సంతృప్తికరంగానే వున్నదని అధికారవర్గాలలో విచారించగా తెలియవచ్చింది.

శ్రీ దాస్ మరణాన్ని గురించి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడు ఈ క్రింది ప్రకటన చేసింది:—

"అలీపూర్ జైలులో పై తరగతి ఖైదీలకు మంచి సదుపాయాలు వున్నందున శ్రీ మిహిర్ రంజన్‌దాసును బెరహంపూర్ సెంట్రల్ జైలు నుంచి అక్కడికి పంపించడం జరిగింది. జూన్ 22 వ తేదీన ఆయన నిరశనవ్రతం పూనారు. అనారోగ్యంగా వుండటంవలన రెండు రోజులలోనే ఆయన తన నిరశన వ్రతాన్ని విరమించారు. వెంటనే ఆయనను జైలు ఆసుపత్రిలో చేర్చారు. జూన్ 26 వ తేదీన ఆయన పరిస్థితిలో హఠాత్తుగా మార్పు వచ్చింది. మరొక అనువర్తికి మార్పుచేయడానికి వీలులేనంత తీవ్రం వచ్చింది. ఆరోజునే హఠాత్తుగా హృద్రోగంవల్ల ఆయన మరణించాడు.

అఖిలభారత తపాలా యూనియన్‌లో చీలికలు

బొంబాయి, జూన్ 28 —

అఖిలభారత తపాలా ఉద్యోగులసంఘం కార్యనిర్వాహక వర్గంనుంచి మొన్నను శ్రీ బిహ్బన్‌లాల్ సక్సేనాను తొలగించడంతో, తపాలా ఉద్యోగుల యూనియన్‌లో చీలికలు ఏర్పడి, శ్రీ సక్సేనా అధ్యక్షతకింద మరొక యూనియన్ ఏర్పడింది. దీనికి శ్రీ కృష్ణచంద్ కార్యదర్శి వీరి సమావేశం జులై 16 వ తేదీన లక్నోలో జరుగుతుంది.

మొదటి యూనియన్ సమావేశం ఆగస్టులో ఆగ్రాలో జరుగుతుంది.

యు. పి. తపాలా ఉద్యోగుల యూనియన్ వ్యవహారాలను అఖిల భారత యూనియన్ కార్యదర్శి పరిశీలించి, తన నివేదికను కార్య నిర్వాహకవర్గానికి అందజేయగా, మొన్నను శ్రీ సక్సేనామీద క్రమశిక్షణచర్య తీసుకోవడం జరిగింది.

పంచాయతీల బిల్లు:

లోకల్ బోర్డ్సు ఇన్‌స్పెక్టర్ల అధికారాలు పరిమితం కావాలని అసెంబ్లీలో కొందరి సూచన

మద్రాస్, జూన్ 28 —

స్పీకర్ శివషణ్ముఖంపిళ్లై అధ్యక్షతకింద నేటి మద్రాసు అసెంబ్లీ సమావేశంలో పంచాయతీల బిల్లుపై రెండవరోజు చర్చ ప్రారంభమైనది.

నేటి చర్చలో ప్రథమంగా శ్రీ అయ్యదేవర శేషేశ్వరరావుగారు మాట్లాడుతూ పంచాయతీలకు న్యాయ నిర్వహణ విధులను అప్పగించ పెట్టడం ఏమాత్రం మంచిదికాదని అన్నారు. అయితే గ్రామ రక్షణకు తగిన బాధ్యతనుయిచ్చి ఆయుధాలు, మందుగుండు సప్లయి చేయాలని అన్నారు. పంచాయతీ అధ్యక్షులైనా ఆరు సంవత్సరాలకుమించి అధికారంలో వుండరాదని హెచ్చరిక చేశారు లోకల్‌బోర్డ్సు ఇన్‌స్పెక్టర్ల, తదితర ఆఫీసర్ల అధికారాలను పరిమితం చేయాలి. ఇవి జరగని వాడు పంచాయతీ రాజ్య ప్రధాన సూత్రానికే భంగం కలిగగలదని ఉద్ఘాటించారు

మిస్టర్ మహ్మద్ రహ్మాన్ మాట్లాడుతూ శ్రీ ప్రకాశం మంత్రివర్గం గ్రామ ఆహారసంపూర్ణ నిర్మాణానికి చూపిన పూనికలో కలిగిన అనుభవాన్ని పురస్కరించుకొని, పంచాయతీల బిల్లును పరిశీలిస్తే, బిల్లు ప్రధాన సూత్రాలు ఎంతవరకు అమలు జరగగలవనేది చాలా అనుమానంతో కూడిన విషయమని పేర్కొన్నారు. ఇంక పురపాలకసంఘాల వ్యవహారాలను బట్టి చూసిన గ్రామాలలో పంచాయతీల వ్యవహారాలు ఎంతవరకు సక్రమంగా జరగగలవనేది సందేహాస్పదమైన విషయమని అన్నారు. కక్షలు, అంతరంగిక విద్వేషాలు, మూఢవిశ్వాసాలతో వున్న గ్రామాలతో ఇలాంటి సూత్రాలను అమలుపరచడంవలన కలిగే ఫలితాలు చెప్పకోతగినంతగా వుండవని అన్నారు అనుభవంలేనివారికి విపరీత అధికారాలు ఇవ్వడంలో ప్రమాదం వున్నదని హెచ్చరిక చేశారు. ఈ బిల్లువలన 20,000 పంచాయతీలలో తమవారికి దక్కని అవకాశాలు కలిగించడానికి రాష్ట్రంలో అధికారంలో వున్నవారికి వీలు కలుగుతుంది మినహా మరి లాభం వుండదని అంటూ బిల్లుపై ప్రజాభిప్రాయం తెలుసుకోవడం అత్యవసరమని అన్నారు.

శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు మాట్లాడుతూ 500 కంటె వెయ్యిమంది జనాభావున్న ప్రతిగ్రామానికి ఒక పంచాయతీ నిర్మాణం జరిగితే మంచిదని అన్నారు. గ్రామ మునసబును పంచాయతీ సభ్యునిగా వుండాలని కూడా సూచించారు.

మిస్టర్ ఎమ్ ఎస్. అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ బిల్లు ప్రధాన సూత్రాలను బలపరచారు పరిపాలనాధికారాలను గ్రామీణుల హస్తగతం చేయడానికిముందు గ్రామాలకు విద్యా సౌకర్యాలు అధికం చేయాలని అన్నారు. సొంతవం కలిగిన పరిపాలనా యంత్రాన్ని తయారుచేసి, అనుభవం లేనివారికి అప్పగించ పెట్టడంలో ప్రమాదం వున్నదని హెచ్చరించారు.

శ్రీ టి జె ఎస్. ఆర్. రామసావదానిగారు మాట్లాడుతూ పంచాయతీల సభ్యుల విలంభనలు తయారుచేయవలసిన అవసరం వున్నదని అన్నారు.

శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగారు మాట్లాడుతూ గ్రామాలకు మంచి రోడ్లు, మంచినీటి వసతులు, దక్కని వైద్య, విద్యా సౌకర్యాలు వుండాలంటే ఎంత సొమ్ము కావాలో అంచనావేసి, దానిలో పంచాయతీలు వసూలు చేయగలిగిన మొత్తం ఎంత ఉంటుందో ప్రభుత్వం వివరించాలని కోరారు. గ్రామాని కొక్క ప్రణాళిక తయారుచేసి ప్రాంతీయ ప్రాతిపదికపై వాటిని స్వల్పవ్యయంతో అమలు పరచాలని సూచించారు

అయినుపేటలనాటికి ఒక పంచాయతీని ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్వహించవలసిన విధులను వాటికి అప్పగించ పెట్టాలని చెప్పారు. శ్రీ పి కుదుంబార్, శ్రీ జి కుమారస్వామి, శ్రీ ఎమ్ సి. పెరియస్వామికూడా బిల్లును బలపరుస్తూ ఉపన్యసించారు.

శ్రీ ఆర్. వి. స్వామినాథన్ మాట్లాడుతూ పంచాయతీలకు పన్నులు విధించే అధికారాలు ఇవ్వడంవలన కొన్ని ఆహారపదార్థాలమీద రెండుదఫాలు పన్నులు విధించడం జరగవచ్చునని అన్నారు. ఇంతలో మంత్రి శ్రీ చంద్రమౌళిగారు మాట్లాడుతూ వినోద వస్తువులమీదమాత్రమే పంచాయతీలు పన్నులు వసూలుచేయడానికి అధికారాన్ని కలిగివుంటవని అన్నారు.

పిమ్మట సభ్యులు ఫలహారాలకు లేచారు.

సోమవారం నాటి చర్చ

మద్రాసు, జూన 28 —

పంచాయతీల బిల్లును సెలక్టు కమిటీ పరిశీలనకు పంపించాలని మంత్రి శ్రీ చంద్రమౌళిగారు అసెంబ్లీ సమావేశంలో చేసిన ప్రతిపాదనపై జరిగిన చర్చలో మిస్టర్ సలాం, చెట్టినాడ్ రాజా, శ్రీ మునగాల పట్టాభిరామయ్య, శ్రీ జి. వెంకటనారాయణరెడ్డిగార్లు చేసిన విమర్శనలు, సూచనలు అందినంతవరకు ఆంధ్రప్రభ నిన్ననే ప్రకటించింది.

[మిగతా వివరాలను నేడు ప్రకటిస్తున్నాం ఎడిటర్]

ఫలహారాల అనంతరం జరిగిన సమావేశంలో శ్రీ ఎస్. నాగప్పగారు మాట్లాడుతూ పంచాయతీరాజ్యంలో లోకల్‌బోర్డ్సు ఇన్‌స్పెక్టరుకు సర్వాధికారాలు యివ్వడం కూడదని అన్నారు. పంచాయతీ సభ్యుల హక్కులు ఏమిటో కచ్చితంగా నిర్వచించాలని. పంచాయతీబోర్డు అధ్యక్షునికి పోలీసు అధికారాలుకూడా యివ్వాలనిసూచించారు

శ్రీ కల్లూరి సుబ్బారావుగారు మాట్లాడుతూ హరిజనులకు కొన్నిసీట్లు "రిజర్వు" చేయాలని అన్నారు. హోంగార్డ్సువలెనే గ్రామ పోలీసులను కూడా ఏర్పాటుచేయాలని అన్నారు.

శ్రీ డి. వి. రామస్వామిగారు మాట్లాడుతూ బిల్లు ఎప్పుడో శాసనసంకాలసిందని అన్నారు. ఈ బిల్లువలన గ్రామీణులు ప్రజాస్వామిక వ్యవస్థకు సంబంధించిన చక్కని ప్రయోగాలు చేయడానికి అవకాశం కలుగుతుందని అన్నారు.

శ్రీమతి లక్ష్మీభారతి మాట్లాడుతూ ఇంక గ్రామీణులమీద అదనంగా పన్నులు వసూలు చేయడం జరగరాదని హెచ్చరిక చేశారు. ప్రభుత్వం రెవెన్యూలో నూటికి 50 వంతులు పంచాయతీలకు కేటాయించాలని సూచించారు. శ్రీ ఎమ్ జి నటేశ చెట్టియార్ మాట్లాడుతూ గ్రామ తగాదాలను కావాలనే అధికారాలను పంచాయతీలకు అప్పగించ పెట్టడంలో చాలా జాగ్రత్తతో ప్రభుత్వం వ్యవహరించాలని అన్నారు శ్రీ పరమానందరాయర్ మాట్లాడుతూ సభ్యులను కోఆప్ చేసుకొనే పద్ధతిని తన తీవ్ర వ్యతిరేకాన్ని తెలియజేశారు. శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగారు మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతాలలోని పంచాయతీలకు ఎక్కువ ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తిచేశారు. శ్రీ కె. కోటిరెడ్డిగారు కూడా బిల్లును బలపరచారు శ్రీ ఎ. కామేశ్వరరావుగారు మాట్లాడుతూ పంచాయతీలకు పన్నులు విధించే అధికారం వుండరాదని హెచ్చరించారు. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు మాట్లాడుతూ హరిజనులకు మినహా మరెవరికి "రిజర్వేషన్" అనేది పంచాయతీలలో వుండరాదని అన్నారు.

పిమ్మట సభ మరునటికి వాయిదా వేయబడింది.

కృష్ణా, పెన్నారు ప్రాజెక్టు

ప్రాథమికపు ఏర్పాట్లకు మరొక ఏడాది పట్టవచ్చునట

అసెంబ్లీలో మంత్రి శ్రీ భక్తవత్సలం ప్రకటన

మద్రాసు, జూన్ 27 —

కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రాథమిక పరిశీలనలు ఒక ఏడాదినుంచి జరుగుతున్నవని, ఇవి పూర్తి కావడానికి మరొక ఏడాది పట్టవచ్చునని మంత్రి శ్రీ భక్తవత్సలం నేటి అసెంబ్లీ సమావేశంలో ప్రకటించారు.

"చెన్నపురికి నీరుసప్లయి చేయడానికి మాత్రమే పూండి రిజర్వాయరు ఉద్దేశింపబడింది" అని మంత్రి శ్రీ భక్తవత్సలం నేటి అసెంబ్లీ సమావేశంలో శ్రీ ఎస్. గోవిందస్వామి నాయుడుగారికి సమాధానంగా చెప్పారు

కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టునుంచి పెన్నారు రిజర్వాయరుకు చెందిన దక్షిణపుకాల్వ కేవలం పూండి రిజర్వాయరుకు నీటి సప్లయికి మాత్రమే ఉద్దేశింపబడిందని, ఆకాల్వను మూసేసు విర్మాణమీదుగా తీసుకొనిరావాలనే ఉద్దేశంలేదనికూడా తెలియజేశారు.

కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు ప్రాథమిక పరిశీలనకు మరొక ఏడాది పట్టవచ్చుననికూడా అన్నారు.

బర్మా విప్లవ ప్రాంతాల భారతీయుల కడగండ్లు

సర్వసహాయం చెయ్యగలమని ఇండియా రాయబారి హామీ

రంగూన్, జూన్ 27 —

రంగూన్, మాండలేల మధ్యన విప్లవకారుల ఆధీనంలోగల టంగో ప్రాంతంలో నివసిస్తున్న భారతీయులు పెక్కుకష్టనష్టాలపాలగుచున్నందుకు ఇండియా రాయబారి కార్యాలయం వారు చాలా ఆతృతను ప్రకటించారు.

రంగూన్ రేడియోలో నేటిరాత్రి భారతరాయబారి కార్యాలయంవారు చేసిన బ్రాడ్‌కాస్ట్‌లో భారతీయులకు ఇలా తెలుపబడింది.

"కొంతకాలంపాటు ధైర్యంగావుండగలరని మీకు సహాయం చెయ్యడానికి నిర్దిష్టమైన చర్యలుతీసుకోబడుతున్నాయి విప్లవకారుల ఆధీనంలోగల ప్రాంతంలోని భారతీయులకు సంబంధించిన లోగట్టాను గురించి తెలిసికొంటూనేవున్నాము. విప్లవకారుల పక్షంలోవున్న ప్రాంతంలో వి భారతీయుల సంఖ్య "రెండులక్షలవరకు వుండవచ్చునని విశ్వసించబడుతున్నది."

ప్రభుత్వానికి మరికొన్ని విజయాలు

రంగూన్, మాండలే రైల్వేలైనుపైగల ముఖ్యమైన పట్టణం క్యాక్సేనుంచి దక్షిణదిశగా పురోగమిస్తున్న ప్రభుత్వ సైన్యాలు విప్లవకారుల ఆధీనం కిందగల మరొక గ్రామాన్ని చేపట్టిరాత్రి వైవనమొనర్చుకొన్నవని తెలుస్తున్నది. ఈ సందర్భంలో జరిగిన సంఘర్షణలో 110 మంది మృతులైనట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్నది.

బర్మాకు ఆగ్నేయదిశలో, [illegible] కరేనుశేషిన దాడిని ప్రభుత్వసైన్యాలు భగ్నం చేసినవట.

లండన్, వాషింగ్టన్‌లకు రక్షణమంత్రి పయనం

బ్రిటన్, అమెరికాలతో ఒడంబడికలు చేసుకొనే విషయమై సంప్రతింపులు [illegible] బర్మా ప్రభుత్వం హోం, రక్షణశాఖల మంత్రి జనరల్ నీవిన్ వచ్చేనెల ప్రాంతంలో లండన్, అమెరికాలకు వెళ్ళనున్నారని తెలుస్తున్నది.

బర్మా మంత్రితోపాటు బ్రిటిష్ సైనిక సంఘానికి చెందిన జనరల్ బెంసిరీ కూడా లండన్ వెళ్ళబోతున్నారు.

బెల్జియం ఎన్నికల కట్టకడపటి ఫలితాలు

కేథలిక్ పార్టీకి అఖండ విజయం

బ్రస్సెల్స్, జూన్ 27—

నేటి రాత్రి అధికార రీత్యా ప్రకటించబడిన బెల్జియంతో ఎన్నికల ఫలితాలనుబట్టి పార్లమెంటు ఉభయ సభలలోను కూడా కేథలిక్ (క్రిస్టియన్ సోషలిస్టు) పార్టీకే మెజారిటీ లభించినట్లు స్పష్టమౌతున్నది

ప్రవాసంలో వున్న లియోపాల్డు రాజు పునరాగమనాన్ని వాంఛిస్తున్న కేథలిక్ పార్టీకి ప్రతినిధుల సభలో తక్కిన అన్ని పక్షాలకు వచ్చిన స్థానాల మొత్తంపై మెజారిటీ లభించలేదు రాజపునరాగమనం విషయమై చర్య తీసుకోవాలంటే ఈ పక్షానికి ప్రతినిధుల సభలో తక్కిన అన్నిపక్షాలకు గల మొత్తం స్థానాలకంటె ఎక్కువ స్థానాలు రావడం అవసరం.

ఎన్నికల కట్టకడపటి ఫలితాలు

బెల్జియన్ పార్లమెంటు ప్రతినిధుల సభకు వివిధ పార్టీలవారికి వచ్చిన స్థానాలు:—

కేథలిక్లు (క్రిస్టియన్ సోషలిస్టు): 104—1946లో లభించిన స్థానాలకంటె 12 స్థానాలు అదనంగా గెల్చుకున్నారు.

సోషలిస్టు (స్పాక్ పక్షం): 66—ఇదివరలో కంటె మూడుస్థానాలు తక్కువ.

లిబరల్ పార్టీ: 38—క్రిందటిసారికంటె 13 స్థానాలు అదనంగా సంపాదించుకున్నారు

కమ్యూనిస్టులు: 12—క్రిందటిసారికంటె 11 స్థానాలు తక్కువ.

సెనేట్ ఎన్నికల ఫలితాలు

కేథలిక్లు: 54—(1946 లో కంటె మూడు స్థానాలు అదనంగా గెల్చుకున్నారు)

సోషలిస్టులు: 33

లిబరల్సు: 14

కమ్యూనిస్టులు: 5—(క్రిందటిసారికంటె 6 స్థానాలు తక్కువ)

ప్రధాని స్పాక్ రాజీనామా

బెల్జియం రీజెంట్, ప్రిన్స్ చార్లెస్ నేడు ప్రధాని శ్రీ పాల్ హెన్రీస్పాక్ రాజీనామాను ఆమోదించారు. సోషలిస్టు, కేథలిక్ ఐక్యతతో మిస్టర్ స్పాక్ ఏర్పరచిన మిశ్రమ మంత్రివర్గం గత రెండు సంవత్సరాలుగా అధికారంలో వున్నది. బెల్జియన్ రాజ్యాంగ విధానానికి అనుగుణంగా స్పాక్ మంత్రివర్గంలోని తక్కిన మంత్రులుకూడా తమ పదవులకు రాజీనామా చేశారు.

ఈసారి ఎన్నికలలో మెజారిటీ లభించిన క్రిస్టియన్ సోషలిస్టు పార్టీనాయకుడు సహజంగా నూతన మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి ఆహ్వానింపబడగలడని మిస్టర్ స్పాక్ వివరించారు.

హంగరిలో రష్యా రాయబారి బర్తరఫ్

కొత్త రాయబారిగా ఏ. వి. టిష్కోవ్ నియామకం

లండన్, జూన్ 27—

హంగరిలో సోవియట్ రాయబారి మిష్యూర్ పుష్కిన్ ను ఉద్యోగంనుంచి విరమించడానికి సుప్రీం సోవియట్ అనుమతించిందని మాస్కో రేడియో నేటి రాత్రి ప్రకటించింది.

ఈయన స్థానే మిష్యూర్ ఏ. వి. టిష్కోవ్ హంగరీలో సోవియట్ రాయబారిగా నియమింపబడ్డారని తెలుస్తున్నది.

మిష్యూర్ పుష్కిన్పై కుట్రనేరం ?

వియన్నానుంచి వచ్చిన వార్తలప్రకారం క్రింది సమాచారం తెలుస్తున్నది: మొన్న మొన్నటివరకు హంగరీలో రష్యా రాయబారిగా పనిచేసిన పుష్కిన్ హంగరీ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి జరిగిన కుట్రలో పాల్గొన్నట్లు ఆయనపై ఆరోపణలు జేయవచ్చునని అధికార వర్గాల నుంచి అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

హంగరీ మాజీ విదేశాంగమంత్రి లాస్లోరజిక్, డాక్టర్ టిబోర్ సిజోని, ప్రభృతి 18 మంది ప్రముఖులు ఒక విదేశరాజ్యం తరపున గూఢచారులుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణతో వారందరూ అరెస్టు చేయబడ్డారని హంగరీ అంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి గత సోమవారం నాడు ప్రకటించాడు.

బెర్లిన్ వివాదంపై పారిస్ ఒడంబడిక

అగ్రరాజ్యాల డిప్యూటీ మిలిటరీ గవర్నర్లు చర్చించగలరట

బెర్లిన్, జూన్ 28—

పారిస్ ఒడంబడికను అమలు జరపడానికి అనుసరించవలసిన కార్యకలాపాలను గురించి చర్చించడం కోసం నలుగురు డిప్యూటీ గవర్నర్లు రేపు ఇక్కడ సమావేశం కాగలరని బ్రిటిష్ ప్రతినిధి నేడు ప్రకటించాడు.

తూర్పు, పశ్చిమ ప్రాంతాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందింపజేయడానికి, సాధ్యమైనంత వరకు బెర్లిన్లో జీవితాన్ని మామూలు పరిస్థితులకు దగ్గరగా తీసుకురావడాన్ని గురించి బెర్లిన్లో చర్చలు జరగాలని పారిస్ ఒడంబడికలో సూచించబడింది

దూరప్రాచ్యంలో బ్రిటిష్ సేనానికి ప్రమాదం

సింగపూర్, జూన్ 27—

దూరప్రాచ్యంలో బ్రిటిష్ పదాతి సైన్యాల సర్వసేనాని జనరల్ సర్ నీల్ రిట్చీ నేడు గుర్రం మీనుంచి పడినందున కాలు విరిగింది గుర్రం ఐరిడివేమీద పరుగెత్తుతూ జారి పడింది సర్ రిట్చీ క్రింద పడిపోగా గుర్రం ఆయనపై దొర్లింది.

స్టర్లింగ్ మారకం ఏర్పాట్లు: బ్రిటన్పై అమెరికా ఒత్తిడి

కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సభ జరిపి, సమస్యను చర్చించడానికి లండన్ నిర్ణయం

లండన్, జూన్ 27—

త్వరలోనే లండన్లో కామన్వెల్త్ రాజ్యాల ఆర్థిక మంత్రుల సమావేశం జరగనున్నదని తెలుస్తున్నది. స్టర్లింగ్ మారకపు ఏర్పాటుల సందర్భంలో అమెరికా పెడుతున్న ఒత్తిడి ఫలితంగా బ్రిటన్కు సంప్రాప్తమైన ఆర్థిక క్లిష్ట పరిస్థితిని ఈ సభలో చర్చిస్తారట. బ్రిటన్కుగల డాలర్, బంగారునిల్వలు ఒక వైపునుంచి శరవేగంతో తరిగిపోతూవుండగా మరొక వైపునుంచి మార్షల్ ప్రణాళిక రీత్యా తమకు రావలసిన మొత్తాలను చెల్లించవలసిందిగా కొన్ని యూరోపియన్ దేశాలు దానిని పదేపదే కోరుతున్నందున ఏర్పడుతున్న విషమ పరిస్థితిని గురించికూడా ఈ సమావేశంలో చర్చిస్తారట.

ఈ సభలో ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలెండ్, దక్షిణాఫ్రికా, ఇండియా, పాకిస్థాన్, లంక ప్రభుత్వాలకు ఆహ్వానాలు పంపబడ్డాయని, ఈ ఆర్థిక మంత్రుల సమావేశపు ఏర్పాటులనుగురించి త్వరలోనే ఒక అధికార ప్రకటన వెలువడ గలదని తెలుసునున్నదని కేప్టౌన్ నుంచి వచ్చిన ఒక ప్రెస్ట్రస్ట్ ఆఫ్ ఇండియా-రాయిటర్ వార్త తెల్పుతున్నది.

బ్రిటిష్ ప్రభుత్వంవారి ఆహ్వానంపై లండన్ వెడుతున్న దక్షిణాఫ్రికా ఆర్థిక మంత్రి మిస్టర్ హావెంగా అక్కడ బ్రిటన్ ఎదుర్కొంటున్న ఆర్థిక క్లిష్ట పరిస్థితులను గురించి చర్చింపగలదని దక్షిణాఫ్రికా ప్రెస్ అసోసియేషన్ పార్లమెంటరీ విలేఖరి నేడు వ్రాస్తున్నారు.

మిస్టర్ హావెంగా బ్రిటన్కు ఎందు నిమిత్తం వెడుతున్నాడో అధికార రీత్యా మాత్రం ఏమీ ప్రకటించబడలేదు.

స్టర్లింగ్ మారకపు ఏర్పాటులకు సంబంధించి బ్రిటన్పై అమెరికా పెడుతున్న ఒత్తిడిని గురించి మిస్టర్ హావెంగా బ్రిటిష్ అధికారులతో చర్చించ గలడని కూడా ఈ విలేఖరి తెల్పుతున్నారు.

అమెరికా కోశాంగ శాఖామంత్రి మిస్టర్ జాన్ డబ్ల్యు. స్నైడర్ యూరప్లోని అమెరికన్ ప్రతినిధి కార్యాలయాలను తనిఖీచేసే నిమిత్తం శుక్రవారంనాడు వాషింగ్టన్నుంచి యూరప్కు బయలుదేరి వెడుతున్నాడని అధికారరీత్యా ప్రకటించబడింది.

మార్షల్ ప్రణాళిక సందర్భంగా తమకు రావలసిన బంగారు, డాలర్ మొత్తాలను చెల్లించవలసిందిగా కొన్ని యూరోపియన్ దేశాలు బ్రిటన్పై పెడుతున్న ఒత్తిడికి అధికతర ప్రాధాన్యంతో పెద్ద పెద్ద శీర్షికలనిచ్చి నేడు లండన్ పత్రికలన్నీ ప్రకటించాయి.

అసలే శరవేగంతో తరిగి పోతున్న డాలర్ నిల్వలలో కొంత భాగాన్ని బ్రిటన్ అదనంగా యూరోపియన్ దేశాలకు కూడా చెల్లించడం తప్పనిసరి అయే పక్షంలో తీసుకో బడవలసిన చర్యలను గురించి కోశాంగ మంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ వివరించ బోతున్నందున నేడు జరిగే బ్రిటిష్ మంత్రివర్గ సమావేశం చరిత్రాత్మకమైనది కాగలదని చెప్పవచ్చునని రాజకీయ విలేఖరులు వక్కాణిస్తున్నారు.

బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ నేడు జరగవలసిన మంత్రివర్గ సమావేశాన్ని రద్దుచేయించారని, గురువారం లోపుగా మంత్రివర్గ సమావేశం జరిగే అవకాశం లేదని తెలుస్తున్నదని తరవాత వచ్చిన మరొక వార్త తెల్పుతున్నది

దీపివిల్టి చెల్లింపుల విషయమై యూరోపియన్ దేశాల అధికారులతో సంప్రతింపులు జరిపే నిమిత్తం సర్ స్టాఫర్డ్ బుధవారంనాడు ఇక్కడనుంచి పారిస్కు బయలుదేరి వెళ్ళేలోగా పూర్తి మంత్రివర్గం సమావేశం జరిగే అవకాశం లేదని భావించబడుతున్నది. అయితే, బుధవారంలోగా సర్ స్టాఫర్డ్ డాలర్ పరిస్థితినిగురించి మంత్రివర్గం నియమించిన ఆర్థిక విధాన విషయ సంఘంతో విహాళా సంప్రతించవచ్చునని తెలుస్తున్నది.

బ్రిటన్కుగల బంగారు నిల్వలు ఇంకా బొత్తిగా తరిగిపోయేటట్లు చేయగల సౌకర్యాలను ఇతర దేశాలకు ఏర్పాటుచేయవలసిందిగా బ్రిటిష్ అధికారులు, ఆర్థిక విషయాలకూడా ప్రభుత్వానికి దాదాపు ఏకగ్రీవంగా సలహానిస్తున్నారని "ఫైనాన్షియల్ టైమ్స్" రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

అమెరికానుంచి దిగుమతులు విపరీతంగా తగ్గించుకోబడగలవని సూచిస్తూ నిన్న బ్రిటిష్ పత్రికలన్నీ అధికార వర్గాలద్వారా వచ్చిన వ్యాఖ్యలను, వార్తలను విశేషంగా ప్రకటించడంతో స్టర్లింగ్ మారకపు ఏర్పాటులకు సంబంధించి అమెరికాతో బ్రిటన్కు విషమపరిస్థితి ఏర్పడినట్లు వెల్లడి అయిందని లండన్నుంచి వచ్చిన యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా వార్త తెల్పుతున్నది

ప్రపంచ మొత్తంపై స్వీయప్రయోజనాల విషయంలో బ్రిటన్, అమెరికాల మధ్య సంఘర్షణ ఏర్పడేటంతగా బ్రిటన్ ఆర్థిక పరిస్థితి విషమించిందని అంగీకరిస్తూ "ఎకానమిస్ట్", "అబ్జర్వర్", "మ్యాంచెస్టర్ గార్డియన్" మున్నగు ప్రముఖ పత్రికలు వ్యాసాలను ప్రకటించాయి.

మిశ్రమ మంత్రివర్గస్థాపన సంభవమా?

బ్రిటన్ అమెరికాల మధ్య వాణిజ్య రంగంలో విపరీతమైన పోటీనడవడం, అందుకు ప్రజాభిప్రాయాన్ని, అనుమతిని సంపాదించే నిమిత్తం బ్రిటన్లో ఆకస్మికంగా ఎన్నికలు జరగడం అత్యంత సంభవమని ప్రభుత్వ సన్నిహితవర్గాలవారు బాహాటంగా చెప్పుకొంటున్నారు. త్వరలోనే బ్రిటన్లో తాత్కాలికంగా టోరీ-లేబర్ మిశ్రమ ప్రభుత్వం స్థాపించబడగల అవకాశం లేకపోలేదని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు

ప్రస్తుతం ఏర్పడిన విపరీతవిపత్కర పరిస్థితిలో యావత్తు బాధ్యతను తానే స్వీకరించడానికి లేబర్ ప్రభుత్వం సాహసించజాలదు గనక తాత్కాలికంగా అయినా అది జాతీయ మిశ్రమ ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి యత్నించవచ్చు అయితే, లేబర్పార్టీతో చేతులు కలిపి మిశ్రమ మంత్రివర్గంలో పాల్గొనడానికి టోరీ పక్షం గొంతెమ్మ కోరికలన్నిటిని తప్పక కోరుతుంది గనక, బ్రిటన్ అంతటా జనరల్ ఎన్నికలను జరపడానికే లేబర్పార్టీ నిశ్చయించవచ్చు. ఈసారి ఎన్నికలలో లేబర్ పార్టీ ఏదో కొద్దిపాటి మెజారిటీతో మాత్రమే గెలుపొందవచ్చునని, అందుచేత రెండుపక్షాలుకూడా ఏదో ఒక విధంగా సమాధానానికి రాక తప్పదని లేబర్ పక్షసభ్యులే విశ్వసిస్తున్నారు.

మార్షల్ సహాయ ప్రణాళికద్వారా పశ్చిమ యూరప్లో సాధించిన సమైక్యాన్ని భగ్నం గావించిందనే నిందను మీద వేసుకోడానికి యిష్టం లేదు గనక అమెరికా ప్రస్తుతానికి తన ఒత్తిడిని తగ్గించుకొనవచ్చునని కొన్ని రాజకీయ వర్గాలలో విశ్వసించబడుతున్నది.

ఏమైనా ఈ వారం పారిస్లో జరిగే సంభాషణలు మహత్తర ప్రాముఖ్యాన్ని వహించగలవని మాత్రం సమస్త వర్గాలవారు అంగీకరిస్తున్నారు.

గడ్డు సమస్య

యూరోపియన్ ఆర్థిక సహకార కార్యక్రమ వ్యవహారాలతో అతి ముఖ్యమైన సంప్రతింపులను జరిపే నిమిత్తం సర్ స్టాఫర్డ్ క్రిప్స్ బుధవారం నాడు పారిస్కు బయలుదేరి వెడుతున్నారు. డాలర్లలోనికి మార్చుకొనే సౌలభ్యంగల తన స్టర్లింగ్ చెల్లింపులలో కొంత భాగాన్ని బ్రిటన్ మార్షల్ ప్రణాళిక ద్వారా సహాయాన్ని పొందుతున్న ఇతర యూరోపియన్ దేశాలకు చెల్లించాలని బెల్జియం, అమెరికాలచే చేయబడుతున్న ప్రతిపాదనను సర్ స్టాఫర్డ్ తీవ్రంగా ప్రతిఘటించ గలదని తెలుస్తున్నది.

అసలే వేగంగా తరిగిపోతున్న బ్రిటిష్ బంగారు నిల్వలు మరింతగా తగ్గిపోవడానికి దోహదకరం కాగలదనే కారణంతో ఈ ప్రతిపాదనను సర్ స్టాఫర్డ్ క్రిప్స్ వ్యతిరేకించడంతో ఈ విషయమై గతవారం బ్రస్సెల్స్లో జరిగిన సంభాషణలలో ప్రతిష్టంభన యేర్పడింది.

ఇప్పుడు అసలు గడ్డు సమస్యగా తేలినది మారకపు రేట్ల విషయంగాని, ప్రత్యేకంగా రెండు రెండు దేశాలమధ్య ఒడంబడికలు జరగడంగాని కాదు దాదాపు ప్రతిదేశంలోను అనుసరించబడుతున్న జాతీయ స్వేచ్ఛా విధానమే యిప్పుడు గడ్డు సమస్యగా పరిణమించింది. తన దేశంలో అవసరమయే పెట్టుబడులు ఉపేక్షించి బెల్జియం, ఇటలీలు తమ బంగారు నిల్వలను, విదేశీయ మారకపు నిల్వలను పెంచుకొన్నవి బ్రిటన్ అలాగకాక, తన ఉత్పత్తులను వృద్ధిచేసుకొని, ఇతర స్టర్లింగ్ ప్రాంతాలకు ఇతోధికంగా స్టర్లింగ్ను విడుదలచేయడంద్వారా తన ఎగుమతుల ప్రమాణాన్ని అభివృద్ధి పరచుకొనే వుద్దేశంతో తన దృష్టిని దేశంలో అవసరమైన పెట్టుబడులపై మాత్రమే కేంద్రీకృతం చేసుకొని, తన డాలర్, బంగారు నిల్వలు తరిగి పోతున్న సంగతిని విస్మరించింది.

ఈ విధంగా ఇండియా, పాకిస్థాన్, దక్షిణాఫ్రికాల విషయంలో స్టర్లింగ్ నిల్వల విడుదలకు సంబంధించి ప్రస్తుతం లండన్లో జరుగుతున్న సంప్రతింపుల పర్యవసానం ప్రభావం ఈ యూరోపియన్ సమస్య విషయమై జరిగే సంభాషణలపై విశేషంగా పనిచేయగల దనడానికి సందేహంలేదు. వీని ప్రభావం అత్యంత ప్రధానమైన అమెరికా పెట్టుబడుల విషయంలో కూడా పడుతుంది.

డాలర్ దిగుమతులను తగ్గించడానికి కృషి

స్టర్లింగ్ ప్రాంతాలకు బ్రిటన్చే ఇతోధికంగా సరుకు సప్లయి

లండన్, జూన్ 28—

విదేశాలలో పెట్టుబడులు గల బ్రిటిష్ సంస్థలు స్టర్లింగ్ ప్రాంతదేశాలకు సరుకు విశేషంగా సప్లయి కావడానికి సహాయం చేస్తున్నవి. దీని ఫలితంగా స్టర్లింగ్ ప్రాంతాలు తమ డాలర్లను పొదుపు చేసుకోడానికి వీలకలుగుతున్నది. ఇది కాక, విదేశాలలోని బ్రిటిష్సంస్థలు తాము ఉత్పత్తి చేస్తున్న పెట్రోలు మున్నగువాటిని డాలర్లకు విక్రయిస్తున్నవి. ఈ విధంగా ఈ డాలర్లు స్టర్లింగ్ ప్రాంతాలకు ఉమ్మడిగాగల డాలర్ నిధిలో చేర్చబడుతాయి.

ప్రస్తుతం బ్రిటన్ డాలర్లను చెల్లించి దిగుమతి చేసుకోవలసివస్తున్న అనేక విధాలైన వస్తువులను బ్రిటన్లోనే తయారు కావడానికి అక్కడగల అమెరికన్ కంపెనీలు సహాయం చేస్తున్నవి దీని ఫలితంగా బ్రిటన్కు డాలర్ల వ్యయం తగ్గుతున్నది.

వాషింగ్టన్ జూన్ 27—

అమెరికాలో పారిశ్రామిక ఉత్పత్తి వరసగా గత ఆరుమాసాలుగా తగ్గిపోతున్నదని, మేనెలలో కూడా తగ్గిపోయిందని, ఈ నెలలో మరింతగా తగ్గిపోతున్నదని ఫెడరల్ రిజర్వుబోర్డు నేడు ప్రకటించింది.

అమెరికాలో వర్ణ వైషమ్యం

పాల్ రోబ్సన్ నిరసన

న్యూయార్కు, జూన్ 21—

ప్రఖ్యాత నీగ్రోనాయకుడు పాల్ రోబ్సన్ కుమారుడు ఒక శ్వేత బాలికను వివాహ మాడారు ఆ సందర్భంలో కొన్ని వందలమంది ప్రజలు పెళ్ళి జరిపించిన మతగురువు ఇంటిముందు గుమిగూడి కేకలువేస్తూ అల్లరిచేశారు.

యూరోపియన్ పర్యటన ముగించుకొని అప్పుడే తిరిగివచ్చిన పాల్రోబ్సన్ ఫోటోగ్రాఫర్లతో ఇలా అన్నారు: "ప్రజాస్వామికరాజ్యం వ్యతిరేకంటె నాకు వచ్చు అవహ్యం. ఈ కెమెరాలను మీ చేతులనుంచి ఊడబెరికి మీ తలలు పగుల గొట్టకుండా నాలో అనివార్యమైన ప్రబలమైన శక్తిఏదో నన్ను నిరోధిస్తున్నది సోవియట్ యూనియన్లో అయితే ఈ పెళ్ళికి ఇంత గొడవ వుండేదేకాదు."

జూనియర్ పాల్రోబ్సన్ వయస్సు 21 సంవత్సరాలు. చాలా వరకు తండ్రిపోలికే. ఇంగ్లండులోను, రష్యాలోను, అమెరికాలోను చదువుకున్నారు. రంగుబేధం పాటించబడని పాఠశాలకోసం తన తల్లిదండ్రులు ఎనిమిది దేశాలలో గాలించిన తరువాత, జూనియర్ రోబ్సన్ మాస్కోలో పబ్లిక్ స్కూల్ 175లో చదువుకున్నారు.

తండ్రివలెనే ఇతడుకూడా నిరంతర వ్యాయామంవల్ల కండలు తిరిగిన దృఢగాత్రుడు. పేరుపొందిన ఫుట్బాల్ ఆటకాడు. కార్నెల్ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నప్పుడు పద్దెనిమిదేళ్ళ వయస్సున ఆరు అడుగుల రెండు అంగుళాల ఎత్తు దూకినాడట.

శ్వేత నిరంకుశత్వ నిరోధానికి ఆఫ్రికా ఆదివాసుల సంకల్పం

—సత్యాగ్రహం ప్రారంభించగలరట

పోర్టు ఎలిజబెత్, జూన్ 27—

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి నిరోధక విధానానికి అసమ్మతి సూచకంగా యూనియన్లోవున్న ఆఫ్రికనులందరు ఒకరోజు సమ్మె చేయా లనుకుంటున్నారని ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ కేప్ రాష్ట్ర మహాసభకు అధ్యక్షత వహించిన రెవరెండ్ కలాటా తన అధ్యక్షోపన్యాసంలో సూచించారు.

కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వ సంస్థలన్నిటిలో తమకు సరాసరిగా సక్రమ ప్రాతినిధ్యం కోసం కాంగ్రెసు పోరాడగలదని ఆయన నొక్కి వక్కాణించారు.

సలహా సంఘాలు, ఆఫ్రికన్ ప్రాతినిధ్య సంఘాలు, ప్రస్తుత పార్లమెంటరీ ప్రాతినిధ్యం వంటి ఏర్పాటు లన్నిటిని రద్దుచేయడంకోసం కృషిచేయాలని ఈ సమావేశంలో తీర్మానించబడింది ఈ సంస్థలన్నింటిని బహిష్కరించాలనే సిద్ధాంతం కూడా ఈ సభలో ఆమోదించబడింది.

తమ ఆశయసిద్ధికై పోరాటంలో ఆఫ్రికనులు ఇతర విధానాలతోబాటు సహాయనిరాకరణం, శాసనోల్లంఘనం ఈ రెండింటినీ కూడా అవలంబించదలచారని మిస్టర్ కలాటా అన్నారు.

ఇప్పటికే ప్రజలందరూ తమ తలపెట్టదలచిన పని చేయడానికి సిద్ధంగా వున్నారు గనుక, వెంటనే కాంగ్రెస్లో చేరవలసిందని కాంగ్రెస్ నాయకులు ఆ తలపెట్టలందరికీ విజ్ఞప్తి చెయ్యవలెనని ఆయన సూచించారు.

శ్వేతజాతి ఆధిక్యంనుండి, విముక్తితోపాటు, రాజకీయ స్వాతంత్ర్యాన్నికూడా సాధించడంకోసం ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు ఒక కార్యక్రమాన్ని అనుసరించదలచుకున్నది. రంగు జాతులవారిపై శ్వేతజాతుల ఆధిక్యం ఫలితంగా వచ్చిన శ్వేతనాయకుల ధర్మకర్తృత్వం, జాతివిచక్షణ, వీటన్నింటిని నిరాకరించడం కూడా ఈ కార్యక్రమంలో చేరివున్నదే

నేషనలిస్టు ప్రభుత్వపాలనలో వర్ణజాతులవారు ఇతరజాతులవారందరిచేత పూర్తిగా అణగద్రొక్కబడుతున్నారు. రంగుజాతుల జాతీయవాదంతో శ్వేతజాతి జాతీయవాదానికి మేము బదులు చెప్పగలము"

పుదుచ్చేరిలో గూండాల దుండగాలు - పోలీసుల మూకీభావం

పుదుచ్చేరి, జూన్ 27—

చంద్రనగర్ దినోత్సవం సందర్భంలో నిన్న సాయంత్రం యిచ్చట జరిగిన బహిరంగసభలో రెండున్నర గంటల సేపు దుండగులు విచ్చలవిడిగా సంచరించారు. తొలినుంచి తుదివరకు పోలీసులు, మిలిటరీ దగ్గరే వుండికూడా వీరి దౌర్జన్యాలను చూస్తూ మిన్నకున్నారని ఒక ప్రత్యేక విలేకరిద్వారా తెలుస్తున్నది.

ఇచ్చట జరిగిన హర్తాళు చాలాపెద్దది. రౌడీలు ప్రజలపైబడి ముష్కరంగా ప్రవర్తించారు వేరే ప్రభుత్వమంటూలేదని, సర్వాధికారాలు వారివేనని అనిపించింది ముగ్గురు తీవ్రంగాను, మరిముగ్గురు స్వల్పంగాను గాయపడినారు. తర్వాత వీరికి ఆసుపత్రిలో చికిత్స జరిగింది.

ఈ బహిరంగసభ ఫ్రెంచి ఇండియా స్వాతంత్ర్యోద్యమం తరపున ఓడియన్ సెలాయ్ మైదానంలో ఏర్పాటుచేయబడినది. గూండాలు సభను భగ్నంచేసిన పిమ్మట ఫ్రెంచి ఇండియా స్వాతంత్ర్యోద్యమ నాయకుల ఇండ్లపై రౌడీగుంపులు దాడులు చేశారు. పట్టణమంతా భయోత్పాతాలు వ్యాపించాయి.

నిన్న ఉదయం మాజీ ఫ్రెంచి ఇండియా డిప్యూటీ శ్రీ డి. శివరత్నం చాలమంది ప్రజలు సమకూడిన సభలో ఇండియన్ యూనియన్ పతాకాన్ని ఎగురవేశారు. సాయంత్రం మూడు గంటలకు కొందరు రౌడీలువచ్చి ఆ జెండాను తొలగించి దానిస్థానే ఒక నల్ల జెండా పెట్టిపోయారు. తర్వాత బహిరంగసభకు ముందు ఆ నల్లజెండాను తీసివేసి తిరిగి భారత జాతీయ పతాకను ఎగురవేశారు.

ఊరేగింపు జరగవలసిన సమయానికి ముందుగా రౌడీలు లారీలలోను, బస్సులలోను ఎక్కి "గొబెర్ట్కు జై, ఇండియన్ యూనియన్ నశించాలి, ఫ్రాన్సు చిరస్థాయికావాలి" అని కేకలు పెడుతూ తిరిగారు. ఊరేగింపు జరగవలసిన వీధులను, సభా మైదానంవద్ద కిటక ప్రాంతాలలో రౌడీలను బస్సులనుంచి దింపి విడిచారు

చంద్రనగర్ దినోత్సవం సందర్భంలో యిండ్లపై ఎగురవేసిన ఇండియన్ యూనియన్ పతాకాలను లాగివేసి, ఇండ్లపై రాళ్ళు రువ్వారు. చంద్రనగర్ ఫ్రెంచి యూనియన్నుంచి విడిపోయినందుకు సంతాప సూచకంగా గొబెర్ట్ పార్టీవారు నల్లజెండాలతో వేరే మరొక ఊరేగింపుకూడా జరిపారు ఈ అల్లరుల కారణంగా ఊరేగింపు విరమించినా మైదానంలో సభ జరపాలనే నిర్వాహకులు నిర్ణయించారు.

సాయంత్రం 6-30 గంటలకు రౌడీ గుంపులు వచ్చి జరుగుతున్న సభను చెలాచెదరుచేసి యూనియన్ జెండాను లాగివేశారు. భారత జాతీయ పతాకానికి జరిగిన అవమానం కారణంగా అధికసంఖ్యాకులైన ప్రజల క్రోధావేశం ప్రస్ఫుటితమయింది.

ఇప్పటిలాగానే రెఫరెండం సమయంలోకూడా పోలీసులు చూస్తూ వూరుకుంటే ఏమి జరిగేదీ విన్నటి ఘటన రుజువు చేస్తున్నది. విన్నటి కొల్లాలు ప్లాను ప్రకారం నడపబడిందనడానికి స్పష్టమైన సాక్ష్యాధారం కలదనికూడా యీ విలేకరి వ్రాస్తున్నారు. ఎందుకంటే, విన్న ఫ్రెంచి సామ్రాజ్యవాదానికి అనుకూలుడైన మిస్టర్ మారిస్ గోబర్ట్ సాయంత్రం మీటింగుకు ఎవరు పోవద్దని, అద్భుత కొల్లాలు జరుగుతాయని తన మిత్రులకు హెచ్చరించాడు.

విచారణ జరపడానికి కమిషనర్ ఉత్తరువు

విన్నటి ఘటనలను గురించి, భారత జాతీయ పతాకానికి జరిగిన అవమానాన్ని గురించి పుదుచ్చేరిలోని ఇండియన్ కాన్సల్ జనరల్ మిస్టర్ రషీద్ అలీబేగ్ ఫ్రెంచి కమిషనరుకు తెలియజేసినట్లు అధికారయుతంగా తెలుస్తున్నది.

ఇందుకు సమాధానంగా ఫ్రెంచి ఇండియా కమిషనర్ మిష్యూర్ బారన్ ఈ ఘటనలపై న్యాయాధికారులద్వారా విచారణ జరపడానికి ఉత్తరువు జారీచేశారు.

పోలీసుల ప్రవర్తనను ఖండిస్తూ నాయకుల ప్రకటన

ఈ ఘటనపై పోలీసుల ప్రవర్తనను ఖండిస్తూ ఫ్రెంచి ఇండియా విముక్తి ఉద్యమానికి అధ్యక్షుడు మిస్టర్ లహర్కె, పుదుచ్చేరి నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శివరత్నంగార్లు ఒక ప్రకటన చేశారు.

ఈ దౌర్జన్యాలన్నీ ప్లాను ప్రకారం జరిగాయనడంలో సందేహంలేదని, ఈ అల్లరులు నివారించడానికి పోలీసులు తెలిసివుండి కూడా చర్య తీసుకొనకపోవడమేకాక, దుండగులలో ఒక్కడినికూడా అరెస్టుచేయలేదని వారు పేర్కొన్నారు.

డాక్టర్ సుబ్బరాయన్ ఖండన

మద్రాసు, జూన్ 28—

చంద్రనగర్ దినోత్సవం సందర్భంలో మొన్నటి రోజున పుదుచ్చేరిలో జరిగిన అల్లరులను గురించి ఇండియా లోని మద్రాసు హోంశాఖ మంత్రిగా పనిచేసిన డాక్టర్ సుబ్బరాయన్ ఒక ప్రకటనచేశారు. ఇండియన్ యూనియన్ పతాకానికి అవమానం జరిగినందుకు విచారం ప్రకటిస్తూ, ఈ సందర్భంలో న్యాయాధికారుల ద్వారా విచారణ జరిపించడానికి ఫ్రెంచి కమిషనర్ అంగీకరించినందుకు సంతసం తెలిపారు.

ఇండియా, ఫ్రాన్సులమధ్య స్నేహభావం కొనసాగాలంటె అద్భుత శాంతి భద్రతలను కాపాడడం తమ విధి అని ఫ్రెంచి అధికారులు గుర్తించాలని డాక్టర్ సుబ్బరాయన్ హెచ్చరించారు.

ఫ్రెంచి ఇండియా గ్రామాలలో కాంగ్రెసు సంఘాల నిర్మాణం

కరైక్కాల్, జూన్ 27—

నెడుంగాడ్, తిరునాళ్ళార్, నెరవీ మున్నగు ఫ్రెంచి ఇండియా గ్రామాలలో కాంగ్రెసు సంఘాలు నెలకొల్పబడుతున్నాయి. వీటిలో కుల, మత వివక్షత లేకుండా చాలా మంది సభ్యులుగా చేరుతున్నారు.

ప్రయాణీకుల గుర్తుకార్డులపై ఫోటోలు అంటించనక్కరలేదని కరైక్కాల్ మున్సిపాలిటీకి ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం తెలియజేసింది కాని, తాము ఫ్రెంచి ఇండియా పౌరులైనట్లు రికార్డుద్వారా రుజువు చేసుకోవలసి వుంటుందని తెలియజేయబడినది.

తటస్థ పరిశీలకులకు ఖర్చుల మంజూరు

దక్షిణాదినిగల ఫ్రెంచి స్థావరాలలో రెఫరెండం జరిగేటప్పుడు తటస్థ పరిశీలకుల ఖర్చులకోసం విదేశాంగశాఖ పేరున రు. 20,000 లతో కొత్త ఖాతా ప్రారంభించవలసినదిగా ఫ్రెంచి కమిషనర్ ఉత్తరువు జారీచేశారు.

కరైక్కాల్, పుదుచ్చేరి సముద్రతీర ప్రాంతంలో కాపలా ఏర్పాటు

కరైక్కాల్, పుదుచ్చేరి నగరాలవద్ద సముద్రతీరం కాపలాకాయడానికి 21 మంది పోలీసులు, ఒక బ్రిగేడియర్గల తాత్కాలిక గస్తీదళాన్ని ఏర్పరచడానికి ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం సెన్యాధికారిని ఆదేశించింది రెండుమాసాల వరకు తాత్కాలికంగా మాహేలోని పోలీసు దళాన్ని బలపరచడానికిగాను మరొక 12 మంది కొత్తపోలీసులను చేర్చుకోవాలనికూడా ఆజ్ఞాపించింది.

ప్రసారేవుకు నైరుతిగా వదిమైళ్ళదూరానగల "జూనియర్" అనే చిన్నపట్టణంలో సూనెవను ఇస్తెడేసే ఒకయంత్రాలయం నెలకొల్పడానికి బర్మాషెల్ పెట్రోలియం కంపెనీ నిర్ణయించింది.

"మాలపల్లి" చట్టం సవరణ బిల్లు

మూడవ ప్రతిపాదనకు అసెంబ్లీ ఆమోదం

భారతీయులు కొత్త భూములను ఆక్రమించుకోవడం, రద్దుచేయడం వగైరాలపై నిరోధిస్తేదాలను తీవ్రతరం చేస్తూ "మాలపల్లి" చట్టానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం తలపెట్టిన సవరణబిల్లు మూడవ ప్రతిపాదనను అసెంబ్లీ నేడు ఆమోదించింది. ఇక, ఈ బిల్లు త్వరలోనే సెనేట్లో ప్రతిపాదింపబడగలదు.

కెన్యాలో సిక్కు వనితకు మరణశిక్ష

మామగారిని కాల్చి చంపిన నేరానికి

నైరోబి, జూన్ 27—

కెన్యా కోర్టుల చరిత్రలో ప్రప్రథమంగా కెన్యాదేశ వాసినియైన ఒక స్త్రీకి నేడు మరణశిక్ష విధించబడింది. నైరోబీ సుప్రీం కోర్టులో 15 రోజులపాటు విచారణ జరిగిన తరువాత ఒకసిక్కు యువతిని శ్రీమతి తేజసింగ్ (22 సంవత్సరాల వయస్సు) తన మామగారిని కాల్చి చంపిందనే నేరం ధృవపరచబడింది. అంతట ఆమెకు మరణశిక్ష విధించబడింది. ఈ తీర్పుపై పైకోర్టుకు అప్పీలు జరగగలదని తెలుస్తున్నది.

మలయా పట్టణంపై విప్లవకారుల దాడి

విద్యుత్కేంద్రంపై కాల్పులు

సింగపూర్, జూన్ 28—

కౌలాలంపూర్కు ఉత్తరంగా 40 మైళ్ళ దూరంలోని కువాలాకుబుబారు పట్టణంపై విప్లవకారులు నిన్న మూడుసార్లు ముట్టడి జరిపారని తెలుస్తున్నది.

"ఈ ముట్టడిలో తుపాకిగుండు దెబ్బలు విద్యుత్కేంద్రానికి, జిల్లా ఉద్యోగి ఇంటికి తగిలినవట పోలీసులు, సైనికులు గస్తీ తిరుగుతున్నారు. పట్టణంలో కర్ఫ్యూ విధించబడింది."

అగ్రరాజ్య చతుష్టయం సంబంధాలు

ఉద్రిక్తత తగ్గిందని ఫ్రెంచి విదేశాంగమంత్రి ప్రకటన

పారిస్ జూన్ 26—

మరొక ప్రపంచ మహా సంగ్రామ ప్రమాదాన్ని గురించి ప్రస్తావించడంకంటె శాంతి స్థాపనను గురించి ముచ్చటించే అవకాశాలే నేడు హెచ్చినవని ఫ్రెంచి విదేశాంగమంత్రి మిష్యూర్ రాబర్ట్ షూమన్ నేడు పేర్కొన్నారు,

ఈశాన్య ఫ్రాన్సులోని మెట్జ్లో ప్రసంగిస్తూ, పారిస్లో విదేశాంగ మంత్రుల చర్చలవల్ల విశిష్ట ఫలితం కనబడినా, కనబడకపోయినా అంతర్జాతీయ పరిస్థితిలోని ఉద్రిక్తత చాలామటుకు తెరపిని పడిందని చెప్పవచ్చునని కూడా మిష్యూర్ షూమన్ వివరించారు.

మిస్టర్ చర్చిల్

రాజకీయాలనుంచి విరమిస్తారా?

లండన్, జూన్ 20—

వచ్చే నవంబరు 30 వ తేదీ నాటికి మాజీ బ్రిటిష్ ప్రధాని మిస్టర్ విన్స్టన్ చర్చిల్కు 75 వ ఏడు వస్తుంది.

మిస్టర్ చర్చిల్ నేడిక్కడ చాలకాలంగా పని చేస్తున్న పోలీసులకు షేకాండిస్తూ "75 వ ఏడు రాబోతున్నది. మరి నేను విశ్రాంతి తీసుకోవచ్చు." అని అన్నారు.

అఖిలభారత హిందీ సాహిత్య సమ్మేళనంవారు ఆగష్టు 6, 7 తేదీలలో జాతీయ భాషావిద్యాయక మహాసభను సమావేశ పరచడానికి నిర్ణయించారు. ఇండియాలోని ముఖ్యమైన భాషలలో అరితేరిన ప్రముఖులు మూడువందలకు పైగా ఈ సమావేశానికి ఆహ్వానించబడినారు.

స్థాపితం: 1944 రిజిస్టర్డ్ 520. 2659. 1038
Firm Regd 2289/48 Tel —KRISHCO
విడుదనగర్



మా కార్ఖానాలో కందులు, మినుములు, పెసలు, సెనగలు మున్నగు ధాన్యములను బేడలు చేయుటకు కావలసిన జల్లడలను విసిరే రాళ్లను, వేరుసెనగ విత్తనములను పగలగొట్టు మిషనుల జల్లడలను కాఫీ విత్తనాలకును, ఏలక్కాలను, జల్లడలను ఎలక్ట్రిక్ మోటర్ ద్వారానే బేడలుచేయుట వేరు వేరు చేయుట మిషన్లను చేయించాము. అడ్రసు అక్షరాలు రేకులలో కత్తిరించి యివ్వగలము.

శ్రీరామకృష్ణా అండ్ కో
జల్లెడ కార్ఖానాము
గుంతకల్

కుష్టు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము
రెడ్డి అండ్ కో (రిజిస్టర్డ్)
గోపాలపురం, తూ. గో. జిల్లా లతుకు వయా

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలో గుణము
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి

కరాచీ మ్యూచువల్ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, హెడ్డాఫీసు : అజ్మీర్.

పబ్లిక్ నోటీసు

ఇదివరలో సామర్లకోటలో మా ఏజన్సీలు ఇన్స్పెక్టరుగావున్న శ్రీ యం. రంగారావుగారికి మా కంపెనీకి ఇప్పుడు ఏమీసంబంధంలేదనీ, కంపెనీ పేరుతో ఆయనతో ఏమైనా వ్యాపారాలు జరిగించేవారు తమ స్వంతబాధ్యతపై అట్టివానిని చేయవలెనని వున్నదని ఇందుమూలంగా అందరికి తెలియజేయడమైనది.

అజ్మీర్. యల్. సూజాన్,
10-6-49. మేనేజింగ్ డైరెక్టర్.

నా తాలూకు లారీ నుండి 25-6-49 తేదీ రాత్రి మద్రాసునుండి చిలకలూరిపేటపోవు మార్గమున 34 × 7 యిండియా సూపరు టైరు అమర్చబడిన కాముకు రిమ్ము పడిపోయినది. తెల్లవారి చూచుకొనగా కనుపించలేదు. సదరు రిమ్మును జాడ యెవరికైనా తెలిసిన నాకు యీ దిగువ చిరునామాకు తెలియజేసిన కృతజ్ఞుడను.
జాగర్లమూడిపాపయ్య, కారంచేడు, గుంటూరుజిల్లా

మద్రాసు కార్పొరేషన్

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషన్ ఆధీనంలోవున్న ఆసుపత్రులకు, డిస్పెన్సరీలకు 1949-50 సంవత్సరానికి కావలసిన ఔషధాలు (అల్లోపతిక్) సప్లయి చెయ్యడానికి సీల్డు కవర్లలో టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమీషనర్ 6-7-1949 తేదీన మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

ప్రతి టెండర్తోపాటు టెండర్ డిపాజిట్టుగా 200 రూపాయలు కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి దానిరసీదు కూడా పంపాలి.

టెండర్ ఫారాలు ఇతర వివరాలు వగైరా మద్రాసు కార్పొరేషన్ హెల్తు ఆఫీసర్ వద్ద సెట్టు ఒకటికి 2 రూపాయలుచెల్లించి స్వీకరించవచ్చును.

రిప్పన్ బిల్డింగ్స్, సి. నరసింహం,
25-6-49. కమీషనర్.

టెండరు నోటీసు

తిరుమలకొండ నాలుగు మాడవీధులలో రోడ్లకు కొత్తగా మెటల్ పరచడానికి టెండర్లు తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానం కమీషనర్కు 4-7-1949 సాయంత్రం 5 గంటలకు లోపుగా చేరేటట్లు పంపాలి. ఈ పనికి 16,000 రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వెయ్యబడింది. ప్రతిటెండరు దేవస్థానంవారి కంట్రాక్టర్గా ఇదివరలో రిజిస్టర్ కాకపోతే నిర్ణీతమైన రుసుమును చెల్లించి రిజిస్టర్ చేయించుకోవాలి పనికి అంచనా వెయ్యబడ్డ సొమ్ములో 5% చొప్పున ఎర్నెస్ట్ డిపాజిట్టుగా దేవస్థానం ట్రెజరీలో చెల్లించి, ఆ రశీదును టెండర్కు చేర్చిపంపాలి. టెండర్లు 5-7-1949 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు పరిశీలించబడును. తరవాత ఇతర షరతు వివరాలు, ఇంకేమైనా ఎరుక కావలసినవి వగైరా తిరుపతిలోని దేవస్థానం సివిల్ ఇంజనీరువల్ల తెలుసుకోవచ్చు.

తిరుపతి, (సం.) వి. సీతారామస్వామినాయుడు,
24-6-49. కమీషనర్.

బరంపురంలో ఆంధ్రులపై దౌర్జన్యం — చెన్నపురి సభలో తీవ్రనిరసన

మద్రాసు, జూన్ 28 —

ఈ మధ్య బరంపురంలో ఆంధ్ర దినోత్సవసందర్భంలో ఓ డులి దౌర్జన్య చర్య లను ఖండిస్తూ నిన్న సాయంత్రం ఆంధ్ర విజ్ఞానసమితివారు ఏర్పాటు చేసిన సభలో తీర్మానించారు. ఈ సంఘటనలను గురించి సరియైన విచారణచేసి అన్ని రాష్ట్రాలలోను భాషరీత్యా అల్పసంఖ్యాకులుగా నున్నవారికి విద్యావిషయంలో తగిన రక్షణలు కల్పించడానికి చర్య తీసుకోవాలని మద్రాసు ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని, కాంగ్రెసు అధిష్ఠాన వర్గంవారిని ఈ తీర్మానంలో కోరారు.

బరంపురం ఆంధ్రులపై ఒరియా జరిపిన దుండగాలను నిరసించడానికి, సమావేశమైన ఈ సభకు బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించారు.

ఒరియా దౌర్జన్య చర్యలను గురియైన శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారి వల్ల సభలో సాను భూతి తెల్లచేస్తూ తీర్మానించారు. రెండు, మూడు భాషలు మాట్లాడే ప్రాంతం ఏ రాష్ట్రంలో వైనా వున్నప్పుడు అక్కడి ప్రజల విద్య, సంస్కృతి, ప్రాథమిక వ్యక్తులు రాజ్యాంగ హక్కుల్లాగా పరిరక్షింపబడాలని, విద్యావిషయక సంబంధించిన అధికారాలు కేంద్ర ప్రభుత్వం చేతిలో వుండాలని మరొక తీర్మానం చేయబడినది.

విద్యాబోధన విషయంలో అన్ని రాష్ట్రాలలోను ఒకే విధానం అవలంబించాలని కేంద్ర ప్రభుత్వం కాపించడానికి వీలుగా అవిరిష్ఠాధికారాల ద్వారా అవకాశం కల్పించాలన్న తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ భక్తవత్సలంగారు అన్నారు. విద్యావిషయంలో రాష్ట్రాలకంటె కేంద్రానికే అధికారాలు ఎక్కువగా వున్నాయి. కాబట్టి ఈ తీర్మానంద్వారా విద్యా విషయాలకు చెందిన ప్రధాన సిద్ధాంతాలను అల్ప సంఖ్యాకులు పాటించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ కె వి కోటేశ్వరరావుగారు జయపూరు సంస్థానంలో ఆంధ్రులు పడుతున్న బాధ్యలను పేర్కొన్నారు. అక్కడ వ్యక్తులు తెలుగుభాషలో మాట్లాడుకోవడానికి వీలులేదని ఆయన అన్నారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడితేగాని ఒరిస్సా ఆంధ్రుల కష్టాలు తీరవని చెప్పారు. ఈ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని కోరాలన్నారు.

అధ్యక్షుడు శ్రీ బులుసు సాంబమూర్తిగారు ఉపన్యసిస్తూ స్వరాజ్యం వచ్చిన తరువాత భాషా ప్రయుక్తరాష్ట్రాలను విస్మరిస్తామని కాంగ్రెసు చేసిన వాగ్దానాలను వెంటనే పాలి చాలనిచెప్పారు. ఆంధ్ర రాష్ట్రం ఎల్లలను నిర్ణయించడానికి సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని వెంటనే నియమించడం ధర్మమని పేర్కొన్నారు. తెలుగు ప్రాంతాలన్నీ కలిసిన సమగ్ర విశాలాంధ్రరాష్ట్రం ఆంధ్రుల ఆశయమని, ముక్కలు గా విభజించబడిన రాష్ట్రంవారు కోరతగ్గలేదని ఆయన స్పష్టపరిచారు. ద్విభాషా ప్రాంతాలను గురించి, రాష్ట్రం పరిహద్దుల విషయాన్ని గుర్తించి యూనియన్ ప్రాతిపదికపై సరిహద్దు నిర్ణాయక సంఘం ఏర్పరచబడాలని ఆయన వివరించారు.

గుణుపురం యూనియన్ బోర్డు

ఎన్నికలలో తెలుగువారి విజయం

గుణుపురం, జూన్ 26 —

శ్రీ ఏ ధర్మరాజు గారు ప్రెసిడెంటుగా తెలియజేస్తున్నారు.

"గుణుపురం యూనియన్ బోర్డు ఎన్నికలలో తొమ్మిది వార్డులలో ఆంధ్రులే విజయంపొందారని తెలియజేయ్యడానికి సంతోషిస్తున్నాను. ఒరిస్సా ప్రభుత్వంవారు ఓటర్ల జాబితాను ఒరియాలోనే అచ్చువెయించారు. కారణం లేకుండానే వారు కాడికను తెలుగుసార్లు మార్చారు ప్రభుత్వోద్యోగులు ఓటు అభ్యర్థులకు పక్షపాతాయం చేశారు. 7వ వార్డులోని వోటర్లలో నూటికి 80 మంది ఒరియాలు కావడంచేత ఆ వార్డుకు అభ్యర్థిగా నిలబడిన ఆంధ్రుడు శ్రీ ప్రభాకర పట్నాయక్ భాషా గారు మాత్రం మూడు ఓట్ల తేడాతో ఓడిపోయినందుకు గుణుపురం ఆంధ్రులు విచారిస్తున్నారు. ఆఖండ విజయం పొందిన ఆంధ్రులు: శ్రీ గుర్ల వైకుంఠంగారు, శ్రీ ఎం. శ్రీరాములుగారు, శ్రీ సింహాద్రి విశ్వనాథంగారు, శ్రీ రెడ్డి శ్యామ్ మూర్తిగారు, శ్రీ బొడ్డాన మురలి మోహనరావుగారు, త్రిముఖి పైడయ్యగారు,"

చెన్నరాష్ట్రంలో వోటర్ల పట్టికల ముద్రణ ప్రారంభం

మద్రాసు, జూన్ 27—

చెన్నరాష్ట్రంలో వయోజన వోటర్ల పట్టికల ముద్రణ ప్రారంభమైంది. ఈ కాలెండరు ఏడాది ముగింపువాటికి వీటి ముద్రణ పూర్తికాగలదని, అటుపిమ్మట వీటికి అభ్యంతరాలు వగైరాలను పరిశీలించడం జరుగుతుందని, దీనికి మరి మూడు నెలలు పట్టవచ్చునని తెలుస్తున్నది. అటుపిమ్మటనే వోటర్ల నికర జాబితాలు తయారుచేస్తారట.

అస్సాంరాష్ట్రం తనకు కావలసినదానికంటె అధికంగా వడ్లు పండించి కొరత రాష్ట్రాలకు పులుకుంగా ఎగుమతి చేయగలదని అస్సాం ఆర్థిక మంత్రి శ్రీ విష్ణురాంమేధి చెప్పారు.



యోగ్యతగల రేడియోలు
మనోహరము, మన్నికత్వము, నిచ్చటకే తయారైన ఈ రెండు స్కైమాస్టర్ రేడియోలు అరకప వాటిలో అత్యుత్తమమైనవి ఈ రెండు 6 వాల్వ్ సూపర్ హెట్ ఆల్ వేవ్ రేడియోలు బ్యాటరీవల్లగాని లేక ఏ.సి/డి.సి వల్లగాని పనిచేయగలవు.
DTX 183—టేబల్ మాడల్ పాలం చెక్కులో తయారు రు 425/-
DPX 483—పోర్టబుల్ బ్యాటరీ పెంపుతు లాగర్లి వైర్లెస్ కవరుగల పెట్టెలో రు 425/-
ఈ రకంలో బ్యాటరీ సెట్ వేర్పడదు
స్కైమాస్టర్ రేడియోలు
ప్రతి సెట్టుకు ఒక సంవత్సరం గ్యారంటి
సుప్రీమ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కం॥ లి॥
ఫోన్ 1000 బొంబాయి 16. టెలిగ్రాం: "SKYWAVE"
మద్రాసు ప్రెసిడెన్సీ —శ్రీ ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ సిండికేట్ లిమిటెడ్, 3/188, మింట్‌రోడ్, మద్రాసు.

రాయలసీమ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు : సత్యనారాయణ పేట - బళ్ళారి

బ్రాంచీలు: మద్రాసు (301, లింగిచెట్టి వీధి), అనంతపురం, ఆదోని, బళ్లారి టౌను, కడప, ధర్మవరం, గుత్తి, హోస్పేట, కొట్టూరు, కర్నూలు, మదనపల్లి, పత్తికొండ, రాయదుర్గ, తిరుపతి, తిమ్మనచెర్ల (గుంతకల్) ఉరవకొండ.

క్రింది వడ్డీ రేట్లపై ఫిక్సెడ్ డిపాజిట్లు తీసుకొనబడతాయి

3 నుంచి 9 మాసాలకు	3½%	ఏడాదికి
12 మాసాలకు	4%	,,
24 నెలలకు, ఆ పై కాలం	4½%	,,

అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు చేసే సంస్థ

హెచ్. లింగారెడ్డి, బి. ఎ బి యల్. డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు.

ఓ. వి. శేషగిరిరావు, బి. కాం. కార్యదర్శి

కేరళ యూనియన్ కొత్త మంత్రులు

నేడో, రేపో పేర్ల ప్రకటన

(మన విలేఖరి)

త్రివేండ్రం, జూన్ 27—

జూలై ఒకటవ తేదీని అవతరించగల కేరళ యూనియన్‌కు ఆ తేదీనే మంత్రివర్గంకూడా నెలకొల్ప బడుతుంది.

కేరళ యూనియన్ ప్రధానిగా ఎన్నుకోబడిన శ్రీ టి. కె. నారాయణ పిళ్లై ఒకటి, రెండు రోజులలో మంత్రుల పేర్లు ప్రకటించగలరని తెలుస్తున్నది.

కేరళ యూనియన్ ప్రభుత్వంలో ఒక మహిళ కూడా మంత్రిగా నియమించబడవచ్చునని తెలుస్తున్నది. ఈ సందర్భంలో మిస్ ఆన్నీ మెస్కీన్ మంత్రికావడం సంభవమని పలువురు భావించగా వున్నారు.

కొచ్చిన్ మంత్రులు పి. ఎ. జోసెఫ్, తిరువాన్కూరు మంత్రులు శ్రీ కె ఆర్. ఎలంగోర్, శ్రీ కుట్టిరామన్ కేరళ యూనియన్ మంత్రివర్గంలో వుండరని తెలుస్తున్నది.

కేరళ యూనియన్ ప్రారంభోత్సవ కార్యక్రమం

కేరళ యూనియన్ ప్రారంభోత్సవం జూలై 1వ తేదీ వుదయం 10 గంటలకు తిరువాన్కూరు శాసనసభ భవనంలో జరుగుతుంది. సంస్థాన రాజ్యాంగ ప్రముఖుడు శ్రీ వి. పి. మీనన్ కేరళ యూనియన్ ఒడంబడికను చదివి వినిపిస్తారు. ఇండియా ప్రభుత్వం తిరువాన్కూర్ మహారాజుకు పంపిన లేఖను తిరువాన్కూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చదివిస్తారు. పిదప మహారాజా రాజప్రముఖ్ పదవిని స్వీకరిస్తారు. తర్వాత ప్రధాని, మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారు.

కొచ్చిన్ విద్యాశాఖా మంత్రి రాజీనామా

కొచ్చిన్ సంస్థాన ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి మిస్టర్ పి. ఏ. యోసెఫ్ తన పదవికి రాజీనామా యిచ్చారు. కేరళయూనియన్ (జూన్ 28వ తేదీ) ఆయన రాజీనామా పెట్టినట్లుగా భావించబడుతుందట.

సమిశ్రగూడెంలో ముగ్గురు హరిజనులకు కత్తిపోట్లు

ఒకని మరణం

(మన విలేఖరి)

నిడదవోలు, జూన్ 27 —

ఇక్కడికి సమీప గ్రామమైన సమిశ్రగూడెం హరిజనుడు ఏసుదాసు అనే అత్తు మునలయ్య అత్తు వీరన్న, అత్తు తాత, అత్తు ధర్మయ్య, అనే వారిని నిన్న పొలంలో కత్తితో పొడిచినట్లు ఆరోపణ చెయ్యబడుతున్నది. అత్తు వీరన్న వెంటనే మరణించాడు. అతని శవం కొవ్వూరు ఆసుపత్రికి పరీక్ష నిమిత్తం పంపబడింది. అత్తు తాత అనుకు ఆసుపత్రిలో చేర్చబడ్డాడు. అతనిస్థితి ప్రమాదకరంగా ఉన్నదట. అత్తు ధర్మయ్యకు స్వల్పగాయాలు తగిలినవి. అత్తు మునలయ్య స్థానిక పోలీసులకు తనంతతానే స్వాధీనమైనాడు.

పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

కర్నూలు సమీపాన సాయుధ సంఘర్షణ

ఒకరి మరణం ; ఇద్దరికి తీవ్రంగా గాయాలు

కర్నూలు, జూన్ 27—

కర్నూలుకు 20 మైళ్ళదూరంలో కల కొణిదల గ్రామంలో నిన్న రెండు పార్టీలమధ్య జరిగిన ఎంపర్షణలో ఒకరు చనిపోవడం, ఇద్దరు తీవ్రంగా గాయపడడం జరిగింది. ఇరువకాలవారు మారణాయుధాలతోకూడా విధిమోగించారట. చని పోయినవ్యక్తి శవాన్ని, గాయపడిన వారిని ఇక్కడి ఆసుపత్రికి తీసుకొనివచ్చారు. పోలీసులు ఇంకా దరియాప్తు చేస్తున్నారు.

జూలై 11వ తేదీన పోస్టు పనివారల నిరసన దినోత్సవం

బొంబాయి, జూన్ 28—

పోసు పనివారి జీత భత్యాలను పునర్నిర్ణయించే విషయంలోను, పోకర్యాలను కలిగించే విషయంలోను జాగుచేసిన వాగ్దానాలను అమలు పరచకుండా ఇండియా ప్రభుత్వం విలంబన చేస్తున్నందుకు అసమ్మతిగా ఆలిండియా పోసు మెన్, లోయర్‌గ్రేడ్ స్టాఫ్ యూనియన్‌వారు జూలై 11వ తేదీన నిరసన దినోత్సవాన్ని జరుప బోతున్నారు.

ఖాట్మండూ, జూన్ 25—

నేపాల్ సంస్థానం పశ్చిమ జిల్లాలైన బళ్యాలి, సాహూ గడ్‌లలోని పౌక్ ప్రాంతంలో అనేకంగా శ్రేష్ఠమైన నేలబొగ్గు నిల్వలు కనుగొనబడినాయి.

ఈ బొగ్గు నేపాల్ సంస్థానానికి, ప్రక్కనున్న సంయుక్త రాష్ట్రాలకుకూడా పరిపోగా రవాణా సౌకర్యాలు లభిస్తే యితర ప్రాంతాలకుకూడా ఎగుమతి చేయవచ్చునని అంటున్నారు.

ఈ ప్రాంతాలలో యు. పి. ప్రభుత్వ సహాయంతో బొగ్గు తవ్వకం ప్రారంభించవచ్చునట్లు కూడా తెలుస్తున్నది యు. పి. సరిహద్దులలోకల బస్తీ అనే పట్టణంనుంచి గనులవరకు 40 మైళ్ళదూరం కొత్త రైల్వేలైను నిర్మింపబడుతున్నది.

నేపాల్‌లో బొగ్గు గనులు యింకా చాలావుండ వచ్చునని గనులశాఖ తెలిసిన నిపుణులు అంటున్నారు.

వడదెబ్బకు జడిసి 800 మంది సెలవు దరఖాస్తు

(మన విలేఖరి)

ఇండోర్, జూన్ 28—

మాల్వా యూనియన్ ప్రభుత్వం గుమస్తా లిద్దరు వడదెబ్బ తగిలి మరణించగా, భయపడి ఇక్కడి అక్కౌంటెంట్ జనరల్ ఆఫీసులోని 1,200 మంది గుమాస్తాలలో 800 మంది మండే ఎండలనుంచి తప్పించుకొనడంకోసం సెలవు దరఖాస్తులు పంపారు.

మాల్వా ప్రభుత్వం ప్రధాన కార్యాలయం ఈ వేసవిలోనే గ్వాలియర్‌కు మారింది.

పాండవ సంతతి

ఆర్థిక స్థితిగతుల అభివృద్ధికి యు. పి. ప్రభుత్వ ప్రణాళిక

లక్నో, జూన్ 26—

యు. పి. పరిహద్దులలోగల హిమాలయ ప్రాంతంలో నివసిస్తున్న 60,000 జౌన్సారీ ప్రజల ఆర్థిక, సాంఘిక స్థితిగతులను అభివృద్ధిపరచడానికి యు. పి. ప్రభుత్వం ఒక నూతన ప్రణాళికను సిద్ధపరుస్తున్నది. వీరందరు ఆదివాసులైన కొండ జాతులవారు. హిమాచల్‌ప్రదేశ్, డేరాడూన్ జిల్లాలు మధ్యనగల 2,000 ఎకరాల ప్రాంతంలో వీరు నివసిస్తున్నారు. సముద్రమట్టానికి 4,00 అడుగుల ఎత్తునగల ఈ ప్రాంతం యు. పి. లో చాలా రమణీయమైనదని చెప్పవచ్చు.

జౌన్సారీ ప్రజలకు వ్యవసాయమే ముఖ్యవృత్తి. తాము పాండవుల సంతతివారమని వారి విశ్వాసం, పండుగ పర్వా లన్నిటిలోను పాండవులను వారు ఆరాధిస్తుంటారు.

పెద్దన్నగారి భార్యకు తమ్ములుకూడా భర్తలుగానే పరిగణించబడుతారు అయితే, ఆమెను జ్యేష్ఠసోదరుని భార్యగానే, ఆమెకు పుట్టిన పిల్లలను జ్యేష్ఠసోదరుని పిల్లలుగానే వ్యవహరిస్తారు. కుటుంబం స్థిరపడిపోయినప్పుడు, తన భర్తలైన వారిని ఆమె వెళ్లగొట్టిస్తే వారితో వెళ్ళిపోవచ్చు. పిల్లలుకూడా, వవరిని తను కోరితే వారితో వెళ్ళిపోవచ్చు. ఇందువల్ల ప్రతిస్త్రీకి అనేకమంది భర్తలు, ప్రతి పురుషుడికి అనేకమంది భార్యలు వుండడం జరుగుతున్నది.

జౌన్సారీ స్త్రీ విధవగా వుండడానికి అంగీకరించదు. జీవనాధారం తక్కువగావున్న దేశంలో వేరుగా బ్రతకడం దుర్భరమని చెప్పారు.

జౌన్సారీ స్త్రీ ఆలు ఎన్నటికీ వితంతువు కానేరదు. ఒకవేళ అయినా, తనపూర్వపు భర్తలున్న గృహంలోనే కొత్తమొగుణ్ణి తెచ్చుకోవచ్చు.

కాని, ఇట్టి వివాహ పద్ధతులవల్ల "జౌన్సారీల" అభ్యుదయం నిలిచిపోయింది. వారి జనాభా ఏమాత్రం పెరగలేదు. పిల్లలు ఎన్నడు బలహీనంగా వుంటారు 20 యేళ్ళ వచ్చేసరికే జౌన్సారీ యువకులు ఇద్దరు పిల్లలకు తండ్రి అయివుంటారు.

మే 23వ తేదీన యమునా ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిపే నిమిత్తం పండిట్ నెహ్రూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు వీరందరు ఆయనకు స్వాగత మిచ్చారు.

బంకూరా సమీపాన ఆదివాసుల విప్లవం?

విష్ణుపూర్, (బంకూరా) జూన్ 27—

కూచికోలా, జగన్నాథ్‌పూర్, మకరందపూర్ బైటార్‌గ్రామాల సమీపానగల కొండప్రాంతంలో ఆదివాసుల ఉద్యమం తీవ్రంగా రేకెత్తినదని, దీనిని కమ్యూనిస్టులే ప్రేరేపించారని తెలియవస్తున్నది.

అనేకమంది ఆదివాసులు ధనుర్బాణాలను, గొడ్డళ్లను ధరించి అధికారులను సవాల్ చేస్తున్నారని, పోలీసులు పంపబడినప్పుడు, పెక్కుసంఘర్షణలలో వారిని ప్రతిఘటిస్తున్నారని తెలుస్తున్నది. 144వ సెక్షన్‌ను అమలు పరచగా వారిని ధిక్కరించి సమావేశాలు కూడా జరిపారట.

పోలీసులు మాత్రం ఇంతవరకు బలప్రయోగం చెయ్యలేదు.

పెట్రోల్ రేషన హెచ్చింపు

నూటికి 50 వంతులు

న్యూఢిల్లీ, జూన్ 25—

ప్రైవేటు మోటారుకార్ల, మోటారు సైకిళ్ళ పెట్రోల్ రేషన్ నూటికి 50 వంతుల ప్రకారం జూలై 1వ తేదీ నుండి హెచ్చింపబడుతుందని ఇండియా ప్రభుత్వం రవాణాశాఖ నేడు ప్రకటించింది.

రేషు పట్టణాలకూ వాటి సమీపంలోవున్న రైలు స్టేషన్లకున్నూ అదనపు పెట్రోలు కోటాలు మంజూరు చేయబడ్డవని, రేవులలో పడి మూలుగుతున్న నరకులను సక్రమంగా సరఫరాచేసే నిమిత్తం ఈఏర్పాటు చేయబడిందని పైప్రకటనలో తెలుపబడింది

పెట్రోలు సరఫరా ముందుకన్నా కొంత బాగు ఎక్కినందున వివిధరాష్ట్రాలకును, సంస్థానాలకు కూడా 1949 జూలైనుంచి సెప్టెంబరు వరకు మూడునెలలకాలం పెట్రోల్ కోటాను నూటికి 25 వంతుల ప్రకారం హెచ్చించాలని కూడా నిశ్చయించబడింది.

నిజాంలో జాగీర్లకు స్వస్తి

వారం రోజులలోగా ఆర్డినెన్సు జారికాగలదట

న్యూఢిల్లీ, జూన్ 27—

హైదరాబాద్‌లోని జాగీర్లను స్వాధీనం చేసుకొనే నిమిత్తం ఈ వారాంతం లోపల ఒక ఆర్డినెన్సు జారీ చెయ్యబడగలదని తెలుస్తున్నది.

ఈ విషయమై మిలిటరీ గవర్నర్ అంగీకరించిన ఆర్డినెన్సు ఉత్తరువని స్టేట్‌కాలు వహిస్తున్నదట.

జాగీర్‌దార్లకు యివ్వతగు పరిహారం గురించి కూడా పరిశీలన జరుగుతున్నది. అయితే ఈ విషయమై తుదినిర్ణయం చెయ్యడానికి కొంతకాలం పడుతుందట.

జూలై మొదటి వారంలో కాశీం రజ్వీ విచారణ

న్యూఢిల్లీ, జూన్ 27—

రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ విచారణ జూలై నెల మొదటివారంలో ప్రారంభంకావచ్చునని తెలుస్తున్నది

ముగ్గురు జడ్జీలతో నియమించబడ్డ ఒక గల ప్రత్యేక విచారణసంఘం ఈ విచారణను జరుపుతుంది, సంస్థాన న్యాయశాఖనుంచి ఈ ముగ్గురు జడ్జీలు, నియమింపబడ్డారు.

మిస్టర్ జె. ఎ. సింటో (సెషన్స్‌జడ్జి) దీనికి అధ్యక్షుడు మిస్టర్ అహమద్ అలీఖాన్ (సదర్ జిల్లా సెషన్స్‌జడ్జి) శ్రీ కె ఆర్ జగన్నాథరావు (రిటైర్డ్ అడిషనల్ జడ్జి) సభ్యులు.

"ఇమ్రోజ్" పత్రికా సంపాదకుడు షోయబ్ ఉల్లాఖాన్ హత్యానియోగంలోకూడా రజ్వీపై విచారణ జరుగుతుంది.

పారిశ్రామిక వివాదాల పరిష్కారం

హైదరాబాద్ ప్రభుత్వం బిల్లుకు మజ్దూర్ సంఘం వైముఖ్యం

హైదరాబాదు, జూన్ 27—

హైదరాబాద్ ప్రభుత్వం తమ పరిశీలనార్థం పంపిన పారిశ్రామిక వివాదాల పరిష్కారపు బిల్లును హైదరాబాద్ స్టేట్ మజ్దూర్ కార్యవర్గం త్రోసిపుచ్చింది.

బొంబాయిలో ప్రస్తుతం అమలులో వున్న చట్టం అనుసరించి ఈ బిల్లు సిద్ధపరచబడింది. సమ్మె నిర్ణయం చేసేహక్కును యజమానులు, కార్మికులు తమ పరిశ్రమ పరిష్కారానికి సంపుకోవాలని ఈ బిల్లు ప్రతిపాదించగా ఆదేశిస్తున్నది. దీనిపై తమ అభిప్రాయాలను తెల్పవలసిందిగా కోరుతూ హైదరాబాద్ ప్రభుత్వం వివిధ కార్మికసంఘాలకు పత్రికాప్రతులను పంపింది,

ఈ బిల్లు ఈ రూపంలో వుండదలచ్చికొత్తగా ప్రయోజనం లేకపోగా యిప్పటివ్రతికూలతనే క్లిష్టతరం చెయ్యగలదని హింద్ మజ్దూర్ కార్యవర్గం నిన్న తీర్మానించింది సోషలిస్టుల అధ్యక్షతక్రింద వున్న ఈ సంఘం క్రింది తీర్మానాన్ని చేసింది.

"కార్మికులకు న్యాయమైన వేతనం, తగినంత తరపు ఇతెం, శక్యమైన పని పనులకు, సదుపాయం కాకపోయినా చూసేవరకూకాలం హైదరాబాద్ పారిశ్రామిక రంగంలో కార్యక్రమాలు కొనసాగును అని తేవినారు యిటీ బిల్లు అమలు పరచడంవల్ల సంపదవృద్ధికి అవరోధం కల్గుతుందని, ఇదే పారిశ్రామిక రంగంలో అశాంతికి మూల కారణాలు,"

ఈ సంఘంలో దాదాపు 55,000 మంది కార్మికులకు ప్రాతినిధ్యం వున్నదని సంఘాధ్యక్షుడు తెల్పుతున్నారు. సంస్థానంలో కార్మిక జనాభా రెండులక్షలు వుండవచ్చునట.

నిజాంలో కొత్త భూస్వామ్య చట్టం

సేరుకు మాత్రం పట్టాదార్లుగా వున్నవారికి స్వస్తి

సికింద్రాబాద్, జూన్ 27—

నామకః పట్టాదార్లుగావుండే పద్ధతిని రద్దు చేస్తూ హైదరాబాద్ ప్రభుత్వం ఒక చట్టాన్ని అమలుపరచదినట్లు నిన్న ఇక్కడ ప్రకటించబడింది

భూములను సాగుచేస్తున్నవారే పట్టాదారులుగా గుర్తించ బడుతారని, వారి భూస్వామ్యం సంరక్షించ బడుతుందని ఆ ప్రకటనలో వివరించబడింది.

నిజంగా భూస్వామ్యం కలవారికి పట్టాదారు తను పట్టాలను ఇచ్చి చేయుటకు అంగీకరించనందువల్ల ఈ కొత్తచట్టం అవసరమైందని, గ్రామాల రికార్డులలో నామకః పట్టాదార్ల పేర్లు నిండిపోయి యీ యువమీదు మిక్కిలి విలువైన భూస్వాముల పేర్లు రికార్డులకు కనిపించడంలేదని, ఈ కారణంగా గ్రామాధికారులు అల్లరు చేయడానికి అవకాశం వుండని ఈ ప్రకటనలో వివరణ చేయబడింది.

బీహారు రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన

పాట్నా, జూన్ 28 —

పరిపాలనా సౌకర్యం దృష్ట్యాను, విద్య, ఆరోగ్యం, వైద్యం మున్నగు ప్రజోపయోగకరమైన ప్రణాళికలను సులభంగా అమలుపరచడానికి వీలుగాను బీహారు రాష్ట్రంలోని జిల్లాలను పునర్విభజించడానికి నిశ్చయించారు, ఇందువల్ల అయిదు కొత్త జిల్లాలు, 11 సబ్‌డివిజనులు అవసరంగా నిర్మింపబడినాయి. ఇండియాలోని పెద్ద జిల్లాలు కొన్ని బీహారులోనే వున్నాయి, ప్రస్తుతపు రాంచీ హజారీబాగ్ జిల్లాలు ఒక్కొక్కటి 700 చదరపు మైళ్ళ వరకు వైశాల్యం కలిగివున్నాయి.

బీహార్ రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ యార్ ఖన్నీ పునర్విభజనకు సంబంధించిన విషయాలు సేకరించడానికి నియమించారు.

సంస్థానాల ఆర్థిక స్థితిగతులు

పరిశీలక సంఘం హైదరాబాదును కూడా సందర్శిస్తుందట

మద్రాసు, జూన్ 27—

సంస్థానాల ఆర్థిక స్థితిగతుల పరిశీలక సంఘం హైదరాబాద్ సంస్థానం ఆర్థిక వ్యవహారాలను కూడా పరిశీలించగలదని తెలుస్తున్నది.

ఈ సంఘం అధ్యక్షులు సర్ వి. టి. కృష్ణమాచారి నేడు "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ విలీనం సంస్థానం గురించి ప్రత్యేకంగా పరిశీలన జరుపుతామని, ఇండియా ప్రభుత్వం సంస్థానాలను అందజేసే ప్రధాన నివేదికలో విలీనాను సంబంధించిన విషయాలు పేర్కొనబడతాయని సెల్ల వించారు సంస్థాన మంత్రివర్గానికి ఈ నెలాఖరులోగా నివేదిక అందజెయ్యబడుతుందట.

జూలై మధ్యంలో హైదరాబాద్ సందర్శించవలసి వుంది సర కృష్ణమాచారి తలపోస్తున్నారు.

ఇండియాలో సంస్థానాల విలీనీకరణ

కొత్త ఒడంబడికపై మైసూర్ మహారాజా సంతకం

న్యూఢిల్లీ, జూన్ 27—

ఇండియా ప్రభుత్వరాజ్యం ఏడవ షెడ్యూల్ ఒకటవ, మూడవ లిస్టులలో పేర్కొనబడిన పెడరల్, శాసన నిర్మాణాధికారాలను ఇండియా పార్లమెంటుకు అప్పగిస్తూ, సంస్థాన విలీనీకరణ కొత్త ఒడంబడికపై మైసూర్ మహారాజా నేడు సంతకంచేశారు.

ఈ కొత్త ఒడంబడికపై అన్ని సంస్థానాల యూనియన్‌లు ఇదివరలోనే సంతకాలు చేసిన సంగతి పాఠకులకు విదితమే. అన్ని పెద్ద సంస్థానాలలోకి మైసూర్ సంస్థానమే చివరి కిస్తుడు సంతకం చేసింది.

సంస్థానాధీశులు 1947 ఆగస్టు - సెప్టెంబర్ లలో చేసుకొన్న ఒడంబడిక ప్రకారం రక్షణ, విదేశ వ్యవహారాలు, రవాణాలు మాత్రం కేంద్రం చేరాయి. ఇప్పుడే కొత్త ఒడంబడికప్రకారం పారిశ్రామికాభివృద్ధి, కార్మికపట్టాలు, బీమా, బ్యాంకింగ్, క్రిమినల్‌లా, సివిల్ ప్రొసీజర్‌కోడ్, ఎలక్ట్రిసిటీ మున్నగు విషయాలపై ఢిల్లీకి అధికారం సంక్రమిస్తుంది.

అయితే, ఢిల్లీ ఇంకను ఈ అధికారాలను హస్తగతం చేసుకోలేదు రాష్ట్రాలలోను, సంస్థానాలలోను ఒకే ఆర్థిక విధానం అమలుపరచడం గురించి కృష్ణమాచారి కమిటీ అందజేసే నివేదికను సమగ్రంగా పరిశీలించిన పిమ్మట ఈ విషయమై ఆలోచించబడుతుంది.

కాశ్మీర్ కార్మికులకు ఇండియా ధనసహాయం

శ్రీనగర్, జూన్ 27—

కాశ్మీర్‌లో యుద్ధసమయంలో భారత సైనిక దళాలకు సహాయంచేస్తూ అనుభవించిన కార్మికులపై జీవనానికి ఆధారపడివున్నవారి పక్షాన మూర్తిం ఇండియా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలను మంజూరు చేసింది.

"రణజిత్‌సింగ్‌ను అనుసరించండి"

శిఖ్ఖులకు బాబా ఖరక్‌సింగ్ ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 24—

మహారాజా రణజిత్‌సింగ్ 111వ వర్ధంత్యుత్సవ సందర్భంలో శిఖ్ఖు నాయకుడు బాబా ఖరక్ సింగ్ శిఖ్ఖులకొక సందేశమిస్తూ, విభిన్నాభిప్రాయాలుకల శిఖ్ఖులందరు తమ విభేదాలను విస్మరించి, దేశానికి సేవచెయ్యాలని ఒక హుదేశమిచ్చారు.

ఆయన ఈ సందేశంలో ఇంకా ఈక్రిందివిధంగా అన్నారు:

"శిఖ్ఖుమతస్థుడేనవ్వటికి మహారాజా రణజిత్ సింగ్ విలువైన జాతీయవాది. దేశభక్తుడు. పంజాబ్‌లో ఆయన వాస్తవమైన ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని నెలకొల్పారు. ఆయన జీవితం నుంచి మనం పాఠం నేర్చుకొని సమైక్యభావాన్ని పెంపొందించుకోవాలి.

"శిఖ్ఖులకిది గడ్డుకాలం. ఐక్యప్రాప్తికై మనం సాగిస్తున్న పురోగమనంలో ఆయన జీవితం మనకు ధ్రువతార."

పిడుగుపాటుకు యువకుని మరణం

ఒంగోలు, జూన్ 25—

ఒంగోలు తాలూకా చంద్రపాలెం గ్రామంలో బొమ్మ వెంకయ్య అను పేదరైతు బిడ్డ నాలుగు రోజుల క్రితం సాయంకాలం, పొలం పెల్లి పేస్తుండగా పిడుగుపడి మరణించాడు.

బొడ్డపాడులో అగ్నిప్రమాదం

సోంపేట తాలూకా బొడ్డపాడు గ్రామంలో ఈ నెల 20వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి 145 ఇళ్ళు ఎరకాలనాప్తి అయినవి.

మనగాయకుల్లనే అత్యంత జనప్రియమైనవి మైసూరు యం ఆర్ జెట్టప్పవారి ప్రేమలీలా ఊదువత్తులు.
శాంపిల్ సెట్టునకై రు 3-0-0 పంపుడు.
రి యునైటెడ్ ట్రేడర్స్, 34, బందర్ వీధి, మద్రాసు.
వ్యాపారధరకు అడగండి

"స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు"

[1949 మే 1 నుంచి ధరల తగ్గింపు]

గ్యారంటీగల సేలందరం ఎల్లప్పుడూ తళతళలాడుతూ వుండును

ఆకర్షణీయమైన అనేకరకములు. పాత్రకు తగ్గ తూకం, సరసమైన ధర.

మాన్యుఫాక్చరర్సు షో రూములు ఒకసారి రండి: ఇండియన్ మెటల్ & మెటలర్జికల్ కార్పొరేషన్

(1) 493. మింట్ స్ట్రీట్, మద్రాసు-1.
(2) 22/522, బిగ్‌బజార్‌స్ట్రీట్, కోయంబత్తూరు.
(3) నెం. 169/1429-80, మెయిన్‌రోడ్ రథం వద్ద, శవపేట, సేలం,
(4) (శ్రీ అగస్త్య ఏజెన్సీస్), 67, సౌత్ కార్ స్ట్రీట్, చిదంబరం.
(5) ఇండస్ట్రియల్ సర్వీసెస్, 12-ఏ, మీనాక్షి కోయిల్‌స్ట్రీట్, (ఈస్ట్ చిత్రా స్ట్రీట్, నార్త్ ఎక్స్‌టెన్షన్) మధుర,
(6) ది కన్నడ కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్, 61, టాంక్ బండ్ రోడ్, రామకృష్ణపురం, బెంగుళూరు సిటీ.

మా ధరలు అమ్మేవారు తంతకించు తగ్గింపు ధరలకు దొరకును.

I.M.M.C MADRAS

సహజ సౌందర్యం



పెంకో లడీ ప్రీల ప్రతిదం .కామినియా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజాల కాంత న్యాన్ని సంరక్షించుకొనుచున్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చల్లదనిస్తుంది. బుద్ధి స్థిర్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్ రిజిస్టర్డ్

అధిక సొంపైన సీసాకు ఒక అణా సాంపు కలపండి

ఆటో దిల్ బహార్ రిజిస్టర్డ్

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాశ్చదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్ సీసాకు 4 అణాల స్టాంపు పంపండి. అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుచుండి.

పోల్ ఏజెంట్లు.

ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

7 నిమిషాలలో చిడుము క్రిముల సంహారం

మీ చర్మములో దాదాపు 5 కోట్ల అతిసూక్ష్మమైన గంధ్రాలున్నాయి. వాటిలో సూక్ష్మక్రిములు దాగివుండి వివరీతమైన దురద, బొబ్బలు, చర్మం వాపు, మంటలు, పొరలు పూడిపోవడం, గోకుడుపుండ్లు, తామర, సొరియాసిస్, నల్లకురుపులు, మొటిమలు, పాదాలపై పగుళ్ళు మున్నగునవి వచ్చుటకు కారణమౌతాయి సామాన్య చికిత్సమూలంగా వ్యాధికిపోకమునుపే మాత్రమే కలుగుతుంది. ఎందుకంటే, అవి ఈ బాధలకు మూలకారణమైన క్రిములను చంపవు. ప్రస్తుతం క్రొత్తగా కనిపెట్టబడిన నిక్సోడెర్మ్ (NIXODERM) ఏడు నిమిషాలలో అట్టి క్రిములను సంహరిస్తుంది. వారంరోజులలో చర్మం యథారీతిగా మృదువుగా, పరిశుభ్రంగా ఆకర్షణీయంగా తయారవడానికి తోడ్పడకపోతే, ఖాళీ ప్యాకేజిని పంపితే సొమ్ము వాపసుచేయబడుతుంది. ప్రాథీగలనిక్సోడర్మ్‌ను NIXODERM మీ కెమిస్టునుండి నేడే మీరు కొని, చర్మవ్యాధులకు మూలకారణాన్ని తొలగించుకోండి.

Nixoderm చర్మవ్యాధులకు నిక్సోడెర్మ్

వార్తలు

బి. ఇ. సప్లిమెంటరీ పరీక్షలు

అర్యా,

మద్రాసు విశ్వవిద్యాలయంలో బి ఇ. పరీక్షలో తప్పిన విద్యార్థులు ఆ సంవత్సరం వృధాపరచకుండా, పై క్లాసులో చదువుతూ సప్లిమెంటరీ పరీక్షలో ప్యాసగుటకు సదుపాయం యున్నది కాని, నుత ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బి ఇ పరీక్షలో తప్పినవారికి పై తరగతి చదువుటకు వీలు లేకపోవడమేగాక, వారికి అధమం సప్లిమెంటరీ పరీక్షలైనా పెట్టకపోవడం శోచనీయం

ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ మెంబర్లు ఇకనైనా ఈ లోపాన్ని గుర్తించి బి ఇ. సప్లిమెంటరీ పరీక్షలు పెట్టించవలసిందని కోరుచున్నాను.

పాలకమున్ద్రము, 27-6-49 — ఇట్లు ఎ. యస్. స్వామి

రాయలసీమలో నీటివనరులు

అభివృద్ధి పరచాలని మంత్రి శ్రీ భక్తవత్సలంగారి వద్దకు రాయబారం

మద్రాసు, జూన్ 28—

మద్రాసు అసెంబ్లీ సభ్యులు శ్రీయుతులు నివర్తి వేంకటసుబ్బయ్య, పెండేకంటి వేంకటసుబ్బయ్య, గార్లు బనగానిపల్లె తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి నిన్న మంత్రి శ్రీ భక్తవత్సలంగారిని దర్శించి, రాయలసీమలో నీటిపారుదల వసతుల విషయమై ప్రభుత్వం సత్వరచర్య తీసుకోవాలని అభ్యర్థించారు.

త్వరలో తుంగభద్రా ప్రాజెక్టు హైలెవెల్ స్కీముకు ప్రారంభించాలని, కర్నూలు జిల్లాలోని గాజుల దిన్నె ప్రాజెక్టును తయారు చెయ్యాలనీ తరుచు కరువులకులోనగు బనగానిపల్లె ప్రాంతములో గల్ల దద్దనాల, గిద్దలూరు చెరువులను త్రవ్వించాలని సంద్యాల, కర్నూలు, బాదివత్రి థర్మల్ స్టేషన్లు తక్షణమే ప్రారంభించి విద్యుచ్ఛక్తిని వ్యవసాయాభివృద్ధికి సరఫరా చేసేపక్షంలో బనగానిపల్లె మామిడితోటలు అభివృద్ధి కాగలవనీ సూచించారు.

మంత్రి సమాధానమిస్తూ, రాయలసీమ ఆర్థికాభివృద్ధి విషయమై తగు సహాయం చెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా యున్నదనీ, త్వరలోనే నీటి విషయమై తగు చర్య తీసుకోగలమని తెలియ జేశారు.

కైకలూరు హైస్కూలుకు కొత్త భవనం

ప్రారంభోత్సవ సన్నాహం

కైకలూరు, జూన్ 28—

ఇక్కడ ఇటీవల కట్టబడిన బోర్డు హైస్కూలు భవనం ప్రారంభోత్సవానికి విద్యా శాఖామంత్రి శ్రీ కె. మాధవ మీనన్ ఈ నెల 30 వ తేదీన ఉదయం వస్తారు.

ఈ ఉత్సవానికి కృష్ణా జిల్లాబోర్డు ప్రెసిడెంట్ ఆఫీసరు శ్రీ వి. రామన్ అధ్యక్షత వహిస్తారు.

స్థానిక కాంగ్రెసు వాదులు శ్రీ మాగంటి సత్యనారాయణ, టి. సత్యనారాయణ, బోర్డు హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ నరసింహం నాయుడుగార్లు ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నారు.

ఈ సమయంలో విద్యా విషయిక వివరాలను గురించి మంత్రికి తెలపటానికిగాను ప్రముఖ ప్రజాసేవకులు శ్రీ గుడిపాటి సూర్యనారాయణగారిని కోరారని రూఢిగా తెలుస్తోంది.

నర్సాపురంలో కాలేజీ

నర్సాపురంలో కాలేజీని మద్రాసు విద్యాశాఖ మంత్రి శ్రీ మాధవమీనన్ 1949 జూలై మొదటితేదీని ప్రారంభిస్తారు. విద్యార్థులవద్దనుంచి చాల దరఖాస్తులు వచ్చినవనీ. ఈ సంవత్సరం కొంతమందికి మాత్రమే ప్రవేశం వుండగలదనీ. కాలేజీకమిటీ వారభిప్రాయపడుతున్నారు. కాలేజీని కోసం ప్రస్తుతం మూడు భవనాలు నిర్మిస్తున్నారు.

బనగానపల్లె అడవులు

రిజర్వు నిబంధననుంచి తొలగించాలని అటవీశాఖ మంత్రివద్దకు రాయబారం

మద్రాసు, జూన్ 28—

శ్రీయుతులు నివర్తి వేంకటసుబ్బయ్య, పెండేకంటి వేంకటసుబ్బయ్య (బనగానపల్లె తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి) మొన్న మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని దర్శించి బనగానపల్లె తాలూకాలోగల అడవుల విషయమై ఒక విజ్ఞాపన సమర్పించారు.

బనగానపల్లె తాలూకాలో టెలుం, మీర్జాపల్లె, కింగవరం, గిద్దలూరు మున్నగు గ్రామాల ప్రాంతంలో అడవి లేకున్నను ఆ గ్రామాల పరిసరాలలోని యూనియన్ గ్రామాలు లింగందిన్నె, కొళ్ళిగుండ్ల మున్నగు గ్రామాలు రిజర్వు ఫారెస్టులో లేకున్నను, పూర్వపు నవాబు ప్రభుత్వం వాటిని రిజర్వు ఫారెస్టుక్రింద చేర్చి వున్నారనీ, సంస్థానం విలీనమైన తరువాత ఈ విభేదం తొలగింపజేయగలరని ప్రజలు ఆశించారని ఇంతవరకు ప్రభుత్వం ఏ చర్య తీసుకోలేదని, వెంటనే ఆ గ్రామాలను రిజర్వు ఫారెస్టు నుంచి తొలగించి పరిసర యూనియన్ గ్రామాల మాదిరిగా చేయాలని కోరారు.

విచారించి వెంటనే తగు చర్యను తీసుకొనెదమని మంత్రి తెలియజేశారు.

ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల ఆహ్వాన సంఘ తృతీయ సమావేశం జూలై 3 వ తేదీ సాయంత్రం 3 గంటలకు గుంటూరులోని సంఘ కార్యాలయ భవనంలో జరుగుతుంది.

తిరుపతి పట్టణానికి మంచినీటి సప్లయి

శ్రీ భక్తవత్సలంగారి పరిశీలన

తిరుపతి, జూన్ 24—

చంద్రగిరికి సమీపాన కళ్యాణి, స్వర్ణముఖి నదుల సంగమస్థానంనుంచి తిరుపతి పట్టణానికి మంచినీరు సప్లయిచేయాలని ఒక ప్రణాళిక తయారుచేయబడినది. ఈ ప్రదేశాన్ని మద్రాసు పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ భక్తవత్సలంగారు నేడు పరిశీలించారు.

తిరుపతి చైర్మన్ శ్రీ సి. యస్. రామయ్య, శ్రీ టి. కె టి యస్. ఆర్. తాతాచారి, (యం. యల్. ఎ) ఆర్. నాదమునిరెడ్డి (ఎం. ఎల్. ఎ) గార్లు మంత్రిగారివెంట వున్నారు

ఇక్కడనుంచి తిరుపతికి నీరు సప్లయి చేస్తే తమ పైరులకు నీరు చాలదని దుమ్ముపక్కల రైతులు చెప్పారు. ఈ స్కీము అమలుజరపరాదని శ్రీ ఆర్. నాదమునిరెడ్డి (యం. యల్. ఎ.) గారు కూడా చెప్పారు.

ప్రణాళికను వెంటనే అమలుజరపాలని చైర్మన్ కోరారు.

తిరుపతి క్షేత్రానికి నీటి సరఫరా సమస్య అత్యవసరమైనదని మంత్రి అన్నారు. గత ఆదివారంనాడు ఆయన పాపనాశనం జలపాతాన్ని కూడా సందర్శించి, అక్కడినుంచి తిరుపతికి మంచినీరు సప్లయి చేయడానికి వీలవుతుందేమో పరిశీలించారు.

తిరుమల ఇంజనీయర్ల మహాసభ సమాప్తి

(మన విలేఖరి)

తిరుపతి, జూన్ 24—

తిరుమలకు అన్నివిధాల అభివృద్ధి చేయడానికి శ్రీ యం. యస్. తిరుమల అయ్యంగారి అధ్యక్షత క్రింద తిరుమలలో జరిగిన ఇంజనీయర్ల సమావేశంలో తిరుమల, తిరుపతి అభివృద్ధి కార్యక్రమం సమీక్ష చేయబడింది.

కావేటరి ఇంజనీయర్ శ్రీ యస్. రాజగోపాలన్‌గారు తిరుమలకు పాపనాశనం నీటి సరఫరా ప్రణాళికను పూర్తిచేసినయెడల తిరుమలకు నీటి కరువే వుండదన్నారు.

మద్రాసు కార్పొరేషన్ స్పెషల్ ఇంజనీయర్ శ్రీ వి. రామస్వామి శెట్టిగారు మాట్లాడుతూ, తిరుమలకు అన్ని సౌకర్యాలుచేయడం అవసరమని తెల్పారు.

తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ అధ్యక్షులు శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు ప్రసంగిస్తూ ఇంజనీయర్ చేసిన కృషిని కొనియాడారు. తిరుమల ఘాటురోడ్డును అభివృద్ధిచేసి, యాత్రికులందరుకూడా సులభమార్గాన తిరుమలను చేరుటకు యేర్పాటుచేయడం అవశ్యమని తెల్పారు

పాపనాశనం తీర్థానికి పోయేదారిని ఇక్కడవరచినయెడల అనేక యాత్రికులు సులభంగా అక్కడికివెళ్లి స్నానం చేయుదురని శ్రీ యం. యస్. తిరుమల అయ్యంగారు సూచించారు.

చెల్లని చెక్కు యిచ్చినాడనే ఆరోపణపై ఒక ముస్లిం అరెస్టు

తిరుపతి, జూన్ 24—

తిరుపతిలో ముసుపు పత్రికలకు ఏజంట్లుగా పనిచేసిన అబ్దుల్ అజీజ్‌ను కాళహస్తిలో పోలీసువారు అరెస్టు చేశారు. అతడు కాళహస్తిలో ముందు చిత్తూరు బ్యాంకి బ్రాంచి ఆఫీసులో రు 2,650/-లకు వేలూరు ఇండియన్ బ్యాంకిపేర చెల్లుబడికాని, చెక్కు ఇచ్చి రూపాయలు పుచ్చుకొన్నట్లు ఆరోపించబడుతున్నది.

పశ్చిమ గోదావరి జిల్లా సంక్షేమనిధి సంఘ సమావేశం

ఏలూరు, జూన్ 26—

పశ్చిమ గోదావరిజిల్లా సంక్షేమ నిధిసేకరణ సమావేశం నిన్న సాయంకాలం జిల్లా కలెక్టర్ ఆఫీసులో సంఘ అధ్యక్షులు శ్రీ ఆర్. వి. రామారావు నాయుడుగారి అధ్యక్షతను జరిగింది.

జిల్లా వెల్‌ఫేర్‌ఫండ్ కమిటీని జిల్లాలోగల వివిధసాంఘిక సేవాసమితి అన్నిటికిని కేంద్ర సంఘంగా ఏర్పాటు చేయుటకును, వివిధ సంఘాలకు కావలసిన ఆర్థికసహాయాన్ని కేంద్ర సంఘం నిధిలోనుండి ఇవ్వడానికి తీర్మానించారు.

జిల్లా వెల్‌ఫేర్‌ఫండు ఆర్థికసంఘానికి ప్రతి సమితినుండి ఒక్కొక్క ప్రతినిధిని ఎన్నుకొని పంపవలసినదిగా కోరుచూ మరొక తీర్మానమును కూడా ఆమోదించారు. జిల్లాకలెక్టర్ జనరల్ షేక్ అహమ్మద్ సాహెబ్‌గారు శిశుకులమాతా శిశు సంరక్షణాలయము వారు చేయుచున్న సేవను గూర్చి విపులంగాచెప్పి, జిల్లా వెల్‌ఫేర్‌ఫండు నుండి శిశుసంరక్షణాలయ భవన నిర్మాణమునకు భూరి విరాళ మివ్వాలని చెప్పారు.

డాక్టర్ వై. సూర్యనారాయణగారు తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారు.

అధ్యక్షులు శ్రీ రామారావుగారు తమతరఫునకూడా శిశు రక్షణాలయమునకు విరాళమివ్వడానికి ఏవిధమైన అభ్యంతరంలేదని, కాని ప్రస్తుతం కమిటీ ఆర్థికపరిస్థితులు ఎలా ఉన్నాయో పరిశీలించి తరువాత ఇవ్వవచ్చునని, ప్రస్తుతము ఈవిషయము వాయిదా వేయుచున్నామని చెప్పారు.

ప్రొద్దుటూరు ఎలెక్ట్రిక్ కంపెనీ వివాదాలు

మంత్రి శ్రీ భక్తవత్సలంగారివద్దకు రాయబారం

ప్రొద్దుటూరు, జూన్ 25—

ఇటీవల స్థానిక శాసనసభ్యులు శ్రీ కె. నారాయణ రెడ్డిగారు, ప్రొద్దుటూరు ఎలెక్ట్రిక్ కంపెనీ పనివారి యూనియన్ కార్యదర్శి శ్రీ సి. హెచ్. పద్మనాభ శాస్త్రిగారు మంత్రి శ్రీ భక్తవత్సలంగారిని కలుసుకొని, స్థానిక ఎలెక్ట్రిక్ కంపెనీ పనివారి యిబ్బందులను వివరిస్తూ, కంపెనీని ప్రభుత్వం స్వాధీనపరచుకొనవలయునని ప్రొద్దుటూరు ప్రజలతరఫున ఒక వినతి పత్రమును అందజేయగా, మంత్రి ఈ విషయమై తగు చర్య తీసుకుంటానని తెలియజేసినట్లు తెలుస్తున్నది.

తెలుగునాడు

ఏలూరు

ఏలూరు శాఖ పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్ వర్కర్ల సర్వసభ్య ప్రత్యేక సమావేశం 25 వ తేదీ సాయంకాలం శ్రీ యస్. సోమేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది. ప్రస్తుతం పోస్టల్ డిపార్టుమెంటులో టెంపరరీగా పనిచేయుచున్న ఉద్యోగస్థులను పోటీ పరీక్షలకు హాజరుకాకుండునట్లు మినహాయింపు చెయ్యాలని ప్రభుత్వమువారిని కోరుచూ ఒక తీర్మానమును తమ నాయకులను ఎట్టి షరతులు లేకయే వెంటనే విడుదలచేసి రాయబారమును సాగించవలెనని ప్రభుత్వమును కోరుచూ మరో తీర్మానం చేశారు.

• • •

పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ జనాబ్ షేక్ అహమ్మద్ సాహెబ్ అధ్యక్షతను కలెక్టర్ ఆఫీసులో చాలామంది అధికార, అనధికారుల సమావేశం జరిగింది. యునైటెడ్ నేషన్స్ బాలబాలికల సమితివారి విజ్ఞాపనము ననుసరించి జిల్లా సంఘమునకు శ్రీ అడవి రామారావు పంతులుగారు అధ్యక్షులుగను, శ్రీ గారపాటి దినకరయ్యగారు ఉపాధ్యక్షులుగను, శ్రీ జే. లక్ష్మన్నగారు కార్యదర్శిగను, శ్రీ కట్టా సుబ్బారావుగారు కోశాధికారిగను ఇంకా చాలా మంది సభ్యులతో ఏర్పాటుచేయుటకు తీర్మానించారు. అధ్యక్షులు శ్రీ అడవి రామారావుగారిని ఈ సంఘం తరపున జిల్లా వెల్‌ఫేరు ఫండు ఆర్థిక కమిటీకి ప్రతినిధిగా ఎన్నుకొన్నారు.

శ్రీకాకుళం

ఈ నెల 18 వ తేదీని శ్రీకాకుళంలో బాలసంఘం వారు, పురజనుల వద్దనుంచి వసూలు చేసిన నిధ్యంతో సుమారు 600 మంది పేదలకు అన్నదానం చేశారు.

• • •

విశాఖజిల్లాను విభజించ నిర్ణయించిన మద్రాసు ప్రభుత్వచర్యను ప్రశంసిస్తూ "ఉత్తరాంధ్ర" కార్యాలయంలో జరిగిన సభలో తీర్మానంచేశారు. సర్దార్ శ్రీపాద వెంకటేశ్వర్లుగారు సభకు అధ్యక్షత వహించారు.

రహమాన్‌పురం

సాలకులంగాం ఫిర్కా హరిజన ప్రథమ మహాసభ రహమాన్‌పురంలో 17 వ తేదీని శ్రీ గుత్తివిల్లి నారాయణగారి అధ్యక్షతను జరిగింది. ఫిర్కాలోని హరిజనులు, సవర్ణులు సభకు హాజరైనారు. ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ మార్కండేయశర్మగారు జిల్లా కాంగ్రెసు సభ్యులు శ్రీ వెండి అప్పలసూరిగారలు "హరిజనోద్ధరణ", "పౌరసత్వ శాసనం", "హరిజనుల విధులు" మున్నగు విషయములను గురించి ప్రసంగించారు. శ్రీ కన్నగంటి సుబ్బారావు (బి. ఏ. బి. యల్.) గారు మహాసభను ప్రారంభించారు. శ్రీ విర్లంగి రామన్నగారి కృతజ్ఞతతో సభ ముగిసింది.

విజయనగరం

పాటూరు సామాలమ్మ పండుగ సందర్భంలో అనాథ సేవాసంఘంవారు విశాఖపట్న విజయనగర ప్రేమ సమాజము వారిని రప్పించి, 15 దినముల నుండి అమ్మ వారిపేర జంతుబలుల నివారణకు ప్రబోధంచేస్తూ శ్రీ రామేశ్వరపు వెంకయ్య, శ్రీ మంత్రి మల్లికార్జునస్వామి, శ్రీ గుదె వెంకటరమణ శ్రీ వాదంపూడి సూర్యనారాయణగార్లచే ఉపన్యాసాలు యిప్పించారు. జీవదయామండలి తరపున శ్రీ సోమయాజుల సత్యనారాయణగారు అహింసను హరికథ యాసమున బోధించారు. ఈ ప్రచార ఫలితంగా ఎనుపోతుబలి ఆగిపోయింది.

మదనపల్లి

మదనపల్లి దేశీయ వైద్య సంఘంవారు ఆర్. వి. శ్రీనివాసాచార్యులుగారి అధ్యక్షతన సభ జరిపి ప్రభుత్వం ఆయుర్వేద వైద్యశాలను మదనపల్లిలో స్థాపించాలని, వైద్యులకు తరిఫీదు చేయుటకు యిచ్చు శిక్షణ క్రమమును, సంఘాల ద్వారా తెలియ చేయాలని, ఇండియన్ మెడికల్ బోర్డు వారిని కోరుతూ తీర్మానాలు చేశారు. శ్రీ ఆర్. గురుస్వామి శర్మగారు, అభినందనాలతో సభ సమాప్తమైనది. మదనపల్లి ముస్లిం యువక సంఘం ముస్లిం అంజుమన్ సంఘంవారు సభచేసి జనాబ్ అబ్దుల్ అఫుజ సాహెబ్‌గారి అకాల మరణమునకు సంతాపాన్ని తెలియచేస్తు తీర్మానం చేశారు.

నాయుండుపేట

ఇటీవల ఈ గ్రామంలోని రామమోహ నాయుర్వేద చికిత్సాలయానికి శ్రీ చేబ్రోలు వెంకట సుబ్బారావుగారు ప్రారంభోత్సవం చేశారు. ఉత్సవ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీవారు, వాణిజ్య సంఘంవారు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. పురోహితులు వేదోక్తంగా ధన్వంతరి పూజలు చేశారు.

గొల్లలమామిడాడ

హైదరాబాద్ జీవరక్షజ్ఞాన ప్రచారమండలి వారు ఇక్కడికి వచ్చిన సందర్భంలో శ్రీ కర్రి సీతారామారెడ్డిగారు స్వాగతమిచ్చారు. శ్రీ మంద రాజయ్యగారి అధ్యక్షతను సభ జరుపబడింది. శ్రీ మంద రాజయ్యగారిచే పైమండలివారికి వస్త్రదానములో సంగబడెను. పైమండలివారి భవననిర్మాణమునకై శ్రీ కర్రి సీతారామారెడ్డి శ్రీ కర్రి అప్పారెడ్డి (జీవదయామండలి గౌరవ కార్యదర్శి) గార్లు రూ 125 లు విరాళమిచ్చారు.

నూజండ్ల

వినుకొండతాలూకా, నూజండ్ల గ్రామకాంగ్రెసు సంఘంవారు శ్రీ యెండ్లూరి వెంకయ్యగారి అధ్యక్షతన సమావేశమై పమిడిపాడు గ్రామ రైతు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పులుగంటి ఆదినారాయణరావుగారి ఆకస్మిక మరణానికి సంతాపం తెల్పుతూ తీర్మానించారు. ఈ తాలూకా మెట్ట ప్రాంతమయినా, బావులకు సబ్సిడీలు యివ్వడంలో 2/3 వంతు మాగాణి భూములలో త్రవ్వించుకొనేవారికి యివ్వవలెననే ప్రభుత్వపు ఉత్తరువును సవరించి మొత్తము సబ్సిడీ మెట్ట భూములలో త్రవ్వించుకొనువారికే యిచ్చునట్లుగా ఆర్డరును యివ్వవలసినదిగా శ్రీ జిల్లాకలెక్టరు వారిని కోరుతూ, తీర్మానించారు.

రేపల్లె

గాంధి స్మారకనిధికి చండమోలు గ్రామ కాంగ్రెస్ సంఘం తరపున శ్రీ నంబూరు వెంకటేశ్వర్లుగారు రు. 116 వసూలుచేసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునకు ఈ నెల 26 వ తేదీని ఇచ్చారు.

పాలవలస

ఇటీవల సోంపేట తాలూకా పాలవలస గ్రామములో 470 ఇండ్లు వరకుకాలిపోయినవి. అందు 87 ఇండ్లు హరిజనులవి. సుమారు రు. 5,000/-లు ఆస్తినష్టము కలిగినట్లు తెలుస్తున్నది.

తణుకు

తణుకు-నర్సాపూర్ డివిజన్ వెల్‌ఫేర్ కమిటీ సమావేశం తణుకు తాలూకా ఆఫీసులో నర్సాపూర్ సబ్ కలెక్టర్ శ్రీ యు ఎ. రాయప్పగారు అధ్యక్షతను జరిగింది రాయప్పగారు మాట్లాడుతూ కుష్టురోగ నివారణకై గ్రామాలకు వెళ్ళి ఇంజక్షన్లు యిచ్చుటకు అనువర్తి నిర్మించడానికి, నర్సాపూర్‌లో పెట్టబోయే కళాశాలకు ధనము సేకరించవలెనని నర్సాపూర్‌లో గరల్సు హైస్కూలును, తణుకులోని సేవాసదనం హైస్కూలుకి మార్చవలెనని, హరిజనుల యోగక్షేమములు తెలిసికొని ఆర్థికాభివృద్ధికి తోడ్పడి వారి దైనందిన సమస్యలను తెలిసుకొనవలెనని చెప్పారు. నర్సాపూర్ తాలూకా డాక్టర్ కోలేటి పేర్రాజుగారును, తణుకు తాలూకాకు డాక్టర్ అయ్యగారి విశ్వేశ్వరరావుగారు కార్యదర్శులతో ఒక హరిజన అభ్యుదయ సంఘాన్ని నియమించారు.

రాజకీయ బాధితులకు భూములు

గుంటూరు జిల్లా కలెక్టర్ తనిఖీ

(మన విలేఖరి)

రేపల్లె, జూన్ 26—

ఇక్కడ రహదారి బంగాళాలో ముకాం చేసిన జిల్లాకలెక్టరును తాలూకా రాజకీయ బాధితుల ఉపసంఘ సభ్యులు శ్రీ వల్లమూడి కామేశ్వరరావు (కన్వీనరు), శ్రీ యార్లగడ్డ శేషయ్య, శ్రీ దేవభక్తుని రామచంద్రయ్యగార్లు దర్శించి గంగడిపాలెంలో రాజకీయ బాధితులకు భూములిచ్చు విషయమై మాట్లాడినమీదట కలెక్టర్ స్వయంగా గంగడిపాలెంవెళ్లి భూములనుచూచి అక్కడ దరఖాస్తు పెట్టుకొన్నవారికి విరాళంగా ఇచ్చెదమని చెప్పి, ఆ గ్రామ మునసబ్‌చే భూములను ఎవరు ఆక్రమించుకొనినను వెంటనే విడుదల చెయ్యవలసినదిగా చాటింపు చేయించినట్లుగా తెలుస్తున్నది. ఇప్పటికే గంగడిపాలెంలో భూము లివ్వబడిన 89 మంది రాజకీయ బాధితులుగాక ఇంకా ఇవ్వవలసిన తక్కిన 27 మందికి వెంటనే అర్జులు పంపుతారనికూడా ఆయన చెప్పినారట. ఇప్పటికి అర్జీలు పంపినవారు ఈ సంవత్సరమే వాటిని వేసుకొనుటకు ప్రయత్నిస్తున్నారు.

వివాహమహోత్సవం

పెల్లటూరులో శ్రీ కంగిరాల పిచ్చయ్యశాస్త్రిగారి పుత్రిక చి॥ సౌ॥ కనకలక్ష్మికు, శ్రీ యేలేశ్వరపు సీతారామయ్యగారి కుమారుడు మల్లికార్జునరావుకు వివాహమహోత్సవం జరిగింది. ఈ సందర్భంలో కవులు ఆశీస్సు పద్యములు చదివినారు. కాంగ్రెస్ నాయకులు శుభసందేశాలు పంపినారు.

పాలవలసలో అగ్నిప్రమాదం

దాదాపు 400 ఇండ్లు దగ్ధపటలం

సారవ, జూన్ 24—

నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు పాలవలసలో అగ్నిప్రమాదం జరిగి 400 ఇండ్లు దగ్ధమైనవి. వీనిలో ఎక్కువగా హరిజనులు, బర్మా కాందిశీకులు, చేనేత పారిశ్రామికుల ఇండ్లు కలవు. సుమారు లక్ష రూపాయలు విలువగల ఆస్తినష్టము కలిగింది.

వీరిలో ఎక్కువమంది నిరాధారులు గనుక ప్రభుత్వం వెంటనే వీరికి తగు రక్షణ, సహాయం చేయవలసిందని జాతీయ లేబర్ కాంగ్రెస్ యూనియన్ కోరుతున్నది.

గ్రామసీమలలో రేషనింగ్

అమలుపరచవలదని మంత్రికి శాసనసభ్యుల సలహా

మద్రాసు, జూన్ 28—

శ్రీయుతులు కె బ్రహ్మానందరెడ్డి (ఎం. ఎల్. ఏ.) కె. లింగరాజు (ఎం. ఎల్. ఎ) గార్లు నిన్న మద్రాసుప్రభుత్వ ఆహారశాఖ మంత్రిని కలుసుకుని గ్రామాలలో రేషనింగ్‌ను అమలుపరచడానికి ప్రజలు ప్రతికూలంగా ఉన్నారని తెలియజేశారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా గ్రామసీమలలో రేషనింగ్‌ను ప్రవేశపెట్టడం ఉచితంకాదని వారు మంత్రికి సలహాయిచ్చారు. జిల్లాకలెక్టర్లతోను, జిల్లా ఆహారసంఘాలతోను సంప్రతించి వారి సలహాప్రకారమే వ్యవహరించవలసిందనికూడా వారు మంత్రినికోరారు.

అఖిలాంధ్ర పాండవోద్యోగ పోటీ నాటక ప్రదర్శనాలు

విజయవాడ, జూన్ 28—

అఖిలాంధ్ర పాండవోద్యోగ పోటీ నాటక ప్రదర్శనములు జూలై 11, 12, 13 తేదీలలో గుంటూరు ఎ సి. కాలేజి హాలులో జరుగుతవనీ, పొందూరు, పాలకొండ, అంగలూరు, గుంటూరు, విజయవాడ సమాజములవారు పోటీలలో పాల్గొంటారనీ, నాటకశాఖ కార్యదర్శి శ్రీ వేమూరి అంజనేయశర్మగారు ప్రకటిస్తున్నారు.

ఏలూరులో ఆదిమవాసుల హాస్టల్ ప్రారంభోత్సవం

జిల్లా కలెక్టర్‌చే

(మన విలేఖరి)

ఏలూరు, జూన్ 26—

పశ్చిమ గోదావరిజిల్లా ఆదిమవాసుల సంఘంవారి ఆధిపత్యమున నిన్న సాయంకాలం తూర్పువీధిలో ఆదిమవాసుల వసతిగృహమునకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు మద్రాసు అసెంబ్లీ సభ్యులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ జనాబ్ షేక్ అహమ్మద్‌సాహెబ్ వసతిగృహానికి ప్రారంభోత్సవం చేశారు. సమావేశంలో పెక్కుమంది పాల్గొన్నారు.

వసతి గృహానికి ప్రారంభోత్సవంచేస్తూ జిల్లా కలెక్టర్ జనాబ్ షేక్ అహమ్మద్ సాహెబ్ ఆదివాసులు హరిజనులకంటె అనేకరెట్లు వెనుకబడి వున్నారనీ, ఈ సంవత్సరం కొద్దిమందితో స్థాపించబడిన ఈ హాస్టలు వచ్చే సంవత్సరం వందమందితో వృద్ధికాగలదని ఆశిస్తున్నారనీ, ఈ హాస్టలుకు అన్నివిధములసహాయం చేస్తానని, ప్రజలుకూడానిరివిగా సహాయంచేయాలనిచెప్పారు.

అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ఆదిమనివాసులు నివసించడానికి యిండ్లులేక తినుటకు సరియైన తిండిలేక నానాబాధలు పడుతున్నారనీ ఇలాంటి పేదప్రజల రక్షణకొరకే మహాత్మాగాంధీగారు సుస్వాతంత్ర్యాన్ని సాధించారనియు. ఈ ఆదిమవాసులకు ఇలాంటి వసతి గృహాలను స్థాపించి విద్యాదానమును చేయుటకు సంకల్పించిన వ్యవస్థాపకులను అభినందిస్తున్నా నన్నారు.

కమ్యూనిస్టుల మాయమాటలకు లోబడక కాంగ్రెస్ ప్రభుత్వమును బలపరచాలని ఆయన హెచ్చరించారు.

మద్రాసు అసెంబ్లీ సభ్యులు శ్రీ మాగంటి బాపినీడుగారు ఉపన్యసిస్తూ, ఆదిమవాసుల హాస్టల్‌కు తానుకూడ తగిన సహాయము చేస్తాననీ శ్రీయుతులు ఠక్కర్‌బాబా, పెన్నెలకంటి రామయ్య ప్రభృతుల వలనకూడా సహాయము చేయించుటకు ప్రయత్నము చేస్తామని చెప్పి హాస్టల్ అభివృద్ధికి రావలయునని ఆశీర్వదించారు.

శ్రీయుతులు కొప్పుల సత్యనారాయణ రాయుడు గంగయ్య, దూర్వాసులు, దేవరకొండ రామమంతరావుగార్లుకూడా ఉపన్యసించారు.

కార్యదర్శి శ్రీ నాగభూషణంగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఉత్తర విశాఖజిల్లాకు చెందదగు ప్రాంతాలు

శ్రీ హరికృష్ణగారి సూచన

టెక్కలి, జూన్ 25—

విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ హరికృష్ణగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:

"ఉత్తర విశాఖజిల్లా రైతుకాంగ్రెస్ కార్యవర్గంవారు బొబ్బిలిలో సమావేశమై విశాఖజిల్లా విభజనావశ్యకతను గూర్చి విపులంగా చర్చించిన పిదప, పార్వతీపురం డివిజన్, చీపురుపల్లి తాలూకా, శ్రీకాకుళం డివిజన్ ఉత్తర విశాఖజిల్లాలో చేర్చవలసిందని కోరుతూ తీర్మానం చేశారు.

"రెవిన్యూ మంత్రి శ్రీకాకుళం వచ్చినపుడు జిల్లారైతు కాంగ్రెసు సంఘం వారు మెమోరాండం సమర్పిస్తూ ఈ అభిప్రాయమే తెలియజేశారు.

"ఇప్పుడు ప్రభుత్వం జిల్లా విభజనకు సంకల్పించిన సందర్భములో కొంతమంది స్వార్థపరులు ఈ విభజనకు అడ్డుతగులుట ఆశ్చర్యం. స్వార్థపరుల ఆందోళనకు తలవంచక ప్రజాభిప్రాయమునకు అనుకూలంగా వున్న పార్వతీపురం డివిజన్, చీపురుపల్లి తాలూకా, శ్రీకాకుళం డివిజన్ చేర్చి ఉత్తరవిశాఖజిల్లాగా వెంటనే విభజన చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

చెరుకుపల్లి గ్రామంలో దొంగ కరెన్సీ నోట్లు

ముగ్గురివద్ద జప్తు

(మన విలేఖరి)

పొన్నూరు, జూన్ 27—

పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. సూర్యనారాయణగారు 82 దొంగ పదిరూపాయల నోట్లను చెరుకుపల్లిలో కాపూరు, పుసులూరు గ్రామాలకు చెందిన ముగ్గురివద్ద పట్టుకున్నారు.

కైకలూరుతాలూకా ముంజలపల్లి గ్రామస్థుడు పాలడుగు రామమూర్తి అనే అతను దొంగ నోట్లను ఈప్రాంతానికి తెచ్చి మార్చడానికి ప్రయత్నించినట్లు చెప్పబడుతున్నది.

దొంగనోట్లు అసలైన వాటికంటె చిన్నవిగా ఉన్నవట. రాజు బొమ్మకింద ఉండవలసిన "పది రూపాయలు" అనే అక్షరాలు దొంగనోట్లపై లేవని తెలుస్తున్నది.

ఈ దొంగ వ్యాపారంతో వివిధ ప్రాంతాలకు చెందిన అనేకమందికి సంబంధం వున్నదట.

పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షునికి సన్మానం

పోతునూరు, జూన్ 25—

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి ఏలూరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావుగారు పోతునూరు గ్రామంలో వారి స్వగృహమందు ఈ నెల 20 వ తేదీని విందుచేశారు జిల్లాలోని కాంగ్రెసు ప్రముఖులు శ్రీ మాగంటి బాపినీడు (ఎమ్ ఎల్. ఏ), వల్లభనేని గంగరాజు, డాక్టరు ముల్పూరి రంగయ్య, కొల్లబ్రహ్మం మొదలైనవారు 200 మంది పాల్గొన్నారు.

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్, షాజహాన్ రోడ్డు, న్యూ ఢిల్లీ.

పత్రికా ప్రకటన

విషయం :- 1950 వ సంవత్సరంలోని 1, 2, 3, 4 వాయిదాలకు స్టీల్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ కోటానుంచి ఉక్కు కేటాయింపు.

రాష్ట్రీ ప్రభుత్వం ద్వారా దరఖాస్తులు చేరవలసిన తుది తేదీలు దిగువ వుదాహరించబడినవి:

వాయిదా	తుది తేదీ
I / 1950	30—7—49
II / 1950	30—10—49
III / 1950	30—1—1950
IV / 1950	30—4—1950

డి జి ఐ అండ్ ఎస్., లిస్టులో ఇదివరకే పేర్కొనబడి, స్టీల్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ కోటానుండి ఉక్కుముగానీ, టిన్ ప్లేట్లుగానీ, లేదా రెండింటినీగానీ, తెప్పించుకోవాలని కాంక్షిస్తున్న స్టీల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలన్నీ, పైన పేర్కొనబడిన తుది తేదీలలోపల తమ దరఖాస్తులు ఆ యా డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు పంపబడేట్టు చూడాలి.

డి. జి. ఐ. అండ్ ఎస్.. లిస్టులో ఇదివరకు పేర్కొనబడని కొత్త కంపెనీలన్నీ 1948వ సంవత్సరపు మూడవ వాయిదాకై జారీ చెయ్యబడిన పత్రికా ప్రకటనలో కోరబడినట్లు పూర్తి భోగట్టాను అందజెయ్యవలసి వుంటుంది. (ఈ పత్రికా ప్రకటన ప్రతిని డి జి ఐ అండ్ ఎస్. (సీల్ సెల్) కు దరఖాస్తుపెట్టి తెప్పించుకొనవచ్చు) ఈ భోగట్టాలో పంపకపోయిన పక్షంలో ఆ దరఖాస్తులు పరిశీలించబడవు.

క్రింది షరతులు నెరవేరినపుడు మాత్రమే ఏ ఫ్యాక్టరీకయినా ఎస్. పి. ఐ కోటానుంచి ఉక్కు కేటాయింపు జరుగుతుంది.

(ఎ) ఆ ఫ్యాక్టరీ 1946 జనవరి 1 వ తేదీకి పూర్వం నెలకొల్పబడి, విద్యుచ్ఛక్తిని వినియోగిస్తూ, స్టీల్ ప్రాసెసింగ్ క్రియను నిర్వర్తిస్తూ వుండాలి.

(బి) 1946 జనవరి 1 వ తేదీకి పూర్వం కానీ, తదనంతరం గానీ, ఇండియన్ ఫ్యాక్టరీల చట్టం కింద అది రిజిస్టర్ చెయ్యబడి వుండాలి. 1946 జనవరి 1 వ తేదీని అనంతరం కనుక అది రిజిస్టర్ చెయ్యబడినట్లయితే. ఈ కార్యాలయంనుంచి ఒక వుద్యోగి వచ్చి ఫ్యాక్టరీని తనిఖీ చేస్తారు. ఆ తనిఖీ జరిగిన తర్వాత మాత్రమే అది లిస్టులో చేర్చబడుతుంది.

(సి) 1946 జనవరి 1 వ తేదీ అనంతరం నెలకొల్పబడి, విద్యుచ్ఛక్తిని వినియోగిస్తూ, ఫ్యాక్టరీల చట్టంకింద రిజిస్టర్ చెయ్యబడిన ఫ్యాక్టరీల విషయంలో, ప్రత్యేక కారణాలను రాష్ట్రీ ప్రభుత్వం చూపినప్పుడే వాటిని సెంట్రల్ లిస్టులో చేర్చేవిషయం గురించి పరిశీలించబడుతుంది.

దరఖాస్తులు పంపేవారు తమ ఫ్యాక్టరీ ఏ తరగతికిందకు వస్తుందో విస్పష్టంగా తెలియ చేస్తూ రాష్ట్రీయ కోటా అధికారాలద్వారా (ఉదా డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్) దరఖాస్తులను పంపించాలి. డాక్యుమెంటరీ ప్రూఫ్‌కూడా పంపాలి. అనవసరమైన ఉత్తరప్రత్యుత్తరాలు జరుగకుండా వుండడానికి ఇది అవశ్యకం.

పైన పేర్కొన్న మూడు తరగతులకింద రాని ఫ్యాక్టరీలు తమకు కావలసిన ఉక్కు కొరకు రాష్ట్రీయ కోటా అధికారులకు దరఖాస్తు పెట్టుకోవాలి.

(శాంగ్ బర్ సింగ్)

డైరెక్టర్-జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్ తరఫున

Latest IRP Radio



మోడల్ 476 యు/బి

ది త్రీ-ఇన్-వన్ సెట్టు ఎసి/డిసి/డ్రై బ్యాటరీ. మీ రెక్కడున్నను ప్రపంచంతో సంబంధం కలిగి యుండవచ్చును. ఖరీదు రు. 810 (బ్యాటరీతో)

AGENTS: KAR & CO, NO: 2, THAMBU CHETTY ST, MADRAS.1

కృష్ణా అండ్ ప. గో. జిల్లాలకు యేజంట్లు:
బి. ఆర్. బి. అండ్ కంపెనీ, గుడివాడ.

గుంటూరు జిల్లాకు యేజంట్లు:
ది ఆంధ్రా ఎలెక్ట్రికల్ వర్క్స్, గాంధీచౌకు - తెనాలి.

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్ ప్రెస్ నోటిఫికేషన్

1950 సంవత్సరానికి ఆహార పదార్థాల ఉత్పత్తి ఫ్యాక్టరీల నిర్వహణకు కావలసిన ఉక్కు, తగరం రేకు డబ్బాల పంపకం.

ఆహారపదార్థాల ఉత్పత్తి ఫ్యాక్టరీల దగ్గరనుంచి (ఎ) తగరం రేకులకోసం తగరం డబ్బాలకోసం (బి) ప్యాకింగ్‌కు, ఫ్యాక్టరీల నిర్వహణకు కావలసిన ఉక్కుకోసం నిర్ణీత ఫారాలలో దరఖాస్తులు ఆ రాష్ట్రాలు, లేదా సంస్థానాల పరిశ్రమలశాఖ డైరెక్టరుద్వారా 1950 మొదటి గడువుకు మా కార్యాలయానికి చేరవలసిన గడువు 1949 జూలై 25 వ తేదీతో ముగియగలదని ఇందుమూలంగా ప్రజలందరికి తెలియపరచడమైనది. అందువల్ల డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్ లిస్టులో వున్న ఆహార పదార్థాల ఉత్పత్తి ఫ్యాక్టరీలవారందరూ తగరంరేకు డబ్బాలకోసం, ఫ్యాక్టరీల నిర్వహణకు, ప్యాకింగ్‌కు అవసరమైన ఉక్కుకోసం తమ దరఖాస్తులు అన్నీ డైరెక్టరేట్ జనరల్ కార్యాలయంలో నెం 8 బ్లాకులో ఆహార పరిశ్రమల డైరెక్టరేట్‌కు పైన నిర్ణీతమైన తేదీలోగా చేరేటట్లు తగు జాగ్రత్త తీసుకోవలసివున్నదని హెచ్చరించడమయినది. ఇదివరలో డైరెక్టరేట్ జనరల్ లిస్టులో లేకుండా, కొత్తగా ప్రారంభించబడిన ఆహార పదార్థాల ఉత్పత్తి ఫ్యాక్టరీలు డైరెక్టరేట్ ప్రశ్నావళి క్రింది తగు సమాధానాలను వెంటనే పంపవలసివున్నది. అట్లు లేనియెడల వారి దరఖాస్తులను గురించి ఆలోచించడం జరగదు. (ఎ) తగరపురేకులకోసం తగరం డబ్బాలకోసం, ఫ్యాక్టరీల నిర్వహణకు పేకింగుకు కావలసిన (బి) ఇనుము, ఉక్కుకోసం నిర్ణీతమైన దరఖాస్తు ఫారాలు, ప్రశ్నావళి ప్రతులు, న్యూఢిల్లీ, షాజహాన్ రోడ్డులో డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్ కార్యాలయంలోవున్న బ్లాక్ నెం. 8 ఫుడ్ ఇండస్ట్రీస్ డైరెక్టరేట్ దగ్గరనుంచి పొందవచ్చును.

కవరు పైభాగంలో పైన పేర్కొనబడిన సహాయం కావలసిన ఆహార పరిశ్రమ పేరును పెద్ద అక్షరాలలో తప్పకుండా వ్రాయవలసి వున్నది.

డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్, న్యూ ఢిల్లీ.

NO CDI|F2|338|49

పూవు మీ అదృష్టము చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సందియమైన కార్యగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయమునకలుగును, ఏ ఉద్యోగము విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధివిశేషములు, లాటరీ, ఆకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మానవాళిగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం). దుష్ట గ్రహము చెడైన వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపుచు చేయదగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండని యెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.

Shree Swami Satyanarain Jyotish Ashram (A.P.M.), Hoshiarpur.

పశ్చిమ బెంగాలు శాంతి రక్షణ చట్టం

చెల్లనేరదని కలకత్తా హైకోర్టు తీర్పు

కలకత్తా, జూన్ 27—

పశ్చిమ బెంగాల్ ప్రజాశాంతి రక్షణచట్టం చెల్లనేరదని కలకత్తా హైకోర్టు నేడు తీర్పు ఇచ్చింది. చీఫ్‌జస్టిస్, జస్టిస్ జె. పి. మిత్తర్ ఈ ఇద్దరూ చేరి ఈ తీర్పు ఇచ్చారు.

ఈ చట్టం ప్రకారం 1949 మార్చి 12 వ తేదీ నుంచి నిర్బంధంలో వుంచబడ్డవారు అక్రమంగా నిర్బంధింపబడ్డవారే అని. అట్టివారందరిని వెంటనే విడుదల చెయ్యాలని వారుభయులూ తీర్పులో పేర్కొన్నారు.

హైకోర్టు ఈ తీర్పును అనుసరించి ఈ చట్టం ప్రకారం ఆ తేదీ తరువాత జారీచేసిన ఉత్తరువు లన్నింటిని పశ్చిమ బెంగాలు ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని, బెంగాల్ క్రిమినల్ లా ఎమెండ్‌మెంటు చట్టంక్రింద వీరందరిని తిరిగి డిటెయిన్ చేయడానికి బెంగాలు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

కలకత్తా హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు పశ్చిమ బెంగాలులో వున్న 500 మంది రాజకీయ ఖైదీలకు వర్తించగలదని తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాలు ప్రజాశాంతి రక్షణ చట్టం క్రింద నిర్బంధింపబడిన ఎనిమిది రాజకీయ ఖైదీలు దాఖలు చేసుకొన్న హెబియస్ కార్పస్ దరఖాస్తుపై కలకత్తా హైకోర్టు ఈ తీర్పు చెప్పింది

అసలు ఈ ప్రజాశాంతి రక్షణచట్టం 1949 మార్చి 12 వ తేదీతో అంతమయ్యే ఒక సంవత్సరం వరకు మాత్రమే అమలులో వుండవలసి వున్నది. ఈ చట్టం కాలపరిమితిని మరికొంత కాలంపాటు పొడిగిస్తూ పశ్చిమ బెంగాలు అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఇది తీర్మానం మాత్రమే కావడంతో పశ్చిమ బెంగాలు గవర్నరు ఆమోదానికి ఇది వెళ్ళలేదు.

ఇటీవల బీహారుప్రజాశాంతి రక్షణచట్టానికి సంబంధించినంతవరకు జ్యోతీంద్రనాథగుప్త కేసులో ఫెడరల్‌కోర్టుతీర్పుపై ఆధారపడి, పశ్చిమ బెంగాలు ప్రజాశాంతి రక్షణచట్టం మరొక ఏడాదిపాటు అమలులో వుండగలదని 1949 మార్చి 8 వ తేదీని అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం —న్యాయ శాస్త్రదృష్ట్యా దానికి విలువ ఏదీ లేదు—కనుక చెల్లదగింది కాదని కలకత్తా హైకోర్టు న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారు. సాధారణంగా కాలపరిమితిని పెంచడమంటే అసెంబ్లీతోపాటు గవర్నరుకూడా దానిని ఆమోదించవలసి వున్నది కాని ఈ సందర్భంలో ఈతీర్మానానికి గవర్నరు బాధ్యుడుకాడని కూడా వారు తమ తీర్పులో తెలియపరచారు.

ఈ సందర్భంలో ఫెడరల్ కోర్టుకు అప్పీలు చేసుకోవడానికి ఇండియా ప్రభుత్వచట్టం 205 సెక్షన్‌క్రింద ఒక సర్టిఫికేట్ మంజూరు చేయబడింది.

కరాచీ, జూన్ 27—

కాయిదే ఆజం సహాయనిధినుంచి 15,000 రూపాయల వ్యయంపై అమెరికానుంచి ఒక దువ్వట్లు తెప్పించబడుతున్నవని తెలుస్తున్నది.

శరణార్థుల ఆస్తిపాస్తుల విషయమై కరాచీ చర్చల వైఫల్య కారణాలు

—శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 27—

శరణార్థుల భూములు, పట్టణాలలో వారికిగల స్థిరాస్తుల అమ్మకం విషయంలోను, బదిలీ విషయంలోను ఉభయప్రభుత్వాల మధ్య వెంటనే ఒడంబడిక జరగాలని అంగీకరించే పరిస్థితిలో పాకిస్థాన్ లేదన్న సంగతి నిన్న కరాచీలో ఇండియా-పాకిస్థాన్ ప్రభుత్వప్రతినిధుల మధ్య అసంపూర్ణంగా జరిగిన సంభాషణలలో తేలిపోయిందని ఇండియా ప్రతినిధివర్గనాయకుడు శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ కరాచీనుంచి వచ్చినవెంటనే ఇక్కడ జరిపిన పత్రికాప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటించాడు.

శ్రీ అయ్యంగార్ ఇంకా క్రిందివిధంగా అన్నాడు:

"పట్టణాలలోవున్న శరణార్థుల స్థిరాస్తుల అమ్మకం, బదిలీల నిమిత్తం లోగడ ఉభయ ప్రభుత్వాల మధ్య జరిగిన జనవరి ఒడంబడికను అమలుజరపడానికి తగిన అవకాశం లేకపోయినందున, శరణార్థుల భూస్థితిని గురించి తగిన వివరాలు తెలియక పోయాయని, కాగా, ఈ విషయంలో నిశ్చితమైన విధానాన్ని అనుసరించలేమని పాకిస్థాన్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది ఉభయప్రభుత్వాలూ రెవిన్యూ రికార్డులను పంపిన మీదట మరొకసారి ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం జరుగుతుంది.

"శరణార్థి" అనేపదాన్ని నిర్వచిస్తూ ఇటీవల ఇండియా ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సుకు పాకిస్థాన్ ప్రభుత్వం ఆక్షేపణ తెలిపింది. (ఇండియానుంచి వెళ్ళి పాకిస్థాన్‌లో శరణార్థుల ఆస్తి కేటాయించబడిన ప్రతివ్యక్తి శరణార్థి కింద పరిగణించబడుతాడని, కాగా, ఇండియాలోవున్న ఆ వ్యక్తి ఆస్తిపాస్తులుకూడా శరణార్థుల ఆస్తిక్రింద పరిగణించబడుతుందని, జనవరి ఒడంబడిక ప్రకారం ఈ ఆస్తికూడా అమ్మకానికి బదిలీ చేయడానికి అర్హమైనదని ఇండియా ప్రభుత్వం పైన పేర్కొన్న ఆర్డినెన్సులో వివరించింది) ఈ ఆర్డినెన్సు. జనవరి ఒడంబడికకు విరుద్ధమని పాకిస్థాన్ ఆక్షేపించడం పొరపాటు ఇండియానుంచి పాకిస్థాన్‌కు వెళ్ళి, అక్కడ వున్న శరణార్థుల ఆస్తిపాస్తులవల్ల లాభాలు పొందినవారికి ఇండియాలో వదలిపోయిన ఆస్తులపై హక్కులను లేకుండా చేయడమే ఈ ఆర్డినెన్సు ఉద్దేశం.

"శరణార్థుల ఆస్తిపాస్తుల నిర్వహణకు చెందిన నిబంధనలను యావద్భారతానికి వర్తింపజేయాలనేది ఇండియా ప్రభుత్వం సుస్థిర విధానం. ఈ విషయంలో వెనుకంజ వేయడం వుండదు.

"నిన్న జరిగిన సమావేశం అజెండాలో చర్చనీయాంశాలు రెండు. మొదటిది; జనవరి ఒడంబడికను సమీక్షించి దాని అమలు సాధ్యాసాధ్యాలనుగురించి చర్చించడం. రెండవది: శరణార్థుల భూస్థితిగురించి చర్చించడం.

జనవరి ఒడంబడిక కేవలం పట్టణాలలో వున్న శరణార్థుల ఆస్తులకు, వాటి అమ్మకం బదిలీలకు సంబంధించింది. ఈ ఒడంబడికను అమలు జరుపడానికి ఉభయప్రభుత్వాలు సౌకర్యాలు కలిగించాలనికూడా ఒడంబడికలో నిబంధన కలదు.

"శరణార్థుల ఆస్తిపాస్తులను నిర్వచిస్తూ వాటి నిర్వహణకోసం ఇండియా ప్రభుత్వమూ, బొంబాయి, యు. పి., ప్రభుత్వాలూ ఇటీవల ఆర్డినెన్సులు జారీచేశాయి తక్కిన రాష్ట్రప్రభుత్వాలు కూడా ఆర్డినెన్సులు జారీచేయాలని ఆలోచిస్తున్నవి.

"పట్టణాలలోవున్న శరణార్థుల స్థిరాస్తి అమ్మకం, బదిలీలకు సంబంధించిన నిబంధనలు తూర్పు పంజాబు, ఢిల్లీ మున్నగు నిర్దిష్టప్రాంతాలకు వర్తించాలని జనవరి ఒడంబడిక ప్రకారం ఉభయ ప్రభుత్వాలు అంగీకరించాయి. ఈ నిబంధనలు పశ్చిమ బెంగాల్ పశ్చిమ పాకిస్థాన్‌కు తప్ప తక్కిన భారత దేశానికంతా వర్తించాలని ఆ సందర్భంలో ఇండియా ప్రభుత్వం పట్టుపట్టింది. పాకిస్థాన్ ప్రభుత్వం దీనికి అంగీకరించలేదు. పొలాలకు సంబంధించినంతవరకు కొన్ని ప్రాంతాలను, పట్టణాల స్థిరాస్తికి సంబంధించినంతవరకు మరికొన్ని ప్రాంతాలను మాత్రమే ఈ నిబంధనక్రింద చేయడానికి సూత్రం పాకిస్థాన్ అంగీకరించింది. ఈ నిబంధనలను ఇండియా అంతా వర్తింపజేసే పక్షంలో తూర్పు పంజాబుకు తప్ప తక్కిన ప్రాంతాలలో ప్రభుత్వోద్యోగుల వరకు మాత్రమే నిబంధనలు పరిమితంగా వుండాలని పాకిస్థాన్ సూచించింది. శరణార్థుల విషయంలో ప్రభుత్వోద్యోగులని ఇతరులని ప్రత్యేకత చూపడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించలేదు.

"ఈ ఆర్డినెన్సులను పాకిస్థాన్ అంగీకారయోగ్యం అయ్యేవిధంగా మార్చవలసి వుంటుందని శనివారంనాటి సమావేశంలో పాకిస్థాన్ ప్రతినిధివర్గం సూచించింది. కాని ఈ సూచనను ఇండియా ప్రభుత్వం అంగీకరించలేదు. బొంబాయి ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సులోని నిబంధనలను గురించి కూడా పాకిస్థాన్ ప్రభుత్వం ఆక్షేపించింది.

"అవ్వా, బువ్వా రెండూ కుదరవు"

"శరణార్థుల ఆస్తిపాస్తులను శరణార్థుల పునరావాసంకోసం వుపయోగించడమే ఇండియా ప్రభుత్వం విధానం అయినప్పుడు పాకిస్థాన్ నుంచి వలసవచ్చిన శరణార్థి యిక్కడి శరణార్థుల ఆస్తులను ప్రభుత్వంద్వారా కేటాయించుకొని, పాకిస్థాన్‌లోవున్న తన ఆస్తులకోసం ప్రయత్నించే అవకాశాన్ని తొలగించడం అవసరమని ఇండియా ప్రతినిధివర్గం స్పష్టపరచింది

"కాగా ఉభయప్రభుత్వాల దృక్పథాలకు సామరస్యం కలిగి ఒడంబడిక కుదిరే అవకాశం లేనందున సమావేశం వాయిదా వేయబడింది. నేను పాకిస్థాన్ ప్రతినిధి వర్గనాయకునితో ఆదివారం వుదయం సంభాషించిన సందర్భంలో ఆర్డినెన్సులో మార్పులు చేయడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించదని. కాని ఫలానా నిబంధనను అమలుజరపడంలో చిక్కులు వున్నవని భావించేపక్షంలో ఆ చిక్కులను తొలగించడానికి ఇండియా ప్రభుత్వం తగు సౌకర్యాలు కలిగిస్తుందని హామీకూడా యిచ్చాను.

పాకిస్థాన్‌కు మరికొన్ని వివరాలు కావాలట

"శరణార్థుల ఆస్తిపాస్తుల అమ్మకం, బదిలీలు వ్యక్తులద్వారా జరగాలని వదిలిపెట్టేటట్లయితే తగు పరిష్కారం సాధ్యంకాదు. గనుక, ప్రభుత్వాలమధ్య ఒడంబడిక కుదరడమే సముచితమని ఇండియా ప్రభుత్వం అభిప్రాయపడింది ప్రభుత్వాలమధ్యనే ఒడంబడిక కుదిరే పక్షంలో పాకిస్థానుకు కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుందని పాకిస్థాన్ ప్రతినిధివర్గ నాయకుడు వివరించాడు. పట్టణాలలోవున్న శరణార్థుల స్థిరాస్తి విషయంలో జనవరి ఒడంబడికను అమలుపరచడానికి పాకిస్థానుకు తగినంత అవకాశం ఇవ్వలేదనికూడా ఆయన అన్నాడు. ఇక శరణార్థుల పొలాల విషయంలో తగినంత వివరాలు దొరకనందున నిర్దిష్ట విధానాన్ని అనుసరించడం సాధ్యం కాలేదని ఆయన అన్నారు.

"రెవెన్యూ రికార్డులను ఉభయ ప్రభుత్వాలూ బదిలీ చేసుకోవాలనే షరతుప్రకారం తూర్పు పంజాబు, తూర్పు పంజాబు సంస్థానాలు, ఢిల్లీల రెవెన్యూ రికార్డులను భారతప్రభుత్వం పాకిస్థాన్ ప్రభుత్వానికి పంపింది. అల్వర్, భరత్‌పూర్ సంస్థానాల రెవెన్యూ రికార్డులు పంపడానికి సిద్ధంగావున్నవి. ఇండియాకు పశ్చిమ పంజాబు రికార్డులు మాత్రమే వచ్చాయి. వాయవ్య రాష్ట్ర సింధురాష్ట్రాల రికార్డులు రావలసి వున్నవి.

"రెవెన్యూ రికార్డుల బదిలీ చాలావరకు జరిగింది గనుక, శరణార్థుల భూస్థితి విషయంలో ఉభయ ప్రభుత్వాల మధ్య ఒడంబడిక జరగాలా, వద్దా అనే సంగతిని నిర్ణయించాలని ఇండియా కోరింది. రికార్డులను పూర్తిగా చూచినమీదగాని ఈ సమస్యను గురించి చెప్పలేనని పాకిస్థాన్ ప్రభుత్వం అంటున్నది.

"శరణార్థుల భూములు, పట్టణాలలోవున్న స్థిరాస్తుల అమ్మకం, బదిలీల విషయంలో ప్రభుత్వాల మధ్య వెంటనే ఒడంబడిక జరగడానికి పాకిస్థాన్ ఒప్పుకోలేని పరిస్థితిలో ప్రస్తుతం వుండడమే నిన్నజరిగిన ఇండో-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం ఫలితం."

"ఆదివారంనాటి మధ్యాహ్నం జరిగిన సమావేశంలో జనవరి ఒడంబడికను అమలుపెట్టడంలో కల చిక్కులను గురించి చర్చింపబడింది ఈ ఒడంబడికను అమలుజరపడానికి పాకిస్థాన్ ఏమాత్రమూ శ్రద్ధవహించడం లేదనడానికి ఎన్నో తార్కాణాలున్నవని ఇండియా ప్రతినిధులు వివరించారు. కొన్ని సందర్భాలలో ఈ ఒడంబడికను అమలు జరపడంలో తమ పక్షాన నిబంధన జరిగిన మాట వాస్తవమేనని, ఇకమీద అలా జరగకుండా చూస్తామని పాకిస్థాన్ ప్రతినిధివర్గం హామీయిస్తూ ఇండియా ప్రభుత్వం చేసిన లోపాలను కూడా తెలియజేసింది.

"పరస్పర లోపాలు విమర్శ హామీలు జరిగిన పిదప కచ్చితమైన నిర్ణయమేమీ జరగ కుండానే సమావేశం సమాప్తమైంది."

53వ ఏట స్కూల్ ఫైనల్ పరీక్షలో ప్యాసు

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, జూన్ 25—

జమ్మలమడుగుతాలూకా పెద్దపసుపుల గ్రామం బ్రాంచి పోస్టుమాస్టరు, ఎయిడెడ్ స్కూలు మేనేజర్ శ్రీ చాగలమర్రి కొండారెడ్డిగారు(53) గత మార్చి నెలలో ఇచ్చట జరిగిన యస్. యస్. యల్. సి. పరీక్షకు కూర్చున్నారు. పరీక్షలో ఆయన మంచి మార్కులతో ఉత్తీర్ణుడైనట్టు తెలుస్తున్నది.

సర్ సి. వి. రామన్

ఫ్రెంచి విజ్ఞాన పరిషత్తు సభ్యుడుగా ఎన్నిక

పారిస్, జూన్ 27—

బెంగుళూరులో రామన్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ డైరక్టర్ సర్ సి. వి. రామన్ ఫ్రెంచి విజ్ఞాన పరిషత్తు సభ్యుడుగా ఎన్నుకొనబడ్డట్లు నేడు ప్రకటించబడింది.

నిర్వాసుల ఆస్తుల రక్షణకు ఢిల్లీ ఆలోచనలు

కస్టోడియన్-జనరల్ నియామకం సంభవమట

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, జూన్ 27—

ఇండియా అంతటా నిర్వాసుల ఆస్తిపాస్తుల పరిపాలన సక్రమంగా నిర్వహింపబడడానికి వీలుగా ఇండియా ప్రభుత్వం ఒక కస్టోడియన్-జనరల్‌ను నియమించగలదని తెలుస్తున్నది.

ఈ ఉద్యోగి వివిధ రాష్ట్రాలలో కస్టోడియన్‌లు చేయగల పనిని ఎప్పటికప్పుడు అజమాయిషీ చేయగలడని తెలుస్తున్నది. కేవలం పరిపాలనా సౌష్ఠవం దృష్టిలోనే కాకుండా, నిర్వాసుల ఆస్తిపాస్తుల సమస్యను దేశంలో అన్నిభాగాలలోను సవ్యంగా, సౌష్ఠవంగా పరిష్కరించడానికి తన విధానాన్ని ఇండియా ప్రభుత్వం ఎంత పట్టుదలతో అమలుజరపదలచినది కూడా ఈ నియామకంవల్ల స్పష్టం కాగలదని విజ్ఞులు భావిస్తున్నారు.

ఆస్తులలో నిర్వాసుల ఆస్తిపాస్తులకు సంబంధించినంతవరకు జనవరి ఒడంబడికలో ప్రస్తావించబడిన ప్రాంతాలకు మాత్రమే కాకుండా యావద్భారత దేశంలోను ఈ సమస్యను సవ్యంగా పరిష్కరించడానికి ఇండియాప్రభుత్వం సంకల్పం ఇందువల్ల వ్యక్తం కాగలదని కూడా భావింపబడుతున్నది.

ప్రకృతంలో శరణార్థుల ఆస్తుల నిర్వహణకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డినెన్సులు జారీ చేశాయి. అందువాత దేశమంతటికీ వర్తించగల శాసనాలను కేంద్రప్రభుత్వం ఆమోదింపగలదని తెలుస్తున్నది.

ఇంతవరకు ఇండియాలో 19 పరివర్తనలు, 11 అమ్మకాలు జరగగా, పాకిస్థాన్‌లో 8 పరివర్తనలు, ఒక్క అమ్మకం మాత్రమే జరిగిందానిని బట్టిచూస్తే జనవరి ఒడంబడికలో ఆమోదించబడిన సౌకర్యాలు పేటినీ పాకిస్థాన్ ప్రభుత్వం అమలుజరపలేదని తెలుస్తున్నది.

ఈ ఒడంబడికను సరిగా అమలుజరపలేని పాకిస్థాన్ ప్రభుత్వం, ఇండియా ప్రభుత్వ దృఢ వైఖరిని చూచి పణుకుకొనడానికి అవకాశంలేదు, అయితే కరాచీలో ఇండియా ప్రభుత్వ ప్రతినిధుల వైఖరిని పాకిస్థాన్ నుంచి వచ్చిన శరణార్థులు బాగా ప్రశంసిస్తున్నారు

నేడు జరిగిన పత్రికా విలేఖరులగోష్ఠిలో శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్ స్పష్టం చేసినట్లు ఈ విధానంనుంచి ఇండియా ప్రభుత్వం వెనుకంజవెయ్యబోవడమంటూ వుండదు.

న్యాయశాఖ స్వాతంత్ర్య రక్షణావశ్యకత

న్యాయవాదుల మహాసభలో డాక్టర్ పాల్ అధ్యక్షోపన్యాసం

నాగపూర్, జూన్ 26—

నిన్న ఇక్కడ ప్రారంభమైన అఖిలభారత న్యాయవాదుల మహాసభకు అధ్యక్షత వహిస్తూ ఇండియాలో న్యాయశాఖ, కార్యనిర్వహణశాఖల విభజనను గురించి ప్రస్తావించి, డాక్టర్ రాధావినోదపాల్ ఇలా అన్నాడు:

"ఇండియాలో న్యాయ నిర్వహణం ఏమాత్రం ఒడుదుడుకులు లేకుండా స్వతంత్రంగా వుండాలంటే ఈ విభజన జరగడం అత్యవసరం. న్యాయమూర్తులు స్వతంత్రంగా వుండడానికి ప్రజల హక్కులతోసన్నిహితసంబంధంకలదు."

ఈ మహాసభ బహిరంగ సమావేశం యూనివర్సిటీ కార్పొరేషన్ హాలులో మధ్యాహ్నం 12-30 గంటలకు ప్రారంభమైంది. దేశం అంతటినుంచి 125 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. న్యాయవాదవృత్తిలోకి ప్రవేశిస్తున్న దురాచారాలను అరికట్టి వృత్తి గౌరవాన్ని కాపాడవలసిందని న్యాయవాదులందరికీ డాక్టర్ పాల్ విజ్ఞప్తి చేశాడు.

బ్రిటన్‌తో మన సంబంధాలను నిర్ణయించుకొనేటప్పుడు గతాన్ని విస్మరించే ప్రాచ్యదేశస్థుల దృక్పథంతోనే కాకుండా భవిష్యత్తును గురించి జాగ్రత్తవహించే పాశ్చాత్య దృక్పథంతో కూడా వ్యవహరించవలసి వున్నదని డాక్టర్ పాల్ అన్నాడు.

రష్యాతో ఇండియా భావిలో ఏర్పరచుకోదలచిన సంబంధ బాంధవ్యాలను గురించి ప్రస్తావించి రష్యన్ నాయకులందరు వాస్తవిక వాదులైన మేధావంతులన్న సంగతిని విస్మరించరాదని, అందువల్ల రష్యాతో సంబంధాలు పెట్టుకునేటప్పుడు మనం కూడా వాస్తవిక వాదులవలె వ్యవహరించవలసి వున్నామని అన్నాడు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు డాక్టర్ టి. జె. కేదార్ ప్రతినిధులకు స్వాగతమిస్తూ అఖిలభారత దేశానికి ఒకే ఒక న్యాయవాది సంఘాన్ని ఏర్పరచవలసిన అవశ్యకతను గురించి చర్చించడానికే ఈ సమావేశం ఏర్పాటుచేయబడిందని అన్నాడు. ఈ సందర్భంలో అఖిలభారత న్యాయవాదుల సమాఖ్యను, అఖిలభారత న్యాయవాది పత్రికలను స్థాపించుకోవడం మంచిదని ఆయన సూచించాడు

తన ఉపన్యాసాన్ని ముగిస్తూ ఆయన ఇలా అన్నాడు. "ఇండియాలో పార్లమెంటరీ పద్ధతిని ప్రజాస్వామ్య రాజ్యం నెలకొనబోతున్నది. అయినప్పుడు వివిధరాష్ట్రాలలో అమలులో వున్న ప్రజాశాంతిరక్షణచట్టాలు ప్రజాస్వామ్యపాలనకు అనుగుణంగా వున్నాయో లేదో న్యాయవాదులు పరిశీలించాలి."

న్యాయపాలన సక్రమంగా జరిగేనిమిత్తం కార్యనిర్వాహకశాఖనుంచి న్యాయశాఖను సాధ్యమైనంత త్వరలో వేరుచెయ్యాలని మహాసభ నేటి రాత్రి ఒక తీర్మానం చేసింది.

న్యాయశాఖోద్యోగులుగా న్యాయవాదులను మాత్రమే నియమిస్తూ, న్యాయశాఖస్వాతంత్ర్యాన్ని పరిరక్షించాలని మహాసభ రాష్ట్ర ప్రభుత్వాలను అభ్యర్థించింది కూడా.

మరణశిక్షను రద్దు చెయ్యాలనీ. అఖిలభారత న్యాయవాదుల సంఘాన్ని నెలకొల్పాలనీ, న్యాయవాది వృత్తిలోగల భిన్నమైన తరగతులను రద్దు చెయ్యాలనీ కూడా తీర్మానాలు చెయ్యబడినవి.

హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణ బిలును ఉపసంహరించాలని మరొక తీర్మానం చెయ్యబడింది.

మహాసభ అధ్యక్షుడు డాక్టర్ రాధావినోద్‌పాల్ సమావేశ కార్యక్రమాన్ని ముగిస్తూ, ఢిల్లీ సమరానంతరం సాధించిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడానికి సాధన విధానములను ఆలోచించాలనీ దూరప్రాంతాలనుంచికూడా న్యాయవాదవృత్తిలో వున్నవారు రావడంవల్ల సమావేశం జయప్రదమయిందని అన్నాడు.

విపణి వీధి

నగరను రేటు

మద్రాసు, జూన్ 28—

అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం చిల్లరధర	75 12-0
ఫాక్టా బంగారం	116-10-0
మూసా బంగారం	115 4-0
వెండి పందతులాలు	182 8-0
వెండి తులం	1-14-0

ఆముదం

"తిరువత్తూరు" (500 వీసెల్లు) బారువ	310-0-0	325-0-0

కొబ్బరినూనె

(37 వీసెలు) గల డబ్బా 1 కి	31-12-0	32-0-0

వేరుశెనగ గింజలు

(531 వీసెలు) మెషిన్ వరకు బజారు ధర		180-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	363-0-0	364-0-0

పంచదార

ఉయ్యూరు (2 అందరు)	స్టాకులేదు	
హాస్పేట (2 అందరు)	సాకులేదు	
కాన్పూర్ (2 అందరు)	90-0-0	91-0-0
చిల్లర ధర) వీసె 1-3		1- 5-0
బోరా (25 వీసెలు)	12-0-0	13-0-0
సుగర్ (క్యాండీ)	..	18- 0-0
ప్లవర్ సుగర్ (క్యాడీ)	..	18- 0-0
ఫివర్ సుగర్ (క్యాడీ)	..	14- 0-0
(4 అందరు) "ప్యారిస్"		18- 0-0

1949 విరోధినామ సంవత్సర

జ్యేష్ఠ శుద్ధ తదియ

బుధవారం జూన్ 29-వ తేదీ

తదియ పగ 10.44 గంటలవరకు

ఆశ్లేష నక్షత్రం తెల 8.41 గంటలవరకు

వర్జ్యం: సా. 5.2 నుండి 6.34 గంటలవరకు

రేడియో

(గురువారం, జూన్ 30)

విజయవాడ

857.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగులో వార్తలు; 7-15 వీణ: ఏడేటి; 7.30 పాట: పెళ్ళూరి కనక దుర్గాంబ; 8.15 పాట: జె. వంకజాదేవి; 8.30 ముగింపు.

సాయంత్రం 5-30 పాట: పెళ్ళూరి కనక దుర్గాంబ; 6-10 స్థానిక వార్తలు; 6.20 వీణ గానం: జె. వంకజాదేవి, 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 రికార్డులు; 7.45 పరిస్థితుల సమీక్ష: వి. రాజగోపాలరావు; 8.0 "అద్దెయిల్లు" నాటికరచన: వి శివరామారావు; 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా; 8.30 రికార్డులు; 9.15 కవి. కావ్యం; 9.30 రికార్డులు; 10.0 ముగింపు

మద్రాసు

211.3,31.28 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం: 7-30 పాట; ఎన్. నాగసుబ్రహ్మణ్యం; 8.15 రికార్డులు.

211.3,41.32 మీటర్లలో మధ్యాహ్నం 12-30 పాట: ఆ. వి. చెల్లమ్మాళ్; 1.40 రికార్డులు; సాయంత్రం 5-30 నాగస్వరం: ఎం. కె. స్వామినాదపిళ్లై. 6.20 పాట: ఎస్. రాధమ్మ; 7.0 ఆంగ్ల సమ్మేళనం: 7 .30 రికార్డులు; 8.15 రాగం, తానం, పల్లవి: ఎస్. వి. పార్థసారథి.

41.32 మీటర్లలో ఉదయం 7 గంటలకు తెలుగులో వార్తలు; 7-15 రికార్డులు; 8.30 ఏడేటి: తిరుపెల్లూరు వీరరాఘవన్.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం; 1.50 తెలుగులో వార్తలు; 2.0 గంటలకు దిల్‌రుబా; 2.15 వీణ: రుక్మిణి; 2.45 రికార్డులు; 4 గంటలకు ఆర్. గురుమూర్తి పాట.

60.98 మీటర్లలో సాయంత్రం 6.20 రికార్డులు; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తెలుగులో వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.45 "నేటి ఆహారసమస్య" ప్రసంగం; ఆర్. సూర్యనారాయణరావు: 9.30 పాట: రామనాథపురం టి. వి. సుందరరాజన్: 10.0 రికార్డులు.

కాళహస్తి రేషన్‌షాపు రద్దు

కాళహస్తి, జూన్ 25—

కాళహస్తి డిప్యూటీ తహసీల్దార్ కావరం రేషన్‌షాపును తనిఖీచేసి, లెక్కలు తప్పులతడకగా ఉన్నవనీ రద్దు కావలసిన రేషన్‌కార్డుపై కూడా బియ్యం యిచ్చినారనీ రేషన్‌షాపును రద్దుచేసి, రు. 200/- డిపాజిట్టుసొమ్ము ప్రభుత్వ పరంచేశారు. ఆ షాపును పిల్లమేడు వాస్తవ్యులు రామా చిరంజీవిశెట్టిగారికి అప్పగించారు.

ధాన్యసేకరణ సక్రమంగా చెయ్యనందుకు జరిమానా

బియ్యవరం రేషన్‌షాపు డీలర్ ధాన్యసేకరణ సక్రమంగా చేయలేదన్న నేరానికి కాళహస్తి డిప్యూటీ తహసీల్దార్ 25 రూపాయలు విధించారు.

నెరసిన కురులులేకుండా చేసికొనండి

రంగులను వాడకండి: ఆయుర్వేదరీత్యా శాస్త్రీయంగా తయారుచేసిన మా సువాసన నూనెను ఉపయోగించండి. మీ నెరసిన కురులను అరవై ఏళ్ళ వర్యంతం నల్లగా నిగనిగలాడుతూ వుండేటట్లు చేసుకొనండి. మీ దృష్టి చక్కబడుతుంది. మీ తలనొప్పి తగ్గుతుంది. కొలదిగా మాత్రమే నెరిస్తే రు 2-8-0లు విలువచేసే సీసాను కొనండి. అంతకంటే ఎక్కువ నెరిస్తే రు. 3-8-0 సీసా కొనండి. తల దాలాభాగం నరిస్తే అయిదు రూపాయల సీసా కొనండి మందు పనిచెయ్యకపోతే రెట్టింపు ఖరీదు వాపసు.

SHRI INDRA PHARMACY
(109) P O Begusarai (Monghyr.)

LEARN HINDI

మా "The Self Hindi Teacher" సహాయంతో ఉపాధ్యాయుని సిమి తల లేకుండా అతిస్వల్ప వ్యవధిలో హిందీ నేర్చుకొని, భావిభారత జాతీయభాషలో వ్యవహారిక పరిజ్ఞానం సంపాదించండి. పుస్తకం ఖరీదు రు. 3/- పోస్టేజి 7 అణాలు. ఇంగ్లీషులోనే ఆర్డర్లు పంపాలి.

DEEN BROTHERS, Aligarh 17

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులు, తెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: వ్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

మూర్ఛ, అపస్మారకం, ఫిట్స్ నివారణ

ఒక ముని ప్రసాదం. రోగికి మూర్ఛ వచ్చినప్పుడు ఒకసారి వాసన చూపితే, మరణించిన ఒక నల్లటి క్రిమి రోగి ముక్కులోనుండి బైట పడుతుంది. అంతటితో రోగం శాశ్వత నివారణ కాగలదు. వెంటనే ఇంగ్లీషులో వ్రాయండి.

MAHATMA S. K. DOSS
P O Chitrakot (U P.)



మీ ప్రాణ ఐశ్వర్యాలను బందిపోట్లు, క్రూరమృగాల బారినుంచి రక్షించుకొండి. ఇళ్ళలోవున్నప్పుడు, విందుల సమయంలో, దేశ ప్రయాణ సమయంలో రమ్యమైన ఈ రివాల్వర్ మీకు చేదోడు వాదోడుగా వుండగలదు. 6 షాట్ల ఆటోమాటిక్ రివాల్వింగ్ డిస్క్ అమర్చుగల ఈ రివాల్వర్ అసలైన అమెరికన్ పిస్టల్‌తో అన్నివిధాలా తులతూగుతుంది దీనియొక్క దాగాకు 15 డొన్నులు 3" వాడవు. అతి భయంకరమైనధ్వని పుట్టిస్తుంది. కళ్ళు మిరుమిట్లు గొల్పే అగ్నికణాలను వెదజల్లుతుంది. నేడే ఒక రివాల్వర్‌కు ఆర్డర్ ఇవ్వండి. స్వల్పమూల్యంగల ఈ అంగరక్షకుని ఎల్లప్పుడూ మీతో వుంచుకోవాలి.

షాట్స్‌తో సహా ధర

క్వాలిటి నం. 222 333 444

ఒక్కొక్కటికి రు. 6/8 7/8 8/8

అదనంగా 4 డజను షాట్లు రు. 1/-. పిస్టల్ కేసుతో లెదర్ బెల్టు ఒకటికి రు. 3/- ల్యూబ్రికేటింగ్ ఆయిల్ ఒక సీసా రు. 1/-.

WILSON TRADING CORPORATION
P B 247, CAWNPORE (U P)

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the 'Indian Express" Press, Old Madras Club Compound "CLUB HOUSE", Mount Road, Madras.